ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆరోగ్యాది అనేక విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్
Like us to follow
@mohanpublications

ఆధ్యాత్మిక గ్రంథ నిలయం
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం - 533101.



# సంపూర్ణ పోతన తెలుగుభాగవతం

## టీకాతాత్పర్య సహితము

# పోతన తెలుగు భాగవతము

# ప్రథమ స్కంధము

## టీక – టిప్పణులు

1-1-శా. । **శ్రీకైవల్యపదంబుఁజేరుటకునై** - శ్రీ = శుభకరమైన; కైవల్య = ముక్తి; పదంబున్ = స్థితిని; చేరుట = పొందుట; కున్ = కోసము; ఐ = ఐ; **చింతించెదన్** - చింతించు = ప్రార్థించు; ఎదన్ = ఎదన్; **లోకరక్షైకారంభకు** - లోక = లోకాలన్నిటిని; రక్ష = రక్షించుటనే; ఏక = ముఖ్యమైన; ఆరంభ = సంకల్పమున్న వాడు; కున్ = కి; **భక్తపాలనకళాసంరంభకున్** - భక్త = భక్తులను; పాలన = పాలించే; కళా = కళయందు; సంరంభ = వేగిరపాటున్న వాడు; కున్ = కిన్; **దానవోద్రేకస్తంభకుఁగేళిలోలవిలసద్దృగ్జాలసంభూత నానాకంజాత భవాండ కుంభకు** - దానవ = రాక్షసుల; ఉద్రేక = ఉద్రేకమును; స్తంభ = మ్రాన్పడేలా చేసేవాడు; కున్ = కి; కేళి = ఆటలందు; లోల = వినోదాలందు; విలసత్ = ప్రకాశించే; దృక్ = చూపుల; జాల = వలనుండి; సంభూత = పుట్టిన; నానా = వివిధ; కంజాతభవాండ = బ్రహ్మాండముల {కంజాతభవాండ - కం (నీటిలో) జాత (పుట్టినదాని , (పద్మం) లోపుట్టినవాని(బ్రహ్మ) అండము , బ్రహ్మాండము}; కుంభ = రాశితనలో కలిగిన వాడు; కున్ = కి; **మహానందాంగనాడింభకున్** - మహా = గొప్ప; నంద = నందుని; అంగనా = భార్యయొక్క; డింభ = కొడుకు; కున్ = కున్.

1-2-ఉ. । వాలిన = అతిశయించిన; భక్తి = భక్తితో; **మ్రొక్కెదనవారితతాండవకేళికిన్** - మ్రొక్క దన్ = మ్రొక్కెదను; అవారిత = వారింపలేని; తాండవ = తాండవమనే; కేళి = ఆట ఆడే వాని; కిన్ = కి; **దయాశాలికి** - దయాశాలి = దయకలవాడి; కిన్ = కి; **శూలికిన్** - శూలి = శూల ధారి; కిన్ = కి; **శిఖరిజాముఖపద్మమయూఖమాలికిన్** - శిఖరి = పర్వతుని; జా = పుత్రికయొక్క; ముఖ = ముఖము అనే; పద్మ = పద్మానికి; మయూఖమాలి = సూర్యుడు {మయూఖమాలి - కిరణములు కలవాడు, సూర్యుడు}; కిన్ = కి; **బాలశశాంకమౌళికిఁగపాలికి** - బాల = లేత; శశాంక = చంద్రుని {శశాంక - శశ (కుందేలు) గుర్తు కలవాడు - చంద్రుడు}; మౌళి = శిరస్సున ధరించిన వాడు; కిన్ = కి; కపాలి = పుర్రె ధరించే వాడు; కిన్ = కి; **మన్మథగర్వపర్వతోన్మూలికి** - మన్మథ = మన్మథుని; గర్వ = గర్వమనే; పర్వత = పర్వతాన్ని; ఉన్మూలి = నిర్మూలించిన వాడు; కిన్ = కి; **నారదాదిమునిముఖ్య** - నారద = నారదుడు; ఆది = మొదలైన; ముని = ముని; ముఖ్య = ముఖ్యుల; **మనస్సరసీరుహాలికిన్** - మనస్ = మనసులనే; సరసీరుహ = పద్మాలలోని {సరసీరుహ - సరస్సులో పుట్టినది, పద్యం}; అలి = తుమ్మెద లాంటి వాడు; కిన్ = కి.

1-3-ఉ. | **ఆతతసేవఁజేసెద** - ఆతత = అతిశయమైన; సేవన్ = భక్తిని; చేసెదన్ = చేసెదను; **సమస్తచరాచరభూతసృష్టి విజ్ఞాతకు** - సమస్త = సమస్తమైన; చర = చరములు; అచర = అచరములుయైన; భూత = ప్రాణులను; సృష్టి = సృష్టించే; విజ్ఞాత = నేర్పరి; కున్ = కి; **భారతీహృదయసౌఖ్యవిధాతకు** - భారతీ = భారతీ దేవి; హృదయ =

హృదయానికి; సౌఖ్య = సంతోషాన్ని; విధాత = కలిగించేవానడు; కున్ = కి; **వేదరాశినిర్ణేతకు** - వేద = వేదాల; రాశి = సమూహాలను; నిర్ణేత = ఏర్పరిచిన వాడు; కున్ = కి; **దేవతానికరనేతకుఁగల్మషజేతకున్** - దేవతా = దేవతల; నికర = సమూహము యొక్క; నేత = నాయకుడు; కున్ = కి; కల్మష = పాపములను; ఛేత్త = ఛేధించే వాడు; కున్ = కి; **నతత్రాతకు** - నత = నమస్కరించే వారిని; త్రాత = రక్షించే వాడు; కున్ = కి; **ధాతకున్** - ధాత = బ్రహ్మ; కున్ = కి; **నిఖిలతాపసలోకశుభప్రదాతకున్** - నిఖిల = మొత్తం; తాపస = తాపసులు; లోక = అందరికి; శుభ = శుభాలను; ప్రదాత = ఇచ్చేవాడు; కున్ = కి.

1-4-వ. | **అని** - అని = ఈ విధంగా; **నిఖిలభువనప్రధానదేవతావందనంబుసేసి** - నిఖిల = సమస్త; భువన = లోకలకు; ప్రధాన = ముఖ్యమైన; దేవతా = దేవతలకు; వందనంబు = నమస్కారము; సేసి = చేసి.

1-5-ఉ. | **ఆదరమొప్ప** - ఆదరము = మన్నన; ఒప్పన్ = ఉట్టిపడేలా; **మ్రొక్కిడుదునద్రిసుతాహృదయానురాగసంపాదికి** - మ్రొక్కున్ = నమస్కారమును; ఇడుదున్ = పెట్టెదను; అద్రి = పర్వత; సుతా = పుత్రి; హృదయ = హృదయ; అనురాగ = అనురాగాన్ని; సంపాది = సంపాదించినవాడు; కిన్ = కి; **దోషభేదికిఁబ్రపన్నవినోదికి** - దోష = పాపాలని; భేది = పోగొట్టేవాడు; కిన్ = కి; ప్రపన్న = శరణాగతులైన భక్తులకు; వినోది = సంతోషము కలిగించు వాడు; కిన్ = కి; **విఘ్నవల్లికాచ్ఛేదికి** - విఘ్న = విఘ్నాల; వల్లికా = సమూహమును; చ్ఛేది = నాశనముచేసే వాడు; కిన్ = కి; **మంజువాదికినశేషజగజ్జననందవేదికిన్** - మంజు = మనోజ్ఞముగ; వాది = మాట్లాడే వాడు; కిన్ = కి; అశేష = అనేక; జగత్ = లోకములందలి; జన = జనులకు; నంద = ఆనందము; వేది = కలిగించే వాడు; కిన్ = కి; **మోదకఖాదికిన్** - మోదక = ఉండ్రాళ్ళు; ఖాది = తిను వాడు; కిన్ = కి; **సమదమూషకసాదికి** - సమద = చక్కగ; మూషక = ఎలుక; సాది = నడిపే వాడు; కిన్ = కి; **సుప్రసాదికిన్** - సుప్రసాది = మంచి నిచ్చే వాడు; కిన్ = కి.

1-6-ఉ. | **క్షోణితలంబునన్** - క్షోణి = భూమి; తలంబునన్ = తలమున; **నుదురు** - నుదురు = నుదురు; **సోఁకఁగ** - సోఁకఁగన్ = ఆనేలా; **మ్రొక్కి** - మ్రొక్కి = నమస్కరించి; **నుతింతు** - నుతింతున్ = స్తుతిస్తాను; **సైకతశ్రోణికిఁజంచరీకచయసుందరవేణికి** - సైకత = ఇసకతిన్నెల్లాంటి; శ్రోణి = పిరుదులుగలామె; కిన్ = కు; చంచరీక = తుమ్మెదల; చయ = గుంపులాంటి; సుందర = అందమైన; వేణి = జుట్టుగలామె; కిన్ = కు; **రక్షితామరశ్రేణికిఁదోయజాతభవచిత్తవశీకరణైకవాణికిన్** - రక్షి = కోటవలె; తామర = పద్మాల; శ్రేణి = సమూహముగలామె; కిన్ = కి; తోయ = నీటిలో; జాత = పుట్టినదానిలో; భవ = పుట్టినవాని(బ్రహ్మ)యొక్క; చిత్త = మనసును; వశీకరణ = వశీకరించుకోగల; ఏక = ముఖ్యమైన; వాణి = వాక్కుగలామె; కిన్ = కి; **వాణికినక్షదామశుకవారిజపుస్తకరమ్యపాణికిన్** - వాణి = సరస్వతీదేవి; కిన్ = కి; అక్ష = స్పటికముల అక్షముల; దామ = మాల; శుక = చిలుక; వారిజ = తామరపువ్వు; పుస్తక = పుస్తకము; రమ్య = అందంగా; పాణి = చేతధరించినామె; కిన్ = కి.

1-7-శా. | **పుట్టంబుట్ట** - పుట్టన్ = పుట్టలో; పుట్ట = పుట్టి ఉండ లేదు (వాల్మీకినికాదు); **శరంబునన్** - శరంబునన్ = రెల్లుపొదలో; **మొలవనంభోయానపాత్రంబునన్** - మొలవ = పుట్టి ఉండ లేదు (వాల్మీకినికాదు); అంభస్ = జల;

యాన = ప్రయాణ; పాత్రంబునన్ = సాధనములో - పడవలో; నెట్టంగల్గనుగాళిఁగొల్వనుబురాణింపన్ - నెట్టన్ = పుట్టుకను; కల్గను = పొందనివానిని (వ్యాసునికాదు); కాళిన్ = కాళి; కొల్వను = ఆరాధించను (కాళిదాసునుకాదు); పురాణింపన్ = పురాణ (భాగవత) రచనకి ; దొరంకొంటి - దొరంకొని = పూనుకొని; ఉంటిని = ఉన్నాను; మీఁదెట్టే - మీఁదు = ముందు చెప్పిన ; ఎట్టే = అటువంటి వారి; వెంటఁజరింతుఁదత్సరణి - వెంటన్ = పద్ధతినే; చరింతున్ = నడుస్తాను; తత్ = ఆ; సరణి = విధమును; నాకీవమ్మ - నాకు = నాకు; ఈవు = ఇవ్వుము; అమ్మ = తల్లీ; యో - ఓ = ఓ; యమ్మ - అమ్మ = అమ్మ; మేల్ పట్టున్ - మేల్ = మంచి; పట్టున్ = దన్నుగా; నాకగుమమ్మ - నాకు = నాకు; అగుము = ఉండుము; అమ్మ = తల్లీ; నమ్మితిఁజుమీ - నమ్మితిన్ = (నిన్నే) నమ్ముకొంటిని; చుమీ = సుమా; బ్రాహ్మీ - బ్రాహ్మీ = సరస్వతీదేవీ; దయాంభోనిధీ - దయ = దయనే; అంభస్ = నీటియొక్క; నిధీ = పెద్ద పోగా - సముద్రమా.

1-8-ఉ. | శారదనీరదేందు - శారద = శరదృతు; నీరద = మేఘము; ఇందు = చంద్రుడు; ఘనసార - ఘనసార = కర్పూరం; పటీర - పటీర = మంచిగంధం; మరాళ - మరాళ = హంస; మల్లికా = మల్లిపువ్వుల; హార - హార = దండ; తుషార - తుషార = మంచు; ఫేన - ఫేన = నురుగు; రజతాచల - రజత = వెండి; అచల = కొండ; కాశ - కాశ = రెల్లుపువ్వులు; ఫణీశ - ఫణీశ = ఆదిశేషుడు; కుంద - కుంద = అడవిమల్లె; మందార = కల్పవృక్షము; సుధా - సుధా = పాల; పయోధి - పయస్ = నీటియొక్క; నిధి = పెద్దపోగు; సిత - సిత = తెల్లని; తామరసామర - తామరస = తామరపువ్వు; అమర = దేవతల; వాహినీ - వాహినీ = నదిలో - ఆకాశగంగలో; శుభాకారతనొప్పు - శుభ = శుభకరమైన; ఆకారతన్ = ఆకారతతో; ఒప్పు = అమరు; నిన్ను - నిన్ను = నిన్ను; మదిఁగానగనెన్నడుగల్గు - మదిన్ = మదిలో; కానగ = చూచుట; ఎన్నడు = ఎప్పుడు; కల్గు = కలుగుతుంది; భారతీ - భారతీ = సరస్వతీదేవీ.

1-9-ఉ. | అంబ - అంబ = తల్లీ; నవాంబుజోజ్వలకరాంబుజ - నవ = లేత; అంబుజ = పద్మములతో; ఉజ్వల = ప్రకాశిస్తున్న; కర = చేతులనే; అంబుజ = పద్మములు కలదానా; శారదచంద్రచంద్రికాడంబరచారుమూర్తి - శారద = శరదృతువులోని; చంద్ర = చంద్రుని; చంద్రిక = వెన్నెల; ఆడంబర = ఆడంబరంలాంటి; చారు = అందమైన; మూర్తి = స్వరూపముకలదానా; ప్రకటస్ఫుటభూషణరత్నదీపికాచుంబితదిగ్విభాగ - ప్రకట = ప్రకాశించే; స్ఫుట = ప్రస్ఫుటమైన; భూషణ = ఆభరణాలలోని; రత్న = రత్నాల; దీపికా = కాంతి; చుంబిత = స్పృశించు; దిక్ = దిక్కుల; విభాగ = విభాగాలు యున్నదానా; శృతిసూక్తివివిక్తనిజప్రభావ - శృతి = వేద; సూక్తి = సూక్తులచే; వివిక్త = వెల్లడింపబడిన; నిజ = స్వంత; ప్రభావ = ప్రభావముకలదానా; భావాంబరవీధివిశ్రుతవిహారిణి - భావ = భావలనే; అంబర = ఆకాశ; వీధి = వీధిలో; విశ్రుత = విస్తృతముగా; విహారిణి = విహరించేదానా; నన్ గృపఁజూడు - నన్ = నన్ను; కృప = దయ; అన్ = తో; చూడు = చూడు; భారతీ = సరస్వతీదేవీ.

1-10-ఉ. | అమ్మలఁగన్నయమ్మ - అమ్మలు = అమ్మలు(సప్తమాతృకలు); అన్ = ను; కన్న = కన్నటువంటి(కంటెగొప్పదైన); అమ్మ = అమ్మ; ముగురమ్మలమూలపుటమ్మ - ముగురు = ముగ్గురు {ముగురు అమ్మలు - లక్ష్మి సరస్వతి పార్వతి}; అమ్మల = అమ్మలకి; మూలపు = మూలమైన; అమ్మ = అమ్మ; చాలఁబెద్దమ్మ - చాలన్ = చాలా; పెద్ద = పెద్ద; అమ్మ = అమ్మ; సురారులమ్మకడుపాఱడివుచ్చినయమ్మ - సుర = దేవతల; అరుల = శత్రువుల(రాక్షసులు); అమ్మ = అమ్మ; కడుపు = కడుపు; ఆఱడి = మంట; పుచ్చిన = కలిగించిన; అమ్మ = అమ్మ;

**తన్నులోనమ్మినవేల్పుటమ్మలమనమ్ములనుండెడియమ్మ** - తన్ను = తనను; లోన్ = లోపల; నమ్మిన = నమ్మిన; వేల్పు = దేవతల; అమ్మల = అమ్మల; మనమ్ముల = మనసులలో; ఉండెడి = ఉండే; అమ్మ = అమ్మ; **దుర్గ** - దుర్గ = దుర్గాదేవి; మా = మా; **యమ్మ** - అమ్మ = అమ్మ; **కృపాబ్ధి** - కృప = దయా; అబ్ధి = సముద్రముతో; **యిచ్చుత** - ఇచ్చుత = ఇచ్చుగాక; **మహత్త్వకవిత్వపటుత్వసంపదల్** - మహత్త్వ = గొప్పదైన; కవిత్వ = కవిత్వంలో; పటుత్వ = పటుత్వమనే; సంపదల్ = సంపదలు.

1-11-మ. | **హరికింబట్టపుదేవి** - హరి = విష్ణుమూర్తి; కిన్ = కి; పట్టపు = పట్టపు; దేవి = రాణి; **పున్నెములప్రోవర్థంపుఁబెన్నిక్క** - పున్నెముల = పుణ్యముల; ప్రోవు = పోగు; అర్థంపు = సంపదలకు; పెన్ = పెద్ద; ఇక్క = నిలయము; **చందురుతోఁబుట్టువు** - చందురు = చంద్రుడికి; తోన్ = తో కలిసి - తోడ ; పుట్టువు = పుట్టినది; **భారతీగిరిసుతల్ తోనాడుపూఁబోఁడి** - భారతీ = సరస్వతి; గిరి = పర్వత; సుతల్ = పుత్రిల (పార్వతి); తోన్ = తో కలిసి; ఆడు = ఆడే; పూఁన్ = పూవును; పోఁడి = పోలినది - స్త్రీ; **తామరలందుండెడి** - తామరలు = పద్మముల; అందున్ = లో; ఉండెడి = ఉండే; **ముద్దరాలు** - ముద్దు = మనోజ్ఞముగ ఉన్న; ఆలు = స్త్రీ; **జగముల్ మన్నించునిల్లాలు** - జగముల్ = లోకాలు; మన్నించు = గౌరవించే; ఇల్లు = గృహమునకు; ఆలు = స్త్రీ; భాసురతన్ = (తన) ప్రకాశము వలన ; **లేములువాపుతల్లి** - లేములు = దరిద్రాలను; వాపు = పోగొట్టే; తల్లి = అమ్మ; **సిరి** - సిరి = లక్ష్మి; **యిచ్చున్** - ఇచ్చున్ = ఇచ్చుగాక; **నిత్యకల్యాణముల్** - నిత్య = నిత్యమైన; కల్యాణముల్ = శుభములు.

1-12-వ. | **అని** - అని = ఈ విధంగా; **యిష్టదేవతలంజింతించి** - ఇష్ట = ఇష్టమైన; దేవతలన్ = దేవతలను; చింతించి = తలచుకొని; **దినకర** - దిన = దినమునకు; కర = కారణమైన - సూర్యుడు; **కుమార** - కుమార = కుమారస్వామి; **ప్రముఖులందలంచి** - ప్రముఖులన్ = మొదలగు ముఖ్యులను ; తలంచి = తలచుకొని; **ప్రథమకవితావిరచనవిద్యావిలాసాతిరేకి** - ప్రథమ = మొట్టమొదటి; కవితా = కవిత్వమును; విరచన = రచించే; విద్యా = నేర్పు అనే; విలాస = ఆటలో; అతిరేకి = ఉత్తముడు; **వాల్మీకి** - వాల్మీకిన్ = వాల్మీకిని; **నుతియించి** - నుతియించి = స్తుతించి; **హయగ్రీవదనుజకరపరిమిళిత** - హయగ్రీవ = హయగ్రీవుడనే; దనుజ = దానవుని; కర = చేతితో; పరిమిళిత = కలగాపులగము చేఁయబడ్డ; **నిగమనివహవిభాగనిర్ణయ** - నిగమ = వేద; నివహ = రాశిని; విభాగ = విభజించుటకు వలసిన; నిర్ణయ = నియమాల; **నిపుణతాసముల్లాసునకు** - నిపుణతా = నైపుణ్య సాధనలో; సముల్లాసు = మంచి ఉల్లాసము గలవాడు; కున్ = కి; **వ్యాసునకు** - వ్యాసున = వ్యాసులవారి; కున్ = కి; **మ్రొక్కి** - మ్రొక్కి = నమస్కరించి; **శ్రీమహాభాగవతకథాసుధారసప్రయోగికి** - శ్రీ = శుభప్రథమైన; మహా = గొప్ప; భాగవత = భాగవతము అనే; కథా = కథ అనే; సుధా = అమృత ప్రాయమైన; రస = రసాయనాన్ని ; ప్రయోగి = ప్రయోగించినవాడు; కిన్ = కి; **శుకయోగికి** - శుక = శుకుడనే; యోగి = యోగి; కిన్ = కి; **నమస్కరించి** - నమస్కరించి = నమస్కరించి; **మృధుమధురవచనవర్గపల్లవితస్థాణునకున్** - మృధు = మృదువైన (లాలిత్యమైన); మధుర = తీయనైన; వచన = మాటల; వర్గ = మాలికలచే; పల్లవిత = చిగురించిన; స్థాణు = రాళ్ళు కలిగినవాడు; కున్ = కి; **బాణునకుంబ్రణమిల్లి** - బాణు = బాణుడు; కున్ = కి; ప్రణమిల్లి = నమస్కరించి; **కతిపయశ్లోకసమ్మోదితసూరు** - కతిపయ = ఎన్నదగిన; శ్లోక = శ్లోకాలతో; సమ్మోదిత = సంతోష పెట్ట బడిన ; సూరున్ = పండితులు కలవాని; **మయూరునభినందించి** -

మయూరున్ = మయూరుని; అభినందించి = పొగిడి; **మహాకావ్యకరణకళావిలాసుంగాళిదాసుంగొనియాడి** - మహా = గొప్ప; కావ్య = కావ్యాలను; కరణ = రచించే; కళా = కళలో; విలాసున్ = నేర్పరిని; కాళిదాసున్ = కాళిదాసుని; కొనియాడి = పొగిడి; **కవికమలరవిన్** - కవి = కవులనే; కమల = పద్మాలకి; రవిన్ = సూర్యుడైనవాడుని; **భారవిన్ బొగడి** - భారవిన్ = భారవిని; పొగడి = కీర్తించి; **విదళితాఘు** - విదళిత = నిర్మూలింపబడ్డ; అఘు = పాపాలుకలవాడిని; **మాఘు** - మాఘున్ = మాఘుని; **వినుతించి** - వినుతించి = పొగిడి; **యాంధ్రకవితాగౌరవజనమనోహరి** - ఆంధ్ర = తెలుగు; కవితా = సాహిత్యంమీద; గౌరవ = గౌరవమున్న; జన = జనుల; మనస్ = మనస్సులను; హారిన్ = ఆకర్షించినవాని; **నన్నయసూరింగైవారంబుసేసి** - నన్నయ = నన్నయ; సూరిన్ = పండితుడుకి; కై = చేతులు; వారమున్ = జోడించుట; సేసి = చేసి; **హరిహరచరణారవిందవందనాభిలాషిందిక్కమనీషిన్** - హరిహర = హరిహరునియొక్క - హరి హరుల; చరణ = పాదాలనే; అరవింద = పద్మాలకి; వందన = నమస్కరించే; అభిలాషిన్ = అభిలాషగలవాడనిని; తిక్క = తిక్కన అనే; మనీషిన్ = ప్రతిభాశాలిని; **భూషించి** - భూషించి = పొగిడి; **మఱియునితరపూర్వకవిజనసంభావనంబు గావించి** - మఱియు = ఇంకను; ఇతర = ఇతరమైన; పూర్వ = ముందుతరపు; కవి = కవుల; జన = సమూహమునకు; సంభావనంబు = గౌరవాభివాదము; కావించి = చేసి; **వర్తమానకవులకుంబ్రియంబువలికి** - వర్తమాన = ఈనాటి; కవుల = కవుల; కున్ = కును; ప్రియంబు = ప్రియము కలుగునట్లుగా; పలికి = చెప్పి - అభినందించి; **భావికవుల** - భావి = భవిష్య కాలపు; కవులన్ = కవులను; **బహూకరించి** - బహూకరించి = గౌరవించి; **యుభయకావ్యకరణదక్షుండనై** - ఉభయ = రెండు రకాలైన ; కావ్య = కావ్యములను; కరణ = రచించుటలో; దక్షుండన్ = సామర్థ్యముకలవాడిని; ఐ = అయ్యి.

1-13-ఉ. | **ఇమ్మనుజేశ్వరాధములకిచ్చి** - ఈ = ఈ; మనుజ = మానువులు; ఈశ్వర = ఈశ్వరుడు - రాజు; అధముల = అధముల; కున్ = కు; ఇచ్చి = ఇచ్చి; **పురంబులు** - పురంబులు = ఊళ్ళు; వాహనంబులున్ = వాహనాలు; **సొమ్ములుఁగొన్ని** - సొమ్ములున్ = ధనం; కొన్ని = మొదలైనకొన్ని; **పుచ్చుకొని** - పుచ్చుకొని = తీసుకొని; **చొక్కి** - చొక్కి = అలసిపోయి; **శరీరము** - శరీరము = శరీరము; **వాసి** - వాసి = వదలి; **కాలుచే** - కాలు = యముడి; చేన్ = చేత; **సమ్మెటవ్రేటులంబడక** - సమ్మెట = సుత్తి; వ్రేటులన్ = దెబ్బలు; పడక = తినకుండ; **సమ్మతితో** - సమ్మతి = ఇష్టు; తోన్ = పూర్వకముగా; **హరికిచ్చి** - హరి = హరి; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; **చెప్పెనీ** - చెప్పెన్ = చెప్పెను; ఈ = ఈ; **బమ్మెర** - బమ్మెర = బమ్మెర; **పోతరాజొకఁడు** - పోతరాజు = పోతరాజు; ఒకఁడు = అనబడేవాడు ఒకడు; **భాగవతంబు** - భాగవతంబున్ = భాగవతమును; **జగద్ధితంబుగన్** - జగత్ = లోకానికి; హితంబుగన్ = ప్రియము కలుగునట్లుగా.

1-14-తే. | **చేతులారంగ** - చేతులు = చేతులు; ఆరంగ = నిండుగ; **శివునిఁబూజింపఁడేని** - శివుని = శివుడిని; పూబూజింపఁడు = పూజింపనివాడు; ఏని = ఐతే; **నోరు** - నోరు = నోరు; **నొవ్వంగ** - నొవ్వంగ = నొప్పెట్టేలా; **హరికీర్తినుడువఁడేని** - హరి = విష్ణువుయొక్క; కీర్తి = కీర్తిని; ఉడువఁడు = కీర్తించడు; ఏని = ఐతే; **దయయు** - దయయు = దయ మఱియు; **సత్యంబు** - సత్యంబు = సత్యములు; **లోనుగాఁదలఁపఁడేనిఁగలుగనేటికిఁదల్లుల** - లోనుగాన్ = కలుగునట్లు; తలఁపఁడేనిన్ = ఎంచకపోతే; కలుగన్ = పుట్టుట; ఏటి = ఎందుల; కిన్ = కు; తల్లుల = వారి తల్లుల యొక్క; **కడుపుఁజేటు** - కడుపు = కడుపు; చేటు = చెడపుటకా.

1-15-వ. | **అని** - అని = అని పలికి; **మఱియు** - మఱియున్ = ఇంకా; **మదీయపూర్వజన్మసహస్రసంచిత తపః ఫలంబున** - మదీయ = నాయొక్క; పూర్వ = క్రితపు; జన్మ = జన్మలు; సహస్ర = వేలకొలదుల లోను; సంచిత = సంపాదించిన; తపః = తపస్సుల యొక్క; ఫలంబున = ఫలితము వలనను; **శ్రీమన్నారాయణకథాప్రపంచవిరచనాకుతూహలుండనై** - శ్రీమన్ = శోభనకరమైన; నారాయణ = హరియొక్క; కథా = కథల; ప్రపంచ = మొత్తం సమూహాన్ని; విరచనా = రచించాలనే; కుతూహలుండను = బలీయమైన కోరికగల వాడను; ఐ = అయ్యి; **యొక్క** - ఒక్క = ఒక; **రాకానిశాకాలంబున** - రాకా = పౌర్ణమి నాటి; నిశా = రాత్రి; కాలంబున = కాలంలో; **సోమోపరాగంబు** - సోమ = చంద్ర; ఉపరాగంబు = గ్రహణము; **రాకఁగని** - రాకన్ = వస్తుందని; కని = తెలిసికొని; **సజ్జనానుమతంబుననభ్రంకషశుభ్రసముత్తుంగభంగ** - సజ్జన = సజ్జనుల; అనుమతంబున = అనుమతితో; అభ్రంకష = ఆకాశామును; కష = ఒరసుకనేలా; శుభ్ర = శుభ్రమైన; సముత్తుంగ = పెద్ద; భంగ = అలలు కలది; **యగు** - అగు = అగు; **గంగకుంజని** - గంగ = గంగానది; కున్ = కి; చని = వెళ్ళి; **క్రుంకులిడి** - క్రుంకులు = మునుగుటలు - స్నానము; ఇడి = చేసి; **వెడలి** - వెడలి = బయటకువచ్చి; **మహనీయమంజులపులినతలంబున** - మహనీయ = గొప్పదైన; మంజుల = మనోహరమైన; పులిన = ఇసుకతిన్నెల; తలంబున = గట్టుమీద; **మహేశ్వరధ్యానంబుసేయుచుఁగించిదున్మీలితలోచనుండనై** - మహేశ్వర = శివుని; ధ్యానంబు = ధ్యానం; సేయుచున్ = చేస్తూ; కించిత్ = కొంచము; ఉన్మీలిత = తెరచిన; లోచనుండను = కన్నులుగలవాడను; ఐ = అయ్యి; **యున్నయెడ** - ఉన్న = ఉన్నటువంటి; ఎడ = సమయములో.

1-16-సీ. | **మెఱుఁగు** - మెఱుఁగు = మెఱుపుతీగ; **చెంగటనున్న** - చెంగటన్ = ప్రక్కన; ఉన్న = ఉన్నటువంటి; **మేఘంబుకైవడినువిద** - మేఘంబు = మబ్బుల; కైవడిన్ = విధంగా; ఉవిద = స్త్రీ (భార్య) / లక్ష్మి; **చెంగటనుండనొప్పువాఁడు** - చెంగట = దగ్గఱ; ఉండన్ = ఉండగా; ఒప్పు = చక్కగ యండెడి; వాడు = వాడు; **చంద్రమండలసుధాసారంబు** - చంద్ర = చంద్ర; మండల = బింబపు; సుధా = వెన్నెల; సారంబు = వెలుగు; పోలిక = వలె; **ముఖమునఁజిఱునవ్వు** - ముఖమున = ముఖములో; చిఱునవ్వు = చిఱునవ్వు; **మొలచువాఁడు** - మొలచు = వెలయు - ప్రకాశించు ; వాఁడు = వాడు; **వల్లీయుతతమాలవసుమతీజము** - వల్లీయుత = పూలతీగతోకూడిన; తమాల = గానుగు; వసుమతీ = భూమిని; జము = పుట్టినది - చెట్టు; **భంగిఁబలువిల్లు** - భంగిన్ = వలె; పలు = బలిష్టమైన; విల్లు = విల్లు; **మూఁపునఁబరఁగువాఁడు** - మూఁపునన్ = భుజమున; పరఁగు = ప్రవర్తిల్లే; వాఁడు = వాడు; **నీలనగాగ్రసన్నిహితభానునిభంగి** - నీల = నీల; నగ = గిరి; అగ్ర = శిఖరము; సన్నిహిత = సమీపంగానున్న; భానుని = సూర్యుడి; భంగిన్ = లాగ; **ఘనకిరీటముదలఁగలుగువాఁడు** - ఘన = గొప్ప; కిరీటము = కిరీటము; తలన్ = తలపైన; కలుగు = కల; వాఁడు = వాడు;

1-16.1-ఆ. | **పుండరీకయుగముఁబోలు** - పుండరీక = పద్మముల; యుగము = జంట; పోలు = వంటి; **కన్నులవాఁడు** - కన్నుల = కళ్ళుకల; వాఁడు = వాడు; **వెడఁదయురమువాఁడు** - వెడఁద = విశాలమైన; ఉరము = వక్షముగల; వాఁడు = వాడు; **విపులభద్రమూర్తివాఁడు** - విపుల = విస్తారమైన; భద్ర = శుభలక్షణముల; మూర్తి = ఆకారముగల; వాఁడు = వాడు; **రాజముఖ్యుఁడొక్కరుఁడు** - రాజ = రాజులలో; ముఖ్యుఁడు = ముఖ్యమైనవాడు;

ఒక్కరుఁడు = ఒకడు; నాకన్నుఁగవకునెదురఁగానఁబడియె - నా = నాయొక్క; కన్నున్ = కళ్ళ; గవ = జంట; కున్ = కు; ఎదురన్ = ఎదురగ; కానఁబడియె = సాక్షత్కరించెను;

1-17-వ. | ఏనునా - ఏను = నేను; ఆ = ఆయొక్క; రాజశేఖరుందేఱిచూచి - రాజ = రాజులలో; శేఖరున్ = శ్రేష్ఠుని - మహారాజుని; తేఱి = తేరిపార; చూచి = చూచి; భాషింప - భాషింప = మాట్లాడుటకు; యత్నంబుసేయుచునెడనతఁడుదా - యత్నంబు = ప్రయత్నం; సేయు = చేస్తున్న; ఎడ = సమయంలో; అతఁడు = అతడు; తాన్ = తను; రామభద్రుండ - రామభద్రుండ = రామభద్రుండననియు; మన్నామాంకితంబుగా - మన్ = నాయొక్క; నామ = పేరునకు; అంకితంబుగా = అంకితముగా; శ్రీమహాభాగవతంబుఁదెనుంగుసేయుము - శ్రీ = శ్రీ; మహా = మహా; భాగవతంబున్ = భాగవతమును; తెనుంగు = తెలుగులోకి (అనువాదము); సేయుము = చేయయు; నీకు - నీకు = నీకు; భవబంధంబులుదెగునని - భవ = సంసార వలన; బంధంబులు = బంధనములు; తెగును = తెగుతాయి; అని = అని; యానతిచ్చి - ఆనతి = ఆజ్ఞ; ఇచ్చి = వేసి; తిరోహితుండయిన - తిరోహితుండు = మాయము; అయిన = అవ్వగా; సమున్మీలితనయనుండనై - సమున్మీలిత = బాగాతెరచిన; నయనుండను = కళ్ళుగలవాడను; ఐ = అయ్యి; వెఱఁగుపడి - వెఱఁగున్ = ఆశ్చర్యములో; పడి = పడి; చిత్తంబున - చిత్తంబున = మనస్సులో.

1-18-క. | పలికెడిది - పలికెడిది = పలుకునది; భాగవతమఁట - భాగవతము = భాగవతము; అఁట = అట; పలికించెడివాడు - పలికించెడి = పలికించెడి; వాడు = వాడు; రామభద్రుండఁట - రామభద్రుండు = రాముడు; అఁట = అట; నేఁబలికిన - నేన్ = నేను; పలికిన = పలికినట్లయిన; భవహరమగునఁట - భవ = సంసార బంధనములు; హరము = తొలగుట; అగునఁట = అవుతుందట; పలికెద - పలికెద = (అందుకే) పలుకుదును; వేఱొండు - వేఱొండు = ఇంకొక; గాథబలుకఁగనేలా - గాథ = కథ; పలుకఁగన్ = పలకటం; ఏలా = ఎందుకు.

1-19-ఆ. | భాగవతముదెలిసి - భాగవతము = భాగవతమును; తెలిసి = తెలుసుకొని; పలుకుట - పలుకుట = పలుకుట; చిత్రంబు - చిత్రంబు = చిత్రమైనది; శూలికైనఁదమ్మిచూలికైన - శూలి = శూలధారి శివుని; కిన్ = కి; ఐనన్ = ఐనప్పటికి; తమ్మి = పద్మము బొడ్డులో; చూలి = పుట్టినవాని; కిన్ = కి; ఐనన్ = ఐనప్పటికి; విబుధ - విబుధ = విశేషమైన జ్ఞానముగల; జనులవలన - జనుల = జనుల; వలనన్ = వలన; విన్నంత - విన్న = వినిన; అంత = అంత; కన్నంత - కన్న = చూసిన; అంత = అంత; దెలియవచ్చినంతదేటపఱతు - తెలియ = తెలిసి; వచ్చిన = వచ్చిన; అంత = అంత; తేట = తెలిసేలా; పఱతు = చేస్తాను.

1-20-క. | కొందఱకుఁదెనుఁగు - కొందఱు = కొంతమంది; కున్ = కి; తెనుఁగు = తెలుగు {తెనుగు గుణమగు - తెలుగు(దేశీయ) పదాల ప్రయోగం ఎక్కువుంటే నచ్చును }; గుణమగుఁగొందఱకును - గుణము = బాగుగ; అగున్ = ఉండును; కొందఱకును = కొంతమందికి; సంస్కృతంబు - సంస్కృతంబు = సంస్కృతము {సంస్కృతంబు గుణమగు - సంస్కృతమూలపదాల ప్రయోగం ఎక్కువుంటే నచ్చును }; గుణమగు - గుణము = బాగుగ; అగున్ = ఉండును; రెండుంగొందఱికి - రెండున్ = రెండూ; కొందఱి = కొంతమంది; కిన్ = కి; గుణములగు - గుణములు = బాగుగ

ఉండుటలు; అగు = అగు; నేనందఱ - నేన్ = నేను; అందఱ = అందర్ని; మెప్పింతుఁగృతులనయ్యె - మెప్పింతు = మెప్పిస్తాను; కృతులన్ = రచనలలో; అయ్యె = ఆయా; యెడలన్ - ఎడలన్ = సందర్భానుసారంగా.

1-21-మ. | ఒనరన్ - ఒనరన్ = (రచనలు) చేసేటప్పుడు; నన్నయతిక్కనాదికవులీ - నన్నయ = నన్నయ; తిక్కన = తిక్కన; ఆది = మొదలైన; కవులు = కవులు; ఈ = ఈ; యుర్విం బురాణావళుల్ - ఉర్విన్ = భూమ్మీద; పురాణ = పురాణ {పురాణలక్షణములు - సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరితము}; ఆవళుల్ = సమూహములు; తెనుఁగుంజేయుచు - తెనుఁగు = ఆంధ్రీకరణ; చేయుచున్ = చేస్తూ; మత్పురాకృతశుభాధిక్యంబుదానెట్టిదో - మత్ = నాయొక్క; పురా = పూర్వ జన్మలలో; కృత = చేసిన; శుభ = పుణ్యపు; అధిక్యంబు = గొప్పతనం; తాన్ = అది; ఎట్టిదో = ఎలాంటిదో కాని; తెనుఁగుంజేయరు - తెనుఁగు = ఆంధ్రీకరణ; చేయరు = చేయలేదు; మున్ను - మున్ను = ఇంతకు ముందుగ; భాగవతమున్ - భాగవతమున్ = భాగవతాన్ని; దీనిందెనింగించి - దీనిన్ = దీనిని; తెనింగించి = ఆంధ్రీకరించి; నా = నాయొక్క; జననంబున్ - జననంబున్ = జన్మని; సఫలంబుఁజేసెదఁబునర్జన్మంబు - సఫలంబు = సార్థకము; చేసెదన్ = చేసుకుంటాను; పునః = పునః; జన్మంబున్ = జన్మమును; లేకుండఁగన్ = లేకుండే లాగ.

1-22-మ. | లలితస్కంధము - లలిత = చక్కని / అందమైన; స్కంధము = మానుతో / స్కంధములతో; కృష్ణమూలము - కృష్ణ = నల్లని / కృష్ణునికథలు; మూలము = వేళ్ళుతో / మూలాధారముగ; శుకాలాపాభిరామంబు - శుక = చిలుకల / శుకయోగి; ఆలాప = పలుకులతో / పలుకులచే; అభిరామంబు = రమణీయంగా / మిక్కిలి శోభాకరమై; మంజులతాశోభితమున్ - మంజులత = అందమైన పూల తీగలతో / మనోహరమైన వాక్కులతో ; శోభితమున్ = అలంకరిపబడుతో / అలరారుతో; సువర్ణసుమనస్సుజ్ఞేయమున్ - సువర్ణ = మంచి రంగులుగల / మంచి అక్షర ప్రయోగాలు కలిగి ; సుమనస్ = మంచి పువ్వులుతో / మంచి మనసున్నవారికి; సుజ్ఞేయమున్ = చక్కగ కనిపిస్తున్న / చక్కగ తెలిసేలాగ; సుందరోజ్జ్వలవృత్తంబు - సుందర = అందంగా / అందమైన; ఉజ్జ్వల = బాగా పెరిగిన / విలాసవంతమైన; వృత్తంబున్ = గుండ్రముగానున్న / వృత్తములతోను; మహాఫలంబు - మహా = పెద్ద / గొప్ప; ఫలంబు = పళ్ళుతో / ఫలితాన్నిచ్చేలాగను; విమలవ్యాసాలవాలంబునై - విమల = విస్తారమైన / నిర్మలమూర్తియైన; వ్యాసా = చుట్టుకొలతగల / వ్యాసుడనే; అలవాలంబున్ = పాదుతో ఉన్నది/ పునాది కలిగినది; ఐ = అయ్యి; వెలయున్ - వెలయున్ = రూపుకట్టి యున్నది / రూపొంది యున్నది; భాగవతాఖ్యకల్పతరువుర్విన్ - భాగవత = భాగవతమనే; ఆఖ్య = పేరుగల; కల్పతరువు = కల్పతరువు; ఉర్విన్ = భూమిమీద / లోకంలో; సద్ద్విజశ్రేయమై - సద్ద్విజ = చక్కటి పిట్టలుకు / సజ్జనులు మరియు ద్విజులుకు ; శ్రేయము = మేలుకూర్చునది / శ్రేయస్కరము; ఐ = అయ్యి.

1-23-వ. | ఇట్లు - ఇట్లు = ఈ విధంగా; భాసిల్లెడు - భాసిల్లెడు = ప్రకాశించే; శ్రీమహాభాగవతపురాణ పారిజాత పాదప సమాశ్రయంబునను - శ్రీ = శుభప్రదమైన; మహా = గొప్ప; భాగవత = భగవంతుని గురించిన; పురాణ = పురాణమనే; పారిజాత = పారిజాత; పాదప = వృక్షమును; సమ = చక్కగా; ఆశ్రయంబునన్ = ఆశ్రయించుట వలనను; హరికరుణావిశేషంబుననుగృతార్థత్వంబు - హరి = విష్ణుని; కరుణా = దయయొక్క; విశేషంబునను =

విశిష్టత్వంవలనను; కృతార్థత్వంబు = ప్రయోజనకరమైనది; **సిద్ధించెనని** - సిద్ధించెనని = సిద్ధించిందని; **బుద్ధినెఱింగి** - బుద్ధిని = బుద్ధియందు; ఎఱింగి = గ్రహించి; **లేచి** - లేచి = లేచి (ధ్యానస్థానంనుంచి); **మరలి** - మరలి = వెనుకకు వచ్చి; **కొన్ని** - కొన్ని = కొన్ని; **దినంబులకు నేకశిలానగరంబునకుం జనుదెంచి** - దినంబుల = రోజుల; కున్ = కు; ఏకశిలానగరంబున = ఏకశిలానగరాని; కున్ = కి; చనుదెంచి = చేరి; **యందు** - అందున్ = అందు; **గురు** - గురు = గురువులు; **వృద్ధ** - వృద్ధ = పెద్దలు; **బుధ** - బుధ = జ్ఞానవంతులు; **బంధుజనానుజ్ఞాతుండనై** - బంధు = బంధువులు; జన = ఐన జనులచే; అనుజ్ఞాతుండన్ = అనుమతి పొందినవాడిని; ఐ = అయ్యి.

1-24-సీ. | **కౌండిన్యగోత్రసంకలితుఁడాపస్తంభసూత్రుండు** - కౌండిన్య = కౌండిన్యస; గోత్ర = గోత్రంలో; సంకలితుఁడు = ఆవిర్భవించినవాడు; ఆపస్తంభ = ఆపస్తంభ; సూత్రుండు = సూత్రానుయాయి; **పుణ్యుండు** - పుణ్యుండు = పుణ్యాత్ముడు; **సుభగుఁడైన** - సుభగుఁడు = సౌభాగ్యసంపన్నుడు; ఐన = ఐనటువంటి; **భీమనమంత్రికిఁ బ్రియపుత్త్రుఁడన్నయ** - భీమనమంత్రి = భీమనమంత్రి; కిన్ = కి; ప్రియ = ప్రియమైన; పుత్త్రుఁడు = కొడుకు; అన్నయ = అన్నయ; **కలకంఠి** - కలకంఠి = మంచి వాక్కు ఉన్నామె; **తద్భార్య** - తత్ = అతని; భార్య = భార్య; గౌరమాంబ = గౌరమాంబ; **కమలాప్తువరమునఁగనియె** - కమల = పద్మముల; ఆప్తు = బంధువు - సూర్యుని; వరమున = వరమువలన; కనియె = కనినది; **సోమనమంత్రి** - సోమనమంత్రిన్ = సోమనమంత్రిని; **వల్లభ** - వల్లభ = (అతని) భార్య; **మల్లమ** - మల్లమ = మల్లమ; **వారితనయుఁడెల్లన** - వారి = వారి; తనయుఁడు = కొడుకు; ఎల్లన = ఎల్లన; **యతనికినిల్లాలు** - అతని = అతని; కిన్ = కి; ఇల్లాలు = భార్య; మాచమ = మాచమ; **వారిపుత్త్రుఁడు** - వారి = వారి; పుత్త్రుఁడు = కొడుకు; **వంశవర్ధనుండు** - వంశ = వంశమును; వర్ధనుండు = ఉద్ధరించినవాడు;

1-24.1-ఆ. | **లలితమూర్తి** - లలిత = అందమైన; మూర్తి = రూపుగలవాడు; **బహుకళానిధి** - బహు = అనేక; కళా = కళల; నిధి = సంపన్నుడు; కేతన = కేతన; **దానమాననీతిధనుఁడు** - దాన = దానగుణము; మాన = మన్నింపదగిన గుణము; నీతి = నీతితో కూడిన ప్రవర్తన; ధనుఁడు = ధనముగాకలవాడు; **ఘనుఁడుదనకు** - ఘనుఁడు = గొప్పవాడు; తను = అతను; కున్ = కి; **లక్కమాంబ** - లక్కమాంబ = లక్కమాంబ; **ధర్మగేహినిగాఁగ** - ధర్మ = ధర్మబద్ధమైన; గేహిని = గృహిణి - భార్య; కాఁగ = అయ్యి యుండగా; **మనియె** - మనియె = జీవించెను; **శైవశాస్త్రమతముఁగనియె** - శైవశాస్త్ర = శైవమును; మతమున్ = మతముగా; కనియెన్ = స్వీకరించినాడు.

1-25-క. | **నడవదు** - నడవదు = వెళ్ళదు; **నిలయము** - నిలయము = ఇల్లు; వెలువడి = విడిచి; **తడవదు** - తడవదు = తలపులోకి రానీయదు; **పరపురుషుగుణముఁదనపతినుడువుంగడవదు** - పర = పర; పురుషు = పురుషుల; గుణము = గుణములను; తన = తన; పతి = పతి; నుడువున్ = మాటను; గడవదు = దాటదు; **వితరణకరుణలు** - వితరణ = దాన గుణము; కరుణలు = జాలి గుణములను; **విడువదు** - విడువదు = విడిచి పెట్టదు; **లక్కాంబ విబుధవిసరమువొగడన్** - లక్కాంబ = లక్కాంబ; విబుధ = మంచి జ్ఞానుల; విసరము = సమూహము; ఒగడన్ = కీర్తించగ.

1-26-ఉ. | **మానినులీడుగారు** - మానినులు = మంచి మానముగల స్త్రీలు ; ఈడు = సాటి; కారు = రారు; **బహుమాననివారితదీనమానసగ్లానికి** - బహుమాన = తను చేసిన బహుమానములచే; నివారిత = తొలగింపబడిన; దీన = దీనులయొక్క; మానస = మనసులలోని; గ్లాని = దఃఖముగలామె; కిన్ = కి; **దానధర్మమతిగౌరవమంజులతాగభీరతాస్థానికి** - దాన = దాన; ధర్మ = ధర్మ; మతి = బుద్ధి; గౌరవ = గౌరవ; మంజులతా = మృదువైన; గభీరతా = గంభీరమైన ప్రవర్తనలకి; స్థాని = నిలయమైనామె; కిన్ = కి; **ముద్దుసానికి** - ముద్దు = మనోజ్ఞమైన; సాని = అధికురాలు; కిన్ = కి; **సదాశివపాదయుగార్చనానుకంపానయవాగ్భవానికిని** - సదా = ఎల్లప్పుడూ; శివ = శివునియొక్క; పాద = పాదముల; యుగ = ద్వయాన్ని; అర్చన = పూజించుటందు; అనుకంపా = ఇష్టమున్నామెకి; నయ = మృదు; వాక్ = సంభాషణలో; భవాని = పార్వతీదేవి లాంటి ఆమె; కిన్ = కి; **బమ్మెర** - బమ్మెర = బమ్మెర; కేసయ = కేసయగారి; **లక్కసానికిన్** - లక్కసాని = లక్కాంబ; కిన్ = కు.

1-27-క. | **ఆ మానినికింబుట్టితిమేమిరువురమగ్రజాతుఁడీశ్వరసేవాకాముఁడు** - ఆ = అటువంటి; మానిని = మంచి మానము గలామె; కిన్ = కి; పుట్టితిమి = పుట్టితిమి; మేము = మేము; ఇరువురము = ఇద్దరము; అగ్ర = ముందు; జాతుడు = పుట్టినవాడు - అన్న; ఈశ్వర = శివ; సేవా = పూజయందు; కాముఁడు = కోరికగలవాడైన; **తిప్పన** - తిప్పన = తిప్పన; **పోతననామవ్యక్తుండ** - పోతన = పోతన అనే; నామ = పేరుతో; వ్యక్తుండ = తెలియబడేవాడిని; **సాధునయయుక్తుండన్** - సాధు = మంచితనం; నయ = నీతి; ఉక్తుండన్ = ఉన్నవాడిని.

1-28-వ. | **అయిన** - అయిన = ఐనటువంటి; **నేను** - నేను = నేను; **నా** - నా = నాయొక్క; **చిత్తంబున** - చిత్తంబున = మనసులో; **శ్రీరామచంద్రునిసన్నిధానంబుగల్పించుకొని** - శ్రీ = శ్రీ; రామచంద్రుని = రామచంద్రుని; సన్నిధానంబు = సాన్నిధ్యము; కల్పించుకొని = కల్పించుకొని;

1-29-ఉ. | **హారికి** - హారి = మనోహరమైన రూపముగలవాని; కిన్ = కి; **నందగోకులవిహారికిఁజక్రసమీరదైత్యసంహారికి** - నంద = నందుని; గోకుల = గోకులములో; విహారి = విహరించువాని; కిన్ = కి; చక్ర = చక్రము వలె తిరుగు; సమీర = గాలి - సుడిగాలి రూపధారియైన; దైత్య = రాక్షసుని - తృణావర్తుని; సంహారి = సంహరించినవాని; కిన్ = కి; **భక్తదుఃఖపరిహారికి** - భక్త = భక్తులయొక్క; దుఃఖ = దుఃఖమును; పరిహారి = తీసివేయువాని; కిన్ = కి; **గోపనితంబినీమనోహారికి** - గోప = గోపాల వంశములో పుట్టి; నితంబినీ = స్త్రీల యొక్క {నితంబిని - గొప్ప పిరుదులు గలవారు}; మనస్ = మనసులని; హారి = గెలిచినవాని; కిన్ = కి; **దుష్టసంపదపహారికి** - దుష్ట = దుష్టుల; సంపద = సంపదను; పహారి = అపహరించువాని; కిన్ = కి; **ఘోషకుటీపయోఘృతాహారికి** - ఘోష = గొల్లల; కుటీ = ఇళ్ళలోని; పయః = పాలు; ఘృత = పెరుగు; ఆహారి = తినేవాని; కిన్ = కి; **బాలకగ్రహమహాసురదుర్వనితాప్రహారికిన్** - బాలక = పిల్లలను; గ్రహ = పట్టుకొనే; మహా = మహా; అసుర = రాక్షసియైన; దుర్ = చెడ్డ; వనితా = స్త్రీని - పూతనని; ప్రహారి = చంపినవాని; కిన్ = కి.

1-30-ఉ. | **శీలికి** - శీలి = శీలము కలవాని; కిన్ = కి; **నీతిశాలికి** - నీతిశాలి = నీతి స్వభావము గలవాని; కిన్ = కి; **వశీకృతశూలికి** - వశీకృత = వశపఱచుకోబడిన; శూలి = శివుడు గలవాని; కిన్ = కి; **బాణహస్తనిర్మూలికి** - బాణ =

బాణాసురుని; హస్త = చేతులను; నిర్మూలి = నిర్మూలించినవాని; కిన్ = కి; **ఘోరనీరదవిముక్తశిలాహతగోపగోపికాపాలికి** - ఘోర = భయంకరమైన; నీరద = మేఘములనుండి; విముక్త = వర్షించిన; శిలా = రాళ్ళచే; హత = కొట్టబడిన; గోప = గోపాలుర; గోపికా = గోపికల; పాలి = పరిపాలకుని; కిన్ = కి; **వర్ణధర్మపరిపాలికినర్జునభూజయుగ్మసంచాలికి** - వర్ణ = వర్ణములను {చతుర్వర్ణములు - బ్రాహ్మణ , క్షత్రియ, వైశ్య, శూద్ర,}; ధర్మ = ధర్మమములను {ధర్మ - వేదధర్మములను}; పరిపాలి = పరిపాలించేవాని; కిన్ = కి; అర్జున = మద్ది; భూజ = చెట్ల; యుగ్మ = జంటను; సంచాలి = కదిలించినవాని; కిన్ = కి; **మాలికిన్** - మాలి = మాలలు ధరించిన వాని; కిన్ = కి; **విపులచక్రనిరుద్ధమరీచిమాలికిన్** - విపుల = పెద్దదైన; చక్ర = చక్రముచే; నిరుద్ధ = అడ్డగింపబడ్డ; మరీచి = సూర్యకిరణములనే; మాలి = మాలికలకి కారణభూతి; కిన్ = కి.

1-31-ఉ. | **క్షంతకుఁగాళియోరగవిశాలఫణావళినర్తనక్రియారంతకునుల్లసన్మగధరాజచతుర్విధఘోరవాహినీ** - క్షంత = క్షమించు వాని; కున్ = కి; కాళియ = కాళీయుడు అను; ఉరగ = పాము యొక్క; విశాల = పెద్ద; ఫణా = పడగల; వళి = సమూహమందు; నర్తన = నాట్యము; క్రియా = చేయుటలో; రంత = క్రీడించే వాని; కున్ = కి; ఉల్లసన్ = ఉల్లాసము చెందిన; మగధ = మగధకు; రాజ = రాజు యొక్క - జరాసంధుని ; చతుర్ = నాలుగు; విధ = అంగములతో - చతురంగబలాలతో {చతురంగబలములు - రథ , గజ, హయ, కాల్బలములు.}; ఘోర = భయంకరమైన; వాహినీ = సేనావాహినిని; **హంతకునింద్రనందననియంతకు** - హంత = చంపినవాని; కున్ = కి; ఇంద్ర = ఇంద్రుని; నందన = కుమారుడైన అర్జునుని; నియంత = నడిపించేవాడి; కున్ = కి; **సర్వచరాచరావళీమంతకు** - సర్వ = సకల; చర = కదల గలవాటి; అచరా = కదల లేనివాటి; వళీ = జగత్తు యొక్క {వళీ - సమూహము, జగత్తు}; మంత = రక్షకుని; కున్ = కి; **నిర్జితేంద్రియసమంచితభక్తజనానుగంతకున్** - నిర్జిత = జయించిన; ఇంద్రియ = ఇంద్రియములు కల; సమ = బాగుగా; అంచిత = పూజించు; భక్త = భక్త; జన = జనులను; అను = అనుసరించి; గంత = నడచువాని; కున్ = కి.

1-32-ఉ. | **న్యాయికి** - న్యాయి = న్యాయమైనవాని; కిన్ = కి; **భూసురేంద్రమృతనందనదాయికి** - భూసుర = బ్రాహ్మణ; ఇంద్ర = శ్రేష్ఠుని; మృత = చనిపోయిన; నందన = పుత్రుని; దాయి = తెచ్చి ఇచ్చిన వాని ; కిన్ = కి; **రుక్మిణీమనస్స్థాయికి** - రుక్మిణీ = రుక్మిణీదేవి; మనస్ = మనసులో; స్థాయి = (స్థిరముగ) ఉండు వాని ; కిన్ = కి; **భూతసమ్మదవిధాయికి** - భూత = జీవులకు; సమ్మద = సంతోషము; విధాయి = కూర్చువాని; కిన్ = కి; **సాధుజనానురాగసంధాయికిఁబీతవస్త్రపరిధాయికిఁబద్మభవాండభాండనిర్మాయికి** - సాధు = మంచి; జన = వారియందు; అనురాగ = అనురాగమును; సంధాయి = కూర్చువాని; కిన్ = కి; పీత = పచ్చని పట్టు; వస్త్ర = వస్త్రములు; పరిధాయి = ధరించేవాని; కిన్ = కి; పద్మ = పద్మంలో; భవ = పుట్టిన వాడు - బ్రహ్మ; అండ = అండముల; భాండ = కోశము; నిర్మాయి = నిర్మించేవాని; కిన్ = కి; **గోపికానివహమందిరయాయికి** - గోపికా = గోపికల; నివహ = అందఱి; మందిర = ఇళ్ళకు; యాయి = వెళ్ళేవాని; కిన్ = కి; **శేషశాయికిన్** - శేషశాయి = శేషతల్పంపై శయనించేవాని; కిన్ = కి.

1-33-వ. | **సమర్పితంబుగా** - సమర్పితంబుగా = సమర్పిస్తూ; **నేనాంధ్రంబున** - నేను = నేను; ఆంధ్రంబున = తెలుగులో; **రచియింపంబూనిన** - రచియింపన్ = రచించుటకు; పూనిన = నిర్ణయం ధరించిన;

శ్రీమహాభాగవతపురాణంబునకుంగథాప్రారంభంబెట్టిదనిన - శ్రీ = శ్రీ; మహా = మహా; భాగవత = భాగవతము అనే; పురాణంబున = పురాణమున; కున్ = కు; కథా = కథ యొక్క; ప్రారంభంబు = మొదలు; ఎట్టిది = ఎలాంటిది; అనిన = అంటే;

1-34-సీ. | విశ్వజన్మస్థితివిలయంబులెవ్వానివలన నేర్పడుననువర్తనమునవ్యావర్తనమునఁగార్యములం దభిజ్ఞుఁడై - విశ్వ = విశ్వముల యొక్క; జన్మ = పుట్టుకలు; స్థితి = పాలించుటలు; విలయంబులు = నాశనములు; ఎవ్వాని = ఎవ్వని; వలనన్ = వలననైతే; ఏర్పడున్ = ఏర్పడుతాయో; అనువర్తనమున = అనుకూలంగా వర్తించుటలోను; వ్యావర్తనమున = వ్యతిరేకముగా వర్తించుటలోను; కార్యములు = వ్యవహారములు; అందున్ = లోను; అభిజ్ఞుఁడు = బాగా తెలిసినవాడు; ఐ = అయ్యి; తాన - తాన = తనే; రాజగుచుఁజిత్తమునఁజేసి - రాజు = పరిపాలించేవాడు; అగుచు = అయ్యి; చిత్తమున = మనసున; చేసి = సంకల్పించినంత మాత్రమున; వేదంబులజునకు - వేదంబులు = వేదములు; అజునకు = పుట్టుక లేనివాడైన బ్రహ్మకు {అజుడు - ఎవరిగర్భంలోను పుట్టుకలేనివాడు}; విదితముల్ గావించెనెవ్వఁడు - విదితములు = తెలియునట్లు; కావించెన్ = చేసినది; ఎవ్వఁడు = ఎవరో; బుధులు - బుధులు = జ్ఞానులు; మోహింతురెవ్వనికినెండమావుల నీటఁగాచాదులనన్యోన్యబుద్ధిదానడరునట్లు - మోహింతురు = మోహిస్తారో; ఎవ్వనికి = ఎవరినినో; ఎండమావుల = ఎండమావులలోని; నీటన్ = నీరు; కాచన్ = గాజు; ఆదులన్ = మొదలగు వానిలో వలె ; అన్యోన్య = ఒకదానిలోనింకోటి; బుద్ధి = ఉండినట్లు అనిపించుచు; తాన్ = అదే; అడరునట్లు = ప్రకాశించినట్లు;

1-34.1-ఆ. | త్రిగుణసృష్టి - త్రిగుణసృష్టి = త్రిగుణాత్మక సృష్టి; యెందు - ఎందున్ = ఎందులోనైతే; దీపించి - దీపించి = కనిపించుతూ; సత్యము = నిజము; భంగిఁదోఁచు - భంగిన్ = వలె; తోఁచున్ = అనిపించునో; స్వప్రభానిరస్తకుహకుఁడెవ్వఁడతనిఁగోరి - స్వ = తన; ప్రభా = ప్రభావముచే; నిరస్త = తొలగింపడిన; కుహకుఁడు = మాయ కలవాడు; ఎవ్వఁడు = ఎవ్వడో; అతనిన్ = అతనిని; కోరి = కోరి; చింతించెదననఘు - చింతించెదన్ = ప్రార్థింతును; అనఘున్ = పాప మంటని వానిని; సత్యుఁబరునినను దినంబు - సత్యున్ = సత్యమైన వానిని; పరునిన్ = అందటికి పై నున్న వానిని; అనుదినంబు = ప్రతిరోజు.

1-35-వ. | ఇట్లు - ఇట్లు = ఈవిధంగా; సత్యంపరంధీమహి యను - సత్యంపరంధీమహి = సత్యంపరంధీమహి {సత్యంపరంధీమహి - జ్ఞాని సత్యమే ఉత్కృష్ట మైనది}; అను = అని పలికే; గాయత్రీప్రారంభమున - గాయత్రీ = గాయత్రీ మంత్రము యొక్క; ప్రారంభమున = మూలములో; గాయత్రీనామబ్రహ్మస్వరూపంబై - గాయత్రీ = గాయత్రి అను; నామ = పేరుగల; బ్రహ్మ = సర్వాంతర్యామి యొక్క; స్వరూపంబు = స్వరూపము; ఐ = అయ్యి; మత్స్యపురాణంబులోన - మత్స్యపురాణంబు = మత్యపురాణము; లోనన్ = లోనున్న; గాయత్రినధికరించి - గాయత్రిని = గాయత్రిని; అధికరించి = అధిగమించి; ధర్మవిస్తరంబును - ధర్మ = ధర్మముయొక్క; విస్తరంబును = విస్తారమైన వివరణను; వృత్రాసురవధంబునునెందుఁజెప్పంబడునదియ - వృత్రాసుర = వృతుడు; అసుర = అసురుని; వధంబును = సంహారమును; ఎందున్ = ఎందులోనైతే; చెప్పంబడున్ = చెప్పబడుతుందో; అదియ = అదే; భాగవతంబని - భాగవతంబు = భాగవతము; అని = అని; పలుకుటంజేసి - పలుకుటన్ = పలుకుటను; చేసి = చేసి;

యూ - ఈ = ఈ; పురాణంబు - పురాణంబు = పురాణము; శ్రీమహాభాగవతంబననొప్పుచుండు - శ్రీ = శ్రీ; మహా = గొప్ప; భాగవతంబు = భాగవతము; అనన్ = అనుటకు; ఒప్పుచు = తగి; ఉండున్ = ఉండును;

1-36-సీ. | శ్రీమంతమై - శ్రీమంతము = శుభకరము; ఐ = అయ్యి; మునిశ్రేష్ఠకృతంబైన - ముని = మునులలో; శ్రేష్ఠ = శ్రేష్ఠునిచే - వ్యాసునిచేత; కృతంబు = రచింపబడినది; ఐన = అయినట్టి; భాగవతంబు - భాగవతంబు = భాగవతము; సద్భక్తితోడ - సద్భక్తి = మంచిభక్తి; తోడన్ = తో; వినఁగోరువారల - వినన్ = వినుటను; కోరువారల = కోరేవారి; విమలచిత్తంబులఁజెచ్చెరనీశుండు - విమల = నిర్మలమైన; చిత్తంబులన్ = మనస్సులలో; చెచ్చెరన్ = తొందరగా; ఈశుండు = జీవులలోనున్న ఈశ్వరుడు; చిక్కుఁగాక - చిక్కున్ = దొరకును; కాక = అంతేకాని; యితరశాస్త్రంబులనీశుండు - ఇతర = ఇతర; శాస్త్రంబులన్ = శాస్త్రములకు; ఈశుండు = ఈశ్వరుడు; చిక్కునే = దొరుకుతాడా; మంచివారలకు - మంచివారల = మంచి వాళ్ళ; కున్ = కును; నిర్మత్సరులకుఁగపట - నిర్మత్సరులు = మాత్సర్యం లేని వాళ్ళ; కున్ = కును; కపట = మాయ నుంచి; నిర్ముక్తులై - నిర్ముక్తులై = విడిపింప బడ్డవారై; ఐ = అయ్యి; కాంక్షసేయకయునుదగిలి - కాంక్ష = కోరుట; సేయకయును = చేయకుండక; తగిలి = తగిలి (భక్తికి); యుండుట - ఉండుటన్ = ఉండటమును; మహాతత్త్వబుద్ధిఁబరఁగనాధ్యాత్మికాదితాపత్రయంబునడఁచి - మహాతత్త్వ = మహత్త్వమైన అంతర్యామి యందు; బుద్ధిన్ = కుతూహలమున; పరఁగ = ప్రవర్తిల్లగ; ఆధ్యాత్మిక = ఆధ్యాత్మికము; ఆది = మొదలైన; తాపత్రయంబున్ = మూడు రకాలైన తాపములను {తాపత్రయంబు - (ఆధ్యాత్మిక , ఆధిభౌతిక , ఆధిదైవిక)}; అడఁచి = అణచి;

1-36.1-తే. | పరమార్థభూతమై - పరమార్థ = మోక్షము యొక్క; భూతము = రూపము; ఐ = అయ్యి; యధిక - అధిక = మిక్కిలి; సుఖదమై - సుఖదము = సుఖప్రదము; ఐ = అయ్యి; సమస్తంబుఁగాకయునయ్యునుండు - సమస్తంబున్ = సర్వమును; కాకయు = కాకుండాను; అయ్యున్ = అయ్యికూడా; ఉండు = ఉండే టటువంటి; వస్తువెఱుఁగంగఁదగు - వస్తువు = వస్తువు; ఎఱుఁగంగన్ = తెలిసికొనుటకు; తగు = వీలున్నది; భాగవతమునందు - భాగవతమున్ = భాగవతము; అందున్ = లో.

1-37-ఆ. | వేదకల్పవృక్షవిగళితమై - వేద = వేదము అను; కల్పవృక్ష = కల్పవృక్షము నుండి; విగళితము = జారినది; ఐ = అయ్యి; శుకముఖసుధాద్రవమున - శుక = శుకబ్రహ్మ / చిలుక; ముఖ = ముఖము అను / ముక్కు తగిలిన; సుధాద్రవమున = అమృతముతో / మంచి రసముతో; మొనసి = నిండినదై / రుచి కలదియై; యున్న - ఉన్న = ఉన్నటువంటి; భాగవతపురాణఫలరసాస్వాదనపదవిఁగనుఁడు - భాగవత = భగవత మని పేరు గల; పురాణ = పురాణము యొక్క / పురాణము అను; ఫల = ఫలితము యొక్క / పండు యొక్క; రస = భావమును / రసమును; ఆస్వాదన = ఆస్వాదించు; పదవిన్ = ఉన్నతమైన స్థితిని / మార్గాన్ని; కనుఁడు = కనుగొనుడు / చూడండి; రసికభావవిదులు - రసిక = రసికత్వ / రుచి యొక్క; భావ = భావవివరాలు / ప్రత్యేకత; విదులు = బాగా తెలిసిన వారు.

1-38-క. | **పుణ్యంబై** - పుణ్యంబు = పుణ్య తీర్థము; ఐ = అయ్యి; **మునివల్లభ** - ముని = మునులలో; వల్లభ = శ్రేష్ఠులచే; **గణ్యంబై** - గణ్యంబు = గొప్పదిగా గణింప బడునది; ఐ = అయ్యి; **కుసుమఫల నికాయోత్థితసాద్గుణ్యమయి** - కుసుమ = పుష్పాల; ఫల = ఫలాలను; నికాయ = సమూహముల వలన; ఉత్థిత = ఉద్భవించిన; సాద్గుణ్యము = మంచి గుణాలు కలిగినది ; అయి = అయ్యి; **నైమిశాఖ్యారణ్యంబు** - నైమిశ = నైమిశమను; ఆఖ్య = పేరుగల; అరణ్యంబు = అరణ్యము; **నుతింపఁదగునరణ్యంబులలోన్** - నుతింపన్ = పొగడుటకు; తగున్ = తగును; అరణ్యంబుల = అరణ్యా లన్నిటి; లోన్ = లోను.

1-39-వ. | **మఱియును** - మఱియును = ఇంకనూ; **మధువైరిమందిరంబునుంబోలె** - మధువైరి = మధు యనే రాక్షసుని శత్రువు / విష్ణువు; మందిరంబునున్ = మందిరమును; పోలెన్ = పోలి; **మాధవీమన్మథపాతంబై** - మాధవీ = పూలగురివింద చెట్లుతోను / లక్ష్మీతోను; మన్మథ = వెలగచెట్లుతోను / మన్మథుడుతోను; పాతంబు = అందంగా ఉన్నది; ఐ = అయ్యి; **బ్రహ్మగేహంబునుంబోలె** - బ్రహ్మ = బ్రహ్మ; గేహంబునున్ = గృహమును; పోలెన్ = పోలి; **శారదాన్వితంబై** - శారద = ఏడాకులఅరటిచెట్టుతోను / సరస్వతీదేవితోను; ఆన్వితంబు = కూడుకొన్నది; ఐ = అయ్యి; **నీలగళసభానికేతనంబునుంబోలె** - నీలగళ = నీలకంఠుడైనశివుని; సభా = సభా; నికేతనంబునున్ = మండపమును; పోలెన్ = పోలి; **వహ్నివరుణసమీరణ చంద్రరుద్రహైమవతీ కుబేరవృషభ గాలవ శాండిల్యపాశుపతజటిపటలమండితంబై** - వహ్ని = చిత్రమూలం / అగ్నిదేవుడు; వరుణ = ఉలిమిరి చెట్లు / వరుణదేవుడు; సమీరణ = మరువము / వాయుదేవుడు; చంద్ర = పెద్ద ఏలకి / చంద్రుడు; రుద్ర = రుద్రాక్ష / ఏకాదశరుద్రులు; హైమవతీ = కరకచెట్లు / పార్వతీదేవి; కుబేర = నందివృక్షాలు / కుబేరుడు; వృషభ = అడ్డసర / వృషభవాహనము; గాలవ = లొద్దుగచెట్లు / గాలవముని; శాండిల్య = మారేడుచెట్లు /శాండిల్యముని; పాశుపత = శ్రీవల్లీ / శివభక్తులు; జటి పటల = జువ్విచెట్లుతోను / ముని సమూహములతోను; మండితంబు = అలంకరింపబడినది; ఐ = అయ్యి; బలభేది = దేవేంద్రుని {బలభేది - బలుణ్ణి భేధించినవాడు , దేవేంద్రుడు}; **భవనంబునుంబోలెనైరావతామృతరంభాగణికాభిరామంబై** - భవనంబునున్ = భవనాన్ని; పోలెన్ = పోలి; ఐరావత = నారిజయొట్లు / స్వర్గంలోని ఐరావతము; అమృత = ఉసిరిక / అమృతము; రంభా = అరటియొట్లు / అప్సరసరంభ; గణిక = అడవిమొల్లలుతోను / దేవవేశ్యలుతోను; అభిరామంబు = మనోజ్ఞము; ఐ = అయ్యి; **మురాసురునిలయంబునుంబోలెనున్మత్తరాక్షసవంశసంకులంబై** - ముర = ముర; అసురు = అసురుని; నిలయంబునున్ = నిలయమును; పోలెన్ = పోలి; ఉన్మత్త = ఉమ్మెత్త / మదించిన; రాక్షస = బలురక్కెస / రాక్షసుల; వంశ = వెదురు / సమూహాలు; సంకులంబు = కలగలసినది; ఐ = అయ్యి; **ధనదాగారంబునుంబోలె** - ధనద = కుబేరుని {ధనదుడు - ధనానికి అధిపతియైన కుబేరుడు}; ఆగారంబునున్ = సౌధము; పోలెన్ = పోలి; **శంఖపద్మకుందముకుందసుందరంబై** - శంఖ = శంఖాలు / నవనిధులలోని శంఖము {నవనిధులు - పద్మము , మహాపద్మము, శంఖము, మకరము, కచ్ఛపము, ముకుందము, కుందము, నీలము, వరము}; పద్మ = పద్మపుష్పాలు / నవనిధులలోని పద్మము ; కుంద = మొల్లలు /నవనిధులలోని కుందము; ముకుంద = ఎర్రతామరలు తో / నవనిధులలోని ముకుందము తో ; సుందరంబు = అందమైనది; ఐ = అయ్యి; **రఘురాముయుద్ధంబునుంబోలె** - రఘు = రఘువంశోద్భవుడైన; రాము = శ్రీరాముని; యుద్ధంబునున్ = యద్ధమును; పోలెన్ = పోలి;

**నిరంతరశరానలశిఖాబహుళంబై** - నిరంతర = అంతరములేని; శర = తెల్లు / బాణ; అనలశిఖ = శక్రపుష్పి / అగ్నిజ్వాలలు; బహుళంబు = తఱచుగాఉన్నది; ఐ = అయ్యి; **పరశురాముభండనంబునుంబోలెనర్జునోద్భేదంబై** - పరశురాము = పరశురాముని; భండనంబునున్ = యుద్ధము; పోలెన్ = పోలి; అర్జునోద్భేదంబు = మద్ది అంకురాలు కలది / కార్తవీర్యార్జుని సంహారం కలది; ఐ = అయ్యి; **దానవసంగ్రామంబునుంబోలెనరిష్టజంభనికుంభశక్తియుక్తంబై** - దానవ = రాక్షసుల; సంగ్రామంబునున్ = యుద్ధమును; పోలెన్ = పోలి; అరిష్ట = వేపచెట్లు / అరిష్టాసురుడు; జంభ = నిమ్మచెట్లు / జంభాసురుడు; నికుంభ = దంతిచెట్లు / నికుంభాసురుడు; శక్తి = (యొక్క) బలముతో; యుక్తంబు = కూడినది; ఐ = అయ్యి; **కౌరవసంగరంబునుంబోలె** - కౌరవ = కౌరవ పాండవుల; సంగరంబునున్ = యుద్ధమును; పోలెన్ = పోలి; **ద్రోణార్జునకాంచనస్యందనకదంబసమేతంబై** - ద్రోణ = తుమ్మచెట్లు / ద్రోణుడు; అర్జున = మద్దిచెట్లు / అర్జునుడు; కాంచన = సంపెంగచెట్లు / బంగారు; స్యందన = నిమ్మిచెట్లు / రథాల; కదంబ = కడిమిచెట్లు / సమూహము; సమేతంబు = కలిసియన్నది; ఐ = అయ్యి; **కర్ణుకలహంబునుంబోలె** - కర్ణు = కర్ణుని; కలహంబునున్ = యుద్ధమును; పోలెన్ = పోలి; **మహోన్నతశల్యసహకారంబై** - మహోన్నత = చాలా ఎత్తైన / చాలా ఉన్నతమైన; శల్య = మంగచెట్లు / శల్యుని; సహకారంబు = మామిడిచెట్లు / కలదై సహాయము కలది ; ఐ = అయ్యి; **సముద్రసేతుబంధనంబునుంబోలె** - సముద్ర = సాగరము మీద; సేతు = వంతెన; బంధనంబునున్ = కట్టుటను; పోలెన్ = పోలి; **నలనీలపనసాద్యద్రిప్రదీపింతంబై** - నల = వట్టివేరు / నలుడనే వానరవీరుడు; నీల = నీలిచెట్లు / నీలుడనే వానరవీరుడు; పనస = పనసచెట్లు / పనసుడనే వానరవీరుడు; ఆది = మొదలైన; అద్రి = చెట్లతో / (వానరులనే) కొండలతో; ప్రదీపింతంబు = ప్రకాశిస్తున్నది; ఐ = అయ్యి; **భర్గుభజనంబునుంబోలె** - భర్గు = శివుని; భజనంబునున్ = భజనము; పోలెన్ = పోలి; **నానాశోకలేఖాఫలితంబై** - నానా = వివిధరకాలైన / వివిధములైన; అశోక = అశోకచెట్లు / శుభ; లేఖా = పంక్తులకొద్దీ / పత్రికల; ఫలితంబు = వృక్షాలున్నదై / ఫలితాన్నిచ్చేది; ఐ = అయ్యి; **మరునికోదండంబునుంబోలెఁబున్నాగశిలీముఖభూషితంబై** - మరుని = మన్మథుని; కోదండంబునున్ = విల్లును; పోలెన్ = పోలి; పున్నాగ = సుర పొన్నలు / పున్నాగ పుష్పాల; శిలీముఖ = తుమ్మెదలతో / బాణాలతో; భూషితంబు = అలంకరింప బడినది; ఐ = అయ్యి; **నరసింహరూపంబునుంబోలెఁ గేసరకరజకాంతంబై** - నరసింహ = నరసింహుని; రూపంబునున్ = స్వరూపమును; పోలెన్ = పోలి; కేసర = పొన్నచెట్లు / జూలు; కరజ = కానుగచెట్లు / గోళ్ళు; కాంతంబు = తోవెలుగుతున్నది; ఐ = అయ్యి; **నాట్యరంగంబునుంబోలె** - నాట్య = నాట్య; రంగంబునున్ = రంగమును; పోలెన్ = పోలి; **నటనటీసుషిరాన్వితంబై** - నట = దుండిగచెట్లు / నటులు; నటీ = దొండచెట్లు / నటీమణులు; సుషిర = గువ్వగుతికచెట్లు / వాద్యవిశేషాలు; అన్వితంబు = తోకలగలిసియున్నది; ఐ = అయ్యి; **శైలజానిటలంబునుంబోలెఁజందనకర్పూరతిలకాలంకృతంబై** - శైలజా = పార్వతీదేవి; నిటలంబునున్ = నుదురును; పోలెన్ = పోలి; చందన = చందనవృక్షాలు / మంచిగంధము; కర్పూరతిలకా = కలిగొట్లు బొట్టుగచెట్లుతో / కర్పూరతిలకముతో; అలంకృతంబు = అలంకరింపబడినది; ఐ = అయ్యి; **వర్షాగమంబునుంబోలె నింద్రబాణాసన మేఘకరక కమనీయంబై** - వర్షాగమంబునున్ = వానరావటమును / వానాకాలము; పోలెన్ = పోలి; ఇంద్రబాణాసన = మరువం నల్లగోరింట పేగిస చెట్లు / ఇంద్రధనస్సు; మేఘ = తుంగముస్తెలు / మేఘాలు; కరక = దానిమ్మచెట్లు / వడగళ్లు; కమనీయంబు = తో చూడచక్కనిది; ఐ = అయ్యి; **నిగమంబునుంబోలె** - నిగమంబునున్ = వేదమును; పోలెన్ = పోలి; **గాయత్రీవిరాజితంబై** - గాయత్రీ = చండ్రచెట్లుతో / గాయత్రీ మంత్రంతో; విరాజితంబు = మంచి పంక్తులు కలది /

ప్రకాశిస్తున్నది; ఐ = అయ్యి; **మహాకావ్యంబునుంబోలె** - మహా = మహా; కావ్యంబునున్ = కావ్యమును; పోలెన్ = పోలి; **సరలమృదులతాకలితంబై** - సరల = తెల్లతెగడచెట్లు / సరళత్వము; మృదులతా = కోమలమైన తీగలుతో / సౌకుమార్యములు; కలితంబు = కలసియున్నది / ఎఱుగబడినది; ఐ = అయ్యి; **వినతానిలయంబునుంబోలె** - వినతానిలయంబునున్ = వినతా నిలయమును; పోలెన్ = పోలి; **సుపర్ణరుచిరంబై** - సుపర్ణ = సుందరమైన ఆకులుతో / గరుత్మంతుడుతో; రుచిరంబు = ఒప్పి యున్నది; ఐ = అయ్యి; **యమరావతీపురంబునుంబోలె** - అమరావతీ = అమరావతీ; పురంబునున్ = పురమును; **సుమనోలలితంబై** - పోలెన్ = పోలి; సుమనస్ = మంచి పుష్పాలతో / దేవతలతో {సుమనుస్ - మంచి మనసున్నవారు , దేవతలు}; లలితంబు = అందమైనది; ఐ = అయ్యి; **కైటభోద్యోగంబునుంబోలె** - కైటభ = కైటభుని; ఉద్యోగంబునున్ = కొలువును; పోలెన్ = పోలి; **మధుమానితంబై** - మధు = పూదేనెతో / మధుడనే రాక్షస వీరునితో; మానితంబు = మన్నింప దగినది; ఐ = అయ్యి; **పురుషోత్తమసేవనంబునుం బోలె నమృతఫలదంబై** - పురుషోత్తమసేవనంబును = హరి సేవను; పోలెన్ = పోలి; అమృత = తియ్యని / మోక్షమును; ఫలదంబు = పండ్లుకలది / ప్రసాదించేది; ఐ = అయ్యి; **ధనంజయసమీకంబునుం బోలె నభ్రంకషపరాగంబై** - ధనంజయ = అర్జునుని; సమీకంబునుం = యుద్ధమును; పోలెన్ = పోలి; అభ్రంకష = ఆకాశమంతా క్రమ్మిన / ఆకాశంనిండా క్రమ్మిన; పరాగంబు = పుప్పొడికలది / ధూళికలది; ఐ = అయ్యి; **వైకుంఠపురంబునుంబోలె** - వైకుంఠ = వైకుంఠ; పురంబునున్ = పురమును; పోలెన్ = పోలి; **హరిఖడ్గపుండరీకవిలసితంబై** - హరి = సింహము / విష్ణుమూర్తి; ఖడ్గ = ఖడ్గమృగము / (నందకము) ఖడ్గము {నందకము - విష్ణుమూర్తి ఖడ్గము పేరు }; పుండరీక = బెబ్బులుల / పండరీకుడుతో; విలసితంబు = క్రీడలుకలది / ప్రకాశిస్తున్నది; ఐ = అయ్యి; **నందఘోషంబునుంబోలెఁగృష్ణసారసుందరంబై** - నంద = నందుని; ఘోషంబునున్ = మందను; పోలెన్ = పోలి; కృష్ణసార = నల్లజింకలుతో / కృష్ణుని శక్తిసామర్థ్యముల వలన; సుందరంబు = చక్కనిది; ఐ = అయ్యి; **లంకానగరంబునుంబోలె** - లంకా = లంకా; నగరంబునున్ = నగరమును; పోలెన్ = పోలి; **రామమహిషీవంచకసమంచితంబై** - రామ = పెద్దదుప్పి / రాముని; మహిషీ = దున్నపోతు / భార్యని; వంచక = నక్క / వంచించినవాడైన రావణాసురుని; సమంచితంబు = కలిగినది; ఐ = అయ్యి; **సుగ్రీవసైన్యంబునుంబోలె** - సుగ్రీవ = సుగ్రీవుని; సైన్యంబునున్ = సైన్యమును; పోలెన్ = పోలి; **గజగవయశరభశోభితంబై** - గజ = ఏనుగులు / వానరవీరుడు గజుడు; గవయ = కురుఁబోతులు / వానరవీరుడు గవయడు; శరభ = శరభమృగము / వానరవీరుడు శరభుడు; శోభితంబు = ప్రకాశమైనది; ఐ = అయ్యి; **నారాయణస్థానంబునుంబోలె** - నారాయణ = విష్ణు; స్థానంబునున్ = లోకమును; పోలెన్ = పోలి; **నీలకంఠహంసకౌశికభరద్వాజతిత్తిరిభాసురంబై** - నీలకంఠ = నెమళ్ళు / నీలకంఠుడైన శివుడు; హంస = హంసలు / పరహంసలు; కౌశిక = గుడ్లగూబలు / కౌశికమహర్షి; భరద్వాజ = ఏంట్రితలు / భరద్వాజమహర్షి; తిత్తిరి = తీతువులు / తిత్తిరిమహర్షి; భాసురంబు = లతో ప్రకాశించుచున్నది; ఐ = అయ్యి; **మహాభారతంబునుంబోలెనేకచక్రబకకంకధార్తరాష్ట్రశకునినకులసంచారసమ్మిళితంబై** - మహాభారతంబునున్ = మహాభారతమును; పోలెన్ = పోలి; ఏకచక్ర = ముఖ్యమైన చక్రవాకపక్షులు / ఏకచక్రపురము; బక = కొంగ / బకాసురుడు {దార్తరాష్ట్ర - కాళ్ళు ముక్కు ఎఱ్ఱగాను మిగతా శరీరం తెల్లగా నుండే హంసలు }; కంక = రాబందులు / కంకుభట్టుగ పిలవబడ్డ ధర్మరాజు; ధార్తరాష్ట్ర = హంసలు / ధృరాష్ట్రుని కొడుకులైన కౌరవులు; శకుని = శకునిపక్షులు / శకుని; నకుల = ముంగిసలు / నకులుడు; సంచార = సంచారముతో; సమ్మిళితంబు = కలిసున్నది; ఐ = అయ్యి;

సూర్యరథంబునుంబోలెనురుతరప్రవాహంబై - సూర్య = సూర్యుని; రథంబును = రథమును; పోలెన్ = పోలి; ఉరుతర = మంచి / మేలుజాతి; ప్రవాహంబు = జలప్రవాహాలుకలది / గుఱ్ఱములుకలది; ఐ = అయ్యి; జలదకాలసంధ్యాముహూర్తంబునుంబోలె - జలదకాల = వానాకాలపు; సంధ్యా = సంధ్యా; ముహూర్తంబునున్ = సమయమును; పోలెన్ = పోలి; బహువితతజాతిసౌమనస్యంబై - బహువితత = మిక్కిలి / మిక్కిలి విశాలమైన; జాతిసౌమనస్యంబు = జాజిపూలు కలది / జాతీయ భావాలు కలది; ఐ = అయ్యి; యొప్పు - ఒప్పు = ఒప్పియున్నదైనట్టి; నైమిశారణ్యంబను - నైమిశ = నైమిశము అను పేరు కల ; అరణ్యంబు = అరణ్యము; అను = అను; శ్రీవిష్ణుక్షేత్రంబునందు - శ్రీ = శోభనకరమైన; విష్ణు = విష్ణుదేవుని; క్షేత్రంబున్ = క్షేత్రము; అందున్ = లో; శౌనకాది - శౌనక = శౌనకుడు; ఆది = మొదలైన; మహామునులు - మహా = గొప్ప; మునులు = మునులు; స్వర్లోకగీయమానుండగు - స్వర్గ = స్వర్గ; లోక = లోక; గీయమానుండు = వంద్యుండు; అగు = అయిన; హరింజేరుకొఱకు - హరిన్ = శ్రీహరిని; చేరు = చేరుట; కొఱకున్ = కోసము; సహస్రవర్షంబులనుష్ఠానకాలంబుగాఁగల - సహస్ర = వేయి; వర్షంబులు = సంవత్సరములు; అనుష్ఠాన = నిర్వహించవలసిన; కాలంబుగా = కాలముగా; కల = ఉన్నటువంటి; సత్రసంజ్ఞికంబైన - సత్ర = సత్ర; యాగంబుసేయుచుండిరందొక్క నాఁడు - సంజ్ఞికంబైన = అను పేరు గల; యాగంబు = యాగము; చేయుచున్ = చేయుచు; ఉండిరి = ఉన్నారు; అందున్ = ఆ యాగ కాలములో; ఒక్క = ఒక; నాడు = దినమున; వారలు - వారలు = వారు; రేపకడ - రేపకడ = తెల్లవారగానే; నిత్యనైమిత్తికహోమంబులాచరించి - నిత్య = నిత్యముచేయు; నైమిత్తిక = నిమిత్తికముగ చేయబడు; హోమంబులు = హోమములు; ఆచరించి = నిర్వహించి; సత్కృతుండై - సత్కృతుండు = సత్కరింప బడ్డవాడు; ఐ = అయ్యి; సుఖాసీనుండై యున్న - సుఖ = సుఖమైన; ఆసీనుండు = ఆసన మలంకరిచిన వాడు ; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నటువంటి; సూతుఁజూచి - సూతున్ = సూత మహర్షిని; చూచి = చూచిన వారలై.

1-40-క. | ఆ - ఆ = ఆ; తాపసులిట్లనిరి - తాపసులు = ఋషులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = అనిరి; వినీతున్ - వినీతున్ = విశిష్టమైన నీతిగల వానిని; విజ్ఞానఫణితనిఖిలపురాణవ్రాతున్ - విజ్ఞాన = విజ్ఞాన మయముగా; ఫణిత = చెప్పబడిన; నిఖిల = అన్ని; పురాణ = పురాణాలను; వ్రాతున్ = వ్రాసినవానిని; నుతహరిగుణసంఘాతున్ - నుత = స్తోత్రము చేయబడిన; హరి = విష్ణుని; గుణ = గుణముల; సంఘాతున్ = సమూహాలున్న వానిని; సూతున్ - సూతున్ = సూతుని; నితాంతకరుణోపేతున్ - నితాంత = మిక్కిలి; కరుణ = దయతో; ఉపేతున్ = కూడినవాని.

1-41-మ. | సమతందొల్లి - సమతన్ = సమబుద్ధితో; తొల్లి = ఇంతకు ముందు; పురాణపంక్తులితిహాసశ్రేణులున్ - పురాణ = పురాణముల; పంక్తులు = సమూహాలు; ఇతిహాస = ఇతిహాసాల; శ్రేణులున్ = సమూహాలను; ధర్మశాస్త్రములున్ - ధర్మశాస్త్రములున్ = ధర్మశాస్త్రములను; నీవ = నీవు; యుపన్యసింపుదువు - ఉపన్యసింపుదువు = వివరించి చెప్పుదువు; వేదవ్యాసముఖ్యుల్ - వేదవ్యాస = వేదవ్యాసుడు; ముఖ్యుల్ = మొదలైన ముఖ్యమైనవారు; మునుల్ = మునులు; సుమతుల్ - సుమతుల్ = మంచి మనసు గలవారు ; సూచినవెన్నియన్నియునుదోఁచున్ - సూచినవి = చూచినవి; ఎన్ని = ఎన్నున్నాయో; అన్నియును = అన్నీ; తోఁచున్ = దర్శనమగును; నీమదిందత్ప్రసాదమునంజేసి - నీ = నీయొక్క; మదిన్ = మనసుకు; తత్ = వారియొక్క;

ప్రసాదమునన్ = అనుగ్రహము; చేసి = వలన; **యెఱుంగనేర్తువు** - ఎఱుంగనేర్తువు = గ్రహించగలవు; **సమస్తంబున్** - సమస్తంబున్ = సమస్తమును; **బుధేంద్రోత్తమా** - బుధ = జ్ఞాన; ఇంద్ర = శ్రేష్టులలో; ఉత్తమ = ఉత్తముడా.

1-42-క. | **గురువులు** - గురువులు = గురువులు; **ప్రియశిష్యులకుంబరమరహస్యములుదెలియఁబలుకుదురచల** - ప్రియ = ప్రియమైన; శిష్యుల = శిష్యుల; కున్ = కు; పరమ = ఉత్కృష్టమైన; రహస్యములు = రహస్య జ్ఞానములను; తెలియన్ = తెలియునట్లు; పలుకుదురు = వివరిస్తారు; అచల = చాంచల్యము లేనిది; **స్థిరకల్యాణంబెయ్యది** - స్థిర = స్థిరత్వము కలిగించేది; కల్యాణంబు = అత్యంత శుభకరమైనది; ఎయ్యది = ఏదో; **పురుషులకును** - పురుషుల = మానవుల; కును = కు; **నిశ్చయించి** - నిశ్చయించి = నిశ్చయించి; **బోధింపు** - బోధింపు = బోధింపుము (మాకు); తగన్ = తగినట్లుగా.

1-43-క. | **మన్నాఁడవు** - మన్నాఁడవు = బ్రతికితివి; **చిరకాలముగన్నాఁడవు** - చిర = చాలా; కాలము = కాలము; కన్నాఁడవు = దర్శించితివి; **పెక్కులైనగ్రంథార్థంబుల్** - పెక్కులైన = అనేకమైన; గ్రంథ = గ్రంథముల; అర్థంబుల్ = సారములను; **విన్నాఁడవు** - విన్నాఁడవు = విన్నావు; **వినఁదగినవి** - వినఁదగినవి = వినదగినవి; **యున్నాఁడవు** - ఉన్నాఁడవు = ఉన్నావు; **పెద్దలొద్దనుత్తమగోష్ఠిన్** - పెద్దలొద్దన్ = పెద్దల దగ్గర; ఉత్తమ = మంచి; గోష్ఠిన్ = సభలలో.

1-44-చ. | **అలసులు** - అలసులు = సోమరి పోతులు; **మందబుద్ధియుతులల్పతరాయువులుగ్రరోగసంకలితులు** - మంద = మందగించిన; బుద్ధి = బుద్ధి; యుతులు = కలిగినవారు; అల్పతర = చాలా తక్కువ {అల్ప - అల్పతర - అల్పతమ}; ఆయువులు = ఆయుష్షు కలవారు; ఉగ్ర = భయంకరమైన; రోగ = రోగములతో; సంకలితులు = కూడిన ఉన్న వారు ; **మందభాగ్యులు** - మంద = మందగించిన; భాగ్యులు = భాగ్యము కలవారు; **సుకర్మములెవ్వియుఁజేయఁజాలరీ** - సుకర్మములు = మంచిపనులు; ఎవ్వియున్ = ఏవియును; చేయఁజాలరు = చేయలేరు; ఈ = ఈ; **కలియుగమందు** - కలియుగమందు = కలియుగము; అందున్ = లో; **మానవులుగావుననెయ్యది** - మానవులు = మనుషులు; కావునన్ = అందువలన; ఎయ్యది = ఏద్దైతే; **సర్వసౌఖ్యమై** - సర్వ = అన్ని; సౌఖ్యము = సుఖములను కలుగజేయునది; ఐ = అయ్యి; **యలవడునేమిటంబొడమునాత్మకు** - అలవడున్ = సిద్ధించునో; ఏమిటన్ = దేనివలన; పొడమున్ = కలుగుతుందో; ఆత్మకు = ఆత్మకు; **శాంతి** - శాంతి = శాంతి; **మునీంద్ర** - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్టుడా; చెప్పవే = చెప్పుము.

1-45-సీ. | **ఎవ్వని** - ఎవ్వని = ఎవని; **యవతారమెల్లభూతములకు** - అవతారము = జన్మ, అవతరించుట వలన; ఎల్ల = అన్ని; భూతముల = జీవుల; కున్ = కు; **సుఖమును** - సుఖమును = సుఖమును; **వృద్ధియు** - వృద్ధియు = అభ్యుదయము; **సొరిదిఁజేయునెవ్వని** - సొరిదిన్ = క్రమముగ; చేయున్ = కలుగునో; ఎవ్వని = ఎవని; **శుభనామమేప్రొద్దు** - శుభ = శుభకరమైన; నామము = పేరు; ఏప్రొద్దున్ = ఎల్లప్పుడును; నుడువంగ = ఉచ్చరింపగా; **సంసారబంధంబు** - సంసార = సంసారము యొక్క; బంధంబు = బంధములు; **సమసిపోవునెవ్వని** - సమసి = నాశనము; పోవున్ = అగునో; ఎవ్వని = ఎవని; **చరితంబుఁహృదయంబుఁ జేర్పంగ** - చరితంబున్ = నడవడిని; హృదయంబున్ = హృదయంలో; చేర్పంగ = పెట్టుకొంటే; **భయమొంది** - భయము = భయము; ఒంది = పొంది;

**మృత్యువు** - మృత్యువు = మృత్యువు; **పరువువెట్టునెవ్వని** - పరువున్ = పరుగును; పెట్టున్ = పెట్టునో; ఎవ్వని = ఎవని; **పదనదిసేపాఱుజలములు** - పద = పాదముల వద్ద పుట్టిన ; నదిన్ = నది లోని (గంగానది) ; ఏపాఱు = అతిశయించిన; జలములన్ = నీటిని; **సేవింప** - సేవింపన్ = సేవించగా; **నైర్మల్యసిద్ధిగలుగుఁదపసులెవ్వాని** - నైర్మల్య = నిర్మలత్వము; సిద్ధి = సమకూరుట; కలుగున్ = కలుగుతుందో; తపసులు = తాపసులు; ఎవ్వాని = ఎవని;

1-45.1-తే. | **పాదంబుదగిలి** - పాదంబున్ = పాదమును; తగిలి = భక్తితో తగులుకొని; **శాంతితెరువుఁగాంచిరి** - శాంతి = ప్రశాంతతకు; తెరువున్ = మార్గమును; కాంచిరి = దర్శించిరో; **వసుదేవదేవకులకు నెవ్వఁడుదయించెఁ దత్కథలెల్ల** - వసుదేవ = వసుదేవుడు; దేవకులు = దేవకీదేవిలు; కున్ = కు; ఎవ్వఁడు = ఎవడు; ఉదయించెన్ = జన్మించాడో; తత్ = ఆ; కథలు = కథలు; ఎల్ల = అన్నీ; **వినఁగనిచ్ఛ** - వినఁగన్ = వినవలెనని; ఇచ్ఛ = కోరిక; **పుట్టెడునెఱిఁగింపుమిద్ధచరిత** - పుట్టెడున్ = పుట్టినది; ఎఱిఁగింపుము = తెలియ చెప్పుము; ఇద్ధ = ప్రశస్తమైన; చరిత = నడవడిక కలవాడా.

1-46-క. | **భూషణములు** - భూషణములు = అలంకారములు; **వాణికినఘశోషణములు** - వాణి = సరస్వతి / వాక్కు; కిన్ = కి; అఘ = పాపములను; శోషణములు = ఇంకునట్లు చేయునవి; **మృత్యుచిత్తభీషణములు** - మృత్యు = మృత్యువు యొక్క; చిత్త = మనసునకు; భీషణములు = భయం కలిగించేవి; **హృత్తోషణములు** - హృత్ = హృదయమునకు; తోషణములు = తుష్టి కలిగించేవి; **కల్యాణవిశేషణములు** - కల్యాణవిశేషణములు = శుభకరమైన; విశేషణములు = విశిష్టతలను ఇచ్చునవి; **హరిగుణోపచితభాషణముల్** - హరి = హరియొక్క; గుణ = గుణములతో; ఉపచిత = కూడిన; భాషణముల్ = పలుకులు.

1-47-క. | **కలిదోషనివారకమై** - కలి = కలికాలములోని; దోష = దోషములను; నివారకము = నివారించునది; ఐ = అయ్యి; **యలఘుయశుల్ వొగడునట్టి** - అలఘు = తక్కువగాని (ఏవిధంగాను) / గొప్ప; యశుల్ = కీర్తి గలవారు; పొగడునట్టి = స్తోత్రము చేయునట్టి; **హరికథనము** - హరి = హరియొక్క; కథనమున్ = కథలు; **నిర్మలగతిఁగోరెడు** - నిర్మల = నిర్మలమైన; గతిన్ = గతిని; కోరెడు = కోరుకొనే; పురుషుఁడు = మనిషి; **వెలయఁగనెవ్వాఁడుదగిలి** - వెలయఁగన్ = ప్రసన్నమైతే; ఎవ్వాఁడున్ = ఎవడు మాత్రం; తగిలి = కుతూహలముతో; **వినఁడు** - వినఁడు = వినడు; **మహాత్మా** - మహా = గొప్ప; ఆత్మా = ఆత్మకలవాడా / సూతా.

1-48-ఆ. | **అనఘ** - అనఘ = పాపము లేనివాడా; **విను** - విను = వినుము; **రసజ్ఞులై** - రసజ్ఞులు = రస జ్ఞానము కలవారు; ఐ = అయ్యి; **వినువారికి** - విను = వినే; వారి = వారి; కి = కి; **మాటమాటకధికమధురమైన** - మాటమాటకు = మాటమాటకు; అధిక = మిక్కిలి; మధురము = తీయనిది; ఐన = అయినది; **యట్టి** - అట్టి = అగు; **కృష్ణుకథనమాకర్ణనముసేయఁదలఁపుగలదు** - కృష్ణు = కృష్ణుని గూర్చిన; కథనము = విషయములు; ఆకర్ణనము = వినుట; సేయన్ = చేయాలని; తలఁపు = కోరిక; కలదు = కలదు; **మాకుఁదనివిలేదు** - మాకున్ = మాకయితే; తనివి = తృప్తి (ఎంతవిన్నా); లేదు = తీరదు.

1-49-మ. | **వరగోవిందకథాసుధారసమహావర్షోరుధారాపరంపరలంగాక** - వర = శ్రేష్ఠమైన; గోవింద = కృష్ణుని {గోవింద - గోవులకు ఒడయుడు}; కథా = కథలు అను; సుధారస = అమృతపు; మహావర్ష = గొప్ప వర్షము యొక్క; ఉరుధారా = పెద్ద ధారాపాతపు; పరంపరలన్ = తెరలు వలన; కాక = కాకుండా; **బుధేంద్రచంద్ర** - బుధేంద్ర = జ్ఞానశ్రేష్ఠులలో; చంద్ర = చంద్రుని వంటివాడా; **యితరోపాయానురక్తింబ్రవిస్తర** - ఇతర = ఇతరమైన; ఉపాయ = ఉపాయాల మీది; అనురక్తిన్ = అనురాగం వలన; ప్రవిస్తర = మిక్కిలి విస్తరించిన; **దుర్దాంత** - దుర్దాంత = అణచుటకు వీలుకాని; **దురంత** - దురంత = అంతము చేయుటకు వీలుకాని; **దుస్సహ** - దుస్సహ = సహించుటకు సాధ్యముకాని; **జనుస్సంభావితానేక** - జనుస్ = జన్మముల యందు; సంభావిత = సంభవించుచున్న; అనేక = అనేకమైన; **దుస్తర** - దుస్తర = దాటరాని; **గంభీర** - గంభీర = లోతైన; **కఠోర** - కఠోర = కఠినమైన; కల్మష = పాపములు అను; **కనద్దావానలంబాఱునే** - కనత్ = మండుచున్న; దావానలంబు = కారుచిచ్చు; ఆఱునే = చల్లారుతుందా.

1-50-సీ. | **హరినామకథనదావానలజ్వాలచేఁగాలవే** - హరి = హరియొక్క; నామ = పేరు; కథన = ఉచ్చరించుటనే; దావానల = కారుచిచ్చు; జ్వాలచేన్ = మంటలచేత; కాలవే = కాలిపోవా; **ఘోరాఘకాననములు** - ఘోర = ఘోరమైన; అఘ = పాపములను; కాననములు = అడవులు; **వైకుంఠదర్శనవాయుసంఘంబుచేఁదొలఁగవే** - వైకుంఠ = వైకుంఠలోక {వైకుంఠుడు - వైకుంఠమున ఉండువాడు}; దర్శన = దర్శనమనే; వాయు = గాలుల; సంఘంబు = సమూహము; చేన్ = చేత; తొలఁగవే = తొలగిపోవా; **భవదుఃఖతోయదములు** - భవ = సంసార; దుఃఖ = దుఃఖములు అను; తోయదములు = మేఘములు; **కమలనాభధ్యానకంఠీరవంబుచేఁగూలవే** - కమలనాభ = విష్ణువుమీది {కమలనాభ - పద్మము నాభియందు కలవాని}; ధ్యాన = ధ్యానము అను; కంఠీరవంబు = సింహము; చేన్ = చేత; కూలవే = కూలిపోవా; **సంతాపకుంజరములు** - సంతాప = దిగుళ్ళు అను; కుంజరములు = ఏనుగులు; **నారాయణస్మరణప్రభాకరదీప్తిఁదీఱవే** - నారాయణ = హరిని; స్మరణ = స్మరించుట అను; ప్రభాకర = సూర్య; దీప్తిన్ = కాంతులచేత; తీఱవే = తీరిపోవా; **షడ్వర్గతిమిరతతులు** - షడ్వర్గ = అరిషడ్వర్గములు అను {అరిషడ్వర్గములు - కామ, క్రోధ, లోభ, మద, మాత్సర్య, మోహములు.}; తిమిర = చీకటుల; తతులు = సమూహాలు;

1-50.1-ఆ. | **నళిననయనభక్తినావచేఁగాక** - నళిన = పద్మాల వంటి; నయన = కళ్ళు కలవాడు / భగవంతుని పై; భక్తి = భక్తియనే; నావ = తెప్ప; చేన్ = తో; కాక = కాకుండా; **సంసారజలధిదాఁటిచనఁగరాదు** - సంసార = సంసారమనే; జలధి = సాగరము; దాఁటి = దాటి; చనఁగ = వెళ్ళటకు; రాదు = వీలు లేదు; **వేయునేల** - వేయు = వేయి విషయములు; ఏల = ఎందుకు; **మాకు** - మాకు = మాకు; **విష్ణుప్రభావంబుఁదెలుపవయ్య** - విష్ణు = హరి; ప్రభావంబున్ = శక్తిని; తెలుపవయ్య = తెలుపుము; **సూత** - సూత = సూతా; **ధీసమేత** - ధీ = జ్ఞానము; సమేత = కలిగి ఉన్నవాడా.

1-51-వ. | **మఱియుఁగపటమానవుండును** - మఱియు = ఇంకనూ; కపట = మాయవలన; మానవుండును = మానవ రూపం ధరించినవాడు; **గూఢుండునైన** - గూఢుండును = దాగియున్నవాడు; ఐన = అయినటువంటి; **మాధవుండు** - మాధవుండు = లక్ష్మీదేవి భర్త; **రామసహితుండై** - రామ = బలరామునితో; సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **యతిమానుషంబులైన** - అతి = అతీతమైనవి; మానుషంబులు = మానవులు చేయుటకు; ఐన = అయినట్టి;

పరాక్రమంబులుసేసెనఁట - పరాక్రమంబులు = సాహసములు; సేసెన్ = చేసెను; అట = అట; వాని = వాటిని; వివరింపుము - వివరింపుము = వివరముగా చెప్పుము; కలియుగంబు - కలియుగంబు = కలియుగము; రాఁగలదని - రాఁగలదని = రాబోవుచున్నదని; వైష్ణవ = విష్ణువునకు సంభందించిన; క్షేత్రంబున - క్షేత్రంబున = సిద్ధస్థలమున / నైమిశారణ్యమున; దీర్ఘసత్ర - దీర్ఘ = పెద్దదైన; సత్ర = సత్రయను పేరుగల యాగము; నిమిత్తంబున - నిమిత్తంబున = కారణముగా; హరికథలు - హరి = విష్ణుని; కథలు = కథలు; వినునెడగలిగి - వినన్ = వినుటకు; ఎడ = అవకాశము; కలిగి = కలిగినందు వలన; నిలిచితిమి - నిలిచితిమి = ఉంటిమి; దైవయోగంబున - దైవ = దైవము; యోగంబున = కలిసివచ్చుటచేత.

1-52-క. । జలరాశి - జలరాశిన్ = సముద్రము; దాఁటఁగోరెడి - దాఁటన్ = దాటుటను; కోరెడి = కోరే; కలముజనుల్ - కలము = ఓడలోని; జనుల్ = జనము; కర్ణధారుఁగాంచినభంగిం - కర్ణధారున్ = చుక్కాని పట్టి నడిపే వానిని {కర్ణధారుడు - పడవ నడుపువాడు - తరింప సమర్థుడు}; కాంచిన = చూచినట్లు; భంగిన్ = వలె; గలిదోషహరణవాంఛాకలితులమగు - కలి = కలికాలపు; దోష = పాపము; హరణ = నాశనము చేసే; వాంఛా = కోరికతో; కలితులము = కూడిన వారము; అగు = ఐనటువంటి; మేము - మేము = మేము; నిన్నుఁగంటిమి - నిన్నున్ = నిన్ను {నిన్ను - కలిదోషనివారకసమర్థుడైనవాని}; కంటిమి = కనుగొన గలిగితిమి; సూతా = సూతా.

1-53-క. । చారుతరధర్మరాశికి - చారుతర = అతి మనోహరమైన {చారు - చారుతర - చారుతమ}; ధర్మ = ధర్మముల; రాశి = సమూహము; కిన్ = నకు; భారకుఁడగు - భారకుఁడు = భరించు వాడు; అగు = అయినటువంటి; కృష్ణుఁడాత్మపదమునకేఁగన్ - కృష్ణుఁడు = కృష్ణుడు; ఆత్మ = తన; పదమునకు = లోకమునకు; ఏఁగన్ = వెళ్ళగా; భారకుఁడు - భారకుఁడు = భర్త; లేక - లేక = లేకపోవుటచే; యెవ్వనిఁజేరును - ఎవ్వనిన్ = ఎవనిని; చేరును = చేరును; ధర్మంబు - ధర్మంబు = ధర్మము; బలుపుసెడి - బలుపు = పుష్టిని; సెడి = కోల్పోయి; మునినాథా - ముని = ముని అయిన; నాథా = ప్రభువా.

1-54-వ. | అని - అని = అని పలికి; యిట్లు - ఇట్లు = ఈ విధముగా; మహనీయగుణగరిష్ఠులయిన - మహనీయ = మిక్కిలి గొప్ప; గుణ = గుణవంతులలో; గరిష్ఠులు = శ్రేష్ఠులు; అయిన = అయినటువంటి; శౌనకాదిమునిశ్రేష్ఠులడిగిన - శౌనక = శౌనకుడు; ఆది = మొదలగు; ముని = మునులలో; శ్రేష్ఠులు = శ్రేష్ఠమైనవారు; అడిగిన = అడుగగా; రోమహర్షణపుత్త్రుండయి - రోమహర్షణ = రోమహర్షణుని; పుత్త్రుండు = పుత్రుడు; అయి = అయ్యి; యుగ్రశ్రవసుండనుపేరనొప్పి - ఉగ్రశ్రవసుండు = ఉగ్రశ్రవసుడు; అను = అనే; పేరన్ = పేరుతో; ఒప్పి = ప్రసిద్ధుడైనట్టియు; నిఖిల - నిఖిల = సమస్త; పురాణ - పురాణ = పురాణములను; వ్యాఖ్యానవైఖరీసమేతుండైన - వ్యాఖ్యాన = వ్యాఖ్యానము చేయు; వైఖరీ = మంచి నేర్పు; సమేతుండు = కలిగినవాడు; ఐన = అయినటువంటి; సూతుండు = సూతుడు.

1-55-మ. | సముఁడై - సముఁడు = సర్వ సమత్వము సిద్ధించిన వాడు; ఐ = అయ్యి; యెవ్వఁడు - ఎవ్వఁడు = ఎవడు; ముక్తకర్మచయుఁడై - ముక్త = విమోచనము చెందిన; కర్మ = కర్మల; చయుఁడు = సమూహము గలవాడు; ఐ =

అయ్యు; **సన్న్యాసియై** - సన్న్యాసి = సన్యాసి; ఐ = అయ్యు; **యొంటిఁబోవ** - ఒంటిన్ = ఒంటరిగా; పోవ = వెళ్ళగా; **మహాభీతినోహో** - మహా = మిక్కిలి; భీతిన్ = భయముతో; ఒహో = ఓహో; **కుమార** - కుమార = కుమారా; **యనుచున్** - అనుచున్ = అనుచు; **వ్యాసుండు** - వ్యాసుండు = వ్యాసుడు; **చీరంగ** - చీరంగన్ = పిలువగా; **వృక్షములుందన్మయతంబ్రతిధ్వనులుసక్కంజేసె** - వృక్షములున్ = చెట్లు సైతము; తన్మయతన్ = తన్మయత్వంతో; ప్రతిధ్వనులు = ప్రతిధ్వనులను; సక్కన్ = చక్కగా; చేసెన్ = చేసినవి; **మున్నట్టి** - మున్ను = పూర్వము; అట్టి = అటువంటి; **భూతమయున్** - భూతమయున్ = సర్వభూతమయునికి; **మ్రొక్కె ద** - మ్రొక్కె ద = నమస్కరించెద; **బాదరాయణిఁదపోధన్యాగ్రణిన్** - బాదరాయణిన్ = శుకుని; తపస్ = తపస్సుచేత; ధన్య = ధన్యమైనవారిలో; అగ్రణిన్ = అగ్రగణ్యుని; ధీమణిన్ = జ్ఞానమును మణిగా ధరించినవానిని.

1-56-సీ. | **కార్యవర్గంబునుగారణసంఘంబునధికరించి** - కార్య = కార్యముల యొక్క; వర్గంబునున్ = సమూహమునూ; కారణ = కారణముల; సంఘంబున్ = సమూహమునూ; అధికరించి = అతీతముగ; **చరించునాత్మతత్త్వ** - చరించు = వర్తించునట్టి; ఆత్మతత్త్వము = ఆత్మతత్త్వము; **మధ్యాత్మమనఁబడునట్టి** - అధ్యాత్మము = అధ్యాత్మము; అనఁబడున్ = అనబడుతుంది; అట్టి = అటువంటి; **యధ్యాత్మముఁ దెలియఁజేయఁగఁజాలు** - అధ్యాత్మమున్ = అధ్యాత్మమును; తెలియన్ = తెలియునట్లు; చేయఁగజాలు = చేయగలిగినట్టి; **దీపమగుచు** - దీపము = దీపము; అగుచు = అవుతూ; **సకలవేదములకు** - సకల = సమస్త; వేదములకు = వేదములకు; **సారాంశమై** - సారాంశము = సారాంశము; ఐ = అయ్యు; **యేకమై** - ఏకము = ప్రత్యేకమైనది / అనన్యమైనది; ఐ = అయ్యు; **యసాధారణమగుప్రభావరాజకంబైన** - అసాధారణము = అసాధారణము; అగు = అయినటువంటి; ప్రభావ = ప్రభావముతో; రాజకంబు = ప్రకాశించునది; ఐన = అయినట్టి; **పురాణమర్మంబును** - పురాణ = పురాణములలోని; మర్మంబును = మూలసూత్రమును; **గాఢసంసారాంధకారపటలి** - గాఢ = దట్టమైన; సంసార = సంసారమనే; అంధకార = చీకటి; పటలి = పొరలు;

1-56.1-తే. | **దాటఁగోరెడివారికి** - దాఁటన్ = తరించాలని; కోరెడి = కోరుకొను; వారి = వారి; కిన్ = కి; **దయదలిర్పనే** - దయ = దయ; తలిర్పన్ = చిగురించగా; ఏ = ఏ; **తపోనిధి** - తపస్ = తపస్సు అను; నిధి = నిధి కలవాడు; **వివరించెనేర్పడంగనట్టి** - వివరించెన్ = వివరంచెనో; ఏర్పడంగన్ = అర్థమయ్యేటట్లు; అట్టి = అట్టి; **శుకనామధేయు** - శుక = శుకుడనే; నామ = పేరు; ధేయు = ధరించిన; **మహాత్మగేయు** - మహా = గొప్ప; ఆత్మ = ఆత్మకలవారి చేత; గేయున్ = కీర్తింపబడదగువానిని; **విమలవిజ్ఞానరమణీయు** - విమల = నిర్మలమైన; విజ్ఞాన = విజ్ఞానముగల; రమణీయు = మనోహరుని; **పేద్కఁగొలుతు** - పేద్కన్ = పేడుకతో; కొలుతున్ = పూజించెదను.

1-57-క. | **నారాయణునకు** - నారాయణున = నారాయణున; కున్ = కు; **నరునకు** - నరున = నరున; కున్ = కు; **భారతికిని** - భారతి = సరస్వతీ దేవి; కిని = కి; **మ్రొక్కి** - మ్రొక్కి = నమస్కరించి; **వ్యాసుపదములకు** - వ్యాసు = వ్యాసుని; పదముల = పాదముల; కున్ = కు; **నమస్కారముసేసి** - నమస్కారము = నమస్కారము; చేసి = చేసి; **వచింతునుదారగ్రంథంబు** - వచింతున్ = చెప్పెదను; ఉదార = ప్రకాశించే; గ్రంథంబు = గ్రంథము; **దళితతనుబంధంబున్** - దళిత = ఖండింపబడిన; తను = జన్మ; బంధంబున్ = బంధములు కలది.

1-58-వ. | **అని** - అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈవిధంగా; **దేవతాగురునమస్కారంబుసేసి** - దేవతా = దేవతలకు; గురు = గురువులకు; నమస్కారంబున్ = నమస్కారములు; చేసి = చేసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; **మునీంద్రులారా** - ముని = మునులలో; ఇంద్రులారా = శ్రేష్ఠులారా; **నన్ను** - నన్ను = నన్ను; **మీరు** - మీరు = మీరు; **నిఖిలలోకమంగళంబైన** - నిఖిల = అన్ని; లోక = లోకములకు; మంగళంబు = శుభకరము; ఐన = అయినట్టి; **ప్రయోజనంబడిగితిరి** - ప్రయోజనంబు = ప్రయోజనము; అడిగితిరి = అడిగారు; **ఏమిటం** - ఏమిటన్ = దేనివలన; **కృష్ణసంప్రశ్నంబుసేయంబడునెవ్విధంబుననాత్మ** - కృష్ణ = కృష్ణుని గూర్చి; సంప్రశ్నంబు = విమర్శనము; సేయంబడున్ = చేయబడుతుందో; ఏ = ఏ; విధంబునన్ = విధము వలన; ఆత్మ = ఆత్మ; **ప్రసన్నంబగు** - ప్రసన్నంబు = సంతుష్టము; అగున్ = అగును; **నిర్విఘ్నయు** - నిర్విఘ్నయు = తిరుగులేనిది; **నిర్హేతుకయునై** - నిర్హేతుకయున్ = కారణములేనిది; ఐ = అయ్యి; **హరిభక్తి** - హరి = హరియందు; భక్తి = భక్తి; **యే** - ఏ = ఏ; **రూపంబునంగలుగునది** - రూపంబునన్ = విధము వలన; కలుగున్ = కలుగుతుందో; అది = అది; **పురుషులకుఁబరమధర్మంబగు** - పురుషుల = మానవుల; కున్ = కు; పరమధర్మంబు = పరమ ధర్మము; అగు = అగు; **వాసుదేవునియందుఁబ్రయోగింపఁబడిన** - వాసుదేవుని = భగవంతుని; అందున్ = గురించి; ప్రయోగింపఁబడిన = నడప బడిన; **భక్తియోగంబు** - భక్తి = భక్తి; యోగంబు = యోగము; **వైరాగ్యవిజ్ఞానంబులంబుట్టించు** - వైరాగ్య = వైరాగ్యమును; విజ్ఞానంబులన్ = విజ్ఞానములను; పుట్టించు = కలిగించును; **నారాయణకథలవలననెయ్యేధర్మంబులుదగులువడవవి** - నారాయణ = భగవంతుని; కథల = కథల; వలనన్ = వలన; ఎయ్యే = ఏఏ; ధర్మంబులు = ధర్మములు; తగులువడవు = పట్టు బడవో; అవి = అవి; **నిరర్థకంబులు** - నిరర్థకంబులు = ప్రయోజనము లేనివి; **అపవర్గపర్యంతంబయిన** - అపవర్గ = మోక్షము; పర్యంతంబు = వరకు; అయిన = వ్యాపించిన; **పరధర్మంబునకు** - పరధర్మంబున్ = పరధర్మమున; కున్ = కు; **దృష్ట** - దృష్ట = చూడబడు; శ్రుత = వినబడు; **ప్రపంచార్థంబు** - ప్రపంచ = ప్రాపంచిక; అర్థంబు = విషయములు; **ఫలంబుగాదు** - ఫలంబు = ప్రయోజనము; కాదు = కాదు; **ధర్మంబునందవ్యభిచారియైన** - ధర్మంబున్ = ధర్మము; అందున్ = లో; అవ్యభిచారి = అతిక్రమించనిది {అవ్యభిచారి - (అది తప్పు) మరియొకదానియందు చరించనిది}; ఐన = అయిన; **యర్థంబునకుఁగామంబు** - అర్థంబు = విషయము; కున్ = కు; కామంబు = కామము; **ఫలంబుగాదు** - ఫలంబు = ప్రయోజనము; కాదు = కాదు; **విషయభోగంబైన** - విషయ = ఇంద్రియార్థములను; భోగంబు = అనుభవించుట; ఐన = అయినట్టి; **కామంబునకింద్రియప్రీతి** - కామంబు = కామము; కున్ = కు; ఇంద్రియ = ఇంద్రియములకు; ప్రీతి = ప్రియము కలుగ జేయుట; **ఫలంబుగాదు** - ఫలంబు = ప్రయోజనము; కాదు = కాదు; ఎంత = ఎంత; **తడవు** - తడవు = కాలము; **జీవించునంతియ** - జీవించున్ = జీవించునో; అంతియ = అంత వరకు మాత్రమే ; **కామంబునకు** - కామంబు = కామము; కున్ = కు; **ఫలంబు** - ఫలంబు = ప్రయోజనము; **తత్త్వజిజ్ఞాసగల** - తత్త్వ = సృష్టిలోని సత్యమును, పరబ్రహ్మను; జిజ్ఞాస = తెలిసికొను కోరిక; కల = ఉన్నటువంటి; **జీవునకుఁగర్మంబుల చేతనెయ్యది** - జీవుడు = మానవుడు; కున్ = కు; కర్మంబుల = కర్మల; చేతన్ = చేత; ఎయ్యది = ఏదయితే; **సుప్రసిద్ధంబదియునర్థంబుగాదు** - సుప్రసిద్ధంబు = సుప్రసిద్ధమో; అదియున్ = అది కూడా; అర్థంబు = ప్రయోజనము; కాదు = కాదు; **తత్త్వజిజ్ఞాస** - తత్త్వ = తత్త్వ; జిజ్ఞాస = జిజ్ఞాస; **యనునది** - అనునది = అనునది; **ధర్మజిజ్ఞాస** - ధర్మ = ధర్మమును; జిజ్ఞాస = తెలిసికొను కోరిక; **యగుటఁగొందఱు** - అగుటన్ = అగుట చేత; కొందఱు = కొందఱు; **ధర్మంబె** - ధర్మంబె = ధర్మమే;

**తత్త్వంబనిపలుకుదురు** - తత్త్వంబు = తత్త్వము; అని = అని; పలుకుదురు = అందురు; **తత్త్వవిదులు** - తత్త్వవిదులు = తత్త్వము తెలిసినవారు; **జ్ఞానంబనుపేరనద్వయంబైన** - జ్ఞానంబు = జ్ఞానము; అను = అను; పేరన్ = పేరుతో; అద్వయంబు = అదితప్ప మరింకొకటి లేనిది; అయిన = అయినట్టి; **యది** - అది = అది; **తత్త్వమని** - తత్త్వము = తత్త్వము; అని = అని; **యెఱుంగుదురు** - ఎఱుంగుదురు = తెలియుదురు; **ఆ** - ఆ = ఆయొక్క; **తత్త్వంబునౌపనిషదులచేత** - తత్త్వంబు = తత్త్వము; ఔపనిషదుల = ఉపనిషత్తులను అనుసరించువారి; చేతన్ = చేత; **బ్రహ్మమనియు** - బ్రహ్మము = బ్రహ్మము; అనియు = అనీ; **హైరణ్యగర్భులచేతంబరమాత్మ** - హైరణ్యగర్భుల = హిరణ్యగర్భుని వివరించువారి {హిరణ్యగర్భుడు - బంగారు గ్రుడ్డు నందు పుట్టిన చతుర్ముఖ బ్రహ్మ }; చేతన్ = చేత; పరమాత్మ = పరమాత్మ; **యనియు** - అనియు = అనీ; **సాత్వతులచేత** - సాత్వతుల = భాగవత మతము నవలంభించినవారి; చేతన్ = చేత; **భగవంతుండనియునుబలుకంబడు** - భగవంతుండు = భగవంతుండు; అనియును = అనీ; పలుకంబడు = తెలుప బడుచున్నది; **వేదాంతశ్రవణంబున** - వేదాంత = వేదాంతమును; శ్రవణంబున = వినుట వలన; **గ్రహింపంబడి** - గ్రహింపంబడి = తెలిసికొని; **జ్ఞానవైరాగ్యంబులతోడంగూడిన** - జ్ఞాన = జ్ఞానము; వైరాగ్యంబుల = వైరాగ్యముల; తోడన్ = తో; కూడిన = కలిసియున్న; **భక్తిచేతఁదత్పరులైన** - భక్తి = భక్తి; చేతన్ = చేత; తత్పరులు = దాని యందు నిష్ట గలవారు; ఐన = ఐన; **పెద్దలు** - పెద్దలు = మహాత్ములు; **క్షేత్రజ్ఞుండైన** - క్షేత్రజ్ఞుండు = శరీరమును ధరించిన జీవుడు ; ఐన = అయిన; **యాత్మ** - ఆత్మ = జీవాత్మ; **యందుఁబరమాత్మంబొడగందురు** - అందున్ = లో; పరమాత్మన్ = పరమాత్మను; పొడగందురు = దర్శించెదరు; **ధర్మంబునకు** - ధర్మంబు = ధర్మము; కున్ = కు; **భక్తి** - భక్తి = భక్తి; **ఫలంబు** - ఫలంబు = ప్రయోజనము; **పురుషులు** - పురుషులు = మానవులు; **వర్ణాశ్రమధర్మభేదంబులంజేయు** - వర్ణ = వివిధ వర్ణముల {చతుర్వర్ణములు - బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర}; ఆశ్రమ = వివిధ ఆశ్రమముల {చతురాశ్రమములు- బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాసము}; ధర్మ = ధర్మములలోని; భేదంబులన్ = భేదముల ప్రకారము; చేయు = చేయు; **ధర్మంబునకు** - ధర్మంబు = ధర్మములు; కున్ = కు; **మాధవుండు** - మాధవుండు = లక్ష్మీదేవి భర్త / హరి ; **సంతోషించుటయె** - సంతోషించుటయె = సంతోషించుటే; **సిద్ధి** - సిద్ధి = ప్రయోజనము; ఏక = ఏకాగ్ర; **చిత్తంబున** - చిత్తంబున = మనసుతో; **నిత్యంబును** - నిత్యంబును = నిత్యమూ; **గోవిందునాకర్ణింపనువర్ణింపనుందగుఁజక్రాయుధధ్యానంబను** - గోవిందుని = కృష్ణుని; ఆకర్ణింపనున్ = వినుటయును; వర్ణింపనున్ = కీర్తించుటయును; తగున్ = తగినది; చక్రాయుధ = హరి {చక్రాయుధుడు - చక్రము ఆయుధముగా కలవాడు}; ధ్యానంబు = ధ్యానము; అను = అనే; **ఖడ్గంబున** - ఖడ్గంబున = కత్తితో; **వివేకవంతులహంకార** - వివేకవంతులు = వివేకవంతులు; అహంకార = అహంకారమునందు; **నిబద్ధంబైన** - నిబద్ధంబు = బంధింపబడినది; ఐన = అయిన; **కర్మంబుద్రుంచివైతురు** - కర్మంబు = కర్మములను; త్రుంచివైతురు = త్రుంచివైతురు; భగవంతుని = భగవంతుని; **యందలి** - అందలి = మీది; **శ్రద్ధయునపవర్గదంబగు** - శ్రద్ధయున్ = శ్రద్ధ; అపవర్గదంబు = మోక్షమిచ్చునవి; అగు = అయినటువంటి; **తత్కథాశ్రవణాదుల** - తత్ = అతని; కథా = కథలు; శ్రవణ = వినుట; ఆదులు = మొదలగువాటి; **యందత్యంతాసక్తియుఁబుణ్యతీర్థావగాహన** - అందున్ = అందు; అత్యంత = మిక్కిలి; ఆసక్తియు = కుతూహలమును; పుణ్యతీర్థ = పుణ్యతీర్థములలో; అవగాహన = స్నానముచేయుట; **మహత్సేవాదులచే** - మహత్ = మహాత్ములను; సేవ = సేవించుట; ఆదుల = మొదలగువాని; చేన్ = చేత; **సిద్ధించు** - సిద్ధించు = కలుగును; **కర్మనిర్మూలనహేతువులైన** - కర్మ = కర్మలను; నిర్మూలన = నశింపచేయుటకు; హేతువులైన

= కారణములైన; కమలలోచనుకథలందెవ్వండు - కమలలోచను = భగవంతుని {కమలలోచనుడు - కమలముల వంటి కన్నుల వాడు, విష్ణువు}; కథలు = కథల; అందున్ = లో; ఎవ్వండు = ఎవడు; రతిసేయు - రతిసేయు = కతూహలపడునో; విననిచ్ఛగించు - వినన్ = వినుటను; ఇచ్ఛగించు = ఇష్టపడతాడో; వానికితరంబులెవ్వియు - వాని = అతని; కిన్ = కి; ఇతరంబులు = మిగిలినవి; ఎవ్వియు = ఏవీకూడా; రుచి - రుచి = ఇష్టమును; పుట్టింపనేరవు - పుట్టింపన్ = కలుగ; నేరవు = జేయలేవు; పుణ్యశ్రవణకీర్తనుండైన - పుణ్య = పుణ్యమును కలుగజేయు; శ్రవణ = తన కథలు వినబడువాడు / శృతి; కీర్తనుండు = కీర్తింపబడు వాడు / స్తోత్రము చేయబడు వాడు ; ఐన = అయిన; కృష్ణుండు - కృష్ణుండు = కృష్ణుడు; తనకథలు - తన = తనయొక్క; కథలు = కథలు; వినువారి - వినువారి = ఆలకించేవారి; హృదయంబులందు - హృదయంబులు = మనసుల; అందున్ = లో; నిలిచి - నిలిచి = నివసించి; శుభంబులాచరించునశుభంబులు - శుభంబులు = శుభములు; ఆచరించున్ = సమకూర్చును; అశుభంబులు = అశుభములను; పరిహరించునశుభంబులు - పరిహరించున్ = నశింపజేయును; అశుభంబులు = అశుభములు; నష్టంబులయిన - నష్టంబులు = నాశనము; అయిన = అయినచో; భాగవతశాస్త్రసేవావిశేషంబున - భాగవత = భాగవత; శాస్త్ర = పురాణాల; సేవ = సేవయొక్క; విశేషంబున = విశిష్టత వలన; నిశ్చలభక్తి - నిశ్చల = అచంచలమైన; భక్తి = భక్తి; యుదయించు - ఉదయించున్ = ప్రాప్తించును; భక్తికలుగ - భక్తి = భక్తి; కలుగ = కలుగుట వలన; రజస్తమోగుణ - రజస్ = రజస్; తమో = తమో; గుణ = గుణముల నుండి; ప్రభూతంబులైన - ప్రభూతంబులు = పుట్టినవి; ఐన = ఐనటువంటి; కామలోభాదులకు - కామ = కామము; లోభ = లోభము; ఆదులు = మొదలగు; కున్ = వాటికి; వశంబుగాక - వశంబుగాక = లొంగక; చిత్తంబు - చిత్తంబు = చిత్తము; సత్త్వగుణంబునఁబ్రసన్నంబగుఁ - సత్త్వ = సత్త్వ; గుణంబునన్ = గుణములో; ప్రసన్నంబు = ప్రశాంతమైనది; అగున్ = అగును; ప్రసన్నమనస్కుండైన - ప్రసన్న = ప్రసన్నమైన; మనస్కుండు = మనసుగలవాడు; ఐన = అయిన; ముక్తసంగుండగు - ముక్తసంగుండు = బంధవిముక్తుడు {ముక్తసంగుడు - మనసునకు పట్టిన విషయ బంధాలు విడివిడినవాడు}; అగు = అగును; ముక్తసంగుండైననీశ్వర - ముక్తసంగుండు = బంధవిముక్తుడు; ఐనన్ = అయినచో; ఈశ్వర = భాగవత; తత్త్వజ్ఞానంబు - తత్త్వజ్ఞానంబు = పరతత్త్వ జ్ఞానము; సిద్ధించునీశ్వరుండుగానంబడినఁజిజ్జడగ్రథనరూపంబైన - సిద్ధించున్ = సిద్ధించును; ఈశ్వరుండు = భగవంతుడు; కానంబడినన్ = దర్శనము జరిగిన; చిత్ = చైతన్య రూపమైన జ్ఞానము; జడ = అచేతన రూపమైన అజ్ఞానములు; గ్రథన = గ్రంథి {గ్రథన - ముడి పెట్టబడినది}; రూపంబు = రూపము; ఐన = అయినటువంటి; యహంకారంబు - అహంకారంబు = అహంకారము; భిన్నంబగునహంకారంబు - భిన్నంబగు = బ్రద్దలగును; అహంకారంబు = అహంకారము; భిన్నంబైననసంభావనాది - భిన్నంబు = బ్రద్దలు; ఐనన్ = అయితే; అసంభావన = చక్కగా భావింప కుండుట; ఆది = మొదలైన; రూపంబులగు - రూపంబులు = రూపములు; అగు = అయిన; సంశయంబులు - సంశయంబులు = సంశయములు; విచ్ఛిన్నంబులగు - విచ్ఛిన్నంబులగు = నశించిపోతాయి; సంశయవిచ్ఛేదంబైననారబ్ధఫలంబులైన - సంశయ = సంశయముల; విచ్ఛేదంబు = నాశనము; ఐనన్ = అయినచో; అనారబ్ధ = అనారబ్ధ {అనారబ్ధములు - ఇంకనూ ప్రారంభింపనివి (ప్రభావము చూపనివి)}; ఫలంబులు = ఫలితము లిచ్చెటివి; ఐన = ఐనటువంటి; కర్మంబులు - కర్మంబులు = కర్మములు; నిశ్శేషంబులై - నిశ్శేషంబులు = శేషము మిగలనవి; ఐ = అయ్యి; నశించుంగావున - నశించున్ = నశించి పోవును; కావున = అందువలననే.

1-59-క. | **గురుమతులు** - గురు = గొప్ప; మతులు = జ్ఞానము కలవారు; తపసులు = తాపసులు; **తపసులంతఃకరణంబుల** - అంతఃకరణంబులన్ = లోపలి ఇంద్రియములను {చతురంతఃకరణములు -మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము.}; **శుద్ధిసేయ** - శుద్ధి = పరిశుద్ధి; సేయ = చేయు; **ఘనతరభక్తిన్** - ఘనతర = మిక్కిలి గొప్పదైన; భక్తిన్ = భక్తిని; **హరియందు** - హరి = హరి / భగవంతుని; అందున్ = కొరకు; సమర్పింతురు = సమర్పింతురు / నివేదింతురు; **పరమానందమున** - పరమ = పరమమైన / ఉత్కృష్టమైన; ఆనందమున = ఆనందముతో; **భిన్నభవబంధనులై** - భిన్న = బ్రద్దలైన; భవ = సంసార /జన్మజన్మల; బంధనులు = బంధనములు కలవారు; ఐ = అయ్యి.

1-60-త. **పరమపూరుషుఁడొక్కఁడాఢ్యుఁడు** - పరమ = ఉత్కృష్టమైన; పూరుషుడు = పురుషోత్తముడు {పూరుషుడు - కారణభూతుడు, విష్ణువు}; ఒక్కఁడు = ఒకడే అయిన వాడు ; ఆఢ్యుఁడు = శ్రేష్ఠమైనవాడు; **పాలనోద్భవనాశముల్** - పాలన = పాలనము (స్థితి); ఉద్భవ = ఉద్భవించుట (సృష్టి); నాశముల్ = నశింపజేయుట (లయము); **సొరిదిఁజేయు** - సొరిదిన్ = వరుసగా; చేయు = చేసేటటువంటి; **ముకుందపద్మజశూలిసంజ్ఞలఁబ్రాకృతస్ఫురిత** - ముకుంద = ముకుందుడు / విష్ణువు; పద్మజ = పద్మజ / బ్రహ్మ; శూలి = శూలి / శివుడు; సంజ్ఞలన్ = పేర్లతో; ప్రాకృత = ప్రకృతి నుండి; స్ఫురిత = వ్యక్తమైన; **సత్త్వరజస్తమంబులఁబొందునందు** - సత్త్వ = సత్త్వము; రజస్ = రజస్సు; తమంబులన్ = తమస్సులను; పొందున్ = పొందును; అందున్ = వానిలోనే; శుభస్థితుల్ = శుభమైన స్థితులు / భోగమోక్షములు; **హరి** - హరి = హరి; **చరాచరకోటికిచ్చుననంతసత్త్వనిరూఢుఁడై.** - చరా = కదిలే జీవులు; అచర = కదలనివియైన జీవులు; కోటి = అనేకము; కిన్ = నకు; ఇచ్చున్ = ఇచ్చును; అనంత = అంతములేని; సత్త్వ = సత్త్వగుణముతో; నిరూఢుఁడై = స్థిరముగా నున్నవాడై.

1-61-వ. | **మఱియునొక్క** - మఱియు = ఇంకను; ఒక్క = ఒక; **విశేషంబుగలదు** - విశేషంబు = విషయము; కలదు = ఉన్నది; **కాష్ఠంబుకంటె** - కాష్ఠంబు = కట్టె; కంటెన్ = కన్నను; **ధూమంబు** - ధూమంబు = పొగ; **ధూమంబుకంటెఁత్రయీమయంబయిన** - ధూమంబు = పొగ; కంటెన్ = కన్నను; త్రయీమయంబు = వేదమయము / మూడు తత్త్వములతో కూడినది {త్రితత్త్వములు - వేడిమి, వెలుగు, శక్తి.}; అయిన = అయినటువంటి; **వహ్ని** - వహ్ని = అగ్ని; **యెట్లు** - ఎట్లు = ఏ విధముగనైతే; **విశేషంబగునట్లు** - విశేషంబు = విశిష్టము; అగున్ = అగునో; అట్లు = ఆ విధముగనే; **తమోగుణంబుకంటె** - తమోగుణంబు = తమోగుణంబు; కంటెన్ = కంటెను; **రజోగుణంబు** - రజోగుణంబు = రజోగుణము; **రజోగుణంబుకంటె** - రజోగుణంబు = రజోగుణము; కంటెన్ = కంటెను; బ్రహ్మ = బ్రహ్మమును; **ప్రకాశకంబగు** - ప్రకాశకంబు = ప్రకాశింప జేయునది; అగు = అయినటువంటి; **సత్త్వగుణంబు** - సత్త్వగుణంబు = సత్త్వగుణము; **విశిష్టంబగు** - విశిష్టంబు = విశేషము; అగు = అగును; **తొల్లి** - తొల్లి = పూర్వము; **మునులు** - మునులు = మునీశ్వరులు; **సత్త్వమయుండని** - సత్త్వ = సత్త్వగుణములుతో; మయుండు = నిండినవాడు; అని = అని; **భగవంతు** - భగవంతు = భగవంతుడైన {భగవంతుడు - మహిమాన్వితుడు}; **హరినధోక్షజుంగొలిచిరి** - హరిన్ = హరిని; అధోక్షజున్ = విష్ణువుని; కొలిచిరి = పూజించిరి; **కొందఱు** - కొందఱు = కొంతమంది; **సంసారమందలి** - సంసారము = సంసారము; అందలి = లోని; **మేలుకొఱకునన్యుల** - మేలు = కలసివచ్చుట / మంచి; కొఱకున్ =

కోసము; అన్యుల = ఇతరులను; సేవింతురు - సేవింతురు = పూజింతురు; మోక్షార్థులయినవారలు - మోక్ష = ముక్తి; అర్థులు = కోరెడివారు; అయిన = అయిన; వారలు = వారు; ఘోరరూపులైన - ఘోర = ఘోరమైన; రూపులు = రూపములుగలవారు; ఐన = అయినటువంటి; భూతపతుల - భూత = భూతములకు; పతుల = నాయకులను; విడిచి - విడిచి = విడిచిపెట్టి; దేవతాంతర - దేవత = దేవతలలో; ఇతర = ఇతరమైనవారిని; నిందసేయక - నింద = దూరుట; చేయక = చేయకుండా; శాంతులయి - శాంతులు = శాంతస్వభావులు; అయి = అయ్యి; నారాయణకథలయందే - నారాయణ = హరి; కథల = కథలు; అందే = లోనే; ప్రవర్తింతురు - ప్రవర్తింతురు = నడచెదరు; కొందఱు - కొందఱు = కొంతమంది; రాజస = రజోగుణము; తామసులయి - తామసులు = తామసగుణములు గలవారు; అయి = అయ్యి; సిరియునైశ్వర్యంబునుబ్రజలనుంగోరి - సిరియున్ = ధనమును; ఐశ్వర్యంబును = ఐశ్వర్యమును; ప్రజలన్ = సంతతిని; కోరి = ఆశించి; పితృభూతప్రజేశాదులనారాధింతురు - పితృ = పితృదేవతలు; భూత = ప్రకృతిశక్తులు; ప్రజేశ = ప్రజాపతులు; ఆదులన్ = మొదలైనవారిని; ఆరాధింతురు = పూజింతురు; మోక్షమిచ్చుటంజేసి - మోక్షము = ముక్తిని; ఇచ్చుటన్ = ఇచ్చుట; చేసి = వలన; నారాయణుండు - నారాయణుండు = నారాయణుడు {నారాయణుడు - నారము లందు వసించువాడు}; సేవ్యుండు - సేవ్యుండు = సేవించ దగినవాడు; వేద - వేద = వేదములు; యాగ - యాగ = యాగములు; యోగ - యోగ = యోగములు; క్రియా - క్రియ = క్రియలు; జ్ఞాన - జ్ఞాన = జ్ఞానములు; తపోగతి - తపోగతి = తపస్సులు; ధర్మంబులు - ధర్మంబులు = ధర్మములు; వాసుదేవపరంబులు - వాసుదేవ = భగవంతుని {వాసుదేవ - ఆత్మ యందు వసించే దేవుడు}; పరంబులు = గమ్యముగా కలవి; నిర్గుణుండయిన - నిర్గుణుండు = గుణముల కతీతడు; అయిన = అయినటువంటి; పరమేశ్వరుండుగలుగుచులేకుండుచుఁ - పరమేశ్వరుండు = శ్రేష్ఠమైన ఈశ్వరుడు; కలుగుచున్ = ఉండుచును; లేకుండుచున్ = లేకుండగను; త్రిగుణంబులతోడంగూడిన - త్రిగుణంబుల = త్రిగుణముల; తోడన్ = తో; కూడిన = కూడినటువంటి; తనమాయచేతనింతయు - తన = తనయొక్క; మాయ = మాయ; చేతన్ = చేత; ఇంతయు = ఇదంతా; సృజియించి - సృజియించి = సృష్టించి; గుణవంతుని - గుణవంతుని = గుణములతో కూడిన వాని; చందంబున - చందంబున = విధముగ; నిజమాయా - నిజ = తన; మాయా = మాయవలన; విలసితంబులయిన - విలసితంబులు = ప్రకాశించుచున్నవి; అయిన = అయినటువంటి; గుణంబులలోఁబ్రవేశించి - గుణంబుల = త్రిగుణముల {త్రిగుణములు- సత్త్వ, రజస్, తమస్}; లోన్ = లోనికి; ప్రవేశించి = ప్రవేశించి; విజ్ఞానవిజృంభితుండై - విజ్ఞాన = విజ్ఞానము యొక్క; విజృంభితుండు = విశేషము గలవాడు / చెలరేగినవాడు; ఐ = అయ్యి; వెలుఁగునగ్ని - వెలుఁగున్ = ప్రకాశించును; అగ్ని = అగ్ని; యొక్కరుండయ్యుఁబెక్కు మ్రాఁకులందుఁదేజరిల్లుచుఁబెక్కండ్రై - ఒక్కరుండు = ఒక్కడే; అయ్యున్ = అయినప్పటికిని; పెక్కు = అనేకమైన; మ్రాఁకులు = కట్టెలు; అందున్ = లోపల; తేజరిల్లుచున్ = విరాజిల్లుతూ; పెక్కండ్రై = అనేకులుగా; తోఁచు - తోఁచు = కనిపించు; తెఱంగున - తెఱంగున = విధముగా; విశ్వాత్మకుండైన - విశ్వాత్మకుండు = విశ్వమే ఆత్మగా కలవాడు ; ఐన = అయినటువంటి; పురుషుండొక్కండ - పురుషుండు = పరమపురుషుడు; ఒక్కండ = ఒక్కడే; తనవలనంగలిగిన - తన = తన; వలనన్ = వలన; కలిగిన = సృష్టింప బడిన; నిఖిలభూతంబులందునంతర్యామిరూపంబున - నిఖిల = సర్వ; భూతంబులు = జీవులు; అందున్ = లోపల; అంతర్యామి = అంతర్యామి {అంతర్యామి - లోపలంతా వ్యాపించినవాడు}; రూపంబున = రూపముతో; దీపించు = ప్రకాశించును; మహాభూతసూక్ష్మేంద్రియంబులతోడంగూడి - మహాభూత =

మహాభూతములు {మహాభూతములు - మనస్సు, పంచభూతములు}; సూక్ష్మేంద్రియంబుల = సూక్ష్మములైన ఇంద్రియములు; తోడన్ = తో; కూడి = కలిసి; గుణమయంబులయిన - గుణ = గుణములతో; మయంబులయిన = నిండినటువంటి; భావంబులందనచేత - భావంబులన్ = భావముల ద్వారా; తన = తన; చేతన్ = చేత; నిర్మితంబులైన - నిర్మితంబులైన = సృష్టింపబడిన; భూతంబులందుఁదగులువడక - భూతంబులందున్ = భూతములలో; తగులు = చిక్కు; వడక = పడకుండా; తద్గుణంబులనుభవంబుసేయుచు - తత్ = ఆ; గుణంబుల = గుణములను; అనుభవంబుసేయుచు = అనుభవించుచూ; లోకకర్తయైన - లోక = లోకములను; కర్త = సృష్టించినవాడు; ఐన = అయినట్టి; యతండు - అతండు = అతడు; దేవతిర్యఙ్మనుష్యాదిజాతులందు - దేవ = దేవత; తిర్యక్ = పశుపక్ష్యాదులు {తిర్యక్ - చలనము గలవి, జంతువులు}; మనుష్య = మానవులు; ఆది = మొదలగు; జాతులు = జీవుల; అందున్ = లోపల; లీలనవతరించి - లీలన్ = లీలతో / క్రీడతో; అవతరించి = అవతరించి; లోకంబుల - లోకంబులన్ = లోకములను; రక్షించునని - రక్షించును = రక్షించును; అని = అని; మఱియు - మఱియు = ఇంకను; సూతుఁడిట్లనియె. - సూతుఁడు = సూతుడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = చెప్పెను.

1-62-సీ. | మహదహంకార - మహత్ = మహత్తు; అహంకార = అహంకారము; తన్మాత్రసంయుక్తుఁడై - తన్మాత్ర = తన్మాత్రలతో {తన్మాత్రలు - శబ్ద స్పర్శ రూప గంధములు}; సంయుక్తుఁడై = కూడినవాడై; చారుషోడశకళాసహితుఁడగుచుఁ బంచమహాభూతభాసితుండై - చారు = అందమైన; షోడశ = పదహారు; కళా = కళలతో; సహితుఁడు = కూడినవాడు; అగుచున్ = అగుచూ; పంచ = ఐదు; మహాభూత = మహాభూతములలోను {మహాభూతములు - మనస్సు, పృథివి, జలం, అగ్ని, వాయువు, ఆకాశము.}; భాసితుండు = వెలుగొందుచున్నవాడు; ఐ = అయ్యి; శుద్ధసత్త్వుఁడై - శుద్ధ = నిర్మలమైన; సత్త్వుఁడు = సత్త్వగుణము కలవాడు; ఐ = అయ్యి; సర్వాతిశాయి - సర్వ = సర్వమును; అతిశాయి = అతిశయించినవాడు; యగుచుఁజరణోరు - అగుచున్ = అగుచూ; చరణ = పాదములు; ఊరు = తొడలు; భుజ - భుజ = భుజములు; ముఖ - ముఖ = ముఖములు; శ్రవణాక్షి - శ్రవణ = చెవులు; అక్షి = కళ్లు; నాసా - నాస = ముక్కులు; శిరములు - శిరములు = తలలు; నానాసహస్రములు - నానా = అనేకమైన; సహస్రములు = వేనవేలు; వెలుఁగనంబర - వెలుఁగన్ = ప్రకాశించుచుండగా; అంబర = వస్త్రములు; కేయూర - కేయూర = భుజకీర్తులు; హార - హార = హారములు; కుండల - కుండల = కుండలములు; కిరీటాదులు - కిరీట = కిరీటములు; ఆదులు = మొదలగునవి; పెక్కువేలమరుచుండఁబురుషరూపంబు - పెక్కు = అనేకమైన; వేలు = వేలు; అమరుచుండన్ = ధరింపబడియుండగా; పురుష = పరమ పురుష / విశ్వరూపము; రూపంబు = రూపము;

1-62.1-తే. | ధరియించి - ధరియించి = ధరించి; పరుఁడనంతుఁడఖిలభువనైకవర్తనయత్నమమర - పరుఁడు = అన్నిటికిన పరమై వాడు ; అనంతుడు = అంతము లేనివాడు; అఖిల = సమస్త; భువన = లోకములందు; ఏక = ఒకేమారు; వర్తన = ఉండు; యత్నము = ప్రయత్నము; అమర = సిద్ధించగ; మానితోదారజలరాశి - మానిత = పూజనీయమైన; ఉదార = పెద్ద; జలరాశి = సముద్రము; మధ్యమునను = నడుమ; యోగనిద్రావిలాసియై - యోగ = యోగ; నిద్రా = నిద్రతో; విలాసియై = విరాజిల్లుతూ; యొప్పుచుండు - ఒప్పుచుండు = ఒప్పియుండును.

1-63-వ. | అది - అది = అది {ఈవిధముగనుండే రూపము}; సకలావతారంబులకు - సకల = అన్ని; మొదలిగనియైన - అవతారంబులు = అవతారములు; కున్ = కు; మొదలిగని = మూలవిరాట్టు; ఐన = అయినటువంటి; శ్రీమన్నారాయణదేవుని - శ్రీమన్నారాయణదేవుని = శ్రీమన్నారాయణుని {శ్రీమన్నారాయణదేవుడు - అత్యంత శుభకరమైన నారాయణు డగు దేవుడు }; విరాజమానంబయిన - విరాజమానంబు = విశేషముగ ప్రకాశించుచున్నది; అయిన = అయిన; దివ్యరూపంబు - దివ్య = దివ్యమైన; రూపంబు = రూపము; దానింబరమ - దానిన్ = దానిని; పరమ = గొప్ప; యోగీంద్రులు - యోగి = యోగులలో; ఇంద్రులు = శ్రేష్టులు; దర్శింతురు - దర్శింతురు = దర్శించెదరు; అప్పరమేశ్వరు - ఆ = ఆ యొక్క; పరమేశ్వరు = భగవంతుని; నాభీకమలంబువలన - నాభీ = బొడ్డు; కమలంబు = కమలము; వలనన్ = నుండి; సృష్టికర్తలలోన - సృష్టికర్తల = సృష్టికర్త లందరి; లోనన్ = లోను; శ్రేష్ఠుండైన - శ్రేష్ఠుండైన = ఆద్యుడైన; బ్రహ్మ - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; యుదయించెనతని - ఉదయించె = పుట్టెను; అతని = అతనియొక్క; యవయవ - అవయవ = అవయవముల; స్థానంబులయందు - స్థానంబులు = స్థానముల; అందున్ = లో; లోకవిస్తారంబులుగల్పింపంబడియె - లోక = లోకములయొక్క; విస్తారంబులు = విస్తరణలు; కల్పింప బడియెన్ = పుట్టింప బడినవి; మొదలనద్దేవుండు - మొదలన్ = మొదట(1); ఆ = ఆయొక్క; దేవుండు = దేవుడు (ఆదినారాయణమూర్తి); కౌమారాఖ్యసర్గంబునాశ్రయించి - కౌమార = కౌమార {కౌమార ఆఖ్యలు - సనకుడు , సనందనుడు, సనత్ కుమారుడు , సనత్ జాతుడు }; ఆఖ్య = అను పేరుగల; సర్గంబున్ = సృష్టి (సంఘుము) నందు; ఆశ్రయించి = అవతరించి; బ్రహ్మణ్యుండై - బ్రహ్మణ్యుండు = బ్రాహ్మణహితుడు; ఐ = అయ్యి; దుశ్చరంబైన - దుశ్చరంబు = ఆచరించుటకు మిక్కిలి కష్టమైనది; ఐన = అయినటువంటి; బ్రహ్మచర్యంబు - బ్రహ్మచర్యంబున్ = బ్రహ్మచర్యమున; చరియించె - చరియించె = నడిచెను; రెండవమాఱు - రెండవ = రెండవ(2); మాఱు = సారి; జగజ్జననంబుకొఱకు - జగత్ = జగత్తులయొక్క; జననంబు = పుట్టుక; కొఱకున్ = కోసము; రసాతలగతయయిన - రసాతల = రసాతలమున; గత = ఇమిడినది; అయిన = అయిన; భూమినెత్తుచు - భూమిని = భూమండలమును; ఎత్తుచున్ = ఉద్దరిస్తూ; యజ్ఞేశుండయి - యజ్ఞేశుండు = యజ్ఞమునకు అధిపతి; అయి = అయ్యి; వరాహదేహంబుఁదాల్చె - వరాహ = వరాహ; దేహంబున్ = రూపమును; తాల్చెన్ = ధరించెను; మూడవతోయంబున - మూడవ = మూడవ(3); తోయంబునన్ = సారి; నారదుండను - నారదుండు = నారదుడు; అను = అను పేర; దేవర్షి - దేవర్షి = దేవలోకఋషి; యై - ఐ = అయ్యి; కర్మనిర్మోచకంబైన - కర్మ = కర్మబంధాలను; నిర్మోచకంబు = విడిపించగలిగినవి; ఐన = అయిన; వైష్ణవతంత్రంబుసెప్పె - వైష్ణవ = విష్ణుమూర్తి ఆరాధనమనే; తంత్రంబు = తంత్రము / సిద్ధాంతమును; సెప్పెన్ = చెప్పెను; నాలవపరి - నాలవ = నాల్గవ(4); పరి = సారి; ధర్మభార్యాసర్గంబునందు - ధర్మ = ధర్ముడు; భార్యా = (అతని) భార్యల; సర్గంబునందు = సృష్టియందు / కలయికయందు; నరనారాయణాభిధానుండై - నరనారాయణ = నరనారాయణులనే; అభిధానుండు = పేర్లు గలవాడు; ఐ = అయ్యి; దుష్కరంబైన - దుష్కరంబైన = చేయుటకు మిక్కిలి కష్టమైన; తపంబుసేసెఁబంచమావతారంబునంగపిలుండను - తపంబు = తపస్సు; చేసెన్ = చేసెను; పంచమ = ఐదవ(5); అవతారంబునన్ = అవతారములో; కపిలుండు = కపిలుడు; అను = అనే; సిద్ధేశుండయి - సిద్ధేశుండు = సిద్ధులలో శ్రేష్ఠుడు; అయి = అయ్యి; యాసురియను - ఆసురి = ఆసురి; అను = అను; బ్రాహ్మణునకుఁదత్త్వగ్రామ - బ్రాహ్మణ = బ్రాహ్మణున; కున్ = కు; తత్త్వ = తత్త్వముల {తత్త్వములు - ప్రకృతి మహత్తాదు లిరువదినాల్గు}; గ్రామ = సమూహము యొక్క; నిర్ణయంబుగల - నిర్ణయంబు = నిర్ణయము; కల = కలిగినటువంటి;

సాంఖ్యంబునుపదేశించెనాఱవశరీరంబుననసూయాదేవి - సాంఖ్యంబున్ = సాంఖ్యమును {సాంఖ్యము - తత్త్వదర్శనములలోనొకటి}; ఉపదేశించెన్ = ఉపదేశించెను; ఆఱవ = ఆరవ(6); శరీరంబున = అవతారమున; అనసూయాదేవి = అనసూయాదేవి; యందునత్రిమహామునికింగుమారుండై - అందున్ = వలన; అత్రిమహాముని = అత్రిమహాముని; కిన్ = కిని; కుమారుండు = పుత్రుడు; ఐ = అయ్యి; యలర్కునికిఁబ్రహ్లాదముఖ్యులకు నాత్మవిద్యఁ దెలిపె నేడవవిగ్రహంబుననాకూతియందు - అలర్కుని = అలర్కున; కిన్ = కును; ప్రహ్లాద = ప్రహ్లాద; ముఖ్యులు = మొదలగు ముఖ్యమైనవారల; కున్ = కు; ఆత్మవిద్యన్ = ఆత్మవిద్యను; తెలిపెన్ = తెలియజేసెను; ఏడవ = ఏడవ(7); విగ్రహంబునన్ = అవతారమున; ఆకూతి = ఆకూతి; అందున్ = కిని; రుచికి జన్మించి - రుచి = రుచి; కిన్ = కిని; జన్మించి = పుట్టి; యజ్ఞుండనఁ - యజ్ఞుండు = యజ్ఞుడు; అనన్ = అనబడుతూ; ప్రకాశమానుండై - ప్రకాశమానుండు = అవతరించినవాడు; ఐ = అయ్యి; యమాదిదేవతలగూడి - యమ = యముడు {యమ - కాలవిభాగమైన యామమును నిర్ణయించినవాడు}; ఆది = మొదలైన; దేవతలన్ = దేవతలను; కూడి = కలిసి; స్వాయంభువమన్వంతరంబు - స్వాయంభువ = స్వాయంభువుడనే; మన్వంతరంబున్ = మనువు కాలములో; రక్షించె - రక్షించె = (సృష్టిని) రక్షించెను; అష్టమమూర్తిని - అష్టమ = ఎనిమిదవ(8); మూర్తిని = అవతారమునందు; మేరుదేవియందు - మేరుదేవి = మేరుదేవి; అందున్ = కిని; నాభికి - నాభి = నాభి; కిన్ = కిని; జన్మించి - జన్మించి = పుట్టి; యురుక్రముండనంబ్రసిద్ధుండై - ఉరుక్రముండు = ఉరుక్రముండు; అనన్ = అని; ప్రసిద్ధుండు = ప్రసిద్ధి పొందినవాడు; ఐ = అయ్యి; విద్వజ్జనులకుఁబరమహంసమార్గంబుంబ్రకటించె - విద్వజ్జనులు = పాండిత్యముగలవారల; కున్ = కు; పరమహంస = పరమహంస {పరమహంస - సర్వ పరిత్యాగము చేసి జ్ఞానమార్గమున చరించు వాడు}; మార్గంబున్ = మార్గమును; ప్రకటించెన్ = ఉపదేశించెను; ఋషులచేతఁగోరంబడి - ఋషుల = ఋషుల; చేతన్ = చేత; కోరంబడి = ప్రార్థింపబడి; తొమ్మిదవ = తొమ్మిదవ(9); జన్మంబుననఁబృథుచక్రవర్తియై - జన్మంబునన్ = జన్మలో; పృథు = పృథుడనే; చక్రవర్తి = సార్వభౌముడు; ఐ = అయ్యి; భూమిని - భూమిని = భూమండలమును; ధేనువుంజేసి - ధేనువున్ = గోవుగా; చేసి = చేసి; సమస్త - సమస్త = సమస్తమైన; వస్తువులంబిదికె - వస్తువులన్ = వస్తువులను; పిదికెన్ = పిదికెను; చాక్షుష మన్వంతర - చాక్షుష = చాక్షుషుడను మనువుయొక్క; మన్వంతర = పరిపాలనకాలాంతర; సంప్లవంబున - సంప్లవంబునన్ = జలప్రళయమున; దశమంబయిన - దశమంబు = పదవది(10); అయిన = అయినటువంటి; మీనావతారంబునొంది - మీన = మీనముగా; అవతారంబు = అవతారమును; ఒంది = పొంది; మహీరూపంబగు - మహీ = భూమియొక్క; రూపంబగు = రూపముగల; నావనెక్కించి - నావన్ = ఓడను; ఎక్కించి = ఎక్కించి; వైవస్వతమనువునుద్ధరించె - వైవస్వత = వైవస్వతుడనే; మనువున్ = మనువును; ఉద్ధరించెన్ = ఉద్ధరించెను; సముద్రమథనకాలంబునంబదునొకొండవమాఱు - సముద్ర = సాగరము; మథన = మథించబడిన (చిలికే); కాలంబునన్ = కాలమున; పదునొకొండవ = పదుకొండో(11); మాఱు = సారి; కమఠాకృతిని - కమఠ = కూర్మ; ఆకృతిని = అవతారములో; మందరాచలంబుఁదన - మందరాచలంబున్ = మందరపర్వతమును; తన = తనయొక్క; పృష్ఠకర్పరంబున - పృష్ఠ = వీపుపైనుండే; కర్పరంబున = వెన్నుచిప్పమీద; నేర్పరియై - నేర్పరి = నేర్పుగలవాడు; ఐ = అయ్యి; నిలిపె - నిలిపెన్ = నిలిపెను; ధన్వంతరి - ధన్వంతరి = ధన్వంతరి; యను - అను = అను; పండ్రెండవతనువున - పండ్రెండవ = పండ్రెండవ(12); తనువునన్ = అవతారములో; సురాసురమధ్యమాన - సుర = దేవతలచేతను; అసుర = రాక్షసులచేతను; మధ్యమాన =

మథింపబడుచున్న; క్షీరపాథోధిమధ్యభాగంబుననమృతకలశహస్తుండై - క్షీరపాథోధి = పాలసముద్రముయొక్క; మధ్యభాగంబునన్ = మధ్యభాగములో; అమృత = అమృతము నిండిన; కలశ = బిందె / కలశము; హస్తుండు = హస్తమున ధరియించినవాడు; ఐ = అయ్యి; వెడలెఁబదమూఁడవది - వెడలెన్ = ఉద్భవించెను; పదమూఁడవది = పదమాడోది(13); యయిన - అయిన = అయినట్టి; మోహినీవేషంబుననసురుల - మోహినీ = మోహినీ; వేషంబునన్ = అవతారములో; అసురుల = రాక్షసులను; మోహితులంజేసి - మోహితులన్ = మోహితులుగా; చేసి = చేసి; సురలనమృతాహారులంగావించెఁబదునాలుగవదియైన - సురలన్ = దేవతలను; అమృత = అమృతమును; ఆహారులన్ = భుజించినవారిగా; కావించెన్ = చేసెను; పదునాలుగవది = పద్నాలుగోది(14); ఐన = అయినట్టి; నరసింహరూపంబునంగనకకశిపుని - నరసింహ = నరసింహ; రూపంబునన్ = అవతారములో; కనకకశిపుని = హిరణ్యకశిపుని {హిరణ్యకశిపుడు - బంగారు వస్త్రము ధరించు వాడు }; సంహరించెఁబదునేనవదియైన - సంహరించెన్ = రూపుమాపెను; పదునేనవది = పదిహేనోది(15); ఐన = అయినట్టి; కపటవామనావతారంబున - కపట = మాయా; వామన = వామనుడు; అవతారంబునన్ = అవతారములో; బలినిబదత్రయంబు - బలినిన్ = బలి(చక్రవర్తి)ని; పద = అడుగులు; త్రయంబున్ = మూడు; యాచించి - యాచించి = దానముగా అడిగి; మూఁడులోకంబులనాక్రమించెఁబదునాఱువదియైన - మూఁడు = మూడు; లోకంబులన్ = లోకములను; ఆక్రమించెన్ = ఆక్రమించెను; పదునాఱువది = పదహారవది(16); ఐన = అయినటువంటి; భార్గవ రామాకృతినిగుపితభావంబుఁదాల్చి - భార్గవరామ = పరశురామ {భార్గవుని కుమారుడు - పరశురాము}; ఆకృతినిన్ = అవతారములో; కుపితభావంబున్ = కోపించిన వాని భావమును ; తాల్చి = ధరించి; బ్రాహ్మణద్రోహులయిన - బ్రాహ్మణ = బ్రాహ్మణులకు; ద్రోహులు = ద్రోహము చేసినవారు; అయిన = ఐనటువంటి; రాజులనిరువదియొక్కమాఱు - రాజులన్ = రాజులను; ఇరువదియొక్క = ఇరవై ఒక్క(21); మాఱు = సార్లు; వధియించి - వధియించి = సంహరించి; భూమి - భూమిన్ = భూమిని; నిఃక్షత్రంబుగావించెఁబదునేడవదియైన - నిఃక్షత్రంబు = క్షత్రియులు లేనిస్థితి; కావించెన్ = కలుగ చేసెను; పదునేడవది = పదిహేడోది(17); ఐన = అయినట్టి; వ్యాసగాత్రంబుననల్పమతులయిన - వ్యాస = వ్యాసుని; గాత్రంబునన్ = శరీరమున; అల్ప = మందమైన; మతులు = ప్రజ్ఞానము కలవారు; అయిన = అయినట్టి; పురుషులంగరుణించి - పురుషులన్ = మానవులమీద; కరుణించి = దయచూపి; వేదవృక్షంబునకు - వేద = వేదమనే; వృక్షంబునకున్ = వృక్షమునకు; శాఖలేర్పఱచెఁబదునెనిమిదవదైన - శాఖలు = శాఖలు {వేదమునకు - ఋక్ యజుస్ సామ అధర్వణ అని 4 శాఖలు}; ఏర్పఱచెన్ = ఏర్పాటుచేసెను; పదునెనిమిదవ = పద్దెనిమిదవది(18); ఐన = అయినట్టి; రామాభిధానంబున - రామ = శ్రీరాముని; అభిధానంబునన్ = పేరుతో, అవతారముతో; దేవ = దేవతలయొక్క; కార్యార్థంబు - కార్యార్థంబు = పనికొఱకు; రాజత్వంబునొంది - రాజత్వంబున్ = రాజత్వమును {రాజత్వము - రాజు అను తత్వము }; ఒంది = స్వీకరించి; సముద్రనిగ్రహాది - సముద్ర = సాగరమును; నిగ్రహ = నిగ్రహించుట; ఆది = మొదలైన; పరాక్రమంబులాచరించెనేకోనవింశతి - పరాక్రమంబులు = శౌర్యవంతము లైన పనులు; ఆచరించెన్ = చేసెను; ఏకోనవింశతి = పందొమ్మిదవది(19); వింశతితమంబులైన - వింశతితమంబు = ఇరువదవది(20); ఐన = అయినట్టి; రామకృష్ణరూపంబులచే - రామ = బలరాముడు; కృష్ణ = శ్రీకృష్ణుడు; రూపంబుల = శరీరములు; చేన్ = తో; యదువంశంబునందు - యదు = యాదవ; వంశంబు = కులము; అందున్ = లో; సంభవించి - సంభవించి = అవతరించి; విశ్వంభరాభారంబు - విశ్వంభర = భూదేవియొక్క; భారంబు = భారమును; నివారించె -

నివారించెన్ = తప్పించెను; నేకవింశతితమంబైన - ఏకవింశతితమంబు = ఇరువదియొకటవ(21); ఐన = అయినట్టి; బుద్ధనామధేయంబునంగలియుగాద్యవసరంబున - బుద్ధ = బుద్ధుడనే; నామధేయంబునన్ = పేరుతో; కలియుగ = కలియుగముయొక్క; ఆది = మొదలు; అవసరంబునన్ = అగు కాలంబున; రాక్షస - రాక్షస = రాక్షసులను; సమ్మోహనంబుకొఱకు - సమ్మోహనంబు = మోహితులుగాచేయుట; కొఱకున్ = కోసము; మధ్యగయా = మధ్యగయ అను; ప్రదేశంబున - ప్రదేశంబునన్ = స్థలములో; జినసుతుండయిదేజరిల్లు - జిన = జినుడియొక్క; సుతుండు = పుత్రుడుగ; అయి = పుట్టి; తేజరిల్లున్ = ప్రకాశించు; యుగసంధి - యుగ = యుగములయొక్క (కలియుగ కృతయుగ); సంధి = నడిమికాలము; యందు - అందున్ = లో; వసుంధరాధీశులు - వసుంధరాధీశులు = భూమిని పాలించువారు; చోరప్రాయులై - చోరప్రాయులు = దొంగలు వంటివారు; ఐ = అయ్యి; సంచరింప - సంచరింపన్ = తిరుగుతుండగ; విష్ణుయశుండను - విష్ణుయశుండు = విష్ణుయశుడు; అను = అనే; విప్రునికిఁగల్కి - విప్రుని = బ్రాహ్మణు; కిన్ = నకు; కల్కి = కల్కి; యను - అను = అనే; పేరనుద్భవింపంగలండని - పేరన్ = పేరుతో; ఉద్భవింపంగలండు = అవతరించును; అని = అని; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = చెప్పెను.

1-64-మ. | సరసింబాసిన - సరసిన్ = సరస్సునుండి; పాసిన = వెలువడిన; వేయుకాలువలయోజన్ - వేయు = అనేకములైన / వెయ్యి; కాలువల = కాలువల; యోజన్ = వలె; విష్ణునందైన - విష్ణుని = హరి; అందైన = నుండి ఉద్భవించిన; శ్రీకరనానాప్రకటావతారములసంఖ్యాతంబులుర్వీశులున్ - శ్రీకర = శుభమునుకలిగించు; నానా = అనేకములైన; ప్రకట = అభివ్యక్తమైన; అవతారములు = అవతారములు; అసంఖ్యాతంబులు = లెక్కకు మిక్కిలినవి; ఉర్వి = భూమికి; ఈశులున్ = పతులు - రాజులు; సురలున్ - సురలున్ = దేవతలును; బ్రాహ్మణసంయమీంద్రులుమహర్షుల్ - బ్రాహ్మణ = బ్రాహ్మణులైన; సంయమ = జితేంద్రియులలో; ఇంద్రులు = శ్రేష్టులు; మహా = గొప్ప; ఋషుల్ = ఋషులు - మహర్షులు; విష్ణునంశాంశజుల్ - విష్ణుని = హరియొక్క; అంశాంశ = వివిధ అంశలందు; అజులు = పుట్టిన వారు; హరి - హరి = హరి; కృష్ణుండు - కృష్ణుండు = కృష్ణుండు; బలానుజన్ముఁడెడలేదా - బల = బలరామునికి; అనుజన్ముఁడు = తోబుట్టువు; ఎడల = వెడల; లేదా = లేదా; విష్ణుఁడానేర్పడన్ - విష్ణుఁడా = హరియై; ఏర్పడన్ = ఏర్పడిఉండగా.

1-65-క. | భగవంతుండగు - భగవంతుండు = భగవంతుడు; అగు = అయిన; విష్ణుఁడు = హరి; జగములకెవ్వేళ - జగములు = లోకములు; కు = కు; ఎవ్వేళ = ఏవేళ; రాక్షస - రాక్షస = రాక్షసులవలన; వ్యథగలుగుందగనవ్వేళలఁదడయక - వ్యథ = బాధ; కలుగున్ = కలుగుతుందో; తగన్ = తగినట్లుగ; ఆ = ఆ; వేళలన్ = సమయములలో; తడయక = ఆలస్యముచేయక; యుగయుగమునఁబుట్టి - యుగయుగమునన్ = ప్రతియుగములోను; పుట్టి = ఉద్భవించి; కాచునుద్యల్లీలన్ - కాచున్ = రక్షించును; ఉద్యత్ = యత్నమనే; లీలన్ = మాయతో.

1-66-క. | అతిరహస్యమైన - అతి = మిక్కిలి; రహస్యము = రహస్యము {రహస్యము - దాచుకొనదగ్గది}; ఐన = అయినట్టి; హరిజన్మ - హరి = హరియొక్క; జన్మ = అవతారములు; కథనంబు = కథలు; మనుజుఁడెవ్వఁడేని - మనుజుఁడు = మానవుడు; ఎవ్వఁడేని = ఎవరయిన; మాపు రేపుఁజాల - మాపు రేపున్ = రాత్రి+పగలు - నిత్యమూ;

చాల = ఎక్కువ; **భక్తితోడఁజదివిన** - భక్తి = భక్తి; తోడన్ = తో; చదివిన = పఠించినచో; సంసార = సంసారములోని; **దుఃఖరాశిఁబాసి** - దుఃఖ = వ్యధల; రాశి = సమూహము; పాసి = దూరముగ; **తొలఁగిపోవు** - తొలఁగి = తొలగి; పోవున్ = పోవును.

1-67-వ. | **వినుండరూపుండయి** - వినుండు = వినండి; అరూపుండు = రూపములేనివాడు; అయి = అయ్యి; **చిదాత్మకుండయి** - చిదాత్మకుండు = జ్ఞాని {చిదాత్మకుడు - చేతనా రూపమైన ఆత్మ కలవాడు / జ్ఞాని}; అయి = అయ్యి; **పరఁగు** - పరఁగు = ప్రవర్తిల్లు; **జీవునికింబరమేశ్వరు** - జీవుని = జీవు; కిన్ = నకు; పరమేశ్వరు = పరమేశ్వరునియొక్క; **మాయాగుణంబులైన** - మాయా = మాయతోకూడిన; గుణంబులు = గుణములు; ఐన = అయినట్టి; **మహదాదిరూపంబులచేతనాత్మస్థానంబుగా** - మహత్ = మహత్తు; ఆది = మొదలగు {మహత్తాదులు - మహత్తు, అహంకారము, పంచభూతములు, తన్మాత్రలు, పంచేంద్రియములు, అంతఃకరణములు. వీని సహాయముననే జీవులుద్భవించును}; రూపంబుల = రూపముల; చేతన్ = చేత; ఆత్మస్థానంబుగాన్ = స్వస్థానముగా; **స్థూలశరీరంబు** - స్థూల = భౌతికమైన; శరీరంబు = శరీరము; **విరచితంబైన** - విరచితంబు = ఏర్పాటుచేయబడినది; ఐన = అయినట్టి; **గగనంబునందుఁబవనాశ్రిత** - గగనంబునందున్ = ఆకాశమునందు; పవన = వాయువును; ఆశ్రిత = ఆశ్రయించిన; **మేఘసమూహంబును** - మేఘ = మేఘముల; సమూహంబును = సమూహమును; **గాలియందుఁబార్థివధూళి** - గాలియందున్ = వాయువునందు; పార్థివ = భూమికి సంబంధించిన; ధూళి = ధూళితోను; **ధూసరత్వంబుననేరీతినారీతి** - ధూసరత్వంబును = దుమ్ముతోనుకూడినట్టి; ఏ = ఏ; రీతి = విధమైతే; ఆ = ఆ; రీతి = విధముగ; **ద్రష్టయగునాత్మయందు** - ద్రష్ట = చూచువాడు; అగు = అయినట్టి; ఆత్మ = ఆత్మ; అందున్ = లోపల; **దృశ్యత్వంబు** - దృశ్యత్వంబున్ = చూడబడు దానితత్త్వము ; **బుద్ధిమంతులుగానివారిచేతనారోపింపంబడున్** - బుద్ధిమంతులు = జ్ఞానముగలవారు; కానివారి = కాకుండాఉండేవారి; చేతన్ = చేత; ఆరోపింపంబడున్ = లేనిది యున్నట్లు గా భావింపబడును; ఈ = ఈయొక్క; **స్థూలరూపంబుకంటెనదృష్టగుణంబయి** - స్థూల = భౌతిక; రూపంబు = రూపము; కంటెన్ = కంటెను; అదృష్ట = చూడబడని; గుణంబు = గుణములు; అయి = కలిగియుండినదై; **యశ్రుతంబైన** - అశ్రుతంబు = వినబడనిది; ఐన = అయినట్టి; **వస్తువగుటంజేసి** - వస్తువు = పదార్థము; అగుటన్ = అగుట; చేసి = వలన; **వ్యక్తంబుగాక** - వ్యక్తంబున్ = అభివ్యక్తము / తెలియబడునది; కాక = కాకుండ; **సూక్ష్మంబై** - సూక్ష్మంబై = సూక్ష్మమై; **కరచరణాదులులేక** - కర = చేతులు; చరణ = కాళ్లు; ఆదులు = మొదలగుని; లేక = లేని; **జీవునికినొండొక** - జీవుని = జీవుని; కిన్ = కి; ఒండొక = ఇంకొక; **రూపంబు** - రూపంబు = రూపము; **విరచితంబై** - విరచితంబు = ఏర్పరచబడినది; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **సూక్ష్ముఁడయిన** - సూక్ష్ముఁడు = సూక్షమమైనవాడు; అయిన = అయినట్టి; **జీవునివలననుత్క్రాంతి** - జీవుని = జీవుని; వలనన్ = వలన; ఉత్క్రాంతి = వ్యక్తపరచ బడిన; **గమనాగమనంబులంబునర్జన్మంబుదోఁచునెప్పుడీ** - గమన = వెడలుట; ఆగమనంబులన్ = వచ్చుటలను; పునర్జన్మంబున్ = మరల మరల పుట్టుటలో ; తోఁచున్ = అర్థమగును; ఎప్పుడు = ఎప్పడు; ఈ = ఈయొక్క; **స్థూలసూక్ష్మరూపంబులు** - స్థూల = భౌతిక; సూక్ష్మ = సూక్ష్మ; రూపంబులు = రూపములు; **రెండు** - రెండున్ = రెండును; **స్వరూప** - స్వ = తన; రూప = రూపముయొక్క; **సమ్యగ్జ్ఞానంబునఁబ్రతిషేధింపఁబడునప్పుడనవిద్యంజేసి** - సమ్యక్ = పూర్తియైన; జ్ఞానంబునన్ = జ్ఞానమువలన; ప్రతిషేధింపఁబడున్ =

అడ్డగింపబడును; అపుడ = అప్పుడు; అవిద్యన్ = అజ్ఞానము; చేసి = వలన; **యాత్మనుగల్పింపంబడుననియుండెలియునప్పుడు** - ఆత్మను = ఆత్మయందు; కల్పింపంబడును = కల్పింపబడతాయి; అనియున్ = అనీ; తెలియున్ = తెలసిన; అప్పుడు = అప్పుడు; **జీవుండు** - జీవుండు = జీవుడు; **బ్రహ్మదర్శనంబునకధికారి** - బ్రహ్మ = పరబ్రహ్మను; దర్శనంబు = ధర్శించుట; కున్ = కు; అధికారి = తగినవాడు; **యగు** - అగున్ = అగును; **దర్శనంబన** - దర్శనంబు = దర్శనము; అనన్ = అనగా; **జ్ఞానైక** - జ్ఞాన = జ్ఞానముయొక్క; ఏక = ప్రత్యేకమైన; **స్వరూపంబు** - స్వరూపంబు = స్వరూపము; **విశారదుండైన** - విశారదుండు = నేర్పరియైనవాడు; ఐన = అయినట్టి; **యీశ్వరునిదై** - ఈశ్వరునిది = ఈశ్వరునది; ఐ = అయ్యి; **క్రీడించుచునవిద్యయనంబడుచున్న** - క్రీడించుచున్ = క్రీడిస్తూ / వినోదము గా చరిస్తూ; అవిద్య = అవిద్య; అనంబడుచున్ = అనిపిలవబడుచు; ఉన్న = ఉన్నట్టి; **మాయ** - మాయ = మాయ; **యుపరతయై** - ఉపరత = నిలచిపోయినది; ఐ = అయ్యి; **యెప్పుడుదాన** - ఎప్పుడు = ఎపుడైతే; తాన = తానే; **విద్యారూపంబునంబరిణతయగునప్పుడు** - విద్య = విద్యయొక్క; రూపంబునన్ = రూపమగ; పరిణత = పరిణామముచెందినది; అగున్ = అగునో; అప్పుడు = అప్పుడు; **జీవోపాధి** - జీవ = జీవునకు; ఉపాధి = ఆధారము; **యయిన** - అయిన = అయినట్టి; **స్థూలసూక్ష్మరూపంబు** - స్థూల = భౌతికమైన; సూక్ష్మ = సూక్ష్మమైన; రూపంబున్ = రూపము; **దహించి** - దహించి = నశించి; **జీవుడు** - జీవుడు = జీవుడు; **కాష్ఠంబు** - కాష్ఠంబు = కట్టె; **లేక** - లేక = లేకనే; **తేజరిల్లు** - తేజరిల్లున్ = ప్రకాశించు; **వహ్నిచందంబునందాన** - వహ్ని = అగ్ని; చందంబునన్ = వలె; తాన = తనే; **యుపరతుండయి** - ఉపరతుండు = నిలిచిపోయినవాడు; అయి = అయ్యి; **బ్రహ్మస్వరూపంబునంబొంది** - బ్రహ్మ = బ్రహ్మయొక్క; స్వరూపంబునన్ = స్వరూపమును; పొంది = ప్రాప్తించి; **పరమానందంబున** - పరమ = అన్నిటికంటె నుత్తమమైన; ఆనందంబునన్ = ఆనందములో; **విరాజమానుండగు** - విరాజమానుండు = విశేషముగ ప్రకాశించువాడు; అగున్ = అగును; **ఇట్లు** - ఇట్లు = ఈవిధముగ; **తత్త్వజ్ఞులుసెప్పుదురని** - తత్త్వజ్ఞులు = తత్త్వజ్ఞానము గలవారు; చెప్పుదురు = చెబుతారు; అని = అని చెప్పి; **సూతుండిట్లనియె** - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈవిధముగ; అనియె = చెప్పెను.

1-68-చ. | **జననము** - జననము = పుట్టుక; **లేక** - లేక = లేని; **కర్మములజాడలఁబోక** - కర్మముల = కర్మల; జాడలన్ = వెంట; పోక = పోని; **సమస్తచిత్తవర్తనుఁడగు** - సమస్త = సర్వుల; చిత్త = చిత్తములలో; వర్తనుఁడు = చరించేవాడు; అగు = అయినట్టి; **చక్రికింగవులుదారపదంబుల** - చక్రి = చక్రధారియైన హరి; కిన్ = కి; కవులు = కవులు; ఉదార = గొప్ప; పదంబుల = పదములుతో; **జన్మకర్మముల్** - జన్మ = పుట్టుక; కర్మముల్ = నడతల; **వినుతులుసేయుచుండుదురు** - వినుతులు = పొగడ్తలు; సేయుచున్ = చేస్తూ; ఉండుదురు = ఉంటారు; **వేదరహస్యములందునెందుఁజూచిన** - వేద = వేదము లందలి; రహస్యములు = రహస్యములు {రహస్యములు - దాచుకొనదగ్గది}; అందున్ = లోపల; ఎందున్ = ఎందులోను కూడ; చూచిన = వెతికి చూచిన; **మఱి** - మఱి = ఇంక; **లేవు** - లేవు = లేవు; **జీవునికిఁజెప్పినకైవడి** - జీవుని = జీవుని; కిన్ = కొరకు; చెప్పిన = చెప్పబడిన; కైవడిన్ = విధమైన; **జన్మకర్మముల్** - జన్మ = జన్మలు; కర్మముల్ = కర్మలు.

1-69-మ. | **భువనశ్రేణినమోఘలీలుఁడగుచుంబుట్టించు** - భువన = లోకముల; శ్రేణిన్ = సమూహములో; అమోఘ = అమోఘమైన {అమోఘమైనది - వ్యర్థము కానిది}; లీలుఁడు = లీల కలవాడు; అగుచున్ = అగుచూ; పుట్టించు = సృష్టించు / సృష్టి; **రక్షించునంతవిధింజేయు** - రక్షించున్ = రక్షించు / స్థితి; అంతవిధిన్ = అంతముచేయుటను / లయలను; చేయు = చేయును; **మునుంగఁడందు** - మునుంగఁడు = లోనుకాడు; అందున్ = అందు; **బహుభూతవ్రాతమందాత్మతంత్రవిహారస్థితుడై** - బహు = అనేక; భూత = జీవుల; వ్రాతము = సమూహము; అందున్ = లోపల; ఆత్మ = స్వయముగ అల్లుకొనిన; తంత్ర = తంత్రము / అల్లిక - స్వతంత్ర; విహార = విహారముచేయు; స్థితుడు = స్థితిగలవాడు; ఐ = అయ్యి; **షడింద్రియసమస్తప్రీతియున్** - షట్ = ఆరు; ఇంద్రియ = ఇంద్రియముల యొక్క {ఇంద్రియములు - మనసు , పంచేంద్రియాలు కలిసి 6}; సమస్త = సమస్తమైన; ప్రీతియున్ = దగ్గరలు; దవ్వులన్ = దూరములును; **దివిభంగింగొనుఁజిక్కఁడింద్రియములంద్రిప్పున్** - దివి = ఆకాశము; భంగిన్ = వలె; కొనున్ = గ్రహించును; చిక్కఁడు = చిక్కుకొనడు; ఇంద్రియములన్ = ఇంద్రియములను; త్రిప్పున్ = విహరింపచేయును; నిబంధించుచున్ = నియమించును.

1-70-చ. | **జగదధినాథుఁడైన** - జగత్ = సృష్టికి; అధి = పై; నాథుడు = పతి - అధిపతి; ఐన = అయినట్టి; **హరిసంతతలీలలు** - హరి = హరియొక్క; సంతత = ఎడతెగని; లీలలు = లీలలు; **నామరూపముల్ దగిలి** - నామ = నామాలు; రూపముల్ = రూపములు; తగిలి = తగులుకొని; **మనోవచోగతులఁదార్కికచాతురి** - మనో = ఆలోచనల; వచో = వాక్కుల; గతులన్ = రీతులతో; తార్కిక = తర్కమునకు సంబంధించిన; చాతురి = నేర్పు; **యెంతగల్గినన్** - ఎంత = ఎంత; కల్గినన్ = కలిగి యున్నప్పటికిని; **మిగిలి** - మిగిలి = అతిశయించి; **కుతర్కవాది** - కు = చెడ్డ; తర్క = హేతు విమర్శ; వాది = వాదించువాడు - చెడ్డ తర్కమును వాదించువాడు; **తగమేరలుసేసి** - తగ = తగ; మేరలు = హద్దులు; సేసి = చేసి; **యెఱుంగ** - ఎఱుంగ = తెలిసికొన; **నేర్చునే** - నేర్చునే = గలడా; **యగణిత** - అగణిత = లెక్కకందని; **నర్తనక్రమమునజ్ఞుఁడెఱింగి** - నర్తన = నాట్య; క్రమమున్ = విధానమును; అజ్ఞుఁడు = అజ్ఞానము కలవాడు; ఎఱింగి = అర్థము చేసికొని; **నుతింపనోపునే** - నుతింపన్ = అభినందించుట; ఓపునే = చేయకలడా.

1-71-ఉ. | **ఇంచుక** - ఇంచుక = కొంచము కూడ; **మాయలేక** - మాయ = మాయ / మర్మము; లేక = లేకుండా; **మదినెప్పుడుబాయని** - మదిన్ = మనసులో; ఎప్పుడు = ఎల్లప్పుడూ; పాయని = విడువని; **భక్తితోడ** - భక్తి = భక్తి; తోడన్ = తో; **వర్తించుచునెవ్వఁడేని** - వర్తించుచున్ = నడచు కొనుచు; ఎవ్వఁడేని = ఎవరైతే; **హరిదివ్యపదాంబుజగంధరాశి** - హరి = హరియొక్క; దివ్య = దివ్యమైన; పద = పాద; అంబుజ = పద్మముల యొక్క; గంధ = సువాసన; రాశి = మొత్తములను; **సేవించునతండెఱుంగునరవిందభవాదులకైన** - సేవించున్ = సేవించునో; అతండు = అతడు; ఎఱుంగున్ = తెలియును; అరవిందభవ = బ్రహ్మదేవుడు {అరవిందభవుడు - పద్మమున పుట్టిన వాడు, బ్రహ్మ}; ఆదులు = మొదలైనవారు; కున్ = కి; ఐన = అయినను; **దుర్లభోదంచితమైన** - దుర్ = కష్టము మీద; లభ = లభించు; ఉదంచితము = విజృంభణము కలది; ఐన = అయినట్టి; **యా** - ఆ = ఆ; **హరి** - హరి = హరియొక్క; **యుదారమహాద్భుతకర్మమార్గముల్** - ఉదార = చక్కటి; మహా = గొప్ప; అద్భుత = ఆశ్చర్యకరమైన; కర్మ = కర్మలయొక్క; మార్గముల్ = విధానములు.

1-72-మ. | **హరిపాదద్వయభక్తి** - హరి = హరియొక్క; పాద = పాదములు; ద్వయ = జంట మీది; భక్తి = భక్తి; **మీవలననిట్లారూఢమై** - మీ = మీ; వలనన్ = వలన; ఇట్లు = ఈవిధముగా; ఆరూఢమై = చక్కగా స్థిరమై; **యుండునేతిరుగంబాఱదు** - ఉండున్ = ఉండును; ఏతిరుగన్ = ఇంకొక విధముగ; పాఱదు = విస్తరించదు; **చిత్తవృత్తి** - చిత్త = చిత్తము యొక్క; వృత్తి = ప్రవృత్తి; **హరిపై** - హరి = హరి; పై = మీద; **దీపించి** - దీపించి = ప్రకాశిస్తూ; **మీలోపలన్** - మీ = మీ; లోపలన్ = అందు; **ధరణీదేవతలార** - ధరణీదేవతలారా = విప్రులులారా {ధరణీదేవతలు - భూమికి దేవతలు, బ్రాహ్మణులు}; **మీరలు** - మీరలు = మీరు; **మహాధన్యుల్** - మహా = మిక్కిలి / గొప్ప; ధన్యులు = సార్థకజీవులు; **సమస్తజ్ఞులున్** - సమస్త = సర్వము; అజ్ఞులున్ = తెలిసిన వారు; **హరిచింతన్** - హరి = హరిమీది; చింతన్ = భక్తి వలన; **మిముఁజెందవెన్నడును** - మిమున్ = మిమ్ములను; చెందవు = అంటవు; ఎన్నడును = ఎప్పుడూ; **జన్మాంతర్వ్యథాయోగముల్** - జన్మ = జన్మముల; అంతర్ = అంతరములలో; వ్యథ = బాధలయొక్క; యోగముల్ = యోగములు.

1-73-సీ. | **పుణ్యకీర్తనుఁడైన** - పుణ్య = పుణ్యాత్ములచే; కీర్తనుడు = కీర్తింప బడువాడు - భగవంతుడు; ఐన = అయినట్టి; **భువనేశుచరితంబు** - భువన = లోకములకు; ఈశు = అధిపతి - భగవంతుని; చరితంబు = చరిత్ర; **బ్రహ్మతుల్యంబైన** - బ్రహ్మ = వేదముతో; తుల్యంబు = సమానమైనది; ఐన = అయినట్టి; భాగవతము = భాగవతము; **సకలపురాణరాజముదొల్లి** - సకల = సమస్త; పురాణ = పురాణములలోను; రాజము = ఉత్తమమైనది; **లోకభద్రముగ** - తొల్లి = పూర్వకాలము; లోక = లోకములకు; భద్రముగన్ = క్షేమముగ; **ధన్యముగ** - ధన్యముగన్ = ధన్యముగ; **మోదముగఁబ్రీతి** - మోదముగన్ = సంతోషముగ; ప్రీతిన్ = ఇష్టంగా; **భగవంతుఁడగు** - భగవంతుఁడు = మహిమ కలవాడు / పూజ్యుడు ; ఐన = అయినట్టి; **వ్యాసభట్టారకుఁడొనర్చి** - వ్యాస = వ్యాస; భట్టారకుఁడు = ముని; ఒనర్చి = పొందికగ కూర్చి; **శుకుఁడనియెడుఁ** - శుకుఁడు = శుకుడు; అనియెడున్ = అనబడే; **తన సుతునిచేతఁజదివించెనింతయు** - తన = తనయొక్క; సుతుని = పుత్రుని; చేతన్ = చేత; చదివించెన్ = పఠింప జేసెను; ఇంతయున్ = ఇది(ఈభాగవతము) ఎల్లను; **సకలవేదేతిహాసములలోపలనెల్ల** - సకల = సమస్త; వేద = వేదముల; ఇతిహాసముల = ఇతిహాసముల; లోపలన్ = లోపలి; ఎల్ల = సమస్తమైన; **సారమైన** - సారము = సారము; ఐన = అయినట్టి;

1-73.1-ఆ. | **యీ** - ఈ = ఈ; **పురాణమెల్లనెలమినా** - పురాణము = పురాణము; ఎల్లన్ = అంతటిని; ఎలమిన్ = సంతోషముతో; ఆ = ఆ; **శుకయోగి** - శుక = శుకుడనే; యోగి = ముని; **గంగనడుమ** - గంగ = గంగానది; నడుమ = గర్భములో; **నిల్చి** - నిల్చి = నిలకడగ నుండి; **ఘనవిరక్తి** - ఘన = గొప్ప; విరక్తి = వైరాగ్యము; **యొదవి** - ఒదవి = ఉద్భవించి; **మునులతోడనుపవిష్టుఁడగు** - మునుల = మునుల; తోడన్ = తో కలిసి; ఉపవిష్టుఁడు = కూర్చున్నవాడు; అగు = అయినట్టి; **పరీక్షిన్నరేంద్రుఁడడుగఁజెప్పె** - పరీక్షిత్ = పరీక్షిత అనెడి; నర = రాజులలో; ఇంద్రుడు = ఉత్తముడు; అడుగన్ = అడుగగా; చెప్పెన్ = చెప్పెను; వినుఁడు = వినండి.

1-74-వ. | **కృష్ణుండు** - కృష్ణుండు = కష్ణుడు; **ధర్మజ్ఞానాదులతోడందనలోకంబునకుంజనిన** - ధర్మ = ధర్మము; జ్ఞాన = జ్ఞానము ఆదుల = మొదలగువాని; తోడన్ = తో; తన = తనయొక్క; లోకంబు = లోకము; కున్ = కు; చనిన =

వెళ్ళిన; పిమ్మటంగలికాలదోషాంధకారంబున - పిమ్మటన్ = తరువాత; కలికాల = కలికాలము యొక్క; దోష = దోషమనెడి; అంధకారంబున = అంధకారములో; నష్టదర్శనులైన - నష్ట = నశించిన; దర్శనులు = దర్మము కలవారు; ఐన = అయినట్టి; జనులకునిప్పుడిప్పురాణంబు - జనులు = జనులు; కున్ = కు; ఇప్పుడు = ఇప్పుడు; ఈ = ఈ; పురాణంబు = పురాణము; కమలబంధునిభంగినున్నది - కమలబంధుని = పద్మములకు {కమలబంధువు - పద్మములకు మిత్రుడు, సూర్యుడు}; భంగిన్ = వలె; ఉన్నది = ఉన్నది; నాఁడందు - నాఁడు = ఆసమయము; అందున్ = అక్కడ; భూరితేజుండయి - భూరి = మిక్కిలి గొప్ప; తేజుండు = తేజస్సు కలవాడు; అయి = అయ్యి; కీర్తించుచున్న - కీర్తించుచున్న = స్తుతించుచున్న(భాగవతపఠనము); విప్రర్షివలన - విప్రర్షి = బ్రహ్మర్షి (శుకుని); వలనన్ = ద్వారా; నేఁబఠించిన - నేన్ = నేను; పఠించిన = చదివిన; క్రమంబున - క్రమంబునన్ = ప్రకారముగ; నామదికి - నా = నాయొక్క; మది = మనసు; కిన్ = నకు; గోచరించినంతయు - గోచరించినన్ = దర్శించ గలిగిన; అంతయు = అంత వరకు; వినిపించెదననిన - వినిపించెదన్ = చెప్పెదను; అనిన = అని పలికిన; సూతునకు - సూతు = సూతున; కున్ = కు; మునివరుండయిన - ముని = మునులలో; వరుండు = ఉత్తముడు; అయిన = అయినట్టి; శౌనకుండిట్లనియె - శౌనకుండు = శౌనకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-75-శా. | సూతా - సూతా = సూతుడా; యేయుగవేళనేమిటికిచెచ్చోటన్ - ఏ = ఏ; యుగ = యుగపు; వేళన్ = సమయములో; ఏమిటి = ఎందు; కిన్ = కు; ఏ = ఏ; చోటన్ = ప్రదేశములో; మునిశ్రేష్ఠునేశ్రోతల్ గోరిరి - ముని = మునులలో; శ్రేష్ఠున్ = గొప్పవానిని; ఏ = ఏ; శ్రోతల్ = వినగోరువారు; కోరిరి = అడిగిరి; యేమి - ఏమి = ఏమి; హేతువునకై - హేతువు = కారణము; కై = కొరకు; శోధించి - శోధించి = పరిశోధించి; లోకైకవిఖ్యాతిన్ - లోక = లోకములకు; ఏక = ఎల్ల; విఖ్యాతిన్ = విశేషమైన ఖ్యాతిగలదిగా; వ్యాసుడుఁ - వ్యాసుడు = వ్యాసుడు; మున్ను - మున్ను = పూర్వము; భాగవతముంగల్పించెఁదత్పుత్త్రుఁడేప్రీతిన్ - భాగవతమున్ = భాగవతమును; కల్పించెన్ = రచించెను; తత్ = అతని; పుత్త్రుఁడు = కుమారుడు; ఏ = ఏ; ప్రీతిన్ = ఆదరముతో; రాజునకీ - రాజు = రాజు; కున్ = కి; ఈ = ఈ; పురాణకథఁజెప్పెంజెప్పవే - పురాణ = పురాణము యొక్క; కథన్ = కథను; చెప్పెన్ = చెప్పెనో; చెప్పవే = చెప్పుము; యంతయున్ - అంతయున్ = సమస్తమును.

1-76-వ. | బుధేంద్రా - బుధ = జ్ఞానులలో; ఇంద్రా = శ్రేష్ఠుడా; వ్యాసపుత్త్రుండైన - వ్యాస = వ్యాసుని యొక్క; పుత్త్రుండు = కుమారుడు; ఐన = అయినట్టి; శుకుండను - శుకుండు = శుకుడు; అను = అనే; మహాయోగి - మహా = గొప్ప; యోగి = యోగి; సమదర్శనుండేకాంతమతి - సమదర్శనుండు = (సర్వమును) సమానముగా చూచువాడు; ఏకాంత = ఏకాంతముగా / ఒంటరిగా; మతి = ఉండగోరువాడు; మాయాశయనంబువలనందెలిసినవాఁడు - మాయ = మాయ; శయనంబు = దాగిన తావు; వలనన్ = గురించిన; తెలిసినవాఁడు = మర్మము తెలిసినవాడు; గూఢుండు = గూఢుడు {గూఢుడు - సాధరణముగ వ్యక్తము కాక యుండువాడు}; మూఢునిక్రియనుండు - మూఢుని = తెలియని వాని; క్రియన్ = వలె; ఉండున్ = ఉండును; నిరస్తఖేదుండదియునుంగాక - నిరస్త = తిరస్కరింపబడిన; ఖేదుండు = దుఃఖము గలవాడు; అదియునున్ = అదికూడా; కాక = కాకుండా.

1-77-త. **శుకుఁడు** - శుకుఁడు = శుకుడు; **గోచియు** - గోచియున్ = గోచీ కూడా; **లేక** - లేక = లేకుండా; **పైఁజనఁజూచి** - పైన్ = బయట; చనన్ = వెళ్ళుచుండగా; చూచి = చూచి కూడ; **తోయములందు** - తోయములు = నీటి; అందున్ = లోపల; **లజ్జకుఁజలింపక** - లజ్జ = సిగ్గు; కున్ = కు; చలింపక = ఒడకుండా; **చీరలొల్లక** - చీరలు = చీరలను; ఒల్లక = కోరక; **చల్లులాడెడిదేవకన్యకలు** - చల్లులాడెడి = జలకాలాడెడి; దేవ = దేవలోకపు; కన్యకలు = కన్యలు; **హో** - హో = ఓహో; **శుక** - శుక = శుకుడా; **యంచు** - అంచున్ = అనుచు; **వెన్కజనంగ** - వెన్కన్ = వెనకాతలే; చనంగన్ = వెళ్ళుచుండగా; **వ్యాసునిఁజూచి** - వ్యాసునిన్ = వ్యాసుని; చూచి = చూచుట వలన; **యంశుకములన్** - అంశుకములన్ = సన్నని వస్త్రములను; **ధరియించి** - ధరియించి = ధరించి; **సిగ్గున** - సిగ్గునన్ = సిగ్గుతో; **స్రుక్కిరందఱు** - స్రుక్కి ర = జంకిరి; అందఱు = అందరును; **ధీనిధీ** - ధీనిధీ = బుద్ధిమంతుడా.

1-78-వ. | **మఱియునగ్నుండుఁదరుణుండునై** - మఱియున్ = ఇంకనూ; నగ్నుండున్ = వస్త్రములు దాల్చనివాడు; తరుణుండును = మంచివయసులో నున్నవాడు; ఐ = అయ్యి; **చను** - చను = వెళ్ళుచున్న; **తన** - తన = తనయొక్క; **కొడుకుంగని** - కొడుకున్ = పుత్రుని; కని = చూచి; **వస్త్రపరిధానంబొనరింపక** - వస్త్ర = దుస్తులను; పరిధానంబు = ధరియించుటను; ఒనరింపకన్ = చేయకుండా; **వస్త్రధారియు** - వస్త్ర = దుస్తులు; ధారియున్ = ధరించినవాడు; **వృద్ధుండునునైన** - వృద్ధుండును = వృద్ధుడును; ఐన = అయినట్టి; **తనుంజూచి** - తనున్ = తనను; చూచి = చూసి; **చేలంబులు** - చేలంబులు = దుస్తులు; **ధరియించు** - ధరియించు = ధరిస్తున్న; **దేవరమణులంగని** - దేవ = దేవలోకపు; రమణులన్ = కన్యలను; కని = చూసి; **వ్యాసుండు** - వ్యాసుండు = వ్యాసుడు; **కారణంబడిగిన** - కారణంబు = కారణమును; అడిగినన్ = అడగగా; **వారలు** - వారలు = వారు; **నీపుత్రుండు** - నీ = నీయొక్క; పుత్రుండు = పుత్రుడు; **స్త్రీపురుషులనెడు** - స్త్రీ = స్త్రీలు; పురుషులు = పురుషులు; అనెడు = అనే; **భేదదృష్టిలేక** - భేదదృష్టి = భేదమునుచూచుట; లేక = లేకుండా; **యుండు** - ఉండున్ = ఉండును; **మఱియునతండు** - మఱియున్ = ఇంకనూ; అతండు = అతను; **నిర్వికల్పుండుగాన** - నిర్వికల్పుండు = భ్రాంతి లేని వాడు; కాన = కావున; **నీకునతనికి** - నీకున్ = నీకు; అతని = అతని; కిన్ = కిని; **మహాంతరంబుగలదనిరట్టి** - మహ = గొప్ప; అంతరంబు = భేదము; కలదు = ఉన్నది; అనిరి = అన్నారు; అట్టి = అటువంటి; **శుకుండు** - శుకుండు = శుకుడు; **కురుజాంగలదేశంబులనొచ్చి** - కురు = కురురాజ్యంలో; జాంగల = మెఱక; దేశంబులన్ = ప్రదేశములలో; నొచ్చి = ప్రవేశించి; **హస్తినాపురంబునఁబౌరజనంబులచేనెట్లు** - హస్తినాపురంబునన్ = హస్తినాపురములోని; పౌరజనంబుల = పురజనుల / పౌరులు; చేన్ = చేత; ఎట్లు = ఏవిధముగా; **జ్ఞాతుండయ్యె** - జ్ఞాతుండు = కనబడినవాడు; అయ్యెన్ = అయినాడు; **మఱియునున్మత్తునిక్రియ** - మఱియున్ = ఇంకనూ; ఉన్మత్తుని = పిచ్చివాని; క్రియన్ = వలె; **మూగతెఱంగున** - మూగ = మూగవాని; తెఱంగునన్ = వలె; **జడునిభంగినుండునమ్మహాయోగికి** - జడుని = తెలివితక్కువవాని; భంగిన్ = వలె; ఉండున్ = ఉండువాడు; ఆ = ఆయొక్క; మహా = గొప్ప; యోగి = యోగి; కిన్ = కి; **రాజర్షి** - రాజ = రాజులలో; ఋషి = ఋషి వంటి వాడు {రాజర్షి - వేదశాస్త్రానుయాయి అగు రాజు}; **యైన** - ఐన = అయినట్టి; **పరీక్షిన్మహారాజుతోడ** - పరీక్షిత్ = పరీక్షిత; మహారాజు = మహారాజు; తోడన్ = తో; **సంవాదంబెట్లు** - సంవాదము = సంభాషణము; ఎట్లు = ఏవిధముగ; **సిద్ధించె** - సిద్ధించెన్ = జరిగినది; **బహుకాలకథనీయంబయిన** - బహు = చాలా; కాల = కాలము; కథనీయంబు = చెప్పదగినది; అయిన = అయినటువంటి; శ్రీ = శ్రీ;

శ్రీభాగవతనిగమవ్యాఖ్యానంబేరీతి - భాగవత = భాగవతమనే; నిగమ = వేదమునకు; వ్యాఖ్యానంబున్ = వ్యాఖ్యానము; ఏ = ఏ; రీతిన్ = విధముగ; సాగెనయ్యోగిముఖ్యుండు - సాగెన్ = నడచినది; ఆ = ఆ; యోగి = యోగులలో; ముఖ్యుండు = ముఖ్యమైన వాడు ; గృహస్థులగృహంబుల - గృహస్థుల = గృహస్థాశ్రమవాసుల; గృహంబులన్ = ఇళ్ళల్లో; గోవునుబిదికినయంతతడవుగాని - గోవును = ఆవును; పిదికిన = (పాలు) పితికిన; అంత = అంతమాత్రము; తడవు = సమయము; కాని = కంటే ఎక్కువ కాలం ; నిలువంబడండతండు - నిలువంబడండు = నిలబడడు; అతండు = అతను; గోదోహనమాత్రకాలంబు - గో = గోవును; దోహన = పితికినయంత; మాత్ర = మాత్రము; కాలంబు = సమయము; సంచరించినస్థలంబులు - సంచరించిన = తిరిగిన; స్థలంబులు = ప్రదేశములు; తీర్థంబులగునండ్రు - తీర్థంబులు = పుణ్యస్థలములు; అగున్ = అగును; అండ్రు = అందురు; పెద్దకాలంబేకప్రదేశంబుననెట్లుండె - పెద్ద = ఎక్కువ; కాలంబు = సమయము; ఏక = ఒకే; ప్రదేశంబునన్ = తావున; ఎట్లు = ఏవిధముగ; ఉండెన్ = ఉండెను; భాగవతోత్తముండైన - భాగవత = భాగవతులలో; ఉత్తముండు = ఉత్తముడు; ఐన = అయినట్టి; జనపాలుని - జనపాలుని = రాజు {జనపాలుడు - జనులను పాలించు వాడు, రాజు}; జన్మకర్మంబులే - జన్మ = పుట్టుక; కర్మంబులు = ప్రవర్తనములు; ఏ = ఏ; ప్రకారంబు - ప్రకారంబు = విధమో; వివరింపుము = వివరముగాచెప్పుము.

1-79-సీ. | పాండవ - పాండవ = పాండవుల యొక్క; వంశంబు - వంశంబు = వంశమునకు; బలము - బలము = శక్తియు; మానంబును = గౌరవమును; వర్ధిల్లఁగడిమినెవ్వాఁడు - వర్ధిల్లన్ = పెంపొందగ; కడిమిన్ = పరాక్రమముతో; ఎవ్వాఁడు = ఎవడైతే; మనియెఁబరిపంథిరాజులు - మనియెన్ = జీవించెనో; పరిపంథి = శత్రు; రాజులు = రాజులు; భర్మాదిధనములనర్పింతురెవ్వని - భర్మ = బంగారము; ఆది = మొదలగు; ధనములన్ = సంపదలతో; అర్పింతురు = పూజిస్తారో; ఎవ్వని = ఎవని యొక్క; యంఘ్రియుగముఁ గుంభజకర్ణాది కురుభటవ్యూహంబునొచ్చి - అంఘ్రి = పాద; యుగమున్ = ద్వయమును; కుంభజ = ద్రోణుడు {ద్రోణుడు - కుంభములో (ద్రోణిలో) పుట్టినవాడు}; కర్ణ = కర్ణుడు; ఆది = మొదలగు (వారి); కురు = కౌరవ; భట = సైనిక; వ్యూహంబున్ = వ్యూహమును; నొచ్చి = ప్రవేశించి; చెండాడెనే - చెండాడెన్ = ఖండించాడో; ఏ = ఏ; శూరుతండ్రి - శూరు = శూరుని; తండ్రి = తండ్రి; గాంగేయసైనికాక్రాంత - గాంగేయ = భీష్మని {గాంగేయుడు - భీష్ముడు - గంగ యొక్క పుత్రుడు}; సైనిక = సైనికులచే; ఆక్రాంత = ఆక్రమింపబడిన; గోవర్గంబు - గో = ఆవుల; వర్గంబు = మందను; విడిపించి - విడిపించి = విడిపించి; తెచ్చెనే - తెచ్చెన్ = తెచ్చెనో; ఏ = ఏ; వీరుతాత - వీరు = వీరుని; తాత = పితామహుడు;

1-79.1-ఆ. | యట్టి - అట్టి = అటువంటి; గాఢకీర్తి - గాఢ = గాఢమైన / దట్టమైన; కీర్తి = కీర్తికలవాడు; యగు - అగు = అయిన; పరీక్షిన్మహారాజు - పరీక్షిత్ = పరీక్షిత్తు అను; మహా = గొప్ప; రాజు = రాజు; విడువరాని - విడువన్ = విడుచుటకు; రాని = తగని; రాజ్యలక్ష్మిఁబరిహరించి - రాజ్య = రాజ్యమును; లక్ష్మిన్ = మహా సంపదను; పరిహరించి = విసర్జించి; గంగఁబ్రాయోపవిష్టుఁడై - గంగన్ = గంగలో; ప్రాయోపవిష్టుఁడు = ప్రాయోపవేశమున ఉన్నవాడు / మరణాయత్త దీక్షుడు; ఐ = అయ్యి; యసువులుండనేల - అసువులు = ప్రాణములు; ఉండన్ = ఉండగనే; ఏల = ఎందులకు; యడఁగియుండె - అడఁగి = అణగి; ఉండెన్ = ఉండెను.

1-80-ఉ. | **ఉత్తమకీర్తులైన** - ఉత్తమ = ఉత్తమమైన; కీర్తులు = కీర్తిగలవారు; ఐన = అయినట్టి; **మనుజోత్తములాత్మహితంబులెన్నడుంజిత్తములందుఁగోరరు** - మనుజ = మానవులలో; ఉత్తములు = ఉత్తములు; ఆత్మ = స్వంత; హితంబులు = మేలు; ఎన్నడున్ = ఎప్పుడును; చిత్తము = మనస్సుల; అందున్ = లోపల; కోరరు = కోరుకొనరు; **హసించియు** - హసించియు = నవ్వులకైనా; **లోకులకెల్లనర్థసంపత్తియు** - లోకుల = లోకుల; కున్ = కు; ఎల్లన్ = సమస్తమైన; అర్థ = ధన; సంపత్తియున్ = సంపదను; **భూతియున్** - భూతియున్ = వైభవమును; **సుఖము** - సుఖమున్ = సౌఖ్యమును; **భద్రముఁగోరుదు రన్యరక్షణాత్యుత్తమమైన** - భద్రమున్ = క్షేమమును; కోరుదురు = వాంఛింతురు; అన్య = ఇతరులను; రక్షణ = రక్షించుట అనే; అతి = మిక్కిలి; ఉత్తమము = ఉత్తమము; ఐన = అయినట్టి; **మేను** - మేనున్ = శరీరము; **విభుఁడూరక** - విభుఁడు = రాజు; ఊరక = ఉత్తినే; **యేల** - ఏల = ఎందుకు; **విరక్తిఁబాసెనో** - విరక్తిన్ = వైరాగ్యముతో; పాసెనో = విసర్జించెనో.

1-81-క. | **సారములనెల్లనెఱుగుదు** - సారములన్ = సారాంశములను; ఎల్లన్ = సమస్తమును; ఎఱుగుదు = తెలిసికొన్నవాడివి; **పారగుఁడవు** - పారగుఁడవు = పారంగతుడవు; **భాషలందు** - భాషలు = వ్యాఖ్యానముల; అందున్ = లో; **బహువిధకథనోదారుఁడవు** - బహు = అనేక; విధ = విధములైన; కథన = కథనములు చెప్పుటలో; ఉదారుఁడవు = ఉదారముగా ఉండువాడవు; **మాకు సర్వముఁబారము** - మాకు = మాకు; సర్వమున్ = అన్నీ; పారము = మూలము; **ముట్టంగఁదెలియఁబలుకు** - ముట్టంగన్ = చిక్కునట్లుగ; తెలియన్ = తెలియునట్లుగ; పలుకుము = చెప్పుము; **మహాత్మా** - మహా = గొప్ప; ఆత్మా = ఆత్మ కలవాడా.

1-82-వ. | **అని** - అని = ఆవిధముగ; **యడిగిన** - అడిగిన = అడుగగ; **శౌనకాదిమునిశ్రేష్ఠులకు** - శౌనక = శౌనకుడు; ఆది = మొదలగు; ముని = మునులలో; శ్రేష్ఠుల = శ్రేష్ఠమైనవారల; కున్ = కు; **సూతుండిట్లనియెఁదృతీయంబైన** - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; తృతీయంబు = మూడవది; ఐన = అయినట్టి; **ద్వాపరయుగంబుదీఱుసమయంబుననుపరిచరవసువు** - ద్వాపరయుగంబు = ద్వాపర యుగము; తీఱు = పూర్తియగు; సమయంబునన్ = సమయములో; ఉపరిచర = ఉపరిచరుడు అను; వసువు = వసువుయొక్క; **వీర్యంబునజన్మించి** - వీర్యంబునన్ = వీర్యమునందు; జన్మించి = పుట్టిన; **వాసవినాఁదగు సత్యవతియందుఁబరాశరునికి** - వాసవి = వాసవి; నాఁదగు = నామముకలదైన; సత్యవతి యందున్ = సత్యవతికి; పరాశరు = పరాశర ఋషి; కిన్ = కి; **హరికళంజేసి** - హరి = హరియొక్క; కళన్ = అంశ; చేసి = చేత; **విజ్ఞాని** - విజ్ఞాని = విజ్ఞాని; **యయిన** - అయిన = అయినట్టి; **వేదవ్యాసుండు** - వేద = వేదములకు సంబంధించిన; వ్యాసుండు = వ్యాసుడు; **జన్మించి** - జన్మించి = అవతరించి; **యొక్కనాఁడు** - ఒక్క = ఒక; నాడు = దినమున; **బదరికాశ్రమంబున** - బదరిక = బదరిక అను (రేగి పండు) ; ఆశ్రమంబున = ఆశ్రమములో; **సరస్వతీనదీజలంబుల** - సరస్వతీ = సరస్వతీ; నదీ = నదియొక్క; జలంబులన్ = నీటిలో; **స్నానాదికర్మంబులందీర్చి** - స్నాన = స్నానము; ఆది = మొదలగు; కర్మంబులన్ = పనులను; తీర్చి = పూర్తిచేసి; **శుచియై** - శుచి = శుభ్రముగను; ఐ = అయ్యి; **పరులులేని** - పరులు = ఇతరులు; లేని = లేని; **చోటనొంటిఁగూర్చుండి** - చోటన్ = ప్రదేశమున; ఒంటిన్ = ఒంటరిగ; కూర్చుండి = కూర్చుని; **సూర్యోదయవేళనతీతానాగతవర్తమానజ్ఞుండయిన** - సూర్యోదయ = ఉదయపు; వేళన్ = సమయములో; అతీత =

జరిగినది / భూత; అనాగత = జరుగబోవునది / భవిష్య; వర్తమాన = జరుగుచున్నది / వర్తమాన; అజ్ఞుండు = తెలిసినవాడు; అయిన = అయినట్టి; **యా** - ఆ = ఆ; **ఋషి** - ఋషి = ఋషి; **వ్యక్తంబుగాని** - వ్యక్తంబు = తెలియు; కాని = రానంత; **వేగంబుగల** - వేగంబు = వేగము; కల = కలిగిన; **కాలంబునంజేసి** - కాలంబునన్ = కాలమున; చేసి = చేసి; **యుగధర్మంబులకు** - యుగ = యుగములయొక్క; ధర్మంబులు = ధర్మముల; కున్ = కు; **భువి** - భువి = భూమిని; **సాంకర్యంబువొందు** - సాంకర్యంబున్ = సంకరత్వము / కల్తీ; పొందున్ = కలుగును; **యుగయుగంబుల** - యుగయుగంబులన్ = యుగయుగాలకి; **భౌతికశరీరంబులకు** - భౌతిక = భూతములకు సంబంధించిన; శరీరంబులు = (జీవుల) శరీరములు; కున్ = కు; **శక్తి** - శక్తి = బలము; **సన్నంబగుఁబురుషులు** - సన్నంబు = తక్కువ; అగున్ = అగును; **నిస్సత్త్వులు** - పురుషులు = మానవులు; నిస్సత్త్వులు = సత్తువలేనివారు; **ధైర్యశూన్యులు** - ధైర్యశూన్యులు = ధైర్యము లేనివారు; **మందప్రజ్ఞులల్పాయువులు** - మందప్రజ్ఞులు = సామర్థ్యము మందగించినవారు; అల్పాయువులు = అల్పమైన ఆయువు గలవారు; **దుర్బలులునయ్యెదరని** - దుర్బలులు = బలము తక్కువ గలవారును; అయ్యెదరు = పుట్టెదరు; అని = అని; **తన** - తన = తనయొక్క; **దివ్యదృష్టింజూచి** - దివ్యదృష్టిన్ = దివ్యదృష్టితో; చూచి = గమనించి; **సర్వవర్ణాశ్రమంబులకు** - సర్వ = సమస్త; వర్ణ = వర్ణములకు {చాతుర్వర్ణములు - బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర}; ఆశ్రమంబులు = ఆశ్రమములు {చాతురాశ్రమములు - బ్రహ్మచర్య, గార్హస్థ్య, వానప్రస్థ, సన్యాస}; కున్ = కు; **హితంబుసేయందలంచి** - హితంబున్ = మేలు; సేయన్ = చేయవలెనని; తలంచి = తలచి; **నలుగురు** - నలుగురు = నలుగురు; **హోతలచేతననుష్ఠింపందగి** - హోతలు = హోమము చేయు వారల; చేతన్ = చేత; అనుష్ఠింపన్ = నిర్వహించుటకు; తగి = తగినట్టి; **ప్రజలకు** - ప్రజలు = లోకులు; కున్ = కు; **శుద్ధికరంబులయిన** - శుద్ధి = పరిశుద్ధి; కరంబులు = కలుగజేయునవి; అయిన = అయినట్టి; **వైదికకర్మంబులగు** - వైదిక = వేద; కర్మంబులు = కర్మములు; అగు = అయినట్టి; **యజ్ఞంబులెడతెగకుండుకొఱకునేకంబైన** - యజ్ఞంబులు = యజ్ఞములు; ఎడతెగక = ఆగకుండగ; ఉండు = ఉండుట; కొఱకున్ = కోసము; ఏకంబు = అవిభక్తము; ఐన = అయిన; **వేదంబు** - వేదంబున్ = వేదమును; **ఋగ్యజుస్సామాధర్వణంబులను** - ఋక్ = ఋగ్వేదము; యజుస్ = యజుర్వేదము; సామ = సామవేదము; అధర్వణంబులు = అధర్వణవేదములు; అను = అను; **నాలుఁగు** - నాలుఁగు = నాలుగు; **నామంబుల** - నామంబులన్ = పేర్లతో; **విభాగించి** - విభాగించి = విభజించి; **యితిహాస** - ఇతిహాస = ఇతిహాసములు; **పురాణంబులన్నియుఁబంచమవేదంబని** - పురాణంబులు = పురాణములు; అన్నియున్ = అన్నిటిని కలిపి; పంచమవేదంబు = పంచమ వేదము; అని = అని; **పల్కెనందు** - పల్కెన్ = పలికెను; అందున్ = వాటిలో.

1-83-సీ. | **పైలుండు** - పైలుండు = పైలుడు; **ఋగ్వేద** - ఋగ్వేద = ఋగ్వేదము యొక్క; **పఠనంబుదొరఁకొనె** - పఠనంబు = పఠించుట; దొరఁకొనెన్ = పూనుకొనెను; **సామంబు** - సామంబు = సామ వేదము; **జైమినిసదువుచుండె** - జైమిని = జైమిని; సదువుచున్ = పఠించుచు; ఉండెన్ = ఉండెను; **యజువు** - యజువు = యజుర్వేదము; **వైశంపాయనాఖ్యుండుగైకొనెఁదుదినధర్వంబు** - వైశంపాయన = వైశంపాయనుడు; ఆఖ్యుండు = అనుపేరు గలవాడు; కైకొనెన్ = తీసుకొనెను; తుదిన్ = చివరకు; అధర్వంబు = అధర్వణవేదము; **సుమంతుఁడు** - సుమంతుఁడు = సుమంతుడు; **పఠించెనఖిల** - పఠించెన్ = పఠించెను; అఖిల = సమస్తమైన; **పురాణేతిహాసముల్** - పురాణ = పురాణములు; ఇతిహాసముల్ = ఇతిహాసములు; **మా** - మా = మా; **తండ్రి** - తండ్రి = తండ్రి; **రోమహర్షణుఁడు** -

రోమహర్షణుఁడు = రోమహర్షణుడు; నిరూఢిఁదాల్చెఁదమతమ - నిరూఢిన్ = నిష్టగా; తాల్చెన్ = ధరించెను; తమతమ = వారివారి; వేదమా - వేదము = వేదములను; ఆ = ఆ; తపసులు - తపసులు = తాపసులు; భాగించి = విభజించి; శిష్యసంఘములకుఁజెప్పిరంత - శిష్య = శిష్యులయొక్క; సంఘములు = సమూహములు; కున్ = కు; చెప్పిరి = భోధించిరి; అంతన్ = అంతట;

1-83.1-తే. | శిష్యులెల్లనునాత్మీయశిష్యజనులకంత - శిష్యులు = శిష్యులు; ఎల్లను = అందరును; ఆత్మీయ = తమయొక్క; శిష్యజనులు = శిష్యులు; కున్ = కు; అంత = అంతట; బహుమార్గములుసెప్పి - బహు = పెక్కు; మార్గములు = విధములు; చెప్పి = చెప్పి; యనుమతింపఁబెక్కుశాఖలుగలిగి - అనుమతింపన్ = అనుమతింపగా; పెక్కు = అనేక; శాఖలు = శాఖలు; కలిగి = ఏర్పడి; యీ - ఈ = ఈ; పృథివిలోన - పృథివి = భూప్రపంచము; లోనన్ = లోపల; నిగమమొప్పారె - నిగమము = వేదము; ఒప్పారెన్ = ప్రకాశించెను; భూసురనివహమందు - భూసుర = బ్రాహ్మణుల; నివహమందు = సమూహములో.

1-84-వ. | ఇట్లు - ఇట్లు = ఈవిధముగ; మేధావిహీనులయిన - మేధా = ప్రజ్ఞ; విహీనులు = లేనివారు; అయిన = అయినట్టి; పురుషులచేతనట్టి - పురుషులు = మానవులు; చేతన్ = చేత; అట్టి = అట్టి; వేదంబులు - వేదంబులు = వేదములు; ధరియింపబడుచున్నవి - ధరియింపబడుచున్ = స్వీకరింపబడుతూ; ఉన్నవి = ఉన్నవి; మఱియు - మఱియున్ = ఇంకను; దీనవత్సలుండయిన - దీన = దీనులందు; వత్సలుండు = దయగలవాడు; అయిన = అయినట్టి; వ్యాసుండు - వ్యాసుండు = వ్యాసుడు; స్త్రీశూద్రులకుంద్రైవర్ణికాధములకు - స్త్రీ = స్త్రీలకు; శూద్రులు = శూద్రులు; కున్ = కును; త్రై = మూడు; వర్ణిక = వర్ణములలోని; అధములు = అధములు; కున్ = కున్; వేదంబులు - వేదంబులు = వేదములు; విననర్హంబులుగావుగావున - విన‌న్ = వినుటకు; అర్హంబులు = సమర్థంబులు; కావు = కావు; కావునన్ = అందువలన; మూఢులకెల్ల - మూఢులు = మూఢులు; కున్ = కు; ఎల్లన్ = అందరికిని; మేలగునని - మేలు = మేలు; అగును = కలుగును; అని = అని; భారతాఖ్యానంబు - భారత = భారతము; ఆఖ్యానంబు = రచన; చేసియునమ్ముని - చేసియున్ = చేసినప్పటికిని; ఆ = ఆ; ముని = ముని; భూతహితంబునందుఁదన - భూత = జీవులకు; హితంబు = మేలు చేయుట; అందున్ = లో; తన = తనయొక్క; హృదయంబు - హృదయంబు = హృదయము; సంతసింపకున్న - సంతసింపక = సంతోషింపకుండా; ఉన్న = ఉండగ; సరస్వతీతటంబుననొంటి - సరస్వతీ = సరస్వతీనదియొక్క; తటంబునన్ = ఒడ్డుమీద; ఒంటి = ఒంటరిగా / ఏకాంతముగ; యుండి - ఉండి = నిలిచి; హేతువు - హేతువు = కారణము; వితర్కించుచుఁదనలోనిట్లనియె - వితర్కించుచున్ = చింతించుచు; తన = తనలోతాను / స్వగతం; లోన్ = లో; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = అనుకొనెను.

1-85-సీ. | వ్రతధారినై - వ్రతధారిని = నిష్ఠలో నున్న వానిగ; వేదవహ్ని - ఐ = అయ్యి; వేద = వేదముల {వేదములు - 4 ఋక్ ,యజు, సామ, అధర్వణ వేదములు}; వహ్ని = అగ్నుల {త్రేతాగ్నులు - 1ఆహవనీయము 2దక్షిణాగ్ని, 4గార్హపత్యము}; గురుశ్రేణి - గురు = గురువుల {గురువులు - కన్నతండ్రి, పెంచినతండ్రి, ఉపాధ్యాయుడు, బృహస్పతి, కులముపెద్ద, తండ్రితోడ పుట్టిన వాడు , తాత, అన్న, మామ, మేనమామ, రాజు, కాపాడినవాడు.}; శ్రేణి = సమూహమును; మన్నింతు -

మన్నింతున్ = గౌరవింతును; **విహితకర్మములఁగొఱఁతపడకుండ** - విహిత = వేదములలో విధింపబడిన; కర్మములన్ = పనులను; కొఱఁత = లోపము; పడకుండన్ = లేకుండగ; **నడుపుదు** - నడుపుదు = నడిపించుదును; **భారతమిషమునఁ** - భారత = భారతమనే; మిషమునన్ = వంకతో; **బలికితి** - పలికితి = వెల్లడించితిని; **వేదార్థభావమెల్ల** - వేద = వేదములయొక్క; అర్థ = ప్రయోజనము; భావము = సారాంశము; ఎల్లన్ = అంతటిని; **మునుకొని** - మునుకొని = ముఖ్యముగ; **స్త్రీశూద్రముఖ్యధర్మములందుఁదెలిపితి** - స్త్రీ = స్త్రీలకు; శూద్ర = శూద్రులకు; ముఖ్య = ముఖ్యమైన; ధర్మములు = ధర్మములు; అందున్ = అందులో; తెలిపితిన్ = తెలియ జేసితిని; **నేఁజెల్ల** - నేన్ = నేను; చెల్లన్ = చెలఁగి / ఉత్సాహముతో; **దీనఁజేసి** - దీనఁన్ = దీని; చేసి = వలన; **యాత్మ** - ఆత్మ = ఆత్మ; **సంతసమందదాత్మలోనీశుండు** - సంతసము = సంతోషము; అందదు = పొందదు; ఆత్మ = ఆత్మ; లోన్ = లోని; ఈశుండున్ = ఈశ్వరుడు; **సంతసింపక** - సంతసింపక = సంతోషింపకుండగ; **యున్న** - ఉన్న = ఉన్న; **జాడదోఁచె** - జాడన్ = విధముగ; తోఁచెన్ = తోచుచున్నది;

1-85.1-ఆ. | **హరికి** - హరి = శ్రీహరి; **యోగివరులకభిలషితంబైన** - కిన్ = కి; యోగి = యోగులలో; వరులు = శ్రేష్ఠులు; కున్ = కు; అభిలషితంబు = అత్యంత ప్రియము; ఐన = అయినట్టి; **భాగవతవిధంబుఁబలుకనైతి** - భాగవత = భాగవతము యొక్క {భాగవతము - భగవంతునికి సంబంధించినదైన }; విధంబున్ = విషయమును; పలుకన్ = వివరింపలేని వాడను; ఐతిన్ = అయితిని; **మోసమయ్యెఁదెలివి** - మోసము = ప్రమాదము; అయ్యెన్ = జరిగెను; తెలివి = తెలివి; **మొనయదు** - మొనయదు = చేకూరలేదు; **మఱచితిననుచు** - మఱచితిన్ = మరచిపోయితిని; అనుచు = అనుకొనుచు; **వగచుచున్న** - వగచుచున్న = బాధపడుతున్న; **యవసరమున** - అవసరమునన్ = సమయములో.

1-86-సీ. | **తన** - తన = తన; **చేతి** - చేతి = చేతిలో నుండే; **వల్లకీతంత్రీస్వనంబున** - వల్లకీ = వీణ; తంత్రీ = తీగల; స్వనంబునన్ = శబ్దమువలన; **సతత** - సతత = ఎడతెగని; **నారాయణశబ్దమొప్పనాననసంభూత** - నారాయణ = నారాయణ యనే; శబ్దము = శబ్దము; ఒప్పన్ = అలంకరింపగా; ఆనన = నోటి నుంచి; సంభూత = వెలువడే; **హరిగీతరవసుధాధారల** - హరి = హరి యొక్క; గీత = పాటల; రవ = ధ్వని (యనే); సుధా = అమృత; ధారలన్ = ధారల వలన; **యోగీంద్రతతులు** - యోగ = యోగులలో; ఇంద్ర = శ్రేష్ఠమైనవారి; తతులు = సమూహము; **సొక్కఁగపిలజటాభారకాంతిపుంజంబుల** - సొక్కన్ = పరవశింపగ; కపిల = కపిల (రాగి) రంగుతో; జటా = జడల; భార = చుట్టలు యొక్క; కాంతి = కాంతి; పుంజంబులన్ = సమూహములతో; **దిశలు** - దిశలు = దిక్కులు; **ప్రభాతదీధితి** - ప్రభాత = ఉదయపు; దీధితి = వెలుగు; **వహింపఁదనులగ్న** - వహింపన్ = నింపుకొనగ; తను = శరీరమున; లగ్న = ధరింపబడిన; **తులసికాదామగంధంబులు** - తులసికా = తులసి; దామ = దండ యొక్క; గంధంబులు = సువాసనలు; **గగనాంతరాళంబుగప్పుకొనఁగ** - గగన = ఆకాశము; అంతరాళంబున్ = లోపలంతా; కప్పుకొనఁగ = వ్యాపించగ;

1-86.1-ఆ. | **వచ్చె** - వచ్చెన్ = వచ్చెను; **మింటనుండి** - మింట = ఆకాశము; నుండి = నుండి; **వాసవీనందనుకడకు** - వాసవీనందను = వాసవి యొక్క {వాసవీనందనుడు - వాసవి యొక్క పుత్రుడు, వ్యాసుడు}; కడ = దగ్గర; కున్ = కు;

మాటలాడఁగడఁకతోడ - మాటలాడన్ = మాట్లాడలనే; గడఁక = ఉద్దేశ్యము; తోడన్ = తో; భద్రవిమలకీర్తిపారగుఁడారూఢనయవిశారదుండు - భద్ర = క్షేమము; విమల = నిర్మలము యైన; కీర్తి = కీర్తి; పారగుఁడు = పారంగతుడు; ఆరూఢ = ప్రసిద్ధమైన; నయ = మేలైన; విశారదుండు = విద్వాంసుడు; నారదుండు = నారదుడు; కనియెన్ = గమనించెను; నారదుండు - నారదుఁడు = నారదుడు.

1-87-క. | కనియెన్ - కనియెన్ = చూసెను; నారదుఁడంతన్ - నారదుఁడు = నారదుడు; అంతన్ = అంతట; వినయైకవిలాసు - వినయ = వినయముతో; ఏక = కూడిన; విలాసు = నడవడిక కలిగినవానిని; నిగమవిభజనవిద్యా - నిగమ = వేదములను; విభజన = విభజించు; విద్యా = విద్యవలన; జనితోల్లాసున్ - జనిత = పుట్టిన; ఉల్లాసున్ = ఉల్లాసము గలవానిని; భవదుఃఖనిరాసున్ - భవ = సంసారపు; దుఃఖ = దఃఖములను; నిరాసున్ = తిరస్కరించినవానిని; గురుమనోవికాసున్ - గురు = అధికముగ; మనస్ = మనస్సు; వికాసున్ = వికసించినవానిని; వ్యాసున్ - వ్యాసున్ = వ్యాసుని.

1-88-వ. | ఇట్లు - ఇట్లు = ఈవిధముగా; నిజాశ్రమంబునకు - నిజ = తన; ఆశ్రమంబు = ఆశ్రమము; కున్ = కు; వచ్చిన - వచ్చిన = వచ్చినట్టి; నారదునెఱింగి - నారదున్ = నారదుని; ఎఱింగి = గమనించి; లేచి - లేచి = లేచి; వ్యాసుండు = వ్యాసుడు; విధివత్ - విధివత్ = విధివిధానము; క్రమంబునంబూజించిననతండు - క్రమంబునన్ = ప్రకారము; పూజించినన్ = పూజించగా; అతండు = అతడు; లేనగవునెగడెడి - లేనగవున్ = లేతనవ్వు; ఎగడెడి = మొలచు; మొగంబుతోడ - మొగంబు = ముఖము; తోడన్ = తో; విపంచికాతంత్రి - విపంచిక = వీణ; తంత్రి = తీగలు; వ్రేల - వ్రేల = వేలుతో; మీటుచునిట్లనియె - మీటుచున్ = మీటుచు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

1-89-ఉ. | ధాతవు - ధాతవు = ధాతవు; భారతశ్రుతివిధాతవు - భారత = భారతమనే; శ్రుతి = వేదము; విధాతవు = సృష్టించిన వాడివి; వేదపదార్థజాతవిజ్ఞాతవు - వేద = వేదము లందలి; పదార్థ = విషయముల నుండి; జాత = పుట్టిన; విజ్ఞాతవు = విజ్ఞానము కలవాడివి; కామముఖ్యరిపుషట్కవిజేతవు - కామ = కామము {అరిషడ్వర్గములు - 1కామము 2క్రోధము 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములు}; ముఖ్య = మొదలగు; రిపు = శత్రు; షట్క = షట్కము (6); విజేతవు = జయించినవాడివి; బ్రహ్మతత్త్వనిర్ణేతవు - బ్రహ్మ = బ్రహ్మజ్ఞానము యొక్క; తత్త్వ = స్వభావమును; నిర్ణేతవు = నిర్ణయించిన వాడవు; యోగినేతవు - యోగి = యోగులలో; నేతవు = నాయకుడవు; వినీతుఁడవీవు - వినీతుఁడవు = జితేంద్రియుడవు; ఈవు = నీవు; చలించి - చలించి = చలించి పోయి; చెల్లరే = తగునా; కాతరుకైవడిన్ - కాతరు = దీనుని; కైవడిన్ = వలె; వగవఁగారణమేమి - వగవన్ = దుఃఖ పడుటకు; కారణము = కారణము; ఏమి = ఏమిటి; పరాశరాత్మజా - పరాశరాత్మజా = వ్యాసా {పరాశరాత్మజుడు - పరాశరుని పుత్రుడు, వ్యాసుడు}.

1-90-వ. | అనినఁబారాశర్యుండిట్లనియె - అనినన్ = అని పలికిన; పారాశర్యుండు = వ్యాసుడు {పారాశర్యుడు - పరాశరుని పుత్రుడు, వ్యాసుడు}; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

1-91-క. | **పుట్టితివజుతనువునఁజేపట్టితివి** - పుట్టితివి = జన్మించితివి; అజు = బ్రహ్మయొక్క; తనువునన్ = శరీరము వలన; చేపట్టితివి = స్వీకరించితివి; **పురాణపురుషు** - పురాణ = పూర్వముల కెల్ల పూర్వమైన; పురుషు = వ్యక్తి - భగవంతుని; **భజనము** - భజనము = సంకీర్తనము; పదముల్ = దారులను; **మెట్టితివి** - మెట్టితివి = దాటితివి; **దిక్కులందుది** - దిక్కులన్ = దిక్కులను; తుది = సారాంశము; **ముట్టితివి** - ముట్టితివి = దర్శించితివి; **మహాప్రబోధమున** - మహా = ఉత్తమమైన; ప్రబోధమునన్ = జ్ఞానమున; **మునినాథా** - ముని = మునులలో; నాథా = శ్రేష్ఠుడా.

1-92-వ. | **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండా; **నీవు** - నీవు = నీవు; **సూర్యునిభంగి** - సూర్యుని = సూర్యుని; భంగిన్ = వలె; **మూఁడులోకములంజరింతువు** - మూఁడు = మూడు; లోకములన్ = లోకములలోను; చరింతువు = సంచరింతువు; **వాయువుపగిదినఖిల** - వాయువు = గాలి; పగిదిన్ = వలె; అఖిల = సమస్త; **జనులలోన** - జనుల = మానవుల మనసుల; లోనన్ = లోను; **మెలంగుదువు** - మెలంగుదువు = మెలగుచుందువు; **సర్వజ్ఞుండవగుటంజేసి** - సర్వజ్ఞుండవు = సర్వ జ్ఞానములు గలవాడవు; అగుటన్ = అగుట; చేసి = వలన.

1-93-క. | **నీకెఱుఁగరాని** - నీకు = నీకు; ఎఱుఁగరాని = తెలియని; ధర్మము = ధర్మము; **లోకములను** - లోకములను = లోకములలో; **లేదు** - లేదు = లేదు; **బహువిలోకివి** - బహు = అనేక విషయములు; విలోకివి = దర్శించిన వాడవు; నీవున్ = నీవు; **నాకొఱఁత** - నా = నాకు కలిగిన; కొఱఁతన్ = లోపము; **యెట్టిదంతయు** - ఎట్టిది = ఎటువంటిది; అది = అది; అంతయున్ = అంతా; **నాకున్** - నాకున్ = నాకు; **వివరింపవయ్య** - వివరింపవయ్య = వివరముగాచెప్పుము; **నారద** - నారద = నారదుడా; **కరుణన్** - కరుణన్ = కరుణతో.

1-94-వ. | **అనిన** - అనిన = అని పలికిన; **నారదుండిట్లనియె** - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = చెప్పెను.

1-95-ఉ. | **అంచితమైన** - అంచితము = పూజింప తగినవి; ఐన = అయినట్టి; **ధర్మ** - ధర్మ = ధర్మముల; **చయమంతయుఁజెప్పితివందులోననించించుకగాని** - చయము = సమూహము; అంతయున్ = సమస్తమును; చెప్పితివి = వివరించితివి; అందున్ = వాని; లోనన్ = లో; ఇంచించుక = కొంచెములో కొంచెము; కాని = కూడ; **విష్ణుకథలేర్పడఁజెప్పవు** - విష్ణు = హరియొక్క; కథలు = కథలు; ఏర్పడన్ = తేటపడునట్లు; చెప్పవు = చెప్పవు; **ధర్మముల్** - ధర్మముల్ = ధర్మములను; **ప్రపంచించిన** - ప్రపంచించిన = వివరణములతో చెప్పిన; **మెచ్చునే** - మెచ్చునే = మెచ్చుకొనునా; **గుణవిశేషములెన్నినఁగాక** - గుణ = గుణముల యొక్క; విశేషములు = విశిష్టతలు; ఎన్నినన్ = పొగడుటచే; కాక = కాకుండా; **నీకునీ** - నీకున్ = నీకు; ఈ = ఈ; **కొంచెము** - కొంచెము = లోపము / న్యూనత; **వచ్చుటెల్ల** - వచ్చుట = కలుగుట; ఎల్లన్ = సమస్తమూ; **హరిఁగోరి** - హరిన్ = శ్రీహరిని; కోరి = ఇచ్ఛాపూర్వకముగ; **నుతింపమినార్యపూజితా** - నుతింపమిన్ = స్తుతింపక పోవుటచేత; ఆర్య = ఆర్యులచే; పూజితా = పూజింపబడువాడా.

1-96-మ. | **హరినామస్తుతిసేయు** - హరి = శ్రీహరి; నామ = నామములను; స్తుతిసేయు = స్తుతించు; **కావ్యము** - కావ్యము = రచన; **సువర్ణాంభోజ** - సువర్ణ = మంచిరంగుగల / బంగారు; అంభోజ = తామర పూవులు; **హంసావళీ** - హంస = హంసల; ఆవళీ = పంక్తులతో; **సురుచిభ్రాజితమైన** - సు = మంచి; రుచి = ప్రకాశముతో; భ్రాజితము = వెలుగుతున్నది; ఐన = అయినట్టి; **మానససరస్స్ఫూర్తిన్** - మానస = మానస; సరస్ = సరోవరము; స్ఫూర్తిన్ = తీరుగ; **వెలుంగొందు** - వెలుంగొందు = ప్రకాశించును; **శ్రీహరినామస్తుతిలేని** - శ్రీహరి = శ్రీహరియొక్క; నామ = నామముల; స్తుతి = స్తుతించుట; లేని = లేనట్టి; **కావ్యము** - కావ్యము = రచన; **విచిత్రార్థాన్వితంబయ్యు** - విచిత్ర = విశేషముగ చిత్రింపబడిన; అర్థ = అర్థములు; ఆన్వితంబు = కూడుకొన్నది; అయ్యున్ = అయినప్పటికిని; **శ్రీకరమై** - శ్రీకరమై = శుభకరమై; **యుండదయోగ్యదుర్మదనదత్కాకోలగర్తాకృతిన్** - ఉండదు = ఉండదు; అయోగ్య = యోగ్యముకానిది; దుర్మద = దుర్గంధపూరితమైన; అదత్ = భయంకరమైన; కాకోల = విషపు; గర్త = గుంత; ఆకృతిన్ = రూపము గలదాని వలె.

1-97-మ. | **అపశబ్దంబులఁగూడియున్** - అపశబ్దంబులన్ = తుచ్ఛమైనమాటలతో; కూడియున్ = కలిసియున్నప్పటికి; **హరిచరిత్రాలాపముల్** - హరి = శ్రీహరి; చరిత్ర = చారిత్రముల; ఆలాపముల్ = పలుకులు; **సర్వపాప** - సర్వ = సమస్త; పాప = పాపములను; **పరిత్యాగముసేయుఁగావున** - పరిత్యాగమున్ = పూర్తిగ విడిచిపోవుటను; చేయున్ = చేయును; కావున = అందువలన; **హరిన్** - హరిన్ = హరిని; **భావించుచుంబాడుచున్** - భావించుచున్ = ధ్యానము చేయుచు; పాడుచున్ = (లీలలు) గానము చేయుచు; **జపముల్ సేయుచు** - జపముల్ = జపాలు; చేయుచున్ = చేయుచు; **వీనులన్** - వీనులన్ = చెవులారా; **వినుచునశ్రాంతంబుగీర్తించుచుందపసుల్** - వినుచున్ = వినుచు; అశ్రాంతంబు = ఎడతెగకుండగ; కీర్తించుచున్ = కీర్తించుచు; తపసుల్ = తాపసులు; **సాధులు** - సాధులు = మంచివారు; **ధన్యులౌదురుగదా** - ధన్యులు = సార్థకులు; ఔదురు = ఔతారు; కదా = కదా; **తత్త్వజ్ఞ** - తత్త్వజ్ఞ = తత్త్వజ్ఞానము గలవాడా; చింతింపుమా = ఆలోచించు కొనుము.

1-98-వ. | **మునీంద్రా** - మునీంద్రా = మునులలో శ్రేష్ఠుడా; **నిర్గతకర్మంబై** - నిర్గత = విడచిన; కర్మంబు = కర్మకలది; ఐ = అయ్యి; **నిరుపాధికంబైన** - నిరుపాధికంబు = ఉపాధి లేనిది; ఐన = అయినట్టి; **జ్ఞానంబు** - జ్ఞానంబు = జ్ఞానము; **హరిభక్తిలేకున్న** - హరి = హరి; భక్తి = భక్తి; లేకున్న = లేకపోయినచో; **విశేషంబుగ** - విశేషంబుగ = ప్రత్యేకముగ; **శోభితంబుగాదు** - శోభితంబు = ప్రకాశించునది; కాదు = కాదు; **ఫలంబుగోరక** - ఫలంబున్ = ఫలితమును; కోరక = ఆశించక; **కర్మంబీశ్వరునకు** - కర్మంబు = కర్మము; ఈశ్వరు = హరి; కున్ = కి; **సమర్పణంబుసేయకున్ననది** - సమర్పణంబు = సమర్పించుట; చేయక = చేయక; ఉన్నన్ = పోయినచో; అది = అది; **ప్రశస్తంబై** - ప్రశస్తంబు = మంచిది; ఐ = అయ్యి; **యుండదు** - ఉండదు = ఉండదు; **భక్తిహీనంబులయిన** - భక్తి = భక్తి; హీనంబులు = లేనివి; అయిన = అయినట్టి; **జ్ఞానవాచాకర్మకౌశలంబులు** - జ్ఞాన = జ్ఞానములోని; వాచా = వాక్కులోని; కర్మ = కర్మలోని; కౌశలంబులు = నేర్పరితనము; **నిరర్థంబులుగావున** - నిరర్థంబులు = ప్రయోజనము లేనిది; కావున = అందువలన; **మహానుభావుండవు** - మహా = గొప్పతనము; అనుభావుండవు = అను భావము పొందినవాడవు ; **యథార్థదర్శనుండవు** - యథార్థ = సత్యమును; దర్శనుండవు = దర్శించువాడవు; **సకలదిగంతధవళకీర్తివి** - సకల =

సమస్త; దిక్ = దిక్కుల; అంత = అంతట; ధవళ = మెరుస్తున్న, తెల్లని; కీర్తివి = కీర్తి గలవాడవు; సత్యరతుండవు - సత్య = సత్యమునందు; రతుండవు = ఆసక్తి గలవాడవు; ధృతవ్రతుండవునగు - ధృత = ధృఢమైన; వ్రతుండవున్ = వ్రతముగల వాడవును; అగు = అయినట్టి; నీవు - నీవు = నీవు; నిఖిలబంధమోచనంబు - నిఖిల = సమస్త; బంధ = బంధముల; మోచనంబు = విముక్తి; కొఱకు - కొఱకున్ = కోసము; వాసుదేవుని - వాసుదేవుని = భగవంతుని {వాసుదేవుడు - ఆత్మలో వసించే దేవుడు }; లీలావిశేషంబులు - లీలా = లీలలయొక్క; విశేషంబులు = విశేషములు; భక్తితోడ - భక్తి = భక్తి; తోడన్ = తో; వర్ణింపుము - వర్ణింపుము = వర్ణింపుము; హరి = హరియొక్క; వర్ణనంబుసేయక - వర్ణనంబు = వర్ణనము; చేయక = చేయకుండా; ప్రకారాంతరంబుననర్థాంతరంబులు - ప్రకార = విధములలో / విధానములలో; అంతరంబుననన్ = బేధములతోను; అర్థ = అర్థములలో; అంతరంబులు = బేధములను; వీక్షించి - వీక్షించి = దర్శించి; తద్వివక్షాకృతరూప - తత్ = వాటి; వివక్షా = వివక్షలతో; కృత = చేసిన; రూప = రూపములును; నామంబులంజేసి - నామంబులన్ = నామములును; చేసి = వలన; పృథగ్దర్శనుండైనవాని - పృథక్ = పెక్కు విధములైన / మరలమరల; దర్శనుండు = దృష్టికలవాడు / చూచువాడు; ఐన = అయినట్టి; వాని = వానియొక్క; మతి - మతి = బుద్ధి; పెనుగాలిచేతంద్రిప్పంబడి - పెను = ప్రచండమైన (సుడి); గాలి = గాలివీచుట; చేతన్ = చేత; త్రిప్పంబడి = త్రిప్పబడుతూ; తప్పంజను - తప్పన్ = తప్పిపోయి; చను = వెళ్ళు; నావచందంబున - నావ = పడవ; చందంబున = వలె; నెలవుసేరనేరదు - నెలవు = రేవును; సేర = చేరుట; నేరదు = నేర్వదు; కామ్యకర్మంబులందు - కామ్య = ఫలితమును ఆశించి చేయు; కర్మంబులు = కర్మలు; అందున్ = లో; రాగంబుగల - రాగంబు = ఆసక్తి; కల = కలిగినట్టి; ప్రాకృతజనులకు - ప్రాకృత = అజ్ఞాన / పామర; జనులు = జనములు; కున్ = కు; నియమించిన - నియమించిన = విధించిన; ధర్మంబులుసెప్పి - ధర్మంబులు = ధర్మములు; చెప్పి = చెప్పి; శాసకుండవగు - శాసకుండవు = శాసించినవాడవు; అగు = అయినట్టి; నీవు - నీవు = నీవు; వగచుట - వగచుట = బాధపడుట; తగదది - తగదు = తగదు; అది = అది; యెట్టులనిన - ఎట్టుల = ఏవిధముగా; అనినన్ = అనినచో; వారలదియే - వారలు = వారు; అదియే = అదే; ధర్మంబని - ధర్మంబు = ధర్మము; అని = అనుకొని; జుగుప్సితంబులగు - జుగుప్సితంబులు = అసహ్యములు; అగు = అయినట్టి; కామ్యకర్మంబులుసేయుచుఁదత్త్వజ్ఞానంబు - కామ్య = ఫలితమును ఆశించి చేయు; కర్మంబులు = కర్మలు; చేయుచున్ = చేయుచు; తత్త్వజ్ఞానంబు = తత్త్వజ్ఞానమును; మఱతురుగావున - మఱతురు = మరచి పోవుదురు; కావున = అందువలన; బుద్ధిమోహంబు - బుద్ధిన్ = బుద్ధిలో; మోహంబున్ = మోహము; జనియింపక - జనియింపక = పుట్టకుండగ; తత్త్వజ్ఞుండవై - తత్త్వ = తత్త్వము యొక్క; అజ్ఞుండవు = జ్ఞానము కలవాడవు; ఐ = అయ్యి; వృథా - వృథా = దుఃఖము యొక్క; వియోగంబుసేయుమని - వియోగంబు = ఎడబాటును; చేయుము = చేయుము; అని = అని పలికి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకా; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = చెప్పెను.

1-99-చ. | ఎఱిఁగెడువాఁడు - ఎఱిఁగెడు = ఎరుక; వాఁడు = కలవాఁడు; కర్మచయమెల్లను - కర్మ = కర్మముల; చయము = సమూహము; ఎల్లను = సమస్తమును; మాని - మాని = మానేసి; హరిస్వరూపమున్ - హరి = హరియొక్క; స్వరూపమున్ = స్వరూపమును; నెఱయనెఱింగి - నెఱయన్ = నిండుగ; ఎఱింగి = తెలిసికొని; యవ్వలన - ఆ = దాని; వలన్ = మూలమున; నేరుపుజూపు - నేరుపు = నేర్పు; చూపు = చూపును; గుణానురక్తుఁడై

- గుణ = గుణములందు; అనురక్తుఁడు = ఆసక్తి కలిగినవాడు; ఐ = అయ్యి; **తెఱకువ** - తెఱకువ = వివేకము; **లేక** - లేక = లేకుండా; **క్రుమ్మరుచు** - క్రుమ్మరుచున్ = తిరుగుచు; **దేహధనాద్యభిమానయుక్తుఁడై** - దేహ = దేహమును; ధన = ధనమును; ఆది = మొదలగు; అభిమాన = అభిమానము; యుక్తుఁడు = కూడినవాడు; ఐ = అయినట్టి; **యెఱుఁగనివానికిందెలియనీశ్వరలీలలెఱుంగ** - ఎఱుఁగని = తెలియని; వాని = వాని; కిన్ = కి; తెలియన్ = తెలియునట్లు; ఈశ్వర = ఈశ్వరుని; లీలలు = లీలలు; ఎఱుంగ = తెలియ; **చెప్పవే** - చెప్పవే = చెప్పుము.

1-100-చ. | **తనకులధర్మమున్** - తన = తనయొక్క; కుల = కులపు; ధర్మమున్ = ధర్మమును; **విడిచి** - విడిచి = విడిచిపెట్టి; **దానవవైరి** - దానవవైరి = హరి {దానవుల శత్రువు - హరి }; **పదారవిందముల్** - పద = పాదములనే; అరవిందముల్ = పద్మములను; **పనిపడి** - పనిపడి = పనిగట్టుకు; **సేవసేసి** - సేవ = భక్తి; చేసి = చేసి; **పరిపాకమువొందక** - పరిపాకమున్ = సిద్ధిని; పొందకన్ = పొందకుండగ; **యెవ్వఁడేనిఁజచ్చిన** - ఎవ్వఁడేనిన్ = ఎవడైనా; చచ్చిన = చనిపోయిన; **మఱుమేననైననది** - మఱు = తరువాతి; మేనన్ = జన్మలో; ఐనన్ = అయినను; అది = అది; **సిద్ధివహించుఁదదీయ** - సిద్ధి = సిద్ధి; వహించున్ = పొందును; తదీయ = అతని; **సేవఁబాసినఁగులధర్మగౌరవము** - సేవన్ = భక్తిని; పాసినన్ = విడిచిన; కుల = కులము; ధర్మ = ధర్మము; గౌరవము = గౌరవము(లతో); **సిద్ధివహించునె** - సిద్ధి = సిద్ధి; వహించునె = పొందునా; **యెన్ని** - ఎన్ని = ఎన్ని; **మేనులన్** - మేనులన్ = జన్మలకైనా.

1-101-వ. । **అదిగావుననెఱుకగలవాఁడు** - అది = అందు; కావునన్ = వలన; ఎఱుక = తెలివిడి; కలవాఁడు = ఉన్నవాడు; **హరిసేవకుంబ్రయత్నంబుసేయందగుగాలక్రమంబున** - హరి = హరి; సేవ = భక్తి; కున్ = కి; ప్రయత్నంబు = ప్రయత్నము; చేయన్ = చేయుట; తగున్ = తగును; కాలక్రమంబున = కాలక్రమములో; **సుఖదుఃఖంబులు** - సుఖ = సుఖమును; దుఃఖములు = దుఃఖమును; **ప్రాప్తంబులయినను** - ప్రాప్తంబులు = ప్రాప్తములు; అయినను = అయినప్పటికిని; **హరిసేవ** - హరి = హరియొక్క; సేవ = భక్తి; **విడువందగదు** - విడువన్ = విడుచుట; తగదు = తగినదికాదు; **దానంజేసి** - దానన్ = దాని; చేసి = వలన; **యూర్ధ్వంబున** - ఊర్ధ్వంబునన్ = పైలోకములందు; **బ్రహ్మపర్యంతంబుగ్రింద** - బ్రహ్మ = బ్రహ్మము; పర్యంతంబున్ = వరకును; క్రింద = క్రింద; **స్థావరపర్యంతంబుఁదిరుగుచున్న** - స్థావర = చైతన్యము లేని స్థావరముల; పర్యంతంబున్ = వరకును; తిరుగుచున్న = చరించుచున్న; **జీవులకునెయ్యదిపొందరాదట్టి** - జీవులు = ప్రాణులు; కున్ = కును; ఎయ్యది = ఏదైతే; పొందన్ = పొందుటకు; రాదు = రాదో / కష్టసాధ్యమో; అట్టి = అటువంటి; **మేలు** - మేలు = శుభములు; **సిద్ధించుకొఱకు** - సిద్ధించు = కలుగుట; కొఱకున్ = కోసము; **హరిసేవసేయవలయు** - హరి = హరియొక్క; సేవన్ = భక్తి; సేయవలయు = చేయవలయును; **హరిసేవకుండగువాఁడు** - హరి = హరియొక్క; సేవకుండు = భక్తుడు; అగు = అయినట్టి; వాఁడు = వాడు; **జననంబునొందియునన్యుని** - జననంబున్ = జన్మను; ఒందియున్ = పొందినప్పటికిని; అన్యుని = ఇతరుల; **క్రియ** - క్రియన్ = వలె; **సంసారంబునంజిక్కండు** - సంసారంబునన్ = సంసారములో; చిక్కండు = చిక్కుకొనడు; **క్రమ్మఱ** - క్రమ్మఱన్ = తిరిగి; **హరిచరణస్మరణంబుఁజేయుచు** - హరి = హరియొక్క; చరణ = పాదముల; స్మరణంబున్ = సంస్మరణము; చేయుచున్ = చేయుచు; **భక్తిరసవశీకృతుండయి** - భక్తి = భక్తి; రస = రసమునకు;

వశీకృతుండు = పరవశుడు / లొంగిని వాడు ; అయి = అయ్యి; విడువనిచ్చగింపఁడు - విడువన్ = విడుచుటకు; ఇచ్చగింపఁడు = ఇష్టపడడు; మఱియును - మఱియును = ఇంకనూ.

1-102-సీ. । విష్ణుండు - విష్ణుండు = శ్రీహరే; విశ్వంబు - విశ్వంబు = విశ్వము; విష్ణునికంటెను - విష్ణుని = హరి; కంటెను = కంటే; వేఱేమియును - వేఱు = వేరైనది; ఏమియును = ఏమీకూడా; లేదు - లేదు = లేదు; విశ్వమునకు - విశ్వము = విశ్వము; కున్ = కు; భవవృద్ధిలయములా - భవ = సృష్టి; వృద్ధి = స్థితి; లయములు = లయములు; ఆ = ఆ; పరమేశుచేనగు - పరమేశు = పరమమైన ఈశుని / భగవంతుని ; చేన్ = చేతనే; అగున్ = అగును; నీవెఱుంగుదుగాదె - నీవు = నీవు; ఎఱుంగుదు = తెలియుదువు; కాదె = కదా; నీముఖముననెఱిఁగింపబడ్డది - నీ = నీ; ముఖమునన్ = నోటిద్వారానే; ఎఱిఁగింపబడ్డది = చెప్పబడినది; యేకదేశముననీ - యేకదేశమునన్ = అంశముగ; ఈ = ఈ; భువనభద్రమునకై - భువన = లోకముల; భద్రమున = క్షేమము; కై = కొరకు; పుట్టినట్టి = అవతరించినట్టి; హరికళాజాతుండవని - హరి = హరియొక్క; కళ = అంశతో; జాతుండవు = జన్మించినవాడవు; అని = అని; విచారింపుము = తెలిసికొనుము; రమణతో - రమణ = ప్రీతి; తోన్ = తో; హరిపరాక్రమములెల్ల - హరి = హరియొక్క; పరాక్రమములు = సామర్థ్యములు; ఎల్లన్ = సమస్తము;

1-102.1-ఆ. | వినుతిసేయుమీవు - వినుతిసేయుము = కీర్తింపుము; ఈవు = నీవు; వినికియుఁజదువును - వినికియున్ = శ్రుతమును; చదువును = స్తోత్రమును; దానమతులనయముఁదపము - దానము = దానమును; అతుల = మిక్కిలి; నయమున్ = నీతియు; దపమున్ = తపస్సు; ధృతియుఁగలిమికెల్ల - ధృతియున్ = ధైర్యమును; కలిమి = సంపద; కిన్ = కు; ఎల్లన్ = సమస్తమునకు; ఫలముగాదె - ఫలము = ఫలితము; కాదె = కాదా; పుణ్యశ్లోకుఁగమలనాభుఁబొగడఁగలిగెనేని - పుణ్యశ్లోకున్ = భగవంతుని {పుణ్యశ్లోకుడు - పుణ్యాత్ములచే కీర్తింపబడువాడు, విష్ణువు}; కమలనాభున్ = భగవంతుని {కమల నాభుడు - కమలము నాభియందు కలవాడు }; పొగడన్ = కీర్తించుట; కలిగెనేని = (చేయ) కలిగితే / జరిగినచో;

1-103-వ. | మహాత్మా - మహా = గొప్ప; ఆత్మా = ఆత్మ కలవాడా; నేను - నేను = నేను; పూర్వకల్పంబునందొల్లిఁటి - పూర్వ = ఇంతకు ముందటి; కల్పంబునన్ = కల్పములో; తొల్లిఁటి = పూర్వ; జన్మంబున - జన్మంబునన్ = జన్మలో; వేదవాదులయింటిదాసికింబుట్టి - వేద = వేదము; వాదుల = చదువు వారి; ఇంటి = ఇంటిలో; దాసి = దాసి; కిన్ = కి; పుట్టి = జన్మించి; పిన్ననాఁడు - పిన్ననాఁడు = చిన్నతనమున; వారలచేఁబంపంబడి - వారల = వారి; చేన్ = చేత; పంపంబడి = పంపబడి; యొక్క - ఒక్క = ఒక; వానకాలంబుననఁజాతుర్మాస్యంబుననేకస్థలనివాసంబుసేయ - వానకాలంబునన్ = వానాకాలమందు; చాతుర్మాస్యంబునన్ = చాతుర్మాస్యదీక్షలో {చాతుర్మాస్యము - యోగులు వర్షాకాలము 4 నెలలు ఒకే ప్రదేశమున ఉండు దీక్ష}; ఏక = ఒకే; స్థల = స్థలములో; నివాసంబున్ = నివాసము; సేయ = చేయుటకు; నిశ్చయించు - నిశ్చయించు = నిశ్చయించుకొన్న; యోగిజనులకుంబరిచర్యసేయుచు - యోగి = యోగులు; జనులు = సమూహము; కున్ = కు; పరిచర్య = సేవ; సేయుచున్ = చేయుచు.

1-104-క. | **ఓటమితోనెల్లప్పుడుఁ బాటవమునఁబనులుసేసి** - ఓటమి = భయభక్తుల; తోన్ = తో; ఎల్లప్పుడున్ = ఎప్పుడూ; పాటవమునన్ = సామర్థ్యముతో; పనులు = పనులు; చేసి = చేసి; **బాలురతోసే** - బాలుర = పిల్లల; తోన్ = తో; ఏ = ఏ; **యాటలకుఁబోక** - ఆటలు = ఆటలు; కున్ = కు; పోక = వెళ్ళక; **యొక** - ఒక = ఒక; **జంజాటంబును** - జంజాటంబును = బంధమును / తగులమును; **లేక** - లేక = లేకుండా; **భక్తి** - భక్తి = భక్తి; **సలుపుదుననఘా** - సలుపుదునన్ = చేయుచుంటిని; అనఘా = పాపములు లేనివాడా.

1-105-క. | **మంగళమనుచును** - మంగళము = శుభము; అనుచును = అంటూ; వారల = వారి; **యెంగిలి** - ఎంగిలి = ఎంగిలి; **భక్షింతు** - భక్షింతు = తినెదను; **వానకెండకునోడన్** - వాన = వాన; కున్ = కు; ఎండ = ఎండ; కున్ = కు; ఓడన్ = జంకను; **ముంగల** - ముంగల = ఎదుట; **నిలతును** - నిలతును = నిలిచెదను; నియతిని = నియమముతో; **వెంగలిక్రియఁజనుదునురువివేకముతోడన్** - వెంగలి = తెలివిలేనివాని; క్రియన్ = వలె; చనుదున్ = చరించెదను; ఉరు = మిక్కిలి; వివేకము = వివేకము; తోడన్ = తో.

1-106-వ. | **ఇట్లేను** - ఇట్లు = ఈవిధముగ; ఏను = నేను; **వర్షాకాల** - వర్షాకాల = వానాకాలము; **శరత్కాలంబులు** - శరత్కాలంబులు = శరత్కాలములు; **సేవించితి** - సేవించితిన్ = సేవించితిని; **వారును** - వారును = వారుకూడ; **నాయందుఁగృపసేసిరంత** - నాయందున్ = నాయందు; కృప = దయ; సేసిరి = చూపిరి; అంత = అంతట;

1-107-శా. | **వారల్** - వారల్ = వారు; **కృష్ణుచరిత్రముల్** - కృష్ణు = కృష్ణుని; చరిత్రముల్ = చరితములు; **చదువఁగా** - చదువఁగా = చదువుచుండగ; **వర్ణింపఁగాఁబాడఁగానారావంబు** - వర్ణింపఁగాన్ = వర్ణిస్తుండగ; పాడఁగాన్ = పాడుతుండగ; ఆ = ఆ; రావంబు = శబ్దము / రాగము; **సుధారసప్రతిమమై** - సుధా = అమృతపు; రస = రుచితో; ప్రతిమము = సాటిది; ఐ = అయ్యి; **యశ్రాంతమున్** - అశ్రాంతమున్ = ఎడతెగక; **వీనులందోరంబై** - వీనులన్ = చెవులలో; దోరంబు = పండబారుచున్నది; ఐ = ఐ; **పరిపూర్ణమైన** - పరిపూర్ణమైన = నిండిపోవ; **మది** - మది = మనసున; **సంతోషించి** - సంతోషించి = సంతోషించి; **నేనంతటంబ్రారంభించితి** - నేను = నేను; అంతటన్ = అప్పుటినుండి; ప్రారంభించితిన్ = సంకల్పించితిని; **విష్ణుసేవకితరప్రారంభదూరుండనై** - విష్ణు = హరియొక్క; సేవ = భక్తి; కిన్ = కి; ఇతర = ఇతరమైన; ప్రారంభ = సంకల్పాలకి; దూరుండను = దూరమైనవానిని; ఐ = అయ్యి.

1-108-వ. | **ఇట్లు** - ఇట్లు = ఈవిధముగ; **హరిసేవారతింజేసి** - హరి = హరియొక్క; సేవా = భక్తియందలి; రతిన్ = ఆసక్తి; చేసి = వలన; **ప్రపంచాతీతుండనై** - ప్రపంచ = ప్రకృతికి; అతీతుండన్ = అతీతమైనవాడిని; ఐ = అయ్యి; **బ్రహ్మరూపకుండనయిన** - బ్రహ్మ = పరబ్రహ్మయొక్క; రూపకుండన్ = రూపముదాల్చినవాడను; అయిన = అయినట్టి; **నాయందు** - నా = నా; అందున్ = అందలి; **స్థూలసూక్ష్మంబయిన** - స్థూల = స్థూలము; సూక్ష్మంబు = సూక్ష్మమూ; అయిన = అయినట్టి; **యీ** - ఈ = ఈ; **శరీరంబు** - శరీరంబున్ = శరీరము; నిజ = తన; **మాయాకల్పితంబని** - మాయా = మాయచే; కల్పితంబు = కల్పింపబడినది; అని = అని; **యెఱింగితి** - ఎఱింగితిన్ = తెలిసికొంటిని; **యమ్మహాత్ములగు** - ఆ = ఆ; మహా = గొప్ప; ఆత్ములు = ఆత్మగలవారు; అగు = అయినట్టి; **యోగిజనుల** - యోగి = యోగుల; జనుల = సమూహము; **మూలంబున** - మూలంబునన్ = వలన; **రజస్తమోగుణ** -

రజస్ = రజోగుణము; తమోగుణ = తమోగుణముల; **పరిహారిణి** - పరిహారిణి = పరిహరించునది; **యయిన** - అయిన = అయినట్టి; **భక్తి** - భక్తి = భక్తి; **సంభవించెనంతఁజాతుర్మాస్యంబు** - సంభవించెన్ = కలిగినది; అంతన్ = అంతలో; చాతుర్మాస్యంబున్ = (వారి) చాతుర్మాస్య దీక్ష; **నిండినసయ్యోగిజనులు** - నిండినన్ = పూర్తికాగా; ఆ = ఆ; యోగి = యోగుల; జనులు = సమూహము; **యాత్రసేయువారలైరివ్విధంబున** - యాత్ర = యాత్ర {యాత్ర - యోగుల నియమమును అనుసరించి ఏకస్థలమున ఉండరాదు కనుక వారు చేయు ప్రయాణములు.}; చేయువారలు = చేయువారు; ఐరి = అయినారు; ఈ = ఈ; విధంబునన్ = విధముగ;

1-109-మ. | **అపచారంబులు** - అపచారంబులు = తప్పులు / పొరపాట్లు; **లేక** - లేక = లేకుండ; **నిత్యపరిచర్యాభక్తియుక్తుండనై** - నిత్య = నిత్యము; పరిచర్యా = ఉపచారములు; భక్తి = భక్తి; ఉక్తుండను = కూడినవాడను; ఐ = అయ్యి; **చపలత్వంబును** - చపలత్వంబును = చపలతను; **మాని** - మాని = మానివేసి; **నేఁగొలువఁగా** - నేన్ = నేను; కొలువఁగా = ఆరాధించగా; **సంప్రీతులై** - సంప్రీతులు = సంతోషించినవారు; ఐ = అయ్యి; **వారు** - వారు = వారు; **నిష్కపటత్వంబున** - నిష్కపటత్వంబునన్ = కపటత్వము లేకుండగను; **దీనవత్సలతతోఁగారుణ్యసంయుక్తులై** - దీన = దీనుల యెడ చూపెడి; వత్సలత = వాత్సల్యము; తోన్ = తో; కారుణ్య = దయ; సంయుక్తులు = తో కూడినవారు; ఐ = అయ్యి; **యుపదేశించిరి** - ఉపదేశించిరి = ఉపదేశించిరి; **నాకునీశ్వరరహస్యోదారవిజ్ఞానమున్** - నాకున్ = నాకు; ఈశ్వర = హరియొక్క; రహస్య = రహస్యమైన; ఉదార = చక్కటి; విజ్ఞానమున్ = విజ్ఞానమును.

1-110-వ. | **ఏనును** - ఏనును = నేనును; **వారియుపదేశంబున** - వారి = వారి; ఉపదేశంబునన్ = ఉపదేశమువలన; **వాసుదేవుని** - వాసుదేవుని = భగవంతుని {వాసుదేవుడు - ఆత్మలోవసించే దేవుడు }; **మాయానుభావంబుఁదెలిసితినీశ్వరునియందు** - మాయ = మాయ; అను = అనే; భావమున్ = భావమును; తెలిసితిన్ = తెలిసికొంటిని; ఈశ్వరుని = భగవంతుని; అందున్ = ఎడ; **సమర్పితంబయిన** - సమర్పితంబు = సమర్పింపబడినది; అయిన = అయినట్టి; **కర్మంబుదాపత్రయంబు** - కర్మంబు = కర్మము; తాప = తాపములు {తాపత్రయములు - ఆధ్యాత్మికము, ఆధిభౌతికము, ఆధిదైవికము.}; త్రయంబు = మూడు; **మానుపనౌషధంబగునే** - మానుపన్ = మాన్పుటకు; ఔషధంబు = ఔధము / మందు; అగున్ = అగును; ఏ = ఏ; **ద్రవ్యంబువలననే** - ద్రవ్యంబు = పదార్థము; వలనన్ = వలన; ఏ = ఏ; **రోగంబు** - రోగంబు = రోగము; **జనియించెనా** - జనియించెన్ = పుట్టినదో; ఆ = ఆ; **ద్రవ్యంబా** - ద్రవ్యంబు = పదార్థమునకు; ఆ = ఆ; **రోగంబు** - రోగంబున్ = రోగమును; **మానుపనేరదు** - మానుపన్ = మాన్పు; నేరదు = నేర్వులేదు; **ద్రవ్యాంతరంబులచేతనైన** - ద్రవ్య = పదార్థముకంటె; అంతరంబుల = ఇతరమైన వాటి; చేతన్ = చేత; ఐన = అయినట్టి; **చికిత్స** - చికిత్స = వైద్యము; **మానుపనోపు** - మానుపన్ = మాపునట్లు; ఓపు = చేయగలదు; **ఇవ్విధంబునఁగర్మంబులు** - ఈ = ఈ; విధంబునన్ = విధముగనే; కర్మంబులు = కర్మములు; **సంసారహేతుకంబులయ్యునీశ్వరార్పితంబులై** - సంసార = సంసారమునకు; హేతుకంబులు = కారణములు; అయ్యున్ = అయినప్పటికిని; ఈశ్వర = భగవంతునికి; అర్పితంబులు = సమర్పింపబడినవి; ఐ = అయ్యి; **తాము** - తాము = తమను; **తమ్ముఁజెఱుపుకొననోపియుండునీశ్వరునియందుఁజేయంబడు** - తమ్మున్ = తమనే;

చెఱుపుకొనన్ = నశింపచేసికొని; ఓపి = శక్తి కలిగి; ఉండున్ = ఉండును; ఈశ్వరుని = భగవంతుని; అందున్ = ఎడ; చేయంబడు = చేయబడు; **కర్మంబు** - కర్మంబు = కర్మమము; **విజ్ఞానహేతుకంబై** - విజ్ఞాన = విజ్ఞానమునకు; హేతుకంబు = కారణము; ఐ = అయ్యి; **యీశ్వరసంతోషణంబును** - ఈశ్వర = భగవంతునికి; సంతోషణంబును = సంతోషమును; **భక్తియోగంబునుంబుట్టించునీశ్వరశిక్షంజేసి** - భక్తి = భక్తి; యోగంబునున్ = యోగమును; పుట్టించున్ = పుట్టించును; ఈశ్వర = భగవద్భక్తి వలన; శిక్షన్ = పొందిన నేర్పు; చేసి = వలన; **కర్మంబులుసేయువారలు** - కర్మంబులు = కర్మములు; చేయు = చేయు; వారలు = వారు; **కృష్ణగుణనామవర్ణన** - కృష్ణ = కృష్ణుని / భగవంతుని; గుణ = గుణములు; నామ = నామములను; వర్ణన = కీర్తించుటలు; **స్మరణంబులుసేయుదురు** - స్మరణంబులు = జపించుటలు; చేయుదురు = చేయుదురు; **ప్రణవపూర్వకంబులుగా** - ప్రణవ = ఓంకారము; పూర్వకంబులుగాన్ = ముందున్నట్టివిగా; **వాసుదేవప్రద్యుమ్నసంకర్షణానిరుద్ధమూర్తినామంబులు** - వాసుదేవ = వాసుదేవ; ప్రద్యుమ్న = ప్రద్యుమ్న; సంకర్షణ = సంకర్షణ; అనిరుద్ధ = అనిరుద్ధ; మూర్తి = స్వరూపముల; నామంబులు = నామములు; **నాలుగు** - నాలుగున్ = నాలుగును; **భక్తింబలికి** - భక్తిన్ = భక్తితో; పలికి = పలికి; **నమస్కారంబుసేసి** - నమస్కారంబున్ = నమస్కారము; చేసి = చేసి; **మంత్రమూర్తియు** - మంత్ర = మంత్ర; మూర్తియు = స్వరూపుడును; **మూర్తిశూన్యుండునయిన** - మూర్తి = ఆకారము; శూన్యుండును = లేనివాడును; అయిన = అయినట్టి; **యజ్ఞపురుషుంబూజించు** - యజ్ఞపురుషున్ = యజ్ఞపురుషుని; పూజించు = పూజించుచుండెడి; **పురుషుండు** - పురుషుండు = మానవుడు; **సమ్యగ్దర్శనుండగు** - సమ్యక్ = చక్కగా; దర్శనుండు = దర్శించినవాడు, తెలిసికొన్నవాడు; అగు = అగును.

1-111-క. | **ఏనవ్విధమునఁజేయఁగ** - ఏను = నేను; ఆ = ఆ; విధమునన్ = ప్రకారముగా; చేయఁగన్ = చేయగా; **దానవకులవైరి** - దానవకులవైరి = భగవంతుడు {దానవకులవిరోధి - దానవులందరికి శత్రువు, విష్ణువు}; **నాకుఁదనయందలి** - నాకున్ = నాకు; తన = తన; అందలి = ఎడలి; **విజ్ఞానమునిచ్చెను** - విజ్ఞానమున్ = విజ్ఞానమును; ఇచ్చెను = ఇచ్చెను; **మదనుష్ఠానమునతఁడెఱుఁగు** - మత్ = నాయొక్క; అనుష్ఠానమున్ = అనుష్ఠానమును; అతఁడు = అతడు; ఎఱుఁగు = తెలియును; **నీవు** - నీవున్ = నీవు కూడా; **సలుపుము** - సలుపుము = ఆచరింపుము; **దీనిన్** - దీనిన్ = దీనిని.

1-112-క. | **మునికులములోన** - ముని = మునుల; కులము = వంశము; లోనన్ = లో; మిక్కిలి = ఎక్కువగ; **వినుకులుగలవాఁడవీవు** - వినుకులు = (అనేక విషయములను) వినుటలు; కలవాఁడవు = కలిగిన; వాఁడవు = వాడవు; ఈవు = నీవు; **విభుకీర్తులు** - విభు = ప్రభుయొక్క / భగవంతుని; కీర్తులు = కీర్తనలు; **నీవనుదినముఁబొగడ** - నీవు = నీవు; అనుదినమున్ = ప్రతిదినమును; పొగడ = కీర్తించుచుండగ; వినియెడి = వినెడు; **జనములకున్** - జనముల = మానవులు; కున్ = కు; **దుఃఖమెల్ల** - దుఃఖము = దుఃఖము; ఎల్లన్ = సమస్తము; **శాంతింబొందున్** - శాంతిన్ = శాంతిని; పొందున్ = పొందును.

1-113-వ. | **ఇట్లు** - ఇట్లు = ఈ విధముగ; **నారదుజన్మకర్మంబులు** - నారదు = నారదుని; జన్మ = పూర్వజన్మ; కర్మంబులు = కర్మములు; **విని** - విని = ఆలకించి; **క్రమ్మఱ** - క్రమ్మఱన్ = మరల; **వ్యాసుండిట్లనియె** - వ్యాసుండు = వ్యాసుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

1-114-మ. | **వినుమా** - వినుము = వినుము; ఆ = ఆ; **భిక్షులు** - భిక్షులు = యోగులు; **నీకునిట్లు** - నీకున్ = నీకు; ఇట్లు = ఈ విధముగ; **కరుణన్** - కరుణన్ = దయతో; **విజ్ఞానముంజెప్పి** - విజ్ఞానమున్ = విజ్ఞానమును; చెప్పి = తెలిపి; **పోయిన** - పోయిన = వెళ్ళిపోయిన; **బాల్యంబున** - బాల్యంబున = బాల్యములో; **వృద్ధభావమున** - వృద్ధ = పెద్దవాడు / జ్ఞాని; భావమున = అయినప్పుడు; **నీకెరీతి** - నీకు = నీకు; ఏ = ఏ; రీతి = విధమైన; **సంచారముల్ సనె** - సంచారముల్ = సంచరించుటలు; చనెన్ = జరిగెను; **నీకిప్పుడు** - నీకు = నీకు; ఇప్పుడు = ఇప్పుడు; **పూర్వకల్పమతి** - పూర్వ = పూర్వ; కల్ప = జన్మ; మతి = జ్ఞాపకములు; **యే** - ఏ = ఏ; **జాడంబ్రదీపించెఁదత్తనువుంబాసిన** - జాడన్ = మార్గమున; ప్రదీపించెన్ = ప్రకాశించెను; తత్ = ఆ; తనువున్ = శరీరమును; పాసిన = విడిచిన; **చందమెట్లు** - చందము = విధము; ఎట్లు = ఏది; **చెప్పుమా** - చెప్పుమా = చెప్పుము; **దాసీసుతత్వంబుతోన్** - దాసీ = దాసీ; సుతత్వంబు = పుత్రత్వము; తోన్ = తో.

1-115-వ. | **అని** - అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **వ్యాసుండడిగిన** - వ్యాసుండు = వ్యాసుడు; అడిగిన = అడిగిన; **నారదుండిట్లనియె** - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; **దాసీపుత్త్రుండనయిన** - దాసీ = దాసీ; పుత్త్రుండన్ = పుత్రుడను; అయిన = అయినట్టి; **యేను** - ఏను = నేను; **భిక్షులవలన** - భిక్షుల = బిక్షువులు; వలనన్ = వలన; **హరిజ్ఞానంబుగలిగి** - హరి = హరియొక్క; జ్ఞానంబు = జ్ఞానము; కలిగి = కలిగి; **యున్నంత** - ఉన్నంత = ఉండగ.

1-116-సీ. | **మమ్మునేలినవారి** - మమ్ము = మా; ఏలినవారి = యజమానుల; **మందిరంబునఁగల** - మందిరంబునన్ = ఇంటిలో; కల = ఉన్న; **పనులెల్లఁగ్రమమున** - పనులు = పనులు; ఎల్లన్ = అన్నియు; క్రమమున = పద్ధతిగ; **భక్తిఁజేసి** - భక్తిన్ = భక్తితో; చేసి = చేసి; **తన** - తన = తన యొక్క; **పరాధీనతఁదలఁపదు** - పరాధీనతన్ = దాస్యమును; తలఁపదు = తలుచుకొనదు; **సొలసితినలసితినాఁకొంటిననుచు** - సొలసితిన్ = సోలిపోతిని; అలసితిన్ = అలసిపోతిని; ఆఁకొంటిన్ = ఆకలితో ఉంటినని; అనుచున్ = అనుకొనుచు; వచ్చి = వచ్చి; **మాపును** - మాపును = రాత్రిని; **రేపును** - రేపును = పగలును; **మా** - మా = మాయొక్క; **తల్లి** - తల్లి = తల్లి; మోహంబు = మోహము; **సొంపార** - సొంపార = అతిశయించగ; **ముద్దాఁడు** - ముద్దాఁడున్ = ముద్దాడును; **చుంచు** - చుంచు = జుట్టు; **దువ్వు** - దువ్వున్ = దువ్వును; **దేహంబు** - దేహంబున్ = దేహము; **నివురు** - నివురున్ = నిమురును; **మోదించుఁగౌఁగిటఁజేర్చు** - మోదించున్ = తట్టును; కౌగిటన్ = కౌగిట్లో; చేర్చున్ = చేర్చుకొనును; **నర్మిలినన్నిట్టులరసి** - నర్మిలిన్ = ఆపేక్షతో; నన్ = నన్ను; ఇట్టుల = ఈ విధముగ; అరసి = సాకి; **మనుప** - మనుపన్ = పోషింపగ;

1-116.1-ఆ. | **నేను** - నేను = నేను; **విడిచిపోక** - విడిచి = విడిచిపెట్టి; పోకన్ = వెళ్ళిపోక; **యింటనుండితినయ్య** - ఇంటన్ = ఇంటిలో; ఉండితిని = ఉన్నాను; అయ్య = అయ్య; **మోహిఁగాక** - మోహిన్ = మోహి; కాక = కాకుండగ;

**యెఱుక** - ఎఱుకన్ = జ్ఞానముయందు; **మోసపోక** - మోసపోకన్ = వంచింపబడక; **మాఱుచింతలేక** - మాఱు = మరొక; చింత = ఆలోచన; లేకన్ = లేకుండగ; **మౌనినై** - మౌనిని = మౌనమువహించినవాడను; ఐ = అయ్యి; **యేనేండ్లవాఁడనగుచుఁగొన్నివాసరములు** - ఏను = ఐదు; ఏండ్లవాఁడన్ = ఐదుసంవత్సరములవాడిని; అగుచున్ = అగుచూ; కొన్ని = కొన్ని; వాసరములు = దినములు;

1-117-వ. | అంత = అంతట.

1-118-క. | **సదనము** - సదనమున్ = ఇంటినుండి; **వెలువడి** - వెలువడి = బయల్పడి; **తెరువునఁజెదరక** - తెరువునన్ = దారిలో; చెదరక = బెదరక; **మాతల్లి** - మా = మా; తల్లి = తల్లి; **రాత్రిఁజీఁకటివేళన్** - రాత్రిన్ = రాత్రి; చీఁకటివేళన్ = చీకటిలో; **మొదవుంబిదుఁకగనొకఫణి** - మొదవున్ = ఆవుకు; పిదుఁకగన్ = పాలుపిండుటకు పోవుచుండ; ఒక = ఒక; ఫణి = పాము; **పదభాగముఁగఱచెఁద్రొక్కఁబడి** - పదభాగమున్ = పాదమును; కఱచెన్ = కరచినది; త్రొక్కఁబడి = త్రొక్కబడి; మునినాథా = మునులలోశ్రేష్ఠుడా.

1-119-క. | **నీలాయతభోగఫణావ్యాళానల** - నీల = నల్లని; ఆయత = పొడవైన; భోగ = శరీరము; ఫణా = పడగయుగల; వ్యాళ = పాము; ఆనల = జఠరాగ్నిని పుట్టిన; **విషమహోగ్రవహ్నిజ్వాలామాలావినిపాతితయై** - విష = విషముయొక్క; మహా = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; వహ్ని = అగ్ని; జ్వాలా = జ్వాలల; మాలా = మాలల వలన; వినిపాతిత = పడవేయబడినది; ఐ = అయ్యి; **వ్రాలెన్** - వ్రాలెన్ = పడిపోయెను; **ననుఁగన్నతల్లి** - ననున్ = నన్ను; కన్న = కన్నటువంటి; తల్లి = తల్లి; **వసుమతిమీఁదన్** - వసుమతి = భూమి; మీఁదన్ = మీద.

1-120-ఉ. | **తల్లి** - తల్లి = తల్లి; **ధరిత్రిపైనొఱగి** - ధరిత్రి = భూమి; పైన్ = మీద; ఒఱగి = పడిపోయి; **తల్లడపాటునుఁజెంది** - తల్లడపాటునున్ = వణుకిపోవుటను; చెంది = చెంది; **చిత్తముంబల్లటిలంగఁబ్రాణములువాసినఁజూచి** - చిత్తమున్ = మనసు; పల్లటిలంగన్ = అస్తవ్యస్తముకాగ; ప్రాణములు = ప్రాణములను; వాసినన్ = వదలగా; చూచి = చూచియు; **కలంగకేను** - కలంగక = కలతపడక; ఏను = నేను; నా = నా; **యుల్లములోన** - ఉల్లము = మనసు; లోనన్ = లోపల; **మోహరుచినొందక** - మోహ = మోహపు; రుచిన్ = భావమును / లేశమును; ఒందక = పొందక; **సంగము** - సంగము = బంధము; **వాసె** - వాసె = తొలగినది; **మేలు** - మేలు = మంచి; **రాజిల్లెనటంచు** - రాజిల్లెన్ = సిద్ధించెను; అట = అట; అంచున్ = అనుకొనుచు; **విష్ణుపదచింత** - విష్ణు = హరి; పద = పాద; చింత = భక్తి; **యొనర్పఁగ** - ఒనర్పఁగన్ = చక్కచేయువలెనని; **బుద్ధిఁజేర్చుచున్** - బుద్ధిన్ = బుద్ధిలో; చేర్చుచున్ = నిర్ణయించుకొనుచు.

1-121-వ. | **ఉత్తరాభిముఖుండనై** - ఉత్తర = ఉత్తదిక్కుకు; అభిముఖుండన్ = తిరిగినవాడిని; ఐ = అయ్యి; **యేను** - ఏను = నేను; **వెడలి** - వెడలి = బయలుదేరి; **జనపదంబులుఁబురంబులుఁబట్టణంబులుఁ గ్రామంబులుఁబల్లెలుఁ మందలుఁగిరాతపుళిందనివాసంబులునుపవనంబులుఁజిత్రధాతు విచిత్రితంబులయిన** - జనపదంబులున్ = నగరములు; పురంబులున్ = పురములు; పట్టణంబులున్ = పట్టణములు; గ్రామంబులున్ = గ్రామములు; పల్లెలున్

= పల్లెటూళ్ళు; మందలున్ = మందలు (సంచార జాతుల వారి); కిరాత = కిరాతులయొక్క; పుళింద = పుళిందులయొక్క; నివాసంబులున్ = నివాసములు; ఉపవనంబులున్ = ఉద్యానవనములు; చిత్ర = చిత్రమైన; ధాతు = ఖనిజాలతో; విచిత్రితంబులు = విచిత్రములు; అయిన = అయినట్టి; **పర్వతంబులు** - పర్వతంబులు = పర్వతములు; **సమదకరికరవిదళితశాఖలుగల** - సమద = మదమెక్కిన; కరి = ఏనుగు; కర = తొండములచే; విదళిత = విరవబడ్డ; శాఖలు = కొమ్మలు; కల = కలిగిన; **శాఖలును** - శాఖలును = (కొమ్మలతోనుండేవి) చెట్లు; **నివారిత** - నివారిత = వారింపబడిన; **పథికజనశ్రమాతిరేకంబులైన** - పథికజన = బాటసారుల; శ్రమ = అలసటయొక్క; అతిరేకంబులు = విజృంభణలు / చెలరేగుటలు; ఐన = కలిగిన; **తటాకంబులు** - తటాకంబులు = చెరువులు; **బహువిధ** - బహువిధ = వివిధరకముల; **విహంగ** - విహంగ = పక్షుల; **నినద** - నినద = కలకలారావముతో / అరపులతో; **మనోహరంబులై** - మనోహరంబులై = మనోహరములై; **వికచారవిందమధుపానపరవశపరిభ్రమద్భ్రమరసుందరంబులైన** - వికచ = వికసించిన; అరవింద = పద్మముల; మధు = తేనె; పాన = తాగుటవలన; పరవశ = పరవశించి; పరిభ్రమత్ = తిరుగుచున్న; భ్రమర = తుమ్మెదలతో; సుందరంబులు = అందమైన; ఐన = అయినట్టి; **సరోవరంబులు** - సరోవరంబులు = సరస్సులు; **దాఁటి** - దాఁటి = దాటుకొనుచు; **చనుచు** - చనుచున్ = వెళ్ళుచుండగ; **క్షుత్పిపాసాసమేతుండనై** - క్షుత్ = ఆకలి; పిపాసా = దాహములుతో; సమేతుండను = కూడుకొన్నవాడను; ఐ = అయ్యి; **యొక్క** - ఒక్క = ఒక; **నదీహ్రదంబునఁగ్రుంకులిడి** - నదీ = నదియొక్క; హ్రదంబునన్ = మడుగులో; క్రుంకులిడి = స్నానముచేసి; **శుచినై** - శుచిని = శుభ్రపడినవాడను; ఐ = అయ్యి; **నీరుద్రావి** - నీరు = నీరు; త్రావి = తాగి; **గతశ్రముండనై** - గత = పోగొట్టబడిన; శ్రముండన్ = అలసటకలవాడను; ఐ = అయ్యి.

1-122-క. | **సాలావృక** - సాలావృక = పెద్దతోడేళ్ళు; **కపి** - కపి = కోతులు; భల్లుక = ఎలుగుబంట్లు; **కోలేభ** - కోల = అడవిపందులు; ఇభ = ఏనుగులు; **ఉలాయ** - ఉలాయ = అడవిదున్నలు; **శల్య** - శల్య = ముళ్ళపందులు; **ఘూక** - ఘూక = గుడ్లగూబలు; **శరభ** - శరభ = శరభమృగములు; **శార్దూల** - శార్దూల = పెద్దపులులు; **శశ** - శశ = కుందేళ్ళు; **గవయ** - గవయ = ఎనుబోతులు; ఖడ్గ = ఖడ్గమృగములు; **వ్యాళాజగరాది** - వ్యాళ = పాములు; అజగర = కొండచిలువలు; ఆది = మొదలగువానితో; **భయదవనమధ్యమునన్** - భయద = భయంకరమైన; వన = అడవి; మధ్యమునన్ = నడుమ.

1-123-వ. | **దుస్తరంబులైన** - దుస్తరంబులు = దాటుటకు మిక్కిలి కష్టమైనవి; ఐన = అయినట్టి; **నీలవేణు** - నీల = నీలి; వేణు = వెదురు; **కీచకగుల్మ** - కీచక = బొంగువెదురు; గుల్మ = పొదలు; **లతాగహ్వరంబుల** - లత = తీగలు; గహ్వరంబుల = పొదరిల్లులు; **పొంతనొక్క** - పొంతన్ = ప్రక్కన; ఒక్క = ఒక; **రావిమ్రానిడగ్గఱఁగూర్చుండి** - రావి = రావి; మ్రాని = మ్రానుకు; డగ్గఱన్ = దగ్గర; కూర్చుండి = కూర్చొని; **యే** - ఏన్ = నేను; **విన్నచందంబున** - విన్న = వినిన; చందంబున = విధముగ; నా = నా; **హృదయగతుంబరమాత్మస్వరూపు** - హృదయ = హృదయమున; గతున్ = ఉన్నవాడైన; పరమాత్మ = పరమాత్మయొక్క; స్వరూపు = స్వరూపముగలవాడైన; **హరించింతించితి** - హరిన్ = హరిని; చింతించితిన్ = ధ్యానించితిని.

1-124-శా. | **ఆనందాశ్రులుగన్నులన్** - ఆనందాశ్రులు = ఆనందభాష్పములు; కన్నులన్ = కళ్లవెంట; **వెడల** - వెడల = కారగ; **రోమాంచంబుతోఁదత్పదధ్యానారూఢుఁడనైన** - రోమాంచంబు = వెంట్రుకల గగుర్పాటు; తోన్ = తో; తత్ = వాని; పద = పాదములు; ధ్యాన = ధ్యానములో; ఆరూఢుఁడన్ = మునిగినవాడను; ఐన = అయిన; **నా** - నా = నా; **తలఁపులోనద్దేవుఁడుందోఁచె** - తలఁపు = భావము; లోన్ = లో; ఆ = ఆ; దేవుఁడున్ = దేవుడు; తోఁచెన్ = తోచెను; **నేనానందాబ్ధిగతుండనై** - నేన్ = నేను; ఆనంద = సంతోష; అబ్ధి = సాగరములో; గతుండన్ = మునిగినవాడను; ఐ = అయ్యి; **యెఱుఁగలేనైతిన్** - ఎఱుఁగ = తెలిసికొన; లేనైతిన్ = లేకపోతిని; **ననున్నీశ్వరున్** - ననున్ = నన్ను; ఈశ్వరున్ = ఈశ్వరుని; **నానాశోకహమైన** - నానా = సమస్త; శోక = శోకములను; అహము = పోగొట్టునది; ఐన = అయినట్టి; **యత్తనువుగానన్** - ఆ = ఆ; తనువున్ = రూపమును; కానన్ = చూడ / కనుగొన; **లేక** - లేక = లేక; **యట్లంతటన్** - అట్లు = ఆవిధముగ; అంతటన్ = అప్పుడు.

1-125-వ. | **లేచి** - లేచి = లేచి; **నిలుచుండి** - నిలుచుండి = నిలబడి; **క్రమ్మఱనద్దేవుని** - క్రమ్మఱన్ = మరల; ఆ = ఆ; దేవుని = దేవుని యొక్క; **దివ్యాకారంబుఁజూడనిచ్ఛించుచు** - దివ్య = దివ్యమైన; ఆకారంబున్ = ఆకారమును; చూడన్ = చూచుటను; ఇచ్ఛించుచున్ = కోరుతూ; **హృదయంబున** - హృదయంబున = హృదయములో; **నిలుపుకొని** - నిలుపుకొని = నిలుపుకొని; **యాతురుండునుంబోలెజూచియుంగానలేక** - ఆతురుండునున్ = ఆతురతతోయున్నవాడు; పోలెన్ = వలె; చూచియున్ = వెతికి చూచి కూడ ; కాన = కనుగొన; లేక = లేక; **నిర్మనుష్యంబైన** - నిర్మనుష్యంబు = మనుష్య సంచారము లేనిది; ఐన = అయినట్టి; **వనంబునంజరియించుచున్న** - వనంబునన్ = అరణ్యములో; చరియించుచున్న = తిరుగుతున్న; **నన్నునుద్దేశించి** - నన్నున్ = నన్ను; ఉద్దేశించి = ఉద్దేశించి; **వాగగోచరుండైన** - వాక్ = వాక్కువలన {వాగ్గోచరుండు - వాక్కు వలన తెలియువాడు}; గోచరుండు = తెలియువాడు; ఐన = అయినట్టి; **హరి** - హరి = హరి; **గంభీర** - గంభీర = గంభీరమైనవియును; **మధురంబులైన** - మధురంబులు = మధురమైనవియును; ఐన = అయినట్టి; **వచనంబుల** - వచనంబులన్ = మాటలతో; **శోకంబుపశమింపంజేయు** - శోకంబున్ = విచారమును; ఉపశమింపన్ = ఉపశమించునట్లు; చేయు = చేయు; **చందంబుననిట్లనియె** - చందంబునన్ = విధముగ; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

1-126-ఉ. | ఏల = ఎందుకు; **కుమార** - కుమార = కుమారా; **శోషిలఁగనీ** - శోషిలఁగన్ = అయాసపడుట; ఈ = ప్రస్తుత; **జననంబున** - జననంబునన్ = జన్మలో; **నన్నుఁగానఁగాఁ** - నన్నున్ = నన్ను; కానఁగాన్ = దర్శించ; **జాలవు** - చాలవు = లేవు / సరిపడవు; **నీవు** - నీవు = నీవు; **కామముఖషట్కమునిర్దళితంబుసేసి** - కామ = కామము {కామముఖషట్కము - అరిషడ్వర్గములు -శత్రువులు 6 - కామ, క్రోధ, లోభ, మద, మాత్సర్య, మోహములు)}; ముఖ = మొదలగు; షట్కమున్ = ఆరుగురు; నిర్దళితంబున్ = ఖండితముగ; చేసి = చేసి; **నిర్మూలితకర్ములైన** - నిర్మూలిత = నిర్మూలింపబడిన; కర్ములు = కర్మములుగలవారు; ఐన = అయినట్టి; **మునిముఖ్యులుగాని** - ముని = మునులలో; ముఖ్యులు = ముఖ్యమైనవారు; కాని = కాని; **కుయోగిఁగానఁగాఁజాలఁడు** - కుయోగి = చెడ్డవాడైన యోగి; కానఁగాన్ = దర్శించను; చాలఁడు = సరిపోడు, చేయలేడు; **నీదుకోర్కి** - నీదు = నీ యొక్క; కోర్కి = తపన /

ఇచ్చు; కొనసాఁగుటకై - కొనసాఁగుట = కొనసాగుట; కై = కై; నిజమూర్తిఁజూపితిన్ - నిజ = నాయొక్క; మూర్తిన్ = ఆకారమును; చూపితిన్ = చూపించితిని.

1-127-క. | నావలని - నావలని = నామీద; కోర్కి - కోర్కి = భక్తి; యూరక - ఊరకన్ = ఊరికే; వోవదు - వోవదు = పోదు; విడిపించు - విడిపించున్ = విడిపించును; దోషపుంజములను - దోష = పాపపు; పుంజములను = సమూహములను; మత్సేవంబుట్టును - మత్ = నాయొక్క; సేవన్ = సేవవలన; పుట్టును = కలుగును; వైళమ = శీఘ్రముగ; భావింపఁగ - భావింపఁగ = ఎంచిచూస్తే; నాదుభక్తి - నాదు = నాయొక్క; భక్తి = భక్తి; బాలక - బాలక = కుమారా; వింటే - వింటే = వింటే.

1-128-క. | నాయందుఁగలుగు - నా = నా; అందున్ = మీద; కలుగు = కలుగును; నీమది - నీ = నీ; మది = మనసు; వాయదు - వాయదు = విడువదు; జన్మాంతరముల - జన్మ = జన్మముల; అంతరములు = ఇతరములుకును; బాలక నీవీ - బాలక = కుమార; నీవు = నీవు; ఈ = ఈ; కాయంబు - కాయంబున్ = శరీరమును; విడిచి - విడిచి = విడిచిన; మీఁదట - మీఁదటన్ = తరువాత; మాయనుమతిఁబుట్టఁగలవు - మా = మా యొక్క; అనుమతిన్ = అనుమతితో; పుట్టన్ = (మరల) పుట్ట; కలవు = కలవు; మద్భక్తుఁడవై - మత్ = నాయొక్క; భక్తుఁడవు = భక్తుడవు; ఐ = అయ్యి.

1-129-మ. | వినుమీ - వినుము = వినుము; ఈ = ప్రస్తుత; సృష్టి - సృష్టి = సృష్టి (మొత్తము); లయంబునొంది - లయంబున్ = అంతము (ప్రళయము); ఒంది = పొంది; యుగముల్ - యుగముల్ = యుగములు; వేయైన - వేయి = వెయ్యి; ఐన = అయిన; కాలంబు - కాలంబు = కాలము; యామినియైపోయెడిఁబోవఁగాఁగలుగుఁజూమీఁదంబునఃసృష్టి - యామిని = రాత్రి (బ్రహ్మ); ఐపోయెడిన్ = అయిపోవుట; పోవఁగాన్ = (అది) గడిచిపోగా; కలుగున్ = జరుగును; సుమీ = సుమా; మీఁదన్ = ఆపైన; పునః = మరల; సృష్టి = సృష్టి; యందు - అందున్ = అందు; నిరూఢస్మృతితోడఁబుట్టెదవు - నిరూఢ = గట్టి; స్మృతి = జ్ఞాపకశక్తి; తోడన్ = కలిగి; పుట్టెదవు = జన్మించెదవు; నిర్దోషుండవై - నిర్దోషుండవు = దోషములు లేనివాడవు; ఐ = అయ్యి; నాకృపన్ - నా = నాయొక్క; కృపన్ = కృప వలన; ఘనతంజెందెదు - ఘనతన్ = గొప్పతనమును; చెందెదు = పొందెదవు; శుద్ధసాత్త్వికులలో - శుద్ధ = పరిశుద్ధమైన; సాత్త్వికుల = సత్త్వగుణసంపన్నులు; లోన్ = లో; గణ్యుండవై - గణ్యుండవు = గొప్పవాడవు; ఐ = అయ్యి; యర్భకా - అర్భకా = బాలకుడా.

1-130-వ. | అని - అని = అని; యిట్లాకాశంబు - ఇట్లు = ఈవిధముగ; ఆకాశంబు = ఆకాశము; మూర్తియు - మూర్తియు = రూపముగను; ఋగ్వేదాదికంబు - ఋగ్వేద = ఋగ్వేదము; ఆదికంబు = మొదలగునవి; నిశ్వాసంబునుగానొప్పి - నిశ్వాసంబునున్ = ఊపిరియును; కాన్ = కాగా; ఒప్పి = అమరి; సర్వనియామకంబైన - సర్వ = సర్వమును; నియామకంబు = నియమించునది; ఐన = అయినట్టి; మహాభూతంబువలికి - మహా = బృహత్; భూతంబు = ప్రకృతి; పలికి = పలికి; యూరకున్న - ఊరక = ఊరక; ఉన్నన్ = ఉండిన; నేను - నేను = నేను; మస్తకంబు - మస్తకంబున్ = శిరస్సు; వంచి - వంచి = వంచి; మ్రొక్కి - మ్రొక్కి = నమస్కరించి; తత్కరుణకు - తత్ =

ఆయొక్క; కరుణ = దయ; కున్ = కు; సంతసించుచు - సంతసించుచున్ = సంతోషించుచు; మదంబు - మదంబున్ = గర్వమును; దిగనాడి - దిగనాడి = వదిలివేసి; మచ్చరంబు - మచ్చరంబున్ = మాత్సర్యమును; విడిచి - విడిచి = విడనాడి; కామంబు - కామంబున్ = కామమును; నిర్జించి - నిర్జించి = అణచి; క్రోధంబు - క్రోధంబున్ = కోపమును; వర్జించి - వర్జించి = వదిలిపెట్టి; లోభమోహంబుల - లోభ = లోభమును; మోహంబులన్ = మోహములను; వెడలనడిచి - వెడలనడిచి = గెంటి వేసి; శిగ్గు - శిగ్గున్ = సిగ్గును; విడిచి - విడిచి = విడిచి; యనంత - అనంత = అనంతుని / భగవంతుని అనంతమైన; నామంబులు - నామంబులున్ = నామములను; పఠించుచుఁబరమ - పఠించుచున్ = చదువుచూ; పరమ = అన్నిటికంటెను ఉత్తమమైన; భద్రంబులయిన - భద్రంబులు = క్షేమకరములు; అయిన = అయినట్టి; తచ్చరిత్రంబులంజింతించుచు - తత్ = అతని; చరిత్రంబులన్ = చరిత్రలను; చింతించుచు = తలచుచు; నిరంతరసంతుష్టుండనై - నిరంతర = ఎడతెగని; సంతుష్టుండను = సంతోషము కలవాడను; ఐ = అయ్యి; కృష్ణుని - కృష్ణుని = హరిని; బుద్ధినిలిపి - బుద్ధిన్ = బుద్ధిలో; నిలిపి = స్థిరపరుచుకొని; నిర్మలాంతఃకరణంబులతోడ - నిర్మల = మలినములేని; అంతఃకరణంబుల = లోపలి ఇంద్రియముల {అంతఃకరణములు - శబ్దము, స్పర్శ, రూపము, రుచి, వాసనలు వాని స్థానములు}; తోడన్ = తో; విషయవిరక్తుండనై - విషయ = విషయములమీద {విషయములు - ఇంద్రియాలకు సంబంధించినవి}; విరక్తుండను = ఆసక్తిలేనివాడను; ఐ = అయ్యి; కాలంబునకెదురుసూచుచు - కాలంబు = (మరణ)కాలము; కున్ = కు; ఎదురు = ఎదురు; సూచుచు = చూచుచు; భూమిందిరుగుచునుండనంతంగొంతకాలంబునకు - భూమిన్ = భూమిమీద; తిరుగుచున్ = సంచరించుచు; ఉండన్ = ఉండగ; అంతన్ = అంతట; కొంత = కొంత; కాలంబు = కాలము; కున్ = తరువాత; మెఱుంగుమెఱసిన - మెఱుంగు = మెరుపు; మెఱసిన = మెరిసిన; తెఱంగున - తెఱంగునన్ = విధముగ; మృత్యువు = మరణము; మృత్యువుదోఁచినంబంచభూతమయంబయి - తోఁచినన్ = ప్రత్యక్షము కాగ; పంచభూత = పంచభూతములుతో; మయంబు = కూడినది; అయి = అయినట్టి; కర్మస్వరూపంబైన - కర్మ = కర్మము యొక్క; స్వరూపంబు = స్వరూపము; ఐన = కలిగిన; పూర్వదేహంబు - పూర్వ = పూర్వజన్మలోని; దేహంబు = దేహమును; విడిచి - విడిచి = విడిచిపెట్టి; హరి = హరియొక్క; కృపావశంబున - కృపా = దయకు; వశంబునన్ = వశమగుటవలన; శుద్ధసత్త్వమయంబైన - శుద్ధ = పరిశుద్ధమైన; సత్త్వ = సత్త్వగుణముల; మయంబు = కూడినది; ఐన = అయినట్టి; భాగవతదేహంబునొచ్చితినంతంద్రైలోక్యంబు - భాగవత = భగవంతునియొక్క; దేహంబు = దేహము / రూపము; చొచ్చితిన్ = ప్రవేశించితిని / లీనమైతిని; అంతన్ = అంతట; త్రైలోక్యంబున్ = మూడు లోకములను; సంహరించి - సంహరించి = పూర్తిగ హరించి; ప్రళయకాలపయోరాశిమధ్యంబున - ప్రళయ = కల్పాంత; కాల = కాలములో; పయోరాశి = సముద్ర; మధ్యంబున = మధ్యభాగమున; శయనించు = పండుకొను; నారాయణమూర్తి - నారాయణ = నారాయణుని / హరి; మూర్తి = రూపము; యందు - అందున్ = లోపల; నిదురవోవనిచ్చగించు - నిదుర = నిద్ర; పోవ = పోవుటకు; ఇచ్చగించు = నిశ్చయించు; బ్రహ్మనిశ్వాసంబు - బ్రహ్మ = బ్రహ్మయొక్క; నిశ్వాసంబు = ఊపిరి; వెంటనతనిలోపలంబ్రవేశించితినంత - వెంటన్ = వెనకన; అతని = అతని; లోపలన్ = లోపలికి; ప్రవేశించితిన్ = చొచ్చితిని; అంత = అంతట; సహస్ర = వెయ్యి; యుగపరిమితంబైన - యుగ = యుగముల; పరిమితంబు = పర్యంతము; ఐన = అయినట్టి; కాలంబుసనిన - కాలంబు = కాలము; చనిన = గడచిన; లేచి - లేచి = లేచి; లోకంబులు - లోకంబులున్ = లోకములను; సృజియింపనుద్యోగించు - సృజియింపన్ = సృష్టించవలెనని;

ఉద్యోగించు = ప్రయత్నము చేయు; బ్రహ్మనిశ్వాసంబువలన - బ్రహ్మ = బ్రహ్మయొక్క; నిశ్వాసంబు = ఊపిరి; వలనన్ = ద్వారా; మరీచిముఖ్యులగు - మరీచి = మరీచి; ముఖ్యులగు = మొదలగు; మునులును - మునులును = మునులును; నేనును - నేనును = నేనును; జనియించితిమి - జనియించితిమి = పుట్టితిమి; అందునఖండిత - అందున్ = వారిలో; అఖండిత = ఎడతెగని; బ్రహ్మచర్యుండనై - బ్రహ్మచర్యుండన్ = బ్రహ్మచర్య వ్రతధారుడను; ఐ = అయ్యి; యేను - ఏను = నేను; మూఁడులోకంబులబహిరంతరంబులందు - మూఁడు = మూడు; లోకంబులన్ = లోకముల యొక్క; బహిర్ = బయటి భాగములు; అంతరంబులు = లోపటి భాగములు; అందున్ = అందును; మహావిష్ణుని - మహా = గొప్పవాడైన; విష్ణుని = భగవంతుని యొక్క; యనుగ్రహంబుననడ్డంబులేక - అనుగ్రహంబునన్ = అనుగ్రహము వలన; అడ్డంబు = అడ్డము; లేక = లేకుండగ; యీశ్వరదత్తయై - ఈశ్వర = ఈశ్వరునిచే; దత్త = ఇవ్వబడినది; ఐ = అయినట్టి; బ్రహ్మాభివ్యంజకంబులైన - బ్రహ్మ = పరబ్రహ్మమును; అభివ్యంజకంబులు = అభివ్యక్తము చేయునవి; ఐన = అయినట్టి; సప్తస్వరంబులుదమయంతన - సప్తస్వరంబులు = సప్తస్వరములు; తమయంతన = తమంతతామే; మ్రోయుచున్న - మ్రోయుచున్న = మ్రోగు; యీ - ఈ = ఈ; వీణాలాపనరతింజేసి - వీణ = వీణ; ఆలాపన = రాగముతో / నాదముతో; రతిన్ = కూడినదాని / ఆసక్తి; చేసి = వలన; నారాయణకథాగానంబుసేయుచుఁజరియించుచుండు - నారాయణ = నారాయణుని; కథ = కథల; గానంబు = గానము; చేయుచున్ = చేయుచు; చరియించుచున్ = తిరుగుతూ; ఉందున్ = ఉందును;

1-131-ఆ. | తీర్థపాదుఁడయిన - తీర్థ = తరింపజేయు; పాదుఁడు = పాదములు గలవాడు; అయిన = అయినట్టి; దేవుండు - దేవుండు = దేవుడు; విష్ణుండు = విష్ణువు; తనచరిత్ర - తన = తనయొక్క; చరిత్ర = చరిత్రను; మేనుదవిలి - మేను = శరీరము; దవిలి = పులకరించి; పాడఁజీరఁబడ్డవానిచెలువుననేతెంచి - పాడన్ = పాడగా; చీరఁబడ్డవాని = పిలువబడినవాని; చెలువునన్ = విధముగ; ఏతెంచి = వచ్చి; ఘనుఁడు - ఘనుఁడు = గొప్పవాడు - భగవంతుడు; నామనమునఁగానవచ్చు - నా = నాయొక్క; మనమునన్ = మనసులో; కానవచ్చున్ = కనిపించును.

1-132-క. | వినుమీ - వినుము = వినుము; ఈ = ఈ; సంసారంబను - సంసారంబు = సంసారము; అను = అనే; వననిధిలో - వననిధి = సముద్రము; లోన్ = లోపల; మునిఁగి - మునిఁగి = మునిగిపోయి; కర్మవాంఛలచే - కర్మ = కర్మములందు; వాంఛల = కోరికల; చేన్ = చేత; వేదనఁబొందెడువానికి - వేదనన్ = బాధను; పొందెడువాని = పడుచుండువాని; కిన్ = కి; విష్ణునిగుణవర్ణనము - విష్ణుని = హరియొక్క; గుణ = గుణముల; వర్ణనము = కీర్తించుట; తెప్పసుమ్ము - తెప్ప = పడవ; సుమ్ము = సుమా; మునీంద్రా - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్టుడా.

1-133-చ. | యమనియమాదియోగములనాత్మ - యమ = యమము; నియమ = నియమము; ఆది = మొదలగు; యోగములన్ = యోగాభ్యాస మార్గముల; ఆత్మ = ఆత్మ; నియంత్రితమయ్యుఁగామరోషములఁబ్రచోదితంబ - నియంత్రితము = నియమింపపడినది; అయ్యున్ = అయినప్పటికిని; కామ = కామము; రోషములన్ = రోషములచే; ప్రచోదితంబు = ప్రేరేపింపబడినది; యగు - అగు = అగును; శాంతివహింపదు - శాంతి = శాంతిని; వహింపదు = పొందదు; విష్ణుసేవచేఁగ్రమమున - విష్ణు = హరియొక్క; సేవ = భక్తి; చేన్ = చేత; క్రమమున = క్రమముగా; శాంతిఁగైకొనిన - శాంతిన్ = శాంతిని; కైకొనిన = పొందిన; కైవడి - కైవడిన్ = విధముగా; నాదు - నాదు = నాయొక్క;

శరీర - శరీర = శరీరము; జన్మ - జన్మ = జన్మ; కర్మముల - కర్మముల = కర్మముల (పుట్టుపూర్వోత్తరముల); రహస్యమెల్ల - రహస్యము = రహస్యము / మర్మము; ఎల్లన్ = అంతా; మునిమండన - ముని = మునులకు; మండన = భూషణమా; చెప్పితి - చెప్పితిన్ = చెప్పితిని; నీవుగోరినన్ - నీవు = నీవు; గోరినన్ = కోరగా.

1-134-వ. | అని - అని = అనిచెప్పి; యిట్లు - ఇట్లు = ఈవిధముగ; భగవంతుండగు - భగవంతుండు = భగవంతుడు; అగు = అయినట్టి; నారదుండు - నారదుండు = నారదుడు; వ్యాసమునీంద్రుని - వ్యాస = వ్యాసుడు అనే; మునీంద్రుని = మునులలో శ్రేష్ఠుని; వీడ్కొని - వీడ్కొని = సెలవు తీసుకొని; వీణ - వీణ = వీణను; వాయించుచు - వాయించుచున్ = వాయించుచు; యదృచ్ఛామార్గంబుననంజనియెనని - అదృచ్ఛా = అదృశ్య; మార్గంబునన్ = మార్గమున; చనియెన్ = వెళ్ళెను; అని = అనిచెప్పి; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

1-135-క. | వాయించు - వాయించున్ = వాయించును; వీణనెప్పుడు - వీణన్ = వీణను; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; మ్రోయించు - మ్రోయించున్ = మ్రోగించును; ముకుందగీతములు - ముకుంద = హరియొక్క; గీతములు = పాటలు; జగములకుంజేయించుఁజెవులపండువు - జగములు = లోకాల; కున్ = కు; చేయించుఁన్ = కలుగజేయును; చెవుల = చెవులకు; పండువు = పండుగ; మాయించునఘాళినిట్టి - మాయించున్ = మాయము చేయును; అఘాళిన్ = పాపములను; ఇట్టి = ఇటువంటి; మతి - మతి = బుద్ధిమంతుడు; మఱిగలఁడే - మఱి = మరియొకడు; కలఁడే = ఉన్నాడా.

1-136-వ. | అని - అని = అని; నారదుంగొనియాడిన - నారదున్ = నారదుని; కొనియాడిన = స్తుతించిన; సూతునింజూచి - సూతునిన్ = సూతుని; చూచి = చూసి; నారదుమాటలు - నారదు = నారదుని; మాటలు = ఉపదేశములు; విన్న - విన్న = ఆలకించిన; వెనుక - వెనుక = తరువాత; భగవంతుండైన - భగవంతుండు = భగవంతుడు; బాదరాయణుండేమిసేసెనని - ఐన = అయినట్టి; బాదరాయణుండు = వ్యాసుడు {బాదరాయణుడు - బదరీవనములో నుండు వాడు}; ఏమి = ఏమి; సేసెన్ = చేసెను; అని = అని; శౌనకుండడిగిన - శౌనకుండు = శౌనకుడు; అడిగిన = ప్రశ్నించగా; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; బ్రహ్మదైవత్యయైన - బ్రహ్మదైవత్య = బ్రహ్మ తనకు అధిదైవముగాగలది; ఐన = అయినట్టి; సరస్వతిపడమటితీరంబున - సరస్వతి = సరస్వతీనది; పడమటి = పశ్చిమ; తీరంబునన్ = తీరమున; ఋషులకు - ఋషులు = ఋషులు; కున్ = కు; సత్రకర్మవర్ధనంబై - సత్ర = యాగములయొక్క; కర్మ = కర్మలను; వర్ధనంబు = వృద్ధిచేయునది; ఐ = అయ్యి; బదరీతరుషండమండితంబయి - బదరీ = రేగుపళ్ళ; తరు = చెట్ల; షండ = గుంపుతో; మండితంబు = అలంకరింపడినది; అయి = అయ్యి; శమ్యాప్రాసంబనంబ్రసిద్ధంబగునాశ్రమంబుగలదు - శమ్యాప్రాసంబు = శమ్యాప్రాసము {శమ్యాప్రాసము - శమము యను ఆహారము గలది}; అనన్ = అనేపేరుతో; ప్రసిద్ధంబు = ప్రసిద్ధమైనది; అగు = అయినట్టి; ఆశ్రమంబు = ఆశ్రమము; కలదు = ఉన్నది; అందు - అందున్ = అక్కడ; జలంబుల - జలంబులన్ = నదిలో; వార్చి - వార్చి = సంధ్యవార్చి; కూర్చుండి - కూర్చుండి = కూర్చొని; వ్యాసుండు - వ్యాసుండు = వ్యాసుడు; తనమదిదిరంబుసేసికొని - తన = తనయొక్క; మదిన్ = మనసును; తిరంబు = స్థిరముగ; చేసికొని = చేసికొని; భక్తియుక్తంబయిన - భక్తి = భక్తితో; యుక్తంబు = కూడినది; అయిన = అయినట్టి; చిత్తంబునంబరిపూర్ణుండయిన - చిత్తంబునన్ = చిత్తములో;

పరిపూర్ణుండు = పరిపూర్ణుడు; అయిన = అయినట్టి; **యీశ్వరుంగాంచి** - ఈశ్వరున్ = ఈశ్వరుని; కాంచి = దర్శించి; **యీశ్వరాధీనమాయావృతంబైన** - ఈశ్వర = ఈశ్వరునియొక్క; ఆధీన = ఆధీనములోనుండే; మాయ = మాయతో; ఆవృతంబు = కప్పబడినది; ఐన = అయినట్టి; **జీవునిసంసారంబుఁగని** - జీవుని = జీవునియొక్క; సంసారంబున్ = సంసారమును; కని = చూసి; **జీవుండు** - జీవుండు = జీవుడు; **మాయచేత** - మాయ = మాయ; చేతన్ = చేత; **మోహితుండయి** - మోహితుండు = మోహింపబడినవాడు; అయి = అయ్యి; **గుణవ్యతిరిక్తుండయ్యు** - గుణ = గుణములకంటెను; వ్యతిరిక్తుండు = వేరైనవాడు; అయ్యు = అయినప్పటికిని; **మాయాసంగతిందానుద్రిగుణాత్మకుండని** - మాయ = మాయతో; సంగతిన్ = సహవాసము వలన; తాను = తాను; త్రి = మూడు; గుణ = గుణములు; ఆత్మకుండు = తనవిగా కలవాడు; అని = అనుకొని; **యభిమానించుచుఁద్రిగుణత్వాభిమానంబునంగర్తయు** - అభిమానించుచున్ = (ఆగుణములను) అభిమానించుచు; త్రి = మూడు; గుణత్ = గుణములయందు; అభిమానంబునన్ = అభిమానమువలన; కర్తయున్ = కర్తను; **భోక్తయుననునర్థంబునొందుననియునయ్యనర్థంబునకు** - భోక్తయున్ = భోక్తను; అను = అను; అనర్థంబు = అనర్థమును; ఒందును = పొందును; అనియున్ = అనియూ; ఆ = ఆ; అనర్థంబు = అనర్థము; కున్ = నకు; **నారాయణభక్తియోగంబుగాని** - నారాయణ = భగవంతుని; భక్తి = భక్తి; యోగంబు = యోగము; కాని = తప్ప; **యుపశమనంబు** - ఉపశమనంబు = అణగింపగలది; **వేఱొకటి** - వేఱొకటి = మరియొకటి; **లేదనియు** - లేదు = లేదు; అనియు = అనియూ; **నిశ్చయించి** - నిశ్చయించి = నిశ్చయించి.

1-137-మ. | **అవనీచక్రములోననే** - అవనీ = భూ; చక్రము = మండలము; లోనన్ = లోపల; ఏ = ఏ; **పురుషుఁడే** - పురుషుఁడు = పురుషుడైనా; ఏ = ఏ; **యామ్నాయమున్** - ఆమ్నాయమున్ = వేదమును; **విన్న** - విన్న = విన్నచో; **మాధవుపై** - మాధవు = విష్ణువు; పైన్ = మీద; **లోకశరణ్యుపై** - లోక = లోకములకు; శరణ్య = శరణమైనవాని; పైన్ = మీద; **భవములందప్పింపఁగాఁజాలు** - భవములన్ = పునర్జన్మలను; తప్పింపఁగాన్ = తప్పించుటకు; చాలు = సామర్థ్యములు కల; **భక్తివిశేషంబు** - భక్తి = భక్తి యనే; విశేషంబు = విశిష్టమైనది; **జనించునట్టి** - జనించున్ = పుట్టును; అట్టి = అటువంటి; **భువనక్షేమకరంబైన** - భువన = లోకములకు; క్షేమంకరంబు = శ్రేయస్సును కలిగించునది; ఐన = అయినట్టి; **భాగవతామ్నాయము** - భాగవత = భాగవతము అనే; ఆమ్నాయమున్ = వేదమును; **బాదరాయణుఁడుదాఁగల్పించెనేర్పొప్పగన్** - బాదరాయణుఁడు = వ్యాసుడు; తాన్ = తాను; కల్పించెన్ = సృష్టించెను; నేర్పు = నేర్పు; ఒప్పగన్ = అమరగ.

1-138-వ. | **ఇట్లు** - ఇట్లు = ఈ విధముగ; **భాగవతంబు** - భాగవతంబు = భాగవతమును; **నిర్మించి** - నిర్మించి = రచించి; **మోక్షార్థియైన** - మోక్ష = మోక్షమును; అర్థి = అర్థించువాడు; ఐన = అయినట్టి; **శుకునిచేఁజదివించెనని** - శుకుని = శుకుని; చేన్ = చేత; చదివించెన్ = చదివించెను; అని = అని; **చెప్పిన** - చెప్పినన్ = చెప్పగా; **విని** - విని = విని; **శౌనకుండు** - శౌనకుండు = శౌనకుడు; **నిర్వాణతత్పరుండును** - నిర్వాణ = మోక్షమునందు; తత్పరుండును = నిష్ఠగలవాడును; **సర్వోపేక్షకుండునునైన** - సర్వ = సర్వమును; ఉపేక్షకుండును = ఉపేక్షించువాడును; ఐన = అయినట్టి; **శుకయోగి** - శుక = శుకుడు అను; యోగి = యోగి; **యేమిటికి** - ఏమిటి = ఎందు; కిన్ = కొరకు;

భాగవతంబభ్యసించెననవుడు - భాగవతంబు = భాగవతమును; అభ్యసించెన్ = అధ్యయనము చేసెను; అనవుడు = అనగా; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-139-క. | ధీరులు - ధీరులు = విద్వాంసులు; నిరపేక్షులునాత్మారాములునైన - నిరపేక్షులున్ = దేనియందు ఆపేక్షలేని వారు; ఆత్మారాములున్ = ఆత్మయందు ఆనందించువారును; ఐన = అయినట్టి; మునులు - మునులు = మునులు; హరిభజనము - హరి = హరియొక్క; భజనమున్ = సంకీర్తనమును; నిష్కారణము - నిష్కారణము = కారణమేమియు లేకనే; చేయుచుందురు - చేయుచున్ = చేస్తూ; ఉందురు = ఉంటారు; నారాయణుఁడట్టివాఁడనవ్యచరిత్రా - నారాయణుఁడు = నారాయణుడు; అట్టి = అటువంటి; వాఁడు = వాడు; అనవ్య = అనవ్యమైన, పురాతనమైన; చరిత్రా = చరిత్ర కలవాడా.

1-140-క. | హరిగుణవర్ణనరతుఁడై - హరి = హరియొక్క; గుణ = గుణముల; వర్ణన = వర్ణన యందు; రతుఁడు = అసక్తిగలవాడు; ఐ = అయ్యి; హరితత్పరుఁడైన - హరి = హరి యందు; తత్పరుఁడు = నిష్టగలవాడు {హరి తత్పరుడు - తను కానిది హరి మాత్రమే అని నడచువాడు }; ఐన = అయినట్టి; బాదరాయణి - బాదరాయణి = శుకుడు బాదరాయణుని పుత్రుడు; శుభతత్పరతంబఠించెఁద్రిజగద్వరమంగళమైన - శుభ = శుభమునందు; తత్పరతన్ = నిష్టతో; పఠించెన్ = చదివెను; త్రి = మూడు; జగత్ = లోకములకు; వర = శ్రేష్ఠమైన; మంగళము = శుభము; ఐన = అయినట్టి; భాగవతనిగమంబున్ - భాగవత = భాగవతము అనే; నిగమంబున్ = వేదమును.

1-141-క. | నిగమములు - నిగమములు = వేదములు; వేయుఁజదివిన - వేయున్ = వేలకొలది; చదివినన్ = పఠించిన; సుగమంబులుగావు - సుగమంబులు = సులభముగ అర్థము అగునవి; కావు = కావు; ముక్తిసుభగత్వంబుల్ - ముక్తి = ముక్తినిచ్చు; సుభగత్వంబుల్ = సౌభాగ్యము కలవి; సుగమంబు - సుగమంబు = సులభముగ అర్థమగునదైన; భాగవతమను - భాగవతము = భాగవతము; అను = అనబడే; నిగమంబుఁబఠింప - నిగమంబున్ = వేదమును; పఠింప = చదివిన; ముక్తినివసనము - ముక్తి = ముక్తి; నివసనము = నివాసమగును; బుధా - బుధా = బుద్ధిమంతుడా.

1-142-వ. | అని - అని = అని; పలికి - పలికి = పలికి; రాజర్షియైన - రాజర్షి = రాజర్షి {రాజర్షి - వైదిక సంప్రదాయ అనువర్తి యైన రాజు }; ఐన = అయిన; పరీక్షిన్మహారాజు - పరీక్షిత్ = పరీక్షిత్తు అను; మహా = గొప్ప; రాజు = రాజు; జన్మకర్మముక్తులునుబాండవుల - జన్మ = పుట్టుక; కర్మ = నడత; ముక్తులును = ముక్తిపొందిన విధములను; పాండవుల = పాండవులయొక్క; మహాప్రస్థానంబునుగృష్ణకథోదయంబునుజెప్పెదంగౌరవదృష్ట ద్యుమ్నాదులయుద్ధంబున - మహా = గొప్ప (తిరిగిరాని); ప్రస్థానంబును = ప్రయాణమును; కృష్ణ = కృష్ణుని; కథ = కథకు; ఉదయంబును = ప్రారంభమును; చెప్పెదన్ = చెప్పెదను; కౌరవ = కౌరవులు; దృష్టద్యుమ్న = దృష్టద్యుమ్నుడు; ఆదుల = మొదలగువారల; యుద్ధంబునన్ = యుద్ధములో; వీరులైన - వీరులైన = వీరమరణము పొందిన; వారలు - వారలు = వారు; స్వర్గంబునకుంజనిన - స్వర్గంబు = స్వర్గము; కున్ = కు; చనిన = పోయిన; వెనుక - వెనుక = తరువాత; భీముగదాఘాతంబున - భీము = భీముని; గద = గదయొక్క; ఆఘాతంబున =

దెబ్బలవలన; **దుర్యోధనుండు** - దుర్యోధనుండు = దుర్యోధనుడు; **తొడలు** - తొడలు = తొడలు / ఊరువులు; **విఱిగి** - విఱిగి = విరిగి; **కూలిననశ్వత్థామ** - కూలిన = పడిపోయిన; అశ్వత్థామ = అశ్వత్థామ; **దుర్యోధనునకుంబ్రియంబుసేయువాఁడై** - దుర్యోధను = దుర్యోధను; కున్ = కు; ప్రియంబు = సంతోషము; చేయువాఁడు = కలుగ చేయువాడు; ఐ = అయ్యి; **నిదురవోవు** - నిదురవోవు = నిద్రించుచున్న; **ద్రౌపదీపుత్త్రులశిరంబులు** - ద్రౌపదీ = ద్రౌపదియొక్క; పుత్త్రుల = కొడుకుల; శిరంబులున్ = శిరస్సులు; **ఖండించితెచ్చి** - ఖండించి = నరికి; తెచ్చి = తీసుకువచ్చి; **సమర్పించె** - సమర్పించెన్ = సమర్పించెను; **అది** - అది = ఆపని; **క్రూరకర్మంబని** - క్రూర = క్రూరమైన; కర్మంబు = పని; అని = అని; **లోకులు** - లోకులు = ప్రజలు; **నిందింతురు** - నిందింతురు = నిందించుదురు.

1-143-ఉ. | **బాలురచావు** - బాలుర = కొడుకుల; చావు = మృతి; **కర్ణములఁబడ్డఁగలంగి** - కర్ణములన్ = చెవులలో; పడ్డన్ = పడగ; కలంగి = కలతచెంది; **యలంగి** - అలంగి = శోకించి; **యోరువంజాలక** - ఓరువన్ = ఓర్వను; చాలకన్ = లేక; **బాష్పతోయకణజాలము** - బాష్ప = కన్నీటి; తోయ = నీటి; కణ = బిందువుల; జాలము = జాలులు; **చెక్కుల** - చెక్కుల = చెంపల వెంట; **రాలనేడ్చి** - రాలన్ = రాలునట్లుగ; ఏడ్చి = శోకించి; **పాంచాలతనూజ** - పాంచాల = పాంచాల రాజు యొక్క; తనూజ = కూతురు; **నేలఁబడి** - నేలన్ = నేలపై; పడి = పడినదై; **జాలిఁబడంగని** - జాలిన్ = బాధ; పడన్ = పడుతుండగ; కని = చూచి; **యెత్తి** - ఎత్తి = పైకిలేపి; **మంజువాచాలతఁజూపుచుంజికురజాలముదువ్వుచుఁగ్రీడి** - మంజు = మృదువైన; వాచాలతన్ = మాటల చాతుర్యము; చూపుచున్ = ప్రదర్శిస్తూ; చికురజాలమున్ = ముంగురుల సమూహము; దువ్వుచున్ = దువ్వుతూ; క్రీడి = అర్జునుడు; **యిట్లనున్** - ఇట్లు = ఈ విధముగ; అనున్ = అనెను.

1-144-మ. | **ధరణీశాత్మజవీవు** - ధరణీశ = రాజ; ఆత్మజవు = కుమారివి; ఈవు = నీవు; **నీకు** - నీకు = నీకు; **వగవన్** - వగవన్ = దుఃఖించుట; **ధర్మంబె** - ధర్మంబె = మంచిపనా; **యా** - ఆ = ఆ; **ద్రౌణి** - ద్రౌణి = ద్రోణుని కొడుకు (అశ్వత్థామ); **నిష్కరుణుండై** - నిష్కరుణుండు = కరుణలేనివాడు; ఐ = అయ్యి; **విదళించె** - విదళించె = ఖండించెను; **బాలకుల** - బాలకులన్ = బాలకులను; **మద్గాండీవనిర్ముక్తభీకరబాణంబుల** - మత్ = నాయొక్క; గాండీవ = గాండీవమునుండి; నిర్ముక్త = వదలబడు; భీకర = భీకరమైన; బాణంబులన్ = బాణములతో; **నేఁడు** - నేఁడు = ఇవేళ; **వానిశిరమున్** - వాని = అతని; శిరమున్ = శిరస్సును; **ఖండించి** - ఖండించి = నరికి; **నేఁదెత్తుఁదచ్ఛిరముంద్రొక్కి** - నేన్ = నేను; దెత్తున్ = తీసుకు వచ్చెదను; తత్ = ఆయొక్క; శిరమున్ = తలను; త్రొక్కి = త్రొక్కి; **జలంబులాడుమిచటన్** - జలంబులాడు = స్నానము చేయుము; ఇచటన్ = ఇక్కడ; **శీతాంశుబింబాననా** - శీతాంశు = చంద్రుని {శీతాంశుడు - చల్లని కిరణాలు కలవాడు, చంద్రుడు}; బింబ = బింబము వంటి; ఆననా = ముఖము గలదానా.

1-145-వ. | **అని** - అని = పలికి; **యిట్లొడంబఱచి** - ఇట్లు = ఈ విధముగ; ఒడన్ = ఒప్పునట్లు; పఱచి = చేసి; **తనకు** - తన = తన; కున్ = కు; **మిత్త్రుండును** - మిత్త్రుండును = పరమ మిత్రుడును; **సారథియునైన** - సారథియును = సారథియు; ఐన = అయినట్టి; హరి = కృష్ణుడు; **మేలనుచుండంగవచంబుదొడిగి** - మేలు = మంచిది; అనుచున్ = అని పలుకుచూ; ఉండన్ = ఉండగ; కవచంబు = కవచమును; తొడిగి = ధరించి; **గాండీవంబు** - గాండీవంబు = గాండీవమును; **ధరియించి** - ధరియించి = ధరించి; **కపిధ్వజుండై** - కపి = ఆంజనేయుని గుర్తు; ధ్వజుండు = జండాపై

ధరించినవాడు (అర్జునుడు); ఐ = అయ్యి; గురుసుతుని - గురుసుతుని = అశ్వత్థామ {గురుసుతుడు - ద్రోణుని పుత్రుడు, అశ్వత్థామ}; వెంట - వెంట = వెనుక తరిమి; రథంబుదోలించిన - రథంబు = రథమును; తోలించినన్ = నడిపించగ.

1-146-శా. | తన్నుంజంపెదనంచు - తన్నున్ = తనను; చంపెదన్ = సంహరించెదను; అంచు = అనుచు; వచ్చు - వచ్చు = వచ్చుచున్న; విజయున్ - విజయున్ = అర్జునుని; దర్శించి - దర్శించి = చూసి; తద్ద్రౌణి - తత్ = ఆయొక్క; ద్రౌణి = ద్రోణుని పుత్రుడు అశ్వత్థామ; యాపన్నుండై - ఆపన్నుండు = ఆపదచెందినవాడు; ఐ = అయ్యి; శిశుహంతగావున - శిశు = పిల్లలను; హంత = సంహరించినవాడు; కావున = కనుక; నిజప్రాణేచ్ఛఁబాఱెన్ - నిజ = తన; ప్రాణ = ప్రాణములమీది; ఇచ్ఛన్ = మమకారముతో; పాఱెన్ = పారిపోయెను; వడిన్ = వేగంగా; మున్నాబ్రహ్మ - మున్న = పూర్వము; ఆ = ఆ; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; మృగాకృతిందనయకున్ - మృగ = లేడి; ఆకృతిన్ = రూపముతో; తనయ = పుత్రిక; కున్ = ను; మోహించి - మోహించి = మోహించి; క్రీడింపనాసన్నుండౌ - క్రీడింపన్ = క్రీడిస్తూ; ఆసన్నుండు = సమీపించుతున్న వాడు; ఔ = అగు; హరుఁజూచి - హరున్ = శివుని; చూచి = చూచి; పాఱుపగిదిన్ - పాఱు = పారిపోవు; పగిదిన్ = విధముగ; సర్వేంద్రియభ్రాంతితోన్ - సర్వ = సమస్త; ఇంద్రియ = ఇంద్రియములు; భ్రాంతి = భయము; తోన్ = తో.

1-147-వ. | ఇట్లోపినంతదూరంబుబరువిడి - ఇట్లు = ఈవిధముగా; ఓపిన = సాధ్యమైన; అంత = అంతట; దూరంబున్ = దూరము; పరువిడి = పరుగెత్తి; వెనుకఁజూచి - వెనుకన్ = వెనుకకు; చూచి = చూసి; రథతురంగంబులలయుటఁదెలిసి - రథ = రథమును; తురంగంబులు = గుఱ్ఱములును; అలయుటన్ = అలసట పొందుట; తెలిసి = తెలుసుకొని; నిలిచి - నిలిచి = ఆగి; ప్రాణరక్షంబునకునొండుపాయంబు - ప్రాణ = ప్రాణములను; రక్షంబు = రక్షించుకొనుట; కున్ = కు; ఒండు = మరొక; ఉపాయంబు = ఉపాయము; లేమి - లేమిన్ = లేకపోవుటను; నిశ్చయించి - నిశ్చయించి = నిర్ణయించుకొని; జలంబులవార్చి - జలంబులవార్చి = సంకల్పించుకొని; ద్రోణనందనుండు - ద్రోణనందనుండు = అశ్వత్థామ {ద్రోణనందనుడు - అశ్వత్థామ}; సమాహితచిత్తుండై - సమాహిత = కూడతీసుకొన్న; చిత్తుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; ప్రయోగంబ - ప్రయోగంబ = ప్రయోగించుట; కాని - కాని = తప్ప; యుపసంహారంబు - ఉపసంహారంబు = మరలించుట; నేరకయుఁబ్రాణసంరక్షణార్థంబు - నేరకయున్ = తెలియకపోయినను; ప్రాణ = ప్రాణములను; సంరక్షణార్థంబు = రక్షించుకొనుటకు; పార్థునిమీదఁ - పార్థుని = అర్జునుని {పార్థుడు - పృథ పుత్రుడు, అర్జునుడు}; మీదన్ = పైన; బ్రహ్మశిరోనామకాస్త్రంబుంబ్రయోగించిననది - బ్రహ్మశిరస్ = బ్రహ్మశిరస్సు అనే; నామక = పేరుగల; అస్త్రంబున్ = అస్త్రమును; ప్రయోగించినన్ = వేసిన; అది = ఆ బ్రహ్మాస్త్రము; ప్రచండతేజంబున - ప్రచండ = భయంకరమైన; తేజంబునన్ = వెలుగుతో; దిగంతరాళంబునిండి - దిక్ = దిక్కులయొక్క; అంతరాళంబున్ = మధ్యభాగమంతా; నిండి = నిండిపోయి; ప్రాణిభయంకరంబై - ప్రాణి = జీవులకు; భయంకరంబు = భయము కలిగించునది; ఐ = అయ్యి; తోఁచిన - తోఁచినన్ = అనిపించగా; హరికినర్జునుండిట్లనియె - హరి = కృష్ణుని / హరి; కిన్ = కి; అర్జునుండు = అర్జునుండ; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

1-148-సీ. | పద్మలోచన - పద్మలోచన = హరి {పద్మలోచనుడు - పద్మముల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; కృష్ణ - కృష్ణ = కృష్ణా / హరి; భక్తాభయప్రద - భక్త = భక్తులకు; అభయ = అభయమును; ప్రద = ఇచ్చువాడా / హరి; వినుము - వినుము = వినుము; సంసారాగ్నివేఁగుచున్న - సంసార = సంసారమనే; అగ్నిన్ = అగ్నిలో; వేఁగుచున్న = వేగుచున్నట్టి; జనులసంసారంబు - జనుల = మానవుల; సంసారంబున్ = సంసారమందలి మాయను; సంహరింపఁగ - సంహరింపఁగ = హరించి వేయుటకు; నీవుదక్కనన్యులు - నీవున్ = నీవు; తక్కన్ = తప్ప; అన్యులు = ఇతరులు; లేరుదలఁచి - లేరు = లేరు; తలఁచి = తర్కించుకొని; చూడ - చూడన్ = చూడగా; సాక్షాత్కరించిన - సాక్షాత్కరించిన = సాక్షాత్తు; సర్వేశ్వరుండవు - సర్వ = సమస్తమునకు; ఈశ్వరుండవు = ఈశ్వరుడవు; ప్రకృతికినవ్వలి - ప్రకృతి = ప్రకృతి; కిన్ = కి; అవ్వలి = పరమైన; ప్రభుఁడవాద్యపురుషుండవగు - ప్రభుఁడవు = ప్రభువు అయినవాడవు; ఆద్య = మూల కారణమైన; పురుషుండవు = పరమపురుషుడు; అగు = అయినట్టి; నీవు - నీవు = నీవు; బోధముచే - బోధము = జ్ఞానము; చేన్ = చేత; మాయనడఁతువు - మాయన్ = మాయను; అడఁతువు = అణచి వేయుదువు; నిశ్శ్రేయసాత్మ యందు - నిశ్శ్రేయస = ముక్తి చెందిన {నిశ్రేయస్సు - (ఇక పొందవలసిన) శ్రేయస్సులు లేనిది, ముక్తి}; ఆత్మ = ఆత్మ; అందున్ = లో;

1-148.1-ఆ. | మాయచేత - మాయ = మాయా; చేతన్ = కి; మునిఁగి - మునిఁగి = చిక్కుకొని; మనువారలకుఁగృపసేసి - మను = జీవించు; వారలు = వారు; కున్ = కి; కృప = దయ; చేసి = చేసి; ధర్మముఖ్యచిహ్నమయిన - ధర్మ = ధర్మమునకు; ముఖ్య = ముఖ్యమైన; చిహ్నము = గుర్తు; అయిన = అయినట్టి; శుభముసేయుదీవు - శుభము = శుభములను; చేయుదు = చేకూర్చెదవు; ఈవు = నీవు; సుజనులనవనిలోఁగావఁబుట్టుదువు - సుజనులన్ = మంచివారిని; అవని = భూలోకము; లోన్ = లో; కావన్ = కాపాడుటకు; పుట్టుదువు = అవతరించెదవు; జగన్నివాస - జగన్నివాస = హరీ జగన్నివాసుడు - లోకాలకి నివాసమైనవాడు, విష్ణువు;

1-149-క. | ఇది - ఇది = ఇదిగో; యొకక - ఒక = ఒక; తేజము - తేజము = తేజోమయమైనది; భూమియుఁజదలునుదిక్కులును - భూమియున్ = భూమిని; చదలును = ఆకాశమును; దిక్కులును = దిక్కులను; నిండి - నిండి = నిండిపోయి; సర్వంకషమై = అన్నిటిని ఒరుసుకు పోతూ ; యెదురై - ఎదురై = ఎదురుగా; వచ్చుచునున్నది - వచ్చుచున్ = వస్తూ; ఉన్నది = ఉంది; విదితముగానెఱుఁగఁజెప్పవే - విదితముగాన్ = వివరముగా; ఎఱుగన్ = తెలియునట్లు; చెప్పవే = చెప్పుము; దేవేశా = దేతలలో శ్రేష్ఠుడా.

1-150-వ. | అనిన - అనినన్ = అనగా; హరి - హరి = హరి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

1-151-శా. | జిహ్మాత్వంబునఁబాఱి - జిహ్మాత్వంబునన్ = వక్రబుద్ధితో; పాఱి = పారిపోవు; ద్రోణజుఁడు - ద్రోణజుఁడు = అశ్వత్థామ {ద్రోణజుడు - ద్రోణునికొడుకు, అశ్వత్థామ}; దుశ్శీలుండు - దుశ్శీలుండు = చెడ్డ శీలముగలవాడు; ప్రాణేచ్ఛమై - ప్రాణ = ప్రాణములమీది; ఇచ్ఛము = కోరిక; ఐ = కొరకు; బ్రహ్మాస్త్రంబదె - బ్రహ్మాస్త్రంబు = బ్రహ్మాస్త్రము; అదె = అదిగో; యేసె - ఏసెన్ = వేసెను; వచ్చెనిదె - వచ్చెన్ = వస్తున్నది; ఇదె = ఇదిగో; తద్బాణాగ్నిబీభత్స - తత్ = దాని; బాణ =

బాణము యొక్క; అగ్ని = అగ్ని యొక్క; బీభత్స = బీభత్సము (అతి క్రూరత్వము); నీ = నీ; బ్రహ్మాస్త్రంబునఁగాని - బ్రహ్మాస్త్రంబున్ = బ్రహ్మాస్త్రమువలన; కాని = తప్పించి; దీని - దీనిన్ = దీనిని; మరలింపన్ - మరలింపన్ = మరలించుటకు; రాదు - రాదు = వీలుకాదు; సంహారమీ - సంహారము = మరలించుట; ఈ = ఈ; బ్రహ్మపత్యమెఱుంగఁడేయుము - బ్రహ్మపత్యము = బ్రాహ్మణభ్రష్టుడు {బ్రహ్మపత్యము - భ్రష్ట బ్రాహ్మణుడు అనుటకు జాతీయము}; ఎఱుంగఁడు = ఎరుగడు; ఏయుము = వేయుము; వడిన్ - వడిన్ = తొందరగా; బ్రహ్మాస్త్రమున్ - బ్రహ్మాస్త్రమున్ = బ్రహ్మాస్త్రమును; దీనిపై - దీని = దీని; పైన్ = మీద.

1-152-వ. । అనిననర్జునుండు - అనినన్ = అని ఆదేశించిన; అర్జునుండు = అర్జునుడు; జలంబులవార్చి - జలంబులవార్చి = సంకల్పించుకొని; హరికింబ్రదక్షిణంబు - హరి = కృష్ణుని; కిన్ = కి; ప్రదక్షిణంబు = ప్రదక్షిణ; వచ్చి = చేసి; ద్రోణనందనుండేసిన - ద్రోణనందనుండు = ద్రోణుని కుమారుడు అశ్వత్థామ; ఏసిన = వేసినట్టి; బ్రహ్మాస్త్రంబు - బ్రహ్మాస్త్రంబు = బ్రహ్మాస్త్రము; మీదఁదన - మీదన్ = పైన; తన = తన యొక్క; బ్రహ్మాస్త్రంబుఁబ్రయోగించిన - బ్రహ్మాస్త్రంబున్ = బ్రహ్మాస్త్రమును; ప్రయోగించిన = ప్రయోగించగా;

1-153-మ. । అవనివ్యోమములందు - అవని = భూమి; వ్యోమములు = ఆకాశముల; అందున్ = లో; నిండి - నిండి = నిండిపోయి; తమలోనా రెండు - తమలోన = తమలోతాము; ఆ = ఆ; రెండు = రెండు; బ్రహ్మాస్త్రముల్ = బ్రహ్మాస్త్రములు; రవివహ్నిద్యుతిఁబోరుచుంద్రిభువనత్రాసంబుఁగావింపగా - రవి = సూర్యుని; వహ్ని = అగ్ని; ద్యుతిన్ = కాంతి కలిగి; పోరుచున్ = పోరాడుతూ; త్రి = మూడు; భువన = లోకములకు; త్రాసంబున్ = భయము కలుగునట్లు; కావింపగా = చేయగా; వివశభ్రాంతి - వివశ = ఒడలు తెలియని; భ్రాంతిన్ = భ్రమతో; యుగాంతమో - యుగ = యుగమునకు; అంతమో = అంతమేమో; యని - అని = అనుకొనుచూ; ప్రజల్ - ప్రజల్ = ప్రజలు; వీక్షింపనావేళ - వీక్షింపన్ = చూస్తుండగా; ఆ = ఆ; వేళ = సమయములో; మాధవునాజ్ఞన్ - మాధవున్ = కృష్ణుని {మాధవుడు - మాధవి భర్త, విష్ణువు}; ఆజ్ఞన్ = ఆదేశము ప్రకారము; విజయుండుసేసె - విజయుండు = అర్జునుడు; చేసెన్ = చేసెను; విశిఖద్వంద్వోపసంహారమున్ - విశిఖ = బాణముల; ద్వంద్వ = ద్వయమును; ఉపసంహారమున్ = మరలించుట.

1-154-వ. । ఇట్లస్త్రద్వయంబునుపసంహరించి - ఇట్లు = ఈ విధముగా; అస్త్ర = అస్త్రముల; ద్వయంబున్ = ద్వయమును; ఉపసంహరించి = మరల్చి; ధనంజయుండు - ధనంజయుండు = అర్జునుడు; ద్రోణనందనుంగూడనరిగి - ద్రోణనందనున్ = ద్రోణుని పుత్రుని / అశ్వత్థామను; కూడ = వెనుకను; అరిగి = వెళ్లి; తఱిమిపట్టుకొని - తఱిమి = తరిమి; పట్టుకొని = పట్టుకొని; రోషారుణితలోచనుండై - రోష = రోషముచే; అరుణిత = ఎర్రబారిన; లోచనుండు = కళ్ళు యున్న వాడు ; ఐ = అయ్యి; యాజ్ఞికుండు - యాజ్ఞికుండు = యజ్ఞము చేయు వాడు ; రజ్జువునంబశువుఁగట్టినఁ - రజ్జువునన్ = తాడుతో; పశువున్ = పశువును; కట్టిన = కట్టిన; చందంబున - చందంబునన్ = విధముగా; బంధించి - బంధించి = కట్టి; శిబిరంబుకడకుంగొనిచని - శిబిరంబు = గుడారము; కడ = దగ్గర; కున్ = కు; కొని = తీసుకొని; చని = వెళ్ళి; హింసింతునని - హింసింతును = సంహరించెదను; అని = అని; తిగిచినంజూచి - తిగిచినన్ = లాక్కొస్తుండగా; చూచి = చూసి; హరి - హరి = కృష్ణుడు; యుట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-155-ఉ. | **మాఱుపడంగలేని** - మాఱు = తిరుగ; పడంగ = పడుటకు శక్తి; లేని = లేనట్టి; **యసమర్థుల** - అసమర్థుల = సమర్థత లేనివారిని; **సుప్తులనస్త్రవిద్యలందేఱని** - సుప్తుల = నిద్రించినవారిని; అస్త్ర = అస్త్ర ప్రయోగ; విద్యలన్ = విద్యలందు; తేఱని = ఆరితేరని; **పిన్నపాఁపల** - పిన్న = చిన్న; పాఁపలన్ = పిల్లలను; **వధించె** - వధించెన్ = సంహరించెను; **నిశీథమునందుఁగ్రూరుఁడై** - నిశీథము = చీకటి రాత్రి; అందున్ = లో; క్రూరుఁడు = క్రూరమైన పనులు చేయువాడు; ఐ = అయ్యి; **పాఱుఁడెవీఁడు** - పాఱుఁడె = బ్రాహ్మణుడా; వీఁడు = ఇతడు; **పాతకుఁడు** - పాతకుఁడు = మహాపాపము చేసినవాడు; **ప్రాణభయంబున** - ప్రాణ = ప్రాణములమీద; భయంబునన్ = భయముతో; **వెచ్చనూర్చుచుం** - వెచ్చన్ = వేడి యైన; ఊర్చుచున్ = నిట్టూర్పులు నిగిడ్చుచు; **బాఱెడివీనిఁగావుము** - పాఱెడిన్ = పారిపోవుచున్నాడు; వీనిన్ = ఇతనిని; కావుము = కాపాడుము; **కృపామతినర్జున** - కృపామతిన్ = దయాబుద్ధితో; అర్జున = అర్జునుడా; **పాపవర్జనా** - పాప = పాపములను; వర్జనా = విడిచినవాడా.

1-156-చ. | **వెఱచినవాని** - వెఱచిన = భయపడిన; వానిన్ = వాడిని; **దైన్యమునవేఁదుఱునొందినవాని** - దైన్యమున = దీనత్వముతో; వేఁదుఱున్ = గాబరా; ఒందిన = పొందినట్టి; వానిన్ = వాడిని; **నిద్రమైమఱచినవాని** - నిద్రన్ = నిద్రలో; మై = మేను / ఒళ్ళు; మఱచిన = తెలియకనుండు; వానిన్ = వాడిని; **సౌఖ్యమున** - సౌఖ్యమున = సుఖముగ; **మద్యముద్రావినవాని** - మద్యము = మత్తు పానీయము; త్రావిన = తాగినట్టి; వానిన్ = వాడిని; **భగ్నుడై** - భగ్నుడు = భంగపడినవాడు; ఐ = అయ్యి; **పఱచినవాని** - పఱచిన = పారిపోవు; వానిన్ = వాడిని; **సాధుజడభావమువానినిగావుమంచు** - సాధు = మంచివానిని; జడ = జడత్వ / మందబుద్ధి; భావము = భావముగల; వానిన్ = వాడిని; కావుము = కాపాడుము; అంచున్ = అనుచు; **వాచఱచినవానిఁగామినులఁజంపుట** - వాచఱచిన = మొరపెట్టుకొను; వానిన్ = వాడిని; కామినులన్ = స్త్రీలను; చంపుట = సంహరించుట; **ధర్మముగాదు** - ధర్మము = ధర్మము; కాదు = కాదు; **ఫల్గునా** - ఫల్గునా = అర్జునుడా.

1-157-శా. | **స్వప్రాణంబులనెవ్వఁడేనిఁగరుణాసంగంబుసాలించి** - స్వ = తనయొక్క; ప్రాణంబులన్ = ప్రాణములకొరకు; ఎవ్వఁడేనిన్ = ఎవడైనా; కరుణ = దయయొక్క; సంగంబు = స్పర్శ; చాలించి = విడిచిపెట్టి; **యన్యప్రాణంబులచేత** - అన్య = ఇతరులను; ప్రాణంబుల = ప్రాణముల; చేతన్ = వలన; **రక్షణముసేయన్** - రక్షణము = కాపాడుట; సేయన్ = చేయని; **వాఁడధోలోక దుఃఖప్రాప్తుండగు** - వాఁడు = వాడు; అధః = క్రింది / నరక; లోక = లోకములలోని; దుఃఖ = దుఃఖములను; ప్రాప్తుండు = పొందువాడు; అగున్ = అగును; **రాజదండమున** - రాజ = రాజుయొక్క; దండమున = శిక్షవలన; **సత్కల్యాణుఁడౌనైననీ** - సత్ = మంచి; కల్యాణుఁడు = శుభమైన మార్గము పట్టినవాడు; ఔను = అగును; ఐనన్ = ఐన; ఈ = ఈ; **విప్రున్** - విప్రున్ = బ్రాహ్మణుని; **దండితుఁజేయనేటికి** - దండితున్ = దండింపబడినవానిని; చేయన్ = చేయుట; ఏటి = ఎందుల; కిన్ = కు; **మహావిభ్రాంతిచేనుండఁగన్** - మహా = మిక్కలి; విభ్రాంతి = విభ్రాంతి; చేన్ = లో; ఉండఁగన్ = ఉండగా.

1-158-వ. | **అని** - అని = అని; **యివ్విధంబునఁగృష్ణుఁడానతిచ్చిన** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; కృష్ణుఁడు = కృష్ణుడు; ఆనతి = ఆజ్ఞ; ఇచ్చినన్ = ఇవ్వగా; బ్రాహ్మణుండు = బ్రాహ్మణుడు; **కృతాపరాధుండయ్యు** - కృత = చేసిన; అపరాధుండు = అపరాధము చేసినవాడు; అయ్యు = అయినప్పటికిని; **వధ్యుండుగాఁడను** - వధ్యుండు = చంప

దగినవాడు; కాఁడు = కాడు; అను = అను; ధర్మంబుఁదలఁచి - ధర్మంబున్ = ధర్మమును; తలఁచి = స్మరించి; చంపక = చంపకుండా; ద్రుపదరాజపుత్రికిందనచేసిన - ద్రుపదరాజపుత్రిక = ద్రౌపది; కిన్ = కి; తన = తను; చేసిన = చేసినట్టి; ప్రతిజ్ఞందలంచి - ప్రతిజ్ఞన్ = వాగ్దానమును; తలంచి = జ్ఞాపకము చేసుకొని; బద్ధుండైన - బద్ధుండైన = బంధింపడిన; గురునందనుండోడ్కొని - గురునందనున్ = అశ్వత్థామని గురునందనుడు - గురువు (ద్రోణుని) కొడుకు, అశ్వత్థామ; తోడున్ = తనతోకూడా; కొని = తీసుకొని వెళ్ళి; కృష్ణుండు - కృష్ణుండు = కృష్ణుడు; సారథ్యంబుసేయ - సారథ్యంబు = రథము నడపుట; సేయన్ = చేయగా; శిబిరంబుకడకు - శిబిరంబు = గుడారము; కడ = దగ్గర; కున్ = కు; వచ్చి = వచ్చి.

1-159-క. | సురరాజసుతుఁడు - సురరాజసుతుఁడు = అర్జునుడు {సురరాజసుతుడు - ఇంద్రుని కొడుకు, అర్జునుడు}; చూపెను = చూపించెను; దురవధిసుతశోకయుతకు - దురవధి = అంతులేని; సుత = పుత్ర; శోక = శోకముతో; యుత = కూడినామె; కున్ = కు; ద్రుపదునిసుతకుంబరిచలితాంగశ్రేణింబరుష - ద్రుపదునిసుత = ద్రౌపది {ద్రుపదునిసుత - ద్రౌపది}; కున్ = కి; పరిచలిత = వణుకుతున్న; అంగ = అవయవములు; శ్రేణిన్ = సమూహముగల; పరుష = మోటైన; మహాపాశబద్ధపాణిన్ - మహా = పెద్దైన; పాశ = త్రాటితో; బద్ధ = కట్టబడిన; పాణిన్ = చేతులుకలవాడు; ద్రౌణిన్ - ద్రౌణిన్ = ద్రోణుని పుత్రుని / అశ్వత్థామని.

1-160-వ. | ఇట్లర్జునుండుదెచ్చి - ఇట్లు = ఈ విధముగా; అర్జునుండు = అర్జునుడు; తెచ్చి = తీసుకొచ్చి; చూపిన - చూపిన = చూపించగా; బాలవధజనితలజ్జాపరాఙ్ముఖుండైన - బాల = పిల్లలను; వధ = సంహరించుటచే; జనిత = పుట్టిన; లజ్జా = సిగ్గుచే; పరాన్ = పెడ; ముఖుండు = ముఖము వాడు; ఐన = అయినట్టి; కృపికొడుకుంజూచి - కృపి = కృపి {కృపి - కృపాచార్యుని చెల్లెలు / ద్రోణుని భార్య}; కొడుకున్ = కొడుకుని; చూచి = చూసి; మ్రొక్కి - మ్రొక్కి = నమస్కరించి; సుస్వభావయగు - సు = మంచి; స్వభావ = స్వభావముగలది; అగు = అయినట్టి; ద్రౌపది - ద్రౌపది = ద్రౌపది; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

1-161-మ. | పరఁగన్ - పరఁగన్ = ప్రసిద్ధముగా; మామగవారలందఱును - మా = మాయొక్క; మగవారలు = భర్తలు; అందఱును = అందరును; మున్ - మున్ = పూర్వము; బాణప్రయోగోపసంహరణాద్యాయుధవిద్యలన్నియును - బాణ = బాణములను; ప్రయోగ = ప్రయోగించుట; ఉపసంహరణ = మరల్చుట; ఆది = మొదలగు; ఆయుధ = అస్త్ర; విద్యలు = విద్యలు; అన్నియును = అన్నీ; ద్రోణాచార్యుచేనభ్యసించిరి - ద్రోణ = ద్రోణుడు అను; ఆచార్య = గురువు; చేన్ = వలన; అభ్యసించిరి = నేర్చుకొంటిరి; పుత్త్రాకృతినున్న - పుత్త్ర = పుత్రుని యొక్క; ఆకృతిన్ = రూపముతో; ఉన్న = ఉన్నటువంటి; ద్రోణుడవు - ద్రోణుడవు = ద్రోణుడవు; నీచిత్తంబులో - నీ = నీ; చిత్తంబు = మనసు; లోన్ = లో; లేశముం - లేశమున్ = కొంచముకూడా / పిసరంతైన; గరుణాసంగములేక - కరుణ = దయ యొక్క; సంగము = స్పర్శ; లేక = లేకుండగా; శిష్యసుతులన్ - శిష్య = శిష్యులయొక్క; సుతులన్ = పుత్రులను; ఖండింపఁగాఁబాడియే - ఖండింపఁగాన్ = సంహరింపగా; పాడియే = న్యాయమా.

1-162-క. | **భూసురుఁడవు** - భూసురుఁడవు = బ్రాహ్మణుడవు; **బుద్ధిదయాభాసురుఁడవు** - బుద్ధి = బుద్ధియందు; దయా = దయతో; భాసురుఁడవు = ప్రకాశించువాడవు; **శుద్ధవీరభటసందోహాగ్రేసరుఁడవు** - శుద్ధ = చక్కటి; వీర = వీరుల; భట = భటుల; సందోహ = సమూహములో; అగ్రేసరుఁడవు = పెద్దనాయకుడవు; **శిశుమారణమాసురకృత్యంబు** - శిశు = పిల్లలను; మారణము = సంహరించుట; అసుర = రాక్షసపు; కృత్యంబు = పని; **ధర్మమగునే** - ధర్మ = న్యాయము; అగునే = అవుతుందా; **తండ్రీ** - తండ్రీ = అయ్యా.

1-163-శా. | **ఉద్రేకంబున** - ఉద్రేకంబున = ఉద్రేకముతో; **రారు** - రారు = రారు; **శస్త్రధరులై** - శస్త్ర = శస్త్రములు; ధరులు = ధరించినవారు; ఐ = అయ్యి; **యుద్ధావనిన్** - యుద్ధ = రణ; అవనిన్ = భూమిలో; **లేరు** - లేరు = లేరు; **కించిద్ద్రోహంబును** - కించిత్ = కొంచెముకూడా; ద్రోహంబును = ద్రోహమును; **నీకుఁజేయరు** - నీకున్ = నీకు; చేయరు = చేయరు; **బలోత్సేకంబుతోఁజీఁకటిన్** - బల = బలమువలని; ఉత్సేకంబు = ఉద్రేకము; తోన్ = తో; చీకటిన్ = చీకట్లో; **భద్రాకారులఁబిన్నపాఁపల** - భద్ర = బంగారములాంటి; ఆకారులన్ = రూపమున్న వారిని; పిన్న = చిన్న; పాఁపల = పిల్లలను; **రణప్రౌఢక్రియాహీనులన్** - రణ = యుద్ధము; ప్రౌఢ = నేర్పుగా; క్రియా = చేయుట; హీనులన్ = రానివారిని; **నిద్రాసక్తుల** - నిద్ర = నిద్రపోవు; ఆసక్తులన్ = ఆసక్తి నున్నవారిని; **సంహరింపనకటా** - సంహరింపన్ = సంహరించుటకు; అకటా = అకటా; **నీచేతులెట్లాడెనో** - నీ = నీ యొక్క; చేతులు = చేతులు; ఎట్లు = ఎలా; ఆడెనో = వచ్చెనో.

1-164-ఉ. | **అక్కట** - అక్కట = అయ్యో; **పుత్రశోకజనితాకులభారవిషణ్ణచిత్తనై** - పుత్ర = పుత్రుని; శోక = దుఃఖము వలన; జనిత = పుట్టిన; ఆకుల = బాధ యొక్క; భార = భారముతో; విషణ్ణ = దుఃఖ పడిన; చిత్తన్ = మనసుకలదానను; ఐ = అయ్యి; **పొక్కుచునున్నభంగి** - పొక్కుచున్ = కుమిలిపోతూ; ఉన్న = ఉన్నట్టి; భంగిన్ = విధముగా; **నినుఁబోరఁగిరీటి** - నినున్ = నిన్ను; పోరన్ = యుద్ధములో; కిరీటి = అర్జునుడు; **నిబద్ధుఁజేసి** - నిబద్ధున్ = బాగా బంధింపబడినవానిగా; చేసి = చేసి; **నేఁడిక్కడకీడ్చితెచ్చుట** - నేఁడు = ఇవాళ; ఇక్కడ = ఇక్కడ; కున్ = కు; ఈడ్చి = లాక్కొంటూ; తెచ్చుటన్ = తీసుకొచ్చుటను; **సహింపనిదై** - సహింపనిది = ఓర్చుకోలేనిది; ఐ = అయ్యి; **భవదీయమాత** - భవదీయ = మీయొక్క; మాత = తల్లి; **నేఁడెక్కడనిట్టి** - నేఁడు = ఇవాళ; ఎక్కడన్ = ఎక్కడ; ఇట్టి = ఇలాంటి; **శోకముననేక్రియనేడ్చుచుఁబొక్కుచున్నదో** - శోకమున = దుఃఖముతో; ఏ = ఏ; క్రియన్ = విధముగా; ఏడ్చుచున్ = ఏడుస్తూ; పొక్కుచు = కుమిలిపోతూ; ఉన్నదో = ఉన్నదో.

1-165-వ. | **అని** - అని = అని పలికి; **కృష్ణార్జునులంజూచి** - కృష్ణ = కృష్ణ; అర్జునులన్ = అర్జునులను; చూచి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-166-ఉ. | **ద్రోణునితో** - ద్రోణుని = ద్రోణుని; తోన్ = తో; **శిఖింబడక ద్రోణకుటుంబిని** - శిఖిన్ = అగ్నిలో; పడక = పడకుండా; ద్రోణ = ద్రోణునియొక్క; కుటుంబిని = భార్య; **యున్నదింటనక్షీణతనూజ** - ఉన్నది = ఉన్నది; ఇంటన్ = ఇంటిలో; అక్షీణ = తరుగని; తనూజ = పుత్ర; **శోకవివశీకృతనై** - శోక = శోకమున; వివశీకృతను = కలతచెందినబుద్ధి గలదానను; ఐ = అయ్యి; **విలపించుభంగిన్** - విలపించు = ఏడ్చుచున్న; భంగిన్ = విధముగా; ఈ = ఈ; **ద్రౌణిఁదెరల్చి** -

ద్రౌణిన్ = ద్రోణుడి పుత్రుని; తెరల్చి = మరల్చి; తెచ్చుటకు - తెచ్చుట = తీసుకొచ్చిన; కున్ = అందుకు; దైన్యమునొందుచునెంతపొక్కునో - దైన్యమున్ = దీనత్వమును; ఒందుచున్ = పొందుతూ; ఎంత = ఎంతగా; పొక్కునో = కుమిలి పోవునో; ప్రాణవియుక్తుఁడైననతిపాపము - ప్రాణ = ప్రాణములు; వియుక్తుఁడు = విడిచినవాడు; ఐన = అయినచో; అతి = మిక్కిలి; పాపము = పాపము; బ్రాహ్మణహింస - బ్రాహ్మణ = బ్రాహ్మణులను; హింసన్ = హింసించుటను; మానరే - మానరే = మానండి.

1-167-క. | భూపాలకులకు - భూపాలకులు = రాజుల; కున్ = కి; విప్రులఁగోపింపంజేయఁదగదు - విప్రులన్ = బ్రాహ్మణులను; కోపింపన్ = కోపించుట; చేయన్ = చేయుటకు; తగదు = తగినదికాదు; కోపించినఁదత్కోపానలంబు - కోపించినన్ = కోపముచేసినచో; తత్ = ఆయొక్క; కోప = కోపము అనే; అనలంబు = అగ్ని; మొదలికిభూపాలాటవులఁగాల్చు - మొదలి = మొదలకి; కిన్ = అంటా; భూపాల = రాజులు అను; అటవులన్ = అడవులను; కాల్చు = కాల్చివేయును; భూకంపముగన్ - భూ = భూమి; కంపముగన్ = కంపించునట్లుగా.

1-168-వ. | అని - అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగా; ధర్మ్యంబును - ధర్మ్యంబును = ధర్మమునకు అనుకూలముగనూ; సకరుణంబును - సకరుణంబును = దయతో కూడినవిగనూ; నిర్వ్యళీకంబును - నిర్వ్యళీకంబును = కపటములేనిదిగనూ; సమంజసమును - సమంజసమును = న్యాయబద్ధముగనూ; శ్లాఘ్యంబునుంగాఁబలుకు - శ్లాఘ్యంబునున్ = పొగడతగినదిగానూ; కాఁన్ = అగునట్లు; పలుకు = పలికే; ద్రౌపదిపలుకులకు - ద్రౌపది = ద్రౌపది {ద్రౌపది - ద్రుపదుని కూతురు }; పలుకులు = మాటలు; కున్ = కి; ధర్మనందనుండు - ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుడు - ధర్మదేవతకొడుకు , ధర్మరాజు}; సంతసిల్లె - సంతసిల్లెన్ = సంతోషించెను; నకుల - నకుల = నకలుడు; సహదేవ - సహదేవ = సహదేవుడు; సాత్యకి - సాత్యకి = సాత్యకుడు; ధనంజయ - ధనంజయ = అర్జున; కృష్ణులు - కృష్ణులు = కృష్ణులు; సమ్మతించిరి - సమ్మతించిరి = ఒప్పుకొనిరి; సమ్మతింపక - సమ్మతింపక = ఒప్పుకొనక; భీముండిట్లనియె - భీముండు = భీముడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-169-చ. | కొడుకులఁబట్టి - కొడుకులన్ = కొడుకులను; పట్టి = పట్టుకొని; చంపెనని - చంపెన్ = చంపివేసెను; అని = అని; కోపమునొందదు - కోపమున్ = కోపము; ఒందదు = పొందదు; బాలఘాతుకున్ - బాల = పిల్లలను; ఘాతుకున్ = సంహరించినవానిని; విడువుమటంచుఁజెప్పెడిని - విడువుము = వదిలిపెట్టుము; అటంచున్ = అంటూ; చెప్పెడిని = చెప్పుతున్నది; వెఱ్ఱిది - వెఱ్ఱిది = వెర్రిబాగులది; ద్రౌపది - ద్రౌపది = ద్రౌపది; వీఁడు - వీఁడు = ఇతడు; విప్రుఁడే - విప్రుఁడే = బ్రాహ్మణుడా; విడువఁగనేల - విడువఁగన్ = వదలిపెట్టుట; ఏల = ఎందుకు; చంపుఁడిటు - చంపుఁడు = సంహరించండి; ఇటు = ఇలా; వీనిని - వీనిని = ఇతనిని; మీరలుసంపరేని - మీరలు = మీరు; సంపరేని = చంపకపోయినచో; నా = నాయొక్క; పిడికిటిపోటునన్ - పిడికిటి = పిడికిలి; పోటునన్ = పోటుతో; శిరము - శిరము = తల; భిన్నముసేసెదఁజూడుఁడిందఱున్ - భిన్నము = బద్దలు; సేసెదన్ = కొట్టెదను; చూడుఁడు = చూడండి; ఇందఱున్ = ఇంతమంది.

1-170-వ. | **అని** - అని = అని; **పలికిననశ్వత్థామకు** - పలికినన్ = పలుకగా; అశ్వత్థామ = అశ్వత్థామ; కున్ = కి; **ద్రౌపది** - ద్రౌపది = ద్రౌపది; **యడ్డంబు** - అడ్డంబు = అడ్డము; **వచ్చె** - వచ్చె = వచ్చెను; **భీముని** - భీముని = భీమునియొక్క; **సంరంభంబుసూచి** - సంరంభంబు = వేగిరిపాటు; సూచి = చూసి; **హరి** - హరి = కృష్ణుడు; **చతుర్భుజుండయి** - చతుర్ = నాలుగు; భుజుండు = భుజములుగలవాడు; అయి = అయ్యి; **రెండు** - రెండు = రెండు; **చేతుల** - చేతుల = చేతులతో; **భీముని** - భీముని = భీముడిని; **వారించి** - వారించి = ఆపి; **కడమ** - కడమ = మిగిలిన; **రెంటను** - రెంటను = రెండింటితోను; **ద్రుపదపుత్త్రికనుదలంగించి** - ద్రుపదపుత్త్రికనున్ = ద్రౌపదిని; తలంగించి = తప్పించి; **నగుచు** - నగుచు = నవ్వుతూ; **భీమునికిట్లనియె** - భీముని = భీముని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

1-171-ఉ. | **అవ్వ్యఁడుగాఁడు** - అవ్వ్యఁడు = రక్షింప తగ్గవాడు; కాఁడు = కాడు; **వీఁడు** - వీఁడు = ఇతడు; **శిశుహంత** - శిశు = పిల్లలను; హంత = హతమార్చినవాడు; **దురాత్మకుఁడాతతాయి** - దురాత్మకుడు = చెడ్డబుద్ధికలవాడు; ఆతతాయి = హత్యలుచేయువాడు; **హంతవ్వ్యఁడు** - హంతవ్వ్యఁడు = చంపదగినవాడు; **బ్రహ్మబంధుఁడగుఁదప్పదు** - బ్రహ్మబంధుఁడు = బ్రాహ్మణుని బంధువు {బ్రాహ్మబంధువు - భ్రష్టుడైన బ్రాహ్మణునకు జాతీయము}; అగున్ = అగును; తప్పదు = తప్పదు; **నిక్కము** - నిక్కము = నిజము; బ్రాహ్మణోనహన్తవ్య = బ్రాహ్మణులనుచంపరాదు; **యటంచు** - అటంచు = అనుచు; **వేదవిదితంబగుఁగావున** - వేద = వేదములలో; విదితంబు = తెలుపబడినది; అగున్ = అయ్యున్నది; కావున = అందుచేత; **ధర్మ** - ధర్మ = ధర్మమునకుతగిన; **దృష్టిఁగర్తవ్యము** - దృష్టిన్ = దృష్టితో; కర్తవ్యము = చేయవలసినది; **వీనిఁగాచుట** - వీనిన్ = ఇతడిని; కాచుట = కాపాడుట; **యథాస్థితిఁజూడుము** - యథాస్థితిన్ = ఉన్నపరిస్థితిని; చూడుము = చూడుము; **పాండవోత్తమా** - పాండవ = పాండవులలో; ఉత్తమా = ఉత్తముడా (భీమ).

1-172-వ. | **అని** - అని = అని; **సరసాలాపంబులాడి** - సరస = సరసములైన; ఆలాపంబులు = మాటలు; ఆడి = చెప్పి; **పవననందనునొడంబఱచి** - పవననందనున్ = భీముని {పవననందనుడు - వాయుదేవుని పుత్రుడు, భీముడు}; ఒడంబఱచి = ఒప్పించి; **యర్జునుంజూచి** - అర్జునున్ = అర్జుడిని; చూచి = చూసి; **ద్రౌపదికి** - ద్రౌపది = ద్రౌపది; కిన్ = కిని; **నాకు** - నాకు = నాకును; **భీమసేనునకు** - భీమసేనుడు = భీముడు; కున్ = కి; **సమ్మతంబుగ** - సమ్మతంబుగ = అంగీకారము అగుట్లుగను; **మున్ను** - మున్ను = ఇంతకుముందు; **నీ** - నీ = నీవు; **చేసిన** - చేసిన = చేసినట్టి; **ప్రతిజ్ఞయు** - ప్రతిజ్ఞయు = ప్రతిజ్ఞకూడ; **సిద్ధించునట్లు** - సిద్ధించున్ = నెరవేరే; అట్లు = విధముగ; **నా** - నా = నా; **పంపుసేయుమని** - పంపు = ఆజ్ఞ ప్రకారము; సేయుము = చేయుము; అని = అని; **నారాయణుండానతిచ్చిననర్జునుండు** - నారాయణుండు = హరి; ఆనతి = ఆదేశము; ఇచ్చిన = ఇవ్వగా; అర్జునుండు = అర్జునుడు; **నారాయణానుమతంబున** - నారాయణ = హరియొక్క; అనుమతంబున = సమ్మతితో.

1-173-శా. | **విశ్వస్తుత్యుఁడు** - విశ్వ = లోకముచే; స్తుత్యుఁడు = స్తుతింప దగినవాడు; **శక్రసూనుఁడు** - శక్రసూనుఁడు = అర్జునుడు {శక్రసూనుడు - ఇంద్రుని పుత్రుడు, అర్జునుడు}; **మహావీరుండు** - మహా = గొప్ప; వీరుండు = వీరుడు; **ఘోరాసిచేనశ్వత్థామ** - ఘోర = భయంకరమైన; అసి = పదునుకల కత్తి; చేన్ = తో; అశ్వత్థామ = అశ్వత్థామ;

శిరోజముల్దఱిఁగి - శిరోజముల్ = కేశములు; తఱిఁగి = తెగ్గోసి; చూడాంతర్మహారత్నమున్ - చూడ = జుట్టు; అంతర = లోని; మహా = గొప్ప; రత్నమున్ = రత్నమును; శశ్వత్కీర్తి - శశ్వత్ = శాశ్వతమైన; కీర్తి = కీర్తి; వెలుంగఁబుచ్చుకొని - వెలుంగన్ = ప్రకాశింపగా; పుచ్చుకొని = తీసికొని; పాశవ్రాతబంధంబులన్ - పాశ = తాళ్ల; వ్రాత = సమూహము యొక్క; బంధంబులన్ = కట్లను; విశ్వాసంబుననూడ్చి - విశ్వాసంబునన్ = నమ్మకముగ; ఊడ్చి = విప్పి; త్రోచె - త్రోచెన్ = నెట్టెను; శిబిరోర్వీభాగముంబాసిపోన్ - శిబిర = గుడారముయొక్క; ఉర్వి = భూమి; భాగమున్ = భాగమును (ప్రదేశము); పాసి = తొలగి; పోన్ = పోవునట్లుగా.

1-174-క. | నిబ్బరపుబాలహంతయు - నిబ్బరపు = నిస్సంకోచపు; బాల = పిల్లల; హంతయున్ = హంతకుడును; గొబ్బునఁదేజంబు - గొబ్బునన్ = వెంటనే; తేజంబు = ప్రకాశమును; మణియుఁగోల్పడి - మణియున్ = మణియు; కోల్పడి = పోగొట్టుకొని; నతుఁడై - నతుఁడు = వంగిపోయినవాడు; ఐ = అయ్యి; ప్రబ్బిన - ప్రబ్బిన = అతిశయించిన; వగచే - వగ = దుఃఖము; చేన్ = తో; విప్రుఁడు = బ్రాహ్మణుడు; సిబ్బితితోనొడలి - సిబ్బితి = సిగ్గు; తోన్ = తో; ఒడలి = ఒళ్ళు; గబ్బుసెడి - గబ్బు = పొగరు; సెడి = చెడిపోయి; వడిఁజనియెన్ - వడిన్ = వేగముగా; చనియెన్ = వెళ్లిపోయెను.

1-175-ఆ. | ధనముఁగొనుట - ధనమున్ = ధనమును; కొనుట = తీసికొనుట; యొండె - ఒండెన్ = ఒకటో; దలఁగొఱుగుట - తల = జుట్టు / గుండు; గొఱుగుట = తీసివేయుట / చేయుట; యొండెనాలయంబు - ఒండెన్ = ఒకటో; ఆలయంబు = ఇల్లు; వెడలనడచుటొండెగాని - వెడలనడచుట = వెళ్ళగొట్టుట; ఒండెన్ = ఒకటో; కాని = అంతే కాని; చంపఁదగినకర్మంబుసేసినఁజంపఁదగదు - చంపఁన్ = చంపుటకు; తగిన = తగ్గ; కర్మంబు = కర్మము; చేసినన్ = చేసినప్పటికిని; చంపన్ = చంపుట; తగదు = తగినపని కాదు; విప్రజాతిఁబతికి - విప్ర = బ్రాహ్మణ; జాతిన్ = జాతివానిని; బతికి = బతికి.

1-176-వ. | ఇట్లశ్వత్థామంబ్రాణావశిష్టుంజేసి - ఇట్లు = ఈ విధముగ; అశ్వత్థామన్ = అశ్వత్థామను; ప్రాణ = ప్రాణములు; అవశిష్టున్ = తోబయటపడినవానిగ; చేసి = చేసి; వెడలనడచి - వెడల = బయటికి; నడచి = పంపి; పాండవులు - పాండవులు = పాండవులు {పాండు రాజు సంతానము - పాండవులు }; పాంచాలీ = ద్రౌపది {పాంచాలి - పాంచాల దేశ రాకుమారి / ఐదుగురకు భార్య / ద్రౌపది}; సహితులై - సహితులు = కూడినవారు; ఐ = అయ్యి; పుత్త్రులకు - పుత్త్రుల = కొడుకుల; కున్ = కు; శోకించి - శోకించి = దుఃఖించి; మృతులైన - మృతులైన = మరణించిన; బంధువులకెల్ల - బంధువులు = చుట్టాలు; కున్ = కు; ఎల్లన్ = అందరకు; దహనాది - దహన = శవ దహనము; ఆది = మొదలగు; కృత్యంబులుసేసి - కృత్యంబులు = కార్యములు; చేసి = పూర్తిచేసి; యుదకప్రదానంబుసేయుకొఱకు - ఉదకప్రదానంబున్ = తర్పణములు {ఉదకప్రదానము - నీళ్ళు దానమిచ్చుట / తర్పణములు (బంధు మరణాంతర కర్మ)}; చేయు = చేయుట; కొఱకున్ = కోసం; స్త్రీల - స్త్రీల = స్త్రీలను; ముందటనిడుకొని - ముందట = ముందర; ఇడుకొని = ఉంచుకొని; గోవిందుండునుందారును - గోవిందుండునున్ = కృష్ణుడును {గోవిందుడు-గోవులకు ఒడయుడు (స్వామి) / కృష్ణుడు}; తారును = తామును; గంగకుంజని - గంగ = గంగానది; కున్ = కి; చని = వెళ్ళి; తిలోదకంబులుసేసి - తిలోదకంబులు = తిలోదకములు {తిలోదకములు ఇచ్చుట -నువ్వులు నీళ్ళు వదలుట, బంధు మరణాంతర కర్మ}; చేసి =

వదలి; క్రమ్మఱ - క్రమ్మఱన్ = మరల; విలపించి - విలపించి = ఏడ్చి; హరిపాదపద్మజాతపవిత్రంబులయిన - హరి = విష్ణుమూర్తి; పాద = పాదములనే; పద్మ = పద్మముల; జాత = పుట్టి; పవిత్రంబులు = పవిత్రములు; అయిన = అయినట్టి; భాగీరథీజలంబుల - భాగీరథీ = గంగానది {భాగీరథి - గంగానది / భగీరథుని ప్రయత్నము వలన వచ్చిన నది}; జలంబులన్ = నీటిలో; స్నాతులయి - స్నాతులు = స్నానము చేసినవారు; అయి = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నటువంటి; యెడంబుత్ర శోకాతురులయిన - ఎడన్ = సమయమున; పుత్ర = కొడుకుల కోసం; శోక = దుఃఖముతో; ఆతురులు = బాధపడువారు; అయిన = అయినట్టి; గాంధారీ - గాంధారీ = గాంధారియు; ధృతరాష్ట్రులనుగుంతీ - ధృతరాష్ట్రులను = ధృతరాష్ట్రులను; కుంతీ = కుంతియు; ద్రౌపదులనుజూచి - ద్రౌపదులను = ద్రౌపదులను; చూచి = చూసి; మాధవుండు - మాధవుండు = కృష్ణుడు; మునీంద్రులుందానును - ముని = మునులలో; ఇంద్రులున్ = శ్రేష్ఠులును; తానును = తనూ; బంధుమరణశోకాతురులయిన - బంధు = చుట్టముల; మరణ = మరణానికి; శోకాతురులు = దుఃఖితులు; అయిన = అయినట్టి; వారలవగపు - వారల = వారియొక్క; వగపున్ = దుఃఖమును; మానిచి - మానిచి = పోగొట్టి; మన్నించెనివ్విధంబున - మన్నించెన్ = ఆదరించెను; ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

1-177-శా. | పాంచాలీకబరీవికర్షణమహాపాపక్షతాయుష్కులంజంచద్గర్వుల - పాంచాలీ = ద్రౌపదియొక్క; కబరీ = జుట్టును; వికర్షణ = పట్టుకొని తోసివేసిన; మహా = ఘోరమైన; పాప = పాపము వలన; క్షత = క్షీణించిన; ఆయుష్కులన్ = ఆయుస్సు గలవారిని; చంచత్ = చెలరేగిన; గర్వులన్ = గర్వముతోనున్నవారిని; ధార్తరాష్ట్రులననింజంపించి - ధార్తరాష్ట్రులన్ = ధృతరాష్ట్ర పుత్రులని; అనిన్ = యుద్ధమున; చంపించి = చంపించి; గోవిందుఁడిప్పించెన్ - గోవిందుఁడు = కృష్ణుడు; ఇప్పించెన్ = ఇప్పించెను; రాజ్యము - రాజ్యమున్ = రాజ్యమును; ధర్మపుత్రునకుఁగల్పించెన్ - ధర్మ = యమధర్మరాజు; పుత్రుడు = కొడుకు / ధర్మరాజు; కున్ = కి; కల్పించెన్ = కలిగించెను; మహాఖ్యాతిఁజేయించెన్ - మహా = గొప్ప; ఖ్యాతిన్ = కీర్తిని; చేయించెన్ = చేయించెను; మూఁడు - మూఁడు = మూడు; తురంగమేధములు - తురంగ = అశ్వ; మేధములు = మేధయజ్ఞములు; దేవేంద్రప్రభావంబునన్ - దేవేంద్ర = దేవేంద్రుని; ప్రభావంబునన్ = వైభవముతో.

1-178-వ. | అంత - అంత = అంతట; వాసుదేవుండు - వాసుదేవుండు = కృష్ణుడు {వాసుదేవుడు - వసుదేవుని కుమారుడు / కృష్ణుడు}; వ్యాసప్రముఖభూసురపూజితుండయి - వ్యాస = వ్యాసుడు; ప్రముఖ = మొదలగు ప్రముఖమైన; భూసుర = బ్రాహ్మణులచే; పూజితుండు = పూజింపబడినవాడు; అయి = అయ్యి; యుద్ధవ - యుద్ధవ = యుద్ధవుడును; సాత్యకులుగొలువ - సాత్యకులు = సాత్యకియు; కొలువ = పూజించగ; ద్వారకాగమన - ద్వారక = ద్వారకకు; ఆగమన = చేరు; ప్రయత్నంబునంబాండవుల - ప్రయత్నంబునన్ = ప్రయత్నముతో; పాండవుల = పాండవుల; వీడ్కొని - వీడ్కొని = సెలవుతీసుకొని; రథారోహణంబుసేయు - రథ = రథమును; ఆరోహణంబు = ఎక్కుట; చేయు = చేయు; సమయంబునందత్తఱ - సమయంబునన్ = సమయమున; తత్తఱ = ఖంగారు; పడుచునుత్తరసనుదెంచి - పడుచున్ = పడుతూ; ఉత్తర = ఉత్తర; చనుదెంచి = వచ్చి; కల్యాణగుణోత్తరుండైన -

కల్యాణ = శుభ; గుణ = గుణములతోకూడిన; ఉత్తరుండు = ఉత్తముడు; ఐన = అయినట్టి; హరికిట్లనియె - హరి = కృష్ణుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-179-మ. | ఇదె - ఇదె = ఇదిగో; కాలానలతుల్యమైన - కాల = మృత్యువు వంటి; అనల = అగ్ని; తుల్యము = తోసమానము; ఐన = అయినట్టి; విశిఖంబేతెంచె - విశిఖంబు = బాణము; ఏతెంచెన్ = వచ్చుచున్నది; దేవేశ - దేవేశ = దేవతలలో శ్రేష్ఠుడా / కృష్ణా; నేఁడుదరాంతర్గతగర్భదాహమునకై - నేఁడు = ఇవాళ; ఉదర = గర్భము; అంతర్గత = లోపలి; గర్భ = పిండమును; దాహమున = దహించుట; కై = కై; యుగ్రప్రభన్ - ఉగ్ర = భయంకరమైన; ప్రభన్ = ప్రభావముతో; వచ్చుచున్నది - వచ్చుచున్ = వస్తూ; ఉన్నది = ఉన్నది; దుర్లోక్యము - దుర్లోక్యము = చూడశక్యముకానిది; మానుపన్ - మానుపన్ = నివారించే; శరణమన్యంబేమియున్ - శరణ్యము = దిక్కు; అన్యమున్ = ఇంకోటి; ఏమియున్ = ఏదీ; లేదు - లేదు = లేదు; నీ = నీయొక్క; పదపద్మంబులె - పద = పాదములనే; పద్మంబులే = పద్మములే; కాని - కాని = తప్ప; యొండెఱుఁగనీ - ఒండు = ఇంకోటి; ఎఱుఁగన్ = ఎరుగను; ఈ = ఈ; బాణాగ్ని - బాణ = బాణములనే; అగ్నిన్ = అగ్నిని; వారింపవే = ఆపుము.

1-180-క. | దుర్భరబాణానలమున - దుర్భర = భరింప శక్యముకాని ; బాణ = బాణములనే; అనలమున = అగ్నివలన; గర్భములోనున్న - గర్భము = గర్భము; లోన్ = లోపల; ఉన్న = ఉన్నట్టి; శిశువు - శిశువు = శిశువు; ఘనసంతాపావిర్భావంబునుఁబొందెడి - ఘన = అత్యధికమైన; సంతాప = బాధ; ఆవిర్భావంబునున్ = పుట్టుటను; పొందెడిన్ = పొందుచున్నది; నిర్భరకృపఁగావుమయ్య - నిర్భర = నిండు; కృపన్ = దయతో; కావుము = కాపాడుము; అయ్య = తండ్రీ; నిఖిలస్తుత్యా - నిఖిలస్తుత్యా = కృష్ణా {నిఖిలస్తుత్యుడు - సర్వులచే స్తుతింపబడువాడు, కృష్ణుడు};

1-181-క. | చెల్లెలికోడల - చెల్లెలి = చెల్లెలికి; కోడల = కోడలని; నీమేనల్లుఁడు - నీ = నీయొక్క; మేనల్లుఁడు = మేనల్లుడు; శత్రువులచేత - శత్రువుల = పైరుల; చేతన్ = వలన; హతుఁడయ్యెను - హతుఁడు = చంపడినవాడు; అయ్యెను = అయ్యెను; సంఫుల్లారవిందలోచన - సంఫుల్ల = పూర్తిగ వికసించిన; అరవింద = పద్మములవంటి; లోచన = కన్నులున్నవాడా; భల్లాగ్నినడంచి - భల్ల = బాణములయొక్క; అగ్నిన్ = అగ్నిని; అడంచి = అణచి; శిశువుబ్రతికింపఁగదే - శిశువున్ = శిశువును; బ్రతికింపఁగదే = బ్రతికింపుము.

1-182-ఆ. | గర్భమందుఁగమలగర్భాండశతములునిముడుకొన - గర్భమందున్ = గర్భములోపల; కమలగర్భఅండ = బ్రహ్మాండములు; శతములు = వందలు; నిముడుకొనన్ = ఇముడ్చుకొని; వహించునీశ్వరేశ - వహించు = ధరించు; ఈశ్వర = దేవతలలో; ఈశ = శ్రేష్ఠుడా; నీకునొక్క - నీకు = నీకు; ఒక్క = ఒక్క; మానినీగర్భరక్షణమెంతబరువు - మానినీ = స్త్రీయొక్క; గర్భ = గర్భమును; రక్షణము = రక్షించుట; ఎంత = ఏపాటి; బరువు = భారము; నిర్వహింతుగాక = తప్పక చేయుము (నాగర్భరక్షణ).

1-183-వ. | అనిననాశ్రితవత్సలుండగునప్పరమేశ్వరుండు - అనినన్ = అని కోరగా; ఆశ్రిత = ఆశ్రయించిన వారిని; వత్సలుండు = రక్షించువాడు; అగు = అయినట్టి; ఆ = ఆ; పరమేశ్వరుండు = పరమమైన ఈశ్వరుడు / కృష్ణుడు;

**సుభద్రకోడలి** - సుభద్ర = సుభద్రయొక్క; కోడలి = కోడలి; **దీనాలాపంబులాలించి** - దీన = దీనమైన; ఆలాపంబులు = పలుకులు; ఆలించి = విని; **యిది** - ఇది = ఇది; **ద్రోణనందనుండు** - ద్రోణనందనుండు = ద్రోణునికొడుకు / అశ్వత్థామ; **లోకమంతయునపాండవంబయ్యెడుమని** - లోకము = ప్రపంచము; అంతయున్ = సమస్తమును; అపాండవంబు = పాండవము లేనిది; అయ్యెడుము = అవుగాక; అని = అని; **యేసిన** - ఏసిన = వేసినట్టి; **దివ్యాస్త్రంబని** - దివ్య = దివ్యమైన; అస్త్రంబు = అస్త్రము; అని = అని; **యెఱింగెనంతఁబాండవులకభిముఖంబయి** - ఎఱింగెన్ = తెలుసుకొనెను; అంతన్ = అంతలో; పాండవులు = పాండవులు; కున్ = కు; అభిముఖంబు = ఎదురు; అయి = అయ్యి; **ద్రోణనందను** - ద్రోణనందను = ద్రోణుని కొడుకు / అశ్వత్థామ; **దివ్యాస్త్రనిర్గత** - దివ్య = దివ్యమైన; అస్త్ర = అస్త్రమునుండి; నిర్గత = వదలబడిన; నిశిత = వాడైన; **మార్గణంబులు** - మార్గణంబులు = బాణములు; **డగ్గఱిన** - డగ్గఱినన్ = దగ్గరయైనను; **బెగ్గడిలక** - బెగ్గడిలక = చెదరక; **వారునుబ్రత్యస్త్రంబులందికొని** - వారును = వారుకూడా; ప్రత్యస్త్రంబులు = ఎదురు అస్త్రములు; అందికొని = తీసుకొని; **పెనంగు** - పెనంగు = యుద్ధము చేయు; **సమయంబున** - సమయంబున = సమయములో.

1-184-మ. | **తనసేవారతిచింతగాని** - తన = తనయొక్క; సేవ = భక్తితో; ఆరతి = తపించు; చింత = ఆలోచన; కాని = తప్పు; **పరచింతాలేశమున్** - పర = ఇతర; చింతా = ఆలోచన; లేశమున్ = కొంచెముకూడ; **లేని** - లేని = లేని; **సజ్జనులంబాండుతనూజులన్** - సజ్జనులన్ = మంచివారిని; పాండుతనూజులన్ = పాండవులను; **మనుచువాత్సల్యంబుతో** - మనుచు = కాపాడవలననే; వాత్సల్యంబు = ఆపేక్ష; తోన్ = తో; **ద్రోణనందనుబ్రహ్మాస్త్రమునడ్డుపెట్టఁబనిచెన్** - ద్రోణనందను = అశ్వత్థామ యొక్క {ద్రోణుని కొడుకు - అశ్వత్థామ }; బ్రహ్మాస్త్రమున్ = బ్రహ్మాస్త్రమును; అడ్డుపెట్టన్ = అడ్డుకొనుటకు; పనిచెన్ = నియోగించెను / ప్రయోగించెను; **దైత్యారి** - దైత్యారి = కృష్ణుడు {దైత్యారి - దైత్యుల శత్రువు , కృష్ణుడు}; **సర్వారి** - సర్వ = సమస్తమైన; అరి = శత్రువులను; **సాధననిర్వక్రము** - సాధన = సాధించుటలో / నశింపచేయుటలో; నిర్వక్రము = తిరుగులేనిది; **రక్షితాఖిలసుధాంధశ్చక్రముంజక్రమున్** - రక్షిత = రక్షింపబడిన; అఖిల = సమస్త; సుధా = దేవతల; అంధస్ = సమూహముగలదియైన; చక్రమున్ = చక్రమును.

1-185-మ. | **సకలప్రాణిహృదంతరాళముల** - సకల = సమస్తమైన; ప్రాణి = ప్రాణులయొక్క; హృద = హృదయముల; అంతరాళములన్ = లోలోపల; **భాస్వజ్జ్యోతియైయుండు** - భాస్వత్ = ప్రకాశించే; జ్యోతి = దీపము; ఐ = అయ్యి; ఉండు = ఉండే; **సూక్ష్మకళుండచ్యుతుఁడయ్యెడన్** - సూక్ష్మ = సూక్ష్మమైన; కళుండు = నేర్పున్న వాడు; అచ్యుతుఁడు = నాశనములేనివాడు / హరి; ఆ = ఆ; ఎడన్ = సమయములో; **విరటజాగర్భంబుఁదాఁజక్రహస్తకుఁడై** - విరటజా = ఉత్తర యొక్క {విరటజ - విరటుని సంతానము యొక్క / ఉత్తర}; గర్భంబున్ = గర్భమును; తాన్ = తాను; చక్ర = చక్రమును; హస్తకుఁడు = చేతియందు ధరించినవాడు; ఐ = అయ్యి; **వైష్ణవమాయఁగప్పి** - వైష్ణవ = విష్ణువుయొక్క; మాయన్ = మాయను; కప్పి = కప్పి; **కురుసంతానార్థియై** - కురు = కురువంశ; సంతాన = సంతానమును; అర్థి = కోరినవాడు; ఐ = అయ్యి; **యడ్డమై** - అడ్డము = అడ్డముగా నిలబడినవాడు; ఐ = అయ్యి; **ప్రకటస్ఫూర్తినడంచె** - ప్రకట = అభివ్యక్తమైన;

స్ఫూర్తిన్ = స్ఫూర్తితో; అడంచెన్ = అణచెను; ద్రోణతనయుబ్రహ్మాస్త్రమున్ - ద్రోణతనయు = అశ్వత్థామ యొక్క; బ్రహ్మాస్త్రమున్ = బ్రహ్మాస్త్రమును; లీలతోన్ - లీల = అవలీల / లీలావిలాసము; తోన్ = గా.

1-186-వ. | ఇట్లు - ఇట్లు = ఈ విధముగ; ద్రోణతనయుండేసిన - ద్రోణతనయుండు = ద్రోణుని కొడుకు / అశ్వత్థామ; ఏసిన = వేసిన; ప్రతిక్రియారహితంబయిన - ప్రతిక్రియా = ఎదురు చేయుటకు; రహితంబు = వీలు లేనట్టిది; అయిన = అయినటువంటి; బ్రహ్మశిరంబనియెడి - బ్రహ్మశిరంబు = బ్రహ్మశిరము; అనియెడి = అనెడి; దివ్యాస్త్రంబు - దివ్య = దివ్యమైన; అస్త్రంబు = అస్త్రము; వైష్ణవతేజంబున - వైష్ణవ = విష్ణువు యొక్క; తేజంబున = ప్రభావమువలన; నిరర్థకంబయ్యె - నిరర్థకంబు = నిష్ప్రయోజనము; అయ్యెన్ = అయినది; నిజమాయావిలసనమున - నిజ = తన; మాయా = మాయయొక్క; విలసనమున = విలాసమువలన; సకలలోకసర్గస్థితిసంహారంబులాచరించునట్టి - సకల = సమస్త; లోక = లోకములయొక్క; సర్గ = సృష్టి; స్థితి = పాలన; సంహారంబులు = సంహారములు; ఆచరించున్ = ఆచరించుచుండు వాడు; అట్టి = అయినట్టి; హరికి - హరి = హరి; కిన్ = కి; ధరణీసురబాణ - ధరణీసుర = బ్రాహ్మణుని {ధరణీసుర - భూమికి దేవత / బ్రాహ్మణుని}; బాణ = బాణమును; నివారణంబు - నివారణంబు = ఆపుట; విచిత్రంబుగాదు - విచిత్రంబున్ = విచిత్రమేమి; కాదు = కాదు; తత్సమయంబున - తత్ = ఆ; సమయంబున = సమయములో; సంతసించి - సంతసించి = సంతోషించి; పాండవ - పాండవ = పాండవులతోను {పాండురాజు సంతానము - పాండవులు }; పాంచాలీసహితయై - పాంచాలీ = పాంచాల రాకుమారితోను; సహిత = కూడినది; ఐ = అయ్యి; గొంతి - గొంతి = కుంతి; గమనోన్ముఖుండైన - గమన = వెళ్ళుటకు; ఉన్ముఖుండు = సిద్ధపడినవాడు; ఐన = అయినట్టి; హరించేర - హరిన్ = హరిని {హరి - సర్వ దుఃఖములను హరించు వాడు}; చేరన్ = చేరువకు; వచ్చి - వచ్చి = వచ్చి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-187-క. | పురుషుండాద్యుఁడు - పురుషుండు = పరమ పురుషుడును {పురుషుండు - శరీరములు అను పురములు (లోకములు) సృష్టించి వానిలో నుండు వాడు}; ఆద్యుఁడు = హరి {ఆద్యుడు -లక్ష్మీదేవి యనే సంపద గలవాడు / శ్రేష్ఠమైనవాడు}; ప్రకృతికిఁబరుఁడవ్యయుఁడఖిలభూత - ప్రకృతి = ప్రకృతి; కిన్ = కంటెను; పరుఁడు = పై నున్న వాడును; అవ్యయుఁడు = నాశనములేనివాడును; అఖిల = సమస్త; భూత = ప్రాణులయందు; బహిరంతర్భాసురుఁడును - బహిర్ = బయట; అంతర్ = లోపల; భాసురుఁడును = ప్రకాశించువాడును; లోకనియంతయుఁ - లోక = లోకములను; నియంతయున్ = పాలించువాడును; పరమేశ్వరుఁడైన - పరమేశ్వరుఁడు = పరమమైన ఈశ్వరుడును; ఐన = అయినట్టి; నీకుఁబ్రణతులగు - నీకున్ = నీకు; ప్రణతులు = నమస్కారములు; అగు = చేయుచున్నాము; హరీ - హరీ = కృష్ణా.

1-188-వ. | మఱియు - మఱియున్ = ఇంకను; జవనిక - జవనిక = తెర; మఱుపున - మఱుపున = చాటున; నాట్యంబుసలుపు - నాట్యంబు = నాట్యము; సలుపు = చేయు; నటుని = నటుని; చందంబున - చందంబునన్ = వలె; మాయాయవనికాంతరాళంబున - మాయా = మాయయనే; యవనిక = తెర; అంతరాళంబున = చాటున; నిలువంబడి - నిలువంబడి = నిలిచి యుండి; నీ = నీయొక్క; మహిమచేఁబరమహంసలు - మహిమ = మహిమ; చేన్ = చేత; పరమహంసలు = మోక్షస్థితిని పొందినవారు; నివృత్తరాగద్వేషులు - నివృత్త = నివారింపబడిన; రాగ =

రాగములు; ద్వేషులున్ = ద్వేషములు కలవారును; నిర్మలాత్ములునయిన - నిర్మల = నిర్మలమైన; ఆత్ములున్ = ఆత్మగలవారును; అయిన = అయినట్టి; మునులకునదృశ్యమానుండవయి - మునులు = మునుల; కున్ = కు; అదృశ్య = కనుపించక; మానుండు = ఉండేవాడవును; అయి = అయ్యి; పరిచ్ఛిన్నుండవుగాని - పరిచ్ఛిన్నుండవు = కప్పబడినవాడవు; కాని = కాని; నీవు - నీవు = నీవు; మూఢదృక్కులుఁగుటుంబవంతులునగు - మూఢ = మోసము చెందిన; దృక్కులున్ = దృష్టికలవారును; కుటుంబవంతులున్ = కుటుంబము గలవారును; అగు = అయినట్టి; మాకునెట్లు - మాకు = మాకు; ఎట్లు = ఏవిధముగ; దర్శనీయుండవయ్యెదు - దర్శనీయుండవు = కనబడువాడవు; అయ్యెదు = అయ్యెదవు; శ్రీకృష్ణ - శ్రీకృష్ణ = శ్రీకృష్ణ / కృష్ణా; వాసుదేవ - వాసుదేవ = కృష్ణా {వాసుదేవుడు - ఆత్మ యందు వసించే దేవుడు}; దేవకీనందన - దేవకీనందన = కృష్ణా {దేవకీనందన - దేవకీదేవి పుత్రుడు / కృష్ణుడు}; నందగోపకుమార - నంద గోప కుమార = కృష్ణా {నందగోప కుమార - నందుడను గోపాలుని కుమారుడ / కృష్ణుడు}; గోవింద - గోవింద = కృష్ణా {గోవింద - గోవులను పాలించు వాడు / కృష్ణుడు}; పంకజనాభ - పంకజనాభ = కృష్ణా {పంకజనాభ - పద్మము నాభిని గల వాడు / కృష్ణుడు}; పద్మమాలికాలంకృత - పద్మమాలికాలంకృత = కృష్ణా {పద్మమాలికాలంకృత - పద్మ మాలికలతో అలంకరింపబడిన వాడు / కృష్ణుడు}; పద్మలోచన = కృష్ణా {పద్మలోచన - పద్మములవంటి కన్నులు గలవాడు / కృష్ణుడు}; పద్మసంకాశచరణ - పద్మసంకాశ చరణ = కృష్ణా {పద్మసంకాశ చరణ - పద్మముల వలె ప్రకాశించు పాదములు గలవాడు / కృష్ణుడు}; హృషీకేశ - హృషీ కేశ = కృష్ణా {హృషీకేశ - ఇంద్రియములకు ప్రభువు, కృష్ణుడు}; భక్తియోగంబునంజేసి - భక్తి యోగంబునన్ = భక్తి యోగము వలన ; చేసి = చేసి; నమస్కరించెదనవధరింపుము - నమస్కరించెదన్ = నమస్కరించెదను; అవధరింపుము = స్వీకరింపుము.

1-189-సీ. | తనయులతోడ - తనయులు = పుత్రులు; తోడన్ = తో; నే - నే = నేను; దహ్యమానంబగు - దహ్యమానంబు = మండిపోవుచున్నది; అగు = అయినట్టి; జతుగృహంబందునుజావకుండఁగురురాజువెట్టించు - జతు = లక్క; గృహంబు = గృహము; అందును = లో; చావకుండన్ = చనిపోకుండగ; కురురాజు = కురువంశ రాజు / దుర్యోధనుడు; వెట్టించు = పెట్టించిన; ఘోరవిషంబుల - ఘోర = ఘోరమైన; విషంబులన్ = విషములవలన; మారుతపుత్త్రుండు - మారుతపుత్త్రుండు = వాయుదేవుని పుత్రుడు / భీముడు; మడియకుండ - మడియకుండన్ = మరణించకుండగ; ధార్తరాష్ట్రుఁడు - ధార్తరాష్ట్రుఁడు = దుశ్శాసనుడు {ధార్తరాష్ట్రుడు - ధృతరాష్ట్రుని కొడుకు / దుశ్శాసనుడు}; సముద్ధతిఁజీరలొలువంగ - సముద్ధతిన్ = మిక్కిలి ఆటోపముతో {సముద్ధతిని - గురువు దగ్గర శిక్షింపబడని వానివలె / మిక్కిలి ఆటోపముతో }; చీరలు = చీరలు; ఒలువంగన్ = ఒలుచుచుండగ; ద్రౌపదిమానంబుదలఁగకుండ - ద్రౌపది = ద్రౌపదియొక్క; మానంబు = మానము; తలఁగకుండన్ = తొలగిపోగుండగ; గాంగేయ - గాంగేయ = గంగ పుత్రుడు / భీష్ముడు; కుంభజ - కుంభజ = కుంభములో పుట్టినవాడు / ద్రోణుడు; కర్ణాది - కర్ణ = కర్ణుడు; ఆది = మొదలగు; ఘనులచే - ఘనులు = గొప్పవారి; చేన్ = చేత; నా - నా = నా; బిడ్డలనిలోన - బిడ్డలు = పిల్లలు; అని = యుద్ధము; లోనన్ = లో; నలఁగకుండ - నలఁగకుండన్ = నలగకుండగ;

1-189.1-తే. | విరటుపుత్త్రికకడుపులో - విరటుపుత్త్రిక = విరటరాజు పుత్రిక / ఉత్తర; కడుపు = కడుపు; లోన్ = లోపల; వెలయు - వెలయు = వెలసిన; చూలు = గర్భము; ద్రోణనందనుశరవహ్నిఁద్రుంగకుండ - ద్రోణనందను =

ద్రోణుని కొడుకు / అశ్వత్థామ {ద్రోణనందనుడు - అశ్వత్థామ}; శర = బాణముల; వహ్నిన్ = అగ్నివలన; త్రుంగకుండన్ = తునికలు కాకుండగ; మఱియు - మఱియున్ = ఇంకను; రక్షించితివి - రక్షించితివి = కాపాడితివి; పెక్కుమార్గములను - పెక్కు = అనేకమైన; మార్గములను = విధములుగ; నిన్నునేమని - నిన్నున్ = నిన్ను; ఏమని = ఏవిధముగ; వర్ణింతు - వర్ణింతున్ = కీర్తింతును; నీరజాక్ష - నీరజాక్ష = కృష్ణా {నీరజాక్ష -నీరజము (పద్మము) లవంటి కన్నులు గలవాడు / కృష్ణుడు}.

1-190-మత్త. | బల్లిదుండగు - బల్లిదుండు = మిక్కిలి బలము గలవాడు; అగు = అయిన; కంసుచేతను - కంసు = కంసుని; చేతను = చేత; బాధనొందుచుచున్న - బాధ = బాధలు; ఒందుచుచున్న = పొందుచున్నట్టి; మీ = మీ; తల్లిఁగాచినభంగిఁగాచితి - తల్లిన్ = తల్లిని; కాచిన = కాపాడిన; భంగిన్ = విధముగ; కాచితి = కాపాడితివి; ధార్తరాష్ట్రులచేతనేఁదల్లడంబునఁజిక్కకుండఁగదావకీన - ధార్తరాష్ట్రుల = ధృతరాష్ట్రుని సంతానము; చేతన్ = చేత; ఏన్ = నేను; తల్లడంబునన్ = ఇబ్బందులలో; చిక్కకుండఁగన్ = చిక్కుకుపోకుండగ; తావకీన = నీయొక్క; గుణవ్రజంబెల్ల - గుణ = గుణముల; వ్రజంబు = సమూహము; ఎల్లన్ = సమస్తమును; సంస్తుతిసేసి - సంస్తుతి = చక్కగ కీర్తిన; చేసి = చేసి; చెప్పఁగనెంతదాన - చెప్పఁగన్ = చెప్పుటకు; ఎంత = ఎంతటి; దానన్ = దానను; జగత్పతీ - జగత్పతీ = లోకములకు ప్రభువా / కృష్ణా.

1-191-క. | జననముసైశ్వర్యంబును - జననమున్ = పుట్టుటయు; ఐశ్వర్యంబును = సంపదయు; ధనమును - ధనమును = విత్తమును; విద్యయునుగల - విద్యయును = విద్యయును; కల = కలుగుటవలన; మదచ్ఛన్నులకించనగోచరుఁడగు - మదచ్ఛన్నులు = గర్వముతో కప్పబడినవారు; అకించనగోచరుఁడు = కృష్ణ {అకించనగోచరుడు - అల్పులు కాని వారికి కనబడువాడు, విష్ణువు}; అగు = అయినట్టి; నిన్నున్ - నిన్నున్ = నిన్ను; వినుతింపఁగ - వినుతింపఁగన్ = కీర్తించగ; లేరు - లేరు = లేరు; నిఖిలవిబుధస్తుత్యా - నిఖిల = సమస్త; విబుధ = జ్ఞానులచేత; స్తుత్యా = కీర్తింపబడేవాడా.

1-192-వ. | మఱియు - మఱియున్ = ఇంకను; భక్తధనుండును - భక్త = భక్తులకు; ధనుండును = ధనము యైన వాడును; నివృత్తధర్మార్థకామవిషయుండును - నివృత్త = నివారింపబడిన; ధర్మ = ధర్మము; అర్థ = అర్థము; కామ = కామ; విషయుండును = విషయములు కలవాడు; రాగాదిరహితుండును - రాగ = అనురాగము విరాగము; ఆది = మొదలగునవి; రహితుండును = లేనివాడును; కైవల్యదానసమర్థుండునుగాలరూపకుండును - కైవల్య = మోక్షమును {కైవల్యము - కేవలము తన వలె నగు స్థితి / మోక్షము}; దాన = యిచ్చుటకు; సమర్థుండును = సమర్థత గలవాడును; కాల = కాలమే; రూపకుండును = స్వరూపముగ నున్నవాడు; నియామకుండునునాద్యంతశూన్యుండును - నియామకుండును = (సర్వ) నియంతయును; ఆది = ఆది; అంత = అంతములు; శూన్యుండును = లేనివాడును; విభుండును - విభుండును = ప్రభువు / సర్వవ్యాపకుడును; సర్వసముండును - సర్వ = సమస్తమునందు; సముండును = సమదృష్టి కలవాడు; సకలభూతనిగ్రహానుగ్రహకరుండునైన - సకల = సమస్త; భూత = భూతములయందు / జీవులకును; నిగ్రహ = నిగ్రహము; అనుగ్రహ = అనుగ్రహము; కరుండున్ = చేయువాడును; ఐన = అయినట్టి; నిన్నుఁదలంచి - నిన్నున్ =

నిన్ను; తలంచి = స్మరించి; నమస్కరించెదనవధరింపుము - నమస్కరించెదన్ = నమస్కరించెదను; అవధరింపుము = స్వీకరింపుము; మనుష్యుల - మనుష్యులన్ = మానవులను; విడంబించు = భ్రమింపజేయు; భవదీయవిలసనంబు - భవదీయ = నీయొక్క; విలసనంబున్ = విలాసములను; నిర్ణయింపనెవ్వఁడు - నిర్ణయింపన్ = వర్ణింపను; ఎవ్వఁడు = ఎవడు; సమర్థుండు - సమర్థుండు = సమర్థత గలవాడు; నీకుంబ్రియాప్రియులు - నీకున్ = నీకు; ప్రియ = ప్రియమైనవారును; అప్రియులు = ప్రియముకానివారును; లేరు - లేరు = లేరు; జన్మకర్మశూన్యుండవయిన - జన్మ = జన్మమును; కర్మ = కర్మమును; శూన్యుండవు = లేనివాడవు; అయిన = అయినట్టి; నీవు = నీవు; తిర్యగాదిజీవులయందు - తిర్యక్ = పశుపక్ష్యాదులు {తిర్యక్ - చలనముగలవి / పశుపక్ష్యాదులు}; ఆది = మొదలగు; జీవుల = జీవుల; అందున్ = లో; వరాహాదిరూపంబులను - వరాహ = వరాహము; ఆది = మొదలగు; రూపంబులను = రూపములతోను; మనుష్యులందు - మనుష్యుల = మానవుల; అందున్ = లో; రామాది - రామ = రాముడు; ఆది = మొదలగు; రూపంబులను - రూపంబులను = రూపములతోను; ఋషులయందు - ఋషుల = ఋషుల; అందున్ = లో; వామనాదిరూపంబులను - వామన = వామనుడు; ఆది = మొదలగు; రూపంబులను = రూపములతోను; జలచరంబులయందు - జలచరంబుల = జలచరముల; అందున్ = లో; మత్స్యాదిరూపంబులనునవతరించుట - మత్స్య = చేప; ఆది = మొదలగు; రూపంబులను = రూపములతోను; అవతరించుట = అవతరించుట; లోకవిడంబనార్థంబుగాని - లోక = లోకములను; విడంబన = మోసపుచ్చుట; అర్థంబున్ = కొరకు; కాని = తప్ప; జన్మకర్మసహితుండవగుటంగాదు - జన్మ = జన్మములను; కర్మ = కర్మములను; సహితుండవు = కలిగివుండు వాడవు; అగుటన్ = అగుటవలన; కాదు = కాదు.

1-193-ఉ. | కోపముతోడ - కోపము = కినుక; తోడన్ = తో; నీవు - నీవు = నీవు; దధికుంభము - దధి = పాల; కుంభము = కుండ; భిన్నముసేయుచున్నచో - భిన్నము = ముక్కలు; చేయుచు = చేస్తూ; ఉన్నచోన్ = ఉన్నపుడు; గోపికఁద్రాటఁగట్టిన - గోపిక = గోపస్త్రీ / దేవకి; త్రాటన్ = తాడుతో; కట్టిన = కట్టగా; వికుంచిత - వికుంచిత = వక్రీకరింపబడిన / చెదరిన; సాంజన - సాంజన = కాటుకతో కూడిన; బాష్పతోయధారాపరిపూర్ణవక్త్రముఁగరంబులఁబ్రాముచు - బాష్పతోయ = కన్నీటి; ధారా = ధారలతో; పరిపూర్ణ = నిండిన; వక్త్రమున్ = ముఖమును; కరంబులన్ = చేతులతో; ప్రాముచు = అలము కొనుచు; వెచ్చనూర్చుచుంబాపఁడవై - వెచ్చ = వేడిగా; నూర్చుచున్ = నిట్టూర్పులు నిగడించుచు; పాపఁడవు = శిశువు; ఐ = అయ్యి; నటించుట - నటించుట = నటించుట; కృపాపర - కృప = దయను; పర = ప్రసరించువాడా; నామదిఁజోద్యమయ్యెడిన్ - నా = నా యొక్క; మదిన్ = మనసులో; చోద్యము = ఆశ్చర్యమును; అయ్యెడిన్ = కలిగించుచున్నది.

1-194-క. | మలయమునఁజందనము - మలయమునన్ = మలయపర్వతముమీది; చందనము = గంధపుచెట్టు సువాసన; క్రియ - క్రియన్ = వలె; వెలయఁగ - వెలయఁగన్ = విస్తరించునట్లు; ధర్మజునికీర్తి - ధర్మజుని = ధర్మరాజు యొక్క {ధర్మజుడు - యమధర్మరాజు కొడుకు / ధర్మరాజు}; కీర్తి = కీర్తిని; వెలయించుటకై - వెలయించుట = ప్రకాశింజేయుట; కై = కొరకై; యిలపైనభవుఁడు - ఇల = భూమి; పై = పైన; అభవుఁడు = పుట్టుకలేనివాడు / కృష్ణుడు;

హరి - హరి = కృష్ణుడు; యదు = యదు; కులముననుదయించెనండ్రుగొందఱనంతా - కులమునన్ = వంశములో; ఉదయించెన్ = అవతరించెను; అండ్రు = అందురు; కొందఱు = కొందరు; అనంతా = అంతము లేనివాడా / కృష్ణా.

1-195-క. | వసుదేవదేవకులు - వసుదేవ = వసుదేవుడు; దేవకులు = దేవకీదేవులు; తాపసగతి - తాపస = తపస్సు యొక్క; గతిన్ = వృత్తితో; గతభవమునందుఁబ్రార్థించిన - గత = పూర్వ; భవమునందున్ = జన్మలో; ప్రార్థించినన్ = ప్రార్థించుటవలన; సంతసమునఁబుత్త్రతనొందితివసురులమృతికంచుఁగొందఱండ్రు - సంతసమునన్ = సంతోషముతో; పుత్త్రతన్ = పుత్రుడుగ నుండుట; ఒందితివి = వహించితివి; అసురుల = రాక్షసుల; మృతి = మృతి; కిన్ = కొరకు; అంచున్ = అనుచు; కొందఱు = కొందరు; అండ్రు = అందురు; మహాత్మా - మహాత్మా = గొప్ప ఆత్మకలవాడా / కృష్ణా.

1-196-క. | జలరాశి - జలరాశి = సముద్రము; నడుమ - నడుమ = మధ్యన; మునిగెఁడు = మునిగిపోతున్న; కలముక్రియన్ - కలము = ఓడ; క్రియన్ = వలె; భూరిభారకర్శితయగునీ - భూరి = అత్యంత; భార = భారముతో; కర్శిత = కృశించునది; అగు = అయినట్టి; ఈ = ఈ; యిలఁగావనజుఁడుగోరినఁగలిగితివని - ఇలన్ = భూమిని; కావన్ = కాపాడుటకు; అజుఁడు = భౌతిక జన్మము లేనివాడు / బ్రహ్మ; కోరినన్ = కోరగా; కలిగితివి = అవతరించితివి; అని = అని; కొందఱండ్రు - కొందఱు = కొందరు; అండ్రు = అందురు; గణనాతీతా = కృష్ణా {గణనాతీత - ఎంచుటకు అతీతమైన వాడు / కృష్ణుడు}.

1-197-తే. | మఱచి - మఱచి = ఏమరుపాటున; యజ్ఞాన - అజ్ఞాన = అజ్ఞనముతో; కామ - కామ = ఫలితమును కోరి చేయు; కర్మములఁదిరుగు - కర్మములన్ = కర్మములందు; తిరుగు = తిరుగుతుండే; వేదనాతురులకుఁదన్నివృత్తిఁజేయ - వేదన = బాధలు; ఆతురులు = ఆతృతలు గలవారు; కున్ = కి; తత్ = వానినుండి; నివృత్తిన్ = నివారించుటను; చేయన్ = చేయు నిమిత్తము; శ్రవణచింతనవందనార్చనములిచ్చుకొఱకునుదయించితండ్రు - శ్రవణ = (తన గురించి) వినుట ; చింతన = ధ్యానించుట; వందన = నమస్కారము చేయుట; అర్చనములు = పూజించుటలు; ఇచ్చు = ఇచ్చుట; కొఱకున్ = కోసము; ఉదయించితి = అవతరించితివి; అండ్రు = అందురు; నిన్ గొందఱభవ - నిన్ = నిన్ను; కొందఱు = కొందరు; అభవ = పుట్టుక లేనివాడ / కృష్ణా.

1-198-మ. | నినుఁజింతించుచుఁబాడుచుంబొగడుచున్ - నినున్ = నిన్ను; చింతించుచున్ = ధ్యానముచేస్తూ; పాడుచున్ = భజనలు పాడుతూ; పొగడుచున్ = కీర్తిస్తూ; నీదివ్యచారిత్రముల్ - నీ = నీ; దివ్య = దివ్యమైన; చారిత్రముల్ = కథలు; వినుచుంజూతురుగాక - వినుచున్ = వింటూ; చూతురున్ = చూచెదరు; కాక = అంతే తప్ప; లోకులితరాన్వేషంబులంజూతురే - లోకులు = మానవులు; ఇతర = ఇతరమైన; అన్వేషంబులన్ = వెతుకులాటలవలన; చూతురే = చూడగలరా; ఘనదుర్జన్మపరంపరాహరణదక్షంబై - ఘన = కరడుగట్టిన; దుర్జన్మ = చెడ్డజన్మల; పరంపరా = వరుసలను; హరణ = కృశింపజేయుటకు; దక్షంబు = సామర్థ్యము గలవి; ఐ = అయినట్టివి; మహాయోగివాగ్వినుతంబైన - మహా = గొప్ప; యోగి = యోగుల; వాక్ = వాక్కులచే; వినుతంబు = స్తోత్రము

చేయబడునవి; ఐన = అయినట్టి; భవత్పదాబ్జయుగమున్ - భవత్ = నీయొక్క; పద = పాదములనే; అబ్జ = పద్మముల; యుగమున్ = జంటను; విశ్వేశ - విశ్వేశ = విశ్వమునకు ఈశ్వరా / కృష్ణా; విశ్వంభరా - విశ్వంభరా = విశ్వమును భరించువాడా.

1-199-వ. | దేవా - దేవా = దేవా / కృష్ణా; నిరాశ్రయులమై - నిరాశ్రయులము = ఆశ్రమము లేని వారము (ఇతర); ఐ = అయ్యి; భవదీయచరణారవిందంబులాశ్రయించి - భవదీయ = నీయొక్క; చరణ = పాదములనెడి; అరవిందంబులున్ = పద్మములను; ఆశ్రయించి = ఆశ్రయించి; నీ - నీ = నీ; వారలమైన - వారలము = వారము; ఐన = అయినట్టి; మమ్ము - మమ్ము = మమ్ములను; విడిచి - విడిచి = విడిచిపెట్టి; విచ్చేయనేల - విచ్చేయన్ = వెళ్ళుట; ఏల = ఎందులకు; నీ = నీ; కరుణావలోకనంబుల - కరుణ = దయతోకూడిన; అవలోకనంబులన్ = దృక్కులతో; నిత్యంబునుజూడవేని - నిత్యంబును = నిత్యమును; చూడవేని = చూడకపోయినట్లైతే; యాదవసహితులైన - యాదవ = యాదవులతో; సహితులు = కూడిన వారు; ఐన = అయిన; పాండవులు - పాండవులు = పాండవులు {పాండురాజు సంతానము - పాండవులు }; జీవునింబాసిన - జీవునిన్ = ప్రాణి ; పాసిన = విడిచిన; యింద్రియంబుల - ఇంద్రియంబుల = ఇంద్రియముల; చందంబునఁగీర్తిసంపదలు - చందంబునన్ = వలె; కీర్తి = కీర్తిని; సంపదలు = సంపదలును; లేక - లేక = లేకుండాపోయి; తుచ్ఛత్వంబునొందుదురు - తుచ్ఛత్వంబున్ = నీచత్వమును; ఒందుదురు = పొందుదురు; కల్యాణలక్షణలక్షితంబులయిన - కల్యాణ = శుభమైన; లక్షణ = లక్షణములకు; లక్షితంబులు = గురుతులు; అయిన = అయినట్టి; నీ = నీ; యడుగులచేతనంకితంబైన - అడుగుల = పాదములు; చేతన్ = చేత; అంకితంబు = గుర్తులు వేయబడినది; ఐన = అయినట్టి; యీ - ఈ = ఈ; ధరణీమండలంబు - ధరణీ = భూ; మండలంబున్ = మండలము; నీవు - నీవు = నీవు; వాసిన - వాసిన = విడిచినట్లైన; శోభితంబుగాదు - శోభితంబు = శోభాయమానము; కాదు = కాదు; నీకృపావీక్షణామృతంబుననిక్కడి - నీ = నీ; కృపా = దయతోకూడిన; వీక్షణ = చూపులనే; అమృతంబున = అమృతమువలన; ఇక్కడి = ఇక్కడి; జనపదంబులు = ఊర్లు; గుసుమఫలభరితంబులై - కుసుమ = పువ్వులతోను; ఫల = పండ్లతోను; భరితంబులు = నిండినవి; ఐ = అయ్యి; యోషధితరులతాగుల్మనదనదీ - ఓషధి = మొక్కలు {ఓషధి - ఫలించగానే మరణించు నవి (ధాన్యాదులు) / మొక్కలు}; తరు = చెట్లు; లతా = లతలు / తీగలు; గుల్మ = పొదలు; నద = పడమరకు ప్రవహించునవి {నదము - పడమరకు ప్రవహించున నది }; నదీ = తూర్పునకు ప్రవహించువాటితో {నది - తూర్పునకు ప్రవహించునదము}; సమేతంబులై - సమేతంబులు = కూడినవి; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును.

1-200-ఉ. | యాదవులందుఁబాండుసుతులందునధీశ్వర - యాదవులందున్ = యదు వంశమువారి మీదను; పాండుసుతులందున్ = పాండురాజు పుత్రుల మీదను; అధీశ్వర = ప్రభూ; నాకు - నాకు = నాకున్న; మోహవిచ్ఛేదముసేయుమయ్య - మోహ = మోహమును; విచ్ఛేదమున్ = విమోచనము; సేయుము = చేయుము; అయ్య = అయ్యా; ఘనసింధువుఁజేరెడిగంగభంగి - ఘనసింధువున్ = సముద్రము {ఘనసింధువు - అత్యధికమైన నీరుగలది / సముద్రము}; చేరెడి = చేరేటటువంటి; గంగ = గంగ; భంగిన్ = వలెను; నీ = నీయొక్క; పాదసరోజచింతనముపైననిశంబు - పాద = పాదములను; సరోజ = పద్మముల; చింతనము = భక్తి; పైన్ = మీద;

అనిశంబు = అనవరతము; మదీయబుద్ధినత్యాదరవృత్తితోఁగదియునట్లుగఁజేయఁగదయ్య - మదీయ = నాయొక్క; బుద్ధిన్ = మనసులో; అతి = మిక్కిలి; ఆదర = ఆదరమైన; వృత్తి = ప్రవర్తన; తోన్ = తో; కదియునట్లుగన్ = కూడియుండునట్లుగా; చేయన్ = చేయవచ్చు; కద = కదా; అయ్య = అయ్యా; యీశ్వరా - ఈశ్వరా = ఈశ్వరుడా / కృష్ణా.

1-201-శా. । శ్రీకృష్ణా యదుభూషణా నరసఖా శృంగారరత్నాకరా - శ్రీకృష్ణా = కృష్ణా {కృష్ణ - నల్లనివాడు}; యదుభూషణా = కృష్ణా {యదు భూషణా - యదు వంశమునకు భూషణము వంటి వాడు / కృష్ణుడు }; నరసఖా = కృష్ణా {నరసఖ - అర్జునునకు సఖుడు / కృష్ణుడు }; శృంగారరత్నాకరా = కృష్ణా {శృంగార రత్నాకర -శృగార రసమునకు సముద్రము వంటివాడు / కృష్ణుడు }; లోకద్రోహినరేంద్రవంశదహనా - లోకద్రోహినరేంద్రవంశదహనా = కృష్ణా {లోకద్రోహినరేంద్రవంశదహనా - దుష్టరాజవంశముల నాశనము చేయువాడు, కృష్ణుడు}; లోకేశ్వరా - లోకేశ్వరా = కృష్ణా {లోకేశ్వర - లోకములకు ఈశ్వరుడు / కృష్ణుడు}; దేవతానీకబ్రాహ్మణగోగణార్తిహరణా - దేవత = దేవతల; అనీక = సమూహమునకును; బ్రాహ్మణ = బ్రాహ్మణులకును; గోగణ = గోవులమందకును; ఆర్తి = బాధలను; హరణా = హరించువాడా / కృష్ణా; నిర్వాణసంధాయకా - నిర్వాణ సంధాయకా = కృష్ణా {నిర్వాణ సంధాయిక - మోక్షమును కలింగించువాడు / కృష్ణుడు}; నీకున్ - నీకున్ = నీకు; మ్రొక్కెదఁద్రుంపవే - మ్రొక్క దన్ = నమస్కరించెదను; త్రుంపవే = తెంపుము; భవలతల్ - భవ = సంసార; లతల్ = బంధనములు; నిత్యానుకంపానిధీ - నిత్యానుకంపానిధీ = కృష్ణా {నిత్యానుకంపానిధీ -నిత్యమైన దయకు నిలయమైనవాడు / కృష్ణుడు}.

1-202-వ. । అని - అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; సకలసంభాషణంబుల - సకల = సమస్త; సంభాషణంబులన్ = పదముల; నుతియించు - నుతియించు = కీర్తించు; గొంతిమాటకునియ్యకొని - గొంతి = కుంతి; మాట = మాటలు; కున్ = కి; ఇయ్యకొని = అంగీకరించి; గోవిందుండు - గోవిందుండు = కృష్ణా {గోవిందుడు - గోవులకు ఒడయుడు (స్వామి) / కృష్ణుడు}; మాయానిరూఢమందహాసవిశేషంబున - మాయా = మాయను; నిరూఢ = నెలకొల్పే; మందహాస = చిరునవ్వు; విశేషంబున = విశిష్టతవలన; మోహంబునొందించి - మోహంబున్ = మోహమును; ఒందించి = కలిగించి; రథారూఢుండై - రథా = రథమును; ఆరూఢుండు = అధిష్టించినవాడు; ఐ = అయ్యి; కరినగరంబునకు - కరినగరంబు = హస్తినాపురము; కున్ = కు; వచ్చి - వచ్చి = వచ్చి; కుంతీసుభద్రాదుల - కుంతీ = కుంతియొక్క; సుభద్ర = సుభద్ర; ఆదుల = మొదలగువారి యొక్క; వీడ్కొని - వీడ్కొని = వీడ్కోలు తీసుకొని; తనపురంబునకు - తన = తనయొక్క; పురంబు = నగరము; కున్ = కు; విచ్చేయ - విచ్చేయ = వెళ్ళవలెనని; గమకించి - గమకించి = సంకల్పించి; ధర్మరాజుచేఁగించిత్కాలంబు - ధర్మరాజు = ధర్మరాజు; చేన్ = చేత; కించిత్ = కొంచెము; కాలంబు = కాలము; నిలువుమని - నిలువుము = ఆగుము; అని = అని; ప్రార్థితుండై - ప్రార్థితుండు = వేడ్కొనబడినవాడు; ఐ = అయి; నిలిచెనంత - నిలిచెన్ = ఆగెను; అంతన్ = అంతట; బంధువధశోకాతురుండయిన - బంధు = బంధువులను; వధ = వధించిన; శోక = బాధతో; ఆతురుండు = వేదనపడుతున్నవాడు; అయిన = అయినట్టి; ధర్మజుండు - ధర్మజుండు = ధర్మరాజు; నారాయణవ్యాసధౌమ్యాదులచేతఁదెలుపంబడియుఁదెలియక - నారాయణ = కృష్ణా {నారాయణ - నారముల యందు నివశించువాడు / కృష్ణుడు}; వ్యాస = వ్యాసుడు; ధౌమ్య = ధౌమ్యుడు; ఆదులు = మొదలగువారి; చేతన్ = చేత; తెలుపంబడియున్ = తెలియజేయబడియు; తెలియక =

సమాధానపడలేక; మోహితుండై - మోహితుండు = మోహము చెందినవాడు; ఐ = అయ్యి; నిర్వివేకంబగు - నిర్వివేకంబు = వివేకశూన్యంము; అగు = అయినట్టి; చిత్తంబుననిట్లనియె - చిత్తంబునన్ = మనసుతో; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-203-మ. | తనదేహంబునకై - తన = తనయొక్క; దేహంబు = దేహ పోషణాదులు; కై = కొరకై; యనేకమృగసంతానంబుఁజంపించు - అనేక = అనేకమైన; మృగ = మృగముల; సంతానంబున్ = సమూహమును; చంపించు = సంహరించు; దుర్జనుభంగిం - దుర్జను = చెడ్డవాని; భంగిన్ = వలె; గురుబాలకద్విజతనూజభ్రాతృసంఘంబునిట్లనిఁజంపించినపాపకర్మునకు - గురు = గురువుల; బాలక = పిల్లల; ద్విజ = బ్రాహ్మణుల; తనూజ = పుత్రుల; భ్రాతృ = సోదరుల; సంఘంబున్ = సమూహములను; ఇట్లు = ఈ విధముగ; అనిన్ = యుద్ధములో; చంపించిన = సంహరించిన; పాప = పాపము; కర్ముడు = చేసినవాడు; కున్ = కి; రాజ్యాకాంక్షికిన్ - రాజ్య = రాజ్యముమీద; ఆకాంక్షి = బలీయమైన కోరికతో వేగువాడు; కిన్ = కి; నాకు - నాకు = నాకు; హాయనలక్షావధిన్నైన - హాయన = సంవత్సరములు; లక్ష = లక్షలకొలది; అవధి = మేర; ఐనన్ = జరుగునట్టి; ఘోరనరకవ్యాసంగముల్ - ఘోర = ఘోరమైన; నరక = నరకమువలన; వ్యాసంగముల్ = సంబంధములు / వశించుటలు; మానునే - మానునే = తప్పునే.

1-204-వ. | మఱియుఁబ్రజాపరిపాలనపరుండయిన - మఱియున్ = ఇంకనూ; ప్రజా = ప్రజలను; పరిపాలన = పరిపాలించుట; పరుండు = చేయవలసినవాడు; అయిన = అయినట్టి; రాజు - రాజు = రాజు; ధర్మ = ధర్మబద్ధమైన; ధర్మయుద్ధంబున - యుద్ధంబున = యుద్ధముతో; శత్రువులఁ - శత్రువులన్ = శత్రువులను; వధియించినంబాపంబు - వధియించినన్ = సంహరించినప్పటికిని; పాపంబు = పాపము; లేదని - లేదు = లేదు/ అంటదు; అని = అని; శాస్త్రవచనంబుగలదయిననది - శాస్త్ర = శాస్త్రములు; వచనంబున్ = వచించుటయు; కలదు = ఉన్నది; అయినన్ = అయిననూ; అది = అది; విజ్ఞానంబుకొఱకు - విజ్ఞానంబు = విజ్ఞానము; కొఱకున్ = వలన; సమర్థంబుగాదు - సమర్థంబు = సరియయినది; కాదు = కాదు; చతురంగంబులననేకాక్షౌహిణీసంఖ్యాతంబులంజంపించితి - చతురంగంబులన్ = చతురంగములతో {చతురంగములు - రథములు ఏనుగులు గుఱ్ఱములు కాల్బలము సేనా భాగములు}; అనేక = లెక్కలేనన్ని; అక్షౌహిణీ = అక్షౌహిణీ {అక్షోహిణి - ఇరవైఒక్కవేల ఎనిమిదివందల డెబ్బై రథములు, అన్ని ఏనుగులు, అరవైయైదువేల నాలుగువందల పది గుర్రాలు, లక్షా తొమ్మిదివేల మూడు వందల యాభై కాల్బలమును కల సేనావిశేషము}; సంఖ్యాతంబులన్ = సంఖ్యలలోనున్న వాటిని; చంపించితిన్ = సంహరింపజేసి; హతబంధులయిన - హత = చంపబడిన; బంధులు = బంధువులు; అయిన = ఐనట్టి; సతులకేనుజేసిన - సతులు = స్త్రీలు; కున్ = కు; ఏను = నేను; చేసిన = చేసినట్టి; ద్రోహంబుదప్పించుకొన - ద్రోహంబున్ = ద్రోహమును; తప్పించుకొనన్ = తప్పించుకొనుటకు; నేర్పు - నేర్పు = మార్గము; లేదు - లేదు = లేదు; గృహస్థాశ్రమధర్మంబులైన - గృహస్థాశ్రమ = గృహస్థాశ్రమపు; ధర్మంబులు = ధర్మములు; ఐన = అయినట్టి; తురంగమేధాది - తురంగమేధ = అశ్వమేధ; ఆది = మొదలగు; యాగంబులచేతఁబురుషుండు - యాగంబులు = యాగములు; చేతన్ = చేత; పురుషుండు = మానవుడు; బ్రహ్మహత్యాదిపాపంబులవలన - బ్రహ్మహత్య = బ్రాహ్మణులను హతమార్చుట; ఆది = మొదలగు;

పాపంబుల = పాపముల; వలనన్ = నుండి; విడివడి - విడివడి = బయటపడి; నిర్మలుండగునని - నిర్మలుండు = మలము లేనివాడు; అగున్ = అగును; అని = అని; నిగమంబులు - నిగమంబులు = నిగమించునవి / వేదములు; నిగమించు - నిగమించున్ = నిర్ణయించుచున్నవి; పంకంబునఁబంకిలస్థలంబునకు - పంకంబునన్ = బురదతో; పంకిలస్థలంబు = బురదనేల; కున్ = కును; మద్యంబున - మద్యంబున = మద్యము వలన; మద్యభాండంబునకును - మద్యభాండంబు = మద్యపుకుండ; కున్ = కును; శుద్ధి సంభవింపని - శుద్ధి = పరిశుభ్రత; సంభవింపని = కలుగని; చందంబున - చందంబునన్ = విధముగ; బుద్ధిపూర్వకజీవహింసనంబులయిన - బుద్ధి = ఇష్ట; పూర్వక = పూర్వకముగ చేయు; జీవ = జీవుల; హింసనంబులు = సంహారకములు; అయిన = అయినట్టి; యాగంబులచేతంబురుషులకుఁబాపబాహుళ్యంబ - యాగంబులు = యజ్ఞములు; చేతన్ = వలన; పురుషులు = మానవుల; కున్ = కు; పాప = పాపముల; బాహుళ్యంబ = వృద్ధియే; కాని - కాని = కాని; పాపనిర్ముక్తిగాదని - పాప = పాపములనుండి; నిర్ముక్తి = విముక్తి; కాదు = కాదు; అని = అని; శంకించెద - శంకించెదన్ = అనుమానించెదను.

1-205-క. | అని - అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; ధర్మసూనుఁడు - ధర్మసూనుఁడు = ధర్మరాజు {ధర్మసూనుడు - యమధర్మరాజు పుత్రుడు / ధర్మరాజు}; మొనసి - మొనసి = పూనుకొని; నిరాహారభావమున - నిరాహార = ఆహారము స్వీకరింపని; భావమునన్ = నిర్ణయముతో; దేవనదీతనయుఁడుగూలినచోటికిఁజనియెఁబ్రజాద్రోహపాపచలితాత్ముండై - దేవనదీ = గంగ యొక్క; తనయుఁడు = పుత్రుడు / భీష్ముడు; కూలిన = పడియున్న; చోటు = ప్రదేశము; కిన్ = కు; చనియెన్ = వెళ్ళెను; ప్రజా = ప్రజలకు; ద్రోహ = చేసిన ద్రోహము అనే; పాప = పాపముచే; చలిత = చలించిన; ఆత్ముండు = మనసు కలవాడు; ఐ = అయ్యి;

1-206-వ. | అయ్యవసరంబునందక్కిన - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమున; తక్కిన = మిగతా; పాండవులును - పాండవులును = పాండవులును; ఫల్గునసహితుండైన - ఫల్గున = అర్జునునితో; సహితుండు = కూడిన వాడు; ఐన = అయినట్టి; పద్మలోచనుండునుగాంచనసమంచితంబులయిన - పద్మలోచనుండును = కృష్ణుడును; కాంచన = బంగారము; సమంచితంబులు = పొదగినవి; అయిన = అయినట్టి; రథంబులెక్కి - రథంబులు = రథములను; ఎక్కి = అధిరోహించి; ధర్మజుంగూడి - ధర్మజున్ = ధర్మరాజు {ధర్మజుడు - యమధర్మరాజు పుత్రుడు / ధర్మరాజు}; కూడి = తో కలిసి; చనినతండు - చనినన్ = వెళ్ళగ; అతండు = అతడు; గుహ్యకసహితుండయిన - గుహ్యక = యక్షులతో; సహితుండు = కూడినవాడు; అయిన = అయినట్టి; కుబేరునిభంగినొప్పెనిట్లు - కుబేరుని = కుబేరుని; భంగిన్ = వలె; ఒప్పెన్ = ప్రకాశించెను; ఇట్లు = ఈ విధముగ; పాండవులు - పాండవులు = పాండవులు; పరిజనులుగొలువఁబద్మనాభసహితులై - పరిజనులు = పరివారము; కొలువన్ = సేవించుచుండగ; పద్మనాభ = కృష్ణుని {పద్మనాభ - పద్మము నాభి యందు గలవాడు / కృష్ణుడు}; సహితులు = తోకూడినవారు; ఐ = అయ్యి; కురుక్షేత్రంబునకేఁగి - కురుక్షేత్రంబు = కురుక్షేత్రము; కున్ = కు; ఏఁగి = వెళ్ళి; దివంబుననుండి - దివంబున = స్వర్గము; నుండి = నుండి; నేలంగూలిన - నేలన్ = నేలమీదకు; కూలిన = పడిపోయిన; దేవతతెఱంగున - దేవత = దేవత; తెఱంగునన్ = వలె; సంగ్రామరంగపతితుండైన - సంగ్రామ = రణ; రంగ = క్షేత్రమున; పతితుండు = పడియున్నవాడు; ఐన = అయినట్టి; గంగానందనునకు - గంగానందనున = భీష్మున {గంగానందనుడు - గంగాదేవి

పుత్రుడు, భీష్ముడు}; కు = కు; నమస్కరించిరంత - నమస్కరించిరి = నమస్కరించిరి; అంత = అంతట; బృహదశ్వ - బృహదశ్వ = బృహదశ్వుడు; భరద్వాజ - భరద్వాజ = భరద్వాజుడు; పరశురామ - పరశురామ = పరశురాముడు; పర్వత - పర్వత = పర్వతుడు; నారద - నారద = నారదుడు; బాదరాయణ - బాదరాయణ = బాదరాయణుడు; కశ్యపాంగిరస - కశ్యప = కశ్యపుడు; ఆంగిరస = ఆంగిరసుడు; కౌశిక - కౌశిక = కౌశికుడు; ధౌమ్య - ధౌమ్య = ధౌమ్యుడు; సుదర్శన - సుదర్శన = సుదర్శనుడు; శుక - శుక = శుకుడు; వసిష్ఠాద్యనేక - వసిష్ఠ = వసిష్ఠుడు; ఆది = మొదలగు; అనేక = అనేకులయిన; రాజర్షి - రాజర్షి = రాజర్షులు; బ్రహ్మర్షులు - బ్రహ్మర్షులు = బ్రహ్మర్షులు; శిష్యసమేతులై - శిష్య = శిష్యులతో; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; చనుదెంచినంజూచి - చనుదెంచినన్ = వచ్చిన; చూచి = చూసి; సంతసించి - సంతసించి = సంతోషించి; దేశకాలవిభాగవేది - దేశ = దేశముయొక్క; కాల = కాలముయొక్క; విభాగ = విభాగముల వివరములు; వేది = తెలిసినవాడు; యైన - ఐన = అయినట్టి; భీష్ముండు - భీష్ముండు = భీష్ముడు; వారలకుంబూజనంబులుసేయించి - వారలకున్ = వారికి; పూజనంబులున్ = పూజలు; చేయించి = చేయించి.

1-207-క. | మాయాంగీకృతదేహుండై - మాయాంగీకృతదేహుండు = కృష్ణుడు {మాయాంగీకృతదేహుడు - మహిమచేత స్వీకరించిన దేహము కలవాడు , కృష్ణుడు}; ఐ = అయినట్టి; యఖిలేశ్వరుఁడు - అఖిలేశ్వరుఁడు = కృష్ణుడు {అఖిలేశ్వరుడు - సర్వులకు ఈశ్వరుడు , కృష్ణుడు}; మనుజుఁడైనాఁడని - మనుజుఁడు = మానవుడు; ఐనాఁడు = అవతరించెను; అని = అని; ప్రజ్ఞాయత్తచిత్తంబున - ప్రజ్ఞా = ప్రజ్ఞతో; ఆయత్త = జోడింపబడిన; చిత్తంబునన్ = మనసుతో; గాంగేయుఁడు - గాంగేయుఁడు = భీష్ముడు {గాంగేయుడు - గంగ యొక్క పుత్రుడు , భీష్ముడు}; పూజనముసేసెఁగృష్ణున్ - పూజనము = పూజ; చేసెన్ = చేసెను; కృష్ణున్ = కృష్ణుని {కృష్ణుడు - నల్లని వాడు, కృష్ణుడు}; జిష్ణున్ - జిష్ణున్ = కృష్ణుని {జిష్ణుడు - జయశీలము గలవాడు, కృష్ణుడు}.

1-208-వ. | మఱియు = ఇంకనూ; గంగానందనుండు - గంగానందనుండు = భీష్ముడు {గాంగానందనుడు - గంగయొక్క పుత్రుడు, భీష్ముడు}; వినయప్రేమసుందరులయిన - వినయ = వినయముతోను; ప్రేమ = ప్రేమతోకూడిన; సుందరులు = అందమైన వారు; అయిన = అయినట్టి; పాండునందనులంగూర్చుండ - పాండునందనులన్ = పాండవులను; కూర్చుండన్ = కూర్చొనమని; నియోగించి - నియోగించి = నియమించి; మహానురాగజనిత - మహా = మిక్కిలి; అనురాగ = అనురాగముచే; జనిత = జనింపబడిన; బాష్పసలిల - బాష్పసలిల = కన్నీటి; సందోహసమ్మిళితలోచనుండై - సందోహ = సమూహము; సమ్మిళిత = కూడిన; లోచనుండు = కన్నులుగలవాడు; ఐ = అయ్యి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-209-ఆ. | ధరణిసురులు - ధరణిసురులు = బ్రాహ్మణులును {ధరణిసురులు - భూమికి దేవతలు , బ్రాహ్మణులు}; హరియు - హరియున్ = కృష్ణుడును; ధర్మంబు - ధర్మంబున్ = ధర్మమును; దిక్కుగాబ్రదుకఁదలఁచి - దిక్కుగాన్ = శరణముగ; బ్రదుకన్ = బ్రతుకవలెనని; తలఁచి = అనుకొని; మీరు - మీరు = మీరు; బహువిధములనన్నలార - బహు = అనేకమైన; విధములన్ = రకములుగ; అన్నలార = నాయనలారా; పడితిరాపత్పరంపరలిట్టి - పడితిరి =

పడితిరి; ఆపత్ = ఆపదలు; పరంపరలు = ఒకదానిమీదింకొకటి; ఇట్టి = ఇటువంటి; చిత్రకర్మమెందుఁగలదు - చిత్ర = చిత్రమైన; కర్మము = కర్మము; ఎందున్ = ఎక్కడ; కలదు = ఉంది.

1-210-ఉ. | సంతసమింతలేదు - సంతసము = సంతోషము; ఇంతన్ = కొంచెము కూడ; లేదు = లేదు; మృగశాపవశంబునఁబాండుభూవిభుండంతమునొందియుండ - మృగ = మృగము యొక్క; శాప = శాపము; వశంబునన్ = వలన; పాండు = పాండు; భూవిభుండు = రాజు; అంతమున్ = మరణమును; ఒంది = పొంది; ఉండన్ = ఉండగ; మిమునర్భకులంగొనివచ్చి - మిమున్ = మిమ్ములను; అర్భకులన్ = పసిబిడ్డలను; కొనివచ్చి = తీసుకొనివచ్చి; కాంక్షతోనింతలవారిఁగాఁబెనిచెనెన్నఁడు - కాంక్ష = బలీయమైన కోరిక; తోన్ = తో; ఇంతలవారిఁగాన్ = ఇంతవారిగ; పెనిచెన్ = పెంచినది; ఎన్నఁడున్ = ఎప్పుడుకూడ; సౌఖ్యముపట్టుగానదీ - సౌఖ్యము = సుఖము; పట్టున్ = ఒక్కపట్టు కూడ / రవ్వంతయైన; కానదు = ఎరుగదు; ఈ = ఈ; గొంతి - గొంతి = కుంతి {గొంతి - కుంతి - కుంతల దేశ ఇంతి }; యనేకదుఃఖములఁగుందుచునుండును - అనేక = అనేకమైన; దుఃఖములన్ = బాధలతో; కుందుచున్ = కృంగిపోతూ; ఉండును = ఉంటుంది; భాగ్యమెట్టిదో - భాగ్యము = అదృష్టము; ఎట్టిదో = ఎలాంటిదో.

1-211-ఉ. | వాయువశంబులై - వాయు = గాలికి; యెగసి - వశంబులు = వశము; వారిధరంబులు - ఐ = అయ్యి; మింటఁగూడుచుంబాయుచునుండుకైవడిఁబ్రపంచము - ఎగసి = ఎగిరి; వారిధరంబులు = మేఘములు {వారిధరములు -నీటిని కలిగియుండునవి, మేఘములు}; మింటన్ = ఆకాశములో; కూడుచున్ = కలుస్తూ; పాయుచున్ = విడిపోతూ; ఉండున్ = ఉండు; కైవడిన్ = విధముగ; ప్రపంచము = లోకము; సర్వముఁగాలతంత్రమై - సర్వమున్ = మొత్తము; కాల = కాలము చేత; తంత్రము = అల్లబడిన / మాయకు; ఐ = లోబడినవి అయ్యి; పాయుచుఁగూడుచుండునొకభంగిఁజరింపదు - పాయుచున్ = దూరమగుచూ; కూడుచుండున్ = కలియుచుండుచూ; ఒక = ఒక; భంగిన్ = విధముగ; చరింపదు = జరుగదు; కాలమన్నియుంజేయుచుఁనుండుఁగాలము - కాలము = కాలము; అన్నియున్ = అన్నిటిని; చేయుచున్ = చేస్తూ; ఉండున్ = ఉండును; కాలము = కాలము; విచిత్రము - విచిత్రము = విచిత్రమైనది; దుస్తరమెట్టివారికిన్ - దుస్తరము = దాటుటకు వీలుకానిది; ఎట్టివారి = ఎటువంటి వారి; కిన్ = కైనను.

1-212-ఉ. | రాజఁట - రాజు = రాజు; అఁట = అట; ధర్మజుండు - ధర్మజుండు = ధర్మరాజు {ధర్మజుడు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; సురరాజసుతుండట - సురరాజసుతుండు = అర్జునుడు {సురరాజసుతుడు - దేవతలరాజు యొక్క పుత్రుడు, అర్జునుడు}; అఁట = అట; ధన్వి - ధన్వి = ధనస్సు ధరించువాడు; శాత్రవోద్వేజకమైన - శాత్రవ = శత్రువులకు; ఉద్వేజకము = ఉద్వేగము; ఐన = అయినట్టి; గాండివము - గాండివము = గాండివము; విల్లఁట - విల్లు = ధనస్సు; అఁట = అట; సారథి - సారథి = నడిపించువాడు; సర్వభద్రసంయోజకుఁడైన - సర్వ = సమస్త; భద్ర = శుభములను; సంయోజకుఁడు = కలిగించువాడు; ఐన = అయిన; చక్రియఁట - చక్రి = చక్రధారి / కృష్ణుడు {చక్రి - చక్రము ధరించువాడు, కృష్ణుడు}; అఁట = అట; యుగ్రగదాధరుఁడైన - ఉగ్ర = భయంకరమైన; గదా = గదను; ధరుఁడు = ధరించువాడు; ఐన = అయినట్టి; భీముఁడయ్యాజికిఁదోడు - భీముఁడు = భీముడు; ఆ = ఆ; యాజి = యజ్ఞముచేసినవాని / ధర్మరాజు; కిన్

= కి; తోడు = తోడుగా; వచ్చునఁట - వచ్చున్ = వచ్చును; అఁట = అట; యాపదగల్గుటిదేమి - ఆపద = విపత్తు; కల్గుట = కలుగుట; ఇది = ఇది; ఏమి = ఏమి; చోద్యమో = చిత్రమో.

1-213-ఆ. | ఈశ్వరుండు - ఈశ్వరుండు = ఈశ్వరుడు / కృష్ణుడు {ఈశ్వరుడు - ఈశత్వము (ప్రభుత్వము) కలవాడు}; విష్ణుఁడెవ్వేళనెవ్వనికేమిసేయుఁబురుషుఁడేమి - విష్ణుఁడు = విష్ణువు / కృష్ణుడు; ఎవ్వేళ = ఏసమయమునకు; ఎవ్వని = ఎవని; కిన్ = కి; ఏమి = ఏమి; సేయున్ = చేయునో; పురుషుఁడు = మానవుడు; ఏమి = ఏమి; యెఱుఁగునతనిమాయలకు - యెఱుఁగున్ = తెలియగలడు; అతని = అతనియొక్క; మాయలు = మహిమలు; కు = కి; మహాత్ములు - మహాత్ములు = గొప్పఆత్మగలవారు; విద్వాంసులడఁగి - విద్వాంసులు = పండితులు; అడఁగి = లొంగి; మెలగుచుందురంధులగుచు - మెలగుచూ = చరిస్తూ; ఉందురు = ఉందురు; అంధులు = గ్రుడ్డివారు; అగుచున్ = అవుతూ.

1-214-వ. | కావున - కావునన్ = అందువలన; దైవతంత్రంబైన - దైవ = దేవునిచేత; తంత్రంబు = పన్నబడినది; ఐన = అయినట్టి; పనికి - పని = ఘటన; కిన్ = కి; వగవంబనిలేదు - వగవన్ = వగచుటకు; పని = అవసరము; లేదు = లేదు; రక్షకులులేనిప్రజలనుపేక్షింపక - రక్షకులు = రక్షించువారు; లేని = లేనట్టి; ప్రజలన్ = ప్రజలను; ఉపేక్షింపకన్ = అశ్రద్ధ చేయక; రక్షింపఁబుండరీకాక్షుండు - రక్షింపన్ = రక్షించుటకు; పుండరీకాక్షుండు = కృష్ణుడు {పుండరీకాక్షుడు - పుండరీకముల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; సాక్షాత్కరించిన - సాక్షాత్కరించిన = ప్రత్యక్షముగా; నారాయణుండు - నారాయణుండు = విష్ణుమూర్తి {నారాయణుడు - నీటనుండువాడు, విష్ణువు}; తేజోనిరూఢుండుగాక - తేజః = ప్రభావము; నిరూఢుండు = ప్రకటింపబడినవాడు; కాక = కాకుండఁగ; యాదవులందు - యాదవులు = యాదవులు; అందున్ = లో; గూఢుండై - గూఢుండు = రహస్యముగ చరించువాడు; ఐ = అయ్యి; తనమాయచేత - తన = తన; మాయ = మాయ; చేతన్ = చేత; లోకంబుల - లోకంబుల = లోకములను; మోహాతిరేకంబునొందించునతని - మోహ = మోహము యొక్క; అతిరేకంబున్ = అతిశయించుటను; ఒందించు = కలుగజేయును; అతని = అతని యొక్క; రహస్యప్రకారంబులు - రహస్య = రహస్యమైన; ప్రకారంబులు = పద్ధతులు; భగవంతుండైన - భగవంతుండు = భగవంతుడు; ఐన = అయినట్టి; పరమేశ్వరుండెఱుంగు - పరమేశ్వరుండు = శివుడు; ఎఱుంగున్ = తెలియగలుగును; మఱియు - మఱియు = ఇంకనూ; దేవర్షియగు - దేవర్షి = దేవర్షి; అగు = అయినట్టి; నారదుండును - నారదుండును = నారదుడును; భగవంతుండగు - భగవంతుండు = భగవంతుడు / మహిమాన్వితుడు; అగు = అయినట్టి; కపిల = కపిలుడు అను; మునియునెఱుంగుదురు - మునియు = మునియు; ఎఱుంగుదురు = తెలియగలరు; మీరు - మీరు = మీరు; కృష్ణుండు - కృష్ణుండు = కృష్ణుడు; దేవకీపుత్త్రుండగు - దేవకీ = దేవకి యొక్క; పుత్త్రుండు = కొడుకు; అగు = అయిన; మాతులేయుండని - మాతులేయుండు = మేనమామ కొడుకు / మేనబావ; అని = అని; తలంచి - తలంచి = భావించి; దూత - దూత = రాయబారి; సచివ - సచివ = మంత్రి; సారథి - సారథి = రథసారథి; బంధు - బంధు = చుట్టము; మిత్ర - మిత్ర = స్నేహితుడు అను; ప్రయోజనంబుల - ప్రయోజనంబుల = వివిధవిధములుగ; నియమింతురిన్నిటంగొఱంతలేదు - నియమింతురు = నియమించుచుంటిరి; ఇన్నిటన్ = ఇన్నిటివలన; కొఱంత = కొరత; లేదు = లేదు; రాగాదిశూన్యుండు - రాగ = రాగము (అనురాగ విద్వేషములు); ఆది = మొదలగునవి;

శూన్యుండున్ = లేనివాడును; నిరహంకారుండునద్వయుండు - నిరహంకారుండున్ = అహంకారము లేనివాడును; అద్వయుండున్ = ద్వంద్వములేనివాడును; సమదర్శనుండు - సమదర్శనుండున్ = సమస్తమును హెచ్చు తగ్గులు లేక చూచువాడును; సర్వాత్మకుండునయిన - సర్వాత్మకుండున్ = సర్వమునందు ఆత్మరూపమున యుండువాడును; అయిన = అయినట్టి; యీశ్వరునకు - ఈశ్వరున = ప్రభువు / కృష్ణున; కున్ = కు; నతోన్నతభావమతివైషమ్యంబులెక్కడివి - నత = తక్కువ; ఉన్నత = ఎక్కువ యను; భావ = భావము; మతి = బుద్ధి; వైషమ్యంబులు = విషమమైనవి / బేధములు; ఎక్కడివి = ఎక్కడవి; లేవు - లేవు = లేవు; అయిన - అయిన = అయినప్పటికిని; భక్తవత్సలుండుగావుననేకాంతభక్తులకు - భక్త = భక్తులయందు; వత్సలుండు = వాత్సల్యము గలవాడు; కావునన్ = అందుచేతను; ఏకాంత = ఏకాంతమను స్థితిని చేరిన ; భక్తులు = భక్తులు; కున్ = కు; సులభుండై - సులభుండు = సుఖముగా లభించువాడు; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును.

1-215-సీ. | అతిభక్తినెవ్వనియందుఁజిత్తముఁజేర్చి - అతి = ఎక్కువ; భక్తిన్ = భక్తితో; ఎవ్వని = ఎవని; అందున్ = అందు; చిత్తమున్ = మనసు; చేర్చి = నిలిపి; యెవ్వనినామమునూహించి - యెవ్వని = ఎవని; నామము = నామమును; ఊహించి = స్మరించి; పొగడి = స్తుతించి; కాయంబు - కాయంబున్ = శరీరమును; విడచుచుఁగామకర్మాదినిర్మూలనుండై - విడచుచున్ = విడిచిపెట్టుచు; కామ = కామము; కర్మ = కర్మము; ఆది = మొదలగునవి; నిర్మూలనుండు = వేళ్ళతో సహా పెకిలించ బడినవాడు; ఐ = అయ్యి; యోగి - యోగి = యోగి; ముక్తినొందునట్టి - ముక్తిన్ = ముక్తిని; ఒందున్ = పొందునో; అట్టి = అటువంటి; సర్వేశ్వరుండఖిలదేవోత్తంసుఁడెవ్వేళఁబ్రాణంబులేను - సర్వేశ్వరుండు = కృష్ణుడు {సర్వేశ్వర - సర్వమునకు ఈశ్వరుడు / కృష్ణుడు}; అఖిల దేవోత్తంసుఁడు = కృష్ణుడు {అఖిలదేవోత్తసుండు - సమస్త దేవతలలోను ఉన్నతుడు / కృష్ణుడు}; ఏ = ఏ; వేళన్ = సమయమున; ప్రాణంబులు = ప్రాణములను; ఏను = నేను; విడుతునందాఁకనిదె - విడుతున్ = వదులుతానో; అందాఁక = ఆసమయమునకు; ఇదె = ఇదిగో; మహాహర్షుఁడై - మహా = మిక్కిలి; హర్షుఁడు = ఆనందముతో ఉన్నవాడు; ఐ = అయ్యి; వికసితవదనారవిందుఁడై - వికసిత = వికసించిన; వదన = ముఖము అనే; అరవిందుఁడు = పద్మముగలవాడు; ఐ = అయ్యి; వచ్చె - వచ్చెన్ = వచ్చెను; నేఁడు = ఇవాళ;

1-215.1-తే. | నాల్గుభుజములుఁగమలాభనయనయుగమునొప్పఁగన్నులముంగటనున్నవాఁడు - నాల్గు = నాలుగు; భుజములున్ = భుజములును; కమల = కమలములు; అభ = వంటి; నయన = కళ్లు; యుగము = జంట; ఒప్పన్ = ఒప్పుచుండ; కన్నుల = కళ్ళ; ముంగటన్ = ముందర; ఉన్నవాడు = ఉన్నాడు; మానవేశ్వర - మానవేశ్వర = రాజా; నాభాగ్యమహిమఁజూడుమేమిసేసితినో - నా = నాయొక్క; భాగ్య = భాగ్యము యొక్క; మహిమన్ = గొప్పతనము; చూడుము = చూడుము; ఏమి = ఏమి; సేసితినో = చేసితినో; పుణ్యమితనిఁగూర్చి - పుణ్యము = పుణ్యము; ఇతనిన్ = ఇతని; గూర్చి = కోసము.

1-216-వ. | అని - అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; ధనంజయసంప్రాపితశరపంజరుండయిన - ధనంజయ = అర్జునిచేత; సంప్రాపిత = పొందజేయబడిన; శర = అమ్ముల; పంజరుండు = పంజరము కలవాడు; అయిన = అయినట్టి; కురుకుంజరుని - కురుకుంజరుని = భీష్ముని {కురుకుంజరుడు - కురువంశమున ఏనుగు (పెద్ద)

వాడు, భీష్ముడు}; వచనంబులాకర్ణించి - వచనంబులు = ఉపదేశములు; ఆకర్ణించి = ఆలకించి; మునులందఱు - మునులు = మునులు; అందఱున్ = అందరును; వినుచుండ - వినుచుండన్ = వింటూ వుండగా; ధర్మనందనుడు - ధర్మనందనుడు = ధర్మరాజు {ధర్మనందనుడు - యమధర్మరాజు పుత్రుడు / ధర్మరాజు}; మందాకినీనందనువలన - మందాకినీనందను = భీష్ముని {మందాకినీనందనుడు - గంగాదేవిపుత్రుడు, భీష్ముడు}; వలనన్ = నుండి; నరజాతిసాధారణంబులగు - నర = మానవ; జాతి = జాతియొక్క; సాధారణంబులు = సాధారణముగా వర్తించునవి; అగు = అయిన; ధర్మంబులును - ధర్మంబులును = ధర్మములును; వర్ణాశ్రమధర్మంబులును - వర్ణ = వర్ణములయొక్క {చాతుర్వర్ణములు - బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణములు }; ఆశ్రమ = ఆశ్రమములోని వారికి వర్తించు {చతురాశ్రమములు - బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాస ఆశ్రమములు}; ధర్మంబులును = ధర్మములును; రాగవైరాగ్యోపాధులతోఁగూడిన - రాగ = రాగము (ఆసక్తితము) {రాగవైరాగ్యోపాధులు - వేదాంతశాస్త్ర సాంకేతిక పదాలు}; వైరాగ్య = వైరాగ్యము (అనాసక్తితము); ఉపాధులు = ఉపాధి (ఆధారము) లు ; తోన్ = తో; కూడిన = కూడిన; ప్రవృత్తిధర్మంబులును - ప్రవృత్తి = ప్రవర్తనల; ధర్మంబులును = ధర్మములును; దానధర్మంబులును - దాన = దానము వలన; ధర్మంబులును = ధర్మములును; రాజధర్మంబులును - రాజ = రాజరికము వలన; ధర్మంబులును = ధర్మములును; స్త్రీధర్మంబులును - స్త్రీ = స్త్రీల వలన; ధర్మంబులును = ధర్మములును; శమదమాదికంబులును - శమ = శాంతి; దమ = ఇంద్రియ నిగ్రహము; ఆదికంబులును = మొదలగునవియును; హరితోషణంబులగు - హరి = హరికి; తోషణంబులు = సంతోషము కలిగించునవి; అగు = అయిన; ధర్మంబులును - ధర్మంబులును = ధర్మములును; ధర్మార్థకామమోక్షంబులును - ధర్మ = ధర్మమును; అర్థ = అర్థమును; కామ = కామమును; మోక్షంబులును = మోక్షములును; నానావిధోపాఖ్యానేతిహాసంబులును - నానా = అనేక; విధ = రకముల; ఉపాఖ్యాన = ఉపాఖ్యానములును; ఇతిహాసంబులును = ఇతిహాసములును; సంక్షేపవిస్తారరూపంబులనెఱింగెనంత - సంక్షేప = సంగ్రహముగను; విస్తార = వివరముగను అగు; రూపంబులన్ = రూపముల వలన; ఎఱింగెన్ = తెలుసుకొనెను; అంత = అంతట; రథికసహస్రంబులకుగమికాఁడైన - రథిక = రథికులు {రథికులు - రథముపై నుండి యుద్ధము చేయు వీరులు}; సహస్రంబులు = వేలమంది; కున్ = కి; గమికాఁడు = అధిపత్యము చేయగలవాడు / మొనగాడు; ఐన = అయినట్టి; భీష్ముండు - భీష్ముండు = భీష్ముడు; స్వచ్ఛందమరణులైన - స్వచ్ఛంద = స్వతంత్రమైన / తమకు ఇష్టము వచ్చినప్పుడే; మరణులు = మరణించు శక్తిగలవారు; ఐన = అయినట్టి; యోగీశ్వరులచేత - యోగి = యోగులలో; ఈశ్వరులు = శ్రేష్టులు; చేతన్ = చేత; వాంఛితంబగునుత్తరాయణంబుసనుదెంచిననదిదనకు - వాంఛితంబు = కోరదగినది; అగు = అయిన; ఉత్తరాయణంబు = ఉత్తరాయణము; సనుదెంచినన్ = వచ్చిన; అది = అది; తనకున్ = తనకు; మరణోచితకాలంబని - మరణ = మరణించుటకు; ఉచిత = తగిన; కాలంబు = కాలము; అని = అని; నిశ్చయించి - నిశ్చయించి = నిశ్చయించుకొని.

1-217-శా. | ఆలాపంబులు - ఆలాపంబులు = సంభాషణములు; మాని - మాని = మానివైచి; చిత్తము - చిత్తము = మనసును; మనీషాయత్తముంజేసి - మనీషా = ప్రజ్ఞకు; ఆయత్తమున్ = లొంగినదిగా; చేసి = చేసి; దృగ్జాలంబున్ - దృక్ = చూపుల; జాలంబున్ = సమూహమును / వలను; హరిమోముపైఁబఱపి - హరి = కృష్ణుని; మోము = ముఖము; పైన్ = మీద; పఱపి = నిలిపి ఉంచి; తత్కారుణ్యదృష్టిన్ - తత్ = అతని; కారుణ్య = దయతోకూడిన; దృష్టిన్

= దృష్టితో; వినిర్మూలీభూతశరవ్యధానిచయుఁడై - వినిర్మూలీ = పూర్తిగానిర్మూలనము; భూత = చేయబడిన; శర = అమ్ములవలన కలిగిన; వ్యధా = బాధల యొక్క; నిచయుఁడు = సమూహముగలవాడు; ఐ = అయ్యి; మోదించి - మోదించి = మిక్కిలి సంతోషము పొంది; భీష్ముండు - భీష్ముండు = భీష్ముడు; సంశీలంబొప్ప - సంశీలంబు = మంచి నడత; ఒప్పన్ = ఒప్పుచుండగ; నుతించెఁగల్మషగజశ్రేణీహరిన్ - నుతించెన్ = స్తుతించెను; కల్మష = పాపములనే; గజ = ఏనుగుల; శ్రేణీ = సమూహమును; హరిన్ = హరించువానిని / కృష్ణుని; శ్రీహరిన్ - శ్రీహరిన్ = శ్రీకృష్ణుని.

1-218-వ. | ఇట్లు - ఇట్లు = ఈ విధముగ; పీతాంబరధారియుఁజతుర్భుజుండు నాదిపూరుషుండు బరమేశ్వరుండు నగు - పీతాంబరధారియున్ = కృష్ణుడు {పీతాంబరధారి - పచ్చని వస్త్రములు ధరించువాడు, హరి}; చతుర్భుజుండున్ = కృష్ణుడు {చతుర్భుజుడు - నాలుగు చేతులవాడు, విష్ణువు}; ఆదిపూరుషుండున్ = కృష్ణుడు {ఆదిపురుషుడు - సృష్టికి ముందునుండి ఉన్నట్టి పురుషుడు, విష్ణువు}; పరమేశ్వరుండున్ = కృష్ణుడు {పరమేశ్వరుడు - సర్వమునకు పైనుండు ప్రభువు, హరి}; అగు = అయిన; హరియందు - హరి = కృష్ణుని {హరి - పాపములను హరించువాడు, విష్ణువు}; అందున్ = అందు; నిష్కాముండై - నిష్కాముండు = కోరికలులేనివాడు; ఐ = అయి; విశుద్ధంబగు - విశుద్ధంబు = మిక్కిలి శుద్ధమైనది; అగు = అయిన; ధ్యానవిశేషంబుచే - ధ్యాన = ధ్యానము యొక్క; విశేషంబు = విశిష్ఠత; చేన్ = చేత; నిరస్తదోషుఁడగుచు - నిరస్త = తొలగింపబడిన; దోషుండు = దోషములు గలవాడు; అగుచు = అవుతూ; ధారణావతియైన - ధారణావతి = ధారణకలిగినది; ఐన = అయిన; బుద్ధిని - బుద్ధిని = బుద్ధిని; సమర్పించి - సమర్పించి = లగ్నముచేసి; పరమానందంబునొంది - పరమ = పరమమైన; ఆనందంబునన్ = ఆనందస్థితిని; ఒంది = పొంది; ప్రకృతివలననైన - ప్రకృతి = ప్రకృతి; వలనన్ = సిద్ధము; ఐన = అయిన; సృష్టిపరంపరలఁబరిహరించు - సృష్టిపరంపరలన్ = పునర్జన్మములను; పరిహరించు = నివారించు; తలపున - తలపున = ఉద్దేశముతో; మందాకినీనందనుండిట్లనియె - మందాకినీనందనుండు = భీష్ముడు {మందాకినీనందనుడు - గంగాదేవిపుత్రుడు, భీష్ముడు}; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-219-మ. | త్రిజగన్మోహన - త్రి = మూడు; జగత్ = లోకములను; మోహన = మోహింప చేయగల; నీలకాంతిఁదనువుద్దీపింపఁబ్రాభాత - నీల = నీలమైన; కాంతిన్ = కాంతితో; తనువు = శరీరము; ఉద్దీపింపన్ = బాగాప్రకాశిస్తుండగ; ప్రాభాత = ఉదయ కాలపు; నీరజబంధుప్రభమైన - నీరజ = పద్మములకు; బంధు = బంధువు / సూర్యుని; ప్రభము = కాంతి కలది; ఐన = అయిన; చేలము = వస్త్రము; పయిన్ - పయిన్ = పైన; రంజిల్ల - రంజిల్లన్ = ఎర్రగా ప్రకాశిస్తుండగ; నీలాలక - నీల = నల్లని; అలక = ముంగురుల యొక్క; వ్రజసంయుక్తముఖారవిందమతిసేవ్యంబై - వ్రజ = సమూహముతో; సంయుక్త = కూడిన; ముఖ = మఖము అనే; అరవిందము = పద్మము; అతి = మిక్కిలి; సేవ్యంబు = సేవింపదగినది; ఐ = అయ్యి; విజృంభింప - విజృంభింపన్ = చెలరేగుతూ; మా = మా యొక్క; విజయుంజేరెడు - విజయున్ = అర్జునుని; చేరెడు = చేరియుండు; వన్నెలాఁడు - వన్నెలాఁడు = విలాసవంతుడు; మదినావేశించునెల్లప్పుడున్ - మదిన్ = మనస్సును; ఆవేశించున్ = ప్రవేశించును గాక; ఎల్లప్పుడున్ = ఎల్లప్పుడూ.

1-220-మ. | **హయరింఖాముఖధూళిధూసరపరిన్యస్తాలకోపేతమై** - హయ = గుర్రముల; రింఖా = గిట్టల; ముఖ = చివళ్ళ నుండి లేచు; ధూళి = దుమ్ము వలన; ధూసర = బూడిదవర్ణము; పరిన్యస్త = పైపూత గా ఉన్న; అలక = ముంగురులుతో; ఉపేతము = కూడినది; ఐ = అయి; **రయజాతశ్రమతోయబిందుయుతమై** - రయ = వేగమువలన; జాత = పుట్టినట్టి; శ్రమ = శ్రమచేత పట్టిన; తోయ = నీటి / చెమట; బిందు = బిందువులతో; యుతము = కూడినది; ఐ = అయ్యి; **రాజిల్లు** - రాజిల్లు = ఎర్రనైన; **నెమ్మోముతో** - నెఱ = నిండు; మోము = ముఖము; తోన్ = తో; **జయముంబార్థునకిచ్చువేడ్కనని** - జయమున్ = జయమును; పార్థున = అర్జునున; కున్ = కు; ఇచ్చు = ఇవ్వవలేననే; వేడ్కన్ = కోరికతో; అనిన్ = యుద్ధములో; **నాశస్త్రాహతింజాలనొచ్చియుఁబోరించు** - నా = నాయొక్క; శస్త్ర = శస్త్రముల; ఆహతిన్ = దెబ్బలవలన; చాలన్ = అధికముగ; నొచ్చియున్ = నొప్పిచెందియు; పోరించు = యుద్ధమును చేయించు; **మహానుభావు** - మహానుభావున్ = మహానుభావుని; **మదిలోఁజింతింతునశ్రాంతమున్** - మది = మనసు; లోన్ = లో; చింతింతున్ = స్మరింతును; అశ్రాంతమున్ = ఎల్లప్పుడూ.

1-221-మ. | **నరుమాటల్** - నరు = అర్జునుని; మాటల్ = మాటలను; **విని** - విని = విన్నవాడై; **నవ్వుతోనుభయసేనామధ్యమక్షోణిలోబరులీక్షింప** - నవ్వు = నవ్వు; తోన్ = తూ; ఉభయ = రెండు; సేనా = సేనల; మధ్యమ = మధ్యన ఉన్న; క్షోణి = ప్రదేశము; లోన్ = లో; పరులు = శత్రువులు; ఈక్షింపన్ = చూచుచుండగ; **రథంబునిల్పి** - రథంబున్ = రథమును; నిల్పి = నిలబెట్టి; **పరభూపాలావళింజూపుచుంబరభూపాయువులెల్లఁజూపులనశుంభత్కేళి** - పర = శత్రువులైన; భూపాల = రాజులయొక్క; ఆవళిన్ = సమూహమును; చూపుచున్ = చూపెడుతూ; పర = శత్రువులైన; భూప = రాజుల యొక్క; ఆయువులు = ప్రాణములు; ఎల్లన్ = అన్నిటిని; చూపులన = చూపులతోనే; శుంభత్ = మెరయుచున్న; కేళి = విలాసముతో; **వంచించునీ** - వంచించున్ = లాగికొను; ఈ = ఈ; **పరమేశుండు** - పరమేశుండు = పరమమైన ఈశుండు / హరి; **వెలుంగుచుండెడును** - వెలుంగుచు = ప్రకాశిస్తూ; ఉండెడును = ఉండుగాక; **హృత్పద్మాసనాసీనుఁడై** - హృత్ = హృదయమనే; పద్మ = పద్మమును; ఆసనా = ఆసనముగ; ఆసీనుఁడు = స్వీకరించినవాడు; ఐ = అయ్యి.

1-222-క. | **తనవారిఁజంపఁజాలక** - తన = తన యొక్క; వారిన్ = వారిని; చంపన్ = చంపుట; చాలక = చేయలేక; **వెనుకకుఁబోనిచ్చగించు** - వెనుకకున్ = వెనక్కి; పోన్ = వెళ్ళుటను; ఇచ్చగించు = కోరుతున్న; **విజయుని** - విజయుని = అర్జునుని; శంకన్ = సందేహమును; **ఘనయోగవిద్యఁబాపిన** - ఘన = గొప్ప; యోగ = యోగమును గూర్చిన; విద్యన్ = విద్యవలన; పాపిన = పోగొట్టిన; **మునివంద్యునిపాదభక్తి** - ముని = మునులచే; వంద్యుని = స్తుతింపబడువాని / కృష్ణుని; పాద = పాదముల మీది; భక్తి = భక్తి; **మొనయున్** - మొనయున్ = ఉద్భవించును గాక; **నాకున్** - నాకున్ = నాకు.

1-223-సీ. | **కుప్పించి** - కుప్పించి = దుమికి; **యెగసినఁగుండలంబులకాంతి** - యెగసినన్ = పరుగెడుతుండగ; కుండలంబుల = (చెవి) కుండలముల యొక్క; కాంతిన్ = కాంతి; **గగనభాగంబెల్లఁగప్పికొనఁగనుఱికినవోర్వక** - గగన = ఆకాశ; భాగంబు = భాగము; ఎల్లన్ = సమస్తము; కప్పికొనఁగన్ = నిండిపోగా; ఉఱికిన = దుముకిన; ఓర్వక = ఓర్చుకొనలేక; **యుదరంబులోనున్న** - ఉదరంబు = పొట్ట; లోన్ = లోపల; ఉన్న = ఉన్నట్టి; **జగముల** - జగముల =

జగత్తుల; **ప్రేఁగున** - ప్రేఁగున = వడి వలన; **జగతిగదలఁజక్రంబుఁజేపట్టి** - జగతి = భూమి; కదలన్ = కదలగా; చక్రంబున్ = చక్రమును; చేన్ = చేత; పట్టి = పట్టి; **చనుదెంచు** - చనుదెంచు = వచ్చుచున్న; **రయమునఁబైనున్న** - రయమునన్ = వేగమువలన; పైన = పైన; ఉన్న = ఉన్నట్టి; **పచ్చనిపటము** - పచ్చని = పచ్చని; పటము = బట్ట; **జాఱ** - జాఱన్ = జారగ; **నమ్మితి** - నమ్మితిన్ = నమ్ముకొంటిన; **నాలావు** - నా = నాయొక్క; లావున్ = పరువును; **నగుఁబాటుసేయక** - నగుఁబాటు = నవ్వులపాలు; సేయకన్ = చేయకుము; **మన్నింపుమని** - మన్నింపుము = మన్నించుము; అని = అని; **క్రీడి** - క్రీడి = అర్జునుడు; **మరలఁదిగువఁగరికి** - మరలన్ = వెనుకకు; దిగువన్ = లాగుచుండగా; కరి = ఏనుగు; కి = కొరకు;

1-223.1-తే. | **లంఘించు** - లంఘించు = దూకు; **సింహంబుకరణి** - సింహంబు = సింహము; కరణి = వలె; **మెఱసి** - మెఱసి = ప్రకాశించుచు; **నేఁడు** - నేఁడు = ఈవేళ; **భీష్మునిఁజంపుదు** - భీష్మునిన్ = భీష్ముని; చంపుదున్ = సంహరించెదను; **నిన్నుఁగాతు** - నిన్నున్ = నిన్ను; కాతు = కాపాడుదును; **విడువుమర్జున** - విడువుము = వదులు; అర్జున = అర్జునా; **యనుచు** - అనుచున్ = అనుచూ; **మద్విశిఖవృష్టిఁదెరలి** - మత్ = నాయొక్క; విశిఖ = బాణముల; వృష్టిన్ = వానను; తెరలి = తప్పించుకొని; **చనుదెంచు** - చనుదెంచు = వచ్చు; **దేవుండు** - దేవుండు = దేవుడు; **దిక్కు** - దిక్కు = శరణమగుగాక; **నాకు** - నాకు = నాకు.

1-224-మ. | **తనకున్** - తన = తన; కున్ = కు; **భృత్యుఁడు** - భృత్యుఁడు = సేవకుడు; **వీనిఁగాఁచుట** - వీనిన్ = ఇతనిని; కాఁచుట = కాపాడుట; **మహాధర్మంబువొమ్మంచునర్జునసారథ్యము** - మహా = ముఖ్యమైన; ధర్మంబు = ధర్మము; ఒమ్ము = వొమ్ము; అంచున్ = అనుచు; అర్జున = అర్జునుని; సారథ్యము = రథసారథ్యము; **పూని** - పూని = చేపట్టి; **పగ్గములు** - పగ్గములు = పగ్గములను; **చేఁజోద్యంబుగాఁబట్టుచున్** - చేన్ = చేతితో; చోద్యంబుగాన్ = ఆశ్చర్యకరముగ; బట్టుచున్ = పట్టుకొని; **మునికోలన్** - మునికోలన్ = ములుగర్రను; **వడిఁబూని** - వడిన్ = త్రిప్పు వేగమును; పూని = కూడి ఉండి; **ఘోటకములన్** - ఘోటకములన్ = గుర్రములను; **మోదించి** - మోదించి = అలవోకగ కొడుతో; తాడించుచున్ = తాడించుచున్; **జనులన్** - జనులన్ = ప్రజలను; **మోహమునొందఁజేయు** - మోహము = మోహము; ఒందన్ = పొంద; చేయు = చేయుచున్న; **పరమోహాత్సాహుంబ్రశంసించెదన్** - పరమ = మిక్కిలి; ఉత్సాహున్ = ఉత్సాహముగలవానిని; ప్రశంసించెదన్ = స్తోత్రము చేసెదను.

1-225-క. | **పలుకుల** - పలుకులన్ = పలుకులతోను; **నగవుల** - నగవులన్ = చిరునవ్వులతోను; **నడపులనలుకలనవలోకనములనాభీరవధూకులములు** - నడపులన్ = ప్రవర్తనలలోను; అలుకలన్ = అలుకలుతోను; అవలోకనములన్ = చూపులతోను; ఆభీర = గోపికా; వధూ = స్త్రీ; కులముల = సమూహముల; **మనముల** - మనముల = మనసులలోని; తాలిమి = ఓర్పుల; **కొలుకులు** - కొలుకులు = బిగువులు; **వదలించు** - వదలించు = సడలించు; **ఘనునిఁగొలిచెద** - ఘనునిన్ = గొప్పవానిని; కొలిచెదన్ = పూజించెదను; **మదిలోన్** - మది = మనస్సు; లోన్ = లోపల.

1-226-ఆ. | మునులు - మునులు = మునులు; నృపులుఁజూడ - నృపులు = రాజులు; చూడ = చూస్తుండగ; మును - మును = పూర్వము; ధర్మజుని - ధర్మజుని = ధర్మరాజు యొక్క {ధర్మజుడు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; సభామందిరమున - సభా = సభదీర్పు; మందిరమున = భవనములో; యాగమండపమునఁజిత్రమహిమతోడఁజెలువొందు - యాగ = యజ్ఞముచేయు; మండపమునన్ = మండపములో; చిత్ర = చిత్రమైన; మహిమ = ప్రాభవము; తోడన్ = తో; చెలువొందు = అందాలొలికించు; జగదాదిదేవుఁడమరు - జగత్ = విశ్వమునకు; ఆది = మూలపు; దేవుఁడు = దేవుడు; అమరున్ = కుదురుకొనుగాక; నాదు - నాదు = నా యొక్క; దృష్టియందు - దృష్టి = చూపుల; అందున్ = లోపల.

1-227-మ. | ఒక - ఒక = ఒకే; సూర్యుండు - సూర్యుండు = సూర్యుడు; సమస్తజీవులకుఁదానొక్కొక్కఁడై తోఁచుపోలికనే - సమస్త = సమస్తమైన; జీవులు = జీవులు; కున్ = కును; తాన్ = తను; ఒక్కొక్కఁడు = ఒక్కొక్కడుగా; ఐ = అయ్యి; తోఁచు = కనిపించు; పోలికన్ = విధముగ; ఏ = ఏ; దేవుండు - దేవుండు = దేవుడు; సర్వకాలము - సర్వ = సమస్తమైన; కాలము = కాలమునందు; మహాలీలన్ - మహా = గొప్ప; లీలన్ = లీలతో; నిజోత్పన్నజన్య - నిజ = తననుండి; ఉత్పన్న = జనించిన; జన్య = జీవుల; కదంబంబుల - కదంబంబుల = సమూహముల; హృత్సరోరుహములన్ - హృత్ = హృదయ; సరోరుహములన్ = పద్మములలోను {సరోరుహము - సరసున పుట్టునది, పద్మము}; నానావిధానూన - నానావిధ = అనేక రకములైన; అనూన = గొప్పవియైన; రూపకుఁడై - రూపకుఁడు = రూపముకలవాడు; ఐ = అయ్యి; యొప్పుచునుండునట్టి - ఒప్పుచు = ఒప్పుతు; ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; హరినేఁబ్రార్థింతు - హరిన్ = హరిని {హరి - సంగ్రాతములను హరించువాడు , విష్ణువు}; నేన్ = నేను; శుద్ధుండనై - ప్రార్థింతు = పూజింతు; శుద్ధుండను = పరిశుద్ధుడను; ఐ = అయ్యి.

1-228-వ. | అని - అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; మనోవాగ్దర్శనంబులంబరమాత్ముండగు - మనస్ = మనసులోను; వాక్ = మాటలలోను; దర్శనంబులన్ = దర్శనములలోను; పరమ = పరమమైన; ఆత్ముండు = ఆత్మగలవాడు; అగు = అయిన; కృష్ణుని - కృష్ణుని = కృష్ణుని {కృష్ణుడు - నల్లని వాడు }; హృదయంబున - హృదయంబున = మనసులో; నిలిపికొని - నిలిపికొని = స్థిరపరచుకొని; నిశ్వాసంబులు - నిశ్వాసంబులు = ఊపిరితీసుకొనుట; మాని - మాని = మానివేసి; నిరుపాధికంబయిన - నిరుపాధికంబు = హేతువుకు అతీతమగునది; అయిన = అయినట్టి; వాసుదేవబ్రహ్మంబునందుంగలసిన - వాసుదేవ = ఆత్మలలో వసించే దైవమైన; బ్రహ్మంబు = బ్రహ్మ / వాసుదేవ బ్రహ్మ; అందున్ = లో; కలసిన = కలసిపోయిన; భీష్మునింజూచి - భీష్మునిన్ = భీష్ముని; చూచి = చూసి; సర్వజనులు - సర్వ = సమస్త; జనులు = ప్రజానీకము; దివసావసానంబున - దివస = దినమునకు; అవసానంబున = అంతమున / సాయం సంధ్యలో; విహంగంబులూరకయుండు - విహంగంబులు = పక్షులు; ఊరక = నిశ్శబ్దముగ; ఉండు = ఉండే; తెఱంగుననుండిరి - తెఱంగునన్ = విధమున; ఉండిరి = ఉన్నారు; దేవమానవవాదితంబులై - దేవ = దేవతలచే; మానవ = మానవులచే; వాదితంబులు = మ్రోగింపబడుచున్నవి; ఐ = అయిన; దుందుభి = దుందుభుల; నినాదంబులు - నినాదంబులు = శబ్దములు; మొరసె - మొరసెన్ = మ్రోగెను వి; మృతుండయిన - మృతుండు = చనిపోయినవాడు; అయిన = అయినట్టి; భీష్మునికి - భీష్ముని = భీష్ముని; కిన్ = కి;

ధర్మజుండు - ధర్మజుండు = ధర్మరాజు {ధర్మజుడు - యమధర్మరాజు పుత్రుడు , ధర్మరాజు}; పరలోకక్రియలుసేయించి - పరలోకక్రియలు = శ్రాద్ధకర్మలు {పరలోకక్రియలు - పరలోకగతులకై చేయు దహనాది కర్మలు}; చేయించి = చేయించి; ముహూర్తమాత్రంబు - ముహూర్త = ముహూర్త; మాత్రంబు = కాలము; దుఃఖితుండయ్యెనంతనచ్చటి - దుఃఖితుండు = దుఃఖించినవాడు; అయ్యెన్ = అయ్యెను; అంతన్ = అంతట; అచ్చటి = అక్కడ ఉన్న; మునులు - మునులు = మునులు; కృష్ణునిఁ - కృష్ణునిన్ = హరిని; తమ - తమ = తమయొక్క; హృదయంబుల - హృదయంబులన్ = హృదయములలో; నిలిపికొని - నిలిపికొని = స్థిరపరచుకొని; సంతుష్టాంతరంగులగుచుందదీయ - సంతుష్ట = సంతృప్తిచెందిన; అంతరంగులు = అంతరంగముగలవారు; అగుచున్ = అవుతూ; తదీయ = అతనియొక్క; దివ్యావతారనామంబులచే - దివ్య = దివ్యమైన; అవతార = అవతారములను; నామంబులు = నామములు; చేన్ = చేత; స్తుతియించి - స్తుతియించి = ప్రార్థించి; స్వాశ్రమంబులకుంజనిరి - స్వ = తమయొక్క; ఆశ్రమంబులు = ఆశ్రమములు; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; పిదపన్ = ఆతరువాత; పిదపనయ్యుధిష్ఠిరుండు - ఆ = ఆ; యుధిష్ఠిరుండు = ధర్మరాజు; కృష్ణసహితుండై - కృష్ణ = కృష్ణునితో; సహితుండు = కూడుకొన్నవాడు; ఐ = అయ్యి; గజపురంబునకుంజని - గజపురంబున్ = హస్తినాపురము; కున్ = నకు; చని = వెళ్ళి; గాంధారీసమేతుండయిన - గాంధారీ = గాంధారితో; సమేతుండు = కూడినవాడు; అయిన = అయినట్టి; ధృతరాష్ట్రునొడంబఱచి - ధృతరాష్ట్రున్ = ధృతరాష్ట్రుని; ఒడంబఱచి = ఒప్పించి; తత్సమ్మతంబున - తత్ = అతని; సమ్మతంబునన్ = ఒప్పుకోలుతో; వాసుదేవానుమోదితుండై - వాసుదేవ = వసుదేవసుతుని / కృష్ణుని; అనుమోదితుండు = అనుమతిపొందినవాడు; ఐ = అయ్యి; పితృపైతామహంబైన - పితృ = తండ్రి నుండి వచ్చినదియు ; పైతామహంబు = వంశపారంపర్యము {పైతామహము-తాతలకు సంబంధించినది - అనువంశకము}; ఐన = అయినట్టి; రాజ్యంబుఁగైకొని - రాజ్యంబున్ = రాజ్యమును; కైకొని = స్వీకరించి; ధర్మమార్గంబునఁబ్రజాపాలనంబుసేయుచుండెనని - ధర్మ = ధర్మబద్ధమైన; మార్గంబునన్ = విధముగ; ప్రజా = ప్రజలను; పాలనంబు = పరిపాలనము; సేయుచుండెన్ = చేయుచుండెను; అని = అని; చెప్పిన - చెప్పిన = చెప్పగా; విని - విని = ఆలకించి; సూతునకు - సూతున = సూతున; కున్ = కు; శౌనకుండిట్లనియె - శౌనకుండు = శౌనకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-229-ఆ. | ధనములపహరించి - ధనములు = ధనములను; అపహరించి = దొంగిలించి; తనతోడఁజెనకెడునాతతాయిజనులనని - తన = తన; తోడన్ = మీద; చెనకెడు = గొడవచేయువారు; ఆతతాయి = హత్యలు చేయువారైన; జనులన్ = మానవులను; అనిన్ = యుద్ధములో; వధించి = సంహరించి; బంధుమరణదుఃఖభరమున - బంధు = బంధువుల; మరణ = మరణమువలన కలిగెడు; దుఃఖ = బాధ యొక్క; భరమున = భారముతో; ధర్మజుఁడెట్లు - ధర్మజుఁడు = ధర్మరాజు; ఎట్లు = ఏవిధముగ; రాజ్యలక్ష్మినిచ్చగించె - రాజ్యలక్ష్మిన్ = రాజ్యమును; ఇచ్చగించె = అంగీకరించెను.

1-230-వ. | అనిన - అనిన = అనగా; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-231-క. | **కురుసంతతికిఁబరీక్షిన్నరవరునంకురముసేసి** - కురు = కురువంశపు; సంతతి = వారసత్వము; కిన్ = నకు; పరీక్షిత్ = పరీక్షిత; నరవరు = మహారాజును; అంకురము = వంశాకురముగ; చేసి = చేసి; **నారాయణుఁడీ** - నారాయణుఁడు = కృష్ణుడు; ఈ = ఈ; **ధరణీరాజ్యమునకు** - ధరణీ = భూ; రాజ్యమున్ = మండలము; కున్ = నకు; **నీశ్వరుఁగా** - ఈశ్వరుఁగాన్ = అధిపతిగా; **ధర్మజుని** - ధర్మజుని = ధర్మరాజుని; **నిలిపి** - నిలిపి = నియమించి; **సంతోషించెన్** - సంతోషించెన్ = సంతోషించెను.

1-232-వ. | **ఇట్లు** - ఇట్లు = ఈ విధముగ; **జగంబు** - జగంబు = ప్రపంచము; **పరమేశ్వరాధీనంబుగాని** - పరమేశ్వర = పరమమైన ఈశ్వరునికి / హరికి; ఆధీనంబు = లోబడి ఉండునది; కాని = కాని; **స్వతంత్రంబుగాదనునది** - స్వతంత్రంబు = స్వంతముగా నియత్రించుకొనగలది; కాదు = కాదు; అనునది = అన్నది; **మొదలగు** - మొదలగు = మొదలగు; **భీష్మునివచనంబులంగృష్ణునిసంభాషణంబులం** - భీష్ముని = భీష్ముని; వచనంబులన్ = ఉపదేశములవలనను; కృష్ణుని = కృష్ణుని; సంభాషణంబులన్ = ఉపదేశములవలనను; **ధర్మనందనుండు** - ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుండు- యమధర్మరాజు కొడుకు, ధర్మరాజు}; **ప్రవర్ధమానవిజ్ఞానుండును** - ప్రవర్ధమాన = పెరుగుచున్న; విజ్ఞానుండును = విజ్ఞానము కలవాడును; **నివర్తితశంకాకళంకుండునునై** - నివర్తిత = నివృత్తి చేయబడిన; శంక = అనుమానము అను; కళంకుండును = మచ్చకలవాడును; ఐ = అయ్యి; **నారాయణాశ్రయుండైన** - నారాయణ = హరి {నారాయముడు - నారములందు వసించు వానిని, హరి}; ఆశ్రయుండు = ఆశ్రయించినవాడు; ఐన = అయిన; **యింద్రుండునుంబోలెఁజతుస్సాగరవేలాలంకృతంబగు** - ఇంద్రుండునున్ = ఇంద్రుడును; పోలెన్ = వలె; చతుస్ = నాలుగు; సాగర = సముద్రములు; వేల = సరిహద్దులుగా; అలంకృతంబు = అలంకరింపబడినది; అగు = అయినట్టి; **వసుంధరామండలంబు** - వసుంధర = భూ; మండలంబు = మండలమును; సహోదర = సోదరుల యొక్క; **సహాయుండై యేలుచుండె** - సహాయుండు = సహాయము కలవాడు; ఐ = అయ్యి; ఏలుచుండెన్ = పరిపాలించుచుండెను.

1-233-సీ. | **సంపూర్ణవృష్టిఁబర్జన్యుండుగురియించునిల** - సంపూర్ణ = సంపూర్ణమైన; వృష్టిన్ = వర్షమును; పర్జన్యుండు = మేఘుడు {పర్జన్యుడు - ఉరిమెడువాడు , మేఘుడు}; కురియించు = కురిపించును; ఇల = భూమి; **యెల్లఁగోర్కులనీనుచుండు** - ఎల్లన్ = సమస్తమైన; కోర్కులన్ = కోరికలను; ఈనుచుండున్ = పుట్టించును; **గోవులు** - గోవులు = ఆవులు; **వర్షించు** - వర్షించున్ = ఎక్కువగా ఇచ్చును; **ఘోషభూములఁబాలు** - ఘోషభూములన్ = గొల్లపల్లెలలో; పాలు = పాలు; **ఫలవంతములు** - ఫల = ఫలములతో; వంతములున్ = నిండి ఉండును; **లతాపాదపములు** - లతా = తీగలు; పాదపములు = చెట్లు; **పండు** - పండు = పండును; **సస్యములుదప్పక** - సస్యములున్ = ధాన్యములు; తప్పక = తప్పకుండగ; **ఋతువులనెల్ల** - ఋతువులన్ = ఋతువులలో; ఎల్లన్ = సమస్తమును; **ధర్మమెల్లెడలనుదనరి** - ధర్మము = ధర్మవర్తనము; ఎల్ల = సమస్త; ఎడలను = స్థలములందును; తనరి = విస్తరించి; **యుండు** - ఉండున్ = ఉండును; **దైవభూతాత్మతంత్రములగు** - దైవ = దేవతలు; భూత = భూతములు; ఆత్మ = ఆత్మలు; తంత్రములు = హేతు భూతములు; అగు = అయినట్టి; **రోగాది** - రోగ = రోగములు; ఆది = మొదలగు; **భయములుసెందవు** - భయములు = భయములు; చెందవు = కలుగవు;

ప్రజలకెందుగురుకులోత్తముండుగుంతీతనూజుండు - ప్రజలు = లోకులు; కున్ = కు; ఎందున్ = ఎక్కడాకూడ; కురు = కురు; కుల = వంశములో; ఉత్తముండు = ఉత్తముడు; కుంతీ = కుంతియొక్క; తనూజుండు = పుత్రుడు;

1-233.1-ఆ. | దానమానఘనుఁడు - దాన = దానమునందును; మాన = మానమునందును; ఘనుఁడు = గొప్పవాడు; ధర్మజుండు = ధర్మరాజు; సత్యవాక్యధనుఁడు - సత్య = సత్యమైన; వాక్య = వాక్కు; ధనుఁడు = ధనముగాగలవాడు; సకలమహీరాజ్యవిభవభాజియయినవేళయందు - సకల = సమస్త; మహీ = భూమియందలి; రాజ్య = రాజ్యములలోను; విభవ = (తన) వైభవము ; భాజి = భజింపబడువాడు; అయిన = అయినట్టి; వేళ = సమయము; అందున్ = లో;

1-234-వ. | అంతఁగృష్ణుండు - అంతన్ = అంతట; కృష్ణుండు = కృష్ణుడు; చుట్టాలకు - చుట్టాలు = బంధువులు; కున్ = కు; శోకంబులేకుండంజేయుకొఱకును - శోకంబు = బాధ; లేకుండన్ = లేకుండగ; చేయు = చేయుట; కొఱకును = కోసమును; సుభద్రకుఁబ్రియంబుసేయుటకును - సుభద్ర = సుభద్ర; కున్ = కు; ప్రియంబు = సంతోషము; చేయుట = కలుగ చేయుట; కును = కును; గజపురంబునంగొన్ని - గజపురంబునన్ = హస్తినాపురములో; కొన్ని = కొన్ని; నెలలుండి - నెలలు = నెలలు; ఉండి = ఆగి ఉండి; ద్వారకానగరంబునకుంబ్రయాణంబుసేయందలంచి - ద్వారకా = ద్వారక అను; నగరంబున్ = నగరము; కున్ = నకు; ప్రయాణంబు = ప్రయాణము; చేయన్ = చేయ వలెనని; తలంచి = అనుకొని; ధర్మనందనునకుంగృతాభివందనుండగుచునతనిచేనాలింగితుండై - ధర్మ = యమధర్మరాజు; నందను = పుత్రుడు / ధర్మరాజు; కున్ = కు; కృత = చేసిన; అభివందనుండు = నమస్కారము కలవాడు; అగుచున్ = అవుతూ; అతని = అతని; చేన్ = చేత; ఆలింగితుండు = కౌగలింపబడినవాడు; ఐ = అయ్యి; యామంత్రణంబువడసి - ఆమంత్రణంబు = అనుమతి; వడసి = పొంది; కొందఱుదనకు - కొందఱు = కొందరు; తన = తన; కున్ = కు; నమస్కరించినంగౌఁగలించుకొని - నమస్కరించినన్ = నమస్కారముచేసిన; కౌఁగలించుకొని = ఆలింగనము చేసికొని; కొందఱుదనుంగౌఁగిలింపనానందించుచు - కొందఱు = కొందరు; తనున్ = తనను; కౌఁగిలింపన్ = ఆలింగనముచేయగ; ఆనందించుచున్ = సంతోషించుచు; రథారోహణంబుసేయునవసరంబున - రథ = రథమును; ఆరోహణంబున్ = ఎక్కుట; చేయు = చేయుచున్న; అవసరంబునన్ = సమయమున; సుభద్రయుద్రౌపదియుఁగుంతియునుత్తరయు - సుభద్రయున్ = సుభద్ర; ద్రౌపదియున్ = ద్రౌపది; కుంతియున్ = కుంతి; ఉత్తరయున్ = ఉత్తర; గాంధారియు - గాంధారియున్ = గాంధారి; ధృతరాష్ట్రుండును - ధృతరాష్ట్రుండును = ధృతరాష్ట్రుడును; విదురుండును - విదురుండును = విదురుడును; యుధిష్ఠిరుండును - యుధిష్ఠిరుండును = యుధిష్ఠరుడును; యుయుత్సుండునుగృపాచార్యుండును - యుయుత్సుండును = యుయుత్సుడును; కృపాచార్యుండును = కృపాచార్యుడును; నకులసహదేవులును - నకుల = నకులుడును; సహదేవులును = సహదేవుడును; వృకోదరుండును - వృకోదరుండును = భీముడును {వృకోదరుడు - వృకము వంటి పొట్ట న్నవాడు, భీముడు}; ధౌమ్యుండును - ధౌమ్యుండును = ధౌమ్యుడును; సత్సంగంబువలన - సత్ = మంచివారితో; సంగంబు = కలిసి ఉండుట; వలనన్ = వలన; ముక్తదుస్సంగుండగు - ముక్త = వదలిన; దుర్ = చెడ్డవారిని; సంగుండు = కలిసి ఉండు వాడు; అగు = ఐన; బుధుండు - బుధుండు = జ్ఞాని; సకృత్కాలసంకీర్త్యమానంబై - సకృత్కాల = ఎప్పుడైనా ఒకసారి;

సంకీర్త్యమానంబు = స్తుతింపబడినది; ఐ = అయినను; రుచికరంబగునెవ్వని - రుచికరంబు = రుచించునది; అగున్ = అగునదై; ఎవ్వని = ఎవని యొక్క; యశంబునాకర్ణించి - యశంబు = కీర్తిని; ఆకర్ణించి = విని; విడువనోపండట్టి - విడువనోపండు = వదిలిపెట్టలేడో; అట్టి = అటువంటి; హరితోడి - హరి = కృష్ణుని; తోడి = తోని; వియోగంబు - వియోగంబున్ = దూరమగుటను / విరహము; సహింపక - సహింపక = ఓర్చుకొనలేక; దర్శనస్పర్శనాలాపశయనాసనభోజనంబులవలన - దర్శన = కనిపించుట; స్పర్శన = తాకుట; ఆలాప = కలిసి మాట్లాడుట; శయన = కలిసి పండుకొనుట; ఆసన = కలిసి కూర్చుండుట; భోజనంబుల = కలిసి తినుటలు; వలనన్ = వలన; నిమిషమాత్రంబును - నిమిష = నిమిషము; మాత్రంబును = మాత్రపు సమయమైన; హరికినెడలేనివారలైన - హరి = హరి; కిన్ = కి; ఎడ = దూరముగా; లేని = ఉండలేని; వారలు = వారు; ఐన = అయిన; పాండవులంగూడికొని - పాండవులన్ = పాండురాజు పుత్రులను; కూడికొని = కలిసి ఉంటూ; హరి - హరి = హరి; మరలవలయునని - మరల = వెనుకకు వచ్చుట; వలయునని = చేయవలెనని; కోరుచు - కోరుచున్ = కోరుతూ; హరి - హరి = హరి; చనిన - చనిన = వెళ్ళిన; మార్గంబుసూచుచు - మార్గంబున్ = దారిని; సూచుచున్ = చూస్తూ; హరివిన్యస్తచిత్తులయి - హరి = హరి యందు; విన్యస్త = ఉంచబడిన; చిత్తులు = చిత్తము కలవారు; అయి = అయ్యి; లోచనంబుల - లోచనంబులన్ = కన్నులనుండి; బాష్పంబులొలుకనంత - బాష్పంబులు = కన్నీరు; ఒలుకన్ = కారుచుండగా; అంతన్ = అక్కడే; నిలువంబడిరయ్యవసరంబున - నిలువంబడిరి = నిలుచుండిరి; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమున.

1-235-సీ. | కనకసౌధములపైఁగౌరవకాంతలుగుసుమవర్షంబులుగోరి - కనక = బంగారు; సౌధములన్ = మేడల; పైన్ = మీదనున్న; కౌరవ = కౌరవ వంశపు; కాంతలు = స్త్రీలు; కుసుమ = పూల; వర్షంబులు = వానలు; కోరి = ఇష్టముతో; కురియ - కురియన్ = కురిపించగ; మౌక్తికదామసమంచితధవళాతపత్త్రంబు - మౌక్తిక = ముత్యాల; దామ = దండలు; సమంచిత = అలంకరింపబడిన; ధవళ = తెల్లని; అతపత్త్రంబు = గొడుగు; విజయుండు - విజయుండు = అర్జునుడు; పట్టుచుండనుద్ధవసాత్యకులుత్సాహవంతులై - పట్టుచుండన్ = పట్టుతుండగ; ఉద్ధవ = ఉద్ధవుడు; సాత్యకులు = సాత్యకియు; ఉత్సాహవంతులు = ఉత్సాహముకలవారు; ఐ = అయ్యి; రత్నభూషితచామరములు - రత్న = రత్నములతో; భూషిత = అలంకరింపబడిన; చామరములు = చామరములు; వీవ = వీస్తుండగా; గగనాంతరాళంబుగప్పి - గగన = ఆకాశముయొక్క; అంతరాళంబున్ = లోపలంతా; కప్పి = నిండిన; కాహళభేరిపటహశంఖాదిశబ్దములు - కాహళ = బాకాలు; భేరి = భేరీవాద్యాలు; పటహ = పెద్దడోలు / రాండోలు; శంఖ = శంఖములు; ఆది = మొదలగువాని; శబ్దములు = శబ్దములు; మొరయ = చెలరేగు చుండగ;

1-235.1-ఆ. | సకలవిప్రజనులు - సకల = సమస్త; విప్ర = బ్రాహ్మణ; జనులు = ప్రజలు; సగుణనిర్గుణరూప - సగుణ = సగుణ; నిర్గుణ = నిర్గుణ; రూప = రూపములలో; భద్రభాషణములు - భద్ర = శుభమైన; భాషణములు = సంభాషణలు; పలుకుచుండ - పలుకుచు = పలుకుతూ; ఉండ = ఉండగా; భువనమోహనుండు పుండరీకాక్షుండు - భువన = లోకమును; మోహనుండు = మోహింపజేయువాడు; పుండరీకాక్షుండు = కృష్ణుడు {పుండరీకాక్షుడు -

పద్మముల వంటి కన్నులవాడు / కృష్ణుడు}; పుణ్యరాశి - పుణ్యరాశి = పుణ్యముల కుప్ప / కృష్ణుడు; హస్తిపురము - హస్తిపురము = హస్తినాపురము నుండి; వెడలె - వెడలె = బయలుదేరెను.

1-236-వ. | తత్సమయంబుననంబౌరసుందరులు - తత్ = ఆ; సమయంబునన్ = సమయములో; పౌర = నగరమందలి; సుందరులు = స్త్రీలు; ప్రాసాదశిఖరభాగంబుల - ప్రాసాద = మేడల; శిఖర = చివరి / డాబాలపై; భాగంబులన్ = భాగములందు; నిలిచి = నిలువబడి; గోపాలసుందరుని - గోపాలసుందరుని = గోపాలురలో సుందరుని / కృష్ణుని; సందర్శించి - సందర్శించి = చూసి; వర్గంబులై - వర్గంబులు = వరుసలు తీరినవారు; ఐ = అయ్యి; మార్గంబుల - మార్గంబుల = వీధులకు; రెండుదెసలఁగరారవిందంబులుసాచి - రెండు దెసలన్ = రెండుపక్కల; కర = చేతులు అనే; అరవిందంబులు = పద్మములు; సాచి = చాచి; యొండొరులకుంజూపుచుందమలోనందొల్లి - ఒండొరుల = ఒకరింకొకరు; కున్ = కి; చూపుచున్ = చూపుకొనుచూ; తమలోనన్ = తమలోతాము; తొల్లి = పూర్వము; గుణంబులంగూడక - గుణంబులన్ = గుణములు {త్రిగుణములు - సత్త్వ, రజస్, తమస్}; కూడక = కలిగి ఉండక; జీవులు - జీవులు = సర్వ జనులు; లీనరూపంబులై - లీన = పరబ్రహ్మలో లీనమైన; రూపంబులు = రూపములగలవి; ఐ = అయ్యి; యుండంబ్రపంచంబుబ్రవర్తింపని - ఉండన్ = ఉండగా; ప్రపంచంబు = ప్రపంచము; ప్రవర్తింపని = నడచుట ఉండని; సమయంబుననొంటి - సమయంబున = సమయములో; ఒంటిన్ = ఒంటరిగా; దీపించు - దీపించు = ప్రకాశించు; పురాణపురుషుండితండనువారును - పురాణ = పురాతనమైన; పురుషుండు = పురుషుడు; ఇతండు = ఇతడు; అను = అనెడి; వారును = వారును; జీవులకు - జీవులు = మానవులు; కున్ = కు; బ్రహ్మత్వంబుగలుగ - బ్రహ్మత్వంబు = బ్రహ్మత్త్వము; కలుగ = కలుగగ; లయంబు - లయంబు = లయము {లయము - జీవాత్మ బ్రహ్మత్మలో లయించుట}; సిద్ధించుట = సిద్ధించుట; యెట్లనువారును - ఎట్లు = ఏవిధముగ సాధ్యము; అను = అనెడి; వారును = వారును; జీవనోపాధిభూతంబులయిన - జీవన = జీవనమునకు; ఉపాధి = ఆధార; భూతంబులు = భూతములు; అయిన = అయినట్టి; సత్త్వాదిశక్తుల - సత్త్వ = సత్త్వము; ఆది = మొదలగు; శక్తుల = శక్తుల; లయంబు - లయంబు = లయము; జీవుల - జీవుల = జీవుల; లయంబనువారునుగ్రమ్మఱ - లయంబు = లయము; అను = అనెడి; వారును = వారును; క్రమ్మఱ = మరల; సృష్టికర్తయైన - సృష్టి = సృష్టిని; కర్త = చేయువాడు; ఐన = అయినట్టి; యప్పరమేశ్వరుండు - ఆ = ఆ; పరమేశ్వరుండు = పరమమైన ఈశ్వరుడు; నిజవీర్యప్రేరితయై - నిజ = తనయొక్క; వీర్య = వీరత్వమువలన; ప్రేరిత = ప్రేరింపబడినది; ఐ = అయ్యి; నిజాంశభూతంబులైన - నిజ = తన; అంశ = అంశతో; భూతంబులు = కూడినవి; ఐన = అయినట్టి; జీవులకు - జీవులు = జీవులు; కున్ = కు; మోహిని - మోహిని = మోహింపజేయునది; యగుచు - అగుచున్ = అవుతూ; సృష్టిసేయ - సృష్టి = సృష్టి; చేయన్ = చేయుటకు; నిశ్చయించి - నిశ్చయించి = నిశ్చయించుకొని; నామ = పేర్లుగాని; రూపంబులు - రూపంబులు = రూపములుగాని; లేని - లేని = లేనట్టి; జీవులందు - జీవులు = జీవులు; అందున్ = లో; నామరూపంబులుగల్పించుకొఱకు - నామ = నామములు; రూపంబులు = రూపములు; కల్పించు = ఏర్పరుచుట; కొఱకున్ = కోసము; వర్తిల్లు - వర్తిల్లు = ప్రవర్తిల్లు; స్వమాయనంగీకరించుననువారును - స్వ = తనయొక్క; మాయన్ = మాయను; అంగీకరించున్ = అంగీకరించును; అను = అనెడి; వారును = వారును; నిర్మలభక్తి - నిర్మల = నిర్మలమైన; భక్తి = భక్తివలన; సముత్కంఠావిశేషంబులనకుంఠితులై - సముత్ = మిక్కిలి; ఉత్కంఠా = ఉత్కంఠల యొక్క; విశేషంబుల = విశిష్టలతో;

అకుంఠితులు = కుంటుపడనివారు; ఐ = అయ్యి; జితేంద్రియులగు - జిత్ = జయించిన; ఇంద్రియులు = ఇంద్రియములు కలవారు; అగు = అయినట్టి; విద్వాంసులిమ్మహానుభావునిజరూపంబు - విద్వాంసులు = పండితులు; ఈ = ఈ; మహానుభావు = మహానుభావుని యొక్క; నిజ = స్వంత; రూపంబు = రూపమును; దర్శింతురనువారును - దర్శింతురు = దర్శింప కలరు; అను = అనెడి; వారును = వారును; యోగమార్గంబునంగాని - యోగ = యోగపద్ధతి; మార్గంబునన్ = పాటించుట ద్వారా; కాని = కాని; దర్శింపరాదనువారునునై - దర్శింప = దర్శించుటకు; రాదు = వీలుకాదు; అను = అనెడి; వారును = వారును; ఐ = అయ్యి; మఱియును - మఱియును = ఇంకనూ.

1-237-మ. | రమణీ - రమణీ = రమణతో కూడిన దానా / స్త్రీ; దూరమువోయెఁగృష్ణురథమున్ - దూరము = దూరముగ; వోయెన్ = పోయెను; కృష్ణు = కృష్ణుని; రథమున్ = రథము; రాదింక - రాదు = వీలుకాదు; ఇంక = ఇకపైన; వీక్షింపన్ - వీక్షింపన్ = చూచుటకు; ఈ = ఈ; కమలాక్షుంబొడఁగానలేని - కమలాక్షున్ = కృష్ణుని {కమలాక్షుడు - కమలములవంటి కన్నులు కలవాడు / కృష్ణుడు}; పొడఁగాన = చూడగలగుట; లేని = లేని; దినముల్ గల్పంబులై - దినముల్ = రోజులు; కల్పంబులు = కల్పములు {బ్రహ్మకు ఒక పగలు ఒక రాత్రి అయిన కాలము - కల్పము}; ఐ = అయ్యి; తోఁచు - తోఁచున్ = తోచుచుండగ; గేహములందుండఁగనేల - గేహములు = గృహములు; అందున్ = లో; ఉండఁగన్ = ఉండుట; ఏల = ఎందులకు; వోయి - వోయి = వెళ్ళి; పరిచర్యల్ సేయుచున్ - పరిచర్యల్ = పరిచర్యలు; చేయుచున్ = చేస్తూ; నెమ్మినుందము - నెమ్మిన్ = చక్కగా; ఉందము = ఉండెదము; రమ్మా - రమ్మా = రావమ్మా; యనెనొక్క - అనెన్ = అనెను; ఒక్క = ఒక; చంద్రముఖి - చంద్రముఖి = సుందరి {చంద్రముఖి - చంద్రునివంటి మోము కలామె, స్త్రీ}; కందర్పాశుగభ్రాంతయై - కందర్ప = మన్మథుని; ఆశుగ = బాణములవలన; భ్రాంత = భ్రాంతితో కూడినది; ఐ = అయ్యి.

1-238-మ. | తరుణీ - తరుణీ = తరుణ వయసు లోనున్న దానా / స్త్రీ; యాదవరాజుగాఁడితఁడు - యాదవ = యాదవులు; రాజు = రాజు; కాడు = కాడు; ఇతఁడు = ఇతడు; వేదవ్యక్తుఁడై - వేద = వేదములవలన; వ్యక్తుఁడు = తెలియబడువాడు; ఐ = అయ్యి; యొక్కఁడై - ఒక్కఁడు = ఒక్కడే; ఐ = అయ్యి; వరుసన్ - వరుసన్ = వరుసగా; లోకభవస్థితిప్రళయముల్ - లోక = లోకముల; భవ = సృష్టి; స్థితి = స్థితి; ప్రళయముల్ = లయములను; వర్తింపఁగాఁజేయు - వర్తింపఁగాన్ = ప్రవర్తించునట్లు; చేయు = చేయును; దుస్తరలీలారతుఁడైన - దుస్తర = దాటుటకువీలుకాని; లీలా = లీలతో; రతుఁడు = కూడినవాడు; ఐన = అయినట్టి; యీశుఁడితనిన్ - ఈశుఁడు = ఈశుడు / కృష్ణుడు; ఇతనిన్ = ఇతనిని; దర్శించితింబుణ్యభాసుర - దర్శించితిన్ = చూడగలిగితిని; పుణ్య = పుణ్యముతో; భాసుర = ప్రకాశించుదానను; నేనంచునటించెనొక్కతె - నేన్ = నేను; అంచున్ = అనుచు; నటించెన్ = నటించెను; ఒక్కతె = ఒకతె; మహాశుద్ధాంతరంగంబునన్ - మహా = గొప్ప; శుద్ధాంతరంగమునన్ = పరిశుద్ధమైన + అంతరంగముతో / అంతఃపురములో.

1-239-క. | తామసగుణులగు - తామస = తామసమైన; గుణులు = గుణముగలవారు; అగు = అయిన; రాజులు = రాజులు; భూమింబ్రభవించి - భూమిన్ = భూమిమీద; ప్రభవించి = పుట్టి; ప్రజలఁబొలియింపఁగ - ప్రజలన్ = ప్రజలను;

పొలియింపఁగ = చంపగ; సత్త్వామలతనుఁడై - సత్త్వ = సత్త్వగుణముతో; అమల = స్వచ్ఛమైన; తనుఁడు = తనవు కలవాడు; ఐ = అయ్యి; యీతఁడు - ఈతఁడు = ఇతడు; భామిని - భామిని = కాంతా; వారల - వారలన్ = వారిని; వధించుఁబ్రతికల్పమునన్ - వధించున్ = సంహరించును; ప్రతి = ప్రతియొక్క; కల్పమునన్ = కల్పములోను.

1-240-వ. | ఇదియునుంగాక - ఇదియునున్ = ఇదే; కాక = కాక.

1-241-సీ. | ఈ - ఈ = ఈ; యుత్తమశ్లోకుఁడెలమి - ఉత్తమశ్లోకుఁడు = కృష్ణుడు {ఉత్తమశ్లోకుడు - ఉత్తములచే స్తుతింపబడువాడు, కృష్ణుడు}; ఎలమిన్ = సంతోషముగా; జన్మింపంగ = అవతరించగా; యాదవకులమెల్లననఘమయ్యెనీ - యాదవ = యాదవులయొక్క; కులము = వంశము; ఎల్లన్ = సమస్తము; అనఘము = పాపము లేనిది; అయ్యెన్ = అయ్యెను; ఈ = ఈ; పుణ్యవర్తనుండేప్రొద్దునుండంగ - పుణ్య = పుణ్యమైన; వర్తనుండు = ప్రవర్తన కలవాడు; ఏప్రొద్దున్ = ఎల్లప్పుడును; ఉండంగ = ఉంటుండగ; మధురాపురము - మధురా = మధుర అను; పురము = పట్టణము; దొడ్డమహిమఁగనియెనీ - దొడ్డ = మిక్కిలి; మహిమన్ = గొప్పతనమును; కనియెన్ = పొందెను; ఈ = ఈ; పూరుషశ్రేష్ఠునీక్షింప - పూరుష = పురుషులలో; శ్రేష్ఠుని = ఉత్తముని; ఈక్షింపన్ = చూచుచుండగ; భక్తితో - భక్తి = భక్తి; తోన్ = తో; ద్వారకావాసులు - ద్వారకా = ద్వారకలో; వాసులు = నివసించువారు; ధన్యులైరి - ధన్యులు = ధన్యమైనవారు; ఐరి = అయ్యిరి; యీ - ఈ = ఈ; మహాబలశాలి - మహా = మిక్కిలి; బలశాలి = బలముగలవాడు; యెఱిఁగి - ఎఱిఁగి = తెలిసి; శిక్షింపంగ - శిక్షింపంగన్ = శిక్షించగా; నిష్కంటకంబయ్యె - నిష్కంటకంబు = కష్టములు లేనిది; అయ్యెన్ = ఆయెను; నిఖిలభువనమీ - నిఖిల = సమస్త; భువనము = ప్రపంచము; ఈ = ఈ;

1-241.1-తే. | జగన్మోహనాకృతినిచ్చగించి - జగత్ = లోకములను; మోహన = మోహింపచేయు; ఆకృతిన్ = ఆకారమును; ఇచ్చగించి = ఇష్టపడి; పంచశరభల్లజాలవిభజ్యమాన - పంచశర = మన్మథుని {పంచశర - ఐదుబాణములవాడు, మన్మథుడు}; భల్ల = బాణముల; జాలన్ = సమూహముచేత; విభజ్యమాన = బద్దలుకొట్టబడుచున్న; వివశమానసమై - వివశ = వశముతప్పిన; మానసము = మనసుకలది; ఐ = అయ్యి; వల్లవీసమూహమితని - వల్లవీ = గోపికాస్త్రీల; సమూహము = గుంపు; ఇతని = ఇతని; యధరామృతము - అధర = పెదవి వలన; అమృతమున్ = అమృతమును; గ్రోలునెల్లప్రొద్దు - గ్రోలున్ = గ్రోలును; ఎల్లప్రొద్దు = ఎల్లప్పుడు.

1-242-ఉ. | ఈ - ఈ = ఈ; కమలాక్షునీ - కమలాక్షున్ = కృష్ణుని; ఈ = ఈ; సుభగునీ - సుభగు = కృష్ణుని {సుభగు - సౌభాగ్యస్వరూపుడు / కృష్ణుడు}; ఈ = ఈ; కరుణాంబుధిఁ - కరుణాంబుధిన్ = కృష్ణుని {కరుణాంబుధి - కరుణకు సముద్రమైన వాడు / కృష్ణుడు}; ప్రాణనాథుఁగాఁజేకొని - ప్రాణనాథుఁగాన్ = భర్తగా / ప్రాణము లకు అధిపతిగా; చేకొని = స్వీకరించి; పేడ్కఁగాపురముసేయుచునుండెడు - పేడ్కన్ = కోరికతో; కాపురము = కాపురము; సేయుచున్ = చేస్తూ; ఉండెడు = ఉండునట్టి; రుక్మిణీముఖానేకపతివ్రతల్ - రుక్మిణీ = రుక్మిణి; ముఖ = మొదలగు; అనేక = అనేకమైన; పతివ్రతల్ = పతివ్రతలు; నియతి - నియతి = నియమముతో; నిర్మలమానసలై - నిర్మల = నిర్మలమైన; మానసలు = మనసు కలవారు; ఐ = అయ్యి; జగన్నుతాన్తోకవిశేషతీర్థములఁదొల్లిటి - జగత్ = లోకముచేత; నుత = స్తుతింపదగిన;

అస్తోక = మిక్కిలి; విశేష = విశేషముగల; తీర్థములన్ = పవిత్రస్థలములలో; తొల్లిటి = పూర్వపు; బాములనేమి - బాములన్ = జన్మములలో; ఏమి = ఏమి; నోఁచిరో - నోఁచిరో = (నోములు) నోచినారో.

1-243-వ. | అని - అని = అని; యిట్లు - ఇట్లు = ఈవిధముగ; నానావిధంబులుగాబలుక - నానా = అనేక; విధంబులుగా = రకములుగా; పలుక = స్తుతించగా; పురసుందరులవచనంబులాకర్ణించి - పుర = పురమున కల; సుందరుల = అందమైన వారి; వచనంబులు = మాటలు; ఆకర్ణించి = విని; కటాక్షించి - కటాక్షించి = కడగంటి చూపులతో చూసి; నగుచు - నగుచున్ = నవ్వుతూ; నగరంబు - నగరంబున్ = పురమునుండి; వెడలె - వెడలెన్ = వెలువడెను; ధర్మజుండును - ధర్మజుండును = ధర్మరాజుకూడ; హరికి - హరి = హరి; కిన్ = కి; రక్షణంబులై - రక్షణంబులు = రక్షణచేయునవి; ఐ = అయ్యి; కొలిచి - కొలిచి = సేవించి; నడువంజతురంగబలంబులంబంచినఁదత్సేనాసమేతులైదనతోడి - నడువన్ = నడుచుచుండగ; చతురంగ = నాలుగు విభాగములు కల {చతురంగబలములు - రథములు , ఏనుగులు, గుర్రములు, కాల్బలములు. - 4సైనిక విభాగములు}; బలంబులన్ = సేనలను; పంచినన్ = పంపించగా; తత్ = ఆ; సేనా = సేనతో; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; తన = తన; తోడి = తోటి; వియోగంబునకోర్వక - వియోగంబున్ = ఎడబాటు; కున్ = నకు; ఓర్వక = ఓర్చుకొనలేక; దూరంబు - దూరంబు = దూరము; వెనుతగిలిన - వెను = వెంట; తగిలిన = వచ్చిన; కౌరవుల - కౌరవులన్ = కౌరవులను; మరలించి - మరలించి = వెనుకకు పంపి; కురుజాంగల - కురు = కురుభూములందు; జాంగల = మెరకప్రదేశములు; పాంచాల - పాంచాల = పాంచాల; దేశంబులు - దేశంబులు = దేశములు; దాటి - దాటి = దాటి; శూరసేన - శూరసేన = శూరసేన; యామున - యామున = యమున ఒడ్డున ఉన్న / యామున; భూములంగడచి - భూములన్ = ప్రదేశములను; గడచి = దాటి; బ్రహ్మావర్త - బ్రహ్మావర్త = బ్రహ్మావర్తము; కురుక్షేత్ర - కురుక్షేత్ర = కురుక్షేత్రము; మత్స్య - మత్స్య = మత్స్య; సారస్వత - సారస్వత = సారస్వత; మరుధన్వ - మరుధన్వ = మరుధన్వ; సౌవీరాభీర - సౌవీర = సౌవీర; ఆభీర = ఆభీర; సైంధవ - సైంధవ = సైంధవ; విషయంబులతిక్రమించి - విషయంబులు = ప్రదేశములు; అతిక్రమించి = దాటి; తత్తద్దేశవాసులిచ్చిన - తత్తత్ = ఆయా; దేశవాసులు = దేశములలో నివసించు వారు; ఇచ్చిన = ఇచ్చినట్టి; కానుకలుగైకొనుచునానర్తమండలంబుసొచ్చి - కానుకలు = కానుకలను; కైకొనుచున్ = స్వీకరించుచు; ఆనర్త మండలంబు = ఆనర్తమండలము {కృష్ణుని ద్వారక ఆనర్త మండలము లో ఉన్నది}; చొచ్చి = ప్రవేశించి; పద్మబంధుండు - పద్మబంధుండు = సూర్యుడు {పద్మబంధుడు - పద్మములకు బంధువు , సూర్యుడు}; పశ్చిమ సింధునిమగ్నుండయిన - పశ్చిమ = పడమటి; సింధున్ = సముద్రమున; నిమగ్నుండు = క్రుంకినవాడు; అయిన = అయిన; సమయంబునఁబరిశ్రాంతవాహుండై - సమయంబునన్ = వేళకు; పరిశ్రాంత = అలసిన; వాహుండు = గుర్రములు కలవాడు; ఐ = అయ్యి; చనిచని - చనిచని = వెళ్ళివెళ్ళి.

1-244-మ. | జలజాతాక్షుఁడు - జలజాతాక్షుఁడు = కృష్ణుడు {జలజాతాక్షుడు - పద్మముల వంటి కన్నులు ఉన్నవాడు / కృష్ణుడు}; శౌరి డగ్గఱె మహాసౌధాగ్రశృంగారకన్ - శౌరి = కృష్ణుడు; డగ్గఱెన్ = సమీపించెను; మహా = పెద్ద; సౌధ = మేడల; అగ్ర = అగ్ర భాగములచే; శృంగారకన్ = అలంకరింపబడినదైన; గలహంసావృతహేమపద్మపరిఖాకాసారకన్ - కల = మనోహరమైన కంఠధ్వని కల; హంస = హంసలచే; ఆవృత = చుట్టబడిన; హేమ = బంగారు రంగు పుప్పొడి

కలిగిన; పద్మ = పద్మములతో కూడిన; పరిఖా = కందకములు; కాసారకన్ = కోనేళ్ళు కలదైన; **దోరణావళిసంఛాదితతారకన్** - తోరణా = తోరణములు; ఆవళి = సమూహముచే; సంఛాదిత = బాగాకప్పబడిన; తారకన్ = నక్షత్రములు కలదైన; **దరులతావర్గానువేలోదయత్ఫలపుష్పాంకురకోరకన్** - తరు = చెట్లు; లతా = లత; వర్గ = వరుసలు; అనువేల = తీరముననుసరించి; ఉదయత్ = ఉదయించుచున్న; ఫల = పండ్లు; పుష్ప = పుష్పములు; అంకుర = మొలకలు; కోరకన్ = మొగ్గలును కలదైన; **మణిమయప్రాకారకన్** - మణి = రత్నములు; మయ = తాపిన; ప్రాకారకన్ = ప్రహారీగోడ కలదైన; **ద్వారకన్** - ద్వారకన్ = ద్వారకా నగరమును.

1-245-వ. | **ఇట్లుదన** - ఇట్లు = ఈ విధముగ; తన = తనయొక్క; **ప్రియపురంబు** - ప్రియ = ప్రియమైన; పురంబు = నగరము; డగ్గఱి = సమీపించి.

1-246-మత్త. | **అన్యసన్నుతసాహసుండు** - అన్య = శత్రువులచేత; సన్నుత = స్తుతింపబడిన; సాహసుండు = సాహసము కలవాడు / కృష్ణుడు; **మురారి** - మురారి = కృష్ణుడు {మురారి - మురాసురుని శత్రువు, కృష్ణుడు}; **యొత్తె** - ఒత్తెన్ = పూరించెను; **యదూత్తముల్** - యదు = యాదవులలో; ఉత్తముల్ = శ్రేష్ఠులు; **ధన్యులై** - ధన్యులు = ధన్యులు; ఐ = అయ్యి; **వినఁబాంచజన్యముదారితాఖిలజంతుచైతన్యమున్** - వినన్ = వినునట్లు; పాంచజన్యమున్ = పాంచజన్యమును; దారిత = చీల్చబడిన; అఖిల = సమస్త; జంతు = జంతువుల; చైతన్యమున్ = చైతన్యము కలది; **భువనైకమాన్యము** - భువనైక = లోకము మొత్తము చేత ; మాన్యము = గౌరవింపబడునది; **దారుణధ్వనిభీతరాజన్యమున్ బరిమూర్ఛితాఖిలశత్రుదానవసైన్యమున్** - దారుణ = భయంకరమైన; ధ్వని = శబ్దముచేత; భీత = భీతిచెందిన; రాజన్యమున్ = రాజులు కలది; పరిమూర్ఛిత = మూర్ఛిల్లిన; అఖిల = సమస్త; శత్రు = శత్రువుల; దానవ = దానవుల; సైన్యమున్ = సైన్యము కలది;

1-247-శా. | **శంఖారావము** - శంఖా = శంఖముయొక్క; రావము = ధ్వని; **వీనులన్** - వీనులన్ = చెవులతో; **విని** - విని = వినినవారై; **జనుల్** - జనుల్ = ప్రజలు; **స్వర్ణాంబరద్రవ్యముల్** - స్వర్ణ = బంగారము; అంబర = వస్త్రములు; ద్రవ్యముల్ = ద్రవ్యములును; **సంఖ్యాతీతము** - సంఖ్య = లెక్కకు; అతీతము = మిక్కిలి; **కొంచు** - కొంచు = తీసికొనుచు; **వచ్చిరి** - వచ్చిరి = వచ్చిరి; **దిదృక్షాదర్పితోత్కంఠన** - దిదృక్షా = దర్శించు కోరికతో ; దర్పిత = తుళ్ళుతున్న; ఉత్కంఠన = ఉత్కంఠతో; **ప్రేంఖద్భక్తులు** - ప్రేంఖత్ = వచ్చుచున్న; భక్తులు = భక్తులు; **వంశకాహళమహాభేరీగజాశ్వావళీ** - వంశ = వేణువులు; కాహళ = బాకాలు; మహాభేరీ = పెద్దరాండోళ్ళు; గజ = ఏనుగులు; అశ్వ = గుర్రములు; ఆవళీ = వరుసలు; **రింఖారావములుల్లసిల్ల** - రింఖా = గిట్టల; రావములు = ధ్వనులు; ఉల్లసిల్ల = చెలరేగగా; **దనుజారింజూడనాసక్తులై** - దనుజారిన్ = కృష్ణుని {దనుజారి - రాక్షసుల శత్రువు, కృష్ణుడు}; చూడన్ = చూడవలెనను; ఆసక్తులు = ఆసక్తి కలవారు; ఐ = అయ్యి.

1-248-క. | **బంధులుఁబౌరులుఁదెచ్చిన** - బంధులున్ = బంధువులు; పౌరులున్ = పౌరులును; తెచ్చిన = తీసుకొచ్చిన; **గంధేభహయాదులైన** - గంధేభ = ఏనుగులు; హయ = గుర్రములు; ఆదులు = మొదలగునవి; ఐన = అయినట్టి; **కానుకలు** - కానుకలు = కానుకలు; **దయాసింధుఁడుగైకొనెనంబుజబంధుఁడుగొను** - దయాసింధుఁడు =

కృష్ణుడు {దయాసింధుడు - దయాసముద్రుడు, కృష్ణుడు}; కైకొనె = స్వీకరించెను; అంబుజబంధుఁడు = సూర్యుడు {అంబుజబంధువు - పద్మముల బంధువు, సూర్యుడు}; కొను = స్వీకరించు; దత్తదీపపంక్తులభంగిన్ - దత్త = ఒసగబడిన; దీప = దీపముల; పంక్తుల = వరుసలు; భంగిన్ = వలె.

1-249-వ. | ఇట్లాత్మారాముండునుబూర్ణకాముండునునైన - ఇట్లు = ఈ విధముగ; ఆత్మారాముండును = ఆత్మ యందే రమించు వాడును; పూర్ణకాముండును = పూర్ణమైన కోరికలు కలవాడు ; ఐన = అయిన; యప్పరమేశ్వరునికినుపాయనంబులిచ్చుచు - ఆ = ఆ; పరమేశ్వరుని = పరమమైన ఈశ్వరుని / కృష్ణుని; కిన్ = కి; ఉపాయనంబులు = కానుకలు; ఇచ్చుచున్ = ఇచ్చుచూ; నాగరులు - నాగరులు = నగరమున నివశించువారు; వికసితముఖులయి - వికసిత = వికసించిన; ముఖులు = ముఖము కలవారు; అయి = అయ్యి; గద్గద = వణుకుచున్న గొంతుతో పలుకు; భాషణంబులతోడ - భాషణంబులు = మాటల; తోడన్ = తో; డయ్యకుండ - డయ్యకుండన్ = అలసిపోకుండగ; నడపునయ్యకు - నడపున్ = నడిపించే; అయ్య = వాని; కున్ = కి; నెయ్యంపుఁజూపులనడ్డంబులేనిబిడ్డలచందంబున - నెయ్యంపు = స్నేహపూరిత; చూపులన్ = చూపులతో; అడ్డంబు = అడ్డము; లేని = లేని; బిడ్డల = సంతానము; చందంబునన్ = వలె; మ్రొక్కి - మ్రొక్కి = నమస్కరించి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

1-250-శా. | నీ = నీయొక్క; పాదాబ్జము - పాద = పాదము అనే; అబ్జము = పద్మము; బ్రహ్మపూజ్యముగదా - బ్రహ్మ = బ్రహ్మచేత; పూజ్యము = పూజింపదగినది; కదా = కదా; నీ = నీమీది; సేవ - సేవ = భక్తి; సంసారసంతాపధ్వంసినియౌఁగదా - సంసార = సంసారమందలి; సంతాప = బాధలను; ధ్వంసిని = నాశనముచేయగలది; ఔన్ = అవును; కదా = కదా; సకలభద్రశ్రేణులంబ్రీతితోనాపాదింతుగదా - సకల = సమస్త; భద్ర = శుభముల; శ్రేణులన్ = పంక్తులను; ప్రీతి = ప్రేమ; తోన్ = తో; ఆపాదింతు = సంక్రమింప చేయుదువు; కదా = కదా; ప్రసన్నులకుఁగాలాధీశ - ప్రసన్నులు = నిర్మలులు; కున్ = కు; కాల = కాలమునకు; అధీశ = అధిపతీ; కాలంబు - కాలంబు = కాలము; నిర్వ్యాపారంబుగదయ్య - నిర్వ్యాపారంబు = ప్రవర్తనలు లేనిది; కదా = కదా; అయ్య = అయ్యా; చాలరు - చాలరు = సరిపోరు; నినున్ - నినున్ = నిన్ను; వర్ణింప - వర్ణింపన్ = వర్ణించుటకు; బ్రహ్మాదులున్ - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులున్ = మొదలగువారును.

1-251-క. | ఉన్నారము - ఉన్నారము = ఉంటిమి; సౌఖ్యంబున - సౌఖ్యంబునన్ = సుఖముగ; విన్నారము - విన్నారము = వింటిమి; నీ = నీ; ప్రతాప - ప్రతాప = శౌర్యము; విక్రమకథలన్ - విక్రమ = పరాక్రమముల యొక్క; కథలన్ = కథలు; మన్నారము - మన్నారము = మంటిమి / బ్రతికితిమి; ధనికులమై - ధనికులము = ధనవంతులము; ఐ = అయ్యి; కన్నారము - కన్నారము = కంటిమి / చూచితిమి; తావకాంఘ్రికమలములు - తావక = నీయొక్క; అంఘ్రి = పాద; కమలములు = పద్మములు; హరీ = కృష్ణా.

1-252-క. | ఆరాటము - ఆరాటము = ఆందోళనలు; మదినెఱుఁగము - మదిన్ = మనసులో; ఎఱుఁగము = తెలియము / లేనేలేవు; పోరాటములిండ్లకడలఁబుట్టవు - పోరాటములు = కలహములు; ఇండ్ల = గృహముల; కడలన్ = వద్ద;

పుట్టవు = కలుగవు / లేవు; పురిలోఁజోరాటనమెగయదు - పురి = నగరము; లోన్ = లో; జోరాటనము = దొంగతనము; ఎగయదు = లేవదు / లేదు; నీ = నీనుండి; దూరాటనమోర్వలేము - దూరాటనము = దూరముగ నుండుట; ఓర్వలేము = భరించలేము; తోయజనేత్రా = కృష్ణ {తోయజనేత్ర - (నీటినుండి పుట్టునది) పద్మముల వంటి నేత్రములు కల వాడు - కృష్ణ}.

1-253-ఉ. । తండ్రులకెల్లఁదండ్రియగు - తండ్రుల = తండ్రుల; కున్ = కు; ఎల్లన్ = అందరికి; తండ్రి = తండ్రి; అగు = అయిన; ధాతకుఁదండ్రివి - ధాత = బ్రహ్మ {ధాత - ధరించు వాడు, బ్రహ్మ}; కున్ = కి; తండ్రివి = తండ్రివి; దేవ - దేవ = కృష్ణా; నీవు - నీవు = నీవు; మా = మాయొక్క; తండ్రివిఁదల్లివింబతివిదైవమవున్ - తండ్రివిన్ = తండ్రివి; తల్లివిన్ = తల్లివి; పతివి = భర్తవి; దైవమవున్ = దేవుడవు; సఖివిన్ - సఖివిన్ = స్నేహితుడవు; గురుండవే - గురుండవు = గురువువి; ఏ = ఏ; తండ్రులు - తండ్రులు = తండ్రులు; నీక్రియంబ్రజల - నీ = నీ; క్రియన్ = వలె; ప్రజల = లోకులను; ధన్యులఁజేసిరి - ధన్యులన్ = ధన్యులనుగా; చేసిరి = చేసిరి; వేల్పులైననో - వేల్పులు = దేవతలు; ఐనన్ = అయినప్పటికిని; ఓ = ఓ; తండ్రి - తండ్రి = తండ్రి; భవన్ముఖాంబుజము - భవన్ = నీయొక్క; ముఖ = ముఖము అనే; అంబుజము = పద్మము; ధన్యతఁగానరు - ధన్యతన్ = ధన్యతతో; కానరు = చూడలేరు; మావిధంబునన్ - మా = మా; విధంబునన్ = వలె.

1-254-క. | చెచ్చెరఁగరినగరికి - చెచ్చెరన్ = తొందరగా; కరినగరి = హస్తినాపురము; కిన్ = నకు; నీవిచ్చేసిన - నీవు = నీవు; విచ్చేసిన = వెళ్ళిన; నిమిషమైన - నిమిషము = నిమిష మాత్రపు సమయము; ఐన = అయినను; వేయేండ్లగు - వేయి = పది వందల; ఏడ్లు = సంవత్సరములు; అగు = వలె ఉండును; నీవెచ్చోటికి - నీవు = నీవు; ఎచ్చోటి = ఎక్కడ; కిన్ = కును; విచ్చేయక = వెళ్ళకుండగ; మచ్చికతోనుండుమయ్య - మచ్చిక = చనువు; తోన్ = తో; ఉండుము = ఉండుము; అయ్య = తండ్రీ; మానగరమునన్ - మా = మాయొక్క; నగరమునన్ = నగరములో.

1-255-ఆ. | అంధకారవైరి - అంధకారవైరి = సూర్యుడు {అంధకారవైరి - చీకటికి శత్రువు , సూర్యుడు}; యపరాద్రికవ్వలఁజనినఁనంధమయిన - అపర = పడమటి; అద్రి = కొండ; కిన్ = కు; అవ్వలన్ = ఆవతల పక్కకి; చనినన్ = వెళ్ళగా; అంధము = చీకటిగా; అయిన = అయినట్టి; జగముభంగి - జగము = లోకము; భంగిన్ = వలె; నిన్నుఁగానకున్న నీరజలోచన - నిన్నున్ = నిన్ను; కానక = చూడగా లేకుండగ; ఉన్న = ఉన్న యెడల; నీరజలోచన = కృష్ణ {నీరజలోచన - (నీటిలో పుట్టినది) పద్మము వంటి కన్నుల ఉన్నవాడు }; యంధతమసమతులమగుదుమయ్య - అంధతమస = చీకటి వంటి అజ్ఞానముతో కూడిన; మతులము = బుద్ది కలవారము; అగుదుము = అవుతాము; అయ్య = తండ్రీ.

1-256-వ. | అని - అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; ప్రజలాడెడి - ప్రజలు = జనులు; భక్తియుక్త - ఆడెడి = పలికెడి; మధుర - భక్తి = భక్తితో; మంజులాలాపంబులుగర్ణకలాపంబులుగానవధరించి - యుక్త = కూడుకొన్న; మధుర = తీయని; మంజుల = ఇంపైన; ఆలాపంబులు = పలుకులు; కర్ణ = చెవులకు; కలాపంబులుగాన్ = ఆభరణములుగా; అవధరించి = ధరించి; కరుణావలోకనంబులు - కరుణ = దయతో కూడిన; అవలోకనంబులు = చూపులు; వర్షించుచు

- వర్షించుచున్ = వెదజల్లుచు; హర్షించుచుఁదన - హర్షించుచున్ = సంతోషించుచు; తన = తన; రాక - రాక = రాకను; విని - విని = విని; మహానురాగంబున - మహా = గొప్ప; అనురాగంబున = అనురాగముతో; సంరంభవేగంబుల - సంరంభ = ఆత్రుతతోను; వేగంబుల = తొందరతోను; మజ్జనభోజనశయనాదికృత్యంబులొల్లక - మజ్జన = స్నానము చేయుట; భోజన = భోజనము తినుట; శయన = నిద్రించుట; ఆది = మొదలగు; కృత్యంబులు = పనులు; ఒల్లక = ఒప్పుకొనక; యుగ్రసేనాక్రూర - ఉగ్రసేనా = ఉగ్రసేనుడు; - అక్రూర = అక్రూరుడు; వసుదేవ - వసుదేవ = వసుదేవుడు; బలభద్ర - బలభద్ర = బలభద్రుడు; ప్రద్యుమ్న - ప్రద్యుమ్న = ప్రద్యుమ్నుడు; సాంబ - సాంబ = సాంబుడు; చారుదేష్ణ - చారుదేష్ణ = చారుదేష్ణుడు; గద - గద = గదుడు; ప్రముఖయదుకుంజరులు - ప్రముఖ = మొదలగు ముఖ్యులు; యదు = యదు వంశమున; కుంజరులు = ఏనుగుల వంటివారు; కుంజర - కుంజర = ఏనుగు; తురగ - తురగ = గుర్రము; రథారూఢులై - రథ = రథము; ఆరూఢులు = ఎక్కినవారు; ఐ = అయ్యి; దిక్కుంజరసన్నిభంబయిన - దిక్కుంజర = దిగ్గజమునకు; సన్నిభంబు = సమానమైన; అయిన = అయినట్టి; యొక్క - ఒక్క = ఒక; కుంజరంబు - కుంజరంబు = ఏనుగు; ముందటనిడుకొని - ముందటన్ = ముందర; ఇడుకొని = ఉంచుకొని; సూత - సూత = రథము తోలువారు; మాగధ - మాగధ = స్తోత్రము చేయువారు; నట - నట = అభినయము చేయువారు; నర్తక - నర్తక = నాట్యము చేయువారు; వంది - వంది = వంశవర్ణన చేయువారు; సందోహంబుల - సందోహంబుల = గుంపులు గుంపులుగా; మంగళభాషణంబులును - మంగళ = శుభకరమైన; భాషణంబులును = పలుకులును; భూసురాశిర్వాదవేదఘోషంబులును - భూసుర = బ్రాహ్మణులు చేయు; ఆశిర్వాద = ఆశీస్సుల; వేద = వేదమంత్రములను; ఘోషంబులును = గట్టిగా చదువుటలు; వీణావేణుభేరీపటహశంఖకాహళధ్వానంబులును - వీణ = వీణలు; వేణు = పిల్లనగ్రోవులు; భేరీ = డోళ్ళు; పటహ = రాండోళ్ళు; శంఖ = శంఖములు; కాహళ = బాకాలు యొక్క; ధ్వానంబులును = ధ్వనులును; రథారూఢవిభూషణభూషితవారయువతీగానంబులునుసమానంబులై - రథ = రథములు; ఆరూఢ = ఎక్కిన; విభూషణ = విశిష్ట ఆభరణములను; భూషిత = అలంకరించుకొన్న; వార = భోగమువారిలో {వార జనులు - భోగమువారు / కుటుంబవ్యవస్త నుండి దూరముగ నుండువారు}; యువతీ = యువతుల {యువతి - యౌవనమున ఉన్నామె, స్త్రీ}; గానంబులును = పాటలుతో; అసమానంబులు = మిక్కిలుచున్నవి; ఐ = అయ్యి; చెలంగనెదురుకొని - చెలంగన్ = చెలరేగగా; ఎదురుకొని = అభిముఖముగ వచ్చి; యథోచిత - యథోచిత = తగిన విధముగ; ప్రణామాభివాదన - ప్రణామ = నమస్కారము చేయుట / చేతులు జోడించుట; అభివాదన = మ్రొక్కుట / నమస్కార పూర్వక పలకరింపు; పరిరంభ - పరిరంభ = కౌగలించు కొనుట; కరస్పర్శన - కరస్పర్శన = చేతులు స్పృశించుట; సంభాషణ - సంభాషణ = పలకరించుట; మందహాస - మందహాస = చిరునవ్వు చిందించుట; సందర్శనాది - సందర్శన = గౌరవపూర్వకముగ వెళ్ళి చూచుట; ఆది = మొదలగు; విధానంబుల - విధానంబుల = విధములుగా; బహుమానంబులుసేసి - బహుమానంబులు = గౌరవములు; చేసి = చేసి; వారలుందానును - వారలున్ = వారును; తానును = తానే స్వయముగను; భుజగేంద్రపాలితంబైన - భుజగేంద్ర = నాగేంద్రునిచే; పాలితంబు = పరిపాలింప బడునది; ఐన = అయినట్టి; భోగవతీనగరంబుచందంబున - భోగవతీనగరంబు = భోగవతీనగరము {భోగవతీనగరము - నాగలోక ముఖ్య పట్నము}; చందంబున = వలె; స్వసమానబల - స్వ = తనతో; సమాన = సమానమైన; బల = బలముగల; యదు - యదు = యాదవులు; భోజ - భోజ = భోజులు; దశార్హకుకురాంధక - దశార్హ = దశార్హులు; కుకుర = కుకురలు; అంధక = అంధకులు; వృష్ణి - వృష్ణి = వృష్ణికులు;

**వీరపాలితంబును** - వీర = (ఐన) వీరులచే; పాలితంబును = పాలింప బడునదియును; **సకలకాల** - సకల = సర్వ; కాల = కాలములందును; **సంపద్యమానాంకుర** - సంపద్యమాన = పొందబడుచున్న; అంకుర = మొలకలు; **పల్లవ** - పల్లవ = చిగుళ్ళు; **కోరక** - కోరక = మొగ్గలు; కుట్మల = అరవిచ్చుమొగ్గలు; **కుసుమ** - కుసుమ = పూవులు; **ఫల** - ఫల = పండ్లు; **మంజరీ** - మంజరీ = గుత్తులు; **పుంజ** - పుంజ = గెలలు యొక్క; **భారవినమితలతా** - భార = బరువుచేత; వినమిత = వంగిన; లతా = తీగలు; **పాదపరాజ** - పాదపరాజ = పెద్ద చెట్లు తోను; **విరాజితోద్యాన** - విరాజిత = ప్రకాశిస్తున్న; ఉద్యాన = తోటలు; **మహావనోపవనారామ** - మహావన = పెద్దతోటలు; ఉపవన = పెరటితోటలు; ఆరామ = ఊరి వెలుపలి తోటలు తోను; **భాసితంబును** - భాసితంబును = ప్రకాశించు చుండగ; **వనాంతరాళ** - వన = తోటల; అంతరాళ = లోపలి భాగము నందు ; **రసాల** - రసాల = తీయ మామిడి చెట్లు ; **సాల** - సాల = మద్దిచెట్లు; **శాఖాంకురఖాదనక్షుణ్ణకషాయకంఠ** - శాఖ = కొమ్మల; అంకుర = చివుళ్ళను; ఖాదన = తినుటవలన; క్షుణ్ణ = ఉత్పన్నమైన; కషాయ = పదునెక్కిన; కంఠ = కంఠములుగల; **కలకంఠమిథునకోలాహల** - కలకంఠ = కోకిల; మిథున = జంటల; కోలాహల = కలకలములతోను; **ఫలరసాస్వాద** - ఫల = పండ్ల యొక్క; రస = రసములను; ఆస్వాద = గ్రోలి; **పరిపూర్ణశారికాకీరకులకలకల** - పరిపూర్ణ = సంతుష్టి చెందిన; శారికా = గోరువంకలు; కీరకుల = చిలుకలు; కలకల = కలకలములుతోను; **కల్హారపుష్పమకరంద** - కల్హార = కలువ; పుష్ప = పువ్వుల; మకరంద = తేనెలు; **పానపరవశ** - పాన = త్రావుటచే; పరవశ = ఒడలు మరచిన; **భృంగభృంగీకదంబఝుంకార** - భృంగ = గండు తుమ్మెదలు; భృంగీ = ఆడ తుమ్మెదలు; కదంబ = గుంపుల యొక్క; ఝుంకార = జుమ్మనే శబ్దముల తోకూడిన ; **సరోవర** - సరోవర = కొలనుల లోని; **కనకకమల** - కనక = బంగారు పుప్పొడి కల ; కమల = పద్మములు; **మృదులకాండఖండస్వీకార** - మృదుల = మెత్తని; కాండ = తూడులు; ఖండ = ముక్కలను; స్వీకార = తీసుకొనుటచే; **మత్తవరాటాయత్త** - మత్త = మత్తెక్కిన; వరాట = ఆడ పక్షితో; ఆయత్త = సంసిద్ధమైన; **కలహంసనివహ** - కలహంస = మంచి కంఠనాదము కల హంసల; నివహ = గుంపుల యొక్క; **క్రేంకారసహితంబును** - క్రేంకార = కూతలతో; సహితంబును = కూడినదియు; **మహోన్నతసౌధజాలరంధ్రనిర్గతకర్పూర** - మహా = మిక్కిలి; ఉన్నత = ఎత్తైన; సౌధ = మేడల; జాల = కిటికీల; రంధ్ర = కన్నముల నుండి; నిర్గత = వెలువడుచున్న; కర్పూర = కర్పూరము మొదలగునవాటిని; **ధూపధూమపటలసందర్శన** - ధూప = దూపము వేయుట వలని; ధూమ = పొగల; పటల = చుట్టలు / అల్లికలు; సందర్శన = చూచుట వలన; **సంజాతజలధరభ్రాంతివిభ్రాంతి** - సంజాత = కలిగిన; జలధర = మేఘములనే; భ్రాంతి = భ్రమచే; విభ్రాంతి = చక్కటి భ్రమణములతో; **సముద్ధూతపింఛనర్తనప్రవర్తమాన** - సముద్ధూత = విచ్చుకొన్న; పింఛ = పింఛములతో; నర్తన = నాట్యముతో కూడిన; ప్రవర్తమాన = నడకలతో ప్రకాశిస్తున్న; **మత్తమయూరకేకారవ** - మత్త = మదించిన; మయూర = నెమళ్ళ; కేక = కేకల; ఆరవ = శబ్దములతోను; **మహితంబును** - మహితంబును = పెచ్చరిల్లు తున్నదియును; **నానారూపతోరణధ్వజవైజయంతికానికాయనిరుద్ధతారకాగ్రహప్రకాశంబును** - నానా = అనేక; రూప = రూపముల; తోరణ = తోరణములు; ధ్వజ = జెండాలు; వైజయంతికా = ద్వారములకు అలంకరించిన విజయ మాలికల; నికాయ = సమూహములచేత; నిరుద్ధ = అడ్డగింప బడిన; తారకా = నక్షత్రములయొక్క; గ్రహ = గ్రహములయొక్క; ప్రకాశంబును = ప్రకాశము కలదియును; **ముక్తాఫలవిరచితరంగవల్లికాలంకృతమందిరద్వారదేహళీవేదికాప్రదేశంబును** - ముక్తాఫల = ముత్యములో; విరచిత = కూర్పబడిన; రంగవల్లికా = ముగ్గులతో; అలంకృత = అలంకరింప బడిన; మందిర = మందిరముల యొక్క; ద్వార =

ద్వారములు; దేహళీ = గుమ్మములు; వేదికా = అరుగులు; ప్రదేశంబును = వాకిలి ప్రదేశములు కలదియును; **ఘనసారగంధసారకస్తూరికాసంవాసితవణిగ్గేహగేహళీనికర** - ఘనసార = కర్పూరము; గంధసార = మంచి గంధము; కస్తూరికా = కస్తూరిచేత; సంవాసిత = సువాసనాభరితముగా కల; వణిక్ = వైశ్యుల; గేహ = ఇండ్ల; గేహళీ = ద్వారబంధముల; నికర = సమూహము; **కనకగళంతికావికీర్యమాణ** - కనక = బంగారు; గళంతికా = గిండి చెంబులు నుండి / కళ్ళాపి యంత్రము నుండి ; వికీర్యమాణ = వెదజల్లబడుచున్న; **సలిలధారాసంసిక్తవిపణిమార్గంబునుబ్రతినివాసబహిరంగణ** - సలిల = జల; ధారా = ధారలచే; సంసిక్త = బాగుగా తడుపబడిన; విపణి = వాణిజ్య; మార్గంబును = వీథులును; ప్రతి = ఒక్కొక; నివాస = ఇంటియొక్క; బహిరంగణ = వాకిలి యందు; **సమర్పితరసాలదండఫలకుసుమగంధాక్షతధూపదీపరత్నాంబరాది** - సమర్పిత = సమర్పింపబడిన; రసాల = చెరుకు; దండ = గడలు; ఫల = పండ్లు; కుసుమ = పుష్పములు; గంధా = గంధములు; అక్షత = అక్షతలు; ధూప = ధూపములు; దీప = దీపములు; రత్న = రత్నములు; అంబర = వస్త్రములు; ఆది = మొదలగు; **వివిధోపహారవర్గంబునుబ్రవాళనీలమరకతవజ్రవైఢూర్యనిర్మిత** - వివిధ = అనేక విధములైన; ఉపహార = నైవేద్యముల; వర్గంబును = సమూహములతో కూడినదియు; ప్రవాళ = పగడములు; నీల = నీలములు; మరకత = పచ్చలు; వజ్ర = వజ్రములు; వైఢూర్య = వైఢూర్యములతోను; నిర్మిత = నిర్మింప బడిన; **గోపురాట్టాలకంబును** - గోపుర = గోపురములు; అట్టాలకంబును = కోట బురుజులతోను; **విభవనిర్జితమహేంద్రనగరాలకంబునునైన** - విభవ = వైభవముచే; నిర్జిత = ఓడింపబడిన; మహేంద్ర = మహేంద్రుని; నగర = నగరములలో; అలకంబును = మణిపూస; ఐన = అయిన; **పురవరంబుంబ్రవేశించి** - పుర = పురములలో; వరంబున్ = శ్రేష్ఠమైనదానిని; ప్రవేశించి = ప్రవేశించి; **రాజమార్గంబున** - రాజమార్గంబున = రాజమార్గమున; **వచ్చు** - వచ్చు = వచ్చుచున్న; సమయంబున = సమయములో.

1-257-మత్త. | **కన్నులారంగ** - కన్నుల = కళ్ళ; ఆరంగ = నిండుగ; **నిత్యమున్** - నిత్యమున్ = ఎల్లప్పుడు; **హరిఁగాంచుచున్** - హరిన్ = హరిని; కాంచుచున్ = దర్శించుచు; **మనువారలయ్యు న్నవీనకుతూహలోత్సవయుక్తి** - మనువారలు = జీవించువారు; అయ్యున్ = అయినప్పటికిని; నవీన = కొత్తదనముతో కూడిన; కుతూహల = కుతూహలము అనే; ఉత్సవ = ఉత్సవములతో; యుక్తి = కూడిన; **నాగరకాంతలత్యున్నతోన్నతహర్మ్యరేఖల** - నాగర = నగరమున వసించు; కాంతలు = స్త్రీలు; అతి = అత్యంత; ఉన్నతోన్నత = బాగా ఎత్తైన; హర్మ్య = మేడల; రేఖల = పంక్తుల; **నుండి** - నుండి = నుండి; **చూచిరి** - చూచిరి = చూచినారు; **నిక్కి** - నిక్కి = ఉత్సుకతతో బొటనవేళ్ళపై నిలబడి; **చేసన్నలందమలోనఁదద్విభుసౌకుమార్యమునూపుచున్** - చేన్ = చేతులవలని; సన్నలన్ = సంజ్ఞలతో; తమలోనన్ = తమలోతాము; తత్ = ఆయొక్క; విభు = ప్రభువు; సౌకుమార్యము = సుకుమార లక్షణములు; సూపుచున్ = చూపుచూ;

1-258-సీ. | **కలుములనీనెడు** - కలుములను = సంపదలను; ఈనెడు = ఇచ్చునట్టి; **కలకంఠి** - కలకంఠి = మనోహర కంఠధ్వని కలిగిన; **యెలనాఁగ** - ఎలనాఁగ = యౌవనము కల స్త్రీ / లక్ష్మి; **వర్తించునెవ్వానివక్షమందు** - వర్తించు = వసించును; ఎవ్వాని = ఎవని; వక్షము = వక్షస్థలము; అందున్ = అందు; **జనదృక్చకోరకసంఘంబునకు** - జన =

ప్రజల; దృక్ = చూపులు అనే; చకోరక = చకోర పక్షుల; సంఘంబున్ = సమూహము; కున్ = నకు; సుధా = వెన్నెల; పానీయపాత్రమేభవ్యుముఖము - పానీయ = తాగు; పాత్రము = పాత్ర; ఏ = ఏ; భవ్యు = శుభాకారుని; ముఖము = ముఖము; సకలదిక్పాలకసమితికిసెవ్వాని - సకల = సమస్త; దిక్ = దిక్కలను; పాలక = పాలించువారి; సమితి = సమూహము; కిన్ = నకు; ఎవ్వాని = ఎవని; బాహుదండంబులు - బాహు = భుజముల; దండంబులు = దండములు; పట్టుఁగొమ్మలాశ్రితశ్రేణికే - పట్టుఁగొమ్మలు = ఆధారభూతములు; ఆశ్రిత = ఆశ్రయించిన; శ్రేణి = సమూహము; కిన్ = నకు; ఏ = ఏ; యధిపునిపాదరాజీవయుగ్మంబులు - అధిపుని = అధికుని; పాద = పాదము లనే; రాజీవ = పద్మముల; యుగ్మంబులు = జంటలు; చేరుగడలు - చేరు = గమ్య; గడలు = స్థానములు;

1-258.1-ఆ. | భువనమోహనుండు - భువన = లోకములకే (ను); మోహనుండు = అందగాడు / మోహింప చేయువాడు; పురుషభూషణుఁడెవ్వఁడట్టి - పురుష = పురుషులలో; భూషణుఁడు = అలంకారము; ఎవ్వఁడు = ఎవడు; అట్టి = అటువంటి; కృష్ణుఁడరిగె - కృష్ణుఁడు = హరి; అరిగెన్ = వెళ్ళెను; హర్మ్యశిఖరరాజమానలగుచు - హర్మ్య = మేడల; శిఖర = పైభాగములందు - డాబాలపై; రాజమానలు = ప్రకాశించువారు; అగుచు = అవుతు; రాజమార్గంబున - రాజ = ముఖ్యమైన; మార్గంబున = మార్గములో; రాజముఖులుగుసుమరాజిఁగురియ - రాజముఖులు = చంద్రముఖులు, స్త్రీలు; కుసుమ = పుష్పముల; రాజిన్ = రేఖలు; కురియన్ = కురిపిస్తుండగా.

1-259-ఉ. | జలజాతాక్షుఁడుసూడనొప్పె - జలజాతాక్షుడు = కృష్ణుడు {జలజాతాక్షుడు - జలజాత (పద్మములవంటి) అక్షుడు, కృష్ణుడు}; చూడన్ = చూచుటకు; ఒప్పె = చక్కగా ఉన్నాడు; ధవళచ్ఛత్రంబుతోఁజామరంబులతోఁబుష్పపిశంగచేలములతో - ధవళత్ = తెల్లని; ఛత్రంబు = గొడుగుల; తోన్ = తో; చామరంబుల = చామరముల; తోన్ = తో; పుష్ప = పుష్పములతో; పిశంగ = వంగపండురంగు; చేలముల = వస్త్రముల; తోన్ = తో; భూషామణిస్ఫీతుఁడై - భూషా = భూషణములలోని; మణి = మణులు; స్ఫీతుఁడు = అధికముగా కలవాడు; ఐ = అయ్యి; నళినీభాంధవుతో - నళినీభాంధవు = పద్మముల బంధువు / సూర్యుని; తోన్ = తో; శశిధ్వజముతో - శశిధ్వజము = చంద్రుని గుర్తు; తోన్ = తో; నక్షత్రసంఘంబుతో - నక్షత్ర = తారకల; సంఘంబు = సమూహము తోన్ = తో; బలభిచ్చాపముతోఁదటిల్లతికతో - బలభిచ్చాపము = ఇంద్రధనుస్సు; తోన్ = తో; తటిల్లతిక = మెరుపుల; తోన్ = తో; భాసిల్లు - భాసిల్లు = ప్రకాశించు; మేఘాకృతిన్ - మేఘ = మేఘము యొక్క; ఆకృతిన్ = ఆకృతితో.

1-260-వ. | ఇట్లరిగి - ఇట్లు = ఈ విధముగ; అరిగి = వెళ్ళి; తల్లిదండ్రుల - తల్లిదండ్రుల = తల్లిదండ్రుల; నివాసంబుసొచ్చి - నివాసంబు = గృహము; చొచ్చి = ప్రవేశించి; దేవకీ - దేవకీ = దేవకీదేవి; ప్రముఖులయిన - ప్రముఖులు = మొదలగు ప్రముఖులు; అయిన = అయినట్టి; తల్లులకేడ్వురకు - తల్లుల = తల్లులకు; ఏడ్వురు = ఏడుగురు {వసుదేవుని భార్యలు - ఏడుగురు}; కున్ = కు; మ్రొక్కి న = నమస్కరించిన.

1-261-క. | బిడ్డఁడు - బిడ్డఁడు = కుమారుడు; మ్రొక్కినఁదల్లులు - మ్రొక్కి నన్ = నమస్కరింపగ; తల్లులు = తల్లులు; జడ్డననంకములనునిచి - జడ్డనన్ = తటాలున; అంకములన్ = తొడలపై; ఉనిచి = ఉంచుకొని; చన్నుల - చన్నుల =

చన్నుల; **తుదిఁబాలొడ్డగిలఁబ్రేమభరమున** - తుదిన్ = మొనలలో; పాలు = క్షీరము; ఒడ్డగిలన్ = పొంగిరాగా; ప్రేమ = ప్రేమ యొక్క; భరమునన్ = భారమువలన; **జడ్డువడండడిపిరక్షిజలములననఘా** - జడ్డువడన్ = ఆశ్చర్యకరముగ; తడిపిరి = చెమ్మగిల చేసిరి; అక్షిజలములన్ = కన్నీటితో; అనఘా = పాపములేనివాడా.

1-262-వ. | **తదనంతరంబ** - తదనంతరంబ = ఆ తరువాత; **యష్టోత్తర శత షోడశసహస్ర** - అష్టోత్తరశతషోడశసహస్ర = పదహారు వేలనూట ఎనిమిది / అష్ట+శత+షోడశ+సహస్ర; **సౌవర్ణసౌధకాంతంబయిన** - సౌవర్ణ = బంగారు; సౌధ = మేడలలో; కాంతంబు = కాంతలున్నవి / భార్యలు ఉన్నవి; అయిన = అయినట్టి; **శుద్ధాంతభవనంబుసొచ్చి** - శుద్ధాంత = అంతఃపుర; భవనంబు = భవనములు; చొచ్చి = ప్రవేశించి; **హరి** - హరి = కృష్ణుడు; **తనమనంబున** - తన = తనయొక్క; మనంబున = మనసులో.

1-263-మ. | **ఒక** - ఒక = ఒక; **భామాభవనంబు** - భామా = భార్య యొక్క; భవనంబు = భవనము; **మున్నుసొర** - మున్ను = ముందుగ; చొరన్ = చేరితే; **వేఱొకర్తు** - వేఱొకర్తు = ఇంకొకామె; **లోఁగుందునో** - లోన్ = మనసులో; కుందునో = క్రుంగునేమో; **సుకరాలాపములాడదో** - సుకర = సుఖకరములైన; ఆలాపములు = మాటలు; ఆడదో = పలుకదేమో; **సొలయునో** - సొలయునో = వైముఖ్యమును పొందునేమో; **సుప్రీతి** - సుప్రీతిన్ = బాగా ప్రేమతో; వీక్షింపదో = చూడదేమో; **వికలత్వంబుననుండునో** - వికలత్వంబునన్ = చెదిరినమనసుతో; ఉండునో = ఉండునేమో; **యనుచునవ్వేళన్** - అనుచున్ = అనుకొనుచు; ఆ = ఆ; వేళన్ = సమయములో; **వధూగేహముల్** - వధూ = భార్యల; గేహముల్ = గృహములు; **ప్రకటాశ్చర్యవిభూతిఁజొచ్చె** - ప్రకట = ప్రకటింపబడిన; ఆశ్చర్య = ఆశ్తర్యకరమైన; విభూతిన్ = వైభవముతో; చొచ్చె = ప్రవేశించెను; **బహురూపవ్యక్తుఁడై** - బహు = అనేకములైన; రూప = రూపములతో; వ్యక్తుఁడు = వ్యక్తమైనవాడు / కనిపించినవాడు; ఐ = అయ్యి; **భార్గవా** - భార్గవా = శౌనకా {భార్గవ - భృగు వంశమున జన్మించినవాడు, శౌనకుడు}.

1-264-వ. | **ఆ** - ఆ = ఆ; సమయంబున = సమయమున.

1-265-క. | **శిశువులఁజంకలనిడి** - శిశువులన్ = పిల్లలను; చంకలన్ = చంకలో; ఇడి = ఉంచి / ఎత్తుకొని; **తనుకృశతలు** - తను = శరీరము; కృశతలు = చిక్కిపోవుటలు; **విరహాగ్నిఁదెలుప** - విరహ = ఎడబాటు అనే; అగ్నిన్ = అగ్నిని; తెలుప = తెలుపుతుండగ; **గృహగేహళులన్** - గృహ = ఇంటి; గేహళులన్ = గుమ్మములలో; **రశనలు జాఱఁగ సిగ్గున** - రశనలు = మొలనూళ్లు; జాఱఁగ = జారిపోతుండగ; సిగ్గున = లజ్జవలన; **శశిముఖులెదురేఁగిరపుడు** - శశిముఖులు = స్త్రీలు {శశిముఖులు - (కుందేలుకలవాడు) చంద్రునివంటి ముఖము కలవారు / స్త్రీలు}; ఎదుర = ఎదురుగ; ఏఁగిరి = వెళ్ళిరి; అపుడు = ఆ సమయమున; **జలజాక్షునకున్** - జలజాక్షున్ = కృష్ణుని {జలజాక్షుడు - (నీట పుట్టిన) పద్మములవంటి కన్నులు ఉన్నవాడు, కృష్ణుడు}; కున్ = కి.

1-266-మ. | **పతి** - పతి = భర్త; నా = నాయొక్క; **యింటికి** - ఇంటి = ఇంటి; కిన్ = కి; **మున్నువచ్చెనిదె** - మున్ను = ముందు; వచ్చెన్ = వచ్చెను; ఇదె = ఇదిగో; **నాప్రాణేశుఁడస్మద్గృహాగతుఁడయ్యెన్** - నా = నాయొక్క; ప్రాణేశుఁడు = భర్త

{ప్రాణేశుడు - ప్రాణములకు ఈశ్వరుడు, భర్త}; అస్మత్ = మాయొక్క; గృహ్ = ఇంటికి; ఆగతుఁడు = వచ్చినవాడు; అయ్యెన్ = ఆయెను; మునుసేరెఁబో - మును = ముందుగ; సేరెన్ = చేరెను; పో = కదా; తొలుత - తొలుత = ముందు; మత్కాంతుండు - మత్ = నాయొక్క; కాంతుండు = ప్రియుడు; నాశాలకేనితరాలభ్యసుఖంబుగంటినని - నా = నాయొక్క; శాల = ఇంటి; కిన్ = కి; ఏన్ = నేను; ఇతర = ఇంకొక విధమున; అలభ్య = లభ్యము కానట్టి; సుఖంబున్ = సుఖమును; కంటిని = చూసితిని; అని = అని; తారింటింటనర్చించిరయ్యతివల్ - తారు = తాము; ఇంటింటన్ = అన్ని ఇళ్ళలోను; అర్చించిరి = పూజించిరి; ఆ = ఆ; అతివల్ = స్త్రీలు; నూఱుఁబదారువేలునెనమండ్రవ్వేళనాత్మేశ్వరున్ - నూఱుఁ బదారువేలు నెనమండ్రు = నూటపదహారువేల ఎనమిదిమంది / నూఱు + పదారు * వేలు + ఎనమండ్రు; ఆ = ఆ; వేళన్ = సమయములో; ఆత్మ = తమ; ఈశ్వరున్ = భర్తను.

1-267-వ. | వారలంజూచి - వారలన్ = వారిని; చూచి = చూసి; హరి - హరి = హరి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

1-268-మ. | కొడుకుల్ - కొడుకుల్ = కొడుకులు; భక్తివిధేయులౌదురుగదా - భక్తి = భక్తితో; విధేయులు = లొంగినవారు; ఔదురు = అవుతారు; కదా = కదా; కోడండ్రు - కోడండ్రు = కోడళ్ళు; మీవాక్యముల్ - మీ = మీ యొక్క; వాక్యముల్ = మాటలు; గడువంజాలక - గడువన్ = దాటుటకు; చాలక = సరిపోకుండగ; యుందురా - ఉందురా = ఉంటారా; విబుధసత్కారంబుగావింతురా - విబుధ = పండితులకు; సత్కారంబున్ = మర్యాదలు; కావింతురా = చేయుదురా; తొడవుల్ - తొడవుల్ = ఆభరణములు; వస్త్రములుంబదార్థరససందోహంబులుంజాలునా - వస్త్రములున్ = బట్టలు; పదార్థ = పదార్థములు; రస = రసముల; సందోహంబులున్ = సమూహములు; చాలునా = సరిపోవుచున్నవా; కడమల్ గావుగదా - కడమల్ = కొరతలు; కావున్ = కలుగుట లేదు; కదా = కదా; భవన్నిలయముల్ గల్యాణయుక్తంబులే - భవత్ = మీయొక్క; నిలయముల్ = ఇండ్లలో; కల్యాణ = శుభములు; యుక్తంబులే = కూడినవేనా.

1-269-సీ. | తిలకమేటికి - తిలకము = నుదిటి బొట్టు; ఏటి = ఎందుల; కిన్ = కు; లేదు - లేదు = లేదు; తిలకనీతిలకమా - తిలకనీ = తిలకము ధరించువారిలో / స్త్రీలలో; తిలకమా = గౌరవింపదగినదానా; పువ్వులుదుఱుమవా - పువ్వులున్ = పువ్వులను; తుఱుమవా = ధరింపవా; పువ్వుఁబోఁడి - పువ్వున్ = పువ్వులవంటి; బోఁడి = శరీరము కలదానా; కస్తూరియలఁదవా - కస్తూరి = కస్తూరి; అలఁదవా = రాయవా; కస్తూరికాగంధి - కస్తూరికా = కస్తూరివంటి; గంధి = వాసన కలదానా; తొడవులుదొడవవా - తొడవులు = ఆభరణములు; తొడవవా = ధరింపవా; తొడవుతొడవ - తొడవు = ఆభరణములకే; తొడవ = ఆభరణమా; కలహంసఁబెంపుదే - కలహంసన్ = (మధుర కంఠధ్వని) కలహంసలను; పెంపుదే = పెంచుతున్నావా; కలహంసగామిని - కలహంస = చక్కటిహంస; గామిని = నడక కలదానా; కీరముఁజదివింతె - కీరమున్ = చిలుకలకు; చదివింతె = మాటలు చెప్పుతావా; కీరవాణి - కీర = చిలుకపలుకుల వంటి; వాణి = కంఠము కలదానా; లతలఁబోషింతువా - లతలన్ = లతలను; పోషింతువా = పెంచుతావా; లతికాలలితదేహ - లతికా = పూలతీగవలె;

లలిత = సుకుమార; దేహ = దేహము కలదానా; సరసినోలాడుదే - సరసిన్ = కొలనులో; ఓలాడుదే = జలకాలాడుదే; సరసిజాక్షి - సరసిజ = పద్మముల వంటి; అక్షి = కన్నులు ఉన్నదానా;

1-269.1-ఆ. | మృగికి - మృగి = లేడి; మేఁతలిడుదె - కిన్ = కి; మేఁతల్ = గడ్డి / మేతలు; ఇడుదె = ఇచ్చెదవా; మృగశాబలోచన - మృగ = లేడి; శాబ = పిల్లకి వంటి; లోచన = కన్నులు ఉన్నదానా; గురులనాదరింతె - గురులన్ = గురువులను / పెద్దలను; ఆదరింతె = ఆదరించెదవా; గురువివేక - గురు = గొప్ప; వివేక = వివేకము కలదానా; బంధుజనులఁబ్రోతె - బంధుజనులన్ = బంధువులను; ప్రోతె = రక్షింతువా; బంధుచింతామణి - బంధు = బంధువులకు; చింత = తలచినవి; ఆమణి = ఇచ్చుదానా; యనుచు - అనుచున్ = అంటూ; సతులనడిగెనచ్యుతుండు - సతులన్ = భార్యలను; అడిగెన్ = అడిగెను; అచ్యుతుండు = కృష్ణుడు {అచ్యుతుడు - నాశము లేని వాడు, విష్ణువు}.

1-270-వ. | అని - అని = ఆ విధముగా; యడిగిన - అడిగినన్ = అడుగగా; వారలు - వారలు = వారు; హరింబాసినదినంబులందు - హరిన్ = కృష్ణుని; శరీరసంస్కార - పాసిన = ఎడబాటు చెందిన; దినంబులు = రోజులు; అందున్ = లో; శరీర = శరీరములను; సంస్కార = చక్కదిద్దు కొనుటలు; కేళీవిహార - కేళీ = సరదాలకి; విహార = విహరించుటలు; హాస - హాస = నవ్వుటలు; వనమందిరగమన - వన = వనములకు; మందిర = మందిరములకు; గమన = వెళ్ళుటలు; మహోత్సవదర్శనంబులొల్లని - మహోత్సవ = మహోత్సవములను; దర్శనంబులు = చూడబోవుటలు; ఒల్లని = అంగీకరింపని; యిల్లాండ్రు - ఇల్లాండ్రు = భార్యలు; కావున - కావున = అగుట మూలమున.

1-271-మ. | సిరి - సిరి = లక్ష్మి; చాంచల్యముతోడిదయ్యుఁదనకున్ - చాంచల్యము = చంచలత్వము; తోడిది = కూడినది; అయ్యున్ = అయినప్పటికి; తన = తన; కున్ = కు; జీవేశ్వరుండంచునే - జీవేశ్వరుండు = భర్త / జీవమునకు ఈశ్వరుడు; అంచున్ = అనుచు; ఏ = ఏ; పురుషశ్రేష్ఠు - పురుషశ్రేష్ఠున్ = కృష్ణుని {పురుషశ్రేష్ఠుడు - పురుషులలో శ్రేష్ఠుడు, విష్ణువు}; వరించెనట్టి - వరించెన్ = వరించెను; అట్టి = అటువంటి; పరమున్ - పరమున్ = అందరికన్న పైన ఉన్నవానిని; బుద్ధిన్ - బుద్ధిన్ = బుద్ధిశాలిని; విలోకంబులన్ గరయుగ్మంబులఁగౌఁగిలించిరి - విలోకంబులన్ = చూపులతో; కర = చేతుల; యుగ్మంబులన్ = జంటలతో; కౌఁగిలించిరి = ఆలింగనము చేసిరి; సతుల్ గల్యాణబాష్పంబులాభరణశ్రేణులుగాఁబ్రతిక్షణ - సతుల్ = సత్ప్రవర్తన కల స్త్రీలు; కల్యాణ = ఆనందపు; బాష్పంబులు = కన్నీళ్ళు; ఆభరణ = ఆభరణముల; శ్రేణులుగాన్ = వరుసలుగా; ప్రతిక్షణ = క్షణక్షణము; నవప్రాప్తానురాగంబులన్ - నవ = కొత్తగా; ప్రాప్త = పొందబడిన; అనురాగంబులన్ = అనురాగములతో.

1-272-మత్త. | పంచబాణుని - పంచబాణుని = మన్మథుని {పంచబాణుడు - ఐదు బాణముల వాడు , మన్మథుడు}; నీఱుసేసిన - నీఱు = భస్మము; సేసిన = చేసిన; భర్గునిందనవిల్లు - భర్గునిన్ = శివుని; తన = తనయొక్క; విల్లు = ధనస్సు; వర్జించి - వర్జించి = వదిలివేసి; మూర్ఛిల్లఁజేయఁజాలు - మూర్ఛిల్లన్ = మూర్ఛ పోవునట్లు; చేయన్ = చేయుటకు; చాలు = సరిపడ; విశేషహాసవిలోకనోదంచిదాకృతులయ్యుఁగాంతలు - విశేష = విశిష్టమైన; హాస =

నవ్వులు; విలోకన = చూపులు; ఉదంచిత = మిక్కిలి శోభ కలిగిన; ఆకృతులు = ఆకారములు కలవారు; అయ్యున్ = అయినప్పటికిని; కాంతలు = స్త్రీలు; దంభచేష్టల - దంభ = కపట; చేష్టలన్ = చేష్టలతో; మాధవుం - మాధవున్ = కృష్ణుని {మాధవుడు - మాధవి భర్త, కృష్ణుడు}; సంచలింపఁగజేయనేమియుఁజాలరైరి - సంచలింపఁగన్ = మనసుని చలింపగా; చేయన్ = చేయుటకు; ఏమియున్ = ఏమాత్రము; చాలరు = చాలనివారు; ఐరి = అయ్యిరి; బుధోత్తమా - బుధోత్తమా = జ్ఞానులలో శ్రేష్ఠుడా / శౌనకుడా.

1-273-వ. | ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబున = విధముగ; సంగవిరహితుండైన - సంగ = సంబంధము / బంధనములు; విరహితుండు = లేనివాడు; ఐన = అయినట్టి; కంసారి - కంసారి = కృష్ణుడు {కంసారి - కంసునకు శత్రువు, కృష్ణుడు}; సంసారికైవడి - సంసారి = సంసార బంధములు ఉన్నవాని ; కైవడి = వలె; విహరింపనజ్ఞాన - విహరింపన్ = చరించుచుండఁగ; అజ్ఞాన = అజ్ఞానముతోకూడిన; విలోకులయిన - విలోకులు = దృష్టికలవారు; అయిన = అయినట్టి; లోకులు - లోకులు = ప్రజలు; లోకసామాన్యమనుష్యుండని - లోక = లోకములో; సామాన్య = సామాన్యముగా ఉండు; మనుష్యుండు = మానవుడు; అని = అని; తలంతురాత్మాశ్రయమైన - తలంతురు = అనుకొందురు; ఆత్మా = ఆత్మను; ఆశ్రయ = ఆశ్రయించినది; ఐన = అయినట్టి; బుద్ధి - బుద్ధి = బుద్ధి; యాత్మయందున్న - ఆత్మ = ఆత్మ; అందున్ = లో; ఉన్న = ఉన్నట్టి; యానందాదులతోడంగూడని - ఆనంద = ఆనందము; అదులు = మొదలగువాటి; తోడన్ = తో; కూడని = కూడకుండగా ఉండు; తెఱంగుననీశ్వరుండు - తెఱంగునన్ = విధముగ; ఈశ్వరుండు = హరి; ప్రకృతితోడంగూడియునా - ప్రకృతి = ప్రకృతి; తోడన్ = తో; కూడియున్ = కూడి ఉన్నప్పటికిని; ఆ = ఆ; ప్రకృతిగుణంబులైన - ప్రకృతి = ప్రకృతి యొక్క; గుణంబులు = గుణములు; ఐన = అయినట్టి; సుఖదుఃఖంబులఁజెందక - సుఖ = సుఖములను; దుఃఖంబులన్ = దుఃఖములను; చెందక = సంబంధములేక; యుండుఁబరస్పర - ఉండున్ = ఉండును; పరస్పర = ఒకదానికొకటి; సంఘర్షణంబులచే - సంఘర్షణంబుల = రాసుకొనుట / ఒరసికొనుట; చేన్ = చేత; వేణువులవలన - వేణువుల = వెదుళ్ళు; వలనన్ = వలన; వహ్నిఁబుట్టించి - వహ్నిన్ = అగ్నిని; పుట్టించి = పుట్టించి; వనంబుల - వనంబులన్ = అడవులను; దహించు - దహించు = కాల్చివేయు; మహావాయువుచందంబున - మహా = గొప్ప; వాయువు = గాలి; చందంబున = వలె; భూమికి - భూమి = భూమండలము; కిన్ = నకు; భారహేతువులై - భార = బరువు పెరుగుటకు ; హేతువులు = కారణములు; ఐ = అయ్యి; యనేకాక్షౌహిణులతోడంబ్రవృద్ధతేజులగు - అనేక = లెక్కకుమించిన; అక్షౌహిణులు = అక్షౌహిణులు; తోడన్ = తో; ప్రవృద్ధ = బాగుగా పెరిగిన; తేజులు = తేజస్సుకలవారు; అగు = అయిన; రాజులకన్యోన్యవైరంబులుగల్పించి - రాజులు = రాజులు; కున్ = కి; అన్యోన్య = వారిలోవారికి; వైరంబులు = శత్రుత్వములు; కల్పించి = కలుగజేసి; నిరాయుధుండై - నిరాయుధుండు = ఆయుధములు లేనివాడు; ఐ = అయ్యి; సంహారంబుసేసి - సంహారంబున్ = సంహారమును; చేసి = చేసి; శాంతుండై - శాంతుండు = శాంతిపొందినవాడు; ఐ = అయ్యి; పిదపంగాంతామధ్యంబునఁబ్రాకృతమనుష్యుండునుంబోలె - పిదపన్ = తరువాత; కాంతా = స్త్రీల; మధ్యంబునన్ = మధ్యలో; ప్రాకృత = సామాన్య; మనుష్యుండునున్ = మానవుని; పోలెన్ = వలె; సంచరించుచుండెనా - సంచరించుచు = తిరుగుతూ; ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయములో.

1-274-క. | **యతులీశ్వరుని** - యతులు = ఇంద్రియములను నియమించినవారు; ఈశ్వరుని = కృష్ణుని; మహత్త్వము = గొప్పదనము యొక్క; **మితమెఱుఁగనిభంగిఁనప్రమేయుఁడగు** - మితమున్ = పరిమాణమును / హద్దులను; ఎఱుఁగని = తెలిసికొనలేని; భంగిన్ = విధముగ; అప్రమేయుఁడు = మితము లేనివాడు; అగు = అయినట్టి; **హరిస్థితినెఱుఁగక** - హరి = కృష్ణుని; స్థితిన్ = స్థితిని; ఎఱుఁగకన్ = తెలిసికొనలేక; **కాముకుఁడని** - కాముకుఁడు = కామ ప్రకోపముతో నుండువాడు; అని = అని; **రతములు** - రతములు = సురతములు; **సలుపుదురు** - సలుపుదురు = చేయుదురు; **తిగిచి** - తిగిచి = ఆకర్షించి; **రమణులు** - రమణులు = స్త్రీలు; **సుమతీ** - సుమతీ = మంచి బుద్ధి కలవాడా.

1-275-క. | **ఎల్లప్పుడు** - ఎల్లప్పుడు = ఎప్పుడు; మా = మాయొక్క; **యిండ్లను** - ఇండ్లను = ఇండ్ల యందే ; **వల్లభుఁడు** - వల్లభుఁడు = భర్త; **వసించు** - వసించు = ఉండును; **నేము** - నేము = మేమే; **వల్లభలము** - వల్లభలము = ప్రియమైన వారము; **శ్రీవల్లభునకనుచు** - శ్రీవల్లభు = కృష్ణున {శ్రీవల్లభుడు - లక్ష్మీపతి, విష్ణువు}; కున్ = కు; అనుచున్ = అంటూ; **గోపీనవల్లభుచే** - గోపీవల్లభు = కృష్ణుడు {గోపీవల్లభుడు - గోపికలకు ప్రియుడు, కృష్ణుడు}; చేన్ = చేత; **సతులు** - సతులు = భార్యలు; **మమతవలఁబడిరనఘా** - మమతవలన్ = మమకార మనెడి; వలన్ = వలలో; పడిరి = తగలుకొనిరి; అనఘా = పాపము లేనివాడా.

1-276-వ. | **అని** - అని = అని; **చెప్పిన** - చెప్పిన = చెప్పగ; **విని** - విని = వినిన; **శౌనకుండు** - శౌనకుండు = శౌనకుడు; **సూతునకిట్లనియె** - సూతున = సూతున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-277-సీ. | **గురునందనుండు** - గురు = ద్రోణుని; నందనుండు = కొడుకు / అశ్వత్థామ; **సక్రోధుఁడై** - సక్రోధుఁడు = క్రోధముతో ఉన్నవాడు; ఐ = అయ్యి; యేసిన = ప్రయోగించిన; **బ్రహ్మశిరోనామబాణవహ్నిఁగంపించునుత్తర** - బ్రహ్మశిరస్ = బ్రహ్మశిరస్సు అను ; నామ = పేరు కల; బాణ = బాణముయొక్క; వహ్నిన్ = అగ్నికి; కంపించు = వణికిపోతున్న; ఉత్తర = ఉత్తరయొక్క; **గర్భంబుగ్రమ్మఱఁబద్మలోచనుచేతఁబ్రతికెనండ్రు** - గర్భంబున్ = గర్భమును; క్రమ్మఱన్ = మరల; పద్మలోచను = కృష్ణుని; చేతన్ = వలన; బ్రతికెను = బ్రతికెను; అండ్రు = అందురు; **గర్భస్థుఁడగు** - గర్భస్థుఁడు = గర్భములో ఉన్నవాడు; అగు = అయినట్టి; **బాలుఁగంసారి** - బాలున్ = పిల్లవానిని; కంసారి = కృష్ణుడు; **యే** - ఏ = ఏ; రీతి = విధముగ; **బ్రతికించె** - బ్రతికించెన్ = బ్రతికించెను; **మృత్యువు** - మృత్యువు = మరణము వలన; **భయము** - భయమున్ = భయమును; వాపి = పోగొట్టి; **జనియించి** - జనియించి = పుట్టి; **యతఁడెన్ని** - అతఁడు = అతడు; ఎన్ని = ఎన్ని; **సంవత్సరములుండెనెబ్భంగి** - సంవత్సరములు = ఏండ్లు; ఉండెన్ = ఉండెను; ఏ = ఏ; భంగిన్ = విధముగ; **వర్తించెనేమిసేసె** - వర్తించెన్ = చరించెను; ఏమి = ఏమి; చేసెన్ = చేసెను;

1-277.1-ఆ. | **వినుము శుకుఁడు వచ్చి విజ్ఞానపద్ధతినతనికెట్లుసూపెనతఁడు** - వినుము = వినుము; శుకుఁడు = శుకుడు; వచ్చి = వచ్చి; విజ్ఞాన = విజ్ఞానము యొక్క; పద్ధతిన్ = మార్గమును; అతని = అతని; కిన్ = కి; ఎట్లు = ఎట్లు; సూపె = చూపెను; అతఁడు = అతడు; **పిదపఁదన** - పిదపన్ = తరువాత; తన = తనయొక్క; **శరీరమేవిధంబున**

- శరీరము = శరీరము; ఏ = ఏ; విధంబునన్ = విధముగ; వర్జించె - వర్జించెన్ = విడిచిపెట్టెను; విప్రముఖ్య - విప్ర = బ్రాహ్మణులలో; ముఖ్య = ముఖ్యుడా; నాకు - నాకు = నాకు; విస్తరింపు - విస్తరింపు = వివరింపుము.

1-278-వ. | అనిన - అనినన్ = అనగా; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; ధర్మనందనుండు - ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుండు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; చతుస్సముద్రముద్రితాఖిల - చతుస్ = నాలుగు; సముద్ర = సముద్రములచే; ముద్రిత = ఆవరింపడడిన; అఖిల = సమస్తమైన; జంబూద్వీపరాజ్యంబునార్జించియు - జంబూ = జంబూ; ద్వీప = ద్వీపపు; రాజ్యంబున్ = రాజ్యమును; ఆర్జించియు = సంపాదించినప్పటికి; మిన్నుముట్టినకీర్తినుపార్జించియునంగనా - మిన్ను = ఆకాశమును; ముట్టిన = అంటిన; కీర్తిన్ = కీర్తిని; ఉపార్జించియు = సముపార్జించినప్పటికిని; అంగనా = స్త్రీలు; తురంగ - తురంగ = గుర్రములు; మాతంగ - మాతంగ = ఏనుగులు; సుభట - సుభట = మంచి యోధులు; కాంచనాది - కాంచన = బంగారము; ఆది = మొదలగు; దివ్యసంపదలు - దివ్య = దివ్యమైన; సంపదలు = సంపదలు; సంపాదించియు - సంపాదించియున్ = సంపాదించినప్పటికిని; వీరసోదర - వీర = వీరులైన; సోదర = సోదరులు; విప్ర - విప్ర = బ్రాహ్మణులు; విద్వజ్జన - విద్వత్ = విద్వాంసులైన; జన = జనుల వలన; వినోదంబులఁబ్రమోదించియు - వినోదంబులన్ = వినోదములతో; ప్రమోదించియున్ = మిక్కిలి సంతోషించినప్పటికిని; వైభవంబులలవరించియుగ్రతువులాచరించియు - వైభవంబులు = వైభవములను; అలవరించియున్ = పొందియున్; క్రతువులు = యజ్ఞములు; ఆచరించియున్ = చేసినప్పటికిని; దుష్టశిక్షణశిష్టరక్షణంబులొనరించియు - దుష్ట = దుష్టులను; శిక్షణ = శిక్షించుట; శిష్ట = శిష్టులను; రక్షణంబులు = రక్షించుటలు; ఒనరించియున్ = ఏర్పరిచినప్పటికిని; ముకుందచరణారవిందసేవారతుండై - ముకుంద = హరియొక్క; చరణ = పాదములనే; అరవింద = పద్మములు; సేవా = భక్తిమీద; రతుండు = మిక్కిలి ప్రేమ కలవాడు ; ఐ = అయ్యి; సమస్తసంఘంబులందునభిలాషంవర్జించి - సమస్త = సమస్తమైన; సంఘంబులు = సంబంధములు; అందున్ = ఎడల; అభిలాషన్ = కోరికను; వర్జించి = వదిలివేసి; యరిషడ్వర్గంబు - అరిషడ్వర్గంబున్ = అరిషడ్వర్గములు {అరిషడ్వర్గములు - కామ క్రోధ లోభ మోహము మద మాత్సర్యములు అను ఆరుగురు శత్రువులు}; జయించి - జయించి = జయించి; రాజ్యంబుసేయుచు - రాజ్యంబున్ = రాజ్యమును; చేయుచున్ = చేయుచు.

1-279-తే. | చందనాదులనాఁకట - చందన = చందనము; ఆదులన్ = మొదలగువానివలన; ఆఁకటన్ = ఆకలితో; స్రగ్గువాఁడు = కుంచించుకొని పోవు వాడు; దనివినొందనికైవడి - తనివిన్ = సంతృప్తిని; ఒందని = పొందని; కైవడిన్ = విధముగ; ధర్మసుతుఁడు = ధర్మరాజు {ధర్మసుతుఁడు - ధర్మరాజుపుత్రుడము, ధర్మరాజు}; సంపదలు - సంపదలు = సంపదలు; పెక్కుగలిగియుఁజక్రిపాదసేవనంబులఁ - పెక్కున్ = చాలా; కలిగియున్ = కలిగి ఉన్నప్పటికిని; చక్రి = చక్రాయుధుని / హరి; పాద = పాదముల మీది; సేవనంబులన్ = భక్తివలన; పరిపూర్తిసెందకుండె - పరిపూర్తి = సంతృప్తి; చెందకన్ = చెందకుండగ; ఉండెన్ = ఉండెను.

1-280-వ. | అంతంగొన్నిదినంబులకునభిమన్యుకాంతాగర్భంబునందున్న - అంతన్ = అంతట; కొన్ని = కొన్ని; దినంబుల = రోజుల; కున్ = కి; అభిమన్యు = అబిమన్యుని {అభిమన్యుకాంత - ఉత్తర}; కాంతా = భార్యయొక్క;

గర్భంబున్ = గర్భము; అందున్ = లోపల; ఉన్న = ఉన్నటువంటి; డింభకుండు - డింభకుండు = పిల్లవాడు; దశమమాసపరిచ్ఛేద్యుండై - దశమ = పదవ; మాస = నెల; పరిచ్ఛేద్యుండు = దాటినవాడు; ఐ = అయ్యి; గర్భాంతరాళంబున - గర్భ = గర్భముయొక్క; అంతరాళంబున = లోపల; దురంతంబైన - దురంతంబు = అంతములేనిది; ఐన = అయినట్టి; యశ్వత్థామబాణానలంబున - అశ్వత్థామ = అశ్వత్థామ; బాణ = బాణముయొక్క; అనలంబునన్ = అగ్నివలన; దందహ్యమానుండై - దందహ్యమానుండు = దహింపబడుచున్న వాడు; ఐ = అయ్యి; తల్లడిల్లుచు - తల్లడిల్లుచున్ = తల్లడిల్లుతూ.

1-281-ఉ. | కుయ్యిడ - కుయ్యిడన్ = కుయ్ అని ఏడ్చుటకు ; శక్తి - శక్తి = నేర్పు; లేదుదరగోళములోపలనున్నవాఁడ - లేదు = లేదు; ఉదర = కడుపులోని; గోళము = పిండము; లోపలన్ = లోపల; ఉన్నవాఁడన్ = ఉన్నవాడిని; దిక్కెయ్యదినాథనని - దిక్కు = శరణు; ఎయ్యది = ఏది; అనాథను = దిక్కులేని వాడను; అని = అని; యెప్పుడుఁదల్లి - ఎప్పుడున్ = ఎప్పుడు; తల్లి = తల్లి; గణింప - గణింప = ఎంచుతుండగ; విందు - విందున్ = వినుచుందును; నేడియ్యిషువహ్ని - నేడు = ఇవేళ; ఈ = ఈ; ఇషు = బాణముయొక్క; వహ్నిన్ = అగ్నిని; వాయుటకునెయ్యదిమార్గము - వాయుట = దూరము చేయుట; కున్ = కు; ఏయ్యది = ఏది; మార్గము = దారి; నన్నుఁగావనే - నన్నున్ = నన్ను; కావన్ = కాపాడుటకు; ఏ = ఏ; యయ్యగలండు - అయ్య = మహాత్ముడు; కలండు = ఉన్నాడు; గర్భజనితాపదనెవ్వఁడెఱుంగు - గర్భ = గర్భములో; జనిత = కలుగుతున్న; ఆపదన్ = ప్రమాదమును; ఎవ్వఁడు = ఎవడు; ఎఱుంగున్ = తెలిసికొనగలవాడు; దైవమా - దైవమా = దేవుడా.

1-282-క. | చిచ్చఱకోలవశంబునఁజచ్చి - చిచ్చఱ = అగ్నిమయమైన / చిచ్చు+ఉఱ; కోల = బాణము; వశంబునన్ = వలన; చచ్చి = చనిపోయి; బహిర్గతుఁడఁగాని - బహిర్గతుఁడన్ = బయటపడువాడు; కాని = కానట్టి; సమయమునసుదాఁనుచ్చలితగర్భవేదనఁజచ్చును - సమయమునను = సమయములో; తాన్ = తను; ఉచ్చలిత = చెదరిపోయిన; గర్భ = గర్భమువలని; వేదనన్ = బాధతో; చచ్చును = చనిపోవును; మాతల్లి ఘోరసంతాపముననన్ - మా = మాయొక్క; తల్లి = తల్లి; ఘోర = ఘోరమైన; సంతాపముననన్ = శోకముతో.

1-283-క. | చెచ్చెర - చెచ్చెర = గబగబా; బాణజ్వాలలు - బాణ = బాణముయొక్క; జ్వాలలు = మంటలు; వచ్చిన - వచ్చినన్ = వచ్చినచో; విష్ణుండుగావవచ్చుననుచుఁదాఁముచ్చటలుసెప్పు - విష్ణుండు = హరి; కావన్ = కాపాడుటకు; వచ్చున్ = వచ్చును; అనుచున్ = అంటూ; తాన్ = తను; ముచ్చటలు = కబుర్లు; చెప్పు = చెప్పును; సతులకు - సతులు = చెలికత్తెలు; కున్ = కి; నిచ్చలు - నిచ్చలు = నిత్యమును; మాయవ్వ - మా = మాయొక్క; అవ్వ = తల్లి; నేఁడు - నేఁడు = ఇవేళ; నిజమయ్యెడినో - నిజము = నిజము; అయ్యెడినో = అవుతుందోలేదో.

1-284-శా. | రాఁడా - రాఁడా = రాకపోతాడా; చూడ - చూడన్ = చూచుటకు / కాపాడుటకు; సమస్తభూతములలో - సమస్త = అన్ని; భూతముల = జీవుల; లోన్ = లోను; రాజిల్లు - రాజిల్లు = ప్రకాశించే; వాఁడిచ్చటన్ - వాఁడు = వాడు; ఇచ్చటన్ = ఇక్కడ; లేఁడా - లేఁడా = లేకపోతాడా; పాఱుని - పాఱుని = బ్రాహ్మణుని; చిచ్చఱమ్ముఁదొలఁగన్ - చిచ్చఱ = అగ్నిమయమైన; అమ్మున్ = బాణమును; తొలఁగన్ = తొలగించుటకు; లీలాగతిం ద్రోచి - లీలా = లీలతోకూడిన; గతిన్ =

విధముగ; త్రోచి = తోసేసి; **నాకీఁడా** - నాకు = నాకు; ఈఁడా = ఇవ్వడా; **నేఁడభయప్రదానమతఁడూహింపన్** - నేఁడు = ఇవాళ; అభయ = అభయమును; ప్రదానము = ప్రసాదించుట; అతఁడు = అతడు; ఊహింపన్ = ఆలోచించిన; **నతత్రాత** - నతన్ = మ్రొక్కినవారిని; త్రాత = తరింప చేయువాడు; **మున్ గాఁడా** - మున్ = ఇంతకు ముందు; కాఁడా = అయ్యి ఉండడా; **యెందఱిఁగావఁడీయెడల** - ఎందఱిన్ = ఎందరిని; కావఁడు = కాపాడలేదు; ఈ = ఈ; ఎడల = విషయములో; **మత్కర్మంబుదానెట్టిదో** - మత్ = నాయొక్క; కర్మంబు = కర్మ; తాన్ = తాను; ఎట్టిదో = ఎలాంటిదో.

1-285-వ. | **అని** - అని = అని; **గతాగతప్రాణుండై** - గత = ఉండినది; అగత = ఉండనిది యైన; ప్రాణుండు = ప్రాణము కలవాడు; ఐ = అయ్యి; **భ్రూణగతుండైన** - భ్రూణ = పిండము; గతుండు = లోపల ఉన్నవాడు; ఐన = అయినట్టి; **శిశువు** - శిశువు = పిల్లవాడు; **చింతించు** - చింతించు = బాధపడుతున్న; **సమయంబున** - సమయంబునన్ = సమయమున.

1-286-సీ. | **మేఘంబుమీఁది** - మేఘంబు = మేఘము; మీఁది = మీద ఉన్న; **క్రొమ్మెఱుఁగుకైవడి** - క్రొమ్మెఱుఁగు = క్రొత్త మెరుపుతీగ; కైవడిన్ = వలె; **మేనిపైనున్న** - మేని = శరీరము; పైన్ = మీద; ఉన్న = ఉన్నట్టి; **పచ్చనిపటమువాఁడు** - పచ్చని = పచ్చనిరంగు కల ; పటమువాఁడు = వస్త్రము కలవాడు; **గండభాగంబులఁగాంచనమణిమయమకరకుండలకాంతిమలయువాఁడు** - గండభాగంబులన్ = చెక్కిళ్ళయందు; కాంచన = బంగారపు; మణి = రత్నములు; మయ = తాపింపబడిన; మకరకుండల = మకరకుండలములయొక్క; కాంతి = వెలుగు; మలయువాఁడు = పరచబడినవాడు; **శరవహ్నినడఁగించు** - శర = బాణముల యొక్క; వహ్నిన్ = అగ్నిని; అడఁగించు = అణచివేయు; **సంరంభమునఁజేసి** - సంరంభమునన్ = ఆత్రుత / వేగిరిపాటు ; చేసి = వలన; **కన్నుల** - కన్నులన్ = కళ్ళలో; **నునుఁగెంపు** - నును = చిక్కటి; కెంపు = ఎరుపురంగు; కలుగువాఁడు = కలవాడు; **బాలార్కమండలప్రతిమానరత్నహాటకవిరాజితకిరీటంబువాఁడు** - బాల = ఉదయిస్తున్న; అర్క = సూర్యుని; మండల = చక్రమును; ప్రతిమాన = పోలిన; రత్న = రత్నములతోను; హాటక = బంగారముతోను; విరాజిత = వెలుగొందుచున్న; కిరీటంబు = కిరీటము; వాఁడు = కలవాడు;

1-286.1-తే. | **కంకణాంగద** - కంకణ = కంకణములు / మురుగులు; అంగద = భుజకీర్తులు; **వనమాలికా** - వనమాలికా = ఆకులు పువ్వులుతో కట్టిన మాలలతో; **విరాజమానుఁడసమానుఁడంగుష్ఠమాత్రదేహుఁడొక్క** - విరాజమానుడు = ప్రకాశించువాడు; అసమానుడు = సాటిలేనివాడు; అంగుష్ట = వేలెడు; మాత్ర = అంతమాత్రమే; దేహుడు = దేహము కలవాడు; ఒక్క = ఒక; **గదఁజేతఁదాల్చి** - గదన్ = గదను; చేతన్ = చేతిలో; దాల్చి = ధరించి; **నేత్రోత్సవముగ** - నేత్ర = నేత్రములకు; ఉత్సవముగన్ = పండుగ అగునట్లు; **విష్ణుఁడావిర్భవించెనవ్వేళయందు** - విష్ణుడు = హరి; ఆవిర్భవించెన్ = ప్రభవించెను / పుట్టెను; ఆ = ఆ; వేళ = సమయ; అందున్ = లో.

1-287-వ. | **ఇట్లు** - ఇట్లు = ఈ విధముగ; **భక్తపరాధీనుండయిన** - భక్త = భక్తుల; పర = పరముగ; ఆధీనుండు = లొంగి ఉండువాడు; అయిన = అయినట్టి; **పరమేశ్వరుండావిర్భవించి** - పరమేశ్వరుండు = హరి; ఆవిర్భవించి = ప్రభవించి; మంచు = మంచును; **విరియించు** - విరియించు = విరిచేసే; **మార్తాండు** - మార్తాండు = సూర్యుని;

**చందంబున** - చందంబునన్ = వలె; **శిశువునకు** - శిశువు = శిశువు; కున్ = కు; **దశదిశలందనచేతి** - దశదిశలన్ = పది దిక్కులను {దశదిశలు - 4దిక్కులు 4మూలలు కింద పైన మొత్తం 10, తూర్పుదిక్కు, ఆగ్నేయమూల, దక్షిణదిక్కు, నైరుతిమూల, పడమరదిక్కు, వాయవ్యమూల, ఉత్తరదిక్కు, ఈశాన్యమూల, అధో, ఊర్ధ్వములు}; తన = తనయొక్క; చేతి = చేతి; **యఖండిత** - అఖండిత = అఖండమైన; **మహోల్కాసన్నిభంబైన** - మహా = మిక్కిలి పెద్దదైన; ఉల్కా = ఉల్కతో; సన్నిభంబు = సమానమైనట్టిది; ఐన = అయినట్టి; **గదాదండంబు** - గదాదండంబున్ = గదాదండము; **మండలాకారంబుగ** - మండల = గుండ్రని; ఆకారంబుగన్ = ఆకారముగా; **జిఱజిఱంద్రిప్పి** - జిఱజిఱన్ = మిక్కిలి వేగముగ; త్రిప్పి = తిప్పి; **విప్రుని** - విప్రుని = బ్రాహ్మణుని; **చిచ్చఱమ్ము** - చిచ్చఱ = అగ్నిమయమైన; అమ్ము = బాణముయొక్క; **వేఁడిమి** - వేఁడిమిన్ = తాపముయొక్క; **పోఁడిమిఁజెఱచి** - పోఁడిమిన్ = ఉద్రిక్తతను; చెఱచి = చెదరగొట్టి; **డింభకుని** - డింభకుని = పిల్లవాని; **పరితాపవిజృంభణంబు** - పరితాప = పరితాపముయొక్క; విజృంభణంబు = చెలరేగుటను; **నివారించి** - నివారించి = అరికట్టి; **గర్భంబుగందకుండనర్భకునికినానందంబుగల్పించిన** - గర్భంబున్ = గర్భమును; కందకుండన్ = కందిపోకుండగ; అర్భకుని = పసిబిడ్డ; కిన్ = కు; ఆనందంబున్ = ఆనందమును; కల్పించినన్ = కలుగజేయగా.

1-288-మ. | **గదఁజేఁబట్టి** - గదన్ = గదను; చేన్ = చేతితో; పట్టి = పట్టుకొని; **పరిభ్రమించుచు** - పరిభ్రమించుచున్ = వేగముగ తిరుగుతూ; **గదాఘాతంబులం** - గదా = గదయొక్క; ఘాతంబులన్ = దెబ్బలచేత; **దుర్భయప్రదమై** - దుర్భయ = మహాచెడ్డభయమును; ప్రదము = పుట్టించునది; ఐ = అయ్యి; **వచ్చు** - వచ్చు = వచ్చుచున్న; **శరాగ్నిఁదుత్తుమురుగాభంజించి** - శర = బాణమువలని; అగ్నిన్ = అగ్నిని; తుత్తుమురుగాన్ = తురుము+తురుము గ / ముక్కలుముక్కలుగా; భంజించి = విరిచేసి; **రక్షించునీ** - రక్షించు = రక్షించుచున్న; ఈ = ఈ; **సదయుండెవ్వఁడొకో** - సదయుండు = మంచి దయ కలవాడు ; ఎవ్వఁడొకో = ఎవరో; **యటంచు** - అటంచు = అనుకొనుచు; **మదిలోఁజర్చించున్** - మది = మనసు; లోన్ = లోపల; చర్చించున్ = తర్కించుకొనుచు; **శాబకుండెదురైచూడనదృశ్యుఁడయ్యె** - శాబకుండు = శిశువు; ఎదురు = ఎదురుగ; ఐ = అయ్యి; చూడన్ = చూడబోగా; అదృశ్యుఁడు = మాయమైనవాడు; అయ్యెన్ = ఆయెను; **హరి** - హరి = హరి; **సర్వేశుండు** - సర్వేశుండు = సమస్తమునకు ఈశ్వరుడు / కృష్ణుడు; **విప్రోత్తమా** - విప్ర = బ్రాహ్మణులలో; ఉత్తమా = ఉత్తముడా.

1-289-వ. | **అంతననుకూలశుభగ్రహోదయంబును** - అంతన్ = అంతట; అనుకూల = అనుకూలమైన; శుభ = శుభప్రదమైన; గ్రహ = గ్రహములు; ఉదయంబును = కలుగుటయును; **సర్వగుణోత్తరఫలసూచకంబునునైన** - సర్వ = సమస్త; గుణ = మంచిగుణములకు; ఉత్తర = భవిష్యత్తులోని; ఫల = ఫలములను; సూచకంబునున్ = సూచించునవియును; ఐన = అయినట్టి; **శుభలగ్నంబునంబాండవవంశోద్ధారకుండయిన** - శుభ = శుభకరమైన; లగ్నంబునన్ = లగ్నములో; పాండవ = పాండురాజు పుత్రులకు; వంశ = వంశమును; ఉద్ధారకుండు = ఉద్ధరించువాడు; అయిన = అయినట్టి; **కుమారుండు** - కుమారుండు = పుత్రుడు; **జన్మించిన** - జన్మించినన్ = పుట్టగా; **ధర్మనందనుండు** - ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుండు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; **ధౌమ్యాది** - ధౌమ్య = ధౌమ్యుడు; ఆది = మొదలగు; **భూసురవర్గంబు** - భూసుర = బ్రాహ్మణుల {భూసురులు - భూమికి

దేవతలు, బ్రాహ్మణులు}; వర్గంబున్ = సమూహమును; రప్పించి - రప్పించి = పిలిపించి; పుణ్యాహంబుసదివించి - పుణ్యాహంబు = పుణ్యాహము అను శుద్ధి మంత్రములు; సదివించి = చదివించి; జాతకర్మంబుసేయించి - జాతకర్మంబు = పిల్లలు పుట్టినప్పుడు చేయు కార్యక్రమము; చేయించి = చేయించి; కుమారుజన్మమహోత్సవకాలంబున - కుమారు = పుత్రుని; జన్మ = పుట్టిన సందర్భపు; మహా = గొప్ప; ఉత్సవ = పండుగ; కాలంబునన్ = సమయమున; భూసురులకు - భూసురులు = భూమికి దేవతలు / బ్రాహ్మణులు; కున్ = కి; విభవాభిరామంబులయిన - విభవ = వైభవముతో; అభిరామంబులు = కూడినవి; అయిన = అయినట్టి; గో - గో = గోవులను; భూ - భూ = భూములను; హిరణ్య - హిరణ్య = బంగారము; హయానేక - హయ = గుర్రములను; అనేక = అనేకమైన; గ్రామంబులును - గ్రామంబులును = గ్రామములను; స్వాదురుచిసంపన్నంబులయిన - స్వాదు = చక్కని; రుచి = రచితో; సంపన్నంబులు = సమృద్ధములు; అయిన = అయినట్టి; యన్నంబులిడిన - అన్నంబులు = ఆహారములును; ఇడిన = ఇచ్చిన; వారలు - వారలు = వారు; తృప్తులై - తృప్తులు = తృప్తి చెందిన వారు; ఐ = అయ్యి; ధర్మపుత్రునకిట్లనిరి - ధర్మపుత్రున = ధర్మరాజు {ధర్మపుత్రుడు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

1-290-చ. | ప్రకటితదైవయోగమునఁబౌరవసంతతి - ప్రకటిత = వ్యక్తమైన; దైవ = దైవముచే నిర్దేశించబడిన; యోగమునన్ = యోగము వలన; పౌరవ = పురువు; సంతతి = వంశము; యంతరింపఁగా - అంతరింపఁగా = అంతరించుచుండగా; వికలతనొందనీక - వికలత = చెదరిపోవుట; ఒందనీక = సంభవించకుండగ; ప్రభవిష్ణుఁడు - ప్రభవిష్ణుఁడు = కృష్ణుడు {ప్రభవిష్ణుడు - అవతరించు శీలము కలవాడు, విష్ణువు}; విష్ణుఁడనుగ్రహించి - విష్ణుఁడు = కృష్ణుడు {విష్ణుడు - వ్యాపించు శీలము కలవాడు, విష్ణువు}; అనుగ్రహించి = అనుగ్రహించి; శాబకుఁబ్రతికించెఁగావున - శాబకున్ = పిల్లవాడిని; బ్రతికించెన్ = బ్రతుకునట్లు కాపాడెను; కావునన్ = అందువలన; నృపాలక - నృపాలక = రాజా {నృపాలకుడు - నరులను ఏలు వాడు, రాజు}; శాబకుఁడింక - శాబకుడు = పిల్లవాడు; ఇంక = ఇక; శాత్రవాంతకుఁడగు - శాత్రవ = శత్రువులను; అంతకుఁడు = అంతముచేయువాడు; అగున్ = అగును; విష్ణురాతుఁడన - విష్ణురాతుడు = విష్ణురాతుడు; అనన్ = అని; ధాత్రిఁబ్రసిద్ధికినెక్కుఁబూజ్యుఁడై - ధాత్రిన్ = భూమిమీద; ప్రసిద్ధి = మంచిపేరు; కిన్ = ను; ఎక్కున్ = పొందును; పూజ్యుఁడు = పూజింప తగువాడు; ఐ = అయ్యి.

1-291-వ. | అనిన - అనినన్ = అని పలుకగా; విని - విని = విన్నవాడై; భూదేవోత్తములకు - భూదేవ = బ్రాహ్మణులలో {భూదేవులు - భూమికి దేవతలు , బ్రాహ్మణులు}; ఉత్తములు = ఉత్తములు; కున్ = కు; నరదేవోత్తముడిట్లనియె - నరదేవ = రాజులలో {నరదేవులు - నరులలో దేవతలు, రాజులు}; ఉత్తముడు = ఉత్తముడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

1-292-శా. | ఓ - ఓ = ఓ; పుణ్యాత్మకులార - పుణ్య = పుణ్యవంతమైన; ఆత్మకులార = ఆత్మకలవారలు; నాపలుకు - నా = నాయొక్క; పలుకులు = మాటలు; మీరూహింపుఁడా - మీరు = మీరు; ఊహింపుఁడా = ఆలోచించండి; మ్రొక్కె దన్ = వేడెదను; మాపెద్దల్ - మా = మాయొక్క; పెద్దల్ = పెద్దలు / పూర్వీకులు; శ్రుతకీర్తులై - శ్రుత = వినపడుతున్న; కీర్తులు = కీర్తి కలవారు; ఐ = అయ్యి; సదయులై - సదయులు = మంచి దయ కల వారు ; ఐ =

అయ్యి; మన్నారు - మన్నారు = బ్రతికితిరి; రాజర్షులై - రాజర్షులు = రాజులలో ఋషులు; ఐ = అయ్యి; యీ - ఈ = ఈ; పిన్నాతఁడు - పిన్న = చిన్న; అతఁడు = వాడు; వారిఁబోలెడిఁగదా - వారిన్ = వారిని; పోలెడిన్ = పోల్చుటకు తగి ఉంటాడు; కదా = కదా; యెల్లప్పుడున్ - ఎల్లప్పుడున్ = ఎప్పుడును; మాధవ = కృషుని {మాధవ - మధు అనే రాక్షసుని సంహరించినవాడు / కృషుడు}; శ్రీపాదాంబుజభక్తియుక్తుఁడగుచున్ - శ్రీ = శుభకరమైన; పాద = పాదములనెడి; అంబుజ = పద్మములయందు; భక్తి = భక్తి; యుక్తుఁడు = కలిగినవాడు; అగుచున్ = అవుతూ; జీవించుసే - జీవించుసే = బ్రతుకునా; చూడరే - చూడరే = చూడండి.

1-293-వ. | అనిన - అనినన్ = అని పలికిన; విని - విని = విన్నవారై; నరేంద్రా - నరేంద్రా = నరులలో ఉత్తముడా; భవదీయపౌత్రుండు - భవదీయ = నీయొక్క; పౌత్రుండు = మనుమడు; మనుపుత్రుండయిన - మను = మనువు యొక్క; పుత్రుండు = పుత్రుడు; అయిన = అయిన; యిక్ష్వాకునిచందంబునబ్రజల - ఇక్ష్వాకుని = ఇక్ష్వాకుని; చందంబునన్ = వలె; ప్రజలన్ = ప్రజలను; రక్షించు - రక్షించు = కాపాడును; శ్రీరామచంద్రునిభంగి - శ్రీరామచంద్రుని = శ్రీరామచంద్రుని; భంగిన్ = వలె; బ్రహ్మణ్యుండు - బ్రహ్మణ్యుండు = బ్రాహ్మణహితుడు; సత్యప్రతిజ్ఞుండునగు - సత్య = నిలబెట్టుకొన్న; ప్రతిజ్ఞుండున్ = ప్రతిజ్ఞలుకలవాడును; అగున్ = అగును; డేగవెంటనంటిన - డేగ = డేగ; వెంటనంటిన = వెంట తరుమగా; బిట్టుభీతంబై - బిట్టు = మిక్కిలి; భీతంబు = భయము చెందినది; ఐ = అయ్యి; వెనుకకువచ్చిన - వెనుకకు = వెనుకకు; వచ్చిన = మరలి వచ్చిన; కపోతంబుఁగాచిన - కపోతంబున్ = పావురమును; కాచిన = కాపాడిన; శిబిచక్రవర్తిరీతి - శిబి = శిబి అను; చక్రవర్తి = రారాజు; రీతి = వలె; శరణ్యుండును - శరణ్యుండును = శరణ మిచ్చువాడును; వితరణఖనియునగు - వితరణ = దాన మిచ్చుటలో; ఖనియున్ = గని వంటివాడును; అగున్ = అగును; దుష్యంతసూనుండైన - దుష్యంత = దుష్యంతుని; సూనుండు = పుత్రుడు; ఐన = అయినట్టి; భరతుపగిది - భరతు = భరతుని; పగిదిన్ = వలె; సోమాన్వయజ్ఞాతివర్గంబులకు - సోమ = చంద్ర; అన్వయ = వంశపు; జ్ఞాతి = బంధువుల; వర్గంబులు = సమూహములు; కున్ = కు; యజ్వలకునసర్గళకీర్తివిస్తరించు - యజ్వలు = యజ్ఞముచేయువారి; కున్ = కు; అనర్గళ = అడ్డులేని; కీర్తిన్ = కీర్తిని; విస్తరించున్ = విస్తరింపజేయును; ధనంజయకార్తవీర్యులకరణి - ధనంజయ = అర్జునుడు; కార్తవీర్యుల = కార్తవీర్యార్జునుడుల; కరణిన్ = వలె; ధనుర్ధరాగ్రేసరుడగుఁగీలిపోలిక - ధనుస్ = ధనుస్సును; ధర = ధరించువారిలో; అగ్రేసరుడు = మిక్కిలి గొప్పవాడు; అగున్ = అగును; కీలి = అగ్ని {కీలి - కీలలు కలవాడు, అగ్ని}; పోలికన్ = వలె; దుర్ధర్షుండగు - దుర్ధర్షుండు = భయపెట్టుటకు సాధ్యము కానివాడు; అగున్ = అగును; సముద్రునితెఱంగున - సముద్రుని = సాగరుని; తెఱంగునన్ = వలె; దుస్తరుండగు - దుస్తరుండు = దాటుటకు వీలుకానివాడు; అగున్ = అగును; మృగేంద్రంబు = సింహము {మృగేంద్రము - మృగములలో గొప్పది, సింహము}; కైవడి - కైవడిన్ = వలె; విక్రమశాలియగు - విక్రమశాలి = పరాక్రమవంతుడు; అగున్ = అగును; వసుమతివోలెనక్షయక్షాంతియుక్తుండగు - వసుమతి = భూదేవి; వోలెన్ = వలె; అక్షయ = తరుగని; క్షాంతి = ఓర్పు; యుక్తుండు = కలవాడు; అగున్ = అగును; భానునిలాగున - భానుని = భానుని; లాగునన్ = వలె; ప్రతాపవంతుండగు - ప్రతాపవంతుండు = ప్రతాపముకలవాడు; అగున్ = అగును; వాసుదేవువడువున - వాసుదేవు = కృష్ణుని {వాసుదేవుడు - వసుదేవుని కొడుకు, కృష్ణుడు}; వడువునన్ = వలె; సర్వభూతహితుండగుదల్లిదండ్రులమాడ్కి - సర్వ = సమస్త; భూత = జీవులకు; హితుండు = హితవుచేయువాడు;

అగున్ = అగును; తల్లిదండ్రుల = తల్లిదండ్రుల; మాడ్కిన్ = వలె; సహిష్ణుండగు - సహిష్ణుండు = సహనము కలవాడు / ఓర్పు కల వాడు; అగున్ = అగును; మఱియును = ఇంకా.

1-294-సీ. | సమదర్శనంబున - సమదర్శనంబునన్ = సమస్తమును సమానముగా చూచుటయందు; జలజాతభవుఁడనఁబరమప్రసన్నత - జలజాతభవుఁడు = బ్రహ్మ {జలజాతాక్షుడు - (నీటిలో పుట్టునది) పద్మము నందు పుట్టిన వాడు / బ్రహ్మ }; అనన్ = అనగా; పరమ = మిక్కిలి; ప్రసన్నతన్ = ప్రసన్నముగ ఉండుటలో; భర్గుఁడనగనెల్లగుణములనిందిరావిభుఁడననధికధర్మమున - భర్గుఁడు = శివుడు; అనగన్ = అనగా; ఎల్ల = సమస్త; గుణములన్ = మంచి గుణములలోను; ఇందిరావిభుఁడు = లక్ష్మీపతి / విష్ణువు; అనన్ = అనగా; అధిక = అధికమైన; ధర్మమున = ధర్మపాలనలో; యయాతియనఁగ - యయాతి = యయాతి; అనఁగన్ = అనగా; ధైర్యసంపద - ధైర్య = ధైర్యము అనే; సంపద = సంపద కలిగి ఉండుటలో ; బలిదైత్యవల్లభుఁడనన్చ్యుతభక్తిబ్రహ్లాదుఁడనఁగ - బలి = బలి అను; దైత్య = రాక్షసులకు; వల్లభుఁడు = ప్రభువు; అనన్ = అనగా; అచ్యుత = హరి మీది; భక్తిన్ = భక్తిలో; ప్రహ్లాదుఁడు = ప్రహ్లాదుడు; అనఁగన్ = అనగా; రాజితోదారత - రాజిత = ప్రకాశించు; ఉదారతన్ = దానగుణములో; రంతిదేవుండననాశ్రితమహిమ - రంతిదేవుండు = రంతిదేవుడు; అనన్ = అనగా; ఆశ్రిత = ఆశ్రయింపదగిన; మహిమన్ = గొప్పదనములో; హేమాద్రియనఁగ - హేమాద్రి = హిమాలయము; అనఁగ = అనగా;

1-294.1-తే. | యశమునార్జించుఁబెద్దలనాదరించునశ్వమేంధబులొనరించునాత్మసుతుల - యశమున్ = కీర్తిని; ఆర్జించున్ = సంపాదించును; పెద్దలన్ = పెద్దవారిని; ఆదరించున్ = ఆదరించును; అశ్వమేంధబులు = అశ్వమేధయజ్ఞములు; ఒనరించు = చేయును; ఆత్మ = తన; సుతులన్ = పుత్రులను; ఘనులఁబుట్టించు - ఘనులన్ = గొప్పవారిని; పుట్టించు = కనును; దండించు - దండించున్ = శిక్షించును; ఖలులఁబట్టి - ఖలులన్ = దుష్టులను; పట్టి = పట్టుకొని; మానధనుడు - మాన = మానము అను; ధనుడు = ధనము కలవాడు; నీమనుమఁడు - నీ = నీ; మనుమఁడు = మనుమడు; మానవేంద్ర = రాజా {మానవేంద్రుడు - మానవులకు ప్రభువు, రాజు}.

1-295-ఖు. హరించుంగలిప్రేరితాఘుంబులెల్లన్ - హరించున్ = పోగొట్టును; కలి = కలిచేత; ప్రేరిత = ప్రేరింపబడిన; అఘుంబులు = పాపములు; ఎల్లన్ = అన్నిటిని; భరించున్ - భరించున్ = పోషించును; ధరన్ - ధరన్ = భూమిని; రామభద్రుండుఁబోలెన్ - రామభద్రుండున్ = రామచంద్రుడు; జరించున్ - పోలెన్ = వలె; చరించున్ = మెలగును; సదా - సదా = ఎల్లప్పుడు; వేదశాస్త్రానువృత్తిన్ - వేద = వేదమును; శాస్త్ర = శాస్త్రమును; అనువృత్తిన్ = అనుసరించి; వరించున్ - వరించున్ = కోరి స్వీకరించును; విశేషించి - విశేషించి = ప్రత్యేకించి; వైకుంఠభక్తిన్ - వైకుంఠ = విష్ణుమూర్తి మీది {వైకుంఠుడు - వైకుంఠములో ఉండువాని /విష్ణుమూర్తి}; భక్తిన్ = భక్తితో.

1-296-వ. | ఇట్లు - ఇట్లు = ఈ విధముగ; పెక్కేండ్లు - పెక్కు = చాలా; ఏండ్లు = సంవత్సరములు; జీవించి - జీవించి = బ్రతికి; భూసురకుమారప్రేరితంబయిన - భూసుర = బ్రాహ్మణ {భూసురుడు - భూమికి దేవత , విప్రుడు}; కుమార = పుత్రునిచేత; ప్రేరితంబు = ప్రేరేపించబడినది; అయిన = అయినట్టి; తక్షక = తక్షకుడు అను; సర్పవిషానలంబునందనకుమరణంబని - సర్ప = పాముయొక్క; విష = విషము అను; అనలంబునన్ = అగ్నివలన;

తన = తన; కున్ = కు; మరణంబు = చావు కలుగును; అని = అని; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొన్నవాడై; **సంగవర్జితుండయి** - సంగ = బంధములను; వర్జితుండు = విడిచిపెట్టిన వాడు; అయి = అయ్యి; **ముకుందపదారవిందభజనంబుసేయుచు** - ముకుంద = హరియొక్క; పద = పాదములు అను; అరవింద = పద్మములమీద; భజనంబు = భక్తి; చేయుచు = చేయుచు; **శుకయోగీంద్రునివలననాత్మవిజ్ఞానసంపన్నుండై** - శుక = శుకుడు అను; యోగి = యోగులలో; ఇంద్రుని = శ్రేష్ఠుని; వలనన్ = వలన; ఆత్మ = ఆత్మ పరమాత్మల గురించిన; విజ్ఞాన = విశిష్ట జ్ఞానము అను; సంపన్నుండు = సంపద కలవాడు; ఐ = అయ్యి; **గంగాతటంబున** - గంగా = గంగ యొక్క; తటంబునన్ = ఒడ్డున; **శరీరంబు** - శరీరంబు = శరీరమును; **విడిచి** - విడిచి = విడిచిపెట్టి; **నిర్గతభయశోకంబయిన** - నిర్గత = తొలగింపబడిన; భయ = భయము; శోకంబు = శోకము కలది; అయిన = అయినట్టి; **లోకంబుఁబ్రవేశించునని** - లోకంబున్ = లోకమును; ప్రవేశించును = చేరును; అని = అని; **జాతకఫలంబుసెప్పి** - జాతక = జాతకము గణన చేయగా వచ్చిన ; ఫలంబు = ఫలితమును; చెప్పి = చెప్పి; **లబ్ధకాములయి** - లబ్ధ = పొంద బడిన; కాములు = కామములు కలవారు; అయి = అయిన; **భూసురులుసనిరంత** - భూసురులు = బ్రాహ్మణులు; సనిరి = వెళ్ళిపోయిరి; అంతన్ = అంతట.

1-297-క. | **తనతల్లికడుపులోపల** - తన = తనయొక్క; తల్లి = తల్లి; కడుపు = కడుపు; లోపలన్ = లోపల; **మునుసూచిన** - మును = ఇంతకు ముందు; సూచిన = చూచిన; **విభుఁడు** - విభుఁడు = ప్రభువు; **విశ్వమునసెల్లఁగలండనుచుఁబరీక్షింపఁగ** - విశ్వమున = లోకమునకు; ఎల్లన్ = ఎల్లెడల; కలండు = ఉన్నాడు; అనుచున్ = అని; పరీక్షింపఁగన్ = పరీక్షంచుండుటచేత; **జనులనఘుఁబరీక్షన్నరేంద్రుఁడండ్రు** - జనులు = ప్రజలు; అనఘున్ = పాపములేని వానిని; పరీక్షిత్ = పరీక్షిత్తు అను; నరేంద్రుడు = రాజు; అండ్రు = అందురు; **మునీంద్రా** - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్ఠుడా.

1-298-ఆ. | **కళలచేత** - కళల = చంద్ర కళల; చేతన్ = వలన; **రాజుగ్రమమునఁ బరిపూర్ణుడయినభంగిఁ దాతలనుదినంబుఁ బోషణంబుసేయఁ బూర్ణుండయ్యెను** - రాజు = చంద్రుడు; క్రమమునన్ = క్రమముగ; పరిపూర్ణుడు = పూర్ణ చంద్రుడు; అయిన = అయిన; భంగిన్ = విధముగ; తాతలు = పితామహులు; అనుదినంబున్ = ప్రతిరోజు; పోషణంబు = పోషణ; చేయన్ = చేయుచుండగ; పూర్ణుండు = పరిపూర్ణుండు; అయ్యెను = ఆయెను; **ధర్మపటలపాలకుండు** - ధర్మ = ధర్మముల; పటల = సమూహామునకు; పాలకుండు = పరిపాలకుడు; బాలకుండు = బాలుడు.

1-299-వ. | **మఱియు** - మఱియు = ఇంకా; **ధర్మనందనుండు** - ధర్మనందనుండు = ధర్మరాజు; **బంధుసంహారదోషంబు** - బంధు = బంధువులను; సంహార = సంహరించిన; దోషంబు = దోషము; **వాయుకొఱకునశ్వమేధయాగంబుసేయందలఁచి** - వాయు = పోగొట్టుకొనుట; కొఱకున్ = కోసము; అశ్వమేధ = అశ్వమేధ; యాగంబు = యజ్ఞము; చేయన్ = చేయ వలనని; తలఁచి = నిశ్చయించుకొని; **ప్రజలవలనంగరదండంబులనుపార్జితంబయిన** - ప్రజల = ప్రజల; వలనన్ = వలన; కరదండంబులు = కానుకలు కప్పములు రూపములో; ఉపార్జితంబు = ఆర్జింపబడినది; అయిన = అయినట్టి; **విత్తంబుసాలక** - విత్తంబు = ధనము;

చాలక = చాలక; **చిత్తంబునఁజింతించునెడనచ్యుతప్రేరితులై** - చిత్తంబునన్ = మనసులో; చింతించు = విచారించు; ఎడన్ = సమయమున; అచ్యుత = కృష్ణునిచే; ప్రేరితులు = ప్రేరింపబడిన వారు; ఐ = అయ్యి; **భీమార్జునాదులుదొల్లి** - భీమ = భీముడు; అర్జున = అర్జునుడు; ఆదులు = మొదలగు వారు; తొల్లి = పూర్వము; **మరుత్తుండను** - మరుత్తుండు = మరుత్తుడు; అను = అని పేరు కల; **రాజు** - రాజు = రాజు; **మఖంబుసేసి** - మఖంబు = యజ్ఞము; చేసి = చేసి; **పరిత్యజించి** - పరిత్యజించి = వదిలివేసి; **నిక్షేపించిన** - నిక్షేపించిన = భూమిలో దాచిన / నిధి; **సువర్ణపాత్రాదికంబైన** - సువర్ణ = బంగారు; పాత్ర = పాత్రలు; ఆదికంబు = మొదలైనవి; ఐన = అయిన; **విత్తంబుత్తరదిగ్భాగంబువలన** - విత్తంబున్ = ధనము; ఉత్తర = ఉత్తరపు; దిక్ = దిక్కు; భాగంబు = వైపు భూభాగము; వలనన్ = నుండి; **బలవంతులై** - బలవంతులు = బలము కలవారు; ఐ = అయ్యి; **తెచ్చిననా** - తెచ్చినన్ = తీసుకొని వచ్చిన; ఆ = ఆ; **రాజసత్తముండు** - రాజ = రాజులలో; సత్తముండు = శ్రేష్ఠుడు; **సమాయత్తయజ్ఞోపకరణుండై** - సమాయత్త = కూర్చుకొనబడిన; యజ్ఞ = యజ్ఞమునకు కావలసిన; ఉపకరణుండు = పరికరములు కలవాడు; ఐ = అయ్యి; **సకలబంధుసమేతంబుగఁగృష్ణునినాహ్వానంబుసేసి** - సకల = సమస్త; బంధు = బంధువులతో; సమేతంబుగన్ = కలుపుకొని; కృష్ణుని = కృష్ణుని; ఆహ్వానంబు = ఆహ్వానము; చేసి = చేసి; **పురుషోత్తమునుద్దేశించి** - పురుషోత్తమున్ = పురుషోత్తముని; ఉద్దేశించి = కొఱకు; **మూఁడు** - మూఁడు = మూడు; **జన్నంబులుగావించెఁదదనంతరంబ** - జన్నంబులు = యజ్ఞములు; కావించెన్ = నిర్వహించెను; తత్ = ఆ; అనంతరంబ = తరువాత; **కృష్ణుండు** - కృష్ణుండు = కృష్ణుడు; **బంధుప్రియంబుకొఱకుఁగరినగరంబునఁగొన్ని** - బంధు = బంధువులకు; ప్రియంబు = ప్రీతి కలిగించుట; కొఱకున్ = కోసము; కరినగరంబునన్ = హస్తినాపురములో; కొన్ని = కొన్ని; **నెలలుండి** - నెలలు = నెలలు; ఉండి = ఉండి; **ధర్మపుత్రాదులచేనామంత్రణంబువడసి** - ధర్మపుత్ర = ధర్మరాజు {ధర్మపుత్రుడు - యముని పుత్రుడు, ధర్మరాజు}; ఆదుల = మొదలగువారు; చేన్ = చేత; ఆమంత్రణంబు = అనుమతి; పడసి = పొంది; **యాదవసమేతుండయి** - యాదవ = యాదవులతో; సమేతుండు = కూడిన వాడు; అయి = అయ్యి; **ధనుంజయుడుదోడరా** - ధనుంజయుడు = అర్జునుడు; తోడ = తోడు; రాన్ = రాగా; **నిజనగరంబునకుంజనియెనంతకుమున్ను** - నిజ = తనయొక్క; నగరంబు = నగరము; కున్ = కు; చనియెన్ = వెళ్లెను; అంతకు = అంతకన్న; మున్ను = ముందు; **విదురుండు** - విదురుండు = విదురుడు; **తీర్థయాత్రసని** - తీర్థయాత్ర = పుణ్యస్థలములను సేవించుటకు; చని = వెళ్ళి; **మైత్రేయుముందటఁగర్మయోగవ్రతాది** - మైత్రేయు = మైత్రేయుని; ముందటన్ = ఎదురుగ; కర్మయోగ = కర్మయోగమును; వ్రత = వ్రతములును; ఆది = మొదలగు; **విషయంబులయిన** - విషయంబులు = విషయములను గురించినవి; అయిన = అయినట్టి; **ప్రశ్నంబులఁ కొన్నింటిఁజేసి** - ప్రశ్నంబులన్ = ప్రశ్నలను; కొన్నింటిన్ = కొన్నిటిని; చేసి = వేసి; **యతనివలననాత్మవిజ్ఞానంబుదెలిసి** - అతని = అతని; వలనన్ = వలన; ఆత్మ = ఆత్మ పరమాత్మ ల గురించిన ; విజ్ఞానంబున్ = విజ్ఞానమును; తెలిసి = తెలిసికొని; **కృతార్థుండై** - కృతార్థుండు = ధన్యుడు; ఐ = అయ్యి; **హస్తినాపురంబునకు** - హస్తినాపురంబు = హస్తినాపురము; కున్ = కు; వచ్చిన = రాగా.

1-300-క. | **బంధుండు** - బంధుండు = బంధువు; **వచ్చెనటంచును** - వచ్చెన్ = వచ్చెను; అటంచును = అనుచు; **గాంధారీవిభుఁడు** - గాంధారీ = గాంధారియొక్క; విభుఁడు = భర్త; **మొదలుగానందఱు** - మొదలుగాన్ =

మొదలగువారు; అందఱున్ = అందరు; సంబంధములు - సంబంధములు = సంబంధములు; నెఱపి - నెఱపి = నెరవేర్చుచు; ప్రీతిం - ప్రీతిన్ = ప్రీతితో; బంధురగతిఁజేసిరపుడు - బంధుర = తగు; గతిన్ = విధముగ; చేసిరి = చేసిరి; అపుడు = అప్పుడు; మన్ననలనఘా - మన్ననలు = గౌరవములు; అనఘా = పాపములేనివాడా.

1-301-వ. । అంత - అంత = అంతట; ధర్మనందనుండు - ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుండు - యముని పుత్రుడు, ధర్మరాజు}; విదురు = విదురు; విదురునికి - కిన్ = కి; మజ్జనభోజనాదిసత్కారంబులుసేయించి - మజ్జన = స్నానము; భోజన = భోజనము; ఆది = మొదలగు; సత్కారంబులు = గౌరవములు; చేయించి = చేయించి; సుఖాసీనుండై - సుఖ = సుఖముగ; ఆసీనుండు = కూర్చున్న వాడు; ఐ = అయ్యి; తనవారలందఱు - తనవారలు = తనవారు; అందఱున్ = అందరును; విననిట్లనియె - వినన్ = వినుచుండగ; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-302-సీ. । ఏ - ఏ = ఏ; వర్తనంబుననింతకాలము - వర్తనంబునన్ = విధమున; ఇంతకాలము = ఇంతకాలము; మీరు = మీరు; సంచరించితిరయ్య - సంచరించితిరి = తిరిగితిరి; అయ్య = ఓయయ్య; జగతిలోనన్ - జగతి = లోకము; లోనన్ = అందు; ఏ = ఏ; తీర్థములుగంటిరెక్కడనుంటిరి - తీర్థములు = పుణ్యస్థలములు; కంటిరి = చూచితిరి; ఎక్కడ = ఎక్కడ; ఉంటిరి = ఉంటిరి; భావింప - భావింపన్ = ఆలోచించి చూసిన; మీవంటి - మీ = మీ; వంటి = లాంటి; భాగవతులు = భాగవతులు / భగవద్భక్తులు; తీర్థసంఘంబుల - తీర్థ = పుణ్యస్థలముల; సంఘంబులన్ = సమూహములను; ధిక్కరింతురుగదా - ధిక్కరింతురు = అధిగమింతురు; కదా = కదా; మీయందు - మీ = మీ; అందున్ = లోన; విష్ణుండు - విష్ణుండు = విష్ణుమూర్తి / భగవంతుడు; మెఱయుకతన - మెఱయు = ప్రకాశించుట; కతనన్ = వలన; మీరు - మీరు = మీరు; తీర్థంబులు - తీర్థంబులు = పుణ్యస్థలములు; మీకంటె - మీకు = మీకు; కంటెన్ = మించి; మిక్కిలి = పెద్ద; తీర్థంబులున్నవే - తీర్థంబులు = పుణ్యస్థలములు; ఉన్నవే = ఉన్నవా / లేవు; తెలిసి - తెలిసి = తెలుసుకొని; చూడ = చూడగా; 1-302.1-తే. । వేఱు - వేఱు = వేరే; తీర్థంబులవనిపై - తీర్థంబులున్ = పుణ్యస్థలములు; అవని = భూము; పైన్ = మీద; వెదకనేల - వెదకన్ = వెతుకుట; ఏలన్ = ఎందులకు; మిమ్ముఁబొడగని - మిమ్మున్ = మిమ్ములను; పొడగని = దర్శించుకొని; భాషించు - భాషించు = మాట్లాడుట అనే; మేల - మేల = మేలు; చాలు - చాలున్ = చాలును; వార్తలేమండ్రు - వార్తలు = వార్తావిశేషములు; ఏమి = ఏమి; అండ్రు = చెప్పుదురు; లోకులు - లోకులు = జనులు; వసుధలోన - వసుధ = లోకము; లోనన్ = లో; మీకు - మీకు = మీకు; సర్వంబునెఱిఁగెడి - సర్వంబున = సమస్తమును; ఎఱిఁగెడి = తెలిసికొను; మేథగలదు - మేధ = తెలివి; కలదు = ఉన్నది.

1-303-మత్త. । తండ్రిసచ్చినమీఁద - తండ్రి = తండ్రి; సచ్చిన = మరణించిన; మీఁదన్ = పిదప; మాపెదతండ్రిబిడ్డలుదొల్లి - మా = మాయొక్క; పెదతండ్రి = తండ్రికి అన్నగారి; బిడ్డలున్ = కొడుకులు; తొల్లి = పూర్వము; పెక్కండ్రు - పెక్కండ్రు = అనేకమంది; సర్పవిషాగ్నిబాధలగాసిఁబెట్టఁగ - సర్ప = పాముల వలన; విష = విషమువలన; అగ్ని = అగ్నివలన; బాధలన్ = బాధలతో; కాసిఁబెట్టఁగ = రాపాడించగా / బాధించగ; మమ్మునిల్లాండ్రనంతముఁబొందకుండఁగ - మమ్మున్ = మమ్ములను; ఇల్లాండ్రన్ = భార్యలను; అంతమున్ =

మరణము; పొందకుండఁగన్ = చెందకుండగ; లాలనంబున - లాలనంబునన్ = సముదాయించుతూ; మీరు - మీరు = మీరు; మాతండ్రిభంగి - మా = మాయొక్క; తండ్రి = తండ్రి; భంగిన్ = వలె; సముద్ధరింతురు - సముద్ధరింతురు = పైకి తీసుకొనివచ్చిరి; తద్విధంబుదలంతురే - తత్ = ఆ; విధంబున్ = విధమును; తలంతురే = జ్ఞప్తి చేసుకొందురా.

1-304-క. | పక్షులు - పక్షులు = పక్షులు; తమఱెక్కలలోఁ - తమ = తమయొక్క; ఱెక్కల = రెక్కలు; లోన్ = అందు; బక్షంబులురాని - పక్షంబులు = రెక్కలు; రాని = రాని; పిల్లపదువుల - పిల్ల = పిల్లల; పదువుల = గుంపును; మమతన్ = మమతతో {మమత - నాది అను భావము}; రక్షించినక్రియ - రక్షించిన = కాపాడు; క్రియన్ = విధముగ; మీరలు = మీరు; పక్షీకరణంబుసేయ - పక్షీకరణంబు = పక్షము వహించుట; చేయన్ = చేయుట వలన; బ్రతికితిమిగదే - బ్రతికితిమి = బ్రతికి బైట పడితిమి; కదే = కదా.

1-305-క. | మన్నారా - మన్నారా = జీవించి; ద్వారకలోనున్నారా - ద్వారక = ద్వారకాపట్నము; లోన్ = లో; ఉన్నారా = ఉన్నారా; యదువులంబుజోదరుకరుణన్ గన్నారా - యదువులు = యాదవులు {యదువులు - యదు వంశస్తులు}; అంబుజోదరు = కృష్ణుని {అంబుజోదరు - (నీటిలోపుట్టినది) పద్మము ఉదరమున ఉన్నవాడు}; కరుణన్ = దయను; కన్నారా = పొందుచున్నారా; లోకులచే - లోకుల = ప్రజల; చేన్ = వలన; విన్నారా - విన్నారా = విన్నారా; మీరు - మీరు = మీరు; వారి - వారి = వారు ఉన్న; విధమెట్టిదియో - విధము = విధము; ఎట్టిదియో = ఎలాంటిదో.

1-306-చ. | అన - అనన్ = అనగా; విని - విని = విని; ధర్మరాజునకునా - ధర్మరాజు = ధర్మరాజు; కున్ = కు; ఆ = ఆ; విదురుండు - విదురుండు = విదురుడు; సమస్తలోకవర్తనముఁగ్రమంబుతోడ - సమస్త = సమస్తమైన; లోక = లోకముయొక్క; వర్తనమున్ = నడకను; క్రమంబు = క్రమము; తోడన్ = ప్రకారముగను; విశదంబుగఁజెప్పి - విశదంబుగన్ = వివరముగను; చెప్పి = చెప్పి; యదుక్షయంబుసెప్పిననతఁడుగ్రశోకమున - యదు = యాదవుల; క్షయంబు = నాశనము; చెప్పినన్ = చెప్పినచో; అతఁడు = అతడు; ఉగ్ర = భయంకరమైన; శోకమునన్ = దుఃఖమువలన; బెగ్గిలుచుండెడినంచుసేమియున్ - బెగ్గిలుచు = బెంగపడుతు / బాధపడుతూ ; ఉండెడిన్ = ఉండును; అంచున్ = అనుకొనుచు; ఏమియున్ = ఏమీకూడా; వినుమని - వినుము = వినుము; అని = అని; చెప్పఁడయ్యె - చెప్పఁడయ్యె = చెప్పుట లేదు; యదువీరులనాశము - యదు = యాదవ; వీరుల = వీరులయొక్క; నాశమున్ = నాశనమును; భార్గవోత్తమా - భార్గవోత్తమా = శౌనకుడా {భార్గవోత్తముడు - భార్గవుని సంతానములో ఉత్తముడు, శౌనకుడు}.

1-307-ఆ. | మేలుసెప్పెనేని - మేలు = మంచి విషయము; సెప్పెనేని = చెప్పినట్లైతే; మేలండ్రు - మేలు = మంచిది; అండ్రు = అందురు; లోకులు = ప్రజలు; చేటు - చేటు = చెడ్డ విషయము; చెప్పెనేని - చెప్పెనేని = చెప్పినట్లైతే; చెట్టయండ్రునంతమీఁద - చెట్ట = చెడ్డవాడు; అండ్రు = అందురు; అంత = ఆ; మీఁదన్ = పైన; శూద్రుఁడైనకతంబున - శూద్రుఁడు = శూద్రుడు; ఐన = అయిన; కతంబునన్ = కారణముచేత; శిష్టమరణమతడుసెప్పఁడయ్యె - శిష్ట = శిష్టులయొక్క; మరణము = మరణమును; అతడు = అతడు; సెప్పఁడయ్యె = చెప్పుటలేదు.

1-308-వ. | అది - అది = అది; యెట్లనిన - ఎట్లు = ఏవిధముగ; అనిన = అనిని; మాండవ్యమహామునిశాపంబుననందొల్లి - మాండవ్య = మాండవ్యుడు అను; మహా = గొప్ప; ముని = ముని యొక్క; శాపంబుననన్ = శాపమువలన; తొల్లి = పూర్వము; యముండు - యముండు = యముడు; శూద్రయోనియందు - శూద్ర = శూద్రుల యొక్క; యోనియందు = గర్భము నందు; విదురుండై - విదురుండు = విదురుడు; ఐ = అయ్యి; జన్మించియున్న - జన్మించి = పుట్టి; ఉన్న = ఉండగ; నూఱు = వంద; వత్సరంబులర్యముండు - వత్సరంబులు = సంవత్సరములు; అర్యముండు = సూర్యుడు; యథాక్రమంబుననంబాపకర్ముల - యథాక్రమంబుననన్ = యథావిధిగ; పాప = పాపపు; కర్ములన్ = కర్మలు చేయు వారిని; దండించె - దండించె = దండించెను; ఇట - ఇట = ఇక్కడ; యుధిష్ఠిరుండు - యుధిష్ఠిరుండు = ధర్మరాజు {యుధిష్ఠిరుండు - ధర్మరాజు అసలు పేరు}; రాజ్యంబుఁగైకొని - రాజ్యంబున్ = రాజ్యమును; కైకొని = చేపట్టి; లోకపాలసంకాశులయిన - లోకపాల = లోకపాలురకు; సంకాశులు = సమానమైనవారు; అయిన = అయినట్టి; తమ్ములుందానునుగులదీపకుండైన - తమ్ములున్ = తమ్ములును; తానును = తానును; కుల = కులమును; దీపకుండు = నిలబెట్టువాడు / దీపము వంటివాడు; ఐన = అయినట్టి; మనుమని - మనుమని = మనుమణ్ణి; ముద్దుసేయుచుఁబెద్దకాలంబు - ముద్దు = గారాబముగ పోషణ; సేయుచున్ = చేయుచు; పెద్ద = చాలా; కాలంబు = కాలము; మహావైభవంబున - మహా = గొప్ప; వైభవంబునన్ = వైభవముతో; సుఖియై - సుఖి = సుఖము కలవారు; ఐ = అయ్యి; యుండెనంత - ఉండెన్ = ఉండెను; అంత = అప్పుడు.

1-309-క. | బాలాజన - బాల = పిల్లలు; జన = అంతఃపుర స్త్రీలు; శాలా - శాలా = భవనములు; ధన = ధనములు; లీలావన - లీలావన = ఉద్యానవనములు; ముఖ్య - ముఖ్య = మొదలగు; విభవలీనమనీషాలాలసులగు - విభవ = వైభవములందు; లీన = మునిగి / లీనమై; మనీషా = ప్రజ్ఞ; లాలసులు = రుచి మరిగిన వారు; అగు = అయినట్టి; మానవులనుగాలము - మానవులను = మనుష్యులను; కాలము = కాలము; వంచించు - వంచించు = మోసము చేయును; దురవగాహము - దురవగాహము = తరించుటకు కష్టమైనది / అంతు చిక్కనిది; సుమతీ = మంచి బుద్ధి కల వాడా.

1-310-వ. | అది - అది = ఆ; నిమిత్తంబుగాఁగాలగతి - నిమిత్తంబుగాన్ = కారణమువలన; కాల = కాలముయొక్క; గతి = లక్షణము / నడక; యెఱింగి - ఎఱింగి = తెలిసి; విదురుండు - విదురుండు = విదురుడు; ధృతరాష్ట్రునకిట్లనియె - ధృతరాష్ట్రున = ధృతరాష్ట్రున; కు = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

1-311-మ. | కనకాగారకళత్రమిత్రసుతసంఘాతంబులన్ - కనక = బంగారము; అగార = గృహములు; కళత్ర = భార్యలు; మిత్ర = మిత్రులు; సుత = సంతానముల; సంఘాతంబు లన్ = సమూహములను; ముందటంగని - ముందటన్ = ఎదురు గుండా; కని = చూసి; ప్రాణేచ్ఛలనుండు - ప్రాణ = ప్రాణములమీద; ఇచ్ఛలన్ = మక్కువతో; ఉండు = ఉండు; జంతువులనేకాలంబు - జంతువులను = జీవులను; ఈ = ఈ; కాలంబు = కాలము; దుర్లంఘ్యమై - దుర్లంఘ్యము = దాటరానిది; ఐ = అయ్యి; యనివార్యస్థితిఁజంపునట్టి - అనివార్య = నివారింపరలేని; స్థితిన్ = విధముగ; చంపున్ = చంపును; అట్టి = అటువంటి; నిరుపాయంబైన - నిరుపాయంబు = ఉపాయములేనిది; ఐన = అయినట్టి; కాలంబు - కాలంబు = కాలము; వచ్చెనుపాంతంబున - వచ్చెన్ = వచ్చెను; ఉపాంతంబున =

సమీపమునకు; మాఱు - మాఱు = తిరుగు; దీనికి - దీని = దీని; కిన్ = కి; మదింజింతింపు - మదిన్ = మనసులో; చింతింపు = ఆలోచించుము; ధాత్రీశ్వరా - ధాత్రీశ్వరా = రాజా;

1-312-శా. | పుట్టంధుండవు - పుట్టు = పుట్టుకతోనే; అంధుండవు = గ్రుడ్డివాడవు; పెద్దవాఁడవు - పెద్దవాఁడవు = వయసులో పెద్దవాడవు; మహాభోగంబులా - మహా = గొప్ప; భోగంబులా = భోగములు అంటే అవీ; లేవు - లేవు = లేవు; నీపట్టెల్లంజెడిపోయె - నీ = నీయొక్క; పట్టు = బలము; ఎల్లన్ = అంతా; చెడి = పాడు; పోయెన్ = అయిపోయినది; దుస్సహజరాభారంబు - దుస్సహ = సహింప కష్టమైనది; జరా = ముసలితనము; భారంబున్ = బరువుగా; పైఁగప్పె - పైన్ = మీద; కప్పెన్ = పడెను; నీచుట్టాలెల్లనుబోయిరాలుమగఁడున్ - నీ = నీయొక్క; చుట్టాలు = బంధువులు; ఎల్లను = అందరును; పోయిరి = చనిపోయిరి; ఆలు = భార్య; మగఁడున్ = భర్తా; శోకంబునన్ - శోకంబునన్ = శోకములో; మగ్నులై - మగ్నులు = మునిగిన వారు ; ఐ = అయ్యి; కట్టా - కట్టా = అయ్యో; దాయలపంచనుండఁదగవేగౌరవ్యవంశాగ్రణీ - దాయల = శత్రువులయొక్క / దాయాదులయొక్క; పంచన్ = నీడలో; ఉండన్ = ఉండగా; తగవే = ఉచితమా; కౌరవ్య = కౌరవులయొక్క; వంశ = వంశమునకు; అగ్రణీ = గొప్పవాడా.

1-313-క. | పెట్టితిరి - పెట్టితిరి = పెట్టినారు; చిచ్చు - చిచ్చు = నిప్పు; గృహమునఁబట్టితిరి దదీయభార్యఁ బాడడవులకుం గొట్టితిరి - గృహమునన్ = ఇంటికి; పట్టితిరి = పట్టుకొన్నారు; తదీయ = వారి; భార్యన్ = భార్యని; పాడు = చెడ్డ; అడవుల = అడవుల; కున్ = కి; కొట్టితిరి = గెంటివేసినారు; వారు మనుపఁగనెట్టన - వారు = వారు; మనుపఁగ = పోషిస్తుండగ; ఎట్టన = ఏవిధముగ; భరియింపవలెను - భరియింపన్ = బలవంతముగ నిలుపుకొన; వలెను = వలెను; యీ - ఈ = ఈ; ప్రాణములన్ = ప్రాణములను.

1-314-క. | బిడ్డలకు - బిడ్డల = పిల్లల; కున్ = కి; బుద్ధిసెప్పని - బుద్ధి సెప్పని = మంచి దారిలో పెట్టుటకు శిక్షించని; గ్రుడ్డికిఁబిండంబు - గ్రుడ్డి = గ్రుడ్డివాని; కిన్ = కి; పిండంబు = పిండము {పిండము - (నిందా పూర్వకముగ) భోజనము / తద్దినము రోజు గుండ్రముగ చేయు ముద్దలు }; వండికొనిపొండిదె - వండికొని = వండికొని; పొండు = తీసుకొని వెళ్ళండి; ఇదె = ఇదిగో; పైఁబడ్డాఁడని - పైన్ = మీద; పడ్డాఁడు = పడ్డాడు; అని = అని; భీముండొఱగొడ్డెములాడంగఁగూడుగుడిచెదవధిపా - భీముండు = భీముడు; ఒఱ = మర్మపు; గొడ్డెములున్ = ఎత్తిపొడుపు మాటలు; ఆడంగన్ = పలుకు చుండగ; కూడు = తిండి; కుడిచెదవు = తింటున్నావు; అధిపా = రాజా;

1-315-క. | కనియెదవో - కనియెదవో = పుట్టించెదవా ఏంటి; బిడ్డలనిఁక - బిడ్డలన్ = పిల్లలను; ఇఁకన్ = ఇంకా; మనియెదవో - మనియెదవో = గొప్పగా జీవించెదవా ఏంటి ; తొంటికంటె - తొంటి = పూర్వము; కంటెన్ = కంటే; మనుమల - మనుమల = మనవలయొక్క; మాటల్ = (ముద్దు) మాటలు; వినియెదవో - వినియెదవో = వింటావా ఏంటి; యిచ్చెద - ఇచ్చెదన్ = ఇచ్చెదను; రమ్మనియెదవో - రమ్ము = రండు; అనియెదవో = అంటావా ఏంటి; దానములకునవనీసురులన్ - దానముల = దానములు తీసుకొనుట; కున్ = కు; అవనీసురులున్ = బ్రాహ్మణులను {అవనీసురులు - భూమికి దేవతలు, విప్రులు};

1-316-క. | **దేహము** - దేహము = శరీరము; **నిత్యముగాదని** - నిత్యము = నిత్యమైనది; కాదు = కాదు; అని = అని; **మోహముఁదెగఁగోసి** - మోహమున్ = భ్రాంతిని; తెగన్ = తెగునట్లు; కోసి = నాశనము చేసి; **సిద్ధమునివర్తనుఁడై** - సిద్ధ = సిద్ధులు; ముని = మునులు వలె; వర్తనుఁడు = ప్రవర్తించు వాడు; ఐ = అయ్యి; **గేహము** - గేహము = గృహము; **వెలువడు** - వెలువడు = విడుచు; **నరుఁడుత్సాహముతోఁజెందు** - నరుఁడు = మానవుని; ఉత్సాహము = ఉత్సాహము; తోన్ = తో; చెందు = చెందును; **ముక్తిసంపదననఘా** - ముక్తి = ముక్తి అను ; సంపద = భాగ్యము; అనఘా = పాపము లేనివాడా.

1-317-వ. | **అని** - అని = అని; **విదురుండు** - విదురుండు = విదురుడు; **ధృతరాష్ట్రునకు** - ధృతరాష్ట్రున = ధృతరాష్ట్రున; కు = కు; **విరక్తిమార్గంబుపదేశించిననతండు** - విరక్తి = విరక్తి {విరక్తి - దేని అందు తగులము లేకపోవుట}; మార్గంబు = పద్ధతిని; ఉపదేశించిన = తెలియజేసిన; అతండు = అతడు; **ప్రజ్ఞాచక్షుండై** - ప్రజ్ఞా = జ్ఞానముతో కూడుకొన్న ; చక్షుండు = దృష్టి కలవాడు; ఐ = అయ్యి; **సంసారంబు** - సంసారంబు = సంసార బంధములను; **దిగనాడి** - దిగనాడి = విడిచిపెట్టి; **మోహపాశంబువలననూడి** - మోహ = భ్రాంతితో కూడిన; పాశంబు = పాశముల; వలనన్ = నుండి; ఊడి = విడివడి; **విజ్ఞానమార్గంబునంగూడి** - విజ్ఞాన = జ్ఞానయోగ; మార్గంబునన్ = పద్ధతితో; కూడి = కలసి; **దుర్గమంబగు** - దుర్గమంబు = దాటుటకు చాల కష్టమైనది ; అగు = అయిన; **హిమవన్నగంబునకు** - హిమవన్నగంబు = హిమాలయము; కున్ = కు; నిర్గమించిన = బయలుదేరిన.

1-318-శా. | **అంధుండైన** - అంధుండు = గ్రుడ్డివాడు; ఐన = అయినట్టి; **పతిన్** - పతిన్ = భర్తను; **వరించి** - వరించి = ప్రేమించి; **పతిభావాసక్తి** - పతి = పతియొక్క; భావా = స్థితిని అనుసరించు; ఆసక్తి = ఇష్టపూర్వక నిర్ణయముతో; **నేత్రద్వయీబంధాచ్ఛాదనమున్** - నేత్ర = కన్నులు; ద్వయీ = రెంటికిని; బంధ = కట్టుటవలన; ఆచ్ఛాదనమున్ = కప్పియుంచునది; **ధరించి** - ధరించి = కట్టుకొనిన; **నియమప్రఖ్యాతయై** - నియమ = నియమము కలిగి ఉండుట లో; ప్రఖ్యాత = కీర్తి పొందినది; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నటువంటి; **తద్గాంధారక్షితినాథుకూఁతురును** - తత్ = ఆ; గాంధార = గాంధార; క్షితి = దేశ; నాథు = రాజు; కూఁతురును = పుత్రిక కూడ / గాంధారి కూడ; **యోగప్రీతి** - యోగప్రీతి = యోగమును అనుసరించు ఇష్టము; **చిత్తంబులో** - చిత్తంబు = మనసు; లోన్ = లో; **సంధిల్లంబతివెంటనేఁగెనుదయత్సాధ్వీగుణారూఢయై** - సంధిల్లన్ = కూడిరాగా; పతి = భర్త; వెంటన్ = వెనుకనే; ఏఁగెన్ = వెళ్ళెను; ఉదయత్ = ఉద్భవించిన; సాధ్వీ = సాధు స్త్రీ; గుణ = గుణములు; ఆరూఢ = స్థిర పరచుకొన్నది; ఐ = అయ్యి.

1-319-చ. | **వెనుకకు** - వెనుకకు = వెనుకకు మరలి; **రాక** - రాక = రాకుండగ; **చొచ్చు** - చొచ్చు = దూసుకొని వెళ్ళు; **రణవీరునికైవడి** - రణ = యుద్ధము చేసే; వీరుని = యోధుని; కైవడిన్ = వలె; **రాజదండనంబునకు** - రాజ = రాజు చేత; దండనంబు = శిక్షింపబడుట; కున్ = కు; **భయంబు** - భయంబు = భయము; **లేక** - లేక = లేకుండగ; **వడిఁబోయెడి** - వడిన్ = వేగముగ; పోయెడి = వెళ్ళు; **ధీరునిభంగినప్పుడా** - ధీరుని = ధీరుని; భంగిన్ = వలె; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; **వనిత** - వనిత = స్త్రీ; **దురంతమైన** - దురంతము = అంతుపట్టుటకు కష్టము; ఐన = అయినట్టి; **హిమవంతము** - హిమవంతము = హిమాలయము; **పొంత** - పొంతన్ = దగ్గరి;

వనాంతభూమికింటెనిమిటితోడనించుకయు - వన = అడవి; అంత = లోపలి; భూమి = ప్రదేశము; కిన్ = నకు; పెనిమిటి = భర్త; తోడన్ = తో; ఇంచుకయు = కొంచముకూడ; భీతి - భీతిన్ = భయమును; వహింపక - వహింపకన్ = చెందకుండ; యేగెఁబ్రీతితోన్ - ఏగెన్ = వెళ్ళెను; ప్రీతి = ఇష్ట; తోన్ = పూర్వకముగ.

1-320-వ. | ఇట్లు - ఇట్లు = ఈ విధముగ; విదురసహితులై - విదుర = విదురునితో; సహితులు = కూడినవారు; ఐ = అయ్యి; గాంధారీధృతరాష్ట్రులు - గాంధారి = గాంధారి; ధృతరాష్ట్రులు = ధృతరాష్ట్రులు; వనంబునకుంజనిన - వనంబున = అడవి; కున్ = కి; చనిన = వెళ్ళగ; మఱునాఁడు - మఱునాఁడు = తరువాతి రోజు; ధర్మనందనుండు - ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుండు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; ప్రభాతంబున - ప్రభాతంబున = ఉదయము నందు; సంధ్యావందనంబుసేసి - సంధ్యావందనంబు = సంధ్యావందనము; చేసి = చేసికొని; నిత్యహోమంబుగావించి - నిత్య = ప్రతి నిత్యము చేయు ; హోమంబు = హోమము; కావించి = పూర్తిచేసుకొని; బ్రాహ్మణోత్తములకు - బ్రాహ్మణ = బ్రాహ్మణులైన; ఉత్తములు = ఉత్తములు; కున్ = కు; గో - గో = ఆవులు; హిరణ్య - హిరణ్య = బంగారము; తిల - తిల = నువ్వులు; వస్త్రాది - వస్త్ర = వస్త్రములు; ఆది = మొదలగు; దానంబులుసేసి - దానంబులున్ = దానములను; చేసి = చేసి; నమస్కరించి - నమస్కరించి = నమస్కరించి; గురువందనముకొఱకుఁ - గురు = పెద్దలకు చేయు; వందనము = నమస్కారము; కొఱకున్ = కోసము; పూర్వప్రకారంబునందండ్రిమందిరమునకుఁజని - పూర్వ = ఇంతకు ముందు; ప్రకారంబునన్ = వలె; తండ్రి = తండ్రి యొక్క; మందిరము = భవనము; కున్ = కు; చని = వెళ్ళి; యందు - అందున్ = అందులో; విదుర - విదుర = విదురునితో; సహితులయిన - సహితులు = కూడిన వారు; అయిన = అయినట్టి; తల్లిదండ్రులంగానక - తల్లిదండ్రులన్ = తల్లిదండ్రులను; కానక = కనుగొనలేక; మంజుపీఠంబునఁగూర్చున్న - మంజు = చక్కటి; పీఠంబునన్ = ఆసనమున; కూర్చున్న = కూర్చుండి యున్న; సంజయునకిట్లనియె - సంజయున = సంజయున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-321-సీ. | మాతల్లిదండ్రులీమందిరమున - మా = మాయొక్క; తల్లిదండ్రులు = తల్లిదండ్రులు; ఈ = ఈ; మందిరమునన్ = భవనములో; లేరు - లేరు = లేరు; సంజయ - సంజయ = సంజయ; వారెందుఁజనిరి - వారు = వారు; ఎందున్ = ఎక్కడికి; చనిరి = వెళ్ళితిరి; నేఁడు = ఇవేళ; ముందఱగానఁడు - ముందఱన్ = ఎదురుగ ఉన్నదే; కానఁడు = చూడలేడు; ముదుసలి - ముదుసలి = ముసలి వాడు; మాతండ్రి - మా = మాయొక్క; తండ్రి = తండ్రి; పుత్రశోకంబునఁబొగులుఁదల్లి - పుత్ర = పుత్రుల వలని; శోకంబునన్ = వేదనతో; పొగులున్ = దుఃఖించును; తల్లి = తల్లి; సౌజన్యనిధి - సౌజన్య = మంచితనమునకు; నిధి = నివాసము; ప్రాణసఖుఁడు - ప్రాణ = ప్రాణముతో సమానమైన; సఖుఁడు = స్నేహితుడు; మాపినతండ్రి - మా = మాయొక్క; పినతండ్రి = చిన్నాన్న; మందబుద్ధులమైన - మంద = మందగించిన; బుద్ధులము = బుద్ధి కలిగిన వారలము; ఐన = అయినట్టి; మమ్ము - మమ్మున్ = మమ్ములను; విడిచి = వదలిపైచి; యెటఁబోయిరో - ఎటన్ = ఎక్కడకు; పోయిరో = వెళ్ళినారో; మువ్వురెఱిఁగింపు - మువ్వురు = ముగ్గురు; ఎఱిఁగింపు = తెలియజేయుము; గంగలోఁదన - గంగ = గంగానది; లోన్ =

లో; తన = తనయొక్క; యపరాధంబుఁదడవికొనుచు - అపరాధంబున్ = తప్పులను; తడవికొనుచు = తలచుకొనుచు;

1-321.1-ఆ. | భార్యతోడఁదండ్రి - భార్య = భార్య; తోడన్ = తోపాటు; తండ్రి = తండ్రి; పరితాపమునఁబడుఁ గపటమింత లేదు - పరితాపమునన్ = వేదనలో; పడున్ = పడును; కపటము = అబద్ధము; ఇంత = ఇంతకూడ; లేదు = లేదు; కరుణగలదు - కరుణ = దయ; కలదు = కలదు; పాండుభూవిభుండు - పాండు = పాండు; భూవిభుండు = రాజు; పరలోకగతుఁడైన - పరలోకగతుఁడు = చనిపోయిన వాడు; ఐన = అయినట్టి; మమ్ముఁబిన్నవాండ్రమనిచెనతఁడు - మమ్మున్ = మమ్ములను; పిన్నవాండ్రన్ = పిల్లవాళ్ళను; మనిచె = పెంచి పోషించెను; అతఁడు = అతడు.

1-322-వ. | అనిన - అనిన = అనగా; సంజయుండు - సంజయుండు = సంజయుండు; దయాస్నేహంబుల నతికర్శితుం డగుచుదనప్రభువుపోయిన - దయా = దయ; స్నేహంబులన్ = స్నేహములకు; అతి = మిక్కిలి; కర్శితుండు = దిగులుచెందినవాడు; అగుచున్ = అవుతూ; తన = తనయొక్క; ప్రభువు = యజమాని; పోయిన = వెళ్ళిన; తెఱంగెఱుంగక - తెఱంగు = విధము; ఎఱుంగక = తెలియక; కొంతదడవూరకుండి - కొంత = కొంచము; తడవు = సమయము; ఊరకన్ = ఊరకనే; ఉండి = ఉండి; తద్వియోగదుఃఖంబునఁగన్నీరుదుడిచికొనుచు - తత్ = ఆ; వియోగ = ఎడబాటు వలని; దుఃఖంబునన్ = బాధతో; కన్నీరు = కన్నీళ్ళని; తుడిచికొనుచున్ = తుడుచికొనుచు; బుద్ధిబలంబునంజిత్తంబు - బుద్ధి = మనో; బలంబునన్ = బలమువలన; చిత్తంబు = మనసుని; ధైర్యాయత్తంబుసేసి - ధైర్య = ధైర్యముతో; ఆయత్తంబున్ = కూడినదిగ; చేసి = చేసి; తనభర్తృపాదంబుల - తన = తన యొక్క; భర్తృ = యజమాని యొక్క; పాదంబులన్ = పాదములను; మనంబులనెన్నుచు - మనంబులన్ = మనసులో; ఎన్నుచున్ = ఎంచుకొనుచు; ధర్మజునకిట్లనియె - ధర్మజున్ = ధర్మరాజు {ధర్మజు - యముని కొడుకు, ధర్మరాజు}; కున్ = తో; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-323-తే. | అఖిల - అఖిల = సమస్తమైన; వార్తలు - వార్తలు = వార్తలు; మున్నునన్నడుగుచుండునడుగఁడీరేయి - మున్ను = ఇంతకు ముందు; నన్ను = నన్ను; అడుగుచుండున్ = అడుగుతుండేవాడు; అడుగఁడు = అడగలేదు; ఈ = ఈ; రేయి = రాత్రి; మీతండ్రి - మీ = మీయొక్క; తండ్రి = తండ్రి; యవనినాథ - అవనినాథ = రాజ {అవనినాథుడు - భూమికి ప్రభువు, రాజు}; మందిరములోన - మందిరము = అంతఃపురము; లోనన్ = లోపల; విదురుతో - విదురు = విదురుని; తోన్ = తో; మంతనంబు = ఇష్టాపూర్వక సంభాషణములు; నిన్నయాడుచునుండెను - నిన్న = క్రిందటి రోజు; ఆడుచున్ = మాట్లాడుచును; ఉండెను = ఉండెను; నేఁడు - నేఁడు = ఈ రోజు; లేఁడు = లేడు.

1-324-వ. | విదురగాంధారీధృతరాష్ట్రులు - విదుర = విదురుడు; గాంధార = గాంధారి; ధృతరాష్ట్రులు = ధృతరాష్ట్రులు; నన్ను - నన్ను = నన్ను; వంచించి - వంచించి = మోసగించి; యెందుఁబోయిరో - ఎందున్ = ఎక్కడకు; పోయిరో = వెళ్ళినారో; వారలనిశ్చయంబులెట్టివో - వారల = వారియొక్క; నిశ్చయంబులు = నిర్ణయములు; ఎట్టివో = ఎలాంటివో; యెఱుంగనని - ఎఱుంగను = నాకు తెలియదు; అని = అని; సంజయుండు - సంజయుండు = సంజయుడు; దుఃఖించు - దుఃఖించు = బాధపడు; సమయంబునఁదుంబురు - సమయంబునన్ = సమయములో; తుంబురు =

తుంబురుని; సహితుండై - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; నారదుండు - నారదుండు = నారదుడు; వచ్చినన్ - వచ్చినన్ = రాగా; లేచి - లేచి = లేచి; నమస్కరించి - నమస్కరించి = మ్రొక్కి ; తమ్ములుందానును - తమ్ములున్ = తమ్ముళ్ళును; తానును = తానును; నారదుంబూజించి - నారదున్ = నారదుని; పూజించి = పూజించి; కౌంతేయాగ్రజుండిట్లనియె - కౌంతేయాగ్రజుండు = ధర్మరాజు {కౌంతేయాగ్రజుడు - కుంతి పెద్ద కొడుకు, ధర్మరాజు}; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-325-ఉ. | అక్కట - అక్కట = అయ్యో; తల్లిదండ్రులు - తల్లిదండ్రులు = తల్లిదండ్రులు; గృహంబున - గృహంబునన్ = ఇంటిలో; లేరు - లేరు = లేరు; మహాత్మ - మహాత్మ = గొప్ప ఆత్మ కలవాడా ; వారు - వారు = వాళ్ళు; నేఁడెక్కడవోయిరో - నేఁడు = ఈ రోజు; ఎక్కడన్ = ఎక్కడకు; ఓయిరో = వెళ్ళినారో; యెఱుఁగనెప్పుడు - యెఱుఁగన్ = నాకు తెలియదు; ఎప్పుడు = ఎల్లప్పుడు; బిడ్డల - బిడ్డల = పుత్రుల యొక్క; పేరు - పేరు = గొప్పదనము; గ్రుచ్చి - గ్రుచ్చి = గురించి / నొక్కి; తాఁబొక్కుచునుండుఁదల్లి - తాన్ = తాను; పొక్కుచున్ = దుఃఖ పడుచు; ఉండున్ = ఉండును; తల్లి = తల్లి; యెటు - ఎటు = ఎక్కడకు; వోయెనొకో - ఓయెనొకో = పోయెనో పాపం; విపదంబురాశికిన్ - విపత్ = ప్రమాదములు అను; అంబు = సముద్రము; రాశి = దాటుట; కిన్ = కు; నిక్కము - నిక్కము = నిజముగ; కర్ణధారుఁడవు - కర్ణధారుఁడవు = తరింపజేయువాడవు {కర్ణధారుడు - పడవ చుక్కాని పట్టు సరంగు, తరింపచేయువాడు}; నీవు - నీవు = నీవు; జగజ్జనపారదర్శనా - జగత్ = లోకములోని; జన = ప్రజలకు; పార = గమ్యము(ఒడ్డు); దర్శనా = చూపువాడా.

1-326-వ. | అనిన - అనినన్ = అనగా; విని - విని = విని; సర్వజ్ఞుండైన - సర్వజ్ఞుండు = సర్వము తెలిసినవాడు; ఐన = అయినట్టి; నారదుండు - నారదుండు = నారదుడు; ధర్మజునకిట్లనియెనీశ్వరవశంబు - ధర్మజున = ధర్మరాజు; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = చెప్పెను; ఈశ్వర = భగవంతునికి; వశంబు = ఆధీనము అయ్యి ఉండునది; విశ్వంబు - విశ్వంబు = విశ్వము; ఈశ్వరుండ - ఈశ్వరుండ = భగవంతుడే; భూతములనొకటితోనొకటిఁజేర్చునెడఁబాపు - భూతములన్ = జీవులను; ఒకటి = ఒక; తోన్ = దానితో; ఒకటిన్ = ఒక దానిని; చేర్చున్ = చేరువ చేయును; ఎడఁ బాపున్ = దూరము జరుపును; సూచీభిన్ననాసికలందు - సూచీ = సూదితో; భిన్న = పొడిచిన; నాసికలు = ముక్కులు; అందున్ = అందు; రజ్జుప్రోతంబులగుచుఁగంఠరజ్జువులఁగట్టబడిఁన - రజ్జు = త్రాడు; ప్రోతంబులు = గుచ్చబడినవి; అగుచున్ = అవుతూ; కంఠ = మెడలను; రజ్జువులన్ = తాళ్ళచేత; కట్టబడిఁన = కట్టబడినట్టి; బలీవర్దంబులంబోలెఁగర్తవ్యాకర్తవ్యవిధాయక వేదలక్షణ - బలీవర్దంబులన్ = ఎడ్లను; పోలెన్ = వలె; కర్తవ్య = చేయతగినది; అకర్తవ్య = చేయతగనిది లలో; విధాయక = విధివత్ప్రకారమైనదానిని; వేద = తెలియజేయు; లక్షణ = లక్షణములు కలది; యగు - అగు = అయినట్టి; వాక్తంత్రియందు - వాక్తంత్రి = మాట అను తంత్రి; అందున్ = లోని; వర్ణాశ్రమలక్షణంబులుగల - వర్ణ = వర్ణములయొక్క; ఆశ్రమ = ఆశ్రమములయొక్క; లక్షణంబులు = లక్షణములు; కల = ఉన్నట్టి; నామంబులచేబద్ధులైన - నామంబులు = నామములు; చేన్ = చేత; బద్ధులు = కట్టబడినవారు; ఐన = అయినట్టి; లోకపాలసహితంబులై - లోక = లోకులను; పాల = పాలించువారితో; సహితంబులు = కూడినవి; ఐ = అయ్యి; లోకంబీశ్వరాదేశంబు - లోకంబు = లోకములు; ఈశ్వర = భగవంతుని;

ఆదేశంబు = ఆజ్ఞను; వహించుగ్రీడాసాధనంబులగునక్షకందుకాదులకెట్లు - వహించున్ = శిరసావహించును; క్రీడా = ఆటకు; సాధనంబులు = పనికివచ్చు వస్తువులు; అగున్ = అయిన; అక్ష = పాచికలు; కందుక = బంతి; ఆదులు = మొదలగు వాని; కున్ = కి; ఎట్లు = ఏ విధముగనైతే; సంయోగ - సంయోగ = కలయికలు; వియోగంబులట్లు - వియోగంబుల్ = ఎడబాటు లగునో; అట్లు = ఆ విధముగ; క్రీడించునీశ్వరుని - క్రీడించు = క్రీడించే; ఈశ్వరుని = భగవంతుని; క్రీడాసాధనంబులైన - క్రీడా = ఆటకు; సాధనంబులు = పనికివచ్చు వస్తువులు; ఐన = అయిన; జంతువులకు - జంతువులు = జీవులు {జంతువులు - పుట్టుక కలవి}; కున్ = కు; సంయోగవియోగంబులగుచుండు - సంయోగ = కలయిక; వియోగంబులు = ఎడబాటులు; అగుచుండు = అవుతాయి; సమస్తజనంబును - సమస్త = సమస్తమైన; జనంబును = జనమును; జీవరూపంబున - జీవ = జీవుని; రూపంబునన్ = రూపములో; ధ్రువంబును - ధ్రువంబును = స్థిరమైనదిగను; దేహరూపంబుననధ్రువంబునై - దేహ = దేహము; రూపంబునన్ = రూపములో; అధ్రువంబును = అస్థిరమైనదిగను; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; మఱియునొక్క - మఱియున్ = ఇంకనూ; ఒక్క = ఒక; పక్షంబున - పక్షంబునన్ = విధముగ; ధ్రువంబునధ్రువంబునుంగాక - ధ్రువంబున్ = స్థిరమును; అధ్రువంబునున్ = అస్థిరమును; కాక = కాకుండగను; యుండు - ఉండున్ = ఉండును; శుద్ధబ్రహ్మస్వరూపంబుననినిర్వచనీయంబుగ - శుద్ధబ్రహ్మ = శుద్ధబ్రహ్మ; స్వరూపంబునన్ = స్వరూపములో; అనిర్వచనీయంబుగన్ = వివరింపవీలుకానిదిగ; రెండునై - రెండును = రెండూకూడను; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; అజగరంబుచేతమ్రింగంబడిన - అజగరంబు = కొండచిలువ; చేతన్ = చేత; మ్రింగంబడిన = మింగబడిన; పురుషుండన్యుల - పురుషుండు = మానవుడు; అన్యులన్ = ఇంకొకరిని; రక్షింపలేనితెఱంగునఁబంచభూతమయంబై - రక్షింపలేని = కాపాడలేని; తెఱంగునన్ = విధముగ; పంచ = ఐదు; భూత = భూతములతో; మయంబు = కూడినది; ఐ = అయ్యి; కాలకర్మగుణాధీనంబైన - కాల = కాలమునకును; కర్మ = కర్మలకును; గుణ = గుణములకును; ఆధీనంబు = వశములో ఉండునది; ఐన = అయిన; దేహంబు - దేహంబు = శరీరము; పరుల - పరులన్ = ఇతరుల; రక్షింప - రక్షింపన్ = రక్షించుటకు; సమర్థంబుగాదు - సమర్థంబు = శక్తి కలది; కాదు = కాదు; కరంబులుగల - కరంబులు = చేతులు; కల = కలిగిన; జంతువులకుఁగరంబులులేని - జంతువులు = జీవులు; కున్ = కు; కరంబులు = చేతులు; లేని = లేనట్టి; చతుష్పదంబులాహారంబులగుఁజరణంబులుగల - చతుష్పదంబులు = నాలుగు కాళ్ళు ఉన్నవి; ఆహారంబులు = ఆహారములు; అగున్ = అగును; చరణంబులు = కాళ్ళు; కల = కలిగిన; ప్రాణులకుంజరణంబులులేని - ప్రాణులు = జీవులు; కున్ = కు; చరణంబులు = కాళ్ళు; లేని = లేనట్టి; తృణాదులు - తృణ = గడ్డి; ఆదులు = మొదలగునవి; భక్షణీయంబులగునధిక - భక్షణీయంబులు = తినదగినవి; అగున్ = అగును; అధిక = పెద్ద; జన్మంబుగల - జన్మంబు = పుట్టుక; కల = కలిగిన; వ్యాఘ్రాదులకునల్పజన్మంబులుగల - వ్యాఘ్ర = పులులు; ఆదుల = మొదలగు; కున్ = వానికి; అల్ప = చిన్న; జన్మంబులు = పుట్టుకలు; కల = కలిగిన; మృగాదులు - మృగ = లేడి; ఆదులు = మొదలగునవి; భోజ్యంబులగు - భోజ్యంబులు = తినదగినవి; అగున్ = అగును; సకలదేహిదేహంబులందు - సకల = సమస్త; దేహి = జీవుల యొక్క {దేహి - శరీరము కలిగినది / జీవి }; దేహంబులు = శరీరములు; అందున్ = లో; జీవుండుగలుగుటంజేసి - జీవుండు = జీవుడు; కలుగుటన్ = కలుగుట; చేసి = వలన; జీవునికి - జీవుని = జీవి; కిన్ = కి; జీవుండ - జీవుండ = జీవే; జీవిక - జీవిక = జీవించుటకు ఆధారము; యగు - అగున్ = అగును;

**అహస్తసహస్తాదిరూపంబైన** - అహస్త = హస్తములు లేనివి; సహస్త = హస్తములు ఉన్నవి; ఆది = మొదలగు; రూపంబు = రూపములు కలవి; ఐన = అయినట్టి; **విశ్వమంతయునీశ్వరుండుగాఁదెలియుము** - విశ్వము = విశ్వము; అంతయు = సమస్తమును; ఈశ్వరుండుగాన్ = ఈశ్వరుడు అని; తెలియుము = తెలిసికొనుము; **అతనికి** - అతని = అతని; కిన్ = కి; **వేఱు** - వేఱు = అన్యమైనది ఏమియును; **లేదు** - లేదు = లేదు; **నిజమాయావిశేషంబున** - నిజ = తన; మాయా = మాయ యొక్క; విశేషంబున = విశిష్టత వలన; **మాయావియై** - మాయావి = మాయకలవాడు; ఐ = అయ్యి; **జాతిభేదరహితుండైన** - జాతి = జాతి / పుట్టుకతో వచ్చిన; భేద = భేదములు; రహితుండు = లేనివాడు; ఐన = అయిన; **యీశ్వరుండు** - ఈశ్వరుండు = భగవంతుడు; **బహుప్రకారంబుల** - బహు = అనేక; ప్రకారంబులన్ = విధములుగా; **భోగిభోగ్యరూపంబులనంతరంగబహిరంగంబుల** - భోగి = అనుభవించునది; భోగ్య = అనుభవింపబడునవి అనబడే; రూపంబులన్ = రూపములతో; అంతరంగ = లోపటలను; బహిరంగంబులన్ = బయటల యందును; **దీపించుగాన** - దీపించున్ = ప్రకాశించును; కాన = కావున; **యనాథులుదీనులునగు** - అనాథులు = దిక్కులేనివారు; దీనులున్ = దీనులును; అగు = అయిన; **నాదుతల్లిదండ్రులు** - నాదు = నాయొక్క; తల్లిదండ్రులు = తల్లిదండ్రులు; **ననుంబాసి** - ననున్ = నన్ను; పాసి = వదలి; **యేమయ్యెదరో** - ఏమి = ఏమి; అయ్యెదరో = అవుతారో; **యెట్లు** - ఎట్లు = ఏ విధముగ; **వర్తింతురో** - వర్తింతురో = ఉండెదరో; **యని** - అని = అని; **వగవంబనిలేదు** - వగవన్ = దుఃఖ పడుటకు; పనిలేదు = అవసరములేదు; **అజ్ఞానమూలంబగు** - అజ్ఞాన = అజ్ఞానమునకు; మూలంబు = మూలమైనట్టిది; అగు = అయిన; **స్నేహంబుననైన** - స్నేహంబునన్ = స్నేహభావమువలన; ఐన = అయినను; **మనోవ్యాకులత్వంబు** - మనస్ = మనసు యొక్క; వ్యాకులత్వంబు = చీకాకుపడుటను; **పరిహరింపుమని** - పరిహరింపుము = తొలగించుము; అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = మళ్ళా; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = చెప్పెను.

1-327-ఆ. | **అట్టి** - అట్టి = అటువంటి; **కాలరూపుఁడఖిలాత్ముఁడగు** - కాల = కాలము; రూపుఁడు = రూపముగ కలవాడు; అఖిల = సమస్తమైనది; ఆత్ముఁడు = తానే ఐన వాడు ; అగు = అయిన; **విష్ణుఁడసురనాశమునకునవతరించి** - విష్ణుఁడు = భగవంతుడు; అసుర = రాక్షస; నాశమున = నాశనము; కున్ = కొరకు; అవతరించి = అవతరించి; **దేవకృత్యమెల్లఁదీర్చి** - దేవ = దేవతల; కృత్యము = పని; ఎల్లన్ = సమస్తము; తీర్చి = పూర్తిచేసి; **చిక్కిన** - చిక్కిన = మిగిలిన; **పనికెదురుసూచుచుండునిప్పుడధిప** - పని = పని; కిన్ = కోసము; ఎదురుసూచుచు = ఎదురుచూచుచు; ఉండున్ = ఉండును; ఇప్పుడు = ఇప్పుడు; అధిప = గొప్పవాడా;

1-328-మత్త. | **ఎంత** - ఎంత = ఎంత; **కాలముగృష్ణుఁడీశ్వరుఁడిద్ధరిత్రిఁజరించు** - కాలమున్ = కాలము; కృష్ణుఁడు = భగవంతుడు; ఈశ్వరుఁడు = భగవంతుడు; ఈ = ఈ; ధరిత్రిన్ = భూమి మీద; చరించు = విహరించునో; **మీరంత** - మీరు = మీరును; అంత = అంత; **కాలమునుండుఁడందఱునవ్వలంబనిలేదు** - కాలమున్ = కాలము వరకు; ఉండుఁడు = ఉండండి; అందఱున్ = అందరును; అవ్వలన్ = ఆపైన; పనిలేదు = అవసరము లేదు; **విభ్రాంతి** - విభ్రాంతి = మిక్కటమైన భ్రమను; **మానుము** - మానుము = వదులుము; **కాలముంగడవంగనెవ్వరునోపరీ** - కాలమున్ = కాలమును; కడవంగన్ = దాటుటకు; ఎవ్వరున్ = ఎవరూకూడా; ఓపరు = సమర్థులు కాలేరు; ఈ = ఈ;

చింత - చింత = వగపు; యేల - ఏల = ఎందులకు; నరేంద్రసత్తమ - నరేంద్ర = రాజులలో; సత్తమ = ఉత్తముడా - ధర్మరాజ; చెప్పెదన్ - చెప్పెదన్ = చెబుతాను; వినుమంతయున్ - వినుము = వినుము; అంతయున్ = సమస్తమును.

1-329-వ. | ధృతరాష్ట్రుండు - ధృతరాష్ట్రుండు = ధృతరాష్ట్రుండు; గాంధారీవిదురసహితుండై - గాంధారీ = గాంధారితోను; విదుర = విదురునితోను; సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; హిమవత్పర్వతదక్షిణభాగంబుననొక్క - హిమవత్పర్వత = హిమాలయములకు; దక్షిణ = దక్షిణ; భాగంబున = దిగ్భాగమున; ఒక్క = ఒక; మునివనంబునకుంజని - ముని = ముని యొక్క; వనంబు = ఆశ్రమము; కున్ = కు; చని = వెళ్ళి; తొల్లి - తొల్లి = పూర్వము; సప్తర్షులకు - సప్తర్షులు = సప్తర్షులు; కున్ = కు; సంతోషంబుసేయుకొఱకునాకాశగంగ - సంతోషంబున్ = ఆనందమును; చేయు = కలుగ జేయుట; కొఱకున్ = కోసము; ఆకాశగంగ = ఆకాశగంగ; యేడు - ఏడు = ఏడు (7); ప్రవాహంబులయి - ప్రవాహంబులు = పాయలు; అయి = అయ్యి; పాఱిన - పాఱిన = ప్రవహించిన; పుణ్యతీర్థంబునంగృతస్నానుండై - పుణ్య = పుణ్యమును ఒసగు; తీర్థంబునన్ = రేవులో; కృత = చేసిన; స్నానుండు = స్నానము కలవాడు; ఐ = అయ్యి; యథావిధి - యథావిధి = పద్ధతి ప్రకారము; హోమంబొనరించి - హోమంబు = హోమము; ఒనరించి = పూర్తిచేసి; జలభక్షణంబుగావించి - జలభక్షణంబు = నీటిని ఆహారముగ తీసుకొనుట; కావించి = చేసి; సకలధర్మంబుల - సకల = సమస్త; ధర్మంబులన్ = కర్మలు; విసర్జించి - విసర్జించి = విడిచిపెట్టి; విఘ్నంబులంజెందక - విఘ్నంబులన్ = (నియమలకు) భంగములు; చెందక = కలుగకుండ; నిరాహారుండయి - నిరాహారుండు = ఆహారము తీసుకొనని వాడు ; అయి = అయ్యి; యుపశాంతాత్ముండయి - ఉపశాంతి = ప్రశాంతి పొందిన; ఆత్ముండు = ఆత్మకలవాడు; అయి = అయ్యి; పుత్రార్థదారైషణంబులు - పుత్ర = పుత్రులు; అర్థ = ధనము; దార = భార్యలు వలన; ఈషణంబులున్ = ఈషణములను (భావశేషములు); వర్జించి - వర్జించి = విడిచిపెట్టి; విన్యస్తాసనుండై - విన్యస్త = చక్కగాపేసిన; ఆసనుండు = ఆసనములో ఉన్నవాడు; ఐ = అయ్యి; ప్రాణంబుల నియమించి - ప్రాణంబులన్ = ప్రాణములను; నియమించి = సంయమనముచేసి / ప్రాణాయామములు చేసి; మనస్సహితంబులైన - మనస్సహితంబు = మనస్సుతో పాటువి; ఐన = అయినట్టి; చక్షురాదీంద్రియంబులనాఱింటిని - చక్షుః = కన్నులు; ఆది = మొదలగు; ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; ఆఱింటిని = ఆరింటిని {ఇంద్రియములు 6 - మనస్సు, పంచేంద్రియములు}; విషయంబులంబ్రవర్తింపనీకనివర్తించి - విషయంబులన్ = విషయముల వెనుక {విషయములు - ఇంద్రియార్థములు }; ప్రవర్తింపనీక = నడవనీయక (చిత్తవృత్తిని నిరోధించి); నివర్తించి = మరల్చి; హరిభావనారూపంబగు - హరిభావన = భగవంతుని ధ్యానించుట అనే ; రూపంబు = స్వభావము; అగు = కలిగిన; ధారణాయోగంబుచే - ధారణా = చిత్తమునందు ధరించు; యోగంబు = యోగాభ్యాసము; చేన్ = చేత; రజస్సత్త్వతమోరూపంబులగు - రజస్ = రజోగుణ; స్సత్త్వ = సత్త్వగుణ; తమో = తమోగుణ; రూపంబులు = స్వభావములు; అగు = కలిగిన; మలంబుల - మలంబులన్ = మలములను; మూఁటిని - మూఁటిని = మూడింటిని; హరించి - హరించి = నాశనముచేసి; మనంబునహంకారాస్పదంబైన - మనంబున్ = మనసును; అహంకార = అహంకారమునందు; ఆస్పదంబు = నివాసము ఏర్పరుచుకొన్నది; ఐన = అయినట్టి; స్థూలదేహంబువలనంబాపి - స్థూల = స్థూల; దేహంబు = దేహము;

వలనన్ = వలన; పాపి = దూరముచేసి; **బుద్ధియందునేకీకరణంబుసేసి యట్టి** - బుద్ధి = బుద్ధి; అందున్ = లో; ఏకీకరణంబు = ఐక్యము; చేసి = చేసి; అట్టి = అటువంటి; **విజ్ఞానాత్మను** - విజ్ఞాన = విజ్ఞానరూప; ఆత్మను = ఆత్మను; **దృశ్యాంశంబువలన** - దృశ్య = కంటికి; అంశంబు = కనిపించునది (జగత్తు); వలనన్ = నుండి; **వియోగించి** - వియోగించి = విడదీసి; **క్షేత్రజ్ఞునియందుఁబొందించి** - క్షేత్రజ్ఞుని = ఆత్మ; అందున్ = లో; పొందించి = చక్కగా కలిపి; **దృష్టంబైన** - దృష్టంబు = చూడబడినది; ఐన = అయినట్టి; **యీశ్వరునివలన** - ఈశ్వరుని = భగవంతుని; వలనన్ = వలన; **క్షేత్రజ్ఞునింబాపి** - క్షేత్రజ్ఞునిన్ = ఆత్మను; పాపి = దూరముచేసి; **మహాకాశంబుతోడ** - మహాకాశంబు = పైన అంతట ఉన్న ఆకాశము ; తోడన్ = తో; **ఘటాకాశముంగలుపుక్రైవడినాధారభూతంబైన** - ఘటాకాశమున్ = కుండలోని ఆకాశమును; కలుపు = కలుపు; క్రైవడిన్ = విధముగ; ఆధారభూతంబు = ఆధారభూతము / కారణాంశము; ఐన = అయినట్టి; **బ్రహ్మమందుఁగలిపి** - బ్రహ్మము = బ్రహ్మము; అందున్ = లో; కలిపి = కలిపి; **లోపలి** - లోపలి = లోపలఉండే; **గుణక్షోభంబును** - గుణ = గుణములయొక్క; క్షోభంబును = ఘర్షణమును; **వెలుపలి** - వెలుపలి = వెలుపల ఉండే; **యింద్రియ** - ఇంద్రియ = ఇంద్రియముల; **విక్షేపంబును** - విక్షేపంబును = చాంచల్యమును; **లేక** - లేక = లేకుండగ; **నిర్మూలిత** - నిర్మూలిత = నిర్మూలింపబడిన; **మాయాగుణవాసనుండగుచు** - మాయా = మాయయు; గుణ = గుణముల యొక్కయు; వాసనుండు = సంస్కారము కలవాడు; అగుచున్ = అవుతూ; **నిరుద్ధంబులగు** - నిరుద్ధంబులు = నిరోధింపబడినవి; అగు = అయిన; **మనశ్చక్షురాదీంద్రియంబులుగలిగి** - మనస్ = మనసు; చక్షుః = కన్నులు; ఆది = మొదలగు; ఇంద్రియంబులు = ఇంద్రియములు; కలిగి = కలిగి; **యఖిలాహారంబులను** - అఖిల = సమస్తమైన; ఆహారంబులను = ఆహారములను; **వర్జించి** - వర్జించి = విడిచిపెట్టి; **కొఱడుచందంబున** - కొఱడు = కొయ్య; చందంబున = వలె.

1-330-మ. | **ఉటజాంతస్స్థలవేదికిన్** - ఉటజ = పర్ణశాల; అంతః = లోపలి; స్థల = స్థలమున; వేదికిన్ = గట్టుమీద; **నియతుఁడై** - నియతుఁడు = నియమముకలవాడు; ఐ = అయ్యి; **యున్నాఁడు** - ఉన్నాఁడు = ఉన్నాడు; **నేఁడాదిగానిటపైనేనవనాఁడు** - నేడు = ఈ రోజు; ఆదిగాన్ = మొదలుకొని; ఇటపైన్ = ఇంకనుంచి; ఏనవనాఁడు = ఐదవ దినమున; **మేన్** - మేన్ = శరీరము; **విడువఁగా** - విడువఁగా = విడిచిపెట్టగ; **నిత్యాగ్ని** - నిత్య = నిత్యము చేయు హోమమునందలి; అగ్ని = అగ్ని; **యోగాగ్ని** - యోగ = యోగము వలని; అగ్ని = అగ్ని; **తటుదేహంబు** - తత్ = ఆ; పటు = బలిష్ఠమైన; దేహంబున్ = దేహమును; **దహింపఁజూచి** - దహింపన్ = కాల్చివేయగ; చూచి = చూసినదై; **నియమప్రఖ్యాత** - నియమ = నియమ పాలనలో; ప్రఖ్యాత = పేరుపొందిన; **గాంధారి** - గాంధారి = గాంధారి; **యిట్టట్టుపోనొల్లక** - ఇట్టట్టు = ఎటూ; ఓన్ = పోవుటకు; ఒల్లక = ఒప్పుకొనక; **ప్రాణవల్లభునితోనగ్నింబడున్** - ప్రాణవల్లభు = ప్రాణములకు ప్రభువు / భర్త; తోన్ = తో; అగ్నిన్ = అగ్నిలో; పడున్ = పడును; భూవరా = భూమికి భర్తా.

1-331-క. | **అంతట** - అంతట = అప్పుడు; **వారలమరణము** - వారల = వారియొక్క; మరణమున్ = మరణములు; **వింత** - వింత = విచిత్రము; **యగుచుఁజూడఁబడిన** - అగుచున్ = అవుతూ; చూడఁబడిన = చూసిన; **విదురుఁడు** - విదురుఁడు = విదురుడు; **చింతాసంతాపమొదవఁబ్రీతస్వాంతుండై** - చింతా = దుఃఖము వలన; సంతాపము = బాధ;

ఒదవన్ = కలుగగా; ప్రీత = వదులైన; స్వాంతుండు = స్వాంతము కలవాడు; ఐ = అయ్యి; **తీర్థములకుఁజనియెడునధిపా** - తీర్థములు = పుణ్యక్షేత్రములు; కున్ = కు; చనియెడున్ = వెళ్ళును; అధిపా = గొప్పవాడా.

1-332-వ. | **అని** - అని = అని; **విదురాదుల** - విదుర = విదరుడు; ఆదుల = మొదలగువారి; **వృత్తాంతంబంతయు** - వృత్తాంతంబున్ = సమాచారము; అంతయున్ = సమస్తమును; **ధర్మనందనునికెఱిగించి** - ధర్మనందనుని = ధర్మరాజున; కిన్ = కు; ఎఱిగించి = తెలియజేసి; **తుంబుర** - తుంబుర = తుంబురునితో; **సహితుండయిన** - సహితుండు = కూడినవాడు; అయిన = అయిన; **నారదుండు** - నారదుండు = నారదుడు; **స్వర్గంబునకు** - స్వర్గంబున = స్వర్గమున; కున్ = కు; **నిర్గమించినవెనుక** - నిర్గమించిన = వెడలిన; వెనుక = తరువాత; **ధర్మజుండు** - ధర్మజుండు = ధర్మరాజు {ధర్మజుడు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; **భీమునింజూచి** - భీమునిన్ = భీముని; చూచి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-333-సీ. | **ఒక** - ఒక = ఒక; **కాలమునఁబండునోషధిచయము** - కాలమునన్ = కాలములో; పండు = పండునట్టి; ఓషధి = ధాన్యముల; చయము = సమూహము; వేఱొక = మరియొక; **కాలమునఁబండకుండునండ్రు** - కాలమునన్ = కాలములో; పండకుండున్ = పండవు; అండ్రు = అందురు; **క్రోధంబు** - క్రోధంబు = క్రోధము; **లోభంబు** - లోభంబు = లోభము; **క్రూరత** - క్రూరత = క్రూరత్వము; బొంకును = అసత్యము; **దీపింప** - దీపింపన్ = చెలరేగగ / ఎక్కువకాగా; **నరులు** - నరులు = మానవులు; **వర్తింతురండ్రు** - వర్తింతురు = ఉండుదురు; అండ్రు = అందురు; **వ్యవహారములు** - వ్యవహారములు = తగవులు / పరిష్కారములు; **మహావ్యాజయుక్తములండ్రు** - మహా = మిక్కిలి; వ్యాజ = మిషలతో; యుక్తములు = కూడుకొన్నవి; అండ్రు = అందురు; **సఖ్యంబు** - సఖ్యంబు = స్నేహములు; **వంచనాసహితమండ్రు** - వంచనా = వంచనతో; సహితము = కూడినవి; అండ్రు = అందురు; **మగలతోనిల్లాండ్రు** - మగలు = భర్తలు; తోన్ = తో; ఇల్లాండ్రు = భార్యలు; **మచ్చరించెదరండ్రు** - మచ్చరించెదరు = ద్వేషము కలిగి ఉండుదురు; అండ్రు = అందురు; **సుతులుదండ్రులఁదెగఁజూతురండ్రు** - సుతులు = సంతానము; తండ్రులన్ = తండ్రులను; తెగన్ = దిక్కరించ వలనని; చూతురు = చూచెదరు; అండ్రు = అందురు;

1-333.1-తే. | **గురుల** - గురుల = గురువులను; **శిష్యులు** - శిష్యులు = శిష్యులు; **దూషించి** - దూషించి = నిందించి; **కూడరండ్రు** - కూడరు = కలిసిరారు; అండ్రు = అందురు; **శాస్త్రమార్గములెవ్వియుఁజరుగవండ్రు** - శాస్త్ర = శాస్త్రీయ; మార్గములు = విధానములు; ఎవ్వియున్ = ఏవికూడా; జరుగవు = నడవవు / సాగవు; అండ్రు = అందురు; **న్యాయపద్ధతి** - న్యాయ = న్యాయమైన; పద్ధతి = పద్ధతిలో; **బుధులైన** - బుధులు = బుద్ధిమంతులు; ఐన = అయినను / కూడా; **నడవరండ్రు** - నడవరు = నడువరు; అండ్రు = అందురు; **కాలగతినింతయై** - కాల = కాలానుగుణ; గతి = విధానములు; ఇంత = ఈ విధముగ; ఐ = అయ్యి; **వచ్చెఁగంటె** - వచ్చెన్ = వచ్చెను; కంటె = చూచితివా; నేఁడు = ఈవేళ.

1-334-మ. | హరిఁజూడన్ - హరిన్ = కృష్ణుని; చూడన్ = చూచుటకు; నరుఁడేగినాడు - నరుఁడు = అర్జునుడు; ఏగినాడు = వెళ్ళినాడు; నెలలేడయ్యెంగదా - నెలలు = నెలలు; ఏడు = ఏడు (7); అయ్యెన్ = ఆయెను; కదా = కదా; రారు - రారు = వచ్చుటలేదు; కాలరులెవ్వారును - కాలరులు = వార్తాహరులు; ఎవ్వారును = ఎవరును; యాదవుల్ - యాదవుల్ = యాదవులు; సమదలోలస్వాంతులీవేళ - సమతన్ = సమత్వము చెందిన; లోల = చాంచల్యముతో కూడిన; స్వాంతులు = మనసు కలవారు; ఈ = ఈ; వేళ = సమయములో; సుస్థిరులై - సుస్థిరులు = నిలకడకలవారు; ఐ = అయ్యి; యుండుదురా - ఉండుదురా = ఉండే ఉంటారా; మురారి - మురారి = కృష్ణుడు {మురారి - మురాసురుని శత్రువు, కృష్ణుడు}; సుఖియైసేమంబుతోనుండునా - సుఖి = సుఖము కల వాడు ; ఐ = అయ్యి; సేమంబు = క్షేమము; తోన్ = గా; ఉండునా = ఉండే ఉండునా; యెరవై - ఎరవు = వికలము; ఐ = అయ్యి; యున్నది - ఉన్నది = ఉన్నది; చిత్తమీశ్వరకృతంబెట్లోకదే - చిత్తము = మనసు; ఈశ్వర = భగవంతునిచే; కృతంబు = చేయబడునది (దైవ నిర్ణయము); ఎట్లో = ఎలా ఉంటుదో; కదే = ఏమో; మారుతీ = భీమసేనా {మారుతీ - వాయుదేవుని పుత్రుడు, భీముడు}.

1-335-క. | మానసముగలఁగుచున్నది - మానసమున్ = మనస్సు; కలఁగుచున్ = కలతపడుతు; ఉన్నది = ఉన్నది; మానవు - మానవు = మానుటలేదు; బహుదుర్నిమిత్త మర్యాదలు - బహు = అనేకమైన; దుర్ = చెడు; నిమిత్త = సూచించు; మర్యాదలు = శకునములు; సన్మానవదేహక్రీడలు - సత్ = మంచి; మానవ = మనుష్య; దేహ = దేహముతో; క్రీడలు = క్రీడించుటలు; మాన - మానన్ = మానవలెనని; విచారింపనోపు - విచారింపన్ = ఆలోచించుచు; ఓపున్ = ఉండవచ్చును; మాధవుఁడనుజా - మాధవుఁడు = కృష్ణుడు; అనుజా = సోదరుడా.

1-336-క. | మనవులుసెప్పక - మనవులు = మనము; సెప్పక = చెప్పక; ముందఱ = ముందరనే; మన - మన = మనయొక్క; దార - దార = భార్యలు; ప్రాణ - ప్రాణ = ప్రాణములు; రాజ్య - రాజ్య = రాజ్యములు; మాన - మాన = మానములు అనే; శ్రీలన్ = సంపదలను; మనుపుదునని - మనుపుదును = రక్షింతును; అని = అని; మాధవుఁడిట - మాధవుఁడు = హరి {మాధవుడు - మాధవి (లక్ష్మి) భర్త, భగవంతుడు}; ఇట = ఇక్కడ; మనమునఁదలపోసి - మనమునన్ = మనసులో; తలపోసి = అనుకొని; మనిచె - మనిచెన్ = మనఁజేసెను / బ్రతికించెను; మనలంగరుణన్ - మనలన్ = మనలను; కరుణన్ = కరుణతో.

1-337-క. | నారదుఁడాడినకైవడిఁగ్రూరపుఁగాలంబు - నారదుఁడు = నారదుడు; ఆడిన = పలుకిన; కైవడిన్ = విధముగ; క్రూరపున్ = క్రూరమైన; కాలంబు = కాలము; వచ్చుఁగుంభినిమీఁదన్ - వచ్చున్ = వచ్చును; కుంభిని = భూమి; మీఁదన్ = మీద; ఘోరములగునుత్పాతములారభటింజూడఁబడియెననిలజ - ఘోరములు = భయంకరములు; అగు = అయినట్టివి; ఉత్పాతము = ఆపదలు; ఆరభటిన్ = మ్రోతమ్రోగుతూ; చూడఁబడియెన్ = కనబడుతున్నవి; అనిలజ = వాయు పుత్రుడా; కంటే = చూచితివా.

1-338-సీ. | ఓడక - ఓడక = జంకక; ముందటనొక - ముందటన్ = ముందర; ఒక = ఒక; సారమేయంబు = కుక్క; మొఱుగుచునున్నది - మొఱుగుచున్ = మొఱుగుచును (కుక్కఅరుపు); ఉన్నది = ఉన్నది; మోరయెత్తి - మోర =

మెడ; ఎత్తి = పైకెత్తి; యాదిత్యుఁడుదయింపనభిముఖంబై - ఆదిత్యుఁడు = సూర్యుడు; ఉదయింప = ఉదయిస్తుంటే; అభిముఖంబు = ఎదురు; ఐ = అయ్యి; నక్క = నక్క; వాపోయె - వాపోయె = ఏడుస్తున్నట్టు అరుచుచున్నది; మంటలువాతఁగలుగ - మంటలు = మంటలు; వాతన్ = వాంతి; కలుగ = చేసు కుంటుండగ; మిక్కిలుచున్నవి - మిక్కిలుచున్నవి = గుంపులు కడుతున్నవి; మెఱసి - మెఱసి = బయల్పడుచు; గృధ్రాదులు - గృధ = గద్దలు; ఆదులు = మొదలగునవి; గర్దభాదులుదీర్చి - గర్దభ = గాడిదలు; ఆదులు = మొదలగునవి; తీర్చి = బారులు తీరి; క్రందుకొనియెనుత్తమాశ్వంబులకుదయించెఁగన్నీరు - క్రందుకొనియె = మూగుతున్నవి; ఉత్తమ = ఉత్తమ జాతి; అశ్వంబుల = గుర్రముల; కున్ = కు; ఉదయించెన్ = కనిపిస్తున్నది; కన్నీరు = కన్నీరు; మత్తగజంబులమదములుడిగెగాలుదూతభంగిఁగదిసెఁగపోతము - మత్త = మదపు; గజంబుల = ఏనుగుల యొక్క; మదము = మదములు; ఉడిగె = ఎండిపోవు తున్నది; కాలు = యముని; దూత = భటుని; భంగిన్ = వలె; కదిసెన్ = మీదకి వచ్చింది; కపోతము = పావురము;

1-338.1-ఆ. | మండదగ్ని - మండదు = మంటలు రావడంలేదు (రాజేస్తున్నా); అగ్ని = నిప్పునుంచి (హోమగుండాలలో); హోమమందిరములఁజుట్టుఁబొగలు - హోమ = హోమాలు చేయు; మందిరములన్ = శాలలో; చుట్టున్ = చుట్టూ; పొగలు = పొగలు; దిశలనొరిదినాచ్ఛాదించెఁదరణి - దిశల = దిశలువెంట; నొరిది = క్రమముగా; ఆచ్ఛాదించెన్ = క్రమ్మినవి; తరణి = సూర్యుడు; మాసెఁజూడు - మాసెన్ = మసకబారెను; చూడు = చూడుము; ధరణిగదలె - ధరణి = భూమి; కదలె = కంపించెను.

1-339-క. | వాతములు - వాతములు = పెనుగాలులు; విసరె - విసరె = వీస్తున్నవి; రేణు = ధూళి / దుమ్ము; వ్రాతములాకసముఁగప్పె - వ్రాతములు = తెరలు; ఆకసమున్ = ఆకాశమును; కప్పె = కప్పివేసినవి; వడిసుడిగొని - వడిన్ = మిక్కిలి వేగముగా; సుడిగొని = సుడులు తిరుగుతూ; నిర్ఘాతములువడియె - నిర్ఘాతములు = పిడుగులు; వడియెన్ = పడినవి; ఘన = మబ్బుల యొక్క; ఘనసంఘాతంబులు - సంఘాతంబులు = గుంపులు; రక్తవర్షకలితములయ్యెన్ - రక్త = రక్తపు; వర్ష = వాన; కలితములు = కలిగించునవి; అయ్యెన్ = అయ్యెను.

1-340-క. | గ్రహములు - గ్రహములు = గ్రహములు; పోరాడెడినాగ్రహముల - పోరాడెడిన్ = పోరాడుతున్నవి; ఆగ్రహముల = కోపములతో; వినఁబడియె - వినఁబడియెన్ = వినబడుతున్నవి; భూతకలకలములు - భూత = జీవులు యొక్క; కలకలములు = కలకలారావములు; దుస్సహములగుచు - దుస్సహములు = సహించుటకు మిక్కిలి కష్టమగునవి; అగుచున్ = అవుతూ; శిఖికీలావహములక్రియఁదోచె - శిఖి = అగ్ని; కీలా = కీలలు; ఆవహముల = ఆవహించిన; క్రియన్ = వలె; దోచెన్ = అనిపిస్తున్నవి; గగనవసుధాంతరముల్ - గగన = ఆకాశము; వసుధ = భూమి; అంతరముల్ = కలిసిన చోట్లు / దిఙ్మండల రేఖలు.

1-341-క. | దూడలుగుడువవు - దూడలున్ = దూడలు {దూడలు - ఆవుల పిల్లలు}; కుడువవు = పాలు తాగుట లేదు; చన్నులు - చన్నులున్ = చన్నుల నుండి; దూడలకున్ - దూడల = దూడల; కున్ = కి; గోవులీవు - గోవులు = ఆవులు; ఈవు = ఇయ్యవు; దుగ్ధములొడలంబీడలు - దుగ్ధములు = పాలు; ఒడలన్ = దేహములకు; పీడలు =

బాధలు / వ్యాధులు; **మానవు** - మానవు = మానుటలేదు; **పశువులఁగూడవు** - పశువులన్ = పశువులను; కూడవు = కలియవు; **వృషభములు** - వృషభములు = ఎద్దులు; **తఱపికుఱ్ఱలనెక్కున్** - తఱపి = లేగ; కుఱ్ఱలన్ = దూడలను; ఎక్కున్ = ఎక్కును.

1-342-క. | **కదలెడు** - కదలెడున్ = కదలుచున్నవి; **వేల్పులరూపులు** - వేల్పుల = దేవతల; రూపులు = విగ్రహములు; **వదలెడుఁగన్నీరు** - వదలెడున్ = కార్చుతున్నవి; కన్నీరు = కన్నీరు; **వానివలనంజెమటల్** - వాని = వాటి; వలనన్ = నుండి; చెమటల్ = స్వేదములు; **వొదలెడిఁబ్రతిమలు** - ఒదలెడిన్ = చమరించుచున్నవి; ప్రతిమలు = విగ్రహములు; **వెలిఁజని** - వెలిన్ = బయటకు; చని = వెళ్ళి; **మెదలెడినొక్కక్కగుడిని** - మెదలెడిన్ = సంచరించుచున్నవి; ఒక్కక్క = ఒక్కొక్క; గుడిని = గుడియందు; **మేదినియందున్** - మేదిని = భూమి; అందున్ = మీద.

1-343-క. | **కాకంబులు వాపోయెడి** - కాకంబులు = కాకులు; వాపోయెడిన్ = గుంపులు కట్టి అరుస్తున్నవి; **ఘూకంబులు** - ఘూకంబులు = గుడ్లగూబలు; **నగరఁబగలు** - నగరన్ = నగరములో; పగలు = పగటి పూట; **గుండ్రలుగొలిపెన్** - గుండ్రలున్ = గుండ్రలును (గుడ్లగూబ కూత); కొలిపెన్ = చేసెను / కూసెను; **లోకంబులు** - లోకంబులు = లోకములు; **విభ్రష్టశ్రీకంబులుగతి** - విభ్రష్ట = భ్రష్టమైన / నష్టపోయిన; శ్రీకంబులు = కళలు కలిగినవాని; గతిన్ = వలె; **నశించి** - నశించి = నాశనమగుచు; **శిథలములయ్యెన్** - శిథలములు = పాడుబడినవి; అయ్యెన్ = అయిపోయినవి.

1-344-మ. | **యవ** - యవ = యవలువంటి (అలసందలు వంటి); **పద్మాంకుశ** - పద్మ = పద్మములవంటి; అంకుశ = అంకుశమువంటి {అంకుశము - ఏనుగు కుంభ స్థలమును పొడచుటకు వాడు ఆయుధము }; **చాప** - చాప = ధనుస్సువంటి; **చక్ర** - చక్ర = చక్రమువంటి; **ఝుష** - ఝుష = చేపవంటి; **రేఖాలంకృతంబైన** - రేఖా = రేఖలతో; అలంకృతంబు = అలంకరింపబడినది; ఐన = అయినట్టి; **మాధవుపాదద్వయమింక** - మాధవు = మాధవిభర్త / కృష్ణుని; పాద = పాదముల; ద్వయము = జంట; ఇంకన్ = ఇంక; **మెట్టెడు** - మెట్టెడు = త్రొక్కుట వలని; **పవిత్రత్వంబు** - పవిత్రత్వంబున్ = పవిత్రత కలుగుటలు; **నేఁడాదిగానవనీకాంతకు** - నేఁడు = ఈ దినము; ఆదిగాన్ = మొదలెట్టి; అవనీకాంత = భూదేవి; కున్ = కి; **లేదుపోమఱి** - లేదు పోమఱి = లేదేమో మరి; **మదీయాంగంబు** - మదీయ = నాయొక్క; అంగంబున్ = అవయవములును; **వామాక్షిబాహువులాకంపమునొందుచుండునిలకే** - వామ = ఎడమప్రక్క; అక్షి = కన్నును; బాహువులు = బాహువును; ఆకంపము = అదురుట; ఒందుచుండున్ = కలుగుచున్నది; ఇల = భూమి; కున్ = కి; ఏ = ఏ; **యుగ్రస్థితుల్** - ఉగ్ర = భయంకరమైన; స్థితుల్ = పరిస్థితులు; వచ్చునో = వచ్చునో.

1-345-వ. | **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **మహోత్పాదంబులు** - మహా = భయంకరమైన; ఉత్పాదంబులు = ప్రకృతి వైపరీత్యములు; **పెక్కులు** - పెక్కులు = ఎన్నో; **పుట్టుచున్నయవి** - పుట్టుచు = కలుగుతూ; ఉన్నయవి = ఉన్నవి; **మురాంతకునివృత్తాంతంబు** - మురాంతకుని = కృష్ణుని {మురాంతకుడు - ముర అను రాక్షసుని సంహారించిన

వాడు / కృష్ణుడు}; వృత్తాంతంబున్ = సమాచారములు / వార్తలు; వినరాదని - వినరాదు = వినబడుట లేదు; అని = అని; కుంతీసుతాగ్రజుండు - కుంతీ = కుంతి యొక్క; సుత = పుత్రులలో; అగ్రజుండు = పెద్దవాడు / ధర్మరాజు; భీమునితో - భీముని = భీమసేనునితో; తోన్ = కలిసి; విచారించు - విచారించు = బాధ పడుతున్న; సమయంబున - సమయంబున = సమయములో.

1-346-క. | ఖేదముననింద్రసూనుఁడు - ఖేదమునన్ = దుఃఖముతో; ఇంద్రసూనుడు = అర్జునుడు {ఇంద్రసూనుడు - ఇంద్రుని పుత్రుడు, అర్జునుడు}; యాదవపురినుండి - యాదవ = యాదవుల యొక్క; పురి = నగరము; నుండి = నుండి; వచ్చి - వచ్చి = వచ్చి; యగ్రజుఁగని - అగ్రజుఁనిన్ = అన్నను; కని = చూసి; తత్పాదముల - తత్ = అతని; పాదములన్ = పాదములమీద; నయనసలిలోత్పాదకుఁడై - నయన సలిల = కన్నీరు; ఉత్పాదకుఁడు = కలిగినవాడు; ఐ = అయ్యి; పడియె - పడియెన్ = పడెను; దీనుభంగి - దీనున్ = దీనుని; భంగిన్ = వలె; నరేంద్రా - నరేంద్ర = రాజా {నరేంద్రుడు - నరులకు ఇంద్రుడు, రాజు}.

1-347-క. | పల్లటిలిన - పల్లటిలిన = అల్లకల్లోలమైన; యుల్లముతోఁదల్లడపడుచున్న - ఉల్లము = మనస్సు; తోన్ = తో; తల్లడపడుచున్న = తల్లడిల్లుచున్న; పిన్నతమ్మునిఁగని - పిన్న = చిన్న; తమ్మునిన్ = తమ్ముడిని; కని = చూసి; వెల్వెల్లనగు - వెల్వెల్లన్ = వెలవెలబోతున్నది; అగు = అయిన; మొగముతో - మొగము = ముఖము; తోన్ = తో; జనులెల్లను - జనులు = ప్రజలు; ఎల్లను = అందరును; విన - వినన్ = వినుచుండగ; ధర్మపుత్రుఁడిట్లని పలికెన్ - ధర్మపుత్రుడు = ధర్మరాజు {ధర్మపుత్రుడు - యమునికొడుకు, ధర్మరాజు}; ఇట్లని = ఈవిధముగ; పలికెన్ = అడిగెను.

1-348-సీ. | మాతామహుండైన - మాతామహుండు = తల్లి యొక్క తండ్రి / తాత; ఐన = అయినట్టి; మనశూరుఁడున్నాడే - మన = మన యొక్క ; శూరుఁడు = శూరసేనుడు; ఉన్నాడే = ఉన్నాడా; మంగళమే - మంగళమే = శుభమేనా; మనమాతులునకు - మన = మన యొక్క; మాతులున = మేనమామ; కున్ = కి; మోదమే - మోదమే = సంతోషమేనా; నలుగురుముగురు - నలుగురుముగురు = నలుగురు+ముగురు / ఏడుగురు {వసుదేవుని భార్యలు - ఏడుగురు}; మేనత్తలకానందమే - మేనత్తల = మేనత్తలు; కున్ = కు; ఆనందమే = ఆనందమేనా; వారి - వారి = వారియొక్క; యాత్మజులకునక్రూరకృతవర్మలాయుస్సమేతులే - ఆత్మజుల = పిల్లల; కున్ = కి; అక్రూర = అక్రూరుడును; కృతవర్మలు = కృతవర్మయును; ఆయుః = ఆయుష్షు; సమేతులే = కలిగి ఉన్నారా; జీవితుఁడే - జీవితుఁడే = జీవించి ఉన్నాడా; యుగ్రసేనవిభుఁడు - ఉగ్రసేన = ఉగ్రసేన; విభుఁడు = ప్రభువు; కల్యాణయుక్తులే - కల్యాణ = శుభములతో; ఉక్తులే = కూడి ఉన్నారా; గద - గద = గదుడు; సారణాదులు - సారణ = సారణుడు; ఆదులు = మొదలగువారు; మాధవుతమ్ములు - మాధవు = కృష్ణుని {మాధవుడు - మాధవి (లక్ష్మి)భర్త, కృష్ణుడు}; తమ్ములు = తమ్ముళ్ళు; మానధనులు - మాన = అభిమానము; ధనులు = ధనముగా కలవారు;

1-348.1-తే. | నందమే - నందమే = ఆనందమే; మనసత్యకనందనునకు - మన = మనయొక్క; సత్యక = సత్యకుని {సత్యకనందనుడు - సాత్యకి}; నందనున = కొడుకు / సాత్యకి; కున్ = నకు; భద్రమే - భద్రమే = క్షేమమే; శంబరాసురభంజనునకుఁ - శంబర = శంబరుడు అను {శంబరాసురభంజనుడు - ప్రద్యుమ్నుడు}; అసుర = రాక్షసుని;

భంజనున = చంపినవాని / ప్రద్యుమ్నుని; కున్ = కి; **గుశలమే** - కుశలమే = బాగున్నాడా; **బాణదనుజేంద్రకూఁతుపతికి** - బాణ = బాణుడు అను {బాణదనుజేంద్రకూఁతుపతి - బాణాసుర పుత్రిక పతి, అనిరుద్ధుడు}; దనుజ = రాక్షసుని; ఇంద్ర = ప్రభువు; కూఁతు = కూతురు యొక్క; పతి = భర్త / అనిరుద్ధుని; కిన్ = కి; **హర్షమే** - హర్షమే = సంతోషమేనా; **పార్థ** - పార్థ = అర్జునా; **ముసలికి** - ముసలి = బలరాముని {ముసలి - ముసలాయుధము ధరించినవాడు / బలరాముడు}; కిన్ = కి; **హలికి** - హలి = బలరాముని {హలి - హలాయుధము ధరించినవాడు / బలరాముడు}; కిన్ = కి; **బలికి** - బలి = బలరాముని; కిన్ = కిని.

1-349-వ. | **మఱియునంధక** - మఱియున్ = ఇంకనూ; అంధక = అంధకులు; **యదు** - యదు = యాదవులు; **భోజ** - భోజ = భోజులు; **దశార్హ** - దశార్హ = దశార్హులు; **వృష్ణి** - వృష్ణి = వృష్ణికులు; **సాత్వతులు** - సాత్వతులు = సాత్వతులు; **మొదలయిన** - మొదలయిన = మొదలగు; **యదువంశవీరులును** - యదు = యాదవ; వంశ = వంశపు; వీరులును = వీరులును; **హరికుమారులైన** - హరి = కృష్ణుని / భగవంతుని; కుమారులు = పుత్రులు; ఐన = అయినట్టి; **సాంబ** - సాంబ = సాంబుడు; **సుషేణ** - సుషేణ = సుషేణుడు మొదలగు; **ప్రముఖులును** - ప్రముఖులును = ముఖ్యమైనవారును; **నారాయణానుచరులైన** - నారాయణ = నారాయణునకు / కృష్ణునకు; అనుచరులు = తోటివారు; ఐన = అయినట్టి; **యుద్ధవాదులునుగృష్ణసహచరులైన** - యుద్ధవ = యుద్ధవుడు; ఆదులునున్ = మొదలగువారును; కృష్ణ = కృష్ణుని; సహచరులు = స్నేహితులు; ఐన = అయినట్టి; **సునంద** - సునంద = సునందుడు; **నందాదులును** - నంద = నందుడు; ఆదులును = మొదలగువారును; **సుఖానందులే** - సుఖా = సుఖమును; నందులే = ఆనందమును కలవారేనా; **యని** - అని = అని; **యందఱనడిగి** - అందఱన్ = అందరిని; అడిగి = అడిగి; **ధర్మజుండుగ్రమ్మఱనిట్లనియె** - ధర్మజుండు = ధర్మరాజు {ధర్మజుండు - యమధర్మరాజు పుత్రుడు / ధర్మరాజు}; క్రమ్మఱ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

1-350-సీ. | **వైకుంఠవాసుల** - వైకుంఠ = వైకుంఠ లోకమున; వాసుల = వసించువారి; **వడువుననెవ్వని** - వడువునన్ = వలె; ఎవ్వని = ఎవని; **బలముననానందభరితులగుచు** - బలమునన్ = బలము వలనైతే; ఆనంద = ఆనందముతో; భరితులు = నిండినవారు; అగుచు = అవుతూ; **వెఱవక** - వెఱవక = బెదరక; **యాదవ** - యాదవ = యాదవులలో; **వీరులు** - వీరులు = వీరులు; **వర్తింతురమరులుగొలువుండునట్టి** - వర్తింతురు = చరించెదరో; అమరులు = దేవతలు యొక్క {ఇంద్ర సభామండపము - సుధర్మామండపము }; కొలువు = ఆస్థానమున; ఉండున్ = ఉండునో; అట్టి = అటువంటి; కొలువు = కొలువు తీరే / సభా / ఆస్థానము; **చవికెనాకర్షించి** - చవికెన్ = మండపమును / సుధర్మామండపము; ఆకర్షించి = తిగిచి; **చరణసేవకులైన** - చరణ = పాదములను; సేవకులు = సేవించువారు; ఐన = అయిన; **బంధుమిత్రాదులపాదయుగమునెవ్వడుద్రొక్కించెనింద్రపీఠముమీఁద** - బంధు = బంధువులు; మిత్ర = మిత్రులు; ఆదుల = మొదలగువారి; పాద = పాదములయొక్క; యుగమున్ = జంటలచే; ఎవ్వడున్ = ఎవడైతే; ద్రొక్కించెన్ = త్రొక్కించెనో; ఇంద్ర = ఇంద్రుని; పీఠము = సింహాసనము; మీఁద = మీద; **వజ్రంబుజళిపించివ్రాలువానిప్రాణవల్లభ** - వజ్రంబున్ = వజ్రాయుధమును {వజ్రాయుధముజళిపించువాడు - ఇంద్రుడు};

జళిపించి = జళిపించి {ఇంద్రునిభార్య - శచీదేవి }; వ్రాలువాని = ఆసీనుడగువాని / ఇంద్రుని; ప్రాణవల్లభ = భార్య / శచీదేవి;

1-350.1-తే. | కెంగేలఁబాదుసేసి - కెంగేలన్ = చేతులతో; పాదు = పాదు; చేసి = చేసి; యమృతజలములఁబోషింపనలరు - అమృత = అమృతము అను; జలములన్ = నీటితో; పోషింపన్ = పెంచుతుండగ; అలరు = అలరారే; పారిజాతమెవ్వఁడుగొనివచ్చి - పారిజాతము = పారిజాతమును; ఎవ్వఁడు = ఎవడైతే; కొనివచ్చి = తీసుకొనివచ్చి; సత్యభామకిచ్చెనట్టి - సత్యభామ = సత్యభామ; కున్ = కు; ఇచ్చెన్ = ఇచ్చెనో; అట్టి = అటువంటి; మహాత్మునకిపుడు - మహా = గొప్ప; ఆత్మున = ఆత్మ కలవాని / కృష్ణుని ; కున్ = కి; ఇపుడు = ఇప్పుడు; శుభమే - శుభమే = శుభమేనా.

1-351-శా. | అన్నా - అన్నా = నాయనా; ఫల్గున - ఫల్గున = అర్జునా; భక్తవత్సలుఁడు - భక్త = భక్తులయందు; వత్సలుండు = ఆపేక్ష కలవాడు; బ్రహ్మణ్యుండు - బ్రహ్మణ్యుండు = వేదధర్మమును నిలుపువాడు; గోవిందుఁడాపన్నానీకశరణ్యుఁడీశుఁడు - గోవిందుఁడు = గోవులకు ఒడయుడు / కృష్ణుడు; ఆపన్న = ఆపద చెందిన; అనీక = జనసమూహమునకు; శరణ్యుఁడు = శరణ్యమైన వాడు / కృష్ణుడు; ఈశుఁడు = అధిపతి / కృష్ణుడు; జగద్భద్రానుసంధాయి - జగత్ = జగత్తులకు; భద్ర = భద్రమును; అనుసంధాయి = కలుగజేయు వాడు - భగవంతుడు; శ్రీమన్నవ్యాంబుజపత్రనేత్రుఁడు - శ్రీమాన్ = శ్రీమంతమైన; నవ్య = లేత; అంబు = నీటిలో; జ = పుట్టిన (పద్మము) యొక్క ; పత్ర = పత్రమువంటి; నేత్రుడు = కన్నులు ఉన్నవాడు - భగవంతుడు; సుధర్మామధ్యపీఠంబునందున్నాఁడా - సుధర్మా = సుధర్మామండపము యొక్క; మధ్య = మధ్యన ఉన్న; పీఠంబునన్ = ఆసనమునందు; ఉన్నాఁడా = ఉన్నాడా; బలభద్రుఁగూడి - బలభద్రున్ = బలభద్రునితో; కూడి = కలిసి ఉండి; సుఖియై - సుఖి = సుఖముగ ఉన్నవాడు; ఐ = అయ్యి; యుత్సాహియై - ఉత్సాహి = ఉత్సాహముతో ఉన్నవాడు; ఐ = అయ్యి; ద్వారకన్ = ద్వారకలో.

1-352-క. | ఆ - ఆ = ఆ; రామకేశవులకును - రామ = బలరామనకు; కేశవుల = కృష్ణున / భగవంతున; కును = కును; సారామలభక్తి - సార = చిక్కని; అమల = నిర్మలమైన; భక్తిన్ = భక్తిని; నీవు - నీవు = నీవు; సలుపుదువుగదా - సలుపుదువు = చేయుదువు; కదా = కదా; గారాములు - గారాములు = గౌరవములు; సేయుదురా = చేయుదురా; పోరాముల - పోన్ = పోవుటలయందు; రాములన్ = వచ్చుటలయందును; బంధులెల్లప్రొద్దు - బంధులు = బంధువులు; ఎల్ల = అన్ని; ప్రొద్దున్ = వేళలందు; జితారి - జితారి = అర్జునా {జితారి - జయింపబడిన శత్రువులు కలవాడు / అర్జున}.

1-353-శా. | మున్నుగ్రాటవిలో - మున్ను = ఇంతకు ముందు; ఉగ్ర = భయంకరమైన; అటవి = అడవి; లోన్ = లో; వరాహమునకై - వరాహమున = పంది; కై = కోసము; ముక్కంటితోఁబోరుచో - ముక్కంటి = శివుని {ముక్కంటి - మూడు కన్నులు ఉన్నవాడు , శివుడు}; తోన్ = తో; పోరుచోన్ = యుద్ధము చేయునప్పుడు కాని; సన్నాహంబునఁగాలకేయులనినింజక్కాడుచోఁబ్రాభవస్కన్నుండై - సన్నాహంబునన్ = పోరుకు దిగి నప్పుడు ;

కాలకేయులన్ = కాలకేయులను; అనిన్ = యుద్ధములో; జక్కాడుచోన్ = చెండాడుచున్నప్పుడు కాని; ప్రాభవ = వైభవమును; స్కన్నుండు = కోల్పోయినవాడు; ఐ = అయ్యి; చను - చను = వెళ్లు; కౌరవేంద్రుపనికై - కౌరవేంద్రు = దుర్యోధనుని {కౌరవేంద్రుడు - కురువంశపు రాజు , దుర్యోధనుడు}; పని = పని; కై = కోసము; గంధర్వులందోలుచోఁగన్నీరెన్నడుఁదేవు - గంధర్వులన్ = గంధర్వులను; తోలుచోన్ = పారద్రోలు నప్పుడు కాని ; కన్నీరు = కన్నీరు; ఎన్నడున్ = ఎప్పుడును; తేవు = తీసుకొనిరావు; తండ్రి - తండ్రి = నాయనా; చెపుమా - చెపుమా = చెప్పుము; కల్యాణమే - కల్యాణమే = శుభమేనా; చక్రికిన్ - చక్రి = కృష్ణుని {చక్రి - చక్రాయుధము ధరించు వాడు / కృష్ణుడు}; కిన్ = కి.

1-354-వ. | అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

1-355-క. | ఓడితివో శత్రువులకునాడితివో - ఓడితివో = ఓడిపోయావా ఏమిటి; శత్రువుల = పగవారి; కున్ = కి; ఆడితివో = పలికితివా ఏమిటి; సాధుదూషణాలాపములం - సాధు = మంచివారిని; దూషణ = దూషించు; ఆలాపములన్ = మాటలతో; గూడితివో - కూడితివో = కలిసితివా ఏమిటి; పరసతులను - పర = ఇతరుల; సతులను = భార్యలను; వీడితివో - వీడితివో = విడిచితివా ఏమిటి; మానధనము - మాన = మానము అను; ధనము = సంపదను; వీరులనడుమన్ - వీరుల = వీరుల; నడుమన్ = మధ్యన.

1-356-క. | తప్పితివో - తప్పితివో = తప్పితివా ఏమిటి; యిచ్చెదనని - ఇచ్చెదను = ఇస్తాను; అని = అని చెప్పి; చెప్పితివో - చెప్పితివో = చెప్పితివా ఏమిటి; కపటసాక్షి - కపట = దొంగ; సాక్షి = సాక్ష్యము; చేసినమేలుం - చేసిన = చేసినటువంటి; మేలున్ = సహాయమును; దెప్పితివో - దెప్పితివో = దుస్సహమగునట్లు చెప్పితివా ఏమిటి ; శరణార్థుల - శరణార్థులన్ = శరణుకోరినవారిని; రొప్పితివో - రొప్పితివో = తరిమికొట్టితివా ఏమిటి; ద్విజులఁబసుల - ద్విజులన్ = బ్రాహ్మణులను కాని {ద్విజులు - రెండు జన్మలు కలవారు / బ్రాహ్మణులు}; పసులన్ = పసువులను కాని; రోగుల - రోగులన్ = రోగిష్టివారిని కాని; సతులన్ - సతులన్ = స్త్రీలను కాని.

1-357-క. | అడిచితివో భూసురులనుగుడిచితివో - అడిచితివో = అణగ్గొట్టితివా ఏమిటి; భూసురులను = బ్రాహ్మణులను {భూసురులు - భూమికి దేవతలు, బ్రాహ్మణులు}; కుడిచితివో = తింటివా ఏమిటి; బాలవృద్ధగురువులు - బాల = పిల్లలను కాని; వృద్ధ = ముసలివారిని కాని; గురువులు = గురువులను కాని; వెలిగా - వెలిగా = విడిచి పెట్టి; విడిచితివో - విడిచితివో = విడిచిపెట్టావా ఏమిటి; యాశ్రితులను - ఆశ్రితులను = ఆశ్రయించినవారిని; ముడిచితివో - ముడిచితివో = మూటగట్టితివా ఏమిటి; పరులవిత్తములు - పరుల = ఇతరుల; విత్తములు = ధనములను; లోభమునన్ - లోభమునన్ = పిసినారితనముతో.

1-358-వ. | అని - అని = అని; పలికినంగన్నీరు - పలికినన్ = పలుకగా; కన్నీరు = కన్నీరు; కరతలంబునందుడిచికొనుచు - కరతలంబునన్ = అరచేతితో; తుడిచికొనుచు = తడుచుకొనుచు; గద్గదస్వరంబున - గద్గద = గద్గదమైన; స్వరంబున = స్వరముతో; మహానిధింగోలుపోయిన - మహా = గొప్ప; నిధిన్ = నిధిని / ధనరాశిని;

కోలుపోయిన = పోగొట్టుకొన్న; పేదచందంబున - పేద = పేదవాని; చందంబునన్ = వలె; నిట్టూర్పులు - నిట్టూర్పులు = నిట్టూర్పులు {నిట్టూర్పు - నిడుపైనఊర్పు (దీర్ఘమైన ఊపిరి తీయుట)}; నిగిడించుచునర్జునుండన్నకిట్లనియె - నిగిడించుచు = పెద్దగా చేస్తూ; అర్జునుండు = అర్జునుడు; అన్న = అన్న; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-359-క. | మనసారథి - మన = మనయొక్క; సారథి = మార్గదర్శకుడు / రథసారథి; మనసచివుడు - మన = మనయొక్క; సచివుడు = మంత్రాంగము చెప్పువాడు; మనవియ్యము - మన = మనయొక్క; వియ్యము = వియ్యంకుడు; మనసఖుండు - మన = మనయొక్క; సఖుండు = స్నేహితుడు; మనభాంధవుఁడున్ - మన = మనయొక్క; భాంధవుఁడున్ = బంధువు; మనవిభుడు - మన = మనయొక్క; విభుడు = వైభవమునకు కారకుడును; గురుడు - గురుడు = గురుసమానుడును; దేవర = దేవతా స్వరూపుడును; మనలను - మనలను = మనలను; దిగనాడి - దిగనాడి = విడిచిపెట్టి; చనియె - చనియెన్ = వెళ్ళిపోయాడు; మనుజాధీశా - మనుజాధీశా = రాజా {మనుజాధీశుడు - మనుజులకు అధీశుడు, రాజు}.

1-360-క. | కంటకులు - కంటకులు = శత్రువులు {కంటకులు - ముండ్లవంటి వారు , శత్రువులు}; నృపులుసూడఁగ - నృపులున్ = రాజులు {నృపులు - నరులను పాలించువారు , రాజులు}; చూడఁగ = చూస్తుండగా; మింటంగంపించు - మింటన్ = పైన ఆకాశములో; కంపించు = కదులుతున్న; యంత్రమీనముఁగోలన్ - యంత్ర = (మత్స్య) యంత్రమందు ఉన్న; మీనమున్ = చేపను; కోలన్ = బాణముతో; గెంటించి మనము వాలుంగంటింజేకొంటిమతని - గెంటించి = పడగొట్టి; మనము = మనము; వాలుంగంటిన్ = ద్రౌపదిని {వాలుగంటి - వాలుచూపులు ఉన్నది, స్త్రీ (ద్రౌపది)}; చేకొంటిమి = వివాహమాడితిమి; అతని = అతని యొక్క; కరుణన కాదే - కరుణన = దయవలననే; కాదే = కదా.

1-361-క. | దండిననేకులతోనాఖండలుఁడెదురయిన - దండిన్ = దండకారణ్యములో; అనేకుల = అనేకమంది; తోన్ = తో; ఆఖండలుఁడు = ఇంద్రుడు {ఆఖండలుడు - పర్వతములను ఖండించినవాడు, ఇంద్రుడు}; ఎదురయిన = ఎదుర్కొనినను; గెలిచి ఖాండవముంజండార్చికినర్పించిన - గెలిచి = గెలిచి; ఖాండవమున్ = ఖాండవ వనమును; చండార్చి = భయంకరమైన అగ్ని / అగ్నిదేవుని; కిన్ = కి; అర్పించిన = సమర్పించిన; గాండీవమునిచ్చెఁజక్రిగలుగుటనధిపా - గాండీవమున్ = గాండీవమును; ఇచ్చెన్ = ఇచ్చెను; చక్రి = చక్రాయుధుడు / కృష్ణుడు; కలుగుట = ఉండుట వలననే; అధిపా = గొప్పవాడా.

1-362-క. | దిక్కులరాజులనెల్లను - దిక్కుల = దిక్కుల కల; రాజులను = రాజులను; ఎల్లను = అందరిని; మక్కించి - మక్కించి = చంపి; ధనంబుగొనుట - ధనంబున్ = ధనమును; కొనుట = తీసుకొనుట; మయకృతసభ - మయ = మయునిచేత; కృత = కట్టబడిన; సభ = సభా భవనమును; మున్నెక్కుట - మున్ను = ముందు; ఎక్కుట = అధిరోహించుట; జన్నముసేయుట - జన్నము = యజ్ఞము; సేయుట = చేయుట; నిక్కము - నిక్కమున్ = నిజమునకు; హరి - హరి = కృష్ణుడు; మనకు - మన = మన; కున్ = కు; దండ - దండన్ = ప్రాపుగ; నిలిచినఁగాదే - నిలిచినన్ = నిలబడుటవలననే; కాదే = కాదా.

1-363-మ. | ఇభజిద్వీర్య - ఇభజిత్ = సింహమువంటి {ఇభజిద్వీర్యుడు - ఏనుగును జయించు సింహమువంటి పరాక్రమము కలవాడు}; వీర్య = పరాక్రమము కలవాడా; మఖాభిషిక్తమగు - మఖ = యజ్ఞమునందు; అభిషిక్తము = స్నానము చేసినది; అగు = అయినట్టి; నీయిల్లాలిధమ్మిల్లమున్ - నీ = నీయొక్క; ఇల్లాలి = భార్య యొక్క; ధమ్మిల్లమున్ = కొప్పు / జుట్టుముడిని; సభలో - సభ = సభ; లోన్ = లో; శాత్రవులీడ్చినన్ - శాత్రవు = శత్రువులు; ఈడ్చినన్ = ఈడ్చి లాగగ; ముడువకా - ముడువక = ముడి వేసుకొనక; ఆ = ఆ; చంద్రాస్య - చంద్రాస్య = సుందరి {చంద్రాస్య - చంద్రుని వంటి ముఖము కలామె, స్త్రీ}; దుఃఖింపఁగానభయంబిచ్చి - దుఃఖింపఁగాన్ = బాధ పడుతుండగ; అభయంబు = శరణు; ఇచ్చి = ఇచ్చి; ప్రతిజ్ఞసేసి - ప్రతిజ్ఞ = ప్రతిన; సేసి = చేసి; భవదీయారాతికాంతాశిరోజభరశ్రీల - భవదీయ = నీయొక్క; ఆరాతి = శత్రువుల; కాంతా = స్త్రీల యొక్క; శిరోజ = తలవెంట్రుకలను; భర = కలిగి ఉండుట అను; శ్రీలన్ = సంపదలను / శోభను; హరింపఁడే - హరింపఁడే = పోగొట్టలేదా; విధవలై - విధవలు = భర్త పోయినవాళ్ళు / ముండమోపులు; ఐ = అయ్యి; సౌభాగ్యముల్ - సౌభాగ్యముల్ = సౌభాగ్యములు {సౌభాగ్యములు - సౌభాగ్య చిహ్నములైన తలకట్టు తిలక ధారణాదులు}; వీడఁగన్ = తొలగిపోగా.

1-364-శా. | వైరుల్ గట్టినపుట్టముల్ - వైరుల్ = శత్రువులు; కట్టిన = కట్టుకొన్న; పుట్టముల్ = వస్త్రములను; విడువఁగా - విడువఁగా = విప్పుతుండగా; వారింప - వారింపన్ = ఆపుటకు; నా - నా = నాయొక్క; వల్లభుల్ = భర్తలు; రారీవేళనుపేక్షసేయఁదగవే - రారు = వచ్చుటలేదు; ఈ = ఈ; వేళన్ = సమయమును; ఉపేక్షన్ = ఆలస్యమును; చేయన్ = చేయుటకు; తగవే = తగదు; రావే - రావే = రమ్ము; నివారింపవే - నివారింపవే = అడ్డగింపుము; లేరేత్రాతలు - లేరు = లేరు; ఏ = ఏ; త్రాతలు = రక్షించేవారు; కృష్ణా - కృష్ణా = కృష్ణా / భగవంతుడా; యంచు - అంచున్ = అంటూ; సభలో - సభ = సభ; లోన్ = లోపల; లీనాంగియై - లీన = ఒదిగిన; అంగి = శరీరము కలది; ఐ = అయ్యి; కుయ్యిడంగారుణ్యంబున - కుయ్యిడన్ = మొరపెట్టుకొనగా; కారుణ్యంబున = దయతో; భూరివస్త్రకలితంగాఁజేయఁడే - భూరి = అత్యధికములు అయిన {భూరి - మిక్కిలి పెద్ద సంఖ్య, 1 తరువాత 32 సున్నాలు}; వస్త్ర = వస్త్రములు; కలితంగాన్ = కలిగినది అగునట్లుగ; చేయఁడే = చేయలేదా ఏమి; ద్రౌపదిన్ = ద్రౌపదిని.

1-365-సీ. | దూర్వాసుఁడొకనాడు - దూర్వాసుఁడు = దూర్వాసుడు; ఒకనాడు = ఒకరోజు; దుర్యోధనుఁడు - దుర్యోధనుఁడు = దుర్యోధనుఁడు; వంపఁబదివేల - వంపన్ = పంపగా; పదివేల = పదివేలమంది; శిష్యులు - శిష్యులు = శిష్యులు; భక్తిఁగొలువఁజనుదెంచి - భక్తిన్ = భక్తితో; కొలువన్ = మొక్కుతుండగ; చనుదెంచి = వచ్చి; మనముఁబాంచాలియుఁగుడిచిన - మనమున్ = మనమందరము; పాంచాలియున్ = ద్రౌపది కూడా {పాంచాలి - పాంచాల దేశ రాకుమారి / ద్రౌపది}; కుడిచిన = తినిన; వెనుకనాహారంబు - వెనుకన్ = తరువాత; ఆహారంబున్ = భోజనమును; వేఁడికొనినఁబెట్టెదననవుడుఁబెట్టకున్న - వేఁడికొనినన్ = బిక్షగా అడిగి; పెట్టెదన్ = పెట్టెదను; అనవుడున్ = అనుడు; పెట్టకున్న = పెట్టకున్న; శపింతుననుచుఁదోయావగాహమునకేఁగఁగడవలనన్నశాకములుదీఱుటఁజూచి - శపింతున్ = శాపము ఇచ్చెదను ; అనుచున్ = అంటూ; తోయా = నీటిలో; అవగాహమున = స్నానముచేయుట; కున్ = కు; ఏఁగన్ = వెళ్ళగా; గడవలన్ = కుండలలో; అన్న = అన్నమును; శాకములు = కూరలును; తీఱుటన్ = నిండుకొనిన / ఖాళీ అగుటను; చూచి =

చూసి; **పాంచాలపుత్రిక** - పాంచాలపుత్రిక = పాంచాలి {పాంచాలపుత్రిక - పాంచాలదేశరాకుమారి, ద్రౌపది}; **పర్ణశాలలోనఁదలఁచిన** - పర్ణశాల = పాక; లోనన్ = లోపల; తలఁచినన్ = స్మరించగ;

1-365.1-తే. | **విచ్చేసి** - విచ్చేసి = వచ్చి; **లోవిలోని** - లోవి = వంటపాత్రలు; లోనిన్ = లోపలి; **శిష్టశాకాన్నలవముఁబ్రాశించి** - శిష్ట = మంచి; శాకాన్న = శాకాహారములు; లవమున్ = మిగిలిపోయిన పిసరుని; ప్రాశించి = స్వీకరించి; తపసి = తపస్సుచేయువాడు / ముని; **కోపముడిగించి** - కోపము = కోపము; ఉడిగించి = తగ్గించి; **పరిపూర్ణకుక్షిఁజేసెనిట్టి** - పరిపూర్ణ = పూర్తిగా నిండిన; కుక్షిన్ = కడుపు కలవానిగ; చేసెన్ = చేసెను; ఇట్టి = ఇలాంటి; **త్రైలోక్యసంతర్పి** - త్రై = మూడు; లోక్య = లోకములకును; సంతర్పి = సంతృప్తిని కలిగించగలవాడు; **యెందుఁగలఁడు** - ఎందున్ = ఎక్కడ; కలఁడు = ఉన్నాడు.

1-366-సీ. | **పందికై** - పంది = వరాహము; కై = కోసము; **పోరాడ** - పోరాడ = యుద్ధము చేయగ; **ఫాలాక్షుఁడెవ్వని** - ఫాలాక్షుఁడు = శివుడు {ఫాలాక్షుడు - ఫాలమునందు కన్ను కలవాడు, శివుడు}; ఎవ్వని = ఎవని యొక్క; **బలమున** - బలమునన్ = శక్తివలన; **నాకిచ్చెఁబాశుపతమునెవ్వనిలావుననిమ్మేన** - నాకు = నాకు; ఇచ్చెన్ = ఇచ్చెను; పాశుపతమున్ = పాశుపతాస్త్రము; ఎవ్వని = ఎవనియొక్క; లావునన్ = శక్తివలన; ఈ = ఈ; మేనన్ = శరీరముతో; **దేవేంద్రుపీఠార్ధముననుండటెంపుఁగంటిఁగాలకేయ** - దేవేంద్రు = దేవేంద్రుని; పీఠ = సింహాసనము; అర్ధమున = సగములో {పీఠార్ధము - అర్ధసింహాసనమిచ్చుట అను గౌరవము.}; ఉండన్ = ఉండేటట్టి; పెంపున్ = గొప్పదనమును; కంటిన్ = పొందితిని; కాలకేయ = కాలకేయుడు; **నివాత కవచాదిదైత్యులఁజంపితినెవ్వని** - నివాత = నివాతకుడు; కవచ = కవచుడు; ఆది = మొదలగు; దైత్యులన్ = రాక్షసులను; చంపితిన్ = సంహరించితిని; ఎవ్వని = ఎవనిని; **సంస్మరించి** - సంస్మరించి = సంస్మరణ చేసి; **గోగ్రహణమునాఁడు** - గో = గోవులను; గ్రహణము = పట్టుకుపోవుచున్న; నాఁడు = రోజు; **కురుకులాంభోనిధిఁగడచితినెవ్వని** - కురు = కౌరవ; కుల = వంశము అను; అంభోనిధిన్ = సముద్రమును; గడచితిన్ = దాటితిని; ఎవ్వని = ఎవనియొక్క; **కరుణఁజేసి** - కరుణన్ = దయ; చేసి = వలన;

1-366.1-ఆ. | **కర్ణ** - కర్ణ = కర్ణుడు; **సింధురాజ** - సింధురాజ = సైంధవుడు; **కౌరవేంద్రాదుల** - కౌరవేంద్ర = దుర్యోధనుడు; ఆదుల = మొదలగువారి; **తలలపాగలెల్లఁదడవి** - తలల = శిరములందున్న; పాగలు = (తల) పాగాలు (వస్త్రాభరణములు); ఎల్లన్ = అన్నిటిని; తడవి = చేతులతో నిమురుట ద్వారా వెదకి; తెచ్చి = తీసుకొనివచ్చి; **యే** - ఏ = ఏ; **మహాత్ముబలిమినిచ్చితి** - మహాత్ము = గొప్ప ఆత్మకలవాని; బలిమిన్ = శక్తివలన; ఇచ్చితి = ఇచ్చితిని; విరటుని = విరాటరాజు; **పుత్రిక** - పుత్రిక = కూతురు / ఉత్తర; **యడుగ** - అడుగన్ = అడగగ; **బొమ్మపొత్తికలకు** - బొమ్మ = ఆటబొమ్మల; పొత్తికల = పొత్తికల {పొత్తికల -పురుటికందులు, బొమ్మలు మొదలగువాని కొరకు వాడు మెత్తని గుడ్డలు}; కున్ = కోసము.

1-367-మ. | **గురుభీష్మాదులుగూడి** - గురు = గురువు / ద్రోణుడు; భీష్మ = భీష్ముడు; ఆదులున్ = మొదలగువారు; కూడి = కలిసి; **పన్నిన** - పన్నిన = రచించిన; **కురుక్షోణీశచక్రంబులో** - కురు = కౌరవవంశపు; క్షోణీశ = రాజుల; చక్రంబు = (సైనికుల) దండు; లోన్ = లో; **గురుశక్తిన్** - గురు = గొప్ప; శక్తిన్ = శక్తితో; **రథయంతయై** - రథయంత = సారథి; ఐ =

అయ్యి (ఉండి); నొగలపైఁగూర్చుండి - నొగల = రథమునకు ముందు భాగము; పైన్ = మీద; కూర్చుండి = కూర్చొని; యామేటి నా - ఆ = ఆ; మేటి = సమర్థుడు; నా = నాయొక్క; శరముల్ - శరముల్ = బాణములు; వాఱకమున్న - వాఱక = వాడక; మున్న = ముందే; వారలబలోత్సాహాయురుద్యోగతత్పరతల్ - వారల = వారియొక్క; బల = బలము; ఉత్సాహ = ఉత్సాహము; ఆయుస్ = అయువు; ఉద్యోగ = ప్రయత్నములు; తత్పరతల్ = లక్ష్యములను; చూడ్కుల - చూడ్కులన్ = చూపులతోనే; సంహరించెనమితోత్సాహంబు - సంహరించెన్ = నాశనముచేసెను; అమిత = మిక్కిలి; ఉత్సాహంబున్ = ఉత్సాహమును; నాకిచ్చుచున్ - నాకు = నాకు; ఇచ్చుచున్ = ఇచ్చుచు.

1-368-మ. | అసురేంద్రుండొనరించు - అసురేంద్రుండు = దానవులకు అధిపతి / హిరణ్యకశిపుడు; ఒనరించు = చేయించు; కృత్యములు - కృత్యములు = పనులు; ప్రహ్లాదుంబ్రవేశించి - ప్రహ్లాదున్ = ప్రహ్లాదుని; ప్రవేశించిన్ = చేరినప్పటికిని; గెల్వ - గెల్వ = గెలుచుటకు; సమర్థంబులుగానికైవడిఁగృపాశ్వత్థామ - సమర్థంబులున్ = సామర్థ్యములు కలవి; కాని = కాకుండెడిని; కైవడిన్ = వలె; కృప = కృపాచార్యుడు; అశ్వత్థామ = అశ్వత్థామ; గాంగేయ - గాంగేయ = భీష్ముడు {గాంగేయుడు - గంగ యొక్క పుత్రుడు , భీష్ముడు}; సూర్యసుత - సూర్యసుత = కర్ణుడు {సూర్యసుత - సూర్యుని కుమారుడు, కర్ణుడు}; ద్రోణ - ద్రోణ = ద్రోణుని యొక్క; ధనుర్విముక్తబహుదివ్యాస్త్రప్రపంచంబు - ధనుస్ = ధనుస్సుల నుండి; విముక్త = వదలబడిన; బహు = అనేకమైన; దివ్య = గొప్ప; అస్త్ర = అస్త్రములు అను; ప్రపంచంబున్ = పెద్ద సముదాయము; నాదెసకున్ - నా = నా; దెస = వైపు; కున్ = నకు; రాక - రాక = రాకుండగ; తొలంగె - తొలంగెన్ = పక్కకుపోయినవి; మాధవుదయాదృష్టిన్ - మాధవు = కృష్ణుని {మాధవుడు - మాధవి భర్త, విష్ణువు}; దయా = దయతోకూడిన; దృష్టిన్ = చూపులు వలననే; నరేంద్రోత్తమా - నరేంద్రోత్తమ = మహారాజ {నరేంద్రోత్తముడు -ఉత్తముడైన నరులకింద్రుడు రాజు, మహారాజు}.

1-369-చ. | వసుమతి - వసుమతిన్ = భూమిని; దివ్యబాణముల - దివ్య = గొప్ప; బాణముల = బాణములతో; వ్రక్కలు - వ్రక్కలు = పగుళ్ళు; వాపి - వాపి = కొట్టి; కొలంకుసేసి - కొలంకు = కొలను; సేసి = తయారుచేసి; నారసములు - నారసములు = బాణములు {నారసములు - నారినుండి వెలువడునవి, బాణములు}; మాటుగాఁబఱపి - మాటుగాన్ = అడ్డము ఉండేలాగ; పఱపి = వేసి; రథ్యములన్ - రథ్యములన్ = గుర్రములను; రిపులెల్లఁజూడ - రిపులు = శత్రువులు; ఎల్లన్ = అందరును; చూడ = చూచుచు ఉండగ; సాహసమున - సాహసమున = సాహసముతో; నీటఁబెట్టితి - నీటన్ = నీటిలో; పెట్టితి = పెట్టితిని; రణావని - రణావనిన్ = యుద్ధభూమిలో; సైంధవుఁజంపునాఁడు - సైంధవున్ = సైంధవుని; చంపు = సంహరించు; నాఁడు = దినమున; నాకసురవిరోధి - నాకు = నాకు; అసురవిరోధి = కృష్ణుడు; భద్రగతినండయి - భద్ర = కాపాడే; గతిన్ = విధముగ; అండ = రక్షణ, ప్రాపు; అయి = అయ్యి; వచ్చినఁగాదె - వచ్చినన్ = రావటమువలననే; కాదె = కదా; భూవరా = రాజా {భూవరుడు - భూమికి భర్త రాజు}.

1-370-సీ. | చెలికాఁడ - చెలికాఁడ = మిత్రుడా; రమ్మని - రమ్ము = రా; అని = అని; చీరు - చీరున్ = పిలుచును; నన్నొకవేళ - నన్ను = నన్ను; ఒక = ఒక; వేళ = సమయమందు; మన్నించునొకవేళ - మన్నించున్ = గౌరవించును; ఒక = ఒక; వేళ = సమయమందు; మఱఁది - మఱఁది = బావమరిది / చెల్లెలు భర్త; యనుచు - అనుచు = అనుచును; బంధుభావంబునఁబాటించునొకవేళ - బంధు = చుట్టరికపు; భావంబునన్ = భావమును / ఆత్మీయతను;

పాటించు = వ్యవహరించును; ఒక = ఒక; వేళ = సమయమందు; దాతయై - దాత = దానమిచ్చువాడు; ఐ = అయ్యి; యొకవేళ - ఒక = ఒక; వేళ = సమయమున; ధనములిచ్చు - ధనములు = ధనములను; ఇచ్చు = ఇచ్చును; మంత్రియై - మంత్రి = మంత్రి {మంత్రి - మంత్రాంగమున సహాయము చేయువాడు}; ఐ = అయ్యి; యొకవేళ - ఒక = ఒక; వేళ = సమయమందు; మంత్రమాదేశించు - మంత్రము = ఆలోచనా వ్యూహము; ఆదేశించు = ఆజ్ఞాపించును; బోధియై - బోధి = బోధించువాడు; ఐ = అయ్యి; యొకవేళ - ఒక = ఒక; వేళ = సమయమందు; బుద్ధిసెప్పు - బుద్ధి = నీతి; చెప్పు = చెప్పు; సారథ్యమొనరించుఁజనవిచ్చి - సారథ్యము = రథసారథ్యము; ఒనరించున్ = చేయును; చనవు = అనురాగము; ఇచ్చి = ఇచ్చి; యొకవేళఁగ్రీడించునొకవేళ - ఒక = ఒక; వేళన్ = సమయమందు; క్రీడించున్ = ఆటలాడును; ఒక = ఒక; వేళ = సమయమందు; గేలిసేయునొక్క - గేలి = ఎగతాళి; చేయు = చేయును; ఒక్క = ఒకే;

1-370.1-తే. | శయ్యాసనంబుననుండుఁగన్న తండ్రికైవడిఁజేసిన - శయ్యాసనంబున = పాన్పునందు; ఉండున్ = ఉండును; కన్న = జన్మనిచ్చిన; తండ్రి = తండ్రి; కైవడిన్ = వలె; చేసిన = చేసిన; తప్పుఁగాచు - తప్పున్ = తప్పులను; కాచు = కాయును; హస్తములువట్టి - హస్తములున్ = చేతులు; వట్టి = పట్టుకొని; పొత్తుననారగించు - పొత్తునన్ = కలిసి; ఆరగించు = భుజించు; మనుజవల్లభ - మనుజవల్లభ = రాజా {మనుజవల్లభ - మానవులకు భర్త / రాజు }; మాధవు - మాధవు = కృష్ణుని యొక్క {మాధవుడు - మాధవి భర్త , విష్ణువు}; మఱవ - మఱవ = మరచు విధము; రాదు - రాదు = చేతకాదు.

1-371-క. | విజయ - విజయ = అర్జున {విజయ - విజయము కలవాడు - అర్జున}; ధనంజయ - ధనంజయ = అర్జున {ధనంజయ - (దిగ్విజయమున) ధనమును గెలిచిన వాడు - అర్జున }; హనుమద్ధ్వజ - హనుమద్ధ్వజ = అర్జున {హనుమద్వజ - హనుమంతుని జండాపై కలవాడు - అర్జున}; ఫల్గున - ఫల్గున = అర్జున {ఫల్గుణా - వేగముగా పోవు వాడా - అర్జునా}; పార్థ - పార్థ = అర్జున {పృథాదేవి పుత్రుడా - అర్జునా }; పాండుతనయ - పాండుతనయ = అర్జున {పాండుతనయా - పాండురాజు పుత్రా - అర్జునా}; నర - నర = అర్జున {నర - నరనారాయణులలో నరుడా - అర్జునా }; మహేంద్రజ - మహేంద్రజ = అర్జున {మహేంద్రజ - మహేంద్రుని పుత్రా - అర్జునా}; మిత్రార్జున - మిత్ర = అర్జున {మిత్రా - మిత్రుడా, కొలతవేయుటలో నేర్పరి - అర్జునా }; అర్జున = అర్జున {అర్జునా - తెల్లని వాడా }; యంచును - అంచును = అనుచును; భుజములుదలకడవ - భుజములున్ = భుజములును; తల = శిరమును; కడవన్ = స్పృశించుతూ; రాకపోకలఁజీరున్ - రాకపోకలన్ = రాకపోకలందు; చీరున్ = పిలుచును.

1-372-క. | వారిజగంధులుదమలో - వారిజగంధులున్ = సుందరీమణులు {వారిజగంధులు - నీట పుట్టినది (పద్మము) వంటి సువాసన కలవారు , పద్మినీజాతి స్త్రీలు}; తమ = తమ; లోన్ = మధ్యన; వారింపఁగరాని - వారింపఁగరాని = తీర్చలేని; ప్రేమవాదముసేయన్ - ప్రేమ = ప్రణయ; వాదమున్ = కలహమును; చేయన్ = చేయగా; వారిజనేత్రుఁడు - వారిజనేత్రుఁడు = కృష్ణుడు {వారిజనేత్రుఁడు - పద్మములవంటి కన్నులు కలవాడు , కృష్ణుడు}; ననుఁదగ - ననున్ = నన్ను; తగన్ = తగ / సరిగ; వారిండ్లకుఁబనుపునలుకవారింప - వారి = వారియొక్క; ఇండ్ల = నివాసముల; కున్ = కు; పనుపున్ = పంపును; అలుక = అలక (కోప విశేషము); వారింప = పోగొట్టుటకు; నృపా = రాజా {నృప - నరులను పాలించువాడు, రాజు}.

1-373-క. | నిచ్చలు - నిచ్చలు = ఎల్లప్పుడు; లోపలికాంతలు - లోపలి = అంతఃపురము లోపలి; కాంతలు = స్త్రీలు; మచ్చికఁదనతోడనాడుమాటలు - మచ్చికన్ = చనువు కొద్దీ; తన = తన; తోడన్ = తో; ఆడు = మాట్లాడు; మాటలు = మాటలు; నాకున్ = నాకు; ముచ్చటలుసెప్పు - ముచ్చటలు = ముచ్చటగా / సరదా కబుర్లుగా; చెప్పున్ = చెప్పును; మెల్లన = మెల్లని స్వరముతో; విచ్చలవిడిఁదొడలమీఁదవిచ్చేసి - విచ్చలవిడిన్ = స్వతంత్రముగా; తొడలమీఁద = మోకాళ్ళమీద; విచ్చేసి = వచ్చి; నృపా = రాజా {నృప - నరులను పాలించువాడు, రాజు}.

1-374-చ. | అటమటమయ్యె - అటమటము = గజిబిజి / వృథా; అయ్యెన్ = అయ్యెను; నాభజనమంతయు - నా = నా యొక్క; భజనము = పూజలు; అంతయు = మొత్తము అంతా; భూవర - భూవర = భూమికి భర్తా / రాజా; నేఁడుసూడుమా - నేఁడు = ఇవాళ; సూడుమా = చూడవోయి; యిటువలె - ఇటువలె = ఇలా; గారవించు - గారవించు = ఆదరించు / గారాబముచేయు; జగధీశుఁడుగృష్ణుఁడు - జగధీశుఁడు = జగత్తునకు ఈశుడు; కృష్ణుఁడు = కృష్ణుడు; లేనిపిమ్మటంబటుతర - లేని = లేకపోయిన; పిమ్మటన్ = తరువాత కూడ; పటుతర = చాలా గట్టిదైన {పటు - పటుతరము - పటుతమము }; దేహలోభమునఁబ్రాణములున్నవి - దేహ = శరీరము మీది; లోభమునన్ = పిసినారితనముతో / మమకారముతో; ప్రాణములు = ప్రాణములు; ఉన్నవి = ఉన్నవి; వెంటఁబోకనేఁగటకట - వెంటన్ = కూడా; పోకనేన్ = వెళ్ళకుండగనే; నేన్ = నేను కటకట = అయ్యయ్యో; పూర్వజన్మమునఁగర్మములెట్టివి - పూర్వ = క్రిందటి; జన్మమునన్ = జన్మలలో; కర్మములు = కర్మములు; ఎట్టివి = ఎలాంటివి; చేసినాఁడనో - చేసినాఁడనో = చేసితినో.

1-375-శా. | కాంతారంబుననొంటిదోడుకొని - కాంతారంబునన్ = అడవిలో; ఒంటిన్ = ఒంటరిగా; తోడుకొని = తీసుకొని; రాఁగాఁజూచి - రాఁగాన్ = వస్తుండగ; చూచి = చూసి; గోవిందుశుద్ధాంతస్త్రీలఁబదాఱువేల - గోవిందు = కృష్ణుని {గోవిందుడు - గోవులకు ఒడయుడు , కృష్ణుడు}; శుద్ధాంత = అంతఃపుర; స్త్రీలన్ = స్త్రీలను; పదాఱువేల = పదహారువేలమంది; మదరాగాయత్తులైతాఁకి - మద = మదముతోను; రాగ = కామముతోను; ఆయత్తులు = నిండినవారు; ఐ = అయ్యి; తాఁకి = ముట్టడించి; నా = నా; చెంతన్ - చెంతన్ = దగ్గరగ; బోయలు = బోయవాళ్ళు; మూఁగిపట్టికొననా - మూఁగి = చుట్టూ ముసురుకొని; పట్టికొనన్ = పట్టికొనగా; ఆ = ఆ; సీమంతినీసంఘమున్ - సీమంతినీ = అంతఃపురములో నుండు స్త్రీల; సంఘమున్ = సమూహమును; భ్రాంతిన్ - భ్రాంతిన్ = భ్రమతో; భామినిభంగినుంటి - భామిని = ఆడుదాని; భంగిన్ = వలె; ఉంటిన్ = ఉండిపోతిని; విడిపింపన్ - విడిపింపన్ = విడిపించగా; లేక - లేక = లేక / రాక; ధాత్రీశ్వరా = రాజా / ప్రభూ {ధాత్రీశ్వరుడు - భూమికి ప్రభువు, రాజు}.

1-376-శా. | ఆ - ఆ = అదే; తేరా - తేరు = రథము; ఆ = అదే; రథికుండునా - రథికుండున్ = రథమునెక్కిన వీరుడు; ఆ = అదే; హయములా - హయములు = గుర్రములు; ఆ = అదే; యస్త్రాసనంబా - అస్త్రాసనంబు = విల్లు; ఆ = అదే; శరవ్రాతంబన్యులఁదొల్లిజంపునుదుదిన్ - శర = అస్త్రముల; వ్రాతంబు = సమూహము; అన్యులన్ = పరులను; తొల్లి = ఇంతకుముందు; చంపును = సంహరిస్తుండేవి; తుదిన్ = చిట్టచివరకి / ఆఖరికి; వ్యర్థంబులైపోయె - వ్యర్థంబులు = నిరుపయోగములు; ఐపోయెన్ = అయిపోయినవి; మచ్చేతోధీశుండు - మత్ = నా యొక్క; చేతస్ = మనసునకు / ప్రజ్ఞకు; అధీశుండు = అధిపతి; చక్రి - చక్రి = కృష్ణుడు {చక్రి - చక్రాయుధుడు - కృష్ణుడు}; లేమి - లేమి = లేకపోవుటచేత;

భసితక్షిప్తాజ్య - భసిత = బూడిదలో; క్షిప్త = చిమ్మబడిన; ఆజ్య = నేయియును; మాయావి - మాయావి = ఐంద్రజాలికుని; మాయాతంత్రోషరభూమిబీజముల - మాయాతంత్ర = గారడీయును; ఊషరభూమి = చవిటిపర్రలో చల్లిన; బీజముల = విత్తనములును; మర్యాదన్ - మర్యాదన్ = వలె; నిమేషంబునన్ = నిమిషములో.

1-377-మ. | యదువీరుల్ - యదు = యాదవ; వీరుల్ = వీరులు; మునినాథుశాపమునఁగాలాధీనులై - మునినాథు = దూర్వాసుని; శాపమునన్ = శాపము వలన; కాల = కాలమునకు; ఆధీనులు = లొంగినవారు; ఐ = అయ్యి; యందఱున్ - అందఱున్ = అందరును; మదిరాపానవివర్ధమానమదసమ్మర్దోగ్రరోషాంధులై - మదిరా = మద్యమును; పాన = త్రాగుటచేత; వివర్ధమాన = పెచ్చుపెరిగిన; మద = మదముతోను; సమ్మర్ద = ఘర్షణలతోను; ఉగ్ర = భయంకరమైన; రోష = రోషముతోను / కినుకతోను; అంధులు = గ్రుడ్డివారు; ఐ = అయ్యి; కదనంబుల్ దమలోన - కదనంబుల్ = యుద్ధములు; తమలోన = తమలోతామే; ముష్టిహతులంగావించి - ముష్టి = పిడికిలి; హతులన్ = పోటులను; కావించి = చేసుకొని; నీఱైరి - నీఱైరి = భస్మమైరి; నష్టదశంజిక్కిరి - నష్ట = నశించే; దశన్ = అవస్థను; చిక్కిరి = తగ్గిరి / కృశించిరి / తగులుకొనిరి; నల్వురేవురచటన్ - నల్వురు = నలుగురేసి; ఏవురు = ఐదుగురేసి; అచటన్ = అక్కడ; సర్వంసహావల్లభా = ప్రభూ {సర్వంసహావల్లభుడు - భూమికిరాజా / ప్రభూ}.

1-378-క. | భూతములవలననెప్పుడు - భూతముల = జీవుల; వలనన్ = వలన; ఎప్పుడు = ఎప్పుడును; భూతములకు - భూతముల = జీవుల; కున్ = కు; జన్మమరణపోషణములు - జన్మ = పుట్టుకలు; మరణ = మరణములు; పోషణములు = పోషణములను; నిర్ణీతములుసేయుచుండును - నిర్ణీతములు = నిర్ణయించుటలు; చేయుచుండును = చేయుచుండును; భూతమయుండీశ్వరుండు - భూత = జీవులలో; మయుండు = నిండి ఉండువాడు; ఈశ్వరుండు = భగవంతుడు; భూతశరణ్యా = రాజా {భూతశరణ్య - జీవులకుశరణము ఇచ్చువాడు - రాజు}.

1-379-క. | బలములుగల - బలములు = బలము; కల = కలిగిన; మీనంబులు = చేపలు; బలవిరహిత మీనములను - బల = బలము; విరహిత = లేని; మీనములను = చేపలను; భక్షించుక్రియన్ - భక్షించు = తినెడి; క్రియన్ = విధముగ; బలవంతులయిన - బల = బలము; వంతులు = కలవారు; అయిన = అయినట్టి; యదువులు = యాదవులు; బలరహితులఁజంపిరహితభావముల - బల = బలము; రహితులన్ = లేనివారిని; చంపిరి = సంహారించిరి; అహిత = శత్రు; భావముల = భావములతో; నృపా = రాజా {నృప - నరులను పాలించువాడు, రాజు}.

1-380-మ. | బలహీనాంగులకున్ - బల = బలము; హీన = తక్కువగా కల; అంగుల = అంగములు కలవారి; కున్ = కిని; బలాధికులకుంబ్రత్యర్థిభావోద్యమంబులుగల్పించి - బల = బలము; అధికుల = అధికముగా కలవారి; కున్ = కిని; ప్రత్యర్థి = శత్రుత్వ; భావ = భావముయొక్క; ఉద్యమంబులు = ఉద్యమములు / ప్రయత్నములు; కల్పించి = ఏర్పరచి; వినాశమున్ - వినాశమున్ = వినాశమును; నెఱపి - నెఱపి = వ్యాపింపజేసి; యీ - ఈ = ఈ; భూభారముంబాపి - భూ = భూమి యొక్క; భారమున్ = భారమును; పాపి = పోగొట్టి; నిశ్చలబుద్ధింగృతకార్యుఁడై - నిశ్చల = నిశ్చలమైన; బుద్ధిన్ = బుద్ధితో; కృత = చేయవలసినది; కార్యుఁడు = చేసినవాడు; ఐ = అయ్యి; చనియెనా - చనియెన్ = దేహము వదలి వెళ్ళిపోయెను; ఆ = ఆ; సర్వేశ్వరుండచ్యుతుండలఘుండేమని - సర్వేశ్వరుండు = కృష్ణుడు {సర్వేశ్వరుండు -

సర్వులకును ఈశ్వరుడు, కృష్ణుడు}; అచ్యుతుండు = కృష్ణుడు {అచ్యుతుండు - నాశములేనివాడు, కృష్ణుడు}; అలఘుండు = కృష్ణుడు {అలఘుండు - (ఏవిధముగను) తక్కువ కాని వాడు , కృష్ణుడు}; ఏమి = ఎమిటి; అని = అని; చెప్పుదున్ - చెప్పుదున్ = చెప్పమన్నావు; భగవదాయత్తంబు - భగవత్ = భగవంతుని; ఆయత్తంబు = ఆధీనము; పృథ్వీశ్వరా = ప్రభువా {పృథ్వీశ్వరుడు - పృథివికి ఈశ్వరుడు, రాజు}.

1-381-వ. | మఱియు - మఱియున్ = ఇంకనూ; దేశకాలార్థయుక్తంబులునంతఃకరణసంతాపశమనంబులునయిన - దేశ = ప్రదేశముతో; కాల = కాలముతో; అర్థ = అర్థముతోను; యుక్తంబులున్ = కూడినవి; అంతఃకరణ = అంతఃకరణమునందలి / మనసులోపలి; సంతాప = మిక్కిలి తాపములను; శమనంబులు = శమింపజేయునవి; అయిన = అయినట్టి; హరివచనంబులందలంచి - హరి = హరియొక్క; వచనంబులన్ = వచనములు; తలంచి = స్మరించి; చిత్తంబుపరాయత్తంబయి - చిత్తంబు = మనసు; పరాయత్తంబు = వికలము {పరాయత్తము - ఆయత్తమునకు పరమైనది, వికలము}; అయి = అయ్యి; యున్నది - ఉన్నది = ఉన్నది; అని - అని = అని; యన్నకుంజెప్పి - అన్న = అన్న; కున్ = కి; చెప్పి = చెప్పి; నిరుత్తరుండై - నిరుత్తరుండు = మౌని {నిరుత్తరుండు - జవాబు లేనివాడు, మౌని}; ఐ = అయ్యి; నిరంతర - నిరంతర = ఎడతెగ కుండగ; హరిచరణారవిందచింతామలబుధియై - హరి = భగవంతుని; చరణ = పాదములు అను; అరవింద = పద్మములందు; చింత = ధ్యానించుట వలన; అమల = మలములు లేని / నిర్మలమైన; బుద్ధి = బుద్ధికలవాడు; ఐ = అయ్యి; శోకంబు - శోకంబు = దుఃఖమును; వర్జించి - వర్జించి = విడిచిపెట్టి; సదా - సదా = ఎల్లప్పుడు; ధ్యాన - ధ్యాన = ధ్యానించుట యొక్క; భక్తి - భక్తి = భక్తి కలిగి ఉండుట యొక్క; విశేషంబులంగామక్రోధాదుల - విశేషంబులన్ = ప్రత్యేకతల వలన; కామ = కామము; క్రోధ = క్రోధము; ఆదులన్ = మొదలగువానిని; జయించి - జయించి = జయించి; తొల్లి - తొల్లి = ఇంతకు పూర్వము; తనకుభయసేనామధ్యంబుననచ్యుతుండానతిచ్చిన - తన = తన; కున్ = కి; ఉభయ = రెండు; సేనా = సేనల; మధ్యంబునన్ = మధ్యస్థలములో; అచ్యుతుండు = కృష్ణుడు; ఆనతి = ఉపదేశముగ; ఇచ్చిన = ఇచ్చినట్టి; గీతలుదలంచి - గీతలు = భగవద్గీతా వాక్యములు; తలంచి = తలచుకొని; కాలకర్మ - కాల = కాలమును; కర్మ = ప్రారబ్ధములును; భోగాభినివేశంబులచేతనావృతంబయిన - భోగ = భోగములును; ఆభినివేశంబులు = అభిలాష కలిగి ఉండుట / సక్తులు; చేతన్ = చేతను; ఆవృతంబు = కప్పబడినది; అయిన = అయినట్టి; విజ్ఞానంబుఁగ్రమ్మఱనధిగమించి - విజ్ఞానంబున్ = విజ్ఞానమును; క్రమ్మఱన్ = మరల; అధిగమించి = దాటి; హేతుమద్భావంబున - హేతు = హేతువును / తార్కిక; మత్ = తెలిసుకొనిన / శాస్త్ర; భావంబున = లక్షణముచేత – భావము వలన ; శోకహేతువహంకార - శోక = శోకమునకు; హేతువు = కారణము; అహంకార = నేను; మమకారాత్మకంబయిన - మమకార = నాది; ఆత్మకంబు = అను భావములు కలది ; అయిన = అయినట్టి; ద్వైతభ్రమంబనియును - ద్వైతభ్రమంబు = ద్వైతభ్రమ {ద్వైతభ్రమ - రెండు ఉన్నట్లు అనిపించు భ్రాంతి – జీవాత్మ పరమాత్మ అనునవి రెండు అను భ్రమ}; అనియును = అనియును; ద్వైతభ్రమంబునకుఁగారణంబు - ద్వైతభ్రమంబున = ద్వైతభ్రమమున; కున్ = కు; కారణంబు = కారణము; దేహంబనియును - దేహంబు = దేహము; అనియును = అనియును; దేహంబునకు - దేహంబున = దేహమున; కున్ = కు; బీజంబు - బీజంబు = మూలము; లింగంబనియును - లింగంబు = లింగశరీరము {లింగశరీరము – సూక్ష్మశరీరము / మనస్సు}; అనియును = అనియును;

లింగంబునకు - లింగంబున = లింగశరీరమున; కున్ = కు; మూలంబు - మూలంబు = మూలము; గుణంబులనియును - గుణంబులు = గుణములు; అనియును = అనియును; గుణంబులకు - గుణంబుల = గుణముల; కున్ = కి; నిదానంబు - నిదానంబు = మొదలి కారణము; ప్రకృతియనియును - ప్రకృతి = ప్రకృతి; అనియును = అనియును; బ్రహ్మాహమనియెడు - బ్రహ్మాహం = బ్రహ్మానునేనే; అనియెడు = అనే; జ్ఞానంబున - జ్ఞానంబున = జ్ఞానము వలన; లీనయై - లీనము = లయించి పోయినది; ఐ = అయ్యి; ప్రకృతి - ప్రకృతి = ప్రకృతి {ప్రకృతి – చావు పుట్టుకల చక్రము లక్షణముగ కలది }; లేకుండుననియు - లేకుండును = లేకుండగ పోవును / అణగును; అనియు = అనియును; ప్రకృతి - ప్రకృతి = ప్రకృతి; యడంగుటయు - అడంగుటయు = అణగుటయే; నైర్గుణ్యంబనియును - నైర్గుణ్యంబు = నిర్గుణత్వము; అనియును = అనియును; నైర్గుణ్యంబువలనగార్యలింగ - నైర్గుణ్యంబు = నైర్గుణ్యము; వలనన్ = వలన; కార్యలింగ = ప్రారబ్దలింగ శరీరము {కార్యలింగం - ప్రారబ్దలింగ శరీరము – ప్రకృతి లక్షణముల ద్వారా కలిగినది ప్రారబ్దము }; నాశంబనియునుగార్యలింగనాశంబుననసంభవంబగు - నాశంబు = నాశనమగు; అనియును = అనియును; కార్యలింగ = కార్యలింగ; నాశంబున = నాశనమున; అసంభవంబు = ముక్తి {అసంభవము - జన్మరాహిత్యము , ముక్తి}; అగున్ = కలుగును; ప్రకృతింబాసి - ప్రకృతిన్ = ప్రకృతిని; పాసి = విడచి; క్రమ్మఱ - క్రమ్మఱన్ = మరల; స్థూలశరీరప్రాప్తుండుగాక - స్థూల = స్థూలమైన / భౌతిక; శరీర = శరీరము; ప్రాప్తుండున్ = పొందినవాడు; కాక = అవ్వకుండక; పురుషుండు - పురుషుండు = జీవుడు; సమ్యగ్భోగంబుననుండుననియును - సమ్యగ్భోగంబునన్ = సమ్యగ్భోగము యందు {సమ్యగ్భోగము - చక్కటి అనుభవము}; ఉండున్ = ఉండును; అనియును = అనియును; నిశ్చయించి - నిశ్చయించి = నిశ్చయించుకొని; యర్జునుండు - అర్జునుండు = అర్జునుడు; విరక్తుండై - విరక్తుండు = విరక్తి చెందినవాడు; ఐ = అయ్యి; యూరకుండె - ఊరక = ఊరకనే; ఉండెన్ = ఉండెను; ధర్మజుండు - ధర్మజుండు = యమధర్మరాజు పుత్రుడు / ధర్మరాజు; భగవదీయమార్గంబుదెలిసి - భగవదీయ = భగవంతుని యొక్క; మార్గంబున్ = మార్గమును / పోవుటను; తెలిసి = తెలిసికొని; యాదవుల - యాదవుల = యాదవుల; నాశంబు - నాశంబు = మరణము; విని - విని = విని; నారదువచనంబులందలంచి - నారదు = నారదుని యొక్క; వచనంబులన్ = మాటలను; తలంచి = స్మరించి; నిశ్చలచిత్తుండై - నిశ్చల = చలింపని; చిత్తుండు = మనస్సు కలవాడు; ఐ = అయ్యి; స్వర్గమార్గగమనంబునకు - స్వర్గ = స్వర్గమునకు పోవు; మార్గ = దారి వెంట – మార్గము వెంట; గమనంబున = వెళ్ళుట; కున్ = కు; యత్నంబుసేయుచుండెనా - యత్నంబు = ప్రయత్నము; చేయుచుండెన్ = చేయుచుండెను; ఆ = ఆ; సమయంబున = సమయమున.

1-382-క. | యదువులనాశము - యదువుల = యాదవుల; నాశము = మరణము; మాధవు = కృష్ణుడు {మాధవుడు - మాధవి భర్త, కృష్ణుడు}; పదవియు - పదవియు = పైకి వెళ్ళుటయు; విని - విని = విని; కుంతి - కుంతి = కుంతి; విమలభక్తిన్ - విమల = నిర్మలమైన; భక్తిన్ = భక్తితో; భగవత్పదచింతాతత్పరయై - భగవత్ = భగవంతుని యొక్క; పద = పాదములమీది; చింతా = ధ్యానము యందు; తత్పర = ఆసక్తి కలది; ఐ = అయ్యి; ముదమున - ముదమున = సంతోషముతో; సంసారమార్గంబునకుంబాసెన్ - సంసార = సంసారము అను ; మార్గంమున = మార్గము; కున్ = నుండి; పాసెన్ = దూరమాయెను / మరణించెను.

1-383-వ. | ఇట్లు - ఇట్లు = ఈ విధముగ; కంటకకంబునంగంటకోన్మూలనంబుసేసి - కంటకంబునన్ = ముల్లుతో; కంటక = ముల్లు; ఉన్మూలనంబున్ = పెల్లగించుట; చేసి = చేసి; కంటకంబులురెంటిని - కంటకంబులు = ముల్లులను; రెంటిని = రెండింటిని; పరిహరించు - పరిహరించు = పారవేయు / విసర్జించు; విన్నాణితెఱంగున - విన్నాణి = నేర్పు కలవాని; తెఱంగునన్ = వలె; యాదవరూపశరీరంబునంజేసి - యాదవ = యాదవుని వంటి; రూప = రూపము కల; శరీరంబునన్ = శరీరము; చేసి = వలన; యీశ్వరుండు - ఈశ్వరుండు = భగవంతుడు; లోకకంటకశరీరంబులు - లోక = లోకమునకు; కంటక = ముల్లుల వంటి / బాధించు ; శరీరంబులు = శరీరధారులను; సంహరించి - సంహరించి = సంహరించి; నిజశరీరంబు - నిజ = తన; శరీరంబు = శరీరమును; విడిచె - విడిచెన్ = విడిచిపెట్టెను; సంహారంబునకు - సంహారంబు = సంహరించుట; కున్ = కు; నిజశరీరపరశరీరంబులు - నిజ = తన; శరీర = శరీరము; పర = ఇతరుల; శరీరంబులు = శరీరములు; రెండునీశ్వరునకు - రెండున్ = రెండును; ఈశ్వరు = భగవంతున; కున్ = కు; సమంబులు - సమంబులు = సమానములు; నిజరూపంబున - నిజ = తన; రూపంబునన్ = రూపములో; మెలంగుచు - మెలంగుచున్ = జీవించి ఉండి; రూపాంతరంబులు - రూప = రూపములు / వేషములు; అంతరంబులు = ఇతరమైనవి; ధరియించి - ధరియించి = ధరించి; క్రమ్మఱనంతర్ధానంబునొందునటునికైవడి - క్రమ్మఱన్ = మరల; అంతర్ధానంబు = మాయమగుటను; ఒందు = పొందు; నటుని = నటుని; కైవడిన్ = వలె; లీలాపరాయణుండైన - లీలా = లీలకు; పరాయణుండు = ఆశ్రయము అయినవాడు; ఐన = అయ్యినట్టి; నారాయణుండు - నారాయణుండు = భగవంతుడు; మీన - మీన = చేప; కూర్మాది - కూర్మ = తాబేలు; ఆది = మొదలగు; రూపంబులు - రూపంబులు = రూపములు; ధరియించుఁబరిహరించునని - ధరియించున్ = తాల్చును; బరిహరించున్ = విడిచిపెట్టును; అని = అని; చెప్పి - చెప్పి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-384-క. | ఏ - ఏ = ఏ; దినమున - దినమున = రోజు; వైకుంఠుఁడు = విష్ణువు {వైకుంఠుడు - వైకుంఠమున ఉండువాడు – విష్ణువు}; మేదినిపైఁదాల్చినట్టిమేను - మేదినిపైన్ = భూమి మీద; తాల్చిన = ధరించిన; అట్టి = అటువంటి; మేను = శరీరము; విడిచినాఁడొ - విడిచినాఁడు = విడచిపెట్టెనో; ఆ = ఆ; దినముననశుభప్రతిపాదకమగు - దినమునన్ = రోజు; అశుభ = అశుభమునకు; ప్రతిపాదకము = మొదలు పెట్టునది; అగు = అయిన; కలియుగంబు - కలియుగంబు = కలి యుగము; ప్రాప్తంబయ్యెన్ - ప్రాప్తంబు = మొదలు; అయ్యెన్ = అయ్యెను.

1-385-సీ. | కలివర్తనంబునఁగ్రౌర్యహింసాసత్యదంభకౌటిల్యాద్యధర్మచయము - కలి = కలికాలము; వర్తనంబునన్ = ప్రవర్తిల్లుటలో / నడచుటలో; క్రౌర్య = క్రూరత్వము; హింస = హింస; అసత్య = అసత్యము; దంభ = దంభము; కౌటిల్య = కుటిలత్వము; ఆది = మొదలగు; అధర్మ = అధర్మముల; చయము = సమూహము; పురముల - పురముల = జనవాస; గృహముల - గృహముల = నివాస; భూములఁదమలోనఁగలుగుటదలపోసి - భూములన్ = ప్రదేశములలోను; తమ = తమ; లోనన్ = లోను; కలుగుటన్ = ఏర్పడుటను; తలపోసి = తెలిసికొని; కరిపురమున = హస్తినాపురములో; మనుమని - మనుమని = పౌత్రుని / మనవడుని; రాజవై - రాజవు = రాజు; ఐ = అయ్యి; మను మని - మనుము = జీవించుము; అని = అని; దీవించి = ఆశీర్వదించి; సింధుతోయకణాభిషిక్తుఁజేసి - సింధు = సింధు నది యొక్క – సముద్రపు; తోయ = నీటి; కణ = బిందువులతో; అభిషిక్తున్ = పట్టాభిషేకమును {అభిషేకము చేయుట –

పట్టాభిషేకము}; చేసి = చేసి; యనిరుద్ధనందనుండైన - అనిరుద్ధ = అనిరుద్ధుని యొక్క; నందనుండు = పుత్రుడు; ఐన = అయినట్టి; వజ్రునిఁదెచ్చి - వజ్రునిన్ = వజ్రుని; తెచ్చి = తీసుకువచ్చి; మధురఁబట్టముగట్టి - మధురన్ = మధురను; పట్టమున్ = పట్టము {పట్టము - రాజ్యాభిషేక కాలమున నుదట కట్టెడు పట్టీ }; కట్టి = కట్టి / పట్టాభిషేకముచేసి; మమతఁబాసి - మమతన్ = మమత్వము / మమకారమును; పాసి = తొలగించుకొని;

1-385.1-ఆ. | కరుల - కరులన్ = ఏనుగులను; హరుల - హరులన్ = గుర్రములను; భటులఁగంకణాదికముల - భటులన్ = భటులను; కంకణ = కంకణములు; ఆదికముల = మొదలగువానిని; మంత్రిజనుల - మంత్రి = మంత్రాగము చెప్పువారి; జనులన్ = సమూహమును; బుధుల - బుధులన్ = పండితులను / జ్ఞానులను; మానవతులనఖిలమయిన - మానవతులన్ = మానము కల స్త్రీలను ; అఖిలము = సమస్తము; అయిన = అయినట్టి; ధనమునభిమన్యుసుతునకునప్పగించి - ధనమున్ = సంపదలను; అభిమన్యు = అభిమన్యుని; సుతున = పుత్రున / పరీక్షిత్తున; కున్ = కు; అప్పగించి = అప్పచెప్పి; బుద్ధినాశ్రయించి - బుద్ధిన్ = జ్ఞానమును; ఆశ్రయించి = ఆశ్రయించి / అండగొని.

1-386-వ. | విరక్తుండైన - విరక్తుండు = రక్తిని విసర్జించినవాడు – విరక్తుడు; ఐన = అయినట్టి; ధర్మనందనుండు - ధర్మనందనుండు = ధర్మరాజ; ప్రాజాపత్యంబనియెడి - ప్రాజాపత్యంబు = పాజాపత్యము; అనియెడి = అనెడి; యిష్టిఁగావించి - ఇష్టిన్ = యజ్ఞమును; కావించి = చేసి; యగ్నులనాత్మారోహణంబుసేసి - అగ్నులన్ = అగ్నులను; ఆత్మ = తనలో; ఆరోహణంబున్ = ఆరోపించుకొనుటను; చేసి = చేసి; నిరహంకారుండును - నిరహంకారుండును = అహంకారములేనివాడును; నిర్దళితాశేషబంధనుండునునై - నిర్దళిత = చక్కగా భేధించబడిన; అశేష = సమస్తమైన; బంధనుండును = బంధములు కలవాడును; ఐ = అయ్యి; సకలేంద్రియంబుల - సకల = సర్వమైన; ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; మానసంబుననడంచి - మానసంబునన్ = మనసునందు; అడంచి = అణగకొట్టి; ప్రాణాధీనవృత్తియగు - ప్రాణ = ప్రాణములకు; అధీన = లొంగి; వృత్తి = వ్యవహరించునది; అగు = అయినట్టి; మానసంబునుప్రాణమందును ప్రాణమునపానమందునునుత్సర్గసహితంబయిన - మానసంబును = మనసును; ప్రాణము = ప్రాణము; అందునున్ = లోను; ప్రాణమున్ = ప్రాణమును; అపానము = అపానము; అందునున్ = లోను; ఉత్సర్గ = వెలువడుట అను లక్షణముతో; సహితంబు = కూడునది; అయిన = అయినట్టి; యపానము - అపానమున్ = అపానమును; మృత్యువునందును - మృత్యువున్ = మృత్యువు; అందునున్ = లోను; మృత్యువును - మృత్యువును = మృత్యువును; పంచభూతంబులకునైక్యంబైన - పంచ = ఐదు; భూతంబులు = భూతములు {పంచ భూతములు - భూమి నీరు వాయువు అగ్ని ఆకాశము }; కున్ = కు; ఐక్యంబు = కూడిక; ఐన = అయినట్టి; దేహంబునందును - దేహంబున్ = దేహము; అందున్ = లోను; దేహము - దేహమున్ = దేహమును; గుణత్రయంబునందును - గుణ = గుణములు; త్రయంబున్ = మూడింటి {గుణ త్రయము - సత్వ , రజో, తమో గుణములు}; అందునున్ = లోను; గుణత్రయంబునవిద్యయందును - గుణ = గుణములు; త్రయంబున్ = మూడింటిని; అవిద్య = అవిద్య; అందునున్ = లోను; సర్వారోపహేతువగునవిద్యను - సర్వ = సమస్తమైన; ఆరోప = మిథ్యాజ్ఞానమునకు; హేతువు = కారణము; అగు = అయినట్టి; అవిద్యను = అవిద్యను; జీవునియందును - జీవుని =

జీవుని; అందునున్ = లోని; జీవుండయిన - జీవుండు = జీవుడు; అయిన = అయినట్టి; తన్నున్నవ్యయంబయిన - తన్నున్ = తనను; అవ్యయంబు = తరుగనిది; అయిన = అయినట్టి; బ్రహ్మమందును - బ్రహ్మమున్ = బ్రహ్మము; అందునున్ = లోను; లయింపంజేసి - లయింపన్ = లీనము అగునట్లు; చేసి = చేసి; బహిరంతరంగవ్యాపారంబులు - బహిర్ = బయటి; అంత = లోపలి; రంగ = విషయములయొక్క; వ్యాపారంబులు = వర్తనలు; విడిచి - విడిచి = విడిచిపెట్టి; నారచీరలు - నార = నారతో నేసిన; చీరలు = వస్త్రములను; ధరియించి - ధరియించి = ధరించి; మౌనియు - మౌనియున్ = మౌనమును వహించినవాడును; నిరాహారుండును - నిరాహారుండును = ఆహారమును వర్జించినవాడును; ముక్తకేశుండునునై - ముక్త = వదిలివేసిన; కేశుండును = కేశములు కలవాడును; ఐ = అయ్యి; యున్మత్తపిశాచబధిరజడుల - ఉన్మత్త = పిచ్చివాడు; పిశాచ = పిశాచము పట్టినవాడు; బధిర = చెవిటివాడు; జడుల = మందమైన మతి కలవార్ల ; చందంబున - చందంబునన్ = వలె; నిరపేక్షకత్వంబున - నిరపేక్షకత్వంబునన్ = నిరపేక్షతో {నిరపేక్షణ - దేనియందును కుతూహలము లేకుండు}.

1-387-క. | చిత్తంబున - చిత్తంబున = మనస్సునందు; బ్రహ్మమునావృత్తముఁగావించుకొనుచు - బ్రహ్మమున్ = పరబ్రహ్మమును; ఆవృత్తమున్ = స్మరించుటను / ధ్యానమును; కావించుకొనుచున్ = చేసుకొనుచు; విజ్ఞానధనాయత్తులుదొల్లి - విజ్ఞాన = విజ్ఞానము అను; ధన = సంపదను; ఆయత్తులున్ = కూడబెట్టుకొన్నవారు; తొల్లి = పూర్వము; వెలంగెడి - వెలంగెడి = ప్రకాశించెడి; యుత్తరదిశకేఁగె - ఉత్తర = ఉత్తరము; దిశ = దిక్కున; కున్ = కు; ఏఁగెన్ = వెళ్ళెను; నిర్మలోద్యోగమునన్ - నిర్మల = నిర్మలమైన; ఉద్యోగమునన్ = ప్రయత్నముతో.

1-388-సీ. | అంతనాతని - అంతన్ = అంతట; ఆతని = అతనియొక్క; తమ్ములనిలపుత్రాదులు గలిరాకచేఁ బాపకర్ము లగుచుఁ జరియించు - తమ్ములు = తమ్ముళ్ళు; అనిలపుత్ర = భీముడు {అనిలపుత్రుడు - వాయుదేవుని కొడుకు, భీముడు}; ఆదులు = మొదలగువారు; కలి = కలికాలము; రాక = వచ్చుట; చేన్ = చేత; పాప = పాపపు; కర్ములు = కర్మలుచేయువారు; అగుచున్ = అవుతూ; చరియించున్ = చరించు; ప్రజలసంచారంబులీక్షించి - ప్రజల = ప్రజలయొక్క; సంచారంబుల్ = ప్రవర్తనలు; ఈక్షించి = చూసి; యఖిలధర్మంబులనాచరించి - అఖిల = సమస్తమైన; ధర్మంబులన్ = ధర్మబద్ధముగ చేయవలసిన కార్యములు; ఆచరించి = చేసి; వైకుంఠచరణాబ్జవర్తితహృదయులై - వైకుంఠ = హరి {వైకుంఠుడు - వైకుంఠమున ఉండువాడు, విష్ణువు}; చరణ = పాదములు అను; అబ్జ = పద్మములవెంట {అబ్జము - నీటపుట్టునది , పద్మం}; వర్తిత = ప్రవర్తిల్లు; హృదయులు = హృదయము కలవారు; ఐ = అయ్యి; తద్భక్తినిర్మలత్వమునుజెంది - తత్ = ఆ; భక్తి = భక్తి యొక్క; నిర్మలత్వమునున్ = నిర్మలత్వమును; చెంది = చెంది; విషయయుక్తులకుఁబ్రవేశింపఁగా - విషయ = ఇంద్రియార్థములందు; యుక్తుల = తగుల్కొని ఉండువారి; కున్ = కి; ప్రవేశింపఁగాన్ = ప్రవేసించుటకు; రాక = వీలుకాని; నిర్ధూతకల్మషనిపుణమతులు - నిర్ధూత = క్షాళనముచేసికొన్న; కల్మష = కల్మషముకల; నిపుణ = నేర్పరి ఐన; మతులు = మనస్సులు కలవారు;

1-388.1-తే. | బహుళవిజ్ఞానదావాగ్నిభసితకర్ములైన - బహుళ = ఎక్కువ; విజ్ఞాన = విజ్ఞానము అను; దావాగ్నిన్ = కారుచిచ్చుచేత; భసిత = భస్మమైన; కర్ములు = కర్మ కలవారు; ఐన = అయినట్టి; యేకాంతులకు - ఏకాంతులు = ఏకాంతులు {ఏకాంతులు - ఉన్నది భగవంతుడు ఒక్కడే అన్న స్థితి లో ఉన్నవారు }; కున్ = కు; లక్ష్యమై వెలుంగు -

లక్ష్యము = గమ్యస్థానమైనది – కామిడి యైనది; ఐ = అయ్యి; వెలుంగు = ప్రకాశించు; ముఖ్య = ముఖ్యమైన; ముఖ్యనారాయణస్థానమునకుఁజనిరి - నారాయణ = విష్ణు {నారాయణుడు - నారములందువసించువాడు – హరి}; స్థానము = లోకము / సన్నిధి; కున్ = కి; చనిరి = వెళ్ళిరి; విగతరజమైన - విగత = విడిచిపెట్టిన; రజము = రజోగుణము; ఐన = కలిగిన; యాత్మల - ఆత్మల = ఆత్మలతో; విప్రముఖ్య - విప్ర = బ్రాహ్మణలలో; ముఖ్య = ముఖ్యమైనవాడా.

1-389-వ. | అంత - అంతన్ = అంతట; విదురుండు - విదురుండు = విదురుడు; ప్రభాసతీర్థంబున - ప్రభాస = ప్రభాసము అను {ప్రభాసము - మిక్కిలి భాసించునది }; తీర్థంబునన్ = స్నాన ఘట్టమున్న పుణ్య స్థలమున; హరియందుజిత్తంబుసేర్చి - హరి = భగవంతుని; అందున్ = లో; చిత్తంబున్ = మనస్సును; చేర్చి = చేర్చి; శరీరంబు - శరీరంబు = తనువును; విడిచి - విడిచి = వదిలి; పితృవర్గంబుతోడ - పితృవర్గంబు = పితృదేవతలు; తోడన్ = తో; దండధరుండగుటంజేసి - దండధరుండు = యముడు {దండధరుడు - దండము ధరించు వాడు, యముడు}; అగుటన్ = అగుట; చేసి = చే; నిజాధికారస్థానంబునకుంజనియె - నిజ = తనయొక్క; అధికార = అధికార ప్రవర్తన; స్థానంబు = పదము (యమ లోకము) ; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; ద్రుపదరాజపుత్రియుఁబతులవలననుపేక్షితయై - ద్రుపదరాజ = ద్రుపదరాజుయొక్క; పుత్రియున్ = కుమారియును; పతుల = భర్తల; వలనన్ = వలన; ఉపేక్షిత = అశ్రద్ధ చేయబడినది; ఐ = అయ్యి; జగత్పతియైన - జగత్ = విశ్వమునకు; పతి = భర్త; ఐన = అయినట్టి; వాసుదేవునందుఁజిత్తంబుసేర్చి - వాసుదేవున్ = కృష్ణుని {వాసుదేవుడు - ఆత్మలయందు వసించువాడు}; అందున్ = లో; చిత్తంబున్ = మనస్సును; చేర్చి = చేర్చి; తత్పదంబుసేరెనిట్లు - తత్ = ఆతని; పదంబు = లోకమును / సన్నిధిని; చేరెన్ = చేరెను; ఇట్లు = ఈ విధముగ.

1-390-క. | పాండవకృష్ణులయానము - పాండవ = పాండవులయొక్క; కృష్ణుల = కృష్ణుని యొక్క; యానము = ప్రయాణము; పాండురమతినెవ్వఁడైనఁబలికినవిన్నన్ - పాండుర = స్వచ్ఛమైన; మతిన్ = బుద్ధితో; ఎవ్వఁడు = ఎవడు; ఐనన్ = అయినప్పటికిని; పలికినన్ = చెప్పినను / స్మరించినను; విన్నన్ = విన్నను; ఖండితభవుఁడై హరిదాసుండై - ఖండితభవుఁడు = జన్మరాహిత్యుడు {ఖండితభవుడు - ఖండింపబడిన జన్మలు కలవాడు, జన్మరాహిత్యము}; ఐ = అయ్యి; హరి = భగవంతునికి; దాసుండు = దాసుడు; ఐ = అయ్యి; కైవల్యపదమునొచ్చు - కైవల్యపదమున్ = మోక్షమును – పరమ పదమును; చొచ్చున్ = చేరును; నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నరులకు ఇంద్రుడు – రాజు}.

1-391-వ. | అంతనటంబరీక్షిత్తుకుమారుండు - అంతన్ = అంతట; అటన్ = అక్కడ; పరీక్షిత = పరీక్షత్తు అను; కుమారుండు = పిల్లవాడు; జాతకర్మవిదులైన - జాత = ప్రారబ్ద –పుట్టుక వలన వచ్చు; కర్మ = కర్మల గురించిన; విదులు = విద్వాంసులు – జ్యోతిష్కులు; ఐన = అయినట్టి; పెద్దలుసెప్పిన - పెద్దలు = పెద్దలు; సెప్పిన = చెప్పిన; చందంబున - చందంబునన్ = వలె; భూసురోత్తమశిక్షావశంబున - భూసురోత్తమ = బ్రాహ్మణోత్తములు {భూసురోత్తమ - భూమికి దేవతలు బ్రాహ్మణులలో ఉత్తములు, బ్రాహ్మణోత్తములు}; శిక్షా = విద్యాభ్యాసము; వశంబున = వలన; మహాభాగవతశేఖరుండై - మహా = గొప్ప; భాగవత = భాగవతులలో {భాగవతులు – భాగవతము పద్ధతిలో వర్తించువారు}; శేఖరుండు = శిఖరమువంటివాడు; ఐ = అయ్యి; ధరణీపాలనంబుసేయుచునుత్తరునిపుత్రికనిరావతి - ధరణీ =

భూమిని; పాలనంబున్ = పరిపాలించట; చేయుచున్ = చేయుచు; ఉత్తరుని = ఉత్తరునియొక్క; పుత్రికన్ = కుమార్తెను; ఇరావతి = ఇరావతి; యను - అను = అను; మత్తకాశినింబెండ్లియయి - మత్తకాశినిన్ = సుందరిని {మత్తకాశిని - మదముచేత ప్రకాశించు ఆమె, స్త్రీ}; పెండ్లి = పెండ్లి; అయి = చేసుకొని; జనమేజయప్రముఖులైన - జనమేజయ = జనమేజయుడు; ప్రముఖులు = మొదలైన ప్రముఖులు; ఐన = అయినట్టి; నలువురుగొడుకులనుత్పాదించి - నలువురు = నలుగురు; కొడుకులన్ = పుత్రులను; ఉత్పాదించి = పుట్టించి; గంగాపులినతలంబునఁగృపాచార్యుండు - గంగా = గంగానదియొక్క; పులిన = ఇసుకతిన్నె మీది; తలంబునన్ = సమస్థలమున; కృపాచార్యుండు = కృపాచార్యుండు; గురుత్వంబుసేయ - గురుత్వంబు = గురువుగా ఉండుట; చేయన్ = చేయగ; యాగభాగంబులకు - యాగ = యజ్ఞము లందలి; భాగంబులు = భాగముల; కున్ = కోసము; వచ్చిన - వచ్చిన = వచ్చిన; దేవతలనీక్షించుచు - దేవతలన్ = దేవతలను; ఈక్షించుచున్ = చూచుచు; భూరిదక్షిణంబులుగా - భూరి = అత్యధిక గొప్ప; దక్షిణంబులుగాన్ = దక్షిణలు కలవిగా; మూఁడశ్వమేధంబులాచరించి - మూఁడు = మూడు; అశ్వమేధంబులున్ = అశ్వమేధ యాగములు; ఆచరించి = చేసి; దిగ్విజయకాలంబున - దిక్ = దిక్కులను; విజయ = జయించు; కాలంబునన్ = సమయమున; గోమిథునంబుఁదన్ను - గోమిథునంబున్ = ఆవు ఎద్దుల జంటను ; తన్ను = తన్నుచున్న; శూద్రుండును - శూద్రుండును = శూద్రుడును; రాజచిహ్నముద్రితుండుననగు - రాజ = రాజుల యొక్క; చిహ్న = గుర్తులను; ముద్రితుండును = ధరించినవాడును; అగు = అయినట్టి; కలింబట్టి - కలిన్ = కలిని; పట్టి = పట్టుకొని; నిగ్రహించె - నిగ్రహించెన్ = శిక్షించెను – హద్దులలో పెట్టెను; అని - అని = అని; చెప్పిన - చెప్పినన్ = చెప్పగా; శౌనకుండు - శౌనకుండు = శౌనకుడు; పౌరాణికునకిట్లనియె - పౌరాణికుడు = సూతున {పౌరాణికుడు - పురాణములు చెప్పువాడు, సూతుడు}; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-392-క. | భూవరరూపుఁడు - భూవర = రాజు యొక్క {భూవర - భూమికి భర్త, రాజు}; రూపుఁడు = వేషము ధరించిన వాడు; శూద్రుఁడు = శూద్రుడు; గోవుందానేల - గోవున్ = గోవులను; తాన్ = తాను; ఏల = ఎందులకు; తన్నెఁగోరి - తన్నెన్ = తన్నెను; కోరి = కావాలని; పరీక్షిద్భూవరుఁడు - పరీక్షిత్ = పరీక్షితుడు అను; భూవరుఁడు = రాజు; దిశల - దిశలన్ = నలు దిశలందలి రాజ్యములను; గెలుచుచునే - గెలుచుచున్ = గెలుచుచు; ఏ = ఏ; విధిఁగలి - విధిన్ = విధముగ; కలిన్ = కలిని; నిగ్రహించెనెఱిఁగింపఁగదే - నిగ్రహించెన్ = శిక్షించెను – కట్టుదిట్టము చేసెను; ఎఱిఁగింపఁగదే = తెలుపుము.

1-393-మ. | అరవిందాక్షపదారవిందమకరందాసక్తులై - అరవిందాక్ష = కృష్ణుని {అరవిందాక్ష - అరవిందములవంటి కన్నులున్నవాడు}; పద = పాదములు అను; అరవింద = పద్మముల; మకరంద = తేనె యందు; ఆసక్తులు = ఆసక్తి కలవారు; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; సత్పురుషశ్రేష్ఠులవృత్తముల్ - సత్ = మంచి; పురుష = పురుషులలో; శ్రేష్ఠుల = శ్రేష్ఠమైనవారి యొక్క; వృత్తముల్ = వృత్తాంతములు; వినక - వినక = వినక; దుర్బుద్ధిన్ - దుర్బుద్ధిన్ = దుర్బుద్ధితో; విలంఘించి - విలంఘించి = దాఁటి; దుర్నరవార్తాకథనప్రపంచములుగర్ణప్రాప్తముల్ - దుర్నర = చెడ్డ మానవుల; వార్తా = వృత్తాంతములు కల; కథన = కథల; ప్రపంచములున్ = మొత్తములను; కర్ణ =

చెవులలో; ప్రాప్తముల్ = పడునట్లు; సేసి - సేసి = చేసి; వాసరముల్ - వాసరముల్ = రోజులు; వ్యర్థతఁదోచుచుండఁజనదీ - వ్యర్థతన్ = వ్యర్థముగా; తోచుచు = గడుపుతూ; ఉండన్ = ఉండుట; చనదు = చేయరాదు / తగదు; ఈ = ఈ; సంసారమోహంబునన్ - సంసార = సంసార మందలి; మోహంబునన్ = మోహముతో.

1-394-సీ. | మనుట - మనుట = జీవించుట; నిత్యముగాదు - నిత్యమున్ = శాశ్వతము; కాదు = కాదు; మరణంబు - మరణంబు = మరణము; నిజమని - నిజము = తథ్యము; అని = అని; యెఱిఁగి - ఎఱిఁగి = తెలిసికొని; మోక్షస్థితినిచ్చగించునల్పాయువులగు - మోక్షస్థితిన్ = మొక్షమును; ఇచ్చగించు = వాఛించు; అల్ప = స్వల్పమై మిగిలిన; ఆయువులు = జీవిత కాలము కలవారు; అగు = అయిన; మాకన్యదుర్జనచరిత్రములోలిఁగర్ణరంధ్రములఁబెట్టి - మాకు = మాకు; అన్య = ఇతర; దుర్జన = చెడ్డవారి; చరిత్రముల్ = వృత్తాంతములు; ఓలిన్ = వరుసగా; కర్ణ = చెవుల; రంధ్రములన్ = కన్నములలో; పెట్టి = పెట్టి; బంగారువంటి - బంగారు = బంగారము; వంటి = వంటి; యీా - ఈ = ఈ; బ్రతికెడుకాలంబుఁబోనాడఁగానేల - బ్రతికెడు = బ్రతికి ఉండే; కాలంబున్ = కాలమును (కూడా); పోనాడఁగాన్ = పోగొట్టుకొనుట; ఏల = ఎందులకు; పుణ్యచరిత - పుణ్య = పుణ్య వంతమైన ; చరిత = ప్రవర్తనము కలవాడా; మాధవపదపద్మమకరందపానంబుసేయింపవే - మాధవ = భగవంతుని; పద = పాదములు అను; పద్మ = పద్మముల; మకరంద = తేనెను; పానంబు = తాగుట; సేయింపవే = చేయించుము; యేముసేయునట్టి - ఏము = మేము; సేయునట్టి = చేయుచున్నట్టి;

1-394.1-ఆ. | సత్రయాగమునకు - సత్ర = సత్ర అను; యాగము = యజ్ఞము; కున్ = కు; సన్మునీంద్రులుచీర - సత్ = మంచి; ముని = మునులలో; ఇంద్రులన్ = ఇంద్రులు; చీరన్ = పిలువగా; వాఁడె - వాఁడె = అతడే; దండధరుఁడు - దండధరుఁడు = యమధర్మరాజు {దండధరుఁడు - దండమును ధరించువాడు, యమధర్మరాజు}; వచ్చెఁజూడు - వచ్చెన్ = వచ్చెను; చూడు = చూడుము; చంపఁడొకనినైన - చంపఁడు = చంపడు; ఒకనిన్ = ఒక్కని; ఐన = అయినను; జన్నమయ్యెడుదాక - జన్నము = యజ్ఞము; అయ్యెడు = అయ్యే; దాకన్ = వరకు; వినుచునుండుఁదగిలి - వినుచున్ = వినుచును; ఉండున్ = ఉండును; తగిలి = (ఆసక్తితో) తగులుకొని; విష్ణుకథలు - విష్ణు = విష్ణువుమూర్తి; కథలు = కథలు.

1-395-క. | మందునకు - మందున = చురుకు లేనివాని; కున్ = కి; మందబుద్ధికి - మంద = మందమైన; బుద్ధి = బుద్ధి కలవాని; కిన్ = కి; మందాయువునకు - మంద = తక్కవగా ఉన్న; ఆయువున = జీవితకాలము కలవాని; కున్ = కి; నిరర్థమార్గునకును - నిరర్థ = ప్రయోజనము లేని; మార్గున = జీవన మార్గము కలవాని ; కును = కిని; గోవిందచరణారవిందమరందముగొనఁదెఱపిలేదు - గోవింద = కృష్ణుని స; చరణ = పాదములు అను; అరవింద = పద్మముల యొక్క; మరందమున్ = తేనె; కొనన్ = తీసుకొనుటకు / ఆస్వాదించుటకు; తెఱపి = సమయము; లేదు = లేదు; రాత్రిందివముల్ - రాత్రిన్ = రాత్రులందును; దివముల్ = పగళ్ళందును / ఎప్పుడును.

1-396-వ. | అని - అని = అని; శౌనకుండువలికిన - శౌనకుండు = శౌనకుండు; పలికినన్ = పలుకగా; సూతుండిట్లనియెఁబరీక్షిన్నరేంద్రుండు - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; పరీక్షిత్

= పరీక్షిత్తు అను; నరేంద్రుడు = రాజు; నిజవాహినీసందోహసురక్షితంబగు - నిజ = తన; వాహినీ = సేన {ఒక వాహిని అనే సేనావిశేషమునకు 81 రథములు 81 ఏనుగులు 243 గుర్రములు 405 కాల్బలము}; సందోహ = సమూహముచేత; సురక్షితంబు = సురక్షితముగ చేయబడినది; అగు = అయినట్టి; కురుజంగాలదేశంబునంగలి - కురు = కురు రాజ్యములో; జంగాల = మెరక; దేశంబునన్ = ప్రదేశములో; కలి = కలియొక్క; ప్రవేశంబునాకర్ణించి - ప్రవేశంబున్ = ప్రవేశించుటను; ఆకర్ణించి = విని; యుద్ధకుతూహలతనంగీకరించి - యుద్ధ = యుద్ధము నందు; కుతూహలతన్ = కుతూహలమును; అంగీకరించి = సమ్మతించి; యొక్కనాఁడు - ఒక్క = ఒక; నాఁడు = రోజు; సముల్లాసంబున - సముల్లాసంబునన్ = చక్కటి ఉత్సాహముతో; బాణాసనంబుగైకొని - బాణాసనంబున్ = విల్లును; కైకొని = చేతపట్టి; నీలనీరదనిభతురంగనివహయోజితంబును - నీల = నల్లని; నీరద = మబ్బులు; నిభ = వంటి; తురంగ = గుర్రముల; నివహ = గుంపు; యోజితంబును = పూన్చబడినది; ఫలితమనోరథంబునునైన - ఫలిత = ఫలింపజేయబడిన; మనోరథంబును = కోరిక కలది {మనోరథము - కోరిక /మనస్సును అటు ఇటు తీసుకుపోయే రథము}; ఐన = అయినట్టి; రథంబునారోహణంబుసేసి - రథంబున్ = రథమును; ఆరోహణంబు = ఎక్కుట; చేసి = చేసి; మృగేంద్రధ్వజంబు - మృగేంద్ర = సింహము గుర్తున్న {మృగములలో ఇంద్రుడు – సింహము}; ధ్వజంబు = పతాకము; వెలుఁగ - వెలుఁగన్ = ప్రకాశించగ; రథ - రథ = రథములు; కరి - కరి = ఏనుగులు; తురంగమ - తురంగమ = గుర్రములు; సుభట - సుభట = మంచి కాలిబంట్లు – యోధులు; సంఘటితంబగు - సంఘటితంబు = కూడుకొన్నది; అగు = అయిన; వాహినీచక్రంబు - వాహినీ = సేనా; చక్రంబు = సమూహము; నిర్వక్రంబుగంగొలువ - నిర్వక్రంబుగన్ = లోపాలు లేకుండగ; కొలువన్ = కొలుచుచుండగ; దిగ్విజయార్థంబు - దిగ్విజయ = దిగ్విజయము {దిగ్విజయము - దిక్కులను కల రాజ్యములను జయించుటకు చేయునది }; అర్థంబు = కోసము; వెడలి - వెడలి = బయలుదేరి; పూర్వదక్షిణపశ్చిమోత్తరసముద్రలగ్నంబులయిన - పూర్వ = తూర్పు; దక్షిణ = దక్షిణ; పశ్చిమ = పశ్చిమ; ఉత్తర = ఉత్తర దిక్కులందు; సముద్ర = సముద్రముచే; లగ్నంబులు = చుట్టబడి ఉన్నవి; అయిన = అయినట్టి; యిలావృత - ఇలావృత = ఇలావృతము; రమ్యక - రమ్యక = రమ్యకము; హిరణ్మయ - హిరణ్మయ = హిరణ్మయము; హరివర్ష - హరివర్ష = హరివర్షము; కింపురుష - కింపురుష = కింపురుషము; భద్రాశ్వ - భద్రాశ్వ = భద్రాశ్వము; కేతుమూల - కేతుమూల = కేతుమూలము; భారతవర్షంబులునుత్తరకురుదేశంబులును - భారత = భారత; వర్షంబులున్ = వర్షములును; ఉత్తర = ఉత్తర దిక్కున; కురు = కురు భూములలో ఉన్న; దేశంబులును = దేశములను; జయించి - జయించి = నెగ్గి; పుష్కలధనప్రదానపూర్వికలగు - పుష్కల = పుష్కలమైన / సమృద్ధమైన; ధన = ధనము; ప్రదాన = ముఖ్యముగ; పూర్వికలు = ముందుండునది; అగు = అయినట్టి; సపర్యలనభ్యర్చితుండై - సపర్యలన్ = సేవలచే; అభ్యర్చితుండు = చక్కగ పూజింపబడినవాడు; ఐ = అయ్యి; తత్తద్దేశవాసులిచ్చినకానుకలుగైకొనుచు - తత్తత్ = ఆయా; దేశ = దేశములందు; వాసులు = వసించు వారు; ఇచ్చిన = ఇచ్చినటువంటి; కానుకలు = కానుకలు; కైకొనుచు = చేకొనుచూ; మంగళపాఠకసంఘాతజేగీయమాన - మంగళ = మంగళ కరమైన; పాఠక = చదువరుల {పాఠకులు – పద్యములు చదువు వారు }; సంఘాత = సంఘములచేత; జేగీయమాన = కొనియాడబడుచున్న; పూర్వరాజవృత్తాంతంబులాకర్ణించుచుఁబాఠకపఠిత - పూర్వ = పూర్వకాలపు; రాజ = రాజుల; వృత్తాంతంబులు = చారిత్రములు; ఆకర్ణించుచున్ = వినుచూ; పాఠక = చదువరులుచేత {పాఠకులు – పద్యములు చదువు వారు}; పఠిత = చదవబడిన; పద్యంబులవలనంబాండవులకు - పద్యంబుల = పద్యముల; వలనన్ = వలన; పాండవుల = పాండవుల

{పాండవులు - పాండురాజుపుత్రులు}; కున్ = కి; భక్తవత్సలుండై - భక్త = భక్తులయందు; వత్సలుండు = వాత్సల్యము కలవాడు; ఐ = అయ్యి; పుండరీకాక్షుండాచరించిన సారథ్య సఖ్య సాచివ్య - పుండరీకాక్షుండు = కృష్ణుడు {పుండరీకాక్షుడు - పుండరీకముల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; ఆచరించిన = చేసిన; సారథ్య = రథము నడపుటలు; సఖ్య = స్నేహములు; సాచివ్య = మంత్రిత్వములు; సభాపతిత్వ - సభాపతిత్వ = సభాపతిగా ఉండుటలు; వీరాసనత్వ = వీరాసనమున ఉండుటలు; దూతభావాదికర్మంబులునశ్వత్థామాస్త్ర - దూతభావ = దూతగా చేయుటలు ; ఆది = మొదలగు; కర్మంబులున్ = పనులును; అశ్వత్థామ = అశ్వత్థామ యొక్క; అస్త్ర = అస్త్రముల; తేజంబువలనఁదన్నురక్షించుటయు - తేజంబు = అగ్ని; వలనన్ = వలన; తన్ను = తనను; రక్షించుటయున్ = కాపాడుటయును; యాదవపాండవులందలి - యాదవ = యాదవులు {యాదవ వంశస్థులగు వారు - యాదవులు}; పాండవులు = పాండవులు {పాండురాజు పుత్రులు - పాండవులు }; అందలి = మధ్యనున్న; స్నేహానుబంధంబును - స్నేహ = స్నేహమును; అనుబంధంబునున్ = అనుబంధమును; వారలకుఁగలిగిన - వారలు = వారల; కున్ = కు; కలిగిన = సంభవించిన; భగవద్భక్తివిశేషంబును - భగవత్ = భగవంతుని యందలి; భక్తి = భక్తియొక్క; విశేషంబును = ప్రత్యేకతలును; విని - విని = విని; విశ్వంభరుని = కృష్ణుని {విశ్వంభరుడు - విశ్వమును భరించువాడు, విష్ణువు}; భక్తవాత్సల్యంబునకునాశ్చర్యంబునొందుచు - భక్త = భక్తులయెడ కల ; వాత్సల్యంబు = వాత్సల్యము; కున్ = కు; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యమును; ఒందుచు = పొందుచు; వందిబృందంబులకున్మహార్ఘంబులగు - వంది = వంశస్తోత్రము చేయు వారి {వంది - వంశమును స్తోత్రము చేయువాడు}; బృందంబులు = బృందములు; కున్ = కు; మహా = గొప్ప; అర్ఘంబులు = వెలగలవి; అగు = అయిన; హారాంబరాభరణాది - హార = హారములు; అంబర = వస్త్రములు; ఆభరణ = అలంకారములు; ఆది = మొదలగు; సందోహంబులనొసంగుచుఁబద్మనాభపాదపద్మభజనపరతంత్రపవిత్రమానసుండై - సందోహంబులన్ = సమూహములను; ఒసంగుచున్ = ఇచ్చుచున్; పద్మనాభ = కృష్ణుని {పద్మనాభుడు - పద్మము నాభి యందు కలవాడు, హరి}; పాద = పాదములు అను; పద్మ = పద్మముల ఎడల; భజన = భక్తియందు; పరతంత్ర = పరాధీనమైన; పవిత్ర = పవిత్ర; మానసుండు = మనసు కలవాడు; ఐ = అయ్యి; యుండెనయ్యెడ - ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; ఎడ = సమయమున; వృషభరూపంబుననేకపాదంబున - వృషభ = ఎద్దు; రూపంబునన్ = రూపములో; ఏక = ఒకే; పాదంబున = పాదముతో; సంచరించు - సంచరించు = తిరుగుతున్న; ధర్మదేవుండుదన - ధర్మదేవుండు = ధర్మదేవుడు; తన = తనకు; సమీపంబున - సమీపంబునన్ = దగ్గరలో; లేఁగలేని = లేవలేని; లేఁగటికుఱ్ఱి - లేఁగటి = కొత్తగా ఈనిన; కుఱ్ఱి = ఆవు; చందంబున - చందంబునన్ = వలె; హతప్రభయై - హత = దెబ్బతిన్న; ప్రభ = తేజస్సుకలది; ఐ = అయ్యి; నేత్రంబుల - నేత్రంబులన్ = కన్నులవెంట; సలిలంబులు = కన్నీరు; గురియుచు - కురియుచున్ = కార్చుచు; గోరూపయైయున్న - గో = గోవు; రూప = రూపములో ఉన్నది; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; ధాత్రికిట్లనియె - ధాత్రి = భూదేవి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-397-మ. | నయనాంభఃకణజాలమేలవిడువన్ - నయన = కన్నులనుండి; అంభః = నీటి; కణ = కణముల; జాలము = సమూహము; ఏల = ఎందులకు; విడువన్ = విడువగా; నాతల్లి - నాతల్లి = నాతల్లి; నీమేను - నీ = నీయొక్క; మేను = శరీరము; సామయమై - స = కూడిన; ఆమయము = రోగములుకలది; ఐ = అయ్యి; యున్నది -

ఉన్నది = ఉన్నది; మోము = ముఖము; వాడినది = వాడిపోయినది; నీమన్నించుచుట్టాలకున్ - నీ = నిన్ను; మన్నించు = గౌరవించు; చుట్టాల = బంధువుల; కున్ = కును; భయదుఃఖంబులుసెందువొందవుగదా - భయ = భయములును; దుఃఖంబులున్ = దుఃఖములును; ఎందు = ఎక్కడను; ఒందవున్ = పొందకుండును; కదా = కదా; బంధించి - బంధించి = బంధించి; శూద్రుల్ - శూద్రుల్ = శూద్రులు; పదత్రయహీనన్ - పద = పాదములు; త్రయ = మూడు; హీనన్ = నష్టపోయిన; ననుఁబట్టవత్తురనియో - ననున్ = నన్ను; పట్టన్ = పట్టుటకు; వత్తురు = వచ్చెదరు; అనియో = అనియా ఏమి; తాపంబు - తాపంబు = వేదన; నీకేటికిన్ - నీకు = నీకు; ఏటి = ఎందుల; కిన్ = కు.

1-398-సీ. | మఖములులేమినమర్త్యులకిటమీఁద - మఖములు = యజ్ఞములు; లేమిన్ = లేకపోవుట వలన; అమర్త్యుల = దేవతల; కిన్ = కి; ఇట = ఇక; మీఁదన్ = పైన; మఖభాగములు - మఖభాగములు = హవిర్భాగములు; లేక - లేక = లేక; మానుననియొ - మానున్ = పోవుననియు; అనియొ = అనియేమో; రమణులు - రమణులు = భర్తలు; రమణుల - రమణులన్ = భార్యలను; రక్షింపరనియొ - రక్షింపరు = కాపాడరు; అనియొ = అనియేమో; పుత్రులఁదల్లిదండ్రులు - పుత్రులన్ = కొడుకులను; తల్లిదండ్రులు = తల్లిదండ్రులు; ప్రోవరనియొ - ప్రోవరు = పోషింపరు; అనియొ = అనియేమో; భారతిగుజనులఁబ్రాపించుననియొ - భారతి = సరస్వతి; కుజనులన్ = చెడ్డవారిని; ప్రాపించున్ = పొందును; అనియొ = అనియేమో; సద్విప్రులు - సత్ = మంచి; విప్రులు = బ్రాహ్మణులు; నృపులసేవింతురనియొ - నృపులన్ = రాజులని {నృపులు - నరులను పాలించువారు , రాజులు}; సేవింతురు = కొలచెదరు; అనియొ = అనియేమో; కులిశహస్తుఁడు - కులిశహస్తుఁడు = ఇంద్రుడు {కులిశము హస్తమున కలవాడు - ఇంద్రుడు}; వానగురియింపకుండఁగఁబ్రజలు - వానన్ = వర్షమును; కురియింపక = కురియింపక; ఉండఁగన్ = ఉండటవలన – పోవుటవలన; ప్రజలు = జనులు; దుఃఖంబులఁబడుదురనియొ - దుఃఖంబులన్ = బాధలను; పడుదురు = పొందుదురు; అనియొ = అనియేమో;

1-398.1-ఆ. | హీనవంశజాతులేలెదరనియొ - హీన = తక్కువ; వంశ = వంశమందు; జాతులు = పుట్టినవారు; ఏలెదరు = పాలించెదరు; అనియొ = అనియేమో; రాజ్యములు - రాజ్యములు = రాజ్యములు; పాడిగలిగి - పాడి = నీతి నియమములు; కలిగి = కలిగి / సరిగ; జరుగవనియొ - జరుగవు = నడువవు; అనియొ = అనియేమో; మనుజులన్నపానమైథునశయనాసనాది - మనుజులు = మానవులు; అన్న = భుజించుట; పాన = పానము చేయుట; మైథున = మైథునము; శయన = శయనించుట; ఆసన = ఆసీనులగుట; ఆది = మొదలగు; కర్మసక్తులగుదురనియొ - కర్మ = కర్మలందు; సక్తులు = ఆసక్తి కలవారు; అగుదురు = అవుతారు; అనియొ = అనియేమో.

1-399-మ. | జననీ - జననీ = తల్లీ; నీభరమెల్ల - నీ = నీ యొక్క; భరము = భారము; ఎల్లన్ = అంతటను; డించుటకునై - డించుట = దింపుట; కున్ = కోసము; ఐ = అయ్యి; చక్రాయుధుండిన్ని - చక్రాయుధుండు = కృష్ణుడు; ఇన్ని = ఇన్ని; హాయనముల్ దాను - హాయనముల్ = సంవత్సరములు; తాను = తాను; నరాకృతిన్ - నర = నరుని; ఆకృతిన్ = రూపమున; మెలఁగి - మెలఁగి = వర్తించగ; నిత్యానందముంజేసి - నిత్య = నిత్యమైన; ఆనందమున్ = సంతోషమును; చేసి = కలుగజేసి; పోయిన - పోయినన్ = పోవుటవలన; నేనింకననాథనైతిఁగుజనుండెవ్వాఁడు -

నేను = నేను; ఇంకన్ = ఇకపై; అనాథన్ = దిక్కులేని దానను; ఐతిన్ = అయితినని; కుజనుండు = చెడ్డమనిషి; ఎవ్వాఁడు = ఎవడు; శాసించునో = శాసించునో; పెనుదుఃఖంబులఁనేమి - పెను = పెద్ద; దుఃఖంబులన్ = బాధలు; ఏమి = ఏమి; పొందుననియో - పొందును = కలుగును; అనియో = అనియేమొ; భీతిల్లిచింతించుటల్ - భీతిల్లి = భయపడి; చింతించుటల్ = వగచుటలు.

1-400-క. | దెప్పరమగు - దెప్పరము = ఆపదలు కలిగించునది; అగు = అయినట్టి; కాలముచేనెప్పుడు - కాలము = కాలము; చేన్ = వలన; ఎప్పుడున్ = ఎప్పుడును; దేవతలకెల్లనిష్టంబగు - దేవతలు = దేవతలు; కున్ = కు; ఎల్ల = అందరకు; ఇష్టంబు = ఇష్టము; అగు = అయినట్టి; నీ = నీ యొక్క; యొప్పిదముఁగృష్ణుఁడరిగినఁదప్పెఁగదా - ఒప్పిదమున్ = చక్కదనము; కృష్ణుఁడు = కృష్ణుఁడు; అరిగినన్ = వెళ్ళిన తరువాత; తప్పెన్ = తప్పెను; కదా = కదా; తల్లి - తల్లి = తల్లీ; నీవు - నీవు = నీవు; తల్లడపడఁగన్ - తల్లడ = తల్లడిల్లు; పడఁగన్ = పడునట్లు.

1-401-వ. । అనిన - అనిన = అని పలుకగా; భూదేవి - భూదేవి = భూదేవి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

1-402-క. । ఈ - ఈ = ఈ; లోకమునఁబూర్వము - లోకమునన్ = లోకములో; పూర్వము = ఇదివరకు; నాలుగు - నాలుగు = నాలుగు; పాదముల - పాదములన్ = పాదములతో; నీవు - నీవు = నీవు; నడతువు - నడతువు = నడుచుచుండెదవు; నేఁడా - నేఁడు = ఇప్పుడు; ఆ = ఆ; శ్రీలలనేశుఁడు - శ్రీలలనేశుఁడు = కృష్ణుడు {శ్రీ లలనేశుడు - శ్రీకరమైన స్త్రీ రుక్మిణికి భర్త, కృష్ణుడు}; లేమినిగాలముచే - లేమినిన్ = లేకపోవుటచేత; కాలము = కానికాలము – కాలప్రభావము; చేన్ = చే; నీకునొంటికాలయ్యెఁగదే - నీకున్ = నీకు; ఒంటి = ఒకటే; కాలు = కాలు; అయ్యెన్ = ఆయిపోయింది; కదే = కదా ఏమి.

1-403-వ. । మఱియు - మఱియున్ = ఇంకను; సత్య - సత్య = సత్యము / నిజము; శౌచ - శౌచ = శౌచము / పరిశుభ్రత; దయా - దయ = దయ / జాలి; క్షాంతులునుద్యాగ - క్షాంతులును = క్షాంతులును / ఓర్పు; త్యాగ = త్యాగము / ఈవి; సంతోషార్జవంబులును - సంతోష = సంతోషము / అనందము; ఆర్జవంబులును = ఆర్జవములును – సూటియైన ప్రవర్తన; శమ - శమ = శమము / శాంతి; దమ - దమ = దమము – ఇంద్రియ నిగ్రహము; తపంబులును - తపంబులును = తపములును / తపస్సు; సమత్వంబును - సమత్వంబును = సమత్వమును {సమత్వము – కష్ట సుఖములెడ సమభావము}; పరాపరాధసహనంబును - పర = ఇతరుల; అపరాధ = తప్పుల ఎడ; సహనంబును = ఓర్పు; లాభంబుగలయెడనుదాశీనుండై - లాభంబు = లాభము; కల = ఉన్న; ఎడ = ఎడ; ఉదాశీనుండు = ఉదాశీనముగ ఉండు వాడు; ఐ = అయ్యి; యుండుటయును - ఉండుటయును = ఉండుటయును - ఉదాశీనము; శాస్త్రవిచారంబును - శాస్త్ర = శాస్త్రములను; విచారంబును = అభ్యసించుట - అధ్యయనము; జ్ఞాన - జ్ఞాన = జ్ఞానము; విరక్తులునునైశ్వర్య - విరక్తులును = విరక్తులును / వైరాగ్యము; ఐశ్వర్య = ఐశ్వర్యము – సంపద; శౌర్య - శౌర్య = శౌర్యము; ప్రభా - ప్రభ = ప్రభ – మెరుపు; దక్షత్వంబులును - దక్షత్వంబులును = దక్షత్వములును /సమర్థత; స్మృతియును - స్మృతియును = స్మృతియును / జ్ఞాపకము; స్వాతంత్ర్యంబునుగౌశల - స్వాతంత్ర్యంబును

= స్వతంత్రతయును – స్వచ్ఛందముగ కార్య నిర్వహణ; కౌశల = కౌశల్యము – కుశలత – నేర్పరితనము; కాంతి - కాంతి = కాంతి – ఒప్పిదము; ధైర్య - ధైర్య = ధైర్యము –సాహసము; మార్దవ - మార్దవ = మార్దవము – మృదుత్వము; ప్రతిభాతిశయ - ప్రతిభ = ప్రతిభ – అప్పటికప్పుడు వికసించెడు బుద్ధి; అతిశయ = అతిశయము – అధిక్యత; ప్రశ్రయ - ప్రశ్రయ = ప్రశ్రయము – అనునయము; శీలంబులును - శీలంబులును = శీలములును – మంచి నడవడిక; జ్ఞానేంద్రియ - జ్ఞాన = జ్ఞానమును ఇచ్చు {జ్ఞానేద్రియములు – కన్ను ముక్కు నోరు చెవులు చర్మము - 5}; ఇంద్రియ = ఇంద్రియముల; కర్మేంద్రియ - కర్మ = కర్మమునకైన {కర్మేంద్రియములు – పాయువు ఉపస్థ చేతులు కాళ్ళు నాలిక - 5}; ఇంద్రియ = ఇంద్రియముల; మనోబలంబులును - మనస్ = మనస్సు యొక్క; బలంబులును = బలములును; సౌభాగ్య - సౌభాగ్య = సౌభాగ్యము – అదృష్టము కలసివచ్చుట; గాంభీర్య - గాంభీర్య = గాంభీర్యము – లోతైన స్వభావము; స్థైర్యంబులును = స్థైర్యము – స్థిరత్వము; శ్రద్ధా - శ్రద్ధ = శ్రద్ధ – చేయుపని యందు లగ్నమగుట; కీర్తి - కీర్తి = కీర్తి – యశము; మానగర్వాభావంబులునునయెడి - మాన = మానము – చిత్తౌన్నత్యము – అభిమానము; గర్వ = గర్వము; అభావంబులును = లేకపోవుటలును / అణుకువ; అనియెడి = అనెడి; ముప్పది తొమ్మిది - ముప్పది తొమ్మిది = ముప్పైతొమ్మిది; గుణంబులునవియునుంగాక - గుణంబులు = గుణములు; అవియునుంగాక = అవేకాక; బ్రహ్మణ్యతా - బ్రహ్మణ్యత = బ్రహ్మణ్యత {బ్రహ్మణ్యత - వేదములను అనుసరించి జీవించుట}; శరణ్యతాది - శరణ్యత = శరణ్యత {శరణ్యత - శరణుజొచ్చుటకు తగి ఉండుట}; ఆది = మొదలగు; మహాగుణ - మహా = గొప్ప; గుణ = గుణముల; సమూహంబును - సమూహంబును = సముదాయమును; శ్రీకృష్ణదేవుని - శ్రీకృష్ణదేవుని = శ్రీకృష్ణుని; యందు - అందున్ = ఎడల; వర్తిల్లుంగావున - వర్తిల్లున్ = ప్రవర్తిల్లును; కావునన్ = అందుచేత.

1-404-క. | గణనాతీతములగు - గణన = లెక్కించుటకు / ఎంచుటకు; అతీతములు = మిక్కిలినవి / వీలుకానివి; అగు = అయినట్టి; సద్గుణములుగల - సత్ = మంచి; గుణములు = లక్షణములు; కల = కలిగిన; చక్రిసనిన - చక్రి = కృష్ణుడు {చక్రి - చక్రాయుధుడు, కృష్ణుడు}; సనినన్ = చనిన తరువాత; ఘోరకలిప్రేరణమునఁబాపసమూహవ్రణయుతులగు - ఘోర = భయంకరమైన; కలి = కలిచేత; ప్రేరణమునన్ = ప్రేరేపించుట వలన; పాప = పాపముల; సమూహ = సమూహములు అను; వ్రణ = కురుపు; యుతులు = కలిగినవారు; అగు = అయినట్టి; జనులఁజూచి - జనులన్ = ప్రజలను; చూచి = చూసి; వగచెదఁదండ్రీ - వగచెదన్ = చింతించెదను; తండ్రీ = తండ్రీ.

1-405-క. | దేవతలకు - దేవతలు = దేవతలు; కున్ = కు; ఋషులకుఁబిత్నదేవతలకు - ఋషులు = ఋషులు; కున్ = కును; పిత్నదేవతలు = వంశపురుషులు; కున్ = కు; నాకు - నాకు = నాకు; ధీరులకును - ధీరులు = ధైర్యము కలవారల; కున్ = కును; నానావర్ణాశ్రమములకును - నానా = అన్ని; వర్ణ = వర్ణములకు {చాతుర్వర్ణములు– బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర}; ఆశ్రమముల = ఆశ్రమముల {చాతురాశ్రమములు – బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాస.}; కును = కును; గోవులకును - గోవుల = ఆవుల; కును = కును; బాధ = బాధ; యనుచుఁగుందెదననఘా - అనుచున్ = అనుచు; కుందెదన్ = దుఃఖపడెదను; అనఘా = పాపములేనివాడా.

1-406-సీ. | **బ్రహ్మాదులెవ్వని** - బ్రహ్మ = బ్రహ్మ; ఆదులు = మొదలగువారు; ఎవ్వని = ఎవనియొక్క; **భద్రకటాక్షవీక్షణము** - భద్ర = క్షేమకరమైన; కటాక్ష = దయతోకూడిన / కడ+అక్ష /కడకంటి; వీక్షణమున్ = చూపు; **వాంఛింతురు** - వాంఛింతురు = కోరుదురు; **సత్తపములఁగమలాలయము** - సత్ = మంచి; తపములన్ = తపస్సులతో; కమలాలయము = సరస్సునందు {కమలాలయము - కమలములకు స్థానము, సరస్సు}; **మాని** - మాని = ఉండుటమాని / వదలి; **కమల** - కమల = లక్ష్మి; **యెవ్వని** - ఎవ్వని = ఎవనియొక్క; **పాదకమలంబుసేవించుఁగౌతుకమునఁబరమయోగీంద్రులు** - పాద = పాదములు అను; కమలంబున్ = కమలమును; సేవించున్ = పూజించును; కౌతుకమునన్ = కుతూహలముతో; పరమ = గొప్ప; యోగ = యోగులలో; ఇంద్రులు = ఇంద్రులు; **భవ్యచిత్తములందు** - భవ్య = శుభమైన; చిత్తములు = మనస్సు; అందున్ = అందు; **నిలుపుదురెవ్వని** - నిలుపుదురు = స్థిర పరచుకొందురు; ఎవ్వని = ఎవని; **నియతితోడ** - నియతి = నియములు; తోడన్ = తో; **వేదంబులెవ్వని** - వేదంబులు = వేదములు; ఎవ్వని = ఎవని; **విమలచారిత్రముల్** - విమల = నిర్మలమైన; చారిత్రముల్ = వృత్తాంతములు; **వినుతింపఁగా** - వినుతింపఁగాన్ = కీర్తించ; **లేక** - లేక = లేక; **వెగడువడియెనట్టి** - వెగడు = తల్లడిల్లు; పడియెన్ = పడినవి;

1-406.1-ఆ. | **వాసుదేవునబ్జ** - అట్టి = అటువంటి; వాసుదేవు = కృష్ణుని; అబ్జ = పద్మము వంటి; **వజ్రాంకుశ** - వజ్ర = వజ్రము వంటి; అంకుశ = అంకుశము వంటి; **చక్ర** - చక్ర = చక్రము వంటి; **మీన** - మీన = చేప వంటి; **శంఖ** - శంఖ = శంఖము వంటి; **చాప** - చాప = విల్లు వంటి; కేతు = జండా వంటి; **చిహ్నితంబులైన** - చిహ్నితంబులు = గుర్తులు ఉన్నట్టివి; ఐన = అయినట్టి; **శ్రీచరణములింక** - శ్రీ = పవిత్రమైన; చరణములు = పాదములు; ఇంకన్ = ఇక మీదట; **సోఁకవనుచు** - సోఁకవు = తగలవు; అనుచున్ = అనుకొనుచు; **వగపు** - వగపు = విచారము; **సోఁకెనయ్య** - సోఁకెన్ = పుట్టెను; అయ్య = నాయనా.

1-407-క. | **హరిపాదంబులు** - హరి = హరి యొక్క; పాదంబులున్ = పాదములు; సోఁకెడి = తగలేటటువంటి; **సిరికతముననఖిలభువనసేవ్యత్వముతో** - సిరి = భాగ్యము; కతమునన్ = వలన; అఖిల = సమస్త; భువన = భువనముల; సేవ్యత్వము = సేవింపబడుట; తోన్ = తో; **స్థిరనైతినిన్నిదినములు** - స్థిరను = స్థిరముగ/ స్థిమితముగ ఉన్నదానను; ఐతిన్ = అయ్యితిని; ఇన్ని = ఇన్ని; దినములు = రోజులు; **హరి** - హరి = హరి; **నాగర్వంబు** - నా = నా; గర్వంబున్ = మదమును; **మాన్చి** - మాన్చి = పోగొట్టి; **యరిగె** - అరిగెన్ = చనెను; మహాత్మా = గొప్ప ఆత్మ కలవాడా.

1-408-క. | **లీలాకారముదాల్చెను** - లీలాకారమున్ = లీలాకారము {లీలాకారము - క్రీడకై ధరించిన రూపమును – నిజము కాని రూపమును }; తాల్చెను = ధరించెను; **శ్రీలలనేశుండు** - శ్రీలలనఈశుఁడు = కృష్ణుడు {శ్రీ లలనే శుడు - శ్రీకరమైన స్త్రీ రుక్మిణికి భర్త , కృష్ణుడు}; **ఖలుల** - ఖలులన్ = దుష్టులను; **శిక్షించి** - శిక్షించి = శిక్షించి; **భవోన్మూలనముసేయుకొఱకును** - భవ = సంసార బంధనములు ; ఉన్మూలనమున్ = తొలగించుట; చేయు = చేయుట; కొఱకును = కోసము; **నాలుగు** - నాలుగు = నాలుగు (4); **పాదముల** - పాదములన్ = కాళ్ళతో; **నిన్ను** - నిన్ను = నిన్ను; **నడిపించుటకున్** - నడిపించుట = నడపించుట; కున్ = కు.

1-409-ఉ. | **ఆ** - ఆ = ఆ; **మధురోక్తులా** - మధుర = తీయని; ఉక్తులున్ = మాటలు; ఆ = ఆ; **నయములా** - నయములున్ = లాలనలు; ఆ = ఆ; **దరహాసములా** - దరహాసములున్ = చిరునవ్వులు; ఆ = ఆ; **దయారసంబా** - దయ = దయతో కూడిన; రసంబున్ = రసము / రసభావము; ఆ = ఆ; **మురిపంబులా** - మురిపంబులున్ = మురిపించుటలు / కులుకులు; ఆ = ఆ; **తగవులా** - తగవులున్ = చిలిపి తగవులు; ఆ = ఆ; **గమనక్రియలా** - గమన = నడచే; క్రియలున్ = విధానములు; ఆ = ఆ; **మనోహరప్రేమకరావలోకనము** - మనస్ = మనసును; హర = చూరగొను; ప్రేమ = ప్రేమ; కర = పుట్టించునట్టి; అవలోకనములు = చూపు; **ప్రీతిఁగనుంగొనలేమి** - ప్రీతిన్ = ఇష్టముతో; కనుంగొన = చూచుకొనుటలు; లేమిన్ = లేకపోవుటను; **మాధవుంగామినులేల** - మాధవున్ = కృష్ణుని; కామినులు = స్త్రీలు {కామిని - కామము కలామె, స్త్రీ}; ఏల = ఏమి; **నిర్దళితకర్ములు** - నిర్దళిత = తెంచుకొన్న; కర్ములు = కర్మములు కలవారు; **యోగులుఁబాయనేర్తురే** - యోగులున్ = యోగలైన; పాయన్ = సహించుటను; నేర్తురే = ఓపకలరా.

1-410-క. | **మెల్లన** - మెల్లన = మెల్లగా; **నాపై** - నా = నా; పై = పైన; **యాదవవల్లభుఁడడుగిడఁగ** - యాదవవల్లభుఁడు = కృష్ణుడు {యాదవవల్లభుఁడు -యాదవులకు ప్రియమైనవాడు, కృష్ణుడు}; అడుగు = అడుగు; ఇడఁగన్ = పెట్టగా; **మోహవశనై** - మోహ = మోహమునకు; వశను = లొంగినదానను; ఐ = అయ్యి; **నేరంజిల్లగ** - నేన్ = నేను; రంజిల్లగ = అనురాగముప్పతిల్లగా; **రోమాంచము** - రోమాంచము = గగుర్పాటు; **క్రియ** - క్రియన్ = వలె; **మొల్లములై** - మొల్లములు = అధికములు; ఐ = అయ్యి; **మొలచు** - మొలచు = అంకురించు; **సస్యములు** - సస్యములు = ధాన్యపుగింజలు; మార్గములన్ = దారులమ్మట.

1-411-వ. | **అని** - అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **పూర్వవాహినియైన** - పూర్వ = పూర్వము – తూర్పు దిక్కునకు; వాహిని = ప్రవహించునది; ఐన = అయినట్టి; **సరస్వతీతీరంబున** - సరస్వతీ = సరస్వతీ నదీ; తీరంబున = గట్టున; **ధర్మదేవుండును** - ధర్మదేవుండును = ధర్మదేవతయును; **భూమియు** - భూమియు = భూదేవియును; **వృషధేనురూపంబుల** - వృష = ఆవు; ధేను = ఎద్దు; రూపంబులన్ = రూపములతో; **భాషింప** - భాషింపన్ = మాట్లాడగ; రాజర్షి = రాజర్షి {రాజర్షి - వైదిక సంప్రదాయి అగు రాజు }; **యైన** - ఐన = అయినట్టి; **పరీక్షిద్భూవరుండు** - పరీక్షిత = పరీక్షిత్తు; భూవరుండు = మహారాజు {భూవరుడు - భూమికి వరుడు, మహారాజు}; **డగ్గఱియెనా** - డగ్గఱియెన్ = దగ్గరయ్యెను; ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునకు.

1-412-శా. | **కైలాసాచలసన్నిభంబగు** - కైలాస = కైలాసు; అచల = పర్వతమునకు; సన్నిభంబు = సమానము; అగు = అయినట్టి; **మహాగంభీరగోరాజముంగాలక్రోధుఁడు** - మహా = గొప్ప / చాలా; గంభీర = గంభీరమైన / పెద్దదైన; గో = ఎద్దులలో; రాజమున్ = శ్రేష్ఠమైనదానిని; కాల = మిక్కిలి, యమ; క్రోధుఁడు = క్రోధము కలవాడు, కోపిష్టి; **దండహస్తుఁడు** - దండ = దుడ్డుకర్రను; హస్తుఁడు = చేత పట్టుకున్న వాడు; **నృపాకారుండు** - నృప = రాజు యొక్క; ఆకారుండు = ఆకారమున ఉన్నవాడు; **క్రూరుండు** - క్రూరుండు = క్రూరుడు; **జంఘాలుండొక్కఁడు** - జంఘాలుండు = పిక్క కలవాడు / వడిగ నడచువాడు; ఒక్కఁడు = ఒకడు; **శూద్రుఁడాసురగతింగారుణ్యనిర్ముక్తుఁడై** - శూద్రుఁడు = శూద్రుడు; ఆసుర = అసురుని; గతిన్ = వలె; కారుణ్య = దయను; నిర్ముక్తుఁడు = విడిచినవాడు; ఐ = అయ్యి; **నేలంగూలంగఁదన్నెఁబంచితలఁగా** - నేలన్ = నేలమీద; కూలంగన్ = కూలిపోవునట్లు; తన్నెన్ = తన్నెను;

పంచితలఁగాన్ = మూత్రము జారగ {పంచితలము – గోమూత్రము}; నిర్ఘాతపాదాహతిన్ - నిర్ఘాత = పిడుగుపాటు వంటి; పాద = పాదముల – కాలి; హతిన్ = ఘాతముతో / తన్నుతో.

1-413-వ. | మఱియును - మఱియును = ఇంకను.

1-414-శా. | ఆలోలాంగకనశ్రుతోయకణజాలాక్షిన్ - ఆలోల = వణుకుతున్న; అంగకన్ = అవయవములు కలది; అశ్రు = కన్నీటి; తోయ = నీటి; కణ = బిందువులు; జాల = జాలువారుతున్న / చిమ్ముతున్న; అక్షిన్ = కన్నులు కలది; మహాంభారవన్ - మహా = పెద్దగా; అంభా = అంభా అనుచు; రవన్ = అరచినది; బాలారూఢతృణావళీకబళలోభవ్యాప్తజిహ్వాగ్రనాందోళస్వాంతనజీవవత్సనుదయద్దుఃఖాన్వితన్ - బాల = కొత్తగ; ఆరూఢ = మొలకెత్తిన; తృణ = గడ్డి; వళీ = మడత పెట్టిన; కబళ = కడిపై / ముద్దపై; లోభ = ఆపేక్ష వలన; వ్యాప్త = చాచిన; జిహ్వా = నాలుక; అగ్రన్ = చివర కలది; ఆందోళ = చలించిన / దుఃఖపడిన; స్వాంతన్ = మనసు కలదానిని; అజీవ = చనిపోయిన; వత్సన్ = దూడ కలదానిని; ఉదయ = పెల్లుబుకుచున్న; దుఃఖ = దుఃఖము; అన్వితన్ = కూడి ఉన్నదానిని; ఘర్మకీలాలాపూర్ణశరీరనామొదవునుల్లంఘించి - ఘర్మ = చెమట; కీలాలా = నీటితో; పూర్ణ = నిండిన; శరీరన్ = శరీరము కలది; ఆ = ఆ; మొదవున్ = పాడియావును; ఉల్లంఘించి = ఎగిరి దూకి; తన్నెన్ - తన్నెన్ = తన్నెను; వడిన్ = బలంగా.

1-415-వ. | ఇట్లాధేను - ఇట్లు = ఈ విధముగ; ఆ = ఆ; ధేను = ఆవు; వృషభంబుల - వృషభంబులన్ = ఎద్దులను; రెంటింగంటకుడై - రెంటిన్ = రెండింటిని; కంటకుడు = ముల్లు వంటివాడు – బాధపెడుతున్న వాడు; ఐ = అయ్యి; తన్నుచున్న - తన్నుచున్న = తన్నుచున్న; రాజలక్షణముద్రితుండయిన - రాజ = రాజు యొక్క; లక్షణ = లక్షణములు; ముద్రితుండు = గుర్తులు కలవాడు; అయిన = అయినట్టి; శూద్రునింజూచి - శూద్రునిన్ = శూద్రుని; చూచి = చూసి; సువర్ణ = బంగారు; పరికరస్యందనారూఢుండగు నభిమన్యు నందనుండు గోదండంబు - పరికర = ఉపకరణములు కల - మంచ కల; స్యందన = రథమును; ఆరూఢుండు = అదిరోహించినవాడు – ఎక్కినవాడు; అగున్ = అయినట్టి; అభిమన్యునందనుండు = పరీక్షిత్తు; కోదండంబు = విల్లు; సగుణంబుసేసి - సగుణంబు = అల్లెత్రాడు కట్టబడినదిగా {గుణము – అల్లెత్రాడు}; చేసి = చేసి; మేఘగంభీరరవంబులగు - మేఘ = మేఘముల యొక్క; గంభీర = గంభీరమైన; రవంబులు = ధ్వనులు కలవి; అగు = అయిన; వచనంబులనిట్లనియె - వచనంబులన్ = మాటలతో; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-416-శా. | నిన్నుంగొమ్ములఁజిమ్మెనో - నిన్నున్ = నిన్ను; కొమ్ములన్ = కొమ్ములతో; చిమ్మెనో = చిమ్మెనో {చిమ్ముట – కొమ్ములతో పొడిచి దూరముగ తోయుట}; కదిసెనో - కదిసెనో = సమీపించెనో / మీదికొచ్చెనో; నిర్భీతివై - నిర్భీతివి = భయము లేనివాడవు; ఐ = అయ్యి; గోవులందన్నంగారణమేమి - గోవులన్ = గోవులను – అవు ఎద్దులను; తన్నన్ = తన్నుటకు; కారణము = కారణము; ఏమి = ఏమిటి; మద్భుజసనాథక్షోణినేవేళలందున్నేరంబులుసేయరాదెఱుఁగవా - మత్ = నాయొక్క; భుజ = భుజముల; సనాథ = అండ కలిగిన; క్షోణిన్ = రాజ్యమునందు; ఏ = ఏ; వేళలు = సమయము; అందున్ = అందు; నేరంబులున్ =

అపరాధములను; సేయరాదు = చేయరాదు; ఎఱుఁగవా = తెలియవా; ధూర్తత్వమున్ - ధూర్తత్వమున్ = మోసముతో; భూమిభృత్సన్నాహంబునొనర్చెదవ్వఁడవు - భూమిభృత్ = రాజరికపు {భూమిభృత్ - భూమికిభర్త, రాజు}; సన్నాహంబున్ = ఆటోపములు / యత్నములు; ఒనర్చెదు = చేసెదవు; ఎవ్వఁడవు = ఎవరవు; నిన్ - నిన్ = నిన్ను; శాసించెదన్ - శాసించెదన్ = శిక్షించెదను; దుర్మతీ = దుర్బుద్ధి కలవాడా.

1-417-క. | గాండీవియుఁజక్రియు - గాండీవియున్ = అర్జునుడును {గాండీవి - గాండీవము కలవాడు / అర్జునుడు}; చక్రియు = కృష్ణుడును; భూమండలిఁబెడఁబాసి - భూమండలిన్ = భూలోకమును; ఎడఁబాసి = వదిలివేసి; చనిన - చనినన్ = చనగా / వెళ్ళిపోగా; మదమత్తుఁడవై - మద = మదముతో; మత్తుఁడవు = మత్తెక్కినవాడవు; ఐ = అయ్యి; దండింపఁదగనివారల - దండింపన్ = దండించుటకు / శిక్షించుటకు; తగని = యుక్తము కాని; వారలన్ = వారిని; దండించెదు - దండించెదు = దండించెదవు / శిక్షించెదవు; నీవ - నీవ = నీవె; తగుదు - తగుదు = తగినవాడవు; దండనమునకున్ - దండనమున = దండింపబడుట / శిక్షింపబడుట; కున్ = కు.

1-418-వ. | అని - అని = అని; వృషభంబునుద్దేశించి - వృషభంబున్ = ఎద్దును; ఉద్దేశించి = గురించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-419-మ. | కురుధాత్రీశ్వరబాహువప్రయుగళీగుప్తక్షమామండలింబరికింపన్ - కురు = కురువంశపు; ధాత్రీశ్వర = రాజు యొక్క {ధాత్రీశ్వరుడు - ధాత్రికి ఈశ్వరుని, రాజు}; బాహు = చేతులనే; వప్ర = కోటల; యుగళీ = జంటచేత; గుప్త = రక్షింపబడు; క్షమా = రాజ్యము లోని; మండలిన్ = ప్రదేశము నందు – రాజ్యములో; పరికింపన్ = చూడగా; భవదీయనేత్రజనితాంభశ్శ్రేణిఁదక్కన్ - భవదీయ = నీయొక్క; నేత్ర = కన్నులో; జనిత = జనించిన / పుట్టిన; అంభ = నీటి; శ్రేణిన్ = జాలువారుటను; తక్కన్ = తప్పించి; జనుల్ దొరఁగంజేయరధర్మసంజనిత - జనుల్ = ప్రజలు; తొరఁగన్ = స్రవించునట్లు; చేయరు = చేయరు; అధర్మ = అధర్మముగ; సంజనిత = జనించిన – పుట్టిన; జంతుశ్రేణిబాష్పంబులన్ - జంతు = జంతువుల; శ్రేణి = సమూహముల; బాష్పంబులన్ = కన్నీటిని; గురుశక్తిన్ - గురు = గొప్ప; శక్తిన్ = బలముతో / సామర్థ్యముతో; విదళింతుఁజూడుమితనిన్ - విదళింతున్ = ఖండించివేసేదను; చూడుము = చూడుము; ఇతనిన్ = వీనిని; గోమూర్తిదేవోత్తమా - గో = ఆవు; మూర్తి = రూపమున ఉన్న; దేవ = దేవతలలో; ఉత్తమా = ఉత్తమా.

1-420-క. | జాలిఁబడనేల - జాలిన్ = విచారములో; పడన్ = పడుట; ఏల = ఎందులకు; నాశరజాలంబుల - నా = నాయొక్క; శర = బాణముల; జాలంబుల = సమూహములకి; పాలుసేసి - పాలు = వశము; చేసి = చేసి; చంపెద - చంపెద = సంహరించెద; వీనిన్ = వీనిని; భూలోకంబుననిపుడే - భూలోకంబునన్ = భూలోకములో; ఇపుడే = ఇప్పుడే; నాలుగు - నాలుగు = నాలుగు; పాదముల - పాదములన్ = కాళ్ళమీద; నిన్ను - నిన్ను = నిన్ను; నడిపింతుఁజుమీ - నడిపింతున్ = నడిపించెదను; చుమీ = చూడుమీ.

1-421-ఉ. | **వాచవియైన** - వాచవి = నోటికి రుచి; ఐన = అయినట్టి; **గడ్డిఁదిని** - గడ్డిన్ = గడ్డిని; తిని = తిని; **వాహినులందు** - వాహినులు = నదులు కాలువలు; అందున్ = అందు; **జలంబుఁద్రావఁగా** - జలంబున్ = నీరు; త్రావఁగా = తాగుచుండగ; **నీచరణంబులెవ్వఁడిటు** - నీ = నీయొక్క; చరణంబులు = పాదములను; ఎవ్వఁడు = ఎవడు; ఇటు = ఈ విధముగ; **నిర్దళితంబుగఁజేసె** - నిర్దళితంబుగన్ = ఖండితముగ; చేసెన్ = చేసెను; **వాఁడుదా** - వాఁడు = వాడు; తాన్ = తాను; **ఖేచరుఁడైన** - ఖేచరుఁడు = ఆకాశమున తిరుగు వాడు; ఐన = అయినప్పటికిని; **వాని** - వాని = వానియొక్క; **మణికీలితభూషణయుక్త** - మణి = రత్నములు; కీలిత = చెక్కిన; భూషణ = అలంకారములతో; యుక్త = కూడిన; బాహువులన్ = చేతులను; **వేచని** - వే చని = శీఘ్రముగ; **త్రుంచివైతు** - త్రుంచి = ఖండించి; వైతున్ = వేయుదును; **వినువీథికినేగిన** - విను = ఆకాశ; వీథి = మార్గము; కిన్ = కు; ఏగినన్ = వెళ్ళిన; **నేలడాఁగినన్** - నేలన్ = నేలలో; డాఁగినన్ = దాగికొనినను.

1-422-వ. | **అని** - అని = అని; **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **గోరూప** - గో = ఆవు; రూప = రూపము ధరించినది; **యయిన** - అయిన = అయినట్టి; **భూదేవితోనిట్లనియె** - భూదేవి = భూదేవి; తోన్ = తో; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-423-చ. | **అగణితవైభవుండగు** - అగణిత = ఎంచుటకు వీలుకాని – లెక్కింపవీలుకాని; వైభవుండు = వైభవముకలవాడు; అగు = అయినట్టి; **మురాంతకుఁడక్కట** - మురాంతకుడు = కృష్ణుడు {మురాంతకుడు - ముర అను రాక్షసుని సంహరించిన వాడు, కృష్ణుడు}; అక్కట = అయ్యో; **పోయెనంచు** - పోయెన్ = చనెను; అంచున్ = అనుచును; **నెవ్వగలఁగృశించి** - ఏ = ఏ విధమైన; వగలన్ = శోకముతోను; కృశించి = కృశించిపోయి / చిక్కిపోయి; **నేత్రముల** - నేత్రముల = కన్నులలో; **వారిజకణంబులుదేకుమమ్మ** - వారిజ = నీటి; కణంబులున్ = బిందువులను; తేకుము = తీసుకురాకుము; అమ్మ = తల్లీ; **లో** - లోన్ = లోలోపల; **బెగడకుమమ్మ** - బెగడకుము = భయపడకు – బెంగపడకు; అమ్మ = తల్లీ; **మద్విశిఖబృందములన్** - మత్ = నాయొక్క; విశిఖ = బాణముల; బృందములన్ = సమూహములచేత; **వృషలున్** - వృషలున్ = పాపాత్ముని; **వధింతు** - వధింతున్ = సంహరించుదును; **నా** - నా = నాయొక్క; **మగఁటిమిఁజూడవమ్మ** - మగఁటిమిన్ = మగతనమును / శౌర్యమును; చూడవమ్మ = చూడుముతల్లీ; **వెఱ** - వెఱ = భయపడుట; **మానఁగదమ్మ** - మానన్ = మానవలసినది; కద = కదా; అమ్మ = తల్లీ; **శుభప్రదాయినీ** - శుభ = శుభములను; ప్రదాయినీ = ఇచ్చేదానా.

1-424-క. | **సాధువులగు** - సాధువులు = అహింసా మార్గలము; అగు = అయినట్టి; **జంతువులకు** - జంతువుల = ప్రాణుల; కున్ = కు; **బాధలుగావించు** - బాధలున్ = బాధలు; కావించు = కలుగజేయు / పెట్టు; **ఖలుల** - ఖలుల = దుష్టులను; **భంజింపని** - భంజింపని = భంజకము చేయని / ఖండించని; **రాజాధమునాయుస్స్వర్గశ్రీధనములు** - రాజ = రాజులలో; అధముని = అధముని / నీచుని; ఆయుస్ = ఆయుష్షు; స్వర్గ = స్వర్గసుఖములు; శ్రీ = సిరి / శోభ; ధనములు = విత్తములు; **వీటిఁబోవు** - వీటిఁబోవున్ = వ్యర్థమగుట; **సిద్ధము** - సిద్ధము = సిద్ధించును / తప్పదు; తల్లీ = తల్లీ.

1-425-క. | దుష్టజననిగ్రహంబును - దుష్ట = దుష్టులైన – చెడ్డవారైన; జన = ప్రజలను; నిగ్రహంబును = అదుపులోపెట్టుటయు – శిక్షించుటయు; శిష్టజనానుగ్రహంబుఁజేయఁగ - శిష్ట = శిష్టులైన – మంచివారైన; జన = ప్రజలను; అనుగ్రహంబున్ = పాలించుటయు / రక్షించుటయు; చేయఁగన్ = చేయుటకు; నృపులన్ = రాజుని {నృపుడు - నరపతి, రాజు}; స్రష్ట - స్రష్ట = బ్రహ్మదేవుడు {స్రష్ట - సృష్టించువాడు , బ్రహ్మ}; విధించెఁబురాణద్రష్టలుసెప్పుదురు - విధించెన్ = నియమించెనని; పురాణ = పురాణములను; ద్రష్టలున్ = దర్శించినవారు; సెప్పుదురు = చెప్పుదురు; పరమధర్మము - పరమ = అతిముఖ్యమైన; ధర్మము = ధర్మము / విధి; సాధ్వీ = సాధు శీలము కలదానా.

1-426-వ. | అనిన - అనిన = అనగా; ధర్మనందనపౌత్రునకు - ధర్మనందనపౌత్రున = పరీక్షిత్తు {ధర్మనందనపౌత్రుడు - యమధర్మరాజు పుత్రుని మనుమడు, పరీక్షిన్మహారాజు}; కున్ = కి; వృషభమూర్తినున్న - వృషభ = ఎద్దుయొక్క; మూర్తిన్ = రూపమున; ఉన్న = ఉన్నటువంటి; ధర్మదేవుండిట్లనియె - ధర్మదేవుండు = ధర్మదేవత; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

1-427-ఉ. | క్రూరులఁజంపి - క్రూరులన్ = క్రూరులను; చంపి = సంహరించి; సాధువులకున్ - సాధువుల = మంచివారి; కున్ = కి; విజయంబొనరించునట్టి - విజయంబున్ = జయమును; ఒనరించునట్టి = కలుగ చేయునట్టి; యా - ఆ = ఆ; పౌరవవంశజాతుఁడవు - పౌరవ = పురువు యొక్క; వంశ = వంశమునందు; జాతుఁడవు = జన్మించినవాడవు; భాగ్యసమేతుఁడవౌదు - భాగ్యసమేతుఁడవు = భాగ్యవంతుడవు; ఔదు = అయ్యి ఉన్నావు; తొల్లి - తొల్లి = పూర్వము; మీ = మీ; వారిటువంటివారగుట - వారు = వాళ్లు; ఇటువంటి = ఇటువంటి; వారు = వారు; అగుటన్ = అగుట వలన; వారిజనేత్రుఁడు - వారిజనేత్రుఁడు = కృష్ణుడు {వారిజనేత్రుఁడు - పద్మముల వంటి నేత్రములు ఉన్న వాడు, కృష్ణుడు}; మెచ్చి - మెచ్చి = మెచ్చుకొని; దౌత్యసంచారముసేసెఁగాదె - దౌత్య = దూతగా; సంచారమున్ = వ్యవహరించుట; సేసెన్ = చేసెను; కాదె = కాదా ఏమిటి; నృపసత్తమ - నృపసత్తమ = పరీక్షిన్మహారాజ {నృపసత్తమ - నరులను పాలించు వారిలో శ్రేష్టుడు – మహారాజ / పరీక్షిత్తు }; భక్తిలతానిబద్ధుఁడై - భక్తి = భక్తి అనే; లతా = లతలచే; నిబద్ధుఁడు = చక్కగా బంధింప బడువాడు; ఐ = అయ్యి.

1-428-వ. | నరేంద్రా - నరేంద్ర = రాజా {నరేంద్రుడు - నరులకు ఇంద్రుడు / రాజు}; యేము - ఏము = మేము; ప్రాణులకు - ప్రాణులు = జీవులు; దుఃఖహేతువులముగాము - కున్ = కు; దుఃఖ = దుఃఖము కలుగుటకు; హేతువులము = కారణభూతులము; కాము = కాము; మావలన - మా = మా; వలనన్ = వలన; దుఃఖంబునొందెడు - దుఃఖంబు = బాధను; ఒందెడు = పొందెడు; పురుషుండు - పురుషుండు = మానవుడు; లేడు - లేడు = లేడు; వాదివాక్య భేదంబుల - వాది = వాదించువారి; వాక్య = మాటల / వాదనలలో; భేదంబులన్ = వ్యత్యానుసారము / తేడానుబట్టి; యోగీశ్వరులు - యోగీశ్వరులు = యోగులలోశ్రేష్టులు; మోహితులై - మోహితులు = మోహింపబడినవారు – భ్రమలో పడినవారు; ఐ = అయ్యి; భేదంబునాచ్ఛాదించి - భేదంబున్ = భేద భావమును; ఆచ్ఛాదించి = ఆపాదించి {ఆచ్ఛాదించి - ఆపాదించి, లేనిది ఉన్నట్లు చెప్పు ఆరోపణ}; తమకునాత్మ - తమ = తమ; కున్ = కు; ఆత్మ = ఆత్మయే; సుఖదుఃఖంబులనిచ్చు - సుఖదుఃఖంబులన్ = సుఖదుఃఖంబులను; ఇచ్చు = ఇచ్చెడి; ప్రభువని - ప్రభువు = అధికారి {ప్రభువు - ప్రభుత్వము కలవాడు, అధికారి}; అని = అని; చెప్పుదురు - చెప్పుదురు = చెప్పదురు; దైవజ్ఞులు -

దైవజ్ఞులు = జ్యోతిష్కులు {దైవజ్ఞులు - గ్రహములను అధ్యయనము చేయువారు / జ్యోతిష్కులు }; **గ్రహదేవతాదులకుఁబ్రభుత్వంబు** - గ్రహదేవత = గ్రహ అధి దేవతలు ; ఆదులు = మొదలగు వాని; కున్ = కి; ప్రభుత్వంబున్ = అధికారమును; **సంపాదింతురు** - సంపాదింతురు = చూపుదురు; మీమాంసకులు = మీమాంసకులు {మీమాంసకులు - పూర్వ మీమాంస యను మార్గానువర్తులు}; **గర్మంబునకుంబ్రాభవంబుంబ్రకటింతురు** - కర్మంబు = కర్మలు; కున్ = కే; ప్రాభవంబున్ = ప్రభావము ఉన్నదని; ప్రకటింతురు = చెప్పుదురు; **లోకాయతికులు** - లోకాయతికులు = లోకాయతికులు {లోకాయతికులు - స్వభావమును అనుసరించి లోకములు ప్రాప్తించుననెడి వారు}; **స్వభావంబునకుఁబ్రభుత్వంబు** - స్వభావంబు = స్వభావము; కున్ = నకు; ప్రభుత్వంబు = అధికారము; **సంపాదింతురు** - సంపాదింతురు = చూపుదురు; **ఇందెవ్వరికిని** - ఇందు = ఇందులో; ఎవ్వరు = ఏ ఒక్కరు; కిన్ = కిను; **సుఖదుఃఖప్రదానంబుసేయ** - సుఖదుఃఖ = సుఖదుఃఖములను; ప్రదానంబున్ = ఇచ్చుటను; చేయు = చేయ; **విభుత్వంబు** - విభుత్వంబు = అధికారము; **లేదు** - లేదు = లేదు; **పరులవలన** - పరుల = ఇతరుల; వలనన్ = వలన; **దుఃఖంబు** - దుఃఖంబు = దుఃఖము; **వచ్చిననధర్మంబు** - వచ్చినన్ = వచ్చినట్లయినను; అధర్మంబు = అధర్మమును; **పరులుసేసిరని** - పరులు = ఇతరులు; సేసిరని = చేసిరని; **విచారింప** - విచారింపన్ = బాధపడుట; **వలదు** - వలదు = చేయ వద్దు; **తర్కింపను** - తర్కింపను = ఊహించుటకును; **నిర్దేశింపను** - నిర్దేశింపను = నిర్ణయించుటకును; **రాని** - రాని = సాధ్యముకాని; **పరమేశ్వరునివలన** - పరమేశ్వరుని = భగవంతుని; వలనన్ = వలన; **సర్వంబునగుచుండుననిన** - సర్వంబున్ = సర్వమున / సమస్తమును; అగుచున్ = అవుతూ; ఉండును = ఉండును; అనిన = అనగా; **ధర్మదేవునికి** - ధర్మదేవుడు = ధర్మదేవత; కిన్ = కి; **ధర్మనందనపౌత్రుండిట్లనియె** - ధర్మనందనపౌత్రుండు = పరీక్షిత్తు {ధర్మనందన పౌత్రుడు - యమధర్మరాజు పుత్రుని మనుమడు / పరీక్షిత్తు}; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-429-ఆ. | **ధర్మమూర్తివయ్య** - ధర్మ = ధర్మమము; మూర్తివి = మూర్తీభవించినవాడవు; అయ్య = తండ్రీ; **ధర్మజ్ఞ** - ధర్మ = ధర్మము యొక్క; జ్ఞ = జ్ఞానము కలవాడవు; **వృషరూప** - వృష = ఎద్దు యొక్క ; రూప = రూపమున ఉన్నవాడా; **పరమధర్మమీవుపలుకుత్రోవ** - పరమ = ఉత్తమమైన; ధర్మము = ధర్మము; ఈవు = నీవు; పలుకు = చెప్పు; త్రోవ = విధానము / విషయము; **పాపకర్ము** - పాప = పాపమును; కర్ము = చేయువాడు / పాపి; **చేయు** - చేయు = చేయు; **పాపంబు** - పాపంబున్ = పాపమును; **సూచింపఁబాపకర్ముఁడేఁగు** - సూచింపన్ = తెలియజేయగా; పాప = పాప; కర్ముడు = కర్మము చేయువాడు / పాపి; ఏఁగు = వెళ్ళు; **పథము** - పథము = లోకము; **వచ్చు** - వచ్చున్ = కలుగును.

1-430-వ. | **మఱియు** - మఱియున్ = ఇంకను; **దేవమాయవలన** - దేవ = దేవుని; మాయ = మాయ; వలనన్ = వలన; **భూతంబుల** - భూతంబుల = జీవుల యొక్క; **వాఙ్మానసంబులకు** - వాక్ = వాక్కునకు – బయటపడినదానికి; మానసంబుల = మనస్సుల – లోపల ఉన్నదాని; కున్ = కిని; **వధ్య** - వధ్య = వధింపబడు – దెబ్బ తిను; **ఘాతుక** - ఘాతుక = ఘాతముచేయు – దెబ్బ తీయు; **లక్షణంబగు** - లక్షణంబు = లక్షణము కలది; అగు = అయినట్టి; **వృత్తి** - వృత్తి = ప్రవర్తన; **సులభంబునందెలియరాదు** - సులభంబునన్ = సులభముగ;

తెలియరాదు = తెలిసికొనుటకు సాధ్యముకాదు; నీవు - నీవు = నీవు; ధర్మదేవతవు - ధర్మదేవతవు = ధర్మదేవతవు; కృతయుగంబునందపశ్శౌచదయాసత్యంబులను - కృతయుగంబునన్ = కృతయుగములో; తపస్ = తపస్సును; శౌచ = శౌచమును; దయ = దయయు; అసత్యంబులు = అసత్యమును; అను = అనే; నాలుగు - నాలుగు = నాలుగు (4); నీకుపాదంబులని - నీకు = నీకు; పాదంబులు = కాళ్ళు; అని = అని; చెప్పుదురు - చెప్పుదురు = అందురు; త్రేతాయుగంబునఁబూర్వోక్తపాదచతుష్కంబునందొక్క - త్రేతా = త్రేత అను; యుగంబునన్ = యుగములో; పూర్వ = ముందు; ఉక్త = చెప్పిన; పాద = కాళ్ళు; చతుష్కంబునన్ = నాలిగింటను; ఒక్క = ఒకటే (1); పాదంబు - పాదంబు = కాలు; క్షీణంబయ్యె - క్షీణంబు = నశించుట; అయ్యెన్ = జరిగెను; ద్వాపరంబునం - ద్వాపరంబునన్ = ద్వాపరములో; పాదద్వయంబు - పాద = కాళ్ళు; ద్వయంబు = రెండు (2); నశించెంగలియుగంబందునివ్వడువుననిప్పుడు - నశించెన్ = నశించినవి; కలి = కలి అను; యుగంబు = యుగము; అందున్ = లోపల; ఈ = ఈ; వడువున = విధముగ; ఇప్పుడు = ఇప్పుడు; నీకుఁబాదత్రయంబు - నీకున్ = నీకు; పాద = కాళ్ళు; త్రయంబు = మూడు (3); భగ్నంబయ్యెనవశిష్టంబగు - భగ్నంబు = నష్టము; అయ్యెన్ = అయ్యెను; అవశిష్టంబు = మిగిలినది; అగు = అయినట్టి; భవదీయ - భవదీయ = నీయొక్క; చతుర్థపాదంబున - చతుర్థ = నాలుగవ; పాదంబునన్ = కాలిమీద; ధర్మంబుగల్యంతంబున - ధర్మంబు = ధర్మము; కలి = కలికాలము యొక్క; అంతంబునన్ = అంతములో; నిగ్రహింప - నిగ్రహింపన్ = నిగ్రహించుకొనుటకు; గమకించుచున్నయది - గమకించుచు = ప్రయత్నించుచు; ఉన్నయది = ఉన్నది; వినుమదియునుంగాక - వినుము = వినుము; అదియునున్ = అంతియే; కాక = కాకుండగ.

1-431-మ. | భరముంబాపి - భరమున్ = భారమును; పాపి = పోగొట్టి; రమావిభుండుగరుణంబాదంబులందొక్కఁగా - రమావిభుండు = లక్ష్మీపతి, కృష్ణుడు; కరుణన్ = కరుణతో; పాదంబులన్ = పాదములతో; తొక్కఁగాన్ = తొక్కుతుండగ; స్థిరయై - స్థిర = స్థిరముగ ఉన్నది – స్థిమితముగ ఉన్నది; ఐ = అయ్యి; వేడుకనింతకాలము - వేడుకన్ = వేడుకతో / వినోదముతో; ఇంత = ఇప్పటి; కాలము = వరకు; సుఖశ్రీనొందె - సుఖ = సుఖ; శ్రీ = సంపదను; ఒందె = పొందెను; భూదేవి - భూదేవి = భూదేవి; తచ్చరణస్పర్శము - తత్ = అతని; చరణ = పాదముల; స్పర్శము = స్పర్శ – తాకుట; లేమి - లేమిన్ = లేకపోవుట వలన; శూద్రకులజుల్ - శూద్ర = శూద్రపు; కులజుల్ = కులమున పుట్టిన వారు; శాసింతురంచున్ - శాసింతురు = ఏలెదరు; అంచున్ = అనుచు; నిరంతరశోకంబున - నిరంతర = ఎడతెగని; శోకంబునన్ = బాధతో; నీరుగన్నులనిడెన్ - నీరు = నీరు; కన్నులన్ = కన్నులలో; ఇడెన్ = పెట్టెను; ధర్మజ్ఞ - ధర్మ = ధర్మము యొక్క; జ్ఞ = జ్ఞానము కలవాడా; వీక్షించితే = చూసితివా.

1-432-వ. | అని = అని; యిటు - ఇటు = ఇటుపక్క; ధరణీధర్మదేవతల - ధరణీ = భూదేవి; ధర్మదేవతలన్ = ధర్మదేవతలను; బుజ్జగించి - బుజ్జగించి = సముదాయించి; మహారథుండయిన - మహారథుండు = గొప్పరథికుడు {మహారథుడు - పెక్కు రథికులతో యుద్ధము చేయగలవాడు}; అయిన = అయినట్టి; విజయపౌత్రుండు - విజయపౌత్రుండు = పరీక్షిత్తు {విజయుపౌత్రుడు – అర్జునుని మనుమడు , పరీక్షిత్తు}; క్రొక్కారుమెఱుంగుచక్కదనంబుఁధిక్కరించి - క్రొక్కారు = తొలకరి మబ్బు నందలి ; మెఱుంగు = మెరుపు తీగ; చక్కదనంబున్ = చక్కదనమును; ధిక్కరించి = తిరస్కరించి; దిక్కులకు - దిక్కుల = దిక్కుల; కున్ = కు;

వెక్కసంబయిన - వెక్కసంబు = ఎక్కసమైనది – మించినది; అయిన = అయినట్టి; యడిదంబు - అడిదంబున్ = కత్తిని; బెడిదంబుగ - బెడిదంబుగన్ = భయంకరముగ; జడిపించి - జడిపించి = జళిపించి {జడిపించి - జళిపించి, ఆడించు}; పాపహేతువయిన - పాప = పాపమునకు; హేతువు = కారణము; అయిన = అయినట్టి; కలిని - కలిని = కలిని; రూపుమాపనుద్యోగించిన - రూపుమాపన్ = సంహరించుటకు; ఉద్యోగించినన్ = సిద్ధపడగా; వాఁడు - వాఁడు = వాడు; రాజరూపంబు - రాజ = రాజుల యొక్క; రూపంబున్ = రూపమును; విడనాడి - విడనాడి = విడిచిపెట్టి; వాడిన - వాడిన = వాడిపోయిన; మొగంబుతోడ - మొగంబు = ముఖము; తోడన్ = తో; భయవిహ్వలుండై - భయ = భయముతో; విహ్వలుండు = విహ్వలుడు {విహ్వలుడు - అవయవముల పట్టు తప్పినవాడు}; ఐ = అయ్యి; హస్తంబులుసాఁచి - హస్తంబులున్ = చేతులను; సాఁచి = చాచి; తత్పాదమూలవిన్యస్తమస్తకుండై - తత్ = అతని; పాదమూల = కాలి పాదములందు; విన్యస్త = ఉంచబడిన; మస్తకుండు = తల కలవాడు; ఐ = అయ్యి; ప్రణామంబుసేసి - ప్రణామంబున్ = నమస్కారమును; చేసి = చేసి.

1-433-క. | కంపించె - కంపించె = వణుకు తున్నది; దేహమెల్లంజంపకుమో - దేహము = శరీరము; ఎల్లన్ = అంతయు; చంపకుము = చంపవద్దు; ఓ = ఓ; రాజతిలక - రాజ = రాజులలో; తిలక = శ్రేష్ఠుడా; శరణాగతు - శరణ = శరణము; ఆగతున్ = వేడివచ్చిన వానిని; రక్షింపుమని - రక్షింపుము = రక్షింపుము; అని = ని; మ్రొక్కినఁజంపక - మ్రొక్కి నన్ = ప్రార్థించగా; చంపక = చంపకుండ; కలిఁజూచి - కలిన్ = కలిని; చూచి = చూసి; నగచు - నగచు = నవ్వుతూ; జనపతి - జనపతి = జనులకు పతి / రాజు; పలుకున్ = పలికెను.

1-434-క. | అర్జునకీర్తిసమేతుండర్జునపౌత్రుండు - అర్జున = స్వచ్ఛమైన; కీర్తి = కీర్తి; సమేతుండు = కలిగినవాడు; అర్జున = అర్జునుని; పౌత్రుండు = మనుమడు; భయరసావృత - భయ = భయము అను; రస = రసముతో; ఆవృత = ఆవరించిన; జనులన్ = మానవులను; నిర్జితులఁజంపనొల్లడు - నిర్జితులన్ = జయములేని వారిని / ఓడినవారిని; చంపన్ = చంపుటకు; ఒల్లడు = ఒప్పుకొనడు; దుర్జనభావంబు - దుర్జన = చెడ్డవారి; భావంబున్ = భావమును; విడిచి - విడిచి = వదలి; తొలఁగు - తొలఁగు = దూరముగ పొమ్ము; దురాత్మా = చెడ్డ స్వభావము కలవాడా.

1-435-వ. | నీవు - నీవు = నీవు; పాపబంధుడవు - పాప = పాపమునకు; బంధుడవు = బంధువువి; మదీయబాహుపాలితంబయిన - మదీయ = నాయొక్క; బాహు = భుజములచే; పాలితంబు = పాలింపబడుతున్నది; అయిన = అయినట్టి; మహీమండలంబున - మహీ = భూ; మండలంబునన్ = మండలములో; నిలువ - నిలువ = ఉండ; వలదు - వలదు = వద్దు; రాజదేహంబునందు - రాజ = రాజువంటి; దేహంబు = దేహధారణ; అందున్ = అందు; వర్తించు - వర్తించు = ఉండు; నిన్నునసత్య - నిన్నున్ = నిన్ను; అసత్య = అసత్యము / అబద్ధము; లోభ - లోభ = లోభము – పిసినారి తనము; చౌర్య - చౌర్య = చౌర్యము / దొంగతనము; దౌర్జన్య - దౌర్జన్య = దౌర్జన్యము / చెడ్డతనము; దురాచార - దురాచార = చెడు ఆచారము; మాయాకలహ - మాయా = మోసముతోకూడిన; కలహ = కలహము / దెబ్బలాట; కపట - కపట = కపటము / మోసము; కలుషాలక్ష్మ్యాది - కలుష = కలుషము / మలినమైన; అలక్ష్మ = అలక్ష్యము – లెక్కలేకపోవుట; ఆది = మొదలగు; ధర్మేతరసమూహంబులాశ్రయించు - ధర్మ = ధర్మమునకు; ఇతర = వ్యతిరేకమైన లక్షణముల; సమూహంబులు = గుంపులు; ఆశ్రయించున్ = చేరిఉండును;

**సత్యధర్మంబులకు** - సత్య = సత్యము; ధర్మంబులు = ధర్మములు; కున్ = కు; **నివాసంబగు** - నివాసంబు = ఇల్లు; అగు = అయినట్టి; **బ్రహ్మవర్తదేశంబున** - బ్రహ్మవర్త = బ్రహ్మవర్తన; దేశంబునన్ = దేశమున; **యజ్ఞవిస్తారనిపుణులయినవారు** - యజ్ఞ = యజ్ఞమును; విస్తార = విస్తరించుటలో – బాగుగ చేయించుటలో; నిపుణులు = మంచి నేర్పు కలవారు ; అయిన = అయినట్టి; వారు = వారు; **యజ్ఞేశ్వరుండయిన** - యజ్ఞ = యజ్ఞమునకు; ఈశ్వరుండు = ఈశ్వరుడు / అధిపతి; అయిన = అయినట్టి; **హరింగూర్చి** - హరిన్ = హరిని – భగవంతుని; గూర్చి = గురించి; **యాగంబుసేయుచున్నవారు** - యాగంబున్ = యజ్ఞము; సేయుచు = చేయుచూ; ఉన్నవారు = ఉన్నారు; **యజించువారలకు** - యజించు = యజ్ఞము చేయు; వారల = వారి; కున్ = కి; **సుఖప్రదాయనంబుసేయుచు** - సుఖ = సుఖమును; ప్రదాయనంబు = ప్రసాదించుట / కలుగజేయుట; చేయుచు = చేయుచు; **సకలభూతాంతర్యామియై** - సకల = సమస్త; భూత = భూతముల – జీవుల; అంతర్ = లోపల; యామి = చరించువాడు; ఐ = అయ్యి; **భగవంతుడయిన** - భగవంతుడు = భగవంతుడు; అయిన = అయినట్టి; **హరి** - హరి = హరి; **జంగమస్థావరంబులకునంతరంగబహిరంగముల** - జంగమ = జంతువులు, పక్షులు {జంగమములు – కదలిక ఉన్న జీవులు / జంతువులు}; స్థావరంబుల = చెట్లు {స్థావరములు – కదలికలేని జీవుల / చెట్లు}; కున్ = కును; అంతరంగ = అంతరంగముల / లోపల; బహిరంగములన్ = బహిరంగమున – బయట; సంచరించు = వర్తించు – కదులు; **వాయువు** - వాయువు = గాలి; **చందంబుననాత్మరూపంబు** - చందంబునన్ = వలె; ఆత్మ = తన యొక్క; రూపంబున్ = రూపమును; **మనోరథంబునిచ్చుంగావున** - మనోరథంబున్ = మనోకామ్యములను / కోరికలను; ఇచ్చును = ఇచ్చును; కావున = అందుచేత; **నీవిందుండవలవదనుచు** - నీవు = నీవు; ఇందు = ఇక్కడ; ఉండన్ = ఉండుటకు; వలవదు = వీలులేదు; అనుచు = అనుచు; **దండహస్తుండయిన** - దండ = దండము; హస్తుండు = చేత కలవాడు; అయిన = అయినట్టి; **జముని** - జముని = యముని; **కైవడి** - కైవడిన్ = వలె; **మండలాగ్రంబు** - మండలాగ్రంబున్ = ఖడ్గమును; **సాఁచిన** - సాఁచినన్ = చాచగా; **రాజవర్యునకుంగలి** - రాజ = రాజులలో; వర్యుడు = వరంచతగినవాడు / శ్రేష్టుడు; కున్ = కి; కలి = కలి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-436-క. | **జగదీశ్వర** - జగత్ = జగత్తునకు; ఈశ్వర = అధిపతీ; **నీయడిదము** - నీ = నీ యొక్క; అడిదము = ఖడ్గము; **ధగధగితప్రభలతోఁడఁదఱుచగ** - ధగధగిత = ధగధగలాడుతున్న; ప్రభల = కాంతుల; తోడన్ = తో; తఱుచగ = ఎక్కువగ; మెఱయున్ = మెరుయును; **బెగడెంజిత్తము** - బెగడెన్ = భయపడిపోయెను; చిత్తము = మానసము; గుండెలు = గుండెలు; **వగిలెడినింకనెందుఁజొత్తు** - వగిలెడిన్ = పగిలి పోవు చున్నవి; ఇంకన్ = ఇంక; ఎందున్ = ఎందులో; చొత్తు = చొరబడను / దూరను; **భావింపఁగదే** - భావింపఁ గదే = ఆలోచింపుము.

1-437-వ. | **నరేంద్రా** - నరేంద్రా = రాజా {నరేంద్ర - నరులకు ఇంద్రుడు రాజు}; **నిన్నునారోపితశరశరాసను** - నిన్నున్ = నిన్ను; ఆరోపిత = ఎక్కుపెట్టిన; శరశరాసను = విల్లంబులు కలవానిగా; **సర్వప్రదేశంబులందును** - సర్వ = సమస్త; ప్రదేశంబులు = స్థలములు; అందునున్ = లోను; **విలోకించుచున్నవాడ** - విలోకించుచున్ = చూచుచు; ఉన్నవాడ = ఉన్నాడను; **నేనెక్కడనుండుదునానతిమ్మనిన** - నేన్ = నేను; ఎక్కడన్ = ఎక్కడ; ఉండుదున్ = ఉండను; ఆనతి = ఆజ్ఞ; ఇమ్ము = ఇమ్ము; అనిన = అనగా; **రాజన్యశేఖరుండు** - రాజన్య = రాజులలో; శేఖరుండు = శిఖరము వంటివాడు

/ శ్రేష్ఠుడు; ప్రాణవధ - ప్రాణవధ = జీవహింసయు; స్త్రీ - స్త్రీ = స్త్రీలోలత్వమును; ద్యూత - ద్యూత = ద్యూతమును / జూదమును; పానంబులనియెడు - పానంబులు = మద్యపానమును / తాగుడును; అనియెడు = అనెడు; నాలుగు - నాలుగు = నాలుగు (4); స్థానంబులనిచ్చి - స్థానంబులన్ = స్థలములను – చోటులను; ఇచ్చి = ఇచ్చి; మఱియునడిగిన - మఱియున్ = ఇంకను; అడిగిన = అడుగగా; సువర్ణమూలంబగునసత్య - సువర్ణ = బంగారము / విత్తము; మూలంబు = మూలకారణము; అగు = అయిన; అసత్య = అసత్యమును / అబద్ధమును; మద - మద = మదమును / గర్వమును; కామ - కామ = కామమును; హింసా - హింస = హింసయు; వైరములనియెడు - వైరములు = వైరములు / కలహములు; పంచప్రదేశంబులనొసంగి - అనియెడు = అనే; పంచ = ఐదు; ప్రదేశంబులన్ = స్థలములను; ఒసంగి = ఇచ్చి; యితరస్థలంబుల - ఇతర = ఇతర; స్థలంబులన్ = స్థలములను; స్పృశియింపకుండ - స్పృశియింపకన్ = ముట్టుకొనక; ఉండన్ = ఉండునట్లు; నియమించెనిట్లు - నియమించెన్ = కట్టడి చేసెను; ఇట్లు = ఈ విధముగ; కలినిగ్రహంబుసేసి - కలి = కలి యొక్క; నిగ్రహంబు = కట్టడి; చేసి = చేసి; హీనంబులయిన - హీనంబులు = క్షీణించినవి; అయిన = అయినట్టి; తపశ్శౌచదయలనియెడి - తపస్ = తపస్సును; శ్శౌచ = శౌచమును; దయలు = దయయు; అనియెడి = అనెడి; మూఁడుపాదంబులు - మూఁడు = మూడు (3); పాదంబులున్ = కాళ్ళు; వృషభమూర్తి - వృషభ = ఎద్దు; మూర్తి = రూపమున ఉన్నవాడు; యయిన - అయిన = అయినట్టి; ధర్మదేవునికిచ్చి - ధర్మదేవుడు = ధర్మదేవత; కిన్ = కు; ఇచ్చి = ఇచ్చి; విశ్వంభరకు - విశ్వంభర = విశ్వమును భరించునది / భూదేవి; కున్ = కి; నిర్భరంబయిన - నిర్భరంబు = నిర్భరము / పట్టక్యముకానిది; అయిన = అయినట్టి; సంతోషంబు - సంతోషంబున్ = సంతోషమును; సంపాదించి = కలిగించి.

1-438-క. | గజనామధేయపురమున - గజ = హస్తిన అను {గజనామధేయపురము - హస్తినాపురము}; నామధేయ = నామధేయముకల – పేరు కల; పురమునన్ = పురమున; గజరిపుపీఠమున - గజ = ఏనుగు {గజరిపుపీఠము - సింహాసనము}; రిపు = శత్రువు (సింహము); పీఠమునన్ = ఆసనమున; ఘనుఁడుగలిదమనుండ - ఘనుఁడున్ = గొప్పవాడు; కలి = కలిని; దమనుండున్ = శిక్షించినవాడును; గ్గజవైరిపరాక్రముఁడై - గజ = ఏనుగు {గజవైరిపరాక్రముడు - సింహపరాక్రముడు}; వైరి = శత్రువు (సింహ); పరాక్రముఁడు = పరాక్రమము కలవాడు; ఐ = అయ్యి; గజిబిజి - గజిబిజి = గజిబిజి / సందడి; లేకుండఁదాల్చెఁగౌరవలక్ష్మిన్ - లేకుండన్ = లేకుండగ; తాల్చెన్ = ధరించెను; గౌరవ = గౌరవము అను; లక్ష్మిన్ = సంపదను.

1-439-వ. | ఇట్లు - ఇట్లు = ఈ విధముగ; కృష్ణుని - కృష్ణుని = శ్రీకృష్ణుని; యనుగ్రహంబున నశ్వత్థామ బాణపావకంబువలన - అనుగ్రహంబునన్ = అనుగ్రహము వలన; అశ్వత్థామ = అశ్వత్థామ యొక్క; బాణ = బాణముల; పావకంబు = అగ్ని; వలనన్ = నుండి; బ్రతికి - బ్రతికి = జీవించి; వృషభమూర్తి - వృషభ = ఎద్దు; యయిన - మూర్తి = రూపి; ధర్మదేవతకునభయంబిచ్చిన - అయిన = అయినట్టి; ధర్మదేవత = ధర్మదేవత; కున్ = కు; అభయంబున్ = అభయము; ఇచ్చిన = ఇచ్చిన; పరీక్షిన్నరేంద్రుండు - పరీక్షిత్ = పరీక్షిత్తుడు అను; నరేంద్రుండు = నరులకు ఇంద్రుడు – రాజు; బ్రాహ్మణశాపప్రాప్త - బ్రాహ్మణ = బ్రాహ్మణునియొక్క; శాప = శాపము ద్వారా; ప్రాప్త = కలిగిన; తక్షకాహిభయంబువలనఁబ్రాణంబులువోవునని - తక్షక = తక్షకుడు అను; అహి = పాము యొక్క;

భయంబు = భయము; వలనన్ = వలన; ప్రాణంబులు = ప్రాణములు; వోవున్ = పోవును; అని = అని; యెఱింగి - యెఱింగి = తెలిసి; సర్వసంగంబులు - సర్వ = సమస్తమైన; సంగంబులు = బంధములు; వర్జించి - వర్జించి = విడిచిపెట్టి; శుకునకు - శుకుడు = శుకుడు; కున్ = కి; శిష్యుండై - శిష్యుండు = శిష్యుడు; ఐ = అయ్యి; విజ్ఞానంబుగలిగి - విజ్ఞానంబున్ = విశిష్టమైన జ్ఞానమును; కలిగి = పొంది; గంగాతరంగిణీతీరంబునంగళేబరంబు - గంగా = గంగ అను; తరంగిణీ = నదియొక్క; తీరంబునన్ = ఒడ్డున; కళేబరంబున్ = శరీరమును; విడిచె - విడిచెన్ = విడిచి పెట్టెను; వినుఁడు = వినుడు.

1-440-క. | హరివార్తలెఱుఁగువారికి - హరి = హరియొక్క; వార్తలు = విశేషములు; ఎఱుఁగు = తెలియు; వారు = వారు; కిన్ = కి; హరిపదములుదలఁచువారికనవరతంబున్ - హరి = హరియొక్క; పదములు = పాదములు; తలఁచు = స్మరించు; వారు = వారు; కిన్ = కి; అనవరతంబున్ = ఎడతెగక; హరికథలు - హరి = హరియొక్క; కథలు = కథలు; వినెడివారికి - వినెడి = వినుచుండు; వారు = వారు; కిన్ = కి; మరణాగతమోహసంభ్రమములేదనఘా - మరణ = మృత్యువు; ఆగత = పొందుట వలన; మోహ = భ్రాంతి; సంభ్రమమున్ = భయము; లేదు = లేదు; అనఘా = పాపములేనివాడా.

1-441-క. | శుభచరితుఁడు - శుభ = శుభకరమైన; చరితుఁడు = నడవడిక కలవాడు; హరి - హరి = హరి; యరిగినఁబ్రభవించి - అరిగినన్ = చనగా; ప్రభవించి = పుట్టి / రెచ్చిపోయి; ధరిత్రినెల్లఁబ్రబ్బియుఁగలిదానభిమన్యుసుతునివేళనుబ్రభవింపక - ధరిత్రిన్ = భూమిని; ఎల్లన్ = అంతటియందు; ప్రబ్బియున్ = అతిశయించియు; కలి = కలి; తాన్ = తాను; అభిమన్యు = అభిమన్యుని; సుతుని = పుత్రుని – పరీక్షితుని; వేళను = కాలములో; ప్రభవింపక = అతిశయింపక; యడఁగి - అడఁగి = అణగి; యుండె - ఉండెన్ = ఉండెను; భార్గవముఖ్యా - భార్గవ = భృగు వంశములో; ముఖ్యా = ముఖ్యుడా – శౌనక మహర్షీ.

1-442-వ. | ఇవ్విధంబునఁజతుస్సముద్రముద్రితాఖిలమహీమండలప్రాజ్యసామ్రాజ్యంబు - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; చతుస్ = నాలుగు (4); సముద్ర = సముద్రముల చేతను; ముద్రిత = చుట్టబడిన; అఖిల = సమస్తమైన; మహీ = భూమి యొక్క; మండల = మండలము కల; ప్రాజ్య = పెద్ద; సామ్రాజ్యంబు = సామ్రాజ్యమును; పూజ్యంబుగాఁజేయుచునా - పూజ్యంబుగాన్ = పూజనీయముగా; చేయుచున్ = పాలించుచు; ఆ = ఆ; యభిమన్యుసంభవుండు - అభిమన్యుసంభవుండు = పరీక్షిన్మహారాజు {అభిమన్యుసంభవుండు - అభిమన్యునిపుత్రుడు, పరీక్షిన్మహారాజు}.

1-443-ఉ. | చేసినఁగాని - చేసినన్ = చేసిన; కాని = కాని; పాపములుసెందవు - పాపములు = పాపములు; సెందవు = చెందవు; చేయందలంచినంతటంజేసెదనన్నమాత్రమునఁజెందుఁగదా - చేయన్ = చేయుటను; తలంచిన్ = తలచిన; అంతటన్ = అంతటనే; చేసెదన్ = చేసెదను; అన్న = అనిన; మాత్రమునన్ = మాత్రముచేతనే; చెందున్ = చెందును; కదా = కదా; కలివేళఁబుణ్యముల్ - కలి = కలి; వేళన్ = కాలములో; పుణ్యముల్ = పుణ్యములు; మోసము - మోసము = మోసము; లేదటంచు - లేదు = లేదు; అటంచున్ = అనుచును; నృపముఖ్యుఁడుగాచెఁగలిన్ -

నృపముఖ్యుఁడు = పరీక్షిత్తుడు {నృపముఖ్యుఁడు - నరపాలకులలో ముఖ్యమైనవాడు / పరీక్షిత్తుడు}; కాచెన్ = కాపాడెను; కలిన్ = కలిని; **మరందముల్లాసముతోడఁగ్రోలి** - మరందము = మకరందము / తేనె; ఉల్లాసము = ఉత్సాహము; తోడన్ = తో; గ్రోలి = త్రాగి; **విరులందెగఁజూడని** - విరులన్ = పువ్వులను; తెగన్ = తెగబడి; చూడని = చూడని; **తేఁటికైవడిన్** - తేఁటి = తేనేటి; కైవడిన్ = వలె.

1-444-వ. | **మఱియుంబ్రమత్తులై** - మఱియున్ = ఇంకను; ప్రమత్తులు = పొరపాటు పడినవారు; ఐ = అయ్యి; **యధీరులగు** - అధీరులు = ధైర్యములేనివారు; అగు = అయినట్టి; **నరులయందు** - నరుల = మానవుల; అందున్ = లో; వృకంబు = తోడేలు; **చందంబుననొదిఁగి** - చందంబునన్ = వలె; ఒదిఁగి = ఒదిగి / ఒరిగి; **కాచుకొని** - కాచుకొని = పొంచి; **యుండి** - ఉండి = ఉండి; **చేష్టించుంగాని** - చేష్టించున్ = ప్రవర్తించును; కాని = కాని; **ధీరులైన** - ధీరులు = ధైర్యము కలవారు; ఐన = అయిన; **వారికింగలివలని** - వారి = వారి; కిన్ = కి; కలి = కలి; వలని = వలన; **భయంబులేదని** - భయంబు = భయము; లేదు = లేదు; అని = అని; **కలినంతంబునొందింపడయ్యెననిన** - కలిన్ = కలిని; అంతంబున్ = అంతము / తుద; ఒందింపడు = పొందింపడు / ముట్టింపడు; అయ్యెన్ = ఆయెను; అనినన్ = అనగా; **విని** - విని = విని; **ఋషులు** - ఋషులు = మునులు – శౌనకాది మునులు; **సూతునకిట్లనిరి** - సూతుడు = సూతుడు; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

1-445-సీ. | **పౌరాణికోత్తమ** - పౌరాణిక = పురాణములు తెలుపు వారిలో ; ఉత్తమ = ఉత్తముడా / సూతుడా; **బ్రతుకుము** - బ్రతుకుము = జీవించుము; **పెక్కేండ్లు** - పెక్కు = చాలా; ఏండ్లు = సంవత్సరములు; **తామరసాక్షుని** - తామరసాక్షుని = కృష్ణని {తామరసాక్షుని - పద్మములవంటి కన్నులున్నవాడు, కృష్ణుడు}; **ధవళయశము** - ధవళ = స్వచ్ఛమైన; యశము = కీర్తి; **మరణశీలురమైన** - మరణ = మరణము; శీలురము = లక్షణము కలవారము; ఐన = అయిన; **మాకెఱింగించితి** - మాకు = మాకు; ఎఱింగించితి = తెలియజేసితివి; **కల్పితంబగు** - కల్పితంబు = సంకల్పితమైనది; అగు = అయినట్టి; **క్రతుకర్మమందుఁబొగలచేఁబొగిలి** - క్రతు = యజ్ఞ; కర్మము = కర్మము; అందున్ = లోపల; పొగల = పొగల; చేన్ = తో; పొగిలి = మసిబారి; **యబుద్ధచిత్తులమైన** - అబుద్ధ = తెలివిలేని; చిత్తులము = మనసుకలవారము; ఐన = అయిన; **మము** - మము = మమ్ములను; **హరిపదపద్మమధురరసము** - హరి = హరియొక్క; పద = పాదములను; పద్మ = పద్మముల; మధుర = తీయని; రసమున్ = రసము; **ద్రావించితివి** - ద్రావించితివి = త్రాగునట్లు చేసితివి; **నీవు** - నీవు = నీవు; **ధన్యులమైతిమి** - ధన్యులము = ధన్యత పొందిన వారిమి ; ఐతిమి = అయినాము; **స్వర్గమేనియునపవర్గమేని** - స్వర్గము = స్వర్గము; ఏనియున్ = అయినను; అపవర్గము = ముక్తి; ఏని = అయినను;

1-445.1-తే. | **భాగవతసంగలవభాగ్యఫలముకీడె** - భాగవత = భాగవతముతో; సంగ = సంబంధముయొక్క; లవ = కొంచెము / పిసరు; భాగ్య = అదృష్టము యొక్క; ఫలము = ఫలితము; కున్ = కు; ఈడె = సమానమా ఏమి; **ప్రకృతిగుణహీనుఁడగు చక్రి భద్రగుణములీశ** - ప్రకృతి = ప్రకృతి యందలి ; గుణ = గుణములు – త్రిగుణములు; హీనుఁడు = లేనివాడు; అగు = అయినట్టి; చక్రి = హరి {చక్రి - చక్రాయుధుడు, విష్ణువు}; భద్ర = శుభ; గుణములు = గుణములు; ఈశ = ఈశుడు / శివుడు; **కమలాసనాదులునెఱుగఁలేరు** - కమలాసన = బ్రహ్మ {కమలాసన - పద్మము

ఆసనముగ కలవాడు, బ్రహ్మ}; ఆదులున్ = మొదలగువారు కూడ; ఎఱుఁగన్ = తెలియ; లేరు = లేరు; వినియు - వినియున్ = విననప్పటికిని; వినఁజాలననియెడి - వినన్ = వినుటకు; చాలన్ = చాలను; అనియెడి = అనెడి; వెఱ్ఱిగలఁడె - వెఱ్ఱి = వెర్రివాడు; కలఁడె = కలడాఏమి.

1-446-క. | శ్రీపంబులు - శ్రీ = సంపదలను; పంబులు = అతిశయింప చేయునది; ఖండితసంతాపంబులు గల్మషాంధతమస - ఖండిత = బద్దలు చేయబడిన; సంతాపంబులు = వ్యధలు కలవి; కల్మష = పాపము అను; అంధతమస = కటిక చీకటికి {అంధము - అంధతరము - అంధతమము}; మహోద్యద్దీపంబులు - మహా = గొప్ప; ఉద్యత్ = పెద్దవి / పైకెత్త బడిన ; దీపంబులు = దీపములు; పాషండ - పాషండ = పాషండులకు; దురాపంబులు - దురాపంబులు = పొందవీలుకానివి; విష్ణువందనాలాపంబుల్ - విష్ణు = విష్ణుదేవుని; వందన = నమస్కారములు; ఆలాపంబుల్ = స్మరణములు.

1-447-క. | పావనములు - పావనములు = పవిత్రము చేయునవి; దురితలతాలావనములు - దురిత = పాపములు అను; లతా = తీగలను; లావనములు = కోసివేయునవి; నిత్యమంగళప్రాభవ - నిత్య = శాశ్వతమైన; మంగళ = శుభములను ఇచ్చు; ప్రాభవ = వైభవ; సంజీవనములు - సంజీవనములు = బ్రతికించునవి; లక్ష్మీసంభావనములు - లక్ష్మీ = సంపదలను; సంభావనములు = గౌరవములు ఇచ్చునవి; వాసుదేవుపదసేవనముల్ - వాసుదేవు = హరి {వాసుదేవుడు - ఆత్మల వసించు దేవుడు, భగవంతుడు}; పద = పదముల; సేవనముల్ = పూజనములు.

1-448-ఆ. | పరమ - పరమ = ఉత్కృష్టమైన; భాగవతుఁడు - భాగవతుఁడు = భాగవత ధర్మము కలవాడు; పాండవపౌత్రుండు = పరీక్షిత్తు {పాండవపౌత్రుండు - పాండవుల యొక్క మనుమడు, పరీక్షిన్మహారాజు}; శుకుని - శుకుని = శుకునియొక్క; భాషణముల - భాషణములన్ = ప్రవచనములవలన; శుద్ధబుద్ధియై - శుద్ధ = శుద్ధి చేయబడిన; బుద్ధి = బుద్ధి కలవాడు; ఐ = అయ్యి; విరాజమానుఁడై - విరాజ = వెలుగొందుచున్న; మానుఁడు = మానసము కలవాడు; ఐ = అయ్యి; ముక్తి - ముక్తి = తామే ముక్తి; యగు - అగు = అయినట్టి; విష్ణుపాదమూలమెట్లువడసెననఘ - విష్ణు = విష్ణుదేవుని; పాదమూలము = చరణములు; ఎట్లు = ఏ విధముగ; వడసెన్ = పొందెను; అనఘ = పాపములేనివాడా;

1-449-వ. | మహాత్మా - మహా = గొప్ప; ఆత్మా = ఆత్మ కలవాడా; విచిత్రయోగనిష్ఠాకలితంబును - విచిత్ర = విచిత్రమైన; యోగ = యోగ; నిష్ఠా = నిష్టలతో; కలితంబును = కూడినవి; విష్ణుచరితలలితంబునుబరమ - విష్ణు = విష్ణుదేవుని; చరిత = ప్రవర్తన వలన; లలితంబును = సుకుమారమైనవి; పరమ = ఉత్కృష్టమైన; పుణ్యంబును - పుణ్యంబును = పుణ్యవంతమును; సకలకల్యాణగుణగణ్యంబును - సకల = సమస్త; కల్యాణ = శుభకర; గుణ = గుణములలోను; గణ్యంబును = ఎంచదగ్గవియు; భాగవతజనాపేక్షితంబునునైన - భాగవత = భాగవత ధర్మానుయాయులైన; జల = జనులచే; ఆపేక్షితంబును = కోరదగినది; ఐన = అయినట్టి; పారీక్షితభాగవతాఖ్యానంబు - పారీక్షిత = పరీక్షితుని; భాగవత = భాగవతము; ఆఖ్యానంబున్ = వ్యాఖ్యనములు; వినుపింపుమనిన -

వినుపింపుము = వివరింపుము; అనినన్ = అనగా; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-450-క. | మిముబోఁటి - మిము = మిమ్ములను; బోఁటి = పోలిన; పెద్దవారలు - పెద్ద = పెద్ద; వారలు = వారు; కమలాక్షుని - కమలాక్షుని = హరి {కమలాక్షుడు - పద్మములవంటినేత్రములు కలవాడు, హరి}; చరితమడుగఁగాఁజెప్పెడి - చరితము = వర్తనలు; అడుగఁగాన్ = అడిగిన; చెప్పెడి = చేప్పటటువంటి; భాగ్యముగలిగె - భాగ్యమున్ = అదృష్టము; కలిగెన్ = కలిగెను; నేఁడు - నేఁడు = ఇవేళ; నాజన్మము - నా = నాయొక్క; జన్మము = పుట్టుక; సఫలంబయ్యె - సఫలంబు = సఫలము; అయ్యె = అయినది; వృద్ధమాన్యుఁడనగుటన్ - వృద్ధ = పెద్దలచే; మాన్యుఁడను = గౌరవింపబడినవాడను; అగుటన్ = అగుట వలన.

1-451-క. । కులహీనుఁడు - కుల = కులములో; హీనుఁడు = తక్కువైనవాడు; నారాయణ = నారాయణుని – భగవంతుని; విలసత్కథనములుగడఁక - విలసత్ = వెలుగొందెడి; కథనములు = కథలు; కడఁకన్ = పట్టుదలతో; వినిపించినఁదత్కులహీనతఁబాసి - వినిపించినన్ = వినిపించినచో; తత్ = ఆ; కుల = కులము యొక్క; హీనతన్ = హీనత్వమును; పాసి = విడిచి; మహోజ్జ్వలకులజత్వమునుబొందు - మహా = గొప్ప; ఉజ్జ్వల = ఉజ్జ్వలమైన; కుల = కులములో; జత్వమును = పుట్టుటను; పొందు = పొందును; సన్మునులారా - సత్ = మంచి; మునులారా = మునులారా.

1-452-సీ. । ఎవ్వని - ఎవ్వని = ఎవ్వాని; గుణజాలమెన్న - గుణ = గుణముల; జాలము = సమూహము; ఎన్నన్ = ఎన్నుటకు; జిహ్వలు - జిహ్వలు = నాలుకలు; లేక = లేక; నలినగర్భాదులనంతుఁడండ్రు - నలిన = పద్మము అను; గర్భ = గర్భములో పుట్టినవాడు / బ్రహ్మ; ఆదులు = మొదలగు వారు; అనంతుఁడు = అంతము లేని వాడు; అండ్రు = అందురు; కోరెడు - కోరెడు = కోరుచున్న; విబుధేంద్రకోటినొల్లక - విబుధ = మిక్కిలి బుద్ధిమంతులలో; ఇంద్ర = ఉత్తములు; కోటిన్ = కోటిమందిని / సమూహమును; ఒల్లకన్ = ఒప్పుకొనక; లక్ష్మి = లక్ష్మీదేవి; ప్రార్థించెనెవ్వని - ప్రార్థించెన్ = ప్రార్థించెను; ఎవ్వని = ఎవ్వని; పాదరజము - పాద = పాదముల; రజము = రజము – ధూళి; బ్రహ్మ - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; యెవ్వని - ఎవ్వని = ఎవ్వని; పాదపద్మంబుగడిగిన - పాద = పాదములు అను; పద్మంబు = పద్మములు; కడిగిన = కడిగిన; జలము - జలము = జలమును; ధన్యతనిచ్చె - ధన్యతన్ = ధన్యతతో / పుణ్యముతో; ఇచ్చెన్ = ఇచ్చెను; జనులకెల్ల - జనులు = మానవులు; కున్ = కు; ఎల్లన్ = అందరికి; భగవంతుఁడనియెడి - భగవంతుఁడు = భగవంతుడు; అనియెడి = అనెడి; భద్రశబ్దమునకునెవ్వఁడర్థాకృతినేపుమిగులునే - భద్ర = శుభమైన / క్షేమకరమైన; శబ్దము = పేరు; కున్ = కు; ఎవ్వఁడు = ఎవ్వడు; అర్థ = అర్థముయొక్క; ఆకృతిన్ = ఆకారమునకు; ఏపు = అతిశయించి; మిగులున్ = ఉండును; ఏ = ఏ;

1-452.1-ఆ. । మహాత్మునాశ్రయించి - మహా = గొప్ప; ఆత్మున్ = ఆత్మకలవానిని; ఆశ్రయించి = ఆశ్రయించి; శరీరాది - శరీర = శరీరము; ఆది = మొదలగు; సంగకోటినెల్ల - సంగ = బంధముల; కోటి = పెద్ద సమూహమును; ఎల్లన్ = అంతటిని; సంహరించి = అణిచివేసి; ప్రాభవమున - ప్రాభవమునన్ = ప్రాభవముతో; మునులు - మునులు =

మునులు; **పారమహంస్యంబునొంది** - పారమ హంస్యంబున్ = పరమహంసత్వమును / ముక్తిని; ఒంది = పొంది; **తిరిగి** - తిరిగి = తిరిగి; **రాక** - రాక = రాకుండగ; **యుండురెలమి** - ఉందురు = ఉందురు; ఎలమిన్ = వికసించి.

1-453-చ. | **క్రమమున** - క్రమమునన్ = క్రమముగ - చక్కగ; **మింటికై** - మింటి = ఆకాశము; కై = నకు; **యెగయుఁగాక** - ఎగయున్ = ఎగురును; కాక = ఐతే ఐ ఉండవచ్చు - అయినప్పటికిని; **విహంగము** - విహంగము = పక్షి; **మింటిదైన** - మింటిది = ఆకాశమునది; ఐన = అయినట్టి; **పారముగననేర్చునే** - పారమున్ = అంతు - దరి; కనన్ = చూచుట – కనుగొనుట; నేర్చునే = నేర్చుకొన కలదా; **హరిపరాక్రమమోపినయంతఁగాక** - హరి = హరియొక్క; పరాక్రమము = తేజస్సు; ఓపిన = అనుమతించిన; అంతన్ = అంతే; కాక = కాకుండగ; **సర్వము** - సర్వము = సమస్తము; **వివరింపనెవ్వండు** - వివరింపన్ = వివరించుటకు; ఎవ్వండు = ఎవడు మాత్రము; **ప్రవర్తకుఁడౌ** - ప్రవర్తకుఁడు = సామర్థ్యము కలవాడు; ఔ = అవుతాడు; **మునులార** - మునులార = మునులారా – ఓ మునులూ; **నాదు** - నాదు = నా యొక్క; **చిత్తమునకునెంతగానఁబడెఁదప్పక** - చిత్తము = మనసు; కున్ = కు; ఎంతన్ = ఎంత అయితే; కానఁబడెన్ = కనబడెనో; తప్పక = తప్పకుండగ; **చెప్పెద** - చెప్పెదన్ = చెప్పుదును; **మీకునంతయున్** - మీకున్ = మీకు; అంతయున్ = అంతా.

1-454-క. | **వేదండపురాధీశుఁడు** - వేదండ = హస్తినా; పురా = పురమునకు; అధీశుఁడు = రాజు; **గోదండముసేతఁబట్టికొని** - కోదండము = విల్లు; చేతన్ = చేతిలో; పట్టికొని = పట్టుకొని; **గహనములో** - గహనము = అరణ్యము; లోన్ = లో; **వేదండాదులనొకనాఁడేదండలఁబోవనీక** - వేదండ = ఏనుగు; ఆదులన్ = మొదలగువాటిని; ఒక = ఒక; నాఁడు = దినమున; ఏ = ఏ; దండలన్ = ప్రక్కకు; పోవ నీక = వెళ్ళనీయకుండగ; **యెగచెన్** - ఎగచెన్ = తరిమెను; బలిమిన్ = బలము కొద్ది.

1-455-క. | **ఒగ్గములుద్రవ్వి** - ఒగ్గములున్ = అవపాతములు {ఒగ్గములు - అవపాతములు – ఏనుగులు మొదలగునవి పడుటకు పైన కర్రలు కంపలు కప్పి లోపల వెలితిగ నుండు గోతులు }; త్రవ్వి = తవ్వి; **పడుమని** - పడుము = పడుము; అని = అని; **యొగ్గెడు** - ఒగ్గెడు = పరిచిన; **పెనుదెరల** - పెను = పెద్ద; తెరలన్ = తెరలును; **వలలనురలు** - వలలన్ = వలలును; ఉరలున్ = ఉచ్చులుతోను; మృగములన్ = జంతువులను; **డగ్గఱి** - డగ్గఱి = దగ్గరకెళ్ళి; **చంపెడు** - చంపెడు = చంపవలెననే; వేడుక = కోరిక; **వెగ్గలమై** - వెగ్గలము = అధికము – ఎక్కువ; ఐ = అయ్యి; **చిత్తమందు** - చిత్తము = మనసు; అందున్ = లో; వేఁటాడింపన్ = వెంటాడగా.

1-456-క. | **కోలముల** - కోలములన్ = అడవి పందులను; **గవయ** - గవయ = గురుపోతులను – అడవి దున్నలను; **వృక** - వృక = తోడేళ్ళను; **శార్దూలములఁదరక్షు** - శార్దూలములన్ = పెద్దపులులను; తరక్షు = సివంగులను; **ఖడ్గ** - ఖడ్గ = ఖడ్గ మృగములను; **రోహిత** - రోహిత = కేసరి మృగములను - అడవిగొర్రెలను; **హరి** - హరి = సింహములను; **శుండాలముల** - శుండాలములన్ = ఏనుగులను; **శరభ** - శరభ = శరభ మృగములను; చమర = చామర మృగములను; **వ్యాలముల** - వ్యాలములన్ = కొండచిలువలను; **వధించె** - వధించెన్ =

సంహారించెను; **విభుఁడు** - విభుఁడు = ప్రభువు; **వడినోలములన్** - వడిన్ = వేగముగ; ఓలములన్ = మాటులలో {ఓలములు -మాటులు - వేట కోసము ఏర్పరచిన మరుగు ప్రదేశములు}.

1-457-క. | **మృగయులు** - మృగయులు = వేటగాళ్ళు; **మెచ్చ** - మెచ్చన్ = మెచ్చుకొనేలా; నరేంద్రుఁడు = నరులకు ఇంద్రుడు – రాజు; **మృగరాజపరాక్రమమున** - మృగరాజపరాక్రమమున = సింహపరాక్రమముతో; **మెఱసి** - మెఱసి = ప్రకాశించి - అతిశయించి; హరించెన్ = సంహారించెను; **మృగధరమండలమునఁగల** - మృగ = లేడిని; ధర = ధరించిన; మండలమునన్ = బింబములో - చంద్రబింబములో; కల = ఉన్న; **మృగమొక్కటిదక్క** - మృగము = మృగము; ఒక్కటి = ఒకటిమాత్రము; తక్క = తప్పించి; **సర్వమృగములనెల్లన్** - సర్వ = సమస్తమైన; మృగములన్ = జంతువులను; ఎల్లన్ = అన్నిటిని.

1-458-వ. | **ఇట్లు** - ఇట్లు = ఈ విధముగ; **వాటంబయిన** - వాటంబు = కౌతుక సహితము – వాడిది; అయిన = అయినట్టి; **వేఁటతమకంబున** - వేఁట = వేటమీది; తమకంబున = పరవశత్వముతో; **మృగంబుల** - మృగంబులన్ = జంతువులను; **వెంబడింబడి** - వెంబడిన్ = వెనకాతల; పడి = పడి; **యెగచుచుంజరించుటంజేసి** - ఎగచుచున్ = తరుముతూ; చరించుటన్ = తిరుగుట; చేసి = వలన; **బుభుక్షాపిపాసలవలన** - బుభుక్షా = ఆకలియును; పిపాసల = దాహముల; వలనన్ = వలన; **మిగులబరిశ్రాంతుండయి** - మిగులన్ = మిక్కిలి; పరిశ్రాంతుండు = అలసినవాడు; అయి = అయ్యి; **ధరణీకాంతుండు** - ధరణీకాంతుండు = రాజు, పరీక్షిత్తు {ధరణీకాంతుండు - భూమికిభర్త - రాజు , పరీక్షిత్తు}; **చల్లని** - చల్లని = చల్లని; **నీటి** - నీటి = నీటి; **కొలంకుంగానక** - కొలంకున్ = కొలనును - చెరువును; కానక = కనుగొన లేక; **కలంగెడు** - కలంగెడు = కలత పడిన; **చిత్తంబుతోఁజని** - చిత్తంబు = మనసు; తోన్ = తో; చని = వెళ్ళి; **యొక్క తపోవనంబుగని** - ఒక్క = ఒక; తపస్ = తపస్సు చేసుకొను; వనంబున్ = వనమును; కని = చూసి - కనుగొని; **యందు** - అందున్ = అందులో.

1-459-సీ. | **మెలఁగుట** - మెలఁగుట = కదలుట మెదలుట; **చాలించి** - చాలించి = ఆపి; **మీలితనేత్రుఁడై** - మీలిత = మూసిన; నేత్రుఁడు = కన్నులు కలవాడు; ఐ = అయ్యి; **శాంతుఁడై** - శాంతుఁడు = శాంతము పొందిన వాడు ; ఐ = అయ్యి; **కూర్చుండి** - కూర్చున్ = కూర్చొని; ఉండి = ఉండి; **జడత** - జడత = మందకొడి తనము; లేక = లేకుండగ; **ప్రాణ** - ప్రాణ = ప్రాణమును; **మనోబుద్ధి** - మనస్ = మనసును; బుద్ధిన్ = బుద్ధిను; **పంచేంద్రియంబుల** - పంచఇంద్రియంబులన్ = పంచఇంద్రియంబులను {పంచఇంద్రియంబులు - కళ్ళు చెవులు ముక్కు నోరు చర్మము }; **బహిరంగవీథులఁబాఱనీక** - బహిరంగ = బయటి; వీథులన్ = దారులలో; పాఱనీక = ప్రసరింపనీయక; **జాగరణాధిక** - జాగరణ = జాగృతము; అధిక = మొదలగు; **స్థానత్రయము** - స్థాన = అవస్థల {అవస్థాత్రయములు - జాగృత - మెలకువ, సుషిప్తి - నిద్ర, స్వప్న – కల.}; త్రయము = మూడు (3); దాఁటి = దాటి; **పరమమై** - పరమము = పైది –ఉత్తమమైనది; ఐ = అయ్యి; **యుండెడి** - ఉండెడి = ఉండెడి; **పదముఁదెలిసి** - పదమున్ = అవస్థను తురీయము {నాలుగవ అవస్థ - తురీయము, క్రింది అవస్థాత్రయములు - జాగృత - మెలకువ , సుషిప్తి - నిద్ర – స్వప్న – కల,}; తెలిసి = తెలిసికొని – అందుకొని; **బ్రహ్మభూతత్వసంప్రాప్యవిక్రియుఁడయి** - బ్రహ్మ = బ్రహ్మము; ఆభూత = తన యందే ప్రతిష్ఠితమైన - తానే అయిన; తత్వ = తత్వము - స్వభావము; సంప్రాప్య = అందుకొన్న; విక్రియుడు = క్రియా శూన్యుడు - సమాధి

స్థితుడు; అయి = అయ్యి; **యతిదీర్ఘజటలుఁదన్నావరింపనలఘురురుచర్మధారియై** - అతి = మిక్కిలి; దీర్ఘ = పొడవైన; జటలున్ = జటలు; తన్ను = తనను; ఆవరింపన్ = కప్పుకొనగ; అలఘు = కురచకాని – కుంచించుకుపోని; రురు = లేడి; చర్మ = చర్మమును; ధారి = ధరించినవాడు; ఐ = అయ్యి;

1-459.1-తే. | **యలరుచున్న** - అలరుచున్ = ప్రకాశించుతు; ఉన్న = ఉన్న; **తపసిఁబొడగని** - తపసిన్ = తపసు చేయువాని - మునిని; పొడగని = చూసి - గుర్తించి; **శోషితతాలుఁడగుచునెండి** - శోషిత = శోష వచ్చిన – ఎండిపోయిన; తాలుఁడు = నోరు కలవాడు - అంగిలి కలవాడు; అగుచున్ = అవుతూ; ఎండి = ఎండిపోయి; **తడిలేక** - తడి = తడి – చెమ్మ; లేక = లేక పోయి; **కుత్తుకనెలుఁగు** - కుత్తుకన్ = గొంతుక లోని - అంగిలిలోని; ఎలుఁగు = కంఠ స్వరము; **డింద** - డిందన్ = మందగించగ - తగ్గగ; **మందభాషలనిట్లను** - మంద = మెల్లని; భాషలన్ = పలుకులతో; ఇట్లు = ఈ విధముగ; అను = పలికెను; మనుజవిభుఁడు = పరీక్షిన్మహారాజు **{మనుజవిభుడు - ప్రజలకు విభుడు – రాజు, పరీక్షిత్తు}.**

1-460-క. | **తోయములుదెమ్ము** - తోయములు = నీరు; తెమ్ము = తీసుకొని రమ్ము; **మాకీ** - మాకు = మాకు; ఈ = ఈ; **తోయము** - తోయము = తడవు; **వేఁటాడువేళదొల్లి** - వేఁటాడు = వేటాడు; వేళ = సమయములో; తొల్లి = ఇంతకు ముందు; **పొడమదీ** - పొడమదు = కలుగదు; ఈ = ఈ; **తోయముక్రియ** - తోయము = విధము; క్రియ = వలె; **జలదాహము** - జల = నీటి కోసము; దాహము = దాహము; **తోయమువారలును** - తోయము = తోటి; వారలును = వారును; **లేరు** - లేరు = లేరు; **దుస్సహమనఘా** - దుస్సహము = సహించుటకు కష్టమైనది; అనఘా = పాపము లేనివాడా.

1-461-వ. | **అని** - అని = అని; **భూవరుండు** - భూవరుండు = రాజు, పరీక్షితు **{భూవరుండు - భూమికివరుడు, రాజు};** **శమీకమహాముని** - శమీక = శమీకుడు అను; మహా = గొప్ప; ముని = ముని; **సమాధినిష్ఠానిమీలితనేత్రుండును** - సమాధి = సమాధి; నిష్ఠా = నియమానుసారము; నిమీలిత = మూసిన; నేత్రుండును = కళ్ళు కలవాడును; **విస్మృతబాహ్యాంతరింద్రియకృతసంచారుండును** - విస్మృత = మరచిన; బాహ్య = వెలుపలి; అంతర = లోపలి; ఇంద్రియ = ఇంద్రియములచే; కృత = చేయబడిన - చేసిన; సంచారుండును = కదలికలు ఉన్నవాడు; **హరిచింతాపరుండునునై** - హరి = హరి యొక్క; చింతా = ధ్యానమున; పరుండును = నిమగ్నుడును; ఐ = అయ్యి; **యుండుటందెలియలేక** - ఉండుటన్ = ఉండుటను; తెలియన్ = తెలుసికొన; లేక = లేక.

1-462-ఉ. | **కన్నులు** - కన్నులు = కన్నులు; **మూసి** - మూసి = మూసికొని; **బ్రాహ్మణుఁడు** - బ్రాహ్మణుఁడు = బ్రాహ్మణుడు; **గర్వముతోడుతనున్నవాఁడు** - గర్వము = అహంకారము; తోడుత = తోకూడి; ఉన్నవాఁడు = ఉన్నాడు; **చేసన్నలనైన** - చేన్ = చేతి; సన్నలన్ = గుర్తులతో; ఐన్ = అయినను; **రమ్మనఁడు** - రమ్ము = రమ్ము; అనఁడు = అనడు; **సారజలంబులుదెచ్చి** - సార = మంచి; జలంబులున్ = నీరు; తెచ్చి = తీసుకొని వచ్చి; **పోయఁడే** - పోయఁడు = పోయుట లేదు; ఏ = ఏ విధమైన; **మన్ననలైనఁజేయఁడు** - మన్ననలు = మర్యాదలు; ఐనన్ = అయినను; చేయఁడు = చేయుట లేదు; **సమగ్రఫలంబులు** - సమగ్ర = పక్వమునకు వచ్చిన – పండిన; ఫలంబులు = పండ్లు; **పెట్టఁడింత** -

వెట్టఁడు = పెట్టుట లేదు; ఇంత = ఇంత ఎక్కువగ; సంపన్నతనొందెనే - సంపన్నతన్ = సంపదను; ఒందెనే = సంపాదించాడా ఏమి; తన - తన = తన యొక్క; తపశ్చరణాప్రతిమప్రభావముల్ - తపస్ = తపస్సు; చరణ = చేయుట వలన; అప్రతిమ = సాటిలేని; ప్రభావముల్ = ప్రభావములతో – గొప్పదనముతో.

1-463-ఆ. | వారిఁగోరుచున్నవారికి - వారిన్ = నీరు; కోరుచు = అడుగుచు; ఉన్న = ఉన్న; వారు = వారు; కిన్ = కి; శీతలవారి - శీతల = చల్లని; వారి = నీరు; యిడుట - ఇడుట = ఇచ్చుట; యెట్టివారికయిన - ఎట్టి = ఎటువంటి; వారు = వారు; కిన్ = కి; అయినన్ = అయినను; వారితంబుగాని - వారితంబు = నివారింప బడుటకు - తప్పించుకొన; కాని = కాని - లేని; వలసిన - వలసిన = ముఖ్యమైన; ధర్మంబు = ధర్మము; వారి - వారి = నీరు; యిడఁడు - ఇడఁడు = ఇవ్వడు; దాహవారిగాఁడు - దాహ = దాహమును; వారి = వారించువాడు; కాఁడు = కాడు.

1-464-చ. | అని - అని = అని; మనుజేశ్వరుండు - మనుజేశ్వరుండు = రాజు, పరీక్షిత్తు {మనుజేశ్వరుండు - మానవులకు ప్రభువు, రాజు}; మృగయాపరిఖేదనితాంతదాహసంజనిత - మృగయా = వేట వలన కలిగిన; పరిఖేద = బాధతో - అలసటతో; నితాంత = అధికమైన; దాహ = దాహము వలన; సంజనిత = పుట్టుచున్న; దురంతరోషమున - దురంత = అంతులేని; రోషమున = రోషముతో; సంయమిదన్నుఁదిరస్కరించి - సంయమి = సంయమనము కలవాడు - తపస్వి; తన్నున్ = తనను; తిరస్కరించి = లెక్కచేయక; పూజనములుసేయఁడంచు - పూజనములు = మర్యాదలు; సేయఁడు = చేయడు; అంచున్ = అనుచును; మృతసర్పమునొక్కటి - మృత = మరణించిన; సర్పమున్ = పామును; ఒక్కటి = ఒకటి; వింటికోపునంబనివడి - వింటి = విల్లు యొక్క; కోపునన్ = కొప్పున - చివరతో - బాణముతో; పనివడి = పనిగట్టుకొని; తెచ్చి - తెచ్చి = తీసుకొనివచ్చి; వైచెనటు - వైచెన్ = వేసెను; అటు = అటు; బ్రహ్మమునీంద్రుని - బ్రహ్మ = బ్రహ్మ; మునీంద్రుని = ఋషి యొక్క; యంసవేదికన్ - అంసవేదికన్ = గూడలందలి సమస్థలములో - మెడలో.

1-465-వ. | ఇట్లతండు - ఇట్లు = ఈ విధముగ; అతండు = అతడు; ప్రత్యాహృతబాహ్యాంతరింద్రియుండగుట - ప్రత్యాహృత = వెనుకకు మరల్చబడిన; బాహ్య = బయటి; అంతర = లోపటి; ఇంద్రియుండు = ఇంద్రియములు కలవాడు; అగుటన్ = అయి ఉండుటను; నిమీలితలోచనుండుగానోపునో - నిమీలిత = మూసుకుపోయిన; లోచనుండున్ = కళ్ళు ఉన్నవాడు; కాన్ = అయ్యి; ఓపునో = ఉండవచ్చునేమో; యట్లుగాక - అట్లు = ఆ విధముగ; కాక = కాకపోయిన; గతాగతులగు - గతా = పోయేవాళ్ళు; ఆగతులు = వచ్చేవాళ్ళు; అగు = అయిన; క్షత్రబంధులచేనేమియని - క్షత్రబంధులు = భ్రష్టుక్షత్రియులు {క్షత్రబంధులు - భ్రష్టులైన క్షత్రియులకు వాడు జాతీయము}; చేన్ = వలన; ఏమి = ఏమి; అని = అని; మృషాసమాధినిష్ఠుండుగానోపునో - మృషా = కపట; సమాధి = సమాధి; నిష్ఠుండున్ = నిష్ఠలో ఉన్నవాడు; కాన్ = అయ్యి; ఓపునో = ఉండవచ్చేమో; యని - అని = అని; వితర్కించుచు - వితర్కించుచు = వ్యతిరిక్తముగ తర్కించుచు; వృథారోషదర్పంబున - వృథా = వ్యర్థమైన – అనవసరపు; రోష = రోషముతో కూడిన; దర్పంబున = దర్పముతో - గర్వముతో; మునిమూఁపున - ముని = ముని యొక్క; మూఁపున = మూపుమీద - మెడలో; గతాసువయిన - గత = పోయిన; అసువు = ఆయువు; అయిన = కల - చనిపోయిన; సర్పంబునిడి - సర్పంబున్ = పామును; ఇడి = ఉంచి - వేసి; నరేశ్వరుండుదనపురంబునకుంజనియెనంత -

నరేశ్వరుండు = రాజు, పరీక్షిత్తు {నరేశ్వరుడు - నరులకుప్రభువు - రాజు}; తన = తన యొక్క; పురంబున = పురమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అంత = అంతట; సమీపవర్తులైన - సమీప = సమీపములో – దగ్గరలో; వర్తులు = తిరుగుచున్నవారు; ఐన = అయినట్టి; మునికుమారులంతయుందెలియంజూచి - ముని = మునుల యొక్క; కుమారులు = కొడుకులు; అంతయున్ = మొత్తం అంతా; తెలియన్ = తెలిసేలాగ; చూచి = చూసి; శమీకనందనుండైన - శమీక = శమీకుని యొక్క; నందనుండు = పుత్రుడు; ఐన = అయినట్టి; శృంగికడకుంజని - శృంగి = శృంగి; కడ = దగ్గర; కున్ = కి; చని = వెళ్ళి.

1-466-క. | నర - నర = నరులను; గంధ - గంధ = మదమెక్కిన; గజ - గజ = ఏనుగులను; స్యందన = రథములను; తురంగంబులనేలు - తురంగంబులన్ = గుర్రములను; ఏలు = పాలించు; రాజు - రాజు = రాజు; తోయాతురుఁడై - తోయ = దాహముతో; ఆతురుడు = ఆత్రుత కలవాడు; ఐ = అయ్యి; పరఁగన్ - పరఁగన్ = పనిగట్టుకొని; నీజనకునిమెడనురగముఁదగిలించిపోయెనోడక - నీ = నీ; జనకుని = తండ్రి; మెడన్ = మెడలో; ఉరగమున్ = పామును; తగిలించి = చిక్కునట్లు చేసి; పోయెన్ = పోయెను; ఓడకన్ = సంకోచించక; తండ్రీ = అయ్యా.

1-467-వ. | అని - అని = అని; పలికిన - పలికిన = పలుకగ; సమానవయోరూపమునికుమారలీలాసంగి - సమాన = సమానమైన; వయస్ = వయస్సు కల; రూప = రూపము కల; ముని = మునుల యొక్క; కుమార = కుమారులతో; లీలా = క్రీడలకు; సంగి = కూడినవాడు; యయిన - అయిన = అయినట్టి; శృంగి - శృంగి = శృంగి; శృంగంబులతోడి - శృంగంబులన్ = కొమ్ములతో; తోడి = కూడియున్న (నందీశ్వరుని); మూర్తి - మూర్తి = వేషమును - రూపమును; ధరించినట్లు - ధరించినట్లు = వేసుకొన్నట్లు; విజృంభించి - విజృంభించి = చెలరేగి; రోష = రోషమువలన; సంరంభంబుననదిరిపడిబల్యన్నంబుల - సంరంభంబునన్ = తొట్రుపాటుతో; అదిరి = అదిరి – ఉలికి; పడి = పడి; బలి = బలిగా పెట్టిన; అన్నంబులన్ = అన్నములను; భుజించి - భుజించి = తిని; పుష్టంబులగునరిష్టంబులుంబోలె - పుష్టంబులు = బలిష్టులు; అగున్ = అయిన; అరిష్టంబులున్ = కాకులు; పోలెన్ = వలె; బలిసియు - బలిసియున్ = బలము కలవైనప్పటికిని; ద్వారంబులగాచికొని - ద్వారంబులన్ = ద్వారముల వద్ద; కాచికొని = ఎదురుచూచుచు; యుండు - ఉండు = ఉండు; సారమేయంబుల - సారమేయంబుల = కుక్కల; పగిది - పగిదిన్ = వలె; దాసభూతులగు - దాస = పనివాని; భూతులు = వంటివారు; అగు = అయినట్టి; క్షత్రియాభాసులెట్లు - క్షత్రియ = క్షత్రియ; అభాసులు = భ్రష్టులు; ఎట్లు = ఏ విధముగ; బ్రాహ్మణోత్తములచే - బ్రాహ్మణ = బ్రాహ్మణులను; ఉత్తముల = ఉత్తముల; చేన్ = చేత; స్వరక్షకులుగ - స్వ = తమ; రక్షకులుగ = రక్షించువారుగ – పరిపాలకులుగ; నిరూపితులయిరి - నిరూపితులు = నియమింపబడినవారు; అయిరి = అయితిరి; అట్టివారలెట్లు - అట్టి = అటువంటి; వారలు = వారు; ఎట్లు = ఏ విధముగ; తద్గృహంబుల - తత్ = వారి; గృహంబులన్ = ఇండ్లలోని; భాండసంగతంబగునన్నంబు - భాండ = కుండలలో; సంగతంబు = కూడిఉన్నది – కూడు; అగు = అయినట్టి; అన్నంబున్ = అన్నమును; భుజింపనర్హులగుదురు - భుజింపన్ = తినుటకు; అర్హులు = అర్హత కలవారు – యోగ్యులు; అగుదురు = అవుతారు; తత్కృతంబులయిన - తత్ = వారిచేత; కృతంబులు = చేయబడినవి; అయిన = అయిన; ద్రోహంబులెట్లు - ద్రోహంబులు = కీడులు; ఎట్లు = ఏ విధముగ; నిజస్వామింజెందునని - నిజ = తమ; స్వామిన్ = యజమానిని;

చెందుని = చెందును; అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-468-ఉ. | **ఆడడు** - ఆడడు = పలుకడు; **తన్ను** - తన్నున్ = తనను; **దూషణములాశ్రమవాసులఁగాని** - దూషణములు = నిందలు; ఆశ్రమ = ఆశ్రమములో; వాసులన్ = వసించువారిని; కాని = తప్ప; **వైరులంగూడఁడు** - వైరులన్ = శత్రువులను; కూడఁడు = కలవడు; **కందమూలములుగూడుగఁదించు** - కంద = కంద; మూలములు = మొదలగునవి (దుంపలు); కూడుగన్ = భోజనముగ; తించు = తినుచు; **సమాధినిష్ఠుఁడై** - సమాధి = సమాధిలో; నిష్ఠుఁడు = నిమగ్నమైనవాడు; ఐ = అయ్యి; **వీడఁడు** - వీడఁడు = వదలడు; **లోనిచూడ్కులను** - లోని = (ఆత్మ) లోపలి; చూడ్కులను = చూపులను; **విష్ణునిఁదక్కఁబరప్రపంచముంజూడఁడు** - విష్ణునిన్ = విష్ణుమూర్తిని; తక్కన్ = కాని; పర = ఇతరమైన; ప్రపంచమున్ = ప్రపంచార్థములను; చూడఁడు = చూడడు; **మద్గురుండు** - మత్ = నాయొక్క; గురుండు = గురువు; **ఫణిఁజుట్టఁగనేటికి** - ఫణిన్ = పామును; చుట్టఁగన్ = చుట్టుట; ఏటి = ఎందుల; కిన్ = కు; **రాచవానికిన్** - రాచ = రాజకులపు – క్షత్రియకులపు; వాడు = వాడు; కిన్ = కి.

1-469-ఉ. | **వోము** - వోము = వెళ్ళము; **హిరణ్యదానములఁబుచ్చుకొనంగ** - హిరణ్య = బంగారు; దానములన్ = దానములను; పుచ్చుకొనంగ = తీసుకొనుటకు; **ధనంబులేమియుందేము** - ధనంబులు = విత్తములు (దక్షిణలు); ఏమియున్ = ఏవియును; తేము = తీసుకొనిరాము; **సవంచనములుగ** - సవంచనములుగన్ = మోసములతో కూడిన; **దీవనలిచ్చుచు** - దీవనలు = దీవనలు - ఆశీర్వాదములను; ఇచ్చుచున్ = ఇచ్చుచు – చేయుచు; **వేసరింపఁగారాము** - వేసరింపఁగా = విసిగించుచు; రాము = రాము; **వనంబులన్** - వనంబులన్ = అడవిలో; **గృహవిరాములమై** - గృహ = గృహస్తాశ్రమ – ఆశ్రమము నందే; విరాములము = విరతులము; ఐ = అయ్యి; **నివసింపఁజెల్లరే** - నివసింపన్ = ఉండగ; చెల్లరే = చెల్లరే – అయ్యో; **పామును** - పామును = పామును; **వైవఁగాదగునె** - వైవఁగా = వేయుట; తగునె = తగునా ఏమి – ఏమి ధర్మము; **బ్రహ్మమునీంద్రుభుజార్గళంబునన్** - బ్రహ్మముని = బ్రహ్మర్షులలో; ఇంద్రు = శ్రేష్టుని; భుజా = భుజములయొక్క; గళంబునన్ = కంఠములో.

1-470-క. | **పుడమిఁగల** - పుడమిన్ = భూమి మీద; కల = కల; **జనులువొగడఁగఁగుడుతురుగట్టుదురుగాక** - జనులున్ = జనులు; ఒగడఁగన్ = వొగడునట్లు; కుడుతురున్ = (తింటే) తిందురు; కట్టుదురున్ = (కడితే) కట్టుదురు; కాక = అంతేకాని; **కువలయపతులై** - కువలయ = భూమండలమునకు; పతులు = భర్తలు; ఐ = ఐ ఉండి; **యడవులనిడుమలఁబడియెడి** - అడవులన్ = అడవులలో; ఇడుమలన్ = బాధలు - ఇబ్బందులు; పడియెడి = పడు; **బడుగులమెడనిడఁగదగునె** - బడుగుల = అశక్తుల – బలహీనుల; మెడన్ = మెడలో; ఇడఁగన్ = వేయుట; తగునె = తగునా ఏమి – ఏమి ధర్మము; **పన్నగశవమున్** - పన్నగ = పాము; శవమున్ = శవమును.

1-471-క. | **భగవంతుఁడు** - భగవంతుఁడు = మహిమాన్వితుడు; గోవిందుఁడు = కృష్ణుడు; **జగతింటెడఁబాసి** - జగతిన్ = భూలోకమును; ఎడఁబాసి = విడిచిపెట్టి; **చనిన** - చనినన్ = చనగా – వెళ్ళగా; **శాసింపంగాఁదగువారు** - శాసింపంగాన్ = కట్టుబాటుచేయుటకు; తగు = సామర్థ్యము కల; వారు = వారు; **లేమి** - లేమిన్ = లేకపోవుటచేత;

దుర్జనులెగసి - దుర్జనులు = చెడ్డమనుష్యులు; ఎగసి = చెలరేగి; మహాసాధుజనులనేఁచెదరకటా - మహా = గొప్ప; సాధు = సాత్వికులైన; జనులన్ = ప్రజలను; ఏఁచెదరు = బాధించెదరు – విసిగించెదరు; అకటా = అయ్యో.

1-472-క. | బాలకులారా - బాలకులారా = బాలకులారా; ధరిత్రీపాలకు - ధరిత్రీపాలకున్ = రాజును {ధరిత్రీపాలకుడు - భూమినిపాలించువాడు, రాజు}; శపియింతుననుచుబలువడిని - శపియింతున = శపించెదను; అనుచున్ = అనుచు; పలు = మిక్కిలి; వడిని = వేగముతో; విలోలాలకుఁడగు - విలోల = చెదిరిన; అలకుఁడు = ముంగురులు కలవాడు; అగు = అయిన; మునికుంజరబాలకుఁడరిగెంత్రిలోకపాలకులదరన్ - మునికుంజరబాలకుఁడు = శృంగి {మునికుంజరబాలకుఁడు - మునులలో సింహమువంటి శమీకుని కుమారుడు, శృంగి}; అరిగెన్ = వెళ్ళెను; త్రి = మూడు (3); లోక = లోకముల; పాలకులు = పాలకులు - అధిపతులు; అదరన్ = ఉలికి పడునట్లు;

1-473-వ. | ఇట్లు - ఇట్లు = ఈ విధముగ; రోషించి - రోషించి = రోషపడి – కినుక వహించి; కౌశకీనదికిం జని - కౌశకీ = కౌశకి అను; నది = నది; కిన్ = కి; చని = వెళ్ళి; జలోపస్పర్శంబుసేసి - జల = జలమును – నీటిని; ఉపస్పర్శంబున్ = (సంకల్పమునకు) తాకుట - ఆచమనము; చేసి = చేసి.

1-474-ఉ. | ఒడక - ఒడక = జంకు లేకుండగ; వింటికోపున - వింటి = విల్లుయొక్క; కోపున = కొప్పున - చివరతో; మృతోరగముంగొనివచ్చి - మృత = చనిపోయిన; ఉరగమున్ = పామును; కొని = తీసికొని; వచ్చి = వచ్చి; మాఱుమాటాడకయున్న - మాఱు = బదులు; మాటాడక = చెప్పక; ఉన్న = ఉన్నట్టి; మజ్జనకునంసతలంబునఁబెట్టి - మత్ = నా; జనకున్ = తండ్రియొక్క; అంస = భుజము - మూపు; తలంబునన్ = స్థలములో - భాగమున; పెట్టి = పెట్టి; దుర్మద క్రీడఁజరించు - దుర్ = చెడ్డ; మద = మదపు - గర్వపు; క్రీడన్ = ఆటతో; చరించు = తిరుగు; రాజు - రాజు = రాజు; హరకేశవులడ్డినఁనైనఁజచ్చుఁబో - హర = శివుడును; కేశవులు = విష్ణువును; అడ్డినన్ = అడ్డువచ్చుట; ఐనన్ = జరిగినను; చచ్చున్ = మరణించి; పో = పోవుగాక; యేడవనాఁడు - ఏడవ = ఏడవ (7); నాఁడు = దినమున; తక్షకఫణీంద్రవిషానలహేతిసంహతిన్ - తక్షక = తక్షకుడు అను; ఫణి = పాములలో; ఇంద్ర = శ్రేష్ఠుని; విష = విషము యొక్క; అనల = అగ్ని; హేతి = జ్వాలల - ఆయుధపు; సంహతిన్ = సమూహమునకు - దెబ్బకి.

1-475-వ. | అని - అని = అని; శమీకమహామునికుమారుండయిన - శమీక = శమీకుడు అను; మహా = గొప్ప; ముని = ముని యొక్క; కుమారుండు = పుత్రుడు; అయిన = అయినట్టి; శృంగి - శృంగి = శృంగి; పరీక్షిన్నరేంద్రుని - పరీక్షిత్ = పరీక్షత్తు; నరేంద్రుని = మహారాజుని; శపియించి - శపియించి = శపించి; నిజాశ్రమంబునకుంజనుదెంచి - నిజ = తన; ఆశ్రమంబున = ఆశ్రమమున; కున్ = కు; చనుదెంచి = వచ్చి; కంఠలగ్నకాకోదరకళేబరుండైన - కంఠ = కంఠమందు; లగ్న = తగిలి ఉన్న; కాకోదర = పాము; కళేబరుండు = శవము కలవాడు; ఐన = అయిన; తండ్రింజూచి - తండ్రిన్ = తండ్రిని; చూచి = చూసి.

1-476-క. | ఇయ్యెడ - ఈ = ఈ; ఎడన్ = తావున; నీకంఠమునను - నీ = నీ; కంఠమునను = మెడలో; నియ్యురగ - ఈ = ఈ; ఉరగ = పాము; కళేబరంబునిటు - కళేబరంబున్ = శవమును; ఇటు = ఈ విధముగ; వైచిన - వైచిన =

వేసిన; యా - ఆ = ఆ; యయ్యనిఁకనేమిసేయుదు - అయ్యన్ = పెద్దమనిషిని; ఇఁకన్ = ఇంకనూ; ఏమి = ఏమి; చేయుదున్ = చేయుదును; నెయ్యంబులు - నెయ్యంబులు = స్నేహధర్మములు; లేవు - లేవు = లేవు; సుమ్ము - సుమ్ము = సుమా; నృపులకుఁదండ్రీ - నృపులు = రాజులు {నృపులు - నరులను పాలించు వారు, రాజులు}; కున్ = కి; తండ్రీ = తండ్రీ.

1-477-శా. | ప్రారంభంబున - ప్రారంభంబున = ముందేమో; వేఁటవచ్చి - వేఁటన్ = వేటకి; వచ్చి = వచ్చి; ధరణీపాలుండు - ధరణీ = భూమిని; పాలుండు = పాలించువాడు - రాజు; మాతండ్రిపై - మా = మా; తండ్రి = తండ్రి; పైన్ = పైన; నేరంబేమియులేక - నేరంబు = అపరాధము; ఏమియున్ = ఏమాత్రము; లేక = లేకుండగ; సర్పశవమున్ - సర్ప = పాము; శవమున్ = కళేబరమును; నేఁడుగ్రుఁడై - నేఁడు = ఈ దినమున; ఉగ్రుఁడు = కోపిష్టి; ఐ = అయ్యి; వైచినాఁడీరీతిన్ - వైచినాఁడు = వేసినాడు; ఈ = ఈ; రీతిన్ = విధముగ; ఫణిగ్రమ్మఱన్ - ఫణి = పాము; క్రమ్మఱన్ = మరల; బ్రతుకునో - బ్రతుకునో = బ్రతుకుతుందో ఏమో; హింసించునో - హింసించునో = హింసించునో ఏమో; కోఱలన్ = కోరలతో; రారే - రారే = రండి; తాపసులార - తాపసులార = మునులారా; దీనిఁదివరే - దీనిన్ = దీనిని; తివరే = తీసివేయండి; రక్షింపరే - రక్షింపరే = రక్షించండి; మ్రొక్కె దన్ = ప్రార్థించెదను.

1-478-వ. | అని - అని = అని; వెఱపున - వెఱపునన్ = భయముతో; సర్పంబుఁదిగుచు - సర్పంబున్ = పామును; తిగుచు = తీసివేయు; నేర్పు - నేర్పు = నేర్పు - సామర్థ్యము; లేక - లేక = లేక; యెలుంగెత్తి - ఎలుంగు = గొంతు - కంఠస్వరము; ఎత్తి = ఎత్తి - పెంచి; యేడ్చుచున్న - ఏడ్చుచున్ = ఏడుచుచు; ఉన్న = ఉన్నట్టి; కుమారకు - కుమారకున్ = పుత్రుని; రోదనధ్వని - రోదన = ఏడుపు; ధ్వని = స్వరము; విని - విని = విని; యాంగిరసుండయిన - ఆంగిరసుండు = (బుద్ధిలో) బృహస్పతి; అయిన = అయినట్టి; శమీకుండు - శమీకుండు = శమీకుడు; సమాధిసాలించి - సమాధిన్ = సమాధి; సాలించి = చాలించి; మెల్లన - మెల్లన = మెల్లగా; కన్నులుదెఱచి - కన్నులు = కళ్ళు; తెఱచి = తెరచి; మూఁపున - మూఁపున = మెడలో; వ్రేలుచున్న - వ్రేలుచు = వ్రేలాడుచు; ఉన్న = ఉన్న; మృతోరగంబునీక్షించి - మృత = మరణించిన; ఉరగంబున్ = పామును; ఈక్షించి = చూసి; తీసి - తీసి = తీసి; పాఱవైచి - పాఱ = దూరముగ; వైచి = వేసి; కుమారకుంజూచి - కుమారకున్ = కొడుకుని; చూచి = చూసి.

1-479-క. | ఏకీడునాచరింపము - ఏ = ఏ; కీడున్ = కీడు - అపకారమును; ఆచరింపము = కలుగజేయము; లోకులకున్ - లోకులు = జనులు; కున్ = కు; మనము - మనము = మనము; సర్వలోక - సర్వ = సమస్త; లోక = లోకులను; సములమున్ = సమానముగా చూసువారము; శోకింపనేల - శోకింపన్ = ఏడ్చుట; ఏల = ఎందుకు; పుత్రక = కుమారా; కాకోదరమేల - కాకోదరము = పాము; ఏల = ఎందుకు; వచ్చెఁగంఠంబునకున్ - వచ్చెన్ = వచ్చెను; కంఠంబు = మెడమీద; కున్ = కు.

1-480-వ. | అని - అని = అని; యడిగినఁదండ్రికిఁగొడుకు - అడిగినన్ = అడుగగా; తండ్రి = తండ్రి; కిన్ = కి; కొడుకు = కుమారుడు; రాజు - రాజు = రాజు; వచ్చి - వచ్చి = వచ్చి; సర్పంబు - సర్పంబున్ = పామును; వైచుటయుందాను - వైచుటయున్ = వేసుటయును; తాను = తాను; శపించుటయును - శపించుటయును = శపించుటయును;

**వినిపించిననమ్ముని** - వినిపించిన = వినిపించిన; ఆ = ఆ; ముని = ముని; **తనదివ్యజ్ఞానంబుననమ్మానవేంద్రుండు** - తన = తనయొక్క; దివ్య = దివ్యమైన; జ్ఞానంబున = జ్ఞానము వలన; ఆ = ఆ; మానవ = మానవులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; **పరీక్షిన్నరేంద్రుండని** - పరీక్షిన్నరేంద్రుండు = పరీక్షిన్మహారాజు; అని = అని; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **కొడుకువలన** - కొడుకు = కుమారుని; వలనన్ = వలన; **సంతసింపక** - సంతసింపక = ఇష్టపడక; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

1-481-క. | **బెట్టిదమగు** - బెట్టిదము = కఠినము; అగు = అయిన; **శాపమునకు** - శాపము = శాపము; కున్ = కు; **దట్టపుద్రోహంబుగాదు** - దట్టపు = బలమగు; ద్రోహంబున్ = ద్రోహము; కాదు = కాదు; **ధరణీకాంతుంగట్టా** - ధరణీ = భూమికి; కాంతున్ = భర్తని - రాజును; కట్టా = అయ్యో; **యేల** - ఏల = ఎందుకు; శపించితి = శపించితివి; **పట్టీ** - పట్టీ = పుత్రా; **తక్షకవిషాగ్నిపాలగుమనుచున్** - తక్షక = తక్షకుడు అను; విష = విషము యొక్క; అగ్ని = అగ్నికి; పాలు = వశము; అగుము = అవ్వుము; అనుచున్ = అని.

1-482-ఆ. | **తల్లి** - తల్లి = తల్లి; **కడుపులోన** - కడుపు = గర్భము; లోన = లోపల; **ధగ్ధుఁడై** - ధగ్ధుఁడు = కాలిన వాడు; ఐ = అయ్యి; **క్రమ్మఱఁగమలనాభు** - క్రమ్మఱన్ = మరల; కమల = పద్మము {కమలనాభుడు - పద్మమునాభినకలవాడు, హరి}; నాభు = నాభి యందు కలవాడు – విష్ణువు; **కరుణఁగలిగినాఁడు** - కరుణన్ = కరుణతో; కలిగినాఁడు = బ్రతికినవాడు; **బలిమిగలిగి** - బలిమిన్ = బలము - శక్తి; కలిగి = కలిగి ఉండి; **ప్రజలఁబాలించుచున్నాడు** - ప్రజలన్ = జనులను; పాలించుచున్ = ఏలుచు; ఉన్నాడు = ఉన్నాడు; **దిట్టువడుగ** - తిట్టు = తిట్టే; వడుగ = వాడా; **రాజుఁదిట్టఁదగునె** - రాజున్ = రాజును; తిట్టన్ = తిట్టుట; తగునె = తగునా ఏమి - సరియైనదా ఏమి.

1-483-ఉ. | **కాపరి** - కాపరి = కాపలా కాసేవాడు; **లేని** - లేని = లేని; **గొఱ్ఱియల** - గొఱ్ఱియల = గొర్రెల; **కైవడిఁగంటకచోరకోటిచేనేపఱియున్నదీ** - కైవడిన్ = వలె; కంటక = దుష్టులు; చోర = దొంగలు; కోటి = పెద్ద సమూహము; చేన్ = చేత; ఏపు = అభివృద్ధి - బలము; అఱి = చెడి - లేక; ఉన్నది = ఉన్నది; ఈ = ఈ; **భువనమీశుఁడుగృష్ణుఁడు** - భువనము = లోకము; ఈశుఁడు = ఈశ్వరుడు; కృష్ణుఁడు = కృష్ణుడు; **లేమినిట్టిచో** - లేమిన్ = లేకపోవుటచేత; ఇట్టిచో = ఈ విధముగ అయినచో; **భూపరిపాలనంబు** - భూ = భూమిని; పరిపాలనంబు = ఏలుట; **సమబుద్ధినితండొనరింపఁజెల్లరే** - సమ = సమన్వయమగు; బుద్ధిన్ = బుద్ధితో; ఇతండు = ఇతడు; ఒనరింపన్ = చేయుచుండగ; చెల్లరే = తగునాఏమి – చెల్లునా ఏమి ; **యీ** - ఈ = ఈ; **పరిపాటి** - పరిపాటి = విధమైన; **ద్రోహమునకిట్లు** - ద్రోహము = అపరాధము - కీడు; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; **శపింపఁగనేల** - శపింపఁగ = శపించుట; ఏల = ఎందుకు; **బాలకా** - బాలకా = పిల్లవాడా.

1-484-సీ. | **పాపంబు** - పాపంబున్ = పాపము; **నీచేతఁబ్రాపించె** - నీ = నీ; చేతన్ = చేతను; ప్రాపించెన్ = కలిగెను; **మనకింక** - మనకు = మనకు; ఇంక = ఇక; **రాజు** - రాజు = రాజు; **నశించిన** - నశించిన = లేకపోయిన; **రాజ్యమందు** - రాజ్యము = రాజ్యము; అందున్ = లో; **బలవంతుఁడగువాఁడు** - బలవంతుఁడు = బలముతో కూడినవాడు; అగు = అయిన; వాఁడు = వాడు; **బలహీను** - బల = బలము; హీను = తక్కువవాని; **పశు** - పశు = పశువులు; దార = స్త్రీలు;

**హయ** - హయ = గుర్రములు; **సువర్ణాదులనపహరించు** - సువర్ణ = బంగారము; ఆదులన్ = మొదలగువానిని; అపహరించున్ = దొంగిలించును; **జార** - జార = వ్యభిచారులు; **చోరాదులు** - చోర = దొంగలు; **సంచరింతురు** - ఆదులు = మొదలగువారు; సంచరింతురు = మిక్కిలి తిరుగుదురు; **ప్రజకన్యోన్యకలహంబులతిశయిల్లు** - ప్రజ = ప్రజలు; కున్ = కు; అన్యోన్య = ఒకరితోఒకరికి; కలహంబులు = జగడములు; అతిశయిల్లు = అధికము అగును; **వైదికంబై** - వైదికంబు = వేదానుసారమైనది; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **వర్ణాశ్రమాచార** - వర్ణ = వర్ణములయొక్క {చతుర్వర్ణములు – బ్రాహ్మణ ,క్షత్రియ, వైశ్య, శూద్ర.}; ఆశ్రమ = ఆశ్రమములయొక్క {చతురాశ్రమములు – బ్రహ్మచర్య ,గృహస్త, వానప్రస్త, సన్యాస}; ఆచార = ఆచారముల - ఆచరింపబడు; **ధర్మమించుకలేక** - ధర్మము = ధర్మము – విధములు; ఇంచుక = కొంచెము కూడ; లేక = లేనివై; **తప్పిపోవునంతమీఁద** - తప్పి = తప్పి; పోవున్ = చరించును; అంత = ఆ; మీఁదన్ = పైన;

1-484.1-ఆ. | **లోకులర్థకామంబులఁదగిలి** - లోకులు = ప్రజలు; అర్థ = అర్థమునకు; కామంబులన్ = కామమునకు; తగిలి = లొంగిపోయి; **సంచరింప** - సంచరింప = వర్తింపగ; **ధరణినెల్ల** - ధరణిన్ = భూమి మీద ; ఎల్లన్ = అంతట; **వర్ణసంకరములు** - వర్ణ = వర్ణములు; సంకరములు = కలుషితమగుటలు; **వచ్చును** - వచ్చును = కలుగును; మర్కట = కోతుల; **సారమేయ** - సారమేయ = కుక్కల; **కులము** - కులము = గుంపుల; **మేరఁబుత్ర** - మేరన్ = వలె; పుత్ర = కొడుకా.

1-485-ఉ. | **భారతవంశజుంబరమభాగవతున్** - భారత = భరతుని; వంశజున్ = వంశమునందు పుట్టినవాని; పరమ = ఉత్కృష్టమైన; భాగవతున్ = భాగవత మార్గానుయాయిని – భాగవతుని; **హయమేధయాజినాచారపరున్** - హయ = అశ్వ; మేధ = మేధ; యాజి = యజ్ఞము చేసినవానిని; ఆచారపరున్ = ఆచారవంతుని; **మహానయవిశారదు** - మహా = గొప్ప; నయ = నీతికల; విశారదున్ = నేర్పరిని; **రాజకులైకభూషణున్** - రాజ = రాజుల; కుల = సమూహమునకు; ఏక = ముఖ్యమైన; భూషణున్ = ఆభరణము వంటివానిని; **నీరముగోరి** - నీరము = నీరు; కోరి = కోరి; **నేఁడు** - నేఁడు = ఇవేళ; **మన** - మన = మనయొక్క; **నేలకు** - నేల = ప్రదేశమున; కున్ = కు; **వచ్చిన** - వచ్చిన = వచ్చిన; **యర్థి** - అర్థిన్ = అర్థించువానిని; **భక్తి** - భక్తి = భక్తితో; **సత్కారముసేసి** - సత్కారము = గౌరవము; సేసి = చేసి; **పంపఁజనుఁగాక** - పంపన్ = పంపుట; చనున్ = తగును; కాక = అంతేకాని; **శపింపఁగ** - శపింపఁగన్ = శపించుట; **నీకు** - నీకు = నీకు; **ధర్మమే** - ధర్మమే = ధర్మమా ఏమిటి.

1-486-క. | **భూపతికి** - భూ = భూమికి; పతి = భర్త అయినవాని - రాజు; కిన్ = కి; నిరపరాధమ = అపరాధమేమిలేక; **శాపముదానిచ్చె** - శాపమున్ = శాపమును; తాన్ = తాను; ఇచ్చెన్ = ఇచ్చెను; **బుద్ధిచాపలమున** - బుద్ధి = బుద్ధి; చాపలమున = చపలత్వముతో; మా = మా; **పాపఁడు** - పాపఁడు = పిల్లవాడు; **వీఁడొనరించిన** - వీఁడు = వీడు; ఒనరించిన = చేసిన; **పాపముదొలఁగింపు** - పాపమున్ = పాపమును; తొలఁగింపు = తొలగింపుము; **కృష్ణ** - కృష్ణ = కృష్ణా; **పరమేశ** - పరమేశ = ఉత్కృష్టమైన ప్రభువా - పరమేశ్వరా; హరీ = పాపములను హరించువాడా - హరీ.

1-487-క. | **పొడిచినఁదిట్టినఁగొట్టినఁ** - పొడిచినన్ = పొడిచినను; తిట్టినన్ = తిట్టినను; కొట్టినన్ = కొట్టినను; **బడుచుందురుగాని** - పడుచున్ = పడుతు; ఉందురు = ఉంటారు; కాని = కాని; **పరమభాగవతులుదారొడఁబడరు** - పరమ = ఉత్కృష్టమైన; భాగవతులు = భాగవతానుయాయులు - భాగవతులు; తారు = తాము; ఒడఁబడరు = సిద్ధపడరు; **మాఱుసేయఁగఁగొడుకా** - మాఱు = ప్రతీకారము; సేయఁగన్ = చేయుటకు; కొడుకా = పుత్రా; **విభుఁడెగ్గుసేయఁగోరఁడు** - విభుఁడు = ప్రభువు; ఎగ్గు = కీడు; సేయన్ = చేయుటను; కోరఁడు = కోరుకొనడు; నీకున్ = నీకు.

1-488-క. | **చెలఁగరు** - చెలఁగరు = రెచ్చిపోరు; **కలఁగరు** - కలఁగరు = క్రుంగిపోరు; సాధులు = మంచి నడవడిక కలవారు; **మిళితములయి** - మిళితములు = కలగలుపులు; అయి = అయ్యి; **పరులవలన** - పరుల = ఇతరుల; వలనన్ = వలన; **మేలుంగీడున్** - మేలున్ = మంచి; కీడున్ = చెడులు; **నెలకొనినసైననాత్మకు** - నెలకొనినన్ = కలిగినట్లు; ఐన = అయినను; ఆత్మ = ఆత్మ; కున్ = కి; **నొలయవు** - ఒలయవు = కలుగవు; **సుఖదుఃఖచయములుగ్రములగుచున్** - సుఖ = సుఖముల; దుఃఖ = దుఃఖముల; చయములు = సమూహములు; ఉగ్రములు = భీకరములు; అగుచున్ = అవుతూ.

1-489-వ. | **అని** - అని = అని; **యిట్లు** - యిట్లు = ఈ విధముగ; **శమీకమహామునీంద్రుండుగ్రమ్మఱింప** - శమీక = శమీకుడు అను; మహా = గొప్ప; ముని = మునులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; క్రమ్మఱింపన్ = మరలింపుటకు; **శక్తి** - శక్తి = సామర్థ్యము; **లేని** - లేని = లేని; **కొడుకుసేసిన** - కొడుకు = కుమారుడు; సేసిన = చేసిన; **పాపంబునకు** - పాపంబున = పాపమున; కున్ = కు; **సంతాపంబునొంది** - సంతాపంబున్ = వేదన; ఒంది = పొంది; **తనశిష్యునొక** - తన = తనయొక్క; శిష్యున్ = శిష్యులలో; ఒక = ఒక; **మునికుమారునింబిలిచి** - ముని = మునులలో; కుమారునిన్ = కుమారుని; పిలిచి = పిలిచి; **యేతద్వృత్తాంతంబంతయు** - ఏ = ఏదైతే ఉందో; తత్ = ఆ; వృత్తాంతంబు = సంగతిని; అంతయున్ = సమస్తమును; **రాజునకెఱింగించి** - రాజు = రాజు; కున్ = కు; ఎఱింగించి = తెలియజేసి; **రమ్మని** - రమ్ము = రావలసినది; అని = అని; **పంచెనంతనా** - పంచెన్ = పంపెను; అంతన్ = అంతట; ఆ = ఆ; **యభిమన్యుపుత్రుండు** - అభిమన్యు = అభిమన్యుని; పుత్రుండు = కొడుకు - పరీక్షిత్తు; **శమీకమునిశిష్యువలన** - శమీక = శమీకుడు అను; ముని = మునియొక్క; శిష్య = శిష్యుని; వలనన్ = వలన; **శాపవృత్తాంతంబు** - శాప = శాపము గురించిన; వృత్తాంతంబున్ = సంగతులు; **విని** - విని = విని; **కామక్రోధాది** - కామ = కామము; క్రోధ = క్రోధము; ఆది = మొదలగు; **విషయాసక్తుండగు** - విషయ = విషయములందు; ఆసక్తుండు = తగులుకొన్నవాడు; అగు = అయినట్టి; **తనకుందక్షకవిషాగ్ని** - తన = తన; కున్ = కు; తక్షక = తక్షకుని; విష = విషపు; అగ్ని = అగ్ని; **విరక్తిబీజంబగుననుచుఁగరినగరంబునకుంజని** - విరక్తిన్ = విరక్తికి; బీజంబున్ = మూలకారణము; అగు = అగును; అనుచున్ = అనుచు; కరి = హస్తినా; నగరంబు = పురము; కున్ = కు; చని = వెళ్ళి; **యేకాంతంబున** - ఏకాంతంబున = ఒంటరితనములో.

1-490-ఉ. | **ఏటికి** - ఏమిటి = ఎందుల; కిన్ = కు; **వేఁటవోయితి** - వేఁటన్ = వేటకొరకు; ఓయితిన్ = వెళ్ళితిని; **మునీంద్రుఁడు** - ముని = మునులలో; ఇంద్రుఁడు = శ్రేష్ఠమైనవాడు; **గాఢసమాధినుండఁగానేటికిఁ**

**దద్భుజాగ్రముననేసితి** - గాఢ = గాఢమైన; సమాధిన్ = సమాధిలో; ఉండగా = ఉండఁగా; ఏటి = ఎందుల; కిన్ = కు; తత్ = అతని; భుజ = భుజము; అగ్రమునన్ = పైన; ఏసితి = వేసితిని; **సర్పశవంబుఁదెచ్చి** - సర్ప = పాముయొక్క; శవంబున్ = శవమును; తెచ్చి = తీసుకొనివచ్చి; **నేఁడేటికిఁబాపసాహసములీక్రియఁజేసితి** - నేడు = ఇవేళ; ఏటి = ఎందుల; కిన్ = కు; పాప = పాపముతోకూడిన; సాహసములు = తెగువలు; ఈ = ఈ; క్రియన్ = విధముగా; చేసితి = చేసితిని; **దైవయోగమున్** - దైవ = దైవము వలన; యోగమున్ = కూడునది - కలుగునది; **దాఁటఁగరాదు** - దాఁటఁగన్ = దాటుటకు – తరించుటకు; రాదు = వీలుకాదు; **వేగిరమ** - వేగిరమ = శీఘ్రమే; **తథ్యముగీడు** - తథ్యము = తప్పక; కీడు = అశుభము; **జనించు** - జనించు = కలుగును; **ఘోరమై** - ఘోరము = భయంకరము; ఐ = అయ్యి.

1-491-ఉ. | **పామువిషాగ్నికీలలనుబ్రాణములేగిఁననేఁగుఁగాక** - పాము = పాముయొక్క; విష = విషపు; అగ్ని = అగ్ని; కీలలను = మంటల వలన; ప్రాణములు = ప్రాణములు; ఏగిఁనన్ = పోయినచో; ఏఁగున్ = పోవును; కాక = కాక; **యీ** - ఈ = ఈ; **భూమియు** - భూమియున్ = ఆస్తియును; **రాజ్యభోగములుఁబోయిననిప్పుడపోవుఁగాక** - రాజ్య = రాజ్యము వలని; భోగములున్ = భోగములును {అష్టభోగములు – గృహము, శయ్య, వస్త్రము, ఆభరణము, స్త్రీ, పుష్పము, గంధము, తాంబూలము}; పోయినన్ = పోయినచో; ఇప్పుడన్ = ఇప్పుడే; పోవున్ = పోవును; కాక = కాక; **సౌదామనిఁబోలు** - సౌదామనిన్ = మెరుపుతీగ; పోలున్ = వంటిదైన; **జీవనముదథ్యముగాఁదలపోసి** - జీవనము = జీవితము; తథ్యముగాన్ = సత్యమైనదిగా; తలపోసి = అనుకొని; **యింక** - ఇంక = ఇంక; **నేనేమని** - నేన్ = నేను; ఏమి = ఏమి; అని = అని; **మాఱుదిట్టుదు** - మాఱున్ = ఎదురు; తిట్టుదున్ = తిట్టుదును; **మునీంద్రకుమారకు** - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠుని; కుమారు = కొడుకు; కున్ = కును; **దుర్నివారకున్** - దుర్నివార = నివారించుటకు కష్టమైనవాని; కున్ = కి.

1-492-ఆ. | **రాజననుచుఁబోయి** - రాజన్ = రాజును; అనుచున్ = అనుచు; పోయి = వెళ్ళి; **రాజ్యగర్వంబున** - రాజ్య = రాజ్యము వలని ; గర్వంబున = మదముతో; **వనముకొఱకు** - వనము = నీరు; కొఱకున్ = కోసము; **వారివనమునొచ్చి** - వారి = వారియొక్క; వనమున్ = అశ్రమమును; నొచ్చి = ప్రవేశించి; **దందశూకశవముఁదండ్రిపై** - దందశూక = పాము యొక్క; శవమున్ = శవమును; తండ్రి = తండ్రి; పైన్ = పైన; **వైచినఁబొలియఁదిట్టకేలపోవు** - వైచినన్ = వేసిన; పొలియన్ = చచ్చునట్లు; తిట్టక = శపింపక; ఏల = ఎలా; పోవు = వెళ్ళును; **సుతుఁడు** - సుతుఁడు = పుత్రుడు.

1-493-క. | **గోవులకును** - గోవులు = గోవులు; కున్ = కు; **బ్రాహ్మణులకు** - బ్రాహ్మణులు = బ్రాహ్మణులు; కున్ = కు; **దేవతలకునెల్లప్రొద్దుఁదెంపునఁగీడుంగావించు** - దేవతలు = దేవతలు; కున్ = కు; ఎల్ల = అన్ని; ప్రొద్దున్ = వేళలందు; తెంపునన్ = తెంపరితనముచో; కీడున్ = అశుభములు; కావించు = చేయు; **పాపమానసమే** - పాప = పాపపు – చెడు; మానసము = బుద్ధి; ఏ = ఎట్టి; **విధమునఁబుట్టకుండ** - విధమునన్ = విధము వలన; పుట్టకుండన్ = కలుగకుండఁగ; **నేవారింతున్** - నేన్ = నేను; వారింతున్ = ఆడ్డగలను.

1-494-వ. | **అని** - అని = అని; వితర్కించె = విశిష్టముగ విమర్శించెను.

1-495-క. | **దామోదరపదభక్తింగామాదుల** - దామోదర = విశ్వము ఉదరమున కలవాని - కృష్ణుని; పద = పదములఎడ; భక్తిన్ = భక్తివలన; కామ = కామము; ఆదుల = మొదలగువానిని; **గెల్చినాఁడుగావునఁగరుణన్** - గెల్చినాఁడు = జయించెను; కావునన్ = అందుచేత; కరుణన్ = దయతో; **భూమీశుఁడలుగఁడయ్యెను** - భూమి = భూమికి; ఈశుఁడు = ప్రభువు – పరీక్షిత్తు; అలుగన్ = కినియ కుండువాడు; అయ్యెను = అయ్యెను; **సామర్థ్యముగలిగి** - సామర్థ్యము = శక్తి; కలిగిన్ = ఉండియు; **దోషసంగిన్** - దోష = అపరాధమును; సంగిన్ = కూడినవానిని; శృంగిన్ = శృంగిని.

1-496-వ. | **అంత** - అంత = అంతట; **మునికుమారుండు** - ముని = ముని; కుమారుండు = కుమారుడు (శృంగి); **శపించిన** - శపించిన = శపించినట్టి; **వృత్తాంతంబుదక్షకుండు** - వృత్తాంతంబున్ = సమాచారమును; తక్షకుండు = తక్షకుడు; **విని** - విని = విని; **యెడరు** - ఎడరు = సమయము కోసము; **వేచియుండెనిటఁదక్షకవ్యాళవిషానలజ్వాలాజాలంబునందనకుదనకు** - వేచి = ఎదురు చూచుచు; ఉండెన్ = ఉండెను; ఇటన్ = ఇక్కడ; తక్షక = తక్షకుడు అను; వ్యాళ = పాము; విష = విషపు; అనల = అగ్ని; జ్వాల = మంటల; జాలంబునన్ = సమూహముతో; తన = తన; కున్ = కి; **సప్తమ** - సప్తమ = ఏడవ (7); **దినంబున** - దినంబునన్ = నాడు; **మరణంబని** - మరణంబు = మరణము; అని = అని; **యెఱింగినవాఁడుగావున** - ఎఱింగిన = తెలిసిన; వాఁడు = వాడు; కావున = అగుటవలన; **భూపాలుండు** - భూ = భూమిని; పాలుండు = పాలించువాడు - రాజు; **భూలోక** - భూ = భూమి అను; లోక = లోకమందలి; **స్వర్గలోక** - స్వర్గ = స్వర్గము అను; లోక = లోకమందలి; **భోగంబులు** - భోగంబులు = భోగములు; **హేయంబులని** - హేయంబులు = అసహ్యకరమైనవి; అని = అని; **తలంచి** - తలంచి = తలచుకొని; **రాజ్యంబు** - రాజ్యంబున్ = రాజ్యమును; **విసర్జించి** - విసర్జించి = వదలిపెట్టి; **నిరశనదీక్షాకరణంబు** - నిరశన = నిరాహారము అను; దీక్ష = దీక్ష; కరణంబున్ = ఆచరించుటను; సంకల్పించుకొని = సంకల్పముతో - నిర్ణయించుకొని.

1-497-మ. | **తులసీసంయుతదైత్యజిత్పదరజస్తోమంబుకంటెన్** - తులసీ = తులసితో; సంయుత = కూడియుండి; దైత్య = దైత్యులను; జిత్ = జయించిన వాని; పద = పదముల యొక్క; రజస్ = రేణువుల; స్తోమంబు = గుంపు; కంటెన్ = కంటెను; **మహోజ్జ్వలమై** - మహా = అధికమైన; ఉజ్జ్వలము = ప్రకాశవంతము; ఐ = అయ్యి; **దిక్పతిసంఘసంయుతజగత్సౌభాగ్యసంధాయియై** - దిక్ = దిక్కులకు; పతి = పాలకుల; సంఘ = సమూహముతో; సంయుత = కూడిన; జగత్ = లోకమునకు; సౌభాగ్య = సౌభాగ్యమును; సంధాయి = కూర్చునది; ఐ = అయ్యి; **కలిదోషావళినెల్లఁబాపు** - కలి = కలి వలని; దోష = దోషముల యొక్క; ఆవళిన్ = సమూహము; ఎల్లన్ = సమస్తమును; పాపు = పోగొట్టు; **దివిషద్గంగాప్రవాహంబులోపలికింబోయి** - దివిషత్ = దేవలోకము నందలి; గంగా = గంగయొక్క; ప్రవాహంబు = ప్రవాహము; లోపలి = లోపలి; కిన్ = కి; పోయి = వెళ్ళి; **మరిష్యమాణుఁడగుచుంబ్రాయోపవేశంబునన్** - మరిష్య = మరణమునకు; మాణుఁడు = సిద్ధపడినవాడు; అగుచున్ = అగుచు; ప్రాయస్ = పోవుటకొరకైన; ఉపవేశంబునన్ = ఉపవాసములో ( ఆహారాదులు మాని మరణమునకు కెదురు చూచుట).

1-498-క. | **చిత్తము** - చిత్తమున్ = మనసును; **గోవిందపదాయత్తముఁగావించి** - గోవింద = కృష్ణుని; పద = పదములందు; ఆయత్తమున్ = నిలువబడినదిగా; కావించి = చేసి; **మౌనియై తనలోనే** - మౌని = మౌనము ధరించిన వాడు; ఐ = అయ్యి; తన = తన; లోన్ = లో; ఏ = ఏ; **తత్తఱము** - తత్తఱము = కంగారు – తొట్రుపాటు; **లేక** - లేక = లేకుండగ; **భూవరసత్తముఁడు** - భూ = భూమికి; వర = భర్తలలో; సత్తముఁడు = ఉత్తముడు; **వసించె** - వసించె = ఉండెను; **ముక్తసంగత్వమునన్** - ముక్త = విడిచిన; సంగత్వమునన్ = సమస్త బంధనములతో {సంగత్వము - సంగములుకల స్థితి – సమస్త బంధనములు}.

1-499-వ. | **ఇట్లు** - ఇట్లు = ఈ విధముగ; **పాండవపౌత్రుండు** - పాండవ = పాండవుల యొక్క; పౌత్రుండు = మనుమడు; **ముకుందచరణారవింద** - ముకుంద = విష్ణుమూర్తి యొక్క; చరణ = పాదములు అను; అరవింద = పద్మములకు; **వందనానంద** - వందన = నమస్కరించుట వలన కలిగిన; ఆనంద = ఆనందముతో; **కందాయమాన** - కందాయ = మేఘమే; మాన = అగుచున్న; **మానసుండై** - మానసుండు = మానసము కలవాడు; ఐ = అయ్యి; **విష్ణుపదీతీర్థంబునంబ్రాయోపవేశంబుననుండుట** - విష్ణుపదీ = గంగానది {విష్ణుపది - విష్ణుమూర్తి పాదమున పుట్టినది, గంగ}; తీర్థంబునన్ = పుణ్య రేవు నందు; ప్రాయోపవేశంబున = ప్రాయోపవేశము {ప్రాయోపవేశము - ఆహారాదులు మాని మరణమున కెదురుచూచుచు కూర్చొనుట అను దీక్ష }; ఉండుట = ఉండుట; **విని** - విని = విని; **సకలలోకపావనమూర్తులు** - సకల = సమస్త; లోక = లోకములందలి; పావన = పవిత్రము కలుగ చేయగల ; మూర్తులు = రూపము కలవారు; **మహానుభావులునగుచుఁదీర్థంబులకుందీర్థత్వంబులొసంగసమర్థులైన** - మహా = గొప్ప; అనుభావులు = అనుభవము కలవారు; అగుచున్ = అగుచు; తీర్థంబుల = పుణ్యమును ఒసగు క్షేత్రముల; కున్ = కు; తీర్థత్వంబులు = పుణ్యము ఒసగగల స్వభావములను; ఒసంగ = కలిగింపగల; సమర్థులు = సామర్థ్యము కలవారు; ఐన = అయినట్టి; **యత్రి** - అత్రి = అత్రి; **విశ్వామిత్ర** - విశ్వామిత్ర = విశ్వామిత్రుడు; **మైత్రేయ** - మైత్రేయ = మైత్రేయుడు; **భృగు** - భృగు = భృగువు; **వసిష్ఠ** - వసిష్ఠ = వసిష్ఠుడు; **పరాశర** - పరాశర = పరాశరుడు; **చ్యవన** - చ్యవన = చ్యవనుడు; **భరద్వాజ** - భరద్వాజ = భరద్వాజుడు; **పరశురామ** - పరశురామ = పరశురాముడు; **దేవల** - దేవల = దేవలుడు; **గౌతమ** - గౌతమ = గౌతముడు; **కశ్యప** - కశ్యప = కశ్యపుడు; **కణ్వ** - కణ్వ = కణ్వుడు; **కలశసంభవ** - కలశసంభవ = కలశసంభవుడు; **వ్యాస** - వ్యాస = వ్యాసుడు; **పర్వత** - పర్వత = పర్వతుడు; **నారద** - నారద = నారదుడు; **ప్రముఖులైన** - ప్రముఖులు = మొదలగు ప్రసిద్ధులు; ఐన = అయినట్టి; **బ్రహ్మర్షి** - బ్రహ్మర్షి = బ్రహ్మర్షులు; **దేవర్షి** - దేవర్షి = దేవర్షులు; **రాజర్షి** - రాజర్షి = రాజర్షులు అగు; **పుంగవులును** - పుంగవులును = శ్రేష్ఠులును; **కాండర్షులయిన** - కాండర్షులు = కాండర్షులు {కాండర్షులు - వేద కాండములను అధ్యయనము చేసినవారు}; అయిన = అయిన; **యరుణాదులును** - అరుణ = అరుణుడు; ఆదులును = మొదలగువారును; **మఱియు** - మఱియున్ = ఇంకను; **నానాగోత్రసంజాతులైన** - నానా = అనేక; గోత్ర = గోత్రములలో; సంజాతులు = పుట్టిన వారు; ఐన = అయిన; **మునులును** - మునులును = మునులును; **శిష్యప్రశిష్యసమేతులై** - శిష్య = శిష్యులను; ప్రశిష్య = శిష్యుల శిష్యులను; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; **చనుదెంచిన** - చనుదెంచినన్ = వచ్చిన; **వారలకుఁబ్రత్యుత్థానంబుసేసి** - వారలు = వారలు; కున్ = కు; ప్రత్యుత్థానంబున్ = లేచి ఎదురు వచ్చి ఆహ్వానించుట; సేసి = చేసి; **పూజించి** - పూజించి = పూజలు చేసి; **దండప్రణామంబులాచరించి** - దండప్రణామంబున్ = సాష్టాగ

నమస్కారము {దండప్రణామము -సాష్టాగ నమస్కారము -దండము వలె భూమిపై పడి నమస్కరించుట}; ఆచరించి = చేసి; **కూర్చుండ** - కూర్చుండ = కూర్చుండమని; నియోగించి = నియమించి.

1-500-క. | **క్రమ్మఱనమ్మునివిభులకు** - క్రమ్మఱన్ = మరల; ఆ = ఆ; ముని = మునులలో; విభుల = శ్రేష్ఠుల; కున్ = కు; **నమ్మనుజేంద్రుండు** - ఆ = ఆ; మనుజ = మనుజులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; **మ్రొక్కి** - మ్రొక్కి = నమస్కరించి; **హర్షాశ్రుతతుల్** - హర్ష = ఆనందము వలని; అశ్రు = కన్నీటి; తతుల్ = ధారలు; **గ్రమ్మఁగ** - క్రమ్మఁగ = కమ్ముకొనగ; **ముకుళితకరుఁడై** - ముకుళిత = మోడ్చిన; కరుఁడు = చేతులు కలవాడు; ఐ = అయ్యి; **సమ్మతముగఁజెప్పెనాత్మ** - సమ్మతముగన్ = మనస్పూర్తిగ; చెప్పెన్ = చెప్పెను; ఆత్మ = తన యొక్క; సంచారంబున్ = సంచరించిన విధములను.

1-501-ఉ. | **ఓపిక** - ఓపిక = ఓర్పు; **లేక** - లేక = నశించి; **చచ్చిన** - చచ్చిన = మరణించిన; **మహోరగముంగొనివచ్చి** - మహా = పెద్ద; ఉరగమున్ = పామును; కొని = తీసికొని; వచ్చి = వచ్చి; కోపినై = కోపిష్టినై; **తాపసు** - తాపసు = మునియొక్క; **మూపుపైనిడిన** - మూపు = భుజముల; పైన్ = మీద; ఇడిన = వేసిన; **దారుణచిత్తుఁడ** - దారుణ = భయంకరమైన; చిత్తుఁడన్ = మనసుకలవాడను; **మత్తుఁడన్** - మత్తుఁడన్ = మదించినవాడను; **మహాపాపుఁడపాపుఁడ** - మహా = గొప్ప; పాపుఁడన్ = పాపము చేసినవాడను; **మీరు** - మీరు = మీరు; **పాపతృణపావకులుత్తములయ్యలార** - పాప = పాపము అను; తృణ = గడ్డిపోచకు; పావకులు = అగ్నివంటి వారు; ఉత్తములు = శ్రేష్టులు; అయ్యలార = తండ్రులారా; నా = నాయొక్క; **పాపము** - పాపము = పాపము; **వాయు** - వాయు = పోవు; **మార్గముఁగృపావరులార** - మార్గమున్ = దారిని; కృపా = దయను; వరులార = ప్రసాదించు వారలారా; **విధించి** - విధించి = నిర్ణయించి; చెప్పరే = చెప్పండి.

1-502-ఉ. | **భూసురపాదరేణువులు** - భూసుర = బ్రాహ్మణుల {భూసురులు - భూమికిదేవతలు, బ్రాహ్మణులు}; పాద = పాదముల; రేణువులు = ధూళి కణములు; **పుణ్యులఁజేయు** - పుణ్యులన్ = పుణ్యవంతులునుగా; చేయున్ = చేయును; **నరేంద్రులన్** - నరేంద్రులన్ = రాజులను {నరేంద్రులు - నరులలో శ్రేష్టులు , రాజులు}; **ధరిత్రీసురులార** - ధరిత్రీసురులార = బ్రాహ్మణులారా {భూసురులు - భూమికిదేవతలు, బ్రాహ్మణులు}; **మీచరణరేణుకణంబులు** - మీ = మీయొక్క; చరణ = పాదముల యొక్క; రేణు = దుమ్ము; కణంబులున్ = కణములు; **మేను** - మేనున్ = శరీరమును; **సోఁక** - సోఁకన్ = తగలగా; **నా** - నాన్ = నేను; **చేసిన** - చేసిన = చేసినట్టి; **పాపమంతయు** - పాపము = పాపము; అంతయున్ = సమస్తమును; **నశించెగృతార్థుఁడనైతినెద్ది** - నశించెన్ = నశించి పోయినది; కృతార్థుఁడన్ = ధన్యుడను; ఐతిన్ = అయితిని; ఎద్ది = ఏది; **యేఁజేసిన** - ఏన్ = ఎలా; చేసిన = చేసినట్లైతే; **ముక్తి** - ముక్తి = ముక్తి; **పద్ధతికిఁజెచ్చెరఁబోవఁగఁవచ్చుఁజెప్పరే** - పద్ధతి = మార్గము; కిన్ = నకు; చెచ్చెరన్ = శీఘ్రముగ; పోవఁగన్ = వెళ్ళుట; వచ్చున్ = కలుగునో - సిద్ధించునో; చెప్పరే = చెప్పండి – ఉపదేశించండి.

1-503-క. | **భీకరతరసంసార** - భీకరతర = మిక్కిలి భయంకరమైన {భీకరము - భీకరతరము - భీకరతమము}; సంసార = సంసారము వలన; **వ్యాకులతన్** - వ్యాకులతన్ = చీకాకులతో; **విసిగి** - విసిగి = విసుగు చెంది; **దేహ** - దేహ =

శరీరమును; **వర్జన** - వర్జన = వర్జించు; **గతినాలోకించు** - గతి = మార్గము గురించి; ఆలోకించు = చూచుచున్న; **నాకుఁదక్షకకాకోదరవిషము** - నాకున్ = నాకు; తక్షక = తక్షకుడు అను; కాకోదర = పాము; విషము = విషము; **ముక్తికారణమయ్యెన్** - ముక్తి = ముక్తికి; కారణము = కారణము; అయ్యెన్ = అయినది.

1-504-క. | **ఏపారునహంకారవ్యాపారములందు** - ఏపారు = అధికమైన; అహంకార = అహంకార పూరితములగు; వ్యాపారములు = ప్రవర్తనలు; అందున్ = లో; **మునిఁగి** - మునిఁగి = లీనమై; **వర్తింపంగా** - వర్తింపంగాన్ = తిరుగుచుండగ; **నాపాలిటి** - నా = నా; పాలిటి = వంతుకి – వరకు; **హరి** - హరి = హరి; భూసుర = బ్రాహ్మణుని {భూసురులు - భూమికి దేవతలు – బ్రాహ్మణులు}; **శాపవ్యాజమున** - శాప = శాపము అను; వ్యాజమున = మిషచేత; **ముక్తసంగుంజేసెన్** - ముక్త = విడిచిన; సంగున్ = బంధములు కలవాడు {ముక్తసంగుడు - సంగములను విడిచినవాడు – సంసారబంధనములు విడిచినవాడు}; చేసెన్ = చేసెను.

1-505-మ. | **ఉరుగాధీశువిషానలంబునకు** - ఉరుగ = పాములలో; అధీశు = ప్రభువు యొక్క- తక్షకుని; విష = విషము అను; అనలంబున = అగ్ని; కున్ = కి; **మేనొప్పింతు** - మేను = శరీరమును; ఒప్పింతున్ = అప్ప చెప్పుదును; **శంకింపనీశ్వరసంకల్పము** - శంకింపన్ = సందేహించను; ఈశ్వర = ఈశ్వరునిచేత; సంకల్పము = సంకల్పించబడినది; **నేఁడు** - నేఁడు = ఇవేళ; **మానదు** - మానదు = తప్పదు; **భవిష్యజ్జన్మంబులన్** - భవిష్య = భవిష్యత్తులో రాబోవు; జన్మంబులన్ = జన్మలలోను; **హరి** - హరి = హరిని – భగవంతుని; **చింతారతియున్** - చింతా = స్మరించు; రతియున్ = ఆసక్తియు; **హరిప్రణుతి** - హరి = భగవంతుని; ప్రణుతి = స్తోత్రము చేయు; **భాషాకర్ణనాసక్తియున్** - భాష = సంభాషణములను; ఆకర్ణన = వినుట యందు; ఆసక్తియున్ = ప్రీతియును; **హరిపాదాంబుజసేవయుంగలుగ** - హరి = భగవంతుని; పాద = పాదములు అను; అంబుజ = పద్మములందు {అంబుజము - నీట పుట్టునది, పద్మము}; సేవయున్ = భక్తియు; కలుగన్ = కలుగునట్లు; **మీరర్థింబ్రసాదింపరే** - మీరు = మీరు; అర్థిన్ = ఆదరముతో; ప్రసాదింపరే = ప్రసాదించండి.

1-506-క. | **చూడుఁడు** - చూడుఁడు = చూడండి; **నాకల్యాణము** - నా = నా యొక్క; కల్యాణము = శ్రేయస్సును; **పాడుఁడు** - పాడుఁడు = పాడండి; **గోవిందుమీఁది** - గోవిందు = కృష్ణుని; మీఁది = మీది; **పాటలు** - పాటలు = పాటలు; **దయతోనాడుఁడు** - దయ = కృప; తోన్ = తో; ఆడుఁడు = పలుకుడు; **హరిభక్తులకథలేడహములలోన** - హరి = భగవంతుని; భక్తుల = భక్తుల; కథలు = కథలు; ఏడు = ఏడు (7); అహముల = దినముల; లోనన్ = లోపల; **ముక్తికేఁగఁగనిచటన్** - ముక్తి = మోక్షము; కిన్ = నకు; ఏఁగఁగ = వెళ్ళగలుగునట్లు; ఇచటన్ = ఇక్కడ.

1-507-క. | **అమ్మా** - అమ్మా = తల్లీ; **నినుఁజూచిన** - నినున్ = నిన్ను; చూచిన = దర్శించిన; **నరుఁబొమ్మా** - నరున్ = మానవుని; పొమ్మా = పొమ్ము; **యని** - అని = అని; **ముక్తి** - ముక్తి = మోక్షము; **కడకుఁబుత్తువఁట** - కడ = వద్ద; కున్ = కి; పుత్తువు = పంపుదువు; అఁటన్ = అట; కృపన్ = కృపతో; **లెమ్మా** - లే = లేచిరా; అమ్మా = తల్లీ; **నీరూపముతో** - నీ = నీయొక్క; రూపము = రూపము; తోన్ = తో; **రమ్మా** - రా = రా; అమ్మా = తల్లీ; **నాకెదుర** - నాకు = నాకు; ఎదుర = ఎదురుగా; **గంగా** - గంగా = గంగా; **రమ్య** - రమ్య = రమ్యమైన; తరంగా = తరంగములు కలదానా.

1-508-వ. | అని - అని = అని; తనకుమీఁదనయ్యెడి - తన = తన; కున్ = కి; మీఁదన్ = భవిష్యత్తులో; అయ్యెడి = కలిగెడు; జన్మాంతరంబులందును - జన్మ = జన్మల; అంతరంబులు = సమయములు - జీవితకాలముల; అందునున్ = లోపల; హరిపాదభక్తి - హరి = భగవంతుని; పాద = పాదముల మీద; భక్తి = భక్తి; సౌజన్యంబులు - సౌజన్యంబులు = సుజనత్వములు - సత్ప్రవర్తనలు; సంధిల్లుంగాతమని - సంధిల్లున్ = కలుగును; కాత = కాక; అని = అని; గంగాతరంగిణీదక్షిణకూలంబునంబూర్వాగ్ర - గంగా = గంగ అను; తరంగిణి = నది యొక్క; దక్షిణ = దక్షిణపు; కూలంబునన్ = ఒడ్డునందు – తీరమునందు; పూర్వ = తూర్పువైపునకు; అగ్ర = కొసలు ఉండునవి యైన ; దర్భాసనంబుననుత్తరాభిముఖుండై - దర్భ = దర్భలతో కూర్చిన; ఆసనంబునన్ = ఆసనమున – పీఠము మీద; ఉత్తర = ఉత్తరపువైపునకు; అభి = ఎదురుగా; ముఖుండు = ముఖముకలవాడు – తిరిగినవాడు; ఐ = అయ్యి; యుపవేశించి - ఉపవేశించి = కూర్చుండి; జనమేజయు - జనమేజయు = జనమేజయుని; రప్పించి - రప్పించి = పిలిపించి; రాజ్యభారంబు - రాజ్య = రాజ్యము యొక్క; భారంబున్ = భారమును; సమర్పించి - సమర్పించి = అప్పజెప్పి; యత్నంబు - యత్నంబున్ = ప్రయత్నమును; సంసారబంధంబునకుందప్పించి - సంసార = సంసారము యొక్క; బంధంబున = బంధముల; కున్ = కు; తప్పించి = తప్పించి; చిత్తంబు - చిత్తంబున్ = మనస్సును; హరికినొప్పించి - హరి = భగవంతుని; కిన్ = కి; ఒప్పించి = అర్పించి; పరమభాగవతుండైన - పరమ = ఉత్కృష్టమైన; భాగవతుండు = భాగవత మార్గనుయాయి; ఐన = అయినట్టి; పాండవపౌత్రుండు - పాండవపౌత్రుండు = పరీక్షిత్తు {పాండవపౌత్రుండు - పాండవులమనుమడు, పరీక్షిత్తు}; ప్రాయోపవిష్టుండై - ప్రాయోపవిష్టుండు = ప్రాయోపవిష్టుడు {ప్రాయోపవిష్టుడు - ఆహారాదులు మాని మరణమునకు ఎదురుచూచుట అను నిష్టలో ఉన్నవాడు}; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; సమయంబున = సమయమున.

1-509-క. | ఒత్తిలి - ఒత్తిలి = గట్టిగా; పొగడుచు - పొగడుచు = కీర్తించుచు; సురలు - సురలు = దేవతలు; వియత్తలముననుండి - వియత్తలమునన్ = ఆకాశమున; ఉండి = ఉండి; మెచ్చి - మెచ్చి = అభినందించి; యలరులవానల్ - అలరుల = పూల; వానల్ = వర్షములు; మొత్తములై - మొత్తములు = అధికములు; ఐ = అయ్యి; కురిసిరి - కురిసిరి = కురిపించిరి; నృపసత్తముపై - నృపసత్తము = పరీక్షితుని; పైన్ = మీద; భూరిభేరీశబ్దంబులతోన్ - భూరి = పెద్ద; భేరి = భేరీల; శబ్దంబులు = మోతలు; తోన్ = తో.

1-510-వ. | ఆ - ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయమున; సభాసీనులయిన - సభ = సభయందు; ఆసీనులు = కూర్చున్నవారు; అయిన = అయిన; ఋషులిట్లనిరి - ఋషులు = ఋషులు; ఇట్లు = ఈ విధముగా; అనిరి = పలికిరి.

1-511-మ. | క్షితినాథోత్తమ - క్షితినాథఉత్తమ = పరీక్షిన్మహారాజ {క్షితినాథఉత్తముడు - భూమికి భర్తలలో శ్రేష్టుడు , పరీక్షిన్మహారాజు}; నీచరిత్రము - నీ = నీ; చరిత్రము = నడవడిక; మహాచిత్రంబు - మహా = గొప్ప; చిత్రంబు = ఆశ్చర్యకరమైనది; మీతాతలుగ్రతపోధన్యులు - మీ = మీ; తాతలు = తాతలు – పూర్వులు; ఉగ్ర = ఉగ్రమైన – భీకరమైన; తపస్ = తపస్సు వలన; ధన్యులు = చరితార్థులు; విష్ణుపార్శ్వపదవింగామించి - విష్ణు = విష్ణువు; పార్శ్వ = ప్రక్కన ఉండుట అను ; పదవిన్ = గొప్పస్థితిని; కామించి = కోరుకొని; రాజన్యశోభిత - రాజన్య = రాజులయొక్క;

శోభిత = శోభకలిగిన - ప్రకాశిస్తున్న; కోటిర - కోటిర = కిరీటముల; మణి - మణి = రత్నపు; ప్రభాన్విత - ప్రభ = ప్రభలచే – కాంతులచే; ఆన్విత = కూడిన; మహాపీఠంబు - మహా = గొప్ప; పీఠంబున్ = సింహాసనమును; వర్జించిరున్నతులై - వర్జించిరి = విడిచిపెట్టిరి; ఉన్నతులు = గొప్పవారు - శ్రేష్టులు; ఐ = అయ్యి; నీవు - నీవు = నీవు; మహోన్నతుండవుగదా - మహా = మిక్కిలి; ఉన్నతుండవున్ = గొప్పవాడివి; కదా = కదా; నారాయణధ్యాయివై - నారాయణ = భగవంతుని; అధ్యాయివి = ధ్యానించువాడవు; ఐ = అయ్యి.

1-512-మ. | వసుధాధీశ్వర - వసుధాధీశ్వర = రాజా; నీవు - నీవు = నీవు; మర్త్య - మర్త్య = మానవ; తనువున్ - తనువున్ = శరీరమును; వర్జించి - వర్జించి = విడిచిపెట్టి; నిశ్శోకమై - నిశ్శోకము = శోకములేనిది; ఐ = అయ్యి; వ్యసనచ్ఛేదకమై - వ్యసన = పాపములు {వ్యసనములు - పాపములు – కామక్రోధముల వలన పుట్టిన దోషములు [ఇవి యేడు (7) పానము, స్త్రీ, మృగయ, ద్యూతము, (ఇవి కామము వలన పుట్టినవి) వాక్పారుష్యము , దండ పారుష్యము, అర్థ పారుష్యము, (ఇవి కోపము వలన పుట్టినవి)]}; చ్ఛేదకము = త్రుంచివేయబడినవి; ఐ = అయ్యి; రజోరహితమై - రజస్ = రజోగుణము; రహితము = లేనిది; ఐ = అయ్యి; వర్తించు - వర్తించు = ఉండు; లోకంబు - లోకంబు = లోకము; సర్వసమత్వంబునఁజేరునంతకు - సర్వ = సమస్తమునందు; సమత్వంబునన్ = సమత్వముతో; చేరున్ = చేరెడి; అంత = సమయము; కున్ = వరకు; భవద్వాక్యంబులన్ - భవత్ = నీ యొక్క; వాక్యంబులన్ = భాషణములను - మాటలను; వించునే - వించున్ = వినుచు; ఏ = ఏ; దెసకుంబోవక - దెస = ప్రక్క; కున్ = కు; పోవక = వెళ్ళకుండగ; చూచుచుండెదము - చూచుచున్ = చూచుచు; ఉండెదము = ఉంటాము; నీదివ్యప్రభావంబులన్ - నీ = నీ యొక్క; దివ్య = లోకాతీతమైన; ప్రభావంబులన్ = మహిమలను.

1-513-వ. | అని - అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగా; పక్షపాత - పక్ష = ఒక పక్షముపై; - పాత = ఆసక్తి యుండుట; శూన్యంబులును - శూన్యంబులును = లేనివియును; మహనీయ - మహనీయ = గొప్పవి; మాధుర్య మాధుర్య = తీయనివి; గాంభీర్య - గాంభీర్య = గంభీరమైనవి; సౌజన్య - సౌజన్య = సౌమ్యమైనవి; ధుర్యంబులునునైన - ధుర్యంబులు = బరువైనవియును - శ్రేష్టమైనవియును; ఐన = అయినట్టి; భాషణంబులాడుచు - భాషణంబులు = స్తోత్రములు – మాటలు; ఆడుచు = పలుకుచు; మూఁడులోకంబులకునవ్వలిదైన - మూఁడు = మూడు; లోకంబుల = లోకముల {మూడులోకములు - భూలోకము, భువర్లోకము, సువర్లోకము. - భూ అధో ఊర్ధ్వ లోకములు}; కున్ = కును; అవ్వలిది = అవలతలది - పైది; ఐన = అయినట్టి; సత్యలోకంబునందు - సత్య = సత్య; లోకంబున్ = లోకము; అందున్ = లోపల; మూర్తిమంతంబులై - మూర్తిమంతంబులు = ఆకారము ధరించినవి; ఐ = అయ్యి; నెగడుచున్న - నెగడుచున్న = వర్ధిల్లుతున్న - ప్రసిద్ధచెందిన; నిగమంబుల - నిగమంబుల = వేదముల; చందంబునందేజరిల్లుచున్న - చందంబునన్ = వలె; తేజరిల్లుచున్న = ప్రకాశిస్తున్న; ఋషులంజూచి - ఋషులన్ = ఋషులను; చూచి = చూసి; భూవరుండు - భూవరుండు = భూమికిభర్త - రాజు; నారాయణకథా - నారాయణ = నారాయణుని {నారాయణుడు - నారములందు వసించువాడు , హరి}; కథా = కథలను; శ్రవణకుతూహలుండయి - శ్రవణ = వినవలెనను; కుతూహలుండు = కుతూహలము కలవాడు; అయి = అయ్యి; నమస్కరించి - నమస్కరించి = నమస్కరించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

1-514-క. | **ఏడు** - ఏడు = ఏడు (7); **దినంబుల** - దినంబులన్ = రోజులలో; **ముక్తింగూడఁగనేరీతి** - ముక్తిన్ = ముక్తిని; కూడఁగన్ = పొందుట; ఏ = ఏ; రీతి = విధముగ; **వచ్చు** - వచ్చున్ = కలుగును; **గురుసంసార** - గురు = భారమైన; సంసార = సంసారము యొక్క; **క్రీడనమే** - క్రీడనము = ప్రవర్తనము; ఏ = ఏ; **క్రియనెడతెగుఁజూడుఁడు** - క్రియన్ = విధముగ; ఎడతెగున్ = తెగిపోవును; చూడుఁడు = చూడండి; **మాతండ్రులార** - మా = మా; తండ్రులార = తండ్రులూ; **శ్రుతివచనములన్** - శ్రుతి = వేద; వచనములన్ = వాక్కులను.

1-515-శా. | **ప్రాప్తానందులు** - ప్రాప్త = పొందిన దానితో; ఆనందులు = తృప్తి చెందెడు వారు; **బ్రహ్మబోధనకళాపారీణులాత్మప్రభాలుప్తాజ్ఞానులు** - బ్రహ్మ = పరబ్రహ్మమును; బోధన = బోధించు; కళా = కళయందు; పారీణులు = పరిపక్వము చెందినవారు – పారము ముట్టినవారు; ఆత్మ = తమ; ప్రభా = ప్రభావముచేత; లుప్త = లోపింపజేయబడిన; అజ్ఞానులు = అజ్ఞానము కలవారు; **మీరలార్యులు** - మీరలు = మీరు; ఆర్యులు = గౌరవింప దగినవారు; **దయాళుత్వాభిరాముల్** - దయాళుత్వ = దయాస్వభావముతో; అభిరాముల్ = సొంపైనవారు; **మనోగుప్తంబుల్** - మనస్ = మనసునందు; గుప్తంబుల్ = దాచబడినవి; **సకలార్థజాలములు** - సకల = సమస్తమైన; అర్థ = ప్రయోజనముల; జాలములు = సమన్వయములు; **మీకుంగానవచ్చుంగదా** - మీకున్ = మీకు; కానన్ = తెలిసి; వచ్చున్ = వచ్చును; కదా = కదా; **సప్తాహంబుల** - సప్త = ఏడు (7); అహంబులన్ = దినములలో; **ముక్తికేఁగెడు** - ముక్తి = ముక్తి; కిన్ = కి; ఏఁగెడు = వెళ్ళుటకు; **గతింజర్చించి** - గతిన్ = దారిని – విధమును; చర్చించి = విమర్శించి; భాషింపరే = చెప్పండి.

1-516-వ. | **అని** - అని = అని; **యుత్తరానందనుండాడిన** - ఉత్తరనందనుండు = పరీక్షిత్తు {ఉత్తరనందనుడు - ఉత్తర యొక్క కొడుకు, పరీక్షిత్తు}; ఆడిన = పలికిన; **వచనంబులకు** - వచనంబులు = మాటలు; కున్ = కు; **మునులందఱుఁబ్రత్యుత్తరంబు** - మునులు = మునులు; అందఱున్ = అందరును; ప్రతి = తిరుగు; ఉత్తరంబున్ = సమాధానమును; **విమర్శించునెడ** - విమర్శించు = చర్చించుకొను; ఎడ = సమయమునకు; **దైవయోగంబున** - దైవ = దైవ; యోగంబునన్ = అనుగ్రహము వలన.

1-517-సీ. | **ప్రతినిమేషముబరబ్రహ్మంబునీక్షించి** - ప్రతి = ప్రతి ఒక్క; నిమేషము = రెప్పపాటు కాలమందును; పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మమును; ఈక్షించి = చూసి; **మదిఁజొక్కి** - మదిన్ = మనసులో; చొక్కి = పరవశుడై; **వెలుపల** - వెలుపల = బాహ్య ప్రపంచమును; **మఱచువాఁడు** - మఱచు = మరచిపోవు; వాఁడు = వాడు; **కమలంబుమీఁది** - కమలంబు = పద్మము; మీఁది = మీది; **భృంగములకైవడి** - భృంగముల = తుమ్మెదల; కైవడిన్ = వలె; **మోముపై** - మోము = ముఖము; పైన్ = మీద; **నెఱపిన** - నెఱపిన = పరచబడిన; **కేశపటలివాఁడు** - కేశ = వెంట్రుకల; పటలి = గుంపు; వాఁడు = కలవాడు; **గీఁటివ్రాసి** - గీఁటి = గీత; వ్రాసి = గీసినట్లు; **మాయనంగీకరించనిభంగి** - మాయన్ = మాయను; అంగీకరించని = అంగీకరింపని; భంగి = విధముగ; **వసనంబుఁగట్టకవచ్చువాఁడు** - వసనంబున్ = వస్త్రము; కట్టక = కట్టుకోకుండగ; వచ్చు = ఉండు; వాఁడు = వాడు; **సంగిగాఁడని** - సంగి గాఁడు = ఏమీ పట్టని వాడు; అని = అని; **వెంటఁజాటు** - వెంటన్ = వెంటపడి; చాటు = చాటుతున్న; **భూతములునా** - భూతములు =

సర్వభూతములు; నా = అన్నట్లు; బాలురహాసశబ్దంబులవాఁడు - బాలుర = పిల్లల; హాస = నవ్వుల; శబ్దంబుల = శబ్దముల; వాఁడు = వాడు;

1-517.1-తే. | మహిత - మహిత = గొప్పవి యైన; పద - పద = పదములు; జాను - జాను = మోకాళ్ళు; జంఘోరు - జంఘ = పిక్కలు; ఉరు = తొడలు; మధ్య - మధ్య = నడుము; హస్త = చేతులు; బాహు - బాహు = భుజములు; వక్షోగళానన - వక్షస్ = ఛాతి; గళ = కంఠము; ఆనన = ముఖము; ఫాల - ఫాల = ఫాలము; కర్ణ = చెవులు; నాసికా - నాసిక = ముక్కు; గండ - గండ = చెక్కిళ్ళు; మస్తక - మస్తక = తల; నయన - నయన = కళ్ళ; యుగళుఁడైన - యుగళుడు = జంట ఉన్న వాడు; ఐన = అయినట్టి; యవధూతమూర్తివాఁడరుగుదెంచె - అవధూత = దిగంబరమైన; మూర్తి = స్వరూపము - ఆకారము; వాడు = కలవాడు; అరుగుదెంచెన్ = వచ్చెను.

1-518-ఉ. | ఈరనిలోకులంగినిసి - ఈరు = ఈయరు; అని = అని; లోకులన్ = ప్రజలను; కినిసి = కోపించి; యెగ్గులువల్కనివాఁడుగోరికల్ గోరనివాఁడుగూటువలఁగూడనివాఁడు - ఎగ్గులు = నిందలు; వల్కని = పలుకని; వాఁడు = వాడు; కోరికల్ = కోరికలు ఏమియు; కోరని = అడగని; వాఁడు = వాడు; కూటు = గుంపులు – జన సమ్మర్ధము ఉన్న చోటులు ; వలన్ = వలలో; కూడని = కలవని; వాఁడు = వాడు; వృథాప్రపంచముంజేరనివాఁడు - వృథా = వ్యర్థముగ; ప్రపంచమున్ = ప్రాపంచిక విషయములను; చేరని = కూడని; వాఁడు = వాడు; దైవగతిఁజేరిన - దైవ = దైవము; గతిన్ = వలన; చేరిన = వచ్చినది; లాభముఁజూచి - లాభమున్ = దొరికినది; సూచి = చూసి; తుష్టుఁడై - తుష్టుఁడు = సంత్రుప్తితో కూడిన సంతోషముకలవాడు; ఐ = అయ్యి; నేరనివాని - నేరని = చేతగాని; వాని = వాని; చందమున - చందమునన్ = వలె ఉండి; నేర్పులుసూపెడువాఁడు - నేర్పులు = తెలివి; సూపెడు = చూపు; వాఁడు = వాడు; వెండియున్ = ఇంకను.

1-519-ఆ. | అమ్మహాత్ము - ఆ = ఆ; మహా = గొప్ప; ఆత్ము = ఆత్మ కలవాని; షోడశాబ్ద - షోడశ = పదహారు (16); అబ్ద = సంవత్సరముల; వయోరూప - వయస్ = ఈడు; రూప = రూపము; గమన - గమన = నడవడిక; గుణ - గుణ = గుణములు; విలాస - విలాస = శోభ -ప్రకాశము; కౌశలములు = నేర్పరితనములు; ముక్తికాంతసూచి - ముక్తి = ముక్తి అను; కాంత = స్త్రీ; సూచి = చూసి; మోహిత - మోహిత = మోహింపబడినది; యగుననవితర - అగున్ = అగును; అనన్ = అనగా; ఇతర = ఇతర; కాంతలెల్లనేమిసెప్ప - కాంతలు = స్త్రీలు; ఎల్లన్ = అందరి గురించి; ఏమి = ఏమి; సెప్పన్ = చెప్పగలము.

1-520-ఆ. | వెఱ్ఱితనముమాని - వెఱ్ఱి = కపట; తనము = స్వభావము; మాని = మాని; విజ్ఞానమూర్తియై - విజ్ఞాన = విజ్ఞానమునే; మూర్తి = స్వరూపముగా కలవాడు; ఐ = అయ్యి; బ్రహ్మభావముననుబర్యటింప - బ్రహ్మ = బ్రహ్మము తానే; భావమునను = అనుభావముతో; పర్యటింపన్ = చరించుచుండ; వెఱ్ఱియంచు - వెఱ్ఱి = ఉన్మాదుడు; అంచున్ = అనుచు; శుకునివెంటనేతెంతురు - శుకుని = శుకమహర్షి; వెంటన్ = వెంటపడి; ఏతెంతురు = వస్తూ ఉంటారు; వెలఁదులర్భకులును - వెలఁదులు = ఆడవారును; అర్భకులును = పిల్లలును; వెఱ్ఱులగుచు - వెఱ్ఱులు = తెలివితక్కువ వారు; అగుచున్ = అగుచు.

1-521-వ. | ఇట్లు - ఇట్లు = ఈ విధముగ; వ్యాసనందనుండైన - వ్యాస = వ్యాసుని; నందనుండు = కుమారుడు; ఐన = అయినట్టి; శుకుండరుగుదెంచిననందలి - శుకుండు = శుకుడు; అరుగుదెంచినన్ = వచ్చిన; అందలి = అక్కడి; మునీంద్రులమ్మహానుభావుని - ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; ఆ = ఆ; మహా = గొప్ప; అనుభావుని = అనుభవములు కలవాని; ప్రభావంబులెఱుంగుదురుగావున - ప్రభావంబులు = గొప్పతనములు; ఎఱుంగుదురు = తెలిసినవారు; కావున = అగుటవలన; నిజాసనంబులు - నిజ = తమ; ఆసనంబులు = ఆసనములు; డిగ్గి - డిగ్గి = దిగి; ప్రత్యుత్థానంబుసేసిరి - ప్రతి = ఎదురేగుటకు; ఉత్థానంబున్ = లేచుట – లేచి ఎదురేగుటలు ; సేసిరి = చేసిరి; పాండవపౌత్రుండునా - పాండవపౌత్రుండున్ = పరీక్షిన్మహారాజును; ఆ = ఆ; యోగిజనశిఖామణికినతిథిసత్కారంబులుగావించి - యోగి = యోగులగు; జన = జనులలో; శిఖా = శిఖలోని; మణి = రత్నము వంటి వాని – ఉత్కృష్టుని; కిన్ = కి; అతిథి = అతిథి; సత్కారంబులు = గౌరవములు; కావించి = పూర్తిచేసి; దండప్రణామంబుసేసి - దండప్రణామంబు = సాష్టాంగ నమస్కారము {దండప్రణామము - సాష్టాంగ నమస్కారము - కర్రవలె భూమిపై పరుండి నమస్కరించుట}; సేసి = చేసి; పూజించె - పూజించెన్ = పూజించెను; మఱియు - మఱియున్ = ఇంకనూ; గ్రహ - గ్రహ = గ్రహములు; నక్షత్ర - నక్షత్ర = నక్షత్రములు {నక్షత్రములు - తారకల సమూహములు}; తారకా - తారక = తారకలు; మధ్యంబునందేజరిల్లు - మధ్యంబునన్ = మధ్యలో; తేజరిల్లు = ప్రకాశించుచున్న; రాకాసుధాకరుండునుంబోలె - రాకా = పౌర్ణమి నాటి; సుధాకరుండునున్ = చంద్రుని {సుధాకరుడు - వెన్నెల కలుగ జేయు వాడు, చంద్రుడు}; పోలెన్ = వలె; బ్రహ్మర్షి - బ్రహ్మర్షి = బ్రహ్మర్షులు; దేవర్షి - దేవర్షి = దేవర్షులు; రాజర్షి - రాజర్షి = రాజర్షులు; మధ్యంబునగూర్చుండి - మధ్యంబునన్ = మధ్యలో; గూర్చుండి = కూర్చుండి; విరాజమానుండైన - విరాజమానుండు = విరాజిల్లుతున్నవాడు; ఐన = అయినట్టి; శుకయోగీంద్రుంగనుంగొని - శుక = శుకుడను; యోగి = యోగులలో; ఇంద్రున్ = శ్రేష్ఠుని; కనుంగొని = చూసి.

1-522-ఉ. | ఫాలము - ఫాలమున్ = నుదుటిని; నేలమోపి - నేలన్ = నేలపై; మోపి = ఆన్చి; భయభక్తులతోడ - భయ = భయమును; భక్తుల = భక్తియును; తోడన్ = తోకూడి; నమస్కరించి - నమస్కరించి = నమస్కరించి; భూపాలకులోత్తముండుగరపద్మములన్ - భూ = భూమికి {భూపాలకులోత్తముడు - రాజుల వంశములో శ్రేష్ఠుడు, పరీక్షిత్తు}; పాలక = పాలకుల; కుల = వంశములో; ఉత్తముండు = శ్రేష్ఠుడు – పరీక్షిన్మహారాజు; కర = చేతులు అను; పద్మములన్ = పద్మములను; ముకుళించి - ముకుళించి = ముడిచి; నేఁడు - నేఁడు = ఇవేళ; నా = నా; పాలిటి - పాలిటి = పాలిటి; భాగ్యమెట్టిదియొ - భాగ్యము = భాగ్యము; ఎట్టిదియొ = ఎలాంటిదో; పావనమూర్తివి - పావన = పవిత్రమైన; మూర్తివి = ఆకారము కలవాడవు; పుణ్యకీర్తివీవేళకు - పుణ్య = పుణ్యములవలన; కీర్తివి = ప్రసిద్ధి పొందినవాడవు; ఈ = ఈ; వేళ = సమయము; కున్ = నకు; నీవు - నీవు = నీవు; వచ్చితి - వచ్చితి = వచ్చితివి; వివేకవిభూషణ - వివేక = వివేకము అను; విభూషణ = విశిష్ట అలంకారము కలవాడా; దివ్యభాషణా - దివ్య = జ్ఞాన పూరితము లగు; భాషణా = భాషణములు చేయువాడా.

1-523-మ. | అవధూతోత్తమ - అవధూత = అవధూతలలో {అవధూత - పైపొరలు తొలగినవాడు – స్థూలార్థము దిగంబరుడు – సూక్ష్మార్థము జీవులలో వసించు పరబ్రహ్మము చుట్టును కల మాయ అను పొరలు తొలగినవాడు}; ఉత్తమ =

శ్రేష్ఠుడా; **మంటి** - మంటి = బ్రతికితిమి; **నేఁడు** - నేఁడు = ఇవేళ; **నిను** - నినున్ = నిన్ను; **డాయంగంటి** - డాయన్ = దగ్గరలో; కంటి = చూడకలిగితిమి; **నీవంటి** - నీ = నీ; వంటి = వంటి; **విప్రవరుంబేర్కొనునంతటన్** - విప్ర = బ్రాహ్మణ; వరున్ = శ్రేష్ఠుని; పేర్కొనున్ = తలచిన – అనుకొనిన; అంతటన్ = అంతటనే; **భసితమౌఁబాపంబు** - భసితము = భస్మము; ఔన్ = అగును; పాపంబున్ = పాపములు; **నాబోటికిన్** - నా = నా; బోటి = వంటి వాని; కిన్ = కి; **భవదాలోకన** - భవత్ = తమను; ఆలోకన = చూచుట; **భాషణార్చన** - భాషణ = మాట్లాడుట; అర్చన = పూజించుట; **పద** - పద = పదముల; **ప్రక్షాళన** - ప్రక్షాళన = కడుగుట; **స్పర్శనాది** - స్పర్శన = స్పర్శించుట; ఆది = మొదలగు; **విదానంబుల** - విధానంబుల = పద్ధతుల వలన; **ముక్తిచేపడుట** - ముక్తి = ముక్తి; చేన్ = చేతిలో; పడుట = పడుట – దొరకుట; **చింతింపంగనాశ్చర్యమే** - చింతింపంగన్ = ఆలోచించిన; ఆశ్చర్యమే = ఆశ్చర్యమా ఏమి.

1-524-క. | **హరిచేతను** - హరి = భగవంతుని; చేతను = వలనను; **దనుజేంద్రులు** - దనుజ = రాక్షస; ఇంద్రులు = రాజులు; **ధరఁద్రుంగెడుభంగిన్** - ధరన్ = భూమి మీదకు; త్రుంగెడు = తెగిపడుట; భంగిన్ = వలె; నీ = నీ; **పాదస్పర్శముచే** - పాద = పాదముల; స్పర్శము = స్పర్శ - తగులుట; చేన్ = చేత; **గురుపాతకసంఘంబులు** - గురు = మిక్కిలి బరువైన ; పాతక = పాపపు; సంఘంబులు = సమూహములు; **పొరిమాలుఁగదయ్య** - పొరిమాలున్ = రూపుమాసిపోవును - నశించును; కదా = కదా; అయ్య = తండ్రీ; **యోగిభూషణ** - యోగి = యోగులకు; భూషణ = అలంకారమా; వింటే = వింటే.

1-525-మ. | **ఎలమిన్** - ఎలమిన్ = సంతోషముగ; **మేనమఱందివై** - మేనమఱంది = మేనమరిది; ఐ = అయ్యి; **సచివుఁడై** - సచివుఁడు = మంత్రి; ఐ = అయ్యి; **యే** - ఏ = ఏ; **మేటి** - మేటి = శ్రేష్ఠుడు – గొప్పవాడు; **మాతాతలన్** - మా = మా; తాతలన్ = తాతలను; **బలిమింగాచి** - బలిమిన్ = బలముగ – గట్టిగా; కాచి = కాపాడి; **సముద్రముద్రితధరంబట్టంబుఁగట్టించెనయ్యలఘుండీశుఁడు** - సముద్ర = సముద్రములచే; ముద్రిత = చుట్టబడిన; ధరన్ = భూమిని; పట్టంబున్ = పట్టము; కట్టించెన్ = కట్టించెను – పట్టాభిషిక్తులను చేసెను; ఆ = ఆ; అలఘున్ = చిన్న కానివాడు – గొప్పవాడు; ఈశుఁడు = ప్రభువు; **చక్రి** - చక్రి = కృష్ణుడు {చక్రి - చక్రాయుధుడు , కృష్ణుడు}; **రక్షకుఁడుగాకన్యుల్** - రక్షకుఁడు = రక్షించువాడు; కాక = అంతేగాని; అన్యుల్ = ఇతరులు; **విపద్రక్షకుల్ గలరే** - విపత్ = ఆపదల నుండు; రక్షకుల్ = రక్షించువారు; కలరే = కలరా ఏమి – లేరు; **వేఁడెద** - వేఁడెదన్ = ప్రార్థించెదను; **భక్తినా** - భక్తిన్ = భక్తితో; ఆ = ఆ; **గుణనిధింగారుణ్యవారాన్నిధిన్** - గుణ = గుణముల; నిధిన్ = పాతర వంటివాని; కారుణ్య = దయకు; వారాన్నిధిన్ = సముద్రుని.

1-526-సీ. | **అవ్యక్తమార్గుండవైన** - అవ్యక్త = తెలియుటకు కష్టమైన; మార్గుండవు = మార్గము కలవాడవు; ఐన = అయినట్టి; **నీదర్శనమాఱడి** - నీ = నీ; దర్శనము = దర్శనము; ఆఱడిన్ = వ్యర్థము; **పోనేరదభిమతార్థసిద్ధిగావించుట** - పోన్ = అయిపోవుట; నేరదు = జరగదు; అభిమత = కోరిన; అర్థ = ప్రయోజనము; సిద్ధిన్ = సిద్ధించునట్లుగా; కావించుట = చేయుట; **సిద్ధంబు** - సిద్ధంబు = తప్పదు; **నేడెల్లి** - నేడు = ఇవేళో; ఎల్లి = రేపో; **దేహంబు** - దేహంబున్ = శరీరమును; **వర్జించు** - వర్జించు = విడవబోవుచున్న; **దేహధారికేమి** - దేహ = శరీరమును; ధారి = ధరించినవాని; కిన్ = కి; ఏమి = ఏమి; **చింతించిననేమి** - చింతించినన్ = ధ్యానము చేసిన; ఏమి = ఏమి; **జపించిననేమిగావించిననేమి** -

జపించిన = జపమును చేసిన; ఏమి = ఏమి; కావించిన = చేయించిన; ఏమి = ఏమి; వినినసేమి - విసినన్ = విన్న; ఏమి = ఏమి; సేవించిననెన్నఁడు - సేవించినన్ = పూజించిన; ఎన్నఁడున్ = ఎప్పుడును; సంసారపద్ధతిఁబాసిన - సంసార = సంసారము వలన; పద్ధతిన్ = మార్గము (పునర్జన్మల దారి); పాసిన = తొలగిన; పదవిగలుగునుండుమనరాదు - పదవి = పరిస్థితి - ముక్తి; కలుగున్ = దొరుకును; ఉండుము = ఉండుము; అనరాదు = అనకూడదు;

1-526.1-తే. | గురుఁడవు - గురుఁడవు = గురుదేవుడవు; యోగివిభుఁడవావుఁబిదికిన - యోగి = యోగులలో; విభుఁడవు = శ్రేష్టుడవు; ఆవున్ = ఆవుకు; పిదికిన = పాలు పితుకుటకు పట్టు; తడవెంత - తడవు = సమయము; ఎంత = ఎంతో; యంతసేపుగాని - అంత = అంత; సేపు = సమయము; కాని = తప్ప; యొకదెసనుండవు - ఒక = ఒకే; దెసన్ = స్థలములో; ఉండవు = ఉండవు; కరుణతోడఁజెప్పవే - కరుణ = దయ; తోడన్ = కలిగి; చెప్పవే = చెప్పుము; తండ్రి - తండ్రి = తండ్రీ; ముక్తికిఁజేరు - ముక్తి = ముక్తి; కిన్ = కి; చేరు = చేరుటకు; తెరువు = దారి – పద్ధతి.

1-527-వ. | అని - అని = అని; పరీక్షిన్నరేంద్రుండు - పరీక్షిత్ = పరీక్షత్తు అను; నర = నరులకు; ఇంద్రుండు = ప్రభువు – మహారాజు; బాదరాయణినడిగెనని - బాదరాయణిన్ = బాదరాయణుని కుమారుని - శుకుని; అడిగెన్ = అడిగెను; అని = అని; చెప్పి = చెప్పి.

1-528-క. । రాజీవపత్త్రలోచన - రాజీవ = తామర; పత్త్ర = రేకుల వంటి; లోచన = కన్నులు ఉన్నవాడా; రాజేంద్రకిరీటఘటితరత్నమరీచిభ్రాజితపాదాంభోరుహ - రాజ = రాజులలో; ఇంద్ర = శ్రేష్టుల యొక్క – మహా రాజుల యొక్క; కిరీట = కిరీటములలో; ఘటిత = పొదగ బడిన; రత్న = రత్నముల యొక్క; మరీచి = కాంతి చేత; భ్రాజిత = ప్రకాశించుచున్న; పాద = పాదములు అను; అంభోరుహ = పద్మములు కలవాడా; భూజనమందార - భూ = భూమి పై; జన = జనించిన జీవులకు; మందార = కల్పవృక్షమా {(మందార - కల్పవృక్షము వలె కోరికలు తీర్చువాడు) / (మంద + అర = అజ్ఞానఛేధకుడు) }; నిత్యపుణ్యవిచారా - నిత్య = నిత్యమును; పుణ్య = పుణ్యాత్ముల గురించి; విచారా = ఆలోచించువాడా – పాలించువాడా.

1-529-మా. అనుపమగుణహారా - అనుపమ = సాటిలేని; గుణ = గుణములు అను; హారా = హారము కలవాడా; హన్యమానారివీరా - హన్యమాన = చంపబడుచున్న; అరివీరా = శత్రువీరులు కలవాడా; జనవినుతవిహారా - జన = జనులచేయు; వినుత = స్తోత్రములందు; విహారా = విహరించువాడా; జానకీచిత్తచోరా - జానకీ = జానకి యొక్క; చిత్త = మనస్సును; చోరా = దొంగిలించినవాడా; దనుజఘనసమీరా - దనుజ = రాక్షసులు అను; ఘన = మేఘములకు; సమీరా = వాయువు వంటివాడా; దానవశ్రీవిదారా - దానవ = దానవుల; శ్రీ = వృద్ధిని; విదారా = విదళించువాడా – బ్రద్దలు కొట్టువాడా; ఘనకలుషకఠోరా - ఘన = అత్యధిక – కరడుగట్టిన; కలుష = పాపుల ఎడ; కఠోరా = కఠోరముగా ఉండువాడా; కందిగర్వాపహారా - కంది = సముద్రుని; గర్వ = గర్వమును; అపహారా = తొలగించినవాడా.

1-530-గ. । ఇది - ఇది = ఇది; శ్రీపరమేశ్వర - శ్రీ = శ్రీ; పరమేశ్వర = ఉత్కృష్టమైన ఈశ్వరుడు – శివుని; కరుణాకలిత - కరుణా = దయ వలన; కలిత = పుట్టిన వాడును; కవితా - కవితా = కవిత్వ రచనములో; విచిత్ర - విచిత్ర = విశేషమైన

చిత్రములు కలవాడును; **కేసనమంత్రి** - కేసనమంత్రి = కేసన మంత్రికి; పుత్ర = పుత్రుడును; **సహజ** - సహజ = స్వాభావికముగా అబ్బిన; **పాండిత్య** - పాండిత్య = పాండిత్యము కలవాడును; **పోతనామాత్య** - పోతనామాత్య = పోతనామాత్యునిచే; **ప్రణీతంబైన** - ప్రణీతంబు = చక్కగా రచింపబడినది; ఐన = అయినట్టి; **శ్రీమహాభాగవతంబను** - శ్రీ = శుభకరమైన; మహా = గొప్ప; భాగవతంబు = భాగవతము; అను = అను; **మహాపురాణంబునందు** - మహా = గొప్ప; పురాణంబు = పురాణము; అందున్ = లో; **నైమిశారణ్యవర్ణనంబును** - నైమిశ = నైమిశము అను; అరణ్య = అడవి; వర్ణనంబును = వర్ణనమును; **శౌనకాదుల** - శౌనక = శౌనకుడు; ఆదుల = మొదలగు వారి; **ప్రశ్నంబును** - ప్రశ్నంబును = ప్రశ్నలును; **సూతుండు** - సూతుండు = సూతుడు; **నారాయణ** - నారాయణ = విష్ణుమూర్తి {నారాయణుడు - నారములందుఉండువాడు హరి }; **కథాసూచనంబుసేయుటయు** - కథ = కథల యొక్క - గ్రంథమునకు; సూచనంబు = ప్రారంభమును; సేయుటయున్ = చేయుటయును; **వ్యాసచింతయు** - వ్యాస = వ్యాసుని; చింతయున్ = విచారమును; **నారదాగమనంబును** - నారద = నారదుని; ఆగమనంబును = వచ్చుటయును; **నారదుని** - నారదుని = నారదుని; **పూర్వకల్ప** - పూర్వ = పూర్వ; కల్ప = జన్మ; **వృత్తాంతంబునుపుత్రశోకాతురయైన** - వృత్తాంతంబును = సమాచారమును; పుత్ర = పుత్రులను గూర్చిన; శోక = శోకము వలన; ఆతుర = కలత చెందినది; ఐన = అయినట్టి; **ద్రుపదరాజనందనకర్జునుండశ్వత్థామందెచ్చి** - ద్రుపద = ద్రుపద {ద్రుపద రాజ నందన - ద్రౌపది}; రాజ = రాజు యొక్క; నందన = కుమార్తె; కున్ = కి; అర్జునుండు = అర్జునుండు; అశ్వత్థామన్ = అశ్వత్థామను; తెచ్చి = తోలుకొని వచ్చి; **యొప్పగించి** - ఒప్పగించి = అప్పజెప్పి; **గర్వపరిహారంబుసేయించి** - గర్వ = గర్వమునకు; పరిహారంబు = పరిహారము; చేయించి = చేయించి; **విడిపించుటయు** - విడిపించుటయున్ = విడిపించుటయును; **భీష్మనిర్యాణంబును** - భీష్మ = భీష్మని; నిర్యాణంబును = నిర్యాణమును; **ధర్మనందను** - ధర్మనందను = ధర్మరాజునకు {ధర్మనందనుడు - యమధర్మరాజు పుత్రుడు ధర్మరాజునకు }; **రాజ్యాభిషేకంబును** - రాజ్యా = రాజ్యమును; అభిషేకంబును = అభిషేకము చేయించుటయును; **గోవిందుని** - గోవిందుని = శ్రీకృష్ణుని {గోవిందుడు - గోవులకు ఒడయుడు , శ్రీకృష్ణు}; **ద్వారకాగమనంబును** - ద్వారక = ద్వారకకు; ఆగమనంబును = వచ్చుటయును; **విరాటకన్యకాగర్భవిద్యమానుండైన** - విరాట = విరాటుని {విరాట కన్యక - విరాట రాకుమారి , ఉత్తర. అభిమన్య ఉత్తరల పుత్రుడు - పరీక్షిత్తు }; కన్యక = పుత్రిక యొక్క; ఆగర్భ = గర్భమందు; విద్యమానుండు = ప్రవర్తమానుడు; ఐన = అయినట్టి; **యర్భకునశ్వత్థామబాణానలంబువలనంబాపి** - అర్భకున్ = పిల్లవానిని; అశ్వత్థామ = అశ్వత్థామ; బాణ = బాణము యొక్క; అనలంబు = అగ్ని; వలనన్ = వలని బాధలను; పాపి = పోగొట్టి; **విష్ణుండు** - విష్ణుండు = విష్ణువు; **రక్షించుటయుఁబరీక్షిజ్జన్మంబును** - రక్షించుటయున్ = రక్షించుటయును; పరీక్షిత్ = పరీక్షిత్తు; జన్మంబును = జన్మించుటయును; **గాంధారీ** - గాంధారీ = గాంధారియును; **ధృతరాష్ట్ర** - ధృతరాష్ట్ర = ధృతరాష్ట్రుడును; **విదురుల** - విదురుల = విదురుల; **నిర్గమంబును** - నిర్గమంబును = నిష్క్రమణమును; **నారదుండు** - నారదుండు = నారదుడు; **ధర్మజునకుగాలసూచనంబుసేయుటయుఁగృష్ణనిర్యాణంబువిని** - ధర్మజున = ధర్మరాజు; కున్ = కి; కాల = (రాబోవు) కాలమును; సూచనంబు = సూచించుటలు; సేయుటయున్ = చేయుటయున్; కృష్ణ = శ్రీకృష్ణుని; నిర్యాణంబు = నిర్యాణమును – వెడలిపోవుటను; విని = విని; **పాండవులు** - పాండవులు = పాండురాజు పుత్రులు; **మహాపథంబునంజనుటయునభిమన్యుపుత్రుండు** - మహా = మహా; పథంబునన్ = ప్రస్థానమునకు; చనుటయున్ =

వెళ్ళుటయును; అభిమన్యుపుత్రుండు = పరీక్షిన్మహారాజు; **దిగ్విజయంబుసేయుచు** - దిగ్విజయంబున్ = దిగ్విజయయాత్ర; చేయుచు = చేయుచు; **శూద్రరాజలక్షణలక్షితుండగు** - శూద్ర = శూద్రుని యొక్క; రాజ = రాజుల యొక్కయు; లక్షణ = లక్షణములు; లక్షితుండు = తో ఉన్నవాడు; అగు = అయిన; **కలిగర్వంబు** - కలి = కలియొక్క; గర్వంబు = గర్వము; **సర్వంబు** - సర్వంబు = అంతయు; **మాపి** - మాపి = పోగొట్టి; **గోవృషాకారంబులనున్న** - గో = గోవు; వృష = ఎద్దు; ఆకారంబులన్ = రూపములలో; ఉన్న = ఉన్నటువంటి; **ధరణీధర్మదేవతలనుద్ధరించుటయు** - ధరణీ = వసుంధరా; ధర్మ = ధర్మ; దేవతలన్ = దేవతలను; ఉద్ధరించుటయున్ = ఉద్ధరించుటయును; **శృంగిశాపభీతుండై** - శృంగి = శృంగి యొక్క; శాప = శాపము వలన; భీతుండు = భయపడినవాడు; ఐ = అయ్యి; **యుత్తరానందనుండు** - ఉత్తర = ఉత్తరయొక్క; నందనుండు = పుత్రుడు; **గంగాతీరంబునంబ్రాయోపవేశంబుననుండి** - గంగా = గంగానదీ; తీరంబునన్ = తీరములో; ప్రాయోపవేశంబునన్ = మరణాయత్త దీక్షలో; ఉండి = ఉండి; **శుకసందర్శనంబుసేసి** - శుక = శుకుని; సందర్శనంబు = సందర్శనము – చూచుట; చేసి = చేసి; **మోక్షోపాయంబడుగటయునను** - మోక్ష = మోక్షమునకు; ఉపాయంబు = ఉపాయము; అడుగటయున్ = అడుగుటయును; అను = అనే; **కథలుగల ప్రథమ స్కంధము** - కథలున్ = కథలు; కల = ఉన్నట్టి; ప్రథమ = మొదటి; స్కంధము = స్కంధము; సంపూర్ణము = సంపూర్ణము;

# పోతన తెలుగు భాగవతము

# ద్వితీయ స్కంధము

# టీక – టిప్పణులు

2-1-క.। **శ్రీమద్భక్త** - శ్రీమత్ = గొప్పవారైన; భక్త = భక్తులు అను; చకోరక = చకోరపక్షులకు; సోమ = చంద్రుడా; **వివేకాభిరామ** - వివేక = వివేకమువలన; అభిరామ = సుందరమైనవాడా; సుర = దేవతలచే; వినుత = పొగడబడుచున్న; గుణ = గుణముల; స్తోమ = సమూహముగలవాడా; **నిరలంకృతాసుర** - నిరలంకృత = నష్టమైన అలంకారములు గల ; అసుర = రాక్షస; రామా = స్త్రీల; సీమంత = పాపిటలు; **సీమా** - సీమ = ప్రాంతము కలగజేసినవాడా ; రాఘువ = రఘువంశమున జన్మించిన; రామా = రాముడా.

2-2-వ.। మహనీయ = గొప్ప; గుణ = గుణములగలవారిలో; **గరిష్టులగునమ్ముని** - గరిష్టులు = ఉత్తములు; అగు = అయినట్టి; ఆ = ఆ; ముని = యోగులలో; **శ్రేష్టులకు** - శ్రేష్టులు = గొప్పవారల, శౌనకుల; కున్ = కు; నిఖిల = సమస్తమైన; పురాణ = పురాణములను; వ్యాఖ్యాన = సవివరముగ చెప్పు ; వైఖరీ = నేర్పు; **సమేతుండైన** - సమేతుండు = కలిగినవాడు; ఐన = అయినట్టి; **సూతుండిట్లనియె** - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ ; అనియెన్ = పలికెను; అట్లు = ఆ విధముగ; **పరీక్షిన్నరేంద్రునకు** - పరీక్షిత్ = పరీక్షత్తు అను; నరేంద్రుడు = మహారాజు {నరేంద్రుడు - నరులకు ప్రభువు, రాజు}; కున్ = కి; శుక = శుకుడు అను ; **యోగీంద్రుండిట్లనియె** - యోగి = యోగులలో; ఇంద్రుడు = శ్రేష్టుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-3-సీ.। **క్షితిపతి** - క్షితిపతి = రాజా {క్షితిపతి - రాజ్యమునకు ప్రభువు , రాజు}; నీ = నీ; ప్రశ్న = సందేహము; సిద్ధంబు = నిశ్చయముగ; మంచిది = శ్రేష్టమైనది; **యాత్మవేత్తలు** - ఆత్మవేత్తలున్ = బుద్ధిమంతులు; **మెత్తురఖిల** - మెత్తురు = మెచ్చుకొనెదరు; అఖిల = సమస్తమైన; **శుభదమాకర్ణనీయంబులయుత** - శుభదము = శుభములను ఇచ్చునది ; ఆకర్ణనీయంబులు = వినదగినవి; అయుత = వేలకొలది {అయుతము - పదివేలు}; **సంఖ్యలుగలవందు** - సంఖ్యలున్ = గణించదగినవి; కలవు = ఉన్నవి; అందున్ = అందులో; **ముఖ్యంబిది** - ముఖ్యంబు = ముఖ్యమైనది; ఇది = ఇది; **యఖిల** - అఖిల = అన్నివిధములను; వరము = కోరదగినది; **గృహముల** - గృహములు = నివాసములు; **లోపల** - లోపలన్ = లోపల; **గృహమేధులగు** - గృహమేధులు = గృహస్థులు; అగు = అగు; **నరులాత్మ** - నరులు = మానవులు; ఆత్మ = ఆత్మయొక్క; **తత్త్వము** - తత్త్వమున్ = స్వభావమును; **లేశ** - లేశము = కొంచెము; **మైననెఱుఁగరంగనా** - ఐన = అయినను; ఎఱుంగరు = ఎరుగరు; అంగనా = స్త్రీలతోటి; **రతుల** - రతులన్ = సౌఖ్యములందు; **నిద్రాసక్తిజను** - నిద్ర =

నిద్రించుటందు; ఆసక్తిన్ = ఆసక్తిలోను; చనున్ = జరిగిపోవును; రాత్రి = రాత్రి; **పోవుఁగుటుంబార్థ** - పోవున్ = జరిగిపోవును; కుటుంబ = కుటుంబము - ఆలుబిడ్డలు ; అర్థన్ = కొరకైన; **బుద్ధినహము** - బుద్ధిన్ = ఆలోచనలతో; అహము = పగలు;

2-3.1-ఆ.| పశు = పశు సంపద; కళత్ర = భార్య; పుత్ర = సంతానము; బాంధవ = బంధువులు; **దేహాది** - దేహ = శరీరము; ఆది = మొదలగు వాని; **సంఘమెల్లఁదమకు** - సంఘము = సమూహము; ఎల్లన్ = అంతా; తమకున్ = తమకు; **సత్యమనుచుఁగాపురములుసేసి** - సత్యము = నిజము; అనుచున్ = అనుకొనుచు; కాపురములు = కాపురములు; సేసిన్ = చేయుచు; **కడపటఁజత్తురు** - కడపటన్ = చివరకు; చత్తురు = చనిపోవుదురు; **కనియుఁగానరంత్య** - కనియున్ = కనిపిస్తున్నప్పటికిని; కానరు = చూడరు; అంత్య = తుదకు; కాల = కాలము గమనము యొక్క ; సరణి = స్వభావమును.

2-4-క.| కావున = అందువలన; **సర్వాత్మకుఁడు** - సర్వ = సమస్తమైన; ఆత్మకుడు = ఆత్మలలోనుండువాడు; మహా = గొప్ప; **విభవుఁడు** - విభవుడు = వైభవము ఉన్నవాడు; **విష్ణుఁడీశుఁడాకర్ణింపన్** - విష్ణుఁడు = విష్ణుమూర్తి; ఈశుఁడు = ఈశ్వరుడు; ఆకర్ణింపన్ = వినుటకు; **సేవింపను** - సేవింపన్ = సేవచేయుటకు; **వర్ణింపను** - వర్ణింపన్ = కీర్తించుటకు; భావింపను = స్మరించుటకు; **భావ్యుఁడభవ** - భావ్యుఁడు = తగినవాడు; అభవ = పునర్జన్మము లేకపోవుటకు ; **భాజికినధిపా** - భాజి = తగినవాని; కిన్ = కి; అధిపా = అధికుడా - రాజా.

2-5-ఆ.| **జనులకెల్ల** - జనులకు = ప్రజలకు; ఎల్లన్ = అందరకు; శుభము = శుభమును ఇచ్చునది ; సాంఖ్య = సాంఖ్యమును {సాంఖ్యము - ఒక ముఖ్యమైన హిందూ దర్శనము}; యోగము = యోగము; **దానివలన** - దాని = దాని; వలనన్ = వలన; ధర్మ = ధర్మము నాచరించుటలో; నిష్ట = శ్రద్ధ, దీక్ష; **వలననయిననంత్య** - వలనన్ = వలన; అయినన్ = కలుగునట్టి; అంత్య = మరణాసన; **కాలమందు** - కాలము = సమయము; అందున్ = లో; **హరి** - హరిన్ = హరిని; **చింతసేయుట** - చింతన్ = ధ్యానము; చేయుటన్ = చేయగలుగుట; **పుట్టువులకు** - పుట్టువులు = జన్మమములు; కున్ = కు; ఫలము = ప్రయోజనము; **భూవరేంద్ర** - భూవరేంద్ర = మహారాజా {భూవరేంద్రుడు - భూవర (రాజులలో) ఇంద్ర (శ్రేష్టుడు), మహారాజు};

2-6-తే.| అరసి = పరిశీలించి - విశ్లేషించి; నిర్గుణ = నిర్గుణ; **బ్రహ్మంబునాశ్రయించి** - బ్రహ్మంబున్ = బ్రహ్మమార్గమును; ఆశ్రయించి = అనుసరించువారు; విధి = చేయదగనిది; నిషేధ = చేయదగనిది అనువాని నుండి ; **నివృత్తి** - నివృత్త = విడివడిన - అధిగమించిన; **సద్విమల** - సత్ = నిజమైన - ఉత్తమమైన; విమల = మలములులేని - నిర్మలులైన ; **మతులుసేయుచుందురు** - మతులున్ = బుద్ధిమంతులు; చేయుచుందురు = చేస్తూ ఉంటారు ; హరి = విష్ణుమూర్తి యొక్క; గుణ = గుణముల; **చింతనములు** - చింతనములున్ = ధ్యానములు; **మానసంబులనేప్రొద్దు** - మానసంబులన్ = మనస్సులలో; ఏ = ఏ; ప్రొద్దున్ = వేళయందైనను - అన్నివేళలలోను; **మానవేంద్ర** - మానవేంద్ర = రాజా;

2-7-సీ.| ద్వైపాయనుఁడు - ద్వైపాయనుండు = వ్యాసుడు; నాదు = నా యొక్క; తండ్రి = తండ్రి; ద్వాపర = ద్వాపర; వేళ - వేళన్ = యుగమునందు; బ్రహ్మ = బ్రహ్మ; సమ్మితమైన - సమ్మితము = సమానమైన పరిమితి కలది; ఐన = అయినట్టి; భాగవతముఁబఠనంబుసేయించె - భాగవతమున్ = భాగవతమును; పఠనంబున్ = అధ్యయనము; చేయించెన్ = చేయించెను; బ్రహ్మ = బ్రహ్మమునందు; తత్పరుఁడనై - తత్పరుండన్ = మనస్సు లగ్నమైన వానిని ; ఐ = అయ్యి; యుత్తమ - ఉత్తమశ్లోక = కృష్ణుని {ఉత్తమశ్లోకుడు - ఉత్తములచే కీర్తింపబడువాడు, కృష్ణుడు}; లీలోత్సవముననాకృష్ట - లీలా = విలాసముల - లీలల; ఉత్సవమునన్ = వేడుకచేతను - సంతోషముతో; ఆకృష్ట = ఆకర్షింపబడిన; చిత్తుండనై - చిత్తుండన్ = మనస్సుగల వాడను; ఐ = అయ్యి; పఠించితి - పఠించితిన్ = అధ్యయనము చేసితిని; నీవు - నీవున్ = నీవుకూడ; హరి = విష్ణువు యొక్క; పాద = పాదములందు; భక్తుఁడవగుటఁజేసి - భక్తుఁడవు = భక్తుడవు; అగుటన్ = అగుట; చేసి = చేత; యెఱిఁగింతు - ఎఱిఁగింతున్ = తెలియజేయుదును; వినవయ్య - విను = వినుము; అయ్య = తండ్రి; యీ - ఈ = ఈ; భాగవతమున = భాగవతములో; విష్ణు = హరిని; సేవా = సేవించవలెనను; బుద్ధి = ఆలోచనలు - బుద్ధి ; విస్తరిల్లు - విస్తరిల్లున్ = వృద్ధిచెందును;

2-7.1-ఆ.| మోక్ష = మోక్షము; కామునకును - కామునకున్ = కోరువానికి; మోక్షంబు = మోక్షము; సిద్ధించు - సిద్ధించున్ = లభించును; భవ = జన్మజన్మల - మృత్యు; భయంబులెల్లఁబాసిపోవు - భయంబుల్ = భయములు; ఎల్లన్ = అన్నియును; పాసి = తొలగి; పోవున్ = పోవును; యోగి = యోగుల; సంఘమునకునుత్తమ - సంఘమునకున్ = సమూహమునకు; ఉత్తమ = ఉత్తమమైన; వ్రతములు = ఆచరించవలసినవి - పూజనములు; వాసుదేవ = హరి యొక్క {వాసుదేవుడు - సమస్తమందు వసించు దేవుడు}; నామ = నామముల; వర్ణనములు = కీర్తించుటలు.

2-8-త.| హరినెఱుంగక - హరిన్ = విష్ణుమూర్తిని; ఎఱుంగక = తెలిసికొనక; యింటిలో - ఇంటిలోన్ = గృహములందు; బహు = అనేక; హాయనంబులు - హాయనంబులున్ = సంవత్సరములు; మత్తుఁడై - మత్తుఁడు = మత్తులో పడిపోయిన వాడు; ఐ = అయ్యి; పొరలుచుండెడి - పొరలుచున్ = దొర్లుచు; ఉండెడి = ఉంటున్నట్టి; వెఱ్ఱి = వెర్రివాడు; ముక్తికిఁబోవనేర్చునే - ముక్తి = మోక్షము; కిన్ = నకు; పోవన్ = వెళ్ళుట; నేర్చునే = కలుగునా; వాఁడు - వాడు = అట్టివాడు; సంసరణముంబెడబాయఁడెన్నఁడు - సంసరణమున్ = సంసారమును - సంసారబంధమును; ఎడన్ = విడిచి; పాయఁడు = పోలేడు; ఎన్నడున్ = ఎప్పటికిన్; సత్యమా - సత్యము = (ఇది) నిజము ; ఆ = ఆ; హరినామ - హరి = హరియొక్క; నామ = నామముల; సంస్మరణమొక్క - సంస్మరణము = చక్కటి స్మరించుట; ఒక్క = ఒక్క; ముహూర్త = ముహూర్త కాలము ; మాత్రము - మాత్రమున్ = మాత్రమైనను; చాలు - చాలున్ = సరిపోవును; ముక్తిదమౌ - ముక్తిదము = ముక్తి కలిగించునది; ఔన్ = అగుటకు; నృపా = నరులను పాలించువాడా - రాజా.

2-9-సీ.| కౌరవేశ్వర - కౌరవేశ్వర = పరీక్షిన్మహారాజా; తొల్లి = పూర్వము {కౌరవేశ్వరుడు - కురువంశపు రాజు, పరీక్షిత్తు}; ఖట్వాంగుఁడను - ఖట్వాంగుఁడు = ఖట్వాంగుడు {ఖట్వాంగుడు - సరియగు అంగములు కలవాడు - సప్త ఖండములు అంగములుగ కలవాడు (ఖట్వము - మంచము) }; అను = అనబడు; విభుండిలనేడు - విభుండు = రాజు; ఇలన్ =

భూమిలోని; ఏడు = ఏడు (7); **దీవులనేలుచుండి** - దీవులన్ = ఖండములను; ఏలుచుండి = పరిపాలిస్తూ; **శక్రాది** - శక్ర = ఇంద్రుడు; ఆది = మొదలగు; దివిజులు = దేవతలు; సంగ్రామ = యుద్ధ; **భూములనుగ్రదానవులకునోడి** - భూములన్ = భూములలో; ఉగ్ర = భీకరమైన; దానవులు = రాక్షసులు; కున్ = కు; ఓడి = పరాజితులై; వచ్చి = వచ్చి; **తమకుఁదోడడిగిన** - తమ = వారల; కున్ = కు; తోడున్ = సహాయము; అడిగినని = అడుగగా; **ధర** - ధరన్ = భూమి; నుండి = నుండి; **దివికేఁగి** - దివి = స్వర్గము; కిన్ = నకు; ఏగి = వెళ్లి; దానవ = రాక్షస; **విభులనందఱ** - విభులన్ = రాజులను; అందఱన్ = అందరిని; **వధింప** - వధింపన్ = సంహరించగ; **వరమిత్తుమనుచు** - వరమున్ = వరమును; ఇత్తుము = ఇచ్చెదము; అనుచున్ = అని; దేవతలు = దేవతలు; **సంభాషింప** - సంభాషింపన్ = అడుగగా; జీవిత = (శేష) జీవిత; **కాలంబుసెప్పుఁడిదియ** - కాలంబున్ = కాలమును; చెప్పుఁడు = చెప్పండి; ఇదియ = ఇదే;

2-9.1-ఆ.| వరము = వరము - కోరునది; **నాకునొండువరమొల్లననవుడునాయువొక** - నాకున్ = నాకు; ఒండు = మరియొక; వరమున్ = వరమును; ఒల్లన్ = అంగీకరించను; అనవుడున్ = అనగా; ఆయువు = శేషజీవితము; ఒక = ఒక; **ముహూర్తమంత** - ముహూర్తము = ముహూర్త కాలము ; అంత = అంత; **తడవుగలదటంచుఁబలుక** - తడవున్ = సమయము మాత్రమే; కలదు = ఉన్నది; అటంచున్ = అని; పలుకన్ = పలుకగ; గగన = ఆకాశ మార్గ; యానమున = ప్రయాణముతో; **నమ్మానవేశ్వరుండు** - ఆ = ఆ; మానవ = మానవులకు; ఈశ్వరుడు = ప్రభువు - మహారాజు - ఖట్వాంగుడు; **మహికి** - మహి = భూమి; కిని = కి; వచ్చి = వచ్చి.

2-10-క.| **గిరులంబోలెడి** - గిరులన్ = కొండలను; పోలెడిన్ = సరిపోలు; **కరులను** - కరులన్ = ఏనుగులను; **హరులందన** - హరులన్ = గుర్రములను; తన = తనయొక్క; **ప్రాణదయితలై** - ప్రాణదయితలు = ప్రాణప్రియులు - భార్యలు; ఐ = అయ్యి; మనియెడి = ఉండెడి; సుందరులన్ = సౌందర్యవంతులను; హిత = మంచిని; **వరులను** - వరులన్ = కోరువారలను; బుధ = తెలివి కలిగి సలహాలిచ్చు ; **వరులను** - వరులన్ = వారలను; వర్జించి = వదలివేసి; గాఢ = గట్టి - స్థిరమైన; **వైరాగ్యమునన్** - వైరాగ్యమున్ = వైరాగ్యముతో {వైరాగ్యము - రాగబంధనములు లేకపోవుట}.

2-11-క.| గోవింద = భగవంతుని {గోవిందుడు - గోవులకు ఒడయుడు - మంచికి ఇష్టుడు }; నామ = నామముల; **కీర్తనఁగావించి** - కీర్తనన్ = కీర్తించుటలు; కావించి = చేసి; **భయంబుదక్కి** - భయంబున్ = భయమును; తక్కి = విడిచిపెట్టి; ఖట్వాంగ = ఖట్వాంగుడు అను; ధరిత్రీ = భూమికి; **విభుఁడుసూరగొనియెనుగైవల్యముఁదొల్లి** - విభుఁడున్ = ప్రభువు - రాజు; చూరన్ = సంపాదించు; కొనియెనున్ = కొనెను; కైవల్యమున్ = మోక్షమును {కైవల్యము - కేవలము ఆ పరమాత్మ గా అగుట}; తొల్లి = పూర్వము; రెండు = రెండు (2); **గడియలలోనన్** - గడియల = గడియలు {గడియ - 24 నిముషముల కాలము, 2 గడియలు - 1 ముహూర్తము, 60 విగడియలు - 1 గడియ}; లోనన్ = లోపల.

2-12-వ.| వినుము = విను; **నీకునేడు** - నీకున్ = నీకు; ఏడు = ఏడు (7); **దివసంబులకుంగాని** - దివసంబులకున్ = దినములకు {దినభాగములు - (పగలు, రేయి - ముహూర్తములు) - 2 X 15 (ఒక్కొటి 48 ని. లకు సమానము) - 1 రౌహిణేయము 2 విరించము 3 సోమము 4 నిర్బతి 5 మహేంద్రము 6 వరుణము 7 భటము 8 రౌద్రము 9 శ్వేతము 10 మైత్రము 11 శారభటము 12

సావిత్రము 13 విజయము 14 గాంధర్వము 15 కుతపము}; కాని = కాని; జీవితాంతంబుగాదు - జీవిత = జీవితము; అంతంబున్ = అంతము; కాదు = అవ్వదు; తావత్కాలంబునకుంబార - తావత్ = ఆ యొక్క ; కాలంబునకున్ = సమయమునకు; పార = ఉన్నతమైన; లౌకిక = లోకములకు సంబంధించిన {పారలౌకికము - ఆముష్మికము}; సాధన = సాధనమునకు; భూతంబగు - భూతంబు = కారణభూతము; అగు = అయినట్టి; పరమ = గొప్ప; కల్యాణంబు - కల్యాణంబున్ = శుభకరము; సంపాదింప - సంపాదిపన్ = సంపాదించుకొన; వచ్చునంత్య - వచ్చున్ = వచ్చును; అంత్య = అవసాన (మరణ); కాలంబు = సమయము; డగ్గఱినన్ = దగ్గరైందని; బెగ్గడిలక - బెగ్గడిల్లక = తల్లడిల్లక; దేహి = దేహధారి (మనిషి); దేహ = శరీరము; పుత్ర = సంతానము; కళత్రాది - కళత్ర = భార్య; ఆది = మొదలగు; సందోహంబువలని - సందోహంబున్ = సమూహము; వలని = అందు; మోహ - మోహన్ = మోహమనెడి; సాలంబు - సాలంబున్ = వృక్షమును; నిష్కామ = కోరికలు లేకుండుట అను ; కరవాలంబున - కరవాలంబునన్ = కత్తితో; నిర్మూలనంబుసేసి - నిర్మూలనంబున్ = మొదలంటా నరికివేయుట ; చేసి = చేసినవాడై; గేహంబు - గేహంబున్ = ఇంటినుండి; వెడలి = వెలువడి; పుణ్య = పవిత్రమైన; తీర్థ = తీర్థస్థలములలో; జలావగాహంబుసేయుచునేకాంత - జల = నీటియందు; అవగాహంబున్ = స్నానములు; చేయుచున్ = చేస్తూ; ఏకాంత = ఒంటరిగ - కలతలులేని; శుచి = శుభ్రమైన; ప్రదేశంబున - ప్రదేశంబునన్ = స్థలము నందు ; విధివత్ప్రకారంబునంగుశాజిన - విధివత్ = శాస్త్రమున విధింపబడినట్లు - పద్ధతి ; ప్రకారంబునన్ = ప్రకారముగ; - కుశ = దర్భలు; అజిన = చర్మ; చేలంబులతోడంగల్పితాసనుండై - చేలంబులన్ = వస్త్రములు; తోడన్ = తో; కల్పిత = ఏర్పరుచుకొనిన; ఆసనుండు = ఆసనముకలవాడు - ఆసీనుడు; ఐ = అయ్యి; మానసంబున - మానసంబునన్ = మనస్సులో; నిఖిల = సమస్త; జగత్పవిత్రీకరణ - జగత్ = జగత్తును; పవిత్రీ = పవిత్రమగునట్లు; కరణ = చేయుటకు; సమర్థంబై - సమర్థంబు = సామర్థ్యముకలది; ఐ = అయినట్టి; యకారాది - అకార = అకారము {అకారాది త్రి వర్ణ కలితంబు - అకారము (సృష్టి) + ఉకారము (స్థితి) + పూర్ణానుస్వారము(లయము) కలిగిన ఓంకారము}; ఆది = మొదలగు; త్రివర్ణ - త్రి = మూడు; వర్ణ = వర్ణములు; కలితంబై - కలితంబున్ = కలిగినది; ఐ = అయ్యి; బ్రహ్మ = బ్రహ్మ తత్త్వమునకు; బీజంబయిన - బీజంబు = మూలకారణమైనది; అయిన = అయినట్టి; ప్రణవంబు - ప్రణవంబున్ = ఓంకారమును; సంస్మరించుచు - సం = చక్కగా; స్మరించుచు = జపించుచు; వాయువుల - వాయువులన్ = ప్రాణములను - లోని వాయువులను; జయించి = నియమించి; విషయంబుల = ఇంద్రియార్థముల {ఇంద్రియ విషయములు - శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు}; వెంటనంటి - వెంటన్ = వెనుకను; అంటి = పడి; పాఱెడి = పోవు; యింద్రియంబుల - ఇంద్రియములన్ = ఇంద్రియములను; బుద్ధి = బుద్ధి అను; సారథి - సారథిన్ = నడపించువానిని; యై - ఐ = కలిగి; మనోనామకంబులైన - మనః = మనస్సు అను; నామకంబులు = పేరుగలవి; ఐన = అయినట్టి; పగ్గంబుల - పగ్గంబులన్ = పగ్గములతో; బిగ్గఁబట్టి - బిగన్ = గట్టిగ - బిగించి; పట్టి = పట్టుకొని; మ్రొగ్గందిగిచి - మ్రొగ్గన్ = వంచి; తిగిచి = లొంగదీసుకొని; దట్టంబులైన - దట్టంబులు = దట్టములు; ఐన = అయినట్టి; కర్మ = కర్మలు అను; ఘట్టంబులనిట్టట్టు - ఘట్టంబులన్ = అడవులలో; ఇట్టట్టు = అటునిటూ; మెట్టెడి = తిరుగు; మనంబును - మనంబున్ = మనస్సును; శేముషీ = ప్రజ్ఞా - బుద్ధి; బలంబున - బలంబునన్ = బలమున - శక్తిచేత; నిరోధించి = నిరోధించి - నియమించి; భగవదాకారంబుతోడ - భగవత్ = భగవంతుని; ఆకారంబున్ = ఆకారము; తోడన్ = తో; బంధించి = బంధించేసి; నిర్విషయంబైన - నిర్విషయంబు

= విషయబంధనములులేనిది - స్వేచ్ఛ; ఐన = అయినట్టి; మనంబున - మనంబునన్ = మనస్సులో; భగవత్పాదాద్యవయవంబులంగ్రమంబున - భగవత్ = భగవంతుని; పాద = పాదములు; ఆది = మొదలగు; అవయవంబులన్ = అవయవములను; క్రమంబునన్ = క్రమముగ; ధ్యానంబుసేయుచు - ధ్యానంబున్ = ధ్యానము; చేయుచున్ = చేస్తూ; రజస్తమో - రజస్ = రజో; తమః = తమో; గుణంబుల - గుణంబులన్ = గుణములు; చేతనాక్షిప్తంబును - చేతన్ = చేత; ఆక్షిప్తంబునున్ = లాగబడినదియు; విమూఢంబునగు - విమూఢంబున్ = మిక్కిలి మోహము చెందినదియు; అగు = అయిన; చిత్తంబునందద్గుణంబులవలననయ్యెడి - చిత్తంబునన్ = మనస్సు; తత్ = ఆ; గుణంబుల = గుణములు; వలనన్ = వలన; అయ్యెడి = కలుగు; మలంబులంధారణా - మలంబులన్ = మలంబులను - మురికిని; ధారణా = ధారణ చేయుట; వశంబునంబోనడిచి - వశంబునన్ = ద్వారా; పోనడిచి = పోగొట్టి; నిర్మల = మలంబులు లేని - అమలమైన ; చిత్తంబునంబరమంబైన - చిత్తంబునన్ = మనస్సుతో; పరమంబు = అత్యుత్తమము; ఐన = అయినట్టి; విష్ణు = వైష్ణవ - వైకుంఠ; పదంబునకుంజను - పదంబున్ = లోకము - పరమ పదము ; కున్ = నకు; చనున్ = వెళ్ళును; ధారణా = ధారణచే; నియమంబుగలుగ - నియమంబున్ = నియమింపబడుట; కలుగన్ = కలుగగ; సుఖాత్మకంబగు - సుఖ = ఆనందము యొక్క ; ఆత్మకంబు = స్వరూపము కలది; అగు = అయిన; విషయంబునవలోకించు - విషయంబున్ = విషయమును; అవలోకించు = అనుభవించుచున్న; యోగికి - యోగి = యోగి; కిన్ = కి; భక్తి = భక్తి యొక్క; లక్షణంబైన - లక్షణంబు = లక్షణము; ఐన = కలిగిన; యోగాశ్రయంబున - యోగ = యోగమును; ఆశ్రమంబునన్ = ఆశ్రయించుట వలన; వేగంబ = శీఘ్రమే; మోక్షంబు = మోక్షము; సిద్ధించుననిన - సిద్ధించున్ = కలుగును; అనిన = అనగా; యోగీంద్రునకు - యోగి = యోగులలో; ఇంద్రుండు = శ్రేష్టున; కున్ = కు; నరేంద్రుండిట్లనియె - నర = నరులకు; ఇంద్రుండు = ప్రభువు - మహారాజు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-13-క.| ధారణ = ధారణ {ధారణ - మనసున అవిశ్రాంతముగ త్రికరణ శుద్ధిగ ధరించుట}; యే - ఏ = ఏ; క్రియ - క్రియన్ = విధముగ; నిలుచును = నిలబడును; ధారణకే - ధారణ = ధారణ {ధారణ - మనసున అవిశ్రాంతముగ త్రికరణ శుద్ధిగ ధరించుట}; కిన్ = కి; ఏ = ఏది; రూపమెద్ది - రూపము = రూపము; ఎద్ది = ఏది; ధారణ = ధారణ; యనఁగా - అనగాన్ = అనగా; ధారణ = ధారణ; పురుషు = మానవుల; మనోమలమేరీతి - మనో = మనసునందలి; మలమున్ = మలమును - మురికిని; ఏ = ఏ; రీతిన్ = విధముగ; హరించు - హరించున్ = పోగొట్టును; నాకునెఱిఁగింపఁగదే - నాకున్ = నాకు; ఎఱిఁగింపన్ = తెలియజేయ; కదే = వలసినది.

2-14-వ.| అనిన = అనగా; విని = విని; రాజునకునవధూత - రాజు = పరీక్షన్మహారాజు; కున్ = నకు; అవధూత = అవధూతలలో - సన్యాసులలో {అవధూత - బ్రహ్మనిష్టతో వర్ణాశ్రమాచారములను విడిచిన సన్యాసి - దిగంబర రూప సన్యాసి }; విభుండిట్లనియె - విభుండు = శ్రేష్టుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-15-ఆ.| పవనములు = ప్రాణవాయువులను; జయించి = నిగ్రహించి; పరిహృత = పరిహరింపబడిన; సంగుఁడై - సంగుఁడు = సంగములు కలవాడు ; ఐ = అయ్యి; యింద్రియముల - ఇంద్రియములన్ = ఇంద్రియముల; గర్వమెల్ల -

గర్వము = మదమును; ఎల్లన్ = అంతను; మాపి = నశింపజేసి; హరి = భగవంతుని; విశాల = విశాలమైన - విశ్వ; **రూపమందుఁజిత్తముఁజేర్చి** - రూపము = రూపము; అందున్ = అందు; చిత్తమున్ = మనస్సును; చేర్చి = చేర్చి; **నిలుపవలయు** - నిలుప = నిలుప; వలయున్ = వలెను; **బుద్ధినెఱపి** - బుద్ధిన్ = ప్రజ్ఞను; నెఱపి = ప్రయోగించి; బుధుఁడు = బుద్ధిమంతుడు.

2-16-వ.| వినుము = వినుము; **భగవంతుండైన** - భగవంతుడు = మహిమాన్వితుడు; ఐన = అయినట్టి; హరి = విష్ణుమూర్తి; **విరాడ్విగ్రహంబునందు** - విరాట్ = విరాట్టు - విశ్వరూపముగల; విగ్రహంబున్ = స్వరూపము; అందున్ = లో; భూత = జరిగిపోయినట్టివి; **భవిష్యద్వర్తమానంబైన** - భవిష్యత్ = జరుగపోవునట్టివి; వర్తమానంబు = జరుగుచున్నట్టివి; ఐన = అయినట్టి; **విశ్వంబు** - విశ్వంబున్ = మొత్తము విశ్వము; **విలోక్యమానంబగు** - విలోక్యమానంబు = కనబడునది; అగున్ = అయి ఉండును; ధరణీ = భూమి; సలిల = నీరు; **తేజస్సమీరణ** - తేజస్ = నిప్పు; సమీరణ = గాలి; **గగనాహంకార** - గగన = ఆకాశము; అహంకార = అహంకారము; **మహత్తత్త్వంబులనియెడి** - మహత్ = మహత్తు; తత్త్వంబున్ = తత్త్వములు; అనియెడి = అనబడు; **సప్తావరణంబుల** - సప్త = ఏడు ( 7); ఆవరణంబులు = ఆవరణలు - పొరలు; **చేతనావృతంబగు** - చేతన్ = చేత; ఆవృతంబున్ = ఆవరింపబడినది; అగు = అయినట్టి; **మహాండ** - మహా = గొప్ప / మిక్కిలి పెద్దవైన; అండ = అండ(గ్రుడ్డు) రూప గోళముల; **కోశంబైన** - కోశంబు = దివ్యభాండాగారము; ఐన = అయినట్టి; **శరీరంబునందు** - శరీరంబు = స్వరూపము; అందున్ = లో; **ధారణాశ్రయంబయిన** - ధారణ = ధారణను; ఆశ్రయంబు = ఆశ్రయముగా కలది; అయిన = అయినట్టి; వై = విరాజిల్లుతున్న / ప్రకాశిస్తున్న; రాజ = మహా / విరాట్; **పురుషుండుదేజరిల్లునమ్మహాత్మునికిఁబాద** - పురుషుండు = పూరుషుడు; తేజరిల్లున్ = ప్రకాశించును; ఆ = ఆ; మహాత్ముడు = గొప్పఆత్మ కలవాడు; కిన్ = కి; పాద = కాలి; మూలంబు = పాదములు; పాతాళంబు = పాతాళము; పార్ష్ణ = మడమ; భాగ = భాగములు; పాదాగ్ర = కాలి వేళ్ళు కల ; భాగంబులు = భాగములు; రసా = రసా; తలంబు = తలము; గుల్ఫంబులు = చీలమండలు; మహా = మహా; తలంబు = తలము; జంఘలు = పిక్కలు; తలా = తలా; తలంబు = తలము; జాను = మోకాళ్ళు; ద్వయంబు = జంట; సు = సు; **తలంబూరువులు** - తలంబు = తలము; ఊరువులు = తొడలు; వితలా = వితలా; తలంబు = తలము; జఘనంబు = మొల; మహీ = మహీ / భూ; తలంబు = తలము; నాభీ = బొడ్డు యొక్క; వివరంబు = రంధ్రము; **నభస్స్థలంబు** - నభస్ = ఆకాశము; స్థలంబు = స్థలము; వక్షంబు = రొమ్ము; గ్రహ = గ్రహములు; **తారకాముఖ** - తారకా = నక్షత్రములు; ఆముఖ = మొదలగు వానితో కూడిన ; **జ్యోతిస్సమూహ** - జ్యోతిస్ = జ్యోతిర్మండలముల; సమూహ = సమూహముల; **సమేతంబగు** - సమేతంబు = కూడినది; అగు = అయిన; నక్షత్ర = నక్షత్ర; లోకంబు = లోకము; గ్రీవంబు = మెడ; **మహర్లోకంబు** - మహస్ = మహస్; లోకంబు = లోకము; ముఖంబు = ముఖము; జన = జన; లోకంబు = లోకము; లలాటంబు = నుదురు; **తపో** - తపస్ = తపో; లోకంబు = లోకము; శీర్షంబు = తల; సత్య = సత్య; లోకంబు = లోకము; **బాహుదండంబులింద్రాదులుగర్ణంబులు** - బాహుదండంబులు = చేతులు; ఇంద్ర = ఇంద్రుడు; ఆదులు = మొదలగువారు; కర్ణంబులు = చెవులు; దిశలు = దిక్కులు; **శ్రవణేంద్రియంబు** - శ్రవణ = వినునట్టి; ఇంద్రియంబులు = ఇంద్రియములు / చెవిరంధ్రములు; శబ్దంబు = చప్పుడు; నాసా = ముక్కు; **పుటంబులశ్వనీ** - పుటంబులు = పుటములు; అశ్వనీ = అశ్వనీ; దేవతలు = దేవతలు; **ఘ్రాణేంద్రియంబు** - ఘ్రాణ = వాసనచూసు;

ఇంద్రియంబు = ఇంద్రియము; గంధంబు = వాసన; వదనంబు = నోరు; వహ్ని = అగ్ని; **నేత్రంబులంతరిక్షంబు** - నేత్రంబులు = కళ్ళు; అంతరిక్షంబు = అంతరిక్షము {అంతరిక్షంబు - అంతర్ + ఈక్షంబు - రెండు వస్తువుల మధ్యన చూడబడునది / space}; **చక్షురింద్రియంబు** - చక్షుస్ = చూచునట్టి; ఇంద్రియంబు = ఇంద్రియము; **సూర్యుండు** - సూర్యుడు = సూర్యుడు; **రేయింబగళ్ళు** - రేయిన్ = రాత్రి; పగళ్ళు = పగళ్ళు; ఱెప్పలు = కనురెప్పలు; భ్రూ = కనుబొమల; యుగ్మ = జంట; **విజృంభణంబు** - విజృంభణము = వికాశము; బ్రహ్మ = బ్రహ్మ; పదంబు = లోకము; తాలువులు = దౌడలు; జలంబు = నీరు; **జిహ్వేంద్రియంబు** - జిహ్వ = రుచిచూచునట్టి / నాలుక ; ఇంద్రియంబు = ఇంద్రియము; రసంబు = రుచి; భాషణంబులు = పలుకులు; సకల = సమస్త; వేదంబులు = వేదములు; దంష్ట్రలు = కోరలు; దండధరుండు = యముడు; దంతంబులు = పలువరుస; **పుత్త్రాది** - పుత్త్ర = పుత్రులు; ఆది = మొదలగు; స్నేహ = స్నేహముయొక్క; కళలు = విలాసములు; నగవులు = నవ్వులు; **జనోన్మాదకరంబులయిన** - జన = జనములకు; ఉన్మాద = వెర్రెక్కించ; కరంబులు = కలిగినవి; అయిన = అయినట్టి; మాయా = మాయ యొక్క; విశేషంబులు = లక్షణములు; **కటాక్షంబులనంత** - కటాక్షంబులు = కడగంటిచూపులు - దయ; అనంత = అనంతమైన; సర్గంబులు = సృష్టులు; పెదవులు = పెదవులు; వ్రీడా = సిగ్గులు మరియు; లోభంబులు = లోభములు; స్తనంబులు = వక్షోజములు; ధర్మంబులు = ధర్మములు; **వెన్నధర్మ** - వెన్ను = వెన్నెముక; అధర్మంబులు = అధర్మము యొక్క; మార్గంబు = ప్రవర్తన; మేఢ్రంబు = మేఢ్రము - పురుష జననేంద్రియము; ప్రజాపతి = ప్రజాపతి; వృషణంబులు = వృషణములు; **మిత్రావరుణులు** - మిత్రా = మిత్రుడు మరియు; వరుణులు = వరుణులు; జఠరంబు = జీర్ణకోశంబు; సముద్రంబులు = సముద్రములు; శల్య = ఎముకల; సంఘంబులు = గూడు; గిరులు = పర్వతములు; నాడీ = నాడీ; నివహంబులు = సమూహములు; నదులు = నదులు; **తనూరుహంబులు** - తనుస్ = శరీరము పై; ఊరుహంబులు = మొలచునవి / రోమములు; తరువులు = చెట్లు; నిశ్వాసంబులు = ఊపిరులు; వాయువులు = గాలులు; ప్రాయంబు = వయస్సు; **నిరవధికంబయిన** - నిరవధికంబు = అంతులేనిది; అయిన = అయినట్టి; కాలంబు = కాలము; కర్మంబులు = చేసికొను పనులు - వృత్తి ; నానా = అన్ని; విధ = రకముల; జంతు = జంతువుల; నివహ = సమూహముల; సంవృత = గుంపు; సంసరణంబులు = సంసారములు; శిరోజంబులు = తలవెంట్రుకలు; మేఘంబులు = మేఘములు; కట్టు = కట్టుకొను; పుట్టంబులు = వస్త్రములు; సంధ్యలు = సంధ్యలు; హృదయంబు = గుండె, హృదయము; ప్రధానంబు = మూలప్రకృతి; సర్వ = సమస్తమైన; **వికారంబులకునాశ్రయంబైన** - వికారంబులు = వికారములు; కున్ = కి; ఆశ్రయంబు = ఆశ్రయము; ఐన = అయినట్టి; మనంబు = మనస్సు; చంద్రుండు = చంద్రుడు; చిత్తంబు = ఇంద్రియములతో కూడిన మనస్సు {చిత్తము - ఇంద్రియములతో కూడిన మనస్సు}; **మహతత్త్వంబహంకారంబు** - మహత్ = మహత్తు అను ; తత్త్వంబు = తత్త్వము; అహంకారంబు = అహంకారము; రుద్రుండు = రుద్రుడు; **నఖంబులశ్వాశ్వతర్యుష్ట్ర** - నఖంబులు = గోర్లు; అశ్వ = గుర్రములు; అశ్వతరి = ఆడు కంచర గాడిదలు; ఉష్ట్ర = ఒంటెలు; **గజంబులు** - గజములు = ఏనుగులు; కటి = నడుము; **ప్రదేశంబు** - ప్రదేశము = భాగము; పశు = పశువులు {పశువులు - పాడి కై పెంచబడునవి}; **మృగాదులు** - మృగ = మృగములు {మృగములు - అడవిజంతువులు}; ఆదులు = మొదలగునవి; **విచిత్రంబులైన** - విచిత్రంబులు = విచిత్రములు - ప్రత్యేకములు; ఐన = అయినట్టి; **యాలాప** - ఆలాప = రాగ; నైపుణ్యంబులు = నేర్పరితనములు; పక్షులు = పక్షులు; బుద్ధి = బుద్ధి; మనువు =

మనువు యొక్క; నివాసంబు = నివాసము; పురుషుండు = (పరమ) ఆత్మ ; షడ్జాదులైన - షడ్జ = షడ్జమము (ని) ; ఆదులు = మొదలగునవి; ఐన = అయిన; స్వర = (సప్త) స్వరములలోని ; విశేషంబులు = రకములు; గంధర్వ = గంధర్వులు; విద్యాధర = విద్యాధరులు; చారణాప్సరస్సమూహంబులు - చారణ = చారణలు; అప్సరస = అప్సరసలు యొక్క; సమూహంబులు = గుంపులు; స్మృతి = స్మరణలు; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; వీర్యంబు = వీరత్వము; దైత్య = రాక్షసులు; దానవానీకంబై - దానవా = దానవులు యొక్క ; అనీకంబు = సేన; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; మఱియునమ్మాహా - మఱియున్ = ఇంకనూ; ఆ = ఆ; మహా = గొప్ప; విభునకు - విభునకున్ = ప్రభువునకు; ముఖంబు = ముఖము; బ్రాహ్మణులును - బ్రాహ్మణులునున్ = బ్రాహ్మణులును; భుజంబులు = భుజములు; క్షత్రియులునూరులు - క్షత్రియులునున్ = రాజులును; ఊరులు = తొడలు; వైశ్యులునుజరణంబులు - వైశ్యులునున్ = వర్తకులును; చరణంబులు = పాదములు; శూద్రులును - శూద్రులునున్ = శూద్రులును; నామంబులు = పేర్లు; నానా = వివిధ; విధంబులైన - విధంబులు = విధములు; ఐన = అయిన; వసు = వసువులు; రుద్రాది - రుద్ర = రుద్రులు; ఆది = మొదలగు; దేవతాభిధానంబులును - దేవత = దేవతల; ఆభిదానంబులు = పేర్లు; ద్రవ్యంబులు = వస్తువులు; హవిర్భాగంబులును = హవిర్భాగములును {హవిర్భాగములు - హవిస్సు(అగ్నిహోత్రము అందు వేల్చుటకు ఇవురబెట్టిన అన్నము, నెయ్యి) లోని (దేవతాదులకు పంచబడు) భాగములు }; కర్మంబులు = కర్మలు - పూజనములు; యజ్ఞ = యజ్ఞములు; ప్రయోగంబులుననగునిట్టి - ప్రయోగంబులును = కార్యములును; అగున్ = అగును; ఇట్టి = ఇటువంటి; సర్వమయుండైన - సర్వ = సర్వమును; మయుండు = నిండినవాడు - సర్వమయుడు; ఐన = అయినట్టి; పరమేశ్వరుని - పరమ = పరమమైన; ఈశ్వరుని = ప్రభువు యొక్క; విగ్రహంబు = విగ్రహమును - స్వరూపమును; ముముక్షువైనవాడు - ముముక్షువు = మోక్షమును కోరువాడు ; ఐన = అయినట్టి; వాడు = మానవుడు; మనంబుననసుసంధానంబుసేయవలయునని - మనంబునన్ = మనస్సులో; అనుసంధానంబున్ = లగ్నముచేసికొనుట; చేయన్ = చేసి; వలయును = తీరవలెను; అని = అని; వక్కాణించి = చెప్పి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-17-క.| హరి = విష్ణువుతో; మయము - మయమున్ = నిండినది; విశ్వమంతయు - విశ్వము = విశ్వము - సృష్టి ; అంతయున్ = అంతా; హరి = విష్ణువు; విశ్వ - విశ్వము = విశ్వము అంతా; మయుండు = నిండినవాడు; సంశయము - సంశయమున్ = అనుమానము; పనిలేదా - పనిలేదు = అవసరము లేదు; ఆ = ఆ; హరి = విష్ణువుతో; మయముగాని - మయమున్ = నిండినది; కాని = కాకుండు; ద్రవ్యము = వస్తువు; పరమాణువు - పరమాణువున్ = పరమాణువు కూడా; లేదు = లేదు; వంశ = వంశమును; పావనా = పావనముచేసిన వాడా; వింటే = తెలుసుకొంటే.

2-18-సీ.| కల = కల - స్వప్నము; లోన - లోనన్ = లో; జీవుండు = ప్రాణి; కౌతూహలంబునఁబెక్కు - కౌతూహలమునన్ = కుతూహలముతో; పెక్కు = అనేకమైన; దేహంబులఁబేరువడసి - దేహంబులన్ = శరీరములలో; పేరున్ = కీర్తులు; పడసి = పొంది; యింద్రియంబుల - ఇంద్రియంబులన్ = ఇంద్రియముల; వెంటనెల్ల - వెంటన్ = వలన; ఎల్ల = అన్ని; వృత్తంబులునీక్షించి - వృత్తములున్ = విషయములు; ఈక్షించి = చూసిన; మఱి - మఱిన్ = అప్పటికిని; తన్నునెఱుఁగు -

తన్నున్ = తనను; ఎఱుంగున్ = తెలియును; కరణినఖిలాంతరాత్మకుఁడగు - కరణిన్ = ఆవిదముగనే; అఖిల = సమస్తములకును; అంతరాత్మకుఁడు = లోపల ఉండు ఆత్మ ఐన వాడు; అగు = అయినట్టి; పరమేశ్వరుఁడఖిల - పరమ = పరమమైన; ఈశ్వరుండు = ప్రభువు; అఖిల = సమస్త; జీవుల = జీవుల యొక్క; హృదయములనుండి - హృదయములన్ = హృదయములలోను; ఉండి = ఉండి; బుద్ధి - బుద్ది = బుద్దులను; వృత్తులనెల్ల - వృత్తులన్ = ప్రవర్తనలను; ఎల్లన్ = అన్నిటిని; బోద్ధ = తెలిసికొనువాడు - జ్ఞాని; యై - ఐ = అయ్యి; వీక్షించు - వీక్షించున్ = చూచుచుండును; బద్ధుండుగాఁడు - బద్దుండున్ = బంధింపబడినవాడు; కాడు = కాకుండును; ప్రాభవమువలన - ప్రాభవము = ప్రభుత్వము - నడపు అదికారము {ప్రాభవము - ప్రభావము కలిగి ఉండుట - ప్రభావము చేయ కలవాడు ప్రభువు అతని తత్వము ప్రభుత్వము}; వలనన్ = వలన;

2-18.1-తే.| సత్యుఁడానంద - సత్యుఁడు = సత్యమైన వాడు; ఆనంద = ఆనందము; బహుళ = మిక్కిలి; విజ్ఞాన = విజ్ఞానము లకు; మూర్తి = స్వరూపుడు; యతని - అతనిన్ = అతనిని; సేవింపనగుఁగాక - సేవింపన్ = సేవించుట; అగున్ = తగును; కాఁక = కాకుండగ; యన్య - అన్య = ఇతరమైన; సేవఁగలుగనేరవు - సేవన్ = సేవిండుటలు వలన; కలుగన్ = కలుగట; నేరవు = జరుగవు; కైవల్య = మోక్షముపొందుటను; గౌరవములు - గౌరవములున్ = గౌరవములు; పాయదెన్నఁడు - పాయదు = వదలదు; ఎన్నడున్ = ఎప్పటికిని; సంసార = సంసారముయొక్క; బంధమధిప - బంధమున్ = బంధనములు; అధిపా = గొప్పవాడా - రాజా.

2-19-మ.| బహు = చాలా; వర్షంబులు - వర్షంబులున్ = సంవత్సరములు వరకు; బ్రహ్మ = బ్రహ్మ; తొల్లి = పూర్వము; జగముత్పాదింప - జగమున్ = జగత్తును - లోకములను; ఉత్పాదింపన్ = సృష్టి చేయుటకు; విన్నాణిగాక - విన్నాణిన్ = నేర్పు కలవాడు ; కాక = కాకపోయి; హరి - హరిన్ = విష్ణుమూర్తి; ప్రార్థన - ప్రార్థనన్ = ప్రార్థన యొక్క ; ధారణా = ధారణము; వశమునంగాదే - వశంబునన్ = వలననే; కాదే = కదా; యమోఘోల్లసన్మహనీయోజ్వల - అమోఘ = అమోఘమైన - వ్యర్థముగాని ; ఉల్లసత్ = విప్పారుతున్న; మహనీయ = గొప్పదైన - గౌరవింపదగినదైన; ఉజ్వల = ప్రకాశించుతున్న; బుద్ధి = బుద్ధి బలము కలవాడు; యై - ఐ = అయ్యి; భువన = విశ్వమును; నిర్మాణ = నిర్మించగలుగు; ప్రభావంబుతో - ప్రభావంబు = శక్తి; తోన్ = తో; విహరించెన్ = ప్రవర్తిల్లెను; నరనాథ = రాజా; జంతు = జంతువుల; నివహావిర్భావ - నివహ = సమూహముల; ఆవిర్భావ = ఆవిర్బవించుటను - పుట్టుటను; నిర్ణేత = నిర్ణయించువాడు; యై - ఐ = అయ్యి.

2-20-వ.| విను = వినుము; మూఁఢుండు = మోహము చెందినవాడు {సృష్టిని చూసి సృష్టికర్తను, అంతర్యామిని మరచినవాడు}; శబ్ద = శబ్దములతో; మయ = కూడినదైన; వేదమార్గంబైన - వేద = వేదముల; మార్గంబు = పద్దతి; ఐన = అయినట్టి; కర్మ = కర్మలను; ఫల = ఫలితములను; బోధన = బోధించు {కర్మఫలబోధన - కర్మలను అనుసరించి స్వర్గ లోకాది ఫలితములు చెప్పునది}; ప్రకారంబున - ప్రకారంబునన్ = విధముగా; వ్యర్థంబులైన - వ్యర్థంబులు = సార్థకములు కానివి; ఐన = అయినట్టి; స్వర్గాది - స్వర్గ = స్వర్గము; ఆది = మొదలగు; నామ = పేరుకి మాత్రమే; లోక = లోకముల;

సుఖంబులనిచ్ఛగించుచు - సుఖంబులన్ = సుఖములను; ఇచ్ఛగించుచు = కోరుకొనుచు; మాయా = మాయతో - మోహముతో; మయ = కూడిన; మార్గంబున - మార్గంబునన్ = పద్ధతిలో; వాసనా = కర్మవాసనల - సంస్కారముల; మూలంబున - మూలంబునన్ = మూలమున - కారణమువలన ; నిద్రించువాఁడుగలలుగను - నిద్రించు = నిద్రపోవు; వాడు = వ్యక్తి; కలలున్ = కలలను; కను = కంటున్న; తెఱంగునంబరిభ్రమించుచు - తెఱంగునన్ = విధముగా; పరిభ్రమించుచున్ = తిరుగుతూ; నిరవద్య = అంతములేని - ఆత్యంతిక; సుఖ = సుఖము అను; లాభంబుంజెందఁడు - లాభంబున్ = ప్రయోజనమును; చెందడు = పొందలేడు; తన్నిమిత్తంబున - తత్ = ఆ; నిమిత్తంబునన్ = కారణము వలన; విద్వాంసుండు = జ్ఞాని - తెలిసినవాడు; నామ = పేరుకి; మాత్ర = మాత్రమే; సారంబులగు - సారంబున్ = సారము కలవి; అగు = అయినట్టి; భోగ్యంబులలోనసెంతట - భోగ్యంబుల = అనుభవింపబడునవాని; లోనన్ = లో; ఎంతటన్ = ఎంతవరకైతే; దేహ = శరీరమును; నిర్వహణంబు - నిర్వహణంబున్ = నడుపుటకు; సిద్ధించునంతియ - సిద్ధించున్ = సరిపడునో; అంతియ = అంతమాత్రమే; కైకొనుచునప్రమత్తుండై - కైకొనుచున్ = తీసికొనుచు; అప్రమత్తుండు = ఏమరుపాటులేనివాడు; ఐ = అయ్యి; సంసారంబు - సంసారంబున్ = సంసారమును; సుఖంబని - సుఖంబు = సుఖమైనది - క్షేమకరమైనది ; అని = అని; నిశ్చయింపక - నిశ్చయింపకన్ = అనుకొనక; యొండు - ఒండు = వేరొక; మార్గంబున - మార్గంబునన్ = దారిలో; సిద్ధిగలదని - సిద్ధి = మోక్షము; కలదు = ఉన్నది; అని = అని; చూచి = తెలిసికొని; పరిభ్రమణంబుసేయుచుండు - పరిభ్రమణంబున్ = ప్రవర్తించుట; చేయున్ = చేయుచు; ఉండున్ = ఉండును;

2-21-సీ.| కమనీయ = చక్కని {కమనీయములు - చూడతగ్గవి}; భూమి = చదునైననేల; భాగములులేకున్నవే - భాగములు = ప్రదేశములు; లేకున్నవే = లేవా ఏమి; పడియుండుటకు - పడియుండుటకున్ = పండుకొనుటకు; దూది = దూది; పణుపులేల - పణుపులు = పరుపులు; ఏల = ఎందులకు; సహజంబులగు - సహజంబులు = సహజమైనట్టి {సహజంబులు - తోడపుట్టినవి}; అగు = అయిన; కరాంజలులులేకున్నవే - కర = చేతి; అంజలులు = దోసిళ్ళు; లేకున్నవే = లేవా ఏమి; భోజన = భుజించు; భాజన = పాత్రల; పుంజమేల - పుంజము = గుంపు; ఏల = ఎందులకు; వల్కలాజిన - వల్కలు = నారచీరలు; అజిన = తోలువస్త్రములు; కుశావళులు - కుశ = దర్భ; ఆవళులు = కట్టలు - సమూహములు; లేకున్నవే = లేవా ఏమి; కట్ట - కట్టన్ = కట్టుటకు; దుకూల = నాణ్యమైన పట్టుబట్టల; సంఘంబులేల - సంఘంబులు = గుట్టలు; ఏలన్ = ఎందులకు; కొనకొని = అనుకొని; వసియింప - వసియింపన్ = నివసించుటకు; గుహలు = గుహాలు; లేకున్నవే = లేవా ఏమి; ప్రసాద = మిద్దెలు; సౌధాది - సౌధ = మేడలు; ఆది = మొదలగు; పటలమేల - పటలము = పటాలము - గుంపు; ఏలన్ = ఎందులకు;

2-21.1-తే.| ఫలరసాదులుగురియవే - ఫలరస = పండ్లరసములు; ఆదులున్ = మొదలగునవి; కురియవే = వర్షించవా; పాదపములు = వృక్షములు {పాదపములు - పాదములు (వేళ్ళు) తో నీరు త్రాగునవి - చెట్లు }; స్వాదు = తీయని; జలములనుండవే - జలములన్ = నీటితో; ఉండవే = ఉండవా ఏమి; సకల = సమస్తమైన; నదులు = నదీనదాలు; పొసఁగ - పొసగన్ = తగినట్లుగ; బిక్షముపెట్టరే - బిక్షమున్ = భక్షములు; పెట్టరే = పెట్టరా ఏమి; పుణ్య = పుణ్యవంతులైన; సతులు

= గృహిణులు; ధన = ధనముచేత; **మదాంధుల** - మద = గర్వము వలన; అంధులన్ = గ్రుడ్డి వారైన వారిని; **కొలువేల** - కొలువన్ = కొలుచుటలు; ఏల = ఎందులకు; **తాపసులకు** - తాపసులు = ఋషులు; కున్ = కు.

2-22-క.| **రక్షకులు** - రక్షకులున్ = కాపాడేవాళ్ళు; లేనివారల = లేనివాళ్ళను; **రక్షించెదననుచుఁజక్రి** - రక్షించెదన్ = కాపాడుదును; అనుచున్ = అంటూ; చక్రి = చక్ర ధారి - విష్ణువు ; **రాజై** - రాజు = ప్రభుత్వము కల వాడు ; ఐ = అయ్యి; **యుండన్** - ఉండన్ = ఉండగ; **రక్షింపుమనుచునొక** - రక్షింపుము = కాపాడుము; అనుచున్ = అని; ఒక = ఒక; **నరునక్షముబ్రార్థింపనేల** - నరున్ = మానవ; అక్షమున్ = అధముని; ప్రార్థింపన్ = వేడుకొనుట; ఏల = ఎందులకు; **యాత్మజ్ఞులకున్** - ఆత్మజ్ఞులు = ఆత్మ తత్త్వము తెలిసిన జ్ఞానులు; కున్ = కు.

2-23-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విదముగ ; **స్వతస్సిద్ధుండునునాత్మయుఁబ్రియుండును** - స్వతః = స్వయముగ - తనంతతాను ; సిద్ధుండునున్ = పొడసూపువాడును / స్వయంభువు; ఆత్మయున్ = (పరమ) ఆత్మ అయినవాడును; ప్రియుండునున్ = ప్రియమైనవాడును {ప్రియుండు-ప్రియమైనవాడు}; **సత్యుండును** - సత్యుండునున్ = సత్యుడు {సత్యుండు-సత్తు అయినవాడు}; నిత్యుండును = నిత్యుడు {నిత్యుండు-నిత్యప్రకాశమానుండు}; **భగవంతుండునునైన** - భగవంతుడును = భగవంతుడు {భగవంతుడు-సృష్టిశక్తులు, మహిమలు అన్వితుడు}; ఐన = అయినట్టి; వాసుదేవుని = వాసుదేవుడు {వాసుదేవుడు-సర్వాత్మలందు వసించు వాడు - హరి }; భజించి = సేవించి; తదీయ = అతని; **సేవానుభవానందంబున** - సేవ = సేవించుటను; అనుభవ = అనుభవించుట వలని; ఆనందమునన్ = ఆనందముతో; సంసార = సంసారమునకు; **హేతువగునవిద్యవలన** - హేతువు = కారణభూతము; అగున్ = అయినట్టి; అవిద్యన్ = అవిద్య / ఆత్మ బోధనకి పరమైనది; వలనన్ = వలన; **బుద్ధిమంతుండు** - బుద్ధి = జ్ఞానము తోకూడిన; మంతుండు = మనసు కలవాడు; **విడువబడుంగావున** - విడువన్ = విడిచిపేయ; బడున్ = బడును; కావునన్ = అందుచేత;

2-24-మ.| **హరిఁజింతింపక** - హరిన్ = విష్ణువును; చింతింపకన్ = ధ్యానింపకను; **మత్తుఁడై** - మత్తుఁడు = మదించినవాడు; ఐ = అయ్యి; విషయ = ఇంద్రియార్థలు అందు; **చింతాయత్తుఁడై** - చింతా = చింతనముతో; ఆయత్తుఁడు = కూడినవాడు; ఐ = అయ్యి; చిక్కి = (వాటికి) లొంగి; **వాసరముల్ ద్రోసెడువాఁడు** - వాసరముల్ = దినములు; త్రోసెడున్ = గడిపివేయు; వాడు = వాడు; కింకర = యమకింకరులు; గదా = గదలచే; **సంతాడితోరస్కుఁడై** - సంతాడిత = బాగుగా కొట్టబడిన; ఉరస్కుఁడు = రొమ్ము కలవాడు; ఐ = అయ్యి; **ధరణీశోత్తమ** - ధరణీశోత్తమ = మహారాజా {ధరణీశోత్తముడు - భూమినేలు వారిలో శ్రేష్టుడా, మహారాజా}; దండ = దండధర - యమధర్మ; **భృన్నివసన** - భృత్ = రాజు యొక్క; నివసన = నివాసపు; **ద్వారోపకంఠోగ్ర** - ద్వార = గుమ్మము; ఉపకంఠ = ముందున్న; ఉగ్ర = భయంకరమైన; వైతరణీ = వైతరణీనదియొక్క {వైతరణి - యమలోకపు దారిలో దాట వలసిన నది}; **వహ్నిశిఖా** - వహ్ని = అగ్ని; శిఖా = శిఖల; **పరంపరలచే** - పరంపర = పరంపరలు - వరుసలు ; చేన్ = చేత; **దగ్ధుండుగాకుండునే** - దగ్ధుండున్ = కాలిపోవువాడు; కాకుండునే = కాకపోవునా ఏమి.

2-25-క.| మొత్తుదురు - మొత్తుదురున్ = గట్టిగ కొట్టుదురు ; గదల - గదలన్ = గదలతో; మంటలకెత్తుదురడ్డంబు - మంటలు = మంటలు; కిన్ = కి; ఎత్తుదురు = ఎత్తిపడవేయుదురు; అడ్డంబున్ = అడ్డముగ; దేహమింతింతలుగానొత్తుదురసిపత్రికలను - దేహమున్ = శరీరమును; ఇంతింతలున్ = చిన్నచిన్నముక్కలు; కాన్ = అగునట్లు; ఒత్తుదురు = నొక్కి వేయుదురు; రసిపత్రికలను = ఛిత్రకలతో {రసిపత్రికలు - ఛిత్రిక - చెక్కలకు నునుపు చేయుటకు వాడు వాడైన సాధనము }; హత్తుదురు = ఛిత్రీపట్టుదురు; కృతాంత = యముని; భటులు = భటులు; హరి = విష్ణుని; విరహితులన్ = ఇష్టపడనివారిని.

2-26-వ.| మఱియు - మఱియున్ = ఇంకనూ; హరి = భగవంతుని; చరణ = పాద; కమల = పద్మముల; గంధ = వాసనల; రసాస్వాదనంబెఱుంగని - రస = ఆనందమును; ఆస్వాదనంబున్ = అనుభవించుట; ఎఱుంగని = తెలియని; వారలు = వారు; నిజ = స్వంత; కర్మ = కర్మముల; బంధంబుల - బంధంబులన్ = బంధనములు వలన; దండధర = దండధరుని - యముని; మందిర = గృహము యొక్క; ద్వార = గుమ్మము; దేహళీ = గడప; సమీప = దగ్గరి; జాజ్వాల్యమాన - జాజ్వాల్య = పెద్దపెద్ద మంటలు; మాన = కూడిన; వైతరణీ = వైతరణి {వైతరణి - యమలోకపు దారిలో దాట వలసిన నది}; తరంగిణీ = నది యొక్క; దహన = మండుచున్; దారుణ = భయంకరమైన; జ్వాలాజాల - జ్వాలా = మంటల - జ్వాలల ; జాలన్ = సమూహములో - కీలలలో; దందహ్యమాన = దహింపబడుతున్న; దేహులంగూడి - దేహులన్ = దేహములు కలవారిని - జీవులను; కూడి = కలసి; శిఖి = నిప్పుల; శిఖావగాహంబులనొందుచుండుదురు - శిఖా = మంటలలో; అవగాహంబున్ = మునుగుటలు - స్నానంచేయుట; ఒందుచున్ = పొందుచు; ఉండుదురు = ఉండుదురు; మఱియు - మఱియున్ = ఇంక; విజ్ఞాన = విజ్ఞానము అను; సంపన్నులై - సంపన్నులు = సంపదలు కలవారు ; ఐ = అయ్యి; మను = ప్రవర్తించు; ప్రసన్నులు = ప్రశాంత మనస్కులు; మాయాపన్నులుగాక - మాయా = మాయచేత; ఆపన్నులున్ = ఆపదలు పొందినవారు; కాక = కాకుండగ; విన్నాణంబునందమ - విన్నాణంబునన్ = నేర్పులతో; తమ = తమ; తమ = తమ; హృదయాంతరాళంబులంబ్రాదేశమాత్ర - హృదయ = హృదయముల; అంతరాళంబులన్ = లోపలి భాగములోని; ప్రాదేశమాత్ర = కాస్త ప్రదేశములోనే ఉండు {ప్రాదేశ - బొటకన వేలు చూపుడు వేలు చాపినంత పొడుగు - జాన పొడుగు}; దివ్య = దివ్యమైన; దేహుండును - దేహుండునున్ = దేహము కలవాడు; దిగిభ = దిక్కులందున్న ఏనుగుల; రాజ = శ్రేష్టముల - దిగ్గజముల; శుండా = తొండములు అను; దండ = దండములు; సంకాశ = వంటి; దీర్ఘ = పొడవైన; చతుర్బాహుండును - చతుర్ = నాలుగు (4); బాహుండునున్ = చేతులుకలవాడును; కందర్ప = మన్మథులు; కోటి = కోటిమందితో; సమాన = సమానమైన; సుందరుండును - సుందరుండునున్ = అందగాడును; ధృత = ధరింపబడిన - ఎత్తిన; మందరుండును - మందరుండునున్ = మందరపర్వతము కలవాడు {ధృత మందరుడు - కూర్మావతారంలో మందర పర్వతమును ఎత్తినవాడు.}; రాకా = పూర్ణిమ నాడు; విరాజమాన = ప్రకాశిస్తున్న; రాజ = చంద్ర; మండల = మండల; సన్నిభ = సమానమైన; వదనుండును - వదనుండునున్ = వదనము కలవాడును ; సౌభాగ్య = శుభములకు; సదనుండునుబ్రభాత - సదనుండునున్ = నివాసమైన వాడును; ప్రభాత = ఉదయపు; కాల = సమయ మందలి; భాసమాన = ప్రకాశిస్తున్న; భాస్కర = ప్రకాశించువాడు - సూర్యని; బింబ = బింబము - మండలము; ప్రతిమాన = సరిపడు; విరాజిత = వెలుగొందువాడును; పద్మరాగ = పద్మరాగమణులు; రత్న = రత్నములతోను; రాజీ = కూడిన; విరాజమాన =

ప్రకాశిస్తున్న; కిరీట = కిరీటములు; **కుండలుండును -** కుండలుండునున్ = కుండలములు కలవాడును ; శ్రీవత్స = శ్రీవత్సము అను; లక్షణ = పుట్టుమచ్చ; లక్షిత = గుర్తు ఉన్న; **వక్షో -** వక్షస్ = వక్షస్థల; **మండలుండును -** మండలుండునున్ = మండలము కలవాడును; రమణీయ = అందమైన; కౌస్తుభ = కౌస్తుభము అను; **రత్నఖచిత -** రత్న = రత్నము; ఖచిత = పొదగబడిన; **కంఠికాలంకృత -** కంఠి = కంటెచే - కంఠాభరణముచే ; అలంకృత = అలంకరింపబడినవాడు; **కంధరుండును -** కంధరుండునున్ = మెడ కలవాడును; నిరంతర = నిత్యమైన; పరిమళ = సుగంధములు; మిళిత = కూడిన; వనమాలికా = పువ్వుల ఆకుల మాలలచేత; **బంధురుండును -** బంధురుండునున్ = అలంకృతుడును; నానా = రకరకముల; విధ = విధములైన; గంభీర = గంభీరమైన; హార = హారములు - దండలు; కేయూర = దండకడియాలు; కటక = కడియములు; కంకణ = కంకణములు - మురుగులు; **మేఖలాంగుళీయక -** మేఖలలు = నడుముపట్టీలు - వడ్డాణములు; అంగుళీయక = ఉంగరములు; విభూషణ = నగలు; వ్రాత = సమూహములతో; **సముజ్జ్వలుండును -** సమ = చక్కగా; ఉజ్జ్వలుండునున్ = ప్రకాశిస్తున్నవాడును; నిటల = నుదుటి; తల = తలమున - భాగమున; విలంబమాన = వ్రేలాడుచున్న; విమల = నిర్మలమైన; **స్నిగ్ధ -** స్నిగ్ధ = మెరుస్తున్న; నీల = నల్లని; కుంచిత = ఉంగరాల - నొక్కులున్న; **కుంతలుండును -** కుంతలుండునున్ = వెంట్రుకలు ఉన్నవాడును; తరుణ = బాల - క్రొత్త; చంద్ర = చంద్రుని; చంద్రికా = వెన్నెలల వంటి; ధవళ = తెల్లని; **మందహాసుండునుబరిపూర్ణ -** మంద = చిరు; హాసుండునున్ = నవ్వు కలవాడును; పరిపూర్ణ = నిండైన; **కరుణావలోకన -** కరుణా = కరుణతో కూడిన; అవలోకన = చూపులు కల; భ్రూ = కనుబొమల; భంగ = కదలికలుచే; సంసూచిత = చక్కగా చూపబడిన; సుభగ = సౌభాగ్యవంతమైన; **సంతతానుగ్రహ -** సంతత = ఎడతెగని; అనుగ్రహ = అనుగ్రహించు; లీలా = లీల తోకూడి; **విలాసుండును -** విలాసుండునున్ = శోభిల్లువాడును; మహా = గొప్ప; యోగి = యోగులలో; రాజ = శ్రేష్ఠుల యొక్క; వికసిత = వికసించిన; హృదయ = హృదయములు అను; కమల = పద్మముల; కర్ణికా = బొడ్డుల; మధ్య = నడుమన; **సంస్థాపిత -** సం = చక్కగా; స్థాపిత = స్థాపింపబడినవాడును; విలసిత = వెలుగుతున్న; చరణ = పాదముల; కిసలయుండును = పద్మములు కలవాడును ; **సంతతానందమయుండును -** సంతత = ఎడతెగని; ఆనంద = ఆనందముతో; మయుండునున్ = కూడినవాడును; సహస్ర = వేల; కోటి = కోట్ల; సూర్య = సూర్యులతో; సంఘాత = సమూహమునకు; **సన్నిభుండును -** సన్నిభుండునున్ = సమానమైన కాంతి కలవాడను; **విభుండునునైన -** విభుండునున్ = వైభవమునకు అధిపతియును; ఐనన్ = అయినట్టి; పరమేశ్వరుని = భగవంతుని {పరమేశ్వరుడు - అత్యుత్తమ ప్రభువు}; **మనోధారణావశంబున -** మనో = మనస్సునందు; ధారణా = ధారణ సాధనలు; వశంబునన్ = వలన; నిలిపికొని = నిలిపికొని; తదీయ = అతని; గుల్ఫ = చీలమండలు; చరణ = పాదములు; జాను = నడుము; **జంఘాద్యవయవంబులంగ్రమంబుననొక్కొక్కటినిబ్రతి -** జంఘ = పిక్కలు; ఆది = మొదలగు; అవయవంబులన్ = అవయవములను; క్రమంబునన్ = వరుసగా; ఒక్కొక్కటిని = ఒక్కక్క దానిని; ప్రతి = ప్రతి; క్షణంబును = క్షణమును; **ధ్యానంబుసేయుచునెంత -** ధ్యానమున్ = ధ్యానము; చేయుచున్ = చేస్తూ; ఎంత = ఎంత; **కాలంబునకుఁబరిపూర్ణ -** కాలంబున్ = సమయము; కున్ = నకును; పరిపూర్ణ = సంపూర్ణమైన; నిశ్చల = చలించని; **భక్తియోగంబు -** భక్తి = భక్తి; యోగంబున్ = యోగముచేత; **సిద్ధించునంత -** సిద్ధించున్ = సిద్ధించునో; అంత = అంత; **కాలంబునుందదీయ -** కాలంబునున్ = కాలమును; తదీయ = అతని; చింతా = స్మరించుట యందు; **తత్పరులై -**

తత్పరులు = నిమగ్నులు; ఐ = అయ్యి; యుందురని - ఉందురు = ఉంటారు; అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకనూ; ఇట్లు = ఈ విదముగ; అనియెన్ = పలికెను.

2-27-సీ.| ఆసన్న = దగ్గరకువచ్చిన; మరణార్థి - మరణ = మరణమును; అర్థి = కోరువాడు; యైన - ఐన = అయినట్టి; యతీశుండు - యతి = యతులలో {యతి - ఇంద్రియములను నియమించి, అధిపత్యము పొందినవాడు}; ఈశుండు = శ్రేష్ఠుడు; కాల = కాలము మరియి; దేశములనుగాచికొనఁడు - దేశములనున్ = ప్రదేశములు కోసము; కాచికొనఁడు = ఎదురు; తనువు = శరీరము; విసర్జించు = వదలవలెనను; తలఁపు = ఆలోచన; జనించిన - జనించినన్ = పుట్టగానే; భద్రాసనస్థుఁడై - భద్ర = భద్రమైన - పద్మ {భద్ర / పద్మ ఆసనం - పాదములను తొడల పైకి ముడిచిన ఆసనము}; ఆసనస్థుఁడు = ఆసనమందు ఉన్నవాడు; ఐ = అయ్యి; ప్రాణపవను - ప్రాణపవనున్ = ప్రాణవాయువును; మనసుచేత - మనసు = మనస్సు; చేతన్ = వలన; జయించి = లొంగదీసుకొని; మానస = మనసు యొక్క; వేగంబు - వేగంబున్ = చలించుటను; బుద్ధిచే - బుద్ధి = బుద్ధి; చేన్ = చేత; భంగించి = అరికట్టి; బుద్ధిఁదెచ్చి - బుద్ధిన్ = బుద్ధిని; తెచ్చి = తీసుకొచ్చి; క్షేత్రజ్ఞుతోఁగూర్చి - క్షేత్రజ్ఞున్ = జీవాత్మ {క్షేత్రజ్ఞుడు - బుద్ధి మొదలగువానికి ద్రష్ట ఐ ఉండువాడు}; తోన్ = తో; కూర్చి = కలిపి; క్షేత్రజ్ఞునాత్మలోపలఁజేర్చి - క్షేత్రజ్ఞున్ = జీవాత్మను; ఆత్మ = శుద్ధాత్మ; లోపలన్ = అందు; చేర్చి = కలిపి; యాత్మను - ఆత్మనున్ = శుద్ధాత్మను; బ్రహ్మమందుగలిపి - బ్రహ్మము = పరమాత్మ; అందున్ = అందును; కలిపి = కలిపి;

2-27.1-తే.| యొక్కటిగావించి - ఒక్కటిన్ = ఐక్యము; కావించి = చేసి; గారవమున - గారవమునన్ = ఆదరముతో; శాంతితోడ - శాంతి = శాంతి; తోడన్ = తో; నిరూఢుఁడై - నిరూఢుఁడు = ప్రసిద్ధుడు; ఐ = అయ్యి; సకల = సమస్త; కార్య = కార్యముల - పనుల; నివహమెల్లను - నివహ = సమూహములను; మెల్లను = స్థిమితముగ; దిగనాడి = విడిచిపెట్టి; నిత్య = నిత్యమైన; సుఖము - సుఖమున్ = ఆనందమును; వలయునని - వలయున్ = కావలెను; అని = అని; చూచునటఁమీఁద - చూచున్ = అభిలషించును; అట = ఆ; మీఁదన్ = తరువాత; వసుమతీశ - వసుమతి = భూమికి; ఈశ = ప్రభువా - రాజా.

2-28-వ.| వినుము = విను; పరమాత్మ = పరమాత్మ {పరమాత్మ - అత్యున్నతమైన ఆత్మ, విశ్వము అంతటకిని ఐన జీవుడు}; యైన - ఐన = అయినట్టి; బ్రహ్మంబునకుదక్క - బ్రహ్మంబున్ = బ్రహ్మమున; కున్ = కు; తక్క = తప్పించి; కాల = కాలము; దేవ = దేవతలు; సత్త్వరజస్తమోగుణాహంకారమహత్తత్త్వ - సత్త్వ = సత్త్వము; రజస్ = రజస్సు; తమో = తమస్సు అను; గుణా = గుణములు; అహంకార = అహంకారము; మహత్తత్త్వ = మహత్తత్త్వము; ప్రధానంబులకుఁబ్రభుత్వంబు - ప్రధానంబులు = సృష్టి హేతుభూతమైన ప్రధానములు; కున్ = కు; ప్రభుత్వంబు = ప్రభుత్వము, అధికారము; లేదు = లేదు; కావునంబరమాత్మ - కావునన్ = అందువలన; పరమాత్మ = పరమాత్మ; వ్యతిరిక్తంబు = పరాయిది, కానిది; లేదు = లేదు; దేహాదులయందాత్మత్వంబు - దేహ = దేహము; ఆదులు = మొదలగు వారు; అందు = లోపల; ఆత్మత్వంబున్ = తనదనుభావము; విసర్జించి = వదలివేసి; యన్య - అన్య = ఇతరములందును; సౌహృదంబు - సౌహృదంబున్ = స్నేహము, ఆసక్తి; మాని = విడిచిపెట్టి; పూజ్యంబయిన - పూజ్యంబున్ =

పూజింపదగినది; అయిన = అయినట్టి; హరి = భగవంతుని; **పదంబుంబ్రతి** - పదంబున్ = పాదములను; ప్రతి = ప్రతి ఒక్క; **క్షణంబును** - క్షణంబునున్ = క్షణమునందును; **హృదయంబుననాలింగనంబుసేసి** - హృదయంబుననన్ = మనస్సులోను; ఆలింగనంబున్ = నిండినిలుచునట్లుగ; చేసి = చేసుకొని; **వైష్ణవంబయిన** - వైష్ణవంబు = విష్ణువుది; అయిన = అయినట్టి; **పరమపదంబు** - పరమ = పరములకేపరమైన, అత్యున్నమైన; పదంబున్ = పదమును, స్థితిని; **సర్వోత్తమంబని** - సర్వ = అన్నికంటెను; ఉత్తమంబున్ = ఉత్కృష్టంబు; అని = అని; **సత్పురుషులుదెలియుదురివ్విధంబున** - సత్ = సత్యము తెలిసిన, మంచి; పురుషులున్ = మానవులు; తెలియుదురు = తలిసికొని ఉందురు; ఈ = ఈ; విధంబునన్ = ప్రకారమైన; విజ్ఞాన = విశిష్ట జ్ఞానము తోకూడిన; **దృగ్వీర్య** - దృక్ = దృష్టి యొక్క; వీర్యన్ = శక్తి అను; **జ్వలనంబున** - జ్వలనంబునన్ = జ్వలింపజేయుదానితో, మంటతో; నిర్దగ్ధ = పూర్తిగకాల్చివేయబడిన; విషయ = ఇంద్రియవిషయముల; **వాసనుండై** - వాసనుండు = వాసనమాత్రమైనను కలవాడు ; ఐ = అయ్యి; క్రమంబున = క్రమముగ; **నిరపేక్షత్వంబున** - నిరపేక్షత్వంబునన్ = (దేనియందును) అసల్లేని ఆసక్తితో.

2-29-సీ.| **అంఘ్రి మూలమున** - అంఘ్రి మూలమునన్ = పాదము మొదలుతో , మడమతో; **మూలాధార** - మూల = మొదలు; ఆధార = ఆధారమైన; **చక్రంబుఁబీడించి** - చక్రంబున్ = చక్రమును {గుదస్థానమున ఉండునది మూలాధార చక్రము}; పీడించి = ఒత్తుతూ; **ప్రాణంబు** - ప్రాణంబున్ = ప్రాణమును, ప్రాణవాయువుని; **బిగియఁబట్టి** - బిగియన్ = బిగించి; పట్టి = పట్టుకొని; నాభి = బొడ్డు {నాభితలమున ఉండునది - మణిపూరక చక్రము}; **తలముఁజేర్చి** - తలమున్ = స్థానమునకు; చేర్చి = తీసుకొచ్చి; **నయముతో** - నయము = నేర్పు; తోన్ = తో; మెల్లన = మెల్లగ, జాగ్రత్తగ; **హృత్సరోజము** - హృత్ = హృదయ {హృదయస్థానమందు ఉండునది - అనాహత చక్రము}; సరోజము = పద్మమము; **మీఁది** - మీఁదికిన్ = పైకి; **కెగయఁబట్టి** - ఎగయన్ = ఎక్కించి; పట్టి = పట్టుకొని; **యటమీఁద** - అటమీఁదన్ = ఆ తరువాత ; **నురమందు** - ఉరము = వక్షము {వక్షస్థానమున ఉండునది - విశుద్ధ చక్రము}; అందున్ = లోపల; హత్తించి = నొక్కిపెట్టి; **క్రమ్మఱందాలు** - క్రమ్మఱన్ = మరల; తాలు = అంగిలి; **మూలమునకుఁదఱిమి** - మూలమున్ = మొదలు; కున్ = నకు; తఱిమి = తోసి; నిలిపి = ఉంచి; **మమతతో** - మమత = ప్రేమ, ఇష్టము; తోన్ = తో; భ్రూ = కనుబొమల; యుగ = జంట; **మధ్యంబుసేర్చి** - మధ్యంబున్ = మధ్యప్రదేశమునకు, భృకుటికి {కనుబొమల మధ్యస్థానమున, భృకుటి వద్ద ఉండునది - ఆజ్ఞాచక్రము }; చేర్చి = తరలించి; **దృక్కర్ణ** - దృక్ = కళ్ళు; కర్ణ = చెవులు; **నాసాస్య** - నాసా = ముక్కు; అస్య = నోరు; **మార్గములు** - మార్గములున్ = దారులను; మూసి = మూసిపెట్టి;

2-29.1-ఆ.| **యిచ్చ** - ఇచ్చ = కోరికన్నదే, ప్రాణేచ్ఛ; లేని = లేనట్టి, నిష్కామ; యోగి = యోగీశ్వరుడు; **యెలమి** - ఎలమిన్ = వికాసముతో, సంతోషముతో; **ముహూర్తార్థమింద్రియానుషంగమింత** - ముహూర్త = ముహూర్తకాలము, 48 నిమిషాలలో; అర్థము = సగకాలము, గడియ, 24 నిమిషాలు; ఇంద్రియ = ఇంద్రియములతో; అనుషంగము = సంబంధము; ఇంతన్ = కొంచముకూడ; లేక = లేకుండా; **ప్రాణములను** - ప్రాణములనున్ = ప్రాణములను; వంచి = నిగ్రహించి; **బ్రహ్మరంధ్రము** - బ్రహ్మరంధ్రమున్ = (నడినెత్తిన ఉండు) బ్రహ్మరంధ్రమును {నడినెత్తిన మాడుపట్టు వద్ద ఉండునది - బ్రహ్మరంధ్రము}; చించి = చీల్చుకొని; **బ్రహ్మమందుఁగలయుఁబౌరవేంద్ర** - బ్రహ్మము = పరబ్రహ్మము; అందున్ =

లో; కలయున్ = కలసిపోవును; పౌరవేంద్ర = పరీక్షిన్మహారాజా {పౌరవేంద్ర - పురువంశస్థులలో శ్రేష్ఠుడ, పరీక్షిన్మహారాజా, శరీరమనే పురాలలో వసించువారిలో శ్రేష్ఠుడ}.

2-30-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; దేహ = దేహమును; త్యాగ = త్యజించు, విడుచు; కాలంబుననింద్రియంబులతోడి - కాలంబునన్ = సమయములో; ఇంద్రియంబులున్ = ఇంద్రియములు; తోడిన్ = తో; సంగమంబు - సంగమంబున్ = సంగమమును, బంధనములను; విడువనివాఁడు - విడువని = వదలని; వాఁడు = వాడు; వానితోడన - వాని = వాటి; తోడన్ = తోపాటు; గుణ = గుణముల యొక్క; సముదాయ = సమూహముల; రూపంబగు - రూపంబున్ = స్వరూపమును; అగున్ = పొందును; బ్రహ్మాండంబునందు - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండము; అందున్ = లోపల; ఖేచర = ఖేచరులు, ఆకాశగమనులు; సిద్ధ = సిద్ధులు {సిద్ధులు - మాతృ గర్భస్థ శిశువును సిద్ధ పరచు దేవతల వంటివారు,}; విహార = విహరించుటకు; యోగ్యంబునునణిమాదిక - యోగ్యంబునున్ = అనువైనదియును, అర్హమైనదియు; అణిమ = అణిమ {అణిమాది - అష్టైశ్వర్యములు - అణిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, వశిత్వము, ఈశత్వము}; ఆదిక = మొదలగు; సకలైశ్వర్య - సకల = సమస్త; ఐశ్వర్య = ఐశ్వర్యములు; సమేతంబునునైన - సమేతంబును = కూడి ఉన్నదియును ; ఐన = అయినట్టి; పరమేష్ఠి - పరమేష్టి = చతుర్ముఖ బ్రహ్మ {పరమేష్టి - అత్యున్నతమైన సంకల్పశక్తుడు}; పదంబుఁజేరు - పదంబున్ = లోకమును, స్థితిని; చేరున్ = చేరును, పొందును; విద్యాతపోయోగ - విద్యా = నేర్పరత్వము కల; తపస్ = తపస్సు అను; యోగ = యోగము వలని; సమాధి - సమాధిన్ = సమాధిని; భజనంబుసేయుచుఁబవనాంతర్గత - భజనంబున్ = సాధనను; చేయుచున్ = చేయుచు; పవన = ప్రాణవాయువు, ప్రాణాయామమున; అంతర్గత = లోపల ఇమిడిన, శరీరములోపల; లింగ = లింగ, వాయువులను; శరీరులైన - శరీరులు = శరీరముకలవారు, ధరించువారు; ఐన = అయినట్టి; యోగీశ్వరులకు - యోగీ = యోగులలో; ఈశ్వరులు = శ్రేష్ఠులు; కున్ = కు; బ్రహ్మాండ = బ్రహ్మాండము యొక్క; బహిరంతరాళంబులు - బహిర్ = బయటను; అంతరాళంబులున్ = లోపటను ఉండు స్థానములు ; గతి = మార్గము, ప్రాప్తించునది; యని - అని = అని; చెప్పుదురురేరికింగర్మంబులనట్టి - చెప్పుదురు = (పెద్దలు) చెప్పుతారు ; ఏరికిన్ = ఎవరికైనసరే; కర్మంబులన్ = (ఎట్టి) కర్మకాండలతోనైను; అట్టి = అటువంటి; గతిఁబొంద - గతిన్ = మార్గము, ప్రాప్తించునది; పొందన్ = పొందుట, చేరుట; శక్యంబుగాదు - శక్యంబున్ = వీలగునది; కాదు = కాదు; యోగి = యోగి; యగువాఁడు - అగు = అయినట్టి; వాఁడు = వాడు; బ్రహ్మ = బ్రహ్మ; లోకంబునకునాకాశ - లోకంబున్ = లోకమును, స్థానమును; కున్ = కు; ఆకాశ = ఆకాశపు, నిరామయ; పథంబునంబోవుచు - పథంబునన్ = మార్గములో; పోవుచున్ = వెళ్ళుతూ; సుషుమ్నా = సుషుమ్న అను {సుషుమ్న, మనోజ్ఞమును ఇచ్చునది}; నాడి = నాడి, ఊర్ధ్వగతాత్మక నాడి {నాడి - నరముల కూడలి స్థానము}; వెంటనగ్ని - వెంటన్ = కూడా; అగ్ని = అగ్ని; యను - అను = అనబడు; దేవతంజేరి - దేవతన్ = దేవుని; చేరి = చేరి, పొంది; జ్యోతిర్మయంబైన - జ్యోతిర్ = జ్యోతితో, వెలుగుతో; మయంబున్ = కూడినట్టిది; ఐన = అయినట్టి; తేజంబున - తేజంబునన్ = తేజస్సు వలన ; నిర్మలుండై - నిర్మలుండు = మలములు లేనివాడు ; ఐ = అయ్యి; యెందునుందగులువడక - ఎందునున్ = దేనికిని; తగులున్ = తగుల్కొనుటలో, బంధనములో; పడకన్ = పడకుండగ, చిక్కుకొనక; తారా = తారల యొక్క; మండలంబు - మండలంబున్ = మండలము, లోకము; మీఁద - మీఁదన్ = మీది,

లోపలి; సూర్యాది - సూర్య = సూర్యమండలము; ఆది = మొదలు; ధ్రువాంత - ధ్రువ = ధ్రువుని; అంతన్ = వరకు; పదంబులఁగ్రమక్రమంబుననతిక్రమించి - పదంబులన్ = లోకములను, స్థానములను; క్రమక్రమంబునన్ = వరుసగా; అతిక్రమించి = దాటి; హరి - హరిన్ = విష్ణువునకు {హరి - హకారముతో కూడిన నిశ్వాసము రేఫతో కూడిన కంఠనాదము - ఓంకారము}; సంబంధంబయిన - సంబంధంబున్ = సంబంధిచినట్టి,; అయిన = అయినట్టి; శింశుమారచక్రంబుఁజేరి - శింశుమార = తాబేలురూప, విశ్వ, సూర్యాదులకు {శింశుమారచక్రము - హరిపథము - ఓంకారపథము }; చక్రంబున్ = నక్షత్రమండలం, నాభి, ఆధారభూతం; చేరి = చేరి, అందుకొని; యొంటరి - ఒంటరిన్ = ఒంటరిగ, ఏకత్వమును; యగుచుఁబరమాణు - అగుచున్ = అగుతూ, పొంది; పరమాణు = పరమాణవు, అతిసూక్ష్మము; భూతంబైన - భూతంబున్ = వంటిది; ఐన = అయినట్టి; లింగ = లింగ, రూపముకల; శరీరంబుతోడ - శరీరంబున్ = శరీరము; తోడన్ = తో; బ్రహ్మ = పరబ్రహ్మము; విదులకు - విదులున్ = తెలిసినవారు; కున్ = కి; నెలవైన - నెలవు = స్థానము, లోకము; ఐన = అయినట్టి; మహర్లోకంబుఁజొచ్చి - మహర్లోకంబున్ = మహర్లోకము, వెలుగులలోకము; చొచ్చి = ప్రవేశించి; మహాకల్ప = మహాకల్పాంత {మహాకల్పము - బ్రహ్మాండము సృష్టి నుండి ప్రళయము వరకు కల కాలము }; కాలంబు - కాలంబున్ = సమయమువరకును; క్రీడించుఁగల్పాంతంబైననంత - క్రీడించున్ = ఆనందముగ సంచరించును ; కల్పాంతంబున్ = కల్పాంతము; ఐనన్ = అయిన తరువాత; అనంత = అనేకమైన, అనంతుడగు శేషుని; ముఖానల - ముఖ = కీలలుకల, ముఖములనుండివెడలు; అనల = అగ్ని; జ్వాలాదందహ్యమానంబగు - జ్వాలా = జ్వాలలలో; దందహ్య = దహింప; మానంబు = పడుతున్నవి; అగు = అయినట్టి; లోక = లోకముల; త్రయంబునీక్షించుచుఁదన్నిమిత్త - త్రయంబున్ = మూటిని, భూ భువ స్సువర్లోకంబులు; ఈక్షించుచున్ = చూచుచు; తత్ = ఆ; నిమిత్త = కారణముగ; సంజాతానల - సంజాత = పుట్టిన; అనల = అగ్ని; దాహంబు = దహించునది, వేడిమిని; సహింపజాలక - సహింపన్ = భరించుటకు; చాలక = శక్తిలేక.

2-31-సీ.| ఇల - ఇలన్ = భూమి; మీఁద - మీఁదన్ = పైన; మనువులీరేడ్వురుఁజను - మనువులు = మనువులు; ఈరేడ్వురు = రెండు ఏడులు, పద్నాలుగురు; చనున్ = పోయిన; వేళ - వేళన్ = సమయమునకు; దివసమై - దివసము = ఒక పగలు ; ఐ = అగునట్టి; యెచ్చోటఁదిరుగుచుండు - ఎచ్చోటన్ = ఎక్కడైతే; తిరుగుచున్ = జరుగుతూ; ఉండున్ = ఉండునో; మహనీయ = మహిమకలవారి, గొప్పవారి; సిద్ధ = సిద్ధుల యొక్క; విమాన = ఆకాశ యాన సాధన ; సంఘములెందు - సంఘములు = సమూహములు; ఎందున్ = ఎక్కడైతే; దినకర = సూర్యుని {దినకరుడు - దినమునకుకారణుడు, సూర్యుడు}; ప్రభములై - ప్రభములు = కాంతులు; ఐ = అయ్యి; తేజరిల్లు - తేజరిల్లున్ = ప్రకాశించునో; శోక = శోకము; జరా - జర = ముసలితనము; మృత్యు = మరణము; శోషణ = శుష్కించుట; భయ = భయము; దుఃఖ = దుఃఖముల; నివహంబులెందు - నివహంబులు = సమూహములు; ఎందున్ = ఎక్కడైతే; జనింపకుండు - జనింపకుండున్ = పుట్టకనే; ఉండున్ = ఉండునో; విష్ణు = విష్ణుమూర్తియొక్క; పద = పాదముల; ధ్యాన = ధ్యానించు; విజ్ఞాన = నేర్పులు; రహితుల = లేనివారి; శోకంబులెందుండి - శోకంబులు = దుఃఖములు; ఎందున్ = ఎక్కడ; ఉండి = ఉండి; చూడ - చూడన్ = చూచుటకు; వచ్చు - వచ్చున్ = అవకాశమున్నదో;

2-31.1-ఆ.| పరమ = మహోన్నత; సిద్ధ = సిద్ధిపొందిన; యోగి = యోగుల; **భాషణామృతమెందు** - భాషణ = భాషణముల, ప్రవచనముల; అమృతము = అమృతము; ఎందున్ = ఎక్కడైతే; శ్రవణ = చెవులకు; **పర్వమగుచు** - పర్వము = పండుగలు; అగుచున్ = అయ్యి; **జరుగుచుండునట్టి** - జరుగు = జరుగుచు; ఉండున్ = ఉండునో; అట్టి = అటువంటి; **బ్రహ్మలోకమందు** - బ్రహ్మ = బ్రహ్మయొక్క; లోకము = లోకము, పథము; అందున్ = లోపల; వసించును = నివసించును; **రాజవర్య** - రాజ = రాజులలో; వర్య = వరుడా, శ్రేష్టుడా; **మరల** - మరలన్ = (వెనుకకు) మరలి; రాఁడు = రాడు; వాఁడు = వాడు.

2-32-వ.| **మఱియునొక్క** - మఱియున్ = ఇంకను; ఒక్క = ఇంకొక; **విశేషంబుగలదు** - విశేషంబున్ = విశేషము; కలదు = ఉన్నది; **పుణ్యాతిరేకంబున** - పుణ్య = పుణ్యముయొక్క; అతిరేకంబునన్ = గొప్పదనమువలన; బ్రహ్మలోక = బ్రహ్మలోకమునకు; **గతులైనవారు** - గతులు = వెళ్ళినవారలు; ఐన = అయినట్టి; వారు = వారు; **కల్పాంతరంబుననుణ్య** - కల్ప = కల్పముల; అంతరంబునన్ = ఇతరములలో; పుణ్య = (తమ) పుణ్యముల ; **తారతమ్యంబులనధికార** - తారతమ్యంబులన్ = తరతమభేదముల; అధికార = అర్హతా; **విశేషంబునొందువారలగుదురు** - విశేషంబున్ = విశిష్టతానుసారము; ఒందున్ = పొందిన; వారలు = వారు; అగుదురు = అగుదురు; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మ; ఆది = మొదలగు; దేవతా = దేవతలయొక్క; **భజనంబునంజనువారు** - భజనంబునన్ = ఆరాధించుటతో; చను = ప్రవర్తించిన; వారు = వారు; బ్రహ్మ = బ్రహ్మ; జీవిత = జీవించు నంత; **కాలంబెల్ల** - కాలంబున్ = కాలము; ఎల్లన్ = అంతకాలము; **బ్రహ్మలోకంబున** - బ్రహ్మ = బ్రహ్మ; లోకంబునన్ = లోకములో; వసియించి = ఉండి; **ముక్తులగుదురు** - ముక్తులు = ముక్తిపొందినవారు; అగుదురు = అగుదురు; నారాయణ = విష్ణువుని; చరణ = పాద; కమల = పద్మములందు; భక్తి = భక్తియే; **పరాయణత్వంబునంజనినవారు** - పరాయణత్వంబునన్ = ఉత్తమమైనది అని ; చనిన = ప్రవర్తించిన; వారు = వారు; **నిజేచ్ఛా** - నిజ = తమ; ఇచ్ఛాన్ = ఇష్టము; **వశంబున** - వశంబునన్ = ప్రకారము; **ముక్తులగుదురు** - ముక్తులు = ముక్తి పొందిన వారు ; అగుదురు = ఔతారు; నారాయణ = హరి; నిరర్గళ = అడ్డులేని {నిరర్గళ - గళములులేని, అడ్డులేని}; **గమనులై** - గమనులు = గమనములు కలవారు ; ఐ = అయ్యి; **బ్రహ్మాండంబు** - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమును; **భేదించి** - భేధించి = ఛేధించుకొనుచు; **మహోన్నత** - మహా = మిక్కిలి; ఉన్నత = ఉన్నతమైన; వైష్ణవ = విష్ణువుయొక్క; **పదారూఢులయి** - పద = పథము, లోకమును; ఆరూఢులు = పొందినవారు; అయి = అయ్యి; **తేజరిల్లుదురీశ్వరాధిష్ఠితంబైన** - తేజరిల్లుదురు = ప్రకాశించుదురు; ఈశ్వర = భగవంతునిచేత; అధిష్ఠితంబు = అధిష్ఠిపబడినది; ఐన = అయిన; ప్రకృతి = ప్రకృతి యొక్క; **యంశంబున** - అంశంబునన్ = అంశముతో; **మహత్తత్త్వంబగు** - మహత్తత్త్వంబు = మహత్తత్త్వము; అగున్ = అగునట్టి; **మహత్తత్త్వాంశంబుననహంకారంబగునహంకారాంశంబున** - మహత్తత్త్వ = మహత్తత్త్వము యొక్క; అంశంబునన్ = అంశముతో; అహంకారంబున్ = అహంకారము; అగున్ = అగును; అహంకార = అహకారము యొక్క; అంశంబునన్ = అంశముతో; శబ్ద = శబ్దము యొక్క; **తన్మాత్రంబగు** - తన్మాత్రంబున్ = గుణమును; అగున్ = అగును; శబ్ద = శబ్దము యొక్క; **తన్మాత్రాంబున** - తన్మాత్రంబునన్ = గుణమువలన; **గగనంబగు** - గగనంబు = ఆకాశము; అగున్ = అగును; **గగనాంశంబున** - గగన = ఆకాశము యొక్క; అంశంబునన్ = అంశముతో; స్పర్శ = స్పర్శ యొక్క; **తన్మాత్రంబగు** - తన్మాత్రంబున్ = గుణము; అగున్ = అగును; స్పర్శ = స్పర్శ యొక్క;

**తన్మాత్రాంశంబున** - తన్మాత్రంబునన్ = గుణమువలన; **సమీరణంబగు** - సమీరణంబు = వాయువు; అగున్ = అగును; **సమీరణాంశంబున** - సమీరణ = వాయువు యొక్క ; అంశంబునన్ = అంశముతో; రూప = రూపముయొక్క; **తన్మాత్రంబగు** - తన్మాత్రంబున్ = గుణము; అగున్ = అగున్; రూప = రూపముయొక్క; **తన్మాత్రాంశంబువలనఁదేజంబగు** - తన్మాత్రాంశంబు = గుణముయొక్క అంశము ; వలననన్ = వలన; తేజంబు = తేజస్సు, వెలుగు; అగున్ = అగును; తేజోంశంబున = తేజస్సు యొక్క అంశమువలన; రస = రుచి యొక్క; **తన్మాత్రంబగు** - తన్మాత్రంబున్ = గుణము; అగున్ = అగును; రస = రుచి యొక్క; **తన్మాత్రాంశంబువలన** - తన్మాత్రాంశంబున్ = గుణము యొక్క అంశము ; వలనన్ = వలన; **జలంబగు** - జలంబున్ = నీరు; అగున్ = అగును; **జలాంశంబున** - జల = జలముయొక్క; అంశంబునన్ = అంశముతో; గంధ = వాసన యొక్క; **తన్మాత్రంబగు** - తన్మాత్రంబున్ = గుణము; అగున్ = అగును; గంధ = గంధము యొక్క; **తన్మా** - తన్మాత్ర = గుణమము యొక్క ; **త్రాంశంబునఁబృథివియగు** - అంశంబునన్ = అంశముతో; పృథ్వి = భూమి; అగున్ = అగును; వాని = వాటియొక్క; **మేళనంబునంన** - మేళనంబునన్ = కలియకలతో; చతుర్దశ = పదునాలుగు (14); **భువ** - భువన = లోకములు; **నాత్మకంబైన** - ఆత్మకంబు = కలిగి ఉన్నది ; ఐన = అయినట్టి; **విరాడ్రూపంబగునా** - విరాట్ = విరాట్టు యొక్త; రూపంబునన్ = రూపము; అగున్ = అగును; ఆ = ఆ; **రూపంబునకుఁగోటి** - రూపంబున్ = రూపము; కున్ = కు; కోటి = కోటి, వందలక్షల (1, 00, 00, 000); యోజన = యోజనములంత; **విశాలంబైన** - విశాలంబున్ = వైశాల్యము కలది ; ఐన = అయినట్టి; **యండకటాహంబు** - అండకటాహంబున్ = అండకోశము; **ప్రథమావరణంబైన** - ప్రథమ = మొదటి; ఆవరణంబున్ = ఆవరణము, పొర; ఐన = అయినట్టి; **పృథ్వియగు** - పృథ్వి = భూమి; అగున్ = అగును; **దీనిఁబంచాశత్కోటి** - దీనిన్ = దీనిని; పంచాశత్కోటి = ఏభైకోట్లు (50, 00, 00, 000); **విశాలంబని** - విశాలంబు = వైశాల్యము కలది; అని = అని; **కొందఱువలుకుదురయ్యావరణంబు** - కొందఱున్ = కొందరు; పలుకుదురు = చెప్పుతారు; - ఆ = ఆ; ఆవరణంబు = ఆవరణము, పొర; మీఁద = పైన; సలిల = జలము, నీరు; **తేజస్సమీర** - తేజస్ = తేజస్సు, వెలుగు; సమీర = వాయువు, గాలి; **గగనాహంకార** - గగన = ఆకాశము; అహంకార = అహంకారము; **మహత్తత్త్వంబులనియెడి** - మహత్తత్త్వంబులున్ = మహత్తత్త్వములు; అనియెడి = అనెడి; **యావరణంబులు** - ఆవరణంబులున్ = ఆవరణలు, పొరలు; **క్రమంబుననొండొంటికి** - క్రమమంబునన్ = వరుసగ; ఒండొంటికిన్ = ఒకదానికంటెనొకటి; **దశగుణోత్తరాధికంబులై** - దశ = పది; గుణ = ల్ల్రు; ఉత్తర = పైన; అధికంబున్ = ఎక్కువైనవి; ఐ = అయ్యి; **యుండునట్టి** - ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; **యేడింటి** - ఏడింటి = ఏడింటి (7); **మీఁదఁబ్రకృత్యావరణంబు** - మీఁదన్ = మీద; ప్రకృతి = ప్రకృతి అను; ఆవరణంబున్ = ఆవరణ, పొర; మహా = మిక్కిలి; **వ్యాపకంబగు** - వ్యాపకంబున్ = వ్యాప్తి కలది; అగున్ = అయినట్టి; **బ్రహ్మాండంబు** - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమును; **భేదించి** - భేధించి = ఛేధించుకొని; వైష్ణవ = విష్ణువు యొక్క; **పదారోహణంబుసేయువాఁడు** - పద = పథము, లోకమును; ఆరోహణంబున్ = ఎక్కుటను, పొందుటను; చేయున్ = చేయును; వాఁడు = వాడు; **నిర్భయుండై** - నిర్భయుండున్ = భయములేనివాడు; ఐ = అయ్యి; **మెల్లన** - మెల్లనన్ = మెల్లగ, ఖంగారులేకుండగ; **లింగదేహంబునఁబృథివ్యాత్మకత్వంబునొంది** - లింగదేహంబునన్ = లింగదేహముతో; పృథివి = భూమి; ఆత్మకత్వంబునన్ = తానేయగు తత్వమును; ఒంది = పొంది; **యట్టి** - అట్టి = అటువంటి; **పృథివ్యాత్మకత్వంబున** - పృథివి = భూమి; ఆత్మకత్వంబునన్ = తానేయగు తత్వమువలన; **ఘ్రాణంబున** -

ఘ్రాణంబునన్ = వాసనచూడు ఇంద్రియముతో; **గంధంబును** - గంధంబునున్ = వాసనను; **జలాత్మకత్వంబున** - జల = జలముయొక్క; ఆత్మకత్వంబునన్ = తానేయగు తత్వమువలన; **రసనేంద్రియంబున** - రసన = రుచిచూడు; ఇంద్రియంబునన్ = ఇంద్రియముతో; **రసంబునుదేజో** - రసంబునున్ = రుచిని; తేజస్ = తేజస్సు యొక్క; **రూపకత్వంబున** - రూపకత్వంబునన్ = రూపస్వభావముతో; **దర్శనంబున** - దర్శనంబునన్ = చూచుటలో; **రూపంబును** - రూపంబున్ = రూపమును; **సమీరణాత్మకత్వంబున** - సమీరణ = వాయువు, గాలి; ఆత్మకత్వంబునన్ = తనే అనుగుణములో; **దేహంబున** - దేహంబునన్ = దేహము నందు; **స్పర్శనంబును** - స్పర్శనంబునన్ = స్పర్శమువలన; **గగనాత్మకత్వంబున** - గగన = ఆకాశము యొక్క ; ఆత్మకత్వంబునన్ = తనే అనుగుణములో; **శ్రవణంబున** - శ్రవణంబునన్ = వినుటలో; **శబ్దంబుననతిక్రమించి** - శబ్దంబునున్ = ధ్వనిని; అతిక్రమించిన్ = దాటినట్టి; భూత = భూతముల; సూక్ష్మేంద్రియ = ఇంద్రియముల సూక్ష్మభావములోను; లయ = లీనమగు; **స్థానంబైన** - స్థానంబు = చోటు; ఐన = అయినట్టి; **యహంకారావరణంబున** - అహంకార = అహంకారము యొక్క; ఆవరణంబునన్ = పొరను; **సంప్రాప్తుండై** - సం = పూర్తిగా; ప్రాప్తుండు = పొందినవాడు; ఐ = అయ్యి; **యందు** - అందున్ = అందులో; **మనోమయంబును** - మనస్ = మనస్సుతో; మయంబునన్ = నిండినదియును; **దేవమయంబునునైన** - దేవ = దైవత్వముతో; మయంబునున్ = నండినదియును; ఐన = అయినట్టిదైన; **సాత్వికాహంకార** - సాత్విక = సాత్వికమైన; అహంకార = అహంకారముతో; **గమనంబున** - గమనంబునన్ = ప్రవర్తనలతో; **మహత్తత్త్వంబునొచ్చి** - మహత్తత్త్వంబున్ = మహత్తత్త్వంబునన్; చొచ్చి = ప్రవేశించి; గుణ = గుణములు; **త్రయంబున** - త్రయంబునన్ = మూటిని (సత్వరజోత్తామసములు); లయించి = పోగొట్టి; **ప్రధానంబునొంది** - ప్రధానంబున్ = మూలప్రకృతిని; ఒందిన్ = పొంది; **ప్రధానాత్మకత్వంబున** - ప్రధాన = మూల; ఆత్మకత్వంబున = అహంకారమును; **దేహంబునునుపాధి** - దేహంబునున్ = దేహమును; ఉపాధి = దేహముల, జన్మల; **పరంపరావసానంబునంబ్రకృతింబాసి** - పరంపరా = వరుసల; అవసానంబునన్ = అంతములోని; ప్రకృతిన్ = ప్రకృతిని; పాసి = వదిలి; **యానందమయుండై** - ఆనంద = ఆనందముతో; మయుండున్ = నిండినవాడును; ఐ = అయ్యి; **యానందంబునంబరమాత్మ** - ఆనందంబునన్ = ఆనందముతో; పరమాత్మ = పరమాత్మ యొక్క; **రూపంబైన** - రూపంబున్ = రూపము; ఐన = అయినట్టి; వాసుదేవ = వాసుదేవ, సర్వమునవసించుదేవ; **బ్రహ్మంబునందుఁగలయునని** - బ్రహ్మంబున్ = బ్రహ్మము; అందున్ = లోపల; కలయున్ = కలయును; అని = అని; చెప్పి = తెలియజేసి; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

2-33-ఆ.| **పరమ** - పరమ = ఉత్కృష్టమైన; భాగవతులు = భాగవతానుయాయులు {భాగవతులు - భాగవతానుయాయులు}; పాటించు = అనుసరించు; **మిది** - పథము = విధానము, మార్గము; ఇది = ఇది; **యీ** - ఈ = ఈ; **పథమున** - పథమునన్ = మార్గములో; యోగి = యోగియైనవాడు; **యేఁగెనేని** - ఏఁగెన్ = వెళ్ళినట్లు; ఏని = అయితే; **మగుడి** - మగుడిని = వెనుకకు మరలి ; రాఁడు = రాడు; వాఁడు = వాడు; మఱి = ఇందులో ఇంక; **సంశయము** - సంశయమున్ = సంశయము; లేదు = లేదు; కల్ప = కల్పములు; **శతములైనఁగౌరవేంద్ర** - శతములు = వందలు; ఐనన్ = జరిగినప్పటికిని; కౌరవేంద్ర = కౌరవవంశస్థులలో శ్రేషుడా.

2-34-వ.| వినుము = వినుము; **నీవడిగిన** - నీవున్ = నీవు; అడిగినన్ = అడిగినట్టి; **సద్యోముక్తియుఁ గ్రమముక్తియుఁ ననియెడు నీ** - సద్యోముక్తియున్ = సద్యోముక్తి, వెంటనేకలుగు ముక్తి ; క్రమముక్తియున్ = క్రమముక్తి; అనియెడిన్ = అనబడు; ఈ = ఈ; రెండు = రెండు (2); **మార్గంబులు** - మార్గంబులున్ = మార్గములును; వేద = వేదము యొక్క; **గీతలందు** - గీతలు = గానముచేయు మంత్రములు; అందున్ = లో; **వివరింపబడియె** - వివరింపన్ = వివరముగ చెప్ప; పడియెన్ = పడినవి; **వీనిందొల్లి** - వీనిన్ = వీనిని; తొల్లి = పూర్వము; **భగవంతుండైన** - భగవంతుండు = భగవంతుడు, మహిమాన్వితుడు; ఐన = అయినట్టి; వాసుదేవుండు = వాసుదేవుడు; **బ్రహ్మచేతనారాధితుండై** - బ్రహ్మ = బ్రహ్మ; చేతన్ = చే; ఆరాధితుండు = ప్రార్థింపబడ్డవాడు; ఐ = అయ్యి; **చెప్పె** - చెప్పెన్ = తెలియజెప్పెను; సంసార = సంసారమునందు; **ప్రవిష్టుండైన** - ప్రవిష్టుండున్ = ప్రవేశము; ఐన = అయినట్టి; **వానికిఁదపోయోగాదులయిన** - వాని = వాడి; కిన్ = కి; తపో = తపస్సు; యోగ = యోగము; ఆదులు = మొదలగునవి; అయిన = అయినట్టి; మోక్ష = మోక్షమునకు; **మార్గంబులు** - మార్గంబులున్ = మార్గములు, విధానములు; **పెక్కులు** - పెక్కులున్ = అనేకములు; **గలవందు** - కలవు = ఉన్నవి; అందున్ = వానిలో; భక్తి = భక్తి; **మార్గంబుకంటె** - మార్గంబున్ = మార్గము, విధానము; కంటెన్ = కంటె; **సులభంబు** - సులభంబున్ = సులభమైనది; లేదు = లేదు.

2-35-మ.| **వినుమంభోజ** - వినుము = వినుము; అంభోజ = (నీటిలోపుట్టిన) పద్మమునందు; **భవుండు** - భవుండున్ = పుట్టిన వాడు , బ్రహ్మ; మున్ను = పూర్వము; **మదిలో** - మదిన్ = మనసు; లోన్ = లో; **వేదంబు** - వేదంబున్ = వేదమును; ముమ్మాఱు = మూడు (3) సార్లు; దర్శన = తరిచి చూచు; **యజ్ఞత్వముతోడనెంతయుఁబరామర్శించి** - యజ్ఞత్వము = గట్టి ప్రయత్నము; తోడన్ = తో; ఎంతయున్ = ఎంతగానో; పరామర్శించి = పరిశీలించి; **మోక్షంబుదక్కిన** - మోక్షంబున్ = మోక్షము; తక్కిన = ఇతరమైన; **మార్గంబుల** - మార్గంబులన్ = మార్గముల; **వెంట** - వెంటన్ = ద్వారా; **లేదనుచు** - లేదు = లేదు; అనుచున్ = అనుచు; **భక్తింజింతసేసెన్** - భక్తిన్ = భక్తితో; చింతన్ = ధ్యానము; చేసెన్ = చేసెను; **జనార్ధనునాత్మాకృతి** - జనార్ధనున్ = విష్ణువును; ఆత్మా = తనయొక్క; ఆకృతిన్ = రూపములో; **నిర్వికారుఁడగుచుందన్మార్గ** - నిర్వికారుఁడు = వికారవిమోచనుడు; అగుచున్ = అగుచు; తత్ = ఆ; మార్గ = మార్గమును; నిర్ణేత = నిర్మించినవాడు; **యై** - ఐ = అయ్యి.

2-36-సీ.| **అఖిల** - అఖిలన్ = సమస్తమైన; **భూతములందునాత్మ** - భూతములున్ = భూతములు; అందున్ = లోను; ఆత్మ = ఆత్మ అగు; **రూపంబుననీశుండు** - రూపంబునన్ = రూపములో; ఈశుండు = అధిపతియైన; హరి = విష్ణువు; **యుండునెల్ల** - ఉండున్ = ఉండును; ఎల్ల = అన్ని; **ప్రొద్దు** - ప్రొద్దున్ = వేళలందును; **బుద్ధ్యాది** - బుద్ధి = బుద్ధి; ఆది = మొదలగు; **లక్షణంబులఁగానఁబడును** - లక్షణంబులన్ = లక్షణములలో; కానన్ = చూడ; పడునున్ = పడును; **మహాత్సేవనీయుఁడహర్నిశంబు** - మహత్ = గొప్పవారిచే; సేవనీయుఁడు = సేవింపదగినవాడు; అహర్నిశంబున్ = ఎల్లప్పుడును; వందనీయుఁడు = నమస్కరించదగినవాడు; **భక్తవత్సలుండత్యంత** - భక్త = భక్తులందు; వత్సలుండు = వాత్సల్యము కలవాడు; అత్యంత = మిక్కిలి; **నియతుఁడై** - నియతుడున్ = నియముతోనుండువాడును; ఐ = అయ్యి; **సతతంబు** - సతతంబున్ = ఎడతెగని; నియత = నిగ్రహింపబడుచున్న; **బుద్ధినాత్మ** - బుద్ధిన్ = బుద్ధితో; ఆత్మ = ఆత్మ;

రూపకుఁడగు - రూపకుడు = రూపముకలవాడు; అగు = అయినట్టి; హరి = భగవంతుని; కథామృతమునుగర్ణ - కథా = కథలు అను ; అమృతంబున్ = అమృతమును; కర్ణ = చెవుల; పుటంబులఁగాంక్షదీరఁగ్రోలుచుండెడు - పుటంబులన్ = డొప్పలలో; కాంక్షన్ = కోరిక; తీరన్ = తీరునట్లు; గ్రోలుచున్ = తాగుచు; ఉండెడి = ఉండునట్టి;

2-36.1-తే.| ధన్యులు = అదృష్టవంతులు; కుటిల = వక్రమైన, చెడ్డ; బహుళ = అనేకమైన; విషయ = కోరికలచేత; మలినీకృతాంగముల్ - మలినీకృత = మలినము చేయబడిన ; అంగములన్ = శరీరములను; వేగ - వేగన్ = తొందరగ; విడిచి = విడిచిపెట్టి; విష్ణుదేవుని - విష్ణుదేవునిన్ = హరియొక్క; చరణారవింద - చరణ = పాదములు అను; అరవింద = పద్మముల; యుగము - యగమున్ = జంట; కడకుఁజనుదురు - కడకున్ = వద్దకు; చనుదురు = వెళ్ళారు; సిద్ధంబు - సిద్ధంబున్ = తప్పకుండగ; కౌరవేంద్ర - కౌరవ = కౌరవవంశస్తులలో; ఇంద్ర = శ్రేష్ఠుడా.

2-37-క.| మానుష = మానవ; జన్మమునొందిన - జన్మమున్ = పుట్టుకను; ఒందిన = పొందినట్టి; మానవులకు - మానవులు = మనుష్యులు; కున్ = కి; లభ్యమాన = పొందుట నిశ్చయింప బడిన; మరణులకు - మరణులు = మరణము కలవారు; కున్ = కి; మహాజ్ఞానులకుఁజేయవలయు - మహా = గొప్ప; జ్ఞానులు = జ్ఞానము కలవారల; కున్ = కు; చేయన్ = చేయ; వలయున్ = వలసిన; విధానము - విధానమున్ = పద్ధతి; నిగదింపఁబడియె - నిగదింపఁబడియెన్ = వివరముగ చెప్పబడెను; ధరణీనాథా - ధరణీ = భూమికి; నాథా = ప్రభువా, మహారాజా. 2-38-వ.| వినుము = వినుము; బ్రహ్మ = బ్రాహ్మణ, వేదముల; వర్చస = వికాసమును; కాముఁడైన - కాముఁడు = కోరువాడు; ఐన = అయిన; వానికి - వానికిన్ = వాడికి; వేద = వేదములకు; విభుండగు - విభుండున్ = అధిపతి; అగు = అయినట్టి; చతుర్ముఖుండునునింద్రియ - చతుర్ముఖుండునున్ = చతుర్ముఖ బ్రహ్మయును ; ఇంద్రియ = ఇంద్రియముల; పాటవ = పటుత్వమును; కామునకునింద్రుండునుబ్రజా - కామున్ = కోరువాని; కున్ = కి; ఇంద్రుండునున్ = ఇంద్రుడును; ప్రజా = సంతాన; కామునకు - కామున్ = కోరువాడు; కున్ = కి; దక్షాది - దక్ష = దక్షుడు; ఆది = మొదలగు; ప్రజాపతులును - ప్రజా పతులున్ = ప్రజాపతులును; భోజన = భోజనము; కామునకునదితియు - కామున్ = కోరువాడు; కున్ = కి; అదితియున్ = అదితియును; స్వర్గకామునకునాదిత్యాదులును - స్వర్గ = స్వర్గమును; కామున్ = కోరువాడు; కున్ = కి; ఆదిత్య = ఆదిత్యుడు {ఆదిత్యాదులు - ద్వాదశాదిత్యులు - ఇంద్రుడు, ధాత, పర్జన్యుడు, త్వష్ట, పూషుడు, అర్యముడు, భగుడు, వినస్వంతుడు, విష్ణువు, అంశుమంతుడు, వరుణుడు, మిత్రుడు}; ఆదులును = మొదలగువారును; రాజ్య = రాజ్యమును; కామునకు - కామున్ = కోరువాడు; కున్ = కి; విశ్వదేవతలును - విశ్వదేవతలునున్ = విశ్వదేవతలును; దేశ = దేశము నందలి; ప్రజా = ప్రజల; సాధన = స్వాధీనము, వశపరచుకొను; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; సాధ్యులును - సాధ్యులునున్ = సాధ్యులును {సాధ్యులు - మనువు, హనుమంతుడు, విష్ణువు, ధర్ముడు, నారాయణుడు మొదలగు పన్నెండు (12) మంది}; శ్రీ = సిరిని; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; దుర్గయుదేజస్కామునకునగ్నియు - దుర్గయున్ = దుర్గయును; తేజస్ = తేజస్సు, ప్రకాశము, ప్రభావము; కామున్ = కోరువాని; కున్ = కి; అగ్నియున్ = అగ్నియును; వసు - వసున్ = సంపదను; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; వసువులును - వసువులునున్ = వసువులును {అష్టవసువులు - ఆవుడు, ధ్రువుడు, సోముడు,అధ్వరుడు, అనిలుడు, ప్రత్యూషుడు, అనలుడు, ప్రభాసుడు}; వీర్య

- వీర్యన్ = వీర్యమును; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; వీర్య - వీర్యన్ = వీర్యమును; ప్రదులగు - ప్రదులు = కలిగించువారలు; అగు = అయిన; రుద్రులునునాయుష్కామునకునశ్వనీదేవతలునుబుష్టి - రుద్రులును = రుద్రులును {ఏకాదశరుద్రులు - అజుడు, ఏకపాదుడు, అహిర్బుధ్న్యుడు, త్వష్ట, రుద్రుడు, హరుడు, శంభుడు, త్రయంబకుడు, అపరాజితుడు, ఈశానుడు, త్రిభువనుడు}; ఆయుష్ = (ఎక్కువ) జీవితకాలము ; కామున్ = కోరువాని; కున్ = కి; అశ్వనీదేవతలునున్ = అశ్వనీదేవతలును; పుష్టి = మంచి పోషణము, బలుపు; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; భూమియుఃబ్రతిష్టా - భూమియున్ = భూమియును; ప్రతిష్టా = ప్రతిష్టను; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; లోక = లోకమునకు; మాతలైన - మాతలు = తల్లులు {పంచమాతలు - రాజుభార్య , అగ్రజునిభార్య, గురుభార్య, భార్యాజనని, స్వజనని}; ఐన = అయినట్టి; గగన = ఆకాశ {ఆకాశదేవతలు - స్వర్లోక దేవతలు}; భూ = భూమి {భూదేవతలు - బ్రాహ్మణులు}; దేవతలును = దేవతలును; సౌందర్య = సౌందర్యమును; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; గంధర్వులునుగామినీ - గంధర్వులును = గంధర్వులును; కామినీ = కామము కల స్త్రీలను; కామునకునప్సరస - కామున్ = కోరువాని; కున్ = కి; అప్సరస = అప్సరస; యైన - ఐన = అయిన; యూర్వశియు - ఊర్వశియున్ = ఊర్వశియును; సర్వాధిపత్య - సర్వాధిపత్యన్ = సమస్తమైన అధిపత్యములను ; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; బ్రహ్మయుఃగీర్తి - బ్రహ్మయున్ = బ్రహ్మయును; కీర్తిన్ = కీర్తిని; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; యజ్ఞంబులును - యజ్ఞంబులునున్ = యజ్ఞములును; విత్త = ధనమును; సంచయ = కూడబెట్టుటను; కామునకుంబ్రచేతసుండును - కామున్ = కోరువాని; కున్ = కి; ప్రచేతసుండును = ప్రచేతసుడు, వరుణుడు; విద్యా = విద్యలను; కామునకునుమా - కామున్ = కోరువాని; కున్ = కి; ఉమా = ఉమ యొక్క; వల్లభుండును - వల్లభుండునున్ = పతియును; దాంపత్యప్రీతి = దంపతులమధ్యఅనురాగానికి; కామునకునుమాదేవియు - కామున్ = కోరువాని; కున్ = కి; ఉమాదేవియున్ = ఉమాదేవియును; ధర్మార్థ - ధర్మ = ధర్మమును; అర్థ = అర్థమును; కామునకునుత్తమ - కామున్ = కోరువాని; కున్ = కి; ఉత్తమ = ఉత్తమమైన; శ్లోకుండగు - శ్లోకుండు = ప్రార్థనలకు తగినవాడు; అగున్ = అయినట్టి; విష్ణువును - విష్ణువునున్ = విష్ణువును; సంతాన = సంతానమును; కామునకుఃబిత్రు - కామున్ = కోరువాని; కున్ = కి; దేవతలును - పిత్రుదేవతలునున్ = పిత్రుదేవతలును; రక్షా = రక్షణమును; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; యక్షులును - యక్షులున్ = యక్షులును; బల - బలన్ = బలమును; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; మరుద్గణంబులును - మరుద్గణంబులునున్ = మరుద్గణంబులును {మరుత్తులు - ఏడు గణములలో ఏడుగురు చొప్పున 49 మంది}; రాజత్వ = రాజుగా ఉండుటను; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; మను = మనువుల యొక్క; రూప = రూపములలో ఉండు; దేవతలును = దేవతలును; శత్రు = శత్రువుల; మరణ = మరణమును; కామునకు - కామున్ = కోరువాని; కున్ = కి; గోణ = నైరుతి దిక్కును {నైరుతి దిక్పాలకుడు - నిరృతి}; పాలకుండైన - పాలకుండు = పాలించువాడు; ఐన = అయిన; రాక్షసుండును - రాక్షసుండునున్ = రాక్షసుడును (నిరృతి) ; భోగ = భోగములను {అష్టభోగములు - గృహము, శయ్య, వస్త్రము, ఆభరణము, స్త్రీ, పుష్పము, గంధము, తాంబూలము}; కామునకుంజంద్రుండును - కామున్ = కోరువాని; కున్ = కి; చంద్రుడునున్ = చంద్రుడును; భజనీయులగుదురు - భజనీయులు = పూజింప తగినవారు ; అగుదురు = అయివున్నారు; మఱియును = ఇంకను.

2-39-క.| **కామింపకయును** - కామింపకయునున్ = కోరకుండగను; **సర్వముఁగామించియునైన** - సర్వమున్ = సమస్తమును; కామించియున్ = కోరుకొనియును; ఐనన్ = అయినప్పటికిని; **ముక్తిఁగామించి** - ముక్తిన్ = ముక్తిని; కామించి = కోరుకొని; తగన్ = తప్పకుండగ; **లోమించి** - లోన్ = లోపల, అంతకరణలోనుంచి; మించి = అతిశయించి; పరమ = పరమోత్కృష్ట; **పురుషుని** - పురుషునిన్ = పురుషుని యందు ; నేమించి = నియమముల సేర్పరుచుకొని; **భజించుఁదత్త్వ** - భజించున్ = ఆరాధించును; తత్త్వ = తత్త్వములో; **నిపుణుండధిపా** - నిపుణుండున్ = నైపుణ్యమున్నవాడు; అధిపా = గొప్పవాడా, మహారాజా.

2-40-మ.| **అమరేంద్రాదులఁగొల్చు** - అమర = దేవతలలో; ఇంద్ర = ఇంద్రుడు; ఆదులన్ = మొదలగువారిని; కొల్చు = ఆరాధించు; **భంగి** - భంగిన్ = విధముగనే; **జనుఁడా** - జనుడు = మానవుడు; ఆ = ఆ; **యబ్జాక్షు** - అబ్జాక్షున్ = పద్మనయనుని, విష్ణువుని; **సేవింపఁగా** - సేవింపగన్ = ఆరాధించగా; విమల = మలములులేని; జ్ఞాన = జ్ఞానమును; **విరక్తి** - విరక్తిన్ = విరక్తియును; **ముక్తులొదవున్** - ముక్తుల్ = ముక్తులు; ఒదవున్ = కలుగును; **వేయేల** - వేయేలన్ = వెయ్యి మాటలెందులకు; **భూనాథ** - భూ = భూమికి; నాథ = ప్రభువా, మహారాజా; **తత్కమలాధీశ** - తత్ = ఆ; కమల = లక్ష్మీదేవి; అధీశ = పతి; కథా = కథలు అను; సుధా = అమృతపు; రస = రసము; నదీ = నది యందలి; కల్లోల = అలల; మాలా = వరుసలు వలన; **పరిభ్రమమెవ్వారికినైనఁగర్ణ** - పరిభ్రమము = తిరిగుటచేత; ఎవ్వారికిన్ = ఎవరికి; ఐనన్ = అయినప్పటికిని; కర్ణ = చెవుల; యుగళీ = జంటకు; **పర్వంబుగాకుండునే** - పర్వంబున్ = పండుగ; కాన్ = అయ్యి; ఉండునే = ఉండును కదా.

2-41-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; **రాజునకు** - రాజున్ = రాజు; కున్ = కి; **శుకుండుసెప్పెననిన** - శుకుండున్ = శుకుడు; చెప్పెన్ = చెప్పెను; అనిన = అనగ; విని = విని; **శౌనకుండు** - శౌనకుండున్ = శౌనకుడు; **సూతునకిట్లనియె** - సూతున్ = సూతున; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-42-క.| వర = శ్రేష్ఠమైన; **తాత్పర్యముతోనిటు** - తాత్పర్యము = భావము; తోన్ = తో; ఇటు = ఇక్కడ; **భరతాన్వయ** - భరత = భరత; అన్వయ = వంశోద్భవ; విభుఁడు = ప్రభువు (పరీక్షిత్తు); శుకుని = శుకుని; పలుకులు = భాషణములు; విని = విని; **సత్వరతాయుతుఁడై** - సత్వరత = ఆతురతతో; ఆయుతఁడు = కూడినవాడు; ఐ = అయ్యి; **శ్రేయస్కరతా** - శ్రేయస్ = శుభములు; కరతా = కలిగించు; **మతినేమి** - మతిన్ = బుద్ధితో; ఏమి = ఏమి; **యడిగె** - అడిగెన్ = అడిగెను; **గణుతింపఁగదే** - గణుతింపన్ = ఎంచి వచింప; కదే = వలసినది.

2-43-క.| **ఒప్పెడి** - ఒప్పెడిన్ = చక్కటి; హరి = విష్ణుని; **కథలెయ్యవిసెప్పెడినో** - కథలు = కథలు; ఎయ్యవిన్ = ఏవి; చెప్పెడినో = చెప్పునో; **యనుచు** - అనుచున్ = అనుచు; **మాకుఁజిత్తోత్కంఠల్ గుప్పలుగొనుచున్నవి** - మాకున్ = మాకు; చిత్ = మనస్సున; ఉత్కంఠల్ = కుతూహలము; కుప్పలుగొనుచున్ = ఎక్కువగాకలుగుతు; ఉన్నవి = ఉన్నవి; **రుచులుప్పతిలన్నీ** - రుచులు = కోరికలు; ఉప్పతిలన్ = ఉద్భవించగ; ఈ = నీ; **మనోహరోక్తులు** - మనోహర = మనోహరమైన; ఉక్తులు = పలుకులు; వినగన్ = వినవలెనని.

2-44-వ.| అనిన = అనగా; విని = విని; **సూతుండిట్లనియె** - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-45-క.| తూలెడి = ఊగెడి; **కూఁకటితోడను** - కూకటి = ముంగురులు; తోడను = తోను; **బాలురతోనాడుచుండి** - బాలుర = పిల్లల; తోన్ = తోను; ఆడుచున్ = ఆడుతూ; ఉండి = ఉండి; **బాల్యమున** - బాల్యమునన్ = బాల్యము నందు ; **మహీపాలుఁడు** - మహీ = భూమికి; పాలుఁడు = పాలకుడు (పరీక్షిత్తు); హరి = విష్ణువు యొక్క; **చరణార్చన** - చరణ = పాద; అర్చన = అర్చించు; **హేలాలసుఁడగుచునుండెనెంతయు** - హేలా = విలాసముల; లాలసుఁడు = లాలసకలవాడు, కోరికకలవాడు; అగుచున్ = అగుచూ; ఉండెన్ = ఉండెను; ఎంతయున్ = మిక్కిలి; నియతిన్ = నియమానుసారుడై.

2-46-వ.| అట్టి = అటువంటి; పరమ = ఉత్తమ; **భాగవతుండైన** - భాగవంతుండున్ = భాగవతానుయాయి; ఐన = అయినట్టి; **పాండవేయునకు** - పాండవేయున్ = పాండవవంశస్థుని; కున్ = కి; వాసుదేవ = వసుదేవపుత్రుని - కృష్ణుని; **పరాయణుండైన** - పరాయణుండు = ఉత్తమ గతిగా కలవాడు ; ఐన = అయినట్టి; **శుకుండిట్లనియె** - శుకుండున్ = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-47-సీ.| వాసుదేవ = సమస్తాత్మల వసించు దేవుని; శ్లోక = కీర్తించు; **వార్తలాలించుచుఁగాలమే** - వార్తలు = విశేషములను; ఆలించుచున్ = వినుచు; కాలమున్ = (తన) సమయమును ; ఏ = ఏ; పుణ్యుండు = పుణ్యమూర్తి; **గడుపుచుండునతని** - గడుపుచుండున్ = గడుపుతుండునో; అతని = అతని; **యాయువుఁదక్కనన్యుల** - ఆయువున్ = ఆయుష్షును, జీవితకాలమును; తక్క = తప్పించి; అన్యుల = ఇతరుల; **యాయువునుదయాస్తమయములనుగ్ర** - ఆయువున్ = ఆయుష్షును, జీవితకాలమును; ఉదయ = ఉదయించుటలోను; అస్తమయములన్ = అస్తమించుటలోను; ఉగ్ర = తీవ్రమైన; కరుండు = కిరణములు కలవాడు, సూర్యుడు; **వంచించిగొనిపోవు** - వంచించిన్ = మడిచిపెట్టేసి; కొనిపోవున్ = తీసుకొనిపోవును; **వాఁడది** - వాఁడు = అతడు; అదిన్ = దానిని; **యెఱుఁగక** - ఎఱుఁగక = తెలియక; **జీవింతుఁబెక్కేండ్లు** - జీవింతున్ = జీవించెదను; పెక్కేండ్లు = చాల సంవత్సరములు; **సిద్ధమనుచునంగనా** - సిద్ధము = తప్పకుండగ; అనుచున్ = అనుకొనుచు; అంగనా = స్త్రీలు; పుత్ర = సంతానము; **గేహారామ** - గేహ = ఇళ్ళు; ఆరామ = తోటలు; **విత్తాది** - విత్త = ధనము; ఆదిన్ = మొదలగు; సంసార = సంసారమునకు; హేతుక = కారణభూత; సంగ = తగులముల, బంధనముల; **సుఖముఁదగిలి** - సుఖమున్ = సుఖములకు; తగిలి = తగుల్కొని;

2-47.1-తే.| **వర్తింపఁగాలంబు** - వర్తింపన్ = ప్రవర్తిల్లుతుండగ; కాలంబు = మరణకాల; తఱి = సమయము; **యెఱింగి** - ఎఱిగిన్ = తెలిసిన; **దండధర** - దండ = దండమును; ధర = ధరించువాడు / యముని; కింకరులు = సేవకులు; వచ్చి = వచ్చి; **తాడనములుసేసి** - తాడనములున్ = దెబ్బలుకొట్టుట; చేసిన్ = చేసి; **కొనిపోవఁబుణ్యంబుసేయనైతిఁబాప** - కొనిపోవన్ = తీసుకొని పోవుచుండగ; పుణ్యంబున్ = పుణ్యమును; చేయన్ = చేయనివానిని; ఐతిన్ = అయితిని; పాపన్ = పాపములు ఎడ; **రతినైతినని** - రతిన్ = ప్రీతి కలవానిని ; ఐతిన్ = అయితిని; అనిన్ = అనుకొనుచు; బిట్టు = మిక్కిలి, గట్టిగ; **పలవరించు** - పలవరించున్ = విలపించును.

2-48-వ.| అదిగావున - అదిన్ = ఆ; కావునన్ = కారణముచేత.

2-49-సీ.| అలరు = పుష్ప; జొంపములతోనభ్రంకషంబులైబ్రతుకవే - జొంపములన్ = గుత్తులు; తోన్ = తో; అభ్రంకషములు = మిన్నుముట్టుతున్నవి; ఐ = అయ్యి; బ్రతుకవే = బతుకవా ఏమి; వనములఁబాదపములు - వనములన్ = అడవులలో; పాదపములున్ = చెట్లు; ఖాదన = తిను; మేహనాకాంక్షలఁబశువులు - మేహన = సంభోగ; ఆకాంక్షలన్ = అమితాసక్తితో; పశువులు = పశువులు {పశువులు - నాలుగు కాళ్ళ జంతువులు}; జీవింపవే = బతుకవా ఏమి; గ్రామ = ఊరి; సీమలందు - సీమలున్ = పొలిమేరలు; అందున్ = లో; నియతిమైనుచ్ఛ్వాస - నియతిము = నియమ ప్రకారము ప్రవర్తించునవి; ఐన్ = అయ్యి; ఉచ్ఛ్వాస = పీల్చు; నిశ్వాస - నిశ్వాస = విడుచు; పవనముల్ = గాలులను; ప్రాపింపవే - ప్రాప్తించవే = పొందవా ఏమి; చర్మభస్త్రికలును = కొలిమితిత్తులుమాత్రము; గ్రామ = ఊర; సూకర = పందులు; శునక = కుక్కలు; శ్రేణులింటింటఁదిరుగవే - శ్రేణుల్ = గుంపులు; ఇంటింటన్ = ఇళ్ళల్లో; తిరిగవే = తిరుగుతుండవా ఏమి; దుర్యోగ = దురాయువుతో; దీన - దీనన్ = దీనమైన; వృత్తినుష్ట్రఖరములు - వృత్తిన్ = విధముగా; ఉష్ట్ర = ఒంటెలు; ఖరములు = గాడిదలు;

2-49.1-తే.| మోయవే = మోయుటలేదా ఏమి; యురు - ఉరు = మిక్కిలి; భరములఁబుండరీకాక్షునెఱుఁగని - భరములు = బరువులు; పుండరీకాక్షున్ = భగవంతుని {పుండరీకాక్షుడము - పుండరీకముల వంటి కన్నులు కల వాడు - విష్ణువు }; ఎఱుగని = తెలియని; పురుష = మానవ; పశువులడవులందు - పశువులు = మృగములు; అడవులు = అడవులు; అందున్ = లోపలను; నివాసములందుఁబ్రాణ - నివాసములు = ఇళ్ళు; అందున్ = లోపలను; ప్రాణ = ప్రాణమములు; విషయ = ఇంద్రియ అర్థములందలి ఆసక్తుల; భర = బరువులు; యుక్తితోనుంట - యుక్తి = కూడుకొనుట; తోన్ = తో; ఉంటన్ = ఉండుట; విఫలమధిప - విఫలము = వ్యర్థము; అధిప = రాజా.

2-50-సీ.| విష్ణు = భగవంతుని; కీర్తనములు = కీర్తనలు; వినని = వినని; కర్ణంబులు = చెవులు; కొండల = కొండలందలి; బిలములు = గుహలు; కువలయేశ - కువలయ = భూమికి; ఈశ = ప్రభువా; చక్రి = చక్రధారి యొక్క, విష్ణుని; పద్యంబులఁజదువని - పద్యంబులు = కీర్తించు పద్యములు; చదువని = చదువకుండని; జిహ్వాలుగప్పల - జిహ్వాలు = నాలుకలు; కప్పల = కప్పల యొక్క; జిహ్వాలు = నాలుకలు; కౌరవేంద్ర - కౌరవ = కౌరవ వంశపు; ఇంద్ర = రాజా; శ్రీ = లక్ష్మీదేవి యొక్క; మనోనాథునీక్షింపని - మనో = మనస్సునకు; నాథునిన్ = ప్రభువును; ఈక్షింపని = చూడని; కన్నులు = కన్నులు; కేకి = నెమలి యొక్క {కేకి - కేకవేయునది - నెమలి}; పింఛాక్షులు - పింఛ = పింఛమునందలి; అక్షులు = కన్నులు; కీర్తిదయిత - కీర్తి = కీర్తికి; దయిత = భర్తా; కమలాక్షు - కమలాక్షున్ = పద్మాక్షుని, విష్ణుని; పూజకుఁగాని - పూజ = పూజించుట; కున్ = కు; కాని = కానట్టి; హస్తంబులు - హస్తంబులున్ = చేతులు; శవము = శవము యొక్క; హస్తంబులు - హస్తంబులున్ = చేతులు; సత్యవచన - సత్య = సత్యమునే; వచన = వచనుడా, పలుకువాడా;

2-50.1-ఆ.| హరి = విష్ణువు యొక్క; పద = పాదములందలి; తులసీ = తులసీ; దళామోద - దళ = దళముల యొక్క; ఆమోద = వాసనలందు; రతి = ఆసక్తి; లేని = లేనట్టి; ముక్కు = ముక్కు; పంది = పంది యొక్క; ముక్కు = ముక్కు;

**మునిచరిత్ర** - ముని = మునులవంటి; చరిత = ప్రవర్తన కలవాడా; గరుడ = గరుడుని; గమను = వాహనముగ కలవాని; భజన = కీర్తించుటకు; గతి = వెళ్లుటకు; లేని = రానట్టి; పదములు = కాళ్ళు; పాదపముల = చెట్ల యొక్క; పాద = వేళ్ళ; **పటలమనఘ** - పటలము = గుంపులు; అనఘ = పాపరహితుడా.

2-51-సీ.। నారాయణుని = విష్ణువు యొక్క; దివ్య = దివ్యమైన; **నామాక్షరములపైఁగరఁగని** - నామ = నామములందలి; అక్షరములన్ = అక్షరములు; పైన్ = అందు; కరఁగని = కరిగిపోని; **మనములు** - మనములున్ = మనస్సులు; కఠిన = బండ; శిలలు = రాళ్ళు; మురవైరి = విష్ణుని {మురవైరి - మురఅను దానవుని శత్రువు}; **కథలకు** - కథలున్ = కథలు; కున్ = కి; **ముదితాశ్రు** - ముదిత = ఆనంద; అశ్రు = భాష్పములు, కన్నీరు; రోమాంచ = గగుర్పాటుతో; **మిళితమై** - మిళితమున్ = కూడినది; ఐ = అయ్యి; **యుండని** - ఉండని = ఉండని; మేను = శరీరము; మొద్దు = కట్టెమొద్దు, బండబారినశరీరము; **చక్రికి** - చక్రిన్ = చక్రధారి, హరి {చక్రి - చక్రము ఆయుధముగ కలవాడు}; కిన్ = కి; మ్రొక్కని = మొక్కనట్టి, పూజింపని; జడుని = మూర్ఖుని; **యౌదలనున్న** - ఔదలన్ = నెత్తిని; ఉన్న = ఉన్నట్టి; కనక = బంగారు; **కిరీటంబుగట్టె** - కిరీటంబున్ = కిరీటము; కట్టె = కర్రల; మోపు = మోపు {మోపు - కట్టెలు, గడ్డి మొదలగు వాని పెద్ద కట్ట}; **మాధవార్పితముగా** - మాధవ = లక్ష్మీపతికి {మాధవుడు - మనస్సును ద్రవింపజేయువాడు - మాధవి భర్త}; అర్పితముగాన్ = సమర్పించబడి; మనని = బతుకకనుండు; **మానవు** - మానవున్ = మానవుని; సిరి = శోభ, సిరిసంపదలు; **వన** - వన = అడవి; దుర్గ = చిక్కగా నుండుచోటున; చంద్రికా = విరిసిన వెన్నెల; **వైభవంబు** - వైభవము = వైభవము వంటిది;

2-51.1-ఆ.। **కైటభారి** - కైటభారిన్ = విష్ణుని {కైటభారి - కైటభాసురుని శత్రువు}; **భజన** - భజనన్ = భక్తి; **గలిగి** - కలిగి = కలిగి; **యుండని** - ఉండని = ఉండనట్టి; వాఁడు = వాడు; **గాలిలోననుండి** - గాలి = ఊపిరి, ప్రాణవాయువు; లోనన్ = లోపల; ఉండి = ఉండి; కదలు = కదలుతుండే; శవము = శవమువంటివాడు, మెదడులేనివాడు; **కమలనాభు** - కమలనాభున్ = విష్ణుని {కమలనాభుడు - కమలము బొడ్డున కలవాడు - విష్ణువు}; **పదముఁగననివాని** - పదమున్ = పాదములను; కనని = చూడని; వాని = వాడియొక్క; బ్రతుకు = బతుకు, జీవితము; **పసిఁడి** - పసిడి = ఉమ్మెత్త, పొత్తినూలికాయ; **కాయలోని** - కాయ = కాయ; లోనిన్ = లోపలి; ప్రాణి = పురుగు; బ్రతుకు = బతుకులాంటిది.

2-52-వ.। అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; పలికిన = చెప్పిన; వైయాసి = శుకుని {వైయాసి - వ్యాసుని పుత్రుడు, శుకుడు}; **వచనంబులకౌత్తరేయుండు** - వచనంబులన్ = పలుకులు; కున్ = కి; ఔత్తరేయుండు = పరీక్షితు {ఔత్తరేయుండు - ఉత్తరయొక్కకుమారుడు, పరీక్షితు}; కందళిత = చిగురించిన, వికసించిన; **హృదయుండై** - హృదయుండు = మనస్సుకలవాడు; ఐ = అయ్యి; నిర్మల = నిర్మలమైన; మతి = బుద్ధి; **విశేషంబున** - విశేషంబునన్ = విశిష్టతవలన.

2-53-ఆ.| **సుతుల** - సుతులన్ = సంతానమును; **హితుల** - హితులన్ = సన్నిహితులను; విడిచి = విడిచిపెట్టి; **చుట్టాల** - చుట్టాలన్ = బంధువులను; విడిచి = విడిచిపెట్టి; **యిల్లాలి** - ఇల్లాలిన్ = భార్యను; విడిచి = విడిచిపెట్టి; బహు = అనేకమైన; **బలాళి** - బల = బలగముల, పరిజన; ఆళిన్ = సమూహములను; విడిచి = విడిచిపెట్టి; రాజు = రాజు, పరీక్షిన్మహారాజు; **హృదయమిడియె** - హృదయము = మనసు; ఇడియెన్ = పెట్టెను; **రాజీవనయనుపై** - రాజీవనయనున్

= పద్మనేత్రుని, విష్ణుని; పైన్ = మీద; **ధనము** - ధనమున్ = సంపదలను; విడిచి = విడిచిపెట్టి; **జడ్డుఁదనము** - జడ్డున్ = మందత్వము; తనమున్ = కలిగి ఉండుటను; విడిచి = విడిటిపెట్టి.

2-54-వ.| ఇట్లు = ఈ విధముగ; మృత్యు = మరణమందు; **భయంబు** - భయంబున్ = భయమును; **నిరసించి** - నిరసించిన్ = తిరస్కరించి; **ధర్మార్థ** - ధర్మన్ = ధర్మము; అర్థన్ = అర్థము; **కామంబులు** - కామంబులున్ = కామములును; సన్యసించి = వదలివేసి; **పురుషోత్తమునందుఁజిత్తంబు** - పురుషోత్తమున్ = పురుషులలో ఉత్తముడు, విష్ణువు; అందున్ = పైన; చిత్తంబున్ = మనస్సును; విన్యసించి = ఉంచి, లగ్నముచేసికొని; **హరి** - హరిన్ = విష్ణువుయొక్క; లీలా = లీలల; **లక్షణంబులుపన్యసింపమను** - లక్షణంబుల్ = విశేషములను; ఉపన్యసింపుము = విస్తారముగ చెప్పుము; అను = అని అడిగే; **తలంపున** - తలంపునన్ = ఉద్దేశ్యముతో; **నరేంద్రుండిట్లనియె** - నరేంద్రుండున్ = పరీక్షన్నరేంద్రుడు; ఇట్లు = ఈ విదముగ; అనియెన్ = పలికెను.

2-55-క.| **సర్వాత్ము** - సర్వ = సమస్తమునకు; ఆత్మున్ = ఆత్మయైనవాని; **వాసుదేవుని** - వాసుదేవునిన్ = వసుదేవుని పుత్రుని; **సర్వజ్ఞుఁడవైన** - సర్వ = సర్వమును; అజ్ఞుండవున్ = తెలిసినవాడవు; ఐనన్ = అయినట్టి; నీవు = నీవు; **సంస్తుతిసేయన్** - సంస్తుతిన్ = వినుతులు; చేయన్ = చేస్తుండగ; సర్వ = సమస్తమైన; **భ్రాంతులు** - భ్రాంతులున్ = భ్రాంతులను, భ్రమలను; **వదలె** - వదలెన్ = వదలినవి; **మహోర్వీ** - మహా = గొప్ప; ఉర్వీ = భూమికి; సుర = దేవతలలో; వర్య = ఉత్తముడ; **మానసోత్సవమగుచున్** - మానస = మనస్సునకు; ఉత్సవము = పండుగ; అగుచున్ = అవుతుండగ.

2-56-సీ.| ఈశుండు = ప్రభువు; హరి = విష్ణువు; **విష్ణుఁడీ** - విష్ణుఁడు = విష్ణువు; ఈ = ఈ; **విశ్వమే** - విశ్వమున్ = విశ్వమును, ప్రపంచం మొత్తమును; ఏ = ఏ; **రీతిఁబుట్టించుఁ** - రీతిన్ = విధముగ; పుట్టించున్ = పుట్టించుటను, సృష్టించుటను; **రక్షించుఁబొలియఁజూచు** - రక్షించున్ = రక్షించుటను; పొలియన్ = అంతంచేయుటను, లయించుటను; చూచున్ = చేయును; బహు = మిక్కిలి; శక్తి = శక్తి; **యుతుఁడగు** - యుతుఁడు = కలవాడు; అగు = అయిన; **భగవంతుఁడవ్యయుఁడాదినే** - భగవంతున్ = భగవంతుని, మహిమాన్వితుని; అవ్యయుఁడు = నాశములేనివాడు; ఆదిన్ = మొట్టమొదటను, సృష్టికిమొదటను; ఏ = ఏ; **శక్తులనాశ్రయించి** - శక్తులన్ = శక్తులను; ఆశ్రయించి = సహాయముచే, ఆధారముగ; బ్రహ్మ = బ్రహ్మ; **శక్రాది** - శక్ర = ఇంద్రుడు; ఆది = మొదలగు; **రూపముల** - రూపములన్ = రూపములలో; **వినోదించెగ్రమముననో** - వినోదించెన్ = క్రీడించెను, ప్రవర్తించెను; క్రమముననో = క్రమముగననా; **యేక** - ఏక = ఒకే; **కాలముననో** - కాలముననో = సమయములోనేనా, సారిగనా; **ప్రకృతి** - ప్రకృతిన్ = ప్రకృతి; **గుణంబులఁబట్టి** - గుణంబులన్ = గుణముల; పట్టిన్ = అనుసరించుటను; **గ్రహించుటనేకత్వముననుండునీశ్వరుండు** - గ్రహించుటన్ = పరిగ్రహించుట, సృష్టి ఏర్పడుట; ఏకత్వంబునన్ = ఏకమైనవాడై; ఉండున్ = ఉండునట్టి; ఈశ్వరుండు = భగవంతుడు;

2-56.1-ఆ.| భిన్న = వివిధములైన; **మూర్తి** - మూర్తిన్ = స్వరూపము కలవాడు ; **యగుచుఁబెక్కు** - అగుచున్ = అవుతూ; పెక్కు = అనేకమైన; **విధంబులనేల** - విధములన్ = విధములుగ; ఏలన్ = ఎందులకు; **యుండునతనికేమి** - ఉండున్ = ఉండును; అతనికి = అతనికి; ఏమి = ఏమి; **వచ్చెనుండకున్నఁదాపసోత్తమ** - వచ్చెన్ = ప్రయోజనము; ఉండక

= ఉండకుండగ; ఉన్నన్ = పోయినచో; తాపస = తాపసులలో; ఉత్తమ = ఉత్తముడా; తెలుపవే = తెలియజేయుము; పేడ్క - పేడ్కన్ = వేడుకగ, కుతూహలముకలుగ; నాకు - నాకున్ = నాకు; సర్వవేదివీవు - సర్వ = సమస్తము; వేదివిన్ = తెలిసినవాడవు; ఈవు = నీవు.

2-57-వ.| అనిన - అనినన్ = అనగ; నయ్యుత్తరా - ఆ = ఆ; ఉత్తరా = ఉత్తరయొక్క; నందను - నందనున్ = పుత్రుని - పరీక్షితు; వచనంబులకు - వచనంబులున్ = మాటలు; కున్ = కి; నిరుత్తరుండుగాక = తెలివిడి లేనివాడు కాక, తెల్లబోక; సదుత్తర - సదుత్తరన్ = సరియగు సమాధానమును ; ప్రదాన = ఇచ్చు; కుతూహలుండై - కుతూహలుండు = కుతూహలము కలవాడు; ఐ = అయ్యి; లోకోత్తర - లోకాన్ = లోకములకు; ఉత్తర = ఉత్తమమైన; గుణోత్తరుండైన - గుణ = గుణములుకలవారిలో; ఉత్తరుండు = ఉత్తముడు; ఐన = అయినట్టి; తాపసోత్తముండుదన - తాపస = తపసులలో; ఉత్తముండు = గొప్పవాడు - శుకుడు; తన = తన యొక్క; చిత్తంబున - చిత్తంబునన్ = ఇష్టాపూర్వకముగ.

2-58-మ.| పరుఁడై - పరుఁడు = అన్నిటికిని పైనుండు వాడు ; ఐ = అయ్యి; యీశ్వరుఁడై - ఈశ్వరుఁడు = ప్రభువు, అధిపతి; ఐ = అయ్యి; మహా = గొప్ప; మహిముఁడై - మహిముఁడు = మహిమ కలవాడు; ఐ = అయ్యి; ప్రాదుర్భవ = సృష్టి; స్థాన = స్థితి; సంహరణ - సంహరణన్ = లయములు అను; క్రీడనుఁడై - క్రీడనుఁడున్ = ఆటాడుట కలవాడు; ఐ = అయ్యి; త్రి = మూడు; శక్తి = శక్తులు {త్రిశక్తి - ఇవి మూడు (3) విధములు, ఒక్కొకటి మరల మూడు (3) రకములు అవి - 1 ఇచ్ఛాది - ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తులు, 2 ఉత్సాహాది - ఉత్సాహము, ప్రభుత్వము, మంత్రము, 3 సత్వాది - సత్వము, రజస్సు, తమస్సు}; యుతుడై - యుతుఁడు = కలవాడు; ఐ = అయ్యి; యంతర్గత - అంతర్గత = (సమస్తమునకు) లోపలన ఉండు; జ్యోతి = ప్రకాశము; యై - ఐ = అయ్యి; పరమేష్టి = మహాయాజ్ఞకుడు, బ్రహ్మ {పరమేష్టి - అత్యున్నతమైన సంకల్పశక్తుడు}; ప్రముఖామరాధిపులకుంబ్రాపింప - ప్రముఖ = మొదలగు ముఖ్య; అమర = దేవతల; అధిపులున్ = ప్రభువులు; కున్ = కిని; ప్రాపింపన్ = పొందుటకు; రాకుండు - రాక = సాధ్యముకాక; ఉండున్ = ఉండునట్టి; దుస్తర = తరించలేని, అందుకొనలేని; మార్గంబునఁదేజరిల్లు - మార్గంబునన్ = విధముగ; తేజరిల్లు = ప్రకాశించునట్టి; హరికిందత్త్వార్థినై - హరి = విష్ణుని; కిన్ = కి; తత్త్వన్ = తత్త్వమును,సత్ స్వరూపమును; అర్థిన్ = తెలిసికొన గోరువాడను; ఐ = అయ్యి; మ్రొక్కె దన్ = ప్రార్థించుచుంటిని.

2-59-వ.| మఱియు - మఱియున్ = ఇంకనూ; సజ్జన - సజ్జనత్ = మంచివారియొక్క; దురిత = కలతలను; సంహారకుండును - సంహారకుండునున్ = పోగొట్టువాడును; దుర్జన = దుర్జనులను; నివారకుండును - నివారకుండునున్ = నిలువరించువాడును; సర్వ = సమస్తమైన; రూపకుండునుబరమహంసాశ్రమ - రూపకుండునున్ = రూపములు తనే అయినవాడును; పరమహంస = ఉన్నతమైన ఆత్మైకస్థితి సన్యాసుల; ఆశ్రమ = ధర్మమార్గమున; ప్రవర్తమాన - ప్రవర్త = నడచు; మాన = లక్షణములు కల; ముని = మునుల; జన = సమూహముల; హృదయ = మనస్సు అను; కమల = పద్మముల; కర్ణికా = బొడ్డుల; మధ్య = నడుమలందు; ప్రదీపకుండును - ప్రదీపకుండునున్ = వెలుగులు ఇచ్చువాడును; సాత్వత = సాత్వత వంశస్థులలో {సాత్వతులు - కృష్ణుడు సాత్వత వంశములో పుట్టెను}; శ్రేష్ఠుండును = శ్రేష్ఠమైనవాడును;

నిఖిల = సమస్తమైన; కల్యాణ = శోభనకరమైన; గుణ = లక్షణములు; గరిష్ఠుండునుబరమ - గరిష్ఠుండునున్ = అత్యధికముగ ఉన్నవాడును ; పరమ = గొప్ప; భక్తి = భక్తితో; యుక్త = కూడినవారలకు; సులభుండును = తేలికగా అందువాడును; భక్తి = భక్తి; హీన = లేనట్టి; జన = జనులకు; దుర్లభుండును - దుర్లభుండునున్ = అందనివాడును; నిరతిశయ = అతిశయించవీలుకాని; నిరుపమ = సాటిలేని {నిరుపమ - ఉపమానము లేనట్టి, సాటిలేని}; నిరవధిక = అవధి (మేర) లేని ; ప్రకారుండును - ప్రకారుండునున్ = విధానము కలవాడును ; నిజ = స్వ, తనయొక్క; స్వరూప = స్వరూపమైన; బ్రహ్మ = బ్రహ్మగను; విహారుండునునైన - విహారుండును = విహరించువాడును; ఐన = అయినట్టి; యప్పరమేశ్వరునకు - ఆ = ఆ; పరమేశ్వరున్ = అత్యున్నత ప్రభువు; కున్ = కి; నమస్కరించెద - నమస్కరించెదన్ = ప్రణమిల్లుతున్నాను.

2-60-ఉ.| ఏ = ఏ; విభు = ప్రభువు యొక్క; వందనార్చనములే - వందన = స్తుతించుటలు; అర్చనములున్ = పూజించుటలు; ఏ = ఏ; విభు = ప్రభువు యొక్క; చింతయు - చింతయున్ = స్మరించుటలునున్; నామ = నామములను; కీర్తనంబే - కీర్తనంబున్ = కీర్తించుటలు; ఏ = ఏ; విభులీలలద్భుతములెప్పుడు - విభు = ప్రభువు యొక్క; లీలన్ = లీలలను; అద్భుతములు = అద్భుతమైన కార్యములును; ఎప్పుడున్ = ఎల్లప్పుడును; సంశ్రవణంబుసేయ - సంశ్రవణంబున్ = చక్కగ వినుటలును; చేయన్ = చేయుచుండగ; దోషావలిఃబాసి - దోష = దోషముల; ఆవలిన్ = పంక్తులు (సర్వము)ను; పాసి = తొలగి; లోకము - లోకమున్ = లోకమున; శుభాయత - శుభ = క్షేమ; ఆయత = ప్రభావము కల; వృత్తిఃజెలంగునండ్రు - వృత్తిన్ = విధానములు; చెలంగున్ = వృద్ధి పొందును; అండ్రు = అందురో; నేనా - నేన్ = నేను; ఆ = ఆ యొక్క; విభునాశ్రయించదనఘౌఘు - విభున్ = ప్రభువును; ఆశ్రయించెదన్ = ఆశ్రయిస్తాను; అఘ = పాపపు; ఓఘున్ = ప్రభావములు; నివర్తను - నివర్తనున్ = పోగొట్టువానిని; భద్ర = క్షేమముకలిగించు; కీర్తనున్ = కీర్తనములు కలవానిని.

2-61-ఉ.| ఏ = ఏ; పరమేశు - పరమేశున్ = అత్యుత్తమ ప్రభువు యొక్క ; పాద = పాదముల; యుగమెప్పుడుగోరి - యుగమున్ = జంటను; ఎప్పుడున్ = ఎల్లప్పుడును; కోరి = ఇష్టపూర్తిగ; భజించి = పూజించి, కీర్తించి; నేర్పరుల్ = నిపుణులు; లోపలి = అంతర్ముఖ; బుద్ధితోనుభయ - బుద్ధిన్ = బుద్ధి; తోన్ = తో; ఉభయ = (ఇహపర) రెండు ; లోకములందుల - లోకములు = లోకములు; అందులన్ = అందలి; జడ్డుఃబాసి - జడ్డున్ = జాడ్యములును; పాసి = తొలగి; యే - ఏ = ఏ విధమైన; తాపము - తాపమున్ = తాపములును {తాపత్రయములు - ఆధ్యాత్మికము, ఆధిభౌతికము, ఆధిదైవికము}; లేక - లేకన్ = లేకుండగ {తాపము - తపింపజేయునది }; బ్రహ్మ = పరబ్రహ్మను; గతిఃదారు - గతిన్ = చేరుమార్గమును; తారు = తాము; గత = గతించిన, పోయిన; శ్రములై - శ్రములు = శ్రమ కలవారు ; ఐ = అయ్యి; చరింతురేనా - చరింతురు = తిరుగుదురో; ఏన్ = నేను; ఆ = ఆ యొక్క; పరమేశు - పరమేశున్ = అత్యుత్తమ ప్రభువునకు; మ్రొక్కెదనఘౌఘు - మ్రొక్కె దన్ = నమస్కరింతును, మొక్కుదును; అఘ = పాపపు; ఓఘున్ = ప్రభావములు; నివర్తను - నివర్తనున్ = పోగొట్టువానిని; భద్ర = క్షేమముకలిగించు; కీర్తనున్ = కీర్తనములు కలవానిని.

2-62-చ.| తపములఁజేసి - తపములన్ = తపస్సులు {తపస్సు - తపించుట ముఖ్యముగ ఆధ్యాత్మికమైనది}; చేసి = చేయుటవలన; యైన - ఐనన్ = అయినప్పటికిని; మఱి = ఇంకను; దానములెన్నియుఁజేసి - దానములు = దానములు; ఎన్నియున్ = ఎన్నింటిని; చేసి = చేయుటవలన; యైననే - ఐనన్ = అయినప్పటికిని; ఏ = ఎంత కష్టసాధ్యమైన; జపములఁ - జపములన్ = జపములను {జపము - నియమించుకొని మరల మరల స్మరించుట }; జేసి - చేసి = చేయుటవలన; యైన - ఐనన్ = అయినప్పటికిని; ఫల = (వాటి వల్ల కలిగిన) ఫలితముల; సంచయమెవ్వనిఁజేర్పకున్న - సంచయమున్ = సమూహములను; ఎవ్వనిన్ = ఎవనికైతే; చేర్పక = అంకితము చేయకుండగ; ఉన్నన్ = ఉన్నట్లయితే; హేయ - హేయన్ = నింద్యమైన, విడువతగిన; పదములై - పదమున్ = మార్గములు; ఐ = అయ్యి; దురంత = అంతులేని; విపదంచిత - విపత్ = ఆపదలు; అంచిత = తోకూడిన; రీతిగనొప్పుచుండునయ్యపరిమితున్ - రీతిగన్ = విధముగ; ఒప్పుచున్ = అగుతూ; ఉండున్ = ఉండునో; ఆ = ఆ; అపరిమితున్ = పరిమితులులేని వానిని; భజించెదనఘౌఘు - భజించెదన్ = కీర్తింతును; అఘ = పాపపు; ఓఘున్ = ప్రభావములు; నివర్తను - నివర్తనున్ = పోగొట్టువానిని; భద్ర = క్షేమముకలిగించు; కీర్తనున్ = కీర్తనములు కలవానిని.

2-63-మ.| యవన = యవనులు; వ్యాధ = బోయలు, కిరాతులు; పుళింద = పుళిందులు, మిక్కిలిహింసచేసేవారు; హూణ = హూణులు; కష = కషులు, కత్తులు సాన పట్టువారు; కంకాభీర - కంక = కంకులు, కంక పక్షులను తినువారు; ఆభీర = గొల్లలు, చెంచులు; చండాల = చండాలులు; సంభవులుందక్కిన - సంభవులు = (గా) పుట్టినవారు; తక్కిన = తతిమా; పాప = పాపపు; వర్తనులునే - వర్తనులున్ = ప్రవర్తన కలవారు కూడ ; ఏ = ఏ; భద్రాత్ము - భద్ర = శుభము; ఆత్మున్ = తానైన వానిని; సేవించి = కొలిచి; భాగవత = భగవంతునికి చెందినవారలలో; శ్రేష్ఠులఁడాసి - శ్రేష్ఠులన్ = శ్రేష్ఠమైన వారిని; డాసి = చేరి; శుద్ధ = పరిశుద్ధి చెందిన; తనులై - తనులు = శరీరము కలవారు; ఐ = అయ్యి; కళ్యాణులై - కళ్యాణులు = శుభస్వరూపులు; ఐ = అయ్యి; యుందురా - ఉందురు = ఉంటారో; ఆ = ఆ యొక్క; యవికారుంబ్రభవిష్ణునాదు - అవికారున్ = ఏవికారములులేని వానిని; ప్రభవిష్ణున్ = సృష్టికారకుని; నాదు = నాయొక్క; మదిలోనశ్రాంతమున్ - మది = మనస్సు; లోన్ = లోపల; అశ్రాంతమున్ = విరామములేకుండగ, నిరంతరము; మ్రొక్కె దన్ = కొలిచెదను.

2-64-మ.| తపముల్ = తపస్సులు {తపస్సు - తపించుట ముఖ్యముగ ఆధ్యాత్మికమైనది}; సేసిననో = చేయుటవలననా; మనోనియతినో - మనస్ = మనస్సును; నియతినో = నిగ్రహించుట వలననా; దాన = దానములు చేయుట; వ్రతా - వ్రత = వ్రతములు చేయుట; వృత్తినో = పద్ధతి వలననా; జప = జపము చేయబడిన; మంత్రంబులనో = మంత్రముల వలననా; శ్రుతి = వేదములు; స్మృతులనో = ధర్మశాస్త్రములు వలననా; సద్భక్తినో = మంచి భక్తి వలననా ; యెట్లు - ఎట్లు = ఏ విధముగ; లబ్ద = పొందబడిన; పదుండౌనని - పదుండు = పదము, సన్నిధి కలవాడు; ఔన్ = అగును; అని = అని; బ్రహ్మ = బ్రహ్మ; రుద్ర = శివుడు; ముఖరుల్ = మొదలగు ముఖ్యులు; భావింతురెవ్వనినయ్యపవర్గాధిపుఁడాత్మ - భావింతురు = స్మరింతురు, విచారిస్తుంటారో; ఎవ్వనిన్ = ఎవరిని గురించి అయితే ; ఆ = ఆ యొక్క; అపవర్గన్ = మోక్షమునకు;

అధిపుడు = అధిపతియు; ఆత్మ = పరమాత్మ; మూర్తి = స్వరూపుడు; **సులభుండౌఁగాక** - సులభుండు = మంచిగ అందువాడు; ఔన్ = అగుట; కాక = కావలసినది; **నాకెప్పుడున్** - నాకు = నాకు; ఎప్పుడున్ = ఎల్లప్పుడును.

2-65-క.| **శ్రీపతియు** - శ్రీ = లక్ష్మీదేవికి; పతియున్ = భర్తయును; యజ్ఞ = యజ్ఞమునకు; **పతియుఁబ్రజా** - పతియున్ = రక్షకుడును; ప్రజా = ప్రజలకు; పతియున్ = కలుగజేయువాడును; **బుద్ధి** - బుద్ధి = బుద్ధికి; **పతియు** - పతియున్ = అధిదేవతయును; **జగదధిపతియున్** - జగత్ = జగత్తునకు; అధిపతియున్ = అధిపతియును; భూ = భూమికి (ద్వారకకు); **పతియు** - పతియున్ = రాజుయు; యాదవ = యాదవ కులముల; శ్రేణీపతియున్ = గణపతియును; **గతియునైన** - గతియు = (సర్వులకు) పరమపదమును; ఐనన్ = అయినట్టి; **నిపుణు** - నిపుణున్ = నేర్పరిని; భజింతున్ = కొలుస్తున్నాను.

2-66-మ.| అణువో = అత్యంత సూక్ష్మరూపుడా; కాక = లేక; కడున్ = అత్యధికమైన; మహా = గొప్ప; విభవుఁడో = వైభవము కలవాడా; **యచ్ఛిన్నుఁడో** - అచ్ఛిన్నుడో = విభజింపశక్యముకానవాడా; **ఛిన్నుఁడో** - ఛిన్నుడో = సమస్తమందు తన అంశ కలవాడా; గుణియో = సమస్త గుణములు తానైన వాడా; **నిర్గుణుఁడో** - నిర్గుణుడో = గుణ రహితుడా; **యటంచు** - అటంచున్ = అనుకొనుచు; **విబుధుల్** - విభుధుల్ = మహాజ్ఞానులు; **గుంఠీభవత్తత్త్వ** - కుంఠీభవత్ = మొక్కవోయిన, కుంటిదైన; తత్త్వ = తత్త్వమును, యథార్థ జ్ఞానమును; **మార్గణులై** - మార్గణులు = అన్వేషించువారలు; ఐ = అయ్యి; **యే** - ఏ = ఏ; **విభు** - విభున్ = ప్రభువు యొక్క; పాద = పాదములు అను; పద్మ = పద్మములను; **భజనోత్కర్షంబులందత్త్వ** - భజన = కొలుచు; ఉత్కర్షంబులన్ = విశిష్టతలచేత; తత్త్వ = యథార్థ జ్ఞానమును; **వీక్షణముంజేసెదరట్టి** - వీక్షణమున్ = చూచుటను; చేసెదరు = చేయుదురు; అట్టి = అటువంటి; **విష్ణుఁబరమున్** - విష్ణున్ = విష్ణుమూర్తిని; పరమున్ = అత్యున్నతుని; **సర్వాత్ము** - సర్వాత్మున్ = సర్వమునకు ఆత్మయైన వానిని; సేవించెదన్ = కొలిచెదను.

2-67-మ.| **జగదుత్పాదన** - జగత్ = జగత్తును, లోకములను; ఉత్పాదన = పుట్టించు; **బుద్ధి** - బుద్ధిన్ = సంకల్పము, నేర్పు; **బ్రహ్మకు** - బ్రహ్మ = బ్రహ్మ; కున్ = కి; మదిన్ = మనస్సులో; **సంధింపనూహించి** - సంధింపన్ = కలుగజేయుటను; ఊహించి = తలచి; **యే** - ఏ = ఏ; భగవంతుండు = భగవంతుడు, మహిమాన్వితుడు; **సరస్వతింబనుపనా** - సరస్వతిన్ = సరస్వతీదేవి {సరస్వతి - జ్ఞానమును ప్రసరించునది, జ్ఞానమైప్రవహించునది}; పనుపన్ = నియోగించగ; ఆ = ఆ; **పద్మాస్యదానవ్విభున్** - పద్మాస్య = పద్మము వంటి ముఖము కలామె ; తాన్ = తాను; ఆ = ఈ; విభున్ = ప్రభువును, బ్రహ్మను; **మగనింగా** - మగనిన్ = భర్తగ; కాన్ = అగునట్లు; నియమించి = చేసుకొని; **తద్భువన** - తత్ = ఆ యొక్క; భువన = లోకములకు; సామ్రాజ్య = రాజ్యాధికార; స్థితిన్ = పదవికలవానిగను; సృష్టి = సృష్టించుటయందు; **పారగుఁజేసెన్** - పారగున్ = నేర్పరిగను; చేసెన్ = చేసెను; మును = పూర్వము; **బ్రహ్మనట్టి** - బ్రహ్మన్ = బ్రహ్మను; అట్టి = అటువంటి; **గుణినారంభింతు** - గుణిన్ = గుణములు కలవానిని ; ఆరంభింతున్ = ప్రయత్నింతును; **సేవింపఁగన్** - సేవింపగన్ = కొలుచుటను.

2-68-సీ.| **పూర్ణుఁడయ్యును** - పూర్ణుఁడు = పూర్ణుడు, నిత్యసత్యసర్వవ్యాపి; అయ్యున్ = అయినప్పటికిని; **మహా** - మహాభూతపంచక = మహాభూతములైదింటిని {మహాభూతపంచకములు - భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశము}; **యోగమున** - యోగమునన్ = కలియకల వలన; **మేనులను** - మేనులు = శరీరములు, దేహములు; అను = అనబడు; **పురములు** - పురములున్ = నగరములు, వసనములు; సృజించి = సృజించి; **పురములలోనుండి** - పురములున్ = పురములు, వసించునవి; లోన్ = లోపల; ఉండి = ఉండి; పురుష = పురుషుడు, వాసుడు; **భావంబున** - భావంబునన్ = (అను) భావములో; **దీపించునెవ్వడు** - దీపించున్ = ప్రకాశించువాడు (వాసుదేవుడు); ఎవ్వడున్ = ఎవడో; **ధీరవృత్తిఁబంచభూతములను** - ధీర = ధీరుని, స్వతంత్ర; వృత్తిన్ = విధముగ; పంచ = ఐదు {పంచభూతములు - భూమి, నీరు, నిప్పు, గాలి, ఆకాశము}; భూతములనున్ = భూతములను; **పదునొకండింద్రయములఁబ్రకాశింపించి** - పదునొకండు = పదకొండు; ఇంద్రియములన్ = ఇంద్రియములను {పదకొండు యింద్రియములు - 5 జ్ఞానేంద్రియములు - కన్ను, ముక్కు, చెవి, నాలుక, చర్మము. 5 కర్మేంద్రియములు - పాయుము, ఉపస్తు, చేతులు, కాళ్ళు, నోరు మరియు మనస్సు }; ప్రకాశింపించి = ఉద్దీపించి; భూరి = మిక్కిలిగొప్పదైన; **మహిమ** - మహిమన్ = మహిమతో; **షోడశాత్మకుఁడన** - షోడశ = పదహారు కళలు/రకములు {షోడశాత్మక - 5 పంచభూతములు, 5 జ్ఞానంద్రియములు, 5 కర్మేంద్రియములు మరియు 1 మనస్సు మొత్తం 16}; ఆత్మకుఁడు = ఆత్మకలవాడు, స్వరూపుడు; అనన్ = అనబడుతూ; **శోభిల్లు** - శోభిల్లున్ = వెలుగొందునో; జీవత్వ = జీవితలక్షణముల; నృత్త = నృత్యనాటక; **వినోదంబు** - వినోదంబున్ = వినోదమును; **నెఱపుచుండునట్టి** - నెఱపుచున్ = నడుపుతూ; ఉండున్ = ఉండునో; అట్టి = అటువంటి;

2-68.1-తే.| **భగవంతుఁడవ్యయుండచ్యుతుండు** - భగవంతుఁడు = విష్ణువు {భగవంతుడు - మహిమాన్వితుడు}; అవ్యయుండు = విష్ణువు {అవ్యయుడు - వ్యయము లేనివాడు, తరుగుట లేనివాడు}; అచ్యుతుండు = విష్ణువు {అచ్యుతుడు - చ్యుతము లేనివాడు, పతనము / నాశము లేనివాడు }; **మానసోదిత** - మానసన్ = మనసునందు; ఉదితన్ = ఉదయించిన; **వాక్పుష్ప** - వాక్ = వాక్కులను, పలుకులను; పుష్ప = పువ్వుల; **మాలికలను** - మాలికలనున్ = మాలికలు; అను = అను; మంజు = ఇంపైన; నవ = తొమ్మిది {నవరసములు - శృంగారము, హాస్యము, కరుణము, వీరము, రౌద్రము, భయానకము, భీభత్సము. అద్భుతము, శాంతము}; రస = రసములు అను; మకరంద = తేనె యొక్క; **మహిమలుట్ట** - మహిమలున్ = గొప్పఅనుభూతులు; ఉట్టన్ = ఉట్టిపడగ; శిష్ట = మంచివారి; **హృద్భావ** - హృత్ = హృదయములందలి; భావ = భావముల, తలపుల; **లీలఁజేయుఁగాత** - లీలన్ = విలాసములు; చేయున్ = చేయు; కాత = కాక.

2-69-ఉ.| **మానధనుల్** - మాన = అభిమానము అను; ధనుల్ = ధనము కలవారు; మహాత్ములు = మహనీయులు; **సమాధి** - సమాధిన్ = ధ్యాన సమాధి స్థితి; నిరూఢులు = బాగాస్థిరపడినవారు; **యన్ముఖాంబుజ** - యత్ = ఏ; ముఖ = (విష్ణుని) ముఖము అను ; అంబుజ = పద్మము; ధ్యాన = ధ్యానించుట అనే; మరంద = తేనెను; **పానముననాత్మ** - పానమునన్ = తాగుట వలన; ఆత్మన్ = మనసులలో; **భయంబులఁబాసి** - భయంబులన్ = (సమస్త) భయములను; పాసి = తొలగిపోయి; **ముక్తులై** - ముక్తులు = ముక్తి పొందినవారలు ; ఐ = అయ్యి; **లూనతనొందరట్టి** - లూనతన్ = ఛేదింపబడుటను, వికలత్వమును; ఒందరో = పొందరో; అట్టి = అటువంటి; ముని = మునుల; లోక = సమస్త

సమూహమునకు; శిఖా = తల; **మణికిన్** - మణి = మానికమైనవాని; కిన్ = కిని; **విశంకటాజ్ఞాన** - విశంకట = అధికమైన, విరివియగు; అజ్ఞాన = అజ్ఞానము అను; **తమో** - తమస్ = తమస్సునకు, చిక్కటిచీకటికి; **నభో** - నభస్ = ఆకశపు; **మణికి** - మణి = మణి - సూర్యుడు; కిన్ = కి; సాధు = సాధు, మంచి; **జనాగ్రణికేను** - జన = జనులలో; అగ్రణి = పెద్దవాడు; కిన్ = కి; ఏను = నేను; మ్రొక్కె దన్ = నమస్కరించెదను.

2-70-వ.| అని = అనుచు; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; హరి = విష్ణువునకు; గురు = గురువునకు; **వందనంబుసేసి** - వందనంబున్ = నమస్కారములు; సేసి = చేసి; శుక = శుకుడు అను; **యోగీంద్రుండు** - యోగి = యోగులలో; ఇంద్రుడున్ = శ్రేష్టుడు; **రాజేంద్రునకిట్లనియె** - రాజు = రాజులలో; ఇంద్రున్ = శ్రేష్టుని, పరీక్షితు; కిన్ = కి; ఇట్లు = ఈ విధమునకు; అనియెన్ = పలికెను.

2-71-మ.| **అవిరోధంబున** - అవిరోధంబునన్ = అడ్డదిడ్డములుకానట్టి, స్పష్టమైనట్టి; **నీవు** - నీవున్ = నీవు; **నన్నడుగునీ** - నన్నున్ = నన్ను; అడుగున్ = అడుగుతున్న; ఈ = ఈ; **యర్థంబు** - అర్థంబున్ = వివరణను; మున్ = పూర్వము; బ్రహ్మ = బ్రహ్మ; **మాధవుచేతన్** - మాధవున్ = విష్ణువుని {మాధవుడు - మధు అను రాక్షసుని జయించినవాడు}; చేతన్ = నుండి; విని = విని, తెలుసుకొని; **నారదుండడిగినందథ్యంబుగాఁజెప్పె** - నారదుండు = నారదుడు; అడిగినన్ = అడుగగా; తథ్యంబుగాన్ = నిశ్చయముగా, యథాతథంగ; చెప్పెన్ = చెప్పెను; మానవ = మానవుల; **లోకేశ్వర** - లోక = సమూహములకు; ఈశ్వర = ప్రభువ - పరీక్షిన్మహారాజా; నారదుండు = నారదుడు; వెనుకన్ = ఆ వెనుకను; **నాకుంబ్రసాదించె** - నాకున్ = నాకు; ప్రసాదించెన్ = దయతో ఇచ్చెను; **సంశ్రవణీయంబు** - సంశ్రవణీయంబున్ = చక్కగ వినదగినదియు; **మహాద్భుతంబు** - మహా = గొప్ప; అద్భుతంబున్ = అద్భుతంబున్; వినుమా = వినుము; సందేహ = సందేహములు; **విచ్ఛేదివై** - విచ్ఛేదివి = నివృతమైనవాడవు; ఐ = అయ్యి.

2-72-వ.| నారదుండు = నారదుడు; **బ్రహ్మకిట్లనియె** - బ్రహ్మ = బ్రహ్మ; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-73-మ.| **చతురాస్యుండవు** - చతుర = నాలుగు; అస్యుండవున్ = ముఖములు కలవాడవును; **వేల్పుపెద్దవు** - వేల్పున్ = దేవతలకి; పెద్దవున్ = పెద్దవాడవును; **జగత్సర్గానుసంధాయివీ** - జగత్ = జగత్తును, లోకములను; సర్గన్ = సృష్టించటను; అనుసంధాయివి = కూర్చువాడవు, చేయువాడవు; ఈ = ఈ; శ్రుతి = వినబడినవి, వేద; **సంఘాతము** - సంఘాతమున్ = మొత్తమంతయు; నీ = నీ యొక్క; **ముఖాంబుజములన్** - ముఖా = ముఖములు అను ; అంబుజములన్ = పద్మములమదు; **శోభిల్లు** - శోభిల్లున్ = విలసిల్లును; **శబ్దార్థ** - శబ్ద = శబ్దములు; అర్థ = అర్థములు; **సంయుతమై** - సంయుతము = చక్కగా కూర్చబడిన ; ఐ = అయ్యి; **సర్వము** - సర్వమున్ = సమస్తమును; **నీకరామలకమై** - నీకున్ = నీకు; కరామలకము = చేతఉసిరికవలె, చక్కగతెలియునది; ఐ = అయ్యి; **యుండుంగదా** - ఉండున్ = ఉండును; కదా = కదా; భారతీ = భారతీ; సతి = దేవి; **యిల్లాలఁట** - ఇల్లాలు = భార్య; అఁట = అట; **నీకునో** -

నీకున్ = నీకు; ఓ = ఓ; జనక = తండ్రీ; నా = నాయొక్క; **సందేహముంబాపవే** - సందేహమున్ = సందేహమును, అనుమానమును; పాపవే = పోగొట్టవా.

2-74-శా.| **ప్రారంభాది** - ప్రారంభన్ = ప్రారంభించుట; ఆదిన్ = మొదలగు; **వివేకమెవ్వఁడొసగుంబ్రారంభ** - వివేకమున్ = జ్ఞానమును; ఎవ్వఁడు = ఎవడు; ఒసగున్ = ఇచ్చును; ప్రారంభన్ = ప్రారంభించుటకు వలసిన; **సంపత్తికాధారంబెయ్యది** - సంపత్తిన్ = ఐశ్వర్యమున; కిన్ = కు; ఆధారంబున్ = ఆధారమైనది; ఎయ్యదిన్ = ఏది; **యేమి** - ఏమి = ఏది; హేతువు = కారణము; **యదర్థంబే** - యత్ = ఏది; అర్థంబున్ = అర్థము; ఏ = ఏది; **స్వరూపంబు** - స్వరూపంబున్ = స్వరూపము; **సంసారానుక్రమమూర్ణనాభి** - సంసార = సంసారము యొక్క, ప్రపంచ; అనుక్రమము = సృష్టిక్రమము, ప్రవాహమును; ఊర్ణనాభి = సాలెపురుగు; పగిదిన్ = వలె; **సాగింతువెల్లప్పుడుంభారంబెన్నఁడు** - సాగింతువు = నడిపెదవు; ఎల్లపుడున్ = సర్వవేళలందు; భారంబున్ = బరువు (అనుకొనుట); ఎన్నడున్ = ఎప్పుడును; లేదు = లేదు; నీ = నీ; **మనువు** - మనువు = మనుగడ; దుష్ప్రాపంబు = పొందుటకు కష్టమైనది; **వాణీశ్వరా** - వాణి = సరస్వతీ దేవికి; ఈశ్వరా = పతీ - బ్రహ్మదేవా.

2-75-శా.| **నాకుంజూడఁగ** - నాకున్ = నాకు; చూడఁగన్ = చూస్తే; **నీవు** - నీవున్ = నీవే; **రాజవనుచున్నాఁడన్** - రాజవు = ప్రభువవు; అనుచున్ = అనుకొనుచు; ఉన్నాడను = ఉన్నాను; **యథార్థ** - యదార్థ = నిజమునకు; స్థితిన్ = ఉన్నస్థితిలో; **నీకంటెన్** - నీకున్ = నీకు; కంటెన్ = కంటె; **ఘనుఁడొక్క** - ఘనుఁడున్ = గొప్పవాడు; ఒక్క = ఇంకొక; రాజు = ప్రభువు; **గలఁడో** - కలడో = ఉన్నాడా; **నీవంతకున్** - నీవున్ = నీవే; అంత = సమస్తమును; కున్ = కు; రాజవో = ప్రభువువా; **నీకే** - నీకున్ = నీకు; ఏ = ఏ; **లాభము** - లాభమున్ = ప్రయోజనము; రాఁదలచి = కావాలని; జగముల్ = లోకములు; **నిర్మించెదీ** - నిర్మించెదు = సృష్టించెదవు; ఈ = ఈ; **చేతనానీకంబెందు** - చేతనా = చేతనకలవి, జీవులు; అనీకంబున్ = సమూహమును; ఎందున్ = ఎందునుండి; **జనించునుండునడఁగున్** - జనించున్ = పుట్టును; ఉండును = స్థితిలోనుండు, నడచును; అడఁగున్ = లయము అగును; **నిక్కంబు** - నిక్కంబున్ = నిజమును; భాషింపుమా = చెప్పుము.

2-76-మ.| **సదసత్సంగతి** - సత్ = సత్తు, చైతన్యము, సత్యము; అసత్ = అసత్తు, జడము, అసత్యము; సంగతిన్ = కలయికచే ఏర్పడినది; నామ = పేర్లు; రూప = రూపములు; గుణ = గుణములు గా; **దృశ్యంబైన** - దృశ్యంబున్ = చూడబడునది; ఐన = అయినట్టి; **విశ్వంబు** - విశ్వంబున్ = విశ్వము, జగత్తు; నీ = నీ యొక్క; **హృదధీనంబుగదా** - హృద = హృదయమునకు; అధీనంబు = ఆధారపడినదే; కదా = కదా; ఘనుల్ = గొప్పవారు; సములు = సమానమైనవారును; **నీకెవ్వారలున్** - నీకున్ = నీకంటెను; ఎవ్వారలున్ = ఎవరు కూడ; లేరు = లేరు; నీ = నీ యొక్క; **పదమత్యున్నతమిట్టి** - పదము = పదవి, స్థితి; అతి = మిక్కిలి; ఉన్నతము = ఉన్నతమైనది, గొప్పది; ఇట్టి = ఇటువంటి; నీవు = నీవు; **తపముంబ్రావీణ్య** - తపమున్ = తపస్సును, ధ్యానమును; ప్రావీణ్య = నేర్పరితనము; **యుక్తుండవై** - ఉక్తుండవు = కలిగినవాడవు; ఐ = అయ్యి; **మదినే** - మదిన్ = మనసులో; ఏ = ఏ; **యీశ్వరుఁగోరి** - ఈశ్వరున్ = ఈశ్వరుని; కోరి = కొరకు; చేసితివి = చేసేవు; **తన్మార్గంబు** - తత్ = ఆ; మార్గంబున్ = విధానమును; సూచింపవే = తెలియజేయుము.

2-77-శా.| అంభోజాసన - అంభోజ = పద్మము; ఆసన = ఆసనముగకలవాడా - బ్రహ్మ; నీకునీశుఁడు గలండంటేనిఁ దత్పక్షమం దంభోజాతభవాండమే - నీకున్ = నీకుకూడ; ఈశుండున్ = ప్రభువు; కలండున్ = ఉన్నాడు; అంటేని = అంటే; తత్ = ఆ; పక్షమందున్ = లాగునైతే; అంభః = నీటిలో; జాత = పుట్టిన దానిలో (పద్మములో); భవ = పుట్టినవాడు (బ్రహ్మ); అండము = అండము (బ్రహ్మాండము); ఏ = ఏ; విభుని = ప్రభువు; లీలాపాంగ - లీలా = విలాసమైన; అపాంగ = కటాక్షము; సంయుక్తిచే - సంయుక్తి = తోకూడుట, కలుగుట; చేన్ = చేత; సంభూతంబగు - సంభూతంబున్ = పుట్టినది (భూతకాలము ఉన్నది); అగున్ = అగును; వర్తమానమగు - వర్తమానము = నడుస్తు ఉన్నది (ఇప్పుడు ఉన్నది); అగున్ = అగును; సంఛన్నంబగుందద్విభున్ - సంఛన్నంబున్ = లయమైనది (మాయము); అగున్ = అగును; తత్ = ఆ; విభున్ = ప్రభువును; సంభాషింపఁగ - సంభాషింపగన్ = గురించి చెప్పుట ; వచ్చునేఁదలఁపనే - వచ్చునేన్ = వీలగునా, సాధ్యమేనా; తలపన్ = ఊహించుటకు; ఏ = ఏ; చందంబువాఁడాకృతిన్ - చందంబున్ = విధమైన; వాఁడు = వాఁడు; ఆకృతిన్ = ఆకారములో.

2-78-క.| తోయజసంభవ - తోయన్ = నీటిలో; జ = పుట్టినదానిలో (పద్మమున); సంభవ = పుట్టినవాడ (బ్రహ్మ); నాకీ - నాకున్ = నాకు; ఈ = ఈ; తోయము - తోయమున్ = వృత్తాంతమును; వివరింపు = వివరముగ చెప్పు; చాలఁదోఁచిన - చాలన్ = సరిపడ; తోచినన్ = గోచరించినచో, తెలిసినచో; నేనా - నేన్ = నేను; నా = నా యొక్క; తోయము = తోటి, వంటి; వారికిన్యుల - వారన్ = వారల; కిన్ = కి; అన్యుల = ఇతరుల; తోయములంజెందకుండ - తోయములన్ = పద్ధతులలో, మార్గములో; చెందక = పడకుండగ; ఉండన్ = ఉండునట్లు; ధ్రువమెఱిఁగింతున్ - ధ్రువమున్ = నిశ్చయమైనదిగ; ఎఱిఁగింతున్ = తెలియజేయుదును.

2-79-వ.| దేవా = (బ్రహ్మ) దేవా ; భూత = జరిగిపోయినది, పూర్వము; భవిష్యద్వర్తమానంబులగు - భవిష్యత్ = జరగబోవు, పరము; వర్తమానంబున్ = జరుగుచున్నది, ప్రస్తుతము; అగు = అయినవి (అన్ని); వ్యవహారంబులకు - వ్యవహారంబులున్ = వృత్తాంతములు, విషయములు; కున్ = కు; నీవ = నీవే; వల్లభుండవు = ప్రభువువి; నీ = నీవు; యెఱుంగని - ఎఱుంగని = తెలియని; యర్థంబొండెద్దియు - అర్థంబున్ = విషయము; ఒండు = ఒకటైన; ఎద్దియున్ = ఏదీ; లేదు = లేదు; విశ్వ = విశ్వముయొక్క; ప్రకారంబు - ప్రకారంబున్ = విధమును; వినిపింపుమనిన - వినిపింపుము = చెప్పుము; అనిన్ = అనగ; విని = విని; వికసిత = వికసించిన; ముఖుండై - ముఖుండున్ = ముఖముకలవాడు; ఐ = అయ్యి; విరించి = బ్రహ్మ, {విరించి - వివరముగ రచించువాడు}; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-80-క.| రారా = పుట్టలేదా; బుధులు - బుధులున్ = బుధులు (ఎంత మందో); విరక్తులుగారా - విరక్తులున్ = వైరాగ్యము కలవారు (ఎందరో); కారా = కాలేదా; యీ - ఈ = ఈ; రీతినడుగఁగ - రీతిన్ = విధముగ; అడుగఁగన్ = అడుగు; నేరరు = నేర్పరుకారు (ఎవరును); విస్మరావహము - విస్మరన్ = విస్మయమును; ఆవహము = కలిగించునది; భవన్మతమౌరా - భవత్ = నీ యొక్క; మతము = పద్ధతి; ఔరా = ఔరా; నా = నా; విభుని - విభునిన్ = ప్రభువు యొక్క; మర్మమడిగితి - మర్మము = రహస్యములు, తెలియు కిటుకు; అడిగితివి = అడిగినావు; వత్సా = పుత్రా.

2-81-శా.| నానా = వివిధములైన; స్థావర = కదలని ప్రాణులు; జంగమ = కదుల ప్రాణులు; ప్రకరముల్ = రకాలను; నా = నా; **యంత** - అంతన్ = అంతట (నేనే); **నిర్మింప** - నిర్మింపన్ = తయారుచేయుటకు; **విజ్ఞానంబేమియు** - విజ్ఞానంబున్ = నైపుణ్యము; ఏమియున్ = ఏమాత్రమును; **లేక** - లేకన్ = లేక పోవుటచే; **తొట్రుపడనిచ్చన్** - తొట్రుపడన్ = తడబాటు పడగ; ఇచ్చన్ = తన ఇష్టప్రకారము; **నాకు** - నాకున్ = నాకు; **సర్వానుసంధానారంభ** - సర్వ = సమస్తమైన; అనుసంధాన = జతపరచే; ఆరంభ = ప్రయత్నము యొక్క; **విచక్షణత్వము** - విచక్షణత్వమున్ = విపేకమును, నేర్పరితనమును; **మహోదారంబుగానిచ్చె** - మహా = గొప్ప; ఉదారంబుగాన్ = దయతో; ఇచ్చెన్ = ఇచ్చెను; **మున్నేనా** - మున్ను = పూర్వము; నేన్ = నేను; ఆ = ఆ; **యీశ్వరునాజ్ఞఁగాక** - ఈశ్వరున్ = ప్రభువు యొక్క; ఆజ్ఞన్ = ఆనతిని; కాక = కాకుండగ; జగముల్ = లోకములను; **నిర్మింప** - నిర్మింపన్ = నిర్మించుటకు; శక్తుండనే = శక్తికలవాడనా ఏమిటి.

2-82-మ.| అనఘా = పాపవిరహితుడా; **విశ్వమునెల్ల** - విశ్వమున్ = విశ్వమును, జగత్తును; ఎల్లన్ = అంతటను; **దీప్తముగఁజేయన్** - దీప్తముగన్ = ప్రకాశము అగునట్లు ; చేయగన్ = చేయుటకు; **నే** - నేన్ = నేను; సమర్థుండనే = సామర్థ్యముకలవాడనా ఏమిటి; **యిన** - ఇనన్ = సూర్యుడు; **చంద్రానల** - చంద్రన్ = చంద్రుడు; అనలన్ = అగ్ని; **తారకా** - తారకన్ = తారలు, నక్షత్రములు; **గ్రహగణంబే** - గ్రహగణంబున్ = గ్రహముల గుంపులని; ఏ = ఏ; **రీతినా** - రీతిన్ = విధమో; ఆ = ఆ; **రీతినెవ్వని** - రీతిన్ = విధముగ; ఎవ్వని = ఎవని వలన మాత్రమే; **దీప్తింబ్రతిదీప్తమయ్యె** - దీప్తిన్ = వెలుగ వలన, ప్రకాశము వలన ; ప్రతిదీప్తము = ప్రతిబింబించునవి; అయ్యెన్ = అయినవో; భువన = లోకములు; **వ్రాతంబుదద్దీప్తిచేననుదీప్తంబగునట్టి** - వ్రాతంబున్ = సమూహములును; తత్ = అతని; దీప్తి = ప్రకాశము, వెలుగు; చేన్ = చేత; అనుదీప్తంబున్ = ప్రతిఫలించునవి; అగున్ = అగునో; అట్టి = అటువంటి; **యీశ్వరునకేనశ్రాంతమున్** - ఈశ్వరున్ = భగవంతుని, విష్ణుని; కిన్ = కి; ఏన్ = నేను; అశ్రాంతమున్ = అవిరామముగ, నిరంతరముగ; మ్రొక్కె దన్ = కొలచెదను.

2-83-మ.| **వినుమీ** - వినుము = ఆలోకించుము; ఈ = ఈ; **యీశ్వరు** - ఈశ్వరున్ = భగవంతుని, విష్ణుని; **దృష్టి** - దృష్టిన్ = దృష్టి యొక్క; **మార్గముననావేశింప** - మార్గమునన్ = దారిలో; ఆవేశింపన్ = ఆవేశించుటకు, చొచ్చుటకు; శంకించి = శంకించి, సందేహించి; **సిగ్గునఁ** - సిగ్గునన్ = సిగ్గుతో; **సంకోచమునొందు** - సంకోచము = కుంచించుకొనిపోవుటను; ఒందున్ = పొందునట్టి; **మాయవలనంగుంఠీభవత్ప్రజ్ఞచే** - మాయ = మాయ; వలనన్ = మూలమున; కుంఠీభవత్ = కుంటుపడిన, మొక్కవోయిన; ప్రజ్ఞ = తెలివి; చేన్ = చేత; **నను** - ననున్ = నన్ను; **లోకేశ్వరుఁడంచు** - లోక = లోకములకు; ఈశ్వరుఁడు = అధికారి, ప్రభువు; అంచున్ = అనుచు; మ్రొక్కు = నమస్కరించు; మతి = తెలివి; హీన = తక్కువవారి; **వ్రాతముంజూచి** - వ్రాతమున్ = సమూహమును; చూచి = చూసి; **నేననిశంబున్** - నేన్ = నేను; అనిశంబున్ = ఎల్లప్పుడును; నగి = నవ్వుకొని; **ధిక్కరింతు** - ధిక్కరింతున్ = వ్యతిరేకిస్తాను, తిరస్కరిస్తాను; హరి = హరి యొక్క, విష్ణువు యొక్క; మాయా = మాయ వలన; **కృతమంచున్** - కృతము = జరుగుతున్నది; అంచున్ = అనుకొనుచు; సుతా = పుత్రుడా.

2-84-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **దేహంబునకు** - దేహంబున్ = శరీరము; కున్ = కి; **ద్రవ్యంబులైన** - ద్రవ్యంబులున్ = మూలపదార్థములు, ఖనిజములు {నవద్రవ్యములు - పృథివి, అప్పు (నీరు), తేజము, వాయువు, ఆకాశము,

కాలము, దిక్కు (ప్రదేశము) , ఆత్మ, మనస్సు}; ఐన = అయినట్టి; మహాభూతంబులును = మహాభూతములును {మహాభూతములు - భూమి, నీరు, గాలి, నిప్పు, ఆకాశము, మనస్సు}; జన్మ = జన్మలకు; నిమిత్తంబులైన - నిమిత్తంబులున్ = కారణభూతములు; ఐన = అయినట్టి; కర్మంబులునుగర్మ - కర్మంబులునున్ = కర్మలును; కర్మ = కర్మలకు; క్షోభకంబైన - క్షోభకంబు = ప్రవృత్తికారణము; ఐనన్ = అయినట్టి; కాలంబునుగాల - కాలంబునున్ = కాలమును; కాల = కాలానుగుణ; పరిణామ - పరిమాణ = మార్పులకు; హేతువైన - హేతువు = కారణభూతములు; ఐనన్ = అయినట్టి; స్వభావంబును - స్వభావంబునున్ = స్వభావములును; భోక్త = అనుభవించువాడు; యైన - ఐనన్ = అయినట్టి; జీవుండును - జీవుండునున్ = జీవుడును; వాసుదేవుండ = వాసుదేవుడే, భగవంతుడే {వాసుదేవుడు - సర్వాత్మల వసించు దేవుడు}; కానెఱుంగుము - కాన్ = అగును అని ; ఎఱుంగుము = తెలియుము; వాసుదేవ = వాసుదేవునికి, భగవంతునికి; వ్యతిరిక్తంబు - వ్యతిరిక్తము = కానిది; లేదు = లేదు; సిద్ధంబు - సిద్ధంబున్ = నిశ్చయముగా; నారాయణ = భగవంతుని {నారాయణ - నీటనుండువాడు}; నియమ్యంబులు - నియమ్యంబులున్ = అనుచరములు; లోకంబులు - లోకంబులున్ = లోకములు; దేవతలు = దేవతలు; నారాయణ = భగవంతుడు; శరీర = దేహము నుండి; సంభూతులు = పుట్టినవారు {సంభూతులు - సంభవించినవారు, భూతకాలము కలవారు }; వేద = వేదములు; యాగ = యజ్ఞములు; తపోయోగ - తపస్ = తపస్సు; యోగ = యోగమార్గములు; విజ్ఞానంబులు = విజ్ఞానములు; నారాయణ = భగవంతుని; పరంబులు = చెందునవి, ఉద్దేశించినవి; జ్ఞాన = జ్ఞనము వలన; సాధ్యంబగు - సాధ్యంబున్ = సాధ్యము; అగున్ = అయ్యే; ఫలంబు - ఫలంబున్ = ఫలితము; నారాయణునధీనంబు - నారాయణున్ = భగవంతుని; ఆధీనంబున్ = ఆధీనమున ఉండును; కూటస్థుండును - కూటస్థుండునున్ = నిర్వికారుడు {కూస్థుడు - కూటస్థుడై ఉండి వికారముల కతీతముగ ఉండువాడు - నిర్వికారుడు}; సర్వాత్మకుండును - సర్వాత్మకుండునున్ = సర్వాంతర్యామి {సర్వాత్మకుడు - సమస్తమునందు ఆత్మగ ఉండువాడు - సర్వాంతర్యామి}; సర్వద్రష్టయునయిన - సర్వద్రష్టయున్ = సర్వదర్శనుడును {సర్వద్రష్ట - సర్వమును సరిగ చూచువాడు}; అయిన = అయిన; యీశ్వరుని - ఈశ్వరునిన్ = భగవంతుని; కటాక్ష = దయాదృష్టి; విశేషంబున - విశేషంబునన్ = గొప్పతనమువలన; సృజియింపంబడి - సృజియింపంబడి = సృష్టిచేయబడి; ప్రేరితుండనై - ప్రేరితుండను = ప్రేరణ పొందినవాడను; ఐ = అయ్యి; సృజ్యంబైన - సృజ్యంబున్ = సృష్టింపబడవలసినవి; ఐన = అయినట్టి; ప్రపంచంబు - ప్రపంచంబున్ = విశ్వమతటిని; సృజించుచుండుదు - సృజించుచున్ = సృష్టిస్తూ; ఉండుదున్ = ఉంటాను; నిర్గుణుండైన - నిర్గుణుండు = గుణములులేనివాడు, గుణాతీతుడు; ఐన = అయినట్టి; యీశ్వరునివలన - ఈశ్వరుని = భగవంతుని; వలనన్ = వలననే; రజస్సత్త్వతమోగుణంబులు - రజస్ = రజస్సు; సత్త్వ = సత్వ; తమస్ = తమస్సు; గుణంబులున్ = గుణములును; ప్రభూతంబులై - ప్రభూతంబులున్ = పుట్టిపెరుగునవి; ఐ = అయ్యి; యుత్పత్తి - ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; లయంబులకుంబాలుపడి - లయంబులున్ = లయములకు; పాలుపడి = పాల్పడి, పూనుకొని; కార్య = కార్యభావము; కారణ = కారణభావము; కర్తృత్వ = కర్తుత్వభావము; భావంబులందు - భావంబులున్ = అను భావములు; అందున్ = లోపల; ద్రవ్యంబులైన - ద్రవ్యంబులు = మూలపదార్థములు; ఐన = అయినట్టి; మహాభూతంబులును = పృథివ్యాది మహాభూతములును {మహాభూతములు - పంచభూతములు, మనస్సు}; జ్ఞాన = జ్ఞానము యొక్క; మూర్తులయిన - మూర్తులు = స్వరూపములు; అయిన = అయినట్టి; దేవతలునుగ్రియా - దేవతలును = దేవతలును;

క్రియా = క్రియ యొక్క; రూపంబులయిన - రూపంబులు = రూపములు; అయిన = అయినట్టి; యింద్రియంబులునునాశ్రయంబులుగా - ఇంద్రియంబులునున్ = ఇంద్రియములును; ఆశ్రయంబులు = ఆశ్రయించునవి; కాన్ = వలె; నిత్య = నిత్యమైన, ఎల్లప్పుడును; ముక్తుండయ్యును - ముక్తుండు = ముక్తుడు, నిర్బంధనుడు; అయ్యును = అయినప్పటికిని; మాయా = మాయతో; సమన్వితుండైన - సమన్వితుండు = కూడిఉండువాడు; ఐన = అయిన; జీవుని - జీవునిన్ = జీవుడుని; బంధించు - బంధించున్ = బంధిస్తాయి; జీవునకునావరణంబులయి - జీవున్ = జీవున; కున్ = కి; ఆవరణంబులు = ఆవరణలు, పొరలు; అయి = అయ్యి, కమ్మి; యుపాధిభూతంబులయిన - ఉపాధిభూతంబులున్ = ఆధారమైనవి, కారణమైనవి; అయిన = అయినట్టి; మూఁడు = మూడు; లింగంబులుసేసి - లింగంబులున్ = శరీరములు, రూపాలు {త్రిలింగములు - స్థూల సూక్ష్మ కారణ అను మూడు శరీరములు, త్రిగుణములు పంచభూతములు ఇంద్రియాదులు}; సేసి = వలన; పరులకు - పరులకున్ = ఇతరులకు; లక్షితంబుగాక - లక్షితంబులు = అందునవి, గోచరించునవి; కాక = కాకుండగ; తనకు - తనకున్ = తనకు (మాత్రము) ; లక్షితంబైన - లక్షితంబున్ = గోచరించునవి; ఐన = అయినట్టి; తత్వంబుగల - తత్త్వంబున్ = తత్వము, లక్షణము; కల = కలిగిన; యీశ్వరుండివ్విధంబునగ్రీడించుచుండు - ఈశ్వరుండు = భగవంతుడు; ఈ = ఈ; విధంబునన్ = విధముగ; క్రీడించుచున్ = క్రీడించుచు, వినోదిస్తూ; ఉండున్ = ఉండును.

2-85-క.| ఆ = ఆ; యీశుఁడనంతుఁడు - ఈశుఁడు = భగవంతుడు; అనంతుఁడు = అంతములేనివాడు; హరి = పాపములను హరించువాడు; నాయకుఁడీ - నాయకుఁడు = నియామకుడు, ప్రభువు; ఈ = ఈ; భువనములకు - భువనముల = లోకముల; కున్ = కి; నాకున్ = నాకును; నీకున్ = నీకును; మాయకుఁబ్రాణి - మాయ = మాయ; కున్ = కిని; ప్రాణి = ప్రాణుల; వ్రాతముకీ - వ్రాతమున్ = సమూహముల; కిన్ = కిని; ఈ = ఈ, ఇక్కడ; యెడలన్ - ఎడలన్ = తావులలో, ఎక్కడకూడ; లేదు = లేదు; యీశ్వరేతరము - ఈశ్వరన్ = భగవంతునికి; ఇతరమున్ = అన్యమైనది, వేరైనది; సుతా = పుత్రుడా.

2-86-వ.| వినుము = వినుము; మాయా = మాయకు; విభుండైన - విభుండు = ప్రభువు; ఐన = అయినట్టి; యీశ్వరుండుదన - ఈశ్వరుండున్ = ప్రభువు, భగవంతుడు; తన = తనయొక్క; మాయంజేసి - మాయన్ = మాయ యొక్క; చేసి = కారణము వలన; దైవ = దైవత్వముతో; యోగంబునంబ్రాప్తంబులయిన - యోగంబునన్ = యోగించుటవలన, కలిసివచ్చుటచే; ప్రాప్తంబులు = పొందబడినవి; అయిన = అయినట్టి; కాల = కాలము; జీవా - జీవ = జీవము, జీవుడు; దృష్ట - అదృష్ట = కనిపించని, గమనించ వీలుకానిది; స్వభావంబులు - స్వభావంబులున్ = స్వభావములు, సేనసేభావములు,; వివిధంబులుసేయ - వివిధంబులున్ = అనేక విధములైనవి ; సేయన్ = చేయవలెనని; నిశ్చయించి = నిశ్చయించుకొని, సంకల్పించి; కైకొనియెనీశ్వరాధిష్ఠితంబైన - కైకొనియెన్ = చేపట్టెను; ఈశ్వరున్ = భగవంతుని; అధిష్టితంబున్ = అధీనముల ఉన్నవి, ఆశ్రయించినవి; ఐన = అయినట్టి; మహత్తత్త్వంబువలననగు - మహత్తత్త్వంబున్ = మహత్తత్త్వము; వలనన్ = చేత; అగు = అయ్యే; కాలంబున - కాలంబునన్ = కాలమువలన; గుణ = (త్రి) గుణములు ; వ్యతికరంబును = పరస్పరసమ్మేళనమును; స్వభావంబునబరిణామంబును - స్వభావంబునన్ = స్వభావమువలన; పరిణామంబునున్ = మార్పులును;

**జీవాదృష్టభూతంబయిన** - జీవ = జీవుని; అదృష్ట = కనబడని; భూతంబునన్ = లక్షణము; అయిన = అయిన; **కర్మంబున** - కర్మంబునన్ = కర్మవలన; **జన్మంబుననయ్యె** - జన్మంబునున్ = జన్మమము, సృష్టి; అయ్యెన్ = కలిగెను; **రజస్సత్త్వంబులచేనుపబృంహితంబై** - రజస్ = రజస్సు; సత్త్వంబులన్ = సత్వములు; చేన్ = వలన; ఉపబృంహితంబున్ = పెంపొందబడినది, సంవృద్ధితము; ఐ = అయ్యి; **వికారంబునొందిన** - వికారంబున్ = మార్పులు; ఒందిన = పొందిన, చెందిన; **మహత్తత్త్వంబువలనందమఃప్రధానంబై** - మహత్తత్త్వంబున్ = మహత్తత్త్వము; వలనన్ = వలన; తమస్ = తమస్సు; ప్రధానంబు = ప్రధానమైనది, ముఖ్యమైనది; ఐ = అయ్యి; ద్రవ్య = ద్రవ్యము యొక్క, పృథువ్యాదుల {నవద్రవ్యములు - పృథువ్యాదులు - పృథ్వి , అప్పు, తేజము, వాయువు, ఆకాశము, కాలము, దిక్కు, ఆత్మ, మనస్సు}; జ్ఞాన = జ్ఞానము కలది; **క్రియాత్మకంబగునహంకారంబుగలిగెనదియు** - క్రియా = క్రియ; ఆత్మకంబున్ = లక్షణము కలది; అగు = అయిన; అహంకారంబున్ = అహంకారమును; కలిగెన్ = కలిగినది; అదియున్ = అదికూడ; **రూపాంతరంబులొందుచు** - రూపాంతరంబున్ = మార్పులు; ఒందుచున్ = పొందుచూ, చెందుతూ; ద్రవ్య = ద్రవ్యరూప; శక్తి = శక్తి; **యైన** - ఐన = అయిన; **తామసంబునుగ్రియా** - తామసంబునున్ = తమోగుణమును, తమస్సును; క్రియా = క్రియ యొక్క, కర్మల; శక్తి = శక్తి; **యైన** - ఐన = అయిన; **రాజసంబును** - రాజసంబునున్ = రజోగుణము, రాజసము; జ్ఞాన = జ్ఞానము యొక్క; శక్తి = శక్తి; **యైన** - ఐన = అయిన; **సాత్వికంబుననన** - సాత్వికంబునున్ = సత్త్వ గుణము , సాత్త్వికము; అనన్ = అను; మూఁడు = మూడు; **విధంబులయ్యెనందు** - విధంబులున్ = రకములు; అయ్యెన్ = కలిగినవి; అందున్ = అందులో, వానిలో; **భూతాది** - భూత = భూతములకు (పంచ) ; ఆది = మొదలు; **యైన** - ఐన = అయినట్టి; **తామసాహంకారంబువలననభంబు** - తామస = తామసముయొక్క , తమస్సుకూడిన; అహంకారంబున్ = అహంకారము; వలనన్ = వలన; అభంబున్ = ఆకాశము; **కలిగెనభంబునకు** - కలిగెన్ = సంభవించెను; అభంబున్ = ఆకాశము; కున్ = కి; సూక్ష్మ = సూక్ష్మ; రూపంబు = రూపమైన; ద్రష్టృ = ద్రష్ట ఐన ఆత్మ; **దృశ్యములకు** - దృశ్యములున్ = చూడబడునవాని; కున్ = కిని; **బోధకంబైన** - బోధకంబు = తెలియునది; ఐన = అయిన; **శబ్దంబు** - శబ్దంబున్ = శబ్దము; **గుణంబగునభంబువలన** - గుణంబు = గుణము; అగున్ = అగును; అభంబున్ = ఆకాశము; వలనన్ = వలన; **వాయువుగలిగె** - వాయువు = వాయువు, గాలి; కలిగెన్ = పుట్టినది; **వాయువునకుంబరాన్వయంబున** - వాయువునకున్ = వాయువునకు, గాలికి; పర = బయటకు; అన్వయంబున్ = వ్యక్తములై; **శబ్దంబు** - శబ్దంబున్ = శబ్దము; **స్పర్శంబునను** - స్పర్శంబున్ = స్పర్శయును; అను = అనే; రెండు = రెండు; **గుణంబులుగలిగి** - గుణంబులు = గుణములు; కలిగి = కలిగినదై; **యుండునది** - ఉండున్ = ఉండును; అది = అది; **దేహంబులందుండుటంజేసి** - దేహంబులు = శరీరములు; అందున్ = లోపల; ఉండుటన్ = ఉండుట; చేసి = చేత; ప్రాణ = ప్రాణము యొక్క; **రూపంబై** - రూపంబున్ = రూపము కలది; ఐ = అయ్యి; **యింద్రియ** - ఇంద్రియ = ఇంద్రియముల; **మనశ్శరీర** - మనస్ = మనస్సు; శరీర = శరీరము లయొక్క; **పాటవంబునై** - పాటవంబున్ = సామర్థ్యము, పాటవ, బల, శక్తులు; ఐ = అయ్యి; **యోజస్సహోబలంబులకు** - ఓజస్ = తేజము, గ్రహణశక్తి; సహస్ = సహనము, కూడిఉండుశక్తి; బలంబులున్ = బలములు, సత్తువశక్తులు; కున్ = కు; **హేతువై** - హేతువు = కారణము; ఐ = అయ్యి; **వర్తించు** - వర్తించున్ = ప్రవర్తించును; **వాయువువలన** - వాయువు = (ప్రాణ) వాయువు; వలనన్ = వలన; రూప = రూపము; స్పర్శ = స్పర్శ;

శబ్దంబులనియెడు - శబ్దంబులు = శబ్దములు; అనియెడి = అనబడు; గుణంబులుఁ - గుణములున్ = గుణములు; మూఁటితోడఁ - మూఁటి = మూడింటి; తోడన్ = తోను; తేజంబుగలిగెదేజంబువలన - తేజంబున్ = తేజస్సు; కలిగెన్ = పుట్టినది; తేజంబున్ = తేజస్సు; వలనన్ = వలన; రస = రుచి; రూప = రూపము; స్పర్శ = స్పర్శ; శబ్దంబులనియెడి - శబ్దంబున్ = శబ్దములు; అనియెడి = అను; నాలుగు = నాలుగు; గుణంబులతోడ - గుణంబులన్ = గుణములు; తోడన్ = తోను; జలంబుగలిగె - జలంబున్ = జలము, నీరు; కలిగెన్ = పుట్టినది; జలంబువలన - జలంబున్ = జలము; వలనన్ = వలన; గంధ వాసన; రస = రుచి; రూప = రూపము; స్పర్శ = స్పర్శ; శబ్దంబులనియెడు - శబ్దంబున్ = శబ్దములు; అనియెడి = అను; గుణంబులయిదింటితోడంబృథివిగలిగె - గుణంబున్ = గుణములు; అయిదింటిన్ = అయిదింటి; తోడన్ = తోను; పృథివి = పృథ్వి, భూమి; కలిగెన్ = సంభవించెను; వైకారికంబైన - వైకారికంబున్ = వికారముపొందినది, పరిణామమైనది; ఐన = అయినట్టి; సాత్త్వికాహంకారంబువలనఁజంద్రదైవతంబయిన - సాత్త్విక = సత్త్వగుణరూపక; అహంకారంబున్ = అహంకారము; వలనన్ = వలన; చంద్ర = చంద్రుడు; దైవతంబు = అధిదేవతగాకలది; అయిన = అయినట్టి; మనంబుగలిగె - మనంబున్ = మనస్సు; కలిగెన్ = పుట్టినది; మఱియు - మఱియున్ = ఇంకనూ; దిక్కులును - దిక్కులునున్ = దిగ్దేవతలు; వాయువునునర్కుండునుబ్రచేతసుండునునాశ్వినులును - వాయువునున్ = వాయువును; అర్కుండునున్ = అర్కుడును, సూర్యుడును {అర్కుడు - ఋక్కులకు అధిదేవత ఐన సూర్యబింబము}; ప్రచేతసుండునున్ = ప్రచేతసుడు, వరుణుడు; ఆశ్వినులునున్ = అశ్వినీదేవతలును {ఆశ్వినులు - నాసత్యుడు, దస్రుడు అను పేర్లు కల అశ్వనీదేవతలు}; వహ్నియునింద్రుండునునుపేంద్రుండును - వహ్నియున్ = అగ్నియును {వహ్ని - అగ్ని}; ఇంద్రుండునున్ = ఇంద్రుడును; ఉపేంద్రుడునున్ = ఉపేంద్రుడును {ఉపేంద్రుడు - ఇంద్రుని తమ్ముడు, ఆదిత్యుడైన విష్ణుమూర్తి, వామనుడు}; మిత్రుండునుబ్రజాపతియుననియెడి - మిత్రుండునున్ = మిత్రుడు, మితికి దేవుడు {మిత్రుడు - మితము అను దేశ, కాల, ద్రవ్యముల కొలతలకు అధిదేవత}; ప్రజాపతి = ప్రజాపతి, ప్రజోత్పత్తికి పతి {ప్రజాపతి - జీవుల ఉత్పత్తికి అధిపతి}; అనియెడి = అను; దశదేవతలుగలిగిరి - దశ = పదిమంది; దేవతలు = దేవతలు; కలిగిరి = సంభవించిరి; తైజసంబైన - తైజసంబు = తేజస్సు వలననైనది ; ఐన = అయినట్టి; రాజసాహంకారంబువలన - రాజస = రజోగుణరూపకమైన; అహంకారంబు = అహంకారము; వలనన్ = వలన; దిగ్దైవతంబైన - దిక్ = దిక్కులు; దైవతంబున్ = అధిదేవతలు గా కలిగినది; ఐన = అయినట్టి; శ్రవణేంద్రియంబును - శ్రవణేంద్రియమును = విను చెవులు అను ఇంద్రియములు {శ్రవణేంద్రియములు - వినుటకైన సాధనములు, చెవులు}; వాయు = వాయువు; దైవతంబైన - దైవతంబున్ = అధిదేవతగా కలిగినది; ఐన = అయినట్టి; త్వగింద్రియంబును - త్వక్ = స్పర్శకైన, చర్మమము అను ; ఇంద్రియంబున్ = ఇంద్రియమును, సాధనమును; సూర్య = సూర్యుడు; దైవతంబైన - దైవతంబున్ = అధిదేవతగా కలిగినది ; ఐన = అయినట్టి; నయనేంద్రియంబును - నయన = నయనము అను , కళ్ళు అను ; ఇంద్రియంబున్ = ఇంద్రియమును, సాధనమును; ప్రచేతో = ప్రచేతసుడు, వరుణుడు; దైవతంబైన - దైవతంబున్ = అధిదేవతగా కలిగినది; ఐన = అయినట్టి; రసనేంద్రియబునునశ్వి - రసన = రుచికైన, నాలుక అను; ఇంద్రియంబునున్ = ఇంద్రియమును, సాధనమును; అశ్వి = అశ్వినీ దేవతలు; దైవతంబైన - దైవతంబున్ = అధిదేవతలు గా కలిగినది; ఐన = అయినట్టి; ఘ్రాణేంద్రియంబును - ఘ్రాణ = వాసనకైన, ముక్కు అను ; ఇంద్రియంబునున్ = ఇంద్రియమును, సాధనమును; వహ్ని = అగ్ని; దైవతంబైన -

ద్వైవతంబున్ = అధిదేవతగా కలిగినది ; ఐన = అయినట్టి; **వాగింద్రియంబును** - వాక్ = పలుకునదైన, నోరు అను ; ఇంద్రియంబునున్ = ఇంద్రియమును, సాధనమును; ఇంద్ర = ఇంద్రుడు; **ద్వైవతంబైన** - ద్వైవతంబున్ = అధిదేవతగా కలిగినది; ఐన = అయినట్టి; **హస్తేంద్రియంబునునుపేంద్ర** - హస్త = హస్తము అను, చేతులు అను; ఇంద్రియంబునున్ = ఇంద్రియమును, సాధనమును; ఉపేంద్ర = ఉపేంద్రుడు; **ద్వైవతంబైన** - ద్వైవతంబున్ = అధిదేవతగా కలిగినది ; ఐన = అయినట్టి; **పాదేంద్రియంబును** - పాద = పాదములు అను , కాళ్ళు అను ; ఇంద్రియంబునున్ = ఇంద్రియమును, సాధనమును; మిత్ర = మిత్రుడు; **ద్వైవతంబైన** - ద్వైవతంబున్ = అధిదేవతగా కలిగినది ; ఐన = అయినట్టి; **గుదేంద్రియంబునుబ్రజాపతి** - గుద = మలవిసర్జనకైనది, గుదము అను; ఇంద్రియంబునున్ = ఇంద్రియమును, సాధనమును; ప్రజాపతి = ప్రజాపతి; **ద్వైవతంబైన** - ద్వైవతంబున్ = అధిదేవతగా కలిగినది ; ఐన = అయినట్టి; **గుహ్యేంద్రియంబునునని యెడి** - గుహ్య = పురుష లేదా స్త్రీ మర్మ ; ఇంద్రియంబునున్ = ఇంద్రియమును; అనియెడి = అను; **దశేంద్రియంబులును** - దశ = పది; ఇంద్రియంబులునున్ = ఇంద్రియములును; **బోధజనకాంతఃకరణైక** - బోధజనక = బోధపడునట్లు చేయగల; అంతఃకరణైక = లోపలనేఉండునట్టి; **భాగంబయిన** - భాగంబున్ = భాగము; అయిన = అయిన; **బుద్ధియుఁగ్రియాకాంతఃకరణంబయిన** - బుద్ధియున్ = బుద్ధియును; క్రియాజనక = పనులుచేయించగల; అంతఃకరణంబున్ = లోపలిఉండునది; అయిన = అయిన; **ప్రాణంబునుంగలిగెనిట్టి** - ప్రాణంబునున్ = ప్రాణవాయువులు; కలిగెన్ = సంభవించినవి; ఇట్టి = ఇటువంటి; **శ్రోత్రాదులగు** - శ్రోత = చేవులు; ఆదులు = మొదలైనవి; అగు = అయిన; **దశేంద్రియంబులతోఁగూడిన** - దశ = పది; ఇంద్రియంబులు = ఇంద్రియములు; తోన్ = తోను; కూడిన = కూడిన; **భూతేంద్రియ** - భూత = భూతములు; ఇంద్రియ = ఇంద్రియములు; **మనోగుణంబులు** - మనస్ = మనస్సు; గుణంబులు = గుణములు; **వేర్వేఱుగఁ** - వేర్వేఱుగన్ = వేరవేరుగ; బ్రహ్మాండ = బ్రహ్మాండము యొక్క; శరీర = దేహమును; **నిర్మాణంబునందసమర్థంబులగునపుడు** - నిర్మాణంబున్ = నిర్మాణమును; అందన్ = పొందుటకు; అసమర్థంబున్ = శక్తిలేనివి; అగున్ = అగును; అపుడు = అప్పుడు; గృహ = గృహమును; **నిర్మాణంబునకుంబెక్కు** - నిర్మాణంబున్ = నిర్మించుట; కున్ = కు; పెక్కు = పెక్కు; **పదార్థంబులు** - పదార్థంబులున్ = సామాగ్రిని; **సంపాదించినంగాని** - సంపాదించినన్ = సంపాదించిన; కాని = కాని; చాలని = సరిపడని; **చందంబున** - చందంబునన్ = విధముగ; **భూతేంద్రియ** - భూత = భూతములు; ఇంద్రియ = ఇంద్రియములు; **మనోగుణంబులవలన** - మనస్ = మనస్సు; గుణంబులన్ = గుణముల; వలన = వలన; **గృహంబుకైవడి** - గృహంబున్ = గృహము; కైవడిన్ = వలె; **భగవచ్ఛక్తి** - భగవత్ = భగవంతుని; శక్తి = శక్తిచే; **ప్రేరితంబులగుచునేకీభవించిన** - ప్రేరితంబున్ = ప్రేరింపబడుతున్నది; అగుచున్ = అగుచు; ఏకీభవించిన = ఏకోన్ముఖమైన; సమిష్టి = పరస్పరసహకార; **వ్యష్టాత్మకత్వంబునంగీకరించి** - వ్యష్టా = విడివిడి; ఆత్మకత్వంబున్ = లక్షణములు; అంగీకరించి = సమ్మతించి, సమ్మేళవించి; **చేతనాచేతనంబులంగల** - చేతన = చేతనత్వము; అచేతనంబులన్ = అచేతనత్వములును; కల = కలిగిన; **బ్రహ్మాండంబు** - బ్రహ్మ = పెద్ద; అండంబున్ = అండము, గుడ్డు; **కల్పితంబయ్యెనట్టి** - కల్పితంబున్ = సంభవము, తయారు; అయ్యెన్ = అయ్యెను; అట్టి = అటువంటి; **యండంబు** - అండంబున్ = అండము; **వర్షాయుతసహస్రాంతంబుదనుక** - వర్ష = సంవత్సరములు; అయుతసహస్ర = పదివేల వేలు; అంతంబున్ = పూర్తి అగు; దనుక = వరకు; **జలంబునందుండెఁగాల** - జలంబున్ = నీటి; అందున్ = లోపల;

ఉండెన్ = ఉండెను; కాల = కాలము; కర్మ = కర్మము; స్వభావంబులందగులువడక - స్వభావంబులన్ = స్వభావములకు; తగులు = చిక్కు; పడకన్ = కొనకుండగ; సమస్తంబును - సమస్తంబున్ = సమస్తమును; జీవ = జీవముతో; యుక్తంబుగఁజేయునీశ్వరుండచేతనంబును - యుక్తంబున్ = కూడి ఉండునట్లు ; చేయు = చేయునట్టి; ఈశ్వరుండున్ = ప్రభువు, భగవంతుడు; అచేతనంబున్ = చేతనము లేనిదానిని; సచేతనంబునుగనొనర్చెనంతఁగాల - సచేతనంబున్ = చేతనముకలదానిగ; ఒనర్చెన్ = చేసెను; అంతన్ = అంతట; కాల = కాలము; కర్మ = కర్మము; స్వభావ = స్వభావముల; ప్రేరకుండయిన - ప్రేరకుండు = ప్రేరేపించువాడు; అయిన = అయిన; పరమేశ్వరుండు = పరమేశ్వరుడు, భగవంతుడు; జీవ = జీవము యొక్క; రూపంబున - రూపంబునన్ = రూపములో; మహావరణ - మహా = గొప్ప, పెద్ద; ఆవరణ = ఆవరణమైన, పొరయైన; జల = నీటి; మధ్య = మధ్యన; స్థితంబయిన - స్థితంబున్ = ఉన్నట్టిది; అయిన = అయిన; బ్రహ్మాండంబులోనునొచ్చి - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండము; లోన్ = అందున; చొచ్చి = ప్రవేశించి, దూరి; సవిస్తారంబుగావించి - సవిస్తారంబున్ = వృద్ధి, పెద్దదిగ; కావించి = చేసి; యట్టి - అట్టి = అటువంటి; యండంబు - అండంబున్ = అండమును; భేదించి = బద్దలుకొట్టి; నిర్గమించెనెట్లంటేని - నిర్గమించెన్ = బయల్పడెను, వెలువడెను; ఎట్లు = ఏ విధముగ; అంటేనిన్ = అంటే.

2-87-క.| భువనాత్మకుఁడా - భువన = భువనములు; ఆత్మకున్ = తానే అయినవాడు; ఆ = ఆ; యీశుఁడు - ఈశుఁడు = ఈశ్వరుడు, అధికారి; భవనాకృతితోడనుండు - భువన = భువనములు యొక్క ; ఆకృతి = ఆకారము; తోడన్ = తో; ఉండున్ = ఉండును; బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమును; వివరముతోఁబదునాలుఁగు - వివరము = వివిధ లక్షణములు; తోన్ = తో; పదునాలుగు = పద్నాలుగు; వివరంబులుగానొనర్చె - వివరంబులుగాన్ = రకములుగా; ఒనర్చెన్ = చేసెను; విశదంబులుగన్ - విశదంబుగన్ = విశదమగునట్లు, తెలియునట్లు.

2-88-మ.| బహుపాదోరు - బహు = అనేకమైన; పాద = పాదములు, కాళ్ళు; ఊరు = తొడలు; భుజాననేక్షణ - భుజ = భజములు; ఆనన = ముఖములు, నోర్లు; ఈక్షణ = కళ్ళు; శిరః = తలలు; ఫాల = నుదురులు; శ్రవోయుక్తుఁడై - శ్రవో = చెవులు; యుక్త = కలిగినవాడు; ఐ = అయ్యి; విహరించున్ = తిరుగుచుండును; బహు = అనేకమైన; దేహి = జీవుల {దేహి - దేహము కలవి, జీవులు}; దేహ = శరీరములందు; గతుఁడై - గతుఁడు = ఉన్నవాడు; ఐ = అయ్యి; విద్వాంసులూహించి - విద్వాంసులున్ = బాగుగ తెలిసినవారు ; ఊహించి = అర్థముచేసికొని; తద్బహు - తత్ = ఆ; బహు = అనేకమైన; రూపావయవంబులన్ - రూప = రూపములు; అవయవంబులన్ = అవయవములందలి; భువన = లోకముల; సంపత్తిన్ = గొప్పతనమును; విచారింతురా - విచారింతురున్ = సంస్మరింతురు, విమర్శింతురు; ఆ = ఆ; మహనీయాద్భుత - మహనీయ = మహనీయమైన; అద్భుత = అద్భుతమైన; మూర్తి - మూర్తిన్ = స్వరూపము కలవానిన ; యోగి = యోగుల; జన = సమూహముల; హృన్మాన్యుండు - హృత్ = హృదయములచేత; మాన్యుండున్ = గౌరవింబడువానిని; మేధా = మేధస్సు అను; నిధీ = నిధి కలవాడా.

2-89-వ.| వినుము = వినుము; **చతుర్దశ** - చదుర్దశ = పద్నాలుగు; **లోకంబులందు** - లోకంబులున్ = లోకములును; అందున్ = అందులో; మీఁది = పైన ఉండు; **యేడు** - ఏడు = ఏడు; **లోకంబులు** - లోకంబులున్ = లోకములును; **శ్రీమహావిష్ణువునకుంగటి** - శ్రీ = శ్రీ; మహా = గొప్పవాడైన; విష్ణువున్ = విష్ణుమూర్తి; కున్ = కి; కటి = నడుము; **ప్రదేశంబుననుండి** - ప్రదేశంబునన్ = ప్రాంతము; నుండిన్ = నుండి; **యూర్ధ్వ** - ఊర్ధ్వ = పై; **దేహమనియునుగ్రింది** - దేహము = శరీరము; అనియునున్ = అనియును; క్రింది = క్రిందనున్న; **యేడు** - ఏడు = ఏడు; **లోకంబులు** - లోకంబులున్ = లోకములును; **జఘనంబునుండి** - జఘనంబున్ = పిరుదులు; నుండిన్ = నుండి; **యధో** - అధో = క్రింది; **దేహమనియునుంబలుకుదురు** - దేహము = శరీరము; అనియునున్ = అనియును; పలుకుదురు = చెప్పుతారు; ప్రపంచ = విశ్వము {ప్రపంచము - పంచభూతాత్మకమైనది}; **శరీరకుండగు** - శరీరకుండు = దేహముగ కలవాడు ; అగు = అయిన; భగవంతుని = భగవంతుని {భగవంతుడు - మహిమాన్వితుడు, విశ్వారంభమునకు మూలమైనవాడు }; **ముఖంబువలన** - ముఖంబున్ = ముఖము; వలనన్ = వలన; బ్రహ్మ = బ్రాహ్మణ; **కులంబును** - కులంబున్ = కులమును; **బాహువులవలన** - బాహులన్ = చేతులు; వలనన్ = వలన; క్షత్రియ = క్షత్రియ; **కులంబును** - కులంబునున్ = కులమును; **నూరువులవలన** - ఊరువులన్ = తొడలు; వలనన్ = వలన; వైశ్య = వైశ్యుల; **కులంబునుబాదంబులవలన** - కులంబునున్ = కులమును; పాదంబులన్ = పాదములు; వలనన్ = వలన; శూద్ర = శూద్ర; **కులంబును** - కులంబునున్ = కులమును; **జనియించెనని** - జనియించెన్ = సంభవించినవి; అని = అని; చెప్పుదురు = చెప్పుతారు; **భూలోకంబుగటి** - భూలోకంబున్ = భూలోకము; కటి = నడుము; **ప్రదేశంబు** - ప్రదేశంబున్ = ప్రాంతము; **భువర్లోకంబు** - భువర్లోకంబున్ = భువర్లోకము; నాభి = బొడ్డు; **సువర్లోకంబు** - సువర్లోకంబున్ = సువర్లోకమును; **హృదయంబు** - హృదయంబున్ = హృదయము; **మహర్లోకంబు** - మహర్లోకంబున్ = మహర్లోకము; **వక్షంబు** - వక్షంబున్ = వక్షస్థలము; **జనలోకంబు** - జనలోకంబున్ = జనలోకము; **గ్రీవంబు** - గ్రీవంబున్ = మెడ; **తపోలోకంబు** - తపోలోకంబున్ = తపోలోకము; స్తన = స్తనముల; **ద్వయంబు** - ద్వయంబున్ = జంట; **సనాతనంబును** - సనాతనంబునున్ = శాశ్వతమైనది; బ్రహ్మ = బ్రహ్మకి; **నివాసంబునునైన** - నివాసంబునున్ = నివసించునది; ఐన = అయినట్టి; **సత్యలోకంబు** - సత్యలోకంబున్ = సత్యలోకము; **శిరంబు** - శిరంబున్ = తల; జఘన = పిరుదులు; **ప్రదేశంబుబతలంబు** - ప్రదేశంబున్ = ప్రాంతము; అతలంబున్ = అతలము; **తొడలు** - తొడలున్ = తొడలు; **వితలంబు** - వితలంబున్ = వితలము; **జానువులు** - జానువులున్ = మోకాళ్ళు; **సుతలం** - సుతలంబున్ = సుతలము; **జంఘలు** - జంఘలున్ = పిక్కలు; **తలాతలంబు** - తలాతలంబున్ = తలాతలము; **గుల్ఫంబులు** - గుల్ఫంబులున్ = చీలమండలు; **మహాతలంబు** - మహాతలంబున్ = మహాతలము; **పాదాగ్రంబులు** - పాదాగ్రంబులున్ = పాదము పై భాగము ; **రసాతలంబు** - రసాతలంబున్ = రసాతలము; **పాదతలంబు** - పాదతలంబున్ = అరికాలు; **పాతాళంబునని** - పాతాళంబున్ = పాతాళము; అని = అని; లోక = లోకములు; మయుంగా = కూడి ఉన్నవాడిగా; **భావింతురు** - భావింతురున్ = అనుకుంటారు; **కొందఱు** - కొందఱున్ = కొంతమంది; **మఱియుం** - మఱియున్ = ఇంకను; **బాదతలంబువలన** - పాదతలంబున్ = పాదతలము; వలన = వలన; **భూలోకంబును** - భూలోకంబునున్ = భూలోకమును; **నాభివలన** - నాభి = బొడ్డు; వలనన్ = వలన; **భువర్లోకంబును** - భువర్లోకంబునున్ = భువర్లోకమును;

**శిరంబున** - శిరంబునన్ = తలవలన; **స్వర్లోకంబునుగలిగెనని** - స్వర్లోకంబును = స్వర్గలోకమును; కలిగెన్ = కలిగినవి; అని = అని; **లోక** - లోకన్ = లోకముల; **కల్పనంబునెన్నుదురు** - కల్పనంబున్ = సృష్టిని; ఎన్నుదురు = చెప్పుదురు; **పురుషోత్తముని** - పురుషోత్తమునిన్ = పురుషోత్తముని; **ముఖంబువలన** - ముఖంబున్ = నోరు; వలనన్ = వలన; సర్వ = సమస్త; **జంతు** - జంతున్ = జంతువుల; వాచా = వాక్కుల; **జాలంబును** - జాలంబున్ = సమూహమును; **తదధిష్ఠాత** - తత్ = దాని; అధిష్ఠాత = అధిష్ఠానదేవత; **యగు** - అగు = అయిన; **వహ్నియునుదయించె** - వహ్నియున్ = అగ్నియును; ఉదయించెన్ = పుట్టెను; చర్మ = చర్మము; రక్త = రక్తము; మాంస = మాంసము; **మేదశ్శల్య** - మేదస్ = మెదడు; శల్య = ఎముకలు; **మజ్జాశుక్లంబులు** - మజ్జ = ఎముకలందలి మజ్జ ; శుక్లంబులున్ = శుక్లములు అను; సప్త = ఏడు; **ధాతువులని** - ధాతువులున్ = ధాతువులు; అని = అని; **యందురు** - అందురు = చెప్పుదురు; **అందు** - అందున్ = అటులనే; **రోమంబులుష్ణిక్ఛందంబనియుఁద్వక్కు** - రోమంబున్ = రోమమును; ఉష్ణిక్ = ఉష్ణిక్ అను ఏడక్షరముల ; ఛందంబున్ = ఛందస్సు; అనియున్ = అనియును; త్వక్ = చర్మము; ధాత్రీ = ధాత్రీ అను మూడక్షరముల ; **ఛందంబనియు** - ఛందంబున్ = ఛందస్సు; అనియున్ = అనియును; **మాంసంబు** - మాంసంబున్ = మాంసము; **త్రిష్టుప్ఛందంబనియు** - త్రిష్టుప్ = త్రిష్టుప్ అను పదమూడక్షరముల; ఛందంబున్ = ఛందస్సు; అనియున్ = అనియును; స్నాయువు = సన్నటి నరములు; **వనుష్టుప్ఛందంబనియునస్థి** - అనుష్టుప్ = అనుష్టుప్ అను ఎనిమిదక్షరముల; ఛందంబున్ = ఛందస్సు; అనియున్ = అనియును; అస్థి = అస్థిపంజరము; జగతీ = జగతీ అను పంన్నెండక్షరముల; **ఛందంబనియు** - ఛందంబున్ = ఛందస్సు; అనియున్ = అనియును; మజ్జ = ఎముకమజ్జ; **పంక్తిచ్ఛందంబనియుబ్రాణంబులు** - పంక్తిస్ = పంక్తిస్ అను పదక్షరముల ; ఛందంబున్ = ఛందస్సు; అనియున్ = అనియును; ప్రాణంబులున్ = ప్రాణములు; బృహతీ = బృహతి అను తొమ్మిదక్షరముల; **ఛందంబనియునాదేశింతురు** - ఛందంబున్ = ఛందస్సు; అనియున్ = అనియును; ఆదేశింతురు = నిశ్చయించిరి; హవ్య = హోమము చేయదగినది; **కవ్యామృతాన్నంబులకు** - కవ్య = పిత్రుదేవతలకు సమర్పించతగినది; అమృత = అమృత సమానమైన; అన్నంబులున్ = ఆహారములు; **మధురాది** - మధుర = తీపి; ఆది = మొదలగు; **షడ్రసంబులకు** - షడ్రసంబులన్ = ఆరు రుచుల; కున్ = కు; **రసనేంద్రియంబునకు** - రసన = నాలుక అను ; ఇంద్రియంబున్ = ఇంద్రియముల; కున్ = కు; **రసాధీశ్వరుండైన** - రసన్ = రుచికి; అధీశ్వరుండున్ = అధిదేవత; ఐన = అయిన; **వరుణునికిని** - వరుణున్ = వరుణుడు; కిన్ = కి; హరి = భగవంతుని; **రసనేంద్రియంబు** - రసనన్ = నాలుక అను; ఇంద్రియంబున్ = ఇంద్రియమును; జన్మ = పుట్టిన; **స్థానంబు** - స్థానంబున్ = స్థానము; సర్వ = సమస్త; **ప్రాణాదులకు** - ప్రాణ = ప్రాణవాయువు; ఆదులున్ = మొదలైనవాని; కున్ = కిని; **వాయువునకు** - వాయువున్ = వాయువు, గాలి; కున్ = కిని; **విష్ణు** - విష్ణున్ = భగవంతుని; **నాసికా** - నాసికన్ = ముక్కు; **వివరంబు** - వివరంబున్ = రంధ్రము; **నివాసంబు** - నివాసము = పుట్టిన స్థలము ; సమీప = దగ్గరి; దూర = దూరము; **వ్యాపి** - వ్యాప్తిన్ = వ్యాపించు; **గంధంబులకునోషధులకునశ్వి** - గంధంబులున్ = వాసనల; కున్ = కిని; ఓషధులకున్ = పైర్లు {ఓషధులు - ఓషధయః ఫలకాంతాః, పంట పండగనే చనిపోవునవి. ఓషధులు , ధాన్యము, అరటి మొదలగునవి}; అశ్వి = అశ్వినీ; **దేవతలకు** - దేవతలున్ = దేవతల; కున్ = కిని; **భగవంతుని** - భగవంతునిన్ = విష్ణువు యొక్క; **ఘ్రాణేంద్రియంబు** - ఘ్రాణ = వాసన చూచు; ఇంద్రియంబున్ = ఇంద్రియము; **నివాసంబు** - నివాసంబున్ = పుట్టు

స్థలము; దేవలోక - దేవలోకన్ = దేవలోకము; సత్యలోకంబులకుఁదేజంబునకు - సత్యలోకంబులున్ = సత్యలోకముల; కున్ = కు; తేజంబున్ = వెలుగు; కున్ = కు; సూర్యునకు - సూర్యున్ = సూర్యుని; కున్ = కు; సకల = సమస్తమైన; చక్షువులకు - చక్షువులున్ = చూసేవాని; కున్ = కి; లోక = లోకములే; లోచనుని = లోచనములు అయిన వాని; చక్షురింద్రియంబు - చక్షున్ = చూచు; ఇంద్రియంబున్ = ఇంద్రియము; స్థానంబు - స్థానంబున్ = పుట్టుక స్థానము; దిశలకునాకాశంబునకు - దిశలున్ = దిశల; కున్ = కు; ఆకాశంబున్ = ఆకాశము; కున్ = కు; శ్రుతి = వినబడు; భూతంబులైన - భూతంబులున్ = లక్షణము కలవి; ఐన = అయిన; యంశంబులకు - యశంబులున్ = కీర్తులు; కున్ = కి; శబ్దంబునకు - శబ్దంబున్ = శబ్దము; కున్ = కు; సర్వేశ్వరుని = భగవంతుని {సర్వేశ్వరుడు - సమస్తమునకు అధిపతి, భగవంతుడు}; కర్ణేంద్రియంబు - కర్ణన్ = కర్ణ; ఇంద్రియంబున్ = ఇంద్రియములు; జన్మ = పుట్టిన; స్థానంబు - స్థానంబున్ = స్థలములు; వస్తు = వస్తువులందలి; సారంబులకు - సారంబులున్ = సారములు, ముఖ్యపదార్థములు; కున్ = కు; వర్ణనీయ = వర్ణించుటకు వీలగు; సౌభాగ్యంబులకుఁబరమపురుషుని - సౌభాగ్యంబులున్ = సౌభాగ్యములు, సంపదలు; కున్ = కు; పరమపురుషునిన్ = భగవంతుని; గాత్రంబు - గాత్రంబున్ = గొంతుక; భాజనంబు - భాజనంబున్ = పుట్టుక స్థలము; స్పర్శంబునకు - స్పర్శంబున్ = స్పర్శ; కున్ = కు; వాయువునకు - వాయువున్ = వాయువు; కున్ = కు; సకల = సమస్త; స్నిగ్ధత్వంబులకు - స్నిగ్ధత్వంబులున్ = తళుకు లక్షణముకలవాని; కున్ = కు; దివ్య = దివ్యమైన; దేహుని - దేహునిన్ = దేహముకలవాని, భగవంతుని; దేహేంద్రియంబు - దేహ = శరీరము అను; ఇంద్రియంబున్ = ఇంద్రియము; గేహంబు - గేహంబున్ = పుట్టుక స్థలము; యూప - యూపన్ = యూపస్తంభము; ప్రముఖ = మొదలైన ముఖ్య; యజ్ఞోపకరణ - యజ్ఞ = యజ్ఞమునకు; ఉపకరణన్ = ఉపకరించు; సాధనంబులగు - సాధనంబున్ = సాధనములు; అగు = అయిన; తరు = చెట్లు; గుల్మ = పొదలు; లతాదులకుఁబురుషోత్తముని - లత = లతలు; ఆదులున్ = మొదలగువాని; కున్ = కి; పురుషోత్తముని = భగవంతుని; రోమంబులు - రోమంబులున్ = రోమములు, వెంట్రుకలు; మూలంబులు - మూలంబులున్ = పుట్టుక స్థలము ; శిలా - శిలః = శిలలు; లోహంబులు - లోహంబులున్ = లోహములు; సర్వమయుని = భగవంతుని {సర్వమయుడు - సర్వము తన యందే ఉన్నవాడు}; నఖంబులు - నఖంబులున్ = గోర్లు; మేఘ = మేఘముల; జాలంబులు - జాలంబులున్ = సమూహములు; హృషీకేశుని - హృషీకేశునిన్ = భగవంతుని {హృషీకేశుడు - ఇంద్రియములకు అధిపతి}; కేశంబులు - కేశంబులున్ = తల వెంట్రుకలు; మెఱుంగులు - మెఱుంగులున్ = మెరుపులు; విశ్వేశ్వరుని = భగవంతుని {విశ్వేశ్వరుడు - విశ్వమునకు ప్రభువు}; శ్మశ్రువులు - శ్మశ్రువులున్ = మీశములు; భూర్భువస్సువర్లోక - భూర్ = భూః; భువః = భువః; సువర్ = సువర్; లోక = లోకముల; రక్షకులైన - రక్షకులు = పాలకులు; ఐన = అయిన; లోక = లోకముల; పాలకుల - పాలకులున్ = పాలకుల; పరాక్రమంబులకు - పరాక్రమంబులున్ = పరాక్రమముల; కున్ = కు; భూరాది - భూర్ = భూమి; ఆది = మొదలగు; లోకంబుల - లోకంబులన్ = లోకముల; క్షేమంబునకు - క్షేమంబున్ = క్షేమమును; కున్ = కు; శరణంబునకు - శరణంబున్ = శరణము, రక్షణ; కున్ = కు; నారాయణుని = భగవంతుని {నారాయణుడు - నీటి యందు ఉండువాడు, భగవంతుడు}; విక్రమంబులు - విక్రమంబులున్ = పరాక్రమములు; నికేతనంబులు - నికేతనంబులున్ = పుట్టిన స్థలము; సర్వకామంబులకునుత్తమంబులైన - సర్వ = సమస్తమైన; కామంబులున్ = కోరికలు; కున్ = కు; ఉత్తమంబున్ =

ఉత్తమములు; ఐన = అయిన; **వరంబులకుఁదీర్థపాదుని** - వరంబులున్ = వరములు; కున్ = కు; తీర్థపాదుని = భగవంతుని {తీర్థపాదుడు - తీర్థములకు మూలస్థానము , తీర్థముల వలె పవిత్రమైన పాదములు }; **పాదారవిందంబులాస్పదంబులు** - పాద = పాదములు అను ; అరవిందంబులున్ = పద్మములు; ఆస్పదంబులున్ = పుట్టిన స్థలములు; **జలంబులకు** - జలంబులున్ = నీటి; కున్ = కి; **శుక్లంబునకుఁబర్జన్యునకుఁబ్రజాపతి** - శుక్లంబున్ = శుక్లము; కున్ = కు; పర్జన్యున్ = వానదేవుని, మేఘుని; కున్ = కి; ప్రజాపతి = ప్రజాపతుల {ప్రజాపతి - ప్రజలను సృష్టించు వాడు}; **సర్గంబునకు** - సర్గంబున్ = సృష్టి; కున్ = కి; సర్వేశ్వరుని = భగవంతుని {సర్వేశ్వరుడు - సర్వమునకు ప్రభువు}; **మేఢ్రంబు** - మేఢ్రంబున్ = పురుషావయవము; సంభవ = పుట్టు; **నిలయంబు** - నిలయంబున్ = స్థలము; **సంతానమునకుఁగామాది** - సంతానమున్ = సంతానము; కున్ = కి; కామ = కామము; ఆది = మొదలగు; **పురుషార్థంబులకుఁజిత్త** - పురుషార్థంబులున్ = పురుషార్థములు {పురుషార్థములు - కామాది - ధర్మ, అర్థ, కామ, మోక్షములు}; కున్ = కు; చిత్త = మనసునకు; సౌఖ్య = సౌఖ్యమునిచ్చు; **రూపంబులగునానందంబులకు** - రూపంబులున్ = లక్షణములు కలవి ; అగు = అయిన; ఆనందములున్ = ఆనందములు; కున్ = కు; శరీర = శరీర; **సౌఖ్యంబునకునచ్యుతుని** - సౌఖ్యంబున్ = సౌఖ్యము; కున్ = కు; అచ్యుతుని = భగవంతుని {అచ్యుతుడు - స్థిరుడు, పడిపోవుట అనునది లేనివాడు , భగవంతుడు}; **యుపస్థేంద్రియంబు** - ఉపస్థ = ఉపస్థు, మర్మ; ఇంద్రియంబున్ = అవయవము; **స్థానంబు** - స్థానంబున్ = పుట్టు స్థలము ; **యమునికి** - యమున్ = యముని; కిన్ = కి; **మిత్రునికి** - మిత్రున్ = మిత్రుని; కిన్ = కి; మల = మలముల; **విసర్గంబునకు** - విసర్గంబున్ = విసర్జకములు; కున్ = కు; భగవంతుని = భగవంతుని; **పాయ్వింద్రియంబు** - పాయుః = గుద; ఇంద్రియంబున్ = ఇంద్రియము; **భవనంబు** - భవనంబున్ = పుట్టిన స్థలము; **హింసకు** - హింస = హింస; కున్ = కు; **నిరృతికి** - నిరృతి = కీడు; కిన్ = కి; **మృత్యువునకు** - మృత్యువున్ = మరణము; కున్ = కు; **నిరయంబునకు** - నిరయంబున్ = నరకమున; కున్ = కు; నిఖిలరూపకుని = భగవంతుని {నిఖిలరూపకుడు - సమస్త రూపములు తానే అయినవాడు}; **గుదంబు** - గుదంబున్ = గుదము; **నివాసంబు** - నివాసంబున్ = పుట్టిన స్థలము ; **పరాభవంబునకునధర్మంబునకునవిద్యకునంధకారంబునకుననంతుని** - పరాభవమున్ = అవమానము; కున్ = కు; అధర్మమున్ = అధర్మమున; కున్ = కు; అవిద్యన్ = అవిద్య; కున్ = కు; అంధకారమున్ = చీకటి; కున్ = కి; అనంతుని = భగవంతుని; **పృష్ఠ** - పృష్ఠన్ = వీపు; **భాగంబు** - భాగము = భాగము; **సదనంబు** - సదనంబున్ = పుట్టిన స్థలము ; నద = నదములు {నదములు - పడమటకు ప్రవహించునవి}; నదీ = నదులు {నది - తూర్పునకు ప్రవహించునవి}; **నివహంబునకునీశ్వరుని** - నివాసంబులున్ = నివాసములు; కున్ = కు; ఈశ్వరుని = భగవంతుని; నాడీ = నాడుల; **సందోహంబు** - సందోహంబున్ = సమూహము; జన్మ = పుట్టిన; **మందిరంబు** - మందిరంబున్ = స్థలము; **పర్వతంబులకునధోక్షజుని** - పర్వతంబులున్ = పెద్ద కొండలు ; కున్ = కు; అధోక్షజుని = భగవంతుని {అధోక్షజుడు - అధః+అక్షి+జ+వాడు - క్రిందికి (మాత్రమే) చూచువాడు}; **శల్యంబులు** - శల్యంబులున్ = ఎముకలు; జనక = పుట్టిన; **స్థలంబులు** - స్థలంబులున్ = స్థలము; **ప్రధానంబునకునన్న** - ప్రధానంబున్ = మూలప్రకృతి; కున్ = కి; అన్న = ఆహార; **రసంబునకు** - రసంబున్ = సారము; కున్ = కు; **సముద్రంబులకు** - సముద్రములున్ = సముద్రములు; కున్ = కు; భూత = భూతములు, జీవులు; **లయంబునకు** - లయంబున్ = లీనమగుట; కున్ = కి; బ్రహ్మాండ =

బ్రహ్మాండములు; గర్భుని = గర్భమున కలవాని; యుదరంబు - ఉదరంబున్ = పొట్ట; నివేశంబు - నివేశంబున్ = పుట్టిన స్థలము; మనోవ్యాపార - మనస్ = మనస్సు యొక్క; వ్యాపార = ప్రవర్తనల; రూపంబగు - రూపంబు = లక్షణము; అగు = అయిన; లింగశరీరంబునకు - లింగ = లింగ, చిహ్న; శరీరంబున్ = శరీరమున; కున్ = కి; మహామహిముని - మహామహామునిన్ = భగవంతుని {మహామహాముడు - గొప్ప మహిమ ఉన్నవాడు}; హృదయంబు - హృదయంబున్ = హృదయము; సర్గ = పుట్టిన; భూమియగు - భూమి = స్థలము; అగున్ = అగును; మఱియును - మఱియునున్ = ఇంకను.

2-90-ఆ.| నీలకంధరునకు - నీల = నల్లని; కంధరున్ = మెడకలవాని; కున్ = కి; నీకు - నీకున్ = నీకు (నారదునకు); నాకు - నాకున్ = నాకు (బ్రహ్మకి); సనత్కుమార - సనత్కుమర = సనత్కుమార; ముఖ్య - ముఖ్య = మొదలైన ముఖ్య; సుత = పుత్రుల; సమాజమునకు - సమాజమున్ = సమూహము; కున్ = కు; ధర్మ = ధర్మము; సత్త్వ = సత్తునకు; బుద్ధి = బుద్ధి; తత్త్వములకునీశ్వరాత్మ - తత్త్వములున్ = లక్షణములు; కున్ = కు; ఈశ్వర = ఈశ్వరుని; ఆత్మ = ఆత్మ, పరమాత్మ; వినుము = వినుము; పరమమైన - పరమ = ఉత్కృష్టము; ఐన = అయిన; నెలవు = పుట్టిన స్థలము.

2-91-సీ.| నర = మానవులు; సురాసుర - సుర = దేవతలు; అసుర = దానవులు; పిత్ర - పిత్ర = పితృదేవతలు; నాగ = నాగులు; కుంజర = ఏనుగులు; మృగ = లేళ్ళు; గంధర్వ = గంధర్వులు; యక్ష = యక్షులు; రాక్షస = రాక్షసులు; మహీజ = చెట్లు {మహీజ - మహి+జ - భూమిని పుట్టినవి - చెట్లు}; సిద్ధ = సిద్ధులు; విద్యాధర - విధ్యాధర = విధ్యాధరులు; జీమూత = మేఘములు; చారణ = చారణులు; గ్రహ = గ్రహములు; తారకాప్సరోగణ - తార = తారకలు; అప్సరస = అప్సరసల; గణ = సమూహము; విహంగ = పక్షులు; భూత = భూతములు; తటిద్వస్తు - తటి = తటిల్లతికలు, మెరుపులు; వస్తు = సంపదల; పుంజంబులును - పుంజములును = కట్టలు, గుంపులు; నీవు - నీవున్ = నీవు (నారద); ముక్కంటియును - ముక్కంటియున్ = శివుడును {ముక్కంటి - మూడు కన్నులు ఉన్నవాడు - శివుడు}; మహామునులు - మహా = గొప్ప; మునులు = మునులు; నేను = నేను (బ్రహ్మ); సలిల = నీటిలో; నభస్థల - నభస్ = ఆకాశములో; స్థల = భూమిపైన; చరములు = చరించునవి, జీవులు; మొదలైన = మొదలగు; వివిధ - వివధ = రకరకముల; జీవులతోడి - జీవులన్ = ప్రాణులు; తోడిన్ = తోకూడిన; విశ్వమెల్ల - విశ్వము = జగత్తు; ఎల్లన్ = అంతయు;

2-91.1-ఆ.| విష్ణుమయము - విష్ణు = భగవంతునితో; మయము = మయమైనవే, కలిసిఉన్నవే; పుత్ర = కుమారుడ; వేయేల - వేయి = వేయి రకముల చెప్పుట; ఏల = ఎందులకు; బ్రహ్మాండమతని - బ్రహ్మాండము = బ్రహ్మాండమే; అతని = అతని; జేన = జేన {జేన - సాగదీసిన బొటకన వేలు చూపుడు వేలుల కొనల మధ్య దూరము}; లోననడఁగి - లోనన్ = లోపల; అడఁగిన్ = అణగి, ఇమిడిపోయి; యుండు - ఉండున్ = ఉండును; బుద్ధినెఱుఁగ - బుద్ధిన్ = ఆలోచనలతో; ఎఱుఁగన్ = తెలిసికొనుటకు; రాదు = వీలుకాదు; భూత = భూతకాలపు,; భవద్భవ్య - భవత్ = వర్తమానకాలపు; భవ్య = భవిష్యత్తుకాలపు; లోకమెల్ల - లోకమున్ = లోకములు; ఎల్లన్ = అన్నియును; విష్ణులోననుండు - విష్ణు = భగవంతుని; లోనన్ = లోపల; ఉండున్ = ఉండును.

2-92-క.| మండలములోన - మండలమున్ = గోళము, లోకము; లోనన్ = లోపల; భాస్కరుఁడుండి - భాస్కరుఁడు = సూర్యుడు {భాస్కరుడు - భాసత్ +కరుడు - వెలుగునకు కారకుడు , సూర్యుడు}; ఉండిన్ = ఉండియే; జగంబులకు - జగంబులున్ = లోకములు; కున్ = కు; దీప్తినొసఁగెడి - దీప్తిన్ = వెలుగును; ఒసఁగెడి = ఇచ్చు; క్రియ - క్రియన్ = విధముగ; బ్రహ్మాండములోపలనచ్యుతుఁడుండుచు - బ్రహ్మాండమున్ = బ్రహ్మాండము; లోపలన్ = లోపల; అచ్యుతుఁడు = భగవంతుడు {అచ్యుతుడు - చ్యుతి లేనివాడు}; ఉండుచున్ = ఉంటూ; బహిరంతరములనొగి - బహిర్ = బయట; అంతరములున్ = లోపటలను; ఒగిన్ = చక్కగ; వెలిఁగించున్ = వెలుగును ఇచ్చును.

2-93-ఉ.| అట్టి = అటువంటి; యనంత - అనంత = అంతులేని; శక్తి = శక్తిమంతుని; జగదాత్ముని - జగదాత్మునిన్ = భగవంతుని {జగదాత్ముడు- జగత్తు తన స్వరూపమైన వాడు}; నాభి = బొడ్డు; సరోజమందుఁ - సరోజము = పద్మము {సరోజము - సరస్సున పుట్టునది - పద్మము }; అందున్ = లో; నేఁబుట్టి - నేన్ = నేను; పుట్టి = జన్మించి; యజింపఁగా - యజింపఁగాన్ = యజ్ఞముచేయ వలనని; మనసు = ఇష్టము; పుట్టిన = ఏర్పడగ; యజ్ఞ = యజ్ఞముచేయుటకు; పదార్థ = వలసిన వస్తువుల; జాతముల్ సెట్టన - జాతముల్ = సమూహములు; ఎట్టనన్ = ఏ విధముగను; కాన - కానన్ = కనిపించుట; రామికి - రామిన్ = పోవుటచేత; వినిర్మలమైన - వినిర్మలము = విశిష్టముగ నిర్మలము; ఐనన్ = అయినట్టి; తదీయ = అతని; రూపమున్ = స్వరూపమున్; గట్టిగ - గట్టిగన్ = స్థిరముగ; బుద్ధినో - బుద్ధిన్ = మనసు; లోన్ = లోపల; నిలిపి = నిలుపుకొని; కంటినుపాయము - కంటిన్ = కనుగొంటిని; ఉపాయమున్ = ఉపాయమును; నా = నా యొక్క; మనంబునన్ = మనసులో.

2-94-సీ.| పశు - పశున్ = యజ్ఞపశువులు; యజ్ఞవాట - యజ్ఞవాటన్ = యజ్ఞవాటికలు, యజ్ఞశాలలు; యూపస్తంభ = యజ్ఞపశువును కట్టుస్తంభములు; పాత్ర - పాత్రన్ = పాత్రలు; మృద్ఘట - మృద్ఘటన్ = మట్టికుండలు; శరావ - శరావన్ = మూకుడులు; వసంత = వసంత; కాలములును - కాలములున్ = కాలములును; స్నేహౌషధీ - స్నేహ = నెయ్యి; ఓషధీ = ధాన్యాదులు; బహు = అనేకవిధమైన; లోహ - లోహన్ = లోహములు; చాతుర్హోత్ర = నాలుగు హోతల తంత్రములు {చాతుర్హోతలు - బ్రహ్మ, హోత, అధ్వర్యుడు, అగ్నీధ్రుడు}; మత - మతన్ = పద్ధతులు; నామధేయ = పేర్లు; సన్మంత్రములును - సన్మంత్రములున్ = సరియగు మంత్రములు; సంకల్ప = సంకల్పాదులు; ఋగ్యజుస్సామ - ఋక్ = ఋగ్వేద; యజుస్ = యజుర్వేద; సామన్ = సామవేదములల్; నియుక్త = నియమింపబడిన; వషట్కార - వషట్కారన్ = వషట్కారములు {వషట్కారములు - వషట్ అను శబ్దములుండు మంత్రములు}; మంత్రానుచరణములును - మంత్ర = మంత్రముల; అనుచరణములునున్ = ప్రయోగ విధములు; దక్షిణల్ - దక్షిణలున్ = యజ్ఞసమయపు దక్షిణలు; దేవతాధ్యాన - దేవత = దేవతలను; ధ్యానన్ = ధ్యానించుటలు; తదనుగత - తత్ = వాటికి; అనుగత = అనుసరించి; తంత్ర = తంత్రములు; వ్రతోద్దేశ - వ్రతన్ = వ్రతములకు; ఉద్దేశ = ఉద్దేశించిన; ధరణీసురులునర్పణంబులు - ధరణీసురులున్ = బ్రాహ్మణులును {ధరణీసురులు - భూమికి దేవతలు - బ్రాహ్మణులు}; అర్పణంబులున్ = నైవేద్యాదులు;

2-94.1-తే.| బోధాయనాది - బోధాయన = బోధాయనము; ఆది = మొదలగు (గ్రంధములు, మార్గములు); కర్మ = కర్మముల; సరణి = విధానములు; మొదలగు = మొదలైన; యజ్ఞోపకరణ - యజ్ఞ = యజ్ఞమునకు; ఉపకరణ = ఉపయోగించు వస్తువుల; సమితి - సమితిన్ = సమూహములు; యంతయునునమ్మహాత్ముని - అంతయున్ = అంతా; ఆ = ఆ; మహాత్ముని = గొప్పవాని; యవయవములుగాఁగఁగల్పించి - అవయవములు = అవయవములు; కాఁగన్ = అయినట్లు; కల్పించి = కల్పించుకొని; విధివత్ప్రకారముననను - విధివత్ = పద్దతి; ప్రకారముననున్ = ప్రకారముగను.

2-95-క.| యజ్ఞాంగి - యజ్ఞాంగీన్ = యజ్ఞస్వరూపుడు; యజ్ఞ = యజ్ఞమునకు; ఫలదుఁడు - ఫలదుడున్ = ఫలములు ఇచ్చువాడు; యజ్ఞేశుఁడు - యజ్ఞేశుడు = యజ్ఞమునకు ప్రభువు; యజ్ఞ = యజ్ఞమునకు; కర్త = చేయువాడు; యగు - అగు = అయిన; భగవంతున్ = విష్ణుమూర్తిని; యజ్ఞ = యజ్ఞ; పురుషుఁగా = స్వరూపునిగా; మానస = మనస్సులో చేయు; యజ్ఞముఁగావించితిందదర్పణ - యజ్ఞమున్ = యజ్ఞమును; కావించితిన్ = చేసితిని; తత్ = అతనికే; అర్పణ = సమర్పిస్తున్న; బుద్ధిన్ = బుద్ధితో.

2-96-క.| అప్పుడు = అప్పటినుండి; బ్రహ్మలుదమలోఁదప్పక - బ్రహ్మలు = బ్రాహ్మణులు; తమలోన్ = తమలో; తప్పకన్ = తప్పకుండగ; ననుఁజూచి - ననున్ = నన్ను; చూచి = చూచుకొని; సముచిత = తగు; క్రియులగుచున్నప్పరమేశునకభిమతమొప్పఁగఁదగు - క్రియులు = కర్మలుచేయువారు; అగుచున్ = అగుచూ; ఆ = ఆ; పరమేశున్ = భగవంతుని {పరమేశ్వరుడు - అత్యున్నత ప్రభువు}; కున్ = కి; అభిమతమున్ = కోరిక; ఒప్పగన్ = తీర్చుటకు; తగు = తగిన; సప్తతంతు - సప్తతంతువు = యజ్ఞము; వొగిఁగావింపన్ - ఒగిన్ = చక్కగ; కావింపన్ = నిర్వహించగ, చేయుగా.

2-97-చ.| మనువులు = మునువులు {మనువులు - వైవస్వాదులు 14 మంది - స్వాయంభువుడు, స్వారోచిషుడు, ఉత్తముడు, తామసుడు, రైవతుడు, చాక్షుసుడు, వైవస్వతుడు, సూర్యసావర్ణి, దక్షసావర్ణి, బ్రహ్మసావర్ణి, ధర్మసావర్ణి, రుద్రసావర్ణి, రౌచ్యుడు, భౌచ్యుడు}; దేవ = దేవతలు; దానవులు = దానవులు; మానవ = మానవులకు; నాథులు - నాధులు = ప్రభువులు; మర్త్యకోటిఁదారనయము - మర్త్యకోటిన్ = మానవసమూహములు; తారున్ = వారంతా; అనయమున్ = అవశ్యముగ; వారివారికిఁబ్రియంబగు - వారి = వారి; వారికిన్ = వారికి; ప్రియంబున్ = ప్రియము; అగు = అయిన; దేవతలన్ = దేవతలను; భజించుచున్ = పూజించుచు; ఘనతర = మిక్కిలిగట్టి; నిష్ఠ - నిష్ఠన్ = నిష్ఠతో; యజ్ఞములఁగైకొని - యజ్ఞములన్ = యజ్ఞములను; కైకొని = చేపట్టి; చేసిరి = చేసిరి; తత్ఫలంబులయ్యనుపమ - తత్ = దాని; ఫలంబున్ = ఫలితమును; ఆ = ఆ; అనుపమ = సాటిలేని; మూర్తి = స్వరూపుడు; యజ్ఞమయుఁడైన - యజ్ఞ = యజ్ఞము; మయుఁడున్ = తానే అయినవాడు; ఐన = అయినట్టి; రమావరునందుఁజెందఁగన్ - రమావరున్ = భగవంతుని {రమావరుడు - రమ+వరుడు - లక్ష్మీదేవిభర్త - విష్ణువు}; అందున్ = కి; చెందఁగన్ = చెందునట్లు.

2-98-క.| సువ్యక్త = బాగుగ ప్రకటింపబడిన; తంత్రరూపకుఁడవ్యక్తుఁడనంతుఁడభవుఁడచ్యుతుఁడీశుండవ్యయుఁడగు - తంత్రరూపకుఁడు = భగవంతుడు {తంత్రము - సృష్టిస్థితిలయాధికమైన తంతుల సమూహము , తంత్రరూపకుడు -

సృష్టిస్థితిలయాధికమైన తంత్రము తన రూపమైన వాడు }; అవ్యక్తుఁడు = భగవంతుడు {అవ్యక్తుడు - చూడ వీలుకానివాడు - భగవంతుడు}; అనంతుఁడు = భగవంతుడు {అనంతుఁడు - అంతములేనివాడు - భగవంతుడు}; అభవుఁడు = భగవంతుడు {అభవుడు - పుట్టుక లేనివాడు - భగవంతుడు}; అచ్యుతుఁడు = భగవంతుడు {అచ్యుతుఁడు - చ్యుతిలేనివాడు - భగవంతుడు}; ఈశుండు = భగవంతుడు {ఈశుండు - ప్రభువు - భగవంతుడు}; అవ్యయుఁడగు = భగవంతుడు అయిన {అవ్యయుడు - వ్యయము కానివాడు - భగవంతుడు }; హరి = విష్ణువు; సుర = దేవతల; గణ = సమూహముచే; సేవ్యుఁడు = సేవింపబడువాడు; క్రతు = యజ్ఞమునకు; ఫలదుఁడగుటఁజేసిరి - ఫలదుఁడు = ఫలితమిచ్చువాడు; అగుటన్ = అగుటచేత; చేసిరి = చేసేరు; మఖముల్ = యజ్ఞములు.

2-99-క.| అగుణుండగు - అగుణుండు = గుణములు లేనివాడు ; అగు = అయిన; పరమేశుఁడు = భగవంతుడు {పరమేశుడు - అత్యున్నత ప్రభువు - భగవంతుడు}; జగములఁగల్పించుకొఱకుఁజతురత - జగములన్ = లోకములను; కల్పించు = సృష్టించు; కొఱకున్ = కోసము; చతురతన్ = మిక్కిలి నేర్పుతో; మాయా = మాయతోకూడిన, నిజముకాని; సగుణుండగుఁగావున - సగుణుండు = గుణములు కలవాడు; అగున్ = అగును; కావునన్ = అందుచేతనే; హరి - హరిన్ = విష్ణువును; భగవంతుండనఁగఁబరఁగె - భగవంతుండు = భగవంతుడు {భగవంతుడు - వీర్యవంతుడు - ఐశ్వర్యవంతుడు - సృష్టికిమూలస్థానము}; అనఁగన్ = అనుట; పరగె = యుక్తమైనది, తగియున్నది; భవ్య = గొప్ప; చరిత్రా = చరిత్రకలవాడ.

2-100-క.| విశ్వాత్ముఁడు - విశ్వాత్ముఁడున్ = విశ్వమే తానైనవాడు ; విశ్వేశుఁడు = విశ్వమునకు ఈశ్వరుడు; విశ్వమయుండఖిలనేత - విశ్వమయుండు = విశ్వమంతయు నిండి ఉన్నవాడు; అఖిలనేతన్ = సర్వమునకు నడిపించువాడు; విష్ణుఁడజుండీ - విష్ణుఁడు = విష్ణువు; అజుండు = పుట్టుకలేని వాడు; ఈ = ఈ; విశ్వములోఁదానుండును - విశ్వము = జగత్తు; లోన్ = లోపల; తాన్ = తాను; ఉండును = ఉండును; విశ్వముదనలోనఁజాల - విశ్వము = జగత్తు; తనన్ = తన; లోనన్ = లోపలనే; చాలన్ = మిక్కిలి; వెలుఁగుచునుండున్ - వెలుఁగుతున్ = ప్రకాశిస్తూ; ఉండున్ = ఉండును.

2-101-చ.। అతని = అతని యొక్క; నియుక్తిఁజెంది - నియుక్తినిన్ = నియమమును; చెంది = అనుసరించి; సచరాచర - సచర = కదులునవి (జంతు , పక్షిజాతులు); అచర = కదలలేనివి (చెట్లుచేమలు); భూత = జీవరాశులతో; సమేత = కూడిన; సృష్టి - సృష్టిన్ = సృష్టిని; నే - ఏన్ = నేను; వితతముగా - వితతముగన్ = వికసించునట్లు; సృజింతుఁబ్రభవిష్ణుఁడు - సృజింతున్ = సృష్టింతును; ప్రభవిష్ణుఁడు = అవతారములెత్తువాడు; విష్ణుఁడు = విష్ణుమూర్తి; ప్రోచుఁబార్వతీపతి - ప్రోచున్ = రక్షించును; పార్వతీపతిన్ = శివుడు {పార్వతీపతి - పార్వతికి భర్త - శివుడు}; లయమొందఁజేయు - లయమున్ = అంతము; ఒందన్ = పొందునట్లు; చేయున్ = చేయును; హరి = భగవంతుడు; పంకరుహోదరుఁడాదిమూర్తి - పంకరుహోదరుఁడు = భగవంతుడు {పంకరుహోదరుడు - పంక-రుహ-ఉదరుడు - విష్ణువు}; ఆదిమూర్తి = భగవంతుడు {ఆదిమూర్తి - సృష్టికి ఆదిన ఉన్నవాడు}; యచ్యుతుఁడు - అచ్యుతుఁడు = భగవంతుడు {అచ్యుతుడు - చ్యుతిలేనివాడు}; త్రి = మూడు; శక్తి - శక్తిన్ = శక్తుల {త్రిశక్తులు - సృష్టి, స్థితి, లయములను మూడు శక్తులు};

యుక్తుఁడగుచుననింతకుఁదాన - యుక్తుఁడున్ = కూడినవాడు; అగుచున్ = అగుచూ; ఇంతకున్ = ఇంతకు; తానన్ = తానే; మూలమై - మూలము = మూలము; ఐ = అయ్యి.

2-102-క.। విను = వినుము; వత్స = కుమారా; నీవు - నీవున్ = నీవు; నన్నడిగిన - నన్నున్ = నన్ను; అడిగిన = అడిగినట్టి; ప్రశ్నకునుత్తరంబు - ప్రశ్న = ప్రశ్న; కున్ = కు; ఉత్తరంబున్ = ఉత్తరము; కేవల = కేవలము; పరమంబును - పరమంబునున్ = అత్యుత్తమును; బ్రహ్మంబీ - బ్రహ్మంబు = బ్రహ్మము; ఈ = ఈ; యఖిలంబునకగునాధార - అఖిలంబున = సమస్తమున; కున్ = కు; అగున్ = అగును; ఆధార = ఆధారమునకు; హేతు = కారణ; భూతము = అయినట్టిది; సుమ్మీ = సుమీ.

2-103-క.। హరి = భగవంతుడు {హరి - పాపములను హరించువాడు}; భగవంతుఁడనంతుఁడు - భగవంతుఁడు = భగవంతుడు; అనంతుఁడు = భగవంతుడు {అనంతుడు - అంతములేనివాడు}; కరుణాంబుధి = దయాసముద్రుడు; సృష్టి = సృష్టించు; కార్య = పనికి; కారణ = కారణమునకు; హేతు = కారణభూతుడై; స్ఫురణుండవ్విభు - స్ఫురణుండు = మెలగువాడు; ఆ = ఆ; విభు = ప్రభువు; కంటెంబరుఁడెవ్వఁడు - కంటెన్ = కంటెను; పరుడు = ఇతరుడు; ఎవ్వఁడున్ = ఎవడును; లేడు - లేడున్ = లేడు; తండ్రి - తండ్రీ = నాయనా; పరికింపంగన్ - పరికింపన్ = పరిశీలనగ చూసినచో.

2-104-సీ.| ఇది = ఇది; యంతయును - అంతయున్ = అంతాకూడ; నిక్కమే - నిక్కము = నిజమైనది; ఏన్ = నేను; బొంకనుత్కంఠ - బొంకన్ = అబద్ధమాడుటలేదు; ఉత్కంఠ = కుతూహలమైన; మతిఁదద్గుణ - మతిన్ = మనసుతో; తత్ = అతని; గుణన్ = గుణములు; ధ్యాన = ధ్యానము యొక్క; మహిమఁజేసి - మహిమన్ = మహిమ; చేసి = వలన; పరికింప - పరికింపన్ = చూడగా; నేనేమి - నేన్ = నేను; ఏమి = ఏమి; పలికిననది - పలికినన్ = పలికితే; అదిన్ = అది; యెల్ల - ఎల్ల = అంతయును; సత్యంబ = నిజమే; యగు - అగున్ = అగును; బుధ = బుద్ధిమంతులచే; స్తుత్య = కీర్తింపబడువాడా; వినుము = వినుము; ధీ = బుద్ధిశక్తి; యుక్త = కలిగినవాడా; మామకేంద్రియములు - మామక = నా యొక్క ; ఇంద్రియములు = ఇంద్రియములు; మఱచియుఁబొరయవసత్య - మఱచియున్ = మరచిపోయికూడ; పొరయువున్ = పొందవు; అసత్య = అబద్ధము; విస్ఫురణమొందుననదిగాక - విస్ఫురణమున్ = స్ఫురించుటమాత్రమైన; ఎందున్ = ఎక్కడైన; అదిన్ = అదే; కాక = కాకుండగ; మత్తనువామ్నాయ - మత్ = నా యొక్క; తనువున్ = శరీరము; ఆమ్నాయ = వేదములకు; తుల్యంబునమరేంద్ర - తుల్యంబున్ = సమానమైనది; అమరేంద్ర = దేవేంద్రునిచే; వందనీయంబునయ్యెఁదవిలి - వందనీయంబున్ = నమస్కరించదగ్గది; అయ్యెన్ = అయినది; తవిలి = పట్టుదలగ;

2-104.1-తే.| యా - ఆ = ఆ; దేవదేవుని - దేవ = దేవతలకే; దేవుని = దేవుడైనవానికి; భవ = సంసారమను; మహాబ్ధి = మహాసముద్రము; తారణంబును - తారణంబునున్ = తరింపజేయునది; మంగళ = శుభములకు; కారణంబునఖిల - కారణంబున్ = కారణమును; అఖిల = సమస్త; సంపత్కరంబునై - సంపత్కరంబున్ = సంపదలను ఇచ్చునది ; ఐ = అయ్యి; యలరు - అలరు = శోభిల్లు; పాద = పాదములు అను; వనజమునకేనొనర్చెద - వనజమున్ = పద్మమున; కున్ = కు; ఏన్ = నేను; ఒనర్చెదన్ = చేసెదను; వందనములు = నమస్కారములు.

2-105-ఉ.| ఆ = ఆ; నళినాక్షున్ = విష్ణుమూర్తికి {నళినాక్షుడు - పద్మముల వంటి కళ్ళు ఉన్నవాడు}; నందనుఁడనయ్యుఁబ్రజాపతినయ్యు - నందనుండన్ = పుత్రుడను; అయ్యున్ = అయినప్పటికిని; ప్రజాపతిన్ = ప్రజాపతిని {ప్రజాపతి - ప్రజల సృష్టికి అధికారి}; అయ్యున్ = అయినప్పటికిని; యోగ = యోగ; విద్యా = విద్య యందు; నిపుణుండనయ్యునుబదంపడి - నిపుణుండన్ = నేర్పరిని; అయ్యున్ = అయినప్పటికిని; పదంపడి = మరి; మజ్జనన - మత్ = నా యొక్క; జనన = పుట్టుక; ప్రకారమే = విధానమే; యేనునెఱుంగనవ్విభుని - ఏను = నేను; ఎఱుంగన్ = తెలిసుకొనలేను; ఆ = ఆ; విభుని = ప్రభువు యొక్క; యిద్ధ - ఇద్ధ = ప్రసిద్ధమైన; మహత్త్వమెఱుంగనేర్తునే - మహత్వము = గొప్పతనము; ఎఱుంగన్ = తెలిసుకొనుట; నేర్తునే = చేయగలనా; కానఁబడున్ - కానన్ = కనిపిస్తుంటుంది; రమేశ = భగవంతునిచే {రమేశుడు - రమ యొక్క భర్త - విష్ణువు}; పరికల్పిత = సృష్టింపబడిన; విశ్వముగొంత - విశ్వము = జగత్తు; కొంత = కొంచెము; కొంతయున్ = కొంచెముగను.

2-106-మ.| విను = వినుము; వేయేటికిఁదాపస - వేయి = వేయి వివరణలు ; ఏటికిన్ = ఎందులకు; తాపస = తాపసులలో; ప్రవర = శ్రేష్టుడ; యివ్విశ్వాత్ముఁడీశుండుదాఁదన - ఈ = ఈ; విశ్వాత్ముఁడు = భగవంతుడు {విశ్వాత్మ - విశ్వ తనరూపమైనవాడు}; ఈశుండున్ = భగవంతుడు; తాన్ = తాను; తన = తనయొక్క; మాయా = మాయ తోకూడిన; మహిమాంతముందెలియఁగాఁదథ్యంబుగాఁజాలడన్నను - మహిమా = మహిమ యొక్క ; అంతమున్ = మొత్తమంతా; తెలియఁగాన్ = తెలియుటకు; తథ్యంబుగాన్ = నిజముగా; చాలడు = సరిపడడు; అన్నను = అనగా; నేనైనను - నేన్ = నేను; ఐననున్ = అయినను; మీరలైన - మీరలు = మీరు; ఐనన్ = అయినను; సురలైనన్ - సురలు = దేవతలు; అనను = అయినను; వామదేవుండునైనను - వామదేవుండు = శివుడు; ఐనను = అయినను; నిక్కంబెఱుఁగంగఁజాలుదుమె - నిక్కంబున్ = నిజమునకు; ఎఱుగంగన్ = తెలియుటకు; చాలుదుమె = సరిపడుతామా; జ్ఞాన = (ఎన్ని) జ్ఞాన; ప్రక్రియా = విధానముల; యుక్తులన్ = యుక్తులు వలనైన.

2-107-వ.| అమ్మహాత్ముండైన - ఆ = ఆ; మహాత్ముడు = మహాత్ముడు; ఐన = అయిన; పుండరీకాక్షుండు - పుండరీకాక్షుండున్ = భగవంతుడు {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మములు) వంటి కన్నులు ఉన్నవాడు }; సర్వజ్ఞుండంటేని - సర్వజ్ఞుండున్ = సర్వమును తెలిసినవాడు; అంటేనిన్ = అన్నట్లయితే.

2-108-క.| గగనముదన - గగనము = ఆకాశము; తన = తన యొక్క; కడపలఁదాఁదగనెఱుగని - కడపలన్ = చివరలను; తాన్ = తాను; తగన్ = తగినట్లు; ఎఱుఁగని = తెలియని; కరణి - కరణిన్ = విధముగ; విభుఁడు = భగవంతుడు {విభుడు - ప్రభువు}; దానెఱుఁగఁడనన్ - తాన్ = తాను; ఎఱుఁగన్ = తెలియడు; అనన్ = అనట వలన; గగన = ఆకాశము; ప్రసవము = పుట్టుట; లేదననగునే - లేదు = లేదు; అనన్ = అన్నట్లుగ; అగునే = వీలగునా ఏమి; సర్వజ్ఞతకున్ = సర్వజ్ఞత్వమునకు; హానిదలంపన్ - హాని = నష్టము; తలంపన్ = ఆలోచించినట్లైతే.

2-109-చ.| తలకొని = పూనుకొని; యమ్మహాత్మకుఁడుదాల్చిన - ఆ = ఆ; మహాత్మకుడు = భగవంతుడు {మహాత్మకుడు - గొప్ప ఆత్మ కలవాడు}; తాల్చిన = ధరించిన; యయ్యవతార - ఆ = ఆ; అవతార = అవతారములు; కర్మముల్ -

కర్మమముల్ = చేసిన పనులు; **వెలయఁగనస్మదాదులము** - వెలయఁగన్ = ప్రకాశముగ; అస్మత్ = నేను; ఆదులము = నాబోటి వారము ; వేయి = అనేక; **విధంబుల** - విధంబులన్ = విధములుగ; **సన్నుతింతుమయ్యలఘుననంతునింజిదచిదాత్మకునాద్యుననీశునీశ్వరుందెలియఁగనేర్తుమే** - సన్నుతింతుము = స్తుతింతుము; ఆ = ఆ; అలఘున్ = భగవంతుని {అలఘున్ - తక్కువన్నది లేని వాడు}; అనంతునిన్ = భగవంతుని {అనంతుడు - అంతములేనివాడు}; చిదచిదాత్మకునిన్ = భగవంతుని {చిదచిదాత్మకుడు - చిత్ ఆచిత్ ఆత్మకుడు - చేతనా అచేతనములు తానే అయినవాడు}; ఆద్యున్ = భగవంతుని {ఆద్యుడు - సమస్తమునకు మూలముఅయినవాడు}; అనీశున్ = భగవంతుని {అనీశుడు - తనకు ఏ ప్రభువు లేని వాడు}; ఈశ్వరున్ = భగవంతుని {ఈశ్వరుండు - అధిపతి}; తెలియఁగన్ = తెలిసికొనుట; నేర్తుమే = చేయగలమా ఏమి; తవిలి = లగ్నుడనై; దివ్య = దివ్యమైన; **చరిత్రునకేను** - చరిత్రన్ = చరిత్రకలవాని; కిన్ = కి; ఏను = నేను; మ్రొక్కె దన్ = నమస్కరించెదను.

2-110-మ.| **పరమాత్ముండజుఁడీ** - పరమాత్మున్ = భగవంతుడు {పరమాత్మ - పరమమైన ఆత్మకలవాడు}; అజుఁడు = భగవంతుడు {అజుడు - పుట్టుకలేనివాడు}; **జగంబుఁబ్రతి** - జగంబున్ = విశ్వమును; ప్రతి = ప్రతియొక్క; **కల్పంబందుఁగల్పించుఁదాఁబరిరక్షించునుద్రుంచునట్టి** - కల్పంబున్ = కల్పము; అందున్ = అందును; కల్పించున్ = సృష్టించును; తాన్ = తానే; పరిరక్షించున్ = పరిరక్షించును; త్రుంచున్ = నాశనము చేయును; అట్టి = అటువంటి; **యనఘున్** - అనఘున్ = భగవంతుని {అనఘుడు - పాపము లేనివాడు }; బ్రహ్మాత్ము = భగవంతుని {బ్రహ్మాత్మున్ - బ్రహ్మపదార్థమే తానైనవాడు}; నిత్యున్ = భగవంతుని {నిత్యున్ - నిత్యమును ఉండువాడు}; **జగద్భరితుంగేవలునద్వితీయుని** - జగద్భరితున్ = భగవంతుని {జగద్భరితుడు - విశ్వమును భరించువాడు}; కేవలున్ = భగవంతుని {కేవలుడు - సర్వంసహా కేవలము తానే అయినవాడు}; అద్వితీయునిన్ = భగవంతుని {అద్వితీయుడు - తనకి సముడు లేదా ఉత్తముడు లేనివాడు}; **విశుద్ధజ్ఞాను** - విశుద్ధజ్ఞానున్ = భగవంతుని {విశుద్ధజ్ఞాను - పరిశుద్ధమైన జ్ఞానము కలవాడు}; **సర్వాత్మునీశ్వరునాద్యంతవిహీను** - సర్వాత్మున్ = సమస్తలోను ఆత్మగా ఉండువాడు; ఈశ్వరున్ = భగవంతుని; ఆద్యంతవిహీనున్ = భగవంతుని {ఆద్యంతవిహీనుడు - ఆది అంతము ఏమాత్రము లేనివాడు}; **నిర్గుణుని** - నిర్గుణునిన్ = భగవంతుని {నిర్గుణుడు - గుణములు (మూడును) లేనివాడు}; **శశ్వన్మూర్తిఁజింతించెదన్** - శశ్వన్మూర్తిన్ = భగవంతుని {శశ్వన్మూర్తి - శశ్వత్ మూర్తి - శాశ్వతమే మూర్తీభవించిన వాడు}; చింతించెదన్ = ధ్యానించెదను.

2-111-చ.| సరస = చక్కటి; గతిన్ = విధముగ; **మునీంద్రులు** - ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; ప్రసన్న = నిర్మలమైన; **శరీర** - శరీరమున్ = దేహమును; **హృషీక** - హృషీకన్ = ఇంద్రియములును; **మానస** - మానసన్ = మనస్సు; **స్ఫురణగలప్పుడవ్విభుని** - స్ఫురణన్ = స్ఫురణలు; కలప్పుడు = కలిగినప్పుడు; ఆ = ఆ; విభుని = ప్రభువు, భగవంతుని; భూరి = అనంతమైన; కళా = కళలతో; కలిత = కూడిన; **స్వరూపముందరమిడి** - స్వరూపమున్ = స్వరూపమును; తరిమిడి = శీఘ్రమే; **చూతురెప్పుడుఁగుతర్కతమోహతిచేతనజ్ఞతంబొరసిన** - చూతురు = దర్శింతురు; ఎప్పుడున్ = ఎప్పుడైతే; కుతర్కన్ = కుతర్కము అనే; తమస్ = చీకటి; హతిన్ = కమ్ముట; చేతన్ = చేత; అజ్ఞతన్ =

అజ్ఞానము అను; పొరసినన్ = పొరలుకమ్మిన; యప్పుడవ్విభుని - అప్పుడున్ = అప్పుడు; ఆ = ఆ; విభుని = ప్రభువు, భగవంతుని; మూర్తిఁగనుంగొన - మూర్తిన్ = స్వరూపమును; కనుంగొనన్ = తెలిసికొన; లేరు = లేరు; నారదా = నారదుడా.

2-112-వ.| అని = అని; వెండియునిట్లనుననఘా - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనున్ = అనెను; అనఘా = పాపములు లేనివాడా; యమ్మహనీయ - ఆ = ఆ; మహనీయున్ = మహనీయుని; తేజోనిధి - తేజస్ = తేజస్సునకు; నిధిన్ = నిధిగ కలవాని; మొదలి = మొదటి; యవతారంబు - అవతారంబున్ = అవతారము; సహస్ర = వేల; శీర్షాది - శీర్ష = శిరస్సులు; ఆది = మొదలైనవి; యుక్తంబయి - యుక్తంబున్ = కలిగినది; అయిన్ = అయిన; ప్రకృతి = ప్రకృతితో, స్వభావములతో; ప్రవర్తకంబగునాది - ప్రవర్తకంబు = తిరుగునది; అగున్ = అయినట్టి; ఆది = పురాణ; పురుష = పురుషుని; రూపం - రూపంబు = స్వరూపము; బగునందుఁగాల - అగున్ = అగును; అందున్ = దానిలో; కాల = కాలము; స్వభావంబులను - స్వభావంబులున్ = స్వభావములు; అను = అనే; శక్తులుదయించెనందుఁగార్య - శక్తులు = శక్తులు; ఉదయించెన్ = పుట్టినవి; అందున్ = వానియందు; కార్య = కార్యము; కారణ = కారణముల; రూపంబయిన - రూపంబు = స్వరూపము; అయిన = అయినట్టి; ప్రకృతి = ప్రకృతి; జనించెఁబ్రకృతివలన - జనించెన్ = జనించినది; ప్రకృతి = ప్రకృతి; వలనన్ = వలన; మహత్తత్త్వంబును - మహత్తత్త్వంబునున్ = మహత్తత్త్వంబును; దానివలననహంకార - దాని = దాని; వలనన్ = వలన; అహంకార = అహంకార {అహంకారత్రయములు - సాత్విక, రాజస, తామస అహంకారములు }; త్రయంబునుబుట్టెనందు - త్రయంబునున్ = త్రయమును; పుట్టెన్ = పుట్టినవి; అందున్ = వానిలో; రాజసాహంకారంబువలననింద్రియంబులును - రాజస = రాజస; అహంకారంబు = అహంకారము; వలనన్ = వలన; ఇంద్రియంబులునున్ = ఇంద్రియములును; సాత్వికాహంకారంబువలననింద్రియ - సాత్విక = సాత్విక; అహంకారంబు = అహంకారము; వలనన్ = వలన; ఇంద్రియ = ఇంద్రియ; గుణ = గుణములు; ప్రధానంబులైన - ప్రధానంబులు = ప్రధానముగా కలవి ; ఐన = అయినట్టి; యధిదేవతలును - అధిదేవతలునున్ = అధిదేవతలును; తామసాహంకారంబువలన - తామస = తామస; అహంకారంబు = అహంకారము; వలనన్ = వలన; భూత = (పంచ) భూతములకు; కారణంబులయిన - కారణంబులున్ = కారణములు; అయిన = అయినట్టి; శబ్ద = శబ్దము; స్పర్శ = స్పర్శము; రూప = రూపము; రస = రసము; గంధ = గంధముల; తన్మాత్రంబులునుంబొడమెఁబంచతన్మాత్రంబులవలన - తన్మాత్రంబులునున్ = తన్మాత్రములును; పొడమెను = జనించినవి; పంచతన్మాత్రంబులన్ = పంచతన్మాత్రములు {పంచతన్మాత్రలు - శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ తన్మాత్రలు (గుణములు)}; వలనన్ = వలన; గగనానిల - గగన = ఆకాశము; అనిల = వాయువు; వహ్ని = అగ్ని; సలిల = నీరు; ధరాదికంబైన - ధరా = భూమి; అధికంబున్ = మొదలైనవి; ఐన = అయినట్టి; భూతపంచకంబుగలిగెనందు - భూతపంచకంబున్ = భూతపంచకములు {భూతపంచకములు - ఆకాశము, వాయువు, అగ్ని, నీరు, భూమి}; కలిగెన్ = కలిగినవి; అందున్ = అందులో; జ్ఞానేంద్రియంబులయిన - జ్ఞానేంద్రియంబులు = జ్ఞానేంద్రియములు {జ్ఞానేంద్రియములు - చర్మమము, కన్ను, చెవి, నాలుక, ముక్కు}; అయిన = అయినట్టి; త్వక్చక్షుశ్శ్రోత్ర - త్వక్ = చర్మము; చక్షుస్ = కన్ను; శ్రోత్ర = చెవి; జిహ్వాఘ్రాణంబులునుగర్మేంద్రియంబులైన - జిహ్వా = నాలుక; ఘ్రాణంబులునున్ = ముక్కు అనునవియును; కర్మేంద్రియంబులు = కర్మేంద్రియములును {కర్మేంద్రియములు - నోరు, చేయి, కాలు. గుదము, ఉపస్థు}; ఐన = అయిన; వాక్పాణి - వాక్ = నోరు; పాణి = చేయి; పాద = కాలు; పాయూపస్థంబులును

- పాయు = గుదము; ఉపస్థంబులునున్ = ఉపస్థులును; మనంబును - మనంబునున్ = మనస్సును; జనియించెనన్నింటి - జనియంచెన్ = పుట్టినవి; అన్నిటన్ = అన్నిటి; సంఘాతంబున - సంఘాతంబునన్ = చక్కటి కలయికచే; విశ్వరూపుండైన - విశ్వరూపుండు = విశ్వరూపము కలవాడు ; ఐన = అయినట్టి; విరాట్పురుషుండు - విరాట్పురుషుండున్ = విరాట్పురుషుడు; పుట్టెనతనివలన - పుట్టెన్ = పుట్టెను; అతని = అతని; వలనన్ = వలన; స్వయంప్రకాశుండయిన - స్వయం = తనంత తానే ; ప్రకాశుండు = ప్రకాశించేవాడు; అయిన = అయినట్టి; స్వరాట్టు = స్వరాట్టు; సంభవించెనందుఃజరాచర - సంభవించెన్ = పుట్టెను; అందున్ = అందులో; చర = చరించు; అచర = చరించని; రూపంబుల - రూపంబులన్ = స్వరూపములతో; స్థావర = కదలలేని; జంగమాత్మకంబయిన - జంగమ = కదలగల; ఆత్మకంబు = లక్షణములు కలది; అయిన = అయినట్టి; జగత్తుగలిగెనందు - జగత్తు = ప్రపంచము; కలిగెన్ = కలిగినది; అందు = అందులో; సత్వ = సత్వ; రజస్తమోగుణాత్మకులమయిన - రజస్ = రజస్; తమో = తమో; గుణాత్మకులము = గుణములు కల వారము ; అయిన = అయినట్టి; విష్ణుండును = విష్ణువును; హిరణ్యగర్భుడనయిన - హిరణ్య = బంగారు {హిరణ్యగర్భుడు - బంగారు అండమున కలిగినవాడు, బ్రహ్మ}; గర్భుండన్ = అండమున కలిగివాడను; అయిన = అయినట్టి; యేనును - ఏనును = నేనును; రుద్రుండునుగలిగితిమందు - రుద్రుండునున్ = శివుడును; కలిగితిమి = పుట్టితిమి; అందున్ = అందులో; సృష్టి - సృష్టిన్ = సృష్టికి; జనన = పుట్టుటకు; కారణుండయిన - కారణుండు = కారణమైనవాడు; అయిన = అయినట్టి; చతుర్ముఖుండు = చతుర్ముఖబ్రహ్మ; పుట్టె - పుట్టెన్ = పుట్టెను; వానివలన - వాని = వాని, అతని; వలనన్ = వలన; దక్షాదులగు - దక్ష = దక్షుడు; ఆదులు = మొదలగు; అగున్ = అయిన; ప్రజాపతులుదొమ్మండ్రుగలిగిరి - ప్రజాపతులు = ప్రజాపతులు {ప్రజాపతులు - నవబ్రహ్మలు - భృగువు, పులస్త్యుడు, పులహుడు, అంగిరసుడు, అత్రి, క్రతువు, దక్షుడు, వసిష్టుడు, మరీచి}; తొమ్మండ్రు = తొమ్మిదిమంది; కలిగిరి = జన్మించిరి; అందు - అందున్ = వానిలో; భవత్ప్రముఖులైన - భవత్ = మీతో; ప్రముఖులు = మొదలగు ప్రముఖులు; ఐన = అయినట్టి; సనకసనందనాది - సనక = సనకుడు; సనందన్ = సనందుడు; ఆది = మొదలైనవారు; యోగీంద్రులును - యోగి = యోగులలో; ఇంద్రులునున్ = శ్రేష్టులును; నాకలోక - నాక = స్వర్గ {నాకలోకము - దుఃఖములేని లోకము}; లోక = లోకమున; నివాసులయిన - నివాసులు = నివాసులు, దేవతలు; అయిన = అయినట్టి; వాసవాదులును - వాసవ = దేవేంద్రుడు; ఆదులును = మొదలగువారును; ఖగలోక - ఖగ = ఆకాశ; లోక = లోకమునకు; పాలకులగు - పాలకులు = పాలించువారు; అగున్ = అయినట్టి; గరుడాదులును - గరుడ = గరుడడు; ఆదులును = మొదలగవారును; నృలోక - నృ = నర, మానవ; లోక = లోకమునకు; పాలకులగు - పాలకులు = పాలించువారు; అగున్ = అయినట్టి; మను = మనువులు; మాంధాతృ - మాంధాతృ = మాంధాత; ప్రముఖులునుదలలోక - ప్రముఖులును = మొదలగు ప్రముఖమైన వారును; తల = తల; లోక = లోకమునకు; పాలకులగుననంత - పాలకులు = పాలించువారు; అగున్ = అయినట్టి; అనంత = అనంతుడు, శేషుడు; వాసుకి = వాసుకి; ప్రభ్రుతులును = మొదలగు ప్రముఖులును; గంధర్వ = గంధర్వులు; సిద్ధ = సిద్ధులు; విద్యాధర = విద్యాధరులు; చారణ = చారణులు; సాధ్య = సాధ్యులు; రక్షోయక్షోరగ - రక్షస్ = రాక్షసులు; యక్ష = యక్షులు; ఉరగ = పాములు; నాగలోక - నాగ = నాగ; లోక = లోకమునకు; పాలురును = పాలించువారును; మఱియు - మఱియున్ = ఇంకను; ఋషులునుపిత్రుదేవతలును - ఋషులునున్ = ఋషులును; పిత్రు = పిత్రు; దేవతలునున్ = దేవతలును;

దైత్య = దైత్యులు; దానవ = దానవులు; భూత = భూతములు; ప్రేత = ప్రేతములు; పిశాచ = పిశాచములు; కూష్మాండ = కూష్మాండులును; పశు = పశువులును; మృగాదులునునుద్భవించిరి - మృగ = జంతవులును; ఆదులును = మొదలగునవియును; ఉద్భవించిరి = జనించిరి; ఇట్టి = ఇటువంటి; జగత్ప్రథమోద్భవంబు - జగత్ = సృష్టికి; ప్రథమ = మొట్టమొదట; ఉద్భవంబున్ = ఉద్భవించుటను; మహత్తత్త్వ = మహత్తత్త్వ; సృష్టి = సృష్టి; యనంబడు - అనంబడున్ = అంటారు; ద్వితీయంబండసంస్థితంబనందగుఁదృతీయంబు - ద్వితీయంబున్ = రెండవది; అండసంస్థితంబున్ = అండసంస్థితము; అనందగున్ = అనవచ్చును; తృతీయంబున్ = మూడవది; సర్వ = సర్వ; భూతస్థంబననొప్పునందైశ్వర్య - భూతస్థంబున్ = భూతస్థంబు; అనన్ = అనగా; ఒప్పున్ = ఒప్పి ఉండును; అందు = వానిలో; ఐశ్వర్య = ఐశ్వర్యము; తేజో - తేజస్ = తేజస్సు; బల = బలము; సంపన్నులైన - సంపన్నులు = సంపదలు కలవారును ; ఐన = అయినట్టి; పురుషులు = పురుషులు; సర్వాత్ముండైన - సర్వ = సమస్తమునకు; ఆత్ముండున్ = ఆత్మ అయినవాడు; ఐన = అయినట్టి; నారాయణుని = విష్ణువుని {నారాయణు - నారములు అందు వసించువాడు, భగవంతుడు}; యంశ - అంశ = అంశతో; సంభవులుగానెఱుంగుము - సంభవులున్ = పుట్టినవారు; కాన్ = అయినట్లు; ఎఱుంగుము = తెలియుము; అప్పుండరీకాక్షుని - ఆ = ఆ; పుందరీకాక్షుని = భగవంతుని; లీలావతారంబులనంతంబులుదత్కర్మంబులు - లీలా = లీలతో; అవతారంబులున్ = అవతారములు; అనంతంబులున్ = అనేకము; తత్ = అతని; కర్మంబులున్ = చేసిన పనులు; లెక్కపెట్టనెవ్వరికినినలవిగాదు - లెక్కపెట్టన్ = లెక్కించుటకు; ఎవ్వరికిని = ఎవరికైనను; అలవిన్ = వీలు; కాదు = కాదు; అయినను = అయినప్పటికిని; నాకుందోఁచినంత - నాకున్ = నాకు; తోఁచిన్ = వచ్చిన; అంతన్ = అంతా; నీకెఱింగించెద - నీకున్ = నీకు; ఎఱింగించెదన్ = తెలిపెదను; వినుము = వినుము.

2-113-ఉ.| అన్య = ఇతరుల; కథానులాపములహర్నిశమున్ - కథ = కథలు; అనులాపములున్ = మరల మరల చెప్తుంటే; అహర్ = పగళ్ళు; నిశమున్ = రాత్రుళ్ళును; వినునట్టి - వినున్ = వినుచుండే; అట్టి = అలాంటివారు; సత్క్రియా = మంచి పనులన్నవే; శూన్యములైన - శూన్యములు = లేనట్టివి; ఐన = అయినట్టి; కర్ణములు - కర్ణములన్ = చెవులతో; సూరి = పండిత; జన = జనులచే; స్తుత = పొగడబడు వాడా; సర్వ = సమస్త; లోక = లోకములలోను; సమ్మాన్యమునై - సమ్మాన్యమున్ = గౌరవింపబడునది; ఐ = అయ్యి; తనర్చు = తరింపజేయు; హరి = హరి యొక్క; మంగళ = శుభకరమైన; దివ్య = దివ్యమైన; కథామృతంబు - కథా = కథలు అను ; అమృతంబున్ = అమృతమును; సౌజన్యతఁగ్రోలవయ్య - సౌజన్యతన్ = మంచితనము {సౌజన్యము - సుజనుల లక్షణము}; గ్రోలు = త్రాగుము; అయ్య = నాయనా; బుధ = బుధులలో; సత్తమ = అత్యుత్తమ; యే - యేన్ = నేను; వివరించి = సవివరముగ; చెప్పెదన్ = చెప్పుతాను.

2-114-వ.| అని = అని; పలికి = చెప్పి; నారదుంజూచి - నారదున్ = నారదుని; చూచి = చూసి; మఱియునిట్లనియె - మఱియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-115-మ.| కనకాక్షుండు - కనకాక్షుండున్ = హిరణ్యాక్షుడు {కనకాక్షుడు - హిరణ్యాక్షుడు - బంగారు కళ్ళు ఉన్న వాడు }; భుజావిజృంభణమునన్ - భుజా = భుజముల యొక్క ; విజృంభణమునన్ = చెలరేగిన బలముతో; క్ష్మాచక్రముంజాపఁజుట్టిన - క్ష్మా = భూమి; చక్రమున్ = మండలమును; చాపన్ = చాపను; చుట్టిన = చుట్టిన; మాడ్కింగొని - మాడ్కిన్ = విధముగ; కొని = పట్టుకొని; పోవ - పోవన్ = పోగా; యజ్ఞమయ - యజ్ఞ = యజ్ఞముల; మయన్ = మయమైన; దంష్ట్రి = కోరలపంది, అడవిపంది; స్వాకృతిందాల్చి - స్వా = తనయొక్క; ఆకృతిన్ = ఆకారముగ; తాల్చి = ధరించి, అవతరించి; యద్దనుజాధీశ్వరుఁదాఁకి - ఆ = ఆ; దనుజ = దానవుల; అధీశ్వరున్ = మహారాజును; తాఁకి = ఎదిరించి; యబ్ధి - అబ్ధి = సముద్రము; నడుమన్ = మధ్యలో; దంష్ట్రా = కోరల; హతిందుంప - హతిన్ = పోట్లతో; త్రుంపన్ = చీల్చిచెండాడగా; ధాత్రినిగూలెంగులిశా - ధాత్రిన్ = భూమిపైన; కూలెన్ = కూలిపోయెను; కులిశా = వజ్రాయుధము; హతింబడు - హతిన్ = దెబ్బకు; పడు = పడిపోవు; మహాద్రింబోలి - మహా = పెద్ద; అద్రిన్ = కొండ; పోలిన్ = వలె; యత్యుగ్రతన్ - అతి = మిక్కిలి; ఉగ్రతన్ = భయంకరముగ.

2-116-వ.| మఱియు - మఱియున్ = ఇంక; సుయజ్ఞావతారంబు - సుయజ్ఞ = సుయజ్ఞని; అవతారంబున్ = అవతరించుటను; వినుమనియిట్లనియె - వినుము = వినుము; అని = అని చెప్పి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-117-సీ.| ప్రకట - ప్రకటన్ = ప్రసిద్ధమైన; రుచి = రుచి అను; ప్రజాపతికిని - ప్రజాపతి = ప్రజాపతి {ప్రజాపతి - ప్రజల ఉత్పత్తికి అధిపతి}; కిన్ = కిని; స్వాయంభువుని = స్వాయంభువ మనువు; కూఁతురాకూతి - కూఁతురున్ = కుమార్తె; ఆకూతి = ఆకూతి {ఆకూతి - ఆకూతములు కలది - మంచి తలంపులు కలది}; యను - అను = అనే; లతాంగికర్థి - లతాంగిన్ = స్త్రీ {లతాంగి - లతల వంటి సున్నిత దేహము కలది , స్త్రీ}; కిని = కిని; అర్థిన్ = కోరి; జన్మించి = పుట్టి; సుయజ్ఞుండు - సుయజ్ఞుండు = సుయజ్ఞుడు; నానొప్పునతఁడు - నాన్ = అని; ఒప్పున్ = ఒప్పుతున్న; అతఁడు = అతడు; దక్షిణ = దక్షిణ; యనునతివ - అను = అనే; అతివన్ = స్త్రీ; యందు - అందున్ = అందు; సుయమ = సుయమ; నామామర - నామ = పేరు కల; అమర = దేవతల; స్తోమంబుఁబుట్టించి - స్తోమంబున్ = సమూహమును; పుట్టించి = పుట్టించి; యింద్రుఁడై - ఇంద్రుఁడు = ఇంద్రుడు; ఐ = అయ్యి; వెలసి = ప్రకాశించి; యుపేంద్ర - ఉపేంద్ర = విష్ణువు; లీలనఖిల - లీలన్ = వలె; అఖిల = సమస్త; లోకంబుల - లోకంబులన్ = లోకముల; యార్తి - ఆర్తిన్ = దుఃఖమును; హరించిననతని - హరించినన్ = హరించివేయగా, పోగొట్టగ; అతని = అతని; మాతామహుండైన - మాతామహుండు = తల్లియొక్క తండ్రి, తాత; ఐన = అయినట్టి; మనువు = మనువు (స్వాయంభువుడు);

2-117.1-తే.| తన = తన; మనంబునఁదచ్చరిత్రమునకలరి - మనంబునన్ = మనస్సులో; తత్ = అతని; చరిత్రమున్ = నడవడిక; కున్ = కు; అలరి = సంతోషించి; పరమ = గొప్ప; పుణ్యుండు = పుణ్యాత్ముడు; హరి = హరి {హరి - దుఃఖములను హరింపజేయు వాడు - విష్ణువు}; యని - అని = అని; పలికెఁగాననంచిత - పలికెన్ = పలికెను; కానన్ = అందుచేత; అంచిత = పూజనీయమైన; జ్ఞాననిధి - జ్ఞాన = జ్ఞానమునకు; నిధి = నిధి; యై - ఐ = అయ్యి; సుయజ్ఞుఁడెలమిఁదాపనోత్తమ -

సుయజ్ఞుఁడు = సుయజ్ఞ; ఎలమిన్ = ప్రసిద్ధముగ; తాపస = తాపసులలో; ఉత్తమ = ఉత్తముడ; హరి = భగవంతుని {హరి - దుఃఖములను హరింపజేయు వాడు - విష్ణువు}; యవతారమయ్యె - అవతారము = అవతారము; అయ్యెన్ = అయ్యెను.

2-118-వ.| అని = అని; చెప్పి = చెప్పి; సాంఖ్య = సాంఖ్యము అను; యోగ = యోగమున; ప్రవర్తకాచార్య - ప్రవర్తక = ప్రవర్తకము చేసిన; ఆచార్య = గురువులలో; వర్యుండగు - వర్యుండు = గొప్పవాడు; అగు = అయిన; కపిలుని - కపిలునిన్ = కపిలును; యవతారంబు - అవతారంబున్ = అవతారమును; వినుమనియిట్లనియె - వినుము = వినుము; అని = చెప్పి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-119-చ.| ధృతమతి - ధృతమతిన్ = బుద్ధిశాలి {ధృతమతి - ధరించిన బుద్ధి కలది}; దేవహూతికిని - దేవహూతి = దేవహూతి; కిన్ = కిని; దివ్య = దివ్యమైన; విభుండగు - విభుండు = ప్రభువు; అగు = అయిన; కర్దమ = కర్దమ; ప్రజాపతికిఁబ్రమోదమొప్ప - ప్రజాపతి = ప్రజాపతి {ప్రజాపతి - ప్రజల ఉత్పత్తికి పతి}; కిన్ = కిని; ప్రమోదము = సంతోషము; ఒప్పన్ = అగునట్లు; నవ = తొమ్మిది మంది, ఉదయిస్తున్న; భామలతోఁగపిలాఖ్యుఁబుట్టి - భామలన్ = ఆడపిల్లలు, సూర్యకిరణకాంతి; తోన్ = తో; కపిల = కపిలుడు; ఆఖ్య = అను పేరుతో; పుట్టి = జనించి; యే - ఏ = ఏ; గతి - గతిన్ = విధముగనైతే; హరి - హరిన్ = హరిని; పొందునట్టి - పొందున్ = పొందగలమో; అట్టి = అటువంటి; సుభగంబగు - సుభగంబు = శ్రీకరము; అగు = అయిన; సాంఖ్యముదల్లికిచ్చి - సాంఖ్యమున్ = సాంఖ్యమును {సాంఖ్యము - సాంఖ్యాశాస్త్రము}; తల్లి = మాత; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; దుష్కృతములు - దుష్కృతములున్ = పాపములు; వాసి - వాపి = రూపుమాపి; చూపె - చూపెన్ = చూపెను; ముని = మునులచే; సేవితమై - సేవితము = సేవింపబడునది; ఐ = అయ్యి; తనరారు = ప్రకాశించు; మోక్షమున్ = మోక్షమును.

2-120-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; దత్తాత్రేయావతారంబు - దత్తాత్రేయ = దత్తాత్రేయ; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-121-సీ.| తాపసోత్తముఁడత్రి - తాపస = తాపసులలో; ఉత్తముఁడు = ఉత్తముడు; అత్రి = అత్రి; తనయునిఁగోరి - తనయునిన్ = కుమారుని; కోరి = కావలెనని; రమేశు - రమేశున్ = విష్ణుని {రమేశు - రమ (లక్ష్మి) యొక్క భర్త - హరి }; వేఁడిన - వేఁడినన్ = ప్రార్థించగ; హరి = విష్ణువు {హరి - దుఃఖములను హరించువాడు - భగవంతుడు}; యేను - ఏను = నేను; నీకుననఘ - నీకున్ = నీకు; అనఘ = పాపములు చేయనివాడా; దత్తుడనైతినని - దత్తుడన్ = దానము చేయబడిన వాడిని; ఐతిన్ = అయితిని; అని = అని; పల్కు = పలికిన; కతముననతఁడు - కతమున = కారణమున; అతఁడు = అతడు; దత్తాత్రేయుఁడై - దత్తాత్రేయుఁడు = దత్తాత్రేయుడు; ఐ = అయ్యి; జనించెనమ్మహాత్ముని - జనించెన్ = పుట్టెను; ఆ = ఆ; మహాత్మునిన్ = మహాత్ముని; చరణాబ్జ - చరణ = పాదములు అను; అబ్జ = పద్మములు; పరాగ = పుప్పొడి రేణువుల; సందోహంబుచేఁబూత - సందోహంబున్ = సమూహము; చేన్ = చేత; పూతన్ = పవిత్రమైన; దేహులగుచు - దేహులు = దేహము కలవారు; అగుచున్ = అగుచు; హైహయ = హైహయ; యదు = యదు; వంశులైహికాముష్మిక - వంశులు =

వంశస్తులు; ఐహిక = ఇహలోక; ఆముష్మిక = పరలోక; ఫల = ఫలిత; **రూపమగు** - రూపమున్ = రూపము; అగు = అయినట్టి; యోగ = యోగము వలని; **బలము** - బలమున్ = శక్తి; వడసి = పొంది;

2-121.1-తే.| సంచిత = కూడబెట్టిన, పోగుపడ్డ; **జ్ఞాన** - జ్ఞాన = జ్ఞానము యొక్క; ఫల = ఫలితము; **సుఖైశ్వర్య** - సుఖ = సుఖము; ఐశ్వర్య = ఐశ్వర్యము; శక్తి = బలము; **శౌర్యములఁబొంది** - శౌర్యము = శౌర్యము; పొంది = పొంది; తమ = తమ; కీర్తి = పేరప్రతిష్టలు; **చదల** - చదలన్ = దిక్కుల; **వెలుఁగనిందునందును** - వెలుఁగన్ = ప్రకాశించగ; ఇందున్ = ఇహలోకమున; అందున్ = పరలోకమున; **వాసికినెక్కిరట్టి** - వాసికిన్ = ప్రసిద్ధికిని; ఎక్కిరి = పొందిరి; అట్టి = అటువంటి; దివ్యతర = మిక్కిలి దివ్యమైన {దివ్యము - దివ్యతరము - దివ్యతమము}; **మూర్తి** - మూర్తిన్ = రూపుడైన; **విష్ణునుతింపఁదరమె** - విష్ణున్ = భగవంతుని; నుతింపన్ = స్తుతించుట; తరమె = తరమా ఏమి.

2-122-వ.| **వెండియు** - వెండియున్ = మరియును; **సనకాద్యవతారంబు** - సనక = సనకుడు; ఆది = మొదలగువారి; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-123-సీ.| అనఘాత్మ = పుణ్యాత్ముడా; **యేనుగల్పాదిని** - ఏను = నేను; కల్ప = కల్పమునకు; ఆదిని = మొదట్లో; **విశ్వంబు** - విశ్వంబున్ = ప్రపంచమును; **సృజియింపఁదలఁచి** - సృజియింపన్ = సృష్టింపను; తలఁచి = వలయుననుకొని; **యంచిత** - అంచిత = చక్కని; **తపంబునర్థిఁజేయుచు** - తపంబున్ = తపస్సుని; అర్థిన్ = కోరి; చేయుచు = చేస్తూ; సన = సన; **యని** - అని = అని; **పల్కుటయునది** - పల్కుటయున్ = ఉచ్చరింటయును; అది = దాని; **కారణంబుగ** - కారణంబుగన్ = వలన; **సనాఖ్యలనుగల** - సన = సన; ఆఖ్యలను = పేర్లను; కల = కలిగి; సనందన = సనందన; సనక = సనకుడు; సనత్కుమార = సనత్కుమారుడు; సనత్సుజాతులు = సనత్సుజాతుడు అను; నల్వురు = నలుగురు; **సంభవించి** - సంభవించు = జన్మించి; మానస = మనసున స్వీకరించిన; **పుత్రు** - పుత్రులు = కుమారులు; **లై** - ఐ = అయ్యి; **మహి** - మహిన్ = భూమిపై; **నుతి** - నుతికి = వినుతికి; **కెక్కిరి** - ఎక్కిరి = ఎక్కిరి; పోయిన = కిందటి; **కల్పాంతమున** - కల్పాంతమునన్ = కల్పాంతము; **నశించినట్టి** - నశించి = నశించిపోయిన; అట్టి = అటులంటి;

2-123.1-తే.| **యాత్మీయతత్త్వంబుపుట్టఁజేసి** - ఆత్మీయ = ఆత్మ కు సంభందించిన; తత్త్వంబున్ = తత్త్వమును; పుట్టన్ = పుట్టునట్లు, పునరుజ్జీవితము; చేసి = చేసి; సాంప్రదాయక = ఒక సంప్రదాయ పరంపరల; **భంగిని** - భంగిన్ = పద్ధతిని; **జగతినెల్లగలుగఁజేసిరి** - జగతిన్ = ప్రపంచము; ఎల్లన్ = అంతయను; కలుగఁన్ = వ్యాపింప; చేసిరి = చేసిరి; **యవ్విష్ణు** - ఆ = ఆ; విష్ణు = విష్ణుని; **కళలఁదనరి** - కళలఁన్ = అంశలతో; తనరి = ప్రసిద్ధులై; **నలువురయ్యునునొక్కఁడ** - నలువురు = నలుగురు; అయ్యును = అయినప్పటికిని; ఒక్కఁడన్ = ఒక్కడే అన్నట్లు; నయ = మంచి; చరిత్ర = చరిత్ర కల వాడ.

2-124-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **నరనారాయణావతారంబు** - నరనారాయణ = నరనారాయణుల; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-125-క.| గణుతింపఁగ - గణుతింపఁగన్ = ఎంచిచూసిన; నర = నర; నారాయణులన - నారాయణులు = నారాయణులు; అనన్ = అనగ; ధర్మునకునుదయమందిరి - ధర్మున్ = ధర్ముడున; కున్ = కు; ఉదయమందిరి = పుట్టిరి; దాక్షాయణియైన - దాక్షాయణి = దక్షుని కూతురు; ఐనన్ = అయిన; మూర్తివలనంబ్రణుత - మూర్తి = మూర్తి అనే ఆమె; వలనన్ = వలన; ప్రణుత = స్తుతింపబడిన; గుణోత్తరులు - గుణ = గుణములు కలవారిలో; ఉత్తరులు = ఉత్తములు; పరమ = అత్యుత్తమ; పావన = పవిత్రమైన; మూర్తుల్ - మూర్తులు = స్వరూపులు.

2-126-క.| అనఘులు = పాపములు లేనివారు; బదరీ = బదరీ అను {బదరీ - రేగుపళ్ళు }; వనమున - వనమునన్ = వనములో; వినుత = వినుతులు చేయబడ్డ; తపోవృత్తినుండ - తపస్ = తపసు; వృత్తిన్ = చేయుచు; ఉండన్ = ఉండగ; విబుధాధిపుఁడున్ - విబుధ = దేవతలకు {విబుధాధిపుడు - దేవతలకు ప్రభువు - దేవేంద్రుడు}; అధిపుఁడున్ = ప్రభువు - దేవేంద్రుడు; మనమున - మనమునన్ = మనసులో; నిజ = తన; పద = పదవికి; హానికి - హానికిన్ = నష్టమగునని; ఘనముగఁజింతించి - ఘనముగఁన్ = ఎక్కువగ; చింతించి = విచారించి; దివిజ = దేవ; కాంతామణులన్ = స్త్రీలలో ఉత్తములు - అప్సరసలు {దివిజకాంతామణులు - దేవరమణులు - అప్సరసలు}.

2-127-క.| రావించి = పిలిపించి; తపో - తపస్ = తపస్సునకు; విఘ్నముఁగావింపుండనుచుబనుపఁగడు - విఘ్నమున్ = ఆటంకమును; కావింపుడు = చేయండి; అనుచున్ = అనుచు; పనుపన్ = నియోగించగ; కడు = మిక్కిలి; వేడుకతో - వేడుకన్ = వేడుక; తోన్ = తో; భావభవనీకినులనఁగా - భావభవ = మన్మథుని {భావభవుడు - (కామ) భావములను పుట్టించు వాడు, మన్మథుడు}; అనీకినులు = సైనికులు; అనఁగా = అన్నట్లుగ; వనితలు = (దేవ) రమణులు; సనిరి = వెళ్ళిరి; బదరికా = బదరిక {బదరిక - రేగుపళ్ళు}; వనమునకున్ - వనమున్ = ఆశ్రమము; కున్ = నకు.

2-128-వ.| అందు - అందున్ = అందులో (ఆ బదరికాశ్రమములో).

2-129-మ.| నరనారాయణులున్న - నర = నరుడు; నారాయణులు = నారాయణులు; ఉన్న = అన్నట్టి; చోటికి - చోటికిన్ = స్థలమునకు; మరున్నారీ - మరున్ = దేవ; నారీ = రమణుల; సమూహంబు - సమూహంబున్ = సమూహము; భాస్వర = ప్రకాశించు; లీలంజని - లీలన్ = లీలతో; చని = వెళ్ళి; రూప = రూపము; విభ్రమ - విభ్రమము = శృంగార భంగిమల; కళా = కళలోని; చాతుర్యమేపారఁగాఁబరిహాసోక్తులనాటపాటలఁజరిపంజూచి - చాతుర్యమున్ = నేర్పరితము; ఏపారగాన్ = అతిశయింపగ; పరిహాసోక్తులన్ = పరిహాసపుమాటల; ఆట = ఆటలు; పాటలన్ = పాటలుతో; చరింపన్ = తిరుగుతుండగ; చూచి = చూసి; నిశ్చింతతన్ = నిశ్చింతగా; భరిత = నిండు; ధ్యాన - ధ్యానన్ = ధ్యానముతో కూడిన; తపఃప్రభావ - తపః = తపస్సు యొక్క; ప్రభావన్ = మహిమందు; నిరతింబాటించి - నిరతిన్ = మిక్కిలి ఆసక్తి; పాటించి = పాటిస్తూ; నిష్కాములై - నిష్కాములు = కోరికలు లేని వారు; ఐ = అయ్యి.

2-130-క.| క్రోధముదమ - క్రోధమున్ = కోపమును; తమ = తమయొక్క; తపములకును - తపములున్ = తపస్సుల; కున్ = కు; బాధకమగుటెఱిఁగి - బాధకము = నష్టపరచునది; అగుటన్ = అగుట; ఎఱిఁగి = తెలిసి; దివిజ = దేవ;

భామలపైనమ్మేధాత్మకులొక - భామలన్ = రమణుల; పైనన్ = మీద; ఆ = ఆ; మేధ = ప్రజ్ఞాయుత; ఆత్మకులు = స్వభావము కలవారు; ఒక = ఒక; యింతయుఁగ్రోధముఁదేరైరి - ఇంతయున్ = ఇంతకూడ, కొంచెము కూడ; క్రోధమున్ = కోపమును; తేరైరి = తెచ్చుకొన లేదు; సత్వ = సాత్విక; గుణ = గుణములు; యుతులగుటన్ - యుతులు = కలవారు; అగుటన్ = అగుటచేత.

2-131-క.| నారాయణుఁడప్పుడుదన - నారాయణుఁడు = నారాయణుడు; అప్పుఁడు = అప్పుడు; తన = తన; యూరువు - ఊరువున్ = తొడను; వెసఁజీఱనందునుదయించెనుబెంపారంగనూర్వశీ - వెసన్ = వేగముగ; చీఱగన్ = గీరగా, గోకగా; అందున్ = అందువలన; ఉదయించెన్ = పుట్టెను; పెంపు = గొప్పతనము; ఆరంగన్ = మించుతుండగ; ఊర్వశీ = ఊర్వశియు; ముఖ = మొదలగు; నారీ = స్త్రీ; జన = జనముల; కోటి = సమూహము; దివిజ = దేవతా; నారులు = స్త్రీలు; మెచ్చన్ = మెచ్చుకోగా.

2-132-క.| ఊరువులందు - ఊరువులు = తొడలు; అందున్ = అందు; జనించిన = పుట్టిన; కారణముననూర్వశి - కారణమున = కారణము వలన; ఊర్వశి = ఊర్వశి; యన - అనన్ = అని; ఘనతకునెక్కెన్ - ఘనతన్ = పేరు; ఎక్కన్ = పొందగ; వారల = వారల; రూప = రూపములు; విలాస = విలాసములు; విహారములకునోడిరంతనమరీ - విహారములన్ = విహారముల; కున్ = కు; ఓడిరి = ఓడిపోయిరి; అంతన్ = అంతట; అమరీ = దేవతా; జనముల్ = జనములు.

2-133-వ.| అంతందాము - అంతన్ = దానితో; తాము = తాము; నరనారాయణుల - నర = నరుని; నారాయణుల = నారాయణుని; తపోవిఘ్నంబుగావింపంబూని - తపస్ = తపస్సును; విఘ్నంబున్ = ఆటంకము; కావింపన్ = చేయ; పూని = తలచి; చేయు = చేస్తున్న; విలాసంబులు - విలాసంబులున్ = విలాసాలు; మానసిక = మనసున; సంకల్ప = అనుకొన్నంత; మాత్రంబున - మాత్రంబునన్ = మాత్రము చేతనే; సృష్టి - సృష్టిన్ = సృష్టించుట; స్థితి - స్థితిన్ = నడపుట; సంహారంబులొనర్పంజాలునమ్మహాత్ములదెసంబనికి - సంహారంబున్ = లయించుట; ఒనర్పన్ = చేయ; చాలున్ = గలిగిన; ఆ = ఆ; మహాత్ములు = గొప్పవారి {మహాత్ములు - గొప్ప ఆత్మ (స్వభావము) కల వారు}; దెసన్ = వద్ద; పనికి = ఉపయోగము; రాక = లేక; కృతఘ్నునకుంజేయునుపకృతులుంబోలె - కృతఘ్నున్ = కృతఘ్నున {కృతఘ్నుడు - చేసిన మేలు మరచు వాడు}; కున్ = కు; చేయు = చేసిన; ఉపకృతులున్ = సహాయములు; పోలెన్ = వలె; నిష్ఫలంబులైన - నిష్ఫలంబులున్ = ఉపయోగము లేనివి; ఐన = అగుట చేత; సిగ్గునగుందుచునూర్వశిందమకు - సిగ్గునన్ = సిగ్గుతో; కుందుచూ = కుంగిపోతూ; ఊర్వశిన్ = ఊర్వశిని; తమకున్ = తమకు; ముఖ్యురాలింగాఁగైకొని - ముఖ్యురాలుగాన్ = నాయకిగా; కైకొని = స్వీకరించి; తమ = తాము; వచ్చిన = వచ్చిన; జాడన - జాడఁన్ = దారిని; మరలి = వెనుతిరిగి; చనిరంత - చనిరి = వెళ్ళిరి; అంత = అప్పుడు.

2-134-క.| కాముని = మన్మథుని; దహించెఁగ్రోధ - దహించెఁన్ = కాల్చివేసెను; క్రోధ = కోపము యొక్క; మహా = గొప్ప; మహిమను - మహిమనున్ = మహిమచే; రుద్రుఁడట్టి - రుద్రుఁడున్ = శివుడు; అట్టి = అటువంటి; యతి - అతి = ఎక్కువ; కోపమునా - కోపమున్ = కోపమును; ఆ = ఆ; ధీమంతులు - ధీ = బుద్ధి; మంతులున్ = శాలురు; గెలిచిరనంగామము -

గెలిచిరి = గెలిచినారు; అనన్ = అనగ; కామమున్ = కామమును; గెలుచుటలుసెప్పఁగానేమిటి - గెలుచుటలున్ = గెలుచుట; చెప్పగ = చెప్పుట; ఏమిటి = ఎందుల; కిన్ = కు.

2-135-వ.| అట్టి = అటువంటి; నరనారాయణావతారంబు - నర = నరుడు; నారాయణ = నారాయణుల; అవతారంబున్ = అవతారము; జగత్ = లోకములను; పావనమబున్ = పవిత్రము చేయునది; ఐ = అయ్యి; విలసిల్లె - విలసిల్లెన్ = ప్రసిద్ధికెక్కెను; వెండియు - వెండియున్ = మరియు; ధ్రువావతారంబు - ధ్రువ = ధ్రువుని; అవాతారంబున్ = అవతారమును; వివరించెద - వివరించెదన్ = వివరముగ చెప్పెదను; వినుము = వినుము.

2-136-సీ.| మానిత = గౌరవిపబడిన; చరితుఁ - చరితుఁడు = ప్రవర్తన కలవాడు; డుత్తానపాదుఁడను - ఉత్తానపాదుండు = ఉత్తానపాదుడు; అనున్ = అనే; భూవరేణ్యునకు - భూవరేణ్యున్ = బ్రాహ్మణుని {భూవరేణ్యుడు - భూమిపైన శ్రేష్ఠుడు, రాజు}; కున్ = కి; సత్పుత్త్రుఁడనగనుదయించి - సత్ = మంచి; పుత్త్రుఁడు = కుమారుడు; అనగ = అయ్యి; ఉదయించెన్ = పుట్టెను; మహిమఁబెంపొంది - మహిమఁన్ = గొప్పతనముతో; పెంపొందిన్ = వృద్ధిని; పొంది = పొంది; బాల్యంబున - బాల్యంబునన్ = బాల్యములో; జనకుని = తండ్రి; కడనుండి - కడ = వద్ద; నుండి = నుండి; సవితి - సవతి = సవతి; తల్లిదనునాడు - తల్లి = తల్లి; తనున్ = తనను; ఆడు = పలుకు; వాక్యాస్త్ర - వాక్ = మాటలు అను ; అస్త్ర = అస్త్రముల; తతిఁగుంది - తతిన్ = సమూహమునకు; కుంది = బాధపడి; మహిత = గొప్ప; తపంబుగావించి - తపంబున్ = తపస్సును; కావించి = చేసి; కాయంబుతోడఁజని - కాయంబున్ = దేహము; తోడన్ = తోసహా; చని = వెళ్ళి; మింట - మింటన్ = ఆకాశములో; ధ్రువ = స్థిరమైన; పద = స్థానమున; స్థాయి = స్థిరుడు; యై - ఐ = అయ్యి; యటమీఁదనర్థి - అటమీదన్ = ఆపైన; అర్థిన్ = కోరికతో; వర్తించు - వర్తించున్ = ప్రవర్తించు; భృగ్వాది - భృగు = భృగువు; ఆది = మొదలగు; మునులుఁజతుర - మునులున్ = మునులు; చతుర = నేర్పరితనమైన;

2-136.1-తే.| గతిగ్రింద - గతిన్ = విధముగ; క్రిందన్ = క్రింద; వర్తించు - వర్తించున్ = తిరుగుతుండే; సప్తఋషులుఁబెంపు - సప్తఋషులున్ = సప్తఋషులు; పెంపున్ = గొప్పగ; దీపింపఁదన్నునుతింప - దీపింపన్ = ప్రకాశించుతు; తన్నున్ = తనను; నుతింపన్ = కీర్తిస్తుండగ; వెలసి = ఏర్పడి; ధ్రువుఁడు = ధ్రువుడు; నానొప్పి - నాన్ = అనే పేరుతో ; ఒప్పి = ప్రసిద్ధుడై; యవ్విష్ణుతుల్యుఁడగుచునున్న - ఆ = ఆ; విష్ణున్ = విష్ణువునకు; తుల్యుఁడు = సమానుడు; అగుచున్ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; పుణ్యాత్ముఁడిప్పుడునున్నవాఁడు - పుణ్యాత్ముఁడున్ = పుణ్యస్వరూపుడు; ఇప్పుడున్ = ఇప్పుడుకూడ; ఉన్న వాడు = ఉన్నాడు.

2-137-వ.| మఱియుఁబృథుని - మఱియున్ = ఇంక; పృథుని = పృథువు యొక్క; యవతారంబు - అవతారంరంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-138-ఉ.| వేనుఁడు = వేనుడు; విప్రభాషణ - విప్ర = బ్రాహ్మణుల; భాషణ = మాటలు అను, శాపము అను ; పవి = వజ్రాయుధపు; ప్రహతి = దెబ్బ వలన; చ్యుత = భ్రష్టుపడిన; భాగ్య = భాగ్యము; పౌరుషుండై - పౌరుషుండు = పౌరుషము

కలవాడు; ఐ = అయ్యి; నిరయంబునంబడిననాత్మ - నిరయంబునన్ = నరకములో; పడినన్ = పడిపోగా; ఆత్మ = తన; తనూభవుఁడై - తనున్ = శరీరమున; భవుఁడు = పుట్టినవాడు; ఐ = అయ్యి; పృథుండు = పృథుడు; నాఁబూని - నాన్ = పేరు; పూని = పొంది; జనించి - జనించి = పుట్టి; తజ్జనకుఁబున్నరకంబునుబాపె - తత్ = ఆ; జనకుఁన్ = తండ్రికి; పున్న = పున్నామ; నరకంబున్ = నరకమును; పాపెన్ = పోగొట్టెను; మేదినిన్ = భూమిని; ధేనువుఁజేసి - ధేనువున్ = ఆవును; చేసిన్ = చేసి; వస్తు = వస్తువుల; వితతింబితికెన్ - వితతిన్ = సమూహమును; పితికెన్ = పితికెను; హరి = విష్ణువు యొక్క; సత్కళాంశుఁడై - సత్ = మంచి; కళా = కళల; అంశుఁడు = అంశలు కలవాడు; ఐ = అయ్యి.

2-139-వ.| అని = అని; మఱియు - మఱియున్ = ఇంక; వృషభావతారంబునెఱిఁగింతు - వృషభ = వృషభ; అవతారంబున్ = అవతారమును; ఎఱింగింతున్ = తెలిపెదను; వినుము = వినుము; ఆగ్నీంధ్రుండను - అగ్నీంధ్రుండు = అగ్నీంధ్రుడు; అను = అను; వానికి = వానికి; నాభి = నాభి; యనువాఁడుదయించెనతనికి - అనువాఁడు = అనేవాడు; ఉదయించి = పుట్టి; అతనికిన్ = అతనికి; మేరుదేవి = మేరుదేవి; యను - అను = అను; నామాంతరంబుగల - నామాంతరంబున్ = ఇంకొక పేరు; కల = కల; సుదేవి = సుదేవి; యందు - అందున్ = అందు; హరి = విష్ణువు {హరి - దుఃఖములను హరించువాడు, విష్ణువు}; వృషభావతారంబునొంది - వృషభ = వృషభుడు అను {వృషభము - ఎద్దు, ఋషభము (ప్రకృతి) - వృషభము (వికృతి) , ఋషభము - రేఫ}; అవతారంబున్ = అవతారమును; ఒంది = పొంది; జడ = జడ, చేతనారాహిత్యుడు {జడము X చైతన్యము}; స్వభావంబైన - స్వభావంబున్ = స్వభావము; ఐన = కల; యోగంబుదాల్చి - యోగంబున్ = యోగమును; తాల్చి = చేపట్టి; ప్రశాంతాంతఃకరణుండునుబరి - ప్రశాంత = ప్రశాంతమైన; అంతఃకరణుండున్ = మనస్సు కలవాడును; పరి = పూర్తిగా; ముక్త = విడిచిన; సంగుండునునై - సంగుండును = బంధనములు కలవాడును; ఐ = అయ్యి; పరమహంసాభిగమ్యంబయిన - పరమహంసన్ = పరమహంసలచే; అభిగమ్యంబున్ = గమ్యము అగునది; అయిన = అయిన; పదంబిది - పదంబు = స్థితి; ఇది = ఇదే; యని - అని = అని; మహర్షులు - మహా = గొప్ప; ఋషులు = ఋషులు; వలుకుచుండంజరించె - వలుకుచుండన్ = అంటూ ఉండగ; చరించెన్ = తిరిగెను, ప్రవర్తించెను; మఱియు - మఱియున్ = ఇంక; హయగ్రీవావతారంబుసెప్పెద - హయగ్రీవ = హయగ్రీవుడు అను {హయగ్రీవము - గుర్రము మెడ}; అవతారంబున్ = అవతారమును; చెప్పెదన్ = చెప్పుతాను; వినుము = వినుము.

2-140-చ.| అనఘచరిత్ర - అనఘ = పాపము లేని; చరిత్ర = చరిత్ర కలవాడ; మన్మఖమునందుజనించె - మత్ = నాయొక్క; మఖమున్ = యజ్ఞము; అందున్ = లో; జనించెన్ = పుట్టెను; హయాననాఖ్యతన్ - హయానన = హయానన; ఆఖ్యాతన్ = పేరుతో; వినుత = స్తుతింపబడిన; సువర్ణ = బంగారు; వర్ణుఁడును - వర్ణుండును = రంగు కలవాడును, అక్షర జ్ఞానియు; వేదమయుండఖిలాంతరాత్మకుండనుపమ - వేద = వేదముల; మయుండు = స్వరూపుండును; అఖిల = సర్వుల; అంతరాత్మకుండు = అంతరాత్మల నుండువాడును; అనుపమ = సాటిలేని; యజ్ఞపూరుషుఁడునై - యజ్ఞ = యజ్ఞ; పూరుషుండును = స్వరూపుండును; ఐ = అయ్యి; భగవంతుఁడుదత్సమస్త - భగవంతుఁడు = భగవంతుడు; తత = అతని; సమస్త = సమస్తమునకు; పావనమగు - పావన = పావనము; అగు = అయిన; నాసికాశ్వసన - నాసికా = ముక్కు

యొక్క; ఆశ్వాసన = శ్వాసల; వర్గములందుదయించె - వర్గములన్ = సమూహములు వలన; ఉదయించెన్ = పుట్టెను; వేదముల్ = వేదములు.

2-141-వ.| మఱియు - మఱియున్ = ఇంక; మత్స్యావతారంబు - మత్స్య = మత్స్య; అవతారమున్ = అవతారమును; వినుము = వినుము.

2-142-సీ.| ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు {ఘనుడు - ఘనమైన వర్తనము గలవాడు}; వైవస్వత = వైవస్వత; మనువుకు - మనువున్ = మనువు; కున్ = కు; ద్రష్టమై - ద్రష్టము = కనబడినది; ఐ = అయ్యి; యరుదెంచునట్టి - అరుదెంచున్ = వచ్చుచున్నది; అట్టి = అయిన; యుగాంత - యుగ = యుగము; అంత = అంతమగు; సమయమందు - సమయము = సమయము; అందున్ = లో; విచిత్ర = విచిత్రమైన; మత్స్యావతారముదాల్చి - మత్స్యావతారమున్ = మత్స్యావతారమును; దాల్చి = ధరించి; యఖిలావనీమయంబగుచుఁజాల - అఖిల = సమస్త; అవనీ = భూమండలము; మయంబున్ = నిండినది; అగుచున్ = అగుచు; చాలన్ = చాలా; సర్వ = సమస్త; జీవులకునాశ్రయభూతుఁడగుచునేకార్ణవంబైన - జీవులకున్ = ప్రాణులకును; ఆశ్రయ = ఆశ్రయము; భూతుఁడు = అయినవాడు; అగుచుఁన్ = అగుచు; ఏక = ఒకే; ఆర్ణవంబున్ = సముద్రము వలె; ఐనన్ = అయిపోగా; తోయముల = నీటి; నడుమ - నడుమన్ = మధ్యలో; మన్ముఖ - మత్ = నాయొక్క; ముఖ = నోటినుండి; శ్లథ = జారిపోయిన; వేద = వేదములను; మార్గంబులనుజిక్కువడకుండ - మార్గంబులన్ = దారిలో; చిక్కున్ = చిక్కులు; వడకుండన్ = పడకుండగ; శాఖలేర్పడఁగఁజేసి - శాఖలు = శాఖలు, విభాగములు; ఏర్పడగన్ = ఏర్పాటులు; చేసి = చేసి;

2-142.1-తే.| దివ్యులర్థింప - దివ్యుల = దేవతలు; అర్థింపన్ = కోరగా; నాకర్థిఁదెచ్చి - నాకున్ = నాకు; అర్థిన్ = సంతోషకరముగ; తెచ్చి = తీసుకొచ్చి; యిచ్చి - ఇచ్చి = ఇచ్చి; మనువునెక్కించి - మనువున్ = మనువును; ఎక్కించి = ఎక్కించి; పెన్నావ - పెన్ = పెద్ద; నావన్ = నావలోకి; వనధి = సముద్రము {వనధి - నీటికి నిధి - సముద్రము}; నడుమ - నడుమన్ = మధ్యలో; మునుఁగకుండఁగఁనరసిన - మునుఁగకుండగన్ = మునిగిపోకుండ; అరసిన = కాపాడిన; యనిమిషావతారమెరికినుతియింపఁదరమె - అనిమిష = రెప్పపాటులేని, మత్స్య {అనిమిషులు - రెప్పపాటులేని వారు(వి), దేవతలు, మత్స్యములు}; అవతారము = అవతారము; ఎరికిని = ఎవరికైనను; నుతియింపన్ = స్తుతించుటకు; తరమె = తరమా ఏమిటి; వత్స - వత్సా = పుత్రుడా.

2-143-వ.| మఱియుఁగూర్మావతారంబు - మఱియున్ = ఇంక; కూర్మ = కూర్మ {కూర్మము - తాబేలు}; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-144-మ.| అమృతోత్పాదన - అమృత = అమృతమును; ఉత్పాదన = పుట్టించు; యత్నులై - యత్నులు = ప్రయత్నము చేయువారలు ; ఐ = అయ్యి; విబుధ = దేవతలును; దైత్యానీకముల్ - దైత్య = దానవుల; అనీకముల్ = సేనలును; మందరాగముఁగవ్వంబుగఁజేసి - మందర = మందర అను ; అగమున్ = పర్వతము; కవ్వంబుగఁన్ =

కవ్వముగా; చేసి = చేసి; యబ్ధిదఱువంగాఁగవ్వపుంగొండ - అబ్ధిన్ = (పాల) సముద్రమును; తఱువంగాఁన్ = చిలుకతుండగా; కవ్వపున్ = కవ్వపు; కొండన్ = కొండ; వార్ధిం - వార్ధిన్ = సముద్రములో; మునుంగన్ = మునిగిపోతుండగా; హరి = విష్ణుమూర్తి {హరి - దుఃఖములను హరించువాడు - భగవంతుడు}; కూర్మ = తాబేలు; రూపముననద్రిందాల్చెఁదత్పర్వత - రూపమునన్ = రూపమున; అద్రిన్ = కొండను; తాల్చెన్ = ధరించెను, మోసెను; తత్ = ఆ; పర్వత = పర్వతము యొక్క; భ్రమణ = తిరుగట అను; వ్యాజత - వ్యాజతన్ = వంకతో; వీఁపుఁదీట - వీఁపుఁన్ = వీపు యొక్క; తీటన్ = దురదను; శమియింపంజేయఁగా - శమియింపన్ = తగ్గునట్లు; చేయఁగన్ = చేయగా; నారదా = నారదా.

2-145-వ.| వెండియు - వెండియున్ = తరువాత; నృసింహావతారంబు - నృసింహ = నృసింహుని; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-146-మ.| సుర = దేవ; లోకంబుఁగలంచి - లోకంబున్ = లోకమును; కలంచి = కలచి; దేవ = దేవతల; సమితిన్ = సమూహమును; స్రుక్కించి = బాధించి, ఓడించి; యుద్యద్గదా - ఉద్యత్ = పైకెత్తిన; గదా = గదను; ధరుఁడై - ధరుఁడు = ధరించినవాడు; ఐ = అయ్యి; వచ్చు = వచ్చుచున్న; నిశాచరుంగని - నిశాచరున్ = రాక్షసుని {నిశాచరుడు - నిశ (రాత్రి) చరించువాడు (తిరుగువాడు) - రాక్షసుడు }; కని = చూసి; కనద్దంష్ట్రా - కనత్ = తళుక్కుమనే; దంష్ట్రా = కోరలు; కరాళస్య - కరాళ = భయంకరమైన; ఆస్య = ముఖము; విస్ఫురిత = చిట్లించిన; భ్రూకుటితో - భ్రూకుటి = భ్రుకుటి, కనుబొమలముడి; తోన్ = తోటి; నృసింహ = నరసింహ; గతి - గతిన్ = వలె, రూపముతో; రక్షోరాజ - రక్షస్ = రాక్షస; రాజ = రాజు యొక్క; వక్షంబు - వక్షంబున్ = వక్షమును; భీకర = భీకరమైన; భాస్వన్నఖ - భాస్వత్ = మెరుస్తున్న; నఖ = గోర్లు; రాజిఁద్రుంచెద్రిజగత్కల్యాణ - రాజిఁన్ = సమూహమున; త్రుంచెన్ = చీల్చెను; త్రిజగత్ = ముల్లోకములకు; కల్యాణ = కల్యాణమును, శుభమును; సంధాయి = సమకూర్చువాడు; యై - ఐ = అయ్యి.

2-147-వ.| ఇంకనాదిమూలావతారంబుసెప్పెద - ఇంకన్ = ఇంక; ఆదిమూల = ఆదిమూల; అవతారంబున్ = అవతారమును; చెప్పెదన్ = చెప్తాను; వినుము = వినుము.

2-148-మ.| కరి = గజ, ఏనుగుల; నాథుండు = ఇంద్రుడు, రాజు; జలగ్రహ = మొసలి యొక్క; గ్రహణ = పట్టువలన; దుఃఖాక్రాంతుఁడై - దుఃఖ = దుఃఖము; ఆక్రాంత = కమ్మినవాడు; ఐ = అయ్యి; వేయి = వెయ్యి; వత్సరముల్ = సంవత్సరములు; గుయ్యిడుచుండ - కుయ్యిడుచున్ = మొరపెట్టుచు; ఉండన్ = ఉండగ; వేల్పులకు - వేల్పుల్ = దేవతలు; కున్ = కు; విశ్వ = విశ్వమొత్తము; వ్యాప్తి - వ్యాప్తిన్ = వ్యాప్తించగలుగుట; లేకుండుటన్ = లేకపోవుటచే; హరి = విష్ణువు {హరి - దుఃఖములు హరింప చేయువాడు - భగవంతుడు}; నీవే = నీవే; శరణంబు - శరణంబున్ = శరణము; నాకనినఁగుయ్యాలించి - నాకు = నాకు; అనినన్ = అనగా; కుయ్యాలించి = మొర విని {కుయ్యాలించి - కుయ్యిడన్ ఆలించి - మొరవిని}; వేవేగ = శీఘ్రమే; వాశ్చరముంద్రుంచి - వాశ్చరమున్ = మొసలిని {వాశ్చరము - వారి చరము - మొసలి}; త్రుంచిన్ = ఖండించి; కరీంద్రుఁగాచె - కరీంద్రుఁన్ = గజేంద్రుని; కాచెన్ = కాపాడెను; మహితోత్సాహంబునందాపసా - మహిత = గొప్ప; ఉత్సాహంబునన్ = ఉత్సాహముతో; తాపసా = తపస్వీ.

2-149-వ.| మఱియును - మఱియునున్ = ఇంకను; వామనావతారంబు - వామన = వామన; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-150-సీ.| యజ్ఞేశ్వరుండగు - యజ్ఞేశ్వరుండు = యజ్ఞమునకు అధికారి; అగు = అయిన; హరి = భగవంతుడు {హరి - దుఃఖమును హరించువాడు}; విష్ణుఁడదితి - విష్ణుఁడు = విష్ణువు; అదితి = అదితి యొక్క {అదితిసంతానము - ఆదిత్యులు - దేవతలు}; సంతానంబునకునెల్లఁదమ్ముఁడయ్యుఁబెంపారు - సంతానంబున్ = సంతానము; కున్ = నకు; ఎల్లన్ = అందరకి; తమ్ముఁడు = తమ్ముడు; అయ్యుఁన్ = అయినప్పటికిని; పెంపారు = అతిశయిస్తున్న; గుణములఁబెద్ద - గుణములఁన్ = గుణములతో; పెద్ద = పెద్దవాడు; యై - ఐ = అయ్యి; వామన = వామన, పొట్టి; మూర్తితో - మూర్తి = స్వరూపము; తోన్ = తోటి; బలి = బలి; చక్రవర్తిఁజేరి - చక్రవర్తిఁన్ = చక్రవర్తిని; చేరి = దగ్గరకెళ్ళి; తద్భూమి - తత్ = అతని; భూమిన్ = భూమిని; మూడు = మూడు; పాదమ్ములనడిగి - పాదములన్ = అడుగులను; అడిగి = యాచించి; పద = అడుగులను; త్రయంబునను - త్రయంబునన్ = మూటితో; జగత్త్రయంబు - జగత్ = లోకములు; త్రయంబున్ = మూటిని; వంచించి = వంగదీసు, మోసగించి {వంచించు - వంచు (లొంగు) ఇంచు(తీయు)}; కొనియును = కొన్నప్పటికిని; వాసవునకు - వాసవున్ = ఇంద్రనకు; రాజ్యమందింపనీశ్వరుండయ్యు - రాజ్యమున్ = రాజ్యమును; అందింపన్ = అందించుటకు; ఈశ్వరుండు = ప్రభువు; అయ్యున్ = అయినప్పటికిని; మొఱఁగి = మొరపెట్టుతూ, ఆర్తితో;

2-150.1-తే.| యర్థి - అర్థి = అర్థించువాని, యాచకుని; రూపంబుగైకొని - రూపంబున్ = రూపమును; కైకొని = చేపట్టి; యడుగ - అడుగన్ = అడుగ; వలసె - వలసెన్ = వలసివచ్చెను; ధార్మికుల - ధార్మికులన్ = ధర్మాత్ముల; సొమ్ము = ధనమును; వినయోచితముగఁ గాని - వినయ = వినయమునకు; ఉచితముగఁన్ = తగినట్లు; కానిన్ = తప్ప; వెడఁగుఁదనముననూరక - వెడఁగున్ = వెకిలి; తనమునన్ = తనముతో; ఊరక = వ్యర్థముగ; విగ్రహించి = కలహించి, కోపించి; చలనమందింపన్ = కదిలింప, హరింప; రాదు = రాదు; నిశ్చయము - నిశ్చయమున్ = నిశ్చయముగ; పుత్ర = కుమార.

2-151-చ.| బలి = బలి (చక్రవర్తి); నిజ = తన; మౌళినవ్వటుని - మౌళిన్ = నెత్తిమీద; ఆ = ఆ; వటుని = బ్రహ్మచారి యొక్క; పాదసరోరుహ - పాద = పాదము అను; సరోరుహ = పద్మమును; భవ్య = శుభకరమైన; తీర్థముత్కలిక - తీర్థమున్ = తీర్థజలమున; ఉత్కలికన్ = అతిశయముతో {ఉత్కలిక - ఉత్ కలిక - అతిశయించు}; ధరించి = తాల్చి; తన్నును - తన్నునున్ = తనను; జగత్త్రయమున్ - జగత్ = లోకములు; త్రయమున్ = మూటిని; హరికిచ్చి - హరి = విష్ణువు {హరి - ధుఃఖములను హరించు వాడు}; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; కీర్తులన్ = తనకీర్తితో; నిలిపె - నిలిపెన్ = నింపెను; వసుంధరాస్థలిని = భూమండలమున; నిర్జర = దేవతల {నిర్జర - నిర్ జర - ముసలితనము లేని వారు - దేవతలు }; లోక = లోకమునను; విభుత్వ = అధికారము; హానికిందలఁకక - హాని = నష్టమగుట; కిన్ = కి; తలఁకక = బెదరక; శుక్రు = శుక్రుని; మాటలకుఁదారక - మాటలున్ = మాటలు; కున్ = కు; తారక = కదియక, చేరక; భూరి = అతిమిక్కిలి; వదాన్య = దానమిచ్చు; శీలుఁడై - శీలుఁడు = శీలము కలవాడు; ఐ = అయ్యి.

2-152-వ.| మఱియు - మఱియున్ = ఇంక; నప్పరమేశ్వరుండు - ఆ = ఆ; పరమేశ్వరుండు = భగవంతుడు {పరమేశ్వరుడు - అత్యుత్తమమైన ప్రభువు}; నారదా = నారదుడా; హంసావతారంబునొంది - హంసా = హంస; అవతారంబున్ = అవతారమును; ఒంది = పొంది; యతిశయ - అతిశయ = మిక్కిలిన; భక్తి = భక్తి; యోగంబున - యోగంబునన్ = యోగముతో; సంతుష్టాంతరంగుండగుచు - సంతుష్ట = సంతోషముతో కూడిన ; అంతరంగుండు = అంతరంగము కలవాడు; అగుచున్ = అగుచు; నీకునాత్మ - నీకున్ = నీకు; ఆత్మ = ఆత్మ; తత్త్వ = తత్వమును; ప్రదీపకంబగు - ప్రదీపకంబున్ = మిక్కిలి ప్రకాశింప జేయునది; అగు = అయిన; భాగవత = భాగవతము అను; మహా = గొప్ప; పురాణంబుపదేశించె - పురాణంబున్ = పురాణమును; ఉపదేశించెన్ = ఉపదేశించెను; మన్వవతారంబునొంది - మన్వు = మనువు అను; అవతారంబున్ = అవతారమును; ఒందిన్ = పొంది; స్వకీయ = తన; తేజఃప్రభావంబుననప్రతిహతంబైన - తేజస్ = తేజస్సు యొక్క ; ప్రభావంబునన్ = ప్రభావముతో, మహిమతో; అప్రతిహతము = ఎదురు లేనిది; ఐన = అయినట్టి; చక్రంబు - చక్రంబున్ = చక్రమును; ధరియించి = చేపట్టి; దుష్ట = చెడ్డ; వర్తనులైన - వర్తనులు = ప్రవర్తన కలవారు; ఐన = అయినట్టి; రాజుల - రాజులన్ = రాజులను; దండించుచు - దండించుచున్ = శిక్షించుచు; శిష్ట = శిష్టులను, మంచివారిని; పరిపాలనంబుసేయుచునాత్మీయ - పరిపాలనంబున్ = కాపాడుట; చేయుచున్ = చేస్తూ; ఆత్మీయ = తనయొక్క; కీర్తి = కీర్తి అను; చంద్రికలు = వెన్నెలలు; సత్యలోకంబున - సత్య = సత్య; లోకంబునన్ = లోకములో; వెలింగించె - వెలిగించెన్ = ప్రకాశింపజేసెను; మఱియు - మఱియున్ = ఇంక; ధన్వంతరి = ధన్వంతరి; యననవతరించి - అనన్ = అనే పేరుతో; అవతరించి = అవతరించి; తన = తన యొక్క; నామ - నామన్ = పేరును; స్మరణంబున - స్మరణంబునన్ = తలచగానే; భూజనంబునకు - భూ = భూలోకపు; జనంబున్ = జనమున; కున్ = కు; సకల = సమస్తమైన; రోగ = రోగములు; నివారణంబుసేయుచునాయుర్వేదంబుఁగల్పించెనింకఁబరశురామావతారంబు - నివారణంబున్ = పోగొట్టుట; సేయుచున్ = చేస్తూ; ఆయుర్వేదంబుఁన్ = ఆయుర్వేదమును; కల్పించెన్ = పుట్టించెను; ఇంకఁన్ = ఇంక; పరాశుర = పరాశురుని; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-153-మ.| ధరణీ = భూమికి; కంటకులైన - కంటకులు = బాధించు వారు ; ఐనన్ = అయిన; హైహయ = హైహయ వంశపు; నరేంద్ర = రాజుల; వ్రాతమున్ = సమూహమును; భూరి = మిక్కిలి; విస్ఫురితోదార - విస్ఫురిత = ప్రకాశిస్తున్న; ఉదార = అంచులు కల; కుఠార = గొడ్డలి; ధారఁగలనన్ - ధారన్ = పదునుతో; కలనన్ = రణరంగమున; ముయ్యేడు = మూడు ఏడులు, ఇరవై ఒక్క; మాఱుల్ = సార్లు; పోరింబోరి - పోరింబోరిన్ = మరలమరల; మర్దించి = సంహరించి; సమస్త = సమస్తమైన; భూతలము - భూతలమున్ = భూమండలమును; విప్రుల్ = బ్రాహ్మణులు; వేఁడఁగానిచ్చి - వేఁడఁగాన్ = అడుగగా; ఇచ్చి = ఇచ్చి; తాఁజిర - తాన్ = తాను; చిర = చిరకాలము ఉండు, గొప్ప; కీర్తిన్ = కీర్తితో; జమదగ్నిరాముఁడన - జమదగ్నిరాముఁడు = జమదగ్నిరాముడు; అనన్ = అనగ; మించెందాపసేంద్రోత్తమా - మించెన్ = అతిశయించెను; తాపస = తాపసులలో; ఇంద్ర = శ్రేష్టులలో; ఉత్తమ = ఉత్తముడ.

2-154-వ.| మఱియు - మఱియున్ = ఇంక; శ్రీరామావతారంబు సెప్పెద - శ్రీరామ = శ్రీరాముని; అవతారంబున్ = అవతారము; చెప్పెదన్ = చెప్పెదను; వినుము = వినుము.

2-155-సీ.| తోయజహిత = సూర్య {తోయజహిత - తోయము (నీళ్ళలో) జ (పుట్టినది) (పద్మము) హిత (ఇష్టుడు) - సూర్యుడు}; వంశ = వంశము అను; దుగ్ధ = పాల; పారావార - పారావర = సముద్రమునకు; రాకా = పూర్ణిమనాడు; విహార = విహరిస్తున్న; కైరవహితుడు - కైరవహితుండు = చంద్రుడు {కైరవహితుండు - కలువలకు ఇష్టుడు - కలువల రాయుడు - చంద్రుడు}; కమనీయ = అందమైన; కోసల = కోసల దేశపు {కోసల క్ష్మా భృత్సుత - కౌసల్య}; క్ష్మా = భూమికి; భృత్సుతా - భృత్ = భర్త; సుతా = కుమార్తె (కౌసల్య); గర్భ = గర్భము అను; శుక్తి = ముత్యపు చిప్ప; సంపుట = లోపలి; లసన్మౌక్తికంబు - లసత్ = ప్రకాశించు; మౌక్తికంబున్ = ముత్యమును; నిజ = తన; పాద = పాదముల; సేవక = సేవకుల; వ్రజ = సమూహము యొక్క; దుఃఖ = దుఃఖము అను; నిబిడాంధకార - నిబిడ = చిక్కటి; అంధకార = చీకటికి; విస్ఫురిత = విచ్చుకొన్న; పంకరుహ = పద్మమునకు {పంకరుహ - బురదనందు పుట్టునది - పద్మము}; సఖుఃడు = ప్రియుడు (సూర్యుడు) {పంకరుహ సఖుడు - పద్మమునకు సఖుడు - సూర్యుడు }; దశరథేశ్వర - దశరథ = దశరథు; ఈశ్వర = మహారాజు చే; కృతాధ్వర - కృత = చేయబడిన; అధ్వర = యజ్ఞ; వాటికా = శాల; ప్రాంగణాకర - ప్రాంగణ = ప్రాంగణముకి, ముంగిలికి; ఆకర = వచ్చిఉన్న; దేవతానోకహంబు - దేవత = దేవతల; అనోకహంబు = వృక్షమును (కల్పవృక్షము) {దేవతానోకహంబు - దేవతా అనోకహంబు -};

2-155.1-తే.| చటుల = భయంకరమైన; దానవ = దానవులు అను; గహన = అడవికి; వైశ్వానరుండు - వైశ్వానరుడు = అగ్నిహోత్రుడును; రావణాటోప - రావణ = రావణుని; ఆటోప = సంరంభము అనెడి; శైల = పర్వతమునకు; పురందరుండునగుచు - పురంధరుండు = ఇంద్రుడు; అగుచున్ = అగుచు; లోకోపకారార్థమవతరించె - లోక = లోకములకు; ఉపకార = ఉపకారము; అర్థము = చేయుట కోసము; అవతరించెన్ = అవతరించెను; రాముఁడై - రాముఁడు = రాముడు; ఐ = అయ్యి; చక్రి = విష్ణువు {చక్రి - చక్రము ధరించువాడు - విష్ణువు}; లోకాభిరాముఁడగుచు - లోక = లోకములకు; అభిరాముడు = మనోహరుడు; అగుచున్ = అగుచు.

2-156-క.| చిత్రముగ = చిత్రముగ; భరత = భరతుడు; లక్ష్మణ = లక్ష్మణుడు; శత్రుఘ్నులకర్థినగ్ర - శత్రుఘ్నులన్ = శత్రుఘ్నుల; కున్ = కి; అర్థిన్ = కోరి; అగ్ర = అన్నగ (ముందు); జన్మండగుచున్ - జన్మండు = పుట్టినవాడు; అగుచున్ = అగుచు; ధాత్రిన్ = భూమిమీద; రాముఁడు = రాముడు; వెలసెఁబవిత్రుఁడు - వెలసెఁన్ = అవతరించెను; పవిత్రుఁడు = పవిత్రమైనవాడు; దుష్కృత - దుష్కృతన్ = పాపములు అను ; లతా = లతలకు; లవిత్రుండగుచున్ - లవిత్రుండు = కొడవలి వంటివాడు; అగుచున్ = అగుచు.

2-157-వ.| అంత - అంతన్ = తరువాత.

2-158-సీ.| కిసలయ - కియలయ = చిగురాకుల వంటి; ఖండేందు - ఖండేందున్ = చంద్రరేఖ వంటి; బిస = తామరతూడు వంటి; కుంద = మల్లెమొగ్గల వంటి; పద్మాబ్జ - పద్మ = పద్మముల వంటి ; అబ్జ = తమ్మిపూల వంటి; పద - పదన్ = పాదములు; ఫాల - ఫాలన్ = నుదురు; భుజ - భుజన్ = భుజములు; రద - రదన్ = పలువరస; పాణి - పాణిన్ = చేతులు; నేత్రగాహాళ - నేత్రన్ = నేత్రములును కలామెను; కాహాళన్ = బాకాల వంటి; కరభ = ఏనుగు తొండము వంటి

{కరభ - ముంజేయి, 1. మనికట్టునుండి చిటికెనవేలు మొదలుదాక గల చేతి వెలుపల భాగము వంటి , 2. కర (ఏనుగు) భ (చేయి, తొండము) వంటి}; చక్ర = చక్రవాకముల వంటి; వియత్పులిన - వియత్ = ఆకాశము వంటి; పులిన = ఇసకతిన్నెలు; శంఖ = శంఖము వంటి; జంఘోరు - జంఘ = పిక్కలు; ఊరు = తొడలు; కుచ = స్తనములు; మధ్య = నడుము; జఘన = పిరుదులు; కంఠ = కంఠమును కలామెను; ముకుర = అద్దము వంటి; చందన = మంచిగంధము వంటి; బింబ = దొండపండు వంటి; శుక = చిలుక వంటి; గజ = ఏనుగు వంటి; శ్రీకార = శ్రీకారము వంటి; గండ = చెక్కిళ్ళు; గంధోష్ఠ - గంధ = మేనిసువాసన; ఓష్ఠ = పెదవులు; వాగ్గమన - వాక్ = మాటలు; గమన = నడకలు; కర్ణఁజంపకేందు - కర్ణన్ = కర్ణములు కలామెను; చంపక = సంపెంగ; ఇందు = చంద్రుని వంటి; స్వర్ణ = బంగారము వంటి; శఫర - శఫర = చేపల వంటి ; ధనుర్నీల - ధనుస్ = విల్లు వంటి; నీల = ఇంద్రనీలముల వంటి; నాసికాస్యాంగ - నాసిక = ముక్కు; అస్య = ముఖము; అంగన్ = శరీరము; దృగ్భ్రూ - దృక్ = చూపులు; భ్రూ = కనుబొమలు; శిరోజనళి - శిరోజన్ = శిరోజములు కలామెను; అళి = తుమ్మెదల వంటి;

2-158.1-తే.| సుధావర్త - సుధ = వెన్నెల వంటి, అమృతము వంటి; ఆవర్త = సుడిగుండము వంటి; కుంతల = తలకట్టు; హాస = చిరునవ్వు; నాభి - నాభిన్ = బొడ్డును; కలిత = కలిగిన; జనకావనీ - జనక = జనకుడు అను; అవనీ = భూమికి; పాల = పాలకుడు (జనకమహారాజు); కన్యకా = కుమార్తె అయిన; లలామఁబరిణయమయ్యెఁ - లలామన్ = స్త్రీని; పరిణయము = పెండ్లి; అయ్యెన్ = చేసుకొనెను; లలాటనేత్ర - లలాటనేత్రన్ = శివునియొక్క {లలాటనేత్రుడు - నుదుట కన్ను కలవాడు}; కార్ముక = విల్లును; ధ్వంస - ధ్వంసము = విరచుట అను; ముంకువగాఁగనతఁడు - ఉంకువ = కన్యాశుల్కము, ఓలి; కాఁగ = అగునట్లుగ; అతఁడు = అతడు (రాముడు).

2-159-వ.| అంత - అంతన్ = తరువాత.

2-160-క.| రామున్ = రాముని; మేచక = నల్లని; జలద = మేఘము వంటి; శ్యామున్ = చాయ కలవానిని; సుగుణాభిరాము - సుగుణ = సుగుణములతో; అభిరామున్ = అందమైన వానిని; సద్వైభవ - సత్ = మంచి, గొప్ప; వైభవ = వైభవముతో; సుత్రామున్ = దేవేంద్రుని వంటి వానిని ; దుష్ట = చెడ్డ; నిశాట - నిశాటన్ = రాక్షసులను; విరామునిఁబొమ్మనియెఁబంక్తిరథుఁడడవులకున్ - విరామున్ = సంహరించిన వానిని; పొమ్ము = వెళ్ళుము; అనియెన్ = అనెను; పంక్తిరథుఁడు = దశరథుడు {పంక్తి - పది, దశ}; అడవులన్ = అడవుల; కున్ = కు;

2-161-వ.| ఇట్లు = ఈ విధముగ; పంచిన = పంపగా.

2-162-చ.| అరుదుగ = అపూర్వముగ; లక్ష్మణుండు - లక్ష్మణుండున్ = లక్ష్మణుడును; జనకాత్మజయుందనతోడనేఁగుదేనరిగి - జనకాత్మజయున్ = సీతయును {జనకాత్మజ - జనకుని మానసపుత్రిక, సీత}; తన = తన; తోడన్ = కూడా; ఏఁగుదేన్ = రాగా; అరిగి = వెళ్ళి; రఘూత్తముండు - రఘు = రఘు వంశమునకు; ఉత్తముండు = ఉత్తముడు (రాముడు); ముదమారఁగఁజొచ్చెఁదరక్షు - ముదము = సంతోషము; ఆరఁగన్ = పూర్వకముగ; చొచ్చెన్ =

ప్రవేశించెను; తరక్షు = సివంగులు; సింహ = సింహములు; సూకర = అడవి పందులు; కరి = ఏనుగులు; పుండరీక = పెద్దపులులు; కపి = కోతులు; ఖడ్గ = ఖడ్గ మృగములు; కురంగ = లేళ్ళు; **వృకాహి** - వృక = తోడేళ్ళు; అహి = పాములు; భల్ల = ఎలుగుబంట్లు; కాసర = అడవిదున్నలు; ముఖ = మొదలైన; వన్య = అడవి; సత్త్వ = జంతు; చయ = సమూహములతో; **చండతరాటవి** - చండతర = మిక్కిలి భయంకరమైన; అటవిన్ = అడవిని; **దండకాటవిన్** - దండకా = దండక అను; అటవిన్ = అరణ్యమును.

2-163-క.| ఆ = ఆ; వనమున = అడవిలో; వసియించి = నివసించి; **నృపావన** - నృప = రాజుల లక్షణమైన; అవన = రక్షణ యందు; నయ = నేర్పుతో; శాలి = ఒప్పువాడు; **యిచ్చెనభయములు** - ఇచ్చెన్ = ఇచ్చెను; అభయములున్ = అభయములు; **జగత్పావన** - జగత్ = లోకములకు; పావన = పవిత్రము చేయునట్టి; ముని = మునుల; **సంతతికిఁగృపా** - సంతతి = సమూహము; కిన్ = కి; కృపా = దయకు; వననిధి = సముద్రము {వననిధి - నీరు కి నిధి -సముద్రము}; **యైన** - ఐన = అయినట్టి; **రామభద్రుండుడెలమిన్** - రామభద్రుండు = రామభద్రుడు {రామభద్రుడు - చక్కటి భద్రతను ఇచ్చువాడు, రాముడు}; ఎలమిన్ = గొప్పతనముతో.

2-164-క.| ఖరకర = సూర్య {ఖరకరుడు - ఎండను కలిగించు వాడు - సూర్యుడు}; కుల = వంశము అను; జలనిధి = సముద్రమునకు {జలనిధి - నీటికి నిధి - సముద్రము}; **హిమకరుఁడగు** - హిమ = చల్లదనమును; కరుఁడు = ఇచ్చు వాడు (చంద్రుడు) {హిమకరుఁడు - చల్లదనమును ఇచ్చువాడు - చంద్రుడు }; అగు = అయిన; రఘు = రఘు వంశపు; రామ = రాముడు అను; **విభుఁడుగఱ** - విభుఁడున్ = ప్రభువు; కఱన్ = మిక్కిలి; **కఱితోడన్** - కఱిన్ = వాడితనము; తోడన్ = తోటి; ఖరుని = ఖరుడు (అను రాక్షసుని); వధించెను = సంహరించెను; ఘన = గొప్ప; భీకర = భయంకరమైన; **శరములనఖిల** - శరములన్ = బాణములతో; అఖిల = సమస్త; **జనులుఁగరమరుదందన్** - జనులుఁన్ = జనములు; కర = మిక్కిలి; అరుదున్ = ఆశ్చర్యమును; అందన్ = పొందగా.

2-165-క.| హరి = సూర్యుని (కోతి); **సుతుఁబరిచరుఁగాఁగొని** - సుతుఁన్ = పుత్రుని (సుగ్రీవుని) ; పరిచరుఁగా = సహచరునిగా; కొని = తీసుకొని; హరి = ఇంద్రుని, కోతి; **సుతుఁదునుమాడి** - సుతుఁన్ = పుత్రుని (వాలిని); తునుమాడి = చెండాడి; **పనిచె** - పనిచెన్ = పంపించెను; హరి = యముని; **పురమునకున్** - పురమున్ = పురము; కున్ = నకు; హరి = కోతుల; **విభునకు** - విభున్ = ప్రభువు (సుగ్రీవుడు)); కున్ = కు; హరి = సింహము వంటి; మధ్యను = నడుము కలామెను (రుమను); హరి = కోతుల; రాజ్య = రాజు; **పదంబునిచ్చె** - పదంబున్ = పదవిని; ఇచ్చెన్ = ఇచ్చెను; హరి = సింహము వంటి; **విక్రముఁడై** - విక్రముఁడు = పరాక్రమశాలి; ఐ = అయ్యి.

2-166-వ.| అంత = తరువాత; సీతా = సీత అను; **నిమిత్తంబునంద్రి** - నిమిత్తంబునన్ = వంకతో; త్రి = మూడు; **లోక** - లోకన్ = లోకములందు; **కంటకుండగు** - కంటకుండు = బాధించువాడు; అగు = అయిన; **దశకంఠుందునుమాడుటకునై** - దశ = పది; కంఠుండు = కంఠములు కలవాని (రావణుని)); తునుమాడుట = చంపుట; కున్ = కు; ఐ = అయ్యి; కపి = కపుల, కోతుల; సేనా = సేనలు; **సమేతుండయి** - సమేతుండు = కూడిన వాడు ; అయి = అయ్యి; చనిచని = వెళ్తూ;

ముందటనతి - ముందటన్ = ఎదురుగ; అతి = మిక్కిలి; దుర్గమంబయిన - దుర్గమము = దాటుటకు కష్టమైనది; అయిన = అయినట్టి; సముద్రంబు - సముద్రంబున్ = సముద్రమును; పేర్చి = పేరన్ ఇచ్చి, కీర్తించి; తెరువుసూపకున్ననలిగి - తెరవున్ = దారి; చూపక = చూపింపక; ఉన్న = ఉండగా; అలిగి = కోపించి;

2-167-మ.| వికట = భయంకరమైన, వికృతమైన; భ్రూకుటి - భ్రూకుటిన్ = ముడిపడిన కనుబొమలు కల ; ఫాలభాగుఁడగుచున్ - ఫాలభాగుఁడు = నుదురు కలవాడు; అగుచున్ = అగుచు; వీరుండు = వీరుడు; క్రోధారుణాంబకుడై - క్రోధ = కోపముతో; అరుణా = ఎర్రని; అంబకుడు = నేత్రములు కలవాడు; ఐ = అయ్యి; చూచిన - చూచినన్ = చూడగా; యంత - అంత = అంత; మాత్రముననప్పాథోధి - మాత్రమున = మాత్రమునకే; ఆ = ఆ; పాథోధి = సముద్రము; సంతప్త = మరిగి ఆవిరి అయిన; తోయ = నీటి; కణ = బొట్టుల వలన; గ్రాహ = మొసళ్ళు; తిమింగిల = తిమింగిలములు; ప్లవ = కప్పలు; ఢుల్లీ = తాబేళ్ళు; వ్యాళ = పాములు; ప్రవాళోర్మికా - ప్రవాళ = పగడపు; ఊర్మికా = ముడతలు, దిబ్బలు; బక = కొంగలు; కారండవ = బెగ్గు పక్షులు; చక్ర = చక్రవాకములు; ముఖ్య = మొదలైన; జల = నీటి; సత్వ = జంతువుల; శ్రేణితోనింకినన్ - శ్రేణి = సమూహములు; తోన్ = తో; ఇంకినన్ = ఇంకిపోగా.

2-168-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమున; సముద్రుండు - సముద్రుండున్ = సముద్రుడు; కరుణా = కరుణకు; సముద్రుండగు - సముద్రుండున్ = సముద్రుడు; అగు = అయిన; శ్రీరామభద్రుని - శ్రీరామభద్రునిన్ = శ్రీరామభద్రుని; శరణంబునొచ్చినంగరుణించి - శరణంబున్ = శరణము; చొచ్చినన్ = వేడుకొనగా; కరుణించి = దయచూపి; యెప్పటి - ఎప్పటి = ఎప్పటి; యట్ల - అట్ల = వలెనే; నిలిపి = ఉంచి; నలునిచేసేతువు - నలుని = నలుడు అను కపి ; చేన్ = చేత; సేతువున్ = వంతెనను; బంధింపించి = కట్టించి; తన్మార్గంబునంజని - తత్ = ఆ; మార్గమునన్ = దారివెంట; చని = వెళ్ళి.

2-169-మ.| పురముల్ = పురములు; మూఁడునునొక్క - మూఁడునున్ = మూడింటిని; ఒక్క = ఒక్క; బాణమున - బాణమునన్ = బాణముచేతనే; నిర్మూలంబుగావించు - నిర్మూలంబున్ = ధ్వంసము; కావించు = చేయు; శంకరు = శివుని; చందంబుననేర్చె - చందంబునన్ = వలె; ఏర్చెన్ = నాశనము చేసెను, కాల్చెను; రాఘవుఁడు = రాముడు {రాఘవుడు, రఘువంశపు వాడు - రాముడు}; లంకా = లంకా; పట్టణంబిద్ధ - పట్టణంబు = పట్టణము; ఇద్ధ = ప్రసిద్ధమైన; గోపుర = గోపురములు; శాలాంగణ - శాల = శాలలు; అంగణ = భవనములు; హర్మ్య = మేడలు; రాజభవన = రాజభవనములు; ప్రోద్యత్ప్రతోళీ - ప్రోద్యత్ = బాగుచేయబడిన, కళ్ళాపి చల్లిన; ప్రతోళి = పెద్దవీధులు; కవాట = తలుపులు; రథాశ్వ - రథ = రథములు; అశ్వ = గుర్రములు; ద్విప = ఏనుగులు; శస్త్ర = ఆయుధముల; మందిర = శాలలు; నిశాట = రాక్షస; శ్రేణితో - శ్రేణిన్ = సమూహములు; తో = తో సహా; ప్రేల్మిడిన్ = చిటికలో.

2-170-క.| రావణునఖిల - రావణున్ = రావణుని; అఖిల = సమస్త; జగద్విద్రావణుఁబరిమార్చి - జగత్ = లోకముల వారిని; విద్రావణుఁన్ = తరిమికొట్టు వానిని; పరిమార్చి = సంహరించి; నిలిపె - నిలిపెన్ = నిలిపెను, చేసెను; రక్షోవిభుఁగా - రక్షస్ = రాక్షస; విభుఁగాన్ = రాజుగా; రావణునను‌జన్ముని - రావణున్ = రావణుని; అనుజన్మునిన్ = తోబుట్టువుని,

తమ్ముఁడు విభీషణుని; నైరావణ - ఐరావణ = ఐరావతము వంటి; సిత = తెల్లని; కీర్తి - కీర్తిన్ = కీర్తి; మెఱసి = ప్రకాశించగ; రాఘవుఁడెలమిన్ - రాఘవుఁడు = రాముడు {రాఘవుడు - రఘువంశమున పుట్టినవాడు}; ఎలమిన్ = అతిశయించి.

2-171-సీ.| ధర్మ = ధర్మమును; సంరక్షకత్వ = రక్షించులక్షణముతో; ప్రభావుండయ్యు - ప్రభావుండు = ప్రభావశాలి; అయ్యున్ = అయ్యినప్పటికిని; ధర్మ = విల్లు (శివధనుస్సు); విధ్వంసకత్వమునఁబొదలి - విధ్వంసకత్వమునన్ = విరుచుటలో; పొదలి = విజృంభించి; ఖర = తీవ్రమైన; దండనాభిముఖ్యముఁబొందకుండియు - దండన = దండించుట యందు; అభిముఖ్యమున్ = ఇష్టపడుటను; పొందక = లేకపోవుట; ఉండియున్ = కలిగియు; ఖర = ఖరుడు అను రాక్షసుని; దండనాభిముఖ్యమున - దండన = దండించుట యందు ; నాభిముఖ్యమునన్ = ఇష్టపడుటలో; మెఱసిపుణ్యజనావన - మెఱసి = అతిశయించి; పుణ్యజనా = పుణ్యాత్ముల; ఆవన = రక్షించు; స్ఫూర్తిఁబెంపొందియుఁ - స్ఫూర్తిఁన్ = సంకల్పముతో; పెంపొందియుఁన్ = అతిశయించియు; పుణ్యజనాంతక - పుణ్యజనా = రాక్షసులను; అంతకన్ = సంహరించు; స్ఫురణఁదనరి - స్ఫురణఁన్ = సంకల్పముతో; తనరి = అతిశయించి; సంతతాశ్రిత - సంతత = ఎల్లప్పుడును; ఆశ్రిత = ఆశ్రయించిన వారికి; విభీషణుఁడుగాకుండియు - విభీషణుండున్ = భయంకరుడు; కాకన్ = అవ్వక పోయు; ఉండియున్ = ఉండియు; సంతతాశ్రిత - సంతత = ఎల్లప్పుడును; ఆశ్రిత = ఆశ్రయించిన; విభీషణతనొప్పి - విభీషణతన్ = విభీషణుడు ఉండుట అందు; ఒప్పి = చక్కగ ఉండి;

2-171.1-తే.| మించెఁదన - మించెన్ = అతిశయించెను; తనరి = తన; కీర్తిచేత - కీర్తిచే = కీర్తి; చేతన్ = వలనన్; వాసించె - వాసించెన్ = ప్రకాశించెను; దిశలుదరమె - దిశలు = దిక్కులు; తరమె = తరమా ఏమిటి; నుతియింప - నుతియింపన్ = స్తుతించుటకు; జగతినెవ్వరికినైనఁజారుతర - జగతిన్ = లోకముల; ఎవ్వరికిని = ఎవరికి; ఐనన్ = అయినను; చారుతర = సందరమైన; మూర్తినవనీశ - మూర్తిన్ = స్వరూపుడు; అవని = భూమికి; ఈశ = ప్రభువులకి, రాజులకి; చక్రవర్తిఁబ్రకట - చక్రవర్తిన్ = చక్రవర్తి; ప్రకట = ప్రసిద్ధమైన; గుణసాంద్రు - గుణ = గుణములు; సాంద్రున్ = దట్టముగ ఉన్న వానిని; దశరథ = దశరథు పుత్రుడు; రామచంద్రు - రామచంద్రున్ = రామచంద్రుని {రామచంద్రుడు - రాముడు అను చక్కటి (చల్లటి) వాడు}.

2-172-వ.| అట్టి = అటువంటి; శ్రీరామావతారంబు - శ్రీ = శుభకలమైన; రామ = రాముని; అవతారంబున్ = అవతారము; జగత్పావనంబుననస్మత్ప్రసాద - జగత్ = లోకములను; పావనంబునున్ = పవిత్రము చేయునది యును ; అస్మత్ = మా; ప్రసాద = అనుగ్రహమునకు; కారణంబునునై - కారణంబునున్ = కారణమును; ఐ = అయ్యి; నుతికెక్కెనింకఁగృష్ణావతారంబు - నుతి = ప్రసిద్ధి; కిన్ = కి; ఎక్కెన్ = పొందినది; ఇంకన్ = ఇంక; కృష్ణ = కృష్ణుని; అవతారంబున్ = అవతారమును; వివరించెద - వివరించెదన్ = వివరముగ చెప్పెదను; వినుము = వినుము.

2-173-సీ.| తాపసోత్తమ - తాపస = మునులలో; ఉత్తమ = ఉత్తముడా; విను = విను; దైత్యాంశములఁబుట్టి - దైత్య = రాక్షసుల; అంశములఁన్ = అంశలతో; పుట్టిన్ = పుట్టి; నరనాథులతుల - నర = మానవ; నాథులు = ప్రభువులు; అతుల = సాటిలేని; సేనా = సేనలతో; సమేతులగుచు - సమేతులు = కలిగినవారు; అగుచున్ = అగుచు; ధర్మేతరులై - ధర్మ = ధర్మము; ఇతరులు = తప్పినవారు; ఐ = అయ్యి; ధాత్రిఁబెక్కు - ధాత్రిన్ = భూమిని; పెక్కు = ఎక్కువ;

బాధలనలంచుటఁజేసి - బాధలన్ = బాధలచే; అలంచుటన్ = కష్టపెట్టుతుండుట; చేసిన్ = వలన; ధరణి = భూమాత; వగలఁబొందుచు - వగలన్ = దుఃఖములను; పొందుచున్ = పొందుతూ; వాపోవ - వాపోవన్ = మొరపెట్టగా; భూభారముడుపుటకై - భూ = భూమి యొక్క ; భారమున్ = భారమును, కష్టములను; ఉడుపుటన్ = కృశింప జేయుటకు, తగ్గించుటకు; ఐ = అయ్యి; హరి = విష్ణుమూర్తి {హరి - దుఃఖములను హరించువాడు - భగవంతుడు}; పరుఁడు - పరుఁడున్ = విష్ణుమూర్తి {పరుఁడు - సమస్తమునకు పరమై (బయట) నుండు వాడు }; నారాయణుండు = విష్ణుమూర్తి {నారాయణుండు - నారములందు ఉండువాడు}; చెచ్చెరఁదన - చెచ్చెరన్ = శీఘ్రముగ; తన = తన యొక్క; సితాసిత - సిత = తెల్లని; అసిత = నల్లని; కేశ = రోమముల; యుగమున - యుగమునన్ = జంట వలన; బలరామ = బలరాముడు; కృష్ణ = కృష్ణుడు అను; రూపములఁదనరి - రూపములన్ = రూపములతో; తనరి = ఒప్పి;

2-173.1-తే.| యదు = యాదవ; కులంబున - కులంబునన్ = వంశములో; లీలమైనుదయమయ్యెఁ - లీలమైన్ = లీలార్థమై, విలాసముగ; ఉదయమయ్యెన్ = అవతరించెను; భవ్య = శుభ్రమైన; యశుఁడగు - యశుఁడు = కీర్తి కలవాడు; అగు = అయిన; వసుదేవు - వసుదేవున్ = వసుదేవుని; భార్యలైన - భార్యలు = భార్యలు; ఐన = అయిన; రోహిణియు - రోహిణియున్ = రోహిణి; దేవకియునను - దేవకియున్ = దేవకి; అను = అనే; రూపవతుల - రూపవతులు = అందగత్తెలు {రూపవతులు - (మంచి) రూపము కల వారు, అందగత్తెలు}; యందునున్మత్త - అందున్ = అందు; ఉన్మత్త = మదించిన; దైత్య = రాక్షస; సంహారి = సంహరించు వాడు; యగుచు - అగుచున్ = అగుచు.

2-174-వ.| ఇట్లు = ఈ విధముగ; పుండరీకాక్షుండగు - పుండరీకాక్షుండు = విష్ణువు {పుండరీకాక్షుడు - పుండరీకములు (తామరాకులు) వంటి కన్నులు ఉన్న వాడు - భగవంతుడు }; అగు = అయిన; నారాయణుండు = విష్ణువు; సమస్త = సమస్తమైన; భూభార - భూ = భూమి యొక్క; భార = భారములను; నివారణంబుసేయందన - నివారణంబున్ = తొలగ; చేయన్ = చేయుటకు; తన = తన; మేని = శరీరము నందలి; కేశద్వయంబ - కేశ = రోమముల; ద్వయంబ = జంట మాత్రము; చాలునని - చాలును = సరిపోవును; అని = అని; యాత్మ - ఆత్మ = తన; ప్రభావంబుదెలుపు - ప్రభావంబున్ = ప్రభావమును; తెలుపు = తెలియజేయు; కొఱకు - కొఱకున్ = కోసము; నిజ = తన; కళా = అంశ యందు; సంభవులైన - సంభవులు = పుట్టినవారు; ఐన = అయినట్టి; రామ = బలరామ; కృష్ణుల = కృష్ణులయొక్క; దేహ = శరీరపు; వర్ణంబులు - వర్ణంబులున్ = రంగులను; శ్వేత = తెలుపు; కృష్ణంబని - కృష్ణంబు = నలుపు; అని = అని; నిర్దేశించు = నిర్ధారముగ చూపుట; కొఱకు - కొఱకున్ = కోసము; సితాసిత - సిత = తెల్ల; అసిత = నల్ల; కేశ = రోమముల; ద్వయ = జంటను; వ్యాజంబున - వ్యాజంబునన్ = వంకతో; రామ = బలరామ; కృష్ణాఖ్యలనలరి - కృష్ణా = కృష్ణులు అను; ఆఖ్యలన్ = పేర్లతో; అలరి = ప్రసిద్ధుడై; యవతరించెనందు - అవతరించెన్ = అవతరించెను; అందున్ = వారిలో; భగవంతుడును = భగవంతుడును {భగవంతుడు - మహిమాన్వితుడు, వీర్యవంతుడు, సమర్థుడు}; సాక్షాద్విష్ణుండునునైన - సాక్షాత్ = స్వయముగ; విష్ణుండును = విష్ణుమూర్తియును; ఐన = అయినట్టి; కృష్ణుండు = కృష్ణుడు; జన = జనులు, సాధారణ మానవులు; మార్గ = నడచు మార్గమున; వర్తి = నడచువాడు; యయ్యునుతిమానుష్య - అయ్యున్ = అయినప్పటికిని; అతిమానుష్య = మానవాతీత, మానవులు చేయలేని; కర్మంబులనాచరించుటంజేసి - కర్మంబులున్ = కార్యములు,

పనులు; ఆచరించుటన్ = చేయుట; చేసి = వలన; కేవల = కేవలము; పరమేశ్వరుండయ్యేనమ్మహాత్ముండాచరించు - పరమేశ్వరుండు = పరమేశ్వరుడే {పరమేశ్వరుడు - పరమమైన ఈశ్వరుడు - అత్యున్నత ప్రభువు}; అయ్యేన్ = అయ్యేను; ఆ = ఆ; మహాత్ముండు = గొప్పవాడు; ఆచరించున్ = చేసిన; కార్యంబులు - కార్యంబులున్ = లీలలు; లెక్కపెట్టనెవ్వరికినలవిగాదు - లెక్కపెట్టన్ = లెక్కించుట; ఎవ్వరికిన్ = ఎవరికైనా; అలవిన్ = శక్యము; కాదు = కాదు; అయినను = అయినప్పటికిని; నాకు - నాకున్ = నాకు; గోచరించిన - గోచరించినన్ = చూడగలిగిన; యంత - అంత = అంత; యెఱింగించెద - ఎఱింగించెదన్ = తెలిపెదను; వినుము = వినుము.

2-175-క.| నూతన = కొత్తగా పూసుకొనిన; గరళ = విషము కల; స్తని = స్తనములు కలది; యగు - అగు = అయిన; పూతనఁబురిటింటిలోనఁబొత్తుల - పూతనఁన్ = పూతనను; పురిటింటి = పురిటిశుద్ధి ఇంకా కాని ఇంటి; లోనఁన్ = లోనే; పొత్తుల = పొత్తిళ్ళ లోని {పొత్తిళ్ళు - పుట్టిన కొత్తలో చంటిపిల్లలను ఉంచు మెత్తటి గుడ్డల దొంతరలు, అలాగే పిల్లలు ఆటబొమ్మలకి వాడు గుడ్డలు}; శిశువై - శిశువు = చంటివాడు; ఐ = అయి ఉండగ; చేతనముల - చేతనములున్ = ప్రాణములను; హరియించి = హరించి, పీల్చి; పరేత = యమని; నగరమునకుననిచెఁగృష్ణుఁడు - నగరమునకున్ = పురమునకు; అనిచెఁన్ = పంపించెను; కృష్ణుండు = కృష్ణుడు; పెలుచన్ = సులువుగా.

2-176-క.| వికటముగ - వికటముగన్ = వికృతముగ (ప్రకృతి విరుద్ధముగ); నిజ = తన; పదా - పద = కాలి; హతిఁబ్రకటముగా - హతిన్ = దెబ్బతో; ప్రకటముగాన్ = గట్టిగ; మూఁడు = మూడు (3); నెలల = నెలల; బాలకుఁడై - బాలకుడు = పిల్లవాడు; ఐ = అయి ఉండగా; యా - ఆ = ఆ; శకట = శకటుడు అను; నిశాటునినంతక - నిశాటుని = రాక్షసుని; అంతక = యమునిచే; నికటస్థునిఁజేసె - నికటస్థునిఁన్ = నిర్భంతినుగ; చేసెన్ = చేసెను; భక్త = భక్తుల; నికరావనుఁడై - నికర = సమూహమునకు; ఆవనుఁడు = పాలించువాడు; ఐ = అయ్యి.

2-177-క.| ముద్దుల = ముద్దులు మూటగట్టే; కొమరుని - కొమరునిన్ = పుత్రుని; ప్రేతల = గోపికల; రద్దులకై - రద్దులన్ = పేచీల; కై = వల్ల; తల్లి = తల్లి (యశోద); ఱోల - ఱోలన్ = రోటికి వేసి; రజ్జులఁగట్టంబద్దులకు - రజ్జులఁన్ = తాళ్ళతో; కట్టఁన్ = కట్టివేయగా; పద్దులకున్ = పంతానికి, పట్టుదలతో; మిన్ను = ఆకాశమును; ముట్టిన = అంటిన; మద్దుల - మద్దులఁన్ = మద్ది చెట్లను; వడిఁగూల్చె - వడిఁన్ = వడుపుగా; కూల్చెన్ = కూల్చివేసెను; జన = గోపజనుల, ప్రజల; సమాజము = సమూహము; వొగడన్ - ఒగడన్ = పొగుడునట్లుగా.

2-178-మ.| మదిఁగృష్ణుండు - మదిఁన్ = మనసులో; కృష్ణుండు = కృష్ణుడు; యశోద = యశోద యొక్క; బిడ్డఁడని - బిడ్డఁడు = పిల్లాడు; అని = అని; నమ్మంజాల = నమ్మలేను; యోగీంద్ర - యోగి = యోగులలో; ఇంద్ర = శ్రేష్టుడా; తద్వదనాంభోజములోఁజరాచర - తత్ = అతని; వదన = నోరు అను; అంభోజమున్ = పద్మము {అంభోజము - నీటిలో పుట్టినది - పద్మము}; లోన్ = లోపల; చర = కదులునవి; అచర = కదలలేనివి అయిన; సమస్త = సర్వ; ప్రాణి = జీవుల; జాతాటవీ - జాత = జాతులను; అటవీ = అడవి; నద = నదములు {నదములు - పడమటికి ప్రవహించునవి}; నద్యద్రి - నది = నదులు {నది - తూర్పునకు ప్రవహించునది}; అద్రి = కొండలు; పయోధి - పయోధిన్ = సముద్రములు; యుక్తమగు - యుక్త

= కలిగినది; అగు = అయినట్టి; నానా = అనేక; లోక = లోకముల; జాలంబు - జాలంబున్ = సమూహములను; భాస్వదనూన - భాస్వత్ = ప్రకాశముతోను; అనూన = నిరాటంకమైన; క్రియఁజూపెఁదల్లికి - క్రియఁన్ = విధముగాను; చూపెన్ = చూపించెను; తల్లి = తల్లి; కిన్ = కి; మహాశ్చర్యంబు - మహా = గొప్ప; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యము; వాటిల్లఁగన్ - వాటిల్లగన్ = కలుగునట్లు.

2-179-చ.| వర = శ్రేష్ఠమైన; యమునా = యమునా; నదీ = నది యొక్క; హ్రద - హ్రదన్ = కొలనులో; నివాసకుఁడై - నివాసకుఁడు = నివసిస్తున్నవాడు; ఐ = అయ్యి; నిజ = తన; వక్త్ర = నోటి నుండి; నిర్గత = వెలువడు; స్ఫురిత = ప్రసిద్ధమైన; విషాంబు - విషా = విషముతో కూడిన; అంబున్ = నీటి; పానమున - పానమునన్ = తాగుట వలన; భూ = భూమిమీది; జనులన్ - జనులున్ = ప్రజలను; మృతిఁబొందఁజేయు - మృతిఁన్ = మరణమును; పొందఁన్ = పొందునట్లు; చేయు = చేసేటటు వంటి; భీకర = భయంకర; గరళ = విషపు; ద్వి = రెండు; జిహ్వుఁడగు - జిహ్వుఁడు = నాలుకల కలవాడు {ద్విజిహ్వుడు - రెండు నాలుకల వాడు, పురుష సర్పము, రెండు రకముల మాట్లాడు వాడు , మోసగాడు}; అగు = అయిన; కాళియ = కాళీయుడు అను; పన్నగునా - పన్నగున్ = పామును; ఆ = ఆ; హ్రదంబుఁజెచ్చర - హ్రదంబున్ = కొలనును; చెచ్చెరన్ = శీఘ్రమే; వెడలించి = వెడలునట్లు చేసి; కాచె - కాచెన్ = కాపాడెను; యదు = యాదవులలో; సింహుఁడు - సింహుఁడున్ = సింహము వంటి వాడు; గోపక = గోపకుల; గో = గోవుల; గణంబులన్ - గణంబునన్ = సమూహములను.

2-180-మ.| తనయా = కుమారా; గోపకులొక్క - గోపకులు = గోపకులు; ఒక్క = ఒక; రేయి = రాత్రి; తఱి = సమయములో; నిద్రంజెందఁగార్చిచ్చు - నిద్రన్ = నిద్ర; చెందన్ = పోవుచుండగ; కార్చిచ్చు = కార్చిచ్చు, దావాగ్ని {కార్చిచ్చు - అడవి తగులబడనప్పటి పెద్ద నిప్పు, దావాగ్ని - దహించు అగ్ని}; వచ్చినఁగృష్ణా - వచ్చినఁన్ = రాగా; కృష్ణా = కృష్ణా; మమునగ్ని - మమున్ = మమ్ము; అగ్నిన్ = అగ్నిచే; పీడితుల - పీడితులన్ = బాధితులను; రక్షింపందగుంగావవే - రక్షింపన్ = కాపాడ; తగున్ = తగ్గవారము; కావవే = కాపాడు; యనినంగన్నులు - అనినన్ = అనగా; కన్నులు = కళ్ళు; మీరు - మీరున్ = మీరు; మోడ్వుఁడిదె - మోడ్వుఁడు = మూసుకొనండి; ఇదె = ఇదిగో; దావాగ్నిన్ = కార్చిచ్చును {కార్చిచ్చు - అడవి తగులబడనప్పటి పెద్ద నిప్పు, దావాగ్ని - దహించు అగ్ని}; వెసన్నార్తు - వెసన్ = వెంటనే; ఆర్తున్ = ఆర్పెదను; నేనన - నేన్ = నేను; అనన్ = అనగా; వారట్ల - వారు = వారు; అట్ల = ఆ విధముగ; యొనర్ప - ఒనర్పన్ = చేయగ; మ్రింగె - మ్రింగెన్ = మింగెను; శిఖిఁబద్మాక్షుండు - శిఖిఁన్ = అగ్నిని; పద్మాక్షుండున్ = కృష్ణుడు {పద్మాక్షుడు - పద్మముల వంటి కన్నులు ఉన్న వాడు - కృష్ణుడు}; లీలా = లీల; గతిన్ = వలె.

2-181-క.| మందుని = తెలివి తక్కువ వాని; గతి - గతిన్ = వలె; యమునాంబువులందు - యమున = యమున యొక్క; అంబువులు = నీటి; అందున్ = లో; నిసింగ్రుంకి - నిసిన్ = రాత్రి వేళ; క్రుంకి = మునిగి; బద్ధుఁడై = (వరుణునిచే) బంధింపబడి; చిక్కిన - చిక్కినన్ = చిక్కుకొనగా; యా - ఆ = ఆ; నందుని - నందునిన్ = నందుని; వరుణుని - వరుణునిన్ = వరుణుని యొక్క; బంధనమందు - బంధనము = బంధనము; అందున్ = నుండి; నివృత్తునిగఁజేసె -

నివృత్తునిగఁన్ = విడివడినవానిగ; చేసెన్ = చేసెను; హరి = కృష్ణుడు {హరి - దుఃఖములను హరించు వాడు}; సదయుండై - సదయుండు = దయగల వాడు; ఐ = అయ్యి.

2-182-మ.| మయ = మయుని; సూనుండు - సూనుండున్ = కొడుకు; నిజానువర్తుల - నిజ = తన; అనువర్తులన్ = అనుచరులను; మహా = గొప్ప; మాయన్ = మాయతో; మహీ - మహిన్ = కొండల లోని; భృద్గుహాశ్రయులంగానొనరించి - భృత్ = పెద్ద; గుహన్ = గుహలో; ఆశ్రయులన్ = చేరినవారి; కాన్ = అగునట్లు; ఒనరించి = చేసి; తత్పథము - తత్ = ఆ; పథమున్ = దారిని; నీరంధ్రంబుగావించినన్ - నీరంధ్రంబున్ = సందులేనట్లుగ, దారిలేనిదిగ; కావించినన్ = చేసినన్; రయమొప్పంగుటిలాసురాధమునిఁబోరంద్రుంచి - రయము = వేగముగ; ఒప్పన్ = అగునట్లు; కుటిల = వక్ర బుద్ది ఐన; అసుర = రాక్షస; అధమునిన్ = అధముడిని; పోరన్ = యుద్ధములో; త్రుంచి = నరికేసి; గోపావళిన్ - గోప = గోపకుల; ఆవళిన్ = సమూహమును; దయతోఁగాచిన - దయ = కరుణ; తోన్ = తో; కాచినన్ = కాపాడిన; కృష్ణు = కృష్ణుని; సన్మహిమమేతన్మాత్రమే - సత్ = మంచి; మహిమన్ = మహిమము; ఏతన్మాత్రమే = ఇంతని చెప్పగలమా; తాపసా = ముని.

2-183-క.| దివిజేంద్ర - దివిజ = దేవతలకు; ఇంద్ర = ఇంద్రునికి; ప్రీతిగ - ప్రీతిగన్ = ప్రీతి కలుగు నట్లు; వల్లవ = గోపాలక; జనులేఁడేయు - జనులున్ = సమూహములు; ఏఁటేఁటఁన్ = ప్రతిఏటా; చేయు = చేస్తుండే; లాలిత = ఆనవాయితీ {లాలిత - లలి (క్రమము) ప్రకారము చేయునది, ఆనవాయితీ}; సవనోత్సాహము - సవన = యజ్ఞ; ఉత్సవమున్ = ఉత్సవమును; హరి = కృష్ణుడు; మానిపిన - మానిపినన్ = మానిపించగ; గోప = గోపకులలో; వరులుగావింపకున్న - వరులున్ = శ్రేష్టులు; కావింపకున్న = చేయక పోవుటచే; బలరిపుఁడలుకన్ - బల = బలుడు అను రాక్షసుని; రిపుఁడు = శత్రువు (ఇంద్రుడు); అలుకన్ = కోపముతో.

2-184-తే.| మందగొందలమందనమంద - మంద = పశువుల గణములు; కొందలము = చీకాకు; అందన్ = పడునట్లుగ; ఆమంద = దట్టమైన; వృష్టిగ్రందు - వృష్టిన్ = వర్షముకై; క్రందు = కమ్ము; కొనుఁడంచునింద్రుండు - కొనుఁడు = కొండి; అంచున్ = అని; ఇంద్రుండు = ఇంద్రుడు; మందలింపఁజండ - మందలింపన్ = హెచ్చరింపగ; చండ = భయంకరములైన; పవన - పవనన్ = వాయువులచే; సముద్ధూత = బాగుగా ఎగరగొట్టబడిన; చటుల = భయంకరములైన; విలయ = ప్రళయ; సమయ = కాలపు; సంవర్తకాభీల - సంవర్తక = సుడిగాలులతో కూడిన; ఆభీల = భయంకరమైన; జలధరములు = మేఘములు {జలధరములు - జలమును ధరించునవి - మేఘములు}.

2-185-శా.| సప్త = ఏడు {సప్త స్కంధ శిఖా - ఏడు నాలుకల అగ్ని శిఖలు - అగ్ని ఏడు నాలుకలు - కాళి , కరాళి, విస్ఫులింగిని, ధూమ్రవర్ణ, విశ్వరుచి, లోహిత, మనోజవ}; స్కంధ = నాలుకల; శిఖా = అగ్ని శిఖల; కలాప = సమూహము యొక్క; రుచిమత్సౌదామనీ - రుచిన్ = వెలుగులు; మత్ = కలిగిన; సౌదామనీ = మెరుపు; వల్లికా = తీగలు; దీప్తోదగ్ర - దీప్త = ప్రకాశమునకు; ఉదగ్ర = భయంకరమై; ముహుస్తమఃపిహిత - ముహుః = మధ్య మధ్య వచ్చు; తమస్ = చీకటి; పిహిత = కప్పబడిన; ధాత్రీ = భూమి; భాగ = భాగములందు; నీరంధ్రమై - నీరంధ్రము = దట్టము; ఐ = అయ్యి; సప్తాశ్వ - సప్త = ఏడు

{సప్తాశ్వస్ఫురత్ - ఏడు గుర్రములతో వెలుగొందునది (సూర్యమండలము) }; అశ్వ = గుర్రములతో; స్ఫురదిందు - స్ఫురత్ = వెలుగొందునదియు; ఇందు = చంద్ర; మండలనభస్సంఛాదితాశాంతర - మండల = మండలమును; నభస్ = ఆకాశమండలమును; సంఛాదిత = కప్పివేసిన; ఆశ = దిక్కులు; అంతర = అంతము వరకు; వ్యాప్తాంభోద - వ్యాప్త = వ్యాపించిన; అంభోదన్ = మేఘముల నుండి; నిరర్గళ = ఎడతెగని; స్ఫుట = పగులు తున్; శిరోవాఃపూర - శిరస్ = తలలు కల; వాః = నీటి; పూర = వెల్లువలు, మొత్తములు; ధారాళమై - ధారాళము = ధారలు కట్టినది; ఐ = అయ్యి.

2-186-వ.| కురియు = కురియుచున్న; వాన = వర్షము; జల్లు = జల్లుల; పెల్లున = మిక్కిలి వేగమునకు; రిమ్మలుగొని - రిమ్మలు = వెర్రులు; కొని = ఎత్తి; సొమ్మలు = సొమ్మసిల్లి; వోయి - ఓయి = పోయి; గోకులంబాకులంబయి - గోకులంబున్ = గోకులమంతా; ఆకులంబున్ = చీకాకుపడినది; అయి = అయ్యి; కృష్ణ = కృష్ణ; కృష్ణ = కృష్ణ; రక్షింపుమని - రక్షింపుము = రక్షింపుము; అని = అని; యార్తింబొంది - ఆర్తిన్ = ఆర్తిని, బాధను; పొంది = పొంది; కుయ్యిడనయ్యఖండ - కుయ్యిడన్ = మొరపెట్టుకొనగ; ఆ = ఈ; అఖండ = అఖండమైన; కరుణా = కరుణా; రస = రసముతో; సముద్రుండును - సముద్రుండునున్ = సముద్రము వంటివాడు; భక్త - భక్తి = భక్త; జన = జనుల; సుర - దేవ = దేవ; ద్రుముండునునైన - ద్రుముడునున్ = చెట్టు (కల్పవృక్షము)ను ; ఐన = అయినట్టి; పుండరీకాక్షుండు - పుండరీక = తామరాకుల వంటి {పుడరీకాక్షుడు - తామరాకుల వంటి కళ్ళు ఉన్నవాడు, కృష్ణుడు}; అక్షుండు = కన్నులున్న వాడు, కృష్ణుడు.

2-187-శా.| సప్తాబ్దంబుల - సప్త = ఏడు; అబ్దంబులన్ = సంవత్సరాల (వయసున్న); బాలుఁడై - బాలుఁడు = బాలకుడు; ఐ = అయ్యి; నిజ = తన; భుజా - భుజ = భుజము అను ; స్తంభంబునన్ = స్తంభము మీద; లీలమై = లీలతో; సప్తాహంబుల - సప్త = ఏడు; అహంబులున్ = దినములు; శైల = పర్వతములలో; రాజము - రాజమున్ = గొప్పదానిని; లసచ్ఛత్త్రంబుగాఁదాల్చి - లసత్ = తళుకుల; ఛత్రంబు = గొడుగు; కాన్ = అయినట్లు, వలె; తాల్చి = ధరించి; సంగుప్త = బాగుగా దాచబడిన; ప్రాణులఁజేసె - ప్రాణులఁన్ = జీవులను; చేసెన్ = చేసెను; మాధవుఁడు = కృష్ణుడు {మాధవుడు - మాధవి భర్త, భగవంతుడు}; గో = గోవుల; గోపాలక = గోపకుల; వ్రాతమున్ = సమూహములను; సప్తాంభోధి - సప్త = ఏడు; అంభోధిన్ = సముద్రముల; పరీత = పర్యంతమైన; భూ = భూమిని; ధరునకాశ్చర్యంబె - ధరున్ = ధరించువాని; కిన్ = కి; ఆశ్చర్యంబె = ఆశ్చర్యకరమైన పనా; చింతింపఁగన్ - చింతింపగన్ = ఆలోచించి చూస్తే.

2-188-సీ.| సాంద్ర = చిక్కటి; శరచ్చంద్ర - శరత్ = శరత్కాల, శరదృతువు; చంద్ర = చంద్రుని; చంద్రికా = వెన్నెలల; ధవళిత = తెల్లనైన; విమల = నిర్మలమైన; బృందావన = బృందావనము యొక్క {బృందావనము - బృందము ఆవనము (రక్షించుట), బృంద (తులసి) వనము (తోట) }; వీథి = దారుల; యందు - అందున్ = లో; రాసకేళీ = రాసకేళి వలని {రాసకేళి - ఒకరి చేతులొకరు పట్టుకొని గుండ్రముగ పాటలకు లయబద్ధముగ తిరుగు నాట్యవిశేషము}; మహోల్లాసుఁడై - మహా = గొప్ప; ఉల్లాసుఁడు = ఉల్లాసము కలవాడు; ఐ = అయ్యి; యుత్ఫుల్ల - ఉత్ఫుల్ల = బాగుగ విరిసిన; జలజాక్షుఁడొక - జలజ = పద్మము {జలజ - నీటిలో పుట్టినది - పద్మము}; అక్షుఁన్ = కన్నులవాడు (కృష్ణుడు); ఒక = ఒక; నిశా = రాత్రి; సమయముననుదనరారు - సమయమునన్ = వేళ; తనరారు = అతిశయిస్తున్న; మంద్ర = మంద్ర స్థాయి {మంద్ర -

నాభిస్థానమున పలుకుధ్వని, మధ్య - హృదయ స్థానమునపలుకుధ్వని , తారా - మూర్థమునందు పలుకుధ్వని }; **మధ్యమ** - మధ్యమ = మధ్యమ స్థాయి ; **తారముల** - తారములన్ = తారా స్థాయి లు ; **నింపుదళుకొత్త** - నింపు = నింపబడుట; తళుకొత్త = సరికొత్త, తళుకులు ఒత్తగ; రాగ = రాగములలోని; **భేదములఁజెలఁగి** - భేదములన్ = భేదములతో; చెలఁగి = చెలరేగి; ధైవత = ధైవతము (స); ఋషభ = ఋషభము (రి); గాంధార = గాంధారము (గ); నిషాద = నిషాదము (ని); పంచమ = పంచమము (ప); **షడ్జ** - షడ్జమ = షడ్జమము (ద); మధ్యమ = మధ్యమము (మ); **స్వరము** - స్వరములు = (సప్త) స్వరములు; **లోలిఁగళలు** - ఓలిఁన్ = వరుసలుగ; కళలు = కళలును {కళలు - కాల కాలపరిమాణ విశేషములు};

2-188.1-తే.| జాతులు = జాతులును {జాతులు - తాళ భేదములు }; మూర్చనల్ = మూర్చనలును {మూర్చనలు - స్వర సమూహముల భేదములు}; **గలుగ** - కలుగన్ = కలిగేలాగ; వేణు = వేణువు యొక్క; నాళ = గొట్టపు; **వివరాంగుళ** - వివరన్ = రంధ్రముల పై; అంగుళ = వేళ్ళ; న్యాస = ముద్రల వాడికలోని; **లాలనమున** - లాలనమునన్ = సున్నితత్వముల; మహిత = గొప్ప; **గతిఁబాడెనవ్యక్త** - గతిన్ = విధానమున; పాడెన్ = పాడెను (పాటలు); అవ్యక్త = వివరించలేనంత; మధురముగను = తీయగా; **పంకజాక్షుండు** - పంకజ = పద్మము వంటి; అక్షుండు = కన్నులవాడు; **దారువులంకురింప** - దారువులు = మోళ్ళు; అంకురింపన్ = చిగురించునట్లు.

2-189-మ.| హరి = కృష్ణుడు; **వేణూద్గత** - వేణు = వేణువు నుండి; ఉద్గత = వెలువడిన; మంజుల = మనోహరమైన; స్వర = స్వరముల; **నినాదాహూతలై** - నినాద = చక్కటి నాదముచే; ఆహుతులు = పిలువ బడినవారు; ఐ = అయ్యి; గోప = గోపికా; **సుందరులేతేర** - సుందరులు = సుందరీమణులు; ఏతేర = రాగా; **ధనాధిపానుచర** - ధనాధిప = కుబేరుడు {ధనాధిపుడు - ధనమునకు అధికారి - కుబేరుడు}; అనుచర = అనచరుడైన; **గంధర్వుండుగొంపోవఁదత్తరుణుల్ గుయ్యిడ** - గంధర్వుండున్ = గంధర్వుడు; కొంపోవఁన్ = పట్టుకొని పోగా; తత్ = ఆ; తరుణుల్ = స్త్రీలు; కుయ్యిడన్ = మొరపెట్టగా; **శంఖచూడుని** - శంఖచూడునిన్ = శంఖచూడుడుని; భుజా = (తన) భుజముల; **దర్పంబు** - దర్పంబున్ = బలముతో; మాయించి = ఓడించి; **తాఁబరిరక్షించిన** - తాఁన్ = తాను; పరిరక్షించినన్ = కాపాడిన; **యట్టి** - అట్టి = అటువంటి; కృష్ణుని = కృష్ణుని; నుతింపన్ = స్తుతించుట; శక్యమే = అలవి అగునా ఏమి; **యేరికిన్** - ఏరికిన్ = ఎవరికైనా సరే.

2-190-చ.| నరక = నరకాసురుడు {నరకాసురుడు - భూమాత పుత్రుడు, సత్యభామ చేత హతుడు అయిన అసురుడు}; మురర = మురర {మురర - మురర అను అసురుడు వీనిని సంహరించి కృష్ణుడు మురారి అను పేరు బడెను }; ప్రలంబ = ప్రలంబుడు {ప్రలంబుడు - ఒక అసురుడు}; యవన = కాల యవనుడు {కాలయవనుడు - కృష్ణని చే ప్రేరేపితుడై అతని వెన్నంటి ముని చూపు వలని అగ్నిలో మరణించినవాడు}; ద్విప = ద్విప అను మదపుటేనుగు {ద్విప - కంసుని ఆస్థానమందలి మదపుటేనుగు, రెంట త్రావుడు, 2 రకముల తాగునది}; ముష్టిక = ముష్టికుడు {ముష్టికుడు - కంసుని ఆస్థాన మల్లయోధుడు}; మల్ల = మల్లుడు {మల్లుడు - కంసుని ఆస్థాన మల్లయోధుడు}; కంస = కంసుడు {కంసుడు - కృష్ణని మేనమామ}; శంబర = శంబరుడు {శంబరుడు - ఒక అసురుడు }; శిశుపాల = శిశుపాలుడు {శిశుపాలుడు - కృష్ణుని మేనల్లుడు}; పంచజన = పంచజనుడు {పంచజనుడు - కృష్ణుడు పంచజనుని చంపి అతని నుండి పాంచజన్యము అను శంఖమును ధరించెను }; పౌండ్రక = పౌండ్రక

వాసుదేవుడు {పౌండ్రక వాసుదేవుడు - పౌండ్రక దేశ అధిపతి తనే వాసుదేవుడని అసలు అవతారమని విర్రవీగినవాడు}; పల్వల = పల్వలుడు {పల్వలుడు - కంసుని ఆస్థాన మల్లయోధుడు}; దంతవక్త్ర = దంతవక్త్రుడు {దంతవక్త్రుడు - శిశుపాలుని తమ్ముడు}; వానర = వానరుడు {వానరడు - వానరరూపమున వచ్చి పాచికలాడుతున్న బలరాముని చికాకు పరచిన అసురుడు }; ఖర = ఖరుడు {ఖరుడు - గాడిదరూపి అసురుడు}; సాల్వ = సాల్వుడు {సాల్వుడు - సాల్వ దేశ రాజు}; వత్స = వత్సాసురుడు {వత్సాసురుడు - గోవత్స రూపమున బాలకృష్ణుని అలమందలో చేరిన అసురుడు}; బక = బకాసురుడు {బకాసురుడు - అతి పెద్ద బకము (కొంగ) రూపమున బాల కృష్ణుని వధించవచ్చిన వాడు }; నాగ = అఘాసురుడు {నాగ - పాము రూపమున వచ్చిన అఘాసురుడు}; విదూరథ = విదూరథుడు; రుక్మి = రుక్మి {రుక్మి - రుక్మిణి అన్న గారు}; కేశి = కేశి {కేశి - కంశుని తమ్ముడు}; దర్దుర = దర్దురుడు; వృష = వృషభాసురుడు {వృషభాసురుడు - ఎద్దు రూపమున ఉన్న వృషభాసురుడు}; ధేనుక = ధేనుకుడు {ధేనుకాసురుడు - గాడిద రూపమున ఉన్న ధేనుకాసురుడు}; ప్రముఖ - ప్రముఖ = మొదలైన ప్రముఖ; దుష్ట = దుష్టులైన; నిశాటులఁద్రుంచె - నిశాటులఁన్ = రాక్షసులను {నిశాటులు - నిశ (చీకటి, చెడు) లో ప్రవర్తించు వారు}; త్రుంచెన్ = సంహరించెను; ప్రేల్మిడిన్ = చిటికెలో.

2-191-వ.| మఱియును = ఇంకను.

2-192-మ.| బల = బలరాముడు; భీమార్జున - భీమ = భీముడు; అర్జున = అర్జునుడు; ముఖ్య = ముఖ్యమైన; చాప = విల్లు; ధర = ధరించిన వారి; రూప = రూపముల; వ్యాజతంగ్రూరులన్ - వ్యాజతం = వంకతో; క్రూరులన్ = క్రూరమైన వారిని; ఖలులన్ = నీచులను; దుష్ట = దుర్మార్గులైన; ధరాతలేశ్వరుల - ధరాతల = భూమండలాల; ఈశ్వరులన్ = రాజులను; సంగ్రామైక - సంగ్రామ = యుద్దము నందు ; ఏక = ముఖ్య; పారీణ = కార్యముగ; దోర్బల = భుజబల; కేళిందునుమాడి - కేళిన్ = క్రీడలతో; తునుమాడి = సంహరించి; సర్వ = సమస్త; ధరణీ = భూమి; భారంబు - భారంబున్ = భారములను; మాయించి = పోగొట్టి; సాధుల - సాధులన్ = మంచి వారిని; రక్షించిన - రక్షించినన్ = కాపాడిన; యట్టి - అట్టి = అట్టి; కృష్ణునిననంతుంగొల్తునెల్లప్పుడున్ - కృష్ణుని = కృష్ణుని {కృష్ణుడు - నల్లని వాడు }; అనంతున్ = కృష్ణుని {అనంతుడు - అంతము లేని వాడు - భగవంతుడు}; కొల్తున్ = సేవింతును; ఎల్లప్పుడున్ = ఎల్లప్పుడును.

2-193-వ.| అట్టి = అటువంటి; లోకోత్కృష్టుండైన - లోక = లోకములకు; ఉత్కృష్టుండు = ఉత్తమమైన వాడు; ఐన = అయిన; కృష్ణుని = కృష్ణుని; యవతార - అవతార = అవతార; మహాత్యంబెఱింగించితినింక - మహాత్యంబున్ = గొప్పతనమును; ఎఱింగించితిన్ = తెలియజేసితిని; ఇంకన్ = ఇంక; వ్యాసావతారంబు - వ్యాస = వ్యాసుని; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-194-చ.| ప్రతి = ప్రతి ఒక్క; యుగమందు - యుగము = యుగము; అందున్ = లోను; సంకుచిత = అల్ప; భావులునల్పతరాయువుల్ - భావులు = బుద్దులు; అల్పతర = మిక్కిలి తక్కువ; ఆయువుల్ = ఆయువు కలవారు; సుదుర్గతికులునైన - సుదుర్గతికులున్ = మిక్కిలి అధోగతికి చెందువారు; ఐన = అయినట్టి; మర్త్యులకగమ్యములున్ - మర్త్యులన్ = మానవులు {మర్త్యులు - మృత్యువు తప్పని నరజన్మ ఎత్తినవారు , నరులు}; కున్ = కు; అగమ్యములున్ =

బోధపడనివి {అగమ్యములు - దారి చిక్కనివి, అర్థము చేసికొనుటకు లొంగనివి, బోధపడనివి, వేదములు}; స్వకృతంబులున్ = తమంత తామే పుట్టినవి {స్వకృతంబులు - అపౌరుషేయములు - స్వతః కృతి చేయబడినవి, వేదములు}; సుశాశ్వతములునైన - సుశాశ్వతములున్ = ఎల్లప్పుడును ఉండునవి {సుశాశ్వతములు - ఎల్లప్పుడును మంచి కలవి , వేదములు}; ఐన = అయినట్టి; వేద - వేదన్ = వేదములు అను; తరు = వృక్షమునకు; శాఖలుదా - శాఖలున్ = కొమ్మలు; తాన్ = తను; విభజించినట్టి - విభజించినన్ = విభాగములుగ ఏర్పరచిన ; అట్టి = అటువంటి; సన్నుతుఁడు - సన్నుతుఁడున్ = మంచివారిచే స్తుతింపబడిన వాడు; పరాశర - పరాశరన్ = పరాశరునకు; ప్రియ = ప్రియమైన; తనూజుఁడు = పుత్రుడు; నా = గా; హరి = విష్ణువు; పుట్టె - పుట్టెన్ = పుట్టెను; నర్మిలిన్ = ఇష్టపూర్వకముగా.

2-195-వ.| మఱియు - మఱియున్ = ఇంక; బుద్ధావతారంబు - బుద్ధ = బుద్ధుని; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-196-మ.| అతి = మిక్కిలి; లోలాత్ములు - లోలా = చంచల; ఆత్ములున్ = స్వభావులును; సూనృతేతరులు - సూనృత = సత్యమార్గమునకు; ఇతరులు = తప్పించి వర్తించు వారు ; భేదాచార - భేద = భేదమైన, దారితప్పిన; ఆచార = ఆచారములను; సంశీలురుద్ధత - సంశీలురు = అనుసరించు వారు; ఉద్ధతన్ = చెలరేగిన; పాషాండ = పాషాండము అను {పాషాండ మతములు - బండరాయి లాంటి చలనము లేని మతములు }; మతౌప - మత = మతములందలి; ఔప = అభాస, చిల్లర {ఔప - అభాస - సత్యమనిపించు అసత్యపువి }; ధర్ములు - ధర్ములున్ = ధర్మములను అనుసరించు వారును; జగత్సంహారులైనట్టి - జగత్ = లోకులను; సంహారులున్ = సంహరించు వారు; ఐనట్టి = అయినట్టి; యా - ఆ = ఆ; దితి = దితి అంశలతో; సంజాతులధర్మ - సంజాతులు = కూడి పుట్టిన వారు ; అధర్మ = అధర్మమైన; వాసనల - వాసనలన్ = సంస్కారములతో; వర్తింపందదాచార - వర్తింపన్ = తిరుగు చుండగ ; తత్ = ఆ; ఆచార = అలవాట్ల, సంస్కారముల; సంహతి - సంహతిన్ = పరంపరలను; మాయించి = మానిపించి; హరించె - హరించెన్ = తొలగించెను; దానవులఁబద్మాక్షుండు - దానవులన్ = రాక్షసులను; పద్మాక్షుండున్ = విష్ణువు {పద్మాక్షుడు - పద్మముల వంటి కన్నులు ఉన్నవాడు - హరి}; బుద్ధాకృతిన్ - బుద్ధ = బుద్ధుని; ఆకృతిన్ = స్వరూపముతో.

2-197-వ.| మఱియుం - మఱియున్ = ఇంక; గల్క్యవతారంబు - కల్కి = కల్కి యొక్క {కల్కి - కలి (క అన చెడు, పాపము కారణభూతుడు) ని చెడుపు వాడు}; అవతారంబున్ = అవతారమును; వినుము = వినుము.

2-198-మ.| వనజాక్ష - వనజాక్షన్ = భగవంతుని {వనజాక్షుడు - వన (నీట) జ (పుట్టునది) పద్మము వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; స్తవ = స్తుతించుటలు; శూన్యులై - శూన్యులు = లేని వారు; ఐ = అయిపోయి; మఱి = మరి ఇంకా; వషట్స్వాహా - వషట్ = వషట్కార మంత్ర; స్వాహా = స్వాహా మంత్ర; స్వధా = స్వధా మంత్ర; వాక్య = వాక్యముల వలని; శోభన = శుభకరములు; రాహిత్యులు - రాహితులున్ = లేని వారును {రాహితులు - రహితములు కలవారు, లేనివారు}; సూనృతేతరులునుంబాషండులున్నైన - సూనృత = సత్య; ఇతరులునున్ = దూరులును; పాషాండులున్ = పాషాండులును; ఐనన్ = అయినట్టి; విప్ర = బ్రాహ్మణ; నికాయంబును - నికాయంబునున్ = సమూహములును; శూద్ర =

శూద్రులు అయిన; భూపులుఁగలింబాటిల్లినంగల్కి - భూపులున్ = ప్రభువులును; కలిన్ = కలికాలమున {కలి - కలికాలపురుషుడు, కలి - కలికాలము - పాపము కలిగంచుటకు కారణభూతము ఐన కాలము}; వాటిల్లినన్ = సంభవించగ; కల్కి = కల్కి {కల్కి - కలికి}; యై - ఐ = అయ్యి; జననంబంది - జననంబున్ = పుట్టుక; అంది = పొంది; యధర్మమున్నడఁచు - అధర్మమున్ = అధర్మమును; అడఁచున్ = అణచివేయును; సంస్థాపించు - సంస్థాపించున్ = చక్కగ స్థాపించును ; ధర్మంబిలన్ - ధర్మంబున్ = ధర్మమును; ఇలన్ = భూమి మీద.

2-199-వ.| అని = అని చెప్పి; మఱియుఁబితామహుండు - మఱియున్ = మరల; పితామహుండు = తాత (బ్రహ్మదేవుడు) {పితామహుడు - తండ్రికి తండ్రి - తాత}; నారదునకిట్లనియె - నారదున్ = నారదున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; మునీంద్రా - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్ఠుడా (నారద మునీశ్వర); పుండరీకాక్షుండంగీకరించిన - పుండరీకాక్షుండున్ = విష్ణువు {పుండరీకాక్షుడు - పుండరీకములు (తామరాకులు) వంటి కన్నులు ఉన్నవాడు}; అంగీకరించిన = ఒప్పుకున్నట్టి; లీలావతార - లీలా = లీలలు అయిన; అవతార = అవతారముల యొక్క; కథా = కథల, ప్రవర్తనా విశేషముల; వృత్తాంతంబు - వృత్తాంతంబున్ = వివరములను; నేను - నేనున్ = నేను; నీకునెఱింగించునింతకు - నీకున్ = నీకు; ఎఱింగించు = తెలియజేయుటకు; ఇంతకున్ = అంతకంటె; మున్న = ముందే, పూర్వమే; హరి = విష్ణువు {హరి - దుఃఖములను హరించు వాడు, భగవంతుడు}; వరాహాద్యవతారంబులంగీకరించి - వరాహా = వరాహ; ఆది = మొదలగు; అవతారంబులున్ = అవతారములందు; అంగీకరించి = ధరించి; తత్ప్రయోజనంబులఁదీర్చె - తత్ = ఆయా; ప్రయోజనంబులఁన్ = ప్రయోజనములను; తీర్చెన్ = సిద్ధింపజేసెను; మన్వంతరావతారంబులంగీకరించినవియునంగీపరింపఁగలవియునై - మన్వంతర = (వివిధ) మన్వంతరములలో; అవతారంబులున్ = అవతారములను; అంగీకరించినవియున్ = ధరించినవి; అంగీకరింపఁన్ = ధరింప; కలవియున్ = వలసినవియును; ఐ = అయ్యి; యున్నయవి - ఉన్నయవి = ఉన్నాయి; వర్తమానంబున - వర్తమానంబునన్ = ప్రస్తుతము; ధన్వంతరి = ధన్వంతరి; పరశురామావతారంబులుదాల్చి - పరశురామ = పరశురామ; అవతారంబులున్ = అవతారములను; తాల్చి = ధరించి; యున్నవాడు - ఉన్నవాడు = ఉన్నాడు; భావికాలంబున - భావి = రాబోవు; కాలంబునన్ = కాలములో; శ్రీరామాద్యవతారంబులనంగీకరింపంగలవాఁడమ్మహాత్ముండు - శ్రీరామ = శ్రీరాముడు; ఆది = మొదలగు; అవతారంబులన్ = అవతారములను; అంగీకరింపన్ = ధరించ; కలవాడు = కలడు, పోవుచున్నాడు; ఆ = ఆ; మహాత్ముఁడు = గొప్ప ఆత్మకలవాడు; సృష్ట్యాది - సృష్టి = సృష్టికి; ఆది = మొదలగు (సృష్టి స్థితి లయములు); కార్య = పనుల, బాధ్యతల; భేదంబులకొఱకు - భేదంబులన్ = రకముల; కొఱకున్ = కోసము; మాయా = మాయతో కూడిన, అభాస {మాయా - అభాస - అసత్యమై సత్యము వలె భాసించునవి}; గుణావతారంబులందు - గుణ = గుణములు కల ; అవతారంబులున్ = అవతారములు; అందున్ = లో; బహు = అనేకమైన; శక్తి = శక్తులను; ధారణుండైన - ధారణుండున్ = ధరించిన వాడు; ఐన = అయినట్టి; భగవంతుఁడు = హరి; సర్గాదినిదపంబు - సర్గ = సృష్టికి; ఆదిని = మొదటిలో; తపంబున్ = తపస్సును; నేనును = బ్రహ్మనైననేను, అహంకారమును; ఋషి = ఋషుల; గణంబులును = సమూహములును; నవ = తొమ్మిది మంది; ప్రజాపతులునునై - ప్రజాపతులునున్ = ప్రజాపతులును {నవ ప్రజాపతులు - భృగువు , పులస్త్యుడు, పులహుడు, అంగిరసుడు, అత్రి, క్రతువు, దక్షుడు, వసిష్టుడు, మరీచి}; ఐ = అగునట్లు; యవతరించి - అవతరించి = అవతరించి;

విశ్వోత్పాదనంబుగావించుచుండు - విశ్వ = జగత్తును; ఉత్పాదనంబున్ = సృష్టి; కావించుచున్ = చేయుచు; ఉండున్ = ఉండును; ధర్మంబును - ధర్మంబునున్ = ధర్మమును; విష్ణుండును - విష్ణుండునున్ = విష్ణువును; యజ్ఞంబులును - యజ్ఞంబులునున్ = యజ్ఞములును; మనువులును - మనువులునున్ = మనువులును; నింద్రాది - ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మొదలైన; దేవ = దేవతల; గణంబులును - గణంబులునున్ = సమూహములును; ధాత్రీపతులునునయి - ధాత్రీ = భూమికి; పతులును = భర్తలును (రాజులును); అయి = అగునట్లు; యవతరించి - అవతరించి = అవతరించి; జగంబుల - జగంబులన్ = లోకములను; రక్షించుచుండునధర్మంబును - రక్షించుచున్ = రక్షిస్తూ; ఉండున్ = ఉండును; అధర్మంబునున్ = అధర్మమును; రుద్రుండును - రుద్రుండునున్ = రుద్రుడును; మహోరగంబులును - మహా = గొప్ప; ఉరగంబులున్ = పాములును; రాక్షసానీకంబులునునై - రాక్షస = రాక్షసులును; అనీకంబులునున్ = యుద్ధములును; ఐ = అగునట్లు; యవతరించి - అవతరించి = అవతరించి; విలయంబునొందించుచుండునిత్తెఱంగునంబరమేశ్వరుండును - విలయంబున్ = విశిష్టమైన లయమును; ఒందించున్ = కలుగజేయుచు; ఉండున్ = ఉండును; ఈ = ఈ; తెఱంగునన్ = విధముగ; పరమ = అత్యున్నతమైన; ఈశ్వరుండునున్ = ప్రభువును (భగవంతుడు); సర్వాత్మకుండునునైన - సర్వ = సర్వమునకును; ఆత్మకుండునున్ = ఆత్మగా ఉన్నవాడును (భగవంతుడు); ఐన = అయినట్టి; హరి = విష్ణువు; విశ్వోత్పత్తి - విశ్వ = జగత్తునకు; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; లయ = లయములకు; హేతు = కారణ; భూతుండై - భూతుండున్ = భూతము; ఐ = అయ్యి; విలసిల్లు - విలసిల్లున్ = ప్రకాశించును; ధరణీ = భూమి, ఇసుక; రేణవులనయిన - రేణువులన్ = రేణువులను; అయినన్ = అయినా; గణుతింపనలవి - గణుతింపన్ = లెక్కించుటకు; అలవి = సాధ్యము; యగుంగాని - అగున్ = అగును; కాని = కాని; యమ్మహాత్ముని - ఆ = ఆ; మహాత్మునిన్ = గొప్పవాని; లీలావతారాద్భుత - లీల = లీలలైన; అవతార = అవతారముల యొక్క; అద్భుత = ఆశ్చర్యకరమైన; కర్మంబులు - కర్మంబులున్ = పనులను; లెక్కపెట్టనెవ్వరికినశక్యంబై - లెక్కపెట్టన్ = లెక్కించుటకు; ఎవ్వరికిన్ = ఎవరికైనను; అశక్యంబు = అసాధ్యము; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; నీకు - నీకున్ = నీకు; సంక్షేప = సంగ్రహ; రూపంబుననుపన్యసించితి - రూపంబునన్ = రూపములో; ఉపన్యసించితిన్ = చెప్పితిని; సవిస్తారంబుగానెఱింగింప - సవిస్తారంబుగాన్ = పూర్తిగా విస్తరించి; ఎఱింగింపన్ = తెలుపుటకు; నాకుందరంబుగాదనిననన్యులంజెప్పనేల - నాకున్ = నా; తరంబున్ = తరము; కాదు = కాదు; అనినన్ = అంటే; అన్యులన్ = ఇతరులను; చెప్పన్ = చెప్పుట; ఏలన్ = ఎందులకు; వినుము = వినుము.

2-200-చ.| అమరఁద్రిక్రమ - అమరన్ = చక్కగా ఉండే; త్రివిక్రమ = త్రివిక్రమమును {త్రివిక్రమము - మూడు లోకములు విశిష్టముగ ఆక్రమించినది}; స్ఫురణనందిన - స్ఫురణన్ = రూపమును; అందినన్ = పొందినట్టి; యమ్మహితాత్ము - ఆ = ఆ; మహిత = గొప్ప; ఆత్మున్ = వాని; పాద = పాదముల; వేగమున - వేగమునన్ = వేగమునకు; హతంబులైన - హతంబులున్ = దెబ్బతిన్నవి; ఐన = అయిన; త్రిజగంబులకావల - త్రి = మూడు (3); జగంబులన్ = లోకముల; కున్ = కును; ఆవల = అవతల; వెల్గు - వెల్గున్ = వెలుగుచుండు; సత్యలోకము - సత్యలోకమున్ = సత్యలోకము; చలియించినంగరుణఁగైకొని - చలియించినన్ = చలించిపోగా; కరుణన్ = దయను; కైకొనిన్ = స్వీకరించి; కాచి = రక్షించి; ధరించు - ధరించున్ = (భర్తృత్వమును) స్వీకరించు వాని ; పాద = పాదములు అను; పద్మము = పద్మముల;

తుదినున్నయప్రతిహతంబగు - తుదిన్ = చివరన; ఉన్న = ఉన్నట్టి; అప్రతిహతంబున్ = ఎదురులేనిది; అగు = అయిన; శక్తి - శక్తిన్ = శక్తిని; గణింప = ఎంచుటకు; శక్యమే = శక్యమా ఏమిటి.

2-201-మ.। హరి = విష్ణువుని; మాయా = మాయల యొక్క; బలమేనెఱుంగనఁట - బలము = శక్తిని; ఏన్ = నేనే; ఎఱుంగన్ = తెలియను; అఁటన్ = అంటే; శక్యంబె - శక్యంబే = సాధ్యమా ఏమిటి ; సనందాది - సనంద = సనందుడు; ఆది = మొదలగు; సత్పురుష = గొప్పవారి; వ్రాతముకైన - వ్రాతమున్ = సమూహమున; కైనన్ = కైనా; బుద్ధి = మనసులో; నితరంబున్ - ఇతరంబున్ = మిగిలినవన్నీ; మాని = వదిలి; సేవాధిక - సేవ = సేవించుటందే; అధిక = మిక్కిలి; స్ఫురణందచ్చరితానురాగ - స్ఫురణన్ = స్ఫురణతో; తత్ = అతని; చరిత = ప్రవర్తన లందు; అనురాగ = ప్రేమ పూర్వక; గుణ = గుణముల; విస్ఫూర్తిన్ = విశిష్టమైన స్ఫూర్తితో; సహస్రాస్య - సహస్ర = వేయి; ఆస్య = ముఖముల; సుందరతంబొల్పగు - సుందరతన్ = సౌందర్యముతో; పొల్పగు = ఒప్పి ఉండు; శేషుఁడుందెలియఁడన్నన్ జెప్పనేలొండొరున్ - శేషుండున్ = ఆదిశేషుడైన; తెలియఁడు = తెలియలేడు; అన్నన్ = అంటే; చెప్పన్ = చెప్పుట; ఏలన్ = ఎందులకు; ఒండొరున్ = ఇంకొకరిని.

2-202-చ.। ఇతరము = మిగిలినవి అన్నిటిని; మాని = వదలి; తన్ను - తన్నున్ = తనను; మదినెంతయు - మదిన్ = మనస్ఫూర్తిగా; ఎంతయున్ = ఎంతో, చాలా; నమ్మి = నమ్మి; భజించు = సేవించు; వారినాశ్రిత - వారిన్ = వారిని; ఆశ్రిత = ఆశ్రయించిన; జన = జనులచే; సేవితాంఘ్రి - సేవిత = సేవింపబడు; అంఘ్రి = పాదములు అను; సరసీరుహుఁడైన - సరసీరుహుఁడు = పద్మములు కలవాడు; ఐన = అయినట్టి; సరోజనాభుఁడంచిత - సరోజ = పద్మ; నాభుఁడు = నాభుడు (విష్ణువు); అంచిత = పూజనీయమైన; దయతోఁడ - దయ = కరుణ; తోఁడన్ = తో; నిష్కపట = కపటములేని; చిత్తమునుంగరుణించునట్టి - చిత్తమునున్ = మనస్సును; కరుణించున్ = దయచేయును; అట్టి = అటువంటి; వారతుల - వారలు = వారు; అతుల = సాటిలేని; దురంతమై - దురంతము = తెలియరానిది {దురంతము - అంతమును చూచుటకు కష్టమైనది}; ఐ = అయ్యి; తనరునవ్విభు - తనరున్ = విస్తరించునట్టి; ఆ = ఆ; విభుని = ప్రభువు; మాయఁదరింతురెప్పుడున్ - మాయఁన్ = మాయను; తరింతురు = దాటుదురు; ఎప్పుడున్ = ఎల్లప్పుడును.

2-203-వ.| మఱియును = ఇంక; సంసార = సంసారములో; మగ్నులయి - మగ్నులు = మునిగినవారు; అయి = అయ్యి; దివసంబులుద్రోఁచియునంతంబున - దివసంబులున్ = రోజులు; తోఁచియున్ = గడపేసి; అంతంబునన్ = చివరకి (చనిపోయాక); శునక = కుక్కలు; సృగాల = నక్కలుకి; బక్షణంబులైన - బక్షణంబున్ = తినదగినవి; ఐన = అయిన; కాయంబులందు - కాయంబులున్ = శరీరములు; అందున్ = వలని; మమత్వంబుసేయక - మమత్వంబున్ = నాది అను భావించుట {మమత్వము - మమకారము - ఇది నాది అను అభాస భావము యొక్క బంధనములు}; సేయక = చేయకుండా; భగవదర్పణంబుసేసిన - భగవత్ = భగవంతునకు; అర్పణంబున్ = సమర్పించుకొనుట; చేసిన = చేసినట్టి; పుణ్యాత్ములుంగొందఱుగలరెఱింగింతు - పుణ్యాత్ములున్ = పుణ్యాత్ములును; కొందరు = కొంతమంది; కలరు = ఉన్నారు; ఎఱింగింతున్ = చెప్తాను; వినుము = వినుము; నేను - నేనున్ = నేను (బ్రహ్మదేవుడు) ; నీ - ఈ = ఈ; బ్రహ్మత్వంబునంజెందు - బ్రహ్మత్వంబునన్ = సృష్ట్యాధికారము వలన ; చెందు = కలుగు; రాజసంబు - రాజసంబున్ =

రజోగుణమును; విడిచి = వదలి; యమ్మహాత్ముని - ఆ = ఆ; మహాత్మునిన్ = గొప్పవాని; పాదారవిందంబుల - పాద = పాదములు అను; అరవిందంబులన్ = పద్మములను; భక్తి - భక్తిన్ = భక్తి; నిష్ఠుండనయి - నిష్ఠుండన్ = నిష్ఠ కలవాడను; అయి = అయ్యి; శరణాగతత్వంబున - శరణాగత = శరణాగతము యొక్క ; తత్వంబున = భావముతో; భజియించునప్పుడుదెలియుదు - భజియించున్ = సేవించు; అప్పుడు = సమయమున; తెలియుదున్ = తెలిసికొనగలను; రాజస = రజో; గుణుండనై - గుణుండన్ = గుణములు కలవాడను; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; వేళం - వేళన్ = సమయములో; దెలియంజాలఁగావున - తెలియన్ = తెలిసికొనుటకు; చాలఁన్ = సరిపోను; కావునన్ = అందుచేత; శాస్త్రంబులు - శాస్త్రంబులున్ = శాస్త్రములను; ప్రపంచింపక = విస్తరించేసుకొనక; కేవల = కేవలము; భక్తి = భక్తి; జ్ఞాన - జ్ఞాన = జ్ఞాన; యోగంబున - యోగంబునన్ = యోగము వలన; సేవింతు - సేవింతున్ = సేవింతును; మఱియు - మఱియున్ = ఇంక; సనకాదులగు - సనక = సనకసనందనులు; ఆదులున్ = మొదలగువారు; అగు = అయిన; మీరును - మీరునున్ = మీరును; భగవంతుండైన - భగవంతుండు = మహిమాన్వితుడు; ఐన = అయిన; రుద్రుండును = శివుడును; దైత్య = రాక్షసుల; పతియైన - పతి = ప్రభువు; ఐన = అయిన; ప్రహ్లాదుండును - ప్రహ్లాదుండునున్ = ప్రహ్లాదుడును; స్వాయంభువ = స్వాయంభువ అను; మనువునునతని - మనువునున్ = మనువును; అతని = అతని; పత్ని = భార్య; యగు - అగు = అయిన; శతరూపయుఁదత్పుత్రులగు - శతరూపయున్ = శతరూప యును; తత్ = వారి; పుత్రులు = కుమారులు; అగు = అయిన; ప్రియవ్రతోత్తానపాదులునుంబ్రాచీనబర్హియు - ప్రియవ్రత = ప్రియవ్రతుడు; ఉత్తనపాదులునున్ = ఉత్తానపాదుడును; ప్రాచీనబర్హియున్ = ప్రాచీనబర్హియును; ఋభువును - ఋభువునున్ = ఋభువును; వేన = వేనుని; జనకుండగునంగుండును - జనకుండు = తండ్రి; అగు = అయిన; అంగుండునున్ = అంగుడును; ధ్రువుండును - ధ్రువుండునున్ = ధ్రువుడును; గడవంజాలుదురు - కడవన్ = దాట; చాలుదురున్ = కలరు; వెండియు - వెండియున్ = ఇంక.

2-204-సీ.| గాధి = గాధి {గాధి - విశ్వామిత్రుని వంశమునకు మూల పురుషుడు}; గయాదులిక్ష్వాకు - గయ = గయాసురుడు {గయాసురుడు - గయాక్షేత్రము ఇతని శరీరమున నిర్మింపబడి యందు పిత్రుదేవతలు తరించుచున్నారు }; ఆదులు = మొదలగువారు; ఇక్ష్వాకు = ఇక్ష్వాకుడు {ఇక్ష్వాకుడు - సూర్య వంశపు మహారాజు, శ్రీరాముని పూర్వీకుడు}; దిలీప = దిలీపుడు {దిలీపుడు - సూర్య వంశపు మహారాజు, శ్రీరాముని పూర్వీకుడు , ఇతని మునిమనవడు దశరథుడు }; మాంధాతలు - మాంధాతలున్ = మాంధాతలును {మాంధాత - సూర్యవంశపు చక్రవర్తి}; భీష్మ = భీష్ముడు {భీష్ముడు - కురువృద్ధుడు - భీష్మ ప్రతిజ్ఞ చేసిన కురువంశ మహాపురుషుడు }; యయాతి = యయాతి {యయాతి - చంద్రవంశపు రాజు, ఇతని కొడుకు యదువు. అతని వంశము వారు యాదవులు}; సగర = సగరుడు {సగరుడు - సూర్యవంశపు మహారాజు, ఇతని పుత్రులు తవ్వగ నేర్పడినదే సాగరము}; రఘు = రఘువు {రఘువు - సూర్య వంశపు మహారాజు దిలీపుని పుత్రుడు}; ముచుకుందైళ - ముచుకుంద = ముచుకుందుడు {ముచుకుందుడు - మునీశ్వరుడు, కాలయవనుని మరణ కారకుడు}; ఐళ = ఐళుడు {ఐళుడు - ఇల యొక్క పుత్రుడు}; రంతిదేవోద్ధవ - రంతిదేవ = రంతిదేవుడు {రంతిదేవుడు - మహాదానశీలి, ఇతని దానశీల మహత్యమే వలన ముంగిసకు బంగారు శరీరము వచ్చినది}; ఉద్ధవుడు = ఉద్ధవుడు {ఉద్ధవుడు - కృష్ణునికి తండ్రి వరుసైన వాడు}; సారస్వతోదంక - సారస్వత = సారస్వతుడు; ఉదంక = ఉదంకుడు {ఉదంకుడు - పరమ భాగవతుడు , పైల మహర్షి శిష్యుడు , ముందు

చాలాకాలము తక్షకునిపై పగబట్టి జనమేజయునిచే సర్పయాగము చేయించెను}; భూరిషేణ - భూరిషేణుడు = భూరిషేణుడు; శ్రుతదేవ = శ్రుతదేవుడు; మారుతి = ఆంజనేయుడు {ఆంజనేయుడు - పరమ భాగవతుడు, భగవంతుని సేవయే కాని తనకు కావలసిన దేమియును లేని మొదటి భక్తుడు}; శతధన్వ = శతధన్వుడు; పిప్పల = పిప్పలుడు {పిప్పలుడు - పిప్పలాచార్యుడు తత్వశాస్త్రవేత్త}; బలి = బలి చక్రవర్తి {బలి చక్రవర్తి - వామనునకు దానమిచ్చిన మహాదాలశీలి }; విభీషణ = విభీషణుడు {విభీషణుడు - రావణాసురుని తమ్ముడు, రామునకు శరణాగతి యైనవాడు}; శిబి = శిబి చక్రవర్తి {శిబి చక్రవర్తి - కపోతరూపుని కిచ్చిన శరణము కొరకు తన కండలు కోసి ఇచ్చినవాడు }; పార్థ = పార్థుడు {పార్థుడు - పృథ కొడుకు , అర్జునుడు}; విదురులంబరీష - విదురులు = విదురుడు {విదురుడు - యమధర్మ రాజు అవతారము, కురు పాండవుల పినతండ్రి}; అంబరీష = అంబరీషుడు {అంబరీషుడు - అతిధి సత్కారమున శ్రేష్టుడు, సాధు వర్తనమున దూర్వాసుని గెలిచినవాడు}; పరాశరాలర్క - పరాశర = పరాశరుడు {పరాశరుడు - వ్యాసుని తండ్రి}; అలర్క = అలర్కుడు {అలర్కుడు - దత్తాత్రేయుని శిష్యుడు, యోగవిద్య ఉపదేశము పొందినవాడు}; దేవల = దేవలుడు; సౌభరి = సౌభరి; మిథిలేశ్వరాభిమన్యులార్ష్టిషేణాదులైన - మిథిలేశ్వర = జనకుడు {మిథిలేశ్వరుడు - జలక మహారాజు, సీతాదేవి తండ్రి}; అభిమన్యు = అభిమన్యువు {అభిమన్యువు - ఇతడు అర్జునుని పుత్రుడు కాదు, ఇంకా పూర్వపు రాజు}; ఆర్ష్టిషేణ = ఆర్ష్టిషేణుడు; ఆదులు = మొదలగువారు; ఐన = అయిన;

2-204.1-తే.| మహాత్ములెలమిఁదవిలి - మహాత్ములు = గొప్పవారు; ఎలమిన్ = వికాసముతో; తవిలి = మనసున లగ్నముచేసికొని; యద్దేవు - ఆ = ఆ; దేవుని = భగవంతుని; భక్తిఁజిత్తముల - భక్తిన్ = భక్తితో; చిత్తములన్ = మనసులలో; నిల్పి = నిలుపుకొని; తత్పరాయణులౌట - తత్ = దాని యందే; పరాయణులు = లగ్నమైనవారు; ఔటన్ = అగుటచేత; దుర్దాంతమైన - దుర్దాంతము = దమించుటుకు రానిది ; ఐన = అయిన; విష్ణు = విష్ణువు యొక్క; మాయఁదరింతురు - మాయన్ = మాయను; తరింతురు = తరించెదరు; విమల = నిర్మలమైన; మతులు = బుద్ధి కలవారు.

2-205-మ.| అనఘా = పాపములు లేనివాడా; వీరలనెన్న నేమిటికిఁదిర్యగ్జంతు - వీరలన్ = వీళ్ళనే; ఎన్నన్ = ఎంచుట; ఏమిటికిన్ = ఎందుకు; తిర్యక్ = పశువులు; జంతు = జంతువుల; సంతాన = సంతానములు; పక్షి = పక్షులు; నిశాటాటవికాఘు - నిశాట = రాత్రించరులు; ఆటవిక = ఆటవికులు; అఘ = పాప; జీవ = జీవుల; నివహ = సమూహములు; స్త్రీ = స్త్రీలు; శూద్ర = శూద్రులు; హూణాదులైనను - హూణ = హూణులు; ఆదులు = మొదలగువారు; ఐననున్ = అయినను; నారాయణ = భగవంతుని {నారాయణుడు - నారములను వసించువాడు}; భక్తియోగ = భక్తియోగము యొక్క; మహితానందాత్ములైరేని - మహిత = గొప్ప; ఆనంద = ఆనందము కల; ఆత్ములు = ఆత్మలు కలవారు; ఐరేని = అయినట్లయతే; వారనయంబుదరియింతురవ్విభుని - వారు = వారు; అనయంబున్ = తప్పక, అవశ్యము; తరియింతురు = దాటుదురు; ఆ = ఆ; విభుని = ప్రభువు; మాయా = మాయ యొక్క; వైభవాంభోనిధిన్ - వైభవ = వైభవము అను; అంభోనిధిన్ = సముద్రమును.

2-206-వ.| కావున = అందువలన.

2-207-క.| **శశ్వ త్ప్రశాంతునభయుని** - శశ్వత్ ప్రశాంతున్ = భగవంతుని {శశ్వత్ప్రశాంతుడు - శాశ్వతమైన ప్రశాంతి కలవాడు, భగవంతుడు}; అభయునిన్ = భగవంతుని {అభయుడు - భయము లేని వాడు, భగవంతుడు}; **విశ్వాత్ము(బ్రబోధమాత్రు** - విశ్వాత్ము = భగవంతుని {విశ్వాత్ముడు - విశ్వమునకు ఆత్మ ఐనవాడు, పరమాత్మ, విశ్వమే శరీరముగా కలవాడు, భగవంతుడు}; ప్రబోధమాత్రున్ = భగవంతుని {ప్రబోధమాత్రుడు - జ్ఞానస్వరూపుడు, భగవంతుడు}; **విభు** - విభున్ = భగవంతుని {విభుడు - ప్రభువు, భగవంతుడు}; సంశుద్ధున్ = భగవంతుని {సంశుద్ధుడు - పరిశుద్ధమైన వాడు}; **శాశ్వతు** - శాశ్వతున్ = భగవంతుని {శాశ్వతుడు - శాశ్వతముగ ఉండు వాడు, భగవంతుడు}; **సము** - సమున్ = భగవంతుని {సముడు - సమస్తమున సమముగ చూచువాడు}; **సదసత్పూరుషునీశ్వరుఁజిత్తమున** - సదసత్పూరుషున్ = భగవంతుని {సదసత్పూరుషుడు - సత్ లోను అసత్ లోనూ నివసించు వాడు, భగవంతుడు}; ఈశ్వరున్ = భగవంతుని {ఈశ్వరుడు - ప్రభువు, భగవంతుడు}; చిత్తమున = మనసులో; **నిలుపుమెప్పుడు** - నిలుపుము = నిలుపుకొనుము; ఎప్పుడున్ = ఎల్లప్పుడును; **మునీంద్రా** - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్టుడ (నారదుడా).

2-208-వ.| **అట్లయిననప్పుణ్యాత్ములననవద్య** - అట్లు = ఆ విధముగ; అయినన్ = చేసినచో; ఆ = అట్టి; పుణ్యాత్ములన్ = పుణ్యాత్ములను; అనవద్య = నింద్యము కాని; **శీలురనవిద్యలజ్జావనత** - శీలురన్ = ప్రవర్తన కలవారిని; అవిద్య = అవిద్య, మాయ, అజ్ఞానము; లజ్జ = సిగ్గుతో; అవనత = వంచిన; వదన = ముఖము (తల) కలది; **యై** - ఐ = అయ్యి; **పొందంజాలక** - పొందన్ = దరి; చాలక = చేరలేక; **వైముఖ్యంబున** - వైముఖ్యంబునన్ = విముఖము కలదై; **దవ్వుదవ్వులందలంగి** - దవ్వుదవ్వులన్ = దూరందూరంగా; తలంగిన్ = తొలగి; **పోవు** - పోవున్ = పోవును; మఱియును = ఇంకను.

2-209-చ.| **హరిఁబరమాత్మునచ్యుతుననంతునిఁజిత్తములందలంచి** - హరిఁన్ = భగవంతుని {హరి - దుఃఖములను హరించు వాడు, విష్ణువు}; పరమాత్మున్ = భగవంతుని {పరమాత్ముడు - పరమమైన ఆత్మ కల వాడు, విష్ణువు}; అచ్యుతున్ = భగవంతుని {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేని వాడు, విష్ణువు}; అనంతునిఁన్ = భగవంతుని {అనంతుడు - అంతము లేనివాడు, విష్ణువు}; చిత్తములన్ = మనసులలో; తలంచిన్ = స్మరించుచు; **సుస్థిరత** - సుస్థిరతన్ = చక్కటి నిశ్చలత్వము; విశోక = శోకములేని; **సౌఖ్యములఁజెందినధీనిధులన్య** - సౌఖ్యములన్ = సుఖములను; చెందినన్ = పొందినట్టి; ధీనిధులు = బుద్ధిమంతులు {ధీనిధులు - బుద్ధికి గని వంటి వారు, బుద్ధిమంతులు}; అన్య = ఇతరమైన; **కృత్యముల్మఱచియుఁజేయనొల్లరు** - కృత్యములు = కార్యములను; మఱచియుఁన్ = మరిచిపోయి కూడ; చేయన్ = చేయుటకు; ఒల్లరు = ఒప్పుకోరు; **తలంచిననట్టిదయౌ** - తలంచినన్ = ఆలోచించి చూస్తే; అట్టిదయ = అలాంటిది; ఔ = అది; **సురేంద్రుఁడుంబరువడి** - సురేంద్రుఁడున్ = దేవేంద్రుడు (వర్షాధిపతి) {సురేంద్రుడు - దేవేంద్రుడు, వర్షాధిపతి, అమృతము పానము చేయువాడు}; పరువడి = పనిగట్టుకొని, పరుగెట్టి; **నుయ్యిద్రవ్వునె** - నుయ్యి = నూతిని; త్రవ్వనే = తవ్వుతాడా; **పిపాసితుఁడై** - పిపాసితుఁడు = దాహము వేసిన వాడు ; ఐ = అయ్యినాక; **సలిలాభిలాషితన్** - సలిల = మంచినీరు; అభిలాషితన్ = కావలెనని.

2-210-ఉ.| సర్వ = సమస్తమైన; ఫల = ఫలితములను; ప్రదాతయును - ప్రదాతయునున్ = చక్కగ ఇచ్చువాడును; సర్వ = అందరకును; శరణ్యుఁడు - శరణ్యుండునున్ = శరణము పొంద తగిన వాడు ; సర్వ = సమస్తమైన; శక్తుఁడున్ - శక్తుఁడునున్ = శక్తులు ఉన్న వాడు; సర్వ = సమస్తమైన; జగత్ప్రసిద్ధుఁడును - జగత్ = లోకములందును; ప్రసిద్ధుడునున్ = ఖ్యాతికి ఎక్కినవాడు; సర్వ = సమస్తమందును; గతుండగు - గతుండు = ఉండువాడు; అగు = అయిన; చక్రపాణి = విష్ణువు {చక్రపాణి - చక్రము చేతిన ధరించిన వాడు, విష్ణువు}; యీ - ఈ = ఈ; సర్వ = సమస్తమైన; శరీరులున్ - శరీరులన్ = మానవులును {శరీరులు - శరీరము ధరించిన వారు, మానవులు}; నిగమసంగతిఁజెంది - నిగమసంగతిన్ = చేరవలసిన దారి (మరణము); చెందిన్ = పట్టి; విశీర్యమాణులై - విశీర్యమాణులు = నశించిన వారు , మరణించిన వారు; ఐ = అయి; పర్వినచోనభంబు - పర్వినచోన్ = పోతున్నప్పటికిని; అభంబున్ = ఆకాశము; గతి - గతిన్ = వలె; బ్రహ్మముదాఁజెడకుండునెప్పుడున్ - బ్రహ్మము = హరి {బ్రహ్మమము - పరబ్రహ్మము , భగవంతుడు}; తాన్ = తను; చెడకుండున్ = చెడిపోక ఉండును; ఎప్పుడున్ = ఎల్లప్పుడున్.

2-211-ఉ.| కారణ = కారణమునకు, చేసేది; కార్య = కార్యమునకు, చేసినది; హేతువగు - హేతువు = కారణభూతము, చేయించేది; అగు = అయిన; కంజదళాక్షునికంటెనన్యులెవ్వారును - కంజదళాక్షునిన్ = విష్ణువుని {కంజదళాక్షుడు - కం (నీట) జ (పుట్టిన) (పద్మము) వంటి అక్షమున్ (కన్నులు) ఉన్న వాడు , భగవంతుడు}; కంటెన్ = కంటె; అన్యులున్ = ఇతరులు; ఎవ్వారునున్ = ఎవ్వరూ; లేరు = లేరు; తండ్రి - తండ్రిన్ = తండ్రిని; భగవంతుననంతుని - భగవంతునిని = భగవంతుని {భగవంతుడు - సద్గుణములు, ఐశ్వర్యములు, మహిమలు కలవాడు }; అనంతునిన్ = అనంతుని {అనంతునిన్ - అంతము లేనివాడు, భగవంతుడు}; విశ్వభావనోదారుని - విశ్వభావనోదారునిన్ = విశ్వభావనోదారుని {విశ్వభావనోదారుడు - విశ్వ (జగత్తును) భావన లో( కల్పనలో) ఉదారుడు (అతిశయించిన వాడు)}; సద్గుణావళులుదాత్త - సద్గుణావళులు = గుణవంతులు {సద్గణావళులు - స (మంచి) గుణా ( గణములు) ఆవళి (సమూహములు) లు (కలవారు) }; ఉదాత్త = ఉత్తమమైన; మతింగొనియాడకుండినంజేరవు - మతిన్ = బుద్ధితో; కొనియాడకన్ = స్తోత్రములు చేయక; ఉండినన్ = ఉండిపోయినట్లైతే; చేరవున్ = చేరలేవు; చిత్తముల్ = చిత్తవృత్తములు, మనసులు; ప్రకృతిఁజెందని - ప్రకృతిఁన్ = ప్రకృతితో; చెందని = కూడని; నిర్గుణమైన - నిర్గుణమున్ = గుణాతీతము; ఐన = అయిన; బ్రహ్మమున్ = పరబ్రహ్మమును (ముక్తిని).

2-212-మ.| నిగమార్థ - నిగమము = వేదముల; అర్థ = అర్థమునకు, ప్రయోజనమునకు; ప్రతిపాదక = నిరూపణలను; ప్రకటమై - ప్రకటము = వెల్లడిజేయునది, తెలిపేది; ఐ = అయ్యి; నిర్వాణ = నిర్వాణమును, ముక్తిని; సంధాయిగా - సంధాయిన్ = సమకూర్చునది; కాన్ = అగునట్లు; భగవంతుండు = భగవంతుడు; రచింప - రచింపన్ = రచింపగ; భాగవత = భాగవత మను; కల్పక్షాజమై - కల్పక్ష్మాజము = కల్పవృక్షము; ఐ = అయ్యి; శాస్త్ర = శాస్త్రముల; రాజి - రాజిన్ = సమూహము లో ; గరిష్ఠంబగు - గరిష్టంబు = గొప్పది; అగు = అయిన; నీ - ఈ = ఈ; పురాణకథ - పురాణకథన్ = పురాణకథను; సంక్షేపంబునంజెప్పితిన్ - సంక్షేపంబునన్ = సంగ్రహముగ; చెప్పితినన్ = చెప్పితిని; జగతిన్ = భూలోకమున; నీవు - నీవున్ = నీవు; రచింపు - రచింపుము = రచింపుమ; దానినతి - దానిన్ = దానిని; అతి = మిక్కిలి; విస్తారంబుగాఁబుత్రకా - విస్తారంబునన్ = వివరముగ; పుత్రకా = కుమారా.

2-213-చ.| పురుష = మానవ; భవంబునొందుట - భవంబున్ = జన్మను; ఒందుటన్ = పొందుట; యపూర్వము - అపూర్వము = అపురూపము {అపూర్వము - పూర్వము లేనిది, పూర్వమిమాంసా శాస్త్రమున సత్కర్మఫలము అని సంకేతార్థము కలదు}; జన్మములందునందు - జన్మములు = జన్మలు అన్నిటి; అందున్ = లోను; అందున్ = దానిలో; భూసుర = బ్రాహ్మణ {భూసురుడు - భూమికి దేవత, బ్రాహ్మణుడు}; కులమందుఁ - కులము = వంశము; అందుఁన్ = లో; పుట్టుటతి - పుట్టుటన్ = పుట్టుట; అతి = మిక్కిలి; చోద్యము - చోద్యమున్ = ప్రత్యేకముగ సిద్ధించినది {చోద్యము - చోదన (తోలుట) చేయబడినది}; నిట్లగుటన్ - ఇట్లు = ఈ విధముగ; అగుటన్ = అగుటచేత; మనుష్యులస్థిరమగు - మనుష్యులు = మానవులు; అస్థిర = స్థిరత్వములేనివి; అగు = అయిన; కార్య = పనుల వలని; దుర్దశలచేత - దుర్దశలన్ = దుస్థితులు; చేతన్ = చేత; నశింపక = నాశనము కాక; విష్ణు = విష్ణువు యొక్క; సేవనా = భక్తి యందు; పరతఁదనర్చి - పరతఁన్ = నిష్టను; తనర్చి = పెంచుకొని; నిత్యమగు - నిత్యము = శాశ్వతము; అగు = అయినట్టి; భవ్య = శుభమైన, పరమ; పథంబునుబొందుటొప్పదే - పథంబున్ = మార్గమును, పదమును; పొందుటన్ = పొందుట; ఒప్పదే = ఉచితము కదా.

2-214-మ.| ఉపవాస = ఉపవాసములు {ఉపవాసములు - ఆహారమును నియమించుటలు}; వ్రత = వ్రతములు; శౌచ = శుచిత్వములు; శీల = సత్ప్రవర్తనలు; మఖ = యజ్ఞములు; సంధ్యోపాసనాగ్నిక్రియా - సంధ్యా = సంధ్యా; ఉపాసన = వందనములు; అగ్నిక్రియా = హోమములు; జప = జపములు; దానాధ్యయనాది - దాన = దానములు; అధ్యయ = (వేదాదుల) అధ్యయనములు ; ఆది = మొదలగు; కర్మముల - కర్మములన్ = పనుల వలన ; మోక్ష = మోక్షము; ప్రాప్తిసేకూరదచ్ఛపు - ప్రాప్తిన్ = పొందుట; చేకూరదు = లభింపదు; అచ్ఛపు = స్వచ్ఛమైన; భక్తిన్ = భక్తి; హరిఁబుండరీకనయనున్ - హరిఁన్ = హరిని {హరి - పాపములను హరించు వాడు, విష్ణువు}; పుండరీకనయనున్ = పుండరీకాక్షుని {పుండరీకనయనుడు - పుండరీకముల వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; సర్వాతిశాయిన్ = సర్వాతిశాయిని {సర్వాతిశాయి - సమస్తమును అతిశయించి (మించి) ఉండువాడు , విష్ణువు}; రమాధిపుఁబాపఘ్నుఁబరేశునచ్యుతునినర్థింగొల్వలేకుండినన్ - రమాధిపున్ = లక్ష్మీపతిని {రమాధిపుడు - రమ (లక్ష్మి) రి అధిపుడు (పతి), విష్ణువు}; పాపఘ్నున్ = పాపనాశనుని {పాపఘ్నుడు - పాపములను పోగొట్టు వాడు, విష్ణువు}; పరేశు = పరేశుని {పరేశుడు - పరమమైన (ఉత్కృష్టమైన గతి, ముక్తి) కి అధిపతి}; అచ్యుతునిన్ = అచ్యుతుని {అచ్యుతుడు - పతనము లేనివాడు}; అర్థిన్ = కోరి; కొల్వన్ = కొలుచుట; లేకుండినన్ = లేకపోతే;

2-215-క.| వనజాక్షు = వనజాక్షుని {వనజాక్షుడు - వన (నీటి) లో జ (పుట్టునది) పద్మము వంటి అక్షుడు (కన్నులు ఉన్నవాడు)}; మహిమ - మహిమన్ = మహిమను; నిత్యము - నిత్యమున్ = ప్రతినిత్యము; వినుతించుచునొరులు - వినుతించుచున్ = స్తోత్రము చేయుచు; ఒరులున్ = ఇంకొకరు; వొగడ - ఒగడన్ = స్థుతించు చుండగ; వినుచున్ = వింటూ; మదిలోననుమోదించుచునుండెడు - మదిలోన్ = మనసులో; అనుమోదించు = సంతోషముతో; ఉండెడు = ఉండునట్టి; జనములుదన్మోహవశతఁజనరు - జనములున్ = మానవులు; తత్ = ఆ; మోహ = మోహమునకు; వశతఁన్ = వశమగుట వలన; చనరు = విడిచి వెళ్ళలేరు; మునీంద్రా - ముని = మునులలో; ఇంద్రా = ఇంద్రుడా.

2-216-క.| అని = అని; వాణీశుఁడు = బ్రహ్మ {వాణీశుడు - వాణి (సరస్వతి) కి ఈశుడు (భర్త), బ్రహ్మ}; నారద = నారదుడు అను; ముని = మునులలో; వరునకుఁజెప్పినట్టి - వరున్ = శ్రేష్ఠుని; కున్ = కి; చెప్పినట్టిన్ = చెప్పినది; ముఖ్య = ముఖ్యమైన; కథా = కథ యొక్క; సూచనమతి - సూచనమున్ = సూచనను; అతి = మిక్కిలి; భక్తిఁబరీక్షిజ్జనపాలునితోడ - భక్తిన్ = భక్తితో; పరీక్షిత్ = పరీక్షిత్తు అను; జన = జనులను; పాలునిన్ = పాలించు వాని; తోడన్ = తో; యోగి = యోగులలో; చంద్రుఁడునుడివెన్ - చంద్రుడున్ = శ్రేష్ఠుడు; నుడివెన్ = చెప్పెను.

2-217-సీ.| విను = వినుము; శుక = శుక; యోగికి - యోగి = యోగి; కిన్ = కి; మనుజేశుఁడిట్లను - మనుజ = మానవులకు; ఈశుఁడు = ప్రభువు; ఇట్లు = ఆ విధముగ; అను = పలికెను; ముని = మునులలో; నాథ = ప్రభువ; దేవ = దేవుని; దర్శనముగలుగ - దర్శనము = దర్శనము; కలుగన్ = కలిగిన తరువాత; నారద = నారద; మునికిఁబంకేరుహభవుఁడెఱింగించిన - ముని = ముని; కిన్ = కి; పంకేరుహభవుఁడున్ = బ్రహ్మదేవుడు {పంకేరుహభవుడు - పంక (బురద) లో ఇరుహ (పుట్టినది, పద్మము) నందు భవ (పుట్టిన) వాడు}; ఎఱింగించినన్ = తెలిపిన; తెఱఁగు - తెఱఁగున్ = విధమును; సత్కృపదలిర్ప - సత్కృపన్ = మంచిదయ; తలిర్ప = వికసించునట్లు; గణుతింప - గణుతింపన్ = ఎంచబడునట్లు; సత్త్వాది - సత్త్వాదిన్ = సత్త్వాదులు (త్రిగుణాలు) {సత్త్వాది - త్రిగుణములు, సత్త్వ రజో తమో గుణములు}; గుణ = గుణములు; శూన్యుఁడగు - శూన్యుఁడు = లేనివాడు; అగు = అయిన; హరి - హరిన్ = హరి {హరి - గుణములను హరించు వాడు, భగవంతుడు}; కమలాక్షు - కమలాక్షున్ = కమలాక్షుని {కమలాక్షుడు - కమలముల వంటి కన్నులు ఉన్నవాడు, భగవంతుడు}; లోక = లోకములకు; మంగళములైన - మంగళములు = శుభకరములు; ఐన = అయినట్టి; కథలు - కథలున్ = కథలను; నాకెఱిఁగింపు - నాకున్ = నాకు; ఎఱిగింపు = తెలుపుము; కైకొని = గ్రహించి; నిస్సంగమైన - నిస్సంగము = నిస్సంగమము {నిస్సంగమము - సంగము (బంధనాలు) (తగులములు) (వ్యసనములు) లేనిది}; ఐన = అయిన; నా = నా యొక్క; హృదయాబ్జమందుఁగృష్ణు - హృదయ = హృదయము అను; అబ్జము = పద్మము {అబ్జము - అప్ (నీరు) లో జ (పుట్టినది), పద్మము}; అందున్ = లోపల; కృష్ణున్ = కృష్ణుని {కృష్ణుడు - నల్లని వాడు};

2-217.1-తే.| భవ్య = శుభమైన; చరితునినాద్యంత - చరితునిన్ = ప్రవర్తన కలవానిని ; ఆద్యంత = ఆది మరియు అంతముల {ఆద్యంతభావశూన్యుడు - ఆది అంతములను భావములు లేనివాడు , భగవంతుడు}; భావ = భావములు; శూన్యుఁజిన్మయాకారుననఘు - శూన్యుఁడు = లేనివాడు; చిన్మయ = చిన్మయానందము; ఆకారున్ = తన ఆకారమైన వాడు; అనఘున్ = పాపములు లేనివానిని; లక్ష్మీ = లక్ష్మీదేవితో, సర్వసౌభాగ్యములతో; సమేతు - సమేతున్ = కూడినవాని; నిలిపి = నిలుపుకొని; యస్థిర - అస్థిరన్ = అస్థిరమైన; విభవంబు - విభవంబున్ = వైభవములు; నిఖిల = సమస్తమైన; హేయ = ఏవగింపు; భాజనంబైన - భాజనంబున్ = కలుగ జేయునవి ; ఐన = అయినట్టి; యీ - ఈ = ఈ; కళేబరము - కళేబరమున్ = శరీరమును; విడుతు - విడుతుఁన్ = విడిచెదను.

2-218-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ; యెవ్వండేని - ఎవ్వండు = ఎవడు; ఏనిన్ = అయినను; శ్రద్ధా - శ్రద్ధ = శ్రద్ధ; భక్తి = భక్తులతో; యుక్తుండై - ఉక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; కృష్ణ = కృష్ణుని; గుణ =

గుణములను; **కీర్తనంబులు** - కీర్తనంబులున్ = కీర్తనలు, స్తుతులు; **వినుచుంబలుకుచునుండునట్టి** - వినుచున్ = వింటూ; పలుకుచున్ = స్తోత్రము చేస్తూ; ఉండునట్టి = ఉండే; వాని = వాని; హృదయ = హృదయము అను; **పద్మంబునందుఁగర్ణ** - పద్మంబున్ = పద్మము; అందున్ = లో; కర్ణ = చెవుల; **రంధ్ర** - రంధ్ర = రంధ్రముల; **మార్గంబులంబ్రవేశించి** - మార్గంబులన్ = దారిలో; ప్రవేశించి = ప్రవేశించి; **కృష్ణుండు** - కృష్ణుండున్ = కృష్ణుడు; విశ్రమించి = విశ్రమించి; సలిల = నీటిలో; **గతంబైన** - గతంబున్ = ఉన్నట్టిది; ఐన = అయిన; **కలుషంబును** - కలు = కల్మషములను; **శరత్కాలంబు** - శరత్ = శరత్; కాలంబున్ = రుతువు; **నివారించు** - నివారించున్ = పోగొట్టు; **చందంబుననాత్మ** - చందంబునన్ = విధముగ; ఆత్మ = మనసులో; **గతంబైన** - గతంబున్ = ఉన్నట్టివి; ఐనన్ = అయిన; **మాలిన్యంబునపకర్షించుఁగావున** - మాలిన్యంబున్ = మలినములను; అపకర్షించున్ = తుడిచేయుట; కావునన్ = చేయును;

2-219-మ.| **భరితోదగ్ర** - భరిత = చెలరేగిన; ఉదగ్ర = భయంకరమైన; నిదాఘ = ఎండవేడిమిచేత; **తప్తుడగునప్పాంథుండరణ్యాది** - తప్తుడు = తపించిపోతున్న వాడు; అగు = అయిన; ఆ = ఆ; పాంథుండు = బాటసారి; అరణ్య = అరణ్యములు; ఆది = మొదలైన వానిలో; సంచరణ = తిరుగుతున్న; క్లేశ = శ్రమ; **సముద్భవంబగు** - సముద్భవంబున్ = కలిగినది; అగు = అయిన; **పిపాసంజెంది** - పిపాసన్ = దాహమును; చెంది = పొంది; **యాత్మీయ** - ఆత్మీయ = స్వంత; **మందిరముంజేరి** - మందిరమున్ = ఇంటిని; చేరి = చేరి; గత = పోయిన; **శ్రముండగుచునెందేనింజనంబోని** - శ్రముండు = శ్రమకలవాడు; అగుచున్ = అవుతు; ఎందు = ఎక్కడకు; ఏని = అయినాసరే; చనంబోని = వెళ్ళని; **భంగి** - భంగిన్ = విధముగ; రమాధీశు = లక్ష్మీపతి {రమాధీశుడు - రమ (లక్ష్మీదేవి) అధీశుడు (భర్త), విష్ణువు}; **పదారవింద** - పద = పాదములు అను; అరవింద = పద్మముల; యుగ = జంట; సంగీ = సంబంధము; **భూతుఁడై** - భూతుఁడు = కలిగినవాడు; ఐ = అయ్యి; మానునే = వదలుతాడా ఏమిటి.

2-220-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ; సకల = సమస్త (మహా); భూత = భూతములతోను; సంసర్గ = సంబంధము; **శూన్యంబైన** - శూన్యంబున్ = లేనిది; ఐన = అయిన; **యాత్మకు** - ఆత్మ = ఆత్మ; కున్ = కు; భూత = భూతములతో; **సంసర్గంబే** - సంసర్గంబున్ = సంబంధము; ఏ = ఏ; **ప్రకారంబునంగలిగెనది** - ప్రకారంబునన్ = విధముగ; కలిగెన్ = కలిగెను; అది = అది; **నిర్నిమిత్తత్వంబునంజేసియో** - నిర్నిమిత్త = అకారణ; తత్వంబునన్ = లక్షణము; చేసియో = వలననో; **కర్మంబునంజేసియో** - కర్మంబునన్ = కర్మల కారణము; చేసియో = వలననో; **యా** - ఆ = ఆ; **క్రమంబు** - క్రమంబున్ = విధమును; **నాకెఱింగింపుము** - నాకున్ = నాకు; ఎఱింగింపుము = తెలుపుము.

2-221-సీ.| ఎవ్వని = ఎవని; **నాభి** - నాభిన్ = బొడ్డు; **యందెల్ల** - అందున్ = అందు; ఎల్లన్ = సమస్త; **లోకాంగ** - లోకన్ = లోకముల; అంగన్ = భాగముల; సంస్థాన = స్థితికి; **కారణ** - కారణన = కారణము అయిన; **పంకజంబు** - పంకజంబున్ = పద్మము {పంకజము - పంక (బురద) లో జ (పుట్టినది), పద్మము}; **వొడమెనందుదయించి** - ఒడమెన్ = పుట్టినదో; అందున్ =

దానిలో; ఉదయించి = పుట్టి; సర్వావయవ - సర్వ = అన్ని; అవయవ = అవయవములు; స్ఫూర్తిఁదనరారునట్టి - స్ఫూర్తిన్ = వ్యక్తమగుచు; తనరారునట్టి = ఒప్పి ఉన్నట్టి; పితామహుండుగడఁగి - పితామహుడు = తాత, బ్రహ్మ; కడఁగి = సంకల్పించి; యెవ్వని - ఎవ్వని = ఎవని; యనుగ్రహమున - అనుగ్రహంబునన్ = దయ వలన; నిఖిల = సమస్తమైన; భూతముల - భూతములన్ = జీవులను; సృజించెనుత్కంఠతోడనట్టి - సృజించెన్ = సృష్టించెనో; ఉత్కంఠన్ = ఉత్సాహము; తోడన్ = తో; అట్టి = అటువంటి; విధాత - విధాతన్ = బ్రహ్మ; యే - ఏ = ఏ; యనువున - అనువునన్ = సులువున; సర్వేశు - సర్వేశున్ = విష్ణుని {సర్వేశుడు - సర్వమునకు అధిపతి , భగవంతుడు}; రూపంబుగనుఁగొనె - రూపంబున్ = ఆకారమును; కనుఁగొనెన్ = చూడగలిగెనో; రుచిర = ప్రకాశము; భంగినా - భంగి = వంటి; ఆ = ఆ;

2-221.1-తే.| పరంజ్యోతి = ఉత్కృష్టజ్యోతిస్వరూపము; యైన - ఐన = అయిన; పద్మాక్షునకును - పద్మాక్షున్ = పద్మాక్షున {పద్మాక్షుడు - పద్మా (పద్మమముల) వంటి అక్షుడు) కన్నులున్న వాడు, విష్ణువు}; కున్ = కు; నలినజునకుబ్రతీక - నలినజున్ = పద్మసంభవున {నలినజుడు - నలిన (పద్మము) నందు జుడు (పుట్టిన వాడు) , బ్రహ్మ}; కున్ = కు; ప్రతీక = ఆకారమును; విన్యాస = ప్రవర్తనలు; భావ = భావములు; గతులవలనను - గతులన్ = విధానములు; వలననున్ = విషయములో; భేదంబుగలదె - భేదంబున్ = తేడా; కలదే = ఉన్నదా; చెప్పుమ = తెలుపుము; యతి - అతి = మిక్కిలి; దయాసాంద్ర - దయ = కృప; సాంద్ర = దట్టముగ కలవాడా; యోగి = యోగుల; కులాబ్ధి - కులన్ = సమూహము అను; అబ్ధి = సముద్రమునకు; చంద్ర = చంద్రుని వంటి వాడా.

2-222-వ.| మఱియును = ఇంకను; భూతేశ్వరుండయిన - భూతేశ్వరుండు = జీవులకధిపతి {భూతేశ్వరుడు - భూతములు (మహాభూతములు, జీవులు) కి ఈశ్వరుడు (ప్రభువు) }; అయిన = అయినట్టి; సర్వేశ్వరుండుత్పత్తి - సర్వేశ్వరుండు = సర్వేశ్వరుడు {సర్వేశ్వరుడు - సర్వమునకు ఈశ్వరుడు (ప్రభువు)}; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; లయ - లయన్ = లయములకు; కారణంబైన - కారణంబున్ = కారణము; ఐన = అయిన; తన = తన యొక్క; మాయను = మహిమను; విడిచి - విడిచిన్ = వదలివేసి; మాయా = మహిమచేత; నియామకుండై - నియామకుండున్ = నియమింపబడు వాడుగ; ఐ = అయ్యి; యేయే - ఏఏ = ఏఏ; ప్రదేశంబుల - ప్రదేశంబులన్ = ప్రదేశములలో; శయనంబుసేసెనదియునుంగాక - శయనంబున్ = వసించుట; చేసెన్ = చేసెను; అదియునున్ = అంతే; కాక = కాకుండ; పురుషావయవంబులచేఁబూర్వ - పురుష = విరాఠ్పురుషుని; అవయవంబులన్ = అవయవములు; చేన్ = వలన; పూర్వము = సృష్టాది; కాలంబున - కాలంబునన్ = సమయములో; లోక = లోకములను; పాల = పాలించు వాని; సమేతంబులైన - సమేతంబులు = కూడినవి; ఐనన్ = అయిన; లోకంబులెత్తెఱంగునంగల్పితంబులయ్యెనదియునుంగాక - లోకంబులున్ = లోకములు; ఏ = ఏ; తెఱంగునన్ = విధముగ; కల్పితంబులున్ = కల్పింప బడినవి; అయ్యెన్ = ఆయెను; అదియునున్ = అంతే; కాక = కాదు; మహాకల్పంబులునునవాంతర - మహాకల్పంబులునున్ = మహాకల్పాలు {1. మహాకల్పము - బ్రహ్మ ఉదయము నుండి అస్తమయము వరకు గల కాలపరిమాణము , ఒక సృష్టి మొత్తము (చక్రము) యొక్క కాలపరిమాణ పరిణామములు. 2. అవాంతర మహాకల్పము - మహాప్రళయము - బ్రహ్మ అస్తమయము నుండి ఉదయము వరకు గల కాలపరిమాణము , రెండు మహాకల్పముల నడిమి కాలము. 3. కల్పములు, ప్రళయములు - 14 మనువుల కాలములు (మన్వంతరములు) జరిగిన బ్రహ్మకు

ఒక పగలు, అదే కల్పము (సృష్టి) అంతే కాలము బ్రహ్మకు రాత్రి , అదే అవాంతర ప్రళయము. రెండును కలిపిన ఒక బ్రహ్మదినము. అటువంటి 100 బ్రహ్మ దినముల కాలము బ్రహ్మోదయము నుండి బ్రహ్మాస్తమయము (మహాకల్పము) వరకుపట్టును}; అవాంతర = లోపలిది, నడిమిది; కల్పంబులును - కల్పంబులునున్ = కల్పములును; భూత = భూతాలలో కలిసినది; భవిష్యద్వర్తమాన - భవిష్య = పుట్టబోవునది; వర్తమాన = జీవిస్తున్నది, వర్తిస్తున్నది; కాలంబులును - కాలంబులునున్ = (అయిన) కాలములును; దేహాభిమానులై - దేహ = శరీరములు అందు; అభిమానులు = ఆధారపడ్డ వారు; ఐ = అయ్యి; జనియించిన = పుట్టిన; దేవ = దేవతలు; పితృ - పితృ = పితృ దేవతలు ; మనుష్యాదులకుంగలుగునాయుఃప్రమాణంబులును - మనుష్య = మానవులు {మనుష్యులు - మనసుతో బ్రతుకు జీవులు}; ఆదులకున్ = మొదలగు వారికి; కలుగున్ = ఉండే; ఆయుస్ = జీవిత కాలము; ప్రమాణంబులునున్ = ప్రమాణములును; బృహత్సూక్ష్మ - బృహత్ = పెద్ద {బృహత్కాలము - మన కాలము భమండలాధారమైనది. ఉన్నత స్థాయి దేహులకు కాలమానము ఎక్కువ పరిమాణములో ఉండును. వానిని బృహత్కాలము లందురు. ఉదా. 1. బ్రహ్మ కాలమానము , మన కాలమాన మహాయుగములు 71 ఒక మన్వంతరము, 14 మన్వంతరములు జరిగిన బ్రహ్మకు ఒక పగలు. 2. జ్యోతిష్చక్ర భ్రమణాధారముగ ఒక కాలమానము ఉండును. }; సూక్ష్మ = చిన్ని {సూక్ష్మకాలము - మన కాలమానము కంటె సూక్ష్మమైన కాలమానము కలది }; కాలానువర్తనంబులును - కాల = కాలమానములను; అనువర్తనములు = అనుసరించు నవియును; ఏయే - ఏ = ఏ; ఏ = ఏ; కర్మంబులంజేసి - కర్మంబులన్ = కర్మములను {కర్మములు - కార్యము (ఫలితము, పని) వలని కారణము (కారణము , పని)}; చేసి = చేసి; జీవులే - జీవులు = జీవులు {జీవులు - జీవనము (జ - పుట్టుక, న - మరణములకు మధ్య కాలము) కలవారు }; ఏ = ఏ; ఏ = ఏ; లోకంబులనొందుదురు - లోకంబులన్ = లోకములను; పొందుదురు = పొందుతారు; మఱియునేయే - మఱియున్ = ఇంకను; ఏ = ఏ; ఏ = ఏ; కర్మంబులంజేసి - కర్మంబులన్ = కర్మమములను; చేసి = చేయుట వలన; దేవాది - దేవ = దేవతలు; ఆది = మొదలగు; శరీరంబులంబ్రాపింతురట్టి - శరీరంబులన్ = శరీరములను; ప్రాపింతురు = పొందుతారు; అట్టి = అటువంటి; కర్మమార్గ = కర్మమార్గము; ప్రకారంబును - ప్రకారంబునున్ = విధానములును; సత్వాది = త్రిగుణముల {సత్వాది - త్రిగుణములు, సత్వ రజో తమో గుణములు }; గుణంబుల - గుణంబులన్ = గుణముల యొక్క; పరిణామంబులగు - పరిణాంబులున్ = పరిణామాలు; అగు = అయిన; దేవాది - దేవ = దేవతలు {దేవాదులు - కర్మమములు గుణములును అనుసరించి కలుగు ఉన్నత అధమ ధారణములు ఐన శరీరములు కలవారు }; ఆది = మొదలగు; రూపంబులంగోరు - రూపంబులన్ = స్వరూపములను; కోరు = కోరుకొను; జీవులకునేయే - జీవులున్ = జీవుల; కున్ = కు; ఏ = ఏ; ఏ = ఏ; కర్మ = కర్మముల; సముదాయంబెట్టుసేయందగునెవ్వనికినర్పింపందగునవి - సముదాయంబున్ = సమూహములను; ఎట్టున్ = ఏ విధముగ; సేయన్ = చేయ; తగు = తగున్, వచ్చును; ఎవ్వనిన్ = ఎవని; కిన్ = కి; అర్పింపన్ = అర్పించ; తగున్ = వచ్చును; అవి = అవి; యెవ్వనిచేత - ఎవ్వనిన్ = ఎవని; చేతన్ = చేత; గ్రహింపంబడు - గ్రహింపంబడున్ = స్వీకరింపబడును; భూ = భూమి; పాతాళ = పాతాళము; కకుబ్వ్యోమ - కకుబ్ = దిక్కులు; వ్యోమ = ఆకాశము; గ్రహ = గ్రహములు; నక్షత్ర = నక్షత్రములు; పర్వతంబులును - పర్వతంబులునున్ = పర్వతములు; సరిత్సముద్రంబులును - సరిత్ = నదులును; సముద్రంబులునున్ = సముద్రములు; ద్వీపంబులునునే - ద్వీపంబులునున్ = ద్వీపములు; ఏ = ఏ; ప్రకారంబున - ప్రకారంబునన్ = విధముగ; సంభవించెనా - సంభవించెన్ = పుట్టినవి; ఆ = ఆ; ఆ = ఆ; స్థానంబులగల -

స్థానంబులన్ = స్థానములలో; కల = ఉండే; వారి = వారి; **సంభవంబులేలాటివి** - సంభవంబులు = పుట్టుకలు; ఏలాటివి = ఎలాంటివి; **వియత్బాహ్యాభ్యంతరంబులంగలుగు** - వియత్ = ఆకాశము యొక్క; బాహ్య = వెలుపలలు; అభ్యంతరంబులన్ = లోపలలు; కలుగు = సంభవించు; **బ్రహ్మాండప్రమాణంబెంత** - బ్రహ్మాండ = బ్రహ్మాండముల; ప్రమాణంబున్ = ప్రమాణమును; ఎంత = ఎంత; మహాత్ముల = మహాత్ముల యొక్క; **చరిత్రంబులెట్టివి** - చరిత్రంబులున్ = చరితములు; ఎట్టివి = ఎలాంటివి; **వర్ణా** - వర్ణ = బ్రాహ్మణాదుల {బ్రాహ్మణాదులు - చతుర్వర్ణములు, బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర వర్ణములు}; **శ్రమ** - ఆశ్రమ = బ్రహ్మచర్యాదుల {బ్రహ్మచర్యాది - చతురాశ్రమములు, బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థ సన్యాస ఆస్రమములు}; **వినిశ్చయంబులుననుగతంబులై** - వినిశ్చయంబులునున్ = నిర్ణయింపబడ్డ విధానములు ; అనుగతంబులు = పొందబడినవి, అవధరములు; ఐ = అయ్యి; **యాశ్చర్యావహంబులగు** - ఆశ్చర్య = ఆశ్చర్యమును; ఆవహంబున్ = కలిగించునవి; అగు = అయిన; హరి = విష్ణుని; **యవతార** - అవతార = అవతారముల యొక్క ; **చరిత్రంబులును** - చరిత్రంబులునున్ = చరిత్రలును; **యుగంబులును** - యుగంబులునున్ = యుగములును; యుగ = యుగముల; **ప్రమాణంబులును** - ప్రమాణంబులునున్ = పరిమాణమును; యుగ = యుగముల; **ధర్మంబులునుబ్రతి** - ధర్మంబులునున్ = ధర్మములు; ప్రతి = ప్రతీ ఒక్క; **యుగంబునందును** - యుగంబున్ = యుగము; అదునున్ = లోను; **మనుష్యులకేయే** - మనుష్యులున్ = మానవులు; కున్ = కి; ఏ = ఏ; ఏ = ఏ; **ధర్మంబులాచరణీయంబులట్టి** - ధర్మంబులున్ = ధర్మములును; ఆచరణీయంబులున్ = ఆచరింపదగ్గవి; అట్టి = లాంటి; సాధారణ = సాధారణమైన; **ధర్మంబులును** - ధర్మంబులున్ = ధర్మములును; విశేష = విశేషమైన; **ధర్మంబులును** - ధర్మంబులున్ = ధర్మములును; జాతి = జాతులకు ప్రత్యేకమైన; విశేష = విశేషమైన; **ధర్మంబులును** - ధర్మంబులునున్ = ధర్మములును; రాజర్షి = రాజర్షులకు ప్రత్యేకమైన; **ధర్మంబులుననాపత్కాల** - ధర్మంబులునున్ = ధర్మములును; ఆపత్కాల = ఆపదలప్పటి, అంత్యకాలపు; జీవన = జీవితము; సాధన = సాగించుటకు, సాఫల్యమునకు; **భూతంబులగు** - భూతంబులు = అవసరములు; అగు = అయిన; **ధర్మంబులును** - ధర్మంబులునున్ = ధర్మములును; మహదాది = మహత్తు మొదలగు {మహదాదితత్త్వములు - పంచవింశంతి తత్త్వంబులు }; తత్త్వంబుల = తత్వముల యొక్క; సంఖ్యయును = గణనయును; సంఖ్యా = సంఖ్యా శాస్త్రములందలి; **లక్షణంబుననా** - లక్షణంబులునున్ = లక్షణములును; ఆ = ఆ; **తత్త్వంబులకు** - తత్త్వంబులన్ = తత్వముల; కున్ = కు; హేతుభూత = కారణభూతములైన; **లక్షణంబులును** - లక్షణంబులునున్ = లక్షణములును; **భగవత్సమారాధన** - భగవత్ = భగవంతునికి చేయు; సమారాధన = సమారాధనమునకు; **విధంబును** - విధంబునున్ = విధానములును; అష్టాంగయోగ = అష్టాంగయోగము {అష్టాంగయోగ మార్గములు - యమము, నియమము, ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ధ్యానము, సమాధి అని ఎనిమిది ( 8)}; **క్రమంబును** - క్రమంబునున్ = పద్దతులును; **యోగీశ్వరుల** - యోగి = యోగులలో; ఈశ్వరుల = శ్రేష్టుల యొక్క; **యణిమాద్యైశ్వర్య** - అణిమాది = అణిమాదులైన {అణిమాది - అష్టసిద్ధులు - అణిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము అను ఎనిమిది (8). 1 అణిమ - అణువుగ సూక్ష్మత్వము నందుట, 2 మహిమ - పెద్దగ అగుట, 3 గరిమ - బరువెక్కుట, 4 లఘిమ - తేలికగనౌట, 5 ప్రాప్తి - కోరినది ప్రాప్తించుట, 6 ప్రాకామ్యము - కోరిక తీర్చుట, 7 ఈశత్వము - ప్రభావము చూపగలుగుట, 8 వశిత్వము - వశీకరణము చేయగలుగుట }; ఐశ్వర్యములున్ = ఐశ్వర్యముల; **ప్రకారంబును** - ప్రకారంబునున్ = విధానములును; వారల = వాటి కొరకు వలసిన ; **యర్చిరాది** - అర్చిరాదిన్ = ఆర్చిరాది; **గతులును** - గతులునున్ =

మార్గములును; లింగశరీర = లింగశరీరము యొక్క {లింగశరీరము - ప్రజ్ఞా మాత్రమగు సుక్ష్మ శరీరము}; భంగంబులును - భంగంబులునున్ = భంగమును {లింగశరీర భంగము - లింగశరీరము కల్పాంత ప్రళయమున పరబ్రహ్మములో లీనమగుట}; ఋగ్యజుస్సామాథర్వ - ఋక్ = ఋక్కు; యజుస్ = యజురము; సామ = సామము; అథర్వ = అథర్వము; వేదంబులునునుపవేదంబులైన - వేదంబులునున్ = వేదములును; ఉపవేదంబులున్ = ఉపవేదములు; ఐన = అయిన; యాయుర్వేదాదులును - ఆయుర్వేద = ఆయుర్వేదము {ఆయుర్వేదాదులు - ఉపవేదములు - ఋగ్వేదమునకు ఆయుర్వేదమ, యజుర్వేదమునకు ధనుర్వేదమ, సామవేదమునకు గాంధర్వము, అధర్వణవేదమునకు స్థాపత్య శస్త్ర వేదము ఉపవేదములు}; ఆదులునున్ = మొదలగునవియును; ధర్మ = దర్మమునకు సంబంధించిన {ధర్మశాస్త్రములు - మనుస్మృతాదులు - ఇవి ప్రధానముగ పద్దెనిమిది ( 18)}; శాస్త్రంబులునునితిహాస - శాస్త్రంబులునున్ = శాస్త్రములును; ఇతిహాస = ఇతిహాసములును {ఇతిహాసములు - భారత రామాయణాదులు - జరిగిన విషయము నకు సంబంధించిన కథలు (చరిత్రలు)}; పురాణంబుల = పురాణముల {పురాణములు - పూర్వము నుండి వచ్చినవి, ఇవి బ్రహ్మాది పద్దెనిమిది (18), బ్రహ్మ, పద్మ, వైష్ణవ, శైవ, భాగవత, నారదీయ, మార్కండేయ, ఆగ్నేయ, భవిష్యత్తు, బ్రహ్మకైవర్త, లింగ, వరాహ, స్కాంధ, వామన, కూర్మ, మత్స్య, గరుడ మరియు బ్రహ్మండ పురాణములు. పురాణమునకు పంచలక్షణములు - సర్గము, విసర్గము, వంశము, మన్వంతరము, రాజవంశానుచరితము}; సంభవంబును - సంభవమునున్ = పుట్టుకలును; సర్వ = సర్వమైన; భూతంబుల = జీవుల; యవాంతర - అవాంతర = అవాంతర {అవాంతర ప్రళయము - రెండు కల్పముల నడిమి కాలము}; ప్రళయంబును - ప్రళయంబునున్ = ప్రళయములును; మహా = మహా {మహాప్రళయము - రెండు మహాకల్పముల నడిమి కాలము }; ప్రళయంబును - ప్రళయంబునున్ = ప్రళయములును; నిష్టా - ఇష్ట = ఇష్టము {ఇష్టము - అగ్నిహోత్రాదికర్మము}; పూర్తంబులును - పూర్తంబులున్ = పూర్తములు {పూర్తములు - వాపీ (నడబావి) కూప (బావి) తటాక (చెరువు) ఆరామ (ఉపవనము) దేవాలయ (గుడి) నిర్మాణములు మరియు అన్నదానము (ధర్మసత్రము)}; యాగాది - యాగ = యాగము; ఆది = మొదలగు; వైదిక = వేదమున చెప్పబడిన; కర్మ = కర్మల; జాలంబును - జాలాంబునున్ = సమూహములును; వాపీ = దిగుడుబావులు; కూప = బావులు; తటాక = చెరువులు; దేవాల - దేవాలయ = గుళ్ళు; యాది - ఆది = మొదలగు; నిర్మాణంబులునునన్నదానంబారామ - నిర్మాణంబులును = నిర్మాణాలు; అన్నదానము = అన్నదానము; ఆరామ = ఉపవనము, విహారస్థలము; ప్రతిష్ట = ప్రతిష్టించుటలు; మొదలగు = మొదలైన; స్మార్త = స్మార్త; కర్మంబులును - కర్మంబులునున్ = కర్మములును; కామ్యంబులైన - కామ్యంబులు = కోరికలకై చేయునవి ,; ఐన = అయిన; యగ్నిహోత్రంబులయనుష్టాన - అగ్నిహోత్రంబుల = అగ్నిహోత్రముల; అనుష్టాన = నిర్వర్తించు; ప్రకారంబును - ప్రకారంబునున్ = విధములును; జీవ = జీవముల; సృష్టియు = సృష్టియును; ధర్మార్థ - ధర్మ = ధర్మము; అర్థ = అర్థము; కామంబులనియెడు - కామంబులు = కామములు; అనియెడు = అనే; త్రివర్గంబుల - త్రివర్గంబులన్ = మూడు పురుషార్థములను; యాచరణ - ఆచరణ = ఆచరించు; ప్రకారంబును - ప్రకారంబునున్ = విధములును; మలినోపాధిక - మలిన = మలినములైన {మలినోపాధులు - చెడ్డవృత్తులు -ఉదా. దొంగతనము , వేశ్యావృత్తి, వడ్డీవ్యాపారము మొదలైనవి }; ఉపాధిక = జీవనోపాధులును; పాషండ - పాషాండ = పాషాండమత; సంభవంబును - సంభవములును = పుట్టుకలును; జీవాత్మ = జీవాత్మ యొక్క; బంధ = సంసార బంధనములు; మోక్ష = మోక్షము చేరు; ప్రకారంబును - ప్రకారంబులునున్ = విధానములును; స్వరూపావస్థాన - స్వరూప = స్వరూప మైన ఆత్మ లో ; అవస్థాన = స్థిరముగ ఉండు; విధంబును -

విధంబునున్ = విధానమును; సర్వ = సర్వవిధముల; స్వతంత్రుండైన - స్వతంత్రుడు = స్వతంత్రుడు; ఐన = అయిన; యీశ్వరుండాత్మ - ఈశ్వరుండు = భగవంతుడు; ఆత్మ = తన యొక్క; మాయంజేసి - మాయన్ = మాయ; జేసి = వలన; సర్వ = సమస్తమైన; కర్మ = కర్మములను; సాక్షి = చూచుచున్న వాడు; యయ్యునమ్మాయనెడఁబాసి - అయ్యు = అయినప్పటికిని; ఆ = ఆ; మాయన్ = మాయను; ఎడఁబాసి = వదలి, దూరమై; యుదాసీన - ఉదాసీన = కల్పించు కొనని; గతిని - గతిన్ = విధమున; విభుండై - విభుండు = ప్రభువు; ఐ = అయ్యి; క్రీడించు = వినోదించు; తెఱంగునుగ్రమంబునఁబ్రపన్నుండనైన - తెఱంగునున్ = విధమును; క్రమంబునన్ = క్రమముగ; ప్రపన్నుండను = శరణుచొచ్చినవాడను; ఐన = అయిన; నాకునెఱింగింపుము - నాకున్ = నాకు; ఎఱింగింపుము = తెలుపుము; బ్రాహ్మణ = బ్రాహ్మణుని; శాపంబునంజేసి - శాపంబునన్ = శాపము; చేసి = వలని; శోక = శోకముచేత; వ్యాకుల = చీకాకు పడుతున్న; చిత్తుండవై - చిత్తుండవు = మనస్సు కలవాడవు; ఐ = అయ్యి; యనశన - అనశన = నిరాహార; వ్రతుండవైన - వ్రతుండవు = వ్రతమున ఉన్నవాడవు; ఐన = అయినట్టి; నీవు = నీవు; వినుట = వినుట; యెట్లని - ఎట్లు = ఎలాగ; అని = అని; సందేహింప - సందేహింపన్ = అనుమానింప; వలదు = వద్దు; త్వదీయ = నీ యొక్క; ముఖారవింద - ముఖ = ముఖము అను ; అరవింద = పద్మమము నుండి; వినిస్సృత - వినిస్సృతన్ = చక్కగ వినబడుతున్న , వెలువడు; నారాయణ = విష్ణుమూర్తి యొక్క; కథామృత - కథా = కథలు అను; అమృత = అమృతమును; పాన = తాగ వలెనను; కుతూహలినైన - కుతూహలిని = కుతూహలము కలవానిని; ఐన = అయిన; నాకునింద్రియంబులు - నాకున్ = నాకు; ఇంద్రియంబులున్ = ఇంద్రియములు; వశంబులై - వశంబులు = వశములు; ఐ = అయ్యి; యుండునదిగావుననేనడిగిన - ఉండున్ = ఉండును; అదిగావున = అందుచేత; నేన్ = న్ను; అడిగిన = అడిగిన; ప్రశ్నంబులకునుత్తరంబులు - ప్రశ్నంబులన్ = ప్రశ్నల; కున్ = కు; ఉత్తరంబులున్ = సమాధానములు; సవిస్తరంబులుగానానతిచ్చి - సవిస్తరంబులుగాన్ = విపులముగ; ఆనతిచ్చి = చెప్పి; కృతార్థునింజేయఁబరమేష్టి - కృతార్థునిన్ = కృతార్థుని; చేయన్ = చేయుటకు; పరమేష్టి = బ్రహ్మదేవుడు {పరమేష్టి - అత్యున్నతమైన సంకల్పశక్తుడు}; తుల్యుండవగు - తుల్యుండవు = సమానుడవు; అగు = అయిన; నీవ = నీవే; పూర్వ = పూర్వ; సంప్రదాయానురోధంబుననర్థుండవగుదువని - సంప్రదాయ = సంప్రదాయమున; అనురోధంబునన్ = తెలిసిన నేర్పుతో; అర్థుండవు = అర్హత ఉన్నవాడవు; అగుదువు = అయి వున్నావు; అని = అని; విష్ణురాతుండయిన - విష్ణురాతుండు = విష్ణువుచే కొనిరాబడిన వాడు {విష్ణురాతుడు - విష్ణువు చే కొనిరాబడిన వాడు , పరీక్షితుడు}; అయిన = అయిన; పరీక్షిన్నరేంద్రుండు - పరీక్షిన్నరేంద్రుండున్ = పరీక్షిన్మహారాజు; బ్రహ్మరాతుండైన - బ్రహ్మరాతుండు = బ్రహ్మచే కొనిరాబడిన వాడు; ఐన = అయిన; శుకయోగినడిగిననతండు - శుకయోగిని = శుకయోగిని; అడిగిన = అడిగిన; అతండు = అతడు; బ్రహ్మ = బ్రహ్మ; నారద = నారద; సంవాదంబునునేక - సంవాదంబునున్ = సంవాదమును; ఏక = ఒకే; సంప్రదాయానుగతంబును - సంప్రదాయ = సంప్రదాయమును; అనుగతంబునున్ = అనుసరించి నదియును; గతానుగతిక - గతా = గతమును, ముందు వారి; అనుగతిక = అనుసరించునది; ప్రకారంబునునై - ప్రకారంబునన్ = విధము కలది ; ఐ = అయ్యి; తొల్లి = పూర్వము; సర్వేశ్వరుండు = భగవంతుడు; బ్రహ్మ = బ్రహ్మ; కల్పంబున - కల్పంబునన్ = కల్పములో; బ్రహ్మకుపదేశించిన - బ్రహ్మ = బ్రహ్మ; కున్ = కు; ఉపదేశించిన = తెలియజేసిన; భాగవత = భాగవతము అను; పురాణంబు - పురాణంబున్ = పురాణము; వేద =

వేదము తో; **తుల్యంబు** - తుల్యంబున్ = సమానమైనది; **నీకెఱింగింతు** - నీకున్ = నీకు; ఎఱింగింతు = తెలిపెదను; **వినుమని** - వినుము = వినుము; అని = అని; **చెప్పెనని** - చెప్పెన్ = చెప్పెను; అని = అని; సూతుండు = సూతుడు; **శౌనకాది** - శౌనక = శౌనకుడు; ఆది = మొదలగు; **మహామునులకుంజెప్పినట్లు** - మహా = గొప్ప; మునులున్ = మునుల; కున్ = కు; చెప్పినట్లు = చెప్పినట్లు; శుక = శుక; **యోగీంద్రుండు** - యోగి = యోగులలో; ఇంద్రుండు = శ్రేష్టుడు; **పరీక్షిన్నరేంద్రునకిట్లనియె** - పరీక్షిత్ = పరీక్షిత; నరేంద్రున్ = మహారాజున; కున్ = కు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

2-223-సీ.| **భూపాలకోత్తమ** - భూ = భూమి; పాలక = పాలించు వారిలో; ఉత్తమ = ఉత్తముడ; భూత = జీవుల; **హితుండు** - హితుండున్ = మేలు కోరేవాడును ; **సుజ్ఞాన** - సుజ్ఞాన = మంచి జ్ఞానమే ; **స్వరూపకుఁడైన** - స్వరూపకుఁడు = తన రూపముగ కలవాడు ; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అట్టి; **ప్రాణికి** - ప్రాణి = జీవి; కిన్ = కి; దేహ = శరీర; **సంబంధమెట్లగునన్న** - సంబంధము = సంబంధము; ఎట్లు = ఏ విధముగ; అగున్ = అగును; అన్నన్ = అంటే; **మహినొప్పునీశ్వర** - మహిన్ = ప్రపంచమంతా; ఒప్పున్ = ఉండు; ఈశ్వర = ఈశ్వరుని; **మాయ** - మాయన్ = మాయ; **లేక** - లేకన్ = లేకుండగ; కలుగదు = కలుగదు; **నిద్రలోఁగలలోనఁదోఁచిన** - నిద్ర = నిద్ర; లోనన్ = లో; కలన్ = కల; లోనన్ = లో; తోఁచినన్ = తోచిన; దేహ = దేహములతో; **బంధంబుల** - బంధంబులన్ = బంధంబుల; **తెఱఁగువలెను** - తెఱఁగున్ = విధానము; వలెను = వలెనని; హరి = విష్ణుని; యోగ = యోగ {యోగమాయ - యోగింపగల మాయ}; మాయా = మాయ యొక్క; **మహత్త్వంబునంబాంచ** - మహత్త్వంబునన్ = ప్రభావము వలన ; పాంచ = ఐదు {పాంచభౌతికము - శరీరము - దేహము - పంచ భూతములైన నీరు గాలి నిప్పు మన్ను ఆకాశము లనుండి తయారైనది. }; భౌతిక = భూతములదైన; దేహ = శరీరము; **సంబంధుఁడగుచునట్టి** - సంబంధుఁడు = సంబంధము కలవాడు; అగుచున్ = అగుచుండును; అట్టి = అట్టి;

2-223.1-తే.| మాయా = మాయ తోకూడిన; **గుణంబులనాత్మ** - గుణంబులన్ = గుణముల వలన; ఆత్మ = తాను; **యోలి** - యోలిన్ = వరుసగ; బాల్య = బాల్యము; కౌమార = కౌమారము; యౌవన = యౌవనము అను; **భావములను** - భావములనున్ = భావములను; నర = మానవ; **సుపర్వాది** - సుపర్వ = దేవత {సుపర్వులు - మంచి పుణ్యులు, దేవతలు}; ఆది = మొదలగు; **మూర్తులఁబొరసి** - మూర్తులఁన్ = ఆకారములను; బొరసిన్ = పొందును; **యేను** - ఏను = నేను; **నాయదిది** - నాయది = నాది; ఇదిన్ = ఇది; **యను** - అను = అనే; సంసార = సంసారము యొక్క; **మాయఁదగిలి** - మాయఁన్ = మాయలో; తగిలి = తగుల్కొని, పడి.

2-224-వ.| **వర్తించుచునిట్లున్న** - వర్తించుచున్ = తిరుగుచు; ఇట్లు = ఈ విధముగ; ఉన్న = ఉన్న; **జీవునికి** - జీవునిన్ = జీవుని; **భగవద్భక్తి** - భగవత్ = భగవంతుని; భక్తి = భక్తి; **యోగంబున** - యోగంబునన్ = యోగమువలనన్; ముక్తి = ముక్తి; సంభవించుట = కలుగుట; **యెట్లన్నన్నెప్పుడేని** - ఎట్లు = ఏ విధముగ; అన్నన్ = అనగ; ఎప్పుడు = ఎప్పుడ; ఏనిన్ = అయినను; జీవుండు = జీవుడు; ప్రకృతి = ప్రకృతి; **పురుషాతీతంబయిన** - పురుష = పురుషులకు; అతీతంబు = అతీతము, దాటినది, పైది; అయిన = అయినట్టి; బ్రహ్మ = బ్రహ్మ; **స్వరూపంబునందు** - స్వరూపంబున్ = స్వరూపము;

అందున్ = అందు; మహిత = గొప్ప; ధ్యాన = ధ్యానమున; నిష్ఠుండగునప్పుడు - నిష్ఠుండ = నిష్ఠ కలవాడు; అగున్ = అగునో; అప్పుడు = అప్పుడు; విగత = తొలగిన; మోహుండై - మోహుండు = మోహము కలవాడు ; ఐ = అయ్యి; యహంకార - అహంకార = నేను అను భావము ; మమకారాత్మకంబయిన - మమకార = నాది అను భావము ; ఆత్మకంబున్ = లక్షణంబులు; అయిన = కలిగిన; సంసరణంబుదొఱంగి - సంసరణంబున్ = సంసారమును; తొఱంగి = తొలగి; ముక్తుండయి - ముక్తుండ = ముక్తిని పొందిన వాడు; అయి = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; మఱియు - మఱియున్ = ఇంకా; జీవేశ్వరులకు - జీవ = జీవులకు; ఈశ్వరులన్ = భగవంతుని; కున్ = కి; దేహ = దేహము వలన; సంబంధంబులుగానంబడుచుండునట్టి - సంబంధంబులున్ = సంబంధములు; కానంబడుచున్ = కనపడుచు; ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; దేహధారి = దేహము ధరించిన వాడు ; యైన - ఐన = అయిన; భగవంతునందలి - భగవంతున్ = భగవంతుని; అందలి = అందు కల; భక్తింజేసి - భక్తిన్ = భక్తి; చేసి = వలన; జీవునకు - జీవున్ = జీవుని; కున్ = కి; ముక్తి = ముక్తి; యెత్తెఱంగునంగలుగునని - ఏ = ఏ; తెఱంగునన్ = విధముగ; కలుగున్ = కలుగును; అని = అని; యడిగితివి - అడిగితివి = అడిగావు; జీవుండవిద్యా - జీవుండున్ = జీవుడు; అవిద్యా = అవిద్య యొక్క; మహిమంజేసి - మహిమన్ = ప్రభావము; చేసిన్ = వలన; కర్మానుగతంబయిన - కర్మ = కర్మములను; అనుగతంబున్ = అనుసరించునది; అయిన = అయినట్టి; మిథ్యా = మిథ్య {మిథ్య - అభాస - భ్రాంతి - లేనిది ఉన్నట్లు అనిపించుట}; రూప = రూపమున (అవతరించి); దేహ = దేహముతో; సంబంధుండు = సంబంధము ఉన్నవాడు; భగవంతుండు - భగవంతుడు = భగవంతుడు; నిజ = తన; యోగమాయా = యోగమాయ యొక్క; మహిమంబునంజేసి - మహిమంబునన్ = మహిమలు; చేసి = వలన; స్వేచ్ఛా = తన ఇష్టానుసారము; పరికల్పిత = కల్పింపబడిన; చిద్ఘన - చిత్ = చిత్ (చైతన్యము) తో; ఘన = అతిశయించిన, నిండిన; లీలా = లీల అయిన; విగ్రహుండు = రూపము కలవాడు; కావున - కావునన్ = అందుచేత; భగవంతుండైన - భగవంతుండున్ = భగవంతుడు {భగవంతుడు - మహిమాన్వితుడు, వీర్యవంతుడు, శ్రీమంతుడు}; ఐన = అయిన; యీశ్వరుండు - ఈశ్వరుండు = పరమ ప్రభువు ; స్వభజనంబు - స్వ = తన యందలి ; భజనంబున్ = భక్తి; ముక్తి = ముక్తి ని; సాధన = సాధించు; జ్ఞానార్థంబు - జ్ఞాన = జ్ఞానము; అర్థంబున్ = కొరకై; కల్పితంబని - కల్పితంబున్ = కల్పింప బడినది; అని = అని; చతుర్ముఖునకుదదీయ - చతుర్ముఖున్ = చతుర్ముఖ బ్రహ్మ; కున్ = కు; తదీయ = అతని; నిష్కపట = కపట రహితమైన; తపశ్చర్యాది - తపస్ = తపస్సును; చర్య = ఆచరించుట; ఆది = మొదలగు వానిచే; సేవితుండయి - సేవితుండు = సేవింప బడిన వాడు ; అయి = అయ్యి; నిజ = తన గురించిన; జ్ఞానానంద - జ్ఞాన = జ్ఞానము వలని; ఆనంద = ఆనందము; ఘనంబయిన - ఘనంబున్ = అతిశయించినది; అయిన = అయిన; స్వరూపంబుసూపుచునానతిచ్చెనదిగావున - స్వ = తన యొక్క; రూపంబున్ = రూపమును; చూపుచున్ = చూపిస్తూ; ఆనతి = ఉపదేశము; ఇచ్చెన్ = చేసెను; అదిన్ = అందు; కావునన్ = చేత; జీవునికి - జీవునిన్ = జీవుని; కిన్ = కి; భగవద్భక్తి - భగవత్ = భగవంతుని యందలి; భక్తిన్ = భక్తి; మోక్ష = మోక్షమును; ప్రదాయకంబగునిందులకునొక్క - ప్రదాయకంబున్ = కలుగజేయునది; అగున్ = అగును; ఇందులన్ = దీని; కున్ = కోసము; ఒక్క = ఒక; యితిహాసంబుగలదెఱింగింతునాకర్ణింపుము - ఇతిహాసంబున్ = ఇతిహాసము (భౌతికముగ జరిగినది); కలదు = ఉన్నది; ఎఱింగింతున్ = తెలుపుతాను; ఆకర్ణింపుము = వినుము; దాన - దానన్ = దాని వలన; భవదీయ = నీ యొక్క; సంశయ

= అనుమానములు; నివృత్తి = పటాపంచలు; యయ్యెడునని - అయ్యెడున్ = అగును; అని = అని; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు అను; యోగి = యోగులలో; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; రాజేంద్రునకిట్లనియె - రాజ = రాజులలో; ఇంద్రుడున్ = శ్రేష్ఠుని; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = అనియెను.

2-225-సీ.| హరి = విష్ణుని {హరి - భవబంధనములు హరించు వాడు, భగవంతుడు}; పాద = పాదముల అందలి; భక్తి = భక్తి యొక్క; రహస్యోపదేష్టయున్ నఖిల - రహస్య = రహస్యములను, ధృఢత్వమును; ఉపదేష్టయున్ = ఉపదేశించిన వాడును; అఖిల = సమస్తమైన; దేవతలకునధివిభుండునైన - దేవతలన్ = దేవతల; కున్ = కు; అధి = పై; విభుండునున్ = ప్రభువును; ఐనన్ = అయిన; విధాత = బ్రహ్మదేవుడు {విధాత - సమస్త సృష్టికి విధిని నిర్ణయించు వాడు, బ్రహ్మదేవుడు}; గల్పాదియందును - కల్ప = కల్పము; ఆదినిన్ = ప్రారంభము; అందున్ = లో; నిజాశ్రయ - నిజ = తన యొక్క; ఆశ్రయ = నివాసమైన; పద్మమునకధిష్టానమరయనర్థించి - పద్మమునన్ = పద్మమునకు; అధిష్టానమున్ = అధారభూతమును; అరయన్ = తెలిసికొన; అర్థించి = కోరి; జలములనన్వేషణముసేసి - జలములన్ = నీటిలో; అన్వేషణమున్ = వెతకుట; చేసి = చేసి; నలినంబు - నలినంబున్ = పద్మమునకు; మొదలుగానంగ - మొదలు = మొదలు, ఆధారమును; కానంగన్ = చూడ; లేక = లేక; విసివి - విసివి = విసిగిపోయి; క్రమ్మఱనుదద్బిసరుహాసీనుఁడై - క్రమ్మఱన్ = మళ్ళీ; తత్ = ఆ; బిసరుహ = పద్మమున; ఆసీనుఁడు = కూర్చున్న వాడు; ఐ = అయ్యి; సృష్టి - సృష్టిన్ = సృష్టిని; నిర్మాణేచ్ఛఁజిత్తమందుఁజాలనూహించి - నిర్మాణ = నిర్మింపవలె నను; ఇచ్ఛన్ = కోరిక; చిత్తము = మనస్సు; అందున్ = లో; చాలన్ = మిక్కిలి; ఊహించి = ప్రయత్నించి;

2-225.1-తే.| తత్పరిజ్ఞాన - తత్ = ఆ; పరిజ్ఞానము = నేర్పు; మహిమ = ప్రభావకర; సరణి = విధానము; మనమునఁదోపఁక - మనమునన్ = మనసులో; తోపఁకన్ = తట్టక; జడను = జడత్వమున; పడుచు - పడుచున్ = పొందుతు; లోక = లోకముల; జాలంబుఁబుట్టింప - జాలంబున్ = సమూహములను; పుట్టింపన్ = పుట్టించ; లేక - లేకన్ = లేక; మోహితాత్ముఁడై - మోహిత = మోహములో పడిన; ఆత్ముడు = వాడు; ఐ = అయ్యి; చింతనొందునయ్యవసరమున - చింతన్ = దుఃఖమును; ఒందు = పొందుతున్న; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమున.

2-226-వ.| జల = నీటి; మధ్యంబున - మధ్యంబునన్ = మధ్యలో; నుండి = నుండి; యక్షర - అక్షర = అక్షరముల; సమామ్నాయంబున - సమ = మొత్తము; ఆమ్నాయంబునన్ = అక్షరమాలలో; స్పర్శంబులందు - స్పర్శంబులు = హల్లులు; అందున్ = లో; షోడశాక్షరంబును - షోడశ = పదహారవ (16) (త); అక్షరంబునున్ = అక్షరము; మఱియు - మఱియున్ = మరియు; నేకవింశాక్షరంబునునైన - ఏకవింశ = ఇరవై ఒకటవ (21) (ప); అక్షరంబునున్ = అక్షరము; ఐన = అయిన; యియ్యక్షర - ఈ = ఈ; అక్షర = అక్షర; ద్వయంబువలననగుచు - ద్వయంబున్ = ద్వయము; వలనన్ = వలన; అగుచున్ = అగుచు; మహా = గొప్ప; ముని = మునుల; జన = సమూహములకు; ధనంబయిన - ధనంబున్ = సంపద; అయిన = అయిన; తప = తప; యను - అను = అను; శబ్దం - శబ్దంబున్ = శబ్దము; బినుమాఱుచ్చరింపంబడి - ఇను = రెండు; మాఱు = మార్లు; ఉచ్చరింపంబడి = పలుకబడి; వినంబడిననట్టి - వినంబడిన = వినబడిన; అట్టి =

అటువంటి; శబ్దంబువలికిన - శబ్దంబున్ = శబ్దమును; పలికిన = పలికిన; యప్పురుషుని - ఆ = ఆ; పురుషునిన్ = మహాత్ముని; వీక్షింపగోరి - వీక్షింపన్ = చూడవలెనను; కోరి = కోరికతో; నలుదిక్కులకుంజని - నలు = నాలుగు; దిక్కులన్ = దిక్కుల; కున్ = కు; చని = వెళ్ళి; వెదకి = వెతికి; యెందునుంగానక - ఎందునున్ = ఎక్కడను; కానకన్ = కనబడక పోవుటచే; మరలి = వెనుకకు; వచ్చి = వచ్చి; నిజ = తన యొక్క; స్థానంబైన - స్థానంబున్ = నివాసస్థానము; ఐన = అయిన; పద్మంబునందాసీనుండై - పద్మంబునన్ = పద్మములో; ఆసీనుండు = కూర్చున్న వాడు; ఐ = అయ్యి; యొక్కింత - ఒక్కింత = కొంచము; చింతించి = బాధపడి; యట్టి - అట్టి = అటువంటి; శబ్దంబుదన్నుఁదపంబుసేయుమని - శబ్దంబున్ = శబ్దము; తన్నుఁన్ = తనను; తపంబున్ = తపస్సు; చేయుము = చేయుము; అని = అని; నియమించుటగాఁదలంచి - నియమించుటగాన్ = ఆజ్ఞాపించుటగా; తలంచి = అనుకొని; ప్రాణాయామ = ప్రాణాయాము నందు; పరాయణుండై - పరాయణుండు = నిష్టలో ఉన్నవాడు ; ఐ = అయ్యి; జ్ఞానేంద్రియ = జ్ఞానేంద్రియములను; కర్మేంద్రియంబుల - కర్మేంద్రియములన్ = కర్మేంద్రియములను; జయించి = జయించి; యేకాగ్ర - ఏకాగ్ర = ఏకాగ్ర మైన {ఏకాగ్ర - ఒకే తావున నిలిపిన}; చిత్తుండై - చిత్తుండు = మనసు కలవాడు; ఐ = అయ్యి; సకల = సమస్త; లోక = లోకములు; సంతాప = తపించుటకు; హేతువగు - హేతువు = కారణము; అగున్ = అగు; తపంబు - తపంబున్ = తపస్సును; వేయి = వెయ్యి (1000); దివ్య = దేవతల; వత్సరంబులుగావింపనీశ్వరుండు - వత్సరంబులున్ = సంవత్సరములు; కావింపన్ = చేయగా; ఈశ్వరుండున్ = విష్ణువు {ఈశ్వరుడు - ప్రభుత్వము కలవాడు}; ప్రసన్నుండై - ప్రసన్నుండు = ప్రసన్నుడు; ఐ = అయ్యి; పొడసూపిననక్కమలసంభవుండు - పొడసూపినన్ = ప్రత్యక్షము కాగా ; ఆ = ఆ; కమలసంభవుండు = బ్రహ్మదేవుడు {కమలసంభవుడు - పద్మము నందు పుట్టిన వాడు, బ్రహ్మ}; తత్క్షణంబ = వెంటనే; రాజస = రజోగుణ; తామస = తమోగుణములతో; మిశ్ర = కలసిన; సత్త్వ - సత్త్వ = సత్త్వ; గుణాతీతంబును - గుణ = గుణములకు; అతీతంబున్ = అతీతమైన; శుద్ధ = పరిశుద్ధమైన; సత్త్వ = సత్త్వ; గుణావాసంబునునకాల - గుణ = గుణములకు; ఆవాసంబున్ = నివాయస్థానమును; అకాల = కాలాతీతమైన; విక్రమంబును - విక్రమంబునున్ = ప్రభావము కలదియు; సర్వ = సమస్త; లోకోన్నతంబును - లోక = లోకముల కంటె ; ఉన్నతంబునున్ = ఉన్నతమైనదియును; సకల = సమస్త; సుర = దేవతలచే; గణ - గుణ = తన గుణములను; స్తుత్యంబును - స్తుత్యంబునున్ = స్తోత్రము చేయబడు నదియును; లోభ = లోభము; మోహ = మోహము; భయ = భయములును; విరహితంబునునపునరావృత్తి - విరహితంబునున్ = లేనిది యును; అపునరావృత్తి = తిరిగిరాని; మార్గంబునుననంత - మార్గంబునున్ = దారి కలదియును; అనంత = అనంతమైన; తేజోవిరాజితంబునైన - తేజస్ = తేజస్సుతో; విరాజితంబునున్ = ప్రకాశించు నదియును; ఐన = అయినట్టి; వైకుంఠ = వైకుంఠ; పురంబుంబొడగని - పురంబున్ = పురమును; పొడగని = చూసి; యందు - అందు = అందులో.

2-227-సీ.| సూర్య = సూర్యుని; చంద్రానల - చంద్ర = చంద్రుని; అనల = అగ్నుల; స్ఫురణలఁజొరనీక - స్ఫురణలన్ = వెలుగులను; చొరనీక = ప్రవేశించ నీయని; నిజ = తమ; దీధితి = ప్రకాశము యొక్క; స్ఫూర్తి - స్ఫూర్తిన్ = వెలుగులు; నివ్వటిల్ల - నివ్వటిల్లన్ = అతిశయించు; దివ్య = గొప్ప; మణి = మణుల; ప్రభా = ప్రకాశము యొక్క; దీపిత = వెలుగులు నిండిన; సౌధ = సౌధములు, మేడలు; విమాన = రాజభవనములు; గోపుర = వాకిళ్ళు; హర్మ్య = హర్మ్యములు, మిద్దెఇళ్ళు; మండపములుఁబ్రసవ - మండపములు = మండపములును; ప్రసవ = పువ్వుల; గుచ్ఛ = గుత్తులు; స్వచ్ఛ =

శుభ్రముతో; భరిత = కూడిన; కామిత = కోరిన; ఫల = ఫలములిచ్చు, ఫలితములిచ్చు; సంతాన = సంతాన, నిధుల వంటి {1 సప్త సంతానములు - తటాకము, నిధి, అగ్రహారము, దేవాలయము, వనము, ప్రబంధము, పుత్రుడు. 2 కల్పవృక్ష విశేషములు - ఐదు ( 5), మందారము, పారిజాతము, సంతానము, కల్పవృక్షము, హరి చందనము. }; పాదప = వృక్షముల; సముదాయములుఁగాంచన - సముదాయములుఁన్ = గుంపులును; కాంచన = బంగారు; దండ = దండమునకు, కర్రకి; సంగత = కట్టబడి; మారుతోద్ధూత - మారుత = గాలికి; ఉద్ధూత = ఎత్తబడి; తరళ = చలిస్తున్న, రెపరెపలాడుతున్న; విచిత్ర = చిత్ర విచిత్ర; కేతన = జండాల; చయములు = వరుసలును;

2-227.1-తే.| వికచ = వికసించిన; కైరవదరదరవింద - కైరవన్ = తెల్ల కలువల ; తరణ్ = చేమంతుల; అరవింద = పద్మముల; గత = అందలి; మరంద = మకరంద; రస = రసమును; పాన = తాగి; మోదితేందిందిర - మోదిత = ఆనందించిన; ఇందిందిరన్ = తుమ్మెదలకి; ప్రభూత = వెలువడిన; మంజుల = ఇంపైన; నినద = నాదములతో; ప్రబుద్ధ = మేల్కొన్న; రాజహంస = రాజహంసలతో; శోభిత = శోభిస్తున్న; వర = శ్రేష్టమైన; కమలాకరములు = కలువకొలనులు.

2-228-సీ.| వలనొప్పగా - వలన = వలన; ఒప్పన్ = చక్కగ ఒప్పియుండగ; న = లేదు; దైవం = దైవమేదీ; కేశవాత్పరమ్మని - కేశవ = విష్ణువుకి {కేశవ - కే (కేవలము) ఈశ (ప్రభువు), విష్ణువు}; పరం = ఇతరమై; అని = అని; పల్కు = పలుకు; రాజ = రామ; కీరావళియును - కీర = చిలుకల; ఆవళియును = గుంపులును; మహిమ - మహిమన్ = గొప్పగ; జగద్విష్ణుమయమఖిలమ్మని - జగత్ = సృష్టి; విష్ణు = విష్ణువుతో; మయము = నిండినది; అఖిలమ్ము = మొత్తము అంతయును; అని = అని; చదివెడు = చదువు; శారికా = గోరువంకల; సముదాయంబునేపారఁగా - సముదాయంబున్ = గుంపులును; ఏపారఁగాన్ = అతిశయించగ; జితం = జయము; తే = నీకు; పుండరీకాక్ష = హరి {పుండరీకాక్షుడు - తామరాకుల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; యని - అని = అని; లీలఁబాడు - లీలఁన్ = విలాసముగ; పాడు = పాడుతున్న; పికావళియును - పిక = కోకిలల; ఆవళియును = మూకలును; లలిమీఱఁగా - లలిమీఱఁగన్ = ఇంపారగ; మంగళం = శుభము; మధుసూదన = విష్ణుమూర్తీ {మధుసూదన - మధువను రాక్షసుని చంపినవాడు, భగవంతుడు}; యనుచుఁబల్కెడు - అనుచుఁన్ = అంటూ; పల్కెడున్ = క్రేంకారవములు పలుకు; మయూరావళియునుదవిలి - మయూర = నెమళ్ళ; ఆవళియునున్ = గుంపులును; తవిలి = ఇష్టపూర్తిగ;

2-228.1-తే.| శ్రౌషడ్వషట్స్వధేత్యాది - శ్రౌషట్ = శ్రౌషట్; వషట్ = వషట్; స్వధాత్ = స్వధాత్; ఆది = మొదలగు; శబ్ద = శబ్దములు; కలితముగ = కలుగునట్లు; మ్రోయు = మోగే; మధుప = తేనెటీగల; నికాయములునుగలిగి - నికాయంబులును = గుంపులును; కలిగి = కలిగి; యఖిలైక - అఖిలలైక = మొత్తము అంతా; దివ్య = దివ్యమైన; మంగళ = శుభకర; విలాస = విలాసమైన; మహిమఁజెన్నొందు - మహిమన్ = గొప్పదనముతో; చెన్నొందు = అందము పొందుతున్నది; వైకుంఠ = వైకుంఠ; మందిరంబు - మందిరంబున్ = పురమునున్.

2-229-వ.| మఱియుంబయోధరావళీ - మఱియున్ = ఇంకను; పయోధర = మేఘముల; ఆవళీ = సముదాయముతో; విభాసితనభంబునుంబోలె - విభాసిత = ప్రకాశిస్తున్న; అభంబునున్ = ఆకాశమును; పోలెన్ = వలె; వెలుంగుచున్న =

వెలిగిపోతున్న; **యద్దివ్య** - ఆ = ఆ; దివ్య = దివ్యమైన; **ధామంబునందు** - ధామంబున్ = భవనమును; అందున్ = దానిలో.

2-230-సీ.| **సలలితేందీవర** - స = చక్కటి; లలిత = మనోజ్ఞమైన; ఇందీవర = నల్లకలువల వంటి; **శ్యామాయమానోజ్జ్వలాంగులు** - శ్యామాయమాన = నల్లని రంగుతో ; ఉజ్జ్వల = ప్రకాశిస్తున్న ; అంగులు = దేహములు కలవారు; నవ్య = కొత్త; **పీతాంబరులును** - పీత = పచ్చని పట్టు; అంబరులున్ = వస్త్రములును; **ధవళారవింద** - ధవళ = తెల్లని; అరవింద = పద్మముల వంటి; సుందర = అందమైన; పత్ర = దళముల వంటి; నేత్రులు = కన్నులు కలవారు; సుకుమార = సుకుమారమైన; తనులు = శరీరములు కలవారు; భాసుర = కాంతివంతమైన; **వినూత్న** - విన్నూత్న = సరికొత్త; రత్న = మణులతో; విభూషణ = విశేష ఆభరణములు; గ్రైవేయ = దండలు; కంకణ = కంకణములు; హార = హారములు; కేయుర = దండ వంకీలు; మంజీర = అందెలు, నూపురములు; ధరులు = ధరించిన వారు; నిత్య = నిత్యము; యౌవనులు = యువకులుగ నుండువారు; వినిర్మల = చక్కటి నిర్మలమైన; చరితులు = ప్రవర్తన కలవారును; **రోచిష్ణులును** - రోచిష్ణులునున్ = కాంతులు చిందించు వారును ; హరి = విష్ణువుయొక్క; రూప = రూపమును; **ధరులునగు** - ధరులు = ధరించిన వారును; అగు = అయిన;

2-230.1-తే.| సునందుండు = సునందుడు; **నందుండునర్హణుండుఁబ్రబలుఁడునునాదియగు** - నందుండు = నందుడు; అర్హణుండు = అర్హణుడు; ప్రబలుఁడునున్ = ప్రబలుడును; ఆదియగు = మొదలగు; నిజ = తన; పార్శ్వచరులు = సహచరులు; **మఱియు** - మఱియున్ = ఇంకను; వైడూర్య = వైడూర్యములు {వైడూర్యములు - విడూర దేశమున పుట్టిన రత్నములు}; **విద్రుమామల** - విద్రుమ = పగడములు; అమల = నిర్మలమైన; మృణాళ = తామర తూడులతో; తుల్య = సమానమైన; **గాత్రులుదను** - గాత్రులు = శరీరులు; తనున్ = తనను; **భక్తితో** - భక్తిన్ = భక్తి; తోన్ = తో; **భజింప** - భజింపన్ = సేవిస్తుండగ.

2-231-సీ.| **క్షాళితాఖిల** - క్షాళిత = కడుగబడిన; అఖిల = సమస్తమైన; కల్మష = పాపముల; **వ్రజామరనదీ** - వ్రజ = సమూహములు గల ; అమరనదీ = దేవ గంగా నది ; జనక = పుట్టించిన; కోమల = సుకుమారమైన; **పదాబ్జములవానినఖిల** - పద = పాదములు అను ; అబ్జములన్ = పద్మములు ఉన్న; వాని = వానిని; అఖిల = సమస్తమైన; **సంపత్కారణాపాంగ** - సంపత్ = సంపదలకు; కారణ = హేతువైన; అపాంగ = కటాక్షణ వీక్షణములు కల; లక్ష్మి = లక్ష్మిదేవి; విలసిత = అలంకరించిన; **వక్షఃస్థలంబువానిఁబద్మ** - వక్షఃస్థలంబున్ = వక్షము; వానిఁన్ = కలవానిని; పద్మ = పద్మములకు; **మిత్రామిత్ర** - మిత్ర = మిత్రుడు (సూర్యుడు); అమిత్ర = శత్రువు (చంద్రుడు); భాసిత = ప్రకాశిస్తున్న; కరుణా = దయ; **తరంగిత** - తరంగితన్ = తరంగములను వెలువరించు; చారు = చక్కని; నేత్రముల = కన్నులు కల; **వాని** - వానిన్ = వానిని; భువన = లోకములను; నిర్మాణ = నిర్మించు; నైపుణ = నిపుణత్వము గల (బ్రహ్మ); భవ్య = దేవుడు; నిజ = అతని; జన్మ = పుట్టుకకు; కారణ = కారణమైన; నాభి = బొడ్డు నందలి; పంకజము = పద్మము కల; **వానినహి** - వానిన్ = వానిని; అహి = సర్పములకు;

2-231.1-తే.| **హితాహిత** - హిత = ఇష్టుడు (శేషుడు); అహిత = గరుడుడు; శయన = శయ్యగను; **వాహనముల** - వాహనములు = వాహనముగను; **వాని** - వానిన్ = కల వానిని; **సేవితామర** - సేవిత = సేవిస్తున్న; అమర = దేవతలు; తాపస = మునులు; శ్రేణి = సమూహములు; **వానినఖిల** - వానిన్ = కలవానిని; అఖిల = సమస్త; **లోకంబులకు** - లోకంబులన్ = లోకముల; కున్ = కు; **గురుఁడైన** - గురుఁడు = గురువు; ఐన = అయిన; **వానిగాంచెబరమేష్ఠిగన్నుల** - వానిన్ = వానిని; కాంచెన్ = దర్శించెను; పరమేష్ఠిన్ = బ్రహ్మ {పరమేష్ఠి - అత్యున్నతమైన సంకల్పశక్తుడు}; కన్నుల = కన్నుల; **కఱవుదీఱ** - కఱవున్ = కరువు; తీఱన్ = తీరునట్లు.

2-232-క.| కమనీయ = మనోహరమైన; రూప = రూపము; **రేఖా** - రేఖ = సౌష్టవముల; **రమణీయతఁజాలనొప్పు** - రమణీయతఁన్ = మనోజ్ఞతతో; చాలన్ = మిక్కిలి; ఒప్పు = చక్కగ ఉన్న; రమణీ = స్త్రీ; మణి = రత్నము; **యక్కమలాలయదన** - ఆ = ఆ; కమలాలయ = లక్ష్మీదేవి {కమలాలయ - కమలములు ఆలయముగ కలది, లక్షీదేవి}; తన = తన యొక్క; మృదు = మృదువైన; కర = చేతులు అను; **కమలంబుల** - కమలంబులన్ = పద్మములతో; విభుని = ప్రభువు (విష్ణుమూర్తి); పాద = పాదములు అను; **కమలములొత్తన్** - కమలములు = పద్మములు; ఒత్తన్ = ఒత్తుచుండగ.

2-233-వ.| **వెండియు** - వెండియున్ = మరియు.

2-234-శా.| **శ్రీకాంతాతిలకంబు** - శ్రీకాంతాతిలకంబున్ = లక్ష్మీదేవి అను {శ్రీకాంతా తిలకము- శుభకరమైన స్త్రీలలో ఉత్తమురాలు - లక్ష్మి }; రత్న = రత్నముల; రుచి = కాంతుల; **రాజి** - రాజిన్ = పుంజములచే; **ప్రేంఖిత** - ప్రేంఖితన్ = ఊపబడుతున్న; స్వర్ణ = బంగారు; డోలా = ఊయల; కేళిన్ = కేళితో; విలసిల్లి = ప్రకాశిస్తూ; **తత్కచ** - తత్ = ఆమె; కచ = కొప్పు; **భరాలంకార** - భర = నిండా ఉన్న; అలంకార = అలంకరింపబడ్డ; **స్రగ్గంధ** - స్రక్ = పూలదండ యొక్క; గంధ = సువాసన వలన; **లోభాకీర్ణ** - లోభ = ఆకాంక్ష; ఆకీర్ణ = సంకీర్ణమై; **ప్రచరన్మధువ్రత** - ప్రచరత్ = తిరుగుతున్న; మధువ్రత = తుమ్మెదల యొక్క; **మనోజ్ఞాలోల** - మనోజ్ఞ = మనోహరమైన; ఆలోల = సంచలిస్తున్న; **నాదంబు** - నాదంబున్ = ఝుంకార నాదముతో; **లస్తోకానుస్వర** - అస్తోక = గొప్ప; అనుస్వర = శృతి కల్పుతున్న; **లీలనొప్పఁగ** - లీలన్ = విధముగ; ఒప్పఁగన్ = ఒప్పునట్లు; **నిజేశున్** - నిజ = తన; ఈశున్ = భర్తను; **వేడ్కతోఁబాడఁగన్** - వేడ్కన్ = ఇష్టము; తోఁన్ = తో; పాడఁగన్ = కీర్తిస్తుండగ.

2-235-వ.| అట్టి = అటువంటి; నిత్య = నిత్యమైన; **విభూతి** - విభూతిన్ = విభూతుల; **యందు** - అందున్ = లో.

2-236-మ.| సతత = ఎడతెగని; **జ్ఞాన** - జ్ఞాన = జ్ఞానము; రమా = లక్ష్మి; **యశోబల** - యశస్ = యశస్సు; బల = బలము; **మహైశ్వర్యాది** - మహా = గొప్ప; ఐశ్వర్య = ఐశ్వర్యము; ఆది = మొదలగు నవి; యుక్తున్ = కలిగి ఉన్న వానిని; **జగత్పతి** - జగత్పతిన్ = జగత్పతిని {జగత్పతి - లోకములకు ప్రభువు, విష్ణువు}; **యజ్ఞేశుననంతునచ్యుతు** - యజ్ఞేశున్ = యజ్ఞేశుని {యజ్ఞేశుడు - యజ్ఞమునకు అధిపతి - విష్ణువు}; అనంతున్ = అనంతుని {అనంతుడు - అంతములేని వాడు}; అచ్యుతు =

అచ్యుతుని {అచ్యుతు - చ్యుతము లేనివాడు, విష్ణువు}; దళత్పంకేరుహాక్షున్ - దళత్పంకేరుహాక్షున్ = దళత్పంకేరుహాక్షుని {దళత్పంకేరుహాక్షుడు - వికసించినపద్మముల వంటికన్నులు ఉన్నవాడు , విష్ణువు. పంకేరుహము - బురదలో పుట్టునది }; శ్రియఃపతినాద్యంతవికారదూరుఁగరుణాపాథోనిధిన్ - శ్రియఃపతి = శ్రియఃపతిన్ {శ్రియఃపతి - శ్రియస్ (శ్రేయస్సు) నిచ్చు పతి (ప్రభువు), విష్ణువు)}; ఆద్యంతవికారదూరుఁన్ = ఆద్యంతవికారదూరుఁని {ఆద్యంతవికారదూరుడు - మొదలు అంతము అను వికారములు లేనివాడు, విష్ణువు}; కరుణాపాథోనిధిన్ = కరుణాపాథోనిధిని {కరుణాపాథోనిధి - దయకు సముద్రము వంటివాడు, విష్ణువు}; సాత్వతాంపతి - సాత్వతాంపతిన్ = సాత్వతాంపతిని {సాత్వతాంపతి - సాత్వతులకు ప్రభువు, సాత్వతులు - సాత్వత వంశస్థులు లేక సత్వగుణులు, కృష్ణునికి 4 తరముల పూర్వపు సాత్వతి అనునామె వంశము}; వర్ధిష్ణు - వర్ధిష్ణున్ = వర్ధిష్ణుని {వర్ధిష్ణుడు - వృద్ధి చెందువాడు, విష్ణువు}; సహిష్ణు - సహిష్ణున్ = సహిష్ణున్ {సహిష్ణుడు - సకలము ధరించు వాడు, విష్ణువు}; విష్ణు - విష్ణున్ = విష్ణువుని {విష్ణువు - సమస్త మందును వ్యాపించిన వాడు }; గుణవిభ్రాజిష్ణు - గుణవిభ్రాజిష్ణున్ = గుణవిభ్రాజిష్ణుని {గుణవిభ్రాజిష్ణుడు - గుణములచే విశేషముగ ప్రకాశించు వాడు, విష్ణువు}; రోచిష్ణునిన్ = రోచిష్ణుని {రోచిష్ణుడు - ప్రకాశించు వాడు, విష్ణువు}.

2-237-మ.| దరహాసామృత = చిరునవ్వు అను అమృతముతో {దరహాసామృతపూరితాస్యుడు - చిరునవ్వు అను అమృతముతో నిండిన ముఖము కలవాడు , విష్ణువు}; పూరితాస్యు - పూరితాస్యుడు = నిండిన మోమువాడు ; నిజభక్తత్రాణపారాయణున్నరుణాంభోరుహపత్రలోచనునిఁబీతావాసుఁద్రైలోక్యసుందరు - నిజ = తన {నిజభక్తత్రాణపారాయణు - తనభక్తులను కాపాడుటలో బహునేర్పరిని విష్ణువు}; భక్త = భక్తులను; త్రాణ = కాపాడుటలో; పారాయణున్ = బహునేర్పరిని; అరుణాంభోరుహపత్ర = ఎఱ్ఱకలువ రేకుల వంటి {అరుణాంభోరుహపత్రలోచనుడు - ఎఱ్ఱకలువల రేకుల వంటి కన్నులు ఉన్నవాడు, అంభోరుహము - నీట పుట్టినది, పద్మము}; లోచనుఁనిన్ = కన్నులు ఉన్నవానిని; పీతావాసుఁన్ = పీతావాసుని {పీతావాసుఁడు - పచ్చని పట్టువస్త్రము ధరించిన వాడు, విష్ణువు}; త్రైలోక్యసుందరున్ = త్రైలోక్యసుందరుని {త్రైలోక్యసుందరుడు - మూడులోకములకు సుందరుడు , విష్ణువు}; మంజీర = అందెలు; కిరీట = కిరీటము; కుండల = చెవి కుండలములు; ముఖోద్యద్భూషు - ముఖ్య = మొదలైన; ఉద్యత్ = ప్రకాశిస్తున్న; భూషు = భూషణముల వానిని; యోగీశ్వరేశ్వరు - యోగీశ్వరేశ్వరున్ = యోగీశ్వరేశ్వరుని {యోగీశ్వరేశ్వరుడు - యోగులలో శ్రేష్టులకు ప్రభువు, విష్ణువు}; లక్ష్మీయుతవక్షుఁజిన్మయు - లక్ష్మీయుతవక్షున్ = లక్ష్మీయుతవక్షుని {లక్ష్మీయుతవక్షుడు - లక్ష్మీదేవి వక్షస్థలమున ఉన్నవాడు, విష్ణువు}; చిన్మయున్ = చిన్మయుని {చిన్మయుడు - (చిత్ అను) జ్ఞానము కలవాడు, విష్ణువు}; దయాసాంద్రుఁజతుర్బాహునిన్ - దయాసాంద్రున్ = దయాసాంద్రుని {దయాసాంద్రుడు - దయ దట్టముగ కలవాడు, విష్ణువు}; చతుర్బాహునిన్ = చతుర్బాహుని {చతుర్బాహుడు - నాలుగు చేతులు ఉన్నవాడు, విష్ణువు}.

2-238-వ.| మఱియుననర్ఘ - మఱియున్ = ఇంకా; అనర్ఘ = అమూల్య; రత్న = రత్నములు; మయ = తాపడము చేసిన; సింహాసనాసీనుండును - సింహాసన = సింహాసనమున {సింహాసనము - గుహ (పై పొట్ట యందు పక్కటెముకల క్రింద గుండె దిగువ ఉండు గుహ వంటి స్థానమని యోగశాస్త్రార్థము), ఈ గుహలో ఆసీనుడైన భగవంతుని ధ్యానించుట యోగ సాధనమార్గము లలో ముఖ్యమైనది. ఉదా. నరుల గుహలో నుండు వాడు నృసింహుడు,}; ఆసీనుండునున్ = అలంకరించిన వాడు; సునంద =

సునందుడు; నంద = నండుడు; కుముదాది - కుముద = కుముద; ఆది = మొదలగు వారిచే; సేవితుండునుబ్రకృతి - సేవితుండునున్ = సేవింపబడు వాడును; ప్రకృతి = ప్రకృతి; పురుష = పురుషుడు; మహదహంకారంబులను - మహత్ = మహత్తు; అహంకారంబులునున్ = అహంకారములు అను; చతుశ్శక్తులునుగర్మేంద్రియ - చతుశ్శక్తులునున్ = నాలుగు శక్తులున; కర్మేంద్రియ = కర్మేంద్రియములును (5); జ్ఞానేంద్రియ - జ్ఞానేంద్రియ = జ్ఞానేంద్రియములును ( 5); మనోమహాభూతంబులును - మనస్ = మనస్సును ( 1); మహాభూతంబులునున్ = మహాభూతములును (6) అను {మహాభూతములు - (6) నీరు, వాయువు, నిప్పు, నేల, ఆకాశము మరియు మనస్సు}; షోడశ = పదహారు; శక్తులునుబంచ - శక్తులునున్ = శక్తులును; పంచ = ఐదు; తన్మాత్రంబులునుంబరివేష్టింపఁగోట్యర్క - తన్మాత్రంబులునున్ = తన్మాత్రలును {పంచ తన్మాత్రంబులు - శబ్దము , స్పర్శము, రూపము, రుచి, వాసన వాని మూల తత్వములు ( 5)}; పరివేష్టింపన్ = చేరి కొలుస్తుండగ; కోటి = కోటి మంది; అర్క్య = సూర్యుల; ప్రభా = కాంతితో; విభాసితుండును - విభాసితుండునున్ = విశేషముగ ప్రకాశించువాడును; స్వేతరాలభ్య - స్వ = తన కంటె; ఇతర = ఇతరులకు; అలభ్య = దొరకని; స్వాభావిక = సహజసిద్ధముగ; సమస్తైశ్వర్యాతిశయుండునునై - సమస్త = సమస్తమైన; ఐశ్వర్య = వైభవములతోను; అతిశయుండునున్ = అతిశయిస్తున్న వాడును; ఐ = అయ్యి; స్వ = స్వంత; స్వరూపంబునంగ్రీడించు - స్వరూపంబునన్ = స్వరూపముతో; క్రీడించు = క్రీడిస్తుండు; సర్వేశ్వరుండైన - సర్వేశ్వరుండున్ = సర్వమునకు ఈశ్వరుడును ; ఐన = అయినట్టి; పరమపురుషుంబురుషోత్తముంబుండరీకాక్షు - పరమపురుషున్ = ఉత్తమోత్తమపురుషుని {పరమపురుషుడు - ఉత్తమోత్తమ పురుషుడు , విష్ణువు}; పురుషోత్తమున్ = పురుషోత్తముని {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు }; పుండరీకాక్షున్ = పుండరీకాక్షుని {పుండరీకాక్షుడు - పుండరీకముల (తామరాకుల) వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; నారాయణుంజూచి - నారాయణున్ = నారాయణుని {నారాయణుడు - నారములందు వసించు వాడు }; చూచి = చూసి; సాంద్రానంద - సాంద్ర = మిక్కిలి; ఆనంద = ఆనందము తో; కందళిత = చిగురించిన; హృదయారవిందుండును - హృదయ = హృదయము అను; అరవిందుండునున్ = పద్మము కలవాడును; రోమాంచకంచుకిత - రోమాంచక = గగుర్పాటుచేత; అంచుకిత = అలంకరింపబడిన; శరీరుండును = దేహము కలవాడును; ఆనంద = అనందపు; బాష్ప = కన్నీటి; ధారా = ధారలతో; సిక్త = తడసిన; కపోలుండునునగుచు - కపోలుండునున్ = బుగ్గలు కలవాడును; అగుచున్ = అగుచు.

2-239-క.| వర = శ్రేష్టమైన; పరమహంస = యతీంద్రులకు {పరమహంస - హంస అను శ్వాసతో పరమమైన వాడు}; గమ్య = గమ్యముగ; స్ఫురణందనరారు - స్ఫురణన్ = తెలియబడుతూ; తనరారు = ఒప్పుతుండు; పరమపురుషుని - పరమపురుషునిన్ = పరమపురుషుని {పరమపురుషుడు - ఉత్తమోత్తమ పురుషుడు, అన్నిటికి (పరమై) పైన ఉండు వాడు }; పద = పాదములు అను; పంకరుహములకునజుఁడు - పంకరుహములకున్ = పద్మములకు {పంకరుహములు - పంకము నందు పుట్టునవి, పద్మములు}; అజుఁడు = బ్రహ్మాదేవుడు {అజుడు - (ఏ గర్భమందును) జన్మము లేనివాడు, బ్రహ్మాదేవుడు}; చతుశ్శిరములు - చతుస్ = నాలుగు; శిరములున్ = తలలు; సోఁకంగ - సోఁకంగన్ = తాకునట్లు; నతులుసేసిన - నతులున్ = నమస్కారములు; చేసినన్ = చేయగా; హరియున్ = విష్ణువు కూడ.

2-240-చ.| ప్రియుఁడగు - ప్రియుఁన్ = ఇష్టుడు; అగు = అయిన; బొడ్డుఁదమ్మి - బొడ్డుఁదమ్మిన్ = నాభి పద్మమున పుట్టిన; తొలి = మొదటి {తొలి బిడ్డడు - మొదట (సృష్టికే మొదట) పుట్టినవాడు }; బిడ్డఁడు = పుత్రుడు; వేలుపుఁబెద్ద - వేలుపున్ = దేవతలకు; పెద్ద = పెద్దవాడును; భూత = జీవుల; సంచయములఁజేయు - సంచయములఁన్ = సమూహములను; చేయున్ = చేసే; కర్త - కర్తన్ = కర్తయును; నిజ = తన; శాసన = పాలనకు; పాత్రుఁడు - పాత్రుఁడున్ = అర్హుడును; ధాత - ధాతన్ = బ్రహ్మదేవుడు; మ్రొక్కి నన్ = నమస్కరించగ; దయదళుకొత్తఁన్పల్కెఁబ్రమద - దయన్ = కరుణ; తళుకొత్తఁన్ = పొంగిపొరలగ; పల్కెఁన్ = పలికెను; ప్రమదన్ = తన్మయత్వపు; స్మిత = చిరునవ్వు కల; చారు = అందమైన; ముఖారవిందుఁడై - ముఖ = ముఖము అను ; అరవిందుఁడు = పద్మము కలవాడు; ఐ = అయ్యి; నయమునఁబాణి - నయమునఁన్ = చనువుగ; పాణి = చేయి అను; పంకజమునన్ = పద్మముతో; హరి = విష్ణువు; యాతని - ఆతని = అతని (బ్రహ్మదేవుని); దేహమంటుచున్ - దేహమున్ = శరీరమును; అంటుచున్ = తాకుతూ.

2-241-ఆ.| కపట = కపటము కల; మునులకెంత - మునులన్ = మునులను; ఎంతన్ = ఎంత; కాలమునకునైన - కాలమునకున్ = కాలమునకు; ఐనన్ = అయినప్పటికిని; సంతసింప - సంతసింపన్ = సంతోషింపను; నేను - నేనున్ = నేను; జలజగర్భ = బ్రహ్మదేవ {జలజగర్భుడు - జలజ (నీట పుట్టిన, పద్మము) అను గర్భమున పుట్టిన వాడు , బ్రహ్మదేవుడు}; చిర = చిరకాలము చేసిన; తపస్సమాధిఁజెంది - తపస్ = తపస్సు చేయుచు; సమాధిఁన్ = సమాధిని; చెందిన్ = పొంది; విసర్గేచ్ఛ - విసర్గ = చక్కటి సృష్టిచేయు; ఇచ్ఛన్ = కోరికతో; మెలఁగు = వర్తిస్తున్న; నిన్నుఁబరిణమింతుఁగాని - నిన్నున్ = నిన్ను; పరిణమింతున్ = మెచ్చుదును; కాని = కాని.

2-242-తే.| భద్రమగుఁగాక - భద్రము = క్షేమము; అగుఁన్ = అగును; గాక = గాక; నీకునో - నీకున్ = నీకు; ఓ = ఓ; పద్మగర్భ = బ్రహ్మదేవ {పద్మగర్భుడు - పద్మమునందు పుట్టిన వాడు, బ్రహ్మ దేవుడు }; వరమునిపుడిత్తునెఱిఁగింపు - వరమున్ = వరములను; ఇపుడున్ = ఇప్పుడే; ఇత్తున్ = ఇచ్చెదను; ఎఱిగింపు = తెలుపుము; వాంఛితంబు - వాంఛితంబున్ = కోరికను; దేవ = దేవతలకే; దేవుఁడనగునస్మదీయ - దేవుఁడన్ = దేవుడను; అగున్ = అయిన; అస్మదీయ = నా; పాద = పాదముల; దర్శనంబవధి - దర్శనంబున్ = దర్శనమే; అవధి = హద్దు; విపత్తి = ఆపదల; దశలకనఘ - దశలన్ = దశల; కున్ = కు; అనఘ = పాపములు లేనివాడ.

2-243-చ.| సరసిగర్భ - సరసిన్ = పద్మమున {సరసి - సరసున పిట్టునది, పద్మము}; గర్భ = పుట్టిన వాడ {సరసిగర్భుడు - పద్మమున పుట్టిన వాడు , బ్రహ్మ దేవుడు }; నీ = నీ; యెడఁనొంది - ఎడఁన్ = అందు; బ్రసన్నతనొంది - ప్రసన్నతన్ = ప్రసన్నతను; ఒంది = పొంది; మదీయ = నాయొక్క; లోకమేనిరవుగఁజూపుటెల్లనునహేతుక - లోకమున్ = లోకమును; ఏను = నేను; ఇరవుగఁన్ = చక్కగ, నెలకొని ఉండగ ; చూపుట = చూపించుట; ఎల్లనున్ = అంతయును; అహేతుక = అకారణ; భూరి = మిక్కిలి గొప్ప; దయా = దయతో కూడిన; కటాక్ష = కటాక్షమును; విస్ఫురణన - విస్ఫురణనన్ = విశిష్టముగ చూపుటకే; కాని = కాని; నీదగు - నీది = నీది; అగున్ = అయిన; తపోవిభవంబునఁగాదు - తపస్ = తపస్సు యొక్క; విభవంబునఁన్ = వైభవము వలన; కాదు = కాదు; నీ = నీవు; తపశ్చరణము - తపస్ = తపస్సు; చరణము =

చేయుట; నాదు = నా యొక్క; వాక్యముల = మాటల; సంగతిఁగాదె - సంగతిన్ = వలన; కాదె = కదా; సరోజసంభవా - సరోజ = పద్మము అందు {సరోజసంభవ - సరోజ (సరసున పుట్టినది, పద్మము) అందు పుట్టిన వాడు, బ్రహ్మదేవుడు}; సంభవా = పుట్టిన వాడ. బ్రహ్మదేవుడా.

2-244-క.| తపమనఁగ - తపము = తపము; అనఁగన్ = అంటే; మత్స్వరూపము - మత్ = నా యొక్క; స్వరూపము = స్వరూపము; తపమను - తపము = తపము; అను = అను; తరువునకు - తరువునకున్ = వృక్షమునకు; ఫల = ఫలముల; వితానము - వితానమున్ = సమూహములకు; నేనా - నేన్ = నేనే; ఆ = ఆ; తపముననే - తపముననే = తపస్సు వలనే; జనన = సృష్టి; స్థిత్యుపసంహరణములొనర్చుచుండుదుఁదనయా - స్థితి = స్థితి; ఉపసంహరణములన్ = లయములను; ఒనర్చుచున్ = చేయుచు; ఉండుదున్ = ఉండుదును; తనయా = పుత్రా;

2-245-క.| కావున - కావునన్ = అందుచేత; మద్భక్తికిఁదపమే - మత్ = నా యందలి; భక్తిన్ = భక్తి; కిన్ = కి; తపము = తపస్సు; ఏ = ఏ; విధమున - విధమునన్ = విధముగ; మూల = ముఖ్యమైన; ధనమొనిది - ధనమొ = సంపదో; ఇది = ఇదియంతయు; నీ = నీయొక్క; మది - మదిన్ = మనసులో; రాజీవభవ - రాజీవ = పద్మము లో; భవ = పుట్టినవాడ, బ్రహ్మదేవుడ; యెఱిఁగి - ఎఱిఁగి = తెలిసి; తపమిటుగావించుట - తపమున్ = తపస్సు; ఇటున్ = ఈ విధముగ; కావించుటన్ = చేయుటచేత; విగత = తొలగిన; మోహ - మోహన్ = మోహమును; కర్ముఁడవింకన్ - కర్ముఁడవు = కర్మలు కలవాడవు; ఇంకన్ = ఇకపైన.

2-246-క.| అని = అని; యానతిచ్చి - ఆనతిచ్చి = అనుగ్రహించి; కమలజ = బ్రహ్మదేవ {కమలజుడు - కమలమున పుట్టినవాడు}; యెనయఁగ - ఎలయఁగన్ = తగినట్లుగ; భవదీయ - భవదీయన్ = నీ యొక్క; మానసేప్సితమేమైననునిత్తు - మానస = మనసులోని; ఈప్సితమున్ = కోరికను; ఏమి = ఏది; ఐననున్ = అయినను; ఇత్తున్ = ఇచ్చెదను; వేఁడుమనినను - వేఁడుము = కోరుకొనుము; అనినను = అనగా; వనరుహసంభవుఁడు - వనరుహ = పద్మమున {వనరుహము - నీట పుట్టినది, పద్మము}; సంభవుఁడున్ = పుట్టినవాడును, బ్రహ్మదేవుడును {వనరుహసంభవ - పద్మమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; వికచ = వికసించిన; వదనుండగుచున్ - వదనుండున్ = ముఖము కలవాడు; అగుచున్ = అగుచు.

2-247-చ.| హరి = విష్ణువు {హరి - సర్వ పాపములను హరించు వాడు, భగవంతుడు}; వచనంబులాత్మకుఁబ్రియంబొనరింపఁబయోజగర్భుఁడో - వచనంబున్ = మాటలు; ఆత్మ = మనసున; కున్ = కు; ప్రియంబున్ = సంతోషమును; ఒనరింపన్ = కలిగింపగ; పయోజ = పద్మమున {పయోజగర్భుడు - పయోజ (నీట పుట్టినది, పద్మము) లో పుట్టిన వాడు, బ్రహ్మ దేవుడు}; గర్భుఁడు = పుట్టిన వాడు, బ్రహ్మదేవుడు; ఓ = ఓ; పరమపదేశ - పరమపద = పరమపదమునకు; ఈశ = ప్రభువా; యోగి = యోగుల; జన = సమూహముల; భావన = ధ్యాన స్వరూపుడ; యీ - ఈ = ఈ; నిఖిలోర్వి - నిఖిల = సమస్త; ఉర్విన్ = లోకములు; యందు - అందున్ = లోను; నీ = నీవు; యరయని - అరయని = తెలియని; యట్టి - అట్టి = అటువంటి; యర్థమొకఁడైనను గల్గునె - అర్థము = విషయము; ఒకఁడు = ఒక్కటి; ఐనను =

అయిననను; కల్గునే = ఉన్నదా; యైన - ఐనన్ = అయిననను; నా = నాయొక్క; మదిన్ = మనసున; బెరసిన - బెరసినన్ = కలిగిన; కోర్కి - కోర్కిన్ = కోరికను; దేవ = దేవుడా; వినిపింతు - వినిపింతున్ = వినిపించెదను; దయా = కరుణతో కూడిన; మతిఁజిత్తగింపవే - మతిఁన్ = మనసుతో; చిత్తగింపవే = అవధరింపుము, వినుము.

2-248-వ.| దేవా - దేవ = దేవుడు; సర్వ = సమస్తమైన; భూతాంతర్యామివై - భూత = జీవులలోను; అంతర్యామివిన్ = అంతర్యామివి, లోన ఉండేవాడవు {అంతర్యామి - అతరమందు (లోపల) యామి వ్యాపించి ఉండువాడు , అంతరాత్మ, భగవంతుడు}; ఐ = అయ్యి; భగవంతుండవైన - భగవంతుడవున్ = భగవంతుడవు {భగవంతుడు - సమస్త మహిమలు కలవాడు}; ఐన = అయినట్టి; నీకు - నీకున్ = నీకు; నమస్కరించి = మొక్కి; మదీయ = నా యొక్క; వాంఛితంబు - వాంఛితంబున్ = కోరికను; విన్నవించెదనవధరింపుమవ్యక్త - విన్నవించెదన్ = వినిపించెదను; అవధరింపుము = ఆలకించి ధరించు; అవ్యక్త = అవ్యక్తమైన; రూపంబులై - రూపంబులున్ = స్వరూపాలు; ఐ = అయ్యి; వెలుంగు = ప్రకాశించే; భవదీయ = నీ; స్థూల = స్థూలమైన; సూక్ష్మ = సూక్ష్మమైన; రూపంబులును - రూపంబులునున్ = స్వరూపములును; నానా = అనేక; శక్త్యుపబృంహితంబులైన - శక్తి = శక్తులు; ఉపబృంహితంబున్ = పెంపొందినవి; ఐన = అయిన; బ్రహ్మాది - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగు; రూపంబులును - రూపంబులునున్ = స్వరూపములును; నీయంతనీవే = నీయంతనీవే; ధరించి = ధరించి, స్వీకరించి; జగదుత్పత్తి - జగత్ = లోకములను; ఉత్పత్తిన్ = సృష్టి; స్థితి = స్థితి; లయంబులందంతుకీటకంబునుంబోలెఁగావించుచునమోఘ - లయంబులన్ = లయములను; తంతుకీటకంబునున్ = సాలెపురుగు; పోలెన్ = వలె; కావించుచున్ = చేయుచు; అమోఘ = అమోఘమైన, తిరుగులేని; సంకల్పుండవై - సంకల్పుండవు = సంకల్పము కలవాడవు ; ఐ = అయ్యి; లీలా - లీలన్ = లీలల {లీల - ప్రయత్నరహితముగను , లేనిది ఉన్నట్లనిపింప జేయు}; విభూతిఁగ్రీడించు - విభూతిన్ = వైభవములలో; క్రీడించు = క్రీడించెడి; మహిమంబుదెలియునట్టి - మహిమంబున్ = మహిమను; తెలియున్ = తెలిసికొనగల; అట్టి = సరిపడునట్టి; పరిజ్ఞానంబుఁగృపసేయుము - పరిజ్ఞానమున్ = నేర్పును; కృపన్ = దయ; చేయుము = చేయుము; భవదీయ - భవదీయ = నీ యొక్క; శాసనంబున - శాసనంబునన్ = ఆజ్ఞానుసారము; జగన్నిర్మాణంబుగావించునపుడు - జగత్ = లోకములను; నిర్మాణంబున్ = నిర్మాణమును; కావించున్ = చేయుచున్న; అపుడు = అప్పుడు; బ్రహ్మాభిమానంబునంజేసి - బ్రహ్మ = బ్రహ్మను అను; అభిమానంబునన్ = అహంకారము; చేసి = వలన; యవశ్యంబును - అవశ్యంబునున్ = తప్పక; మహదహంకారంబులు - మహత్ = గొప్పతన; అహంకారంబులున్ = అహంకారములు; నా = నా; మదింబొడముంగావునఁదత్పరిహారార్థంబు - మదిన్ = మనసున; పొడమున్ = పుట్టును; కావునన్ = అందచేత; తత్ = వాని; పరిహారాన్ = విరుగుడు; అర్థంబున్ = కోసము; వేడెద - వేడెదన్ = ప్రార్థించెదను; నన్నుంగరుణార్ద్ర - నన్నున్ = నన్ను; కరుణ = దయతో; ఆర్ద్ర = ఆర్ద్రమైన, మెత్తబడ్డ; దృష్టి - దృష్టిన్ = దృష్టితో; విలోకించి = చూచి; దయసేయుమని - దయసేయుము = ప్రసాదించుము; అని = అని; విన్నవించిననాలించి - విన్నవించినన్ = వేడుకొనిన; ఆలించి = విన్నవాడై; పుండరీకాక్షుండతనికిట్లనియె - పుండరీకాక్షుండున్ = పుండరీకాక్షుడు {పుండరీకాక్షుడు - పుండరీకముల (తెల్లతామరల) వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; అతనిన్ = అతనికి (బ్రహ్మదేవుని); కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

2-249-క.| **వారిజభవ** - వారిజ = పద్మమున; భవ = పుట్టినవాడ (బ్రహ్మదేవుడా); **శాస్త్రార్థ** - శాస్త్ర = శాస్త్రముల; అర్థ = భావములు; విచార = విశేషముగ చర్చించుకొను; **జ్ఞానమును** - జ్ఞానమును = జ్ఞానమును; **భక్తి** - భక్తిన్ = భక్తియును; సమధిక = చక్కటి; **సాక్షాత్కారములను** - సాక్షాత్కారమునున్ = యదార్థ స్థితి నెరుగుట ; అను = అనే; **నీ** - ఈ = ఈ; **మూఁడునుదారత** - మూఁడున్ = మూడును (3); ఉదారతన్ = బాగుగ, ఎక్కువగ; నీ = నీ యొక్క; **మనమునందు** - మనమునన్ = మనసు; అండున్ = లోపల; **ధరియింపనగున్** - ధరియింపన్ = స్థిరపరచు కొన; అగున్ = వలెను.

2-250-సీ.| **పరికింప** - పరికింపన్ = సరిగ చూసిన ; **మత్స్వరూప** - మత్ = నాయొక్క; స్వరూప = స్వరూప; **స్వభావములును** - స్వభావములునున్ = స్వభావములును; **మహిమావతార** - మహిమ = ప్రభావములు; అవతార = అవతారములు; **కర్మములుఁదెలియఁ** - కర్మమములు = ఆచరించిన పనులు; తెలియఁన్ = గ్రహింపగల; తత్త్వ = తత్త్వశాస్త్ర {తత్త్వము - విచారించు జ్ఞనము, లక్షణము, ఉన్న యదార్థస్థితి, తత్త్వశాస్త్రము}; **విజ్ఞానంబుదలకొని** - విజ్ఞానంబున్ = విజ్ఞానము; తలకొని = చక్కగ, పొటమరించి; **మత్ప్రసాదమునఁగల్గెడి** - మత్ = నాయొక్క; ప్రసాదమున్ = అనుగ్రహము వలన; కల్గెడిన్ = కలుగును; **నీకుఁగమలగర్భ** - నీకుఁన్ = నీకు; కమలన్ = కమలమందు; గర్భ = పుట్టిన వాడ (బ్రహ్మ దేవ); సృష్టి = సృష్టికి; **పూర్వమునఁజర్చింప** - పూర్వమునన్ = ముందుననే; చర్చింపన్ = తెలిసికొని చూసిన; **నేనొకరుండఁగలిగి** - నేన్ = నేను; ఒకరుండన్ = ఒక్కడనే; కలిగి = ఉండి; **యుండుదు** - ఉండుదున్ = ఉండేవాడను; వీత = తొలగిన; **కర్మినగుచు** - కర్మిన్ = కర్మములు కలవాడను ; అగుచున్ = అగుచు; సమధిక = చాలాఎక్కువ; స్థూల = స్థూలమైన {స్థూలరూపము - కంటికి కనిపించు పంచభూతాత్మక స్వరూపము}; సూక్ష్మ = సూక్ష్మమైన {సూక్ష్మరూపము - కంటికి కనిపించని సూక్ష్మ స్థాయిలోని ఆత్మికరూపము }; **స్వరూపములుఁదత్కారణ** - స్వరూపములున్ = స్వరూపములు; తత్ = వానికి; కారణ = కారణమైన; **ప్రకృతియుఁదగ** - ప్రకృతియుఁన్ = ప్రకృతియును; తగన్ = తగ; **మదంశమందు** - మత్ = నాయొక్క; అంశన్ = కళలలు; అందున్ = లో;

2-250.1-ఆ.| **లీనమైననద్వితీయుండనై** - లీనమైనన్ = లీనమైపోయి; అద్వితీయుండను = అద్వితీయమైనవాడను {అద్వితీయము - ద్వితీయము (సాటికా గల రెండవది) లేనిది}; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండే; **నాకునన్యమొకటి** - నాకు = నాకు; అన్యము = ఇతరము; ఒకటి = ఒకటైనను; లేదు = లేదు; సృష్టి = సృష్టికి; **కాలమందు** - కాలము = సమయము; అందున్ = లో; **సృజ్యమానంబగు** - సృజ్యమానంబున్ = సృష్టింపబడుచున్నవి; అగు = అయిన; **జగము** - జగముల్ = లోకములు; **మత్స్వరూపమగును** - మత్ = నా యొక్క; రూపము = స్వరూపము; అగును = అయిఉన్నవి; వత్స = నాయనా.

2-251-క.| **అరయఁగఁగల్ప** - అరయఁగన్ = తెలిసికొనినచో; కల్ప = కల్పములు; **ప్రళయాంతరముననాద్యంత** - ప్రళయన్ = ప్రళయములు; అంతరమునన్ = లోపలను; ఆది = మొదలు; అంత = తుది; విరహిత = లేని; **క్రియతోడంబరిపూర్ణ** - క్రియ = విధము; తోడన్ = తో; పరిపూర్ణ = సంపూర్ణమైన; నిత్య = శాశ్వతమైన; **మహిమంబరమాత్ముఁడనై** - మహిమన్ =

మహిమతో, ప్రభావముతో; పరమాత్ముడనున్ = పరమాత్ముడను; ఐ = అయ్యి; **సరోజభవ** - సరోజ = పద్మము నందు; భవ = పుట్టిన వాడ; **యేనుందున్** - ఏను = నేను; ఉందున్ = ఉంటాను.

2-252-వ.| **అదియునుంగాక** - అదియునుం = అంతే; కాక = కాకుండగ; **నీవు** - నీవున్ = నీవు; **నన్నడిగిన** - నన్నున్ = నన్ను; అడిగిన = అడిగిన; **యీ** - ఈ = ఈ; **జగన్నిర్మాణ** - జగత్ = లోకముల; నిర్మాణ = నిర్మాణము యొక్క; మాయా = రహస్య విధానము; **ప్రకారంబెఱింగింతు** - ప్రకారంబున్ = వివరమును; ఎఱింగితున్ = తెలిపెదను; లేని = లేనట్టి; **యర్థంబు** - అర్థంబున్ = విషయమును; శుక్తి = ముత్యపు చిప్ప అందలి ; రజత = వెండి ఉన్నట్లు కలుగు ; **భ్రాంతియుంబోలెనేమిటి** - భ్రాంతియున్ = భ్రమ; పోలెన్ = వలె; ఏమిటి = దేని; **మహిమందోఁచి** - మహిమన్ = ప్రభావము వలన; తోఁచిన్ = ఉన్నట్లు అనిపించి, కనిపించి; **క్రమ్మఱఁదోఁపకమానునదియె** - క్రమ్మఱన్ = మరల; తోఁపకన్ = తోచక ఉండు, కనిపించని; అదియ = అదియే; మదీయ = నా యొక్క; మాయా = మాయ యొక్క; **విశేషంబని** - విశేషంబు = ప్రత్యేకత; అని = అని; **యెఱుంగుమదియునుంగాక** - ఎఱుంగుము = తెలియుము; అదియునున్ = అంతే; కాక = కాకుండగ; లేని = లేనట్టి; **యర్థంబు** - అర్థంబున్ = విషయమును; **దృశ్యమానంబగుటకునుగల** - దృశ్యమానంబున్ = కనిపించునది; అగుటకునున్ = అగుటకు; కల = అయిన; **యర్థంబు** - అర్థంబున్ = కారణమును; దర్శన = చూచుటకును; **గోచరంబుగాకుండుటకును** - గోచరంబున్ = కనిపించునది; కాన్ = అయ్యి; ఉండుటకునున్ = ఉండుటకును; **ద్విచంద్రాదికంబునుదమఃప్రభాసంబును** - ద్వి = ఇద్దరు; చంద్ర = చంద్రులు తోచుట; ఆదికంబునున్ = మొదలైనవియును; తమస్ = చీకటి; ప్రభాసంబునున్ = వ్యాపించునట్లు తోచుట; **దృష్టాంతంబులుగాఁదెలియుమే** - దృష్టాంతములుగాన్ = ఉదాహరణలుగా; తెలియుము = తెలిసికొనుము; ఏ = ఏ; **ప్రకారంబున** - ప్రకారంబునన్ = విధముగ నైతే ; **మహాభూతంబులు** - మహాభూతంబులున్ = మహాభూతములు {మహాభూతములు - పంచభూతములు మరియు మనసు}; **భౌతికంబులయిన** - భౌతికంబులు = భౌతికములు {భౌతికములు - భౌతిక స్వరూపము కలవి}; అయిన = అయినట్టి; ఘట = కుండలు; **పటాదులందుఁబ్రవేశించి** - పట = వస్త్రములు; అందుఁన్ = లలో; ప్రవేశించి = చేరి; **యుండునా** - ఉండున్ = ఉండునో; ఆ = ఆ; **ప్రకారంబున** - ప్రకారంబునన్ = విధముగనే; నేను = నేను; **నీ** - ఈ = ఈ; భూత = భూతములతో కూడి; **భౌతికంబులయిన** - భౌతికంబులు = భౌతికములు; అయిన = అయినట్టి; సర్వ = సర్వమైన; **కార్యంబులందు** - కార్యంబున్ = కార్యములు {కార్యములు - కారణముల వలన కలుగునవి}; అందున్ = అన్నిటను; **సత్త్వాది** - సత్త్వాదిన్ = సత్త్వాది, జీవులు మొదలైన; **రూపంబులంబ్రవేశించి** - రూపంబులన్ = రూపములలో; ప్రవేశించి = చేరి; **యుందు** - ఉందున్ = ఉండెదను; భౌతికంబులు = భౌతికములైనవి {భౌతికములు - భౌతిక స్వరూపము కలవి, సమస్త సృష్టి}; **భూతంబులందుఁగారణావస్థంబొందు** - భూతంబులు = మహాభూతములు {మహాభూతములు - పంచభూతములు మరియు మనసు}; అందున్ = అందున; కారణా = కారణమైన; అవస్థన్ = స్థితిని; పొందున్ = పొందు; **చందంబున** - చందంబునన్ = విధముగ; భూత = సమస్త భూతములు; **భౌతికంబులుగారణావస్థంబొంది** - భౌతికంబులున్ = భౌతికములును; కారణ = కారణమైన; అవస్థన్ = స్థితిని; పొందిన్ = పొంది; నా = నా; **యందునభివ్యక్తంబులై** - అందున్ = లో; అభివ్యక్తంబులు = కనిపించునవి, రూపములు కలవి; ఐ = అయ్యి; **యుండవు** - ఉండవు = ఉండవు; సర్వ = సర్వమైన; **దేశంబుల** - దేశంబులన్ = ప్రదేశములు; **యందును** - అందునున్ = లోను; **సర్వకాలంబుల** - సర్వ = సర్వమైన; కాలంబులన్ =

సమయములు; యందునునేది - అందునున్ = లోను; ఏది = ఏదయితే; బోధితంబై - బోధితంబున్ = తెలియబడుతు; ఐ = అయ్యి; యుండునట్టిదియ - ఉండున్ = ఉంటుందో; అట్టిదియ = అదియె; పరబ్రహ్మ = పరబ్రహ్మ యొక్క; స్వరూపంబు - స్వరూపంబున్ = స్వరూపము యొక్క; తత్త్వంబెఱుంగనిచ్చించిన - తత్త్వంబున్ = పరమ తత్త్వమును {తత్త్వము - మొత్తం సృష్టి యొక్క యదార్థ స్థితి}; ఎఱుంగన్ = తెలిసికొన; ఇచ్చించిన = కోరుచున్న; మిము - మిమున్ = మీ; బోఁటి - బోఁటిన్ = వంటి; వారలకు - వారలకున్ = వారి; కున్ = కి; నీ = నీకు; చెప్పిన = చెప్పిన; మదీయ = నా యొక్క; తత్త్వాత్మకంబైన - తత్త్వ = తత్త్వము యొక్క ; ఆత్మకంబున్ = లక్షణము; ఐనన్ = అయిన; యర్థంబ - అర్థంబ = అర్థమే; యర్థంబని - అర్థంబున్ = అర్థము; అని = అని; యెఱుంగుము - ఎఱుంగుము = తెలియుము; ఈ = ఈ; యర్థంబుత్కృష్టంబయినయది - అర్థంబ = అర్థమే; ఉత్కృష్టంబున్ = ప్రశస్తమైనది; అయినయది = అయినట్టిది; యేకాగ్ర - ఏకాగ్రన్ = ఏకాగ్రమైన {ఏకాగ్రము - ఒకే దాని యందు కేంద్రీకరింప బడినది }; చిత్తుండవై - చిత్తుండవున్ = మనసు కలవాడవు ; ఐ = అయ్యి; యాకర్ణించి - ఆకర్ణించిన్ = విని; భవదీయ - భవదీయ = నీ యొక్క; చిత్తంబున - చిత్తంబునన్ = మనసులో; ధరియించిన - ధరియించినన్ = తాల్చినచో; నీకు - నీకున్ = నీకు; సర్గాది - సర్గ = సృష్టించుట; ఆది = మొదలగు; కర్మంబులందు - కర్మంబులు = కర్మములు; అందున్ = అందు; మోహంబుసెందకుండెడినని - మోహంబున్ = మోహమును {మోహము - నిజము కానిదాని యందు తగులము ఏర్పడుట}; చెందక = పొందకుండగ; ఉండెడి = ఉండును; అనిన్ = అని; భగవంతుండయిన - భగవంతుండు = భగవంతుడు {భగవంతుడు - సమస్త మహిమలు కలవాడు}; అయిన = అయినట్టి; పరమేశ్వరుండు - పరమేశ్వరుండున్ = పరమేశ్వరుండు {పరమేశ్వరుడు - అత్యున్నత ప్రభుత్వము కలవాడు}; చతుర్ముఖునకానతిచ్చి - చతుర్ముఖున్ = చతుర్ముఖ బ్రహ్మ {చతుర్ముఖుడు - నాలుగు ముఖములు ఉండువాడు, బ్రహ్మదేవుడు}; కిన్ = కి; ఆనతి = చెప్పి అనుగ్రహము; ఇచ్చి = ప్రసాదించి; నిజలోకంబుతోనంతర్ధానంబునొందెనని - నిజ = తన యొక్క ; లోకంబున్ = లోకము; తోన్ = తోసహా; అంతర్ధానంబున్ = అంతర్ధానమును {అంతర్ధానము - అదృశ్యము, లోపలి స్థానము}; ఒందెన్ = పొందెను; అని = అని; చెప్పి = చెప్పి; శుకుండు - శుకుండున్ = శుకుడు; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-253-సీ.| అవనీశ = రాజా {అవనీశుడు - అవనికి (భూమికి) ఈశుడు (ప్రభువు)}; బ్రహ్మ = బ్రహ్మ దేవుడు; యిట్లంతర్హితుండైనఁబుండరీకాక్షుని - ఇట్లు = ఈ విధముగ ; అంతర్హితుండు = అదృశ్యుడు; ఐనఁన్ = అవ్వగా; పుండరీకాక్షునిన్ = పుండరీకాక్షుని {పుండరీకాక్షుడు - పుడరీక (తెల్లకలువ) వంటి అక్షుడు}; బుద్ధి - బుద్ధిన్ = బుద్ధి యందు; నిలిపి = నిలిపుకొని; యానందమునఁబొంది - ఆనందమునన్ = ఆనందమును; పొందిన్ = పొంది; యంజలిగావించి - అంజలి = చేతులు జోడించి నమస్కారము; కావించి = చేసి; తత్పరిగ్రహమునఁదనదు - తత్ = అతడు; పరిగ్రహంబునన్ = స్వీకరించుటను; తనదున్ = తన; బుద్ధిఁగైకొని - బుద్ధిన్ = మనసున; కైకొని = గ్రహించి; పూర్వ = ముందటి; ప్రకారంబునను - ప్రకారంబునన్ = విధముగనే; సమస్త = సమస్తమైన; ప్రపంచంబునుదగ - ప్రపంచంబునున్ = ప్రపంచమును; తగన్ = తగినట్లుగ; సృజించి = సృష్టించి; మఱియొక - మఱియొకన్ = ఇంకొక; నాఁడు - నాఁడున్ = రోజు; ధర్మ = ధర్మమును అనుసరించి; ప్రవర్తకుఁడౌచునఖిల - ప్రవర్తకుఁడు = నడచువాడు; ఔచున్ = అగుచు; అఖిల = సమస్తమైన; ప్రజాపతి - ప్రజ = ప్రజలకును, సృష్టికిని; పతి = అధిపతి; యైన - ఐనఁన్ = అయిన; కమల = కమలమున;

2-253.1-తే.| గర్భుఁడాత్మ - గర్భుఁడు = పుట్టినవాడు; ఆత్మ = తన; హితార్థమై - హిత = మేలు; అర్థము = కోసము; ఐ = అయ్యి; కాక = కాకుండగ; సకల = సమస్తమైన; భువన = లోకముల; హిత = మేలు కొరకైన; బుద్ధినున్నత - బుద్ధిన్ = బుద్ధితో; ఉన్నత = గొప్ప; స్ఫురణ - స్ఫురణన్ = ఆలోచనతో; మెఱసి = అతిశయించి; మానితంబైన - మానితంబున్ = గౌరవింపదగినది; ఐనన్ = అయిన; యమ = యమము {యమము - అంతరింద్రియ నిగ్రహము}; నియమములు - నియమము = నియమము {నియమము - బహిరింద్రియ నిగ్రహము}; రెంటినాచరించె - రెంటిన్ = రెండింటిని; ఆచరించెన్ = అచరించెను; సమ్మోదితాత్ముఁడగుచు - సమ్మోదిత = సంతోషము తోకూడిన; ఆత్ముఁడు = మనసు కలవాడు; అగుచున్ = అగుచు.

2-254-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమున.

2-255-క.| ఆ = ఆ; నలినాసన - నలినన్ = తామరపువ్వునందు {నలినాసననందనులు - నళిన (తామరపువ్వు) లో ఆసన (కూర్చున్న వాడు, బ్రహ్మదేవుడు) నందనులు (పుత్రులు) , నారదుడు మరియు సనకసనందనాదులగు యోగులు}; ఆసనన్ = కూర్చున్నవాని, బ్రహ్మదేవుని; నందనులైన - నందనున్ = పుత్రులు; ఐన = అయిన; సనందాది - సనంద = సనందుడు; ఆది = మొదలగు; మునులకగ్రేసరుఁడున్ - మునులున్ = మునుల; కున్ = కు; అగ్రేసరుఁడున్ = పెద్దవాడును; మానుగఁబ్రియతముఁడుననగునా - మానుఁగన్ = మానుగ, చక్కగ; ప్రియతముఁడునున్ = అత్యంత ప్రియమైనవాడు {ప్రియ - ప్రియతరము - ప్రియతమము}; అగున్ = అయిన; ఆ = ఆ; నారదుఁడేగుదెంచెనబ్జజు - నారదుఁడున్ = నారదుడు; ఏగుదెంచెన్ = వచ్చెను; అబ్జజున్ = బ్రహ్మదేవుని {అబ్జజుడు - అబ్జము (పద్మము) అందు జుడు (పుట్టినవాడు)}; కడకున్ = వద్దకు.

2-256-క.| చనుదెంచి = వచ్చి; తండ్రికింబ్రియమొనరఁగ - తండ్రిన్ = తండ్రి; కిన్ = కి; ప్రియము = ప్రీతి; ఒనరఁగన్ = కలుగునట్లు; శుశ్రూషణంబులొనరిచి - శుశ్రూషణంబులున్ = సేవలు; ఒనరిచి = కలిగించి, చేసి; యతఁడుందన - అతఁడున్ = అతను; తన = తన; దెసఁబ్రసన్నుఁడగుటయుఁగని - దెసఁన్ = వైపు, అందు; ప్రసన్నుఁడు = ప్రసన్నుడు; అగుటయుఁన్ = అగుట; కని = చూసి; భగవన్మాయదెలియఁగానుత్సుకుఁడై - భగవత్ = భగవంతుని; మాయన్ = మాయను; తెలియఁగాన్ = తెలిసికొన; ఉత్సుకుఁడు = కుతూహలము కలవాడు; ఐ = అయ్యి.

2-257-సీ.| అవనీశ = రాజ, పరీక్షితా; నీవు - నీవున్ = నీవు; నన్నడిగిన - నన్నున్ = నన్ను; అడిగినన్ = అడిగినట్టి; పగిదినాతఁడుఁదండ్రినడుగఁబితామహుండు - పగిది = విధముగ; ఆతఁడుఁన్ = అతడు, నారదుడు; తండ్రిన్ = తండ్రిని, బ్రహ్మదేవుని; అడుగన్ = అడుగగ; పితామహుండు = తాత, విష్ణువు; భగవంతుఁడాశ్రిత - భగవంతుఁడున్ = భగవంతుడు {భగవంతుడు - సమస్తమైన మహిమలు కలవాడు}; ఆశ్రిత = ఆశ్రయించిన వారికి; పారిజాతము - పారిజాతమున్ = కల్పవృక్షము; హరికృపతోడఁదనకెఱింగించినట్టి - హరి = హరి; కృపన్ = దయ; తోడఁన్ = తో; తనకున్ = తనకు; ఎఱింగించినట్టి = తెలిపినట్టి; లోక - లోకన్ = లోకములకు; మంగళ = శుభకరమైన; చతుశ్శ్లోక - చతుస్ = నాలుగు; శ్లోకన్ = శ్లోకముల; రూపంబును - రూపంబునన్ = రూపములో; దశ = పది; లక్షణంబులదనరు - లక్షణంబులున్ =

లక్షణములతో; తనరు = అలరారు; **భాగవతము** - భాగవతమున్ = భాగవతమును; **నారదునకున్నతిఁజెప్పెనాతఁడు** - నారదున్ = నారదున; కున్ = కు; ఉన్నతిన్ = ఉదారబుద్ధితో; చెప్పెన్ = చెప్పెను; ఆతఁడు = అతడు; చారు = పవిత్రమైన; సరస్వతీ = సరస్వతీనదీ; **తీరమునను** - తీరమునన్ = తీరములో;

2-257.1-తే.| **హరి** - హరిన్ = హరి యొక్క {హరి - సమస్త బంధనాలను హరింపజేయు వాడు}; పద = పాదముల ఎడ; ధ్యాన = ధ్యానము చేయుటలో; **పారీణుఁడాత్మ** - పారీణుఁడు = బహు నేర్పరి; ఆత్మ = ఆత్మవిద్య; వేది = తెలిసిన వాడు; **ప్రకట** - ప్రకటన్ = ప్రసిద్ధి పొందిన; **తేజస్వి** - తేజస్విన్ = తేజస్సు కలవాడు; **యగు** - అగున్ = అయిన; **బాదరాయణునకుఁగోరి** - బాదరాయణున్ = వేదవ్యాసుని {బాదరాయణుడు - బదరీ వనపు ఋషి, బాదర (ప్రయోజనములను) ఆయణుడు (లేనివాడు), వ్యాసుడు}; కున్ = కి; కోరి = ఇష్టంగా; **యెఱిఁగించెనమ్మహోదారుఁడెలమి** - ఎఱిఁగించెన్ = తెలిపెను; ఆ = ఆ; మహా = మిక్కిలి; ఉదారుఁడు = ఔదార్యము కలవాడు; ఎలమిన్ = ప్రేమగా; **నాకునెఱిఁగించెనెఱిఁగింతు** - నాకున్ = నాకు; ఎఱిఁగించెన్ = తెలిపెను; ఎఱిఁగింతున్ = తెలిపెదను; **నీకు** - నీకున్ = నీకు; **నేను** - నేనున్ = నేను.

2-258-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాకన్ = కాకుండగ; **యిపుడు** - ఇపుడున్ = ఇప్పుడు; **విరాట్పురుషునివలననీ** - విరాట్పురుషునిన్ = విరాట్పురుషుని {విరాట్పురుషుడు - విశ్వము అంతా తన రూపముగ కలవాడు, విశ్వరూపుడు}; వలనన్ = వలన; ఈ = ఈ; **జగంబులే** - జగంబున్ = లోకములు; ఏ = ఏ; **వడువునఁబొడమెననునవి** - వడవునన్ = వడుపుతో, విధముగ; పొడమెన్ = రూపములను పొందెను, పుట్టినవి; అనునవి = అనే; మొదలయిన = లాంటి; **ప్రశ్నంబులుగొన్ని** - ప్రశ్నంబులున్ = ప్రశ్నలు; కొన్ని = కొన్ని; **నన్నడిగితివి** - నన్నున్ = నన్ను; అడిగితివి = అడిగినావు; **ఏనునన్నిటికినుత్తరంబగునట్లుగానిమ్మహాభాగవతంబుపన్యసించెదనాకర్ణింపుము** - ఏను = నేను; అన్నిటి = అన్నిటి; కిన్ = కిని; ఉత్తరంబున్ = సమాధానము; అగునట్లుగాన్ = అయ్యే విధముగ; ఈ = ఈ; మహా = గొప్ప; భాగవతంబున్ = భాగవతమును; ఉపన్యసించెదన్ = వివరించెదను; ఆకర్ణింపుము = వినుము; **అమ్మహాపురాణంబు** - ఆ = ఆ; మహా = గొప్ప; పురాణంబున్ = పురాణము; **చతుశ్శ్లోక** - చతుస్ = నాలుగు; శ్లోకన్ = శ్లోకముల; **రూపంబును** - రూపంబునన్ = స్వరూపములో; దశ = పది; **లక్షణంబునునై** - లక్షణంబునున్ = లక్షణములును; ఐ = కలిగినదై; సంకుచిత = సంగ్రహమైన, చిన్నదైన; **మార్గంబుననొప్పునందు** - మార్గంబునన్ = విధముగ; ఒప్పున్ = ఒప్పి ఉండును; అందున్ = దానిలోని; దశ = పది; **లక్షణంబులెవ్వి** - లక్షణంబులున్ = లక్షణములు; ఎవ్వి = ఏవి; **యనిన** - అనినన్ = అంటే; **సర్గంబును** - సర్గంబునున్ = సర్గమును; **విసర్గంబును** - విసర్గంబునున్ = విసర్గమును; **స్థానంబునుబోషణంబునునూతులును** - స్థానంబునున్ = స్థానమును; పోషణంబునున్ = పోషణమును; ఊతులునున్ = ఊతులును; **మన్వంతరంబులునునీశానుచరితంబులును** - మన్వంతరంబులునున్ = మన్వంతరములును; ఈశానుచరితంబులును = ఈశ్వరునిచరిత్రములు; **నిరోధంబును** - నిరోధంబునున్ = నిరోధము; **ముక్తియునాశ్రయంబునుననంబది** - ముక్తియున్ = ముక్తి; ఆశ్రయంబునున్ = ఆశ్రయము; అనన్ = అనే; పది = పది; **తెఱంగులయ్యె** - తెఱంగులు = విధములు; అయ్యెన్ = అయినవి; **దశమాశ్రయ** - దశమ = పదవది అయిన; ఆశ్రయన్ =

ఆశ్రయము; విశుద్ధ్యర్థంబు - విశుద్ధి = పరిశుద్ధి; అర్థంబున్ = కోసము; తక్కిన = మిగిలిన; తొమ్మిది - తొమ్మిదిన్ = తొమ్మిది; లక్షణంబులుఁజెప్పంబడెనవి - లక్షణంబులుఁన్ = లక్షణాలు; చెప్పంబడెన్ = చెప్పబడినవి; అవి = అవి; యెట్టివనిన - ఎట్టివి = ఎలాంటివి; అనినన్ = అంటే.

2-259-తే.| మహదహంకార - మహత్ = మహత్తు, మనసు; అహంకార = అహంకారము; పంచతన్మాత్ర = పంతన్మాత్రలు {పంచ తన్మాత్రంబులు - శబ్దము, స్పర్శము, రూపము, రుచి, వాసన వాని మూల తత్వములు (5)}; గగన = ఆకాశము; పవన = వాయువు; శిఖి = అగ్ని; తోయ = నీరు; భూ = భూమి; భూత = భూతములు; పంచకేంద్రియ - పంచక = ఐదును; ఇంద్రియ = ఇంద్రియములు {ఇంద్రియ ప్రపంచము - పంచేంద్రియములు - కన్ను, ముక్కు, చెవి, నాలుక, చర్మము అను ఇంద్రియములు}; ప్రపంచంబు - ప్రపంచమున్ = సమస్తమును; భగవంతునందునగుట - భగవంతున్ = భగవంతుని; అందున్ = అందు; అగుటన్ = కలుగుట; సర్గమందురు - సర్గము = సర్గము; అందురు = అంటారు; దీనిని = దీనిని; జనవరేణ్య - జన = మానవులలో; వరేణ్య = ఎంచదగ్గవాడా.

2-260-క.| సరసిజగర్భుండు - సరసిజగర్భుండు = బ్రహ్మదేవుడు {సరసిగర్భుడు - సరసు లందు పుట్టునది (పద్మము) అందు పుట్టు వాడు , బ్రహ్మదేవుడు}; విరాట్పురుషునివలనన్ - విరాట్పురుషునిన్ = విరాట్పురుషుని {విరాట్పురుషుడు - విశ్వమే తన స్వరూపమైన వాడు}; వలనన్ = వలన; జనియించి = పుట్టి; భూరితర = మిక్కిలిపెద్దదైన {భూరి భూరితరము భూరితమము}; చరాచర - చర = చరించగల; అచర = చరించలేని; భూత = జీవుల; సృష్టిఁజేయుటఁవరువడిని - సృష్టిన్ = సృష్టింప; చేయుటన్ = చేయుటైన; పరువడిని = క్రమమును; విసర్గమండ్రు - విసర్గము = విసర్గము; అండ్రున్ = అందురు; భరతకులేశా - భరత = భరతుని; కుల = వంశపు; ఈశ = రాజా.

2-261-క.| లోక = లోకములకు; ద్రోహి = ద్రోహము చేయునట్టి; నరేంద్రానీకముఁబరిమార్చి - నర = నరులకు {నరేంద్రుడు - నరులకు ఇంద్రుడు, రాజు}; ఇంద్ర = ప్రభువ, రాజ; అనీకమున్ = సమూహమును; పరిమార్చి = సంహరించి; జగము - జగమున్ = లోకములను; నెఱి - నెఱిన్ = చక్కగ; నిల్పిన - నిల్పినన్ = నిలబెట్టిన, రక్షించిన; యా - ఆ = ఆ; వైకుంఠనాథు - వైకుంఠనాథున్ = వైకుంఠనాథుని {వైకుంఠనాథుడు - వైకుంఠమునకు ప్రభువు }; విజయంబాకల్ప - విజయంబున్ = విజయముతో; ఆకల్ప = కల్పాంతము వరకు ఉండేది; స్థానమయ్యెనవనీనాథా - స్థానమున్ = స్థానము; అయ్యెన్ = అయినది; అవనీ = భూమికి {అవనీనాథ - భూమికి ప్రభువు, రాజు}; నాథా = ప్రభువ, రాజ.

2-262-క.| హరి = హరి {హరి - బంధనాలు హరింప జేసి ఉద్ధరించు వాడు, భగవంతుడు}; సర్వేశుఁడనంతుఁడు - సర్వేశుఁడు = సర్వేశుడు {సర్వేశుడు - సర్వమునకు అధిపతి, భగవంతుడు}; అనంతుఁడు = అనంతుడు {అనండుడు - అంతము లేని వాడు, భగవంతుడు}; నిరుపమ = సాటిలేని {నిరుపమశుభమూర్తి - సాటిలేని శుభమూర్తి , భగవంతుడు}; శుభ = శుభములు; మూర్తిసేయు - మూర్తి = మూర్తీభవించిన వాడు ; చేయున్ = చేసే; నిజ = తన; భక్త = భక్తుల; జనోద్ధరణము - జన = సమూహముల; ఉద్ధరణము = ఉద్ధరణమును; పోషణమవనీవర - పోషణము = పోషణము; అవనీ = భూమికి {అవనీవర - భూమికి వరుడ - రాజు}; వర = భర్త, రాజ; యూతులనంగఁగర్మ - యూతులు = ఊతులు {ఊతులు - కర్మముల వాసనలు

(దూర ప్రభావములు) భవిష్యప్రాప్తంబులకు ఊతములైనవి కనుక ఊతులు }; అనంగన్ = అంటే; కర్మ = కర్మముల; వాసనలరయన్ - వాసనలు = వాసనలు; అరయన్ = తెలిసికొంటే.

2-263-తే.| జలజనాభ = పద్మనాభుని {జలజనాభుడు - జల (నీట) జ (పుట్టిన, పద్మము) నాభుడు (బొడ్డున కలవాడు) , విష్ణువు}; దయా = దయతోకూడిన; కటాక్ష = అనుగ్రహ; ప్రసాద = ప్రసాదము; లబ్ధినఖిలైక - లబ్ధిన్ = లభించుటచే; అఖిల = సమస్తమైన; ఏక = ముఖ్యమైన; లోక = లోకములను; పాలక = పాలించుటాది; విభూతి - విభూతిన్ = వైభవములు, ఐశ్వర్యములు; మహిమఁబొందిన - మహిమన్ = గొప్పతనములు; పొందిన = పొందిన; వారి - వారిన్ = వారి; ధర్మములు = ధర్మములు, విధానములు; విస్తరమునఁబలుకుట - విస్తరమునన్ = విస్తారముగ; పలుకుటన్ = తెలుపుట యే; మన్వంతరములు - మన్వంతరములున్ = మన్వంతరములు; భూప = భూమికి పతి, రాజా {భూప - భూమికి పతి, రాజు}.

2-264-క.| వనజోదరునవతార - వనజోదరు = పద్మనాభుని; అవతార = అవతారముల; కథనముఁదదీయానువర్తి - కథనముఁన్ = కథనములు; తదీయ = అతని; అనువర్తిత = అనుచరుల; తతి - తతిన్ = సమూహముల; చారిత్రంబును - చారిత్రంబున్ = చరితములు; విస్తరించి - విస్తరించిన్ = విస్తరించి; పలుకంజనునవి - పలుకన్ = పలుకుతు; చనునవిన్ = ఉండెడివి; యీశానుకథలు - ఈశానుకథలున్ = ఈశానుకథలు; సౌజన్య = మంచితనమునకు {సౌజన్యము - సుజనత్వము, మంచితనము}; నిధీ = నిధి అయిన వాడా.

2-265-సీ.| వసుమతీ = భూమికి {వసుమతీనాథుడు - భూమికి ప్రభువు, రాజు}; నాథ = ప్రభువ, రాజ; సర్వ = సమస్తమునకు; స్వామి = యజమాని; యైన - ఐనన్ = అయిన; గోవిందుండు - గోవిందుండున్ = గోవిందుడు {గోవిందుడు - గోవు (దిక్కు, శరణము) ఇచ్చు వాడు , గోవులకు అధిపతి, కృష్ణుడు}; చిదచిదానంద - చిత్ = సచేతన; అచిత్ = అచేతన; ఆనంద = ఆనందముల; మూర్తి = స్వరూపము అయినవాడును; సలలిత = మనోజ్ఞము కలిగిన వాడును; స్వోపాధి - స్వ = స్వంత; ఉపాధిన్ = ఉపాధులుగ ఉండగల; శక్తి = శక్తి; సమేతుఁడై - సమేతుఁడు = కలిగి ఉన్నవాడును; ఐ = అయ్యి; తనరారునాత్మీయ - తనరారున్ = ఒప్పి ఉండును; ఆత్మీయ = స్వంత; ధామమందు - ధామ = నివాసము; అందున్ = అందు; ఫణిరాజ = ఆదిశేషుడు అను {ఫణిరాజు - సర్పములలో రాజు, శేషుడు}; మృదుల = మెత్తనైన; తల్పంబుపై - తల్పంబున్ = పానుపు; పైన్ = పైన; సుఖలీల - సుఖ = సుఖమైన; లీలన్ = విధముగ; యోగనిద్ర = యోగనిద్రలో; రతినున్న - రతిన్ = ఆనందిస్తు; ఉన్న = ఉన్న; వేళనఖిల - వేళన్ = సమయములో; అఖిల = సమస్తమైన; జీవులు = ప్రాణులు; నిజ = తమ; వ్యాపార = వర్తనలు అన్నీ; శూన్యులై - శూన్యులు = లేనివి; ఐ = అయ్యి; యున్నత - ఉన్నత = ఉన్నటువంటి; తేజంబులురలుకొనగన్ - తేజంబులున్ = తేజస్సులు; ఉరలుకొనఁగాన్ = జారిపోవుట;

2-265.1-తే.| జరుగునయ్యవస్థా - జరుగున్ = జరిగే; ఆ = ఆ; అవస్థా = స్థితి యొక్క; విశేషంబులెల్ల - విశేషంబులున్ = వివరములు; ఎల్లన్ = అన్నీ; విదితమగునట్లుపలుకుట - విదితమగు = తెలియు; అట్లు = విధముగ; పలుకుటన్ = చెప్పబడే; యది - అది = అది; నిరోధమననిది - నిరోధము = నిరోధము; అనన్ = అనగా; ఇది = ఇదియే; యవాంతర - అవాంతర = అవాంతర; ప్రళయంబనంగఁబరఁగునిఁక - ప్రళయంబున్ = ప్రళయము; అనఁగఁన్ = అని; పరగు =

ప్రసిద్ధమైనది; ఇఁకన్ = ఇంక; ముక్తి = ముక్తి; గతి - గతిన్ = విషయమును; విను = వినుము; పార్థివేంద్ర - పార్థివ = పృథివికి; ఇంద్ర = ప్రభువ, రాజ.

2-266-సీ.| జీవుండు = మానవుడు {జీవుడు - జీవము ఉన్నవాడు, మానవుడు}; భగవత్కృపా - భగవత్ = భగవంతుని; కృప = దయ; వశంబునఁజేసి - వశంబునన్ = చిక్కుట; చేసి = వలన; దేహ = శరీర; ధర్మంబులై - ధర్మంబులున్ = దర్మములు; ఐ = అయ్యి; ధృతిననేక - ధృతిన్ = ధరింపబడిన; అనేక = అనేకమైన; జన్మానుచరిత - జన్మ = జన్మలలోను; అనుచరితన్ = జరుగుతు; దృశ్యములైన - దృశ్యములు = చూడబడినవి; ఐన = అయినట్టి; యజ్జరా - ఆ = ఆ; జరా = ముసలితనము; మరణంబులాత్మ - మరణంబున్ = మరణములును; ఆత్మ = తన; ధర్మంబులయిన - ధర్మంబులున్ = లక్షణములు; అయిన = అయినట్టి; ఘన = బహుమిక్కిలి; పుణ్య = పుణ్యములు; పాప = పాపములు యొక్క; నికాయ = సమూహముల నుండి; నిర్మోచన = విడుదలైన; స్థితినొప్పి - స్థితిన్ = స్థితిలో; ఒప్పి = చక్కగనుండి; పూర్వ = పూర్వ కాలము నుండి; సంచితములైన - సంచితములు = పోగుపడినవి; ఐనన్ = అయిన; యపహత - అపహత = తొలగిన; పాప్మవత్త్వాద్యష్ట - పాప్మవత్త్వ = పాపము కలిగి ఉండుట ; ఆది = మొదలగు; అష్ట = ఎనిమిది; తద్గుణవంతుడై - తత్ = అతని (భగవంతుని) ; గుణవంతుఁడు = గుణములు కలవాడు; ఐ = అయ్యి; తగ - తగన్ = తగినట్లుగ; భగవచ్ఛరీర - భగవత్ = భగవంతుని; శరీర = శరీరము;

2-266.1-తే.| భూతుఁడై - భూతుఁడు = తనదైన వాడు; ఐ = అయ్యి; పారతంత్ర్యాత్మ - పారతంతత్ర = (భగవంతుని) పరమైన తంత్రము కల; ఆత్మ = తన; బుద్ధినొప్పి - బుద్ధిన్ = బుద్ధితో; ఒప్పి = కూడిన వాడై; దివ్య = దివ్యమైన, శ్రేష్టమైన; మాల్యానులేపన - మాల = మాలలు; అనులేపన = మైపూతలు; భవ్య = శుభములైన; గంధ = గంధములతో; కలిత = కూడిన; మంగళ = శుభకరమైన; దివ్య = దేవతా, శ్రేష్టమైన; విగ్రహ = స్వరూపముచే; విశిష్టుఁడగుచు - విశిష్టుఁడు = విశిష్టమైన వాడును ; అగుచున్ = అగుచు; హరి = విష్ణువు యొక్క; రూపమొందుటే - రూపమున్ = స్వరూపమును; ఒందుటే = పొందుటయే; యనఘ - అనఘ = పాపములు లేని వాడ; ముక్తి = ముక్తి (అను ఉన్నది).

2-267-వ.| మఱియునుత్పత్తి - మఱియున్ = ఇంకను; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; లయంబు లెందగుచుఁ బ్రకాశింపఁబడు నది - లయంబులున్ = లయములును; ఎందున్ = దేనిలోనైతే; అగుచుఁన్ = ఉండి; ప్రకాశింపఁబడున్ = ప్రకాశింపబడునో; అదియ = అదే; యాశ్రయంబనంబడునదియ - ఆశ్రయంబున్ = ఆశ్రయము; అనంబడున్ = అనబడును; అదియ = అదే; పరమాత్మ = పరమాత్మ {పరమాత్మ - సమస్త మందును ఉంటూ సమస్తమునకు పరము (పైది) గనుండు తత్వము}; బ్రహ్మ = బ్రహ్మ అను; శబ్ద = శబ్దముచే; వాచ్యంబునదియ - వాచ్యంబున్ = తెలియబడునది; అదియ = దానినే; ప్రత్యక్షానుభవంబున - ప్రత్యక్ష = ప్రత్యక్షముగ; విదితంబుసేయుకొఱకునాత్మ - విదితంబున్ = తెలియునట్లు; చేయున్ = చేయుట; కొఱకున్ = కొరకు; ఆత్మన్ = ఆత్మను; యాధ్యాత్మికాది - ఆధ్యాత్మిక = ఆధ్యాత్మికము; ఆది = మొదలగు; విభాగంబుసెప్పంబడియెనది - విభాగంబులున్ = విభాగములుగ (ఏర్పరచి); చెప్పంబడియెన్ = చెప్పబడినవి; అది = అది; యెట్లనిననాత్మ - ఎట్లు = ఏ విధముగ ; అనినన్ = అంటే; ఆత్మన్ = ఆత్మను;

యాధ్యాత్మికాధిదైవికాధిభౌతికంబులంత్రి - ఆధ్యాత్మిక = ఆధ్యాత్మికము; ఆధిదైవిక = ఆధిదైవికము; ఆధిభౌతికంబులన్ = ఆధిభౌతికములు అను; త్రి = మూడు; విధంబయ్యెనందునాధ్యాత్మికంబు - విధంబున్ = విధములు; అయ్యెన్ = ఆయెను; అందున్ = అందులో; ఆధ్యాత్మికంబున్ = ఆధ్యాత్మికము; చక్షురాది - చక్షుర = కన్నులు {చక్షురాది - జ్ఞానేంద్రియములు - కన్ను, ముక్కు, చెవి, నాలుక, చర్మము}; ఆది = మొదలగు; గోళకాంతర్వర్తి - గోళకన్ = మండలములు; - అంతర = లోపల; వర్తి = వర్తించువాడు; యై - ఐ = అయ్యి; యెఱుంగంబడుఁజక్షురాది - ఎఱుంగంబడుఁన్ = తెలియబడు; చక్షుర = కన్నులు; ఆది = మొదలగు; కరణాభిమాని - కరణ = పరికరములు; అభిమాని = అభిమానించు వాడు; యై - ఐ = అయ్యి; ద్రష్ట = ద్రష్ట, చూచువాడు; యైన - ఐన = అయిన; జీవుండె = జీవుడే; యాధిదైవకుండనందగుఁజక్షురాద్యధిష్ఠానాభిమాన - ఆధిదైవకుండు = ఆధిదైవకుడు; అనన్ = అనుటకు; తగుఁన్ = తగును; చక్షుర = కన్నులు; ఆది = మొదలైన; అధిష్టాన = అధిష్టించి; అభిమాన = అభిమానముకల; దేవత - దేవతన్ = దేవత; యై - ఐ = అయ్యి; సూర్యాది - సూర్య = సూర్యుడు {సూర్యాది అధిష్ఠాన దేవతలు - కంటికి చూపునకు సూర్యుడు , నాలుకకు రుచికి అగ్ని , ముక్కునకు వాసనకు వాయువు, చెవికి శబ్దమునకు ఆకాశము, చర్మమునకు స్పర్శకి భూమి అధిష్ఠాన దేవతలు}; ఆది = మొదలైన; తేజోవిగ్రహుండునగుచునెవ్వని - తేజస్ = తేజోరూప; విగ్రహుండున్ = స్వరూపము కలవాడు; అగుచున్ = అగుచు; ఎవ్వని = ఎవని; యందునీ - అందున్ = అందు; ఈ = ఈ; యుభయ - ఉభయ = రెండు; విభాగంబునుంగలుగునతండె - విభాగంబునున్ = విభాగములును; కలుగున్ = కలుగునో; అతండె = అతడె; యాధిభౌతికుండును - ఆధిభౌతికుండునున్ = ఆధిభౌతికుడున్; విరాడ్విగ్రహుండునునగుంగావున - విరాడ్విగ్రహుండునున్ = విరాట్స్వరూపుడును; అగున్ = అగును; కావున = కనుక; ద్రష్టయు - ద్రష్టయున్ = చూచువాడును; దృక్కును - దృక్కునున్ = దృష్టియును; దృశ్యంబుననందగునీ - దృశ్యంబునున్ = దృశ్యమును; అనన్ = అనుటకు; తగున్ = తగును; ఈ = ఈ; మూఁటి - మూఁటిన్ = మూడింటి; యందునొకటి - అందున్ = అందు; ఒకటి = ఒకటి; లేకున్ననొకటిగానరాదీ - లేకున్న = లేకపోయిన; ఒకటి = మిగతావానిలో ఒకటి కూడ; కానరాదు = కనబడదు; ఈ = ఈ; త్రితయంబునెవ్వండెఱుంగునతండు - త్రితయంబున్ = మూడును, త్రిపుటిని; ఎవ్వండున్ = ఎవరైతే; ఎఱుంగున్ = తెలియునో; అతండు = అతడు; సర్వ = సమస్త; లోకాశ్రయుండై - లోక = లోకములకు; ఆశ్రయుండు = ఆశ్రయమైనవాడు, నివాసమైనవాడు; ఐ = అయ్యి; యుండునతండె - ఉండున్ = ఉండును; అతండె = అతడె; పరమాత్మయును - పరమాత్మయునున్ = పరమాత్మ కూడ ; అమ్మహాత్ముండు - ఆ = ఆ; మహాత్ముడు = గొప్పవాడు; లీలార్థంబైన - లీల = తన లీలల ; అర్థంబున్ = కోసము; ఐన = అయిన; జగత్సర్జనంబుసేయు - జగత్ = విశ్వమును; సర్జనంబున్ = సృష్టి; చేయు = చేయు; తలంపున - తలంపునన్ = ఉద్దేశ్యముతో; బ్రహ్మాండంబు - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమును; నిర్భేదించి - నిర్భేధించి = విడగొట్టి; తనకు - తనకున్ = తనకు; సుఖ = సుఖమైన; స్థానంబునపేక్షించి - స్థానంబున్ = స్థానమును; అపేక్షించి = కోరి; మొదల - మొదలన్ = ముందుగ; శుద్ధంబులగు - శుద్ధంబులు = పరిశుద్ధములు; అగు = అయిన; జలంబుల - జలంబులన్ = నీటిని; సృజియించె - సృజియించెన్ = సృష్టించెను; స్వతఃపరిశుద్ధుండుగావున - స్వతః = సహజముగ; పరిశుద్ధుండు = శుద్ధమైనవాడు; కావునన్ = కనుక; స్వ = తనచేత; సృష్టంబై - సృష్టంబున్ = సృష్టింపబడినది; ఐ = అయ్యి; యేకార్ణవాకారంబైన - ఏక = ఒకే; అర్ణవ = సముద్రపు {అర్ణవము - నీరు కలది - సముద్రము}; ఆకారంబున్ = ఆకారము; ఐనన్ = అయిన; జల = నీటి; రాశి - రాశిన్ = రాశి;

యందు - అందున్ = అందు; శయనంబుసేయుటంజేసి - శయనంబున్ = నివాసము; చేయుటన్ = చేయుట; చేసి = వలన; శ్లో = శ్లోకము -; ఆపో - ఆపః = జలములు; నారా - నార = నారములు; ఇతి = అని; ప్రోక్తా - ప్రోక్తాః = చెప్పబడినవి; ఆపో - అపః = జలములే; వై = కదా; నరసూనవః = నరునిచే; తా - తాః = అవి; య - యత్ = ఏ కారణముచేత ; దస్యాయనం - అస్య = వీనికి; అయనం = గతి, ఉనికి అయినవో; పూర్వం = మొదట; తేన = ఆ కారణముచేత; నారాయణః = నారాయణుడు అని ; స్మృతః = స్మరింప బడినాడు; అను = అనే; ప్రమాణముచొప్పున - ప్రమాణము = ప్రమాణము; చొప్పున = ప్రకారము; నారాయణ = నారాయణ అను; శబ్ద = మాటచే; వాచ్యుండుగావుననతని - వాచ్యుండు = తెలియు వాడు; కావునన్ = కనుక; అతని = అతని; ప్రభావంబు - ప్రభావంబున్ = ప్రభావమును; వర్ణింప - వర్ణింపన్ = వర్ణించుట; దుర్లభంబుపాదానభూతంబయిన - దుర్లభంబున్ = కష్టమైనది; ఉపాదాన = ఉపాదానము (ప్రధాన కారణము); భూతంబున్ = భూతము (స్వరూపము); అయిన = అయిన; ద్రవ్యంబునుద్రి - ద్రవ్యంబునున్ = వస్తువు; త్రి = మూడు; విధంబయిన - విధంబున్ = విధములు; అయిన = అయిన; కర్మంబునుగళా - కర్మంబులునున్ = కర్మములును; కళా = కళలు; కాష్ఠాద్యుపాధి - కాష్ఠ = కాష్ఠలు; ఆది = మొదలైన; ఉపాధి = ఉపాధులుచే, ఆధారములచే; భిన్నంబయిన - భిన్నంబున్ = వేరుచేయ బడినవి; అయిన = అయిన; జ్ఞానాదికంబగు - జ్ఞాన = జ్ఞానము; ఆదికంబున్ = మొదలైనవి; అగు = అయిన; జీవ = జీవుని; స్వభావంబును - స్వభావంబున్ = లక్షణములును; భోక్తయగు - భోక్త = అనుభవించు వాడు; అగు = అయిన; జీవుండునునెవ్వని - జీవుండునున్ = జీవుడును; ఎవ్వని = ఎవని; యనుగ్రహంబునంజేసి - అనుగ్రహంబునన్ = అనుగ్రహము; చేసి = వలన; వర్తించుచుండునెవ్వని - వర్తించున్ = ప్రవర్తింపగలుగుచు; ఉండున్ = ఉండునో; ఎవ్వని = ఎవని; యుపేక్షంజేసి - ఉపేక్షన్ = అశ్రద్ధ; చేసి = వలన; వర్తింపకుండునట్టి - వర్తింపక = ప్రవర్తింపలేక; ఉండున్ = ఉండునో; అట్టి = అటువంటి; ప్రభావంబుగల - ప్రభావంబున్ = ప్రభుత్వము, మహిమ; కల = కలిగిన; సర్వేశ్వరుండుదానేకమయ్యుననేకంబుగాఁదలంచి - సర్వేశ్వరుండు = సర్వేశ్వరుదు {సర్వేశ్వరుడు - సర్వమునకు ప్రభువు, భగవంతుడు}; తాన్ = తాను; ఏకము = ఒకటే; అయ్యున్ = అయినప్పటికిని; అనేకంబున్ = అనేకములు; కాన్ = అగుటను; తలంచిన్ = అనుకొని; యోగ = యోగ; తల్పంబునంబ్రబుద్ధుండై - తల్పంబునన్ = శయ్య యందు (సమాధి యందు); ప్రబుద్ధుండు = మేలుకొని ఉండువాడు; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; అటమీఁద - అట = ఆ; మీఁదన్ = తరువాత; స్వసంకల్పంబునంజేసి - స్వ = తన; సంకల్పంబునన్ = సంకల్పము; చేసి = వలన; హిరణ్మయంబైన - హిరణ్ = బంగారు; మయంబున్ = మయమైనది; ఐనన్ = అయిన; తన = తన; విగ్రహంబు - విగ్రహంబున్ = స్వరూపమును; నధిదైవతంబునునధ్యాత్మికంబునునధిభూతంబునునను - అధిదైవతంబునున్ = అధిదైవతము; అధ్యాత్మికంబునున్ = అధ్యాత్మము; అధిభూతంబునున్ = అధిభూతమును; అను = అనెడి; సంజ్ఞా - సంజ్ఞా = గుర్తులు; యుతంబై - ఆయుతంబు = కలిగినది; ఐ = అయ్యి; త్రి = మూడు; విధంబుగా - విధంబుగాన్ = విధములుగా; సృజియించె - సృజియించెన్ = సృష్టించెను.

2-268-సీ.| అట్టి = అటువంటి; విరాడ్విగ్రహాంతరాకాశంబువలననోజస్సహోబలములయ్యెఁబ్రాణంబు - విరాఠ్ = విరాఠ్; విగ్రహ = విగ్రహము యొక్క; అంతర = లోపలి; ఆకాశంబున్ = ఆకాశము; వలన = వలన; ఓజస్ = ఓజస్సు, గ్రహణ శక్తి; సహస్ = సహస్సు, ధారణా శక్తి; బలము = బలము, భౌతిక శక్తి; అయ్యెఁన్ = కలలిగినవి; ప్రాణంబున్ = ప్రాణము; సూక్ష్మ =

సూక్ష్మమైన; రూప = రూపము; **క్రియా** - క్రియ = క్రియా; **శక్తిచే** - శక్తి = శక్తి; చేన్ = చేత; **జనియించి** - జనియించెన్ = పుట్టినది; **ముఖ్యాసువనఁగబరఁగె** - ముఖ్య = ముఖ్యమైన; అసువు = ప్రాణము; అనఁగన్ = అని; పరఁగెన్ = ప్రసిద్ధి కెక్కెను; వెలువడి = బయల్పడి; చను = వర్తించు; **జీవి** - జీవిన్ = ప్రాణి ; వెనుకొని = వెంటపడి; ప్రాణముల్ = ప్రాణములు; **సనుచుండు** - చనుచుండున్ = వెళ్ళుచుండును; నిజ = తన; **నాథుననుసరించు** - నాథున్ = యజమానిని; అనుసరించు = అనుసరించే; **భటుల** - భటులన్ = సేవకులు; **చందంబునఁబాటిల్లు** - చందంబునన్ = వలె; పాటిల్లున్ = కలుగును; **క్షుత్తును** - క్షుత్తునున్ = ఆకలి; భూరి = గొప్ప; **తృష్ణయు** - తృష్ణయున్ = దప్పులు; మఱి = మళ్ళీ; **ముఖమువలనఁదాలు** - ముఖము = ముఖము; వలనఁన్ = వలన; తాలు = అంగిలి;

2-268.1-తే.| **జిహ్వాదికంబులుద్భమునొందెనందునుదయించె** - జిహ్వ = నాలుక; ఆదికము = మొదలైనవి; ఉద్భవము = పుట్టుకను; ఒందెన్ = పొందినవి; అందున్ = అందు; ఉదయించెన్ = కలిగెను; నానా = అనేక; విధైక = రకములైన; **రసములెనయనవి** - రసములు = రుచులు; ఎనయన్ = తెలుకొనిన; అవి = అని; **యెల్ల** - ఎల్లన్ = సమస్తమును; **జిహ్వచేనెఱుఁగఁబడును** - జిహ్వ = నాలుక; చేన్ = చేత; ఎఱుఁగఁబడునున్ = తెలియబడును; మొనసి = పూనుకొని; **పలుకనపేక్షించు** - పలుకన్ = పలుకవలెనని; అపేక్షించున్ = కోరే; **ముఖమువలన** - ముఖము = ముఖము; వలనన్ = వలన.

2-269-వ.| **మఱియు** - మఱియు = మరి; **వాగింద్రియంబు** - వాగింద్రియంబున్ = వాగింద్రియము; **పుట్టె** - పుట్టెన్ = పుట్టినది; **దానికి** - దానికిన్ = దానికి; దేవత = అధిదేవత; **యగ్ని** - అగ్ని = అగ్ని; **యా** - ఆ = ఆ; **రెంటివలన** - రెంటిన్ = రెండింటి; వలనన్ = వలన; **భాషణంబు** - భాషణంబున్ = మాటలు; **వొడమెనా** - ఒడమెన్ = కలిగెను; ఆ = ఆ; **యగ్నికి** - అగ్ని = అగ్ని; కిన్ = కి; మహా = మిక్కిలి; జల = నీటితో; **వ్యాప్తంబగు** - వ్యాప్యంబున్ = వ్యాపింపబడినది; అగు = అయిన; **జగంబున** - జగంబున్ = లోకములలో; **నిరోధంబుగలుగటంజేసి** - నిరోధంబున్ = అడ్డము; కలుగుటన్ = కలుగుట; చేసిన్ = వలన; **యా** - ఆ = ఆ; జలంబె = నీరే; **ప్రతిబంధకంబయ్యె** - ప్రతిబంధకంబున్ = అడ్డు; అయ్యెన్ = అయినది; **దోదూయమానం** - దోదూయమానంబు = మిక్కిలిచలించేది; **బైన** - ఐనన్ = అయిన; మహా = గొప్పదైన; **వాయువువలన** - వాయువున్ = వాయువు, గాలి; వలనన్ = వలన; **ఘ్రాణంబు** - ఘ్రాణంబున్ = వాసన; **పుట్టెంగావున** - పుట్టెన్ = పుట్టినది; కావున్ = కనుక; వాయు = వాయువు; **దేవతాకంబైన** - దేవతాకంబున్ = అధిదేవతగ కలది; ఐన = అయిన; **ఘ్రాణేంద్రియంబు** - ఘ్రాణేంద్రియంబున్ = ముక్కు, వాసనచూసేది; గంధ = వాసనను; గ్రహణ = గ్రహించగల; **సమర్థంబయ్యె** - సమర్థంబున్ = శక్తికలది; అయ్యెన్ = అయినది; **నిరాలోకంబగునాత్మనాత్మ** - నిరాలోకంబున్ = ఆలోకింపరానిది, కనిపించనిది; అగు = అయిన; ఆత్మన్ = ఆత్మ; ఆత్మన్ = తన; **యందుఁజూడంగోరి** - అందున్ = అందు; చూడన్ = చూడవలెనని; కోరి = కోరుకొని; **తేజంబువలననాదిత్య** - తేజంబున్ = వెలుగు; వలనన్ = వలన; ఆదిత్య = ఆదిత్యుడు; **దేవతాకంబై** - దేవరాకంబున్ = అధిదేవత; ఐ = అయ్యి; రూప = రూపమును; **గ్రాహకంబైన** - గ్రాహకంబున్ = గ్రహించునది; ఐన = అయిన; **యక్షి** - అక్షిన్ = కళ్ళ; **యుగళంబు** - యుగళంబున్ = జంట; **పుట్టె** - పుట్టెన్ = పుట్టినవి; ఋషి = ఋషుల; **గణంబులచేత** - గణంబులన్ = సమూహము; చేతన్ = చేత; **బోధితుండగుచు** - బోధితుండున్ =

తెలియబడుతున్నవాడు; అగుచున్ = అగుచు; భగవంతుండు - భగవంతుఁడు = భగవంతుడు {భగవంతుడు - సమస్త మహిమలు (ప్రభావ శక్తులు) కలవాడు, సమీప సుదూర ప్రభావములు కలిగింప కలవాడు}; దిగ్దేవతాకంబును - దిక్ = దిక్కులు; దేవతాకంబునున్ = అధిదేవతగను; శబ్ద = శబ్దమును; గ్రాహకంబునునైన - గ్రాహకంబునునన్ = గ్రహించునదియును; ఐనన్ = అయిన; శ్రోత్రేంద్రియంబు - శ్రోత్రేంద్రియంబున్ = వినేసాధనాలు, చెవులు; పుట్టించె - పుట్టించెన్ = పుట్టించెను; సర్జనంబుసేయు - సర్జనంబున్ = సృష్టిని; చేయు = చేసే; పురుషునివలన - పురుషుని = వాని; వలనన్ = వలన; మృదుత్వ = మెత్తదనము; కాఠిన్యంబులును - కాఠిన్యంబులునున్ = గట్టితనములును; లఘుత్వ = తేలిక; గురుత్వంబులునునుష్ణత్వ - గురుత్వంబులునున్ = బరువులును; ఉష్ణత్వ = వేడి; శీతలత్వంబులునుంజేసెడు - శీతలత్వంబులునున్ = చల్లదనములును; చేసెడున్ = కలిగించే; త్వగింద్రియాధిష్ఠానంబగు - త్వగింద్రియ = స్పర్శా సాధనమునకు; అధిష్ఠానంబున్ = ఆధారము; అగున్ = అగు; చర్మంబు - చర్మంబున్ = చర్మము; పుట్టె - పుట్టెన్ = పుట్టెను; దానివలన - దానిన్ = దాని; వలనన్ = వలన; రోమంబులుదయించె - రోమంబులున్ = వెంట్రుకలు; ఉదయించెన్ = పుట్టినవి; వానికి - వానిన్ = వాని; కిన్ = కి; మహీరుహంబులధిదేవతలయ్యెనందునధిగత - మహీరుహంబులున్ = చెట్లు; అధిదైవతలున్ = అధిదైవతలు; అయ్యెన్ = అయ్యెను; అందున్ = అందు; అధిగత = పొందబడిన; స్పర్శ = స్పర్శించ గల; గుణుండునునంతర్బహిః - గుణుండునున్ = గుణములు కలవాడును; అంతర్ = లోపలి; బహిర్ = వెలుపలి; ప్రదేశంబులనావృతుండునునగు - ప్రదేశంబులన్ = ప్రదేశములలో; ఆవృతుండున్ = ఆవరించి ఉండువాడు; అగు = అయిన; వాయువువలన - వాయువు = వాయువు, గాలి; వలనన్ = వలన; బలవంతంబులునునింద్ర - బలవంతంబులునున్ = బలము కలవియును; ఇంద్ర = ఇంద్రుడు; దేవతాకంబులునునాదాన - దేవతాకంబునున్ = అధిదేవతగ కలవియును; ఆదాన = స్వీకరించుటకు; సమర్థంబులును - సమర్థంబులునున్ = శక్తి కలవియును; నానా = అనేకమైన; కర్మ = పనులు; కరణ = చేయుటకు; దక్షంబులునునగు - దక్షంబులునున్ = శక్తి కలవియును; అగు = అయిన; హస్తంబులుదయించె - హస్తంబులున్ = చేతులు; ఉదయించెన్ = పుట్టినవి; స్వేచ్ఛా = ఇష్టమైన; విషయ = స్థానమునకు; గతి - గతిన్ = వెళ్ళుటకు; సమర్థుండగునీశ్వరునివలన - సమర్థంబులునున్ = శక్తి కలవాడు; అగు = అగు; ఈశ్వరుని = ఈశ్వరుని {ఈశ్వరుడు - ప్రసరించువాడు, సర్వవ్యాపి, భగవంతుడు}; వలనన్ = వలన; విష్ణు = విష్ణువు {విష్ణువు - విశిష్టముగ వ్యాపించిన వాడు}; దేవతాకంబులగు - దేవతాకంబునున్ = అధిదేవతగా కలవి; అగున్ = అయిన; పాదంబులుదయించెబ్రజానందామృతార్థి - పాదంబులునున్ = కాళ్ళు; ఉదయించెన్ = పుట్టినవి; ప్రజ = సంతతి; ఆనంద = ఆనందములు అను; అమృత = అమృత తుల్యములను; అర్థిన్ = కోరువాడు; యగు - అగున్ = అయిన; భగవంతునివలన - భగవంతునిన్ = భగవంతుని {భగవంతుడు - వీర్యవంతుడు}; వలనన్ = వలన; ప్రజాపతి - ప్రజాపతిన్ = ప్రజాపతి; దేవతాకంబై - దేవతాకంబున్ = అధిదేవతగ కలవి; ఐ = అయ్యి; స్త్రీ - స్త్రీన్ = స్త్రీలను; సంభోగాది - సంభోగ = సంభోగించుట; ఆది = మొదలైన; కామ్య = కామ సంబంధ; సుఖంబులుగార్యంబులుగాఁగల - సుఖంబులునున్ = సుఖములును; కార్యంబులుగాఁన్ = చేయు పనులుగా; కల = ఉన్నవి; శిశ్నోపస్థంబులుదయించె - శిశ్న = పురుషాంగము; ఉపస్థంబున్ = స్త్రీయంగములును; ఉదయించెన్ = పుట్టినవి; మిత్రుండధిదైవతంబుగాఁగలిగి - మిత్రుండు = మిత్రుడు, సూర్యుడు; అధిదైవతంబుగాఁన్ = అధిదేవతగ; కలిగి = కలిగి; భుక్తాన్నాద్యసారాంశ - భుక్త = తినిన; అన్న =

అన్నము; ఆది = మొదలైన వానిలోని; ఆసార = సారము లేని; అంశ = భాగములను (మలము); **త్యాగోపయోగంబగు** - త్యాగన్ = విడుచుటకు; ఉపయోగన్ = అవసరమైనది; అగు = అయిన; **పాయువనెడి** - పాయువు = పాయువు; అనెడి = అనే; **గుదంబుద్భవించె** - గుదము = గుదము; ఉద్భవించెన్ = పుట్టెను; **దాని** - దానిన్ = దాని; **కృత్యంబుభయ** - కృత్యంబున్ = చేయుపని; ఉభయ = రెండు విధములైన {ఉభయమలములు - స్థూలమలము (నిరుపయోగ ఆహార భాగములు) సూక్ష్మమలము (యోగసాధనలోవిడిచే మలము) }; మల = మలములను; **మోచనంబు** - మోచనంబున్ = విడచుట; **దేహంబుననుండి** - దేహంబునన్ = (ఒక) శరీరము; నుండిన్ = నుండి; **దేహాంతరంబుఁజేరంగోరి** - దేహాంతరంబున్ = మరియొక శరీరమునకు ; చేరన్ = వెళ్ళుట; కోరి = కోసము; పూర్వ = మునుపటి; **కాయంబు** - కాయంబున్ = శరీరమును; **విడుచుటకు** - విడుచుట = విడుచుట; కున్ = కును; **సాధనంబగు** - సాధనంబున్ = సాధనము; అగున్ = అయిన; **నాభి** - నాభిన్ = బొడ్డు అను ; **ద్వారంబు** - ద్వారంబున్ = ద్వారము; **సంభవించెనట్టి** - సంభవించెన్ = పుట్టెను; అట్టి = అటువంటి; నాభియే = బొడ్డే; **ప్రాణాపాన** - ప్రాణ = ప్రాణము; అపాన = అపానములను; బంధ = బంధించు; **స్థానంబనంబడుఁదద్బంధ** - స్థానంబులున్ = తావు; అనంబడుఁన్ = చెప్పబడును; తత్ = ఆ; బంధ = బంధము యొక్క; విశ్లేషంబె = విడిపోవుటయే; **మృత్యువగునదియ** - మృత్యువు = మరణము; అగున్ = అగును; అదియ = అదే; **యూర్ధ్వాధోదేహ** - ఊర్ధ్వ = పై; అధో = క్రింది; దేహ = శరీరములను; **భేదకంబనియునుజెప్పంబడునన్న** - భేదకంబున్ = విడదీయునది; అనియును = అని కూడ; చెప్పంబడున్ = చెప్పబడును; అన్న = అన్నము; **పానాది** - పాన = పానీయము; ఆది = మొదలైనవాని; **ధారణార్థంబుగనాంత్ర** - ధారణ = ఉంచుకొను; అర్థంబుగఁన్ = అవసరమునకై; ఆంత్రన్ = పేగులు; **కుక్షి** - కుక్షిన్ = పొట్ట; నాడీ = నాడులు; **నిచయంబులుగల్పింపంబడియె** - నిచయంబులున్ = సమూహములు; కల్పింపంబడియెన్ = ఏర్పరచ బడినవి; **వానికి** - వాని = వాటి; కిన్ = కి; **నదులును** - నదులునున్ = నదులును; **సముద్రంబులునునధిదేవతలయ్యె** - సముద్రంబులునున్ = సముద్రములును; అధిదేవతలున్ = అధిదేవతలు; అయ్యెన్ = అయ్యెను; **వానివలనఁదుష్టి** - వాని = వాటి; వలనన్ = వలన; తుష్టి = సంతోషము; **పుష్టులునునుదర** - పుష్టులునున్ = పోషణలును; ఉదర = పొట్ట; భరణ = నిండుట (అను); **రస** - రసాన్ = రుచుల, అనుభూతుల; **పరిణామంబులుగలిగి** - పరిణామంబులున్ = మార్పులు; కలిగిన్ = కలిగి; **యుండునాత్మీయ** - ఉండున్ = ఉండును; ఆత్మీయ = స్వంత, తనయొక్క; మాయా = మాయ యొక్క; **చింతనంబొనర్చునపుడు** - చింతనంబున్ = చింతించుటలు; ఒనర్చున్ = చేయుచున్న; అప్పుడున్ = అప్పుడు; కామ = కోరికలు; **సంకల్పాది** - సంకల్ప = సంకల్పములు; ఆది = మొదలైనవానికి; **స్థానంబగు** - స్థానంబున్ = తావు; అగు = అయిన; **హృదయంబుగలిగె** - హృదయంబున్ = హృదయము; కలిగెన్ = పుట్టినది; **దానివలన** - దానిన్ = దాని; వలనన్ = వలన; **మనంబునుజంద్రుండునుగాముండును** - మనంబునున్ = మనసును; చంద్రుండునున్ = చంద్రుడును; కాముండునున్ = మన్మథుడును; **సంకల్పంబునునుదయించెనంతమీఁద** - సంకల్పంబునున్ = సంకల్పమును; ఉదయించెన్ = కలిగినవి; అంతమీద = ఆపైన; **జగత్సర్గనంబుసేయు** - జగత్ = లోకములను; సర్గనంబున్ = సృష్టి; చేయు = చేసే; **విరాడ్విగ్రహంబున** - విరాడ్విగ్రహంబునన్ = విరాట్స్వరూపములో; సప్త = ఏడు; **ధాతువులును** - ధాతువులునున్ = ధాతువులునున్ {సప్తధాతువులు - వసాదులు (వస, అస్సృక్కు, మాంసము, మేధస్సు, అస్థి, మజ్జ, శుక్లములు) - రోమాది (రోమ, త్వక్, మాంస, అస్థి,

స్నాయువు, మజ్జ, ప్రాణములు)}; బృథివ్యప్తేజోమయంబులయిన - పృథివి = భూమి, ఘన; అప్ = నీరు, ద్రవ; తేజస్ = అగ్ని, త్రయా; మయంబున్ = అనువానితో చేయబడినవి; అయిన = అయిన; సప్త = ఏడు; ప్రాణంబులును - ప్రాణంబులున్ = ప్రాణములును; వ్యోమాంబు - వ్యోమ = ఆకాశము; అంబు = జలము; వాయువులచే - వాయువులన్ = వాయువులు; చేన్ = చేత; నుత్పన్నంబులై - ఉత్పన్నంబున్ = పుట్టినవి; ఐ = అయ్యి; గుణాత్మకంబులైన - గుణాత్మకంబులు = గుణములే స్వరూపములు ; ఐనన్ = అయిన; యింద్రియంబులునునహంకార - ఇంద్రియంబులునున్ = ఇంద్రియములును; అహంకార = అహంకారముల; ప్రభవంబులైన - ప్రభవంబులు = పుట్టినవి; ఐన = అయిన; గుణంబులును - గుణంబులునున్ = గుణములును; సర్వ = సమస్త; వికార = వికారముల; స్వరూపంబగు - స్వరూపంబున్ = స్వరూపము; అగు = అయిన; మనస్సును - మనస్సునున్ = మనస్సును; విజ్ఞాన = విజ్ఞనము యొక్క; రూపిణి = రూపము కలది; యగు - అగున్ = అయిన; బుద్ధియును - బుద్ధియునున్ = బుద్ధియును; బుట్టు - పుట్టున్ = పుట్టును; వివిధంబగునిది - వివిధంబున్ = అనేక విధములైనది; అగున్ = అయిన; ఇది = ఇది; యంతయు - అంతయున్ = అంతా; సర్వేశ్వరుని - సర్వేశ్వరునిన్ = సర్వేశ్వరుని యొక్క; స్థూల = స్థూల; విగ్రహంబు - విగ్రహంబున్ = స్వరూపము; మఱియును - మఱియునున్ = ఇంకను.

2-270-క.| వరుసఁబృథివ్యాద్యష్టావరణావృతమై - వరుసన్ = వరుసగా; పృథివి = పృథివి; ఆది = మొదలైన; అష్ట = ఎనిమిది {సప్తావరణములు - పృథివి జలము వాయువు అగ్ని ఆకాశము మనసు బుద్ధి అహంకారములు }; ఆవరణన్ = ఆవరణలచే; ఆవృతమున్ = ఆవరింపబడినది; ఐ = అయ్యి; సమగ్ర = సంపూర్ణమైన; వైభవములఁబంకరుహభవాండాతీత - వైభవంబులన్ = వైభవములతో; పంకన్ = బురదలో; రుహన్ = పుట్టిన (తామర) లో; భవ = పుట్టిన (బ్రహ్మ); అండ = అండము (బ్రహ్మాండము); అతీత = కంటె మించిన; స్ఫురణంజెలువొందునతి - స్ఫురణన్ = విధమైన; చెలువొందు = సౌదర్యము కలిగి ఉన్నది; అతి = మిక్కిలి; విభూతిదలిర్పన్ - విభూతిన్ = వైభవము; తలిర్పన్ = ఒప్పి యుండగ.

2-271-క.| పొలుపగు = అందమైన; సకల = సమస్త; విలక్షణములుగల - విలక్షణములున్ = విశిష్ట లక్షణములు; కల = కలిగినది యును; యాద్యంత - ఆది = మొదలు; అంత = అంతములు; శూన్యమును - శూన్యమును = లేనట్టిదియును; నిత్యమునై - నిత్యమున్ = నిత్యమైనదియును; ఐ = అయ్యి; లలి = అత్యంత; సూక్ష్మమై - సూక్ష్మ = సూక్ష్మము; ఐ = అయ్యి; మనోవాక్కులకుందలపోయఁగానగోచరమగుచున్ - మనస్ = మనసు; వాక్కులన = మాటల; కున్ = కు; తలపోయఁగాన్ = ఆలోచించుటకు; అగోచరముఅగుచున్ = అందనిది అగుచు;

2-272-సీ.| అలఘు = గొప్పదైన; తేజోమయంబైన - తేజో = తేజస్సుతో; మయంబున్ = నిండి ఉన్నది; ఐన = అయిన; రూపంబిది - రూపంబున్ = స్వరూపము; ఇది = ఇది; క్షితినాథ - క్షితిన్ = భూమికి; నాథ = ప్రభువ, రాజ; నాచేతఁజెప్పఁబడియె - నా = నా; చేతన్ = చేత; చెప్పఁబడియెన్ = చెప్పబడినది; మానిత = మన్నింపబడే; స్థూల = స్థూలమైన; సూక్ష్మ = సూక్ష్మమైన; స్వరూపంబులవలననొప్పెడు - స్వరూపంబులన్ = స్వరూపములు; వలనన్ = వలన; ఒప్పెడున్ = ఒప్పుచుండు; భగవత్స్వరూపమమ్మహాత్మకుని - భగవత్ = భగవంతుని; స్వరూపము = స్వరూపము; ఆ =

ఆ; మహాత్మకుని = గొప్పఆత్మ కలవాని; మాయ - మాయా = మాయ యొక్క; బలంబునఁజేసి - బలంబునన్ = బలమైన ప్రభావము; చేసి = వలన; దివ్య = దేవతలు; మునీంద్రులుఁదెలియలేరు - మునీంద్రులుఁన్ = ఋషులైనను; తెలియలేరు = తెలుసుకొనలేరు; వసుధేశ - వసుధన్ = భూమికి; ఈశ = ప్రభువ, రాజ; వాచ్యమై - వాచ్యము = వాక్కు; ఐ = అయ్యి; వాచకంబై - వాచకంబున్ = వాక్కుయొక్క అర్థము; ఐ = అయ్యి; నామ - నామన్ = (సమస్త) పేర్లు; రూపముల్ = (సమస్త) రూపములు; క్రియలును - క్రియలున్ = (సమస్త) పనులును; రూఢిఁదాల్చి - రూఢిఁన్ = నిశ్చయముగ; తాల్చి = ధరించి;

2-272.1-ఆ.| యుండునట్టి - ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; యీశ్వరుండు - ఈశ్వరుండు = ఈశ్వరుడు {ఈశ్వరుడు - ప్రభుత్వము కలవాడు, భగవంతుడు}; నారాయణుండఖిలధృత - నారాయణుండు = నారాయణుడు {నారాయణుడు - నారములందు వసించువాడు, భగవంతుడు}; అఖిలధృత = అఖిలధృత {అఖిలధృత - సమస్తమును ధరించువాడు, భగవంతుడు}; జగన్నియంతయైన - జగన్నియంత = జగన్నియంత {జగన్నియంత - లోకములను నియమించువాడు, భగవంతుడు}; ఐన = అయిన; చిన్మయాత్మకుండు = చిన్మయాత్మకుడు {చిన్మయాత్మకుండు - చైతన్యము నిండిన స్వరూపము కలవాడు, భగవంతుడు}; సృజియించునీ - సృజియించున్ = సృష్టించును; ఈ = ఈ సమస్తమైన; ప్రజాపతుల - ప్రజాపతులన్ = ప్రజాపతులను; ఋషులఁబిత్రు - ఋషులఁన్ = ఋషులను; పిత్రు = పిత్రుదేవతల; వితతులనెలమి - వితతులన్ = సమూహములను; ఎలమిన్ = కోరి, వికాశముతో.

2-273-వ.| మఱియును - మఱియునున్ = ఇంకను.

2-274-సీ.| సుర = దేవతలు {సురలు - దేవతలు - వేల్పులు}; సిద్ధ = సిద్ధులు {సిద్ధులు - సిద్ధి పొందినవారు}; సాధ్య = సాధ్యులు {సాధ్యులు - గణదేవతావిశేషము, వీరు పన్నెండుగురు - మనువు, హనుమంతుడు, విష్ణువు, ధర్ముడు, నారాయణుడు మొదలగువారు}; కిన్నర = కిన్నెరలు {కిన్నెరలు - అశ్వ ముఖము నర దేహము కల దేవయోనివారు, చెడ్డవారు}; వర = గొప్ప; చారణ = చారణులు {చారణులు - ఒకజాతి ఖేచరులు}; గరుడ = గరుడులు {గరుడ - ఒక జాతి పక్షి }; గంధర్వ = గంధర్వులు {గంధర్వులు - పాటలు పాడుటలో విశిష్టులు, దేవయోని విశేషము}; రాక్షస = రాక్షసులు {రాక్షసులు - రక్కసులు}; పిశాచ = పిశాచములు {పిశాచ - దేహమున మాంసముపై ఆధార పడి వర్తించు శక్తులు }; భూత = భూతములు {భూత - దేహము విడచినను కోరికలు వదలక వర్తించు ఆత్మలు , పిశాచభేదము}; వేతాళ = బేతాళులు {బేతాళ - భూతావశిష్ట మృత శరీరము}; కింపురుష = కింపురుషులు {కింపురుషులు - అశ్వ ముఖము నర దేహము కల దేవయోనివారు, చెడ్డవారు}; కూశ్మాండ = కూశ్మండులు {కూశ్మాండ - పిశాచభేదము}; గుహ్యక = గుహ్యకులు {గుహ్యక - యక్షుల భేదము, పాతాళవాసులు}; డాకినీ = డాకినీ {డాకిని - దాగి ఉండు పిశాచభేదము}; యక్ష = యక్షులు {యక్ష - సంచారులు , దేవయోని విశేషము , ఖేచరులు}; యాతుధాన = యాతుధానులు {యాతుధాన - నిర్ఋతి, రాక్షసవిశేషము, యాతనలు కలిగించు శక్తులు }; విద్యాధరాప్సరో - విద్యాధర = విద్యాధరులు {విద్యాధర - గ్రహణ, ధారణాది శక్తుల కధిపతులు}; అప్సరస = అప్సరసలు {అప్సరస - దేవవేశ్యలు}; విషధర = పాములు {విషధర - విషము ధరించునవి, సర్పములు}; గ్రహ = గ్రహదేవతలు {గ్రహ - గ్రహ అధిదేవతలు , జ్యోతిషాధిపతులు}; మాతృగణ = అమ్మవార్లు {మాత్రుగణ -అమ్మవార్లు, గ్రామదేవతలు}; వృక = తోడేళ్ళు; హరి =

సింహములు; ఘృష్టి = అడవి పందులు; ఖగ = పక్షులు; మృగాళి = లేళ్ళ గుంపులు; భల్లూక = ఎలుగుబంట్లు; రోహిత = కేసరిమృగములు; పశు = పశువులు; వృక్ష = వృక్షములు; **యోనుల** - యోనులన్ = (మొదలగువాని) యోనులలో; వివిధ = అనేక రకములైన; **కర్మంబులు** - కర్మంబులున్ = కర్మమములు; **వెలయఁబుట్టి** - వెలయఁన్ = కలుగునట్లు; పుట్టి = జనించి;

2-274.1-తే.| జల = నీటి; నభో = ఆకాశ; భూ = భూముల యొక్క ; తలంబుల = మండలములలో; **సంచరించు** - సంచరించున్ = సంచరించునట్టి; జంతు = జంతువుల; **చయముల** - చయములన్ = సమూహములు; **సత్త్వరజస్తమోగుణములఁదిర్యక్సురాసుర** - సత్త్వ = సత్వ; రజ = రజో; తమో = తమో; గుణములఁన్ = గుణములుతో; తిర్యక్ = జంతువులు {తిర్యక్కులు - చలనము కల జీవులు, జంతువులు}; సుర = దేవతలు; అసుర = రాక్షసులు; నర = మానవులు; **ధరాది** - ధర = పర్వతములు; ఆది = మొదలైన; **భావముల** - భావములన్ = భావములుతో; **భిన్నులగుదురు** - భిన్నులు = విభజింప బడినవారు ; అగుదురు = అవుతున్నారు; **పౌరవేంద్ర** - పౌరవ = పురుని వంశస్థులలో; ఇంద్ర = శ్రేష్టుడ (పరీక్షిత).

2-275-మ.| ఇరవొందన్ = చక్కగ అమరునట్లు; **ద్రుహిణాత్మకుండయి** - ద్రుహిణ = బ్రహ్మదేవుని; ఆత్మకుండు = స్వరూపము ధరించిన వాడు ; అయి = అయ్యి; **రమాధీశుండు** - రమాధీశుండున్ = లక్ష్మీపతి {రమాధీశుడు - రమ (లక్ష్మీదేవి) కి అధీశుడు (పతి), విష్ణువు}; **విశ్వంబు** - విశ్వంబున్ = జగత్తును; **సుస్థిరతంజేసి** - సుస్థిరతన్ = సమత్వముతో స్థిరముగ ఉన్నదిగ {సుస్థిరత - చక్కగ సరదుచేయబడి స్థిరముగ ఉన్నది }; చేసి = చేసి; హరి = విష్ణువు {హరి - సమస్త దుఃఖములను హరించువాడు}; **స్వరూపుఁడయి** - స్వరూపుఁడు = స్వరూపము ధరించిన వాడు; అయి = అయ్యి; రక్షించున్ = రక్షించును; సమస్త = సమస్తమైన; **ప్రజోత్కర** - ప్రజన్ = జీవ; ఉత్కర = రాశిని; **సంహారముసేయునప్పుడు** - సంహారమున్ = ప్రాణహరణము; చేయున్ = చేసే; అప్పుడు = సమయములో; **హరాంతర్యామి** - హర = శివుని; అంతర్యామి = లోవ్యాపించిన వాడు; **యై** - ఐ = అయ్యి; **యింతయున్** - ఇంతయున్ = ఇదంతా; **హరియించుంబవనుండు** - హరియించున్ = అణచుచుండును; పవనుండు = వాయువు; **మేఘముల** - మేఘములన్ = మేఘములను; **మాయంజేయు** - మాయన్ = మాయమగునట్లు; చేయు = చేసే; చందంబునన్ = విధముగ.

2-276-క.| ఈ = ఈ; పగిదిని = విధముగ; **విశ్వము** - విశ్వమున్ = జగత్తును; **సంస్థాపించును** - సంస్థాపించునున్ = చక్కగ ఏర్పరుచును ; **మనుచునడఁచు** - మనుచు = రక్షించును; అడఁచున్ = హరించును; **ధర్మాత్మకుఁడై** - ధర్మాత్మకుఁడు = ధర్మస్వరూపుడు; ఐ = అయ్యి; దీపిత = ప్రకాశించిన; **తిర్యఙ్నర** - తిర్యక్ = జంతువుల; నర = నరుల; సుర = దేవతల; **రూపంబులుదాన** - రూపంబులున్ = స్వరూపాలను; తాన = తనే; తాల్చి = ధరించి; **రూఢిదలిర్పన్** - రూఢిన్ = ప్రసిద్ధము; తలిర్పన్ = ఒప్పునట్లు.

2-277-సీ.| హరి = విష్ణువు; **యందునాకాశమాకాశమున** - అందున్ = అందు; ఆకాశమున్ = ఆకాశము; ఆకాశమునన్ = ఆకాశములో; **వాయువనిలంబువలన** - వాయువు = గాలి {వాయువు - వ్యాపించునది , గాలి}; అనిలంబున్ = గాలి

{అనిలము - నిలబడి ఉండనిది, గాలి}; వలనన్ = వలన; హుతాశనుండు - హుతాశనుండున్ = అగ్ని {హుతాశనుడు - యజ్ఞములో హుతము చేయుటకు ఆశించు వాడు, అగ్ని}; హవ్యవాహనునందునంబువులుదకంబువలన - హవ్యవాహనున్ = అగ్ని {హవ్యవాహనుడు - యజ్ఞమందలి హవ్యములను (ఆయా) దేవతలకు చేర్చువాడు , అగ్ని}; అందున్ = అందు; అంబువున్ = నీరు; ఉదకంబున్ = నీటి; వలనన్ = వలన; వసుంధరగలిగె - వసుంధర = నేల; కలిగెన్ = కలిగినవి; ధాత్రివలన - ధాత్రిన్ = నేల; వలనన్ = వలన; బహు = వివిధమైన; ప్రజావళి - ప్రజ = జీవుల; ఆవళి = రాశి, సమూహములు; యుద్భవంబయ్యెనింతకు - ఉద్భవంబున్ = పుట్టుట; అయ్యెన్ = జరిగెను; ఇంత = దీనంత; కున్ = కి; మూలమై - మూలము = మూలకారణము; ఐ = అయ్యి; యెసఁగునట్టి - ఎసఁగున్ = అతిశయించును; అట్టి = అటువంటి; నారాయణుఁడు - నారాయణుండు = నారాయణుడు {నారాయణుడు - నారములందు వసించువాడు, భగవంతుడు}; చిదానంద - చిదచిదానంద = సచేతనాచేతన ఆనందముల {చిదచిదానందస్వరూపకుడు - సచేతన అచేతన ఆనందములు తన స్వరూపమే అయిన వాడు , భగవంతుడు}; స్వరూపకుండవ్యయుండజుఁడుననంతుడాఢ్యుఁడాది - స్వరూపకుండు = స్వరూపకుడు; అవ్యయుండు = అవ్యయుడు {అవ్యయుండు - వ్యయము (తరుగు) లేనివాడు, భగవంతుడు}; అజుఁడు = అజుఁడు {అజుడు - జన్మము లేనివాడు, భగవంతుడు}; అనంతుడు = అనంతుడు {అనంతుడు - అంతము లేనివాడు, భగవంతుడు}; ఆఢ్యుఁడు = ఆఢ్యుడు {ఆఢ్యుడు - సకల సంపదలు కలవాడు, భగవంతుడు}; ఆది = ఆది {ఆదిమధ్యాంతశూన్యుడు - మొదలు మధ్య అంతములు లేనివాడు, భగవంతుడు};

2-277.1-తే.| మధ్యాంత = మధ్యాంత; శూన్యుండనాదినిధనుఁడతనివలనను - శూన్యుండు = శూన్యుడు; అనాదినిధనుఁడు = అనాదినిధనుడు {అనాదినిధనుడు - పుట్టుక చావు లేనివాడు}; అతని = అతని; వలనను = వలన; సంభూతమైన - సంభూతము = పుట్టినది; ఐనన్ = అయినది; యట్టి - అట్టి = అటువంటి; సృష్టి - సృష్టిన్ = సృష్టికి; హేతు - హేతువు = కారణములు; ప్రకార = విధానములు; మీక్షించి - ఈక్షించి = చూసి; తెలియఁజాలరెంతటి - తెలియఁన్ = తెలియుటకు; చాలరు = సరిపోరు; ఎంతటి = ఎంతటి; మునులైన - మునులు = మునులు; ఐనన్ = అయినను; జనవరేణ్య - జన = జనులకు; వరేణ్య = శ్రేష్టుడ, రాజ.

2-278-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

2-279-మ.| ధరణీశోత్తమ - ధరణీ = భూమికి; ఉత్తమ = ఉత్తముడ, రాజ; భూత = జీవుల; సృష్టినిటు - సృష్టిన్ = సృష్టిని; ఇటు = ఇలా; సంస్థాపించి = చక్కగ ఏర్పరచి; రక్షించునా - రక్షించున్ = రక్షించును; ఆ = ఆ; హరి = విష్ణువు; కర్తృత్వమునొల్లకాత్మ - కర్తృత్వమున్ = కర్తృత్వమును; ఒల్లక = అంగీకరింపక; ఆత్మ = తన; గత - గతన్ = అందు; మాయారోపితంజేసి - మాయా = మాయ అందు; ఆరోపితన్ = ఆరోపింపబడిన దానిని; చేసి = చేసి; తా - తాన్ = తను; నిరవద్యుండు - నిరవద్యుండున్ = నిరవద్యుడు {నిరవద్యుడు - నిందలేని వాడు, భగవంతుడు}; నిరంజనుండుఁబరుఁడున్ - నిరంజనుండుఁన్ = నిరంజనుడు {నిరంజనుడు - దోషము లేని వాడు , భగవంతుడు}; పరుఁడున్ = పరుడు {పరుడు - ఉత్తముడు, భగవంతుడు}; నిష్కించనుండాఢ్యుఁడున్ - నిష్కించనుడున్ = నిష్కించనుడు {నిష్కించనుడు - వెలితి లేని వాడు,

భగవంతుడు}; ఆఢ్యుఁడున్ = ఆఢ్యుడు {ఆఢ్యుడు - మించిన వాడు}; నిరపేక్షుండును - నిరపేక్షుండునున్ = నిరపేక్షుడు {నిరపేక్షుడు - దేనిని కోరని వాడు }; నిష్కళంకుఁడగుచున్ - నిష్కళంకుఁడున్ = నిష్కళంకుడు {నిష్కళంకుడు - కళంకము (మచ్చ) లేని వాడు}; అగుచున్ = అగుచు; నిత్యత్వముంబొందెడిన్ - నిత్యత్వమున్ = శాశ్వతత్వమును; పొందెడిన్ = పొందుచుడెన్.

2-280-వ.| బ్రహ్మ = బ్రహ్మకు; సంబంధి = సంబంధించినది; యగునీ - అగు = అయిన; ఈ = ఈ; కల్ప = కల్పముల; ప్రకారంబవాంతరకల్పంబుతోడ - ప్రకారంబున్ = విధానములు; అవాంతరకల్పంబున్ = కల్పాంతర ప్రళయము; తోడన్ = తో; సంకుచిత = సంగ్రహ; ప్రకారంబుననెఱింగించితినిట్టి - ప్రకారంబునన్ = రూపముగ; ఎఱింగించితిన్ = తెలిపితిని; ఇట్టి = ఇటువంటి; బ్రహ్మకల్పంబుననొప్పు - బ్రహ్మకల్పంబునన్ = బ్రహ్మకల్పములో; ఒప్పు = అమరు; ప్రాకృత = ప్రకృతి యొక్క; వైకృత = జీవుల యొక్క; కల్ప = సృష్టి; ప్రకారంబులును - ప్రకారంబులునున్ = విధానములును; దత్పరిమాణంబులును - తత్ = వాని; పరిమాణంబులునున్ = పరిమాణములు; కాల = కాలముల; కల్ప = కల్పముల; లక్షణంబులునునవాంతరకల్ప - లక్షణంబులునున్ = లక్షణాలు; అవాంతరకల్పము = ప్రళయము; మన్వంతరాది - మన్వంతర = మన్వంతరములు; ఆది = మొదలైన; భేద = భేదముల; విభాగ = విభాగముల; స్వరూపంబునునతి - స్వరూపంబునున్ = స్వరూపములును; అతి = మిక్కిలి; విస్తారంబుగనెఱిగింతు - విస్తారంబుగన్ = విస్తారముగ; ఎఱిగింతున్ = తెలిపెదను; విను - వినుము = వినుము; మదియునుంబద్మకల్పంబనందగునని - అదియునున్ = దానిని; పద్మకల్పంబున్ = పద్మకల్పము; అనన్ = అనుట; తగున్ = తగును; అని = అని; భగవంతుండైన - భగవంతుండు = భగవంతుడు {భగవంతుడు - గొప్ప మహిమ కలవాడు}; ఐనన్ = అయిన; శుకుండుబరీక్షితునకుంజెప్పెనని - శుకుండున్ = శుకుడు; పరీక్షితున్ = పరీక్షితున; కున్ = కు; చెప్పెన్ = చెప్పెను; అని = అని; సూతుండు = సూతుడు; మహర్షులకునెఱింగిచిన - మహర్షులున్ = మహర్షుల; కున్ = కు; ఎఱింగించినన్ = తెలిపిన;

2-281-క.| విని = విని; శౌనకుండు - శౌనకుండున్ = శౌనకుడు; సూతుంగనుఁగొని - సూతున్ = సూతుని; కనుఁగొని = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; సూత = సూతుడా; కరుణోపేతా - కరుణ = దయతో; ఉపేతా = కూడినవాడ; జన = జనులచే; నుత = పొగడతగ్గ; గుణ = గుణముల; సంఘాత - సంఘాతా = సంఘములు కలవాడా; ఘన = గొప్ప; పుణ్య = పుణ్యములు; సమేత = కూడినవాడా; విగత = విడిచిన; కలుష = పాపముల; వ్రాతా = సమూహము కలవాడా.

2-282-వ.| పరమ = అత్యుత్తమ; భాగవతోత్తముండైన - భాగవత = భాగవతులలో; ఉత్తముండు = ఉత్తముడు; ఐన = అయిన; విదురుండు - విదురుండున్ = విదురుడు; బంధు = బంధువులు; మిత్ర = మిత్రుల; జాతంబుల - జాతంబులన్ = సమూహములను; విడిచి = విడిచిపెట్టి; సకల = సమస్త; భువన = లోకములకును; పావనంబులునుగీర్తనీయంబులునునైన - పావనంబులునున్ = పవిత్రము చేయగలవి యును ; కీర్తనీయములును =

కీర్తింప తగినవి యును; ఐనన్ = అయిన; తీర్థంబులనునగణ్యంబులైన - తీర్థంబులనున్ = తీర్థములను; అగణ్యంబులు = లెక్కకు మిక్కిలినవి; ఐనన్ = అయిన; పుణ్య = పుణ్య; క్షేత్రంబులను - క్షేత్రంబులనున్ = క్షేత్రములను; దర్శించి = దర్శించుకొని; క్రమ్మఱ - క్రమ్మఱన్ = మరలి; వచ్చి = వచ్చి; కౌషారవి = కుషారవుని పుత్రుడు {కౌషారవి - కుషారవుని పుత్రుడు, మైత్రేయుడు}; యగు - అగు = అయిన; మైత్రేయుంగని - మైత్రేయున్ = మైత్రేయుని; కని = చూసి; యతనివలననధ్యాత్మ - అతని = అతని; వలనన్ = వలన; అధ్యాత్మ = ఆధ్యాత్మిక {అధ్యాత్మ - ఆధ్యాత్మిక - ఆత్మకు సంబంధించిన జ్ఞానము }; బోధంబు - బోధంబున్ = జ్ఞానమును; వడసెనని - వడసెన్ = పొందెను; అని = అని; వినంబడునది - వినంబడున్ = అందురు; అది = అది; యంతయునెఱిఁగింపుమనిననతండిట్లనియె - అంతయున్ = అంతా; ఎఱిగింపుము = తెలుపుము; అనినన్ = అనగ; అతండున్ = అతడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

2-283-క.| వినుఁడిపుడు - వినుఁడు = వినండి; ఇపుడున్ = ఇప్పుడు; మీరు - మీరున్ = మీరు; నన్నడిగిన - నన్నున్ = నన్ను; అడిగిన = అడిగిన; తెఱఁగున - తెఱంగునన్ = విధముగనే; శుక = శుకుడు అను; మునీంద్రగేయుఁబరీక్షిజ్జనపతి - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠులచే; గేయున్ = కీర్తింపబడు వానిని; పరీక్షిత్ = పరీక్షిత్తు; జన = జనులకు; పతి = ప్రభువు, మహారాజు; యడిగిననతఁడాతనికెఱిఁగించిన - అడిగిన = అడిగిన; అతఁడున్ = అతడు; ఆతనిన్ = అతనిని; కిన్ = కి; ఎఱింగించినన్ = తెలిపిన; విధంబుఁదగనెఱిఁగింతున్ - విధంబుఁన్ = ప్రకారముగ; తగ = చక్కగ; ఎఱింగింతున్ = తెలిపెదను.

2-284-వ.| సావధానులరై - సావధానులరు = శ్రద్ధ కలవారు {సావధానము - అవధరించుటను కలిగిఉండుట, శ్రద్ధ}; ఐ = అయ్యి; వినుండని - వినుండున్ = వినండి; అని = అని.

2-285-ఉ.। రామ = రామ; గుణాభిరామ - గుణ = సద్గుణములతో; అభిరామ = ఒప్పువాడ; దిన - దినన్ = దినమునకు; రాజ = రాజు (సూర్య); కులోంబుధి - కుల = వంశము అను; అంబుధి = సముద్రమునకు; సోమ = చంద్రుడ; తోయద = మేఘము వలె; శ్యామ = నల్లని రంగు కలవాడ; దశానన = దశకంఠుని {దశానన - దశ (పది) ఆనన (ముఖములు) కలవాడ, రావణుడు, దశకంఠుడు}; ప్రబల = బలమైన; సైన్య = సైన్యమును; విరామ = అంతము చేయువాడ; సురారి = రాక్షసులు అను {సురారులు - దేవతలకు శత్రువులు, రాక్షసులు}; గోత్ర = పర్వతములకు; సుత్రామ = ఇంద్రుని వంటివాడ; సుబాహు - సుబాహున్ = సుబాహిని; బాహు - బాహున్ = చేతుల; బల = బలము వలని; దర్ప = గర్వము అను; తమఃపటు - తమస్ = చీకటికి; పటు = మిక్కిలి; తీవ్ర = తీవ్రమైన కిరణములు; ధామ = నివాసమైన సూర్యుని వంటి వాడ; నిష్కామ = కోరికలు లేనివాడ; కుభృల్లలామగళ - కుభృత్ = రాజులలో; లలామ = తిలకమా, శ్రేష్ఠుడ; కళ = నల్లని {కళకంఠుడు - నల్లని కంఠము కలవాడు, శివుడు}; కంఠ = కంఠము కలవాని, శివుని {కళకంఠసతి - కళకంఠుని భార్య, పార్వతి}; సతీ = భార్య చేత, పార్వతి చేత; నుత = స్తుతింపబడు; నామ = పేరు కలవాడ; రాఘవా = రఘు వంశపు వాడ.

2-286-క.। అమరేంద్ర = దేవంద్ర; సుత = పుత్రుని (వాలిని); విదారణ = చంపినవాడ; కమలాప్త - కమల = కమలములకు; ఆప్త = ఆప్తుడు (సూర్యుని); తనూజ = పుత్రుని (సుగ్రీవుని); రాజ్య = రాజ్య ప్రాప్తికి; కారణ = కారణమైనవాడ; భవ =

సంసారము అను; **సంతమస** - సం = మిక్కిలి; తమస = చీకటికి; **దినేశ్వర** - దిన = దినమునకు; ఈశ్వర = ప్రభువ (సూర్యుడ); **రాజోత్తమ** - రాజ్య = రాజులలో; ఉత్తమ = ఉత్తముడ; దైవత = దేవతలకు; సార్వభౌమ = చక్రవర్తి యైనవాడ; **దశరథరామా** - దశరథ = దశరథుని; రామ = రాముడ.

2-287-మా.। నిరుపమ = సాటిలేని; గుణ = గుణముల; జాలా = సమూహము కలవాడ; **నిర్మలానంద** - నిర్మల = మలినము లేని; ఆనంద = ఆనందముతో; లోలా = వర్తించు వాడ; దురిత = పాపములు అను; ఘన = మేఘములకు; **సమీరా** - సమీర = వాయువు వంటి వాడ; దుష్ట = దుష్టమైన; దైత్య = రాక్షసులను; ప్రహారా = సంహరించినవాడ; శరధి = సముద్రుని; మద = గర్వమును; విశోషా = మాపినవాడ; చారు = చక్కటి; **సద్భక్త** - సత్ = మంచి; భక్తన్ = భక్తులను; పోషా = పోషించువాడా; **సరసి** - సరసిన్ = సరసులో; జ = పుట్టినదాని (పద్మము యొక్క) {సరసిజదళ - సరసున జ (పుట్టినది, పద్మము) యొక్క దళ (రేకులు)}; దళ = రేకుల వంటి; నేత్రా = కన్నులు కలవాడ; **సజ్జన** - సత్ = మంచి; జనన్ = జనుల; **స్తోత్ర** - స్తోత్రన్ = స్తోత్రములకు; పాత్రా = తగినవాడ.

2-288-గ.| ఇది = ఇది; శ్రీ = శ్రీ; పరమేశ్వర = ఉత్కృష్టమైన ఈశ్వరుడు – శివుని; కరుణా = దయ వలన; కలిత = పుట్టిన వాడును; కవితా = కవిత్వ రచనములో ; విచిత్ర = విశేషమైన చిత్రములు కలవాడును; కేసనమంత్రి = కేసన మంత్రికి ; పుత్ర = పుత్రుడును; సహజ = స్వాభావికముగా అబ్బిన ; పాండిత్య = పాండిత్యము కలవాడును ; పోతనామాత్య = పోతనామాత్యునిచే; **ప్రణీతంబైన** - ప్రణీతంబు = చక్కగా రచింపబడినది ; ఐన = అయినట్టి; శ్రీ = శుభకరమైన; మహా = గొప్ప; భాగవత = భాగవతము అను ; **పురాణంబునందు** - పురాణంబు = పురాణము; అందున్ = లో; **పరీక్షిత్తుతోడ** - పరీక్షిత్తు = పరీక్షిన్మహారాజు; తోడన్ = తో; శుక = శుకుడు అను; యోగి = యోగి; **భాషించుటయు** - భాషించుటయున్ = మాట్లాడుట; భాగవత = భాగవతము అను ; పురాణ = పురాణము యొక్క ; **వైభవంబును** - వైభవంబునున్ = వైభవమును; ఖట్వాంగు = ఖట్వాంగుడు; మోక్ష = మోక్షము పొందిన ; ప్రకారంబును = విధానమును; ధారణాయోగ = ధారణాయోగమునకు; **విషయంబయిన** - విషయం = సంబంధించినది; అయిన = అయిన; మహా = గొప్ప; **విష్ణుని** - విష్ణుని = విష్ణుమూర్తి యొక్క ; శ్రీ = శ్రీకరమైన; **పాదాద్యవయవంబుల** - పాద = పాదములు; ఆది = మొదలైన; అవయవంబులన్ = అవయవములలో; సర్వ = సమస్తమైన; **లోకంబులునున్న** - లోకంబులున్ = లోకంబులు; ఉన్నన్ = ఉన్నట్టి; **తెఱంగును** - తెఱంగునున్ = విధమును; సత్పురుష = సత్పురుషుల; **వృత్తియు** - వృత్తియున్ = నడవడికలు; మోక్ష = మోక్షము పొందుటకు; వ్యతిరిక్త = వీలుకానివియు; సర్వ = సర్వమైన; కామ్య = కోరిన; ఫల = ఫలితములను; ప్రద = ఇచ్చు; దేవత = దేవతల; భజన = సేవించు; **ప్రకారంబును** - ప్రకారంబునున్ = విధములును; మోక్ష = మోక్షమును; ప్రదుండు = ఇచ్చువాడు; శ్రీహరి = విష్ణువే; **యనుటయు** - అనుటయు = అనుటయును; హరి = విష్ణుని; భజన = సేవ; **విరహితులైన** - విరహితులు = లేనివారు; ఐనన్ = అయిన; **జనులకు** - జనులన్ = ప్రజల; కున్ = కు; **హేయతాదనంబును** - హేయతాదనంబునున్ = హేయత్వమును; ఆదనంబును = పొందుటయు; రాజ = (పరీక్షిన్మహా) రాజు యొక్క; **ప్రశ్నంబును** - ప్రశ్నంబునున్ = ప్రశ్నించుటయును; శుక = శుకుడు అను; యోగి = యోగి; శ్రీహరి = విష్ణువు యొక్క; **స్తోత్రంబుసేయుటయు** - స్తోత్రంబున్ = స్తోత్రము; చేయుటయున్ = చేయుటయును; వాసుదేవ =

వాసుదేవుని; **ప్రసాదంబునంజతుర్ముఖుండు** - ప్రసాదంబునన్ = అనుగ్రహము వలన; చతుర్ముఖుండున్ = చతుర్ముఖ బ్రహ్మ; **బ్రహ్మాధిపత్యంబువడయుటయు** - బ్రహ్మ = బ్రహ్మగ; అధిపత్యంబున్ = అధికారమును; పడయుటయున్ = పొందుటయు; **శ్రీహరివలన** - శ్రీహరి = విష్ణువు; వలనన్ = వలన; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; **రుద్రాది** - రుద్ర = శివుడు; ఆది = మొదలైన; లోక = లౌకిక; **ప్రపంచంబు** - ప్రపంచంబున్ = ప్రపంచములు; **పుట్టుటయు** - పుట్టుటయున్ = పుట్టుటయును; శ్రీమన్నారాయణ = విష్ణుని; దివ్య = దివ్యమైన; **లీలావతార** - లీల = లీలగా యెత్తిన ; అవతార = అవతారముల; పరంపరా = పరంపరల; వైభవ = వైభవముల యొక్క; వృత్తాంత = వృత్తాంతముల; **సూచనంబును** - సూచనంబునున్ = చెప్పబడుటయును; భాగవత = భగవతము యొక్క; **వైభవంబునుబరీక్షిత్తు** - వైభవంబునున్ = వైభవములును; పరీక్షిత్తు = పరీక్షిన్మహారాజు; **శుకయోగినడిగిన** - శుక = శుకుడు అను; యోగిన్ = యోగిని; అడిగినన్ = అడిగినట్టి; **ప్రపంచాది** - ప్రపంచ = ప్రపంచము గురించినవి; ఆది = మొదలైన; **ప్రశ్నంబులునునందు** - ప్రశ్నంబులునున్ = ప్రశ్నలును; అందున్ = అందులో; శ్రీహరి = విష్ణుమూర్తి; ప్రధాన = ప్రధానమైన; కర్త = కారణభూతము; **యని** - అని = అని; **తద్వృత్తాంతంబుసెప్పుటయు** - తత్ = ఆ; వృత్తాంతంబున్ = వృత్తాంతములు; చెప్పుటయున్ = చెప్పుటయును; **భగవద్భక్తి** - భగవత్ = భగవంతుని అందలి; భక్తిన్ = భక్తి యొక్క; **వైభవంబును** - వైభవంబునున్ = వైభవమును; బ్రహ్మ = బ్రహ్మ యొక్క; **తపశ్చరణంబునకుంబ్రసన్నుండై** - తపస్ = తపస్సు; చరణంబున్ = చేయుట; కున్ = వలన; ప్రసన్నుండు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; హరి = విష్ణువు; వైకుంఠ = వైకుంఠ; **నగరంబుతోడబ్రసన్నుండయిన** - నగరము = పురము; తోడనో = తో; ప్రసన్నుండు = ప్రత్యక్షము; అయిన = అవ్వగా; **స్తోత్రంబు** - స్తోత్రంబున్ = స్తోత్రములు; **సేసి** - చేసి = చేసి; **తత్ప్రసాదంబునందన్మహిమంబు** - తత్ = అతని; ప్రసాదంబునన్ = అనుగ్రహము చేత; తత్ = అతని; మహిమంబున్ = మహిమలను; **వినుటయు** - వినుటయునున్ = వినుటయును; **వాసుదేవుండానతిచ్చిన** - వాసుదేవుండు = విష్ణువు; ఆనతి = ఆజ్ఞ; ఇచ్చిన = ఇచ్చిన; **ప్రకారంబున** - ప్రకారంబున్ = ప్రకారము; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; **నారదునికి** - నారదున్ = నారదుని; కిన్ = కి; భాగవత = భాగవత; పురాణ = పురాణము యొక్క; ప్రధాన = ముఖ్యమైన; దశ = పది; **లక్షణంబులుపన్యసించుటయు** - లక్షణంబులున్ = లక్షణాలను; ఉపన్యసించుటయున్ = వివరించుటయును; నారాయణ = నారాయణుని; **వైభవంబును** - వైభవంబునున్ = వైభవమును; **జీవాది** - జీవ = జీవులు; ఆది = మొదలైన వాని; తత్త్వ = తత్వముల; **సృష్టియు** - సృష్టియున్ = సృష్టియును; శ్రీహరి = విష్ణువు యొక్క; నిత్య = నిత్యమైన; **విభూత్యాది** - విభూతిన్ = వైభవములు; ఆది = మొదలైన; **వర్ణనంబునుగల్ప** - వర్ణనంబునున్ = వర్ణనలును; కల్ప = కల్పముల; **ప్రకారాది** - ప్రకార = వివరములు; ఆది = మొదలైన వాని; సూచనంబును = చెప్పుటయును; శౌనకుండు = శౌనకుడు; విదుర = విదురుడు; మైత్రేయ = మైత్రేయుల; **సంవాదంబుసెప్పుమని** - సంవాదంబున్ = చర్చలను; చెప్పుము = చెప్పుము; అని = అని; **సూతునడుగుటయునను** - సూతున్ = సూతుని; అడగుటయున్ = అడగుటయును; అను = అను; **కథలుగల** - కథలు = కథలు; కల్ప = కలిగిన; ద్వితీయ = రెండవ; స్కంధము = స్కంధము; సంపూర్ణము = పూర్తి అయినది;

# పోతన తెలుగు భాగవతము

# తృతీయ స్కంధము

# టీక - టిప్పణులుప

3-1-క.। **శ్రీమహిత** - శ్రీ = శుభకరమైన; మహిత = మహిమకలవాడ; **వినుతదివిజస్తోమ** - వినుత = పొగడున్న; దివిజ = దేవతల {దివిజులు - స్వర్గమున ఉండువారు, దేవతలు}; స్తోమ = సమూహముకలవాడ; **యశస్సీమ** - యశః = కీర్తికి; సీమ = హద్దు యైనవాడ; **రాజసోమ** - రాజ = రాజులలో; సోమ = చంద్రుడా; **సుమేరుస్థేమ** - సుమేరు = మేరుపర్వతము వలె; స్థేమ = స్థిరమైనస్వభావముకలవాడ; **వినిర్జితభార్గవరామ** - వినిర్జిత = చక్కగా జయింపబడిన ; భార్గవరామ = పరశురాముడు కలవాడ {భార్గవరాముడ - భర్గుని యొక్క రాముడు}; **దశాననవిరామ** - దశానన = రావణుని {దశానన - పది తలలుకలవాడు, రావణుడు}; విరామ = సంహరించినవాడ; రఘుకులరామ = రఘురామ {రఘుకులరాముడు - రఘు వంశపు రాముడు};

3-2-వ.। **మహనీయగుణగరిష్ఠులగునమ్మునిశ్రేష్ఠులకు** - మహనీయ = గొప్ప; గుణ = గుణములగలవారిలో; గరిష్ఠులు = ఉత్తములు; అగు = అయినట్టి; ఆ = ఆ; ముని = యోగులలో; శ్రేష్ఠులు = గొప్పవారల, శౌనకుల; కున్ = కు; **నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండైన** - నిఖిల = సమస్తమైన; పురాణ = పురాణములను; వ్యాఖ్యాన = సవివరముగ చెప్పు; వైఖరీ = నేర్పు; సమేతుండు = కలిగినవాడు; ఐన = అయినట్టి; **సూతుండిట్లనియె** - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; అట్లు = ఆవిధముగ; **పరీక్షిన్నరేంద్రునకు** - పరీక్షిత్ = పరీక్షత్తు అను; నర = మానవులకు; ఇంద్రుడు = ప్రభువు - మహారాజు; కున్ = కి; **శుకయోగీంద్రుండిట్లనియె** - శుక = శుకుడు అను; యోగి = యోగులలో; ఇంద్రుడు = శ్రేష్టుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-3-ఉ.। **పాండునృపాలనందనులు** - పాండు = పాండు; నృపాల = రాజు యొక్క; నందనులు = పూత్రులు; **బాహుబలంబున** - బాహు = భుజ; బలంబునన్ = బలమువలన; ధార్తరాష్ట్రులన్ = దుర్యోధనాదులను {ధార్తరాష్ట్రులు - ధృతరాష్ట్రుని కొడుకులు, దుర్యోధనాదులు}; **భండనభూమిలో** - భండన = యుద్ధ; భూమి = రంగము; లోన్ = లోపల; గెలిచి = జయించి; **పాండురశారద చంద్రచంద్రి కాఖండయశః ప్రసూన కలికావళిఁ గౌరవరాజ్యలక్ష్మి నొండొండ** - పాండుర = తెల్లని; శారద = శరదృతువునందలి; చంద్ర = చంద్రుని; చంద్రిక = వెన్నెల వంటి; అఖండ = అంతులేని; యశః = కీర్తి యనే; ప్రసూన = పుష్పముల; కలిక = మొగ్గల; ఆవళిన్ = వరుసతో; కౌరవ = కురువంశపు; రాజ్య = రాజ్యము యొక్క; లక్ష్మిన్ = సంపదను; ఒండొండ = ఒక్కొక్కటిగ; **యలంకరింపుచు** - అలంకరింపుచు = అలంకరిస్తూ;

జయోన్నతిఁరాజ్యముసేయుచుండగన్ - జయ = జయము యొక్క ; ఉన్నతిని = గొప్పదనముతో; రాజ్యమున్ = రాజ్యమును; చేయుచు = పాలించుచు; ఉండగన్ = ఉండగా;

3-4-క.| మనుజేంద్ర - మనుజ = మానవులకు; ఇంద్ర = ప్రభువు, రాజు; విదురుఁడంతకుమును - విదురుడున్ = విదురుడు; అంతకుమును = అంతకు ముందే; వనమునకేఁగి - వనమునకున్ = అడవికి; ఏగి = వెళ్ళి; యచట - అచటన్ = అక్కడ; మునిజనగేయున్ - ముని = మునుల; జన = సమూహముచే; గేయున్ = పొగడబడువానిని; వినుత = పొగడబడిన; తపోధౌరేయున్ - తపస్ = తాపసులలో; ధౌరేయున్ = అగ్రగణ్యుని; ఘనుననుపమగుణవిధేయుఁగనె - ఘనున్ = గొప్పవానిని; అనుపమ = సాటిలేని; గుణ = గుణములకు; విధేయున్ = విధేయుని; కనెన్ = చూచెను; మైత్రేయున్ = మైత్రేయుని;

3-5-క.| కనుఁగొని = చూచి; తత్పాదంబులుదన - తత్ = అతని; పాదముల్ = పాదములను; తన = తన యొక్క; ఫాలము = నుదురు; సోఁక - సోకన్ = తగులునట్లు; మ్రొక్కి = నమస్కరించి; తగనిట్లనియెన్ - తగన్ = తగినట్లుగ; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; మునివర - ముని = మునులలో; వర = ఉత్తమా; సకలజగత్పావనచరితుఁడుగృష్ణుఁడఖిలవంద్యుండెలమిన్ - సకల = సమస్త; జగత్ = లోకములను; పావన = పవిత్రముచేయు; చరితుడు = ప్రవర్తనకలవాడును; కృష్ణుడు = కృష్ణుడు; అఖిల = అందరిచేతను; వంద్యుండు = పూజింపబడువాడు; ఎలమిన్ = కుతూహలముతో;

3-6-క.| మండితతేజోనిధి - మండిత = అలంకరింపబడిన; తేజస్ = తేజస్సునకు; నిధి = గనివంటివాడు; యై - ఐ = అయ్యి; పాండవహితమతిని - పాండవ = పాండవులకు; హిత = మేలు; మతిన్ = చేయునుద్దేశ్యముతో; దూతభావంబున - దూత = దూతగా; భావంబునన్ = పనిచేయుచు; వేదండపురికేగి - వేదండపురి = హస్తినాపురము; కిన్ = కి; ఏగి = వెళ్ళి; కురుకులమండనుఁడగు - కురు = కౌరవ; కుల = వంశమునకు; మండనుడు = అలంకారము; అగు = అయిన; ధార్తరాష్ట్రుమందిరమునకున్ - ధార్తరాష్ట్రు = ధృతరాష్ట్రుని; మందిరమున్ = భవనము; కున్ = కు;

3-7-తే.| చనఁగనొల్లక - చనగన్ = వెళ్ళుటకు; ఒల్లక = ఒప్పుకొనక; మద్గృహంబునకు - మత్ = మాయొక్క; గృహంబున్ = ఇంటి; కున్ = కి; భక్తవత్సలుండగు - భక్త = భక్తులందు; వత్సలుండు = వాత్సల్యముకలవాడు; అగు = అయిన; కృష్ణుండు = కృష్ణుడు; వచ్చుటేమి - వచ్చుటన్ = వచ్చుటకు; ఏమి = ఏమి; కతము = కారణము; నాకది - నాకున్ = నాకు; అది = దానిని; యెఱిఁగింపు - ఎఱిగింపుము = తెలుపుము; కరుణతోడననుచు - కరుణ = దయ; తోడఁ = తో; అనుచున్ = అని; విదురుండు = విదురుడు; మైత్రేయునడిగెననిన - మైత్రేయున్ = మైత్రేయుని; అడిగెన్ = అడిగెను; అనిన = అనగా;

3-8-క.| విని = వినినవాడై; వెఱఁగంది - వెఱగంది = ఆశ్చర్యపడి; పరీక్షిన్మనుజవరేణ్యుండు - పరీక్షిత్ = పరీక్షిత్తు అను; మనుజవరేణ్యుడు = రాజు {మనుజవరేణ్యుడు - మానవులలోగొప్పవాడు, రాజు}; విమలమతి - విమల = నిర్మలమైన; మతి =

మనసుకలవాడు; నిస్తంద్రున్ = ఏమరుపాటులేనివానిని; మునికులజలనిధిచంద్రున్ - ముని = మునుల; కుల = సమూహమను; జలనిధి = సముద్రమునకు {జలనిధి - నీటికి గని వంటిది, సముద్రము}; చంద్రున్ = చంద్రుని; సునిశితహరిభక్తిసాంద్రు - సునిశిత = సునిశితమైన; హరి = హరిమీద; భక్తిన్ = భక్తి; సాంద్రున్ = చిక్కగాకలవానిని; శుకయోగీంద్రున్ - శుక = శుకుడు అను; యోగి = యోగులలో; ఇంద్రున్ = శ్రేష్టుని;

3-9-క.| కని = చూచి; యిట్లనె - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; మైత్రేయునినఘుండగు - మైత్రేయునిన్ = మైత్రేయుని; అనఘుండు = పుణ్యుని; అగు = అగు; విదురుఁడే - విదురుడు = విదురుడు; ఏ = ఏ; రహస్యములడిగెన్ - రహస్యములన్ = రహస్యములను; అడిగెన్ = అడిగెను; ముని = మునీశ్వరుడు; యేమి - ఏమి = ఏమి; చెప్పెనేపగిదినిదీర్థములాడెనెచటఁదిరుగుచునుండెన్ - చెప్పెన్ = చెప్పెను; ఏ = ఏ; పగిది = విధమున; తీర్థములు = తీర్థములలో స్నానములు; ఆడెన్ = చేసెను; ఎచటన్ = ఎక్కడెక్కడ; తిరుగుచున్ = విహరిస్తూ; ఉండెన్ = ఉండెను;

3-10-తే.| ఇన్నిదెలియంగనానతియిచ్చి - ఇన్నియున్ = ఇవన్నీ; తెలియంగ = తెలియునట్లు; ఆనతియిచ్చి = చెప్పి; నన్నునర్థి - నన్ను = నన్ను; అర్థిన్ = కోరి; రక్షింపవే = కాపాడవా; విమలాంతరంగ - విమల = నిర్మలమైన; అంతరంగ = హృదయముకలవాడ; ఘనదయాపాంగ - ఘన = గొప్ప; దయా = దయతోనిండిన; అపాంగ = కటాక్షముకలవాడ; హరిపాదకమలభృంగ - హరి = కృష్ణుని; పాద = పాదములను; కమల = పద్మములకు; భృంగ = తుమ్మెదవంటివాడ; మహితగుణసంగ - మహిత = గొప్ప; గుణ = గుణములు; సంగ = కూడినవాడ; పాపతమఃపతంగ - పాప = పాపములను; తమస్ = చీకటికి; పతంగ = సూర్యునివంటి వాడా;

3-11-చ.| అనవుడు = అనగా; బాదరాయణి = శుకుడు {బాదరాయణి - బదరీవనమున వసించువాని (వ్యాసుని) కుమారుడు, శుకుడు}; ధరాధిపుతోననుఁబూరువంశవర్ధన - ధరాధిపు = రాజు {ధరాధిపుడు - భూమికి ప్రభువు, రాజు}; తోన్ = తో; అనున్ = పలికెను; పూరు = పూరుని {పూరుడు - యయాతి మహారాజు పుత్రుడు, తరువాతివారు కురువు, కౌరవులు, పాండవులు, పరీక్షిత్తు}; వంశ = వంశమును; వర్ధన = వృద్ధిచేయువాడ; విను = వినుము; కష్టుఁడైన - కష్టుడు = నీచుడు; ఐన = అయిన; ధృతరాష్ట్రనృపాలుఁడు - ధృతరాష్ట్ర = ధృతరాష్ట్రుడు అను; నృపాలుడు = రాజు {నృపాలుడు - నరులను పాలించు వాడు, రాజు}; పెంపుతో = అతిశయించి; సుయోధనముఖపుత్రులం గడుముదంబునఁ బెంపుచుఁ బాండురాజు దప్పిన - సుయోధన = దుర్యోధనుడు; ముఖ = మొదలగు; పుత్రులన్ = కొడుకులను; కడు = మిక్కిలి; ముదంబునన్ = ప్రేమతో; పెంపుచున్ = పెంచుతూ; పాండురాజు = పాండురాజు {పాండురాజు - పాండవుల తండ్రి, ధృతరాష్ట్రుని తమ్ముడు}; తప్పిన = మరణించిన; పిదపందదాత్మజులు - పిదపన్ = తరువాత; తత్ = అతని; ఆత్మజులు = సంతానము; పెల్కుటి = భయముతో విలవిలలాడుతూ; తన్నని = తనే అండయని; చేరవచ్చినన్ - చేర = దగ్గరకు; వచ్చినన్ = రాగా;

3-12-వ.| ఇట్లు = ఈవిధముగ; వచ్చిన - వచ్చినన్ = రాగా; పాండవుల = పాండవుల {పాండవులు - పాండురాజు పుత్రులు, ధర్మరాజాదులు}; యెడనసూయానిమగ్నులై - ఎడన్ = యందు; అసూయా = అసూయలో; నిమగ్నులు = మునిగినవారు; ఐ = అయ్యి; సుయోధనాదులు - సుయోధన = దుర్యోధనుడు; ఆదులు = మొదలగువారు;

3-13-క.| పెట్టిరి = పెట్టిరి; **విషాన్నమంటంగట్టిరి** - విష = విషము కలిపిన; అన్నమున్ = భోజనమును; అంటన్ = గట్టిగా; కట్టిరి = కట్టివేసిరి; **ఘనపాశములను** - ఘన = పెద్ద; పాశములన్ = తాళ్ళతో; **గంగానదిలో** - గంగా = గంగ అను; నది = నది; లోన్ = లోనికి; నెట్టిరి = తోసివేసిరి; **రాజ్యము** - రాజ్యమున్ = రాజ్యమునుండి; వెడలంగొట్టిరి = గెంటివేసిరి; ధర్మంబు = ధర్మమును; విడిచి = విడిచిపెట్టి; **కుటిలాత్మకులై** - కుటిల = వంకర; ఆత్మకులు = స్వభావము కలవారు; ఐ = అయ్యి;

3-14-క.| **క్రూరాత్ములగుచు** - క్రూర = క్రూరమైన; ఆత్ములు = స్వభావము కలవారు; అగుచున్ = అవుతూ; **లాక్షాగారంబున** - లాక్ష = లక్క; ఆగారంబునన్ = ఇంటిలో; వారు = వారు; నిద్రగైకొని = నిద్రపోవుచు; **యుండన్** - ఉండగన్ = ఉండగా; దారుణ = దారుణమైన; **శిఖిఁదరికొలిపిరి** - శిఖిన్ = మంటలను; తరికొలిపిరి = ముట్టించిరి; **మారణకర్మములకప్రమత్తులునగుచున్** - మారణ = ప్రాణములను తీయు; కర్మములకున్ = పనులకు; అప్రమత్తులు = సిద్ధపడువారు; అగుచున్ = అవుతూ;

3-15-తే.| **సూరిజనగేయమగు** - సూరి = పండితుల; జన = సమూహముచే; గేయము = స్తుతింపదగినది; అగు = అయిన; **రాజసూయయజ్ఞవిలసదవభృథస్నానపవిత్రమైన** - రాజసూయ = రాజసూయము అను ; యజ్ఞ = యజ్ఞమువలన; విలసత్ = విశేషమైన; అవభృథ = పుణ్యదీక్షా; స్నాన = స్నానముచే; పవిత్రము = పావనముచేయబడినది; ఐన = అయినట్టి; **ద్రౌపదీచారువేణీభరంబు** - ద్రౌపదీ = ద్రౌపది యొక్క {ద్రౌపది - ద్రుపద రాకుమారి}; చారు = అందమైన; వేణీ = కురుల; భరమున్ = ముడిని; పట్టి = పట్టుకొని; **కొలువులోపలనీడ్చిరి** - కొలువు = సభ; లోపలన = లోనికి; ఈడ్చిరి = లాక్కొచ్చిరి; కుత్సితమున = నీచబుద్ధితో;

3-16-క.| కావున = అందుచేత; **వారలకపకృతిఁగావింపనిదొకదినముగలుగదు** - వారల = వారి; కిన్ = కి; అపకృతి = అపకారము; కావింపనిది = చేయకుండగ; ఒక = ఒకటైనా; దినము = రోజు; కలుగదు = జరుగదు; **తమజన్మావధి** - తమ = తమయొక్క; జన్మ = జన్మ; అవధి = ఉన్నంతవరకు; **నిజనందనులను** - నిజ = తన యొక్క ; నందనులన్ = కొడుకులను; **వావిరినయ్యంధనృపతి** - వావిరిన్ = పద్ధతులను; ఆ = ఆయొక్క; అంధ = గ్రుడ్డి; నృపతి = రాజు {నృపతి - నరులకు ప్రభువు, రాజు}; **వలదనఁడయ్యెన్** - వలదు = వద్దు; అనడు = అననివాడు; అయ్యెను = ఆయెను;

3-17-తే.| **మాయాజూదంబు** - మాయ = మోసముతో కూడిన ; జూదమున్ = జూదమును; పన్ని = కుట్రచేసి; **దుర్మార్గవృత్తిఁబుడమిఁగొని** - దుర్మార్గ = చెడుదారి పట్టిన ; వృత్తిన్ = పద్ధతులతో; పుడమిన్ = రాజ్యమును; కొని = లాక్కొని; **యడవులకుఁబోనడువవనచటఁదిరిగి** - అడవులు = అరణ్యముల; కున్ = కి; పోన్ = పోవునట్లు; నడువ = గెంటివేయగా; అచటన్ = అక్కడనుండి; తిరిగి = మరల; వారలు = వారు; **సమయంబుదీర్చి** - సమయంబు = గడువును; తీర్చి = తీర్చి; **యేఁగుదెంచి** - ఏగుదెంచి = వచ్చి; **తమ** - తమ = తమయొక్క; **యంశమడిగినఁబంచియిడక** - అంశమున్ = పాలు; అడిగినన్ = అడుగగా; పంచి = పంచి; ఇడక = ఇవ్వక;

3-18-వ.| **ఉన్నయెడ** - ఉన్న = ఉన్నట్టి; ఎడన్ = సమయమందు;

3-19-చ.| సకలనియంత = కృష్ణుడు {సకలనియంత - సమస్తమును నియమించువాడు, విష్ణువు}; య్యైన - ఐన = అయినట్టి; హరి = కృష్ణుడు {హరి - దురితములను హరించువాడు, విష్ణువు}; సర్వశరణ్యుఁడు - సర్వశరణ్యుడు = కృష్ణుడు {సర్వశరణ్యుడు - అందరకును శరణ్యుడు (శరణుజొచ్చుటకు తగినవాడు), విష్ణువు}; మాధవుండు = కృష్ణుడు {మాధవుడు - మాధవి యొక్క భర్త, విష్ణువు}; సేవకనవకల్పకంబు - సేవకనవకల్పము = సేవించువారికి {సేవకనవకల్పము - సేవించువారికి కొత్త కల్పవృక్షము వంటివాడు, విష్ణువు}; భగవంతుఁ డనంతుఁ డనంతశక్తి నందకధరుఁ డబ్జలోచనుఁడు - భగవంతుడు = కృష్ణుడు {భగవంతుడు - మహిమకలవాడు, విష్ణువు}; అనంతుడు = కృష్ణుడు {అనంతుడు - అంతములేనివాడు, విష్ణువు}; అనంతశక్తి = కృష్ణుడు {అనంతశక్తి - అనంతమైన శక్తికలవాడు, విష్ణువు}; అంధకధరుడు = కృష్ణుడు {అంధకధరుడు - అంధకము అను కత్తి ధరించువాడు, విష్ణువు}; అబ్జలోచనుడు = కృష్ణుడు {అబ్జలోచనుడు - పద్మములవంటి కన్నులు కలవాడు, విష్ణువు}; ధర్మతనూభవుచే - ధర్మతనూభవు = ధర్మరాజు {ధర్మతనూభవుడు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; చేన్ = చేత; నియుక్తుఁడై - నియుక్తుడు = నియోగింపబడినవాడు; ఐ = అయ్యి; యకుటిలభక్తియోగమహితాత్మకుఁడై - అకుటిల = కుటిలముకాని; భక్తియోగ = భక్తియోగముచే; మహిత = సంతృప్తుడైన; ఆత్మకుడు = మవసుకలవాడు; ఐ = అయ్యి; ధృతరాష్ట్రుపాలికిన్ - ధృతరాష్ట్రు = ధృతరాష్ట్రుని; పాలికిన్ = వద్దకు;

3-20-క.| చని = వెళ్ళి; యచట - అచటన్ = అక్కడ; భీష్మ = భీష్ముడు; గురు = ద్రోణాచార్యుడు {ద్రోణాచార్యుడు - కౌరవ. పాండవులకు గురువు}; తత్తనయ - తత్ = అతని; తనయ = కొడుకు, అశ్వత్థామ; కృపాచార్య = కృపాచార్యుడు; నిఖిల = సమస్తమైన; ధాత్రీపతులున్ = రాజులు {ధాత్రీపతులు - భూమికి పతి యైనవారు , రాజులు}; విని = విన్నవారై; యనుమోదింపఁగనిట్లనియెన్ - అనుమోదింపగన్ = ఒప్పుకొనగ; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; ధృతరాష్ట్రుతోడనవనీనాథా - ధృతరాష్ట్రు = ధృతరాష్ట్రుని; తోడన్ = తో; అవనీనాథ = రాజా {అవనీనాథుడు - భూమికి నాథుడు, రాజు};

3-21-క.| కౌరవ = కౌరవులు నూర్గురు; పాండవలిరువురునారయ - పాండవులు = పాండవులు ఐదుగురు {పాండవులు - పంచపాండవులు, ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు}; ఇరువురున్ = ఇద్దరును; అరయన్ = చూడగా; నీకొక్కసమము - నీకున్ = నీకు; ఒక్కసమము = సమానమే; యవనీవర - అవనీవర = రాజ {అవనీవర - భూమికి వరుడు, రాజు}; నీవేరీతినైనబాండుకుమారులపాలొసఁగితేని - నీవు = నీవు; ఏరీతిన్ = ఏవిధముగనైన; పాండుకుమారుల = పాండవుల; పాలు = వంతు, భాగము; ఒసంగితేని = ఇచ్చినచో; మనునుభయంబున్ - మనున్ = బ్రతుకుదురు; ఉభయంబున్ = ఇద్దరును;

3-22-క.| అని = అని; ధర్మబోధమునఁబలికిన - ధర్మ = ధర్మమార్గమును; భోదమునన్ = తెలుపుతూ; పలికిన = చెప్పిన; మాటలు = మాటలు; చెవులనిడమిగృష్ణుఁడు - చెవులనిడమిన్ = వినిపించుకొనకపోవుటచే; కృష్ణుడు = కృష్ణుడు; విదురున్ = విదురుని; ఘననీతిమంతుఁబిలువంబనిచినఁజనుదెంచెఁగురుసభాస్థలమునకున్ - ఘన =

మిక్కిలి; నీతిమంతున్ = నీతిమంతుని; పిలువన్ = పిలుచుటకై; పనిచిన = పంపగా; చనుదెంచె = వచ్చెను; కురు = కౌరవులయొక్క; సభాస్థలమున్ = సభ; కున్ = కి;

3-23-వ.| చనుదెంచి = వచ్చి; యచటి - అచటి = అక్కడి; జనంబులచేతనుపస్థితంబైన - జనంబులన్ = జనుల; చేతన్ = చే; ఉపస్థితంబు = సంసిద్ధము; ఐన = అయినట్టి; కార్యంబుదెలుపంబడినవాఁడై - కార్యంబున్ = పనిని; తెలుపంబడిన = తెలియజేయబడిన; వాడు = వాడు; ఐ = అయ్యి; ధృతరాష్ట్రునుద్దేశించి - ధృతరాష్ట్రున్ = ధృతరాష్ట్రుని; ఉద్దేశించి = కి; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను;

3-24-మ.| ధరణీనాయక = రాజా {ధరణీనాయక - భూమికి నాయకుడు, రాజు}; పాండుభూవిభుఁడు - పాండుభూవిభుడు = పాండురాజు; నీ = నీయొక్క; తమ్ముండుదత్పుత్రులంబరిరక్షించిన - తమ్ముండు = తమ్ముడు; తత్ = అతని; పుత్రులన్ = కొడుకులను; పరి = బాగుగ; రక్షించినన్ = రక్షించినచో; ధర్మముందగవునుంబాటిల్లు - ధర్మమున్ = ధర్మమును; తగవునున్ = తగవును; పాటిల్లున్ = తీరును; వంశంబు = కులము; సుస్థిరసౌఖ్యోన్నతిఁజెందు - సు = చక్కని; స్థిర = స్థిరత్వమును; సౌఖ్య = సౌఖ్యమును; ఉన్నతిన్ = పెంపుదల; చెందున్ = పొందును; శత్రుజయముంజేకూరు - శత్రు = శత్రువులపై; జయమున్ = జయమును; చేకూరు = కలుగును; గోపాలశేఖరుచిత్తంబును - గోపాలశేఖరున్ = కృష్ణుని; చిత్తంబునున్ = అనుకొన్నదియు; వచ్చునట్లగుట - వచ్చును = జరుగును; అట్లు = ఆవిధముగ; అగుటన్ = జరుగుట; యౌఁగౌరవ్యవంశాగ్రణీ - ఔ = మంచిది; కౌరవ్యవంశాగ్రణీ = ధృతరాష్ట్రా {కౌరవ్యవంశాగ్రణి - కురువంశమునకు పెద్దవాడు, ధృతరాష్ట్రుడు};

3-25-ఆ.| వారితండ్రిపాలు - వారి = వారియొక్క; తండ్రి = తండ్రి యొక్క; పాలు = వంతు; వారికినొసఁగి - వారికిన్ = వారికి; ఒసగి = ఇచ్చి; నీ = నీయొక్క; పాలు = వంతు; సుతులకెల్లఁబంచియిచ్చి - సుతుల = కొడుకుల; కున్ = కు; ఎల్లన్ = అందరికిని; పంచి = పంచి; ఇచ్చి = ఇచ్చి; చలము = మాత్సర్యము; విడిచి = వదలి; ధర్మమలవడ - ధర్మము = ధర్మము; అలవడన్ = అగునట్లు; నీబుద్ధిఁజొనుపవయ్య - నీ = నీయొక్క; బుద్ధిన్ = మనసున; చొనుపుము = ప్రవేశపెట్టుము; అయ్య = తండ్రీ; కులముమనుపవయ్య - కులమున్ = వంశమును; మనుపు = కాపాడు; అయ్య = తండ్రీ;

3-26-చ.| వినుము = వినుము; నృపాల = రాజా {నృపాలుడు - నరులను పాలించువాడు, రాజు}; నాపలుకు - నా = నా; పలుకు = మాట; వేయునుసేల - వేయున్ = వేలకొలది మాటలు ; ఏల = ఎందులకు; సమీరసూతి = భీముడు {సమీరసూతి - వాయుదేవుని కొడుకు, భీముడు}; నీ = నీయొక్క; తనయుల - తలయులన్ = కొడుకుల; పేరు = పేరు; విన్నఁబదతాడితదుష్టభుజంగమంబుచాడ్పునఁగనలొందునింతయును - విన్నన్ = విన్నంతనే; పద = కాలిచే; తాడిత = తొక్కబడిన; దుష్ట = చెడ్డ; భుజంగంబున్ = పాము; చాడ్పునన్ = వలె; కనలొందున్ = కోపించును; ఇంతయున్ = ఇది అంతయును; మున్నునుఁజెప్పితిఁగాదె - మున్నునున్ = ఇంతకుముందే; చెప్పితిన్ = చెప్పాను; కాదె = కదా;

వానిచేతన = వాటివలన; **భవదీయపుత్రులకుఁదప్పదు** - భవదీయ = నీయొక్క; పుత్రుల = కొడుకుల; కున్ = కు; తప్పదు = తప్పదు; **మృత్యువదెన్నిభంగులన్** - మృత్యువు = చావు; అది = అది; ఎన్నభంగులన్ = ఏమైనా సరే;

3-27-వ.| **అదియునుంగాక** - అదియునుం = అంతే; కాక = కాక;

3-28-క.| **నీపుత్రుల శౌర్యంబును జాపాచా ర్యాపగాత్మజాత కృప భుజాటోపంబునుగర్ణుదురాలాపంబులు** - నీ = నీ; పుత్రుల = కొడుకుల; శౌర్యంబును = శౌర్యమును; చాపాచార్య = ద్రోణుని {చాపాచార్యుడు - విలువిద్యకొరకైన గురువు, ద్రోణుడు}; అపగాత్మజాత = భీష్ముని {అపగాత్మజాత - అపగా (నది) ఆత్మజాత (పుత్రుడు), భీష్ముడు}; కృప = కృపాచార్యుని; భుజ = బాహు; ఆటోపంబున్ = బలమును; కర్ణు = కర్ణుని; దురాలాపంబులున్ = చెడ్డవాగుడును; **నిజముగాఁదలంతె** - నిజము = నిజము; కాన్ = అని; తలంతె = అనుకొనిన; మనమునన్ = నీ మనసులో;

3-29-వ.| అట్లేని = అలా అయితే; వినుము = విను;

3-30-ఉ.| ఏ = ఏ; **పరమేశుచే** - పరమేశు = దేవుని {పరమేశు - సమస్తమునకు పరమమైన ఈశ్వరుడు, కృష్ణుడు}; చేన్ = చేత; **జగములీ** - జగములు = లోకములు; ఈ = ఈ; **సచరాచరకోటితో** - సచరాచర = చరాచర జీవరాశులు ; కోటి = అన్నింటి; తోన్ = తోటి; **సముద్దీపితమయ్యెనే** - సమ = చక్కగా; ఉద్దీపితము = వెలుగునవి; అయ్యెన్ = అయినవో; ఏ = ఏ; విభుని = ప్రభువు యొక్క; **దివ్యకళాంశజు లబ్జగర్భగౌరీపతి ముఖ్యదేవముని బృందము లెవ్వఁ డనంతుఁ డచ్యుతుండా** - దివ్య = దివ్యమైన; కళా = కళల; అంశజులు = అంశతో పుట్టినవారో; అబ్జగర్భ = బ్రహ్మ {అబ్జగర్భ - అబ్జము (పద్మము) నుండి గర్భ (పుట్టినవాడు) , బ్రహ్మ}; గౌరీపతి = శివుడు {గౌరీపతి - గౌరీదేవి యొక్క భర్త , శివుడు}; ముఖ్య = మొదలగు; దేవ = దేవతల; ముని = మునుల; బృందములు = సమూహములు; ఎవ్వడు = ఎవడు; అనంతుడు = అంతములేనివాడు; అచ్యుతుండు = నాశనములేనివాడు; ఆ = ఆ; **పురుషోత్తముండుగరుణాంబుధిగృష్ణుఁడువో** - పురుషోత్తముండు = పురుషులలో ఉత్తముడు ; కరుణాంబుధి = కరుణకు సముద్రుడు; కృష్ణుడువో = కృష్ణుడేసుమా; నరేశ్వరా = రాజా {నరేశ్వరుడు - నరులకు ప్రభువు, రాజు};

3-31-ఉ.| అట్టి = అటువంటి; **జగన్నివాసుఁడు** - జగన్నివాసుడు = కృష్ణుడు {జగన్నివాసుడు - లోకమే తన నివాసముగ ఉన్నవాడు, కృష్ణుడు}; **మురాసురభేధి** - మురాసురభేది = కృష్ణుడు {మురాసురభేది - ముర అనే రాక్షసుని సంహరించిన వాడు, కృష్ణుడు}; **పరాపరుండు** - పరాపరుడు = కృష్ణుడు {పరాపరుడు - పరమునకే అపరమైనవాడు, కృష్ణుడు}; చేపట్టి = స్వీకరించి {చేపట్టు - చేయి పట్టు , స్వీకరించు}; **సఖుండువియ్యమునుబాంధవుఁడున్** - సఖుండు = స్నేహితుడు; వియ్యము = పెళ్ళిద్వారా బంధువు; బాంధవుడున్ = చుట్టమును; **గురుఁడున్** - గురుడున్ = కాపాడువాడు {గురువు - 1. ఉపాధ్యాయుడు 2. బృహస్పతి 3. కులముపెద్ద 4. తండ్రి 5. తండ్రితోడబుట్టినవాడు 6. తాత 7. అన్న 8. మామ 9. మేనమామ 10. రాజు 11. కాపాడువాడు}; **విభుండునై** - విభుండు = ప్రభువు; ఐ = అయ్యి; **యిట్టలమైన** - ఇట్టలమైన = మిక్కిలి; **ప్రేమముననెప్పుడుఁదోడ్పడుచుండు** - ప్రేమమున = ప్రేమతో; ఎప్పుడున్ = ఎప్పుడూ; తోడ్పడుచున్ = సహాయపడుతూ;

ఉండు = ఉండును; వారలన్ = వారిని; జుట్టనప్రేలనెవ్వరికిఁజూపఁగవచ్చునె - చుట్టనప్రేలన్ = చూపుడువేలితో; ఎవ్వరికిన్ = ఎవరికైనాసరే; చూపగన్ = చూప; వచ్చునే = తరమే; పార్థివోత్తమా = రాజోత్తమా;

3-32-ఉ.| కావునఁబాండునందనులఁగాఱియపెట్టక - కావునన్ = అందుచేత; పాండునందనులన్ = పాండవులను {పాండునందనులు - పాండురాజు పుత్రులు, పాండవులు}; కాఱియ = యాతనలు; పెట్టక = పెట్టకుండ; రాజ్యభాగమున్ - రాజ్య = రాజ్యములోని; భాగమున్ = వంతు; వావిరినిచ్చి - వావిరి = పద్ధతి ప్రకారము పంచి ; ఇచ్చి = ఇచ్చి; రాజ్యమును - రాజ్యమునున్ = రాజ్యమును; వంశముఁబుత్రుల - వంశమున్ = కులమును; పుత్రులన్ = కొడుకులను; బంధువర్గముంగావుముగాక - బంధు = బంధువుల; వర్గమున్ = సమూహమును; కావుమున్ = కాపాడుదువు; కాక = కాక; లోభియగు - లోభి = పిసినిగొట్టు; అగు = అయిన; కష్టసుయోధనుమాట - కష్ట = చెడ్డ; సుయోధను = దుర్యోధను; మాట = మాట; వింటివే = విన్నట్లయితే; భూవర = రాజా {భూవరుడు - భూమికి వరుడు , రాజు}; నీ = నీయొక్క; యుపేక్షనగుఁబో - ఉపేక్షన్ = నిర్లక్ష్యమువలన; అగున్ = కలుగును; పో = సుమా; కులనాశము - కుల = వంశమునకు; నాశమున్ = నాశనమును; బంధునాశమున్ - బంధు = బంధువుల; నాశమున్ = నాశనమును;

3-33-తే.| ఒకనికై - ఒకని = ఒకడికోసము; ఐ = అయ్యి; యిట్లు - ఇట్లు = ఈవిధముగ; కులమెల్ల నుక్కడింప నెత్తికొనఁ జూచె దిది - కులము = వంశము; ఎల్లన్ = అంతటిని; ఉక్కడింపన్ = సంహరింపను; ఎత్తికొన = ఎత్తికొనుటకు; చూచెదు = చూస్తున్నావు; ఇది = ఇది; నీతియే = ఏమినీతి (మంచిది కాదు); నృపాల = రాజా {నృపాలుడు - నరులను పాలిండువాడు, రాజు}; వినుము = విను; నామాటనీ - నా = నా; మాటన్ = సలహాని; ఈ = ఈ; సుయోధనుని = దుర్యోధనుని; విడిచి = వదలిపెట్టి; కులము = మంశమును; రాజ్యంబుఁదేజంబుఁనిలుపవయ్య - రాజ్యంబున్ = రాజ్యమున్; తేజంబున్ = తేజస్సుని; నిలుపు = నిలబెట్టుము; అయ్య = తండ్రి;

3-34-క.| అని = అని; యిట్లుదఱిమి - ఇట్లు = ఈవిధముగ; తఱిమి = నొక్కి; చెప్పిన - చెప్పినన్ = చెప్పగా; విని = విని; దుర్యోధనుఁడు - దుర్యోధనుడు = దుర్యోధనుడు; రోషవివశుండై - రోష = రోషమువలన; వివశుండు = ఒడలుతెలియనివాడు; ఐ = అయ్యి; తానినతనయ - తాన్ = తను; ఇనతనయ = కర్ణుని {ఇనతనయుడు - ఇన(సూర్యుని) తనయుడు(పుత్రుడు), కర్ణుడు}; శకుని = శకునిని {శకుని - దుర్యోధనుని మేనమామ}; దుశ్శాసనుల - దుశ్శాసనులన్ = దుశ్శాసనులను {దుశ్శానుడు - దుర్యోధనుని తమ్ముడు}; నిరీక్షించి = చూచి; తామసంబునఁబలికెన్ - తామసంబునన్ = దురహంకారముతో; పలికెన్ = అనెను;

3-35-క.| దాసీపుత్రుని - దాసీ = దాసి యొక్క; పుత్రుని = పుత్రుని; మీరలుదాసీనుంజేయకిటకుఁదగునె - మీరలు = మీరు; తాన్ = అతను; ఆసీనుంజేయన్ = కూర్చొనబెట్టుటకు; ఇటకున్ = ఇక్కడ; తగునే = తగునా ఏమి; పిలువఁగానాసీనుండై - పిలువగాన్ = పిలుచుట; ఆసీనుండు = కూర్చొని ఉన్నవాడు; ఐ = అయ్యి; ప్రేలెడు = వదరుచుండెను; గాసిలి = మొత్తం; చెడిపోవ = చెడిపోయేలా; వెడలఁగానడువుఁడీఁకన్ - వెడలగానడువుడీ = వెళ్ళగొట్టండి; ఇంకన్ = ఇంక;

3-36-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈవిధముగ; దుర్యోధనుండాడిన - దుర్యోధనుండు = ధుర్యోధనుడు; ఆడిన = పలికిన; దురాలాపంబులుదనకు - దురాలాపంబులు = దుడుకుమాటలు; తన = తన; కున్ = కు; మనస్తాపంబుసేయంగార్యంబు - మనస్ = మనసునకు; తాపంబున్ = బాధ; చేయన్ = కలుగజేయగా; కార్యంబున్ = చేయవలసిన పని; విచారించి = ఆలోచించుకొని; ధైర్యంబవలంబించి - ధైర్యంబున్ = ధైర్యమును; అవలంభించి = వహించి; యొండువలుకనొల్లక - యొండు = బదులు; పలుకన్ = పలుకుటకు; ఒల్లక = ఒప్పుకొనక; శరశరాసంబులు - శర = బాణము; శరాసనంబులు = విల్లులను; విడిచి = వదిలేసి; క్రోధంబునడంచి - క్రోధంబున్ = కోపమును; అడంచి = అణచుకొని; విదురుండు = విదురుడు; వనంబునకుంజని - వనంబున్ = అడవి; కున్ = కి; జని = వెళ్ళి; యందు - అందున్ = దానిలో;

3-37-సీ.| విష్ణుస్వయంవ్యక్తవిమలభూములనుబవిత్రంబులగు - విష్ణు = విష్ణుమూర్తి; స్వయం = స్వయముగ; వ్యక్త = వెలసిన; విమల = నిర్మలమైన; భూములను = ప్రదేశములను; పవిత్రములు = పవిత్రములు; అగు = అయినట్టి; హరిక్షేత్రములను - హరి = విష్ణువుగల; క్షేత్రములను = ప్రదేశములను; నెలకొని = ప్రసిద్ధమైన; దేవతానిర్మితహరిదివ్యభూముల - దేవతా = దేవతలచే; నిర్మిత = నిర్మింపబడిన; హరి = విష్ణువుగల; దివ్య = దివ్యమైన; భూములన్ = ప్రదేశములను; గంగాది - గంగా = గంగానది; ఆది = మొదలైన; పుణ్యనదుల - పుణ్య = పుణ్యవంతమైన; నదులన్ = నదులను; సిద్ధపురాణప్రసిద్ధపుణ్యాశ్రమస్థలములనుపవనములందు - సిద్ధ = సిద్ధులచేత నిర్మింపబడిన ; పురాణ = పురాతనకాలమునుండి; ప్రసిద్ధ = ప్రసిద్ధికెక్కిన; పుణ్యా = పుణ్యవంతమైన; ఆశ్రమ = ఆశ్రమ; స్థలములను = ప్రదేశములను; ఉపవనముల్ = తోటలను {ఉపవనములు - దేవాలయాదులకు భవనములకు సంబంధించిన వనములు లేదా తోటలు}; అందున్ = అందునను; గంధమాధనముఖక్ష్మాభృత్తటంబుల - గంధమాధన = గంధమాదనము; ముఖ = మొదలైన; క్ష్మాభృత్ = కొండల; తటంబలు = చరియలు; మంజులగిరికుంజపుంజములను - మంజుల = మనోహరమైన; గిరి = కొండలు; కుంజ = పొదరిల్లుల; పుంజములును = గుంపులును;

3-37.1-తే.| వికచకైరవపద్మహల్లకమరందపానపరవశమధుకరగానబుద్ధ - వికచ = వికసించిన; కైరవ = కలువల; పద్మ = పద్మముల; హల్లక = ఎఱ్ఱకలువల; మరంద = తేనె; పాన = తాగుటవలన; పరవశ = పరవశించిన; మధుకర = తేనెటీగల; గాన = గానమునకు; బుద్ధ = మేల్కొంచిన; రాజహంసవిలాసవిరాజమానమగుచుఁజెలువొందు - రాజహంస = రాజహంసల; విలాస = విలాసములచే; విరాజమానము = చక్కగా ప్రకాశిస్తున్నవి; అగుచున్ = అవుతూ; చెలువ = అందాలను; ఒందు = పొందుచున్న; పంకేరుహాకరముల = కోనేళ్ళు {పంకేరుహాకరము - పంక (బురదలో) ఇరుహ (పుట్టిన) పద్మములకు ఆకరములు (నివాసములు), కోనేళ్ళు};

3-38-క.| మఱియును = ఇంకనూ; ఋష్యాశ్రమ - ఋషి = మునుల; ఆశ్రమ = ఆశ్రమములకు చెందిన; వన = తోటలు; సరిదుపవన - సరిత్ = పిల్లకాలువలు; ఉపవన = పెరటి తోటలు; నద = నదులు {నద - పడమటకు ప్రవహించు నదులు}; పుళిందజనపద - పుళింద = పుళిందుల {పుళిందులు - పుళింద దేశపు, ఒక అడవిజాతి మానవులు / గిరిజనులు}; జనపద =

నివాసములు; గిరిగహ్వర - గిరి = కొండ; గహ్వర = గుహలు; గోష్ట = పశుశాలలు; యజ్ఞశాలా = యజ్ఞశాలలు; పుర = పట్టణములు; దేవాయతన = గుళ్ళు; పుణ్యభూములయందున్ - పుణ్య = పవిత్ర; భూములు = క్షేత్రములు; అందున్ = వద్ద;

3-39-క.| కూరలుఁగాయలునీళ్ళాహారముగాఁగొనుచు - కూరలు = కూరలు {కూర - వంటకు పనికొచ్చే శాకాహారములు}; కాయలు = కాయలు {కాయ - చెట్టునకు కాయు కాయ}; నీళ్ళు = నీళ్ళు; ఆహారము = భోజనము; కాన్ = గా, వలె; కొనుచున్ = తీసుకొనుచు; నియమములవడఁగనసంస్కారశరీరుండగుచునుదారతనవధూతవేషధరుఁడై - నియమములు = నియమాలు; అలవడగన్ = అలవాటుపడగ; అసంస్కార = సంస్కరింపబడని {సంస్కారములు - దంతధావనము, స్నానము, సౌచము, అగ్ని, క్షురకర్మాదులు}; శరీరుండు = శరీరము కలవాడు; అగుచున్ = అవుతూ; ఉదారతన్ = గొప్పగా; అవధూత = దిగంబర {అవధూత - దిగంబర సన్యాసి}; వేష = వేషమును; ధరుడు = ధరించినవాడు; ఐ = అయ్యి; వరుసన్ = వరుసగా;

3-40-క.| హర్షముగదురఁగ - హర్షము = సంతోషము; కదురంగ = సిద్ధించునట్లు; భారతవర్షమునంగలుగు - భారతవర్షమునన్ = భారతదేశములో; కలుగు = ఉన్నట్టి; పుణ్యవరతీర్థములుత్కర్షంజూచుచు - పుణ్య = పవిత్రమైన; వర = శ్రేష్టమైన; తీర్థములున్ = తీర్థక్షేత్రములను; ఉత్కర్షన్ = తెలిసికొను వేడుకతో; చూచుచున్ = చూస్తూ; విగతామర్షుండై - విగత = విడిచిన; ఆమర్షుండు = రోషముకలవాడు; ఐ = అయ్యి; సంచరించె - సంచరించెన్ = తిరిగెను; మనుజవరేణ్యా - మనుజవరేణ్య = రాజా {మనుజవరేణ్యుడు - మానవులలో గౌరవనీయుడు, రాజు};

3-41-వ.| ఇట్లు = ఈవిధముగ; సంచరించుచుఁబ్రభాసతీర్థముకు - సంచరించుచు = తిరుగుతూ; ప్రభాస = ప్రభాసము అను; తీర్థమున్ = పుణ్యతీర్థము; కున్ = కు; వచ్చునప్పుడు - వచ్చును = వచ్చెను; అప్పుడు = అప్పుడు;

3-42-చ.| అరుగుచు - అరుగుచున్ = వస్తూ; దైత్యభేదన దయా పరిలబ్ధ సమస్తమేదినీభరణ ధురంధరుం డగుచుఁ బాండుసుతాగ్రజుఁ డొప్పుచుండ - దైత్యభేదన = కృష్ణుని {దైత్యభేదనుడు - రాక్షసులను సంహరించిన వాడు, కృష్ణుడు}; దయా = దయచేత; పరి = చక్కగా; లబ్ధ = లభించిన; సమస్త = సమస్తమైన; మేదినీ = భూమిని; భరణ = భరించుటయందు; ధురంధరుండు = మిక్కిలి నేర్పరి; అగుచున్ = అవుతూ; పాండుసుతా = పాండవులలో {పాండుసుతులు - పాండురాజు యొక్క పుత్రులు, పాండవులు}; అగ్రజుడు = పెద్దవాడు {అగ్రజుడు - ముందుపుట్టినవాడు, పెద్దవాడు}; ఒప్పుచుండన్ = చక్కగా ఉండగా; భూవర = రాజా {భూవరుడు - భూమికి వరుడు , రాజు}; విదురుండుఁదన్నికటవర్యతమాలరసాలమాధవీకురవకమాలతీవకుళకుంజలసత్తటమందునున్నెడన్ - విదురుండు = విదురుడు; తత్ = ఆ; నికట = దగ్గరి; వర్య = శ్రేష్టమైన; తమాల = కానుగచెట్లు; రసాల = మామిడిచెట్లు; మాధవీ = మాధవీ పూలతీగలు; కురవక = ఎర్రగోరింటచెట్లు; మాలతీ = మాలతీపూలతీగలు; వకుళ = పొగడచెట్లు; కుంజల = పొదలుతో; అసత్ = ఒప్పుచున్న; తటము = ఏటివొడ్డు, ప్రదేశము; అందున్ = అందు; ఉన్న = ఉన్నట్టి; ఎడన్ = సమయమున;

3-43-చ.| నరవర = రాజా {నరవరుడు - నరులకు వరుడు, రాజు}; వేణుజానలవినష్ట మహాటవిమాడ్కిఁ బాండుభూవర ధృతరాష్ట్రసూను లనివార్య నిరూఢ విరోధమెత్తి - వేణు = వెదుళ్ళ కు; జ = పుట్టిన; అనల = నిప్పు వలన; వినష్ట = బాగా నశించిన; మహా = గొప్ప; అటవి = అడవి; మాడ్కిన్ = వలె; పాండుభూవర = పాండురాజు; ధృతరాష్ట్ర = ధృతరాష్ట్రుల; సూనులు = కొడుకులు; అనివార్య = వారింపలేని; నిరూఢ = పాతుకుపోయిన; విరోధమున్ = వైరమును; ఎత్తి = వహించి; యొండొరుల - ఒండొరులన్ = ఒకరినొకరు; జయింపఁగోరి - జయింపన్ = జయించుటను; కోరి = కోరుకొని; కదనోర్విఁగురుక్షితిపాలముఖ్యులందఱు - కదన = రణ; ఉర్విన్ = రంగమున; కురు = కురువంశపు; క్షితిపాల = రాజులలో {క్షితిపాలుడు - భూమిని పాలించువాడు, రాజు}; ముఖ్యులున్ = ముఖ్యమైనవారు; అందఱున్ = అందరూ; మృతులౌటయున్ - మృతులు = మరణించినవారు; ఔటన్ = అవుటను; విని = విని; ఘనంబుగ - ఘనంబుగన్ = ఎక్కువగా; శోకనిమగ్నచిత్తుఁడై - శోక = దుఃఖమున; నిమగ్న = మునిగిన; చిత్తుడు = చిత్తముకలవాడు; ఐ = అయ్యి;

3-44-ఉ.| ఆయెడఁగాలుదన్నక - ఆ = ఆ; ఎడన్ = సమయములో; కాలు = కాలు; తన్నకన్ = నిలువక; రయంబుననేఁగి - రయంబునన్ = శీఘ్రముగా; ఏగి = వెళ్ళి; సరస్వతీనదీతోయములందుఁగ్రుంకి - సరస్వతీ = సరస్వతి అను; నదీ = నదియొక్క; తోయములు = నీటి; అందున్ = లో; క్రుంకి = స్నానముచేసి; మునితుల్యుఁడు - ముని = మునులతో; తుల్యుడు = సమానమైనవాడు; వేచనియెం దనూనపాత్తోయరుహాప్త భార్గవపృథుత్రితసోమసుదానశక్తిభృద్వాయుయమాభిధానయుత - వేచనియెం = వెళ్ళివెళ్ళి; తనూనపాత్ = అగ్నిహోత్ర; తోయరుహాప్త = సూర్య {తోయరుహాప్త - తోయ (నీటి) ఇరహ (పుట్టిన) (పద్మము)లకు ఆప్తుడు , సూర్యుడు}; భార్గవ = భార్గవ {భార్గవుడు - భర్గుని కొడుకు, పరశురాముడు}; పృథు = పృథు {పృథు - పృథుచక్రవర్తి}; త్రిత = త్రిత; సోమ = సోమ {సోముడు - చంద్రుడు}; సుదాస = సుదాస; శక్తిభృత్ = కుమారస్వామి; వాయు = వాయు; యమ = యమ; అభిదాన = పేర్ల; యుత = కల; వాహినులందనురక్తిఁగ్రుంకుచున్ - వాహినులు = నదులు; అందున్ = లో; అనురక్తిన్ = ఇష్టముగ; క్రుంకుచున్ = స్నానముచేయుచు;

3-45-ఉ.| వెండియుఁబుణ్యభూములఁబవిత్రసరిత్తులఁజూచుచున్ - వెండియున్ = మరియు; పుణ్య = పవిత్ర; భూములన్ = ప్రదేశములను; పవిత్ర = పవిత్ర; సరిత్తులన్ = నదులను; చూచుచున్ = చూస్తూ; రమామండనుఁడుండు - రమామండనుడు = కృష్ణుడు {రమామండనుడు - రమ (లక్ష్మీదేవి)చే మండనుండు (గౌరవింపబడువాడు), విష్ణువు}; ఉండు = ఉండే; దివ్యరుచిమన్మణిచారుకవాటగేహాళీ - దివ్య = దివ్యమైన; రుచిమత్ = కాంతులుగల; మణి = మణులతోకూడిన; చారు = అందమైన; కవాట = తలుపులు; గేహాళీ = ద్వారబంధములతో; మండితసౌధగోపురవిమానములున్నతభక్తిఁజూచుచున్ - మండిత = అలంకరింపబడిన; సౌధ = సౌధములు {సౌధము - సున్నము కొట్టిన ఇండ్లు}; గోపుర = ఎత్తైన గోపురములు; విమానములు = విమానములను {విమానము - చక్రవర్తి సౌధము, ఆకాశయానసాధనము}; ఉన్నత = గొప్ప; భక్తిన్ = భక్తితో; చూచుచున్ = చూస్తూ; నిండినవేడ్కఁగృష్ణుపదనీరజచింతనుండై - నిండిన = నిండు; వేడ్కన్ = కోర్కెతో; కృష్ణు = కృష్ణునియొక్క; పద = పాద; నీరజ = పద్మములను; చింతనుండు = ధ్యానించుచున్నవాడు; ఐ = అయ్యి; క్రమంబునన్ = వరుసగా;

3-46-చ.| చనిచని = వెళ్ళివెళ్ళి; తొంటి = మునుపటి; మత్స్యకురుజాంగలభూములతిక్రమించి - మత్స్య = మత్స్య; కురు = కురుదేశపు; జాంగల = పల్లపు; భూములన్ = ప్రదేశములన్; అతిక్రమించి = దాటి; చయ్యన = వేగముగ; యమునానదింగదిసి - యమునా = యమున అను ; నదిన్ = నదిని; కదిసి = సమీపించి; యచ్చట - అచ్చటన్ = అక్కడ; భాగవతున్ = భాగవత ధర్మానుయాయిని; సరోజలోచనదృఢభక్తు - సరోజలోచన = కృష్ణుని {సరోజలోచనుడు - సరస్ నందు పుట్టిన (పద్మము)ల వంటి కన్నులున్నవాడు, కృష్ణుడు}; దృఢ = గాఢమైన; భక్తున్ = భక్తుని; సద్గుణవిశారదు - సద్గుణ = మంచిగుణములలో; విశారదు = బహునేర్పరిని; శాంతుని = ప్రశాంతముగ నుండువానిని; దేవమంత్రిశిష్యుని - దేవమంత్రి = బృహస్పతి {దేవమంత్రి - దేవతలకు మంత్రి, బృహస్పతి}; శిష్యుని = శిష్యుని; మహితప్రసిద్ధుఁబరిశోషితదోషుఁబ్రబుద్ధునుద్ధవున్ - మహిత = మిక్కిలి; ప్రసిద్ధున్ = పేరుపొందినవానిని; పరిశోషిత = శుష్కింపబడిన; దోషున్ = దోషములుకల వానిని; ప్రబుద్ధున్ = మేల్కాంచిన బుద్ధికలవానిని; ఉద్ధవున్ = ఉద్ధవుని;

3-47-క.| కని = చూసి; యనురాగవికాసముదనమనమునఁదొంగిలింపఁదగ - అనురాగ = ప్రేమ; వికాసము = వికాసము; తన = తనయొక్క; మనమునన్ = మనసును; దొంగిలింపన్ = ఆక్రమించగా; తగ = తగ; గాఢాలింగనమాచరించి - గాఢ = గట్టిగా; ఆలింగనము = కౌగలించుట; ఆచరించి = చేసి; నెయ్యంబునఁగుశలప్రశ్నసేసి - నెయ్యంబునన్ = స్నేహమున; కుశలప్రశ్న = కుశలప్రశ్నలు; చేసి = వేసి; ముదమునఁబలికెన్ - ముదమునన్ = సంతోషముతో; పలికెన్ = అనెను;

3-48-క.| హరిభక్తులు - హరి = కృష్ణుని {హరి - దుఃఖములను హరించువాడు, కృష్ణుడు}; భక్తులు = భక్తులు; పుణ్యాత్ములు - పుణ్యాత్ములున్ = పుణ్యాత్ములును; దురితవిదూరులు - దురిత = పాపములకు; విదూరులున్ = దూరముగానుండువారును; విరోధిదుర్దమబలులుంగురుకులతిలకులు - విరోధి = విరోధులకు; దుర్దమ = ఓడించుటకు వీలుకాని; బలులున్ = బలముకలవాడరును; కురు = కురు; కుల = వంశమునకు; తిలకులు = అలంకారమైనవారును; కుంతీవరసూనులుగుశలులే - కుంతీ = కుంతీదేవి యొక్క; వర = శ్రేష్టమైన; సూనులున్ = పుత్రులును (పాండవులు); కుశలులే = క్షేమమేనా; యవారితభక్తిన్ - అవారిత = వారింపరాని; భక్తిన్ = భక్తితో;

3-49-చ.| హరిదననాభిపంకరుహమందు - హరిన్ = విష్ణుని; తన = తనయొక్క; నాభి = బొడ్డున; పంకరుహము = పద్మము {పంకరుహము - బురదలో పుట్టునది, పద్మము}; అందున్ = లో; జనించినయట్టి - జనియించినయట్టి = పుట్టినట్టి; భారతీశ్వరుఁడతిభక్తివేడ - భారతీశ్వరుడు = బ్రహ్మదేవుడు {భారతీశ్వరుడు - సరస్వతీదేవిభర్త, బ్రహ్మదేవుడు}; అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; వేడన్ = కోరగా; యదువంశమునన్ - యదు = యదు; వంశమునన్ = వంశములో; బలకృష్ణమూర్తులై - బల = బలరాముడు; కృష్ణ = కృష్ణుడు; మూర్తులు = రూపులుధరించినవాడు; ఐ = అయ్యి; పరఁగ - పరగన్ = ప్రసిద్ధికెక్కి; జనించి = పుట్టి; భూభరముఁబాపినభవ్యులు - భూ = భూదేవి యొక్క ; భరమున్ = భారమును; పాపిన = పోగొట్టిన; భవ్యులు = శుభరూపులు; రేవతీందిరావరులట - రేవతీ = రేవతీ దేవి యొక్క ; ఇందిర = రుక్మిణి దేవి యొక్క {ఇందిర - లక్ష్మీదేవి, ఆమె అవతారం రుక్మిణి}; వరులు = భర్తలు; అట = అక్కడ; శూరసేనుని - శూరసేనుని = శురసేనుని {శురసేనుడు

- కృష్ణుని తాత}; నివాసమునన్ - నివాసమున్ = పట్టణమున; సుఖమున్నవారలే - సుఖమునన్ = సౌఖ్యముగ; ఉన్నవారలే = ఉన్నారా;

3-50-చ.| కురుకులులాదరింపఁగ - కురు = కురు; కులులు = వంశస్తులు; ఆదరింపగన్ = ఆదరిస్తుండగా; సఖుఁడునునాప్తుఁడునై - సఖుడునున్ = మిత్రుడు; ఆప్తుడున్ = ఆపదలలో ఆదుకొనువాడు; ఐ = అయ్యి; తనర్చి = అతిశయించి; సోదరతరుణీజనంబులను దత్పతులం గడుగారవంబునం గరుణదలిర్ప నాత్మజులకంటెఁ బ్రియోన్నతిఁ బ్రోచువాడు - సోదర = తోటి; తరుణీ = స్త్రీ; జనంబులన్ = జనములను; తత్ = వారి; పతులన్ = భర్తలను; కడు = మిక్కిలి; గారవంబున్ = ప్రేమ; కరుణన్ = దయ; తలిర్పన్ = వికసించగా; ఆత్మజుల = తోబుట్టువుల; కంటెన్ = కంటెను; ప్రియ = ప్రేమయొక్క; ఉన్నతిన్ = ఉన్నతితో; ప్రోచు = కాపాడే; వాడు = వాడు; సుస్థిరమతినున్నవాఁడె - సుస్థిర = చక్కటి స్థిరమైన; మతిన్ = మనసుతో; ఉన్నవాడె = ఉన్నడా; వసుదేవుఁడు - వసుదేవుడు = వసుదేవుడు; వృష్ణికులప్రదీపకా = ఉద్ధవా {వృష్ణికులప్రదీపకుడు - వృష్ణి కులమును ప్రకాశింపజేయువాడు, ఉద్ధవుడు};

3-51-శా.| కందర్పాంశమునందనూజుఁబడయంగామించి - కందర్ప = మన్మథుని; అంశమునన్ = అంశము; అందు = తో; తనుజున్ = పుత్రుని; పడయన్ = పొందుటను; కామించి = కోరి; భూదేవతాబృందంబున్ - భూదేవతా = బ్రాహ్మణుల; బృందమున్ = సమూహమును; భజియించి = ఆరాధించి; తత్కరుణ - తత్ = వారి; కరుణ = దయ; దీపింపంబ్రభావంబు - దీపింపన్ = ప్రకాశింపగ; ప్రభావంబు = ప్రభావము; పెంపొందన్ = వృద్ధికాగా; రుక్మిణిగన్ననందనుఁడు - రుక్మిణి = రుక్మిణీదేవి; కన్న = కన్నటువంటి; నందనుడు = కొడుకు; ప్రద్యుమ్నుండు = ప్రద్యుమ్నుడు; భాస్వచ్చమూసందోహంబులుదన్నుఁగొల్వమహితోత్సాహంబునన్ - భాస్వత్ = ప్రకాశిస్తున్న; చమూ = సేనల; సందోహంబులు = సమూహములు; తన్నున్ = తనను; కొల్వ = కొలుచుచుండగా; మహిత = గొప్ప; ఉత్సాహంబునన్ = ఉత్సాహముతో; మించునే = అతిశయించుచున్నాడా;

3-52-క.| సరసిజలోచనకరుణాపరిలబ్ధసమస్తధరణీపాలనమహిమంబరమప్రీతి - సరసిజలోచన = కృష్ణుని {సరసిజలోచనుడు - పద్మముల వంటి కన్నులున్నవాడు, కృష్ణుడు}; కరణా = దయవలన; పరి = చక్కగా; లబ్ధ = లభించిన; సమస్త = సమస్తమైన; ధరణీ = భూమిని; పాలన = పాలించు; మహిమన్ = ప్రభావమున; పరమ = మిక్కిలి; ప్రీతిన్ = ఇష్టముగా; సుఖించునె - సుఖించునే = సుఖిస్తున్నాడా; చిరవిభవోదారుఁడుగ్రసేనుఁడు - చిర = చాలాకాలము; విభవ = వైభవముతో; ఉదారుడు = ఉదార స్వభావుడు; ఉగ్రసేనుడు = ఉగ్రసేనుడు {ఉగ్రసేనుడు - కృష్ణుని తాత, కంసుని తండ్రి}; జగతిన్ = భూమిపైన;

3-53-చ.| లలితపతివ్రతామణివిలాసవతీతిలకంబు - లలిత = లాలిత్యముగల; పతివ్రతా = పతివ్రతలలో; మణి = మణివంటిదియును; విలాసవతీ = స్త్రీలలో; తిలకంబున్ = శ్రేష్ఠమైనదిను; పార్వతీలలనగుమారుఁగన్నటు - పార్వతీ = పార్వతీ; లలన = దేవి; కుమారున్ = కుమారస్వామిని; కన్న = కనిన; అటు = విధముగ; సులక్షణ = మంచిలక్షణములుగలామె; జాంబవంతీలలామ - జాంబవతీ = జాంబవతీ; లలామ = దేవి; నిర్మలగతిఁగన్నపట్టి - నిర్మల

= నిర్మమైన; గతిన్ = విధముగ; కన్న = కనిన; పట్టి = కుమారుడు; సుకుమారతనుండు - సుకుమార = సుకుమారమైన; తనుండు = శరీరము కలవాడు; విరోధిభంజనోత్కలికన్ - విరోధి = శత్రువులను; భంజన = భంగపరచు; ఉత్కలికిన్ = ఉత్సాహ తరంగముతో; సుఖించునే = సౌఖ్యముగ ఉన్నాడా; గుణకదంబుఁడు - గుణ = సుగుణముల; కదంబుడు = కలయికైనవాడు; సాంబుఁడు - సాంబుడు = సాంబుడు; వృష్ణిపుంగవా = ఉద్దవా {వృష్ణిపుంగవుడు - వృష్ణి వంశమున శ్రేష్టుడు, ఉద్దవుడు};

3-54-క.| హరిపదసేవకుఁడరిభీకరుఁడర్జునువలన - హరి = కృష్ణుని {హరి - సంచిత పాపములను హరించు వాడు, కృష్ణుడు}; పద = పాదములను; సేవకుడు = సేవించువాడు; అరి = శత్రువులకు; భీకరుడు = భయము కలిగించువాడు; అర్జును = అర్జునుని; వలన = వలన; మిగులఁగార్ముకవిద్యల్ - మిగుల = మిక్కిలి; కార్ముక = విలు; విద్యల్ = విద్యలు; దిరముగఁగఱచిన - తిరముగ = స్థిరముగా; కఱచిన = నేర్చిన; సాత్యకి = సాత్యకి; వరసుఖవిభవములనున్నవాఁడె - వర = శ్రేష్టమైన; సుఖ = సౌఖ్యముల; విభవములన్ = వైభవములతో; ఉన్నవాడె = ఉన్నాడ; ధరిత్రిన్ = భూమిమీద;

3-55-మ.| జలజాతాంకుశచక్రచాపకులిశఛత్రాది - జలజాత = పద్మము; అంకుశ = అంకుశము; చక్ర = చక్రము; చాప = విల్లు; కులిశ = వజ్రము; ఛత్ర = గొడుగు; ఆది = మొదలైన; రేఖాంకితోజ్జ్వల గోవిందపదాబ్జ లక్షితవిరాజన్మార్గ ధూళిచ్ఛటాకలితాంగుండు - రేఖా = రేఖల; అంకిత = గుర్తులు; తోన్ = తో; ఉజ్జ్వల = ప్రకాశవంతమైన; గోవింద = కృష్ణుని {గోవిందుడు - గోవులకు నాయకుడు, కృష్ణుడు}; పద = పాదములను; అబ్జ = పద్మముల; లక్షిత = గురుతువేయబడి; విరాజిత్ = విరాజిల్లుచున్న; మార్గ = త్రోవలందలి; ధూళి = దుమ్ము; చ్ఛటా = రేణువులచే; కలిత = కూడిన; అంగుడు = దేహముకలవాడు; విధూతకల్మషుఁడు - విధూత = పోగొట్టబడిన; కల్మషుడు = పాపములు కలవాడు; నిష్కామైకధర్ముండు - నిష్కామ = కోరికలులేకపోవుట అనుట ; ఏక = మాత్రమే; ధర్ముండు = ధర్మముగాకలవాడు; సత్కులజాతుండననొప్పునట్టి - సత్ = మంచి; కుల = వంశమున; జాతుండు = పుట్టినవాడు; అనన్ = అనగా; ఒప్పునట్టి = ఒప్పుచున్న; ఘనుఁడక్రూరుండు - ఘనుడు = గొప్పవాడు; అక్రూరుండు = అక్రూరుడు; భద్రాత్ముఁడే - భద్ర = శుభమైన; ఆత్ముడే = మనసుకలవాడు;

3-56-క.| శ్రుతులునుగ్రతుజాతము - శ్రుతులున్ = వేదములును; క్రతు = యజ్ఞముల; జాతమున్ = సమూహములును; సమ్మతిఁదాల్చినయట్టి - సమ్మతిన్ = అంగీకారముతో; తాల్చిన = ధరించిన; అట్టి = అటువంటి; వేదమాతగతిన్ - వేదమాత = గాయత్రి {వేదమాత - వేదములకు తల్లి వంటిది, గాయత్రి}; గతిన్ = వలె; శ్రీపతిఁదనగర్భంబున - శ్రీపతిన్ = కృష్ణుని {శ్రీపతి - లక్ష్మీదేవి భర్త, విష్ణువు}; తన = తన; గర్భంబునన్ = గర్భమున; రక్షితుఁజేసిన - రక్షితున్ = కాపాడబడినవానిగ; చేసిన = చేసినట్టి; గరిత = పతివ్రత; దేవకీసతి = దేవకీదేవి; సుఖమే = సౌఖ్యముగ ఉన్నదా;

3-57-వ.| మఱియు - మఱియున్ = ఇంకనూ; మహాత్మా = గొప్పవాడా; మహితోపాసకులగు వారలకోర్కులు నిండింప జాలిన పరమేశ్వరుండు - మహిత = మిక్కిలిగా; ఉపాసుకులు = సేవించువారు; అగు = అయిన; వారల = వారియొక్క; కోర్కులు = కోరికలను; నిండింప = తీర్చ; జాలిన = గలిగిన; పరమ = అత్యున్నత; ఈశ్వరుడు = దేవుడు;

శబ్దశాస్త్రంబునకుంగారణంబని - శబ్దశాస్త్రంబున్ = వ్యాకరణమున; కున్ = కు; కారణంబు = కారణము; అని = అని; తన్నునఖిల - తన్ను = తనను; అఖిల = సమస్తమైన; దేవతాజనంబులగ్గింపంగలమేటియగుటంజేసి - దేవతా = దేవతల; జనంబులు = సమూహములు; అగ్గింపన్ = స్తుతింపగా; కల = అర్హతకలిగిన; మేటి = శక్తిమంతుడు; అగుటన్ = అవుట; చేసి = వలన; మనోమయుండును - మనస్ = మనసును; మయుండును = నిండిఉండువాడును; సకలజీవచతుర్విధాంతఃకరణంబులైన - సకల = సమస్తమైన; జీవ = జీవులకు; చతుర్ = నాలుగు {చతుర్విధాంతకరణములు అధిదేవతలు - 1 చిత్తము-వాసుదేవుడు 2 అహంకారము-సంకర్షణుడు 3 బుద్ధి-ప్రద్యుమ్నుడు 4 మనసు-అనిరుద్ధులు}; విధ = విధముల్లైన; అంతఃకరణంబులు = అంతఃకరణములు; ఐన = అయినట్టి; చిత్తాహంకార - చిత్త = చిత్తమునకు; అహంకార = అహంకారమునకు; బుద్ధి = బుద్ధికి; మనంబులకుంగ్రమంబున - మనంబులు = మనసుల; కున్ = కు; క్రమంబునన్ = వరుసగా; వాసుదేవ = వాసుదేవుడు; సంకర్షణ = సంకర్షణుడు; ప్రద్యుమ్నానిరుద్ధులధిదేవతంబులగుదురట్టి - ప్రద్యుమ్న = ప్రద్యుమ్నుడు; అనిరుద్ధులు = అనిరుద్ధులు; అధిదేవతంబులు = అధిదేవతలు {అధిదేవతలు - అధికారము కలవారు}; అగుదురు = అవుతారు; అట్టి = అటువంటి; చతుర్విధతత్త్వంబులకుఁదుర్యంబైన - చతుర్ = నాలుగు; విధ = విధముల్లైన; తత్త్వంబులు = తత్త్వముల; కున్ = కు; తుర్యంబున్ = నాలుగవది {తుర్యంబు - తురీయంబు, నాలుగవది}; ఐన = అయినట్టి; తత్త్వంబునునైన - తత్త్వంబును = అంశమును; ఐన = అయిన; యనిరుద్ధకుమారుండు - అనిరుద్ధ = అనిరుద్ధుడు అను ; కుమారుడు = పిల్లవాడు; సంతోషచిత్తుండగునే - సంతోష = సంతోషముతో కూడిన; చిత్తుండు = మనసుకలవాడు; అగునే = అవునా; యని - అని = పలికి;

3-58-మ.| ఇతారారాధనము - ఇతర = ఇతరమైన; ఆరాధనము = సేవించుటలు; మాని = మానేసి; కృష్ణుఁ గమలాధీశుం బయోజాసనార్చితు - కృష్ణున్ = కృష్ణుని; కమలాధీశున్ = కృష్ణుని {కమలాధీశుడు - లక్ష్మీపతి, విష్ణువు}; పయోజాసనార్చితున్ = కృష్ణుని {పయోజాసనార్చితుడు - బ్రహ్మచేపూజింపబడువాడు, విష్ణువు}; భక్తిన్ = భక్తితో; నిజనాథుఁగా - నిజ = తన; నాథుగాన్ = ప్రభువుగా; సతతమున్ = ఎల్లప్పుడు; సేవించు = సేవిస్తుండే; పుణ్యుల్ = పుణ్యాత్ములు; జగన్నుతులధ్యాత్మవిదుల్మహాభుజులు - జగత్ = లోకముచే; నుతులు = స్తుతింపబడువారు; అధ్యాత్మ = ఆత్మజ్ఞానము; విదులు = తెలిసినవారు; మహా = గొప్ప; భుజులు = భుజబలముకలవారు; మాన్యుల్ = గౌరవింపదగ్గవారు; ధర్మమార్గుల్సమున్నతి - ధర్మ = ధర్మమును; మార్గులు = అనుసరించువారు; సమున్నతిన్ = మిక్కిలిగొప్పదనముతో; సత్యాత్మజచారుదేష్ణగదులానందాత్ములే - సత్య = సత్యభామయొక్క; ఆత్మజులు = పుత్రులు; చారుదేష్ణ = చారుదేష్ణుడు; గదులు = గదుడును; ఆనంద = సంతోషముతో; ఆత్ములే = కూడి ఉన్నారా; యుద్ధవా - ఉద్ధవా = ఉద్ధవుడా;

3-59-తే.| క్రోధమాత్సర్యధనుండు - క్రోధ = క్రోధము; మాత్సర్య = మాత్సర్యము; ధనుండు = ధనముగాకలవాడు; సుయోధనుండువొలుచునెవ్వనిసభఁజూచి - సుయోధనుడు = దుర్యోధనుడు; ఒలుచున్ = ఒప్పుచున్న; ఎవ్వని = ఎవని; సభన్ = సభాభవనమును (మయసభ); చూచి = చూసి; కలుషమొదవి - కలుషము = క్రోధము; పొదవి = పొంది;

మనములోననసూయానిమగ్నుఁడయ్యెనట్టి - మనసు = మనసు; లోనన్ = లోపల; అసూయా = అసూయలో; నిమగ్నుడు = మునిగినవాడు; అయ్యెన్ = ఆయెనో; అట్టి = అటువంటి; ధర్మజుఁడున్నాడే - ధర్మజుడు = ధర్మరాజు {ధర్మజుడు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; ఉన్నాడే = బాగున్నాడా; యనఘచరిత - అనఘ = పాపములేని; చరిత = ప్రవర్తనకలవాడ;

3-60-తే.| ఘనగదాభ్యాసచిత్రసంగతుల - ఘన = గొప్ప; గదా = గదప్రయోగ; అభ్యాస = శిక్షణతో; చిత్ర = విచిత్రమైన; సంగతులన్ = యుక్తులతో; మెఱసి = ప్రకాశించి; కురుకుమారుల - కురుకుమారులన్ = కౌరవులను; భూరిసంగరములోన - భూరి = అత్యంతగొప్ప; సంగరము = యుద్ధము; లోనన్ = లో; హతులఁగావించి - హతులన్ = సంహరింపబడినవారిగా; కావించి = చేసి; వెలసినయట్టిజెట్టి - వెలసిన = ప్రకాశించిన; అట్టి = అటువంటి; జెట్టి = వీరుడు; వాయుతనయుండుగుశలియై - వాయుతనయుండు = భీముడు {వాయుతనయుడు - వాయుదేవుని కుమారుడు, భీముడు}; కుశలి = కుశలముగాఉన్నవాడు; ఐ = అయ్యి; వఱలునయ్య - వఱలున్ = ప్రసిద్ధిచెందునా; అయ్యా = తండ్రీ;

3-61-చ.| హరికరుణాతరంగితకటాక్షనిరీక్షణలబ్ధశౌర్యవిస్ఫురణఁదనర్చి - హరి = కృష్ణుని; కరుణా = దయతో; తరంగిత = తొణుకుతున్న; కటాక్ష = కడగంటి; నిరీక్షణ = చూపులచే; లబ్ధ = లభించిన; శౌర్య = శౌర్యము యొక్క; విస్ఫురణన్ = వికాసమువలన; తనర్చి = అతిశయించి; తన్నునని - తన్ను = తనను; అనిన్ = యుద్ధములో; బోయగతిన్ - బోయ = బోయవాని; గతిన్ = వలె; గిరీశుండెదర్చినన్ - గిరీశుండు = శివుడు {గిరీశుడు - పార్వతీదేవి భర్త, శివుడు}; ఎదిర్చినన్ = ఎదిగించగా; పరవశమొప్పఁగా - పరవశము = పరవశము; ఒప్పగాన్ = పొందేలా; గెలిచి = గెలిచి; పాశుపతాస్త్రముఁగొన్న - పాశుపతాస్త్రమున్ = పాశుపతాస్త్రమును; కొన్న = తీసుకొన్న; శత్రుభీకరుఁడు - శత్రు = శత్రువులకు; భీకరుడు = భయంకరుడు; ధనంజయుండు = అర్జునుడు {ధనంజయుడు - ధనమును (అశ్వమేధ యజ్ఞమునకు వలసిన ధనమును) జయించినవాడు, అర్జునుడు}; సుభగస్థితి = సౌభాగ్యముతో; మోదమునొందుచుండునే - మోదము = సంతోషము; ఒందుచున్ = పొందుతూ; ఉండునే = ఉన్నాడా;

3-62-మ.| తెఱఁగొప్పన్ - తెఱగు = మంచి పద్ధతి ప్రకారము ; ఒప్పన్ = ఒప్పునట్లు; జననీవియోగమునఁ గుంతీ స్తన్య పానంబు - జననీ = తల్లి; వియోగమున్ = ఎడబాటువలన; కుంతీ = కుంతీదేవి; స్తన్య = పాలు; పానంబు = త్రాగుటయు; సోదరసంరక్షయుఁగల్గి - సోదర = సోదరుల; సంరక్షయున్ = రక్షణయు; కల్గి = కలిగి; దేవవిభువక్త్రామృతంబున్ - దేవవిభు = దేవేంద్రుని {దేవవిభు - దేవతలకు ప్రభువు, దేవేంద్రుడు}; వక్త్ర = నోటిముందరి; అమృతంబున్ = అమృతమును; ఖగేశ్వరుఁడర్థింగయికొన్నమాడ్కిఁగురువంశశ్రేణి - ఖగేశ్వరుడు = గరుత్మంతుడు {ఖగేశ్వరుడు - పక్షులకు ప్రభువు, గరుత్మంతుడు}; అర్థిన్ = కోరి; కయికొన్న = తీసుకొన్న; మాడ్కిన్ = విధముగ; కురు = కౌరవ; వంశ = వంశపు; శ్రేణిన్ = సేనలను; నిర్జించి = ఓడించి; తద్ధరణీరాజ్యముఁగొన్నమాద్రికొడుకుల్ - తత్ = ఆ; ధరణీ = భూముపై; రాజ్యమున్ = ప్రభుత్వమును; కొన్న = తీసుకొన్న; మాద్రి = మాద్రి యొక్క; కొడుకుల్ = కొడుకులు; ధన్యాత్ములే - ధన్య = ధన్యమైన; ఆత్ములే = మనసుకలవారేనా; యుద్ధవా - ఉద్ధవా = ఉద్ధవుడా;

3-63-తే.| పాండుభూమీశ్వరుండు = పాండురాజు {భూమీశ్వరుడు - భూమి కి ఈశ్వరుడు , రాజు}; సంప్రాప్తమరణుఁడైన - సంప్రాప్త = ప్రాప్తించిన; మరణుడు = మరణముకలవాడు; ఐన = అవ్వగా; శిశువులఁబ్రోచుటకై - శిశువులన్ = పిల్లలను; ప్రోచుట = పెంచుట; కై = కోసం; నిజేశుంగూడి - నిజ = తన; ఈశున్ = భర్త; కూడి = తోపాటు, అనుసరించి; చనకున్నయట్టి - చనక = వెళ్ళకుండగ; ఉన్న = ఉన్న; అట్టి = అటువంటి; యా - ఆ = ఆ; కుంతీభోజతనయ = కుంతీదేవి {కుంతీభోజతనయ - కుంతల దేశ రాజైన భోజుని కూతురు, కుంతీదేవి}; జీవించునే = బతికేఉందా; నేఁడు - నేడు = ఈరోజు; మనుచరిత్ర - మను = మనువు వంటి; చరిత్ర = చరిత్ర కలవాడ;

3-64-వ.| అని = అని; వెండియు = మరియు;

3-65-మ.| అనుజాతుండగు - అనుజాతుండు = సోదరుడు; అగు = అయిన; పాండుభూవిభుండు = పాండురాజు {భూవిభుడు - భూమికి ప్రభువు, రాజు}; నిర్యాణంబునుంబొందనాతనిపుత్రుల్ - నిర్యాణంబున్ = మరణమును; పొందన్ = పొందగా; ఆతని = అతని; పుత్రుల్ = కొడుకులు; తనుఁజేరవచ్చినను - తనున్ = తన; చేరన్ = దగ్గరకు చేరి; వచ్చినను = వచ్చినప్పటికిని; మాధ్యస్థ్యంబుఁబోఁదట్టి - మాధ్యస్థ్యంబున్ = మంచి మర్యాద {మాధ్యస్థ్యము - మధ్యవర్తిత్వ న్యాయమును, మంచి మర్యాద }; పోఁదట్టి = వదిలేసి; యెగ్గొనరించెన్ - యెగ్గు = కీడు; ఒనరించెన్ = చేసెను; ధృతరాష్ట్రభూవిభుఁడట్లూహింపఁగానెగ్గుసేసినవాఁడేయగుగాక - ధృతరాష్ట్ర = ధృతరాష్ట్రుడు అను ; భూవిభుడు = రాజు {భూవిభుడు - భూమికి ప్రభువు, రాజు}; అట్లు = ఆవిధముగ; ఊహింపగాన్ = అనుకొంటుండగా; ఎగ్గు = కీడు; చేసినవాడే = చేసినవాడే; అగున్ = అయితే అయ్యుండ; కాక = వచ్చును; మేలుగలదే - మేలు = బాగానే; కలదే = ఉన్నాడా; చింతింపఁగానుద్ధవా - చింతింపగాన్ = ఆలోచిస్తే; ఉద్ధవా = ఉద్ధవుడా;

3-66-క.| అనుజుఁడు - అనుజుడు = సోదరుడు; వీఁడనకయ - వీడు = ఇతడు; అనకయ = అనిచూడక; తన = తనయొక్క; తనయులు = కొడుకులు; నను - ననున్ = నన్ను; వెడలనడువఁదానూరకయుండిన - వెడల = బయటకు; నడువన్ = గెంటుతుండగా; తాన్ = తను; ఊరకయుండిన = ఊరకుండిపోయినట్టి; ధృతరాష్ట్రుఁడు = ధృతరాష్ట్రుడు; నరకంబునఁబడు - నరకంబునన్ = నరకములో; పడున్ = పడును; నాదైనదుఃఖముననఘాత్మ - నాది = నాకు; ఐన = అయినట్టి; దుఃఖమునన్ = దుఃఖమువలన; అనఘాత్మా = పుణ్యాత్ముడా;

3-67-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; పరమశాంతుండవైన - పరమ = మిక్కిలి; శాంతుండవు = శాంతస్వభావివి; ఐన = అయినట్టి; నీమనంబున - నీ = నీయొక్క; మనంబునన్ = మనసులో; దుఃఖంబు - దుఃఖంబున్ = దుఃఖము; కర్తవ్యంబుగాదంటేని - కర్తవ్యంబున్ = పద్ధతి; కాదు = కాదు; అంటేని = అన్నట్లైతే;

3-68-క.| నరలోకవిడంబనమున - నర = మానవ; లోక = లోకమును; విడంబనమునన్ = అనుకరించుటవలన; హరి = కృష్ణుడు; పరమపరుండు - పరమపరుడు = పరాత్పరుడు {పరమపరుడు - పరమైనవానికిని పరమైన (ఉన్నతమైన) వాడు, పరాత్పరుడు}; మానవాకృతితోనిద్ధరఁబుట్టి - మానవ = మానవుని; ఆకృతిన్ = రూపమున; ఈ = ఈ; ధరన్ = భూమిపైన;

పుట్టి = పుట్టి; **యాత్మమాయాస్ఫురణన్** - ఆత్మ = తన; మాయా = మాయయొక్క; స్ఫురణన్ = నేర్పరితనముతో; **మోహింపఁజేయు** - మోహింపన్ = మోహములో పడునట్లు; చేయున్ = చేయున్; **భూజనకోటిన్** - భూ = భూవాసులైన; జన = జనులు; కోటిన్ = అందరను;

3-69-ఉ.| **కావుననమ్మహాత్ముని** - కావునన్ = అందుచేత; ఆ = ఆ; మహాత్మునిన్ = మహాత్ముని; **వికారవిదూరుని** - వికార = సర్వవికారములకు; విదూరునిన్ = బాగాదూరముగనుండువాని; **సర్వమోహ మాయా విలయ మానసుండ నగునప్పుడు** - సర్వ = అందరను; మోహ = మోహింపజేయు; మాయా = మాయచే; విలయ = లొంగిన; మానసుండన్ = మనసుకలవాడను; అగున్ = అయిన; అప్పుడు = సమయములందు; **సంస్కృతిదుఃఖినౌదునద్దేవుని** - సంస్కృతి = సంసారమువలన; దుఃఖిన్ = దుఃఖముకలవాడను; ఔదున్ = అగుదును; ఆ = ఆ; దేవుని = దేవుడి; **సత్కృపామహిమఁదేలినవేళ** - సత్ = మంచి; కృపా = దయయొక్క; మహిమన్ = ప్రభావములో; తేలిన = తేలుతుండే; వేళన్ = సమయములందు; **సుఖింతునేనకాదావిధిశంకరప్రభృతులవ్విభుమాయఁదరింపనేర్తురే** - సుఖింతున్ = సుఖిస్తుంటాను; నేన = నేనే; కాదు = కాదు; ఆ = ఆ; విధి = బ్రహ్మదేవుడు; శంకర = శివుడు; ప్రభృతులున్ = మొదలైనగొప్పవారైన; ఆ = ఆ; విభు = ప్రభువుయొక్క; మాయన్ = మాయను; తరింపన్ = దాట; నేర్తురే = గలరా, లేరు;

3-70-వ.| **అయిననమ్మహాత్ముని** - అయినన్ = అయినప్పటికిని; ఆ = ఆ; మహాత్ముని = మహాత్ముని; **కరుణాతరంగితాపాంగపరిలబ్ధవిజ్ఞానదీపాంకురనిరస్తసమస్తదోషాంధకారుండనగుటంజేసి** - కరణా = కరుణతో; తరంగిత = తొణకుతున్న; అపాంగ = కటాక్షములు; పరి = బాగుగ; లబ్ధ = పొందిన; విజ్ఞాన = విశిష్టజ్ఞానము అను; దీప = దీపపు; అంకుర = మొలకచే; నిరస్త = తొలగింపబడిన; సమస్త = సమస్తమైన; దోష = దోషములను; అంధకారుండన్ = అంధకారముకలవాడను; అగుటన్ = అగుట; చేసి = వలన; మదీయ = నాయొక్క; చిత్తంబు = మనసు; **హరిపరాయత్తంబయిన** - హరి = విష్ణువుని; పరా = అందే; ఆయత్తంబు = లగ్నమైనది; అయిన = అయినట్టి; **కారణంబుననుదత్త్వంబు** - కారణంబునను = కారణమువలన; తత్త్వంబున్ = యదార్థతత్త్వమును; **సతతంబు** - సతతంబున్ = ఎల్లప్పుడూ; **నిరీక్షించుచునుండుదు** - నిరీక్షించుచున్ = చూస్తూ; ఉండుదున్ = ఉంటాను; **మఱియును** - మఱియున్ = ఇంకనూ;

3-71-సీ.| అట్టి = అట్టి; **సరోజాక్షుఁడాత్మీయపదభక్తులడవులనిడుమలఁగుడుచుచుండ** - సరోజాక్షుడు = కృష్ణుడు {సరోజాక్షుడు - సరోజ (పద్మము) లవంటి కన్నులున్న వాడు, కృష్ణుడు}; ఆత్మీయ = తన; పద = పాదములందు; భక్తులు = భక్తికలవారు; అడవులన్ = అడవులలో; ఇడుమలన్ = బాధలను; కుడుచుచున్ = పడుతూ; ఉండన్ = ఉండగా; **దౌత్యంబుసేయఁగొందఱువిరోధులు** - దౌత్యంబున్ = దౌత్యము; చేయన్ = చేయుచుండగా; కొందఱు = కొంచరు; విరోధులు = శత్రువులు; **హరి** - హరిన్ = కృష్ణుని; **బద్ధునిఁజేయ** - బద్ధునిన్ = బంధింపబడినవాని; చేయన్ = చేయుటకు; **సన్నద్ధులైన** - సన్నధులు = సిద్ధమమైనవారు; ఐనన్ = కాగా; **బలహీనుమాడ్కి** - బలహీను = బలములేనివాని; మాడ్కిన్ = వలె; **మార్పడలేఁడ** - మార్పడలేడ = ఎదురుతిరుగలేడు; **యసమర్థుఁడని** - అసమర్థుడు = చేతకానివాడు;

అని = అని; తలంచెదవేనినచ్యుతుండు - తలచెదవు = అనుకొనెదవు; ఏని = అయితే; అచ్యుతుండు = కృష్ణుడు {అచ్యుతుడు - చ్యుతము (నాశము) లేనివాడు, విష్ణువు}; పరుల = ఇతరుల, శత్రువుల; జయింపనోపక - జయింపన్ = గెలుచుట; ఓపకన్ = రాక; కాదు = కాదు; విద్యాభిజాత్యధనంబుల - విద్య = విద్య; అభిజాత్య = వంశము; ధనంబులన్ = సంపదలవలన; జగతిఁబెక్కు - జగతిన్ = లోకమును; పెక్కు = మిక్కిలి;

3-71.1-తే.| బాధలనలంచు - బాధలన్ = బాధలతో; అలంచు = వేపుకుతిను; దుష్టభూపతులనెల్ల - దుష్ట = చెడ్డ; భూపతులన్ = రాజులన్ {భూపతి - భూమికి భర్త, రాజు}; ఎల్లన్ = అందరను; సైన్యయుక్తంబుగాననిసంహరించుకొఱకు - సైన్య = సైన్యముతో; యుక్తంబుగాన్ = సహా; అనిన్ = యుద్ధములో; సంహరించు = అంతముచేయుట; కొఱకున్ = కోసమై; సభలోననప్పుడా - సభ = (కురు)సభ; లోన్ = లో; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; కురుకుమారులాడు - కురు = కురువు యొక్క; కుమారులు = వంశము వారు; ఆడు = పలుకు; దుర్భాషణములకునలుగఁడయ్యె - దుర్భాషణములు = దుర్భాషలు; కున్ = కి; అలుగడు = కోపించు తెచ్చుకోనివాడు; అయ్యెన్ = అయ్యెను;

3-72-మ.| జననంబందుటలేని - జననంబందుట = పుట్టుటన్నది; లేని = లేనట్టి; యీశ్వరుఁడుదా - ఈశ్వరుడు = కృష్ణుడు {ఈశ్వరుడు - ఒడయుడు , విష్ణుడు}; తాన్ = తాను; జన్మించుటెల్లన్ - జన్మించుట = పుట్టుట; ఎల్లన్ = అంతా; విరోధినిరాసార్థము - విరోధి = లోకవిరుద్ధుల; నిరాస = అణచుట; అర్థము = కోసము; వీతకర్ముఁడగునద్దేవుండు - వీతకర్ముడు = కర్మలువీడినవాడు; అగు = అయిన; ఆ = ఆ; దేవుండు = దేవుడు; కర్మప్రవర్తనుఁడౌటెల్లఁజరాచరప్రకటభూతశ్రేణులంగర్మవర్తనులంజేయఁదలంచి - కర్మ = కర్మలను; ప్రవర్తనుడు = చేయువాడు; ఔటన్ = అగుట; ఎల్లన్ = అంతా; చర = కదలునవి; అచర = కదలలేనివిగా; ప్రకట = వెలువడు; భూత = జీవ; శ్రేణులన్ = రాశులను; కర్మ = కర్మలను; వర్తనులను = అనుసరించువారను; చేయన్ = చేయవలెనని; తలంచి = అనుకొని; కాక = అలాకానిపక్షమున; కలవే = ఉన్నాయా ఏమి; దైత్యారికింగర్మముల్ - దైత్యారి = కృష్ణుని {దైత్యారి - దితి పుత్రులు (రాక్షసులు)కు శత్రువు, విష్ణువు}; కిన్ = కి; కర్మముల్ = కర్మలు;

3-73-క.| హరి = కృష్ణుడు {హరి - పాపములను హరించువాడు, విష్ణువు}; నరులకెల్లఁబూజ్యుఁడు - నరులు = మానవులు; కున్ = కు; ఎల్లన్ = అందరకిని; పూజ్యుడు = పూజింపతగ్గవాడు; హరి = కృష్ణుడు; లీలామనుజుఁడును - లీలా = లీలకుమాత్రమే; మనుజుడును = మానవుడును; గుణాతీతుఁడునై - గుణ = గుణములకు; అతీతుడును = అతీతమైనవాడును; ఐ = అయ్యి; పరఁగిన - పరగినన్ = ప్రవర్తిల్లుటచే; భవకర్మంబులఁబొరయండఁట - భవ = సంసార; కర్మంబులన్ = కర్మములను; పొరయడు = అంటడు; అట = అక్కడ; హరికిఁగర్మములు - హరి = కృష్ణుని; కిన్ = కి; కర్మములు = కర్మములు; లీలలగుచున్ - లీలలు = లీలలు; అగుచున్ = అవుతూ;

3-74-క.| మదిఁదనశాసనమిడి - మదిన్ = మనసునందు; తన = తనయొక్క; శాసనము = శాసనము; ఇడి = ఉంచుకొని; నిజపదములు - నిజ = తన; పదములున్ = పాదములను; సేవించు = సేవిస్తుండే; లోకపాలాదుల - లోక = లోకములను; పాల = పాలించువారు; ఆదులన్ = మొదలైనవారిని; పెంపొదవింప - పెంపొదవింపన్ =

విస్తరింపజేయుటకు; **యదుకులంబుననుదయించెను** - యదు = యాదవ; కులమునన్ = కులములో; ఉదయించెన్ = అవతరించెను; భువిని = భూమిమీద; **బలసహోదరుఁడగుచున్** - బల = బలరాముని; సహోదరుడు = సోదరుడు; అగుచున్ = అవుతూ;

3-75-తే.| **చలనమందక** - చలనము = మార్పులకు {చలనమందక - నిశ్చల స్థితి}; అందక = లోనుకాక; భూరి = బహు విస్తారమైన; **సంసరణతరణమైన** - సంసరణ = సంసారమున; తరణము = తరింపజేయగలది; ఐన = అయిన; **సత్కీర్తి** - సత్ = మంచి; కీర్తిన్ = కీర్తితో; **దిక్కులనతిశయిల్లి** - దిక్కులన్ = నలుదిక్కులను; అతిశయిల్లి = వ్యాపించి; **వఱల** - వఱలన్ = ప్రసిద్ధికెక్కుతుండగా; **సమమతియైయున్నవాఁడె** - సమ = సమ; మతి = బుద్ధి కలవాడు; ఐ = అయ్యి; ఉన్నవాడె = ఉన్నాడా; **కృష్ణుఁడనుచునుద్ధవుని** - కృష్ణుడు = కృష్ణుడు; అనుచున్ = అంటూ; ఉద్ధవుని = ఉద్ధవుని; **విదురుఁడడుగుటయును** - విదురుడు = విదురుడు; అడుగుటయును = అడుగడము;

3-76-వ.| **అట్టియెడనయ్యుద్ధవుండు** - అట్టి = ఆ; ఎడన్ = సమయమున; ఆ = ఆ; ఉద్ధవుడు = ఉద్ధవుడు;

3-77-క.| **యదుకులనిధియగు** - యదు = యాదవ; కుల = వంశమునకు; నిధి = నిధివంటివాడు; అగు = అయిన; కృష్ణుని = కృష్ణుని; **పదజలజవియోగతాపభరమున** - పద = పాదములను; జలజ = పద్మముల {జలజ - జలమున పుట్టినది, పద్మము}; వియోగ = ఎడబాటువలని; తాప = బాధయొక్క; భరమునన్ = భారముచేత; మాటల్ = మాటలు; ప్రిదులక = పెగలక; **హృదయంబెరియఁగఁబెదవులుదడుపుచును** - హృదయంబు = హృదయములో; పెరియగ = మంటపుట్టగా; పెదవులున్ = పెదవులు; తడపుచును = తడుపుకొనుచు; **వగలఁబెంపఱియుండెన్** - వగలన్ = దుఃఖము; పెంపఱి = అతిశయించి; ఉండెన్ = ఉండెను;

3-78-క.| అని = అని; చెప్పి = చెప్పి; బాదరాయణి = శుకుడు {బాదరాయణి - బాదరాయణుని (వ్యాసుని) పుత్రుడు, శుకుడు}; **మనుజేంద్రునివలనుసూచి** - మనుజేంద్రుని = పరీక్షిత్తుని {మనుజేంద్రుడు - మానవులకు ప్రభువు, రాజు, పరీక్షిత్తు}; వలని = వైపు; చూచి = చూసి; మఱి = ఇంకనూ; **యిట్లనియెన్** - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; **వినుమొకనాఁడీ** - వినుము = విను; ఒకనాడు = ఒకరోజు; ఈ = ఈ; **యుద్ధవుఁడనయమునైదేండ్ల** - ఉద్ధవుడు = ఉద్ధవుడు; అనయమున్ = అవశ్యము; ఐదు = ఐదు; ఏండ్ల = సంవత్సరముల; **బాలుఁడై** - బాలుడు = పిల్లవాడు; ఐ = అయ్యి; **యున్నతఱిన్** - ఉన్న = ఉన్నట్టి; తఱిన్ = సమయమున;

3-79-వ.| మున్ను = మునుపు; **కృష్ణునింగూడియాడు** - కృష్ణునిన్ = కృష్ణుని; కూడి = కలిసి; ఆడు = అడే; **బాలకులలోనొక్క** - బాలకుల = పిల్లల; లోన్ = లో; ఒక్క = ఒక; **బాలునిఁగృష్ణునింగా** - బాలునిన్ = బాలుని; కృష్ణునింగా = కృష్ణునివలె; భావించి = భావించి; **పరిచర్యసేయుచుండ** - పరిచర్య = సేవ; చేయుచున్ = చేస్తూ; ఉండగన్ = ఉండగా; **గుణవతీమతల్లియగు** - గుణవతీమతల్లి = సద్గుణవతులలో శ్రేష్ఠురాలు; అగు = అయిన; **తల్లిసనుదెంచి** - తల్లి = తల్లి; చనుదెంచి = వచ్చి; **యాకొంటివిదియేలరావన్నయని** - ఆకొంటివి = ఆకలితో ఉన్నావు; ఇదిఏమి = ఇదేమిటి; రావు =

రావటంలేదు; అన్న = తండ్రి; అని = అని; పిలిచిన = పిలవగా; జననీవాక్యంబులుగైకొనక - జననీ = తల్లియొక్క; వాక్యంబులు = మాటలు; కైకొనక = వినిపించుకోనక; యఖండతేజోనిధియైన - అఖండ = అఖండమైన; తేజస్ = తేజస్సునకు; నిధి = నిధివంటివాడు; ఐన = అయిన; పుండరీకాక్షుపాదారవిందమకరందసేవానురక్తింజేసి - పుండరీకాక్షు = కృష్ణుని {పుండరీకాక్షుడు - పుండరీక (పద్మ)ములవంటి కన్నులున్న వాడు, విష్ణువు}; పాద = పాదములను; అరవింద = పద్మముల; మకరంద = తేనెను; సేవా = సేవించుటయందు; అనురక్తిన్ = ఆసక్తి; చేసి = కలిగి; యున్న - ఉన్న = ఉన్నట్టి; యుద్ధవుండు - ఉద్ధవుండు = ఉద్ధవుడు; నేఁడు - నేడు = ఈరోజు; కృష్ణవియోగతాపంబున - కృష్ణ = కృష్ణుని; వియోగ = ఎడబాటువలని; తాపంబునన్ = తాపముచేత; హరివార్త - హరి = కృష్ణునిగూర్చిన; వార్త = వార్త; విదురునకుఁజెప్పంజాలక - విదురున్ = విదురున; కున్ = కు; చెప్పంజాలక = చెప్పలేక; యొప్పఁటి - ఒప్పఁటి = ఉపేక్షించి; యుండుట - ఉండుట = ఉండుట; యేమిచిత్రంబని - ఏమి = ఏమి; చిత్రంబు = విచిత్రము; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; అంతనుద్ధవుండు - అంతన్ = అంతట; ఉద్ధవుండు = ఉద్ధవుడు; సరోజాక్షపాదారవిందమకరందసుధాజలనిధినిమగ్నమానసుండై - సరోజాక్ష = కృష్ణుని; పాద = పాదములను; అరవింద = పద్మములయొక్క; మకరంద = తేనెవంటి; సుధా = అమృత; జలనిధిన్ = సముద్రములో {జలనిధి - నీటికి నిధి వంటిది, సముద్రము}; నిమగ్న = మునిగిన; మానసుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; గద్గదకంఠుండగుచు - గద్గద = బొంగురుపోయిన; కంఠుండు = కంఠముకలవాడు; అగుచున్ = అవుతూ;

3-80-క.| ఘనముగ - ఘనముగన్ = మిక్కిలిగా; నెమ్మనమున - నెమ్మనమునన్ = హృదయములో; మించిన = అతిశయించిన; కృష్ణవియోగజనిత - కృష్ణ = కృష్ణుని; వియోగ = ఎడబాటు వలన; జనిత = పుట్టిన; శిఖిదరికొనఁగాఁగనుఁగవఁబెడచేనొత్తుచుఁబెనుపొందిన - శిఖి = మంటలు; తరికొనగా = రగుల్కొనగా; కనుగవ = రెండుకళ్ళు; పెడచేన్ = చేతిమండతో; ఒత్తుచున్ = తుడుచుకొనుచు; పెనుపొందిన = మిక్కిలివిస్తారమైన; దురితశిఖరిభిదురున్ - దురిత = పాపములను; శిఖరి = కొండశిఖరములకు; భిదురున్ = వజ్రాయుధమువంటివానిని; విదురున్ = విదురుని;

3-81-వ.| కనుంగొని = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-82-క.| యముఁడను - యముడు = యముడు; అను = అనుపేరుగల; ఘనకాలభుజంగమపుంగవుఁడెగచిపట్టఁగా - ఘన = పెద్ద; కాల = కాల; భుజంగమ = సర్పములలో; పుంగవుడు = శ్రేష్ఠుడు; ఎగచి = తరిమి; పట్టగా = పట్టుకొనగా; యదువంశోత్తముల - యదు = యాదవ; వంశ = వంశమునందు; ఉత్తములన్ = ఉత్తములైనవారి; చరిత్రలుఁదత్కుశలములేమని - చరిత్రలున్ = ప్రవర్తనలును; తత్ = వారి; కుశలములున్ = కుశలములు; ఏమని = ఏమని; చెప్పుదుంగలంగెడిమనమునన్ - చెప్పుదున్ = చెప్తాను; కలంగెడి = కలతపడుతున్న; మనమునన్ = మనసుతో;

3-83-సీ.| మునిజనముఖపద్మములు - ముని = మునుల; జనముల = సమూహముల; ముఖ = ముఖములు అను; పద్మములు = పద్మములు; ముకుళింపంగ = ముడుచుకుపోగా; ఖలజనలోచనోత్పలములలర - ఖల = చెడ్డ; జన = జనముల; లోచన = కళ్ళు అను; ఉత్పలములు = కలువలు; అలరన్ = అందముసంచరించుకొనగా; జారచోరులకోర్కి - జార = వ్యభిచారుల; చోరుల = దొంగల; కోర్కి = కోరికలు; సఫలతనొందగ - సఫలతని = తీరుట; ఒందగ = పొందగా; దానవదర్పాంధతమసమడర - దానవ = రాక్షసుల; దర్ప = గర్వము అను; అంధతమసము = గుడ్డిచీకటి {అంధతమసము - అంధ (గుడ్డి) తసమము (చీకటి)}; అడరన్ = విజృంభిస్తుండగా; వరయోగిజనచక్రవాకంబులడలంగ - వర = శ్రేష్ఠమైన; యోగి = యోగుల; జన = సమూహములు అను; చక్రవాకంబులు = చాతక పక్షులు; అడలంగా = బెదిరిపోతుండగా; కలుషజనానురాగంబు - కలుష = మలినప్రవృత్తిగల; జన = జనుల; అనురాగంబు = ఆపేక్షలు; పర్వ = వ్యాపించగా; భూరిదోషాగమస్ఫూర్తి - భూరి = మిక్కిలి విస్తారమైన; దోష = పాపపుకాలము; ఆగమ = వస్తున్నట్లు; స్ఫూర్తి = అనిపించుట; వాటిల్లంగనుదిత - వాటిల్లంగన్ = కలుగుచుండగా; ఉదిత = ప్రారంభింపబడిన; ధర్మక్రియలుడిగిమడఁగ - ధర్మ = ధర్మబద్ధమైన; క్రియలు = పనులు; ఉడిగి = చిక్కిపోయి; అడగన్ = అణగిపోగా;

3-83.1-తే.| మానుషాకారరుచికోటి - మానుష = (తన) మానవ; ఆకార = ఆకారమందలి; రుచి = కాంతులు; కోటి = సమస్తము; మందపఱచి = తగ్గించేసుకొని; యనఘ - అనఘ = పుణ్యాత్ముడా; యేమననేర్తుఁగృష్ణాభిదాన - ఏమననేర్తున్ = ఏమనగలను; కృష్ణ = కృష్ణ అను; అభిదాన = పేరు కల; లోకబాంధవుఁడుత్తమశ్లోకమూర్తి - లోక = లోకములకు; బాంధవుడు = చుట్టము, సూర్యుడు; ఉత్తమ = ఉత్తములచే; శ్లోక = కీర్తింపబడు; మూర్తి = స్వరూపుడు; మించుతేజంబుతోనస్తమించెనయ్య - మించు = అతిశయించు; తేజంబు = తేజస్సు; తోన్ = తో; అస్తమించెన్ = వెళ్ళిపోయెను {అస్తమించు - కనబడకుండగ పోవు, మరణించు};

3-84-వ.| మఱియును = ఇంకనూ;

3-85-క.| హలకులిశజలజరేఖా - హల = నాగలి; కులిశ = వజ్రము; జలజ = పద్మ; రేఖ = రేఖలతో; లలితశ్రీపాదలక్షితయై - లలిత = అందమైన; శ్రీ = శుభకరమైన; పాద = పాదములచే; లక్షిత = ముద్రింపబడినది; ఐ = అయ్యి; నిర్మలగతినొప్పెడు - నిర్మల = నిర్మలమైన; గతిన్ = విధముగ; ఒప్పెడు = ఒప్పి ఉండే; ధరణీలలనామణి - ధరణీ = భూమి అను ; లలనామణి = దేవి; నేఁడభాగ్యలక్షణ - నేడు = ఇవాళ; అభాగ్య = భాగ్యములేని; లక్షణ = లక్షణములుకలది; యయ్యెన్ - అయ్యెన్ = ఆయిపోయినది;

3-86-క.| యాదవులవలన - యాదవుల = యాదవుల; వలన = నుండి; రాజ్యశ్రీదొలఁగెను - రాజ్య = రాజ్యము అను; శ్రీ = సౌభాగ్యము; తొలగెన్ = తొలగిపోయినది; ధర్మగతి - ధర్మ = ధర్మము యొక్క; గతి = ప్రవర్తన; నశించెను = నశించెను; భువి - భువిన్ = భూమిని; మర్యాదలుదప్పెనధర్మోత్పాదనమున - మర్యాదలు = కట్టుబాట్లు; తప్పెన్ = తప్పినవి; అధర్మ

= అధర్మము; ఉత్పాదనమునన్ = పుట్టుటచే; దైత్యభేదిదప్పినపిదపన్ - దైత్యభేది = కృష్ణుడు {దైత్యభేది - రాక్షసులను సంహరించువాడు, విష్ణువు}; తప్పిన = మరణించిన; పిదపన్ = తరువాత;

3-87-వ.| మఱియు - మఱియున్ = ఇంకా; లలితనికషణవిరాజమానమణిగణకిరణసుషమావిశేషవిడంబిత - లలిత = అందమైన; నికషణ = మెరుగుపెట్టి; విరాజమాన = మిక్కిలి ప్రకాశిస్తున్న; మణి = మణుల; గణ = వరుసల; కిరణ = కిరణముల; సుషమా = కాంతిని; విశేష = విశేషముగా; విడంబిత = పోలిన; విమలసలిలంబులందుఁ బ్రతిఫలితసంపూర్ణచంద్రమండల - విమల = నిర్మలమైన; సలిలంబు = జలములు; అందున్ = లో; ప్రతిఫలిత = ప్రతిఫలించిన; సంపూర్ణ = సంపూర్ణ; చంద్ర = చంద్ర; మండల = మండలముయొక్క; రుచి = ప్రకాశము; నిరీక్షించి = చూచి; జలచరబుద్ధింజేసి - జలచర = చేపలయొక్క; బుద్ధిన్ = స్వభావము; చేసి = ప్రకారము; తజ్జలవిలోలమీనంబులనూన - తత్ = ఆ; జల = నీట; విలోల = తిరుగుచున్న; మీనంబులు = చేపలు; అనూన = చనువు కల; స్నేహంబునందలంచు - స్నేహంబునన్ = స్నేహితుడని; తలంచు = అనుకొను; చందంబునఁగృష్ణానుచరులైన - చందంబునన్ = విధముగ; కృష్ణ = కృష్ణుని; అనుచరులు = అనుచరులు; ఐన = అయిన; యదు = యాదవ వంశ; వృష్ణి = వృష్ణి వంశ; కుమారులమ్మహనీయమూర్తిందమకునగ్రేసరుండని - కుమారులు = పిల్లలు; ఆ = ఆ; మహనీయ = గొప్ప; మూర్తిన్ = స్వరూపుని; తమ = తమ; కున్ = కు; అగ్రేసరుండు = పెద్దవాడు; అని = అని; కాని = అంతేకాని; లీలామానుషవిగ్రహుండైన - లీలా = మాయ; మానుష = మానవ; విగ్రహుండు = స్వరూపుడు; ఐన = అయిన; పరమాత్ముండని - పరమాత్ముండు = పరమాత్ముడు; అని = అని; యెఱుంగక - ఎఱుంగక = తెలియక; హరిమాయా - హరి = కృష్ణుని; మాయా = మాయవలన; జనితంబగునసద్భావంబునంజేసి - జనితంబు = పుట్టినది; అగు = అయిన; అసత్ = అసత్యమైన; భావంబునన్ = తలంపు; చేసి = వలన; భోజనశయనాసనానుగమనంబులంజేరి - భోజన = భుజించుట; శయన = పడుకొనుట; ఆసన = కూర్చొనుట; అనుగమనంబులన్ = వెంటతిరుగుతూ; చేరి = కలసిమెలసి; సహోదరాదిభావంబులంగూడి - సహోదర = సోదర; ఆది = మొదలైన; భావంబులన్ = తలపులతో; కూడి = కూడి; చరియింతురు = వర్తింతురు; అద్దేవుని - ఆ = ఆ; దేవుని = దేవుని; మాయాపయోనిధినిమగ్నులుగాకుండనబ్జభవాదులకైనందీఱదు - మాయా = మాయ అను ; పయోనిధిన్ = సముద్రములో; నిమగ్నులున్ = మునిగినవారు; కాకుండన్ = కాకుండా; అబ్జభవ = బ్రహ్మదేవుడు {అబ్జభవుడు - అప్స్ (నీరు) నుండి భవ (పుట్టిన) పద్మము నందు పుట్టినవాడు. బ్రహ్మదేవుడప }; ఆదులున్ = మొదలైనవారి; కున్ = కి; ఐనన్ = అయినప్పటికిని; తీఱదు = వీలుకాదు; సర్వగుణగరిష్ఠులును - సర్వ = సర్వ; గుణ = గుణమములందును; గరిష్ఠులును = గొప్పవారును; సత్పురుషశ్రేష్ఠులునునగు - సత్పురుష = మంచివారిలో; శ్రేష్ఠులును = ఉత్తమమైనవారును; అగు = అయిన; పరమభాగవతులకుందక్కఁదక్కినవారలకుంజెప్పనేల - పరమ = అత్యుత్తమ; భాగవతుల = భాగవతులు; కున్ = కిని; తక్కన్ = తప్పించి; తక్కినవారలకుం = మిగిలినవారి గురించి; చెప్పన్ = చెప్పుట; ఏల = ఎందులకు; అదియునుంగాక - అదియునన్ = అంతే; కాక = కాకుండగ; యభిజన విద్యాధనబల గర్వమదాంధీభూత చేతస్కులైన - అభిజన = (పుట్టిన) వంశము; విద్యా = విద్యా; ధన = సంపద; బల = బలములచే; గర్వ = గర్వము వలన; మద = పొగరుతో; అంధీభూత = చీకటిచేయబడిన; చేతస్కులు = చేతనములుకలవారు; ఐన = అయిన; శిశుపాలాది - శిశుపాల

= శిశుపాలుడు {శిశుపాలుడు - కృష్ణుని మేనల్లుడు, చైద్యదేశపు యువరాజు }; ఆది = మొదలైన; భూపాలకులమ్మహాత్మునింబరతత్త్వంబని - భూపాలకులు = రాజులు {భూపాలకుడు - భూమిని పరిపాలించు వాడు, రాజు}; ఆ = ఆ; మహాత్మునిన్ = గొప్పవాని; పరతత్త్వము = పరమాత్మ; అని = అని; యెఱుంగక - ఎఱుంగక = తెలియక; నిందించు = నిందించే; దుర్భాషలుదలంచి - దుర్భాషలు = తిట్లు; తలంచి = తలచుకొని; మనస్తాపంబునొందుచుండుదునని - మనస్ = మనసునందు; తాపంబున్ = బాధను; ఒందుచున్ = పొందుచు; ఉండుదును = ఉంటాను; అని = అని; వెండియు = మరల;

3-88-మ.| అవితృప్తేక్షణధీసమాహితతపోవ్యాసంగులైనట్టి - అవితృప్త = తనివితీరని; ఈక్షణ = చూపులతోను; ధీ = బుద్ధిని; సమాహిత = కూగొట్టుకొన్న; తపస్ = తపస్సే; వ్యాసంగులు = ప్రవృత్తిగా కలవారు; ఐన = అయిన; అట్టి = అటువంటి; భాగవతశ్రేష్ఠులకాత్మమూర్తి - భాగవత = భాగవతులలో {భాగవతులు - భగవంతుని మార్గమున నడచువారు}; శ్రేష్ఠులు = ఉత్తములు; కున్ = కి; ఆత్మ = తన యొక్క; మూర్తిన్ = స్వరూపమును; నిఖిలైకజ్యోతిమైఁజూపి - నిఖిల = సమస్తమునకు; ఏక = ఒకటేయైన; జ్యోతి = జ్యోతి; మైన్ = స్వరూపమును; చూపి = చూపించి; శోకవిశోకంబులు - శోక = శోకములు; నిశోకంబులున్ = శోకములుకానివి (రెంటిని); నిర్దహించి = పూర్తిగా దహింపజేసి; కమలాకాంతుండు = కృష్ణుడు {కమలాకాంతుడు - కమల (లక్ష్మీదేవి) భర్త, విష్ణువు}; శాంతుడు = శాంతాకారుడు; మానవరూపంబగు - మానవ = మానవ; రూపంబు = రూపము; అగు = అయిన; దేహమున్ = శరీరమును; వదలి = వదలి; యంతర్ధానుండయ్యెంజుమీ - అంతర్ధానుండు = మాయమైనవాడు; అయ్యెన్ = అయిపోయెను; చుమీ = సుమా;

3-89-సీ.| మానవైకవికాసమానమై - మానవ = మానవత్వమునకు; ఏక = ముఖ్యమైన; వికాసము = ఆత్మవికాసము కలిగించునది; ఐ = అయ్యి; తనకును - తన = తన; కున్ = కుకూడ; విస్మయజనకమై - విస్మయ = ఆశ్చర్యమును; జనకము = కలిగించునది; ఐ = అయ్యి; వెలయునట్టి - వెలయు = వెలసినది; అట్టి = అటువంటి; యాత్మీయయోగమాయాశక్తిఁజేపట్టి - ఆత్మీయ = స్వంత; యోగ = యోగముయొక్క; మాయా = మాయయొక్క; శక్తిన్ = శక్తిని; చేపట్టి = స్వీకరించి; చూపుచునత్యంతసుభగుఁడగుచు - చూపుతున్ = చూపిస్తూ; అత్యంత = మిక్కిలి; సుభగుడు = అందగాడు; అగుచున్ = అవుతూ; భూషణంబులకును - భూషణంబులు = ఆభరణములు; కున్ = కే; భూషణంబై - భూషణంబు = ఆభరణము; ఐ = అయ్యి; వివేకములకెల్లనుబరకాష్ఠయగుచు - వివేకములు = జ్ఞానములు; కున్ = కి; ఎల్లన్ = అన్నిటికిని; పరాకాష్ట = అత్యధికుడు {పరాకాష్ట - అవధి, అవధి వంటివాడు, అత్యధికుడు}; అగుచున్ = అవుతూ; సకలకల్యాణసంస్థానమై - సకల = సమస్త; కల్యాణ = శుభములకును; సంస్థానము = నివాసము; ఐ = అయ్యి; సత్యమై - సత్యము = సత్యస్వరూపుడు; ఐ = అయ్యి; తేజరిల్లెడునట్టి - తేజరిల్లు = ప్రకాశింస్తుండే; అట్టి = అటువంటి; దివ్యమూర్తి - దివ్య = దివ్యమైన; మూర్తి = స్వరూపుడు;

3-89.1-తే.| తాన = తనే; తనమూర్తి - తన = తన; మూర్తిన్ = రూపమును; నిజశక్తిఁదగ - నిజ = స్వంత; శక్తి = శక్తివలన; తగన్ = చక్కగా; ధరించె - ధరించెన్ = ధరించెను; యమతనూభవు = ధర్మరాజు యొక్క {యమతనూభవుడు -

యమధర్మరాజు యొక్క పుత్రుడు. ధర్మరాజు}; రాజసూయాధ్వరంబునందునెవ్వని - రాజసూయ = రాజసూయము అను; అధ్వరంబు = యాగము; అందున్ = లో; ఎవ్వని = ఎవని; శుభమూర్తినర్థితోడ - శుభ = శుభకరమైన; మూర్తిన్ = రూపమును; అర్థి = కోరిక; తోడన్ = తో; నిండువేడుకఁజూచి - నిండు = పూర్తి; వేడుకన్ = సంతోషముతో; చూచి = చూసి; వర్ణించుచుండు - వర్ణించుచు = వర్ణిస్తూ; ఉండు = ఉంటారో;

3-90-క.| ప్రకటముగఁగమలభవసృష్టికిఁగారణమిమ్మహాత్ముఁడే - ప్రకటముగన్ = ప్రసిద్ధముగ, వెల్లడిగ; కమలభవ = బ్రహ్మదేవుని {కమలభవుడు - పద్మమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; సృష్టి = సృష్టి; కిన్ = కి; కారణము = కారణము; ఈ = ఈ; మహాత్ముఁడే = మహాత్ముఁడే; యనుచునునుత్సుకులై - అనుచున్ = అంటూ; ఉత్సుకులు = కుతూహలము కలవారు; ఐ = అయ్యి; తన్మూర్తినిదప్పకచూచిరిగాదె - తత్ = అతని; మూర్తిని = స్వరూపమును; తప్పక = వదలక; చూచిరి = చూసిరు; కాదె = కదా; తత్సభాజనులెల్లన్ - తత్ = ఆ; సభా = సభలోని; జనులు = జనులు; ఎల్లన్ = అందరును;

3-91-వ.| మఱియు = ఇంకా; శాంతోగ్రరూపధరుఁడైన - శాంత = శాంతమును; ఉగ్ర = ఉగ్రమును; రూప = తనరూపముగ; ధరుండు = ధరించినవాడు; ఐన = అయినట్టి; సర్వేశ్వరుండు = కృష్ణుడు {సర్వేశ్వరుడు - సర్వులకును ఈశ్వరుడు, విష్ణువు}; శాంతరూపుండుగావునఁబరకృతాపరాధనిపీడ్యమానసుండయ్యునునుకంపాయత్తచిత్తుండై - శాంత = శాంతమైన; రూపుండు = రూపముకలవాడు; కావున = అగుటవలన; పర = ఇతరులచే; కృత = చేయబడిన; అపరాధ = తప్పులచేత; నిపీడ్యమాన = మిక్కిలి పీడింపబడుచున్న; మానసుండు = మనసుకలవాడు; అయ్యున్ = అయినప్పటికిని; అనుకంప = దయతో; ఆయత్త = కూడుకున్న; చిత్తుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; వర్తించు = ప్రవర్తించు; పరాపరుండునుబ్రకృతికార్యంబైనమహతత్త్వరూపుండును - పరాపరుండునున్ = పరాత్పరుడు {పరాపరుడు - పర (ఇతరము) అన్నది అపరము (ఇతరములేని) వాడు , తానుతప్ప ఇతరములేనివాడు, పరాత్పరుడు}; ప్రకృతి = ప్రకృతికి; కార్యంబున్ = హేతువు; ఐన = అయిన; మహతత్త్వ = మహాతత్త్వముయొక్క; రూపుండును = స్వరూపమైనవాడును; జననవిరహితుండయ్యును - జనన = జన్మములు; విరహితుండు = లేనివాడు; అయ్యును = అయినప్పటికిని; దారువులువలననలంబుదోఁచు - దారువులు = వృక్షములు; వలనన్ = వలన; అనలంబున్ = నిప్పు; తోచు = కనిపించు; చందంబున - చందంబునన్ = విధముగ; జననంబునొందుచుండు - జననంబున్ = పుట్టుటను; ఒందుచున్ = పొందుతూ; ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; సరోజనాభుని = కృష్ణుని {సరోజనాభుడు - సరోజము (పద్మము) నాభిని కలవాడు, విష్ణువు}; హాసరాసలీలానురాగవిలోకనప్రతిలబ్దమానసలైన - హాస = చిరునవ్వులు; రాసలీల = రాసలీలలు {రాసలీలలు - గుండ్రముగా వృత్తాకారమున ఒకరిచేతులొకరు పట్టుకొని తిరుగుతూ చేయు విలక్షణ నృత్తము }; అనురాగ = ఆపేక్షగా; విలోకన = చూచుటలు; ప్రతిలబ్ద = ప్రతిఫలముగ లభించిన; మానసలు = మనసులుకలవారు; ఐన = అయిన; గోపకామినులుదన్మూర్తిదర్శనానుషక్తమనీషలంగలిగి - గోప = గోపికా; కామినులు = స్త్రీలు; తత్ = ఆ; మూర్తిన్ = స్వరూపమును; దర్శన = దర్శించుటయందు; అనుషక్త = అనురాగముకలిగుండే; మనీషలన్ = ప్రజ్ఞలు; కలిగి = కలిగుండి; వర్తించిరదియునుంగాక - వర్తించిరి = ప్రవర్తించిరి; అదియునున్ = అంతే; కాక = కాకుండ;

3-92-చ.| దివిజులకోర్కెఁదీర్ప - దివిజుల = దేవతల {దివిజులు - దివి (స్వర్గము) నకు సంబంధించినవారు, దేవతలు}; కోర్కెన్ = కోరికను; తీర్పన్ = తీర్చుటకై; వసుదేవుని = వసుదేవుని; యింట - ఇంటన్ = ఇంటిలో; జనించి = పుట్టి; కంసదానవుఁడు - కంస = కంసుడు అను; దానవుండు = రాక్షసుడు; వధించునన్భయమునంజని - వధించున్ = సంహరించును; అను = అనే; భయంబునన్ = భయముతో; చని = వెళ్ళి; నందునియింటనుంటకున్ - నందుని = నందుని; ఇంటన్ = ఇంటిలో; ఉంటకున్ = ఉండుటకును; యవనజరాసుతాదులకునాజినెదుర్పడలేక - యవన = కాలయవనుడు; జరాసుత = జరాసంధుడు {జరాసుతుడు - జర (ముసలితనము) అను రాక్షసి పుత్రుడు, జరాసంధుడు}; ఆదుల = మొదలైనవారల; కున్ = కిని; ఆజిన్ = యుద్ధమున; ఎదుర్పడన్ = ఎదురింప; లేక = లేక; సజ్జనస్తవమధురాపురిన్ - సజ్జన = మంచివారిచే; స్తవ = పొగడబడు; మధురా = మధుర అను; పురిన్ = పట్టణమును; విడిచి = విడిచిపెట్టి; దాగుటకున్ - దాగుట = దాగుకొనుట; కున్ = కు; మదిఁజింతనొందుదున్ - మదిన్ = మనసులో; చింతన్ = దుఃఖమును; ఒందుదున్ = పొందుదును;

3-93-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ;

3-94-సీ.| కడఁగి - కడగి = పూనుకొని; పెక్కిడుమలఁగుడుచుచుఁజిత్తముల్ - పెక్కు = పలువిధములైన; ఇడుములన్ = కష్టములను; కుడుచుచున్ = అనుభవించుచు; చిత్తముల్ = మనస్సులు; కలఁగఁగ - కలగగ = కలతచెందగా; బంధనాగారములను = కారాగారములో; వనరిన = శోకించిన; దేవకీవసుదేవులను - దేవకీ = దేవకీదేవి; వసుదేవులన్ = వసుదేవుడులను; డాయఁజనుదెంచి - డాయన్ = దగ్గరకు; చనుదెంచి = వచ్చి; భక్తివందనమొనర్చి - భక్తిన్ = భక్తితో; వందనమున్ = నమస్కారములు; ఒనర్చి = చేసి; తల్లిదండ్రులార - తల్లిదండ్రులారా = తల్లిదండ్రులారా; యేఁగలుగంగ - ఏన్ = నేను; కలుగంగ = ఉండగనే; మీరలు = మీరు; కంసుచేనలజడిఁగ్రాగుచుండఁగడగి - కంసు = కంసుని; చేన్ = చేత; అలజడిన్ = ఆపదలలో; క్రాగుచున్ = వేగుతూ; ఉండన్ = ఉండగా; కడగి = యత్నముచేసి; శత్రునిజంపఁగాలేక - శత్రునిన్ = శత్రువును; చంపగలేక = చంపలేక; చూచుచునున్న - చూచుచున్ = చూస్తూ; ఉన్న = ఉన్నట్టి; నాతప్పుఁబ్రసన్నులగుచుఁగావుఁడని - నా = నాయొక్క; తప్పున్ = తప్పుని; ప్రసన్నులు = ప్రసన్నమైన వారు; అగుచున్ = అయ్యి; కావుడు = క్షమింపుడు; అని = అని;

3-94.1-తే.| యానతిచ్చిన - ఆనతిచ్చిన = పలికిన; దేవదేవునద్భుతావహామధురవాక్యములఁదలఁచితలఁచి - దేవదేవున్ = కృష్ణుని {దేవదేవుడు - దేవుళ్ళకే దేవుడు, విష్ణువు}; అద్భుత = అద్భుతమును; ఆవహా = కలిగించునట్టి; మధుర = తీయని; వాక్యములన్ = పలుకులను; తలచితలచి = మరలమరల తలచుకొని; నాచిత్తమునఁబెద్దగలుగుచుందుఁబృథులపాతకభూమిభృద్భిదుర - నా = నాయొక్క; చిత్తమునన్ = మనసునందు; పెద్దన్ = మిక్కిలి; కలగుచున్ = బాధపడుతూ; ఉందున్ = ఉంటాను; పృథుల = దట్టమైన; పాతక = పాపములు అను; భూమిభృత్ = పర్వతములకు; భిదుర = వజ్రాయుధము వంటివాడా; విదుర = విదురుడా;

3-95-క.| **విమలమతిఁదలఁపనెవ్వని** - విమల = నిర్మలమైన; మతిన్ = మనస్సుతో; తలపన్ = ఆలోచించిన; ఎవ్వని = ఎవని; బొమముడి = కనుబొమలు బిగింపు; **మాత్రమున** - మాత్రమునన్ = మాత్రముచేతనే; **నిఖిలభూదేవీభారము** - నిఖిల = సమస్తమైన; భూదేవీ = భూదేవియొక్క; భారము = భారము; **వాయునట్టి** - వాయన్ = తొలగునో; అట్టి = అటువంటి; **హరిపదకమలమరందంబుగ్రోలు** - హరి = కృష్ణుని; పద = పాదములు అను; కమల = కమలముల; మరందమున్ = మకరందమును; గ్రోలు = తాగునట్టి; **ఘనుఁడెవ్వడో** - ఘనుడు = గొప్పవాడు; ఎవ్వడో = ఎవరో;

3-96-క.| **మందప్రజ్ఞుండనై** - మంద = మందగించిన; ప్రజ్ఞుండను = తెలివికలవాడను; ఐ = అయ్యి; గోవిందుని = కృష్ణుని {గోవిందుడు - గోవులకు ఒడయుడు, కృష్ణుడు}; మురదైత్యహరుని = కృష్ణుని {మురదైత్యహరుని - ముర అను రాక్షసుని సంహరించినవాడు, విష్ణువు}; **విష్ణునిఁబరమానందుని** - విష్ణుని = కృష్ణుని {విష్ణువు - సమస్త మందును ప్రకాశము వ్యాపించిన వాడు}; పరమానందుని = కృష్ణుని {పరమానందుడు - పరమానంద స్వరూపుడు, విష్ణువు}; నందతనూజుని = కృష్ణుని {నందతనూజుడు - నందుని పుత్రుడు, కృష్ణుడు}; **మందరధరుఁజిత్తమందు** - మందరధరున్ = కృష్ణుని {మందరధరుడు - మంధర పర్వతమును ఎత్తి ధరించినవాడు, కృష్ణుడు}; చిత్తమున్ = మనసు; అందు = లో; మఱతునె = మరుస్తానా ఏమిటి; **యెందున్** - ఎందున్ = ఎప్పుడైనా, ఎక్కడైనా;

3-97-చ.| **అదియునుంగాక** - అదియునన్ = అంతే; కాక = కాకుండ; మీరు = మీ; **నృపులందఱుఁజూడఁగ** - నృపులు = రాజులు {నృప - నరులను పాలించువాడు, రాజు}; అందఱున్ = అందరూ; చూడగన్ = చూస్తుండగా; ధర్మసూతి = ధర్మరాజు {ధర్మసూతి - యముని పుత్రుడు, ధర్మరాజు}; **పెంపొదవిన** - పెంపు = అతిశయము; ఒదవిన = చెందిన; **రాజసూయసవనోత్సవమందును** - రాజసూయ = రాజసూయము అను ; సవన = యాగము యొక్క; ఉత్సవము = ఉత్సవము; అందున్ = లో; **జన్మమాదిగాఁబదపడి** - జన్మము = పుట్టినది; ఆదిగాన్ = మొదలు పెట్టి; పదపడి = తదనంతరము; **యెగ్గొనర్చు** - ఎగ్గున్ = అవమానములు; ఒనర్చిన = చేసిన; **శిశుపాలుఁడు** - శిశుపాలుడు = శిశుపాలుడు {శిశుపాలుడు - చైద్యదేశపు యువరాజు, కృష్ణుని మేనల్లుడు}; **యోగిజనంబులిట్టిదట్టిదని** - యోగి = యోగులైన; జనంబులున్ = జనములు కూడ; ఇట్టిదట్టిది = ఇలాంటిఅలాంటిది; అని = అని; **యెఱుంగనోపని** - ఎఱుంగ = తెలిసుకొన; ఓపని = లేని; **కడిందిపదంబునునొందెనే** - కడింది = దుర్లభమైన; పదంబున్ = పదమును; ఒందెనే = పొందెను; కదా = కదా;

3-98-చ.| **కురునృపపాండునందనులకుంఠితకేళిఁజమూసమేతులై** - కురు = కౌరవ; నృప = రాజులు; పాండునందనులు = పాండవులు {పాండునందనులు - పాండురాజు పుత్రులు, పాండవులు}; అకుంఠిత = మొక్కవోని; కేళిన్ = యుద్ధకేళిలో; చమూ = సేనలతో; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; **యరిగిరణోర్విసెవ్వని** - అరిగిన్ = వెళ్ళి; రణ = యుద్ధ; ఉర్విన్ = భూములలో; ఎవ్వని = ఎవని; **ముఖాంబురుహామృతమాత్మలోచనోత్కరములఁగ్రోలి** - ముఖ = ముఖము అను; అంబురుహ = పద్మము అను {అంబురుహము - అంబు (నీటిలో) పుట్టినది, పద్మము}; అమృతమున్ = అమృతమును; ఆత్మ = తమ; లోచన = చూపుల; ఉత్కరములన్ = గుంపులతో; గ్రోలి = తాగి; **పార్థవిశిఖప్రకరక్షతపూతగాత్రులై** - పార్థ =

అర్జునుని; విశిఖ = బాణముల; ప్రకర = పరంపరలచే; క్షత = గాయపడి; పూత = పవిత్రమైన; గాత్రులు = శరీరములుకలవారు; ఐ = అయ్యి; గురుతర = బహుగొప్పదైన {గురు - గురుతర - గురుతమ}; మోక్షధామమునకుంజని - మోక్ష = మోక్షము అను ; ధామమున్ = పదమున; కున్ = కు; చని = వెళ్ళి; సౌఖ్యమునొందిరో - సౌఖ్యమున్ = సౌఖ్యమును; ఒందిరో = పొందారో; తుదిన్ = చివరకు;

3-99-సీ.| అట్టి = అటువంటి; సరోజాక్షుఁడాద్యంతశూన్యుండు - సరోజాక్షుడు = కృష్ణుడు {సరోజాక్షుడు - సరోజము (పద్మము) వంటి కన్నులున్నవాడు}; ఆద్యంతశూన్యుడు = కృష్ణుడు {ఆద్యంతశూన్యుడు - ఆది (పుట్టుక) అంతము (మరణము) లేనివాడు, విష్ణువు}; సుభగుండు = కృష్ణుడు {సుభగుండు - సౌభాగ్యము కలవాడు}; త్రైలోక్యసుందరుండుగమనీయ - త్రైలోక్యసుందరుండు = కృష్ణుడు {త్రైలోక్యసుందరుండు - మూడు లోకములకునూ సందరమైనవాడు}; కమనీయ = మనోహరమైన; సాగరకన్యకాకుచకుంకుమాంకితవిపులబాహాంతరుండు - సాగర = సముద్రుని {సాగరకన్యకాకుచకుంకుమాంకితవిపులబాహాంతరుండు - సాగర (సముద్రము)నకు కన్యకా (పుత్రిక) కుచములకు రాసుకొన్న కుంకుమ అంకిత (అంటిన) విపుల (విస్తారమైన) బాహాంతరము (వక్షము) కలవాడు, విష్ణువు}; కన్యకా = పుత్రిక యొక్క; కుచ = కుచముల; కుంకుమ = కుంకుమ; అంకిత = అంటిన; విపుల = విశాలమైన; బాహాంతరుండు = వక్షస్థలముకలవాడు; సకలదిక్పాల భాస్వత్కిరీట న్యస్త పద్మరాగారుణ పాదపీఠుఁ డజుఁ డనంతుఁడు - సకల = సమస్తమైన {సకలదిక్పాలభాస్వత్కిరీటన్యస్తపద్మరాగారుణపాదపీఠుఁడు - సమస్త దిక్పాలుల కిరీటములు హత్తించిన పద్మరాగముల వంటి అరికాళ్ళు కలవాడు, విష్ణువు}; దిక్ = దిక్కులను; పాల = పాలించువారి; భాస్వత్ = ప్రకాశిస్తున్న ; కిరీట = కిరీటములందు; న్యస్త = పొదిగిన; పద్మరాగ = పద్మరాగమణులచే; అరుణ = ఎర్రబడిన; పాద = పాదములను ఉంచుకొను; పీఠుడు = పీఠముకలవాడు; అజుడు = కృష్ణుడు {అజుడు - జన్మములేనివాడు, విష్ణువు}; అనంతుడు = కృష్ణుడు {అనంతుడు - అంతమన్నదిలేనివాడు, విష్ణువు}; సమానాధికవిరహితుండిద్ధమూర్తి - సమానాధికవిరహితుండు = కృష్ణుడు {సమానాధికవిరహితుండు - సమానమైన లేదా అధికమైన వారు ఎవ్వరూ లేనివాడు, విష్ణువు}; ఇద్ధమూర్తి = కృష్ణుడు {ఇద్ధమూర్తి - పరిశుద్ధస్వరూపుడు}; త్రయాధీశ్వరుండునైన - త్రయాధీశ్వరుడు = కృష్ణుడు {త్రయాధీశ్వరుడు - త్రయ (వేదత్రయము)లకు అధిపతి, విష్ణువు}; ఐన = అయిన;

3-99.1-తే.| హరి = కృష్ణుడు {హరి - సకల పాపములను హరించు వాడు, విష్ణువు}; యుగ్రసేనుని నఖిలరాజ్యరుచిర సింహాసనమున గూర్చుండఁ బెట్టి - ఉగ్రసేనుని = ఉగ్రసేనుని {ఉగ్రసేనుడు - కృష్ణుని తాత, కంసుని తండ్రి }; అఖిల = సమస్తమైన; రాజ్య = రాజ్యమునకు; రుచిర = ప్రకాశవంతమైన; సింహాసనమునన్ = సింహాసనమునందు; కూర్చుండబెట్టి = కూర్చోపెట్టి; భృత్యుభావంబునొంది - భృత్యు = భటుడు; భావంబునన్ = అను భావమును; ఒంది = తీసుకొని; సంప్రీతినతని - సంప్రీతిన్ = మంచి ఇష్టముగ; అతని = అతను; పనుపుసేయుట కెపుడు నామనము గుందు - పనుపు = నియమించిన పనులను , ఆజ్ఞలను; చేయుటకున్ = చేయుటకు; ఎపుడున్ = ఎప్పుడైనను; నా = నాయొక్క; మనమునన్ = మనసులో; కుందు = బాధతో కుంగుదును;

3-100-వ.। అని = అని; వెండియునిట్లనియె - వెండియు = మరల; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెన్; అనఘా = పుణ్యాత్ముడా; పరాత్పరుండును = పరాత్పరుడును {పరాత్పరుడు - పరముకన్న పరమైన వాడు , అన్నిటికిని పైవాడు , విష్ణువు}; యోగీశ్వరుండుననగు - యోగీశ్వరేశ్వరుండును = యోగీశ్వరులకును ఈశ్వరుడును {యోగీశ్వరేశ్వరుడు - యోగీశ్వరులకును ఈశ్వరుడు , విష్ణువు}; అగు = అయిన; కృష్ణుండు = కృష్ణుడు; భగవద్భక్తుండునుబరమభాగవతోత్తముండునునైన - భగవత్ = భగవంతుని; భక్తుండును = భక్తుడును; పరమ = ఉత్కృష్టమైన; భాగవత = భాగవతులలో; ఉత్తముండును = ఉత్తమమైనవాడును; ఐన = అయిన; యుగ్రసేనునిసేవించుట - ఉగ్రసేనుని = ఉగ్రసేనుని; సేవించుట = సేవచేయుట; యాశ్చర్యంబుగాదు - ఆశ్చర్యంబు = ఆశ్చర్యము; కాదు = కాదు; తన్ను - తన్నున్ = తనను; హరియింపందలంచి - హరియింపన్ = సంహరింపుదునని; తలంచి = అనుకొని; కుచంబుల - కుచంబులన్ = స్తనంబులకు; విషంబు - విషంబున్ = విషమును; ధరియించి = రాసుకొని; స్తన్యపానంబుసేయించిన - స్తన్య = పాలు; పానంబున్ = తాగునట్లు; చేయించిన = చేసినట్టి; దుష్టచేతనయైన - దుష్ట = చెడ్డ; చేతన = పనులుచేయునది; ఐన = అయిన; పూతనకుంజన్నిచ్చిపెంచిన - పూతనకున్ = పూతనకు; చన్నిచ్చి = పాలిచ్చి; పెంచిన = పెంచినట్టి; యశోదాదేవికినైననందరాని - యశోదాదేవి = యశోదాదేవి; కిన్ = కిని; ఐనన్ = అయిన; అందరాని = అందనట్టి; నిజపదంబుఁగారుణ్యచిత్తుండై - నిజ = తన; పదంబున్ = మోక్షపదమును; కారుణ్య = దయామయమైన; చిత్తుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; యొసెంగెననిన - ఒసంగెన్ = ఇచ్చెను; అనినన్ = అనగా; నిజపాదధ్యానపరాయణులగువారలననుసరించి - నిజ = తన; పాద = పాదములందు; ధ్యాన = ధ్యానములో; పరాయణులు = మునిగినవారు; అగు = అయిన; వారలన్ = వారిని; అనుసరించి = అనుసరించి; సేవించుటసెప్పనేల - సేవించుట = సేవించుటగురించి; చెప్పన్ = చెప్పుట; ఏల = ఎందులకు; యనిననుద్ధవునికి - అనినన్ = అన్నట్టి; ఉద్ధవున్ = ఉద్ధవుని; కిన్ = కి; విదురుండిట్లనియె - విదురుండు = విదురుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; భక్తవత్సలుండునుగారుణ్యనిధియునై - భక్త = భక్తులకు; వత్సలుండును = ఆపేక్షకలవాడును; కారుణ్య = కారుణ్యమునకు; నిధియున్ = నిధివంటివాడును; ఐ = అయ్యి; భాగవతజనులననుగ్రహించు - భాగవత = భాగవతులు యైన; జనులన్ = జనులను; అనుగ్రహించు = అనుగ్రహించే; పుండరీకాక్షుండు = కృష్ణుడు {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మములు) వంటి కన్నులు ఉన్నవాడు }; నిజదాసలోకంబునకొసంగు - నిజ = తన; దాస = దాసుల, భక్తుల; లోకంబున్ = అందరి; కిన్ = కి; ఒసంగు = ప్రసాదించునట్టి; పరమపదంబునుగ్రకరులైన - పరమపదంబున్ = ముక్తిని; ఉగ్ర = భయంకరములైన; కరులు = పనులుచేయువారు; ఐన = అయిన; రాక్షసులకెట్లొసంగె - రాక్షసుల = రాక్షసుల; కిన్ = కి; ఎట్లు = ఏవిధముగ; ఒసంగె = ఇచ్చెను; అత్తెఱంగెఱింపుమనిన - ఆ = ఆ; తెఱంగున్ = విధమును; ఎఱింగింపుము = తెలుపుము; అనిన = అన్నట్టి; విదురునకునుద్ధవుండిట్లనియె - విదురున్ = విదురుని; కున్ = కి; ఉద్ధవుండు = ఉద్ధవుడు; ఇట్లు = ఈవిదముగ; అనియెన్ = పలికెను;

3-101-మ.| దనుజానీకమనేకవారములు - దనుజ = రాక్షసుల; అనీకము = సేనలు; అనేక = పెక్కు; వారములు = మారులు; దోర్దర్పంబుసంధిల్లఁగా - దోర్దర్పంబున్ = భుజగర్వము; సంధిల్లగా = ప్రాప్తించగా; వినుతాసూను = గరుత్మంతుని {వినుతాసూనుడు - వినుత యొక్క పుత్రుడు , గరుత్మంతుడు}; భుజారోహుఁడగునవ్విష్ణున్ - భుజ =

భుజములను; ఆరోహుడు = ఎక్కువాడు; అగు = అయిన; ఆ = ఆ; విష్ణునిన్ = విష్ణువును; **సునాభాస్త్రుఁదారనిలో** - సునాభాస్తున్ = విష్ణుని {సునాభాస్తుడు - సునాభము(అను చక్రము) ఆయుధము గాగలవాడు, విష్ణువు}; తారు = తాము; అని = యుద్ధము; లోన్ = లో; మార్కొని = ఎదుర్కొని; **పోకుపోకు** - పోకు = వెళ్ళిపోకు; పోకు = వెళ్ళిపోకు; హరి = హరీ; దైత్యారాతి = రాక్షసులకు శత్రువా; **యంచుందదాననముంజూచుచుఁగూలి** - అంచుం = అనుచు; తత్ = ఆ; ఆననమున్ = ముఖమును; చూచుచున్ = చూస్తూ; కూలి = చనిపోయి; **మోక్షపదమున్ప్రాపింతురత్యున్నతిన్** - మోక్ష = మోక్ష; పదమున్ = స్థితిని; ప్రాపింతురు = పొందుదురు; అతి = మిక్కిలి; ఉన్నతిన్ = ఉన్నతస్థితిని;

3-102-క.| **ధీరజనోత్తమ** - ధీర = ధీరులైన; జన = జనులలో; ఉత్తమ = ఉత్తముడా; **నవసితసారసలోచనుఁడు గృష్ణుజననంబును దచ్చారిత్రంమునెఱిఁగింతునుదారత** - నవ = కొత్త; సిత = తెల్లని; సారస = కమలముల వంటి; లోచనుడు = కన్నులు ఉన్నవాడు; కృష్ణు = కృష్ణుని; జననంబున్ = పుట్టుకను; తత్ = అతని; చారిత్రమున్ = వర్తనలును; ఎఱింగింతున్ = తెలియజేయుదును; ఉదారతన్ = వివరముగ; **నీవిపుడు** - నీవు = నీవు; ఇపుడు = ఇప్పుడు; వినుము = వినుము; **తద్విధమెల్లన్** - తత్ = ఆ; విధము = వివరము; ఎల్లన్ = అంతా;

3-103-చ.| **ధరణీభరంబు** - ధరణీ = భూమి యొక్క ; భరమున్ = భారమును; **వాపుటకుఁదామరసాసనుప్రార్థనన్** - వాపుటకున్ = తగ్గించుటకు; తామరసాసను = బ్రహ్మదేవుని {తామరసాసనుడు - పద్మమున ఆసీనుడై ఉండువాడు}; ప్రార్థనన్ = వేడికోలు వలన; **రమావరుఁడల** - రమావరుడు = కృష్ణుడు {రమావరుడు - రమ (లక్ష్మీ దేవి) భర్త, విష్ణువు}; అలన్ = అక్కడ; **కంసబంధననివాసమునన్** - కంస = కంసునిచే; బంధననివాసమునన్ = చెరసాల యందున్న; **వసుదేవదేవకీవరులకునుద్భవింప** - వసుదేవ = వసుదేవుడు; దేవకీ = దేవకీదేవి అను; వరుల్ = శ్రేష్ఠుల; కున్ = కు; ఉద్భవింప = పుట్టగా; **బలవంతుఁడుగంసుఁడు** - బలవంతుడు = బలవంతుడైన; కంసుడు = కంసుడు; **హింససేయునన్వెరపుననర్థరాత్రి** - హింససేయునన్ = సంహరించునని; వెఱపునన్ = భయమోతో; అర్థరాత్రి = అర్థరాత్రి; **సుతునుంగొని** - సుతునుం = పుత్రుని; కొని = తీసుకొని; **యవ్వసుదేవుఁడిమ్ములన్** - ఆ = ఆ; వసుదేవుడు = వసుదేవుడు; ఇమ్ములన్ = ఉపాయముగ;

3-104-క.| నందుని = నందుని; **మందకుఁజని** - మంద = పల్లె {మంద - యాదవులు మొదలైన జాతులవారి జనవాసము, ఊరుకంటె చిన్నది, పల్లె}; కున్ = కి; చని = వెళ్ళి; **తత్సుందరితల్పమునఁబరులుసూడకయుండన్** - తత్ = అతని; సుందరి = భార్య; తల్పమునన్ = మంచముపైన; పరులు = ఇతరులకి; చూడక = కనిపించక; ఉండన్ = ఉండేలా; **నందనునినునిచి** - నందనుని = పుత్రుని; ఉనిచి = ఉంచి; **యానకదుందుభి** - ఆనకదుందుభి = వసుదేవుడు {ఆనకదుందుభి - పుట్టినప్పుడు దుందుభులు మ్రోగినవాడు, వసుదేవుడు}; **మరలంగనేగెఁదొల్లిటిపురికిన్** - మరలంగ = మరలి, వెనుకకు; ఏగెన్ = వెళ్ళెను; తొల్లిటి = ముందటి, వచ్చిన; పురికిన్ = పురమునకు, చోటికి;

3-105-క.| హరి = కృష్ణుడు {హరి - సంచిత పాపములను హరించువాడు, విష్ణువు}; **యేకాదశసంవత్సరములు** - ఏకాదశ = పదకొండు(11); సంవత్సరములు = ఏళ్ళు; **నందవ్రజమునఁదను** - నంద = నందుని; వ్రజమునన్ = పల్లెలో; తను =

తాను; హరియని - హరి = విష్ణువు {హరి - సమస్త దుఃఖములను హరించువాడు, విష్ణువు}; అని = అని; యెవ్వరునెఱుఁగకుండనా - ఎవ్వరున్ = ఎవరికిని; ఎఱుగక = తెలియకుండగ; ఉండన్ = ఉండేలా; ఆ = ఆ; హలదరుతోఁగ్రీడించుచుండె - హలధరు = బలరాముడు {హలధరుడు - నాగలి ధరించు వాడు, బలరాముడు}; తోన్ = తో; క్రీడించుచున్ = ఆడుకొంటూ; ఉండెన్ = ఉన్నాడు; దద్దయుఁబ్రీతిన్ - దద్దయున్ = మిక్కిలి; ప్రీతిన్ = ప్రేమతో;

3-106-క.| గోపాలవరులకైననునాపోవఁగదన - గోపాల = యాదవులలో {గోపాలురు - గోవులను పాలించువారు, యాదవులు}; వరులు = శ్రేష్టులు; కున్ = కి; ఐనన్ = అయినప్పటికిని; ఆపోవంగ = పూర్తిగా; తన = తనయొక్క; సమంచితాకారమొగిం - సమంచిత = చక్కటి; ఆకారమున్ = ఆకారమును; ఒగిన్ = సరిగ్గా; జూపని - చూపని = చూపించని; శ్రీపతి = కృష్ణుడు {శ్రీపతి - శ్రీ (లక్ష్మీదేవి) భర్త, విష్ణువు}; వేడుక - వేడుకన్ = వేడుకగా; గోపాలురఁగూడి - గోపాలురన్ = యాదవులతో {గోపాలురు - గోవులను పాలించువారు, యాదవులు}; కూడి = కలిసి; కాచె - కాచెన్ = కాచెను {కాచుట - పశువులను మేపుటకు తీసుకెళ్ళి అక్కడ వాటికి ఏ ప్రమాదములు రాకుండ అవి తప్పిపోకుండ చూచుట}; గోవత్సములన్ = ఆవులను దూడలను;

3-107-వ.| అయ్యవసరంబునంగృష్ణుండు - ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో; కృష్ణుండు = కృష్ణుడు; లీలావినోదంబులు - లీలా = లీలలు; వినోదంబులున్ = వినోదములు; తోడిగోపాలబాలురకుంజూపందలంచి - తోడి = తోటి; గోపాల = గోపాల; బాలుర = పిల్లల; కున్ = కు; చూపన్ = చూపించవలెనని; తలంచి = అనుకొని;

3-108-చ.| వరయమునానదీసలిలవర్ధితసౌరభయుక్తపుష్పమేదురమకరందపానపరితుష్ట - వర = శ్రేష్టమైన; యమునా = యమున అను; నదీ = నది యొక్క; సలిల = నీటితో; వర్ధిత = పెంచబడిన; సౌరభ = పరమళముతో; యుక్త = కూడిన; పుష్ప = పూవులలోని; మేదుర = చిక్కని; మకరంద = తేనె; పాన = తాగుటచే; పరి = చక్కగా; పరితుష్ట = సంతృప్తి చెందిన; మధువ్రతయూథ - మధువ్రత = తేనెటీగల; యూథ = సమూహములు కల; మాధవీకురవకకుందచందననికుంజములందు - మాధవీ = మాధవీ లత; కురవక = ఎఱ్ఱగోరింట; కుంద = మల్లెచెట్లు; చందన = మంచిగంధపుచెట్లు; నికుంజముల = పొదల; అందున్ = లో; మయూర = నెమళ్ళు; శారికా - శారిక = గోరువంకలు; పరభృత = కోకిలలు; రాజకీర = రామచిలుకలు; మృదుభాషలభంగిఁజెలంగి - మృదు = మెత్తని; భాషల = పలుకుల; భంగిన్ = వలె; చెలంగి = చెలరేగి; పల్కుచున్ = పలుకుతూ;

3-109-ఉ.| శ్రీరమణీమనోవిభుఁడు - శ్రీరమణీమనోవిభుడు = కృష్ణుడు {శ్రీరమణీమనోవిభుడు - శ్రీరమణీ (లక్ష్మీదేవి) మనసునకు విభుడు, విష్ణువు}; సింహకిశోరముఁబోలి - సింహ = సింహపు; కిశోరమున్ = పిల్ల; పోలి = వలె; లీలఁగౌమారదశన్ - లీలన్ = లీలగా; కౌమార = కౌమార {కౌమార - బాల్యము తరువాత యౌవనమునకు ముందు దశ}; దశన్ = దశలో {దశ - అవస్థ, చతురావస్థలు, బాల్యము, కౌమారము, యౌవనము, వార్ధక్యము, ఇంకోవిధముగ అష్టదశలు పిండ, శైశవ, బాల్య, కౌమార, యౌవన, ప్రౌఢ, వార్ధక్య, మరణ దశలు}; రమావిమలమందిరముంబురుడించుగోతతిన్ - రమా = లక్ష్మీదేవి; విమల = నిర్మల; మందిరమున్ = నివాసమునకు; పురుడించు = సాటియైన; గో = ఆవుల; తతిన్ = సమూహమును; వారక = విడువక; మేపుచుండెఁదన - మేపుచున్ = మేపుతూ; ఉండెన్ = ఉండెను; తన = తన యొక్క;

**వంశరవస్ఫుటమాధురీసుధాసారముచేత** - వంశ = వేణూ; రవ = నాదము; స్ఫుట = వర్షించిన; మాధురీ = తియ్యని; సుధాసారము = అమృతము; చేతన్ = చే; **గోపజనసంఘములన్** - గోపజన = గోపాలుర; సంఘములన్ = సమూహములకు; **ముదమందఁజేయుచున్** - ముదము = సంతోషము; అందజేయుచున్ = అందిస్తూ;

3-110-వ.| మఱియును = ఇంకనూ;

3-111-మ.| **చిరకేళీరతి** - చిర = మిక్కిలి; కేళీ = ఆడుకొనే; రతిన్ = ఆసక్తితో; బాలకుల్ = పిల్లలు; తృణములన్ = గడ్డిపోచలను; **సింహాదిరూపంబులంగరమొప్పన్** - సింహ = సింహము; ఆది = మొదలైన; రూపములన్ = రూపములతో; కరము = చాలా; ఒప్పన్ = చక్కగా; విరచించి = తయారుచేసి; **వాని** - వానిన్ = వాటిని; మరలన్ = మళ్ళా; ఖండించు = ముక్కలుచేయు; చందంబునన్ = విధముగ; **కరుణాతీతులఁ గామరూపులగు నక్కంస ప్రయుక్త క్షపాచరులం గృష్ణుఁడు** - కరుణా = దయ; అతీతులన్ = లేనివారిని; కామరూపులన్ = కోరినరూపు ధరించగలవారిని; ఆ = ఆ; కంస = కంసునిచే; ప్రయుక్త = ప్రయోగింపబడిన; క్షపాచరులన్ = రాక్షసులను {క్షపాచరులు - రాత్రి తిరుగువారు, రాక్షసులు}; కృష్ణుడు = కృష్ణుడు; **సంగరస్థలములంజక్కాడె** - సంగర = యుద్ధ; స్థలములన్ = భూములలో; చక్కాడెన్ = చెండాడెను, సంహరించెను; **లీలాగతిన్** - లీలా = లీల; గతిన్ = వలె;

3-112-చ.| **వరయమునానదీజలనివాసమహోరగవిస్తృతాస్యవిస్ఫురితవిషానలప్రభల** - వర = శ్రేష్ఠమైన; యమునా = యమున అను; నదీ = నది యొక్క; జలములన్ = నీటిలో; నివాస = నివసించుచున్న; మహా = గొప్ప; ఉరగ = సర్పము యొక్క; విస్తృత = పెద్ద; అస్య = నోళ్ళ నుండి; విస్ఫురిత = వెలిగ్రక్కుచున్న; విష = విషపు; అనల = అగ్ని; ప్రభలన్ = కీలలు; **సోకునఁగ్రాగిన** - సోకునన్ = తగులుటచేత; క్రాగిన = తపించిన, కాలిపోయిన; **గోపగోధనోత్కరములనెల్లఁగాచి** - గోప = గోపాలకులను; గో = గోవులు అను; ధనములన్ = సంపదలను; ఎల్లన్ = అన్నిటిని; కాచి = కాపాడి; **భుజగప్రవరున్** - భుజగ = సర్పములలో; ప్రవరున్ = శ్రేష్టును; **వెడలంగఁదోలి** - వెడలంగన్ = వెళ్ళునట్లు; తోలి = తోలి; **తత్సరిదమలాంబుపానమున** - తత్ = ఆ; సరిత్ = మడుగులోని; అమ = నిర్మలమైన; అంబు = నీరు; పానమునన్ = తాగుటవలన; **సంతసమందగఁజేసె** - సంతసము = సంతోషము; అందన్ = కలుగునట్లు; చేసెన్ = చేసెను; **గోతతిన్** - గో = గోవుల; తతిన్ = మందలను;

3-113-మ.| **దివిజాధీశుగుఱించి** - దివిజాధీశున్ = ఇంద్రుని {దివిజాధీశుడు - దివిజుల (దేవతల)కు అధీశుడు (ప్రభువు), ఇంద్రుడు}; గుఱించి = ఉద్దేశించి; **వానకొఱకై** - వాన = వాన; కొఱకై = కోసము; **దీపింప** - దీపింపన్ = అతిశయించునట్లు; **నందాది** - నంద = నందుడు; ఆది = మొదలైన; **వల్లవులేటేట ననూనసంపదల నుల్లాసంబునం జేయు నుత్సవముంగృష్ణుఁడు** - వల్లవులు = గోపాలురు; ఏటేటన్ = ప్రతిసంవత్సరము; అనూన = వెలితిలేని; సంపదలన్ = సంపదలకై; ఉల్లాసంబునన్ = ఉల్లాసముతో; చేయున్ = చేసెడి; ఉత్సవమున్ = పండుగను; కృష్ణుడు = కృష్ణుడు; మాన్పి = మాన్పించి; **గోపగణముల్** - గోప = గోపాలుర; గణముల్ = సమూహములు; **సంప్రీతినొందన్** - సంప్రీతిన్ = సంతోషమును; ఒందగన్ = పొందగన్; **శచీధవుగర్వంబడఁపంగనవ్యయముగాఁదాఁజేసె** - శచీధవు = ఇంద్రుని {శచీధవుడు

- శచీదేవి భర్త, ఇంద్రుడు}; గర్వం = గర్వము; అడపంగన్ = అణచుటకు; అవ్యయముగన్ = శుభకరముగ; తాన్ = తాను; చేసెన్ = చేసెను; గోయాగమున్ = గోయాగమును;

3-114-చ.| హరిహయుఁడంత - హరిహయుడు = ఇంద్రుడు; అంతన్ = అంతట; రోషవివశావిలమానసుండై - రోష = రోషముచే; వివశ = కలతపొందిన {వివశము - వశము తప్పిన బుద్ధి కలవాడు, కలతచెందినవాడు}; మానసుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; సరోరుహోదరుమహిమంబెఱుంగక - సరోరుహోదరు = కృష్ణుని {సరోరుహోదరుడు - సరోరుహము (పద్మము) ఉదరమున కలవాడు }; మహిమంబు = మహిమను; ఎఱుంగక = తెలియక; మదంబడరంగ - మదంబున్ = గర్వము; అడరంగ = విజృంభింపగ; వలాహకాది - వలాహక = వలాహకము {వలాహకము - ప్రళయ భయంకరమైన మేఘము }; ఆది = మొదలైన; భీకరఘనపంక్తిఁబంపిననఖండశిలామయభూరివర్షముల్ - భీకర = భయంకరమైన; ఘన = మేఘముల; పంక్తిన్ = సమూహమును; పంపినన్ = పంపగా; అఖండ = ఎడతెరపిలేని; శిలా = రాళ్ళతో; మయ = కూడిన; భూరి = మిక్కిలి విస్తారమైన; వర్షముల్ = వర్షములు; కురిసెననూనగర్జనల - కురిసెన్ = కురిసినవి; అనూన = పెద్దపెద్ద; గర్జనలన్ = గర్జనలతో; గోకులమాకులమౌచుఁగుందఁగన్ - గో = గోపాలుర; కులము = గుంపు అంతా; ఆకులము = చీకాకుచెందినది; ఔచున్ = అవుతూ; కుందగన్ = కుంగిపోగా, దుఃఖింపగా;

3-115-ఉ.| ఆతఱి - ఆ = ఆ; తఱి = సమయమున; మందగొందలమునందఁగ - మంద = గొల్లపల్లె; గొందలమున్ = చీకాకును; అందగన్ = పొందగా; వల్లవులెల్లఁగృష్ణ - వల్లవులు = గోపాలురు; ఎల్లనే = అందరును; కృష్ణ = కృష్ణా; యీ - ఈ = ఈ; చేతనులెల్లనిట్టి - చేతనులు = జీవులు; ఎల్లన్ = అందరూ; ఇట్టి = ఇటువంటి; జడిఁజిందఱవందఱలై - జడిన్ = వర్షపుజడికి; చిందరవందలు = చెల్లాచెదురు; ఐ = అయ్యి; కలంగుచున్ = కలతపడుతూ; కాతరులైరి - కాతరులు = భయభ్రాంతులు; ఐరి = అయ్యిరి; నీవుగృపఁగావుము - నీవు = నీవు; కృపన్ = దయతో; కావుము = కాపాడుము; కావుమనాథనాథ - కావుము = కాపాడు; అనాథనాథ = దిక్కులేనివారికి దిక్కైనవాడా; నిర్ధూతకళంక - నిర్ధూత = కడిగేసిన; కళంక = పాపములుకలవాడ; భక్తపరితోషణభూషణ - భక్త = భక్తులను; పరితోషణ = సంతోషపెట్టుట అను; భూషణ = అలంకారములు కలవాడ; పాపశోషణ - పాప = పాపములను; శోషణ = నశింపజేయువాడ;

3-116-మ.| అని = అని; యిబ్భంగి - ఇబ్భంగి = విధముగ; విపన్నులై - విపన్నులు = మిక్కిలి ఆపన్నులు ; ఐ = అయ్యి; పలుకఁగుయ్యాలించి - పలుకన్ = అనగా; కుయ్యి = మొర; ఆలించి = విని; కృష్ణుండు = కృష్ణుడు {కృష్ణుడు - కృష్ణ(నల్లని)రంగు కలవాడు}; సజ్జనవర్ధిష్ణుఁడు - సత్ = మంచి; జన = జనముల; వర్ధిష్ణుడు = వృద్ధిని కలిగించువాడు; గోపగోనివహరక్షాదక్షుడై - గోప = గోపాలుర; గో = ఆవుల; నివహా = సమూహమును; రక్షా = రక్షించుట యందు; దక్షుడు = సమర్థుడు; ఐ = అయ్యి; దేవతాజనులగ్గింపఁ గరాంబుజాతమున సచ్ఛత్రంబుగాఁ దాల్చె - దేవతాజనులు = దేవతలు; అగ్గింపన్ = స్తుతింపగా; కర = చేయి అను; అంబుజాతమున = పద్మమున {అంబుజాతము - నీట పుట్టినది, పద్మము}; సత్ = మంచి; ఛత్రముగా = గొడుగువలె; తాల్చెన్ = ధరించెను; ఘోరనగోవర్ధనశైలముందటచరద్రమ్యామరీజాలమున్ -

బోరనన్ = ధారాళముగ; గోవర్ధన = గోవర్ధనము అను; శైలమున్ = పర్వతమును; అట = అచట; చరత్ = తిరుగుతున్న; రమ్య = అందమైన; అమరీ = దేవతాస్త్రీల; జాలమున్ = సమూహముకలదానిని;

3-117-వ.| **వెండియు** - వెండియున్ = ఇంకనూ;

3-118-సీ.| **శరదాగమారంభసంపూర్ణపూర్ణిమాచంద్రసాంద్రతపోజ్జ్వలితమగుచు** - శరత్ = శరదృతువు; ఆగమన = వచ్చునట్టి; ప్రారంభ = మొదటి; సంపూర్ణ = నిండు; పూర్ణిమా = పున్నమి; చంద్ర = చంద్రుని; సాంద్ర = చిక్కని; ఆతప = వెన్నెల చేత; ఉజ్జ్వలితము = వెలిగించబడినది; అగుచున్ = అవుతూ; వెలయు = ప్రకాశించుచున్న; **బృందాటవీవీథియందొకనాడు** - బృంద = బృంద అను; అటవీ = వనము యొక్క; వీథి = మార్గము; అందు = లోన; ఒక = ఒక; నాడు = రోజు; **రాసకేళీమహోల్లాసుఁడగుచు** - రాసకేళీ = రాసక్రీడ యందు ; మహా = మిక్కిలి; ఉల్లాసుడు = ఉత్సాహముకలవాడు; అగుచున్ = అవుతూ; **రుచిరసౌభాగ్యతారుణ్యమనోరమస్ఫూర్తిఁజెన్నొందినమూర్తిదనర** - రుచిర = ప్రకాశిస్తున్న; సౌభాగ్య = శుభకరమైన; తారుణ్య = యౌవనముతొణకిసలాడు; మనస్ = మనసును; రమా = రమింపజేయు; స్ఫూర్తిన్ = స్ఫూర్తితో; చెన్నొందిన = అందముచిందిన; మూర్తిన్ = స్వరూపము; తనరన్ = గోచరించగా; **సలలితముఖచంద్రచంద్రికల్** - సలలిత = సొగసుతోకూడిన; ముఖ = ముఖము అను; చంద్ర = చంద్రుని; చంద్రికల్ = వెన్నెలలు; **గోపికానయనోత్పలములకానందమొసగ** - గోపికా = గోపికలయొక్క; నయన = కన్నులు అను; ఉత్పలముల = కమలముల; కున్ = కు; ఆనందము = ఆనందము; ఒసగన్ = అందించగా;

3-118.1-తే.| **భవ్యచాతుర్యభంగిఁద్రిభంగి** - భవ్య = శుభకరమైన; చాతుర్య = నేర్పుకలిగిన; భంగి = భంగిమకలవాడు; త్రిభంగి = త్రిభంగి అను భంగిమలో ఉన్నవాడు {త్రిభంగి - ఒకకాలుమీదనిలబడి రెండవకాలు వేళ్ళు నేలను ఆనునట్లు కొంచము మడచి నిలబడు భంగిమ , ముచ్వొంకలభంగి, కృష్ణుడు వేణవు వాయించుచు నిలబడిన విధము}; **యగుచునబ్జనాభుండు** - అగుచున్ = అవుతూ; అబ్జ = పద్మము {అబ్జము - అప్పు (నీరు)నందు పుట్టినది, పద్మము}; నాభుండు = నాభికలవాడు; **సమ్మోదమతిశయిల్ల** - సమ్మోదము = సంతోషము; అతిశయిల్ల = అతిశయించునట్లు; **లీలఁబూరించు** - లీలన్ = లీలగా; పూరించున్ = ఊదుచున్న; **వరమురళీనినాదమర్థివీతేరవిని** - వర = శ్రేష్టమైన; మురళీ = వేణు; నినాదము = మంచినాదము; అర్థిన్ = కోరి; వీతేర = వస్తుండగా; విని = విని; **మోహితాత్ములగుచు** - మోహిత = మోహింపబడిన; ఆత్ములు = ఆత్మలుకలవారు; అగుచున్ = అవుతూ;

3-119-చ.| పతులు = భర్తలు; మఱుందులున్ = మరిదులు; సుతులు = కుమారులు; **బావలునత్తలు** - బావలు = బావలు; అత్తలు = అత్తలు; మామలున్ = మామలు; **సమున్నతి** - సమ = బాగా; ఉన్నతిన్ = ఎక్కువగా; **వలదన్న** - వలదు = వద్దు; అన్నన్ = అన్నప్పటికిని; మానక = మానకుండా; **మనంబునఁగృష్ణపదాబ్జసేవనాన్వితరతి** - మనంబునన్ = మనసులో; కృష్ణ = కృష్ణుని; పద = పాదములు అను; అబ్జ = పద్మముల; సేవనా = సేవింపవలెనను; అన్విత = కూడిన; రతిన్ = కోరికతో; గోపకామినులు = గోపికలు; **వేచనుదేర** - వే = వేగముగా; చనుదేర = వచ్చినప్పుడు; **దయాపయోధి** - దయా = దయకి; పయోధి = సముద్రము; **శోభితగతి** - శోభిత = శోభించు; గతిన్ = విధముగ; రాసకేళి =

రాసక్రీడ; **సలిపెందరుణీనవపుష్పచాపుడై** - సలిపెన్ = సలిపెను; తరుణీ = తరుణస్త్రీలకు; నవ = నవకమైన; పుష్పచాపుడు = మన్మథుడు; ఐ = అయ్యి;

3-120-ఉ.| **రాముఁడుదానుఁగూడి** - రాముడున్ = బలరాముడు; తానున్ = తాను; కూడి = కలసి; **మధురాపురికింజని** - మధుర = మధుర అను ; పురికిన్ = పట్టణమునకు; చని = వెళ్ళి; **యందు** - అందు = అక్కడ; **వైభవోద్దామనృపాసనంబున** - వైభవ = వైభవమువలని; ఉద్దామ = ఉప్పతిల్లు; నృపాసనంబునన్ = సింహాసనమున; **ముదంబుననున్న** - ముదంబునన్ = సంతోషముగ; ఉన్న = ఉన్నట్టి; **దురాత్ముఁగంసు** - దురాత్మున్ = చెడుబుద్ధిగలవానిని; కంసున్ = కంసుని; **దుష్టామరశత్రుఁద్రుంచి** - దుష్ట = దుష్టుడు ఐన ; అమరశత్రున్ = రాక్షసుని; త్రుంచి = సంహరించి; **ముదమారఁగఁదల్లినిదండ్రినంచితశ్రీమహితాత్ములై** - ముదము = సంతోషము; ఆరన్ = నిండునట్లు; తల్లి = తల్లిని; తండ్రిన్ = తండ్రిని; అంచిత = ఒప్పుచున్న ; శ్రీ = సంపదలతోనిండిన; మహిత = గొప్ప; ఆత్ములన్ = ఆత్మలు కలవారిగా; **తనరఁజేసె** - తనరన్ = సంతృప్తులను; చేసెన్ = చేసెను; **సరోరుహనాభుఁడున్నతిన్** - సరోరుహనాభుడు = కృష్ణుడు {సరోరుహనాభుడు - సరోరుహము (పద్మము) నాబినకలవాడు}; ఉన్నతిన్ = గొప్పగా;

3-121-మ.| **వలనొప్పఁగ** - వలను = నేర్పు; ఒప్పన్ = ఒప్పగా; **షడంగయుక్తమహితామ్నాయంబు** - షడంగ = ఆరుఅంగములతో {షడంగములు - వేదమునందలి ఆరు అంగములు - 1 శిక్ష 2 వ్యాకరణము 3 ఛందస్సు 4 నిరుక్తము 5 జ్యోతిషము 6 కల్పము}; యుక్త = కూడిన; మహిత = గొప్ప; ఆమ్నాయంబున్ = వేదములను; **చౌషష్టివిద్యలు** - చౌషష్టి = అరువదినాలుగు; విద్యలు = విద్యలు; **సాందీపనిచేనెఱింగెఁజెలువొందన్** - సాందీపని = సాందీపని {సాందీపని - కృష్ణుని గురువు}; చేన్ = నుండి; ఎఱింగెన్ = తెలిసికొనెను; చెలువు = చక్కదనము; ఒందన్ = పెంపొందగా; **విన్నమాత్రంబులోపలనే** - విన్న = వినిన; మాత్రంబులోపలనే = మాత్రముననే; **లోకగురుఁడుదాన** - లోక = లోకమునకు; గురుడు = గురువు; తాన = అతనే; తనకున్ = అతనికి; **భావింపనన్యుల్** - భావింపన్ = ఆలోచిస్తే; అన్యుల్ = ఇతరులు; **గురుల్గలరే** - గురుల్ = గురువులు; కలరే = కలరాఏమి; **లోకవిడంబనార్థంమగు** - లోక = లోకమును; విడంబన = అనుకరించు; అర్థము = కొరకు; అగు = అయిన; లీలల్ = లీలలు; కావె = కావాఏమి; **యమ్మేటికిన్** - ఆ = ఆ; మేటికిన్ = సమర్థునకున్;

3-122-ఉ.| మించి = అతిశయించి; **ప్రభాసతీర్థమున** - ప్రభాస = ప్రభాసము అను ; తీర్థమునన్ = తీర్థములో; **మృత్యువశంబునఁబొంది** - మృత్యు = మృత్యువునకు; వశంబునన్ = లొంగిపోవుటను; పొంది = పొంది; పోయి = వెళ్ళి; **యా** - ఆ = ఆ; **పంచజనోదరస్థుఁడగు** - పంచజన = పంచజనుని {పంచజనుడు - పంచజనుడు అను రాక్షసుడు}; ఉదరస్థుడు = ఉదరమున ఉన్నవాడు; అగు = అయిన; **బాలకు** - బాలకున్ = పిల్లవానిని; **దేశికునందనుంబ్రభోదంచితలీలఁదెచ్చి** - దేశిక = గురువు యొక్క ; నందనున్ = పుత్రుని; ప్రభ = తేజస్సుతో; ఉదంచిత = ఒప్పారు; లీలన్ = లీలతో; తెచ్చి = తీసుకువచ్చి; **గురుదక్షిణగానతిభక్తియుక్తినర్పించె** - గురు = గురువుకొరకు; దక్షిణన్ = దక్షిణ; కాన్ = వలె; అతి = మిక్కిలి; భక్తి = భక్తితో; యుక్తిన్ = కూడి; గురుండు = గురువు; **చిత్తమునఁబెంపెసలార** - చిత్తమునన్ = మనసులో; పెంపు

= అతిశయము; ఎసలారన్ = ప్రకాశించగా; మురారివెండియున్ - మురారి = కృష్ణుడు {మురారి - మురుని సంహరించినవాడు}; వెండియున్ = ఇంకనూ;

3-123-సీ.| ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; విదర్భేశుఁడననొప్పు - విదర్భ = విదర్భ దేశమునకు ; ఈశుడన్ = ప్రభువు; అనన్ = అనగా; ఒప్పు = చక్కగా ఉండు; భీష్మకువరసుతామణి - భీష్మకు = భీష్మకుని; వర = శ్రేష్ఠ; సుతా = పుత్రికా; మణి = మణి; నవవారిజాక్షి - నవ = కొత్త; వారిజ = పద్మములవంటి; అక్షి = కన్నులు ఉన్నామె; పద్మాసమానరూపశ్రీవిభాసిత - పద్మా = లక్ష్మీదేవితో; సమాన = సమానమైన; రూప = రూపము; శ్రీ = శోభలతో; విలాసిత = ప్రకాసించునామె; కమనీయభూషణఁగంబుకంఠి - కమనీయ = మనోహరమైన; భూషణ = ఆభరణములు కల; కంబు = శంఖమువంటి; కంఠిన్ = కంఠము కలామె; చతురస్స్వయంవరోత్సవసమాగతచైద్య - చతుర = వేడుకగా; స్వయంవర = స్వయంవరము అను {స్వయంవరము - కన్య తన స్వయంవర సభకు వచ్చినవారిలో తనకు నచ్చినవానిని స్వయముగ వరించుట, వివాహమాడే పద్ధతులలో ఒకటి}; ఉత్సవ = ఉత్సవమునకు; సమాగత = వచ్చిన; చైద్య = శిశుపాలుడు {చైద్య - చైద్యదేశ యువరాజు, శిశుపాలుడు}; సాల్వమాగధముఖ్యజనవరేణ్య - సాల్వ = సాల్వదేశపురాజు; మాగధ = జరాసంధుడు {మాగధుడు - మగధదేశపు రాజు, జరాసంధుడు}; ముఖ్య = మొదలగు ముఖ్యమైన; జనవరేణ్య = రాజుల {జనవరేణ్యుడు - జనులచే గౌరవింపబడువాడు, రాజు}; నికరసమావృతఁ - నికర = సమూహముచే; సమ = బాగా; ఆవృతన్ = ఆవరింపబడినామె; ప్రకటసచ్చారిత్ర - ప్రకట = ప్రసిద్ధకెక్కిన; సత్ = మంచి; చారిత్ర = నడవడిక కలామె; రుక్మిణినసమానరుక్మకాంతినమర - రుక్మిణిన్ = రుక్మిణీదేవి; అసమాన = సాటిలేని; రుక్మ = బంగారపు; కాంతిన్ = ప్రకాశముకలామెను; అమర = దేవతలచే;

3-123.1-తే.| గుప్తామృతంబు - గుప్త = దాచబడిన; అమృతంబున్ = అమృతమును; విహంగవిభుఁడు - విహంగవిభుడు = గరుత్మంతుడు {విహంగవిభుడు - పక్షులకు ప్రభువు, గరుత్మంతుడు}; కొనినకైవడి - కొనిన = తీసుకొనిన; కైవడిన్ = వలె; మనుజేంద్రకోటిఁదోలి - మనుజేంద్ర = రాజులను {మనుజేంద్రుడు - మానవులకు ప్రభువు, రాజు}; కోటిన్ = అందరను; తోలి = పారదోలి; కమలనాభుండు - కమలనాభుడు = కృష్ణుడు {కమలనాభుడు - కమలము నాభి యందు కలవాడు, విష్ణువు}; నిజభుజాగర్వమలరఁదెచ్చి - నిజ = తనయొక్క; భుజా = బాహు; గర్వము = బలము; అలరన్ = అతిశయింపగా; తెచ్చి = తీసుకువచ్చి; వరియించెనతనినుతింపవశమె - వరియించెన్ = పెండ్లాడెను; అతనిన్ = అతని(మహిమ)ని; నుతింపన్ = స్తుతించుట; వశమె = తరమాఏమి;

3-124-చ.| పరువడిఁబట్టి - పరువడిన్ = వరుసగా; పట్టి = పట్టుకొని; సప్తవృషభంబుల - సప్త = ఏడు (7); వృషభంబులన్ = ఎద్దుల; ముక్కులుగుట్టఁదద్బల - ముక్కులున్ = ముక్కులును; కుట్టన్ = కుట్టగా; తత్ = అతని; బల = బలముయొక్క; స్ఫురణఁసహింపఁజాలక - స్ఫురణన్ = ప్రదర్శనను; సహింపన్ = సహించ; చాలక = లేక; నృపుల్ = రాజులు {నృపుడు - నరులను పాలించువాడు, రాజు}; తలపడ్డ = కలియబడగా; జయించి = జయించి; నగ్నజిద్ధరణిపునందనన్ - నగ్నజిత్ = నగ్నజిత్ అను; ధరణిపు = రాజు {ధరణిపు - భూమికి ప్రభువు, రాజు}; నందనున్ =

పుత్రికను; **వికచతామరసాక్షిఁబ్రమోదియై** - వికచ = వికసించిన; తామరసా = పద్మములవంటి; అక్షిన్ = కన్నులు ఉన్నామెను; ప్రమోది = సంతోషముతో ఉన్నవాడు; ఐ = అయ్యి; **స్వయంవరమునఁబెండ్లియాడె** - స్వయంవరమునన్ = స్వయంవరములో {స్వయంవరము - కన్య తన స్వయంవర సభకు వచ్చినవారిలో తనకు నచ్చినవానిని స్వయముగ వరించుట}; పెండ్లి = పెండ్లి; ఆడెన్ = ఆడెను; **గుణవంతుఁడనంతుఁడనంతశక్తితోన్** - గుణవంతుడు = కృష్ణుడు {గుణవంతుడు - సుగుణములు కలవాడు, కృష్ణుడు}; అనంతడు = కృష్ణుడు {అనంతుడు - అంతమన్నది లేనివాడు, విష్ణువు}; అనంత = మిక్కిలి; శక్తి = బలము; తోన్ = తో;

3-125-మ.| **ప్రతివీరక్షయకారి** - ప్రతివీర = విరోధికి; క్షయ = నాశనము; కారి = కలిగించివాడు; **నాఁబరఁగి** - నాన్ = అనగా; పరగి = ప్రసిద్ధికెక్కి; **సత్రాజిత్తనూజాహృదీప్సితముందీర్పఁదలంచి** - సత్రాజిత్ = సత్రాజిత్తు యొక్క; తనూజా = పుత్రిక; హృ = మనసులోని; ఈప్సితమున్ = కోరికను; తీర్పన్ = తీర్చవలెనని; తలంచి = అనుకొని; **నాకమునకుఁబెంపారఁగానేగి** - నాకమున = స్వర్గమున; కున్ = కి; పెంపారగా = అతిశయించి; ఏగి = వెళ్ళి; **వర్ణితశౌర్యోన్నతిఁబారిజాతమిలకున్లీలాగతిందెచ్చెనుద్ధతి** - వర్ణిత = స్తుతింపబడిన; శౌర్య = శౌర్యపు; ఉన్నతిన్ = గొప్పదనముతో; పారిజాతమున్ = పారిజాతమును; ఇల = భూమి; కున్ = కి; లీలా = లీల; గతిన్ = వలె; తెచ్చె = తెచ్చెను; ఉద్ధతిన్ = శౌర్యమొప్పగా; **దేవేంద్రు** - దేవేంద్రున్ = దేవేంద్రుని; జయించి = జయించి; **కృష్ణుఁడననేతన్మాత్రుఁడే** - కృష్ణుడు = కృష్ణుడు; అనన్ = అనగా; ఏతన్మాత్రడే = సామాన్యుడా ఏమి; చూడగన్ = తరచిచూచినచో;

3-126-సీ.| **మానితాఖిలజగన్మయదేహమునఁబొల్చు** - మానిత = గౌరవింపదగినదియై; అఖిల = సమస్తమైన; జగత్ = లోకములతో; మయ = కూడిన; దేహమునన్ = శరీరముతో; పొల్చు = ప్రకాశించు; **ధరణిదేవికిఁబ్రియతనయుఁడైన** - ధరణీదేవి = భూదేవి; కిన్ = కి; ప్రియ = ఇష్టమైన; తనయుడు = పుత్రుడు; ఐన = అయినట్టి; **నరకదానవుని** - నరక = నరకుడు అను ; దానవునిన్ = రాక్షసుని; **సునాభాఖ్యఁజెన్నొందు** - సునాభ = సునాభము అను ; ఆఖ్యాతన్ = పేరుగన్నట్టి; చెన్నొందు = ప్రకాశించు; **ఘనచక్రధారా విఖండితోత్తమాంగునిఁ జేయ నయ్యవనీలలామంబు** - ఘన = గొప్ప; చక్ర = చక్రము యొక్క; ధారా = పదునుతో; విఖండిత = ఖండింపబడిన; ఉత్తమాంగునిన్ = శిరస్సు కలవానిని; చేయన్ = చేయగా; ఆ = ఆ; అవనీ = భూ; లలామంబు = దేవి; **వేఁడినఁదత్పుత్రు** - వేడినన్ = కోరగా; తత్ = అతని; పుత్రున్ = కోడుకును; **విపులరాజ్య** - విపుల = విస్తారమైన; రాజ్య = రాజ్య; పదమున = అధికారమున; నిల్పి = ఉంచి; **లోపలిమందిరంబులఁజిరముగ** - లోపలిమందిరంబులన్ = అంతఃపురమున; చిరముగన్ = చాలాకాలముగ; **నరకుండుసెఱలఁబెట్టినట్టి** - నరకుండు = నరకుడు; చెఱలన్ = చెరసాలలో; పెట్టిన = బంధించిన; అట్టి = అటువంటి;

3-126.1-తే.| కన్యలు = స్త్రీలు; **నూఱుఁబదాఱువేలునార్తభాంధవుఁడైన** - నూఱుబదాఱువేలున్ = పదహారువేలఒకవందమందిని(16001); ఆర్త = ఆర్తులను, దుఃఖితులను; బాంధవుడు = కాపాడువాడు; ఐన = అయినట్టి; **పద్మాక్షుఁజూచి** - పద్మాక్షున్ = కృష్ణుని {పద్మాక్షుడు - పద్మములవంటి కన్నులు ఉన్నవాడు , కృష్ణుడు}; చూచి = చూసి; **హర్షబాష్పాంబుధారాప్రవర్షమొదవఁబంచశరబాణనిర్భిన్నలగుచు** - హర్ష = ఆనందపు; బాష్పాంబు = కన్నీటి; ధారా =

ధారలు అను; ప్రవర్షము = పెద్దవర్షము; ఒదవన్ = కలుగగా; పంచశర = మన్మథుని {పంచశర - ఐదు బాణముల వాడు, మన్మథుడు}; బాణ = బాణములచే; నిర్భిన్నులు = బాగాగాయపడినవారు; అగుచున్ = అవుతూ;

3-127-చ.| **లలితఁదదీయసుందరవిలాసవిమోహితలైన** - లలితన్ = సౌకుమార్యముతో; తదీయ = అతని; సుందర = అందమైన; విలాస = శృంగారములకు; విమోహితులు = బాగామోహింపబడినవారు; ఐన = అయినట్టి; **వారినింపొలసినగోర్కిఁదీర్చుటకునొక్కముహూర్తమునన్** - వారినిం = వారిని; పొలసిన = వికసించిన; కోర్కిన్ = కోరికను; తీర్చుటకున్ = తీర్చుటకోసము; ఒక్క = ఒక్క; ముహూర్తమునన్ = సమయమున; వరించి = పెండ్లాడి; **కన్యల** - కన్యలన్ = కన్యలను; **లలితావరోధభవనంబులనందఱకన్నిరూపులై** - లలిత = అందమైన; అవరోధభవనంబులన్ = అంతఃపురములలో; అందఱ = అందర; కున్ = కు; అన్ని = అన్ని; రూపులు = స్వరూపములు కలవాడు; ఐ = అయ్యి; కలసి = కూడి; **సుఖస్థితిందనిపెఁగాంతల** - సుఖ = సుఖమైన; స్థితిన్ = స్థితులలో; తనిపెన్ = సంతృప్తులజేసె; కాంతలన్ = స్త్రీలను; **భక్తినితాంతచిత్తలన్** - భక్తి = భక్తితో; నితాంత = పూర్తిగ నిండిన; చిత్తలన్ = మనసులు కలవారిని;

3-128-క.| **చతురతతోనందొక్కొక్క** - చతురత = విలాసము; తోన్ = తో; అందున్ = అందలి; ఒక్కొక్క = ఒక్కో; **యతివకుఁబదురేసి** - అతివ = స్త్రీ; కున్ = కి; పదురు = పదిమంది; ఏసి = చొప్పున; **సుతుల నాత్మసముల నున్నతభుజశక్తులఁగాంచెను** - సుతులన్ = పుత్రులను; ఆత్మ = తనతో; సములను = సమానమైనవారిని; ఉన్నత = గొప్ప; భుజ = బాహు; శక్తులన్ = బలముకలవారిని; కాంచెన్ = కలిగించెన్; **వితతంబై** - వితతంబు = విస్తరించినది; ఐ = అయ్యి; కీర్తి = కీర్తి; **దిశలవినుతుకినెక్కన్** - దిశలన్ = దిక్కులకు; వినుతి = ప్రసిద్ధి; కిన్ = కి; ఎక్కగా = చెందగా;

3-129-సీ.| **మధురాపురముఁజతుర్విధబలౌఘములతోనావరించిన** - మధురా = మధుర అను ; పురమున్ = పట్టణమును; చతుర్విధ = చతురంగ {చతుర్విధబలములు - చతురంగబలములు - రథ గజ అశ్వ పదాతి దళములు అను నాలుగు సైన్య విభాగముల - ఇంకొకవిధమున - చతుర్విధబలములు - బాహు మనో ధన మరియు బంధు బలములు }; బల = సైన్య; ఓఘముల = సమూహములు; తోన్ = తో; ఆవరించినన్ = చుట్టుముట్టిన; **కాలయవనసాల్వ** - కాలయవన = కాలయవనుడు; సాల్వ = సాల్వుడు; **మగధభూపాలాదిమనుజేంద్రలోకంబు** - మగధభూపాల = జరాసంధుడు {జరాసంధుడు - మగధ దేశపురాజు}; ఆది = మొదలైన; మనుజేంద్ర = రాజుల {మనుజేంద్రుడు - మానవులకు ఇంద్రుడు, రాజు}; లోకంబున్ = సమూహములు; **సైన్యయుక్తముగాఁగ** - సైన్య = సైన్యముతో; యుక్తము = కూడినవారుగా; కాగ = అయిన అందరను; సంహరించి = చంపి; **తనబాహుశక్తిఁజిత్తములనర్థించిన** - తన = తనయొక్క; బాహు = భుజ; శక్తిన్ = బలము; చిత్తములన్ = మనసున; అర్థించిన = కోరిన; **భీమపార్థులకునుద్దామవిజయమొసఁగి** - భీమ = భీముడు; పార్థుల = అర్జునుల; కున్ = కి; ఉద్దామ = ఉన్నతమైన; విజయమున్ = విజయమును; ఒసగి = ఇచ్చి; **తద్వైరులనుక్కడంగఁగఁద్రుంచి** - తత్ = వారి; వైరులన్ = శత్రువులన; ఉక్కు = శౌర్యము; అడగంగ = అణగునట్లు; త్రుంచి = సంహరించి; **బాణశంబరమురపల్వలాది** - బాణ = బాణుడు; శంబర = శంబరుడు; ముర = ముర; పల్వల = పల్వలుడు; ఆది = మొదలైన;

3-129.1-తే.| **దనుజనాయకసేనావితానములను** - దనుజ = రాక్షస; నాయక = నాయకులు; సేనా = సేనా; వితానములను = సమూహములను; **హలధరాదిసమేతుఁడై** - హలధర = బలరామునితో {హలధర - నాగలి ధరించువాడు, బలరాముడు}; ఆది = మొదలగు వారితో; సమేతుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **హతులఁజేసె** - హతులన్ = చనిపోయినవారుగా; చేసెన్ = చేసెను; **దంతవక్త్రాది** - దంతవక్త్ర = దంతవక్త్రుడు; ఆది = మొదలైన; **దైత్యులుదన్నునెదుర** - దైత్యులు = రాక్షసులు; తన్ను = తనను; ఎదుర = ఎదిరించగా; **భండనములోనఁద్రుంచె** - భండనము = రణము; లోనన్ = లో; త్రుంచెన్ = సంహరించెను; దోర్బలము = భుజబలము; మెఱసి = అతిశయింపగా;

3-130-వ.| **వెండియుంగృష్ణుండుగౌరవపాండవభండనంబునకుందోడ్పడి** - వెండియున్ = తరువాత; కృష్ణుండు = కృష్ణుడు; కౌరవ = కౌరవ; పాండవ = పాండవుల; భండనమున = యుద్ధమున; కున్ = కు; తోడ్పడి = సహకరించి; **రాజన్యులన్యోన్యమాత్సర్యోత్సాహసమేతులై** - రాజన్యులు = రాజులు; అన్యోన్య = వారిలోవారు; మాత్సర్య = ఈర్ష్యతో; ఉత్సాహ = ఉత్సాహముతోను; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; **సైనికపాదఘట్టనంబుల** - సైనిక = సైనికుల; పాద = కాళ్ల; ఘట్టనంబులన్ = తొక్కిడిలవలన; **ధరాచక్రంబుగంపింపనసమాన్యంబులయినశంఖభేరీ** - ధరా = భూ; చక్రంబున్ = చక్రము; కంపింపన్ = వణికిపోగా; అసమాన్యంబులు = సాటిలేనివి; అయిన = అయినట్టి; శంఖ = శంఖములు; భేరీ = భేరీలు {భేరీ - పెద్ద డప్పు వంటి వాయిద్యము}; **ప్రముఖతూర్యఘోషంబులు** - ప్రముఖ = మొదలగు ముఖ్యమైన; తూర్య = వాయిద్యముల; ఘోషంబులు = శబ్దములు; **నింగిఁబ్రింగఁదురంగమరింఖాసముద్ధూతధూళిపటలపరిచ్ఛన్నభానుమండలంబునుంగాఁజనుదెంచి** - నింగిన్ = ఆకాశమును; బ్రింగన్ = ఆక్రమించగా; తురంగ = గుఱ్ఱముల; రింఖా = గిట్టలచే; సముద్ధూత = ఎగరగొట్టబడిన; ధూళి = ధూళి; పటల = పొరలచే; పరిచ్ఛన్న = కప్పబడిన; భాను = సూర్య; మండలంబునున్ = బింబముకలది; కాన్ = అవ్వగా; చనుదెంచి = వచ్చి; **కురుక్షేత్రంబున** - కురుక్షేత్రంబునన్ = కురుక్షేత్రమునందు {కురుక్షేత్రము - హస్తినాపురమునకు దగ్గరలోని ఒక ప్రదేశము }; **మొహరించిననుభయపక్షంబులందునుమాడి** - మొహరించిన = చేరిన; ఉభయ = రెండు; పక్షంబులన్ = వైపుల వారిని; తునుమాడి = సంహరించి; **నిఖిలరాజ్యవైభవమదోన్మత్తుండైన** - నిఖిల = సమస్తమైన; రాజ్య = రాజ్య; వైభవ = వైభవమువలని; మద = గర్వముతో; ఉన్మత్తుడు = పిచ్చెక్కిన; ఐన = అయినట్టి; సుయోధనుండు = దుర్యోధనుడు; **నిఖిలరాజసమక్షంబునఁగర్ణ** - నిఖిల = సమస్తమైన; రాజ = రాజుల; సమక్షంబునన్ = ఎదుట; కర్ణ = కర్ణుడు; **శకునిదుశ్శాసనాదుల** - శకుని = శకుని; దుశ్శాసన = దుశ్శాసనుడు; ఆదుల = మొదలైనవారి; **దుర్మంత్రంబున** - దుర్మంత్రంబునన్ = కుట్రతో; **నిరంతరంబుఁగుంతీనందనులకెగ్గుసేసిన** - నిరంతరంబున్ = ఎప్పుడూ; కుంతీ = కుంతీదేవి; నందనుల = పుత్రుల; కున్ = కి; ఎగ్గు = అపకారములు; చేసిన = చేసిన; **దోషంబునంజేసి** - దోషంబునన్ = తప్పుల; చేసి = వలన; **సంగరరంగంబున** - సంగర = యుద్ధ; రంగంబునన్ = భూమిలో; **భీముగదాఘాతంబునందొడలువిరిగి** - భీము = భీముని; గదా = గదయొక్క; ఘాతంబునన్ = దెబ్బలువలన; తొడలు = తొడలు; విరిగి = విరిగి; **పుడమింబడి** - పుడమిన్ = భూమిమీద; పడి = పడి; **గతాయుశ్శ్రీవిభవుండై** - గత = నష్టమైన; ఆయుస్ = అయుష్షు; శ్రీ = సంపద; విభవుండు = వైభవము కలవాడు; ఐ = అయ్యి; **యుండఁజూచినంగదా** - ఉండన్ = ఉండగా; చూచినన్ = చూస్తే; కదా = కదా;

పరితుష్టచిత్తుండనగుదునని - పరితుష్ట = తృప్తిచెందిన; చిత్తుండను = మనసుకలవాడను; అగుదును = అవుతాను; అని = అని; యపరిమితబాహుబలోత్సాహులైన - అపరిమిత = పరిమితిలేని; బాహు = భుజ; బల = బలముతో; ఉత్సాహులు = ఉత్సాహవంతులు; ఐన = అయిన; భీష్మద్రోణభీమార్జునులచేతనఖిల - భీష్మ = భీష్ముడు; ద్రోణ = ద్రోణుడు; భీమ = భీముడు; అర్జునుల = అర్జునులు; చేతన్ = చేత; అఖిల = సమస్తమైన; ధరాధిపతులనష్టాదశాక్షౌహిణీబలంబులతోడందునిమించి - ధరాధిపులన్ = రాజులను {ధరాధిపుడు - భూమికి ప్రభువు, రాజు}; అష్టాదశ = పద్దెనిమిది; అక్షౌహిణీ = అక్షౌహిణుల {అక్షోహిణి - ఇరవైఒక్కవేల ఎనిమిదివందల డెబ్బై (21,870) రథములు, అన్ని ఏనుగులు, అరవైయైదువేల నాలుగువందల పది (65,410) గుర్రాలు, లక్షా తొమ్మిదివేల మూడు వందల యాభై (1,09,350) కాల్బలమును కల సేనావిశేషము}; బలంబుల = బలముల; తోడన్ = తోటి; దునిమించి = సంహరింపజేసి; మఱియు - మఱియున్ = ఇంకా; స్వసమాన - స్వ = తనతో; సమాన = సమానమైన; బలులయిన - బలులు = బలముకలవారు; అయిన = అయినట్టి; యదువీరుల - యదు = యాదవ; వీరులన్ = వీరులను; జయింపనెంతవారలకైనందీరదని - జయింపన్ = జయించుటకు; ఎంతవారల = ఎంతవారి; కైనన్ = కైననూ; తీరదు = వీలుకాదు; అని = అని; మధుపానమదవిఘూర్ణితతామ్రలోచనులై - మధు = మద్యము; పాన = తాగుటవలని; మద = మదముతో; విఘూర్ణత = మిక్కిలితిరుగుచున్న; తామ్ర = ఎఱ్ఱని; లోచనులు = కన్నులు ఉన్నవారు; ఐ = అయ్యి; వర్తించు - వర్తించి = ప్రవర్తిస్తున్న; యాదవులకన్యోన్యవైరంబులుగల్పించి - యాదవుల = యాదవుల; కిన్ = కి; అన్యోన్య = వారిలోవారికి; వైరంబులు = శతృత్వంబులు; కల్పించి = ఏర్పరచి; పోరించి = పోట్లాడించి; యితరేతరకరాఘాతంబులహతులై - ఇతరేతర = ఒకరిచేనింకొకరిని; కరా = చేతి; ఘాతంబులన్ = దెబ్బలచే; హతులు = చనిపోయినవారు; ఐ = అయ్యి; తన్నుఁగలసినంగాని - తన్నున్ = తనను; కలసినన్ = కలసిపోతే; కాని = తప్ప; భూభారంబుడగదని - భూ = భూమియొక్క; భారంబు = భారము; ఉడగదు = తగ్గదు; అని = అని; చిత్తంబునదలంచి - చిత్తంబునన్ = మనసులో; తలంచి = భావించి; అంత = అంతట; ధర్మనందనునిచేనిస్సపత్నంబగురాజ్యంబుపూజ్యంబుగాఁజేయించుచు - ధర్మనందనుని = ధర్మరాజు {ధర్మనందనుడు - యముని పుత్రుడు, ధర్మరాజు}; చేన్ = చేత; నిస్సపత్నంబు = శత్రువులులేనిది; అగు = అయిన; రాజ్యంబున్ = రాజ్యమును; పూజ్యంబుగా = పూజనీయంబుగా; చేయించుచు = చేయిస్తూ; మర్త్యులకుంగర్తవ్యంబులైన - మర్త్యుల = మానవుల; కున్ = కు; కర్తవ్యంబులు = చేయవలసిన పనులు; ఐన = అయిన; ధర్మపథంబులుసూపుచు - ధర్మ = ధర్మబద్దమైన; పథంబున్ = మార్గమును; చూపుచున్ = చూపిస్తూ; బంధుమిత్రులకెల్లఁబరితోషంబునొందించుచుందత్పరోక్షంబున - బంధు = బంధువుల; మిత్రుల = స్నేహితుల; కున్ = కి; పరితోషంబున్ = సంతోషమును; ఒందించుచున్ = కలిగిస్తూ; తత్ = వారి; పరోక్షంబునన్ = లేనప్పుడు, తరువాత; వారివంశంబుద్ధరింపఁదలంచి - వారి = వారి; వంశమున్ = వంశమును; ఉద్ధరింపన్ = కాపాడువలెనని; తలంచి = నిశ్చయించుకొని; యభిమన్యువలననుత్తరయందు - అభిమన్యు = అభిమన్యుని {అభిమన్యుడు - అర్జునునికి ఉత్తరకు జన్మించిన పుత్రుడు}; వలన = వలన; ఉత్తర = ఉత్తర {ఉత్తర - అభిమన్యుని భార్య}; అందు = కి; గర్భంబు = గర్భము; నిలిపి = నిలబెట్టి; గురుతనయప్రయుక్తమహిత - గురుతనయ = అశ్వత్థామచే {గురుతనయ - గురువు ద్రోణుని పుత్రుడు, అశ్వత్థామ}; ప్రయుక్త = ప్రయోగింపబడిన; మహిత = గొప్ప; బ్రహ్మాస్త్రపాతంబునందగ్గర్భదళనంబుగాకుండనర్భకుని - బ్రహ్మాస్త్ర =

బ్రహ్మాస్త్రముయొక్క; పాతంబునన్ = దెబ్బ వలన; తత్ = ఆ; గర్భ = గర్భము; దళనంబు = విచ్ఛిత్తి; కాకుండ = అవ్వకుండగ; అర్భకుని = పిల్లవానిని; రక్షించి = కాపాడి; **నిజపదారవిందసేవారతుండైన** - నిజ = తన; పాదా = పాదములు అను; అరవింద = పద్మములను; సేవా = సేవించుటయందు; రతుండు = లగ్నమైనవాడు; ఐన = అయినట్టి; **ధర్మసుతుచేఁగీర్తిప్రతాపంబులునివ్వటిల్లందురంగమేధంబులు** - ధర్మసుతు = ధర్మరాజు {ధర్మసుతుడు - యముని పుత్రుడు, ధర్మరాజు}; చేన్ = చేత; కీర్తి = కీర్తియు; ప్రతాపంబులున్ = ప్రతాపములు; నివ్వటిల్లన్ = అతిశయించగా; తురంగమేధంబులు = అశ్వమేధయాగములు; **మూఁడుసేయించి** - మూడున్ = మూడు (3); చేయించి = చేయించి; వెండియు = ఇంకనూ;

3-131-సీ.| వలనొప్ప = తగిననేర్పుతో; **లౌకికవైదికమార్గముల్** - లౌకిక = లౌకికమైన {లౌకిక - లోకమునకు సంబంధించిన}; వైదిక = వైదికమైన {వైదిక - వేదములకు సంబంధించిన}; మార్గముల్ = పద్ధతులు; **నడపుచు** - నడపుచూ = చేస్తూ; **ద్వాకానగరమందునవిదితాత్మీయమాయాప్రభావమున** - ద్వారకా = ద్వారక అను; నగరము = పట్టణము; అందు = లో; అవిదిత = స్పష్టముగా తెలియని; ఆత్మీయ = స్వంత; మాయా = మాయయొక్క; ప్రభావమున = ప్రభావముతో; **నిస్సంగుఁడై** - నిస్సంగుడు = ఎట్టి సంగములేనివాడు ; ఐ = అయ్యి; **యుండి** - ఉండి = ఉండి; **సంసారిపగిదిఁజెంది** - సంసారి = సంసారమున ఉన్నవాని; పగిదిన్ = విధమును; చెంది = చెంది; **కామంబులచేత** - కామమంబులు = కోరికల; చేత = చేత; **విమోహితుండై** - విమోహితుండు = బాగా మోహింపబడినవాడు ; ఐ = అయ్యి; సుఖించుచు = సుఖిస్తూ; **ముదితాత్ముఁ డగుచు నంచిత స్నిగ్ధస్మితావలోకముల** - ముదిత = సంతోషించిన; ఆత్ముడు = మనసుకలవాడు; అగుచున్ = అవుతూ; అంచిత = చక్కటి; స్నిగ్ధ = స్నేహపూరిత; స్మిత = చిరునవ్వులతోకూడిన; అవలోకనములన్ = చూపులును; **సుధాపరిపూర్ణసల్లాపములను** - సుధా = అమృతము; పరిపూర్ణ = నిండిన; సల్లాపములును = చక్కటి సంభాషణలును;

3-131.1-తే.| **శ్రీనికేతనమైన** - శ్రీ = శౌభాగ్యమునకు; నికేతనము = నివాసాస్పదము; ఐన = అయినట్టి; శరీరమునను = శరీరముతోను; **పాండునందనయదుకులప్రకరములను** - పాండునందన = పాండవుల {పాండునందనులు - పాండురాజు పుత్రులు, పాండవులు}; యదుకుల = యాదవవంశస్థుల; ప్రకరములను = సమూహములను; **లీలఁగారుణ్యమొలయఁబాలించుచుండెనార్తరక్షాచణుండు** - లీలన్ = లీలగా; కారుణ్యము = దయ; ఒలయ = ఉట్టిపడుతుండగ; పాలించుచు = పాలిస్తూ; ఉండెన్ = ఉండెను; ఆర్త = ఆర్తులను; రక్షా = రక్షించు; చణుండు = సామర్థ్యముగలవాడు; నారాయణుండు = కృష్ణుడు {నారాయణుడు - నారముల ఉండువాడు, విష్ణువు};

3-132-సీ.| **సంపూర్ణపూర్ణిమాచంద్రచంద్రికనొప్పు** - సంపూర్ణ = నిండు; పూర్ణిమా = పున్నమినాటి; చంద్ర = చంద్రుని; చంద్రికన్ = వెన్నెలతో; ఒప్పు = ఒప్పి ఉండు; **రమణీయశారదరాత్రులందు** - రమణీయ = అందమైన; శారద = శరత్కాలపు; రాత్రులు = రాత్రుల; అందున్ = లో; **సలలితకాంచనస్తంభసౌధోపరి** - సలలిత = మనోహరత్వముతోకూడిన; కాంచన = బంగారు; స్తంభ = స్తంభములుకల; సౌధ = మేడల; ఉపరి = పైన; **చంద్రకాంతోపలస్థలములందు** - చంద్రకాంత =

చంద్రకాంత; ఉపల = రాళ్ళుపరచిన; స్థలములు = ప్రదేశములు; అందున్ = లో; **మహితకరేణుకామధ్య** - మహిత = గొప్ప; కరేణుకా = ఆడు ఏనుగుల; మధ్య = మధ్యన నుండు; **దిగ్గజములగతిని** - దిగ్గజముల = గొప్పఏనుగుల; గతిన్ = వలె; **సౌదామినీలతలనడిమి** - సౌదామినీ = మెరుపు; లతల = తీగల; నడిమి = మధ్యన; **నీలమేఘంబులలీల** - నీల = నల్లని; మేఘంబు = మేఘము; లీలన్ = వలె; ముక్తాఫల = ముత్యముల; **లలితమధ్యస్థ** - లలిత = సౌందర్యముల; మధ్యస్థ = మధ్యనగల; **నీలములభాతి** - నీలముల = నీలమణుల; భాతిన్ = వలె;

3-132.1-తే.| **సతతయౌవనసుందరీయుతవిహారుఁడగుచు** - సతత = ఎల్లప్పుడూ; యౌవన = యౌవనవయస్కులైన; సుందరీ = సుందరస్త్రీలతో; యుత = కూడి; విహారుడు = తిరుగుతుండువాడు; అగుచు = అవుతూ; **సతులెందఱందఱకన్ని రూపములనుఁగ్రీడించెబెక్కబ్దములుసెలంగి** - సతులు = భార్యలు; ఎందఱ = ఎందరో; అందఱ = అందరి; కిన్ = కి; అన్ని = అన్ని; రూపములనున్ = రూపములతో; క్రీడించెన్ = క్రీడించెను; పెక్కు = చాలా; అబ్దముల్ = సంవత్సరములు; చెలంగి = అతిశయించి; **నందనందనుఁడభినవానందలీల** - నంద = నందుని; నందనుడు = పుత్రుడు; అభినవ = సరికొత్త; ఆనంద = విలసములతో; లీలన్ = లీలగా;

3-133-వ.| **అంతనొక్కనాఁడు** - అంత = అంతట; ఒక్క = ఒక; నాడు = రోజు;

3-134-చ.| **మునివరులేగుదేర** - ముని = మునులలో; వరులు = శ్రేష్టులు; ఏగుదేర = రాగా; **యదుముఖ్యులుగొందఱుగూడి** - యదు = యాదవులలో; ముఖ్యులు = ముఖ్యమైనవారు; కొందఱు = కొందరు; కూడి = కలిసి; **ముట్టఁబల్కినఁగనలొంది** - ముట్టబల్కినన్ = ఎత్తిపొడుపు మాటలు పలికిన; కనలొంది = బాధపడి; **వారుదమకించి** - వారు = వారు; తమకించి = సంభ్రమములోపడి; **శపించినఁగొన్నిమాసముల్** - శపించిన = శపించిన; కొన్ని = కొన్ని; మాసముల్ = నెలలు; చనునెడ = జరుగగా; **దైవయోగమున** - దైవ = దేవునియొక్క; యోగమునన్ = యోగము వలన; **జాతరఁబో** - జాతరన్ = జాతరకోసం; పోన్ = వెళ్ళుటకు; సమకట్టి = సంకల్పించుకొని; వేడుకల్ = వేడుకలు; **మనములఁదొంగిలింప** - మనములన్ = మనసులందు; తొంగిలింప = తొంగిచూడగా; గరిమన్ = గొప్పగా; **నిజయానములెక్కి** - నిజ = తమ; యానములు = వాహనములు; ఎక్కి = ఎక్కి; యాదవుల్ = యాదవులు;

3-135-ఉ.| కోరి = కోరికోరి; **ప్రభాసతీర్థమునకుంజని** - ప్రభాస = ప్రభాసము అను; తీర్థమున = తీర్థమున; కున్ = కు; చని = వెళ్ళి; **తన్నదిఁగ్రుంకి** - తత్ = ఆ; నదిన్ = నదిలో; క్రుంకి = స్నానాలుచేసి; **నిర్మలోదారతనందు** - నిర్మల = నిర్మలమైన; ఉదారతన్ = బుద్ధితో; అందున్ = అక్కడ; **దేవమునితర్పణముల్** - దేవ = దేవతలకు; ముని = మునులకు; తర్పణముల్ = తర్పణలు; **పితృతర్పణంబులున్** - పితృ = పితృదేవతలకు; తర్పణంబులున్ = తర్పణలు; **వారనిభక్తిఁజేసి** - వారని = విడువని; భక్తిన్ = భక్తితో; చేసి = చేసి; **నవవత్సలతోఁబొలుపారుగోవులన్** - నవ = లేత; వత్సల = దూడల; తోన్ = తో; పొలుపారు = ఒప్పారు; గోవులన్ = ఆవులను; **భూరిదక్షిణాకముగ** - భూరి = గొప్ప; దక్షిణాకముగా = దక్షిణలతోకలిపి; **భూసురకోటికినిచ్చి** - భూసుర = బ్రాహ్మణులకు {భూసుర - భూమికి దేవతలు, బ్రాహ్మణులు}; కోటి = సమూహముల; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; పెండియు = మరియు;

3-136-క.| అజిన = లేడి చర్మములు {అజినము - లేడి మొదలైన వాని చర్మములు కట్టుకొనుటకు , ఆసనముగాను పనికి వచ్చునవి}; పట = వస్త్రములు; రత్నకంబళ = రత్నకంబళులు; రజత = వెండి; మహారజత = బంగారము; తిల = నువ్వులు; **ధరా** - ధర = భూములు; **వరకన్యా** - వర = శ్రేష్ఠమైన; కన్యా = కన్యలు; గజ = ఏనుగులు; తురగ = గుఱ్ఱములు; రథములను = రథములను; **సద్విజకోటికినిచ్చిఁబెంపుదీపింపగన్** - సత్ = మంచి; ద్విజ = బ్రాహ్మణుల; కోటి = సమూహమున; కిని = కు; ఇచ్చి = ఇచ్చి; పెంపు = అతిశయము; దీపింపగన్ = ప్రకాశించగా;

3-137-వ.| ఇట్లు = ఈవిధముగా; **సఫలంబులైన** - సఫలంబులు = పంటలతోకూడినవి; ఐన = అయిన; **భూదానంబు** - భూ = భూమి; దానంబు = దానము; మొదలుగాఁగల = మొదలైన; **దానంబులనూనంబులుగా** - దానంబులన్ = దానములను; అనూనంబులు = సమగ్రములు; కాన్ = కాగా; **భగవదర్పణబుద్ధింజేసి** - భగవత్ = భగవంతునికి; అర్పణ = సమర్పించు; బుద్ధిన్ = భావించి; చేసి = చేసి; **యనంతరంబ** - అనంతరంబ = తరువాత;

3-138-తే.| **ఎసగుమోదంబు** - ఎసగు = అతిశయించు; మోదంబు = సంతోషము; **సంధిల్లనిష్టమైన** - సంధిల్లన్ = కలుగగా; ఇష్టమైన = ఇష్టమైన; **రసికమృదులాన్నమర్థిఁబారణలుసేసి** - రసిక = రసవంతమైన; మృదుల = మృదులమైన; అన్నము = అన్నము; అర్థిన్ = కోరి; పారణలు = తృప్తిగా ఆరగించుట; చేసి = చేసి; **మంజులాసవరసపానమత్తులగుచుఁగడగి** - మంజుల = మనోహరమైన; ఆసవరస = మద్యముల రసమును; పాన = తాగుటవలన; మత్తులు = మత్తెక్కిన వారు; అగుచున్ = అవుతూ; కడగి = కావాలని; **యన్యోన్యహాస్యవాక్యములఁగలంగి** - అన్యోన్య = వారిలోవారు; హాస్య = వేళాకోళపు; వాక్యములన్ = మాటలు; కలంగి = విసరుకొనుచు;

3-139-వ.| **ఇట్లుదమలోన** - ఇట్లు = ఈవిధముగ; తమలోన = తమలోతాము; **మదిరాపాన మదవిఘూర్ణిత తామ్రలోచను లయి** - మదిరా = మద్యము; పాన = తాగుటవలన; మద = మత్తెక్కి; విఘూర్ణిత = బాగాతిరుగుచున్న; తామ్ర = ఎఱ్ఱని; లోచనులు = కన్నులు ఉన్నవారు; అయి = అయ్యి; **మత్సరంబులనొండొరులంబొడిచి** - మత్సరంబులన్ = స్పర్థలతో; ఒండొరులను = ఒకరినొకరు; పొడిచి = పొడుచుకొని; **సమస్తయాదవులును** - సమస్త = సమస్తమైన; యాదవులును = యాదవులందరును; **వేణూజాతానలంబునఁదద్వంశపరంపరలు** - వేణూ = వెదురు చెట్టున; జాతా = పుట్టిన; అనలంబునన్ = నిప్పులో; తత్ = ఆ; వంశ = వెదురు; పరంపరలు = పొదలు; **దహనంబునొందు** - దహనంబున్ = తగలబడి; ఒందు = పోవు; **చందంబునంబొలిసిరదియంతయుంగనుంగొని** - చందంబునన్ = విధముగ; పొలిసిరి = నశించిరి; అది = అది; అంతయున్ = అంతా; కనుంగొని = చూసి; **శ్రీకృష్ణుండప్పుడు** - శ్రీకృష్ణుడు = కృష్ణుడు; అప్పుడు = అప్పుడు;

3-140-క.| **చతురతతో** - చతురత = నేర్పరితనము; తోన్ = తో; **నిజమాయా** - నిజ = తన; మాయా = మాయయొక్క; **గతిఁజూచి** - గతిన్ = వర్తనను; చూచి = చూసి; **లసద్విలోలకల్లోలసమంచితవిమలకమలసారస్వతజలముల** - లసత్ = తళుకులతో; విలోల = కదులుతున్న; కల్లోల = అలలతో; సమంచిత = కూడిన; విమల = నిర్మలమైన; కమల =

పద్మములుకలిగిన; సారస్వత = సరస్వతీ నదీ; జలములన్ = నీటిలో; **విహితవిధులు** - విహిత = నిర్వహించవలసిన; విధులు = కర్మలు; **సలిపినవాఁడై** - సలిపినవాడు = చేసినవాడు; ఐ = అయ్యి;

3-141-క.| **ఒకవృక్షమూలతలముననకలంకగుణాభిరాముఁడాసీనుండై** - ఒక = ఒక; వృక్ష = చెట్టు; మూల = మ్రాను పక్కని; తలమునన్ = ప్రదేశమున; అకలంకగుణాభిరాముడు = కృష్ణుడు {అకలంకగుణాభిరాముడు - మచ్చలేని సుగుణములతో ఒప్పువాడు, కృష్ణుడు}; ఆసీనుండు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి; **యకుటిలమతి** - అకుటిల = నిర్మలమైన; మతిన్ = మనసుతో; **బదరీవనికిఁక** - బదరీవని = బదరీవనమున; కిన్ = కి; ఇక = ఇంక; **నీవరుగుమని** - నీవు = నీవు; అరుగుము = వెళ్ళుము; అని = అని; **మొఱఁగి** - మొఱగి = మాయపుచ్చి; **యేగిన** - ఏగినన్ = వెళ్ళిపోగా; నేనున్ = నేనుకూడా;

3-142-క.| **క్రమమున** - క్రమమునన్ = క్రమముగ; **నిజకులసంహారముసేయఁగడంగుటెఱిఁగి** - నిజ = తన; కుల = వంశమును; సంహారము = సంహరింప; చేయన్ = చేయుటకు; కడంగుటన్ = పూనుకొనుట; ఎఱిగి = తెలిసికొని; రమణీయ = మనోహరమైన; శ్రీరమణు = కృష్ణుని {శ్రీరమణుడు - శ్రీ (లక్ష్మీదేవి) రమణుడు (భర్త) , విష్ణువు}; **చరణాబ్జయుగవిరహమునకు** - చరణ = పాదములు అను ; అబ్జ = పద్మముల; యుగము = జంట; విరహమున = ఎడబాటున; కున్ = కు; **మదినోర్వలేక** - మదిన్ = మనసులో; ఓర్వలేక = ఒర్చుకొనలేక; **యనుగమనుండనై** - అనుగమనుండను = అనుసరించువాడను; ఐ = అయ్యి;

3-143-క.| **హరినరయుచుఁజనిచని** - హరిన్ = కృష్ణుని {హరి - సర్వసంచితపాపములను హరించువాడు, విష్ణువు}; అరయుచున్ = వెతుకుచూ; చనిచని = వెళ్ళివెళ్ళి; **యొక** - ఒక = ఒక; **తరుమూలతలంబునందుఁ దనదేహరుచుల్** - తరు = చెట్టు; మూల = మ్రాను దగ్గరి; తలంబు = ప్రదేశము; అందు = లో; తన = తన; దేహ = దేహముయొక్క; రుచులు = కాంతులు; **పరగఁగనున్న** - పరగగన్ = వ్యాపించుచు; ఉన్న = ఉన్న; **మహాత్మునిఁబరునిఁబ్రపన్నార్తిహరుని** - మహాత్ముని = కృష్ణుని {మహాత్ముడు - గొప్పవాడు, విష్ణువు}; పరునిన్ = కృష్ణుని {పరుడు - పరబ్రహ్మమును, విష్ణువు}; ప్రపన్నార్తహరుని = కృష్ణుని {ప్రపన్నార్తహరుడు - శరణుజొచ్చినవారి బాధలను తొలగించువాడు, విష్ణువు}; భక్తవిధేయున్ = కృష్ణుని {భక్తవిధేయుడు - భక్తులకు అనుకూలముగ ఉండువాడు, విష్ణువు};

3-144-వ.| మఱియును = ఇంకనూ;

3-145-సీ.| **అస్మత్ప్రియస్వామినచ్యుతుఁబరు** - అస్మత్ = నాయొక్క; ప్రియ = ప్రియమైన; స్వామిన్ = దేవుని; అచ్యుతున్ = కృష్ణుని {అచ్యుతుడు - చ్యుతము (పడుట) లేనివాడు, విష్ణువు}; పరున్ = కృష్ణుని {పరుడు - పరబ్రహ్మము, విష్ణువు}; **సత్త్వగుణగరిష్ఠుని** - సత్త్వగుణగరిష్టుని = కృష్ణుని {సత్త్వగుణగరిష్టుడు - సత్త్వగుణములు కలవారిలో గొప్పవాడు, విష్ణువు}; రజోగుణవిహీను = కృష్ణుని {రజోగుణవిహీనుడు - రజోగుణము లేనివాడు , విష్ణువు}; **సురుచిరద్వారకాపురసమాశ్రయుననాశ్రయు** - సురుచిరద్వారకాపురసమాశ్రయున్ = కృష్ణుని

{సురుచిరద్వారకాపురసమాశ్రయుడు - మనోహరమైన ద్వారకానగరమునకు చక్కటి ఆశ్రయిము అయినవాడు , కృష్ణుడు}; అనాశ్రయు = కృష్ణుని {అనాశ్రయుడు - ఆశ్రయమే అక్కరలేనివాడు, విష్ణువు}; నీలనీరదశ్యామవర్ణు = కృష్ణుని {నీలనీరదశ్యామవర్ణుడు - నల్లని మేఘమువలె నల్లని రంగుకలవాడు , విష్ణువు}; దళదరవిందసుందరపత్రనేత్రు = కృష్ణుని {దళదరవిందసుందరపత్రనేత్రుడు - విచ్చుకొన్న పద్మములరేకులవంటి నేత్రములు కలవాడు , విష్ణువు}; **లక్ష్మీయుతుఁబీతకౌశేయవాసు** - లక్ష్మీయుతుఁ = కృష్ణుని {లక్ష్మీయుతుడు - లక్ష్మీదేవితో కూడి ఉండువాడు , విష్ణువు}; పీతకౌశేయవాసు = కృష్ణుని {పీతకౌశేయవాసుడు - పచ్చని పట్టువస్త్రము ధరించినవాడు, విష్ణువు}; విలసితవామాంకవిన్యస్తదక్షిణచరణారవిందు = కృష్ణుని {విలసితవామాంకవిన్యస్తదక్షిణచరణారవిందుడు - విలాసముగా ఎడమతొడపైన ఉంచిన కుడికాలు యొక్క పాదము అను పద్మము కలవాడు, విష్ణువు}; శశ్వత్ప్రకాశు = కృష్ణుని {శశ్వత్ప్రకాశు - శాశ్వతమైన ప్రకాశము ఐనవాడు, విష్ణువు};

3-145.1-తే.| ఘనచతుర్బాహు = కృష్ణుని {ఘనచతుర్బాహు - గొప్పవైన చేతులు నాలుగు కలవాడు, విష్ణువు}; సుందరాకారు = కృష్ణుని {సుందరాకారు - సుందరమైన ఆకారము కలవాడు, విష్ణువు}; **ధీరుఁజెన్నుగల** - ధీరున్ = కృష్ణుని {ధీరుడు - మిక్కిలి ధీరత్వము కలవాడు , విష్ణువు}; చెన్ను = అందము; కల = కల; **లేతరావిపై** - లేత = లేత; రావి = రావిమ్రాకు; పైన్ = పై; వెన్నుమోపి = వీపు అనుకొని; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **వీరాసనాసీను** - వీరాసన = వీరాసనమున; ఆసీను = కూర్చున్నవానిని; **నన్నుఁగన్నతండ్రినానందపరిపూర్ణు** - నన్నున్ = నన్ను; కన్నతండ్రి = కన్నతండ్రి; ఆనందపరిపూర్ణు = కృష్ణుని {ఆనందపరిపూర్ణుడు - ఆనందమునకు పరిపూర్ణ రూపుడు, విష్ణువు}; దనుజహరుని = కృష్ణుని {దనుజహరుని - రాక్షసులను సంహరించువాడు, విష్ణువు};

3-146-మత్త.| **కంటిఁగంటి** - కంటిగంటి = చూసేను చూసేను; **భవాబ్ధిదాటఁగగంటినాశ్రితరక్షకుంగంటి** - భవ = సంసారము అను; అబ్ధిన్ = సాగరమును; దాటగన్ = దాటువిధానమును; కంటి = చూసితిని; ఆశ్రితరక్షకున్ = కృష్ణుని {ఆశ్రితరక్షకుడు - ఆశ్రయించినవారిని రక్షించువాడు, కృష్ణుడు}; కంటి = చూసితిని; **యోగిజనంబుడెందముగంటిఁజుట్టముఁగంటి** - యోగిజనంబుడెందమున్ = కృష్ణుని {యోగిజనంబుడెందము - యోగుల మనసులో ఉండు వాడు, విష్ణువు}; కంటి = చూసేను; చుట్టమున్ = బంధువును; కంటి = చూసేను; **ముక్కంటికింగనరానియొక్కటిఁగంటిఁదామరకంటిఁజేకొంటి** - ముక్కంటికింగనరానియొక్కటిన్ = కృష్ణుని {ముక్కంటికింగనరానియొక్కటి - శివునికి కూడ చూచుటకురాని ఏకేశ్వరుడు, విష్ణువు}; కంటి = చూసేను; తామరకంటిన్ = కృష్ణుని {తామరకంటి - పద్మములవంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; చేకొంటి = చేపట్టేను; **ముక్తివిధానముందలకొంటి** - ముక్తివిధానమున్ = కృష్ణుని {ముక్తివిధానము - ముక్తినిచేరు మార్గము, విష్ణువు}; తలకొంటి = చేరుకొన్నాను; **సౌఖ్యములందగన్** - సౌఖ్యములు = సౌఖ్యములు; అందగన్ = పొందగా;

3-147-వ.| **అయ్యవసరంబునంబరమభాగవతోత్తముండును** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమున; భాగవత = భాగవతులలో {భాగవతుడు - భాగవత సంప్రదాయము అనుసరించువాడు}; ఉత్తముండును = ఉత్తమమైనవాడును; **మునిజనసత్తముండును** - ముని = మునులుయైన; జన = జనమునందు; సత్తముండును = మిక్కిలి

మంచివాడైనవాడును; ద్వైపాయనసఖుండును - ద్వైపాయన = వేదవ్యాసుని {ద్వైపాయనసఖుడు - వేదవ్యాసుడు మైత్రేయుడు సాందీపని యీ ముగ్గురును పరాశరమహర్షి శిష్యులు బాల్యసఖులు }; సఖుండును = మిత్రుడును; పరమతపోధనుండునునఘశూన్యుండును - పరమ = అత్యుత్తమ; తపస్ = తపస్సు అను; ధనుండును = ధనముకలవాడును; అఘ = పాపములు; శూన్యుండును = లేనివాడును; యఖిలజనమాన్యుండును - అఖిల = సమస్తమైన; జన = జనముచేత; మాన్యుండును = పూజింపబడువాడును; బుధజనవిధేయుండునునగు - బుధ = బుద్ధమంతులైన; జన = జనులకు; విధేయుండును = విధేయుడును; అగు = అయిన; మైత్రేయుండు = మైత్రేయుడు; తీర్థాచరణంబుసేయుచుంజనిచని - తీర్థా = తీర్థ; ఆచరణంబున్ = యాత్రలు; చేయుచున్ = చేస్తూ; చనిచని = వెళ్ళివెళ్ళి;

3-148-మ.| కనియెందాపసపుంగవుండఖిలలోకఖ్యాతవర్ధిష్ణు - కనియెన్ = దర్శించెను; తాపసపుంగవుడు = మైత్రేయుడు {తాపసపుంగవుడు - తాపసులలో శ్రేష్టుడు, మైత్రేయుడు}; అఖిలలోకఖ్యాతవర్ధిష్ణున్ = కృష్ణుని {అఖిలలోకఖ్యాతవర్ధిష్ణుడు - సమస్త లోకస్థులచే కీర్తింపబడి అతిశయించు శీలము కలవాడు , విష్ణువు}; శోభనభాస్వత్పరిపూర్ణయౌవనకళాభ్రాజిష్ణు = కృష్ణుని {శోభనభాస్వత్పరిపూర్ణయౌవనకళాభ్రాజిష్ణు -శుభకరమై ప్రకాశిస్తున్న నిండుజవ్వనముయొక్కశోభచేప్రకాశించువాడు, విష్ణువు}; యోగీంద్రహృద్వనజాతైకచరిష్ణు = కృష్ణుని {యోగీంద్రహృద్వనజాతైకచరిష్ణు - యోగులలోశ్రేష్టులైనవారి హృదయపద్మములందు ఒకడై చరించువాడు }; కౌస్తుభముఖోద్యద్భూషణాలంకరిష్ణు = కృష్ణుని {కౌస్తుభముఖోద్యద్భూషణాలంకరిష్ణు - కౌస్తుభము మొదలగు ముఖ్యమైన మిక్కిలి ప్రకాశిస్తున్న భూషణములచే అలంకరింపబడినవాడు }; నిలింపాహితజిష్ణు = కృష్ణుని {నిలింపాహితజిష్ణు - నిలంప (దేవతల)కు అహిత (శత్రువులు) అగు రాక్షసులను జయించు శీలము కలవాడు , విష్ణువు}; విష్ణుఁబ్రభవిష్ణుంగృష్ణురోచిష్ణునిన్ - విష్ణున్ = కృష్ణుని {విష్ణువు - ప్రకాశించువాడు, హరి}; ప్రభవిష్ణున్ = కృష్ణుని {ప్రభవిష్ణుడు - సృష్టిగా పుట్టుకువచ్చే స్వభావము కలవాడు, విష్ణువు}; రోచిష్ణున్ = కృష్ణుని {రోచిష్ణుడు - ప్రకాశించు స్వభావము కలవాడు};

3-149-క.| తదనంతరంబ = తరువాత; హరిదన - హరిన్ = కృష్ణుని {హరి - సర్వసంచితపాపములను హరించువాడు, విష్ణువు}; తన = తన; హృదయాబ్జమునందు - హృదయ = హృదయము అను ; అబ్జము = పద్మము; అందు = లో; ముకుళితేక్షణముల - ముకుళిత = మూసిన; ఈక్షణములన్ = కన్నులలో; సమ్మదమునఁజూచుచునానత - సమ్మదమునన్ = సంతోషముతో; చూచుచున్ = చూస్తూ; ఆనత = వంచిన; వదనుండై - వదనుండు = శిరస్సు కలవాడు; ఐ = అయ్యి; యుండె - ఉండెన్ = ఉండెను; ముదమువఱలఁగననఘా - ముదము = సంతోషము; వఱలగన్ = అతిశయించగా; అనఘా = పుణ్యాత్ముడా;

3-150-వ.| అంత = అంతట; దగ్గఱనేతెంచియున్న - దగ్గఱన్ = దగ్గరకు; ఏతెంచి = వచ్చి; ఉన్న = ఉన్నట్టి; మైత్రేయుండు = మైత్రేయుడు; వినుచుండ = వింటూ ఉండగ; దరహాసచంద్రికా సుందరవదనారవిందుండును నానందసుధానిష్యంద కందళితహృదయుండును - దరహాస = చిరునవ్వు అను ; చంద్రికా = వెన్నెల తో; సుందర = అందమైన; వదన = ముఖము అను; అరవిందుండును = పద్మముకలవాడును; ఆనంద = ఆనందము అను; సుధా = అమృతము; నిష్యంద

= చిందుటచేత; కందళిత = వికసించిన; హృదయుండును = హృదయముకలవాడును; భక్తానురక్తదయాసక్తవిలోకనుండునునగు - భక్త = భక్తులయందు; అనురక్త = అనురాగముచేత; దయా = దయతో; సక్త = కూడిన; విలోకనుండును = కన్నులుకలవాడును; అగు = అయిన; పుండరీకాక్షుండు = కృష్ణుడు {పుండరీకాక్షుడు - పుండరీకముల (పద్మముల) వంటి కన్నులు ఉన్నవాడు}; నన్ను = నన్ను; నిరీక్షించి = చూసి; యిట్లని - ఇట్లు = ఈవిధముగ; అని = అని; యానతిచ్చె - ఆనతిచ్చె = చెప్పెను; పూర్వభవంబున - పూర్వ = పూర్వ; భవంబునన్ = జన్మలో; వసుబ్రహ్మలుసేయు - వసు = వసువులు {వసువు - కిరణరూపమున ఉండు ఒక రకమైన గణదేవత. అష్టవసువులు - 1 అవుడు 2 ధృవుడు 3 సోముడు 4 అధర్వుడు 5 అనిలుడు 6 ప్రత్యూషణుడు 7 అనలుడు 8 ప్రభాసుడు}; బ్రహ్మలు = బ్రహ్మలు {బ్రహ్మలు - బ్రహ్మజ్ఞాన స్వరూపులైన ఒకరకమైన గణదేవతలు. నవబ్రహ్మలు - 1 మరీచి 2 భరద్వాజుడు 3 అంగీరసుడు 4 పులస్త్యుడు 5 పులహుడు 6 క్రతువు 7 దక్షుడు 8 వశిష్టుడు 9 వామదేవుడు}; చేయు = చేయు; సత్త్రయాగంబున - సత్ర = సత్ర అను; యాగంబున = యాగములో; వసువై - వసువు = వసువు; ఐ = అయ్యి; భవదీయ = నీయొక్క; హృదయంబుననితరపదార్థంబులుగోరక - హృదయంబున = హృదయమున; ఇతర = ఇతరమైన; పదార్థంబులు = వానిని; కోరక = కోరుకొనక; మదీయ = నాయొక్క; పాదారవిందసేవంగాంక్షించితివిగావునఁదన్నిమిత్తంబున - పాద = పాదములు అను; అరవింద = పద్మముల; సేవన్ = సేవించుటను; కాంక్షించితివి = కోరితివి; కావున = కనుక; తత్ = ఆ; నిమిత్తంబునన్ = కారణముచేత; నేను = నేను; నీ = నీ; హృదయంబున = హృదయములో; వసియించి = ఉండి; సమస్తంబునుగనుచుండుదు - సమస్తంబును = అన్నిటిని; కనుచుండుదు = గమనించుచుండుదును; యాత్మారాముండునైన - ఆత్మ = ఆత్మయందు; రాముండను = వసించువాడను; ఐన = అయినట్టి; నన్నునెవ్వరేనియు - నన్ను = నన్ను; ఎవ్వరేనియు = ఎవరైనా; సదసద్వివేకులై - సత్ = సత్తు; అసత్ = అసత్తు; వివేకులు = వివేకము కలవారు; ఐ = అయినంత మాత్రమున; యెఱుంగంజాలరు - ఎఱుంగన్ = తెలిసికొన; చాలరు = లేరు; వారలకు - వారల = వారి; కున్ = కి; నేననగోచరుండనై - నేను = నేను; అగోచరుండను = కనిపించనివాడను; ఐ = అయ్యి; యుండుదు - ఉండుదు = ఉంటాను; మత్పరిగ్రహంబుగల - మత్ = నాయొక్క; పరిగ్రహంబున్ = స్వీకరించుట; కల = కలిగిన; నీకునీ - నీకున్ = నీకు; ఈ = ఈ; జన్మంబ = జన్మమే; కానిపునర్భవంబునొందకుండుటకు - కాని = కాని; పునర్భవంబు = పునర్జన్మంబు; ఒందక = పొందకుండగ; ఉండుటకున్ = ఉండుటకు; భవదీయపూర్వజన్మ - భవదీయ = నీయొక్క; పూర్వజన్మ = పూర్వజన్మలో; కృతసుకృతవిశేషఫలంబుకతంబుననియ్యాశ్రమంబున - కృత = చేసిన; సుకృత = పుణ్యకార్యముల; విశేష = విశేషమైన; ఫలంబునన్ = ఫలితముగా; ఈ = ఈ; ఆశ్రమంబునన్ = ఆశ్రమములో {ఆశ్రమము - మానవునికి బ్రహ్మచర్యాది వంటివే భగవంతునికి అనంత అవతారములు అనంత ఆశ్రమములు ?}; మత్పాదారవిందసందర్శనంబు - మత్ = నాయొక్క; పద = పాదములు అను; అరవింద = పద్మముల; దర్శనంబు = దర్శనము; కలిగె - కలిగెన్ = కలిగెను; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ; పద్మకల్పంబునందు - పద్మకల్పంబునన్ = పద్మకల్పము {పద్మకల్పము - ప్రస్తుతము జరుగుచున్న శ్వేతవరాహ కల్పమునకు ముందరి కల్పము, జీవుడు గర్భమున పడినది మొదలు బొడ్డు కోయుటవరకు గల సమయము పద్మకల్పము తరువాతది శ్వేతవరాహకల్పము }; అందు = లో; మన్నాభిపద్మమధ్యనిషణ్ణుండగు - మత్ = నాయొక్క; నాభి = నాభి యొక్క; పద్మ = పద్మము; మధ్య =

మధ్యన; నిషణ్ణుండు = ఆసీనుడు; అగు = అయిన; పద్మసంభవునకు - పద్మసంభవున = బ్రహ్మదేవున {పద్మసంభవుడు - పద్మమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; కున్ = కు; జన్మమరణాది - జన్మ = జన్మము; మరణ = మరణము; ఆది = మొదలైన; సంసృతినివర్తకంబును - సంసృతి = సంసారము (బంధము)ను ; నివర్తకంబును = తొలగించునదియును; యవిరతానశ్వరసౌఖ్యప్రవర్తకంబునునగు - అవిరత = ఎడతెగని; అనశ్వర = నశింపని; సౌఖ్య = సౌఖ్యమును; ప్రవర్తకంబునున్ = కలిగించునదియును; అగు = అయిన; మన్మహత్త్వంబుఁదెలియజేయునద్దివ్యజ్ఞానంబు - మత్ = నాయొక్క; మహత్త్వంబున్ = మహిమను; తెలియన్ = తెలియునట్లు; చేయున్ = చేసెడి; ఆ = ఆ; దివ్య = దివ్యమైన; జ్ఞానంబున్ = జ్ఞానమును; నీకునెఱింగింతు - నీకున్ = నీకు; ఎఱింగింతు = తెలుపుదును; అని = అని; యమ్మహనీయతేజోనిధి - ఆ = ఆ; మహనీయతేజోనిధి = కృష్ణుడు {మహనీయతేజోనిధి - మహిమాన్వితమైన తేజస్సునకు నిధి వంటివాడు, కృష్ణుడు}; యానతిచ్చిన - ఆనతిచ్చిన = శలవిచ్చిన; సుధాసమాన - సుధా = అమృతమునకు; సమాన = సాటియైన; సరసాలాపంబులు - సరస = సంతోషపూర్వక; ఆలాపంబులు = పలుకులు; కర్ణకలాంపంబులై - కర్ణ = చెవులకు; కలాపంబులు = ఇంపైనవి; ఐ = అయ్యి; మనస్తాపంబులంబాపిన - మనస్ = మనసు యొక్క; తాపంబులన్ = బాధలను; పాపిన = పోగొట్టగ; రోమాంచకంచుకిత - రోమాంచ = గగుర్పాటు అను ; కంచుకిత = అంగీధరించిన; శరీరుండనునానందభాష్పధారాసిక్తకపోలుండను - శరీరుండను = శరీరముకలవాడను; ఆనంద = ఆనందము వలని; బాష్ప = కన్నీటి; ధారా = ధారలచే; సిక్త = తడసిన; కపోలుండను = చెక్కిలికలవాడను; పరితోషసాగరాంతర్నిమగ్నమానసుండనునయి - పరితోష = సంతోషము అను; సాగర = సముద్రము; అంతర్ = లోపల; నిమగ్నుడను = ములిగినవాడను; అయి = అయి; యంజలిపుటంబు - అంజలి = దోసిలి అను; పుటంబున్ = మొగ్గను; నిటలతటంబున - నిటల = నుదురు; తటంబునన్ = ప్రదేశమున; ఘటియించి = హత్తించి; యిట్లంటి - ఇట్లు = ఈవిధముగ; అంటి = అన్నాను;

3-151-క.| పురుషోత్తమ = కృష్ణా {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు , విష్ణువు}; నీ = నీ; పదసరసీరుహధ్యానామృతాభిషేకస్ఫురణంగరమొప్పిన - పద = పాదములు అను; సరసీరుహ = పద్మము నందు; ధ్యాన = ధ్యానము అను; అమృత = అమృతముచే; అభిషేక = అభిషేకింపబడుట; స్ఫురణన్ = తోచినంతనే; కరము = మిక్కిలి; ఒప్పిన = చక్కనిది అయిన; నా = నా; చిత్తమితర - చిత్తమున్ = మనసున; ఇతర = ఇతరమైన; వస్తువులందు - వస్తువులు = వస్తువులు; అందు = పై; వాంఛఁదగులునె - వాంఛ = కోరిక; తగులునె = కలుగునా; యెందున్ - ఎందున్ = ఎలాగైన;

3-152-చ.| జననములేని - జననము = పుట్టుక; లేని = లేని; నీవు = నీవు; భవసంగతినొందుటకేమి - భవ = జన్మలతో; సంగతిన్ = సంబంధము; ఒందుట = పొందుట; కున్ = కి; ఏమి = ఏమిటి; కారణంబనియునుఁగాలసంహారుండవై - కారణంబు = కారణము; అనియున్ = అనియును; కాల = కాల స్వరూపమున; సంహారుండవు = సంహరించువాడవు; ఐ = అయ్యి; జగముల్ = లోకములు; వెలయించు = సృష్టించు; నీవు = నీవు; పాయనిరిపుభీతికై - పాయని = వదలని; రిపు = శత్రువుల వలన; భీతి = భయమున; కై = కై; సరిదుదంచితదుర్గమునాశ్రయించుటెట్లనియును - సరిత్ = నీటిచే;

ఉదంచిత = చుట్టబడిన; దుర్గమున్ = కోటను; ఆశ్రయించుట = ఆశ్రయించుట; ఎట్లు = ఏమిటి; అనియును = అనియును; దేవ = కృష్ణా {దేవ - దివికి సంబంధించిన వాడు, దేవుడు, విష్ణువు}; నామనమునందుఁదలంతు - నా = నా; మనము = మనసు; అందు = లో; తలంతు = తలచెదను; సరోజలోచనా = కృష్ణా {సరోజలోచనుడు - సరోజము (పద్మము)ల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు};

3-153-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-154-క.| శ్రీరమణీశ్వర = కృష్ణా {శ్రీరమణీశ్వరుడు - శ్రీ (లక్ష్మీదేవి) భర్త, విష్ణువు}; నీవాత్మారాముఁడవయ్యు - నీవు = నీవు; ఆత్మా = ఆత్మయందు; రాముండవు = వసించువాడవు; అయ్యున్ = అయినప్పటికిని; లీలఁదరుణీకోటింగోరి - లీలన్ = లీలకొరకై; తరుణీ = స్త్రీల; కోటిన్ = సమూహమును; కోరి = కోరి; రమించితివనియును - రమించితివి = సుఖించితివి; అనియును = అనియును; వారక = అవశ్యము; యేఁదలఁతు - ఏన్ = నేను; తలతు = భావింతును; భక్తవత్సల = కృష్ణా {భక్తవత్సలుడు - భక్తులయెడ వాత్సల్యము కలవాడు, విష్ణువు}; కృష్ణా = కృష్ణా {కృష్ణుడు - నల్లనివాడు};

3-155-క.| పరతత్త్వజ్ఞులుగరుణాకర - పరతత్త్వజ్ఞలు = పరబ్రహ్మమునుతెలిసినవారు; కరుణాకర = కృష్ణా {కరుణాకరు - కరుణకు నివాసమైనవాడు, కృష్ణుడు}; నిను = నిన్ను; సంసారరహితునిగాఁదలపోయన్నరసి - సంసార = సంసారబంధములు; రహితుని = లేనివాడు; కాన్ = అయినట్లు; తలంపోయన్ = భావించుటకు; అరసి = ప్రయత్నించి; నినుఁగాంచుటెల్లనుగరమరుదు - నినున్ = నిన్ను; కాచుట = చూచుట; ఎల్లను = అంతా; కరము = మిక్కిలి; అరుదు = విశేషమైనది; తలంచిచూడఁగమలాధీశ - తలంచి = తరచి; చూడన్ = చూస్తే; కమలాధీశ = కృష్ణా {కమలాధీశ - కమల (లక్ష్మీదేవి) భర్త, విష్ణువు};

3-156-వ.| దేవా = కృష్ణా; నీవఖండితవిజ్ఞానరూపాంతఃకరణుండవయ్యును - నీవు = నీవు; అఖండిత = అనంతమైన; విజ్ఞాన = విజ్ఞానముయొక్క; రూప = స్వరూపమే; అంతఃకరణుండవు = ఆత్మగాకలవాడవు {అంతఃకరణము - మనసులోపలి ఇంద్రియము, ఆత్మ}; అయ్యున్ = అయినప్పటికిని; ముగ్ధభావంబునఁబ్రమత్తునిచందంబున - ముగ్ధ = అమాయకమయిన; భావంబునన్ = వానివలె; ప్రమత్తుని = నిర్లక్ష్యుని; చందంబునన్ = వలె; విమోహికైవడింబ్రవర్తించుచునెందేనినొదిఁగి - విమోహి = మిక్కిలిమోహమునపడినవాని; కైవడిన్ = వలె; ప్రవర్తించుచు = ప్రవర్తిస్తూ; ఎందేని = ఎక్కడో; ఒదిగి = లొంగి; యుండుటందలంచి - ఉండుటన్ = ఉండుటను; తలంచి = తలచుకొని; నా = నా; డెందంబుగుందుచుండు - డెందము = మనసు; కుందుచున్ = దుఃఖపడుతూ; ఉండున్ = ఉండును; అరవిందలోచన = కృష్ణా {అరవిందలోచనుడు - అరవిందము (పద్మము)ల వంటి కన్నులు కలవాడు , విష్ణువు}; సురవందిత = కృష్ణా {సురవందిత - దేవతలకును వందనీయుడు, విష్ణువు}; ముకుంద = కృష్ణా {ముకుందుడు - విష్ణువు}; ఇందిరాసుందరీరమణ = కృష్ణా {ఇందిరాసుందరీరమణ - ఇందిరాసుందరి (లక్ష్మీదేవి) రమణ (భర్త) , విష్ణువు}; సరస్వతీరమణునకుంగరుణించిన - సరస్వతీరమణున్ = బ్రహ్మదేవున {సరస్వతీరమణుడు - సరస్వతీదేవి రమణ (భర్త), బ్రహ్మదేవుడు}; కున్ = కు; కరుణించిన = దయతో ఇచ్చిన; సుజ్ఞానంబుధరించుశక్తి - సుజ్ఞానంబున్ = విజ్ఞానమును; ధరించు = తెలిసికొను; శక్తి = శక్తి; నాకుంగలదేనిఁగృపసేయుము

- నాకున్ = నాకు; కలదేని = ఉంటే; కృపసేయుము = దయసేయుము; భవదీయశాసనంబు - భవదీయ = నీయొక్క; శాసనంబు = శాసనము; ధరియించి = స్వీకరించి; భూరిసంసారపారావారోత్తరణంబుసేయుదు - భూరి = మిక్కిలిపెద్దదైన; సంసార = సంసారము అను; పారావార = సముద్రమును; ఉత్తరణంబు = దాటుట; చేయుదున్ = చేసెదను; అని = అని; విన్నవించి = విన్నపముచేసి; బహుభంగులంబ్రస్తుతించిన - బహు = అనేక; భంగుల = విధములుగ; స్తుతించిన = స్తుతింపగా; భగవంతుడునుఁబ్రపన్నపారిజాతంబునునైన - భగవంతుడును = పూజ్యుడును; ప్రపన్నపారిజాతంబును = ఆశ్రయించినవారికి కల్పవృక్షము వంటివాడును; ఐన = అయిన; కృష్ణుండు = కృష్ణుడు; పరతత్త్వనిర్ణయంబుసెఱింగిచిన - పరతత్త్వ = పరబ్రహ్మస్వరూప; నిర్ణయంబున్ = నిర్ణయ విజ్ఞానము (పరవిద్య)ను; ఎఱింగించిన = తెలిపిన;

3-157-క.| సరసిలోచనకరుణాపరిలబ్ధజ్ఞానకలితభావుండనగుటం - సరసిజలోచన = కృష్ణుని {సరసిజలోచనుడు - సరసున జ(పుట్టిన) (పద్మము)లవంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; కఱుణా = దయచేత; పరిలబ్ధ = చక్కగ లభించిన; జ్ఞాన = జ్ఞానము; కలిత = కలిగిన; భావుండను = స్వభావముకలవాడను; అగుటన్ = అయ్యి ఉండుటచే; హరితత్త్వవేదినై - హరితత్త్వవేదిన్ = భాగవతుడను {హరితత్త్వవేది - హరి (భగవంతుని) తత్త్వమును వేది (తెలిసినవాడు) , భాగవతుడు}; ఐ = అయ్యి; తచ్చరణసరోజములకెరఁగి - తత్ = అతని; చరణ = పాదములు అను; సరోజముల = పద్మముల; కిన్ = కి; ఎరగి = నమస్కరించి; సమ్మతితోడన్ - సమ్మతి = ఇచ్ఛా; తోడన్ = పూర్వకముగా;

3-158-క.| హరిపదజలరుహవిరహాతురతన్ - హరి = కృష్ణుని {హరి - సర్వసంగములను హరింపజేయు వాడు, విష్ణువు}; పద = పదములు అను; జలరుహ = పద్మముల {జలరుహము - జలమున పుట్టినది, పద్మము}; విరహ = ఎడబాటు; ఆతురతన్ = బాధతో; దుర్దాంతదుఃఖతోయధిఁగడవన్ - దుర్దాంత = అణచుకొనలేని; దుఃఖ = దుఃఖము అను; తోయధిన్ = సముద్రమును {తోయధి - తోయము (నీటి)కి నివాసము, సముద్రము}; కడవన్ = దాటుటకు; వెరపేది = ఉపాయములేక; తిరుగవలసెను = తిరగవలసివచ్చెను; సరసిజభవకల్పవిలయసమయము - సరసిజభవ = బ్రహ్మ {సరసిజభవడు - సరసున జ(పుట్టిన) (పద్మము)న పుట్టిన వాడు, బ్రహ్మదేవుడు}; కల్ప = కల్పము; విలయ = ప్రళయ, కల్పాంత; సమయము = కాలము; దాఁకన్ - దాకన్ = వరకూ;

3-159-వ.| ఇట్లుదిరుగుచు - ఇట్లు = ఈవిధముగ; తిరుగుచు = తిరుగుతూ;

3-160-మ.| నరనారాయణదాపసాశ్రమపదౌన్నత్యంబునంబొల్చు - నరనారాయణ = నరనారాయణుల; తాపస = తపసుచేసికొను; ఆశ్రమ = ఆశ్రమము; పద = ప్రదేశము యొక్క; ఔన్నత్యంబునన్ = గొప్పతనమున; పొల్చు = అతిశయించు; భాసుర మందార రసాల సాల వకుళాశోకామ్ల పున్నాగ కేసర జంబీర కదంబ నింబ కుటజాశ్వత్థస్ఫురన్మల్లికా కరవీర క్షితిజాభిరామ - భాసుర = ప్రకాశిస్తున్న; మందార = మందారముచెట్లు; రసాల = తీయమామిడి చెట్లు; సాల = మద్దిచెట్లు; వకుళ = పొగడచెట్లు; అశోక = నరమామిడిచెట్లు; ఆమ్ల = ఉసిరిచెట్లు; పున్నాగ = పొన్నచెట్లు; కేసర = చిటికేసరముచెట్లు; జంబీర = నిమ్మచెట్లు; కదంబ = కడిమిచెట్లు; నింబ = వేపచెట్లు; కుటజ = కొండమల్లెచెట్లు; అశ్వత్థ = రావిచెట్లు; స్ఫురన్ = తమ్మికచెట్లు; మల్లిక = మల్లి; కరవీర = గన్నేరు; క్షితిజ = చెట్ల {క్షితిజము -

భూమిని పుట్టినది, చెట్టు}; అభిరామన్ = అందముతో ఒప్పుచున్నట్టి; బదరీకాంతారసేవారతిన్ - బదరికా = బదరిక అను {బదరిక - రేగుచెట్లతో ఉన్న ప్రదేశము}; కాంతార = ఆశ్రమమును; సేవా = సేవించవలెనను; రతిన్ = కుతూహలముతో;

3-161-క.| చనుచున్నవాఁడనని - చనుచున్ = వెళ్ళుతూ; ఉన్నవాడను = ఉన్నాను; అని = అని; పల్కిన = పలికిన; పలుకులకులికి - పలుకుల = మాటల; కున్ = కు; ఉలికి = ఉలిక్కిపడి; కళవళించుచు - కళవళించుచున్ = కంగారుపడుతూ; విదురుండనుపమశోకార్ణవమున - విదురుండు = విదురుడు; అనుపమ = సాటిలేని; శోక = శోకము అను; ఆర్ణవమున = సముద్రమున; మునిఁగియు - మునిగియున్ = మునిగినప్పటికిని; నిజయోగసత్త్వమునఁదరియించెన్ - నిజ = తన; యోగ = యోగ; సత్త్వమునన్ = బలముచే; తరియించెన్ = దాటెను;

3-162-వ.| ఇట్లు = ఈవిధముగ; విదురుండు = విదురుడు; శోకపావకునిందనవివేకజలంబులనార్చి - శోక = శోకము అను; పావకున్ = అగ్నిని; తన = తనయొక్క; వివేక = వివేకము అను; జలంబులన్ = నీటితో; ఆర్చి = ఆర్పి; యుద్ధవునకిట్లనియె - ఉద్ధవున = ఉద్ధవున; కున్ = కు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-163-మ.| అనఘా = పుణ్యాత్ముడా; యుద్ధవ - ఉద్ధవా = ఉద్ధవుడా; నీకుఁగృష్ణుఁడసురేంద్రారాతి - నీకు = నీకు; కృష్ణుడు = కృష్ణుడు; అసురేంద్రారాతి = కృష్ణుడు {అసురేంద్రారాతి - రాక్షసులకు ఆరాతి (శత్రువు)}; మన్నించి = గౌరవించి; చెప్పినయధ్యాత్మరహస్యతత్త్వవిమలాభిజ్ఞానసారంబు - చెప్పిన = చెప్పినట్టి; ఆధ్యాత్మ = ఆత్మవిద్యా; రహస్య = రహస్యమైన; తత్త్వ = తత్త్వము యొక్క; విమల = నిర్మలమైన; అభి = శ్రేష్ఠమైన; జ్ఞాన = జ్ఞానము యొక్క; సారము = సారమును; బోరన = శీఘ్రముగ; నన్నుంగరుణించి - నన్నున్ = నన్ను; కరుణించి = కరుణించి; చెప్పినఁగృతార్థత్వంబుబొందెదన్ - చెప్పినన్ = చెప్పినచో; కృతార్థత్వంబున్ = ధన్యతను; పొందెదన్ = పొందెదను; విను = వినుము; పుణ్యాత్ములు = పుణ్యాత్ములు; శిష్యసంఘములనుర్వింబ్రోవరే - శిష్య = శిష్యుల; సంఘములన్ = సమూహములను; ఉర్విన్ = భూమిమీద; ప్రోవరే = ఉద్ధరించరా; వెండియున్ = ఇంకనూ;

3-164-క.| భగవద్భక్తులు - భగవత్ = భగవంతుని; భక్తులు = భక్తులు; సుజనులుఁదగవెఱిఁగి - సుజనులున్ = మంచివారు; తగవెఱిగి = ధర్మముతెలిసి; పరోపకారతాత్పర్యవివేకగరిష్ఠులై - పరోపకార = పరోపకారము నందలి; తాత్పర్య = నిష్టచేత; వివేక = వివేకమున; గరిష్టులు = గొప్పవారు; ఐ = అయ్యి; చరింతురు = ప్రవర్తింతురు; జగతింబొగడొంది - జగతిన్ = లోకముచేత; పొగడు = కీర్తింపబడుటను; ఒంది = పొంది; వృష్ణిసత్తమ - వృష్ణి = వృష్ణికులమున పుట్టిన; సత్తమ = మహనీయుడా; యెందున్ - ఎందున్ = ఎక్కడైనను;

3-165-క.| అనవుడునుద్ధవుఁడవ్విదురునకిట్లనుననఘ - అనవుడు = అనగా; ఉద్ధవుడు = ఉద్ధవుడు; ఆ = ఆ; విదురున = విదురున; కున్ = కు; ఇట్లు = ఈవిధముగ; అనున్ = అనెను; అనఘా = పుణ్యాత్ముడా; మునివరుఁడు - ముని = మునులలో; వరుడు = శ్రేష్టుడు; సాక్షాద్విష్ణునిభుండగు - సాక్షాత్ = సాక్షాత్తు; విష్ణు = విష్ణువునకు; నిభుండు = సమానుడు; అగు = అయిన; మైత్రేయుఁడుదనమనమున - మైత్రేయుడు = మైత్రేయుడు; తన = తన; మనమునన్ =

మనసులో; మనుజగతి - మనుజ = మానవ; గతిన్ = స్థితిన్, జన్మమును; వదలఁదలఁచి - వదలన్ = వదలాలని; తలచి = తలచి; తగన్ = శీఘ్రముగ;

3-166-క.| హరి - హరిన్ = కృష్ణుని {హరిన్ - పాపములను హరించు వాడు, విష్ణువు}; మురభేది - మురభేధిన్ = కృష్ణుని {మురభేది - మురాసురుని భేదించిన వాడు,విష్ణువు}; పరాపరుఁగరుణాకరుఁదలఁచునట్టి - పరాపరున్ = కృష్ణుని {పరాపరుడు - స్థూల (పరము) సూక్ష్మము (అపరము)లు తానైనవాడు,విష్ణువు}; కరుణాకరున్ = కృష్ణుని {రుణాకరుడు - దయకు ఆకరుడు (నివాసము)యైనవాడు, విష్ణువు}; తలచున్ = ధ్యానించున; అట్టి = అట్టి; ఘనుఁడమ్మునికుంజరుకడకేఁగిననాతడుగరమర్థిందెలుపు - ఘనుడు = గొప్పవారు; ఆ = ఆ; ముని = మునులలో; కుంజరు = శ్రేష్ఠుని; కడ = దగ్గర; కున్ = కు; ఏగిన = వెళ్ళిన; ఆతడు = అతడు; కరము = మిక్కిలి; అర్థిన్ = కుతూహలముతో; తెలుపు = తెలియజేయును; సాత్వికజ్ఞానంబున్ - సాత్విక = సాత్వికమైన; జ్ఞానంబునన్ = జ్ఞానమును;

3-167-వ.| అని = అని; యుద్ధవుండు - ఉద్ధవుండు = ఉద్ధవుడు; విదురుంగూడి - విదురున్ = విదురునితో; కూడి = కలిసి; చనిచని = వెళ్ళి;

3-168-ఉ.| ముందటఁగాంచెనంత - ముందటన్ = ఎదురుగా; కాంచెన్ = చూసెను; అంత = అంతట; బుధముఖ్యుఁడు - బుధ = జ్ఞానులలో; ముఖ్యుడు = శ్రేష్టుడు; హల్లకఫుల్లపద్మనిష్యందమరందపానవిలసన్మదభృంగజలత్తరంగ - హల్లక = కలువ; ఫుల్లపద్మ = వికసించినపద్మములనుండి; నిష్యంద = చిందుతున్న; మరంద = తేనె; పాన = తాగి; విలసత్ = శోభిల్లుతూ; మద = పరవశించిన; భృంగ = తుమ్మెదలు; చలత్ = కదులుతున్న; తరంగ = అలలు; మాకందలవంగలుంగలతికాచయసంగ - మాకంద = మామిడి; లవంగ = లవంగ; లుంగ = మాదీఫల; లతికా = లతల; చయ = గుంపుని; సంగ = కలిసి ఉన్న; సురాంగనాశ్రితానందితపుణ్యసంగ - సుర = దేవతా; అంగనా = స్త్రీలచే; ఆశ్రిత = ఆశ్రయింపబడిన; ఆనందిత = ఆనందముగలిగింపబడిన; పుణ్య = పుణ్యము; సంగ = అంటినది; యమునన్ = యమునానదిని; భవభంగ - భవ = సంసారబంధములను; భంగ = తెంపునది; శుభాంగ - శుభ = శోభనకరమైన; అంగన్ = దేహముకలదానిని; నర్మిలిన్ = ఆపేక్షగా;

3-169-క.| కని = చూసి; డాయనేఁగి - డాయన్ = డగ్గరకు; ఏగి = వెళ్ళి; మోదంబునఁ దత్సరి దమలపులినభూములఁ దగ నాదినశేషము - మోదంబునన్ = సంతోషముతో; తత్ = ఆ; సరిత్ = నదియొక్క; అమల = నిర్మలమైన; పులినభూములన్ = ఇసకతిన్నెలందు; తగన్ = అలా; ఆ = ఆ; దినశేషము = రాత్రి {దినశేషము - ఆనాటికి మిగిలిన సమయము, రాత్రి}; నివసించెను = ఉండెను; వనజోదరపాదపద్మవశమానసుఁడై - వనజోదర = కృష్ణుని {వనజోదరుడు - వనము (నీటి)లో జ (పుట్టిన) (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}; పాద = పాదములు అను; పద్మ = పద్మములకు; వశ = వశమైన; మానసుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి;

3-170-క.| **మఱునాఁడు** - మఱునాడు = తరువాతిరోజు; రేపకడ = ప్రాభాతకాలమున; **భాసురపుణ్యుఁడు** - భాసుర = ప్రకాశించుచున్; పుణ్యుడు = పుణ్యము కలవాడు; ఘనుడు = గొప్పవాడు; **మధునిషూదనచరణస్మరణ** - మధునిషూదనుడు = కృష్ణుని {మధునిషూదనుడు - మధు అను రాక్షసుని నిషూద (సంహరించి)నవాడు, విష్ణువు}; చరణ = పాదములను; స్మరణ = ధ్యానించుట అను; **క్రీడాకలితుఁడుదరియించెంగలుషగహనదహనన్** - క్రీడా = క్రీడతో; కలితుడు = కలసి ఉన్నవాడు; తరియించెన్ = దాటెను; కలుష = పాపములు అను; గహన = అడవులను; దహనన్ = దహించుదానిని; యమునన్ = యమునానదిని;

3-171-వ.| **ఇట్లుద్ధవుండు** - ఇట్లు = ఈవిధముగ; ఉద్ధవుండు = ఉద్ధవుడు; **యమునానదినుత్తరించి** - యమునా = యమున అను ; నదిని = నదిని; ఉత్తరించి = దాటి; **బదరికాశ్రమంబునకుంజనియె** - బదరిక = బదరిక అను {బదరి - రేగుచెట్టు}; ఆశ్రమమున = అశ్రమమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అనిన = అనగా; విని = విని; **రాజేంద్రుండు** - రాజ = రాజులలో; ఇంద్రుడు = శ్రేష్టుడు; **యోగీంద్రునకిట్లనియె** - యోగి = యోగులలో; ఇంద్రున్ = శ్రేష్టుని; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-172-క.| **శౌరియునతిరథవరులు** - శౌరియున్ = కృష్ణుడును; అతిరథ = అతిరథులలో; వరులు = శ్రేష్టులు; మహారథులు = మహారథులు; సమరథులు = సమరథులు; **యదుబలాధిపులెల్లంబోరిఁ** - యదు = యాదవ; బల = బలములో; అధిపులు = గొప్పవారు; ఎల్లన్ = అందరూ; పోరిన్ = పోరులో; **మృతిఁబొందనుద్ధవుఁడేరీతిన్** - మృతిన్ = మరణమును; పొందన్ = పొందగా; ఉద్ధవుడు = ఉద్ధవుడు; ఏ = ఏ; రీతిన్ = విధముగ; **బ్రతికె** - బ్రతికెన్ = బతికెను; **నాకునెఱిగింపు** - నాకున్ = నాకును; ఎఱిగింపు = తెలియజేయుము; తగన్ = శ్రీఘ్రముగ;

3-173-సీ.| నావుడు = అనగా; **రాజేంద్రునకు** - రాజ = రాజులలో; ఇంద్రున = శ్రేష్టున; కున్ = కు; **శుకయోగీంద్రుఁడిట్లను** - శుక = శుకుడు అను ; యోగి = యోగులలో; ఇంద్రుడు = శ్రేష్టుడు; ఇట్లు = ఈవిధముగ; అను = అనెను; మున్ను = పూర్వము; **లోకేశుచేత** - లోకేశు = బ్రహ్మదేవుడు {లోకేశుడు - లోకములకు ప్రభువు, బ్రహ్మదేవుడు}; చేత = చే; **సంప్రార్థితుండైన** - సంప్రార్థితుండు = చక్కగాప్రార్థింపబడినవాడు; ఐన = కాగా; జలరుహనాభుండు = కృష్ణుడు {జలరుహనాభుడు - నీటిలో పుట్టినది (పద్మము) బొడ్డున కలవాడు, విష్ణువు}; **వసుమతిపై** - వసుమతి = భూమి; పైన్ = మీద; **యదువంశమందునుదయించి** - యదు = యాదవ; వంశమునన్ = వంశము; అందున్ = లో; ఉదయించి = పుట్టి; **తనుఁదాన** - తనున్ = తనను; తాన = తనే; **మదిలోనఁజింతించి** - మదిన్ = మనసు; లోనన్ = లో; చింతించి = భావించుకొని; **తెలివొంది** - తెలివి = తెలుసు; ఒంది = కొని; **యాత్మీయకులవినాశమొనరించి** - ఆత్మీయ = తనయొక్క; కుల = వంశము; వినాశము = నశించుట; ఒనరించి = చేసి; **తానుబంచోపనిషణ్మయమగు** - తానున్ = తనను; పంచ = ఐదు; ఉపనిషత్ = ఉపనిషత్తులచే; మయము = నిండిఉన్నది; అగు = అయిన; **దివ్యదేహంబునందుఁజెందఁదలఁచి** - దివ్య = భౌతికముకాని దివ్యమైన; దేహంబున్ = శరీరమును; చెందన్ = చేర; తలచి = భావించి;

3-173.1-తే.| విజ్ఞానతత్త్వంబున - విజ్ఞాన = పరా; తత్త్వమున = తత్త్వజ్ఞానముతో; ధరణిమీఁద - ధరణి = భూమి; మీద = మీద; దాల్చి - తాల్చి = ధరించి; జనకోటికెఱిఁగింపఁదగినధీరుఁడుద్ధవుఁడుదక్కనితరులేనోపరితండు - జన = జనుల; కోటి = సమూహముల; కిన్ = కి; ఎఱిగింపన్ = తెలియజేయుటకు; తగిన = తగినట్టి; ధీరుడు = ధీరుడు, విద్వాంసుడు; ఉద్ధవుడు = ఉద్ధవుడు; తక్క = తప్ప; ఇతరులు = ఇంకొకరు; లేనోపరు = సమర్థులుకారు; ఇతండు = ఇతడు; నిర్జితేంద్రియుఁడాత్మసన్నిభుఁడటంచు - నిర్జిత = జయించిన; ఇంద్రియ = ఇంద్రియములు కలవాడు; ఆత్మ = తనకు; సన్నిభుడు = సమానమై ఉండువాడు; అటంచున్ = అంటూ;

3-174-తే.| క్షితిపై - క్షితి = భూమి; పైన్ = మీద; నిలిపిన = నియమించిన; కతముననతనికి - కతమున = కారణమున; అతనికిన్ = అతనికి; మృతిదొరకదయ్యెనవనీశ - మృతి = మరణము; దొరకదు = చెందకపోవుట; అయ్యెన్ = జరిగినది; అవనీశ = రాజా {అవనీశుడు - అవని (భూమి)కి ప్రభువు, రాజు}; రమాపతియభిమానముగలిగిన - రమాపతి = కృష్ణుని {రమాపతి - రమ (లక్ష్మీదేవి) భర్త, విష్ణువు}; అభిమానము = అభిమానము; కలిగిన = కలిగినట్టి; యతిపుణ్యుఁడు - అతి = మిక్కిలి; పుణ్యుడు = పుణ్యాత్ముడు; చనియె - చనియెన్ = వెళ్ళెను; బదరికాశ్రమమునకున్ - బదరిక = బదరిక అను {బదరికాశ్రమము - రేగు చెట్లవనమున కల ఆశ్రమము}; ఆశ్రమమున = ఆశ్రమమున; కున్ = కు;

3-175-వ.| అంత = అంతట;

3-176-క.| ఉద్ధవుఁడరిగిన - ఉద్ధవుడు = ఉద్ధవుడు; అరిగిన = వెళ్ళిన; పిదప = తరువాత; సమిద్ధపరిజ్ఞాను - సమిద్ధ = చక్కటి పరిశుద్ధమైన ; పరిజ్ఞాను = విజ్ఞానము కలవాని; సుజనహితు - సుజన = మంచివారికి; హితు = ఇష్టుడు; మైత్రేయున్ = మైత్రేయుని; వృద్ధజనసేవ్యుఁడాపసవృద్ధశ్రవుఁజూఁడగోరి - వృద్ధ = పెద్ద; జన = వారిచే; సేవ్యున్ = సేవింపబడువానిని; తాపస = తపోధనులలో; వృద్ధశ్రవున్ = శ్రేష్ఠుని {వృద్ధశ్రవుడు - వృద్ధ (పండితుల)చే శ్రవుడు (కీర్తింపబడు) వాడు, ఇంద్రుడు}; చూడన్ = చూడవలెనని; కోరి = కోరికతో; విదురుఁడుగడఁకన్ - విదురుడు = విదురుడు; కడకన్ = పూనికతో;

3-177-వ.| యమునానది - యమునా = యమున అను ; నదిన్ = నదిని; దాఁటి - దాటి = దాటి; కతిపయప్రయాణంబులంబుణ్యనదులును - కతిపయ = చాలా; ప్రయాణంబులన్ = అంచెలప్రయాణాలతో; పుణ్య = పుణ్యవంతమైన; నదులును = నదులను; హరిక్షేత్రంబులును - హరి = విష్ణువు ఉన్న; క్షేత్రంబులును = ప్రదేశములను; దర్శించుచునతిత్వరితగమనంబున - దర్శించుచున్ = చూచుచు; అతి = మిక్కిలి; త్వరిత = వేగవంతమైన; గమనంబునన్ = గమనముతో;

3-178-క.| చనిచని = వెళ్ళి; ముందటఁగనుఁగొనె - ముందటన్ = ఎదురుగ; కనుగొనె = చూసెను; ఘనపాపతమఃపతంగఁ గరుణాపాంగం గనదుత్తుంగతరంగన్ - ఘన = పెద్దపెద్ద; పాప = పాపములు అను; తమః = చీకటిని; పతంగన్ = పోగొట్టునదియును; కరుణా = దయతో కూడిన; అపాంగన్ = కటాక్షము కలది; కనత్ = చలిస్తున్న; ఉత్తుంగ = ఎత్తైన;

తరంగన్ = అలలుకలదానిని; **జనవరనుతబహుళపుణ్యసంగన్** - జన = జనులలో; వర = శ్రేష్ఠులచే; నుత = స్తోత్రముచేయబడు; పుణ్య = పుణ్యలు; బహుళ = అనేకులతో; సంగన్ = కూడి ఉన్నదానిన; గంగన్ = గంగను;

3-179-క.| **అందునరవిందసౌరభనందిత** - అందున్ = అందులో; అరవింద = పద్మముల; సౌరభన్ = పరిమళముచేత; అందిత = అలదబడిన; **పవమానధూతనటదూర్మిపరిస్పందితకందశీకర** - పవమాన = గాలికి; ధూత = ఎగసి; నటత్ = నాట్యముచేయుచున్న; ఊర్మిన్ = అలలుకు; పరిస్పందిత = ప్రతిస్పందిస్తూ; కందళీ = తుళ్ళుతున్న; శీకర = తుంపరల యొక్క; **సందోహలసత్ప్రవాహజలమజ్జనుఁడై** - సందోహ = సమూహములు; లసత్ = ప్రకాశముకలిగి; ప్రవాహ = ప్రవహిస్తున్న; జలన్ = నీటిలో; మజ్జనుడు = స్నానముచేసినవాడు; ఐ = అయ్యి;

3-180-సీ.| **ఘనసారరుచివాలుకాసముదంచిత** - ఘనసార = కర్పూరపు పలుకులు ; రుచిన్ = వంటి; వాలుకా = ఇసుకరేణువులచే; సమ = చక్కగా; ఉదంచిత = ఒప్పుతున్న; **సైకతవేదికాస్థలమునందు** - సైకత = ఇసుక; వేదికా = తిన్నెలపైని; స్థలమున్ = ప్రదేశము; అందున్ = లో; **యమనియమాదియోగాంగక్రియానిష్టఁబూని** - యమ = యమము; నియమ = నియమము; ఆది = మొదలైన; యోగ = యోగము యొక్క {అష్టాంగయోగ మార్గములు - 1 యమము 2 నియమము 3 ఆసనము 4 ప్రాణాయామము 5 ప్రత్యాహారము 6 ధారణ 7 ధ్యానము 8 సమాధి అని ఎనిమిది (8)}; అంగ = అంగ; క్రియా = క్రియల; నిష్టన్ = నిష్టను; పూని = వహించి; **పద్మాసనాసీనుఁడగుచు** - పద్మాసనా = పద్మాసనముతో {పద్మాసనము - పద్మము వంటి ఆకారము కల (విశిష్టమైన) ఆసనము }; ఆసీనుడు = కూర్చున్నవాడు {ఆసనము - యోగక్రియాచరణాదులకై ప్రత్యేక ఆకారములలో అవయవములను ఉంచుకొనుస్థితి }; అగుచున్ = అవుతూ; **హరిపాదసరసీరుహన్యస్తచిత్తుఁడై** - హరి = కృష్ణుని; పాద = పాదములు అను; సరసీరుహ = పద్మముల యందు {సరసీరుహము - నీట పుట్టినది, పద్మము}; న్యస్త = లగ్నముచేసిన; చిత్తుడు = మనసుకలవాడు; ఐ = అయ్యి; **బాహ్యేంద్రియవ్యాప్తిఁబాఱఁదోలి** - బాహ్య = వెలుపలి {బాహ్యేంద్రియములు - వెలుపలి కన్ను మొదలగు పంచేంద్రియములు}; ఇంద్రియ = ఇంద్రియముల; వ్యాప్తిన్ = ప్రవర్తనను; పాఱఁదోలి = పోగొట్టి; **సకలవిద్వజ్జనస్తవనీయసముచితాచారవ్రతోపవాసములఁగ్రుస్సి** - సకల = సమస్త; విద్వజ్జన = విద్వాంసులచే; స్తవనీయ = స్తుతింబడుటకు; సముచిత = తగినట్టి; ఆచార = ఆచారములు; వ్రత = వ్రతములతోను; ఉపవాసములన్ = ఉపవాసములతోను; క్రుస్సి = చిక్కి;

3-180.1-తే.| **యున్న** - ఉన్న = ఉన్నట్టి; పుణ్యాత్ము = పుణ్యాత్ముని; **విగతవయోవికారు** - విగత = విడిచిన; వయస్ = వయస్సు యొక్క; వికారు = వికారములుకలవానిని; **వినుతసంచారు** - వినుత = కీర్తింపబడుతూ; సంచారు = సంచరిస్తున్నవానిని; **భువనపావనవిహారు** - భువన = లోకములను; పావన = పవిత్రముచేయుటకై; విహారు = విహరించువానిని; **యోగిజనగేయు** - యోగి = యోగులు ఐన ; జన = జనులచే; గేయు = కీర్తింపబడువానిని; **సత్తతిభాగధేయునాశ్రితవిధేయు** - సత్ = ఉత్తముల; తతి = సమూహములకు; భాగధేయు = భాగ్యమైనవానిని; ఆశ్రిత =

ఆశ్రయించిన వారికి; విధేయుడు = అనుకూలమైనవానిని; **మైత్రేయునచటఁగాంచె** - మైత్రేయున్ = మైత్రేయుని; అచటన్ = అక్కడ; కాంచెన్ = చూసెను;

3-181-వ.| **ఇట్లుగనుంగొని** - ఇట్లు = ఈవిధముగ; కనుంగొని = చూసి; **యమ్మునీంద్రుని** - ఆ = ఆ; మునీంద్రుని = మునీంద్రుని; **పాదంబులకుంబ్రణమిల్లి** - పాదంబుల = కాళ్ళ; కున్ = కు; ప్రణమిల్లి = నమస్కరించి; **ముకుళితహస్తుండై** - ముకుళిత = జోడించిన; హస్తుండు = చేతులుకలవాడు; ఐ = అయ్యి; **యిట్లనియె** - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; **మునీంద్రా** - ముని = మునులలో; ఇంద్రా = ఇంద్రుడా; **లోకంబున** - లోకంబునన్ = ప్రపంచములో; సకల = సమస్తమైన; **జనంబులు** - జనంబులున్ = జనులు; **మనంబుల** - మనంబులన్ = మనసులలో; **ఘనంబులగు** - ఘనంబులు = గొప్పవి; అగు = అయిన; **సౌఖ్యంబులందందలంచి** - సౌఖ్యంబులన్ = సుఖములు; అందన్ = పొంద; తలంచి = కోరి; **తత్ఫలప్రాప్తి** - తత్ = ఆ; ఫల = ఫలితములు; ప్రాప్తి = పొందిన; **హేతువులైన** - హేతువులు = కారణములు; ఐన = అయినట్టి; **కర్మంబులాచరించి** - కర్మంబులు = కర్మలు; ఆచరించి = చేసి; **దైవోపహతులై** - దైవోపహతులు = నష్టజాతకులు {దైవోపహతులు - దైవముచే దెబ్బతిన్నవారు , నష్టజాతకులు}; ఐ = అయ్యి; **తత్కర్మంబులచేత** - తత్ = ఆ; కర్మంబులన్ = కర్మముల; చేతన్ = చేత; **నిష్ఫలారంభులగుదురు** - నిష్ఫల = ఫలితములేని; ఆరంభులు = ప్రయత్నములుకలవారు; అగుదురు = అవుతారు; కర్మంబులు = కర్మములు; **బంధకంబులును** - బంధకములును = బంధించునవియును; దుఃఖ = దుఃఖమునకు; **హేతువులునుంగాని** - హేతువులునున్ = కారణములును; కాని = కాని; **సౌఖ్యదాయకంబులై** - సౌఖ్యదాయకంబులు = సౌఖ్యమును ఇచ్చునవి; ఐ = అయ్యి; **పాపనివృత్తిఁజేయనోపవు** - పాప = పాపములను; నివృత్తిన్ = పోగొట్టుకొనుటను; చేయన్ = చేయుటకు; ఒపవు = సమర్థంబులుకావు; **అదియట్లుండె** - అది = అది; అట్లు = ఆవిధముగ; ఉండె = ఉండెను; **భూరిదుఃఖానుసారంబైన** - భూరి = అతిమిక్కిలి; దుఃఖ = దుఃఖమును; అనుసారంబు = అనుసరించునది; ఐన = అయిన; **సంసారచక్రంబునందుఁబరిభ్రమించుచుంగామవిమోహితులై** - సంసార = సంసారము అను ; చక్రంబున్ = చక్రము; అందున్ = లో; పరిభ్రమించుచు = తిరుగుతూ; కామ = కోరికలచే; విమోహితులు = మోహింపబడినవారు; ఐ = అయ్యి; **పూర్వకర్మానుగతంబులైన** - పూర్వ = పూర్వముచేసిన; కర్మ = కర్మముల; అనుగతంబులు = అనుసరించునవి; ఐన = అయినట్టి; **శరీరంబులుఁదాల్చుచుంజచ్చుచు** - శరీరంబులు = దేహములను; తాల్చుచున్ = ధరిస్తూ, జన్మిస్తు; చచ్చుచున్ = మరణిస్తూ; **మరలంబుట్టుచునెంతకాలంబునకుంబాపనివృత్తిఁగానక** - మరలన్ = మళ్ళా; పుట్టుచున్ = పుడుతూ; ఎంత = ఎంత; కాలంబున = కాలమున; కున్ = కు; పాప = పాపములను; నివృత్తిన్ = పోగొట్టుకొనుటను; కానక = చూడలేక; **మాతృయౌవనవనకుఠారులై** - మాతృ = తల్లి; యౌవన = యౌవనమునకు; కుఠారులు = గొడ్డలిపెట్టులాంటి వారు; ఐ = అయ్యి; జనియించి = పుట్టి; వర్తించు = తిరుగు; **మూఢాత్ములంబశుప్రాయుల** - మూఢ = అవివేకపు; ఆత్ములన్ = బుద్ధికలవారిని; పశు = పశువులతో; ప్రాయులన్ = సమానులను; **రక్షించుకొఱకుఁగాదె** - రక్షించు = కాపాడుట; కొఱకున్ = కోసము; కాదె = కాదా; **నారాయణపరాయణులైన** - నారాయణ = నారాయణునందు; పరాయణులు = నిష్టకలవారు; ఐన = అయినట్టి; **మీవంటి** - మీ = మీ; వంటి = లాంటి; పుణ్యాత్ములు = పుణ్యులు;

**లోకంబునంజరియించుట** - లోకంబునన్ = లోకములను; చరియించుట = తిరుగుచుండుట; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ;

3-182-మ.| **అవివేకానుగతస్వకార్యజలవేలాకీర్ణమై** - అవివేక = అవివేకమును; అనుగత = వెంటాడు; స్వ = తమ; కార్య = పూర్వకర్మములు అను; జలవేలాకీర్ణము = సముద్రము {జలవేలాకీర్ణము - జలముతో తీరంవరకు ఎడములేక నిండియున్నది, సముద్రము}; ఐ = అయ్యి; **మిత్రబంధువధూపుత్రజలగ్రహోదగ్రమై** - మిత్ర = మిత్రులు; బంధు = బంధువులు; వధూ = భార్యలు; పుత్ర = పుత్రులు అను; జలగ్రహ = జలగలతో, జలపిశాచములతో; ఉదగ్రము = భయంకరమైనది; ఐ = అయ్యి; **దుర్దాంతసంసారదుర్భవపాథోధిఁదరించువారె** - దుర్దాంత = అణచలేని; సంసార = సంసారము అను; దుర్భవ = భరించలేని; పాథోధిన్ = సముద్రమున; తరించువారె = దాటువారాఏమి, దాటువారుకాదు; **హరిసంబంధక్రియాలోలభాగవతానుగ్రహనావ** - హరి = విష్ణువునకు; సంబంధ = సంబంధించిన; క్రియా = కర్మలలో; ఆలోల = వర్తించునదియైన; భాగవత = భగవంతుని; అనుగ్రహ = అనుగ్రహము అను; నావ = పడవ; లేని = లేనట్టి; **యధముల్** - అధముల్ = హీనులు; **కారుణ్యసంధాయకా** - కారుణ్య = దయతో; సంధాయకా = కూడినవాడా;

3-183-క.| **మునినాథచంద్ర** - ముని = మునులలో; నాథ = నాయకులలో; చంద్రా = శ్రేష్టుడా; **ననుఁగైకొని** - ననున్ = నన్ను; కైకొని = గ్రహించి; **కాచుతలంపు** - కాచు = కాపాడే; తలంపు = భావము; **బుద్ధిఁగూడినయేనిన్** - బుద్ధిన్ = మనసున; కూడిన = కలిగినది; ఏనిన్ = అయినట్లైతే; వినుము = విను; **మదీప్సితమది** - మత్ = నాయొక్క; ఈప్సితమున్ = కోరికను; అదిన్ = దానిని; నా = నా యందలి; **చనువునఁగావింపవయ్య** - చనవునన్ = అనురాగముతో; కావింపుము = చేయుము; అయ్య = తండ్రి; **సజ్జనతిలకా** - సత్ = మంచి; జన = జనులలో; తిలకా = శ్రేష్టుడా;

3-184-వ.| అని = అని; **వెండియు** - వెండియున్ = తరువాత; విదురుండు = విదురుడు; **మైత్రేయుంజూచి** - మైత్రేయున్ = మైత్రేయుని; చూచి = చూసి; **మునీంద్రా** - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్టుడా; **త్రిగుణాత్మకమాయానియంత** - త్రిగుణ = త్రిగుణములతో {త్రిగుణములు - సత్త్వాది, సత్త్వరజస్తమో గుణములు}; ఆత్మక = కూడిన; మాయా = మాయను; నియంత = నియమించువాడు; **యగు** - అగు = అయిన; భగవంతుండు = భగవంతుండు {భగవంతుడు - మహిమ కలవాడు, ప్రభుత్వము కలవాడు, విష్ణువు}; **స్వతంత్రుండయ్యునవతరించి** - స్వతంత్రుడు = సర్వస్వతంత్రుడు; అయ్యున్ = అయినప్పటికిని; అవతరించి = అవతారములను ధరించి; **యేయే** - ఏఏ = ఏ ఏ; **యవతారంబులనేయేకర్మంబులాచరించె** - అవతారంబులన్ = అవతారములలో; ఏఏ = ఏ ఏ; కర్మంబులు = కర్మములు; ఆచరించె = ఆచరించెను; **అదియు** - అదియున్ = అదియును; **నిష్క్రియుండగునీశుండు** - నిష్క్రియుండు = కర్మములు లేనివాడు; అగు = అయిన; ఈశుండు = భగవంతుడు {ఈశుడు - ప్రభుత్వము కలవాడు, విష్ణువు}; **మొదలంబ్రపంచంబునేవిధంబునంగల్పించె** - మొదలన్ = ప్రారంభములో; ప్రపంచంబు = ప్రపంచమును; ఏ = ఏ; విధంబునన్ = విధముగ; కల్పించెన్ = సృష్టించెను; **ఏపగిదింబాలించె** - ఏ = ఏ; పగిదిన్ = విధముగ; పాలించెన్ = పాలించెను; **మఱియునీ** - మఱియున్ = ఇంకను; ఈ = ఈ; **విశ్వంబునాత్మీయహృదయాకాశగతముంజేసి** - విశ్వంబున్ = విశ్వమును; ఆత్మీయ = తనయొక్క; హృదయ =

హృదయములోని; ఆకాశ = ఆకాశమున; గతమున్ = ఇమిడినదానిని; చేసి = చేసి; **నివృత్తవృత్తి** - నివృత్త = పోగొట్టుకొనిన; వృత్తిన్ = ప్రవర్తనకలవాడు; **యగుచు** - అగుచున్ = అవుతూ; **యోగమాయయందెట్లు** - యోగ = యోగముయొక్క; మాయన్ = మాయ; అందున్ = లో; ఎట్లు = ఏవిధముగ; **వసియించె** - వసియించెన్ = ఉండెను; **బ్రహ్మాదిరూపంబులంబొంది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగు; రూపంబులన్ = రూపములను; పొంది = పొంది; **బహుప్రకారంబులనెట్లు** - బహు = అనేకమైన; ప్రకారంబులన్ = విధములుగ; ఎట్లు = ఏవిధముగ; క్రీడించెన్ = క్రీడించెను; **భూసురగోసురాదులఁబరిరక్షించుటకై** - భూసుర = బ్రాహ్మణులు {భూసురులు - భూమికి దేవతలు, బ్రాహ్మణులు}; గో = ఆవులను; సుర = దేవతలు {సురలు - సురాపానము చేయువారు, దేవతలు}; ఆదులన్ = మొదలగువారిని; పరి = చక్కగా; రక్షించుట = కాపాడుట; కై = కోసము; **మత్స్యాద్యవతారంబులు** - మత్స్య = మత్స్యావతారము; ఆది = మొదలగు; అవతారంబులున్ = అవతారంబులను; ధరియించి = అవతరించి; **యేయే** - ఏఏ = ఏ ఏ ; **ప్రయోజనంబులందీర్చె** - ప్రయోజనంబులన్ = ప్రయోజనములను; తీర్చెన్ = సాధించెను; **పయోరుహగర్భాండకటాహాంతర్గతంబులై** - పయోరుహగర్భాండ = బ్రహ్మాండముల {పయోరుహగర్భాండము - పయస్ (నీటి)లో ఇరుహ (పుట్టునది) (పద్మము)న గర్భ (పుట్టినవాని) (బ్రహ్మ) అండము , బ్రహ్మాండము}; కటాహ = కప్పు; అతర్గతంబులు = లోపల ఉండు; ఐ = అయ్యి; **లోకపాలసహితంబులైన** - లోక = లోకములను; పాల = పాలించువారితో; సహితంబులు = కూడినవి; ఐన = అయిన; లోకంబులను = లోకములను; **లోకాలోకపర్వతంబులును** - లోక = కనిపించునవి; అలోక = కనిపించక ఉండునవి; పర్వతంబులును = మొత్తము అన్నీ; **బహిర్భాగంబులనునేయే** - బహిర్ = బయట; అంతర = లోపలి; భాగంబులను = పక్కలను; ఏయే = ఏ ఏ; **తత్త్వభేదంబులముఁనెత్తఱంగునఁబుట్టించె** - తత్త్వ = తత్త్వములలోని; భేదంబులన్ = తేడాలను; మున్ను = పూర్వము; ఏ = ఏ; తెఱంగునన్ = విధముగ; పుట్టించెన్ = పుట్టించెను; **అందుఁబ్రతీపితంబగు** - అందున్ = అందులో; ప్రతీపితంబు = వెలువడునది; అగు = అయిన; **జీవకోటి** - జీవ = ప్రాణి; కోటి = సమస్తమును; **యెవ్వనింగొల్చిబ్రతుకు** - ఎవ్వనిన్ = ఎవని; కొల్చి = పూజించి; బ్రతుకు = జీవించును; **జనులకుఁగర్మనామరూపభేదంబులెట్లు** - జనులకున్ = జనులకు; కర్మ = కర్మములు; నామ = పేర్లు; రూప = రూపముల; భేదంబులు = భేదములను; ఎట్లు = ఏవిధముగ; **నిర్దేశించెనింతయు** - నిర్దేశించెన్ = నియోగించెను; ఇంతయున్ = ఇది అంతయు; **సవిస్తారంబుగా** - సవిస్తారంబుగన్ = వివరముగా; వివరింపుము = తెలుపుము; **ఉత్తమశ్లోకమౌళిమండనుండును** - ఉత్తమ = ఉత్తమమైన; శ్లోక = కీర్తింపబడువారి; మౌళి = శిరస్సులుచే; మండనుండును = అలంకరిపబడిన పాదములు కలవాడును; **యోగీశ్వరేశ్వరుండునునైన** - యోగి = యోగులలో; ఈశ్వర = శ్రేష్టులకు; ఈశ్వరుండును = ప్రభువు; ఐన = అయిన; పుండరీకాక్షుని = విష్ణుని {పుండరీకాక్షుడు - పుండరీకము (పద్మము)ల వంటి కన్నులు కలవాడు , విష్ణువు}; **చరిత్రశ్రవణంబునంగాని** - చరిత్ర = కథలు; శ్రవణంబునన్ = వినుటవలన; కాని = కాని; **జన్మమరణాది** - జన్మ = పుట్టుట; మరణ = చావు; ఆది = మొదలైన; **సకలదుఃఖకరంబులును** - సకల = సమస్తమైన; దుఃఖ = దుఃఖమును; కరంబులును = కలిగించునవియును; **దుష్కర్మప్రాప్తంబులునునగు** - దుష్కర్మ = చెడుకర్మములవలన; ప్రాప్తంబులును = పొందబడినవియును; అగు = అయిన; **భవబంధంబులుదెగవు** - భవ = సంసార;

బంధంబులు = బంధనములు; తెగవు = తెగవు; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-185-త.| సతతమున్ = ఎల్లప్పుడును; సరసీరుహోదరసత్కథామృతపూరమున్ - సరసీరుహోదర = కృష్ణుని {సరసీరుహోదరుడు - పద్మము (సరసున పుట్టునది) ఉదరమున కలవాడు , విష్ణువు}; సత్ = మంచి; కథా = కథలు అను; అమృత = అమృతముతో; పూరమున్ = నిండిన; శ్రుతిపుటాంజలిచేతనిమ్ముగలజుఱ్ఱియుందనివోదు - శ్రుతిపుట = చెవిడొప్పలు అను; అంజలి = దోసిళ్ళు; చేతన్ = చేత; ఇమ్ముగలన్ = విస్తారముగ; జుఱ్ఱియున్ = గ్రోలియు; తనివోదు = తృప్తితీరదు; భారతకథామిషమూని - భారత = భారతము అను; కథా = కథ అను; మిషము = వంకతో; ఊని = పూని; విష్ణుఁబరాశరప్రియసూతి - విష్ణున్ = విష్ణువును; పరాశరప్రియసూతి = వేదవ్యాసుడు {పరాశరప్రియసూతి - పరాశరుని ప్రియమైన సంతానము, వ్యాసుడు}; సన్మతినుతించినచోట - సత్ = మంచి; మతిన్ = బుద్ధితో; నుతించిన = స్తోత్రముచేసిన; చోట = చోట; సన్మునినాథ - సత్ = మంచి; ముని = మునులలో; నాథ = శ్రేష్టుడా; నామదినుబ్బుదున్ - నా = నా యొక్క; మదిన్ = మనసున; ఉబ్బుదున్ = సంతోషించెదను;

3-186-క.| ఇతరకథావర్ణనములనతిహేయతనొందెజిత్తమనఘాత్మ - ఇతర = ఇతరమైన; కథా = కథలను; వర్ణనములన్ = వర్ణించునప్పుడు; అతి = మిక్కిలి; హేయతన్ = అసహ్యమును; ఒందెన్ = పొందెను; జిత్తము = మనస్సు; అనఘాత్మ = పుణ్యాత్మ {అనఘాత్ముడు - అనఘములు (పాపములు కానివి)తో నిండి ఉన్నవాడు}; రమాపతిచరితామృతరతి - రమాపతి = కృష్ణుని {రమాపతి - రమ (లక్ష్మీదేవి) భర్త , విష్ణువు}; చరిత = వర్తనములు అను; అమృత = అమృతముపై; రతి = క్రీడించుటద్వారా; సంసృతివేదనలెల్లఁబాయఁజేయు - సంసృతి = సంసార; వేదన = బాధలు; ఎల్లన్ = అన్నిటిని; పాయన్ = పోవునట్లు; చేయున్ = చేయును; మునీంద్రా - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్టుడా;

3-187-తే.| భూరివిజ్ఞాననిధులగు - భూరి = అత్యధికమైన; విజ్ఞాన = విజ్ఞానమునకు; నిధులు = నిధివంటివారు; అగు = అయిన; నారదాది - నారద = నారదుడు; ఆది = మొదలగు; నిర్మలాత్ములకయిన - నిర్మల = విమలమైన; ఆత్ముల = ఆత్మకలవారి; కిన్ = కి; అయిననన్ = అయినప్పటికిని; వర్ణింపరాని - వర్ణింపన్ = వర్ణించుటకు; రాని = సామర్థ్యము సరిపోని; హరికథామృతపానంబునందు - హరి = హరియొక్క; కథా = కథలు అను; అమృత = అమృతమును; పానంబున్ = తాగుట; అందున్ = అందు; విసివి = విసుగువచ్చి; యొల్లననువాఁడె - ఒల్లన్ = ఇంకొద్దు; అనువాడె = అనేవాడే; పో = నిశ్చయముగ; వెఱ్ఱిగొల్లఁడనఁగ - వెఱ్ఱిగొల్లడు = తెలివితక్కువవాడు; అనగ = అంటే (వాడే);

3-188-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-189-సీ.| అరవిందనాభుని = విష్ణుని {అరవిందనాభుడు - పద్మము బొడ్డున కలవాడు, విష్ణువు}; యపరావతారమై - అపర = స్వంత, పరులది కాని; అవతారము = అవతారము; ఐ = అయ్యి; జననమందిన - జననము = పుట్టుక; అందిన = పొందిన; పరాశరసుతుండు - పరాశరసూతుండు = వ్యాసుడు {పరాశరసూతుడు - పరాశరుని పుత్రుడు, వేదవ్యాసుడు};

చతురవర్ణాశ్రమాచారధర్మంబులు - చతుర = నాలుగు; వర్ణ = వర్ణముల {చతుర్వర్ణములు - బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర వర్ణములు}; ఆచార = ఆచారముల {చతురాశ్రమములు - బ్రహ్మచర్య గృహస్థ వానప్రస్థ సన్యాస ఆశ్రమములు}; ధర్మంబులున్ = ధర్మములను; ఠవణింప - ఠవణింపన్ = ప్రవర్తింపజేయుటకు; లోకవిడంబనంబులగు - లోక = లోకమున; విడంబనములు = అనుసరించునవి; అగు = అయిన; గ్రామ్యకథలు - గ్రామ్య = పామర; కథలు = కథలు; పెక్కర్థిఁగల్పించుచు - పెక్కు = మిక్కిలి; అర్థిన్ = కుతూహలమును; కల్పించుచు = ఏర్పరచుచు; హరికథావర్ణనమందులోననించుకగాని - హరి = విష్ణుని; కథా = కథల; వర్ణనము = వర్ణించుటలు; అందులోనన్ = అందులో; ఇంచుక = కొంచెమే; కాని = తప్ప; యేర్పడఁజెప్పమినంచితవిజ్ఞానమాత్మనిలువకున్నఁజింతించి - ఏర్పడన్ = ఏర్పడునట్లు; చెప్పమి = చెప్పకపోవుటచేత; అంచిత = పూజనీయమైన; విజ్ఞానము = విజ్ఞానము; ఆత్మన్ = మనసులో; నిలువక = నిలబడక; ఉన్న = ఉండగా; చింతించి = బాధపడి;

3-189.1-తే.| మఱి = మరల; నారదోపదిష్టుఁడగుచు - నారద = నారదునిచే; ఉపదిష్టుడు = ఉపదేశింపబడినవాడ; అగుచున్ = అవుతూ; హరివర్ణనామృతమాత్మఁగ్రోలి - హరి = హరిని; వర్ణన = వర్ణించుట అను; అమృతము = అమృతము; ఆత్మన్ = మనసున; గ్రోలి = ఆస్వాదించి; విమలసుజ్ఞాననిధియన - విమల = నిర్మలమైన; సు = మంచి; జ్ఞాన = జ్ఞానమునకు; నిధి = నిధి; అనన్ = అని; వినుతికెక్కి - వినుతి = ప్రఖ్యాతి; కిన్ = కి; ఎక్కి = చెంది; ధన్యుఁడయ్యెను - ధన్యుడు = ధన్యమైనవాడు; అయ్యెను = అయ్యెను; లోకైకమాన్యుఁడగుచు - లోక = లోకమున; ఏక = ముఖ్యమైన; మాన్యుడు = గౌరవిందగినవాడు; అగుచున్ = అవుతూ;

3-190-వ.| కావున = అందుచేత;

3-191-క.| సరసీరుహోదరుమంగళచరితామృతమాత్మఁగ్రోలు - సరసీరుహోదరు = విష్ణుని {సరసీరుహోదరుడు - పద్మము (సరసున పుట్టినది) బొడ్డున కలవాడు , విష్ణువు}; మంగళ = శుభకరమైన; చరితము = కథలు అను; అమృతమున్ = అమృతము; ఆత్మన్ = మనస్పూర్తిగా; గ్రోలు = ఆస్వాదించు; జనుఁడితరకథా - జనుడు = మానవుడు; ఇతర = ఇతరుల; కథా = కథలు అను; గరళముఁగ్రోలునె - గరళమున్ = విషమును; గ్రోలునే = ఆస్వాదించునా ఏమి; హరిసంస్మరణము - హరి = హరిని; సంస్మరణము = ధ్యానించుట; జీవులకునఖిలసౌఖ్యదమనఘా - జీవులకున్ = ప్రాణులకు; అఖిల = మిక్కిలి; సౌఖ్యదము = సుఖమును ఇచ్చునది; అనఘా = పుణ్యుడా;

3-192-క.| శ్రీవనితాధిపనామకథావిముఖులకిహముఁబరము - శ్రీవనితాధిప = విష్ణుని {శ్రీవనితాధిపుడు - లక్ష్మి ( శ్రీవనిత) పతి (అధిపుడు), విష్ణువు}; నామ = నామముల; కథా = కథల యందు; విముఖుల = అయిష్టుల; కున్ = కి; ఇహమున్ = ఇహము; పరము = పరము; దవ్వై - దవ్వు = దూరము; ఐ = అయ్యి; పిదపంబోవుదురు - పిదపన్ = తరువాత; పోవుదురు = పోతారు; నరకమునకున్ - నరకమున = నరకమున; కున్ = కు; వావిరి = అధికముగ; నేఁవారిఁజూచి - నేన్ = నేను; వారిన్ = వారిని; చూచి = చూసి; వగతు - వగతున్ = బాధపడుదును; మునీంద్రా - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్టుడా;

3-193-క.| ఏనరుఁడేనొకనిమిషంబైన - ఏ = ఏ; నరుడు = మానవుడు; ఏని = అయినను; ఒక = ఒక్క; నిమిషంబు = నిమిషము; ఐనన్ = అయినను; వృథావాదగతిని - వృథా = పనికిరాని; వాద = వాదనల; గతిన్ = ప్రవేశించి, పడి; హరిపదకమలధ్యానానందుఁడుగాడేనానరునకునాయువల్పమగు - హరి = విష్ణుని; పద = పాదములు అను; కమల = పద్మముల; ధ్యాన = ధ్యానముచేయుటయందు; ఆనందుడు = ఆనందముపొందువాడు; కాడే = కాడో; ఆ = ఆ; నరునన్ = మానవున; కున్ = కు; ఆయువు = (అంత) ఆయువు; అల్పము = తక్కువ; అగును = అవుతుంది; మునినాథా - ముని = మునులలో; నాథా = శ్రేష్ఠుడా;

3-194-చ.| మృదుగతిఁబువ్వుఁదేనియ - మృదు = సున్నితమైన; గతిన్ = విధముగ; పువ్వు = పువ్వుల యొక్క; తేనియన్ = తేనెని; రమించుచుఁబానముసేయఁబాఱు - రమించుచున్ = క్రీడించుచుతూ; పానము = తాగుట; సేయన్ = చేయుచు; పాఱు = తిరుగు; షట్పదమునుఁబోలి - షట్పదమునున్ = తుమ్మెదను; పోలి = వలె; యార్తజనబాంధవు - ఆర్తజనబాంధవు = కృష్ణుని {ఆర్తజనబాంధవు -ఆర్తి (బాధలనుండి విముక్తికై ప్రాథేయపడుట) కల జనులకు బంధువు, విష్ణువు}; విశ్వభవస్థితివ్యయాస్పదమహితావతారుఁడగు – విశ్వభవస్థితివ్యయాస్పద మహితావతారుఁడు = కృష్ణుని {విశ్వభవస్థితివ్యయాస్పదమహితావతారుఁడు - విశ్వము యొక్క పుట్టుక మనుగడ అంతములు అను కార్యములు చేయు గొప్ప అవతారములు కలవాడు, విష్ణువు}; అగు = అయిన; పంకరుహోదరు = కృష్ణుని {పంకరుహోదరుడు - పద్మము ఉదరమున కలవాడు, విష్ణువు}; నిత్యమంగళప్రదగుణ కీర్తనామృతముఁ బాయకఁగ్రోలెదఁజెప్పవే - నిత్య = నిత్యమైన; మంగళ = శుభములను; ప్రద = ఇచ్చు; గుణ = గుణములను; కీర్తన = కీర్తించుట అను; అమృతమున్ = అమృతము; పాయక = విడువక; గ్రోలెదన్ = తాగెదను; చెప్పవే = చెప్పుము; దయన్ = దయతో;

3-195-క.| అని = అని; విదురుండు = విదురుడు; మైత్రేయుండను - మైత్రేయుండు = మైత్రేయుడు; అను = అను; మునినాయకునినడిగెనని - ముని = మునులకు; నాయకుని = నాయకుడిని; అడిగెన్ = అడిగెను; అని = అని; వేదవ్యాసునితనయుండభిమన్యుని - వేదవ్యాసుని = వేదవ్యాసుని {వేదవ్యాసుని తనయుడు - శుకయోగి}; తనయుండు = పుత్రుడు; అభిమన్యుని = అభిమన్యుని {అభిమన్యుని తనయుడు - పరీక్షిత్తు}; తనయునకుంజెప్పి - తనయున = పుత్రున; కున్ = కు; చెప్పి = చెప్పి; మఱియుఁదగనిట్లనియెన్ - మఱియున్ = ఇంకను; తగన్ = తగ్గట్లు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-196-వ.| ఇట్లు = ఈవిధముగ; విదురుండు = విదురుడు; మైత్రేయునడిగిననతండతనింగని - మైత్రేయున్ = మైత్రేయుని; అడిగినన్ = అడుగగా; అతండు = అతడు; అతనిన్ = అతనిని; కని = చూసి; యతిమృదుమధురవచనరచనుండై - అతి = మిక్కిలి; మృదు = మృదువైన; మధుర = మధురమైన; వచన = మాటలతో; రచనుండు = పలుకువాడు; ఐ = అయ్యి; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = అనియెను; అనఘా = పుణ్యాత్ముడా; కృష్ణకథాశ్రవణతత్పరుండవై - కృష్ణ = కృష్ణుని; కథా = కథల; శ్రవణ = వినుటయందు; తత్పరుండవు = లగ్నమైనవాడవు; ఐ = అయ్యి; నీవు = నీవు; నన్నడిగితివిగావున - నన్ను = నన్ను; అడిగితివి = అడిగావు; కావునన్ =

కనుక; భద్రంబయ్యె - భద్రంబు = మంచిది; అయ్యెన్ = అయ్యింది; నీవు = నీవు; భగవద్భక్తుండవుగావున - భగవత్ = భగవంతుని యొక్క ; భక్తుండవు = భక్తుడవు; కావునన్ = కనుక; హరికథాసక్తుండవగుట - హరి = కృష్ణుని {హరి - సంచిత పాపకర్మబంధములను హరించువాడు, విష్ణువు}; కథా = కథల యందు; ఆసక్తుండవు = కుతూహలము కలవాడు; అగుటన్ = అవుట; విచిత్రంబుగాదు - విచిత్రంబు = విచిత్రము; కాదు = కాదు; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; మాండవ్యుశాపంబున - మాండవ్యున్ = మాండవ్యుని {మాండవ్యుడు - ఒక ఋషి ఇతను తపము చేసికొనుచుండగా రాజు దొంగయని వానింబట్టి కొరతవేయించెను ఆ ముని వెళ్ళి యమునితో నిష్కారణముగా నన్నిట్లు శిక్షించితివి కనుక శూద్రుడవై భూమిమీద పుట్టుము అని శపించెను ఆ యముడే విదురుడుగా పుట్టెను}; శాపంబునన్ = శాపమువలన; సాత్యవతేయువలనభ్రాతృక్షేత్రంబునన్ - సాత్యవతేయు = వ్యాసుని {సాత్యవతేయుడు - సత్యవతి పుత్రుడు, వేదవ్యాసుడు}; వలన = వలన; భ్రాతృ = సోదరుని; క్షేత్రంబునన్ = భార్యయందు; శూద్రయోనింబుట్టినట్టి - శూద్ర = శూద్రస్త్రీ యొక్క ; యోనిన్ = గర్భమున; పుట్టిన = జన్మించిన; అట్టి = అటువంటి; ప్రజాసంయమనుండవగు - ప్రజా = ప్రజలను; సంయమనుండవు = శిక్షించువాడవు; అగు = అయిన; యముండవు = యముడవు; పరమజ్ఞానసంపన్నుండవు - పరమ = అత్యుత్తమ; జ్ఞాన = జ్ఞానము; సంపన్నుడవు = సమృద్ధిగా కలవాడవు; నారాయణునకుంబ్రియతముండవుగావునఁగృష్ణుండు - నారాయణున = కృష్ణుని {నారాయణుడు - నీటి (నారములు)యందు వసించువాడు, విష్ణువు}; కున్ = కి; ప్రియతముండవు = మిక్కిలి ప్రియమైన వాడవు {ప్రియుడు - ప్రియతరుడు - ప్రియతముడు}; కావునన్ = కనుకనే; కృష్ణుండు = కృష్ణుడు; నిర్యాణకాలంబునందన - నిర్యాణ = నిర్యాణ; కాలంబునన్ = సమయమున; తన = తన; సన్నిధికింజనిన - సన్నిధి = దగ్గర; కిన్ = కి; చనిన = వెళ్ళిన; నన్నుడాయంజీరి - నన్నున్ = నన్ను; డాయన్ = దగ్గరకు; చీరి = పిలిచి; విజ్ఞానంబెల్లనుపదేశించి - విజ్ఞానమున్ = విజ్ఞానమును; ఎల్లన్ = అంతయు; ఉపదేశించి = చెప్పి; నీకునెఱింగింపుమని - నీకున్ = నీకు; ఎఱింగింపుము = తెలుపుము; అని = అని; యానతిచ్చుటంజేసి - ఆనతిచ్చుటన్ = ఆజ్ఞాపించుట; చేసి = వలన; యవశ్యంబును - అవశ్యంబునున్ = రూఢిగా; నీకునెఱింగింతు - నీకున్ = నీకు; ఎఱింగింతున్ = తెలిపెదను; దత్తావధానుండవై - దత్త = ధరించిన; అవధానుండవు = శ్రద్ధకలవాడవు; ఐ = అయ్యి; వినుము = విను;

3-197-క.| వనజాక్షయోగమాయాజనితంబగు - వనజాక్ష = కృష్ణుని; యోగ = యోగముయొక్క; మాయా = మాయ వలన; జనితంబు = పుట్టినది; అగు = అయిన; విశ్వజననసంస్థానవినాశముల - విశ్వ = విశ్వము యొక్క ; జనన = పుట్టుక; సంస్థాన = మనుగడ; వినాశముల = లయమందుటల; తెఱఁగెఱిఁగించుచుననఘా - తెఱంగు = విధమును; ఎఱింగించుచు = తెలుపుతూ; అనఘా = పుణ్యాత్ముడా; విష్ణునిమహత్త్వమభివర్ణింతున్ - విష్ణుని = విష్ణుని {విష్ణువు - ప్రకాశమేతానైనవాడు, హరి}; మహత్త్వమున్ = గొప్పదనమును; అభివర్ణింతున్ = కీర్తించెదను;

3-198-సీ.| సకలజీవులకెల్లఁబ్రకటదేహమునాత్మనాథుండుఁబరుఁడు - సకలజీవులకెల్లబ్రకటదేహమున్ = విష్ణుమూర్తి {సకలజీవులకెల్లఁబ్రకటదేహము - సమస్త జీవులకన్నిటియందు వ్యక్తమగు రూపముకలవాడు, విష్ణువు}; ఆత్మనాథుండు = విష్ణుమూర్తి {ఆత్మనాథుండు - ఆత్మ (నాయొక్క) నాథుడు (ప్రభువు), విష్ణువు}; పరుడు = విష్ణుమూర్తి {పరుడు - పరాత్పరుడు,

విష్ణువు}; నానావిధైకమత్యుపలక్షణమహితుండునగు - నానావిధైకమత్యుపలక్షణమహితుండు = విష్ణుమూర్తి {నానావిధైకమత్యుపలక్షణమహితుండు - నానావిధ (అన్ని రకముల జీవుల) ఏకమతి (పక్షపాతరహితముగ) ఉపలక్షణ (చూచు) మహితుడు(స్వభావముకలవాడు), విష్ణువు}; అగు = అయిన; భగవంతుండు = విష్ణుమూర్తి {భగవంతుడు - మహిమాన్వితుడు, విష్ణువు}; సృష్టిపూర్వంబునందునాత్మీయమాయ - సృష్టి = సృష్టిజరుగుటకు; పూర్వంబున్ = పూర్వము; అందున్ = అందు; ఆత్మీయ = తనయొక్క; మాయన్ = మాయ; లయంబునొందిన - లయంబున్ = లయమును; ఒందినన్ = పొందగా; విశ్వగర్భుఁడై - విశ్వగర్భుడు = విష్ణుమూర్తి {విశ్వగర్భుడు - విశ్వములను గర్భమున ధరించినవాడు, విష్ణువు}; ఐ = అయ్యి; తాన = తాను; యొక్కటి - ఒక్కటిన్ = ఒక్కడే అయ్యి; వెలుంగు = ప్రకాశించును; పరమాత్ముఁడభవుండుపద్రష్ట - పరమాత్ముడు = విష్ణమూర్తి {పరమాత్ముడు - పరమమైన ఆత్మకలవాడు, విష్ణువు}; అభవుండు = విష్ణమూర్తి {అభవుండు - పుట్టుకలేనివాడు, విష్ణువు}; ఉపద్రష్ట = విష్ణమూర్తి {ఉపద్రష్ట - (సర్వసాక్షి, విష్ణువు}; యయ్యు - అయ్యున్ = అయినప్పటికిని; వస్త్వంతరపరిశూన్యుఁడగుటఁజేసి - వస్త్వంతరపరిశూన్యుఁడు = విష్ణమూర్తి {వస్త్వంతరపరిశూన్యుఁడు - తనుకాని వస్తువుఏదియు (మరియొకటి) అసలు లేనివాడు, విష్ణువు}; అగుటన్ = అవుట; జేసి = వలన;

3-198.1-తే.| ద్రష్టగాకుండు - ద్రష్ట = చూచువాడు; కాకుండు = కాకుండ ఉండును; మాయాప్రధానశక్తి నతుల చిచ్ఛక్తిగలవాఁడు నగుచుఁదన్ను - మాయా = మాయ అను; ప్రధాన = ముఖ్యమైన; శక్తిన్ = శక్తిచే; అతుల = సాటిలేని; చిత్ = చైతన్య; శక్తిన్ = శక్తి; కలవాడు = కలవాడు; అగుచున్ = అవుతూ; తన్ను = తనను; లేనివానిఁగఁజిత్తంబులోనఁదలంచి - లేనివానిగన్ = లేనివాడిగా; చిత్తంబు = మనసు; లోనన్ = లోపల; తలంచి = భావించి; ద్రష్ట = చూచువాడు; యగుఁదన - అగున్ = అవును; తన = తన; భువననిర్మాణవాంఛ - భువన = విశ్వముల; నిర్మాణ = విర్మించవలెనను; వాంఛన్ = కోరిక;

3-199-తే.| బుద్ధిఁదోచిననమ్మహాపురుషవరుఁడు - బుద్ధిన్ = మనసున; తోచిన = కలిగిన; ఆ = ఆ; మహా = గొప్ప; పురుష = పురుషులలో; వరుడు = శ్రేష్టుడు; కార్యకారణరూపమై - కార్య = కార్యములు; కారణ = కారణములు అను; రూపము = రూపము; ఐ = అయ్యి; ఘనతకెక్కి - ఘనతన్ = గొప్పదనమున; కున్ = కు; ఎక్కి = చెంది; భూరిమాయాభిధానవిస్ఫురితశక్తి - భూరి = అతివిస్తారమైన; మాయ = మాయ అను; అభిదాన = పేరున; విస్ఫురిత = వ్యక్తమగు; శక్తిన్ = శక్తిగ; వినుతికెక్కినయట్టి - వినుతి = ప్రసిద్ధి; కిన్ = కి; ఎక్కిన = ఎక్కిన; అట్టి = అటువంటి; యవిద్య - అవిద్య = అవిద్య; యందు - అందున్ = లోపల;

3-200-క.| పురుషాకృతినాత్మాంశ - పురుషా = పురుషుని; ఆకృతిన్ = రూపమున; ఆత్మ = తన; అంశ = అంశ; స్ఫురణముగల - స్ఫురణము = తెలియుట; కల = కలిగిన; శక్తి - శక్తిన్ = శక్తిని; నిలిపి = ఉంచి; పురుషోత్తముఁడీశ్వరుఁడభవుండజుఁడు - పురుషోత్తముడు = విష్ణువు {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు , విష్ణువు}; ఈశ్వరుడు = విష్ణువు {ఈశ్వరుడు - ప్రభావము కలవాడు, విష్ణువు}; అభవుడు = విష్ణువు {అభవుడు - పుట్టుకలేనివాడు, విష్ణువు}; అజుడు = విష్ణువు {అజుడు - జన్మములేనివాడు, విష్ణువు};

నిజోదరసంస్థితవిశ్వమపుడుఁదగఁబుట్టించెన్ - నిజ = తన; ఉదర = కడుపులో; సంస్థిత = ఉన్న; విశ్వమున్ = విశ్వమును; అపుడున్ = అప్పుడు; తగన్ = తగినట్లుగ; పుట్టించెన్ = పుట్టించెను;

3-201-సీ.। ధృతిఁబూని - ధ్రుతిన్ = సంకల్పము; పూని = పూని; కాలచోదితమునవ్యక్తంబుఁబ్రకృతియుననిపేళ్ళఁబరగు - కాల = కాలముచే; చోదితమున్ = నడుపబడునది; అవ్యక్తంబున్ = అర్థముకానిది; ప్రకృతియున్ = ప్రకృతి; అని = అను; పేళ్ళ = పేరులతో; పరగు = తెలియబడు; మాయవలన - మాయ = మాయ; వలన = వలన; మహత్తత్త్వమెలమిఁబుట్టించె - మహత్తత్త్వమున్ = మహత్తత్త్వమును {మహత్తత్త్వము - పంచభూతాది సృష్టికంటె ముందు స్థితిలోని సృష్టితత్త్వము}; ఎలమిన్ = కోరి; పుట్టించెన్ = పుట్టించెను; మాయాంశకాలాదిగుణాత్మకంబునైన - మాయ = మాయయొక్క; అంశ = అంశయు; కాల = కాలము; ఆది = మొదలగు; గుణా = గుణములతో; ఆత్మకంబును = కూడినది; ఐన = అయిన; మహత్తత్త్వమచ్యుతదృగ్గోచరమగుచు - మహత్తత్త్వమున్ = మహత్తత్త్వము; అచ్యుత = విష్ణువునకు {అచ్యుతుడు - పతనము లేనివాడు, విష్ణువు}; దృక్ = దృష్టికి మాత్రమే; గోచరము = కనిపించునది; అగుచున్ = అవుతూ; విశ్వనిర్మాణవాంఛనందుటఁజేసి - విశ్వ = విశ్వమును; నిర్మాణ = నిర్మించవలెనను; వాంఛన్ = కోరిక; అందుటన్ = చెందుట; చేసి = వలన; రూపాంతరంబునఁబొందెనట్టి - రూప = రూపములో; అంతరంబునన్ = మార్పును; పొందెన్ = పొందెను; అట్టి = అటువంటి; మహత్తత్త్వమందునోలిఁగార్యకారణకర్త్రాత్మకత్వమైన - మహత్తత్త్వమున్ = మహత్తత్త్వము; అందున్ = లోపల; ఓలిన్ = వరుసగా; కార్య = కార్యములు {కార్యము - చేయబడినది (క్రియ)}; కారణ = కారణములు {కారణము - దానికి (కార్యమునకు) హేతువు (కర్మ ?)}; కర్తృ = కర్త {కర్తృ - చేయునది (కర్త)}; ఆత్మకము = కూడినది; ఐన = అయినట్టి;

3-201.1-తే.। మహిత = గొప్ప; భూతేంద్రియకమనోమయమనంగఁదగునహంకారతత్త్వముత్పన్నమయ్యెఁగోరి - భూత = పంచభూతములు; ఇంద్రియక = పంచజ్ఞానేంద్రియములు మరియు పంచకర్మేంద్రియములు ; మనస్ = మనసు; మయము = కూడినది; అనంగన్ = అనుటకు; తగు = తగిన; అహంకార = అహంకారము యొక్క; తత్త్వము = తత్త్వము; ఉత్పన్నము = పుట్టుట; అయ్యెన్ = జరిగెను; కోరి = కోరి; సత్త్వరజస్తమోగుణకమగుచు - సత్త్వ = సత్త్వము; రజస్ = రజస్సు; తమస్ = తమస్సులుగా; గుణకము = గుణముల వృద్ధి; అగుచున్ = అవుతూ;

3-202-వ.| వెండియు - వెండియున్ = ఇంకనూ; రూపాంతరంబులంబొందుచున్న - రూప = రూపములో; అంతరంబులన్ = మార్పులను; పొందుచున్ = పొందుతూ; ఉన్న = ఉన్న; సాత్త్వికాహంకారంబువలన - సాత్త్వికాహంకారంబున్ = సాత్త్వికాహంకారము {సాత్త్వికాహంకారము - సత్త్వగుణముతో కూడిన అహంకారము}; వలన = వలన; మనంబును = మనసును; వైకారికకార్యభూతంబులైన - వైకారిక = వైకారికములు అగు {వైకారికములు - ఒకపదార్థము నుండి తయారైన (వికారము పొందిన) వస్తువులను ఆ పదార్థము యొక్క వైకారికములు అనబడును }; కార్యభూతంబులు = ఫలితములు {కార్యభూతములు - కార్యము జరిగిన తరువాతి (భూతకాలపు)వి, ఫలితములు}; ఐన = అయిన; దేవతాగణంబులును - దేవతా = (అధి) దేవతల ; గణంబులును = సమూహములును; సంభవించె -

సంభవించెన్ = పుట్టినవి; ఇంద్రియాధిష్ఠాతలైన - ఇంద్రియ = ఇంద్రియములకు; అధిష్ఠాతలు = అధికారము కలవారు; ఐన = అయిన; వానివలన - వాని = వాటి; వలన = వలన; శబ్దంబు = శబ్దము {శబ్దము - మార్పు, చలించు, ఝుళుపు, ఊగుట}; పూర్వంబునఁబ్రకాశంబగుటంజేసి - పూర్వంబునన్ = ముందుగా; ప్రకాశంబు = వ్యక్తము; అగుటన్ = అగుట; చేసి = వలన; జ్ఞానేంద్రియంబులయిన - జ్ఞానేంద్రియములు = జ్ఞానేంద్రియములు; అయిన = అయినట్టి; త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులునుఁగర్మేంద్రియంబులయిన - త్వక్కు = చర్మము; చక్షు = కళ్ళు; శ్రోత్ర = చెవులు; జిహ్వ = నాలుక; ఘ్రాణంబులును = ముక్కులును; కర్మేంద్రియములున్ = కర్మేంద్రియములు; ఐన = అయినట్టి; వాక్పాణిపాదపాయూపస్థములునుదైజసాహంకారంబువలన - వాక్ = నోరు; పాణి = చేతులు; పాద = కాళ్ళు; పాయు = మలవిసర్జనావయవము, గుదము; ఉపస్థములును = మూత్రావయవములును; తేజసాహంకారంబు = రజోగుణముతోకూడిన అహంకారము; వలన = వలన; శబ్దస్పర్శరూపరసగంధంబులుదయించె - శబ్ద = ధ్వని; స్పర్శ = స్పర్శ; రూప = ఆకారము; రస = రుచి; గంధంబలున్ = వాసనలును; ఉదయించె = పుట్టినవి; అందు = అందులో; శబ్దంబు = శబ్దము; నిజగుణంబయిన - నిజ = తన; గుణము = గుణము; అయిన = అయినట్టి; శబ్దంబువలననాకాశంబుఁబుట్టించె - శబ్దంబు = శబ్దము; వలన = వలన; ఆకాశంబున్ = ఆకాశమును; పుట్టించెన్ = పుట్టించెను; గగనంబు - గగనంబున్ = ఆకాశము; కాలమాయాంశయోగంబునంబుండరీకాక్షునిరీక్షణంబున - కాల = కాలము; మాయ = మాయల; అంశ = అంశముల; యోగంబునన్ = కలియుటవలన; పుండరీకాక్షు = విష్ణుని; నిరీక్షణంబునన్ = చూపువలన; స్పర్శతన్మాత్రంబువలన - స్పర్శ = స్పర్శ; తన్మాత్రంబు = తన్మాత్రము {తన్మాత్రము - దాని లక్షణము లేదా తత్త్వము}; వలన = వలన; వాయువుంగలిగించె - వాయువున్ = గాలి; కలిగించె = పుట్టించెను; పవనుండునభోబలంబున - పవనుండు = వాయువు; నభస్ = ఆకాశము యొక్క; బలంబునన్ = బలమువలన; రూపతన్మాత్రాంశంబువలన - రూప = రూప; తన్మాత్రా = తన్మాత్రముయొక్క; అంశంబు = అంశముల; వలన = వలన; లోకలోచనంబైన - లోక = లోకమును; లోచనంబున్ = చూపునది; ఐన = అయిన; తేజంబునుత్పాదించె - తేజంబున్ = తేజస్సును; ఉత్పాదించె = పుట్టించెను; తేజంబు - తేజంబున్ = తేజస్సు; కాలమాయాంశయోగంబుననుత్తమశ్లోకునివిలోకనంబునఁబవమానయుక్తంబగుచు - కాల = కాలము; మాయ = మాయల; అంశ = అంశల; యోగంబునన్ = కూడుట వలనను; ఉత్తమశ్లోకుని = విష్ణుని {ఉత్తమశ్లోకుడు - ఉత్తములచేత కీర్తింపబడువాడు, విష్ణువు}; విలోకనంబునన్ = చూపువలన; పవమాన = వాయువుతో; యుక్తంబు = కూడినది; అగుచున్ = అవుతూ; రసతన్మాంత్రంబువలననంబువులంబుట్టించె - రస = రసముయొక్క; తన్మాత్రంబు = తన్మాత్ర; వలన = వలన; అంబువులున్ = నీటిని; పుట్టించెన్ = పుట్టించెను; సలిలంబు = నీరు; కాలమాయాంశయోగంబునంబరమేశ్వరానుగ్రహంబుగలిగి - కాల = కాలము; మాయ = మాయల; అంశ = అంశల; యోగంబునన్ = కూడుట వలనను; పరమేశ్వర = విష్ణుని {పరమేశ్వరుడు - పరమమైన ఈశ్వరుడు, విష్ణువు}; అనుగ్రహంబున్ = అనుగ్రహము; కలిగి = కలిగి; తేజోయుక్తంబైన - తేజస్ = తేజస్సుతో; యుక్తంబు = కూడినది; ఐన = అయిన; గంధగుణంబువలనంబృథివిఁగలిగించె - గంధ = వాసనా; గుణంబు = గుణము; వలనన్ = వలన; పృథివిన్ = పృథివిని; కలిగించెన్ = పుట్టించెను; అందు = అందులో; గగనంబునకు - గగనంబున = ఆకాశమున; కున్ = కు;

శబ్దంబును = శబ్దమును; **వాయువునకు** - వాయువున్ = వాయువున; కున్ = కు; **శబ్దస్పర్శంబులును** - శబ్ద = శబ్దము; స్పర్శంబులును = స్పర్శంబులును; **తేజంబునకు** - తేజంబున్ = తేజస్సున; కున్ = కు; **శబ్దస్పర్శరూపంబులును** - శబ్ద = శబ్దము; స్పర్శ = స్పర్శ; రూపంబులును = రూపములును; **సలిలంబునకు** - సలిలంబున = జలమున; కున్ = కు; **శబ్దస్పర్శరూపరసంబులును** - శబ్ద = శబ్దము; స్పర్శ = స్పర్శ; రూప = రూపము; రసంబులును = రసములును; **పృథివికి** - పృథివి = పృథివి; కిన్ = కి; **శబ్దస్పర్శరూపరసగంధంబులును** - శబ్ద = శబ్దము; స్పర్శ = స్పర్శ; రూప = రూపము; రస = రసము; గంధంబులును = గంధములును; **గుణంబులైయుండు** - గుణంబులు = గుణములు; ఐ = అయ్యి; ఉండున్ = ఉండును; **కాలమాయాంశలింగంబులుగలిగి** - కాల = కాలము; మాయా = మాయల; అంశ = అంశలు; లింగంబులు = లింగములు; కలిగి = కలిగి; **మహదాద్యభిమానంబులునొందిన** - మహత్ = మహత్తు; ఆది = మొదలగువాని యందలి; అభిమానంబునన్ = ఆసక్తి; ఒందిన = పొందిన; దేవతలు = దేవతలు; **విష్ణుకళాకలితులగుదురు** - విష్ణు = విష్ణుని; కళా = అంశల; కలితులు = కూడినవారు; అగుదురు = అవుతారు; అట్టి = అటువంటి; **మహదాదితత్త్వంబులైక్యంబుసాలమింబ్రపంచంబులుగల్పింప** - మహత్ = మహత్తు; ఆది = మొదలగు; తత్త్వంబుల = తత్త్వముల; ఐక్యంబున్ = కలిసి ఒకటి గానేర్పడుటకు; సాలమిన్ = సరిపోవకపోవుటచే; ప్రపంచంబులున్ = ప్రపంచములను; కల్పింప = సృష్టింప; **సమర్థంబులుగాక** - సమర్థంబులు = సమర్థములు; కాక = కాక; **కృతాంజలులై** - కృతాంజలులు = నమస్కరించినవి; ఐ = అయ్యి; **యోగీశ్వరేశ్వరుండైన** - యోగి = యోగులలో; ఈశ్వర = శ్రేష్టులకు; ఈశ్వరుండ = ప్రభువు; ఐన = అయినట్టి; **నారాయణునిట్లని** - నారాయణున్ = విష్ణుని; ఇట్లు = ఈవిధముగ; అని = అని; స్తుతియించె = స్తుతించెను;

3-203-దం.| శ్రీనాథనాథా = విష్ణుమూర్తీ {శ్రీనాథనాథుడు - శ్రీ (లక్ష్మీదేవి)కి నాథ (భర్త), విష్ణువు}; జగన్నాథా = విష్ణుమూర్తీ {జగన్నాథుడు - విశ్వమునకు ప్రభువు, విష్ణువు}; నమ్రైకరక్షా = విష్ణుమూర్తీ {నమ్రైకరక్ష - నమ్రత ఏక (ఒక్కటితోనే) రక్షణ ఇచ్చువాడు, విష్ణువు}; విపక్షక్షమాభృత్సహస్రాక్ష = విష్ణుమూర్తీ {విపక్షక్షమాభృత్సహస్రాక్ష - విపక్ష (శత్రువులు) అను పర్వతములకు ఇంద్రునివంటివాడు, విష్ణువు}; నీరేజపత్రేక్షణా = విష్ణుమూర్తీ {నీరేజపత్రేక్షణ - పద్మము (నీరు న పుట్టినది) రేకుల వంటి కన్నులు ఉన్న వాడ , విష్ణువు}; దేవదేవా = విష్ణుమూర్తీ {దేవదేవ - దేవుళ్ళకే దేవుడా, విష్ణువు}; **భవద్దాసవర్గానుతాపంబులంబాపఁగానోపు** - భవత్ = నీయొక్క; దాస = భక్తుల; వర్గ = సమూహముల; అనుతాపంబులన్ = వగపులను; పాపంగా = పోగొట్టగా; ఓపు = సామర్థ్యంబు కల; **దివ్యాతపత్రంబునాఁబొల్చు** - దివ్య = దివ్యమైన; అతపత్రంబునన్ = గొడుగు; నాన్ = వలె; పొల్చు = ప్రకాశించు; **యుష్మత్పదాంభోజమూలంబు** - యుష్మత్ = నీయొక్క; పద = పాదము అను; అంభోజ = పద్మముల {అంభోజము - నీటిలో పుట్టినది, పద్మము}; మూలంబు = అరికాళ్ళు; **పుణ్యాలవాలంబుగాఁబొంది** - పుణ్య = పుణ్యముల; ఆలవాలంబు = పుట్టిల్లు {ఆలవాలము - మొక్క మొలచుటకు చేయు పాదు, పుట్టిల్లు}; కాన్ = అగునట్లు; పొంది = పొంది; **యోగీంద్రులుద్దామసంసారతాపంబులంబోవఁగా** - యోగి = యోగులలో; ఇంద్రులు = శ్రేష్టులు; ఉద్దామ = మిక్కుటమైన; సంసార = సంసారము యొక్క; తాపంబులన్ = బాధలను; పోవగాన్ = పోవునట్లుగా; మీటి = గోటితో మీటి; **వర్తింతురోతండ్రి** - వర్తింతురు = తిరుగుదురు; ఓ = ఓ; తండ్రీ = అయ్యా; ఈశా = ప్రభువా; **సమస్తాఘనిర్ణాశ** - సమస్త = సమస్తమైన; అఘ = పాపములను; నిర్ణాశ = పూర్తిగా నశింప చేయువాడ; ఈ =

ఈ; విశ్వమందెల్లజీవుల్ - విశ్వము = లోకము; అందు = లో; ఎల్ల = సమస్తమైన; జీవుల్ = జీవులు; భవోదగ్రదుర్వారతాపత్రయాభీలదావాగ్నిచేఁగ్రాగి - భవత్ = నీయొక్క; ఉదగ్ర = భయంకరమైన; దుర్వార = వారింపరాని; తాపత్రయ = తాపత్రయములు అను {తాపత్రయములు - 1 ఆధ్యాత్మము 2 ఆధిభౌతికము 3 ఆధిదైవము అను తాపములు}; ఆభీల = భయంకరమైన; దావాగ్ని = కార్చిచ్చు; చేన్ = చేత; క్రాగి = కాలిపోయి, ఉడికిపోయి; దుఃఖాబ్ధిలోఁదోఁగి - దుఃఖ = దుఃఖము అను ; అబ్ధి = సముద్రము; లోన్ = లో; తోఁగి = మునకలేసి; యేకర్మమున్ - ఏ = ఏ; కర్మమున్ = కర్మమునును; ధర్మముంబొందఁగాలేక - ధర్మమున్ = రక్షణను; పొందగాన్ = పొంద; లేక = లేక; సంసారచక్రంబునందుంబరిభ్రామ్యమాణాత్ములై - సంసార = సంసారము అను ; చక్రంబు = చక్రము; అందున్ = లో; పరిభ్రామ్యణ్య = సుడులుతిరుగుతున్న; ఆత్ములు = ఆత్మలుకలవారు; ఐ = అయ్యి; యుందురమ్మూఢచేతస్కులంజెప్పఁగానేల - ఉందురు = ఉందురు; ఆ = ఇంకను ఆ; మూఢ = మూఢమైన; చేతస్కులన్ = పనులుచేయువారిగురించి; చెప్పగాన్ = చెప్పుట; ఏల = ఎందులకు; యోదేవ - ఓ = ఓ; దేవ = దేవుడా; విజ్ఞానదీపాంకురంబైన - విజ్ఞాన = విజ్ఞానము అను {విజ్ఞానము - విశిష్ట జ్ఞానము, సర్వమునందును భగవంతుని అస్థిత్వమును జ్ఞప్తియందు ఉంచుకొనుట }; దీప = దీపమునకు; అంకురము = వత్తి; ఐన = అయిన; మీపాదపంకేరుహచ్ఛాయఁబ్రాపింతుమబ్జాక్ష - మీ = మీ; పాద = పాదములు అను; పంకేరుహత్ = పద్మముల; ఛాయన్ = నీడలో; ప్రాపింతుము = పొందుదుము; అబ్జాక్ష = విష్ణుమూర్తీ {అబ్జాక్షుడు - పద్మముల (నీటిలో పుట్టినవి) వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; సన్మౌనిసంఘంబులైకాంతికస్వాంతతంబేర్చి - సత్ = మంచి; ముని = మునుల {ముని - మౌనము(అంతర్యామి తత్త్వమునకు తప్ప దేనికిని వర్తింపక ఉండుట)ను అభ్యసించు వారు }; సంఘంబులు = సమూహములు; ఏకాంతిక = ఏకాంతికము అను {ఏకాంతికము - ఆత్మపరమాత్మల ఏకత్వ అనుభవమున ఉండుట , అనన్యభక్తి, అనన్యచింత}; స్వాంతతంబు = స్వస్థతను; పేర్చి = (సాధనను) కూడబెట్టుకొని ; దుర్దాంత = అంతముచేయుటకురాని; పాపౌఘనిర్ణాశకాంబుప్రవాహాభ్రగంగానివాసంబుగాఁనొప్పు - పాప = పాపముల; ఓఘ = సమూహములను; నిర్ణాశక = పూర్తిగా నశింప చేయు ; అంబు = నీటి; ప్రవాహ = ప్రవాహముకల; అభ్ర = ఆకాశ; గంగా = గంగకు; నివాసంబుగాన్ = నివాసముగా; ఒప్పు = ఒప్పి ఉండు; నీపాద - నీ = నీయొక్క; పాద = పాదముల; యుగ్మంబు - యుగ్మంబున్ = జంటను; యుష్మన్ముఖాంభోజనీడోద్గతంబైన - యుష్మత్ = నీయొక్క; ముఖ = ముఖము అను; అంభోజ = పద్మము అను {అంభోజము - నీటిలో పుట్టినది, పద్మము}; నీడ = గూటి నుండి; ఉద్గతంబున్ = వెలువడ్డవి; ఐన = అయిన; వేదాండజశ్రేణిచేతంగవేషించి - వేద = వేదములు అను; అండజ = పక్షుల; శ్రేణి = గుంపులు; చేతన్ = వలన; గవేషించి = వెదకి; సంప్రాప్తులై - సంప్రాప్తులు = చక్కగా (వలసినది) దొరకినవారు; ఐ = అయ్యి; యుందురోనాథ - ఉందురు = ఉందురు; ఓ = ఓ; నాథ = ప్రభువా; వైరాగ్యశక్తిస్ఫుటజ్ఞానబోధాత్ములైనట్టి - వైరాగ్య = వైరాగ్యము యొక్క {వైరాగ్యము - విరాగ్యము (పరాత్పరుని యందు తప్ప దేనియందు రాగము లేక ఉండుట)ను అభ్యసించుట }; శక్తి = శక్తివలన; స్ఫుట = స్పష్టమైన; జ్ఞాన = జ్ఞానము; బోధాత్ములు = బోధపడినవారు; ఐనట్టి = అయినట్టి; ధీరోత్తముల్ - ధీర = ధీరులైన {ధీరులు - ధారణ నేర్చిన వారు}; ఉత్తములు = ఉత్తములు; నిత్యనైర్మల్యభవ్యాంతరంగంబులందే - నిత్య = శాశ్వతమైన; నైర్మల్య = నిర్మలమైన; భవ్య = శుభకరములు నగు; అంతరంగంబులు = హృదయములు; అందున్ = లోపల; ఏ = ఏ;

పరంజ్యోతిపాదాబ్జపీఠంబుగీలించి - పరంజ్యోతి = పరంజ్యోతి యొక్క {పరంజ్యోతి - పరము (అత్యుత్తమ) ప్రకాశమైన స్వరూపము, విష్ణువు}; పాద = పాదములు అను; అబ్జ = పద్మముల; పీఠంబు = అరికాలు; కీలించి = ధ్యానముచేసి; కైవల్యసంప్రాప్తులైరట్టి - కైవల్య = ముక్తి {కైవల్యము - కేవలము పరమాత్మ అనగా తాను మాత్రమే ఉన్నది అని తెలియు స్థితి}; సంప్రాప్తులు = చక్కగా అందినవారు; ఐరి = అయినావారో; అట్టి = అటువంటి; నిర్వాణమూర్తింబ్రశంసింతుమింద్రాదివంద్యా - నిర్వాణ = ముక్తి; మూర్తిన్ = స్వరూపమును; ప్రశంసింతుము = కీర్తింతుము; ఇంద్రాదివంద్య = విష్ణుమూర్తీ {ఇంద్రాదివంద్యుడు - ఇంద్రుడు మొదలగు వారిచే నమస్కరింపబడువాడు, విష్ణువు}; ముకుందా = విష్ణుమూర్తీ {ముకుందుడు - ఎర్రతామరల దండ ధరించువాడు, నవనిధిలలోని ముకుందమునకు అధిదేవత , విష్ణువు?}; సమస్తంబుఁగల్పింపఁబాలింపఁదూలింపఁగాఁబెక్కు - సమస్తంబున్ = సమస్తమును; కల్పింపన్ = సృష్టించుటకును; పాలింపన్ = మనుగడ రక్షించుటకును; తూలింపన్ = తొలగించుటకును; పెక్కు = అనేకమైన; దివ్యావతారంబులంబొందు - దివ్య = దివ్యమైన; అవతారంబులన్ = అవతారములను; పొందు = ఎత్తునట్టి; నీ = నీ; పాదపంకేరుహధ్యానపారీణసుస్వాంతులైయొప్పు - పాద = పాదములు అను ; పంకేరుహ = పద్మముల; ధ్యాన = ధ్యానించుటలో; పారీణ = నేర్పుచే; సుస్వాంతులు = చక్కటిస్వస్థత కలవారు; ఐ = అయ్యి; ఒప్పు = ఒప్పునట్టి; భక్తావళిన్ - భక్తా = భక్తులయొక్క; ఆవళిన్ = సమూహములను; మోక్షదంబైన - మోక్షదంబు = మోక్షమును ప్రసాదించునది; ఐన = అయినట్టి; నీ = నీ; పాదకంజాతముల్ - పాద = పాదములు అను; కంజాతముల్ = పద్మములు {కంజాతములు - కం (నీటిలో) జాతములు (పుట్టినవి), పద్మములు}; కొల్తుమీశ - కొల్తుము = కొలిచెదము; ఈశ = విష్ణుమూర్తీ {ఈశ - ప్రభువు, విష్ణువు}; రమాధీశ = విష్ణుమూర్తీ {రమాధీశుడు - లక్ష్మీపతి, విష్ణువు}; పుత్రాంగనామిత్రసంబంధబంధంబులంజెంది - పుత్ర = పుత్రులు; అంగన = భార్యలు; మిత్ర = మిత్రులు అను; సంబంధంబుల్ = బంధములను; చెంది = కలిగి; నిత్యంబు - నిత్యంబున్ = నిత్యము; దుష్టక్రియాలోలురై - దుష్ట = చెడ్డ; క్రియ = పనులుచేయుటలో; లోలురు = మునిగిపోయినవారు; ఐ = అయ్యి; దేహగేహంబులందోలి - దేహ = దేహములందు; గేహములన్ = గృహములలోను; ఓలిన్ = మునిగిపోయి; వర్తించు = నడచు; దుర్మానవశ్రేణులందంతరాత్ముండవై - దుర్ = చెడ్డ; మానవ = మానవుల; శ్రేణులు = సమూహముల; అందు = లోను; అంతరాత్ముడవు = అంతరాత్మవు; ఐ = అయ్యి; యుండియున్ - ఉండియున్ = ఉండికూడ; దూరమైతోఁచు - దూరము = దూరముగ ఉన్నవాడవు ; ఐ = అయ్యి; తోచు = తెలియబడువాడవైన; నీ = నీయొక్క; పాదపద్మంబులర్చింతుమో - పాద = పాదములు అను; పద్మంబులన్ = పద్మములను; అర్చింతుము = సేవిస్తాము; ఓ = ఓ; దేవ = దేవుడా; బాహ్యేంద్రియవ్యాప్తినుద్వృత్తులైనట్టి - బాహ్యేంద్రియ = బాహ్యేంద్రియముల; వ్యాప్తిన్ = విజృంభణము వలన; ఉద్వృత్తులు = మిడిసిపడువారు; ఐనట్టి = అయినట్టి; మూఢాత్ములధ్యాత్మతత్త్వప్రభావాఢ్యులై - మూఢ = అవివేకపు; ఆత్ములు = మనసులు కలవారు; అధ్యాత్మ = అధ్యాత్మిక; తత్త్వ = తత్త్వము యొక్క; ప్రభావ = ప్రభావముతో; ఆఢ్యులు = సంపన్నులు; ఐ = అయ్యి; నీ = నీయొక్క; పదాబ్జాత - పద = పాదములు అను ; అబ్జ = పద్మములనుండి; జాత = పుట్టిన; విన్యాసలక్ష్మీకళావాసముంగన్న - విన్యాస = విలసిత; లక్ష్మీ = లక్ష్మీ; కళా = కళకు; వాసమున్ = నివాసమును; కన్న = చూసిన; యయ్యుత్తమశ్లోకులం గానంగాఁజాల రప్పుణ్య లాదుష్టులం జూడఁగా నొల్లరంభోధిరాట్కన్యకాకాంత వేదాంతశుద్ధాంతసిద్ధాంతమైయొప్పు - ఆ = ఆ; ఉత్తమ = ఉత్తములచే; శ్లోకులన్ =

కీర్తింపబడువారిని; కానంగా = చూడ; లేరు = లేరు; ఆ = ఆ; పుణ్యులు = పుణ్యులు; ఆ = ఆ; దుష్టులన్ = చెడ్డవారిని; చూడగాన్ = చూచుటకు; ఒల్లరు = ఒప్పుకొనరు; అంభోధిరాట్కన్యకాకాంత = విష్ణుమూర్తి {అంభోధిరాట్కన్యకాకాంత - అంభోధి (సముద్రు)ని రాట్కన్య (రాకుమారి) యొక్క భర్త , విష్ణువు}; వేదాంత = వేదాంతములు అను; శుద్ధాంతము = అంతఃపురము; ఐ = అయ్యి; ఒప్పు = ఒప్పుచున్న; నీ = నీ; సత్కథాసారచంచత్సుధాసారపూరంబులంగ్రోలి - సత్ = మంచి; కథా = కథల; సార = సారములను; చంచత్ = చలిస్తున్న; సుధా = అమృత; ఆసార = ప్రవాహ; పూరంబులన్ = నీటిని; గ్రోలి = తాగి; సౌఖ్యోన్నతిన్ - సౌఖ్య = సౌఖ్యము యొక్క ; ఉన్నతిని = అతిశయమున; సోలి = పరవశించి; ధీయుక్తులై - ధీ = బుద్ధితో; యుక్తులు = కూడినవారు; ఐ = అయ్యి; వ్రాలి = ఉండి; తాపంబులందోలి - తాపంబులన్ = తాపములను; తోలి = పోగొట్టికొని; మోదంబులందేలి - మోదంబులన్ = సంతోషంబులందు; తేలి = మునిగితేలి; సంపన్నులై - సంపన్నులు = సంపదలుకలవారు; ఐ = అయ్యి; మన్న = బతికినట్టి; నిత్యప్రసన్నుల్ - నిత్య = ఎల్లప్పుడును; ప్రసన్నుల్ = ప్రశాంతముగా ఉండువారు; మహోత్కంఠతంబేర్చి - మహా = మిక్కిలి; ఉత్కంఠతన్ = కుతూహలముతో; పేర్చి = అతిశయించిన; వైకుంఠధామంబునల్పక్రియాలోలురై - వైకుంఠ = వైకుంఠ {వైకుంఠము - ఎడతెరపిలేని ప్రకాశము కలది}; ధామంబున్ = నగరమును; అల్ప = సూక్ష్మమైన; క్రియా = పనులలో; లోలురు = నిమగ్నులు; ఐ = అయ్యి; కాంతురద్దివ్యవాసైకసంప్రాప్తికింగోరుచున్నారమో - కాంతురు = చూచెదరు; ఆ = ఆ; దివ్య = దివ్యమైన; వాస = వైకుంఠ నివాస; ఏక = ముఖ్యమైన; సంప్రాప్తి = లభించుట; కిన్ = ను; కోరుచున్నారము = కోరుతున్నము; ఓ = ఓ; దేవ = దేవుడా; వైరాగ్యవిజ్ఞానబోధాత్మయోగక్రియారూఢినంతర్బహిర్వ్యాప్తిఁజాలించి - వైరాగ్య = వైరాగ్యము; విజ్ఞాన = విజ్ఞానము; బోధాత్మ = బోధపడిన; యోగ = యోగ; క్రియా = క్రియల; ఆరూఢిన్ = సిద్ధించిన; అంతర్ = లోపలి; బాహ్య = బాహ్య; వ్యాప్తిన్ = (ఇంద్రియ) ప్రవర్తనలను; చాలించి = ఆపివేసి; శుద్ధాంతరంగంబుఁగావించి - శుద్ధ = పరిశుద్ధమైన; అంతరంగంబున్ = ఆత్మను; కావించి = ఏర్పరచి; హృత్పద్మవాసుండవై - హృత్ = హృదయము అను; పద్మ = పద్మమున; వాసుండవు = వసించువాడవు; ఐ = అయ్యి; చిన్మయాకారమై - చిత్ = చైతన్యముతో; మయ = నిండిన; ఆకారము = స్వరూపము; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; నీ = నీ; యున్నతానంతతేజోవిలాసోల్లసన్మూర్తిఁజిత్తములంజేర్చి - ఉన్నత = ఉన్నతమైన; అనంత = అంతములేని; తేజస్ = తేజస్సుయొక్క; విలాస = సొగసుచే; ఉల్లసత్ = ఉల్లాసముపొందిన; మూర్తిన్ = స్వరూపమును; చిత్తములన్ = మనసులలో; చేర్చి = చేర్చి; యానందలోలాత్మతంబొల్చు - ఆనంద = ఆనందములో; లోలాత్మన్ = మునిగితేలుటయందు; పొల్చు = అతిశయించు; యోగీశ్వరశ్రేణికిం దావకీనానుకంపానులబ్ధ స్ఫుటజ్ఞానముం గల్గుటంజేసి - యోగి = యోగులలో; ఈశ్వర = శ్రేష్ఠుల; శ్రేణి = సమూహమున; కిన్ = కి; తావకీన = నీయొక్క; అనుకంప = అనుగ్రహమువలని; అనులబ్ధ = చక్కగా లభించిన; స్ఫుట = స్పష్టమైన; జ్ఞానమున్ = జ్ఞానము; కల్గుటన్ = కలుగుట; చేసి = చేసి; యాయాసముంజెందరో - ఆయాసమున్ = బాధపడుటను; చెందరు = చెందరు; ఓ = ఓ; దేవతాచక్రవర్తీ = విష్ణుమూర్తి {దేవతాచక్రవర్తి - దేవతలకు చక్రవర్తి , విష్ణువు}; సదానందమూర్తీ = విష్ణుమూర్తి {సదానందమూర్తి - శాశ్వత ఆనందమునకు స్వరూపము అయినవాడు, విష్ణువు}; జగద్గీతకీర్తీ = విష్ణుమూర్తి {జగద్గీతకీర్తి - లోకముచే గానము చేయబడిన కీర్తికలవాడ, విష్ణువు}; లసద్భూతవర్తీ = విష్ణుమూర్తి {లసద్భూతవర్తి - లసత్ (ప్రకాశిస్తున్న) భూతములు (జీవులు

మహాభూతములు) అందును వర్తి (వర్తించువాడు) , విష్ణువు}; భవద్దాసులైనట్టి - భవత్ = నీయొక్క; దాసులు = దాసులు; ఐనట్టి = అయినటువంటి; మమ్మున్ = మమ్ములను; జగత్కల్పనాసక్తచిత్తుండవై - జగత్ = లోకములను; కల్పనా = సృష్టించుటకు; ఆసక్త = సంకల్పముకల; చిత్తుండవు = మనసుకలవాడవు; ఐ = అయ్యి; నీవు = నీవు; త్రైగుణ్యవిస్ఫూర్తిఁబుట్టించినంబుట్టుటేకాక - త్రైగుణ్య = త్రిగుణముల {త్రిగుణములు - సత్త్వరజస్తమో గుణములు మూడు}; విస్ఫూర్తిన్ = ప్రకాశము; పుట్టించినన్ = పుట్టించగా; పుట్టుటే = పుట్టడమే; కాక = కాకుండగ; నీదివ్యలీలానుమేయంబుగా - నీ = నీ; దివ్య = దివ్యమైన; లీలా = క్రీడలచే; అనుమేయంబుగాన్ = అనుసరించి; సృష్టినిర్మాణముంజేయ - సృష్టి = సృష్టి; నిర్మాణమున్ = నిర్మించుటను; చేయన్ = చేయుటకు; నేమెంతవారమౌదుమీశక్తియుక్తిన్ - నేము = నేను; ఎంత = ఎంత; వారము = వారము; ఔదుము = అవుతాము; మీ = మీ; శక్తి = శక్తితో; యుక్తిన్ = కూడుటకు; భవత్పూజగావింతుమట్లుండె - భవత్ = నీయొక్క; పూజన్ = పూజలను; కావింతుము = చేయుదము; అట్లు = ఆవిధముగ; ఉండె = ఉండెను; నీ = నీయొక్క; సత్కళాజాతులైనట్టి - సత్ = మంచి; కళా = అంశతో; జాతులు = పుట్టినవారము; ఐనట్టి = అయినట్టి; మమ్మెన్నఁగానేలనధ్యాత్మతత్త్వంబవన్నంబరంజ్యోతివన్నంబ్రపంచంబవన్నన్నధిష్ఠాతవన్నన్ - మమ్మున్ = మమ్ములను; ఎన్నఁగా = ఎంచుట; ఏలన్ = ఎందులకు; అధ్యాత్మ = ఆధ్యాత్మ యొక్క; తత్త్వంబవు = తత్త్వము నీవే; అన్నన్ = అనినను; పరంజ్యోతివి = పరంజ్యోతి నీవే {పరంజ్యోతి - పరము (అత్యుత్తమ) ప్రకాశమైన స్వరూపము}; అన్నన్ = అనినను; ప్రపంచంబవు = ప్రపంచము నీవె; అన్నన్ = అనినను; అధిష్ఠాతవు = అధిపతివి; అన్నన్ = అనినను; సదాసాక్షివన్నన్ - సదాసాక్షివి = సర్వసాక్షివి; అన్నన్ = అనినను; గుణాతీత - గుణాతీతా = విష్ణుమూర్తీ {గుణాతీత - త్రిగుణములకు అతీతమైనవాడు, విష్ణువు}; నీవే = నీవే; కదా = కదా; పద్మపత్రాక్ష = విష్ణుమూర్తీ {పద్మపత్రాక్షుడు - పద్మముల రేకులవంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; సత్త్వాదిత్రైగుణ్యమూలంబునానొప్పు - సత్త్వాది = సత్త్వాది; త్రైగుణ్య = త్రిగుణములకు; మూలంబున్ = మూలము; నాన్ = అనగా; ఒప్పు = ఒప్పియుండు; మాయాగుణంబందునుద్యన్మహాతత్త్వమైనట్టి - మాయా = మాయతోకూడిన; గుణంబు = గుణముల; అందున్ = లోపల; ఉద్యత్ = అతిశయిస్తున్న; మహా = గొప్ప; తత్త్వము = తత్త్వము; ఐనట్టి = అయినట్టి; నీ = నీయొక్క; వీర్యముంబెట్టుటంజేసి - వీర్యమున్ = తేజస్సును; పెట్టుటన్ = పెట్టుట; చేసి = వలన; నీవింతకుంగారణంబౌదు - నీవు = నీవు; ఇంతకున్ = ఈసమస్తమునకును; కారణంబు = కారణము; ఔదు = అవుతావు; నాయాయికాలంబులన్నీకు - నాయాయి = అనుసారులము, పరతంత్రులము; కాలంబులన్ = కాలమునకు; నీకున్ = నీకు; సౌఖ్యంబులేమెట్లుగావింతుమేరీతినన్నంబు - సౌఖ్యంబులు = సౌఖ్యములు; ఏము = మేము; ఎట్లు = ఏవిధముగ; కావింతుము = కలిగింపగలము; ఏ = ఏ; రీతిన్ = విధముగ; అన్నంబున్ = ఆహారమును; భక్షింతుమెబ్బంగి - భక్షింతుము = తినెదము; ఎబ్బంగిన్ = ఏవిధముగ; వర్తింతుమేనిల్కడన్నుందుమీజీవంబె - వర్తింతుము = ప్రవర్తింతుము; మే = మేము; నిల్కడన్ = నివాసము; ఉందుము = ఉండెదము; ఈ = ఈ; జీవంబె = జీవితమే; యాధారమైయుండి - ఆధారము = అధారము; ఐ = అయ్యి; ఉండి = ఉండి; భోగంబులంబొందుచున్నున్న - భోగంబులన్ = భోగములను; పొందుచున్ = పొందుతూ; ఉన్న = ఉన్నట్టి; యుక్కార్యసంధానులైనట్టి - ఈ = ఈ; కార్య = కార్యములను;

సంధానులు = చేస్తున్నవారము; ఐనట్టి = అయినట్టి; మాకుంజగత్కల్పనాశక్తికిన్ - మాకున్ = మాకు; జగత్ = లోకములను; కల్పనా = సృష్టించు; శక్తిన్ = శక్తి; కిన్ = కి; దేవ - దేవ = విష్ణుమూర్తీ; నీ = నీయొక్క; శక్తిఁదోడ్పాటుగావించి - శక్తిన్ = శక్తిని; తోడ్పాటు = సహాయముగా; కావించి = చేసి; విజ్ఞానముంజూపి - విజ్ఞానమున్ = విజ్ఞానమును; చూపి = చూపించి; కారుణ్యసంధాయివై - కారుణ్య = దయను; సంధాయివి = చేకూర్చువాడవు; ఐ = అయ్యి; మమ్ము - మమ్మున్ = మమ్ములను; రక్షింపు = కాపాడు; లక్ష్మీమనఃపల్వలక్రోడ = విష్ణుమూర్తీ {లక్ష్మీమనఃపల్వల క్రోడ - లక్ష్మీదేవి మనసు అను నీటిగుంట యందు క్రీడించు వరాహమూర్తి , విష్ణువు}; యోగీంద్రచేతస్సరోహంస = విష్ణుమూర్తీ {యోగీంద్రచేతస్సరోహంస - యోగీంద్రుల (యోగులలో శ్రేష్ఠుల) చేతస్ ( మనసు) అను సరస్(సరోవరము) న ఉండు హంస, విష్ణువు}; దేవాదిదేవా - దేవాదిదేవ = విష్ణుమూర్తీ {దేవాదిదేవ -దేవుళ్ళకే ఆదిదేవుడు, విష్ణువు}; నమస్తే = నమస్తే; నమస్తే = నమస్తే; నమః = నమస్తే;

3-204-సీ.| అనినఁబ్రసన్నుఁడై - అనినన్ = అనగా; ప్రసన్నుడు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; హరి = విష్ణుమూర్తి; మహదాదులకన్యోన్య - మహత్ = మహత్తు; ఆదుల = మొదలగునవాటి; కున్ = కు; అన్యోన్య = వానిలోవానికి; మిత్రత్వమందకున్న - మిత్రత్వము = సహకారము; అందక = కలుగక; ఉన్న = ఉన్నట్టి; కతమున = కారణముచేత; నిఖిల = సమస్తమైన; జగత్కల్పనాశక్తి - జగత్ = విశ్వము; కల్పనా = సృష్టించుటకు; శక్తి = సామర్థ్యము; వొడమకుండుటఁదనబుద్ధినెఱిఁగి - ఒడమక = ఏర్పడక; ఉండుటన్ = ఉండుటను; తన = తనయొక్క; బుద్ధిన్ = మనసున; ఎఱిగి = తెలిసికొని; కైకొని = సంకల్పించి; కాలవేగముననుద్రేకంబునొందిన - కాల = కాలముయొక్క; వేగమునన్ = గమనము వలన; ఉద్రేకంబున్ = ఉద్రేకమును; ఒందిన = పొందిన; ప్రకృతితోఁబొంది - ప్రకృతి = ప్రకృతి; తోన్ = తో; పొంది = కూడి; నిజబలము - నిజ = తనయొక్క; బలము = శక్తి; నిల్పి = నిలిపి; తానురుక్రముఁడన - తాన్ = తను; ఉరుక్రముడు = ఉరుక్రముడు {ఉరుక్రముడు - మిక్కిలి ఆక్రమించిన వాడు , విష్ణువు}; అనన్ = అనగా; సప్తవింశతితత్త్వములయందు - సప్తవింశతి = ఇరవైయేడు {సప్తవింశతితత్త్వములు - 5 పంచభూతములు 5 పంచతన్మాత్రలు 5 పంచకర్మేంద్రియములు 5 పంచజ్ఞానేంద్రియములు 4 చతురాంతఃకరణములు మరియు 1 పురుషుడు 1 ప్రకృతి 1 మహత్తు మొత్తము 5+5+5+5+4+1+1+1 - 27}; తత్త్వముల = తత్త్వముల {పంచభూతములు - 1 పృథివి 2 జలము 3 అగ్ని 4 వాయువు 5 ఆకాశము}; అందున్ = లోను {పంచతన్మాత్రలు - 1 శబ్దము 2 స్పర్శము 3 రూపము 4 రుచి 5 వాసన}; సమతనొక్కపరి - సమతన్ = సమత్వముతో {పంచకర్మేంద్రియములు - 1 నోరు 2 కాళ్ళు 3 చేతులు 4 మల అవయవము 5 మూత్ర అవయవము}; ఒక్క = ఒక {పంచజ్ఞానేంద్రియములు - 1 కళ్ళు 2 చెవులు 3 ముక్కు 4 నాలుక 5 చర్మము}; పరి = మారు {చతురాతఃకరణములు - 1 మనస్సు 2 బుద్ధి 3 చిత్తము 4 అహంకారము};

3-204.1-తే.| ప్రవేశించి = ప్రవేశించి; యా - ఆ = ఆ; తత్త్వభవ్యగుణమునందు - తత్త్వ = తత్త్వములయొక్క; భవ్య = శుభకరమైన; గుణము = గుణముల; అందున్ = లోపల; జ్యేష్టానురూపంబులలరఁజెంది - జ్యేష్ట = పెద్ద చిన్న; అను = అనే; రూపములు = రూపములు; అలరన్ = చక్కగ ఏర్పడునట్లుగా; చెంది = పొంది; యొకటినొకటినిఁగలయక - ఒకటిన్ = ఒకటిని; ఒకటిని = ఒకటి; కలయక = సహకరించుకొనక; యుండి - ఉండి = ఉండి; విశ్వ = లోకములను; రచననెఱుఁగని

- రచన = సృష్టించు; ఎఱుగని = తెలియని; **యాతత్త్వనిచయమునకు** - ఆ = ఆ; తత్త్వ = తత్త్వ; నిచయమున = సమూహమున; కున్ = కు;

3-205-వ.| ఇట్లు = ఈవిధముగ; **విశ్వనిర్మాణనిపుణత్వంబునెఱుంగంజూపుచున్నింటికినన్యోన్యతంగల్పించి** - విశ్వ = విశ్వమును; నిర్మాణ = నిర్మించు; నిపుణత్వంబున్ = నైపుణ్యము; ఎఱుగన్ = తెలియునట్లు; చూపుచున్న = చూపిస్తున్న; అన్నింటి = అన్నింటి; కిన్ = కి; అన్యోన్యతన్ = సహకారము {అన్యోన్యత - వానిలో అవి అనుకూలించుట, సహాయపడుట}; కల్పించి = ఏర్పరచి; **తనయనుగ్రహంబునంబ్రేరితంబై** - తన = తనయొక్క; అనుగ్రహంబు = అనుగ్రహమువలని; ప్రేరితంబు = ప్రేరింపబడినది; ఐ = అయ్యి; కానంబడి = కనబడి, ఏర్పడి; క్రియా = పనిచేయగల; **సామర్థ్యంబునంజెన్నొందిన** - సామర్థ్యంబునన్ = సామర్థ్యముతో; చెన్నొందిన = చెలరేగిన; **తత్త్వవితానంబు** - తత్త్వ = తత్త్వముల; వితానము = సమూహము; **దేవప్రేరితంబయి** - దేవ = దేవునిచే; ప్రేరితంబు = ప్రేరింపబడినవి; అయి = అయ్యి; **స్వకీయంబులగునంశంబులచేతంబుట్టించిన** - స్వ = తనచేత; కీయంబులు = చేయబడినవి; అగు = అయిన; అంశంబులన్ = విషయముల; చేతన్ = చేత; పుట్టించినన్ = పుట్టించగా; **విరాడ్విగ్రహంబై** - విరాట్విగ్రహంబు = విశ్వరూపము; ఐ = అయ్యి; **తత్త్వవితతిదమయందుఁజెందిన** - తత్త్వ = తత్త్వముల; వితతి = గుంపు; తమ = తమ; అందున్ = లో; చెందిన = చెందగా; పుండరీకాక్షుని = విష్ణుని {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మములు) వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; **కళాంశంబుననొకటికొకటికిన్నైక్యంబు** - కళా = కళ యొక్క; అంశంబున్ = అంశములలో; ఒకటి = ఒకటి; కిన్ = కి; ఒకటి = ఇంకొకటి; కిన్ = కి; ఐక్యంబున్ = సహకారము, ఐకమత్యము; వాటిల్లి = సంభవించి; **పరిణతంబై** - పరిణతంబు = పక్వము చెందినవి ; ఐ = అయ్యి; **రూపాంతరంబునుం జెందెనేతత్త్వంబుననేనియుఁ జరాచర లోకపుంజంబులు** - రూప = రూపమునందు; అంతరంబునున్ = మార్పును; చెందెన్ = చెందెను; ఏ = ఏ; తత్త్వంబున్ = తత్త్వమునను; ఏనియున్ = అయినదో; చరా = కదలగలియును; అచర = కదలలేనివియును; లోక = లోకముల; పుంజంబులు = సమూహములు; **నిండియుండునాహిరణ్మయంబైన** - నిండి = నిండి; ఉండు = ఉండునట్టి; హిరణ్మయంబు = బంగారమయము; ఐన = అయిన; **విరాడ్విగ్రహంబునొందిన** - విరాట్విగ్రహంబు = విరాట్స్వరూపము; ఒందిన = పొందిన; పురుషుండు = పురుషుడు; **సర్వజీవసమేతుండై** - సర్వ = సమస్తమైన; జీవ = జీవములతోను; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **యుండె** - ఉండె = ఉండెను; అంత = అంత;

3-206-క.| **జలములలోపలనిమ్ముల** - జలముల = నీటి; లోపల = లోపల; ఇమ్ములన్ = సుఖముగా; **జలరుహజాతాండమందు** - జలరుహజాతాండము = బ్రహ్మాండము {జలరుహజాతాండము - బ్రహ్మ (జలరుహజాత, పద్మమున పుట్టినవాడు) అండము}; అందున్ = లోపల; **సాహస్రాబ్దంబులు** - సహస్ర = వెయ్యి; అబ్దంబులు = సంవత్సరములు; **నిలిచెఁగార్యరూపాకలితంబగునవ్విరాట్సుగర్భమువరుసన్** - నిలిచెన్ = ఉండినది; కార్య = కార్యము యొక్క; రూపా = రూపముతో; కలితంబు = కూడినది; అగు = అయిన; విరాట్సుగర్భము = విశ్వగర్భము; వరుసన్ = వరుసగా;

3-207-తే.| దైవకర్మాత్మశక్తివితానములనుదగిలి - దైవ = దేవుని; కర్మ = కర్మము; ఆత్మ = తన; శక్తి = శక్తుల; వితానములను = సమూహములను; తగిలి = సంధానించి; తనచేతఁదనుఁదాన - తన = తన; చేతన్ = చేత; తనున్ = తాన; తన = తనను; దైవశక్తి - దైవ = దేవుని; శక్తి = శక్తి; యగుచు - అగుచున్ = అవుతూ; వెలుఁగొందుచునుబ్రకారాంతరమునఁదనువు - వెలుగొందుచును = ప్రకాశిస్తూ; ప్రకార = విధానమునందలి; అంతరమునన్ = మార్పు వలన; తనువు = శరీరము; వితతంబుగాని - వితతంబు = విస్తారము; కాని = కానట్టి; చైతన్యమొంది - చైతన్యము = చైతన్యమును; ఒంది = పొంది;

3-208-తే.| రూపసంసక్తిఁజేసి - రూప = రూపమునందు; సంసక్తిన్ = ఆసక్తి; చేసి = వలన; నిరూఢకర్మశక్తియును - నిరూఢ = నేర్పరియైన; కర్మ = చేయు; శక్తియును = సామర్థ్యమును; వృత్తిభేదసంసక్తి - వృత్తి = వర్తనలలోని; భేద = భేదముల వలన; సంసక్తిన్ = ఆసక్తితో; దశ = పది; విధములగలిగిన - విధములన్ = విధములుగా; కలిగినన్ = కలుగగా; ప్రాణరూపముననాత్మశక్తి - ప్రాణ = ప్రాణము యొక్క ; రూపమున = రూపములో; ఆత్మ = తన; శక్తిన్ = శక్తిని; బోధత్వమగుచున్న - భోదత్వము = తెలియబడుట; అగుచున్న = అవుతున్న; శక్తిగలిగి - శక్తి = సామర్థ్యమును; కలిగి = పొంది;

3-209-క.| త్రివిధంబగుచునునాధ్యాత్మ్యవిభేదంబులనుబాపి - త్రివిధంబున్ = మూడు విదములు {త్రివిధములు - 1 అధ్యాత్మము2 అధిభూతము 3 అధిదైవము}; అగుచున్ = అవుతూ; అధ్యాత్మ = అధ్యాత్మ {అధ్యాత్మ - కర్మశక్తి. అధిభౌతికము - స్వరూపభేదము. అధిదైవతము - సామర్థ్య దోహదము, అధిదేవత}; విభేదంబులన్ = విశేష భేదములను; పాపి = వ్యాపింపజేసి, పాయంజేసి; మఱి = మరియు; యధిభూతాత్మ - అధిభూత = అధిభూతము; ఆత్మ = తన; విరాడ్రూపమ్మగునిది - విరాడ్రూపము = విరాట్స్వరూపము; అగు = అయిన; ఇది = ఇది; వివిధ = రకరకముల; ప్రాణులకునాత్మవిధమై - ప్రాణుల = జీవుల; కున్ = కు; ఆత్మ = ఆత్మల; విధము = రకము; ఐ = అయ్యి; మఱియున్ = ఇంకనూ;

3-210-క.| జీవంబై - జీవంబు = జీవము; ఐ = అయ్యి; పరమాత్మకుఁదావలమై - పరమాత్మ = పరమాత్మ; కున్ = కు; తావలము = స్థానము; ఐ = అయ్యి; యాదిమావతారంబగునద్దేవుని - ఆదిమ = మొదటి; అవతారంబు = అవతారము {అవతారము - స్వ స్వరూపబేధము}; అగు = అయిన; ఆ = ఆ; దేవుని = దేవుడియొక్క; గర్భంబున - గర్భంబునన్ = గర్భములో; భూతావలితోడంబ్రపంచమర్థిందోఁచెన్ - భూత = జీవుల; తోడన్ = తో; ప్రపంచము = లోకము {ప్రపంచము - పంచపంచముల వలన వ్యాపించినది}; అర్థిన్ = చక్కగా; తోచెన్ = ఏర్పడెను;

3-211-వ.| ఇట్లుదోఁచిన - ఇట్లు = ఈవిధముగ; తోచిన = ఏర్పడిన; విరాట్పురుషుం డాధ్యాత్మి కాధిదైవి కాధిభౌతికంబులను - విరాట = విరాట్టు అను (విశ్వ); పురుషుండు = పురుషుడు; అధ్యాత్మ = అధ్యాత్మము; అధిదైవిక = అధిదైవికము; అధిభౌతికంబులు = అధిభౌతికములు; అను = అనే; భేదంబులచేఁబూర్వోక్తక్రమంబున - భేదంబులన్ = భేదములు; చేన్ = చేత; పూర్వ = ముందు; ఉక్త = చెప్పబడిన; క్రమంబునన్ = విధముగ; వెలుఁగొందుననుచు -

వెలుఁగొందున్ = ప్రకాశించును; అనుచున్ = అంటూ; విదురునకు - విదురున్ = విదురుని; కున్ = కి; మైత్రేయుండెఱింగించెనని - మైత్రేయుండు = మైత్రేయుడు; ఎఱింగించెన్ = తెలిపెను; అని = అని; చెప్పి = చెప్పి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-212-చ.| హరిపరమాత్ముఁడీశుఁడజుఁడాఢ్యుఁడనంతుఁడనంతమూర్తి - హరి = విష్ణువు {హరి - పాపసంగములను హరించువాడు, విష్ణువు}; పరమాత్ముడు = విష్ణువు {పరమాత్ముడు - అత్త్యున్నతమైన ఆత్మ యైనవాడు, విష్ణువు}; ఈశుడు = విష్ణువు {ఈశుడు - ప్రభువు}; అజుడు = విష్ణువు {అజుడు - జన్మము లేనివాడు, విష్ణువు}; ఆఢ్యుడు = విష్ణువు {ఆఢ్యుడు - శ్రేష్టమైనవాడు, విష్ణువు}; అనంతుడు = విష్ణువు {అనంతుడు - అనంత రూపములు కలవాడు, విష్ణువు}; అనంతమూర్తి = విష్ణువు {అనంతమూర్తి - అనంతమైన స్వరూపము కలవాడు, విష్ణువు}; సాగరతనయాహృదీశుఁడు = విష్ణువు {సాగరతనయాహృదీశుఁడు - సాగరతనయ (లక్ష్మీదేవి) హృదీశుడు (భర్త) , విష్ణువు}; వికారవిదూరుఁడు = విష్ణువు {వికారవిదూరుఁడు - వికారములకు విశేషముగ దూరము అయినవాడు , విష్ణువు}; నిత్యమంగళాకరుఁడుగృపాపయోనిధి - నిత్యమంగళాకరుఁడు = విష్ణువు {నిత్యమంగళాకరుఁడు - శాశ్వతమైన శుభప్రదమైన ఆకారము కలవాడు , విష్ణువు}; కృపాపయోనిధి = విష్ణువు {కృపాపయోనిధి - దయ అను సముద్రము (పయోనిధి) వంటివాడు, విష్ణువు}; యకల్మషచిత్తుఁడు - అకల్మషచిత్తుఁడు = విష్ణువు {అకల్మషచిత్తుఁడు - అకల్మష (నిర్మలమైన) మనసు కలవాడు , విష్ణువు}; సర్వశక్తిదామరసవిలోచనుండు - సర్వశక్తి = విష్ణువు {సర్వశక్తి - సర్వమునకు శక్తి యైనవాడు, విష్ణువు}; తామరసవిలోచనుండు = విష్ణువు {తామరసవిలోచనుండు - తామర (పద్మములు) స(వంటి) వి(విశిష్ట) లోచనుండు (కన్నులు కలవాడు), విష్ణువు}; బుధమాన్యచరిత్రపవిత్రుఁడిమ్ములన్ - బుధమాన్యచరిత్రపవిత్రుఁడు = విష్ణువు {బుధమాన్యచరిత్ర పవిత్రుఁడు - బుధ (మంచివారి)చే మన్నింపబడు చరితము (వర్తనము) వలన పరిశుద్ధమైనవాడు, విష్ణువు}; ఇమ్ములన్ = విస్తారముగ;

3-213-వ.| ఇత్తెఱంగుననీశుండగునధోక్షజుండు - ఇత్తెఱంగునన్ = విధముగ; ఈశుడు = విష్ణువు {ఈశుడు - ప్రభావము కలవాడు, విష్ణువు}; అగు = అయిన; అధోక్షజుండు = విష్ణువు {అధోక్షజుండు - క్రిందికిమాత్రమే చూపు కలవాడు , ఇంద్రియములపై అధికారము కలవాడు , విష్ణువు}; మహదాదితత్త్వంబుల - మహత్ = మహత్తు; ఆది = మొదలగు; తత్త్వంబులన్ = తత్త్వముల; మనంబుల - మనంబులన్ = మనసులలోని; ఘనంబులగు - ఘనంబులు = పెద్దపెద్దవి; అగు = అయిన; తలంపులుదానెఱింగి - తలంపులు = ఆలోచనలను; తాన్ = తాను; ఎఱింగి = తెలిసికొని; యట్టి - అట్టి = అట్టి; తత్త్వంబుల - తత్త్వంబులన్ = తత్త్వములను; వివిధ - వివధ = రకరకాల; వృత్తిలాభంబునకై - వృత్తి = వర్తనలలోని; లాభంబున = సార్థక్యమున; కై = కొరకు; స్వకీయచిచ్ఛక్తిచేనిటులొనర్తునని - స్వ = తనచేత; కీయ = చేయబడిన; చిత్ = చైతన్యస్వరూప; శక్తి = సామర్థ్యము; చేన్ = చేత; ఇటుల = ఈవిధముగ; ఒనర్తును = చేయుదును; అని = అని; చింతించి = భావించి; నిజకళాకలితంబగు - నిజ = తనయొక్క; కళా = అంశలతో; కలితంబున్ = కూడినది; అగు = అయిన; విరాడ్విగ్రహంబునందునగ్ని - విరాట్విగ్రహంబున్ = విరాట్విగ్రహము; అందున్ = లో; అగ్ని = అగ్నిదేవుడు; ప్రముఖంబగు - ప్రముఖంబు = మొదలగు ముఖ్యము; అగు = అయిన; దేవతావళికెల్ల - దేవతా = దేవతల; ఆవళి = సమూహముల;

కిన్ = కి; ఎల్లన్ = అంతటికిని; **నివాసంబగుచుఁగానంబడిన** - నివాసంబు = తన అంశకలవానిగ; అగుచున్ = అవుతూ; కానంబడిన = ఏర్పడగా; వైరాజపురుషుని = విరాట్పురుషుని {వైరాజపురుషుడు - (విశ్వముగ) విరాజిల్లుతున్న సామర్థ్యరూపుడు (పురుషుడు) , విష్ణువు}; **యాస్యాద్యవయవంబుల** - ఆస్య = ముఖము; ఆది = మొదలగు; అవయవంబులన్ = అవయవములను; వినిపింతు = వినిపించెదను; **దత్తావధానుండవై** - దత్త = ధరించిన; అవధానుండవు = శ్రద్ధకలవాడవు; ఐ = అయ్యి; వినుము = విను;

3-214-సీ.| నరనుత = నరులచే కీర్తింపబడువాడ; **యాదివ్యపురుషోత్తముని** - ఆ = ఆ; దివ్య = దివ్యమైన; పురుషోత్తముని = పురుషోత్తముని; **పృథగ్భావంబునొంది** - పృథక్ = వేరుగా ఉండే; భావంబున్ = విధనము; ఒంది = పొంది; **ముఖంబువలన** - ముఖంబు = ముఖము; వలనన్ = వలన; **భువనపాలకుఁడైన** - భువన = లోకమును; పాలకుడు = పాలించువాడు; ఐన = అయిన; **పవమానసఖుఁ డంతరాత్ముఁ డీశ్వరు నంశమైనవాని కనయంబు ననుకూలమగుచు** - పవమానసఖుడు = అగ్నిదేవుడు {పవమానసఖుడు - వాయుదేవుని మిత్రుడు, అగ్నిదేవుడు}; అంతరాత్ముడు = అందరిలోను ఉండువాడు; ఈశ్వరున్ = విష్ణుని; అంశము = కళ; ఐనవాని = అయినవాని; కిన్ = కి; అనయంబున్ = మిక్కిలి; అనుకూలము = అనుకూలము; అగుచున్ = అవుతూ; **నిజస్థానమునఁబ్రవేశించిన** - నిజ = స్వంత; స్థానమున = స్థానములో; ప్రవేశించిన = ప్రవేశించగ; **ముఖమునందుఁబరఁగుజీవుండు** - ముఖమున్ = ముఖము, నోటి; అందున్ = లో; పరగు = ప్రసిద్ధుడు అగు; జీవుండు = జీవుడు; **శబ్దమునుచ్చరించుఁబృథగ్భావంబులను** - శబ్దమును = శబ్దమును; ఉచ్చరించున్ = పలుకును; పృథక్ = వేరుగా ఉండే; భావంబులన్ = విధములో; **నేత్రములనినుఁడు** - నేత్రములన్ = కన్నులలో; ఇనుడు = సూర్యుడు;

3-214.1-తే.| **చక్షురింద్రియయుక్తుఁడై** - చక్షుర్ = చూచు; ఇంద్రియ = ఇంద్రియములతో; యుక్తుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **సరవిఁజెంది** - సరవిన్ = లాగబడుటను; చెంది = పొంది; **రూపవిజ్ఞానమహిమ** - రూప = ఆకారమును; విజ్ఞాన = తెలిసికొను; మహిమన్ = సామర్థ్యమును; **నిరూఢినొందు** - నిరూఢిన్ = నేర్పును; ఒందు = పొందును; **మఱియుఁజర్మంబుననుబవమానుఁడీశ్వరాంశమై** - మఱియున్ = ఇంకను; చర్మంబునను = చర్మమునందు; పవమానుడు = వాయుదేవుడు; ఈశ్వర = ఈశ్వరుని; అంశము = కళతోకూడినవాడు; ఐ = అయ్యి; **తత్త్వగింద్రియమందుఁగూడి** - తత్ = ఆ; త్వక్ = చర్మము అను; ఇంద్రియమున్ = ఇంద్రియమును; కూడి = కలిసి;

3-215-వ.| **నిజవాసంబునాశ్రయించి** - నిజ = స్వంత; వాసంబున్ = స్థానమును; ఆశ్రయించి = చేరి; జీవుండు = జీవుడు; **స్పర్శేంద్రియగతుండై** - స్పర్శ = స్పర్శ తెలియు ; ఇంద్రియ = ఇంద్రియము; గతుండు = కలవాడు; ఐ = అయ్యి; **పృథగ్భావంబయ్యె** - పృథక్ = వేరే; భావంబున్ = భాగము; అయ్యెన్ = ఆయెను; **శ్రోత్రంబుల** - శ్రోత్రంబులన్ = చెవులలో; **దిక్కులచ్యుతకళాంశంబులగు** - దిక్కులు = దిక్కులు; అచ్యుత = విష్ణుని {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు, విష్ణువు}; కళా = కళ యొక్క; అంశంబులు = అంశములు; అగు = అయిన; **శ్రవణేంద్రియ** - శ్రవణ = విను; ఇంద్రియ = ఇంద్రియముతో; **యుక్తంబులై** - యుక్తంబులు = కూడినవి; ఐ = అయ్యి; **నిజస్థానంబునంబొంది** - నిజ = స్వంత;

స్థానంబునన్ = స్థానమును; పొంది = పొంది; జీవుండు = జీవుడు; శబ్దజ్ఞానగతుండగు - శబ్ద = వినగలుగు; జ్ఞాన = జ్ఞానము; గతుండు = కలవాడు; అగు = అగును; వెండియుఁదాలువు - వెండియున్ = ఇంకను; తాలువు = అంగిలి; నిర్భిన్నంబయిన - నిర్భిన్నంబు = వేరయినది; అయిన = అయిన; లోకపాలుఁడగు - లోకపాలుడు = లోకపాలుడు; అగు = అయిన; వరుణుండందుఁబ్రవేశించి - వరుణుండు = వరుణుడు; అందున్ = అందులో; ప్రవేశించి = ప్రవేశించి; రసనేంద్రియంబుచేఁబ్రకాశించినంబ్రాణి - రసనేంద్రియంబు = నాలుక; చేన్ = చే; ప్రకాశించినన్ = ప్రవేశించగ; ప్రాణి = జీవుడు; రసంబులంగ్రహించె - రసంబులన్ = రుచులను; గ్రహించెన్ = తెలిసెను; పరమేశ్వరుని = విష్ణుని {పరమేశ్వరుడు - అత్యుత్తమమైన ప్రభువు , విష్ణువు}; నాసికేంద్రియంబు - నాసిక = ముక్కు అను ; ఇంద్రియంబు = ఇంద్రియము; పృథగ్భావంబునొంది - పృథక్ = వేరుగా ఉండే ; భావంబున్ = భాగమును; ఒంది = పొంది; యాశ్వినేయాధిష్ఠానంబై - ఆశ్వినేయ = అశ్వినీ దేవతల ; అధిష్టానము = నివాసము; ఐ = అయి; ఘ్రాణాంశంబునొందిన - ఘ్రాణ = ముక్కు అను; అంశంబును = భాగమును; ఒందిన = పొందిన; జంతువు = జీవుడు; గంధగ్రహణసమర్థంబయ్యె - గంధ = వాసన; గ్రహణ = తెలిసికొను; సమర్థంబు = సామర్థ్యంబు కలది; అయ్యెన్ = అయ్యెను; వెండియు - వెండియున్ = ఇంకను; భిన్నంబయిన - భిన్నంబు = వేరయిన; అయిన = అయిన; చర్మంబున నోషధులును బరమపురుషాంశంబులయిన - చర్మంబునన్ = చర్మములో; ఓషధులును = ఓషదులును; పరమపురుష = విష్ణుని {పరమపురుషుడు - అత్యుత్తమ సామర్థ్యుడు (పురుషుడు), విష్ణువు}; అంశంబులు = అంశలు; అయిన = అయినట్టి; కేశంబులంగూడి - కేశంబులన్ = వెంట్రుకలును; కూడి = కలిసి; నిజనివాసంబునొందిన - నిజ = స్వంత; నివాసంబు = నివాసము; ఒందిన = పొందిన; జీవుండు = జీవుడు; కండూయమానుండగు - కండూయమానుండు = దురదకలవాడు , గోకుకొనువాడు; అగు = అగును; భిన్నభూతంబైన - భిన్నభూతంబు = వేరైనది; ఐన = అయిన; మేఢ్రంబునంబ్రజాపతిరేతంబున - మేఢ్రంబునన్ = పురుషావయవమున; ప్రజాపతి = ప్రజాపతి యొక్క; రేతంబునన్ = శుక్రధాతువునందు; నిజస్థానంబునొంది - నిజ = స్వంత; స్థానంబున్ = నివాసము; ఒంది = పొంది; జీవుండానందంబునంబొరయు - జీవుండు = జీవుడు; ఆనందంబున్ = ఆనందములో; బొరయున్ = అతిశయించును; భిన్నభావంబైన - భిన్న = వేరైన; భావంబు = భాగము; ఐన = అయిన; గుదంబున - గుదంబునన్ = గుదమునందు; మిత్రుండచ్యుతాంశంబునుబొంది - మిత్రుడు = మిత్రుడు; అచ్యుత = విష్ణుని {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు, విష్ణువు}; అంశంబును = అంశను; పొంది = పొంది; పాయువుంగూడి - పాయువున్ = మలమువిడుచు అవయవమును; కూడి = కలిసి; నిజాస్థానంబునొందుచు - నిజ = స్వంత; స్థానంబున్ = నివాసమును; ఒందుచున్ = పొందుచు; జీవుండు = జీవుడు; విసర్గంబుఁజెందు - విసర్గంబున్ = (మలము) విసర్జించుటను; చెందు = పొందును; వేఱువేఱైన - వేఱువేఱు = వేరువేరుగా; ఐన = అయిన; బాహువులంద్రిదశాధీశ్వరుండయిన - బాహువులు = చేతులు; అందున్ = అందు; త్రిదశ = దేవతలకి; ఆధీశ్వరుండు = అధిపతి; అయిన = అయిన; పురంధరుండు - పురంధరుడు = ఇంద్రుడు; క్రయవిక్రయాది - క్రయ = తీసుకొను; విక్రయ = ఇచ్చు; ఆది = మొదలగు; శక్తియుక్తుండగుచు - శక్తి = సామర్థ్యముతో; యుక్తుండు = కూడినవాడు; అగుచు = అవుతూ; నిజస్థానంబునొంది - నిజ = స్వంత; స్థానంబు = నివాసము; ఒంది = పొంది; జీవుండు = జీవుడు; వానిచేత - వాని = వాటి; చేత = వలన; జీవికంబొందు - జీవికన్ = జీవనాధారమును, వృత్తిని; పొందు = పొందును; మఱియుఁబాదంబులు -

మఱియున్ = ఇంకనూ; పాదంబులు = పాదములు; **నిర్భిన్నంబులయిన** - నిర్భిన్నంబులు = వేఱువేఱు; అయినన్ = అయిన; విష్ణుండు = విష్ణువు; **స్వావాసంబుగైకొని** - స్వ = స్వంత; ఆవాసంబున్ = నివాసమును; కైకొని = పొంది; **గతిశక్తింబొందిన** - గతి = గమన; శక్తిన్ = సామర్థ్యమును; పొందిన = పొందిన; జీవుండు = జీవుడు; **గమనాగమనార్థుండయ్యె** - గమన = వెళ్ళుటకు; ఆగమన = వచ్చుటకు; అర్థుండు = సమర్థుండు; అయ్యెన్ = అయ్యెను; **వెండియు** - వెండియున్ = ఇంకనూ; **భిన్నభావంబయిన** - భిన్న = వేరైన; భావంబున్ = భాగము; అయిన = అయిన; హృదయంబు = హృదయము; **మనంబుతోడంగలిసి** - మనంబు = మనసు; తోడన్ = తో; కలిసి = కలిసి; **నిజాధిష్ఠానంబునంజంద్రుండు** - నిజ = స్వంత; అధిష్టానంబునన్ = నివాసమునందు; చంద్రుండు = చంద్రుడు; ప్రవేశించిన = ప్రవేశించిన; జీవుండు = జీవుడు; **శరీరసంకల్పాది** - శరీర = శరీరమందలి; సంకల్ప = సంకల్పము; ఆది = మొదలగు; **రూపంబగు** - రూపంబు = రూపము; అగు = అయిన; **వికారంబునుంబొందు** - వికారంబునున్ = మార్పును; పొందు = పొందు; **భిన్నభావంబైన** - భిన్న = వేరైన; భావంబు = భాగము; ఐన = అయిన; **యహంకారంబుననహంకృతియుక్తుండై** - అహంకారంబున = అహంకారమున; అహంకృతి = అహంకారముతో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; రుద్రుండు = శివుడు {రుద్రుడు - రౌద్రము యొక్క రూపము కలవాడు, శివుడు}; **నిజస్థానంబుగా** - నిజ = స్వంత; స్థానంబుగా = నివాసముగా; వసియించు = నివసించు; ఆ = ఆ; **యహంకృతిచే** - అహంకృతి = అహంకారము; చేన్ = చేత; **శరీరకర్తవ్యంబులు** - శరీర = శరీరముయొక్క; కర్తవ్యంబులు = చేయవలసినపనులు; నడపు = చేయును; **బుద్ధి** - బుద్ధి = బుద్ధి; **వాగీశ్వరావాసంబై** - వాక్ = పలుకుటకు; ఈశ్వర = అధిదేవత; ఆవాసంబున్ = నివాసము; ఐ = అయ్యి; **హృదయంబుతోడంగలసి** - హృదయంబు = హృదయము; తోడన్ = తో; కలసి = కలసి; **నిజాధిష్టానంబున** - నిజ = స్వంత; అధిష్టానంబునన్ = నివాసమున; **బోధాంశంబుచే** - బోధ = బోధపడు అను; అంశంబున్ = కళ; చేన్ = చేత; వెలింగిన = ప్రకాశించిన; శరీరి = దేహి; **బోద్ధవ్యతంబొందు** - బోద్ధవ్యతన్ = బోధపడుటను; ఒందు = పొందు; **భిన్నంబైనచిత్తంబు** - భిన్నంబు = వేరైన; చిత్తంబు = మనసు; **బ్రహ్మావాసంబై** - బ్రహ్మ = బ్రహ్మదేవునికి; ఆవాసంబున్ = నివాసము; ఐ = అయ్యి; **చేతనాంశంబునొందినప్రాణి** - చేతన = జ్ఞానము అను; అంశంబునన్ = కళను; ఒందిన = పొందిన; ప్రాణి = జీవుడు; **విజ్ఞానంబునుంబొందు** - విజ్ఞాంబునున్ = విజ్ఞానమును; పొందు = పొందు; అట్టి = అటువంటి; విరాట్పురుషుని = విరాట్పురుషుని; **శీర్షంబున** - శీర్షంబునన్ = శిరస్సునందు; **స్వర్గంబునుజరణంబుల** - స్వర్గంబును = స్వర్గమును; చరణంబులన్ = పాదములను; **వసుమతియు** - వసుమతియున్ = భూమియును; **నాభియందు** - నాభి = బొడ్డు; అందున్ = అందు; **గగనంబునుగలిగె** - గగనంబునున్ = ఆకాశమును; కలిగెన్ = కలిగెను; **సత్త్వాదిగుణపరిణామంబులనమరులైరి** - సత్త్వాది = సత్త్వాది {సత్త్వాది - సత్త్వరజస్తమోగుణములు, త్రిగుణములు}; గుణ = గుణముల; పరిణామంబులన్ = మార్పుల వలన; అమరులు = దేవతలు; ఐరి = ఏర్పడిరి; **ఊర్జితసత్త్వగుణంబుననద్దేవతలు** - ఊర్జిత = గట్టి, కూర్చుకొన్న; సత్త్వగుణంబునన్ = సత్త్వగుణమువలన; ఆ = ఆ; దేవతలు = దేవతలు; **త్రిదివంబునుబొందిరి** - త్రిదివంబున్ = స్వర్గమును; పొందిరి = పొందిరి; **రజోగుణంబున** - రజోగుణంబునన్ = రజోగుణము వలన; మనుజులును = మానవులును; గవాదులును = గోవులుమొదలగునవియును {గవాదులు - గో + ఆదులు }; **ధరణింబొందిరి** - ధరణిన్ = భూమిమీద పుట్టుటను ; పొందిరి = పొందిరి; **తామసంబున** -

తామసంబుననన్ = తామసగుణమున; **భూతాదులైన** - భూత = భూతములు; ఆదులు = మొదలగునవి; ఐన = అయిన; రుద్రపారిషదులు = రుద్రగణములు {రుద్రపారిషదులు - రుద్రుని చుట్టును కూర్చుండు వారు , రుద్రగణములు}; **ద్యావాపృథివ్యంతరంబగు** - ద్యావ = ఆకాశమును; పృథివి = భూమికిని; అంతరంబున్ = నడుమనున్నది; అగు = అయిన; **వియత్తలంబునుంబొందిరి** - వియత్ = ఆకాశ; తలంబున్ = లోకమును; పొందిరి = పొందిరి; **ముఖంబువలననామ్నాయంబులుత్పన్నంబయ్యె** - ముఖంబు = ముఖము; వలన = వలన; ఆమ్నాయంబులు = వేదములప; ఉత్పన్నంబున్ = పుట్టినవి; అయ్యెన్ = అయ్యెను; **వెండియు** - వెండియున్ = మరియును;

3-216-క.| ధరణీదివిజులు = బ్రాహ్మణులు {ధరణీదివిజులు - భూమికి దేవతలు, బ్రాహ్మణులు}; శ్రుతులును = వేదములును; నరవర = రాజా {నరవరుడు - నరులకు ప్రభువు, రాజు}; **యమ్మేటిముఖమునంబొడముట** - ఆ = ఆ; మేటి = గొప్పవాని; ముఖముననన్ = ముఖమునుండి; పొడముటన్ = పుట్టుటచే; **భూసురుఁడఖిలవర్ణములకున్** - భూసురుడు = బ్రాహ్మణుడు {భూసురుడు - భూమికి దేవత , బ్రాహ్మణుడు}; అఖిల = సమస్తమైన; వర్ణముల = జాతుల; కున్ = కిని; **గురుఁడున్** - గురుడున్ = గురువును; **ముఖ్యుండునయ్యె** - ముఖ్యుండున్ = ముఖ్యమైనవాడును; అయ్యెన్ = అయ్యెను; **గుణరత్ననిధీ** - గుణ = (మంచి) గుణములు అను; రత్న = రత్నములకు; నిధీ = నిధివంటివాడు;

3-217-క.| **ధరఁబ్రాహ్మణాదికముఁదస్కరబాధలఁబొందకుండఁగైకొని** - ధరన్ = భూమిమీద; బ్రాహ్మణ = బ్రాహ్మణులు; ఆదికము = వర్గము; తస్కర = దొంగల; బాధలన్ = బాధలను; పొందకుండన్ = పొందకుండ ఉండుటకై; కైకొని = సంకల్పించి; **కావంబురుషోత్తము** - కావన్ = కాపాడుటకు; పురుషోత్తమున్ = పురుషోత్తముని; బాహువులన్ = చేతులను; **నరనాథకులంబుపుట్టెనయతత్త్వనిధీ** - నరనాథ = రాజుల {నరనాథుడు - నరులకు ప్రభువు, రాజు}; కులంబు = వంశములు; పుట్టె = పుట్టెను; నయ = న్యాయము; తత్త్వ = తత్త్వములకు; నిధీ = నిధివంటివాడా;

3-218-క.| **గణుతింపఁగఁగృషి** - గణుతింపగన్ = ఎంచిచూసిన; కృషి = వ్యవసాయము; గోరక్షణ = ఆవులనుపాలించుట; **వాణిజ్యాది** - వాణిజ్య = వ్యాపారంబును; ఆది = మొదలగు; **కర్మకలితంబుగనా** - కర్మ = పనులు, వృత్తులు; కలితంబుగన్ = కూడినవిగా; ఆ = ఆ; **గుణనిధియూరువులందుంబ్రణుతింపగ** - గుణనిధి = భగవంతుని {గుణనిధి - గుణములకు స్థానమైన వాడు, విష్ణువు}; ఊరువులు = తొడల; అందున్ = అందు; ప్రణుతింపగన్ = కీర్తించునట్లు; **వైశ్యజాతి** - వైశ్య = వాణిజ్యముచేయు వైశ్య; జాతి = వర్ణము; **ప్రభవంబయ్యెన్** - ప్రభవంబు = ఏర్పడుట; అయ్యెన్ = అయ్యెను;

3-219-తే.| తివిరి = సంకల్పంచి; **సేవకధర్ములై** - సేవక = సేవించుటయే; ధర్ములు = వర్తనగ కలవారు; ఐ = అయ్యి; దేవదేవు = విష్ణుని {దేవదేవుడు - దేవతలకును దేవుడు, విష్ణువు}; పదములను = పాదములందు; **శూద్రసంతతులుదయమైరి** - శూద్ర = శూద్రుల; సంతతులు = వర్ణములవారు; ఉదయము = పుట్టినవారు; ఐరి = అయిరి; **వారలందఱుఁదమతమవిహితకర్మములరఁజేయుచు** - వారలు = వారు; అందఱున్ = అందరును; తమతమ = తమతమ; విహిత = విధింపబడిన; కర్మములన్ = పనులను; అలరన్ = చక్కగా; చేయుచున్ = చేస్తూ;

జనకుండునాత్మగురుండు - జనకుండు = తండ్రి {జనకుండు - జననమునకు కారణమైనవాడు, తండ్రి}; ఆత్మ = తమకు; గురుండు = గురువును;

3-220-క.| అగు = అయిన; సర్వేశుఁబరాత్పరు - సర్వేశున్ = విష్ణుని {సర్వేశుడు - సర్వమునకు ప్రభువు, విష్ణువు}; పరాత్పరున్ = విష్ణుని {పరాత్పరుడు - పరమునకే పరుడు, విష్ణువు}; జగదేకప్రభుని = విష్ణుని {జగదేకప్రభువు - విశ్వము సమస్తమునకు ప్రభువు, విష్ణువు}; పాదజలజాతంబుల్ - పాద = పాదములు అను ; జలజాతంబుల్ = పద్మములు {జలజాతంబులు - జలమున పుట్టునవి (జాతంబులు), పద్మములు}; తగిలి = లగ్నము అయ్యి; భజింతురు = ఆరాధింతురు; సతతము = ఎల్లప్పుడును; నిగమోక్తిన్ - నిగమ = వేదములందు; ఉక్తిన్ = చెప్పినట్లు; భక్తియోగనిపుణాత్మకులై - భక్తి = భక్తి; యోగ = కలిగియుండుటయందు; నిపుణాత్మకులు = నైపుణ్యముకలవారు; ఐ = అయ్యి;

3-221-తే.| మహిమ = గొప్పదనము; దీపింపఁగాల - దీపింపన్ = ప్రకాశింపగా; కాల = కాలము; కర్మ = కర్మము; స్వభావ = స్వభావము; శక్తి - శక్తిన్ = సామర్థ్యములు; సంయుక్తుఁడగు - సంయుక్తము = చక్కగాయోగము చెందినవాడు; అగు = అయిన; పరేశ్వరుని = విష్ణుని {పరేశ్వరుడు - (సర్వమునకు) పరమైన (పైనఉండువాడు) ప్రభువు , విష్ణువు}; భూరి = అత్యధికమైన; యోగమాయావిజృంభణోద్యోగమెవ్వఁడెఱిఁగినుతింపఁగానోపునిద్ధచరిత - యోగ = యోగ; మాయా = మాయయొక్క; విజృంభణ = చెలరేగు; ఉద్యోగము = ప్రభావమును; ఎవ్వడు = ఎవడు; ఎఱింగి = తెలిసికొని; నుతింపగాన్ = స్తుతించుటకు; ఓపున్ = శక్తికలిగి ఉండును; ఇద్ధచరిత = పరిశుద్ధ వర్తన కలవాడా;

3-222-ఉ.| అన్యకథానులాపములహర్నిశముబఠియించి - అన్య = ఇతర; కథ = కథలను; అనులాపములు = వల్లెవేస్తూ; అహర్ = పగళ్ళు; నిశమున్ = రాత్రిళ్ళు; పఠియించి = చదివి; చాల = అధికమైన; మాలిన్యమునాత్మశోభనవిలీనతనొందు - మాలిన్యమున్ = కల్మషములతో; ఆత్మ = ఆత్మ; శోభన = శోభ; విలీనత = మరుగునపడుట; ఒందున్ = పొందును; మదీయజిహ్వాసౌజన్యముతోడఁగ్రోలు - మదీయ = నా; జిహ్వా = మాటలలోని; సౌజన్యము = మంచితనము; తోడన్ = తో; గ్రోలు = తాగు; హరి = విష్ణుని {హరి - సర్వ మలినములు హరించువాడు, విష్ణువు}; సద్గుణ - సత్ = మంచి; గుణ = గుణముల; దివ్యకథామృతంబు - దివ్య = దివ్యమైన; కథా = కథలు అను; అమృతంబు = అమృతము; సన్మాన్యచరిత్రమైనెగడు - సత్ = మంచివారిచే; మాన్య = కీర్తింపతగు; చరిత్రము = కథలు; ఐ = అయ్యి; నెగడు = అతిశయించు; మద్గురువాక్యపదంబుఁజెందఁగన్ - మత్ = మా; గురు = గురువు {గురువు - ఈ సందర్భములో ప్రస్తుత వక్త మైత్రేయుని గురువు వేదవ్యాసుని తండ్రి పరాశరమహర్షి }; వాక్య = మాటల; పదంబున్ = మార్గమును; చెందగన్ = చెందునట్లు;

3-223-మ.| హరినామాంకితసత్కథామృతరసవ్యాలోలుఁడైనట్టి - హరి = విష్ణుని; నామ = నామమునకు; అంకిత = అంకితము చేయబడ్డ; సత్ = మంచి; కథా = కథలు అను; అమృత = అమృతము యొక్క; రస = రసములో; వ్యాలోలుడు = మిక్కిలి మునిగిపోయినవాడు; ఐనట్టి = అయినటువంటి; సత్పురుషశ్రేష్ఠుఁ డసత్కథా లవణ వాఃపూరంబుఁ దాఁగ్రోలునే - సత్ = మంచి; పురుష = పురుషులలో; శ్రేష్ఠుడు = శ్రేష్ఠుడు; అసత్ = చెడ్డ; కథ = కథలు అను;

లవణ = ఉప్పు; వాః = నీటి; పూరంబులన్ = బక్కములన్; తాన్ = తను; గ్రోలునే = తాగునా; వరమందారమరందపానకుతుకస్వాంతద్విరేఫంబు - వర = శ్రేష్టమైన; మందార = మందారపూల; మరంద = తేనెలను; పాన = తాగు; కుతుక = ఆశపడే; స్వాంత = మనసు కల; ద్విరేఫంబు = తుమ్మెద {ద్విరేఫంబు - రెండు రేఫల గానము చేయునది, తుమ్మెద}; సత్వరమై - సత్వరము = తొందరపడునది; ఐ = అయ్యి; పోవునె - పోవునే = వెళ్ళునే; చేతిపేములకుఁదద్గంధానుమోదాత్మమై - చేతి = చేదు; వేముల = వేపచెట్ల; కున్ = కు; తత్ = వాని; గంధ = వాసనల; అనుమోద = సంతోషముతో; ఆత్మము = కూడినది; ఐ = అయ్యి;

3-224-క.| హరిమహిమముఁదన్నాభీసరసిజసంజాతుఁడైన - హరి = విష్ణుని; మహిమన్ = గొప్పదనమును; తత్ = అతని; నాభీ = బొడ్డు యొక్క; సరసిజ = పద్మమున {సరసిజ - సరసున పుట్టినది, పద్మము}; సంజాతుడు = పుట్టినవాడు; ఐన = అయినట్టి; చతురాననుఁడుంబరికించి - చతురాననుడున్ = బ్రహ్మదేవుడు (కూడ) {చతురాననుడు - నాలుగు (చతుర) ముఖము (ఆననము)లవాడు, బ్రహ్మదేవుడు}; పరికించి = వివరముగ చూచినను; యెఱుఁగఁడన్ననితరమనుజులఁజెప్పనేల - ఎఱుగడు = తెలిసికొనలేడు; అన్నన్ = అనగా; ఇతర = మిగిలిన; మనుజులన్ = మానవుల విషయము; చెప్పన్ = చెప్పుట; ఏల = ఎందుకు; తత్త్వజ్ఞనిధీ - తత్త్వజ్ఞ = తత్త్వ జ్ఞానము కలవారిలో; నిధీ = నిధివంటివాడా;

3-225-తే.| శ్రుతులుదమలోన - శ్రుతులు = వేదములు కూడ; తమ = తమ; లోనన్ = లో; వివరించి = విచారించి; చూచి = చూసి; పుండరీకలోచనునుత్తమశ్లోకచరితునమరగణవంద్యమానపాదాబ్జయుగళు - పుండరీకలోచనున్ = విష్ణుని {పుండరీకలోచనుడు -పుండరీకముల (పద్మముల) వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; ఉత్తమశ్లోకచరితున్ = విష్ణుని {ఉత్తమశ్లోకచరితుడు - మంచిగా కీర్తింపబడు వర్తన కలవాడు , విష్ణువు}; అమరగణవంద్యమానపాదాబ్జయుగళు = విష్ణుని {అమరగణవంద్యమానపాదాబ్జయుగళుడు - దేవతాసమూహముల చే నమస్కరింపదగ్గ పాదములు అను పద్మముల జంట కలవాడు, విష్ణువు}; వెదకి = వెదకి; కనుఁగొనలేవంద్రు - కనుగొనన్ = తెలుసుకొన; లేవు = లేవు; అంద్రు = అందురు; విమలమతులు - విమల = నిర్మలమైన; మతులు = బుద్ధి కలవారు;

3-226-క.| హరియుందనమాయాగతిఁబరికించియుఁగానడయ్యెబరిమితిలేమిన్ - హరియున్ = హరి కూడ; తన = తన; మాయన్ = మాయ; గతిన్ = విధామును; పరికించియున్ = విచారించినను; కానడు = తెలిసికొనలేడు; అయ్యెన్ = ఆయెను; పరిమితి = అవధి; లేమిన్ = లేకపోవుటచేత; మఱి = మరియును; మాయావినిమోహిత - మాయా = మాయ యొక్క; వినిమోహిత = మిక్కిలి మోహింపజేయు; చరితముఁగనుఁగొందురెట్లు - చరితమున్ = వర్తనమును; కనుగొందురు = తెలిసికొనగలరు; ఎట్లు = ఏవిధముగా; చతురాస్యాదుల్ - చతురాస్య = బ్రహ్మదేవుడు {చతురాస్యుడు - నాలుగు (చతుర) ముఖము (అస్యము)లవాడు, బ్రహ్మదేవుడు}; ఆదుల్ = మొదలగువారు;

3-227-క.| ఆ = ఆ; దివిజాధీశుఁడు = ఇంద్రుడు {దివిజాధీశుఁడు - దేవతలకు ప్రభువు, ఇంద్రుడు}; మహదాదులు - మహత్ = మహత్తు; ఆదులు = మొదలగువారు; దిక్పతులుఁబంకజాననుఁడున్ - దిక్పతులు = దిక్పాలకులు; పంకజాసనుడున్

= బ్రహ్మదేవుడును {పంకజాసనుడు - పద్మము (పంకమున పుట్టినది) ఆసనముగా కలవాడు , బ్రహ్మదేవుడు}; గౌరీదయితుఁడుగనఁజాలని - గౌరీదయితుడున్ = శివుడు కూడ {గౌరీదయితుడు - పార్వతీదేవి (గౌరి) భర్త (దయిత), శివుడు}; కనన్ = చూడ; చాలని = లేని; శ్రీదేవునిపదయుగంబుఁజింతింతు - శ్రీదేవుని = విష్ణుని {శ్రీదేవుడు - లక్ష్మీదేవి (శ్రీ) యొక్క దేవుడు, విష్ణువు}; పద = పాదముల; యుగమున్ = జంటను; చింతింతున్ = ధ్యానింతురు; మదిన్ = మనసులో;

3-228-క.| అని = అని; మైత్రేయుండవ్విదురునకెఱిఁగించిన - మైత్రేయుండు = మైత్రేయుడు; ఆ = ఆ; విదురున = విదురున; కున్ = కు; ఎఱింగించిన = తెలియజేసిన; తెఱంగురుచిరముగా నర్జునపౌత్రునకుఁ బరాశరమునిమనుమండెఱుఁగఁజెప్పె - తెఱంగున్ = విధమును; రుచిరముగాన్ = రుచికరముగా; అర్జునపౌత్రున = పరీక్షిత్తున {అర్జునపౌత్రుడు - అర్జునుని (కొడుకు అభిమన్యుని కొడుకు) మనుమడు , పరీక్షిత్తు}; కున్ = కు; పరాశరమునిమనుమడు = శుకయోగి {పరాశరముని మనుమడు - పరాశరుని (పుత్రుడు వ్యాసుడు అతని పుత్రుడు) మనుమడు , శుకయోగి}; ఎఱుగన్ = తెలియునట్లు; చెప్పెన్ = చెప్పెను; ముదముదలిర్పన్ - ముదము = సంతోషము; తలిర్పన్ = వికసించగా;

3-229-వ.| వెండియునిట్లనియె - వెండియున్ = మరియును; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-230-క.| భూమీశ్వర = రాజా {భూమీశ్వర - భూమికి ప్రభువు, రాజు}; మైత్రేయ = మైత్రేయుడు అను; మహాముని - మహా = గొప్ప; ముని = ముని; విదురునకునట్లు - విదురున = విదురున; కున్ = కు; అట్లు = ఆవిధముగ; హరిగుణశుభలీలామాహాత్మ్యముఁజెప్పిననా - హరి = విష్ణుని; గుణ = గుణముల; శుభ = శుభకరమైన; లీలా = లీలలు యొక్క; మహాత్యమున్ = గొప్పదనమును; చెప్పినన్ = చెప్పగా; ఆ = ఆ; మైత్రేయునకు - మైత్రేయున్ = మైత్రేయున; కున్ = కు; విదురుఁడనియెన్ - విదురుడు = విదురుడు; అనియెన్ = అనియెను; మఱియున్ = ఇంకనూ;

3-231-క.| అగుణునకవికారునకున్ - అగుణున్ = గుణములులేనివాని; కిన్ = కి; అవికారున్ = వికారములులేని వాని {వికారము - మానసిక లేదా రూపములలో కలుగు మార్పు లేదా సక్రమత లోని నష్టము }; కున్ = కి; జగదవనోద్భవవినాశసత్కర్మములుందగులీలఁబెట్టులాతఁడు - జగత్ = లోకములను; అవన = రక్షించుట; ఉద్భవన = పుట్టుట; వినాశ = నశింపచేయుట అను; సత్ = మంచి; కర్మములున్ = కర్మములను; తగు = తగు; లీలన్ = లీలలు; ఎట్టులు = ఎలాచేయును; అతడు = అతడు; సగుణుండై - సగుణుండు = గుణములతో కూడినవాడు ; ఐ = అయ్యి; యుండుటెట్టు - ఉండుట = ఉండుట; ఎట్టు = ఏలా అగును; సౌజన్యనిధీ - సౌజన్య = మంచితనమునకు; నిధీ = నివాసమైనవాడ;

3-232-సీ.| అని = అని; యర్భకునిగతి - అర్భకుని = బాలుని, మూర్ఖుని; గతిన్ = వలె; యనుకొని - అనుకొని = అనుకొని (తనను తాను) ; మైత్రేయమునిఁజూచి - మైత్రేయ = మైత్రేయుడు అను; మునిన్ = మునిని; చూచి = చూసి; విదురుఁడిట్లనియె - విదురుడు = విదురుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; మరల = మళ్లా; బాలుఁడు - బాలుడు = పిల్లవాడు; క్రీడావిలోలమానసమున - క్రీడా = ఆటలందు; విలోల = మునిగిపోయిన; మానసమునన్ =

మనసుతో; దీపించు = ప్రకాశించుట; లీలానురూపుఁడగుచుఁగానిచోఁగామానుగతుఁడై - లీలన్ = విధముగ; అనురూపుడు = అనుసరించు వాడు; అగుచున్ = అవుతూ; కానిచోన్ = కాకపోతే; కామ = కోరికల; అనుగతుడు = వెంటబడువాడు; ఐ = అయ్యి; రమించుననర్భకుఁడర్థి - రమించునున్ = ఆనందించును; అర్భకుండు = మూర్ఖుడు; అర్థిన్ = కోరి; వస్త్వంతరముననర్భకాంతరముననైనను - వస్త్వంతరమున = విషయాంతరమున; అర్భక = మూర్ఖత్వమునకు; అంతరమున = వేరైనవిధమున; ఐనను = అయినప్పటికిని; బాలకేళీసంగుఁడగుచునోలినిఁజరించు - బాల = పిల్లల; కేళీ = ఆటలందు; సంగుండు = తగుల్కొన్న వాడు; అగుచున్ = అవుతూ; ఓలిన్ = మరుగున; చరించు = వర్తించు;

3-232.1-తే.| హరియునెపుడు - హరియున్ = విష్ణువు; ఎపుడు = ఎల్లప్పుడును; నివృత్తుఁడత్యంతతృప్తుఁడగుట - నివృత్తుడు = వర్తనములు లేనివాడు ; అత్యంత = బహుమిక్కిలి {అతి - అత్యంతరము -అత్యంతము}; తృప్తుడు = తృప్తికలవాడు; అగుటన్ = అవుతా; వర్తించుటెట్లు - వర్తించుటన్ = ప్రవర్తించుట; ఎట్లు = ఏలా అగును; క్రీడాదులందు - క్రీడా = క్రీడలు; ఆదులు = మొదలగువాని; అందు = అందులో; మఱియుఁద్రిగుణాత్మకంబైన - మఱియున్ = ఇంకనూ; త్రిగుణ = త్రిగుణములతో; ఆత్మకంబు = కలిసినది; ఐన = అయిన; మాయఁగూడి - మాయన్ = మాయతో; కూడి = కూడి; యఖిలజగములఁగల్పించెననుట - అఖిల = సమస్త; జగములన్ = లోకములను; కల్పించెన్ = సృష్టించెను; అనుట = అనుట; యెట్లు - ఎట్లు = ఏలా అగును;

3-233-సీ.| అమ్మాయచేతనీ - ఆ = ఆ; మాయ = మాయ; చేతన్ = చేత; ఈ = ఈ; యఖిలంబు - అఖిలంబున్ = సమస్తమును; సృజియించి = సృష్టించి; పాలించి = పాలించి; పొలియించి = నాశముజేసి; పరమపురుషుడనఘాత్మ - పరమపురుషుండు = విష్ణుమూర్తి; అనఘాత్మ = పుణ్యవంతుడా; దేశకాలావస్థలందుననితరులయందునహీనమైన - దేశ = ప్రదేశము; కాలము = కాలముల; అవస్థలు = స్థితి విశేషములు; అందున్ = అందును; ఇతరుల = ఇతరముల; అందున్ = అందును; అహీనము = గొప్పది; ఐన = అయిన; జ్ఞానస్వభావంబుఁబూని - జ్ఞాన = విజ్ఞానము కల ; స్వభావంబున్ = లక్షణములను; పూని = ధరించి, సంకల్పించి; యాప్రకృతితోనెబ్బంగిఁగలసెఁదానేకమయ్యుఁగోరి - ఆ = ఆ; ప్రకృతి = ప్రకృతి; తోన్ = తోటి; ఎబ్బంగిన్ = ఏవిధముగ; కలసెన్ = కలిసెను; తాన్ = తను; ఏకము = ఒకడే; అయ్యున్ = అయినప్పటికిని; కోరి = కోరి; సమస్తశరీరంబులందును - సమస్త = సమస్తమైన; శరీరంబులు = దేహములు; అందునున్ = అందును; జీవరూపమున - జీవ = జీవము యొక్క ; రూపమున = రూపములో; వసించియున్న - వసించి = నివసిస్తూ; ఉన్న = ఉన్నట్టి;

3-233.1-తే.| జీవునకు - జీవున = జీవున; కున్ = కు; దుర్భరక్లేశసిద్ధి - దుర్భర = భరింపలేని; క్లేశ = బాధలు; సిద్ధి = కలుగుట; యెట్టి - ఎట్టి = ఎటువంటి; కర్మమున = కర్మములవలన; సంభవించెనుగడఁగి - సంభవించెన్ = కలిగినవి; కడగి = పూని; నాదు = నాయొక్క; చిత్తమజ్ఞానదుర్గమస్థితిఁగలంగి - చిత్తము = మనసులో; అజ్ఞాన = అజ్ఞానమును; దుర్గమ = దాటలేని; స్థితిన్ = పరిస్థితికి; కలంగి = కలతపడి; యధికఖేదంబునొందెడుననఘచరిత - అధిక = మిక్కిలి; ఖేదంబును = బాధను; ఒందెడున్ = పొందును; అనఘచరిత = పుణ్యవర్తన;

3-234-వ.| అదిగావున = అందుచేత; **సూరిజనోత్తముండవైన** - సూరి = పండితులైన {సూరి - పదునైన బుద్ధికలవాడు, పండితుడు}; జన = జనులలో; ఉత్తముండవు = ఉత్తమమైనవాడవు; ఐన = అయినట్టి; నీవు = నీవు; **మదీయమానసిక** - మదీయ = నాయొక్క; మానసిక = మనసులో కలిగిన; **సంశయంబులఁదొలగింపనర్హుండవు** - సంశయంబులన్ = అనుమానములను; తొలగింపన్ = తొలగించుటకు; అర్హుండవు = అర్హత కల వాడవు ; అని = అని; విదురుండు = విదురుడు; **మైత్రేయమునీంద్రునడిగెను** - మైత్రేయ = మైత్రేయుడు అను ; ముని = మునులలో; ఇంద్రున్ = శ్రేష్టున్; అడిగెను = అడిగెను; అని = అని; **బాదరాయణతనూభవుం డభిమన్యునందనున కిట్లనియె** - బాదరాయ = వ్యాసుని {బాదరాయణుడు - బదరీవనవాసి, వేదవ్యాసుడు}; తనూభవుండు = పుత్రుడు; అభిమన్యు = అభిమన్యుని {అభిమన్యునందనుడు - పరీక్షిన్మహారాజు}; నందనున్ = పుత్రుని; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-235-క.| సరసిరుహోదరు = విష్ణుని {సరసిరుహోదరుడు - పద్మము (సరసీరుహము) ఉదరమున కలవాడు , విష్ణువు}; మంగళ = శుభకరమైన; **చరితామృతపానకుతుకసంగంబున** - చరిత = కథలు అను; అమృత = అమృతమును; పాన = తాగు; కుతుకన్ = లాలసతో; సంగంబునన్ = కూడుట యందు; **నిర్భరుఁడగు** - నిర్భరుడు = నిండిన; అగు = అయిన; **విదురునకు** - విదురున్ = విదురున; కున్ = కు; **మునీశ్వరుఁడగు** - ముని = మునులలో; ఈశ్వరుడు = శ్రేష్టుడు; అగు = అయిన; **మైత్రేయుఁడనియె** - మైత్రేయుడు = మైత్రేయుడు; అనియెన్ = పలికెను; **సజ్జనతిలకా** - సత్ = మంచి; జన = జనులో; తిలకా = శ్రేష్టుడా {తిలకా - నుదిటి తిలకము వలె ఉన్నత స్థానమున ఉండువాడ};

3-236-చ.| వినుము = విను; **వితర్కవాదములు** - వితర్క = విపరీత తర్కములతో కూడిన; వాదములు = వాదములు; విష్ణుని = విష్ణుని; ఫుల్లసరోజపత్రనేత్రుని = విష్ణుని {ఫుల్లసరోజపత్రనేత్రుడు - వికసించిన (ఫుల్ల) పద్మముల (సరోజ) రేకులు (పత్ర)వంటి నేత్రములు కలవాడు, విష్ణువు}; **ఘనమాయనెప్పుడు** - ఘన = గొప్ప; మాయన్ = మహిమను; ఎప్పుడున్ = ఎప్పుడూ; **విరోధముసేయుఁబరేశు** - విరోధముసేయున్ = వ్యతిరేకించును; పరేశు = విష్ణుని {పరేశుడు - పరమునకు (అన్నిటికి పైనున్న బ్రహ్మమునకు) అధిపతి , విష్ణువు}; నిత్యశోభనయుతు = విష్ణుని {నిత్యశోభనయుతుడు - శాశ్వతమైన శుభములతో కూడి ఉండవాడు, విష్ణువు}; **బంధనాధికవిపద్దశలుం గృపణత్వమెప్పుడే ననయముఁబొందలేవు** - బంధన = పరిస్థితులకు బంధీఅగుట ; అధిక = మొదలగు; విపత్ = ప్రమాదపు; దశలున్ = దశలును; కృపణత్వమున్ = దీనత్వమును; ఎప్పుడేని = ఎప్పుడునూ; అనయంబున్ = బొత్తిగా; పొంద = పొంద; లేవు = లేవు; **విభుండాద్యుఁడనంతుఁడు** - విభుండు = విష్ణుమూర్తి {విభుండు - ప్రభువు, విష్ణువు}; ఆద్యుడు = విష్ణుమూర్తి {ఆద్యుడు - సృష్టికి ముందు నుండి ఉన్నవాడు, విష్ణువు}; అనంతుడు = విష్ణుమూర్తి {అనంతుడు - అంతములేని వాడు , విష్ణువు}; **నిత్యుఁడౌటచేన్** - నిత్యుడు = శాశ్వతుడు; ఔట = అగుట; చేన్ = చేత;

3-237-వ.| **మఱియును** - మఱియున్ = ఇంకనూ;

3-238-చ.| **పురుషుఁడు** - పురుషుడు = పురుషుడు; **నిద్రవోఁగలలఁబొందు** - నిద్రన్ = నిద్ర; ఓన్ = పోయి; కలలన్ = కలలను; పొందు = పొందు; **సమస్తసుఖంబులాత్మసంహరణశిరోవిఖండనములాదిగ** - సమస్త = సమస్త; సుఖంబులున్ = సుఖములును; ఆత్మసంహరణ = తనుచంపబడుట; శిరోవిఖండనము = తలనరకుట; ఆదిగ = మొదలగు; **జీవునికింబ్రబోధమందరయఁగఁదోఁచుచున్నగతినాదిఁబరేశుఁడు** - జీవునికిన్ = జీవునికి; ప్రబోధము = మెలకువ; అందు = లో; అరయగ = పరిశీలించి చూడగా; తోచుచున్న = తెలియుచున్న; గతిన్ = విధముగ; ఆదిన్ = మొదట; పరేశుడు = విష్ణుమూర్తి {పరేశుడు - పరమునకు (అన్నిచికి పైనున్న బ్రహ్మమునకు) అధిపతి, విష్ణువు}; **బంధనాదులంబొరయక** - బంధన = చిక్కులు; ఆదులన్ = మొదలగువానిలో; పొరయక = పొందకుండుట; **తక్కుటెట్లనుచు** - తక్కుట = తప్పుకొనుట; ఎట్లు = ఏవిధముగ; అనుచున్ = అని; **బుద్ధిని** - బుద్దిని = మనసులో; **సంశయమందెదేనియున్** - సంశయము = అనుమానము; అందెదు = పొందెదవు; ఏనియున్ = అయినట్లైతే;

3-239-వ.| **అవ్విధంబతనికింగలుగనేరదు** - ఆ = ఆ; విధంబు = విధముగ; అతనికిన్ = అతనికి; కలుగన్ = కలుగుటకు; నేరదు = వీలుకాదు; **అదియెట్లంటేని** - అది = అది; ఎట్లు = ఎట్లు; అంటేని = అంటే;

3-240-చ.| **లలితవిలోలనిర్మలజలప్రతిబింబిత** - లలిత = అందమైన; విలోల = కదులుచున్న; నిర్మల = నిర్మలమైన; జల = నీటిలో; ప్రతిబింబిత = ప్రతిఫలించిన; **పూర్ణచంద్రమండలముదదంబుచాలనవిడంబనహేతువునొందియున్** - పూర్ణ = నిండు; చంద్ర = చంద్ర; మండలము = బింబము; తత్ = ఆ; అంబు = నీటిలో; చాలన = కదలికలు; విడంబన = అనుకరించునట్టి; హేతువును = కారణము; ఒందియున్ = పొందియును; **వియత్తలమునఁగంపమొందని** - వియత్ = ఆకాశ; తలమునన్ = స్థలమున; కంపము = కదలికలు; ఒందని = పొందని; **విధంబున** - విధంబునన్ = విధముగ; **సర్వశరీరధర్మముల్** - సర్వ = సర్వమైన; శరీర = శరీర; ధర్మములు = లక్షణములు; **కలిగిరమించునీశునకుఁగల్గఁగనేరవు** - కలిగి = కూడి ఉండి; రమించు = క్రీడించు; ఈశున్ = విష్ణుని; కున్ = కి; కల్గగ = కలుగ; నేరవు = సమర్ధములుకావు; **కర్మబంధముల్** - కర్మ = కర్మముల యొక్క; బంధముల్ = బంధములు;

3-241-వ.| కావున = కనుక; **జీవునకునవిద్యామహిమంజేసి** - జీవున్ = జీవున; కున్ = కు; అవిద్యా = అజ్ఞానము యొక్క; మహిమన్ = ప్రభావమున; చేసి = వలన; **కర్మబంధనాదికంబు** - కర్మ = కర్మలయొక్క; బంధన = బంధనములు; ఆదికంబులున్ = మొదలగునవి; **సంప్రాప్తంబగుగాని** - సంప్రాప్తంబు = ప్రాప్తించుట; అగున్ = జరుగును; కాని = కాని; **సర్వభూతాంతర్యామియైన** - సర్వ = సర్వమైన; భూత = భూతములకును; అంతర్యామి = అంతర్యామి; యైన = అయిన; **యీశ్వరునకుబ్రాప్తంబుగానేరదు** - ఈశ్వరున్ = విష్ణుని; కున్ = కి; ప్రాప్తంబున్ = ప్రాప్తించుట; కానేరదు = కాలేదు; అని = అని;

3-242-చ.| **నరునకునాత్మదేహజగుణంబులఁబాపఁగనోపు** - నరునకున్ = మానవునకు; ఆత్మ = మనసున; దేహ = దేహమున; జ = జనించిన; గుణంబులన్ = గుణములను; పాపగన్ = పోగొట్ట; ఓపు = కలది;

పంకజోదరచరణారవిందమహితస్ఫుటభక్తియ - పంకజోదర = విష్ణుని {పంకజోదరుడు - ఉదరమున పద్మము (పంకజము) కలవాడు, విష్ణువు}; చరణ = పాదములు అను; అరవింద = పద్మములు యొక్క; మహిత = గొప్ప; స్ఫుట = గట్టి; భక్తియ = భక్తిమాత్రమే; యింద్రియంబులీశ్వరవిషయంబులైన - ఇంద్రియంబులు = ఇంద్రియములు; ఈశ్వర = ఈశ్వరుని; విషయంబులు = సంబంధించినది; ఐన = అయిన; మది - మదిన్ = మనసు; సంచితనిశ్చలతత్త్వమైనచో - సంచిత = కలిగిన; నిశ్చల = నిశ్చలమైన; తత్త్వము = లక్షణములుకలది; ఐనన్ = అయిన; చోన్ = ఎడల; సరసిజనేత్రుకీర్తనమె - సరసిజనేత్రు = విష్ణుని {సరసిజనేత్రుడు - పద్మముల(సరసున పుట్టునది) వంటి నేత్రములు కలవాడు, విష్ణువు}; కీర్తనమె = కీర్తించుటయే; చాలు = చాలు; విపద్దశలన్ = ఆపదల సమయమును {విపత్తు - ఆపద - రోగములు అవమానములు, మృత్యువు, అప్పులు మొదలగునవి - వీనికి కారణములు ఆదిభౌతికము , ఆధిదైవికము, ఆధ్యాత్మికములు}; జయింపఁగన్ - జయింపగన్ = దాటుటకు;

3-243-చ.| హరిచరణారవిందయుగళార్చన - హరి = విష్ణుని; చరణ = పాదములు అను; అరవింద = పద్మములు యొక్క; యుగళ = జంటని; అర్చన = పూజించుట; సన్నుతి = కీర్తించుట; భక్తియోగముల్ - భక్తి = భక్తి కలిగియుండుటలు; నిరతముగల్గువారు - నిరతము = ఎల్లప్పుడును; కల్గు = కలుగు; వారు = వారు; భవనీరజగర్భులకందరాని - భవ = శివునికి {భవుడు - శుభములను ఇచ్చువాడు, శివుడు}; నీరజగర్భులు = బ్రహ్మదేవువికిను {నీరజగర్భుడు - పద్మము (నీరజము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; అందరాని = దొరకని; భాసురపదమందుఁజేరుదురు - భాసుర = ప్రకాశమానమైన; పదము = స్థానమును; అందున్ = అందు; చేరుదురు = చేరుతారు; సూరిజనస్తవనీయ - సూరి = పండితులైన; జన = జనులచే; స్తవనీయ = స్తుతింపదగినవాడ; యట్టి - అట్టి = అటువంటి; సత్పురుషుల - సత్ = మంచి; పురుషుల = మానవుల; పూర్వజన్మఫలమున్ - పూర్వ = ముందు; జన్మ = జన్మముల; ఫలమున్ = ఫలమును; గణుతింపఁదరంబె - గణుతింపగన్ = లెక్కించుటకు; తరంబె = తరమే; యేరికిన్ - ఏరికిన్ = ఎవరికైనను;

3-244-వ.| అని = అని; చెప్పిన - చెప్పినన్ = చెప్పగా; విదురుండు = విదురుడు; మైత్రేయుంగనుంగొని - మైత్రేయున్ = మైత్రేయుని; కనుంగొని = చూసి; ముకుళితహస్తుండును - ముకుళిత = నమస్కరిస్తున్న; హస్తుండును = చేతులు కలవాడును; వినమితమస్తకుండునునగుచుఁదనమనంబున - వినమిత = నమ్రతతో వంగిన; మస్తకుండును = శిరస్సు కలవాడును; అగుచున్ = అవుతూ; తన = తన; మనంబునన్ = మనసులో; శ్రీహరిందలంచుచు - శ్రీహరిన్ = విష్ణుని; తలంచుచు = ధ్యానిస్తూ; వినయవచనరచనుండై - వినయ = వినయపూర్వకమైన; వచన = సంభాషణములు; రచనుండు = చేయువాడు; ఐ = అయ్యి; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; మునీంద్రా - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠుడా; భవదీయవాక్యములచేత - భవదీయ = నీయొక్క; వాక్యముల = మాటల; చేతన్ = చేత; నామనంబున - నా = నా; మనంబునన్ = మనసులో; నారాయణుండు = విష్ణువు {నారాయణుండు - నారముల (నీటిలో) వసించువాడు, విష్ణువు}; లోకైకనాథుండెట్లయ్యెననియు - లోకైకనాథుండు = విష్ణువు {లోకైకనాథుడు - లోకమునకు ఒకడే ఐన ప్రభువు, విష్ణువు}; ఎట్లు = ఏవిధముగ; అయ్యెను = ఆయెను; అనియున్ = అనియు; శరీరధారియైన - శరీరధారి =

దేహమును ధరించిన వాడు ; ఐన = అయిన; జీవునికిఁగర్మబంధంబులేరీతి - జీవున్ = జీవుని; కిన్ = కి; కర్మ = కర్మములందలి; బంధంబులు = బంధనములు; ఏరీతిన్ = ఏవిధముగ; సంభవించెననియునుంటొడమిన - సంభవించెన్ = కలుగెను; అనియునున్ = అనియు; పొడమిన = కలిగిన; సంశయంబు = అనుమానము; నేఁడు - నేడు = ఈరోజు; నివృత్తంబయ్యె - నివృత్తంబు = తీరినవి; అయ్యెన్ = ఆయెను; ఎట్లనిన - ఎట్లు = ఏవిధముగ; అనినన్ = అనగా; లోకంబునకీశ్వరుండు - లోకంబున్ = లోకమున; కున్ = కి; ఈశ్వరుండు = ఈశ్వరుడు; హరియనియు - హరి = విష్ణువు; అనియు = అనియును; జీవుండు = జీవుడు; పరతంత్రుండనియునుఁదలంపుదు - పరతంత్రుండు = పరతంత్రుడు {పరతంత్రుడు - పరులచే నడపబడువాడు}; అనియున్ = అనియును; తలంపుదు = అనుకొనెదను; నారాయణభక్తిప్రభావంబు - నారాయణ = విష్ణుని; భక్తి = భక్తి యొక్క; ప్రభావంబు = ప్రభావము; ప్రాణిగోచరంబైన - ప్రాణి = జీవులకు; గోచరంబు = కనిపించునది; ఐన = అయిన; యవిద్యకు - అవిద్య = అవిద్య; కున్ = కు; నాశనకారణంబనందనరుచుండు - నాశన = నాశనమున; కారణంబు = కారణము; అనన్ = అగుచు; తనరుచున్ = తెలియబడుచు; ఉండు = ఉండే; నారాయణుండుదనకునాధారంబులేక - నారాయణుండు = విష్ణువు; తనకున్ = తనకు; ఆధారంబు = ఆధారము; లేక = లేక; సమస్తంబునకుందాన - సమస్తంబున్ = సమస్తమున; కున్ = కు; తాన = తాను; యాధారభూతుండై - ఆధారభూతుండు = ఆధార వస్తువు; ఐ = అయ్యి; విశ్వంబుంటొదివి - విశ్వంబున్ = విశ్వమును; పొదవి = రూపొందించి; యందుఁదానుండు - అందున్ = అందులో; తాన్ = తాను; ఉండు = ఉండెడి; తెఱంగెట్లు - తెఱంగు = విధము; ఎట్లు = ఏలాగ; శరీరాభిమానంబునుబొంది - శరీర = దేహమందలి; అభిమానంబున్ = అభిమానమును; పొంది = పొంది; యెవ్వఁడు - ఎవ్వడు = ఎవరు; మూఢతముండై - మూఢతముండు = అతిమిక్కిలి మూఢుడు {మూఢుడు - మూఢతరుడు - మూఢతముడు}; ఐ = అయ్యి; సంసారప్రవర్తకుండగునెవ్వండు - సంసార = సంసారమందు; ప్రవర్తకుండు = తిరుగువాడు; అగు = అగును; ఎవ్వండు = ఎవరు; భక్తిమార్గంబునఁబరమాత్ముండైన - భక్తి = భక్తి; మార్గంబునన్ = మార్గములో; పరమాత్ముడు = పరబ్రహ్మ; ఐన = అయిన; పుండరీకాక్షునిఁజెందు - పుండరీకాక్షునిన్ = విష్ణుని; చెందు = చెందునట్టి; వీరలిద్దఱును - వీరలు = వీరు; ఇద్దఱును = ఇద్దరును; సంశయక్లేశంబులులేమింజేసి - సంశయ = అనుమానపు; క్లేశము = బాధలు; లేమిన్ = లేకపోవుట; చేసి = చేత; సుఖానందపరిపూర్ణులై - సుఖ = సుఖమును; ఆనంద = ఆనందములతో; పరిపూర్ణులు = సంతృప్తులు; ఐ = అయ్యి; యభివృద్ధనొందువారలగుదురు - అభివృద్ధిన్ = అభివృద్ధిని; ఒందు = పొందు; వారలు = వారు; అగుదురు = అవుతారు; ఎవ్వండు = ఎవరు; సుఖదుఃఖానుసంధానంబుచే - సుఖ = సుఖమును; దుఃఖ = దుఃఖములను; అనుసంధానంబు = కలుగుట; చే = చేత; లోకానుగతుండగుచుంబ్రమోదవేదనంబులనొందునతండు - లోక = లోకమును; అనుగతుండు = బట్టి; ప్రమోద = సంతోషమును; వేదనంబులన్ = బాధలను; ఒందు = పొందునో; అతండు = అతడు; దుఃఖాశ్రయుండగు - దుఃఖ = దుఃఖములను; ఆశ్రయుండు = ఆశ్రయించినవాడు; అగు = అగును; నారాయణభజనంబునసమస్తదుఃఖనివారణంబగునని - నారాయణ = భగవంతుని; భజనంబున = సేవించుటవలన; సమస్త = సమస్తమైన; దుఃఖ = దుఃఖములను; నివారణంబు = పోగొట్టబడుట; అగున్ = అగును; అని = అని; భవదీయచరణసేవానిమిత్తంబునంగంటి - భవదీయ = నీయొక్క; చరణ = పాదములను; సేవ = సేవించు; నిమిత్తంబునన్

= కారణము వలన; కంటి = తెలుసుకొంటి; ప్రపంచంబు = ప్రపంచము {ప్రపంచము - 1 పంచభూతములు 2 పంచకర్మేంద్రియములు 3 పంచజ్ఞానేంద్రియములు 4పంచతన్మాత్రలు 5 పంచవాయువులు (పంచ పంచములు) ఐదింటిచే ఏర్పడిన సృష్టి}; ప్రతీతి = ఉన్నదనిపించుటకు; మాత్రంబుగలిగియున్నదైన నందులకుఁ గారణంబు - మాత్రంబున్ = మాత్రమే; కలిగి = ఉండి; ఉన్నది = ఉన్నది; ఐనందులకు = అవుటకు; కారణంబు = కారణము; లేకుండుటంజేసి - లేకుండుటన్ = లేకపోవుట; చేసి = వలన; తెలియనివాడనై - తెలియని = తెలియని; వాడను = వాడిని; ఐ = అయ్యి; వర్తింతును = ప్రవర్తింతును; అని = అని; వెండియు = మరల;

3-245-క.| లలినామదిఁదలఁపుదు - లలిన్ = క్రమముగ; నా = నా; మదిన్ = మనసున; తలపుదు = అనుకొనెదను; సుమతులుగొనియాడంగఁదగిన - సు = మంచి; మతులు = మనసుకలవారు; కొనియాడంగన్ = స్తుతించుటకు; తగిన = తగిన; తోయజనాభుండలవడఁడల్పతపోనిరతులతలపోఁతలకు - తోయజనాభుండు = విష్ణుమూర్తి {తోయజనాభుడు - పద్మము (తోయమున జన్మంచునది) నాభిన కలవాడు , విష్ణువు}; అలవడడు = అందడు; అల్ప = కొంచము; తపస్ = తపస్సు; నిరతుల = చేయువారి; తలపోతల = ఊహల; కున్ = కు; మిగుల = మిక్కిలి; దుర్లభుఁడనియున్ - దుర్లభుడు = దొరకుటకష్టమైనవాడు; అనియున్ = అనియు;

3-246-సీ.| ఇంద్రియంబులతోడసెలమినొప్పెడి - ఇంద్రియంబులన్ = ఇంద్రియములు; తోడన్ = తో; ఎలమిన్ = కుతూహలముతో; ఒప్పెడి = ఒప్పుతుండే; మహదాదులనితరేతరానుషంగముగఁజేసి - మహత్ = మహత్తు; ఆదులన్ = మొదలగువానిచే; ఇతరేతర = ఒకదానితోనొకటి; అనుషంగముగన్ = దగ్గరగా ఉండునట్లు; చేసి = చేసి; వానియందొగి - వాని = వాటి; అందున్ = అందు; ఒగిన్ = క్రమముగా; విరాడ్దేహంబు - విరాడ్దేహంబున్ = విరాట్విగ్రహమును; పుట్టించి = సృష్టించి; యందుఁజేపట్టి - అందున్ = అందులో; చేపట్టి = స్వీకరించి; తాను = తను; వసియించునాతఁడు - వసియించున్ = నివసించు; అతడు = అతడు; వరుస - వరుసన్ = క్రమముగ; సహస్రసంఖ్యాకంబులగు - సహస్ర = వేలకొలది; సంఖ్యాకంబులు = సంఖ్యలలో; అగు = ఉండే; మస్తకాంఘ్రిబాహుకలితసత్పురుషునిఁగా - మస్తక = తలలు; అంఘ్రి = కాళ్ళు; బాహు = చేతులు; కలిత = కలిగిన; సత్పురుషునిగా = విష్ణునిగా {సత్పురుషుడు - నిజమైన పురుషుడు, విష్ణువు}; బ్రహ్మవాదులు = బ్రహ్మతత్వ ఉపదేశించువారు; పలుకుదురా - పలుకుదురు = చెప్పుదురు; ఆ = ఆ; విరాట్ప్రభువునందు - విరాట్ప్రభువున్ = విష్ణుమూర్తి {విరాట్ప్రభువు - విరాట్టు స్వరూపమై ప్రభావము చూపువాడు, విష్ణువు}; అందున్ = అందు;

3-246.1-తే.| భువనజాలంబులల జడిబొరయకుండుఁ బ్రాణదశకంబు నింద్రియార్థములు నింద్రియాధిదైవతములుఁ గూడ ననఘ - భువన = లోకముల; జాలంబులున్ = గుత్తులు; అలజడిన్ = కలవరములు; పొరియకన్ = పొందకుండగ; ఉండు = ఉండును; ప్రాణ = ప్రాణములు {ప్రాణదశకము - 1 ప్రాణము 2 అపానము 3 వ్యానము 4 ఉదానము 5 సమానము 6 నాగము 7 క్రుకరము 8 కూర్మము 9 దేవదత్తము 10 ధనంజయము అను దశప్రాణవాయువులు}; దశకంబున్ = పదియును; ఇంద్రియ = ఇంద్రియములకు; అర్థములు = అర్థమగునవి; ఇంద్రియ = ఇంద్రియములకు; అధి = అధిపతులు అగు;

దైవతములు = దేవతలు; కూడన్ = కూడా; అనఘా = పుణ్యవంతుడా; **త్రివిధమగుచు** - త్రివిధము = త్రిగుణములతో {త్రిగుణములు - సత్వాది ,సత్త్వరజస్తమో గుణములు}; అగుచున్ = కూడినవి అవుతూ; **విప్రాదివర్ణములయ్యెనందు** - విప్ర = బ్రాహ్మణులు {విప్రాది - చతుర్వర్ణములు, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణములు}; ఆది = మొదలగు; వర్ణములు = వర్ణములు; అయ్యెన్ = ఆయెను; అందున్ = అందులో;

3-247-క.| **ఇలఁబుత్రపౌత్రసంపదగలిగిన** - ఇలన్ = భూమిమీద; పుత్ర = పుత్రులు; పౌత్ర = మనుమలు అను; సంపద = సంపద; కలిగినన్ = కలిగినట్టి; **వంశములతోడఁగడుఁజోద్యముగా** - వంశముల = వంశముల; తోడన్ = తో; కడు = మిక్కిలి; చోద్యముగన్ = విచిత్రముగన్; **లలిఁబ్రజలేగతిఁగలిగిరి** - లలిన్ = అతిశయించి; ప్రజలు = మానవులు; ఏ = ఏ; గతిన్ = విధముగ; కలిగిరి = పుట్టిరి; కలిగిన = పుట్టిన; **యా** - ఆ = ఆ; **ప్రజలచే** - ప్రజలన్ = ప్రజల; చేన్ = చే; **జగములెట్లుండెన్** - జగములు = లోకములు; ఎట్లు = ఏవిధముగ; ఉండెన్ = ఉండెను;

3-248-క.| **చతురత** - చతురతన్ = నేర్పు; **దీపింపఁబ్రజాపతులకుఁబతియనఁగ** - దీపింపన్ = ఒప్పుతుండగ; ప్రజాపతుల = ప్రజాపతుల; కున్ = కు; పతి = ప్రభువు; అనగన్ = అనగా; వెలయు = ప్రకాశించు; పద్మాపతి = విష్ణుమూర్తి {పద్మాపతి - పద్మ (లక్ష్మీదేవి) భర్త, విష్ణువు}; **యే** - ఏ = ఏ; **గతిఁబుట్టించెను** - గతిన్ = విధముగ; పుట్టించెను = పుట్టించెను; **స్రష్ట** - సష్ట = బ్రహ్మల {సష్ట - సృష్టికర్తలు , బ్రహ్మలు}; **ప్రతతులచే** - ప్రతతులన్ = సమూహము; నవవిధప్రపంచము = నవవిధసృష్టి కలది {నవవిధ ప్రపంచము - నవవిధసృష్టి కలది, 6 ప్రాకృత సృష్టులు (1 మహత్తు 2 అహంకారము 3 భూతసృష్టి 4 ఇంద్రియసృష్టి 5 దేవగణ 6 తామసస్పష్టి) మఱియు 3 వైకృతసృష్టులు (7 స్థావరములు 8 తిర్యక్కులు 9 అర్వాక్ స్రోతము (నరులు)) అను 9విధముల సృష్టులు కలది}; మఱియున్ = ఇంకనూ;

3-249-తే.| **వానిభేదంబులును** - వాని = వాటి; భేదంబులును = రకములను; **మనువంశములును** - మను = మనువుల {మనువులు - పద్నాలుగురు , 1 స్వాయంభువుడు 2 స్వారోచిషుడు 3 ఉత్తముడు 4 తామసుడు 5 రైవతుడు 6 చాక్షుసుడు 7 వైవస్వతుడు 8 సూర్యసావర్ణి 9 దక్షసావర్ణి 10 బ్రహ్మసావర్ణి 11 ధర్మసావర్ణి 12 రుద్రసావర్ణి 13 రౌచ్యుడు 14 భౌచ్యుడు ( పాఠాంతరములు కూడ కలవు) ప్రస్తుతము వైవశ్వతమన్వంతరము జరుగుచున్నది }; వంశములును = వంశములును; **మనుకులాధీశ్వరులునుదన్మనుకూలానుచరితములునే** - మను = మనువుల; కుల = కులములకు; అధీశ్వరులును = అధిపతులును; తత్ = ఆ; మను = మనువుల; అనుచరితములున్ = వర్తనములును; ఏ = ఏ; **విభూతినే** - విభూతిన్ = ఐశ్వర్యమును; ఏ = ఏ; **జాడ** - జాడన్ = మార్గమున; **దీనినంతయునుబుట్టఁజేసె** - దీనిని = దీనిని; అంతయున్ = అంతనూ; పుట్టన్ = పుట్టునట్లు; చేసెన్ = చేసెను; **నాకెఱుఁగఁబలుకు** - నాకున్ = నాకున్; ఎఱుగన్ = తెలియునట్లు; పలుకు = చెప్పుము;

3-250-క.| **సరవింగ్రిందన్** - సరవిన్ = వరుసగా; క్రిందన్ = క్రిందను; **మీఁదం** - మీదన్ = మీదను; **ధరణికిఁగల** - ధరణికిన్ = భూమికి; కల = ఉన్న; **లోకములనుదత్తత్స్థితులన్** - లోకములన్ = లోకములను; తత్ = ఆ; తత్ = యా; స్థితులను = పరిస్థితులను; **వరుసంబరిణామంబులనెఱిఁగింపగదయ్య** - వరుసన్ = వరుసగా; పరిమాణంబులన్ = పరిమాణములను;

ఎఱిగింపగన్ = తెలుపుము; అయ్య = తండ్రి; **నాకునిద్ధచరిత్రా** - నాకున్ = నాకు; ఇద్ధ = ప్రసిద్ధమైన; చరిత్రా = వర్తనకలవాడా;

3-251-క.| సుర = దేవతలు; **తిర్యఙ్నర** - తిర్యక్ = జంతువులు; నర = నరులు; రాక్షస = రాక్షసులు; **గరుడోరగ** - గరుడ = గరుడులు; ఉరగ = సర్ప; **సిద్ధ** - సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; గంధర్వ = గంధర్వులు; నభశ్చరములు = ఆకాశమునచరించునవి; **మునికుంజర** - ముని = మునులలో; కుంజర = శ్రేష్ఠుడా {కుంజర - ఏనుగు వంటివాడ, శ్రేష్ఠుడా}; **గర్భస్వేదజాండజముల** - గర్భ = గర్భమునందు; స్వేద = తేమయందు; జ = పుట్టునవి; అండజముల = గ్రుడ్డునపుట్టునవాని; తెఱంగున్ = విధమును;

3-252-క.| **త్రిగుణప్రధానకంబులునగునవతారములఁబూర్ణమై** - త్రిగుణ = త్రిగుణములు {త్రిగుణములు - సత్వాది ,సత్త్వరజస్తమో గుణములు}; ప్రధానకంబులు = ప్రధానముగాకలవి; అగు = అయిన; అవతారములన్ = అవతారములను; పూర్ణము = నిండినవి; ఐ = అయ్యి; వెలసిన = ఏర్పడిన; **యా** - ఆ = ఆ; **జగదుత్పత్తిస్థితిలయ** - జగత్ = లోకములు; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; లయ = లయములు; **నిగమములవిధంబు** - నిగమముల = వేదముల; విధంబు = విధము; వాని = వాటి; **నిలుకడలుఁదగన్** - నిలుకడలున్ = వర్తనములును; తగన్ = తగినట్లుగ;

3-253-క.| **చక్రాయుధుసౌందర్యపరాక్రమముఖ** - చక్రాయుధు = విష్ణుని {చక్రాయుధుడు - చక్రాయుధము ధరించువాడు, విష్ణువు}; సౌందర్య = సౌందర్యము; పరాక్రమ = పరాక్రమము; ముఖ = మొదలగు ముఖ్యమైన; **గుణములును** - గుణములను = గుణములను; **ధరామరముఖవర్ణక్రమములునాశ్రమధర్మక్రియలును** - ధరామర = బ్రాహ్మణులు {ధరామరులు - భూమి (ధర)కు అమరులు (దేవతలు), బ్రాహ్మణులు}; ముఖ = మొదలగు; వర్ణ = చతుర్వర్ణముల {చతుర్వర్ణములు - బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్ర నాలుగు వర్ణములు }; క్రమములున్ = విధమును; ఆశ్రమ = చతురాశ్రమముల {చతురాశ్రమములు - బ్రహ్మచర్య గృహస్త వానప్రస్త సన్యాసములు నాలుగు ఆశ్రమములు }; ధర్మ = ధర్మములు; క్రియలును = ఆచరించవలసిన పనులును; **శీలవృత్తమతభావములున్** - శీల = శీలము; వృత్త = ప్రవర్తన; భావములున్ = అభిప్రాయములును;

3-254-తే.| **యోగవిస్తారమహిమలు** - యోగ = యోగవిద్యయొక్క; విస్తార = విస్తారములు; మహిమలు = గొప్పదనములు; **యాగములును** - యాగములు = వివిధయాగములు; **జ్ఞానమార్గంబులును బరిజ్ఞానసాధనములునై** - జ్ఞాన = వివిధజ్ఞానముల; మార్గంబులును = మార్గములును; పరిజ్ఞాన = జ్ఞానమునకు; సాధనములును = పద్ధతులు; ఐ = అయ్యి; **యొప్పు** - ఒప్పు = ఒప్పుతుండు; సాంఖ్యయోగములు = సాంఖ్యయోగములు; **వికచజలజనయనకృతంబులౌ** - వికచజలజనయన = విష్ణునిచేత {వికచజలజనయనుడు - వికసించిన పద్మము (జలజము), వంటి నయనములు (కన్నులు) ఉన్నవాడు}; కృతంబులు = చేయబడినవి; ఔ = అగు; శాస్త్రములును = శాస్త్రములును;

3-255-సీ.| పాషాండధర్మంబుఁబ్రతిలోమకులవిభాగములు - పాషాండ = వేదములను అంగీకరించనివారి; ధర్మంబు = ధర్మములు; ప్రతిలోమ = ప్రతిలోమ వివాహములవలని {ప్రతిలోమకులములు - అశాస్త్రీయమైన వివాహములవలన పుట్టిన వంశములు, సమాన లేదా నిమ్న వర్ణమునుండి భార్యను పొందుట శాస్త్ర ధర్మము దానికి వ్యతిరేమము ప్రతిలోమము}; కుల = వంశముల; విభాగములు = రకములు; జీవుల = జీవుల; గుణకర్మములును - గుణ = గుణములు; కర్మములును = కర్మములును; పలుకులగతులునుఁగలిగెడి - పలుకుల = సంభాషణముల; గతులును = పద్ధతులు; కలిగెడి = కలిగి ఉండెడి; ధర్మమోక్షములయందలి - ధర్మ = ధర్మములు; మోక్షములు = మోక్షములు; అందలి = వాటిలో; పరస్పరవిరోధములు - పరస్పర = ఒకదానికొకటికి; విరోధములు = విరోధములు; లేని = లేనట్టి; సాధనమును = సాధనములును; భూమిపాలకనీతి = రాజనీతి {భూమిపాలకుడు - భూమిని పరిపాలించువాడు, రాజు}; వార్తలు = వృత్తాంతములు; దండనీతిజాడయునుబృథగ్భావంబులును - దండనీతి = దండింపదగ్గవారిని దండించు విధానములు; జాడయును = చారుల / వేగు విద్య ; పృథక్ = వివధ; భావంబులును = భావములును; విధానములునుబిత్పమేధములునుదత్పిత్పవిసర్గ - విధానములును = విధానములును; పిత్పమేధములును = పిత్పయజ్ఞములును; తత్ = ఆ; పిత్ప = పితరులకు; విసర్గ = పిండప్రధానాది;

3-255.1-తే.| గతులుఁదారాగ్రహంబులుఁగాలచక్రమున - గతులును = పద్ధతులును; తారా = తారలు; గ్రహంబులున్ = గ్రహములును; కాలచక్రమున = కాలచక్రములో; వసించిన = ఉండు; నిలుకడలునుదపములు - నిలుకడలునున్ = సమయములు; తపములున్ = తపస్సులు; దానములుఁదత్ఫలంబులఁదనరు - దానములున్ = దానములును; తత్ = ఆయా; ఫలంబులన్ = ఫలితములందు; తనరు = ఒప్పు; ప్రబలధర్మములుఁబ్రజలొనరించు - ప్రబల = విశేష, గట్టి; ధర్మములున్ = ధర్మములును; ప్రజలు = ప్రజలు; ఒనరించు = చేయు; కర్మములును = కర్మములును;

3-256-చ.| వదలక = విడువక; భూజనావళికివచ్చు - భూ = భూమిపై వసించు సర్వ; జనావళి = జనసమూహమున; కిన్ = కిని; వచ్చు = వచ్చునట్టి; విపద్దశధర్మముల్ - విపద్దశ = ఆపదల; ధర్మముల్ = విధానములును; సరోజదళనిభాక్షుఁడేగతిని - సరోజదళనిభాక్షుడు = విష్ణుమూర్తి {సరోజదళనిభాక్షుడు - సరోజ (పద్మములు) దళముల నిభ (వంటి) అక్షుడు (కన్నులున్నవాడు), విష్ణువు}; ఏ = ఏ; గతిన్ = విధముగచేస్తే; సంతసమందెడునెట్టివారి - సంతసము = సంతోషము; అందెడున్ = పోందునో; ఎట్టి = ఎటువంటి; వారి = వారి; మేల్వదలక - మేల్ = పుణ్యము, ఉపకారము; వదలక = తప్పక; కానవచ్చు = ఫలించును; గురులంబ్రియశిష్యులుగొల్వ - గురులన్ = గురువులను; ప్రియ = ప్రియమైన; శిష్యులు = శిష్యులు; కొల్వ = కొలువగా; వారుసమ్మదమునఁగోరునర్థములు - వారు = వారు; సమ్మదమున = సమ్మతమగునట్లు; కోరున్ = కోరెదు; అర్థములు = విషయములు; మానుగనెట్లెఱిఁగింతురిమ్ములన్ - మానుగన్ = చక్కగా; ఎట్లు = ఏవిధముగ; ఎఱింగింతురు = తెలిపెపెదరు; ఇమ్ములన్ = ఇంపుగా;

3-257-క.| విలయాదిభేదములనయ్యలఘునిఁబరమేశునెవ్వరంచితభక్తింగొలుతురదెవ్వరిలోనుత్కతికన్ - విలయ = విలయములు; ఆది = మొదలగు; భేదములన్ = రకములను; ఆ = ఆ; అలఘునిన్ = విష్ణుని {అలఘుడు - గొప్పవాడు,

విష్ణువు}; పరమేశున్ = విష్ణుని {పరమేశుడు - అత్యున్నతమైన ప్రభువు, విష్ణువు}; ఎవ్వరు = ఎవరు; అంచిత = చక్కటి; భక్తిన్ = భక్తితో; కొలుతురు = సేవింతురు; అది = అది; ఎవ్వరి = ఎవరి; లోన్ = అందు; ఉత్కలికన్ = సంతోషముతో; సుఖియించు - సుఖియించున్ = సుఖించును; జీవతత్త్వము - జీవ = జీవుని; తత్త్వము = స్వభావము; మఱియున్ = ఇంకనూ;

3-258-క.| గోవిందునిరూపంబున - గోవిందుని = విష్ణుని {గోవిందుడు - గోవుల (నీళ్ళ)కి ఒడయుడు , నారాయణుడు, విష్ణువు}; రూపంబునన్ = ద్వారా, కారణమున; జీవబ్రహ్మలకునైక్యసిద్ధియునెటులౌ - జీవ = జీవునికిని; బ్రహ్మల = పరబ్రహ్మల; కున్ = కిని; ఐక్య = ఐక్యము; సిద్ధియున్ = అగుట; ఎటుల = ఏవిధముగ; ఔ = అగును; భావననుపనిషదర్థంబై - భావనన్ = భావించుటకు; ఉపనిషత్ = ఉపనిషత్తుల; అర్థంబు = అర్థము; ఐ = అయ్యి; వెలసెడిజ్ఞానమెట్టిదార్యస్తుత్యా - వెలసెడి = ప్రకాశించెడి; జ్ఞానము = విజ్ఞానము; ఎట్టిది = ఎటువంటిది; ఆర్య = పూజ్యులచే; స్తుత్యా = స్తుతింపబడువాడా;

3-259-తే.| ఉచితమగునట్టిశిష్యప్రయోజనములు - ఉచితము = తగినవి; అగు = అయిన; అట్టి = అటువంటి; శిష్య = శిష్యుల; ప్రయోజనములు = కార్యములు; సజ్జనులచేత - సజ్జనులు = మంచివారి; చేతన్ = చేత; విజ్ఞానసాధనములునేమి - విజ్ఞాన = విజ్ఞానమును; సాధనములున్ = సాధనములు; ఏమి = ఎట్టివి; పలుకంగఁబడు - పలుకంగబడున్ = ఉపదేశింపబడును; వానినెల్ల - వానిన్ = వాటిని; ఎల్లన్ = అన్నిటిని; మఱియుఁబొలుచు - మఱియున్ = ఇంకనూ; పొలుచు = అతిశయించు; వైరాగ్యమునఁదగు - వైరాగ్యమునన్ = వైరాగ్యములో; తగు = తగినవి; పురుషభక్తి - పురుష = విష్ణుని {పురుషుడు - లోకైకపురుషుడు, విష్ణువు}; భక్తిన్ = భక్తిని;

3-260-తే.| ఇన్నియుఁదెలియనానతి - ఇన్నియున్ = ఇవన్నియును; తెలియన్ = తెలియునట్లు; ఆనతి = అనుగ్రహించి; యిచ్చి = చెప్పి; నన్నునర్థి - నన్నున్ = నన్ను; అర్థిన్ = కోరినవానిని; రక్షింపు = కాపాడుము; యజ్ఞదానాదిపుణ్యఫలము - యజ్ఞ = యాగములు; దానము = దానములును; ఆది = మొదలగు వాని; పుణ్య = పుణ్యముల; ఫలము = ఫలితము; వేదంబుసదివిన - వేదంబున్ = వేదమును; చదివిన = అధ్యయనము చేసిన; ఫలమునార్త - ఫలము = ఫలితము; ఆర్త = సహాయమును అర్థించు; జనులఁగాచిన - జనులన్ = వారిని; కాచిన = కాపాడిన; ఫలముతో - ఫలము = ఫలితము; తోన్ = తో; సమముగావు - సమము = సమానము; కావు = కావు;

3-261-క.| అని = అని; విదురుఁడు - విదురుడు = విదురుడు; మైత్రేయుని = మైత్రేయుని; వినయంబునఁదెలియనడుగు - వినయంబునన్ = వినయముగా; తెలియన్ = తెలుపమని; అడుగు = అడిగిన; విధమెల్లను - విధమున్ = విధానము; ఎల్లన్ = అంతయు; వ్యాసునిసుతుఁడభిమన్యునినందనునకెఱిగించి - వ్యాసుని = వేదవ్యాసుని {వ్యాసునిసుతుడు - శుకమహర్షి}; సుతుడు = పుత్రుడు; అభిమన్యుని = అభిమన్యుని {అభిమన్యునందనుడు - పరీక్షిత్తు}; నందనుని = పుత్రున; కిన్ = కిని; ఎఱిగించి = తెలిపి; మఱియుఁదగనిట్లనియెన్ - మఱియున్ = మరల; తగన్ = చక్కగా; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-262-చ.। ఇలఁగల - ఇలన్ = భూమిపై; కల = ఉన్న; మానవాళికిసెల్లనుతింప - మానవ = మానవుల; ఆళికిన్ = అందరి; కిన్ = కిని; ఎల్లన్ = ఎల్లప్పుడు; నుతింపన్ = కీర్తించుటకు; భజింప - భజింపన్ = సేవించుటకును; యోగ్యమై - యోగ్యము = తగినది; ఐ = అయ్యి; వెలసిన = ప్రకాశించిన; పూరువంశము - పూరు = పూరువుయొక్క; వంశము = వంశము; పవిత్రముసేయఁగఁబుట్టి - పవిత్రమున్ = పవిత్రము ఆగునట్లు ; చేయగన్ = చేయుటకు; పుట్టి = పుట్టి; సద్గుణాకలిత - సద్గుణా = సద్గుణములతో; కలిత = కూడిన; యశఃప్రసూనలతికాతతికిఁబ్రతివాసరంబుఁబెంపలరఁగఁబ్రోదిపెట్టుదుగదయ్య - యశస్ = యశస్సు అను ; ప్రసూన = పుష్ప; లతికా = లతల; తతి = గుంపున; కిన్ = కిని; ప్రతి = ప్రతి; వాసరంబున్ = దినమును; పెంపు = పుష్టితో; అలరగన్ = అలరునట్లు; ప్రోది = పోషణము; పెట్టుదు = ఇత్తువు; కదా = కదా; అయ్య = తండ్రి; ముకుందకథామృతంబునన్ - ముకుంద = విష్ణుని {ముకుందుడు - ఎర్రతామర మాలలచే అలంకృతుడు, విష్ణుమూర్తి}; కథా = కథలు అను; అమృతంబునన్ = అమృతముతో;

3-263-తే.। అల్పతరమైన - అల్పతరము = మిక్కిలి అల్పమైన {అల్పము - అల్పతరము - అల్పతమము}; ఐన = అయిన; సుఖములనందుచున్న - సుఖములన్ = సౌఖ్యములను; అందుచున్న = పొందుచున్న; జనులదుఃఖంబు - జనులన్ = ప్రజల; దుఃఖంబు = దుఃఖము; మానప్పంగఁజాలునట్టి - మాన్పగన్ = పోగొట్ట; చాలున్ = కలిగిన; అట్టి = అటువంటి; పుండరీకాక్షుగుణకథాప్రోతమైన - పుండరీకాక్షున్ = విష్ణుని {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మములు) వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; గుణ = గుణములు; కథా = కథలుతోను; ప్రోతము = అల్లబడిన; ఐన = అయిన; వితతనిగమార్థమగు - వితత = విస్తారమైన; నిగమ = నిగమముల; అర్థము = సారము; అగు = అయిన; భాగవతము = భాగవతము; నీకు - నీకున్ = నీకు;

3-264-వ.। ఎఱింగింతు - ఎఱింగింతున్ = తెలిపెపెదను; వినుమని - వినుము = విను; అని = అని; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-265-సీ.। అమ్మహాభాగవతామ్నాయమొకనాఁడుగైకొని - ఆ = ఆ; మహా = గొప్ప; భాగవత = భాగవతము అను; ఆమ్నాయమున్ = వేదమును; ఒకనాడు = ఒకరోజు; కైకొని = స్వీకరించి; పాతాళలోకమందునప్రతీకజ్ఞానియై - పాతాళ = పాతాళ; లోకమున్ = లోకము; అందున్ = లో; అప్రతీక = సంకేతములు అక్కరలేని; జ్ఞాని = జ్ఞాని; ఐ = అయ్యి; వాసుదేవాఖ్యఁబొలుచు - వాసుదేవ = వాసుదేవుడు అను; ఆఖ్యన్ = పేరుతో; పొలుచు = ప్రసిద్దికెక్కిన; సంకర్షణమూర్తి - సంకర్షణ = సంకర్షణ {సంకర్షణుడు - నామాదులను కరిగించుకున్న వాడు }; మూర్తి = స్వరూపము; దివ్యపురుషుండుదనుఁదాన - దివ్య = దివ్యమైన; పురుషుండు = పురుషుడు; తనున్ = తనను; తాను = తాను; బుద్ధిలోఁజూచుచు - బుద్ధిన్ = మనసు; లో = లో; చూచుచున్ = చూస్తూ; సలలితధ్యానముకుళితనేత్రుఁడై - సలలిత = చక్కటి; ధ్యాన = ధ్యానమునందు; ముకుళిత = మూసిన; నేత్రుడు = కన్నులు కలవాడు; ఐ = అయ్యి; సనందాభ్యుదయార్థంబుగనువిచ్చి - సనంద = సనందాదుల; అభ్యుదయ = వృద్ధి; అర్థంబున్ = కొరకు; కనున్ = కళ్ళు;

విచ్చి = విప్పికొని; **చూచినవారు** - చూచినన్ = చూసినప్పుడు; వారు = వారు; **సంస్తుతులొనర్పనమరగంగావగాహనులై** - సంస్తుతులు = చక్కటి స్తుతులు ; ఒనర్పన్ = చేయగా; అమర = దేవ; గంగా = గంగ యందు; ఆహనులు = స్నానముచేయువారు; ఐ = అయ్యి;

3-265.1-తే.| **యహీంద్ర** - అహి = సర్పము లలో; ఇంద్ర = శ్రేష్ఠులైన; **కన్యలార్ద్రజటాబంధకలితలగుచు** - కన్యలు = కన్యలు; ఆర్ద్ర = చక్కటి; జటా = జడలు; బంధ = చుట్టులు; కలితలు = కలిగినవారు; అగుచున్ = అవుతూ; **భర్తృవాంఛానుబుద్ధినప్పరమపురుషుఁగదియనేతెంచి** - భర్తృ = భర్తగా కావలెనను; వాంఛా = కోరికతో; అను = కూడిన; బుద్ధిన్ = బుద్ధితో; ఆ = ఆ; పరమపురుషున్ = విష్ణుమూర్తి; కదియన్ = దగ్గరకు; ఏతెంచి = వచ్చి; **తత్పాదకమలయుగము** - తత్ = అతని; పాద = పాదములు అను; కమల = కమలముల; యుగము = జంటను;

3-266-క.| సేవించి = సేవించి; భక్తితో = భక్తితో; **నానావిధపూజోపహారనతినుతులనునా** - నానా = అనేక; విధ = విధములైన; పూజ = పూజలు; ఉపహార = నైవేద్యములు; నతి = నమస్కారములు; నుతులనునన్ = కీర్తించుటలతోను; ఆ = ఆ; **దేవునిహృదయమువడసిరి** - దేవుని = విష్ణుదేవుని; హృదయమున్ = మనసును; పడసిరి = పొందిరి; **యావేళ** - ఆవేళ = ఆసమయములో; **సనందనాదులమ్మహితాత్మున్** - సనందన = సనందన; ఆదులు = మొదలగువారు; ఆ = ఆ; మహితాత్మున్ = గొప్పవానిని;

3-267-మ.| **ఘనసాహస్రకిరీటరత్నవిలసత్కాంతప్రసిద్ధప్రభాజనితోదగ్రరుచిప్రకాశితఫణాసాహస్రుఁడౌ** - ఘన = గొప్ప; సాహస్ర = వేలకొలది; కిరీట = కిరీటములందలి; రత్న = రత్నముల; విలసత్ = వెలువడుచున్; కాంత = మనోహరమైన; ప్రసిద్ధ = స్పష్టమైన; ప్రభా = కాంతుల వలన; జనిత = పుట్టిన; ఉదగ్ర = అతిశయించు; రుచి = వెలుగుచే; ప్రకాశిత = ప్రకాశిస్తున్న; ఫణా = పడగలు; సహస్రుడు = వేయి కలవాడు; ఔ = అవుతుండగ; **దేవతావనరక్షణాచణురూపకృత్యములొగిన్** - దేవతా = దేవతలు అను ; వన = సమూహమును; రక్షణా = రక్షించుట అను; చణుడు = లక్షణము కలవాని; రూప = రూపములు; కృత్యములున్ = వర్తనలు; ఒగిన్ = శ్రీఘ్రమే; **వాంఛంబ్రశంసించి** - వాంఛన్ = కోరికతో; ప్రశంసించి = స్తుతించి; **వారనురాగస్ఖలితోక్తులొప్పనడుగన్** - వారు = వారు; అనురాగ = అనురాగము; స్ఖలిత = ఒలుకు; ఉక్తులన్ = పలుకులు; ఒప్పన్ = ఒప్పునట్లు; అడుగన్ = అడగగా; హర్షించి = సంతోషించి; **యా** - ఆ = ఆ; దేవుడున్ = దేవుడును;

3-268-తే.| **భూరినిగమార్థసారవిచారమగుచుఁదనరున్** - భూరి = అతివిస్తారమైన; నిగమ = వేదముల; అర్థ = ప్రయోజనము; సార = సారమును; విచారము = తర్కించునది; అగుచున్ = అవుతూ; తనరు = అతిశయించునట్టి; ఈ = ఈ; **భాగవతము** - భాగవతమున్ = భాగవతమును; **సాదరతఁబలికె** - సాదరతన్ = ఆదరముతో; పలికెన్ = పలికెను; **నలినభవసూతియైన** - నలినభవ = బ్రహ్మదేవుని {నలినభవుడు - నలినము (పద్మము)న భవ (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; సూతి = పుత్రుడు; ఐన = అయినట్టి; **సనత్కుమారకునకునెఱిఁగించె** - సనత్కుమారకున్ = సనత్కుమారున; కున్ = కు;

ఎఱిగించెన్ = తెలిపెను; సాంఖ్యాయనునకునతఁడు - సాంఖ్యాయనున = సాంఖ్యాయనుడి {సాంఖ్యాయనుడు - సాంఖ్యమును అధ్యయనము చేసినవాడు}; కున్ = కి; అతడు = అతడు;

3-269-క.| పరఁగనతండంతఁబరాశరునకునునుపదేశమిచ్చె - పరగన్ = ప్రసిద్ధముగా; అతండు = అతడు; అంతన్ = అంతట; పరాశరున = పరాశరున; కున్ = కు; ఉపదేశము = ఉపదేశము; ఇచ్చెన్ = ఇచ్చెను; సన్మతినతఁడున్ - సత్ = మంచి; మతిన్ = మనసుతో; అతడున్ = అతడును; సురగురునకొసఁగెనాతఁడుగరమరుదుగ - సురగురున = బృహస్పతి {సురగురుడు - దేవతల గురువు, బృహస్పతి}; కున్ = కి; ఒసగెన్ = ఇచ్చెను; ఆతడున్ = అతడు; కరము = మిక్కిలి; అరుదుగా = అపురూపముగా; నాకుఁజెప్పెఁగైకొని - నాకున్ = నాకు; చెప్పెన్ = చెప్పెను; కైకొని = స్వీకరించి; యేనున్ - ఏనున్ = నేనును;

3-270-క.| నీకిప్పుడు - నీకున్ = నీకు; ఇప్పుడు = ఇప్పుడు; వివరించెదనాకర్ణింపుము - వివరించెదన్ = వివరముగా చెప్పెదను; ఆకర్ణింపుము = వినుము; సరోరుహాక్షుండగు - సరోరుహాక్షుండు = పద్మాక్షుడు {సరోరుహాక్షుడు - సరోరుహ (సరసున పుట్టె పద్మము) వంటి అక్షులు (కన్నులు) కలవాడు, విష్ణువు}; అగు = అయినట్టి; సుశ్లోకుని = విష్ణుని {సుశ్లోకుడు - మంచిగా కీర్తింపబడువాడు, విష్ణువు}; చరితామృతపరిషేకుఁడవై - చరితము = వర్తనలు అను; అమృత = అమృతముచే; పరి = చక్కగా; షేకుడవు = మునిగినవాడవు; ఐ = అయ్యి; ముదముగదురఁజెలగుము - ముదమున్ = సంతోషము; కదురన్ = కలుగగా; చెలగుము = చెలరేగుము; విదురా = విదురుడా;

3-271-వ.| ఇట్లు = ఈవిధముగ; భగవత్ప్రోక్తంబును - భగవత్ = భగవంతునిచే; ప్రోక్తంబును = చెప్పబడినదియును; ఋషిసంప్రదాయానుగతంబునుబురుషోత్తమస్తోత్రంబునుబరమపవిత్రంబును - ఋషి = ఋషుల; సంప్రదాయ = సంప్రదాయమును {సంప్రదాయము - తరతరములుగా ఇవ్వబడుచున్నది}; అనుగతంబునున్ = అనుసరించునదియును; పురుషోత్తమ = విష్ణుని {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు, విష్ణువు}; స్తోత్రంబునున్ = స్తుతించునదియును; పరమ = మిక్కిలి; పవిత్రంబునున్ = పవిత్రమైనదియును; భవలతాలవిత్రంబునునయిన - భవ = సంసారము అను; లతా = తీగలకు; లవిత్రంబునున్ = కొడవలి వంటిదియును; అయిన = అయినట్టి; భాగవతకథాప్రపంచంబు - భాగవత = భాగవతము అను ; కథా = కథల యొక్క; ప్రపంచమున్ = మిక్కలి విస్తరరచనను; శ్రద్ధాళుండవుభక్తుండవునగు - శ్రద్ధాళుండవు = శ్రద్ధ కలవాడవు ; భక్తుండవు = భక్తుడవు; అగు = అయినట్టి; నీకునుపన్యసించెద - నీకున్ = నీకు; ఉపన్యశించెద = వివరముగా చెప్పెదను; వినుము = వినుము;

3-272-సీ.| అనఘ = పుణ్యుడా; యేకోదకమైయున్నవేళనంతర్నిరుద్ధానలదారువితతిభాతిఁజిచ్ఛక్తి - ఏకో = ఒకే; ఉదకము = జలమయము; ఐ = అయ్యి; ఉన్న = ఉన్న; వేళ = సమయమున; అంతర్ = లోపల; నిరుద్ధ = ఉంచబడిన; అనిల = అగ్ని; దారు = కట్టెల; వితతి = మోపు; భాతిన్ = వలె; చిత్ = చైతన్య; శక్తిన్ = శక్తితో; సమేతుఁడై - సమేతుడు = కూడినవాడు; ఐ = అయ్యి; కపట = కపట; నిద్రాలోలుఁడగుచు - నిద్రా = విద్రతో; లోలుడు = మునిగినవాడు; అగుచున్ = అవుతూ; నిమీలితాక్షుఁడైన - నిమీలిత = మూసిన; ఆక్షుడు = కన్నులు కలవాడు; ఐన = అయినట్టి;

నారాయణుండంబుమధ్యమున - నారాయణుండు = నారాయణుడు {నారాయణుడు - నారములు (నీళ్ళు) నందు వసించువాడు, విష్ణువు}; అంబు = నీటి; మధ్యంబునన్ = మధ్యలో; భాసురసుధాఫేనపాండుశరీరరుచులు - భాసుర = ప్రకాశించుచున్న; సుధా = అమృతము; ఫేన = నురగ వలె; పాండు = తెల్లని; శరీర = దేహ; రుచులు = ఛాయ; సహస్రశిరోరత్నరుచులతోఁజెలిమిసేయఁగనొప్పు - సహస్ర = వేయి; శిరస్ = తలలపై నున్న; రత్న = రత్నముల; రుచుల = కాంతుల; తోన్ = తో; చెలిమి = స్నేహము; చేయగన్ = చేస్తున్నట్లు; ఒప్పు = ఒప్పిఉండే; శేషభోగతల్పమునఁబవ్వళించి - శేష = ఆదిశేషుని; భోగ = శరీరపు; తల్పమున = పాన్పున; పవ్వళించి = శయనించి;

3-272.1-తే.| యనల్పతత్త్వదీప్తిఁజెన్నొందఁగానద్వితీయుఁడగుచునభిరతుఁడయ్యుఁగోర్కులయందుఁబాసి - అనల్ప = అధికమైన; తత్త్వ = తత్త్వము యొక్క; దీప్తిన్ = ప్రకాశముతో; చెన్నొందగ = అందము అతిశయించగా; అద్వితీయుండు = అసమానుడు {అద్వితీయుడు - ఇంకొకరు (పోల్చతగ్గవారు) లేనివాడు, అసమానుడు}; అగుచున్ = అవుతూ; అభిరతుడు = మిక్కిలి కుతూహలము (విష్ణుభక్తియందు) కలవాడు; అయ్యు = అయినప్పటికిని; కోర్కులన్ = కోరికల; అందు = ఎడల; పాసి = తొలగి; ప్రవిమలాకృతినానందభరితుఁడగుచు - ప్రవిమల = మిక్కిలి నిర్మలమైన; ఆకృతిన్ = ఆకారముతో; ఆనంద = ఆనందము; భరితుడు = నిండినవాడు; అగుచున్ = అవుతూ;

3-273-తే.| యోగమాయావిదూరుఁడై - యోగమాయా = యోగమాయ; విదూరుడు = దగ్గర దూరములు లేనివాడు {విదూరుడు - వ్యతిరిక్తమైన దూరము కలవాడు , దూరము దగ్గరలు లేనివాడు }; ఐ = అయ్యి; యుగసహస్ర - యుగ = యుగముల; సహస్ర = వేయింటి; కాలపర్యంతమఖిలలోకములు - కాల = సమయము; పర్యంతము = అవధి వరకు; అఖిల = సమస్తమైన; లోకములున్ = భువనములను; మ్రింగి = మింగేసి; పేర్చి = అతిశయించి; మఱి = ఇంకను; కాలశక్త్యుపబృంహితమున - కాల = కాలము యొక్క; శక్తి = శక్తి; ఉపబృంహితమున = సంవృద్ధివలన; సమత - సమతన్ = చక్కగా; సృష్టిక్రియాకలాపములఁదగిలి - సృష్టి = సృష్టించుట అను ; క్రియా = పనులు; కలాపంబులు = చేయుటలు యందు; తగిలి = నిమగ్నుడై, ఆసక్తుడై;

3-274-క.| తనజఠరములోపలఁదాఁచిన - తన = తనయొక్క; జఠరము = ఉదరము, పొట్ట; లోపలన్ = లోపల; దాచిన = దాచినట్టి; లోకనికాయముల - లోక = భువనముల; నికాయములన్ = సమూహములను; సృజించుటకును - సృజించుటకు = సృష్టించుటకు; సాధనమగు - సాధనము = సాధనము; అగు = అయిన; సూక్ష్మార్థము - సూక్ష్మ = సూక్ష్మమైన; అర్థమున్ = మార్గమును; మనసునఁగని - మనసునన్ = మనసులో; కని = చూసి; కాలానుగత - కాలా = కాలమునకు; అనుగత = అనుసరించి; రజోగుణమంతన్ - రజస్ = రజస్సు; గుణము = గుణము; అంతన్ = అంతట;

3-275-సీ.| పుట్టించెఁదద్గుణంబునఁబరమేశ్వరునాభిదేశమునందు - పుట్టించెన్ = పుట్టించెను; తత్ = ఆ; గుణంబునన్ = గుణమునందు; పరమేశ్వరుని = విష్ణుని; నాభి = బొడ్డు; దేశమున్ = ప్రదేశము; అందున్ = అందు; నళిననాళముదయించె - నళిన = పద్మముయొక్క; నాళము = కాడ; ఉదయించెన్ = పుట్టినది; మఱి = మరి; యప్పయోరుహముకుళంబుగర్మబోధితమైన - ఆ = ఆ; పయోరుహ = తామర {పయోరుహము - పయస్ (నీట) పుట్టినది,

పద్మము}; ముకుళంబు = మొగ్గ; కర్మ = కర్మముచే; బోధితము = చెప్పబడినది; ఐన = అయిన; కాలమందుఁదన - కాలము = సమయము; అందున్ = అందు; తన = తనయొక్క; తేజమునఁబ్రవృద్ధంబైన - తేజమునన్ = తేజస్సుచే; ప్రవృద్ధంబు = బాగుగా పెరిగినది; ఐన = అయిన; జలముచే - జలము = నీరు; చేన్ = చేత; జలజాప్తుగతిఁబ్రకాశంబునొందఁజేసి - జలజాప్తున్ = సూర్యుని {జలజాప్తుడు - జలజ (పద్మము) నకు ఆప్తుడు, సూర్యుడు}; గతిన్ = వలె; ప్రకాశమున్ = ప్రకాశమును; ఒందన్ = పొందునట్లు; చేసి = చేసి; లోకాశ్రయస్థితి - లోక = లోకములకు; ఆశ్రయ = నివాసమగుటకు; స్థితి = స్థితికలిగినదియు; సర్వగుణవిభాసితగతినొప్పు - సర్వ = సమస్తమైన; గుణ = గుణములతోను; విభాసిత = వెలుగొందు; గతిన్ = విధముగ; ఒప్పు = ఒప్పుచున్న; రాజీవమందు - రాజీవము = పద్మము; అందున్ = అందు;

3-275.1-తే.| నిజకళాకలితాంశంబునిలిపి - నిజ = తనయొక్క; కళా = కళతో; కలిత = కూడిన; అంశంబు = బాగము; నిలిపి = ఉంచి; దానివలననామ్నాయమయుఁడును - దాని = దాని; వలన = వలన; ఆమ్నాయ = వేదముల; మయుండును = నిండినవాడును; వరగుణుండునాత్మయోనియునైన - వర = శ్రేష్ఠమైన; గుణుండు = గుణములుకలవాడును; ఆత్మ = స్వయం, తనకుతానే; యోనియున్ = భూతుడు, పుట్టినవాడు; ఐన = అయిన; తోయజసంభవుండు = బ్రహ్మదేవుడు {తోయజసంభవుడు - తోయజము (నీటపుట్టినది, పద్మము)న పుట్టినవాడు , బ్రహ్మదేవుడు}; సరవిఁజతురాననుండునా - సరవిన్ = క్రమముగ; చతురాననుండు = చతురాననుడు {చతురాననుడు - 1 నాలుగుముఖములు కలవాడు 2 చతరమైన (చమత్కారమైన) నోరు (వాక్కు) కలవాడు , చతుర్ముఖబ్రహ్మ}; నా = అనగా; జననమయ్యె - జననము = పుట్టుట; అయ్యెన్ = జరిగెను;

3-276-తే.| అతఁడుదత్పద్మకర్ణికయందు - అతడు = అతడు; తత్ = ఆ; పద్మ = పద్మముయొక్క; కర్ణిక = బొడ్డు; అందున్ = అందు; నిలిచి = ఉండి; వికచలోచనుడై - వికచ = విచ్చుకొన్న; లోచనుండు = కన్నులు కలవాడు; ఐన = అయ్యి; లోకవితతి - లోక = భువన; వితతిన్ = సమూహములను; దిశలునంబరంబును - దిశలున్ = దిక్కులును; అంబరమున్ = ఆకాశమును; నిజచతురాననములఁగలయఁబరికించి - నిజ = స్వంత; చతుర = నాలుగు; ఆననములన్ = ముఖములతోను; కలయన్ = వెతకి; పరికించి = పరిశీలనగా; చూచుచుఁగమలసంభవుఁడు - చూచుచున్ = చూసి; కమలసంభవుండు = బ్రహ్మదేవుడు {కమలసంభవుడు - పద్మమున పుట్టువాడు, బ్రహ్మదేవుడు};

3-277-చ.| అలఘు = గొప్ప; యుగాంతకాలపవనాహతసంచలదూర్మిజాల - యుగ = యుగము; అంత = అంతమగు; కాల = సమయమందలి; పవన = వాయువులచే; ఆహత = కొట్టబడుట వలన; సంచలిత = మిక్కిలికదిలిపోతున్న; ఊర్మి = అలల; జాల = సమూహములను; సంకలిత = బాగాకలిగియున్న; జలప్రభూతమగు - జల = నీటియందు; ప్రభూతము = పుట్టినది; అగు = అయిన; కంజముఁదద్వనజాతకర్ణికాతలముననున్న - కంజమున్ = పద్మమును {కంజము - కం నందు(నీట) పుట్టినది}; తత్ = ఆ; వనజాత = పద్మముయొక్క {వనజాతము - వనమున (నీట) పుట్టినది, పద్మము}; కర్ణిక = బొడ్డు; తలమునన్ = ప్రదేశమున; ఉన్న = అన్నట్టి; తన్ను - తన్నున్ = తనను; విశదక్రియఁగల్గిన - విశద = స్పష్టమైన;

క్రియన్ = విధముగ; కలిగిన = ఉన్న; **లోకతత్త్వమున్** - లోక = భువన; తత్త్వమున్ = తత్త్వమును; **నలిఁదెలియంగనోపక** - నలిన్ = స్వల్పముగనైన; తెలియంగ = తెలిసికొన; ఓపక = లేక; **మనంబునఁజాల** - మనంబునన్ = మనసులో; చాలన్ = చాలా; **విచారమొందుచున్** - విచారమున్ = విచారమును; ఒందుచున్ = పొందుతూ;

3-278-వ.| **ఇట్లని** - ఇట్లు = ఈవిధముగ; అని = అని; **వితర్కించె** - వితర్కించెన్ = మిక్కిలితర్కించుకొనెను;

3-279-ఉ.| ఈ = ఈ; **జలమందునీ** - జలము = నీటి; అందున్ = లో; ఈ = ఈ; **కమలమేగతినుద్భవమయ్యెనొంటి** - కమలము = పద్మము; ఏ = ఏ; గతిన్ = విధముగ; ఉద్భవము = పుట్టుట; అయ్యెన్ = జరిగెను; ఒంటిన్ = ఒంటరిగ; **యేనీ** - ఏన్ = నేను; ఈ = ఈ; **జలజాతపీఠముననేగతినుంటి** - జలజాత = పద్మము యొక్క; పీఠమున = కర్ణికనందు, బొడ్డున; ఏ = ఏ; గతిన్ = విధముగ; ఉంటి = ఉన్నాను; **మదాఖ్యమెద్ది** - మత్ = నాయొక్క; ఆఖ్యము = పేరు; ఎద్ది = ఏమిటి; **నాకీ** - నాకు = నాకు; ఈ = ఈ; **జననంబునొందుటకునెయ్యది** - జననంబున్ = పుట్టుకను; ఒందుట = పొందుట; కున్ = కు; ఎయ్యది = ఏది; హేతువు = కారణము; **బుద్ధిఁజూడనే** - బుద్ధిన్ = ఆలోచించి; చూడన్ = చూడగా; ఏ = ఏ; **యోజనెఱుంగలేనని** - యోజన్ = విధమునను; ఎఱుంగలేను = తెలియలేను; అని = అని; పయోరుహగర్భుఁడు = బ్రహ్మదేవుడు {పయోరుహగర్భుఁడు - పయోరుహము (నీటపుట్టునది, పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; **విస్మితాత్ముఁడై** - విస్మిత = ఆశ్చర్యముతో; ఆత్ముడు = కూడినవాడు; ఐ = అయ్యి;

3-280-క.| ఆ = ఆ; **వనజనాళమూలంబావనములలోననర్థిఁనరయుటకొఱకై** - వనజ = పద్మము యొక్క {వనజ - వనమున (నీట) పుట్టినది}; నాళ = గొట్టము, కాడ; మూలంబున్ = మొదలును, మూలమును; ఆ = ఆ; వనములు = నీళ్ళ; లోనన్ = లో; అర్థిన్ = కోరి; అరయుట = చూచుట; కొఱకై = కోసము; **యావనజాతప్రభవుండా** - ఆ = ఆ; వనజాతప్రభవుండు = బ్రహ్మదేవుడు {వనజాతప్రభవుడు - పద్మమున ప్రభవించినవాడు, బ్రహ్మదేవుడు}; ఆ = ఆ; **వనరుహనాళవివరమందభిముఖుఁడై** - వనరుహ = పద్మముయొక్క; నాళ = కాడ; వివరము = కన్నము; అందున్ = లోపల; అభిముఖుండు = వైపునకు తిరిగినవాడు; ఐ = అయ్యి;

3-281-మ.| **అతిగంభీరవిశాలవారినిధితోయాంతర్నిమగ్నాంగుఁడై** - అతి = మిక్కిలి; గంభీర = గంభీరమైన; విశాల = విశాలమైన; వారినిధి = సముద్రము {వారినిధి - నీటికి నివాసము, సముద్రము}; తోయన్ = నీటిలో; అంతర = లోపల; నిమగ్న = మునిగిన; అంగుడు = దేహముకలవాడు; ఐ = అయ్యి; **చతురాస్యుండొగి** - చతురాస్యుండు = బ్రహ్మదేవుడు {చతురాస్యుడు - నాలుగు ముఖములు కలవాడు, బ్రహ్మదేవుడు}; ఒగిన్ = క్రమముగా; **దివ్యవత్సరసహస్రంబబ్జమూలంబు** - దివ్య = దివ్యమైన; వత్సర = సంవత్సరములు {దివ్యవత్సరములు - 1 మానవ సంవత్సరము, దేవతలకు ఒక దినము , దివ్యదినము. ఉత్తరాయణము పగలు దక్షిణాయణము రాత్రి - అట్టి దినములు 30 ఐన 1 దివ్యమాసము అవి 12 అయిన 1 దివ్యసంవత్సరము 1000 దివ్య సంవత్సరములు బ్రహ్మకు 1 రాత్రి లేదా పగలు - ఇవి రెండుకలిపిన బ్రహ్మకు 1 దినము ఆ రాత్రి భాగము ప్రళయము పగలు భాగము కల్పము అగును. బ్రహ్మ ఆయువు 100 బ్రహ్మవత్సరములు ఇదే బ్రహ్మకల్ప మందురు }; సహస్రంబున్ = వేయి; అబ్జ = పద్మము యొక్క; మూలంబున్ = మొదలును, మూలమును;

సన్మతినీక్షించియుఁగానలేక - సన్మతిన్ = మంచి మనసు పెట్టి; నీక్షించియున్ = వెదకి చూసినను; కానన్ = చూడ; లేక = లేక; భగవన్మాయామహత్త్వంబు - భగవత్ = భగవంతుని; మాయా = మాయయొక్క; మహత్త్వంబున్ = ప్రభావము; విస్మృతిగావింప - విస్మృతిన్ = మరపును; కావింపన్ = కలిగించగా; విభీతుఁడై - విభీతుండు = మిక్కిలి భయపడినవాడు; ఐ = అయ్యి; మరలఁజేరెందత్సరోజాతమున్ - మరల = తిరిగి; చేరెన్ = చేరెను; తత్ = ఆ; సరోజాతమున్ = పద్మమును {సరోజాతము - సరస్సున జాతము (పుట్టినది), పద్మము};

3-282-తే.| అట్లుగ్రమ్మఱఁజేరి - అట్లు = ఆవిధముగ; క్రమ్మఱన్ = వెనుకకు; చేరి = చేరి; యయ్యబ్జ పీఠమందు నష్టాంగయోగక్రియానురక్తిఁ బవను - ఆ = ఆ; అబ్జ = పద్మము యొక్క {అబ్జము - అప్పు (నీరు) లో పుట్టినది, పద్మము}; పీఠము = బొడ్డు; అందున్ = లో; అష్టాంగ = అష్టాంగ; యోగ = యోగ {అష్టాంగయోగ మార్గములు - 1 యమము 2 నియమము 3 ఆసనము 4 ప్రాణాయామము 5 ప్రత్యాహారము 6 ధారణ 7 ధ్యానము 8 సమాధి}; క్రియా = క్రియా; అనురక్తిన్ = ఆచరించు కొరకు; పవను = ప్రాణ వాయువులను; బంధించి = బంధించి; మహితతపస్సమాధినుండి - మహిత = గొప్ప; తపస్ = తపస్సు యొక్క; సమాధిన్ = సమాధిలో; ఉండి = ఉండి; శతవర్షములుసనుచుండనంత - శత = నూరు; వర్షములు = సంవత్సరములు; చనుచున్ = జరుగుచు; ఉండన్ = ఉండగా; అంతన్ = అంతట;

3-283-ఆ.| అట్టి = అటువంటి; యోగజనితమైన - యోగ = యోగమువలన; జనితము = పుట్టినది; ఐన = అయిన; విజ్ఞానంబుగలిగియుండిదానఁగమలనయనుఁగానలేక - విజ్ఞానంబు = విజ్ఞానము; కలిగి = పొంది; ఉండి = ఉండియు; దానన్ = దానివలన; కమలనయనున్ = విష్ణుని; కానన్ = చూడ; లేక = లేక; హృదయకమలకర్ణికయందునున్నవానిఁదన్నుఁగన్నవాని - హృదయ = హృదయము అను ; కమల = కమలము యొక్క; కర్ణిక = గదుల; అందున్ = లోపల; ఉన్న = ఉన్నట్టి; వానిన్ = వానిని; తన్నున్ = తనను; కన్న = పుట్టించిన; వానిన్ = వానిని;

3-284-మ.| కనియెన్ = చూచెను; నిశ్చలభక్తియోగమహిమంగంజాతగర్భుండు - నిశ్చల = నిశ్చలమైన; భక్తిన్ = భక్తి; యోగ = యోగముయొక్క; మహిమన్ = ప్రభావము వలన; కంజాతగర్భుండు = బ్రహ్మదేవుడు {కంజాతగర్భుడు - కం (నీరు) అందున జాత (పుట్టినది, పద్మము) అందు గర్భుడు (పుట్టినవాడు) , బ్రహ్మదేవుడు}; శోభనచారిత్రు = విష్ణుని {శోభనచారిత్రుడు - శుభకరమైన నడవడిక కలవాడు, విష్ణువు}; జగత్పవిత్రు = విష్ణుని {జగత్పవిత్రుడు - సకల భువనములను పవిత్రము చేయువాడు, విష్ణువు}; విలసత్పద్మాకళత్రున్ = విష్ణుని {విలసత్పద్మాకళత్రుడు - ప్రకాశమానమైన పద్మ (లక్ష్మీదేవి) కళత్రుడు(భర్త), విష్ణువు}; సుధాశనముఖ్యస్తుతిపాత్రు - సుధాశనముఖ్యస్తుతిపాత్రున్ = విష్ణుని {సుధాశనముఖ్యస్తుతిపాత్రుడు - సుధా (అమృతము) ఆశన (తాగువారు) ముఖ్య (మొదలగువారి)చే స్తుతింపబడుటకు పాత్రుడు (అర్హుడు), విష్ణువు}; దానవచమూజైత్రున్ = విష్ణుని {దానవచమూజైత్రుడు - రాక్షసుల చమూ (సైన్యములను) జైత్రుడు (జయించువాడు), విష్ణువు}; దళత్పద్మనేత్రు = విష్ణుని {దళత్పద్మనేత్రుడు - దళత్ (వికసించిన) పద్మముల వంటి నేత్రములు కలవాడు, విష్ణువు}; నవీనోజ్జ్వలనీలమేఘనిభగాత్రుంబక్షిరాట్పత్రునిన్ - నవీనోజ్జ్వలనీలమేఘనిభగాత్రున్ = విష్ణుని

{నవీనోజ్జ్వలనీలమేఘనిభగాత్రుడు -నవీన (సరికొత్తగా) ఉజ్జ్వల (ప్రకాశిస్తున్న) నీలమేఘముల నిభ (వంటి) గాత్రము (శరీరము) కలవాడు, విష్ణువు}; పక్షిరాట్పత్త్రునిన్ = విష్ణుని {పక్షిరాట్పత్త్రుడు - పక్షులకురాజు (గరుత్మంతుడు) యొక్క పత్ర (రెక్కలు) వాహనముగా కలవాడు, విష్ణువు};

3-285-వ.| మఱియును = ఇంకనూ;

3-286-చ.| **అలఘుఫణాతపత్రనిచయాగ్రసమంచితనూత్నరత్ననిర్మలరుచిచే** - అలఘు = గొప్పదైన; ఫణా = పడగలు అను; అతపత్ర = గొడుగుల; నిచయ = సమూహముల; అగ్ర = పైన; సమంచిత = చక్కగానొప్పతున్న; నూత్న = సరికొత్త; రత్న = రత్నముల యొక్క; నిర్మల = పరిశుభ్రమైన; రుచి = కాంతి; చేన్ = చేత; **యుగాంతతిమిరంబునడంచి** - యుగ = యుగముల; అంత = అంతమందలి; తిమిరంబున్ = చీకటిని; అడంచి = అణచి; **యకల్మషోల్లసజ్జలములఁజేసి** - అకల్మష = నిర్మలముగా; ఉల్లసత్ = ప్రకాశిస్తున్న; జలములన్ = నీరు; చేసి = ఏర్పరచి; **యందు** - అందున్ = దానిలో; **నవసారసనాళసితైకభోగముంగలిగిన** - నవ = లేత; సారస = పద్మముల; నాళ = కాడల; సిత = తెలుపు; ఏక = వంటి; భోగమున్ = శరీరము; కలిగిన = కల; **శేషతల్పమునుగైకొనియున్న** - శేష = శేషుడు అను; తల్పమునున్ = శయన తల్పమును; కైకొని = గ్రహించి; ఉన్న = ఉన్నట్టి; **మహాత్మునొక్కనిన్** - మహాత్మునిన్ = గొప్పవానిని; ఒక్కనిన్ = ఒకనిన్;

3-287-సీ.| వర = శ్రేష్ఠమైన; **పీతకౌశేయపరిధానకాంతి** - పీత = పచ్చని; కౌశేయ = పట్టు బట్టతో; పరిధాన = కట్టిన వస్త్రము యొక్క; కాంతి = కాంతి; **సంధ్యాంబుదరుచినిచయంబుగాఁగఁగమనీయ** - సంధ్యా = సంధాయ సమయమందలి; అంబుద = మేఘము యొక్క; రుచి = చాయల, రంగుల; నిచయంబున్ = సమూహములు; కాగ = అవ్వగా; కమనీయ = చూడచక్కని; **నవహేమకలితకిరీటంబు** - నవ = సరికొత్త; హేమ = బంగారముతో; కలిత = చేయబడిన; కిరీటంబున్ = కిరీటము; **రమణఁగాంచనశిఖరంబుగాఁగఁ** - రమణ = రమణీయమైన; కాంచన = బంగరపు / కాంచనగంగా; శిఖరంబున్ = శిఖరము; కాగ = అవ్వగా; **మానితమౌక్తికమాలికారుచిసానుపతిత** - మానిత = పొగడతగ్గ; మౌక్తిక = ముత్యాల; మాలికా = దండల; రుచి = కాంతి; సాను = కొండసానువులనుండి; పతిత = పడుతున్న; **నిర్ఝరపరంపరలుగాఁగఁజెలువొందు** - నిర్ఝర = సెలయేళ్ళ; పరంపరలు = పరుగులు; కాగ = అవ్వగా; చెలువొందు = చక్కగానొప్పతున్న; **నవతులసీదామకములు** - నవ = తాజా; తులసీ = తులసి; దామకములు = మాలలు; లాలిత = మృదువైన; **తటజౌషధీలతలుగాఁగఁ** - తటత్ = తీరమున; జ = పుట్టిన; ఓషధీ = ఓషధులు; లతలున్ = లతలు; కాగ = అవ్వగా;

3-287.1-తే.| **వరభుజంబులు** - వర = శ్రేష్ఠమైన; భుజంబులు = భుజములు; **నికటస్థ వంశములుగఁ బదము లంగణపాదప ప్రచయములుగ** - నికటస్థ = సమీపమందలి; వంశములుగన్ = వెదుళ్లుగా; పదములు = పాదములు; అంగణ = ముంగిలి; పాదప = చెట్ల; ప్రచయములుగవ్ = చక్కటి గుంపులుగా; **లలితగతినొప్పు** - లలిత = విలాస; గతిన్ = వంతముగా; ఒప్పు = ఒప్పుచున్న; **మరకతాచలవిడంబితాత్మదేహంబుగలుగు** - మరకత = పచ్చల / మలయ {మరకతాచలము - మలయపర్వతము}; అచల = పర్వతమును; విడంబిత = హేళన చేసేటటువంటి; ఆత్మ = తన; దేహంబున్ = శరీరమును; కలుగు = కలిగిన; మహాత్ము = గొప్పవానిని; **హరిని** - హరిన్ = విష్ణుని;

3-288-వ.| **మఱియునపర్చిచ్ఛిన్నంబును** - మఱియును = ఇంకనూ; అపరిచ్ఛిన్నంబునున్ = అంతుచిక్కనిదియును; **నిరుపమానంబును** - నిరుపమానంబునున్ = సాటిలేనిదియును; **నిఖిలలోకసంగ్రహంబును నతివిస్తార వర్తులాయామంబునునై** - నిఖిల = సమస్తమైన; లోక = భువనములను; సంగ్రహంబునున్ = ఇముడ్చుకొన్నదియును; అతి = మిక్కిలి; విస్తార = పెద్ద; వర్తులా = గుండ్రని; ఆయమంబున్ = ఆకారముకలదియును; ఐ = అయ్యి; **వివిధ విచిత్రదివ్యమణిభూషణంబుల నాత్మీయ నిర్మలద్యుతిచేతం బ్రకాశంబునొందం జేయు** - వివిధ = వివిధరకములైన; విచిత్ర = విచిత్రమైన; దివ్య = దివ్యమైన; మణి = మణులచే; భూషణంబులన్ = అలంకారములయొక్క; ఆత్మీయ = స్వంత; నిర్మల = స్వచ్ఛమైన; ద్యుతిన్ = కాంతి; చేతన్ = చేత; ప్రకాశంబున్ = ప్రకాశవంతము; ఒందన్ = పొందునట్లు; చేయు = చేసేటటువంటి; **దివ్యదేహంబుదనర** - దివ్య = దివ్యమైన; దేహంబున్ = శరీరము; తనరన్ = అతిశయిస్తుండగా; **వివిధంబులగు** - వివిధంబులు = రకరకములు; అగు = అయిన; **కామంబులభిలషించి** - కామంబులన్ = కోరికలను; అభిలషించి = కోరి; **విశుద్ధంబైన** - విశుద్ధంబు = పరిశుభ్రము; ఐన = అయిన; **వేదోక్తమార్గంబున** - వేద = వేదములందు; ఉక్త = చెప్పబడిన; మార్గంబునన్ = పద్ధతి ప్రకారము; భజియించు = సేవించు; **పురుషశ్రేష్ఠులకుఁగామధేనువనందగిన** - పురుష = మానవులలో; శ్రేష్ఠుల = ఉత్తముల; కున్ = కు; కామధేనువు = కామధేనువు {కామధేనువు - కోరిన కోరికలు ఇచ్చెడి దేవలోకపు ఆవు}; అనన్ = అనుటకు; తగిన = తగినట్టి; **పాదపద్మయుగంబును** - పాద = పాదములు అనెడి; పద్మ = పద్మముల; యుగంబును = జంటయును; **యలికఫలకలలితరుచినిచయంబులకునోటువడి** - అలిక = ఫాల, నుదుటి; ఫలక = భాగము యొక్క; లలిత = చక్కటి; రుచి = కాంతుల; నిచయంబుల = సమూహముల; కున్ = కు; ఓటువడి = ఓడిపోయి; **కృపాపాత్రుండై** - కృపాపాత్రుండు = దీనుడు {కృపాపాత్రుడు - దయకుపాత్రుడు, దీనుడు}; ఐ = అయ్యి; చంద్రుండు = చంద్రుడు; **బహురూపంబులఁబదసరోజంబులనాశ్రయించెననఁనొప్పు** - బహు = అనేక; రూపంబులన్ = స్వరూపములతో; పద = పాదములు అనెడి; సరోజంబులన్ = పద్మములను {సరోజము - సరస్సున జ(పుట్టినది), పద్మము}; ఆశ్రయించెన్ = ఆశ్రయించెను; అనన్ = అనగా; ఒప్పు = ఒప్పుచున్న; **పదనఖంబులును** - పద = పాదముల; నఖంబులును = గోర్లునూ; **కమలాభూకాంతలకునుపధానరూపంబులనందగి** - కమలా = లక్ష్మీదేవి; భూ = భూదేవి అను; కాంతలకున్ = భార్యలకు; ఉపధాన = తలగడ; రూపంబులన్ = రూపమునకు; తగి = తగినట్టి; **నీలకదళీకాస్తంభంబులడంబువిడంబించునూరుయుగళంబును** - నీల = నల్లని; కదళీకా = అరటి; స్తంభంబుల = స్తంభముల; డంబు = సొగసును; విడంబించు = హేళన చేసేటటువంటి; ఊరు = తొడల; యుగళంబునున్ = జంటయును; **కనకమణిమయ** - కనక = బంగారముతో; మణి = మణులచే; మయ = కూడినదైన; **మేఖలాకలాపాభిరామంబుఁగదంబకింజల్కశోభితపీతాంబరాలంకృతంబునై** - మేఖలా = నడుముపటకా; కలాప = కలయికతో; అభిరామంబున్ = సొగసైనదియును; కదంబ = కదంబ పూల; కిజల్క = కేసరములవలె; శోభిత = శోభకలిగిన; పీత = పచ్చని; అంబర = పట్టువస్త్రముతో; అలంకృంబును = అలంకరింపబడినదియును; ఐ = అయ్యి; విలసిల్లు = అతిశయించు; **కటిమండలంబును** - కటి = నడుము; మండలంబునున్ = ప్రదేశమునూ; **శృంగారవాహినీజలావర్తంబునాఁబొలుపొందు** - శృంగార = శృంగార; వాహినీ = ప్రవాహపు; జల = నీటి; ఆవర్తంబున్ = సుడిగుండము; నాన్ = అనిపిస్తూ; పొలుపు = విలాసమును; ఒందు = పొందే; **నాభీవివరంబును** - నాభీ = బొడ్డు;

వివరంబునున్ = రంధ్రమును; **జఠరస్థనిఖిలబ్రహ్మాండ** - జఠరస్థ = కడుపులో నున్న; నిఖిల = సమస్తమైన; బ్రహ్మాండ = బ్రహ్మాండములు; **ముహుర్ముహుఃరుద్భవకృశీభూతంబనందగు** - ముహుర్ = మరల; ముహుర్ = మరల; ఉద్భవ = పుట్టుటచేత; కృశీభూతంబు = సన్నబడినది; అనన్ = అనుటకు; తగు = తగినట్టి; మధ్య = నడుము; **భాగంబును** - భాగంబునున్ = భాగమును; **మహితముక్తాఫలమాలికావిరచితరంగవల్లీవిరాజితంబు** - మహిత = గొప్ప; ముక్తాఫల = ముత్యముల; మాలికా = దండలచే; విరచిత = చక్కగావేయబడిన; రంగవల్లీ = ముగ్గులుతో, రంగవల్లులుతో; విరాజితంబున్ = ప్రకాసితమును; **నవతులసీదామకిసలయతల్పంబుఁగుసుమమాలికాలంకృతంబు** - నవ = తాజా; తులసీ = తులసీ; దామ = దండలలోని; కిసలయ = దళముల; తల్పంబున్ = పాన్పును; కుసుమ = పుష్ప; మాలికా = మాలికలచే; అలంకృతంబున్ = అలంకరింపబడినదియును; **ఘనసారకస్తురికాచందనవిలిప్తంబున్** - ఘనసార = కర్పూరము; కస్తూరిక = కస్తూరి; చందన = మంచిగంధము; విలిప్తంబున్ = పూయబడినదియును; **కౌస్తుభరత్నదీప్తిప్రదీప్తంబు** - కౌస్తుభ = కౌస్తుభము అను; రత్న = మణియొక్క; దీప్తిన్ = కాంతులచేత; ప్రదీప్తంబున్ = ప్రకాశింపబడుచున్నదియును; **శ్రీవత్సలక్షణలక్షితంబునై** - శ్రీవత్స = శ్రీవత్స అను పేరుగల ; లక్షణ = పుట్టుమచ్చ; లక్షితంబున్ = కలిగినదియును; ఐ = అయ్యి; **యిందిరారమణికిఁ గేళీమందిరంబనంబొల్చు** - ఇందిర = లక్ష్మీ; రమణి = దేవి; కిన్ = కి; కేళీ = విహరించు; మందిరంబు = మందిరము; అనన్ = అన్నట్లు; పొల్చు = అతిశయించు; **వక్షస్థలంబును** - వక్షస్థలంబునున్ = వక్షస్థలమును; **సుఖకేళీసమారంభ పరిరంభ ణాంభోధిరాట్కన్యకా కరాంబుజకీలిత కనకమణికంకణనికషంబులబొలుపారు** - సుఖ = సుఖమైన మన్మథ; కేళీ = కేళి; సమారంభ = చక్కటి ప్రారంభమున; పరిరంభణ = కౌగలింతలలో; అంభోధి = సముద్రుని; రాట్కన్యకా = రాకుమారి; కర = చేతులు అను; అంబుజ = పద్మములకు; కీలిత = తగిలింపబడిన; కనక = బంగారపు; మణి = మణులు పొదిగిన; కంకణ = కంకణముల; నికషంబులన్ = రాపిడుల వలని; పొలుపారు = విలసిల్లు; **రేఖాత్రయవిరాజమానంబైన** - రేఖా = గీతల; త్రయ = మూటితోను; విరాజమానంబు = మిక్కిలి ప్రకాశిస్తున్నది; ఐన = అయిన; **కంధరంబును** - కంధరంబునున్ = మెడయును; **సుమహితానర్ఘదివ్యమణిప్రభావిభాసిత** - సు = చాలా; మహితా = గొప్ప; అనర్ఘ = వెలకట్టలేని; దివ్య = దివ్యమైన; మణి = మణుల; ప్రభా = కాంతులచేత; విభాసిత = బాగామెరిసిపోతున్న; **కేయూరకంకణముద్రికాలంకృతంబులయిన** - కేయూర = భుజకీర్తులు; కంకణ = కంకణములు, మురుగులు; ముద్రికా = ఉంగరములు చేత; అలంకృతంబులు = అలంకరింపబడినవి; అయిన = అయినట్టి; బాహువులును = చేతులును; **సకలలోకార్తినివారకదరహాసచంద్రికాధవళితంబులైన** - సకల = సమస్తమైన; లోక = లోకుల యొక్క; ఆర్తి = ఆర్తిని; నివారక = పోగొట్టుటవలని; దరహాస = చిరునవ్వులు అను; చంద్రికా = వెన్నెలలచే; ధవళితంబులు = తెలుపెక్కినవి; ఐన = అయినట్టి; **కర్ణకుండలమండనమణిమరీచులు** - కర్ణ = చెవి; కుండల = కుండలముల; మండన = అలంకరించు; మణి = రత్నముల యొక్క; మరీచులు = కాంతులు; **నర్తనంబులుసలుంపందనరి** - నర్తనంబులు = నాట్యములు; సలుపన్ = చేయుచుండగ; తనరి = అతిశయించి; **నిద్దంబులగుచెక్కుటద్దంబులును** - నిద్దంబులు = నున్నటివి; అగు = అయిన; చెక్కు = చెంపలు అను; అద్దంబులును = అద్దములును; **పరిపక్వబింబఫలప్రవాళపల్లవారుణాధరంబును** - పరిపక్వ = మిగులమగ్గిన; బింబ = దొండ; ఫల = పండు; ప్రవాళ = పగడము; పల్లవ = చిగురుటాకుల వలె; అరుణ = ఎఱ్ఱనైన;

అధరంబును = పెదవియును; **యఖిలభువనపరిపాలనంబునకు** - అఖిల = సమస్తమైన; భువన = లోకములను; పరిపాలనంబున్ = పరిపాలించుట; కున్ = కు; నేన = నేనే; **చాలుదునని** - చాలుదును = సరిపోవుదును; అని = అని; **నినదించునయననయుగళంబునకు** - నినదించు = ప్రకటించు; నయన = కన్నుల; యుగళంబున = జంట; కున్ = కు; **సీమాస్తంభంబుఁజంపకప్రసూనరుచివిభాసంబునగు** - సీమా = సరిహద్దు; స్తంభంబున్ = స్తంభమును; చంపక = సంపంగి; ప్రసూన = పువ్వు; రుచిన్ = వలె; విభాసితంబు = విలాసవంతమును; అగు = యున; **నాసాదండంబును** - నాసా = ముక్కు అను; దండంబును = దండమును; **కమలకుముదంబులకుంబెంపు** - కమల = నీటి; కుముదంబు = తామరల; కున్ = కు; పెంపు = అతిశయమును; **సంపాదించుచుఁగరుణామృతతరంగితాపాంగంబులైకర్ణాంతవిశ్రాంతంబులైచెలువొందు** - సంపాదించుచు = ఒసగుతూ; కరుణా = దయ అను; అమృత = అమృతపు; తరంగిత = అలలు కలిగిన; అపాంగంబులు = కటాక్షములు; ఐ = అయ్యి; కర్ణ = చెవుల; అంత = అంతవరకు; విశ్రాంతంబులు = వెడల్పైనవి; ఐ = అయ్యి; చెలువొందు = విలసిల్లు; నేత్రంబులును = కన్నులును; **సలలితశ్రీకారంబునకునక్షరత్వంబు సార్థకంబయ్యెననందగు** - సలలిత = సుకుమారముతో కూడుకొన్నవియును; శ్రీకారంబున = శుభకరమున, శ్రీకారమున {శ్రీకారము - శ్రీ అను అక్షరము యొక్క రూపము, శుభకరము}; కున్ = కు; అక్షరత్వంబున్ = నాశనములేకుండుటను, అక్షరరూపమును; సార్థకంబున్ = సార్థక్యము, ఇచ్చుచున్నవి; అయ్యెన్ = అయినది; అనన్ = అనుటకు; తగు = తగినట్టి; **కర్ణంబులునునపరపక్షాష్టమీశశాంకశంకాస్పదఫాలఫలకంబును** - కర్ణంబులును = చెవులును; అపర = కృష్ణ; పక్ష = పక్షపు; అష్టమీ = అష్టమినాటి; శశాంక = చంద్రుడు అను; శంక = సందేహమునకు; ఆస్పద = అస్కారమిచ్చు; ఫాల = నుదిటి; ఫలకంబునున్ = భాగమును; **నీలగిరీంద్రశృంగ సంగత బాలమార్తాండమండల విడంబిత పద్మరాగమణిఖచిత కాంచనకిరీటంబునం బొలుపారి** - నీలగిరి = నీలగిపర్వతములలో; ఇంద్ర = శ్రేష్టమైన; శృంగ = శిఖరములను; సంగత = చేరిన; బాల = ఉదయ; మార్తాండ = భాస్కరుని; మండల = బింబమును; విడంబిత = హేళన చేసేటటువంటి; పద్మరాగ = పద్మరాగ; మణి = మణులు; ఖచిత = పొదిగబడిన; కాంచన = బంగారు; కిరీటంబునన్ = కిరీటముతో; పొలుపారి = అతిశయించి; **సూర్యేందుపవనానలప్రకాశంబులకునవకాశంబుసూపక** - సూర్య = సూర్యుని; ఇందు = చంద్రుని; పవన = వాయుదేవుని; అనల = అగ్నిదేవుల; ప్రకాశంబుల = కాంతుల; కున్ = కు; అవకాశంబున్ = అవకాశమును; చూపక = ఇవ్వక; **త్రిలోకవ్యాపకసమర్థంబులగు** - త్రి = మూడు; లోక = లోకములందు; వ్యాపక = వ్యాపించుటకు; సమర్థంబులు = దిట్టములు; అగు = అయిన; **తేజోవిశేషంబులఁజెలువొంది** - తేజస్ = తేజస్సు యొక్క; విశేషంబులన్ = విశిష్టతలచే; చెలువొంది = విలసిల్లి; సంగర = సంగ్రామ, యుద్ధ; **రంగంబుల** - రంగంబులన్ = భూములలో; **దానవానీకంబుల** - దానవ = రాక్షస; అనీకంబులన్ = సేనలను; **హరింపంజాలు** - హరింపన్ = సంహరింపను; చాలు = సమర్థంబులగు; **సుదర్శనాదిదివ్యసాధనంబులచే** - సుదర్శన = సుదర్శనచక్రము; ఆది = మొదలగు; దివ్య = దివ్యమైన; సాధనంబుల = ఆయుధముల; చేన్ = వలన; **దురాసదంబగు** - దురాసదంబున్ = దరిచేరరానిది; అగు = అయిన; **దివ్యరూపంబునుగలిగి** - దివ్య = దివ్యమైన; రూపంబునున్ = స్వరూపమును; కలిగి = కలిగి ఉండి; మఱియును = ఇంకనూ;

3-289-ఉ.| **హారకలాప పుష్పనిచయంబులఁ జంచదనర్ఘ కేయూర కరాంగళీయక మహోజ్జ్వల బాహుసహస్రశాఖ లొప్పారఁగఁ జూడ నొప్పి** - హార = హారములు; కలాప = భూషణములు; పుష్ప = పువ్వుల యొక్క; నిచయంబులన్ = సమూహములచే; చంచత్ = ప్రకాశిస్తున్న; అనర్ఘ = వెలకట్టలేనివిలువైన; కేయూర = దండకడియములు; కర = చేతి; అంగుళీక = వేళ్ళ ఉంగరములుతోను; మహా = గొప్పగా; ఉజ్జ్వల = ప్రకాశిస్తున్న; బాహు = చేతులు అను; సహస్ర = వేలకొలది; శాఖలు = కొమ్మలు; ఒప్పారగన్ = ఒప్పి యుండగా; చూడన్ = చూచుటకు; ఒప్పి = చక్కగానుండి; **భువనాత్మకలీలనదృష్టమూలవిస్ఫురితభోగివేష్టితవిభాసిత** - భువన = జగములే; ఆత్మక = తానైన; లీలన్ = లీలతో, విధముగ; అదృష్ట = కనబడని; మూల = మొదలు కలదియును; విస్ఫురిత = విప్పారిన; భోగి = సర్పములు; పరివేష్టిత = చుట్టబడుటచే; విభాసిత = ప్రకాశిస్తున్న; **చందనభూరుహాకృతిన్** - చందన = మంచిగంధపు; భూరుహము = చెట్టు {భూరుహము - భూమి నుండి పుట్టునది, వృక్షము}; ఆకృతిన్ = స్వరూపముతో;

3-290-మ.| **విలసత్కుండలిరాజసఖ్యమునసుర్వీభృత్సమాఖ్యన్** - విలసత్ = చక్కగా ఒప్పుచున్న ; కుండలి = సర్ప; రాజ = రాజుతో; సఖ్యమునన్ = సహవాసమువలన; ఉర్వీభృత్ = భూధరుడు అను {ఉర్వీభృత్ - భూమిని ధరించువాడు, విష్ణువు}; సమ = చక్కటి; ఆఖ్యాతన్ = పేరుతో; **సముజ్జ్వలితోదార శిరోవిభూషణ సహస్ర స్వర్ణకూటంబులన్** - సమ = చక్కగా; ఉజ్జ్వలిత = ప్రకాశిస్తున్న; ఉదార = అనేకమైన; శిరస్ = తలలపై; విభూషణ = అలంకరింపబడిన; సహస్ర = వేలకొలది; స్వర్ణ = బంగారు; కూటంబులన్ = కిరీటములతో; **సలిలావాసతఁజారుకౌస్తుభవిరాజద్రత్నగర్భంబునన్** - సలిల = నీటియందు; ఆవాస = నివసించుటచేతను; కౌస్తుభ = కౌస్తుభము అను; విరాజత్ = విలసిల్లే; రత్న = రత్నమును; గర్భంబునన్ = ధరించుటచేతను; **నలినాక్షుండుగనుంగొనంగఁదగె** - నలినాక్షుండు = విష్ణువు {నలినాక్షుడు - పద్మములవంటి కన్నులు ఉన్న వాడు, విష్ణువు}; కలగొనంగన్ = చూచుటకు; తగెన్ = తగి ఉన్నాడు; **మైనకావనీభృద్గతిన్** - మైనాక = మైనాకడు అను {మైనాకుడు - హిమవంతుని కుమారుడును, సముద్ర మధ్యమున ఉండు పర్వతరాజము }; అవనీభృత్ = పర్వతము; గతిన్ = వలె;

3-291-క.| **వితతార్థజ్ఞానజపస్తుతిమకరందప్రహృష్టశృతిజాత** - వితత = వివరమైన; అర్థ = అర్థములు; జ్ఞాన = తెలిసిన; జప = జపములు; స్తుతి = స్తోత్రములు అను; మకరంద = తేనె వలన; ప్రహృష్ట = చక్కగా సంతృప్తమైన; శృతి = వేద; జాత = సముదాయములు అను; **మధువ్రతగణపరివృతశోభాగత** - మధువ్రత = తేనెటీగల {మధువ్రత - తేనె మాత్రమే తీసుకొను వ్రతము కలవి, తేనెటీగలు}; గణ = సమూహములచే; పరివృత = ముప్పిరిగొనియున్; శోభా = శోభను; గత = పొందిన; **కీర్తిప్రసవమాలికలుగలవానిన్** - కీర్తి = కీర్తులు అను; ప్రసవ = పుష్ప; మాలికలు = మాలలు; కలవానిని = కలవానిని;

3-292-వ.| **కనుఁగొని** - కనుగొని = దర్శించి; చతురాననుండు = బ్రహ్మదేవుడు {చతురాననుడు - నాలుగు ఆననములు (ముఖములు) కలవాడు, బ్రహ్మదేవుడు};

3-293-సీ.| అనఘు = పుణ్యుడా; సర్వేశ్వరునాద్యంతశూన్యుని - సర్వేశ్వరున్ = విష్ణుని {సర్వేశ్వరుడు - అన్నిటికిని పై అధికారి, విష్ణువు}; ఆద్యంతశూన్యుని = విష్ణుని {ఆద్యంతశూన్యుడు - మొదలుతుది అన్నవి లేనివాడు, విష్ణువు}; ధన్యుని = విష్ణుని {ధన్యుడు - ధన్యమైన (సార్థకమైన) తత్త్వము కలవాడు , విష్ణువు}; జగదేకమాన్యచరితుఁ దన్నాభిసరసిజోద్భవ సరోజంబునునప్పులననిలునినంబరమును - జగదేకమాన్యచరితున్ = విష్ణుని {జగదేకమాన్యచరితుడు - భువనము లంతకును గౌరవింప దగినవాడు, విష్ణువు}; తత్ = అతని; నాభి = బొడ్డు అను; సరసిజ = పద్మమున; ఉద్భవ = పుట్టిన; సరోజంబునున్ = పద్మమును; అప్పులన్ = నీటిని; అనిలునిన్ = అగ్నిని; అంబరమున్ = ఆకాశమును; మానితభువననిర్మాణదృష్టినిఁబొడగనెఁగాని - మానిత = మన్నింపదగిన; భువన = లోకములను; నిర్మాణ = నిర్మించునట్టి; దృష్టిన్ = చూపును; పొడగనెన్ = చూచెను; కాని = కాని; యితరముఁగానలేక - ఇతరము = మరింకేమియును; కానగానలేక = చూడలేక; యాత్మీయకర్మబీజాంకురంబును - ఆత్మీయ = తనయొక్క; కర్మ = పనికి, బాధ్యతకు; బీజ = విత్తనపు; అంకురంబును = మొలకయును; రజోగుణ = రజోగుణముతో; యుక్తుఁడగుచునకుంఠిత ప్రజాభిసర్గాభిముఖత నవ్యక్తమార్గుఁడైన - యుక్తుండు = కూడినవాడు; అగుచున్ = అవుతూ; అకుంఠిత = కుంటుపడని; ప్రజా = ప్రజలను; అభిసర్గ = చక్కగా సృష్టంచవలెనను; అభిముఖతన్ = ప్రయత్నములో, కోరికతో; అవ్యక్త = అంతుపట్టని; మార్గుండు = పద్ధతి కలవాడు; ఐన = అయిన;

3-293.1-తే.| హరియందుఁదనహృదయంబుఁజేర్చి - హరి = విష్ణుని; అందున్ = అందు; తన = తనయొక్క; హృదయంబున్ = హృదయమును; చేర్చి = చేర్చి; యమ్మహాత్మునిఁబరముననంతునభవునజునమేయునినిట్లని - ఆ = ఆ; మహాత్మునిన్ = విష్ణుని {మహాత్ముడు - గొప్పవాడు, విష్ణువు}; పరమున్ = విష్ణుని {పరము - సర్వమునకు పరమైనవాడు (బయట ఉండువాడు), విష్ణువు}; అనంతున్ = విష్ణుని {అనంతుడు - అంతము లేనివాడు, విష్ణువు}; అభవున్ = విష్ణుని {అభవుడు - పుట్టుక లేనివాడు, విష్ణువు}; అజున్ = విష్ణుని {అజుడు - జన్మము లేనివాడు, విష్ణువు}; అమేయునిన్ = విష్ణుని {అమేయుడు - మేర లేనివాడు, కొలతలకు అందని వాడు, విష్ణువు}; ఇట్లు = ఈవిధముగ; అని = పలుకుతూ; యభినుతించె - అభినుతించెన్ = స్తోత్రములు చేసెను;

3-294-సీ.| నలినాక్ష = విష్ణుమూర్తీ {నలినాక్షుడు - పద్మములవంటి కన్నులు ఉన్న వాడు , విష్ణువు}; మాయాగుణవ్యతికరమునఁజేసి - మాయా = మాయ యొక్క ; గుణ = గుణముల; వ్యతికరమునన్ = పరస్పర మేళనము; చేసి = వలని; కార్యంబైన - కార్యంబు = ఫలితము; ఐన = అయిన; సృష్టిరూపమునఁబ్రకాశించు - సృష్టి = సృష్టి మొత్తము యొక్క; రూపముననన్ = స్వరూపములో; ప్రకాశించు = ప్రకాశించే; నీ = నీయొక్క; ఘనరూపవిభవంబు - ఘన = గొప్ప; రూప = రూపముయొక్క; విభవంబున్ = వైభవమును; రూపింప - రూపింపన్ = ఊహించుటకు; దేహధారులకు - దేహధారుల = శరీరధారుల; కున్ = కు; దుర్విభావ్యంబుఁదలపోయ - దుర్విభావ్యంబున్ = చక్కగాభావించుటకు కష్టమైనది; తలపోయ = ఆలోచించి చూస్తే; భగవంతుఁడవునైన - భగవంతుడవున్ = పూజ్యుడవు; ఐన = అయిన; పద్మాక్ష = విష్ణుమూర్తీ {పద్మాక్షుడు - పద్మములవంటి కన్నులు కలవాడు. విష్ణువు }; నీ = నీయొక్క; స్వరూపంబుకంటెనన్యమొక్కటి - స్వరూపంబున్ = స్వరూపము; కంటెన్ = కంటె; అన్యము = వేరైనది; ఒక్కటి =

ఒక్కటైనా; సత్యమై = నిజముగ; బోధకంబైనయది - బోధకము = తెలియునది; ఐనయది = అయినట్టిది; లేదుగాన - లేదు = లేదు; కాన = కావున; యతులదివ్యమైనరూపంబు - అతుల = సాటిలేనిదియును; దివ్య = దివ్యమైనదియును; ఐన = అయినట్టి; రూపంబున్ = రూపమున;

3-294.1-తే.| నాకుఁబ్రత్యక్షమయ్యెనదియుఁగాక - నాకు = నాకు; ప్రత్యక్షము = ప్రత్యక్షము {ప్రత్యక్షము - ప్రతి (ఎదురుగ) అక్షము (కంటికి) ఐ ఉన్నది }; అయ్యెన్ = అయ్యెను; అదియునున్ = అంతే; కాక = కాకుండఁగ; వివేకోదయమునఁజేసి - వివేక = వివేకమును; ఉదయమునన్ = కలిగించుట; చేసి = వలన; వరద = విష్ణుమూర్తీ {వరద - వరములను ద (ప్రసాదించు) వాడు, విష్ణువు}; నీ = నీయొక్క; రూపమజ్ఞానగురుతమోనివారకంబయ్యె - రూపము = స్వరూపము; అజ్ఞాన = అజ్ఞానము అను; గురు = దట్టమైన; తమస్ = చీకటిని; నివారకంబున్ = పోగొట్టునది; అయ్యెన్ = అయ్యెను; నాకు - నాకున్ = నాకు; శశ్వత్ప్రదీప = విష్ణుమూర్తి {శశ్వత్ప్రదీప - శశ్వత్(శాశ్వతమైన) ప్రదీపుడు (వెలుగును ప్రసాదించువాడు) , విష్ణుమూర్తి};

3-295-క.| ఘనసత్పురుషానుగ్రహమునకై - ఘన = గొప్ప; సత్ = మంచి; పురుష = పురుషులను; అనుగ్రహమునన్ = అనుగ్రహించుట; కై = కొరకు; యమితావతారమూలంబగుచుందనరెడి - అమిత = అసంఖ్యాకములైన; అవతార = అవతారములకు; మూలంబున్ = మూలకారణము; అగుచున్ = అవుతూ; తనరెడి = విలసిల్లె; నీ = నీయొక్క; రూపము = రూపము; శోభనమగు - శోభనము = శుభములు కలుగజేయునది; అగు = అయిన; భవదీయనాభిపద్మమువలనన్ - భవదీయ = నీయొక్క; నాభి = బొడ్డు అను; పద్మము = పద్మము; వలనన్ = వలన;

3-296-క.| జననంబందిన - జననంబున్ = పుట్టుటను; ఒందిన = పొందిన; నాచేననయము - నా = నా; చేన్ = చేత; అనయమున్ = నిరంతరము; మొదలనె = ముందుగనే; గృహీతమయ్యె - గృహీతము = గ్రహింపబడినది; అయ్యెన్ = అయ్యెను; జగత్పావన - జగత్ = లోకములను; పావన = పవిత్రముచేయువాడ; నీదు = నీయొక్క; సుస్వరూపము - సు = మంచి; స్వరూపము = స్వరూపము; ఘనరుచిరంబై - ఘన = గొప్ప; రుచిరంబున్ = కాంతివతమైనది; ఐ = అయ్యి; స్వయంప్రకాశకమగుటన్ - స్వయం = తనంతతాను; ప్రకాశకము = ప్రకాశించునది; అగుటన్ = అవుటచేత;

3-297-వ.| మఱియు = ఇంకనూ; జ్ఞానానందపరిపూర్ణమాత్రంబుననావృతప్రకాశంబును - జ్ఞాన = జ్ఞానము; ఆనంద = ఆనందములతో; పరిపూర్ణ = పూర్తిగానిండుట; మాత్రంబునున్ = మాత్రమే ఐనదియును; అనావృత = ఆవృతములు లేని {ఆవృతములు - కప్పివేయునవి}; ప్రకాశంబునున్ = వెలుగుయును; భేదరహితంబునుబ్రపంచజనకంబునుబ్రపంచవిలక్షణంబును - భేద = భేదములు అనునవి ; రహితంబునున్ = లేనిదియును; ప్రపంచ = ప్రపంచకములుచే {ప్రపంచకములు - పంచభూతములు పంచతన్మాత్రలు పంచేంద్రియములు మొదలగు పంచకములు }; జనకంబును = సృష్టింపబడినదియును; ప్రపంచ = పంచభూతములు మొదలగు; విలక్షణంబును = విశిష్టలక్షణములుకలదియును; భూతేంద్రియాత్మకంబుననేకంబునునైన - భూత = పంచభూతములు; ఇంద్రియ = పంచేంద్రియములు; ఆత్మకంబును = తానేయైనదియును; ఏకంబును = ఇవన్నీ ఒక్కటే

ఐనదియును; ఐన = అయినట్టి; **రూపంబునొందియునెందునుబొడగాననట్టి** - రూపంబున్ = రూపమును; ఒందియు = పొందికూడ; ఎందునున్ = ఎక్కడనూ; పొడన్ = ఆనమాలుకైనా; కానన్ = కనబడని; అట్టి = అటువంటి; **నిన్నునాశ్రయించెద** - నిన్నున్ = నిన్ను; ఆశ్రయించెదన్ = ఆశ్రయించెదను; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **జగన్మంగళస్వరూపధరుండవై** - జగత్ = లోకములకు; మంగళ = శుభకరమైన; స్వరూప = స్వరూపమును; ధరుండవు = ధరించినవాడవు; ఐ = అయ్యి; నీ = నీయొక్క; **యుపాసకులమైన** - ఉపాసకులము = సేవించువారము; ఐన = అయిన; మా = మా; **మంగళంబుకొఱకు** - మంగళంబు = శుభములు; కొఱకున్ = కోసము; **నిరంతరధ్యానంబుచేత** - నిరంతర = ఎడతెగని; ధ్యానంబున్ = ధ్యానము; చేత = చేత; నీ = నీయొక్క; **దివ్యరూపంబునంగానంబడితివి** - దివ్య = దివ్యమైన; రూపంబునన్ = రూపములో; కానంబడితివి = దర్శనము ఇస్తివి; ఇట్టి = ఇటువంటి; నీవు = నీవు; **నిరయభాక్కులై** - నిరయ = నరకమును; భాక్కులు = అనుభవించువారు; ఐ = అయ్యి; **నిరీశ్వరవాదంబునంజేసి** - నిరీశ్వర = ఈశ్వరుడు లేడు అను; వాదంబునన్ = వాదముల; చేసి = వలన; కుతర్కంబులు = విపరీతతర్కములు; ప్రసంగించు = చేయు; **భాగ్యరహితులచేతనాదృతుండవుగావు** - భాగ్యరహితులు = దౌర్భాగ్యుల; చేతన్ = చేత; ఆదృతుండవు = తెలియబడువాడవు; కావు = కావు; **మఱియుంగొందఱు** - మఱియున్ = ఇంకనూ; కొందఱు = కొందరు; **కృతార్థులైన** - కృతార్థులు = ధన్యులు; ఐన = అయిన; **మహాత్ములచేత** - మహా = గొప్ప; ఆత్ములు = వారి; చేతన్ = చేత; భవదీయ = నీయొక్క; **శ్రీచరణారవిందకోశగంధంబు** - శ్రీ = శుభకరమైన; చరణ = పాదములు అనెడి; అరవింద = పద్మముల; కోశ = మొగ్గల; గంధంబున్ = సువాసన; **వేదమారుతానీతంబగుటంజేసి** - వేద = వేదములు అనెడి; మారుత = వాయువులచే; అనీతంబు = కొనిరాబడినది; అగుటన్ = అగుట; చేసి = వలన; తమతమ = తమతమ; **కర్ణకుహరంబులచేతనాఘ్రాణించుచుందురు** - కర్ణ = చెవుల; కుహరంబుల = గుహల; చేతన్ = ద్వారా; ఆఘ్రాణించుచు = ఆస్వాదిస్తూ; ఉందురు = ఉందురు; వారల = వారియొక్క; **హృదయకమలంబులయందు** - హృదయ = హృదయములు అను; కమలంబులు = కమలములు; అండున్ = అందు; **భక్తిపారతంత్ర్యంబున** - భక్తి = భక్తితో కూడిన; పారతంత్ర్యంబునన్ = అర్పణకలవారు {పారతంత్రము - పరునిచే (భగవంతునిచే) నడుపబడుట}; **గృహీతపాదారవిందంబులుగలిగి** - గృహీత = గ్రహింపబడిన; పాద = పాదములు అనెడి; అరవిందంబులు = పద్మములు; కలిగి = ఉండి; ప్రకాశింతువు = ప్రకాశింతువు; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **ప్రాణులకు** - ప్రాణుల = జీవుల; కున్ = కు; **ద్రవ్యాగారసుహృన్నిమిత్తంబయిన** - ద్రవ్య = ధనము, సిరి; ఆగార = ఇల్లు, సంపద; సుహృత్ = మిత్రులు; నిమిత్తంబున్ = కారణము; అయిన = అయిన; **భయంబునుదన్నాశనిమిత్తంబయిన** - భయంబున్ = భయమును; తత్ = దాని; నాశ = నశించుట వలన; నిమిత్తంబున్ = కారణముగా; అయిన = కల; శోకంబును = శోకమును; **ద్రవ్యాదిస్పృహయునుదన్నిమిత్తంబయిన** - ద్రవ్య = ధనము; ఆది = మొదలగునవి; స్పృహయును = ఉన్నదనుభావమును; తత్ = దాని; నిమిత్తంబున్ = కారణము; అయిన = వలన; పరిభవంబును = అవమానమును; **మఱియునందుఁదృష్ణయునది** - మఱియున్ = మరల; అందున్ = వానియందు; తృష్ణయును = తీవ్రమైనకోరికయును, లాలసయును; అది = అది; **ప్రయాసంబునలబ్ధంబైననార్తిమూలంబగు** - ప్రయాసంబునన్ = ప్రయత్నమువలన; అలబ్ధంబు = దొరకనిది; ఐన = అయిన; ఆర్తి = ఆర్తికి; మూలంబు = కారణము; అగు = అయిన; **తదీయంబైన** -

తదీయంబు = దానికిసంబంధించినది; ఐన = అయిన; **వృథాగ్రహంబును** - వృథా = వ్యర్థమైన; ఆగ్రహంబునున్ = కోపములును; నీ = నీయొక్క; **శ్రీపాదారవిందంబులందు** - శ్రీ = శుభకరమైన; పాద = పాదములు అనెడి; అరవిందంబులు = పద్మములు; అందున్ = అందు; **వైముఖ్యంబెంతకాలంబుగలుగునంతకాలంబుబ్రాప్తంబులగుంగాని** - వైముఖ్యంబు = అయిష్టము, విముఖత్వము; ఎంత = ఎంత; కాలంబున్ = కాలము; కలుగు = కలుగుతుందో; అంత = అంత; కాలంబున్ = కాలమును; ప్రాప్తంబులు = ప్రాప్తించినవి; అగున్ = అగును; కాని = కాని; **మానవాత్మనాయకుండవగు** - మానవ = మానవుల; ఆత్మన్ = ఆత్మలకు; నాయకుండవు = నడపువాడవు; అగు = అయిన; **నిన్నునాశ్రయించిన** - నిన్నున్ = నిన్ను; ఆశ్రయించినన్ = ఆశ్రయించినఎడల; **భయనివృత్తిహేతువైన** - భయ = భయమును; నివృత్తి = పోగొట్టుటకు; హేతువు = కారణము; ఐన = అయిన; **మోక్షంబుగలుగు** - మోక్షంబున్ = మోక్షము; కలుగున్ = కలుగును; **మఱియునుంగొందఱు** - మఱియునున్ = ఇంకనూ; కొందఱు = కొందరు; **సకలపాపనివర్తకంబయిన** - సకల = సమస్తమైన; పాప = పాపములను; నివర్తకంబు = పోగొట్టునది; అయిన = అయిన; **త్వదీయనామస్మరణకీర్తనంబులందు** - త్వదీయ = నీయొక్క; నామ = పేరును; స్మరణ = స్మరించుట; కీర్తనంబులు = కీర్తించుటలు; అందున్ = అందు; **విముఖులై** - విముఖులు = అయిష్టులు; ఐ = అయ్యి; **కామ్యకర్మప్రావీణ్యంబునంజేసి** - కామ్య = కోరికలతో కూడిన ; కర్మ = కర్మములందు; ప్రావీణ్యమునన్ = నేర్పు; చేసి = వలన; **నష్టమతులై** - నష్ట = పోయిన; మతులు = మతికలవారు; ఐ = అయ్యి; **యింద్రియపరతంత్రులై** - ఇంద్రియ = ఇంద్రియములచేత; పరతంత్రులు = నడపపబడువారు; ఐ = అయ్యి; **యమంగళంబులైన** - అమంగళంబులు = అశుభకరములు; ఐన = అయిన; **కార్యంబులుసేయుచుందురు** - కార్యంబులున్ = పనులను; చేయుచున్ = చేస్తూ; ఉందురు = ఉందురు; **దానంజేసి** - దానన్ = దాని; చేసి = వలన; **వాతాదిత్రిధాతుమూలంబైన** - వాత = వాతము {వాతాది - త్రిధాతువులు - వాతము పిత్తము శ్లేష్మము}; ఆది = మొదలగు; త్రి = మూడు; ధాతు = ధాతువుల; మూలంబు = కారణమైన; ఐన = అయిన; **క్షుత్తృడాది** - క్షుత్ = ఆకలి; తృట్ = దప్పిక; ఆది = మొదలగు; **దుఃఖంబులచేతను** - దుఃఖంబులు = దుఃఖములు; చేతను = వలనను; **శీతోష్ణవర్షవాతాదిదుఃఖంబులచేతనునతిదీర్ఘంబైన** - శీత = చలి; ఉష్ణ = వేడి; వర్ష = వాన; వాత = గాలి; ఆది = మొదలగు; దుఃఖంబుల = దుఃఖముల; చేతను = చేతను; అతి = మిక్కిలి; దీర్ఘంబు = పెద్దది, పొడుగుది; ఐన = అయిన; **కామాగ్నిచేతనునవిచ్ఛన్నంబగు** - కామ = కామము అను; అగ్ని = నిప్పు; చేతను = చేత; అవిచ్ఛన్నంబు = తెంపులేని; అగు = అయిన; **క్రోధంబుచేతనుందప్యమానులగుదురు** - క్రోధంబు = కోపము; చేతనున్ = చేతను; తప్యమానులు = తపింపబడువారు; అగుదురు = అగుదురు; **వారలఁగనిన** - వారలన్ = వారిని; కనినన్ = చూసిన; **నాచిత్తంబుగలంకంబొందు** - నా = నా; చిత్తంబున్ = మనసు; కలంకన్ = కలవరమును; పొందున్ = పొందును; జీవుండు = జీవుడు; **భవదీయమాయాపరిభ్రామ్యమాణుండై** - భవదీయ = నీయొక్క; మాయా = మాయచేత; పరిభ్రామ్యమాణుండు = మిక్కిలి తిప్పబడినవాడు; ఐ = అయ్యి; **యాత్మవేఱని** - ఆత్మన్ = ఆత్మను; వేఱు = పరమాత్మకంటె వేరు; అని = అని; **యెప్పుడుదెలియునంతకాలంబు** - ఎప్పుడు = ఎప్పటివరకు; తెలియున్ = అనుకుంటాడో; అంత = అంత; కాలంబున్ = కాలము; **నిరర్థకంబై** - నిరర్థకంబున్ = ప్రయోజనములేనిది; ఐ = అయ్యి; **దుస్తరంబైన** - దుస్తరంబు = దాటుటకు కష్టము; ఐన = అయిన; **సంసారసాగరంబుఁదరియింపఁజాలకుండు** - సంసార = సంసారము అను; సాగరంబున్ = సముద్రమును;

తరియింవన్ = దాటుటకు; చాలక = సామర్థ్యము లేక; ఉండు = ఉండును; **సన్మునీంద్రులైనను** - సత్ = మంచి; ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్టులు; ఐనను = అయినను; **భవదీయనామస్మరణంబుమఱచి** - భవదీయ = నీయొక్క; నామ = పేరును; స్మరణంబున్ = స్మరించుటను; మరచి = మరచిపోయి; **యితర** - ఇతర = ఇతర; **విషయాసక్తులైరేని** - విషయ = విషయములందు; ఆసక్తులు = ఆసక్తికలవారు; ఐరి = అయినవారు; ఏని = అయినట్లైతే; వారలు = వారు; **దివంబులందు** - దివంబులు = పగళ్ళు; అందున్ = అందు; **వృథాప్రయత్నులై** - వృథా = వృథా; ప్రయత్నులు = ప్రయత్నములుచేయువారు; ఐ = అయ్యి; సంచరించుచు = తిరుగుతూ; **రాత్రులయందు** - రాత్రులు = రాత్రులు; అందున్ = అందు; **నిద్రాసక్తులై** - నిద్రా = నిద్రయందు; ఆసక్తులు = ఆసక్తికలవారు; ఐ = అయ్యి; **స్వప్నగోచరంబులయిన** - స్వప్న = కలలయందు; గోచరంబులు = కనిపించునవి; అయిన = అయిన; **బహువిధసంపదలకునానందించుచు** - బహు = అనేక; విధ = రకముల; సంపదల = సంపదల; కున్ = కు; ఆనందించుచు = సంతోషించుచుచు; **శరీరపరిణామాది** - శరీర = శరీరమునవచ్చు; పరిణామ = పరిణామము; ఆది = మొదలగు; పీడలకు = బాధలకు; **దుఃఖించుచుంబ్రతిహతంబులైన** - దుఃఖించుచున్ = దుఃఖించుతూ; ప్రతిహతంబులు = ఎదురుదెబ్బలుకలిగించునవి; ఐన = అయిన; **యుద్యోగంబుల** - ఉద్యోగంబులన్ = ప్రయత్నములలో; **భూలోకంబున** - భూలోకంబులన్ = భూలోకములో; **సంసారులై** - సంసారులు = సంసారములు చేయువారు ; ఐ = అయ్యి; వర్తింతురు = తిరుగుదురు; **నిష్కాములై** - నిష్కాములు = నిష్కాములు {నిష్కాములు - కోరికలు లేకుండుటయే ధర్మముగా కలవారు}; ఐ = అయ్యి; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; భజియించు = సేవించు; **సత్పురుషులకర్ణమార్గంబులంబ్రవేశించి** - సత్ = మంచి; పురుషుల = పురుషుల; కర్ణ = చెవుల; మార్గంబులన్ = ద్వారా; ప్రవేశించి = ప్రవేశించి; **భవదీయభక్తియోగపరిశోధితంబైన** - భవదీయ = నీయొక్క; భక్తి = భక్తితో కూడిన; యోగ = యోగముచే; పరిశోధితంబున్ = పరిశోధింపబడినది; ఐన = అయిన; **హృత్సరోజకర్ణికాపీఠంబున** - హృత్ = హృదయము అను; సరోజ = పద్మము యొక్క; కర్ణికా = బొడ్డు; పీఠంబునన్ = పీఠమునందు; **వసియింతువు** - వసింతువు = నివసించెదవు; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-298-మ.| **వరయోగీంద్రులు** - వర = పూజ్యులైన; యోగ = యోగులలో; ఇంద్రులు = శ్రేష్టులు; **యోగమార్గముల** - యోగ = యోగ; మార్గంబులన్ = మార్గములలో; **భావంబందునేనీమనోహరరూపంబుఁదలఁచి** - భావంబు = మనసు; అందున్ = లో; ఏ = ఏలాంటి; నీ = నీయొక్క; మనోహర = మనోహరమైన; రూపంబున్ = రూపములను; తలంచి = తలచుకొని; **యేగుణగణధ్యానంబుగావింతురప్పురుషశ్రేష్ఠ** - ఏ = ఏలాంటి; గుణ = గుణముల; గణ = సమూహములను; ధ్యానంబున్ = ధ్యానములను; కావింతురు = చేయుదురో; ఆ = ఆ; పురుష = పురుషులలో; శ్రేష్ఠ = శ్రేష్టులను; **పరిగ్రహంబునకున్నై** - పరిగ్రహంబున్ = అనుగ్రహించుట; కున్ = కును; ఐ = అయ్యి; **పొల్పారఁదద్ధ్యానగోచరమూర్తిన్** - పొల్పారన్ = చక్కగాఒప్పునట్లు; తత్ = ఆయా; ధ్యాన = ధ్యానములలో; గోచర = కనిపించు; మూర్తిన్ = స్వరూపములలో; **ధరియింతుఁగాదె** - ధరియింతు = ధరించెదవు; కాదె = కదా; **పరమోత్సాహుండవై** - పరమ = అత్యంత; ఉత్సాహుండవు = ఉత్సాహముకలవాడవు; ఐ = అయ్యి; మాధవా = విష్ణుమూర్తీ {మాధవుడు - మానసములకు ధవుడు (ప్రభువు), విష్ణువు};

3-299-తే.| **అరయ** - అరయన్ = పరిశీలించిచూడగా; **నిష్కామధర్ములైనట్టి** - నిష్కామ = కోరికలు లేకుండుట అను ; ధర్ములు = స్వభావముగా కలవారు; ఐనట్టి = అయినట్టి; **భక్తులందు** - భక్తులు = భక్తులు; అందున్ = అందు; నీవు = నీవు; **ప్రసన్నుండవైనరీతి** - ప్రసన్నుడవు = ప్రసన్నతకలవాడవు; ఐన = అయిన; రీతిన్ = విధముగ; **హృదయంబులబద్ధకాములై** - హృదయంబులు = మనసులలో; బద్ధ = పొందిన; కాములు = కామములు కలవారు; ఐ = అయ్యి; **యెనయు** - ఎనయు = మెలగు; **దేవగణములందుఁబ్రసన్నతఁగలుగవీవు** - దేవ = దేవతల; గణములు = సమూహములు; అందున్ = అందు; ప్రసన్నతన్ = ప్రసన్నతను; కలుగవు = కలిగి ఉండవు; ఈవు = నీవు;

3-300-చ.| **అరయ** - అరయన్ = పరిశీలించిచూడగా; **సమస్తజీవహృదయంబులయందు** - సమస్త = సమస్తమైన; జీవ = జీవుల; హృదయంబుల = హృదయముల; అందున్ = లోను; వసించి = ఉండి; **యేకమై** - ఏకము = ఒకే విధముగా; ఐ = అయ్యి; **పరఁగి** - పరగి = వ్యాపించి; **సుహృత్క్రియానుగుణభాసితధర్ముండవుంబరాపరేశ్వరుఁడవునై** - సు = మంచి; హృత్ = హృదయముకలవారి; క్రియా = పనులకు; అనుగుణ = అనుగుణముగా; భాసిత = ప్రకాశించు; ధర్ముండవు = ధర్మములు కలవాడవు; పరా = పరమునకును {పరము - పరలోకము}; అపర = ఇహమునకు {అపర - పరముకానిది, ఇహము, ఈలోకము}; ఈశ్వరుడవున్ = అధిపతివివి; ఐ = అయ్యి; **తనర్చుచునసజ్జనదుర్లభమైనయట్టి** - తనర్చుచున్ = అతిశయించుచూ; అసత్ = మంచివారు కాని; జన = జనములకు; దుర్లభము = లభింపనిది; ఐనట్టి = అయినటువంటి; **సుస్థిరమగు** - సుస్థిరము = సుస్థిరము; అగు = అయిన; **సర్వభూతదయచేఁబొడగానఁగవత్తువచ్యుతా** - సర్వ = సమస్తమైన; భూత = జీవరాశులందును; దయ = దయ; చేన్ = చేత; పొడగానగ = దర్శించుటకు; వత్తువు = వీలగుదవు; అచ్యుతా = విష్ణుమూర్తీ {అచ్యుతుడు - పతనములేనివాడు, విష్ణువు};

3-301-మ.| **క్రతుదానోగ్రతపస్సమాధిజపసత్కర్మాగ్నిహోత్రాఖిలవ్రతచర్యాదులనాదరింపవఖిల** - క్రతు = యజ్ఞములు; దాన = దానములు; ఉగ్ర = తీక్షణమైన; తపస్ = తపస్సు; సమాధి = సమాధి; సత్ = మంచి; కర్మ = కర్మములు; అగ్నిహోత్ర = అగ్నిహోత్రము; అఖిల = సమస్తమైన; వ్రతచర్య = వ్రతములుచేయుట; ఆదులన్ = మొదలగువానిని; ఆదరింపవు = ఆదరింపవు; అఖిల = సమస్తమైన; **వ్యాపారపారాయణస్థితినొప్పారెడి** - వ్యాపార = (పై) పనులు; పారాయణ = చేసిన; స్థితిన్ = విధముగ; ఒప్పారెడి = ఒప్పియుండే; **పాదపద్మయుగళీసేవాభిపూజాసమర్పితధర్ముండగువానిభంగినసురారీ** - పాద = (నీ) పాదములు అను ; పద్మ = పద్మముల; యుగళీ = జంటను; సేవా = సేవించుటను; అభిపూజా = చక్కటి పూజలను; సమర్పిత = సమర్పించు; ధర్ముండు = స్వభావముకలవారు; అగు = అయిన; వానిన్ = వారిని; భంగిన్ = వలె; అసురారి = విష్ణుమూర్తీ {అసురారి - అసురులు (రాక్షసులు)కి శత్రువు, విష్ణువు}; దేవచూడామణీ = విష్ణుమూర్తీ {దేవచూడామణి - దేవుళ్ళలో శిరోమణి (అత్యుత్తముడు), విష్ణువు};

3-302-తే.| తవిలి = పూనుకొని; శశ్వత్స్వరూప = విష్ణుమూర్తీ {శశ్వత్స్వరూపుడు - శాశ్వతమైన స్వరూపము కలవాడు, విష్ణువు}; **చైతన్యభూరిమహిమచేతనపాస్తసమస్తభేదమోహుఁడవఖిలవిజ్ఞానమునకునాశ్రయుండవగు** - చైతన్య = చైతన్యపూరితమైన; భూరి = బహుమిక్కిలి; మహిమ = మహిమ; చేతన్ = చేత; అపాస్త = పోగొట్టబడిన; సమస్త =

సమస్తమైన; భేద = భేదములు; మోహుడవు = మోహము కలిగించు వాడవు; అఖిల = సమస్తమైన; విజ్ఞానమున్ = విజ్ఞానమున; కున్ = కును; ఆశ్రయుండవు = ఆశ్రయము ఐనవాడవు; అగు = అయిన; నీకు - నీకున్ = నీకు; మ్రొక్కెదనో - మ్రొక్కె దన్ = నమస్కరించెదను; ఓ = ఓ; రమేశ = విష్ణుమూర్తి {రమేశుడు - రమ (లక్ష్మీదేవి)కి భర్త, విష్ణువు};

3-303-క.। జననస్థితివిలయంబులననయంబును - జనన = సృష్టి; స్థితి = స్థితి; విలయంబులన్ = లయములకు; అనయంబునున్ = అవశ్యము; హేతుభూతమగు - హేతుభూతము = కారణాంశమైనది; అగు = అయిన; మాయాలీలనుజెంది - మాయా = మాయవలని; లీలను = లీలను; చెంది = చెందినట్లు; నటనసలిపెడుననఘాత్మ - నటన = నటనలు; సలిపెడు = చేసే; అనఘాత్మ = విష్ణుమూర్తి {అనఘాత్మ - పాపముకానిది అయినవాడ, విష్ణువు}; నీకొనర్తునభివందనముల్ - నీకున్ = నీకు; ఒనర్తున్ = చేయుదును; అభివందనముల్ = మిక్కిలి నమస్కారములు;

3-304-సీ.| అనఘాత్మ = విష్ణుమూర్తి {అనఘాత్మ - పాపముకానిది అయినవాడ, విష్ణువు}; మఱి = మరి; భవదవతారగుణకర్మఘనవిడంబనహేతుకంబులయిన - భవత్ = నీయొక్క; అవతార = అవతారముల; గుణ = గుణములు; కర్మ = కర్మలకు; ఘన = గొప్ప; విడంబన = అనుకరణంబు; హేతుకంబులు = కారణముగాకలవి; అయిన = అయిన; రమణీయమగు - రమణీయ = మనోహరము; అగు = అయిన; దాశరథి = శ్రీరాముడు {దాశరథి - దశరథుని పుత్రుడు, శ్రీరాముడు}; వసుదేవకుమారాది - వసుదేవకుమార = శ్రీకృష్ణుడు {వసుదేవకుమారుడు - వసుదేవుని కుమారుడు, శ్రీకృష్ణుడు}; ఆది = మొదలగు; దివ్యనామంబులోలివెలయంగ - దివ్య = దివ్యమైన; నామంబులన్ = పేర్లతో; ఓలిన్ = క్రమముగా; వెలయంగా = అవతరించగా; మనుజులు = మానవులు; వివశాత్ములై - వివశాత్ములు = పరవశతచెందినవారు; ఐ = అయ్యి; యవసానకాలంబున - అవసాన = మరణాసన్న; కాలంబునన్ = కాలములో; సంస్మరించి = చక్కగా స్మరించి; జన్మజన్మాంతరసంచితదురితంబుఁబాసి - జన్మజన్మాంతర = జన్మజన్మల; సంచిత = పేరుకొన్న; దురితంబున్ = పాపములను; పాసి = పోగొట్టుకొని; కైవల్యసంప్రాప్తులగుదురట్టి - కైవల్య = ముక్తి {కైవల్యము - కేవలము భగవంతుని స్థితి, ముక్తి}; సంప్రాప్తులు = పొందినవారు; అగుదురు = అవుతారు; అట్టి = అటువంటి;

3-304.1-తే.| దివ్యావతారంబులవతరించునజుఁడవగు - దివ్య = దివ్యమైన; అవతారంబులన్ = అవతారములలో; అవతరించు = అవతరించే; అజుడవు = జన్మము లేనివాడు; అగు = అయిన; నీకు - నీకున్ = నీకు; మ్రొక్కెదననఘచరిత - మ్రొక్కె దన్ = మొక్కెదను; అనఘచరిత = విష్ణుమూర్తి {అనఘచరితుడు - పాపములుకాని వర్తనములు కలవాడు, విష్ణువు}; చిరశుభాకార = విష్ణుమూర్తి {చిరశుభాకారుడు - చిరకాలపు శుభమే ఆకారముగ కలవాడ , విష్ణువు}; నిత్యలక్ష్మీవిహార = విష్ణుమూర్తి {నిత్యలక్ష్మీవిహారుడు - శాశ్వతమైన సంపదలకు విహారమైన వాడు , విష్ణువు}; భక్తమందార = విష్ణుమూర్తి {భక్తమందారము - భక్తులకు కల్పవృక్షము వంటివాడు, విష్ణువు}; దుర్భవభయవిదూర = విష్ణుమూర్తి {దుర్భవభయవిదూరడు - భయంకరమైన భవము (సంసారము) వలని భయమును పూర్తిగా దూరము చేయువాడ విష్ణువు};

3-305-త.| జననవృద్ధివినాశహేతుకసంగతింగల - జనన = పుట్టుటను; వృద్ధి = పెరుగుటను; వినాశక = నశించుటలకును; హేతుక = కారణమగువానితో; సంగతిన్ = కూడుట; కల = కలిగిన; యేను = నేను; నీవును = నీవును;

హరుఁడుద్రిశాఖలై - హరుడున్ = శివుడును; త్రి = మూడు; శాఖలు = విభాగములు; ఐ = అయ్యి; మనువుల్ = మనువులు (14గురు ఉపశాఖలు) {మనువులు - పద్నాలుగురు, 1 స్వాయంభువుడు 2 స్వారోచిషుడు 3 ఉత్తముడు 4 తామసుడు 5 రైవతుడు 6 చాక్షుసుడు 7 వైవస్వతుడు 8 సూర్యసావర్ణి 9 దక్షసావర్ణి 10 బ్రహ్మసావర్ణి 11 ధర్మసావర్ణి 12 రుద్రసావర్ణి 13 రౌచ్యుడు 14 భౌచ్యుడు ( పాఠాంతరములు కూడ కలవు) ప్రస్తుతము వైవశ్వతమన్వంతరము జరుగుచున్నది }; మరీచిముఖామరుల్ - మరీచి = మరీచి {మరీచ్యాదులు - సప్తబ్రహ్మలు, 1 మరీచి 2 అత్రి 3 అంగీరసుడు 4 పులస్త్యుడు 5 పులహుడు 6 క్రతువు 7 వసిష్టుడు - ఇంకోవిధముగ - నవబ్రహ్మలు, 1 మరీచి 2 భరద్వాడుడు 3 అత్రి 4 అంగీరసుడు 5 పులస్త్యుడు 6 పులహుడు 7 క్రతువు 8 వసిష్టుడు 9 వామదేవుడు}; ముఖ = మొదలగు (7, 9 గురు ఉపకి ఉప శాఖలు); అమరుల్ = దేవతలు; తనరనందుపశాఖలై - తనరన్ = అతిశయించగా; అందున్ = అందు; ఉపశాఖలు = చిలువలు పలవలు; ఐ = అయ్యి; చెలువొందనింతకుమూలమై - చెలువు = చక్కదనము; ఒందన్ = సంతరించుకొనగా; ఇంతకున్ = దీనంతకును; మూలము = మూలము; ఐ = అయ్యి; యనయమున్ - అనయమున్ = అవశ్యము; భువనద్రుమాకృతివైన - భువన = విశ్వము అను; ద్రుమ = వృక్షము; ఆకృతివిన్ = ఆకృతిలోఉన్నవాడవు; ఐన = అయిన; నీకిదె - నీకున్ = నీకు; ఇదె = ఇదె; మ్రొక్కె దన్ = నమస్కరించెదను;

3-306-మ.| పురుషాధీశ = విష్ణుమూర్తీ {పురుషాధీశుడు - జీవులకు అధిపతి, విష్ణువు}; భవత్పదాబ్జయుగళీపూజాది - భవత్ = నీయొక్క; పాద = పాదములు అనెడి; అబ్జ = పద్మముల {అబ్జము - అప్పు (నీరు) లో పుట్టినది, పద్మము}; యుగళీ = జంటను; పూజ = పూజించుట; ఆది = మొదలగు; కర్మక్రియాపరతంజెందని - కర్మ = కర్మములను; క్రియా = ఆచరించుటలో; పరతన్ = ఆసక్తిని; చెందని = చెంది ఉండని; మూఢచిత్తునిఁబశుప్రాయున్ - మూఢ = మోహము చెందిన; చిత్తునిన్ = మనసు కలవానిని; పశు = పశువు, పాశముచే కట్టబడిన {పశువు - పాశముచే కట్టబడినది, ఆవులు మొదలగునవి}; ప్రాయున్ = వంటివానిని; మనుష్యాధమున్ - మనుష్య = మనుషులలో; అధమున్ = నీచుని; జరయున్ = ముసలితనము; నాశమునొందఁజేయునతిదక్షంబైనకాలంబు - నాశమున్ = మరణమును; ఒందన్ = పొందునట్లు; చేయు = చేసెడి; అతి = మిక్కిలి; దక్షంబు = సమర్థమైన, శక్తివంతమైన; ఐన = అయిన; కాలంబున్ = కాలమును; తద్గురుకాలాత్ముఁడవైన - తత్ = ఆ; గురు = మహా; కాల = కాల; ఆత్ముడవు = స్వరూపుడవు; ఐన = అయిన; నీకు - నీకున్ = నీకు; మదిసంతోషంబునన్ - మదిన్ = మనసున; సంతోషంబునన్ = సంతోషముతో; మ్రొక్కె దన్ = నమస్కరించెదను;

3-307-సీ.| సర్వేశ = విష్ణుమూర్తీ {సర్వేశుడు - సర్వమునకును ప్రభువు, విష్ణువు}; కల్పాంతసంస్థితమగు - కల్ప = కల్పము; అంత = అంతమున; సంస్థితము = ఏర్పడునది; అగు = అయిన; జలజాతమందేను - జలజాతము = పద్మము {జలజాతము - జలమున పుట్టినది, పద్మము}; అందున్ = లో; ఏను = నేను; సంజననమంది - సంజననమున్ = చక్కగా పుట్టుకను; అంది = పొంది; భవదీయ = నీయొక్క; సుస్వరూపముఁజూడనర్థించి - సుస్వరూపమున్ = చక్కటి స్వరూపమును; చూడన్ = చూడవలెనని; అర్థించి = కోరి; బహువత్సరములుదపంబుఁజేసి - బహు = అనేకమైన; వత్సరములు = సంవత్సరములు; తపంబున్ = తపస్సు; చేసి = చేసి; క్రతుకర్మములు - క్రతు = యజ్ఞములు కొరకు

చేయు; కర్మములు = కర్మములు; పెక్కుగావించియును - పెక్కు = అనేకము; కావించియును = ఆచరించియు; నినుఁబొడగానఁగలేక - నిన్నున్ = నిన్ను; పొడగానగ = కనుగొన; లేక = లేక; బుద్ధిభీతిఁబొందిన - బుద్ధిన్ = మనసున; భీతిన్ = భయమును; పొందిన = పొందినట్టి; నాకునిప్పుడును - నాకున్ = నాకు; ఇప్పుడును = ఇప్పుడూ; నిర్హేతుక = కారణములేని; కరుణచేనఖిలలోకైకవంద్యమాన - కరుణ = దయ; చేన్ = తో; అఖిలలోకైకవంద్యమాన = విష్ణుమూర్తీ {అఖిలలోకైకవంద్యమానుడు - సమస్తమైన లోకములకును వందనము చేయతగ్గ వాడైన ఒక్కడు, విష్ణువు};

3-307.1-తే.| సతతప్రసన్నకోమలముఖాబ్జకలిత - సతత = ఎల్లప్పుడు; ప్రసన్న = ప్రసన్నమైన; కోమల = కోమలమైన; ముఖ = ముఖము అను; అబ్జము = పద్మము; కలిత = కలిగిన; భవదీయ = నీయొక్క; దివ్యమంగళవిలాసమూర్తి - దివ్య = దివ్యమైన; మంగళ = శుభములకు; విలాస = నివాసమైన; మూర్తిన్ = స్వరూపమును; దర్శింపఁగలిగె - దర్శింపన్ = చూచుట; కలిగెన్ = అయినది; భక్తార్తిహరణకరణ = విష్ణుమూర్తీ {భక్తార్తిహరణకరణుడు - భక్తుల ఆర్తిని పోగొట్టుటను చేయువాడు, విష్ణువు}; తుభ్యంనమో - తుభ్యం = నీకు; నమో = నమస్కారము; విశ్వభరణ = విష్ణుమూర్తీ {విశ్వభరణుడు - విశ్వమును భరించువాడు, విష్ణువు}; దేవ = దేవుడా;

3-308-సీ.| అమరతిర్యఙ్మనుష్యాది - అమర = దేవతలు; తిర్యక్ = జంతువులు; మనుష = మానవులు; ఆది = మొదలగు; చేతనయోనులందునాత్మేచ్ఛచేఁజెందినట్టి - చేతన = సచేతనములు ఐన; యోనులు = గర్భములు; అందున్ = అందు; ఆత్మ = స్వంత; ఇచ్ఛన్ = ఇష్టానుసారము; చేన్ = చేత; చెందిన = కలిగన; అట్టి = అటువంటి; కమనీయశుభమూర్తిగలవాడవై - కమనీయ = మనోహరమైన; శుభ = శుభకరమైన; మూర్తిన్ = స్వరూపము; కలవాడవు = కలవాడవు; ఐ = అయ్యి; ధర్మసేతువనంగఁబ్రఖ్యాతినొంది - ధర్మ = ధర్మమువలన; సేతువు = తరింపచేయు వంతెన; అనంగ = అని; ప్రఖ్యాతిన్ = పేరుపొందిన; ఒంది = పొంది; విషయసుఖంబుల - విషయ = ఇంద్రియార్థములందు {విషయములు - ఇంద్రియములకు గోచరము అగునవి , ఇంద్రియార్థములు}; సుఖంబులన్ = సుఖములను; విడిచి = విడిచిపెట్టి; సంతతనిజానందానుభవమున్నతిఁదనర్తువదిగాన - సంతత = ఎడతెగని; నిజ = సత్యమైన, ఆత్మ యందలి; ఆనంద = ఆనందము యొక్క; అనుభవమున్ = అనుభవమును; ఉన్నతిన్ = గొప్పగా; తనర్తువు = అతిశయింప చేయుదువు; అదిగాన = అందుచేత; పురుషోత్తమాఖ్యఁజెన్నొందుదువట్టి - పురుషోత్తమ = పురుషోత్తముడు అను ; ఆఖ్యన్ = పేరుతో; చెన్ను = ప్రశస్తి; ఒందుదువు = పొందుతావు; అట్టి = అటువంటి; నిన్నెప్పుడునభినుతింతునర్థి - నిన్నున్ = నిన్ను; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; అభినుతింతు = బాగాకీర్తింతును; అర్థిన్ = కోరి;

3-308.1-తే.| భవదీయపాదంబులాశ్రయింతు - భవదీయ = నీయొక్క; పాదంబులున్ = పాదములను; ఆశ్రయింతున్ = ఆశ్రయించెదను; మహితభక్తిని - మహిత = గొప్ప; భక్తిన్ = భక్తితో; నీకు - నీకున్ = నీకు; నమస్కరింతు - నమస్కరింతున్ = నమస్కారము చేయుదును ; భక్తజనపోషపరితోష = విష్ణుమూర్తీ {భక్తజనపోషపరితోషుడు - భక్తులు అయిన జనులను పోషించుట యందు సంతోషము కలవాడు , విష్ణువు}; పరమపురుష = విష్ణుమూర్తీ {పరమపురుషుడు - అత్యున్నతమైన పురుషుడు, విష్ణువు}; ప్రవిమలాకార - ప్రవిమలాకారా = విష్ణుమూర్తీ {ప్రవిమలాకారుడు - విశిష్టముగా

నిర్మలమైన ఆకారము కలవాడు, విష్ణువు}; సంసారభయవిదూర = విష్ణుమూర్తీ {సంసారభయవిదూరుడు - సంసారము (భవ) వలని భయములను మిక్కిలి దూరము చేయువాడు, విష్ణువు};

3-309-సీ.| తలకొని = శిరసావహించి {తలకొని - తల (ముందు) భాగమును తీసుకొని, నాయకత్వము వహించి}; పంచభూతప్రవర్తకమైన - పంచభూత = పంచభూతములయందును {పంచభూతములు - భూమి నీరు గాలి ఆకాశము తేజస్సు అను 5 భూతములు}; ప్రవర్తకము = మిక్కిలి వర్తించుచుండునది; ఐన = అయిన; భూరిమాయాగుణస్ఫురణఁజిక్కుపడక - భూరి = బహుగొప్ప; మాయా = మాయయొక్క; గుణ = గుణములు వలన; స్ఫురణన్ = స్ఫురించుట అనే బంధాలలో ; చిక్కు = తగులము; పడక = పొందక; లోకంబులు - లోకంబులున్ = భువనములను; భవదీయజఠరంబులో - భవదీయ = నీయొక్క; జఠరంబున్ = కడుపు; లోన్ = లోపల; నిల్పి = నిలుపుకొని; ఘనసమాలోలచటులసర్వంకషోర్మిభీషణవార్థినడుమను - ఘన = మేఘములవలె; సమ = బాగా; ఆలోల = కదులుతూ; చటుల = భయంకరమైన; సర్వంకష = సర్వమును ఒరుసుకొని పోవుచున్న; ఊర్మి = అలలతో; భీషణ = భయంకరమైన; వార్థిన్ = మహాసముద్రము; నడుమనున్ = మధ్యలో; ఫణిరాజభోగతల్పంబునందు - ఫణిరాజు = ఆదిశేషుని {ఫణిరాజు - సర్పములకు రాజు, ఆదిశేషువు}; భోగ = శరీరము అను; తల్పంబున్ = పాన్పు; అందున్ = అందు; యోగనిద్రారతినుండగనొకకొంతకాలంబుసనఁగ - యోగనిద్ర = యోగనిద్ర యందలి; రతిన్ = ఆసక్తిని; ఉండగన్ = ఉండగా; ఒకకొంత = కొంత; కాలమున = కాలమున; కున్ = కు; మేల్కనినవేళనలఘుభవదీయనాభితోయజమువలనఁగలిగి - మేల్కొనిన = లేచిన; వేళన్ = సమయమందు; అలఘు = గొప్పదైన; భవదీయ = నీయొక్క; నాభి = నాభి యొక్క; తోయజము = పద్మము {తోయజము - తోయము (జలము) లందు జము (పుట్టినది), పద్మము}; వలనన్ = నుండి; కలిగి = పుట్టి;

3-309.1-తే.| ముల్లోకములుసోపకరణములుగఁబుట్టఁజేసితివతులవిభూతి - ముల్లోకములున్ = మూడులోకములును {ముల్లోకములు - భూ భువర్ సువర్ లోకములు మూడు}; స = కూడిన; ఉపకరణములుగ = సాధనములుకలవిగా; పుట్టన్ = పుట్టునట్లు; చేసితివి = చేసితివి; అతుల = సాటిలేని; విభూతిన్ = వైభవముతో; మెఱసి = అతిశయించి; పుండరీకాక్ష = విష్ణుమూర్తీ {పుండరీకాక్ష - పుండరీకములు (పద్మములు) వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; సంతతభువనరక్ష = విష్ణుమూర్తీ {సంతతభువనరక్ష - ఎల్లప్పుడును లోకములును రక్షించువాడు, విష్ణువు};

3-310-క.| నిగమస్తుత = విష్ణుమూర్తీ {నిగమస్తుత - వేదములచే స్తుతింపబడు వాడు, విష్ణువు}; లక్ష్మీపతి = విష్ణుమూర్తీ {లక్ష్మీపతి - లక్ష్మీదేవి భర్త, విష్ణువు}; జగదంతర్యామివగుచుసర్గమునెల్లందగు - జగత్ = విశ్వమునకు; అంతర్యామివి = లోపలంతావ్యాపించి ఉండువాడవు; అగుచు = అవుతూ; సర్గమున్ = సృష్టిని; ఎల్లన్ = అంతనూ; తగు = తగిన; భవదైశ్వర్యంబుననగణితసౌఖ్యానుభవమునందింతుగదే - భవత్ = నీయొక్క; ఐశ్వర్యంబునన్ = ఐశ్వర్యమువలన; అగణిత = గణించుటకురాని; సౌఖ్య = సుఖముల; అనభవమున్ = అనుభవమును; అందింతు = అందించెదవు; కదే = కదా;

3-311-సీ.| జలజాక్ష = విష్ణుమూర్తీ {జలజాక్షుడు - జలజ (పద్మము) వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; **యెట్టి** - ఎట్టి = ఎటువంటి; **విజ్ఞానబలంబునఁగల్పింతువఖిలలోకంబులోలి** - విజ్ఞాన = విజ్ఞానము యొక్క; బలంబునన్ = బలమువలన; కల్పింతువు = సృష్టింతువు; అఖిల = సమస్తమైన; లోకంబుల్ = లోకములను; ఓలిన్ = క్రమముగా; **నతజనప్రియుఁడవు** - నత = స్తుతించు; జన = జనుల ఎడ; ప్రియుడవు = ప్రేమ కలవాడవు; **నాకట్టి** - నాకున్ = నాకు; అట్టి = అటువంటి; **సుజ్ఞానమర్థిమైఁగృపసేయుమయ్య** - సు = మంచి; జ్ఞానము = జ్ఞానము; అర్థిమైన్ = కుతూహలముగ; కృపన్ = దయ; చేయుము = చేయుము (ఇమ్ము); అయ్య = తండ్రి; వరద = విష్ణుమూర్తీ {వరదుడు - వరములను ప్రసాదించువాడు, విష్ణువు}; **సృష్టినిర్మాణేచ్ఛఁజెంది** - సృష్టిన్ = సృష్టిని; నిర్మాణ = నిర్మించవలెనను; ఇచ్ఛన్ = కోరికను; చెంది = పొంది; **నాచిత్తంబుఁ దత్కర్మకౌశలిఁ దగిలియుండియును గర్మవైషమ్యమును బొందుకతమున** - నా = నా; చిత్తంబున్ = మనసు; తత్ = ఆ; కర్మ = పనియందలి; కౌశలిన్ = నేర్పరితనమున; తగిలి = ములిగిపోయి; ఉండియునున్ = ఉండినను; కర్మ = ఆపనులలోని; వైషమ్యమునున్ = తేడాపాడాలవలన; పొందు = కలుగుటకు; కతమున = కారణము చేత; **దురితంబుఁబొరయకతొలగునట్టి** - దురితంబున్ = పాపమును; పొలయక = పొందకుండ; తొలగునట్టి = తొలగిపోవునటువంటి;

3-311.1-తే.| **వెఱపునాకెట్లు** - వెఱపున్ = జాగ్రత్త; నాకు = నాకు; ఎట్లు = ఏవిధముగ; **కలుగునవ్విధముఁదలచి** - కలుగు = కలుగును; ఆ = ఆ; విధమున్ = విధమును; తలచి = ఆలోచించి చూసి; **కర్మవర్తనునను** - కర్మ = కర్మను; వర్తను = చేయువాడను; నను = నన్ను; **భవత్కరుణ** - భవత్ = నీయొక్క; కరుణ = దయ; మెఱసి = అతిశయించగా; **తగఁగృతార్థునిఁజేయవే** - తగన్ = శ్రీఘ్రమే; కృతార్థునిన్ = సార్థకము తెందినవానిగ; చేయవే = చేయుము; నిగమవినుత = విష్ణుమూర్తీ {నిగమవినుత - వేదములచే స్తుతింపబడు వాడు, విష్ణువు}; సత్కృపామూర్తి = విష్ణుమూర్తీ {సత్కృపామూర్తి - మంచి దయకు స్వరూపము ఐనవాడు, విష్ణువు}; **యో** - ఓ = ఓ; **దేవచక్రవర్తి** - దేవచక్రవర్తీ = విష్ణుమూర్తీ {దేవచక్రవర్తి - దేవతలకి చక్రవర్తి, విష్ణువు};

3-312-చ.| **భవదుదరప్రభూతమగు** - భవత్ = నీయొక్క; ఉదర = ఉదరమున; ప్రభూతము = చక్కగాపుట్టినది; అగు = అయిన; **పద్మమునందు** - పద్మము = పద్మము; అందున్ = లో; **వసించియున్ననే నవిరళతావకీన కలితాంశమునం దనరారు** - వసించి = నివసిస్తూ; ఉన్న = ఉన్నట్టి; నేన్ = నేను; అవిరళ = అపారమైన; తావకీన = నీయొక్క; కలిత = కూడిన; అంశమునన్ = అంశతో; తనరారు = అతిశయించు; **విశ్వముందవిలి** - విశ్వమున్ = భువనములను; తవిలి = పూనుకొని; **రచించుచున్** - రచించున్ = రచించుతూ; **బహువిధములఁబల్కెడి** - బహు = అనేక; విధములన్ = విధములుగా; పల్కెడి = చెప్పెడి; **వేదజాలముల్** - వేద = వేదముల; జాలముల్ = సమూహములు; **శివతరమై** - శివతరము = మిక్కిలిశుభకరము {శివము - శివతరము - శివతమము}; ఐ = అయ్యి; **ఫలింపఁగృపసేయుము** - ఫలింపన్ = ఫలితమిచ్చునట్లు; కృపన్ = దయ; చేయుము = చేయుము; భక్తఫలప్రదాయకా = విష్ణుమూర్తీ {భక్తఫలప్రదాయకుడు - భక్తులకు తగిన ఫలితము ఇచ్చువాడు, విష్ణువు};

3-313-చ.| అని = అని; యనుకంపదోఁప - అనుకంప = జాలి; తోపన్ = కలుగునట్లు; వినయంబునఁజాఁగిలి - వినయంబునన్ = వినయముగా; చాగిలి = సాష్టాంగపడి; మ్రొక్కి = నమస్కరించి; చారులోచనసరసీరుహుండగుచు - చారు = అందమైన; లోచన = కనులు అను; సరసీరుహుడు = పద్మములుకలవాడు; అగుచున్ = అవుతూ; సర్వజగత్పరికల్పనారతిందనరిన - సర్వ = సమస్త; జగత్ = భువనములను; పరికల్పనా = చక్కగాసృష్టించు; రతిన్ = ఆసక్తిలో; తనరిన = అతిశయించిన; నన్నుఁబ్రోచుటకుఁదానిటు - నన్నున్ = నన్ను; ప్రోచుటకున్ = కాపాడుటకు; తాన్ = తను; ఇటు = ఈవిధముగా; సన్నిధియైన - సన్నిధి = ప్రత్యక్షము; ఐన = అయిన; యీశ్వరుండనయము - ఈశ్వరుండు = విష్ణుమూర్తి {ఈశ్వరుడు - ఈశత్వము (ప్రభావము) కలవాడు , ప్రభువు, విష్ణువు}; అనయమున్ = అవశ్యము; నా = నాయొక్క; దుఃఖము - దుఃఖమున్ = దుఃఖమును; దయామతిఁబాపెడునంచు - దయా = దయతోకూడిన; మతిన్ = మనసుతో; బాపెడున్ = పోగొట్టునుగాక; అంచున్ = అనుచూ; నమ్రుడై - నమ్రుడు = నమ్రతతోకూడినవాడు; ఐ = అయ్యి;

3-314-క.| వనరుహసంజాతుఁడు - వనరుహసంజాతుడు = బ్రహ్మదేవుడు {వనరుహసంజాతుడు- వనరుహము (నీట పుట్టిన, పద్మము) నందు చక్కగా పుట్టిన వాడు, బ్రహ్మదేవుడు}; నెమ్మనమున - నెఱ = నిండు; మనమ్మునన్ = మనసుతో; హర్షించెననుచు - హర్షించెన్ = సంతోషించెను; అనుచున్ = అనుచూ; మైత్రేయమహాముని - మైత్రేయ = మైత్రేయుడు అను; మహా = గొప్ప; ముని = ముని; ఘనుఁడగు - ఘనుడు = గొప్పవాడు; అగు = అయిన; విదురునకున్ - విదురున = విదురుని; కున్ = కి; వినయంబుననెఱుఁగఁజెప్పి - వినయంబునన్ = బహుచక్కగా; ఎఱుగన్ = తెలియునట్లు; చెప్పి = చెప్పి; వెండియుఁబలికెన్ - వెండియున్ = మరల; పలికెన్ = పలికెను;

3-315-మ.| వనజాతప్రభవుండు = బ్రహ్మదేవుడు {వనజాతప్రభవుడు - వనజాతము (పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; కేవలతపోవ్యాసంగుఁడై - కేవల = స్వచ్ఛమైన; తపస్ = తపస్సు అను; వ్యాసంగుడు = మిక్కిలిశ్రద్ధకలవాడు; ఐ = అయ్యి; పద్మలోచను = విష్ణుమూర్తి {పద్మలోచనుడు - పద్మముల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; గోవిందునవంతునాద్యుఁదనవాక్చక్తిన్ - గోవిందు = విష్ణుమూర్తి {గోవిందుడు - గోవుల (నీళ్ళ)కి ఒడయుడు, నారాయణుడు, విష్ణువు}; అనంతు = విష్ణుమూర్తి {అనంతుడు - అంతము లేనివాడు, విష్ణువు}; ఆద్యున్ = విష్ణుమూర్తి {ఆద్యుడు - శ్రేష్టుడు, విష్ణువు}; తన = తనయొక్క; వాక్ = వాక్కులకు గల; శక్తిన్ = శక్తికొద్దీ; నుతింపన్ = కీర్తింపగా; సుధాశనవంద్యుండు = విష్ణుమూర్తి {సుధాశనవంద్యుడు - సుధాశన (సుధను సేవించువారు, దేవతలు)కు వంద్యుడు (వందనము చేయతగ్గవాడు) , విష్ణువు}; ప్రసన్నుఁడై - ప్రసన్నుడు = ప్రసన్నముగఉన్నవాడు; ఐ = అయ్యి; నిఖిలవిశ్వస్థాపనాలోకనంబునఁజూచెన్ - నిఖిల = సమస్తమైన; విశ్వ = భువనములను; స్థాపన = సృష్టించవలెనని; ఆలోకనంబునన్ = ఆలోచనతో; చూచెన్ = చూసెను; విలయప్రభూతబహువాఃపూరంబులన్ - విలయ = ప్రళయమున; ప్రభూత = పుట్టిన; బహు = మిక్కిలి; వాః = జల; పూరంబులన్ = రాశులందు; వ్రేల్మిడిన్ = చిటికలో;

3-316-తే.| అట్లువొడగని - అట్లు = ఆవిధముగ; ఒడగని = చూసి; యార్తుఁడైనట్టి - ఆర్తుడు = ఆర్తిచెందినవాడు; ఐనట్టి = అయినట్టి; పద్మభవుని = బ్రహ్మదేవుని {పద్మభవుడు - పద్మమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు};

వాంఛితమాత్మఁదీర్పఁగఁదలచి - వాంఛితము = కోరినది; ఆత్మన్ = స్వయముగా; తీర్పన్ = తీర్చవలెనని; తలచి = అనుకొని; యతని - అతని = అతని; మోహనివారకమైనయట్టి - మోహ = మోహమును; నివారకము = నివారించునది; ఐన = అయిన; అట్టి = అటువంటి; యమృతరసతుల్యమధురవాక్యములననియె - అమృత = అమృతము అను; రస = రసమునకు; తుల్య = సరితూగు; మధుర = మధురమైన; వాక్యములన్ = మాటలతో; అనియెన్ = పలికెను;

3-317-చ.| తలకొని = శిరసావహించి; నీయొనర్చు - నీ = నీవు; ఒనర్చు = చేయు; పనిదప్పి - పని = పనిని; తప్పి = వదలి; మదిందలపోయు - మదిన్ = మనసున; తలపోయు = అనుకొనుచున్న; దుఃఖముందలఁగుము - దుఃఖమున్ = దుఃఖమునుండి; తలగుము = తొలగుము; నాదులీలకుఁబ్రధానగుణంబగు - నాదు = నాయొక్క; లీలన్ = లీలల; కున్ = కి; ప్రధాన = ముఖ్యమైన; గుణంబున్ = గుణము; అగు = అయిన; సృష్టికల్పనంబలవడఁజేయు - సృష్టిన్ = సృష్టిని; కల్పనంబున్ = చేయుటను; అలవడన్ = జరుగునట్లు; చేయు = చేసే; బుద్ధి - బుద్ధిన్ = బుద్ధిని; హృదయంబునఁజొన్పి - హృదయంబునన్ = హృదయములో; చొన్పి = ప్రవేశింపజేసి; తపస్సమాధినిష్ఠలనతిభక్తులన్ - తపస్ = తపస్సు; సమాధి = యోగసమాధి; నిష్ఠలన్ = నిష్ఠలతోను; అతి = మిక్కిలి; భక్తులన్ = భక్తి లలోను; ననుఁబ్రసన్నునిఁజేయుము - ననున్ = నన్ను; ప్రసన్నునిన్ = ప్రసన్నమైనవానిగా; చేయుము = చేయుము; చెందు - చెందున్ = తీరును; కోరికల్ = కోరికలు;

3-318-క.| నీవొనరించు - నీవు = నీవు; ఒనరించు = చేయు; తపోవిద్యావిభవవిలోకనీయమగు - తపస్ = తపస్సుఅనెడి; విద్య = విద్యయొక్క; విభవ = వైభవముచేత; విలోకనీయము = చూడచక్కనిది; అగున్ = అయిన; నీసృష్టింగావింపుము - నీ = నీయొక్క; సృష్టిన్ = సృష్టిని; కావింపుము = చేయుము; లోకంబులలోవెలిగెడి - లోకంబులున్ = లోకములు; లోన్ = అందు; వెలిగెడి = ప్రకాశించు; నన్నుఁగందు - నన్నున్ = నన్ను; కందు = చూచెదవు; లోకస్తుత్య - లోక = లోకములుచే; స్తుత్యా = స్తుతింపబడువాడ;

3-319-క.| నాలోని - నా = నా; లోని = లోపలి; జీవకోటులు - జీవ = జీవములు; కోటులు = సమస్తమును; వాలాయము - వాలాయమున్ = అవశ్యము; నీకుఁగానవచ్చునిపుడు - నీకున్ = నీకు; కానవచ్చు = కనిపించును; ఇపుడు = ఇప్పుడు; నీవాలోకింపుము - నీవు = నీవు; ఆలోకింపుము = చూడుము; దారువిలోలహుతాశనునికరణి - దారు = కట్టెలయందు; విలోల = చక్కగాచరిస్తున్న; హుతాశనుని = అగ్నిహోత్రుని; కరణి = వలె; లోకస్తుత్యా - లోక = లోకములచే; స్తుత్యా = స్తుతింపబడువాడ;

3-320-సీ.| నలువొందనఖిలజీవులంయందుఁగల - నలువొందన్ = నేర్పు; ఒందన్ = ఒప్పునట్లు; అఖిల = సమస్త; జీవులు = ప్రాణులు; అందున్ = అందు; కల = ఉన్నట్టి; నన్నుఁదెలసి - నన్నున్ = నన్ను; తెలసి = తెలుసుకొని; సేవింపుము = సేవింపుము; నలినగర్భ = బ్రహ్మదేవుడా {నలినగర్భుడు - నలినము (పద్మము)న గర్భుడు (పుట్టినవాడు), విష్ణువు}; భవదీయదోషముల్ - భవదీయ = నీయొక్క; దోషముల్ = దోషములు; వాయును - పాయును = తొలగును; భూతేంద్రియాశ్రయవిరహితమై - భూత = పంచభూతముల; ఇంద్రియ = దశేంద్రియముల; ఆశ్రయ = ఆశ్రయించుటలు; విరహితము = పూర్తిగా లేనిది; ఐ = అయ్యి; విశుద్ధమైన - విశుద్ధము = పరిశుద్ధము; ఐన = అయిన; జీవుని = జీవుని;

విమలాంతరాత్ముఁడనైన - విమల = నిర్మలమైన; అంతరాత్ముడను = అంతరాత్మ ఐనవాడను; ఐన = అయిన; ననునేకముగఁజూచు - ననున్ = నన్ను; ఏకముగన్ = నేను తప్పనితరము లేదని ; చూచు = చూచెడి; నరుఁడు - నరుడు = మానవుడు; మోక్షపదమార్గవర్తియై - మోక్షపద = పరమపదము యొక్క ; మార్గ = మార్గమును; వర్తి = అనుసరించువాడు; ఐ = అయ్యి; భాసిల్లు = ప్రకాశించును; బ్రహ్మాండమందును - బ్రహ్మాండము = బ్రహ్మాండము; అందునున్ = లో; వివిధకర్మానురూప - వివిధ = వివిధరకముల; కర్మ = కర్మములకు; అనురూప = అనుకూలమైన;

3-320.1-తే.| పద్ధతులఁజేసి - పద్ధతులన్ = మార్గములను; చేసి = వలన; పెక్కురూపంబులనొందు - పెక్కు = అనేక; రూపంబులన్ = స్వరూపములను; ఒందు = పొందెడి; జీవతతి - జీవ = జీవములు; తతిన్ = సముహములను; రచియించు = సృష్టించు; నీ = నీయొక్క; చిత్తమెపుడు - చిత్తము = మనసు; ఎప్పుడున్ = ఎల్లప్పుడును; మత్పదాంబుజయుగళంబుమరగియున్న - మత్ = నాయొక్క; పద = పాదములు అను; అంబుజ = పద్మముల {అంబుజ - అప్పు (నీటి)లో పుట్టునది, పద్మము}; యుగళంబున్ = జంటను; మరగి = మోహించి, అలవాటుపడి; ఉన్న = ఉన్నట్టి; కతన = కారణము చేత; రాజసగుణమునఁగలుగదనఘ - రాజస = రాజస; గుణమునన్ = గుణము; కలుగదు = కలుగదు; అనఘా = పుణ్యుడా;

3-321-క.| వినుమదియునుఁగాక - వినుము = వినుము; అదియునున్ = అంతే; కాక = కాకుండగ; ప్రాణులకనయమునెఱుఁగంగరాని - ప్రాణుల = జీవుల; కున్ = కు; అనయమున్ = అవశ్యమున్; ఎఱుగన్ = తెలియుటకు; రాని = రాని; యనఘుఁడఁదేజోధనుఁడఁబరేశుఁడ - అనఘుడన్ = పాపము అంటనివాడను; తేజోధనుడన్ = తేజస్సు అను ధనము కలవాడను; పరేశుడన్ = పరమమైన ప్రభువును; నీచేతనుగానంబడితినిదె - నీ = నీ; చేతనున్ = చేతను; కానంబడితిన్ = చూడబడితిని; ఇదె = ఇదిగో; సరోజజ = బ్రహ్మదేవుడా {సరోజజుడు - సరోజము (పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; కంటె = చూసితివా;

3-322-వ.| మఱియు - మఱియున్ = ఇంకనూ; భూతేంద్రియగుణాత్ముండనియు - భూత = పంచభూతములు; ఇంద్రియ = దశేంద్రియములు; గుణ = త్రిగుణములు; ఆత్ముండన్ = తానేయైవాడను; అనియున్ = అనియూ; జగన్మయుండనియు - జగత్ = భువనములను; మయుండను = అంతయూ నిండినవాడను; అనియున్ = అనియూ; నన్ను - నన్నున్ = నన్ను; నీ = నీయొక్క; చిత్తంబునందుఁదలంపుము - చిత్తంబున్ = మనసు; అందున్ = లో; తలంపుము = స్మరింపుము; తామరసనాళవివరపథంబు - తామరస = పద్మముయొక్క; నాళ = తూడు, కాడ; వివర = కన్నము యొక్క; పథంబున్ = మార్గము; వెంటంజని - వెంటన్ = వెంట; చని = వెళ్లి; జలంబులలోనంజూడంగోరినట్టి - జలంబుల = నీటి; లోనన్ = లోపల; చూడన్ = చూడవలెనని; కోరిన = కోరిన; అట్టి = అటువంటి; మదీయస్వరూపంబు - మదీయ = నాయొక్క; స్వరూపంబున్ = స్వరూపము;

3-323-క.| నీకిపుడుగానబడె - నీకున్ = నీకు; ఇపుడు = ఇప్పుడు; కానబడెన్ = కనబడినది; నాకులకునురగపతిపినాకులకైనన్ - నాకుల = దేవతల {నాకులు - నాక (స్వర్గ) లోకమున ఉండు వారు, దేవతలు}; కున్ =

కు; ఉరగపతి = ఆదిశేషుడు {ఉరగపతి - ఉరగము (పాములు)కు పతి, ఆదిశేషుడు}; పినాకులన్ = శివులకును {పినాకుడు - పినాకము అను విల్లు ధరించువాడు, శివుడు}; ఐనను = అయినను; వాకొనఁగందలపోయను - వాకొనగన్ = పలుకుటకును; తలపోయన్ = ఊహించుటకును; రాకుండు = వీలుకానివి; మదీయరూపరమ్యత్వంబుల్ - మదీయ = నాయొక్క; రూప = రూపములు; రమ్యత్వంబుల్ = మనోహరత్వములు;

3-324-క.| కావున = కావున; మచ్చారిత్రకథావిలసితమైన - మత్ = నాయొక్క; చరిత్ర = వర్తనలు; కథా = కథలుతో; విలసితము = విలసిల్లునది; ఐన = అయిన; సుమహితస్తవము - సు = గొప్ప; మహిత = మహిమ కల; స్తవము = స్తోత్రము; జగత్పావనము - జగత్ = భువనములను; పావనము = పవిత్రముచేయునది; విగతసంశయభావుండవై - విగత = విడిచిపెట్టిన; సంశయ = సంశయములుకల; భావుండవు = భావములు కలవాడవు; ఐ = అయ్యి; బుద్ధినిలుపు - బుద్ధిన్ = మనసున; నిలుపు = నిలుపుము; పంకజజన్మా = బ్రహ్మదేవుడా {పంకజజన్ముడు - పంకజ (పద్మము)న పుట్టినవాడు, విష్ణువు};

3-325-క.| సగుణుఁడనై - సగుణుడను = గుణములను కూడినవాడను; ఐ = అయ్యి; లీలార్థము - లీల = లీలల; అర్థము = కోసము; జగములఁగల్పింపఁదలచు - జగములన్ = లోకములను; కల్పింపన్ = సృష్టింపను; తలచు = సంకల్పించు; చతురుని - చతురున్ = నేర్పరుని; నన్నున్ = నన్ను; సగుణునిఁగా - సగుణునిగా = గుణములతో కూడినవానిగా ; నుతియించితి = స్తుతించితివి; తగ - తగన్ = చక్కగా; సంతసమయ్యె - సంతసము = సంతోషము; అయ్యెన్ = ఆయెను; నాకుఁదామరసంభవా - నాకున్ = నాకు; తామరససంభవా = బ్రహ్మదేవుడా {తామరససంభవుడు - పద్మములో పుట్టిన వాడు, విష్ణువు};

3-326-క.| ఈ = ఈ; మంజుస్తవరాజము - మంజు = మనోహరమైన; స్తవ = స్తోత్రములలో; రాజమున్ = శ్రేష్టమైనది; నీ = నీయొక్క; మనమునఁజింతఁదక్కి - మనమునన్ = మనసులో; చింతన్ = దుఃఖమును; తక్కి = విడిచిపెట్టి; నిలుపుము = ధరించుము; భక్తిన్ = భక్తితో; ధీమహిత - ధీ = బుద్ధి యందు; మహిత = మహిమ కల వాడా ; నీ = నీయొక్క; మనంబునఁగామించిన - మనంబునన్ = మనసులో; కామించిన = కోరిన; కోర్కులెల్లఁగలుగుంజుమ్మీ - కోర్కులు = కోరికలు; ఎల్లన్ = సర్వమునూ; కలుగున్ = సిద్ధించును; సుమీ = సుమా;

3-327-క.| అనుదినమునుద్రిజగత్పావనమగునీ - అనుదినమునున్ = ప్రతిరోజు; త్రిజగత్ = మూడులోకములను {త్రిజగత్తులు - భూ ఊర్ధ్వ అధో లోకములు - ఇంకోవిధముగ భూ భువర్ సువర్ లోకములు}; పావనము = పవిత్రముచేయునది; అగున్ = అయిన; ఈ = ఈ; మంగళస్తవంబుఁబఠింపన్ - మంగళ = శుభకరమైన; స్తవంబున్ = స్తోత్రమును; పఠింపన్ = చదివినను; వినినను = వినిననూ; జనులకు - జనుల = మానవుల; కున్ = కు; నేఁబొడగనఁబడుదునవాప్తసకలకాముఁడనగుచున్ - నేన్ = నేను; పొడగనబడుదును = ధర్శింపబడుదును; అవాప్త = పొందబడిన; సకల = సమస్త; కాముడను = కామములు కలవాడను; అగుచున్ = అవుతూ;

3-328-తే.| **వనతటాకోపనయనవివాహదేవభవననిర్మాణ** - వన = వనములు; తటాక = చెరువులు; ఉపనయన = ఉపనయనములు; వివాహ = వివాహములు; దేవభవన = దేవాలయములు; నిర్మాణ = నిర్మించుటలు; **భూమ్యాది** - భూమి = భూమి; ఆది = మొదలగు; **వివిధదాన** - వివిధ = వివిధరకములు; దాన = దానములు; **జపతపోవ్రతయోగయజ్ఞముల** - జప = జపములు; తపస్ = తపస్సులు; యోగ = యోగములు; యజ్ఞముల = యజ్ఞముల యొక్క; ఫలము = ఫలితము; **మామకస్తవఫలము** - మామక = మాయొక్క; స్తవ = స్తవము యొక్క; ఫలము = ఫలితము; **సమంబుగాదు** - సమంబున్ = సమానము; కాదు = కాదు;

3-329-క.| **జీవావళిఁగల్పించుచుఁ** - జీవ = జీవముల; ఆవలిన్ = సమస్తసమూహమును; కల్పించుచున్ = సృష్టించుచూ; **జీవావలిలోనఁదగ** - జీవ = జీవముల; ఆవలిన్ = సమస్తసమూహము; లోనన్ = లోపలను; తగన్ = అవశ్యము; **వసించుచుఁబ్రియవస్త్వావలిలోపలఁబ్రియవస్త్వావలియై** - వసించుచున్ = నివసిస్తూ; ప్రియ = ప్రియమైన; వస్తు = వస్తువుల; ఆవలిన్ = సమూహము; లోపలన్ = లోపల; ప్రియ = ప్రియమైన; వస్తు = వస్తువుల; ఆవలిన్ = సమూహము; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **నన్నునిశముఁబ్రీతిన్** - నన్నున్ = నన్ను; అనిశమున్ = ఎల్లప్పుడును; ప్రీతిన్ = ప్రీతితో;

3-330-క.| **తలఁపుము** - తలపుము = స్మరింపుము; **మత్ప్రీతికినై** - మత్ = నాయొక్క; ప్రీతిన్ = ప్రీతి; కిన్ = కొరకు; ఐ = అయ్యి; **కలిగించితి** - కలిగించితిన్ = సృష్టించితిని; **నిన్నుభువనకారణ** - నిన్నున్ = నిన్ను; భువనకారణ = బ్రహ్మదేవుడా {భువనకారణుడు - భువనముల సృష్టికి కారణము ఐనవాడు, బ్రహ్మదేవుడు}; **నాలోపలనడఁగి** - నా = నా; లోపలన్ = లోపలనే; అడగి = అణగి; **యేకమై** - ఏకము = లీనము; ఐ = అయ్యి; **నిశ్చలగతి** - నిశ్చల = చలనములేని; గతిన్ = విధముగ; **వసియించియున్న** - వసించి = నివసించి; ఉన్న = ఉన్నట్టి; **జగములనెల్లన్** - జగములన్ = భువనములను; ఎల్లన్ = సమస్తమును;

3-331-తే.| **తగనహంకారమూలతత్త్వంబునొంది** - తగన్ = అవశ్యమున్; అహంకార = అహంకారము; మూల = ముఖ్యమైన; తత్త్వంబున్ = తత్త్వమును; ఒంది = పొంది; **నీవు** - నీవున్ = నీవు; **పుట్టింపుమనుచు** - పుట్టింపుము = సృష్టింపుము; అనుచున్ = అని; **రాజీవభవుఁడు** - రాజీవభవుడు = బ్రహ్మదేవుడు {రాజీవభవుడు - రాజీవము (పద్మము)నందు పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; **వినఁగనానతి** - వినగన్ = వింటూవుండగా; ఆనతిన్ = ఆజ్ఞ; **యిచ్చి** - ఇచ్చి = ఇచ్చి; **యవ్వనజనాభుఁడంతనంతర్హితుండయ్యెననఘచరిత** - ఆ = ఆ; వనజనాభుడు = విష్ణుమూర్తి {వనజనాభుడు - పద్మము బొడ్డున కలవాడు, విష్ణువు}; అంతన్ = అంతట; అంతర్హితుండు = అదృశ్యుడు; అయ్యెన్ = ఆయెను; అనఘచరిత = పుణ్యవర్తనా;

3-332-క.| అని = అని; చెప్పి = చెప్పి; **మైత్రేయునిఁగనుఁగొని** - మైత్రేయునిన్ = మైత్రేయుడిని; కనుగొని = చూసి; విదురుండు = విదురుడు; **పలికెఁగడుముదమొప్పన్** - పలికెన్ = పలికెను; కడు = మిక్కిలి; ముదము = సంతోషము;

ఒప్పన్ = ఒప్పునట్లు; జననుత = జనులచేకీర్తింపబడువాడ; నలినదళాక్షుఁడుసనినంబద్మజుఁడు - నలినదళాక్షుడు = విష్ణుమూర్తి {నలినదళాక్షుడు - నలినము (పద్మము) వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; చనినన్ = వెళ్ళిన పిమ్మట; పద్మజుడు = బ్రహ్మదేవుడు {పద్మజుడు - పద్మమున పుట్టినవాడు}; దేహసంబంధమునన్ - దేహ = శరీరములకు; సంబంధమున్ = సంబంధించినదియును;

3-333-క.| మానససంబంధంబునుబూనిన - మానస = మనసునకు; సంబంధంబునున్ = సంబంధించినదియును; పూనిన = ధరించిన; యీ - ఈ = ఈ; సర్గమెట్లు - సర్గమున్ = సృష్టిని; ఎట్లు = ఏవిధముగ; పుట్టించె - పుట్టించెన్ = సృష్టించెను; దయాంభోనిధివై - దయా = దయకు; అంభోనిధివి = సముద్రము వంటి వాడవు {అంబోనిధి - నీటికి నిధివంటిది, సముద్రము}; ఐ = అయ్యి; నాకింతయు - నాకున్ = నాకు; ఇంతయున్ = ఇదంతయును; మానుగఁనెఱిఁగింపవయ్య - మానుగన్ = మనోజ్ఞముగా; ఎఱిగింపు = తెలుపుము; అయ్య = తండ్రి; మహితవిచారా - మహిత = మహిమాన్వితమైన; విచార = విచక్షణము కలవాడ;

3-334-వ.| అనవుడునమ్మునివరేణ్యుండు - అనవుడున్ = అనగా; ఆ = ఆ; ముని = మునులలో; వరేణ్యుండు = శ్రేష్టుడు; విదురునకిట్లనియెఁబుండరీకాక్షవరదానప్రభావంబునంబంకజాసనుండు - విదురున = విదురుని; కున్ = కి; ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = పలికెను; పుండరీకాక్ష = విష్ణుని {పుండరీకాక్షడు - పుండరీకము (పద్మము)ల వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; వర = వరము; దాన = ఇచ్చిన; ప్రభావంబునన్ = ప్రభావము వలన; పంకజాసనుండు = బ్రహ్మదేవుడు {పంకజాసనుడు - పంకజము (పద్మము)న ఆసీనుడు (ఉన్నవాడు), బ్రహ్మదేవుడు}; శతదివ్యవత్సరంబులు - శత = నూరు; దివ్యవత్సరంబులు = దివ్యసంవత్సరములు; భగవత్పరంబుగాఁ దపంబుఁగావించి - భగవత్ = విష్ణుమూర్తికి {భగవంతుడు - మహిమాన్వితుడు, విష్ణువు}; పరంబుగా = సమర్పణంబుగా; తపంబున్ = తపస్సును; కావించి = చేసి; తత్కాలవాయువుచేఁగంపితంబగు - తత్ = ఆ; కాల = సమయమందలి; వాయువు = వాయువు; చేన్ = చేత; కంపితంబు = కంపించునది; అగు = అయిన; నిజనివాసంబయిన - నిజ = తన; నివాసంబున్ = నివసించుస్థలము; అయిన = అయిన; పద్మంబున - పద్మంబునన్ = పద్మములో; వాయువును - వాయువునున్ = వాయువును; జలంబులనుగనుంగొని - జలంబునున్ = జలములను; కనుంగొని = కనుగొని; యాత్మీయతపశ్శక్తిచేతనభివృద్ధింబొందిన - ఆత్మీయ = స్వంత; తపస్ = తపస్సు యొక్క; శక్తి = శక్తి; చేతన్ = చేత; అభివృద్ధిన్ = అభివృద్ధిని; పొందినన్ = సాధించిన; విద్యాబలంబున - విద్యా = విద్య యొక్క; బలంబునన్ = బలముతో; వాయువులు = వాయువులు; బంధించి = బంధించి; తోయంబులతోడనొక్క - తోయంబులన్ = తోయములు; తోడన్ = తోబాటు; ఒక్క = ఒక; తోయంబు = సారిగా; సమస్తంబునుంగ్రోలి - సమస్తంబునున్ = అంతటిని; గ్రోలి = తాగి; యంత - అంతన్ = అంతట; గగనవ్యాప్తియగు - గగన = ఆకాశమంతా; వ్యాప్తిన్ = వ్యాపించినది; అగు = అయిన; జలంబునుగనుంగొని - జలంబున్ = జలములను; కనుంగొని = చూసి;

3-335-ఉ.| వారిజసంభవుండు = బ్రహ్మదేవుడు {వారిజసంభవుండు - వారిజ (పద్మము)న పుట్టిన వాడు, బ్రహ్మదేవుడు}; బుధవంద్యుఁడు - బుధవంద్యుడు = బ్రహ్మదేవుడు {బుధవంద్యుడు - బుధులచే నమస్కరింపబడువాడు, బ్రహ్మదేవుడు}; చిత్తమునందలంచె - చిత్తమునన్ = మనసులో; తలంచెన్ = స్మరించెను; దైత్యారిఁబయోవిహారి - దైత్యారిన్ = విష్ణుని {దైత్యారి - రాక్షసులకు శత్రువు, విష్ణువు}; పయోవిహారిన్ = విష్ణుని {పయోవిహారి - జలములలో విహరించువాడు, విష్ణువు}; సముదంచితహారి - సముదంచితహారిన్ = విష్ణుని {సముదంచితహారి - చక్కగా ఒప్పుచున్న హారములు ధరించిన వాడు, విష్ణువు}; నతాఖిలామృతాహారి - నతాఖిలామృతాహారిన్ = విష్ణుని {నతాఖిలామృతాహారి - నమస్కరిస్తున్న సమస్త దేవతలు (అమృతాహారులు) కలవాడు , విష్ణువు}; రమాసతీహృదయహారినుదారి - రమాసతీహృదయహారిన్ = విష్ణుని {రమాసతీహృదయహారి - రమాసతి (లక్ష్మీదేవి) హృదయమునకు మనోహరుడు , విష్ణువు}; ఉదారిన్ = విష్ణుని {ఉదారి - ఉదారమైన స్వభావము కలవాడు, విష్ణువు}; విదూరభూరిసంసారి - విదూరభూరిసంసారిన్ = విష్ణుని {విదూరభూరిసంసారి - మిక్కిలి దూరముగా ఉంచబడిన భయంకరమైన సంసారము కలవాడు , విష్ణువు}; భవప్రహారి - భవప్రహారిన్ = విష్ణుని {భవప్రహారి - భవ (సంసార) బంధములను తెగగొట్టువాడు, విష్ణువు}; విలసన్నుతసూరినఘారినయ్యెడన్ - విలసన్నుతసూరిన్ = విష్ణుని {విలసన్నుతసూరిన్ - విలసత్ (చక్కగా) సన్నుత (కీర్తించు) సూరి (జ్ఞానులు) కలవాడు, విష్ణువు}; అఘారిన్ = విష్ణుని {అఘారి - అఘము (పాపము)లను హరించువాడు, విష్ణువు}; ఆ = ఆ; ఎడన్ = సమయమున;

3-336-తే.| అట్లుదలఁచి - అట్లు = ఆవిధముగ; తలచి = స్మరించి; సరోజజుండంబుజమును - సరోజజుండు = బ్రహ్మదేవుడు {సరోజజుడు - సరోజము (పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; అంబుజమును = పద్మమును {అంబుజము - అప్పు (నీటి)లో పుట్టునది, పద్మము}; గగనతలంబునఁజూచి - గగన = ఆకాశ; తలంబున్ = భాగమున; చూచి = చూసి; యా - ఆ = ఆ; కమలకోశలీనమైయున్న - కమల = కమలము యొక్క; కోశ = మొగ్గ; లీనము = లోనిమిడినవి; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; లోకవితానములనునొయ్యఁబొడఁగని - లోక = లోకముల; వితానములనున్ = సమూహములను; ఒయ్యన్ = అవశ్యము; పొడగని = చూసి; హరిచే - హరి = విష్ణుని {హరి - బాధలను హరించువాడు, విష్ణువు}; చేన్ = చే; నియుక్తుఁడైన - నియుక్తుడు = నియమింపబడినవాడు; ఐన = అయిన;

3-337-తే.| వానిఁగాఁదన్నుఁదలఁచి - వానిగాన్ = వానిగా; తన్నున్ = తనను; తలచి = భావించి; యవ్వనరుహంబు - ఆ = ఆ; వనరుహంబున్ = పద్మము {వనరుహము - వనము (నీటి) లో పుట్టినది, పద్మము}; లోపలికిఁబోయి - లోపలి = లోపలి; కిన్ = కి; పోయి = వెళ్ళి; మున్నందులోననున్న - మున్ను = ముందే; అందులోనన్ = అందులోపల; ఉన్న = ఉన్నట్టి; ముజ్జగంబులఁజూచి - మూడు = మూడు {ముజ్జగములు - భూ భువర్ సువర్ లోకములు - భూమి ఊర్ధ్వ అధో లోకములు మూడు}; జగంబులన్ = లోకములను; చూచి = చూసి; యిమ్ముల - ఇమ్ములన్ = చక్కగా, ఇంపుగా; సృజించె - సృజించెన్ = సృష్టించెను; మఱి = మరి; చతుర్దశభువనముల్ - చతుర్దశ = పద్నాలుగు (14) {చతర్దశభువనములు - 1 భూలోకము 2 భువర్లోకము 3 సువర్లోకము 4 మహర్లోకము 5 జనలోకము 6 తపోలోకము 7 సత్యలోకము (ఈ 7 ను ఊర్ధ్వలోకములు) 1 అతలము 2 వితలము 3 సుతలము 4 రసాతలము 5 మహాతలము 6 తలాతలము 7 పాతాళము (ఈ 7 ను అధోలోకములు)}; భువనముల్ = లోకములను; మహిమఁజేసి - మహిమన్ = మహిమ; చేసి = వలన;

3-338-క.| పరఁగ - పరగన్ = ప్రసిద్ధిచెందునట్లు; సుధాశనతిర్యఙ్నరవివిధస్థావరాది - సుధాశన = దేవతలు {సుధాశన - సుధ (అమృతము) ను ఆశన (తాగు) వారు, దేవతలు}; తిర్యక్ = జంతువులు {తిర్యక్ - చలనముకలవి, జంతువులు}; నర = నరులు; వివిధ = అనేకరకముల; స్థావర = వృక్షములు {స్థావరములు - చలనములేనివి, వృక్షాదులు}; ఆది = మొదలగు; నానాసృష్టి - నానా = అనేకరకములుగ; సృష్టిన్ = సృష్టిని; స్ఫురణనజుండొనరించెంబరువడి - స్ఫురణన్ = తెలియునట్లు; అజుండు = బ్రహ్మదేవుడు {అజుడు - జన్మములు లేనివాడు, బ్రహ్మదేవుడు}; ఒనరించెన్ = చేసెను; పరువడి = క్రమముగా; నిష్కామధర్మఫలరూపమునన్ - నిష్కామ = కోరికలు లేని ; ధర్మ = ధర్మమునకు; ఫల = ఫలితము అయిన; రూపమునన్ = విధముగ;

3-339-వ.| ఇట్లు = ఈవిధముగా; భువనంబులఁబద్మజుండుగల్పించెనని - భువనంబులన్ = లోకములను; పద్మజుండు = బ్రహ్మదేవుడు {పద్మజుడు - పద్మమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; కల్పించెను = సృష్టించెను; అని = అని; మైత్రేయుండు = మైత్రేయుడు; విదురునకెఱింగించిన - విదురున్ = విదురుని; కిన్ = కి; ఎఱింగించినన్ = తెలుపగా;

3-340-క.| విదురుఁడు - విదురుడు = విదురుడు; దురితావనిభృద్భిదురుఁడు - దురిత = పాపములు అను; అవనీభృత్ = పర్వతములను; భిదురుడు = భేదించువాడు, వజ్రాయుధము వంటివాడు; మునివరునిఁజూచి - ముని = మునులలో; వరులలో = శ్రేష్టుని; చూచి = చూసి; ప్రియము = ప్రేమ; మనమునంగదురఁగనిట్లని - మనమునన్ = మనసులో; కదురగన్ = కలుగగ; ఇట్లు = ఈవిధముగా; అని = అని; పలికెనతిదురంతంబయిన - పలికెన్ = పలికెను; అతి = మిక్కిలి; దురంతంబున్ = అంతములేనివి; అయిన = అయిన; విష్ణుదేవుని - విష్ణు = విష్ణువు అను; దేవుని = దేవుడి; మహిమన్ = మహిమతో;

3-341-తే.| అమరె - అమరెన్ = అమరినవి; భువనంబులతనికాలాఖ్యతయును - భువనంబులు = లోకములు; అతని = అతనిచే సృష్టంపబడిన; కాల = కాలము యొక్క; ఆఖ్యాతయును = స్వభావమును; గణుతిసేయు - గణుతిసేయ = లెక్కించు విధానము ; తదీయలక్షణములర్థి - తదీయ = దాని; లక్షణముల్ = లక్షణములు; అర్థిన్ = కోరి; నాకునెఱిఁగింపుమయ్య - నాకున్ = నాకు; ఎఱిగింపుము = తెలుపుము; అయ్య = తండ్రి; వివేకచరిత = వివేకముతో వర్తించువాడ; యనిన - అనిన = అనగా; మైత్రేయుఁడవ్విదురునకుననియె - మైత్రేయుడు = మైత్రేయుడు; ఆ = ఆ; విదురున్ = విదురుని; కున్ = కి; అనియెన్ = చెప్పెను;

3-342-సీ.| ఆద్యంతశూన్యంబునవ్యయంబై - ఆది = మొదలు; అంత = తుది; శూన్యంబున్ = లేనిది; అవ్యంబున్ = క్షయములేనిది; ఐ = అయ్యి; తగు = తగిన; తత్త్వమింతకునుపాదానమగుట - తత్త్వము = తత్త్వము; ఇంత = దీనంత; కునున్ = కును; ఉపాదానము = ప్రధానకారణము; అగుటన్ = అగుట వలన; గుణవిషయములుగైకొని - గుణ = త్రిగుణముల; విషయములున్ = ఇంద్రియార్థములు; కైకొని = స్వీకరించి; కాలమును = కాలమును; మహదాదిభూతములుదన్నాశ్రయింపఁగాలానురూపంబుఁగైకొని - మహత్ = మహత్తు; ఆదిభూతములు =

పంచభూతములు; తన్నున్ = తనను; ఆశ్రయింపన్ = ఆశ్రయించగా; కాల = కాలము; అను = అను; రూపంబున్ = రూపమును; కైకొని = స్వీకరించి; **యీశుండుదనలీలకై** - ఈశుండు = ఈశ్వరుడు; తన = తన; లీలన్ = లీల; కై = కొరకు; **తనుఁదా** - తనున్ = తనను; తాన్ = తాను; **సృజించె గరమొప్ప నఖిలలోకములందుఁ దానుండుఁ దనలోన నఖిలంబుఁ దనరుచుండుఁ గాన** - సృజించెన్ = సృష్టించెను; కరము = అత్యుత్తమగ; ఒప్పన్ = ఒప్పునట్లు; అఖిల = సమస్తమైన; లోకములన్ = లోకములు; అందున్ = లోపల; తాన్ = తాను; ఉండున్ = ఉండును; తన = తన; లోనన్ = లోపల; అఖిలంబున్ = సమస్తమును; తనరుచున్ = అతిశయించుచూ; ఉండున్ = ఉండును; కాన = కావున;

3-342.1-తే.| **విశ్వమునకుఁగార్యకారణములుదాన** - విశ్వమున్ = భువనమున; కున్ = కు; కార్య = కార్యములును; కారణములున్ = కారణములును; తానన్ = తానేయైవాడు; **యమ్మహాపురుషుని** - ఆ = ఆ; మహా = గొప్ప; పురుషునిన్ = పురుషుని; **తనువువలనఁబాసి** - తనువు = శరీరము; వలనన్ = నుండి; పాసి = బయటకువచ్చి; **విశ్వంబువెలియై** - విశ్వంబున్ = విశ్వమునకు; వెలి = వెలుపల ఉండునది; ఐ = అయ్యి; **ప్రభాసమొందె** - ప్రభాసమున్ = విరాజిల్లుటను; ఒందెన్ = పొందెను; **మానితాచార** - మానిత = మన్నింపదగు; ఆచార = ఆచరణలు కలవాడా; **యీవర్తమానసృష్టి** - ఈ = ఈ; వర్తమాన = ప్రస్తుతపు; సృష్టిన్ = సృష్టిని;

3-343-క.| **తెఱఁగొప్పనఖిలవిశ్వముఁబురుషోత్తము** - తెఱగున్ = చక్కనిక్రమత్వము; ఒప్పన్ = ఒప్పునట్లు; అఖిల = సమస్త; విశ్వమున్ = విశ్వము; పురుషోత్తమున్ = పురుషోత్తముని; **మాయచేతఁబుట్టుంబెరుఁగున్** - మాయ = మాయ; చేతన్ = చేత; పుట్టున్ = పుట్టును; పెరుగున్ = పెరుగును; **విరతింబొందుచునుండుంగరమర్థిన్** - విరతిన్ = నాశమును, మరణమును; పొందుచున్ = పొందుతూ; ఉండున్ = ఉండును; కరము = మిక్కిలి; అర్థిన్ = కుతూహలముగా; **భూతభావికాలములందున్** - భూత = జరిగిపోయిన; భావి = జరుగబోవు; కాలములున్ = కాలములు; అందున్ = లోనను;

3-344-వ.| అట్టి = అటువంటి; **సర్గంబు** - సర్గంబున్ = సృష్టిని; **నవవిధంబందుఁ బ్రాకృతవైకృతంబులు గాలద్రవ్యగుణంబులను** - నవ = తొమ్మిది; విధంబున్ = విధములు {నవవిధసృష్టి - ప్రాకృతసృష్టి (1 మహత్తు 2 అహంకారము 3 భూతసృష్టి 4 ఇంద్రియసృష్టి 5 దేవగణ 6 తామససృష్టి) మరియు వైకృతసృష్టి ( 7 స్థావరములు 8 తిర్యక్కులు 9 అర్వాక్ స్రోతము (నరులు))}; అందున్ = అందు; ప్రాకృత = ప్రాకృతములు (6రకములు); వైకృతంబులున్ = వైకృతములును (3రకములు); కాల = కాలము; ద్రవ్య = ద్రవ్యము; గుణంబులు = గుణములు; అను = అనే; **త్రివిధంబగు** - త్రి = మూడు; విధంబున్ = విధములు {త్రివిధసృష్టి - 1 కాలము 2 ద్రవ్యము 3 గుణము అను ఒకదాని పైనొకటి ఆధారపడు మూడు విదములు అయిన సృష్టి}; అగు = అయిన; **భేదంబుచేఁబ్రతిసంక్రమంబులగుచునుండు** - భేదంబున్ = భేదముల; చేన్ = చేత; ప్రతి = ఒకదానియందొకటి; సంక్రమంబులు = సంక్రమించునవి; అగుచున్ = అవుతూ; ఉండున్ = ఉండును; అందు = అందు; **మహత్తత్త్వంబు** - మహతత్త్వంబు = మహతత్త్వము; **ప్రథమసర్గంబు** - ప్రథమ = ఒకటవ; సర్గంబున్ = సృష్టి; అది = అది; **నారాయణసంకాశంబున** - నారాయణ = విష్ణుని {నారాయణుడు - నారములు (నీరు) యందు ఉండువాడు , విష్ణువు};

సంకాశంబుననన్ = ప్రకాశమున; గుణవైషమ్యంబునంబొందు - గుణ = గుణములలో; వైషమ్యంబునున్ = భేదములను; పొందున్ = పొందును; ద్రవ్యజ్ఞానక్రియాత్మకంబైన - ద్రవ్య = ద్రవ్యము; జ్ఞాన = జ్ఞానము; క్రియా = క్రియలు అనెడి; ఆత్మకంబున్ = రూపములు కలది; ఐన = అయిన; యహంకారతత్త్వంబు - అహంకార = అహంకారము కల; తత్త్వంబున్ = తత్త్వము; ద్వితీయసర్గంబు - ద్వితీయ = రెండవ; సర్గంబున్ = సృష్టి; శబ్దస్పర్శరూపరసగంధంబులను - శబ్ద = శబ్దము; స్పర్శ = స్పర్శము; రూప = రూపము; రస = రుచి; గంధంబులు = వాసనలు; అను = అను; పంచతన్మాత్రద్రవ్యశక్తియుక్తియుక్తంబైన - పంచతన్మాత్రలు = ఐదుతన్మాత్రలు; ద్రవ్య = ద్రవ్యము; శక్తి = శక్తి; యుక్తి = యుక్తి, నేర్పు; యుక్తంబున్ = కూడినది; ఐన = అయిన; పృథివ్యాదిభూతసర్గంబు - పృథివి = భూమి {పృథివ్యాది - పంచభూతములు - పృథివి నీరు వాయువు ఆకాశము తేజస్సు}; ఆది = మొదలగు; భూత = భూతముల; సర్గంబున్ = సృష్టి; మూడవదియైయుండు - మూడవది = మూడవది; ఐ = అయ్యి; ఉండున్ = ఉండును; జ్ఞానేంద్రియంబులైన - జ్ఞానేంద్రియంబులు = (పంచ) జ్ఞానేంద్రియములు; ఐన = అయిన; త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణంబులు।గర్మేంద్రియంబులైన - త్వక్కు = చర్మము; చక్షు = కళ్ళు; శ్రోత్ర = చెవులు; జిహ్వ = నాలుక; ఘ్రాణంబులున్ = ముక్కు లును; కర్మేంద్రియంబులు = (పంచ) కర్మేంద్రియములు; ఐన = అయిన; వాక్పాణిపాదపాయూపస్థములునను - వాక్ = నోరు; పాణి = చేతులు; పాద = పాదములు; పాయు = గుదము; ఉపస్థములున్ = మర్మావయవము లును; అను = అను; దశవిధేంద్రియజననంబు - దశ = పది; విధ = విధములైన; ఇంద్రియ = ఇంద్రియముల; జననంబున్ = సృష్టి; చతుర్థసర్గంబు - చతుర్థ = నాలుగవ; సర్గంబున్ = సృష్టి; సాత్వికాహంకారజనితంబైన - సాత్వికాహంకార = సాత్వికాహంకారముచే; జనితంబు = పుట్టినవి; ఐన = అయిన; సుమనోగణసర్గంబైదవసర్గంబై - సుమనస్ = దేవ {సుమనోగణములు - దేవగణములు - ఇవి ఇంద్రియ అధిదేవతలు మొదలగునవి}; గణ = గణముల; సర్గంబున్ = సృష్టి; ఐదవ = అయిదవ; సర్గంబున్ = సృష్టి; ఐ = అయ్యి; యొప్పు - ఒప్పున్ = ఒప్పి ఉన్నది; అది = అది; మనోమయంబైయుండు - మనోమయంబు = మనసున నిండినది; ఐ = అయ్యి; ఉండున్ = ఉండును; జీవలోకంబునకునబుద్ధికృతంబులైన - జీవ = జీవులు; లోకంబున్ = సమస్తముల; కున్ = కు; అబుద్ధి = అప్రయత్నముగ {అబుద్ధి - బుద్ధికి తెలియకుండగ, అప్రయత్నముగ}; కృతంబులు = చేయబడునవి; ఐన = అయిన; యావరణవిక్షేపంబులంజేయు - ఆవరణ = ఆచ్ఛాదముల; విక్షేపంబులన్ = కదలికలను; చేయు = చేసెడి; తామససర్గంబాఱవదైయుండు - తామస = తమోగుణపూరిత; సర్గంబున్ = సృష్టి; ఆఱవది = ఆరవది; ఐ = అయ్యి; ఉండున్ = ఉండును; ఇయ్యాఱునీశ్వరునకు - ఈ = ఈ; ఆఱున్ = ఆరును; ఈశ్వరున్ = ఈశ్వరున; కున్ = కు; లీలార్థంబయిన - లీలా = లీలల; అర్థంబున్ = కోసము; అయిన = అయిన; ప్రాకృతసర్గంబులయ్యె - ప్రాకృత = ప్రాకృత; సర్గంబులున్ = సృష్టులు; అయ్యెన్ = అయ్యెను; ఇంక = ఇంక; వైకృతసర్గంబులేడవది - వైకృత = వైకృత; సర్గంబులున్ = సృష్టులు; ఏడవది = ఏడవది; మొదలుగాఁగలుగునవి - మొదలుగా = మొదటిదిగా; కలుగునవి = కలుగునవి; వినిపింతు = వినిపించెదను; వినుము = వినుము; పుష్పోత్పత్తిరహితంబులై - పుష్ప = పువ్వులు; ఉత్పత్తి = ఏర్పడుట; రహితంబులు = లేనివి; ఐ = అయ్యి; ఫలించెడునశ్వత్థోదుంబరపనసన్యగ్రోధాదులైన - ఫలించెడు = పండ్లు పండే; అశ్వత్థ = రావిచెట్టు; ఔదంబర = అత్తిచెట్టు, మేడిచెట్టు; పనస = పనసచెట్టు; న్యగ్రోధ = జువ్విచెట్టు; ఆదులు = మొదలగునవి; ఐన = అయిన;

**వనస్పతులునుబుష్పితంబులై** - వనస్పతులును = వనస్పతులును; పుష్పితంబులు = పువ్వులు పూచునవి; ఐ = అయ్యి; **ఫలపాకాంతంబులయిన** - ఫలపాక = పంటకు రాగానే ; అంతంబులు = నశించునవి; అయిన = అయిన; **వ్రీహియవముద్గాజ్యోషధులునునారోహణానపేక్షంబులయిన** - వ్రీహి = వరి; యవ = గోధుమ; ముద్గ = పెసలు; ఆది = మొదలగు; ఓషధులును = ఓషధులును; ఆరోహణ = ఎక్కుటకు; అనపేక్షతంబులు = ఆవశ్యకత లేనివి; అయిన = అయివ; **మాలతీమల్లికాది** - మాలతీ = మాలతి; మల్లిక = మల్లిక; ఆది = మొదలగు; **లతలునుద్వక్సారంబులైన** - లతలునున్ = లతలును; త్వక్ = చర్మము, బెరడు; సారంబులు = గట్టిపడినవి; ఐన = అయిన; **వేణ్వాదులునుగఠినీభూతమూలంబులును** - వేణువు = వెదురు; ఆదులునున్ = మొదలగునవి; కఠినీభూత = గట్టిపడిన; మూలంబులును = వేళ్ళుకలవియును; **శిఖావిస్తృతంబులును** - శిఖా = శిఖరమున, పైన; విస్తృతంబులును = మిక్కిలి వ్యాపించునవియును; **లతావిశేషరూపంబులైన** - లతా = లతలకు; విశేష = విశేష; రూపంబులు = రూపములు; ఐన = అయిన; **వీరుధంబులునుబుష్పవంతంబులయి** - వీరుధంబులును = దుబ్బుతీగలును; పుష్పవంతంబులు = పుష్పించునవి; అయి = అయ్యి; **ఫలప్రాప్తంబులగు** - ఫల = ఫలములను; ప్రాప్తంబులు = ఇచ్చునవి; అగు = అయిన; **చూతాది ద్రుమంబులును నవ్యక్తచైతన్యంబులు నూర్ధ్వస్రోతంబులు ననంతస్సర్గంబులుః దమఃప్రాయంబులునై** - చూత = మామిడి; ఆది = మొదలగు; ద్రుమంబులునున్ = చెట్లును; అవ్యక్త = కనిపించని; చైతన్యంబులున్ = చైతన్యము కలవియును; ఊర్ధ్వ = పైపైపునకు; స్రోతంబులు = ప్రాణవాహినులు కలవి; అనంత = అనంతమైన; సర్గంబులున్ = సృజనములు; తమః = తమోగుణపూరిత; ప్రాయంబులున్ = స్వభావములు కలవి; ఐ = అయ్యి; **స్థావరంబులయిన** - స్థావరంబులు = స్థావరములు {స్థావరములు - చలనములేనివి, ఒకే స్థలమున ఉండునవి , వృక్షాదులు}; అయిన = అయిన; **యీ** - ఈ = ఈ; **యాఱునేడవసర్గంబయ్యె** - ఆఱున్ = ఆరును; ఏడవ = ఏడవదైన; సర్గంబున్ = సృష్టి; అయ్యెన్ = అయ్యెను; **ఎనిమిదవసర్గంబిరువదియెనిమిది** - ఎనిమిదవ = ఎనిమిదవ; సర్గంబున్ = సృష్టి; ఇరువదియెనిమిది = ఇరవైఎనిమిది (28); **భేదంబులుగలిగి** - భేదంబులున్ = రకములుగ; కలిగి = ఉండి; **శ్వస్తనాది** - శ్వస్తన = రేపులనే; ఆది = మొదలగు **జ్ఞానశూన్యంబులై** - జ్ఞాన = వివేకము; శూన్యంబులు = లేనివి; ఐ = అయ్యి; **యాహారాదిజ్ఞానమాత్రనిష్టంబులయి** - ఆహార = ఆహారము; ఆది = మొదలగువానియందలి; జ్ఞాన = వివేకము; మాత్ర = మాత్రమే; నిష్టంబులున్ = స్థిరపడినవి; అయి = అయ్యి; **ఘ్రాణంబువలననెఱుంగదగినవానినెఱుంగుచు** - ఘ్రాణంబున్ = వాసనలు; వలనన్ = వలన; ఎఱుంగ = తెలుసుకొన; తగినవానిన్ = తగినవానిని; ఎఱుంగుచున్ = తెలియుచూ; **హృదయంబున** - హృదయంబునన్ = హృదయములో; **దీర్ఘానుసంధానరహితంబులై** - దీర్ఘ = ఎక్కువ కాలము ; అనుసంధాన = ఒక విషయమును ధరించ గలుగుట; రహితంబులున్ = లేనివి; ఐ = అయ్యి; వర్తించు = తిరుగు; **ద్వశఫంబులుగల** - ద్విశఫంబులు = రెండుగా చీలిన గిట్టలు ; కల = కలిగిన; **వృషభమహిషాజకృష్ణసూకరోష్ట్రగవయరురుమేషముఖనవకంబునునేకశఫంబుగల** - వృషభ = ఎద్దు; మహిష = దున్న; అజ = గొఱ్ఱె; కృష్ణ = కృష్ణజింక; సూకర = పంది; ఉష్ట్ర = ఒంటె; గవయ = అడవి ఎద్దు; రురు = నల్లచారలదుప్పి; మేష = మేక; ముఖ = మొదలగు; నవకంబును = తొమ్మిదియును; ఏకశఫంబు = ఏకగిట్ట, చీలనిగిట్ట; కల = కలిగిన; **ఖరాశ్వశ్వతరగౌరశరభచమర్యాదిషట్కంబునుబంచనఖంబులుగల** - ఖర = గాడిద; అశ్వ = గుర్రము; అశ్వతర =

కంచరగాడిద; గౌర = గౌరమృగము; శరభ = శరభమృగము; చమర = చమరీమృగము; ఆది = మొదలగు; షట్కంబునున్ = ఆరును; పంచ = ఐదు ( 5); నఖంబులు = గోర్లు; కల = కలిగిన; **శునకసృగాలవృకవ్యాఘ్రమార్జాలశశశల్యకసింహకపిగజకూర్మగోధాముఖ** - శునక = కుక్క; సృగాల = నక్క; వృక = తోడేలు; వ్యాఘ్ర = పులి; మార్జాల = పిల్లి; శశ = కుందేలు; శల్యక = ఏదుపంది; సింహ = సింహము; కపి = కోతి; గజ = ఏనుగు; కూర్మ = తాబేలు; గోదా = ఉడుము; ముఖ = మొదలగు; **భూచరద్వాదశకంబును** - భూచర = భూచరములైన; ద్వాదశకంబును = పండ్రెండును (12); **మకరాది** - మకర = మొసలి; ఆది = మొదలగు; **జలచరంబులునుగంకగృధ్రబకశ్యేనభాసభల్లూకబర్హిహంససారసచక్రవాకకాకోలూకాది** - జలచరంబులును = జలచరములును; కంక = రాబందు; గృధ = గ్రద్ద; బక = కొంగ; శ్యేన = డేగ; భాస = తెల్లపిట్ట; భల్లూక = ఎలుగు పిట్ట లేక పెద్ద గబ్బిలము; బర్హి = నెమలి; సారస = బెగ్గరు పిట్ట; చక్రవాక = చక్రవాకము, జక్కవపిట్ట; కాక = కాకి; ఉలూక = గుడ్లగూబ; ఆది = మొదలగు; ఖేచరంబులును = పక్షులు {ఖేచరములు - ఆకాశమున తిరుగునవి, పక్షులు}; **మొదలుగాఁగలది** - మొదలుగా = మొదలైనవి; కలది = కలిసి ఉన్నది; **తిర్యక్సర్గంబయ్యె** - తిర్యక్ = జంతువులు {తిర్యక్ - చలనము కలవి, తిరుగునవి, జంతువులు}; సర్గంబు = సృష్టి; అయ్యెన్ = అయ్యెను; **అర్వాక్స్రోతంబై** - అర్వాక్స్రోతంబు = తరువాతిజీవరాశి; ఐ = అయ్యి; **యేకవిధంబగు** - ఏకవిధంబున్ = ఒకేరకము; అగు = కలిగిన; **మానుషసర్గంబు** - మనుష = నరుల; సర్గంబున్ = సృష్టి; **రజోగుణప్రేరితంబై** - రజో = రజస్సు; గుణ = గుణముచే; ప్రేరితంబున్ = ప్రేరింపబడినది; ఐ = అయ్యి; **కర్మకరణదక్షంబై** - కర్మ = పనులు; కరణ = చేయు; దక్షంబు = సామర్థ్యము కలది; ఐ = అయ్యి; **దుఃఖంబందును** - దుఃఖంబున్ = దుఃఖమును; అందున్ = పొందును; **సుఖంబుగోరును** - సుఖంబున్ = సుఖమును; కోరునున్ = కోరును; ఇది = ఇది; **తొమ్మిదవసర్గంబనందగు** - తొమ్మిదవ = తొమ్మిదవ(9); సర్గంబున్ = సృష్టి; అనన్ = అనుటకు; తగు = తగును; ఈ = ఈ; **త్రివిధసర్గంబులు** - త్రి = మూడు; విధ = రకములగు; సర్గంబులున్ = సృష్టివిధములు; **వైకృతసర్గంబులనంబడు** - వైకృత = వైకృత; సర్గంబులున్ = సృష్టులు; అనంబడున్ = అనబడుతాయి; ఇంక = ఇంక; **దేవసర్గంబు** - దేవసర్గంబున్ = దేవసర్గమును; వినుము = వినుము; **అదియునెనిమిది** - అదియునున్ = అదికూడ; ఎనిమిది = ఎనిమిది (8); **తెఱంగులుగలిగియుండు** - తెఱంగులు = రకములు; కలిగి = కలిగి; ఉండున్ = ఉండును; అందు = అందు; **విబుధపితృసురాదులు** - విబుధ = జ్ఞానదేవతలు; పితృ = పితృదేవతలు; సుర = స్వర్గలోకదేవతలు; **మూఁడును** - మూడును = మూడు (3); **గంధర్వాప్సరసలొకటియు** - గంధర్వ = గంధర్వులు; అప్సరసలు = అప్సరసలు; ఒకటియున్ = ఒకటి (1); **యక్షరక్షస్సులేకంబును** - యక్ష = యక్షులు; రక్షసులు = రాక్షసులు; ఏకంబునున్ = ఒకటి (1); **భూతప్రేతపిశాచంబులొకటియు** - భూత = భూతములు; ప్రేత = ప్రేతములు; పిశాచంబులున్ = పిశాచములు; ఒకటియున్ = ఒకటి (1); **సిద్ధచారణవిద్యాధరులేకంబును** - సిద్ధ = సిద్ధులు; చారణ = చారణులు; విద్యాధరులు = విద్యాధరులు; ఏకంబునున్ = ఒకటి (1); **కిన్నరకింపురుషులొకటియుంగా** - కిన్నెర = కిన్నెరలు; కింపురుషులు = కింపురుషులు; ఒకటియున్ = ఒకటి (1); **దేవసర్గంబయ్యె** - దేవసర్గంబున్ = దేవసర్గమును; అయ్యెన్ = అయ్యెను; ఇట్టి = ఇటువంటి; **బ్రహ్మనిర్మితంబులైన** - బ్రహ్మ = బ్రహ్మదేవునిచే; నిర్మితంబులు = నిర్మింపబడినవి; ఐన = అయిన; **దశవిధసర్గంబులునెఱింగించితి** - దశ = పది (10); విధ = రకముల; సర్గంబున్ = సృష్టిని; ఎఱింగించితి = తెలియజేసితిని;

ఇంక = ఇంక; **మనువులందదంతరంబులనెఱింగించెద** - మనువులన్ = మనువులను; తత్ = వారిలోని; అంతరంబులన్ = భేదములను; ఎఱింగించెదన్ = తెలిపెదను; **కల్పాదులయందునీ** - కల్ప = కల్పముల; ఆదులు = ప్రారంభసమయములు; అందున్ = అందు; ఈ = ఈ; **ప్రకారంబున** - ప్రకారంబుననన్ = విధముగ; **స్వయంభూతుండును నమోఘసంకల్పుండును నగు నప్పుండరీకాక్షుండు** - స్వయం = స్వయముగా; భూతుండునున్ = పుట్టినవాడును; అమోఘ = తిరుగులేని, వ్యర్థముకాని; సంకంల్పుండునున్ = సంకల్పము కలవాడును; అగు = అయిన; ఆ = ఆ; పుండరీకాక్షుండు = విష్ణుమూర్తి {పుండరీకాక్షడు - పుండరీకము (పద్మము)ల వంటి కన్నులు కలవాడు , విష్ణువు}; **రజోగుణయుక్తుండై** - రజోగుణ = రజోగుణముతో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **స్రష్టయగుచు** - స్రష్ట = సృష్టించువాడు; అగుచున్ = అవుతూ; **స్వస్వరూపంబయిన** - స్వ = తన; స్వరూపంబున్ = స్వరూపము; అయిన = అయినట్టి; **విశ్వంబునాత్మీయసామర్థ్యంబునంగల్పించె** - విశ్వంబున్ = భువనములను; ఆత్మీయ = తనయొక్క; సామర్థ్యంబునన్ = సమర్థతతో; కల్పించెన్ = సృష్టించెను; **అయ్యీశ్వరుని** - ఆ = ఆ; ఈశ్వరుని = విష్ణుమూర్తి; **మాయావ్యాపారంబులచేనీ** - మాయా = మాయతోకూడిన; వ్యాపారంబుననన్ = వ్యవహారములు; చేన్ = చేత; ఈ = ఈ; **సృష్టియందునద్యావర్తనంబులంబడి** - సృష్టిన్ = సృష్టి; అందున్ = అందు; అద్యావర్తంబులన్ = సుడిగుండములలో; పడి = పడి; భ్రమించుచున్న = తిరుగుచున్న; **మహీరుహంబులుంబోలెఁ బూర్వా పరాభావంబు లెఱుఁగంబడకుండనీ** - మహీరుహంబులన్ = వృక్షంబులన్ {మహీరుహంబులు - భూమిన పుట్టునవి, వృక్షములు}; పోలెన్ = వలె; పూర్వా = ముందు; పరంబులు = వెనుకలు; ఎఱుఁగంబడకుండన్ = తెలుపబడకుండగ; ఈ = ఈ; **కల్పంబునందుండు** - కల్పంబున్ = కల్పముల; అందున్ = అందు; ఉండున్ = ఉండే; **దేవాసురాదులుప్రతిమన్వంతరంబునందునునిట్లు** - దేవ = దేవతలు; అసురలు = రాక్షసులు; ఆదులు = మొదలగువారు; ప్రతి = ప్రతి; మన్వంతరంబున్ = మన్వంతరంబు; అందును = లోనూ; ఇట్లు = ఈవిధముగా; **నామరూపంబులచే** - నామ = పేర్లు; రూపంబులన్ = రూపములు; చేన్ = చేతనూ; నిర్దేశింపబడుదురు = నిర్ణయింపబడుదురు; **మఱియునిందొక్క** - మఱియున్ = ఇంకనూ; ఇందు = దీనిలో; ఒక్క = ఒక్క; **విశేషంబుటెఱింగించెదఁగౌమారసర్గంబనునది** - విశేషంబున్ = విశేషమును; ఎఱింగించెదన్ = తెలిపెదను; కౌమారసర్గంబు = కౌమారసర్గంబు; అనునది = అనునది; **దేవసర్గాంతర్భూతంబయ్యును బ్రాకృత వైకృతోభయాత్మకంబై** - దేవసర్గ = దేవసర్గము; అంతర్ = లోని; భూతంబున్ = భాగము; అయ్యును = అయినప్పటికిని; ప్రాకృత = ప్రాకృత; వైకృత = వైకృత; ఉభయ = రెంటిలోను; ఆత్మకంబున్ = కూడినది; ఐ = అయ్యి; **దైవత్వమనుష్యత్వరూపంబైన** - దైవత్వ = దేవతల లక్షణములు; మనుష్యత్వ = మనషుల లక్షణములు; రూపంబు = స్వరూపముగా, తమలక్షణముగా; ఐన = కలిగిన; **సనత్కుమారాదిసర్గంబనంబడె** - సనత్కుమారాదిసర్గంబు = సనత్కుమారాదిసర్గంబు; అనంబడెన్ = అనబడును; **అమోఘసంకల్పుండైన** - అమోఘ = వ్యయముకాని, తిరుగులేని; సంకల్పుండు = సంకంల్పము కలవాడు; ఐన = అయిన; పుండరీకాక్షుండు = విష్ణుమూర్తి {పుండరీకాక్షుడు - పుండరీకముల (పద్మముల) వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; **తనుఁదాన** - తనున్ = తనను; తాన = తానే; **యిట్లు** - ఇట్లు = ఈవిధముగా; **విశ్వభేదంబునుగల్పించె** - విశ్వ = విశ్వము యొక్క; భేదంబునున్ = భాగములను; కల్పించెన్ = ఏర్పరచెను; అని = అని; మైత్రేయుండు = మైత్రేయుడు; **విదురునకుఁజెప్పి** - విదురున్ = విదురున; కున్ = కు; చెప్పి = చెప్పి; **కాలలక్షణంబెఱింగించువాఁడై** - కాల =

కాలముయొక్క; లక్షణంబున్ = లక్షణములు; ఎఱిఁగించు = తెలియజేయు; వాడు = వాడు; ఐ = అయ్యి; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = అనెను;

3-345-సీ.| భువిఁదనకార్యాంశమునకునంతమునన్యవస్తుయోగంబునేఁవలనలేక - భువిన్ = సృష్టిలో {భువిఁదనకార్యాంశము - సృష్టికార్యములోని (ఒక) భాగము , కాలము}; తన = తనయొక్క; కార్య = పనిలో; అంశమున = భాగమున; కున్ = కు; అంతమున్ = అంతమును; అన్య = ఇతరమైన; వస్తు = వస్తువుల; యోగంబున్ = కలుపుటలు; ఏవలన = ఏమాత్రమూ; లేక = లేకుండగ; ఘటపటాదిక - ఘట = కుండ {ఘటపటాదికన్యాయము అను తర్కశాస్త్ర విషయము ప్రకారము - త్రికరణములు (మూడు కారణములు) - 1 ఉపాదానము (ఇతర వస్తువు) 2 సమవాయము (చేసే నేర్పు) 3 నిమిత్త (పనివాడు)}; పట = బట్ట; ఆదిక = మొదలైన; జగత్కార్యంబునకు - జగత్ = లోకసామాన్య; కార్యంబున్ = పనుల; కున్ = కు; నిజ = వాని; సమవాయకారణత్వమునఁబరగిజాల - సమవాయకారణత్వమునన్ = సమవాయకారణతత్త్వము వలె {సమవాయకారణము - సృష్టికి మూడు (3) కారణములు అవసరము అవి 1 ఉపాదానకారణము 2 సమవాయకారణము 3 నిమిత్తకారణము}; పరగి = తెలియబడి; జాలన్ = కిటికీ వలని; సూర్యమరీచిసంగతగగనస్థమగు - సూర్య = సూర్య; మరీచి = కిరణము; సంగత = లోనుండు; గగనస్థము = అవకాశముననుండేది, ఖాళీస్థలముననుండేది; అగు = అయిన; త్రసరేణుషడంశమరయఁబరమాణువయ్యెఁదత్పరమాణువందర్కగతి - త్రస = ధూళి; రేణు = రేణువు లో; షట్అంశము = ఆరవ (1/6) వంతు; అరయన్ = చేసిచూసిన అది; పరమాణువు = పరమాణువు; అయ్యెన్ = అయెను; తత్ = ఆ; పరమాణువు = పరమాణువు; అందున్ = లో; అర్క = సూర్య కిరణము యొక్క ; గతి = గమనమునకు; యెంతదడవు - ఎంత = ఎంత; తడవు = కాలమో; తత్కాలమగును - తత్ = ఆ; కాలము = కాలము; అగును = అగును;

3-345.1-తే.| సూక్ష్మకాలంబు - సూక్ష్మకాలంబున్ = సూక్ష్మకాలము; వినుమది - వినుము = వినుము; అది = ఆ; సూర్యమండలంబు - సూర్య = సూర్య; మండలము = బింబము; ద్వాదశరాశ్యాత్మకంబనంగఁగలుగు - ద్వాదశ = పన్నెండు ( 12); ఆత్మకంబున్ = కలిగినది; అనగన్ = అనబడి; కలుగు = ఉండు; జగముననొకయేఁడుగడచిచనినఁగాలమెంతగునది - జగమున్ = రేణువులు; ఒక = ఒక; ఏడు = ఏడు (7); కడచి = గడిచి; చనిన = పోయిన; కాలము = కాలము; ఎంత = ఏంతో అంత; అగున్ = అగును; అది = అది; మహత్కాలమనఘ - మహత్కాలము = మహత్కాలము; అనఘ = పుణ్యుడా;

3-346-వ.| అందుఁబరమాణుద్వయంబొక్క - అందున్ = అందులో; పరమాణు = పరమాణువుల; ద్వయంబున్ = జత, రెండింటినికలిపిన; ఒక్క = ఒక; యణువగునణుత్రిత్రయంబొక్క - అణువు = అణువు; అగు = అగును; అణు = అణువుల; త్రయంబున్ = త్రయము, మూడింటినికలిపిన; ఒక్క = ఒక; త్రసరేణువగు - త్రసరేణువు = త్రసరేణువు; అగు = అగును; అవిమూఁడుగూడనొక్క - అవి = అవి; మూడుగూడన్ = మూడింటినికలిపిన, త్రయము; ఒక్క = ఒక; తృటి = తృటి; యగు - అగు = అగును; ఆ = ఆ; తృటి = తృటి; శతంబొక్క - శతంబు = శతము, నూరుకలిసిన; ఒక్క = ఒక; వేధ = వేధ; యనంబరఁగు - అనన్ = అని; పరగు = తెలియబడును; అట్టి = అటువంటి; వేధలు = వేధలు; మూడుగూడనొక్క -

మూడుగూడన్ = మూడింటిని కలిపిన, త్రయము; ఒక్క = ఒక; **లవంబనఁదగు** - లవంబున్ = లవము; అనన్ = అనుట; తగున్ = తగును; అవి = అవి; **మూడైననొక్క** - మూడైన = మూడింటిని కలిపిన , త్రయము; ఒక్క = ఒక; **నిమేషంబనంజను** - నిమేషంబు = నిమేషము; అనన్ = అనుట; చనున్ = జరుగును; **నిమేషత్రయంబొక్క** - నిమేష = నిమేషముల; త్రయంబున్ = మూడింటిని కలిపిన, త్రయము; ఒక్క = ఒక; **క్షణంబగు** - క్షణంబు = క్షణము; అగున్ = అగును; **క్షణపంచకంబొక్క** - క్షణ = క్షణముల; పంచకము = అయిదుకలిపిన, పంచకము; ఒక్క = ఒక; కాష్ట = కాష్ట; **యనందగునవి** - అనన్ = అనుట; తగున్ = తగును; అవి = అవి; **పదియైననొక్క** - పది = పది; ఐన = అయిన; ఒక్క = ఒక; **లఘువననొప్పు** - లఘువు = లఘువు; అనన్ = అనుట; ఒప్పున్ = తగును; అట్టి = అటువంటి; **లఘుపంచదశకంబొక్క** - లఘు = లఘువుల; పంచదశకంబున్ = ఏబై; ఒక్క = ఒక; నాడి = నాడి; **యనంబరఁగు** - అనన్ = అని; పరగు = తెలియబడును; **అట్టినాడికాద్వయంబొక్క** - అట్టి = అటువంటి; నాడికా = నాడికల; ద్వయంబున్ = జత, రెండింటిని కలిపిన; ఒక్క = ఒక; **ముహూర్తంబయ్యె** - ముహూర్తంబున్ = ముహూర్తము; అయ్యెన్ = అయ్యెను; అట్టి = అటుసంటి; **నాడికలాఱైననేడైన** - నాడికలు = నాడికలు; ఆఱు = ఆరు; ఐన = అగుట; ఏడు = ఏడు (7); ఐన = అయిన; **మనుష్యులకునొక్క** - మనుష్యుల = మానవుల; కున్ = కు; ఒక్క = ఒక్క; **ప్రహరంబగు** - ప్రహరంబున్ = ప్రహరంబు, గంటకొట్టుట; అగున్ = జరుగును; అదియ = అదే; **యామంబనంజను** - యామంబు = యామము; అనన్ = అనుట; చనున్ = తగును; **దివసపరిమాణవిజ్ఞేయంబగు** - దివస = దినము యొక్క; పరిమాణ = పరిమాణమును; విజ్ఞేయంబు = తెలుపునది; అగు = అయిన; **నాడికోన్మానలక్షణంబెఱింగింతు** - నాడిక = నాడికలను; ఉన్మాన = కొలుచు; లక్షణంబున్ = పద్ధతి; ఎఱింగింతు = తెలిపెదను; వినుము = వినుము; **షట్పలతామ్రంబునంబాత్రంబు** - షట్ = ఆరు; ఫల = ఫలములబరువు కల; తామ్రంబునన్ = రాగితో; పాత్రంబున్ = పాత్రను; రచియించి = తయారుచేసి; **చతుర్మాషసువర్ణంబునం** - చతుర్ = నాలుగు; మాష = గురివింద గింజల ఎత్తు (బరువు); సువర్ణంబునన్ = బంగారముతో; **చతురంగుళాయశలాకంబుఁగల్పించిదానందత్పాత్రమూలంబున** - చతుర్ = నాలుగు; అంగుళాయ = అంగుళములపొడవు కల; శలాకంబున్ = దబ్బనము, మేకు; కల్పించి = తయారుచేసి; తత్ = ఆ; పాత్ర = పాత్ర యొక్క; మూలంబునన్ = అడుగున; **ఛిద్రంబుఁగల్పించి** - ఛిద్రంబున్ = కన్నము; కల్పించి = చేసి, పెట్టి; **తచ్ఛిద్రంబునంబ్రస్థమాత్ర** - తత్ = ఆ; ఛిద్రంబునన్ = కన్నములో; ప్రస్థ = ప్రస్థడు {ప్రస్థ - తూము మొదలగు ఘనపరిమాణ కొలమానములోనిదైన కొలత}; మాత్ర = మాత్రము; **తోయంబు** - తోయంబున్ = నీటిని; **పరిపూర్ణంబునొందునంతకాలంబొక్క** - పరిపూర్ణంబున్ = పూర్తిగా అయిపోవుటకు; ఒందు = పట్టేటటువంటి; అంత = అంత; కాలంబు = కాలము; ఒక్క = ఒక; నాడిక = నాడిక; **యగు** - అగు = అగును; యామంబులు = యామములు; **నాలుగుసననొక్కపగలగు** - నాలుగు = నాలుగు; చనన్ = జరుగగా; ఒక్క = ఒక; పగలు = పగలు; అగున్ = అగును; **రాత్రియునిప్పగిదిజరుగు** - రాత్రియున్ = రాత్రికూడ; ఈ = ఈ; పగిదిన్ = విధముగ; జరుగు = అగును; అట్టి = అటువంటి; **యహర్నిశంబులుగూడ** - అహర్ = పగలు; నిశంబులు = రాత్రి; కూడన్ = కలిపిన; **మర్త్యులకొక** - మర్త్యుల = మానవుల {మర్త్యులు - మరత (మరణించు లక్షణము) కలవారు, మానవులు}; కున్ = కు; ఒక = ఒక; **దివసంబగు** - దివసంబున్ = దినము; అగున్ = అగును; అవి = అవి; **పదునేనైననొక్క** - పదనేన్ = పదిహేను (15); ఐనన్ = అయిన; ఒక్క = ఒక; **పక్షంబగు** - పక్షంబు = పక్షము; అగున్ = అగును; **శుక్లకృష్ణ** - శుక్ల =

శుక్లపక్షము {శుక్లపక్షము - తెల్ల (వెన్నెల) రాత్రులు ఉండు పక్షము , పూర్ణిమ కు ముందరిరోజులు కల పక్షము }; కృష్ణ = కృష్ణపక్షము {కృష్ణపక్షము - నల్ల (చీకటి) రాత్రులు ఉండు పక్షము , అమావాస్య ముందటి రోజులుకల పక్షము }; నామంబులంబరఁగిన - నామంబులన్ = పేర్లతో; పరగిన = తెలియబడు; యప్పక్షంబులు - ఆ = ఆ; పక్షంబులు = పక్షములు; రెండుగూడనొక్క - రెండున్ = రెండు (2); కూడన్ = కలిపిన; ఒక్క = ఒక; మాసంబగు - మాసంబున్ = నెల, మాసము; అగున్ = అగును; అది = అది; పితృదేవతలకునొక్క - పితృదేవతల = పితృదేవతల; కున్ = కు; ఒక్క = ఒక; దివసంబగు - దివసంబున్ = దినము; అగున్ = అగును; అట్టి = అటువంటి; మాసంబులు = మాసములు, నెలలు; రెండైననొక్క - రెండున్ = రెండు (2); ఐన = అయిన; ఒక్క = ఒక; ఋతువగు - ఋతువు = ఋతువు; అగున్ = అగును; షణ్మాసంబరిగిననొక్క - షట్ = ఆరు; మాసంబు = మాసములు, నెలలు; అరిగినన్ = జరిగిన; ఒక్క = ఒక; యయనంబగు - అయనంబు = అయనము; అగున్ = అగును; దక్షిణోత్తర - దక్షిణ = దక్షిణాయనము; ఉత్తర = ఉత్తరాయనము; నామంబులంబరఁగినట్టి - నామంబులన్ = పేర్లతో; పరగిన్ = తెలియబడునది; అట్టి = అయిన; యయనంబులు - అయనంబులు = ఆయనములు; రెండుగూడి - రెండున్ = రెండు (2); కూడి = కలిపినను; ద్వాదశమాసంబులైననొక్క - ద్వాదశ = పన్నెండు ( 12); మాసంబులు = మాసములు, నెలలు; ఐన = అయిన; ఒక్క = ఒక; సంవత్సరంబగు - సంవత్సరంబు = సంవత్సరము; అగున్ = అగును; అది = అది; దేవతలకునొక్క - దేవతలన్ = దేవతల; కున్ = కు; ఒక్క = ఒక; దివసంబగు - దివసంబున్ = దినము; అగు = అగును; అట్టి = అటువంటి; సంవత్సరశతంబు - సంవత్సర = సంవత్సరముల; శతంబున్ = శతము, నూరుకలిసిన; నరులకుంబరమాయువై - నరుల = మానవుల; కున్ = కు; పరమాయువు = జీవించి ఉండుటకు అవధి , జీవితకాలము; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; కాలాత్ముండునునీశ్వరుండునునైన - కాల = కాలము; ఆత్ముండు = తానైనవాడును; ఈశ్వరుండును = ప్రభువును; ఐన = అయిన; సూర్యుండు = సూర్యుడు; గ్రహనక్షత్రతారాచక్రస్థుండై - గ్రహ = గ్రహములు; నక్షత్ర = నక్షత్రములు {నక్షత్రములు - అశ్విని ఆది నక్షత్రములు (తారకల సమూహములు) }; తారకలు = తారకల {తారకలు - నక్షత్రాదులందు ఉండు విడివిడి గోళములు, ఇవి జ్యోతిర్మయగోళములు}; చక్రస్థుండు = జ్యోతిష్చక్రమున తిరుగువాడు {చక్రస్థుండు - గ్రహాదులు తిరుగు చక్రము (జ్యోతిష్చక్రము)న తిరుగువాడు}; ఐ = అయ్యి; పరమాణ్వాదిసంవత్సరాత్మకంబైన - పరమాణు = పరమాణువు; ఆది = మొదలు; సంవత్సర = సంవత్సరముల వరకు; ఆత్మకంబున్ = కూడి ఉండునవి; ఐన = అయిన; కాలంబునంజేసి - కాలంబునన్ = కాలము; చేసి = వలన; ద్వాదశరాశ్యాత్మకంబైన - ద్వాదశ = పన్నెండు ( 12); రాశి = రాశులు; ఆత్మకంబున్ = కలిగినది; ఐన = అయిన; జగంబున - జగంబునన్ = లోకములో; సౌరబార్హస్పత్యసావనచాంద్రనాక్షత్రమాన - సౌర = సౌరమానము; బార్హస్పత్య = బార్హస్పత్యమానము; సావన = సావనమానము; చాంద్ర = చాంద్రమానము; నక్షత్ర = నక్షత్రమానములు అను; మాన = మానములు అను; భేదంబులంగానంబడుచున్నవాఁడై - భేదంబులన్ = రకములుగ; కానంబడుచున్ = కనబడుతూ; ఉన్న = ఉన్న; వాడు = వాడు; ఐ = అయ్యి; సంవత్సరపరీవృత్సరేడావత్సరానువత్సర - సంవత్సర = సంవత్సరము; పరీవృత = పరీవృతము; ఏడావత్సర = ఇడావత్సరము (ఏడు); అనువత్సర = అనువత్సరము; వత్సరనామంబుల - వత్సర = వత్సరము అను; నామంబులన్ = పేర్లతో; సృజ్యంబైన - సృజ్యంబున్ = సృష్టింపబడినది; ఐన = అయినట్టి;

**బీజాంకురంబులశక్తింగాలరూపంబైన** - బీజాంకురములు = బీజాంకురముల, మొలకల; శక్తిన్ = శక్తితో; కాల = కాలమే; రూపంబున్ = రూపము; ఐన = అయిన; **స్వశక్తిచేత నభిముఖంబుగాఁజేయుచుఁ బురుషులకు నాయురాది వ్యయనంబులంజేసి** - స్వ = తన; శక్తిన్ = శక్తి; చేతన్ = చేత; అభిముఖంబుగాన్ = అనుకూలముగా; చేయుచున్ = చేస్తూ; పురుషుల = మానవుల; కున్ = కు; ఆయుర్ = ఆయువు; ఆది = మొదలగునవి; వ్యయనంబులన్ = తరుగుదలలు, ఖర్చగునట్లు; చేసి = చేసి; **విషయాసక్తి** - విషయ = ఇంద్రియార్థములు యందు {విషయములు - ఇంద్రియములకు గోచరించునవి}; ఆసక్తిన్ = ఆసక్తి తో; **నివర్తింపంజేయుచుంగోరికలుగలవారికి** - నివర్తింపన్ = ప్రవర్తించునట్లు; చేయుచున్ = చేస్తూ; కోరికలు = కోరికలు; కల = ఉన్న; వారు = వారు; కిన్ = కి; **యజ్ఞముఖంబులంజేసి** - యజ్ఞ = యజ్ఞములు; ముఖంబులన్ = మొదలగువాని; చేసి = వలన; **గుణమయంబులైన** - గుణ = గుణములతో; మయంబులున్ = నిండినవి; ఐన = అయిన; **స్వర్గాది** - స్వర్గ = స్వర్గము; ఆది = మొదలగు; **ఫలంబుల** - ఫలంబులన్ = ఫలితములను; **విస్తరింపంజేయుచు** - విస్తరింపన్ = ఫలించునట్లు; చేయుచున్ = చేస్తూ; **గగనంబునఁబరువుపెట్టు** - గగనంబునన్ = ఆకాశమున; పరువు = పరుగులు; పెట్టు = పెడుతూ; **వత్సరపంచకప్రవర్తకుండగు** - వత్సర = సంవత్సర; పంచక = ఎంచే, గణించే; ప్రవర్తకుండు = ప్రవర్తన కలవాడు; అగు = అయిన; **మార్తాండునకుంబూజఁగావింపుము** - మార్తాండున = సూర్యుడు {మార్తాండుడు - మండుతుండే అండము రూపము వాడు, సూర్యుడు}; కున్ = నకు; పూజ = పూజించుట; కావింపుము = చేయుము; అని = అని; మైత్రేయుండు = మైత్రేయుడు; పలికిన = చెప్పిన; **విదురుండిట్లనియె** - విదురుండు = విదురుడు; ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = చెప్పెను;

3-347-క.| **నరపితృసురపరమాయుఃపరిమాణములెఱుఁగ** - నర = నరులు; పితృ = పితృదేవతలు; సుర = దేవతల; పరమాయుష్ = జీవితకాలము యొక్క; పరిణామంబున్ = పరిమితులు; ఎఱుగన్ = తెలియునట్లు; **నాకుఁబలికితివి** - నాకున్ = నాకు; పలికితివి = చెప్పితివి; **మునీశ్వర** - ముని = మునులలో; ఈశ్వర = శ్రేష్టుడ; **యెఱిగింపు** - ఎఱిగింపు = తెలుపుము; **త్రిలోకోపరిలోకవిలోకనైకపరులగువారికిన్** - త్రిలోక = ముల్లోకములు {త్రిలోకములు - ముల్లోకములు, 1 భూ 2 భువర్ 3 సువర్ లోకములు }; ఉపరిలోక = పైనున్నలోకములను; విలోకన = చక్కగాచూచు; ఏకపరులు = మంచిసేర్పరులు; అగు = అయిననట్టి; వారికిన్ = వారికి;

3-348-ఉ.| పూనిన = ధరించిన. సాధించిన; **యోగసిద్ధిదగఁబొందిన** - యోగ = యోగాభ్యాసము; సిద్ధిన్ = సిద్ధించుటవలన {సిద్ధి - పరిపక్వము}; తగన్ = చక్కగా; పొందిన = పొందిన; **నేత్రయుగంబునన్** - నేత్ర = కన్నుల; యుగంబునన్ = జంటతో; **బహిర్జ్ఞానముగల్గియుండి** - బహిర్ = బాహ్య; జ్ఞానము = జ్ఞానము; కల్గి = కలిగి; ఉండి = ఉండి; **భువనంబులఁజూచుచునుండువారికిన్మానుగఁగల్గు** - భువనంబులన్ = లోకములను; చూచుచున్ = చూస్తూ; ఉండు = ఉండు; వారి = వారి; కిన్ = కి; మానుగన్ = అవశ్యము; కల్గు = కలిగే; **కాలగతి** - కాల = కాలము యొక్క; గతిన్ = గమనములు; **నాకెఱిఁగింపు** - నాకున్ = నాకు; ఎఱిగింపు = తెలుపుము; **మునీంద్ర** - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్టుడా; **నావుడున్నానయశాలి** - నావుడున్ = అని పలుకగా ; ఆ = ఆ; నయశాలి = నీతిమంతుడు;

యవ్విదురునాదరమొప్పఁగఁజూచి - ఆ = ఆ; విదురున్ = విదురుని; ఆదరము = ఆదరము; ఒప్పన్ = ఒప్పునట్లు; చూచి = చూసి; యిట్లనున్ - ఇట్లు = ఈవిధముగా; అనున్ = పలికెను;

3-349-సీ.| జననుత - జన = జనులచే; నుత = స్తుతింపబడువాడ; కృతయుగ = కృతయుగము; సంఖ్య = పరిమితి; నాలుగువేలు = నాలుగువేలు (4000); దివ్యవర్షములు - దివ్యవత్సరములు = దేవతల సంవత్సరములు ; తదీయసంధ్యలెనుబదినూఱేండ్లు - తదీయ = దానియొక్క; సంధ్యలు = సంధికాలము; ఎనిమిదినూఱు = ఎనిమిదివందల (800); ఏండ్లు = సంవత్సరములు; విను = వినుము; త్రేత = త్రేతాయుగము; వత్సరత్రిసహస్రములగు - వత్సర = సంవత్సరములు; త్రిసహస్రములు = మూడువేలు (3000); అగున్ = అగును; తదీయసంధ్యలాఱునూఱేఁడులునగు - తదీయ = దానియొక్క; సంధ్యలు = సంధికాలము; ఆఱునూఱు = ఆరొందలు (600); ఏడులు = సంవత్సరములు; అగు = అగును; ద్వాపరము = ద్వాపరయుగము; రెండువేలవత్సరములవెలయు - రెండువేల = రెండువేల ( 2000); వత్సరములన్ = సంవత్సరములు; వెలయున్ = ప్రకాశించును; సంధ్యలోలినన్నూఱేఁడులొగిఁగలియుగము - సంధ్యలు = సంధికాలము; ఓలిన్ = పరిమాణములో; నన్నూఱు = నాలుగువందల (400); ఏడులున్ = వత్సరములు; ఒగిన్ = క్రమముగా; కలియుగమున్ = కలియుగము; సహస్రవర్షములు - సహస్ర = వెయ్యి ( 1000); వర్షములు = సంవత్సరములు; సంధ్యాంశమరయ - సంధ్య = సంధ్యయొక్క; అంశము = భాగము; అరయన్ = చూడగా;

3-349.1-తే.| రెండునూఱేఁడులును - రెండునూఱు = రెడొందలు (200); ఏడులునున్ = సంవత్సరములు; నిల్చియుండుఁజువ్వె - నిల్చి = కలిగి; ఉండున్ = ఉండును; చువ్వె = సుమా; యనఘ - అనఘ = పుణ్యుడ; సంధ్యాంశమధ్యంబునందు - సంధ్య = (2) సంధ్యా; అంశ = భాగముల; మధ్యంబున్ = నడుమ; అందున్ = లో; ధర్మమతిశయించును - ధర్మము = (యుగ) ధర్మము; అతిశయించును = అధికమగును; సంధ్యాంశమందు - సంధ్య = సంధ్యయొక్క ( 2 యుగముల మధ్య); అంశము = భాగము; అందున్ = లో; ధర్మమల్పమై - ధర్మము = (యుగ) ధర్మము; అల్పము = తక్కువ; ఐ = అయ్యి; కానఁబడుచుండుననఘచరిత - కానంబడుచున్ = కనబడుతూ; ఉండున్ = ఉండును; అనఘచరిత = పుణ్యవర్తన;

3-350-వ.| మఱియు - మఱియున్ = ఇంకనూ; ధర్మదేవతగృతయుగంబున - ధర్మదేవత = ధర్మదేవత {ధర్మదేవత - ధర్మమునకు అధిదేవత}; కృతయుగంబునన్ = కృతయుగములో {కృతలో - పూర్తి ధర్మము ఉండును}; నాలుగు = నాలుగు (4); పాదంబులునుద్రేతయందు - పాదంబులునున్ = పాదములును {కృతలో - నాలుగు పాదములు - , నాలిగింటనాలుగు (4 / 4) వంతులు కలిగి ఉండుట}; త్రేత = త్రేతాయుగము {త్రేతలో - నాలుగింట మూడు వంతుల (3 / 4) ధర్మము ఉండును}; అందున్ = లో; మూఁడుపాదంబులును - మూడు = మూడు ( 3); పాదంబులునున్ = పాదములును; ద్వాపరంబునంబాదద్వయంబునుగలియుగంబుననేకపాదంబునుగలిగి - ద్వాపరంబునన్ = ద్వాపరయుగము లో {ద్వాపరలో - నాలుగింట రెండు వంతులు (2 / 4) ధర్మము ఉండును}; పాద = పాదములు; ద్వయంబును = రెండు (2);

కలియుగంబునన్ = కలియుగములో {కలిలో - నాలుగింట ఒక వంతు ( 1 / 4) ధర్మము ఉండును }; ఏక = ఒకటే (1); పాదంబున్ = పాదమును; కలిగి = కలిగి ఉండి; సంచరించు - సంచరించున్ = నడచును, వర్తించును; అట్లగుటంజేసి - అట్లు = ఆవిధముగ; అగుటన్ = అగుటవలన; చేసి = వలన;

3-351-క.| పాదవిభేదంబున - పాద = పాదములందలి; విభేదంబునన్ = తేడా ప్రకారము; మర్యాదలును దఱఁగు నధర్మ మాకొలదినె - మర్యాదలున్ = కట్టుబాట్లు, పద్ధతులు; తఱుగున్ = తరిగిపోవును; అధర్మము = అధర్మము; ఆ = ఆ; కొలదినె = కొలతప్రకారమే; యుత్పాదిల్లి - ఉత్పాదిల్లి = పుట్టుకొచ్చి; వృద్ధిఁబొందు - వృద్ధిన్ = పెరుగుటను; పొందున్ = పొందును; ధరాదివిజులు = బ్రాహ్మణులు {ధరాదివిజులు - ధర (భూమి)కి దివిజులు (దేవతలు), బ్రహ్మణులు}; పాదబుద్ధిరతులగుదురిలన్ - పాద = పాదముల లెక్క ప్రకారము ; బుద్ధి = బుద్ధి; రతులు = పరిమాణము కలవారు; అగుదురు = అవుతారు; ఇలన్ = భూమిమీద, ఈలోకమున;

3-352-సీ.| భూర్భువస్స్వర్లోకములకంటెఁబొడువునఁగడునొప్పు - భూ = భూలోకము; భువర్ = భవర్లోకము; సువర్ = సువర్లోకము; లోకముల = లోకముల; కంటెన్ = కంటె; పొడువునన్ = పరిమాణములో పెద్దగ; కడున్ = మిక్కిలి; ఒప్పు = ఒప్పియుండు; సత్యలోకంబునందునుండు - సత్యలోకంబున్ = సత్యలోకమున; అందున్ = అందు; ఉండున్ = ఉండు; బ్రహ్మకుఁజతుర్యుగసహస్రములేగ - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కున్ = కి; చతుర్యుగ = నాలుగు యుగములు, మహాయుగములు; సహస్రముల్ = వెయ్యి (1000); ఏగన్ = జరుగగా; దినమొక్కటియగు - దినమున్ = పగలు; ఒక్కటి = ఒకటి; అగున్ = అగును; రాత్రియునునిట్ల - రాత్రియున్ = రాత్రికూడ; ఇట్ల = ఈవిధముగా; చన - చనన్ = జరుగగా; ధాత = బ్రహ్మదేవుడు {ధాత - ధరించు వాడు, బ్రహ్మదేవుడు}; నిద్రవో - నిద్రన్ = నిద్రలోకి; ఓన్ = వెళ్ళగా; జగములడంగు - జగములు = భువనములు; అడంగు = అణగును; మేల్కనిచూడ - మేల్కొని = నిద్రలోంచిమేలుకొని లేచి; చూడన్ = చూడగా; మరల = మళ్ళీ; లోకములు = లోకములు; పుట్టుఁదద్దినమ్మునఁజతుర్దశమనులగుదురందొక్కొక్క - పుట్టున్ = పుట్టును; తత్ = అతని; దినమునన్ = పగలుకాలములో; చతుర్దశ = పద్నాలుగు (14); మనులు = మనువులు; అగుదురు = కలుగుదురు; అందున్ = అందులో; ఒక్కొక్క = ఒక్కొక్క; మనువునకొనర - మనువున్ = మనువున; కున్ = కు; ఒనరన్ = చక్కగా; దివ్యయుగములోలిని - దివ్యయుగముల్ = మహాయుగము; ఓలిన్ = వరుసగా;

3-352.1-తే.| డెబ్బదియొక్కమాఱుసనిన - డెబ్బదియొక్క = డెబ్బైయొక; మాఱున్ = సార్లు; చనినన్ = జరుగగా; మనుకాలమయ్యెనమ్మనుకులంబు - మనుకాలము = మన్వంతరము; అయ్యన్ = అయ్యెను; ఆ = ఆ; మను = మనువు యొక్క; కులంబున్ = కులములో; సురలు = దేవతలు; మునులును = మునులూ; సప్తర్షులరయ - సప్తర్షులున్ = సప్తఋషులు; అరయన్ = తరచి చూసి; భగవదంశమునఁబుట్టి - భగవత్ = భగవంతుని; అంశమునన్ = అంశలో; పుట్టి = పుట్టి; పాలింతురఖిలజగము - పాలింతురు = పరిపాలింతురు, ఏలెదరు; అఖిల = సమస్తమైన; జగమున్ = లోకమును;

3-353-క.| హరి = విష్ణుమూర్తి; పితృసుపర్వతిర్యఙ్నరరూపములన్ - పితృ = పితృదేవతలు; సుపర్వ = సురలు; తిర్యక్ = జంతువులు {తిర్యక్ - చలనముకలవి, జంతువులు}; నర = నరుల; రూపములన్ = రూపములలో; జనించి = పుట్టి; నయమున - నయమునన్ = చక్కగా; మన్వంతరముల - మన్వంతరములన్ = మన్వంతరములలో; నిజసత్త్వంబునఁబరిపాలించును - నిజ = తన; సత్త్వంబునన్ = శక్తితో; పరిపాలించును = పరిపాలించును; జగంబుఁబౌరుషమొప్పన్ - జగంబున్ = లోకములను; పౌరుషము = పౌరుషము, మగతనము; ఒప్పన్ = ఒప్పునట్లు;

3-354-క.| క్రమమునఁద్రైవర్గిక - క్రమమునన్ = క్రమముగా; త్రైవర్గిక = మూడు (3)వర్గములుగా అయిన {త్రైవర్గికములు - 1 భూభువస్సువ ర్లోకములు మూడు వర్గములు 2 ద్రవ్యము శక్తి వెలుగు అను మూడు వర్గములు 3 ధర్మార్థకామములు అను మూడు వర్గములు;..}; సర్గముసెప్పంబడె - సర్గము = సృష్టిలోరకములు; చెప్పంబడెన్ = చెప్పబడినవి; సరోజగర్భుఁడు - సరోజగర్భుడు = బ్రహ్మదేవుడు {సరోజగర్భుడు - సరోజ (పద్మము)న పుట్టినవాడు}; దివసాంతమునఁదమఃపిహితపరాక్రముఁడై - దివస = పగలు యొక్క ; అంతమునన్ = ఆఖరులో; తమస్ = చీకటిలో; పిహిత = కప్పబడిన; పరాక్రముడు = శక్తిసామర్థ్యములు కలవాడు; ఐ = అయ్యి; శయనించు - శయినించున్ = పండుకొనును; నిద్రఁగైకొని - నిద్రన్ = నిద్రను; కైకొని = స్వీకరించి; యంతన్ - అంతన్ = అంతట;

3-355-సీ.| ఆ = ఆ (బ్రహ్మయొక్క); రాత్రి = రాత్రి సమయమునన్; భువనత్రయముదమఃపిహితమై - భువన = లోక {భువనత్రయము - ముల్లోకములు, భూర్భువస్సువ ర్లోకములు}; త్రయము = త్రయము, మూడు (3); తమస్ = చీకటిలో; పిహితము = కప్పబడినవి; ఐ = అయ్యి; భానుచంద్రులతో - భాను = సూర్యుడున; చంద్రులన్ = చంద్రుడుల; తోన్ = తో; విలీనమైన - విలీనము = కలిసిపోయినవి; ఐన = కాగా; సర్వాత్ముఁడగు - సర్వాత్ముడు = సర్వాత్మకుడు {సర్వాత్ముడు - సర్వమునందును ఆత్మరూపమున ఉంచువాడు, సర్వాత్మకుడు}; అగు = అయిన; హరి = విష్ణుమూర్తి; శక్తిరూపంబయి - శక్తి = శక్తి; రూపంబు = రూపము; అయి = అయ్యి; కడఁగివెలుంగు - కడగి = విజృంభించి; వెలుంగు = ప్రకాశించు; సంకర్షణాగ్ని - సంకర్షణ = సంకర్షణ అను ప్రళయకాల ; అగ్నిన్ = అగ్నిలో; భువనత్రయంబునుదవిలి - భువనత్రయంబున్ = ముల్లోకములును; తవిలి = (మంటలు) అంటుకొని; దహింపనయ్యనలకీలలఁబొడమిన - దహింపన్ = కాలిపోగా; ఆ = ఆ; అనల = అగ్ని; కీలలన్ = మంటల వలన; పొడమినన్ = పొడచూపిన; మహోష్మమలమినఁగమలి - మహా = గొప్ప; ఊష్మము = వేడిమి; అలమినన్ = వ్యాపించగా; కమిలి = కమిలిపోయి; మహర్లోకవాసులు - మహర్లోక = మహర్లోకమున; వాసులు = వసించువారు; జనలోకమునకునుజనుదురపుడు - జనలోకమున్ = జనలోకమున; కున్ = కు; చనుదురు = వెళ్ళిపోతారు; అపుడు = అప్పుడు;

3-355.1-తే.| విలయసమయసముత్కటవిపులచండవాతధూతోర్మిజాల - విలయ = ప్రళయ; సమయ = కాలమున; సమ = మిక్కిలి; ఉత్కటన్ = చెలరేగిన; విపుల = పెద్ద, విస్తారమైన; చండ = భయంకరమైన; వాత = పెనుగాలులచే; ధూత = ఎగురుతున్న; ఊర్మి = పెను అలల; జాల = సమూహములతో; దుర్వారవార్ధి - దుర్వార = వారింపరాని; వార్ధిన్ = మహాసముద్రమున; భువనములు = లోకములను; ముంచునమ్మూడు - ముంచున్ = ముంచును; ఆ = ఆ; మూడు =

మూడు (3); భువనములనుదత్పయోరాశిమీఁదఁబద్మావిభుండు - భువనములను = లోకములను; తత్ = ఆ; పయోరాశి = సముద్రము {పయోరాశి - పయస్(నీటి)ని రాశిపోసినది, మహాసముద్రము}; మీద = పైన; పద్మావిభుండు = విష్ణుమూర్తి {పద్మావిభుడు - పద్మ (లక్ష్మీదేవి) భర్త, విష్ణువు};

3-356-ఉ.| చారుపటీరహీరఘనసారతుషారమరాళచంద్రికాపూరమృణాళహారపరిపూర్ణ - చారు = అందమైన; పటీర = చందనము, మంచిగంధము; హీర = వజ్రము; ఘనసార = కర్పూరము; తుషార = మంచుబిందువులు; మరాళ = హంస; చంద్రికాపూర = నిండువెన్నెల; మృణాళ = తామరతూడు; హార = (ముత్యాల) హారము; పరిపూర్ణ = నిండుపున్నమి నాటి; సుధాకరకాశమల్లికా - సుధాకర = చంద్రుడు; కాశ = రెల్లుపువ్వు; మల్లికా = మల్లెపూల; సారనిభాంగశోభితభుజంగమతల్పమునందు - సార = సారము; నిభ = సాటిరాగల; అంగ = శరీరముతో; శోభిత = శోభించుచున్న; భుజంగమ = పెద్దసర్పము అను (ఆదిశేషుడు); తల్పమున్ = పాన్పు; అందున్ = పైన; యోగనిద్రారతిఁజెందియుండు - యోగనిద్రా = యోగనిద్ర యందు; రతిన్ = ఆసక్తిని; చెంది = పొంది; ఉండున్ = ఉండును; జఠరస్థితభూర్భువరాదిలోకుండై - జఠర = ఉదరమున; స్థిత = ఉన్నట్టి; భూర్భువరాదిలోకుండు = ముల్లోకములును ధరించినవాడు {భూర్భువరాది - భూ భువర్ సువర్ లోకములు మూడు}; ఐ = అయ్యి;

3-357-క.| జనలోకనివాసకులర్థిని - జనలోక = జనలోకమున; నివాసకులు = నివసించువారు; అర్థిన్ = కోరి; వినుతింపగనతులదివ్యప్రభచేఁదనరుచు - వినుతింపగన్ = స్తుతింపగా; అతుల = సాటిలేని; దివ్య = దివ్యమైన; ప్రభ = ప్రకాశము; చేసే = చే; తనరుచున్ = అతిశయించుచు; మీలితనిజలోచనుఁడై - మీలిత = మూసిన; నిజ = స్వంత; లోచనుడు = కన్నులుకలవాడు; ఐ = అయ్యి; వసియించునతఁడు - వసియించున్ = నివసించును; అతడు = అతడు (నారాయణుడు); సముచితలీలన్ - సముచిత = తగిన; లీలన్ = విధముగ;

3-358-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధమున;

3-359-సీ.| కైకొని = పూనుకొని; బహువిధకాలగత్యుపలక్షితములై - బహు = అనేక; విధ = విధములైన; కాల = కాలముయొక్క; గతిన్ = గమనమును; ఉపలక్షితములు = ఎదురుచూచునవి; ఐ = అయ్యి; యహోరాత్రతతులు - అహోరాత్ర = రాత్రింబవళ్ళ; తతులు = అనేకము; జరగ - జరగన్ = జరగగా; శతవత్సరంబులు - శత = నూరు (100); వత్సరంబులు = సంవత్సరములు; జనులకుఁబరమాయువైనరీతినిబంకజాసనునకుఁబరమాయువగు - జనుల = మానవుల; కున్ = కు; పరమాయువు = జీవితకాలము; ఐన = అయిన; రీతిన్ = విధముగను; పంకజాసనున్ = బ్రహ్మదేవుని {పంకజాసనుడు - పంకజము (పద్మము)న ఆసీనుడు (ఉన్నవాడు), బ్రహ్మదేవుడు}; కున్ = కును; పరమాయువు = జీవితకాలము; అగు = అయిన; శతాబ్దంబులందులు - శత = నూరు (100); అబ్దంబులన్ = (బ్రహ్మ) సంవత్సరములు; అందులన్ = అందులో; సగమరిగిననదియ - సగము = సగము (1/2); అరిగినన్ = జరిగిన; అదియ = అదే; పరార్ధమంద్రుగాన - పరార్ధము = పరార్ధము; అంద్రున్ = అందురు; కాన = కావున; పూర్వార్ధంబుగడచుటఁజేసి - పూర్వ =

మొదటి; అర్థము = సగము (1/2); కడచుటన్ = గడచిపోవుట; చేసి = వలన; ద్వితీయపరార్థంబు - ద్వితీయపరార్థంబున్ = ద్వితీయపరార్థము; దీనిపేరు - దీని = దీని; పేరు = పేరు;

3-359.1-తే.| కడఁగి - కడగి = విజృంభించి; పూర్వపరార్థాదికాలమందు - పూర్వపరార్థ = పూర్వపరార్థముతో; ఆది = మొదలగు; కాలము = కాలము; అందున్ = అందు; బ్రహ్మకల్పాఖ్యనెంతయుఁబరఁగునందు - బ్రహ్మకల్ప = బ్రహ్మకల్పము; ఆఖ్యాతన్ = పేరుతో; ఎంతయున్ = ఎంతో; పరగున్ = ప్రసిద్ధమగును; అందున్ = అందులో; బ్రహ్మయుదయించుటంజేసి - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఉదయించుటన్ = పుట్టుట; చేసి = వలన; బ్రహ్మకల్పమనియు - బ్రహ్మకల్పము = బ్రహ్మకల్పము; అనియున్ = అనియును; శబ్దాత్మకబ్రహ్మమనియు - శబ్దాత్మకబ్రహ్మము = శబ్దాత్మకబ్రహ్మము; అనియన్ = అనియును; నెగడె - నెగడెన్ = వర్థిల్లెను;

3-360-క.| వినుమెన్నఁడు - వినుము = వినుము; ఎన్నడున్ = ఎన్నడైతే; పంకజనాభుని = విష్ణుని {పంకజనాభుడు - పంకజము (పద్మము) నాభిన కలవాడు, విష్ణువు}; నాభీసరసియందు - నాభీ = నాభి అను; సరసిన్ = సరస్సున; అందున్ = లో; భువనాశ్రయమై - భువన = సకల లోకములకు; ఆశ్రయము = ఆశ్రయించుటకు స్థానము; ఐ = అయ్యి; తనరిన - తనరినన్ = విలసిల్లిన; పద్మమువొడవడుననఘా - పద్మము = పద్మము; ఒడవడున్ = పుట్టుతుందో అప్పుడు; అనఘా = పుణ్యుడా; యది - అది = అది; పద్మకల్పమన - పద్మకల్పము = పద్మకల్పము; అనన్ = అనగా; విలసిల్లున్ = విలసిల్లును;

3-361-వ.। పూర్వార్థాదినింగలిగిన - పూర్వార్థ = పూర్వార్థము యొక్క; ఆదినిన్ = మొదటి కాలమున; కలిగినన్ = ఏర్పడిన; బ్రహ్మకల్పంబుఁజెప్పితి - బ్రహ్మకల్పంబున్ = బ్రహ్మకల్పమును; చెప్పితిన్ = చెప్పతిని; ఇంక = ఇంక; ద్వితీయపరార్థంబు - ద్వితీయపరార్థంబున్ = ద్వితీయపరార్థమును; మొదలనెన్నఁడేని - మొదలన్ = మొదటగా; ఎన్నడున్ = ఏనాడు; ఏనిన్ = అయితే; హరి = విష్ణుమూర్తి; సూకరాకారంబుదాల్చెనది - సూకర = (ఆది) వరాహము {సూకరము - వరాహము, పంది}; ఆకారంబున్ = ఆకారమును, అవతారమును; తాల్చెన్ = ధరించెనో, అవతరించెనో; అది = అది; వరాహకల్పంబనందగు - వరాహకల్పంబున్ = వరాహకల్పము; అనన్ = అనుటకు; తగున్ = తగును; అట్టివరాహకల్పంబిపుడు - అట్టి = అటువంటి; వరాహకల్పంబున్ = వరాహకల్పము; ఇపుడు = ఇప్పుడు; వర్తమానంబగుచున్నది - వర్తమానంబునన్ = వర్తమానకాలమున; అగుచున్ = జరుగుతూ; ఉన్నది = ఉన్నది; వెండియు - వెండియున్ = ఇంకనూ;

3-362-సీ.। దీపింపఁగాలస్వరూపుఁడైనట్టి - దీపింపన్ = ప్రకాశిస్తున్నట్టి; కాల = కాలము యొక్క; స్వరూపుడు = స్వరూపము కలవాడు; ఐనట్టి = అయినట్టి; పద్మాక్షుఁ డనంతుఁ డనాదిపురుషుఁ డఖిలవిశ్వాత్మకుఁ డగు నీశునకుఁ బరమాణ్వాదియుగపరార్థాంతమగుచు - పద్మాక్షుడు = విష్ణుమూర్తి {పద్మాక్షుడు - పద్మముల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; అనంతుడు = విష్ణుమూర్తి {అనంతుడు - అనంతమే స్వరూపమైన వాడు, విష్ణువు}; అనాదిపురుషుడు = విష్ణుమూర్తి {అనాదిపురుషుడు - అనాది (అత్యంతఆది) నుండి ఉన్న పురుషుడు, విష్ణువు}; అఖిలవిశ్వాత్మకుడు = విష్ణుమూర్తి

{అఖిలవిశ్వాత్మకుడు - సమస్తమైన భువనములకు ఆత్మయైనవాడు, విష్ణువు}; అగున్ = అయిన; ఈశున్ = విష్ణుమూర్తి {ఈశుడు - ప్రభుత్వము కలవాడు, విష్ణువు}; కున్ = కి; పరమాణువు = పరమాణువు; ఆది = మొదలగు; యుగ = యుగములు; పరార్థమున్ = పరార్థములు; అగుచున్ = అవుతూ; జరుగునీ - జరుగు = జరిగే; ఈ = ఈ; కాలంబు - కాలంబున్ = కాలమును; చర్చింపనొక్క - చర్చింపన్ = ఆలోచిస్తే; ఒక్క = ఒక; నిమేష = నిమేషము; కాలంబయిమెలఁగుచుండుఁగాని - కాలంబున్ = కాలము; అయి = అయ్యి; మెలగుచున్ = తిరుగుతూ; ఉండున్ = ఉండును; కాని = కాని; యీశ్వరునకుఁగర్తగాఁజాలదిక్కాలంబు - ఈశ్వరున్ = విష్ణుని; కున్ = కి; కర్త = కర్త; కాజాలదు = కాలేదు; ఈ = ఈ; కాలంబున్ = కాలము; వినుమదిగాక - వినుము = వినుము; అదిగాక = అంతేకాక; దేహమందిరార్థాది - దేహ = దేహము; మందిర = గృహములు; అర్థ = ధనము; ఆది = మొదలగు;

3-362.1-తే.| కర్మాభిమానశీలురైనవారికినాశ్రయంబగుటఁజేసి - కర్మ = కర్మము లందు; అభిమానశీలురు = అభిమాన స్వభావము కలవారు; ఐన = అయిన; వారికిన్ = వారికి; ఆశ్రయంబు = ఆశ్రయము; అగుటన్ = అగుట; చేసి = వలన; యరయ - అరయన్ = తెలిసికొనిన; హరి = విష్ణువు; తద్గుణవ్యతికరుఁడుగాన - తత్ = ఆ; గుణ = గుణములకు; వ్యతికరుడు = వ్యతిరేకత కలవాడు; కాన = కనుక; కాలమమ్మేటికెన్నఁడుగర్తగాదు - కాలము = కాలము; ఆ = ఆ; మేటికిన్ = గొప్పవానికి; ఎన్నడున్ = ఎప్పడును; కర్త = కర్త; కాదు = కాదు;

3-363-వ.| మఱియు - మఱియున్ = ఇంకనూ; షోడశవికారయుక్తంబై - షోడశ = పదహారు (16) {షోడశవికారములు - మనోవికారాలు, 1 కామము 2 క్రోధము 3 లోభము 4 మోహము 5 మదము 6 మాత్సర్యము 7 రోగము 8 ద్వేషము 9 ఈర్ష్య 10 అసూయ 11 దర్పము 12 దంభము 13 భయము 14 అహంకారము 15 స్వప్నము 16 భ్రాంతి}; వికార = మార్పులు; యుక్తంబున్ = కూడినది; ఐ = అయ్యి; పృథివ్యాది - పృథివి = పృథివి; ఆది = మొదలగు; పంచభూతపరివృతంబయి - పంచభూత = పంచభూతముల {పంచభూతములు - 1 పృథివి 2 వాయువు 3 అప్పు 4 తేజస్సు 5 ఆకాశము}; పరివృతంబు = ఆవరించినది; అయి = అయి; దశావరణంబులుగలిగి - దశ = పది {దశావరణలు - 1 పృథివి 2 వాయువు 3 అప్పు 4 తేజస్సు 5 ఆకాశము 6 అహంకారము 7 మనోమయ 8 జ్ఞానమయ 9 మహత్త్వము 10 ప్రకృతి}; ఆవరణంబులు = ఆవరణలు; కలిగి = కలిగి; పంచశత్కోటి - పంచశతకోటి = అయిదువందలకోట్ల (500 కోట్లు); విస్తీర్ణంబై - విస్తీరణంబున్ = విస్తీర్ణము కలది; ఐ = అయ్యి; బ్రహ్మాండకోశంబుదనర్చుచుండు - బ్రహ్మాండ = బ్రహ్మాండముల; కోశంబున్ = కోశాగారము; తనర్చుచున్ = విలసిల్లుతూ; ఉండున్ = ఉండును;

3-364-చ.| హరిపరమాణురూపముననందు - హరి = విష్ణమూర్తి; పరమాణు = పరమాణువు; రూపమునన్ = రూపములో; అందున్ = అందులోపల; వసించి = నివసించి; విరాజమానుఁడై - విరాజమానుండు = విలసిల్లుతున్నవాడు; ఐ = అయ్యి; సరివెలుఁగొందు - సరి = చక్కగా; వెలుగొందున్ = ప్రకాశించును; నిమ్ములనసంఖ్యములైన - నిమ్ములన్ = చక్కగా; అసంఖ్యముల్ = లెక్కించలేనివి; ఐ = అయ్యి; మహాండకోశముల్ - మహాండ = బ్రహ్మాండముల; కోశముల్ = కోశాగారములు; నెఱిఁదనయందు - నెఱిన్ = నిండుగా; తన = తన; అందున్ =

అందు; డింద - డిందన్ = ఇమడిపోగా; నవనీరజనేత్రుఁడనంతుఁడాద్యుఁడక్షరుఁడు - నవనీరజనేత్రుడు = విష్ణమూర్తి {నవనీరజనేత్రుడు - నవ(కొత్త, తాజా) నీరజ (పద్మము) వంటి నేత్రములు కలవాడు , విష్ణువు}; అనంతుడు = విష్ణమూర్తి {అనంతుడు - అనంతమైన స్వరూపముల వాడు, విష్ణువు}; ఆద్యుడు = విష్ణమూర్తి {ఆద్యుడు - శ్రేష్టమైనవాడు, విష్ణువు}; అక్షరుడు = విష్ణమూర్తి {అక్షరుడు, క్షరము (నాశనము) లేనివాడు, విష్ణువు}; పరాపరుండఖిలకారణకారణుఁడప్రమేయుఁడై - పరాపరుండు = విష్ణమూర్తి {పరాపరుడు - పరము (బయట , పైన) ఐనవాటి అన్నిటికన్న పరము యైనవాడు , విష్ణువు}; అఖిలకారణకారణుడు = విష్ణమూర్తి {అఖిలకారణకారణుడు - సమస్త కారణములకును కారణము యైనవాడు , విష్ణువు}; అప్రమేయుడు = విష్ణమూర్తి {అప్రమేయుడు - ప్రమేయము (యదార్థముగా ఎరుగబడుట, కలుగజేసు కొనుట) కు అతీతమైన వాడు, విష్ణువు}; ఐ = అయ్యి;

3-365-క.| నిరతిశయోజ్జ్వలతేజస్స్ఫురణందనరారు - నిరతిశయ = సాటిలేని; ఉజ్జ్వల = ఉజ్వలమైన; తేజస్ = ప్రకాశము; స్ఫురణనన్ = స్ఫురించుతూ; తనరారు = అతిశయించు; పరమపురుషుని = విష్ణుని {పరమపురుషుడు - పరమ (అత్యుత్తమ) పురుషుడు, విష్ణువు}; విష్ణుంబురుషోత్తము - విష్ణున్ = విష్ణుని {విష్ణువు - వ్యాపించువాడ, భగవంతుడు}; పురుషోత్తమున్ = విష్ణుని {పురుషోత్తముడు - పురుషు (కర్త, చేయువాడు) లలో ఉత్తముడు , విష్ణువు}; వర్ణింపను = వర్ణించుటకు; సరసిజభవభవులకైన - సరసిజభవ = బ్రహ్మదేవుడు {సరసిజభవ - సరసిజ (పద్మము)న పుట్టినవాడు , బ్రహ్మదేవుడు}; భవులు = శివుఢు ల {భవుడు - భావము అనుదానికి కారణభూతుడు, శివుడు}; కున్ = కు; ఐనన్ = అయినప్పటికిని; శక్యమె - శక్యమే = శక్యమా ఏమి; చెపుమా = చెప్పుము;

3-366-క.| అని = అని; మైత్రేయుఁడు - మైత్రేయుడు = మైత్రేయుడు; విదురుంగనుఁగొని - విదురున్ = విదురుని; కనుగొని = చూసి; వెండియునుబలికెఁగాలాహ్వయుఁడై - వెండియున్ = మరల; పలికెన్ = పలికెను; కాల = కాలము; కాలాహ్వయుడు = కాలాహ్వయుడు {కాలాహ్వయుడు - కాలము అని పేర్కొనబడు వాడు, విష్ణువు}; ఐ = అయ్యి; తనరిన = విలసిల్లిన; హరిమహిమలనే - హరి = విష్ణుని {హరి - దుఃఖములను హరించు వాడు, విష్ణువు}; మహిమలన్ = మహిమలను; నేన్ = నేను; వినిపించితి - వినిపించితిన్ = వినిపించాను; సృష్టిమహిమ - సృష్టి = సృష్టియొక్క; మహిమన్ = మహిమను; వినుమెఱిఁగింతున్ - వినుము = వినుము; ఎఱింగింతున్ = తెలిపెదను;

3-367-వ.| పరమేష్టి = బ్రహ్మదేవుడు {పరమేష్టి - అత్యుత్తమమైన ఇష్టి (యజ్ఞము) ఐనవాడు, బ్రహ్మదేవుడు}; యీ - ఈ = ఈ; సృష్ట్యాదిని - సృష్టి = సృష్టియొక్క; ఆదినిన్ = మొదటిలో; అహమ్మను - అహం = నేను; అను = అనే; దేహాభిమానబుద్ధింగల - దేహ = దేహమే; అభిమాన = తాను అను; బుద్ధిన్ = భావమున; కల = కలిగిన; మోహంబునునంగనాసంగమస్రక్చందనాది - మోహంబునున్ = మోహమును; అంగనా = స్త్రీలను; సంగమ = కూడుట; స్రక్ = పూలదండలు; చందన = చందనము, మంచిగంధము; ఆది = మొదలగు; గ్రామ్యభోగేచ్ఛలుగల - గ్రామ్య = నాటురకమైన; భోగ = భోగములందు; ఇచ్ఛలు = అనుభవించుకోరికలు; కల = కల; మహామోహంబునుదత్ప్రతిఘాతంబైన - మహా = గొప్ప; మోహంబునున్ = మోహమును; తత్ = వాని; ప్రతిఘాతంబు =

అడ్డము కలుగుట వలనది ; ఐన = అయిన; క్రోధంబునందుం గలుగు నంధతామిస్రంబును దన్నాశంబునందు - క్రోధంబున్ = క్రోధమును; అందున్ = అందువలన; కలుగు = కలిగే; అంధతామిస్రంబున్ = గుడ్డిచీకటియును; తత్ = దాని; నాశంబున్ = పోగొట్టుకొనుట; అందున్ = అందువలన; అహమేవమృతోస్మియను - అహం+ఏవం = నేనే; మృతః = మరణించినవాడిని; అస్మిని = అయితిని; అను = అనే; తామిస్రంబునుజిత్తవిభ్రమంబునునననవిద్యాపంచకమిశ్రంబుగా - తామిస్రంబునున్ = తామిస్రమును; చిత్తవిభ్రమమునున్ = మనోవికారమును; అను = అనే; అవిద్యాపంచకమిశ్రంబు = అవిద్యాపంచకమిశ్రమములు {అవిద్యాపంచకమిశ్రమములు - అవిద్య అనబడు ఐదింటి గుంపు, అవి 1 దేహాభిమానము 2 మోహము 3 క్రోధము 4 మరణస్పురణ 5 చిత్తవిభ్రమము}; కాన్ = అగునట్లు; సర్వభూతావలింబుట్టించి - సర్వ = సమస్తమైన; భూత = జీవ; ఆవలిన్ = రాశిని; పుట్టించి = సృష్టించి; యాత్మీయ - ఆత్మీయ = తన; చిత్తంబునఁ బాపసృష్టిఁగల్పించుటకుఁ బశ్చాత్తాపంబునొంది - చిత్తంబునన్ = మనసులో; పాప = పాపములు; సృష్టిన్ = సృష్టిని; కల్పించుటకున్ = సృష్టించుటకు; పశ్చాత్తాపంబున్ = పశ్చాత్తాపమును {పశ్చాత్తాపము - పశ్చాత్ ((చేసిన) తరువాతి) తాపము (బాధ) }; ఒంది = పొంది; భగవద్ధ్యానామృతపూతమానసుండై - భగవత్ = భగవంతుని; ధ్యాన = ధ్యానము అను; అమృత = అమృతము; పూత = నిండిన; మానసుండు = మనసు కలవాడు; ఐ = అయ్యి; యూర్ధ్వరేతస్కులునుబరమపవిత్రులునునైన - ఊర్ధ్వరేతస్కులును = ఊర్ధ్వరేతస్కులును {ఊర్ధ్వరేతస్కులు - ఊర్ధ్వ గతిని పట్టిన శుక్రమార్గము కలవారు}; పరమ = అత్యంత; పవిత్రులును = పవిత్రమైన వారును; ఐన = అయిన; సనకసనందనసనత్కుమారసనత్సుజాతులను - సనక = సనకుడు; సనందన = సనందనుడు; సనత్కుమార = సనత్కుమారుడు; సనత్సుజాతులు = సనత్సుజాతుడు; అను = అను; మునుల - మునులన్ = మునులను; సత్త్వగరిష్ఠుల - సత్త్వగరిష్ఠులన్ = సత్త్వగుణము ఎక్కువ ఉన్నవారిని; ధీరజనోత్తములనార్యుల - ధీర = ధారణయను శక్తి కల వారైన ; జన = జనులలో; ఉత్తములన్ = ఉత్తములను; ఆర్యులన్ = ఉత్తమమైన వర్తన కలవారిని; హరిప్రసన్నులంగా - హరి = విష్ణుని; ప్రసన్నులన్ = అనుగ్రహము పొందినవారిని; కాన్ = అగునట్లు; దివ్యదృష్టింగల్పించి - దివ్యదృష్టిన్ = దివ్యదృష్టితో చూసి ; కల్పించి = సృష్టించి; వారలంజూచి - వారలన్ = వారిని; చూచి = చూసి; మీమీ = మీరు మీమీ; యంశంబులంబ్రజలంబుట్టించి - అంశంబులన్ = అంశలతో; ప్రజలన్ = ప్రజలను; పుట్టించి = పుట్టించి; ప్రపంచంబువృద్ధిఁబొందింపుండనిన - ప్రపంచంబున్ = ప్రపంచమును; వృద్ధిన్ = పెరుగుటను; పొందింపుండు = కలిగించండి; అనినన్ = అనగా; వారలు = వారు; తద్వచనంబులపహసించుచుఁబద్మజుంగని - తత్ = అతని; వచనంబులన్ = మాటలను; అపహసించుచున్ = ఎగతాళిచేస్తూ; పద్మజున్ = బ్రహ్మదేవుని; కని = చూసి; మోక్షధర్ములును - మోక్ష = మోక్షమునకు వలసిన; ధర్ములును = ధర్మమార్గ వర్తులు; నారాయణపారాయణులునునై - నారాయణ = నారాయణుని; పారాయణులును = సేవించువారును; ఐ = అయ్యి; ప్రపంచనిర్మాణంబునకుఁబ్రతికూలవాక్యంబులు - ప్రపంచ = ప్రపంచము యక్క ; నిర్మాణంబునన్ = వృద్ధి చేయుట; కున్ = కు; ప్రతికూల = వ్యతిరేకత కల; వాక్యములున్ = మాటలను; పలికిననుదయించిన - పలికినన్ = పలుకగా; ఉదయించిన = కలిగిన; క్రోధంబు - క్రోధంబున్ = క్రోధమును; బుద్ధిచే - బుద్ధి = బుద్ధి; చేన్ = చేత; నిగ్రహింపబడిననునరవిందసంభవుని - నిగ్రహింపబడిననున్ = ఆపుకొనినను; అరవిందసంభవుని = బ్రహ్మదేవుని {అరవిందసంభవుడు - అరవింద (పద్మము) న సంభవించిన వాడు (పుట్టినవాడు) ,

బ్రహ్మదేవుడు}; భ్రూమధ్యంబువలనంగ్రోధస్వరూపంబున - భ్రూమధ్యంబున్ = భృకుటి, కనుబొమల మధ్య భాగము; వలనన్ = వలన; క్రోధ = క్రోధము యొక్క; స్వరూపంబునన్ = స్వరూపముతో; నీలలోహితుండునిఖిలసురాగ్రజుండై - నీలలోహితుడు = అగ్నిదేవుడు {నీలలోహితుడు - నీలము ఎరుపు రంగులు కలసి ఉన్నవాడు , అగ్నిదేవుడు}; నిఖిల = సమస్తమైన; సురా = దేవతలకును; అగ్రజుండు = ముందుపుట్టినవాడు, పెద్దవాడు; ఐ = అయ్యి; యుదయించుచునాక్రందనంబొనరించెనంత - ఉదయించుచున్ = పుడుతూ; ఆక్రందనమున్ = రోదనము; ఒనంరించెను = చేసెను; అంతన్ = అంతట;

3-368-మ.| జననంబందిన - జననంబున్ = పుట్టుక; అందినన్ = పొందగా; నీలలోహితుఁడుగంజాతాసనుంజూచి - నీలలోహితుడు = అగ్నిదేవుడు {నీలలోహితుడు - నీలము ఎరుపు రంగులు కలసి ఉన్నవాడు, అగ్నిదేవుడు}; కంజాసనున్ = బ్రహ్మదేవుని {కంజాసనుడు - కంజము (పద్మము) ఆసనముగా తలవాడు , బ్రహ్మదేవుడు}; యిట్లనునోదేవ - ఇట్లు = ఈవిదముగా; అనున్ = అనెను; ఓ = ఓ; దేవా = దేవుడా విష్ణుమూర్తీ; మదాఖ్యలెట్టివి - మత్ = నా యొక్క; ఆఖ్యాతలు = పేర్లు; ఎట్టివి = ఎలాంటివి; మదీయావాసముల్ - మదీయ = నా యొక్క; ఆవాసముల్ = నివాసములు; వీఁక - వీకన్ = శీఘ్రమే; నాకనయంబున్నెఱిఁగింపవే - నాకున్ = నాకు; అనయంబున్ = తప్పక; ఎఱిగింపవే = తెలుపుము; యనుడునయ్యంభోజగర్భుండు - అనుడున్ = అనగా; ఆ = ఆ; అంభోజగర్భుండు = బ్రహ్మదేవుడు {అంభోజగర్భుడు - అంభోజము (పద్మము) న గర్భుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; లాలనముందోఁపఁగుమార - లాలనమున్ = బుజ్జగింపు; తోపన్ = ధోరణితో; కుమార = పుత్రుడా; నీజననవేళన్ - నీ = నీ యొక్క; జననము = పుట్టిన; వేళన్ = సమయములో; రోదనంబిచ్చుటన్ - రోదనంబున్ = ఏడ్చుటను; ఇచ్చుటన్ = చేయుటచేత;

3-369-తే.| రుద్రనామంబు - రుద్ర = రుద్రుడు అను ; నామంబున్ = పేరు; నీకు - నీకున్ = నీకు; నిరూఢమయ్యెఁజంద్రసూర్యానలానిల - నిరూఢము = స్థిరపడినది; అయ్యెన్ = అయ్యెను; చంద్ర = చంద్రుడు; సూర్య = సూర్యుడు; అనల = అగ్ని; అనిల = వాయువు; సలిల = జలము; గగన = ఆకాశము; పృథివి = భూమి; ప్రాణ = ప్రాణములు; తవోహృదింద్రియములనఁగఁగలుగునేకాదశస్థానముల - తపస్ = తపస్సు; హృది = హృదయము; ఇంద్రియములు = ఇంద్రియములు; అనగన్ = అని; కలుగు = ఉండు; ఏకాదశ = పదకొండు (11); స్థానములన్ = ప్రదేశములందు; వసింపు - వసింపుము = నివసింపుము {అగ్నిదేవుని ఏకాదశ స్థానములు - 1 చంద్రుడు 2 సూర్యుడు 3 అగ్ని 4 వాయువు 5 జలము 6 ఆకాశము 7 భూమి 8 ప్రాణములు 9 తపస్సు 10 హృదయము 11 ఇంద్రియములు};

3-370-వ.| అని = అని; వెండియు - వెండియున్ = మరల; మన్యు మను మహాకాల మహచ్ఛిన ఋతధ్వజోరురేతో భవ కాల నామదేవ ధృతవ్రతు లను నేకాదశనామంబులు గలిగి - మన్యు = మన్యువు; మను = మనువు; మహాకాల = మహాకాలుడు; మహచ్ఛిన = మహచ్ఛివుడు; ఋతజ్వజ = ఋతధ్వజుడు; ఉరురేతస్ = ఉరురేతుడు; భవ = భవుడు; కాల = కాలుడు; నామదేవ = నామదేవుడు; ధృతవ్రతులు = ధృతవ్రతుడు; అను = అనే; ఏకాదశ = పదకొండు (11); నామంబులున్ = పేర్లను {నీలోహితుని ఏకాదశ నామములు - 1 మన్యువు 2 మనువు 3 మహాకాలుడు 4 మహాశ్శివుడు 5

ఋతధ్వజుడు 6 ఉరురేతుడు 7 భవుడు 8 కాలుడు 9 నామదేవుడు 10 ధృతవ్రతుడు 11 నీలలోహితుడు}; కలిగి = ఉండి; ధీరవృత్త్యశనోమానియుత్సర్పిరిలాంబికేరావతీసుధాదీక్షానామ - ధీర = బుద్ధి శక్తి; వృత్తి = వర్తన; అశన = ఆకలి; ఉమా = కాలవిరామమైన కాలజ్ఞానము; నియుత్ = నియమము; సర్పి = ప్రసారశక్తి; ఇల = ద్రవ్యశక్తి; అంబిక = మాతృ శక్తి; ఇరావతి = విద్యుచ్ఛక్తి; సుధ = చిత్తస్థైర్యశక్తి; దీక్ష = శ్రద్ధ; నామ = పేర్లు కల; పత్నీసమేతుండవై - పత్నీ = భార్యల {నీలలోహితుని ఏకాదశ మూర్తు లకు భార్యలు - 1 ధీర 2 వృత్తి 3 అశన (ఆకలి) 4 ఉమ 5 నియతి 6 సర్పి 7 ఇల 8 అంబిక 9 ఇరావతి 10 సుధ 11 దీక్ష}; సమేతుండవు = కూడినవాడవు; ఐ = అయ్యి; పూర్వయుక్తంబులయిన - పూర్వ = ముందు, ఇదివరకు; యుక్తంబులు = చెప్పబడినవి; అయిన = అయిన; నామంబులందత్తన్నివాసంబుల - నామంబులన్ = పేర్లతో; తత్తత్ = ఆయా; నివాసంబులన్ = తావులలో; వసియించి - వసించి = నివసించి; ప్రజలంగల్పింపుమని - ప్రజలన్ = ప్రజలను; కల్పింపుము = సృష్టింపుము; అని = అని; నిర్దేశించిన = ఆజ్ఞాపించగా; భగవంతుండగు - భగవంతుడు = పూజ్యుడు; అగు = అయిన; నీలలోహితుండు = అగ్నిదేవుడు; విశ్వగురుండైన - విశ్వగురుండు = బ్రహ్మదేవుడు {విశ్వగురుడు - విశ్వమునకు గురువు అయినవాడు, బ్రహ్మదేవుడు}; ఐన = అయిన; పితామహునిచే - పితామహుని = బ్రహ్మదేవుని {పితామహుడు - తండ్రులలో గొప్పవాడు, బ్రహ్మదేవుడు}; చేన్ = చేత; నియుక్తుండై - నియుక్తుండు = నియమింపబడినవాడు; ఐ = అయ్యి; సత్త్వాకృతిస్వభావంబులనాత్మసములైన - సత్త్వన్ = సత్తువ; ఆకృతిన్ = స్వరూపము; స్వభావంబులన్ = స్వభావములలో; ఆత్మ = తనకు; సములు = సమానమైనవారు; ఐన = అయిన; ప్రజలంగల్పించె - ప్రజలన్ = ప్రజలను; కల్పించెన్ = సృష్టించెను;

3-371-ఉ.| రుద్రునిచేతనీగతి - రుద్రుని = అగ్నిదేవుని; చేతన్ = చేత; ఈ = ఈ; గతిన్ = విధముగ; నిరూఢమతిన్ - నిరూఢ = నిశ్చయించుకొనిన; మతిన్ = మనసుతో; సృజియింపఁబడ్డ - సృజియింపబడ్డ = సృష్టింపబడిన; యా - ఆ = ఆ; రుద్రగణంబులోలినవరుద్ధత - రుద్రగణంబులు = రుద్రగణములు {రుద్రగణములు - రౌద్రస్వభావము కల సమూహములు}; ఓలిన్ = క్రమముగా; అవరుద్ధతన్ = అడ్డము కలుగుట వలన ; విశ్వము - విశ్వమున్ = విశ్వమును; మ్రింగెనమ్మహోపద్రవశాంతికై - మ్రింగెన్ = మింగెను; ఆ = ఆ; మహా = గొప్ప; ఉపద్రవ = ఆపద; శాంతి = శాంతింపజేయుట; కై = కొరకు; యజుఁడు - అజుడు = బ్రహ్మదేవుడు {అజుడు - జన్మములేని వాడు, బ్రహ్మదేవుడు}; భర్గులఁజూచి - భర్గులను = వేగునట్లు చేయుచున్న వారిని; చూచి = చూసి; కుమారులార = పిల్లలూ; మీ = మీ యొక్క; రౌద్రవిలోకనానలభరంబునఁగ్రాఁగె - రౌద్ర = రౌద్రమైన {రౌద్రము - భయంకరమైన కోపము వంటి నవరసములలోని ఒక రసము}; విలోకన్ = తీక్షణమైన చూపుల నుండి పుట్టిన; అనల = మంటల; భరంబునన్ = బాధతో; క్రాగెన్ = కాగిపోయినవి; సమస్తలోకముల్ - సమస్త = సమస్తమైన; లోకముల్ = లోకములును;

3-372-క.| మీసృష్టిసాలునింకన్ - మీ = మీ యొక్క; సృష్టి = సృష్టి; చాలున్ = చాలును; ఇంకన్ = ఇంక; ధీసత్తములార - ధీ = ధారణయను శక్తి కల వారిలో ; సత్తములార = సత్తువ కలవారులారా; వినుడు = వినండి; ధృతి - ధృతిన్ = దీక్షవహించి; మీరు = మీరు; తపోవ్యాసంగచిత్తులై - తపస్ = తపస్సు నందు; వ్యాసంగ = మిక్కిలి సంగము కల; చిత్తులు

= చిత్తము కలవారు; ఐ = అయ్యి; చనుఁడా - చనుడా = ప్రవర్తింపుడు; సన్మంగళములగు - సత్ = మంచి; మంగళములు = శుభములు; అగున్ = కలుగును; దృఢంబుగ - దృఢంబుగన్ = తప్పకను; మీకున్ = మీకు;

3-373-మ.| భగవంతుంబురుషోత్తమున్ - భగవంతున్ = విష్ణుమూర్తిని {భగవంతుడు - పూజనీయుడు, విష్ణువు}; పురుషోత్తమున్ = విష్ణుమూర్తిని {పురుషోత్తముడు - పురుషు (కర్త, చేయువాడు) లలో ఉత్తముడు, విష్ణువు}; హరిఁగృపాపాథోధి - హరిన్ = విష్ణుమూర్తిని {హరి - దుఃఖములను హరించు వాడు, విష్ణువు}; కృపాపాథోధిన్ = విష్ణుమూర్తిని {కృపాపాథోధి - దయకు పాథోధి (సముద్రము) వంటి వాడు , విష్ణువు}; లక్ష్మీశ్వరున్ = విష్ణుమూర్తిని {లక్ష్మీశ్వరుడు - లక్ష్మీపతి, విష్ణువు}; సుగుణభ్రాజితునచ్యుతుంబరుఁబరమజ్యోతింబ్రభున్ - సుగుణభ్రాజితున్ = విష్ణుమూర్తిని {సుగుణభ్రాజితుడు - సద్గుణములతో విలసిల్లు వాడు }; అచ్యుతున్ = విష్ణుమూర్తిని {అచ్యుతుడు - పతనము లేనివాడు, విష్ణువు}; పరున్ = విష్ణుమూర్తిని {పరుడు - సమస్తమునకు పరమై (పైన) ఉండు వాడు, విష్ణువు}; పరమజ్యోతిన్ = విష్ణుమూర్తిని {పరమజ్యోతి - అత్యుత్తమ ప్రకాశము, విష్ణువు}; ప్రభున్ = విష్ణుమూర్తిని {ప్రభువు - ప్రభావము చూపకలవాడు, విష్ణువు}; సర్వభూతగణావాసునధోక్షజున్ - సర్వభూతగణావాసున్ = విష్ణుమూర్తిని {సర్వభూతగణావాసుడు - సమస్తమైన జీవరాశి యందును ఆత్మరూపమున ఉండువాడు , విష్ణువు}; అధోక్షజున్ = విష్ణుమూర్తిని {అధోక్షజుడు - ఇంద్రియములపై అధికారము కలవాడు, సమస్తమును తనకు దిగువుననే ఉండుటచే క్రిందికి మాత్రమే చూచువాడు , విష్ణువు}; శ్రితజనత్రాణైకపారీణునా - శ్రితజనత్రాణైకపారీణున్ = విష్ణుమూర్తిని {శ్రితజనత్రాణైకపారీణుడు - ఆశ్రయించినజనుల త్రాణము (రక్షించుట) అను మిక్కిలి నేర్పు కలవాడు, విష్ణువు}; ఆ = ఆ {}; జగదాత్ముంగనుచుందురార్యులు - జగదాత్మున్ = విష్ణుమూర్తిని {జగదాత్ముడు - జగత్తు (విశ్వము) తన స్వరూపము ఐనవాడు, విష్ణువు}; కనుచున్ = చూస్తూ; ఉందురు = ఉంటారు; ఆర్యులు = సత్ప్రవర్తన కలవారు; తపశ్శక్తిన్ - తపస్ = తపస్సువలన కలిగిన; శక్తిన్ = శక్తితో; స్ఫుటజ్ఞానులై - స్ఫుట = స్పష్టమైన; జ్ఞానులు = జ్ఞానము కలవారు; ఐ = అయ్యి;

3-374-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని;

3-375-ఉ.| కైకొని = స్వీకరించి; యిట్లు - ఇట్లు = ఈవిదముగా; పంకరుహగర్భనియంత్రితులైన - పంకరుహగర్భ = బ్రహ్మదేవునిచే {పంకరుహగర్భుడు - పంక రుహము (నీటపుట్టునది, పద్మము) నందు గర్భుడు (పుట్టిన వాడు) , బ్రహ్మదేవుడు}; నియంత్రితులు = నియమింపబడినవారు; ఐన = అయిన; రుద్రులుద్రేకముఁదక్కి - రుద్రులు = రుద్రులు; ఉద్రేకమున్ = ఉద్రేకమును; తక్కి = తగ్గినవారై; కానలకు - కానలన్ = అడవుల; కున్ = కు; ధీమంతులై - ధీమంతులు = ధారణశక్తి కలవారు; ఐ = అయ్యి; తపమాచరింపనస్తోకచరిత్రులేఁగిరి - తపమున్ = తపస్సును; ఆచరింపన్ = చేయుటకు; అస్తోక = గొప్ప; చరిత్రులు = ప్రవర్తన కలవారు; ఏగిరి = వెళ్ళిరి; చతుర్ముఖుఁడంతఁబ్రపంచకల్పనాలోకనుఁడై - చతుర్ముఖుడు = బ్రహ్మదేవుడు {చతుర్ముఖుడు - నాలుగు తలలు కలవాడు, బ్రహ్మదేవుడు}; అంతన్ = అంతట; ప్రపంచ = ప్రపంచమును; కల్పనా = సృష్టింపవలెనను; ఆలోకనుండు = దృష్టికలవాడు; ఐ = అయ్యి; సృజించె - సృజించెన్ = సృష్టించెను;

జనలోకశరణ్యుల - జన = జన్మించిన; లోక = లోకములును; శరణ్యులన్ = రక్షించువారిని; ధీవరేణ్యులన్ - ధీ = బుద్ధిమంతులలో; వరేణ్యులన్ = శ్రేష్ఠులను;

3-376-తే.| వినుము = వినుము; భగవద్బలాన్వితవినుతగుణులు - భగవత్ = భగవంతుని; బల = శక్తితో; ఆన్వితి = కూడి; వినుత = స్తుతింపబడు; గుణులు = గుణములు కలవారు; భువనసంతానహేతువిస్ఫురణకరులు - భువన = ప్రపంచమును, సృష్టిని; సంతాన = విస్తరించుటకు; హేతు = కారణములను; విస్ఫురణ = విస్పష్టముగా; కరులు = చేయువారు; పద్మసంభవతుల్యప్రభావయుతులు - పద్మసంభవ = బ్రహ్మదేవునితో {పద్మసంభవుడు - పద్మమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; తుల్య = సమానముగా; ప్రభావ = ప్రభావము; యుతులు = కలవారు; పదురుగొడుకులు - పదురు = పదిమంది (10) {బ్రహ్మదేవుని పదుగురు కొడుకులు - 1 అంగుష్ఠమున, దక్షుడు 2 ఊరువుల, నారదుడు 3 నాభిన, పులహుడు 4 కర్ణముల, పులస్త్యుడు 5 త్వక్కున, భృగువు 6 హస్తమున, క్రతువు 7 నాస్యంబున, అంగిరసుడు 8 ప్రాణమున, వసిష్ఠుడు 9 మనమున, మరీచుడు 10 కన్నుల అత్రి -- పుట్టిరి}; కొడుకులన్ = పుత్రులు; పుట్టిరి = పుట్టిరి; భవ్యయశులు - భవ్య = శుభకరమైన; యశులు = కీర్తికలవారు;

3-377-సీ.| అరవిందసంభవునంగుష్ఠమున - అరవిందసంభవుని = బ్రహ్మదేవుని {అరవిందసంభవుడు - అరవింద (పద్మము) న సంభవించిన వాడు (పుట్టినవాడు) , బ్రహ్మదేవుడు}; అంగుష్ఠమునన్ = బొటకనవేలి యందు; దక్షుఁడూరువులవలనను - దక్షుడు = దక్షుడు; ఊరువులు = తొడలు; వలనన్ = వలన; నారదుండు = నారదుడు; నాభిఁబులహుఁడుగర్ణములఁబులస్త్యుండు - నాభిన్ = బొడ్డున; పులహుడు = పులహుడు; కర్ణములన్ = చెవులందు; పులస్త్యుండు = పులస్త్యుడు; త్వక్కున = చర్మమున; భృగువు = భృగువు; హస్తమునఁగ్రతువు - హస్తమున = చేతియందు; క్రతువు = క్రతువు; నాస్యంబువలననయ్యంగిరసుఁడు - నాస్యంబు = ముక్కు; వలనన్ = వలన; ఆ = ఆ; అంగీరసుడు = అంగీరసుడు; ప్రాణమున - ప్రాణమునన్ = ప్రాణమునందు; వసిష్ఠుఁడు - వసిష్ఠుడు = వసిష్ఠుడు; మనమున - మనమునన్ = మనస్సునందు; మరీచిగన్నులనత్రియుఁగాఁబుత్రదశకంబుగలిగిరి - మరీచి = మరీచి; కన్నులన్ = కన్నులలో; అత్రియున్ = అత్రి; కాన్ = అగునట్లు; పుత్ర = పుత్రులు; దశకంబున్ = పదిమంది (10); కలిగిరి = పుట్టిరి; వెండియు - వెండియున్ = ఇంకనూ; నలినగర్భు = బ్రహ్మదేవుని {నలినగర్భుడు - నలినము (పద్మము)న గర్భుడు (పుట్టినవాడు), విష్ణువు};

3-377.1-తే.| దక్షిణస్తనమువలన - దక్షిణ = కుడి; స్తనము = రొమ్ము; వలనన్ = వలన; ధర్మమొదవె - ధర్మము = ధర్మము; ఒదవెన్ = పుట్టెను; వెన్నువలననుదయించె - వెన్ను = వెన్నెముక; వలనన్ = వలన; ఉదయించెన్ = పుట్టెను; విశ్వభయదమైన - విశ్వ = విశ్వమునకు; భయదము = భయమును కలిగించునది; ఐన = అయిన; మృత్యువధర్మంబునంద - మృత్యువు = మరణము; అధర్మంబున్ = అధర్మము; అందన్ = దానిలో; కలిగెనాత్మఁగాముండు - కలిగె = పుట్టెను; ఆత్మన్ = ఆత్మనుండి; కాముండు = మన్మథుడు {కాముడు - కామమును

ప్రేరేపించు వాడు, మన్మథుడు}; జననమునందె - జననము = పుట్టుక; ఒందెన్ = పొందెను; మఱియు - మఱియున్ = ఇంకనూ;

3-378-సీ.| భ్రూయుగళంబునఁగ్రోధంబునధరంబునందు - భ్రూయుగళంబునన్ = కనుబొమలజంట వలన; క్రోధంబున్ = క్రోధమును; అధరంబునన్ = పెదవి; అందున్ = అందు; లోభంబునాస్యమునవాణియును - లోభంబున్ = లోభము, పిసినారితనము; ఆస్యమున = నోటినుండి; వాణియును = సరస్వతియును; మేఢ్రమందుఁబయోధులపానంబునందునఘాశ్రయుఁడైన - మేఢ్రంబు = పురుషావయవము; అందున్ = లో; పయోధులు = సముద్రములు; అపానంబునన్ = గుదము; అందున్ = అందు; అఘ = పాపములకు; ఆశ్రయుడు = ఆశ్రయమైన వాడు; ఐన = అయినట్టి; నిర్ఋతి = నిర్ఋతియును; లాలితచ్ఛాయవలన - లాలితఛాయ = క్రీనీడ; వలనన్ = వలన; దేవహూతివిభుండుగర్దముఁడునుబుట్టిరంతనబ్జజుఁడాత్మదేహమున - దేవహూతి = దేవహూతి యొక్క; విభుండు = భర్త; కర్దముడున్ = కర్దముడును; పుట్టిరి = జన్మించిరి; అంతన్ = అంతట; అబ్జజుడు = బ్రహ్మదేవుడు {అబ్జజుడు - అబ్జము (పద్మము) న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; ఆత్మ = తన; దేహమునన్ = శరీరమువ; జనించిన = పుట్టిన; భారతిఁజూచి - భారతిన్ = సరస్వతిని; చూచి = చూసి; విభ్రాంతిఁబొరసి - విభ్రాంతి = విమోహము; పొరసి = పొంది;

3-378.1-తే.| పంచశరబాణనిర్భిన్నభావుఁడగుచుఁగూఁతురని - పంచశర = మన్మథుని {పంచశరుడు - అయిదు (పుష్ప) బాణములు కలవాడు, మన్మథుడు}; బాణ = బాణములకు; నిర్భిన్న = చెదరిన; భావుండు = మనసు కలవాడు; అగుచున్ = అవుతూ; కూతురు = పుత్రిక; అని = అని; పాపమునకు - పాపమున = పాపమున; కున్ = కు; సంకోచపడక = సంకోచించక; కవయఁగోరిన - కవయన్ = కలవవలెనని; కోరినన్ = అనుకొనుచున్న; జనకునిఁగని - జనకుని = తండ్రిని; కని = చూసి; మరీచి = మరీచి; మొదలుగాఁగల - మొదలుగాగల = మొదలగు; యమ్మునిముఖ్యులెఱిఁగి - ఆ = ఆ; ముని = మునులలో; ముఖ్యులు = శ్రేష్ఠులు; ఎఱిగి = తెలిసికొని;

3-379-వ.| ఇట్లనిరి - ఇట్లు = ఈవిదముగా; అనిరి = అనిరి;

3-380-ఉ.| చాలుఁబురే - చాలున్ = చాలును; పురే = ఔరా; సరోజభవ = బ్రహ్మదేవుడా {సరోజభవ - సరోజము (పద్మము)న పుట్టినవాడ}; సత్పథవృత్తిఁదొఱఁగి - సత్ = మంచి; పథ = మార్గమున; వృత్తిన్ = ప్రవర్తించుటనుండి; తొఱగి = తొలగి; కూఁతునిట్లాలరివై - కూతున్ = కూతురుని; ఇట్లు = ఈవిదముగా; ఆలరివి = అల్లరిచేయువాడవు; ఆ = అయ్యి; రమింప - రమింపన్ = కలవాలని; హృదయంబునఁగోరుట - హృదయంబునన్ = మనసున; కోరుటన్ = ఆశించుట; ధర్మరీతియే - ధర్మ = ధర్మమైన; రీతియే = పద్ధతా; బేలరివైతి - బేలరివి = మూఢత్వము కలవాడవు ; ఐతి = అయినావు; నీతగవుఁబెద్దతనంబును - నీ = నీ యొక్క ; తగవున్ = న్యాయము; పెద్దతనంబున్ = పెద్దతనమును; నేలపాలుగా - నేలపాలు = పనికిరాకపోవునట్లు {నేలపాలు - మట్టిలోకి పాలు (చెందునట్లు , కలియునట్లు)}; కాన్ = అయ్యేలా; శీలమువోవఁదట్టి - శీలమున్ = శీలమును; ఒవదట్టి = పోగొట్టుకొని; యిటుసేసినవారలు - ఇటు = ఈవిదముగా; చేసిన = చేయు; వారలు = వారు; మున్నుగల్గిరే - మున్ను = ఇంతకుముందు; కల్గిరే = ఉన్నారా;

3-381-ఉ.| నీవు = నీవు (చూస్తే); **మహానుభావుఁడవనింద్యచరిత్రుఁడవిట్టిచోట** - మహానుభావుడవు = గొప్పవాడవు; అనింద్య = నిందలులేని; చరిత్రుడవు = ప్రవర్తన కలవాడవు; ఇట్టి = ఇలాంటి; చోటన్ = తావులలో; **రాజీవభవుండుదా** - రాజీవభవుండు = బ్రహ్మదేవుడు {రాజీవభవుడు - రాజీవము (ఎఱ్ఱకలువ) యందు భవ (పుట్టిన) వాడు, బ్రహ్మదేవుడు}; తాన్ = తను; **విధినిషేధములాత్మనెఱుంగఁడయ్యెనీ** - విధి = చేయవలసినవి; నిషేధములున్ = చేయతగనివియును; ఆత్మన్ = తను; ఎఱుంగడు = తెలిసికొనలేనివాడు; అయ్యెన్ = అయ్యెను; ఈ = ఈవిదముగా; **భావభవప్రసూనశరబాధితుఁడై** - భావభవ = మదనుని {భావభవుడు - మన్మథభావములను భవుడు (కలిగించువాడు) మన్మథుడు}; ప్రసూన = పూల; శర = బాణములచే; బాధితుడు = బాధింబడినవాడు; ఐ = అయ్యి; తన = తన యొక్క; **కూఁతుఁబొందెఁటో** - కూతున్ = కూతురుని; పొందెటో = పొందెనుసుమా; **వావిదలంపలేకనుచు** - వావిన్ = బంధుత్వమును; తలంపన్ = తలచుకొన; లేక = లేక; అనుచున్ = అంటూ; వారక = తప్పక, అవశ్యము; లోకులు = ప్రజలు; **ప్రువ్వఁదిట్టరే** - ప్రువ్వన్ = పురుగా అని; తిట్టరే = తిట్టరా;

3-382-క.| **పాపముదలఁపక** - పాపమున్ = పాపమును; తలపకన్ = ఆలోచింపక; **నిమిషములోపలఁజెడు** - నిమిషము = నిమేషపు సమయము; లోపలన్ = లోపలనే; చెడు = అయిపోయే; **సౌఖ్యమునకు** - సౌఖ్యమున్ = సౌఖ్యమున; కున్ = కు; **లోనైతివె** - లోను = లొంగి; ఐతివి = పోతివి; **యింతేపో** - ఇంతే = ఇంతే; పో = సుమా; **ధారుణిఁగామాన్ధోపినపశ్యతి** - ధారుణిన్ = భూమిపైన; కామ = కామము వలన; అన్ధః = గుడ్డివాడు; అపి = అయినవాడు; నపశ్యతి = చూడలేడు; **యనంగఁదొల్లియు** - అనంగన్ = అనగా; తొల్లియున్ = పూర్వం నుంచీ; వినమే = వినమా ఏమి;

3-383-మ.| అని = అని; **యిబ్బంగి** - ఇబ్బంగి = ఈవిదముగా; **మునీంద్రులాడిన** - ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్టులు; ఆడిన = పలికిన; **కఠోరాలాపముల్** - కఠోర = కఠినములైన; ఆలాపములు = మాటలు; **వీనులన్విని** - వీనులన్ = చెవులారా; విని = విని; **లజ్జావనతాననుండగుచునా** - లజ్జ = సిగ్గుతో; అవనత = దించుకొనిన; ఆననుండు = ముఖము కలవాడు; అగుచున్ = అవుతూ; నీరేజగర్భుండు = బ్రహ్మదేవుడు {నీరేజగర్భుడు - నీరేజము (పద్మము) నందు పుట్టిన వాడు, బ్రహ్మదేవుడు}; సయ్యన = శీఘ్రమే, వెంటనే; **దేహంబు** - దేహంబున్ = శరీరమును; **విసర్జనీయముగఁజేయన్** - విసర్జనీయముగన్ = విడిచిపెట్టినదిగా; చేయన్ = చేయగా; **దిక్కులేతెంచి** - దిక్కులు = దిక్కులు; ఏతెంచి = వచ్చి; **తత్తనువుంగైకొనఁబుట్టె** - తత్ = ఆ; తనువున్ = శరీరమును; కైకొనన్ = స్వీకరింపగా; పుట్టెన్ = పుట్టెను; **దిక్కలితమై** - దిక్క = దిక్కులు; కలితము = నిండినవి; ఐ = అయ్యి; **తామిస్రనీహారముల్** - తామిస్ర = చీకటి అను; నీహారముల్ = మంచుతెరలు;

3-384-వ.| **అంత** - అంతన్ = అంతట;

3-385-చ.| ఉడుగక = వదలక, అవశ్యము; **పంకజాతభవుఁడొండొకదేహముఁదాల్చి** - పంకజాతభవుడు = బ్రహ్మదేవుడు {పంకజాతభవుడు - పంకజాతము (పద్మము) న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; ఒండొక = ఇంకొక; దేహమున్ = శరీరమును;

తాల్చి = ధరించి; ధైర్యమున్ = ధైర్యమును; విడువక = విడువక; సృష్టి - సృష్టిన్ = సృష్టిని; పూర్వసమవేతముగన్ - పూర్వ = పూర్వము ఉన్న ; సమవేతముగన్ = సమతూకముతో; సృజియించునేర్పుదాఁబొడమమికాత్మలోనఁదలపోయుచునుండఁజతుర్ముఖంబులన్ - సృజియించు = సృష్టించు; నేర్పున్ = నైపుణ్యమును; తాన్ = తనకు; పొడమమి = తట్టకపోవుటకు; ఆత్మ = తన; లోనన్ = లో; తలపోయుచున్ = స్మరిస్తూ; ఉండగన్ = ఉండగా; చతుర్ = నాలుగు (4); ముఖంబులన్ = ముఖములలోనుండి; వెడలెననూనరూపముల - వెడలెన్ = వెలువడెను; అనూన = సాటిలేని; రూపములన్ = రూపములతో; వేదములంచితధర్మయుక్తితోన్ - వేదముల్ = వేదములు; అంచిత = పూజనీయమగు; ధర్మ = ధర్మముతో; యుక్తిన్ = కూడుకొనుట; తోన్ = తో;

3-386-తే.| మఱియు - మఱియున్ = ఇంకనూ; మఖములు = యజ్ఞములు; మహితకర్మములుఁదంత్రములును - మహిత = గొప్ప; కర్మములున్ = కర్మములు; తంత్రములున్ = తంతులు; నడవళ్లునాశ్రమములుఁదదీయ - నడవళ్ళున్ = ప్రవర్తనలు; ఆశ్రయములున్ = బ్రహ్మచర్యాది ఆశ్రమములును; తదీయ = అతని; ముఖచతుష్కమునందున - ముఖ = ముఖములు; చతుష్కమున్ = నాలుగింటి (4); అందున్ = అందును; పొడమెననిన - పొడమెన్ = పుట్టినవి; అనిన్ = అనగా; విని = విని; మునీంద్రునిఁజూచి - ముని = మునులలో; ఇంద్రునిన్ = శ్రేష్టుని; చూచి = చూసి; యవ్విదురుఁడనియె - ఆ = ఆ; విదురుడు = విదురుడు; అనియెన్ = పలికెను;

3-387-క.| తోయజసంభవుఁడత్తఱిసేయేముఖమండలముననేయేసృష్టిన్ - తోయజసంభవుడు = బ్రహ్మదేవుడు {తోయజసంభవుడు - తోయజము (పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; ఆ = ఆ; తఱిన్ = సమయములో; ఏయే = ఏయే; ముఖ = ముఖము యొక్క; మండలమునన్ = బింబము నందు; ఏయే = ఏయే; సృష్టిన్ = రకమైన సృష్టిని; ధీయుతుఁడై - ధీ = గొప్ప బుద్ధి; యుతుడు = కలిగినవాడు; ఐ = అయ్యి; సృజియించెనుబాయక - సృజియించెను = సృష్టించెను; పాయకన్ = విడువక; యత్తెఱంగుదెలియఁబలుకుమునాకున్ - ఆ = ఆ; తెఱంగున్ = విధమును; తెలియన్ = తెలియునట్లు; పలుకుము = చెప్పుము; నాకున్ = నాకు;

3-388-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈవిదముగా; విదురుండడిగిన - విదురుండు = విదురుడు; అడిగినన్ = అడుగగా; మైత్రేయుండతనితోనిట్లనియె - మైత్రేయుండు = మైత్రేయుడు; అతని = అతని; తోన్ = తో; ఇట్లు = ఈవిదముగా; అనియెన్ = చెప్పెను; ఋగ్యజుస్సామాధర్వంబులను - ఋక్ = ఋగ్వేదము; యజుర్ = యజుర్వేదము; సామ = సామవేదము; అధర్వంబులున్ = అధర్వణవేదములును; అను = అనే; వేదంబులును - వేదంబులున్ = వేదములును; హోతృకర్మబులయిన - హోతృ = హోమము చేయువాని {చతుర్విధ ఋత్విక్కులు - యజ్ఞ నిర్వహణకు కావలిసిన నలుగురు ఋత్విక్కులు 1 హోత 2 అధ్వర 3 ఉద్గాత 4 బ్రహ్మ}; కర్మంబులు = ఆచరించవలసిన ఆచారములును; అయిన = అయినట్టి; యప్రగీతమంత్రస్తోత్రంబులగు - అప్రగీతము = గానము చేసెడివి కానివి ; మంత్ర = మంత్రసంబంధములైన; స్తోత్రంబులునున్ = స్తోత్రములును; అగు = అయిన; శస్త్రంబులునునధ్వర్యుకర్మంబైన - శస్త్రంబులునున్ = శాస్త్రములును; అధ్వర్యు = యజ్ఞముల అధ్వర్యము చూచువాని; కర్మంబు = ఆచారములు; ఐన =

అయిన; యిజ్యయు - ఇజ్యయు = పూజావిధానములును {ఇజ్య - ప్రయోజనము బట్టి యజ్ఞము చేయవలసిన క్రమము , పూజా విధానము }; సంప్రగీతస్తోత్రంబయినస్తుతియునుద్గాతృ - సంప్రగీత = చక్కగాపాడుకొనతగిన; స్తోత్రంబు = స్తోత్రములును; అయిన = అయిన; స్తుతియున్ = స్తుతులును; ఉద్గాతృ = ఉద్గాత యొక్క; ప్రయోజనంబైన - ప్రయోజనంబు = ఉపయోగించునది; ఐన = అయిన; ఋక్సముదాయరూపంబగు - ఋక్ = ఋక్కులు అనబడు మంత్రములు; సముదాయ = సమూహము యొక్క; రూపంబున్ = రూపములు; ఐన = అయిన; స్తోమంబునుబ్రాయశ్చిత్తంబగు - స్తోమంబునున్ = స్తోమమును; ప్రాయశ్చిత్తంబున్ = ప్రాయశ్చిత్తముకొరకు {ప్రాయశ్చిత్తము - పొరపాటు జరిగిన దాని దోష విమోచనమునకైన విధానములు }; అగు = అయిన; బ్రహ్మకర్మంబునునాయుర్వేద - బ్రహ్మ = బ్రహ్మ యను ఋత్విక్కు యొక్క; కర్మంబునున్ = ఆచారములును; ఆయుర్వేద = వైద్యవిద్య {ఆయుర్వేదము - ఆయువు (ప్రాణము, ఆరోగ్యము) నకు సంబంధించిన శాస్త్రము, వైద్యవిద్య}; ధనుర్వేద - ధనుర్విద్య = విలువిద్య {ధనుర్విద్య - ధనుష్ (విల్లు) కు సంబంధించిన విద్య , విలువిద్య}; గాంధర్వ = సంగీతవిద్య {గాంధర్వము - గంధర్వులు చేయునది (గానము) నకు సంబంధించిన విద్య, సంగీతము}; వేదంబులనునుపవేదంబులును - వేదంబులనున్ = విద్యలను, శాస్త్రములను; ఉపవేదములును = వేదశాఖలును {ఉపవేదములు - 1 ఆయుర్వేదము 2 ధనుర్వేదము 3 గాంధర్వము 4 స్థాపత్యము}; విశ్వకర్మశాస్త్రంబగు - విశ్వకర్మశాస్త్రంబు = నిర్మాణవిద్య {విశ్వకర్మశాస్త్రము - విశ్వ (నిర్మింపబడినది) చేయు విద్య, నిర్మాణవిద్య}; అగు = అయిన; స్థాపత్యంబునుబ్రాగాదిముఖంబులనుత్పన్నంబులయ్యె - స్థాపత్యంబును = స్థపతి ఆచరించవలసిన ఆచారములును {స్థాపత్యము - స్థలములను (ఆవరణలు, నిర్మాణములు మొదలగునవి) ఏర్పరచుట నిర్మించుటాదికి సంబంధించిన శాస్త్రము, స్థపతి యొక్క పని}; ప్రాగాది = నలుదిక్కుల ఉన్న {ప్రాగాది - తూర్పు మొదలగు నాలుగు దిక్కులు, 1 తూర్పు 2 దక్షిణము 3 పడమర 4 ఉత్తరము అను నాలుగు దిక్కులు}; ముఖంబులన్ = ముఖములందు; ఉత్పన్నంబు = పుట్టినవి; అయ్యెన్ = అయ్యెను; పంచమవేదంబగునితిహాసపురాణంబులు - పంచమ = అయిదవ (5); వేదంబు = వేదము; అగు = అయిన; ఇతిహాస = ఇతిహాసములు {ఇతిహాసములు - ఇతి (ఈవిధముగ) హ (జరిగి) ఆస (ఉన్నది), జరిగిన కథలు, రామాయణ భాగవతములు}; పురాణంబులునున్ = పురాణములును {పురాణములు - పూర్వము నుండి వచ్చినవి, ఇవి బ్రహ్మాది అష్టాదశ (పద్దెనిమిది (18)), 1 బ్రహ్మ 2 పద్మ 3 వైష్ణవ 4 శైవ 5 భాగవత 6 నారదీయ 7 మార్కండేయ 8 ఆగ్నేయ 9 భవిష్యత్తు 10 బ్రహ్మకైవర్త 11 లింగ 12 వరాహ 13 స్కాంధ 14 వామన 15 కూర్మ 6 మత్స్య 17 గరుడ మరియు 18 బ్రహ్మండ పురాణములు. పురాణమునకు పంచలక్షణములు - సర్గము , విసర్గము, వంశము, మన్వంతరము, రాజవంశానుచరితము}; సర్వముఖంబులంగలిగె - సర్వ = అన్ని; ముఖంబులన్ = ముఖములను; కలిగెన్ = పుట్టినవి; మఱియుఁగర్మతంత్రంబులయిన - మఱియున్ = ఇంకనూ; కర్మ = వేదవిధి కర్మల యొక్క ; తంత్రంబులు = ఆచరణ విధానములు; అయిన = అయిన; షోడశృక్థ్యలును - షోడశ్ = (16) తిథులవారీ {షోడశతిథులు - 1 అమావాస్య 2 పౌర్ణమి 3 పాడ్యమి 4 విదియ 5 తదియ 6 చవితి 7 పంచమి 8 షష్టి 9 సప్తమి 10 అష్టమి 11 నవమి 12 దశమి 13 ఏకాదశి 14 ద్వాదశి 15 త్రయోదశి 16 చతుర్దశి}; ఉక్థులును = చేయవలసిన కర్మములు {షోడశృక్థులు - షోడశ (పదహారు, 16) తిథులకు యుక్తములు (అనుసరించ వలసినవి) యైన నియమములు దీక్షలు}; యజనాగ్నిష్టోమంబులునునాప్తోర్యామాతిరాత్రంబులును - యజన = యజ్ఞమున సమర్పించు కర్మములు; అగ్నిష్టోమంబులునున్ = అగ్నిహోత్రములును; ఆప్తోర్యామి = ఆప్తోర్యామములు {ఆప్తోర్యామి - దినమును యామములు గా విభజించి చేయు కర్మములు}; అతిరాత్రంబులును = జాగరణ కర్మములును;

**వాజపేయగోసవంబులును** - వాజపేయ = వాజపేయము అను యజ్ఞము ; గోసవంబులును = గవాయనము అను యజ్ఞములును; **ధర్మపాదంబులైన** - ధర్మ = ధర్మము యొక్క ; పాదంబులు = పాదములు, విభాగములు; ఐన = అయిన; **విద్యాదానతపస్సత్యంబులును** - విద్య = విద్యలును, శాస్త్రములును; దాన = దానములు; తపస్ = తపస్సు; సత్యంబులును = సత్యములును; **బ్రహ్మచర్యగృహస్థవానప్రస్థయత్యాశ్రమంబులునుగల్గె** - బ్రహ్మచర్య = బ్రహ్మచర్యాశ్రమము; గృహస్థ = గార్హస్థాశ్రమము; వానప్రస్థ = వానప్రస్థాశ్రమము; యతి = సన్యాసాశ్రమము అను; ఆశ్రమంబులును = చతురాశ్రమములు; అను = అను; **వీనికినొక్కొక్కటికింజతుర్విధంబులైన** - వీని = వీటి; కిన్ = కి; ఒక్కొకటి = ఒకోదాని; కిన్ = కి; చతుర్ = నాలుగు (4); విధంబులు = విధములు; ఐన = అయిన; **వృత్తులునుగలిగియుండు** - వృత్తులును = ప్రవర్తనలు; కలిగి = కలిగి; ఉండున్ = ఉండును; **అందు** - అందున్ = అందులో; **సావిత్రంబన** - సావిత్రంబు = సావిత్రము {సావిత్రము - సవితను ఉపాసించుట}; అనన్ = అనగా; బ్రహ్మచర్యంబు = బ్రహ్మచర్యము; అది = అది; **యుపనయనంబాదిగా** - ఉపనయంబు = వడుగు; ఆదిగా = మొదలుపెట్టి; **దివసత్రయంబు** - దివస = దినములు; త్రయంబున్ = మూడు (3); **గాయత్రిజపించుటయ** - గాయత్రిన్ = గాయత్రిని; జపించుటయ = జపించుటే; **ప్రాజాపత్యంబన** - ప్రాజాపత్యంబు = ప్రాజాపత్యము; అనన్ = అనగా; **వేదవ్రతచతుష్కయంబు** - వేద = వేదాధ్యయనము చేయు; వ్రత = దీక్షలు; చతుష్కంబున్ = నాలుగును (4); **అందుబ్రతివ్రతంబును** - అందున్ = అందులో; ప్రతి = ప్రతి ఒక్క; వ్రతంబును = వ్రతమును; వ్రతులు = వ్రతమును చేయువారు; **సంవత్సరపర్యంతంబుగానాచరింపనగు** - సంవత్సర = సంవత్సరపు; పర్యంతము = కాలము; కాన్ = అగునట్లు; ఆచరింపన్ = ఆచరించవలసినది; అగు = అగును; **బ్రాహ్మంబు** - బ్రాహ్మంబున్ = బ్రాహ్మము; **వేదగ్రహణాంతంబునాచరింపందగు** - వేద = వేదములను; గ్రహణ = నేర్చుకొనుట యొక్క; అంతంబునన్ = పూర్తగునప్పుడు; ఆచరింపన్ = ఆచరించుటకు; తగు = తగినది; బృహత్తన = బృహత్తనము; **నైష్టికంబియ్యవియగు** - నైష్టికంబున్ = నైష్టికము; ఇయ్యవి = ఇవియును; అగు = అగు; **బ్రహ్మచారివృత్తిచతుష్టయంబునునినిషిద్ధకృష్యాదివృత్తియగు** - బ్రహ్మచారి = బ్రహ్మచారుల; వృత్తిన్ = వృత్తుల; చతుష్టయంబునున్ = నాలుగును (4); అనిషిద్ధ = నిషిద్ధము కాని భూమిని; కృషి = పండించుట, వ్యవసాయము; ఆది = మొదలగు; వృత్తిన్ = జీవనోపాధిగా తీసుకొన్నది; అగు = అయిన; **వార్తయు** - వార్తయున్ = వార్తయును; **యజనాది** - యజన = యజ్ఞము; ఆది = మొదలగు; **కర్మోపయుక్తంబైన** - కర్మ = కర్మములకు; ఉపయుక్తంబు = ఉపయోగించేది; ఐన = అయిన; **యాజ్ఞాదిరూపధనసంచయంబునుబరుల** - యజ్ఞ = యజ్ఞము; ఆది = మొదలగు; రూప = రూపములలోని; ధన = సంపదల; సంచయంబును = సంపాదించుటయును; పరులన్ = ఇతరులను; **యాచింపకుండునయాచితంబగు** - యాచింపక = అడుగక; ఉండున్ = ఉండే; అయాచితంబు = అయాచితము; అగు = అగును; శాలీనంబును = శాలీనమును; **క్షేత్రపతితకణిశకణసంగ్రహణరూపంబగు** - క్షేత్ర = పొలమున; పతిత = రాలిన; కణిశ = కంకులందలి; కణ = గింజలను; సంగ్రహణ = తీసుకొను; రూపంబున్ = రూపము; అగు = అగును; **శిలోంఛంబునునను** - శిలోంఛంబునున్ = శిలోంఛనము {శిలోంఛనము - రాళ్లతో గింజలను రాల్చు వృత్తి}; అను = అను; **గృహస్తవృత్తులు** - గృహస్థ = గృహస్థుల; వృత్తులు = జీవనోపాధిగా తీసుకొన్నవి; **నాలుగునునకృష్టపచ్యాహారులగు** - నాలుగును = నాలుగును (4); అకృష్ట = కృషిచేయబడకయే {అకృష్టపచ్యాహారులు - పండించకయే పలించిన ఆహారములు తీసుకొనువారు}; పచ్య = పలించిన;

ఆహారులు = ఆహారము తీసుకొనువారు; అగు = అగు; వైఖానసులును = వైఖానసులును; **నూతనఫలంబులబ్దంబైనఁబూర్వసంచితపదార్థత్యాగంబుగల** - నూతన = కొత్తగా; ఫలంబున్ = ఫలము, పంట; లబ్దంబు = లభించుట; ఐన = జరిగిన; పూర్వ = ముందు; సంచిత = కూడబెట్టిన; పదార్థ = పదార్థములను; త్యాగంబున్ = విసర్జించు నియమము; కల = కలిగిన; **వాలఖిల్యులునుబ్రాతఃకాలంబుననేదిక్కు** - వాలఖిల్యులును = వాలఖిల్యులును; ప్రాతఃకాలంబునన్ = ఉదయమున; ఏ = ఏ; దిక్కు = వైపునకు; **విలోకింతురద్దిక్కునకుంజని** - విలోకింతురు = చూస్తారో; ఆ = ఆ; దిక్కున్ = దిక్కున; కున్ = కు; చని = వెళ్లి; **యచ్చట** - అచట = అక్కడ; లభించు = దొరకు; **పదార్థంబుల** - పదార్థంబులన్ = పదార్థములను; భుజించి = తిని; **జీవించునౌదంబరులునుదమంత** - జీవించు = బతుకు; ఔదంబరులును = ఔదంబరులును; తమంత = వాటంతటవి; ఫలించి = పండి; **తరుపతితంబులగు** - తరు = చెట్టునుండి; పతితంబులు = పడినవి; అగు = అయిన; **ఫలంబులఁదినుచుండు** - ఫలంబులన్ = పండ్లను; తినుచున్ = తింటూ; ఉండున్ = ఉండే; **ఫేనపులునునను** - ఫేనపులును = ఫేనపులును; అను = అనే; **చతుర్విధవృత్తులుగల** - చతుర్ = నాలుగు ( 4); వృత్తులు = ప్రవర్తనలు; కల = కలిగిన; వానప్రస్థులును = వానప్రస్థులును; **స్వాశ్రమవిహితకర్మంబులంబ్రదానుండగు** - స్వా = స్వంతమైన; ఆశ్రమ = ఆశ్రమమున; విహిత = నిర్ణయింపబడిన; కర్మంబులన్ = పనులయందు; ప్రదానుండు = అంకితమైనవాడు; అగు = అయిన; **కుటీచకుండునుగర్మంబుపసర్జనంబుసేసి** - కుటీచకుండును = కుటీచకుడును; కర్మంబున్ = కర్మములను; ఉపసర్జనంబు = విడిచిపెట్టుట; చేసి = చేసి; **జ్ఞానప్రధానుండయిన** - జ్ఞాన = జ్ఞానమే; ప్రధానుండు = ముఖ్యమైన; అయిన = అయిన; **బహూదుండునుగేవలజ్ఞానాభ్యాసనిష్టుండగు** - బహూదుండును = బహూదుడును; కేవల = కేవలము; జ్ఞాన = జ్ఞానమును; అభ్యాస = సాధనచేయుటే; నిష్టుండు = నిష్టగా కలవాడు; అగు = అగు; **హంసుండునుబ్రాప్తంబైన** - హంసుండును = హంసుడును; ప్రాప్తంబు = లభించినది; ఐన = అయిన; **పరబ్రహ్మతత్త్వంబుగల** - పరబ్రహ్మ = పరబ్రహ్మ యొక్క; తత్త్వంబున్ = తత్త్వము; కల = కలిగిన; **నిష్క్రియుండునను** - నిష్క్రియుండును = నిష్క్రియుడును; అను = అను; **సన్యాసిచతుర్విధవృత్తులును** - సన్యాసి = సన్యాసి లయొక్క ; చతుర్ = నాలుగు (4); విధ = విధంబులైన; వృత్తులును = నడవడికలును; **మోక్షఫలప్రదంబై** - మోక్ష = మోక్షము అను; ఫల = ఫలమును; ప్రదంబు = ఇచ్చునది; ఐ = అయ్యి; **యాత్మానాత్మవివేకవిద్యారూపంబగునాన్వీక్షకియు** - ఆత్మ = ఏదిఆత్మ, ఏదితను; అనాత్మ = ఏదిఆత్మకానిది, ఏదితనుకానిది; వివేక = తెలియజేయు; విద్యా = విద్య యొక్క; రూపంబున్ = రూపము కలది; అగు = అగు; ఆన్వీకాక్షియున్ = ఆన్వీకాక్షి యును; **స్వర్గాదిఫలప్రదంబై** - స్వర్గ = స్వర్గము; ఆది = మొదలగు; ఫల = ఫలితములను; ప్రదంబు = ఇచ్చునది; ఐ = అయ్యి; **కర్మవిద్యారూపమగు** - కర్మ = కర్మములను చేయు ; విద్యా = విద్య యొక్క; రూపంబున్ = రూపమైనది; అగు = అగు; **త్రయియు** - త్రయియున్ = త్రయి యును; **జీవనఫలప్రధానంబై** - జీవన = జీవించుటనే; ఫల = ఫలితముగా; ప్రదానంబు = ఇచ్చునది; ఐ = అయ్యి; **కృష్యాదిరూపంబగు** - కృషి = వ్యవసాయము; ఆది = మొదలగు; రూపంబున్ = రూపమైనది; అగు = అగు; **వార్తయునర్థసంపాదనైకప్రయోజనంబగు** - వార్తయున్ = వార్తయును; అర్థ = ధనమును; సంపాదన = సంపాదించుటయే; ఏక = ముఖ్యమైన; ప్రయోజనంబు = ఫలితము; అగు = అగు; **దండనీతియు** - దండనీతియున్ = దండనీతియును; **మోక్షధర్మకామార్థంబులైన** - మోక్ష = మోక్షమును; ధర్మ =

ధర్మమును; కామ = కామములును; అర్థంబు = సంపదలును; ఐన = కొరకైన; న్యాయవిద్యాచతుష్కంబును - న్యాయ = న్యాయమైన; విద్యా = విద్యల; చతుష్కంబునున్ = నాలుగు (4); భూర్భువస్సువ - భూః = భూలోకము; భువః = భువర్లోకము; సువః = సువర్లోకము; యను - అను = అనే; వ్యాహృతులును బూర్వాదిముఖంబులవలన నుదయించె - వ్యాహృతులును = లోకములును {వ్యాహృతులు - వ్యాపించునవి, లోకములు}; పూర్వ = తూర్పు; ఆది = మొదలగు వైపులకు ఉన్న ; ముఖంబులన్ = ముఖముల; వలనన్ = నుండి; ఉందయించెన్ = పుట్టినవి; మఱియునతనిహృదయాకాశంబువలనంబ్రణవంబును - మఱియున్ = ఇంకనూ; అతని = అతని; హృదయ = హృదయమందలి; ఆకాశంబున = అవకాశము; వలనన్ = వలన; ప్రణవంబునున్ = ఓంకార రూప ప్రణవమును ; రోమంబులవలననుష్టిక్ఛందంబునుద్వగింద్రియంబువలనగాయత్రీఛందంబును - రోమంబుల = రోమముల; వలనన్ = వలన; ఉష్టిక్ = ఉష్టిక్ అను; ఛందంబునున్ = ఛందస్సును; త్వక్ = చర్మము; ఇంద్రియంబు = ఇంద్రియము; వలనన్ = వలన; గాయత్రీ = గాయత్రీ; ఛందంబునున్ = ఛందస్సును; మాంసంబువలనత్రిష్టుక్ఛందంబును - మాంసంబున్ = మాంసము; వలనన్ = వలన; త్రిష్టుక్ = త్రిష్టుక్ అను; ఛందంబునున్ = ఛందస్సును; స్నాయువువలననునుష్టుప్ఛందంబునునస్థివలన - స్నాయువు = కీ్లు; వలనన్ = వలన; అనుష్టుప్ = అనుష్టుప్ అను; ఛందంబునున్ = ఛందస్సును; అస్థి = ఎముకలు; వలనన్ = వలన; జగతీచ్ఛందంబును - జగతీ = జగతీ అను ; ఛందంబునున్ = ఛందస్సును; మజ్జవలన - మజ్జ = ఎముకలలో నుండు మజ్జ , చమురు; వలనన్ = వలన; పంక్తిచ్ఛందంబ్రాణంబువలన - పంక్తి = పంక్తి; ఛందంబునున్ = ఛందస్సును; ప్రాణంబు = ప్రాణము; వలనన్ = వలన; బృహతీఛందంబును - బృహతీ = బృహతీ అను ; ఛందంబునున్ = ఛందస్సును; కకారాదిపంచవర్గాత్మకంబులయినస్పర్శంబులను - కకార = కకారముతో; ఆది = మొదలగు; పంచ = అయిదు (5); వర్గ = వర్గములలో; ఆత్మకంబులు = కూడినవియును; అయిన = అయిన; స్పర్శంబులను = స్పర్శములును; జీవుండునునకారాదిస్వరాత్మకంబైన - జీవుండునున్ = జీవుడును; అకార = అకారము; ఆది = మొదలగు; స్వర = స్వరములు తో; ఆత్మకంబునున్ = కూడినవియును; ఐన = అయినట్టి; దేహంబునునూష్మంబులను - దేహంబునున్ = దేహమును; ఊష్మంబులను = ఊష్మంబులు అను; శషసహ = శషసహ అను; వర్ణచతుష్టయరూపంబులగునింద్రియంబులునునంతస్థంబులగు - వర్ణ = వర్ణముల; చతుష్టయ = నాలుగు (4); రూపంబులును = రూపములును; ఇంద్రియంబులును = ఇంద్రియములును; అంతస్థంబులు = అంతస్థములు; అగు = అగు; యరలవ = యరలవ; యనువర్ణంబులు - అను = అను; వర్ణంబులు = వర్ణములు; షడ్జాది - షడ్జ = షడ్జము {షడ్జాది - 1 ధైవతము (స) 2 ఋషభము (రి) 2 గాంధారము (గ) 3 నిషాదము (ని) 4 పంచమము (ప) 5 షడ్జమము (ద) 6 మధ్యమము (మ) 7 మధ్యమము (మ) అను ఏడు ( 7) స్వరములు}; ఆది = మొదలగు; సప్తస్వరరూపంబునాత్మబలంబునయిన - సప్త = సప్త {సప్తస్వరములు - సంగీత స్వరములు ఏడు, సరిగమపదని}; స్వర = స్వరములు; రూపంబున్ = రూపము; ఆత్మ = తన; బలంబున్ = బలమును; అయిన = అయిన; శబ్దబ్రహ్మంబునుజతుర్ముఖునిలీలావిశేషంబుననుత్పన్నంబయ్యె - శబ్దబ్రహ్మంబును = శబ్దబ్రహ్మమును; చతుర్ముఖుని = బ్రహ్మదేవుని; లీలా = లీలా; విశేషంబునన్ = విశేషము వలన; ఉత్పన్నంబున్ = పుట్టినది; అయ్యెన్ = అయ్యెను; వ్యక్తావ్యక్తంబై - వ్యక్త = తెలియబడునది; అవ్యక్తంబున్ = తెలియబడక

ఉండునదియు; ఐ = అయ్యి; **వైఖరీప్రణవాత్మకంబైన** - వైఖరీ = ఉచ్చారణాపూర్వక; ప్రణవ = ప్రణవము; ఆత్మకంబు = కూడినది; ఐన = అయినట్టి; **శబ్దబ్రహ్మంబువలనంబరమాత్మ** - శబ్దబ్రహ్మంబున్ = శబ్దబ్రహ్మము; వలనన్ = వలన; పరమాత్మ = పరబ్రహ్మ; **యవ్యక్తాత్మకుండగుటంజేసి** - అవ్యక్త = వ్యక్తము కాని; ఆత్మకుండు = స్వరూపుడు; అగుటన్ = అగుట; చేసి = వలన; పరిపూర్ణుండును = పరిపూర్ణుడును; **వ్యక్తాత్మకుండగుటంజేసి** - వ్యక్త = వ్యక్తమగు; ఆత్మకుండు = స్వరూపుడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **యింద్రాదిశక్త్యుపబృంహితుండునునై** - ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మొదలగు; శక్తిన్ = శక్తులచే; ఉపబృంహితుండును = నిండినవాడును; ఐ = అయ్యి; కానంబడు = తెలియబడును; పదంపడి = మఱియు; **యజుండు** - అజుండు = బ్రహ్మదేవుడు {అజుడు - జన్మములేని వాడు, బ్రహ్మదేవుడు}; **భూరివీర్యవంతులయిన** - భూరి = అతిమిక్కిలి; వీర్యవంతులు = తేజస్సు కలవారు; అయిన = అయిన; **ఋషిగణంబులసంతతి** - ఋషి = ఋషుల; గణంబుల = సమూహముల; సంతతి = సంతానములు; **యవిస్తృతంబని** - అవిస్తృతంబు = విస్తారముకానివి; అని = అని; **తలంచి** - తలచి = భావించి; **పూర్వతనుపరిగ్రహంబుసాలించి** - పూర్వ = ముందటి; తను = శరీరమును; పరిగ్రహంబు = స్వీకారించుట; చాలించి = వదలివేసి; **యనిషిద్ధకామాసక్తంబైన** - అనిషిద్ధ = అడ్డులేని; కామ = కామమందు; ఆసక్తంబున్ = ఆసక్తి కలిగినది; ఐన = అయిన; **దేహాంతరపరిగ్రహంబుసేసి** - దేహ = శరీరము; అంతరము = ఇంకొటి; పరిగ్రహంబు = స్వీకారించుట; చేసి = చేసి; **నిత్యంబుబ్రజాసృష్టి** - నిత్యంబున్ = ఎల్లప్పుడూ; ప్రజా = ప్రజలయొక్క; సృష్టిన్ = సృష్టించుట; **యందు** - అందున్ = అందు; **వ్యాసక్తుండనైనంబ్రజలభివృద్ధినొందకయుండుటకేమి** - వ్యాసక్తుండను = మిక్కిలి ఆసక్తి కలవాడను ; ఐనన్ = అయినప్పటికిని; ప్రజలు = లోకులు; అబివృద్ధి = పెరుగుట; ఒందక = పొందక; ఉండుట = ఉండుట; కున్ = కు; ఏమి = ఏమి; **కారణంబగునని** - కారణంబున్ = కారణము; అగున్ = అగును; అని = అని; **యచ్చరువొంది** - అచ్చరువు = ఆశ్చర్యము; ఒంది = పడి; **తద్వృద్ధియగు** - తత్ = వారి సంఖ్య; వృద్ధి = పెరుగుట; అగ = అయ్యే; **విధంబాలోచించుచు** - విధంబున్ = విధానమును; ఆలోచించుచు = ఆలోచిస్తూ; **దైవంబిచ్చట** - దైవంబు = దైవము; ఇచ్చట = ఇక్కడ; **విఘాతుకంబుగాన** - విఘాతకంబు = అడ్డుపడునది; కాన = కావున; **తదానుకూల్యంబావశ్యకంబని** - తత్ = దాని; అనుకూల్యంబున్ = అనుకూలత; ఆవశ్యకంబు = అవసరము; అని = అని; **దానినెదురుచూచుచు** - దానిన్ = దానికై; ఎదురు = ఎదురు; చూచుచు = చూస్తూ; **యథోచితకృత్యకరణదక్షుండగుచుండ** - యథోచిత = తగిన విధమైన; కృత్య = పనులు; కరణ = చేయుటకు; దక్షుండు = సిద్ధపడువాడు; అగుచున్ = అగుచు; ఉండన్ = ఉండగా; చతుర్ముఖుని = బ్రహ్మదేవుని {చతుర్ముఖుడు - నాలుగు తలలు కలవాడు , బ్రహ్మదేవుడు}; **దేహంబు** - దేహంబున్ = శరీరము; **ద్వివిధంబయిన** - ద్వి = రెండు ( 2); విధంబు = విధములు; అయినన్ = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **రూపద్వయవిభాగంబు** - రూప = రూపములు; ద్వయ = రెండు (2); విభాగంబున్ = విభాగములును; **స్వరాట్టగు** - స్వరాట్టు = స్వరాట్టు {స్వరాట్టు - స్వయముగ ప్రకాశించువాడు}; అగు = అగు; **స్వాయంభువమనువునుదన్మహిషియగు** - స్వాయంభువ = స్వాయంభువ అను {స్వాయంభువుడు - స్వయంభువుడు ( స్వయముగ పుట్టినవాడు , బ్రహ్మదేవుడు) కుమారుడు}; మనువును = మనువును; తత్ = అతని; మహిషి = భార్య; అగు = అయిన; **శతరూపయను** - శతరూప = శతరూప; అను = అనే; **కన్యకయుంగా** - కన్యకయున్ = స్త్రీయును; కాన్ = అగునట్లు; **మిథునంబయి** - మిథునంబు =

దంపతులు; అయి = అయ్యి; **జనియించె** - జనియించెన్ = పుట్టిరి; **అమ్మిథునంబువలనఁబ్రియవ్రతోత్తానపాదులను** - ఆ = ఆ; మిథునంబు = దంపతులజంట; వలనన్ = వలన; ప్రియవ్రత = ప్రియవ్రత; ఉత్తానపాదులు = ఉత్తానపాదులు; అను = అనే; **పుత్రద్వయంబునాకూతి** - పుత్ర = పుత్రుల; ద్వయంబు = ఇద్దరు (2); ఆకూతి = ఆకూతి; దేవహూతి = దేవహూతి; ప్రసూతులను = ప్రసూతులను; **కన్యకాత్రయంబునుంగలిగిరి** - కన్యకా = పుత్రికలు; త్రయంబునున్ = ముగ్గరును (3); కలిగిరి = పుట్టిరి; **అందునాకూతిని** - అందున్ = అందులో; ఆకూతిని = ఆకూతిని; **రుచికునకును** - రుచికున్ = రుచికున; కునున్ = కును; **దేవహూతింగర్దమునకునుఁబ్రసూతిందక్షునకునునిచ్చె** - దేవహూతిన్ = దేవహూతిని; కర్దమున్ = కర్దమున; కునున్ = కును; ప్రసూతిన్ = ప్రసూతిని; దక్షున్ = దక్షున; కునున్ = కును; ఇచ్చెన్ = ఇచ్చెను; **వీరలవలనఁగలుగు** - వీరల = వీరి; వలనన్ = వలన; కలుగు = పుట్టిన; **ప్రజాసంతతులచేత** - ప్రజా = సంతానముల; సంతతులన్ = సమూహముల; చేత = చేత; **జగంబులు** - జగంబులున్ = లోకములును; పరి = పూర్తిగా; **పూర్ణంబులయ్యె** - పూర్ణంబులు = నిండినవి; అయ్యెన్ = అయ్యెను;

3-389-క.| అని = అని; **మైత్రేయుఁడు** - మైత్రేయుడు = మైత్రేయుడు; పలికిన = చెప్పగా; విని = విని; **మనమున** - మనమునన్ = మనసులో; **హర్షమొదవ** - హర్షము = సంతోషము; ఒదవన్ = కలుగగా; **విదురుఁడు** - విదురుడు = విదురుడు; **మునినాథునిఁజూచి** - ముని = మునులకు; నాథునిన్ = నాయకుని; చూచి = చూసి; **పలికెఁగ్రమ్మఱ** - పలికెన్ = పలికెను; క్రమ్మఱ = మరల; **వనజోదరపాదభక్తివశమానుఁడై** - వనజోదర = విష్ణుని {వనజోదరుడు - వనజము (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}; పాద = పాదములు ఎడ; భక్తి = భక్తికి; వశమానుండు = పరవశము యైనవాడు; ఐ = అయ్యి;

3-390-క.| **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడు; **స్వయంభువునకుఁబ్రియతనయుఁడు** - స్వయంభువున్ = స్వయంభువున {స్వయంభువుడు - తనంత తాను పుట్టిన వాడు, బ్రహ్మదేవుడు}; కున్ = కు; ప్రియ = ప్రియమైన; తనయుడు = పుత్రుడు; స్వాయంభువుండు = స్వాయంభువుడు {స్వాయంభువుడు - స్వయంభువుడు ( స్వయముగ పుట్టినవాడు , బ్రహ్మదేవుడు) యొక్క కుమారుడు }; **దైతేయవిభేదనసేవాచతురుండును** - దైతేయ = దైత్యుల యొక్క ; విభేదన = నాశనము చేయువాని; సేవా = సేవించుట అందు; చతురుండును = నేర్పరుడును; **జనవినుతుండాదిరాజ్యసత్తముఁడౌటన్** - జన = జనులచేత; వినుతుండు = స్తుతింపబడువాడు; ఆది = మొట్టమొదటి; రాజ్య = రాజ్యమును ఏలిన; సత్తముడు = సత్తువ కలవాడు; ఔటన్ = అగుట వలన;

3-391-క.| **అతనిచరిత్రంబవ్యాహతసుఖదము** - అతని = అతని యొక్క ; చరిత్రంబు = చరిత్ర; అవ్యాహత = అఖండ; సుఖదము = సుఖమును ఇచ్చునది; **నిఖిలమంగళావహము** - నిఖిల = సమస్తమైన; మంగళ = శుభములను; ఆవహము = రానిచ్చునది; **సమంచితముంగావున** - సమ = మిక్కిలి; అంచితమున్ = పూజనీయమైనది; కావున = కనుక; **బుధసేవిత** - బుధ = జ్ఞానుల చేత ; సేవిత = సేవింపబడువాడ; **నాకెఱుఁగంగఁబలుకవే** - నాకున్ = నాకు;

ఎఱుగంగన్ = తెలియునట్లు; పలుకవే = చెప్పుము; మునితిలకా - ముని = మునులలో; తిలకా = శ్రేష్టుడా {తిలక - తిలకము ఏలా శ్రేష్టమైనదో అట్లు శ్రేష్టమైన వాడు};

3-392-క.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగా; ముకుందుని = విష్ణుని {ముకుందుడు - ముకుందము (కుందురస్కములనెడి సుగంధ ద్రవ్యము) వలె మంచిని వ్యాపింపచేయువాడు , విష్ణువు}; పదకమలమరందపానపరవశులై - పద = పాదములు అను; కమల = పద్మముల; మరంద = మకరందమును; పాన = తాగుట వలన; పరవశులు = పరవశులు; ఐ = అయ్యి; పెంపొందవినవారిచరిత్రము - పెంపొందవిన = అతిశయించిన; వారి = వారి యొక్క; చరిత్రము = వర్తనలు; సదమలమతి - సత్ = మంచి; అమల = నిర్మల; మతిన్ = మనసుతో; వినిన = విన్నట్లయితే; భవము = జన్మము; సఫలముగాదే - సఫలము = ధన్యము; కాదే = కాదా ఏమి;

3-393-చ.| అని = అని; విదురుండు = విదురుడు; పల్కిన - పల్కినన్ = అనగా; దయాన్వితుఁడై - దయా = దయతో; ఆన్వితుడు = కూడినవాడు; ఐ = అయ్యి; మునినాథచంద్రుఁడిట్లను - ముని = మునుల; నాథ = నాయకులలో; చంద్రుడు = శ్రేష్టుడు; ఇట్లు = ఈవిధముగా; అను = అనెను; శ్రుతిశాస్త్రపాఠకలితాత్మకుఁడైన - శ్రుతి = వేద; శాస్త్ర = శాస్త్రములను; పాఠ = పఠించుటతో; కలిత = కూడిన; ఆత్మకుడు = మనసుకలవాడు; ఐన = అయిన; నరుండు - నరుండున్ = మానవుడును; పద్మలోచనచరణారవిందయుగసంగముగల్గిన - పద్మలోచన = విష్ణుని {పద్మలోచనుడు - పద్మముల వంటి లోచనములు కలవాడు, విష్ణువు}; చరణ = పాదములు అను; అరవింద = పద్మముల; యుగ = జంట తో; సంగము = సంబంధము; కల్గిన = కలిగిన; సజ్జనుండువొందినఫలమొందు - సత్ = మంచి; జనుండు = వాడు; ఒందిన = వొందిన; ఫలము = ఫలితమును; ఒందున్ = వొందును; భాగవతదివ్యకథాశ్రవణానురక్తిచేన్ - భాగవత = భాగవతము అను; దివ్య = దివ్యమైన; కథా = కథను; శ్రవణ = వినుట యందు; అనురక్తిన్ = కూరిమి; చేన్ = వలన;

3-394-క.| అని = అని; చెప్పి = చెప్పి; మునికులాగ్రణి = మైత్రేయుడు {మునికులాగ్రణి - ముని జనములలో అగ్రమైన (పెద్ద) వాడు}; దనుజారికథాసుధాప్లుతస్వాంతుండై - దనుజారి = విష్ణుని {దనుజారి - రాక్షసుల శత్రువు, విష్ణువు}; కథా = కథలు అను; సుధా = అమృతముచే; ప్లుత = తడసి; స్వాంతుడు = మనసు కలవాడు; ఐ = అయ్యి; తనవునఁబులకాంకురములు - తనవునన్ = శరీరము; పులకాంకురములు = పులకింతలు; మొనయఁగనానందబాష్పములు - మొనయగన్ = పుట్టగా; ఆనంద = ఆనందము వలన; భాష్పములున్ = కన్నీటి బిందువులు అను; జడిగురియన్ - జడిన్ = వాన జడి; కురియన్ = కురియగా;

3-395-సీ.| వినిపింపఁదొడఁగెనా - వినిపింపన్ = వినిపించుట; తొడగెన్ = మొదలిడెను; ఆ = ఆ; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; స్వాయంభువుఁడంగనాయుక్తుఁడై - స్వాయంభువుడు = స్వాయంభువుడు; అంగనా = భార్యతో; యుక్తుడు = కూడినవాడు; ఐ = అయ్యి; యబ్జగర్భునకు - అబ్జగర్భున్ = అబ్జగర్భుని; కున్ = కి; మ్రొక్కి = నమస్కరించి; వినయవినమితోత్తమాంగుఁడై - వినయ = వినయముతో; వినమిత = వంగిన; ఉత్తమాంగుడు = శిరస్సు కలవాడు {ఉత్తమాంగము - ఉత్తమమైన అంగము (అవయవము), తల}; ఐ = అయ్యి; హస్తముల్ = చేతులు; మొగిచి = జోడించి;

యిట్లనియెఁబ్రీతి - ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = పలికెను; ప్రీతిన్ = ఇష్టపూర్వకముగా; జీవరాశులకు - జీవ = ప్రాణుల; రాశులు = సమూహముల; కున్ = కి; రాజీవసంభవ = బ్రహ్మదేవుడా {రాజీవసంభవుడు - రాజీవము (పద్మము) న సంభవుడు (పుట్టిన వాడు), బ్రహ్మదేవుడు}; నీవ = నీవే; జనన = సృష్టి; రక్షణ = స్థితి; వినాశములకరయ - వినాశములన్ = లయముల; కున్ = కు; అరయన్ = పరిశీలించి చూసిన; హేతుభూతుఁడవు - హేతు = కారణము; భూతుడవు = వెలసినవాడవు; మాకెద్ది - మాకు = మాకు; ఎద్ది = ఏది; యాచరణీయమైనకర్మము - ఆచరణీయము = ఆచరింపదగినది; ఐన = అయినట్టి; కర్మము = పని; దానినానతిమ్మని - దానిన్ = దానిని; ఆనతిమ్ము = తెలుపుము; అని = అని;

3-395.1-తే.| ఎట్టి = ఎటువంటి; కర్మంబుసేసిననెసఁగు - కర్మంబున్ = కర్మములను; చేసిన = చేస్తే; ఎసగున్ = అతిశయించును; నీకునవహితంబైన - నీకు = నీకు; అవహితంబునన్ = మిక్కిలి ఇష్టముతో; ఐన = కూడిన; సంతోషమాత్మజుండు - సంతోషము = సంతోషము; ఆత్మజుండు = పుత్రుడు {ఆత్మజుడు - ఆత్మన్ (తనకు) జన్మించిన వాడు, కొడుకు}; జనకునకు - జనకున్ = తండ్రి; కున్ = కి; భక్తిఁబరిచర్యసలిపి - భక్తిన్ = భక్తితో; పరిచర్య = సేవలు; సలిపి = చేసి; కీర్తినంది - కీర్తిన్ = కీర్తిని; అంది = పొంది; నుతికెక్కి - నుతికిన్ = స్తోత్రములలోనికి; ఎక్కి = ఎక్కి; నర్తించునందునిందు - వర్తించున్ = ప్రవర్తించును; అందున్ = పరమునందును; ఇందున్ = ఇహమునందును;

3-396-వ.| కావుననెఱింగింపుమట్టి - కావున = కనుక; ఎఱింగింపుము = తెలుపుము; అట్టి = అటువంటి; సత్కర్మంబు - సత్ = మంచి; కర్మంబున్ = పనులను;

3-397-క.| అని = అని; పలికిన = పలుకగా; స్వాయంభువమను - స్వాయంభువ = స్వాయంభువుడు అను; మను = మనువు; మృదుభాషలకునలరి - మృదు = మృదువైన; భాష = మాటలు; కున్ = కి; అలరి = సంతోషించి; మనమునఁగమలాసనుఁడనురాగము - మనమునన్ = మనసులో; కమలాసనుడు = బ్రహ్మదేవుడు {కమలాసనుడు - కమలమున ఆసీనుడు (కూర్చున్న వాడు) , బ్రహ్మదేవుడు}; అనురాగము = ప్రేమ; ముప్పిరిగొనఁబ్రియతముఁడైన - ముప్పిరిగొనన్ = అతిశయించగా {ముప్పిరిగొను - ముప్పిరి ( మూడు రెట్లు) కొను (అగు) , అతిశయించు}; ప్రియతముడు = అత్యంత ప్రియమైనవాడు {ప్రియము - ప్రియతరము - ప్రియతమము}; ఐన = అయిన; సుతునకుకునునిట్లనియెన్ - సుతున్ = పుత్రుని; కునున్ = కును; ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = పలికెను;

3-398-క.| మునుకొని = మొట్టమొదట, ముందుగా; తండ్రియాజ్ఞఁదలమోచి - తండ్రి = తండ్రి యొక్క; ఆజ్ఞన్ = ఆజ్ఞను; తలమోచి = శిరసావహించి; నిజోచితకృత్యమేమి - నిజ = తనకు; ఉచిత = తగిన; కృత్యము = పని; ఏమి = ఏదైనను; పంచినఁదనశక్తియుక్తినెడసేయక - పంచినన్ = చెప్పినను; తన = తన యొక్క; శక్తిన్ = శక్తిని; యుక్తిన్ = యుక్తిని యందు; ఎడ = అలక్ష్యము; చేయక = చేయకుండగ; చేయుట = చేయుచుండుట; పుండరీకలోచనపదసేవసేయుట - పుండరీకలోచన = విష్ణుని {పుండరీకలోచనుడు - పుండరీకము (పద్మము) లవంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; పద = పాదములను; సేవన్ = సేవను; చేయుట = చేయుట; ప్రజాపరిపాలనశాలియౌటయున్ - ప్రజా = ప్రజలను; పరిపాలన = పరిపాలించుట యందు; శాలి = సమర్థుడు; ఔటయున్ = అగుట కూడ; జనకునకున్ - జనకున్ = తండ్రి; కున్ = కి;

సుతుండు = కొడుకు; పరిచర్యలొనర్చుట - పరిచర్యలు = సేవలు; ఒనర్చుట = చేయుట; సువ్వె = సుమా, సమానమే; పుత్రకా = కొడుకా;

3-399-వ.| కావున = అందుచేత;

3-400-మ.| వివరింపన్ = వివరముగ చెప్పిన; హరి - హరిన్ = భగవంతుని {హరి - దుఃఖములను హరించు వాడు, విష్ణువు}; యజ్ఞమూర్తిఁబరమున్ - యజ్ఞమూర్తిన్ = భగవంతుని {యజ్ఞమూర్తి - యజ్ఞములు తన స్వరూపముగా కలవాడు, విష్ణువు}; పరమున్ = భగవంతుని {పరము - సర్వులకును పరమైనవాడు, విష్ణువు}; విష్ణున్ = భగవంతుని {విష్ణువు - స్వయంప్రకాశము కలవాడు , హరి}; హృషీకేశుఁగేశవుఁబద్మాక్షుగుఱించి - హృషీకేశున్ = భగవంతుని {హృషీకేశుడు - హృషీకము (ఇంద్రియము) లకు ఈశ్వరుడు, విష్ణువు}; కేశవున్ = భగవంతుని {కేశవుడు - కేవలము ఈశుడు అయిన వాడు, విష్ణువు}; పద్మాక్షున్ = భగవంతుని {పద్మాక్షుడు - పద్మముల వంటి అక్షులు (కన్నులు) కలవాడు, విష్ణువు}; గుఱించి = కోసము; జన్నములు = యజ్ఞములు; శశ్వద్భక్తిఁగావింప - శశ్వత్ = శాస్వతమైన; భక్తిన్ = భక్తితో; కావింపన్ = చేసిన; మాధవుఁడాత్మఁబరితోషమొందునతఁడుద్యత్ప్రీతిఁగైకొన్న - మాధవుడు = భగవంతుడు {మాధవుడు - మనసును సంతోషము కలిగించువాడు, విష్ణువు}; ఆత్మన్ = మనసున; పరితోషము = సంతోషము; ఒందున్ = పొందున్; అతండు = అతడు; ఉద్యత్ = అతిశయించిన; ప్రీతిన్ = ఇష్టముగ; గైకొన్న = స్వీకరించిన; లోకవితానంబులుదుష్టినొందుననఘా - లోక = లోకముల; వితానంబులు = గుంపులు; తుష్టిన్ = తృప్తిని; ఒందున్ = పొందును; అనఘా = పుణ్యుడా; కావింపుమా = చేయుము; యజ్ఞముల్ = యజ్ఞములను;

3-401-చ.| అకుటిలభక్తిఁగేశవసమర్పణబుద్ధిఁగ్రతుక్రియల్ - అకుటిల = అకల్మష; భక్తిన్ = భక్తితో; కేశవ = భగవంతునికి {కేశవుడు - కేవలము ఈశుడు అయిన వాడు, విష్ణువు}; సమర్పణ = సమర్పించు; బుద్ధిన్ = భావముతో; క్రతు = యజ్ఞ; క్రియల్ = క్రియలు; వొనర్పక - ఒనర్పకన్ = చేయకుండగ; విపరీతులై - విపరీతులు = వ్యతిరేక విధముగ చేయువారు; ఐ = అయ్యి; యుముకురాసులు - ఉముకు = ఊక; రాసులు = గుట్టలు; దంచి = దంచి {దంచు -బియ్యము మొదలగువాని కొరకు వడ్లు ఆదులను రోకళ్ళతో దంచుట}; ఫలంబునందఁగానక - ఫలంబున్ = ధాన్యమును {ఫలము - ఫలితము}; అందన్ = పొందుటను; కానక = చూడలేక; చెడురీతినూరక - చెడున్ = చెడిపోవు; రీతిన్ = విధముగ; ఊరక = ఉట్టినే; ధనవ్యయమౌటయకాని - ధన = ధనము; వ్యయంబున్ = ఖర్చు; ఔటయున్ = అగుటయే; కాని = కాని; మోక్షదాయకమగుచున్నఁదత్ఫలమునందరు - మోక్ష = ముక్తిని; దాయకము = ఇచ్చునది; అగుచున్ = అవుతూ; ఉన్న = ఉన్నట్టి; తత్ = దాని; ఫలమున్ = ఫలితమును; అందరు = పొందరు; విష్ణుపరాఙ్ముఖక్రియుల్ - విష్ణున్ = విష్ణునికి; పరాఙ్ముఖ = ఇతరమైన దృక్కులతో; క్రియుల్ = పనులు చేయువారు;

3-402-ఉ.| కావున - కావునన్ = అందుచేత; యజ్ఞముల్ = యజ్ఞములు; హరి - హరిన్ = భగవంతుని; వికారవిదూరు - వికారవిదూరున్ = భగవంతుని {వికారవిదూరున్ - మనోవికారములను విశిష్టముగ దూరము చేయువాడు, విష్ణువు}; గుఱించి - గురించి = కొరకు; చేయు = చేసేటటువంటి; నీ = నీయొక్క; భావము - భావమున్ = ఉద్దేశ్యము; సూనృతవ్రత - సూనృత

= సత్యమే; వ్రత = వ్రతముగా కలవాడ; **శుభస్థితిఁజెందెడు** - శుభ = శుభమైన; స్థితిన్ = స్థితిని; చెందెడున్ = పొందుదురు; నీ = నీయొక్క; కుమారులున్ = కుమారులును; **నీవునునీ** - నీవునున్ = నీవును; ఈ = ఈ; **ధరాభరమునెమ్మివహింపుము** - ధరా = భూమి యొక్క; భారము = బాధ్యత; నెమ్మిన్ = క్షేమమగునట్లు; వహింపుము = వహించండి; **సజ్జనావలింబ్రోవుము** - సత్ = మంచి; జన = ప్రజల; ఆవలిన్ = సమూహములను; ప్రోవుము = కాపాడండి; **ధర్మమార్గమునఁబుత్రక** - ధర్మ = ధర్మబద్ధమైన; మార్గమునన్ = మార్గములో; పుత్రకా = కుమారుడా; **దోషలతాలవిత్రకా** - దోష = దోషములు అను; లతా = లతలకు; లవిత్రకా = కొడవలి వంటి వాడ;

3-403-క.| **అనవుడునతనికినతఁడిట్లనియెన్** - అనవుడు = అనగా; అతనికిన్ = అతనికి; అతడు = అతడు; ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = అనెను; **భవదీయమైన** - భవదీయము = నీది అయిన ; **యానతి** - ఆనతి = ఆజ్ఞ; **యెట్లట్లొనరించెద** - ఎట్ల = ఏలా అయితే; అట్ల = అలా; ఒనరించెదన్ = చేసెదను; నాకును = మరియు; నా = నా యొక్క; **తనయులకు** - తనయుల = పుత్రుల; కున్ = కును; **వసించియుండఁదగునెలవెందున్** - వసించి = నివసించి; ఉండన్ = ఉండుటకు; తగు = తగిన; నెలవు = తావు; ఎందున్ = ఎక్కడను;

3-404-తే.| **అరయ** - అరయన్ = పరిశీలించి చూడగా ; లేదు = లేదు; విధాత = బ్రహ్మదేవుడ {విధాత - విధిని నిర్ణయించువాడు, బ్రహ్మదేవుడు}; **యీ** - ఈ = ఈ; **యఖిలజంతు** - అఖిల = సమస్తమైన; జంతు = జీవ; **జాతములకెల్లనాధారభూతమైన** - జాతముల = సమూహముల; కున్ = కున్; ఎల్లన్ = అన్నిటికిని; ఆధార = ఆధారమై; భూతము = వెలసినది; ఐన = అయినట్టి; ధరణి = భూమి; **యిప్పుడు** - ఇప్పుడు = ఇప్పుడు; **ఘనజలాంతర్నిమగ్నమైనకతమునఁజోటులేదంటిదండ్రి** - ఘన = గొప్ప; జల = నీటి; అంతర్ = లోపల; నిమగ్నము = మునిగిపోయిన; ఐన = అయిన; కతమున = కారణముచేత; చోటు = స్థలము; లేదు = లేదు; అంటి = అంటిని; తండ్రి = తండ్రి;

3-405-క.| కావున = కనుక; **భూమ్యుద్ధరణముగావించునుపాయమిపుడుగైకొని** - భూమి = భూమిని; ఉద్ధరణము = ఉద్ధరించుట; కావించున్ = చేసేటటువంటి; ఉపాయము = ఉపాయము; ఇపుడు = ఇప్పుడు; కైకొని = పూనుకొని; నాకున్ = నాకు; దేవా = బ్రహ్మదేవుడా; **నీవెఱింగింపుము** - నీవు = నీవు; ఎఱింగింపుము = తెలుపుము; **నావుడుఁబద్మజుఁడుదన** - నావుడు = అనగా; పద్మజుడు = బ్రహ్మదేవుడు {పద్మజుడు - పద్మమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; తన = తన యొక్క; **మనంబునఁదలఁచెన్** - మనంబునన్ = మనసులో; తలచెన్ = ఆలోచించెను;

3-406-మ.| **జలమధ్యంబున** - జల = నీటి; మధ్యంబునన్ = మధ్యలో; **లీనమొందిన** - లీనము = మునుగుట; ఒందిన = పొందిన; **ధరాచక్రంబునే** - ధరా = భూమి అను; చక్రంబున్ = గోళమును, చక్రమును; ఏ = ఏలాటి; నేర్పునన్ = నేర్పుతో; నిలుపన్ = నిలుపుటకు; **వచ్చునుబూర్వమందు** - వచ్చును = వీలగును; పూర్వము = పూర్వకాలము; అందున్ = లో; జగముల్ = లోకములు; **నిర్మించునాఁడాదినప్పులఁబుట్టించిన** - నిర్మించు = నిర్మించే; నాడు = సమయమున; ఆదిన్ = మొదటగ; అప్పులన్ = నీటిని; పుట్టించిన = పుట్టించిన; **మీఁదనవ్వసుమతింబుట్టించితింబుత్ర** - మీదన్ = తరువాత; ఆ =

ఆ; వసుమతిన్ = భూమిని; పుట్టించితిన్ = పుట్టించితిని; పుత్ర = కొడుకా; యప్పులలోఁగ్రుంకి - అప్పుల = నీటి; లోనన్ = లోపల; క్రుంకి = మునిగి; రసాతలాంతరమునంబొందెంగదా - రసాతలమునన్ = రసాతలమును; పొందెన్ = పొందెను; కదా = కదా; పృథ్వియున్ - పృథివియున్ = భూగోళమును;

3-407-సీ.| అఖిలజగత్కల్పనాటోపములకుఁబాల్పడిన - అఖిల = సమస్తమైన; జగత్ = లోకములను; కల్పన = సృష్టించు; ఆటోపములు = సన్నాహములు; కున్ = కి; పాల్పడిన = పూనుకొన్న; నాచేతనెట్బంగినిపుడు - నాచేత = నాచేత; ఎబ్బంగిన్ = ఏవిధముగా; ఇపుడు = ఇప్పుడు; దగిలి - తగిలి = పూని; విశ్వంభరోద్ధరణంబుఁగావింపనగునని - విశ్వంభర = భూమిని; ఉద్ధరణంబున్ = ఉద్ధరణము; కావింపన్ = చేయుట; అగును = అగును; అని = అని; సర్వభూతాంతరాత్ముఁబురుషోత్తముని - సర్వభూతాంతరాత్మున్ = భగవంతుని {సర్వభూతాంతరాత్ముడు - సమస్తమైన జీవుల అంతరాత్మ అయినవాడు, విష్ణువు}; పురుషోత్తముని = భగవంతుని {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు, విష్ణువు}; నవపుండరీకాక్షు = భగవంతుని {నవపుండరీకాక్షుడు - కొత్త (తాజా) పుండరీకము (పద్మము) లవంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; లక్ష్మీపతిఁదనమనస్థితునిఁజేసి - లక్ష్మీపతిన్ = భగవంతుని {లక్ష్మీపతి - లక్ష్మీ యొక్క పతి, విష్ణువు}; తన = తన యొక్క; మనస్ = మనసున; స్థితునిన్ = ఉన్నవానిగా; చేసి = చేసి; తలపోయుచున్నఁబద్మజునాసికావివరమ్మున - తలపోయుచున్ = ఆలోచించుతూ; ఉన్న = ఉన్నట్టి; పద్మజున్ = బ్రహ్మదేవుని; నాసికా = ముక్కు యొక్క; వివరమ్మునన్ = రంధ్రమునుండి; యజ్ఞవరాహమూర్తి = విష్ణుమూర్తి {యజ్ఞవరాహమూర్తి - యజ్ఞమే తానైన వరాహ స్వరూపము కలవాడు, విష్ణువు};

3-407.1-తే.| యర్థినంగుష్ఠమాత్ర - అర్థిన్ = కోరి; అంగుష్ఠ = బొటకనవేలు; మాత్ర = అంత; దేహంబుతోడ - దేహంబున్ = శరీరము; తోడన్ = తో; జననమంది - జననము = అవతారము; అంది = ధరించి; వియత్తలస్థాయి - వియత్తల = ఆకాశమున; స్థాయి = ఉన్నవాడు; యగుచు - అగుచున్ = అవుతూ; క్షణములోపల - క్షణము = క్షణము; లోపలన్ = లోపలనే; భూరి = అత్యంతపెద్దది ఐన; గజప్రమాణమయ్యెనచటిజనులుకద్భుతముగ - గజ = ఏనుగు; ప్రమాణము = అంత సైజు; అయ్యెన్ = ఆయెను; అచటి = అక్కడి; జనులున్ = వారి; కున్ = కి; అద్భుతము = ఆశ్చర్యకరము; కన్ = అగునట్లు;

3-408-సీ.| అంతఁబ్రజాసర్గమందు - అంతన్ = అంతట; ప్రజా = ప్రజలను; సర్గము = సృష్టించుట; అందున్ = అందు; నియుక్తులైనట్టి - నియుక్తులు = నియమింపబడినవారు; ఐనట్టి = అయినట్టి; మరీచ్యాదులైన - మరీచి = మరీచి; ఆదులు = మొదలగువారు; ఐన = అయినట్టి; మునులు - మునులున్ = మునులును; మనుకుమారులునమ్మనుసహితంబుగ - మనుకుమారులున్ = మనువు యొక్క కుమారులును ; ఆ = ఆ; మను = మనువుతో; సహితంబుగన్ = కూడినవారై; యజ్ఞవరాహంబునర్థిఁజూచి - యజ్ఞవరాహంబున్ = యజ్ఞవరాహమూర్తిని; అర్థిన్ = కోరి; చూచి = చూసి; యిట్టి - ఇట్టి = ఇటువంటి; యాశ్చర్యమెట్లెందేనిగలదె - ఆశ్చర్యము = అద్భుతము; ఎట్లు = ఏవిధముగా; ఎందున్ = ఎక్కడ; ఏని = అయినా; కలదె = ఉందా ఏమి; నాసారంధ్రనిర్గత - నాసా = ముక్కు యొక్క ; రంధ్ర = కన్నము నుండి; నిర్గత =

వెలువడిన; **స్తబ్దరోమతోకంబు** - స్తబ్దరోమము = పంది, వరాహము; తోకము = పిల్ల; **మనము** - మనమున్ = మనము; **విలోకింపనంగుష్ఠ** - విలోకింపన్ = చూస్తుండగా; అంగుష్ఠ = బొటకనవేలు; **మాత్రమై** - మాత్రము = అంత మాత్రమే; ఐ = అయిన; **యీ** - ఈ = ఈ; **క్షణమాత్రలోన** - క్షణ = క్షణము; మాత్ర = మాత్రపు సమయము; లోనన్ = లోపల;

3-408.1-తే.| మహిమ = మహిమ; **దీపింప** - దీపింపన్ = ప్రకాశమగునట్లు; దంతి = ఏనుగు; **ప్రమాణమున** - ప్రమాణమునన్ = అంత పరిమాణమున; **మహోన్నతంబైన** - మహా = మిక్కిలి; ఉన్నతంబు = ఎత్తైనది; ఐనన్ = అయిన; **గండశైలోపమంబునయ్యెననుచు** - గండ = పెద్ద; శైల = పర్వతమును; ఉపమంబున్ = పోలునది; అయ్యెన్ = ఆయెను; అనుచు = అని; **వితర్కించిరబ్జభవుఁడు** - వితర్కించిరి = మిక్కిలి తర్కించిరి ; అబ్జభవుడు = బ్రహ్మదేవుడు; **హర్షమిగులొత్తనిట్లనియపుడుదలఁచె** - హర్షము = సంతోషము; మిగులొత్తన్ = అతిశయింపగా; ఇట్లు = ఈవిధముగా; అని = అని; అపుడు = అప్పుడు; తలంచెన్ = తలచెను;

3-409-క.| **నామనంబునఁగల** - నా = నా యొక్క ; మనంబునన్ = మనసులో; కల = కలిగిన; **దుఃఖవిరామముగావించుకొఱకు** - దుఃఖ = దుఖమును; విరామము = పోవునట్లు; కావించున్ = చేయుట; కొఱకున్ = కోసము; **రాజీవాక్షుండీమేర** - రాజీవాక్షుండు = విష్ణుమూర్తి {రాజీవాక్షుడు - రాజీవముల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; ఈ = ఈ; మేర = పరిమాణము కల; **యజ్ఞపోత్రిశ్రీమూర్తి** - యజ్ఞ = శ్రేష్టమైన; పోత్రి = వరాహము యొక్క; శ్రీ = శుభకరమైన; మూర్తిన్ = స్వరూపమును; **వహించెనిది** - వహించెన్ = ధరించెను; ఇది = ఇది; **విచిత్రముదలఁపన్** - విచిత్రము = విచిత్రమైనది; తలపన్ = ఆలోచించుటకైనా;

3-410-వ.| అని = అని; వితర్కించు = అనుకొనుచున్న; **సమయంబున** - సమయంబునన్ = సమయములో; **సూకరాకారుండైన** - సూకరా = వరాహము యొక్క ; ఆకారుండు = స్వరూపము కలవాడు; ఐన = అయిన; **భగవంతుండు** - భగవంతుడు = విష్ణుమూర్తి;

3-411-తే.| **ప్రళయజీమూతసంఘాతభయదభూరి** - ప్రళయ = ప్రళయకాలమందలి; జీమూత = మేఘముల; సంఘాత = ఘర్షణ వలన పుట్టిన; భయద = భయంకరమైన; భూరి = అత్యంతబిగ్గరగా ఉండు; **గర్జనాటోపభిన్న** - గర్జనా = గర్జనల; ఆటోప = సన్నాహములను; భిన్న = ఓడిస్తున్న; **దిగ్ఘనగభీరరావమడరింపనపుడు** - దిక్ = దిక్కులు దద్దరిల్లు; ఘన = పెద్ద; గభీర = గంభీర; రావము = ధ్వని; అడరింపన్ = చేయగా; అపుడు = అప్పుడు; **రాజీవభవుఁడు** - రాజీవభవుడు = బ్రహ్మదేవుడు {రాజీవభవుడు - రాజీవము (ఎఱ్ఱకలువ) యందు భవ (పుట్టిన) వాడు , బ్రహ్మదేవుడు}; **మునులునానందమునుబొందిరనఘచరిత** - మునులున్ = మునులును; ఆనందమును = సంతోషమును; పొందిరి = పొందిరి; అనఘచరిత = పుణ్యవర్తనుడా;

3-412-వ.| అంత = అంతట; **మాయామయవరాహఘుర్ఘురారావంబు** - మాయా = మాయతో; మయ = కూడిన; వరాహ = వరాహము యొక్క; ఘుర్ఘురా = ఘుర్ ఘుర్ అను; రావంబున్ = ధ్వని; **బ్రహ్మాండ** - బ్రహ్మాండ = బ్రహ్మాండము యొక్క;

కోటరపరిస్ఫోటనంబుఁగావింప - కోటర = సరిహద్దులు; పరిస్ఫోటనము = బద్దలేసిపోవుట్లు; కావింపన్ = చేయగా; విని = విని; జనస్తపసత్యలోకనివాసులయిన - జన = జనలోకము; స్తప = తపోలోకము; సత్య = సత్యలోకము లందు; నివాసులు = వసించువారు; అయిన = అయిన; మునులు - మునులున్ = మునులును; ఋగ్యజుస్సామమంత్రంబుల - ఋక్ = ఋగ్వేద; యజుర్ = యజుర్వేద; సామ = సామవేదముల; మంత్రంబులన్ = మంత్రములతో; వినుతించిరి = కీర్తించిరి; యజ్ఞవరాహరూపధరుండయిన - యజ్ఞవరాహ = యజ్ఞవరాహము; రూప = రూపమును; ధరుండున్ = ధరించినవాడు; అయిన = అయిన; సర్వేశ్వరుండు = భగవంతుడు {సర్వేశ్వరుడు - సర్వమునకును ఈశ్వరుడు, విష్ణువు}; సత్పురుషపాలనదయాపరుఁడుగావున - సత్ = మంచి; పురుష = మానవులను; పాలన = పాలించు; దయా = దయ యందు; పరుడు = నిమగ్నుడు; కావున = కనుక; దిగ్గజేంద్రలీలావిలోలుండై - దిగ్గజేంద్ర = దిగ్గజముల; లీలా = వలె; విలోలుండు = విలసిల్లువాడు; ఐ = అయ్యి;

3-413-సీ.| కఠినసటాచ్ఛటోత్కటజాతవాత - కఠిన = బిరుసైన; సటా = జూలు; ఛటా = వరుసలు; ఉత్కట = విదిలించుటచే; జాత = పుట్టిన; వాత = గాలివేగమువలన; నిర్ధూతజీమూతసంఘాతమగుచు - నిర్ధూత = ఎగురగొట్టబడిన; జీమూత = మేఘములతో; సంఘాతము = ఘర్షణలు కలది; అగుచున్ = అవుతూ; క్షురనిభసునిశిత - క్షుర = క్షురకుని కత్తి , మంగలికత్తి; నిభ = వలె; సునిశిత = మిక్కిలి వాడియైన; ఖురపుటాహతచలత్ఫణిరాజదిగ్గజప్రచయమగుచుఁజండదంష్ట్రోత్థవైశ్వానరార్చిస్స్రవద్రజతహేమాద్రివిస్రంభమగుచు - ఖుర = గిట్టల; పుట = గతులచే; ఆహత = కొట్టబడిన; చలత్ = చలించుచున్న; ఫణిరాజ = ఆదిశేషుడు {ఫణిరాజు - సర్పములకు రాజు, ఆదిశేషుడు (భూమిని మోయుచున్న వాడు) }; దిగ్గజ = దిగ్గజముల {దిగ్గజములు - అష్టదిగ్గజములు, భూమి మోయు చుండు దిక్కులందలి ఎనిమిది (8) ఏనుగులు, 1 ఐరావతము 2 పుండరీకము 3 వామనము 4 కుముదము 5 అంజనము 6 పుష్పదంతము 7 సార్వభౌమము 8 సుప్రతీకము}; ప్రచయము = సమూహములు కలది; అగుచున్ = అవుతూ; చండ = భయంకరమైన; దంష్ట్రా = కోరలచే; ఉత్థ = ఉత్పన్నమైన; వైశ్వానర = అగ్నిహోత్రుని; అర్చిస్ = తేజస్సులచే, మంటలచే; స్రవ = కరుగుతున్న; రజత్ = కైలాస {రజతాద్రి - వెండి కొండ, కైలాస పర్వతము}; హేమ = మేరు {హేమాద్రి - బంగారు కొండ, మేరు పర్వతము}; అద్రి = పర్వతములకు; విసంభ్రము = మిక్కిలి ఆశ్చర్యము; అగుచున్ = అవుతూ; ఘోరగంభీరఘుర్ఘురభూరినిస్స్వనపంకిలాఖిలవారధి - ఘోర = భయంకరమైన; గంభీర = గంభీరమైన; ఘుర్ఘుర = గురగుర అని; భూరి = అతిపెద్ద; నిస్స్వన = ధ్వనిచేత; పంకిల = బురదైపోయిన; అఖిల = సమస్తమైన; వారధిన్ = సముద్రము; సంకులముగఁబొరలుఁగెరలు - సంకులముగన్ = వ్యాకులమగునట్లు; పొరలున్ = పొర్లును; కెరలున్ = కెలుకును;

3-413.1-తే.| నటించునంబరముదెరల - నటించున్ = గంతులేయును; అంబరము = ఆకాశము; తెరలన్ = కలిగిపోయేలా; రొప్పునుప్పరమెగయును - రొప్పున్ = రొప్పును {రొప్పుట - గట్టిగా ఆయాసము వలె శబ్దము చేస్తూ ఊపిరి తీయుట}; ఉప్పరమున్ = ఆకాశమునకు; ఎగయున్ = ఎగురును; గొప్పరించు - గొప్పరించున్ = నేల మెడ్డగించును ; ముట్టె = ముట్టి; బిగియించు - బిగియించి = బిగించి; మూరుకొనుచునడరు - మూరుకొనుచున్ = వాసనచూసును;

అడరు = అతిశయించునట్టి; **సంరక్షితక్షోణి** - సంరక్షిత = బాగుగా రక్షింపబడిన ; క్షోణి = భూదేవి కలది; యజ్ఞఘోణి = యజ్ఞవరాహము;

3-414-వ.| **మఱియునయ్యజ్ఞవరాహంబు** - మఱియున్ = ఇంకనూ; ఆ = ఆ; యజ్ఞవరాహము = యజ్ఞవరాహము;

3-415-సీ.| తివిరి = పూనుకొని; **చతుర్దశభువనంబులను** - చతుర్దశ = పద్నాలుగు; భువనంబులన్ = లోకములను; **దొంతులొరగఁగొమ్ములఁజిమ్మునొక్కమాటు** - దొంతులు = దొంతరలు; ఒరగన్ = చెదురునట్లు; కొమ్ములన్ = కొమ్ములతో; చిమ్మును = చిమ్మును; ఒక్క = ఒక; మాటు = మారు; పుత్తడికొండ = మేరుపర్వతమును; **మూఁపురమును** - మూపురమునన్ = వీపుతో; **నొరగంటనుఱుముగా** - ఉరగంట = ఊరికినే; ఉఱుముగా = పిండిపిండి అయ్యేలా; **రాపాడునొక్కమాటు** - రాపాడున్ = రుద్దుతుంది; ఒక్క = ఒక; మాటు = మారు; **ఖురముల** - ఖురములన్ = గిట్టలతో; **సప్తసాగరములఁరొంపిగానుక్కించి** - సప్త = ఏడు ( 7); సాగరములన్ = సముద్రములను; రొంపి = బురద; కాన్ = అగునట్లు; ఉక్కించి = పెళ్ళగించి; **మట్టాఁడునొక్కమాటు నాభీలవాలవాతాహతిచే** - మట్టాడున్ = మట్టించును; ఒక్క = ఒక; మాటు = మారు; ఆభీల = భయంకరమైన; వాలా = తోకతో; హతి = కొట్టుట; చేన్ = చేత; **మింటినొరసిబ్రద్దలుసేయునొక్కమాటుగన్నుఁగొనల** - మింటిన్ = ఆకాశమును; ఒరసి = రాపాడిస్తూ; బద్దలు = బద్దలు; చేయున్ = కొట్టును; ఒక్క = ఒక; మాటు = మారు; కన్నున్ = కన్నుల; కొనలన్ = కొసలనుండి;

3-415.1-తే.| **విస్ఫులింగములుసెదరనురుభయంకరగతిఁదోఁచునొక్కమాటు** - విస్ఫు = నిప్పు; లింగములున్ = కణికలు; చెదరన్ = ఎగరగా; ఉరు = మిక్కిలి; భయంకర = భయంకరమైన; గతిన్ = విధముగా; తోచున్ = కనిపించును; ఒక్క = ఒక; మాటు = మారు; **పరమయోగీంద్రజనసేవ్యభవ్యవిభవయోగ్యమై** - పరమ = అత్యుత్తమ; యోగి = యోగులలో; ఇంద్ర = శ్రేష్ఠ; జన = జనులచేత; సేవ్య = సేవించబడు; భవ్య = శుభకరమైన; భవ = వైభవమునకు; యోగ్యము = తగినది; ఐ = అయ్యి; **కానఁగానగునొక్కమాటు** - కానగన్ = కనబడుతూ; అగున్ = ఉండును; ఒక్క = ఒక; మాటు = మారు;

3-416-వ.| ఇట్లు = ఈవిధముగా; **విహరించుచుఁబ్రాతర్మధ్యందిన** - విహరించుచున్ = తిరుగుతూ; ప్రాతః = ఉదయము; మధ్యందిన = మధ్యాహ్నము; **తృతీయసవనరూపుండైన** - తృతీయ = మూడవది, సాయంకాలము చేయు ; సవన = వేదస్తోత్రముల; రూపుడు = రూపము కలవాడు; ఐన = అయిన; **యజ్ఞవరాహమూర్తియగు** - యజ్ఞవరాహ = శ్రేష్ఠమైనవరాహ; మూర్తిన్ = స్వరూపము; అగు = అయిన; సర్వేశ్వరుండు = భగవంతుడు {సర్వేశ్వరుడు - సర్వమునకును ఈశ్వరుడు, విష్ణువు}; **మహాప్రళయంబునందు** - మహాప్రళయంబున్ = మహాప్రళయము; అందున్ = సమయములో; **యోగనిద్రావివశుండైయుండునవసరంబుననుదకస్థంబైన** - యోగనిద్రా = యోగనిద్రకు; వివశుడు = వశుడు; ఐ = అయ్యి; ఉండు = ఉండే; అవసరంబునన్ = సమయములో; ఉదకస్థంబు = నీటిపైన ఉండునది; ఐన = అయిన; భూమి = భూమి; **రసాతలగతంబైనదానినుద్ధరించుటకు** - రసాతల = రసాతలమునకు; గతంబున్ = వెళ్ళినది; ఐన = అయిన; దానిని = దానిని; ఉద్ధరించుట = పైకెత్తుట; కున్ = కు; **సముద్రోదరంబుఁదరియంజొచ్చువేగంబు** - సముద్ర = సముద్రము యొక్క; ఉదరము = గర్భమున; తరియన్ = మధించుటకు; చొచ్చు = చొరబడు; వేగంబున్ = వేగమును; **సైరింపంజాలక**

- సైరింపన్ = సహింపను; చాలక = లేక; సముద్రుండూర్ముములను - సముద్రుండు = సముద్రుడు; ఊర్ములు = అలలు; అను = అను; భుజంబులెత్తి - భుజంబులున్ = భుజములను; ఎత్తి = ఎత్తి; వికీర్ణహృదయుండై - వికీర్ణ = చెదరిన; హృదయుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; యార్తునిపగిది - ఆర్తుని = బాధపడుతున్నవాని; పగిదిన్ = వలె; యజ్ఞవరాహ = యజ్ఞవరాహ; నన్ను - నన్నున్ = నన్ను; రక్షింపురక్షింపుమని - రక్షింపు = రక్షింపుము; రక్షింపుము = రక్షింపుము; అని = అని; యాక్రోశింప - ఆక్రోశింపన్ = ఆక్రోశిస్తుండగా; నిశితకరాళక్షురతీక్ష్ణంబులైన - నిశిత = మొనదేలిన; కరాళ = కఠినమైన; క్షుర = క్షురకుని కత్తివలె; తీక్షణంబులు = వాడియైన; ఐన = అయిన; ఖురాగ్రంబుల - ఖుర = గిట్టల; అగ్రంబులన్ = అంచులతో; జలంబులు = నీటిని; విచ్ఛిన్నంబులుగావించి - విచ్ఛిన్నంబున్ = ఛేదింపబడునట్లు; కావించి = చేసి; యపారంబయిన - అపారంబున్ = అంతులేనిది; అయిన = అయిన; రసాతలంబుఁబ్రవేశించి - రసాతలంబున్ = రసాతలమున; ప్రవేశించి = చొచ్చి; భూమింబొడగనునవసరంబున - భూమిన్ = భూమిని; పొడగను = చూసెడి; అవసరంబునన్ = సమయములో;

3-417-క.| శరనిధిలోన - శరనిధి = సముద్రము; లోనన్ = లోపల; మహోగ్రామరకంటకుఁడెదురఁగాంచె - మహా = గొప్ప; ఉగ్ర = భయంకరమైన; అమరకంటకుడు = రాక్షసుడు {అమరకంటకుడు - అమరులు (దేవతలు) కు కంటకుడు (శత్రువు), రాక్షసుడు}; ఎదురన్ = ఎదురుగా; కాంచెన్ = చూసెను; మఖమయగాత్రిన్ - మఖ = యజ్ఞముతో; మయ = నిండిన; గాత్రిన్ = శరీరముకలదానిని; ఖురవిదళితకులగోత్రిన్ - ఖుర = గిట్టలచే; విదళిత = విదలింపబడిన; కులగోత్రిన్ = కులపర్వతములు కలదానిని; ధరణీకళత్రిన్ - ధరణీ = భూదేవిని; కళత్రిన్ = భార్యగా కలదానిని; గవేషధాత్రిన్ - గవేష = వెదకుబడుతున్న; ధాత్రిన్ = భూమండలము కలదానిని; పోత్రిన్ = వరాహమును;

3-418-వ.| ఇట్లు = ఈవిధముగా; పొడగని = చూసి; దైత్యుండు = రాక్షసుడు {దైత్యుడు- దితి యొక్క సంతానము, రాక్షసులు}; రోషభీషణాకారుడై - రోష = రోషముతో; భీషణ = భయంకరమైన; ఆకారుడు = ఆకారము కలవాడు; ఐ = అయ్యి;

3-419-మ.| గదసారించి - గదన్ = గదను; సారించి = సాచి; యసహ్యవిక్రమసమగ్రస్ఫూర్తిచేవేయఁగానదిదప్పించి - అసహ్య = సహింపరాని; విక్రమ = పరాక్రమముతో కూడిన; సమగ్ర = పూర్తి; స్ఫూర్తిన్ = బలము; చేన్ = తోటి; వేయగాన్ = దెబ్బవేయగా; అది = దానిని; తప్పించి = తప్పించి; వరాహమూర్తి = భగవంతుడు {వరాహమూర్తి - ఆదివరాహ రూపములో ఉన్నవాడు, విష్ణువు}; నిజదంష్ట్రాగ్రాహతిం ద్రుంచెఁ బెంపొదవం గ్రోధమదాతిరేకబలశౌర్యోదార విస్తారసంపదఁ బంచాస్యము - నిజ = తన; దంష్ట్రా = కోరల; అగ్రా = కొనలతో; ఆహతిన్ = పొడుచుటవలన; త్రుంచెన్ = సంహరించెను; పెంపొదవన్ = పెరిగిపోయిన; క్రోధ = క్రోధము; మద = మదములు; అతిరేక = అతిశయించిన; బల = బలము; శౌర్య = శౌర్యములు; ఉదార = మిక్కిలి; విస్తార = విజృంభించిన; సంపదన్ = సంపదలతో; పంచాస్యము = సింహము {పంచాస్యము - తెరచిననోరు గల మృగము, తెఱనోటిమెకము సింహము}; సామజేంద్రుఁజలమొప్పంద్రుంచుచందంబునన్ - సామజ = ఏనుగులలో; ఇంద్రున్ = శ్రేష్ఠుని; చలము = ఊపు; ఒప్పన్ = ఒప్పునట్లు; త్రుంచు = చీల్చిచెండాడు; చందంబునన్ = విధముగా;

3-420-మ.| **దితిజాధీశుని** - దితిజ = దైత్యుల యొక్క {దితిజ - దితికి పుట్టినవారు, దైత్యులు}; అధీశునిన్ = ప్రభువును; **నీఁగతిందునిమి** - ఈ = ఈ; గతిన్ = విధముగా; తునిమి = సంహరించి; **యుద్వృత్తిం దదీయాంగశోణితపంకాకింతగండభాగుఁ డగుచున్విష్ణుండుదానొప్పె** - ఉదత్ = ఉద్రేకించిన; వృత్తిన్ = ప్రవర్తనలతో; తదీయ = అతని; అంగ = శరీరమునందలి; శోణిత = రక్తము అను; పంక = బురద; అంకిత = అంటిన; గండభాగుండు = చెక్కిళ్ళు కలవాడు; అగుచున్ = అవతూ; విష్ణుండు = విష్ణుమూర్తి; తాన్ = తాను; ఒప్పెన్ = చక్కగా కనిపించెను; **విస్తృతసంధ్యాంబుదధాతుచిత్రితసముద్దీప్తక్షమాభృద్గతిన్** - విస్తృత = విస్తరించిన; సంధ్యా = సంధ్యాకాలపు; అంబుద = మేఘములతోను {అంబుదము - అంబు (నీరు) ద (ఇచ్చునది), మేఘము}; ధాతున్ = ఖనిజములచేత; చిత్రిత = రంగులుపులుముకొన్న; సముత్ = బాగా; దీప్త = ప్రకాశిస్తున్న; క్షమాభృత్ = పర్వతము; గతిన్ = వలె; **క్షితిఁదంష్ట్రాగ్రమునన్** - క్షితిన్ = భూమండలమును; దంష్ట్రా = కోరల; అగ్రమునన్ = కొనలపై; ధరించి = ధరించి; **జలరాశింబాసి** - జలరాశిన్ = సముద్రమును {జలరాశి - ఎక్కువ జలము రాశిగా ఉన్నది, సముద్రము}; పాసి = వదలి; **యేతేరఁగన్** - ఏతేరగన్ = రాగా;

3-421-తే.| **బాలశీతాంశురేఖావిభాసమాన** - బాల = లేత; శీతాంశు = జాబిల్లి {శీతాంశుడు - చల్లటి అంశ కలవాడు, చంద్రుడు}; రేఖా = వంక వలె; విభాసమాన = ప్రకాశిస్తున్న; **ధవళదంష్ట్రాగ్రముననున్న** - ధవళ = తెల్లని; దంష్ట్రా = కోరల; అగ్రమునన్ = కొనలందున; ఉన్న = ఉన్నట్టి; ధరణి = భూమి; **యొప్పె** - ఒప్పెన్ = చక్కగా సరిపోయినది; **హరికి** - హరి = విష్ణుమూర్తి; కిన్ = కి; **నిత్యానపాయినియైన** - నిత్య = ఎల్లప్పుడూ; అనపాయని = అసలు విడువకుండునది; ఐన = అయినట్టి; లక్ష్మి = లక్ష్మీదేవి; **నెఱయఁబూసిన** - నెఱయన్ = నిండుగా; పూసిన = పూసినట్టి; **కస్తూరినికరమనఁగ** - కస్తూరి = కస్తూరి అను సుగంధ ద్రవ్యము; నికరము = ముద్ద; అనగన్ = అన్నట్లు;

3-422-వ.| అట్టి = అటువంటి; **యజ్ఞపోత్రిమూర్తింజూచి** - యజ్ఞపోత్రిమూర్తిన్ = యజ్ఞవరాహమూర్తిని; చూచి = చూసి; కమలాసన = బ్రహ్మదేవుడు {కమలాసనుడు - కమలమువ ఆసీనుడు (కూర్చున్న వాడు), బ్రహ్మదేవుడు}; **ప్రముఖులిట్లని** - ప్రముఖులు = మొదలగు ముఖ్యులు; ఇట్లు = ఈవిధముగా; అని = అని; స్తుతియించిరి = స్తోత్రము చేసిరి;

3-423-సీ.| దేవ = దేవుడా; జితం = జయము; **జితంతే** - జితం = జయము; తే = నీకు; పరమేశ్వర = భగవంతుడా {పరమేశ్వరుడు - పరమము (అత్యున్నత)మైన ఈశ్వరుడు, విష్ణువు}; **సితయజ్ఞభావన** - సిత = చక్కటి; యజ్ఞ = యజ్ఞమునకు; భావన = కారణుడా; **శ్రుతిశరీర** - శ్రుతి = వేదములే; శరీర = దేహముగా కలవాడ; **కారణసూకరాకారుండవగు** - కారణ = పనిగట్టుకొని; సూకరా = వరాహము యొక్క; ఆకారుండవు = స్వరూపము ధరించినవాడవు; అగు = అయిన; **నీకునతిభక్తి** - నీకున్ = నీకు; అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; **మ్రొక్కెదమయ్య** - మ్రొక్కెదము = నమస్కరిందము; అయ్య = తండ్రి; వరద = భగవంతుడా {వరదుడు - వరములను ఇచ్చువాడు, విష్ణువు}; భవదీయ = నీ యొక్క; **రోమకూపములందు** - రోమ = వెంట్రుకల; కూపంబులు = మొదళ్ళు; అందున్ = లో; **లీనంబులై** - లీనంబులున్ = లీనమైనవి; ఐ = అయి; **యుండునంబుధుఁలట్టి** - ఉండున్ = ఉండే; అంబుధులు = సముద్రములు {అంబుధి - నీటికి

నిధివంటిది, సముద్రము}; అట్టి = అటువంటి; యధ్వరాత్మకమై - అధ్వరము = యజ్ఞము చేయు; ఆత్మకము = మార్గము; ఐ = అయ్యి; తనరారు = అతిశయించు; నీ = నీ యొక్క; రూపంబుగానంగరాదు - రూపంబున్ = రూపము; కానగనంగరాదు = కనపడదు; దుష్కర్మపరులకట్టి - దుష్కర్మపరుల = చెడ్డపనులుచేయువారి; కున్ = కి; అట్టి = అటువంటి;

3-423.1-తే.| నీకుఁబ్రణామంబులాచరింతుమఖిలజగదేకకీర్తి - నీకున్ = నీకు; ప్రణామంబులు = నమస్కారములు; ఆచరింతుము = చేయుదుము; అఖిల = సమస్తమైన; జగదేకకీర్తి = విష్ణుమూర్తి {జగదేకకీర్తి - లోకముల అంతటిచేతను కీర్తింపబడువాడు, విష్ణువు}; దయానువర్తి = విష్ణుమూర్తి {దయానువర్తి - దయతో అనుకూలముగా వర్తించువాడు, విష్ణువు}; భవ్యచారిత్ర - భవ్య = శుభకరమైన; చారిత్ర = చరిత్రకలవాడ; పంకజపత్రనేత్ర - పంకజనేత్ర = విష్ణుమూర్తి {పంకజనేత్ర - పంకజము (పద్మము) లవంటి నేత్రములు కలవాడ , విష్ణువు}; చిరశుభాకార = విష్ణుమూర్తి {చిరశుభాకారుడు - మిక్కిలి శుభకరమైన ఆకారము కలవాడు, విష్ణువు}; యిందిరాచిత్తచోర - ఇందిరాచిత్తచోర = విష్ణుమూర్తి {ఇందిరాచిత్తచోరుడు - ఇందిర (లక్ష్మీదేవి) యొక్క చిత్తము (మనసు)ను చోరుడు (దొంగిలించిన వాడు) విష్ణువు};

3-424-వ.| అని = అని; వెండియునిట్లు - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగా; స్తుతియించిరి = స్తోత్రము చేసిరి;

3-425-సీ.| త్వక్కుననఖిలవేదములు - త్వక్కునన్ = చర్మమునందు; అఖిల = సమస్తమైన; వేదములున్ = వేదమములును; రోమంబుల - రోమంబులన్ = వెంట్రుకల; యందును - అందున్ = అందు; బర్హిస్సునక్షులందునాజ్యంబు - బర్హిస్సున్ = దర్భలును; అక్షుల = కన్నుల; అందున్ = అందు; ఆజ్యంబున్ = నెయ్యి (హోమము చేయు) ; పాదంబులందుఁజాతుర్హోత్రకలితంబులగు - పాదంబులన్ = కాళ్ళ; అందున్ = అందు; చాతుర్ = నలుగురు (4); హోత్ర = ఋత్విక్కులచే; కలితంబులు = చేయబడునవి; అగు = అయిన; యజ్ఞకర్మములును - యజ్ఞ = యాగములను; కర్మములును = చేయుటలును; స్రుక్కుతుండంబున - స్రుక్కున్ = స్రుక్కనేతెడ్డు {స్రుక్కు - హోమము కొరకు నేతిని తీయు తెడ్డు / గరిటె}; తుండంబునన్ = తొండమునందును; స్రువము - స్రువమున్ = స్రువనే తెడ్డు {స్రువము - హోమము చేయునప్పుడు నేతిని అగ్నిలో వేయుటకైన తెడ్డు / గరిటె }; నాసికను = ముక్కుయును; నిడాపాత్రముదరకోటరమునందుఁ - ఇడాపాత్రము = పిండివంటలకైన (భక్షణ) యజ్ఞపాత్ర, హవిస్సున్న పాత్ర ; ఉదర = గర్భ; కోటరమున్ = ఆశయము; అందున్ = అందులో; శ్రవణాస్యబిలములఁజమసప్రాశిత్రముల్ - శ్రవణ = చెవుల; అస్య = నోటి; బిలములన్ = రంధ్రములందు; చమస = చతురస్రముగ ఉండు యజ్ఞపాత్రలు; ప్రాశిత్రముల్ = బ్రహ్మ భాగ పాత్ర, తాగు యజ్ఞ పాత్రలు ; గళముననిష్టిత్రికంబుజిహ్వఁదగుఁబ్రవర్గ్యముననగ్నిహోత్రములు - గళమునన్ = గొంతునందు; ఇష్టిత్రికంబున్ = త్రికాలములను చేయబడు ఇష్టులు (చిన్ని యాగములు); జిహ్వన్ = నాలుక యందు; తగున్ = తగినది; ప్రవర్గ్యమున్ = మహావీతము అను యజ్ఞకార్యము {ప్రవర్గ్యము - మహావీతము - అగ్నిష్టోమాది యాగములకు విభాగములలో ఒకరకమైన యాగము}; అగ్నిహోత్రము = అగ్నిహోత్రము;

3-425.1-తే.| నీదు = నీ యొక్క ; చర్వణంబును - చర్వణంబునున్ = భక్షణము, నమలుట; సభ్యాపధ్యులుత్తమాంగమసువులు - సభ్య = హోమములేని అగ్నిహోత్రము; అపధ్యులున్ = హోమముచేయు (ఔపోసన) అగ్నిహోత్రము; ఉత్తమాంగము = తల; అసువులు = పంచప్రాణములు {అసువులు - పంచప్రాణములు - 1 ప్రాణము 2 అపానము 3 వ్యానము 4 ఉదానము 5 సాన వాయువులు}; చయనములగుఁగిటీశ - చయనములున్ = ఇటుకలు పేర్చు యజ్ఞములు; అగున్ = అగును; కిటీశ = భగవంతుడా {కిటీశుడు - కిటి (వరాహము, పంది) రూపమున ఉన్న ఈశుడు (ప్రభువు), విష్ణువు}; యనుచునుతియించిరత్తఱి - అనుచున్ = అంటూ; నుతియించిరి = స్తుతించిరి; ఆ = ఆ; తఱిన్ = సమయమున; యజ్ఞవిభుని = భగవంతుని {యజ్ఞవిభుడు - యజ్ఞములకు ప్రభువు, విష్ణువు};

3-426-వ.| వెండియు - వెండియున్ = ఇంకనూ; ముహుర్ముహుర్భవదావిర్భావంబు - ముహుర్ = మరల; ముహుర్ = మరల; భవత్ = నీ యొక్క; ఆవిర్భావంబున్ = ఉద్భవించుట, అవతరించుట; దీక్షణీయేష్టి = యజ్ఞ దీక్ష ప్రారంభ ఇష్టి; యగు - అగున్ = అగును; నీదుదంష్ట్రలు - నీదు = నీ యొక్క; దంష్ట్రలు = కోరలు; ప్రాయణీయంబను - ప్రాయణీయంబు = ప్రాయణీయము; అను = అను; దీక్షానంతరేష్టియునుదయనీయంబను - దీక్ష = దీక్ష; అనంతర = అయిన తరువాత చేయు; ఇష్టియును = యాగములును; ఉదయనీయంబు = ఉదయనీయము; అను = అను; సమాప్తేష్టియు - సమాప్త = యజ్ఞ సమాప్తమున చేయు యాగము; ఇష్టియున్ = యాగములును; యుష్మద్రేతంబు - ఉష్మత్ = నీ యొక్క ; రేతంబున్ = రేతస్సు; సోమంబునుద్వదీయావస్థానంబు - సోమంబును = సోమరసమును {సోమము - సోమ అనబడు దుంప నుండి చేయు మత్తు పానీయము , సోమరసము}; త్వదీయ = నీ యొక్క; అవస్థానంబున్ = ఉనికి, నిలబడుట; ప్రాతస్సవనాదులు - ప్రాతః = ఉదయము చేయు ; సవన = యాగము; ఆదులు = మొదలగునవి; నీదు = నీ యొక్క; త్వఙ్మాంసాది - త్వక్ = చర్మము; మాంస = మాంసము; ఆది = మొదలగు; సప్తధాతువులగ్నిష్టోమాద్యగ్నిష్టోమోక్థ్యషోడశీవాజపేయాతిరాత్రాప్తోర్యామంబులను - సప్తధాతువులున్ = సప్తధాతువులు {సప్తధాతువులు - వసాదులు (వస, అస్సృక్కు, మాంసము, మేధస్సు, అస్థి, మజ్జ, శుక్లములు) - రోమాది (రోమ, త్వక్, మాంస, అస్థి, స్నాయువు, మజ్జ, ప్రాణములు)}; అగ్నిష్టోమ = అగ్నిష్టోమము; ఆది = మొదలగునవి యైన; అగ్నిష్టోమ = అగ్నిష్టోమము {అగ్నిష్టోమము - వసంత కాలమున ఐదు దినములలో చేయు యాగవిశేషము }; ఉక్థ్య = ఉక్థ్యము; షోడశీ = షోడశీయము; వాజపేయ = వాజపేయము; అతిరాత్ర = అతిరాత్రము; ఆప్తోర్యామంబులు = ఆప్తోర్యామములు; అను = అను; సంస్థాభేదంబులును - సంస్థా = యజ్ఞముల విధానములలోని ; భేదంబులునున్ = భేదములు, రకములు; ద్వాదశాహాదిరూపంబులైన - ద్వాదశాహ = ద్వాదశాహము {ద్వాదశాహము - ద్వాదశ (పన్నెండు) అహములు (పగళ్ళు) చేయు ఒక విధమైన యాగము }; ఆది = మొదలగు; రూపంబులున్ = రకములు; ఐన = అయిన; బహుయాగ - బహు = చాలా రకములైన ; యాగ = యాగముల; సంఘాతరూపంబులునగు - సంఘాత = విశేషములైన; రూపంబులున్ = రూపములు; అగున్ = అగును; సర్వసత్త్రంబులు - సర్వ = సర్వమైన; సత్త్రంబులున్ = సత్త్రయాగములు {సత్త్రములు - సత్త్రయాగములు - 13 మొదలు 100 దినముల వరకు జరుగు యాగములు}; భవదీయ = నీ యొక్క; శరీరసంధులు - శరీర = శరీరమందలి; సంధులు = కీళ్ళు; ససోమాసోమంబులగు - ససోమ = సోమరసముతో కూడినవి ; అసోమంబులు = సోమరసము లేనివియును; అగు = అయిన; యజ్ఞక్రతువులు - యజ్ఞ = యాగముల; క్రతువులు = యజ్ఞవిధానములు;

నీవ = నీవే; **మఱియును** - మఱియున్ = ఇంకనూ; నీవు = నీవు; **యజనబంధనంబులచేనొప్పుచుందువు** - యజన = యజ్ఞములు అను ; బంధనంబులన్ = బంధములు; చేన్ = చేత; ఒప్పుచున్ = చక్కగా; ఉందువు = ఉంటావు; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-427-క.| **హవరూపివి** - హవ = హోమము యొక్క ; రూపివిన్ = రూపము కలవాడవు; **హవనేతవు** - హవ = హోమము యొక్క; నేతవు = నాయకుడవు; **హవభోక్తవు** - హవ = హోమము యొక్క; భోక్తవున్ = స్వీకరించువాడవు; **నిఖిలహవఫలాధారుఁడవున్** - నిఖిల = సమస్తమైన; హవ = హోమముల యొక్క; ఫల = ఫలితములకు; ఆధారుడవున్ = కారణము అయినవాడవు; **హవరక్షకుఁడవునగు** - హవ = హోమముల యొక్క; రక్షకుడవున్ = రక్షించువాడవును; అగు = అయిన; **నీకవితథముగ** - నీకు = నీకు; అవితథముగన్ = సత్యముగా; **నుతులొనర్తుమయ్య** - నుతులు = స్తోత్రములు; ఒనర్తుము = చేయుదుము; అయ్య = తండ్రి; ముకుందా = భగవంతుడా {ముకుందుడు - విష్ణుమూర్తి};

3-428-తే.| **సత్త్వగుణమున** - సత్త్వగుణమునన్ = సత్త్వగుణము వలన ; **సద్భక్తి** - సత్ = మంచి; భక్తిన్ = భక్తి; **సంభవించు** - సంభవించున్ = కలుగును; **భక్తియుతముగఁజిత్తంబు** - భక్తిన్ = భక్తిచేత; యుతముగన్ = కూడినదైన; చిత్తంబున్ = మనసు; **భవ్యమగును** - భవ్యము = శుభకరము; అగును = అగును; **హృదయపద్మంబునందోలినెఱుఁగఁబడిన** - హృదయ = హృదయము అను ; పద్మంబునన్ = పద్మములో; ఓలిన్ = క్రమముగా; ఎఱుగబడిన = తెలియబడిన; **యట్టి** - అట్టి = అటువంటి; **నీకు** - నీకున్ = నీకు; **నమస్కారమయ్య** - నమస్కారము = నమస్కారములు; అయ్య = తండ్రి; వరద = భగవంతుడా {వరదుడు - వరములను ఇచ్చువాడు, విష్ణువు};

3-429-మ.| అరవిందోదర = భగవంతుడా {అరవిందోదరుడు - అరవిందము (పద్మము) ఉదరమున (కడుపున) కలవాడు , విష్ణువు}; **తావకీనసితదంష్ట్రాగ్రాలగ్నక్షమాధరనద్యబ్ధినదాటవీయుతసమిద్ధక్ష్మాతలంబొప్పె** - తావకీన = నీ యొక్క; సిత = తెల్లనైన; దంష్ట్ర = కోరల; అగ్ర = కొనలందు, చివరలందు; లగ్న = చిక్కిన; క్షమాధర = పర్వతములు; నది = నదులు; అబ్ధి = సముద్రములు; నద = నదములు; అటవీ = అడవులతోను; యుత = కూడినదైన; క్ష్మాతలంబున్ = భూమండలము; ఒప్పెన్ = చక్కగా ఉన్నది; **భాసురకాసరజలావతీర్ణమదవచ్ఛుండాలరాడ్దంతశేఖరసంసక్త** - భాసుర = ప్రకాశిస్తున్న; కాసర = కోనేటి; జలా = నీట; అవతీర్ణ = దిగిన; మదవత్ = మదమెక్కిన; శుండాల = ఏనుగుల; రాట్ = రాజు యొక్క; దంత = దంతము; శేఖర = శిఖరమున, చివర; సంసక్త = చిక్కుకొన్న; **వినీలపంకజమురేఖంబొల్పు** - వినీల = నల్ల; పంకజము = పద్మము {పంకజము - నీటిలో పుట్టునది, పద్మము}; రేఖన్ = వలె; పొల్పు = విలాసము; **దీపింపఁగన్** - దీపింపగన్ = ప్రకాశిస్తుండగా;

3-430-వ.| మఱియును = ఇంకనూ;

3-431-మ.| చతురామ్నాయవపుర్విశేషధర = భగవంతుడా {చతురామ్నాయవపుర్విశేషధరుడు - చతుర (నాలుగు) ఆమ్నాయ (వేదము)లను వపుర్ (శరీర) విశేష (ప్రత్యేకతలు) వలె ధర (ధరించిన వాడు) , విష్ణువు}; చంచత్సూకరాకార =

భగవంతుడా {చంచత్సూకరాకారుడు - చంచత్ (మెరుస్తున్న) సూకర (వరాహ) ఆకార (స్వరూపము) కలవాడు , విష్ణువు}; నీ = నీ యొక్క; సితదంష్ట్రాగ్రవిలగ్నమై - సిత = తెల్లని; దంష్ట్ర = కోరల; అగ్ర = చివర; విలగ్నము = చక్కగ తగులుకొని ఉన్నది; ఐ = అయిన; ధరణి = భూమండలము; రాజిల్లెం గులాద్రీంద్రరాజిత శృంగోపరిలగ్న మేఘముగతిం జాలం దగెన్ - రాజిల్లెన్ = విరాజిల్లెను; కులాద్రి = కులపర్వతములలో {కులాద్రీంద్రము - కులపర్వతములలో శ్రేష్టమైనది, కైలాస పర్వతము}; ఇంద్ర = శ్రేష్టునియొక్క; రాజిత = వెండి; శృంగ = శిఖరము; ఉపరి = పైన; లగ్న = చిక్కుకొన్న; మేఘము = మేఘము; గతిన్ = వలె; చాలన్ = మిక్కిలి; తగెన్ = తగిఉన్నది; సజ్జనాంచింతహృత్పల్వలలోల - సత్ = మంచి; జన = వారి; అంచిత = పూజనీయమైన; హృత్ = హృదయములు అను; పల్వల = నీటిగుంటలలో; లోల = విహరించువాడ; భూరమణ = విష్ణుమూర్తి {భూరమణ - భూదేవికి రమణుడు (భర్త), విష్ణువు}; లక్ష్మీనాథా - లక్ష్మీనాథ = విష్ణుమూర్తి {లక్ష్మీనాథుడు - లక్ష్మీపతి, విష్ణువు}; దేవోత్తమా - దేవోత్తమ = విష్ణుమూర్తి {దేవోత్తముడు - దేవతలలో ఉత్తముడు, విష్ణువు};

3-432-సీ.| సమధిక = మిక్కిలి ఎక్కువైన; స్థావరజంగమాత్మకమైన - స్థావర = స్థావరములు, వృక్షాదులు {స్థావరములు - ఉన్న స్థానము నుండి కదలలేనివి, చెట్లు మొదలగునవి}; జంగమ = జంగమములు, జంత్వాదులు {జంగమములు - ఉన్న స్థానముల నుండి కదల గలవి , జంతువులు, మానవులు మొదలగునవి }; ఆత్మకము = తో కూడినది; ఐన = అయినట్టి; వసుమతీచక్రమవక్రలీలనుద్ధరించితి - వసుమతీ = భూ; చక్రమున్ = మండలమును; అవక్ర = సాటిలేని; లీలన్ = విధముగా; ఉద్ధరించితి = ఉద్ధరించితివి; కరుణోపేతచిత్తుండవగుచునస్మన్మాత - కరుణా = దయతో; ఉపేత = కూడిన; చిత్తుండవు = మనస్సుకలవాడవు; అగుచున్ = అవుతూ; అస్మత్ = మా యొక్క; మాత = తల్లి; యయ్యె - అయ్యెన్ = అయ్యెను; ధరణి = భూదేవి; మాత = మాతల్లి; యౌటెట్లనిమదిఁదలంచెదవేనిఁజర్చింప - ఔటన్ = అగుట; ఎట్లు = ఏవిధముగ; అని = అని; మదిన్ = మనసులో; తలంచెదవు = అనకొంటివి; ఏని = అయితే; చర్చింపన్ = విశ్లేషింపగా; మాకు - మాకున్ = మాకు; విశ్వమునకీవు - విశ్వమున్ = భువనముల; కున్ = కి; ఈవున్ = నీవు; జనకుఁడవగుట - జనకుడవు = తండ్రివి; అగుటన్ = అగుటచేత; యుష్మత్పత్ని - ఉష్మత్ = నీ యొక్క; పత్ని = భార్య; భూదేవి = భూదేవి; యగుటఁ - అగుటన్ = అగుటచేత; మాకునుదల్లి - మాకునున్ = మాకును; తల్లి = తల్లి; యయ్యెనిపుడు - అయ్యెన్ = ఆయెను; ఇపుడున్ = ఇప్పుడు;

3-432.1-తే.| ధరకు - ధరన్ = భూదేవి; కున్ = కి; నీతోడఁగూడ - నీ = నీ; తోడన్ = తో; కూడన్ = కూడా; వందనమొనర్తుమరణియందును - వందనమున్ = నమస్కారములు; ఒనర్తుము = చేసెదము; అరణి = నిప్పు రగుల్చు సాధనము; అందునున్ = లోపల; యాజ్ఞికుఁడగ్ని - యాజ్ఞికుడు = యజ్ఞముచేయువాడు; అగ్నిన్ = నిప్పును; నిలుపు = రగిల్చు; కరణి - కరణిన్ = విధముగా; నీతేజమీధరాకాంతయందు - నీ = నీ యొక్క; తేజమున్ = తేజస్సును; ఈ = ఈ; ధర = భూ; కాంత = దేవి; అందున్ = అందు; నిలుప - నిలుపన్ = నిలుపుట వలన; ధరణి - ధరణిన్ = భూదేవి; పవిత్రయై - పవిత్ర = పవిత్రమైనది; ఐ = అయ్యి; నెగడుఁగాన - నెగడున్ = వర్ధిల్లును; కాన = కావున;

3-433-చ.| తలఁప - తలపన్ = విచారించిన; రసాతలాంతరగతక్షితిఁగ్రమ్మఱ - రసాతల = రసాతలము; అంతర = లోపల; గతన్ = పడినదియైన; క్షితిన్ = భూమండలమును; క్రమ్మఱన్ = మరల; నిల్పినట్టి - నిల్పిన = నిలబెట్టిన; అట్టి = అటువంటి; నీ = నీ; కలితనమెన్న - కలితనము = నేర్పరితనము; ఎన్నన్ = ఎంచుటకు; విస్మయముగాదు - విస్మయము = ఆశ్చర్యము; కాదు = కాదు; సమస్త = సమస్తమైన; జగత్తులొలిమైగలుగఁగఁజేయుటద్భుతముగాక - జగత్తులు = భువనములును; ఒలిమి = క్రమబద్ధము; ఐ = అగునట్లు; కలుగన్ = సృష్టి; చేయుట = చేయుటలును; అద్భుతము = ఆశ్చర్యకరము; కాకన్ = అగునట్లు; మహోన్నతి - మహా = మిక్కిలి; ఉన్నతిన్ = గొప్పతనముతో; నీవొనర్చు - నీవు = నీవు; ఒనర్చు = ఆచరించు, చేయు; పెంపలరిన - పెంపు = విస్తృతిని; అలరిన = చెందిన; కార్యముల్ = పనులు; నడపనన్యులకుందరమే - నడపన్ = చేయుటకు; అన్యుల్ = ఇతరుల; కున్ = కు; తరమే = తరమా ఏమి; రమేశ్వరా = విష్ణుమూర్తి {రమేశ్వరుడు - రమ (లక్ష్మీదేవి) ఈశ్వరుడు (భర్త), విష్ణువు};

3-434-చ.| సకల = సమస్తమైన; జగన్నియామక - జగత్ = భువనములను; నియామక = నియమించుట యందలి; విచక్షణలీలఁదనర్చునట్టి - విచక్షణ = వివేకము యొక్క; లీలన్ = లీలతో; తనర్చుని = విలసిల్ల చేసేటి; అట్టి = అటువంటి; నంధకధర = విష్ణుమూర్తి {నంధకధరుడు - నంధకము అను కత్తిని ధరించువాడు, విష్ణువు}; తావకస్ఫురదుదారతమంత్రసమర్థుఁడైన - తావక = నీ యొక్క; స్ఫురత్ = వ్యక్తమగు; ఉదారత = గొప్పతనముతో; మంత్ర = మంత్రశక్తికలిగిన; సమర్థుడు = సామర్థ్యముకలవాడు; ఐన = అయిన; యాజ్ఞికుఁడరణిన్ - యాజ్ఞికుడు = యజ్ఞము చేయు వాడు; అరణిన్ = అరణిలో {అరణి - కర్రపుల్లతో మథించుట ద్వారా అగ్నిని రగుల్చుటకైన సాధనము}; హుతాశనుని = అగ్నిహోత్రుని, నిప్పుని; నిల్పిన = రగిల్చు; కైవడి - కైవడిన్ = విధముగా; మన్నివాసమౌటకుఁదలపోసి - మత్ = మా యొక్క; నివాసము = నివాసము; ఔటన్ = అగుట; కున్ = కు; తలపోసి = ఆలోచించి; యాక్షితిఁదృఢంబుగ - ఆ = ఆ; క్షితిన్ = భూమండలమును; దృఢంబుగన్ = గట్టిగా; నిల్పితివయ్య - నిల్పితివి = నిలబెట్టితివి; అయ్య = తండ్రి; యాశ్వరా - ఈశ్వరా = విష్ణుమూర్తి {ఈశ్వరుడు - ఈశత్వము (ప్రభావము చూపు శక్తి) కలవాడు, విష్ణువు};

3-435-చ.| సలలితవేదశాస్త్రమయసౌకరమూర్తిఁదనర్చుచున్ - సలలిత = గాయత్రీమంత్రము తోకూడిన , మనోజ్ఞము కలిగిన; వేద = వేదములు; శాస్త్ర = శాస్త్రములుతో; మయ = నిండిన; సౌకర = సౌకర్యమైన, వరాహము యొక్క; మూర్తిన్ = స్వరూపముతో; తనర్చుచున్ = వ్యాపించుతూ; రసాతలముననుండి - రసాతలమునన్ = రసాతలము {రసాతలము - పాతాళాది సప్త అధోలోకములు యందలి ఒక లోకము}; నుండి = నుండి; వెల్వడునుదారత - వెల్వడున్ = బయటకు వచ్చు; ఉదారతన్ = వేగములో; మేను = శరీరము; విదుర్పఁదత్సటోచ్ఛలితములైన - విదుర్పన్ = విదిలించగా; తత్ = ఆ; సటన్ = జూలు నుండి; ఉచ్ఛలితములు = చిందుతున్నవి; ఐన = అయిన; బిందువుల - బిందువులన్ = నీటి తుప్పరల వలన; సాధుతపోజనసత్యలోకవాసులమగు - సాధు = సాధులోకము; తపో = తపోలోకము; జన = జనలోకము; సత్య = సత్యలోకము; లోకవాసులము = లోకముల ఉండు వారము; అగు = అయిన; మేముదోఁగి - మేము = మేము; తోగి = మునిగి; పరిశుద్ధివహించితిమయ్య - పరిశుద్ధి = పరిశుద్ధిని; వహించితిమి = పొందితిమి; అయ్య = తండ్రి; మాధవా = విష్ణుమూర్తి {మాధవుడు - మానసములకు ధవుడు (ప్రభువు), విష్ణువు};

3-436-ఉ.| **విశ్వభవస్థితిప్రళయవేళలయందు** - విశ్వ = విశ్వమునకు; భవ = సృష్టి; స్థితి = స్థితి; ప్రళయ = లయ; వేళలు = సమయముల; అందున్ = లో; **వికారసత్త్వమున్** - వికార = మార్పులు పొందు ; సత్త్వమున్ = సామర్థ్యమును; **విశ్వమునీవయై** - విశ్వమున్ = విశ్వము; నీవ = నీవే; ఐ = అయ్యి; **నిఖిలవిశ్వములోలి** - నిఖిల = సమస్తమైన; విశ్వములు = భువనములును; ఓలిన్ = క్రమబద్ధముగ; **సృజింతువిందిరాధీశ్వర** - సృజింతువు = సృష్టించెదవు; ఇందిరాధీశ్వర = విష్ణుమూర్తి {ఇందిరాధీశ్వరుడు - ఇందిర (లక్ష్మీదేవి) అధీశ్వర (భర్త) అయినవాడు, విష్ణువు}; **యీశ** - ఈశ = విష్ణుమూర్తి {ఈశుడు - ప్రభావము చూపకల వాడు, విష్ణువు}; కేశవ = విష్ణుమూర్తి {కేశవుడు - మంచి కేశములు కలవాడు, విష్ణువు}; **త్రయీమయదివ్యశరీర** - త్రయీమయిదివ్యశరీర = విష్ణుమూర్తి {త్రయీమయ దివ్యశరీర - త్రయి (వేద) మయమైన దివ్య దేహము కలవాడు , వరాహమూర్తి, విష్ణువు}; దేవ = విష్ణుమూర్తి; నీ = నీ యొక్క; **శాశ్వతలీలలిట్టివని** - శాశ్వత = శాశ్వతములైన; లీలలు = లీలలు; ఇట్టివి = ఇటువంటివి; అని = అని; **సన్నుతిసేయఁగ** - సన్నుతిన్ = సంస్తుతి; చేయగన్ = చేయుటకు; మాకు = మాకు; శక్యమే = శక్యమా ఏమి;

3-437-సీ.| పంకజోదర = విష్ణుమూర్తి {పంకజోదరుడు - పంకజము (పద్మము) ఉదరమున కలవాడు , విష్ణువు}; **నీవపారకర్ముండవు** - నీవు = నీవు; అపార = అపారమైన; కర్ముండవు = కర్మములు కలవాడవు; **భవదీయకర్మాబ్ధి** - భవదీయ = నీ యొక్క ; కర్మా = చేయుపనులు అను; అబ్ధిన్ = సముద్రము యొక్క; **పారమరయనెఱిఁగెదనని** - పారమున్ = అంతుదరి, అవధులు; అరయన్ = తరచిచూసి; ఎఱిగెదన్ = తెలియుదును; అని = అని; **మదినిచ్చగించినవాఁడు** - మదిన్ = మనసులోన; ఇచ్చగించినవాడు = అనుకొనువాడు; **పరికింపఁగా** - పరికింపగన్ = పరిశీలించినచో; **మతిభ్రష్టుగాఁక** - మతిభ్రష్టు = మతిపోయినవాడు, పిచ్చివాడు; కాకన్ = కాకుండగా; విజ్ఞానియే = తెలివైనవాడా ఏమి; **చూడ** - చూడన్ = తరచి చూసినచో ; **విశ్వంబు** - విశ్వంబున్ = విశ్వము; నీ = నీ యొక్క; **యోగమాయాపయోనిధిమగ్నమౌటఁదెలిసియుఁదమబుద్ధిఁదెలియని** - యోగమాయ = యోగమాయ అను; పయోనిధిన్ = సముద్రములో {పయోధి - నీరు కి నిధి వంటిది, సముద్రము}; మగ్నము = మునిగినది; ఔటన్ = అగుట వలన; తెలిసియున్ = తెలుస్తున్నప్పటికిని; తమ = తమ; బుద్ధిన్ = మనసులో; తెలియని = తెలియని; **మూఢులనేమనననఖిలలోకేశ్వరేశ** - మూఢులన్ = మూర్ఖులను; ఏమనన్ = ఏమనవలెను; అఖిలలోకేశ్వరేశ = విష్ణుమూర్తి {అఖిలలోకేశ్వరేశ్వరుడు - సమస్తమైన లోకపాలకును ప్రభువు యైనవాడు, విష్ణువు};

3-437.1-తే.| **దాసజనకోటికతిసౌఖ్యదాయకములు** - దాస = దాసులు అయిన; జన = జనుల; కోటి = సమూహమున; కున్ = కు; అతి = మిక్కిలి; సౌఖ్య = సౌఖ్యమును; దాయకములు = ఇచ్చునవి; **వితత కరుణాసుధాతరంగితము లైన** - వితత = విస్తారమైన; కరుణా = దయతో కూడిన; సుధా = అమృతపు; తరంగితములు = తొణుకుచున్నవి; ఐన = అయినట్టి; నీ = నీ; **కటాక్షణములచే** - కటాక్షములన్ = కటాక్షముల; చేన్ = చేత; **నెఱయ** - నెఱయన్ = నిండుగా; **మమ్ముఁజూచి** - మమ్మున్ = మమ్ములను; చూచి = చూసి; **సుఖులనుజేయవో** - సుఖులను = సుఖముగ ఉండువారను; చేయవో = చేయుము; సుభగచరిత = సౌభాగ్యకరమైన ప్రవర్తన కలవాడ;

3-438-క.| అని = అని; బ్రహ్మవాదులగు - బ్రహ్మవాదులు = బ్రహ్మజ్ఞానమును పలుకువారు; అగు = అయిన; సన్మునివర్యులు - సత్ = మంచి; ముని = మునులలో; వర్యులు = శ్రేష్ఠులు; భక్తియోగమున - భక్తియోగమునన్ = భక్తియోగముచేత; వినమితులై - వినమితులు = నమ్రత కలవారు ; ఐ = అయ్యి; మనమున - మనమునన్ = మనసులో; మోదము = సంతోషము; ముప్పిరిగొనఁబొగడిరి - ముప్పిరికొనన్ = పెనుగొనగా {ముప్పిరిగొను - మూడు రెట్లుగ పెరుగు, పెనుగొను}; పొగడిరి = పొగిడిరి; ఖురవిదళితగోత్రిఁబోత్రిన్ - ఖుర = గిట్టలను; విదళిత = విదిలించిన; గోత్రిన్ = కులపర్వతములు కలదానిని; పోత్రిన్ = వరాహమును;

3-439-ఉ.| అంతట - అంతటన్ = అంతట; లీలఁబోలె - లీలన్ = వినోదముకోసము; పోలెన్ = వలె; జగదాత్ముఁడు - జగదాత్ముడు = ఆదివరాహమూర్తి {జగదాత్ముడు - జగత్తు (విశ్వము) అంతకు ఆత్మయైనవాడు, విష్ణువు}; యజ్ఞవరాహమూర్తి = యజ్ఞవరాహమూర్తి {యజ్ఞవరాహమూర్తి - శ్రేష్ఠమైన వరాహము (పంది) రూపము ధరించినవాడు, విష్ణువు}; యత్యంతగభీరభీషణ - అత్యంత = బహుమిక్కిలి; గభీర = గంభీరమైన; భీషణ = భయంకరమైన; మహార్ణవతోయసమూహమున్ - మహా = గొప్ప; ఆర్ణవ = సముద్రపు; తోయ = జల; సమూహమునున్ = రాశిని; ఖురాక్రాంతముఁజేసి - ఖుర = గిట్టలచేత; ఆక్రాంతము = ఆక్రమింపబడినదిగ; చేసి = చేసి; క్రమ్మఱ - క్రమ్మఱన్ = మరల; ధరాతలమంబులమీద - ధరాతలమున్ = భూమండలమును; అంబుల = నీటి; మీదన్ = మీద; నిల్పి = నిలబెట్టి; విశ్రాంతి = ఊరట; వహింపఁజేసి - వహింపన్ = కలుగునట్లు; చేసి = చేసిన; గుణశాలిదిరోహితుఁడయ్యెనయ్యెడన్ - గుణ = మంచిగుణములు; శాలి = కలవాడు; తిరోహితుండు = మాయమైనవాడు; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ; ఎడన్ = సమయమున;

3-440-ఉ.| మంగళమైన - మంగళము = శుభకరము; ఐన = అయినట్టి; యీ - ఈ = ఈ; కథ - కథన్ = కథను; సమంచితభక్తిబఠింప - సమంచిత = చక్కగా నొప్పుతున్న ; భక్తిన్ = భక్తితో; పఠింపన్ = చదివిన; విన్నవారింగరుణార్ద్రదృష్టిఁగని - విన్నన్ = వినిన; వారిన్ = వారిని; కరుణా = దయతో; ఆర్ద్ర = ఆర్ద్రమైన; దృష్టిన్ = దృష్టితో; కని = చూసి; శ్రీహరిసాలబ్రసన్నుఁడౌను - శ్రీహరి = విష్ణుమూర్తి; చాలన్ = మిక్కిలి; ప్రసన్నుడు = ప్రసన్నమైనవాడు; ఔను = అగును; సత్సంగతుఁడైన - సత్ = మంచివారితో; సంగతుడు = కూడినవాడు; ఐన = అయిన; విష్ణుఁడు - విష్ణుడు = విష్ణుమూర్తి; ప్రసన్నుఁడుదానగునేని - ప్రసన్నుడు = ప్రసన్నమైనవాడు; తాను = తను; అగున్ = అయినట్లు; ఏని = అయితే; వారికిన్ - వారిన్ = వారి; కిన్ = కి; మంగళముల్ = శుభములు; లభించుననుమానము - లభించున్ = దొరుకును; అనుమానము = అనుమానము; లేదదిగాక - లేదు = లేదు; అదిగాక = అంతేకాకుండ; వెండియున్ = ఇంకనూ;

3-441-చ.| హరి = విష్ణుమూర్తి; నిజదాసకోటికిఁదదాశ్రయులై - నిజ = తన; దాస = భక్తులు; కోటికిన్ = అందరకు; తత్ = వారిని; ఆశ్రయులు = ఆశ్రయించినవారు; ఐ = అయ్యి; రమియించునట్టి - రమియించున్ = ఆనందించు; అట్టి = అట్టి; సత్పురులకిష్టవస్తు - సత్ = మంచి; పురుషుల = పురుషుల; కిన్ = కి; ఇష్ట = ఇష్టమైన, కోరిన; వస్తు = వస్తువులును;

**పరిపూర్ణమనోరథసిద్ధిగల్గు** - పరిపూర్ణ = పూర్తిగా తీరిన ; మనోరథ = ఆశించిన కోర్కెలు; సిద్ధి = సిద్ధించుట; కల్గు = కలుగును; **సుస్థిరమగుచున్న** - సుస్థిరము = శాశ్వతము; అగుచున్ = అవుతూ; ఉన్న = ఉన్నట్టి; ముక్తియును = ముక్తికూడా {ముక్తి - భవబంధాలు నుండి పూర్తి విడుదల, మోక్షము}; **సిద్ధముగాఁజెలువారునన్ననస్థిరతరతుచ్ఛసౌఖ్యములుసేకూరుటల్** - సిద్ధముగన్ = అవశ్యము, తప్పక; చెలువారునున్ = చక్కగా లభించును; అన్నన్ = అంటే; అస్థిరతర = మిక్కిలి అస్థిరమైన {అస్థిరము - అస్థిరతరము - అస్థిరతమము}; తుచ్ఛ = నీచమైన; సౌఖ్యములున్ = సౌఖ్యములు; చేకూరుటల్ = సిద్ధించుట; మఱి = మరి; **చెప్పనేటికిన్** - చెప్పన్ = చెప్పుట; ఏటికిన్ = ఎందులకు;

3-442-ఉ.| కాన = కావున; సరోజలోచన = విష్ణుమూర్తి {సరోజలోచనుడు - సరోజము (పద్మము) వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; **జగత్సవనీయకథాసుధారసంబానిన** - జగత్ = లోకములను; సవనీయ = స్తుతింపదగిన; కథా = కథలు అను; సుధారసంబు = అమృతము; ఆనిన = తగలిన; **యట్టి** - అట్టి = అట్టి; జిహ్వ = నాలుక; **యసదన్యకథాలవణోదకంబులంబానముసేయఁజూచునే** - అసత్ = చెడ్డవి యైన; అన్యన్ = ఇతరుల; కథా = కథలు అను; లవణ = ఉప్పు; ఉదకంబులన్ = నీటిని; పానమున్ = తాగుట; చేయన్ = చేద్దామని; చూచునే = చూస్తుందా ఏమిటి; **సుపర్వమహీజమరందపానలాభానుభవంబునొందు** - సుపర్వమహీజ = కల్పవృక్షపు {సుపర్వమహీజము - సుపర్వ (దేవత)ల మహీజము (చెట్టు), కల్పవృక్షము}; మరంద = తేనెను; పాన = తాగుట; లాభ = ప్రాప్తించిన; అనుభవము = అనుభవమును; ఒందు = పొందెడి; **మధుపంబులుఁబోవునే** - మధుపంబులున్ = తేనెటీగలు; పోవునే = వెళ్ళునా ఏమి; **వేపచెట్లకున్** - వేప = వేప; చెట్లు = చెట్ల; కున్ = కి;

3-443-క.| అని = అని; **మైత్రేయమునీంద్రుండనఘుఁడు** - మైత్రేయ = మైత్రేయుడు అను ; ముని = మునులలో; ఇంద్రుండున్ = శ్రేష్ఠుడు; అనఘుడు = పుణ్యుడు; **విదురునకుఁజెప్పినట్టి** - విదురున్ = విదురుని; కున్ = కి; చెప్పిన = చెప్పిన; అట్టి = అటువంటి; **తెఱంగర్జునపౌత్రునకున్** - తెఱంగు = విధమును; అర్జున = అర్జునుని {అర్జునపౌత్రుడు - అర్జునుని మనుమడు, పరీక్షిత్తుమహారాజు}; పౌత్రునన్ = మనుమని; కున్ = కి; **వ్యాసుని** - వ్యాసునిన్ = వేదవ్యాసుని {వ్యాసునితనయుడు - వేదవ్యాసుని పుత్రుడు , శుకమహర్షి}; **తనయుఁడు** - తనయుడు = కొడుకు; **వినిపించియు** - వినిపించియున్ = చెప్పి; **మఱియుఁదగనిట్లనియెన్** - మఱియున్ = ఇంకనూ; తగన్ = తగినట్లు; ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = పలికెను;

3-444-క.| **అనిచెప్పిన** - అని = అని; చెప్పిన = చెప్పినట్టి; **మైత్రేయునిగనుగొని** - మైత్రేయునిన్ = మైత్రేయుని; కనుగొని = చూసి; విదురుండు = విదురుడు; పల్కు = పలికెను; **ఘనతరమగునా** - ఘనతరము = మిక్కిలి గొప్పది {ఘనము - ఘనతరము - ఘనతమము }; అగు = అయిన; ఆ = ఆ; **దనుజకులాంతకుచరితము** - దనుజకులాంతకున్ = విష్ణుని {దనుజకులాంతకుడు - దనుజ (రాక్షస) కులము (వంశము)ను అంతము చేయువాడు, విష్ణువు}; చరితమున్ = చరిత్ర; విని =

విని; తనియదు = తృప్తిపడదు; **నామనంబు** - నా = నా యొక్క; మనంబున్ = మనసు; **విమలచరిత్రా** - విమల = నిర్మలమైన; చరిత్రా = ప్రవర్తన కలవాడా;

3-445-చ.| **సవనవరాహమూర్తికథ** - సవనవరాహమూర్తి = యజ్ఞవరాహమూర్తి; కథ = కథ; **సర్వము** - సర్వమున్ = అంతయును; నీ = నీ యొక్క; **దయ** - దయన్ = దయ వలన; **వింటి** - వింటిన్ = వింటిని; వెండియున్ = మరియును; వివరముగా = వివరముగా; వినంబలుకవే = చెప్పుము {వినంబలుకు - వినునట్లు పలుకు, చెప్పు}; **గుణసాంద్రా** - గుణ = చక్కటి గుణములు ; సాంద్ర = చిక్కగా కలవాడ; **మునీంద్రచంద్ర** - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠమైన; చంద్ర = చంద్రుని వంటి వాడ ; **మాధవగుణకీర్తనామృతవితానము౯గర్ణపుటాంజలిన్** - మాధవ = భగవంతుని {మాధవుడు - మానసములకు ధవుడు (ప్రభువు), విష్ణువు}; గుణ = గుణములను; కీర్తనా = కీర్తించుటలు అను; అమృత = అమృత; వితానము = ప్రవాహములు; కర్ణ = చెవుల; పుట = దొప్పలు అను; అంజలిన్ = దోసిళ్ళతో; **వెసంజవి౯గొనకేలమాను** - వెసన్ = శీఘ్రమే; చవిగొనకన్ = రుచిచూడక పోయినచో; ఏలన్ = ఎందులకు; మానున్ = మానును; **జనసంతతికిన్** - జన = జనుల; సంతతికిన్ = సంతతకి; **భవతాపవేదనల్** - భవ = సంసార; తాప = తాపములు; వేదనల్ = వేదనలును;

3-446-వ.| **కావున** - కావునన్ = అందుచేత;

3-447-సీ.| శ్రీహరి = విష్ణుమూర్తి {శ్రీహరి - శోభనకరమైన హరి, విష్ణువు}; **యజ్ఞవరాహరూపము౯దాల్చి** - యజ్ఞవరాహ = యజ్ఞవరాహ; రూపము = అవతారము; తాల్చి = ధరించి; మించి = అతిశయించి; **హిరణ్యాక్షు౯ద్రుంచెననుచునప్పుడు** - హిరణ్యాక్షున్ = హిరణ్యాక్షుని {హిరణ్యాక్షుడు - హిరణ్య (బంగారము) వంటి కన్నులు ఉన్నవాడు, హిరణ్యాక్షుడు అను రాక్షసుడు}; త్రుంచెన్ = సంహరించెను; అనుచున్ = అంటూ; అప్పుడు = అప్పుడు; **మునినాథ** - ముని = మునులకు; నాథ = నాయకుడా; **చెప్పితి** - చెప్పితి = తెలియజేసితివి; **నాతోడనవ్వరాహంబు** - నా = నా; తోడన్ = తోటి; ఆ = ఆ; వరాహంబున్ = ఆదివరాహమూర్తి; **దంష్ట్రాగ్రముననను** - దంష్ట్ర = కోరల; అగ్రముననున్ = చివరలయందు; **ధరణినెట్బంగి** - ధరణిన్ = భూమండలమును; ఎట్బంగిన్ = ఏ విధముగా; **ధరియించె** - ధరియించెన్ = ధరించెను; **హరికి** - హరి = ఆదివరాహమూర్తి {హరి - భరించువాడు , విష్ణువు}; **హిరరణ్యాక్షుతోడ** - హిరణ్యాక్షున్ = హిరణ్యాక్షుని; తోడన్ = తోటి; **వైరమునకేమి** - వైరమున్ = శత్రుత్వమున; కున్ = కి; ఏమి = ఏమిటి; **కారణమసురునేగతి** - కారణము = కారణము; అసురున్ = రాక్షసుని; ఏ = ఏ; గతిన్ = విధముగా; **సంహరించె౯దానింతయునెఱింగింపుమిద్ధచరిత** - సంహరించెన్ = సంహరించెను; తాన్ = అతను; ఇంతయున్ = ఇదంతా; ఎఱింగింపుము = తెలుపుము; ఇద్ద = ప్రసిద్ధమైన; చరిత = వర్తనకలవాడ;

3-447.1-తే.| **యనిన** - అనినన్ = అనగా; **మైత్రేయముని** - మైత్రేయ = మైత్రేయుడు అను ; ముని = ముని; **విదురునకుననియె** - విదురున్ = విదురుని; కున్ = కి; అనియెన్ = చెప్పెను; **హరికథాకర్ణనమున౯పెంపార** - హరి = విష్ణుమూర్తి; కథా = కథలను; ఆకర్ణనమునన్ = వినుటచేత; పెంపార = అతిశయించిన; **నీకు** - నీకున్ = నీకు; **జన్మఫలసిద్ధి** - జన్మ = జననము; ఫలసిద్ధి = సార్థకము; **యగుటకు** - అగుట = అగుట; కున్ = కి; సందియంబు =

అనుమానము; వలదు = లేదు; **హరిమాయ** - హరి = విష్ణుమూర్తి; మాయన్ = మాయను; **విధికైన** - విధి = బ్రహ్మదేవుని {విధి - జీవుల విధిని నిర్ణయించువాడు (నుదుట వ్రాయువాడు), బ్రహ్మదేవుడు}; కిన్ = కి; ఐనన్ = అయినప్పటికిని; **వశమె** - వశమే = సాధ్యమగునాఏమి; **తెలియ** - తెలియన్ = తెలిసికొనుట;

3-448-క.| అనఘాత్మ = పుణ్యాత్ముఁడా; **నన్ను** - నన్నున్ = నన్ను; **నీవడిగిన** - నీవున్ = నీవు; అడిగిన = అడిగినట్టి; **యీ** - ఈ = ఈ; కథ = కథ; **ధ్రువుఁడు** - ధ్రువుడు = ధ్రువుడు {ధ్రువుడు - విష్ణువును గూర్చి బాలునిగనే తపస్సుచేసి ధృవతారగా ధృవపదమును పొందిన చిరంజీవి }; **విష్ణుకీర్తనపరతందనరిన** - విష్ణు = విష్ణుని {విష్ణువు - ప్రకాశించు లక్షణము కలవాడు, భగవంతుడు}; కీర్తన = కీర్తించుట యందు; పరతన్ = ఆసక్తితో; తనరిన = విలసిల్లిన; **నారదునడుగనతడతనికతఁడెఱింగింప** - నారదున్ = నారదుని; అడుగన్ = అడగగా; అతడు = అతడు; అతని = అతని; కిన్ = కి; ఎఱింగింపన్ = తెలుపగా; **హరికథాశ్రవణమునన్** - హరి = విష్ణుని; కథా = కథలను; శ్రవణమునన్ = వినుటవలన;

3-449-తే.| **దండధరుఁబెల్చడాకాలఁదన్ని** - దండధరున్ = యముని {దండధరుడు - దండించు బాధ్యతను ధరించిన (స్వీకరించిన) వాడు, యముడు}; పెల్చడు = అతిశయించెడు; డాకాలన్ = ఎడమ కాలితో; తన్ని = తన్ని; **ధ్రువుఁడునిందునందున** - ధ్రువుడు = ధ్రువుడు; ఇందున్ = ఇహమునందును; అందునన్ = పరమునందును; **వాసికినెక్కెనట్టి** - వాసి = ప్రసిద్ధ; కిన్ = కి; ఎక్కెన్ = ఎక్కెను; అట్టి = అటువంటి; **విష్ణుసంకీర్తనంబరవిందభవుఁడు** - విష్ణున్ = విష్ణుని; సంకీర్తనంబున్ = చక్కటిస్తుతిని; అరవిందభవుడు = బ్రహ్మదేవుడు {అరవిందభవుడు - అరవిందము (పద్మము)న భవుడు (పుట్టినవాడు), విష్ణువు}; **దివిజులకుఁజెప్పెనది** - దివిజుల్ = దేవతల; కున్ = కు; చెప్పెన్ = చెప్పెను; అది = అది; **నీకుఁదేటపఱతు** - నీకున్ = నీకు; తేటపఱతున్ = అర్థమగునట్లు తెలిపెదను;

3-450-వ.| ఆకర్ణింపుము = వినుము;

3-451-సీ.| **బలిసి** - బలిసిన్ = అతిశయించి, మదించి; **దక్షప్రజాపతితనూభవ** - దక్ష = దక్షుడు అను; ప్రజాపతిన్ = ప్రజాపతి యొక్క; తనూభవ = కూతురు; దితి = దితి; **సంతానరుచి** - సంతాన = సంతానము పై; రుచిన్ = కోరికతో; **మానసమునఁబొడమనొకనాడు** - మానసమునన్ = మనసులో; పొడమన్ = కలుగగా; ఒక = ఒక; నాడు = రోజు; **పుష్పసాయకశరనిర్భిన్నభావయై** - పుష్పసాయక = మన్మథుని {పుష్పసాయకుడు - పుష్పముల సహాయము తీసుకొను వాడు, మన్మథుడు}; శర = బాణములచే; నిర్భిన్న = బాగాకొట్టబడిన; భావ = భావములు కలది; ఐ = అయ్యి; **విరహతాపమున** - విరహ = విరహము వలన; తాపమునన్ = బాధ; వచ్చి = కలిగి; **పతిసమాగవాంఛ** - పతి = భర్తతో; సమాగమ = కలవవలెనను; వాంఛన్ = కోరిక; **ప్రభవింప** - ప్రభవింపన్ = అతిశయించగా; **నిజనాథు** - నిజ = తన; నాథున్ = భర్త; **సన్నిధి** - సన్నిధిన్ = దగ్గర; నిలిచి = నిలబడి; **యస్ఖలితనియతినగ్నిజిహ్వుండును** - అస్ఖలిత = స్ఖలించను అను; నియతిన్ = నియమముతో; అగ్నిజిహ్వుండును = విష్ణుమూర్తి {అగ్నిజిహ్వుడు - అగ్నియే నాలుకగా కలవాడు, భగవంతుడు}; **యజురధీశ్వండునునగు** - యజురధీశ్వరుండును = విష్ణుమూర్తి {యజురధీశ్వరుండు -

యజుర్వేదమునకు అధికారి, భగవంతుడు}; అగు = అయిన; విష్ణుఁదన - విష్ణున్ = విష్ణుని; తన = తన; చిత్తమందు - చిత్తము = మనసు; అందున్ = అందు; నిలిపి = నిలుపుకొని;

3-451.1-తే.| తగఁబయస్సుననగ్నిహోత్రంబుసేసి - తగన్ = తగినట్లు; పయస్సునన్ = నేతితో {పయస్యము - పయస్సు (పాల) నుండి వచ్చినది, నెయ్యి}; అగ్నిహోత్రంబున్ = అగ్నిహోత్రమును {అగ్నిహోత్రము - హోమగుండము లోని అగ్నియందు వేల్చుట ద్వారా చేయు యాగము }; చేసి = చేసి; కమలహితుఁడస్తశైలసంగతుఁడుగాఁగ - కమలహితుడు = సూర్యుడు {కమలహితుడు - కమలములకు హితమైనవాడు, సూర్యుడు}; అస్త = పడమటి (అస్తమించు దిక్కు); శైల = కొండకు; సంగతుడు = చేరినవాడు; కాగా = అవ్వగా; హోమశాలాంగణమునఁగూర్చున్న - హోమ = హోమము చేయు ; శాల = శాలయొక్క; అంగణమునన్ = ముంగిట; కూర్చున్న = కూర్చున్న; విభునిఁగశ్యపునిఁగాంచి - విభునిన్ = భర్తను; కశ్యపునిన్ = కశ్యపుడిని; కాంచి = చూసి; విమలవాక్యములననియె - విమల = నిర్మలమైన; వాక్యములన్ = మాటలతో; అనియెన్ = పలికెను;

3-452-చ.| గజవిభుఁడుద్ధతిన్నఁటికంబములన్ - గజ = ఏనుగుల; విభుడు = రాజు; ఉద్ధతిన్ = దుడుకుతనముతో; అనటి = అరటి; కంబములన్ = స్తంభములను; విదళించు = విదిల్చివేయు; లీలఁజిత్తజుఁడు - లీలన్ = విధముగా; చిత్తజుడు = మన్మథుడు {చిత్తజుడు - మనసున పుట్టువాడు, మన్మథుడు}; ప్రసూనసాయకవితానముచేత - ప్రసూన = పుష్పముల; సాయక = సహాయకముల, బాణముల; వితానమున్ = విరివి; చేతన్ = చేత; మదీయచిత్తమున్ - మదీయ = నా యొక్క; చిత్తమున్ = మనసును; గజిబిజిసేసి - గజిబిజి = కలగాపులగము; చేసి = చేసి; నెవ్వగలఁగాఱియపెట్టఁగ - నెఱ = వాడియైన; వగలన్ = వగలతో; కాఱియన్ = యాతన; పెట్టగన్ = పెట్టగా; నాథ = భర్తా; నీ = నీ యొక్క; పదాంబుజములఁగానవచ్చితిప్రభుత్వమెలర్పఁగ - పద = పాదములు అను; అంబుజములన్ = పద్మములను; కానగన్ = వెతుక్కుంటూ; వచ్చితిన్ = వచ్చితిని; ప్రభుత్వము = ప్రభావము చూపుట; ఎలర్పగన్ = అతిశయించునట్లు; నన్నుఁగావవే - నన్నున్ = నన్ను; కావవే = కాపాడుము;

3-453-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగా; నాతోడిసవతులెల్లను - నా = నా యొక్క; తోడి = తోటి; సవతులు = సపత్నులు; ఎల్లను = అందరును; భవత్కృపావిశేషంబున - భవత్ = నీ యొక్క ; కృపా = దయయొక్క; విశేషంబునన్ = విశేషము వలన; గర్భాదానంబులువడసి - గర్భా = గర్భమును; దానంబులున్ = చేయబడుటను; పడసి = పొంది; నిర్భరానందంబుననుండంజూచి - నిర్భర = పట్టరాని; ఆనందమునన్ = ఆనందమునందు; ఉండన్ = ఉండగా; చూచి = చూసి; శోకవ్యాకులితచిత్తనైయున్న - శోక = దుఃఖముతో; వ్యాకులిత = చీకాకుపడిన; చిత్తను = మనసుకలదానను; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; నన్ను - నన్నున్ = నన్ను; రక్షించుట = రక్షించుట; పరమధర్మంబు - పరమ = ఉత్తమమైన; ధర్మము = ధర్మము; నీవు - నీవున్ = నీవు; విద్వాంసుడవు = పండితుడవు; నీ = నీకు; యెఱుంగనియర్థంబుగలదే - ఎఱుంగని = తెలియని; అర్థంబున్ = విషయము; కలదే = ఉందా ఏమి; నీవంటి = నీలాంటి; మహానుభావులయిన - మహానుభావులు = గొప్పవారు; అయిన = అయినట్టి;

**సత్పురుషులార్తులైనవారి** - సత్ = మంచి; పురుషులు = పురుషులు; ఆర్తులు = బాధచెందినవారు; ఐనవారి = అయినవారి; కోర్కులు = కోరికలు; **వ్యర్థంబులుగాకుండఁదీర్చుట** - వ్యర్థంబులు = వ్యర్థము; కాకుండగ = అయిపోకుండగ; తీర్చుటన్ = తీర్చుట; **ధర్మంబని** - ధర్మంబు = ధర్మము; అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = పలికెను;

3-454-క.| **పతిసమ్మానము** - పతి = భర్త; సమ్మానము = సన్మానము; **వడసిన** - పడసిన = పొందిన; **సతులకునభిమతపదార్థసంసిద్ధియునూర్జితయశముఁగలిగి** - సతుల = భార్యల; కున్ = కు; అభిమత = కోరిన; పదార్థ = వస్తువులు; సంసిద్ధియున్ = సిద్ధించుటయును; ఊర్జిత = సంపాదించిన; యశమున్ = కీర్తియును; కలిగి = పొంది; **లోకస్తుతమై** - లోక = లోకులచే; స్తుతము = స్తుతింపబడుట; ఐ = కలిగి; **చెలువారుచుండుజువ్వె** - చెలువారుచున్ = చక్కతనముపొందుతూ; ఉండున్ = ఉండును; సువ్వె = సుమా; మహాత్మా = మహాత్మా;

3-455-క.| **తనధర్మపత్నివలనను** - తన = తన; ధర్మపత్ని = భార్య; వలనన్ = వలనను; మునుకొని = పూని; **తాఁబుత్రరూపముననుదయించున్** - తాన్ = తాను; పుత్ర = పుత్రుని; రూపముననన్ = రూపములో; ఉదయించున్ = పుట్టును; విను = వినుము; **దీపమందు** - దీపము = దీపము; అందున్ = అందు; ముట్టించిన = ముట్టించిన ఎడల; **దీపము** - దీపమున్ = దీపము; **రెండుగావె** - రెండు = రెండు ( 2); కావె = కావాఏమి; శిఖి = అగ్నిహోత్రము; **యొకటయ్యున్** - ఒకటి = ఒకటి; అయ్యున్ = అయినప్పటికిని;

3-456-క.| **కావుననీ** - కావున = కనుక; ఈ = ఈ; **యర్థము** - అర్థము = అర్థము లోనే; **యాత్మావైపుత్ర** - ఆత్మావై = నీవే పుట్టుదువు; పుత్ర = పుత్రునిగా; **యని** - అని = అని; **వేదతతులందోలిన్** - వేద = వేదముల; తతిన్ = సమూహములు; ఓలిన్ = చక్కగా; **వావిరిఁబలుకఁగ** - వావిరి = నొక్కి; పలుకగన్ = చెప్పుచుండుట; వినవే = వినలేదా; **ధీవర** - ధీ = బుద్ధిమంతులలో; వర = శ్రేష్ఠుడా; **ననుగావుమధికదీనన్** - ననున్ = నన్ను; కావుము = కాపాడుము; అధిక = మిక్కిలి; దీనన్ = దీనురాలిని; కరుణన్ = దయతో;

3-457-చ.| **వరకరుణామతిన్** - వర = మంచి; కరుణా = దయగల; మతిన్ = మనసుతో; **దుహితృవత్సలతందనరారునట్టి** - దుహితృన్ = పుత్రికల ఎడలి ; వత్సలతన్ = వాత్సల్యముతో; తనరారున్ = విలసిల్లు; అట్టి = అటువంటి; **మద్గురుఁడొకనాడు** - మత్ = మా యొక్క; గురుడు = తండ్రి {గురువులు - 1 కన్నతండ్రి 2 పెంచినతండ్రి 3 ఉపాధ్యాయుడు 4 బృహస్పతి 5 కులముపెద్ద 6 తండ్రితోడ పుట్టిన వాడు 7 తాత 8 అన్న 9 మామ 10 మేనమామ 11 రాజు 12 కాపాడినవాడు}; ఒక = ఒక; నాడు = రోజు; **మమ్ముఁదనకూతులనందఱఁబిల్చి** - మమ్మున్ = మమ్మలను; తన = తనయొక్క; కూతులన్ = కూతుళ్లను; అందఱన్ = అందరిని; పిల్చి = పిలిచి; మీ = మీ యొక్క; **మనోహరు నెఱింగింపుఁ డిత్తుఁగమలాననలార** - మనోహరున్ = మనసుకు నచ్చిన వానిని ; ఎఱింగింపుడు = తెలుపండి; ఇత్తున్ = ఇచ్చెదను; కమలాననలార = అమ్మాయిలూ {కమలాననలు - పద్మములవంటి అననము (ముఖము)లు కలవారు, స్త్రీలు}; **యటన్ననందులోఁబురుషవరేణ్య** - అటన్ = అని; అన్నన్ = అనగా; అందులో = అందులకు; పురుష = పురుషులలో; వరేణ్య = శ్రేష్ఠుడా; **యేము** - ఏము =

మేము; **పదముఉ్వరమర్మి లినిన్** - పదముఉ్వరమున్ = పదముగ్గురమును (13); అర్మి లిన్ = కోరికతో; నిన్ = నిన్ను; వరింపమే = వరించితిమా లేదా;

3-458-క.| దితి = దితి; **యీగతిఁగామవిమోహితమతి** - ఈ = ఈ; గతిన్ = విధముగా; కామ = కామముచేత; విమోహిత = మిక్కిలి మోహము చెందిన; మతిన్ = మనసుతో; **బహువచనముల** - బహు = అనేక; వచనములన్ = మాటలతో; **హృదీశునిఁబలుకన్** - హృదీశునిన్ = భర్తతో {హృదీశుడు - హృదయేశ్వరుడు, మనసునకు పెద్దదేవుడు, భర్త}; పలుకన్ = అనగా; **ధృతిఁగృపణఁబతివ్రత** - ధృతిన్ = నిశ్చయమైన; కృపణన్ = దయతో; పతివ్రతన్ = పతివ్రతను; నిజ = తన; **సతిఁగని** - సతిన్ = భార్యను; కని = చూసి; **కశ్యపుఁడు** - కశ్యపుడు = కశ్యపుడు; **పలికె** - పలికెన్ = పలికెను; **సల్లాపమునన్** - సత్ = మృదువైన; ఆలాపములన్ = మాటలతో;

3-459-వ.| **నీవు** - నీవున్ = నీవు; **చెప్పినయట్ల** - చెప్పిన = చెప్పిన; అట్ల = విధముగనే; **పురుషులకునంగనలవలన** - పురుషుల్ = పురుషుల; కున్ = కు; అంగనల = భార్యల; వలనన్ = వలన; **ధర్మార్థకామంబులు** - ధర్మ = ధర్మము; అర్థ = అర్థము; కామంబులున్ = కామములు; **సిద్ధించు** - సిద్ధించున్ = కలుగును; **కర్ణధారుఁడు** - కర్ణధారుడు = పడవనడుపువాడు {కర్ణధారుడు - కర్ణము (చుక్కాని) ధారుడు (పట్టువాడు) , పడవ నడుపు వాడు , మార్గదర్శి}; **నావచేతంబయోధిఁగడచు** - నావ = పడవ; చేతన్ = చేత; పయోధిన్ = సముద్రమును {పయోధి - నీరు కి నిధి వంటిది, సముద్రము}; కడచు = దాటు; **చందంబున** - చందంబునన్ = విధముగనే; **వ్యసనార్ణవంబుదరియింపంజేయు** - వ్యసన = వ్యసనములు అను ; ఆర్ణవమున్ = సముద్రమును; తరియింపన్ = దాటునట్లు; చేయున్ = చేసెడి; భార్య = భార్య, పెండ్లాము; **పురుషునందునర్ధంబు** - పురుషున్ = పురుషుని; అందున్ = లో; అర్థంబున్ = సగము; **భార్యయందు** - భార్య = పత్ని; అందున్ = అందు; **సకలగృహకార్యభారంబునుంజేర్చి** - సకల = సమస్తమైన; గృహ = ఇంటి; కార్య = పనుల; భారంబునున్ = బరువును; చేర్చి = పెట్టి; పురుషుండు = పురుషుడు; **నిశ్చింతుండై** - నిశ్చింతుడు = ఏబాధలేనివాడు; ఐ = అయ్యి; **సుఖియించుచుండు** - సుఖియించుచున్ = సుఖపడుతూ; ఉండున్ = ఉండును; **మఱియునితరాశ్రమదుర్జయంబులైన** - మఱియున్ = ఇంకనూ; ఇతర = ఇతరమైన; ఆశ్రమ = ఆశ్రమములలో {ఆశ్రయములు - చతురాశ్రమములు, 1 బ్రహ్మచర్య 2 గార్హస్థ 3 వానప్రస్థ 4 సన్యాస ఆశ్రమములు }; దుర్జయంబులు = జయింపరానివి; ఐన = అయిన; **యింద్రియశత్రువర్గంబుల** - ఇంద్రియ = ఇంద్రియములు అను ; శత్రు = శత్రువుల; వర్గంబులన్ = సమూహములను; **భార్యాసమేతుండైన** - భార్యా = పత్నితో; సమేతుండు = కూడినవాడు; ఐన = అయిన; గృహస్థుండు = గృహస్థుడు; **దుర్గాధిపతియైనరాజు** - దుర్గా = కోటకు; అధిపతి = అధిపతి; ఐన = అయిన; రాజు = రాజు; **శత్రుసంఘంబులజయించు** - శత్రు = శత్రువుల; సంఘంబులన్ = సమూహములను; జయించున్ = జయించే; **చందంబున** - చందంబునన్ = విధముగా; **లీలామాత్రంబునంజయించు** - లీలామాత్రంబునన్ = సుళువుగా; జయించున్ = జయించును; ఇట్టి = ఇటువంటి; **కళత్రంబునకుంబ్రత్యుపకారంబుసేయ** - కళత్రంబునన్ = భార్య; కున్ = కి; ప్రత్యుపకారము = బదులు ఉపకారము; చేయన్ = చేయుట; **సకలగుణాభిరాములగు** - సకల = సమస్తమైన; గుణ = సుగుణములతో; అభిరాములు = ప్రకాశించువారు; అగు = అయిన; **సత్పురుషులునూఱేండ్లకును** - సత్ = మంచి;

పురుషులు = పురుషులు; నూఱు = వంద (100); ఏండ్లు = సంవత్సరముల; కున్ = కును; జన్మాంతరంబులకునైన - జన్మ = జన్మలకొద్దీ; అంతరములు = సమయములు; కున్ = కును; ఐనన్ = అయినను; సమర్థులుగారు - సమర్థులు = సరిపడువారు; కారు = కాలేరు; అనిన = అంటే యింక; మముబోటివారలుసేయనోపుదురే - మమున్ = మా; బోటి = లాంటి; వారలు = వారు; చేయన్ = చేయుటకు; ఓపుదురే = సమర్థులాఏమి; ఐన - ఐనన్ = అయినప్పటికిని; నీ = నీ యొక్క; మనంబునంగల - మనంబునన్ = మనసులో; కల = ఉన్నట్టి; దుఃఖంబుదక్కుమని - దుఃఖంబున్ = దుఃఖమును; తక్కుము = వదులుము; అని = అని; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = పలికెను;

3-460-తే.| తరలలోచన - తరల = తళుకైన; లోచన = కన్నులు కలదాన; నీవు - నీవున్ = నీవు; సంతానవాంఛఁజేసి - సంతాన = సంతానము పొందవలెనను; వాంఛన్ = కోరిక; చేసి = వలన; వచ్చితివౌఁగులశీలవర్తనములుగల - వచ్చితివి = వచ్చావు; ఔన్ = సరియైనపనే; కుల = కులము; శీల = శీలము; వర్తనములు = సత్ప్రవర్తనములు; కల = కలిగిన; భార్యమనముననమరుకోర్కిఁదవిలి - భార్య = పత్ని; మనమునన్ = మనసులో; అమరు = కలుగు; కోర్కిన్ = కోరికలను; తవిలి = అవశ్యము; తీర్చుట - తీర్చుటన్ = తీర్చుట; పతికిఁగర్తవ్యమరయ - పతికిన్ = భర్తకు; కర్తవ్యము = చేయదగినది; అరయన్ = తరచి చూసిన;

3-461-మ.| తరుణీ = స్త్రీ {తరుణి - తరుణ వయసున కలామె, స్త్రీ}; యొక్క - ఒక్క = ఒక; ముహూర్తముండుమిది - ముహూర్తము = ముహూర్త కాలము {ముహూర్తము - సుమారు అరగంట}; ఉండుము = ఉండుము; ఇది = ఇది; సంధ్యాకాలమిక్కాలమందరయన్ - సంధ్యా = సంధ్యా; కాలము = సమయము; ఈ = ఈ; కాలము = సమయము; అందున్ = లో; అరయన్ = తరచి చూసిన; భూతగణావృతుండగుచుఁగామారాతి - భూత = భూతాది {భూతగణములు - భూతములు ప్రేతములు పిశాచములు మొదలగు వాని సమూహములు}; గణ = గణములచే; ఆవృతుండు = చుట్టూచేరినవాడు; అగుచున్ = అవుతూ; కామారాతి = శివుడు {కామారాతి - కాముని (మన్మథుని) కి శత్రువు, శివుడు}; లీలన్ = లీలగా; వృషేశ్వరయానంబున - వృష = వృషభ; ఈశ్వర = రాజు; యానంబునన్ = వాహనములో; సంచరించుటనభావ్యంబయ్యెనీ - సంచరించుటన్ = తిరుగుచుండుట చేత ; అభావ్యంబు = తగనిది; అయ్యెన్ = అయిఉన్నది; ఈ = ఈ; యుగ్రవేళ - ఉగ్ర = తీవ్రమైన; వేళ = సమయములో; రమింపంగ - రమింపగన్ = సంభోగము; నిషిద్ధకర్మమగునేలాధర్మమున్ - నిషిద్ధ = నిషిద్ధమైన; కర్మము = పని; అగు = అయినది; ఏలా = ఎందులకు; ధర్మమున్ = ధర్మమును; వీడఁగన్ - వీడగన్ = విడిచిపెట్టుట;

3-462-మ.| అరవిందానన = స్త్రీ {అరవిందానన - అరవిందము (పద్మము) వంటి ముఖము కలామె, స్త్రీ}; వీఁడె - వీడె = ఇతడే; నీ = నీ యొక్క; మఱఁది - మఱది = మరిది {కశ్యపుని సోదరుడు శివుడు - రుద్రులును ప్రజాపతులును బ్రహ్మదేవుని దేహమునుండే పుట్టిరి కనుక పరమశివుడు కశ్యపుడు అన్నదమ్ములు అనుటకు తగినది అందుచేత శివుడు దితికి మరిది అనుట చెల్లినది}; లీలాటోపరుద్రక్షమాచరఝంఝానిలధూతపాంసుపటలచ్ఛన్నుండు - లీలా = విహారము నందలి ; ఆటోప = సన్నాహమునన్; రుద్ర = స్మశాన; క్షమా = భూమిలో; చర = చలించుచున్న; ఝంఝా = పెను {ఝంఝా -ఝుంఝుం అని

చప్పుడు చేస్తున్నది, ఝంఝామారుతము}; అనిల = గాలిచే; ధూత = ఎగురగొట్టబడిన; పాంసు = ధూళిరేణువుల; పటలిన్ = పొరలచేత; ఛన్నుండు = కప్పబడినవాడు; ధూమ్రైకదుర్భర విద్యోతితకీర్ణ భీషణజటాబద్ధుండు - ధూమ్ర = బూడిదరంగుతో; ఏక = అసహాయ; దుర్భర = భరింపరాని; విద్యోతిత = మిక్కిలిప్రకాశముకలిగి; కీర్ణ = చెదరిన; భీషణ = భయంకరమైన; జటా = జటల యొక్క; బద్ధుడు = చుట్టలు ఉన్నవాడు; భస్మావలిప్తరుచిస్ఫారసువర్ణవర్ణుఁడగుచున్ - భస్మా = వీబూది; అవలిప్త = పూసుకొన్న; రుచిన్ = కాంతివలన; స్ఫార = అధికమైన; సువర్ణ = మంచిరంగుతో; వర్ణుడు = రంగువేయబడినవాడు; అగుచున్ = అవుతూ; భాసిల్లునత్యుగ్రుఁడై - భాసిల్లున్ = ప్రకాశించుచున్నాడు; అతి = మిక్కిలి; ఉగ్రుడు = తీవ్రత కలవాడు; ఐ = అయ్యి;

3-463-క.| అనలసుధాకరరవిలోచనముల - అనల = అగ్ని; సుధాకర = చంద్రుడు; రవి = సూర్యుడు (అను మూడు); లోచనములన్ = కన్నులను; వికసింపఁజేసి - వికసింపన్ = పెద్దవి; చేసి = చేసి; సమధికరోషంబునఁజూచుచున్నవాఁడదె - సమధిక = మిక్కిలి; రోషంబునన్ = రోషముతో; చూచున్ = చూస్తూ; ఉన్నవాడు = ఉన్నాడు; అదె = అదిగో; వనితా = స్త్రీ; బంధుత్వమరయ - బంధుత్వము = బంధుత్వము ఉందని ; అరయన్ = చూడ, తరచిచూచుట; వలవదుసుమ్మీ - వలవదు = వద్దు; సుమ్మీ = సుమా;

3-464-క.| అతనికిఁదలపోయ - అతని = అతని; కిన్ = కి; తలపోయ = ఆలోచించిన; హితాహితులును - హితా = ఇష్టులు; అహితులును = అయిష్టులు; సమ్మాన్యులును = గౌరవింపదగినవారును; విహీనులునతిగర్హితులును - విహీనులును = అతినీచులును; అతిగర్హితులునున్ = మిక్కిలి నిందార్హులును; లేరీశుఁడు - లేరు = లేరు; ఈశుడు = ఈశ్వరుడు; సమమతియును - సమ = సమత్వ; మతియును = భావముకలవాడును; నిఖిలైకభూతమయుఁడై - నిఖిలైక = సమస్తమైన; భూత = భూతములందును; మయుండు = నిండి ఉండువాడును; ఐ = అయ్యి; యుండన్ - ఉండన్ = ఉండుటవలన;

3-465-క.| కావున = అందుతేత; మద్భ్రాత - మత్ = నా యొక్క ; భ్రాత = సోదరుడు; భవద్దేవరుఁడని - భవత్ = నీ యొక్క; దేవరుడు = మరిది యేకదా; అని = అని; తరుణి - తరుణీ = స్త్రీ {తరుణి - తరుణ వయసున కలామె, స్త్రీ}; నీ = నీ యొక్క; మదిం‌జూడకుమా - మదిన్ = మనసులో; చూడకుమా = చూడొద్దు; దేవాదిదేవుఁద్రిజగత్పావను - దేవాదిదేవున్ = పరమ శివుడు {దేవాదిదేవుడు - దేవుళ్ళకే దేవుడు, పరమ శివుడు}; త్రిజగత్పావనున్ = పరమ శివుడు {త్రిజగత్పావనుడు - ముల్లోకములను పవిత్రము చేయకలవాడు, పరమ శివుడు}; నిఖిలైకనేత - నిఖిలైకనేతన్ = పరమ శివుడు {నిఖిలైకనేత - సమస్తమునకు కల ఏకైక అధినేత, శంకరుడు}; భగవంతు - భగవంతున్ = పరమ శివుడు {భగవంతుడు - మహిమాన్వితుడు, పరమ శివుడు}; హరున్ = పరమ శివుడు {హరుడు - లయకారుడు, పరమ శివుడు};

3-466-వ.| ఏమును - ఏమునున్ = మేమును; సత్పురుషులైన - సత్ = మంచి; పురుషులు = పురుషులు; ఐనన్ = అయినట్టి; విజ్ఞానవంతులును = మంచి జ్ఞానముకలవారును; భుక్తభోగంబై - భుక్త = అనుభవించేసిన; భోగంబున్ = సుఖము; ఐ = అయినవెంట; దురతోన్యస్తంబైన - దురత = దూరముగా; న్యస్తంబున్ = విసిరివేయబడిన; ఐన =

అయినట్టి; **పుష్పమాలికయునుంబోలెనమ్మహాత్ముని** - పుష్ప = పూల; మాలికయునున్ = మాలను; పోలెన్ = వలె; ఆ = ఆ; మహాత్మునిన్ = గొప్పవానిని; **చరణారవిందవందనాభిలాషిణియైన** - చరణ = పాదములు అను ; అరవింద = పద్మములను; వందనా = సేవించ; అభిలాషిణి = కోరుతుండేది; ఐన = అయిన; **యవిద్యాదేవిననుసరించి** - అవిద్యా = మాయ (అవిద్య) అనబడు ; దేవి = దేవతను; అనుసరించి = అనుసరిస్తూ; **వర్తింతుమదియునుంగాక** - వర్తింతుము = నడచుచుందుము; అదియునున్ = అంతే; కాక = కాకుండా;

3-467-సీ.| **ఎవ్వనికరుణ** - ఎవ్వని = ఎవని; కరుణన్ = దయవలన; **బ్రహ్మేంద్రాది దిక్పాలవరులాత్మపద వైభవములఁ దనరి రెవ్వని** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మొదలగు; దిక్పాల = దిక్పాలకులురైన {అష్టదిక్పాలకులు - 1 ఇంద్రుడు - తూర్పు దిక్కునకు 2 అగ్ని - ఆగ్నేయ దిక్కునకు 3 యముడు - దక్షిణ దిక్కునకు 4 నిరృతి - నైఋతి దిక్కునకు 5 వరుణుచు - పడమటి దిక్కునకు 6 వాయువు -వాయవ్య దిక్కునకు 7 కుబేరుడు - ఉత్తర దిక్కునకు 8 ఈశానుడు - ఈశాన్య దిక్కునకు పరిపాలకులు}; వరులు = శ్రేష్టులు; ఆత్మ = తమ; పద = పదవుల; వైభవములన్ = వైభవములందు; తనరి = అతిశయించి; ఎవ్వని = ఎవని; **యాజ్ఞ** - ఆజ్ఞన్ = ఆజ్ఞని; వహించి = ధరించి; వర్తించును = ప్రవర్తించుదురు; **విశ్వనేత్రియగునవిద్య** - విశ్వ = విశ్వమునకు; నేత్రి = రాణి {నేత (పు) - నేత్రి (స్త్రీ)}; అగు = అయిన; అవిద్య = మాయ, అవిద్య; **యెపుఁడునెవ్వని** - ఎపుడు = ఎప్పుడును; ఎవ్వని = ఎవరి; **మహిమంబులిట్టివట్టివి** - మహిమంబుల్ = మహిమలు; ఇట్టివి = ఇటువంటివి; అట్టివి = అటువంటివి; **యని** - అని = అని; **తర్కింపలేవు** - తర్కింపన్ = విచారింప; లేవు = లేవు; **వేదంబులయిననెవ్వని** - వేదంబులున్ = వేదములు; అయినన్ = అయినప్పటికిని; ఎవ్వనిన్ = ఎవరిని; **సేవింతురెల్లవారును** - సేవింతురు = సేవిస్తుంటారో; ఎల్లవారును = అందరును; **సమానాధికరహితుఁడై** - సమాన = సమానులు కాని ; అధిక = అధికులు కాని; రహితుండు = లేనివాడు; ఐ = అయ్యి; **యలరునెవ్వఁడట్టి** - అలరున్ = విలసిల్లును; ఎవ్వడు = ఎవరు; అట్టి = అటువంటి;

3-467.1-తే.| **దేవునిఁద్రిపురసంహారకరునినస్థిమాలాధరుండు** - దేవునిన్ = పరమ శివుని {దేవుడు - దివ్యమైనవాడు , శివుడు}; త్రిపురసంహారకునిన్ = పరమ శివుని {త్రిపురసంహారకుడు, త్రిపురాసురుని సంహరించినవాడు , శివుడు}; అస్థిమాలాధరుండు = అస్థిమాలాధరుడు {అస్థిమాలాధరుడు - అస్థి (ఎముకలు) మాలలను ధరించువాడు , శివుడు}; బిక్షాశనుండు = బిక్షాశనుడు {బిక్షాశనుడు - బిక్షమెత్తుకొని ఆశనుడు (తినువాడు) , శివుడు}; **భూతలిప్తాంగుఁడుగ్రపరేతభూమివాసుఁడని** - భూతిలిప్తాంగుడు = భూతిలిప్తాంగుడు {భూతిలిప్తాంగుడు - భూతి (బూడిద, విభూతి)ను లిప్త పూసుకొనిన) అంగుడు (దేహము కలవాడు), శివుడు}; ఉగ్రపరేతభూమివాసుడు = ఉగ్రపరేతభూమివాసుడు {ఉగ్రపరేతభూమివాసుడు - ఉగ్ర (భయంకరమైన) పరేత (శ్మశాన) భూమి యందు వాసుడు (వసించువాడు), శివుడు}; అని = అని; **హాస్యమొనరించువారు** - హాస్యమున్ = వేళాకోళము; ఒనరించు = చేయు; వారు = వారు; **మఱియు** - మఱియున్ = ఇంకనూ;

3-468-క.| ధర - ధరన్ = భూమిమీద; శునకభోగ్యమును - శునక = కుక్కలు; భోగ్యమును = భోగముగ తినునది; నిహపరదూరమునైన - ఇహ = ఈలోకమునకును; పర = పరలోకమునకును; దూరము = దూరము; ఐనన్ = అయినట్టి; తనువుపాథేయముగా - తనువు = దేహము; ఉపాథేయము = జీవములకు ఆధారము {ఉపాథేయము - ఉపాధి (జీవనమునకు ఆధారమైన) భూతము (సాధనము)}; కాన్ = అగునని; నెఱినమ్మి - నెఱన్ = బాగా; నమ్మి = నమ్మి; వస్త్రమాల్యాభరణంబులలరించు - వస్త్ర = వస్త్రములతో; మాల్య = మాలలుతోను; ఆభరణంబులన్ = ఆభరణములతోను; అలరించు = అలంకరించు; పామరజనులన్ - పామర = తెలియని వారైన; జనులన్ = జనులను;

3-469-క.| ఘననిర్భాగ్యులుగా - ఘన = మిక్కిలి; నిర్భాగ్యులున్ = దరిద్రులు; కాన్ = అగునని; మదిఁగనుమని - మదిన్ = మనసులో; కనుము = చూడుము; అని = అని; యీరీతిఁబ్రియకుఁగశ్యపుఁడెఱిఁగించిన - ఈ = ఈ; రీతిన్ = విధముగ; ప్రియకున్ = ప్రియమైన భార్యకు; కశ్యపుడు = కశ్యపుడు; ఎఱిఁగించినన్ = తెలుపగా; దితిగ్రమ్మఱఁబలికెను - దితి = దితి; క్రమ్మఱన్ = మరల; పలికెన్ = పలికెను; మనసిజసాయకవిభిన్నమానసయగుచున్ - మనసిజ = మన్మథుని {మనసిజుడు - మనసున పుట్టువాడు, మన్మథుడు}; సాయక = బాణములతో {సాయక - సాయపడునవి (మన్మథునికి), బాణములు}; విభిన్న = బాగాకొట్టబడిన; మానస = మనసుకలది; అగుచున్ = అవుతూ;

3-470-క.| మునుకొని = పూనుకొని; లజ్జావనతవదనయై - లజ్జా = సిగ్గుచేత; అవనత = దింపబడిన; వదన = ముఖము కలది; ఐ = అయ్యి; ప్రాణేశుకొంగుఁదాలిమిదూలంబెనఁగొనియె - ప్రాణేశు = భర్త యొక్క {ప్రాణేశుడు - ప్రాణములకు ఈశుడు, భర్త}; కొంగు = కొంగు {కొంగు - వంటిమీది వస్త్రపు చివర}; తాలిమి = స్థానము నుండి; తూలన్ = తొలగిపోగా; పెనగొనియెన్ = కౌగలించుకొనెను; వారకామిని = వేశ్య యొక్క; యనువు - అనువునన్ = ఒడుపుతో; వినిషిద్ధకర్మమందభిముఖియై - వినిషిద్ధ = మిక్కిలి నిషేధింపబడిన; కర్మము = కార్యము; అందున్ = అందు; అభిముఖి = సిద్ధపడినామె; ఐ = అయ్యి;

3-471-వ.| ఇట్లుసేసిన - ఇట్లు = ఈవిధముగా; చేసిన = చేయగా; భార్యానిర్బంధంబునకుందొలంగనేరక - భార్యా = భార్య; నిర్బంధంబున్ = చేసిన వత్తిడి; కున్ = కి; తొలగన్ = తప్పించుకొన; నేఱక = లేక; యీశ్వరునకు - ఈశ్వరున్ = భగవంతుని; కున్ = కి; నమస్కారంబొనరించి - నమస్కారంబున్ = నమస్కారము; ఒనరించి = చేసి; యేకాంతంబున - ఏకాంతంబునన్ = ఒంటరితావునందు; నిజకాంతాసంగమంబుదీర్చి - నిజ = తన; కాంతా = భార్య యొక్క; సమాగమంబు = కలయిక, సంభోగము; తీర్చి = పూర్తిచేసి; సంగమానంతరంబున - సంగమ = కలయిక, సంభోగము; అనంతరంబునన్ = తరువాత; వార్చి = ప్రక్షాళనము చేసికొని; స్నాతుండై - స్నాతుండు = స్నానము చేసినవాడు ; ఐ = అయ్యి; ప్రాణాయామంబొనర్చి - ప్రాణాయామంబున్ = ప్రాణాయామము {ప్రాణాయామము - ప్రాణము (ముక్కుపుటముల యందు సంచరియెడి వాయువు) ద్వారా పంచప్రాణములను నియమించుట }; ఒనర్చి = చేసికొని; విరజంబును - విరజంబునున్ = సాత్వికమైనదియును {విరజము - రజస్తమో గుణులు లేనిది, సాత్వికము}; సనాతనంబునునైన - సనాతనంబున్ = మిక్కిలి పురాతనమైనదియును; బ్రహ్మగాయత్రి = ఓంకారమును ఉచ్చరించుట; జపియించెనంత - జపియించెన్ = జపించెను; అంతన్ = అంతట;

3-472-క.| దితియును - దితియునున్ = దితికూడ; నిషిద్ధకర్మస్థితికై - నిషిద్ధ = కూడని; కర్మ = పని; స్థితి = జరిగినదాని; కై = కోసము; మదిలోన - మదిన్ = మనసు; లోనన్ = లోపల; సిగ్గు - సిగ్గ = లజ్జ; చిట్టాడఁగనానతవదన - చిట్టాడగన్ = చికాకుపెట్టగా; ఆనత = వంచిన; వదన = ముఖము కలది; యగుచునా - అగుచున్ = అవుతూ; ఆ = ఆ; పశుపతివలని - పశుపతి = పరమశివుని {పశుపతి - పశు (పాశబద్దులు) లకు పతి (ప్రభువు), శంకరుడు}; వలని = వలన; భయంబుగల్గి - భయంబున్ = భయము; కల్గి = పొంది; పరమప్రీతిన్ - పరమ = మిక్కిలి; ప్రీతిన్ = ప్రేమగా;

3-473-వ.| కశ్యపుగనుంగొని - కశ్యపున్ = కశ్యపుడిని; కనుంగొని = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = పలికెను; సమస్తభూతపతియైన - సమస్త = సమస్తమైన; భూత = జీవులకు {సమస్తభూతపతి - సమస్తమైన భూత (జీవులకు) పతి (భర్త) , శంకరుడు}; పతి = భర్త; ఐన = అయిన; పరమేశ్వరుండు = పరమశివుడు {పరమేశ్వరుడు - అత్యున్నతమైన ఈశ్వరుడు, శంకరుడు}; నాచేసిన - నాన్ = నేను; చేసిన = చేసినట్టి; యపరాధంబు - అపరాధంబున్ = తప్పును; సహించి = ఓర్చి; మద్గర్భపరిపాలనంబుసేయుంగాక - మత్ = నా యొక్క ; గర్భ = గర్భమును; పరిపాలనంబున్ = కాపాడుట; చేయుంగాక = చేయుగాక; రుద్రుండును - రుద్రుండునున్ = పరమ శివుడు {రుద్రుడు - రౌద్రము స్వరూపముగా కలవాడు, శంకరుడు}; మహాత్ముండును - మహాత్ముండునున్ = పరమ శివుడు {మహాత్ముడు - గొప్ప ఆత్మ కలవాడు, గొప్పవాడు}; స్వయంప్రకాశుండునునలఘ్యుండును - స్వయంప్రకాశుండు = పరమ శివుడు {స్వయంప్రకాశుడు - స్వయముగ (తనంతతాను) ప్రకాశము కలవాడు , శంకరుడు}; అలంఘ్యుండున్ = పరమ శివుడు {అలంఘ్యుడు - ఉల్లంఘించుటకు రానివాడు, శంకరుడు}; సకామజనఫలప్రాపకుండును = పరమ శివుడు {సకామజనఫలప్రాపకుడు - కోరికలుకల జనులకు ఫలితము పొందించువాడును , శంకరుడు}; దుష్టశిక్షకుండునుబరమాత్ముండును - దుష్టశిక్షకుండును = పరమ శివుడు {దుష్టశిక్షకుడు - దుష్టులను శిక్షించువాడును, శంకరుడు}; పరమాత్ముండును = పరమ శివుడు {పరమాత్ముడు - సమస్తమునకును పరము (పైన ఉండునది) ఆత్మ యైనవాడును, శంకరుడు}; జగదంతర్యామియు = పరమ శివుడు {జగదంతర్యామి - విశ్వము అందు అంతను వ్యాపించినవాడు, శంకరుడు}; నిర్గుణుడును = పరమ శివుడు {నిర్గుణుడు - త్రిగుణములు లేనివాడును , శివుడు}; నిష్కాముండును - నిష్కాముండునున్ = పరమ శివుడు {నిష్కాముడు - కామములేనివాడు, శివుడు}; భక్తసులభుండును = పరమ శివుడు {భక్తసులభుడు - భక్తులకు సులువుగా లభించువాడు , శివుడు}; భగవంతుండునునగునప్పరమేశ్వరునకు - భగవంతుడునున్ = పరమ శివుడు {భగవంతుడు - మహిమ కలవాడు, శివుడు}; అగు = అయిన; ఆ = ఆ; పరమేశ్వరున్ = పరమ శివుడు {పరమేశ్వరుడు - అత్యున్నతమైన ఈశ్వరుడు, శంకరుడు}; కున్ = కి; నమస్కరించెద - నమస్కరించెదన్ = నమస్కారము చేసెదను ; మఱియు - మఱియున్ = ఇంకనూ; షడ్గుణైశ్వర్యసంపన్నుండును = పరమ శివుడు {షడ్గుణైశ్వర్యసంపన్నుడు - షట్ (ఆరు) గుణములు అను ఐశ్వర్యము సంపద కలవాడు , శంకరుడు}; జగద్భర్తయు - జగద్భర్తయున్ = పరమ శివుడు {జగద్భర్త - జగత్తు నకు భర్త (ప్రభువు), శంకరుడు}; మహానుగ్రహశీలుండును - మహానుగ్రహశీలుండునున్ = పరమ శివుడు {మహానుగ్రహశీలుడు - గొప్పగా అనుగ్రహించు శీలము (ప్రవర్తన) కలవాడు , శంకరుడు}; నిర్దయాపరిపాల్యవధూరక్షకుండును = పరమ శివుడు {నిర్దయాపరిపాల్యవధూరక్షకుడు - నిర్దయ (దయలేని)

పరిపాల్య ( పరిపాలింపబడు) వధువులకు రక్షకుడు (రక్షించువాడు), శంకరుడు}; సతీదేవిపతియునైన - సతీదేవిపతియునున్ = పరమ శివుడును {సతీదేవిపతి - పార్వతీపతి, శంకరుడు}; ఐన = అయిన; యా - ఆ = ఆ; పరమేశ్వరుండు = పరమ శివుడు; నన్ను - నన్నున్ = నన్ను; రక్షించుగాతమని - రక్షించు = కాపాడ; కాతము = వలసినది; అని = అని; సన్నుతించి = ప్రార్థించి;

3-474-క.| అర్భకులు = పిల్లలు; లేనిదగుటను - లేనిది = లేనట్టిది; అగుటను = అగుటవలన; గర్భము = చూలు, కడుపు; నిజనాథువలనఁగమలాననకావిర్భూతమైనఁగర్మవినిర్భరపరితోషమాత్మ - నిజ = తన; నాథు = భర్త; వలనన్ = వలన; కమలానన = వనిత {కమలానన - పద్మములవంటి అననము (ముఖము) కలామె, స్త్రీ}; కున్ = కు; ఆవిర్భూతము = ఏర్పడినది; ఐనన్ = కాగా; కర్మ = పనికి; వినిర్భర = భరించలేనంత; పరితోషమున్ = సంతోషము; ఆత్మన్ = ఆత్మలో; నెలకొని = విలసిల్లి; యుండెన్ - ఉండెన్ = ఉండెను;

3-475-వ.| అంతఁగశ్యపుండుదత్కాలసముచిత - అంతన్ = అంతట; కశ్యపుండు = కశ్యపుడు; తత్ = ఆ; కాల = కాలమునకు; సముచిత = తగిన; సంధ్యావందనంబులుదీర్చి - సంధ్యావందనంబులున్ = సంధ్యావందనము; తీర్చి = చేసి;

3-476-క.| ఆ = ఆ; చెలికి - చెలి = భార్య; కిన్ = కి; గర్భచిహ్నము - గర్భ = గర్భధారణ; చిహ్నములు = గుర్తులు; లేచినఁబరితోషమాత్మనేపారగ - లేచిన = పొడచూపగా; పరితోషమున్ = సంతోషము; ఆత్మన్ = మనసులో; ఏపారగన్ = అతిశయించగా; మారీచుండు = కశ్యపుడు {మారీచుడు - మరీచి యొక్క కొడుకు, కశ్యపుడు}; నిజతలోదరిఁజూచి - నిజ = తన; తలోదరిన్ = భార్యను; చూచి = చూసి; యకర్మమునకాత్మ - అకర్మమున్ = కానిపని; కున్ = కు; ఆత్మన్ = ఆత్మలో; స్రుక్కుచుఁబలికెన్ - స్రుక్కుచున్ = బాధపడుతూ; పలికెన్ = పలికెను;

3-477-మ.| సతి = వనిత; నీవేగతి - నీవు = నీవు; ఏ = ఏ; గతిన్ = విధముగనూ; నిందకోడక - నింద = నింద; కున్ = కు; ఓడకన్ = జంకక; మనోజాతేక్షుకోదండనిర్గతనారాచపరంపరాహతవికీర్ణస్వాంతువై - మనోజాత = మన్మథుని {మనోజాతుడు - మనసున పుట్టువాడు, మన్మథుడు}; ఇక్షు = చెరకు; కోదండ = విల్లునుండి; నిర్గత = వెలువడిన; నారాచ = బాణముల; పరంపరా = గుంపులచే; హత = కొట్టబడి; వికీర్ణ = వికలమైన; స్వాంతువు = మనసుకలామెవు; ఐ = అయ్యి; పాపసంగతి - పాప = పాపము; సంగతిన్ = కలుగుటను; లజ్జాభయధర్మముల్ - లజ్జా = సిగ్గు; భయ = భయము; ధర్మముల్ = ధర్మములను; విడిచి = విడిచిపెట్టి; దుష్కాలంబునందే - దుష్కాలంబున్ = చెడ్డసమయము; అందే = లోనే; రమించితి = సంభోగించితివి; బల్మిన్ = బలవంతముగా; వెలయాలికైవడిన్ - వెలయాలి = వేశ్య {వెలయాలు - వెలయు (ఆవిధమగ నటించునది) ఆలు, వేశ్య}; కైవడిన్ = వలె; దుశ్శీలక్రియాలోలతన్ - దుశ్శీల = చెడువర్తన; క్రియా = చేయు; లోలతన్ = చాంచల్యముతో;

3-478-వ.| అట్లగుటంజేసి - అట్లు = ఆ విధముగ; అగుటన్ = అవుట; చేసి = వలన;

3-479-క.| సతి = వనిత; విను = వినుము; భూతగణప్రేరితులై - భూతగణ = భూతగణములచే; ప్రేరితులు = ప్రేరేపింపబడినవారు; ఐ = అయ్యి; రుద్రానుచరులు - రుద్ర = రుద్రుని; అనుచరులు = అనుచరులు; పృథుశక్తిసమన్వితలుగ్రకర్ములతిశౌర్యతములు - పృథు = మిక్కిలి; శక్తిన్ = శక్తితో; సమన్వితులు = కూడినవారు; ఉగ్ర = భయంకరమైన; కరులు = పనులు చేయువారు; అతి = మిక్కిలి; శౌర్యతములు = శౌర్యముఎక్కువగా ఉన్నవారు {శౌర్యము - శౌర్యతరము - శౌర్యతమము}; భద్రానుభద్రులను - భద్ర = భద్రుడు; అనుభద్ర = అనుభద్రుడు; నామంములన్ - నామంబులన్ = పేర్లతో;

3-480-క.| పరఁగినదర్పోద్ధతులిద్దఱుగొడుకులు - పరగినన్ = ప్రసిద్ధిచెందిన; దర్ప = గర్వముతో; ఉద్ధతులు = మిడిసిపడువారు; ఇద్దఱు = ఇద్దరు (2); కొడుకులున్ = పుత్రులు; నీకుఁబుట్టి - నీకున్ = నీకు; పుట్టి = పుట్టి; ధరణికి - ధరణి = భూమి; కిన్ = కి; ప్రేగై - ప్రేగు = భారము; ఐ = అయ్యి; నిరతము - నిరతమున్ = ఎల్లప్పుడును; బుధజనపీడాపరులై - బుధ = జ్ఞానులగు; జన = జనులను; పీడా = పీడించుట యందు; పరులు = నిమగ్నులు; ఐ = అయ్యి; వర్తింతురాత్మబలగర్వమునన్ - వర్తింతురు = తిరుగుదురు; ఆత్మ = తన; బల = బలముయొక్క; గర్వమునన్ = గర్వముతో;

3-481-తే.| అట్టి = అటువంటి; దుష్కర్ములకును - దుష్కర్ముల్ = చెడ్డపనులుచేయువారి; కునున్ = కిని; మహాత్ములలిగి - మహాత్ములు = గొప్పవారు; అలిగి = కోపించి; విశ్వవిదుఁడైన - విశ్వ = విశ్వమునకు; విదుడు = ఎరిగినవాడు; ఐన = అయిన; హరికిని - హరి = విష్ణుని; కిని = కి; విన్నవింపనతండు - విన్నవింపన్ = చెప్పుకొనగా; అతండు = అతడు; కోపించి = కోపించి; హరి = ఇంద్రుడు; కులిశాయుధమున = వజ్రాయుధముతో; గిరులనఱకినగతి - గిరులన్ = కొండలను; నఱకిన = ఛేదించిన; గతిన్ = గతిన్; వారిఁధరణిగూల్చు - వారిన్ = వారిని; ధరణిన్ = నేల; కూల్చున్ = కూల్చును;

3-482-క.| అని = అని; కశ్యపుఁడెఱింగించిన - కశ్యపుడు = కశ్యపుడు; ఎఱిగించినన్ = తెలిపిన; విని = విని; దితి = దితి; భయమంది - భయమున్ = భయమును; అంది = పొంది; చాల = మిక్కిలి; విహ్వలమతియై - విహ్వల = తల్లడిల్లిన; మతి = మనసుకలామె; ఐ = అయ్యి; తనహృదయేశు - తన = తన; హృదయేశున్ = భర్త యొక్క {హృదయేశుడు - హృదయమునకు ప్రభువు, భర్త}; ముఖాబ్జముఁగనుగొని - ముఖ = ముఖము అను; అబ్జమున్ = పద్మమును; కనుగొని = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = పలికెను; విగతకౌతుక - విగత = పోయిన; కౌతుక = సంతోషము కలామె; యగుచున్ - అగుచున్ = అవుతూ;

3-483-చ.| ధర - ధరన్ = భూమిమీద; సుజనాపరాధులగు - సుజన = మంచివారిఎడల; అపరాధులు = అపరాధముచేయువారు; అగు = అయిన; తామసచిత్తులకెందునాయువున్ - తామస = తామసగుణముకల; చిత్తులు = మనసుకలవారి; కున్ = కి; ఎందున్ = ఎక్కడైనా; ఆయువున్ = ఆయువుయును; సిరియు - సిరియున్ =

సంపదయును; **నశించిపోవు** - నశించి = నశించి; పోవు = పోవును; **మృతిసేకూఱు** - మృతిన్ = మరణము; చేకూఱున్ = సంభవించును; **శత్రులచేతనింతయౌనరయఁగ** - శత్రుల = శత్రువుల; చేతన్ = చేతిలో; ఇంతయున్ = ఇది అంతయును; ఔన్ = జరుగును; అరయగన్ = తరచి చూసిన; **నిక్కువంబు** - నిక్కువంబున్ = నిజముగా; **భవదాత్మజులార్యులకెగ్గుసేసినంగరుణను** - భవత్ = నీయొక్క; ఆత్మజులు = సంతానము; ఆర్యులు = సజ్జనుల; కున్ = కి; ఎగ్గు = అపకారము; చేసినన్ = చేసినప్పటికిని; కరుణన్ = కరుణతో; వారు = వారు; **వారిమదింగైకొని** - వారిన్ = వారి యొక్క; మదిన్ = మనసున; కైకొని = స్వీకరించి; **కావననుగ్రహింపరే** - కావన్ = కాపాడుటను; అనుగ్రహింపరే = ప్రసాదించరా ఏమి;

3-484-చ.| **అనవుడుఁగశ్యపుండుగమలాననకిట్లనునింతి** - అనవుడు = అనగా; కశ్యపుండు = కశ్యపుడు; కమలానన = అందగత్తె {కమలానన - పద్మములవంటి అననము (ముఖము) కలామె, స్త్రీ}; కున్ = కి; ఇట్లు = ఈవిధముగా; అను = అనెను; ఇంతి = స్త్రీ; నీవు = నీవు; చేసిన = చేసిన; **విపరీతకర్మమునఁజేకూఱెనిట్టియవస్థ** - విపరీత = చేయరాని; కర్మమునన్ = పనివలన; చేకూఱెన్ = సంభవించినది; ఇట్టి = ఇటువంటి; అవస్థ = పరిస్థితి; దీనికిన్ = ఇందుకోసము; **మనమునఁదాపమొందకుము** - మనమునన్ = మనసులో; తాపమున్ = బాధ; ఒందకుము = పొందకుము; **మాధవుపాదసరోజయుగ్మచింతనమునఁజేసియున్** - మాధవున్ = విష్ణుని {మాధవుడు - మానసములకు ధవుడు (ప్రభువు), విష్ణువు}; పాద = పాదములు అను; సరోజ = పద్మముల; యుగ్మ = జంటయందలి; చింతనమునన్ = ధ్యానమును; చేసియున్ = చేసికాని; **నను** - ననున్ = నన్ను; **ముదంబునఁగొల్చుటజేసియుందగన్** - ముదంబున్ = సంతోషముగా; కొల్చుటన్ = సేవించుట; చేసియున్ = చేసికాని; తగన్ = అవశ్యము;

3-485-తే.| రమణీ = వనిత; నా = నా; **సుతులందు** - సుతులు = సంతానము; అందున్ = లో; **హిరణ్యకశిపువలననుదయించువారిలోపల** - హిరణ్యకశిపు = హిరణ్యకశిపుని; వలనన్ = వలన; ఉదయించు = పుట్టు; వారిన్ = వారి; లోపల = లోపల; **ముకుందపదసరోజాతవిన్యస్తభావుఁడైన** - ముకుంద = విష్ణుని {ముకుందుడు - ముకుంద మాల ధరించువాడు, విష్ణువు}; పద = పాదములు అను; సరోజాత = పద్మము లయందు {సరోజాతము - సరసున జాతము (పుట్టునది), పద్మము}; విన్యస్త = అర్పణచేయబడిన; భావుడు = భావములుకలవాడు; ఐన = అయినట్టి; **తనయుఁడుదయింపగలఁడతిధార్మికుండు** - తనయుడు = కొడుకు; ఉదయింపన్ = పుట్ట; కలడు = పోవుచున్నడు; అతి = మిక్కిలి; ధార్మికుడు = ధర్మవర్తనకలవాడు;

3-486-వ.| మఱియును = ఇంకనూ;

3-487-క.| **ఘనపుణ్యుఁడునన్వయపావనుఁడగునప్పుణ్యతముని** - ఘన = గొప్ప; పుణ్యుడున్ = పుణ్యము చేసినవాడు; అన్వయ = వంశమును; పావనుండు = పావనము చేయువాడు; అగు = అయిన; ఆ = ఆ; పుణ్యతమునిన్ = మిక్కిలిపుణ్యుని {పుణ్యుడు - పుణ్యతరుడు - పుణ్యతముడు}; **వరకీర్తిలతల్** - వర = శ్రేష్ఠమైన; కీర్తి = కీర్తి అను; లతల్ = లతలు; **వనజభవాండోదరమెల్లను** - వనజభవాండ = బ్రహ్మాండము యొక్క {వనజభవాండము - వనజము (పద్మము)న

పుట్టినవాడు (బ్రహ్మ) + అండము , బ్రహ్మాండము}; ఉదరము = లోపలంతా; నిండఁగఁబర్వు - నిండగన్ = వ్యాపించునట్లు; పర్వున్ = పాకును; బుధలలాముండగుటన్ - బుధ = బుధులలో; లలాముండు = శ్రేష్టుడు; అగుటన్ = అగుటవలన;

3-488-తే.| వామలోచన - వామ = చక్కటి; లోచన = కన్నులు ఉన్నదాన; వినుము = వినుము; దుర్వర్ణహేమమగ్నిపుటమునఁబరిశుద్ధమై - దుర్వర్ణ = చెడువన్నె, రంగుతగ్గిన; హేమము = బంగారము; అగ్నిన్ = నిప్పులలో; పుటమునన్ = పుటముపెట్టుట వలన; పరిశుద్ధము = బాగుగ శుభ్రపడినది; ఐ = అయ్యి; వెలుంగునట్లు - వెలుంగున్ = ప్రకాశించిన; అట్లు = విధముగా; దుష్టాత్మసంభవుఁడయ్యు - దుష్ట = చెడ్డ వాని ; ఆత్మసంభవుడు = సంతానము; అయ్యున్ = అయినప్పటికిని; వంశపావనుండగు - వంశ = వంశమును; పావనుండు = పవిత్రము చేయువాడు; అగున్ = అగును; హరిపాదభక్తుఁడగుట - హరి = విష్ణుని {హరి - సర్వ రక్షకుడు, విష్ణువు}; పాద = పాదములు అందు; భక్తుడు = భక్తి కలవాడు; అగుటన్ = అగుట వలన;

3-489-తే.| అంచితాష్టాంగయోగక్రియాకలాపులైన - అంచిత = పూజనీయమైన; అష్టాంగయోగ = అష్టాంగయోగమును {అష్టాంగయోగ మార్గములు - 1 యమము 2 నియమము 3 ఆసనము 4 ప్రాణాయామము 5 ప్రత్యాహారము 6 ధారణ 7 ధ్యానము 8 సమాధి అని ఎనిమిది ( 8)}; క్రియా = ఆచరించుట యందు; కలాపులు = నిమగ్నమైనవారు; ఐన = అయినట్టి; యోగీశ్వరులు నమ్మహానుభావునతులశీలస్వభావవిజ్ఞానసరణిఁదాముఁజరియింపనాత్మలఁ దలతు రెపుడు - యోగీ = యోగులలో; ఈశ్వరులున్ = శ్రేష్టులు; ఆ = ఆ; మహానుభావున్ = గొప్పవానిని; అతుల = సాటిలేని; శీల = శీలము; స్వభావ = స్వభావము; విజ్ఞాన = విజ్ఞానము; సరణిన్ = ఒప్పు విధముగ; తాము = తాము; చరియింపన్ = వర్తించవలెనని; ఆత్మలన్ = మనసులలో; తలతురు = యత్నించెదరు; ఎపుడున్ = ఎల్లప్పుడును;

3-490-ఉ.| ఆ = ఆ; మహితాత్మకుండు - మహిత = గొప్ప; ఆత్మకుండు = ఆత్మకలవాడు; సుగుణాంబుధి - సుగుణ = సుగుణములకు; అంబుధి = సముద్రము వంటివాడు; భాగవతోత్తముండు - భాగవత = భాగవతులలో; ఉత్తముండు = శ్రేష్టుడు; లక్ష్మిమహిళానాథుఁదులసీదళదాముఁబరేశునాత్మహృత్తామరసంబునందుఁబ్రమదంబున - లక్ష్మీమహిళానాథున్ = భగవంతుని {లక్ష్మిమహిళానాథుడు - లక్ష్మి మహిళ (దేవి) నాథుడు (పతి) , విష్ణువు}; తులసీదళదామున్ = భగవంతుని {తులసీదళదాముడు - తులసీ దళముల దామము (దండను ధరించువాడు), విష్ణువు}; పరేశున్ = భగవంతుని {పరేశుడు - పర (పరము) నకు ఈశుడు (అధిపతి), విష్ణువు}; ఆత్మ = తన; హృత్ = హృదయము అను; తామరసంబు = పద్మము; అందున్ = లో; ప్రమదంబునన్ = సంతోషముతో; నిల్పి = స్థిరముగ ఉంచుకొని; తదన్యవస్తువుందా - తత్ = అతనికి, విష్ణునికి; అన్య = ఇతరమైన; వస్తువున్ = వస్తువులను గురించి చెప్పినను; తాన్ = తన; మదిలో - మది = మనసు; లోన్ = లోపల; హసించు - హసించున్ = నవ్వుకొనును; హరిదాస్యవిహారవినిశ్చితాత్ముఁడై - హరి = విష్ణుని; దాస్య = సేవించుచు; విహార = తిరుగుట యందు; వినిశ్చిత = గట్టిగా నిర్ణయించుకొన్న; ఆత్ముడు = ఆత్మకలవాడు; ఐ = అయ్యి;

3-491-వ.| **అట్టినీపౌత్రుండు** - అట్టి = అటువంటి; నీ = నీయొక్క; పౌత్రుండు = మనుమడు {పౌత్రుడు - పుత్రుని పుత్రుడు, మనవడు};

3-492-సీ.| **మహితదేహాద్యభిమానంబు** - మహిత = గొప్పదైన; దేహ = దేహము; ఆది = మొదలగు వాని ఎడల ; అభిమానంబున్ = ఆసక్తిని; దిగనాడి = వదిలివేసి; **చిరతరాలంపట శీలుండగుచుఁ బరసమృద్ధికి నాత్మఁ బరితోషమందుచుఁ బరదుఃఖమునకుఁ దాపమును బొందునీ** - చిరతర = ఎల్లప్పుడును; అలంపట = తగులుకొనని; శీలుండు = ప్రవర్తన కలవాడు; అగుచున్ = అవుతూ; పర = ఇతరుల; సమృద్ధి = అభివృద్ధి; కిన్ = కి; ఆత్మన్ = మనసులో; పరితోషమున్ = సంతోషమును; అందుచున్ = పొందుచూ; పర = ఇతరుల; దుఃఖమునన్ = దుఃఖమున; కున్ = కు; తాపమున్ = బాధను; పొందున్ = పొందును; ఈ = ఈ; **విశ్వమంతయునేవిభుమయమని** - విశ్వము = భువనము; అంతయున్ = అంతా; ఏ = ఏ; విభుని = ప్రభువు; మయము = తోనిండియున్నది; అని = అని; **యెవ్వనికరుణచేనెఱుఁగనయ్యెనట్టి** - ఎవ్వని = ఎవని; కరుణన్ = కరుణ; చేన్ = చేత; ఎఱుగన్ = తెలియుట; అయ్యెన్ = జరిగెను; అట్టి = అటువంటి; **యీశ్వరునిఁదానాత్మసాక్షిగ** - ఈశ్వరునిన్ = భగవంతుని; తాన్ = తాను; ఆత్మసాక్షిగన్ = ఆత్మసాక్షిగా; **మోదమడరంగఁ జూచు ననన్యదృష్టి నతినిదాఘోగ్ర సమయంబు నందు** - మోదము = సంతోషము; అడరంగ = అతిశయించగా; చూచుచు = చూస్తూ; అనన్య = అన్యము అన్నది లేని; దృష్టిన్ = దృష్టితో; అతి = మిక్కిలి; నిదాఘ = భయంకరమైన; ఉగ్ర = వేసవికాలపు; సమయంబు = సమయము; అందున్ = లో;

3-492.1-తే.| నిఖిల = సమస్తమైన; **జంతుసంతాపమడఁగించు** - జంతు = జంతువుల; సంతాపము = బాధ; అడగించు = అణగించు; **చంద్రుమాడ్కినఖిలజగముల** - చంద్రున్ = చంద్రుని; మాడ్కిన్ = వలె; అఖిల = సమస్తమైన; జగముల = లోకముల; **దుఃఖంబులపనయించు** - దుఃఖంబులన్ = దుఃఖములను; అపనియించున్ = పోగొట్టును; **రూఢినాతఁడజాతవిరోధి** - రూఢిన్ = తప్పక; అతడు = అతడు; అజాత = పుట్టని; విరోధి = శత్రువుకలవాడు; **యగుచు** - అగుచున్ = అవుతూ;

3-493-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **హరిధ్యాననిష్ఠాగరిష్ఠుండగునమ్మహాభాగవతాగ్రగణ్యుండు** - హరి = విష్ణుని; ధ్యాన = ధ్యానము యొక్క; నిష్ఠా = నిష్ఠలో; గరిష్ఠుడు = ఉన్నతమైనవాడు; అగు = అయిన; ఆ = ఆ; మహా = గొప్ప; భాగవత = భాగవతులలో; అగ్రగణ్యుడు = ముందులెక్కింప వలసినవాడు;

3-494-క.| **విమలాంతరంగబహిరంగములను** - విమల = నిర్మల; అంతరంగ = మనసునందును; బహిరంగములను = బాహ్యప్రపంచములోను; **స్వేచ్ఛానురూపకలితుండగునా** - స్వేచ్ఛా = స్వతంత్రతను; అనురూప = అనుగుణమును; కలితుండు = కలిగినవాడు; అగును = అగును; ఆ = ఆ; కమలాధీశ్వరు = విష్ణుని {కమలాధీశ్వరుడు - కమల (లక్ష్మీదేవి) అధీశ్వరుడు (భర్త), విష్ణువు}; కుండల = కుండలములతో; **రమణీయముఖంబుఁజూచుఁబ్రమదంబెసఁగన్** - రమణీయ =

సుందరమైన; ముఖంబున్ = ముఖమును; చూచున్ = చూచును; ప్రమదంబున్ = ప్రమోదము; ఎసగన్ = అతిశయించగా;

3-495-తే.| **మఱియునీ** - మఱియున్ = ఇంకనూ; ఈ = ఈ; **విశ్వమూ** - విశ్వమున్ = జగత్తును; ఆ = ఆ; **హరిమయముగాఁగ** - హరి = విష్ణునితో; మయమున్ = నిండినది; కాగన్ = అవ్వగా; **మనములోపలఁదలచునమ్మనునిభుండు** - మనమున్ = మనసు; లోపలన్ = లోపల; తలచున్ = అనుకొనును; ఆ = ఆ; మను = మనువులకు; నిభుండు = సాటియైనవాడు; **మను** - మనున్ = చిరకాలము జీవించును; **మహాత్ములలోన** - మహాత్ముల = గొప్పవారి; లోనన్ = అందు; నీ = నీయొక్క; **మనుమఁడధికుఁడనఁగనుతికెక్కునంచుఁగశ్యపుఁడు** - మనుమడు = మనవడు; అధికుడు = గొప్పవాడు; అనగన్ = అని; నుతి = ప్రసిద్ధి; కిన్ = కి; ఎక్కున్ = ఎక్కును; అంచున్ = అంటూ; కశ్యపుడు = కశ్యపుడు; **పలుక** - పలుకన్ = పలుకగా;

3-496-క.| విని = విని; **తనతనయులు** - తన = తన; తనయులు = పుత్రులు; **మధుసూదనుచే** - మధుసూదనున్ = విష్ణుని {మధుసూదనుడు - మధు అను రాక్షసుని సంహరించిన వాడు , విష్ణువు}; చేన్ = చేత; **హతులగుదురనుచుఁదనమనుమఁడు** - హతులు = మరణించినవారు; అగుదురు = అవుతారు; అనుచున్ = అని; తన = తన; మనుమడు = మనవడు; **సజ్జననుత** - సత్ = మంచి; జన = వారిచే; నుత = కీర్తింపబడు; **భాగవతుండగునని నుచు** - భాగవతుండు = భాగవతుడు {భాగవతుడు - భాగవత సంప్రదాయనుసారము వర్తించు వాడు}; అగున్ = అగును; అనుచున్ = అని; **మదింజాల** - మదిన్ = మనసులో; చాలన్ = మిక్కిలి; **దుఃఖహర్షములొదవన్** - దుఃఖ = దుఃఖము; హర్షములున్ = సంతోషములు; ఒదవన్ = కలుగగా;

3-497-వ.| **ఉండునంతనా** - ఉండున్ = ఉండును; అంతన్ = అంతట; ఆ = ఆ; **దితియుఁగశ్యపవీర్యసంభృతంబైన** - దితియున్ = దితికూడ; కశ్యప = కశ్యపుని; వీర్య = వీర్యముచే; సంభృతంబు = ధరింపబడినది; ఐన = అయిన; **గర్భంబు** - గర్భంబున్ = గర్భము; **దుర్భరతేజోభిరామంబునునన్యతేజోవిరామంబును** - దుర్భర = భరింపరాని; తేజస్ = తేజస్సుత; అభిరామంబునున్ = ఒప్పుతున్నదియును; అన్య = ఇతర; తేజస్ = తేజస్సులకు; విరామంబునున్ = అంతముచేయునదియును; దినదిన = రోజురోజుకి; **ప్రవర్ధమానంబునునై** - ప్రవర్ధమానంబునున్ = పెరుగుతున్నదియును; ఐ = అయ్యి; నివ్వటిల్ల = అతిశయించగా; **నిజోదరస్థితులైన** - నిజ = తన; ఉదర = కడుపులో; స్థితులు = ఉన్నవారు; ఐన = అయిన; **కుమారులమరదమనులై** - కుమారులు = కొడుకులు; అమర = దేవతలను; దమనులు = హింసించువారు; ఐ = అయ్యి; **వర్తింపఁగలరని** - వర్తింపన్ = నడవ; కలరు = కలరు; అని = అని; **చింతించుచు** - చింతించుచున్ = బాధపడుతూ; **గర్భంబు** - గర్భంబున్ = గర్భమును; **శతవర్షంబులు** - శత = వంద (100); వత్సరంబులు = సంవత్సరములు; ధరియించి = ధరించి; **యున్న** - ఉన్న = ఉన్న; **యనంతరంబ** - అనంతరంబున్ = తరువాత;

3-498-ఉ.| ఆ = ఆ; దితిగర్భమందు - దితి = దితి; గర్భంబునన్ = గర్భము; అందున్ = లో; రుచిరాకృతితోనొకతేజమన్యతేజోదమలీల - రుచిర = ప్రకాశించుచున్న; ఆకృతిన్ = ఆకారముతో; ఒక = ఒక; తేజమున్ = తేజము; అన్య = ఇతర; తేజస్ = తేజములను; దమ = సంహరించు; లీలన్ = విధముగా; వెల్వడి = ఉద్భవించి; వసుంధరయున్ = భూమియున్; గగనంబునిండి - గగనంబున్ = ఆకాశమును; నిండి = నిండి; సంఛాదితపద్మబాంధవనిశాకరదీప్తులుగల్గి - సంఛాదిత = కప్పబడిన; పద్మబాంధవ = సూర్యుని {పద్మబాంధవుడు - పద్మమములకు ఇష్టమైనవాడు, సూర్యుడు}; నిశాకర = చంద్రుని {నిశాకరుడు - రాత్రి ప్రకాశించువాడు, చంద్రుడు}; దీప్తులు = కాంతులు; కల్గి = కలిగి; సూచికాభేదమహోగ్రసంతమసభీషణమైన - సూచికా = సూది; అభేద = కూడా దూరని; మహా = గొప్ప; ఉగ్ర = తీవ్రమైన; సంతమస = కమ్ముకొన్న చీకటితో; భీషణము = భయంకరము; ఐన = అయిన; భయాకులాత్ములై - భయ = భయమును; ఆకుల = చీకాకుపడిన; ఆత్ములు = మనసు కలవారు; ఐ = అయ్యి;

3-499-చ.| అమరగణంబులెల్లగమలాసనుపాలికినేఁగి - అమర = దేవతా; గణంబులున్ = సమూహములు; ఎల్లన్ = సమస్తమును; కమలాసను = బ్రహ్మదేవుని; పాలికిని = దగ్గరకు; ఏగిన్ = వెళ్ళి; తత్పదాబ్జములకుమ్రొక్కి - తత్ = అతని; పద = పాదములు అను; అబ్జముల్ = పద్మముల; కున్ = కు; మ్రొక్కి = మొక్కి; యంజలులు - అంజలులు = మోడ్చిన చేతులు; ఫాలములంగదియంగఁజేర్చి - ఫాలములన్ = నుదుట; కదియన్ = హత్తునట్లుగా; చేర్చి = చేర్చి; చిత్తముల - చిత్తములన్ = మనసులలో; భయంబు - భయమున్ = భయమును; సంభ్రమముఁదార్కొననిట్లని - సంభ్రమమున్ = తొట్రుపాటును; తార్కొనన్ = స్ఫురిస్తుండగా; ఇట్లు = ఈవిధముగా; అని = అని; విన్నవించిరో - విన్నవించిరి = మనవిచేసిరి; ఓ = ఓ; యమరకులాగ్రగణ్య - అమరకులాగ్రగణ్య = బ్రహ్మదేవా {అమరకులాగ్రగణ్యుడు - అమరు (దేవత)ల కులము (గణము)లకు అగ్రగణ్యడు (మొదట లెక్కించదగు వాడు , పెద్దవాడు), బ్రహ్మదేవుడు}; దురితార్ణవతారణ = బ్రహ్మదేవా {దురితార్ణవతారణుడు - దురితములు (పాపములు) అను ఆర్ణవము (సముద్రము) తారణుడు (దాటించువాడు) , బ్రహ్మదేవుడు}; సృష్టికారణా = బ్రహ్మదేవా {సృష్టికారణుడు - సృష్టికి కారణము అయినవాడు, బ్రహ్మదేవుడు};

3-500-ఉ.| నీవు = నీవు; చరాచరప్రచయనేతవు = బ్రహ్మదేవుడవు {చరాచరప్రచయనేత - చరాచర (సమస్తమైన జీవుల) ప్రచయ (సమూహముల)కును నేత , బ్రహ్మదేవుడు}; ధాతవు = బ్రహ్మదేవుడవు {ధాత - ధరించు వాడు , బ్రహ్మదేవుడు}; సర్వలోకపాలావళిమౌళిభూషణుండవంచితమూర్తివి - సర్వలోకపాలావళిమౌళిభూషణుండవు = బ్రహ్మదేవుడవు {సర్వలోకపాలావళిమౌళిభూషణుండు - సమస్తమైన లోకములను పాలించువారి ఆవళి (సమూహము) కిని మౌళి (శిరస్సు)నకు భూషణుండు (భూషణము వంటివాడు), బ్రహ్మదేవుడు}; అంచితమూర్తివి = బ్రహ్మదేవుడవు {అంచితమూర్తి - పూజనీయమైన స్వరూపము కలవాడు, బ్రహ్మదేవుడు}; దేవదేవ = బ్రహ్మదేవా {దేవదేవుడు - దేవతలకే దేవుడు, బ్రహ్మదేవుడు}; వాణీవర = బ్రహ్మదేవా {వాణీవర - వాణి (సరస్వతీదేవి) కి వరుడు (భర్త), బ్రహ్మదేవుడు}; యీయజాండమున - ఈ = ఈ; అజాండమున్ = బ్రహ్మాండమునందు; నీవునెఱుంగని - నీవు = నీవు; ఎఱుంగని = తెలియని; యర్థమున్నదే - అర్థము = ప్రయోజనము; ఉన్నదే = కలదా ఏమి; భావమునందలంపుము - భావమునన్ = మనసులో; తలంపుము = యోచింపుము; విపన్నుల

- విపన్నులన్ = ఆపదపొందినవారలము; మమ్ముభవత్ప్రపన్నులన్ - మమ్మున్ = మమ్ములను; భవత్ = నీ యొక్క; ప్రపన్నులన్ = శరణుజొచ్చిన వారిని;

3-501-వ.l దేవా = బ్రహ్మదేవుడా; కార్యరూపంబగు - కార్య = కార్యకారణములలో కార్యము ; రూపంబున్ = రూపమున ఉన్నది; అగు = అయిన; చేతనాచేతనాత్మకప్రపంచంబునకుఁగారణుండవైన - చేతన = చైతన్యము కలవియును; అచేతన = చైతన్యము లేనివియును; ఆత్మకంబున్ = కూడినది యైన; ప్రపంచంబున్ = ప్రపంచమున; కున్ = కు; కారణుండవు = కారణము యైన వాడవు ; నీచేత - నీ = నీ; చేతన్ = చేత; సమస్తభువనంబులును - సమస్త = సమస్తమైన; భువనంబులును = లోకములును; సృజియింపఁబడియె - సృజియింపబడియెన్ = సృష్టింపబడినవి; నీవు = నీవు; సర్వభూతాత్మభావవిదుండవు - సర్వ = అన్ని; భూత = జీవుల; ఆత్మ = మనసులలోని; భావ = భావములను; విదుండవు = తెలిసినవాడవు; లోకనాథశిఖామణిభూతుండవు - లోక = లోకముల యొక్క; నాథ = ప్రభువుల యందు; శిఖామణి = శిరోమణి; భూతుండవు = వంటివాడవు; విజ్ఞానవీర్యుండవవిద్యంజేసి - విజ్ఞాన = విజ్ఞానము, ప్రజ్ఞ; వీర్యుండవు = వీర్యముగా కలవాడవు, సాదనముగా కలవాడవు; అవిద్యన్ = అవిద్య; చేసి = వలన; యిట్టి - ఇట్టి = ఇటువంటి; స్రష్టరూపంబునొందితి - స్రష్ట = సృష్టికర్త; రూపంబున్ = రూపమును; ఒందితి = పొందితివి; గృహీతరజోగుణుండవు - గృహీ = స్వీకరించిన; రజోగుణుండవు = రజోగుణము కలవాడవు; నీ = నీ; యందుఁబ్రపంచంబు - అందున్ = లోపల; ప్రపంచంబున్ = ప్రపంచము; లీనంబై - లీనంబున్ = లీనము, కలిసిపోయి; యుండు - ఉండున్ = ఉండును; సుపక్వయోగంబునొంది - సు = మంచిగా; పక్వ = ఫలించిన; యోగంబున్ = యోగము; ఒంది = పొంది; నిష్కాములై - నిష్కాములు = కోరికలులేనివారు; ఐ = అయ్యి; ధ్యానంబున - ధ్యానంబునన్ = ధ్యానము యందు; నిన్నరయుచు - నిన్నున్ = నిన్ను; అరయుచున్ = కాంచుచూ; నిర్జితశ్వాసేంద్రియాత్ములై - నిర్జితశ్వాసేంద్రియాత్ములు = ప్రాణాయామనిష్ణాతులు {నిర్జితశ్వాసేంద్రియాత్ములు - నిర్జిత (జయింపబడిన) శ్వాసేంద్రియ(శ్వాస వాయువులు) (ప్రాణాయామము అందు నేర్పు) ఆత్ముడు (కలవాడు) , ప్రాణాయామనిష్ణాతుడు}; ఐ = అయ్యి; భవత్ప్రసాదంబువడసినవారలకుంబరాభవంబులెక్కడివి - భవత్ = నీచేత; ప్రసాదంబునన్ = అనుగ్రహింపబడుట; పడసిన = పొందిన; వారల = వారి; కున్ = కి; పరాభవములు = అవమానములు; ఎక్కడివి = ఎక్కడైనాఉన్నవా లేవు; ఎవ్వని = ఎవరి యొక్క; వాగ్జాలంబుచేఁబాశబద్ధంబులైన - వాక్ = మాటల; జాలంబున్ = మాయ; చేన్ = చేత; పాశ = తాళ్ళతో; బద్ధంబులు = కట్టబడినవి; ఐన = అయిన; పశువుల = పశువుల {పశువులు - పాశబద్ధమగునవి, పెంపుడు జంతువులు}; చందంబున - చందంబునన్ = వలె; నిఖిలజీవులు - నిఖిల = సమస్తమైన; జీవులున్ = జనులు; వర్తింతురట్టి - వర్తింతురు = నడతురు; అట్టి = అటువంటి; నీకు - నీకున్ = నీకు; నమస్కరించెదము = నమస్కరించెదము; అహోరాత్రవిభాగాభావంబున - అహ = పగలు; రాత్ర = రాత్రుల; విభాగము = తేడా; అభావంబునన్ = తెలియని పరిస్థితి వలన ; లుప్తకర్మంబులగు - లుప్త = లోపించిన; కర్మంబులు = పనులు; అగు = కలిగిన; లోకంబులకుసేమంబుగావింపుము - లోకంబుల్ = లోకముల; కున్ = కు; క్షేమంబున్ = శుభములు చేకూరునట్లు; కావింపుము = చేయుము; శరణాగతులమైన - శరణా = రక్షణ; గతులము = కోరువారము; అగు = అయిన; మమ్మునతిశయకరుణారసపరిపూర్ణంబులగు - మమ్మున్ = మమ్ములను; అతిశయ = మిక్కిలి; కరుణా = దయా; రస =

భావములుతో; పరిపూర్ణంబులు = నిండినవి; అగు = అయిన; **కటాక్షంబులనీక్షించి** - కటాక్షంబులన్ = అనుగ్రహము కల చూపులతో; ఈక్షించి = చూసి; రక్షింపుము = కాపాడుము; **కశ్యపవీర్యంబు** - కశ్యప = కశ్యపుని; వీర్యంబునన్ = వీర్యము వలన; **దితిగర్భంబుననుండి** - దితి = దితి యొక్క ; గర్భంబున్ = గర్భము; నుండి = నుండి; **సకలదిగ్వలయంబునాక్రమించి** - సకల = సమస్తమైన; దిక్ = దిక్కులతో కూడిన; వలయంబున్ = వలయమును, చక్రమును; ఆక్రమించి = వ్యాపించి; **దారువందు** - దారువు = కర్ర; అందున్ = అందు; వహ్ని = అగ్ని; **చందంబున** - చందంబునన్ = వలె; **లీనంబై** - లీనంబున్ = లీనము, కలిసిపోయి; ఐ = అయ్యి; **ప్రవృద్ధంబగుచున్నది** - ప్రవృద్ధంబున్ = బాగా పెరుగిపోవుట; అగుచున్నది = జరుగుతున్నది; అని = అని; విన్నవించిన = విన్నపము చేయగా; బృందారక = దేవతల; **సందోహంబులకు నానందంబు గందళింప నరవిందనందనుం డిట్లనియె** - సందోహంబుల్ = సమూహముల; కున్ = ఎడల; ఆనందంబున్ = ఆనందము; కందళింపన్ = చిగురించగా; అరవిందనందనుండు = బ్రహ్మదేవుడు {అరవిందనందనుడు - అరవిందము (పద్మము) యొక్క నందనుడు (కొడుకు), బ్రహ్మదేవుడు}; ఇట్లు = ఈవిధముగా; అనియెన్ = పలికెను;

3-502-క.| గీర్వాణులార = దేవతలార; **యుష్మత్పూర్వజులాత్మీయసుతులు** - యుష్మత్ = మీకంటే; పూర్వ = ముందుగ; జులు = పుట్టినవారు; ఆత్మీయ = నాయొక్క; సుతులు = పుత్రులు; పుణ్యులు = పుణ్యవంతులు; **విచరన్నిర్వాణులు** - విచరత్ = నడుస్తున్న; నిర్వాణులు = మోక్షస్వరూపులు; సనకాదులు = సనకాదులు {సనకాదులు - సనకుడు, సనందనుడు, సనత్కుమారుడు, సనత్సుజాతుడు, వీరు దేవసర్గమునకు చెంది దేవమానవ ఉభయలక్షణములు కలవారు }; **సర్వంకషశేముషీవిచక్షణులెందున్** - సర్వన్ = సమస్తమును; కష = వ్యాపించిన; శేముషీ = బుద్ధి; విచక్షణులు = వివేకములు కలవారు; ఎందున్ = అన్ని లోకములలోను;

3-503-క.| వారలు = వారు; **నిస్పృహులగుచునవారణభువనంబులెల్ల** - నిస్పృహులు = కోరికలు లేనివారు; అగుచున్ = అయ్యి; అవారణన్ = అడ్డుపెట్టువారు లేక; భువనంబులు = లోకములు; ఎల్లన్ = అన్నియును; **వడిఁగ్రుమ్మరుచున్** - వడిన్ = వేగముగ; క్రుమ్మరుచున్ = తిరుగుతూ; **ధీరులొకనాఁడు** - ధీరులు = ధీమంతులు; ఒక = ఒక; నాడు = రోజున; భక్తిన్ = భక్తితో; **శ్రీరమణీశ్వరపదాబ్జసేవానిరతిన్** - శ్రీరమణీశ్వర = విష్ణుని {శ్రీరమణీశ్వరుడు - శ్రీ (లక్ష్మీ) రమణి (దేవి) యొక్క ఈశ్వరుడు (భర్త), విష్ణువు}; పద = పాదములు అనెడి; అబ్జ = పద్మముల {అంబుజ - అంబు (నీట) జ పుట్టినది, పద్మము}; సేవా = సేవించవలెనను; నిరతిన్ = మిక్కిలి ఆసక్తితో;

3-504-చ.| చనిచని = బయలుదేరివెళ్ళి; **కాంచిరంత** - కాంచిరి = దర్శించిరి; అంతన్ = అంతట; **బుధసత్తములంచితనిత్యదివ్యశోభనవిభవాభిరామముఁబ్రపన్న జనస్తవనీయనామమున్** - బుధ = జ్ఞానులలో; సత్తములు = శ్రేష్ఠులు; అంచిత = పూజనీయమును; నిత్య = శాశ్వతమును; దివ్య = దివ్యమును; శోభన = ప్రకాశించుచున్నదియునైన; విభవ = వైభవముతో; అభిరామమున్ = ఒప్పుతున్నదియును; ప్రపన్న = శరాణాగతులకు; స్తవనీయ = స్తుతింపదగిన; నామమున్ = పేరు కలదియును; **జననవిరామమున్** - జనన = జన్మబంధముల;

విరామమమున్ = ఛేదించునదియును; సుజనసన్నుతభూమము - సు = మంచి; జన = జనులచే; సన్నుతన్ = స్తుతింపబడిన; భూమము = పదమును, స్థలమును; భక్తలోకపాలనగుణధామమముంబురలలామముఁజారువికుంఠధామమమున్ - భక్త = భక్తులు; లోక = అందరను; పాలన = పరిపాలించు; గుణ = గుణములు కల; ధామమున్ = ప్రదేశమును; పుర = నగరములలో; లలామమున్ = శ్రేష్టమైనదియును అయిన; చారు = అందమైన; వికుంఠ = వైకుంఠ; ధామమున్ = పురమును;

3-505-ఉ.| ఆ = ఆ; మహనీయపట్టణమునందు - మహనీయ = గొప్ప; పట్టణము = నగరము; అందున్ = లో; వసించెడువారలాత్మఁనిష్కామఫలంబె - వసించెడు = నివసించుచున్న; వారలు = వారు; ఆత్మ = తమ మనసులో; నిష్కామ = కోరికలు లేనిపోవు స్థితి యను; ఫలంబె = ఫలితమునే; సత్ఫలముగాఁదలపోసి - సత్ఫలమున్ = సత్ఫలితము; కాన్ = అని; తలపోసి = అనుకొని; ముముక్షుధర్ములై - ముముక్షు = ముక్తి అను; ధర్ములు = ధర్మము కలవారు; ఐ = అయ్యి; శ్రీమహిళాధిపాంఘ్రిసరసీరుహపూజలొనర్చుచున్ - శ్రీమహిళాధిప = విష్ణుని {శ్రీమహిళాధిపుడు - శ్రీ (లక్ష్మి) మహిళ (దేవి) యొక్క అధిపుడు (భర్త) , విష్ణువు}; అంఘ్రి = పాదములు అనెడి; సరసీరుహన్ = పద్మములకు {సరసీరుహములు - సరసు అందు పుట్టునవి, పద్మములు}; పూజలున్ = పూజలు; ఒనర్చుచున్ = చేస్తూ; మహోద్ధామఁదదీయరూపములఁదాల్చి - మహ = మిక్కిలి; ఉద్దామ = ఉత్తమమైన; తదీయ = అతని; రూపములన్ = రూపములను; ధరించి = తాల్చి; సుఖించుచునుందురెప్పుడున్ - సుఖించుచున్ = సుఖమును పొందుతూ; ఉందురు = ఉంటారు; ఎప్పుడున్ = ఎల్లప్పుడును;

3-506-చ.| విగతరజస్తమోగుణుఁడు = విష్ణుమూర్తి {విగతరజస్తమోగుణుడు - వదలిన రజోగుణమును తమోగుణములు గుణములు కలవాడు}; విశ్రుతచారుయశుండు = విష్ణుమూర్తి {విశ్రుతచారుయశుడు - వినబడుతున్న చక్కని కీర్తికలవాడును}; శుద్ధసత్త్వగుణుఁడజుండనాదిభగవంతుఁడనంతుఁడనంతశక్తియున్ - శుద్ధసత్త్వగుణుండు = విష్ణుమూర్తి {శుద్ధసత్త్వగుణుడు - పరిశుద్ధమైన సత్త్వగుణము కలవాడును, విష్ణువు}; అజుండున్ = విష్ణుమూర్తి {అజుడు - జన్మములు లేనివాడు, విష్ణువు}; అనాదిభగవంతుడున్ = విష్ణుమూర్తి {అనాదిభగవంతుడు - అనాది (మొట్టమొదటినుండి) ఉన్న భగవంతుడు (మహిమాన్వితుడు) , విష్ణువు}; అనంతుడు = విష్ణుమూర్తి {అనంతుడు - అంతములేనివాడు, విష్ణువు}; అనంతశక్తియున్ = విష్ణుమూర్తి {అనంతశక్తి - అంతులేని శక్తి కలవాడు, విష్ణువు}; నిగమచయాంతవేద్యుఁడు - నిగమచయాంతవేద్యుడున్ = విష్ణుమూర్తి {నిగమచయాంతవేద్యుడు - నిగమ (వేద) చయ (సముదాయముల) అంత (సర్వస్వము వలన) వేద్యుడు (తెలియబడువాడు), (వేదాంతవేద్యుడు), విష్ణువు}; వినిశ్చలనిర్మలధర్మమూర్తియున్నగు - వినిశ్చలనిర్మలధర్మమూర్తియున్ = విష్ణుమూర్తి యును {వినిశ్చలనిర్మలధర్మమూర్తి - వినిశ్చల (మిక్కిలి చాంచల్యరహితమైన) నిర్మల (కల్మషరహితమైన) ధర్మమూర్తి (ధర్మము యొక్క స్వరూపము అయినవాడు) , విష్ణువు}; అగు = అయినట్టి; హరిపేరఁబెంపెసఁగునన్నగరోపవనమ్ములిమ్ములన్ - హరి = విష్ణుమూర్తి; పేరన్ = పేరుమీద; పెంపెసగున్ = అతిశయించుచున్న; ఆ = ఆ; నగర = పట్టణము యొక్క; ఉపవనములన్ = ఉద్యానవనముల యందు; ఇమ్ములన్ = విలసిల్లుతున్నది;

3-507-వ.| **మఱియుఁగైవల్యంబు** - మఱియున్ = ఇంకనూ; కైవల్యంబున్ = కైవల్యము {కైవల్యము - కేవలము తానైన స్థితి, ముక్తి}; మూర్తీభవించిన = స్వరూపమును ధరించిన; **తెఱంగునంబొలుపారుచు** - తెఱంగునన్ = విధముగా; పొలుపారుచున్ = విరాజిల్లుతూ; **నైశ్శ్రేయసనామంబుననభిరామంబై** - నైశ్రేయస = నిశ్రేయస్సు అను {నైశ్రేయస్సు - నిశ్రేయస్సు (మిక్కిలి శ్రేయస్సు, ముక్తి) ను కలిగించునది}; నామంబునన్ = పేరుతో; అభిరామంబున్ = సుందరమైనది; ఐ = అయ్యి; **సతతంబును** - సతతంబున్ = ఎల్లప్పుడును; **సకలర్తుధర్మంబులుగలిగి** - సకల = సమస్తమైన; ఋతు = ఋతువుల యొక్క; ధర్మంబులున్ = లక్షణములును; కలిగి = కలిగి ఉండి; **యర్థిజనంబుల** - అర్థి = కోరు; జనంబులన్ = జనుల యొక్క; **మనంబుల** - మనంబులన్ = మనసులను; **ఘనంబులుగనీరికలెత్తిన** - ఘనంబులుగన్ = బహుమిక్కిలి యైన ; ఈరికలున్ = మొలకెత్తిన; **కోరికలు** - కోరికలున్ = కోరికలు; **సారికలుగొననొసంగుచునితరతరురహితంబులునుగామ** - సారికలున్ = సార్థకతను; కొనగన్ = పొందగా; ఒసంగుచున్ = అందజేయుచూ; ఇతర = అన్య; తరు = వృక్షములు, కోరికలు రేకెత్తించుటలు; రహితంబులునున్ = లేనివియును; కామ = కోరికలను; **దోహనసహితంబులునుబుష్పఫలభరితంబులునునై** - దోహన = పితుకుటను; సహితంబులునున్ = కలిగినవి యైన; పుష్ప = పువ్వులు తోను; ఫల = పళ్లు తోను; భరితంబులున్ = నిండినవి; ఐ = అయ్యి; తనర్చు = అతిశయించుచున్న, తరింపజేయుచున్న; **సంతానవనసంతానంబులును** - సంతాన = కల్పవృక్ష; వన = తోటల; సంతానంబులునున్ = సమూహములును; **సమంచితసౌభాగ్యసంపదభిశోభిత** - సమంచిత = చక్కటి; సౌభాగ్య = సౌభాగ్యమును; సంపద = సంపదలతోను; అభి = మిక్కిలి; శోభిత = ప్రకాశించుచున్న; **వాసంతికాకుసుమవిసరపరిమళమిళితగళితమకరందలలితామోదముదితహృదయులై** - వాసంతికా = గురివింద; కుసుమ = పూల; విసర = సమూహముల; పరిమళ = సుగంధము; మిళిత = కలిసి; గళిత = స్రవిస్తున్న; మకరంద = మకరందమును; లలిత = మనోజ్ఞముగ; ఆమోద = ఆశ్వాదించుటచే; ముదిత = ఆనందిత; హృదయులు = హృదయములు కలవారు; ఐ = అయ్యి; **యఖండ** - అఖండ = నిరంతర; **తేజోనిధియగు** - తేజస్ = ప్రకాశమునకు; నిధి = సముద్రము వంటిది; అగు = అయినట్టి; **పుండరీకాక్షుచరిత్రంబులుగ్గడింపలేక** - పుండరీకాక్షు = విష్ణుని {పుండరీకాక్షుడు - పుండరీకము (పద్మము)ల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణుమూర్తి}; చరిత్రంబులున్ = కథలు; ఉగ్గడింపన్ = పూర్తిగా చెప్ప; లేక = లేక; ఖండిత = అసంపూర్ణ; **ఖండితజ్ఞానులయ్యును** - జ్ఞానులు = జ్ఞానములు కలవారు ; అయ్యును = అయినప్పటికిని; **నిరతిశయవిషయసుఖానుభవకారణంబగుటనిందిరాసుందరీరమణచరణసేవావిరమణకారియై** - నిరతిశయ = సాటిలేని; విషయ = ఇంద్రియార్థ విషయములందలి; సుఖ = సుఖమును; అనుభవ = అనుభవించుట అను; కారణంబున్ = కారణములు; అగుటన్ = జరుగుటవలన; ఇందిరాసుందరీరమణ = విష్ణుని {ఇందిరాసుందరీరమణుడు - ఇందిరా (లక్ష్మీ) సుదరీ (దేవియొక్క) రమణుడు (భర్త), విష్ణుమూర్తి}; చరణ = పాదములు; సేవా = సేవించుకొనుట యందు; విరమణ = విరామమును; కారి = కలిగించునది; ఐ = అయ్యి; **యున్నదని** - ఉన్నదని = ఉందని; తలంచి = అనుకొని; **తద్గంధప్రాపకగంధవహునిందిరస్కరించి** - తత్ = ఆ; గంధ = వాసనలను; ప్రాపక = వ్యాపింపజేయు; గంధవాహనిన్ = వాయువును; తిరస్కరించి = తిరస్కరించి; **నారాయణభజనపరాయణులై** - నారాయణ = విష్ణుని {నారాయణుడు - నారములు (నీటి)లో ఉండువాడు, విష్ణుమూర్తి}; భజన = సేవించుట యందు; పరాయణులు = నిష్ఠ

కలవారు; ఐ = అయ్యి; చరియించు = వర్తించు; **సుందరీయుక్తులైన** - సుందరీ = అందమైన స్త్రీలతో; యుక్తులు = కలిసి ఉన్నవారు; ఐన = అయినట్టి; వైమానికులును = విమానముల పై తిరుగువారు ; వైమానిక = వైమానికుల; **మానసోత్సేకంబుగంబారావత** - మానస = మనసులలో; ఉత్సేకంబుగన్ = ఉత్సాహము కలిగించునట్టి; పారావత = పావురములు; హంస = హంసలు; సారస = బెగ్గరు పక్షులు; శుక = చిలుకలు; పిక = కోకిలలు; చాతక = చాతక పక్షులు; తిత్తిరి = తీతువు పిట్టలు; మయూర = నెమళ్ళు; **రథాంగముఖ్య** - రథాంగ = చక్రవాకములు; ముఖ్య = మొదలగు; **విహంగకోలాహలవిరామంబుగానరవిందనయనకథాగానంబులనూనంబుగా** - విహంగ = పక్షుల; కోలాహల = కోలాహలముతో; విరామంబుగాన్ = విరాజిల్లుతుండగా; అరవిందనయన = విష్ణుని {అరవిందనయనుడు - అరవింద (పద్మము)ల వంటి నయనములు కలవాడు, విష్ణువు}; కథా = కథలు; గానంబులు = పాటలు; అనూనంబుగాన్ = నిండుగా; మొరయు = మారుమోగుతున్నదియును; **మదవదిందిందిరసందోహకలిత** - మదవ = మదించిన; ఇందిందిర = తుమ్మెదల; సందోహ = సమూహములతో; కలిత = కూడిన; **పుష్పవల్లీమతల్లికలునునకుంఠితచరిత్రుండైన** - పుష్ప = పూల; వల్లీమత్ = తీగలతో చక్కగా; అల్లికలును = అల్లికలును; అకుంఠిత = సాటిలేని; చరిత్రుండు = వర్తనములు కలవాడు; ఐన = అయినట్టి; **వికుంఠనిలయుని** - వికుంఠ = వైకుంఠమున; నిలయుని = నివసించువాని; **కంఠంబునందేజరిల్లు** - కంఠంబునన్ = మెడలో; తేజరిల్లు = ప్రకాశించు; **విలసితతులసీదామంబుంగనుంగొని** - విలసిత = విలాసవంతమైన; తులసీ = తులసీ; దామంబున్ = మాలను; కనుంగొని = చూసి; **యీ** - ఈ = ఈ; **తులసీదామంబు** - తులసీ = తులసీ; దామంబున్ = మాల; **హరిమంగళగళవిలగ్నంబై** - హరి = విష్ణుని; మంగళ = శుభకరమైన; గళ = మెడలో; విలగ్నంబున్ = చక్కగా వేయబడినది; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండునట్టి; **సౌభాగ్యంబువడయుటకేమితపంబుగావించెనో** - సౌభాగ్యంబున్ = సౌభాగ్యమును; పడయుట = పొందుట; కిన్ = కి; ఏమి = ఏవిధమైన; తపంబున్ = తపస్సును; కావించెనో = చేసినదో; **యని** - అని = అని; **బహూకరించుచందంబుననొప్పు** - బహూకరించు = గౌరవించు; చందంబునన్ = విధముగా; ఒప్పు = ఒప్పి ఉన్న; చందన = కుంకుమ పువ్వులు; మందార = మందారములు; **కుందారవింద** - కుంద = మల్లెలు; అరవింద = తమ్మిపూలు, పద్మములు; పున్నాగ = పన్నాగ పూలు; **నాగవకుళాశోక** - నాగ = పొన్నపూలు; వకుళ = పగడపూలు; అశోక = అశోకములు; **కురవకోత్పల** - కురవక = గురివిందపూలు; ఉత్పల = కలువపూలు; **పారిజాతాది** - పారిజాత = పారిజాతములు; ఆది = మొదలగు; **ప్రసూనమంజరులును** - ప్రసూన = పువ్వుల; మంజరులును = గుత్తులును; **మంజరీపుంజరంజిత నికుంజంబుల యందు నుత్తుంగపీనకుచభార కంపితమధ్యంబులుఁగటితట** - మంజరీ = పూలగుత్తుల; పుంజ = సమూహములతో; రంజిత = ముచ్చటైన; నికుంజంబుల్ = పొదరిళ్ల; అందున్ = లో; ఉత్తుంగ = ఎత్తైన; పీన = పెద్ద; కుచ = స్తనముల యొక్క; భార = బరువుచేత; కంపిత = ఊగుతున్న; మధ్యంబులున్ = నడుములును; కటి = మొల; తటి = ప్రదేశమున; **కనకఘటితమేఖలాకలాపనినదోపలాలిత** - కనక = బంగారముచే; ఘటిత = చేయబడిన; మేఖలా = వడ్డాణములు; కలాప = చేయుచున్న; నినద = చక్కటిశబ్దములచే; ఉపలాలిత = బుజ్జగింపబడుతున్న; **నీలదుకూలశోభిత** - నీల = నీలిరంగు; దుకూల = పట్టువస్త్రములచే; శోభిత = శోభాయమానమైన; **పృథునితంబభరాలసయాన** - పృథు = పెద్ద; నితంబ = పిరుదుల; భర = బరువుచేత; అలస = మెల్లిగా; యాన = ఊగుతూ; **హసితకలహంసమయూర** - హసిత =

వేళాకోళము చేయబడుతున్న ; కలహంస = కలహంస {కలహంస - కలకాలరావము చేయు హంసలు}; మయూర = నెమళ్ల; **గమనంబులునసమశరకుసుమశరవిలసితంబునపహసించు** - గమనంబులున్ = నడకలునూ; అసమశర = మన్మథుని {అసమశరుడు - మామూలువి కాని బాణములు కలవాడు , మన్మథుడు}; కుసుమ = పూల; శర = బాణములను; విలసితంబున్ = విలాసమును; అపహసించు = అపహాస్యము చేయజాలు; **నయనకమలంబులుంగలిగిన** - నయన = కన్నులు అను ; కమలంబులున్ = పద్మములును; కలిగిన = కలిగినట్టి; **సుందరీసందోహంబులందగిలి** - సుందరీ = సుందరీమణుల; సందోహంబులన్ = సమూహములందు; తగిలి = లగ్నమై; **కందర్పకేళీవిహారంబులనానందంబునొందక** - కందర్ప = మన్మథ; కేళీ = కేళి యందు; విహారంబులన్ = విహరించుటలో; ఆనందంబున్ = ఆనందమును; ఒందక = పొందకుండా; ముకుంద = విష్ణుని; **చరణారవిందసేవాపరిలబ్ద** - చరణ = పాదములు అనెడి ; అరవింద = పద్మముల; పరిలబ్ద = చక్కగాలభించిన; **మరకతవైడూర్యహేమమయవిమానారూఢులై** - మరకత = పచ్చలు; వైడూర్య = వైడూర్యములు; హేమ = బంగారములు; మయ = తాపడము చేయబడిన; విమాన = విమానములను; ఆరూఢులు = అధిరోహించినవారు; ఐ = అయ్యి; **హరిదాసులు** - హరి = విష్ణని; దాసులున్ = భక్తులు; విహరించు = తిరుగుతున్న; **పుణ్యప్రదేశంబులునునిందిరాసుందరి** - పుణ్య = పుణ్యవంతమైన; ప్రదేశంబులును = ప్రదేశములును; ఇందిరాసుందరి = లక్ష్మీదేవి; **త్రైలోక్యసౌందర్యఖనియైన** - త్రై = మూడు; లోక్య = లోకములందలి; సౌందర్య = అందములకు; ఖని = నిధి వంటిది; ఐన = అయినట్టి; **మనోహరమూర్తి** - మనోహర = మనోహరమైన; మూర్తిన్ = స్వరూపమును; ధరియించి = స్వీకరించి; **రమణీయరణితమణినూపురచరణారవిందయై** - రమణీయ = అందమైన; రణిత = శబ్దముచేయుచున్న ; మణి = మణిమయ; నూపుర = అందెలు ధరించిన; చరణ = పాదములు అనెడి; అరవింద = పద్మములు కలామె; ఐ = అయ్యి; **నిజహృదయేశ్వరుండైన** - నిజ = తనయొక్క; హృదయేశ్వరుండు = భర్త {హృదయేశ్వరుడు - మనసునందు అధికారము కలవాడు, భర్త}; ఐన = అయిన; సర్వేశ్వరుని = విష్ణుని {సర్వేశ్వరుడు - సర్వులకు (అందరకును) ఈశ్వరుడు (ప్రభువు), విష్ణుమూర్తి}; **మందిరంబునంజాంచల్యదోషరాహిత్యంబుగ** - మందిరంబునన్ = భవనములో; చాంచల్య = చంచలత్వము అను; దోష = దోషము; రాహిత్యంబుగన్ = లేకుండగా; **వర్తిపంగరకమలభ్రమణీకృతలీలాంబుజాతయై** - వర్తింపన్ = ప్రవర్తింస్తుండగా; కర = చేయి అనెడి; కమల = కమలము అందు; భ్రమణీ = తిప్పుట; కృత = చేయబడుతున్న ; లీలా = లీలార్థమైన; అంబుజాత = పద్మము కలామె {అంబుజాతము - అంబువులు (నీటి) అందు పుట్టినది, పద్మము}; ఐ = అయ్యి; **తననీడ** - తన = తనయొక్క; నీడ = నీడ; **కాంచనస్పటికమయకుడ్యప్రదేశంబులంబ్రతిఫలింప** - కాంచన = బంగారము; స్పటిక = స్పటికములు; మయ = తాపిన; కుడ్య = గోడల; ప్రదేశంబులన్ = తలముపై; ప్రతిఫలింపన్ = ప్రతిఫలిస్తుండగా; శ్రీనికేతనుని = విష్ణుని {శ్రీనికేతనునుడు - శ్రీ (సిరికి, లక్ష్మీదేవికి) నికేతనుడు (నివాసమైనవాడు), విష్ణువు}; **నికేతనసమ్మార్జనకైంకర్యంబ** - నికేతన = నివాసమును; సమ్మార్జన = తుడుచుట అను; కైంకర్యంబ = సేవయే {కైంకర్యము - కై (స్వంతచేతుల)తో కర్యము (చేయు) ఊడిగము , సేవ}; **పరమధర్మంబని** - పరమ = అత్యుత్తమమైన; ధర్మంబున్ = చేయతగ్గ పని; అని = అని; తెలుపు = తెలియజేయు; **చందంబునంజూపట్టుచు** - చందంబునన్ = విధముగా; చూపట్టుచూ = కనబడుతున్న ; **నిజవనంబునందనరు** - నిజ = అతని; వనంబునన్ = ఉద్యానవనములో; తనరు = ఒప్పుతున్న ; **సౌరభాభిరామంబులగు** - సౌరభ = సువాసనలతో; అభిరామంబుల్ = మనోజ్ఞములు; అగు = అయినట్టి;

**తులసీదళదామంబులనాత్మనాయకుని** - తులసీ = తులసీ; దళ = దళముల; దామంబులన్ = మాలలతో; ఆత్మ = తమ; నాయకునిన్ = నాయకుడి; **చరణారవిందంబులనర్పించుచు** - చరణ = పాదములు అనెడి ; అరవిందంబులన్ = పద్మములకు; అర్పించుచున్ = సమర్పిస్తూ; **నొసలిమృగమదపుటసలున** - నొసలి = నొసటి; మృగమదపు = కస్తూరి {మృగమదము - కస్తూరి మృగము నుండి తీయబడు ఒక సుగంధద్రవ్యము, కస్తూరి}; టసలునన్ = తిలకము (బొట్టు)నందు; మసలుకొని = అంటుకొని; **తుంపెసలాడు** - తుంపెసలు = తూగుతున్న; కురులును = వెంట్రుకలును; **లలితతిలప్రసూనరుచిరాభనాసందనరు** - లలిత = అందమైన; తిల = నువ్వు; ప్రసూన = పూల; రుచిర = చక్కదనముతో; అభ = మెరుస్తున్న; నాసన్ = ముక్కుతో; తనరు = అతిశయించు; **మోముఁదామరవిమలసలిలంబులఁబ్రతిబింబింప** - మోమున్ = ముఖమును; తామర = తామరపూలు కల; విమల = నిర్మలమైన; సలిలంబులన్ = నీటిలో; ప్రతిబింబింపన్ = ప్రతిఫలించగా; **నిజమనోనాయకుచేతంజుంబితంబగుటగాఁదలంచి** - నిజ = తన యొక్క; మనోనాయకు = భర్త; చేతన్ = చేత; చుంబితంబు = ముద్దుపెట్టుకొన్నది; అగుటగాన్ = అయినట్లు; తలంచి = అనుకొని; **లజ్జావనతవదనయై** - లజ్జా = సిగ్గుతో; అవనత = వంచిన; వదన = మోముకలామె; ఐ = అయ్యి; **యుండంజేయు** - ఉండన్ = ఉండునట్లు; చేయు = చేయగల; **ప్రవాళలతికాకులంబులైన** - ప్రవాళ = పగడపు; లతికా = హారముల; కులంబులు = సమూహములు; ఐన = ఉన్నట్టి; **కూలంబులుగలనడబావులునుగలిగి** - కూలంబులు = గట్టులు; కల = కలిగినట్టి; నడబావులు = దిగుడుబావులును; కలిగి = ఉన్నట్టి; **పుణ్యంబునకు** - పుణ్యంబున్ = పుణ్యమున; కున్ = కు; **శరణ్యంబును** - శరణ్యంబునున్ = రక్షకములును; **ధర్మంబునకు** - ధర్మంబున్ = ధర్మమున; కున్ = కు; **నిర్మలస్థానంబును** - నిర్మల = విమలమైన; స్థానంబునున్ = నివాసమును; **సుకృతమూలంబునకునాలవాలంబుననయి** - సుకృత = పుణ్యములు అను; మూలంబున్ = చెట్టుమొదళ్ళ; కున్ = కు; ఆలవాలంబునున్ = పాదు వంటిదియును; అయి = అయ్యి; **పొలుపొందుచుండు** - పొలుపొందుచున్ = ఒప్పారుతూ; ఉండున్ = ఉండును;

3-508-చ.| **హరివిముఖాత్ములన్యవిషయాదృతచిత్తులుఁబాపకర్ములున్నిరయనిపాతహేతువును** - హరి = విష్ణుని; విముఖ = వ్యతిరేక; ఆత్ములు = భావములు కలవారు; అన్య = ఇతరములైన; విషయ = ఇంద్రియార్థ విషయములందు; ఆదృత = లగ్నమైన; చిత్తులు = మనసుకలవారు; పాప = పాపపు; కర్ములు = పనులుచేయువారు; నిరయ = నరకమున; నిపాత = పడిపోవుటకు; హేతువునున్ = కారణములును; **నింద్యచరిత్రమునైన** - నింద్య = నిందింప తగు; చరిత్రమున్ = వర్తనలుకలదియును; ఐన = అయినట్టి; **దుష్కథా** - దుః = చెడ్డ; కథా = కథల యందు; **నిరతిఁజరించువారలును** - నిరతిన్ = లాలసతో; చరించు = తిరుగుతున్న; వారలునున్ = వారును; నేరరు = శక్యముకాదు; **పొందఁగనిందిరామనోహరచరణారవిందభజనాత్మకులుండెడు** - పొందగన్ = పొందుటకు; ఇందిరామనోహర = విష్ణుని {ఇందిరామనోహరుడు - ఇందిర (లక్ష్మీదేవి) మనోహరుడు (భర్త), విష్ణువు}; చరణా = పాదములు అనెడి; అరవింద = పద్మములను; భజన = సేవించు; ఆత్మకులు = స్వభావము కలవారు; ఉండెడు = ఉండునట్టి; **గొందినారయన్** - గొందిన్ = వీధిని {గొంది - (పాపులు చొరబడుటకు వీలుకాని) సందు, వీధి}; అరయన్ = తరచిచూసిన;

3-509-వ.| **వెండియు** - వెండియున్ = మఱియును;

3-510-చ.| **హరిఁబరమేశుఁగేశవుననంతు** - హరిన్ = విష్ణుమూర్తిని {హరి - సంగములను హరింపజేయువాడు, భగవంతుడు}; పరమేశున్ = విష్ణుమూర్తిని {పరమేశుడు - పరమమైన ఈశుడు, భగవంతుడు}; కేశవున్ = విష్ణుమూర్తిని {కేశవుడు - కేవలము శుభము యైనవాడు, భగవంతుడు}; అనంతున్ = విష్ణుమూర్తిని {అనంతుడు - అంతములేనివాడు, విష్ణువు}; **భజింపఁగ** - భజింపగన్ = పూజించుటకు; **ధర్మతత్త్వధీ** - ధర్మ = ధర్మముయొక్క; తత్వ = లక్షణముల యందు; ధీ = బుద్ధి శక్తి; **పరిణతసాధనంబగు** - పరిణత = పరిపక్వత పొందుటకు ; సాధనంబు = ఉపయోగపడునది; అగు = అయినట్టి; **స్వభావముఁదాల్చిన** - స్వభావమున్ = స్వభావమును; తాల్చిన = ధరించిన; **యట్టి** - అట్టి = అటువంటి; **మర్త్యులా** - మర్త్యులు = మానవులు; ఆ = ఆ; **సరసిజనేత్రుమాయను** - సరసిజనేత్రు = విష్ణుని {సరసిజనేత్రుడు - సరసిజము (పద్మము) లవంటి నేత్రములు కలవాడు, విష్ణువు}; మాయను = మాయవలన; **భృశంబుగ** - భృశంబుగన్ = మిక్కలి; **మోహితులై** - మోహితులు = మోహములో పడినవారు ; ఐ = అయ్యి; **తదంఘ్రిపంకరుహములర్థిమైఁగొలువఁగానమిఁబొందరు** - తత్ = అతని; అంఘ్రి = పాదములు అనెడి; పంకరుహముల్ = పద్మములు; అర్థిమై = కోరువారై; కొలువగన్ = సేవించుట; కానమిన్ = లేకపోవుటచే, తెలియకపోవుటచే; పొందరున్ = పొందరు; **తత్పదంబునన్** - తత్ = ఆ; పదంబునన్ = స్థానమును, లోకమును;

3-511-చ.| **మఱియు** - మఱియున్ = ఇంకనూ; సరోరుహోదరుని = విష్ణుని {సరోరుహోదరుడు - సరోరుహము (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}; **మంగళదివ్యకథానులాప** - మంగళ = శుభకరమైన; దివ్య = దివ్యమైన; కథా = కథలను; అనులాప = ధ్యానించుట చే; **నిర్భరపరితోషబాష్పకణబంధురచారుకపోల** - నిర్భర = పట్టరాని; పరితోష = సంతోషపూర్వక; బాష్ప = కన్నీటి; కణ = బొట్లుతో; బంధుర = నిండిన; చారు = అందమైన; కపోల = చెక్కిళ్ళు; **గద్గదస్వర** - గద్గద = బొంగురుపోయిన; స్వర = గొంతు; **పులకాంకితాంగులగువారలు** - పులకాంకిత = పులకరించిన; అంగులు = దేహములు; అగువారలు = కలవారు; **నిస్పృహచిత్తులత్యహంకరణవిదూరులుందురు** - నిస్పృహ = కోరికలులేని; చిత్తులు = మనసులుకలవారు; అతి = మిక్కలి; అహంకరణ = అహంకారమునకు; విదూరులు = మిక్కలి దూరముగ ఉండువారు; ఉందురు = ఉండెదరు; **సుకర్ములుయుండెడిపుణ్యభూములన్** - సుకర్ములు = పుణ్యాత్ములు {సుకర్ములు - మంచి పనులు చేయువారు, పుణ్యాత్ములు}; ఉండెడి = ఉండునట్టి; పుణ్య = పవిత్రమైన; భూములన్ = ప్రదేశములందు;

3-512-వ.| **అందు** - అందున్ = వానిలో;

3-513-మ.| **వరవైకుంఠపురము** - వర = శ్రేష్టమైన; వైకుంఠ = వైకుంఠము అను; పురము = నగరము; **సారసాకరము** - సారస = సరసులకు; ఆకరము = నెలవైనది; **దివ్యస్వర్ణశాలాంకగోపురహర్మ్యావృతమైన** - దివ్య = మహిమాన్వితమైన; స్వర్ణ = బంగారపు; శాలన్ = శాలల; అంక = గోడలు; గోపుర = గోపురములు; హర్మ్య = మేడలు; ఆవృతము = ఆవరింపబడినది; ఐన = అయినట్టి; **తద్భవనమంభోజంబు** - తత్ = ఆ; భవనము = మందిరము; అంభోజంబున్ = పద్మము; **తన్మందిరాంతరవిభ్రాజితభోగిగర్ణిక** - తత్ = ఆ; మందిర = మందిరము యొక్క; అంతర = లోపల; విభ్రాజిత = విలసిల్లుతున్న; భోగి = ఆదిశేషుడు {భోగి - సర్పము హరి నివాసమున శయ్యగా ఉండునది, ఆదిశేషుడు}; కర్ణిక = పద్మము

యొక్క బొడ్డు; **తదుద్యద్భోగపర్యంకమందిరవొందన్** - తత్ = ఆ; ఉద్యత్ = ఎత్తిన; భోగ = పడగలు కల; పర్యంకము = శయన తల్పము; అందున్ = దానిపై; ఇరవొందన్ = నెలకొని; వసియించు = ఉండు; **మాధవుఁడుదానేపారు** - మాధవుడు = విష్ణుమూర్తి; తాన్ = అతను; ఏపారున్ = అతిశయించును; **భృంగాకృతిన్** - భృంగ = తుమ్మెద; ఆకృతిన్ = వలె;

3-514-వ.| **అంత** - అంతన్ = అంతట;

3-515-మ.| **హరిచేఁబాలితమైన** - హరిన్ = విష్ణుని; చేన్ = చేత; పాలితమున్ = పాలింపబడునది; ఐన = అయినట్టి; **కాంచనవిమానారూఢమైనట్టి** - కాంచన = బంగారు; విమాన = వాహనములందు; ఆరూఢము = అధిష్టించినవారు; ఐనట్టి = అయినట్టి; **సత్పురుషానీకముచేఁదనర్చి** - సత్ = మంచి; పురుష = పురుషుల; అనీకమున్ = సమూహములు; చేన్ = చేత; తనర్చి = విస్తరిల్లిన; **విభవాపూర్ణప్రభావోన్నతింగరమొప్పారు** - విభవా = వైభవములచే; ఆపూర్ణ = నిండిన; ప్రభావ = ప్రాభవముయొక్క; ఉన్నతిన్ = అతిశయముతో; కరము = మిక్కిలి; ఒప్పారు = చక్కగా ఉన్న; **తదీయధామము** - తదీయ = అతని; ధామమున్ = భవనమును; **జగత్కల్యాణమూర్తుల్** - జగత్ = విశ్వమునకు; కల్యాణ = శుభకరమైన; మూర్తుల్ = స్వరూపములు కలవారు; **మునీశ్వరులర్థిన్** - ముని = మునులలో; ఈశ్వరులు = శ్రేష్టులు; అర్థిన్ = కోరి; **నిజయోగశక్తిఁబరితుష్టస్వాంతులై** - నిజ = తమ; యోగశక్తిన్ = యోగశక్తితో; పరితుష్ట = సంతృప్తమైన; స్వాంతులు = హృదయములు కలవారు; ఐ = అయ్యి; **చెచ్చెరన్** - చెచ్చరన్ = శీఘ్రముగా {చెచ్చెర - చెర (వేగము) వంతమైన చెరన్ (వేగము), శీఘ్రము};

3-516-వ.| డాయంజని = చేరవచ్చి;

3-517-చ.| **మరకతరత్నతోరణసమంచితకుడ్యకవాటగేహళీ** - మరకత = పచ్చలు; రత్న = రత్నముల; తోరణ = తోరణములతో; సమంచిత = కూడిన; కుడ్య = గోడలు; కవాట = ద్వారములు; గేహళీ = గుమ్మములు; విరచిత = చక్కగా నిర్మింపబడిన; **షట్సుకక్ష్యలరవిందదళాక్షవిలోకనోత్సవాదరమతినన్యముంగనక** - షట్ = ఆరు (6); సు = మంచి; కక్ష్యలన్ = ఆవరణలను; అరవిందదళాక్ష = విష్ణుని {అరవిందదళాక్షుడు - అరవింద (పద్మము) ల దళా (రేకుల) వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; విలోకన = దర్శించునట్టి; ఉత్సవ = ఉత్సాహముతోకూడిన; ఆదర = ప్రీతి కల; మతిన్ = మనసులతో; అన్యమున్ = ఇతరములను; కనక = చూడక; **దాఁటి** - దాటి = దాటి; **యనంతరకక్ష్య** - అనంతర = తరువాతి; కక్ష్య = ఆవరణ; **యందునిద్దఱనుదదీయపాలురనుదారసమానవయోవిశేషులన్** - అందున్ = అందు; ఇద్దఱన్ = ఇద్దిరిని; తదీయ = దానిని; పాలురన్ = కాపలాకాస్తున్నవారిని; ఉదార = గొప్పవారును; సమాన = సమానమైన; వయో = వయస్సు మొదలగు; విశేషులన్ = ప్రత్యేకతలు కలవారిని;

3-518-సీ.| **కాంచననవరత్నకటకాంగుళీయక** - కాంచన = బంగారము; నవరత్న = నవరత్నముల తోచేసిన {నవరత్నములు - తొమ్మిది జాతుల మణులు, 1 మౌక్తికము (ముత్యము) 2 పద్మరాగము (కెంపు) 3 వజ్రము 4 ప్రవాళము (పగడము) 5 మరకతము (గరుడ పచ్చ, పచ్చ) 6 నీలము 7 గోమేధికము 8 పుష్యరాగము 9 వైడూర్యము}; కటక = కంకణములు;

అంగుళీయక = ఉంగరములు; **హారకేయూరమంజీరధరులఁగమనీయ** - హార = హారములు, దండలు; కేయూర = భుజకీర్తులు; మంజీర = అందెలను; ధరలు = ధరించిన వారు; కమనీయ = ఇంపైన; **సౌరభాగతమత్తమధుకర** - సౌరభ = సువాసనలకు; ఆగత = ఆకర్షింపబడి; మత్త = పరవశించిన; మధుకర = తేనెటీగలచే; **కలితసద్వనమాలికావిరాజితోరస్థ్సలుల** - కలిత = కూడిన; సత్ = మంచి; వన = పూల; మాలికా = మాలలచే; విరాజిత = విలసిల్లుతున్న; ఉరస్థ్సలుల = వక్షస్థలములు కలవారిని; **గదాయుతులను** - గదా = గదలతో; యుతులను = కూడినవారిని; **ఘనచతుర్బాహుల నున్నతోత్సాహమతుల నారూఢరోషానలారుణితాక్షుల** - ఘన = పెద్దపెద్ద; చతుర్ = నాలుగు (4); బాహువులన్ = చేతులున్నవారిని; ఉన్నత = మిక్కిలి; ఉత్సాహ = ఉత్సాహముతోకూడిన; మతులన్ = మనసులుకలవారిని; ఆరూఢ = ఉదయించిన; రోషా = కోపము అను; అనల = అగ్నితో; అరుణిత = ఎఱ్ఱబారిన; అక్షులన్ = కన్నులు కలవారిని; **భ్రూలతాకౌటిల్యఫాలతలుల** - భ్రూ = కనుబొమలు; లతా = తీగలవలె; కౌటిల్య = వంకరలుతిరిగిన; ఫాలతలులన్ = నుదురులు కలవారిని;

3-518.1-తే.| **వేత్రదండాభిరాముల** - వేత్ర = ఫేము; దండ = బెత్తములతో; అభిరాములన్ = అతిశయిస్తున్న వారిని; **వెలయునమ్ముకుందశుద్ధాంతమందిరాళిందభూమినున్న** - వెలయున్ = ప్రకాశిస్తున్న; ఆ = ఆ; ముకుంద = విష్ణుని; శుద్ధాంత = అంతపుర; మందిర = మందిరమునకు; అళింద = దగ్గరి; భూమిన్ = స్థలములో; ఉన్న = ఉన్నట్టి; **యిద్దఱు** - ఇద్దఱన్ = ఇద్దరిని; **సనకాదియోగివరులుసూచుచును** - సనకాది = సనకుడు మొదలగు; యోగి = యోగులలో; వరులు = శ్రేష్టులు; చూచుచున్ = చూస్తూ; **వృద్ధులయ్యునాసుభగమతులు** - వృద్ధులు = పెద్దవారు; అయ్యున్ = అయినప్పటికిని; ఆ = ఆ; సుభగ = సౌభాగ్యముకల; మతులున్ = మనసులు కలవారు;

3-519-క.| **ధీరతఁబంచాబ్దముల** - ధీరతన్ = బుద్ది శక్తికలిగి ; పంచ = ఐదు ( 5); అబ్దముల = సంవత్సరముల వయసుకల; **కుమారకులై** - కుమారకులు = పిల్లలు; ఐ = అయ్యి; **కానఁబడుచు** - కానబడుచున్ = కనబడుతూ; **మనమునశంకంగూరక** - మనమునన్ = మనసులో; శంకన్ = అనుమానమేమియును; కూరక = పొందక, పడక; **చతురాత్మకులనివారితగమనముల** - చతుర = మనోహరమైన; ఆత్మకుల్ = స్వరూపము కలవారు; అనివారిత = వారింపరాని; గమనములన్ = వేగములతో; **డాయవచ్చిననెదురన్** - డాయన్ = దగ్గరకు; వచ్చిన = వచ్చిన; ఎదురన్ = ఎదురుగా;

3-520-క.| **శ్రీలలనేశ్వరదర్శన** - శ్రీలలనేశ్వర = విష్ణుని {శ్రీలలనేశ్వరుడు - శ్రీ (లక్ష్మి) లలన (దేవి) యొక్క ఈశ్వరుడు (భర్త), విష్ణువు}; దర్శన = దర్శనము కై; **లాలసులై** - లాలసులు = మిక్కిలి ఆసక్తికలవారు ; ఐ = అయ్యి; **యేఁగు** - ఏగు = వెళ్ళుతున్న; **బుధలలాములనతిదుశ్శీలతఁదద్వచన** - బుధ = జ్ఞానులలో; లలాములన్ = శ్రేష్టులన్; అతి = మిక్కిలి; దుశ్శీలతన్ = చెడుప్రవర్తనముతో; తత్ = వారి; వచన = మాటలకు; **ప్రతికూలమతింబోవకుండఁగుటిలాత్మకులై** - ప్రతికూల = వ్యతిరేక; మతిన్ = విధముగా; పోవకుండన్ = వెళ్లనీయక; కుటిల = వక్ర; ఆత్మకుల్ = బుద్ది కలవారు; ఐ = అయ్యి;

3-521-క.| వారించిన - వారించినన్ = అడ్డగించిన; వారలు - వారలున్ = వారు; బృందారకులీక్షించుచుండ - బృందారకులు = దేవతలు; ఈక్షించుచున్ = చూస్తూ; ఉండగన్ = ఉండగా; దారుణపటురోషారుణితాంబకులై - దారుణ = భయంకరమైన; పటు = మిక్కిలి; రోషా = కోపముతో; అరుణిత = ఎర్రబారిన; అంబకులు = కన్నులు కలవారు; ఐ = అయ్యి; రొద - రొదన్ = కలకలమును; వారించుచు - వారించుచున్ = అడ్డుకొనుచూ; వారునచటివారును - వారు = వారును; అచటి = అక్కడి; వారున్ = వారును; వినగన్ = వింటుండగా;

3-522-వ.| ఇట్లనిరి - ఇట్లు = ఈవిధముగా; అనిరి = పలికిరి;

3-523-చ.| పరముననంతు - పరమున్ = విష్ణుని {పరము - అందరికన్ననూ పైన ఉన్నవాడు, విష్ణువు}; అనంతున్ = విష్ణుని {అనంతుడు - అంతములేనివాడు, విష్ణువు}; భక్తపరిపాలు - భక్తపరిపాలున్ = విష్ణుని {భక్తపరిపాలుడు - భక్తులను చక్కగా పాలించువానిని , విష్ణువు}; సుహృత్తమునిష్టునీశ్వరేశ్వరు - సుహృత్తమున్ = విష్ణుని {సుహృత్తముడు - మంచి మిత్రుడైన వాడు, విష్ణువు}; ఇష్టున్ = విష్ణుని {ఇష్టుడు - ఇష్టమైనవాడు, విష్ణువు}; ఈశ్వరేశ్వరున్ = విష్ణుని {ఈశ్వరేశ్వరుడు - ప్రభులకెల్లనూ ప్రభువు ఐనవాడు , విష్ణువు}; భజియింపఁగోరి - భజియింపన్ = స్తుతింపను; కోరి = వాంఛించి; యనివారణనిందరుదేర - అనివారణన్ = ఆగక; ఇందన్ = ఇక్కడకు; అరుదేరన్ = రాగా; నిచ్చలున్ = నిత్యమును; భరితముదాత్ములై - భరిత = నిండు; ముత్ = సంతోషముతో కూడిన; ఆత్ములున్ = మనసులు కలవారము; ఐ = అయ్యి; కొలువఁబాయక - కొలువన్ = సేవించుటకు; పాయక = విడువకుండగా; తద్భజనాంతరాయతత్పరమతి - తత్ = ఆ; భజన = సేవించుటను; అంతరాయ = అడ్డుపడ; తత్పర = వలెనను; మతిన్ = బుద్ధితో; మాకునిప్పుడరిపడ్డ - మాకున్ = మాకు; ఇప్పుడు = ఇప్పుడు; అరిపడ్డ = అడ్డుపడుతున్న; దురాత్ముల - దురాత్ములన్ = చెడ్డవారిని; నేఁడుగంటిరే - నేడున్ = ఈరోజు; కంటిరే = చూసారా;

3-524-వ.| అని = అని; మఱియు - మఱియున్ = మరల; సనకసనందనాదులు - సనక = సనకుడు; సనందన = సునందనుడు; ఆదులు = మొదలగువారు; జయవిజయులంజూచి - జయ = జయుడు {జయవిజయులు - వైకుంఠమున విష్ణుమూర్తి యొక్క ద్వారపాలకులు }; విజయులన్ = విజయుడు అనువారలను; చూచి = చూసి; యిట్లనిరి - ఇట్లు = ఈవిధముగా; అనిరి = పలికిరి; మీమనంబుల - మీ = మీ యొక్క; మనంబులన్ = మనసులలో; స్వామిహితార్థంబై - స్వామి = యజమాని; హిత = మేలు; ఆర్థంబున్ = కోరినవారు; ఐ = అయ్యి; నిష్కపటవర్తనులమైన - నిష్కపట = కపటములేని; వర్తనులము = ప్రవర్తన కలవారము; ఐన = అయిన; మాబోఁటులఁగుహకవృత్తిగల - మా = మా; బోటులన్ = వలెనే; కుహక = మోసపూరిత; వృత్తిన్ = వర్తన; కల = కలిగిన; యితరజనంబులు - ఇతర = మిగతా; జనంబులు = జనులు; భగవత్సదనంబుఁబ్రవేశింతురో - భగవత్ = భగవంతుని; సదనంబున్ = భవనమును; ప్రవేశింతురో = ప్రవేశిస్తారేమో; యను - అను = అనే; శంకంజేసి - శంకన్ = అనుమానము; చేసి = వలన; కొందఱంబ్రవేశింపఁజేయుటయుఁగొందఱ - కొందఱన్ = కొందరను; ప్రవేశింపన్ = లోపలకు వెళ్ళనిచ్చుట; చేయుటయున్ = చేయుటయు; కొందఱన్ = కొందరను; వారించుటయు - వారించుటయున్ = అడ్డుకొనుటయును; దౌవారికస్వభావంబని

- దౌవారిక = ద్వారపాలకుల; స్వభావంబున్ = స్వాభావిక లక్షణము; అని = అని; **వారింపదలఁచితిరేనిబ్రశాంతదివ్యమంగళవిగ్రహుండును** - వారింపన్ = ఆపవలెనని; తలచితిరి = అనకొంటిరి; ఏని = అయితే; ప్రశాంతదివ్యమంగళవిగ్రహుండును = విష్ణుమూర్తి {ప్రశాంతదివ్యమంగళవిగ్రహుండు - ప్రశాంతమైన దివ్యమైన మంగళ (శుభ)కరము ఐన విగ్రహుండు (స్వరూపము కలవాడు) , విష్ణువు}; గతవిగ్రహుండును = విష్ణుమూర్తి {గతవిగ్రహుండు - గత (తొలగిన) విగ్రహము (విరోధము) కలవాడు , విష్ణువు}; భగవంతుడును = విష్ణుమూర్తి {భగవంతుడు - మహిమాన్వితుడు, విష్ణువు}; **విశ్వగర్భుండునునైన** - విశ్వగర్భుండును = విష్ణుమూర్తి {విశ్వగర్భుండు - విశ్వము తన గర్భమున (కడుపులో) ఉన్నవాడు, విష్ణువు}; ఐన = అయిన; **యీశ్వరుండు** - ఈశ్వరుండును = విష్ణుమూర్తి {ఈశ్వరుడు - ప్రభుత్వము కలవాడు, విష్ణువు}; **ప్రాప్యంబునుబ్రాపకంబునుబ్రాప్తయునను** - ప్రాప్యంబునున్ = పొందబడినది; ప్రాపకంబున్ = పొందుట; ప్రాప్తియున్ = పొందినది; అను = అనెడి; **భేదశూన్యుండుగావున** - భేద = తేడాలు; శూన్యుండు = లేనివాడును; కావున = కనుక; **మహాకాశంబునందు** - మహాకాశంబున్ = మహాకాశము; అందున్ = లో; **ఘటపటాద్యాకాశంబులు** - ఘట = కుండ; పట = బట్ట; ఆది = మొదలగువాని లోని; ఆకాశంబులున్ = ఆకాశములు; **వేఱులేక** - వేఱు = భేదము; లేక = లేకుండగా; **యేకంబైతోఁచు** - ఏకంబున్ = ఒకటే; ఐ = అయ్యి; తోచు = తెలియు; **చందంబున** - చందంబునన్ = విధముగా; **విద్వాసులగువారమ్మహాత్ముని** - విద్వాంసులు = పండితులు; అగు = అయిన; వారు = వారు; ఆ = ఆ; మహాత్మునిన్ = గొప్పవానిన; **సకలాత్మభేదరహితునింగాఁబొడగందురు** - సకల = సమస్తమైన; ఆత్మ = ఆత్మలనుండి; భేద = వేరు; రహితునింగా = కానివానిగా; పొడగందురు = చూచెదరు; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **లోకంబునందు** - లోకంబున్ = ప్రపంచము; అందున్ = లో; రాజులు = రాజులు; **సాపరాధులైన** - సాపరాధులు = అపరాధముతోకూడినవారు; ఐన = అయినట్టి; **కింకజనంబులనాజ్ఞాపించు** - కింకర = సేవక; జనంబులన్ = జనులను; ఆజ్ఞాపించు = శిక్షించు; **చందంబుననీశ్వరుండు** - చందంబునన్ = విధముగా; ఈశ్వరుండున్ = విష్ణువునూ; దండించునో = శిక్షించునో; **యనుభయంబునంజేసి** - అను = అనెడి; భయంబునన్ = భయము; చేసి = వలన; **వారించితిమని** - వారించితిమి = అడ్డితిమి; అని = అని; **తలంచితిరేని** - తలంచితిరి = అనకొనిరి; ఏని = అయినట్లైతే; **భూసురవేషధారులమైన** - భూసుర = బ్రాహ్మణ {భూసుర - భూమికి సురలు (దేవతలు), బ్రాహ్మణులు}; వేష = వేషమును; ధారులము = ధరించినవారము; ఐన = అయినట్టి; మాకును = మావంటివారికిని; **వైకుంఠనాయకుండైన** - వైకుంఠ = వైకుంఠమునకు; నాయకుండున్ = ప్రభువు; ఐన = అయినట్టి; **సర్వేశ్వరునకునుభేదంబు** - సర్వేశ్వరున్ = విష్ణుని {సర్వేశ్వరుడు - సర్వులకు (అందరకును) ఈశ్వరుడు (ప్రభువు) , విష్ణుమూర్తి}; కున్ = కిని; భేదంబున్ = భేదమే; **లేకుండుటంజేసి** - లేకుండుటన్ = లేకపోవుట; చేసి = వలన; **శంకసేయంబనిలేదు** - శంకన్ = అనుమానము; చేయన్ = పడుటకు; పని = అవసరము; లేదు = లేదు; **ఇట్లగుట** - ఇట్లు = ఈవిధముగా; అగుటన్ = ఉండుట; **యెఱింగి** - ఎఱింగి = తెలిసి; **మందబుద్ధులరై** - మంద = మందగించిన; బుద్ధులరు = బుద్ధికలవారు; ఐ = అయ్యి; **మమ్ముఁవారించిన** - మమ్మున్ = మమ్ములను; వారించినన్ = అడ్డగించిన; **యనుచితకర్ములగు** - అనుచిత = తగని; కర్ములు = పనిచేసినవారు; అగు = అయిన; మీరలు = మీరు; **మదీయశాపార్హులగుదురుగావున** - మదీయ = మాయొక్క; శాప = శాపమునకు; అర్హులు = తగినవారు; అగుదురు = అయి ఉన్నవారు; కావునన్ = కనుక; **భూలోకంబునంగామ** -

భూలోకంబునన్ = భూలోకములో; కామ = కామము; క్రోధ = కోపము; **లోభంబులను** - లోభంబులు = లోభములు; అను = అనెడి; శత్రువులు = శత్రువులు; **బాధింపంబుట్టుండని** - బాధింపన్ = బాధిస్తుండగా; పుట్టుండు = జన్మించండి; అని = అని; పలికిన = శపించిన;

3-525-క.| **వారలు** - వారలున్ = వారు; విని = విని; **తమమనములు** - తమ = తమయొక్క; మనములు = మనసులు; **భూరిస్ఫుటచండకాండపూగంబులచే** - భూరి = బహుమిక్కిలి; స్ఫుట = గట్టి; చండ = భయంకరమైన; కాండ = బాణముల; పూగంబులన్ = సమూహముల; చేన్ = చేతనూ; వారింపరాని = వారింపలేని; భూసుర = బ్రాహ్మణుల; **దారుణవాక్యములకులికి** - దారుణ = కఠినమైన; వాక్యముల్ = పలుకుల; కున్ = కి; ఉలికి = ఉలికిపడి; తల్లడపడుచున్ = తల్లడిల్లుచూ;

3-526-క.| **పరితాపంబునుబొందుచు** - పరితాపంబున్ = బాధ; పొందుచున్ = పడుతూ; **సరసిజలోచనునిభటులు** - సరసిజలోచనుని = విష్ణుని {సరసిజలోచనుడు - సరసిజము (పద్మము) లవంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; భటులు = భృత్యులు; **సనకాదిమునీశ్వరులపదాంబుజములకుంగరమర్థిన్** - సనకాది = సనకుడు మొదలగు {సనకాది - సనకుడు సనందనుడు సనత్కుమారుడు సనత్సుజాతుడు అను బ్రహ్మదేవుని కుమారులు}; ముని = మునులలో; ఈశ్వరుల = శ్రేష్ఠుల; పాద = పాదములు అనెడి; అంబుజముల్ = పద్మములు; కున్ = కి; కరము = మిక్కిలి; అర్థిన్ = శ్రద్ధతో; మ్రొక్కి = నమస్కరించి; **నిటలఘటితాంజలులై** - నిటల = నొసట; ఘటిత = హత్తించిన; అంజలులు = మోడ్చిన చేతులు కలవారు; ఐ = అయ్యి;

3-527-వ.| **ఇట్లనిరి** - ఇట్లు = ఈవిధముగా; అనిరి = పలికిరి;

3-528-మ.| **వరయోగీశ్వరులార** - వర = గొప్ప; యోగి = యోగులలో; ఈశ్వరులారా = శ్రేష్ఠమైన వారా; **మమ్ము** - మమ్మున్ = మమ్ములను; **మదినొవ్వన్** - మదిన్ = మనసునకు; నొవ్వన్ = నొప్పి కలుగునట్లు; **మీరలిట్లన్న** - మీరలు = మీరు; ఇట్లు = ఈవిధముగా; అన్న = పలికిన; **నిష్ఠురవాక్యంబులకింక** - నిష్ఠుర = కఠినమైన; వాక్యంబుల్ = మాటల; కున్ = కి; ఇంకన్ = ఇంక; **మామనములన్** - మా = మా యొక్క; మనములన్ = మనసులలో; **శోకింపగా** - శోకింపగన్ = బాధపడగా; రాదు = అవసరములేదు; **సత్పురుషశ్రేణిఁబరాభవించిన** - సత్ = మంచి; పురుష = పురుషుల; శ్రేణిన్ = సమూహమును; పరాభవించిన = అవమానించిన; **వృథాభూతాత్ములన్** - వృథా = వ్యర్థ; భూతాత్ములన్ = జీవులను; **మమ్ము** - మమ్మున్ = మమ్ములను; మా = మా; **దురితంబింతకుఁదెచ్చె** - దురితంబున్ = పాపము; ఇంతకున్ = ఇంతవరకూ; తెచ్చె = తీసుకొని వచ్చినది; **మీఁద** - మీదన్ = ఇకపైన; **శుభముందూకొందుమేమారయన్** - శుభమున్ = శుభములను; దూకొందుము = అందుకొందుము; మేము = మేము; అరయన్ = తరచిచూసిన;

3-529-వ.| **అదియెట్లంటిరేని** - అది = అది; ఎట్లు = ఏవిధముగా; అంటిరి = అనుచున్నవారు; ఏని = అయినట్లైతే;

3-530-ఉ.| మీకరుణావలోకనసమేతులఁగా - మీ = మీ యొక్క; కరుణ = దయా; అవలోకన = దృక్కులు, చూపులు; సమేతులన్ = కూడినవారము; కాన్ = అగునట్లు; మముఁజేయుఁజిత్తముల్ - మమున్ = మమ్ములను; చేయున్ = చేయవలెనని; చిత్తముల్ = మనసున; దూకొనెనేని = అనిపించినన్; మాచనువుఁద్రోయక - మా = మా యొక్క ; చనువున్ = కోరికను; త్రోయకన్ = తోసిపుచ్చక; యీఁదగుఁగామ - ఈన్ = ఇచ్చుటకు; తగున్ = తగును; కామ = కామము; లోభముల్ = లోభములు; కైకొని = పూని; పుట్టుచోట - పుట్టు = జన్మింపబోవు; చోట = ప్రదేశమున; నవకంజదళాక్షుని = విష్ణుని {నవకంజదళాక్షుడు - నవ (కొత్త, తాజా) కంజము (పద్మము)ల దళము (రేక)ల వంటి అక్షులు (కన్నులు) ఉన్నవాడు , విష్ణువు}; నామవిస్మృతింబైకొనకుండ - నామ = పేరును; విస్మృతిన్ = మరచిపోవుటకు; పైకొనకుండ = లోపడిపోకుండునట్లు; దాననె = దాని వలననే; శుభంబగు - శుభంబున్ = శుభములు; అగున్ = కలుగును; మీఁది - మీది = రాబోవు; మదీయజన్మముల్ - మదీయ = మా యొక్క; జన్మముల్ = జన్మలలో;

3-531-వ.| అనుసమయంబున - అను = అనెడి; సమయంబునన్ = సమయములో;

3-532-మ.| హరి = విష్ణుమూర్తి; సర్వేశుఁడనంతుఁడాకలకలంబాలించి - సర్వేశుడు = విష్ణుమూర్తి {సర్వేశుడు - సర్వులకును ఈశుడు (ప్రభువు), విష్ణువు}; అనంతుడు = విష్ణుమూర్తి {అనంతుడు - అంతములేనివాడు, విష్ణువు}; ఆ = ఆ; కలకలంబున్ = రొదను; ఆలించి = విని; పద్మాలయా = లక్ష్మీదేవితో {పద్మాలయ - పద్మములను నివాసముగా కలామె, లక్ష్మీదేవి}; సరసాలాపవినోదసౌఖ్యముల్ - సరస = సరసమైన; ఆలాప = మాటలాడు కొను; వినోద = వినోదించుట యందలి; సౌఖ్యముల్ = సుఖములను; చాలించి = ఆపివేసి; శుద్ధాంతమందిరమాణిక్యసుగేహళుల్ - శుద్ధాంతమందిర = అంతఃపురము యొక్క {శుద్ధాంతమందిరము - శుద్ధ (స్వచ్ఛమైన) అంత (లోని) మందిరము (భవనము) , అంతఃపురము}; మాణిక్య = మాణిక్యములు పొదిగిన; సు = మంచి; గేహళుల్ = గడపలు; గడచి - కడచి = దాటుకొని; యేతెంచెంబ్రపన్నార్తిసంహారుఁడై - ఏతెంచెన్ = వచ్చెను; ప్రపన్న = ఆశ్రయించినవారి; ఆర్తి = బాధలను; సంహారుడు = నిర్మూలించువాడు; ఐ = అయ్యి; నిత్యవిభూతిశోభనకరుండై - నిత్య = శాశ్వతమైన; విభూతిన్ = వైభవముతో; శోభన = శుభములను; కరుండు = కలిగించువాడు; ఐ = అయ్యి; మానితాకారుఁడై - మానిత = పూజింపబడు; ఆకారుండు = స్వరూపము కలవాడు; ఐ = అయ్యి;

3-533-వ.| మఱియును = ఇంకనూ;

3-534-చ.| శరనిధికన్యకామణియు = లక్ష్మీదేవియును {శరనిధికన్యకామణి - శరము (నీరు) కి నిధి వంటివాని, సముద్రుని కన్యకామణి (శ్రేష్ఠమైన పుత్రిక) , లక్ష్మీదేవి}; సంభ్రమమొప్పఁగఁదోడరా - సంభ్రమము = ఆశ్చర్యము; ఒప్పన్ = కలుగగా; తోడన్ = కూడా; రాన్ = వస్తుండగా; మనోహర నిజలీలమైఁ బరమహంసము నీశ్వరవంద్యపాద పంకరుహములన్ - మనోహర = మనోహరమైన; నిజ = తన; లీలమై = లీలతో; పరమహంస = పరమహంసలచేత; ముని = మునులలో; ఈశ్వర = శ్రేష్ఠులచేత; వంద్య = నమస్కరింపబడు; పాద = పాదములు అనెడి; పంకరుహములన్ = పద్మములను

{పంకరుహము - నీట పుట్టునది, పద్మము}; వినూత్నమణికాంచన నూపురమంజుఘోషముల్ - వినూత్న = సరికొత్త; మణి = మణులు పొదిగిన; కాంచన = బంగారు; నూపుర = అందెల; మంజు = మృదువైన; ఘోషముల్ = సవ్వడి; వరుసఁజెలంగనార్యజనవంద్యుఁడు - వరుసన్ = క్రమముగా; చెలంగన్ = చెలరేగగా; ఆర్య = పూజ్యులైన; జన = జనులచే; వంద్యుడు = సేవింపబడువాడు; యోగిజనైకసేవ్యుఁడై - యోగి = యోగులైన; జన = జనులు; ఏక = అందరకును; సేవ్యుండు = సేవింపబడువాడు; ఐ = అయ్యి;

3-535-చ.| కరమణిహేమకంకణనికాయఝుణంకృతులుల్లసిల్లనచ్చరలిడు - కర = చేతి; మణి = మణులు పొదిగిన; హేమ = బంగారు; కంకణ = కంకణములు, కడియములు; నికాయ = సమూహముల; ఝుణంకృతులు = ఝుణ (గణగణ)యనే రవములు; ఉల్లసిల్ల = అతిశయింపగా; అచ్చరలు = అప్సరసలు; ఇడు = సేవించు; హంసపక్షసితచామరగంధవహోచ్చలత్సుధాకరరుచిరాతపత్రసుభగప్రవిలంబితహారవల్లరీసరసగళత్తుషారకణజాలవిరాజిత మంగళాంగుడై - హంస = హంసల; పక్ష = రెక్కల ఈకలతో చేసిన; సిత = తెల్లని; చామర = చామరములు నుండి; గంధవహ = వీచు గాలులకు {గంధవాహుడు - వాసనలను మోసుకెళ్ళు వాడు, వాయువు}; ఉచ్చలత్ = పైకెగురుతున్న; సుధాకర = చంద్రుని {సుధాకరుడు - సుధా (వెన్నెల)ను కరుడు చేయువాడు, చంద్రుడు}; రుచిర = వంటి ప్రకాశమానమైన; ఆతపత్ర = గొడుగు; సుభగ = అలంకారముగా; ప్రవిలంబిత = చక్కగా వేల్లాడుతున్న; హార = ముత్యాలహారముల; వల్లరీ = వరుసలు అను; సరస = చక్కగా; గళత్ = జారుతున్న; తుషార = మంచు; కణ = బిందువుల; జాల = సమూహముచే; విరాజిత = విలసిల్లుతున్న; మంగళ = శుభకరమైన; అంగుడు = దేహము కలవాడు; ఐ = అయ్యి;

3-536-వ.| మఱియును = ఇంకనూ;

3-537-సీ.| నిఖిలమునీంద్రవర్ణితసస్మితప్రసన్నాననాంబుజముచేనలరువాఁడు - నిఖిల = సమస్తమైన; ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్టులచేత; వర్ణిత = కీర్తింపబడు; సస్మిత = చిరునవ్వుతో కూడిన; ప్రసన్న = ప్రసన్నమైన; ఆనన = మోము అనెడి; అంబుజము = పద్మము; చేన్ = చేత; అలరువాడు = ఒప్పువాడు; విశ్రుతస్నేహార్ద్రవీక్షణనిజభక్తజనగుహాశయుఁడనఁదనరువాఁడు - విశ్రుత = ప్రసిద్దికెక్కిన; స్నేహ = ప్రేమతో; ఆర్ద్ర = చెమ్మగిలిన; వీక్షణ = కన్నులు కల; నిజ = తన; భక్త = భక్తులైన; జన = జనుల; గుహా = హృదయములందు; ఆశయుడు = నివసించువాడు; అనన్ = అనగా; తనరువాడు = అతిశయించువాడు; మానితశ్యామాయమానవక్షముననంచితవైజయంతి - మానిత = గౌరవింపబడిన; శ్యామా = నల్లని; అయమాన = రంగుకల; వక్షమునన్ = వక్షస్థలమున; అంచిత = అలంకరింపబడిన; వైజయంతి = వైజయంతి అను మాలచేత; రాజిల్లువాఁడు - రాజిల్లువాడు = విరాజిల్లువాడు; నతజనావనకృపామృతతరంగితములై - నత = స్తుతిస్తున్న; జన = జనులు అను; అవన = రక్షించునట్టి; కృపా = దయఅను; అమృత = అమృతతో; తరంగితములు = తొణుకుచున్నవి; ఐ = అయ్యి; భాసిల్లు = ప్రకాశించు; లోచనాబ్జములవాఁడునఖిలయోగీంద్రజనసేవ్యుఁడైనవాఁడు - లోచన = కన్నులు అను;

అబ్జములవాడున్ = పద్మములుకలవాడును; అఖిల = సమస్తమైన; యోగి = యోగులలో; ఇంద్ర = ఉత్తములైన; జన = జనులచే; సేవ్యుండు = సేవింపబడువాడు; ఐన = అయిన; వాడు = వాడు;

3-537.1-తే.| **సాధుజనముల** - సాధు = మంచి; జనములన్ = జనులను; **రక్షింపఁజాలువాడు** - రక్షింపన్ = రక్షించుటకు; చాలువాడు = సమర్థుడు; **భువనచూడావిభూషయై** - భువన = సకల భువనములకు; చూడావిభూష = శిరోమణి అను ఆభరణము వంటిది; ఐ = అయ్యి; **భూరిమహిమ** - భూరి = గొప్ప; మహిమన్ = మహిమతో; మించు = అతిశయించు; **వైకుంఠపురము** - వైకుంఠ = వైకుంఠము అను ; పురమున్ = పురమునకు; **భూషించువాఁడు** - భూషించువాడు = ఆభరణము వంటివాడు;

3-538-సీ.| **కటివిరాజితపీతకౌశేయశాటితో** - కటి = మొలప్రాంతమున; విరాజిత = విరాజిల్లుతున్న; పీత = పచ్చని; కౌశేయ = పట్టు; శాటి = వస్త్రము; తోన్ = తో; **వితతకాంచీగుణద్యుతి నటింప నాలంబి కంఠహారావళీ ప్రభలతోఁ గౌస్తుభరోచులు గ్రందుకొనఁగ** - వితత = మించుతున్న; కాంచీగుణ = మొలతాడు; ద్యుతి = ప్రకాశము; నటింపన్ = విరజిమ్ముతుండగా; ఆలంబి = వేలాడే; కంఠ = మెడలోని; హార = హారముల; ఆవళి = వరుసలు యొక్క; ప్రభలన్ = ప్రకాశము; తోన్ = తో; కౌస్తుభ = కౌస్తుభమణి; రోచులు = కాంతులు; క్రందుకొనగన్ = కమ్ముకొనగా; **నిజకాంతిజితతటిద్వ్రజకర్ణకుండలరుచులు** - నిజ = తన; కాంతి = ప్రకాశముచే; జిత = జయింపబడిన; తటిత్ = మెరుపుతీగల; వ్రజ = సమూహములు కల; కర్ణ = చెవి; కుండల = కుండలముల; రుచులు = కాంతి; **గండద్యుతుల్** - గండ = చెక్కిళ్ల; ద్యుతుల్ = కాంతులు; **ప్రోదిసేయ** - ప్రోదిసేయన్ = కలిసిపోగా; **మహనీయ నవరత్నమయ కిరీటప్రభానిచయంబు** - మహనీయ = గొప్ప; నవరత్న = నవరత్నములు {నవరత్నములు - తొమ్మిది జాతుల మణులు, 1 మౌక్తికము (ముత్యము) 2 పద్మరాగము (కెంపు) 3 వజ్రము 4 ప్రవాళము (పగడము) 5 మరకతము (గరుడ పచ్చ, పచ్చ) 6 నీలము 7 గోమేధికము 8 పుష్యరాగము 9 వైడూర్యము}; మయ = పొదిగిన; కిరీట = కిరీటము యొక్క; ప్రభా = కాంతుల; నిచయంబున్ = సమూహములు; **దిక్కులనిండఁబర్వ** - దిక్కులన్ = నలుదిక్కులను {నలుదిక్కులు - తూర్పు దక్షిణము పడమర ఉత్తరములు}; నిండ = నిండుగా; పర్వన్ = వ్యాపించగా;

3-538.1-తే.| **వైనతేయాంసవిన్యస్తవామహస్త** - వైనతేయ = గరుత్మంతుని {వైనతేయుడు - వినతా దేవి యొక్క పుత్రుడు, గరుత్మంతుడు}; అంస = మూపుపై; విన్యస్త = ఉంచబడిన; వామ = ఎడమ; హస్త = చేతికి; **కలితకేయూరవలయకంకణములొప్పనన్యకరతలభ్రమణీకృతానుమోదసుందరాకారలీలారవిందమమర** - కలిత = ఉన్నట్టి; కేయూర = భుజకీర్తులు; వలయ = మురుగులు; కంకణముల్ = కంకణములు; ఒప్పన్ = ఒప్పియుండగా; అన్య = ఇంకొక; కరతల = అరచేతిలో; భ్రమణీ = తిప్పుతూ; కృతా = ఉన్నట్టి; అనుమోద = సంతోషముతో కూడిన; సుందర = అందమైన; ఆకార = ఆకారముతో; లీలన్ = లీలకైన; అరవిందము = పద్మము; అమరన్ = అమరి ఉండగా;

3-539-వ.| **మఱియుఁజరణారవిందమంజుకింజల్కపుంజప్రభారంజితతులసీ** - మఱియున్ = ఇంకనూ; చరణా = పాదములు అనెడి; అరవింద = పద్మముల; మంజు = మనోహరమైన; కింజల్క = కేసరముల; పుంజ = గుత్తుల; ప్రభా =

కాంతులచే; రంజిత = ప్రకాశిస్తున్న; తులసీ = తులసి యొక్క; **మరందబంధురగంధానుబంధసుగంధిగంధవహాస్వాదకలితసేవాతత్పరులై** - మరంద = మకరందముతో; బంధుర = నిండిన; గంధా = సువాసనలుతో; అనుబంధ = కూడిన; సుగంధి = సువాసన కల; గంధవహ = వాయువును; ఆస్వాద = ఆస్వాదించుటచే; కలిత = కలిగిన; సేవా = సేవాభావము నందు; తత్పరులు = నిమగ్నులు; ఐ = అయ్యి; చనుదెంచు = వచ్చుచున్న; **యోగీంద్రులకు** - యోగి = యోగులలో; ఇంద్రుల = ఉత్తముల; కున్ = కు; **మానసానందకారియు** - మానస = మనసునకు; ఆనంద = ఆనందమును; కారియున్ = కలిగించునదియును; **బహిఃకరణాంతఃకరణపరితోషప్రకీర్ణరోమాంచరుచిదాయకంబును** - బహిఃకరణ = బాహ్యేంద్రియములకు; అంతఃకరణ = అంతరింద్రియములకు; పరితోష = సంతోషముతో కూడిన; ప్రకీర్ణ = వ్యక్తమగు; రోమాంచ = గగుర్పాటుతో కూడిన; రుచి = కాంతిని; దాయకంబునున్ = కలుగజేయునదియును; **ప్రభాపూర్తియుక్తంబుననగు** - ప్రభా = కాంతితో; పూర్తి = నిండుతనముతో; యుక్తంబునున్ = కూడినదియును; అగు = అయిన; **మూర్తితోడ** - మూర్తి = స్వరూపము; తోడన్ = తో; **నిజసౌందర్యవరకళావినిర్జిత** - నిజ = తన; సౌందర్య = అందము యొక్క; వర = శ్రేష్ఠమైన; కళా = కళచే; వినిర్జిత = చక్కగా జయింపబడిన; **శ్రీరమణీసౌందర్యభాసమానుండగుచుఁబాదచారియై** - శ్రీరమణీ = లక్ష్మీదేవి; సౌందర్య = సౌందర్యముతో; భాసమానుండు = ప్రకాశించువాడు; అగుచున్ = అవుతూ; పాదచారి = కాలినడకను వచ్చువాడు; ఐ = అయ్యి; **యఖిలవిశ్వగురుండైన** - అఖిల = సమస్తమైన; విశ్వ = విశ్వమునకును {విశ్వగురుడు - జగద్గురువు, విష్ణువు}; గురుండు = గురువు; ఐన = అయిన; సర్వేశ్వరుండు = విష్ణుమూర్తి {సర్వేశ్వరుడు - సర్వులకు (అందరకును) ఈశ్వరుడు (ప్రభువు), విష్ణుమూర్తి}; **వేంచేసెనప్పుడు** - వేంచేసెన్ = వచ్చెను; అప్పుడు = అప్పుడు;

3-540-చ.| **స్థిరశుభలీలనట్లరుగుదెంచిన** - స్థిర = శాశ్వతమైన; శుభ = శుభము; లీలన్ = వలె; అట్లు = ఆవిధముగా; అరుగుదెంచిన = వచ్చిన; **యవ్విభు** - ఆ = ఆ; విభు = ప్రభువు యొక్క; **విద్రుమారుణాధర** - విద్రుమ = పగడమువంటి; అరుణా = ఎర్రటి; అధర = పెదవి అను; **నవపల్లవస్ఫుర దుదంచితకుంద రుచిస్మితైక సుందరవదనారవిందము** - నవపల్లవ = చిగురుకొమ్మకు; స్ఫురత్ = మొలకెత్తి; ఉదంచిత = ఉదయిస్తున్న; కుంద = మల్లెమొగ్గ; రుచిత్ = కాంతికల; స్మిత = చిరునవ్వులు; ఏక = నిండిన; సుందర = చక్కటి; వదన = మోము అనెడి; అరవిందము = పద్మమును; **ముదంబునఁదప్పక** - ముదంబునన్ = సంతోషముతో; తప్పక = అవశ్యము; చూచి = చూసి; **యమ్మునీశ్వరులు** - ఆ = ఆ; ముని = మునులలో; ఈశ్వరులు = ఉత్తములు; **నిజాత్మలందనివిసాలక** - నిజ = తమ; ఆత్మలన్ = మనసులలో; తనివి = తృప్తి; చాలక = తీరక; **వెండియుఁజూచిరిమ్ముల‌న్** - వెండియున్ = మరల; చూచిరి = చూసిరి; ఇమ్ములన్ = మరింత స్పష్టముగా;

3-541-చ.| **సునిశితభక్తిఁదన్ముఖముఁజూచిన** - సునిశిత = మిక్కిలి వాడియైన; భక్తిన్ = భక్తితో; తత్ = అతని; ముఖమునన్ = మోమును; చూచిన = చూసినట్టి; **చూడ్కులుద్రిప్పలేకయుం గనుఁగొని రెట్టకేలకు నకల్మషభక్తవిధూత ఖేదముల్** - చూడ్కులున్ = చూపులను; త్రిప్పలేకయున్ = తిప్పుకొనలేకపోయినను; కనుగొనిరి = చూడగలిగిరి; ఎట్టకేలకున్ = చివరకి; అకల్మష = నిర్మలమైన, మలినము లేని; భక్త = భక్తుల; విధూత = పోగొట్టబడిన; ఖేదముల్ =

దుఃఖములను; మునిజనచిత్తమోదములు - ముని = మునులైన; జన = జనుల; చిత్త = మనసులకు; ఆమోదముల్ = సంతోషమును కలిగించునవియును; ముక్తినివాసకవాటభేదముల్ - ముక్తి = మోక్షము అను ; నివాస = గృహముల; కవాట = ద్వారములను; భేదములు = తెరచునవియును; వినుతవినూత్ననూపురితవేదములమ్మహనీయుపాదముల్ - వినుత = స్తుంతిపబడిన; వినూత్న = సరికొత్త; నూపురిత = అందెలుగా; వేదముల్ = వేదములు కలవి యైన; ఆ = ఆ; మహనీయు = గొప్పవాని; పాదముల్ = పాదములు;

3-542-చ.| కని = చూసి; నఖపద్మరాగమణికాంతివిభాసితపాదపద్మముల్మనముల - నఖ = గోర్లు అనెడి ; పద్మరాగ = పద్మరాగము అను; మణి = రత్నముల; కాంతి = ప్రకాశముచే; విభాసిత = విలసిల్లుతున్న ; పాద = పాదములు అనెడి; పద్మముల్ = పద్మములను; మనముల = మనసుల; యందుఁగీల్కొలిపి - అందున్ = లో; కీల్కొలిపి = హత్తించుకొని; లబ్ధమనోరథయుక్తులై - లబ్ధ = లభించిన; మనోరధ = కోరికలుతో; యుక్తులు = కూడినవారు; ఐ = అయ్యి; పునఃపునరభివందనంబులు - పునఃపునః = మరలమరల; అభివందనంబులున్ = చక్కటి నమస్కారములు; విభూతిదలిర్పనొనర్చి - విభూతిన్ = వైభవములు; తలిర్పన్ = చిగురొత్తగా; ఒనర్చి = చేసి; యోగమార్గనిరతచిత్తులున్ - యోగ = యోగ; మార్గ = విధానములో; నిరత = లగ్నమైన; చిత్తులున్ = మనసులు కలవారైనను; వెదకి = వెదకియును; కానఁగలేని - కానగలేని = చూడలేని; మహానుభావునిన్ = గొప్పవానిని;

3-543-క.| మానసమున - మానసమునన్ = మనసులలో; నిలిపిరి = స్థిరపరచుకొనిరి; తద్ధ్యానాస్పదుఁడైనవానిఁదత్త్వజ్ఞులకుంగాననగువాని - తత్ = వారి; ధ్యాన = ధ్యానమే; ఆస్పదుడు = నివాసముగాకలవాడు; ఐన = అయినట్టి; వానిన్ = వానిని; తత్త్వజ్ఞులు = తత్త్వజ్ఞానము కలవారు; కున్ = కు; కానన్ = చూచుటకు; అగు = అయ్యే; వానిన్ = వానిని; భక్తజనానందకరైకమూర్తినలరినవానిన్ - భక్త = భక్తులు ఐన ; జన = జనులకు; ఆనంద = ఆనందమును; కర = చేయుటయే; ఏక = సర్వమైన; మూర్తిన్ = స్వరూపముతో; అలరిన = ఒప్పిన; వానిన్ = వానిని;

3-544-వ.| మఱియుంజక్షురింద్రియగ్రాహ్యంబగు - మఱియు = ఇంకను; చక్షుర్ = చూచు; ఇంద్రియ = ఇంద్రియమునకు; గ్రాహ్యంబు = గ్రహించగలది; అగు = అయిన; దివ్యమంగళవిగ్రహంబు - దివ్య = దివ్యమైన; మంగళ = శుభకరమైన; విగ్రహంబు = స్వరూపము; ధరియించి = ధరించి; యున్న - ఉన్న = ఉన్నట్టి; పురుషోత్తమునుదాత్తతేజోనిధింజూచి - పురుషోత్తమున్ = నారాయణుని {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు, విష్ణువు}; ఉదాత్తతేజోనిధిన్ = నారాయణుని {ఉదాత్తతేజోనిధి - గొప్పతేజస్సునకు నిధివంటివాడు, విష్ణువు}; చూచి = చూసి; సనకాదులిట్లని - సనక = సనకుడు; ఆదులు = మొదలగువారు; ఇట్లని = ఈవిధముగ; స్తుతియించిరి = స్తోత్రము చేసిరి;

3-545-చ.| వనజదళాక్ష = నారాయణ {వనజదళాక్షుడు - వనజ (పద్మము) యొక్క దళ (రేకు) వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; భక్తజనవత్సల - భక్తవత్సల = నారాయణ {భక్తవత్సలుడు - భక్తుల ఎడ వాత్సల్యముకలవాడు, విష్ణువు}; దేవ = నారాయణ {దేవుడు - భగవంతుడు, విష్ణువు}; భవత్సుతుండు - భవత్ = మీకు; సుతుండు = పుత్రుడు; మజ్జనకుఁడునైన -

మత్ = మాకు; జనకుడున్ = తండ్రియు; ఐన = అయిన; పంకరుహజాతుడు = బ్రహ్మదేవుడు {పంకరుహజాతుడు - పంకరుహము (పద్మము)నందు పుట్టిన వాడు , బ్రహ్మదేవుడు}; మాకు = మాకు; రహస్యమొప్పఁజెప్పిన - రహస్యము = దాచుకొనుటకు; ఒప్పన్ = ఒప్పియుండునట్లుగా; చెప్పిన = చెప్పినట్టి; భవదీయమంగళగభీరపరిగ్రహవిగ్రహంబుమేమనయముఁజూడఁగంటిమి - భవదీయ = నీయొక్క; మంగళ = శుభకరమైన; గభీర = గంభీరమైన; పరిగ్రహ = స్వీకరించిన; విగ్రహంబున్ = స్వరూపమును; మేము = మేము; అనయంబు = తప్పక; చూడఁగంటిమి = చూడగలిగితిమి; కృతార్థులమైతగమంటిమీశ్వరా - కృతార్థులము = ధన్యులము; ఐ = అయ్యి; తగ = చక్కగా; మంటిమి = బతికితిమి; ఈశ్వరా = నారాయణుడా {ఈశ్వరుడు - ప్రభువు, విష్ణువు};

3-546-సీ.| దేవ = నారాయణ {దేవుడు - భగవంతుడు, విష్ణువు}; దుర్జనులకు - దుర్జనుల్ = చెడ్డవారి; కున్ = కి; భావింప - భావింపన్ = పరిశీలించిన; హృదయసంగతుఁడవై - హృదయ = హృదయము; సంగతుడవు = లోపల ఉండువాడవు; ఐ = అయ్యి; యుండియుఁగానఁబడవు - ఉండియున్ = ఉండినప్పటికిని; కానఁబడవు = కనబడవు; కడఁగి - కడగి = పూని; నీ = నీ; దివ్యమంగళవిగ్రహంబునఁజేసి - దివ్య = దివ్యమైన; మంగళ = శుభప్రదమైన; విగ్రహంబున్ = స్వరూపము; చేసి = వలన; సమంచితాశ్రితులనెల్లఁజేకొని - సమంచిత = చక్కటి పూజనీయులైన; ఆశ్రితులన్ = ఆశ్రితులను; ఎల్లన్ = అందరను; చేకొని = చేపట్టి; సంప్రీతచిత్తులఁగాఁజేయుదతిశయకారుణ్యమతిఁదనర్చి - సంప్రీతి = సంతృప్త; చిత్తులన్ = మనసుకలవారిని; కాన్ = అగునట్లు; చేయుదు = చేసెదవు; అతిశయ = అత్యధికమైన; కారుణ్య = దయదల; మతిన్ = మనసుతో; తనర్చి = విజృంభించి; కమలాక్ష = నారాయణ {కమలాక్షుడు - కమలముల వంటి కన్నులున్నవాడు, విష్ణువు}; సర్వలోకప్రజాధిప = నారాయణ {సర్వలోకప్రజాధిపుడు - సమస్తమైన లోకముల ప్రజలకును ప్రభువు , విష్ణువు}; భవదనుసరణాభిలాషానులాప - భవత్ = నిన్ను; అనుసరణ = అనువర్తించు; అభిలాష = కోరిక; అనులాప = మననము వలని;

3-546.1-తే.| విదితదృఢభక్తియోగప్రవీణులగుచునర్థిమై - విదిత = స్పష్టమైన; దృఢ = గట్టి; భక్తియోగ = భక్తియోగమున; ప్రవీణులు = మిక్కిలినేర్పుకలవారు; అగుచున్ = అవుతూ; అర్థిమై = కోరి; వీతరాగులైనట్టి - వీతరాగులము = వైరాగ్యముకలవారము; ఐనట్టి = అయినటువంటి; యోగిజనమనఃపంకజాత - యోగి = యోగులైన; జన = జనుల యొక్క; మనస్ = మనసు అను; పంకజాతన్ = పద్మమున; నిషణ్ణమూర్తివని - నిషణ్ణమూర్తివి = నివసించువాడవు; అని = అని; యెఱుంగుదురయ్య - యెఱుగుదురు = తెలియుదురు; అయ్య = తండ్రి; నిన్నాత్మవిదులు - నిన్ను = నిన్ను; ఆత్మవిదులు = ఆధ్యాత్మికవేత్తలు {ఆత్మవిదులు - పరమాత్మ విద్య తెలిసినవారు, ఆధ్యాత్మికవేత్తలు};

3-547-క.| యుక్తిందలఁప - యుక్తిన్ = తగినట్లుగా; తలంప = పరిశీలించి చూసిన; భవద్వ్యతిరిక్తములైనట్టి - భవత్ = నీకంటెను; వ్యతిరిక్తములు = వేరైనవి; ఐనట్టి = అయినటువంటి; యితరదృఢకర్మంబుల్ - ఇతర = ఇతరమైన; దృఢ = గట్టి; కర్మంబులు = కర్మమములు; ముక్తిదములయిన - ముక్తిదములు = ముక్తినిచేకూర్చునవి; అయిన = అయినట్టి; నీ

= నీయొక్క; పద = పాదముల; భక్తులు = భక్తులు; **తత్కర్మములనుబాటింపరిలన్** - తత్ = ఆ; కర్మములను = కర్మములను; పాటింపరు = చేయరు; ఇలన్ = ఈ భూమిపైన;

3-548-ఉ.| **కావునగీర్తనీయగతకల్మషమంగళతీర్థకీర్తిసుశ్రీవిభవప్రశస్తసుచరిత్రుఁడవైన** - కావున = అందుచేత; కీర్తనీయ = స్తుతించదగ్గ; గత = పోగొట్టబడిన; కల్మష = పాపములు; మంగళ = శుభకరమైన; తీర్థ = పావనకరమైన; కీర్తి = యశస్సు; సుశ్రీ = మంచిసౌభాగ్యము; విభవ = వైభవములతో; ప్రశస్త = గొప్ప; సుచరిత్రుడవు = మంచిచరిత్రగలవాడవు; ఐన = అయిన; **భవత్పాదాబ్జసేవావిమలాంతరంగబుధవర్గమనర్గళభంగినన్యమున్** - భవత్ = నీయొక్క; పాద = పాదములు అనెడి; అబ్జ = పద్మముల {అబ్జము - నీటపుట్టినది, పద్మము}; సేవా = సేవించు; విమల = నిర్మలమైన; అంతరంగ = మనసులు కల; బుధ = జ్ఞానుల; వర్గము = సముదాయము; అనర్గళ = ఎడతెగని; భంగిన్ = విధముగ; అన్యమున్ = ఇతరమైన; **భావమునందలంచునె** - భావమునన్ = మనసులో; తలంచునె = తలుస్తారా ఏమి; కృపాగుణభూషణ = నారాయణ {కృపాగుణభూషణుడు - దయాగుణమే అలంకారముగ కలవాడు, విష్ణువు}; పాపశోషణా = పాపములను పోగొట్టువాడు;

3-549-చ.| **పరమతపోవిధూతభవపాపులమై** - పరమ = ఉత్తమమైన; తపస్ = తపస్సువలన; విధూత = క్షాళనము చేయబడిన; భవ = సాంసారిక; పాపులము = పాపములు కలవారము; ఐ = అయ్యి; చరియించు = వర్తించుచుండు; **మాకు** - మాకున్ = మాకు; **నేఁడరయ** - నేడు = ఈరోజు; అరయ = చూడగా; **భవత్పదాశ్రితులనల్గి** - భవత్ = నిన్ను; ఆశ్రితులన్ = ఆశ్రయించిన వారిని; అల్గి = కోపించి; శపించిన = శాపము పెట్టిన; **భూరిదుష్కృతస్ఫురణనసత్పథైకపరిభూతులమై** - భూరి = అతిమిక్కిలి; దుష్కృత = చెడ్డపనిగా; స్ఫురణన్ = వ్యక్తమగుచున్న; అసత్ = చెడు; పథ = మార్గములలో; ఏక = ప్రముఖమైనదానిని; పరిభూతులము = పట్టినవారము; ఐ = అయ్యి; **నిజధర్మహానిగా** - నిజ = స్వీయ; ధర్మ = ధర్మమునకు; హానిగా = కలిగినభంగమువలన; **నిరయమునొందవలసె** - నిరయమున్ = నరకమును; ఒందన్ = పొంద; వలసె = వలసి వచ్చినది; **నేరమువెట్టక** - నేరము = తప్పు; పెట్టక = పట్టక; **మమ్ముఁగావవే** - మమ్మున్ = మమ్ములను; కావవే = కాపాడుము;

3-550-చ.| **కరమనురక్తి** - కరము = మిక్కిలి; అనురక్తిన్ = ఆపేక్షతో; **షట్పదముగమ్రసుగంధమరందవాంఛచేఁదరమిడి** - షట్పదము = తుమ్మెద; కమ్ర = కమ్మని; సుగంధ = సువాసన కల; మరంద = మకరందముపై; వాంఛన్ = కోరికతో; తరమిడి = మధించబడి; **శాతకంటకవృతస్ఫుటనవ్యతర** - శాత = వాడియైన; కంటక = ముండ్లతో; ఆవృత = ఆవరింపబడిన; స్ఫుటత్ = విరబూస్తున్న; నవ్యతర = బాగాతాజా {నవ్యము - నవ్యతరము - నవ్యతమము}; **ప్రసూనమంజరులను** - ప్రసూన = పూల; మంజరులను = గుత్తులను; **డాయు** - డాయున్ = చేరు; **పోల్కిని** - పోల్కిన్ = విధముగ; **భృశంబగు** - భృశంబు = అధికము; అగు = అయిన; విఘ్నములన్ = విఘ్నములను; **జయించునీ** - జయించు = జయించునటువంటి; నీ = నీ యొక్క; **చరణసరోజముల్గొలువ** - చరణ = పాదములు అనెడి; సరోజముల్ = పద్మములు {సరోజములు - సరసున జ(పుట్టునవి) ములు}; కొలువన్ = సేవించుటకు; **సమ్మతి** - సమ్మతిన్ =

ఇష్టపూర్వకముగా; **వచ్చితిమయ్య** - వచ్చితిమి = వచ్చాము; అయ్య = తండ్రి; **కేశవా** - కేశవ = నారాయణ {కేశవ - కేవలము శుభమైనవాడ, విష్ణువు};

3-551-చ.। అలరు = ప్రసిద్ధమైన; **భవత్పదాంబుజయుగార్పితమై** - భవత్ = నీ యొక్క; పద = పాదములు అనెడి; అంబజ = పద్మముల; యుగ = జంటకు; అర్పితము = అర్పింపబడినవి; ఐ = అయ్యి; **పొలుపొందునట్టి** - పొలుపొందున్ = ఒప్పారే; అట్టి = అటువంటి; తులసి = తులసి; **పవిత్రమైనగతిఁదోయజనాభ** - పవిత్రము = పవిత్రము; ఐన = అయిన; గతిన్ = విధముగ; తోయజనాభ = నారాయణ {తోయజనాభుడు - తోయజము (నీటిలో పుట్టునది, పద్మము) నాభి (బొడ్డు)న కలవాడు, విష్ణువు}; **భవత్కథాసుధాకలితములైన** - భవత్ = నీ యొక్క; కథా = కథలు అను; సుధా = అమృతముతో; కలితములు = కూడినవి; ఐన = అయినట్టి; **వాక్కులనకల్మషయుక్తిని** - వాక్కులన్ = పలుకులను; అకల్మష = దోషరహితమైన; యుక్తిన్ = విధముగ; **విన్నఁగర్ణముల్** - విన్నన్ = విన్నచో; కర్ణముల్ = చెవులు; **విలసితలీలమై** - విలసిత = విలాసవంతమైన; లీలమై = లీలవలె; **భువిఁబవిత్రములై** - భువిన్ = భూమిపైన; పవిత్రముల్ = పవిత్రమైనవి; ఐ = అయ్యి; విలసిల్లు = విరాజిల్లును; మాధవా = నారాయణ;

3-552-చ.। మహితయశోవిలాసగుణమండన = నారాయణ {మహితయశోవిలాసగుణమండనుడు - గొప్ప కీర్తితో విరాజిల్లు గుణములతో ప్రసిద్ధమైనవాడు, విష్ణువు)}; సర్వశరణ్య = నారాయణ {సర్వశరణ్యుడు - సర్వులకును శరణ్యమైనవాడు, విష్ణువు}; **యింద్రియస్పృహులకుఁగానరాక** - ఇంద్రియ = ఇంద్రియములందు; స్పృహులు = ఆసక్తి కలవారి; కున్ = కి; కానరాక = కనిపించక; **యతసీకుసుమద్యుతిఁనొప్పుచున్న** - అతసీ = అవిసె; కుసుమ = పుష్పము; ద్యుతిన్ = వలె; ఒప్పుచున్న = ఉన్నట్టి; నీ = నీ యొక్క; **సహజశరీరమిప్పుడు** - సహజ = సహజసిద్ధమైన; శరీరమున్ = శరీరమును; ఇప్పుడు = ఇప్పుడు; **భృశంబుగఁజూచి** - భృశంబుగన్ = బాగుగా; చూచి = చూసి; **మదీయదృక్కులిందహహా** - మదీయ = నా యొక్క; దృక్కులు = చూపులు; ఇందు = దీనిలో; అహహా = ఓహో; **కృతార్థతంబొరసెనచ్యుత** - కృతార్థతన్ = సార్థక్యమును; పొరసెన్ = పొందినవి; అచ్యుత = నారాయణ {అచ్యుత - చ్యుతము (పతనము) లేనివాడు, విష్ణువు}; **మ్రొక్కెదమాదరింపవే** - మ్రొక్కెదము = నమస్కరించెదము; ఆదరింపవే = ఆదరింపుము;

3-553-క.। అని = అని; **సనకాదులుదత్పదవనజములకు** - సనక = సనకుడు; ఆదులు = మొదలగువారు; తత్ = ఆతని; పద = పాదములు అనెడి; వనజముల్ = పద్మముల {వనజము - వనము (నీటి)లో జము(పుట్టునవి), పద్మము}; కున్ = కు; మ్రొక్కి = నమస్కరించి; **భక్తివశమానులై** - భక్తి = భక్తికి; వశమానులు = వశమైన మనసుకలవారు; ఐ = అయ్యి; వినిపించిన = పలికిన; **గోవిందుఁడు** - గోవిందుడు = నారాయణ {గోవిందుడు - గో( జీవుల)కు ఒడయుడు , విష్ణువు}; **మునివరులంజూచి** - ముని = మునులలో; వరులన్ = శ్రేష్టులను; చూచి = చూసి; పలికె = పలికెను; **ముదితాత్ముండై** - ముదిత = సంతోషించిన; ఆత్ముడు = మనసు కలవాడు; ఐ = అయ్యి; ఈ = ఈ;

3-554-వ.| **యిరువురు** - ఇరువురు = ఇద్దరు; **జయవిజయాభిధానంబులుగల** - జయ = జయుడు; విజయ = విజయుడు అను; అభిధానంబులు = పేర్లు; కల = కలిగిన; **మదీయద్వారపాలకులు** - మదీయ = నా యొక్క ;

ద్వారపాలకులు = గుమ్మాల దగ్గరి కాపాలాదారులు; వీరు = వీరు; **మిమ్ముంగైకొనక** - మిమ్మున్ = మిమ్ములను; కైకొనక = లక్ష్య పెట్టక; **మదీయాజ్ఞాతిక్రమణులయి** - మదీయ = నా యొక్క ; ఆజ్ఞా = ఆజ్ఞను; అతిక్రమణులు = దాటినవారు; అయి = అయ్యి; చేసిన = చేసినట్టి; **యపరాధంబునకుఁదగినదండంబుగావించితిరి** - అపరాధంబునన్ = తప్పు; కున్ = కి; తగిన = తగినట్టి; దండంబున్ = శిక్షను; కావించితిరి = వేసితిరి; అది = అది; **నాకునభిమతంబయ్యె** - నాకు = నాకు; అభిమతంబు = అంగీకారము; అయ్యె = అయినది; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ; **భృత్యువర్గంబుసేయునపరాధంబు** - భృత్యు = పరిచారకుల; వర్గంబు = సమూహము; చేయు = చేయునట్టి; అపరాధంబున్ = తప్పుకూడ; స్వామిదియ = స్వామిదే; కాన = కనుక; **యీతప్పునకు** - ఈ = ఈ; తప్పునన్ = తప్పు; కున్ = కు; **మాననీయుండనైన** - మాననీయుండను = మన్నించదగినవాడను; ఐన = అయినట్టి; నన్ను = నన్ను; మన్నించి = మన్నించి; **ప్రసన్నులగుదురుగాక** - ప్రసన్నులు = దయగలవారు; అగుదురుగాక = కావలసినది; **యని** - అని = అని; **వెండియునిట్లనియె** - వెండియ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-555-చ.| **తనువునఁబుట్టినట్టి** - తనువునన్ = శరీరమున; పుట్టిన = పుట్టిన; అట్టి = అటువంటి; **బెడిదంబగు** - బెడిదంబున్ = భయంకరమైనది; అగు = అయిన; **కుష్ఠుమహాగదంబుచే** - కుష్ఠు = కుష్ఠు అను; మహా = పెద్ద; గదంబు = వ్యాధి; చేన్ = చేత; వనరి = బాధింపడి; **తదీయచర్మము** - తదియ = వాని; చర్మము = చర్మము; **వివర్ణతనొందినరీతి** - వివర్ణత = రంగువెలసిపోవుటను; ఒందిన = పొందిన; రీతి = విధముగ; **భృత్యులొప్పనిపనిసేసినన్** - భృత్యులు = సేవకులు; ఒప్పని = కూడని; పని = పని; చేసినన్ = చేసినచో; విభులు = యజమానులు; **బంధురచారుయశంబుఁబేరుఁబెంపునుజెడిపోయి** - బంధుర = శ్రేష్టమైన; చారు = చక్కటి; యశంబున్ = కీర్తియు; పేరున్ = పేరు; పెంపున్ = ప్రతిష్టలును; చెడిపోయి = పాడైపోయి; **దుర్యశముబొందుచునుందురు** - దుర్యశమున్ = అపకీర్తిని; పొందుచున్ = పొందుచు; ఉందురు = ఉంటారు; విష్టపంబులన్ = లోకములందు;

3-556-చ.| అలవడ = సిద్ధముగ; నాకు = నాకు; **మీవలననబ్బిన** - మీ = మీ; వలన = వలన; అబ్బిన = లభించిన; **తీర్థసుకీర్తనీయసల్లలితవినిర్మలామృతవిలాసయశోవిభవాభిరామమై** - తీర్థ = పావనమైన; సుకీర్తనీయ = మంచిగ స్తుతింపదగిన; సత్ = మంచి; లలిత = అందమైన; వినిర్మల = బాగాస్వచ్ఛమైన; అమృత = అమృతము వంటి; విలాస = శోభ కలిగిన; యశో = కీర్తియు; విభవ = వైభవములతో; అభిరామము = ఒప్పారుచున్నది; ఐ = అయ్యి; వెలయు = విలసిల్లు; **వికుంఠనామమపవిత్రమనశ్శ్వపచాధమాది** - వికుంఠ = వికుంఠుడు అను ; నామము = పేరు; అపవిత్ర = అపవిత్రమైన; మనస్ = మనసు కలవారు; శ్వపచ = అపరిశుభ్రులు {శ్వపచ - కుక్క మాంసము తినువారు, అపరిశుభ్రులు}; అధమ = నీచులు; ఆది = మొదలగు; **లోకులచెవి** - లోకుల = జనులయొక్క; చెవి = చెవి; **సోఁకఁదత్క్షణము** - సోకన్ = తగిలిన; తత్క్షణమ = వెంటనే; కోరి = ఇచ్చించి; **పవిత్రులఁజేయువారలన్** - పవిత్రులన్ = పవిత్రమైనవారినిగా; చేయు = చేయును; వారలన్ = వారిని;

3-557-తే.| అట్టి = అటువంటి; **నేనుదలంప** - నేను = నేను; తలంప = పరిశీలించిన; మీ = మీ; **యట్టి** - అట్టి = లాంటి; **సాధుజనులకపకారమర్థిఁజేసిన** - సాదు = సాధుస్వభావులైన; జనుల్ = జనుల; కున్ = కు; అపకారము = కీడు; అర్థిన్ = కోరి; చేసిన = చేసినట్టి; మదీయ = నా యొక్క; **బాహుసములైనఁద్రుంతునుత్సాహలీలనన్నితరుల** - బాహు = చేతులకు; సముల్ = సమానమైనవారు; ఐనన్ = అయినప్పటికి; త్రుంతును = ఖండింతును; ఉత్సాహ = వీరత్వపు; లీలన్ = విధముగ; అన్నన్ = అంటే; ఇతరులన్ = మిగతావారి గురించి; మీ = మీ; **మ్రోలనెన్ననేల** - మ్రోలన్ = ముందర; ఎన్నన్ = ఎంచిచూచుట; ఏలన్ = ఎందులకు;

3-558-క.| **ధరణిసురోత్తమసేవాపరిలబ్ధంబయిన** - ధరణీసుర = బ్రహ్మణులలో {ధరణీసురులు - భూమికిదేవతలు, బ్రాహ్మణులు}; ఉత్తమ = ఉత్తములు; సేవా = సేవించుటవలన; పరి = చక్కగా; లబ్ధ = లభించినది; అయిన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **పాతకనాశంకర** - పాతక = పాపములను; నాశంకర = నాశనముచేయునట్టి; **నిఖిలభువనపూత** - నిఖిల = సమస్తమైన; భువన = లోకములను; పూత = పవిత్రముచేయునట్టి; **స్ఫురితాంఘ్రిసరోజతోయములుగల** - స్ఫురితన్ = ఉద్భవించినట్టి; అంఘ్రి = పాదములు అనెడి; సరోజ = పద్మముల {సరోజము - సరసున జము (పుట్టినది), పద్మము}; తోయము = గంగ; కల = ఉన్నట్టి; నన్నున్ = నన్ను;

3-559-క.| **అలఘుమతి** - అలఘు = గొప్ప; మతిన్ = మనసుతో; **విరక్తునిఁగాఁదలఁపక** - విరక్తునిన్ = వైరాగ్యము కలవాని; కాన్ = అగునట్లు; తలపక = అనుకోకుండా; **నిజశుభకటాక్షదామకకలితాఖిలసంపద్విభవశ్రీ** - నిజ = తన; శుభ = శుభకరమైన; కటాక్ష = కటాక్షము అను; దామక = పుష్పమాలల; కలిత = కలిగి; అఖిల = సమస్తమైన; సంపత్ = సంపదలతోను; విభవ = వైభవములతోను కూడిన; శ్రీ = లక్ష్మీదేవి అను; **లలనారత్నంబురస్థలంబునుజెందెన్** - లలనా = స్త్రీలలో; రత్నంబున్ = రత్నమువంటిది; ఉరః = వక్ష; స్థలంబునున్ = స్థలమును; చెందెన్ = చేరినది;

3-560-చ.| **క్రతులుసేయుచో** - క్రతులు = యజ్ఞములు; చేయుచోన్ = చేయుటవలన; **శిఖిముఖంబున** - శిఖి = అగ్నియొక్క; ముఖంబునన్ = నోటియందు; **వేలుచునట్టి** - వేలుచున్ = హోమముచేయబడే; అట్టి = అటువంటి; **తద్ఘృతప్లుతచరుభక్షణన్** - తత్ = ఆ; ఘృత = నేతులలో; ప్లుత = తేలుచున్న; చరు = హవ్యమును; భక్షణన్ = తినుటయందు; **ముదముఁబొందదు** - ముదమున్ = సంతోషమును; పొందదు = కలుగదు; **నిస్పృహధర్మమార్గసంగతుఁడగు** - నిస్పృహ = ప్రయత్నరహితముగ; ధర్మ = ధర్మబద్ధమైన; మార్గ = మార్గమును; సంగతుడు = కూడి ఉండువాడు; అగు = అయిన; **భూసురోత్తముముఖంబున** - భూసుర = బ్రాహ్మణులలో {భూసురులు - భూమికి దేవతలు, బ్రాహ్మణులు}; ఉత్తమ = ఉత్తమమైన వారి; ముఖమునన్ = నోటియందు; **వేడ్క** - వేడ్కన్ = వేడుకగా; **భుజించునయ్యవిస్తృతకబళంబునన్** - భుజించు = తినుచున్న; ఆ = ఆ; అవిస్తృత = చిన్న {అవిస్తృతము - విస్తృతము (పెద్దది) కానిది, చిన్నది}; కబళంబునన్ = ముద్దచేత; మనము = (నా)మనసు; **తృప్తివహించినరీతి** - తృప్తిన్ = సంతృప్తి; వహించిన = పడిన; రీతిన్ = విధముగ; **నిచ్చలున్** - నిచ్చలున్ = ఎప్పటికిని;

3-561-సీ.| సతతంబునప్రతిహతయోగమాయావిభూతిచేఁబ్రఖ్యాతిఁబొందు - సతతంబున్ = ఎల్లప్పుడును; అప్రతిహత = తిరుగులేని; యోగమాయా = యోగమాయ యొక్క; విభూతి = వైభవము; చేన్ = చేత; ప్రఖ్యాతిన్ = గొప్పకీర్తిని; పొందు = పొందే; నేనునే - నేనున్ = నేను; ఏ = ఏ; మహీసురులసమిద్ధనిర్మలపాదనలి - మహీసురుల = బ్రాహ్మణుల యొక్క; సమిద్ధ = చక్కగా లభించిన; నిర్మల = నిర్మలమైన; పాద = పాదముల వలన; నలి = నలిగిన; రజోవితానములు - రజన్ = ధూళి; వితానములు = మేఘాలు; భక్తి - భక్తిన్ = భక్తితో; హాటకనవరత్నకోటీరమునఁదాల్తునట్టి - హాటక = బంగారమున; నవరత్న = నవరత్నములు తాపిన; కోటీరమున = కిరీటమున; తాల్తున్ = ధరింతును; అట్టి = అటువంటి; నాచరణాంబుజాంబువులనుదవిలి - ఆ = ఆ యొక్క ; చరణ = పాదములు అనెడి; అంబుజ = పద్మముల యందలి; అంబువులను = జలములను; తవిలి = ఆసక్తితో; ధరించి = ధరించి; సద్యఃపవిత్రాత్ములైరర్థిఁజంద్రావతంసాది - సద్యః = అప్పుడు; పవిత్రాత్ములు = పవిత్రమైనవారు; ఐరి = అయ్యిరి; దేవచయములెవ్వాఁడు - దేవ = దేవతల; చయములన్ = సమూహములో; ఎవ్వాడు = ఎవరైతే;

3-561.1-తే.| బ్రాహ్మణజనులుదమకునపకృతుల్ - బ్రాహ్మణ = బ్రాహ్మణులైన; జనులు = జనులు; తమ = తమ; కున్ = కి; అపకృతుల్ = అపకారములు; సేసిరేని = చేసినట్లయితే; మాఱలుగఁడతఁడు - మాఱు = తిరిగు; అలుగడు = కోపింపరో; అతడు = అతడు; విప్రులను = బ్రాహ్మణులను; నన్నుఁగాఁగ - నన్నున్ = నేనే; కాన్ = అగునట్లు; భావించునతఁడు - భావించున్ = అనుకొనునో; అతడు = అతడు; ధర్మపద్ధతినా - ధర్మ = ధర్మమైన; పద్ధతిన్ = విధానములో; నా = నా యొక్క; ప్రియతముఁడు - ప్రియతముడు = అత్యంత ఇష్టుడు {ప్రియుడు - ప్రియతరుడు - ప్రియతముడు}; వాఁడు - వాడు = వాడు;

3-562-ఉ.| గోవితతిన్ - గో = ఆవుల; తతిన్ = మందను; ధరాదివిజకోటిని - ధరాదివిజ = బ్రాహ్మణుల {ధరాదివిజులు - భూమికి దేవతలు, బ్రాహ్మణులు}; కోటిని = సమూహమును; నన్నును - నన్నునున్ = నన్నూ; దీనవర్గమున్ - దీన = దీనుల; వర్గమున్ = సమూహమును; వావిరి = అధికముగ; భేదబుద్ధిఁ గనువారలధోగతిఁ బొంద నందు నాశీవిషరోష విస్పురణ జెంది - భేద = వేరైన; బుద్ధిన్ = బుద్ధితో; కను = చూచు; వారలు = వారు; అధోగతిన్ = నాశమును; పొందన్ = పొందగ; అందు = అంత; ఆశీ = కాటువేయు; విష = పాముల; రోష = క్రోధము; విస్పురణన్ = వెలిబుచ్చుటను; చెంది = కలిగి; కృతాంతభటుల్ - కృతంతభటుల్ = యమభటులు; మహోగ్రగృధ్రావలివోలెఁజంచువులనంగములుద్ధతిఁజింతురెప్పుడును - మహా = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; గృధ్రా = గద్దల; ఆవలి = గుంపు; వోలెన్ = వలె; చంచువులన్ = ముక్కులతో; అంగములున్ = దేహావయవములను; ఉద్ధతిన్ = ఉధృతముగ; చింతురు = చించివేయురు; ఎప్పుడును = సతతమూ;

3-563-చ.| ధరణీసురోత్తముల్ = బ్రాహ్మణులు {ధరణీసురోత్తములు - భూమికి దేవతలు , బ్రాహ్మణులు}; బహువిధంబులఁదమ్ముఁబరాభవించినన్ - బహు = అనేక; విధంబులన్ = రకములుగా; తమ్మున్ = తమను; పరాభవించినన్ = అవమానించినను; దరహసితాస్యులై - దరహసిత = చిరునవ్వు కల; ఆస్యులు = మోముకలవారు; ఐ

= అయ్యి; యతిముదంబున - అతి = మిక్కిలి; ముదంబునన్ = సంతోషముతో; నిచ్చలుఁబూజసేయుచున్ - నిచ్చలున్ = నిత్యము; పూజ = పూజ; చేయుచున్ = చేస్తూ; సరసవచోవిలాసముల - సరస = సరసమైన; వచో = మాటల; విలాసములన్ = విలాసములతో; సన్నుతిసేయుచుఁదండ్రినాత్మజుల్ - సన్నుతిన్ = స్తుతులు; చేయుచున్ = చేస్తూ; తండ్రిన్ = తండ్రిని; ఆత్మజుల్ = పిల్లలు; కరమనురక్తిఁబిల్చుగతిఁగైకొని - కరము = మిక్కిలి; అనురక్తిన్ = ప్రేమతో; పిల్చు = పిలిచే; గతిన్ = విధమును; కైకొని = స్వీకరించి; పిల్చిన - పిల్చినన్ = పిలువగా; వారు = వారు; నా = నాకు; సముల్ = సమానులు;

3-564-క.| వినుఁడయ్యనఘచరిత్రులకనయముఁబ్రియతముఁడనగుచునమ్ముడువోదున్ - వినుడు = వినండి; ఆ = ఆ; అనఘ = పుణ్య; చరితుల = వర్తనుల; కున్ = కు; అనయమున్ = ఎల్లప్పుడును; ప్రియతముడన్ = మిక్కిలిప్రీతిపాత్రుడను {ప్రియుడు - ప్రియతరుడు - ప్రియతముడు}; అగుచున్ = అవుతూ; అమ్ముడువోదున్ = స్వంతమై పోవుదును; మును = పూర్వము; నన్ను = నన్ను; భృగువుదన్నినఁగనలక - భృగువు = భృగుమహర్షి; తన్నినన్ = (కాలితో) తన్నినప్పటికిని; కనలకన్ = కోపగింపక; పరితోషవృత్తిగైకొంటిఁగదే - పరితోష = సంతోష పూర్వక ; వృత్తిన్ = విధానమున; కైకొంటిన్ = తీసుకొంటిని; కదే = కదా;

3-565-సీ.| పొలుచు = ప్రకాశించు; నా = నా యొక్క; మానసాంభోజాతభావంబుదెలియంగలేక - మానస = మానసము అను; అంభోజాత = పద్మమునందలి {అంభోజాతము -నీటిలో జాతము (పుట్టినది), పద్మము}; భావంబు = అభిప్రాయమును; తెలియంగ = తెలిసికొన; లేక = లేకపోవుటచే; యుద్వృత్తులగుచుఁగడఁగి - ఉత్ = మిడిసిపడు; వృత్తులు = వర్తనలు కలవారు; అగుచున్ = అవుతూ; కడగి = చివరకు; నా = నా యొక్క; యానతిఁగడచినఁదద్దోషఫలము - ఆనతిన్ = ఆజ్ఞను; కడచినన్ = దాటినట్టి; తత్ = ఆ; దోష = తప్పు యొక్క; ఫలమున్ = ఫలితము; వీరలకు - వీరల = వీరి; కున్ = కి; సంప్రాప్తమయ్యె - సంప్రాప్తము = చక్కగ కలిగినది; అయ్యెన్ = అయినది; మునులార = మునులూ; నా = నా యొక్క; చిత్తముననున్న - చిత్తమునన్ = మనసులో; ఉన్న = ఉన్నట్టి; నీతియునిట్టిద - నీతియున్ = న్యాయము కూడ; ఇట్టిద = ఇటువంటిదే; భూమిపైఁబుట్టి - భూమి = భూమి; పైన్ = మీద; పుట్టి = పుట్టి; వీరలచిరకాలమున - వీరలు = వీరు; అచిర = కొద్ది {అచిర - ఎక్కువ కానిది , కొద్ది}; కాలమునన్ = కాలములోనే; నా = నా యొక్క; యంతికంబునకోలి నరుదెంచునట్లుగా ననుమతింపవలయునని - అంతికంబునన్ = సమీపమున; కున్ = కి; ఓలిన్ = సురక్షితముగ; అరుగుదెంచున్ = తిరిగివచ్చు; అట్లుగా = విధముగా; అనుమతింపన్ = అంగీకరింప; వలయున్ = వలసినది; అని = అని;

3-565.1-తే.| యమ్ముకుందుడువలుకుటయును - ఆ = ఆ; ముకుందుడు = విష్ణుమూర్తి; పలుకుటయును = చెప్పుటను; విని = విని; మనంబున - మనంబునన్ = మనసులో; సనకాది - సనక = సనకుడు; ఆది = మొదలగు; మునివరేణ్యులమ్మాహాత్ముని - ముని = మునులలో; వరేణ్యుల్ = శ్రేష్టులు; ఆ = ఆ; మహాత్మునిన్ = మహాత్ముడిని; మృదులభాషామృతంబుఁదవిలి - మృదుల = మృదువైన; భాషా = పలుకులు అను; అమృతంబున్ = అమృతమును;

తవిలి = ఆసక్తిగా; **క్రోలియు** - క్రోలియున్ = తాగినప్పటికిని; **రోషసందష్టులగుచు** - రోషన్ = రోషముచేత; సందష్టులు = బాగాకాటువేయబడినవారు; అగుచున్ = అవుతూ;

3-566-సీ.| **మునివరుల్** - ముని = మునులలో; వరుల్ = శ్రేష్ఠులు; **తమచిత్తములఁదృప్తిఁబొందక** - తమ = తమ యొక్క; చిత్తములన్ = మనసులలో; తృప్తిన్ = తృప్తిని; పొందకన్ = పొందకుండగ; **పంకజాతాక్షుఁడువలికినట్టి** - పంకజాతాక్షుడు = నారాయణుడు {పంకజాతాక్షుడు - పంకజాతము (పద్మము) వంటి కన్నులు ఉన్న వాడు , విష్ణువు}; పలికినన్ = పలికిన; అట్టి = అటువంటి; **పరిమితగంభీరబహుళార్థదురవగాహములను** - పరిమిత = చక్కగ మితమైనదియును; గంభీర = లోతైన; బహుళ = అనేక; అర్థ = అర్థములు కలిగి; దురవగాహములను = బోధపరచుకొనుటకు మిక్కిలి కష్టమైనవానినియును ; **విస్ఫురదమృతతుల్యమాధుర్యసుగుణసమన్వితమ్ములు** - విస్ఫురత్ = విశిష్టముగ స్ఫురించు; అమృత = అమృతముతో; తుల్య = సమానమగు; మాధుర్య = మధురమైనవియును; సుగుణ = సుగుణములు; సమన్వితములు = కలిగినవియును; **వినిర్గతశబ్దదోషనికాయములునునైన** - వినిర్గత = వదలిపోయిన; శబ్ద = శబ్ద; దోష = దోషముల; నికాయమునున్ = సమూహముకలదియును; ఐన = అయినట్టి; **వాక్యములకునాత్మలఁబరితోషమంది** - వాక్యముల్ = మాటల; కున్ = కు; ఆత్మన్ = మనసులో; పరితోషము = సంతోషము; అంది = పొంది; **యుల్లములనెయ్యమున** - ఉల్లములన్ = మనసులలో; నెయ్యమునన్ = స్నేహముతో; **మనిచెనొడయఁడిప్పుడు** - మనిచెన్ = మన్నించెను; ఒడయుడు = ప్రభువు; ఇప్పుడు = ఇప్పుడు;

3-566.1-తే.| నందించియొ = సంతోషించియో; **తలంపనర్థి** - తలంపన్ = అలోచించిన; అర్థిన్ = కోరి; నిందించియొ = తప్పుపట్టియో; **మత్కృతైకదండమునకు** - మత్ = మాచే; కృత = చేసిన; ఏక = సమస్త; దండమున్ = దండనమున; కున్ = కు; **సంకోచమొందియొ** - సంకోచమున్ = సంకోచమును; ఒందియొ = పొందియో; **యనుచు** - అనుచున్ = అనుకొనుచూ; **సంశయాత్ములగుచు** - సంశయ = సందేహపడు; ఆత్ములు = మనసుకలవారు; అగుచున్ = అవుతూ; వివేకించి = పరిశీలించి; **యంతలోన** - అంతలోనన్ = ఇంతలోపల;

3-567-క.| **నలినాక్షుఁడుదమదెసఁగృపగలిగిన** - నలినాక్షుడు = నారాయణుడు {నలినాక్షుడు - నలినము (పద్మము) వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; తమ = తమ; దెసన్ = వైపు; కృపన్ = దయ; కలిగిన = కలిగినట్టి; **భావంబుఁదెలిసి** - భావంబున్ = అభిప్రాయమును; తెలిసి = అర్థముచేసికొని; **కౌతుకమొలయయంబులకాంకితాంగులై** - కౌతుకమున్ = కుతూహలము; ఒలయన్ = పుట్టగా; పులకాంకిత = పులకరించిన; అంగులు = దేహములు కలవారు; ఐన = అయ్యి; **యుత్కలికన్** - ఉత్కలికన్ = ఉత్కంఠముతో; హర్షించి = సంతోషించి; **నిటలఘటితాంజలులై** - నిటల = నుదుట; ఘటిత = ఉంచిన; అంజలులు = చేమోడ్పులు కలవారు; ఐ = అయ్యి;

3-568-క.| **భరితనిజయోగమాయాస్ఫురణందనరారునతివిభూతియు** - భరిత = నిండైన; నిజ = తన; యోగమాయా = యోగమాయ యొక్క; స్ఫురణన్ = ప్రకటత్వముతో; తనరారు = విలసిల్లు; అతి = మహా; విభూతి = వైభవము;

బలముంబరమోత్కర్షముఁగల - బలమున్ = బలమును; పరమ = అత్యధికమైన; ఉత్కర్షమున్ = శ్రేష్ఠ్యమును; కల = కలిగినట్టి; యీశ్వరునకునిట్లనిరి - ఈశ్వరున్ = నారాయణున; కున్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; మునులు = మునులు; సద్వినయమునన్ - సత్ = మంచి; వినయమునన్ = వినయముతో;

3-569-తే.| పొలుపు - పొలుపున్ = చక్కగ; దీపింప - దీపింపన్ = ప్రకాశించు; నిత్యవిభూతినాయకుడవు - నిత్య = శాశ్వత; విభూతి = ఐశ్వర్యము కల; నాయకుడవు = నడిపించువాడవు; భగవంతుడవుననఘుడవు - భగవంతుడవు = మహిమాన్వితుడవు; అనఘుడవు = దోషము లేనివాడవు; నీవు = నీవు; మత్కృతంబిప్డు - మత్ = మాచేత; కృతంబు = చేయబడినది; ఇప్డు = ఇప్పుడు; నీకభిమతంమటంటివీశ - నీకున్ = నీకు; అభిమతంబున్ = అంగీకారము; అటన్ = అని; అంటివి = అన్నావు; ఈశ = నారాయణ {ఈశ - ఈశ్వరుడు, విష్ణువు}; భవదీయచారిత్రమెఱుఁగఁదరమె - భవదీయ = నీ; చారిత్రమున్ = వర్తనలను; ఎఱుగన్ = తెలిసికొనుట; తరమే = సాధ్యమా ఏమి;

3-570-ఉ.| దేవగణాళికెల్లఁ - దేవ = దేవతల; గణాళి = సమూహముల; కిన్ = కి; ఎల్లన్ = సమస్తమునకు; పరదేవతలై - పర = ఉత్తమమైన; దేవతలు = దేవతలు; ఐ = అయ్యి; తనరారునట్టి - తనరారున్ = విజృంభించు; అట్టి = అటువంటి; విప్రావలికాత్మనాయకుఁడపై - విప్ర = బ్రాహ్మణుల; ఆవలి = సమూహముల; కిన్ = కి; ఆత్మ = స్వంత, మానసిక; నాయకుడవు = నాయకుడవు; ఐ = అయ్యి; పెనుపొందిన = అతిశయించిన; నీకునీధరాదేవతలెల్లనెన్ననధిదేవతలైరఁట - నీకున్ = నీకు; ఈ = ఈ; ధరాదేవతలు = బ్రాహ్మణులు {ధరాదేవతలు - భూమికి దేవతలు, బ్రాహ్మణులు}; ఎల్లన్ = అందరును; ఎన్నన్ = ఎంచిచూసిన; అధిదేవతలు = పరదేవతలు; ఐరట = అయినారట; యెట్టిచోద్యమో - యెట్టి = ఏమి; చోద్యమో = విచిత్రమో కదా; దేవ = నారాయణ; సమస్తపావన = నారాయణ {సమస్తపావనుడు - సమస్తమును పావనము చేయువాడు, విష్ణువు}; సుధీజనతావన = నారాయణ {సుధీజనతావనుడు - సుధీ (మంచి)జనతా (జనుల యొక్క) ఆవనుడు (రక్షకుడు) , విష్ణువు}; విశ్వభావనా = నారాయణ {విశ్వభావనుడు - విశ్వము అను భావము తానైనవాడు, విష్ణువు};

3-571-చ.| కమలదళాక్షా = నారాయణ {కమలదళాక్షుడు - కమలముల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; నీవలనగల్గిన - నీ = నీ; వలన = వలన; కల్గిన = కలిగిన; ధర్మముదావకావతారముల - ధర్మము = ధర్మము; తావక = నీ యొక్క; అవతారముల = అవతారముల వలన; సురక్షితంబగుఁదిరంబగునీశ్వరనిర్వికారతత్వమునఁదనర్చు - సురక్షితంబున్ = బాగుగా రక్షింపబడినది; అగున్ = అగును; తిరంబు = స్థిరమైనది; అగు = అగును; ఈశ్వర = నారాయణుని {ఈశ్వరుడు - ప్రభుత్వము కలవాడు, విష్ణువు}; నిర్వికార = వికారరహితమైన {నిర్వికారము - వికారము (మార్పు) లేనిది}; తత్వమునన్ = లక్షణములతో; తనర్చు = ఉన్నతమైన; నిన్నరయఁదత్ఫలరూపముఁదత్ప్రధానగోప్యమునని - నిన్ను = నిన్ను; అరయన్ = పరిశీలించిచూడగా; తత్ = దాని; ఫల = ఫలితము యొక్క; రూపమున్ = స్వరూపమును; తత్ = దాని; ప్రధాన = ముఖ్య; గోప్యమున్ = రహస్యము; అని = అని; పల్కుచుందురు - పల్కుచున్ = అనుచూ; ఉందురు = ఉందురు; కృపామయలోచన = నారాయణ {కృపామయలోచనుడు - కృప (దయ) మయ (తో) కూడిన లోచనుడు

(కన్నులుకలవాడు, విష్ణువు}; పాపమోచన = నారాయణ {పాపమోచనుడు - పాపమునుండి మోచనుడు (ముక్తిని ప్రసాదించువాడు), విష్ణువు};

3-572-చ.| **మహిఁదలపోయనెవ్వని** - మహిన్ = భూమిన్; తలపోయన్ = పరిశీలించిన; ఎవ్వని = ఎవరి; **సమగ్రపరిగ్రహమున్** - సమగ్ర = సంపూర్ణమైన; పరిగ్రహమున్ = అనుగ్రహమును; **లభింప** - లభిపంన్ = పొందగా; **నిస్పృహమతులై** - నిస్పృహ = విరక్తి కల, వైరాగ్యము కల; మతులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; **మునీశ్వరులు** - ముని = మునులలో; ఈశ్వరులు = శ్రేష్టులు; **మృత్యుభయంబునఁబాతురట్టి** - మృత్యు = మరణ; భయంబునన్ = భయమునుండి; పాతురు = తొలగుదురో; అట్టి = అటువంటి; సన్మహితవివేకశాలి = నారాయణ {సన్మహితవివేకశాలి - మంచి మరియు గొప్ప వివేకము కలవాడు , విష్ణువు}; గుణమండన = నారాయణ {గుణమండనుడు - సుగుణములు అలంకారముగా కలవాడు, విష్ణువు}; **నీకిలనన్యసత్పరిగ్రహమది** - నీకున్ = నీకు; ఇలన్ = భూమిమీద; అన్య = ఇతరుల; సత్పరిగ్రహము = అనుగ్రహమా; అది = అది; **యెట్టిచోద్యము** - ఎట్టి = ఎలాంటి; చోద్యము = విచిత్రము; జగత్పరిపాలన = నారాయణ {జగత్పరిపాలనుడు - జగత్ (విశ్వము)ను పరిపాలించువాడు, విష్ణువు}; నిత్యఖేలనా = నారాయణ {నిత్యఖేలనుడు - నిత్య (శాశ్వతమైన) ఖేలన (వర్తన) కలవాడు, విష్ణువు};

3-573-సీ.| **సతతంబునర్థార్థిజనశిరోలంకారపదరేణువులుగల** - సతతంబున్ = ఎల్లప్పుడును; అర్థ = కోరికలు; అర్థి = కోరునట్టి; జన = జనుల యొక్క; శిరస్ = శిరములకు; అలంకార = అలంకారములు అయిన; పద = పాదముల; రేణువులు = ధూళి; కల = కలిగిన; **పద్మమనెడు** - పద్మ = లక్ష్మీదేవి; నేడు = ఈ దినము; **జలజకింజల్కనిష్యందమరందలోభాగత** - జలజ = పద్మము {జలజము - జలమున పుట్టునది, పద్మము}; కింజల్క = కేసరములందు; నిష్యందమాన = చిందుతున్న; మరంద = తేనెలకై; లోభా = ఆశపడి; ఆగత = వచ్చిన; **భ్రమరనాయకునిపగిది** - భ్రమర = తుమ్మెదల; నాయకుని = పురుషుని; పగిది = వలె; **ధన్యజనార్పితోదంచితతులసికా** - ధన్య = జన్మసార్థక్యతనుపొందిన; జన = జనులచే; అర్పిత = సమర్పింపబడి; ఉదంచిత = చక్కగా గౌరవింపబడిన; తులసికా = తులసీ; **దామంబునకు** - దామంబున్ = దండ; కున్ = కు; **నిజధామమగుచు** - నిజ = స్వంత; ధామము = నివాసము; అగుచున్ = అవుతూ; భాసిల్లు = విరాజిల్లు; **భవదీయపాదారవిందముల్** - భవదీయ = నీ యొక్క; పాద = పాదములు అనెడు; అరవిందముల్ = పద్మములు; **విలసితభక్తి** - విలసిత = ప్రకాశించు; భక్తి = భక్తితో; **సేవించుచుండి** - సేవించుచున్ = సేవిస్తూ; ఉండి = ఉండి;

3-573.1-తే.| **కమలనయనకృపావనలోకనములొలయనర్థిఁబొడసూపు** - కమలనయన = హరి {కమలనయనుడు - కమలముల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; కృపా = దయ కల ; అవలోకనములన్ = చూపులు; ఒలయన్ = చేరుటవలన, పడుటవలన; అర్థిన్ = కోరి; పొడసూపు = ఉదయించు; **భాగవతానురక్తిఁజేసి** - భాగవత = భగవత్భక్తుల ఎడ; అనురక్తిన్ = ప్రీతి; చేసి = వలన; **భవదీయమహిమంబు** - భవదీయ = నీ యొక్క; మహిమంబు = గొప్పదనము; **చిత్రమరయ** - చిత్రము = విచిత్రము; అరయన్ = చూచుటకు; చిరశుభాకార = హరి {చిరశుభాకారుడు - చిర (మిక్కిలి)

శుభమైన ఆకారము కలవాడు, విష్ణువు}; యిందిరాచిత్తచోర - ఇందిరాచిత్తచోర = హరి {ఇందిరాచిత్తచోరుడు - ఇందిర (లక్ష్మీదేవి) చిత్తము (మనసును) చోరుడు (దోచుకొన్నవాడు), విష్ణువు};

3-574-మ.| చిరభాగ్యోదయ = నారాయణ {చిరభాగ్యోదయ - చిర (మిక్కిలి) భాగ్య (భాగ్యములను) ఉదయ (కలిగించువాడు), విష్ణువు}; దేవదేవ = నారాయణ {దేవదేవుడు - దేవతలకే దేవుడు, విష్ణువు}; లలితశ్రీవత్సలక్ష్మాంగ = నారాయణ {లలితశ్రీవత్సలక్ష్మాంగుడు - లలిత (సుందరమైన) శ్రీవత్సము అనెడి లక్ష్యము (పుట్టుమచ్చ కల) దేహము కలవాడు, విష్ణువు}; యీా - ఈ = ఈ; వరవిప్రానుపదైకపుణ్యరజమే - వర = శ్రేష్టమైన; విప్ర = బ్రాహ్మణుల; అనుపద = పాదములను అనసరించుట; ఏక = వలన; పుణ్య = పవిత్రమైన; రజమే = ధూళి మాత్రమే; వర్ణింపనీ - వర్ణింపన్ = పరిశీలించిన; నీ = నీ యొక్క; మేనికాభరణంబంటివి - మేని = శరీరమున; కిన్ = కి; ఆభరణంబున్ = అలంకారములు; అంటివి = అన్నావు; సర్వలోకులకు - సర్వ = సమస్తమైన; లోకుల్ = జనుల; కున్ = కు; విప్రశ్రేణిమాహాత్మ్యమీవెఱుగంజెప్పుటకై - విప్ర = బ్రాహ్మణ; శ్రేణి = జాతి; మహత్యమున్ = గొప్పదనమును; ఈవున్ = నీవు; ఎఱుగన్ = తెలియునట్లు; చెప్పుట = చెప్పుట; కై = కొరకు; ధరించితిగదా - ధరించితి = ధరించినావు; కదా = కదా; యెన్నంబవిత్రాకృతిన్ - ఎన్నన్ = ఎంచిచూసిన; పవిత్ర = పవిత్రమైన; ఆకృతిన్ = విధముగ;

3-575-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-576-సీ.| ధర్మమూర్తివి - ధర్మ = ధర్మము; మూర్తివి = రూపము ధరించినవాడవు; జగత్కర్తవునగు - జగత్ = విశ్వమును; కర్తవు = నిర్మించినవాడవు; అగు = అయిన; నీవు = నీవు; ప్రోవంగఁదగువారిఁబ్రోవవేనినవిరాళవేదోక్తమగు - ప్రోవంగన్ = కాపాడబడుటకు; తగు = తగిన; వారిన్ = వారిని; ప్రోవవు = కాపాడకపోయిన; ఏనిన్ = ఎడల; అవిరాళ = దట్టమైన; వేద = వేదములందు; ఉక్తము = చెప్పబడినది; అగు = అయిన; ధర్మమార్గమసన్మార్గమగుఁగాన - ధర్మ = ధర్మబద్ధమైన; మార్గము = జీవన విధానము; అసత్ = చెడు; మార్గము = జీవన విధానము; అగున్ = అయిపోవును; కాన = కనుక; సత్త్వగుణవిశిష్టుండవగుచునీ - సత్త్వగుణ = సత్త్వగుణములుకల; విశిష్టుండవు = గొప్పవాడవు; అగుచున్ = అవుతూ; ఈ = ఈ; జీవసంఘముసేమమరసి - జీవ = జీవుల; సంఘము = సమూహము యొక్క; క్షేమమున్ = శుభమును; అరసి = కోరి, కనిపెట్టి; రక్షింతు - రక్షించు = కాపాడెదవు; నీదైన - నీది = నీది; ఐన = అయిన; శక్తిచేతను - శక్తి = శక్తి; చేతను = వలన; ధర్మఘాతుల - ధర్మ = ధర్మమునకు; ఘాతులన్ = హానిచేయువారిని; దండించు = శిక్షిస్తుండే; నీకు - నీకున్ = నీకు; సంచితమైన - సంచితము = కూడబెట్టినది; ఐన = అయినట్టి; నిగమధర్మమార్గనాశకవిధములు - నిగమ = వేదముల; ధర్మ = ధర్మ; మార్గ = మార్గమునకు; నాశక = నాశనకరములైన; విధములు = విధానములు;

3-576.1-తే.| మదికినింపుగావు - మదిన్ = మనసున; కిన్ = కి; ఇంపు = ఇష్టము; కావు = కావు; విప్రుల = బ్రాహ్మణుల; యందు - అందున్ = ఎడల; సత్కరుణ - సత్ = మంచి; కరుణ = దయ; మెఱసి = ఉద్భవించి; ఘనతఁబలికిన - ఘనతన్ = గొప్పగా; పలికిన = పలికినట్టి; వినయవాక్యములు - వినయ = వినయ పూర్వక ;

వాక్యములున్ = మాటలు; **నీకు** - నీకున్ = నీకు; **యుక్తమగుచుండు** - యుక్తము = తగినవి; అగుచున్ = అయ్యి; ఉండున్ = అండును; **సతతంబు** - సతతంబున్ = ఎల్లప్పుడును; భక్తవరద = విష్ణుమూర్తి {భక్తవరదుడు - భక్తులకు వరములను ప్రసాదించువాడు, భగవంతుడు};

3-577-వ.| **అట్లయినఁబరులయెడ** - అట్లు = ఆవిధముగ; అయినన్ = అయితే; పరుల = ఇతరుల; ఎడ = విషయములో; **వినయంబులువలికినప్రాభవహానియగునని** - వినయంబులున్ = వినయ పూర్వక వచనములు; పలికిన = పలికితే; ప్రాభవ = గొప్పదనమునకు; హాని = నష్టము; అగును = వాటిల్లును; అని = అని; **తలంచితివేని** - తలంచితివి = అనుకొంటివి; ఏనిన్ = అయినప్పటికిని;

3-578-తే.| **విశ్వమునకెల్లఁగర్తవు** - విశ్వమున్ = లోకముల; కున్ = కి; ఎల్లన్ = సమస్తమునకు; కర్తవు = సృష్టించినవాడవు; **విశ్వనిధివి** - విశ్వ = విశ్వమునకు; నిధివిన్ = నివాసమైనవాడవు; **విశ్వసంరక్షకుడవై** - విశ్వ = విశ్వమునకు; సంరక్షకుడవు = చక్కగా కాపాడేవాడవు; ఐ = అయ్యి; వెలయు = విలసిల్లు; **నీకుఁగడగిఁబ్రాభవహాని** - నీకున్ = నీకు; కడగి = ప్రయత్నించి; ప్రాభవ = గొప్పదనమునకు; హాని = నష్టము; **యెక్కడిదిదలంప** - ఎక్కడిది = ఎక్కడుంది; తలంపన్ = తరచిచూసిన; వినయములు = వినయపూర్వక విధానములు; **నీకు** - నీకున్ = నీకు; **లీలలై** - లీలలు = లీలలు; ఐ = అయ్యి; **వెలయుఁగాన** - వెలయున్ = విలసిల్లును; కాన = కాని;

3-579-తే.| **మునులమగు** - మునలము = మునులు అయినవారము; అగు = అయిన; **మమ్ముననతిమోదముననను** - మమ్మున్ = మమ్ములను; అతి = మిక్కిలి; మోదముననున్ = సంతోషకరముగ; నీవు = నీవు; **సత్కరించుటలెల్ల** - సత్కరించుట = గౌరవించుట; ఎల్లన్ = అంతయు; **సజ్జనపరిగ్రహార్థమై** - సజ్జన = మంచివారిని; పరిగ్రహమున్ = అనుగ్రహించు; అర్థము = కొరకు; ఐ = అయ్యి; **యుండుఁగాదె** - ఉండున్ = ఉండును; కాదే = కదా; మహాత్మా = మహాత్ముడా, హరి {మహాత్ముడు - గొప్ప ఆత్మ కలవాడు, విష్ణువు}; **యొకటి** - ఒకటి = ఒక విషయము; **విన్నవించెదమీ** - విన్నవించెదము = మనవిచేసెదము; ఈ = ఈ; **జయవిజయులకును** - జయవిజయుల్ = జయవిజయులు {జయవిజయులు - వైకుంఠధాముని ద్వారపాలకులు}; కున్ = కి;

3-580-తే.| అలిగి = కోపించి; **యేము** - ఏము = మేము; **శపించితిమంతకంటె** - శపించితిమి = శాపము ఇచ్చితిమి; అంతకంటె = అంతకుమించి; **బెడిదమగునాజ్ఞసేయనభీష్టమేనిజేయుమదికాక** - బెడిదము = కఠినము; అగు = అయిన; ఆజ్ఞన్ = దండనమును; చేయన్ = చేయవలెనని; అభీష్టము = అభిప్రాయము; ఏనిన్ = కలిగిన; చేయుము = (అటులనే) చేయుము; అది = అది; కాక = కానిచో; **సమధికశ్రీదనర్పఁజేసి** - సమధిక = మిక్కిలి; శ్రీన్ = సంపదను; తనర్పన్ = అతిశయించునట్లు; చేసి = చేసి; **రక్షించెదేని** - రక్షించెద = కాపాడెదవు; ఏనిన్ = అయినచో; **రక్షింపుమీశ** - రక్షింపుము = కాపాడుము; ఈశ = భగవంతుడా {ఈశ - ఈశ్వరుడు, విష్ణువు};

3-581-వ.| **అట్లయినమాకుంబ్రియంబగుంగావుననపరాధులునతి** - అట్లు = ఆవిధముగ; అయినన్ = అయినా; మాకున్ = మాకు; ప్రియంబున్ = ఇష్టమే; అగున్ = అవును; కావున = అందుచేత; అనపరాధులన్ = తప్పుచేయనివారిని; అతి = మిక్కలి; **నిర్మలాంతఃకరణులునైన** - నిర్మల = స్వచ్ఛమైన; అంతఃకరణులు = మనసులు కలవారు; ఐనన్ = అయిన; **వీరలకునన్రృతంబులు** - వీరల = వీరి; కున్ = కి; అనృతంబులున్ = అసత్యములు; **పలికితిమేని** - పలికితిమి = పలికినట్టి వారము; ఏనిన్ = అయినచో; **మమ్ముయినంజిత్తంబుకొలదినాజ్ఞాపింపుమని** - మమ్మున్ = మమ్మలను; అయినన్ = అయినాసరే; చిత్తంబు = తోచిన; కొలది = అంత; ఆజ్ఞాపింపుము = దండించుము; అని = అని; **కరకమలంబులు** - కర = చేతులు అను ; కమలంబులున్ = పద్మములను; మొగిచి = జోడించి; **కృతాంజలులైయున్న** - కృత = చేసిన; అంజలులు = అంజలిఘటించినవారు; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; **మునులంగరుణార్ద్రదృష్టింగనుంగొని** - మునులన్ = మునులను; కరుణా = దయచేత; ఆర్ద్ర = తడియైన; దృష్టిన్ = చూపులతో; కనుంగొని = చూసి;

3-582-క.| **అనఘుఁడు** - అనఘుడు = పుణ్యుడు {అనఘుడు - పాపములు లేనివాడు, విష్ణువు}; **భగవంతుండిట్లనియెన్** - భగవంతుడు = హరి {భగవంతుడు - మహిమ కలవాడు, విష్ణువు}; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; మునులార = ఓ మునులు అయినవారా; **వీరలలరన్** - వీరలు = వీరు; అలరన్ = తగినట్లు; **భువికింజని** - భువికిన్ = భూలోకమునకు; చని = వెళ్ళి; **యచటనసురయోనిన్** - అచటన్ = అక్కడ; అసుర = రాక్షస; యోనిన్ = గర్భమున; జనియింతురు = పుట్టెదరు; **లోభమోహసంగతులగుచున్** - లోభ = లోభము; మోహ = మోహములతో; సంగతులు = కూడినవారు; అగుచున్ = అవుతూ;

3-583-క.| **దేవజనావళికుపహతిఁగావించుచు** - దేవ = దేవతా; జన = జనులకు; ఆవళి = సమూహమున; కున్ = కు; ఉపహతి = ఆపదలు; కావించుచున్ = కలుగజేస్తూ; **నిఖిలభువనకంటకవృత్తిన్** - నిఖిల = సమస్తమైన; భువన = లోకములకును; కంటక = ముల్లులా బాధపెట్టు; వృత్తిన్ = విధముగ; **జీవించుచునాయెడ** - జీవించుచున్ = జీవిస్తూ; నా = నా; ఎడన్ = అందు; **సంభావితవైరానుబంధభావులునగుచున్** - సంభావిత = పెంచుకొన్న; వైర = శత్రుత్వమను; అనుబంధ = అనబంధముతో కూడిన; భావులు = భావములు కలవారు; అగుచున్ = అవుతూ;

3-584-క.| **ఆహవముఖమున** - ఆహవము = యుద్ధ; ముఖమునన్ = భూమిఅందు; **ననునతి** - ననున్ = నన్ను; అతి = మిక్కలి; **సాహసముననెదిరిపోరి** - సాహసమునన్ = సాహసముతో; ఎదిరి = ఎదిరించి; పోరి = యుద్ధముచేసి; **చక్రనిశితధారాహతిఁదెగి** - చక్ర = చక్రముయొక్క; నిశిత = వాడియైన; ధారా = అంచుచేత; హతిన్ = దెబ్బతిని; తెగి = మరణించి; **వచ్చెదరుత్సాహమెలర్పంగ** - వచ్చెదరు = తిరిగివచ్చెదరు; ఉత్సాహము = సంతోషము; ఎలర్పన్ = అతిశయిస్తుండగా; **నాదుసన్నిధికంతన్** - నాదు = నా యొక్క; సన్నిధిన్ = సామీప్యమున; కిన్ = కి; అంతన్ = అంతట;

3-585-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-586-క.| నను - ననున్ = నన్ను; వైరంబుననైనను - వైరంబుననన్ = శత్రుత్వముతో; ఐనను = అయినప్పటికిని; మనమునఁదలఁచుటను - మనమునన్ = మనసులో; తలచుటను = భావించుటవలననూ; నా = నా యొక్క; సమక్షమున - సమక్షమునన్ = కంటికెదురుగా; మదాననమీక్షించుచు - మత్ = నా యొక్క; ఆననమున్ = మోమును; ఈక్షించుచున్ = చూస్తూ; నీల్గుటననఘాత్ములై - నీల్గుటన్ = మరణించుటచేతను; అనఘాత్ములు = పుణ్యాత్ములు; ఐ = అయ్యి; వసింతురస్మత్పదవిన్ - వసింతురు = ఉండెదరు; అస్మత్ = నా యొక్క; పదవిన్ = స్థితియందు (సాయుజ్యమున ఉందురు);

3-587-క.| వినుఁడిలమీఁదనింకెన్నఁటికినిబుట్టువులేదు - వినుడు = వినండి; ఇల = భూలోకము; మీదన్ = అందు; ఇంకన్ = ఇంక; ఎన్నటికిని = ఎప్పటికిని; పుట్టువు = పుట్టుట; లేదు = ఉండదు; వీరికిని - వీరి = వీరి; కిని = కి; మీరలు = మీరు; పల్కిన = పలికిన; యట్ల - అట్ల = విధముగ; నాదు = నా యొక్క; చిత్తముననుదలంతుంగాన - చిత్తముననను = మనసులో; తలంతున్ = భావించెదను; కానన్ = కావున; మీ = మీ యొక్క; మనంబులనింకన్ - మనంబులన్ = మనసులో; ఇంకన్ = ఇంక;

3-588-ఉ.| దీనికిఁజింతఁదక్కుఁడు - దీని = దీని; కిన్ = కి; చింత = దుఃఖమును; తక్కుడు = వదలుడు; సుధీజనపుంగవులన్నఁబ్రీతులై - సు = మంచి; ధీ = మనసుకల; జన = జనులలో; పుంగవులు = శ్రేష్ఠులు; అన్నన్ = అనగా; ప్రీతులు = సంతోషించినవారు; ఐ = అయ్యి; యానలినాసనాత్మజులనంతునిభావముదామెఱింగి - ఆ = ఆ; నలినాసన = బ్రహ్మదేవుని {నలినాసనుడు - నలినము (పద్మము)న ఆసీనుడు (ఉండువాడు), బ్రహ్మదేవుడు}; ఆత్మజులు = పుత్రులు; అనంతుని = హరి యొక్క {అనంతుడు - అంతము లేని వాడు, విష్ణువు}; భావమున్ = ఉద్దేశ్యమును; తాము = తాము; ఎఱింగి = తెలుసుకొని; పెంపూనినపేడ్కఁదేలి - పెంపు = అతిశయమును; పూనిన = పొందిన; వేడ్కన్ = ఉత్సాహమున; తేలి = పరవశించి; తెలివొందిన - తెలివి = గ్రహింపు; పొందిన = పొందినట్టి; చిత్తములన్ = మనసులతో; నుతించిరంభోనిధిశాయినార్తజనపోషణుఁబాపశోషణున్ - నుతించిరి = స్తుతించిరి; అంభోనిధిశాయిన్ = హరిని {అంభోనిధిశాయి - అంభోనిధి (సముద్రము)న శయనించువాడు, విష్ణువు}; ఆర్తజనపోషణున్ = హరిని {ఆర్తజనపోషణుడు - ఆర్తి కల జనులను పోషించు (కాపాడు) వాడు, విష్ణువు}; పాపశోషణున్ = హరిని {పాపశోషణుడు - పాపములను శోషణము (ఆవిరి చేయు) వాడు, విష్ణువు};

3-589-వ.| మఱియును = ఇంకనూ;

3-590-ఉ.| ఆ = ఆ; సనకాదులంతఁబులకాంకురముల్ - సనక = సనకుడు; ఆదులు = మొదలగువారు; అంతన్ = అంతట; పులకాంకురముల్ = పులకింతలు; ననలొత్త = చిగురించగా; బాష్పధారాసుభగాక్షులై - బాష్ప = కన్నీటి; ధారా = ధారలతో; సుభగ = సౌభాగ్యముచెందిన; అక్షులు = కన్నులు కలవారు; ఐ = అయ్యి; మునిశరణ్యవరేణ్యునగణ్యు - మునిశరణ్యవరేణ్యున్ = హరిని {మునిశరణ్యవరేణ్యుడు - మునులకు రక్షణ ఒసగు శ్రేష్ఠుడు , విష్ణువు}; అగణ్యున్ = హరిని

{అగణ్యుడు - ఇంతవాడని గణించుటకు అందని వాడు, విష్ణువు}; దేవతాగ్రేసరు - దేవతాగ్రేసరున్ = హరియొక్క {దేవతాగ్రేసరుడు - దేవతలలో గొప్పవాడు , విష్ణువు}; దివ్యమంగళశరీరముఁ జారుతదీయధామమున్ - దివ్య = దివ్యమైన; మంగళ = శుభకరమైన; శరీరమున్ = దేహమును, విగ్రహమును; చారు = మనోహరమైన; తదీయ = అతని; ధామమున్ = నివాసమును (వైకుంఠమును); భాసురలీలఁజూచి - భాసుర = చక్కటి; లీలన్ = విధముగ; చూచి = చూసి; నవపద్మదళాక్షునకున్ - నవపద్మదళాక్షున్ = భగవంతుని {నవపద్మదళాక్షుడు - నవ (లేత) పద్మముల వంటి అక్షుడు (కన్నులు కలవాడు), విష్ణువు}; కున్ = కి; వినమ్రులై - వినమ్రులు = మిక్కిలి వినయము కలవారు; ఐ = అయ్యి;

3-591-క.| తమపలికిన - తమ = తాము; పలికిన = పలికినట్టి; భాషణములు = మాటలు; కమలోదరు భాషణములుగా దలఁచుచు - కమలోదరు = నారాయణుని {కమలోదరుడు - కమలము ఉదరము (పొట్ట)న కలవాడు, విష్ణువు}; భాషణములు = మాటలు; కాన్ = అగుటను; తలచుచు = అనుకొనుచు; నెయ్యమునన్ = స్నేహపూర్వకముగ; వైష్ణవలక్ష్మిం బ్రమదంబునఁబ్రస్తుతించి - వైష్ణవ = విష్ణుదేవుని; లక్ష్మిన్ = ఐశ్వర్యమును; ప్రమదంబునన్ = సంతోషముతో; ప్రస్తుతించి = చక్కగా కీర్తించి; పరమేశ్వరుచేన్ - పరమేశ్వరు = భగవంతుని {పరమేశ్వరుడు - పరమ (అత్యుత్తమ) ఈశ్వరుడు (ప్రభువు), విష్ణువు}; చేన్ = చేత;

3-592-క.| ఆమంత్రితులై - ఆమంత్రితులు = అనుజ్ఞ పొందినవారు; ఐ = అయ్యి; తగ - తగన్ = చక్కగా; నిజ = తమ; ధామములకుఁజనిరి - ధామముల్ = నివాసములు; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; వారుదడయక - వారు = వారు; తడయక = ఆలస్యము చేయకుండగ; లక్ష్మీకాముడు = విష్ణుమూర్తి {లక్ష్మీకాముడు - లక్ష్మీదేవిచే కాముడు (కోరబడువాడు), విష్ణువు}; జయవిజయులనభిరామంబుగఁజూచి - జయవిజయులన్ = జయవిజయులని; అభిరామంబుగ = అభిమానముగా; చూచి = చూసి; పలికె - పలికెన్ = పలికెను; రయమొప్పారన్ - రయము = వేగము; ఒప్పారన్ = ఒప్పునట్లు;

3-593-క.| మీరసురయోని - మీరు = మీరు; అసుర = రాక్షసుల; యోనిన్ = గర్భము; యందనివారితులై - అందు = అందు; అనివారితులు = వారింపరానివారు; ఐ = అయ్యి; జననమందవలసెను - జననము = పుట్టుక; అంద = పొంద; వలసెను = వలసినదే; నే - నేన్ = నేను; దుర్వార = నివారింపరాని; బలాఢ్యుడనయ్యును - బల = బలము కలవారిలో; ఆఢ్యుడను = అధికుడను; అయ్యున్ = అయినప్పటికిని; వారింపగనోప - వారింపగన్ = వారించుటకు; ఓపన్ = సమర్థుడను కాను; విప్రవచనములెందున్ - విప్ర = బ్రాహ్మణుల; వచనములు = మాటలను; ఎందున్ = ఎందులోనైనసరే;

3-594-క.| అదిగాన = అందుచేత; దనుజయోనింబడపడి - దనుజ = రాక్షస; యోనిన్ = గర్భమున; పదపడి = వెంటనే; జనియించి = పుట్టి; మద్విపక్షులరై - మత్ = నాయొక్క; విపక్షులరు = శత్రుపక్షమువారు; ఐ = అయ్యి; మీ = మీ యొక్క; మదినెప్పుడు - మదిన్ = మనసులో; ఎప్పుడు = ఎల్లప్పుడు; నన్నె = నన్ను మాత్రమే; తలంచుచు =

తలచుకొనుచు; వదలక = తప్పక; నా = నా యొక్క; చేతఁజచ్చి - చేతన్ = చేతులలో; చచ్చి = మరణించి; వచ్చెదరిటకున్ - వచ్చెదరు = తిరిగి వచ్చెదరు; ఇటకున్ = ఇక్కడకు;

3-595-ఉ.| పొండని - పొండు = వెళ్ళండి; అని = అని; యానతిచ్చి - ఆనతి = అనుజ్ఞ; ఇచ్చి = ఇచ్చి; హరి = నారాయణుడు; ఫుల్లసరోరుహపత్రనేత్రుఁడాఖండలముఖ్యదిగ్వరనికాయకిరీటలసన్మణిప్రభామండితపాదపీఠుఁడు - ఫుల్లసరోరుహపత్రనేత్రుఁడు = నారాయణుడు {ఫుల్లసరోరుహపత్రనేత్రుఁడు - ఫుల్లన్ (వికసించిన) సరోరుహ పత్రము (పద్మము రేకు)లవంటి నేత్రుడు (కన్నులు) ఉన్నవాడు, విష్ణువు}; ఆఖండలముఖ్య దిగ్వరనికాయ కిరీటలసన్మణి ప్రభామండితపాదపీఠుఁడు = నారాయణుడు {ఆఖండలముఖ్య దిగ్వరనికాయ కిరీటలసన్మణిప్రభామండితపాదపీఠుఁడు - ఆఖడల (ఇంద్రుడు) ముఖ్య (మొదలగు) దిక్ (దిక్కులకి) గర్వ (పాలితుల) నికాయ (సమూహము) యొక్క కిరీటములందు లసత్ (ప్రకాశించుచున్న) మణుల యొక్క ప్రభా (వెలుగు)లతో మండితుడు (అలంకరింపబడిన) పాదపీఠము కలవాడు , విష్ణువు}; రమారమణీమణితోడనేగుదే - రమారమణీమణి = లక్ష్మీదేవి {రమారమణీమణి - రమ (లక్ష్మి) అను రమణీ (స్త్రీలలో) మణి (ఉత్తమురాలు), లక్ష్మీదేవి}; తోడన్ = కూడా; ఏగుదేన్ = రాగా; నిండినవేడ్కనేఁగె - నిండిన = సంపూర్తి; వేడ్కన్ = విలాసముతో; ఏగెన్ = వెళ్ళెను; నిజనిర్మలపుణ్యనివాసభూమికిన్ - నిజ = తన; నిర్మల = స్వచ్ఛమైన; పుణ్య = పుణ్యవంతమైన; నివాస = నివసించు; భూమి = ప్రదేశమున; కిన్ = కు;

3-596-వ.| అంత - అంతన్ = అంతట;

3-597-క.| నిజతేజోహానిగ - నిజ = తమ; తేజస్ = తేజస్సునకు; హానిగన్ = నష్టముకాగా; జయవిజయులు = జయవిజయులు; ధరఁగూలిరపుడు - ధరన్ = భూమిపైన; కూలిరి = పడిరి; అప్పుడు = అప్పుడు; విహ్వలులగుచుం - విహ్వలులు = మిక్కిలి భయముకలవారు; అగుచున్ = అవుతూ; త్రిజగముల - త్రి = మూడు; జగముల = లోకములలోని; సురవిమాన - సుర = దేవతల; విమాన = విమానములందలి; వ్రజముల = సమూహములలోను; హాహారవంబుగ్రందుగఁజెలగన్ - హాహా = హాహా అనెడి; రవంబున్ = స్వరములు; క్రందుగ = గట్టిగా; చెలగన్ = చెలరేగగా;

3-598-క.| వారలె = వారె; యా - ఆ = ఆ; దితిగర్భాగారంబుననున్నవారుగడగి - దితి = దితి యొక్క; గర్భా = గర్భము యొక్క; ఆగారంబునన్ = అవకాశములో; ఉన్నవారు = ఉన్నట్టివారు; కడగి = పూని; తదీయోదారఘనతేజమిపుడనివారణ - తదీయ = వారి; ఉదార = మిక్కిలి; ఘన = గొప్ప; తేజము = తేజస్సు; ఇపుడు = ఇప్పుడు; అనివారణన్ = నివారింపరానిదై; మీతేజమెల్ల - మీ = మీ యొక్క ; తేజము = తేజస్సులు; ఎల్లన్ = సమస్తమును; వమ్ముగఁజేసెన్ - వమ్ముగన్ = వ్యర్థమగునట్లు; చేసెన్ = చేసెను;

3-599-ఉ.| ఇంతకు - ఇంతకున్ = దీనికంతకు; మూలమాహరి - మూలము = మూలకారణము; ఆ = ఆ; హరి = విష్ణుమూర్తి; రమేశ్వరుఁడర్థినొనర్చు - రమేశ్వరుడు = విష్ణుమూర్తి {రమేశ్వరుడు - రమ (లక్ష్మీదేవి) యొక్క ఈశ్వరుడు (భర్త), విష్ణువు}; అర్థిన్ = కోరి; ఒనర్చు = చేయు; కార్యముల్ = పనులు; వింతలె = వింతలా ఏమి;

సర్వభూతభవవృద్ధివినాశనహేతుభూతుఁడాద్యంతవికారశూన్యుఁడు – సర్వభూత భవవృద్ధివినాశన హేతుభూతుఁడు = విష్ణుమూర్తి {సర్వభూతభవవృద్ధివినాశనహేతుభూతుఁడు- సర్వమైన భూతముల యొక్క భవ (సృష్టి) వృద్ధి ( స్థితి) నాశన (లయము) లకు మూలకారణమైనవాడు, విష్ణువు}; ఆద్యంతవికారశూన్యుఁడు = విష్ణుమూర్తి {ఆద్యంతవికారశూన్యుఁడు - అది (మొదలు) కాని అంతము (నాశనము) కాని వికార (మార్పులు) కాని శూన్యుడు (లేనివాడు), విష్ణువు}; దయానిధి = విష్ణుమూర్తి {దయానిధి - కృపకు సముద్రము వంటివాడు, విష్ణువు}; మీ = మీ; యెడ - ఎడన్ = అందు; మేలుసేయునీ - మేలు = మంచి; చేయున్ = చేయును; ఈ = ఈ; చింతదొఱంగి - చింత = దుఃఖమును; తొఱంగి = విడిచి; పేచనుఁడు - పేచనుడు = వేగముగా వెళ్లండి; చేకూఱు = సమకూరును; మీకు = మీకు; మనోరథార్థముల్ - మనో = మనసున; రథ = తిరుగుతున్న; అర్థముల్ = కోరికలు;

3-600-క.| అని = అని; వనజాసనుఁడాడిన - వనజాసనుడు = బ్రహ్మదేవుడు {వనజాసనుడు - వనజము (పద్మము) న ఆసనుడు (ఆసీనుడై ఉన్నవాడు), బ్రహ్మదేవుడు}; ఆడిన = పలుకగా; విని = విన్నవారై; తద్వృత్తాంతమెఱిఁగి - తత్ = ఆ; వృత్తాంతము = విషయము; ఎఱిఁగి = తెలిసి; విబుధులు - విబుధుల్ = దేవతలు; నాకంబునకేఁగిరి - నాకంబున్ = స్వర్గమున; కున్ = కు; ఏగిరి = వెళ్లిరి; దితి = దితి; నిజనాథునిమాటలుదలఁచి - నిజ = తన; నాథుని = భర్త యొక్క; మాటలు = మాటలు; తలచి = తలచుకొని; యపరితోషముతోడన్ - అపరితోషము = అసంతుష్టి; తోడన్ = తోటి;

3-601-తే.| ఇంతి = ఆమె; తన = తన యొక్క; సుతుల్ = పుత్రులు; సురలఁగారింతురనుచుఁదలచుచుండగనంత - సురలన్ = దేవతలను; కారింతురు = బాధింతురు; అనుచున్ = అని; తలచుచున్ = తలచుకొనుచూ; ఉండగన్ = ఉండగా; అంతన్ = అంతట; వత్సరశతంబుసనఁగనటమీఁదఁగనియెఁగశ్యపునిదేవి - వత్సర = సంవత్సరముల; శతము = వంద; చనగన్ = గడచిన; అటమీద = తరువాత; కనియెన్ = జన్మనిచ్చెను; కశ్యపుని = కశ్యపుడి; దేవి = భార్య; యఖిలలోకైకకంటకులైన - అఖిల = సమస్తమైన; లోక = లోకములు; ఏక = అన్నిటికిని; కంటకులు = ముల్లువలె బాధించువారు; ఐన = అయినట్టి; సుతుల - సుతులన్ = పుత్రులను;

3-602-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబున్ = సమయమున;

3-603-తే.| ధరణిగంపించెఁగులపర్వతములు - ధరణి = భూమి యందు ; కంపించె = (భూ) కంపములు పుట్టెను; కులపర్వతములు = ఏడు(సప్త) ప్రధాన పర్వతములు {కులపర్వతములు - సప్తపర్వతములు - 1 మహేంద్రగిరి 2 మలయపర్వతము 3 సహ్యాద్రి 4 శుక్తిమంతము 5 ఋక్షవంతము 6 వింధ్యపర్వతము 7 పారియాత్రము}; వడఁకె - వడకె = వణికినవి; జలధులుగలంగెఁదారకావళులు - జలధులు = సముద్రములు; కలంగె = కలతపడి మడ్డిదేరినవి; తారకా = తారలు; ఆవళులు = గుంపులుగ; డుల్లె = రాలినవి; గగనమగలెను - గగనము = ఆకాశము; అగలెన్ = బద్దలయినది; మ్రొగ్గె - మ్రొగ్గెన్ = ఒరిగినవి, మోకరిల్లినవి; దిక్కరులు = అష్టదిగ్గజములు {దిక్కరులు -అష్టదిగ్గజములు - 1ఐరావతము 2 పుండరీకము 3వామనము 4కుముదము 5అంజనము 6పుష్పదంతము 7సుప్రతీకము}; దిశల - దిశలన్ = అష్టదిక్కులు అందు {దిశలు - అష్టదిక్కులు - 1తూర్పుదిక్కు 2 ఆగ్నేయమూల 3దక్షిణదిక్కు 4నైరుతిమూల 5పడమరదిక్కు 6వాయవ్యమూల

7ఉత్తరదిక్కు, 8ఈశాన్యమూల}; మిడుఁగుఱులెగసెఁబిడుగులు - మిడుగుఱులు = అగ్నికణములు; ఎగసెన్ = ఎగిరినవి; పిడుగులు = పిడుగులు; పుడమిఁబడియె - పుడమిన్ = భూమిపైన; పడియెన్ = పడినవి;

3-604-సీ.। హోమానలంబుల - హోమ = హోమగుండములలోని; అనలంబులన్ = అగ్నులందు; ధూమంబులడరెను బ్రతికూలవాయువుల్ - ధూమంబుల్ = పొగలు; అడరెనున్ = కమ్మినవి; ప్రతికూల = విపరీతమైన; వాయువుల్ = గాలులు; బలసి = బలపడి; వీచెఁదరువులెల్లెడ - వీచెన్ = వీచినవి; తరువులు = చెట్లు; ఎల్లెడ = ఎల్లెడల; విటతాటంబులై - విటతాటంబులు = తల్లకిందులై; కూలె - కూలెన్ = కూలిపోయినవి; గ్రహతారకావళికాంతి - గ్రహ = గ్రహముల; తారకా = తారకల; ఆవళి = గుంపుల; కాంతి = ప్రకాశములు; మాసె - మాసెన్ = మాసిపోయినవి; బెరసి = అతిశయించి; మొగిళ్లు - మొగిళ్ళు = మబ్బులు; నెత్తురువానగురిసెను - నెత్తురు = రక్తపు; వాన = వానలు; కురిసెన్ = కురిసినవి; మెఱుఁగులు - మెఱుగులు = మెరుపులు; దెసల - దెసలన్ = నలుదెసల, నాలుగు పక్కల; మిర్మిట్లుగొలిపె - మిర్మిట్లున్ = మిర్మిట్లు; కొలిపెన్ = కలిగించినవి; స్వర్భానుఁడొగినపర్వమున - స్వర్భానుడు = రాహువు; అపర్వమున = అమావాస్యకానిరోజు, గ్రహణ పర్వముకాని సమయములో ; భానునిఁబట్టెగైకొని - భానునిన్ = సూర్యుని; పట్టెన్ = పట్టెను; కైకొని = పూని; చిమ్మచీకట్లు = కటికచీకట్లు; పర్వె = కమ్మెను;

3-604.1-తే.| మొనసి = గుమిగూడి; కుక్కలు = కుక్కలు; మొఱిఁగెను - మొఱిగెను = అరుస్తున్నవి; మోరలెత్తి - మోరలు = మెడలు; ఎత్తి = ఎత్తి; పగలు = పట్టపగలు; నక్కలు = నక్కలు; వాపోయె = ఏడుస్తున్నట్లు అరచినవి; ఖగములార్తరవములిచ్చెను - ఖగములు = పక్షులు; ఆర్తరవములు = బాధతో అరుపులు; ఇచ్చెను = అరచినవి; దేవతాప్రతిమలొరగెఁగన్నులనునశ్రుకణములుగ్రందుకొనగ - దేవతా = దేవతల; ప్రతిమలు = బొమ్మలు; ఒరగెన్ = ఒరిగిపోయినవి; కన్నులను = కళ్ళలో; అశ్రు = కన్నీటి; కణములు = బిందువులు; క్రందుకొనగన్ = కమ్ముకోగా;

3-605-క.| మొదవులు = ఆవులు; నెత్తురుఁజీమునుబిదికెన్ - నెత్తురున్ = రక్తమును; చీమునున్ = చీమును; పిదికెన్ = పితుకుతున్నాయి; గార్దభరవంబు - గార్దభ = గాడిదల; రవంబున్ = అరుపులు; భీషణమయ్యెన్ - భీషణము = భయంకరములు; అయ్యెన్ = అయినవి; మదముడిగెఁగరుల - మదము = మదజలములు; ఉడిగెన్ = తగ్గిపోయినవి; కరులన్ = ఏనుగుల; కటములఁబొదివెఁదురంగముల - కటములన్ = చెక్కిళ్ళ అందు ; పొదివెన్ = అంటుకొనెను; తురంగములన్ = గుర్రముల; వాలముల - వాలములన్ = తోకలకు; నిప్పులొగిన్ - నిప్పులు = నిప్పులు; ఒగిన్ = క్రమముగ;

3-606-క.| గుహలు = గుహలు; రొదలిచ్చెఁబాపగ్రహమిత్రతఁజెంది - రొదలు = రొదశబ్దములు; ఇచ్చెన్ = చేసెను; పాప = చెడు; గ్రహ = గ్రహములతో; మిత్రతన్ = మైత్రిని; చెంది = కలిగి; వక్రగతులను - వక్ర = వక్రమైన; గతులను = నడకలను; సౌమ్యగ్రహములు - సౌమ్య = శుభ; గ్రహములు = గ్రహములు; వర్తించెను = నడచినవి; దుస్సహ = సహింపరాని; తేజోదితితనూజ - తేజస్ = తేజస్సులు కల; దితి = దితియొక్క; తనూజ = పుత్రుల; సంభవవేళన్ - సంభవ = జనన; వేళన్ = సమయములో;

3-607-మ.| **భయదప్రక్రియనట్లుదోచిన** - భయద = భయము కొల్పు ; ప్రక్రియ = విధముగ; అట్లు = అలా; తోచిన = కనిపించిన; **మహోత్పాదంబులీక్షించి** - మహా = గొప్ప; ఉత్పాదంబులున్ = ఉత్పాతములు; ఈక్షించి = చూసి; **సంక్షయకాలంబని** - సంక్షయ = ప్రళయ; కాలంబు = సమయము; అని = అని; కాని = లేదా; **సాధుహననోగ్రక్రూర** - సాధు = సాధుజనులకు; హనన = సంహారణకైన; ఉగ్ర = భయంకరమైన; క్రూర = క్రూరమైన; **దేవాహితోదయ** - దేవ = దేవతలకి; అహిత = కీడు; ఉదయ = కలిగించు; **సంక్షోభముగానెఱుగంగ** - సంక్షోభము = కల్లోలము; కాన్ = అగునట్లు; ఎఱుగంగ = తెలియునట్లు; **సమస్తప్రాణి** - సమస్త = సమస్తమైన; ప్రాణి = జీవ; **సంఘాతముల్భయమందెన్** - సంఘాతముల్ = జాలములు; భయమున్ = భయమును; పొందెన్ = పొందినవి; **సనకాదియోగిజనముల్దక్కన్** - సనక = సనకుడు; ఆది = మొదలగు; యోగి = యోగులైన; జనములు = జనులు; తక్కన్ = తప్పించి; **బుధేంద్రోత్తమా** - బుధ = జ్ఞానులలో; ఇంద్ర = శ్రేష్ఠులలో; ఉత్తమ = ఉత్తముడా;

3-608-వ.| **అట్లావిర్భవించిన** - అట్లు = ఆ విధముగ ; ఆవిర్భవించిన = ఉద్భవించిన, పుట్టిన; **యనంతరంబ** - అనంతరంబ = తరువాత;

3-609-మ.| **కులశైలాభశరీరముల్** - కులశైల = కులపర్వతముల; ఆభ = వంటి; శరీరముల్ = దేహములు; తనర = అతిశయించగా; **రక్షోనాథులత్యుగ్రదోర్బలమొప్పంబదఘట్టనన్** - రక్షస్ = రాక్షస; నాథులు = రాజులు; అతి = మిక్కిలి; ఉగ్ర = భయకంరమైన; దోర్బలము = బాహుబలములు; ఒప్పన్ = ఒప్పునట్లు; పద = అడుగుల; ఘట్టనన్ = తాకిడికి; **ధర** - ధరన్ = భూమి; చలింపన్ = చలించునట్లు; **రత్నకేయూర కుండల కాంచీ కటకాంగుళీయక కిరీట స్వర్ణమంజీర నిర్మలకాంతుల్** - రత్న = మణులుతాపిన; కేయుర = దండకడియములు; కుండల = చెవికుండలములు; కాంచీ = మొలనూళ్ళు; కటక = మురుగులు; అంగుళీయక = ఉంగరములు; కిరీట = కిరీటములు; స్వర్ణమంజీర = బంగారు అందెల యొక్క; నిర్మల = స్వచ్ఛమైన; కాంతుల్ = ప్రకాశములు; **దులగింపనాత్మరుచిచే** - తులగింపన్ = ప్రకాశింపగా; ఆత్మ = తమ; రుచి = కాంతుల; చేన్ = వలన; **మందీకృతార్కాంశులై** - మందీకృత = మందగింపబడిన; అర్క = సూర్య; అంశులు = కిరణములు కలవారు; ఐ = అయ్యి;

3-610-వ.| **ఉన్నసమయంబునంగశ్యపుండు** - ఉన్న = ఉన్నట్టి; సమయంబునన్ = సమయములో; కశ్యపుండు = కశ్యపుడు; **నిజతనూభవులఁజూడందలంచి** - నిజ = తన; తనూభవులన్ = పుత్రులను; చూడన్ = చూడవలెనని; తలంచి = అనుకొని; **దితిమందిరంబునకుంజనుదెంచి** - దితి = దితి యొక్క; మందిరమున్ = నివాసముల; కున్ = కు; చనుదెంచి = వచ్చి; **సుతులంగనుంగొని** - సుతులన్ = పుత్రులను; కనుంగొని = చూసి; **వారలకు** - వారల = వారి; కున్ = కి; **నామకరణంబుసేయందలంచి** - నామకరణంబున్ = పేర్లుపెట్టుటలు; చేయన్ = చేయవలెనని; తలంచి = అనుకొని;

3-611-చ.| **దితిజఠరంబునందుఁదనతేజము** - దితి = దితి యొక్క; జఠరంబునన్ = కడుపు; అందు = లో; తన = తన యొక్క; తేజమున్ = తేజస్సును; **మున్నిడినట్టి** - మున్ను = ముందుగా; ఇడి = పెట్టిన; అట్టి = అటువంటి;

పుత్రునద్భుతచరితున్ - పుత్రున్ = కొడుకుని; అద్భుత = అద్భుతమైన; చరితున్ = చరిత్రకలవానిని; హిరణ్యకశిపుండనుపేరఁబ్రసూతివేళనా - హిరణ్యకశిపుండు = హిరణ్యకశిపుడు; అను = అనెడి; పేరన్ = పేరును; ప్రసూతి = పురిటి; వేళన్ = సమయమున; ఆ = ఆ; దితి = దితి; మునుగన్నపట్టి - ముందు = ముందుగ; కన్న = కనినట్టి; పట్టి = పిల్లవానిని; రవితేజునిఁగాంచనలోచనుండు - రవి = సూర్యునితో సమానమైన; తేజునిన్ = తేజస్సుకలవానిని; కాంచనలోచనుండు = హిరణ్యాక్షుడు {కాంచనలోచనుడు - బంగారము వంటి కన్నులు ఉన్నవాడు, హిరణ్యాక్షుడు}; నా = అని; హితమతిఁబేరుపెట్టి - హితమతి = మంచికోరు మనసు కలవాడు; పేరు = పేరును; పెట్టి = పెట్టి; చనియెన్ = వెళ్లెను; నిజనిర్మలపుణ్యభూమికిన్ - నిజ = తన; నిర్మల = స్వచ్ఛమైన; పుణ్య = పుణ్యవంతమైన; భూమికిన్ = స్థలమునకు;

3-612-వ.| అయ్యవసరంబుననతులతేజోవిరాజితుండైన - ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో; అతుల = సాటిలేని; తేజస్ = తేజస్సుతో; విరాజితుండు = ప్రకాశిస్తున్నవాడు; ఐన = అయిన; హిరణ్యకశిపుండు = హిరణ్యకశిపుడు; హిరణ్యగర్భవరదానగర్వంబునను - హిరణ్యగర్భ = బ్రహ్మదేవునిచేత; వర = వరమును; దాన = ఇవ్వబడుటవలని; గర్వంబునను = గర్వముతోను; దుర్వారపరిపంథిగర్వనిర్వాపణాఖర్వభుజావిజృంభణంబునను - దుర్వార = వారింరాని; పరిపంథి = ప్రతిపక్షుల; గర్వ = గర్వమును; నిర్వాపణ = పోగొట్టుటలో; అఖర్వ = కురచ కానట్టి; భుజా = బాహుబల; విజృంభణమునన్ = అతిశయముతో; నిఖిలలోకపాలాదుల - నిఖిల = సమస్తమైన; లోక = లోకములను; పాల = పాలించువారు; ఆదుల = మొదలగువారిని; జయించి = జయించి; స్వవశంబొనర్చి - స్వ = తన; వశంబున్ = వశము; ఒనర్చి = చేసికొని; సంతుష్టాంతరంగుండై - సంతుష్ట = సంతృప్తిపొందిన; అంతరంగుడు = మనసుకలవాడు; ఐన = అయ్యి; యెందునుందనకు - ఎందునున్ = దేనిలోను; తనకున్ = తనకు; మృత్యుభయంబు - మృత్యు = చావువలని; భయంబు = భయము; లేక = లేకపోవుటచే; నిర్భయుండై - నిర్భయుడు = భయములేనివాడు; ఐ = అయ్యి; సుఖంబుండెఁదత్సోదరుండైన - సుఖంబున్ = సౌఖ్యముగా; ఉండెన్ = ఉండెను; తత్ = అతని; సోదరుండు = సహోదరుడు; ఐన = అయినట్టి; హిరణ్యాక్షుండు = హిరణ్యాక్షుడు; ప్రతిదినంబుఁజండవేదండశుండాదండమండితభుజాదండంబున - ప్రతి = ప్రతి ఒక్క ; దినంబున్ = రోజు; చండ = భయంకరమైన; వేదండ = ఏనుగు; శుండాదండ = తొండమువలె; మండిత = అలంకరింపబడిన; భుజా = చేయి అను; దండంబునన్ = దండమునందు; గదాదండంబు - గదాదండంబున్ = గదాయుధమును; ధరియించి = ధరించి; తన్నునెదిరి - తన్నున్ = తనను; ఎదిరి = ఎదిరించి; కదనంబుసేయంజాలిన - కదనంబున్ = యుద్ధమును; చేయన్ = చేయుటకు; చాలిన = సరిపడు; యరివీరునింగానక - అరి = శత్రు; వీరునిన్ = వీరుడిని; కానక = కనుగొనలేక; భూలోకంబెల్లఁగ్రుమ్మరి - భూలోకంబున్ = భూలోకము; ఎల్లన్ = అంతయు; క్రుమ్మరి = తిరిగి; దివంబునకు - దివంబున్ = స్వర్గమున; కున్ = కు; దాడివెట్టి = దండెత్తి; యందు - అందు = అక్కడ; సమరవిముఖులయిన - సమర = యుద్ధమునకు; విముఖులు = అంగీకరింపనివారు; అయిన = అయిన; బర్హిర్ముఖులంగనుంగొని - బర్హిర్ముఖులన్ = దేవతలను {బర్హిర్ముఖులు - దర్భల వలె పవిత్రమైనవారిలో ముఖ్యులు , దేవతలు}; కనుగొని = చూసి; వనజాసనవరప్రదానంబుఁజింతించి - వనజాసన = బ్రహ్మదేవునిచేత; వర = వరముగ; ప్రదానంబున్ = ప్రసాదింపబడినదానిని; చింతించి = తలచుకొని; హితులుసెలంగనహితులుగలంగ - హితులు = ఇష్టులు; చెలంగన్ =

చెలరేగగా; అహితులు = అయిష్టులు; కలంగన్ = కలతపడగా; మహితవైజయంతికాదామంబభిరామంబై - మహిత = గొప్ప; వైజయంతిక = విజయసూచికమైన; దామంబున్ = దండను; అభిరామంబున్ = మనోజ్ఞముతో; వెలుంగంజరణంబుల - వెలుగన్ = ప్రకాశిస్తుండగ; చరణంబులన్ = పాదములకు; మణినూపురంబులుమొరయ - మణి = మణులుపొదిగిన; నూపురంబులు = అందెలు; మొరయ = చప్పుడుచేస్తుండగ; నిజదేహద్యుతి - నిజ = తన; దేహ = శరీరము యొక్క; ద్యుతి = కాంతి; దిక్కులంబిక్కటిల్లంజనుదెంచువానింగని - దిక్కులన్ = దిక్కులంతా; పిక్కటిల్లన్ = మోగిపోతుండగ; చనుదెంచు = వచ్చు; వానిన్ = వానిని; కని = చూసి; భీతచిత్తులయి - భీత = భయపడిన; చిత్తులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; దేవతాగణంబులు - దేవతా = దేవతల; గణంబులున్ = గణములు; గరుడునింగని - గరుడునిన్ = గరుత్మంతుని; కని = చూసి; పఱచునురగంబులుంబోలె - పఱచు = పారిపోవు; ఉరగంబులన్ = పాములు; పోలె = వలె; నిజనివాసంబులర్కనివాసంబులుగాంచనావాసంబులుంగానొనర్చి - నిజ = తమ; నివాసంబులున్ = గృహములను; అర్క = జిల్లేళ్ళు; నివాసంబులున్ = మొలిచిన ప్రదేశముగా; కాంచన = ఉమ్మెత్తచెట్లకు; ఆవాసంబులున్ = నివాసములును; కాన్ = అగునట్లు; ఒనర్చి = చేసి; యెక్కడికేనింజనిన - ఎక్కడికేనిన్ = ఎక్కడకో; చనిన = వెళ్ళిపోగ;

3-613-ఉ.| శౌర్యమువోవఁదట్టి - శౌర్యమున్ = పౌరుషమును; వోవదట్టి = పోగొట్టుకొని; నిజసాధనముల్ - నిజ = తమ; సాధనములన్ = ఆయుధములను; దిగనాడి = విడిచిపెట్టి; విక్రమౌదార్యపరాక్రమక్రమముదప్పఁగ - విక్రమ = శౌర్యము; ఔదార్య = ఉదారబుద్ధి; పరాక్రమక్రమము = శత్రువులనుజయించుసామర్థ్యములు; తప్పగన్ = తొలగిపోగా; భీతిలి = భయపడిపోయి; పాఱిరక్కటా - పాఱిరి = పారిపోయిరి; అక్కటా = అయ్యో; కార్యముఁదప్పి - కార్యమున్ = వివాదమును; తప్పిన్ = పోగొట్టుకొనిన; నాకులనిగైకొని - నాకులనిన్ = దేవతలను; కైకొని = పట్టుకొని; యార్చి - ఆర్చి = అణచి; సుమేరుపర్వత - సుమేరు = సుమేరు అను ; పర్వత = పర్వతమంత; స్థైర్యుఁడు - స్థైర్యుడు = స్థైర్యము కలవాడు; వార్ధిఁజొచ్చెనతిదర్పితభూరిభుజావిజృంభియై - వార్ధిన్ = సముద్రమును; చొచ్చెన్ = చొరబడెను; అతి = మిక్కిలి; దర్పిత = గర్వించిన; భూరి = బహుమిక్కిలి; భుజా = బాహుబలము; విజృంభి = అతిశయించినవాడు; ఐ = అయ్యి;

3-614-వ.| ఇట్లుసొచ్చిన - ఇట్లు = ఈవిధముగ; చొచ్చినన్ = చొరబడగా;

3-615-క.| వరుణుని = వరుణదేవుని; బలములు = సైన్యములు; దనుజేశ్వరుతేజముఁదేఱిచూడజాలక - దనుజ = రాక్షస; ఈశ్వరు = ప్రభువు; తేజమున్ = తేజస్సును; తేఱి = తేరిపార; చూడన్ = చూడ; చాలక = లేక; శౌర్యస్ఫురణముసెడి - శౌర్య = శౌర్యము; స్ఫురణన్ = స్ఫురించుటకూడ; చెడి = చెడిపోయి; యెందేనినిబఱచెం దజ్జలధిమధ్యభాగమునందున్ - ఎందేనినిన్ = ఎక్కడకైన; పఱచెన్ = పారిపోయెను; తత్ = ఆ; జలధి = సముద్రము యొక్క {జలధి - జలము (నీటి)కి నిధి (నివాసము) ఐనది, సముద్రము}; మధ్య = మధ్యలోని; భాగము = ప్రదేశము; అందున్ = లోపలికి;

3-616-క.| అమరారి = హిరణ్యాక్షుడు {అమరారి - అమరులు (దేవతలు)కు అరి (శత్రువు) , రాక్షసుడు, హిరణ్యాక్షుడు}; విపులనిశ్వాసములంబ్రభవించినట్టి - విపుల = దీర్ఘమైన; నిశ్వాసములన్ = నిట్టూర్పులవలన; ప్రభవించినన్ = పుట్టిన;

అట్టి = అటువంటి; జలనిధి = సముద్రము నందలి; **కల్లోలములను** - కల్లోలములనున్ = కల్లోలములను; **విపులగధాదండంబునంబోనడచెనతిదృఢంబగు** - విపుల = పెద్దదైన; గదాదండంబున్ = గదతో; పోనడచెన్ = పోగొట్టెను; అతి = మిక్కిలి; దృఢంబు = గట్టిది; ఐన = అయిన; శక్తిన్ = శక్తితో;

3-617-చ.| **మఱియునునమ్మహాజలధి** - మఱియునున్ = ఇంకనూ; ఆ = ఆ; మహాజలధి = మహాసముద్రము; మధ్యమునన్ = మధ్య; సురవైరి = రాక్షసుడు; పెక్కు = అనేక; **వత్సరములుగ్రీడసల్పి** - వత్సరములు = సంవత్సరములు; క్రీడన్ = యుద్ధక్రీడను; సల్పి = జరిపి; **రిపుసైన్య** - రిపు = శత్రు; సైన్య = సైన్యమును; విదారణ = చీల్చిచెండాడు; **శౌర్యఖేలనా** - శౌర్య = విక్రమ; ఖేలనా = క్రీడ యందు; **పరతఁజరించి** - పరతన్ = నిమగ్నమగుటలో; చరించి = వర్తించి; **యవ్వరుణపాలితమైన** - ఆ = ఆ; వరుణ = వరుణునిచే; పాలితము = పాలింపబడునది; ఐన = అయిన; **లసద్విభావరీపురమునకేఁగి** - లసత్ = ప్రకాశిస్తున్న; విభావరి = విభావరి అను {విభావరి - వరుణుని ముఖ్యపట్టణము (విభా (వైభవముతో) వరి (శ్రేష్ఠమైనది))}; **యందుఁబరిపూర్ణతనున్న** - అందున్ = దానిలో; పరిపూర్ణతన్ = నిండుదనముతో; ఉన్న = ఉన్నట్టి; పయోధినాథునిన్ = వరుణుని {పయోధినాథుడు - పయస్ (నీటి)కి అధి (నివాసమైనది) (సముద్రము)నకు నాధుడు (ప్రభువు), వరుణుడు};

3-618-వ.| **మఱియును** - మఱియునున్ = ఇంకనూ;

3-619-సీ.| **యాదోగణాధీశుఁడగుచుఁబాతాళభువనపరిపాలుఁడై** - యాదో = జలచర; గణా = జాలములకు; అధీశుడు = ప్రభువు; అగుచున్ = అవుతూ; పాతాళ = పాతాళ; భువన = లోకమునకు; పరిపాలకుడు = రాజు; ఐ = అయ్యి; తనరుచున్న = విలసిల్లుతున్న; **వరుణునిఁగనుగొని** - వరుణునిన్ = వరుణదేవుని; కనుంగొని = చూసి; **పరిహసితోక్తులనిట్లను** - పరిహసిత = ఎగతాళి; ఉక్తులన్ = మాటలతో; ఇట్లు = ఈ విధముగ; అనున్ = పలికెను; **విశ్వమందెన్నఁగలుగు** - విశ్వము = భువనముల; అందు = లో; ఎన్నన్ = ఎంచిచూడగ; కలుగు = ఉన్నట్టి; **సకలలోకైకపాలకులలోనతిబలాధికుఁడని** - సకల = సమస్త; లోక = లోకములయొక్క; ఏక = ముఖ్యమైన; పాలకుల = పరిపాలకులలో; అతి = మిక్కిలి; బల = శక్తితో; అధికుడని = గొప్పవాడు; అని = అని; **జగము** - జగమున్ = ప్రపంచమున; **నుతింపఁదగిన** - నుతింపన్ = కీర్తించుబడుటకు; తగిన = తగ్గ; **శూరుండవిపుడు** - శూరుండవు = వీరుడవు; ఇపుడు = ఇప్పుడు; నీ = నీ యొక్క; **పౌరుషమొప్పంగఁగదనరంగమున** - పౌరుషము = శౌర్యము; ఒప్పంగన్ = ఒప్పునట్లు; కదన = యుద్ధ; రంగమునన్ = భూమిలో; **నన్నెదిరి** - నన్నున్ = నన్ను; ఎదిరి = ఎదుర్కొని; చూడు = చూడు;

3-619.1-తే.| నీ = నీ యొక్క; **భుజావిక్రమంబునుబ్రాభవంబునడంతునని** - భుజా = బాహుబల; విక్రమంబునున్ = పరాక్రమమును; ప్రాభవంబున్ = వైభవమును; అడంతును = అణచెదను; అని = అని; **పల్కుటయు** - పల్కుటయున్ = పలుకగా; విని = విని; **యబ్ధివిభుఁడు** - అబ్ధివిభుడు = వరుణుడు {అబ్ధివిభుడు - సముద్రమునకు ప్రభువు, వరుణుడు}; **పగతుజయమును** - పగతు = శత్రువు యొక్క; జయమును = జయశీలమును; **వృద్ధియు** - వృద్ధియున్ = అభివృద్ధిని;

**బలమునాత్మ** - బలమున్ = శక్తిని; ఆత్మ = తన; **బలముదలపోసి** - బలమున్ = శక్తిని; తలపోసి = ఆలోచించుకొని; **దనుజుతోబవరమునకు** - దనుజు = రాక్షసుని; తోన్ = తో; బవరము = యుద్ధమున; కున్ = కు;

3-620-క.| **సమసయముగాదని** - సమ = సరియైన; సమయము = వేళ; కాదు = కాదు; అని = అని; తన = తన యొక్క; **చిత్తమునంగల** - చిత్తమునన్ = మనసున; కల = ఉన్నట్టి; **రోషవహ్నిఁదాలిమి** - రోష = పౌరుషము అను ; వహ్నిన్ = అగ్నిని; తాలిమి = ఓర్పు; **యను** - అను = అనెడి; **తోయములందగనార్చుచునుపశమితోక్తులఁబలికె** - తోయములన్ = నీటితో; తగన్ = తగ్గట్టుగ; ఆర్చుచున్ = ఆర్పుకొనుచూ; ఉపశమిత = శాంతింపజేయు; ఉక్తులన్ = మాటలతో; పలికె = పలికెను; **దనుజసత్తముతోడన్** - దనుజ = రాక్షస; సత్తము = శ్రేష్టుని; తోడన్ = తోటి;

3-621-చ.| **మనమున** - మనమునన్ = మనసులో; **శాంతిఁబూని** - శాంతిన్ = శాంతిని; పూని = అభ్యసిస్తూ; **నియమంబున** - నియమంబునన్ = నియమములలో; **సంగరముజ్జగించి** - సంగరమును = యుద్ధమును; ఉజ్జగించి = విడిచి; **యేననయమునున్నవాఁడనిపుడాహవకేళిఁజరింపరాదు** - యేన్ = నేను; అనయమున్ = సతతమును; ఉన్నవాడను = ఉన్నాను; ఇపుడు = ఇప్పుడు; ఆహవ = యుద్ధ; కేళిన్ = క్రీడలో; చరింపన్ = వర్తింప; రాదు = కూడదు; నీ = నీ యొక్క; **ఘనభుజవిక్రమస్ఫురితగాఢవిజృంభణమున్** - ఘన = గొప్ప; భుజ = బాహుబల; విక్రమ = పరాక్రమచే; స్ఫురిత = ప్రకటమౌతున్న; గాఢ = గాఢమైన; విజృంభణమున్ = అతిశయమును; **జయింపఁజాలిన** - జయింపన్ = జయించుటకు; చాలిన = సరిపడ; **ప్రతివీరులెవ్వారును** - ప్రతి = ప్రతిపక్ష; వీరులు = శూరులు; ఎవ్వారునున్ = ఎవరూకూడ; లేరు = లేరు; **ముకుందుడుదక్కనెక్కడన్** - ముకుందుడు = నారాయణుడు; తక్కన్ = తప్పించి; ఎక్కడన్ = ఎక్కడాకూడా;

3-622-చ.| గొనకొని = పూని; **యమ్మహాత్ముండు** - ఆ = ఆ; మహాత్ముండు = గొప్పవాడు; **వికుంఠపురంబున నున్నవాడు దాననిమొనఁబెక్కుమాఱులభియాతులనోలి** - వికుంఠ = వైకుంఠము అను ; పురంబునన్ = పురములో; ఉన్నవాడు = ఉన్నాడు; తాన్ = అతను; అని = యుద్ధ; మొనన్ = రంగములో; పెక్కు = అనేక; మాఱులు = పర్యాయములు; అభియాతులన్ = శత్రువులను; ఓలిన్ = క్రమముగ; జయించి = జయించి; **శక్తి** - శక్తిన్ = బలము యొక్క; **పెంపున** - పెంపునన్ = అతిశయమున; **సడిసన్నవీరుడని** - సడిసన్న = ఆరితేరిన; వీరుడు = శూరుడు; అని = అని; **భూజనకోటి** - భూ = భూమిమీది; జన = జనులు; కోటి = అందరును; **నుతించునందు** - నుతించున్ = స్తుతింతురు; అందున్ = అక్కడకు; **వేచనుమతడిచ్చు** - వేచనుము = శీఘ్రముగపొమ్ము; అతడు = అతడు; ఇచ్చు = ఇచ్చును; **నీకునని** - నీకున్ = నీకు; అనిన్ = యుద్ధమును; **సర్వముదీఱెడునంతమీదఁటన్** - సర్వమున్ = అంతయు; తీఱెడున్ = తీరిపోతాయి; అంతమీద = ఆతరువాత;

3-623-ఉ.| **నిందకునోర్చి** - నింద = నిందింపబడుట; కున్ = కు; ఓర్చి = ఓర్చుకొని; **యాజిమొన** - ఆజి = యుద్ధ; మొనన్ = రంగమున; **నిల్వఁగనోపక** - నిల్వగన్ = నిలబడుటకు; ఓపకన్ = చాలక; **వీఁగిపాఱునీ** - వీగి = ఓడిపోయి; పాఱు = పారిపోవు; ఈ = ఈ; పందల = పిరికిపందల; **వెంటఁబడ్డ** - వెంటన్ = వెనుక; బడ్డ = తగిలిన; **మగపంతంమె** -

మగపంతమే = మగతనమా ఏమి ; సర్వశరణ్యుఁడైన - సర్వశరణ్యుడు = హరి {సర్వశరణ్యుడు - సర్వులకును శరణు కోరదగినవాడు, విష్ణువు}; ఐన = అయినట్టి; గోవిందుఁడుదీర్చు - గోవిందుడు = హరి {గోవిందుడు - గో(జీవులకు) ఒడయుడు, విష్ణువు}; తీర్చున్ = నెరవేర్చును; నీపని - నీ = నీయొక్క; పని = పనిని; వివేకహీన - వివేక = వివేకము; హీన = లేనివాడ; చనంగనోపుదేనందులకేఁగుమాతఁడమరారులఁబోరజయించు - చనగన్ = వెళ్ళుటకు; ఓపుదేన్ = చాలినచో; అందులకున్ = అక్కడకు; ఏగుము = వెళ్ళుము; అతడు = అతడు; అమరారులన్ = రాక్షసులను {అమరారులు - దేవతల శత్రువులు, రాక్షసులు}; పోరన్ = యుద్ధములో; జయించున్ = జయించును; నిచ్చలున్ - నిచ్చలున్ = నిత్యము;

3-624-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-625-క.| పురుషాకృతిఁ బ్రతియుగమునఁ బురుషోత్తముఁ డవతరించి - పురుష = పురుషుని; ఆకృతిన్ = రూపముతో; ప్రతి = ప్రతి ఒక్క; యుగమునన్ = యుగములోను; పురుషోత్తముడున్ = విష్ణుమూర్తి {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు, హరి}; అవతరించి = అవతరించి; భూరిభుజావిస్ఫురణన్ - భూరి = అతిమిక్కిలి; భుజా = బాహుబల; విస్ఫురణన్ = అతిశయమున; దుష్టనిశాటుల - దుష్ట = చెడ్డ; నిశాటుల = రాక్షసులను {నిశాటులు - నిశ (రాత్రి) అందు చరించువారు, రాక్షసులు}; హరియించుచునుండు - హరియించుచున్ = సంహరిస్తూ; ఉండున్ = ఉండును; మునిగణార్చితపదుఁడై - ముని = మునుల; గణా = సమూహములచే; అర్చిత = అర్చింపబడిన; పదుడు = పాదములు కలవాడు; ఐ = అయ్యి;

3-626-ఉ.| కావుననావిభుండొడరి - కావునన్ = అందుచేత; ఆ = ఆ; విభున్ = ప్రభువును; తొడరి = సమీపించి; కయ్యము - కయ్యమున్ = యుద్ధమును; దయ్యమెఱుంగఁజేసి - దయ్యమున్ = దయ్యమును; ఎఱుంగన్ = తెలియునట్లు; చేసి = చేసి; రక్షోవర - రక్షస్ = రాక్షసులలో; వర = శ్రేష్ఠుడ; నీ = నీ యొక్క; భుజాబలము - భుజాబలమున్ = బాహుబలమును; సొంపఱి = రూపుమాసిపోయి; మేదినిఁగూలి - మేదినిన్ = నేలమీద; కూలి = కూలి; సారమేయావళికాశ్రయంబగుదువచ్చటికిప్పుడ - సారమేయ = కుక్కల; ఆవళి = సమూహముల; కిన్ = కి; ఆశ్రయంబున్ = ఆశ్రయము; అగుదువు = అవుతావు; అచ్చటి = అక్కడ; కిన్ = కు; ఇప్పుడ = ఇప్పుడే; యేఁగుదేని - ఏగుదేని = బయలుదేరినచో; నీ = నీ యొక్క; చేవయు - చేవయున్ = శక్తియును; లావునేర్పడునుజెప్పఁగనేటికి - లావున్ = బలమును; ఏర్పడును = వేరుగ ఎంచి; చెప్పగన్ = చెప్పుట; ఏటికిని = ఎందులకు; మీఁదికార్యముల్ - మీది = తరువాత జరగబోవు; కార్యముల్ = పనులను;

3-627-చ.| అని = అని; వరుణుండువల్కిన - వరుణుండు = వరుణుడు; పల్కినన్ = పలుకగ; దురాగ్రహమెత్తి - దురాగ్రహము = చెడ్డకోపము; ఎత్తి = పొంది; హిరణ్యలోచనుండనయము - హిరణ్యలోచనుండు = హిరణ్యాక్షుడు; అనయమున్ = శీఘ్రమే; మానసంబున - మానసంబునన్ = మనసులో; భయంబొక - భయంబున్ = భయమును; ఒక = ఒక; యించుక - ఇంచుక = కొంచెముకూడ; లేక = లేకుండగ; సంగరావనినెదిరింతు - సంగర = యుద్ధ; ఆవనిన్ = భూమిలో; ఎదిరింతు = ఎదిరించెదను; నేఁడమరవర్ధను - నేడు = ఈనాడు; అమరవర్ధనున్ = నారాయణుని

{అమరవర్ధనుడు - అమరుల (దేవతల)ను వర్ధనుడు (వృద్ధిచేయువాడు), విష్ణువు}; దుష్టవిమర్దనున్ = నారాయణుని {దుష్టవిమర్దనుడు - దుష్టుల (చెడ్డవారి)ని విమర్దనుడు (శిక్షించువాడు) , విష్ణువు}; జనార్దనుననుచున్ - జనార్దనున్ = నారాయణుని {జనార్దనుడు - జనములను రక్షించునాడు, విష్ణువు}; అనుచున్ - అనుచూ = అంటూ; వికుంఠనగరస్ఫుటనంచితమార్గవర్తియై - వికుంఠ = వైకుంఠ; నగర = పురమునకు; స్ఫుటన్ = సరియగు; అంచిత = ఉద్దేశించిన; మార్గ = మార్గమున; వర్తి = వర్తించువాడు; ఐ = అయ్యి;

3-628-క.| చనునవసరంబున - చను = వెళ్ళు; అవసరంబున = సమయమున; నారద = నారదుడు అను; మునివరుఁడెదురేఁగుదెంచి - ముని = మునులలో; వరుడు = శ్రేష్ఠుడు; ముదముదలిర్పన్ - ముదము = సంతోషము; తలిర్పన్ = ఉప్పొంగగా; దనుజేంద్ర - దనుజ = రాక్షసులలో; ఇంద్ర = శ్రేష్ఠుడ; యెందుఁబోయెదవని - యెందున్ = ఎక్కడకు; పోయెదవు = వెళ్ళుతుంటివి; అని = అని; యడిగిన - అడిగినన్ = అడుగగా; నారదునకునతఁడిట్లనియె - నారదున్ = నారదున; కున్ = కు; అతడు = అతడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-629-చ.| సరసిరుహోదరుందొడరి - సరసిరుహోదరున్ = హరిని {సరసిరుహోదరుడు - సరసి (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}; తొడరి = ఎదిర్చి; సంగరమేనొనరించి - సంగరమున్ = యుద్ధమును; ఏను = నేను; ఒనరించి = చేసి; యిందిరావరునిననంతుఁద్రుంచి - ఇందిరావరుని = హరిని {ఇందిరావరుడు - ఇందిర (లక్ష్మీదేవి) వరుడు (భర్త) , విష్ణువు}; పరుని = హరిని {పరుడు - సమస్తమునకు పైన ఉండువాడు, విష్ణువు}; అనంతున్ = హరిని {అనంతుడు - అంతము లేని వాడు, విష్ణువు}; త్రుంచి = సంహరించి; సురవైరికులంబులకెల్లమోదవిస్ఫురణ - సురవైరి = రాక్షసుల; కులంబుల్ = సమూహమునకు; ఎల్లన్ = అంతటికిని; మోద = సంతోషము; విస్ఫురణన్ = విలసిల్లునట్లు; ఘటింపఁజేయుటకుఁబూని - ఘటింపన్ = జరుగునట్లు; చేయుటకున్ = చేయడానికి; పూని = స్వీకరించి; వికుంఠపథానువర్తినై - వికుంఠ = వైకుంఠ; పథా = పాదములన్; అనువర్తిని = అనుసరించువాడను; ఐ = అయ్యి; యరిగెదనన్న నమ్మునికులాగ్రణి - అరిగెదన్ = వెళ్ళెదను; అన్నన్ = అనగా; ఆ = ఆ; ముని = మునుల; కుల = సమూహమునకు; అగ్రణి = శ్రేష్ఠుడు; దానవనేతకిట్లనున్ - దానవ = రాక్షస; నేత = నాయకుని; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనున్ = పలికెను;

3-630-చ.| గురుభుజుఁడమ్మహాత్ముఁడు - గురు = గొప్ప; భుజుడు = బాహుబలము కలవాడు; ఆ = ఆ; మహాత్ముడు = గొప్పవాడు; వికుంఠపురంబున - వికుంఠ = వైకుంఠము అను ; పురంబునన్ = నగరమున; నేడు = ఈనాడు; లేఁడు - లేడు = లేడు; భూ = భూమండలము యొక్క; భరము - భరమున్ = భారమును; వహింపనాదికిటి - వహింపన్ = మోయుటకు; ఆదికిటి = ఆదివరాహము; భావముఁదాల్చి - భావమున్ = అవతారమును; తాల్చి = ధరించి; రసాతలంబునందిరవుగనున్న వాఁడచటికేఁగఁగనోపుదువేనినేఁగుమందరయఁగగల్లు - రసాతలంబున్ = పాతాళము; అందున్ = అందు; ఇరవుగన్ = వసించి; ఉన్నవాడు = ఉన్నాడు; అచటికిన్ = అక్కడికి; ఏగగన్ = వెళ్ళ; ఓపుదువేని = కలుగుదువేని; ఏగుము = వెళ్ళుము; అందున్ = అక్కడ; అరయన్ = పొంద; కల్లు = కలుగును;

నీకునసురాంతకుతోడిరణంబవశ్యమున్ - నీకున్ = నీకు; అసురాంతకున్ = విష్ణుమూర్తి {అసురాంతకుడు - అసుర (రాక్షసు)లకు అంతకుడు (నాశము చేయువాడు), విష్ణువు}; తోడిన్ = తోటి; రణంబున్ = యుద్ధము; అవశ్యంబున్ = తప్పక;

3-631-చ.| అనవుడు = అనగా; దానవేంద్రుఁడు - దానవ = రాక్షసులలో; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; హుతాశనుకైవడి - హుతాశను = అగ్ని {హుతాశనుడు - హుతము (యజ్ఞమున హోత్రము చేయబడినది) తీసుకెళ్లవాడు, అగ్ని}; కైవడి = వలె; మండి = మండిపడి; పద్మలోచనునెదిరించు - పద్మలోచనునన్ = విష్ణుమూర్తిని {పద్మలోచనుడు - పద్మముల వంటి లోచనములు (కన్నులు) ఉన్నవాడు, హరి}; ఎదిరించు = ఎదిరించే; వేడుకలు = ఉత్సాహములు; సందడిగొల్పననల్పతేజుఁడై - సందడి = తొందర; కొల్పన్ = చేస్తుండగ; అనల్ప = మిక్కిలి; తేజుడు = తేజస్సు కలవాడు; ఐ = అయ్యి; ఘనగదఁగేలఁబూని - ఘన = గొప్ప; గదన్ = గదను; కేలన్ = చేత; పూని = ధరించి; త్రిజగద్భయదాకృతిఁదాల్చి - త్రి = మూడు; జగత్ = లోకములకు; భయద = భయమును కలిగించు; ఆకృతిన్ = రూపమును; తాల్చి = ధరించి; ప్రేల్మిడింజనియె - ప్రేల్మిడిన్ = చిటికెలో; చనియెన్ = వెళ్ళెను; రసాతలంబునకుఁజండభుజాబలమేర్పడన్ - రసాతలంబున్ = పాతాళమున; కున్ = కు; చండ = భయంకరమైన; భుజాబలమున్ = బాహుబలము; ఏర్పడన్ = కలిగి;

3-632-వ.| చని = వెళ్లి; జలమధ్యంబున - జల = నీటి; మధ్యంబునన్ = మధ్యలో;

3-633-క.| దివిజారి = రాక్షసుడు {దివిజారి - దివిజుల (దేవతల)కు అరి (శత్రువు), రాక్షసుడు}; యెదురఁదగఁగనె - ఎదురన్ = ఎదురుగ; తగన్ = శీఘ్రమే; కనెన్ = చూసెను; సవిరళదంష్ట్రాభిరామునమరలలాముంగువలయభరణోద్ధామున్ - సవిరళదంష్ట్రాభిరామున్ = ఆదివరాహుని {సవిరళదంష్ట్రాభిరాముడు - స (కలిగిన) అవిరళ (దట్టమైన) దంష్ట్ర (కోరలతో) అభిరాముడు (ఒప్పువాడు) , ఆదివరాహావతారుడు}; అమరలలామున్ = ఆదివరాహుని {అమరలలాముడు - అమరుల (దేవతల)కు లలాముడు (తిలకము) వంటివాడు , విష్ణువు}; కువలయభరణోద్ధామున్ = ఆదివరాహుని {కువలయభరణోద్ధాముడు - కువలయము (భూమి)ని భరణ (మోయుట) అందు ఉద్దాముడు (యెత్తుచున్నవాడు) , విష్ణువు}; సవనమయస్తబ్ధరోము - సవనమయస్తబ్ధరోమున్ = ఆదివరాహుని {సవనమయస్తబ్ధరోముడు - సవన (యజ్ఞ) మయ స్తబ్ధరోముడు (వరాహుడు), విష్ణువు}; జలదశ్యామున్ = ఆదివరాహుని {జలదశ్యాముడు - జలదము (మేఘము) వలె శ్యాముడు (నల్లగ ఉన్నవాడు), విష్ణువు};

3-634-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో; సూకరాకారుండైన - సూకర = వరాహము యొక్క; ఆకారుండు = ఆకారమున ఉన్నవాడు; ఐన = అయినట్టి; హరియు - హరియున్ = ఆదివరాహుడును;

3-635-క.| వనజరుచిసన్నిభములగు - వనజ = పద్మము {వనజము - వనము (నీటి) అందు పుట్టినది, పద్మము}; రుచి = ప్రకాశమునకు; సన్నిభములు = సమానములు; అగు = అయినట్టి; తన = తన యొక్క; లోచనయుగళదీప్తిదనరఁదదాలోకనముల - లోచన = కన్నుల; యుగళ = జంట; దీప్తిన్ = కాంతి; తనరన్ = విజృంభించగ; తత్ = వాని; ఆలోకనములన్ = చూపులచే; దనుజాధీశుని - దనుజ = రాక్షస; అధీశునిన్ =

ప్రభువుయొక్క; **తనుకాంతి** - తను = దేహము యొక్క ; కాంతిన్ = ప్రకాశమును; **హరింపఁజేసెఁదత్క్షణమాత్రన్** - హరింపన్ = అణగునట్టు; చేసెన్ = చేసెను; తత్ = ఆ; క్షణ = క్షణము; మాత్రన్ = సమయములోనే;

3-636-వ.| **మఱియునయ్యాదివరాహంబవార్యశౌర్యంబున** - మఱియున్ = ఇంకనూ; ఆ = ఆ; ఆదివరాహంబున్ = వరాహావతారుడు; అవార్య = వారింపశక్యముకాని; శౌర్యంబునన్ = పరాక్రమముతో; మాఱులేని = తిరుగులేని; **విహారంబునజరియించునట్టియెడ** - విహారంబునన్ = విహారము; చరియించున్ = చేయుచున్న; అట్టి = అటువంటి; ఎడన్ = సమయములో;

3-637-సీ.| **తుదమొదళ్ళకుఁజిక్కిదునిసిపాఱఁగ** - తుద = చివర; మొదళ్ల = మొదలుల; కున్ = కు; చిక్కి = చిక్కుకొని; తునిసి = చినగి; పాఱగన్ = పోవగా; **మోరఁగులశైలములఁజిమ్ముఁగొంతదడవు** - మోరన్ = మెడను; కులశైలములన్ = కులపర్వతములను; చిమ్మున్ = చెదరగొట్టును; కొంత = కొంచము; తడవు = సేపు, కాలము; **బ్రహ్మాండభాండంబు** - బ్రహ్మాండ = బ్రహ్మాండము అను; భాండమున్ = కుండను; పగిలి = పగిలిపోయి; **చిల్లులువోవఁగొమ్ములఁదాటించుఁగొంతదడవు** - చిల్లులు = కన్నములు; పోవన్ = పడునట్లుగ; కొమ్ములన్ = కొమ్ములతో; తాటించు = కొట్టును; కొంత = కొంచెము; తడవు = సేపు; **జలధులేడునుబంకసంకులంబై** - జలధులు = సముద్రములు {జలధి - జలము (నీటి)కి నివాసము వంటిది, సముద్రము}; ఏడున్ = ఏడును (7); పంక = బురద; సంకులమున్ = మయముగ; ఐ = అయిపోయి; **యింక** - ఇంకన్ = ఇంకిపోవునట్లు; **ఖురముల** - ఖురములన్ = గిట్టలతో; **మట్టాడుఁగొంతదడవునుడురాజు** - మట్టాడున్ = కాలితో గెంటును ; కొంత = కొంచము; తడవున్ = సేపు; ఉడురాజు = చంద్రుడు; **సూర్యుఁడునొక్కమూలకుఁబోవఁగుఱుచవాలముద్రిప్పుఁగొంతదడవు** - సూర్యుడున్ = సూర్యుడును; ఒక్క = ఒకే; మూల = మూల; కున్ = కు; పోవన్ = పోవునట్లు; కుఱుచ = పొట్టి; వాలమున్ = తోకను; త్రిప్పున్ = తిప్పును; కొంత = కొంచము; తడవు = సేపు;

3-637.1-తే.| **గునియుఁగుప్పించిలంఘించుఁగొప్పరించునెగయు** - గునియున్ = తిరుగు; కుప్పించి = గెంతి; లంఘించున్ = దాటును; కొప్పరించున్ = తవ్విపెళ్ళగించును; ఎగయున్ = ఎగురును; **ధరఁద్రవ్వుబొఱియఁగానేపురేగి** - ధరన్ = భూమిని; త్రవ్వున్ = తవ్వును; బొఱియగన్ = గుంటపడునట్లు; ఏపురేగి = విజృంభించి; **దానవేంద్రుని** - దానవ = రాక్షస; ఇంద్రుని = ప్రభువు యొక్క; **గుండెలుదల్లడిల్లఁబంది** - గుండెలు = గండెలు; తల్లడిల్లన్ = తల్లడిల్లగ; పంది = వరాహమూర్తి; **మెల్లన** - మెల్లనన్ = మెల్లగా; **రణపరిపంథి** - రణ = యుద్ధమునకు; ప్రతి = ఎదురు, సిద్ధపడి; పంథి = వెళ్ళువాడు; **యగుచు** - అగుచున్ = అవుతూ;

3-638-వ.| **మఱియును** - మఱియున్ = ఇంకనూ;

3-639-క.| **కనుఁగవ** - కను = కన్నుల; గవన్ = జంట; **నిప్పులురాలఁగ** - నిప్పులు = నిప్పులు, అగ్ని; రాలగన్ = కురియగ; **సునిశితదంష్ట్రాగ్రయుతవసుంధరుఁడగుచున్** - సునిశిత = వాడియైన; దంష్ట్రా = దంతముల; అగ్ర = చివర;

యుత = ఉన్న; వసుంధరుడు = భూమి కలవాడు; అగుచున్ = అవుతూ; **తనకెదురేతేరఁగనీ** - తన = అతని; కిన్ = కి; ఎదురన్ = ఎదురు; ఏతేరగన్ = రాగా; ఈ = ఈ; **వనచరమేరీతినిపుడు** - వనచరము = అడవిలోతిరుగునది, జంతువు; ఏరీతిన్ = విధముగ; ఇపుడున్ = ఇప్పుడు; **వనచరమయ్యెన్** - వన = నీటిలో; చరము = తిరుగునది; అయ్యెన్ = అయినది;

3-640-క.| అని = అని; **యాశ్చర్యభయంబులుదనమనంబునఁదొంగిలింపఁ** - ఆశ్చర్య = ఆశ్చర్యము; భయంబులున్ = భయములు; తన = తన యొక్క; మనంబునన్ = మనసుని; దొంగిలింపన్ = దోచుకోగా; **దనుజాధిపుఁడిట్లనియెన్** - దనుజ = రాక్షస; అధిపుడు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; **భీకరసూకర** - భీకర = భయంకరమైన; సూకర = వారహ; **తనువొంది** - తనువున్ = దేహమును; పొంది = ధరించి; చరించు = తిరుగుతున్న; **దనుజదర్పాపహుతోన్** - దనుజదర్పాపహ = విష్ణుమూర్తి {దనుజదర్పాపహుడు - దనుజ (రాక్షసు)ల దర్పము (గర్వము) ను అపహరించువాడు, హరి}; తోన్ = తోటి;

3-641-క.| **ఘనసూకర** - ఘన = పెద్ద; సూకర = వరాహమా; మూఢాత్మక = మూర్ఖుడా; **వనరుహసంభూత దత్త వరదానమునం గనిన** - వనరుహసంభూత = బ్రహ్మదేవుని చేత {వనరుహసంభూతుడు - వనరుహము (పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; దత్త = ఇవ్వబడిన; వరదానమునన్ = వరముల వలన; కనిన = కనిపించు; **రసాతలగతభువి** - రసాతల = పాతాళమున; గత = ఉన్నట్టిది; భువి = భూమి; **యనయంబును** - అనయంబున్ = అవశ్యము; నా = నాయొక్క; **యధీనమై** - అధీనము = అధీనములో; వర్తించున్ = నడచును;

3-642-క.| గొనకొని = పూనుకొని; **నీవీధరణింగొనిపోకుము** - నీవు = నీవు; ఈ = ఈ; ధరణిన్ = భూమిని; కొనిపోకుము = తీసుకొనిపోకుము; విడుము = విడువుము; కాక = అలాకాకుండగ; **కొనియేఁగెదవేఁగొనియెద** - కొని = తీసుకొని; ఏగెదవు = వెళ్లెదవు; ఏని = అయితే; కొనియెద = తీసెద; **నీప్రాణముఁగైకొనుమిదె** - నీ = నీ; ప్రాణమున్ = ప్రాణమును; కైకొనుము = అంగీకరింపుము; ఇదె = ఇదిగో; **నామాటనలముగొనవేమిటికిన్** - నా = నాయొక్క; మాటన్ = మాటని; అలము = పట్టించు; కొనవున్ = కోవు; ఏమిటికిన్ = ఎందులకు;

3-643-క.| **మాయావివగుచునిప్పుడు** - మాయావివి = మాయగాడివి; అగుచున్ = అవుతూ; ఇప్పుడు = ఇప్పుడు; వాయక = వదలక; **యీ** - ఈ = ఈ; **పుడమిఁజోరభావంబున** - పుడమిన్ = భూమిని; చోర = దొంగ; భావంబునన్ = బుద్ధితో; **నీవీయెడఁగొనిపోఁజూతువె** - నీవు = నీవు; ఈ = ఈ; ఎడన్ = విధముగ; కొని = తీసుకొన; పోజూతువె = పోవాలనిప్రయత్నిస్తున్నావె; **యాయాతభుజబలముచేత** - ఆయాత = విస్తారమైన; భుజ = బాహు; బలమునన్ = బలము; చేతన్ = చే; **నడపకయనుచున్** - నడపక = చేయకుండ; అనుచున్ = అంటూ;

3-644-సీ.| **అవిరళయోగమాయాబలంబునఁజేసి** - అవిరళ = గట్టి; యోగమాయా = యోగమాయయొక్క; బలంబునన్ = బలము; చేసి = వలన; **యల్పపౌరుషముననలరు** - అల్ప = అల్పమైన; పౌరుషమునన్ = శౌర్యముతో; అలరు =

ప్రకాశించు; నిన్నునర్థి - నిన్నున్ = నిన్ను; అర్థిన్ = కోరి; సంస్థాపించి = పాతిపెట్టేసి; యస్మత్సుహృద్భృత్యకులులకెల్లను - అస్మత్ = నా యొక్క; సుహృత్ = స్నేహితులును; భృత్యు = సేవకులుల; కులులు = గుంపులు; కున్ = కు; ఎల్లన్ = సమస్తమునకు; మోదమొలయఁజేయఁజెలువేది - మోదము = సంతోషము; ఒలయన్ = కలుగునట్లు; చేయన్ = చేయగా; చెలువు = చక్కదనమును; ఏది = నశింపజేసి; మద్గదాశీర్ణుఁడవగు - మత్ = నా యొక్క; గదా = గదచేత; శీర్ణుడవు = చూర్ణమైనవాడవు; అగు = అయ్యే; నిన్నుఁగనుఁగొని - నిన్నున్ = నిన్ను; కనుగొని = చూసి; దేవతాగణములెల్ల - దేవతా = దేవతల; గణములు = సమూహములు; ఎల్లన్ = సమస్తమును; నిర్మూలులై - నిర్మూలులు = మొదలుతెగినవారు; ఐ = అయ్యి; చాలసెఱి - చాలన్ = పెక్కు; సెఱిన్ = విధముల; నశించెదరన్న - నశించెదరు = నాశనమగుదురు; అన్నన్ = అనగా; విని = విని; యజ్ఞపోత్రియై - యజ్ఞపోత్రి = యజ్ఞవరాహము; ఐ = అయ్యి; వెలయుచున్న = విలసిల్లుతున్నట్టి;

3-644.1-తే.| హరి = విష్ణువు; సరోజాతభవముఖామరులకెల్ల - సరోజాతభవ = బ్రహ్మదేవుడు {సరోజాతభవుడు - సరోజాతము (పద్మము)న భవ (పుట్టిన) వాడు, బ్రహ్మదేవుడు}; ముఖ = మొదలగు; అమరుల్ = దేవతల; కున్ = కి; ఎల్లన్ = అందరకు; వచ్చు = వచ్చెడి; దురవస్థకాత్మలోవంతనొంది - దురవస్థ = కష్టముల; కున్ = కి; ఆత్మ = మనసు; లోన్ = లోపల; వంతన్ = దిగులు; పొంది = పొంది; నిశితదంష్ట్రాగ్రలసితమై - నిశిత = వాడియైన; దంష్ట్రా = కోరల; అగ్ర = చివర; లసితము = ప్రకాశించునది; ఐ = అయ్యి; నెగడు = మెరయుచున్న; ధరణిదేవితోనొప్పెనా - ధరణిదేవి = భూదేవి; తోన్ = తోటి; ఒప్పెన్ = చక్కగానుండెను; ఆ = ఆ; వాసుదేవుఁడంత - వాసుదేవుడు = హరి {వాసుదేవుడు - ఆత్మలందు వసించుదేవుడు, విష్ణువు}; అంతన్ = అంతట;

3-645-క.| సురరిపు = రాక్షసుని {సురరిపుడు - సుర (దేవత)లకు రిపుడు (శత్రువు), రాక్షసుడు}; వాక్యాంకుశముల - వాక్య = మాటలు అను ; అంకుశములన్ = అంకుశములచే {అంకుశము - ఏనుగును నడపుటకు వాడు ఆయుధము}; గురుకుపితస్వాంతుడగుచుఁగొమరారె - గురు = మిక్కిలి; కుపిత = కోపించిన; స్వాంతుడు = మనసుకలవాడు; అగుచున్ = అవుతూ; కొమరారెన్ = అందగించెను; వసుంధరతోడ - వసుంధర = భూదేవి; తోడన్ = తో; భీతినొందిన - భీతిన్ = భయమును; పొందిన = పొందినట్టి; కరణిఁగల - కరణిన్ = ఆడు ఏనుగును ; కల = (కూడ) ఉన్న ; కరికులేంద్రుకరణింబెలుచన్ - కరి = ఏనుగులు; కుల = సమూహమునకు; ఇంద్రుడు = నాయకుడు; కరణిన్ = వలె; పెలుచన్ = అతిశయించి;

3-646-తే.| నిశితసితదంతరోచులు - నిశిత = వాడియైన; సిత = తెల్లని; దంత = కోరల; రోచులు = కాంతులు; నింగిఁబర్వఁగంధి - నింగిన్ = ఆకాశమున; పర్వన్ = పరుచుకొనగా; కంధి = సముద్రమునుండి; వెడలి = వెలువడి; భయంకరాకారలీలనరుగు - భయంకర = భీకరమైన; ఆకార = ఆకారము; లీలన్ = వలె; అరుగు = వెళుతున్న; భీషణమఖవరాహావతారమొనరఁదాల్చిన - భీషణ = భయంకరమైన; మఖవరాహ = యజ్ఞవరాహము; అవతారము =

అవతారము; ఒనరన్ = ఒప్పునట్లు; తాల్చిన = ధరించిన; పద్మలోచనుని = విష్ణుమూర్తిని {పద్మలోచనుడు - పద్మములవంటి లోచనములు (కన్నులు) ఉన్నవాడు, హరి}; వెనుక - వెనుకన్ = వెంట;

3-647-క.| కరివెనుకదగులు - కరి = ఏనుగు; వెనుకన్ = వెంట; తగులు = పడు; నక్రము = మొసలి; కరణింజని - కరణిన్ = వలె; చని = వెళ్ళి; దైత్యవిభుఁడుగదిసి - దైత్య = రాక్షస {దైత్యుడు - దితి యొక్క సంతానము, రాక్షసులు}; విభుడున్ = రాజు; కదిసి = సమీపించి; యిటులనున్ - ఇటుల = ఈవిధముగన్; అనున్ = పలికెను; దురితపయోనిధితరికిన్ - దురితపయోనిధితరి = ఆదివరాహుని {దురితపయోనిధితరుడు - దురితములు (పాపములు) అను పయోనిధి (సముద్రము)ని తరుడు (దాటించువాడు) , విష్ణువు}; కిన్ = కి; గిరికిన్ - కిరి = ఆదివరాహుని {కిరి - అడవి పంది }; కిన్ = కి; ఖురదళితమేరుగిరికిన్ - ఖురదళితమేరుగిరి = ఆదివరాహుని {ఖురదళితమేరుగిరి - ఖురము (గిట్టలతో) దళిత (అణచబడిన) మేరుగిరి కలవాడు, ఆదివరాహమూర్తి}; కిన్ = కి; హరికిన్ - హరి = ఆదివరాహుని {హరి - పాపములను హరించువాడు, విష్ణువు}; కిన్ = కి;

3-648-క.| నిందకు - నింద = అవమానముల; కున్ = కు; రోయక = అసహ్యించుకొనక; లజ్జంజెందక - లజ్జన్ = సిగ్గు; చెందక = పడక; వంచనను = మోసముతో; రణముసేసి - రణము = యుద్ధము; చేసి = చేసి; జయంబుంబొందెదనని - జయంబున్ = జయమును; పొందెదను = పొందుతాను; అని = అని; తలఁచుచునిటు - తలచుచున్ = అనుకొనుచు; ఇటు = ఇలా; పందగతింబాఱు - పంద = పిరికిపంద; గతిన్ = వలె; పాఱు = పారిపోవుట; బంటుపంతమె = మగతనమా ఏమి; నీకున్ = నీకు;

3-649-వ.| అని = అని; యాక్షేపించినంబుండరీకాక్షుండుగోపోద్దీపితమానసుండై - ఆక్షేపించినన్ = ఎగతాళిచేసిన; పుండరీకాక్షుండు = యజ్ఞవరాహము {పుండరీకాక్షుడు - పుండరీకములు వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; కోప = కోపముతో; ఉద్దీపిత = రగుల్కొనిన; మానసుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి;

3-650-క.| తోయములమీఁద - తోయముల = జలముల; మీద = మీద; భూమిననాయాసత - భూమిన్ = భూమిని; అనాయసతన్ = ఆయాసములేకుండగ; నిల్పి = నిలబెట్టి; దానికాధారముగాఁ దోయజాతనాభుఁడు దనబల మాయతమతిఁ బెట్టె - దాని = దాని; కిన్ = కి; ఆధారముగన్ = ఆదారముగ; తోయజనాభుడు = యజ్ఞవరాహము {తోయజనాభుడు - తోయజము (పద్మము) నాభి (బొడ్డు)న కలవాడు, విష్ణువు}; తన = తన యొక్క; బలమున్ = శక్తితో; ఆయత = చక్కటి; మతిన్ = విధమున; పెట్టెను = పెట్టెను; సురలు = దేవతలు; హర్షమువొందన్ - హర్షమున్ = సంతోషమును; పొందగన్ = పొందునట్లు;

3-651-తే.| కుసుమములఁవృష్టి - కుసుమములన్ = పుష్పముల; వృష్టి = వర్షము; బోరనఁగురిసెనంత - బోరనన్ = భోరుభోరున; కురిసెన్ = వర్షించెను; అంతన్ = అంతట; విభవమొప్పార - విభవము = వైభవము; ఒప్పారన్ = ఒప్పునట్లు; దేవదుందుభులు - దేవ = దేవతల; దుందుభులున్ = దుందుభులు; మొరసెఁగడఁక - మొరసెన్ = మోగినవి;

కడకన్ = దిక్కులంట; వీతెంచె - వీతెంచెన్ = వినవచ్చెను; గంధర్వగానరవము - గంధర్వ = గంధర్వుల; గాన = పాటల; రవమున్ = శబ్దము; నందితములయ్యెనప్సరోనర్తనములు - నందితములున్ = సంతోషించినవి; అయ్యెన్ = అయినవి; అప్సరస్ = అప్సరసల; నర్తనములు = నాట్యములు;

3-652-వ.| అయ్యవసరంబునయ్యజ్ఞవరాహమూర్తిధరుండైన - ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో; ఆ = ఆ; యజ్ఞవరాహ = యజ్ఞవరాహము యొక్క; మూర్తిన్ = స్వరూపమును; ధరుండు = ధరించినవాడు; ఐన = అయినట్టి; కమలలోచనుండు = హరి {కమలలోచనుడు - కమలములవంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; కనకకుండలకేయూరగ్రైవేయకటకాంగుళీయకభూషణరోచులు - కనక = బంగారపు; కుండల = కుండలములు; కేయూర = భుజకీర్తులు; గ్రైవేయ = హారములు; కటక = కంకణములు; అంగుళీయక = ఉంగరములు; భూషణ = ఆభరణములు యొక్క; రోచులు = కాంతులు; నింగిపర్వ - నింగిన్ = ఆకాశమున; పర్వన్ = పరచుకొనగ; సమరసన్నద్ధుండై - సమర = యుద్ధమునకు; సన్నధుండు = సిద్ధపడినవాడు; ఐ = అయ్యి;

3-653-చ.| ఘనగదఁగేలఁబూని - ఘన = పెద్ద; గదన్ = గదను; కేలన్ = చేత; పూని = పట్టుకొని; మణికాంచననవవిచిత్రవర్మమింపొనరగఁదాల్చి - మణి = మణులు; కాంచన = బంగారముల; నవ = కొత్త; విచిత్ర = విచిత్రమైన; వర్మము = కవచము; ఇంపు = చక్కదనము; ఒనరగన్ = ఒప్పునట్లు; తాల్చి = ధరించి; దానవనియుక్త - దానవ = రాక్షసునిచేత; నియుక్త = ప్రయోగింపబడిన; దురుక్త = చెడుమాటలు అను; నిశాతబాణముల్ - నిశాత = వాడియైన; బాణముల్ = బాణములు; దన - తన = తనయొక్క; ఘనమర్మముల్ - ఘన = గొప్ప; మర్మముల్ = ప్రాణములను; కలఁప - కలపన్ = కలతపెట్టగ; దానవహంత = యజ్ఞవరాహము {దానవహంత - దానవ (రాక్షసుల)ను హంత (సంహరించువాడు), విష్ణువు}; నితాంతశౌర్యుఁడై - నితాంత = మిక్కిలి; శౌర్యుడు = పరాక్రమము కలవాడు; ఐ = అయ్యి; కనలుచువచ్చునద్దనుజుఁగన్గొని - కనలుచున్ = కోపముతో మండిపడుతూ; వచ్చు = వస్తున్న; ఆ = ఆ; దనుజున్ = రాక్షసుని; కన్గొని = చూసి; రోషవిభీషణాకృతిన్ - రోష = రోషముతో; విభీషణ = మిక్కిలి భయంకరమైన; ఆకృతిన్ = స్వరూపముతో;

3-654-వ.| ఒప్పినగుచునిట్లనియె - ఒప్పి = చక్కనై, ఒప్పినవాడై; నగుచున్ = నవ్వుతూ; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-655-మ.| వినరా = ఒరే విను; యోరి - ఓరి = ఓరి; యమంగళాచరణ - అమంగళ = కీడుమూడునవి; ఆచరణ = చేయువాడా; యుద్వృత్తిన్ - ఉద్వృత్తిన్ = గర్వముతో; ననున్ = నన్ను; నీ = నీ యొక్క; మదిన్ననయంబున్ - మదిన్ = మనసులో; అనయంబున్ = అవశ్యము; వనగోచరంబగు - వనన్ = అడవి అందు; గోచరంబు = కనిపించునది; అగు = అయిన; మృగంబంచుందలంతౌర - మృగంబున్ = జంతువు; అంచున్ = అని; తలంతు = అనుకొనెదవు; ఔర = ఔరా; నేనెనయన్ - నేన్ = నేను; ఎనయన్ = చక్కగా; వన్యమృగంబయౌదు - వన్యమృగంబ = అడవిజంతువునే; ఔదు = ఔతాను; బలియై - బలి = బలిపశువు; ఐ = అయ్యి; యేతెంచు - ఏతెంచు = వచ్చునట్టి; నీబోఁటి - నీ = నీ; పోటి = వంటి;

యీా - ఈ = ఇలాంటి; శునకశ్రేణివధింతు - శునక = కుక్కల; శ్రేణిన్ = సమూహమును; వధింతున్ = సంహరింతును; నేఁడని - నేడు = ఈనాడు; అని = యుద్ధ; మొనన్ = రంగములో; నోఁకోర్చి - నోకు = ఆవేశమును; ఓర్చి = ఓర్చుకొని; వర్తించినన్ = తిరగగలిగితే;

3-656-క.| బలిమిగలదేని - బలిమి = శక్తి; కలదు = ఉన్నట్టు; ఏని = అయితే; నాతోఁగలననునెదిరించి - నా = నా; తోన్ = తోటి; కలనన్ = యుద్ధమున; ననున్ = నన్ను; ఎదిరించి = ఎదుర్కొని; పోరఁగడఁగుము - పోరన్ = యుద్ధము చేయ; కడగుము = ప్రయత్నించుము; నీకోర్కులు - నీ = నీ యొక్క; కోర్కులు = కోరికలు; నేఁడుదీర్తునూరక - నేడు = ఈనాడు; తీర్తున్ = తీర్చెదను; ఊరకన్ = ఉత్తినే; తలపోయ = తలచుకొని; వికత్థనంబుదగదు - వికత్థనంబున్ = స్వోత్కర్షలు {వికత్థనము - తననుతాను పొగడుకొనుట, స్వోత్కర్ష}; తగదు = తగినపని కాదు; దురాత్మా = చెడ్డవాడ;

3-657-చ.| వినుమదిగాక - వినుము = వినుము; అది = అంతే; కాక = కాకుండగ; సంగరవివేకవిశారదులైన - సంగర = యుద్ధవిద్యా; వివేక = జ్ఞానము; విశారదులు = బాగుగ తెలిసినవారు; ఐన = అయిన; యట్టి - అట్టి = అటువంటి; సజ్జనములు - సత్ = మంచి; జనములు = వాళ్ళు; మృత్యుపాశములఁజాలనిబద్ధులునయ్యు - మృత్యు = మరణ; పాశములన్ = పాశములచే; చాలన్ = మిక్కిలి; నిబద్ధులు = బాగకట్టబడినవారు; అయ్యు = అయినప్పటికిని; నీవలెన్ - నీ = నీ; వలెన్ = వలెనే; గొనకొని = పూనుకొని; యాత్మసంస్తుతులకున్ - ఆత్మ = స్వ; సంస్తుతుల్ = ఉత్కర్షల; కున్ = కు; ముదమందిరె - ముదము = ఇష్టు; అందిరె = పడిరా; యేల - ఏలన్ = ఎందులకు; యీా - ఈ = ఈ; వికత్థనములు - బంటుతనములు = స్వోత్కర్షలు; బంటుపంతములె = శౌర్యవంతములా ఏమి; దైత్యకులాధమ - దైత్య = రాక్షస {దైత్యుడు - దితి యొక్క సంతానము, రాక్షసులు}; కుల = వంశమునకు; అధమ = నీచుడా; యెన్ని - ఎన్ని = ఎంచి; చూడగన్ = చూసినచో;

3-658-మ.| ధృతిఁబాతాళమునందు - ధృతిన్ = సౌఖ్యముగ; పాతాళము = పాతాళము; అందున్ = లో; నీవనెడి - నీవు = నీవు; అనెడి = అనే; సందీప్తోగ్రనిక్షేపమేనతిదర్పంబునఁగొందుఁజూడుమిదె - సందీప్త = బాగాప్రకాశిసుస్తున్న; ఉగ్ర = భీకర; నిక్షేపమున్ = నిధిని, దాచుటకు పాతబడినది ; అతి = ముక్కిలి; దర్పమునన్ = గర్వముతో; కొందు = గ్రహించెదను; చూడుము = చూడు; ఇదె = ఇదిగో; దేవారాతి = రాక్షసుడ {దేవారాతి - దేవతలకు ఆరాతి (శత్రువు), రాక్షసుడు}; నన్నెన్నెదౌ - నన్నున్ = నన్నే; ఎన్నెదవు = హేళనచేసెదవు; ఔ = అంతవాడివా; గతలజ్జుండన - గత = పోయిన; లజ్జుండ = సిగ్గు కలవాడినని; అనన్ = అనేలా; దాఁగియుండి - దాగి = దాగికొని; ఉండి = ఉండి; రణముంగావింతు - రణమున్ = యుద్ధమును; కావింతున్ = చేయుదును; యుష్మద్గదావితతద్రావితుఁడన్న - ఉష్మత్ = నీ యొక్క; గదా = గదచేత; వితత = విస్తారముగ; ద్రావితుడన్ = పరుగెత్తించబడినవాడను; అన్న = అనినట్టి; నన్నెదురుమా - నన్నున్ = నన్ను; ఎదురుమా = ఎదుర్కొనుము; వేదీర్తు - వేదీర్తున్ = వేగమే తీర్చెదను; నీ = నీ యొక్క; కోరికల్ = కోరికలను;

3-659-ఉ.| ఎన్నఁబదాతియూథములకెల్ల - ఎన్నన్ = చూస్తే; పదాతి = సైన్య; యూథముల్ = సమూహముల; కిన్ = కి; ఎల్లన్ = అన్నిటికి; విభుఁడవు - విభుడవు = నాయకుడవు; పోటుబంటవై - పోటుబంటవు = శూరుడవు; ఐ = అయ్యి;

నన్ను - నన్నున్ = నన్ను; రణోర్వి - రణ = యుద్ధ; ఉర్విన్ = భూమిలో; నేఁడెదిరినన్ - నేడు = ఈనాడు; ఎదిరినన్ = ఎదుర్కొనిన; భవదీయబలంబునాయువున్ - భవదీయ = నీ యొక్క ; బలంబున్ = బలమును; ఆయువున్ = ఆయువును; మిన్నక - మిన్నకన్ = చడిచప్పుడు లేకుండ; కొందుఁజూడుమిదిమేరగ - కొందున్ = గ్రహించెదను; చూడుము = చూడు; ఇదె = ఇదే; మేరగ = హద్దుగా; మేదిని - మేదినిన్ = భూమిని; వీతదైత్యమై - వీత = తొలగిన; దైత్యమున్ = రాక్షసులు కలది; ఐ = అగునట్లు; వన్నెకుసెక్కఁజేసెదనవార్యపరాక్రమ - వన్నెకుసెక్కన = ప్రసిద్ధమగునట్లు; చేసెద = చేసెద; అవార్య = తిరుగులేని; పరాక్రమ = పరాక్రమముయొక్క; విక్రమంబునన్ = అతిశయముతో;

3-660-చ.| ననునెదురంగఁజాలిన - ననున్ = నన్ను; ఎదురంగన్ = ఎదిరింప; జాలిన = గలిగిన; ఘనంబగు - ఘనంబున్ = గొప్పది; అగు = అయిన; శౌర్యము - శౌర్యమున్ = పరాక్రమమును; ధైర్యమున్ = ధైర్యమును; బలంబునుగలవేని - బలంబున్ = బలమును; కలవు = ఉన్నట్టు; ఏని = అయితే; నిల్వు = నిలబడు; రణభూమిని - రణ = యుద్ధ; భూమినిన్ = భూమియందు; నీ = నీ యొక్క; హితులైన - హితులు = ఇష్టులు; ఐన = అయిన; వారికింగనుఁగవ - వారికిన్ = వారికి; కను = కనుల; గవ = జంట; బాష్పపూరములుగ్రమ్మఁగ - బాష్ప = కన్నీటి; పూరములున్ = మొత్తములు; క్రమ్మగన్ = కమ్ముకొనుటను; మాన్పఁగనోపుదేనిఁజయ్యనఁజనఁబొమ్ము - మాన్పగన్ = మానపించుటకు; ఓపుదేని = సమర్థుడవైతే; చయ్యనన్ = వెంటనే; చనబొమ్ము = వెళ్ళిపో; దానవకులాధమ - దానవ = రాక్షస; కుల = వంశమునకు; అధమ = నీచుడా; యూరక - ఊరకన్ = ఉట్టినే; రజ్జులేటికిన్ - రజ్జులు = గొడవలు; ఏటికిన్ = ఎందులకు;

3-661-క.| ననునిట - ననున్ = నన్ను; ఇటన్ = ఇక్కడ; సంస్థాపించెదనని - సంస్థాపించెదన్ = పాతివేసెదను; అని = అని; పలికితివంతవాఁడవౌదువు - పలికిన = అంటివి; వాడవున్ = వాడివి; ఔదువు = అగున ఏమి; నీకున్ - నీ = నీ; కున్ = కు; నెవరైన - ఎవరైనన్ = ఎవరైనా; చుట్టములఁబొడగనిరా - చుట్టములన్ = బంధువులను; పొడగొని = చూసి; రాన్ = రావాలని ఉంటే; యిదె - ఇదె = ఇదే సమయము; యముని = యమధర్మరాజు యొక్క; పురికిఁగాపురమరుగన్ - పురి = నగరమునకు; కాపురమున్ = నివసించుటకు; అరుగన్ = వెళ్ళుటకు (సందర్భము);

3-662-మ.| అని = అని; యిబ్భంగి - ఈ = ఈ; భంగిన్ = విధముగ; సరోరుహాక్షుండు = ఆదివరాహుడు {సరోరుహాక్షుడు - సరోరుహము (పద్మము) వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; హిరణ్యాక్షున్ = హిరణ్యాక్షుడిని; విడంబించి = హేళనచేసి; పల్కిన = పలికిన; హాసోక్తులకుల్కి - హాస = ఎగతాళి; ఉక్తుల్ = మాటల; కున్ = కు; ఉల్కి = ఉలికిపడి; రోషమదసంక్షుభితచేతస్కుఁడై - రోష = రోషమును; మద = గర్వమును; సంక్షుభిత = కలసిపోయిన; చేతస్కుడు = మనసుకలవాడు; ఐ = అయ్యి; కనుఁగ్రేవన్ - కను = కంటి; గ్రేవన్ = చివరలనుండి; మిడుఁగుర్లుసాలఁబొడమంగాఁగిన్కమైఁదోఁకఁద్రొక్కిన - మిడుగుర్లు = నిప్పురవ్వలు; చాలన్ = ఎక్కువగ; పొడమన్ = కనుపించగా; కిన్క = కోపము; మై = తో; తోకన్ = తోకను; త్రొక్కిన = తొక్కిన; కృష్ణోరగరాజుమాడ్కిమదిలోఁగీడ్పాటు - కృష్ణ = నల్లతాచు; ఉరగ = సర్ప; రాజు = రాజు; మాడ్కిన్ = వలె; మది = మనసు; లోన్ = లో; కీడ్పాటు = చికాకు; వాటిల్లఁగన్ - వాటిల్లగన్ = కలుగునట్లు;

3-663-క.| **చలితేంద్రియుఁడై** - చలిత = కంపించిన; ఇంద్రియుండు = ఇంద్రియములు కలవాడు; ఐ = అయ్యి; నిట్టూర్పులు = నిట్టూర్పులను; నిగడించుచును = పెద్దగాచేస్తూ; బొమలు = కనుబొమలు; **ముడుపడ** - ముడుపడన్ = ముడిపడగ; **రోషాకులమానసుఁడై** - రోష = రోషముచేత; ఆకుల = చీకాకుపడిన; మానసుడు = మనసు కలవాడు; ఐ = అయ్యి; **గదఁగొని** - గదన్ = గదను; కొని = తీసుకొని; **జలజాతాక్షునకెదురు** - జలజాతాక్షున్ = ఆదివరాహుని {జలజాతాక్షుడు - జలజాతము (పద్మము) వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; కిన్ = కి; ఎదురు = ఎదురుగ; **నడచె** - నడచెన్ = నడచెను; **సాహసమొప్పన్** - సాహసము = ధైర్యము; ఒప్పన్ = ఒప్పునట్లుగ;

3-664-వ.| **అత్తఱి** - ఆ = ఆ; తఱిన్ = సమయమున; **హిరణ్యాక్షుండతిభయంకరాకారుండై** - హిరణ్యాక్షుండు = హిరణ్యాక్షుడు; అతి = మిక్కిలి; భయంకర = భీకరమైన; ఆకారుడు = ఆకారము కలవాడు; ఐ = అయ్యి;

3-665-మ.| **గద** - గదన్ = గదను; సారించి = సాచిపెట్టి; **మదాసురేంద్రుఁడు** - మద = మదమెక్కిన; అసుర = రాక్షస; ఇంద్రుడు = ప్రభువు; **సమగ్రక్రోధుఁడై** - సమగ్ర = నిండిన; క్రోధుడు = కోపముకలవాడు; ఐ = అయ్యి; **మాధవుంగుదియన్** - మాధవున్ = ఆదివరాహుని {మాధవుడు - మనసును రంజింపచేయువాడు, విష్ణువు}; గుదియన్ = కూలిపోవునట్లు; **వ్రేసిన** - వ్రేసినన్ = వేయగా; **వ్రేటుగైకొనక** - వ్రేటు = దెబ్బను; కైకొనకన్ = తీసుకొనక; రక్షోహంత = ఆదివరాహుడు {రక్షోహంత - రక్షస (రాక్షసులను) హంత (సంహరించువాడు) , విష్ణువు}; **శౌర్యోన్నతిన్** - శౌర్య = శౌర్యము యొక్క ; ఉన్నతిన్ = అతిశయముతో; **గదఁగేలన్** - గదన్ = గదను; కేలన్ = చేతిలో; ధరియించి = ధరించి; **దానిఁదునుకల్** - దానిన్ = దానిని; తునుకల్ = ముక్కలుముక్కలుగ; **కావించినందైత్యుఁడున్మదుఁడై** - కావించినన్ = చేయగా; దైత్యుడు = రాక్షసుడు {దైత్యుడు - దితి యొక్క సంతానము, రాక్షసులు}; ఉన్మత్తుడు = వెర్రెత్తిపోయినవాడు; ఐ = అయ్యి; **యొండుగదన్** - ఒండు = వేరొక; గదన్ = గదను; రమావిభుని = ఆదివరాహుని {రమావిభుడు - రమా (లక్ష్మీదేవి యొక్క) విభుడు (భర్త) , విష్ణువు}; **భీమప్రక్రియన్** - భీమ = మిక్కిలి గట్టిదియైన; ప్రక్రియన్ = విధముగ; వ్రేసినన్ = వేయగా;

3-666-చ.| **అదిదనుఁదాకకుండ** - అది = అది; తనున్ = తనను; తాకకుండ = తగలకుండగ; దనుజారి = ఆదివరాహుడు {దనుజారి - దనుజ (రాక్షసు)లకు అరి (శత్రువు) , విష్ణువు}; **గదారణకోవిదక్రియాస్పద** - గదా = గదతో చేయు ; రణ = యుద్ధవిద్యలో; కోవిదు = ప్రవీణుని; క్రైవడిన్ = వలె; ఆస్పద = కూడిన; **కరలాఘవక్రమముఁబైకొని** - కర = హస్త; లాఘవ = లాఘవము యొక్క; క్రమమున్ = విధానమును; పైకొని = మిక్కిలిగ; చూపి = చూపించి; **విరోధిపేరురంబదరఁగ** - విరోధి = శత్రువు యొక్క ; పేరు = పెద్ద; ఉరంబున్ = వక్షస్థలము; అదరంగ = అదిరిపోవునట్లు; **వ్రేయ** - వ్రేయన్ = వేయగా; **వాఁడు** - వాడు = వాడు; **వివశాకులభావమునొంది** - వివశ = వశముతప్పిన; ఆకుల = చికాకు; భావము = పడుటను; పొంది = పొంది; **యంతలో** - అంతలో = అంతలోనే; **మదిఁదెలివొంది** - మదిన్ = మనసున; తెలివి = తెలివి; పొంది = పొంది; **వ్రేసె** - వ్రేసెన్ = వేసెను; **రిపుమానవిమర్దనునా** - రిపుమానవిమర్దనున్ = ఆదివరాహుని {రిపుమానవిమర్దనుడు - రిపు (శత్రువుల) మాన (అభిమాన)మును విమర్దనుడు (బాగుగ అణచువాడు) , విష్ణువు}; ఆ = ఆ; జనార్దనున్ = ఆదివరాహుని {జనార్దనుడు - విష్ణువు};

3-667-వ.| **ఇట్లుదలపడి** - ఇట్లు = ఈ విధముగ; తలపడి = కలబడి; **యన్యోన్యజయకాంక్షల నితరేతర రతుంగతరంగ తాడితంబు లగు** - అన్యోన్య = ఒకరినొకరు; జయ = జయించు; కాంక్షలన్ = కోరికలతో; ఇతరేతర = ఒకదాని నింకొకటి; తుంగ = ఎత్తైన; తరంగంబులన్ = కెరటములతో; తాడితంబులు = కొట్టబడినవి; అగు = అయిన; **దక్షిణోత్తరసముద్రంబుల** - దక్షిణ = దక్షిణపు; ఉత్తర = ఉత్తరపు; సముద్రంబుల్ = సముద్రములు; అనన్ = అన్నట్లు; **రౌద్రంబునఁబరస్పరశుండాదండఘట్టిత** - రోద్రంబునన్ = పరాక్రమముతో; పరస్పర = ఒకదానితోనొకటి; శుండా = తొండములు అను; దండ = దండములతో; ఘట్టిత = కొట్టబడిన; **మదాంధ గంధసింధుర యుగంబు చందంబున** - మద = మదముచేత; అంధ = కన్నుగానని; గంధసిధుర = ఏనుగుల; యుగళ = జంట; చందంబునన్ = వలె; **రోషభీషణాటోపంబులందలపడు** - రోష = రోషముతో; భీషణ = భయంకరమైన; ఆటోపంబులన్ = విజృంభణములతో; తలపడి = కలబడి; బెబ్బులుల = పెద్దపులుల యొక్క; **గబ్బుననతిదర్పాతిరేకంబుననెదిర్చి** - గబ్బునన్ = పరాక్రమముతో; అతి = మిక్కిలి; దర్ప = గర్వము; అతిరేకంబునన్ = విజృంభణములతో; ఎదిర్చి = ఎదుర్కొనుచు; అంకెలు = రంకెలు; వైచు = వేసే; **మదవృషభంబుల** - మద = మదించిన; వృషభంబుల = ఎద్దుల; **రభసంబుననసహ్యసింహపరాక్రమంబున** - రభసంబునన్ = వేగముతోను; అసహ్య = సహింపరాని; సింహ = సింహముల వంటి; పరాక్రమంబునన్ = శౌర్యముతోను; విక్రమించి = పరాక్రమించి; **పోరునెడ** - పోరున్ = యుద్ధము చేయు; ఎడన్ = సమయమున; హిరణ్యాక్షుండు = హిరణ్యాక్షుడు; **సవ్యమండలభ్రమణంబునం బరివేష్టించినం బుండరీకాక్షుండు దక్షిణమండల భ్రమణంబునం దిరిగి** - సవ్యమండల = సవ్యమైన గుండ్రముగ; భ్రమణంబునన్ = తిరుగుటతో; పరివేష్టించినన్ = చుట్టుకొనిరాగా; పుండరీకాక్షుండు = ఆదివరాహుడు {పండరీకాక్షుడు - పుండరీకములు (పద్మములు) వంటి అక్షుడు (కన్నులు కలవాడు), విష్ణువు}; దక్షిణ = దక్షిణపు; మండల = గుండ్రముగ; భ్రమణంబునన్ = తిరుగుటతో; తిరిగి = చుట్టుకొనివచ్చి; **విపక్షవక్షంబశనిసంకాశంబగు** - విపక్ష = శత్రుపక్షపువాని; వక్షంబున్ = వక్షస్థలమును; అశని = పిడుగుపాటు; సంకాశంబు = వంటిది; అగు = అయిన; **గదాదండంబునంబగిల్చిన** - గదాదండంబునన్ = గదతో; పగిల్చినన్ = పగులగొట్టగా; **వాడుదెప్పఱి** - వాడున్ = వాడు; తెప్పఱి = తెప్పరిల్లి; తెలివొంది = తెలివితెచ్చుకొని; లేచి = లేచి; **దనుజపరిపంథిఫాలంబు** - దనుజపరిపంథి = ఆదివరాహుని {దనుజపరిపంథి - దనుజు (రాక్షసు)లకు పరిపంథి (శత్రువు) , విష్ణువు}; ఫాలంబున్ = నుదిటిని; **నొప్పించెనప్పుడమ్మేటి** - నొప్పించెన్ = దెబ్బకొట్టెను; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; మేటి = గొప్ప; వీరులు = శూరులు; **శోణితసిక్తాంగులై** - శోణిత = రక్తముతో; సిక్త = తడసిన; అంగులు = అవయవములు కలవారు; ఐ = అయ్యి; **పుష్పితాశోకంబులంబురుడించుచుంబాయుచు** - పుష్పిత = పుష్పించిన; అశోకంబులన్ = అశోకవృక్షములను; పురుడించుచు = సాటియగుచు; పాయుచున్ = దూరమగుతూ; **డాయుచు** - డాయుచున్ = దగ్గరగుతూ; **ప్రేయుచు** - ప్రేయుచున్ = కొట్టుతూ; **రోయుచు నొండొరుల** - రోయుచున్ = నిందిస్తూ; ఒండొరులన్ = ఒకరిదొకరు; **రుధిరంబు లాఘ్రాణించుచుఁ దిరస్కార పరిహాసోక్తుల నిచ్చుచుఁబోరు** - రుధిరంబున్ = రక్తమును; ఆఘ్రాణించుచున్ = వాసనచూస్తూ; తిరస్కార = లెక్కచేయని; పరిహాస = ఎగతాళిచేయు; ఉక్తులన్ = మాటలు; ఇచ్చుచున్ = ఆడుతూ; పోరు = యుద్ధము చేయు; **సమయంబుననమ్మహాబలుల** - సమయంబునన్ = సమయములో; ఆ = ఆ; మహా = గొప్ప; బలుల = బలశాలుల యొక్క; **సమరంబుఁజూచువేడ్కఁబద్మసంభవుండు** -

సమరంబున్ = యుద్ధమును; చూచు = చూసే; వేడ్కన్ = వేడుకతో; పద్మసంభవుండు = బ్రహ్మదేవుడు {పద్మసంభవుడు - పద్మమున సంభవించిన (పుట్టిన) వాడు, బ్రహ్మదేవుడు}; నిఖిలమునీంద్రసిద్ధసాధ్యదేవగణంబులతోడఁజనుదెంచి - నిఖిల = సమస్తమైన; ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠులు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; దేవ = దేవతల; గణంబుల = సమూహముల; తోడన్ = తోటి; చనుదెంచి = వచ్చి; ధరిత్రీనిమిత్తంబుననసురవరునితోడంబోరు - ధరిత్రీ = భూమండలము, భూదేవి; నిమిత్తంబునన్ = కొరకు; అసుర = రాక్షసులలో {అసురుడు -సుర (దేవత) కానివాడు, రాక్షసుడు}; వరున్ = శ్రేష్టుని; తోడన్ = తోటి; పోరు = యుద్ధము చేయుచున్న; యజ్ఞవరాహునకిట్లనియె - యజ్ఞవరాహున్ = ఆదివరాహుని; కిన్ = కి; ఇట్లు = ఈ విదముగ; అనియెన్ = పలికెను;

3-668-ఉ.| అంచితదివ్యమూర్తి - అంచిత = చక్కటి; దివ్య = దివ్యమైన; మూర్తిన్ = స్వరూపా; పరమాత్మక = నారాయణ {పరమాత్మక - పరమ (అత్యన్నతమైన) ఆత్మకలవాడ, విష్ణువు}; యీకలుషాత్ముఁడైన - ఈ = ఈ; కలుషాత్ముడు = పాపాత్ముడు; ఐన = అయిన; నక్తంచరుఁడస్మదీయవరగర్వమునన్ - నక్తం = రాత్రులందు; చరుడు = తిరుగువాడు; అస్మదీయ = నా యొక్క; వర = వరము వలని; గర్వమునన్ = గర్వముతో; భువనంబులెల్లఁగారించు - భువనంబులున్ = లోకములు; ఎల్లన్ = సమస్తమును; గారించు = చీకాకుపెట్టు; మదించి = గర్వించి; యిట్టి - ఇట్టి = ఇటువంటి; విపరీతచరిత్రునిఁద్రుంపకిట్లుపేక్షించుటగాదు - విపరీత = చెడు; చరిత్రునిన్ = వర్తనకలవానిన; త్రుంపకన్ = సంహరించకుండగ; ఇట్లు = ఈ విదముగ; ఉపేక్షించుట = నిర్లక్ష్యముచేయుట; కాదు = సరికాదు; వీనిబలిసేయు - వీనిన్ = వీడిని; బలి = బలిచ్చుట; చేయు = చేయుము; వసుంధరకున్ - వసుంధర = భూదేవి; కున్ = కి; శుభంబగున్ - శుభంబున్ = శుభము; అగున్ = అగును;

3-669-క.| బాలుఁడుగరముననుగ్రవ్యాళము - బాలుడు = చిన్నపిల్లవాడు; కరమునన్ = చేతిలో; ఉగ్ర = భయంకరమైన; వ్యాళమున్ = సర్పమును; ధరియించి = ధరించి; యాడు - ఆడు = ఆడుకొను; వడుపున - వడుపునన్ = విధముగ; రక్షఃపాలునిఁద్రుంపక - రక్షస = రాక్షస; పాలునిన్ = రాజుని; త్రుంపకన్ = సంహరించకుండగ; యూరక - ఊరక = ఉత్తినే; పాలార్చుట - పాలార్చుటన్ = ఉపేక్షించుట; నీతియే = పద్ధతా ఏమి; శుభప్రద = ఆదివరాహ {శుభప్రదుడు - శుభకరుడు, విష్ణువు}; యింకన్ - ఇంకన్ = ఇంకనూ;

3-670-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-671-మ.| అనఘా = ఆదివరాహ {అనఘుడు - పాపములు లేనివాడు, విష్ణువు}; యీ - ఈ = ఈ; యభిజిన్ముహూర్తమున - అభిజిత్ = అభిజిత్తు {అభిజిత్ - సూర్యోదయమునుండి పద్నాలుగు ( 14) నుండి పదహారు గడియల కాలము }; ముహూర్తమునన్ = ముహూర్తములోనే; దేవారాతి - దేవారాతిన్ = రాక్షసుని {దేవారాతి - దేవతలకు ఆరాతి (శత్రువు), రాక్షసుడు}; మర్దింపవేననయంబున్ - మర్దంపవేని = సంహరింపకపోయినచో; అనయంబున్ = అవశ్యము; మఱి = మరల; దైత్యవేళ - దైత్య = రాక్షసుల యొక్క {దైత్యుడు - దితి యొక్క సంతానము, రాక్షసులు}; వేళ = సమయము; యగు - అగున్ = అయిన; సంధ్యాకాలమేతెంచినన్ - సంధ్యా = (సాయంకాల) సంధ్య; కాలము = సమయము; ఏతెంచినన్ = వచ్చేసినచో;

ఘనమాయాబలశాలి - ఘన = గొప్ప; మాయా = మాయలతొ కూడిన; బలశాలి = బలముకలవాడు; యైన - ఐన = అయిన; దనుజున్ = రాక్షసుని; ఖండిపఁగా - ఖండింపగన్ = సంహరించుటకు; రాదుగావుననీవేళన - రాదు = వీలుకాదు; కావునన్ = అందుచేత; ఈ = ఈ; వేళన్ = సమయమందే; త్రుంపు = సంహరించు; సజ్జనహితప్రోద్యోగరక్తుండవై - సత్ = మంచి; జన = జనుల; హిత = మంచిని; ప్రా = గట్టి; ఉద్యోగ = సంకల్పమునందు; రక్తుండవు = ఆసక్తికలవాడవు; ఐ = అయ్యి;

3-672-క.| అని = అని; సరసిజగఁర్భుడు - సరసిజగర్భుడు = బ్రహ్మదేవుడు {సరసిజగర్భుడు - సరసిజము (పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; పల్కినవచనములర్థివిని - పల్కిన = పలికినట్టి; వచనముల్ = మాటలు; అర్థిన్ = కోరి; విని = విని; నిలింపులు = దేవతలు; గుంపుల్ = గుపులుగుంపులుగా; కొనిచూడ - కొని = కూడి; చూడన్ = చూస్తుండగా; సస్మితాననవనజముసెలువొందనసురవరుకభిముఖుండై - స = కూడిన; స్మిత = చిరునవ్వు కలిగిన; ఆనన = వదనము అనెడి; వనజమున్ = పద్మము; చెలువొంద = ఒప్పుతుండగా; అసుర = రాక్షసులలో; వరున్ = శ్రేష్ఠుని; కున్ = కి; ఆభిముఖుండు = ఎదురుగతిరిగినవాడు; ఐ = అయ్యి;

3-673-తే.| పుండరీకాక్షుఁడయ్యును - పుండరీకాక్షుడు = తెల్లకలువల వంటి కన్నులున్నవాడు {పుండరీకాక్షుడు - పుండరీకముల (తెల్ల కలువలు) వంటి అక్షుడు (కన్నులు) కలవాడు , విష్ణువు}; అయ్యున్ = అయినప్పటికిని; భూరిరోషనిరతిఁదరుణారుణాంభోజనేత్రుఁడగుచు - భూరి = అతిమిక్కిలి; రోష = రోషము; నిరతిన్ = అతిశయించుటచే; తరుణ = లేత {తరుణారుణాంభోజనేత్రుఁడడు - లేత ఎర్రకలువల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; అరుణాంభోజ = ఎర్రకలువల వంటి; నేత్రుండు = కన్నులు కలవాడు; అగుచున్ = అవుతూ; ఘనగదాదండమెత్తి - ఘన = పెద్ద; గదాదండమున్ = గదాయుధమును; ఎత్తి = ఎత్తి; రాక్షసుని = రాక్షసుని; హనువునుగ్రగతి - హనువున్ = చెక్కిలికి పైభాగమున; ఉగ్ర = భయంకరమైన; గతిన్ = విధముగ; మొత్తె - మొత్తెన్ = మోదెను; వాఁడునునోపరించె - వాడునున్ = వాడును; ఓపరించెన్ = తట్టుకొనెను;

3-674-క.| పరువడి = వెనువెంటనే; దితిసుతుఁడతిభీకరగదఁజేబూని - దితిసుతుడు = హిరణ్యాక్షుడు {దితిసుతుడు - దితి యొక్క సుతుడు, హిరణ్యాక్షుడు}; అతి = మిక్కిలి; భీకర = భయంకరమైన; గద = గదను; చేన్ = చేత; పూని = ధరించి; చిత్రగతులనుబద్మోదరుఁడాసి - చిత్ర = విచిత్రమైన; గతులన్ = విదములుగ; పద్మోదరున్ = ఆదివరాహుని {పద్మోదరుడు - పద్మము ఉదరమున (కడుపున) కలవాడు, విష్ణువు}; డాసి = దగ్గరకువచ్చి; చేతిగద - చేతి = చేతులో ఉన్న; గదన్ = గదను; సాగరమునఁబడ - సాగరమునన్ = సముద్రములో; పడన్ = పడునట్లు; నడిచె - నడిచెన్ = కొట్టెను; బాహుగర్వమెలర్పన్ - బాహు = బాహుబలము; గర్వము = అతిశయము; ఎలర్పన్ = వికసించగ;

3-675-వ.| అంత = అంతట;

3-676-తే.| హరి = ఆదివరాహుడు; నిరాయుధుఁడైన - నిరాయుధుడు = ఆయుధములేనివాడు; ఐన = అయిన; సురారి = రాక్షసుడు {సురారి - సురల (దేవతల)కు అరి (శత్రువు), రాక్షసుడు}; సమరధర్మమాత్మనుదలఁచి - సమర = యుద్ధ; ధర్మము = నీతిని; ఆత్మను = మనసున; తలచి = తలచుకొని; యుద్ధంబుఁదక్కి - యుద్ధంబున్ = యుద్ధము చేయుట; తక్కి = వదలి; నిలిచి = ఆగి; చూచుచునుండెను - చూచుచున్ = చూస్తూ; ఉండెను = ఉండెను; నింగినమరవరులహాహారవంబులభరితమయ్యె - నింగిన్ = ఆకాశము; అమర = దేవతల; వరుల = శ్రేష్ఠుల; హాహా = హాహా అను; రవముల = శబ్దములతో; భరితమున్ = నిండినది; అయ్యె = అయినది;

3-677-క.| సరసిజనేత్రుఁడుదనుజేశ్వరు - సరసిజనేత్రుడు = ఆదివరాహుడు {సరసిజనేత్రుడు - సరసిజము (పద్మము)లవంటి కన్నులు కలవాడు, విష్ణువు}; దనుజ = రాక్షసుల; ఈశ్వరు = ప్రభువు యొక్క; సంగరధర్మమునకు - సంగర = యుద్ధ; ధర్మమున = నీతి; కున్ = కి; సమధికశౌర్యస్ఫురణకుఁదనచిత్తంబునగరమాశ్చర్యంబునొంది - సమధిక = మిక్కిలి అధికమైన; శౌర్య = పరాక్రమ; స్ఫురణ = స్ఫూర్తి; కున్ = కి; తన = తన యొక్క; చిత్తమునన్ = మనసులో; కరము = మిక్కిలి; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యమును; పొంది = పొంది; కడఁకదలిర్పన్ - కడకన్ = పట్టుదల; తలిర్పన్ = చిగురొత్తగ;

3-678-మ.| కుతలోద్ధర్త = ఆదివరాహుడు {కుతలోద్ధర్త - కుతలము (భూమి)ని ఉద్ధర్త (ఉద్ధరించినవాడు) , విష్ణువు}; మనంబునందలంచె - మనంబునన్ = మనసులో; తలంచెన్ = అనుకొనెను; రక్షోరాడ్వధార్థంబుగా - రక్షోరాట్ = రాక్షసరాజుని; వధ = సంహరించుట; అర్థంబునన్ = కొరకు; దితిసంతానకులాటవీమహితసందీప్తప్రభాశుక్రమున్ = విష్ణుచక్రమును {దితిసంతానకులాటవీమహితసందీప్తప్రభాశుక్రము - దితి యొక్క సంతానము (పుత్రుల) కుల (సమూహము) అను అటవీ (అడవి)ని మహిత (గొప్ప) సందీప్త (బాగా వెలిగిపోయిన) ప్రభా (కాంతులు) కల శుక్రము (అగ్నిహోత్రము), విష్ణుచక్రము}; సతతోద్యజ్జయశబ్దసన్ముఖరభాస్వచ్చక్రమున్ = విష్ణుచక్రమును {సతతోద్యజ్జయశబ్దసన్ముఖరభాస్వచ్చక్రము - సంతత (ఎల్లప్పుడును) ఉద్యత్ (గట్టిగపలకబడు) జయ అను శబ్దముచేయు సత్ (మంచి) ముఖర (వాడియైన పళ్లు) కల భాస్వత్ (ప్రకాశించు) చక్రము, విష్ణుచక్రము}; సంతతాశ్రితనిర్వక్రముఁబాలితప్రకటధాత్రీచక్రముంజక్రమున్ - సంతతాశ్రితనిర్వక్రమున్ = విష్ణుచక్రమును {సంతతాశ్రితనిర్వక్రముఁబాలితప్రకటధాత్రీచక్రము - సంతతా (ఎల్లప్పుడును) ఆశ్రిత (ఆశ్రయించినవారికి) నిర్వక్రము (అనుకూలమైనట్టిది), విష్ణుచక్రము}; పాలితప్రకటధాత్రీచక్రమున్ = విష్ణుచక్రమును {పాలితప్రకటధాత్రీచక్రము - పాలిత (పాలింపబడుతున్న) ప్రకట (ప్రసిద్ధమైన) ధాత్రీచక్రము (భూమండలము) కలది, విష్ణుచక్రము}; చక్రమున్ = విష్ణుచక్రమును;

3-679-వ.| అదియునుంబ్రచండమార్తాండమండలప్రభాపటలచటులవిద్యోతమానంబును - అదియునున్ = అదికూడ; ప్రచండ = భయంకరమైన; మార్తాండ = సూర్య; మండల = మండలము యొక్క; ప్రభా = కాంతుల; పటల = సమూహామువంటి; చటుల = భయంకరమైన; విద్యోత = వెలుగుతో; మానంబునున్ = ఒప్పియున్నదియును; పటునటజ్జ్వాలికాపాస్తసమస్తకుపితారాతిబలాఖర్వదుర్వారబాహాగర్వాంధకారంబును - పటు = మిక్కిలి; నటత్ = మండుతున్; జ్వలికా = జ్వాలలచే; అపాస్త = తొలగింపబడిన; సమస్త = సమస్తమైన; కుపిత = కోపగించిన; ఆరాతి =

శత్రువుల యొక్క; బలా = బలము అందు; అఖర్వ = కుంటుపడని; దుర్వార = వారింపరాని; బాహా = బాహువుల యొక్క; గర్వ = గర్వము అను; అంధకారంబునున్ = చీకటియును; యసహ్యకహకహానినదాధరీకృత - అసహ్య = సహింపరాని; కహకహ = కహకహ అను; నినద = అరుపులచే; ఆధరీ = తక్కువయినట్లు; కృత = చేయబడిన; సాగరఘోషంబును - సాగర = సముద్ర; ఘోషంబునున్ = ఘోషయును; సకలదేవతాగణజేగీయమానంబునుననంతతేజోవిరాజితంబును - సకల = సమస్తమైన; దేవతా = దేవతల యొక్క; గణ = సమూహములచే; జేగీయ = కీర్తింపబడుతూ; మానంబునున్ = ఒప్పియున్నదియును; అనంత = అనంతమైన; తేజస్ = తేజస్సుతో; విరాజితంబునున్ = విరాజిల్లుతున్నదియును; నిజప్రభాపటలపూరితబ్రహ్మాండకటాహంబునునై - నిజ = తన; ప్రభా = కాంతుల; పటల = సమూహములచే; పూరిత = నింపబడిన; బ్రహ్మాండ = బ్రహ్మాండ; కటాహంబునున్ = భాండముకలదియును; ఐ = అయ్యి; రయంబునంజనుదెంచి - రయంబునన్ = వేగముగా; చనుదెంచి = వచ్చి; దనుజారిదక్షిణకరసరోజంబునలంకరించినవా - దనుజారి = ఆదివరాహుని {దనుజారి - దనుజులు (రాక్షసులు) కి అరి (శత్రువు), విష్ణువు}; దక్షిణ = కుడి; కర = చేయి అను; సరోజంబున = పద్మమునందు; అలంకరించినన్ = అలంకరించగా; ఆ = ఆ; శుభాంగుండు - శుభ = శుభకరమైన; అంగుండు = అంగములు కలవాడు; రథాంగపాణియై - రథాంగ = చక్రాయుధము {రథాంగము - రథముయొక్క అంగము (భాగము) వలె ఉండునది, చక్రము}; పాణి = చేతధరించినవాడు; ఐ = అయ్యి; దివంబుననమరగణంబులు - దివంబునన్ = ఆకాశమునందు; అమర = దేవతల; గణంబులున్ = సమూహములు; జయజయశబ్దంబులు - జయజయ = జయజయ అను ; శబ్దంబులు = పలుకులు; పలుకనసురవిభునకెదురుగా - పలుకన్ = పలుకుతుండగ; అసుర = రాక్షస; విభున్ = ప్రభువున; కున్ = కి; ఎదురుగా = ఎదురుగ; నడచిన = వెళ్ళగ;

3-680-క.| పొడగని = చూసి; దనుజుఁడు - దనుజుడు = రాక్షసుడు; పెదవులుదడుపుచుఁబొలివోని - పెదవులున్ = పెదవులను; తడపుకొనుచున్ = తడుపుకొంటూ; పొలివోని = భంగపడని; బంటుతనమున = శౌర్యముతో; బీరంబుడుగక - బీరంబున్ = గాంభీర్యము; ఉడుగక = తగ్గకుండ; భీషణగదఁగొని - భీషణ = భయంకరమైన; గదన్ = గదను; కొని = తీసుకొని; యడిచెన్ - అడిచెన్ = కొట్టెను; మఖమయవరాహునమితోత్సాహున్ - మఖమయవరాహున్ = యజ్ఞమయవరాహుని; అమిత = మిక్కిలి; ఉత్సాహున్ = ఉత్సాహము కలవానిని;

3-681-క.| త్రిదశారిదన్ను - త్రిదశారి = రాక్షసుడు {త్రిదశారి - త్రిదశులు (దేవతలు) కు అరి (శత్రువు), రాక్షసుడు}; తన్నున్ = తనను; వ్రేసిన - వ్రేసినన్ = కొట్టగా; గదఁబదమునఁబోవదన్ని - గదన్ = గదను; పదమునన్ = కాలితో; పోవన్ = పోవునట్లు; తన్ని = తన్ని; కమలాక్షుఁడు - కమలాక్షుడు = యజ్ఞవరాహుడు {కమలాక్షుడు - కమలముల వంటి అక్షుడు (కన్నులు ఉన్నవాడు) , విష్ణువు}; పెంపొదవగ = అంతిశయము మించగా; మనమున - మనమునన్ = మనసులో; మోదముగదురగ - మోదము = సంతోషము; కదురగన్ = కలుగగా; లేనగవు = చిరునవ్వు; వదనకమలముబొదువన్ - వదన = మోము అను; కమలమున్ = పద్మమునందు; పొదువన్ = హత్తుకొనగా;

3-682-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; గదఁబోవందన్ని - గదన్ = గదను; పోవందన్ని = పోగొట్టి; యసురవిభునితోనిట్లనియె - అసుర = రాక్షస; విభుని = ప్రభువుని; తోన్ = తో; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-683-చ.| ఘనగదఁగేలఁబూని - ఘన = పెద్ద; గదన్ = గదను; కేలన్ = చేత; పూని = ధరించి; భుజగర్వమెలర్పఁగ - భుజ = బాహుబలము వలని ; గర్వము = గర్వము; ఎలర్పగన్ = అతిశయించగా; నన్ను - నన్నున్ = నన్ను; సంగరావనినెదిరింతు - సంగర = యుద్ధ; అవనిన్ = భూమి యందు; ఎదురింతు = ఎదుర్కొందువుగాని; రార = రార; యనివారణ - అనివారణ = వారింపరాని విధముగ; దైత్యకులేశ్వరాధమా - దైత్య = రాక్షస; కుల = వంశ; ఈశ్వర = రాజులలో; అధమ = నీచుడా; యనవుడు - అనవుడున్ = అనగా; వాఁడునుబ్బి - వాడున్ = వాడు; ఉబ్బి = సంతోషించి; గదనంబుజనాభుని - గదన్ = గదతో; అంబుజనాభుని = యజ్ఞవరాహుని {అంబుజనాభుడు - పద్మము నాభిన కలవాడు, విష్ణువు}; వ్రేసె - వ్రేసెన్ = కొట్టెను; వ్రేసినన్ = కొట్టగా; దనుజవిభేది - దనుజవిభేధి = యజ్ఞవరాహుడు {దనుజవిభేధి - దనుజ (రాక్షసుల)కు విభేధి (శత్రువు) , విష్ణువు}; పట్టికొనెఁదార్క్ష్యఁడహీంద్రునిఁబట్టుకైవడిన్ - పట్టికొనె = పట్టుకొనెను; తార్క్ష్యడు = గరుత్మంతుడు; అహి = సర్ప; ఇంద్రునిన్ = ప్రభువుని; పట్టుకొను = పట్టుకొనెడి; విధమునన్ = విధముగ;

3-684-క.| దితిజుఁడుదనబలమప్రతిహతతేజుండగు - దితిజుడు = హిరణ్యాక్షుడు {దితిజుడు - దితికి జుడు (పుత్రుడు), హిరణ్యకశిపుడు}; తన = తన యొక్క; బలము = బలము; అప్రతిహత = ఎదురులేని; తేజుండు = తేజస్సుకలవాడు; అగు = అయిన; సరోరుహాక్షుని = వరాహమూర్తి యొక్క {సరోరుహాక్షుడు - సరోరుహము (పద్మము) వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; శౌర్యోన్నతిమీఁదబెట్టకుండుట - శౌర్య = పరాక్రమము ను; ఉన్నతిన్ = గొప్పతనమును; మీదపెట్టక = నెగ్గలేక; ఉండుట = పొవుట; మతినెఱిఁగియుఁబెనఁగె - మతిన్ = మనసున; ఎఱిగియున్ = తెలిసినను; పెనగెన్ = పెనుగులాడెను; దురభిమానముపేర్మిన్ - దురభిమానము = దురభిమానము; పేర్మిన్ = అతిశయించుటచేత;

3-685-వ.| అంత = అంతట;

3-686-సీ.| కాలానలజ్వలజ్జ్వాలావిలోలకరాళమై - కాల = ప్రళయకాలపు; అనల = అగ్నివలె; జ్వలత్ = మండుతున్న; జ్వాలా = మంటలతో; విలోల = కంపిస్తున్న; కరాళము = భయంకరము; ఐ = అయ్యి; పెంపొందు = అతిశయించు; శూలమంది - శూలమున్ = శూలమును; అంది = అందుకొని; సురవైరి = రాక్షసుడు {సురవైరి - సురలు (దేవతలు) కి అరి (శత్రువు), రాక్షసుడు}; యజ్ఞసూకరరూపధరుఁడైన - యజ్ఞసూకర = యజ్ఞవరాహము యొక్క; రూప = రూపమును; ధరుడు = ధరించినవాడు; ఐన = అయినట్టి; వనజనాభునిమీఁద - వనజనాభుని = హరి {వనజనాభుడు - వనజము (పద్మము) నాభి (బొడ్డు)న కలవాడు, విష్ణువు}; మీదన్ = పైన; వైవనదియు - వైవన్ = వేయగా; అదియునున్ = అదికూడ; సద్విజోత్తముమీఁదఁజపలతగావించునభిచారకర్మంబునట్ల - సత్ = మంచి; ద్విజ = బ్రాహ్మణులలో; ఉత్తము = ఉత్తముని;

మీదన్ = పైన; చపలతన్ = చపలత్వముతో; కావించు = ప్రయోగించబడిన; అభిచారకర్మంబున్ = అభిచారకర్మము {అభిచారకర్మ - హింసార్థమైన తంత్రవిద్య}; అట్ల = వలె; బెండుపడి = వ్యర్థమైపోయి; పఱితేఁగని - పఱితేన్ = పరుగెట్టుకొనిరాగా; కని = చూసి; పద్మోదరుడు = వరహావతారుడు {పద్మోదరుడు - పద్మము ఉదరమున కలవాడు, విష్ణువు}; దానిఁజక్రధారాహతిఁజండవిక్రమమున - దానిన్ = దానిని; చక్ర = చక్రము యొక్క; ధారా = అంచుతో; హతిన్ = కొట్టెడి; చండ = భయంకరమైన; విక్రమమున = పరాక్రమముతో;

3-686.1-తే.| నడమన = మధ్యలోనే; వడిద్రుంచెనమరభర్త - వడిన్ = వేగముగ; త్రుంచెన్ = ముక్కలుచేసెను; అమరభర్త = వరహావతారుడు {అమరభర్త - అమరుల (దేవతల)కి భర్త (ప్రభువు), విష్ణువు}; మహిత = గొప్ప; దంభోళిచే - దంభోళి = వజ్రాయుధము; చేన్ = చేత; గరుత్మంతుపక్షమతిరయంబునఁద్రుంచినగతిఁజెలంగి - గరుత్మంతు = గరుత్మంతుని; పక్షమున్ = ఈకను; అతి = మిక్కిలి; రయంబునన్ = వేగముగ; త్రుంచిన = ముక్కలుచేసిన; గతిన్ = వలె; చెలంగి = చెలరేగి; సురలు = దేవతలు; మోదింపనసురులు - మోదింపన్ = సంతోషించగా; అసురులు = రాక్షసులు యొక్క; సొంపుడింప - సొంపు = శోభ; డింపన్ = దిగిపోగా;

3-687-వ.| అయ్యవసరంబుననయ్యసురుడుదనశూలంబు - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమున; ఆ = ఆ; అసురుడు = రాక్షసుడు; తన = తన యొక్క; శూలంబున్ = శూలము; చక్రంబుచేత - చక్రంబు = విష్ణుచక్రము; చేతన్ = వలన; నిహతంబగుటంగని - నిహతంబున్ = దెబ్బతిన్నది; అగుటన్ = అయిపోవుట; కని = చూసి;

3-688-క.| దితిజుఁడు - దితిజుడు = హిరణ్యాక్షుడు {దితిజుడు - దితికి పుట్టినవాడు, హిరణ్యాక్షుడు}; రోషోద్ధతుఁడై - రోష = రోషము; ఉద్ధతుడు = పెరిగినవాడు; ఐ = అయ్యి; యతినిష్ఠురముష్టిఁబొడిచె - అతి = మిక్కిలి; నిష్ఠుర = కఠినమైన; ముష్టిన్ = పిడికిటిపోటును; పొడిచెన్ = పొడిచెను; హరినా - హరిని = వరహాతారుని {హరి - విష్ణువు }; ఆ = ఆ; లోకోన్నతుఁడొప్పెఁగుసుమమాలాహతి - లోక = సమస్త లోకములకు ; ఉన్నతుడు = గొప్పవాడు; ఒప్పెన్ = చక్కగా ఉండెను; కుసుమ = పూల; మాలా = దండచేత; హతి = కొట్టబడిన; దిగ్గజరాజుఁబోలెనతిదర్పితుఁడై - దిగ్గజరాజు = ఐరావతము {దిగ్గజరాజు - దిగ్గజములలో శ్రేష్టమైనది , ఐరావతము}; పోలెన్ = వలె; అతి = మిక్కిలి; దర్పితుడు = దర్పించినవాడు; ఐ = అయ్యి;

3-689-మ.| హరిమీఁదన్ - హరి = ఆదివరాహుని; మీదన్ = పైన; దితిసంభవుండు - దితిసంభవుడు = హిరణ్యాక్షుడు {దితిసంభవుడు - దితికి పుట్టినవాడు, హిరణ్యాక్షుడు}; ఘనమాయాకోట్లు - ఘన = గొప్ప; మాయా = మాయలు; కోట్లు = అనేకములను; పుట్టించినన్ = పుట్టించగా; ధరణీచక్రము - ధరణీ = భూ; చక్రమున్ = మండలము; భూరిపాంసుపటలధ్వాంతంబునంగప్పె - భూరి = అతిమిక్కిలి; పాంసు = ధూళిమేఘముల; పటల = సమూహముల వలన; ధ్వాంతమున్ = చీకటి; కప్పెన్ = కమ్మినది; భీకరపాషాణ పురీషమూత్ర ఘన దుర్గంధాస్థి రక్తావళుల్ - భీకర = భయంకరమైన; పాషాణ = బండరాళ్ళు; పురీష = మల; మూత్ర = మూత్రముల; ఘన = మిక్కిలి; దుర్గంధా = దుర్గంధముతో; అస్థి = ఎముకలు; రక్తా = రక్తము; ఆవళుల్ = మొదలగునవి; గురిసెన్ - కురిసెన్ = కురిసినవి;

మేఘములభ్రవీథిని - మేఘముల్ = మబ్బులు; అభ్ర = ఆకాశ; వీథినిన్ = వీథిలో; మహాక్షోభక్రియాలోలమై - మహా = మిక్కిలి; క్షోభ = చీకాకులు; క్రియాలోలము = తాండవించునది; ఐ = అయ్యి;

3-690-వ.| మఱియును = ఇంకనూ;

3-691-చ.| తవిలి = పూని; విముక్తకేశపరిధానములుగ్రకరాళదంతతాలువులును - విముక్త = విడిచిపెట్టబడిన; కేశ = జుట్టు; పరిధానములున్ = వస్త్రములును; ఉగ్ర = భయంకరమైన; కరాళ = విషపు; దంత = కోరలును; తాలువులున్ = దవడలును; రక్తలోచనములుంగల - రక్త = ఎర్రని; లోచనములున్ = కన్నులును; కల = కలిగిన; భూతపిశాచఢాకినీ - భూత = భూతముల; పిశాచ = పిశాచముల; ఢాకినీ = ఢాకినీల; నివహములంతరిక్షమున - నివహములు = సమూహములు; అంతరిక్షమునన్ = ఆకాశమున; నిల్చి = నిలబడి; నిజాయుధపాణులై - నిజ = తమ; ఆయుధ = ఆయుధములు; పాణులు = చేతులలో కలవారు; ఐ = అయ్యి; మహారవముగ - మహా = పెద్ద; రవముగ = శబ్దములతో; యక్షదైత్యచతురంగబలంబులఁగూడి - యక్ష = యక్షులు; దైత్య = రాక్షసులు; చతురంగబలంబులన్ = చతురంగబలములతో {చతురంగబలములు - 1కాల్బలము 2ఆశ్విక 3 గజ 4 రథాంగబలములు నాలుగు అంగములు (భాగములు) కల సైన్యము}; కూడి = కలిసి; తోచినన్ = కనిపించగా;

3-692-వ.| అంత = అంతట;

3-693-క.| త్రిసవనపాదుండగునా - త్రిసవన = యజ్ఞమునందలి మూడు స్తోత్రములు; పాదుడు = పాదముల నడకలుగ కలవాడు; అగు = అయిన; ఆ = ఆ; బిసరుహనేత్రుండు = యజ్ఞవరాహుడు {బిసరుహనేత్రుడు - బిసరుహము (పద్మము) లవంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; లోకభీకరమగునా - లోక = లోకములకు; భీకరము = భయంకరము; అగు = అయిన; ఆ = ఆ; యసురాధిపు - అసుర = రాక్షసుల; అధిపున్ = ప్రభువుయొక్క; మాయావినిరసనకరంబైన - మాయా = మాయను; వినిరసన = పూర్తిగాతిరస్కరించుట; కరంబున్ = చేయునది; ఐన = అయిన; శస్త్రరాజముఁబనిచెన్ - శస్త్రరాజమున్ = చక్రమును {శస్త్రరాజము - శస్త్రములలో శ్రేష్టమైనది, చక్రము}; పనిచెన్ = పంపించెను;

3-694-క.| ఆ = ఆ; చక్రభానుదీప్తి - చక్ర = చక్రము యొక్క; భాను = సూర్య; దీప్తి = కాంతి; ధరాచక్రమునందు - ధరా = భూ; చక్రమున్ = మండలము; అందున్ = అందు; నిండిరయముననమ్మాయాచక్రమునడఁగించెను - నిండి = నిండిపోయి; రయమునన్ = వేగముగ; ఆ = ఆ; మాయా = మాయలతో; చక్రమును = పన్నాడిన దానిని; అడగించెను = అణచివేసెను; నీచక్రముఁడైన - నీచ = నీచమైన; క్రముడు = నడతకలవాడు; ఐన = అయినట్టి; యామినీచరునెదురన్ - యామినీచరున్ = రాక్షసుని {యామినీచరుడు - రాత్రి తిరుగువాడు, రాక్షసుడు}; ఎదురన్ = ఎదురుగా;

3-695-వ.| అంతనిక్కడ - అంత = అంతట; ఇక్కడ = ఇక్కడ;

3-696-క.| **దితిదనవిభువాక్యంబులగతిదప్పద** - దితి = దితి; తన = తన; విభు = ప్రభువు; వాక్యంబులన్ = మాటలయొక్క; గతి = ప్రకారము జరుగుట; తప్పద = తప్పదు; **యనుచుఁదలఁపఁగాఁజన్నుల** - అనుచున్ = అని; తలపగాన్ = తలుచుకొనగా; చన్నులన్ = స్తనములనుండి; **శోణితధారలొలికె** - శోణిత = రక్తపు; ధారల్ = ధారలు; ఒలికెన్ = కారెను; **రక్షఃపతి** - రక్షస = రాక్షసుల; పతి = రాజు; **యగు** - అగు = అయినట్టి; **కనకాక్షుపతనభావముదోఁపన్** - కనకాక్షు = హిరణ్యాక్షుని; పతన = మరణము; భావము = కలుగునను భావము; తోపన్ = తోచగా;

3-697-వ.| **అయ్యవసరంబుననసురవిభుండుదనచేసిన** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయము అందు; అసుర = రాక్షసుల {అసుర - సురలు (దేవతలు) కాని వారు, రాక్షసులు}; విభుండు = ప్రభువు; తన = తను; చేసిన = ప్రయోగించిన; **మాయాశతంబులుగృతఘ్నునకుంగావించిన** - మాయా = మాయల; శతంబులున్ = అన్నీ; కృతఘ్నున్ = మేలుమరచువాని; కున్ = కి; కావించిన = చేసిన; **యుపకారంబులుంబోలె** - ఉపకారంబులున్ = ఉపకారము; పోలెన్ = వలె; **హరిమీఁదఁబనిసేయక** - హరి = వరహావతారుని {హరి - విష్ణువు}; మీదన్ = పై; పని = ఉపయోగ; చేయకన్ = పడక; **విఫలంబులయినంబొలివోవని** - విఫలంబులున్ = నిరర్థకములు; అయినన్ = అయిపోగా; పొలివోని = మొక్కవోని; **బంటుతనంబునఁబుండరీకాక్షుఁజేరంజనుదెంచి** - బంటుతనంబునన్ = శౌర్యముతో; పుండరీకాక్షున్ = వరహావతారుని {పుండరీకాక్షుడు - పుండరీకము (పద్మము)ల వంటి అక్షుడు (కన్నులు కలవాడు) , విష్ణువు}; చేరన్ = దగ్గరకు; చనుదెంచి = వచ్చి; **బాహుయుగళంబుసాఁచి** - బాహు = చేతులు; యుగళంబున్ = రెంటిని; చాచి = చాచిపెట్టి; **పూఁచి** - పూచి = పూర్తి బలంకొద్దీ; **పొడచి** - పొడిచి = పోటుపొడిచి; **రక్షోవైరివక్షంబుఁబీడించిననయ్యధోక్షజుండుదప్పించుకొని** - రక్షోవైరి = వరహావతారుని {రక్షోవైరి - రాక్షసుల వైరి (శత్రువు), విష్ణువు}; వక్షంబున్ = వక్షస్థలమును; పీడించినన్ = కొట్టగా; ఆ = ఆ; అధోక్షజుండు = వరహావతారుడు {అధోక్షజుడు - అధః (అణచబడిన) అక్ష (ఇంద్రియా) జము (అర్థము)లు కలవాడు , విష్ణువు}; తప్పించుకొని = తప్పించుకొని; **తలంగినంజెలంగి** - తలంగినన్ = తొలగిపోగా; చెలంగి = చెలరేగి; దైత్యుండు = హిరణ్యకశిపుడు {దైత్యుడు - దితి యొక్క పుత్రుడు, హిరణ్యకశిపుడు}; **నిష్ఠురంబగు** - నిష్ఠురంబు = కఠినము; అగు = అయిన; **ముష్టింబొడచిననసురాంతకుండు** - ముష్టిన్ = పిడికిలితో; పొడిచినన్ = పొడవగా; అసురాంతకుండు = ఆదివరాహుడు {అసురాంతకుడు - అసురులు (రాక్షసులు) ను అంతకుడు (సంహరించినవాడు), విష్ణువు}; **మిసిమింతుడుగాక** - మిసిమింతుడు = కాంతితగ్గినవాడు; కాక = కాకుండగ; **రోషభీషణాకారాంబున** - రోష = రోషముతో; భీషణ = భయంకరమైన; ఆకారంబునన్ = ఆకారముతో; వాసవుండు = ఇంద్రుడు; **వృత్రాసురుందెగటార్చిన** - వృత్ర = వృత్ర అను; అసురునిన్ = రాక్షసుని; తెగటార్చిన = సంహరించిన; **చందంబున** - చందంబునన్ = విధముగ; **వజ్రివజ్రసన్నిభంబగునటచేతంగఱకుటసురకటితటంబుఁజటులగతి** - వజ్రి = ఇంద్రుని {వజ్రి - వజ్రాయుధము కలవాడు, ఇంద్రుడు}; వజ్ర = వజ్రాయుధమునకు; సన్నిభంబున్ = సాటిరాగలది; అగు = అయిన; అటచేతన్ = అరచేతితో; కఱకు = మొటువాడైన; అసుర = రాక్షసుని {అసురుడు - సురలు (దేవతలు) కాని వాడు, రాక్షసుడు}; కటి = మొల; తటంబునన్ = భాగమున; చటుల = భయంకరమైన; గతిన్ = విధముగ; **వ్రేసిననా** - వ్రేసినన్ = కొట్టగా; **హిరణ్యాక్షుండుదిర్రిరందిరిగి** - హిరణ్యాక్షుండు = హిరణ్యాక్షుడు; తిర్రిరన్ = గిరగిర, గింగిర్లు; తిరిగి = తిరిగిపోయి; **యుదస్తలోచనుండై** - ఉదస్త =

తేలవేసిన; లోచనుండు = కన్నులుకలవాడు; ఐ = అయ్యి; సోలి = అలసిపోయి; యెట్టకేలకునెదుర - ఎట్టకేలకున్ = చివరకు; ఎదురన్ = ఎదురుగ; నిలువంబడెనంత - నిలువంబడెన్ = నిలబడెను; అంత = అంతట;

3-698-క.| దిటచెడి - దిట = పటుత్వము; చెడి = తప్పిపోయి; లోఁబడె - లోబడెన్ = లొంగెను; దైత్యుఁడు - దైత్యుడు = హిరణ్యాక్షుడు {దైత్యుడు - దితి యొక్క పుత్రుడు, హిరణ్యకశిపుడు}; సటికిన్ - సటి = వరహావతారుని {సటి - జూలుకలది , అడవిపంది}; కిన్ = కి; దంష్ట్రావిభిన్నశత్రుమహోరస్తటికిన్ - దంష్ట్రావిభిన్నశత్రుమహోరస్తటి = వరహావతారుని {దంష్ట్రావిభిన్నశత్రుమహోరస్తటి - దంష్ట్రా (కోరలచే) విభిన్న (బద్దలుకొట్టబడిన) శత్రువు యొక్క మహా (గొప్ప) ఉరస్తటి (వక్షస్థలము కలది), ఆదివరాహము}; కిన్ = కి; ఖరఖురపుటికిం గటితటహతకమలజాండఘటికిం గిటికిన్ - ఖరఖురపుటి = వరహావతారుని {ఖరఖురపుటి - ఖర (వాడి) యైన ఖుర (గిట్టలు) యొక్క పుటి (నేర్పుగల నడక కలది) , ఆదివరాహము}; కిన్ = కి; కటితటహతకమలజాండఘటి = వరహావతారుని {కటితటహతకమలజాండఘటి - కటి (మొల) తట (భాగమున) హత (కట్టబడిన) కమలజాండ (బ్రహ్మాండము అను) ఘటి (గంటకలది), ఆదివరాహము}; కిన్ = కి {కమలజాండము - కమల (పద్మము)న జ (పుట్టినవాడు) (బ్రహ్మ) అండము, బ్రహ్మాండము}; కిటి = వరహావతారుని; కిన్ = కి;

3-699-వ.| ఇట్లు = ఈ విధముగ; లోఁబడిన - లోబడినన్ = లొంగిపోగా;

3-700-మ.| దివినింద్రాదులు - దివిన్ = దేవలోకమున; ఇంద్ర = ఇంద్రుడు; ఆదులు = మొదలైనవారు; సంతసింప - సంతసింపన్ = సంతోషింపగ; హరి = యజ్ఞవరహావతారుడు; మొత్తెంగర్ణమూలంబునంబవిసంకాశ - మొత్తెన్ = మొత్తెను; కర్ణ = చెవి {కర్ణమూలము - చెవిగూబ}; మూలంబునన్ = కిందభాగమున; పవి = వజ్రాయుధము; సంకాశ = వంటి; కఠోరహస్తమున - కఠోర = కఠినమైన; హస్తమునన్ = చేతితో; శుంభల్లీలమై - శుంభత్ = మెరిసిన; లీలమై = విధముగ; దాన - దానన్ = దానితో; దానవలోకేశుఁడు - దానవలోకేశుడు = హిరణ్యాక్షుడు {దానవలోకేశుడు - దానవ (రాక్షసుల యొక్క) లోకమునకు ఈశుడు (ప్రభువు), హిరణ్యాక్షుడు}; రక్తనేత్రుఁడగుచున్దైన్యంబు - రక్త = రక్తము చిందుతున్న; నేత్రుడు = కన్నులు కలవాడు; అగుచున్ = అవుతూ; దైన్యంబున్ = దీనత్వము; వాటిల్లగా - వాటిల్లగన్ = కలుగగా; భువిమీఁదంబడి - భువి = భూమి; మీదన్ = మీద; పడి = పడి; సోలె - సోలెన్ = అలసిపోయెను; మారుతహతోన్మూలావనీజాకృతిన్ - మారుతా = గాలి; హత = దెబ్బకు; ఉన్మూల = వేళ్ళతో పెళ్ళగించబడిన; అవనీజ = వృక్షము {అవనీజము - అవని (భూమి)న పుట్టినది, చెట్టు}; ఆకృతిన్ = వలె;

3-701-క.| బుడబుడ = బుడబుడమని శబ్దము చేయుచు ; నెత్తురుగ్రక్కుచు - నెత్తురు = రక్తము; క్రక్కుచున్ = కక్కుకుంటూ; వెడరూపముదాల్చి - వెడ = వికృత; రూపమున్ = ఆకారమును; తాల్చి = ధరించి; గ్రుడ్లు = కనుగుడ్లు; వెలికుఱక - వెలి = బయట; కున్ = కి; ఉఱకన్ = ఉబుకొచ్చి; నిలంబడి = ఉండి; పండ్లు = నోటి పండ్లు; గీటుకొనుచును - గీటుకొనుచున్ = కొరుకుతూ; విడిచెంబ్రాణములు - విడిచెన్ = వదలెను; ప్రాణములు = ప్రాణములు; దైత్యవీరుండంతన్ - దైత్యవీరుడు = హిరణ్యాక్షుడు {దైత్యవీరుడు - దైత్యుల (రాక్షసుల)లో వీరుడు, హిరణ్యాక్షుడు}; అంతన్ = అప్పుడు;

3-702-తే.। పడిన = పడిపోయిన; దనుజేశ్వరునిఁజూచి - దనుజేశ్వరున్ = హిరణ్యాక్షుని {దనుజేశ్వరుడు -దనుజుల (రాక్షసుల)లో ఈశ్వరుడు (ప్రభువు) , హిరణ్యాక్షుడు}; చూచి = చూసి; పద్మసంభవాది - పద్మసంభవ = బ్రహ్మదేవుడు {పద్మసంభవుడు - పద్మమున సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; ఆది = మొదలగు; దివిజులు = దేవతలు {దివిజులు - దివి (స్వర్గము)న ఉండువారు, దేవతలు}; వెఱగందిరాత్మలందునితఁడువొందుట - వెఱగున్ = ఆశ్చర్యమును; అందిరి = పొందిరి; ఆత్మలు = మనసుల; అందున్ = లో; ఇతడు = ఇతడు; పొందుట = పొందగలుగుట; యెట్లొకో - ఎట్లొకో = ఎలానో; యీాయవస్థనని - ఈ = ఈ విధమైన; అవస్థ = స్థితివిశేషమును; అని = అని; తలంచుచు - తలంచుచున్ = అనుకొనుచు; మఱియునిట్లనిరి - మఱియున్ = ఇంకనూ; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి; వరుస - వరసన్ = వరసగా;

3-703-మ.। వరయోగీంద్రులు - వర = శ్రేష్టమైన; యోగి = యోగులలో; ఇంద్రులు = ఉత్తములు; యోగమార్గములనెవ్వానిన్ - యోగమార్గమునన్ = యోగవిధానముతో; ఎవ్వానిన్ = ఎవనినైతే; మనోవీథి - మనస్ = మానస; వీథిన్ = మార్గమున; సుస్థిరతన్ = శాశ్వతముగ; లింగశరీరభంగమునకై - లింగశరీర = లింగశరీరము యొక్క; భంగమున్ = నాశము; కై = కొరకై; చింతింతురా - చింతింతురు = ధ్యానించెదరో; ఆ = ఆ; పంకజోదరు = భగవంతుని {పంకజోదరుడు - పంకజము (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}; పాణ్యహతిఁదన్ముఖాంబురుహామున్ - పాణ్య = చేతితో; హతిన్ = కొట్టబడుటచే; తత్ = అతని; ముఖ = మోము అనెడి; అంబురుహామున్ = పద్మమును; దర్శించుచుంజచ్చె - దర్శించుచున్ = చూస్తూ; చచ్చెన్ = మరణించెను; దుర్భరితోత్తంసునిఁ - దుర్భరిత = భరింపరాని వారిలో; ఉత్తంసుని = ఉత్తముని; దైత్యవల్లభుని = హిరణ్యాక్షుని {దైత్యవల్లభుడు - దైత్యుల (రాక్షసుల) కు వల్లభుడు (ప్రభువు), హిరణ్యాక్షుడు}; సౌభాగ్యంబుదానెట్టిదో - సౌభాగ్యంబున్ = అదృష్టము; తాన్ = అది; ఎట్టిదో = ఎలాంటిదో కాని;

3-704-చ.| సమమతి - సమమతిన్ = సరిగా చూస్తే; వీరు = వీరు; దైత్యకులశాసనుపారిషదుల్ - దైత్యకులశాసను = విష్ణుమూర్తి యొక్క {దైత్యకులశాసనుడు - దైత్య (రాక్షస) కుల (వంశమునకు) శాసనుడు (శిక్షించువాడు), హరి}; పారిషదుల్ = కొలువులోని వారు; మునీంద్ర - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్టుల; శాపమున - శాపమునన్ = శాపము వలన; నికృష్టజన్మమునఁబైకొని - నికృష్ట = నీచమైన; జన్మమునన్ = జన్మమును; పైకొని = స్వీకరించి; పుట్టియు - పుట్టియున్ = పుట్టినప్పటికిని; నేఁడు - నేడు = ఈనాడు; విష్ణుచే - విష్ణు = విష్ణుమూర్తి; చేన్ = చేత; సమయుటఁజేసి - సమయుటన్ = మరణించుట; చేసి = వలన; మీఁదనగు - మీదనగు = రాబోవు; జన్మమునన్ = జన్మములో; జలజాతాక్షు = విష్ణుమూర్తి యొక్క {జలజాతాక్షుడు - జలజాతము (పద్మము) వంటి అక్షుడు (కన్నులు ఉన్నవాడు), హరి}; నిత్యవాసమున - నిత్య = శాశ్వతమైన; వాసమునన్ = నివాసమందు; వసింతురెన్నటికిఁజావుబుట్టువులేవు - వసింతురు = నివసించెదరు; ఎన్నటికిన్ = ఎప్పటికిని; చావు = మరణము; పుట్టువు = జన్మములు; లేవు = లేవు; వీరికిన్ - వీరి = వీరి; కిన్ = కి;

3-705-క.| అని = అనుకొనుచు; వెఱగునొంది - వెఱగున్ = ఆశ్చర్యమును; పొంది = పొంది; త్రిసవన - త్రి = మూడు (3); సవన = యజ్ఞ ముల స్వరూపమైన; తనువొందినయట్టి - తనువున్ = దేహమును; పొందిన = ధరించిన; అట్టి = అటువంటి; వికచతామరసాక్షున్ననిమిషమునియోగిజనావనదక్షున్ - వికచతామరసాక్షున్ = యజ్ఞవరహావతారుని

{వికచతామరసాక్షుడు -వికచ (వికసించిన) తామర (పద్మముల) స (వంటి) అక్షుడు (కన్నులు ఉన్నవాడు) , విష్ణువు}; అనిమిషమునియోగిజనావనదక్షున్ = యజ్ఞవరహావతారుని {అనిమిషమునియోగి జనావనదక్షుడు - అనిమిష (దేవతలు) మునులు యోగులు ఐన జనములను అవన (రక్షించుట) యందు దక్షుడు (సమర్థుడు), విష్ణువు}; దనుజకరటివరహర్యక్షున్ = యజ్ఞవరహావతారుని {దనుజకరటివరహర్యక్షుడు - దనుజులు (రాక్షసులు) అను కరటి (ఏనుగు)ల వర (రాజు)కు హర్యక్షుడు (సింహము వంటివాడు)};

3-706-వ.| కనుంగొని = చూసి;

3-707-చ.| వనజదళాక్ష = భగవంతుడ {వనజదళాక్షుడు - వనజము (పద్మము) దళ (రేకుల) వంటి అక్షుడు (కన్నులు కలవాడు), విష్ణువు}; యీా - ఈ = ఈ; జగతి - జగతిన్ = విశ్వమున కల; వారల = వారి; మర్మములీవెఱింగి - మర్మముల్ = కీలకములు; ఈవున్ = నీవు; ఎఱింగి = తెలిసి; యీాసుననఃబగబట్టునీ - ఈసునన్ = ఈర్ష్యతో; పగబట్టున్ = పగపట్టెడి; ఈ = ఈ; దివిజసూదనుఃజంపితిగాన - దివిజ = దేవతలను; సూదనున్ = మర్ధించువానిని; చంపితి = సంహరించివి; కాన = కావున; యింక - ఇంక = ఇంక; శోభనమగునంచు - శోభనము = శుభము; అగున్ = అగును; అంచున్ = అనుచు; హస్తములు = చేతులు; ఫాలములంగదియించి - ఫాలములన్ = నుదుట; కదియించి = హత్తించి; యందఱున్ - అందఱున్ = సర్వులును; వినమితులైనుతించిరి - వినమితులు = వినయముతో కూడినవారు; ఐ = అయ్యి; నుతియించిరి = స్తుతించిరి; వివేకవిశాలునిఃబుణ్యశీలునిన్ - వివేకవిశాలునిన్ = మంచి వివేకముకలవానికిని; పుణుశీలునిన్ = పవిత్రమైన వర్తన కలవానికిని;

3-708-వ.| అంత = అంతట;

3-709-చ.| సవనవరాహమూర్తి = యజ్ఞవరాహమూర్తి; సురశాత్రవుఃద్రుంచిన - సురశాత్రవున్ = హిరణ్యాక్షుని {సురశాత్రవుడు - సురలు (దేవతలు)కి శత్రువు, హిరణ్యాక్షుడు}; తుంచిన = చంపిన; మీఃద - మీదన్ = తరువాత; భారతీధన = బ్రహ్మదేవుడు {భారతీధనుడు - భారతీదేవికి ధనము వంటివాడు, బ్రహ్మదేవుడు}; ముఖ = మొదలగు; దేవతామునికదంబముదన్ను - దేవతా = దేవతలు యొక్కయు; ముని = మునులు యొక్కయు; కదంబము = కలసిన సమూహము; తన్ను = తనను; నుతించునట్టి - నుతించున్ = స్తుతించుచున్న; అట్టి = అట్టి; సంస్తవమునకాత్మలోనఃబ్రమదంబునుఃబొంది - సం = చక్కటి; స్తవమున్ = స్తోత్రమున; కున్ = కు; ఆత్మ = మనసు; లోనన్ = లోన; ప్రమదంబునున్ = సంతోషమును; పొంది = పొంది; సమగ్రమంగళోత్సవముదలిర్పనందఱఃబ్రసాదవిలోకనమొప్పఃజూచుచున్ - సమగ్ర = సంపూర్ణమైన; మంగళ = శుభములతోకూడిన; ఉత్సవమున్ = పండగలు; తలిర్పన్ = వికసించగా; అందఱన్ = అందరిని; ప్రసాద = అనుగ్రహ; విలోకనము = దృష్టి; ఒప్పన్ = ప్రసరించునట్లు; చూచుచున్ = చూస్తో;

3-710-చ.| **అరిగె** - అరిగెన్ = వెళ్ళెను; **వికుంఠధామమునకమ్మహితోత్సవసూచకంబుగా** - వికుంఠ = వైకుంఠ; ధామమున్ = పురమున; కున్ = కి; ఆ = ఆ; మహిత = గొప్ప; ఉత్సవ = వేడుకను; సూచకంబుగా = సూచిస్తున్నట్లుగా; **మొరసెసుపర్వదుందుభులమోఘములై** - మొరసెన్ = మోగినవి; సుపర్వ = దేవతల; దుందుభులు = పెద్దపెద్ద డోళ్ళు; అమోఘములు = అమోఘములు; ఐ = అయ్యి; **ధరణీతలంబునంగురిసెఁబ్రసూనవృష్టి** - ధరణీ = భూ; తలంబునన్ = మండలమున; కురిసెన్ = కురిసెను; ప్రసూన = పూల; వృష్టి = వాన; **శిఖికుండములెల్లెడఁదేజరిల్లె** - శిఖి = (యజ్ఞములందలి) అగ్ని; కుండములు = గుండములు; ఎల్లెడలన్ = అన్నిచోట్ల; తేజరిల్లెన్ = తేజోవంతమాయెను; **భాస్కరశశిమండలంబులు** - భాస్కర = సూర్య; శశి = చంద్ర; మండలములున్ = మండలములు; **నిజద్యుతితో** - నిజ = సహజ; ద్యుతి = కాంతి; తోన్ = తో; **వెలుగొందెనత్తఱిన్** - వెలుగొందెన్ = ప్రకాశించెను; ఆతఱిన్ = అప్పటినుండి;

3-711-క.| అని = అని; **యీ** - ఈ = ఈ; **పుణ్యచరిత్రము** - పుణ్య = పావనమైన; చరిత్రమున్ = కథను; **వనరుహసంభవుఁడు** - వనరుహసంభవుడు = బ్రహ్మదేవుడు {వనరుహసంభవుడు - వనరుహము (పద్మము)న సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; **త్రిదివవాసులకుంజెప్పినయది** - త్రిదివ = స్వర్గలోకమున; వాసుల్ = నివాసుల; కున్ = కి; చెప్పినయది = చెప్పినట్టిది; **మైత్రేయుఁడు** - మైత్రేయుడు = మైత్రేయుడు; **విదురునకెఱిఁగించిన** - విదురున్ = విదురుని; కిన్ = కి; ఎఱిగించిన = తెలిపిన; **విధంబు** - విధంబున్ = విధము; **రూఢముగాఁగన్** - రూఢము = అర్థము; కాగన్ = అగునట్లు;

3-712-క.| **శుకయోగి** - శుక = శుకుడు అను; యోగి = యోగి; **పరీక్షిత్తునకకుటిలమతినెఱుఁగఁజెప్పెనని** - పరీక్షిత్తున్ = పరీక్షిత్తున; కున్ = కు; అకుటిల = వక్రతలులేని; మతిన్ = విధముగ; ఎఱుగన్ = తెలియ; చెప్పెను = చెప్పెను; అని = అని; **సూతుఁడు** - సూతుడు = సూతుడు; శౌనక = శౌనకుడు; ముఖ్యులైన = మొదలగు; **మునివరులకుఁదెలియగఁజెప్పె** - ముని = మునులలో; వరుల్ = శ్రేష్ఠుల; కున్ = కి; తెలియగన్ = తెలియునట్లు; చెప్పెన్ = చెప్పెను; **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **లాలనమొప్పన్** - లాలనము = బుజ్జగించుచున్నధోరణి; ఒప్పన్ = ఒప్పగా;

3-713-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; **మైత్రేయుండుసెప్పినవిని** - మైత్రేయుడు = మైత్రేయుడు; చెప్పిన = చెప్పగా; విని = విని; విదురుండు = విదురుడు; **సంతసిల్లెనని** - సంతసిల్లెన్ = సంతోషించెను; అని = అని;

3-714-క.| **అనఘంబగునీ** - అనఘంబు = పుణ్యవంతము; అగున్ = అయిన; ఈ = ఈ; చరితము = కథను; **వినినఁబఠించిన** - వినినన్ = వినిననూ; పఠించినన్ = చదివిననూ; **లభించు** - లభించున్ = దొరకును; **విశ్రుతకీర్తుల్** - విశ్రుత = పేరు; కీర్తుల్ = ప్రఖ్యాతులును; **వనజోదరుపదభక్తియు** - వనజోదరు = విష్ణుమూర్తి {వనజోదరుడు - వనజము (పద్మము) ఉదరమున కలవాడు, హరి}; పద = పాదముల ఎడ; భక్తియున్ = భక్తియును; మునుకొని = పూనుకొని; **యిహపరసుసౌఖ్యములు** - ఇహ = ఈలోక; పర = పరలోక; సౌఖ్యముల్ = సౌఖ్యములు; **జనములకున్** - జనముల్ = జనుల; కున్ = కి;

3-715-వ.| అని = అని; చెప్పి = చెప్పి; **వెండియు** - వెండియున్ = ఇంకనూ; సూతుండు = సూతుడు; **మహర్షులకిట్లనియె** - మహా = గొప్ప; ఋషుల్ = ఋషుల; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; అట్లు = ఆ విధముగ; **పరీక్షిన్నరేంద్రుఁడు** - పరీక్షిత్ = పరీక్షిత్తు అను; నర = నరులకు; ఇంద్రుడు = ప్రభువు; **శుకయోగీంద్రుంగనుంగొని** - శుక = శుకుడు అను ; యోగి = యోగులలో; ఇంద్రున్ = శ్రేష్టుని; కనుంగొని = చూసి; **మునీంద్రా** - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్టుడా; **హిరణ్యాక్షవధానంతరంబున** - హిరణ్యాక్షు = హిరణ్యాక్షుని; వధ = సంహారము; అనంతరంబునన్ = తరువాత; వసుంధర = భూమి; **సమస్థితింబొందినవిధంబును** - సమ = సమమగు; స్థితిన్ = పరిస్థితిని; పొందిన = పొందినట్టి; విధంబునున్ = విధమును; **స్వాయంభువమనువుఁబుట్టించిన** - స్వాయంభువ = స్వాయంభువుడు అను; మనువున్ = మనువును; పుట్టించిన = సృష్టించిన; **యనంతరంబున** - అనంతరంబునన్ = తరవాత; **విరించిదిర్యగ్జాతి** - విరించి = బ్రహ్మదేవుడు; తిర్యక్ = జంతు {తిర్యక్కులు - స్వయంచాలన కల జీవులు , జంతువులు}; జాతి = సమూహములను; **జంతుసృష్టినిమిత్తంబులైన** - జంతు = ప్రాణులను; సృష్టి = సృష్టించుటకు; నిమిత్తంబులు = కారణములు; ఐన = అయిన; **మార్గంబులెన్ని** - మార్గంబులున్ = విధానములు; ఎన్ని = ఎన్ని; **సృజించె** - సృజించెన్ = సృష్టించెను; **మహాభాగవతోత్తముండయిన** - మహా = గొప్ప; భాగవత = బాగవతులలో {భాగవతుడు - భాగవతము యొక్క మార్గమున నడచువాడు}; ఉత్తముండు = ఉత్తముడు; అయిన = అయినట్టి; **విదురుండు గృష్ణునకపకారంబులు దలంచిన** - విదురుండు = విదురుడు; కృష్ణున్ = కృష్ణుని; కున్ = కి; అపకారంబున్ = అపకారమును; తలంచినన్ = తలపెట్టినట్టి; **పాపవర్తనులగు** - పాప = పాపపు; వర్తనులు = మార్గమున వర్తించువారు; అగు = అయిన; **ధృతరాష్ట్రపుత్రులంబాసి** - ధృతరాష్ట్ర = ధృతరాష్ట్రుని; పుత్రులన్ = కొడుకులను; పాసి = వదలి; **జనకుండగు** - జనకుండు = తండ్రి; అగు = అయిన; **కృష్ణద్వైపాయనునకు** - కృష్ణద్వైపాయనున్ = వేదవ్యాసుని; కున్ = కి; **సముండగుచుఁదన** - సముండు = సమానమైనవాడు; అగుచున్ = అవుతూ; తన = తన యొక్క; **మనోవాక్కాయకర్మంబులుగృష్ణునంద** - మనోవాక్కాయకర్మంబులు = త్రికరణసుద్ధిగల కర్మములు; కృష్ణున్ = కృష్ణుని; అంద = అందే; చేర్చి = నిమగ్నముచేసి; **భాగవతజనోపాసకుండై** - భాగవత = భాగవతులగు; జన = జనుల; ఉపాసకుండు = సేవించువాడు; ఐ = అయ్యి; **పుణ్యతీర్థసేవాసమాలబ్ధయశోవిగతకల్మషుండగుచు** - పుణ్య = పుణ్యవంతములగు; తీర్థ = తీర్థములందు; సేవా = సేవించుటచేత; సమా = చక్కగా; లబ్ధ = లభించిన; యశో = కీర్తిచే; విగత = పోగొట్టుకొనిన; కల్మషుండు = పాపములుకలవాడు; అగుచున్ = అవుతూ; **మైత్రేయమహామునినేమి** - మైత్రేయ = మైత్రేయుడు అను; మహా = గొప్ప; మునిన్ = మునిని; ఏమి = ఏమి; **ప్రశ్నంబులడిగెనవియెల్లందెలియనానతిమ్మనిన** - ప్రశ్నంబులున్ = ప్రశ్నలను; అడిగెన్ = అడిగెను; అవి = అవి; ఎల్లన్ = సమస్తమును; తెలియన్ = తెలియునట్లు; ఆనతిమ్ము = చెప్పుము; అనిన = అనగా; **రాజేంద్రునకు** - రాజ = రాజులలో; ఇంద్రున్ = శ్రేష్టుని; కున్ = కి; **శుకయోగీంద్రుండిట్లనియె** - శుక = శుకుడు అను ; యోగి = యోగులలో; ఇంద్రుడు = శ్రేష్టుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-716-సీ.| **విమలాత్ముఁడైన** - విమల = స్వచ్ఛమైన; ఆత్ముడు = మనసు కలవాడు; ఐన = అయిన; **యవ్విదురుండు** - ఆ = ఆ; విదురుండు = విదురుడు; **మైత్రేయమునివరుఁజూచి** - మైత్రేయ = మైత్రేయుడు అను ; ముని = మునులలో; వరున్ = శ్రేష్టుని; చూచి = చూసి; **యిట్లనియెఁబ్రీతిఁజతురాత్మ** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; ప్రీతిన్ = ప్రేమగా; చతుర = మంచినేర్పు కల; ఆత్మ = తెలివి కలవాడ; **సకలప్రజాపతియైనట్టి** - సకల = సమస్తమైన వానికిని; ప్రజాపతి = ప్రజాపతి; ఐన = అయిన; అట్టి = అటువంటి; **జలజగర్భుఁడు** - జలజగర్భుడు = బ్రహ్మదేవుడు {జలజగర్భుడు - జలజము (పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; **ప్రజాసర్గమందు** - ప్రజా = సంతానము; సర్గము = పొందుట; అందు = లో; మును = ముందుగ; **ప్రజాపతులనుబుట్టించి** - ప్రజాపతులన్ = ప్రజాపతులను; పుట్టించి = సృష్టించి; **వెండియుజిత్తమందేమి** - వెండియున్ = మరల; చిత్తము = మనసు; అందు = లో; ఏమి = ఏమి; **సృజింపఁదలఁచె** - సృజింపన్ = సృష్టింపవలెనని; తలచె = అనుకొనెను; మును = ముందుగ; **సృజించినయట్టి** - సృజించిన = సృష్టించిన; అట్టి = అటువంటి; **మునులమ్మరీచాద్యులబ్జజునాదేశమాత్మనిలిపి** - మునుల్ = మునులు; ఆ = ఆ; మరీచి = మరీచి; ఆదులు = మొదలైనవారు; అబ్జజున్ = బ్రహ్మదేవుని {అబ్జజుడు - అబ్జము (పద్మము)న జన్మించినవాడు, బ్రహ్మదేవుడు}; ఆదేశమున్ = ఆజ్ఞను; ఆత్మన్ = మనసున; నిలిపి = ఉంచుకొని;

3-716.1-తే.| **యర్థినెట్లు** - అర్థిన్ = కోరి; ఎట్లు = ఏవిధముగ; **సృజించిరి** - సృజియించిరి = సృష్టించిరి; **యఖిలజగము** - అఖిల = సమస్తమైన; జగమున్ = లోకమును; మెఱసి = ప్రకాశించి; మఱి = మరి; వారు = వారు; **భార్యాసమేతులగుచునేమి** - భార్యా = భార్యలతో; సమేతులు = కూడినవారు; అగుచున్ = అవుతూ; ఏమి = ఏమి; **సృజియించిరదిగాక** - సృజియించిరి = సృష్టించిరి; **కామినులనుబాసి** - కామినులను = స్త్రీలను; పాసి = లేకుండగ; **యేమి** - ఏమి = ఏమి; **సృజించిరా** - సృజించిరి = సృష్టించిరి; **భద్రయశులు** - భద్ర = శుభదృష్టి కల; యశులు = కీర్తిమంతులు;

3-717-క.| **అందఱుఁదమలోనైక్యముఁజెందినచోనేమిదగ** - అందఱున్ = అందరును; తమలోన్ = తమలోతాము; ఐక్యమున్ = ఐకమత్యము; చెందిన = కలిగిన; చోన్ = చోట; ఏమి = ఏమి; తగన్ = చక్కగా; సృజించిరి = సృష్టించిరి; **కరుణాకందళితహృదయ** - కరుణా = దయ; కందళిత = చిగురించిన; హృదయ = హృదయముకలవాడ; **యిన్నియుఁబొందుగనెఱిగింపుమయ్య** - ఇన్నియున్ = ఇవి అన్నియును ; పొందుగన్ = చక్కగా; ఎఱిగింపుము = తెలుపుము; అయ్య = తండ్రి; **బుధనుత** - బుధ = జ్ఞానులచే; నుత = కీర్తింపబడువాడ; నాకున్ = నాకు;

3-718-సీ.| అనిన = అనగా; **మునీంద్రుఁడిట్లనియె** - ముని = మునులలో; ఇంద్రుడు = శ్రేష్టుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; **జీవాదృష్టపరుఁడు** - జీవ = జీవులచే; అదృష్ట = చూడబడక; పరుడు = పైన ఉండువాడు; **మాయాయుక్తపురుషవరుఁడుఁగాలాత్మకుఁడునను** - మాయా = మాయతో; యుక్త = కూడిన; పురుష = పురుషులలో; వరుడు = శ్రేష్టుడు; కాల = కాలమే; ఆత్మకుడు = స్వరూపము ఐనవాడు; అను = అనెడి; **కారణంబున** - కారణంబునన్ = కారణములవలన; **నిర్వికారుఁడైనట్టి** - నిర్వికారుడు = మార్పులు లేనివాడు, శాశ్వతుడు; ఐన = అయిన; అట్టి = అటువంటి; **జగన్నివాసుఁడాదిజాతక్షోభుఁడయ్యెనమ్మేటివలనను** - జగన్నివాసుడు = భగవంతుడు {జగన్నివాసుడు -

జగత్ (లోకములకు) నివాసుడు (నివాసము అయిన వాడు), విష్ణువు}; ఆదిన్ = మొదటగా; జాత = పుట్టిన; క్షోభుడు = కదలికలు కలవాడు; అయ్యెన్ = ఆయెను; ఆ = ఆ; మేటి = గొప్పవాని; వలనను = వలన; గుణత్రయంబును - గుణ = గుణముల {గుణత్రయము - త్రిగుణములు - సత్త్వ రజస్ తమస్ అను మూడుగుణములు }; త్రయంబునున్ = మూడును; జనించెనా - జనించెన్ = పుట్టినవి; ఆ = ఆ; గుణత్రయమునందయ్యె - గుణత్రయమున్ = త్రిగుణముల; అందున్ = లో; అయ్యెన్ = కలిగినది; మహత్తత్త్వమది - మహత్తత్త్వము = మహత్తత్త్వము; అది = అది; రజోగుణహేతువైన - రజోగుణ = రజోగుణము; హేతువు = కారణముగ కలది; ఐన = అయిన; దాని = దాని;

3-718.1-తే.| యందహంకారమొగిఁద్రిగుణాత్మమునఁబొడమె - అందు = అందు; అహంకారము = అహంకారము; ఒగిన్ = క్రమముగ; త్రిగుణా = త్రిగుణములు; ఆత్మమున్ = కలదై; పొడమెన్ = పుట్టెను; మఱి = మరి; దానివలనఁబ్రభూతమయ్యెఁబంచతన్మాత్రలందు - దాని = దాని; వలన = వలన; ప్రభూతము = పుట్టినవి; అయ్యెన్ = అయ్యెను; పంచతన్మాత్రలు = పంచతన్మాత్రలు {పంచతన్మాత్రలు - 1శబ్దము 2స్పర్శ 3 దృక్కు (చూపు) 4ఘ్రాణము (వాసన) మరియు 5రస (రుచి) }; అందున్ = వానిలో; సంభవమునొందె - సంభవమున్ = పుట్టుట; పొందెన్ = పొందెను; భూతపంచకమీ - భూతపంచకము = పంచభూతములు {భూతపంచకము - పంచభూతములు , 1ఆకాశము 2 తేజస్సు 3వాయువు 4 జలము 5 పృథివి}; ఈ = ఈ; సృష్టిహేతువగుచు - సృష్టి = సృష్టికి; హేతువు = కారణము; అగుచున్ = అవుతూ;

3-719-వ.| అవియునుదమలోనఁబ్రత్యేకంబ - అవియును = అవికూడ; తమ = తమ; లోనన్ = లోన; ప్రత్యేకంబ = ప్రత్యేకముగ; భువననిర్మాణకర్మంబునకు - భువన = విశ్వ; నిర్మాణ = నిర్మించు; కర్మంబున్ = పని; కున్ = కి; సమర్థంబులుగాక - సమర్థంబులు = సమర్థత కలవి ; కాక = కాలేక; యన్నిటి - అన్నిటి = అన్నింటి; సంఘాతంబునఁబాంచభౌతికంబైన - సంఘాతంబున్ = కలయిక వలన ; పాంచభౌతికంబు = పంచభూతములచే తయారైనది; ఐన = అయినట్టి; హిరణ్మయాండంబు = హిరణ్మయాండమును {హిరణ్మయాండము - హిరణ్య (బంగారము, గొప్పతనము) మయ (నిండిన) అండము (గుడ్డు)}; సృజియించె - సృజియించెన్ = సృష్టించెను; అదియును - అదియునున్ = అదికూడ; జలాంతర్వర్తియై - జల = నీటి; అంతర్ = లోపల; వర్తి = ఉండునది; ఐ = అయ్యి; వృద్ధిఁబొందుచుండె - వృద్ధిన్ = పెరుగుటను; పొందుచున్ = పొందుతూ; ఉండెన్ = ఉండెను; అంత = అంతట;

3-720-సీ.| నారాయణాఖ్యనున్నతినొప్పు - నారాయణ = నారాయణుడు {నారాయణుడు - నారములు (నీరు) అందు వసించువాడు, భగవంతుడు}; ఆఖ్యన్ = అను పేరుతో; ఉన్నతిన్ = అతిశయించి; ఒప్పు = ఒప్పెడి; బ్రహ్మంబు = బ్రహ్మము {బ్రహ్మము - పెద్దది అగు లక్షణము కలది}; సాహస్రదివ్యవర్షంబులోలి - సహస్ర = వెయ్యి (1000); దివ్యవర్షంబులున్ = దివ్యసంవత్సరములు; ఓలిన్ = వరుసగా; వసియించియుండెనా - వసియించి = నివాసముగ; ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; వాసుదేవుని = భగవంతుడు {వాసుదేవుడు - వసించుదేవుడు, హరి}; నాభి = నాభి; యందు - అందున్ = అందు; సహస్రసూర్యప్రదీప్తిఁదనరుచు - సహస్ర = వెయ్యి (1000); సూర్య = సూర్యుల; ప్రదీప్తిన్ = ప్రకాశముతో; తనరుచున్ =

అతిశయించి; సకలజీవనికాయయుతమగు - సకల = సమస్తమైన; జీవ = ప్రాణుల; నికాయ = సమూహములతో; యుతము = కూడియున్నది; అగుచున్ = అవుతూ; పంకజాతంబు - పంకజాతంబున్ = పద్మము {పంకజాతము - పంక (నీటి)లో జాతము (పుట్టినది), పద్మము}; సంభవమునొందెఁబరఁగఁగనందులో - సంభవమున్ = ఏర్పడుట; ఒందెన్ = జరగెను; పరగగన్ = జరుగగా; అందు = దాని; లో = లో; భగవదధిష్ఠితుండై - భగవత్ = భగవంతునిచే; అధిష్ఠితుండు = స్థానము పొందినవాడు; ఐ = అయ్యి; స్వరాట్టగు - స్వరాట్టు = తనకుతానే అధిపతి; ఐ = అయ్యి; చతురాననుండు = చతుర్ముఖ బ్రహ్మ {చతురాననుండు - చతుర (నాలుగు, 4) ఆననుండు (ముఖములు కలవాడు), బ్రహ్మదేవుడు};

3-720.1-తే.| జననమొందెనుదత్పద్మసంభవుండు - జననము = జన్మమును; పొందెను = పొందెను; తత్ = ఆ; పద్మసంభవుండు = బ్రహ్మదేవుడు {పద్మసంభవుడు - పద్మమున సంభవించిన (పుట్టిన)వాడు, బ్రహ్మదేవుడు}; నామరూపగుణాదిసంజ్ఞాసమేతుఁడగుచు - నామ = పేరు; రూప = రూపము; గుణ = గుణములు; ఆది = మొదలగు; సంజ్ఞ = గుర్తులతో; సమేతుండు = కూడినవాడు; అగుచున్ = అవుతూ; నిర్మాణమొనరించెనఖిలజగము - నిర్మాణమున్ = నిర్మించుటను; ఒనరించెన్ = చేసెను; అఖిల = సమస్తమైన; జగమున్ = లోకమును; వనజజుండు = బ్రహ్మదేవుడు {వనజజుడు - వనజము (పద్మము)న జన్మించినవాడు, బ్రహ్మదేవుడు}; నిజచ్ఛాయవలన - నిజ = తన; ఛాయ = నీడ; వలనన్ = వలన; మఱియు - మఱియున్ = ఇంకనూ;

3-721-సీ.| తామిస్రమునునంధతామిస్రమునుదమమును - తామిస్రమునున్ = చీకటిని {తామిశ్రము - చీకటి - ఏమియును తెలియని జంతుప్రాయము}; అంధతామిస్రము = గుడ్డిచీకటియును {అంధతామిశ్రము - గుడ్డిచీకటి - గుడ్డితనము వలె ఉన్నదని తెలియును కాని చూడలేని పరిస్థితి }; తమమును = తమోగుణమును {తమము - తమోగుణము వలె చూడగలిగినను తగువర్తన తెలియని పరిస్థితి}; మోహమును = మోహము {మోహము - ప్రజ్ఞను మరగుపరచునది - తగువర్తన తెలిసినను భౌతికములందు మిక్కిలి సంగము లేదా మమకారము }; మహామోహనంబునను - మహామోహనంబును = మహామోహనము {మహామోహనము - అంతర్యామిత్వమును మరగుపరచునది - తగువర్తన తెలిసినను ఆత్మ తత్త్వము తెలియని పరిస్థితి}; అను = అనెడి; పంచమోహరూపాత్మకమైన - పంచ = ఐదు (5); మోహ = మోహముల; రూపాత్మకము = రూపముకలిగినది; ఐన = అయిన; యవిద్యఁబుట్టించి - అవిద్య = అవిద్యను; పుట్టించి = సృష్టించి; యవ్వేళఁదనకునది - ఆ = ఆ; వేళన్ = సమయమున; కున్ = కు; అది = అది; తమోమయదేహమని - తమస్ = తమోగుణము; మయ = నిండిన; దేహము = శరీరము; అని = అని; ధాత = బ్రహ్మదేవుడు; రోసి = అసహ్యించుకొని; తత్తనువు - తత్ = ఆ; తనువున్ = శరీరమును; విసర్జించె - విసర్జించెన్ = వదలివేసెను; ధాతృముక్తదేహంబు - ధాతృ = బ్రహ్మదేవునిచే; ముక్త = వదలబడిన; దేహంబున్ = శరీరమును; సతత = ఎల్లప్పుడును కలుగు; క్షుత్తృష్ణములకావాసమును - క్షుత్ = ఆకలి; తృష్ణముల్ = దాహముల; కున్ = కు; ఆవాసమునున్ = నివాసమును; రాత్రిమయమునయ్యెనుదలంపనందులో - రాత్రి = రాత్రి (చీకటి); మయమున్ = నిండినదియును; అయ్యెన్ = అయినది; తలంప = చూడగా; అందు = దాని; లోన్ = లో;

3-721.1-తే.| **యక్షరక్షస్సులన** - యక్ష = యక్షులు; రక్షస్సులు = రాక్షసులు; అనన్ = అనెడి వారు; **జనింప** - జనింపన్ = పుట్టగ; **వారికప్పుడు** - వారి = వారి; కిన్ = కి; అప్పుడున్ = అప్పుడు; **క్షుత్తృషల్** - క్షుత్ = ఆకలి; తృషల్ = దప్పులు; **వఱలఁగొందఱా** - వఱలన్ = వర్తింపగ; కొందఱు = కొంతమంది; ఆ = ఆ; **చతుర్ముఖు** - చతుర్ముఖున్ = చతుర్ముఖబ్రహ్మను; **భక్షింతుమనిరి** - భక్షింతుము = తినెదము; అనిరి = అన్నారు; **కొందఱతని** - కొందఱు = కొంతమంది; అతనిన్ = అతనిని; **రక్షింతుమని** - రక్షింతుము = కాపాడెదము; అని = అని; **తగవాడిరంత** - తగవాడిరి = దెబ్బలాడిరి; అంత = అంతట;

3-722-వ.| ఇట్లు = ఇలా; పలుకుచు = అంటూ; **భక్షింతుమనువారలయి** - భక్షింతుము = తినెదము; అను = అనెడి; వారలు = వారు; ఐ = అయ్యి; **ధాతసన్నిధికింజనిననతండు** - ధాత = బ్రహ్మదేవుని; సన్నిధికిన్ = సమీపమునకు; చనిన = వెళ్ళగా; అతండు = అతడు; **భయవిహ్వాలుండై** - భయ = భయముచేత; విహ్వాలుండు = అవయవస్వాధీనము తప్పినవాడు; ఐ = అయ్యి; **యేను** - ఏను = నేను; మీ = మీ యొక్క; జనకుండను = తండ్రిని; మీరలు = మీరు; **మత్పుత్రులరు** - మత్ = నా యొక్క ; పుత్రులరు = పుత్రులు; **నన్ను** - నన్నున్ = నన్ను ; **హింసింపకుండనుచు** - హింసింపకుడు = బాధింపకుడు; అనుచున్ = అంటూ; మామాజక్షత = నన్ను హింసించకండి; రక్షత = రక్షించండి; **యను** - అను = అనెడి; **శబ్దంబులు** - శబ్దంబులున్ = పలుకులను; **పలుకందన్నిమిత్తంబున** - పలుకన్ = పలుకగా; తత్ = వాని; నిమిత్తంబునన్ = కారణముచే; **వారలకుంగ్రమంబున** - వారలు = వారల; కున్ = కి; క్రమంబునన్ = వరుసగా; **యక్షరక్షోనామంబులు** - యక్ష = యక్షులు; రక్ష = రాక్షసులు; నామంబులున్ = పేర్లు; **ప్రకటంబయ్యె** - ప్రకటంబున్ = ప్రసిద్ధములు; అయ్యెన్ = అయినవి; **వెండియుంబ్రభావిభాసితంబైన** - వెండియున్ = మరల; ప్రభా = తేజస్సుచే; విభాసితంబున్ = ప్రకాశించునది; ఐన = అయినట్టి; **యొక్క** - ఒక్క = ఒక; **కాయంబు** - కాయంబున్ = శరీరమును; ధరించి = ధరించి; **సత్త్వగుణగరిష్ఠులుంప్రభావంతులునగు** - సత్త్వగుణ = సత్త్వగుణమున; గరిష్ఠులున్ = గొప్పవారును; ప్రభావంతులున్ = తేజోవంతులును; అగు = అయిన; **సుపర్వులంబ్రముఖులంగా** - సుపర్వులన్ = దేవతలను {సుపర్వులు - సు (చక్కగ) పర్వులు (వ్యాపించువారు), దేవతలు}; **సృజియించి** - సృజియించి = సృష్టించి; **తత్ప్రభామయగాత్రవిసర్జనంబుసేసిననది** - తత్ = ఆ; ప్రభా = తేజస్సుచే; మయ = నిండిన; గాత్ర = శరీరమును; విసర్జనంబున్ = వదలివేయుట; చేసినన్ = చేయగా; అది = అది; **యహోరూపంబై** - అహో = పగలు, జ్ఞానము; రూపంబున్ = రూపము కలది; ఐ = అయ్యి; **దేవతావళికినాశ్రయంబయ్యె** - దేవతా = దేవతల; ఆవళిన్ = సమూహమున; కిన్ = కి; ఆశ్రయంబు = నివాసమును; అయ్యెన్ = అయినది; **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **జఘనంబువలననతిలోలుపులైన** - జఘనంబు = పిరుదులు; వలనన్ = వలన; అతి = మిక్కిలి; లోలుపులు = లోలులు {లోలుపుడు - మిక్కిలి ఇచ్ఛకలవాడు, లోలుడు}; ఐనన్ = అయినట్టి; **యసురులంబుట్టింప** - అసురులన్ = రాక్షసులను {అసురులు - సురలు కాని వారు, రాక్షసులు}; పుట్టింపన్ = సృష్టింపగా; **వారలతికాముకులగుటంజేసి** - వారలు = వారు; అతి = మిక్కిలి; కాముకులు = కామము కలవారు; అగుటన్ = అగుట; చేసి = వలన; **యయ్యజునింజేరి** - ఆ = ఆ; అజునిన్ = బ్రహ్మదేవుని {అజుడు - జన్మము లేనివాడు , బ్రహ్మదేవుడు}; చేరి = దగ్గరకు చేరి; **మిథునకర్మంబపేక్షించిన** -

మిథునకర్మంబున్ = సంభోగమును {మిథునకర్మ - స్త్రీపురుష మిథునము కలసి చేయు పని, మైథునము}; అపేక్షించినన్ = కోరగా; విరించి = బ్రహ్మదేవుడు; నగుచు = నవ్వుతూ; నిర్లజ్జులయిన - నిర్లజ్జులు = సిగ్గులేనివారు; అయిన = అయినట్టి; యసురులుదనవెంటదగులంబఱచి - అసురులున్ = రాక్షసులు; తన = తనకు; వెంటన్ = వెంట; తగులన్ = పడగా; పఱచి = పారిపోయి; ప్రపన్నార్తిహరుండును = భగవంతుడు {ప్రపన్నార్తిహరుడు - ప్రపన్నుల (శరణుకోరినవారి) ఆర్తిని (బాధలను) హరుండు (నాశనముచేయువాడు), విష్ణువు}; భక్తజనానురూపసందర్శనుండునునైన - భక్తజనానురూపసందర్శనుండునున్ = భగవంతుడు {భక్తజనానురూపసందర్శనుడు - భక్తులు ఐన జనులకు అను(ధ్యానించిన)రూపమున సందర్శనుండు (చక్కగా కనిపించువాడు), విష్ణువు}; ఐన = అయిన; నారాయణుంజేరి - నారాయణున్ = హరి {నారాయణుడు - నారములందు వసించువాడు, విష్ణువు}; చేరి = దగ్గరకు చేరి; తత్పాదంబులకుంబ్రణమిల్లి - తత్ = అతని; పాదంబుల్ = పాదములు; కున్ = కి; ప్రణమిల్లి = నమస్కరించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-723-క.| రక్షింపుము = రక్షింపుము; రక్షింపుముపేక్షింపక - రక్షింపుము = రక్షింపుము; ఉపేక్షింపక = ఆలస్యము చేయక; వినుతనిఖిలబృందారక = భగవంతుడా {వినుతనిఖిలబృందారకుడు - వినుత (స్తుతించుచున్న) నిఖిల (సమస్తమైన) బృందారకుడు ( దేవగణములు కలవాడు), విష్ణువు}; విశ్వక్షేమంకర = భగవంతుడా {విశ్వక్షేమంకరుడు - విశ్వమునకు క్షేమము (శుభము)ను కరుడు (చేయువాడు) ,విష్ణువు}; వినుమిటు - వినుము = వినుము; ఇటు = ఇటుకేసి; దక్షత - దక్షతన్ = సామర్థ్యముతో; నీ = నీ యొక్క; యాజ్ఞ - ఆజ్ఞన్ = ఆనతిని; నేనుదలనిడి - నేను = నేను; తలనిడి = శిరస్సున ధరించి; వరుసన్ = క్రమముగా;

3-724-తే.| ఈ = ఈ; ప్రజాసృష్టి - ప్రజా = ప్రజలను; సృష్టినిన్ = సృష్టిని; కల్పనంబేనొనర్పనందుఁబాపాత్ములైన - కల్పనంబున్ = ఏర్పరుచుట; ఏన్ = నేను; ఒనర్పన్ = చేయుచుండగ; అందున్ = దానిలోని; పాపాత్ములు = పాపులు; ఐన = అయినట్టి; యీ - ఈ = ఈ; యసురులిపుడు - అసురులున్ = రాక్షసులు; ఇపుడున్ = ఇప్పుడు; నను - ననున్ = నన్ను; రమింపఁగ - రమింపగన్ = సంభోగించుటకు; డాయవచ్చినఁగలంగి - డాయన్ = సమీపమునకు; వచ్చినన్ = రాగా; కలంగి = కలత చెంది; యిటకు - ఇట = ఇక్కడ; కున్ = కు; వచ్చితి - వచ్చితిన్ = వచ్చితిని; ననుఁగావుమిద్ధచరిత - ననున్ = నన్ను; కావుము = కాపాడుము; ఇద్ధతరిత = భగవంతుడా {ఇద్ధతరితుడు - ఇద్ధ (ప్రసిద్ధిచెందిన) చరిత (నడవడిక) కలవాడు, విష్ణువు};

3-725-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; లోకంబువారలకుం గ్లేశంబు లొనరింపం గ్లేశంబునం బొందిన - లోకంబు = లోకము; వారలు = వారి; కున్ = కి; క్లేశంబున్ = కష్టములను; ఒనరింపన్ = కలుగజేయగా; క్లేశంబున్ = కష్టములను; పొందిన = పొందిన; వారల = వారి యొక్క; క్లేశంబులపనయింపను - క్లేశంబులన్ = కష్టములను; అపనయింపను = శాంతింపజేయుటకు; నీవ = నీవే; కాక = కాకుండగ; యితరులుగలరే - ఇతరులున్ = వేరొకరు; కలరే = కలరా ఏమి; యని - అని = అని; స్తుతియించినఁబద్మజు - స్తుతించినన్ = స్తోత్రము

చేయగా; పద్మజు = బ్రహదేవుని {పద్మజుడు - పద్మమున జన్మించినవాడు, బ్రహ్మదేవుడు}; కార్పణ్యంబెఱుంగనవధరించి - కార్పణ్యంబున్ = దీనత్వమును; ఎఱుంగన్ = తెలియునట్లు; అవధరించి = విని; వివిక్తాధ్యాత్మదర్శనుండఁగుచుఁగమలసంభవ - వివిక్త = ఏకాంత; ఆధ్యాత్మ = ఆధ్యాత్మిక {అధ్యాత్మికము - ఆత్మ యందు కలుగునది, పరమాత్మకు సంభంచినది}; దర్శనుండు = దర్శనము ఇచ్చువాడు; అగుచున్ = అవుతూ; కమలసంభవ = బ్రహ్మదేవుడా {కమలసంభవుడు - కమల (పద్మమున) సంభవుడు (పుట్టినవాడు) , బ్రహ్మదేవుడు}; భవద్ఘోరతనుత్యాగంబుసేయుమని - భవత్ = నీ యొక్క; ఘోర = ఘోరమైన; తనున్ = తనువును; త్యాగంబున్ = విడిచి; చేయుము = వేయుము; అని = అని; యానతిచ్చిననతండునట్ల - ఆనతిచ్చిన = చెప్పిన; అతండున్ = అతడు; అట్ల = ఆ విధముగ; చేసె - చేసెన్ = చేసెను; అంతనదియును - అంతన్ = అంతట; అదియున్ = అది;

3-726-సీ.| నవ్యకాంచనరణన్మణినూపురారావవిలసితపాదారవిందయుగళ - నవ్య = కొత్త; కాంచన = బంగారపు; రణత్ = గజ్జలు {రణత్ -శబ్దముచేయుచున్న, గజ్జలు}; మణి = మణులు పొదిగిన; నూపుర = అందెల; ఆరావ = ధ్వనులచే; విలసిత = విలసిల్లుచున్న; పాద = పాదములు అనెడి; అరవింద = పద్మముల; యుగళ = జంట కలదియును; కాంచీకలాపసంకలితదుకూలవస్త్రస్ఫారపులిననితంబబింబ - కాంచీ = మొలనూలు యొక్క; కలాప = చక్కదనముతో; సంకలిత = కూడిన; దుకూల = జిలుగు; వస్త్ర = వస్త్రములచే; స్ఫార = స్ఫురిస్తున్న; పులిన = ఇసుకతిన్నెల వంటి; నితంబ = పిరుదుల; బింబ = భాగముకలదియును; రాజితాన్యోన్యకర్కశపీనకరికుంభపృథుకుచభారకంపితవలగ్న - రాజిత = విరాజిల్లుతున్; అన్యోన్య = ఒకదానికొకటి; కర్కశ = కఠినముగ; పీన = బలమైన; కరి = ఏనుగు; కుంభ = కుంభస్థలముల వలె; పృథు = పెద్దవైన; కుచ = స్తనముల యొక్క; భార = బరువు వలన; కంపిత = చలిస్తున్న; వలగ్న = నడుము కలదియును; మదిరారసాస్వాదమదవిఘూర్ణితచారుసితనవవికచరాజీవనయన - మదిరా = మద్యమును; రసాస్వాద = తీసుకొనుటచే; మద = మత్తువలన; విఘూర్ణిత = మిక్కిలి తిరుగుతున్న; చారు = అందముగా; సిత = ప్రకాశిస్తున్న; నవ = లేతగా; వికచ = వికసించిన; రాజీవ = ఎఱ్ఱకలువల వంటి; నయన = కన్నులు కలదియును;

3-726.1-తే.| యపరపక్షాష్టమీశశాంకాభనిటల - అపర = కృష్ణ; పక్ష = పక్షమునందలి; అష్టమీ = అష్టమినాటి; శశాంక = చంద్రుని; అభ = వంటి; నిటల = నుదురు కలదియును; మదవదలికులరుచిరోపమానచికుర - మదవత్ = మత్తెక్కిన; అలి = తుమ్మెదల; కుల = గుంపు; రుచిర = అందముతో; ఉపమాన = పోల్చ తగ్గ; చికుర = ముంగురులు కలదియును; లలితచంపకకుసుమవిలాసలాసనాస - లలిత = అందమైన; చంపక = సంపెంగ; కుసుమ = పుష్పము యొక్క; విలాస = విలాసము కల; నాస = ముక్కు కలదియును; హాసలీలావలోకనయబ్జపాణి - హాస = నవ్వుల; లీలా = లీలలతో కలసిన; అవలోకన = చూపులు కలదియును; అబ్జ = పద్మములవంటి; పాణి = అరచేతులు కలదియును;

3-727-క.| అనఁదగి - అనన్ = అనుటకు; తగి = తగిన; సంధ్యారూపంబున - సంధ్యా = సంధ్య యొక్క {సంధ్య - పగలు రాత్రుల మధ్య కాలము సంధ్య అనబడును}; రూపంబునన్ = రూపముతో; లలనారత్నమపుడు - లలనా = స్త్రీ లలో {లలన - లాలనము చేయతగ్గది, స్త్రీ}; రత్నము = ఉత్తమురాలు; అపుడు = అప్పుడు; పుట్టిన = జన్మించగ; దానింగనుఁగొని - దానిన్

= దానిని; కనుగొని = చూసి; దానవులుపగూహనమొగిఁగావించి - దానవులు = రాక్షసులు; ఉపగూహనమున్ = కౌగలింతలు; ఒగిన్ = వరుసగా; కావించి = చేసి; పలికిరందఱుదమలోనన్ - పలికిరి = అనుకొనిరి; అందఱున్ = అందరు; తమలోనన్ = తమలోతాము;

3-728-క.| ఈ = ఈ; సౌకుమార్యమీ - సౌకుమార్యమున్ = సుకుమారత్వమును; ఈ = ఈ; వయసీ - వయస్ = యౌవనము; ఈ = ఈ; సౌందర్యక్రమంబునీ - సౌందర్యక్రమమున్ = సుందరత; ఈ = ఈ; ధైర్యంబున్నీ - ధైర్యంబున్ = ధైర్యమును; ఈ = ఈ; సౌభాగ్యవిశేషమునే - సౌభాగ్య = సౌభాగ్యము యొక్క; విశేషమున్ = ప్రత్యేకతయును; ఏ = ఏ; సతులకుఁగలదు - సతుల్ = స్త్రీల; కున్ = కి; కలదు = ఉన్నది; చూడనిది - చూడన్ = చూస్తే; ఇది = ఇది; చిత్రమగున్ - చిత్రము = విచిత్రము; అగున్ = అయి ఉన్నది;

3-729-చ.| అని = అని; వెఱగంది - వెఱగున్ = ఆశ్చర్యమును; అంది = పొంది; యద్దనుజులందఱునిట్లనిరీ - ఆ = ఆ; దనుజుల్ = రాక్షసులు; అందఱున్ = అందరు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి; ఈ = ఈ; తలోదరింగని - తలోదరిన్ = స్త్రీని {తలోదరి - తలము (సన్నని) ఐన తరి (నడుము) కలది , స్త్రీ}; కని = చూసి; మనమంతనుండియునుగాముకవృత్తింజరించుచుండగా - మనమున్ = మనము, మనసు; అంత = అందరము, మొత్తము అంత; ఉండియునున్ = ఉండికూడ, నుంచియును; కాముక = కామించు, కోరికల; వృత్తిన్ = ప్రవర్తనమున, నిండిపోయి; చరించుచున్ = వర్తింస్తుండగా; మనయెడ - మన = మన; ఎడన్ = అందు; దీనిచిత్తమున - దీని = ఈమె; చిత్తమునన్ = మనసున; మక్కువలేమికినేమి - మక్కువ = ఇష్టము; లేమికిన్ = లేకపోవుటకు; ఏమి = ఏది; హేతువో = కారణమో; యని - అని = అని; బహుభంగులంబలికి - బహు = అనేక; భంగులన్ = విధములుగ; పలికి = అనుకొనుచూ; యా - ఆ = ఆ; ప్రమదాకృతియైన - ప్రమద = స్త్రీ {ప్రమద - సుఖమును ఇచ్చునది, స్త్రీ}; ఆకృతి = రూపము; ఐన = అయ్యి ఉన్న; సంధ్యతోన్ - సంధ్య = సంధ్య; తోన్ = తోటి;

3-730-వ.| ఇట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి;

3-731-క.| ఓ = ఓ; కదళీస్తంభోరువ - కదళీ = అరటి; స్తంభ = స్తంభముల వంటి; ఊరువ = తొడలు కలదానా; యేకులమేజాడదానవెవ్వరిసుతవిట్లేకాంతంబుననిచటనే - ఏ = ఏ; కులము = వర్ణమునకు; ఏ = ఏ; జాడ = ప్రాంతమునకు; దానవున్ = చెందినదానవు; ఎవ్వారి = ఎవరి యొక్క; సుతవు = పుత్రికవు; ఇట్లు = ఈ విధముగ; ఏకాంతమున = ఒంటరిగ; ఇచటన్ = ఇక్కడ; ఏ = ఏ; కారణమునఁజరించెదెఱిఁగింపు - కారణమునన్ = కారణముచేత; చరించెదవు = తిరుతుంటివి; ఎఱిగింపు = తెలుపుము; తగన్ = అవశ్యము;

3-732-క.| భవదీయచారురూపద్రవిణలసత్పుణ్యభూమిఁదగుమోహమునందవిలిన - భవదీయ = నీ యొక్క; చారు = అందమైన; రూప = రూపము అను; ద్రవిణ = సంపదలచే; లసత్ = ప్రకాశిస్తున్న; పుణ్య = పవిత్ర; భూమిన్ = ప్రదేశమందు; తగు = మిక్కిలి; మోహమునన్ = మోహము అందు; తవిలిన = తగుల్కొనిన; దుర్బలులను =

బలహీనులను; మముఁగవయవు - మమున్ = మమ్ములను; కవయవు = సంభోగించవు; పుష్పాస్త్రుబాధ - పుష్పాస్త్రు = మన్మథ {పుష్పాస్త్రుడు -పుష్పములు అస్త్రములుగ కలవాడు , మన్మథుడు}; బాధ = బాధ; ఘనమయ్యెఁగదే - ఘనము = అధికము; అయ్యెన్ = అయినది; కదే = కదా;

3-733-వ.| మఱియుఁదదీయ - మఱియున్ = ఇంకనూ; తదీయ = నీ యొక్క; సౌందర్యంబుగ్గడింపనలవిగాక - సౌందర్యంబున్ = సౌందర్యమును; ఉగ్గడింపన్ = నొక్కివక్కాణించుటకు; అలవి = సాధ్యము; కాక = కాకపోవుటచే; చింతించుచు - చింతించుచున్ = బాధపడుతూ;

3-734-సీ.| గురుకుచభార సంకుచితావలగ్నంబు దనరారు నాకాశతలము గాఁగ - గురు = పెద్ద; కుచ = స్తనముల; భార = భారమువలన; సంకుచితా = చిక్కిపోయిన; అవలగ్నము = నడుము; తనరారు = అతిశయించు; ఆకాశతలము = ఆకాశము అను ప్రదేశము; కాగ = అవుతుండగ; లలితపల్లవపాణితలమునఁజెన్నొందు - లలిత = సున్నితమైన; పల్లవ = లేతకొమ్మ వంటి; పాణితలమునన్ = అరచేతియందు; చెన్నొందు = ప్రకాశించు; చెండు = పూబంతి; పతత్పతంగుండుగాఁగ - పతత్ = అస్తమిస్తున్న; పతంగుడు = సూర్యుడు; కాగ = అవుతుండగ; సలలితనీలపేశలపృథుధమ్మిల్లబంధంబు - సలలిత = సుకుమారమైన; నీల = నల్లని; పేశల = మెత్తని; పృథు = పెద్ద; ధమ్మిల్ల = జుట్టు; బంధంబున్ = ముడి; ఘనతమఃపటలిగాఁగ - ఘన = చిమ్మ; తమః = చీకటుల; పటలి = సమూహము; కాగ = అవుతుండగ; ప్రవిమలతరకాంతభావవిలోకనజాలంబుదారకాసమితిగాఁగగడఁగి - ప్రవిమలతర = అతినిర్మలమైన {ప్రవిమలము - ప్రవిమలతరము - ప్రవిమలతమము}; కాంత = మనోహర; భావ = భావములతో కూడిన; విలోకన = చక్కటి చూపు; జాలంబుల్ = సమూహములు; ఉదార = కాంతివంతమైన; తారకా = తారకల; సమితి = గుంపు; కాగ = అవుతుండగ; కడగి = పూని;

3-734.1-తే.| మైపూఁత - మై = మేని, వంటి; పూత = విలాసము; సాంధ్యరాగంబుగాఁగఁనంగనాకృతినొప్పు - సాంధ్య = సంధ్యకాలము యొక్క; రాగంబున్ = ఎరుపు; కాగ = అవుతుండగ; అంగన = స్త్రీ {అంగన - చక్కటి అంగములు కలది, స్త్రీ}; ఆకృతిన్ = రూపమున; ఒప్పు = చక్కగా ఉన్న; సంధ్యావధూటిఁగదిసి - సంధ్యా = సంధ్య అను; వధూటిన్ = స్త్రీని; కదిసి = సమీపించి; మనముల - మనములన్ = మనసులలో; మోహంబుగడలుకొనఁగ నసురు లందఱు గూడి - మోహంబున్ = మోహములు; కడలుకొనగ = కమ్ముకోగ; అసురులు = రాక్షసులు; అందఱున్ = అందరు; కూడి = కలసి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి; మఱియు - మఱియున్ = ఇంకను;

3-735-క.| వెలయఁగబద్మంబేకస్థలముననే - వెలయఁగన్ = పూని; పద్మంబు = పద్మము; ఏక = ఒకే; స్థలముననే = స్థలమున మాత్రమే; యొప్పుఁగాని - ఒప్పున్ = ఒప్పి ఉండును; కాని = కాని; త్వత్పదపద్మంబిల - త్వత్ = నీ యొక్క; పద = పాదములు అను; పద్మంబున్ = పద్మములు; ఇలన్ = భూమిపైన; బహుగతులనేక - బహు = అనేక; గతులన్ = విధములుగ; అనేక = అనేకమైన; స్థలములదనరారుఁగాదె - స్థలములన్ = స్థలములయందు; తనరారున్ =

అతిశయించును; కాదె = కదా; తరుణాబ్జముఖీ - తరుణ = లేత; అబ్జ = పద్మము వంటి {అబ్జము - అప్పు (నీటి) యందు పుట్టినది, పద్మము}; ముఖీ = మోము కలదాన;

3-736-క.| అని = అనుచు; దనుజులుదమమనములననురాగములుప్పతిల్లనందఱునా - దనుజులు = రాక్షసులు; తమ = తమ యొక్క; మనములన్ = మనసులలో; అనురాగములు = ప్రేమలు; ఉప్పతిల్లన్ = అతిశయించగ; అందఱున్ = అందరు; ఆ = ఆ; సంధ్యనుబట్టికొనిరి - సంధ్యను = సంధ్యను; పట్టికొనిరి = పట్టుకొనిరి; వనజాసనుడప్పుడు - వనజాసనుడు = బ్రహ్మదేవుడు {వనజాసనుడు - వనజము (పద్మము)న ఆసనుడు (కూర్చున్నవాడు) , బ్రహ్మదేవుడు}; అప్పుడు = అప్పుడు; హృదయమందు - హృదయము = హృదయము; అందున్ = లో; సంతసమందెన్ - సంతసమున్ = సంతోషమును; అందెన్ = పొందెను;

3-737-క.| సరసిజభవుఁడయ్యెడఁదన - సరసిజభవుడు = బ్రహ్మదేవుడు {సరసిజభవుడు - సరసిజము (పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; ఆ = ఆ; ఎడన్ = సమయములో; తన = తన యొక్క; కరమాఘ్రాణింపనపుడు - కరము = చేతిని; ఆఘ్రాణిపన్ = వాసన చూడగా; అపుడున్ = అప్పుడు; గంధర్వులనప్సరసలుఁబుట్టిరి - గంధర్వులున్ = గంధర్వులును; అప్సరసలున్ = అప్సరసలును; పుట్టిరి = పుట్టిరి; ధాతయుఁ బరువడి నాత్మీయ తనువుఁ బాసిన నదియున్ - ధాతయున్ = బ్రహ్మదేవుడు; పరువడి = తరువాత; ఆత్మీయ = తన యొక్క; తనువున్ = శరీరమును; పాసినన్ = వదలగ; అదియునున్ = దానిని;

3-738-వ.| చంద్రికారూపంబైనదద్గాత్రంబు - చంద్రికా = వెన్నెల యొక్క; రూపంబున్ = స్వరూపముగ; ఐన = అయిన; తత్ = ఆ; గాత్రంబున్ = శరీరంబును; విశ్వావసు = విశ్వావసువునకు; పురోగములగు - పురోగములు = ముందునడచువారు; అగు = అయిన; గంధర్వాప్సరోగణంబులుగైకొనిరి - గంధర్వ = గంధర్వులును; అప్సరస = అప్సరసల; గణంబులు = సమూహములు; కైకొనిరి = స్వీకరించిరి; వెండియుంగమలగర్భుండు - వెండియున్ = ఇంకను; కమలగర్భుండు = బ్రహ్మదేవుడు {కమలగర్భుడు - కమలమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; తంద్రోన్మాద - తంద్ర = కునికిపాట్లు; ఉన్మాద = పిచ్చి; జృంభికానిద్రారూపంబైన - జృంభికా = ఆవులింతలు; నిద్రా = నిద్రలతో కూడిన; రూపంబున్ = రూపము; ఐన = అయినట్టి; శరీరంబుదాల్చి - శరీరంబున్ = దేహమును; తాల్చి = ధరించి; పిశాచగుహ్యకసిద్ధభూత - పిశాచ = పిశాచములు; గుహ్యక = గుహ్యకులు; సిద్ధ = సిద్ధులు; భూత = భూతముల; గణంబులంబుట్టించిన - గణంబులన్ = సమూహములను; పుట్టించినన్ = పుట్టించగా; వారలు = వారు; దిగంబరులు = వస్త్రములను ధరించనివారును; ముక్తకేశులునయినంజూచి - ముక్త = వదలివేసిన; కేశులు = తలవెంట్రుకలు కలవారును; అయినన్ = అవ్వగా; చూచి = చూసి; ధాత = బ్రహ్మదేవుడు {ధాత - ధరించువాడు, బ్రహ్మదేవుడు}; లోచనంబులు - లోచనంబులున్ = కన్నులను; ముకుళించి = చిట్లించి; తద్గాత్రంబు - తత్ = ఆ; గాత్రంబున్ = శరీరమును; విసర్జనంబుగావించినది - విసర్జనంబున్ = వదలినదిగా; కావించినన్ = చేయగా; అది = దానిని; వారలుగైకొనిరి - వారలు = వారు; కైకొనిరి = తీసుకొనిరి; వెండియునజుండుదన్నునన్నవంతునిగాఁజింతించి - వెండియున్ = తరవాత; అజుండు = బ్రహ్మదేవుడు

{అజుడు - జన్మములేనివాడు, బ్రహ్మదేవుడు}; తన్నున్ = తననుతాను; అన్నవంతుని = ఆహారము కలవానిని; కాన్ = అగునట్లు; చింతించి = అనుకొని; యదృశ్యదేహుండగుచుంబిత్రుసాధ్యగణంబులంబుట్టించిన - అదృశ్య = కనిపించని; దేహుండు = శరీరము కలవాడు; అగుచున్ = అవుతూ; పిత్రు = పిత్రుదేవతల; సాధ్య = సాధ్యుల; గణంబులన్ = సమూహములను; పుట్టించినన్ = పుట్టించగా; వారలుదమ్ముఁబుట్టించిన - వారలు = వారు; తమ్ము = తమను; పుట్టించిన = పుట్టించినట్టి; యదృశ్యశరీరంబునకుగార్యంబగు - అదృశ్య = కనిపించని; శరీరంబున్ = దేహమున; కున్ = కు; కార్యంబున్ = కార్యములు {కార్యము - కార్యకారణములలో అదృశ్య శరీరము కారణము అయిన దాని కార్యము }; అగు = అయినట్టి; దేవభాగంబు గైకొనినం దత్కారణంబునం బిత్రు సాధ్య గణంబుల నుద్దేశించిశ్రాద్ధంబుల - దేవభాగంబులున్ = దేవభాగములను; కైకొనినన్ = తీసుకొనిన; కారణంబునన్ = కారణముచేత; పిత్రు = పిత్రుదేవతల; సాధ్య = సాధ్యుల; గణంబులన్ = సమూహములు; ఉద్దేశించి = కొరకు; శ్రాద్ధంబులన్ = శ్రాద్ధములందు; హవ్యకవ్యంబులాచరింతురు - హవ్య = హవ్యమును {హవ్యము - హోమమున దేవతలకు వ్రేల్చదగిన అన్నము మరియు నేయి }; కవ్యంబులున్ = కవ్యములను {కవ్యము - కవ్యములు ( పిత్రుదేవతలకు సమర్పించు పిండములు (అన్నములు)}; ఆచరింతురు = ఆచరించెదరు; మఱియును = ఇంకను;

3-739-సీ.| సజ్జనస్తుత - సత్ = మంచి; జన = వారిచే; స్తుత = స్తుతింపబడువాడ; విను = వినుము; చతురతఁబంకజాసనుఁడుదిరోధానశక్తివలన - చతరతన్ = చాతుర్యముతో; పంకజాసనుడు = బ్రహ్మదేవుడు {పంకజాసనుడు - పంకజము (పద్మమున) ఆసనుడు (కూర్చొనువాడు), బ్రహ్మదేవుడు}; తిరోధాన = అదృశ్యమగు, మరణించు; శక్తి = సామర్ధ్యము; వలన = వలన; నర = నరులను; సిద్ధ - సిద్ధ = సిద్ధులను; విబుధ = జ్ఞానులను; కిన్నరలనుబుట్టించి - కిన్నరలన్ = కిన్నరలను; పుట్టించి = పుట్టించి; తవిలి = పూని; వారికిఁదిరోధాననామధేయమైనట్టి - వారి = వారి; కిన్ = కి; తిరోధాన = అదృశ్యము అను; నామధేయము = పేరుకలదైన; ఐనట్టి = అయినట్టి; యా - ఆ = ఆ; దేహంబునిచ్చెను - దేహంబున్ = శరీరమును; ఇచ్చెను = ఇచ్చెను; వెండియు - వెండియున్ = తరువాత; భారతీవిభుఁడుదనకుఁబ్రతిబింబమగు - భారతీవిభుడు = బ్రహ్మదేవుడు {భారతీవిభుడు - భారతీదేవి యొక్క విభుడు (భర్త), బ్రహ్మదేవుడు}; తన = తన; కున్ = కు; ప్రతిబింబము = ప్రతిబింబము; అగు = అయినట్టి; శరీరమునఁగిన్నరులఁగింపురుషులఁబుట్టింపఁబూని - శరీరమునన్ = దేహముతో; కిన్నరులన్ = కిన్నరులను; కింపురుషులన్ = కింపురుషులను; పుట్టింపన్ = పుట్టించగ; పూని = పూని; వారు = వారు;

3-739.1-తే.| ధాత్రుప్రతిబింబదేహముల్ - ధాత్రు = బ్రహ్మదేవుని యొక్క {ధాత - ధరించువాడు, బ్రహ్మదేవుడు}; ప్రతిబింబ = ప్రతిబింబములు అయిన; దేహముల్ = దేహములను; దాల్చి - తాల్చి = ధరించి; వరుసనిద్దఱిద్దఱుగవగూడి - వరుసన్ = క్రమముగ; ఇద్దఱిద్దఱు = ఇద్దరేసి చొప్పున; కవగూడి = జంటగ కలిసి; యింపులొదవ - ఇంపులు = చక్కదనములు; ఒదవన్ = కలుగగా; బ్రహ్మపరమైన - బ్రహ్మ = బ్రహ్మదేవుని; పరము = చెందునట్లు; ఐన = అయినట్టి; గీతముల్ = పాటలు; వాడుచుండిరంతఁబంకజసంభవుఁడాత్మలోన - వాడుచుండిరి = పాడుచుండిరి; అంతన్ = అంతట;

పంకజసంభవుండు = బ్రహ్మదేవుడు {పంకజసంభవుడు - పంకజము (పద్మము)న సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; ఆత్మ = మనసు; లోనన్ = లోపల;

3-740-క.| తనస్సృష్టి - తన = తన యొక్క; సృష్టిన్ = సృష్టి యందు; వృద్ధిలేమికిఁగనలుచు - వృద్ధి = వృద్ధిచెందుట; లేమికిన్ = లేకపోవుటకు; కనలుచున్ = దుఃఖించుచు; శయనించి = పండుకొని; చింతఁగరచరణాదుల్ - చింతన్ = బాధతో; కరచరణాదుల్ = కాళ్ళుచేతులు; గొనకొని - కొనకొని = విదలించి; కదలింపఁగ - కదలింపగన్ = కదిలించగా; రాలిన = రాలిపడినట్టి; రోమములుగ్రకుండలివ్రజమయ్యెన్ - రోమములు = వెంట్రుకలు; ఉగ్ర = భయంకరమైన; కుండలి = సర్పముల; వ్రజమున్ = సమూహము; అయ్యెన్ = అయ్యెను;

3-741-క.| వనజజుఁడుదన్నుఁగృతకృత్యునిఁగా - వనజజుడు = బ్రహ్మదేవుడు {వనజజుడు - వనజము (పద్మము)న పుట్టిన వాడు, బ్రహ్మదేవుడు}; తన్నున్ = తనను; కృతకృత్యుని = అనుకొన్నపని పూర్తిచేసినవాని; కాన్ = అయినట్లు; భావించి = అనుకొని; యాత్మఁదుష్టివహింపన్ - ఆత్మన్ = ఆత్మలో; తుష్టి = సంతృప్తి; వహింపన్ = వహించగ; మనముననిఖిలజగత్పావనులగు - మనమునన్ = మనసులో; నిఖిల = సమస్తమైన; జగత్ = లోకములకును; పావనులు = పవిత్రము చేయువారు; అగు = అయిన; మునులంద్రిలోకవరుల - మునులన్ = మునులను; త్రి = మూడు; లోక = లోకములకును; వరులన్ = శ్రేష్టులను; సృజించెన్ = సృష్టించెను;

3-742-సీ.| పుట్టించి = సృష్టించి; వారికిఁబురుషరూపంబైన - వారి = వారి; కిన్ = కి; పురుష = పురుషుల; రూపంబున్ = రూపము కలది; ఐన = అయినట్టి; తన = తన యొక్క; దేహంమిచ్చినఁదగిలి - దేహంబున్ = శరీరమును; ఇచ్చినన్ = ఇవ్వగా; తగిలి = సంకల్పించి; వారుగనుఁగొని - వారున్ = వారును; కనుగొని = చూసి; మున్ను = పూర్వము; పుట్టినవారిఁగూడి - పుట్టిన = పుట్టిన; వారిన్ = వారిని; కూడి = కలిసి; యా - ఆ = ఆ; వనజసంభవునకిట్లనిరి - వనజసంభవునన్ = బ్రహ్మదేవుని; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; దేవ = భగవంతుడ; యఖిలజగత్స్రష్టవైన - అఖిల = సమస్తమైన; జగత్ = లోకములను; స్రష్టవు = సృష్టించినవాడవు; ఐన = అయిన; నీచేతఁగావింపంగఁబడిన - నీ = నీ; చేతన్ = చేత; కావింపగబడిన = చేయబడిన; యీ - ఈ = ఈ; వితతసుకృతమాశ్చర్యకరము - వితత = విస్తారమైన; సుకృతము = చక్కగాచేయబడిన పని; ఆశ్చర్యకరము = ఆశ్చర్యకరమైనది; యజ్ఞాదిక్రియాకాండమీ - యజ్ఞ = యజ్ఞము; ఆది = మొదలగు; క్రియా = క్రియా; కాండము = విధానము; ఈ = ఈ; మనుసర్గమందీడ్యమయ్యెఁదద్ధవిర్భాగములు - మను = మనువుల; సర్గము = సృష్టి; అందున్ = వానిలో; ఈడ్యమున్ = స్తుతింపదగినది; అయ్యెన్ = అయినది; తత్ = ఆ; హవిస్ = హవిస్సులందలి {హవిర్భాగములు - హవిస్సులు (యజ్ఞకుండమున దేవతలకై వేల్చబడిన అన్నము నెయ్యి) అందలి దేవతల వారివారి భాగములు}; భాగములున్ = భాగములు;

3-742.1-తే.| మాకుఁదవిలి - మాకున్ = మాకు; తవిలి = పూని; జిహ్వాలందునాస్వాదనములుసేయంగఁగలిగెననుచు - జిహ్వాలు = నాలుకలు; అందున్ = అందు; ఆస్వాదనములున్ = ఆరగించుట; చేయంగన్ = చేయగలుగుట; కలిగెన్ =

అయినది; అనుచున్ = అంటూ; **మనముల** - మనములన్ = మనసులలో; **హర్షంబులతిశయిల్ల** - హర్షంబున్ = సంతోషములు; అతిశయిల్లన్ = పెంపొందగా; **వినుతిసేసిరి** - వినుతి = స్తోత్రము; చేసిరి = చేసిరి; భారతీవిభుని = బ్రహ్మదేవుని {భారతీవిభుడు - భారతీ (సరస్వతీదేవి) విభుడు (భర్త), బ్రహ్మదేవుడు}; **మఱియు** - మఱియున్ = ఇంకను;

3-743-వ.| **వరతపోయోగవిద్యాసమాధియుక్తుండగుచు** - వర = శ్రేష్ఠమైన; తపస్ = తపస్సు; యోగ = యోగము; విద్యా = జ్ఞానము; సమాధి = సమాధి అను వానితో; యుక్తుండు = కూడినవాడు; అగుచున్ = అవుతూ; **ఋషివేషధరుండును** - ఋషి = ఋషి యొక్క ; వేష = వేషమును; ధరుండున్ = ధరించినవాడును; **హృషీకాత్ముండునునై** - హృషీక = ఇంద్రియములు; ఆత్ముండును = కలిగినవాడును; ఐ = అయ్యి; **ఋషిగణంబులంబుట్టించి** - ఋషి = ఋషులు; గణంబులన్ = సమూహములను; పుట్టించి = సృష్టించి; **సమాధియోగైశ్వర్య** - సమాధి = సమాధి; యోగ = యోగము; ఐశ్వర్య = ఐశ్వర్యము; **తపోవిద్యావిరక్తియుక్తంబగునాత్మీయశరీరాంశంబు** - తపస్ = తపస్సు; విద్యా = జ్ఞానము; విరక్తి = వైరాగ్యము లతో; యుక్తంబున్ = కూడినది; అగున్ = అయిన; ఆత్మీయ = తన; శరీర = శరీరము యొక్క; అంశంబున్ = అంశను, భాగమును; **వారికింగ్రమంబుననొక్కొక్కనికినిచ్చెనని** - వారి = వారి; కిన్ = కి; క్రమంబునన్ = వరుసగా; ఒక్కొక్కని = ఒక్కొక్కరి; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; అని = అని; **మైత్రేయుండుసెప్పిన** - మైత్రేయుండు = మైత్రేయుడు; చెప్పినన్ = చెప్పగా; విని = విని; విదురుండు = విదురుడు; **పరమానందంబునంబొంది** - పరమ = అత్యధికమైన; ఆనందంబునన్ = ఆనందమును; పొంది = పొంది; **గోవిందచరణారవిందంబులు** - గోవింద = నారాయణుని {గోవిందుడు - గో (జీవుల)కు ఒడయుడు, విష్ణువు}; చరణ = పాదములు అనెడి; అరవిందంబులున్ = పద్మములను; **డెందంబునందలంచి** - డెందంబునన్ = మనసులో; తలంచి = తలచుకొని; **వెండియు** - వెండియున్ = మరల; **మైత్రేయునింజూచి** - మైత్రేయునిన్ = మైత్రేయుని; చూచి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-744-సీ.| **వరగుణ** - వర = శ్రేష్ఠమైన; గుణ = గుణములు కలవాడ; **స్వాయంభువమనువంశంబిలఁబరమ** - స్వాయంభువ = స్వాయంభువుడు అను; మను = మనువు యొక్క; వంశంబున్ = వంశము; ఇలన్ = భూమిమీద; పరమ = మికిలి; **సమ్మతముదప్పదు** - సమ్మతము = ఒప్పియున్నది; తప్పదు = తప్పదు; **తలంపఁగొనకొని** - తలపన్ = తలచుకొన; గొనకొని = పూని; **తద్వంశమున** - తత్ = అతని; వంశమునన్ = వంశమున; **మిథునక్రియఁజేసి** - మిథునక్రియన్ = సంభోగము {మిథునక్రియ - భార్యాభర్తల విధానము, సంభోగము}; చేసి = వలన; **ప్రజావృద్ధిఁజెప్పితీవు** - ప్రజా = సంతానము; వృద్ధిన్ = వృద్ధిపొందుటను; చెప్పితివి = చెప్పితివి; ఈవు = నీవు; **అదియునుగాక** - అదియునన్ = అంతే; కాక = కాకుండగ; స్వాయంభువ = స్వాయంభువుడు అను; **మనువుకుఁబూని** - మనువున్ = మనువున; కున్ = కు; పూని = పూని; **ప్రియవ్రతోత్తానపాదులను** - ప్రియవ్రత = ప్రియవ్రతుడును; ఉత్తానపాదులు = ఉత్తానపాదుడును; అను = అనెడి; **నందనులుగలరంటివి** - నందనులు = పుత్రులు; కలరు = ఉన్నారు; అంటివి = అన్నావు; వారు = వారు; **సప్తద్వీపవతి** - సప్త = ఏడు (7); ద్వీపవతి = ద్వీపములు కలది; **యైన** - ఐన = అయినట్టి; **ధాత్రినెల్ల** - ధాత్రిన్ = భూమిని; ఎల్లన్ = అంతను;

3-744.1-తే.| **ధర్మమార్గంబులేదియుఁదప్పకుండననఘులై** - ధర్మ = ధర్మబద్ధమైన; మార్గంబులున్ = విధానములు; ఏదియున్ = ఏ ఒక్కటియును; తప్పకుండన్ = తప్పకుండగ; అనఘులు = పాపములు లేనివారు; ఐ = అయ్యి; **యెట్లు** - ఎట్లు = ఏవిధముగ; **పాలించిరయ్య** - పాలించిరి = పరిపాలించిరి; అయ్య = తండ్రి; వారి = వారి యొక్క; **చరితమెల్లను** - చరితమున్ = వర్తనములు; ఎల్లను = సమస్తమును; **సత్కృపానిరతబుద్ధినెఱుఁగ** - సత్ = మంచి; కృపా = దయతోకూడిన; నిరత = మిక్కిలి ఆసక్తికొన్న; బుద్ధిన్ = బుద్ధితో; ఎఱుగన్ = తెలియునట్లు; వినిపింపు = వినిపించుము; **నాకు** - నాకున్ = నాకు; **మునీంద్రచంద్ర** - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠమైనవారిలో; చంద్ర = చక్కనివాడ;

3-745-వ.| **అదియునుగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **తన్మనుపుత్రియు** - తత్ = ఆ; మను = మనువు యొక్క; పుత్రియు = పుత్రికయును; **యోగలక్షణసమేతయునగు** - యోగ = యోగాభ్యాసుల; లక్షణ = లక్షణములుతో; సమేతయున్ = కూడినదియును; అగు = అయిన; **దేవహూతియను** - దేవహూతి = దేవహూతి; అను = అనెడి; **కన్యకారత్నంబును** - కన్యకా = కన్యలలో; రత్నంబును = గొప్పామెను; **స్వాయంభువుండు గర్దమునకు నేవిధంబునం బెండ్లిచేసె** - స్వాయంభువుండు = స్వాయంభువుడు; కర్దమున్ = కర్దమున; కున్ = కు; ఏ = ఏ; విధంబునన్ = విధముగ; పెండ్లి = వివాహము; చేసెన్ = చేసెను; ఆ = ఆ; **దేవహూతియందు** - దేవహూతి = దేవహూతి; అందున్ = అందు; **మహాయోగి** - మహా = గొప్ప; యోగి = యోగి; **యయిన** - అయిన = అయినట్టి; కర్దముండు = కర్దముడు; **ప్రజలనేలాగునంబుట్టించె** - ప్రజలన్ = సంతానమును; ఏలాగునన్ = ఏవిధముగ; పుట్టించెన్ = పుట్టించెను; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; కర్దముండు = కర్దముడు; **రుచియను** - రుచి = రుచి; అను = అనెడి; కన్యను = కన్యను; **దక్షప్రజాతికినిచ్చెనని** - దక్ష = దక్షుడు అను; ప్రజాపతి = ప్రజాపతి; కిన్ = కి; ఇచ్చెను = ఇచ్చెను; అని = అని; చెప్పితివి = చెప్పినావు; **అవియన్నియుఁదెలియనానతీయవలయునని** - అవి = అవి; అన్నియున్ = అన్నిటిని; తెలియన్ = తెలియునట్లు; ఆనతీయవలయును = చెప్పుము; అని = అని; **యడిగిన** - అడిగినన్ = అడుగగా; **విదురునకు** - విదురునన్ = విదురుని; కున్ = కి; **మైత్రేయుండిట్లనియె** - మైత్రేయుండు = మైత్రేయుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-746-క.| **వినుమనఘ** - వినుము = వినుము; అనఘ = పుణ్యుడా; **కృతయుగంబున** - కృతయుగంబునన్ = కృతయుగమున; **మునినాథుండయిన** - ముని = మునులలో; నాథుడు = ప్రభువు; అయిన = అయిన; **కర్దముఁడు** - కర్దముడు = కర్దముడు; **ప్రజల** - ప్రజలన్ = సంతానమును; సృజింపను = సృష్టించు కొరకు; **వనజసంభవునిచేత** - వనజసంభవుని = బ్రహ్మదేవుని {వనజసంభవుడు - వనజము (పద్మము)న సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; చేతన్ = చేత; **నియుక్తుడగుచు** - నియుక్తుండు = నియమింపబడిన వాడు; అగుచున్ = అవుతూ; **మది** - మదిన్ = మనసున; ముదము = సంతోషములు; సంధిల్లన్ = కలుగునట్లుగా;

3-747-తే.| **ధీరగుణుఁడు** - ధీర = ధైర్యము కల; గుణుడు = గుణములు కలవాడ; **సరస్వతీతీరమందుఁదవిలి** - సరస్వతీ = సరస్వతి అను నదీ; తీరము = తీరము; అందున్ = అందు; తవిలి = పూనుకొని; **పదివేలదివ్యవత్సరము లోలిఁ**

దపముసేయుచు నొకనాఁడు - పదివేల = పదివేల ( 10000); దివ్యవత్సరములు = దివ్యసంవత్సరములు; ఓలిన్ = వరుసగా; తపమున్ = తపస్సు; చేయుచున్ = చేస్తూ; ఒక = ఒక; నాడు = దినమున; జపసమాధినుండి - జప = జపమునను; సమాధిన్ = సమాధి స్థితియందును; ఉండి = ఉండి; యేకాగ్రచిత్తుఁడై - ఏకాగ్ర = ఏకాగ్రమైన; చిత్తుడు = మనసు కలవాడు; ఐ = అయ్యి; నిండు = పూర్తి; వేడ్క - వేడ్కన్ = సంతోషముతో;

3-748-క.| వరదుఁబ్రసన్ను - వరదున్ = నారాయణుని {వరదుడు - వరములు ఇచ్చువాడు, విష్ణువు}; ప్రసన్నున్ = నారాయణుని {ప్రసన్నుడు - అనుకూలమైనవాడు, విష్ణువు}; మనోరథవరదానసుశీలునమరవంద్యు - మనోరథవరదానసుశీలున్ = నారాయణుని {మనోరథవరదానసుశీలుడు - మనరథ (మనసులోకలిగిన)(కోరిన) వరములను దాన (ఇచ్చు) సుశీలుడు (మంచిగుణము) కలవాడు , విష్ణువు}; అమరవంద్యున్ = నారాయణుని {అమరవంద్యుడు - అమర (దేవతల)చే వంద్యుడు (పూజింపబడు)వాడు, విష్ణువు}; రమేశున్ = నారాయణుని {రమేశు - రమ (లక్ష్మీదేవి)కి ఈశుడు (భర్త), విష్ణువు}; దురితవిదూరు - దురితవిదూరున్ = నారాయణుని {దురితవిదూరుడు - దురితములు (పాపములు)ను విదూరుడు(పోగొట్టువాడు), విష్ణువు}; సుదర్శనకరుఁబూజించిననతండు - సుదర్శనకరున్ = నారాయణుని {సుదర్శనకరుడు - సుదర్శన చక్రము చేతకలవాడు, విష్ణువు}; పూజించినన్ = సేవించగా; అతండున్ = అతడును; కరుణాకరుఁడై - కరుణాకరుడు = నారాయణుడు {కరుణాకరుడు - కరుణ (దయ)కు కరుడు (నిలయము) ఐనవాడు, విష్ణువు}; ఐ = అయ్యి;

3-749-వ.| అంతరిక్షంబునంబ్రత్యక్షంబైన - అంతరిక్షంబునన్ = ఆకాశమున; ప్రత్యక్షంబున్ = ప్రత్యక్షము; ఐనన్ = అవ్వగా;

3-750-సీ.| తరణిసుధాకరకిరణసంమంచితసరసీరుహోత్పలస్రగ్విలాసు - తరణి = సూర్యుని; సుధాకర = చంద్రుని; కిరణ = కిరణములతో; సమంచిత = ఒప్పారుతున్న; సరసిరుహ = పద్మములు; ఉత్పల = కలవపువ్వుల; స్రక్ = దండలతో; విలాసున్ = సొగసైనవానిని; కంకణనూపురగ్రైవేయముద్రికాహారకుండలకిరీటాభిరాము - కంకణ = కంకణములు; నూపుర = భజకీర్తులు; గ్రైవేయ = ఆభరణములు; ముద్రికా = ఉంగరములు; హార = ముత్యాల హారములు; కుండల = చెవి కుండలములు; కిరీట = కిరీటము లతో; అభిరామున్ = ఒప్పుతున్నవానిని; కమనీయసాగరకన్యకాకౌస్తుభమణిభూషణోద్భాసమానవక్షు - కమనీయ = మనోహరమైన; సాగరకన్యకా = లక్ష్మీదేవిచేతను {సాగరకన్యక -సాగరము (సముద్రము) యొక్క కన్యక (పుత్రిక), లక్ష్మీదేవి}; కౌస్తుభ = కౌస్తుభము అనెడి; మణి = మణిచేతను; భూషణ = అలంకరింపబడిన; ఉదత్ = మిక్కిలి; భాసమాన = ప్రకాశవంతమైన; వక్షు = వక్షస్థలముకలవానిని; సలలితదరహాసచంద్రికాధవళితచారుదర్పణవిరాజత్కపోలు - సలలిత = మనోహరమైన; దరహాస = చిరునవ్వుల; చంద్రికా = వెన్నెలలతో; ధవళిత = తెల్లగా అయిన; చారు = అందమైన; దర్పణ = అద్దాలవలె; విరాజత్ = విరాజిల్లుతున్న; కపోలు = చెక్కిళ్ళుకలవానిని;

3-750.1-తే.| శంఖచక్రగదాపద్మచారుహస్తునలికులాలకరుచిభాస్వదలికఫలకు - శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదా = గద; పద్మ = పద్మములతో; చారు = అందమైన; హస్తు = చేతులుకలవానిని; అలి = తుమ్మెదల; కుల = గుంపు వంటి;

అలక = ముంగురులు; రుచి = కాంతితో; భాస్వత్ = మెరయుచున్న; అలిక = నుదటి; ఫలకున్ = భాగముకలవానిని; **పీతకౌశేయవాసుఁగృపాతరంగితస్మితేక్షణుఁబంకజోదరుని** - పీత = పచ్చని; కౌశేయ = పట్టుబట్ట; వాసున్ = ధరించినవానిని; కృపా = దయతో; తరంగిత = తొణికిసలాడుతున్న; స్మిత = చిరునవ్వు; ఈక్షణున్ = చూపులుకలవానిని; హరిని = విష్ణుమూర్తిని;

3-751-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **శబ్దబ్రహ్మశరీరవంతుండును** - శబ్ద = శబ్దరూప; బ్రహ్మ = బ్రహ్మ; శరీర = స్వరూపము; వంతుడును = కలవాడును; **సదాత్మకుండును** - సత్ = సత్తు (సత్యమే); ఆత్మకుండును = తానైనవాడును; **జ్ఞానైకవేద్యుండును** - జ్ఞాన = జ్ఞానము ద్వారా; ఏక = మాత్రమే; వేద్యుండును = తెలియబడువాడును; **వైనతేయాంసవిన్యస్తచరణారవిందుండునునయిన** - వైనతేయ = గరుత్మంతుని {వైనతేయుడు - వినుతాదేవి యొక్క పుత్రుడు, గరుత్మంతుడు}; అంస = మూపున; విన్యస్త = ఉంచబడిన; చరణ = పాదములు అనెడి; అరవిందుండునున్ = పద్మములు కలవాడును; అయిన = అయినట్టి; **గోవిందునిగనుంగొని** - గోవిందుని = విష్ణుమూర్తిని {గోవిందుడు - గో (జీవములు)కు ప్రభువు, విష్ణువు}; కనుంగొని = దర్శించి; **సంజాతహర్షలహరీపరవశుండను** - సంజాత = కలిగిన; హర్ష = ఆనందపు; లహరీ = అలలచేత; పరవశుండును = పరవశించినవాడును; **లబ్దమనోరథుండునునగుచు** - లబ్ద = లభించిన; మనోరథుండు = కోరికలు కలవాడును {మనోరథము - మనసున రథ (తిరుగునది), కోరిక}; అగుచున్ = అవుతూ; **సాష్టాంగదండప్రణామంబులాచరించి** - సాష్టాంగదండప్రణామంబుల్ = సాష్టాంగనమస్కారములు {సాష్టాంగదండప్రణామము - కలిగిన అష్ట (ఎనిమిది, 8) అంగ (అవయవములు) దండ (కర్రవలె) నేలపై పెట్టి చేయు ప్రణామము (నమస్కారము)}; ఆచరించి = చేసి; తదనంతరంబ = తరువాత;

3-752-క.| **ముకుళితకరకమలులుండయి** - ముకుళిత = మోడ్చిన; కర = చేతులు అను; కమలుండు = కమలములు కలవాడు; అయి = అయ్యి; **యకుటిలసద్భక్తిపరవశాత్మకుఁడగుచున్** - అకుటిల = స్వచ్ఛమైన; సత్ = మంచి; భక్తి = భక్తితో; పరవశ = పరవశమైన; ఆత్మకుడు = మనసుకలవాడు; అగుచున్ = అవుతూ; **వికచాంభోరుహలోచనునకునిట్లనియెందదాననముఁగనుఁగొనుచున్** - వికచాంభోరుహలోచనున్ = విష్ణుమూర్తి {వికచాంభోరుహలోచనుడు - వికచ (వికసించిన) అంభోరుహము (పద్మము) లవంటి లోచనుడు (కన్నులుకలవాడు) విష్ణువు}; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; తత్ = అతని; ఆననమున్ = మోమును; కనుగొనుచున్ = చూస్తూ;

3-753-సీ.| అబ్జాక్ష = నారాయణ {అబ్జాక్షుడు - అబ్జము (పద్మము) ల వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; **సకలభూతాంతరాత్ముఁడవనఁదనరుచుండెడి** - సకలభూతాతంరాత్ముడు = నారాయణుడు {సకలభూతాతంరాత్ముడు - సమస్తమైన భూతము (ప్రాణు) లందును ఆత్మరూపమున ఉండువాడు, విష్ణువు}; అనన్ = అనగా; తనరుచున్ = అతిశయించి; ఉండెడి = ఉండునట్టి; నీదు = నీ యొక్క; **దర్శనంబుఁదలకొని** - దర్శనంబున్ = దర్శనము; తలకొని = శిరసావహించి; **సుకృతసత్ఫలభరితంబులైనట్టి** - సుకృత = పుణ్యకార్యముల; సత్ = మంచి; ఫల = ఫలితములతో; భరితంబులున్ = నిండినవి; ఐనట్టి = అయినట్టి; **యనేక** - అనేక = ఎన్నో; **జన్మానుసరణ** - జన్మ = జన్మలనుండి; అనుసరణ =

అనసరించుచున్న; ప్రకటయోగక్రియాభ్యాసనిరూఢులైనట్టి - ప్రకట = ప్రసిద్ధమైన; యోగక్రియా = యోగక్రియలను; అభ్యాస = అభ్యసించుటలో; నిరూఢులు = మిక్కిలి నేర్పరులు; ఐనట్టి = అయినట్టి; యోగీశ్వరులాత్మఁగోరి - యోగ = యోగులలో; ఈశ్వరులు = శ్రేష్టులు; ఆత్మన్ = మనసులో; కోరి = కోరి; యెంతురు - ఎంతురు = కీర్తింతురు; యోగీశ్వరేశ్వర = నారాయణా {యోగీశ్వరేశ్వరుడు - యోగీశ్వరులకు ఈశ్వరుడు, విష్ణువు}; యే - ఏన్ = నేను; భవత్పాదారవింద - భవత్ = నీ యొక్క; పాద = పాదములు అనెడి; అరవింద = పద్మముల; సందర్శనంబుగంటి - సందర్శనమున్ = చక్కటి దర్శనమును; కంటిన్ = చూసితిని;

3-753.1-తే.| భవవార్థిఁగడవంగఁగంటి - భవ = సంసారము అను; వార్థిన్ = సముద్రమును; గడవంగన్ = దాటగ; కంటిన్ = చూసితిని; మంటిఁ - మంటిన్ = బ్రతికితిని; గడఁగి - కడగి = చివరకు; నా = నా యొక్క; లోచనంబులకలిమి - లోచనంబుల = కన్నులు అను; కలిమి = సంపద; నేఁడు - నేడు = ఈనాడు; తవిలి = పూని; సఫలతనొందె - సఫలతన్ = సాఫల్యమును; ఒందెన్ = పొందెను; మాధవ = గోవిందా {మాధవుడు - మానసములకు ధవుడు (ప్రభువు), విష్ణువు}; ముకుంద = గోవిందా {ముకుందుడు - విష్ణువు}; చిరదయాకర = గోవిందా {చిరదయాకర - చిర మిక్కిలి దయ (కృప)ను కర (ఇచ్చువాడ), విష్ణువు}; నిత్యలక్ష్మీవిహార = గోవిందా {నిత్యలక్ష్మీవిహార - నిత్య (శాశ్వతమైన) లక్ష్మీదేవి (సంపదలు) తో విహార (వర్తించువాడ), విష్ణువు};

3-754-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; దేవా = గోవిందా; భవదీయ = నీ యొక్క; మాయావిమోహితులై - మాయా = మాయ చేత ; విమోహితులు = మిక్కిలి మోహమునపడినవారు; ఐ = అయ్యి; హతమేధస్కులై - హత = దెబ్బతిన్నట్టి; మేధస్కులు = తెలివికలవారు; ఐ = అయ్యి; సంసారపారావారోత్తారకంబులైన - సంసార = భవము అను ; పారావార = సముద్రమును; ఉత్తారకంబులు = దాటించునవి; ఐన = అయినట్టి; భవదీయపాదారవిందంబులుదుచ్ఛవృత్తికాములయి - భవదీయ = నీ యొక్క ; పాద = పాదములు అనెడి; అరవిందంబులన్ = పద్మములను; తుచ్ఛ = నీచమైన; వృత్తి = విధమైన; కాములు = కోరికలుకోరువారు; అయి = అయ్యి; సేవించి = పూజించి; నిరయగతులైనవారికిందత్కాయయోగ్యంబులగు - నిరయ = నరకమునకు; గతులు = పోవువారు; ఐన = అయినట్టి; వారి = వారి; కిన్ = కిని; తత్ = ఆయా; కాయ = దేహములకు; యోగ్యంబులున్ = తగినవి; అగు = అయినట్టి; మనోరథంబులనిత్తువు - మనోరథంబులున్ = కోరికలను; ఇత్తువు = తీర్చెదవు; అట్టి = అటువంటి; సకాములైనవారిఁ - సకాములు = కోరికలు కలవారు; ఐన = అయినట్టి; వారిన్ = వారిని; నిందించు = నిందించే; నేనును - నేనునున్ = నేను కూడ ; గృహమేధధేనువునశేషమూలయుంద్రివర్గకారణయుంసమానశీలయునయిన - గృహ = గృహములు; మేధ = యజ్ఞములు; ధేనువున్ = గోవులు; అశేష = మొదలగు సమస్తమునకు; మూలయున్ = మూలమైనదియును; త్రివర్గ = ధర్మము అర్థము కామము అను మూటి వర్గమునకు; కారణయున్ = కారణము అయినదియును; సమాన = సరియగు; శీలయున్ = ప్రవర్తన కలదియును; అయిన = అయినట్టి; భార్యంబరిణయంబుగానపేక్షించి - భార్యన్ = భార్యను; పరిణయంబున్ = పెండ్లి; కాన్ = చేసుకొనుటను; అపేక్షించి = కోరి; కల్పతరుమూలసదృశంబులైన - కల్పతరు = కల్పవృక్షము యొక్క; మూల = మొదలునకు; సదృశంబులున్ =

సమానములు; ఐన = అయినట్టి; భవదీయ = నీ యొక్క; **పాదారవిందంబులు** - పాద = పాదములు అనెడి ; అరవిందంబులున్ = పద్మములను; **సేవించితి** - సేవించితిన్ = కొలచితిని; **అయిననొక్క** - అయినన్ = అయినప్పటికిని; ఒక్క = ఒక; **విశేషంబుగలదు** - విశేషంబున్ = విషయము; కలదు = కలదు; **విన్నవించెదనవధరింపుము** - విన్నవించెదన్ = చెప్పుకొనెదను; అవధరింపుము = వినుము; **బ్రహ్మాత్మకుండవయిన** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; ఆత్మకుండవు = స్వరూపమున ఉన్నవాడవు; అయిన = అయినట్టి; నీదు = నీ యొక్క; **వచస్తంతునిబద్ధులై** - వచస్ = మాటల; తంతు = సమూహమునకు; నిబద్ధులు = బాగా కట్టబడినవారు; ఐ = అయ్యి; లోకులు = జనులు; **కామహతులైరఁట** - కామ = కామములచే; హతులు = దెబ్బతిన్నవారు; ఐరి = అయినారు; అట = అట; **ఏనును** - ఏనునున్ = నేనుకూడ; **వారలననుసరించినవాఁడనై** - వారలన్ = వారిని; అనుసరించిన = అనుసరించిన; వాడను = వాడిని; ఐ = అయ్యి; **కాలాత్మకుండవైన** - కాల = కాలము యొక్క ; ఆత్మకుండవు = స్వరూపమైన వాడవు; ఐన = అయిన; **నీకునభిమతంబగునట్లుగాఁగర్మమయంబైన** - నీకున్ = నీకు; అభిమతంబున్ = ఇష్టము; అగునట్లుగా = ప్రకారముగా; కర్మ = కర్మములతో; మయంబున్ = నిండినది; ఐన = అయినట్టి; **భవదాజ్ఞాచక్రంబుననుసరించుటకుఁగాని** - భవత్ = నీ యొక్క; ఆజ్ఞా = అజ్ఞా; చక్రంబున్ = వలయమును; అనుసరించుట = ప్రకారము నడచుట; కున్ = కొరకు; కాని = కాని; మదీయ = నా యొక్క; **కామంబుకొఱకుఁగాదు** - కామంబు = కోరికలు; కొఱకున్ = కోసము; కాదు = కాదు; భవదీయ = నీ యొక్క; **మాయావినిర్మితంబునుగాలాత్మకభూరివేగసమాయుక్తంబునునధిమాససమేత** - మాయా = మాయచేత; వినిర్మితంబును = చక్కగానిర్మింపబడినదియును; కాల = కాలము యొక్క; ఆత్మక = స్వరూపము అయిన; భూరి = అతిమిక్కిలి; వేగ = వేగముతో; సమాయుక్తంబునున్ = కూడినదియును; అధి = అధిక; మాస = మాసముతో; సమేత = కలిసి; **త్రయోదశమాసాంగంబును** - త్రయోదశ = పదమూడు ( 13); మాసాంగంబునున్ = మాసములుకలదియును; **షష్ట్యుత్తరశతత్రయాహోరాత్రమయపర్వంబును** - షష్ట్యుత్తరశతత్రయా = మూడువందలఅరవై (360); అహో = పగళ్ళు; రాత్ర = రాత్రులు; మయ = నిండిన; పర్వంబునున్ = విభాగములు కలదియును; **ఋతుషట్కసమాకలితనేమియుంజాతుర్మాస్యత్రయవిరాజితనాభియునపరిమిత** - ఋతు = ఋతువుల; షట్క = ఆరింటి (6); సమాకలిత = కూడినదియైన; నేమియున్ = వలయమును; చాతుర్మాస్య = చాతుర్మాస్యముల {చాతుర్మాస్యము - చతుర (నాలుగు, 4) చొప్పున మాస్యము (నెలలుకలది)}; త్రయంబునున్ = మూటితో; విరాజిత = విరాజిల్లు; నాభియున్ = కేంద్రకము కలదియును; అపరిమిత = పరిమితి లేనట్టి; **క్షణలవాదిపరికల్పిత** - క్షణ = క్షణములు; లవ = లవము; ఆది = మొదలగువానితో; పరికల్పిత = విభజింపబడిన; **పత్రశోభితంబునుంగాలాత్మకభూరివేగసమాయుక్తంబునునైన** - పత్ర = విభాగములుతో; శోభితంబునున్ = శోభించుచున్నదియును; కాల = కాలము యొక్క; ఆత్మక = స్వభావమైన; భూరి = అతిమిక్కిలి; వేగ = వేగముతో; సమాయుక్తంబునున్ = కూడినదియును; ఐన = అయినట్టి; **కాలచక్రంబు** - కాల = కాలము అనెడి ; చక్రంబున్ = చక్రము; **సకలజీవనికరాయుర్గ్రసనతత్పరంబగుంగాని** - సకల = సమస్తమైన; జీవ = ప్రాణుల; నికర = సమూహముల; ఆయుర్ = ఆయువును; గ్రసన = సంగ్రహిచుటయందు; తత్పరంబున్ = లగ్నమైనది; అగున్ = అగును; కాని = కాని; **కామాభిభూతజనానుగతపశుప్రాయులగు** - కామా = కామములచేత; అభిభూత = అపహతులైన, దెబ్బతిన్నట్టి; జన = జనులను; అనుగత = అనుసరించువారైన; పశు = పశువుల {పశువు - పాశములచే

కట్టబడునది}; ప్రాయులు = వంటివారు; అగు = అయినట్టి; లోకుల - లోకులన్ = లోకులను; విడిచి = వదలిపెట్టి; భవపరితాపనివారణకారణంబయిన - భవ = సంసారము యొక్క ; పరితాప = అధికమైన బాధలను; నివారణ = నివారింపబడుటకు; కారణంబున్ = కారణము; అయిన = అయినట్టి; భవదీయచరణాతపత్రచ్ఛాయాసమాశ్రయులై - భవదీయ = నీ యొక్క ; చరణ = పాదములు అను; అతపత్ర = గొడుగు యొక్క; ఛాయ = నీడన; సమా = చక్కగా; ఆశ్రయులు = ఆశ్రయించినవారు; ఐ = అయ్యి; తావకీనగుణకథనసుధాస్వాదనరుచిరలహరీనిరసితసకలదేహధర్ములైన - తావకీన = నీ యొక్క ; గుణ = గుణములు; కథన = కథలు అను; సుధా = అమృతమును; ఆస్వాదన = ఆసక్తిగా తీసుకొను; రుచిర = మనోహరములైన; లహరీ = తరంగములచే; నిరసిత = తిరస్కరింపబడిన; సకల = సమస్తమైన; దేహ = శరీర; ధర్ములు = ధర్మములు కలవారు; ఐన = అయినట్టి; భగవద్భక్తజనాయుర్హరణ - భగవత్ = భగవంతుని {భగవంతుడు - పూజ్యుడు , మహాత్యముకలవాడు, వీర్యవంతుడు, ఐశ్వర్యవంతుడు, విష్ణువు}; భక్త = భక్తులు అయిన; జన = జనుల; ఆయుస్ = ఆయుష్షును; హరణ = హరించుటకు; సమర్థంబుగాకుండునని - సమర్థంబు = సామర్థ్యము కలది; కాకుండున్ = కాకుండును; అని = అని; వెండియు = మరల;

3-755-మ.| అనఘా = భగవంతుడా {అనఘుడు - పాపము కానివాడు, విష్ణువు}; యొక్కఁడవయ్యునాత్మకృతమాయాజాతసత్త్వాది - ఒక్కడవు = ఒక్కడవే; అయ్యున్ = అయినప్పటికిని; ఆత్మ = తనచేత; కృత = చేయబడిన; మాయా = మాయ వలన; జాత = పుట్టిన; సత్త్వ = సత్తువ; ఆది = మొదలగు; శక్తినికాయస్థితిన్ - శక్తి = శక్తుల; నికాయ = సమూహముల; స్థితిన్ = స్థితిలో; ఈ = ఈ; జగజ్జననవృద్ధిక్షోభహేతుప్రభావనిరూఢిందగుదూర్ణనాభిగతి - జగత్ = విశ్వము యొక్క; జనన = సృష్టి; వృద్ధి = స్థితి; క్షోభ = లయముల; హేతు = కారణము; ప్రభావ = ప్రభావములు; నిరూఢిన్ = అవశ్యము; తగున్ = తగి ఉండును; తూర్ణనాభి = సాలీగూడు; గతిన్ = వలె; విశ్వస్తుత్య = భగవంతుడా {విశ్వస్తుత్యుడు - విశ్వ (లోకముల) చేత స్తుత్యుడు (స్తుతింపబడువాడ), విష్ణువు}; సర్వేశ = భగవంతుడా {సర్వేశుడు - సర్వులకును ఈశుడు (ప్రభువు), విష్ణువు}; నీ = నీ; ఘనలీలామహిమార్ణవంబుఁగడవంగా - ఘన = గొప్ప; లీలా = లీలల యొక్క; మహిమా = మహిమ అను; అర్ణవంబున్ = సముద్రమును; కడవంగాన్ = దాటుటకు; వచ్చునే = సాధ్యమా ఏమి; యెరికిన్ - ఏరికిన్ = ఎవరికైనా సరే;

3-756-వ.| దేవ = భగవంతుడా; శబ్దాదివిషయసుఖకరంబగు - శబ్ద = శబ్దము {శబ్దాది విషయ పంచకము - 1శబ్దము 2స్పర్శము 3రూపము 4రుచి 5 వాసన}; ఆది = మొదలగు; విషయ = విషయములచే {విషయములు - ఇంద్రియార్థములు (గోచరించునవి)}; సుఖ = సుఖమును; కరంబున్ = కలిగించునది; అగు = అయిన; రూపంబు - రూపంబున్ = రూపములను; విస్తరింపఁజేయుటెల్లనస్మదనుగ్రహార్థంబుగాని - విస్తరింపన్ = విస్తరించునట్లు; చేయుట = చేయుట; ఎల్లన్ = సమస్తమును; అస్మత్ = మా యొక్క; అనుగ్రహ = అనుగ్రహించుట; అర్థంబున్ = కోసమే; కాని = కాని; నీకొఱకుంగాదాత్మీయమాయాపరివర్తితలోకతంత్రంబుగలిగి - నీ = నీ; కొఱకున్ = కోసము; కాదు = కాదు; ఆత్మీయ = తన యొక్క; మాయా = మాయచేత; పరివర్తిత = తిప్పబడుతున్న; లోక = లోకములను; తంత్రంబు = నడపునది; కలిగి = కలిగి ఉండి; మదీయమనోరథసుధాప్రవర్షిపైన - మదీయ = నా యొక్క; మనోరథ = కోరికలను; సుధా = అమృతమును;

ప్రవర్తివి = చక్కగ వర్తించువాడవు; ఐన = అయినట్టి; **నీకు** - నీకున్ = నీకు; **నమస్కరించెద** - నమస్కరించెదన్ = మొక్కెదను;

3-757-మ.| అని = అని; **యిబ్భంగి** - ఇబ్భంగిన్ = విధముగ; నుతించినన్ = స్తోత్రము చేయగా; విని = విని; **సరోజాక్షుండు** - సరోజాక్షుడు = హరి {సరోజాక్షుడు - సరోజము (పద్మము) వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; మోదంబునన్ = సంతోషముతో; **వినతానందనకంధరోపరిచరద్విభ్రాజమానాంగుఁడై** - వినత = వినతాదేవి యొక్క; నందన = పుత్రుని; కంధర = మెడపైన; ఉపరి = పైన; చరత్ = తిరుగుతున్న; విభ్రాజమాన = ప్రకాశిస్తున్న; అంగుడు = దేహముకలవాడు; ఐ = అయ్యి; **యనురాగస్మితచంద్రికాకలితశోభాలోకుఁడై** - అనురాగ = ప్రేమతో కూడిన ; స్మిత = చిరునవ్వు అను; చంద్రికా = వెన్నెల; కలిత = కలిగిన; శోభా = సొగసైన; అలోకుడు = చూపుకలవాడు; ఐ = అయ్యి; **యమ్మునీంద్రునిఁగారుణ్యమెలర్పఁజూచి** - ఆ = ఆ; ముని = మునులలో; ఇంద్రునిన్ = శ్రేష్ఠుని; కారుణ్యము = దయ; ఎలర్పన్ = వికసించగా; చూచి = చూసి; పలికెన్ = పలికెను; **రోచిష్ణుఁడై** - రోచిష్ణుడు = ప్రకాశించువాడు; ఐ = అయ్యి; ప్రేల్మిడిన్ = చిటికెలో;

3-758-క.| **మునివర** - ముని = మునులలో; వర = శ్రేష్ఠుడా; **యేకోరిక** - ఏ = ఏ; కోరికన్ = కోరికను; నీ = నీ; **మనమునఁగామించి** - మనమునన్ = మనసులో; కామించి = కోరి; **నను** - ననున్ = నన్ను; **సమంచితభక్తిన్** - సమంచిత = చక్కటి; భక్తిన్ = భక్తితో; **నెనరునఁబూజించితి** - నెనరునన్ = ప్రేమతో; పూజించితి = పూజించితివో; **నీకనయమునా** - నీకున్ = నీకు; అనయమున్ = అవశ్యము; ఆ = ఆ; కోర్కి = కోరిక; **సఫలమయ్యెడుఁజుమ్మీ** - సఫలమున్ = సాఫల్యము; అయ్యెడున్ = అగును; చుమ్మీ = సుమీ;

3-759-వ.| అని = అని; **యానతిచ్చి** - ఆనతిచ్చి = తెలిపి; **ప్రజాపతిపుత్రుండును** - ప్రజాపతి = బ్రహ్మదేవుని; పుత్రుండునున్ = కొడుకును; **సమ్రాట్టునునైన** - సమ్రాట్టునున్ = చక్రవర్తియును; ఐన = అయినట్టి; **స్వాయంభువమనువు** - స్వాయంభువ = స్వాయంభువుడు అను; మనువు = మనువు; **బ్రహ్మావర్తదేశంబునందు** - బ్రహ్మావర్త = బ్రహ్మావర్తము అను; దేశంబున్ = దేశము; అందున్ = అందు; **సప్తార్ణవమేఖలామండిత** - సప్త = ఏడు (7); ఆర్ణవ = సముద్రములు అను; మేఖలా = వడ్డాణముతో; మండిత = అలంకరింపబడిన; **మహీమండలంబుఁబరిపాలించుచున్నవాఁడు** - మహీ = భూ; మండలంబున్ = మండలమును; పరిపాలించుచున్ = ఏలుతూ; ఉన్నవాడు = ఉన్నాడు; **అమ్మహాత్ముండపరదివసంబుననిందులకు** - ఆ = ఆ; మహాత్ముడు = గొప్పవాడు; అపర = మరుసటి; దివసంబున్ = దినమున; ఇందుల = దీని; కున్ = కొరకు; **శతరూపయను** - శతరూప = శతరూప; అను = అను; **భార్యాసమేతుండై** - భార్యా = భార్యతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; భర్త = భర్తను; కామ = కోరుచున్నది; **యగు** - అగు = అయిన; **కూఁతుందోడ్కొని** - కూతున్ = కూతురిని; తోడ్కొని = కూడా తీసుకొని; **భవదీయసన్నిధికింజనుదెంచి** - భవదీయ = నీయొక్క; సన్నిధి = సమీపమున; కిన్ = కు; చనుదెంచి = వచ్చి; **నీకుననురూపవయశ్శీలసంకల్పగుణాకర** - నీకున్ = నీకు; అనురూప = తగినట్టి; వయస్ = వయసు; శీల =

స్వభావము; సంకల్ప = సంకల్పములు; గుణ = ఉత్తమ గుణములును; ఆకర = కలిగినది; యైన - ఐన = అయినట్టి; తన = తన యొక్క; పుత్రింబరిణయంబుగావించు - పుత్రిన్ = పుత్రికను; పరిణయంబున్ = వివాహము; కావించున్ = చేయును; భవదీయమనోరథంబు - భవదీయ = నీ యొక్క; మనోరథంబున్ = కోరికయును; సిద్ధించు - సిద్ధించున్ = తీరును; ననుంజిత్తంబున - ననున్ = నన్ను; చిత్తంబునన్ = మనసులో; సంస్మరించుచుండునమ్మనుకన్య - సంస్మరించుచున్ = ధ్యానిస్తూ; ఉండున్ = ఉండును; ఆ = ఆ; మను = మనువు యొక్క; కన్య = కూతురు; నిను - నినున్ = నిన్ను; వరించి = పెండ్లాడి; భవద్వీర్యంబువలననతిసౌందర్యవతులయిన - భవత్ = నీ యొక్క; వీర్యంబున్ = వీర్యము; వలనన్ = వలన; అతి = మిక్కిలి; సౌందర్యవంతులు = అందమైనవారు; అయిన = అయినట్టి; కన్యలందొమ్మండ్రంగను - కన్యలన్ = బాలికలను; తొమ్మండ్రన్ = తొమ్మిదిమందిని (9); కనున్ = కంటుంది; ఆ = ఆ; కన్యకానవకంబునందు - కన్యకా = కన్యలు; నవకంబున్ = తొమ్మిదిమంది (9); అందున్ = అందు; మునీంద్రులు - ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్టులు; పుత్రోద్పాదనంబులుసేయంగలరు - పుత్ర = పుత్రులను; ఉత్పాదనంబున్ = పుట్టించుట; చేయగలరు = చేయగలరు; నీవు = నీవు; మదీయ = నా యొక్క; శాసనంబును - శాసనంబునున్ = ఆజ్ఞను; ధరియించి - ధరించి = స్వీకరించి; మదర్పితాశేషకర్ముండవగుచునైకాంతికస్వాంతంబున - మత్ = నా యందు; అర్పిత = అర్పణచేసిన; అశేష = సమస్తమైన; కర్ముండవు = కర్మలు కలవాడవు; అగుచున్ = అవుతూ; ఏకాంతిక = ఏకాంతస్థితిని పొందిన; స్వాంతంబునన్ = మనసు కలిగి; భూతాభయదానదయాచరిత - భూత = ప్రాణికోటికి; అభయ = శరణ్యము; దాన = ప్రసాదించు; దయా = దయకల; చరిత = వర్తన కల; జ్ఞానివై - జ్ఞానివి = జ్ఞానము కలవాడవు; ఐ = అయ్యి; నా = నా; యందు - అందున్ = అందు; జగంబులుగలవనియు - జగంబులున్ = లోకములు; కలవు = ఉన్నవి; అనియున్ = అనియును; నీ = నీ; యందునేఁగలననియునెఱింగి - అందున్ = అందు; నేన్ = నేను; కలను = ఉన్నాను; అనియున్ = అనియును; ఎఱింగి = తెలిసి; సేవింపుము = కొలువుము; చరమకాలంబుననునుంబొందగలవు - చరమ = చిట్టచివరి; కాలంబునన్ = సమయము వచ్చినప్పుడు; ననున్ = నన్ను; పొంద = పొంద; కలవు = కలవు; భవదీయవీర్యంబువలన - భవదీయ = నీ యొక్క; వీర్యంబు = వీర్యము; వలనన్ = వలన; నేను = నేను; నీ = నీ యొక్క; భార్యాగర్భంబుఁబ్రవేశించి - భార్యా = సతి; గర్భంబున్ = గర్భమును; ప్రవేశించి = చేరి; మత్కళాంశంబునఁబుత్రుండనై - మత్ = నా యొక్క; కళా = కళలోని; అంశంబునన్ = భాగముతో; పుత్రుండన్ = కొడుకును; ఐ = అయ్యి; సంభవించి = అవతరించి; నీకుందత్త్వసంహితనుపన్యసింతును - నీకున్ = నీకు; తత్త్వసంహితను = తత్త్వసంహితను {తత్త్వసంహిత - ఒక వేదాంత విషయము, తత్త్వమును (స్వస్వరూపమును) గురించిన విషయములను సంహిత (చక్కగ కూర్పబడినది)}; ఉపన్యసింతును = ఉపదేశింతును; అని = అని; జనార్దనుండుగర్దమునకెఱింగించి - జనార్దనుండు = విష్ణుమూర్తి {జనార్దనుడు - జనులచే వేడుకొనబడువాడు, విష్ణువు}; కర్దమున్ = కర్దమున; కున్ = కు; ఎఱింగించి = తెలిపి; యతండుగనుగొనుచుండనంతర్హితుండై - అతండున్ = అతడు; కనుగొనుచున్ = చూస్తూ; ఉండగన్ = ఉండగా; అంతర్హితుండు = మాయమైనవాడు; ఐ = అయ్యి;

3-760-చ.| అతుల = సాటిలేని; సరస్వతీసరిదుదంచిత - సరస్వతీ = సరస్వతీ; సరిత్ = నదియందు; ఉదంచిత = ఒప్పుచున్న; బాలరసాలసాలశోభితతటతుంగరంగమగు - బాలరసాల = లేతమామిడి; సాల = మద్దిచెట్లతో; శోభిత =

సొగసైన; తట = తీరమున; తుంగ = ఎత్తైన; రంగము = స్థలము; అగు = అయిన; **బిందుసరంబు** - బిందుసరంబున్ = బిందుసరస్సును; వినిర్గమించి = వెలువడి; **యంచితగరుడాధిరోహణముసేసి** - అంచిత = చక్కటి; గరుడ = గరుత్మంతుని; అధిరోహణంబున్ = ఎక్కుట; చేసి = చేసి; **తదీయగరుత్ప్రభూత** - తదీయ = వాని; గరుత్ = రెక్కలనుండి; ప్రభూత = వెలువడుతున్న; **ఋక్ప్రతతివిలక్షణక్రమవిరాజితనాదము** - ఋక్ = ఋక్కులు {ఋక్కులు - ఋగ్వేదము నందలి స్తోత్ర మంత్రములు}; ప్రతతి = మిక్కిలిగ వ్యాపించి; విలక్షణ = ప్రత్యేక; క్రమ = విధమై; విరాజిత = విరాజిల్లుతున్న; నాదమున్ = చక్కటి ధ్వనిని; **వించు** - వించున్ = వింటూ; **మోదియై** - మోది = సంతోషి; ఐ = అయ్యి;

3-761-చ.| **అరిగె** - అరిగెన్ = వెళ్ళిపోయెను; **వికుంఠధామమునకంత** - వికుంఠ = వైకుంఠ; ధామమున్ = పురమున; కున్ = కు; అంతన్ = అంతట; **సకామనుఁడైన** - సకామనుండు = కోరికలు కలవాడు; ఐన = అయిన; **కర్దముండరయ** - కర్దముండు = కర్దముడు; అరయన్ = తెలిసి; **విమోహియై** - విమోహి = మిక్కిలిగ మోహముకలవాడు; ఐ = అయ్యి; **మనమునందును** - మనమున్ = మనసు; అందును = లోని; ముందట = ఇక ముందు; వచ్చు = వచ్చుచున్న; కోరికల్ = కోరికలు; **పిరిగొనుచుండఁదత్క్షణము** - పిరిగొనుచున్ = పెనవేసుకొనుచు; ఉండన్ = ఉండగ; తత్క్షణము = వెంటనే; **బిందుసరంబునకేగి** - బిందు = బిందు అను ; సరంబున్ = సరసున; కున్ = కు; ఏగి = వెళ్ళి; **యిందిరావరుఁదలపోయుచుండె** - ఇందిరావరున్ = విష్ణుమూర్తిని {ఇందిరావరుడు - ఇందిర (లక్ష్మీదేవి) యొక్క వరుడు (భర్త), హరి}; తలపోయుచున్ = స్మరించుచు; ఉండెన్ = ఉండెను; **జనవంద్యుఁడు** - జన = జనులచే; వంద్యుడు = నమస్కరింపబడువాడు; **భక్తినితాంతచిత్తుఁడై** - భక్తిన్ = భక్తితో; నితాంత = ఉత్తమ స్థితి పొందిన; చిత్తుడు = చిత్తము కలవాడు; ఐ = అయ్యి;

3-762-వ.| **అంత** - అంతన్ = అప్పుడు; **స్వాయంభువుండుగనకరథారూఢుండగుచు** - స్వాయంభువుండు = స్వాయంభువుడు; కనక = బంగారు; రథా = రథమును; ఆరూఢుండు = ఎక్కినవాడు; అగుచున్ = అవుతూ; **నిజభార్యాసమేతుండై** - నిజ = తన యొక్క ; భార్యా = భార్యతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **భర్తృవాంఛాపరయైన** - భర్తృ = భర్తను; వాంఛా = కోరుటయందు; పర = లగ్నమైనది; ఐన = అయిన; **పుత్రికందోడ్కొనుచు** - పుత్రికన్ = కూతురిని; తోడ్కొనుచున్ = కూడా తీసుకెళుతూ; **నిజతనూజకుం దగినవరునన్వేషించుచు** - నిజ = తన యొక్క; తనూజ = కూతురున; కున్ = కు; తగిన = తగిన; వరున్ = భర్తను; అన్వేషించుచు = వెతుకుతూ; **భువనంబునంగలయంగ్రుమ్మరి** - భువనంబుననన్ = లోకములో; కలయన్ = కలియ; గ్రుమ్మరి = తిరిగి; **యెందునుంగానక** - ఎందునున్ = ఎక్కడను; కానక = కనిపించక; వచ్చివచ్చి = వెళ్ళివెళ్ళి;

3-763-ఉ.| **ముందటఁగాంచెనంత** - ముందటన్ = ఎదురుగ; కాంచెన్ = చూసెను; అంతన్ = అక్కడ; **బుధముఖ్యుఁడు** - బుధ = జ్ఞానులలో; ముఖ్యుడు = శ్రేష్టుడు; **విష్ణుఁడుగర్దమున్** - విష్ణుడు = విష్ణుమూర్తి; కర్దమున్ = కర్దమును; **మహానందమెలర్పఁజూచి** - మహా = గొప్ప; ఆనందము = సంతోషము; ఎలర్పన్ = చిగురించగా; చూచి = చూసి; **నయనంబుల** - నయనంబులన్ = కన్నులనుండి; **రాలినబాష్పముల్** - రాలిన = రాలి పడిన ; భాష్పముల్ = కన్నీటి

బొట్లు; ధరన్ = నేలను; **బిందువులై** - బిందువులు = బొట్లు; ఐ = అయ్యి; **వెసందొరఁగిపేర్చి** - వెసన్ = శీఘ్రమే; దొరగి = కలసి; పేర్చి = సమూహములై; **సరస్వతిఁజుట్టి** - సరస్వతిన్ = సరస్వతీనదిని; చుట్టి = చుట్టుకొని; పాఱుటన్ = పారుటచేత; **బిందుసరోవరంబనెడి** - బిందుసరోవరంబు = బిందుసరోవరము; అనెడి = అను; **పేరఁదనర్చిన** - పేరన్ = పేరుతో; తనర్చినన్ = ప్రసిద్ధికెక్కినట్టి; పుణ్యతీర్థమున్ = పుణ్యతీర్థమును;

3-764-ఉ.| **అందుఁదమాల** - అందున్ = దానిలో; తమాల = కానుగచెట్లు; సాల = మద్దిచెట్లు; **వకుళార్జున** - వకుళ = పొగడచెట్లు; అర్జున = తెల్లమద్దిచెట్లు; నింబ = వేపచెట్లు; కదంబ = కడిమిచెట్లు; పాటలీ = కలిగొట్టిచెట్లు; చందన = గంధపుచెట్లు; నారికేళ = కొబ్బరిచంట్లు; ఘనసార = కర్పూరపుచెట్లు; శిరీష = దిరిసెనపువ్వుచెట్లు; లవంగ = లవంగతీగలు; లుంగ = పుల్లమాదీఫలచెట్లు; మాకంద = తియ్యమామిడిచెట్లు; కుచందన = ఎఱ్ఱగంధపుచెట్లు; క్రముక = పోకచెట్లు; కాంచన = సంపెంగచెట్లు; బిల్వ = మారేడుచెట్లు; కపిత్థ = వెలగచెట్లు; మల్లికా = మల్లెలు; కుంద = మొల్లలు; మధూక = ఇప్పచెట్లు; **మంజులనికుజములందనరారి** - మంజుల = మనోహరమైన; నికుంజములన్ = పొదరిండ్లతో; తనరారి = విలసిల్లుతూ; వెండియున్ = ఇంకనూ;

3-765-క.| **పరిపక్వఫలభరానత** - పరిపక్వ = బాగుగా పండిన; ఫల = పండ్ల యొక్క; భరా = బరువుచే; నత = వంగిన; **తరుశాఖానికర** - తరు = వృక్షముల; శాఖా = కొమ్మల; నికర = సమూహములలో; **నివసితస్ఫుటవిహగోత్కర** - నివసిత = నివసించుచున్న; స్ఫుట = వినబడుతున్న; విహగ = పక్షులచేత; ఉత్ = గట్టిగా; కర = చేయబడుతున్న; **బహుకోలాహలరవ** - బహు = మిక్కిలి; కోలాహల = కోలాహలము యొక్క; రవ = ధ్వనులచే; **భరితదిగంతములుగలిగి** - భరిత = నిండిన; దిక్ = దిక్కుల; అంతములు = చివరలు; కలిగి = కలిగి; **భవ్యంబగుచున్** - భవ్యంబున్ = శుభకరము; అగుచున్ = అవుతూ;

3-766-క.| **అతినిశితచంచుదళనక్షతనిర్గతపక్వఫలరసాస్వాదనమోదిత** - అతి = మిక్కిలి; నిశిత = వాడియైన; చుంచు = ముక్కులతో; దళన = చీల్చబడిన; క్షత = పగుళ్ళ నుండి; నిర్గత = వెలువడుతున్న; పక్వ = పండిన; ఫల = పండ్ల యొక్క; రస = రసమును; ఆస్వాద = ఆసక్తిగా తీసుకొనుటచే; మోదిత = సంతోషిస్తున్న; రాజశుక = రాచిలుకల; **వచోర్థ** - వచస్ = పలుకులు; అర్థ = స్ఫురిస్తున్న; **శ్రుతఘోషముసెలఁగ** - శ్రుత = వేద; ఘోషమున్ = శబ్దములు; చెలంగ = చెలరేగగా; **శ్రవణసుఖదంబగుచున్** - శ్రవణ = చెవులకు; సుఖదంబు = సుఖప్రదము; అగుచున్ = అవుతుండగా;

3-767-క.| **లలితసహకారపల్లవ** - లలిత = సుకుమారమైన; సహకార = మామిడి చెట్ల; పల్లవన్ = చిగుళ్ళను; **కలితాస్వాదనకషాయకంఠవిరాజత్కలకంఠ** - కలిత = మనోహరమైన; ఆస్వాదన = అసక్తితో తినుటవలన; కషాయ = పదునెక్కిన; కంఠ = గొంతులతో; విరాజత్ = విరాజిల్లుతున్న; కల = చక్కని; కంఠ = కంఠముల; పంచమస్వర = పంచమస్వరములో; **కలనాదములుల్లసిల్లఁగడురమ్యములై** - కల = మనోహరమైన; నాదములన్ = నాదములతో; ఉల్లసిల్ల = సంతోషించగ; కడు = మిక్కిలి; రమ్యములు = నొగసైనవి; ఐ = అయ్యి;

3-768-క.| **అతులతమాలమహీజ** - అతుల = సాటిలేని; తమాల = కానుగ; మహీజ = చెట్లు; **ప్రతతిక్షణజాతజలదపరిశంకాంగీకృత** - ప్రతతి = సమూహా; క్షణత్ = చూచుటచే; జాత = కలగిన; జలద = మేఘములని; పరిశంక = గట్టి సందేహమును; అంగీకృత = ఒప్పుకొన్న; **తాండవఖేలనవిలసితపింఛ** - తాండవ = నృత్య; ఖేలన = క్రీడలో; విలసిత = విలాసములు కల; పింఛ = పింఛములతో; **విభాసమానశిఖిసేవ్యంబై** - విభాసమాన = ప్రకాశిస్తున్నటువంటి; శిఖి = నెమళ్ళచే; సేవ్యంబున్ = కొలవబడుతున్నది; ఐ = అయ్యి;

3-769-క.| కారండవ = నీటిపక్షులు; జలకుక్కుట = నీటికోళ్ళు; సారస = బెగ్గురుపక్షులు; బక = కొంగలు; చక్రవాక = చక్రవాక పక్షులు; షట్పద = తుమ్మెదలు; **హంసాంభోరుహ** - హంస = హంసలు; అంభోరుహ = తామరపువ్వులు; కైరవ = కలువపువ్వులు; **నవకహ్లార** - నవ = లేత; కహ్లార = తెల్లకలువపువ్వులుతో; విరాజిత = విరాజిల్లుతున్న; **సరోరుహాకరయుతమై** - సరోరుహ = పద్మములు; ఆకర = సమూహములతో; యుతము = కూడినది; ఐ = అయ్యి;

3-770-క.| కరి = ఏనుగులు; **పుండరీక** - పుండరీక = పెద్దపులులు; వృక = తోడేళ్ళు; కాసర = అడవిదున్నలు; శశ = కుదేళ్ళు; భల్లూక = ఎలుగుబంట్లు; హరిణ = లేళ్ళు; చమరీ = చమరీమృగములు; హరి = సింహములు; సూకర = అడవిపందులు; ఖడ్గ = ఖడ్గ మృగములు; గవయ = దుప్పులు; **వలిముఖ** - వలిముఖి = కోతులు; శరభ = శరభమృగములు; **ప్రముఖోగ్ర** - ప్రముఖ = మొదలగు; **వన్యసత్త్వాశ్రయమై** - వన్య = అడవి; సత్త్వ = జంతువులకు; ఆశ్రమము = నివాసము; ఐ = అయ్యి;

3-771-వ.| **ఒప్పునప్పరమతాపసోత్తముని** - ఒప్పు = చక్కగా ఉన్న ; ఆ = ఆ; పరమ = అత్యుత్తమ; తాపస = తాపసులలో; ఉత్తముని = ఉత్తముని; **యాశ్రమంబుఁగనుంగొని** - ఆశ్రమంబున్ = ఆశ్రమమును; కనుంగొని = చూసి; **మితపరిజనంబులతోడంజొచ్చి** - మిత = కొద్ధిమంది; పరిజనంబులు = సేవకులు; తోడన్ = తోటి; చొచ్చి = ప్రవేశించి; **యందు** - అందు = దానిలో;

3-772-సీ.| **అంచితబ్రహ్మచర్యవ్రతయోగ్యమై** - అంచిత = చక్కటి; బ్రహ్మచర్య = బ్రహ్మచర్యమును; వ్రత = పాటించుటకు; యోగ్యము = తగినట్టిది; ఐ = అయ్యి; విలసిల్లు = అతిశయించుచున్న; **ఘనతపోవృత్తిచేత** - ఘన = గొప్ప; తపస్ = తాపస; వృత్తి = విధానముల; చేత = వలన; **దేహంబు** - దేహంబున్ = శరీరము; **రుచిరసందీప్తమై** - రుచిర = కాంతితో; సందీప్తము = బాగా ప్రకాశిస్తున్నది; ఐ = అయ్యి; **చెలువొందఁగడుఁగృశీభూతాత్మకాయుఁడయ్యు** - చెలువొందన్ = అందగించగా; కడు = మిక్కిలి; కృశీభూత = చిక్కిపోయిన; ఆత్మ = స్వంత; కాయుడు = శరీరముకలవాడు; అయ్యున్ = అయినప్పటికిని; **నలినోదరాలాపనవసుధాపూరంబు** - నలినోదారు = గోవిందుని {నలినోదరుడు - నలినము (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}; ఆలాప = కీర్తనలు అను; నవ = కొత్త; సుధా = అమృతపు; పూరంబున్ = ప్రవాహమును; **శ్రోత్రాంజలులఁద్రావి** - శ్రోత్రా = చెవులు అను; అంజలులన్ = దోసిళ్ళతో; త్రావి = తాగి; **చొక్కియున్న** - చొక్కి = పరవశించి; ఉన్న = ఉన్నట్టి; **కతనఁగృశీభూతకాయుండుగాక** - కతన = కారణముచే; కృశీభూత = నీరసించిన; కాయుండు = శరీరము

కలవాడు; కాక = కాకుండగ; **జటావల్కలాజిన** - జటా = జటలు; వల్కల = నారబట్టలు; అజిన = చర్మములు అను; శ్రీ = సంపదలు; **వెలుంగఁగమలపత్ర** - వెలుంగన్ = ప్రకాశించగ; కమల = కలువ; పత్ర = రేకుల వంటి;

3-772.1-తే.| **విశాలనేత్రములుదనర** - విశాల = విశాలమైన; నేత్రములు = కన్నులు; తనరన్ = ఒప్పియుండగ; **నలినసంస్కారసంచితానర్ఘనూత్న** - నలి = యోగ్యమైన; అసంస్కార = సానపెట్టకనే; సంచిత = సంపాదించిన; అనర్ఘ = వెలకట్టలేని; నూత్న = కొత్త; **రత్నమునుబోలియున్న** - రత్నమునున్ = రత్నమును; పోలి = పోలి; ఉన్న = ఉన్నట్టి; **కర్దమునిఁజూచి** - కర్దమునిన్ = కర్దముని; చూచి = చూసి; **భక్తినమ్మనువెఱఁగెఁదత్పాదములకున్** - భక్తిన్ = భక్తితో; ఆ = ఆ; మనువు = మనువు; ఎఱగెన్ = నమస్కరించెను; తత్ = అతని; పాదముల = పాదముల; కున్ = కు;

3-773-వ.| ఇట్లు = ఈ విధముగ; **వందనంబుగావించినంగర్దముండుదనగృహంబునకు** - వందనంబున్ = నమస్కారము; కావించినన్ = చేయగా; కర్దముండు = కర్దముడు; తన = తన యొక్క; గృహంబున్ = ఇంటి; కున్ = కి; **విందై** - విందు = భోజనమున; ఐ = కై; చనుదెంచిన = వచ్చిన; **యమ్మనువునాదరించి** - ఆ = ఆ; మనువున్ = మనువును; ఆదరించి = ఆదరించి; **యర్ఘ్యపాద్యాదివిధులంబరితుష్టునింగావించి** - అర్ఘ్య = చేతులు కడుగుకొను నీరు ; పాద్య = పాదములను కడుగుకొనుటకు నీరు ఇచ్చుటలు అను ; విధులను = పనులతో; పరితుష్టునిన్ = సంతుష్టుడిని; కావించి = చేసి; **పూర్వోక్తంబైన** - పూర్వ = ముందుగ; ఉక్తంబున్ = చెప్పబడినది; ఐన = అయిన; **భగవదాదేశంబు** - భగవత్ = భగవంతుని; ఆదేశంబున్ = ఆజ్ఞను; సంస్మరించి = గుర్తుచేసుకొని; **స్వాయంభువునకిట్లనియె** - స్వాయంభువున్ = స్వాయంభువుని; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-774-సీ.| **వరగుణాకర** - వర = శ్రేష్ఠమైన; గుణ = గుణములకు; ఆకర = నివాసమైనవాడ; **భగవద్భక్తియుక్తుఁడవైన** - భగవత్ = భగవంతునిఎడల; భక్తి = భక్తి; యుక్తుడవు = కలిగినవాడవు; ఐన = అయినట్టి; **త్వదీయపర్యటనమెల్ల** - త్వదీయ = నీ యొక్క ; పర్యటనము = ప్రయాణములు చేయుట; ఎల్లన్ = అంతయు; **శిష్టపరిగ్రహదుష్టనిగ్రహములకొఱకుఁగదా** - శిష్ట = మంచివారిని; పరిగ్రహ = ఆదరించుట; దుష్ట = చెడ్డవారిని; నిగ్రహముల = శిక్షించుట; కొఱకున్ = కోసమై; కదా = కదా; పుణ్యపురుష = పుణ్యాత్ముడా; **మఱియు** - మఱియున్ = ఇంకను; వనజహితాహిత = సూర్యచంద్రులు {వనజహితాహితులు - వనజ (పద్మము)నకు హిత (ఇష్టుడు, సూర్యుడు) అహిత (అయిష్టుడు, చంద్రుడు)}; **వహ్నిసమీర** - వహ్ని = అగ్నిహోత్రుడు; సమీర = వాయుదేవుడు; వైవస్వత = యముడు; **వార్ధిప** - వార్ధిప = వరుణుడు {వార్ధిపుడు - వార్ధి (సముద్రము)నకు ప్రభువు, వరుణుడు}; **వాసవాత్మకుండవు** - వాసవ = ఇంద్రుల యొక్క; ఆత్మకుండవు = అంశలు కలవాడవు; **హరిస్వరూపుఁడవైన** - హరి = మహావిష్ణువు యొక్క; స్వరూపుడవు = రూపమైనవాడవు; ఐన = అయినట్టి; **నీకును** - నీకున్ = నీకు; **మానితభక్తి** - మానిత = మన్ననపూర్వక; భక్తిన్ = భక్తితో; **నమస్కరింతుననఘ** - నమస్కరింతున్ = నమస్కారము చేసెదను; అనఘ = పుణ్యుడా;

3-774.1-తే.| **నీవెప్పుడేనేమి** - నీవు = నీవు; ఎప్పుడేనేమి = ఎప్పుడైతే; **యఖిలలోక** - అఖిల = సమస్తమైన; లోక = లోకములను; **జైత్రమగు** - జైత్రము = జయించునది; అగు = అయిన; **హేమమణిమయ** - హేమ = బంగారము; మణి =

మణులతో; మయ = నిండిన; **స్యందనంబునెక్కి** - స్యందనంబున్ = రథమును; ఎక్కి = ఎక్కి; **కోదండపాణివై** - కోదండ = విల్లును; పాణి = చేతబట్టినవాడవు; ఐ = అయ్యి; **యిద్ధసైన్యపదఘట్టనచే** - ఇద్ధ = ప్రసిద్ధమైన; సైన్య = సైన్యము యొక్క; పద = అడుగుల; ఘట్టన = తాకిడి; చేన్ = చేత; **భూమిభాగమగల** - భూమి = భూమి యొక్క; భాగము = భాగము; అగలన్ = అదురునట్లు;

3-775-మ.| **తరణింబోలెఁజరింపకున్న** - తరణిన్ = సూర్యుని; పోలెన్ = వలె; చరింపకన్ = తిరుగకుండగ; ఉన్నన్ = ఉన్నచో; **ఘననిద్రంబొంది** - ఘన = గాఢమైన; నిద్రన్ = నిద్రను; పొంది = పొంది; **యెందేని** - ఎందేనిన్ = ఎక్కడైననూ; భూవర = రాజా {భూవరుడు - భూమికి వరుడు (ప్రభువు), రాజు}; **పద్మోదరకల్పితంబులగునీ** - పద్మోదరు = బ్రహ్మదేవునిచే; కల్పితంబులున్ = సృష్టింపబడినవి; అగు = అయిన; ఈ = ఈ; **వర్ణాశ్రమోదారవిస్తరపాథోనిధి** - వర్ణా = వర్ణముల ధర్మములు {వర్ణములు - చాతుర్వర్ణములు, 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర వర్ణములు}; ఆశ్రమ = ఆశ్రమ ధర్మములు అను {ఆశ్రమములు - చతురాశ్రమములు, 1బ్రహ్మచర్యము 2గృహస్తము 3వానప్రస్తము 4సన్యాసము}; ఉదార = మహా; విస్తార = విస్తారమైన; పాథోనిధి = సముద్రమునకు {పాథోనిధి - పాథస్ (జలము)నకు నిధి (ఆవాసము) వంటిది , సముద్రము}; **సేతుభూతమహిమాచారక్రియల్** - సేతు = ఆనకట్ట; భూత = వంటి; మహిమ = గొప్ప; ఆచార = ఆచారముల {ఆచారములు - విధినిషేధములు}; క్రియల్ = విధానములు; తప్పి = తప్పిపోయి; **సంకరమై** - సంకరము = కలుషితము; ఐ = అయ్యి; **చోరభయంబునన్** - చోర = దొంగల; భయంబునన్ = భయముతో; **నిఖిలలోకంబుల్** - నిఖిల = సమస్తమైన; లోకంబుల్ = లోకములును; **నశించుంజుమీ** - నశించున్ = నాశనమైపోవును; చుమీ = సుమీ;

3-776-వ.| అని = అని; పలికి = చెప్పి; **భవదాగమనంబునకు** - భవత్ = నీ యొక్క; ఆగమనంబున్ = రాక; కున్ = కు; **నిమిత్తంబెయ్యది** - నిమిత్తంబున్ = కారణము; ఎయ్యది = ఏది; **యనవుడు** - అనవుడు = అని అడుగగా ; **సమాహితసకలనిత్యకర్మానుష్టానుండైన** - సమాహిత = చక్కగా చేయబడిన; సకల = సమస్తమైన; నిత్య = ప్రతిదినము చేయవలసిన; కర్మ = కర్మ, పని; అనుష్టానుండు = ఆచరించినవాడు; ఐన = అయినట్టి; **మునీంద్రునకు** - ముని = మునులలో; ఇంద్రున్ = ఇంద్రుని; కున్ = కి; **స్వాయంభువుండిట్లనియె** - స్వాయంభువుండు = స్వాయంభువుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-777-క.| **సరసిజగర్భుఁడుదనచే** - సరసిజగర్భుడు = బ్రహ్మదేవుడు {సరసిజగర్భుడు, సరసిజము (పద్మము) గర్భుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; తన = తన; చేన్ = చేత; **విరచితమైనట్టి** - విరచితము = చక్కగ వ్రాయబడినది; ఐనట్టి = అయినట్టి; **వేదవితతులనెల్లన్** - వేద = వేదముల; వితతులన్ = సమూహములను; ఎల్లన్ = సమస్తమును; **ధర** - ధరన్ = భూమిపై; **వెలయించుటకై** - వెలయించుట = స్థాపించుట; కై = కోసమై; **బుధవర** - బుధ = జ్ఞానులలో; వర = శ్రేష్టుడా; **మిమ్ముందనముఖంబువలన** - మిమ్మున్ = మిమ్ములను; తన = తన యొక్క; ముఖంబు = ముఖము; వలనన్ = వలన; **సృజించెన్** - సృజియించెన్ = సృష్టించెను;

3-778-క.| **దురితస్వరూపపాటచ్చరపీడంబొందకుండ** - దురిత = పాపము యొక్క; స్వరూప = రూపము కలవారైన; పాటచ్చర = బందిపోటుదొంగల వలన; పీడన్ = బాధను; పొందకుండన్ = పొందకుండా; **సకలక్షోణింబరిపాలించుటకై** - సకల = సమస్తమైన; క్షోణిన్ = భూమిని; పరిపాలించుట = చక్కగా పాలించుట; కై = కోసమై; **మమునరవిందభవుండు** - మమున్ = మమ్ములను; అరవిందసంభవుండు = బ్రహ్మదేవుడు {అరవిందసంభవుడు - అరవిందము (పద్మము)న సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; **భుజములందు** - భుజముల = భుజముల; అందున్ = అందు; సృజించెన్ = సృష్టించెను;

3-779-క.| **నెఱినట్టిజలజభవునకుఁగరమంతఃకరణగాత్రకములై** - నెఱిన్ = చక్కగా; అట్టి = అటువంటి; జలజభవున్ = బ్రహ్మదేవుని {జలజభవుడు - జలజము (పద్మము)న భవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; కున్ = కి; కరము = మిక్కిలి; అంతఃకరణ = మనసును; గాత్రకములు = శరీరమును; ఐ = అయ్యి; **వరుసంబరఁగిన** - వరుసన్ = వరుసగా; పరగినన్ = ప్రసిద్ధకెక్కిన; **బ్రహ్మక్షత్రములరయ** - బ్రహ్మ = బ్రాహ్మణ; క్షత్రముల్ = క్షత్రియములు; అరయన్ = తరచిచూసిన; **రమాధీశ్వరునకునవనీయంబుల్** - రమాధీశ్వరున్ = విష్ణుమూర్తి {రమాధీశ్వరుడు - రమ (లక్ష్మీదేవి)కి అధీశ్వరుడు (భర్త), విష్ణువు}; కున్ = కి; అవనీయంబుల్ = రక్షింపదగినవి;

3-780-వ.| **కావున** - కావునన్ = అందుచేత; **హరిస్వరూపుండవై** - హరి = విష్ణుమూర్తి యొక్క; స్వరూపుండవు = స్వరూపమైనవాడవు; ఐ = అయ్యి; **దుర్జనదుర్దర్శనుండవయిన** - దుర్జన = చెడ్డవారికి; దుర్దర్శనుండవు = చూచుటకు శక్యముకానివాడవు; అయిన = అయినట్టి; **నినుంగనుట** - నినున్ = నిన్ను; కనుట = చూచుట; మదీయ = నా యొక్క; **భాగ్యంబున** - భాగ్యంబునన్ = అదృష్టము వలన ; **సిద్ధించె** - సిద్ధించెన్ = సంభవించినది; **భవత్పాదకంజకింజల్కపుంజరంజితంబైన** - భవత్ = నీ యొక్క; పాద = పాదములు అనెడి; కంజ = పద్మముల {కంజము - కం (నీరు) యందు జము (పుట్టినది), పద్మము}; కిజల్క = కేసరముల; పుంజ = గుత్తులచేత; రంజితంబున్ = ప్రకాశింపచేయబడినవి; అయిన = అయినట్టి; మదీయ = నా యొక్క; **మస్తకంబునుదావకవచనసుధాపూరితంబులైన** - మస్తకంబునున్ = శిరస్సును; తావక = నీ యొక్క; వచన = పలుకులు అను; సుధా = అమృతముచే; పూరితంబులు = నిండినవి; ఐన = అయినట్టి; శ్రవణంబులును = చెవులును; **మంగళకరత్వంబున** - మంగళ = శుభములను; కరత్వంబునన్ = కలిగించుటచే; **సాఫల్యంబునుంబొందె** - సాఫల్యంబునున్ = సఫలతను; పొందెన్ = పొందెను; నేను = నేను; **కృతార్థుండనైతి** - కృతార్థుండను = కృతార్థుడను {కృతార్థుడు - పూర్తిచేసిన అర్థములు (వలసినవి) కలవాడు}; ఐతిన్ = అయితిని; **దుహితృస్నేహదుఃఖపరిక్లిన్నాంతఃకరణుండనై** - దుహితృ = పుత్రిక యందలి; స్నేహ = వాత్సల్యము వలన; దుఃఖ = దుఃఖముతో; పరిక్లిన్న = మిక్కిలి బాధపడుతున్న; అంతఃకరణుండను = మనసు కలవాడను; ఐ = అయ్యి; **సకలదేశభ్రమణఖిన్నుండనైన** - సకల = సమస్తమైన; దేశ = దేశములను; భ్రమణ = తిరుగుటచే; ఖిన్నుండను = అలసినవాడను; ఐన = అయినట్టి; **నావిన్నపంబవధరింపుము** - నా = నా యొక్క ; విన్నపంబున్ = విజ్ఞాపనను; అవధరింపుము = ఆలకింపుము; అని = అని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-781-మ.| **వరయోగీశ్వర** - వర = ఉత్తమమైన; యోగి = యోగులలో; ఈశ్వర = శ్రేష్ఠమైనవాడ; దేవహూతి = దేవహూతి; **యనునీ** - అనున్ = అనెడి; ఈ = ఈ; వామాక్షి = చక్కని కన్నులు ఉన్నామె; **మత్పుత్రిదా** - మత్ = నా యొక్క; పుత్రి = పుత్రిక; తాన్ = ఆమె, తాను; **వరలావణ్యగుణాఢ్యులన్** - వర = ఉత్తమమైన; లావణ్య = లావణ్యము; గుణ = గుణములు అను; ఆఢ్యులన్ = సంపదలు కలవారిని; **వినియుసెవ్వారిన్** - వినియున్ = విన్నప్పటికిని; ఎవ్వారినిన్ = ఎవరినీ; **మదింగోరకాతురయై** - మదిన్ = మనసున; కోరకన్ = కోరుకోకుండ; ఆతుర = ఆతృత కలామె; ఐ = అయ్యి; **నారదుపంపునన్** - నారదున్ = నారదుని యొక్క; పంపునన్ = ఆజ్ఞానుసారము; **మిము** - మిమున్ = మిమ్ములను; **వరింతున్నంచునేతెంచెనీ** - వరింతున్ = పెండ్లాడెదను; అని = అని; అంచున్ = అంటూ; ఏతెంచెన్ = వచ్చినది; ఈ = ఈ; **తరుణీభిక్షఁబరిగ్రహింపుము** - తరుణీ = స్త్రీ అను {తరుణి - తరుణ (తగిన) వయసున ఉన్న స్త్రీ}; భిక్షన్ = భిక్షను; పరిగ్రహింపుము = స్వీకరింపుము; **శుభోదాత్తక్రియాలోలతన్** - శుభ = శుభకరమైన; ఉదాత్త = గొప్ప; క్రియా = పనులందు; లోలతన్ = ఆసక్తితో;

3-782-క.| **అమలినగృహమేధిక** - అమలిన = స్వచ్ఛమైన; గృహము = ఇంటి పనులు; మేధిక = పశుపాలన; **కర్మములకునరూపగుణవిరాజితశీలక్రమములఁదనరిన** - కర్మములన్ = పనుల; కున్ = కు; అనురూప = అనుకూలమైన; గుణ = గుణములతో; విరాజిత = ప్రకాశించునట్టి; శీల = నడవడిక; క్రమము = క్రమశిక్షణలతో; తనరిన = పెరిగిన; **తరుణింబ్రమదమున** - తరుణిన్ = తగినవయసుస్త్రీని; ప్రమదంబునన్ = సంతోషముతో; **వరింపుమయ్య** - వరింపుము = పెండ్లిచేసుకొనుము; **భవ్యచరిత్రా** - భవ్య = పుణ్య; చరిత్రా = నడవడిక కలవాడ;

3-783-క.| అనఘ = పుణ్యుడా; **విరక్తులకైనందనయంత** - విరక్తుల్ = వైరాగ్యము చెందినవారి; కిన్ = కి; ఐనన్ = అయినను; తనయంతన్ = తనంతతనే; లభించు = దొరకు; **సౌఖ్యతతి** - సౌఖ్య = సుఖముల; తతిన్ = సమూహములను; **వర్జింపంజనదఁట** - వర్జింపన్ = వదలుట; చనదు = తగదు; అట = అట; **కాముకులకునబ్బిన** - కాముకుల్ = కోరిక కలవారి; కున్ = కి; అబ్బిన = లభించిన; మానుదురే = వదలుదురా ఏమి; **లభించుప్రియసౌఖ్యంబుల్** - లభించు = దొరకిన; ప్రియ = ఇష్టమైన; సౌఖ్యముల్ = సుఖప్రదములను;

3-784-క.| వినుము = వినుము; **ఫలారంభుఁడుగృపణునినడిగినఁదన** - ఫల = ఫలితమునకై; ఆరంభుడు = యత్నిస్తున్నవాడు; కృపణునిన్ = దీనునిన్; అడిగినన్ = అడిగినచో; తన = తన యొక్క; **యశంబునుందగుమానంబునుజెడుఁగావునఁదగ** - యశంబునున్ = కీర్తి; తగున్ = తగ్గిపోవును; మానంబునున్ = గౌరవముకూడ; చెడున్ = చెడిపోవును; కావునన్ = అందుచేత; తగన్ = అవశ్యము; **నీవెనయ** - నీవు = నీవు; ఎనయన్ = సరిగ; **వివాహేచ్ఛఁదగులుటెఱిఁగి** - వివాహ = పెండ్లాడు; ఇచ్ఛన్ = కోరిక యందు; తగులుట = చిక్కుట; ఎఱిగి = తెలిసి; **యిచటికిన్** - ఇచటికిన్ = ఇక్కడకి;

3-785-క.| చనుదెంచితిమస్మత్ప్రార్థనఁగైకొని - చనుదెంచితిమి = వచ్చితిమి; అస్మత్ = మా యొక్క; ప్రార్థనన్ = విన్నపమును; కైకొని = అంగీకరించి; మత్తనూజందగవరియింపుండన - మత్ = నా యొక్క; తనూజన్ = పుత్రికను; తగన్ = శ్రీఘ్రమే; వరియింపుడు = పెండ్లాడండి; అనన్ = అనగా; ముని = ముని; స్వాయంభువునింగనుఁగొని - స్వాయంభువునిన్ = స్వాయంభువుని; కనుగొని = చూసి; మరలంగబలికెఁగడుమోదమునన్ - మరలంగన్ = మారు; పలికెన్ = పలికెను; కడు = మిక్కిలి; మోదమునన్ = సంతోషముతో;

3-786-సీ.| అనఘ = పుణ్యుడా; నీచేతననన్యదత్తముగఁబ్రతిష్ఠితంబైన - నీ = నీ; చేతన్ = చేత; అనన్యదత్తమునగన్ = ఇతరులకిచ్చినది కాదని {అనన్యదత్తము - అన్యదత్తము (ఇతరులకిచ్చినది) కానిది}; ప్రతిష్టింపబడినది = స్థిరీకరింపబడినది; ఐన = అయిన; యీా - ఈ = ఈ; తీవబోఁడి - తీవబోడిన్ = అందగత్తెను {తీవబోడి - పూలతీగ వంటి దేహము కలామె, అందగత్తె}; కమనీయరూపరేఖావిలాసంబుల - కమనీయ = మనోహరమైన; రూప = అందము; రేఖ = చందము; విలాసంబులన్ = విలాసములతో; మానితలక్ష్మీసమాన - మానిత = గౌరవింపతగిన; లక్ష్మి = లక్ష్మీదేవితో; సమాన = సమానురాలు; యగుచునొకనాఁటి - అగుచున్ = అవుతూ; ఒక = ఒక; నాటి = దినము; రాత్రియందుడురాజచంద్రికా - రాత్రి = రాత్రి; అందున్ = అందు; ఉడురాజు = చంద్రుని; చంద్రికా = వెన్నెలలో; ధవళితనిజసౌధతలమునందు - ధవళిత = తెల్లనైన; నిజ = తన యొక్క; సౌధ = మేడ; తలమునన్ = మీది స్థలము; అందున్ = అందు; మహిత = గొప్ప; హిరణ్మయమంజీరశోభితచరణయై - హిరణ్మయ = బంగారపు; మంజీర = గజ్జెలపట్టీతో; శోభిత = సొగసైన; చరణ = పాదములుకలది; ఐ = అయ్యి; నిజసఖీసహిత - నిజ = తన; సఖీ = స్నేహితురాళ్లతో; సహిత = కూడినది; యగుచుఁగందుకక్రీడఁజరియింప - అగుచున్ = అవుతూ; కందుక = బంతి; క్రీడన్ = ఆట; చరియింపన్ = ఆడుతుండగా;

3-786.1-తే.| గగనమందు - గగనము = ఆకాశము; అందున్ = అందు; వరవిమానస్థుఁడగుచు - వర = ఉత్తమ; విమానస్థుండు = విమానమున ఉన్నవాడు; అగుచున్ = అవుతూ; విశ్వావసుండు = విశ్వావసుడు; నాఁగఁదనరిన - నాగన్ = అనబడెడి; తనరిన = అతిశయించిన; గంధర్వనాయకుండు - గంధర్వ = గంధర్వుల; నాయకుండు = నాయకుడు; తరుణిఁజూచి - తరుణిన్ = (ఈ) స్త్రీని; చూచి = చూసి; విమోహియైధరణిఁబడియె - విమోహి = బాగుగా మోహమునపడినవాడు; ఐ = అయ్యి; ధరణిన్ = భూమిపైన; పడియెన్ = పడిపోయెను;

3-787-తే.| పుండరీకాక్షునెఱుఁగని - పుండరీకాక్షునిన్ = హరిని {పుండరీకాక్షుడు - పుండరీకముల వంటి కన్నులు కలవాడు}; ఎఱుగని = తెలియని; పురుషపశువులీ - పురుష = నరులలో; పశువులు = జంతువుల వంటి వారు; ఈ = ఈ; తలోదరిఁబొడగానరేమిసెప్పనట్టి - తలోదరిన్ = స్త్రీని {తలోదరి - తల (శిరోజములు) ఉదారముగ (అధికముగా) కలది, స్త్రీ}; పొడగానరు = చూడలేరు; ఏమి = ఏమి; చెప్పన్ = చెప్పను; అట్టి = అటువంటి; కొమరాలు = యువతి {కొమరాలు - కొమరము (యౌవనము)న ఉన్నామె, యువతి}; భాగ్యోదయమునఁదాన - భాగ్య = అదృష్టము; ఉదయమునన్ = కలసివచ్చుటచే; తానన్ = తానే; వచ్చికామింపనొల్లనివాఁడుగలఁడె - వచ్చి = వచ్చి; కామింపన్ = కోరగా; ఒల్లనివాడు = వద్దనువాడు; కలడె = ఉంటాడా ఏమిటి;

3-788-క.| ఈ = ఈ; కన్యారత్నమునకు - కన్యా = కన్యలలో; రత్నమున్ = శ్రేష్ఠురాలి; కున్ = కిని; నాకును - నాకున్ = నాకును; గుణరూపవర్తనంబులయెడనాలోకింప - గుణ = గుణములలోను; రూప = రూపములోను; వర్తనంబులు = ప్రవర్తనలు; ఎడన్ = అందును; ఆలోకింపన్ = తరచిచూసిన; సమము = సమానముగా ఉన్నవి; కావునఁగైకొని - కావునన్ = అందుచేత; కైకొని = చేపట్టి; వరియింతు - వరియింతున్ = పెండ్లాడెదను; విగతకల్మషవృత్తిన్ - విగత = వదలిపోయిన; కల్మష = పాపపు; వృత్తిన్ = వర్తనతో;

3-789-క.| విమలాత్మ - విమల = నిర్మల; ఆత్మా = మూర్తీ; దీనికొక - దీని = దీని; కిన్ = కి; ఒక = ఒక; సమయముగలదెఱిఁగింతు - సమయము = నియమము; కలదు = ఉన్నది; ఎఱిఁగింతున్ = తెలిపెదను; విను = వినుము; గుణాకరయగునీ - గుణ = సుగుణములకు; ఆకర = నివాసము; అగున్ = అయిన; ఈ = ఈ; రమణికినపత్యపర్యంతము - రమణి = స్త్రీ {రమణి - రమ్యము (మనోహరము) ఐనామె, స్త్రీ}; కిన్ = కి; అపత్య = సంతానముకలుగకుండగ; పర్యంతము = ఉండువరకు; వర్తింపుదు - వర్తింపుదున్ = నడచెదను; గృహస్థధర్మక్రియలన్ - గృహస్థధర్మ = గృహస్థధర్మముల {చాతుర్ధర్మములు - 1బ్రహ్మచర్యములు 2గృహస్థధర్మములు 3వానప్రస్థధర్మములు 4 సన్యాసధర్మములు}; క్రియలన్ = ప్రకారముగ;

3-790-ఆ.| అంతమీఁద - అంతమీద = ఆపైన; విష్ణునాజ్ఞ - విష్ణున్ = విష్ణుమూర్తి; ఆజ్ఞన్ = ఆజ్ఞను; యౌఁదలఁదాల్చి - ఔదలన్ = శిరసున; తాల్చి = ధరించి; శమదమాదియోగసరణిఁబొంది - శమ = శాంతి; దమ = ఇంద్రియ నిగ్రహము; ఆది = మొదలగు; యోగ = యోగము యొక్క; సరణిన్ = విధానమును; పొంది = గ్రహించి; సన్యసించువాఁడ - సన్యసించువాడన్ = సన్యసించెదను; జలజనేత్రుని = విష్ణుమూర్తి {జలజనేత్రుడు - జలజము (పద్మము)ల వంటి నేత్రములు (కన్నులు) కలవాడు, విష్ణువు}; వాక్య = ఆదేశించిన; కారణమునఁజేసి - కారణమునన్ = కారణము; చేసి = వలన; ధీరచరిత - ధీర = స్వతంత్రమైన; చరిత = వర్తనకలవాడ;

3-791-క.| శ్రీవిభునివలననీ - శ్రీవిభుని = విష్ణుమూర్తి {శ్రీవిభుడు - శ్రీ (లక్ష్మీదేవి, సంపదలు) కి విభుడు, విష్ణువు}; వలనన్ = వలన; ఈ = ఈ; లోకావళి - లోక = లోకముల; ఆవళి = సమస్తమును; యుదయించుఁబెరుఁగునడఁగును - ఉదయించున్ = సృష్టింపబడును; పెరుగున్ = పెరుగును; అడగున్ = నాశనమగును; విను = వినుము; రాజీవభవాదులకతడే - రాజీవభవ = బ్రహ్మదేవుడు {రాజీవభవుడు - రాజీవము (పద్మము)న భవుడు (పుట్టినవాడు) , బ్రహ్మదేవుడు}; ఆదుల్ = మొదలగువారి; కున్ = కి; అతడే = అతడే; భూవర = రాజా {భూవరుడు - భూమికి వరుడు (భర్త), రాజు}; నిర్మాణహేతుభూతుండరయన్ - నిర్మాణ = సృష్టికి; హేతుభూతుడు = కారణమాత్రుడు; అరయన్ = తరచిచూసినచో;

3-792-వ.| అదిగావుననమ్మహాత్ముని - అదిగావునన్ = అందుచేత; ఆ = ఆ; మహాత్ముని = గొప్పవాని; యాజ్ఞోల్లంఘనంబుసేయరాదని - ఆజ్ఞన్ = ఆదేశమును; ఉల్లంఘనంబున్ = దాటుటను; చేయన్ = చేయ; రాదు =

కూడదు; అని = అని; కర్ధముండు = కర్దముడు; పలికిన - పలికినన్ = పలుకగా; విని = విని; స్వాయంభువుండు = స్వాయంభువుడు; నిజభార్యయైన - నిజ = తన; భార్య = భార్య; ఐన = అయినట్టి; శతరూప = శతరూప యొక్క; తలంపునుఋత్రియైన - తలంపునున్ = ఆలోచనను; పుత్రి = కుమార్తె; ఐన = అయినట్టి; దేవహూతిచిత్తంబునునెఱింగినవాఁడై - దేవహూతి = దేవహూతి యొక్క ; చిత్తంబునున్ = మనసును; ఎఱింగిన = తెలుసుకొన్న; వాడు = వాడు; ఐ = అయ్యి; మునిసమయంబునకియ్యకొని - ముని = ముని యొక్క; సమయంబున్ = నియమమున; కున్ = కి; ఇయ్యకొని = ఒప్పుకొని; ప్రహృష్టహృదయుండగుచు - ప్రహృష్ట = సంతోషము చెందిన ; హృదయుండు = హృదయము కలవాడు; అగుచున్ = అవుతూ; సమంచితగుణాఢ్యుండయిన - సమంచిత = ప్రకాశిస్తున్న; గుణ = గుణములందు; ఆఢ్యుడు = గొప్పవాడు; అయిన = అయినట్టి; కర్ధమునకు - కర్దమున్ = కర్దమున; కున్ = కు; దేవహూతిని - దేవహూతిన్ = దేవహూతిని; విధ్యుక్త - విధి = విధినిషేధములందు; ఉక్త = చెప్పబడిన; ప్రకారంబున - ప్రకారంబున్ = విధముగ; వివాహంబుసేయించె - వివాహంబున్ = పెండ్లి; చేయించెన్ = చేయించెను; తదనంతరంబ = తరువాత; శతరూపయునుబారిబర్హసంజ్ఞికంబులైన - శతరూపయునున్ = శతరూపకూడ; పారిబర్హ = పారిబర్హములు అని {పారిబర్హము - శ్వేతచ్ఛత్రమాది రాజార్హ వస్తువులుతో కూడినది}; సంజ్ఞికంబులు = పిలవబడునవి; ఐన = అయినట్టి; వివాహోచితదివ్యాంబరాభరణంబులు - వివాహ = పెండ్లిసమయమునకు; ఉచిత = తగిన; దివ్య = దివ్యమైన; అంబర = వస్త్రములు; ఆభరణంబులు = ఆభరణములు; దేవహూతికర్ధములకొసంగె - దేవహూతి = దేవహూతి; కర్దముల్ = కర్దముల; కున్ = కు; ఒసంగెన్ = ఇచ్చెను; ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; నిజకులాచార - నిజ = తన; కుల = వంశము యొక్క; ఆచార = ఆచారముల; సరణింబరిణయంబుగావించి - సరణిన్ = ప్రకారముగ; పరిణయంబున్ = వివాహమును; కావించి = చేసి; విగతచింతాభరుండై - విగత = పోయిన; చింత = దిగులుతో; భరుడు = భారము కలవాడు; ఐ = అయ్యి; స్వాయంభువుండు = స్వాయంభువుడు; దుహితృవియోగవ్యాకులితస్వాంతుడై - దుహితృ = పుత్రిక యొక్క; వియోగ = ఎడబాటునకు; వ్యాకులిత = కలతబడిన; స్వాంతుడు = మనసు కలవాడు; ఐ = అయ్యి; కూఁతుంగౌఁగలించుకొని - కూతున్ = కూతురిని; కౌగలించుకొని = కౌగలించుకొని; చుబుకంబుఁబుడుకుచుఁజెక్కిలిముద్దుగొని - చుబుకంబున్ = గడ్డమును; పుడుకుచున్ = తడవుచూ; చెక్కిలిన్ = చెంపమీద; ముద్దుకొని = ముద్దుపెట్టుకొని; శిరంబు - శిరంబున్ = శిరస్సును; మూర్కొని = వాసనచూసి; ప్రేమాతిరేకంబున - ప్రేమ = ప్రేమ; అతిరేకంబునన్ = అతిశయముచే; బాష్పధారాసిక్తమస్తకంజేసి - బాష్ప = కన్నీటి; ధారా = ధారలచేత; సిక్త = తడసిన; మస్తకన్ = శిరముకలదానిని; చేసి = చేసి; తల్లీ = అమ్మా; పోయివచ్చెదనని - పోయివచ్చెదను = వెళ్ళొస్తాను; అని = అని; చెప్పి = చెప్పి; కర్ధమునిచేతనామంత్రితుండై - కర్దముని = కర్దముని; చేతన్ = చేత; ఆమంత్రితుండు = వీడ్కోలుచెప్పబడినవాడు; ఐ = అయ్యి; నిజభార్యాసమేతంబుగ - నిజ = తన యొక్క; భార్యా = భార్యతో; సమేతంబుగన్ = సహా; రథంబెక్కి - రథంబున్ = రథమును; ఎక్కి = ఎక్కి; సపరివారుండై - సపరివారుండు = పరివారముతో కూడినవాడు; ఐ = అయ్యి;

3-793-చ.| తరళతరంగవీచి - తరళ = మెరుస్తున్న; తరంగ = అలల; వీచి = కదలికలతో; సముదంచితబిందుసరస్సరస్వతీసరిదరవిందతుందిలలసత్తరుతీర - సముదంచిత = చక్కగానొప్పారుతున్న; బిందుసరస్

= బిందుసరోవరము; సరస్వతీ = సరస్వతి అనెడి; సరిత్ = నది అందలి; అరవింద = పద్మములుతో; తుందిల = నొగసైన; లసత్ = చక్కటి; తరు = చెట్ల; తీర = సమీపమున; నివాస = నివసిస్తున్న; **సన్మునీశ్వరనికరాశ్రమాకలిత** - సత్ = మంచి; ముని = మునులలో; ఈశ్వర = శ్రేష్ఠుల; నికరన్ = సమూహములయొక్క; ఆశ్రమ = ఆశ్రమములందు; కలిత = కలిగిన; **సంపదలంగనుఁగొంచు** - సంపదలన్ = ఐశ్వర్యములను; కనుగొంచున్ = చూస్తూ; వేడ్క = కుతూహలము; **ముప్పిరిగొననేగెనాత్మపుటభేదన** - ముప్పిరిగొనన్ = పెనగొనగా {ముప్పిరిగొను - మూడు పురులు కలగి పెనవేసుకొనిపోయిన విధము పెన కొనుట}; ఏగెన్ = వెళ్లెను; ఆత్మ = స్వంత; పుట = పట్టణమును; భేదన = పరిష్కరించు; **విస్ఫుటమార్గవర్తియై** - విస్ఫుట = చక్కగాతెలియుచున్న; మార్గ = దారి; వర్తి = పట్టిన వాడు; ఐ = అయ్యి;

3-794-వ.| ఇట్లు = ఈ విదముగ; చనిచని = వెళ్లి; **బ్రహ్మావర్తదేశంబునందు** - బ్రహ్మావర్త = బ్రహ్మావర్తము అనెడి; దేశంబున్ = దేశము; అందున్ = లో;

3-795-సీ.| **ఎందేనిఁదొల్లి** - ఎందేనిన్ = ఎక్కడయితే; తొల్లి = పూర్వము; లక్ష్మీశుండు = విష్ణుమూర్తి {లక్ష్మీశుడు - లక్ష్మీదేవి యొక్క ఈశుడు (భర్త), విష్ణువు}; **యజ్ఞసూకరమూర్తిఁగైకొని** - యజ్ఞసూకర = యజ్ఞవరాహ; మూర్తిన్ = స్వరూపమును; కైకొని = స్వీకరించి; **సరభసముగనొడలు** - సరభసముగన్ = మిక్కిలి వేగముగ; ఒడలు = శరీరము; **జాడించినఁబుడమిపై** - జాడించినన్ = జాడించగా; పుడమి = భూమి; పైన్ = మీద; రాలిన = రాలిపడిన; **రోమజాలంబులు** - రోమ = వెంట్రుకల; జాలంబులున్ = మొత్తములు; **రుచిరహరిత** - రుచిర = మెరయుచున్న; హరిత = ఆకుపచ్చని; **వర్ణమై** - వర్ణము = రంగు కలవి; ఐ = అయ్యి; పొలుపారు = ప్రకాశించుతున్న; **వరకుశకాశమయంబును** - వర = ఉత్తమమైన; కుశ = దర్భలును; కాశ = రెల్లును; మయంబునున్ = నిండినవియును; **యజ్ఞక్రియాకలాప** - యజ్ఞ = యజ్ఞము; క్రియా = చేయుటకైన; కలాప = పనులకు; **యోగ్యంబునై** - యోగ్యంబున్ = తగినదియును; ఐ = అయ్యి; **చాలనొప్పారి** - చాలన్ = అధికముగ; ఒప్పారి = చక్కనిదై; బర్హిస్సు = అగ్ని; సంభవించిన = పుట్టగా; **దాన** - దానన్ = దానితో; **సకలఋషులుఁగ్రతువులొనరించి** - సకల = సమస్తమైన; ఋషులున్ = ఋషులును; క్రతువులు = యజ్ఞములు; ఒనరించి = చేసి;

3-795.1-తే.| **తద్విఘ్నకారులైన** - తత్ = దానికి; విఘ్న = విఘ్నములు; కారులు = కలిగించువారు; ఐన = అయినట్టి; **యసురులంద్రుంచిరట్ల** - అసురులన్ = రాక్షసులను; త్రుంచిరి = సంహరించిరి; అట్ల = ఆ విధముగ; స్వాయంభువుండు = స్వాయంభువుడు; **విష్ణుపరముగ** - విష్ణు = విష్ణుమూర్తి; పరముగన్ = చెందునట్లు; **మఖముగావించి** - మఖమున్ = యజ్ఞమును; కావించి = చేసి; రుచిర = ప్రకాశించునట్టి; మేధ = బుద్ధిబలము; **సెలువొంద** - చెలువొందన్ = ప్రకాశించుతూ; వచ్చి = చేరవచ్చి; **యాత్మీయపురము** - ఆత్మీయ = స్వంత; పురమున్ = పట్టణమును;

3-796-క.| **డాయంజనఁబురజనములుపాయనములుదెచ్చియిచ్చి** - డాయన్ = దగ్గరకు; చనన్ = వెళ్ళగా; పురజనములు = పౌరులు; ఉపాయనములు = కానుకలు; తెచ్చి = తీసుకొచ్చి; ఇచ్చి = ఇచ్చి; **బహుగతుల** - బహు = అనేక; గతులన్ = విధములుగ; నుతుల్ = స్తోత్రములు; **సేయఁగ** - సేయగన్ = చేయగా; **మంగళతూర్యములాయతగతి** -

మంగళతూర్యముల్ = మంగళవాద్యములు; ఆయత = పెద్దవైన; గతిన్ = విధముగ; **మ్రోయఁజొచ్చెనంతఃపురమున్** - మ్రోయన్ = మోగ; చొచ్చెన్ = సాగెను; అంతఃపురమున్ = అంతఃపురమును;

3-797-వ.| ఇట్లు = ఈ విదముగ; ప్రవేశించి = ప్రవేశించి; **తాపత్రయోపశమనంబగు** - తాపత్రయ = తాపత్రయములను {తాపత్రయములు - 1ఆధిభౌతికము 2ఆధ్యాత్మికము 3ఆదిదైవికము అనేమూడుతాపములు}; ఉపశమనంబున్ = అణగునట్లు; అగు = చేయునట్టి; **భగవద్భక్తి** - భగవత్ = భగవంతుని ఎడ ; భక్తిన్ = భక్తి; **వృద్ధిఁబొందించుచుఁబుత్రమిత్రకళత్రసుహృద్బాంధవసహితుండై** - వృద్ధిన్ = పెరుగుటను; పొందించుచు = కలుగజేస్తూ; పుత్ర = పుత్రులు; మిత్ర = మిత్రులు; కళత్ర = భార్య; సుహృత్ = స్నేహితులు; బాంధవ = బంధువులతో; సహితుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **పరమానందంబున** - పరమ = అత్యధికమైన; ఆనందమునన్ = ఆనందముతో;

3-798-మ.| **అతిభక్తింబ్రతివాసరంబును** - అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; ప్రతి = ప్రతి; వాసరంబునున్ = దినమును; **హరివ్యాసంగుఁడై** - హరి = విష్ణుమూర్తి యందు; వ్యాసంగుడు = ఆసక్తి కలవాడు; ఐ = అయ్యి; **మాధవాంకిత** - మాధవ = విష్ణుమూర్తి యందు; అంకిత = అర్పించిన; **గంధర్వవిపంచికాకలితసంగీతప్రబంధానుమోదితుఁడై** - గంధర్వ = గంధర్వ; విపంచి = వీణతో; కలిత = కూడిన; సంగీత = సంగీతములతోను; ప్రబంధ = కావ్యములతోను; అనుమోదితుండు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; **యిష్టవిభూతులందు ననురక్తింబొంద కేప్రొద్దు నచ్యుతసేవైక పారాయణుం డగుచు నస్తోకప్రభావోన్నతిన్** - ఇష్ట = కోరదగిన, అష్టఇష్టులు {అణిమాది - అష్టసిద్ధులు - అణిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము అను ఎనిమిది (8). 1 అణిమ - అణువుగ సూక్ష్మత్వము నందుట, 2 మహిమ - పెద్దగ అగుట, 3 గరిమ - బరువెక్కుట, 4 లఘిమ - తేలికగనౌట, 5 ప్రాప్తి - కోరినది ప్రాప్తించుట, 6 ప్రాకామ్యము - కోరిక తీర్చుట, 7 ఈశత్వము - ప్రభావము చూపగలుగుట, 8 వశిత్వము - వశీకరణము చేయగలుగుట}; విభూతులు = సంపదలు; అందున్ = అందు; అనురక్తిన్ = ఆపేక్షను; పొందక = లేకుండగ; ఏ = ఏ; పొద్దునన్ = సమయములోనైనా; అచ్యుత = విష్ణుమూర్తిని; సేవ = కొలుచుట; ఏక = మాత్రమే; పారాయణుండు = నియమముగ కలవాడు; అగుచున్ = అవుతూ; అస్తోక = అనల్ప; ప్రభావ = మహిమ యొక్క; ఉన్నతిన్ = గొప్పదనముతో;

3-799-మ.| **హరిపాదాంబురుహద్వయార్పిత** - హరి = నారాయణుని; పాద = పాదములు అనెడి; అంబురుహ = పద్మముల {అంబురుహము - అంబువులు (నీరు) అందు పుట్టినది, పద్మము}; ద్వయా = జంటకు; అర్పిత = సమర్పించబడిన; **తులస్యామోదముంగొంచుఁదచ్చరితంబుల్** - తులసి = తులసి యొక్క ; ఆమోదమున్ = పరిమళమును; కొంచున్ = గ్రహించుతూ; తత్ = అతని; చరితంబుల్ = కథలు; **దలపోయుచుంబొగడుచుంజర్చించుచున్** - తలపోయుచూ = గుర్తుచేసుకొంటూ; పొగడుచున్ = కీర్తించుచూ; చర్చించుచున్ = వివరిస్తూ; **వించుఁదత్పరిచర్యావ్యతిరిక్త** - వించున్ = వింటూ; తత్ = అతని; పరిచర్యా = సేవ; వ్యతిరక్త = కాక ఇతరములనైన; **సంసరణసద్ధర్మార్థకామంబులంబరిభూతంబులుసేసి** - సంసరణ = సంసారమునకు చెందిన; సత్ = మంచి; ధర్మ = ధర్మము; అర్థ = అర్థము; కామంబులన్ = కామములను; పరిభూతంబులున్ = తిరస్కరింపబడినవిగ; చేసి = చేసి;

మోక్షపదసంప్రాప్తిక్రియారంభుఁడై - మోక్ష = ముక్తి; పద = పదమును; సంప్రాప్తి = పొందునట్టి; క్రియా = ప్రయత్నములు; ఆరంభుడు = మొదలెట్టినవాడు; ఐ = అయ్యి;

3-800-క.| నిగమార్థగోచరుండనఁదగు - నిగమ = వేద; అర్థ = అర్థముల; గోచరుండు = కనపడువాడు; అనన్ = అనుటకు; తగు = తగిన; హరిచరితప్రసంగతత్పరచిత్తుండగునతనికి - హరి = విష్ణుమూర్తి యొక్క; చరిత = కథలు; ప్రసంగ = ప్రసంగములందు; తత్పర = లగ్నమైన; చిత్తుడు = మనసు కలవాడు; అగు = అయిన; అతని = అతని; కిన్ = కి; స్వాంతరంగములగు - స్వ = తన; అంతరంగములన్ = మనసులో; అగు = జరిగిన; యామములొగినయాతయామములయ్యెన్ - యామముల్ = యామములు; ఒగిన్ = అవశ్యము; అయాత = జరగని; యామముల్ = యామములు; అయ్యెన్ = అయినవి;

3-801-సీ.। వెండియునమ్మేటి - వెండియున్ = ఇంకను; ఆ = ఆ; మేటి = గొప్పవాడు; విష్ణుమంగళకథాకర్ణన - విష్ణు = గోవిందుని; మంగళ = శుభకరమైన; కథా = కథలను; ఆకర్ణన = వినుట; ధ్యానానుగాననుతులు - ధ్యాన = ధ్యానము; అనుగాన = భజనలు; నుతులు = స్తోత్రములు; సలుపుచు - సలుపుచున్ = చేస్తూ; స్వస్వప్నజాగ్రత్సుషుప్తులఁదలఁగించి - స్వ = తన; స్వప్న = స్వప్నావస్థ; జాగ్రత్ = జాగ్రదవస్థ; సుషుప్తులన్ = సుషుప్తావస్థలను; తలగించి = తొలగించుకొని; యా - ఆ = ఆ; పుణ్యతముఁడుదానుజక్రిదాసుఁడుగాన - పుణ్యతముడు = అత్యంతపుణ్యుడు {పుణ్యుడు - పుణ్యతరుడు - పుణ్యతముడు}; తానున్ = తను; చక్రి = విష్ణుమూర్తి యొక్క; దాసుడు = సేవించువాడు; కాన = కనుక; శారీరమానస - శారీర = శరీర సంబంధమైన ; మానస = మానసికమైన; దివ్యమానుషభౌతికవ్యధలనుదగులక - దివ్య = ఆదిదైవిక; మానుష = ఆధ్యాత్మిక; భౌతిక = ఆదిభౌతిక; వ్యధలనున్ = బాధలందు; తగులక = చిక్కుకొనక; సన్మునీంద్రశ్రేణికిఁదగఁదనరు - సత్ = మంచి; ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠుల; శ్రేణిన్ = సమూహమున; కిన్ = కి; తగన్ = తగి; తనరు = అతిశయించు; వర్ణాశ్రమధర్మగతులుదప్పకుండంగ - వర్ణ = వర్ణముల; ఆశ్రమ = ఆశ్రమముల; ధర్మ = ధర్మముల; గతులు = విధానములు; తప్పకుండగ = తేడాలురాకుండా;

3-801.1-తే.। నడపుచుఁదగిలి - నడపుచున్ = నడిపిస్తూ; తగిలి = చక్కగ; సర్వ = సమస్తమైన; భూతహితవృత్తినతుల - భూత = ప్రాణులకు; హిత = మేలుచేయు; వృత్తిన్ = ప్రవర్తనతో; అతుల = సాటిలేని; విఖ్యాతలీలనేకసప్తతి - విఖ్యాత = ప్రసిద్ధిచెందిన; లీలన్ = విధముగ; ఏకసప్తతి = డెబ్బయిఒక్క; యుగములనస్తోకచరితుఁడగుచు - యుగముల్ = యుగములు; అస్తోక = అనల్ప; చరితుడు = ప్రవర్తన కలవాడు; అగుచున్ = అవుతూ; వర్తించె - వర్తించెన్ = జీవించెను; సమ్మోదమతిశయిల్ల - సమ్మోదము = సంతోషము; అతిశయిల్లన్ = పెంపొందగా;

3-802-క.। అని = అని; యమ్మనుచరితము - ఆ = ఆ; మను = మనువు యొక్క; చరితము = కథ; విదురునకమ్మైత్రేయమునివరుఁడు - విదురున్ = విదురురుని; కున్ = కి; ఆ = ఆ; మైత్రేయ = మైత్రేయుడు అను; ముని = మునులలో; వరుడు = ఉత్తముడు; దయతోడన్ - దయ = కృప; తోడన్ = తో; వినిపించి = చెప్పి;

**కర్దమునికథదనరఁగనెఱిఁగింతునని** - కర్దముని = కర్దమునికి; కథ = కథ; తనరగన్ = విజృంభించి; ఎఱిగింతున్ = తెలిపెదను; అని = అని; **ముదంబునఁబలికెన్** - ముదంబునన్ = ముదంబునన్; పలికెన్ = పలికెను;

3-803-వ.| ఇట్లు = ఈ విధముగ; స్వాయంభువుండు = స్వాయంభువుడు; **దేవహూతింగర్దమునికివివాహంబుసేసి** - దేవహూతిన్ = దేవహూతిని; కర్దమున్ = కర్దముని; కిన్ = కి; వివాహంబున్ = వివాహమును; చేసి = చేసి; **మరలిచనినందదనంతరంబ** - మరలి = వెనుకకు; చనిన్ = వెళ్ళిన; తదనంతరంబ = తరువాత; **దేవహూతియుఁబతిభక్తిగలిగి** - దేవహూతియున్ = దేవహూతియును; పతి = పతి ఎడల; భక్తిన్ = భక్తి; కలిగి = కలిగి; **భవునికి** - భవునిన్ = శంకరుని; కిన్ = కి; భవాని = పార్వతీదేవి; **పరిచర్యసేయు** - పరిచర్య = సేవ; చేయున్ = చేసెడి; **తెఱంగునఁబతియ** - తెఱంగునన్ = విధముగ; పతియ = పతియే; **తనకునేఁడుగడయుంగానెఱింగి** - తన = తన; కున్ = కు; ఏడుగడయున్ = దిక్కు; కాన్ = అయి; **యమ్మునీంద్రుని** - ఆ = ఆ; ముని = మునులలో; ఇంద్రునిన్ = శ్రేష్టుని; **చిత్తవృత్తికొలఁది** - చిత్త = మానసిక; వృత్తిన్ = వర్తనను; కొలది = అనుసరించి; **దినదినంబునకు** - దినదినంబున్ = నానాటి; కున్ = కి; **భక్తితాత్పర్యస్నేహంబులు** - భక్తిన్ = భక్తియును; తాత్పర్య = శ్రద్ధయును; స్నేహంబుల్ = ప్రేమయును; **రెట్టింపంబ్రియశుశ్రూషణంబులుగావించుచుననూనతేజోవిరాజిత** - రెట్టింపన్ = ద్విగుణీకృతముకాగా; ప్రియ = ప్రేమపూర్వక; శుశ్రూషణంబులున్ = పరిచర్యలు; కావించుచున్ = చేయుచూ; అనూన = వెలితిలేని; తేజస్ = తేజస్సుతో; విరాజిత = విరాజిల్లునది; **యగుచుఁగామక్రోధదంభలోభాది** - అగుచున్ = అవుతూ; కామ = కామమును; క్రోధ = కోపమును; దంభ = మోసము; లోభ = పిసినారితనమును; ఆది = మొదలగు; **గుణవిరహితయై** - గుణ = గుణములు {షడ్గుణములు - 1కామ 2క్రోధ 3దంభ 4లోభ 5మద 6మాత్సర్యములు}; విరహిత = అసలులేనామె; ఐ = అయ్యి; **శరీరశుద్ధి** - శరీర = దేహ; శుద్ధి = శుభ్రత; వహించి = కలిగి; **మృదుమధుర** - మృదు = మెత్తని; మధుర = తీయని; **వచనరచన** - వచన = మాటల; రచన = కూర్పు కలది; **యై** - ఐ = అయ్యి; **పతిభక్తి** - పతిభక్తిన్ = పతిభక్తిని; **యేమఱక** - ఏమఱక = మరువక; **వర్తింప** - వర్తింపన్ = నడచుచుండగ; **దైవయోగంబునైననుందప్పింప** - దైవ = దేవుని; యోగంబునన్ = సంకల్పమును; ఐనన్ = అయినను; తప్పింపన్ = తప్పించుటకు; **సమర్థుండైన** - సమర్థుండు = చాలినవాడు; ఐనన్ = అయినట్టి; కర్దముండు = కర్దముడు; **నిజసేవాయాసకృశీభూతదేహయై** - నిజ = తన; సేవా = సేవించుటచేత; ఆయాస = శ్రమ వలన; కృశీభూత = చిక్కిపోయినది; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **దేవహూతిం గరుణాతరంగితాపాంగుండై** - దేవహూతిన్ = దేవహూతిని; కరుణా = దయతో; తరంగిత = తొణకిసలాడుతున్న; అపాంగుడు = కటాక్షములు కలవాడు; ఐ = అయ్యి; కనుంగొని = చూసి; **మంజుభాషణంబులనిట్లనియె** - మంజు = ఇంపైన; భాషణంబులన్ = మాటలతో; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-804-ఉ.| **మానితధర్మమార్గమహిమస్ఫుట** - మానిత = గౌరవింపదగిన; ధర్మ = ధర్మబద్ధమైన; మార్గ = విధానములను అవలంబించుటచేత; మహిమ = గొప్పదనము; స్ఫుట = ప్రాప్తించిన; **భూరితపస్సమాధి విద్యానిభృతాత్మయోగ సముపార్జిత** - భూరి = అత్యధికమైన {భూరి - ఒకటి (1) తరువాత 34 సున్నాలు కల సంఖ్య అదే కోటైతే తరువాత ఏడు (7)

సున్నాలే}; తపస్ = తపస్సు; సమాధి = సమాధి; విద్యా = విద్య వలన; నిభృత్ = నిశ్చలమైన; ఆత్మయోగ = ఆత్మయోగమును; సముపార్జిత = సంపాదించిన; విష్ణుకటాక్షలబ్దశోభానఘ - విష్ణు = గోవిందుని; కటాక్ష = కడగంటిచూపు వలన; లబ్ద = లభించిన; శోభ = ప్రకాశము; అనఘ = పుణ్యము; దివ్యభోగబహుభద్రవితానములస్మదీయ - దివ్య = దివ్యమైన; భోగ = భోగములు; బహు = అనేకములైన; భద్ర = శుభములు; వితానముల్ = అనేకములు; అస్మదీయ = నా యొక్క; సేవానిరతిన్ - సేవా = సేవించుట యొక్క; నిరతిన్ = నిష్ఠవలన; లభించునవారణనిత్తును - లభించున్ = దొరకును; అనివారణన్ = తప్పకుండగ; ఇత్తున్ = ఇచ్చెదను; దివ్యదృష్టియున్ = దివ్యదృష్టినికూడ;

3-805-తే.| నెలఁత - నెలత = స్త్రీ; తద్దివ్యదృష్టినన్నియును - తత్ = ఆ; దివ్యదృష్టిన్ = దివ్యదృష్టి వలన; అన్నియునున్ = సమస్తమును; నీకుఁగానవచ్చు - నీకున్ = నీకు; కానవచ్చున్ = కనబడును; విలోకింపు = చూడుము; కమలపత్రనయనుబొమముడి - కమలపత్రనయనున్ = విష్ణుమూర్తి యొక్క {కమలపత్రనయనుడు - కమల (తామర) పత్ర (ఆకు)ల వంటి నయనుడు (కన్నులు ఉన్నవాడు) , విష్ణువు}; బొమ = కనుబొమలను; ముడిన్ = ముడిచినంత; మాత్రన = మాత్రముచేత; నాశమందునితరమగు - నాశము = నాశనము; అందున్ = అగును; ఇతర = ఇతరములైన; తుచ్ఛభోగంబులేమిసెప్ప - తుచ్ఛ = నీచమైన; భోగంబులున్ = భోగముల విషయము; ఏమి = ఏమి; చెప్పన్ = చెప్పాలి;

3-806-సీ.| అనుపమరాజ్యదర్పాంధచేతస్కులై - అనుపమ = సాటిలేని; రాజ్య = రాజ్య సంపదతో కలిగిన; దర్ప = గర్వము వలన; అంధ = గుడ్డిదైన; చేతస్కులు = మనసుకలవారు; ఐ = అయ్యి; పాపవర్తనులైన - పాప = పాపపు; వర్తనులు = నడతలు కలవారు; ఐనన్ = అయినట్టి; పార్థివులకు - పార్థివుల్ = రాజులు {పార్థివులు - పృథు (భూమి)కి ప్రభువులు, రాజులు}; ధృతిఁబొందరాని - ధృతిన్ = కష్టపడినను; పొందరాని = పొందలేని; యీ - ఈ = ఈ; దివ్యభోగంబులు - దివ్య = గొప్ప; భోగంబులున్ = భోగములను; నీదు = నా యొక్క; పాతివ్రత్యనిష్ఠఁజేసి - పాతివ్రత్య = పాతివ్రత్యము యొక్క {పాతివ్రత్యము - పతియే వ్రతము (నియమము)గ కలిగి నడచుట }; నిష్ఠన్ = నేర్పు; చేసి = వలన; సంప్రాప్తములునయ్యె - సంప్రాప్తములు = చక్కగా లభించినవి; అయ్యెన్ = అయినవి; సమత - సమతన్ = చక్కగ; భోగింపుము = అనుభవించుము; కార్యసిద్ధియునగుగాక - కార్యసిద్ధియునున్ = సార్థకతయును; అగున్ = కలుగు; కాక = గాక; నీకుననుటయునతివయుననుపమ - నీకున్ = నీకు; అనుటయున్ = అని పలికిన; అతివయున్ = ఆమెకూడ; అనుపమ = సాటిలేని; యోగమాయావిచక్షణవిభుండైన - యోగమాయా = యోగమాయ యందు ; విచక్షణ = మిక్కిలినేర్పు ఉండుటలో; విభుండు = శ్రేష్ఠుడు; ఐనన్ = అయినట్టి; కర్దమునిఁగనుంగొని - కర్దమునిన్ = కరందముని; కనుంగొని = చూసి;

3-806.1-తే.| విగతాధియుననపాంగ - విగత = పోయిన; ఆధియును = వ్యధ కలదియును; అపాంగ = కడకంట; కలితలజ్జానతాస్యపంకజయునగుచు - కలిత = కలిగిన; లజ్జ = సిగ్గుచే; ఆనత = వంచిన; అస్య = శిరస్సు అను; పంకజయున్ = పద్మము కలదియును; అగుచూ = అవుతూ; వినయ = వినమ్రతయును; సౌహార్దములఁజేసి - సౌహార్ధములన్ = చనువుల; చేసి = వలన; విహ్వలంబులయిన - విహ్వాలంబుల్ = పరవశమైనది; అయిన = అయినట్టి;

పలుకులఁబతికినిట్లనియెఁబ్రీతి - పలుకులన్ = మాటలతో; పతి = భర్త; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; ప్రీతిన్ = ప్రేమతో;

3-807-వ.| అనఘా = పుణ్యుడ; యమోఘయోగమాయావిభుండవు - అమోఘ = తిరుగులేని; యోగమాయా = యోగమాయా విద్య యందు; విభుండవు = శ్రేష్టుడవు; సమర్థుండవునయిన - సమర్థుండవు = మంచి నేర్పు కలవాడవు; అయిన = అయినట్టి; నీ = నీ; యందునీ - అందున్ = అందు; ఈ = ఈ; యనుపమదివ్యభోగంబులుగలుగుటనిక్కంబని - అనుపమ = సాటిలేని; దివ్య = గొప్ప; భోగంబులున్ = భోగములు; కలుగుట = ఉండుట; నిక్కంబున్ = తథ్యము; అని = అని; యెఱుంగుదు - ఎఱుంగుదున్ = తెలియుదును; భవత్సంగతినన్నియు - భవత్ = నీతోడి; సంగతిన్ = సమాగమముచేత; అన్నియున్ = అన్నీ; నాకుంగలుగునయినను - నాకున్ = నాకు; కలుగున్ = లభించును; అయినను = అయినప్పటికిని; దేవా = ప్రభూ; నీవానతిచ్చిన - నీవు = నీవు; ఆనతి = అనుజ్ఞ; ఇచ్చిన = ఇచ్చిన; సంతానపర్యంతంబైన - సంతాన = సంతానము; పర్యతంబున్ = కలుగకుండువరకు; ఐనన్ = అయినట్టి; శరీర = శరీరములు; సంగమసమయంబు - సంగమ = కలియు; సమయంబున్ = సమయమును; చిత్తంబునందలంచి - చిత్తంబునన్ = మనసులో; తలంచి = తలచుకొని; భవదంగసంగమంబుఁగృపసేసి - భవత్ = నీ యొక్క; అంగ = శరీమును; సంగమంబున్ = కలియుటను; కృపసేసి = దయచేసి; మన్నింపుము = గౌరవింపుము; భవదీయ సంయోగవాంఛాపరతం గృశీభూతం బయిన - భవదీయ = నీతోడి; సంయోగ = సమాగమ; వాంఛా = వాంఛకు; పరతన్ = వశమగుటచే; కృశీభూతంబున్ = చిక్కిపోయినది; అయిన = అయినట్టి; యీ - ఈ = ఈ; దేహంబేవిధంబున - దేహంబున్ = శరీరమును; ఏ = ఏ; విధంబునన్ = విధముగ; మజ్జనభోజనపాన - మజ్జన = స్నానము చేయు; భోజన = తిను; పాన = తాగు; సుఖంబులంబరితుష్టింబొందునట్టి - సుఖంబులన్ = సుఖములను; పరితుష్టిన్ = తృప్తిని; పొందున్ = పొందును; అట్టి = అటువంటి; మన్మనోరథంబుఁదీర్ప - మత్ = నా యొక్క; మనోరథంబున్ = మనసులోని కోరికను; తీర్పన్ = తీర్చుటకు; రతిరహస్య - రతి = కామక్రీడ యందలి; రహస్య = మెలుకువులు; ప్రకాశంబగు - ప్రకాశంబు = తెలియునవి; అగు = అయినట్టి; కామశాస్త్రప్రకారంబుపశిక్షించి - కామశాస్త్ర = కామశాస్త్రముల; ప్రకారంబునన్ = ప్రకారము; ఉపశిక్షించి = నేర్పి; యందులకునుచితంబులయిన - అందుల = దాని; కున్ = కి; ఉచితంబులున్ = తగినట్టివి; అయిన = అయిన; వివిధాంబరాభరణమాల్యానులేపనమందిరారామప్రముఖ - వివిద = అనేక రకములైన; అంబర = వస్త్రములు; ఆభరణ = ఆభరణములు; మాల్య = పూల మాలలు; అనులేపన = మైపూతలు; మందిర = గృహములు; ఆరామ = తోటలు; ప్రముఖ = మొదలగు; నిఖిల = సమస్తమైన; వస్తువిస్తారంబుగావించి - వస్తు = వస్తువులు; విస్తారంబున్ = ఎక్కువగా; కావించి = కలుగజేసి; నన్నుంగరుణింపుము - నన్నున్ = నన్ను; కరుణింపుము = దయచేయుము; అనిననమ్మహాత్ముండు - అనినన్ = అనగా; ఆ = ఆ; మహాత్ముండు = గొప్పవాడు; నిజయోగమాయాబలంబునందత్క్షణంబ - నిజ = తన; యోగమాయా = యోగమాయ యొక్క; బలంబునన్ = శక్తి వలన; తత్క్షణంబ = వెంటనే;

3-808-సీ.| **దివ్యమణిస్తంభదీప్తిఁజెన్నొందుచు** - దివ్య = గొప్ప; మణి = మణులుతాపిన; స్తంభ = స్తంభముల; దీప్తిన్ = కాంతులతో; చెన్నొందుచున్ = అందమును పొందుచూ; **మరకతస్థలముల** - మరకత = గరుడపచ్చలు తాపిన; స్థలముల = నడవల; **మహిమదనర** - మహిమన్ = గొప్పదనాలు; తనరన్ = అతిశయించగ; **వరవజ్రకుడ్యకవాటశోభితములై** - వర = శ్రేష్ఠమైన; వజ్ర = వజ్రముల తాపిన; కుడ్య = గోడలు; కవాట = ద్వారములుచే; శోభితముల్ = శోభించుతున్నవి; ఐ = అయ్యి; **విద్రుమదేహళీవీథులమరఁ గొమరొప్పనవశాత కుంభ కుంభములపై** - విద్రుమ = పగడాలు తాపిన ; దేహళీ = గుమ్మముల; వీథుల = వరుసల యొక్క; అమరన్ = అమరికల; కొమర = అందము; ఒప్పన్ = ఒప్పుతుండగా; నవ = కొత్త; శాత = బంగారు; కుంభ = గుండ్రని; కుంభముల = కుంభముల; పై = మీద; **హరినీలశకలవిస్ఫురణ** - హరినీల = ఇంద్రనీలముల; శకల = ముక్కలు; విస్ఫురణన్ = తళుకులతో; **మెఱయఁదగఁబద్మరాగంపు** - మెఱయన్ = మెరుస్తుండగా; తగన్ = చక్కటి; పద్మరాగంపు = పద్మరాగముల; **మొగడలఁజెలువొందు** - మొగడలన్ = మొగ్గలతో; చెలువ = అందము; పొందున్ = చెందు; **వైడూర్యవలభులు** - వైడూర్య = వైడూర్యపు; వలభులు = చూరులు; **వన్నెఁజూపఁదరళతర** - వన్నెన్ = సొగసులు; చూపన్ = కనిపిస్తుండగ; తరళతర = తళతళలాడుతున్ {**తరళము - తరళతరము - తరళతమము**};

3-808.1-తే.| **ధూతకేతుపతాకలొలయ** - ధూమకేతుపతాకలు = తోకచుక్కజండాలు; ఒలయన్ = చుట్టుకుపోతుండగ; **మంజుశింజత్సమంచితమధుపకలిత** - మంజు = మనోహరమైన; శింజత్ = ఝంకారములతో; సమంచిత = ఒప్పుతున్న; మధుప = తుమ్మెదలతో; కలిత = కూడినట్టి; **సురుచిరాలంబమానప్రసూనరాజిమాలికలనొప్పు** - సురుచిర = చక్కటి కాంతివంతమై; ఆలంబమాన = వేలాడగట్టబడిన; ప్రసూనరాజి = పూల; మాలికలన్ = మాలలతో; ఒప్పు = చక్కనైన; **వివిధగృహాళిఁదనరి** - వివిధ = అనేకవిధములైన; గృహాళిన్ = గదులతో; తనరి = అతిశయించి;

3-809-క.| **మఱియును** - మఱియునున్ = ఇంకనూ; **దుకూలచీనాంబర** - దుకూల = సున్నితమైన బట్టలు; చీనాంబర = పట్టుబట్టలు; **కౌశేయాది** - కౌశేయ = పట్టుచీరలు; ఆది = మొదలగు; **వివిధపటపరివృత** - వివిధ = రకరకముల; పట = వస్త్రములచే; పరివృత = పరుచుకొన్న; మందిర = మందిరములు; **సుభగాకారంబై** - సుభగ = మనోహర; ఆకారంబున్ = ఆకారముకలవి; ఐ = అయ్యి; **యరుదార** - అరుదారన్ = అపురూపమైన; విచిత్ర = చక్కటి చిత్రములు కల ; **పట్టికాలంకృతమై** - పట్టికా = చట్రములతో; అలంకృతము = అలంకరింపబడినది; ఐ = అయ్యి;

3-810-మ.| **లలితోద్యానవనాంత** - లలిత = అందమైన; ఉద్యాన = ఉద్యాన; వన = వనముల; అంత = లోపల; **సంచరణలీలాలోలహంసాళి** - సంచరణ = సంచరిస్తూ; లీలన్ = విలాసముగ; ఆలోల = తిరుగుతున్న; హంస = హంసల; ఆళి = వరుసలును; కోకిల = కోకిలలు; **పారావతచక్రవాకశుకకేకీ వ్యూహమంచత్సముత్కలికం గృత్రిమపక్షులన్** - పారావత = పావురములును; చక్రవాక = చక్రవాకములును; శుక = చిలుకలును; కేకి = నెమళ్ళ; వ్యూహమున్ = బారులతోటి; అంచత్ = రచింపబడిన; సముత్కలికన్ = చక్కటి ఉత్సాహముగ; కృత్రిమ = చేయబడిన బొమ్మల; పక్షులన్ = పక్షులతో; **నిజవిహంగశ్రేణియంచుంగుతూహలియై** - నిజ = నిజమైన; విహంగ = పక్షుల; శ్రేణిన్ = సమూహము;

అంచున్ = అనుకొనుచూ; కుతూహలి = కుతూహలము కలవి; ఐ = అయ్యి; **పల్కుచునాడుచుండుఁబ్రతిశాఖారోహణవ్యాప్తులన్** - పల్కుచున్ = కూయుచూ; ఆడుచున్ = ఆడుతూ; ఉండున్ = ఉండును; ప్రతి = అన్ని; శాఖా = కొమ్మలపైకి; ఆరోహణ = ఎక్కుట; వ్యాప్తులన్ = పొందుటలో;

3-811-వ.| **వెండియు** - వెండియున్ = మరియు;

3-812-క.| **ఘనసౌధాంతరశయ్యాసన** - ఘన = పెద్ద; సౌధ = మేడల; అంతర = లోపల; శయ్య = పడకలు; ఆసన = ఆసనములు; **కేళీగేహ** - కేళీ = క్రీడా; గేహ = గృహములు; **కృతకజగతీధర** - కృతక = కృత్రిమ; జగతీ = లోకములలో; ధరన్ = కలిగి ఉండు; **శోభన** - శోభనన్ = శోభిల్లుట కల; **చంద్రకాంతచారుభవన** - చంద్రకాంత = చలువరాళ్ళ; చారు = అందమైన; భవన = భవనములును; **ఫలభరితావనీజవంతములగుచున్** - ఫల = పండ్లతో; భరిత = నిండిన; అవనీజ = చెట్లును {అవనీజములు - అవని (భూమి) యందు జములు (పుట్టినవి), చెట్లు}; వంతములు = కలవి; అగచున్ = అవుతూ;

3-813-క.| **సకలర్తుశోభితంబును** - సకల = అన్ని; ఋతు = ఋతువులందును; శోభితంబునున్ = శోభను కలిగి ఉండుటయును; **సకలశుభావహము** - సకల = సమస్తమైన; శుభ = శుభములను; ఆవహమును = కలిగించునదియును; **సకలసంపత్కరమున్** - సకల = సమస్తమైన; సంపత్ = సంపదలను; ఆకరమున్ = నివాసమైనదియును; **సకలోపభోగయోగ్యము** - సకల = అన్ని; ఉపభోగ = విధములైన భోగములను; యోగ్యమును = అనుభవించుటకు తగినదియును; **సకలేప్సితకామదంబు** - సకల = సమస్తమైన; ఈప్సిత = కోరిన; కామదంబును = కోరికలను తీర్చునదియును; **సదలంకృతమున్** - సత్ = మంచిగ; అలంకృతమున్ = అలంకరింపబడినదియును;

3-814-వ.| **అగుచునొప్పు** - అగుచున్ = అవుతూ; ఒప్పు = చక్కగ ఉండే; **దివ్యవిమానంబుఁగల్పించి** - దివ్య = గొప్ప; విమానంబున్ = విమానమును; కల్పించి = సృష్టించి; తదీయ = దానియందు; **సుషమావిశేష** - సుషమా = మనోజ్ఞమైన; విశేష = ప్రతేకతలు; **విచిత్రంబులు** - విచిత్రంబులున్ = విచిత్రములును; నిర్మించిన = సృష్టించిన; **తానునుఁదెలియంజాలని** - తానునున్ = తానుకూడ; తెలియన్ = తెలిసికొన; చాలని = లేని; **యద్భుత** - అద్భుత = ఆశ్చర్య; **కర్మంబులైన** - కర్మంబులు = పనులు; ఐన = కలిగిన; **విమానంబు** - విమానంబున్ = విమానమును; **దేవహూతికింజూపినంజూచి** - దేవహూతి = దేవహూతి; కిన్ = కి; చూపి = చూపించి; **యమ్ముద్దియ** - ఆ = ఆ; ముద్దియ = అమాయకురాలు; **సంతసింపకుండుట** - సంతసింపక = సంతోషించకుండ; ఉండుట = ఉండుట; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **సర్వభూతాంతరాశయాభిజ్ఞుండును** - సర్వ = సమస్తమైన; భూత = జీవుల; అంతర = లోని; ఆశయ = మక్కువలను; అభిజ్ఞుండు = అర్థము చేసికొనువాడు; **సంతుష్టాంతరంగుండునునైనగర్దముండిట్లనియె** - సంతుష్ట = సంతృప్తి చెందిన; అంతరంగుండు = మనసుకలవాడు; ఐన = అయినట్టి; కర్దముండు = కర్దముడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-815-తే.| అతివ = స్త్రీ; **భగవత్కృతంబుననఖిలమంగళాకరంబునగుచు** - భగవత్ = భగవంతునిచే; కృతంబుననున్ = నిర్మించబడినదియును; అఖిల = సమస్తమైన; మంగళ = శుభములకు; ఆకరంబునున్ = నివాసమును; అగు = అయిన; ఈ = ఈ; **జలాశయమునఁదవిలిగ్రుంకిన** - జలాశయమునన్ = సరోవరమున {జలాశయము - జలమునకు ఆశ్రయము ఐనది, సరస్సు}; తవిలి = పూని; క్రుంకినన్ = మునిగినచో; **జంతువితానములకుఁ గామ్యఫలసిద్ధి సేకుఱుఁగాన** - జంతు = జీవుల; వితానములకున్ = సమూహములకు; కామ్య = కోరిన; ఫల = ఫలితముల; సిద్ధి = సిద్ధించుట; చేకూఱున్ = జరుగును; కాన = కావున; నీవు = నీవు;

3-816-క.| **ఇజ్జలములనతిభక్తినిమజ్జనమొనరించి** - ఈ = ఈ; జలములన్ = నీటిలో; అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; మజ్జనము = స్నానము; ఒనరించి = చేసి; **యీ** - ఈ = ఈ; **విమానము** - విమానమున్ = విమానమును; వేడ్కన్ = ఇష్టపూర్వకముగ; లజ్జావతి = అతివ {లజ్జావతి - లజ్జ (సిగ్గు) కలామె, స్త్రీ}; **యెక్కవే** - ఎక్కవే = ఎక్కుము; **యని** - అని = అని; **బుజ్జనమొనరంగఁగర్దముఁడు** - బుజ్జనము = లాలనము; ఒనరన్ = ఒప్పగా; కర్దముడు = కర్దముడు; **పల్కుటయున్** - పల్కుటయును = పలుకుటను;

3-817-వ.| విని = విని; **యాకువలయాక్షి** - ఆ = ఆ; కువలయాక్షి = స్త్రీ {కువలయాక్షి - కువలయము (కలువరేకు)ల వంటి కన్నులు ఉన్నామె (స్త్రీ)}; **పతిసేవాయాసమలినాంబరయు** - పతి = భర్త యొక్క; సేవా = సేవించుట యందలి; ఆయాస = శ్రమ వలన; మలిన = మాసిన; అంబరయు = వస్త్రములు కలదియును; **వేణీభూతశిరోజయు** - వేణీ = జటలు; భూత = కట్టిన; శిరోజయున్ = కేశములు కలదియును; **ధూళిధూసరితాతికృశీభూతాంగయు** - ధూళి = ధూళిచేత; దూసరిత = మాసిన; అతి = మిక్కిలి; కృశీభూత = కృశించిపోయిన; అంగయున్ = దేహముకలదియును; **శబలస్తనయునై** - శబల = వివర్ణమైన; స్తనయున్ = కుచములు కలదియును; ఐ = అయ్యి; **బిందుసరోవరంబుఁబ్రవేశించి** - బిందుసరోవరంబునన్ = బిందుసరోవరములో; ప్రవేశించి = ప్రవేశించి; **తజ్జలంబులఁగ్రుంకులిడు** - తత్ = దాని; జలంబులన్ = నీటిలో; క్రుంకులిడు = స్నానముచేయు; **సమయంబునఁదద్వాఃపూరమధ్యంబున** - సమయంబునన్ = సమయములో; తత్ = ఆ; ద్వా = నీటి; పూరః = ప్రవాహము; మధ్యంబునన్ = మధ్యలో; **రుచిరసూక్ష్మాంశుకధారిణులుఁ గిశోరవయఃపరిపాకశోభితలు నుత్పలగంధులునగు** - రుచిర = కాంతులీను; సూక్ష్మ = చిన్నచిన్న; అంశుక = వస్త్రములు; ధారిణులు = ధరించినవారు; కిశోర = కిశోర {కిశోరవయస్సు - బాల్యమునకును యౌవనమునకును మధ్య వయసు}; వయస్ = వయస్సుతో; పరిపాక = యుక్తమైన; శోభితలును = శోభ కలవారును; ఉత్పల = కలువపూల; గంధులున్ = వాసనలు కలవారును; అగు = అయిన; **కన్యాసహస్రంబులు** - కన్యకా = కన్యకల; సహస్రంబులున్ = సమూహములు; **దేవహూతింగనుంగొని** - దేవహూతిన్ = దేవహూతిని; కనుంగొని = చూసి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి;

3-818-క.| తరుణీ = వనిత {తరుణి - తరణ వయసున ఉన్నామె, స్త్రీ}; **సంచితధర్మాచరణలమగు** - సంచిత = చక్కటి; ధర్మ = ధర్మములను; ఆచరణలము = ఆచరించువారము; అగు = అయిన; మేము = మేము; **నీకు** - నీకున్ = నీకు; **సదమలభక్తింబరిచర్యసేయనేర్తుము** - సదమల = స్వచ్ఛమైన; భక్తిన్ = భక్తితో; పరిచర్య = సేవ; చేయన్ = చేయుటను;

నేర్తుము = నేర్చినవారము; కరుణాకలితేక్షణములఁగనుగొనుమమ్ముఁన్ - కరుణా = దయతో; కలిత = కూడిన; ఈక్షణములన్ = చూపులతో; కనుగొనుము = చూడుము; మమ్మున్ = మమ్ములను;

3-819-సీ.| అని = అని; పల్కిడాసి - పల్కి = పలికి; డాసి = సమీపించి; యయ్యతివకునభ్యంజనోద్వర్తనములు - ఆ = ఆ; అతివ = స్త్రీ; కున్ = కి; అభ్యంజన = తలంటు; ఉద్వర్తనములు = నలుగుపెట్టుటలు; పెంపొనరఁజేసి - పెంపొనరన్ = అతిశయించునట్లు; చేసి = చేసి; మలయజకర్పూరమహితవాసిత - మలయజ = చందనమును; కర్పూర = కర్పూరముల; మహిత = గొప్ప; వాసిత = వాసనకల; హేమకలశోదకంబుల - హేమ = బంగారు; కలశ = పాత్రలందలి; ఉదకంబులన్ = నీటితో; జలకమార్చి - జలకము = స్నానము; ఆర్చి = చేయించి; ధవళవస్త్రంబులఁదడియొత్తి - ధవళ = తెల్లని; వస్త్రంబులన్ = బట్టలతో; తడి = తడిని; ఒత్తి = తుడిచి; సర్వాంగధూపంబులొసఁగి - సర్వ = అన్ని; అంగ = అవయవములకును; ధూపంబులున్ = ధూపములను; ఒసగి = పట్టి; కస్తూరి - కస్తూరిన్ = కస్తూరిని; యలది - అలది = రాసి; మంజుశింజన్మణిమంజీర కింకిణీకలరావ కలిత మేఖలలు - మంజు = మనోహరముగ; శింజని = శబ్దములుచేయు; మణి = మణులద్దిన; మంజీర = అందెలు; కింకిణీ = గజ్జెల; కలరావ = గలగలశబ్దములు; కలిత = కలిగిన; మేఖలలు = వడ్డాణములు; రత్నఖచితతాటంక - రత్న = రత్నములు; ఖచిత = తాపిన; తాటంక = చెవపోగులు;

3-819.1-తే.| ముద్రికాకంకణాది - ముద్రికా = ఉంగరములు; కంకణ = గాజులు; ఆది = మొదలగు; సముచితానర్ఘ - సముచిత = తగిన; అనర్ఘ = వెలలేని; హేమభూషణములొసఁగి - హేమ = బంగారు; భూషణములు = ఆభరణములు; ఒసగి = ఇచ్చి; భవ్యమాల్యానులేపనాంబరములిచ్చి - భవ్య = శుభకరములైన; మాల్య = మాలలు; అనులేపన = మైపూతలు; అంబరములున్ = వస్త్రములును; ఇచ్చి = ఇచ్చి; షడ్రసోపేత - షడ్ = ఆరు (6) {షడ్రసములు - షడ్రుచులు, 1తీపి 2 కారము 3పులుపు 4 ఉప్పదనము 5వగరు 6 చేదు}; రస = రుచులతో; ఉపేత = కూడిన; వివిధాన్నసమితిఁదనిపి - వివిధ = అనేకరకములైన; అన్న = ఆహార; సమితిన్ = సమూహములతో; తనిపి = తృప్తిపరచి;

3-820-వ.| మఱియుంగనకపాత్రరచితంబులయిన - మఱియున్ = ఇంకను; కనక = బంగారు; పాత్ర = పాత్రలలో; రచితంబులు = తయారుచేసినవి; అయిన = అయినట్టి; కర్పూరనీరజనంబులిచ్చి - కర్పూర = కర్పూర; నీరాజనములు = హారతులు; ఇచ్చి = ఇచ్చి; రుచిరాసనంబునఁగూర్చుండఁబెట్టి - రుచిర = కాంతివంతమైన; ఆసనంబునన్ = ఆసనమునందు; కూర్చుండబెట్టి = కూర్చోబెట్టి; దర్పణంబుసేతికిచ్చినందత్ప్రతిఫలిత - దర్పణంబున్ = అద్దమును; చేతి = చేతి; కిన్ = కి; ఇచ్చినన్ = ఇవ్వగ; తత్ = దానిలో; ప్రతిఫలిత = ప్రతిబింబిస్తున్న; నిజదేహంబుగనుంగొని - నిజ = తన; దేహంబునున్ = శరీరమును; కనుంగొని = చూసి; కర్దముని = కర్దముని; మనంబునందలంచిననతండునుంగన్యకాసహస్రంబునుదత్క్షణంబునఁదన - మనంబునన్ = మనసులో; తలంచినన్ = తలచుకొనగానే; అతండునున్ = అతడును; కన్యకా = కన్యకల; సహస్రంబునున్ = సమూహములును; తత్క్షణంబునన్ = తత్క్షణమే; తన = తన యొక్క; సన్నిధినుండుటంజూచి - సన్నిధిన్ = సమీపమున; ఉండుటన్ = ఉండుటను; చూచి = చూసి; నిజభర్తృయోగమాయాప్రభావంబునకునద్భుతంబునొందె - నిజ = తన; భర్తృ = భర్త యొక్క; యోగమాయా =

యోగమాయయొక్క; ప్రభావంబున్ = గొప్పదనమున; కున్ = కు; అద్భుతంబున్ = ఆశ్చర్యమును; పొందె = పొందెను; **అంతఁగర్దముండునుంగృతస్నానయైన** - అంతన్ = అంతట; కర్దముండునున్ = కర్దముడు కూడ; కృత = చేసిన; స్నాన = స్నానము కలది; ఐన = అయినట్టి; **దేవహూతింగనుంగొని** - దేవహూతిన్ = దేవహూతిని; కనుంగొని = చూసి; **వివాహంబునకు** - వివాహంబున్ = పెండ్లి; కున్ = కి; **ముందటనేనందంబునందనరుచుండెనా** - ముందటన్ = ముందు; ఏ = ఏ; చందంబునన్ = విధముగ; తనరుచున్ = అతిశయించి; ఉండె = ఉండెనో; ఆ = ఆ; **చందంబునంజెన్నొందుచుండుటకు నానందభరితుండై** - చందంబునన్ = విధముగ; చెన్ను = అందమును; పొందుచున్ = కలిగి; ఉండుట = ఉండుట; కున్ = కు; ఆనంద = ఆనందముతో; భరితుండు = నిండినవాడు; ఐ = అయ్యి; భార్యా = భార్యతో; **సహితంబుగఁదత్కన్యకాసహస్రంబుగొలువ** - సహితంబుగన్ = కలిసి; తత్ = ఆ; కన్యకా = కన్యకల; సహస్రంబు = సమూహము; కొలువన్ = సేవిస్తుండగ; **నిజవిమానారూఢుండై** - నిజ = తన; విమాన = విమానమును; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **తారాగణపరివృత** - తారా = తారకల; గణ = గణములుచే; పరివృత = చుట్టబడిన; **రోహిణీయుక్తుండగు** - రోహిణీ = రోహిణితో; యుక్తుండు = కూడినవాడు; అగు = అయినట్టి; **సుధాకరుండునుంబోలెనొప్పుచుఁదదనంతరంబ** - సుధాకరుఁడునున్ = చంద్రుని; పోలెన్ = వలె; ఒప్పుచున్ = చక్కగఉండి; తదనంతరంబ = తరవాత;

3-821-చ.| **చిరశుభమూర్తియమ్ముని** - చిర = మిక్కిలి; శుభ = శుభముల; మూర్తి = రూపము కలవాడు; ఆ = ఆ; ముని = ముని; **యశేషదిగీశవిహారయోగ్యమున్** - అశేష = సమస్తమైన; దిక్ = దిక్కులకు; ఈశ = పతులకు; విహార = విహరించుటకు; యోగ్యమున్ = తగనదియును; **సురుచిరమందగంధవహశోభితమున్** - సురు = చలిస్తూ; చిర = ఎక్కవ సమయము ఉండు; మంద = పిల్ల; గంధవహ = వాయువులచే; శోభితమున్ = శోభిల్లుతున్నదియును; **నికటప్రధాతు** - నికట = సమీపమందలి; ప్రధాతు = చక్కటి ధాతువులతో కూడిన; నిర్ఝర = సెలయేటి; **సరిదంబు** - సరిత్ = ప్రవాహపు; అంబు = నీటి; **శీతలతుషారముసై** - శీతల = చల్లని; తుషారమున్ = తుంపరలుకలదియును; ఐ = అయ్యి; తనరారు = అతిశయించు; **మేరుకందరమునకేగి** - మేరు = మేరు; కంధరమున్ = పర్వతమున; కున్ = కు; ఏగి = వెళ్ళి; **దేవవనితాయుతుఁడైన** - దేవ = దేవతా; వనితా = స్త్రీలతో; యుతుడు = కూడినవాడు; ఐన = అయినట్టి; **కుబేరుచాడ్పునన్** - కుబేరు = కుబేరుని; చాడ్పునన్ = విధముగ;

3-822-వ.| మఱియును = ఇంకను;

3-823-మ.| **అమరోద్యానవనప్రదేశములు** - అమరు = ఒద్దికైన; ఉద్యానవన = ఉద్యానవన; ప్రదేశములున్ = స్థలములు; **నవ్యారామభూముల్** - నవ్య = కొత్త; ఆరామ = విశ్రాంతి; భూముల్ = స్థలములు; **దళత్కుముదాంభోజ** - దళత్ = వికసిస్తున్న; కుముద = పద్మములు; అంభోజ = కలువలు తోను; **విభాసిమానససరఃకూలంబులున్** - విభాసిమాన = ప్రకాశిస్తున్న; మానససరస్ = మానససరోవరము యొక్క; కూలంబులున్ = తీరములును; **మంజుకుంజములుంజైత్రరథంబు** - మంజు = మనోహరమైన; కుంజములున్ = పొదరిండ్లును; చైత్రరథంబున్ =

కుబేరునితోటయును; విస్ఫురిత = ప్రకాశవంతమైన; విస్రంభంబునంజూచె - విస్రంభంబునన్ = సరదాతో; చూచెన్ = చూసెను; నెయ్యమునంగర్దమయోగి - నెయ్యమునన్ = ఇంపుగ, చక్కగ; కర్దమ = కర్దముడు అను; యోగి = యోగి; కామగవిమానారూఢుఁడై - కామగ = కామగమనముకల; విమాన = విమానము; ఆరూఢుడు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; చెచ్చెరన్ = శీఘ్రముగ;

3-824-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; సమస్తభూభాగంబును - సమస్త = సమస్తమైన; భూ = భూమండలము యొక్క; భాగంబునున్ = భాగములను; వాయువేగంబునంగలయంగ్రుమ్మరి - వాయు = వాయువుతో సమానమైన; వేగంబునన్ = వేగముతో; కలయన్ = కలియ; క్రుమ్మరి = తిరిగి; నిఖిల = సమస్తమైన; వైమానికలోకంబునతిశయించి - వైమానిక = విమానయానము చేయువారి; లోకంబున్ = సమస్తమును; అతిశయించి = మించి; లోకంబులంజరించె - లోకంబులన్ = లోకములందు; చరించెన్ = తిరిగెను; మోక్షదాయకుండుఁదీర్థపాదుండునగు - మోక్షదాయకుండున్ = గోవిందుడు {మోక్షదాయకుండు - మోక్షము (ముక్తిని) దాయకుండు (ఇచ్చువాడు), విష్ణువు}; తీర్థపాదుండునున్ = గోవిందుడు {తీర్థపాదుడు - తీర్థము పాదమున కలవాడు, విష్ణువు}; అగు = అయినట్టి; పుండరీకాక్షుని = గోవిందుని {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మములు) వంటి కన్నులు కలవాడు , విష్ణువు}; సన్నుతించి = చక్కగ స్తోత్రములు చేసి; సేవించు = సేవించే; పుణ్యాత్ములకుంబొందరాని - పుణ్యాత్ముల్ = పుణ్యాత్ముల; కున్ = కి; పొందరాని = పొందలేని; పదార్థములుగలవే - పదార్థములు = వస్తువులు; కలవే = కలవా ఏమి; ఇట్లు = ఈ విధముగ; కర్దముండు - కర్దముండు = కర్దముడు; దేవహూతికి - దేవహూతిన్ = దేవహూతి; కిన్ = కి; నిఖిల = సమస్తమైన; ధరాచక్రంబంతయుఁజూపి - ధరాచక్రము = భూమండలము; అంతయున్ = అంతా; చూపి = చూపించి; మరల = మరల; నిజనివాసంబునకుంజనుదెంచి - నిజ = తన; నివాసంబున్ = నివాసమున; కున్ = కు; చనుదెంచి = వచ్చి; కామకేళీవినోదాత్మికయైయున్న - కామ = మన్మథ; కేళిన్ = కేళి; వినోద = వినోదించు; ఆత్మక = మనసు కలామె; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; భార్యనుపలక్షించి - భార్యన్ = భార్యను; ఉపలక్షించి = ఉద్దేశించి; రతిప్రసంగంబుగైకొని - రతి = సంభోగమునకై; ప్రసంగంబున్ = చేరుట; కైకొని = స్వీకరించి; బహు = అనేక; వత్సరంబులొక్కముహూర్తంబుగా - వత్సరంబుల్ = సంవత్సరములు; ఒక్క = ఒక; ముహూర్తంబు = ముహూర్తము; కాన్ = అన్నట్లు; జరుపుచునన్యోన్య - జరుపుచూ = నడపుచూ; అన్యోన్య = ఒకరినొకరు; సరసావలోకనంబుల - సరస = సరసమైన; అవలోకనంబులన్ = చూపులతోను; సముచితాలింగన - సముచిత = తగిన; ఆలింగన = కౌగలింతలు; సంభాషణంబులంగాలనిరూపణంబుసేయనేరక - సంభాషణంబులన్ = కబుర్లాడుకొనుట యందు; కాల = కాలమును; నిరూపణంబున్ = లెక్కించుట; చేయన్ = చేయ; నేరక = లేక; శతవత్సరంబులు - శత = వంద; వత్సరంబులున్ = సంవత్సరములు; గడపి = గడిపి; తదనంతరంబ - తదనంతరంబ = తరువాత;

3-825-క.| మునివరుఁడొకనాఁడిమ్ములఁదన - ముని = మునులలో; వరుడు = ఉత్తముడు; ఒక = ఒక; నాడు = దినమున; ఇమ్ములన్ = అనుకూల్యముగ; తన = తన యొక్క; నిజదేహంబు - నిజ = స్వంత; దేహంబున్ = దేహమును; నవవిధంబులుగావించి - నవ = తొమ్మిది ( 9); విధంబులన్ = విధములుగ; కావించి = చేసి;

నయంబునఁదద్వీర్యముఁదన - నయంబునన్ = చక్కగా; తత్ = అతని; వీర్యమున్ = వీర్యమును; తన = తన; సతిగర్భమున - సతి = భార్య యొక్క; గర్భమునన్ = గర్భములో; నవవిధంబుగ - నవ = తొమ్మిది (9); విధంబుగ = విధములుగ; నిలిపెన్ = నిలిపెను;

3-826-క.| అది = ఆ; కారణంబుగాఁబెంపొదవిన - కారణంబుగాన్ = కారణముచే; పెంపొదవిన = మహిమ చెందిన; మునివలన - ముని = ముని; వలనన్ = వలన; దేవహూతియుఁగూఁతుల్ - దేవహూతియున్ = దేవహూతి కూడ; కూతుల్ = పుత్రికలను; ముదమునఁగనెఁదొమ్మండ్రన్ - ముదమునన్ = సంతోషముతో; కనెన్ = కనినది; తొమ్మండ్రను = తొమ్మిదిమందిని (9); ముదితయు - ముదితయున్ = ఆమెకూడ; మది - మదిన్ = మనసున; సంతసించె - సంతసించెన్ = సంతోషించినది; మునివరుఁడంతన్ - ముని = మునులలో; వరుడు = ఉత్తముడు; అంతన్ = అంతట;

3-827-తే.| సన్యసింపగగోరిన - సన్యసింపన్ = సన్యాసింపవలెనని; కోరిన = అనుకొనుచుండ; సతి = భార్య; యెఱింగి - ఎఱింగి = తెలిసికొని; యాత్మఁబొడమిన - ఆత్మన్ = మనసున; పొడమిన = ఉదయించిన; సంతాపమగ్గలింపఁజింత - సంతాపమున్ = వ్యథ; అగ్గలింపన్ = అధికమై; చింత = బాధ, బెంగ; వాటిల్లఁజెక్కిటఁజేయిసేర్చి - వాటిల్లన్ = కలుగగా; చెక్కిటన్ = చెంపకు; చేయి = చెయ్యి; చేర్చి = చేర్చి; పదములను = పాదములను; నేల - నేలన్ = నేల మీద ; వ్రాయుచుఁబలికెఁబతికి - వ్రాయుచున్ = రాస్తూ; పలికెన్ = పలికెను; పతి = భర్త; కిన్ = కు;

3-828-సీ.| అనఘ = పుణ్యుడ; సంతాన = సంతానము కలుగు; పర్యంతంబు - పర్యంతంబున్ = వరకు; ననుఁగూడి - ననున్ = నన్ను; కూడి = కలిసి; వర్తింతుననుచుఁబూర్వమునఁబలికి - వర్తింతును = నడచుదును; అనుచున్ = అని; పూర్వమునన్ = ఇంతకు పూర్వము; పలికి = పలికి; కూఁతులనిచ్చితి - కూతులన్ = కుమార్తెలను; ఇచ్చితి = ఇచ్చితివి; కొమరారనిప్పుడీ - కొమరార = మనోజ్ఞమగనట్లు; ఇప్పుడు = ఇప్పుడు; ఈ = ఈ; తరుణులు = స్త్రీలు; పతులునుదమకుఁదార - పతులును = భర్తలును; తమకున్ = తమంతట; తార = తామే; యరసి - అరసి = చూసుకొని; వర్తింతురోయని - వర్తింతురో = పోతారేమో; అని = అని; భీతినొందెదఁగావుననీ - భీతిన్ = భయమున్; పొందెదన్ = పడుతున్నాను; కావున = అందుచేత; ఈ = ఈ; పుత్రికలకుఁదగిన - పుత్రికల్ = కూతుర్ల; కున్ = కి; వరుల - వరులన్ = భర్తలను; సంపాదించి = తీసుకొచ్చి; పరిణయంబులుసేసి - పరిణయంబున్ = వివాహమును; చేసి = చేసి; తత్త్వసంహిత - తత్త్వసంహితన్ = ఆత్మవిద్యను; నాకుఁదవిలి - నాకున్ = నాకు; తవిలి = పూని; తెలుపు = తెలిపెడి;

3-828.1-తే.| సుతునిఁగృపసేసి - సుతునిన్ = పుత్రుని; కృపసేసి = దయచేసి; ననుఁగావు - ననున్ = నన్ను; కావు = కాపాడు; సుజనవినుత - సుజన = మంచివారిచే; వినుత = చక్కగ స్తుతింపబడువాడ; యర్థి - అర్థిన్ = కోరి; సంసారదుఃఖంబునపనయింపనర్హుఁడవు - సంసార = సంసారము అను; దుఃఖంబున్ = దుఃఖమును; అపనయంబున్ = పోగొట్టుటకు; అర్హుండవు = చాలినవాడవు; నీవ = నీవే; కావె = కదా; మోహమున నింతకాల మూరకపోయెనేగతియు - మోహమునన్ = వ్యామోహమువలన; ఇంత = ఇంత; కాలమున్ = కాలమును; ఊరకన్ = ఉత్తినే; పోయెన్ = గడచిపోయినది; ఏ = ఏ విధమైన; గతియున్ = మార్గమును; లేక = లేకనే;

3-829-చ.| ఉపరతి = విరక్తి; **పుట్టె** - పుట్టెన్ = కలిగినది; వైవాహిక = సంసారిక; **సుఖోపగతానుభవంబులందు** - సుఖ = సుఖములను; ఉపగత = పొందెడి; అనుభవములు = అనుభవముల; అందున్ = అందు; **మున్చపలతఁగామభోగరతిసంగముఁగోరి** - మున్ = పూర్వము; చపలతన్ = చపలత వలన; కామ = కోరికలు; భోగ = భోగములు; రతిన్ = సంభోగమందు; సంగమున్ = కలయుటను; కోరిన్ = కోరి; **మహాత్మ** - మహాత్మా = గొప్పవాడ; **నిన్నునచ్చఁపుఁదలపొప్పగాఁదెలియఁజాలక** - నిన్నున్ = నిన్ను; అచ్చపు = అసలైన; తలపున్ = జ్ఞానము; ఒప్పగన్ = ఒప్పి ఉన్నట్లు; తెలియన్ = తెలిసికొన; చాలక = లేక; **యేవరించుటన్** - ఏన్ = నేను; వరించుటన్ = వివాహము చేసికొనుట; **భవత్కృప** - భవత్ = నీ యొక్క; కృపన్ = దయవలన; **ఫలియించె** - ఫలియించెన్ = ఫలించినది; ముక్తి = ముక్తి; **నినుఁగేవలభక్తి** - నినున్ = నిన్ను; కేవల = ఏకాగ్రమైన; భక్తిన్ = భక్తితో; **భజింపఁగల్గదే** - భజింపన్ = కొలిచిన; కల్గదే = కలగదా ఏమి;

3-830-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-831-చ.| **సమమతినొప్పు** - సమ = సరియగు; మతిన్ = విధముగ; ఒప్పు = చక్కగ ఉండు; **సత్పురుషసఖ్యము** - సత్ = మంచి; పురుష = పురుషులతోడి; సఖ్యము = స్నేహము; **సద్గతి** - సద్గత్ = ముక్తిని; **కారణంబు** - కారణంబున్ = కలిగించునది; **నీచమతివిలోల** - నీచమున్ = అధమమైనది; అతి = మిక్కిలి; విలోలన్ = చంచలమైనది; **దుష్పురుషసఖ్యము** - దుష్ = చెడ్డ; పురుష = పురుషులతోడి; సఖ్యము = స్నేహము; **దుర్గతిహేతువంచుఁజిత్తమునఁదలంచి** - దుర్గతి = నరకమునకు; హేతువు = కారణము; అంచున్ = అని; చిత్తమునన్ = మనసులో; తలంచి = అనుకొని; **యోగిజనతానుత** - యోగి = యోగులైన; జనత = జనులచే; నుత = స్తుతింపబడువాడ; **మిమ్ముభజింతుఁబ్రాణిసంగమునఁబుణ్యపాపములుగైకొని** - మిమ్మున్ = మిమ్ములను; భజింతున్ = కొలచెదను; ప్రాణి = జీవులతో; సంగమునన్ = సహవాసము వలన; పుణ్య = పుణ్యమును; పాపములున్ = పాపములును; కైకొని = చేకొని; పొందవె = కలగవా ఏమిటి; **యెట్టివారలన్** - ఎట్టి = ఎటువంటి; వారలన్ = వారినైనా సరే;

3-832-క.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈవిధముగ; **వేదనాభరమున** - వేదనా = బాధ యొక్క; భరమునన్ = భారము నలవ; **మునుకుచుఁబలుకఁగర్దముండుగనుఁగొని** - మునుకుచున్ = సంతాపము చెందుతూ; పలుకన్ = అనగా; కర్దముండు = కర్దముడు; కనుగొని = చూసి; **సరసిజనయనువచనములు** - సరసిజనయను = గోవిందుని {సరసిజనయనుడు - సరసిజము (పద్మము) వంటి నయనుడు (కన్నులు ఉన్నవాడు) ,విష్ణువు}; వచనములున్ = ఆదేశములను; **మది** - మదిన్ = మనసులో; సంస్మరించి = తలచుకొని; **సతికిట్లనియెన్** - సతి = భార్య; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను;

3-833-క.| **మనుసుత** - మను = మనువు యొక్క ; సుత = కూతురా; నీ = నీ యొక్క; **మదిదుఃఖంబునుబొందకుమచిరకాలమున** - మదిన్ = మనసులో; దుఃఖంబున్ = దుఃఖమును; పొందకుము = చెంద

వలదు; అచిర = కొద్ది; కాలమునన్ = కాలములోనే; భగవంతుండనఘుండక్షరుఁడు - భగవంతుండు = నారాయణుడు {భగవంతుడు - విశ్వమునకు భగము (పుట్టుకకు స్థానము) అయినవాడు, విష్ణువు}; అనఘుండు = నారాయణుడు {అనఘుడు - అఘము (పాపము) లేనివాడు, విష్ణువు}; అక్షరుండు = నారాయణుడు {అక్షరుడు - క్షరము (నాశము) లేనివాడు, విష్ణువు}; జనార్దనుఁడు - జనార్దనుడు = నారాయణుడు {జనార్దనుడు - (సమస్త)జనులకును అర్దనుడు (గమ్యమైన వాడు) , విష్ణువు}; భవద్గర్భమందుదగ - భవత్ = నీ యొక్క; గర్భమున్ = కడుపు; అందున్ = లో; తగన్ = అవశ్యము; వసియించున్ = నిలుచును;

3-834-క.| వరనియమవ్రతనిష్టాచరణ - వర = ఉత్తమమైన; నియమ = నియమములు కల; వ్రత = వ్రతములును; నిష్టన్ = శ్రద్ధగా; ఆచరణ = ఆచరించుట యందు; నియుక్తాంతరంగసమధికవై - నియుక్త = నియమింపబడిన; అంతరంగ = అంతరంగము; సమధికవు = అతిశయించిన దానవు; ఐ = అయ్యి; సంభరితతపోధన - సంభరిత = నిండైన; తపస్ = తపస్సు అను; ధన = సంపద; దానస్స్ఫురిత - దానన్ = దాని వలన; స్ఫురిత = కలిగిన; శ్రద్ధానుభక్తిపూర్వముగాఁగన్ - శ్రద్ధ = శ్రద్ధ; అను = అనెడి; భక్తిన్ = భక్తి; పూర్వమున్ = నిండైనది; కాగన్ = అగునట్లు;

3-835-మ.| హరి = గోవిందుని; నారాయణు = నారాయణుని; పాదపద్మములు - పాద = పాదములు అనెడి ; పద్మములున్ = పద్మములను; సమ్యగ్భక్తిఁబూజింపు - సమ్యక్ = చక్కని; భక్తిన్ = భక్తితో; పూజింపు = కొలువుము; తత్పురుషశ్రేష్టుఁడు - తత్ = ఆ; పురుషశ్రేష్టుడు = గోవిందుడు {పురుషశ్రేష్టుడు - పురుషులలో శ్రేష్టుడు , విష్ణువు}; మానసంబున - మానసంబునన్ = మనసులో; భవత్పూజాసుసంప్రీతుడై - భవత్ = నీ యొక్క; పూజన్ = సేవకు; సు = మంచిగా; సంప్రీతుండు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; కరమర్థిందరుణీశిరోమణి - కరము = మిక్కిలి; అర్థిన్ = వేడుకగా; తరుణీ = వనితలలో {తరుణి - తరణమైన వయసులో ఉన్న ఆమె, స్త్రీ}; శిరోమణి = ఉత్తమురాల {శిరోమణి - శిరసున ధరించు రత్నాభరణము వంటిది, ఉత్తమురాలు}; భవద్గర్భస్థుఁడై - భవత్ = నీ యొక్క; గర్భస్తుడు = కడుపునపడ్డవాడు; ఐ = అయ్యి; యుండి - ఉండి = ఉండి; తాఁగరుణంజేయు - తాన్ = తను; కరుణన్ = దయతో; చేయున్ = చేయును; భవన్మనోజనిత - భవత్ = నీ యొక్క ; మనస్ = మనసులో; జనిత = పుట్టిన; శంకాగ్రంథివిచ్ఛేదమున్ - శంకా = సందేహముల; గ్రంథిన్ = ముడుల; విచ్ఛేదమున్ = తొలగించుటను;

3-836-చ.| అనవుడు = అనగా; దేవహూతి = దేవహూతి; హృదయంబున - హృదయంబునన్ = మనసులో; సంతసమంది - సంతసమున్ = సంతోషమును; అంది = పొంది; యమ్మునీంద్రుని - ఆ = ఆ; ముని = మునులలో; ఇంద్రునిన్ = శ్రేష్టుని; వచనక్రమంబునఁబరున్ - వచన = మాటల; క్రమమునన్ = ప్రకారము; పరున్ = గోవిందుని {పరుడు - సర్వమునకును పరమము (ఇతరము) అయిన వాడు , విష్ణువు}; భగవంతుననంతుఁబద్మలోచను - భగవంతున్ = గోవిందుని {భగవంతునడు - విశ్వమునకు భగము (సృష్టి స్థానము) అయిన వాడు , విష్ణువు}; అనంతున్ = గోవిందుని {అనంతుడు - అంతము లేనివాడు, విష్ణువు}; పద్మలోచనున్ = గోవిందుని {పద్మలోచనుడు - పద్మముల వంటి లోచనములు (కన్నులు) ఉన్నవాడు , విష్ణువు}; హరి - హరిన్ = గోవిందుని {హరి - విష్ణువు };

విష్ణునర్చనముసల్పుచునుండఁగఁగొన్నియబ్దముల్ - విష్ణున్ = గోవిందుని; అర్చనముల్ = పూజలు; సల్పుచున్ = చేయుచూ; ఉండగన్ = ఉండగ; కొన్ని = కొద్ది; అబ్దముల్ = సంవత్సరములు; చనునెడ - చనునెడన్ = గడవగా; దానవాంతకుఁడు - దానవాంతకుడు = గోవిందుడు {దానవాంతకుడు - దానవుల (రాక్షసుల)ను అంతకుడు (సంహరించినవాడు), విష్ణువు}; సమ్మతిఁగార్దమమైన - సమ్మతిన్ = అంగీకరించి; కార్దమము = కర్దమునిది; ఐన = అయిన; తేజమున్ = వీర్యమును;

3-837-క.| ధరియించి = తాల్చి; యమ్మునీంద్రుని - ఆ = ఆ; ముని = మునులలో; ఇంద్రునిన్ = శ్రేష్టుని; తరుణీగర్భంబువలన - తరుణీ = భార్య యొక్క; గర్భంబున్ = గర్భము; వలన = అందు; దనుజారి = హరి {దనుజారి - దనుజుల (రాక్షసుల)కు అరి (శత్రువు), విష్ణువు}; శమీతరుకోటరమున - శమీ = జమ్మి; తరు = చెట్టు; కోటరమునన్ = తొర్రలో; వైశ్వానరుఁడుదయించిన - వైశ్వానరుడు = అగ్నిహోత్రుడు; ఉదయించిన = పుట్టిన; విధంబునన్ = విధముగ; జనియించెన్ = పుట్టెను;

3-838-సీ.| అయ్యవసరంబుననాకాశమున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో; ఆకాశమునన్ = ఆకాశములో; దేవతూర్యఘోషంబులుదుములమయ్యె - దేవ = దేవతల; తూర్య = బాజాల; ఘోషంబులు = ధ్వనులు; తుములము = విజృంభించినవి; అయ్యెన్ = అయినవి; నందితదేవతాబృందంబులందంద - నందిత = ఆనందించిన; దేవతా = దేవతల; బృందములు = సమూహములు; అందంద = అక్కడక్కడ; కురిసిరి = కురిపించిరి; మందారకుసుమవృష్టి - మందార = మందార; కుసుమ = పూల; వృష్టి = వాన; గంధర్వకిన్నరగానంబు - గంధర్వ = గంధర్వుల; కిన్నర = కిన్నరల; గానంబున్ = గానములు; వీతెంచెనప్సరోగణము - వీతెంచెన్ = వినిపించెను; అప్సర = అప్సరసల; గణమున్ = సమూహముల; యాటలొప్పె - ఆటలన్ = నాట్యములతో; ఒప్పెను = ఒప్పినవి; వావిరి - వావిరిన్ = మిక్కిలిగా; దిక్కులఁగావిరి - దిక్కులన్ = దిక్కులను; కావిరి = నలుపు, చీకటి; విరిసెనుదవిలి - విరిసెను = విరిగిపోయినది; తవిలి = పూని; వార్ధులకలంతలును - వార్ధులన్ = సముద్రములలో; కలంతలున్ = కలవరపాటులు; మానె - మానెన్ = మానినవి;

3-838.1-తే.| సాధుజనముల - సాధు = సాదువులైన; జనముల = జనుల; మనములు - మనములున్ = మనసులును; సంతసిల్లె - సంతసిల్లెన్ = సంతోషించినవి; హోమవహ్నులు - హోమ = హోమములందలి; వహ్నులు = అగ్నులు; ప్రభలఁజెన్నొంది - ప్రభలన్ = కాంతులతో; చెన్నొంది = చక్కగ; వెలిఁగెఁగుసుమ - వెలిగెన్ = వెలిగినవి; కుసుమ = పువ్వులు; ఫలభరములనొప్పెఁగుజములెల్ల - ఫల = పండ్లు యొక్క; భరములన్ = బరువులతో; ఒప్పెన్ = చక్కగా ఉన్నవి; కుజములు = చెట్లు {కుజములు - కు (భూమి) అందు జములు (పుట్టినవి), వృక్షములు}; ఎల్లన్ = అన్నీ; సర్వసస్యాళి - సర్వ = సమస్తమైన; సస్య = ధాన్యముల; ఆవళి = రాసులు; చెన్నొందె - చెన్నొందెన్ = అందము సంతరించుకొన్నవి; జగతిలోన - జగతి = లోకము; లోనన్ = లో;

3-839-వ.| ఇట్టి = ఇటువంటి; మహోత్సవంబున - మహా = గొప్ప; ఉత్సవంబునన్ = ఉత్సవములో; దేవహూతికిందత్త్వబోధంబుఁగావించుకొఱకుఁదదీయగర్భంబుననుదయించిన - దేవహూతి = దేవహూతి; కిన్ = కి; తత్త్వ = తత్త్వమును; బోధంబున్ = బోధించుట; కావించు = చేయుట; కొఱకున్ = కోసమై; తదీయ = ఆమె; గర్భంబునన్ = కడుపున; ఉదయించిన = పుట్టిన; పరబ్రహ్మస్వరూపుండైన - పరబ్రహ్మస్వరూపుడు = గోవిందుడు {పరబ్రహ్మస్వరూపుడు - పరబ్రహ్మ యొక్క స్వరూపము అయినవాడు , విష్ణువు}; ఐన = అయినట్టి; నారాయణుని - నారాయణునిన్ = హరిని {నారాయణుడు - నారములు (నీరు) అందు వసించువాడు, విష్ణువు}; దర్శించుకొఱకు - దర్శించు = దర్శించుకొనుట; కొఱకున్ = కోసమై; మరీచి = మరీచి; ప్రముఖమునిగణసమేతుండై - ప్రముఖ = మొదలగు ప్రముఖమైన; ముని = మునుల; గణ = సమూహముతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; చతుర్ముఖుఁడుసనుదెంచి - చతుర్ముఖుడు = బ్రహ్మదేవుడు {చతుర్ముఖుడు - చతుర్ (నాలుగు, 4) ముఖములు కలవాడు , బ్రహ్మదేవుడు}; చనుదెంచి = వచ్చి; యమ్మహాత్మునిదర్శించి - ఆ = ఆ; మహాత్మునిన్ = గొప్పవానిని {మహాత్ముడు - గొప్పవాడు. విష్ణువు}; దర్శించి = దర్శించుకొని; కర్దమదేవహూతులంగనుంగొని - కర్దమ = కర్దముడు; దేవహూతులన్ = దేవహూతులను; కనుంగొని = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-840-క.| నుతచరితులార - నుత = స్తుతింపబడిన; చరితులార = నడవడిక కలవారులార; మీరలు - మీరలున్ = మీరు; కృతకృత్యులు = సార్థకజన్ములు; విష్ణుపూజఁగేవలభక్తిన్ - విష్ణు = హరి యొక్క; పూజన్ = పూజలను; కేవల = స్వచ్ఛమైన, ఇతరములేని; భక్తిన్ = అర్చించుటలు; మతి - మతిన్ = మనసులలో; నిష్కపటులరై - నిష్కపటులు = కపటములలేనివారు; ఐ = అయ్యి; చేసితిరి = చేసారు; తదర్చనఫలంబుసేకూఱె - తత్ = ఆ; అర్చన = పూజల; ఫలంబున్ = ఫలితము; చేకూఱెన్ = సమకూరినది; మీకున్ = మీకు;

3-841-క.| శ్రితభయహరణుఁడు - శ్రితభయహరణుడు = నారాయణుడు {శ్రితభయహరణుడు - శ్రిత (ఆశ్రయించినవారి) భయ (భయమును) హరణుడు (హరించువాడు) , విష్ణువు}; మునిజననుతచరితుఁడు = నారాయణుడు {మునిజననుతచరితుడు - మునలగు జనములచే నుత (స్తుతింబడిన) చరితుడు (నడవడిక కలవాడు) , విష్ణువు}; పరుఁడు = నారాయణుడు {పరుఁడు - అతీతుడు, విష్ణువు}; మీ = మీ యొక్క; మనోరథసిద్ధిన్ - మనోరథ = కోరికలు; సిద్ధిన్ = తీరుట; వితతముగఁగావించుటఁజతురత - వితతమున్ = విస్తారముగ; కావించుటన్ = చేయుటచే; చతురతన్ = చక్కగ; మీ = మీ యొక్క; జన్మమింక - జన్మము = జన్మము; ఇంకన్ = మరి; సఫలతఁబొందెన్ - సఫలతన్ = సాఫల్యమును; పొందెన్ = చెందినది;

3-842-క.| వినుడు = వినండి; సకాములునై - సకాములున్ = కోరికలు కలవారు; ఐ = అయ్యి; హరిననుపమభక్తిన్ - హరిన్ = విష్ణుని; అనుపమ = సాటిలేని; భక్తిన్ = భక్తితో; భజించునదె - భజించినన్ = పూజించిన; అదె = అది మాత్రమే; ముక్తికిఁజాలును - ముక్తి = మోక్షము పొందుట; కిన్ = కు; చాలున్ = సరిపోవును; మీ = మీ యొక్క; పుణ్యంబేమని -

పుణ్యంబున్ = పుణ్యమును; ఏమని = ఏమని; **కొనియాడఁగవచ్చు** - కొనియాడగన్ = స్తుతించ; వచ్చున్ = వచ్చును; **నీతికోవిదులార** - నీతి = నీతి యందు; కోవిదులార = మంచి నేర్పరులులార;

3-843-వ.| అని = అని; **పెండియుంగర్దమునిగనుంగొని** - పెండియున్ = మరల; కర్దమునిన్ = కర్దమునిని; కనుగొని = చూసి; **యిట్లను** - ఇట్లు = ఈ విధముగ ; **భవదీయతనూభవలంబ్రకటశీలవ్రతాచారసంపన్నలైన** - భవదీయ = నీ యొక్క; తనూభవలన్ = కూతురులను; ప్రకట = ప్రసిద్ధమైన; శీల = మంచి నడవడిక; వ్రత = నియమములు; ఆచార = ఆచారములు; సంపన్నలు = అధికముగా కలవారు; ఐన = అయినట్టి; **మునివరేణ్యులకుంబెండ్లిసేయుము** - ముని = మునులలో; వరేణ్యల్ = ఉత్తములు; కున్ = కు; పెండ్లి = వివాహము; చేయుము = జరిపించుము; **అట్లయిన** - అట్లు = ఆ విధముగ; అయినన్ = అయినచో; **వారివలనబ్రజాసృష్టి** - వారి = వారి; వలనన్ = వలన; ప్రజా = సంతాన; సృష్టి = సృష్టి; **బహువిధంబుల** - బహు = అనేక; విధంబులన్ = విధములుగ; **వృద్ధింబొందునని** - వృద్ధిన్ = పెరుగుటను; పొందున్ = చెందును; అని = అని; చెప్పి = చెప్పి; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకనూ; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-844-చ.| అనఘ = పుణ్యుడ; **భవత్సుతుండు** - భవత్ = నీ యొక్క ; సుతుండు = కొడుకును; **సముదంచితతేజుఁడునైన** - సముత్ = మిక్కలి; అంచిత = శోభిల్లుతున్న; తేజుండునున్ = తేజస్సు కలవాడును; ఐన = అయినట్టి; **యిమ్మహాత్మునిఁబరమేశునీశునజితున్** - ఈ = ఈ; మహాత్మునిన్ = మహాత్ముడిని; పరమేశున్ = భగవంతుడు {పరమేశుడు - పరమ (అత్యున్నతమైన) ఈశుడు (ప్రభువు) , విష్ణువు}; ఈశున్ = భగవంతుడు {ఈశుడు - ప్రభావము చూపకలవాడు, విష్ణువు}; అజితున్ = భగవంతుడు {అజితుడు - జయింపబడుటకురానివాడు}; **నళినాక్షునమేయునచ్యుతున్** - నళినాక్షున్ = భగవంతుడు {నళినాక్షుడు - నళినము (పద్మము)లవంటి అక్షుడు (కన్నులు ఉన్నవాడు), విష్ణువు}; అమేయున్ = భగవంతుడు {అమేయుడు -మేయము (మేర, ఇంతని చెప్పుటకు) లేనివాడు, విష్ణువు}; అచ్యుతున్ = భగవంతుడు {అచ్యుతు - చ్యుతము (పడుట) లేనివాడు, విష్ణువు}; **ఘనునిననంతునాద్యునవికారునక్షరుఁగాఁదలంపుమీ** - ఘనునిన్ = భగవంతుడు {ఘనుడు - గొప్పవాడు , విష్ణువు}; అనంతున్ = భగవంతుడు {అనంతుడు - అంతము లేనివాడు, విష్ణువు}; ఆద్యున్ = భగవంతుడు {ఆద్యుడు - ఆది (మొదటి) నుండి ఉన్నవాడు, విష్ణువు}; అవికారున్ = భగవంతుడు {అవికారుడు - వికారములు (మార్పులు) లేని వాడు , విష్ణువు}; అక్షరున్ = భగవంతుడు {అక్షరుడు - క్షరము (నాశము) లేనివాడు, విష్ణువు}; కాన్ = అగునట్లు; తలంపుమీ = తెలుసుకొనుము; **ఘనుఁడు** - ఘనుడున్ = భగవంతుడు {ఘనుడు - గొప్పవాడు , విష్ణువు}; **సమస్తచేతననికాయహృదీప్సితదాయిగావునన్** - సమస్తచేతననికాయహృదీప్సితదాయి = భగవంతుడు {సమస్తచేతననికాయహృదీప్సితదాయి - సమస్తమైన చేతనుల (జీవుల) నికాయము (సమూహాము)లకును హృద (హృదయములకు) దీప్సిత (కోరికను) దాయి (ఇచ్చువాడు), విష్ణువు}; కావునన్ = అగుటవలన;

3-845-సీ.| మానితజ్ఞానవిజ్ఞానయోగంబులుననునుపాయంబులనొనరఁజేసి - మానిత = గౌరవింపదగిన; జ్ఞాన = జ్ఞానము {జ్ఞానము - పరవిద్య, ఆధ్యాత్మికమైన విషయములను తెలుపునది}; విజ్ఞానము = విజ్ఞానము {విజ్ఞానము - అపరవిద్య, అవిద్య, లౌకిక విషయములను తెలుపునది }; యోగంబులున్ = యోగములును; అను = అనెడి; ఉపాయంబులన్ = ఉపాయములను; ఒనరన్ = కలుగునట్లు; చేసి = చేసి; యలవుమైఁ గర్మజీవులనుద్ధరించుటకొఱకు నమ్మహితాత్మకుఁడు - అలవుమై = సామర్థ్యముచేత; కర్మజీవులన్ = మానవులను {కర్మజీవులు - కర్మబద్ధులైన జీవులు , మానవులు}; ఉద్ధరించుట = ఉద్ధరించుట; కొఱకున్ = కోసము; ఆ = ఆ; మహిత = గొప్ప; ఆత్మకుడు = ఆత్మకలవాడు; సమగ్ర = చక్కటి; హాటకరుచిజటాజూటుండు - హాటక = బంగారు; రుచి = రంగు కల; జటాజూటుండు = జటలు చుట్టుకుపోయి ఉన్నవాడు; సత్ఫుల్లపంకజనేత్రుండు - సత్ = మంచిగ; ఫుల్ల = వికసించిన; పంకజ = పద్మము వంటి {పంకజము - పంక (నీటి) లో జము (పుట్టినది), పద్మము}; నేత్రుడు = కన్నులు కలవాడు; పద్మవజ్రహలకులిశాంకుశలలితరేఖాంకితచరణతలుండును - పద్మ = పద్మము; వజ్ర = వజ్రము; హల = నాగలి; కులిశ = అంకుశ; లలిత = చక్కటి; రేఖా = గీతలచే; అంకిత = అలంకరింపబడిన; చరణతలుండును = అరికాలు కలవాడును; సత్త్వగుణుఁడునగుచునిప్పుడు - సత్త్వగుణుడును = సత్త్వగుణము కలవాడును; అగుచున్ = అవుతూ; ఇప్పుడు = ఇప్పుడు;

3-845.1-తే.| సరసీరుహాక్షి = నారాయణుడు {సరసీరుహాక్షి - సరసీరుహము (పద్మముల) వంటి అక్షి (కన్నులుకలవాడు) , విష్ణువు}; నీదు = నీ యొక్క; గర్భమందుదయించెను - గర్భమున్ = కడుపు; అందున్ = లో; ఉదయించెను = పడెను; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; నీకుఁదత్త్వబోధంబుఁగావించుఁదావకీన - నీకున్ = నీకు; తత్త్వ = తత్త్వ జ్ఞానమును; బోధంబున్ = బోధించుటను; కావించున్ = చేయును; తావకీన = నీ యొక్క; హృదయసంగతసంశయమెల్లఁబాపు - హృదయ = మనసున; సంగత = ఉన్నట్టి; సంశయము = సందేహము; ఎల్లన్ = సమస్తమును; పాపు = తొలగించును;

3-846-వ.| మఱియును = ఇంకనూ;

3-847-క.| నుతికెక్కి = పేరుపొంది; సిద్ధగణసేవితుఁడై - సిద్ధ = సిద్ధుల; గణ = సమూహముచే; సేవితుండు = కొలువబడినవాడు; ఐ = అయ్యి; ఘనసాంఖ్యయోగవిలసితతత్త్వస్థితి - ఘన = మహనీయమైన; సాంఖ్యయోగ = సాంఖ్యయోగముచే; విలసిత = ప్రకాశించే; తత్త్వస్థితిన్ = తత్త్వస్థితిలో; నిరతుఁడగుచుఁగపిలాఖ్యతఁదనరిచరించునీ - నిరతుడు = నిష్టకలవాడు; అగుచున్ = అవుతూ; కపిల = కపిలుడు అను; ఆఖ్యాతన్ = పేరుతో; తనరి = ప్రసిద్ధుడై; చరించున్ = వర్తించును; ఈ = ఈ; జగత్త్రయమెల్లన్ - జగత్త్రయమున్ = ముల్లోకములు {ముల్లోకములు - 1భూలోకము 2భువర్లోకము 3సువర్లోకము}; ఎల్లన్ = అంతటను;

3-848-క.| అని = అని; పలికి = చెప్పి; యమ్మరీచింగని - ఆ = ఆ; మరీచిన్ = మరీచిని; కని = చూసి; యుద్వాహార్థమునిచి - ఉద్వాహన్ = వివాహము; అర్థమున్ = కోసము; ఉనిచి = ఉంచి; కమలజుఁడంతందననందనులగు - కమలజుండు = బ్రహ్మదేవుడు {కమలజుడు - కమలమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; అంతన్ = అంతట; తన = తన

యొక్క; నందనులు = పుత్రులు; అగు = అయిన; **నారదసనకాదులఁగూడి** - నారద = నారదుడు; సనక = సనకుడు; ఆదులన్ = మొదలగవారిని; కూడి = కలిసి; **యాత్మసదనముకరిగెన్** - ఆత్మ = స్వంత; సదనమున్ = నివాసమున; కున్ = కు; అరిగెన్ = వెళ్ళెను;

3-849-వ.| **అంతనాకర్దముండుగమలసంభవచోదితుండగుచు** - అంతన్ = అంతట; ఆ = ఆ; కర్దముండున్ = కర్దముడు; కమలసంభవ = బ్రహ్మదేవునిచే; చోదితుడు = ప్రేరేపింపబడినవాడు; అగుచున్ = అవుతూ; **యథోచితంబుగానాత్మీయ** - యథోచితంబుగాన్ = తగినవిధముగా; ఆత్మీయ = తనయొక్క; **దుహితుల** - దుహితులన్ = కూతుర్లకు; **వివాహంబుసేయందలంచి** - వివాహంబున్ = వివాహమును; చేయన్ = చేయవలెనని; తలంచి = అనుకొని; **మరీచికింగళ** - మరీచి = మరీచి; కిన్ = కి; కళ = కళ; **యనుకన్యకనునత్రికిననసూయనునంగిరసునకు** - అను = అను; కన్యకను = కన్యను; అత్రి = అత్రి; కిన్ = కి; అనసూయను = అనసూయను; అంగిరసున్ = అంగిరసుని; కున్ = కి; **శ్రద్ధనుబులస్త్యునకు** - శ్రద్ధను = శ్రద్ధను; పులస్త్యున్ = పులస్త్యుని; కున్ = కి; **హవిర్భువునుబులహునకుగతినిగ్రతువునకు** - హవిర్భువును = హవిర్భువును; పులహున్ = పులహున; కున్ = కి; గతిని = గతిని; క్రతువున్ = క్రతువున; కున్ = కి; **శాంతినింగా** - శాంతినిన్ = శాంతిని; కాన్ = అగునట్లు; **నిజకులాచారసరణింబరిణయంబుగావించిన** - నిజ = తన; కుల = వంశ; ఆచార = ఆచారముల; సరణిన్ = విధముగ; పరిణయంబున్ = వివాహమును; కావించినన్ = చేసిన; **వారునుగృతదానపరిగ్రహులునుగర్దమకృతసంభావనాసంభావితులగుచునతనిచేతననుజ్ఞాతులై** - వారునున్ = వారు కూడ; కృత = చేసిన; దాన = దానమును; పరిగ్రాహులునున్ = తీసుకొన్నవారును; కర్దమ = కర్దమునిచే; కృత = చేయబడిన; సంభావన = గౌరవములచే; సంభావితులున్ = ఆదరింపబడినవారు; అగుచున్ = అవుతూ; అతని = అతని; చేతన్ = వద్ద; అనుజ్ఞాతులు = వీడ్కోలు పొందినవారు; ఐ = అయ్యి; **జాయాసహితులగుచు** - జాయా = భార్యతో; సహితులు = కూడినవారు; అగుచున్ = అవుతూ; **నిజాశ్రమభూములకుంజనిరి** - నిజ = తమ; ఆశ్రమ = ఆశ్రమములు ఉన్న; భూముల్ = ప్రదేశములు; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; **అంతంగర్దముండు** - అంతన్ = అంతట; కర్దముండున్ = కర్దముడు; **దేవోత్తముండగు** - దేవోత్తముండు = భగవంతుడు {దేవోత్తముడు - దేవుళ్ళలో ఉత్తముడు, విష్ణువు}; అగు = అయిన; **విష్ణుండుదన** - విష్ణుండు = విష్ణుమూర్తి; తన = తన యొక్క; **మందిరంబుననవతరించి** - మందిరంబునన్ = గృహమున; అవతరించి = అవతారముధరించి; వసించి = నివసించి; **యుంటందనచిత్తంబుననెఱింగి** - ఉంటన్ = ఉండుటను; చిత్తంబునన్ = మనసులో; ఎఱింగి = తెలిసి; **వివిక్తస్థలంబునకుంజని** - వివిక్త = ఒంటరి; స్థలంబున్ = ప్రదేశమున; కున్ = కు; చని = వెళ్ళి; **యచ్చటఁగపిలునికి** - అచ్చటన్ = అక్కడ; కపిలున్ = కపిలుని; కిన్ = కి; **వందనబాచరించి** - వందనము = నమస్కారము; ఆచరించి = చేసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-850-సీ.| చతురాత్మ = చాతుర్యముకలవాడ; **వినుమాత్మకృతములైనట్టి** - వినుము = వినుము; ఆత్మ = తాము; కృతములు = చేసికొన్నవి; ఐనట్టి = అయినట్టి; **యమంగళభూతకర్మంబులనెడి** - అమంగళ = చెడుగా; ఆభూత =

పరిణమించునట్టి; కర్మంబులన్ = పనులు; అనెడి = అనే; **దావాగ్నిశిఖలచే** - దావాగ్ని = కారుచిచ్చు {దావాగ్ని - దావము (అడవి) అందలి అగ్ని , కారుచిచ్చు}; శిఖలు = మంటల; చేన్ = వలన; **దందహ్యమానులైనట్టి** - దందహ్యమానులు = కాలిపోతున్నవారు; ఐనట్టి = అయినట్టి; **జీవులుదుదముట్టలేక** - జీవులున్ = ప్రాణులు; తుదముట్టలేక = ఆర్పివేయలేక; పాయక = బయటపడలేక; **సంసారబద్ధులై** - సంసార = సంసారమునకు; బద్ధులు = కట్టబటినవారు; ఐ = అయ్యి; **యుందురు** - ఉందురు = ఉంటారు; **తద్భవహేతుభూతంబులయిన** - తత్ = ఆ; భవ = సంసారమునకు; హేతు = కారణ; భూతంబులు = అంశములు; అయిన = అయినట్టి; **సకలదేవతలుఃబ్రసన్నులునగుదురు** - సకల = సమస్తమైన; దేవతలునున్ = దేవతలును; ప్రసన్నులు = ప్రసన్నమైనవారు; అగుదురు = అవుతారు; **బహుజన్మపరిచితప్రాప్తయోగచిరసమాధితపోనిష్ఠచే** - బహు = అనేక; జన్మ = జన్మములనుండి; పరిచిత = తెలిసి; ప్రాప్త = పొందిన; యోగ = యోగముల యొక్క; చిర = అధికమైన; సమాధి = సమాధియును; తపస్ = తపస్సు యొక్క; నిష్ఠ = నిష్ఠలు; చే = వలన;

3-850.1-తే.| వివిక్త = ఒంటరి; **దేశముల** - దేశములన్ = ప్రదేశములందు; **యోగిజనములు** - యోగి = యోగులైన; జనములు = జనులు; **ధృతులనే** - ధృతులన్ = ధారణలచే; ఏ = ఏ; **మహానుభావు** - మహానుభావున్ = గొప్పవానిని; **విలోకింతురట్టి** - విలోకింతురు = దర్శించెదరో; అట్టి = అటువంటి; దివ్య = దివ్యమైన; **పురుషరత్నంబ** - పురుష = పురుషులలో; రత్నంబ = రత్నము వంటివాడా; నా = నా యొక్క; **యింటఃబుట్టితీవు** - ఇంటన్ = ఇంటిలో; పుట్టితివి = జన్మించితివి; ఈవున్ = నీవు;

3-851-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **సంసారచక్ర** - సంసార = సంసారము అనెడి ; చక్రన్ = చక్రమున; **పరిభ్రామ్యమాణులమగుచు** - పరిభ్రామ్యమాణులు = గిరగిరతిరుగుచున్నవారము; అగుచున్ = అవుతూ; **గ్రామ్యులమయిన** - గ్రామ్యులము = మోటమనుషులము; అయిన = అయినట్టి; మా = మా యొక్క; **వర్తనంబులను** - వర్తనంబులున్ = ప్రవర్తనలను; గణింపక = లెక్కింపక; **మదీయగృహంబునం బూర్వంబునం బ్రతిశ్రుతంబులైన** - మదీయ = మా యొక్క ; గృహంబునన్ = ఇంటిలో; ప్రతిశ్రుతంబులు = చక్కగా వినబడినవి; ఐన = అయినట్టి; భవదీయ = నీ యొక్క; **వాక్యంబులుదప్పకుండననుగ్రహింపనుదయించితని** - వాక్యంబులున్ = మాటలను; తప్పకుండన్ = తప్పకుండ; అనుగ్రహింపను = అనుగ్రహించుటకై; ఉదయించితి = అవతరించితివి; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరియు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-852-క.| **తలపోయఃగనప్రాకృత** - తలపోయగన్ = విచారించి చూసిన; అప్రాకృత = ప్రకృతికి అతీతమైన; **బలయుక్తచతుర్భుజాది** - బల = శక్తితో; యుక్త = కూడిన; చతుర్భుజ = చతుర్భుజుడు; ఆది = మొదలగు; **భవదవతారంబులు** - భవత్ = నీ యొక్క ; అవతారంబులున్ = అవతారములు; **నీకనురూపములై** - నీకున్ = నీకు; అనురూపములు = ఉపరూపములు; ఐ = అయ్యి; **పొలుపొందుంగాదె** - పొలుపొందున్ = చక్కనగును; కాదె = కదా; పరమపురుష = అత్యున్నమైనపురుషుడ; మహాత్మా = గొప్పవాడ;

3-853-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-854-క.| **అనయము** - అనయమున్ = అవశ్యము; **భవదీయాశ్రితజనసంరక్షణముకొఱకు** - భవదీయ = నీ యొక్క; ఆశ్రిత = ఆశ్రయించిన; జన = జనులను; సంరక్షణము = చక్కగ రక్షించుట; కొఱకున్ = కోసమై; **సమ్మతితోఁదాల్చిన** - సమ్మతి = అంగీకారము; తోన్ = తోటి; తాల్చిన = ధరించిన; **మానవరూపంబులుననురూపములయ్యెఁగాదె** - మానవ = మానవుల; రూపంబులునున్ = రూపములును; అను = ఉప; రూపములు = రూపములు; అయ్యెన్ = అయినవి; కాదె = కదా; హరి = విష్ణుమూర్తి; **నీకెప్పుడున్** - నీకున్ = నీకు; ఎప్పుడున్ = ఎల్లప్పుడును;

3-855-క.| **సుమహితతత్త్వజ్ఞానార్థము** - సుమహిత = మిక్కిలిగొప్పదైన; తత్త్వ = తత్త్వము గురించిన; జ్ఞాన = జ్ఞానమును; అర్థమున్ = కోరి; **విద్వజ్జనగణంబుదవిలి** - విద్వత్ = విద్వాంసులు అయిన; జన = జనముల; గణంబున్ = సమూహములు; తవిలి = లగ్నులై; **నమస్కారములోలిఁజేయు** - నమస్కారములున్ = నమస్కారములు; ఓలిన్ = వరుసగా; చేయు = చేస్తుండే; **పదపీఠముగల** - పద = పాదములు ఉంచుకొను; పీఠమున్ = పీట; కల = కలిగిన; **నినుఁబొగడవశమె** - నినున్ = నిన్ను; పొగడన్ = కీర్తించుట; వశమే = శక్యమా ఏమిటి; రవణిల్లంగన్ = నొక్కిచెప్పాలంటే;

3-856-సీ.| సమధిక = అత్యధికమైన; **షడ్గుణైశ్వర్యకారణుఁడవు** - షడ్గుణ = షడ్గుణములకు {షడ్గుణములు భగవంతుని - 1ఐశ్వర్యము 2వీర్యము 3యశము 4శ్రీ 5జ్ఞానము 6వైరాగ్యము}; ఐశ్వర్య = ఐశ్వర్యములకును {అష్టైశ్వర్యములు - 1అణిమ 2మహిమ 3గరిమ 4లఘిమ 5ప్రాప్తి 6ప్రాకామ్యము 7ఈశత్వము 8వశిత్వము}; కారణుండవు = కారణము అయినవాడవు; పరమేశ్వరుండవు = భగవంతుడవు {పరమేశ్వరుడు - పరమ (అత్యున్నతమైన) ఈశ్వరుడు (ప్రభువు)}; ప్రకృతి = ప్రకృతి; **ప్రకృతి** - పురుష = పురుషుడు; **మహదహంకార** - మహత్ = మహత్తు; అహంకార = అహంకారము; తన్మాత్ర = తన్మాత్రలు; **తతిక్షోభక** - తత్ = వాటి; క్షోభక = కల్లోలపరచు; **హేతుకాలాత్మవిఖ్యాతధృతివి** - హేతు = కారణము; కాలా = కాలము యొక్క; ఆత్మ = స్వరూపముగ; విఖ్యాత = ప్రసిద్ధమైన; ధృతివి = ధారణమవు; **జగదాత్మకుండవు** - జగత్ = విశ్వ; ఆత్మకుండవు = రూపుడవు; **చిచ్ఛక్తివినాత్మీయ** - చిత్ = చైతన్యము అనెడి ; శక్తివి = శక్తివి; ఆత్మీయ = తనయొక్క; **జఠరనిక్షిప్తవిశ్వప్రపంచమునుగల** - జఠర = గర్భమునందు; నిక్షిప్త = ఉంచబడిన; విశ్వప్రపంచమును = సమస్తమైనప్రపంచమును; కల = కలిగిన; **సర్వజ్ఞమూర్తివి** - సర్వజ్ఞ = సర్వమునుతెలిసిన; మూర్తివి = స్వరూపివి; స్వచ్ఛంద = స్వతంత్రమైన; **శక్తియుక్తుండవు** - శక్తి = శక్తితో; యుక్తుండవు = కూడినవాడవు; **సర్వసాక్షివగుచుఁగపిలాఖ్యదనరారునట్టి** - సర్వ = సమస్తమునకు; సాక్షివి = చూచువాడవు; అగుచున్ = అవుతూ; కపిల = కపిలుడు అన; ఆఖ్యన్ = పేరుతో; తనరారు = అతిశయించెడి;

3-856.1-తే.| **నీకుననఘ** - నీకున్ = నీకు; అనఘ = పుణ్యుడ; **మ్రొక్కెదఁబుత్రుండవగుచు** - మ్రొక్కె దన్ = నమస్కరించెదను; **నీవు** - నీవున్ = నీవు; **నాకుఁబుట్టినకతన** - నాకున్ = నాకు; పుట్టిన = పుట్టినటువంటి; కతన = కారణమున; **ఋణత్రయంబువలనఁబాసితినింక** - ఋణత్రయంబున్ = ఋణత్రయము {ఋణత్రయము - 1దేవఋణము

2పితృఋణము 3ఋషిఋణము}; వలనన్ = నుండి; పాసితిన్ = విడుదలైతిని; ఇంక = ఇంక; భక్తవరద = భక్తులకు వరములు ఇచ్చువాడ; నేను = నేను;

3-857-తే.| మానిత = గొప్ప; వ్రతయోగసమాధినియతి - వ్రత = వ్రతములు; యోగ = యోగములు; సమాధి = సమాధియును; నియతిన్ = నియమములను; చెంది = పొంది; భవదీయపాదారవిందయుగము - భవదీయ = నీ యొక్క; పాద = పాదములు అనెడి; అరవింద = పద్మముల; యుగమున్ = జంటను; డెందమునఁజేర్చి - డెందమున్ = మనసునందు; చేర్చి = ధ్యానముచేసి; శోకంబులందుఁదొలఁగి - శోకంబుల్ = దుఃఖముల; అందున్ = నుండి; తొలగి = విముక్తుడనై; సంచరించెదనంచితస్థలములందు - సంచరించెదన్ = ఉండెదను; అంచిత = పవిత్రమైన; స్థలముల్ = ప్రదేశముల; అందున్ = లో;

3-858-క.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; విన్నవించిన = వినిపించగ; మునిపుంగవుఁడైన - ముని = మునులలో; పుంగవుడు = ఉత్తముడు; ఐన = అయినట్టి; కర్దమునివచనంబుల్ - కర్దముని = కర్దముని; వచనంబులున్ = మాటలను; విని = విని; భగవంతుండగునయ్యలఘుఁడు - భగవంతుండు = భగవంతుడు; అగున్ = అయిన; ఆ = ఆ; అలఘుండు = గొప్పవాడు; కపిలుండు = కపిలుడు; పలికెనర్మిలిదోఁపన్ - పలికెన్ = పలికెను; నర్మిలి = ఆదరము; తోపన్ = తోచునట్లు;

3-859-సీ.| నాచేతఁబూర్వంబునంబ్రతిశ్రుతమైన - నా = నా; చేతన్ = చేత; పూర్వంబునన్ = పూర్వమునసే; ప్రతిశ్రుతములు = బాగవినిపించబడినవి; ఐన = అయినట్టి; వచనముల్ = మాటలను; దప్పక - తప్పక = తప్పకుండ; వరమునీంద్ర - వర = ఉత్తమమైన; ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠుడ; నీ = నీ; యింటఁబుట్టితి - ఇంటన్ = ఇంటిలో; నిర్హేతుకస్థితి - నిర్హేతుక = కారణరహితమైన; స్థితిన్ = స్థితికల; భూరిదయాగుణంబుననవాప్త - భూరి = అత్యధికమైన {భూరి - 1 తరువాత 34 సున్నాలు ఉండెడి సంఖ్య అదే కోటి అయితే 7 సున్నాలు}; దయా = దయకల; గుణంబునన్ = గుణములతో; అవాప్త = తీరిన; సకలకాముండ - సకల = సమస్తమైన; కాముండ = కోరికలుకలవాడను; నేను = నేను; సన్మునివేషంబు - సత్ = మంచి; ముని = ముని యొక్క; వేషంబున్ = వేషమును; ధరియించుటెల్ల - ధరియించుట = తాల్చుట; ఎల్లన్ = అంతా; నాకొఱకుఁగాదు - నా = నా; కొఱకున్ = కోసము; కాదు = కాదు; విను = వినుము; మహాత్మకులైన - మహా = గొప్ప; ఆత్మకులు = ఆత్మలు కలవారు; ఐన = అయిన; మునులకుఁబరమాత్మ - మునుల్ = మునుల; కున్ = కు; పరమాత్మ = పరమాత్మ సంబంధమైన; గురుసద్వివేకంబునరసి - గురు = గొప్ప; సత్ = మంచి; వివేకమున్ = జ్ఞానమును; అరసి = తరచి; చూపు = చూపెడి;

3-859.1-తే.| తత్త్వబోధంబుకొఱకునుదాల్పఁబడిన - తత్వ = తత్త్వజ్ఞానమును; బోధంబున్ = బోధించుట; కొఱకునున్ = కోసమై; తాల్పబడిన = ధరింపబడిన; యంచితవ్యక్తమార్గమైనట్టి - అంచిత = పూజనీయమైన; వ్యక్త = కనబడు; మార్గము = విధము; ఐనట్టి = అయినట్టి; దేహమని - దేహము = శరీరము; అని = అని; తలంపుము = అనుకొనుము; మత్పదధ్యానభక్తి - మత్ = నా యొక్క ; పద = పాదములందు; ధ్యాన = ధ్యానమును; భక్తి = భక్తియును కల;

ధీపరాయణమహిమంబుదేజరిల్లు - ధీ = బుద్ధితో; పరాయణన్ = ఆశ్రయించిన; మహిమంబు = గొప్పదనము; తేజరిల్లున్ = ప్రకాశించును;

3-860-క.| సమధికనిష్ఠంగృతయోగమునన్ - సమధిక = అత్యధికమైన; నిష్ఠన్ = శ్రద్ధతో; కృత = చేయబడిన; యోగమునన్ = యోగమువలన; సన్న్యస్తసకలకర్ముఁడవై - సన్న్యస్త = వదలివేసిన; సకల = సమస్తమైన; కర్ముండవు = కర్మములు కలవాడవు; ఐ = అయ్యి; మోహముఁబాసి - మోహమున్ = వ్యామోహమును; పాసి = వదలివేసి; భక్తిచే - భక్తి = భక్తి; చే = చేత; మోక్షముకై - మోక్షమున్ = ముక్తి; కై = కోసము; భజియింపు = భజించుము; నను - ననున్ = నన్ను; వికారరహితుఁడై - వికార = (మనో)వికారములు; రహితుడు = లేనివాడు; ఐ = అయ్యి;

3-861-క.| ననుఁబరమేశుఁబరంజ్యోతిని ననఘుననంతు - ననున్ = నన్ను; పరమేశున్ = భగవంతుని {పరమేశుడు - పరమ (అత్యున్నతమైన) ఈశుడు, విష్ణువు}; పరంజ్యోతిన్ = భగవంతుని {పరంజ్యోతి - పరమము (కేవలము) అయిన జ్యోతిస్వరూపుడు, విష్ణువు}; అనఘున్ = భగవంతుని {అనఘుడు - పాపము లేనివాడు, విష్ణువు}; అనంతున్ = భగవంతుని {అనంతుడు - అంతము లేనివాడు, విష్ణువు}; దేవదేవు - దేవదేవున్ = భగవంతుని {దేవదేవుడు - దేవుళ్ళకు దేవుడు, విష్ణువు}; సకలభూతనికాయగుహాశయునాద్యునినజునాద్యంతశూన్యు – సకలభూత నికాయ గుహాశయున్ = భగవంతుని {సకలభూతనికాయగుహాశయుడు - సకల (సమస్తమైన) భూతనికాయము (జీవజాలము) యొక్క గుహ (హృదయము) నందు శయుడు (పడుకొని ఉండువాడు), విష్ణువు}; అద్యున్ = భగవంతుని {అద్యుడు - అది (మొదట) నుండి ఉన్నవాడు, విష్ణువు}; అజున్ = భగవంతుని {అజుడు - జన్మము లేనివాడు }; ఆద్యంతశూన్యున్ = భగవంతుని {ఆద్యంతశూన్యుడు - ఆది (మొదలు) అంతము(చివర) లు లేనివాడు }; దురితవిదూరున్ = భగవంతుని {దురితవిదూరుడు - దురితముల (పాపములు) విదూరుడు (పోగొట్టువాడు), విష్ణువు};

3-862-క.| తిరముగ - తిరముగన్ = స్థిరముగ; భవదీయాంతఃకరణసరోజాతకర్ణికాతలమున - భవదీయ = నీ యొక్క; అంతఃకరణ = హృదయము అనెడి; సరోజాత = పద్మము యొక్క {సరోజాతము - సరసున జాతము (పుట్టునది), పద్మము}; కర్ణికా = (మధ్యలో ఉండు) బొడ్డుదమ్మి; తలమునన్ = ప్రదేశమున; సుస్థిరుఁజేసి - సుస్థిరున్ = చక్కగ స్థిరపడినవానిగ; చేసి = చేసికొని; యింద్రియంబుల - ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; నిరసించి = నియమించి; మనోంబకముననెఱిఁగనుమనఘా - మనస్ = మనస్సు అను; అంబకమునన్ = కన్నుతో; నెఱిన్ = నిండుగ; కనుము = దర్శించుము; అనఘా = పుణ్యుడ;

3-863-వ.| అట్లేని - అట్లు = అలా; ఏని = అయితే;

3-864-క.| తనరిన = అతిశయించిన; మోక్షమునొందెదవని - మోక్షమున్ = ముక్తిని; పొందెదవు = పొందెదవు; అని = అని; పలికినఁగర్దముండునమ్మునికులచంద్రుని - పలికినన్ = అనగా; కర్దముండు = కర్దముడు; ఆ = ఆ; ముని = మునుల; కుల = సమూహమునకు; చంద్రునిన్ = చంద్రునివంటి వానిని; వలగొని = ప్రదక్షిణములు చేసి; వందనములు =

నమస్కారములు; ఘనముగనతిభక్తిఁజేసిగౌతుకమలరన్ - ఘనముగన్ = గట్టిగ; అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తిని; చేసి = చేసి; కౌతుకమున్ = కుతూహలము; అలరన్ = ఒప్పగ;

3-865-క.| మునిగణసేవితమగు - ముని = మునుల; గణ = సమూహములచే; సేవితము = కొలువబడునది; అగు = అయిన; వనమునకుంజని - వనమున్ = తపోవనమున; కున్ = కు; చని = వెళ్ళి; యందు - అందున్ = దానిలో; మౌనమున - మౌనమునన్ = మౌనముగ; నిస్సంగుండును - నిస్సంగుడునున్ = తగులములు లేనివాడును; వహ్నిరహితుఁడనికేతనుఁడై - వహ్ని = అగ్నిహోత్రము; రహితుడు = విడిచిపెట్టినవాడు; అనికేతనుడు = ఇల్లు లేనివాడు; ఐ = అయ్యి; యాత్మైకశరణతత్పరుడగుచున్ - ఆత్మ = పరమాత్మ; ఏక = ఒక్కనికే; శరణ = శరణువేడుట యందు; తత్పరుడు = లగ్నమైనవాడు; అగుచున్ = అవుతూ;

3-866-వ.| పరబ్రహ్మంబుఁజిత్తంబున - పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మనే; చిత్తంబునన్ = మనసులో; నిల్పి = నిల్పుకొని; యహంకారంబు - అహంకారంబున్ = అహంకారమును; విడిచి = వదలిపెట్టి; మమత్వంబు - మమత్వంబున్ = మమకారమును; నిరసించి = తిరస్కరించి; దయాగుణంబునంజేసి - దయాగుణంబునన్ = దయాగుణము; చేసి = వలన; సకలభూతంబులందు - సకల = సమస్తమైన; భూతములు = జీవుల; అందున్ = అందు; సమత్వంబు - సమత్వంబున్ = సమబుద్ధిన్; భజియించి = సాధించి; శాంతశేముషీగరిష్ఠుండగుచు - శాంత = శాంతి పొందిన ; శేముషీ = బుద్ధితో; గరిష్టుండు = అతిశయించినవాడు; అగుచున్ = అవుతూ; నిస్తరంగంబగు - నిస్తరంగంబున్ = అలలులేనిది; అగు = అయిన; వార్ధిచందంబున - వార్ధి = సముద్రము; చందంబునన్ = వలె; ధీరుండై - ధీరుండు = ధారణ కలవాడు ; ఐ = అయ్యి; నిఖిల = సమస్తమైన; ప్రపంచంబును - ప్రపంచంబునున్ = లోకమును; వాసుదేవ = భగవంతునిచే {వాసుదేవుడు - వసించి ఉండు దేవుడు, విష్ణువు}; మయంబుగాదలంచుచు - మయంబున్ = నిండినది; కాన్ = అగునట్లు; తలంచుచు = అనుకొనుచు; భక్తియోగంబున - భక్తియోగంబునన్ = భక్తియోగమువలన; భాగవతగతింబొందె - భాగవత = బాగవత జనులు; గతిన్ = చేరు గమ్యమును; పొందెన్ = చెందెను; అని = అని; చెప్పి = చెప్పి; వెండియు - వెండియున్ = మరల; మైత్రేయుండు = మైత్రేయుడు; విదురునింగనుంగొని - విదురునిన్ = విదురుని; కనుంగొని = చూసి; కర్దముండు = కర్దముడు; వనంబునకుంజనిన - వనంబున్ = తపోవనమున; కున్ = కు; చనిన = వెళ్ళిన; యనంతరంబ - అనంతరంబ = తరువాత; మాతృవత్సలుండయిన - మాతృ = తల్లి యందు ; వత్సలుండు = వాత్సల్యము కలవాడు; అయిన = అయినట్టి; కపిలుండు = కపిలుడు; బిందుసరంబున - బిందుసరంబునన్ = బిందుసరోవరమువద్ద; వసియించి = నివసించి; యుండ - ఉండెన్ = ఉండెను; దేవహూతి = దేవహూతి; తత్త్వమార్గప్రదర్శకుండైన - తత్త్వ = తత్త్వజ్ఞానమునకు; మార్గ = మార్గమును; ప్రదర్శకుండు = చూపినవాడు; ఐన = అయిన; సుతునింగనుంగొని - సుతునిన్ = పుత్రుని; కనుంగొని = చూసి; బ్రహ్మవచనంబులుదలంచుచునిట్లనియె - బ్రహ్మ = బ్రహ్మదేవుని; వచనంబులున్ = ఉపదేశంబులను; తలంచుచు = తలచుకొనుచు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-867-క.| **అసదింద్రియఘూర్ణమున** - అసత్ = చెడ్డవి యైన; ఇంద్రియ = ఇంద్రియముల; ఘూర్ణమునన్ = ఒరిపిడిచే; **వసుమతి** - వసుమతిన్ = భూమిపై; **నిర్విణ్ణనగుచువనరెడి** - నిర్విణ్ణన్ = నిర్వేదము పొందినదానను; అగుచున్ = అవుతూ; వనరెడి = విలపించునట్టి; **నాకీ** - నాకు = నాకు; ఈ = ఈ; **యసదృశమోహతమోవినిరసనంబనఘాత్మ** - అసదృశ = తగని, వశముకాని; మోహ = మోహము అనెడి; తమస్ = చీకటిని; వినిరసనంబున్ = వదలుట; అనఘాత్మ = పుణ్యాత్ముడ; **యే** - ఏ = ఏ; **పెరవున** - పెరవున్ = విధమున; ఘటించున్ = కలుగును;

3-868-క.| **పటుఘననీరంధ్రతమఃపటలపరీవృత** - పటు = దట్టమైన; ఘన = మేఘముల యొక్క; నీరంధ్ర = సందులేనట్టి; తమస్ = చీకట్ల; పటల = ముసుర్లు; పరీవృత = కమ్ముకొని; **జగత్ప్రపంచమునకునెక్కటిలోచనమై** - జగత్ = తిరుగుతున్న; ప్రపంచమున్ = ప్రపంచమున; కున్ = కు; ఎక్కటి = ఏకైక; లోచనము = కన్ను; ఐ = అయ్యి; **మహితోత్కటరుచి** - మహిత = గొప్ప; ఉత్కట = మహోజ్వలమైన; రుచిన్ = కాంతితో; వెలుగుదువు = ప్రకాశింతువు; **భానునికైవడిననఘా** - భానుని = సూర్యుని; కైవడిన్ = వలె; అనఘా = పుణ్యుడా;

3-869-ఉ.| **భూరిమదీయమోహతమముంబెడఁబాప** - భూరి = అత్యధికమైన {భూరి - 1 తరవాత 34 సున్నాలు ఉండు సంఖ్య అదే కోటి అయితే 7 సున్నాలే}; మదీయ = నా యొక్క; మోహ = మోహము అనెడి; తమమున్ = చీకటిని; ఎడబాప = దూరముచేయుట; **సమర్థులన్యులెవ్వారలు** - సమర్థులు = చేయగలవారు; అన్యులు = ఇతరులు; ఎవ్వారలు = ఎవరున్నారు; **నీవకాక** - నీవ = నీవు; కాక = కాకుండగ; నిరవద్య = లోపములులేనివాడ; నిరంజన = అసహాయ దర్శనుడ; నిర్వికార = మనోవికారములు లేనివాడ; సంసారలతాలవిత్ర = సంసారమను లతలకు కొడవలి వంటివాడ ; బుధసత్తమ = జ్ఞానులలో ఉత్తమ; సర్వశరణ్య = సర్వులకును శరణ్యమైనవాడ; ధర్మవిస్తారక = ధర్మమును విస్తరించువాడ; సర్వలోకశుభదాయక = సమస్త లోకములకు శుభములు కలిగించువాడ; నిత్యవిభూతినాయకా = శాశ్వతమైన వైభవములను నడపువాడ;

3-870-చ.| **నిను** - నినున్ = నిన్ను; **శరణంబుజొచ్చెదననింద్యతపోనిధి** - శరణంబున్ = శరణు; చొచ్చెదన్ = వేడెదను; అనింద్య = నిందలేని; తపోనిధి = తపస్సునకు నివాసమా; **నన్నుఁగావవే** - నన్నున్ = నన్ను; కావవే = కాపాడుము; **యని** - అని = అని; తను = తనను; దేవహూతి = దేవహూతి; **వినయంబున** - వినయంబునన్ = వినమ్రమముగ; **సన్నుతిసేసి** - సన్నుతి = చక్కటి స్తోత్రము; చేసి = చేసి; **వేడఁగాననుపమ** - వేడగా = వేడుకొనగా; అనుపమ = సాటిలేని; **సత్కృపాకలితుఁడై** - సత్ = మంచి; కృపా = దయ; కలితుడు = కలవాడు; ఐ = అయ్యి; **కపిలుండనురాగమొప్ప** - కపిలుండు = కపిలుడు; అనురాగము = స్నేహభావము; ఒప్పన్ = ఒప్పునట్లు; **సజ్జననిచయోపవర్గఫలసాధనమై** - సత్ = మంచి; జన = వారి; నిచయ = సమూహమునకు; అపవర్గ = మోక్ష; ఫల = ఫలితమును ఇచ్చు; సాధనము = సాధనము; ఐ = అయ్యి; తగు = తగినట్టి; **తల్లివాక్యమున్** - తల్లి = తల్లి యొక్క; వాక్యమున్ = మాటలను;

3-871-క.| విని = విని; మందస్మితలలితాననకమలుండుగుచు - మందస్మిత = చిరునవ్వుతో; లలితా = అందమైన; ఆనన = మోము అనెడి; కమలుండు = కమలము కలవాడు; అగుచున్ = అవుతూ; నెమ్మనమునఁ బ్రమోదం బనయంబుగడలుకొన - నెఱి = నిండైన; మనంబునన్ = మనసులో; ప్రమోదంబున్ = సంతోషము; అనయంబున్ = మిక్కిలిగ; కడలుకొనన్ = అతిశయింపగా; నిజ = తన; జననికినిట్లనియెఁబరమశాంతుం డగుచున్ - జనని = తల్లి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; పరమ = అత్యంత; శాంతుడున్ = శాంతము కలవాడు; అగుచున్ = అవుతూ;

3-872-క.| విను = వినుము; జీవునిచిత్తముదా - జీవుని = ప్రాణి యొక్క; చిత్తము = మనసు; తాన్ = అది; ఘన భవబంధాపవర్గ కారణమదియేచినఁద్రిగుణాసక్తంబయినను - ఘన = గొప్ప; భవ = సంసార; బంధ = బంధములకును; అపవర్గ = మోక్షమునకు; కారణమున్ = కారణము; అది = అది; యేచిన = ఉద్రేకించినట్టి; త్రి = మూడు; గుణ = గుణములచే; ఆసక్తంబున్ = తగలమున పడుట; అయినను = జరిగినను; సంసృతిబంధకారణంబగు - సంసృతి = సంసార; బంధ = బంధములకు; కారణంబు = కారణము; అగు = అవును; మఱియున్ - మఱియును = మరియు;

3-873-తే.| అదియు - అదియున్ = అదే; నారాయణాసక్తమయ్యేనేని - నారాయణ = గోవిందుని యందు {నారాయణుడు - నారములు (నీరు) అందు నివసించువాడు, విష్ణువు}; ఆసక్తము = తగులుకొనినది; అయ్యేన్ = అయినట్లు; ఏని = అయితే; మోక్షకారణమగునని - మోక్ష = మోక్షమునకు; కారణమున్ = కారణము; అగున్ = అగును; అని = అని; మునికులాబ్ధిచంద్రుఁడననొప్పు - ముని = మునుల; కుల = సమూహము అను; అబ్ధి = సముద్రమునకు; చంద్రుడు = చంద్రుని వంటివాడు, ఉప్పొంగించువాడు; అనన్ = అనుటకు; ఒప్పు = తగినవాడు; కపిలుండు = కపిలుడు; జననితోడనర్థి - జనని = తల్లి; తోడన్ = తోటి; అర్థిన్ = కుతూహలముతో; వినఁజెప్పి - వినన్ = వినునట్లు; చెప్పి = చెప్పి; మఱియునిట్లనియెఁబ్రీతి - మఱియును = ఇంకను; ఇట్లు = ఈ విధముగా; అనియెన్ = పలికెను; ప్రీతిన్ = ప్రేమతో;

3-874-వ.| మఱియుఁజిత్తంబహంకారమమకారరూపాభిమానజాతంబులగుగామలోభాది - మఱియున్ = ఇంకను; అహంకార = నేను; మమకార = నాది; రూప = అనెడి రూపములైన; అభిమాన = అభిమానించుటచే; జాతంబులున్ = పుట్టినవి; అగు = అయిన; కామ = కామము; లోభ = లోభము; ఆది = మొదలగు; కలుషవ్రాతంబులచేతనెప్పుడు - కలుష = దోషముల; వ్రాతంబుల్ = సమూహముల; చేతన్ = చేత; ఎప్పుడున్ = ఎప్పుడైతో; విముక్తంబై - విముక్తంబు = విడిచిపెట్టబడినది; ఐ = అయ్యి; పరిశుద్ధంబగునప్పుడు - పరిశుద్ధంబు = పరిశుద్ధము; అగున్ = అగనో; అప్పుడు = అప్పుడు; సుఖదుఃఖవివర్జితంబునేకరూపంబునై - సుఖ = సుఖమును; దుఃఖ = దుఃఖములచే; వివర్జితంబున్ = విడువబడినదియును; ఏక = ఒకే; రూపంబునున్ = రూపమును; ప్రకృతికంటెఁబరుండునుబరమపురుషుండును - ప్రకృతికంటెఁబరుండునున్ = భగవంతుడు {ప్రకృతికంటెఁబరుండు - పకృతికంటెను ఇంతరమైనవాడు, విష్ణువు}; పరమపురుషుండునున్ = భగవంతుడు {పరమపురుషుండు - ఉత్తమమైన పురుషుడు, విష్ణువు}; నిర్భేదనుండును - నిర్భేదనుండునున్ = భగవంతుడు {నిర్భేదనుండు - ముక్కలుచేయుటకు వీలకానివాడు, విష్ణువు}; స్వయంజ్యోతియు -

స్వయంజ్యోతియున్ = భగవంతుడు {స్వయంజ్యోతి - స్వయం ప్రకాశుడు, విష్ణువు}; సూక్ష్మస్వరూపుండును నితరవస్త్వంతరాపరిచ్ఛిన్నుండును నుదాసీనుండునునైన - సూక్ష్మస్వరూపుండునున్ = భగవంతుడు {సూక్ష్మస్వరూపుడు - సూక్ష్మమైన రూపము కలవాడు , విష్ణువు}; ఇతరవస్త్వంతరాపరిచ్ఛిన్నుండునున్ = భగవంతుడు {ఇతరవస్త్వంతరాపరిచ్ఛిన్నుండు - ఇతరమైన వస్తువులుగా అపరిచ్ఛిన్నుడు (విడదీసితెలిసికొనలేనివాడు) , విష్ణువు}; ఉదాసీనుండనున్ = భగవంతుడు {ఉదాసీనుండు - దేని యందును జోక్యము చేసికొననివాడు, విష్ణువు}; ఐన = అయినట్టి; పరమాత్మునిందన్మయంబును - పరమాత్మునిన్ = భగవంతున్ {పరమాత్ముడు - అత్యున్నతమైన ఆత్మ యైనవాడు , విష్ణువు}; తత్ = అతనిచే; మయంబునున్ = నిండినదియును; హతౌజస్కంబునైన - హత = నిస్తేజమైన; ఓజస్కంబునున్ = ఓజస్సు కలదియును; ఐన = అయిన; ప్రపంచంబును - ప్రపంచంబునున్ = ప్రపంచమును; జ్ఞానవైరాగ్యభక్తియుక్తంబగు - జ్ఞాన = జ్ఞానమును; వైరాగ్య = వైరాగ్యమును; భక్తి = భక్తులచే; యుక్తంబున్ = కూడినది; అగు = అయిన; మనంబుచేఁబొడగాంచి - మనంబున్ = మనసు; చేన్ = చేత; పొడగాంచి = చూసి; యోగిజనులు - యోగి = యోగులైన; జనులు = జనములు; పరతత్త్వసిద్ధికొఱకు - పరతత్త్వ = పరత్త్వమును; సిద్ధి = సిద్ధించుట; కొఱకు = కోసము; నిఖిలాత్మకుండైన - నిఖిలాత్మకుండు = సమస్తమందును ఆత్మగ ఉన్నవాడు ; ఐన = అయినట్టి; నారాయణునందు - నారాయణున్ = విష్ణుమూర్తి; అందున్ = అందు; నియుజ్యమానంబయిన - నియుజ్యమానంబున్ = నియమింపబడినది; అయినన్ = అయినచో; భక్తిభావంబువలననుదయించినమార్గంబునకునితరమార్గంబులు - భక్తి = భక్తిఅను; భావంబున్ = భావము; ఉదయించినన్ = కలిగినట్టి; మార్గంబున్ = మార్గమున; కున్ = కు; ఇతర = ఇతరమైన; మార్గంబులున్ = మార్గములు; సరిగావండ్రు - సరి = సమానము; కావు = కావు; అండ్రు = అందురు; విద్వాంసులు = పండితులు; సంగంబింద్రియార్థాద్యసద్విషయంబుగనొనరింపబడి - సంగంబున్ = తగులము; ఇంద్రియ = ఇంద్రియములకు; అర్థా = గోచరమగునవి; ఆది = మొదలగునవి; అసత్ = చెడ్డ; విషయంబుగన్ = విషయములుగ; ఒనరింపబడి = చేయబడి; జీవునకునశిధిలంబగు - జీవున్ = ప్రాణి; కున్ = కి; అశిధిలంబు = నాశనముకానిది; అగు = అయిన; బంధంబునకుఁగారణంబగుననియునదియె - బంధంబున్ = బంధమున; కున్ = కు; కారణంబున్ = కారణము; అగున్ = అగును; అనియున్ = అనియు; అదియె = అదే; సద్విషయంబైననంతఃకరణ సంయమన హేతుభూతంబగుచు - సత్ = సత్యమగు; విషయంబున్ = విషయము; ఐన = అయిన; అంతఃకరణ = మనసును; సంయమన = సంయమనము చేసుకొనుటకు; హేతు = కారణ; భూతంబున్ = అంశము; అగుచున్ = అవతూ; సాధుజనులకునర్గళమోక్షద్వారంబగుననియుఁదెలియుదురు - సాధు = సాధువులు అయిన ; జనుల్ = జలముల; కున్ = కు; అనర్గళ = ఆటంకములేని; మోక్ష = ముక్తికి; ద్వారంబున్ = మార్గము; అగున్ = అగును; అని = అని; తెలియుదురు = తెలిసి ఉందురు; సహనశీలురు - సహన = ఓర్పు; శీలురున్ = కలవారును; సమస్తశరీరధారులకు - సమస్త = సమస్తమైన; శరీరధారుల్ = దేహము కలవారి; కున్ = కిని; సుహృత్తులునుబరమశాంతులునుగారుణికులునునై - సుహృత్తులునున్ = మంచికోరువారును; పరమ = మిక్కిలి; శాతులునున్ = శాంతికలవారును; కారుణికులునున్ = కరుణకలవారును; ఐన = అయిన; పరిత్యక్తకర్మఫలస్వభావులును - పరిత్యక్త = వదలిన; కర్మ = కర్మముల; ఫల = ఫలితములు కల; స్వభావులునున్ =

స్వభావము కలవారును; విస్సృష్టస్వజనబంధుజనులునునై - విస్సృష్ట = విడిచిపెట్టిన; స్వ = స్వంత; జన = జనములు; బంధు = బంధువులైన; జనులునున్ = జనములును అనుభావములు కలవారును ; ఐన = అయిన; మత్పదాశ్రయులును - మత్ = నన్ను; ఆశ్రయులునున్ = ఆశ్రయించినవారునున్; మద్గుణధ్యానపారీణులును - మత్ = నా యొక్క ; గుణ = గుణములను; ధ్యాన = ధ్యానించుటలో; పారీణులునున్ = నేర్పరులును; మత్కథాప్రసంగసంభరితశ్రవణానందులునునగుచు - మత్ = నా యొక్క ; కథా = కథలను; ప్రసంగ = ప్రసంగములతో; సంభరిత = మిక్కిలిసంతృప్తిచెందిన; శ్రవణ = విని; ఆనందులు = ఆనందించువారు; అగుచున్ = అవుతూ; మదీయకథలనొడువుచు - మదీయ = నా యొక్క; కథలన్ = కథలను; నుడువుచున్ = చెప్పుతును; వినుచునుండు - వినుచున్ = వినుచును; ఉండు = ఉండెడి; పరమభాగవతోత్తములనాధ్యాత్మికాది - పరమ = అత్యున్నత; భాగవత = భాగవతులలో; ఉత్తములన్ = ఉత్తములను; ఆధ్యాత్మిక = ఆధ్యాత్మకము; ఆది = మొదలైన; తాపత్రయంబుదపింపజాలదు - తాపత్రయంబు = తాపత్రయము {తాపత్రయము - 1ఆధ్యాత్మికతాపము 2ఆధిభౌతికతాపము 3ఆధిదైవికతాపము అను మూడు బాధలు}; తపింపన్ = బాధలను పొందించుటను; చాలదు = చేయలేదు; అట్టి = అటువంటి; సర్వసంగవివర్జితులగు - సర్వ = సమస్తమైన; సంగ = సంగములను; వివర్జితులు = వదలినవారు; అగు = అయిన; పరమభాగవతజనులసంగంబపేక్షణీయంబు - పరమ = గొప్ప; భాగవత = భాగవతులతో; సంగంబున్ = సంబంధము; అభిలషనీయంబు = కోరదగినది; అది = అది; సకలదోషనివారకంబగు - సకల = సమస్తమైన; దోష = దోషములను; నివారకంబున్ = పోగొట్టునది; అగున్ = అగును; అట్టి = అటువంటి; సత్సంగంబున - సత్ = మంచి; సంగంబునన్ = సంగమువలన; సర్వప్రాణిహృత్కర్ణరసాయనంబులగు - సర్వ = సమస్తమైన; ప్రాణి = జీవుల; హృత్ = హృదయములకును; కర్ణ = చెవులకును; రసాయనంబులు = రుచికరంబులు; అగున్ = అగును; మదీయకథాప్రసంగంబులుగలుగు - మదీయ = నా యొక్క ; కథా = కథల; ప్రసంగబులున్ = చెప్పబడుటయును; కలుగున్ = కలుగును; మద్గుణాకర్ణనంబునంజేసి - మత్ = నా యొక్క; గుణ = గుణములను; ఆకర్ణనంబున్ = వినుట; చేసి = వలన; శీఘ్రంబుగఁగ్రమంబునంగైవల్యమార్గదంబులగు - శీఘ్రంబుగన్ = శీఘ్రముగను; క్రమంబునన్ = క్రమముగను; కైవల్య = మోక్షమునకు; మార్గదంబులున్ = మార్గమును ఇచ్చునవి; అగున్ = అయిన; శ్రద్ధాభక్తులుదయించు - శ్రద్ధా = శ్రద్ధయును; భక్తులున్ = భక్తులును; ఉదయించున్ = కలుగును; అదియునుంగాక - అదియునన్ = అంతే; కాక = కాకుండగ; యే - ఏ = ఏ; పురుషుండైననేమి - పురుషుండు = పురుషుడు; ఐననేమి = అయినను; మద్విరచిత - మత్ = నాచేత; విరచిత = రచింపబడిన; జగత్కల్పనాది - జగత్ = విశ్వ; కల్పన = సృష్టి; ఆదిన్ = మొదలైనవాని యందు; విహారచింతచేనుదయించిన - విహార = వ్యాప్తులను; చింత = స్మరించుట; చేన్ = చేత; ఉదయించినన్ = కలిగినట్టి; భక్తింజేసి - భక్తిన్ = భక్తి; చేసి = వలన; యింద్రియసుఖంబువలనను - ఇంద్రియ = ఇంద్రియముల యొక్క; సుఖంబు = సుఖమును పొందుట; వలనను = వలనను; దృష్ట = చూడబడినవి; శ్రుతంబులైన - శ్రుతంబులున్ = వినబడినవి; ఐన = అయినట్టి; యైహికాముష్మికంబులవలనను - ఐహిక = ఇహలోకమునకు సంబంధించినవి; ఆముష్మికంబుల = పరలోకమునకు సంబంధించినవి; వలననున్ = వలనను; విముక్తుండగుచుఁ జిత్తగ్రహణార్థంబు - విముక్తుండు = విముక్తి పొందినవాడు; అగుచున్ = అవుతూ; చిత్త = మనసును; గ్రహణ =

నిగ్రహించుకొనుట; అర్థంబున్ = కొరకు; ఋజువులైన - ఋజువులు = సూటి; ఐన = అయిన; యోగమార్గంబులచే - యోగమార్గంబుల = యోగమార్గముల; చేన్ = చేత; సంయుక్తుండగునట్టి - సంయుక్తుండు = చక్కగ కూడినవాడు; అగునట్టి = అయినట్టి; యోగి = యోగి; ప్రకృతిగుణసేవనంబుచేత - ప్రకృతి = ప్రకృతి యొక్క; గుణ = గుణములను; సేవించుట = సేవించుట; చేతన్ = చేత; వైరాగ్యగుణవిజృంభితంబైన - వైరాగ్య = వైరాగ్యమైన; గుణ = గుణములచే; విజృంభితంబు = అతిశయించిదైన; ఐన = అయిన; జ్ఞానయోగంబుచేతను - జ్ఞానయోగంబు = జ్ఞానయోగము; చేతను = చేతను; మదర్పితభక్తియోగంబుచేతనుబ్రత్యగాత్మకుండనైన - మత్ = నాకు; అర్పిత = అర్పించబడిన; భక్తియోగంబున్ = భక్తియోగము; చేతనున్ = చేతను; ప్రత్యగాత్మ = సాక్షాత్కరించిన ఆత్మస్వరూపుడను; ఐన = అయిన; నన్నునంతఃకరణనియుక్తునింగావించునని - నన్నున్ = నన్ను; అంతఃకరణ = మనసున; నియుక్తుండను = ప్రతిష్టింపడినవానినిగ; కావించును = చేయును; అని = అని; చెప్పిన = చెప్పగ; విని = విని; దేవహూతిగపిలునకిట్లనియె - దేవహూతి = దేవహూతి; కపిలున్ = కపిలుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియెన్ = పలికెను;

3-875-క.| ఏ = ఏ; భక్తి = భక్తి; భవద్గుణపరమై - భవత్ = నీ యొక్క; గుణ = గుణములే; పరము = గమ్యముగా కలది; ఐ = అయ్యి; భవపాపప్రణాశమై - భవ = సంసారమందల; పాప = పాపములను; ప్రణాశము = పూర్తిగా నశింపజేయునది; ఐ = అయ్యి; ముక్తిశ్రీ - ముక్తి = ముక్తి అనెడి; శ్రీ = సంపద; లాభము - లాభమున్ = లభించుటను; రయమునఁజేయునో - రయమునన్ = శీఘ్రముగ; చేయునో = చేయునో; యాభక్తివిధంబుఁదెలియనానతి - ఆ = ఆ; భక్తిన్ = భక్తి యొక్క; విధంబున్ = విధమును; తెలియన్ = తెలియునట్లు; ఆనతిన్ = దయచేయుటను; యీవే - ఈవే = ఇమ్ము;

3-876-వ.| అదియునుంగాక - అదియునన్ = అంతే; కాక = కాకుండగ; భవదుదితంబయిన - భవత్ = నీచేత; ఉదితంబున్ = చెప్పబడినది; అయిన = అయినట్టి; యోగంబునుదదంగంబులునుదద్గత - యోగంబున్ = యోగమును; తత్ = దాని; అంగంబులున్ = విభాగములును; తత్ = దానిలో; గత = ఉన్న; తత్త్వావబోధంబును - తత్త్వ = ఆత్మ జ్ఞానమును; అవబోధంబునున్ = చక్కగబోధించునవియును; సాకల్యంబుగ - సాకల్యంబుగన్ = సవివరముగ {సాకల్యముగ - సూక్ష్మమైన వివిరములతో సహా, సవివరముగ}; మందబుద్ధినైన - మంద = మందమైన; బుద్ధిని = బుద్ధికలవాడను; ఐన = అయిన; నాకు - నాకున్ = నాకు; స్ఫుటంబుగాఁదెలియ నానతిమ్మనినఁ గపిలుండిట్లనియె - స్ఫుటంబు = స్పష్టము; కాన్ = అగునట్లు; తెలియన్ = తెలియునట్లు; ఆనతిన్ = దయచేయుటను; ఇమ్ము = ఇమ్ము; అనినన్ = అనగ; కపిలుండు = కపిలుడు; ఇట్లు = ఈ విధముగా; అనియెన్ = పలికెను;

3-877-సీ.| జననయిత్రి = అమ్మా; విను = వినుము; మఱి = మరి; సకలపదార్థపరిజ్ఞానతత్త్వ - సకల = సమస్తమైన; పదార్థ = పదార్థములగురించిన; పరిజ్ఞాన = చక్కటి జ్ఞానము; తత్త్వము = లక్షణములు యందు; పారీణమైన - పారీణము = బాగుగా తెలియునవి; ఐన = అయినట్టి; యామ్నాయవిహితకర్మాచారములుగల్గి - ఆమ్నాయ = వేదశాస్త్రములందు; విహిత = నిర్ణయించబడిన; కర్మ = కర్మల; ఆచారములు = ఆచరించు విధానములు; కల్గి = కలిగి; తివుటమై = సంతృప్తులై; వర్తించు = నడచు; దేవగణము - దేవ = దేవతల; గణము = సమూహము; పూని = పూని; నైసర్గికంబైన -

నైసర్గికంబున్ = సహజము; ఐన = అయినట్టి; **నిర్హేతుకమగు** - నిర్హేతుకము = కారణరహితము; అగు = అయిన; **భగవత్సేవ** - భగవత్ = భగవంతుని; సేవ = భక్తి; మిగుల = మిక్కిలి; ముక్తి = ముక్తి; **కంటె** - కంటెన్ = కంటెను; **గరిష్ఠంబుగావుననదియు** - గరిష్ఠంబున్ = ఎక్కువ గొప్పది; కావునన్ = అందుచేత; అదియున్ = అదికూడ; **భుక్తాన్నంబు** - భుక్త = తినిన; అన్నంబున్ = ఆహారమును; **జీర్ణంబునందఁజేయు** - జీర్ణంబున్ = జీర్ణించుటను; అంద = కలుగ; చేయు = చేయు;

3-877.1-తే.| **దీప్తజఠరాగ్నిగతి** - దీప్త = జ్వలించు; జఠరాగ్ని = జఠరాగ్ని; గతిన్ = వలె; **లింగదేహనాశకంబు గావించు నదియును గాక** - లింగదేహ = లింగశరీరమును; నాశకంబు = నశింపజేయుటను; కావించున్ = కలుగజేయును; అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **విష్ణుభక్తివైభవములఁదేటపఱతు** - విష్ణు = విష్ణుమూర్తి యందలి; భక్తిన్ = భక్తియొక్క; వైభవములన్ = వైభవములను; తేటపఱతున్ = తెలియజేయుదును; వినుము = వినము; **సద్గుణవ్రాత** - సత్ = మంచి; గుణ = గుణముల; వ్రాత = సమూహములు కలదాన; **యోగలక్షణసమేత** - యోగలక్షణ = యోగలక్షణములతో; సమేత = కూడిఉన్నదాన;

3-878-చ.| **అమలినభక్తిఁగొందఱు** - అమలిన = స్వచ్ఛమైన; భక్తిన్ = భక్తితో; కొందఱు = కొంతమంది; మహాత్ములు = గొప్పవారు; **మచ్చరణారవిందయుగ్మము** - మత్ = నా యొక్క; చరణ = పాదములు అనెడి; అరవింద = పద్మముల; యుగ్మమున్ = జంటను; హృదయంబునన్ = మనసులో; నిలిపి = విలుపుకొని; **కౌతుకులై** - కౌతుకులు = కుతూహలములు కలవారు; ఐ = అయ్యి; **యితరేతరానులాపముల** - ఇతరేతర = తమలోతాముచేసుకొను; అనులాపములన్ = సంభాషణములలో; **మదీయదివ్యతనుపౌరుషముల్** - మదీయ = నా యొక్క; దివ్య = దివ్యమైన; తను = స్వరూపమును; పౌరుషముల్ = లీలలను; **కొనియాడుచుండి** - కొనియాడుచున్ = స్తుతించుతూ; ఉండి = ఉండి; **మోక్షము** - మోక్షమున్ = మోక్షమును; **మదిఁగోరనొల్లరనిశంబు** - మదిన్ = మనసులోనైన; కోరన్ = కోరుటను; ఒల్లరు = ఒప్పుకొనరు; అనిశంబున్ = ఎప్పుడైనను; **మదర్పితసర్వకర్ములై** - మత్ = నాకు; అర్పిత = అర్పించబడిన; సర్వ = సమస్తమైన; కర్ములు = కర్మలు కలవారు; ఐ = అయ్యి;

3-879-సీ.| **పరికింపఁగొందఱు** - పరికింపన్ = పరికించి చూడగ; కొందఱు = కొంతమంది; **భాగవతోత్తముల్** - భాగవత = భాగవతులలో; ఉత్తముల్ = ఉత్తములు; **ఘనతకెక్కిన** - ఘనతన్ = ప్రసిద్ధికి; ఎక్కిన = ఎక్కినట్టి; **పురాతనము లైన** - పురాతనములు = పురాణ స్వరూపములు; ఐన = అయినట్టి; **చారుప్రసన్నవక్త్రారుణ లోచనములు గల్గి** - చారు = అందమైన; ప్రసన్న = అనుగ్రహము కలిగిన; వక్త్ర = మోములు; అరుణ = ఎర్రని; లోచనములు = కన్నులు; కల్గి = కలిగి; **వరదానకలితములుగఁదనరు** - వర = వరములను; దాన = ప్రసాదించుటలతో; కలితములుగన్ = కూడినవిగ; తనరు = అతిశయించు; **మద్దివ్యావతారవైభవములు** - మత్ = నా యొక్క ; దివ్య = దివ్యమైన; అవతార = అవతారముల; వైభవములు = వైభవములు; **మదినొప్పఁదమ** - మదిన్ = మనసున; ఒప్పన్ = ఒప్పియుండగ; తమ = తమ; **యోగమహిమఁజేసి** - యోగ = యోగము యొక్క ; మహిమన్ = మహిమ; చేసి = వలన;

యనుభవించుచుఁదదీయాలాపములు - అనుభవించుచున్ = అనుభవిస్తూ; తదీయ = వానికిసంబంధించిన; ఆలాపములు = మాటలు; సన్ను - సన్నుతించుచున్ = స్తుతించుచుతూ; తించుచుఁదివుటఁదద్దివ్యవిలస - తివుటన్ = తృప్తితో; తత్ = ఆ; దివ్య = దివ్యమైన; విలసత్ = ప్రకాశించుచున్న;

3-879.1-తే.| దవయవోదారసుందరనవవిలాస - అవయవ = అవయవములును; ఉదార = ఉత్తమలక్షణములుకల; సుందర = అందమైన; నవ = సరికొత్త; విలాస = సొగసులు కల; మందహాసమనోహరమధురవచన - మందహాస = చిరునవ్వులు; మనోహర = మనోహరమైన; మధుర = మధురమైన; వచన = మాటల; రచనచేనపహృతమనఃప్రాణులగుచునెలమినుందురు - రచన = రచనలు; చేన్ = చేత; అపహృత = దొంగిలిపబడిన; మనస్ = మనసులు; ప్రాణులు = ప్రాణములు కలవారు; అగుచున్ = అవుతూ; ఎలమిన్ = సంతోషముతో; ఉందురు = ఉంటారు; నిశ్శ్రేయసేచ్ఛ - నిశ్శ్రేయస = ముక్తి యందు; ఇచ్ఛ = కోరిక; లేక - లేకన్ = లేకుండగ;

3-880-మ.| కణఁకన్ - కణకన్ = పూని; వారలు = వారు; వెండి = మరియు; మోక్షనిరపేక్షస్వాంతులై - మోక్ష = మోక్షమును; నిరపేక్ష = కోరని; స్వాంతులు = మనసుకలవారు; ఐ = అయ్యి; యుండి - ఉండి = ఉండి; తామణిమాద్యష్టవిభూతి - తాము = తాము; అణిమ = అణిమ; ఆది = మొదలైన; అష్టవిభూతి = అష్టవిభూతులచే {అష్టవిభూతులు - 1అణిమ 2మహిమ 3గరిమ 4లఘిమ 5ప్రాప్తి 6ప్రాకామ్యము 7ఈశత్వము 8వశిత్వము}; సేవితము = సేవింపబడునది; నిత్యానందసంధాయియున్ - నిత్య = శాశ్వతమైన; ఆనంద = ఆనందమును; సంధాయియున్ = కలిగించునదియున్; గణనాతీతమునప్రమేయము - గణన = ఎంచుటకు, లెక్కించుటకు; అతీతమున్ = అందనిదియును; అప్రమేయమున్ = ప్రమాణములకు అందనిదియును; సమగ్రశ్రీకమున్ - సమగ్ర = పరిపూర్ణమైన; శ్రీకమున్ = సంపదయును; సర్వలక్షణసంయుక్త - సర్వ = సమస్తమైన; లక్షణ = లక్షణములతోను; సంయుక్తంబున్ = కూడినదియును; వికుంఠలోకపదవింగైకొందురత్యున్నతిన్ - వికుంఠ = వైకుంఠ; లోక = లోకము యొక్క; పదవిన్ = స్థితిని; కైకొందురు = పొందుదురు; అతి = మిక్కిలి; ఉన్నతిన్ = గొప్పదనముతో;

3-881-వ.| ఇట్లువొంది - ఇట్లు = ఈ విధముగా; పొంది = పొంది;

3-882-క.| తనరుదురప్పుణ్యాత్ములు - తనరుదురు = అతిశయించెదరు; ఆ = ఆ; పుణ్యాత్ములు = పుణ్యాత్ములు; జనయిత్రి = అమ్మా; మదీయకాలచక్రగ్రసనంబుననొందక - మదీయ = నా యొక్క; కాల = కాలము అను; చక్రంబున్ = చక్రముచే; గ్రసనంబున్ = మింగబడుటను; పొందక = పొందకుండ; నిత్యంబగుననుపమసుఖవృత్తినుందురది - నిత్యంబున్ = శాశ్వతము; అగు = అయిన; అనుపమ = సాటిలేని; సుఖ = సుఖవంతమైన; వృత్తిన్ = విధానమున; ఉందురు = ఉంటారు; అది = అది; యెట్లన్నన్ - ఎట్లు = ఏ విధము; అన్నన్ = అనినచో;

3-883-మ.| సముఁడై - సముడున్ = (వారితో) సమానమైనవాడను; ఐ = అయ్యి; స్నేహముచే - స్నేహము = స్నేహము; చేన్ = వలన; సుతత్వమును - సుతత్వమునున్ = పుత్రునిగ ఉండుటను; విశ్వాసంబుచేతన్ -

విశ్వాసంబున్ = నమ్మదగియుండుట; చేతన్ = వలన; సఖిత్వముఁజాలన్ - సఖిత్వమున్ = మిత్రుడుగనుండుటను; చాలన్ = మిక్కిలి; హితవృత్తిచేతను - హిత = మేలుకోరు; వృత్తి = ప్రవర్తన; చేతను = వలన; సుహృత్త్వంబున్ = బంధువుగనుండుటను; సుమంత్రోపదేశముచేతన్ - సు = మంచి; మంత్ర = మంత్రమును; ఉపదేశము = ఉపదేశించుట; చేతన్ = వలన; నిజదేశికుండనఁగ - నిజ = స్వంత; దేశికుండు = గురువు; అనగన్ = అనునట్లును; నిచ్చల్ = నిత్యము; పూజ్యుఁడౌనిష్టదైవమునై - పూజ్యుడు = పూజింపదగినవాడు; ఔ = అగుటకు; ఇష్ట = ఇష్ట; దైవమున్ = దైవమును; ఐ = అయ్యి; వారికిఁగాలచక్రభయముల్ - వారి = వారి; కిన్ = కి; కాల = కాలము అను; చక్ర = చక్రమువలన; భయముల్ = భయములను; వారింపుదుంగావునన్ - వారింపుదున్ = తొలగించున్; కావునన్ = కనుక;

3-884-వ.| అని = అని; యిట్లుదెలుపుచు - ఇట్లు = ఈ విధముగా; తెలుపుచున్ = తెలియజేయుచు; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగా; అనియెన్ = పలికెను;

3-885-చ.| వినుమదిగాక - వినుము = వినుము; అది = అంతే; కాక = కాకుండగ; యీ - ఈ = ఈ; భువిఁదివిం బలుమాఱుఁ జరించునాత్మదా - భువిన్ = భూమిమీద; దివిన్ = దేవలోకములందు; పలు = అనేక; మాఱు = సార్లు; చరించు = తిరుగు; ఆత్మ = ఆత్మ; తాన్ = తాను; ధనపశుపుత్రమిత్రవనితాతతిపైఁదగులంబుమాని - ధన = సంపదలును; పశు = పశుసంపదలును; పుత్ర = సంతానమును; మిత్ర = మిత్రులయును; వనితా = భార్య మొదలైన; తతిన్ = సమూహముల; పైన్ = మీద; తగులంబున్ = సంగమును, వ్యామోహమును; మాని = వదలివేసి; నన్ననఘుని - నన్ = నన్ను; అనఘునిన్ = పుణ్యుని; విశ్వతోముఖుననన్యగతిన్ - విశ్వతః = లోకమంతటికిని; ముఖున్ = ముఖ్యుని; అనన్య = ఇతరమెరుగని; గతిన్ = విధముగ; భజియించెనేని - భజియించెన్ = కొలిచినను; ఏని = అట్లయితే; వానిని = వానిని; ఘనమృత్యురూపభవనీరధి - ఘన = మహా; మృత్యు = మృత్యువు యొక్క; రూప = స్వరూపమైన; భవ = సంసార; నీరధిన్ = సముద్రమును; నేఁదరియింపఁజేయుదున్ - నేన్ = నేను; తరియింపన్ = దాటునట్లు; చేయుదున్ = చేయుదును;

3-886-సీ.| రూఢిఁబ్రధానపూరుషనాయకుండను - రూఢిన్ = నిశ్చయముగ; ప్రధాన = మూలప్రకృతులకిని {ప్రధానము - మూలప్రకృతులు ఇరవైనాలుగు ఇరవైయైదోవాడు పురుషుడు}; పూరుష = పురుషునకును; నాయకుండను = నాయకుడను; భగవంతుఁడను - భగవంతుడను = ఐశ్వర్యములు అనెడి మహిమలతో కూడినవాడు ; జగత్ప్రభుఁడనైన - జగత్ = విశ్వము (అంతటి)కి; ప్రభుండను = ప్రభువును; ఐన = అయిన; నాకంటెనన్యులఁగైకొని - నా = నాకు; కంటెన్ = కంటెను; అన్యులన్ = ఇతరులను; కైకొని = చేకొని; తగిలిన = సంగముకల; యాత్మలు - ఆత్మలు = జీవులు; భవభయంబందుదురదిగావున - భవ = సంసార; భయంబున్ = భయమును; అందుదురు = చెందదరు; అదిగావున = అందుచేత; నాయాజ్ఞఁగడవంగనోడుటజేసి - నా = నా యొక్క; ఆజ్ఞన్ = ఆజ్ఞను; గడవంగన్ = దాటుటకు; ఓడుటన్ = శక్తిలేకపోవుట; చేసి = వలన; వాయువు = గాలి; వీచు - వీచున్ = వీచును; శిఖి = అగ్ని; వెలుంగునినుఁడుదపించుఁదానింద్రుఁడు - వెలుంగు = ప్రకాశించును; ఇనుడు = సూర్యుడు; తపించున్ =

వేడిపుట్టించును; తాన్ = తను; ఇంద్రుడు = ఇంద్రుడు; **వర్షించు** - వర్షించున్ = వర్షము కురిపించును; **భయమంది** - భయమున్ = భయమును; అంది = చెంది; మృత్యువు = మరణము; **పరువు** - పరువున్ = పరుగులు; **పెట్టుఁగాన** - పెట్టున్ = పెడుతుంది; కాన = కావున;

3-886.1-తే.| **విజ్ఞానవైరాగ్యకలితమైన** - విజ్ఞాన = విజ్ఞానము; వైరాగ్యమున్ = వైరాగ్యముతోను; కలితము = కూడినది; ఐన = అయిన; **భక్తియోగంబునంజేసి** - భక్తియోగంబునన్ = భక్తియోగము; చేసి = వలన; **పరమపదముకొఱకు నయ్యోగివరులు** - పరమపదము = అత్యుత్తమ స్థితి; కొఱకున్ = కోసమై; **మచ్చరణభజనులగుచుఁ జరియింపుదురు** - మత్ = నా యొక్క ; చరణ = పాదములకు; భజనులు = కొలుచువారు; అగుచున్ = అవుతూ; చరియింపుదురు = చరింతురు; **నిర్భయాత్ములగుచు** - నిర్భయ = భయములేని; ఆత్ములు = మనసులు కలవారు; అగుచున్ = అవుతూ;

3-887-క.| **గురుభక్తింజిత్తము** - గురు = గొప్ప; భక్తిన్ = భక్తితో; చిత్తమున్ = మనసును; **మత్పరమై** - మత్ = నాయందు; పరము = అర్పింబడినది; ఐ = అయ్యి; **విలసిల్లునంతపర్యంతము** - విలసిల్లు = ఒప్పుతుండునో; అంత = అంత; పర్యంతము = వరకు; **సత్పురుషులకిహలోకంబునఁజిరతర** - సత్ = మంచి; పురుషుల్ = పురుషుల; కున్ = కు; ఇహ = ఈ; లోకంబునన్ = లోకములో; చిరతర = మిక్కిలి చిరమైన {చిరము - చిరతరము - చిరతమము}; **మోక్షోదయంబుసేకూఱుచుండున్** - మోక్ష = మోక్షము; ఉదయంబున్ = పుట్టుట; చేకూరుచున్ = జరుగుతూ; ఉండున్ = ఉండును;

3-888-క.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగా ; **సన్మునీంద్రుఁడు** - సత్ = మంచి; ముని = మునులలో; ఇంద్రుడు = శ్రేష్టుడు; **జననికి** - జనని = తల్లి; కిన్ = కి; **హరిభక్తియోగసంగతినెల్లన్** - హరి = విష్ణుమూర్తి యందలి; భక్తియోగ = భక్తియోగము యొక్క; సంగతిన్ = వివరములను; ఎల్లన్ = సమస్తమును; **వినిపించుచు** - వినిపించుచున్ = వినిపిస్తూ; **వెండియునిట్లనియెన్** - వెండియున్ = మరియు; ఇట్లు = ఈ విధముగా; అనియెన్ = పలికెను; **సమ్మోదచిత్తుఁడగుచుఁగడకన్** - సమ్మోద = సంతోషించిన; చిత్తుండున్ = మనసుకలవాడు; అగుచున్ = అవుతూ; కడకన్ = చివరకు;

3-889-వ.| అవ్వా = తల్లీ; **యివ్విధంబున** - ఇవ్విధంబునన్ = ఈ విధముగా; **భక్తియోగప్రకారంబుసెప్పితి** - భక్తియోగ = భక్తియోగము యొక్క; ప్రకారంబున్ = క్రమమును; చెప్పితిన్ = చెప్పితిని; **ఇంకదత్త్వలక్షణంబు** - ఇంక = ఇంక; తత్త్వ = తత్త్వము యొక్క; లక్షణంబున్ = లక్షణములను; **వేఱువేఱ** - వేఱువేఱన్ = దేనికి అది వేరువేరుగ; **యెఱింగింతునేతత్త్వగుణంబులనెఱింగి** - యెఱింగింతున్ = తెలిపెదను; ఏ = ఏ; తత్త్వ = తత్త్వము యొక్క; గుణంబులన్ = గుణములను; ఎఱింగి = తెలిసి; నరులు = మానవులు; **ప్రకృతిగుణంబులవలన** - ప్రకృతి = ప్రకృతి యొక్క; గుణంబుల = బంధముల; వలన = వలన; **విముక్తులగుదురు** - విముక్తులు = విడువబడినవారు; అగుదురు = అవుతారు; **హృదయగ్రంథివిచ్ఛేదకంబు నాత్మదర్శనరూపంబు నగు నాజ్ఞానం బాత్మనిశ్శ్రేయస కారణంబు** - హృదయగ్రంధి = సందేహము {హృదయగ్రంధి - హృదయమున ఉండు గ్రంధి (ముడి, సంధి), సందేహము, హృత్+అయమ్-ఇదిగో ఇక్కడున్నా};

విచ్ఛేదకంబునున్ = తెగగొట్టునదియును; ఆత్మ = ఆత్మ (తన నిజరూపము); దర్శన = చూపునట్టి; రూపంబున్ = విధానమును; అగు = అయినట్టి; ఆ = ఆ; ఆత్మ = ఆత్మకు; నిశ్శ్రేయస = ముక్తికి; కారణంబున్ = కారణము; **కావున** - కావునన్ = అందుచేత; **దానినెఱింగింతు** - దానిన్ = దానిని; ఎఱిగింతున్ = తెలిపెదను; **అందునాత్మస్వరూపంబెట్టిదనిననానాదియుఁబురుషుండును** - అందున్ = దానిలో; ఆ = ఆ; ఆత్మ = ఆత్మ యొక్క; స్వరూపంబున్ = స్వరూపము; ఎట్టిది = ఎలాంటిది; అనినన్ = అనినచో; అనాదియున్ = మొదలులేనిదియును; పురుషుండునున్ = పురములు అను దేహములను నిర్మించుకొను స్వభావము కలవాడు ; **సత్త్వాదిగుణశూన్యుండునుబ్రకృతిగుణవిలక్షణుండునుబ్రత్యక్స్వరూపుండును** - సత్త్వాది = సత్త్వము మొదలగు {సత్త్వాది - గుణత్రయము, సత్త్వ రజస్ తమోగుణములు మూడు }; గుణ = గుణములు; శూన్యుండును = లేనివాడును; ప్రకృతి = ప్రకృతిలోని; గుణ = గుణములకు; విలక్షణుండును = వేరులక్షణములు కలవాడును; ప్రత్యక్ = ప్రత్యక్షమైన; స్వరూపుండును = తన రూపము కలవాడును; **స్వయంప్రకాశుండును** - స్వయంప్రకాశుండునున్ = స్వయముగా ప్రకాశమే తానైన వాడును ; **మఱియునెవ్వనితోడనీ** - మఱియున్ = ఇంకను; ఎవ్వని = ఎవని; తోడన్ = తో; ఈ = ఈ; **విశ్వంబు** - విశ్వంబున్ = విశ్వము; **సమన్వితంబగునతండు** - సమన్వితంబున్ = కూడుకొన్నది; అగున్ = అగునో; అతండు = అతడు; **గుణత్రయాత్మకత్వంబున** - గుణత్రయ = మూడు గుణములతోను; ఆత్మకత్వంబునన్ = కూడి ఉండుటలో; వ్యక్తంబును = తెలియబడునదియు; **భగవత్సంబంధియునగు** - భగవత్ = భగవంతునితో; సంబంధియున్ = చక్కగ సంబంధము కలదియును; అగు = అగును; ప్రకృతి = ప్రకృతి; **యందు** - అందున్ = అందు; **యదృచ్ఛచే** - అదృచ్ఛ = అప్రయత్నగ జరుగుట; చేన్ = చేత; **లీలావశంబునంబ్రవేశించినా** - లీలా = లీల యొక్క ; వశంబునన్ = విధమున; ప్రవేశించిన = ప్రవేశించిన; ఆ = ఆ; ప్రకృతి = ప్రకృతి; **గుణత్రయమయంబైన** - గుణ = గుణములు; త్రయ = మూటితోను; మయ = కూడినది; ఐన = అయినట్టి; **స్వరూపంబయిన** - స్వరూపంబున్ = రూపముతో కనడినది; అయిన = అయిన; **ప్రజాసర్గంబుఁజేయంగనుంగొని** - ప్రజా = సంతతిని; సర్గంబున్ = పుట్టించుట; చేయన్ = చేయుటను; కనుంగొని = చూసి; **యప్పుడు** - అప్పుడు = అప్పుడు; **మోహితుండయి** - మోహితుండు = మోహమునకు చెందినవాడు; అయి = అయ్యి; విజ్ఞాన = విజ్ఞానము; **తిరోధానంబునంజేసి** - తిరోధానంబునన్ = మరుగుపడుట; చేసి = వలన; **గుణత్రయాత్మకంబయిన** - గుణత్రయ = త్రిగుణముల; ఆత్మకంబున్ = కలిసినది; అయిన = అయిన; **ప్రకృత్యధ్యాసంబునన్యోన్య** - ప్రకృతి = ప్రకృతి; అధ్యాసంబునన్ = ఆక్రమించుటచే; అన్యోన్య = ఒకదానికింకొటి; **మేళనంబగుటయునంతంబ్రకృతిగుణంబుఁదనయందునారోపించుకొని** - మేళనంబున్ = కలియుట; అగుటయున్ = జరుగుటను; అంతన్ = అంతట; ప్రకృతి = ప్రకృతి; గుణంబున్ = గుణమును; తన = తన; అందున్ = అందు; ఆరోపించుకొని = ఆరోపించుకొని; **క్రియామాణంబులగు** - క్రియామాణంబులున్ = జరుగుచున్నవి; అగు = అయిన; **కార్యంబులవలనంగర్తృత్వంబుగలిగి** - కార్యంబుల = కార్యముల; వలనన్ = వలన; కర్తృత్వంబు = కర్తృత్వము; కలిగి = కలిగి; **సంసారబద్ధుండై** - సంసార = సంసారము అందు; బద్ధుండు = కట్టబడినవాడును; ఐ = అయ్యి; **పారతంత్ర్యంబుగలిగి** - పారతంత్ర్యంబునన్ = ఇతరమైన దానిపై ఆధారపడుట; కలిగి = కలిగి; **యుండు** - ఉండున్ = ఉండును; **కర్తృత్వశూన్యుండగునీశ్వరుండు** - కర్తృత్వ = కర్తృత్వము; శూన్యుండు = లేనివాడు; అగు = అయిన; ఈశ్వరుండు =

భగవంతుడు; **సాక్షియగుటంజేసి** - సాక్షి = సాక్షి; అగుటన్ = అగుట; చేసి = వలన; **యాత్మకుంగార్యకారణ** - ఆత్మ = ఆత్మ; కున్ = కు; కార్య = కార్యములు; కారణ = కారణమును; కర్తృత్వంబులు = కర్తృత్వములు; **ప్రకృత్యధీనంబులనియు** - ప్రకృతి = ప్రకృతికి; అధీనంబులు = ఆధీనమైనవి; అనియున్ = అనియు; **సుఖదుఃఖభోక్తృత్వంబులు** - సుఖ = సుఖము; దుఃఖ = దుఃఖముల; బోక్తృత్వంబులు = అనుభవించుటలు; **ప్రకృతివిలక్షణుండయిన** - ప్రకృతి = ప్రకృతికి; విలక్షణుడు = వేరైన లక్షణములు కలవాడు ; అయిన = అయిన; **పురుషునివనియునెఱుంగుదురు** - పురుషునివి = పురుషునివి; అనియున్ = అనియును; ఎఱుగుదురు = తెలియుదురు; అని = అని; చెప్పిన = చెప్పిన; విని = విని; **దేవహూతికపిలునకిట్లనియెబురుషోత్తమా** - దేవహూతి = దేవహూతి; కపిలున్ = కపిలుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; **ప్రకృతిపురుషులు** - ప్రకృతి = ప్రకృతి; పురుషులు = పురుషులు; **సదసదాత్మక** - సత్ = సత్తు; అసత్ = అసత్తు; ఆత్మక = కూడినదైన; **ప్రపంచంబునకుఁగారణభూతులుగావున** - ప్రపంచంబున్ = ప్రపంచమున; కున్ = కు; కారణ = కారణ; భూతులు = అంశములు; కావునన్ = కావున; వాని = వాని యొక్క; **లక్షణంబు** - లక్షణంబున్ = లక్షణములు; **సదసద్వివేకపూర్వకంబుగానానతిమ్ము** - సత్ = సత్తు; అసత్ = అసత్తు; వివేక = విడమరచబడిన జ్ఞానముతో; పూర్వకముగన్ = కూడినదిగ; ఆనతిమ్ము = చెప్పుము; **అనిన** - అనినన్ = అనగ; **భగవంతుండిట్లనియె** - భగవంతుడు = భగవంతు(డగు కపిలుడు); ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-890-క.| **క్రమమునఁద్రిగుణమునవ్యక్తము** - క్రమమున = క్రమముగ; త్రిగుణమున్ = త్రిగుణములు; అవ్యక్తమున్ = అవ్యక్తము; **నిత్యము** - నిత్యమున్ = నిత్యము; **సదసదాత్మకము** - సత్ = సత్తు; అసత్ = అసత్తు; ఆత్మకమున్ = కూడినది; **మఱియుఁబ్రధానముననఁగాఁబ్రకృతివిశేషములదియు** - మఱియున్ = మరియు; ప్రధానమున్ = ప్రధానము {ప్రధానము - (ముందుచెప్పిన లక్షణములకు) ఆధారమైనది, వేదములలో అదితి అనబడును}; అనగా = అను వీనిని; ప్రకృతి = ప్రకృతి యొక్క; విశేషములు = విశేషములు; అదియు = అదియు; **విశిష్టమనిరి** - విశిష్టము = విశిష్టమైనవి; అనిరి = అన్నారు; **సద్విదులెలమిన్** - సత్ = మంచిగ; విదులు = తెలిసినవారు; ఎలమిన్ = వ్యక్తముగ;

3-891-వ.| **అందుఁబ్రకృతి** - అందున్ = అందులో {ప్రకృతిచతుర్వింశతితత్త్వములు - పంచభూతములు (1పృథివి 2జలము 3అగ్ని 4వాయువు 5ఆకాశము) పంచతన్మాత్రలు ( 6శబ్దము 7స్పర్శము 8రూపము 9రుచి 10వాసన) పంచజ్ఞానేంద్రియములు (11చర్మము 12కన్ను 13ముక్కు 14చెవి 15నాలుక) పంచకర్మేంద్రియములు ( 16వాక్కు 17చేతులు 18కాళ్ళు 19గుదము 20ఉపస్థు) అంతఃకరణచతుష్టయము (21మనస్సు 22బుద్ధి 23చిత్తము 24అహంకారము)}; ప్రకృతి = ప్రకృతి; **చతుర్వింశతితత్త్వాత్మకంబై** - చతుర్వింశతి = ఇరవైనాలుగు; తత్త్వ = తత్త్వములు; ఆత్మకంబున్ = కలిగినది; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; అది = అది; **యెట్లనినంబంచమహాభూతంబులునుబంచతన్మాత్రలును** - ఎట్లు = ఏ విధముగ; అనినన్ = అనగ; **జ్ఞానకర్మాత్మకంబులయిన** - జ్ఞాన = జ్ఞానమునకు; కర్మ = కర్మమునకు; ఆత్మకంబుల్ = సంబంధించినవి; అయిన = అయినట్టి; **త్వక్చక్షుశ్శోత్రజిహ్వాఘ్రాణంబులు** - త్వక్ = చర్మము; చక్షు = కన్ను; శోత్ర = చెవి; జిహ్వ = నాలుక; ఘ్రాణంబులు = ముక్కులును; **వాక్పాణిపాదపాయూపస్థంబులునను** - వాక్ = వాక్కు; పాణి = చేతులు; పాద = కాళ్ళు; పాయు = గుదము (మలావయవము); ఉపస్థు = ఉపస్థు (జననేంద్రియము) లు ; అను = అనెడి;

దశేంద్రియంబులును = పదిఇంద్రియములును; **మనోబుద్ధిచిత్తాహంకారంబు లను నంతఃకరణచతుష్టయంబును నను** - మనస్ = మనస్సు; బుద్ధి = బుద్ధి; చిత్త = చిత్తము; అహంకారంబులు = అహంకారములు; అను = అనెడి; అంతఃకరణచతుష్టయంబును = చతురాంతఃకరణములును {అంతఃకరణచతుష్టయంబులు - 1మనస్సు 2బుద్ధి 3చిత్తము 4 అహంకారము}; అను = అనెడి; **చతుర్వింశతితత్త్వాత్మకంబైన** - చతుర్వింశతి = ఇరవైనాలుగు {చతుర్వింశతితత్త్వములు - అష్టప్రకృతులు (1అవ్యకత్తము 2బుద్ధి 3అహంకారము పంచతన్మాత్రలు అను 4శబ్దము 5స్పర్శము 6దృక్కు 7ఘ్రాణము 8రసనము) మరియును షోడశవికృతులును (పంచభూతములు (1పృథివి 2జలము 3అగ్ని 4వాయువు 5ఆకాశము) పంచజ్ఞానేంద్రియములు (6చర్మము 7కన్ను 8ముక్కు 9చెవి 10నాలుక) పంచకర్మేంద్రియములు (11వాక్కు 12చేతులు 13కాళ్ళు 14గుదము 15ఉపస్థు) మరియు16మనస్సు) పంచవింశకము (25వది) కాలము (పురుషుడు)}; తత్త్వ = తత్త్వముల; ఆత్మకంబున్ = కలిగినది; ఐన = అయినట్టి; **సగుణబ్రహ్మసంస్థానంబుసెప్పితినిటమీఁదగాలంబను** - సగుణ = గుణములతోకూడిన; బ్రహ్మ = బ్రహ్మ యొక్క; సంస్థానంబున్ = నివాసమైనది; చెప్పితిన్ = తెలిపితిని; ఇటమీద = తరువాత; కాలంబు = కాలము; అను = అనెడి; **పంచవింశకతత్త్వంబుసెప్పెద** - పంచవింశక = ఇరవైయైదవ; తత్త్వంబున్ = తత్త్వమును; చెప్పెదన్ = చెప్తాను; **అదిగొందఱు** - అది = దానిని; కొందఱు = కొంతమంది; **పురుషశబ్దవాచ్యుండైన** - పురుష = పురుషుడు అను; శబ్ద = శబ్దముచేత; వాచ్యుండు = చెప్పబడువాడు; ఐన = అయినట్టి; **యీశ్వరుని** - ఈశ్వరుని = భగవంతుని; **పౌరుషంబుగాలశబ్దంబునఁజెప్పబడునందురు** - పౌరుషంబున్ = పురుషుని లక్షణము; కాల = కాలము అను; శబ్దంబునన్ = శబ్దముచేత; చెప్పబడును = చెప్పబడును; అందురు = అందురు; **అందునహంకారమోహితుండై** - అందున్ = అందులో; అహంకార = అహంకారముచే; మోహితుండు = మోహింపబడువాడు; ఐ = అయ్యి; **ప్రకృతిఁబొంది** - ప్రకృతిన్ = ప్రకృతిని; పొంది = చెంది; జీవుండు = జీవి; **భయంబుఁజెందు** - భయంబున్ = భయమును; చెందు = చెందును; **ప్రకృతిగుణసామ్యంబునంజేసి** - ప్రకృతి = ప్రకృతి; గుణ = గుణముల; సామ్యంబునన్ = సమత్వము; చేసి = వలన; వర్తించి = ప్రవర్తించి; **నిర్విశేషుండగు** - నిర్విశేషుండు = ఏమియును మిగలనివాడు; అగు = అయిన; భగవంతుని = భగవంతుని; **చేష్టావిశేషంబు** - చేష్టా = ప్రవర్తనల; విశేషంబున్ = ప్రత్యేకతలు; **దేనివలననుత్పన్నంబగునదియ** - దేని = దేని; వలనన్ = వలననైతే; ఉత్పన్నంబున్ = పుట్టునది; అగున్ = అగునో; అది = దానిని; **కాలంబని** - కాలంబున్ = కాలము; అని = అని; **చెప్పంబడు** - చెప్పంబడున్ = చెప్పబడును; **అదియు** - అదియున్ = అదియు; **జీవరాశ్యంతర్గతంబగుటంజేసి** - జీవ = జీవ; రాశి = జాలము; అంతర్గతంబు = లోపలిది; అగుటన్ = అగుట; చేసి = వలన; **పురుషుండనియు** - పురుషుండు = పురుషుడు; అనియున్ = అనియు; వాని = వాని; **బహిర్భాగవ్యాప్తింజేసి** - బహిర్ = బయటి; భాగ = భాగములలో; వ్యాప్తిన్ = వ్యాపించుట; చేసి = వలన; **కాలంబనియుఁజెప్పంబడు** - కాలంబున్ = కాలము; అనియున్ = అనియును; చెప్పంబడున్ = చెప్పబడును; **ఆత్మమాయంజేసి** - ఆత్మ = ఆత్మయొక్క; మాయన్ = మాయ; చేసి = వలన; **తత్త్వాంతర్గతుండయిన** - తత్త్వ = (24)తత్త్వములలో; అంతర్గతుండు = చిక్కుకొన్నవాడు; అయిన = అయిన; **జీవునివలన** - జీవుని = జీవుని; వలనన్ = వలన; **క్షుభితంబయి** - క్షుబితంబున్ = మిక్కిలి కదలించబడినది; అయి = అయ్యి; **జగత్కారణంబగు** - జగత్ = విశ్వమునకు; కారణంబున్ = కారణము; అగు = అయిన; ప్రకృతి = ప్రకృతి; **యందు** - అందున్ = అందు; **పరమపురుషుడుదనవీర్యంబు** - పరమపురుషుండు = పరమపురుషుడు; తన = తన యొక్క;

వీర్యంబున్ = వీర్యమును; పెట్టిననా - పెట్టిన = పెట్టగా; ప్రకృతి = ప్రకృతి; హిరణ్మయంబైన - హిరణ్ = బంగారు రంగుతో; మయంబున్ = కూడినది; ఐన = అయినట్టి; మహత్తత్త్వంబు - మహత్ = మహత్తు అనెడి; తత్త్వంబున్ = తత్త్వమును; పుట్టించె - పుట్టించెన్ = పుట్టించెను; అంత - అంతన్ = అంతట; సకల = సమస్తమైన; ప్రపంచబీజభూతుడును - ప్రపంచ = ప్రపంచమునకు; బీజ = విత్తన; భూతుండును = అంశైనవాడును; లయవిక్షేప - లయ = లయమగుట; విక్షేప = కదలుటలు; శూన్యుండునునగునీశ్వరుండుదన - శూన్యుండును = లేనివాడును; అగు = అయిన; ఈశ్వరుండు = భగవంతుడు; తన = తన యొక్క; సూక్ష్మవిగ్రహంబునందునాత్మ - సూక్ష్మ = సూక్ష్మ; విగ్రహంబున్ = రూపము; అందున్ = అందు; ఆత్మ = తనయందు; గతంబైన - గతంబున్ = చేరినది; ఐన = అయిన; మహదాది - మహత్ = మహత్తు; ఆది = మొదలైన; ప్రపంచంబులవెలిగించుచు - ప్రపంచంబులన్ = ప్రపంచములను; వెలిగించుచున్ = వెలిగిస్తూ; స్వతేజోవిపత్తింజేసి - స్వ = స్వంత; తేజస్ = తేజస్సు; విపత్తిన్ = ప్రసారము; చేసి = వలన; యాత్మప్రస్వాపనంబుసేయునట్టి - ఆత్మన్ = తనను; ప్రస్వాపనంబున్ = నిద్రింప; చేయునట్టి = చేసెడి; తమంబునుగ్రసించెనని - తమంబునున్ = తమమును; గ్రసించెన్ = మ్రింగెను; అని = అని; చెప్పి = చెప్పి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-892-క.| దివ్యమగు - దివ్యము = దివ్యము; అగు = అయిన; వాసుదేవాది - వాసుదేవ = వాసుదేవ; ఆది = మొదలగు; వ్యూహచతుష్టయంబు - వ్యూహ = వ్యూహములు, రచనలు {చతుర్వ్యూహములు - 1వాసుదేవ 2సంకర్షణ 3ప్రద్యుమ్న 4అనిరుద్ధ అనబడు నాలుగు }; చతుష్కయంబున్ = నాలుగింటిని; త్రిజగములందున్ - త్రిజగములు = ముల్లోకములు {ముల్లోకములు - భూః భువః సువః అను మూడు లోకములు, 1భూలోకము - ఉన్నలోకము (తను) 2భువర్లోకము - పైన (ఇతరమైన) లోకము 3సువర్లోకము- కింద (అంతర) లోకము }; అందున్ = అందును; సేవ్యంబని - సేవ్యంబున్ = కొలువతగినవి; అని = అని; చెప్పంబడు - చెప్పంబడున్ = చెప్పబడును; భవ్యగుణా - భవ్య = శుభమగు; గుణా = గుణములు కలదాన; దానినెఱుఁగఁబలికెద - దానిన్ = వానిని; ఎఱుగన్ = తెలియునట్లు; పలికెద = చెప్పెద; నీకున్ = నీకు;

3-893-సీ.| సత్త్వప్రధానమై - సత్త్వ = సత్వగుణము; ప్రధానమున్ = మూలాధారముగ కలది; ఐ = అయ్యి; స్వచ్ఛమై - స్వచ్ఛము = నిర్మలము; ఐ = అయ్యి; శాంతమై - శాంతము = శాంతముకలది; ఐ = అయ్యి; యూర్మిషట్కంబులనోసరించి - ఊర్మిషట్కంబులున్ = ఆరు కలతలకును {ఊర్మిషట్కములు - 1ఆకలి 2దప్పిక 3శోకము 4మోహము 5ముసలితనము 6మరణము అను ఆరు కలతలు }; ఓసరించి - విడివడి = దూరమై; సురుచిరషాడ్గుణ్య - సు = మంచి; రుచిర = ప్రకాశవంతమై; షాడ్గుణ్య = షడ్గుణములతో కూడి {షడ్గుణములు - 1తపస్సు 2దానము 3శౌచము 4శమము 5దమము 6సత్యము ఇంకోవిధముగ 1ఐశ్వర్యము 2వీర్యము 3యశస్సు 4శ్రీ 5జ్ఞానము 6 వైరాగ్యము అను ఆరు సుగుణములు}; పరిపూర్ణమై - పరిపూర్ణము = సంపూర్ణత చెందినది; ఐ = అయ్యి; నిత్యమై - నిత్యమున్ = శాశ్వతము; ఐ = అయ్యి; భక్తజనసేవ్యమై - భక్త = భక్తులైన; జన = జనములచే; సేవ్యము = కొలువబడునది; ఐ = అయ్యి; తనర్చి = అతిశయించి; వలనొప్పుచుండునవ్వాసుదేవవ్యూహమంత - వలను = యుక్తమై; ఒప్పుచున్ = చక్కనై; ఉండు = ఉండెడి; ఆ = ఆ;

వాసుదేవ = వాసుదేవుని; వ్యూహమున్ = తత్త్వము; అంత = అంతట; మహత్తత్త్వమందునోలి - మహత్ = మహత్తు అనెడి; తత్త్వము = తత్త్వము; అందున్ = లో; ఓలిన్ = క్రమముగా; రూఢిఁగ్రియాశక్తిరూపంబుగల్గునహంకారముత్పన్నమయ్యెనదియ - రూఢిన్ = అవశ్యము; క్రియా = పనిచేయగల; శక్తి = శక్తి; రూపంబున్ = రూపము; కల్గు = కలిగిన; అహంకారము = అహంకారము; ఉత్పన్నము = పుట్టుట; అయ్యెన్ = జరిగెను; అదియ = అదే; సరవి - సరవిన్ = వరుసగా; వైకారింబుఁదైజసంబుఁదామసంబు - వైకారికంబున్ = సత్త్వమును; తైజసమున్ = రజస్సును; తామసంబున్ = తమస్సును;

3-893.1-తే.| నామూఁడుదెఱఁగులబరగునందుఁదనరు - నాన్ = అనబడు; మూడు = మూడు (3); తెఱంగులన్ = విధములుగ; పరగున్ = తెలియబడును; అందున్ = వానిలో; తనరు = ఉండు; వైకారికము = వైకారిక అహంకారము; మనస్సునకునింద్రియములకును - మనస్సున్ = మనస్సున; కును = కును; ఇంద్రియముల్ = ఇంద్రియముల; కును = కును; గగనముఖభూతములకరయ - గగన = గగనము {గగనముఖములు - పంచభూతములు, 1గగనము 2వాయు 3జలము 4తేజము 5పృథ్వి}; ముఖ = మొదలైన; భూతముల్ = భూతముల; కున్ = కు; అరయ = పరికించి చూడగ;

3-894-వ.| అది = అది; దేవతారూపంబులనుండుదైజసాహంకారంబు - దేవతా = దేవతల యొక్క; రూపంబులన్ = రూపములలో; ఉండున్ = ఉండును; తైజసాహంకారంబు = రజోహంకారము; బుద్ధి - బుద్ధి = బుద్ధి; ప్రాణంబులుంగలిగి - ప్రాణంబులున్ = ప్రాణములు; కలిగి = కలిగి; యుండు - ఉండున్ = ఉండును; తామసాహంకారంబింద్రియమేళనంబుననర్థమాత్రంబై - తామసాహంకారంబున్ = తామసాహంకారము; ఇంద్రియ = ఇంద్రియముల; మేళనంబునన్ = కలియక యందు; అర్థ = పేరుకి; మాత్రంబు = మాత్రమే; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; మఱియును = ఇంకను;

3-895-సీ.| అట్టి = అటువంటి; యహంకారమందధిష్టించి - అహంకారమున్ = అహంకారము; అందున్ = లో; అధిష్టించి = ఆశ్రయించి; సాహస్రఫణామండలాభిరాముఁడై - సాహస్ర = వెయ్యి (1000); ఫణా = పడగలతో; మండల = చుట్టబడి; అభిరాముండు = చక్కగనొప్పి యుండువాడు; ఐ = అయ్యి; తనరారునసంగతుఁడు - తనరారున్ = అతిశయించెడి; అసంగతుడు = తగులములు లేనివాడు; సంకర్షణుండనఁదగు - సంకర్షణుండు = సంకర్షణుడు; అనన్ = అనుటకు; తగున్ = తగును; పురుషుండు = పురుషుడు; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; మహితభూతేంద్రియమానసమయుఁడునై - మహిత = గొప్పవియైన; భూత = (పంచ) భూతములు; ఇంద్రియ = (పంచ) ఇంద్రియములు; మానస = మనసులతో; మయుడున్ = నిండియున్నవాడు; ఐ = అయ్యి; కర్తృత్వకార్యత్వకారణత్వ - కర్తృత్వ = కర్త తత్వము; కార్యత్వ = కార్యము తత్వము; కారణత్వ = కారణము తత్వము లని; ప్రకటశాంతత్వఘోరత్వమూఢత్వాది - ప్రకట = తెలియబడు; శాంతత్వ = శాంత లక్షణము; ఘోరత్వ = ఘోరమైన లక్షణము; మూఢత్వ = మూఢమైన లక్షణము; ఆది = మొదలైన; లక్షణలక్షితోల్లాసియగుచునుండునమ్మేటి - లక్షణ = లక్షణములకు; లక్షిత = చెంది; ఉల్లాసి = ప్రకాశించువాడు; అగుచున్ = అవుతూ; ఉండున్ = ఉండును; ఆ = ఆ; మేటి = సమర్థుడు;

3-895.1-తే.| రెండవ = రెండవదైన (సంకర్షణము); **వ్యూహమనఁగ** - వ్యూహమున్ = తత్త్వము; అనగన్ = అనబడి; **ఘనవికారంబుఁబొందు** - ఘన = మిక్కిలి; వికారంబున్ = మార్పులను; పొందున్ = పొందెడి; **వైకారికంబువలన** - వైకారికంబున్ = సాత్వికము; వలన = వలన; వినుము = వినుము; **మనస్తత్త్వమెలమిఁబుట్టె** - మనస్తత్త్వము = మనస్తత్త్వము; ఎలమిన్ = కోరి; పుట్టెన్ = పుట్టెను; **మఱియు** - మఱియున్ = ఇంకను; **వైకారికంబును** - వైకారికంబునున్ = సాత్వికమును; మాత = అమ్మ; వినుము = వినుము;

3-896-వ.| అది = అది; **యెట్టులంటేని** - ఎట్టులన్ = ఎలాగ; అంటేని = అంటే; **సామాన్యచింతయు** - సామాన్య = సామాన్యముగ; చింతయున్ = ఆలోచించుటయును; **విశేషచింతయుననందగు** - విశేష = విశేషముగ; చింతయున్ = ఆలోచించుటయును; అనన్ = అనుటకు; తగు = తగిన; **సంకల్పవికల్పంబులంజేసి** - సంకల్ప = సంకల్పము; వికల్పంలన్ = వికల్పములను; చేసి = వలన; **కామసంభవంబనంబడునెద్ది** - కామ = కోరిక; సంభవంబు = పుట్టుట; అనంబడు = అనబడెడిది; ఎద్దియ = ఏదో; **యనిరుద్ధాఖ్యంబయిన** - అనిరుద్ధ = అనిరుద్దము; ఆఖ్యంబు = అనబడునది; అయిన = అయిన; **వ్యూహంబదియ** - వ్యూహంబు = తత్త్వము; అదియ = అదే; **హృషీకంబులకునధీశ్వరంబయి** - హృషీకంబుల్ = అవయవముల; కున్ = కు; అధీశ్వరంబున్ = అధిపత్యము వహించినది; అయి = అయ్యి; సకల = సమస్తమైన; **యోగీంద్రసేవ్యంబగుచు** - యోగి = యోగులలో; ఇంద్ర = శ్రేష్ఠులచే; సేవ్యంబున్ = కొలవబడునది; అగుచున్ = అవుతూ; **శరదిందీవర** - శరత్ = శరత్కాలపు; ఇందీవర = నల్లకలువ వలె; **శ్యామంబయి** - శ్యామంబున్ = నల్లని రంగు కలది; అయి = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **వెండియుందైజసంబువలన** - వెండియున్ = ఇంకనూ; తైజంబు = తైజసము; వలనన్ = వలన; **బుద్ధితత్త్వంబు** - బుద్ధి = బుద్ధి; తత్త్వంబున్ = తత్వము; **పుట్టె** - పుట్టెన్ = పుట్టినది; దాని = దాని యొక్క; **లక్షణంబులు** - లక్షణంబులున్ = లక్షణములు; **ద్రవ్యప్రకాశంబైన** - ద్రవ్య = వస్తువులను; ప్రకాశంబున్ = తెలియజేయునది; ఐన = అయిన; **జ్ఞానంబునునింద్రియానుగ్రహంబును** - జ్ఞానంబును = జ్ఞానమును; ఇంద్రియ = ఇంద్రియములను; అనుగ్రహంబును = ఏలుకొను శక్తియును; **సంశయంబును** - సంశయంబునున్ = సంశయమును; మిథ్యాజ్ఞానంబును = ఆరోపించుకొనుటయును; నిద్రయు = నిద్రయును; **నిశ్చయంబును** - నిశ్చయంబునున్ = నిశ్చయమును; **స్మృతియుననందగి** - స్మృతియున్ = స్మృతియును; అనన్ = అనుటకు; తగి = తగి; **యుండు** - ఉండున్ = ఉండును; **మఱియుఁదైజసాహంకారంబువలన** - మఱియున్ = ఇంకను; తైజసాహంకారంబు = తైజసాహంకారము; వలనన్ = వలన; జ్ఞానేంద్రియ = జ్ఞానేంద్రియములు; **కర్మేంద్రియంబులునుగ్రియాజ్ఞానసాధనంబులునుగలిగి** - కర్మేంద్రియంబులును = కర్మేంద్రియములును; క్రియా = క్రియలను, పనులను; జ్ఞాన = జ్ఞానమును; సాధనంబులునున్ = సాధించు వాటిని; కలిగి = కలిగి; **యుండుఁబ్రాణంబునకుంగ్రియాశక్తియు** - ఉండున్ = ఉండును; ప్రాణంబున్ = ప్రాణముల; కున్ = కు; క్రియా = క్రియలనుచేయు; శక్తియు = శక్తియును; **బుద్ధికి** - బుద్ధిన్ = బుద్ధి; కిన్ = కి; **జ్ఞానశక్తియునగుటంజేసి** - జ్ఞాన = జ్ఞాన; శక్తియున్ = శక్తియును; అగుటన్ = కలుగుట; చేసి = వలన; **యింద్రియంబులకుఁదైజసత్వంబుగలిగి** - ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; కున్ = కు; తైజసత్వంబున్ = రజోగుణము; కలిగి = కలిగి; **యుండు** - ఉండున్ = ఉండును; **భగద్భక్తిప్రేరితంబయిన** - భగవత్ = భగవంతునిచే; ప్రేరితంబున్ = ప్రేరేపింపబడినది; అయిన = అయిన;

**తామసాహంకారంబువలన** - తామసాహంకారంబున్ = తామసాహంకారము; వలనన్ = వలన; శబ్ద = శబ్దము యొక్క; **తన్మాత్రంబు** - తన్మాత్రంబున్ = తన్మాత్రమును; **పుట్టె** - పుట్టెన్ = పుట్టెను; **దానివలననాకాశంబుననాకాశంబువలన** - దానిన్ = దాని; వలనన్ = వలన; ఆకాశంబునున్ = ఆకాశమును; ఆకాశంబునున్ = ఆకాశము; వలనన్ = వలన; **శ్రోత్రింద్రియంబును** - శ్రోత్రింద్రియంబునున్ = చెవియును; **పుట్టె** - పుట్టెన్ = పుట్టెను; శ్రోత్రంబు = చెవి; **శబ్దగ్రాహి** - శబ్ద = శబ్దమును; గ్రాహి = గ్రహించునది; **యయ్యె** - అయ్యెన్ = అయ్యెను; **శబ్దంబర్థంబునకునాశ్రయంబై** - శబ్దంబున్ = శబ్దము; అర్థంబున్ = అర్థమున; కున్ = కు; ఆశ్రయంబున్ = ఆశ్రయమును; ఐ = అయ్యి; **శ్రోతకు** - శ్రోత = వినువాని; కున్ = కి; **జ్ఞానజనకంబయ్యె** - జ్ఞాన = జ్ఞానమును; జనకంబున్ = కలిగించునది; అయ్యెన్ = అయ్యెను; **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **శబ్దతన్మాత్రంబువలననాకాశంబయి** - శబ్దతన్మాత్రంబు = శబ్దతన్మాత్రము; వలనన్ = వలన; ఆకాశంబునున్ = ఆకాశము; అయి = అయ్యి; **యా** - ఆ = ఆ; **యాకాశంబు** - ఆకాశంబున్ = ఆకాశము; **భూతంబులకు** - భూతంబుల్ = ఇతర భూతములకు (వాయువు, తేజము, జలము, పృథ్వి); కున్ = కును; **బాహ్యాభ్యంతరంబులనవకాశంబిచ్చుటయునాత్మ** - బాహ్య = బయటయును; అభ్యంతరంబులన్ = లోపలలలోను; అవకాశంబు = అవకాశము; ఇచ్చుటయునున్ = ఇచ్చుటయును; ఆత్మ = ఆత్మకును; **ప్రాణేంద్రియాదులకునాశ్రయంబగుటయునను** - ప్రాణ = ప్రాణములు; ఇంద్రియ = ఇంద్రిములు; ఆదుల్ = మొదలైనవాని; కున్ = కిని; ఆశ్రయంబున్ = ఆశ్రయము; అగుటయున్ = అగుటయు; అను = అనెడి; **లక్షణంబులుగలిగి** - లక్షణంబులున్ = లక్షణములును; కలిగి = కలిగి; **యుండు** - ఉండున్ = ఉండును; **కాలగతిచే** - కాల = కాలము యొక్క; గతి = గమనము; చేన్ = వలన; **వికారంబునొందు** - వికారంబున్ = మార్పులను; ఒందు = పొందు; **శబ్దతన్మాత్రలక్షణంబగు** - శబ్దతన్మాత్ర = శబ్దతన్మాత్రము యొక్క; లక్షణంబున్ = లక్షణము; అగు = అయిన; **నభంబువలన** - నభంబున్ = ఆకాశము; వలనన్ = వలన; **స్పర్శంబును** - స్పర్శంబునున్ = స్పర్శంబును; **స్పర్శంబువలన** - స్పర్శంబున్ = స్పర్శంబు; వలనన్ = వలన; వాయువును = వాయువును; **వాయువుచే** - వాయువు = వాయువు; చేన్ = వలన; స్పర్శ = స్పర్శను; **గ్రాహియై** - గ్రాహి = గ్రహించునది; ఐ = అయ్యి; **త్వగింద్రియంబునుబుట్టె** - త్వగింద్రియంబునున్ = చర్మము అనెడి ఇంద్రియము; పుట్టెన్ = పుట్టెను; **మృదుత్వంబునుగఠినత్వంబును** - మృదుత్వంబునున్ = మెత్తదనమును; కఠినత్వంబును = గట్టిదనమును; **శైత్యంబునునుష్ణత్వంబునునునువి** - శైత్యంబునున్ = చల్లదనమును; ఉష్ణత్వంబునున్ = వేడియును; అనునవి = అనెడి; **స్పర్శంబునకు** - స్పర్శంబున్ = స్పర్శమున; కున్ = కు; **స్పర్శత్వంబని** - స్పర్శత్వంబున్ = స్పర్శత్వము; అని = అని; **చెప్పంబడు** - చెప్పంబడున్ = చెప్పబడును; **మఱియు** - మఱియున్ = ఇంకను; **వాయువునకుఁజాలనంబును** - వాయువున్ = వాయువున; కున్ = కు; చాలనంబును = కదలుటయును; **పరస్పరవిభాగకరణంబునుదన్మేళనంబును** - పరస్పర = ఒకటికొకటి; విభాగకరణంబునున్ = విడిపోవుటయును; తత్ = వాని; మేళనంబునున్ = కలియుటయును; **ద్రవ్యశబ్దనేతృత్వంబునగు** - ద్రవ్య = వస్తువుపైన; శబ్ద = శబ్దముపైన; నేతృత్వంబున్ = ప్రభావము చూపగలుగుట; అగున్ = అగును; అందు = వానిలో; **గంధవంతంబగు** - గంధవంతంబున్ = వాసనకలవి; అగు = అయిన; **ద్రవ్యంబును** - ద్రవ్యంబునున్ = ద్రవ్యమును; **ఘ్రాణేద్రియంబునొందించుట** - ఘ్రాణేంద్రియంబున్ = ముక్కునకు; పొందించుట = చెందించుట;

**ద్రవ్యనేతృత్వంబు** - ద్రవ్యనేతృత్వంబున్ = ద్రవ్యనేతృత్వము; **దూరస్థంబగు** - దూరస్థంబున్ = దూరముగ; అగు = ఉండు; శబ్దంబును = శబ్దమును; **శ్రోత్రేంద్రియగ్రాహ్యమగునట్లొనరించుట** - శ్రోత్రేందియ = చెవికి; గ్రాహ్యంబున్ = గ్రహింపబడుట; అగున్ = జరుగు; అట్లు = విధముగ; ఒనరించుట = కలుగ చేయుట; **శబ్దనేతృత్వంబు** - శబ్దనేతృత్వంబున్ = శబ్దనేతృత్వము; **సర్వేంద్రియాత్మకత్వంబునననువవి** - సర్వ = అన్ని; ఇంద్రియ = ఇంద్రియములను; ఆత్మకత్వంబున్ = తనలోకలిగియుండుట; అనునవి = అనెడివి; **లక్షణంబులై** - లక్షణంబులున్ = లక్షణములు; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **దైవప్రేరితంబై** - దైవ = దైవముచే; ప్రేరితంబున్ = ప్రేరింపబడినది; ఐ = అయ్యి; స్పర్శతన్మాత్ర = స్పర్శతన్మాత్ర యొక్క; **గుణకంబగు** - గుణకంబున్ = గుణములు కలది; అగు = అయిన; **వాయువువలన** - వాయువు = గాలి; వలనన్ = వలన; **రూపంబును** - రూపంబునున్ = రూపమును; **దానివలనఁదేజంబునుబుట్టె** - దానిన్ = దాని; వలనన్ = వలన; తేజంబునున్ = తేజస్సును; పుట్టెన్ = పుట్టెను; **రూపంబు** - రూపంబున్ = రూపము; **నేత్రేంద్రియగ్రాహకంబయ్యె** - నేత్రేంద్రియ = కన్ను అనెడి ఇంద్రియముచే; గ్రాహకంబున్ = గ్రహింపబడునది; అయ్యెన్ = అయ్యెను; **నేత్రగతంబయిన** - నేత్ర = కంటికి; గతంబున్ = చెందినది; అయిన = అయిన; **రూపంబునకునుపలంభకత్వంబును** - రూపంబున్ = రూపమున; కున్ = కు; ఉపలంభకత్వంబునున్ = అనుభవము కలదియును, ఉన్నచోటు తెలియుట ; **ద్రవ్యాకారసమత్వంబును** - ద్రవ్య = వస్తువు యొక్క ; ఆకార = ఆకారమును; సమత్వంబునున్ = సమముగతెలియుటను; **ద్రవ్యంబునకునుపసర్జనంబగుటయు** - ద్రవ్యంబున్ = వస్తువున; కున్ = కు; ఉపసర్జనంబు = అప్రధానము; అగుటయున్ = అగుటయు; **ద్రవ్యపరిణామప్రతీతియునివి** - ద్రవ్య = వస్తువు యొక్క; పరిణామ = మార్పులు చెందుట; ప్రతీతియున్ = తెలియుటయును; ఇవి = ఇవి; **రూపవృత్తులనంబడు** - రూపవృత్తులు = రూపవృత్తులు; అనంబడు = అనబడును; **తైజసంబునకు** - తైజసంబున్ = తైజసమునకు; **సాధారణంబులగు** - సాధారణంబులు = సాధారణమైనవి; అగు = అయిన; **ధర్మంబులు** - ధర్మంబులును = ధర్మములు; **ద్యోతంబనఁబ్రకాశంబు** - ద్యోతంబున్ = ఉన్నట్లు తెలియుట, తోచుట; అనన్ = అనెడి; ప్రకాశంబున్ = ప్రకాశము; **పచనంబనఁదండులాదుల** - పచనంబున్ = వండుట; అనన్ = అనెడి; తండుల = బియ్యము; ఆదులన్ = మొదలైనవాని; **పాకంబు** - పాకంబున్ = వంట; **పిపాసానిమిత్తంబైన** - పిపాసా = దాహమునకు; నిమిత్తంబున్ = కారణము; ఐన = అయిన; **పానంబు** - పానంబున్ = తాగుట; **క్షున్నిమిత్తంబైన** - క్షుత్ = ఆకలి; నిమిత్తంబున్ = కారణము; ఐన = అయిన; **యోదనంబు** - ఓదనంబున్ = ఆహారమును; **హిమమర్దనంబగు** - హిమ = చలిని; మర్దనంబున్ = పోగొట్టునది; అగు = అయిన; **శోషణంబుననునివి** - శోషణంబున్ = వేడిచేయుటయును; అనున్ = అనెడి; ఇవి = ఇవి; **వృత్తులై** - వృత్తులు = లక్షణములు; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **రూపతన్మాత్రంబువలన** - రూపతన్మాత్రంబు = రూపతన్మాత్రము; వలనన్ = వలన; **దైవచోదితంబై** - దైవ = దైవముచే; చోదితంబున్ = ప్రేరేపింపబడినది; ఐ = అయ్యి; **వికారంబునొందు** - వికారంబున్ = మార్పులను; పొందున్ = చెందు; తేజస్సు = తేజస్సు; **వలన** - వలనన్ = వలన; రసతన్మాత్రంబు = రసతన్మాత్రము; **పుట్టె** - పుట్టెన్ = పుట్టెను; **రసతన్మాత్రంబువలన** - రసతన్మాత్రంబు = రసతన్మాత్రము; వలనన్ = వలన; **జలంబు** - జలంబున్ = జలము; **పుట్టె** - పుట్టెన్ = పుట్టెను; జిహ్వ = నాలుక; **యను** - అను = అనెడి; **రసనేంద్రియంబు** - రసనేంద్రియంబున్ = రుచిచూచు సాధనము; **రసగ్రాహకంబయ్యె** - రస = రుచిని; గ్రాహకంబున్ = గ్రహించ కలది; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ;

**రసంబేకంబై** - రసంబు = రసము; ఏకంబున్ = ఒకటే; ఐ = అయ్యి; **యుండియు** - ఉండియున్ = ఉన్నప్పటికిని; **భూతవికారంబునంజేసి** - భూత = పంచభూతముల; వికారంబునన్ = మార్పుల; చేసి = వలన; కషాయ = వగరు; తిక్త = చేదు; **కట్వామ్ల** - కటు = కారము; ఆమ్ల = పులుపు; **మధురాది** - మధుర = తీపి; ఆది = మొదలగువాని; **భేదంబులననేకవిధంబయ్యె** - భేదంబులన్ = తేడాలతో; అనేక = అనేక; విధంబున్ = రకములు; అయ్యెన్ = అయ్యెను; **వెండియు** - వెండియున్ = ఇంకను; సాంసర్గిక = కలియకలు చెందుటచే; **ద్రవ్యవికారంబునంజేసి** - ద్రవ్య = వస్తువులందలి; వికారంబునన్ = మార్పుల; చేసి = వలన; **యార్ద్రంబగుటయు** - ఆర్ద్రంబున్ = చెమ్మగిల్లుటను; అగుటయున్ = చెందుటయును; **ముద్దగట్టుటయుఁదృప్తి** - ముద్దగట్టుటయున్ = ముద్దగట్టుటయును; తృప్తి = తృప్తిని; దాతృత్వంబును = ఇచ్చుటయును; **జీవంబును** - జీవంబున్ = జీవనమును; **దద్వైక్లబ్యనివర్తనంబును** - తత్ = వాని; వైక్లబ్య = బాధను; నివర్తనంబును = నివారించుటయును; **మృదూకరణంబునుదాపనివారణంబునుగూపగతంబయిన** - మృదూ = మృదువుగా; కరణంబునున్ = చేయుటయును; తాప = తాపమును; నివారణంబునున్ = నివారించుటయును; కూప = బావి; గతంబున్ = లోనున్నవి; అయిన = అయిన; **జలంబుదివియ** - జలంబున్ = నీటిని; తివియన్ = తోడగా; **మఱియునుద్గమించుటయుననునివి** - మఱియున్ = మరల; ఉద్గమించుటయున్ = ఊరుటయును; అనున్ = అను; ఇవి = ఇవి; **జలవృత్తులనంబడు** - జలవృత్తులు = జలలక్షణములు; అనంబడున్ = అనబడును; **రసతన్మాత్రంబువలన** - రసతన్మాత్రంబున్ = రసతన్మాత్రము; వలనన్ = వలన; **దైవచోదితంబై** - దైవ = దైవముచే; చోదితంబున్ = ప్రేరింపబడినది; ఐ = అయ్యి; **వికారంబునంబొందిన** - వికారంబున్ = మార్పులను; పొందిన = చెందినట్టి; **జలంబువలన** - జలంబున్ = నీరు; వలనన్ = వలన; **గంధతన్మాత్రంబు** - గంధతన్మాత్రంబన్ = గంధతన్మాత్రము; **పుట్టె** - పుట్టెన్ = పుట్టెను; **దానివలనంబృథ్వియుగలిగె** - దాని = దాని; వలనన్ = వలన; పృథ్వియున్ = పృథ్వియును; కలిగెన్ = కలిగెను; **ఘ్రాణంబు** - ఘ్రాణంబున్ = ముక్కు; **గంధగ్రాహకంబయ్యె** - గంధ = వాసనను; గ్రాహకంబున్ = గ్రహించకలది; **అందు** - అయ్యెన్ = అయ్యెను; **గంధంబేకంబయ్యు** - గంధంబు = వాసన; ఏకంబున్ = ఒకటే; అయ్యున్ = అయినను; **వ్యంజనాదిగతంబయి** - వ్యంజన = కూరలు; ఆది = మొదలైనవాని; గతంబున్ = లోనిది; అయి = అయ్యి; **హింగ్వాది** - హింగ్వ = ఇంగువ; ఆది = మొదలైనవాని; **నిమిత్తంబయిన** - నిమిత్తంబున్ = వలన; అయిన = అయిన; **మిశ్రమగంధంబును** - మిశ్రమ = కలగలుపు; గంధంబును = వాసనయును; **కరంభంబును** - కరభంబున్ = పెరుగన్నపుముద్ద; **గృంజనాదిగతంబయిన** - గృంజన = జంతుమాంసము; ఆది = మొదలైనవాని; గతంబున్ = కూడినది; అయిన = అయిన; **పూతిగంధంబును** - పూతి = చెడు; గంధంబున్ = వాసనయు; **ఘనసారాది** - ఘనసార = పచ్చకర్పూరము; ఆది = మొదలైనవాని; **నిమిత్తంబయిన** - నిమిత్తంబున్ = వలన; అయిన = అయిన; సుగంధంబును = సుగంధమును; **శతపత్రాదిగతంబగు** - శతపత్ర = తామరపూలు; ఆది = మొదలైనవాని; గతంబున్ = కూడినది; అయిన = అయిన; **శాంతగంధంబును** - శాంత = శాంతపు; గంధంబును = వాసనయు; **లశునాదిగతంబైన** - లశున = వెల్లుల్లి; ఆది = మొదలైనవాని; గతంబున్ = కూడినది; ఐన = అయిన; **యుగ్రగంధంబునుబరుష్యితచిత్రాన్నాదిగతంబయిన** - ఉగ్ర = ఘాటు; గంధంబునున్ = వాసనయు; పరి = మిక్కిలి; ఉష్యత = చల్దియైన, పులిసిపోయిన; చిత్రాన్న = పులిహోర; ఆది = మొదలైనవాని; గతంబున్ = కూడినది; అయిన = అయిన; **యామ్లగంధంబును** - ఆమ్ల = పుల్లని; గంధంబునున్ =

వాసనయును; **ద్రవ్యావయవవైషమ్యంబునంజేసి** - ద్రవ్య = వస్తువుల; అవయవ = పాళ్ళయొక్క; వైషమ్యంబున్ = తేడాల; చేసి = వలన; **యనేకవిధంబై** - అనేక = అనేక; విధంబున్ = విధములు; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **ప్రతిమాదిరూపంబులంజేసి** - ప్రతిమ = బొమ్మలు; ఆది = మొదలైనవాని; రూపంబులన్ = రూపములు; చేసి = వలన; **సాకారతాపాదనంబగు** - సాకారత = ఆకారముతో కూడి ఉండుట; ఆపాదనంబున్ = కల్పింపబడినది; అగు = అయిన; **భావంబును** - భావంబునున్ = భావమును; **జలాదివిలక్షణ** - జలాది = నీరు మొదలైన {జలాదివిలక్షణత్రయము - జలము వాయువు అగ్ని }; విలక్షణ = ప్రత్యేకమైన; **త్రయాంతరనిరపేక్షంబయినస్థితియు** - త్రయ = మూటి; అంతర = లోని; నిరపేక్షంబున్ = స్వతంత్రము; అయిన = అయిన; స్థితియున్ = విధమును; **జలాద్యాధారత** - జలాది = నీరు మొదలైన ; ఆధారత = ఆధారపడుట; **యను** - అను = అనెడి; **ధారణంబునునాకాశాద్యవచ్ఛేదకత్వంబును** - ధారణంబును = ధరించుటయును; ఆకాశాది = ఆకాశము మొదలైన {ఆకాశాది - 1ఆకాశము 2వాయువు 3అగ్ని 4జలము 5 పృథ్వి}; అవచ్ఛేదకత్వంబునున్ = విడదీయగలుగుటయును; **సకలప్రాణి** - సకల = సమస్తమైన; ప్రాణి = ప్రాణుల; **పుంస్త్వాభివ్యక్తీకరణంబునునవి** - పుంస్త్వ = పురుషత్వ, లింగము; అభివ్యక్తీకరణ = స్పష్టపరచుట; అనునవి = అనెడివి; **పృథ్వీవృత్తులనంబడు** - పృథ్వీవృత్తులు = పృథ్వి తత్త్వము యొక్క లక్షణములు ; అనంబడున్ = అనబడును; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; **నభోసాధారణగుణశబ్దవిశేషగ్రాహకంబు** - నభస్ = ఆకాశమునకు; అసాధారణ = అసాధారణ; గుణ = గుణము అయిన; శబ్ద = శబ్దమను; విశేష = విశేషమును; గ్రాహకంబున్ = గ్రహించగలిగినది; **శ్రోత్రంబును** - శ్రోత్రంబునున్ = చెవియును; **వాయ్వసాధారణగుణవిశేషగ్రాహకంబు** - వాయువు = వాయువునకు; అసాధారణ = అసాధారణ; గుణ = గుణము అయిన; విశేష = విశేషమును; గ్రాహకంబున్ = గ్రహించగలిగినది; **స్పర్శంబును** - స్పర్శంబునున్ = చర్మమును; **తేజోసాధారణగుణవిశేషగ్రాహకంబు** - తేజస్ = తేజస్సునకు; అసాధారణ = అసాధారణ; గుణ = గుణము అయిన; విశేష = విశేషమును; గ్రాహకంబున్ = గ్రహించగలిగినది; **చక్షురింద్రియంబునునంభోసాధారణగుణవిశేషగ్రాహకంబు** - చక్షురింద్రియంబునున్ = కన్నుయును; అంభస్ = నీటికి; అసాధారణ = అసాధారణ; గుణ = గుణము అయిన; విశేష = విశేషమును; గ్రాహకంబున్ = గ్రహించగలిగినది; **రసనేంద్రియంబును** - రసనేంద్రియంబున్ = నాలుకయును; **భూమ్యసాధారణగుణవిశేషగ్రాహకంబు** - భూమి = భూమికి; అసాధారణ = అసాధారణ; గుణ = గుణము అయిన; విశేష = విశేషమును; గ్రాహకంబున్ = గ్రహించగలిగినది; **ఘ్రాణేంద్రియంబునునాకాశాది** - ఘ్రాణంబునున్ = ముక్కుయును; ఆకాశాది = ఆకాశము మొదలైన; **గుణంబులగుచు** - గుణంబుల్ = గుణములు కలది ; అగుచున్ = అవుతూ; **శబ్దాదికార్యంబులగు** - శబ్దాది = శబ్దాది; కార్యంబులు = చేయు పనులు; అగు = అగు; **వాయ్వాదులందుఃగారణాన్వయంబునన్నిఃటికింబృథ్వీసంబంధంబుగలుగుటంజేసి** - వాయ్వాదులు = వాయువు మొదలైనవాని; కారణ = కారణము; అన్వయంబునన్ = సరిపడుటయు; అన్నిటికిన్ = అన్నిటికిని; పృథ్వీ = భూమికి; సంబంధంబున్ = సంబంధము; కలుగుటన్ = కలుగుట; చేసి = వలన; భూమి = భూమి; **యందు** - అందు = అందు; **శబ్దస్పర్శరూపరసగంధంబులుగలుగుట** - శబ్ద = శబ్దము; స్పర్శ = స్పర్శము; రూప = రూపము; రస = రుచి;

గంధంబులు = వాసనలు; కలుగుటన్ = కలుగుటయు; **మహదాదిపృథివ్యంతంబులగునీ** - మహత్ = మహత్తు; ఆది = మొదలైన; పృథ్వి = పృథ్వి; అంతంబుల్ = వరకు; అగు = కల; ఈ = ఈ; **యేడు** - ఏడున్ = ఏడు (7); **తత్త్వంబులు** - తత్త్వంబులున్ = తత్త్వములును; **పరస్పరమిళితంబులై** - పరస్పర = ఒకదానిలోనింకొకటి; మిళితంబుల్ = కలసిపోయినవి; ఐ = అయ్యి; **భోగాయతనంబగు** - భోగాయతనము = అనుభవించుటకు తగినది; అగు = అయిన; **పురుషునింగల్పింప** - పురుషునిన్ = పురుషుని; కల్పింపన్ = సృష్టించుటకున్; **సమర్థంబులై** - సమర్థంబులున్ = తగినవి; ఐ = అయ్యి; **యున్నంజూచి** - ఉన్నన్ = ఉండగ; చూచి = చూసి; **కాలాదృష్టసత్త్వాదులంగూడి** - కాల = కాలము; అదృష్ట = అవ్యక్తము; సత్త్వ = సత్త్వము; ఆదులన్ = మొదలైనవానిని; కూడి = కలసి; **జగత్కారణుండునుత్రైగుణ్యవిశిష్టుండునునశేషనియామకుండును** - జగత్ = విశ్వమునకు; కారణుండునున్ = కారణము అయినవాడును; త్రైగుణ్య = త్రిగుణములతోను; విశిష్టుండును = ప్రత్యేకత చెందినవాడును; **నిరంజనాకారుండునునగు** - నిరంజన = కంటికి అందని; ఆకారుండునున్ = ఆకారము కలవాడును; **సర్వేశ్వరుండందుబ్రవేశించు** - సర్వేశ్వరుండు = భగవంతుడు {సర్వేశ్వరుడు - సమస్తమునకును ప్రభువు అయినవాడు , విష్ణువు}; ప్రవేశించున్ = ప్రవేశించును; **అంతనన్యోన్యక్షుబితంబులై** - అంతన్ = అంతట; అన్యోన్య = ఒకదానితోనొకటి; క్షుబితంబులు = మథింపబడినవి; ఐ = అయ్యి; **మిళితంబులైన** - మిళితంబుల్ = కలసిపోయినవి; అయిన = అయిన; **మహదాదులవలననధిష్ఠాతృచేతనరహితంబగునొక** - మహత్ = మహత్తు; ఆదులు = మొదలగువాని; వలనన్ = వలన; అధిష్ఠాతృ = అధిష్టించినవానికి, భగవంతుని; చేతన = ప్రజ్ఞ; రహితంబులు = లేనట్టి; అగు = అయిన; ఒక = ఒక; **యండంబు** - అండంబున్ = గుడ్డు; **పుట్టె** - పుట్టెన్ = పుట్టెను; **అందు** - అందున్ = అందు;

3-897-సీ.| **గురుశక్తియౌ** - గురు = గొప్ప; శక్తి = శక్తి కలది; ఔ = అయిన; విరాట్పురుషుండు = విరాట్పురుషుడు; **సంభవంబయ్యెనయ్యండంబునర్థిఁబొదవి** - సంభవంబున్ = పుట్టుట; అయ్యెన్ = అయెను; ఆ = ఆ; అడంబున్ = అండంబును; అర్థిన్ = కోరి; పొదవి = ఆవరించి; **యంబుముఖావరణంబులొక్కటికి** - అంబుముఖ = జలాదుల {జలాదులు - 1పృథ్వి 2జలము 3 అగ్ని 4 వాయువు 5ఆకాశము 6అహంకారము 7మహత్తు అనునవి}; ఆవరణంబులు = ఆవరణలు; ఒక్కొక్కటిన్ = ఒక్కోటి; **దశగుణితంబులై** - దశగుణింతములు = పదేసిరెట్లు చొప్పునవి; ఐ = అయ్యి; తవిలి = పూని; **యావరణములై** - ఆవరణములు = ఆవరణలు; ఐ = అయ్యి; **యుండునుగ్రమమున** - ఉండునున్ = ఉండును; క్రమమునన్ = క్రమముగ; **లోకంబునకు** - లోకంబున్ = లోకమున; కున్ = కు; **మేలుకట్లపోలికఁదనర్చి** - మేలుకట్ల = చాందినీల; పోలికన్ = వలె; తనర్చి = అతిశయించి; పంకజోదరుని = విష్ణుమూర్తి యొక్క {పంకజోదరుడు - పంకము (పద్మము) ఉదరమున కలవాడు , విష్ణువు}; **రూపము** - రూపమున్ = రూపమున; **విలసించును** - విలసించున్ = విలసిల్లును; **లోలత** - లోలతన్ = చలిస్తూ; **జలములోఁదేలుచున్న** - జలమున్ = నీటి; లోన్ = లో; తేలుచున్న = తేలుతున్న;

3-897.1-తే.| **హేమమయమైన** - హేమమయము = బంగారురంగు; ఐన = అయిన; **యండంబులో** - అండంబున్ = అండము; లోన్ = లో; **మహానుభావుఁడభవుండు** - మహానుభావుండు = భగవంతుడు {మహానుభావుండు - గొప్పఅను

భావమువాడు, విష్ణువు}; అభవుండు = భగవంతుడు {అభవుండు - పుట్టుక లేని వాడు, విష్ణువు}; హరి = భగవంతుడు {హరి - విష్ణువు}; దేవదేవుఁడఖిలజేత - దేవదేవుడు = భగవంతుడు {దేవదేవుడు - దేవుళ్ళకే దేవుడు, విష్ణువు}; అఖిలజేత = భగవంతుడు {అఖిలజేత - అఖిల (సమస్తమును) జేత (జయించువాడు), విష్ణువు}; నారాయణుఁడు - నారాయణుడు = భగవంతుడు {నారాయణుడు - నారములు (నీరు) అందు వసించువాడు, విష్ణువు}; ప్రవేశించి = ప్రవేశించి; యపుడు - అపుడు = అప్పుడు; విష్ణుపదభేదనంబుగావించి - విష్ణుపద = ఆకాశమును; భేదనంబున్ = భేదించుట; కావించి = చేసి; యందు - అందున్ = అందు;

3-898-సీ.| కరమొప్పఁగా - కరము = మిక్కిలి; ఒప్పగాన్ = ఒప్పునట్లు; విరాట్పురుషుండు = విరాట్పురుషుడు; వెలుఁగొందునా - వెలుగొందున్ = ప్రకాశించును; ఆ = ఆ; విరాట్పురుషుని - విరాటపురుషుని = విరాటపురుషుని; యాననంబువలనను - ఆననంబున్ = మోము; వలననున్ = వలనను; వాణియు - వాణియున్ = సరస్వతీదేవియును; వాణితో - వాణి = వాక్కు; తోన్ = వలనను; వహ్నియు - వహ్నియున్ = అగ్నియును; నాసంబువలనఁబ్రాణములఁగూడి - నాసంబున్ = ముక్కు; వలనన్ = వలన; ప్రాణములన్ = ప్రాణములను; కూడి = కూడి; ఘ్రాణేంద్రియంబయ్యె - ఘ్రాణేంద్రియంబున్ = వాసనచూచు ఇంద్రియము; అయ్యెన్ = అయ్యెను; ఘ్రాణంబువలనను - ఘ్రాణంబున్ = ముక్కు; వలననున్ = వలనను; వాయువులును బ్రాణవాయువులును నందునక్షులు - వాయువులును = వాయువులును; ప్రాణవాయువులును = ప్రాణవాయువులును; అందున్ = అందు; అక్షులున్ = కన్నులును; చక్షువందు - చక్షువున్ = కంటి; అందున్ = అందు; సూర్యుండును నందభిధ్యానంబు నర్థింజేయఁగర్ణములు - సూర్యుండును = సూర్యుడును; అందున్ = అందు; అభిధ్యానంబున్ = అభిముఖముగ; ధ్యానంబున్ = ధ్యానము; అర్థిన్ = కోరి; చేయన్ = చేయగా; కర్ణములున్ = చెవులును;

3-898.1-తే.| జాతమయ్యెఁదత్కర్ణసమితివలన - జాతమున్ = పుట్టినవి; అయ్యెన్ = అయినవి; తత్ = ఆ; కర్ణ = చెవుల; సమితి = సమూహము; వలన = వలన; శ్రోత్రేంద్రియంబు - శ్రోత్రేంద్రియంబున్ = వినునట్టి ఇంద్రియములును; దిక్కులునుగలిగెఁద్వక్కుచేశ్మశ్రురోమవితానకములునోషధివ్రాతమును - దిక్కులును = దిక్కులును; కలిగెన్ = కలిగెను; త్వక్కు = చర్మము; చేన్ = చేత; శ్మశ్రు = మీసములు; రోమ = వెంట్రుకల; వితానకములున్ = సమూహములును; ఓషధి = ధ్యాన్యముల; వ్రాతమునున్ = సమూహనులును; భవమొందె - భవమున్ = పుట్టుకను; పొందెన్ = చెందెను; మఱియు - మఱియున్ = ఇంకను;

3-899-తే.| దానివలనను - దాని = దాని; వలననున్ = వలనను; మేఢ్రంబుగానంబడియెఁబరఁగ - మేఢ్రంబున్ = పురుషాంగము; కానంబడియెన్ = కనబడినది; పరగ = ప్రసిద్ధముగ; రేతంబువలననాపంబు - రేతంబున్ = రేతస్సు, శుక్రము; వలనన్ = వలనను; ఆపంబున్ = జలము; పుట్టె - పుట్టెన్ = పుట్టెను; గుదమువలననపానంబునుదయమయ్యె - గుదము = మలద్వారము; వలన = వలనను; అపానంబును = అపానవాయువును {పంచప్రాణవాయువులు - 1ప్రాణవాయువు 2అపానవాయువు 3 ఉదానవాయువు 4 సమవాయువు 5;..};

ఉదయంబున్ = పుట్టినది; అయ్యెన్ = అయినది; **దానివలనను** - దాని = దాని; వలననున్ = వలనను; **మృత్యువుదగ** - మృత్యువున్ = మరణమును; తగన్ = అవశ్యము; **జనించె** - జనించెన్ = పుట్టెను;

3-900-క.| **కరములవలనను** - కరముల = చేతుల; వలననున్ = వలనను; **బలమునునిరవు గనారెంటివలన నింద్రుఁడుఁ బాదాంబురుహంబువలన** - బలమును = బలమును; ఇరవుగన్ = నివాసముగా; ఆ = ఆ; రెంటి = రెండింటి; వలనన్ = వలనను; ఇంద్రుడున్ = ఇంద్రుడును; పాద = పాదములు అనెడి; అంబురుహంబు = పద్మము; వలనన్ = వలనను; **గతియునరుదుగనారెంటివలనను** - గతియున్ = గమనమును; అరుదుగన్ = అపూర్వముగ; **హరియునుగలిగెన్** - హరియునున్ = ఉపేంద్రుడును; కలిగెన్ = కలిగెను;

3-901-క.। **ఘననాడీపుంజమువలనను** - ఘన = గొప్ప; నాడీ = నాడుల; పుంజము = సమూహముల; వలననున్ = వలనను; **రక్తము** - రక్తమున్ = రక్తమును; **దానివలన** - దాని = దాని; వలన = వలనను; **నదులును** - నదులునున్ = నదులును; **జఠరంబునునాకఁలియును** - జఠరంబునున్ = పొట్టయును; ఆకలియునున్ = ఆకలియును; **దప్పికయుఁననయమునారెంటివలననబ్ధులు** - దప్పికయున్ = దాహమును; అనయంబున్ = అవశ్యము; ఆ = ఆ; రెంటి = రెండింటి; వలనన్ = వలనను; అబ్ధులున్ = సముద్రములును; పుట్టెన్ = పుట్టినవి;

3-902-క.। విను = వినుము; **హృదయమువలనను** - హృదయము = హృదయము; వలననున్ = వలనను; **మనమును** - మనమునున్ = మనస్సు; **మనమునఁదుహినకరుఁడు** - మనమునన్ = మనస్సులో; తుహినకరుడున్ = చంద్రుడును; **బుద్ధియుఁజిత్తంబున** - బుద్ధియున్ = బుద్ధియును; చిత్తంబునన్ = చిత్తమున; **బ్రహ్మయు** - బ్రహ్మయున్ = బ్రహ్మయును; **క్షేత్రజ్ఞుండునుగలిగిరి** - క్షేత్రజ్ఞుండునున్ = క్షేత్రజ్ఞుండును {క్షేత్రజ్ఞుడు - క్షేత్రము (దేహము) ఉన్నదని తెలిసి అందు ఉన్నవాడు}; కలిగిరి = పుట్టిరి; **యవ్విరాజుఁడుంబూరుషతన్** - ఆ = ఆ; విరాజుడు = విరాట్టును; పూరుషతన్ = పురుషత్వమున;

3-903-వ.। **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **విరాట్పురుషునందుదయించిన** - విరాట్పురుషున్ = విరాట్పురుషుని; అందున్ = అందు; ఉదయించిన = పుట్టిన; **వృష్టిరూపంబులగునాకాశాది** - వృష్టి = వేరువేరు అయిన; రూపంబుల్ = రూపములు; అగు = అయిన; ఆకాశాది = ఆకాశము మొదలైన {ఆకాశాది - 1ఆకాశము 2తేజము 3వాయువు 4జలము 5పృథ్వి అను పంచభూతములు}; **భూతంబులును** - భూతంబులునున్ = (పంచ) భూతములును; **శబ్దంబు** - శబ్దంబున్ = శబ్దము; మొదలగు = మొదలగు; **భూతతన్మాత్రంబులును** - భూతతన్మాత్రంబులున్ = భూతతన్మాత్రములును {పంచతన్మాత్రలు - 1శబ్దము 2స్పర్శ 3 దృక్కు (చూపు) 4ఘ్రాణము (వాసన) మరియు 5రస (రుచి) }; **వాగాదింద్రియజాతంబునుదదధిదేవతలునుదమంతన** - వాగాది = వాక్కు మొదలగు {వాగాది - పంచజ్ఞానేంద్రియములు, 1వాక్కు 2కన్నులు 3ముక్కు 4 చెవులు 5చర్మము}; ఇంద్రియ = ఇంద్రియముల; జాతంబున్ = సమూహములును; తత్ = వాని; అధిదేవతలునున్ = అధిదేవతలును; తమంతన = తమంతతాము; **సమిష్టిరూపుండగు** - సమిష్టిరూపుడు = అన్నికలసి ఒక రూపముగ యైనవాడు; **క్షేత్రజ్ఞంబ్రవృత్తిప్రవక్తకుంజేయనసమర్థంబులయ్యె** - క్షేత్రజ్ఞన్ = క్షేత్రజ్ఞని; ప్రవృత్తిన్

= ప్రవర్తనమున; ప్రవర్తకున్ = వర్తించువానిగ; చేయన్ = చేయుటకు; అసమర్థంబులు = అశక్తులు; అయ్యెన్ = అయినవి; **ఎట్లనిన** - ఎట్లు = ఏ విధముగ ; అనిన్ = అనినచో; **దేవాధిష్టితంబులగునింద్రియంబులుదాము** - దేవా = దేవతలచే; అధిష్టితంబులున్ = అధిపత్యము కలవి; అగు = అయిన; ఇంద్రియంబులున్ = ఇంద్రియములు; తాము = తాము; వేర్వేఱ = వేరువేరుగ; **యయ్యీశ్వరుంబ్రవృత్తునున్ముఖుంజేయనోపక** - ఆ = ఆ (పై) ; ఈశ్వరున్ = అధిపతిని; ప్రవృత్తిన్ = ప్రవర్తించుటకు; ఉన్ముఖున్ = సుముఖుని; చేయన్ = చేయుటకు; ఓపక = చాలక; **క్రమంబునందత్తదధిష్టానాదులనొందె** - క్రమంబునన్ = క్రమముగ; తత్తత్ = ఆయా; అధిష్టాన = స్థానములు; ఆదులన్ = మొదలైనవానిని; ఒందెన్ = చెందెను; **అందునగ్ని** - అందున్ = వానిలో; అగ్ని = అగ్నిదేవుడు; **వాగింద్రియంబుతోడ** - వాగింద్రియంబున్ = మాట్లాడు ఇంద్రియము; తోడన్ = తోటి; **ముఖంబునొంది** - ముఖంబున్ = నోటిని; పొంది = చెంది; **ప్రవర్తించిన** - ప్రవర్తించినన్ = ప్రవర్తించగా; **విరాట్కార్యంబగు** - విరాట్కార్యంబున్ = విరాట్పురుషుని పని; అగు = అయిన; **వృష్టిశరీరజాతంబనుత్పన్నంబయ్యె** - వృష్టి = వేర్వేరు; శరీర = దేహభాగముల; జాతంబున్ = మొత్తము; అనుత్పన్నంబు = ఇంకను పుట్టనిది; అయ్యెన్ = అయ్యెను; **అంత** - అంతన్ = అంతట; **నాసయు** - నాసయున్ = ముక్కుయు; **ఘ్రాణేంద్రియంబుతోడ** - ఘ్రాణేంద్రియంబున్ = వాసనచూసే ఇంద్రియము; తోడన్ = తోటి; **వాయువుంగూడిననట్టిది** - వాయువున్ = వాయువును; కూడినన్ = కలియగా; అట్టిద = అటువంటిదే; **యయ్యెనాదిత్యుఁడు** - అయ్యెన్ = అయినది; ఆదిత్యుండు = సూర్యుడు; **చక్షురింద్రియంబుతోడ** - చక్షురింద్రియంబున్ = చూడగల ఇంద్రియముల; తోడన్ = తోటి; **నేత్రంబులు** - నేత్రంబులన్ = నేత్రములను; **నొందిన** - ఒందినన్ = చెందగా; **వృథాభూతంబయ్యె** - వృథాభూతంబున్ = వ్యర్థమైనది; అయ్యెన్ = అయినది; **దిగ్దేవతాకంబగు** - దిగ్దేవతాకంబున్ = దిక్కులదేవతలు కలది; అగు = అయిన; **కర్ణంబుశ్రోత్రేంద్రియంబుతోఁగూడిన** - కర్ణంబున్ = చెవి; శ్రోత్రేంద్రియంబున్ = వినగల ఇంద్రియములు; తోన్ = తోటి; కూడినన్ = కూడగా; **విరాట్కార్యప్రేరణాయోగ్యంబయ్యె** - విరాట్ = విరాట్పురుషుని; కార్య = పనికి; ప్రేరణా = ప్రేరేపించుటకు; అయోగ్యంబున్ = తగనవి; అయ్యెన్ = అయినవి; **ఓషధులు** - ఓషధులున్ = ఓషధులు; **రోమంబులంద్వగింద్రియంబుఁజెంది** - రోమంబులన్ = వెంట్రుకలను; త్వగింద్రియంబున్ = చర్మేంద్రియమును; చెంది = చెంది; **విఫలంబయ్యె** - విఫలంబున్ = ఫలితము లేనివి; అయ్యెన్ = అయినవి; **అద్దైవంబగు** - అప్ = జలము; దైవంబున్ = దేవతగాకలది; అగు = అయిన; **మేఢ్రంబు** - మేఢ్రంబున్ = పురుషావయవము; **రేతంబునొందినఁదత్కార్యకరణాదక్షంబయ్యెఁబదంపడి** - రేతంబున్ = శుక్రమును; ఒందినన్ = చెందినను; తత్ = ఆ; కార్య = పని; కరణ = చేయుటకు; అదక్షంబున్ = అసమర్థము; అయ్యెన్ = అయినది; పదంపడి = తరువాత; **గుదంబు** - గుదంబున్ = మలావయవమును; **మృత్యువుతోడనపానేంద్రియంబుఁజేరిననది** - మృత్యువున్ = మరణము; తోడన్ = తోటి; అపానేంద్రియంబున్ = అపానేంద్రియమును; చేరినన్ = చెందినను; అది = అదియు; **హైన్యంబునొందె** - హైన్యంబున్ = హీనత్వమును; ఒందెన్ = చెందెను; **విష్ణుదేవతాకంబులగు** - విష్ణు = విష్ణువు; దేవతాకంబులు = దేవతలుగా కలవి; అగు = అయిన; **చరణంబులు** - చరణంబులున్ = పాదములు; **గతితోఁగూడిననీశ్వరంబులయ్యెఁబాణీంద్రియంబులింద్రదైవతంబులగుచు** - గతి = గమనము; తోన్ = తోటి; కూడినన్ = కూడినను; అనీశ్వరంబులు = అసమర్థంబులు; అయ్యెన్ = అయినవి; పాణీంద్రియంబుల్ = చేతులు; ఇంద్రదైవతంబులు =

ఇంద్రుని దేవతగా కలవి; అగుచున్ = అవుతూ; **బలంబునొందిన** - బలంబున్ = బలమును; ఒందినన్ = చెందినను; **శక్తిహీనంబులయ్యె** - శక్తి = శక్తి; హీనంబులున్ = లేనివి; అయ్యెన్ = అయినవి; **మఱియు** - మఱియున్ = ఇంకను; నాడులు = నాడులు; **సనదీకంబులై** - సనత్ = నదులతో; ఏకంబులున్ = కూడినవి; ఐ = అయ్యి; **లోహితంబువొందిన** - లోహితంబున్ = రక్తమును {లోహితము - ఎర్రనిది , రక్తము}; ఒందినన్ = చెందినను; **నిరర్థకంబులయ్యెనుదరంబు** - నిరర్థకంబుల్ = పనికిరానివి; అయ్యెన్ = అయ్యెను; ఉదరంబున్ = కడుపును; **సింధువులతోడఁజేరి** - సింధువున్ = సముద్రములు; తోడన్ = తోటి; చేరి = చేరి; **క్షుత్పిపాసలంబొందిన** - క్షుత్ = ఆకలియును; పిపాసలన్ = దప్పికలను; పొందినన్ = చెందినను; **వ్యర్థంబయ్యె** - వ్యర్థంబున్ = పనికిరానిది; అయ్యెన్ = అయినది; **హృదయంబు** - హృదయంబున్ = హృదయమును; **మనంబుతోడంజంద్రునొందిననూరకయుండె** - మనంబున్ = మనస్సు; తోడన్ = తోటి; చంద్రునిన్ = చంద్రుని; ఒందినన్ = చెందినను; ఊరకన్ = ఉత్తినే; ఉండె = ఉండిపోయెను; బుద్ధి = బుద్ధియును; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మ; ఆది = మొదలగు; **దైవతంబై** - దైవతంబున్ = దేవతలుగా కలది ; ఐ = అయ్యి; **హృదయంబునొందిన** - హృదయంబున్ = హృదయమును; ఒందినన్ = చెందినను; **నిష్ఫలంబయ్యెఁ జిత్తం బభిమానంబుతో రుద్రునిం జెందిన** - నిష్ఫలంబున్ = ఫలితము లేనిది; అయ్యెన్ = అయినది; చిత్తంబున్ = చిత్తము; అభిమానంబునన్ = అభిమానము; తోన్ = తోటి; రుద్రునిన్ = రుద్రుని; చెందినన్ = చెందినను; **విరాట్కార్యజాతం బనుభూతంబయ్యె నంతఁ జైత్యుండగు** - విరాట్ = విరాట్పురుషుని; కార్య = పనుల; జాతంబున్ = మొత్తము; అనుభూతంబున్ = పుట్టనిది; అయ్యెన్ = అయినది; అంతన్ = అంతట; చైత్యుండు = చిత్తమున ఉండువాడు; అగు = అయిన; **క్షేత్రజ్ఞుండు** - క్షేత్రజ్ఞుండున్ = క్షేత్రజ్ఞుడు; **హృదయాధిష్ఠానంబునొంది** - హృదయ = హృదయమున; అధిష్ఠానంబున్ = నివాసముగ ఉండుటను; ఒంది = చెంది; **చిత్తంబుతోడంబ్రవేశించిన** - చిత్తంబు = చిత్తము; తోడన్ = తోటి; ప్రవేశించినన్ = ప్రవేశించగా; విరాట్పురుషుండు = విరాట్పురుషుడు; **సలిలకార్యభూతబ్రహ్మాండంబునొంది** - సలిల = జలములే; కార్య = కార్యము లను; భూత = నెరవేర్చునవిగా; బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమును; ఒంది = చెంది; **ప్రవృత్త్యున్ముఖక్షముండయ్యె** - ప్రవృత్తిన్ = ప్రవర్తించుటకు; ఉన్ముఖ = పూనుకొన; అక్షముండు = సమర్థుండు; అయ్యెన్ = అయ్యెను; **సుప్తుండగు** - సుప్తుండు = నిద్రించువాడు; అగు = అయిన; **పురుషునింబ్రాణాదులుదమబలంబుచే** - పురుషునిన్ = పురుషుని; ప్రాణా = ప్రాణము; ఆదులు = మొదలైనవి; తమ = తమ యొక్క; బలమున్ = శక్తి; చేన్ = చేత; **భగవత్ప్రేరితంబులగుచునుత్థాపనాసమర్థంబులగు** - భగవత్ = భగవంతునిచే; ప్రేరితంబులున్ = ప్రేరేపింపబడినవి; ఉత్థాపనా = లేపుటకు; అసమర్థంబులున్ = సమర్థత లేనివి; అగున్ = అగు; **చందంబుననగ్న్యాదులు** - చందంబునన్ = విధముగ; అగ్ని = నిప్పు; ఆదులున్ = మొదలైనవి; **స్వాధిష్ఠానభూతంబులగునిద్రియంబులతోడ** - స్వ = తమ యొక్క; అధ్ష్టాన = నివాసమున; భూతంబులున్ = కూడినవి; అగు = అయిన; ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; తోడన్ = తోటి; **దేవాదిశరీరంబుల నొందియు నశక్తంబులయ్యె** - దేవ = దైవము; ఆది = మొదలైన; శరీరంబులన్ = దేహములను; ఒందియున్ = చెందియును; అశక్తంబులున్ = శక్తిలేనివి; అయ్యెన్ = అయినవి; అని = అని; **మఱియునవ్విరాట్పురుషునినవరతభక్తింజేసి** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; విరాట్పురుషునిన్ = విరాట్పురుషుని; అనవరత = ఎడతెగని; భక్తిన్ = భక్తి; చేయి = వలన; **విరక్తులై** - విరక్తులు = విరాగులు; ఐ = అయ్యి; **యాత్మల** - ఆత్మలన్

= తము; యందు - అందున్ = అందు; వివేకంబుగల - వివేకము = వివేకము; కల = కలిగిన; మహాత్ములు = గొప్పవారు; చింతింపుదురనియుఁబ్రకృతిపురుష - చింతింపుదురు = తలచెదరు; అనియున్ = అనియును; ప్రకృతి = ప్రకృతి; పురుషుడున్ = పురుషుల; వివేకంబున - వివేకంబునన్ = జ్ఞానము వలన; మోక్షంబునుబ్రకృతి - మోక్షంబునున్ = మోక్షమును; ప్రకృతి = ప్రకృతి యొక్క (మాత్రమే); సంబంధంబున = సంబంధము వలన; సంసారంబునుగలుగుననియుఁజెప్పి - సంసారంబున్ = సంసారబంధమును; కలుగున్ = కలగును; అనియున్ = అనియును; చెప్పి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-904-సీ.| జననుత = జనులచే స్థుతింపబడుదాన; సత్త్వరజస్తోమోగుణమయమైన - సత్త్వ = సత్త్వగుణము; రజస్ = రజోగుణము; తమస్ = తమోగుణముల; గుణ = గుణములతో; మయము = కూడినది; ఐన = అయిన; ప్రాకృతకార్యమగు - ప్రాకృత = ప్రకృతి యొక్క; కార్యము = పని; అగు = అగును; శరీరగతుఁడయ్యుఁబురుషుండుగడఁగి - శరీర = దేహమునకు; గతుండు = కూడినవాడు; అయ్యున్ = అయినప్పటికిని; పురుషుండు = పురుషుడు; కడగి = పూని; ప్రాకృతములునగు - ప్రాకృతములున్ = ప్రకృతికి చెందినవి; అగు = అయిన; సుఖదుఃఖమోహములవలనఁగరమనురక్తుండుగాఁడు - సుఖ = సుఖము; దుఃఖ = దుఃఖము; మోహ = మోహముల; వలనన్ = వలన; కరమున్ = మిక్కిలిగ; అనురక్తుండు = అనురాగము కలవాడు; కాడు = కాడు; వికారవిహీనుఁడుద్రిగుణరహితుఁడునగుచు - వికార = వికారములు; విహీనుడున్ = లేనివాడును; త్రిగుణ = త్రిగుణములు; రహితుండున్ = లేనివాడును; అగుచున్ = అవుతూ; బలసి = అతిశయించి; నిర్మలజలప్రతిబింబితుండైన - నిర్మల = స్వచ్ఛమైన; జల = నీట; ప్రతిబింబితుడు = ప్రతిఫలించినవాడు; ఐన = అయిన; దినకరుభంగి - దినకరుని = సూర్యుని; భంగిన్ = వలె; వర్తించునట్టి - వర్తించున్ = ప్రవర్తించును; అట్టి = అటువంటి;

3-904.1-తే.| యాత్మ - ఆత్మన్ = ఆత్మ; ప్రకృతిగుణంబుల - ప్రకృతి = ప్రకృతి యొక్క; గుణంబులన్ = గుణముల; యందుఁదగులువడి - అందున్ = అందు; తగులు = తగులు; పడి = కొని; యహంకారమూఢుఁడైదొడరి - అహంకార = అహంకారమతో; మూఢుడు = మోహమును చెందినవాడు; ఐ = అయ్యి; తొడరి = పూని; యేనుగడఁగి - ఏను = నేను; కడగి = అవశ్యము; నిఖిలంబునకునెల్లఁగర్తనని - నిఖిలంబున్ = సమస్తమున; కున్ = కు; ఎల్లన్ = అంతటికిని; కర్తను = కర్తృత్వము కలవాడను; అని = అని; ప్రసంగవశతనుబ్రకృతిదోషములఁబొంది - ప్ర = మిక్కిలి; సంగ = సంగమునకు; వశతన్ = లోనగుటచే; ప్రకృతిన్ = ప్రకృతి యొక్క; దోషమున్ = దోషములను; పొంది = పొంది;

3-905-క.| సుర = దేవతా; తిర్యఙ్మనుజ - తిర్యక్ = జంతు {తిర్యక్కులు - తమంతతాము తిరుగు సామర్థ్యము కలవి , జంతువులు}; మనుజ = మానవ; స్థావరరూపములగుచుఁగర్మవాసనచేతంబరపైన - స్థావర = వృక్షాదులు {స్థావరములు - స్థిరముగ ఒకే స్థలమున ఉండునవి, వృక్షములు మొదలైనవి}; రూపముల్ = స్వరూపులను; అగుచున్ = చెందుతూ; కర్మ = కర్మముల; వాసన = సంస్కారముల; చేతన్ = వలన; పరపు = ప్రయోగింపడినవి; ఐన = అయిన;

**మిశ్రయోనులఁదిరముగ** - మిశ్రమ = వివిధములైన; యోనులన్ = గర్భములందు; తిరముగన్ = అవశ్యము; జనియించి = పుట్టి; **సంసృతింగైకొని** - సంసృతిన్ = సంసారమును; కైకొని = చేపట్టి; తాన్ = అతను;

3-906-క.| పూని = పూని; **చరించుచు** - చరించుచున్ = వర్తించుచు; **విషయధ్యానంబునఁజేసి** - విషయ = ఇంద్రియార్థములను; ధ్యానంబున్ = స్మరించుట; చేసి = వలన; **స్వాప్నికార్థాగమసంధానము** - స్వాప్నిక = కలలోని; అర్థ = ధనము; ఆగమ = లభించుట; సంధానమున్ = కలిగిన; **రీతినసత్పథమానసుఁడగుచున్** - రీతిన్ = వలె; అసత్ = సత్యముకాని, చెడు; పథ = మార్గముల పోవు; మానసుండు = మనసుకలవాడు; అగుచున్ = అవుతూ; **భ్రమించు** - భ్రమించున్ = తిరుగును; **మతిలోలుండై** - మతి = మనసున; లోలుడు = చంచలత్వము కలవాడు; ఐ = అయ్యి;

3-907-వ.| అట్లుగావున = అందుచేత;

3-908-తే.| పూని = పూని; **మోక్షార్థి** - మోక్షా = మోక్షమును; అర్థి = కోరువాడు; **యగువాఁడు** - అగు = అయిన; వాడు = వాడు; **దీనిదీవ్రభక్తియోగంబుచేత** - దీనిన్ = దీనిని; తీవ్ర = గట్టి; భక్తియోగంబు = భక్తియోగము; చేతన్ = వలన; **విరక్తిబొంది** - విరక్తిన్ = వైరాగ్యమును; పొంది = చెంది; **మనము** - మనమున్ = మనసును; **వశముగఁజేసి** - వశముగన్ = వశపరచుకొనుట; చేసి = వలన; **యమనియమాది** - యమ = యమము; నియమ = నియమము; ఆది = మొదలగు; **యోగమార్గక్రియాభ్యాసయుక్తిఁజేసి** - యోగ = యోగము యొక్క; మార్గ = విధానములను; క్రియా = చేయుటను; అభ్యాస = అనుసరించు; యుక్తిన్ = ఉపాయము; చేసి = వలన;

3-909-సీ.| **శ్రద్ధాగరిష్ఠుఁడై** - శ్రద్ధా = శ్రద్ధ కలిగి ఉండుటలో; గరిష్ఠుడు = గొప్పవాడు; ఐ = అయ్యి; **సత్యమైనట్టి** - సత్యము = నిజము; ఐనట్టి = అయినట్టి; **మద్భావంబు** - మత్ = నా గురించిన; భావంబున్ = ఆలోచనలను; **మత్పాదసేవనంబు** - మత్ = నన్ను; సేవనంబున్ = కొలచుటయును; **వర్ణితమత్కథాకర్ణనంబును** - వర్ణిత = కీర్తింపబడిన; మత్ = నా యక్క; కథా = కథలను; ఆకర్ణనమున్ = వినుటయును; సర్వ = సమస్తమైన; **భూతసమత్వమజాతవైరమును** - భూత = జీవుల ఎడ; సమత్వమున్ = సమత్వమును; అజాత = పుట్టని; వైరమునున్ = శత్రుత్వమును; **బ్రహ్మచర్యంబు** - బ్రహ్మచర్యంబున్ = బ్రహ్మచర్యమును; **ఘనమౌనమాదిగాగల** - ఘన = గొప్ప; మౌనమున్ = మౌనమును; ఆదిగాన్ = మొదలైనవిగా; కల = ఉన్నట్టి; **నిజధర్మసంగతులఁజేసి** - నిజ = తన; ధర్మ = ధర్మమున; సంగతులు = కూడి ఉండుటలును; చేసి = వలన; **సంతుష్టుఁడును** - సంతుష్టుండును = సంతోషముగ ఉండువాడును; **మితాశనుఁడునేకాంతియు** - మిత = మితముగ; అశనుండును = భుజించువాడును; ఏకాంతియున్ = ఏకాంతమున ఉండువాడును; **మననశీలుఁడు** - మనన = మననము చేయికొను; శీలుండును = వర్తనకలవాడును; **వీతమత్సరుండునగుచు** - వీత = వీడిన; మత్సరుండును = మాత్సర్యము కలవాడును; అగుచున్ = అవుతూ;

3-909.1-తే.| **మిత్రత్వమునగృపఁదగిలి** - మిత్రత్వమునన్ = మైత్రితో; కృపన్ = దయతో; తగిలి = కూడి; **యాత్మకలితవిజ్ఞానియై** - ఆత్మన్ = స్వయముగ; కలిత = పొందిన; విజ్ఞాని = మంచి జ్ఞానము కలవాడు; ఐ = అయ్యి;

**బంధకంబులైన** - బంధకంబులు = బంధనములు; ఐన = అయిన; **ఘనశరీరపరిగ్రహోత్కంఠ** - ఘన = మిక్కిలిదైన; శరీర = దేహమును; పరిగ్రహ = భార్యాదుల ఎడ; ఉత్కంఠ = ఆతృత; **యందునాగ్రహము** - అందున్ = దానిలోను; ఆగ్రహమున్ = ఆసక్తియును; వాసి = విడిచిపెట్టి; **వర్తింపనగును** - వర్తింపన్ = ప్రవర్తించుట; అగును = చేయదగును; **మఱియు** - మఱియున్ = ఇంకను;

3-910-వ.| **జీవేశ్వరతత్త్వజ్ఞానంబునంజేసి** - జీవ = జీవుని, ఆత్మ యొక్క; ఈశ్వర = ఈశ్వరుని, పరమాత్మ యొక్క; తత్త్వ = తత్త్వము అందలి; జ్ఞానంబునన్ = జ్ఞానము; చేసి = వలన; **నివృత్తంబయినబుద్ధిదదవస్థానంబునుంగలిగి** - నివృత్తంబు = మరల్చబడిన, అంతర్ముఖమైన; అయిన = అయినట్టి; బుద్ధి = బుద్ధియును; తత్ = దాని; అవస్థానంబును = అవస్థానమును, సంకల్పవికల్పముల క్రమము ; కలిగి = తెలిసి; **దూరీభూతేతరదర్శనుండై** - దూరీభూత = దూరమైపోయిన; ఇతర = (ఆత్మకు) ఇతరమైనవి; దర్శనుండును = చూచుట కలవాడును; **జీవాత్మజ్ఞానంబునంజేసి** - జీవాత్మ = జీవాత్మ; జ్ఞానంబునన్ = జ్ఞానమున; చేసి = వలన; **చక్షురింద్రియంబున** - చక్షురింద్రియంబునన్ = కంటితో; **సూర్యుని** - సూర్యునిన్ = సూర్యుని; **దర్శించుచందంబున నాత్మనాయకుం డయిన** - దర్శించు = చూడగలుగుట; చందంబునన్ = వలె; ఆత్మన్ = తనలోని; నాయకుండు = ప్రభువు; అయిన = అయిన; శ్రీమన్నారాయణుని = శ్రీమన్నారాయణుని; దర్శించి = దర్శించి; **నిరుపాధికంబై** - నిరుపాధికంబున్ = ఉపాధులులేనట్టిది; ఐ = అయ్యి; మిథ్యా = అసత్యమున; **భూతంబగునహంకారంబున** - భూతంబగు = కూడినదైన; అహంకారంబునన్ = అహంకారమున; **సద్రూపంబుచేఁ బ్రకాశమానంబగుచుఁ బ్రధానకారణంబునకు నధిష్ఠానంబును గార్యంబునకుఁ జక్షువుంబోలెఁ బ్రకాశంబును** - సత్ = సత్యము యొక్క ; రూపము = రూపము; చేన్ = చేత; ప్రకాశమానంబున్ = ప్రకాశవంతముగ; అగుచున్ = అవుతూ; ప్రధానకారణంబున్ = మూలప్రకృతి; కున్ = కి; అధిష్టానమును = ఆధారమును; కార్యంబున్ = సృష్టి; కున్ = కిని; చక్షువున్ = దృష్టి; పోలెన్ = వలెను; ప్రకాశంబునున్ = ప్రకాశింపజేయునదియును; **సమస్తకార్యకారణానుస్యూతంబునుబరిపూర్ణంబును** - సమస్త = సమస్తమైన; కార్య = కార్యములును; కారణ = కారణములకును; స్యూతంబును = మూలభూతమును; పరిపూర్ణంబును = పరిపూర్ణమును; **సర్వవ్యాపకంబుననగు** - సర్వ = సర్వము నందును ; వ్యాపకంబునున్ = అంతర్యామిత్వమును; అగు = కలిగిన; **బ్రహ్మంబునుబొందునని** - బ్రహ్మంబునున్ = పరబ్రహ్మమును; పొందును = చెందును; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-911-సీ.| **వినుమాత్మవేత్తకు** - వినుము = వినుము; ఆత్మ = ఆత్మ యొక్క; వేత్త = స్వరూపము తెలిసినవాని; కున్ = కి; **విష్ణుస్వరూపంబునెఱుఁగంగఁబడునది** - విష్ణు = విష్ణుమూర్తి; స్వరూపంబున్ = స్వరూపము; ఎఱుగంగనబడును = తెలిసికొనబడును; అది = అది; **యెట్లటన్న** - ఎట్లు = ఏ విధముగ; అట = అటుల; అన్న = అనిన; **గగనస్థుఁడగు** - గగనస్థుడు = ఆకాశమున ఉన్నవాడు; అగు = అయిన; దినకరు = సూర్యుని; **కిరణచ్ఛాయ** - కిరణ = వెలుగు; ఛాయన్ = నీడలను; **జలముల** - జలములన్ = నీటియందు; **గృహకుడ్యజాతముల** - గృహ = ఇంటి; కుడ్య = గోడల; జాతములన్ = సమూహములు; **వలనదోఁచిన** - వలనన్ = వలన; తోచిన = తెలిసికొనబడిన; **ప్రతిఫలితంబుచేతనూహింపగఁబడిన** -

ప్రతిఫలితంబు = ప్రతిబింబము; చేతన్ = వలన; ఊహింపబగడిన = ఊహించుకొన్న; యయ్యినునిపగిదినర్థి - ఆ = ఆ; ఇనుని = సూర్యుని; పగిదిన్ = వలె; అర్థిన్ = కోరి; మనోబుద్ధ్యహంకరణత్రయ - మనస్ = మనసు; బుద్ధి = బుద్ధి; అహంకరణ = అహంకారముల; త్రయ = మూడు; నాడీప్రకాశముననునెఱుంగ - నాడీ = నాడుల; ప్రకాశముననున్ = ప్రకాశమున; ఎఱుంగన్ = తెలియ;

3-911.1-తే.| వచ్చునాత్మస్వరూపంబు - వచ్చున్ = వచ్చును; ఆత్మ = ఆత్మ యొక్క; స్వరూపంబున్ = స్వరూపమును; వలఁతిగాఁగజిత్తమునఁదోచునంచితశ్రీఁదనర్చి - వలతి = సమర్థుడు; కాగ = అయ్యి; చిత్తమునన్ = మనసున; తోచున్ = తోచును; అంచిత = ప్రకాశించు; శ్రీన్ = శోభ వలన; తనర్చి = అతిశయించి; యమ్మహామూర్తి - ఆ = ఆ; మహామూర్తి = గొప్పవాడు; సర్వభూతాంతరాత్ముఁడగుచునాత్మజ్ఞులకుఁగాననగును - సర్వ = సమస్తమైన; భూత = జీవులకును; అంతరాత్ముడు = అంతర్యామి; అగుచున్ = అవుతూ; కాననగును = చూడగలుగుతాడు; మఱియు - మఱియున్ = ఇంకను;

3-912-వ.| జీవుండు = జీవుడు; పరమాత్మానుషక్తుండై - పరమాత్మా = భగవంతుని; అనుషక్తుండు = విడువలేని అభిలాష పెంచుకొన్నవాడు ; ఐ = అయ్యి; భూతాదితత్త్వంబులు - భూత = పంచ భూతములు ; ఆది = మొదలగు; తత్త్వంబులు = తత్త్వములు; లీనంబులై - లీనంబులు = లీనము; ఐ = అయిపోయి; ప్రకృతియందు - ప్రకృతి = ప్రకృతి; అందున్ = అందు; వాసనామాత్రంబుగలిగి - వాసనా = సంస్కారములుగా; మాత్రంబున్ = మాత్రమే; కలిగి = ఉండి; యకార్యకరణంబులై - అకార్య = కార్యములుకానివానిని; కరణంబులు = చేసినవి; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్న; సుషుప్తిసమయంబునందాను - సుషుప్తి = సుషుప్తి; సమయంబునన్ = సమయము; అందునున్ = లోకూడ; నిస్తంద్రుండగుచునితరంబుచేతఁగప్పబడనివాఁడై - నిస్తంద్రుడు = మేల్కొని ఉన్నవాడు {నిస్తంద్రుడు - మత్తులేనివాడు, మేల్కొని ఉన్నవాడు}; ఇతరంబున్ = ఇతరమైన వాని; చేన్ = చేత; కప్పబడనివాడు = అవరోధము లేనివాడు; ఐ = అయ్యి; పరమాత్మానుభవంబుసేయుచుండును - పరమాత్మా = పరమాత్మను; అనుభవంబున్ = చక్కగ భావము; చేయుచున్ = చేస్తూ; ఉండును = ఉండును; అని = అని; చెప్పిన = చెప్పిన; విని = విని; దేవహూతి = దేవహూతి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-913-సీ.| విమలాత్మ = స్వచ్ఛమైన మనసు కకలవాడ; యీ - ఈ = ఈ; పృథివికిని - పృథివి = మన్ను; కిని = కిని; గంధమునకు - గంధమున్ = వాసన; కున్ = కు; సలిలంబునకును - సలిలంబున్ = జలమున; కును = కును; రసంబునకునునన్యోన్యమగునవినాభావసంబంధమైన - రసంబున్ = రుచి; కును = కిని; అన్యోన్య = ఒకదానికోటి; అగు = అయిన; అవినాభవ = విడదీయలేని; సంబంధము = సంబంధము; ఐన = ఉన్నట్టి; సంగతిఁబ్రకృత్యాత్మలకును - సంగతిన్ = విధముగనె; ప్రకృతి = ప్రకృతి; ఆత్మలన్ = ఆత్మల; కున్ = కు; సతతంబునన్యోన్యసంబంధమై - సతతంబున్ = ఎల్లప్పుడు; అన్యోన్య = అన్యోన్య; సంబంధము = సంబంధము; ఐ = కలిగి; యుండు - ఉండున్ = ఉండును; ప్రకృతిదానయ్యాత్మఁబాయుటెట్లుదలపోయనొకమాటు - ప్రకృతి = ప్రకృతి; తాన్ = తను; అయ్యున్ = అయినప్పటికిని;

ఆత్మన్ = ఆత్మను; పాయుటన్ = విడిచిపెట్టుట; ఎట్లు = ఎటుల అగును; తలపోయన్ = తరచిచూసిన; ఒకమాటు = ఒకసారి కలిగిన; **తత్త్వబోధముచేత** - తత్త్వబోధమున్ = తత్త్వజ్ఞానము; చేతన్ = వలన; **భవభయంబులనెల్లఁబాయుటెట్లు** - భవభయంబుల్ = జన్మాది సంసార భయములు; ఎల్లన్ = అన్నిటిని; పాయుటన్ = తొలగిపోవుట; ఎట్లు = ఏలాగ అగును;

3-913.1-తే.| చచ్చి = మరణించి; **క్రమ్మఱఁబుట్టని** - క్రమ్మఱ = మరల; పుట్టని = పుట్టుక లేకుండ ఉండే; జాడ = మార్గము; **యేది** - ఏది = ఏది; **యిన్నియుఁదెలియనానతి** - ఇన్నియున్ = ఇవన్నీ; తెలియన్ = తెలియునట్లు; ఆనతిన్ = సెలవు; **యిచ్చి** - ఇచ్చి = ఇచ్చి; **నన్నుఁగరుణ** - నన్నున్ = నన్ను; కరుణన్ = దయతో; రక్షింపవే = కాపాడుము; **దేవగణసుసేవ్య** - దేవ = దేవతా; గణ = సమూహముచే; సుసేవ్య = చక్కగ కొలువబడువాడ; **భక్తలోకానుగంతవ్య** - భక్త = భక్తులైన; లోకన్ = జనులకు; అనుగంతవ్య = గమ్యమైన వాడ; **పరమపురుష** - పరమ = పరమమైన; పురుష = పురుషుడ;

3-914-వ.| **అనిన** - అనినన్ = అనగా; **భగవంతుండిట్లనియె** - భగవంతుండు = సర్వశక్తి సంపన్నుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; **అనిమిత్తంబయిన** - అనిమిత్తంబున్ = ఫలితము ఆశించనిది; అయిన = అయినట్టి; **స్వధర్మంబునను** - స్వధర్మంబునన్ = తన మార్గమునందును; **నిర్మలాంతఃకరణంబునను** - నిర్మల = స్వచ్ఛమైన; అంతఃకరణంబునను = మనసునందును; **సునిశ్చితంబైన** - సునిశ్చితంబున్ = దృఢమైనది; ఐన = అయినట్టి; **మద్భక్తియోగంబునను** - మత్ = నా యందలి ; భక్తియోగంబునునున్ = భక్తియోగమువలనను; **సత్కథాశ్రవణసంపాదితంబైన** - సత్కథా = మంచివారి కథలను; శ్రవణ = వినుటచే; సంపాదితము = సంపాదించుకొన్నది; ఐన = అయినట్టి; **వైరాగ్యంబునను** - వైరాగ్యంబుననున్ = వైరాగ్యమునందును; దృష్ట = తెలిసికొన్న; **ప్రకృతిపురుష** - ప్రకృతి = ప్రకృతి; పురుష = పురుషుడు; **యాధ్యాత్మంబగు** - ఆది = మొదలైనవి; ఆత్మకంబున్ = తనలోనివే; అగు = అనెడి; జ్ఞానంబునను = జ్ఞానమువలనను; **బలిష్ఠంబయి** - బలిష్ఠంబున్ = బలిష్ఠమైనది; అయి = అయిన; **కామానభిష్వంగంబగు** - కామ = కామములందు; అనభిష్వంగంబు = అత్యంత అనాసక్తి; అగున్ = కలుగును; **విరక్తివలనఁదపోయుక్తంబయిన** - విరక్తి = విరక్తి; వలనన్ = వలనను; తపస్ = తపస్సుతో; యుక్తంబున్ = కూడినది; అయిన = అయినట్టి; **యోగంబుననుదీవ్రంబయిన** - యోగంబునను = యోగము యందును ; తీవ్రంబున్ = తీవ్రము; అయిన = అయినట్టి; **చిత్తైకాగ్రతంజేసి** - చిత్త = చిత్తము యొక్క ; ఏకాగ్రతన్ = ఏకాగ్రత; చేసి = చేసికొనుట వలనను; **పురుషునిదగు** - పురుషునిన్ = పురుషుని అందు ; అగు = ఉన్న; **ప్రకృతిదందహ్యమానంబై** - ప్రకృతిన్ = ప్రకృతి; దందహ్యమానంబున్ = కాలిపోయినది; ఐ = అయ్యి; **తిరోధానంబునుబొందు** - తిరోధానంబున్ = అదృశ్యము; పొందును = అగును; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **యరణిగతంబైన** - అరణి = అరణి {అరణి - ఘర్షణతో నిప్పును పుట్టించుటకు వాడెడి కర్ర}; గతంబున్ = లోనున్నది; ఐన = అయినట్టి; **వహ్నిచేనరణి** - వహ్ని = అగ్ని; చేన్ = చేత; అరణి = అరణి; **దహింపఁబడు** - దహింపబడు = కాల్చబడు; **చందంబున** - చందంబునన్ = విధముగనె; **జ్ఞానంబునను దత్త్వదర్శనంబునననుంజేసి** - జ్ఞానంబుననున్ = జ్ఞానమందుట; తత్త్వదర్శనంబుననున్ = తత్త్వదర్శనముఅందుట; చేసి =

వలన; నిరంతరంబు - నిరంతరంబున్ = ఎడతెగనిది; బలవంతంబును = బలిష్ఠమైనది; దృష్టదోషంబును నగు - దృష్ట = దృష్టి; దోషంబునున్ = దోషభూయిష్ఠమును; అను = అయిన; ప్రకృతి = ప్రకృతి; జీవునిచేత - జీవునిన్ = జీవుని; చేతన్ = చేత; భుక్తభోగమై = ఎంగిలి మెతుకులు వలె {భుక్తభోగము - భుక్త (భుజింపబడినట్టి) భోగము (పిండివంట) ఇక మిగిలినది , ఎంగిలి మెతుకులు}; విడువంబడు = విడిచిపేయబడును; అని = అని; చెప్పి = చెప్పి;

3-915-క.| విను = వినుము; ప్రకృతి - ప్రకృతిన్ = ప్రకృతి; నైజమహిమంబునఁదనలోనున్న - నైజము = సహజమైన; మహిమంబునన్ = గొప్పదనముచేత; తన = తన; లోన్ = లోపల; ఉన్న = ఉన్నదైన; యట్టి - అట్టి = అటువంటి; పురుషునకు - పురుషున్ = పురుషుని; కున్ = కి; మహేశునకునశుభవిస్ఫురణంబనయముఁగావింపజాలదది - మహేశున్ = గొప్పఅధిపతి యైనవాని; కున్ = కి; అశుభ = అశుభము; విస్ఫురణంబున్ = కలుగునట్లు; అనయంబున్ = అవశ్యము; కావింపన్ = చేయ; చాలదు = లేదు; అది = అది; యెట్లనినన్ - ఎట్లు = ఏ విదముగ; అనినన్ = అనగా;

3-916-చ.| పురుషుఁడు - పురుషుడు = పురుషుడు; నిద్రవోఁగలలఁననర్థకముల్ - నిద్ర = నిద్ర; పోన్ = పోయి; కలలన్ = కలలలో; అనర్థకముల్ = కీడులు; ప్రబోధమందరయగఁమిథ్యలై - ప్రబోధము = మెలకువ వచ్చిన; అందు = అప్పుడు; అరయంగ = పరిశీలించగా; మిథ్యలు = అసత్యములు; ఐ = అయ్యి; పురుషునందు - పురుషున్ = పురుషుని; అందున్ = అందు; ఘటింపనికైవడింబరేశ్వరునకునాత్మనాథునకు - ఘటింపని = చెందని; కైవడిన్ = వలె; పర = అతీతుడైన; ఈశ్వరున్ = అధికారి; కున్ = కిని; ఆత్మ = తనపైతనే; నాథున్ = అధిపతి; కున్ = కిని; సర్వశరీరికిఁగర్మసాక్షికింబరువడిఁబొందవెన్నఁటికిఁబ్రాకృతదోషములంగనామణి - సర్వ = అన్ని; శరీరి = శరీరములును తానే అయినవాడు; కిన్ = కిని; కర్మ = కర్మములందు; సాక్షి = సాక్షీభూతుని; కిన్ = కిని; పరువడి = అవశ్యము; పొందవు = చెందవు; ఎన్నటికిని = ఎప్పటికి; ప్రాకృత = ప్రకృతికి సంబంధించిన; దోషముల్ = దోషములు; అంగనామణి = తల్లీ {అంగనామణి - చక్కటి అంగములు కలవారిలో మణివంటిది, స్త్రీ};

3-917-వ.| అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-918-సీ.| అధ్యాత్మతత్పరుండగువాఁడు - అధి = అధిష్టించిన; ఆత్మ = ఆత్మకలిగి అందు; తత్తపరుండు = లగ్నమైన వాడు; అగు = అయిన; వాడు = వాడు; పెక్కు = అనేక; జన్మంబులఁబెక్కు - జన్మంబులన్ = జన్మములందు; పెక్కు = అనేక; కాలంబులందు - కాలంబులు = సమయములు; అందున్ = లో; బ్రహ్మపదప్రాప్తిపర్యంతమునుబుట్టు - బ్రహ్మ = సృష్టికర్త; పద = పదవి; ప్రాప్తిన్ = పొందు; పర్యంతమునున్ = వరకును; పుట్టున్ = పుడుతుండును; సర్వార్థవైరాగ్యశాలి - సర్వ = సమస్తమైన; అర్థ = ప్రయోజనముల ఎడల; వైరాగ్య = విరక్తి; శాలి = కలవాడు; యగుచుఁబూనినాభక్తులచేనుపదేశింపఁబడిన - అగుచున్ = అవుతూ; పూని = పూని; నా = నా యొక్క; భక్తుల్ = భక్తులు; చేన్ = చేత; ఉపదేశింపబడిన = ఉపదేశింపబడినట్టి; విజ్ఞానసంపత్తిచేతబరఁగఁబ్రబుద్ధుఁడై - విజ్ఞాన = విజ్ఞానము అనెడి; సంపత్తి = సంపద; చేన్ = చేత; పరగన్ = ప్రయుక్తముచే; ప్రబుద్ధుడు = మేలుకొన్నవాడు; ఐ = అయ్యి;

బహువారములు - బహు = అనేక; వారములున్ = మార్లు; భూరి = అత్యధికమైన; మత్ప్రసాదప్రాప్తిమతిఁదనర్చు - మత్ = నా యొక్క; ప్రసాద = అనుగ్రహమును; ప్రాప్తిన్ = పొందు; మతిన్ = సంకల్పముతో; తనర్చు = అతిశయించును;

3-918.1-తే.| నిజపరిజ్ఞానవిచ్ఛిన్ననిఖిలసంశయుండు - నిజ = తనచే; పరిజ్ఞాన = సంపాదించిన చక్కటి జ్ఞానము వలన; విచ్ఛిన్న = తెగిపోయిన; నిఖిల = సమస్తమైన; సంశయుండు = సంశయములు కలవాడును; నిర్ముక్తలింగదేహుండునగుచుననఘు - నిర్ముక్త = తొలగిన; లింగదేహుండున్ = లింగదేహము కలవాడు {లింగదేహము - తనను గుర్తించుకొను కర్మమయ భావమయ దేహము }; అగుచున్ = అవుతూ; అనఘు = పుణ్యురాల; యోగీంద్రహృద్గేయమగు - యోగి = యోగులలో; ఇంద్ర = శ్రేష్ఠుల; హృత్ = హృదయమున; గేయము = కీర్తింపబడునది; అగు = అయిన; మదీయ = నా యొక్క; దివ్యధామంబునొందు - దివ్య = దివ్యమైన; ధామంబున్ = ధామమును; ఒందు = పొందు; సందీప్తుఁడగుచు - సందీప్తుడు = చక్కగ ప్రకాశమును పొందినవాడు; అగుచున్ = అవుతూ;

3-919-వ.| మఱియునణిమాద్యష్టైశ్వర్యంబులు - మఱియున్ = ఇంకను; అణిమాది = అణిమ మొదలైన; అష్టైశ్వర్యములున్ = అష్టైశ్వర్యములును {అష్టైశ్వర్యములు - 1అణిమ 2మహిమ 3గరిమ 4లఘిమ 5ప్రాప్తి 6ప్రాకామ్యము 7ఈశత్వము 8వశిత్వము}; మోక్షంబునకంతరాయంబులుగావున - మోక్షమున్ = మోక్షమున; కున్ = కు; అంతరాయంబులు = అడ్డంకులు; కావునన్ = కనుక; వానియందు - వాని = వాని; అందున్ = అందు; విగతసంగుండును - విగత = తొలగిన; సంగుండునున్ = తగులములేనివాడును; మదీయచరణసరోజస్థిత - మదీయ = నా యొక్క; చరణ = పాదములు అనెడి; సరోజన్ = పద్మములందు; స్థిత = నిలచిన; లలితాంతరంగుండునునగువాడు - లలిత = సుకుమారమైన; అంతరంగుండును = మనస్సు కలవాడును; అగు = అయిన; వాడు = వాడు; మృత్యుదేవతనపహసించి - మృత్యదేవతన్ = మృత్యుదేవతను; అపహసించి = ఎగతాళిచేసి; మోక్షంబునొందు - మోక్షంబున్ = మోక్షమును; పొందున్ = పొందును; అని = అని; చెప్పి = చెప్పి; వెండియు - వెండియున్ = ఇంకను; యోగలక్షణప్రకారంబు - యోగ = యోగసాధన; లక్షణ = లక్షణములును; ప్రకారంబున్ = విధానమును; వినిపింతు - వినిపింతున్ = వినిపించెదను; వినుమని - వినుము = వినుము; అని = అని; భగవంతుండైన - భగవంతుండు = మహిమాన్వితుండు; ఐన = అయినట్టి; కపిలుండు = కపిలుడు; నృపాత్మజకిట్లనియె - నృపాత్మజ = దేవహూతి {నృపాత్మజ - నృప (రాజైనమనువు) యొక్క ఆత్మజ (కూతురు), దేవహూతి}; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-920-క.| ధీనిధులయ్యును - ధీనిధులు = జ్ఞానులు {ధీనిధులు - ధీ (బుద్ధి, జ్ఞానము) నకు నిధులు (స్థానము) అయినవారు, జ్ఞానులు}; అయ్యున్ = అయినప్పటికిని; యే - ఏ = ఏ; యోగవిధానంబునఁజేసి - యోగ = యోగ; విధానంబునన్ = విధానము అభ్యాసము; చేసి = వలన; మనముదగ - మనము = మనస్సు; తగ = చక్కగ; విమలంబై - విమలంబున్ = స్వచ్ఛమైనది; ఐ = అయ్యి; మానితమగు - మానితము = మన్నింపదగినది; అగు = అయిన; మత్పదముంబూనుదురాయోగధర్మములనెఱిఁగింతున్ - మత్ = నా యొక్క; పదమున్ = పదమును; పూనుదురు = పొందుదురో; ఆ = ఆ; యోగ = యోగము యొక్క; ధర్మములన్ = ధర్మములను; ఎఱింగింతున్ = తెలిపెదను;

3-921-వ.| అది = అది; యెట్లనిన - ఎట్లు = ఏ విధముగ; అనినన్ = అనగా; శక్తికొలఁది - శక్తి = తమ శక్తి; కొలది = కొద్దీ; స్వధర్మాచరణంబును - స్వ = తన యొక్క ; ధర్మ = ధర్మమును; ఆచరణంబునున్ = ఆచరించుటయును; శాస్త్రవినిషిద్ధధర్మకర్మంబులు - శాస్త్ర = శాస్త్రములందు; వినిషిద్ధ = నిషేధింపబడిన; అధర్మ = చెడు; కర్మంబులు = కర్మములు; మానుటయు - మానుటయున్ = చేయకపోవుటయు; దైవికంబై - దైవికంబున్ = దైవికము, సహజము; ఐ = అయ్యి; వచ్చిన = కలిగిన; యర్థంబువలన - అర్థంబున్ = సంపద; వలన = తోటి; సంతోషించుటయు - సంతోషించుటయున్ = సంతోషించుటయును; మహాభాగవత - మహా = గొప్ప; భాగవత = భక్తుల {భాగవతుడు - భగవంతునికి చెందినవాడు, భక్తుడు}; శ్రీపాదారవిందార్చనంబును - శ్రీ = శుభ; పాద = పాదములు అను; అరవింద = పద్మములను; అర్చనంబును = పూజించుటయును; గ్రామ్యధర్మనివృత్తియు - గ్రామ్య = మోటు యైన, ఎడ్డెతనము కల; ధర్మ = స్వభావముల; నివృత్తియున్ = తొలగించుకొనుటయును; మోక్షధర్మంబుల - మోక్ష = మోక్షము యొక్క ; ధర్మంబుల = ధర్మముల; యందు - అందున్ = అందు; రతియు - రతియున్ = మిక్కిలి అభిలాషయును; మితంబై - మితంబు = తగినంతది; ఐ = అయ్యి; శుద్ధంబయిన - శుద్ధంబున్ = పరిశుద్ధమైనది; అయిన = అయిన; యాహారసేవయు - ఆహార = ఆహారమును; సేవయున్ = తీసుకొనుటయును; విజనంబయి - విజనంబున్ = జనులు లేనిది; అయి = అయ్యి; నిర్బాధకంబయిన - నిర్బాధకంబున్ = బాధనుకలిగించనిది; అయిన = అయినట్టి; స్థానంబుననుండుటయు - స్థానంబునన్ = ప్రదేశములో; ఉండుటయున్ = ఉండుటయును; హింసారాహిత్యంబును - హింసా = హింస; రాహిత్యంబునున్ = లేకుండుటయును; సత్యంబునునస్తేయంబునుదనకెంత - సత్యంబునున్ = సత్యమును; అస్తేయంబునున్ = దొంగబుద్ధి లేకుండుటయును; తన = తన; కున్ = కు; ఎంత = ఎంత; యర్థంబుపయోగించునంత - అర్థంబున్ = ధనము, సంపద; ఉపయోగించున్ = ఉపయోగించునో; అంతన్ = అంతే; యర్థంబ - అర్థంబ = ధనమునే; స్వీకరించుటయు - స్వీకరించుటయున్ = తీసుకొనుటయును; బ్రహ్మచర్యంబును - బ్రహ్మచర్యంబునున్ = బ్రహ్మచర్యమును; తపశ్శౌచంబులును - తపస్ = తపస్సును; శౌచంబులున్ = శుచిత్వములును; స్వాధ్యాయపఠనంబునుబరమపురుషుండైన - స్వా = స్వంతముగ; అధ్యయన = అధ్యయనముచేయుచు; పఠనంబునున్ = చదువుకొనుటయును; పరమపురుషుండు = భగవంతుడు; ఐన = అయిన; సర్వేశ్వరుని = విష్ణుమూర్తిని {సర్వేశ్వరుడు - సర్వులకును ఈశ్వరుడు (ప్రభువు), విష్ణువు}; యర్చనంబును - అర్చనంబునున్ = పూజించుటయును; మౌనంబునునాసనజయంబును - మౌనంబునున్ = మౌనమును; ఆసనజయంబునున్ = యోగాసనముల సిద్ధియును; దానంజేసి - దానన్ = దాని; చేసి = వలన; స్థైర్యంబును బ్రాణవాయు స్వవశీకరణంబును నింద్రియనిగ్రహరూపంబైన - స్థైర్యంబునున్ = మనస్థైర్యము, నిశ్చలత్వమును; ప్రాణవాయు = ప్రాణవాయువులను; స్వ = తన; వశీకరణంబును = వశమునందుంచుకొనుటయును; ఇంద్రియ = ఇంద్రియములను; నిగ్రహ = నిగ్రహించుకొను; రూపంబున్ = రూపము కలది; ఐన = అయిన; ప్రత్యాహారంబును = ప్రత్యాహారమును; మనంబుచేనింద్రియంబుల - మనంబు = మనస్సు; చేన్ = చేత; ఇంద్రియంబుల = ఇంద్రియముల; విషయంబులవలన - విషయంబు = అర్థముల; వలనన్ = నుండి; మరలించి = మరల్చుకొని; హృదయమందు - హృదయమున్ = హృదయము; అందున్ = లో; నిలుపటయు - నిలుపుటయున్ = నిలుపుకొనుటయును; దేహగతంబైన - దేహ = శరీరము; గతంబున్ = లోపల

ఉండునవి; ఐన = అయినట్టి; మూలాధారాది - మూలధార = మూలాధారచక్రము; ఆది = మొదలగు; స్థానంబులలోనొక్కస్థానంబునందు - స్థానంబులన్ = చక్రముల; లోన్ = లో; ఒక = ఒక; స్థానంబున్ = చక్రము; అందున్ = అందు; హృదయగతంబయిన - హృదయ = హృదయము; గతంబున్ = లోనుండినది; అయిన = అయినట్టి; మనస్సుతోడంగూడఁ బ్రాణధారణంబును - మనస్సు = మనస్సు; తోడన్ = తోటి; కూడన్ = కూడిన; ప్రాణధారణంబునున్ = ప్రాణాయామమును; వైకుంఠుండైన - వైకుంఠుడు = శ్రీమన్నారాయణుడు {వైకుంఠుడు - వైకుంఠమున వసించువాడు, శ్రీమన్నారాయణుడు}; ఐన = అయినట్టి; సర్వేశ్వరుండు = భగవంతుని {సర్వేశ్వరుడు - సర్వులకును ఈశ్వరుడు (ప్రభువు), విష్ణువు}; ప్రవర్తించిన = నడపిన; దివ్యలీలాచరిత్రధ్యానంబును - దివ్యలీలా = దివ్యలీలల; చరిత్ర = చరిత్రలందు; ధ్యానంబును = దృష్టియును; మానసైకాగ్రీకరణంబునుబరమాత్మయగు - మానస = మనస్సును; ఏకాగ్రీకరణంబునున్ = కేంద్రీకరించుటయును; పరమాత్మ = పరమాత్మ; అగు = అయిన; పద్మనాభుని = విష్ణుమూర్తితో {పద్మనాభుడు - పద్మము నాభి (బొడ్డు)న కలవాడు, విష్ణువు}; సమానాకారతయుననిదియునుంగాక - సమాన = సమానమైన; ఆకారతయునున్ = ఆకరము కలిగి ఉండుటయును; ఇదియునున్ = ఇంతే; కాక = కాకుండగ; తక్కిన = మిగిలిన; వ్రతదానాదులంజేసి - వ్రత = వ్రతములు; దాన = దానములు; ఆదులన్ = మొదలగునవి; చేసి = చేసి; మనోదుష్టంబయిన - మనస్ = మనస్సు నందలి; దుష్టంబున్ = చెడ్డవి యైన; అయిన = అయిన; యసన్మార్గంబునుబరిహరించి - అసత్ = చెడ్డదైన; మార్గంబున్ = దారిని; పరిహరించి = తొలగించి; జితప్రాణుండై - జిత = జయించిన; ప్రాణుండు = ప్రాణములు కలవాడు; ఐ = అయ్యి; మెల్లనయోజించి - మెల్లన = మెల్లగ; యోజించి = మనసు సిద్ధపరచుకొని; శుచి = శుభ్రము; యైనదేశంబునంబ్రతిష్టించి - యైన = అయినట్టి; దేశంబునన్ = ప్రదేశములో; ప్రతిష్టించి = స్థిరపడి; విజితాసనుండై - విజిత = సిద్ధించిన; ఆసనుండు = యోగాసనమున ఉన్నవాడు; ఐ = అయ్యి; యభ్యస్త - అభ్యస్త = అలవాటుపడిన; కుశాజినచేలోత్తరాసనంబైన - కుశ = దర్భలచాప; అజిన = జింకచర్మము; చేల = వస్త్రము; ఉత్తర = ఉత్తరదిక్కునకు; ఆసనంబు = కూర్చుండునది; ఐన = అయిన; యాసనంబుసేసి - ఆసనంబున్ = పీఠము పై ఆసనుడగుట; సేసి = చేసి; ఋజుకాయుండై - ఋజు = సూటియైన; కాయుండు = దేహము కలవాడు; ఐ = అయ్యి; ప్రాణమార్గంబునుగుంభకరేచకపూరకంబులంగోశశోధనంబుసేసి - ప్రాణమార్గంబునన్ = ప్రాణాయామమున; కుంభక = కుంభకములను {కుంభకము - ప్రాణవాయువు ముక్కుద్వారా లోనికి తీసుకొనుట }; రేచక = రేచకములను {రేచకము - ప్రాణవాయువు ముక్కుద్వారా బయటకు పంపుట }; పూరకంబులన్ = పూరకముల వలన {పూరకము - ప్రాణవాయువు అంతర్గతముగ నిలుపుట}; కోశ = కోశములను {పంచకోశములు - 1అన్నమయకోశము 2ప్రాణమయకోశము 3మనోమయకోశము 4 విజ్ఞానమయకోశము 5ఆనందమయకోశము}; శోధనంబున్ = శుద్ధిపరచుట; చేసి = చేసి; కుభకపూరకంబులచేతంబ్రతికూలంబుగావించి - కుంభక = కుంభకములను; పూరకంబులన్ = పూరకముల వలన; ప్రతికూలంబున్ = ప్రతికూలము; కావించి = చేసి; చంచలంబయిన - చంచలంబున్ = చంచలము; అయిన = అయినట్టి; చిత్తంబు - చిత్తంబున్ = మనస్సును; సుస్థిరంబుగావించి - సుస్థిరంబున్ = చక్కగ స్థిరపరచుకొని; తీవ్రంబయిన - తీవ్రంబు = తీవ్రము; అయిన = అయిన; యమంబునంబ్రతప్తంబయి - యమంబునన్ = యమము అను యోగసాధనతో; ప్రతప్తంబున్ = బాగుగ కాల్చబడినది; అయి = అయ్యి; విగతసమస్తదోషంబగు - విగత = తొలగిన; సమస్త = సమస్తమైన;

దోషంబున్ = దోషములును; అగు = అగునట్లు; చామీకరంబుకరణి - చామీకరణంబు = బంగారము శుద్ధిచేయుట; కరణిన్ = వలె; విరజంబుసేసి - విరజంబున్ = రజోగుణము లేనిదిగ; చేసి = చేసి; జితమారుతుండగు - జిత = వశపరచుకొన్న; మారుతుండు = ప్రాణవాయువులు కలవాడు; అగు = అయిన; యోగిగ్రమ్మఱంబ్రాణాయామంబను - యోగి = యోగి; క్రమ్మఱ = మరల; ప్రాణాయామంబున్ = ప్రాణాయామము; అను = అనెడి; పావకునిచేత - పావకుని = అగ్నిహోత్రుని; చేత = చేత; వాతపిత్తశ్లేష్మంబులను - వాత = వాతములు; పిత్త = పిత్తములు; శ్లేష్మంబులు = శ్లేష్మమములు; అను = అనెడి; దోషంబుల - దోషంబులన్ = దోషములను; భస్మీకరణంబుసేసి - భస్మీకరణంబున్ = భస్మముచేయుట; చేసి = చేసి; ధారణంబుచేతఁగిల్బిషంబులనుబ్రత్యాహారంబుచేత - ధారణంబున్ = ధారణల; చేతన్ = చేత; కిల్బిషంబులన్ = పాపములను; ప్రత్యాహారంబున్ = ప్రత్యాహారము; చేతన్ = చేత; సంసర్గంబులను = సంస్కారములు అను పూర్వవాసనములను; దహనంబుసేసి - దహనంబు = కాల్చివేయుట; సేసి = చేసి; ధ్యానంబుచేత - ధ్యానంబున్ = ధ్యానము; చేతన్ = చేత; రాగంబుల - రాగంబులన్ = రాగద్వేషములను; సత్త్వాదిగుణంబులను - సత్త్వాదిగుణంబులను = త్రిగుణములను; నివారించి = నిరోధించి; స్వనాసాగ్రావలోకనంబుసేయుచు - స్వ = తన యొక్క; నాస = ముక్కు; అగ్ర = అగ్రభాగమును; అవలోకనంబు = చూచూట; చేయుచు = చేస్తూ;

3-922-సీ.| దళదరవిందసుందరపత్రరుచిరాక్షు - దళదరవిందసుందరపత్రరుచిరాక్షున్ = విష్ణుమూర్తిని {దళదరవిందసుందరపత్రరుచిరాక్షుడు - దళత్ (విచ్చుకొనుచున్న) అరవింద (పద్మముల) సుందర (అందమైన) పత్ర (రేకుల వంటి) రుచిర( ప్రకాశమైన) అక్షుడు (కన్నులు కలవాడు) , విష్ణువు}; సలలితశ్రీవత్సకలితవక్షు - సలలితశ్రీవత్సకలితవక్షున్ = విష్ణుమూర్తిని {సలలితశ్రీవత్సకలితవక్షుడు - సలలిత (అందమైన) శ్రీవత్స (శ్రీవత్సము అనెడి పుట్టుమచ్చ) కలిత (కలిగిన) వక్షున్ (వక్షస్థలము కలవాడు) , విష్ణువు}; నీలనీరద నీలనీలోత్పలశ్యాము నలికులాకులమాలికాభిరాముఁ గౌస్తుభకలితముక్తాహారయుతకంఠు - నీలనీరదనీలనీలోత్పలశ్యామున్ = విష్ణుమూర్తిని {నీలనీరదనీలనీలోత్పలశ్యాముడు - నీల (నల్లని) నీరద (మబ్బు వలెను) నీల (నల్లని) నీలోత్పల (నల్లకలువ వలెను) శ్యాముడు (నల్లగా ఉన్నవాడు) , విష్ణువు}; అలికులాకులమాలికాభిరామున్ = విష్ణుమూర్తిని {అలికులాకులమాలికాభిరాముఁడు- అలి (తుమ్మెదల) కుల (సమూహము వంటి)అలక( ముంగురులు) మాలికా (గుంపులచే) అభిరాముడు (చక్కనైన వాడు) , విష్ణువు}; కౌస్తుభకలితముక్తాహారయుతకంఠున్ = విష్ణుమూర్తిని {కౌస్తుభకలితముక్తాహారయుతకంఠుడు - కౌస్తుభ (కౌస్తుభము అను మణి) కలిత (కూడిన) ముక్త (ముత్యాల) హార (హారములుతో) యుత (కూడిన) కంఠుడు (కంఠము కలవాడు) , విష్ణువు}; యోగిమానసపంకజోపకంఠు - యోగిమానసపంకజోపకంఠున్ = విష్ణుమూర్తిని {యోగిమానసపంకజోపకంఠుడు - యోగి (యోగుల) మానస (మనసులు అనెడి) పంకజ (పద్మముల) ఉపకంఠుడు (సమీపమున ఉన్నవాడు), విష్ణువు}; సతతప్రసన్నస్మితవదనాంభోజు - సతతప్రసన్నస్మితవదనాంభోజున్ = విష్ణుమూర్తిని {సతతప్రసన్న స్మితవదనాంభోజుడు - సతత (ఎల్లప్పుడును) ప్రసన్న (ప్రసన్నమైన) స్మిత (చిరునవ్వుతో కూడిన) వదన (మోము అనెడి) అంభోజున్ (పద్మము కలవాడు), విష్ణువు}; దినకరకోటిసందీప్తతేజు - దినకరకోటిసందీప్తతేజున్ = విష్ణుమూర్తిని {దినకరకోటిసందీప్తతేజుడు - దినకర (సూర్యులు) కోటి (కోటి మందితో సమానమైన) సందీప్తుడు (ప్రకాశము కలవాడు) విష్ణువు};

3-922.1-తే.| సలలితానర్ఘ్యరత్నకుండలకిరీటహారకంకణకటకకేయూరముద్రికాతులాకోటిభూషు – సలలితానర్ఘ్య రత్న కుండల కిరీటహారకంకణ కటకకేయూర ముద్రికాతులాకోటిభూషున్ = విష్ణుమూర్తిని {సలలితానర్ఘ్య రత్నకుండల కిరీట హార కంకణకటకకేయూరముద్రికాతులాకోటిభూషుడు - సలలితా (అందమైన) అనర్ఘ్య (వేలకట్టలేని) రత్నములు తాపిన కుండలములు కిరీటములు హారములు కంకణములు కటక (కడియము)లు కేయూర (భుజకీర్తులు) ముద్రికా (ఉంగరములు) తులాకోటి (అందెలు) లతో భూషితుడు (అలంకరింపబడినవాడు) , విష్ణువు}; భక్తప్రపోషుఁగింకిణీయుతమేఖలాకీర్ణజఘను - భక్తప్రపోషున్ = విష్ణుమూర్తిని {భక్తప్రపోషుడు - భక్తులను చక్కగా పోషించువాడు, విష్ణువు}; కింకిణీయుతమేఖలాకీర్ణజఘునున్ = విష్ణుమూర్తిని {కింకిణీయుతమేఖలాకీర్ణజఘునుడు - కంకిణీ (గజ్జలు) యుత (కలిగిన) మేఖలా (వడ్డాణము) తో ఆకీర్ణ (కూడిన) జఘునుడు (నడుము కలవాడు)};

3-923-వ.| మఱియు = ఇంకను;

3-924-సీ.| కంజాతకింజల్కపుంజరంజితపీతకౌశేయవాసు - కంజాతకింజల్కపుంజరంజితపీతకౌశేయవాసున్ = విష్ణుమూర్తిని {కంజాతకిజల్కపుంజరంజితపీతకౌశేయవాసుడు - కంజాత (పద్మముల)యొక్క కింజల్క (కేసరములు) పుంజ (సమూహము) వలె రంజిత (రంజిల్లుతున్న) పీత (పచ్చని) కౌశేయ (పట్టువస్త్రము)లను ధరించినవాడు, విష్ణువు}; జగన్నివాసు - జగన్నివాసున్ = విష్ణుమూర్తిని {జగన్నివాసుడు - జగత్ (విశ్వము)లకు వాసుడు (నివాసమైనవాడు) , విష్ణువు}; శత్రుభీకరచక్రశంఖగదాపద్మవిహితచతుర్బాహు - శత్రుభీకరచక్రశంఖగదాపద్మవిహితచతుర్బాహున్ = విష్ణుమూర్తిని {శత్రుభీకరచక్రశంఖగదాపద్మవిహితచతుర్బాహుడు - శత్రువులకు భయంకరమైన చక్రము శంఖము గదా పద్మములు తో విహిత (కూడిన) చతుర్ (నాలుగు 4) బాహుడు (చేతులు కలవాడు) , విష్ణువు}; విగతమోహు - విగతమోహున్ = విష్ణుమూర్తిని {విగతమోహుడు - విగత (వదలిపెట్టేసిన) మోహము కలవాడు , విష్ణువు}; నుతభక్తలోకమనోనేత్రవర్ధిష్ణు - నుతభక్తలోకమనోనేత్రవర్ధిష్ణున్ = విష్ణుమూర్తిని {నుతభక్తిలోకమనోనేత్రవర్ధిష్ణుడు - నుత (కీర్తింపబడిన) భక్తలోకముల మనోనేత్రమును వర్ధిష్టుడు (పోషించువాడు), విష్ణువు}; లాలితసద్గుణాలంకరిష్ణు - లాలితసద్గుణాలంకరిష్ణున్ = విష్ణుమూర్తిని {లాలితసద్గుణాలంకరిష్ణుడు - లాలిత (మనోహరత కలిగిన) సద్గుణములచే అలంకరించబడినవాడు , విష్ణువు}; వరకుమారకవయఃపరిపాకు - వరకుమారకవయఃపరిపాకున్ = విష్ణుమూర్తిని {వరకుమారకవయఃపరిపాకుడు - వర (ఉత్తమమైన) కుమారక వయస్సుతోడి పరువము కలవాడు, విష్ణువు}; సుశ్లోకు - సుశ్లోకున్ = విష్ణుమూర్తిని {సుశ్లోకు - చక్కగ కీర్తింపబడువాడు, విష్ణువు}; సుందరాకారు - సుందరాకారున్ = విష్ణుమూర్తిని {సుందరాకారుడు - సుందరమైన ఆకారము కలవాడు , విష్ణువు}; యశోవిహారు - యశోవిహారున్ = విష్ణుమూర్తిని {యశోవిహారుడు - యశస్ (కీర్తి)తో విహారుడు (విహరించువాడు), విష్ణువు};

3-924.1-తే.| సకలలోకనమస్కృతచరణకమలు - సకలలోకనమస్కృతచరణకమలున్ = విష్ణుమూర్తిని {సకలలోకనమస్కృతచరణకమలు - సమస్తమైన లోకులచేతను నమస్కారింపబడిన పాదపద్మములు రలవాడు , విష్ణువు}; భక్తలోకపరిగ్రహప్రకటశీలు - భక్తలోకపరిగ్రహప్రకటశీలున్ = విష్ణుమూర్తిని {భక్తలోకపరిగ్రహప్రకటశీలుడు - భక్తుల లోక

(అందరను) పరిగ్రహ (అనుగ్రహించు) శీలము (వ్యక్తిత్వము , ప్రవర్తన) కలవాడు, విష్ణువు}; దర్శనీయమనోరథదాయిఃగీర్తనీయతీర్థయశోమహనీయమూర్తి - దర్శనీయమనోరథదాయిఁన్ = విష్ణుమూర్తిని {దర్శనీయమనోరథదాయుడు - దర్శనీయ (ఊహించు కొనగలిగిన) మనోరథ (కోరిక)లను దాయుడు (ఇచ్చువాడు) , విష్ణువు}; కీర్తనీయతీర్థయశోమహనీయమూర్తిన్ = విష్ణుమూర్తిని {కీర్తనీయతీర్థయశోమహనీయమూర్తి - కీర్తనీయ (పొగడదగిన) తీర్థ (పుణ్యవంతమైన) యశస్సు కల మహనీయ మూర్తి (స్వరూపముకలవాడు), విష్ణువు};

3-925-వ.| వెండియు = ఇంకను;

3-926-క.| అనుపమగుణసంపూర్ణునిననఘుని - అనుపమ = సాటిలేని; గుణ = సుగుణములతో; సంపూర్ణునిన్ = నిండైన వానిని; అనఘునిన్ = పాపము లేనివానిని; సుస్థితుని - సుస్థితునిన్ = చక్కగ స్థిరము ఉన్నవానిని; గతునినాసీను - గతునిన్ = గమనమున ఉన్నవానిని; ఆసీనునిన్ = కూర్చున్నవానిని; శయానుని - శయానునిన్ = పండుకొనిన వానిని; భక్తహృద్గుహాశయనుని - భక్త = భక్తులయొక్క; హృద్ = హృదయము అనెడి; గుహా = గుహ యందు; శయనునిన్ = శయనించువానిని; సర్వేశ్వరుననంతు - సర్వ = సర్వులకును; ఈశ్వరున్ = ప్రభువుయైనవానిని; అనంతున్ = అంతములేని వానిని; నుతసచ్చరితున్ - నుత = కీర్తింబడు; సచ్చరితున్ = మంచి వర్తన కలవానిని;

3-927-మ.| విమలంబై - విమలంబు = నిర్మలము; ఐ = అయ్యి; పరిశుద్ధమై - పరిశుద్ధము = స్వచ్ఛము; ఐ = అయ్యి; తగు = తగిన; మనోవిజ్ఞానతత్త్వప్రబోధమతిన్ - మనస్ = మనస్సు; విజ్ఞాన = విజ్ఞానము; తత్త్వ = తత్త్వమును; ప్రభోధ = చక్కగ తెలియుగలుగు; మతిన్ = విధముగ; నిల్పి = నిలుపుకొని; తదీయమూర్తివిభవధ్యానంబుగావించి - తదీయ = అతని; మూర్తి = స్వరూపము యొక్క; విభవ = వైభవమును; ధ్యానంబున్ = ధ్యానము; కావించి = చేసి; చిత్తము - చిత్తమున్ = చిత్తమును; సర్వాంగవిమర్శనక్రియలకుందార్కొల్పి - సర్వ = అన్ని; అంగ = అవయవముల; విమర్శన = పరిశీలించు; క్రియన్ = విధమున; తార్కొల్పి = తదాయత్తముచేసి; ప్రత్యంగమున్ - ప్రతి = ప్రతి ఒక్క; అంగమున్ = అవయవమును; సుమహాధ్యానముసేయఁగావలయుఁటో - సు = మంచి; మహా = గొప్ప; ధ్యానమున్ = ధ్యానమును; చేయంగావలయుటో = చేయవలసినది; శుద్ధాంతరంగంబుననన్ - శుద్ధ = పరిశుద్ధమైన; అంతరంగంబుననన్ = హృదయమునందు;

3-928-వ.| అది = అది; యెట్టిదనిన - ఎట్టిది = ఎటువంటిది; అనిన = అనగా;

3-929-సీ.| హలకులిశాంకుశజలజధ్వజచ్ఛత్ర - హల = నాగలి; కులిశ = వజ్రము; అంకుశ = అంకుశము; జలజ = పద్మము; ధ్వజ = పతాకము; ఛత్ర = గొడుగు ల; లాలితలక్షణలక్షితములు - లాలిత = మనోజ్ఞమైన; లక్షణ = గుర్తుల రేఖలతో; లక్షితములు = గుర్తింపబడినవియును; సలలిత నఖచంద్రచంద్రికా నిర్ధూత భక్తమానస తమఃపటలములును - సలలిత = అందముతో కూడుకున్నవియును; నఖ = కాలి గోర్లు అనెడి; చంద్ర = చంద్రకళల; చంద్రికా = వెన్నెలతో; నిర్ధూత

= ఎగరగొట్టబడిన; భక్త = భక్తులయొక్క; మానస = మనస్సులందలి; తమస్ = చీకట్ల; పటలమునున్ = తెరలుకలవియును; **సురుచిరాంగుష్ఠ నిష్ఠ్యూత గంగాతీర్థమండిత హరజటా మండలములు** - సు = మంచి; రుచిర = ప్రకాశిస్తున్న; అంగుష్ఠ = బొటకనవేలు నుండి; నిష్ఠ్యూత = ఉబుకుతున్న; గంగా = గంగయొక్క; తీర్థ = నీటిచే; మండిత = అలంకరింపబడిన; హర = శివుని; జటా = జటల; మండలున్ = చుట్టలు కలవియును; **సంచితధ్యానపారాయణజనభూరికలుషపర్వతదీపకులిశములును** - సంచిత = సమకూర్చుకున్న; ధ్యాన = ధ్యానమును; పారాయణ = పారాయణముచేయు; జన = జనముల; భూరి = అతిమిక్కిలి; కలుష = పాపములనెడి; పర్వత = పర్వతములకు; దీప = ప్రకాశిస్తున్న; కులిశములునున్ = వజ్రాయుధములును;

3-929.1-తే.| **దాసలోకమనోరథదాయకములుజారుయోగిమనఃపద్మషట్పదములుననగఁదనరిన** - దాస = సేవకులు; లోక = అందరకు; మనోరథ = కోరికలను; దాయకములును = తీర్చునవియును; చారు = అందమైన; యోగి = యోగుల; మనస్ = మనస్సులు అనెడి; పద్మ = పద్మములకు; షట్పదములున్ = తుమ్మెదలును; అనగన్ = అన్నట్లు; తనరిన = అతిశయించిన; **హరిచరణాబ్జములను** - హరి = విష్ణుమూర్తి యొక్క; చరణ = పాదములు అనెడి; అబ్జములునున్ = పద్మములును; **నిరుపమధ్యానమున** - నిరుపమ = సాటిలేని; ధ్యానమునన్ = ధ్యానముతో; **మది** - మదిన్ = మనస్సులో; **నిలుపవలయు** - నిలుపవలయున్ = నిలుపుకొనవలెను;

3-930-చ.| **కమలజుమాతయై** - కమలజు = బ్రహ్మదేవుని {కమలజుడు - కమలమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; మాత = తల్లి; ఐ = అయ్యి; **సురనికాయసమంచితసేవ్యమానయై** - సుర = దేవతల; నికాయ = సమూహములచే; సమంచిత = చక్కగ కూడి; సేవ్యమాన = సేవింపబడుచున్నది; ఐ = అయ్యి; **కమలదళాభనేత్రములుగల్గి** - కమల = కలువపూల; దళ = రేఖల; ఆభ = వంటి; నేత్రములు = కన్నులు; కల్గి = కలిగి ఉండి; **హృదీశ్వరభక్తినొప్పునక్కమల** - హృదీశ్వర = భర్త (విష్ణువు) యందలి {హృదీశ్వరుడు - హృదయములకు ఈశ్వరుడు, విష్ణువు, భర్త}; భక్తిన్ = భక్తితో; ఒప్పున్ = చక్కగ ఉండెడి; ఆ = ఆ; కమల = లక్ష్మీదేవి; **నిజాంకపీఠమునఁగైకొని** - నిజ = తన; అంకపీఠమునన్ = ఒడిలో {అంకపీఠము - అంక (ఒడి, తొడ) అను పీఠము (ఆసనము, పీట)}; కైకొని = ఉంచుకొని; **యొత్తు** - ఒత్తు = ఒత్తెడి; **పరేశుజానుయుగ్మము** - పరేశు = విష్ణుమూర్తి యొక్క {పరేశుడు - పర (అతీతమైన) ఈశుడు (ప్రభువు), విష్ణువు}; జాను = మోకాళ్ళ; యుగ్మము = జంటను; **హృదయారవిందమున** - హృదయ = హదయము అనెడి; అరవిందమునన్ = పద్మమున; **మక్కువఁజేర్చి** - మక్కువన్ = ఆపేక్షతో; చేర్చి = చేర్చుకొని; **భజింపగాదగున్** - భజింపగాన్ = పూజించుట; తగున్ = చేయవలసినది;

3-931-ఉ.| **చారువిహంగవల్లభుభుజంబులమీఁద** - చారు = అందమైన; విహంగ = పక్షి; వల్లభు = రాజు యొక్క; భుజంబుల = భుజముల; మీదన్ = మీద; **విరాజమాన** - విరాజమానన్ = విరాజిల్లుతున్నవాని; **సుశ్రీరుచినుల్లసిల్లి** - సు = చక్కని; శ్రీ = సంపత్కర; రుచిన్ = ప్రకాశముతో; ఉల్లసిల్లి = ప్రకాశించి; **యతసీకుసుమద్యుతిఁజాలనొప్పు** - అతసీ = నల్లఅవిశ; కుసుమ = పూల; ద్యుతిన్ = ప్రకాశముతో; చాలన్ = బాగా; ఒప్పు = చక్కగాఉండు; **పంకేరుహనాభునూరువులకిల్బిషభక్తి** - పంకేరుహనాభున్ = విష్ణుమూర్తి యొక్క {పంకేరుహనాభుడు - పంకేరుహము

(పద్మము) నాభి (బొడ్డు)న కలవాడు, విష్ణువు}; ఊరువులన్ = తొడలను; అకిల్బిష = నిర్మలమైన; భక్తిన్ = భక్తితో; భజించి = సేవించి; మానసాంభోరుహమందు - మానస = మనస్సు అనెడి ; అంభోరుహము = పద్మము {అంభోరుహము - నీటిలో పుట్టినది, పద్మము}; అందున్ = లో; నిల్పఁదగుఁబో - నిల్పన్ = నిలుపుకొనుట; తగుబో = చేయవలసినది; మునికోటికినంగనామణీ - ముని = మునులు; కోటి = అందరు; కిన్ = కిని; అంగనామణి = తల్లీ {అంగనామణి - అంగనలలో మణి వంటిది, స్త్రీ};

3-932-క.| పరిలంబితమృదుపీతాంబర - పరి = చుట్టును; లంబిత = చుట్టబడిన; మృదు = మృదువైన; పీతాంబర = పట్టువస్త్రములు; కాంచీగుణనినాదభరితంబగునప్పురుషోత్తముని - కాంచీగుణ = మొలతాడు; నినాద = శబ్దములుతో; భరితంబు = కూడినది; అగు = అయిన; ఆ = ఆ; పురుషోత్తముని = విష్ణుమూర్తి యొక్క; నితంబముఁదరుణీ - నితంబమున్ = కటిప్రదేశమును; తరుణీ = తల్లీ {తరుణి - తరణ వయస్సున ఉన్నామె, స్త్రీ}; భజియింపవలయు - భజియింపన్ = కొలువ; వలయున్ = వలెను; దద్దయుఁబ్రీతిన్ - దద్దయున్ = మిక్కిలి; ప్రీతిన్ = ఇష్టపూర్వకముగ;

3-933-క.| విను = వినుము; భువనాధారత్వంబునఁదగి - భువన = లోకములకు; ఆధారత్వంబునన్ = ఆధారముగనుండకలుగుటకు; తగి = చాలి ఉండు; విధిజననహేతుభూతంబగునవ్వనజాతముచేఁగడుమించిన - విధి = బ్రహ్మదేవుని {విధి - పుట్టువులకు విధించు వాడు, బ్రహ్మదేవుడు}; జనన = పుట్టుకకు; హేతుభూతంబున్ = కారణాంశము; అగున్ = అయిన; ఆ = ఆ; వనజాతము = పద్మము {వనజాతము - వనము (నీరు) అందు పుట్టినది, పద్మము}; చేన్ = చేత; కడు = మిక్కిలి; మించిన = అతిశయించిన; హరినాభీసరస్సుఁజింతింపఁదగున్ - హరి = విష్ణుమూర్తి యొక్క; నాభీ = బొడ్డు అనెడి; సరస్సున్ = సరస్సును; చింతింపన్ = స్మరించుట; తగున్ = చేయవలసినది;

3-934-తే.| దివ్యమరకతరత్నసందీప్తలలిత - దివ్య = దివ్యమైన; మరకత = పచ్చలు; రత్న = రత్నముల; సందీప్త = కాంతులు కలిగిన; లలిత = చక్కటి; కుచములను - కుచములన్ = స్తనములను; మౌక్తికావళిరుచులఁదనరి - మౌక్తిక = ముత్యాల; ఆవళిన్ = హారముల; రుచులన్ = కాంతులతో; తనరిన్ = అతిశయించి; యిందిరాదేవి - ఇందిరాదేవి = లక్ష్మీదేవి; సదనమై - సదనము = నివాసము; ఐ = అయ్యి; యెసక - ఎసకన్ = అతిశయిముతో; మెసఁగు - మెసగు = నిండైనట్టి; వక్షమాత్మనుదలపోయవలయుఁజుమ్ము - వక్షమున్ = వక్షస్థలమును; తలపోయ = సంస్మరించ; వలయును = వలెను; చుమ్మీ = సుమా;

3-935-మ.| నిరతంబున్ = ఎల్లప్పుడును; భజియించు = సేవించు; సజ్జనమనోనేత్రాభిరామైకసుస్థిరదివ్యప్రభగల్గు - సత్ = మంచి; జన = జనముల; మనస్ = మనస్సు నందలి; నేత్ర = కంటికి; అభిరామ = ఒప్పిదమై; ఏక = అసహాయ; సుస్థిర = శాశ్వత; కౌస్తుభరుచిశ్లిష్టంబునై - కౌస్తుభ = కౌస్తుభమణి; రుచిన్ = కాంతులు; శ్లిష్టంబున్ = పరచుకొన్నది; ఐ = అయ్యి; యొప్పునా - ఒప్పు = ఒప్పెడి; ఆ = ఆ; వరయోగీశ్వరవంద్యమానుఁడగు - వర = ఉత్తమ; యోగి = యోగులలో; ఈశ్వర = శ్రేష్టులచే; వంద్యమానుండు = నమస్కరింపబడువాడు; అగు = అయిన; సర్వస్వామి = విష్ణుమూర్తి యొక్క {సర్వస్వామి - అందరకును స్వామి (ప్రభువు), విష్ణువు}; లక్ష్మీశు = విష్ణుమూర్తి యొక్క {లక్ష్మీశుడు - లక్ష్మీదేవికి ఈశుడు (భర్త), విష్ణువు};

**కంధరమాత్మంగదియించి** - కంధరమున్ = మెడను; ఆత్మన్ = మనస్సులో; కదియించి = హత్తుకొని; **తద్గుణధ్యానంబుసేయందగున్** - తత్ = అతని; గుణ = గుణములను; ధ్యానంబున్ = ధ్యానము; చేయన్ = చేయుట; తగున్ = చేయవలసినది;

3-936-క.| **ఘనమందరగిరిపరివర్తన** - ఘన = గొప్పదియైన; మందర = మందరము అనెడి; గిరి = పర్వతము; పరి = వద్ద; వర్తన = తిరుగుతుతుండుడచే; **నికషోజ్జ్వలితకనకరత్నాంగదముల్** - నికష = సానపెట్టబడి; ఉజ్జ్వలిత = మెరుస్తున్న; కనక = బంగారు; రత్న = రత్నములు పొదిగిన; అంగదముల్ = నగలతో; **దనరార** - తనరారన్ = అతిశయిస్తున్నట్టి; **లోకపాలకులనుగలిగిన** - లోకపాలకులనున్ = లోకపాలకులను; కలిగిన = కాపాడెడి; **బాహుశాఖలనుదలంపందగున్** - బాహు = చేతులు అనెడి ; శాఖలను = కొమ్మలను; తలంపగన్ = సంస్మరించుట; తగున్ = చేయవలయును;

3-937-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **విమతజనాసహ్యంబులైన** - విమత = శత్రువులు యైన {విమతుడు - వ్యతిరేకమైన ఆలోచనావిధానములు కలవాడు, శత్రువు}; జనా = జనములకు; అసహ్యంబులున్ = సహింపరానివి; ఐన = అయిన; **సహస్రారంబులుగలుగు** - సహస్ర = వెయ్యి ( 1000); ఆరంబులు = అంచులు; కలుగు = ఉండెడి; **సుదర్శనంబును** - సుదర్శనంబున్ = సుదర్శనచక్రమును; **సరసిజోదరకరసరోరుహంబందు** - సరసిజోదర = విష్ణుమూర్తి యొక్క {సరసిజోదరుడు - సరసిజము (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}; కర = చేయి అనెడు; సరోరుహంబున్ = పద్మము {సరోరుహము - సరస్సున పుట్టునది, పద్మము}; అందున్ = లో; **రాజహంసరుచిరంబయిన** - రాజహంస = రాయంచ వంటి; రుచిరంబున్ = కాంతికలది; అయిన = అయినట్టి; **పాంచజన్యంబునునరాతిభటశోణితకర్దమలిప్తాంగంబై** - పాంచజన్యంబునున్ = పాంచజన్యమును; ఆరాతి = శత్రు; భట = వీరుల; శోణిత = రక్తము అనెడి; కర్దమము = బురద; లిప్త = అంటిన; అంగంబున్ = దేహము కలది; ఐ = అయ్యి; **భగవత్ప్రీతికారిణి** - భగవత్ = భగవంతునికి; ప్రీతిన్ = ఇష్టమును; కారిణి = కలిగించునది; **యగు** - అగు = అయిన; **కౌమోదకియును** - కౌమోదకయును = కౌమోదికము అను గదను; **బంధురసుగంధ గంధానుబంధ** - బంధుర = చక్కటి; సుగంధ = సుగంధము యొక్క; గంధ = వాసన; అనుబంధ = కూడిన; **మంథరగంధవహాహూయమానపుష్పంధయఝుంకారనినదవిరాజితంబైన** - మంథర = మెల్లని; గంధవహ = వాయువుచే; ఆహూయమాన = ఆహ్వానించబడిన; పుష్పంధయ = తుమ్మెద; ఝుంకార = ఝుంకార ము అను; నినద = నినాదములతో; విరాజితంబును = విరాజిల్లుతున్నదియును; ఐన = అయిన; **వైజయంతీవనమాలికయును** - వైజయింతికా = వైజయతింక అను ; వనమాలికయును = వనమాలికను {వనమాలిక - ఆకులు పూలుతో కట్టిన మాల}; **జీవతత్త్వంబైన** - జీవతత్త్వంబున్ = జీవతత్త్వము కలది; ఐన = అయిన; **కౌస్తుభమణియునుబ్రత్యేకంబ** - కౌస్తుభ = కౌస్తుభము అను ; మణియును = మణిను; ప్రత్యేకంబ = ప్రత్యేకముగనే; **ధ్యానంబుసేయందగు** - ధ్యానంబున్ = ధ్యానము; చేయన్ = చేయ; తగున్ = వలయును; **వెండియు** - వెండియున్ = మరియును; **భక్తసంరక్షణార్థంబంగీకరించు** - భక్త = భక్తులను; సంరక్షణ = చక్కగా రక్షించుట; అర్థంబున్ = కోసము; అంగీకరించు = స్వీకరించు; **దివ్యమంగళవిగ్రహంబునకనురూపంబును** - దివ్య = దివ్యమైన; మంగళ = శుభకరమైన;

విగ్రహంబున్ = విగ్రహమున; కున్ = కు; అనురూపంబును = తగిన స్వరూపము కలిగిన; **మకరకుండలమణినిచయమండితముకురోపమాననిర్మలగండమండలంబును** - మకరకుండల = మకరకుండలముల; మణి = మణుల; నిచయ = సమూహములచే; మండిత = అలంకరింపబడిన; ముకుర = అద్దముతో; ఉపమాన = పోల్చదగిన; నిర్మల = స్వచ్ఛమైన; గండమండలంబును = చెక్కిళ్ళ ప్రదేశమును; సంతత = నిత్య; **శ్రీనివాసలోచనపంకజకలితంబును** - శ్రీ = లక్ష్మీ; నివాస = నివాసములైన; లోచన = కన్నులు అను; పంకజ = పద్మములు; కలితంబును = కలిగినదియును; **లాలితభ్రూలతాజుష్టంబును** - లాలిత = మనోజ్ఞమైన; భ్రూ = కనుబొమలు అను; లతా = పూలతీగలతో; జుష్టంబును = ఇంపైనదియును; **మధుకరసమానరుచిచికురవిరాజితంబునునైన** - మధుకర = తుమ్మెదలతో; సమాన = సమానమైన; రుచి = కాంతివంతమైన; చికుర = ముంగురులచే; విరాజితంబున్ = విరాజిల్లుతున్నదియును; ఐన = అయినట్టి; **ముఖకమలంబు** - ముఖ = ముఖము అనెడి ; కమలంబున్ = కమలమును; **ధ్యానంబుగావింపవలయు** - ధ్యానంబున్ = ధ్యానము; కావింపన్ = చేయ; వలయున్ = వలయును; **మఱియు** - మఱియున్ = ఇంకను; **శరణాగతులకభయప్రదంబులగుచునెగడు** - శరణాగతుల్ = శరణుకోరువారి; కున్ = కి; అభయ = అభయమును; ప్రదంబులును = ఇచ్చునవి; అగుచున్ = అవుతూ; నెగడు = అతిశయించు; **పాణిపంకేరుహంబుల** - పాణి = హస్తములు అనెడి; పంకేరుహంబులు = పద్మములను {పంకేరుహములు - పంకము (నీరు) అందు ఈరుహము (పుట్టునది), పద్మము}; **మనంబునఁదలఁపవలయు** - మనంబునన్ = మనస్సున; తలపన్ = స్మరించ; వలయున్ = వలెను;

3-938-క.| **గురుఘోరరూపకంబై** - గురు = అతి; ఘోర = భయంకరమైన; రూపకంబున్ = రూపములు కలిగినవి; ఐ = అయ్యి; **పరఁగెడు** - పరగెడు = ప్రసిద్ధమైన; **తాపత్రయంబుపశమింపఁగ** - తాపత్రయంబున్ = తాపత్రయమును {తాపత్రయము - 1ఆధిభౌతికము 2ఆధ్యాత్మికము 3ఆదిదైవికము అనెడి కారణములు కలిగిన మూడు (3) తాపములు (బాధలు)}; ఉపశమింపగన్ = తగ్గించుటకు; **శ్రీహరిచేత** - శ్రీహరి = శ్రీమన్నారాయణుని; చేతన్ = చేత; **నిస్సృష్టములగు** - నిస్సృష్టములు = పరచబడునవి; అగు = అయిన; **కరుణాలోకములఁదలఁపఁగాఁదగు** - కరుణా = దయతో కూడిన ; ఆలోకములన్ = చూపులను; తలపగన్ = ధ్యానించుట; తగున్ = చేయవలయును; బుద్ధిన్ = మనుస్సునందు;

3-939-క.| **ఘనరుచిగల** - ఘన = దట్టమైన; రుచి = కాంతి; కల = కలిగిన; **మందస్మితమునకనుగుణమగు** - మంద = మెల్లని; స్మితమున్ = చిరునవ్వున; కున్ = కు; అనుగుణము = కూడి ఉండునట్టిది; అగు = అయిన; **ప్రసాదమునుజిత్తమునన్** - ప్రసాదమును = అనుగ్రహమును; చిత్తమునన్ = మనస్సులో; మునుకొని = పూని; **ధ్యానముసేయంజను** - ధ్యానము = ధ్యానము; చేయంజను = చేయవలెను; **యోగిజనావళికెపుడు** - యోగి = యోగులైన; జన = జనముల; ఆవళి = సమూహమున; కున్ = కు; ఎపుడన్ = ఎల్లప్పుడును; సౌజన్యనిధీ = తల్లీ {సౌజన్యనిధి - సౌజన్యము (మంచితనము) నకు నిధి వంటిది};

3-940-తే.| పూని = పూని; **నతశిరులైనట్టి** - నత = వంచిన; శిరులు = శిరస్సులు కలవారు; ఐనట్టి = అయినట్టి; భూజనముల = మానవుల {భూజనములు - భూలోకమున ఉండు జనులు, మానవులు}; **శోకబాష్పాంబుజలధి** - శోక = దుఃఖపు; బాష్పంబు = కన్నీటి; జలధిన్ = సముద్రమును; **సంశోషకంబునత్యుదారతమము** - సంశోషకము = పూర్తిగా ఇంకించునదియును; అతి = మిక్కిలి; ఉదారతమము = ఔదార్యకలదియును అగు {ఉదారము - ఉదారతరము - ఉదారతమము}; **హరిహాసమెపుడుఁదలఁపఁగావలెనాత్మలోఁదవిలి** - హరి = విష్ణుమూర్తి యొక్క; హాసమున్ = చిరునవ్వును; తలపగాన్ = స్మరించుచు; వలెన్ = ఉండవలెను; ఆత్మన్ = మనస్సు; లోన్ = లోపల; తవిలి = లగ్నము చేసుకొని; వినుము = వినుము;

3-941-సీ.| **మునులకు** - మునుల్ = మునుల; కున్ = కు; **మకరకేతనునకు** - మకరకేతనున్ = మన్మథుని {మకరకేతనుడు - మకరము (మొసలి) కేతనము గుర్తుకల జండా కలవాడు, మన్మథుడు}; కున్ = కును; **మోహనంబైన** - మోహనంబున్ = మోహము పుట్టించునది; ఐన = అయిన; **స్వకీయమాయావిలాసమున** - స్వకీయ = స్వంత; మాయా = మాయ యొక్క; విలాసమున = విలాసముతో; **రచితంబైన** - రచితంబు = కల్పింపబడినది; ఐన = అయిన; **భూమండలంబును** - భూ = కనుబొమల; మండలంబునున్ = ప్రదేశమున; **మునిమనఃకుహరసమ్మోదమానుఁడగునీశ్వరుని** - ముని = మునుల; మనస్ = మనస్సులను; కుహర = గుహలకు; సమ్మోదమానుడు = సంతోషమును కలిగించువాడు; అగు = అయిన; ఈశ్వరుని = భగవంతుని; **మందహాసంబునవపల్లవాధరకాంతిచేనరుణమైన** - మందహాసనంబునన్ = చిరునవ్వునందలి; నవ = లేత; పల్లవ = చిగురు వంటి; అధర = పెదవి యొక్క; కాంతిన్ = కాంతి; చేన్ = చేత; అరుణమైన = ఎఱ్ఱబడిన; **మొల్లమొగ్గలకాంతినుల్లసంబాడెడు** - మొల్ల = మల్లె; మొగ్గల = మొగ్గల యొక్క; కాంతిన్ = కాంతితో; ఉల్లసంబాడెడు = ఉల్లసిల్లు; **దంతపంక్తిని** - దంత = పళ్ళ; పంక్తిన్ = వరుసను; **మదిఁదలంపవలయు** - మదిన్ = మనస్సున; తలంపన్ = స్మరింప; వలయు = వలెను;

3-941.1-తే.| **వెలయనీరీతినన్నియు** - వెలయన్ = ప్రసన్నతతో; ఈరీతిన్ = ఈ విధముగా; అన్నియున్ = అన్నిటిని; వేఱువేఱ = వేరువేరుగ; **సంచితధ్యాననిర్మలస్థానములుగ** - సంచిత = కూడిన; ధ్యాన = ధ్యానించుటకు; నిర్మల = స్వచ్ఛమైన; స్థానములుగ = సంగతులుగ; **మనములోఁగనుమని** - మనము = మనస్సు; లోన్ = లోపల; కనుము = చూడుము; అని = అని; చెప్పి = చెప్పి; **మఱియుఁబలికె** - మఱియున్ = మరల; పలికెన్ = పలికెను; **దేవహూతికిఁగపిలుండుదేటపడఁగ** - దేవహూతి = దేవహూతి; కిన్ = కి; కపిలుండు = కపిలుడు; తేటపడగన్ = తేటతెల్లమగునట్లు;

3-942-సీ.| ఈ = ఈ; **ప్రకారమున** - ప్రకారమునన్ = విధముగ; **సర్వేశ్వరునందును బ్రతిలబ్ధభావసంపన్నుఁ డగుచుఁ జిరతర సద్భక్తిచేఁ బ్రవృద్ధంబైన** - సర్వేశ్వరున్ = విష్ణుమూర్తి; అందున్ = అందు; ప్రతి = చక్కగ; లబ్ద = కలిగిన; భావ = భావములతో; సంపన్నుండు = సంపద కలవాడు; అగుచున్ = అవుతూ; చిరతర = మిక్కిలిబహుకాలపు; సత్ = మంచి;

భక్తి = భక్తి; చేన్ = చేత; ప్ర = మిక్కిలి; వృద్ధంబు = వృద్ధి చెందినది; ఐన = అయిన; **యతిమోదమునఁబులకితశరీరుఁడగుచు** - ఆతి = మిక్కిలి; మోదమునన్ = సంతోషముతో; పులకిత = పులకిస్తున్న; శరీరుడు = దేహము కలవాడు; అగుచున్ = అవుతూ; **మహోత్కంఠనానందబాష్పముల్** - మహా = గొప్ప; ఉత్కంఠ = ఆసక్తి; ఆనంద = ఆనంద ములతో కూడిన; భాష్పముల్ = కన్నీరు; **జడిగొనఁబరితోషజలధిఁగ్రుంకి** - జడిగొనన్ = వర్షించగా; పరితోష = సంతోషము అనెడి; జలధిన్ = సముద్రములో; క్రుంకి = మునిగి; **భగవత్స్వరూపమై** - భగవత్ = భగవంతుని యొక్క; స్వరూపము = స్వరూపము; ఐ = అయ్యి; **భవగుణగ్రాహకమగుచు** - భవ = సంసారము యొక్క; గుణ = గుణములను; గ్రాహకము = గ్రహించివేయునది, మొసలి; అగుచున్ = అవుతూ; **మత్సంబంధమనుకరించి** - మత్ = నాతో; సంబంధమున్ = సంబంధమును, కూడుటను; అనుకరించి = అనుసరించి;

3-942.1-తే.| **సుమహితధ్యానమునఁబరంజ్యోతియందు** - సు = మంచి; మహిత = మహిమాన్వితమైన; ధ్యానమునన్ = ధ్యానమును; పరంజ్యోతి = విష్ణుమూర్తి **{పరంజ్యోతి - అన్నిటికిని అతీతమైన ప్రకాశము, విష్ణువు}**; అందున్ = అందు; **మనముఁజాల** - మనమున్ = మనస్సును; చాలన్ = మిక్కిలిగా; నియోగించి = అప్పచెప్పి, పనిపి; **మహిమఁదనరు** - మహిమన్ = గొప్పదనముతో; తనరున్ = అతిశయించు; **మోక్షపదమాత్మలోననపేక్షసేయుననఘువర్తనుఁడైన** - మోక్షపదమున్ = మోక్షప్రాప్తిని; ఆత్మన్ = మనస్సు; లోనన్ = లో; అపేక్షసేయున్ = కోరును; అనఘు = పుణ్యమైన; వర్తనుడు = ప్రవర్తన కలవాడు; ఐన = అయిన; **మహాత్ముఁడెపుడు** - మహాత్ముడు = గొప్పవాడు; ఎపుడున్ = ఎప్పుడును;

3-943-వ.| **అదిగావున** - అదిగావునన్ = అందుచేత; **ముక్తినపేక్షించు** - ముక్తిన్ = ముక్తిని; అపేక్షించు = కోరు; **మహాత్ముండగువాని** - మహాత్ముండ = గొప్పవాడు; అగు = అయిన; వాని = వాని; **చిత్తంబు** - చిత్తంబున్ = మనస్సు; **విముక్తంబైన** - విముక్తంబున్ = విడిచిపెట్టేసినవి; ఐన = అయిన; **భగవద్వ్యతిరిక్తాశ్రయంబుగలిగి** - భగవత్ = భగవంతుని యొక్క; వ్యతిరిక్త = వ్యతిరేకమును; ఆశ్రయంబున్ = ఆశ్రయమును; కలిగి = కలిగి; **విషయాంతర** - విషయ = లక్ష్యములు; అంతర = ఇతరమైనవి; **శూన్యంబై** - శూన్యంబున్ = లేనివి; ఐ = అయ్యి; **విరక్తింబొందుటంజేసి** - విరక్తిన్ = వైరాగ్యమును; పొందుటన్ = పొందుట; చేసి = వలన; పురుషుండు = పురుషుడు; **శరీరభావంబులనన్యభావంబగు** - శరీర = దేహమందలి; భావంబులన్ = ఆలోచనలలో; అనన్య = ఇతరము లేని; భావంబున్ = భావము; అగు = కలుగును; **నిర్వాణపదంబు** - నిర్వాణపదంబున్ = ముక్తిపదము; **సూక్ష్మంబగు** - సూక్ష్మంబు = సులువుగ; అగున్ = కలుగుటను; **తేజంబుదనకంటెనధికంబగు** - తేజంబున్ = వెలుగు; తన = తన; కంటెన్ = కంటెను; అధికంబున్ = పెద్దది; అగు = అయిన; **తేజంబుతోడి** - తేజంబున్ = వెలుగు; తోడి = తోటి; **సమానాకారంబునగుచందంబుననిచ్చగించు** - సమానాకారంబున్ = సమానమైన ఆకారముగన్; అగు = అగు; చందంబునన్ = విధముగనే; ఇచ్చగించు = ఇష్టపడును; **వెండియు** - వెండియున్ = మరియును;

3-944-సీ.| **పురుషుఁడు** - పురుషుడు = పురుషుడు; చరమమై = చిట్టచివరిదైనది; **చరమమై** - ఐ = అయ్యి; **భువినన్యవిషయ** - భువిన్ = లోకములో; అన్య = ఇతర; విషయ = విషయముల నుండి; **నివృత్తమై** - నివృత్తము = మరల్చబడినది, విముఖమైనది; ఐ = అయ్యి; తగ = అవశ్యము; నివర్తించు = ప్రవర్తించు; **చిత్తవృత్త్యాదులనుగల్గి** - చిత్తవృత్తి = చిత్తవృత్తి; ఆదులను = మొదలగువానిని; కలిగి = ఉండి; **వెలయంగనాత్మీయమగు** - వెలయంగ = ప్రకాశించునట్లు; ఆత్మీయము = తనది; అగు = అయినట్టి; **మహిమ** - మహిమన్ = గొప్పదనముతో; **సునిష్ఠుఁడై** - సు = మంచి; నిష్ఠుడు = నిష్ఠకలవాడు; ఐ = అయ్యి; లభించు = కలిగెడి; **సుఖదుఃఖముల** - సుఖ = సుఖమును; దుఃఖములన్ = దుఃఖములను; **మనస్సునఁదలపక** - మనస్సునన్ = మనస్సులో; తలపకన్ = లక్ష్యపెట్టక; **యహంకార** - అహంకార = అహంకారము యొక్క; **ధర్మంబులుగాఁదలంచి** - ధర్మంబులు = ధర్మములు; కాన్ = అగునట్లు; తలంచి = తీసుకొని; **యనయంబు** - అనయంబున్ = నిత్యము; **సాక్షాత్కృతాత్మతత్త్వముగల్గునతఁడు** - సాక్షాత్కృత = సాక్షాత్కరించిన; ఆత్మతత్త్వము = ఆత్మతత్త్వము; కల్గున్ = కలుగునో; అతడున్ = అతనిని; **జీవన్ముక్తుఁడండ్రు** - జీవన్ముక్తుడు = జీవన్ముక్తుడు; అండ్రు = అనెదరు; **ధీరులతఁడునేచందముననుండుననిన** - ధీరులు = జ్ఞానులు; అతడున్ = అతడు; ఏ = ఏ; చందంబునన్ = విధముగా; ఉండున్ = ఉండును; అనినన్ = అనగా;

3-944.1-తే.| వినుము = వినుము; తన = తన యొక్క; శరీరంబు = దేహము; **నిలుచుటయును జరించుటయును గూర్చుండుటయు నిఁకేమియు నెఱుంగకర్థి** - నిలుచుటయును = నిలుచుండుట; చరించుటయునున్ = తిరుగుట; కూర్చుంటయున్ = కూర్చొనుట; ఇఁకేమియున్ = ఇంకేమీకూడ; ఎఱుంగకన్ = తెలియక; అర్థిన్ = కోరి; **వర్తించు** - వర్తించున్ = నడచును; విను = వినుము; తల్లి = తల్లి; **యతఁడు** - అతడున్ = అతడు; మఱియు = ఇంకను;

3-945-వ.| **మదిరాపానంబునంజేసి** - మదిరా = మద్యమును; పానంబున్ = తాగుట; చేసి = చేసి; **మత్తుండగువాఁడుదనకుబరిధానంబగునంబరంబు** - మత్తుండు = మత్తెక్కినవాడు; అగు = అయిన; వాడు = వాడు; తన = తన; కున్ = కు; పరిధానంబు = ధరింపబడినది; అగు = అయినట్టి; అంబరంబున్ = బట్టను; మఱచి = మరిచిపోయి; వర్తించు = తిరుగు; **చందంబునఁదన** - చందంబునన్ = విధముగ; తన = తన యొక్క; **శరీరంబు** - శరీరంబున్ = దేహము; **దైవాధీనంబనినశ్వరంబని** - దైవ = దేవునికి; ఆధీనంబున్ = ఆధీనములో ఉన్నది; అని = అనియు; అశ్వరంబున్ = నశించునది; అని = అనియు; తలంచి = అనుకొని; **యాత్మతత్త్వనిష్ఠుండై** - ఆత్మతత్త్వ = ఆత్మతత్త్వము నందు; నిష్ఠుండు = నిష్ఠ కలవాడు; ఐ = అయ్యి; **యుపేక్షించు** - ఉపేక్షించున్ = అలక్ష్యము చేయును; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **సమాధియోగంబునంజేసి** - సమాధియోగంబునన్ = సమాధియోగము; చేసి = వలన; **సాక్షాత్కృతాత్మతత్త్వంబుగలవాడయి** - సాక్షాత్కృత = సాక్షాత్కరించిన; ఆత్మతత్త్వంబు = ఆత్మతత్త్వము; కల = కలిగిన; వాడు = వాడు; అయి = అయ్యి; **స్వాప్నికశరీరంబు** - స్వాప్నిక = స్వప్నమునకు చెందిన; శరీరంబు = దేహము; **చందంబున** - చందంబునన్ = వలె; **యావత్కర్మఫలానుభవపర్యంతంబు** - యావత్ = సమస్తమైన; కర్మ = కర్మములు; ఫల = ఫలములను; అనుభవించు = అనుభవించుట; పర్యంతము = పూర్తగు వరకు; **పుత్రదారసమేతంబగు** - పుత్ర = సంతానము; దార = భార్యలతో; సమేతంబు = కూడినట్టిది; అగు = అయిన; **ప్రపంచంబుననుభవించి** - ప్రపంచంబున్ =

ప్రపంచమును; అనుభవించి = అనుభవించేసి; యటమీఁదఁబుత్రదారాదిసంబంధంబువలనంబాసి - అటమీద = ఆపైన; పుత్ర = సంతానము; దార = భార్యలతో; ఆది = మొదలగు; సంబంధంబున్ = సంబంధములను; పాసి = విడిచి; వర్తించు = నడచును;

3-946-సీ.| సుతదారమిత్రానుజులకంటె - సుత = పుత్రులు; దార = భార్య; మిత్ర = స్నేహితులు; అనుజులు = సోదరులు; కంటెన్ = కంటెను; మర్త్యుండు = మానవుడు {మర్త్యుడు - మృత్యువు కలవాడు, మానవుడు}; భిన్నుఁడై - భిన్నుడు = వేరైనవాడు; ఐ = అయ్యి; వర్తించుచున్నరీతి - వర్తించుచున్న = ఉంటున్న; రీతిన్ = విధముగ; విస్ఫులింగోల్ముక - విస్ఫులింగ = అగ్నికణములు; ఉల్ముక = కొరివి, కాలుతున్న కర్రముంట; విపులధూమములచే - విపుల = విస్తృతమైన; ధూమముల్ = పొగలు; చేన్ = నుండి; హవ్యవాహనుఁడు - హవ్యవాహనుండు = అగ్నిదేవుడు; వేఱయినరీతి - వేఱయిన = వేరుగ ఉండు; రీతిన్ = విధముగ; వలనొప్ప - వలనొప్పన్ = పోలి ఉండెడి; దేహంబువలననీజీవాత్మ - దేహంబు = శరీరము; వలనన్ = నుండి; ఈ = ఈ; జీవాత్మ = జీవుడు; పరికింప - పరికింపన్ = తరచిచూసిన; భిన్నరూపముననుండుఁ - భిన్న = వేరైన; రూపమున్ = స్వరూపమున; ఉండున్ = ఉండును; దవిలి - తవిలి = వ్యక్తమగుచున్; భూతేంద్రియాంతఃకరణంబుల - భూత = పంచభూతములు; ఇంద్రియ = దశేంద్రియములు; అంతఃకరణంబులన్ = అంతఃకరణచతుష్టయములతో; భాసిల్లుచున్న - భాసిల్లుతున్న = ప్రకాశిస్తున్న; యీా - ఈ = ఈ; ప్రకృతిరూప - ప్రకృతి = ప్రాకృతిక; రూప = రూపము కల;

3-946.1-తే.| బ్రహ్మమునకాత్మదాఁబృథగ్భావమగుచు - బ్రహ్మమున్ = తన; కున్ = కు; ఆత్మ = ఆత్మ; తాన్ = తాను; పృథక్ = వేరైన; భావము = భాగము; అగుచున్ = అవుతూ; ద్రష్టయయి - ద్రష్ట = చూచువాడు, దర్శించువాడు; అయి = అయ్యి; బ్రహ్మసంజ్ఞచేఁదనరుచుండునఖిల - బ్రహ్మ = బ్రహ్మ; సంజ్ఞ = అను పేరు; చేన్ = తోటి; తనరుచున్ = అతిశయించి; ఉండున్ = ఉండును; అఖిల = సమస్తమైన; భూరి = అత్యధికమైన విధములగు; ప్రపంచంబులందుఁదన్నుఁదవిలి - ప్రపంచంబుల్ = ప్రపంచముల; అందున్ = అందులోను; తన్నున్ = తనను; తవిలి = వ్యక్తముగుచున్; తనయందునఖిలభూతములఁగనుచు - తన = తన; అందున్ = లో; అఖిల = సమస్తమైన; భూతములన్ = భూతములను; కనుచున్ = చూచుచున్;

3-947-వ.| వెండియు - వెండియున్ = మరియును;

3-948-సీ.| వరుసనన్యభావంబునఁజేసి - వరుసన్ = క్రమముగ; అనన్య = అనితరము; భావంబునన్ = అని భావించుట; చేసి = వలన; భూతావళి - భూత = భూతములు; ఆవళిన్ = సమస్తము; యందుఁదదాత్మకత్వమునఁజూచునాత్మీయ - అందున్ = లోను; తత = వానిని; ఆత్మకత్వమున = తానేయనుభావమున; చూచున్ = దర్శించును; ఆత్మీయ = తన యొక్క; ఘనతరోపాదానముల - ఘనతర = అత్యధికమైన {ఘనము - ఘనతరము - ఘనతమము}; ఉపాధానముల్ = దేహములు; యందుఁదవిలి - అందున్ = అందు; తవిలి = వ్యక్తమగుచున్; యిమ్ములవెలుంగునిద్ధజ్యోతి - ఇమ్ముల = మనోజ్ఞముగ; వెలుంగున్ = వెలిగెడి; ఇద్ధజ్యోతి =

దివ్యజ్యోతి; యేకమయ్యును - ఏకము = ఒకటే; అయ్యున్ = అయినను; బహుభావంబులనుదోఁచు - బహు = అనేక; భావంబులన్ = విధములుగ; తోచు = కనిపించును; ప్రకృతిగతుఁడునగుచున్న - ప్రకృతి = ప్రకృతి; గతుడు = లోనున్నవాడు; అగుచున్న = అవుతున్న; యాత్మయుఁబొగడొందు - ఆత్మయున్ = తనను; పొగడొందు = ప్రసిద్ధమగును; దేవ = దేవతలు; తిర్యఙ్మనుష్య - తిర్యక్ = జంతువులు; మనుష్య = మనుష్యులు; స్థావరాది - స్థావర = వృక్షములు; ఆది = మొదలగు; వివిధ = రకరకముల;

3-948.1-తే.| యోనులను - యోనులన్ = గర్భములలో; భిన్నభావంబునొందుటయునుజాలఁగల్గు - భిన్న = వేరవేరు; భావంబును = విధములు; ఒందుటయున్ = కలుగుటలు; చాలన్ = చాలా రకాలు; కల్గున్ = కలుగును; నిజగుణ - నిజ = తన; గుణ = గుణములలో; వైషమ్యమునను = బేధములతో; భిన్నుఁడై - భిన్నుడు = వేరువేరుగ యైనవాడు; ఐ = అయ్యి; వెల్గుఁగావున - వెల్గున్ = ప్రకాశించును; కావునన్ = అందుచేత; యదియు - అదియున్ = అదికూడ; దేహసంబంధి - దేహ = ఆయా దేహములకు ; సంబంధి = సంబంధించినవి; యగుచు - అగుచున్ = అవుతూ; వర్తించుచుండు - వర్తించుచున్ = ప్రవర్తిస్తూ; ఉండున్ = ఉండును;

3-949-క.| భావింప - భావింపన్ = పరిశీలించిన; సదసదాత్మకమై - సదసదాత్మకము = సత్యాసత్యమను ద్వైధీభావముతో కూడినది ; ఐ = అయ్యి; వెలయును = విలసిల్లును; దుర్విభావ్యమగుచు - దుర్విభావ్యము = భావించుటకు కష్టమైనది; అగుచున్ = అవుతూ; స్వకీయంబై - స్వకీయంబు = స్వతంత్రము; ఐ = అయ్యి; వర్తించుచుఁబ్రకృతిని - వర్తించుచున్ = ప్రవర్తిస్తూ; ప్రకృతిని = ప్రకృతిని; భావమునఁదిరస్కరించు - భావమునన్ = భావములోనే; తిరస్కరించున్ = తిరరస్కరించును; భవ్యస్ఫూర్తిన్ - భవ్య = యోగ్యమైన; స్ఫూర్తిన్ = స్ఫూర్తితో;

3-950-వ.| ఈ = ఈ; యాత్మ - ఆత్మ = ఆత్మ (సాధకుడు); నిజస్వరూపంబునంజేసి - నిజ = తన; స్వరూపంబునన్ = స్వరూపమైన ఆత్మగా; చేసి = తెలుసుకొని; వర్తించునని - వర్తించున్ = నడచుకొనును; అని = అని; కపిలుండెఱింగించిన - కపిలుండు = కపిలుడు; ఎఱింగించినన్ = తెలుపగా; విని = విని; దేవహూతి = దేవహూతి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; మహాత్మా = మహాత్ముడా; మహదాది = మహదాది {మహదాది - మహత్తు మరియు పంచభూతములైన 1ఆకాశము 2తేజస్సు 3వాయువు 4జలము 5పృథ్వి అను కారణభూతములు}; భూతంబులకుంబ్రకృతిపురుషులకుంగల్గిన - భూతంబుల్ = భూతముల; కున్ = కు; ప్రకృతి = ప్రకృతి; పురుషుల్ = పురుషుల; కున్ = కును; కల్గిన = ఉన్నట్టి; పరస్పర = అన్యోన్యమైన; లక్షణంబులనుదత్స్వరూపంబులనునెఱింగించితివి - లక్షణంబులను = లక్షణములను; తత్ = వాని; స్వరూపంబునున్ = స్వరూపములను; ఎఱింగింతివి = తెలిపితివి; ఇంకనీ - ఇంకన్ = ఇంక; ఈ = ఈ; ప్రకారంబున - ప్రకారంబునన్ = విధముగనే; సాంఖ్యంబునందు - సాంఖ్యంబున్ = సాంఖ్యాయోగము; అందున్ = లో; నిరూపింపఁబడునట్టి - నిరూపింపబడున్ = నిరూపింపబడే; అట్టి = అటువంటి; ప్రకారంబును = విషయమును; భక్తియోగ = భక్తియోగము యొక్క; మహాత్మ్యంబునుబురుషుండు - మహాత్మ్యంబును = గొప్పదనమును; పురుషుండు = పురుషుడు;

భక్తియోగంబునంజేసి - భక్తియోగంబునన్ = భక్తియోగము; చేసి = వలన; సర్వలోకవిరక్తుండగునట్టి - సర్వ = సమస్తమైన; లోక = లౌకికముల నుండి; విరక్తుండు = వైరాగ్యము పొందినవాడు; అగునట్టి = అయ్యేటటువంటి; యోగంబునుబ్రాణిలోకంబునకు - యోగంబునున్ = యోగమును; ప్రాణి = జీవ; లోకంబున్ = జాలమున; కున్ = కు; సంసారంబనేక - సంసారంబు = భవము; అనేక = అనేకమైన; విధంబయియుండుఁగావునబరాపరుండవై - విధంబున్ = విధములుగ; అయి = అయ్యి; ఉండున్ = ఉండును; కావునన్ = కనుక; పర = పరుడవు (బయట ఉండువాడవు); అపరుండవున్ = అపరుడవు (లోన ఉండువాడవు); ఐ = అయ్యి; కాలస్వరూపివైన - కాల = కాలమే; స్వరూపివిన్ = స్వరూపమైన వాడవు; ఐన = అయిన; నీ = నీ యొక్క; స్వరూపంబును - స్వరూపంబునున్ = స్వరూపమును; ఏనీవలని - ఏ = ఎటువంటి; నీ = నీ; వలని = వలన; భయంబునంజేసి - భయంబున్ = భయము; చేసి = చేత; జనులు = ప్రజలు; పుణ్యకార్యంబులుసేయుచుండుదురు - పుణ్య = పుణ్యవంతములైన; కార్యంబులున్ = పనులను; చేయుచున్ = చేస్తూ; ఉండుదురు = ఉంటారు; మిథ్యాభూతంబైన - మిథ్యా = అసత్య; భూతంబున్ = రూపము; ఐన = కలదైన; దేహంబునందునాత్మాభిమానంబుసేయుచు - దేహంబున్ = శరీరము; అందున్ = ఎడల; ఆత్మా = తనదనుకొనెడి; అభిమానంబునన్ = ఆపేక్ష; చేయుచున్ = చెందుతూ; మూఢుండై - మూఢుండు = మూర్ఖుడు; ఐ = అయ్యి; కర్మంబులందునాసక్తంబైన - కర్మంబులు = కర్మములు; అందున్ = లో; ఆసక్తంబున్ = తగులుకొన్నది; ఐన = అయిన; బుద్ధింజేసి - బుద్ధిన్ = బుద్ధి; చేసి = వలన; విభ్రాంతుండగుచు - విభ్రాంతుడు = మిక్కిలి భ్రాంతి కలవాడు {భ్రాంతి - లేనిది ఉన్నదనుకొనుట}; అగుచున్ = అవుతూ; సంసారస్వరూపంబగు - సంసార = సంసారము యొక్క ; మహాంధకారంబునందుఁజిరకాలప్రసుప్తుండైన - మహా = గొప్ప; అంధకారంబునన్ = చీకటి; అందున్ = లో; చిర = ఎక్కువ; కాల = సమయము; ప్రసుప్తుండు = అతినిద్రాలోలుడు; ఐన = అయిన; జనునిఁబ్రబోధించుకొఱకు - జనునిన్ = వానిని; ప్రబోధించు = మెలకువలోకి తెచ్చుట, లేపుట; కొఱకున్ = కోసమై; యోగభాస్కరుండవై - యోగ = యోగమును ప్రసరించుటలో; భాస్కరుండవు = సూర్యుడవు; ఐ = అయ్యి; యావిర్భవించిన - ఆవిర్భవించిన = అవతరించిన; పుణ్యాత్ముండవు = పుణ్యాత్ముడవు; నీవుగావున - నీవున్ = నీవు; కావునన్ = అందుచేత; నాకునిన్నియుందెలియ - నాకున్ = నాకు; అన్నియున్ = అన్నీ; తెలియన్ = తెలియునట్లు; సవిస్తరంబుగానానతియ్యవలయుననిన - సవిస్తారంబుగా = మిక్కిలి వివరణాత్మకముగ; ఆనతి = సెలవు; ఇయ్యన్ = ఇవ్వ; వలయును = వలసినది; అనిన = అనగా; దేవహూతికిగపిలుండిట్లనియె - దేవహూతిన్ = దేవహూతి; కిన్ = కి; కపిలుండు = కపిలుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-951-క.। నలినాయతాక్షి = తల్లీ {నలినాయతాక్షి - నలిన (పద్మముల వంటి) ఆయత (పెద్ద) అక్షి (కన్నులు ఉన్నామె), స్త్రీ}; విను = వినుము; జనముల = జనుల యొక్క; ఫలసంకల్పభేదమునఁజేసి - ఫల = ప్రయోజనములు; సంకల్ప = సంకల్పములు యొక్క; భేదంబునన్ = తేడాలను; జేసి = పట్టి; మదింగల - మదిన్ = మనస్సున; కల = కలుగు; భక్తియోగమహిమంబలవడఁగననేకవిధమునఁదగునవియున్ - భక్తియోగ = భక్తయోగము యొక్క; మహిమంబున్ = సాధనలు; అలవడగన్ = అభ్యాసముల లో; అనేక = అనేకమైన; విధములు = విధములు; అనన్ = అనుట; తగున్ = తగును; అవియున్ = వాటిని;

3-952-వ.। **వివరించెదఁదామస** - వివరించెదన్ = వివరించి చెప్పెదను; తామస = తామస భక్తి; రాజస = రాజస భక్తి; **సాత్త్వికాది** - సాత్త్విక = సాత్త్విక భక్తి; ఆది = మొదలగు; **భేదంబులంద్రివిధంబైయుండు** - భేదంబులన్ = తేడాలతో; త్రి = మూడు (3); విధంబున్ = విధములు; ఐ = అయ్యి; ఉండున్ = ఉండును; **అందుఁదామసభక్తిప్రకారంబెట్టిదనిన** - అందున్ = వానిలో; తామస = తామస; భక్తి = భక్తి; ప్రకారంబున్ = విధము; ఎట్టిది = ఎటువంటిది; అనిన = అంటే;

3-953-తే.। **సతతహింసాతిదంభమాత్సర్యరోష** - సతత = నిత్యము; హింస = హింస; అతి = మిక్కిలి; దంభ = గర్వము; మాత్సర్య = మాత్సర్యము; రోష = క్రోధము; **తమములనుజేయుచును** - తమములనున్ = అజ్ఞానములతో; చేయుచున్ = చేస్తూ; **భేదదర్శియగుచుఁబరఁగ** - భేదదర్శి = భేదభావములను కలిగినది; అగుచున్ = అవుతూ; పరగన్ = ప్రసిద్ధముగ; **నాయందుఁగావించు** - నా = నా; అందున్ = ఎడల చేయు; **భక్తిదలఁపదామసంబనఁదగు** - భక్తి = భక్తి; తలపన్ = పరిశీలించినచో; తామసంబున్ = తామస భక్తి; అనన్ = అనుటకు; తగున్ = తగినది; **వాఁడు** - వాడు = అలా ఆచరించు వాడు; తామసుండు = తామసుడు;

3-954-క.। ఘన = అధికమైన; **విషయప్రావీణ్యములను** - విషయ = ఇంద్రియార్థములందు; ప్రావీణ్యములను = నేర్పరితనములు; **సుమహైశ్వర్యయశములనుబూజాద్యర్థుని** - సు = మంచి; మహా = గొప్ప; ఐశ్వర్య = ఐశ్వర్యములు; యశములనున్ = కీర్తులతో; పూజింపన్ = పూజించుట; ఆది = మొదలగువానికి; అర్థునిన్ = తగినవానిగా; **ననునర్థి** - ననున్ = నన్ను; అర్థిన్ = కోరి; భజించుట = సేవించుట; **చను** - చనున్ = చెల్లును; **రాజసయోగమనఁగ** - రాజసయోగము = రాజస భక్తి; అనగన్ = అనుటకు; సౌజన్యనిధీ = తల్లీ {సౌజన్యనిధి - సుజనుల లక్షణములకు నిధి వంటిది, స్త్రీ};

3-955-చ.| **అనుపమపాపకర్మపరిహారముకై** - అనుపమ = సాటిలేని; పాప = పాపపు; కర్మ = కర్మములను; పరిహారము = తొలగించుకొనుట; కై = కొరకు; **భజనీయుఁడైన** - భజనీయుడు = కొలువ తగినవాడు ; ఐన = అయిన; **శోభనచరితుండితండనుచు** - శోభన = శుభకరమైన; చరితుండు = వర్తనము కలవాడు; ఇతండు = ఇతడు; అనుచున్ = అంటూ; **భావమునందలపోసి** - భావమున్ = మనసున; తలపోసి = నమ్మి; **భక్తిచేననితర** - భక్తిన్ = భక్తి; చేన్ = వలన; అనితర = సమస్తమైన; యోగ్యతన్ = తగినవాటినన్నిటిని; **భగవదర్పణబుద్ధినొనర్చి** - భగవత్ = భగవంతునికి; అర్పణ = సమర్పించు; బుద్ధిన్ = ఉద్దేశములతో; కర్మముల్ = కర్మములు; **జనహితకారియై** - జన = జనములకు; హితకారి = మంచికోరువాడు; ఐ = అయ్యి; **నెగడ** - నెగడన్ = ప్రసిద్ధికెక్కినచో; **సాత్వికయోగమనంగఁజొప్పడున్** - సాత్త్వికయోగము = సాత్త్విక భక్తి; అనంగన్ = అనుటకు; చొప్పడున్ = చెల్లును;

3-956-చ.| మనుసుత = తల్లీ {మనుసుత - (స్వాయంభువ) మనువు యొక్క సుత (పుత్రిక), దేవహూతి}; **మద్గుణశ్రవణమాత్ర** - మత్ = నాయొక్క; గుణ = గుణములను; శ్రవణ = వినుట; మాత్ర = మాత్రముచే; లభించిన = దొరకిన; **యట్టి** - అట్టి = అటువంటి; **భక్తిచేననఘుఁడ** - భక్తి = భక్తి; చేన్ = చేత; అనఘుడన్ = పుణ్యుడను; **సర్వశోభనగుణాశ్రయుఁడన్** - సర్వ = సమస్తమైన; శోభన = శుభకరమైన; గుణ = గుణములకు; ఆశ్రయుండను = ఆశ్రయము అయినవానిని;

పరమేశ్వరుండనై - పరమేశ్వరుండన్ = భగవంతుడిని {పరమేశ్వరుడు - పరమ (సమస్తమునకు అతీతమైన) ఈశ్వరుడు (ప్రభువు), విష్ణువు}; ఐ = అయ్యి; తనరిన = అతిశయించిన; నన్నుఁజెందిన - నన్నున్ = నన్ను; చెందిన = ఆశ్రయించినట్టి; యుదాత్తమనోగతులవ్యయంబులై - ఉదాత్తమ = మిక్కిలి ఉత్తమమైన; మనస్ = మనస్సు యొక్క; గతులున్ = పోకడలు; అవ్యయంబులున్ = తరగనివి; ఐ = అయ్యి; వననిధిగామి - వననిధిన్ = సముద్రము వైపునకు; గామిన్ = పోవుచున్నది; యైన - ఐన = అయిన; సురవాహినిఁబోలె - సురవాహిని = గంగానదిని; పోలెన్ = వలె; ఫలించునిమ్ములన్ - ఫలించున్ = సఫలములగును; ఇమ్ములన్ = చక్కగా;

3-957-క.| హేయగుణరహితుఁడనఁగల - హేయ = విడువదగిన; గుణ = గుణములు; రహితుండను = లేనివాడను; అనన్ = అనుటకు; కల = తగిన; నాయందుల - నా = నా; అందుల = ఎడల చేయు; భక్తిలక్షణముఁదెలిపితి - భక్తి = భక్తి యొక్క; లక్షణమున్ = లక్షణములను; తెలిపితిన్ = తెలియజేసితిని; నన్ = నన్ను; బాయక - పాయకన్ = విడువక; నిర్హేతుకముగఁజేయు - నిర్హేతుకముగన్ = కారణరహితముగ; చేయున్ = చేసెడి; మదీయవ్రతైక - మదీయ = నాయందలి; వ్రత = నిష్టయే; ఏక = ముఖ్యమైన; చిరతరభక్తిన్ - చిరతర = చాలాఎక్కువ కాలముండెడి {చిరము- చిరతరము - చిరతమము}; భక్తిన్ = భక్తితో;

3-958-వ.| నిష్కాములయిన - నిష్కాములు = కోరికలులేనట్టివారు; అయిన = అయినట్టి; మదీయభక్తులకునట్టి - మదీయ = నా యొక్క; భక్తుల్ = భక్తుల; కున్ = కు; అట్టి = అటువంటి; భక్తియోగంబు - భక్తియోగంబున్ = భక్తియోగము; సాలోక్య = సమానమైన లోకమున ఉండుట; సార్ష్టి = సమానమైన ఇష్టులు, అష్టైశ్వర్యములు కలిగి ఉండుట {అష్టైశ్వర్యములు - 1అణిమ 2మహిమ 3గరిమ 4లఘిమ 5ప్రాప్తి 6ప్రాకామ్యము 7ఈశత్వము 8వశిత్వము}; సామీప్య = సమీపమున ఉండుట; సారూప్య = సమానమైన స్వరూపమున ఉండుట ; సాయుజ్యంబులకు - సాయుజ్యంబుల్ = ఐక్యమై పోయి ఉండుటలు; కున్ = కు; సాధనంబుగావున - సాధనంబులున్ = సాధించుటకుపయోగించునవి; కావునన్ = అగుటచేత; మహాత్ములగువారు - మహాత్ములు = మహాత్ములు; అగువారు = అయినవారు; నిజమనోరథఫలదాయకంబులయిన - నిజ = తమ; మనోరథ = కోరికలు; ఫలదాయకంబులు = సాఫల్యమును ఇచ్చునట్టివి; అయిన = అయినట్టి; మదీయ = నా యొక్క; సేవావిరహితంబులయిన - సేవా = సేవలు; విరహితంబులు = లేనట్టివి; అయిన = అయినట్టి; యితరకర్మంబులాచరింపనొల్లరు - ఇతర = ఇతరమైన; కర్మంబులన్ = కర్మములను; ఆచరింపన్ = చేయుటకు; ఒల్లరు = ఒప్పుకొనరు; దీనినాత్యంతికభక్తియోగంబని - దీనిన్ = దీనిని; ఆత్యంతిక = ఆత్యంతిక; భక్తియోగంబున్ = భక్తియోగము; అని = అని; చెప్పుదురు = చెప్పుదురు; సత్త్వరజస్తమోగుణవిహీనుండయిన - సత్త్వరజస్తమోగుణ = త్రిగుణములు; విహీనుండు = లేనివాడు; అయిన = అయినట్టి; జనుండు = మనిషి; మత్సమానాకారంబుఁబొందునని - మత్ = నాతో; సమాన = సమానమైన; ఆకారంబున్ = ఆకారమును; పొందున్ = పొందును; అని = అని; చెప్పి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-959-సీ.| నిత్యనైమిత్తిక = నిత్యనైమిత్తికములైన {నిత్యనైమిత్తికములు - నిత్యమును చేయునవి మరియు నిమిత్తము (అవసరము) అనుసరించి చేయవలసినవి అగు పూజాదికములు}; నిజధర్మమున - నిజధర్మమునన్ = స్వధర్మము లందు; గురు = మిక్కిలి; శ్రద్ధాగరిష్టతఁజతుర - శ్రద్ధా = శ్రద్ధ; గరిష్టతన్ = ఎక్కువుండుటతో కూడిన; చతుర = చాతుర్యముకల; పాంచరాత్రోక్త - పాంచరాత్ర = పాంచరాత్రాగమము న; ఉక్త = చెప్పబడిన; హరిసమారాధన - హరి = విష్ణుదేవుని; సమారాధన = పూజ; క్రియలను = కార్యక్రమములను; నిష్కామనంబున - నిష్కామంబునన్ = కోరికలులేకుండగ; నెఱి - నెఱిన్ = నిండైన; మదీయ = నా యొక్క; విగ్రహ = విగ్రహమును; దర్శన = దర్శించుట; వినుతి = స్థుతించుట; పూజా - పూజ = పూజించుట; వందన = నమస్కరించుట; ధ్యాన = ధ్యానించుట; సంశ్రవణములఁగర్మసంగిగాకుండుట - సంశ్రవణములన్ = చక్కగ వినుట (నా కథలను); కర్మ = కర్మములందు; సంగి = సంగము కలవాడు; కాకుండుట = కాకుండగ ఉండుట; సజ్జనప్రకరాభిమానంబునొందుట - సత్ = మంచి; జన = జనముల; ప్రకర = సమూహము యొక్క; అభిమానంబున్ = అభిమానమును; పొందుటన్ = పొందుటయును; హీనులందుజాలననుకంపసేయుట - హీనులు = తక్కువ వారి; అందున్ = ఎడల; చాలన్ = అధికముగ; అనుకంప = కృప; చేయుట = చేయుటయును;

3-959.1-తే.| సములు - సములు = సమానమైన వారి; యందు - అందున్ = ఎడల; మైత్రి = స్నేహము; నెఱపుట = చూపుట; యమనియమక్రియాది - యమ = యమము; నియమ = నియమము; క్రియ = యోగక్రియలు; ఆది = మొదలగునవి; యైన - ఐన = అయినట్టి; యోగంబుచేతనాధ్యాత్మికాధిభౌతికాదులఁదెలియుట - యోగంబున్ = యోగము; చేతన్ = వలన; ఆధ్యాత్మిక = ఆధ్యాత్మికములు; అధిభౌతిక = అధిభౌతికములు; ఆదులన్ = మొదలైనవి; తెలియుట = తెలిసికొనుట; పలుకుటయును = చెప్పుటయును;

3-960-వ.| మఱియును = ఇంకను;

3-961-క.| హరిగుణమంగళకీర్తన - హరి = విష్ణుదేవుని; గుణ = గుణములను; మంగళ = శుభకరమైన; కీర్తన = స్తోత్రములందు; పరుఁడై - పరుడు = నిమగ్నమైన వాడు ; ఐ = అయ్యి; తగనార్జవమున - తగన్ = అవశ్యమున్; ఆర్జవమునన్ = సూటియైన ప్రవర్తనలతో; భగవత్పరులంగరమనురక్తి - భగవత్ = భగవంతుని; పరులన్ = భక్తులను; కరము = మిక్కిలి; అనురక్తిన్ = ఇష్టముతో; భజించుట = కొలచుట; నిరహంకారముననుంట - నిరహంకారమునన్ = అహంకారము లేకుండగ; ఉంటన్ = ఉండుట; నిశ్చలుఁడగుటన్ - నిశ్చలుండు = నిశ్చలముగ ఉండువాడుగ; అగుటన్ = అగుట;

3-962-క.| ఇవి = వీటితో; మొదలుగాఁగగలుగు - మొదలగు = మొదలైనవి; కాగ = అయి; కలుగు = ఉండెడి; భగవదుద్దేశస్వధర్మకలితుండై - భగవత్ = భగవంతుని; ఉద్దేశ = అర్పించిన; ధర్మ = ధర్మములుతో; కలితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; వీనివలనఁబరిశుద్ధగతిందవిలిన - వీని = వీటి; వలనన్ = వలన; పరిశుద్ధ = స్వచ్ఛమైన;

గతిన్ = విధముగ; తవిలిన = లగ్నమైన; మదిగలుగు - మది = మనస్సు; కలుగు = కలిగి ఉండును; పుణ్యతముఁడెయ్యేడలన్ - పుణ్యతముడు = అత్యంతపుణ్యవంతుడు {పుణ్యుడు - పుణ్యతరుడు - పుణ్యతముడు};

3-963-తే.| గురుతరానేకకల్యాణగుణవిశిష్టుఁడనఁగనొప్పి - గురుతర = మిక్కిలి గొప్పవి యైన ; అనేక = అనేకమైన; కల్యాణ = శుభకరమైన; గుణ = గుణములు కల; విశిష్టుడు = ప్రత్యేకతలు కలవాడు, శ్రేష్టుడు; అనగన్ = అనుటకు; ఒప్పి = తగి ఉండి; ననునుఁబొందునండగొనక - ననున్ = నన్ను; పొందున్ = చెందును; అండగొనక = ఆలస్యము చేయకుండగా; పవనవశమునఁబువ్వుల - పవన = గాలి; వశమునన్ = వలన; పువ్వుల = పువ్వుల యొక్క; పరిమళంబు - పరిమళంబున్ = సువాసన; ఘ్రాణముననావరించినకరణి - ఘ్రాణమునన్ = ముక్కుకు; ఆవరించిన = తగులు; కరణి = విధముగ; మెఱసి = ప్రకాశించి;

3-964-చ.| అనిశము - అనిశమున్ = నిత్యమును; సర్వభూతహృదయాంబుజవర్తి - సర్వ = సమస్తమైన; భూత = జీవుల; హృదయ = హృదయములను; అంబుజ = పద్మములందు; వర్తి = తిరిగెడువాడు; యనందనర్చునీశు - అనన్ = అనగా; తనర్చు = అతిశయించు; ఈశున్ = భగవంతుని; నననవజ్ఞసేసి - ననున్ = నన్ను; అవజ్ఞ = అవమానము; చేసి = చేసి; మనుజుండొగి - మనుజుండు = మానవుడు; ఒగిన్ = ఆడంబరముగ; మత్ప్రతిమార్చనా - మత్ = నా; ప్రతిమ = బొమ్మలను; అర్చనా = పూజించెడి; విడంబనమున = మోసము అనుకరించి; మూఢుఁడై - మూఢుడు = మూర్ఖుడు; ఐ = అయ్యి; యుచితభక్తి - ఉచిత = తగిన; భక్తిన్ = భక్తితో; నన్ను - నన్నున్ = నన్ను; భజింపఁడేనినమ్మనుజుఁడు - భజింపడు = కొలువని వాడు; ఏని = అయినట్లైతే; ఆ = ఆ; మనుజుండు = మానవుడు; భస్మకుండముననమానక - భస్మ = బూడిద; కుండమునన్ = గుంటలో; మానక = విడువక; వేల్చిన = హోమము చేసిన; యట్టివాఁడగున్ - అట్టి = అటువంటి; వాడు = వాడు; అగున్ = అగును;

3-965-సీ.| అబ్జాక్షి = తల్లీ {అబ్జాక్షి - అంబుజము (పద్మము)ల వంటి కన్నులు కలామె, స్త్రీ}; నిఖిలభూతాంతరాత్ముఁడనైన - నిఖిల = సమస్తమైన; భూత = జీవుల; అంతరాత్ముడను = లోపల ఆత్మగ ఉండువాడను; ఐన = అయినట్టి; నా = నా; యందు - అందున్ = అందును; భూతగణంబునందునతి - భూత = జీవ; గణంబున్ = జాలము; అందున్ = అందును; అతి = మిక్కలి; భేదదృష్టిమాయావులై - భేద = భేదము కల; దృష్టిన్ = చూపు కలిగి; మాయావులు = మాయకలవారు; ఐ = అయ్యి; సతతంబుఁబాయక - సతతంబున్ = నిత్యమును; పాయక = విడువక; వైరానుబంధనిరతులగువారి - వైర = శతృత్వమును; అనుబంధ = అనుసరించుట యందు; నిరతులు = మిక్కిలి ఆసక్తి కలవారు; అగు = అయిన; వారిన్ = వారి యొక్క; మనములఁదగులదు - మనములన్ = మనస్సులను; తగులదు = చెందదు; శాంతి = శాంతి; యెన్నఁటికైన - ఎన్నటికిని = ఎప్పటికి; ఐనన్ = అయినను; నేనునా - నేనున్ = నేనుకూడ; ఆ = ఆ; కుటిలజనుల - కుటిల = వంకర; జనులన్ = వారిని; మానక - మానకన్ = విడువక; యెపుడు - ఎపుడున్ = ఎప్పుడును; సామాన్యాధికద్రవ్య - సామాన్య = సామాన్యము కంటెను; అధిక = గొప్పవైన; ద్రవ్య = వస్తు; సమితిచే - సమితి = సముదాయము; చేన్ = చేత;

మత్పదార్చన - మత్ = నా యొక్క; పద = పాదములను; అర్చనమున్ = పూజలు; మొనర్పనర్థి - ఒనర్పన్ = చేసినను; అర్థిన్ = కోరి;

3-965.1-తే.| నాచిత్తమున - నా = నా యొక్క; చిత్తమునన్ = మనస్సులో; ముదంబందకుందుననుచునెఱిఁగించి - ముదంబున్ = సంతోషమును; అందకన్ = చెందకుండగ; ఉందున్ = ఉందును; అనుచున్ = అంటూ; ఎఱిగించి = తెలిపి; మఱియునిట్లనియెఁగరుణఁగలిత - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; కరుణ = దయతో; కలిత = కూడిన; సద్గుణజటిలుఁడెలమిఁదల్లితోడ - సత్ = మంచి; గుణ = గుణములు కల; జటిలుడు = మిక్కిలి నేర్పు కలవాడు, జటలుగల సన్యాసి ; తల్లి = తల్లి; తోడన్ = తోటి; గుణవతీమతల్లితోడ - గుణవతీమతల్లి = సుగుణురాళ్ళలో ఉత్తమురాలు; తోడన్ = తోడన్;

3-966-సీ.| తరళాక్షి = తల్లి {తరళాక్షి - చలించునట్టి కన్నులు కలామె, స్త్రీ}; వినుమచేతన - వినుము = వినుము; అచేతన = చేతనము లేని, ప్రాణము లేని; దేహములకంటెఁజేతనదేహముల్ - దేహముల్ = దేహములు; కంటెన్ = కంటెను; చేతన = చేతనము కలిగిన, ప్రాణములు కల ; దేహముల్ = దేహములు; శ్రేష్ఠమందుఁబ్రాణవంతంబులై - శ్రేష్ఠము = ఉత్తమము; అందున్ = వానిలో; ప్రాణవంతంబులు = ప్రాణములు కలిగినవి; ఐ = అయ్యి; స్పర్శనజ్ఞానంబుగలుగు - స్పర్శన = స్పర్శను తెలియు; జ్ఞానంబున్ = జ్ఞానము; కలుగు = కలిగి ఉండు; చైతన్యవృక్షములకంటె - చైతన్య = ప్రాణములు కలిగిన; వృక్షముల్ = చెట్ల ; కంటెన్ = కంటెను; ఘనరసజ్ఞానసంకలితచేతనులుత్తములు - ఘన = గొప్పదైన; రస = రుచి తెలియు; జ్ఞాన = జ్ఞానముతో; సంకలిత = కూడిన; చేతనులు = ప్రాణులు; ఉత్తములు = ఉత్తమములు; రసజ్ఞానంబుగలుగువానికంటె - రస = రుచి తెలియు ; జ్ఞానంబున్ = జ్ఞానము; కలుగు = ఉన్న ; వాని = వాని; కంటెన్ = కంటెను; గంధజ్ఞానకలితబృందంబులుగడుశ్రేష్ఠములు - గంధ = వాసన తెలియు ; జ్ఞాన = జ్ఞానముతో; కలిత = కూడిన; బృందంబులున్ = సమూహములు; కడు = మిక్కలి; శ్రేష్ఠములు = ఉత్తమములు; వానికంటె - వాని = వాటి; కంటెన్ = కంటెను; శబ్దవేదులగుదురు - శబ్ద = ధ్వని; వేదులు = తెలిసినవారు; అగుదురు = అవుతారు;

3-966.1-తే.| శ్రేష్ఠమై - శ్రేష్ఠము = ఉత్తమము; ఐ = అయ్యి; వెలయు = ప్రసిద్ధులైన; శబ్దవిదులకంటెను - శబ్ద = ధ్వని; విదులు = తెలిసినవారి; కంటెను = కంటెను; సద్రూపవేదులైన - సత్ = మంచి; రూప = రూపమును; వేదులు = తెలిసినవారు; ఐనన్ = అయినట్టి; వాయసాదులు - వాయస = కాకులు; ఆదులు = మొదలైనవి; శ్రేష్ఠముల్ = ఉత్తమములు; వానికంటె - వాని = వాని; కంటెన్ = కంటెను; వరుస - వరుసన్ = క్రమముగ; బహుపాదులుత్తముల్ - బహుపాదులు = అనేకమైన పాదములు కలవి; ఉత్తముల్ = ఉత్తమములు; వానికంటె - వాని = వాని; కంటెన్ = కంటెను;

3-967-క.| తలఁపఁజతుష్పాదులధికులు - తలపన్ = తరచిచూసిన; చతుష్పాదులు = నాలుక్కాళ్ళ జంతువులు; అధికులు = ఉత్తమములు; బలకొని = సామర్థ్యములు కలిగి; మఱి = మరి; వానికంటెఁబాదద్వయముంగల - వాని = వాని; కంటెన్ = కంటెను; పాద = పాదముల; ద్వయము = జంట; కల = కలిగిన; మనుజులలఘుతములిమ్మల - మనుజులు = మానవులు; అలఘుతములు = అత్యుత్తములు {అలఘులు - అలఘుతరులు - అలఘుతములు};

ఇమ్ములన్ = ప్రసిద్ధముగా; **వారలందు** - వారలు = వారి; అందున్ = అందు; **వర్ణములునాల్గరయన్** - వర్ణములున్ = వర్ణములు; నాల్గు = నాలుగు (4); అరయన్ = తెలసి చూసినచో;

3-968-వ.| **అందు** - అందున్ = అందులోను;

3-969-సీ.| **తలప** - తలపన్ = తరచిచూసిన; **బ్రాహ్మణులుత్తములు** - బ్రాహ్మణులు = బ్రాహ్మణులు; ఉత్తములు = ఉత్తములు; **వారికంటెను** - వారి = వారి; కంటెనున్ = కంటెను; **వేదవేత్తలు** - వేదవేత్తులు = వేదము తెలిసిన వారు; **వేదవిదులకంటె** - వేదవిదుల = వేదములు తెలిసిన వారి ; కంటెన్ = కంటెను; **విలసితవేదార్థవిదులు** - విలసిత = విలసిల్లు; వేదార్థవిదులు = వేదముల అర్థము తెలిసినవారు; **వారలకంటె** - వారల = వారి; కంటెన్ = కంటెను; సమధిక = మిక్కిలి ఎక్కువగా; **శాస్త్రసంశయము** - శాస్త్ర = శాస్త్రములందలి; సంశయమున్ = సందేహములను; మాన్పు = పోగొట్టు; మీమాంసకులు = మీమాంసకులు; మఱి = మరి; **మీమాంసకులకంటె** - మీమాంసకులు = మీమాంసకులు; కంటెన్ = కంటెను; **నిజధర్మవిజ్ఞాననిపుణులరయ** - నిజధర్మ = స్వంతధర్మమునందు; విజ్ఞాన = మంచి జ్ఞానము కలిగిన; నిపుణులు = నైపుణ్యముకలిగినవారు; అరయన్ = తరచిచూసిన; **వారికంటెను** - వారి = వారి; కంటెను = కంటెను; **సంగవర్జితచిత్తులుదగ** - సంగ = తగులములు; వర్జిత = వదలిన; చిత్తులు = మనస్సులు కలవారు; తగన్ = అవశ్యము; **వారికంటె** - వారి = వారి; కంటెన్ = కంటెను; సద్ధర్మపరులు = మంచి దార్మికులు;

3-969.1-తే.| **ధార్మికులకంటెనుత్తమోత్తములు** - ధార్మికుల = ధార్మికుల; కంటెన్ = కంటెను; ఉత్తమోత్తములు = అత్యుత్తములు; వినుము = వినుము; **మత్సమర్పిత** - మత్ = నాకు; సమర్పిత = సమర్పింపబడిన; **సకలధర్మస్వభావ** - సకల = సమస్తమైన; ధర్మ = ధర్మములు; స్వభావ = స్వభావములు; **మహిమములుగల్గి** - మహిమములున్ = మహిమలును; కల్గి = కలిగి; **యితరధర్మములు** - ఇతర = ఇతరమైన; ధర్మములు = ధర్మములు; విడిచి = వదలిన; **సమత** - సమతన్ = సమత్వమున; **వర్తించునప్పుణ్యతముఁడు** - వర్తించు = నడవడిక కలవాడగు ; ఆ = ఆ; పుణ్యతముడు = అత్యంతపుణ్యవంతుడు {పుణ్యుడు - పుణ్యతరుడు - పుణ్యతముడు}; **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడు;

3-970-వ.| **అట్టివాని** - అట్టివానిన్ = అటువంటివానిని;

3-971-క.| కని = చూసి; **సకలభూతగణములు** - సకల = సమస్తమైన; భూత = జీవ; గణములున్ = రాసులును; **మనముననానందజలధిమగ్నములగుచున్** - మనమునన్ = మనసులో; ఆనంద = ఆనందము అనెడి; జలధిన్ = సముద్రమున; మగ్నములు = మునిగినవి; అగుచున్ = అవుతూ; **ఘనబహుమాన పురస్సర మనయముఁ బాటిల్ల** - ఘన = గొప్ప; బహుమాన = సమ్మానములు; పునస్సరమున్ = పురోగమనములు; అనయమున్ = ఎల్లప్పుడు; పాటిల్లన్ = కలుగునట్లు; **వినుతులర్థింజేయున్** - వినుతులు = స్తోత్రములు; అర్థిన్ = కోరి; చేయున్ = చేయును;

3-972-వ.| **అంతనీశ్వరుండు** - అంతన్ = అంతట; ఈశ్వరుండు = భగవంతుడు; **జీవస్వరూపానుప్రవిష్టుండై** - జీవ = జీవుల యొక్కయు ; స్వరూప = స్వరూపములందు; అనుప్రవిష్టుడు = చక్కగాప్రవేశించినవాడు; ఐ = అయ్యి; **యుండునట్టి** - ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; **భగవంతుంజూచి** - భగవంతునిన్ = భగవంతుడిని; చూచి = చూసి; **భక్తియోగంబుననేని** - భక్తియోగంబునన్ = భక్తియోగముమార్గముతో; ఏనిన్ = కాని; **యోగంబుననేనిఁబురుషుండు** - యోగంబునన్ = యోగమార్గముతో; ఏనిన్ = కాని; **పరమాత్మఁబొందు** - పరమాత్మన్ = పరమాత్మను; పొందున్ = పొందును; **ప్రకృతిపురుషాత్మకంబునుదద్వ్యతిరిక్తంబునునైన** - ప్రకృతి = పకృతి; పురుష = పురుషుని; ఆత్మకంబును = కూడినవాడును; తత్ = దానికి; వ్యతిరిక్తంబునున్ = వ్యతిరేకమైనదియును; ఐన = అయిన; **దైవంబునై** - దైవంబునున్ = దైవమును; ఐ = అయ్యి; **కర్మవిచేష్టితంబగుచునుండు** - కర్మ = కర్మముల యందు ; విచేష్టితంబున్ = ప్రవర్తించువి ప్రవర్తింపనివి; అగుచున్ = అగుతూ; ఉండున్ = ఉండును; అదియ = అదే; **భగవద్రూపంబు** - భగవత్ = భగవంతుని; రూపంబున్ = స్వరూపము; ఇట్టి = ఇటువంటి; **భగవద్రూపంబు** - భగవత్ = భగవంతుని; రూపంబున్ = రూపము; **భేదాస్పదంబగుచునద్భుత** - భేద = భేదములకు; ఆస్పదంబున్ = నివాసము; అగుచున్ = అవుతూ; అద్భుత = అద్భుతమైన; **ప్రభావంబుగల** - ప్రభావము = ప్రభావము; కల = కలిగిన; **కాలంబనియుఁజెప్పంబడు** - కాలంబున్ = కాలము; అనియున్ = అనికూడ; చెప్పంబడున్ = చెప్పబడును; అట్టి = అటువంటి; **కాలంబు** - కాలంబున్ = కాలము; **మహదాదితత్త్వంబులకును** - మహత్ = మహత్తు; ఆది = మొదలగు; తత్త్వంబుల్ = తత్త్వముల; కునున్ = కును; **మహత్తత్త్వాభిమానులగు** - మహత్తత్త్వ = మహత్తత్త్వ నందు; అభిమానులు = అభిమానము కలవి; అగు = అయిన; **జీవులకును** - జీవుల్ = జీవుల; కునున్ = కును; **భయావహంబగుటంజేసి** - భయా = భయమును; ఆవహంబున్ = కలుగజేయునది; అగుటన్ = అగుట; చేసి = వలన; సకల = సమస్తమైన; **భూతములకునాశ్రయంబగుచునంతర్గతంబై** - భూతముల్ = భూతములు; కున్ = కి; ఆశ్రయంబున్ = ఆశ్రయము; అగుచున్ = అవుతూ; అంతర్గతంబున్ = లోపల ఉండునది; ఐ = అయ్యి; **భూతంబులచేత** - భూతంబుల్ = జీవుల; చేతన్ = చేత; **భూతంబులగ్రసించుచు** - భూతంబులన్ = జీవులను; గ్రసించుచున్ = మ్రింగుచు; **యజ్ఞఫలప్రదాతగావున** - యజ్ఞ = యజ్ఞము యొక్క; ఫల = ఫలితములను; ప్రధాత = ఇచ్చువాడు; కావునన్ = కనుక; **వశీకృతభూతుండై** - వశీకృత = వశముచేసుకొనబడ్డ; భూతుండు = జీవులు కలవాడు; ఐ = అయ్యి; **ప్రభుత్వంబు** - ప్రభుత్వంబున్ = ప్రభుత్వమును; భజియించి = వశపరచుకొని; విష్ణుండు = విష్ణువు; **ప్రకాశించుచుండు** - ప్రకాశించుచున్ = ప్రకాశిస్తూ; ఉండున్ = ఉండును; అతనికి = అతనికి; మిత్రుండును = మిత్రుడును; శత్రుండును = శత్రువును; బంధుండును = బంధువును; **లేఁడు** - లేడు = లేడు; అట్టి = అటువంటి; విష్ణుండు = విష్ణుమూర్తి; **సకలజనంబుల** - సకల = సమస్తమైన; జనంబుల = జనుల; **యందావేశించి** - అందున్ = అందును; ఆవేశించి = ప్రవేశించినవాడై; **యప్రమత్తుఁడై** - అప్రమత్తుడు = ఏమరుపాటు లేనివాడు; ఐ = అయ్యి; **ప్రమత్తులయిన** - ప్రమత్తులు = మిక్కిలి మాయామోహితులు; అయిన = అయినట్టి; **జనంబులకు** - జనంబులకున్ = జనులను; **సంహారకుండై** - సంహారకుండు = సంహరించువాడు; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **అతనివలని** - అతని = అతని; వలని = అందలి; **భయంబునంజేసి** - భయంబునన్ = భయము; చేసి = వలన; వాయువు = గాలి; **వీచు** - వీచున్ = వీచును; **సూర్యుండుదపియించునినింద్రుండు** -

సూర్యుండు = సూర్యుడు; దపియించున్ = వేడిని పుట్టించును; ఇంద్రుడు = ఇంద్రుడు; **వర్షించు** - వర్షించున్ = వర్షములను కురుపించును; **నక్షత్రగణంబు** - నక్షత్ర = నక్షత్ర; గణంబున్ = సమూహములు; **వెలుంగుఁజంద్రుండు** - వెలుంగున్ = వెలుగును; చంద్రుండు = చంద్రుడు; **ప్రకాశించుదత్తత్కాలంబుల** - ప్రకాశించుచున్ = ప్రకాశించును; దత్తత్ = ఆయా; కాలంబులన్ = కాలములలో; **వృక్షాలతాదులోషధులతోడంగూడి** - వృక్ష = చెట్లు; లత = తీగలు; అదులు = మొదలైనవి; ఓషధులన్ = మొక్కలు; తోడంగూడి = తోపాటు; పుష్ప = పూలు; **ఫలభరితములగు** - ఫల = పండ్లు తో; భరితములు = నిండైనవి; అగున్ = అగును; సరిత్తులు = నదులు; **ప్రవహించు** - ప్రవహించున్ = ప్రవహించును; **సముద్రంబులు** - సముద్రంబులున్ = సముద్రములు; **మేరలుదప్పక** - మేరలు = గట్లు; తప్పక = దాటకుండగ; **యుండునగ్ని** - ఉండున్ = ఉండును; అగ్ని = అగ్ని; ప్రజ్వలించు = చక్కగా మండును; భూమి = భూమి; **గిరులతోఁగూడ** - గిరుల = పర్వతముల; తోన్ = తో; కూడన్ = కూడ; **బరువునఁగ్రుంగ** - బరువునన్ = బరువు వలన ; క్రుంగన్ = కుంగిపోవుటకు; **వెఱచు** - వెఱచున్ = భయపడును; **ఆకాశంబు** - ఆకాశంబున్ = ఆకాశము; సకల = సమస్తమైన; **జనంబులకునవకాశంబిచ్చు** - జనంబుల్ = వాని; కున్ = కిని; అవకాశంబున్ = ఖాళీ స్థలమును; ఇచ్చు = ఇచ్చును; **మహత్తత్త్వంబు** - మహత్తత్త్వంబున్ = మహత్తత్త్వము; **జగత్తునకునంకుర** - జగత్తున్ = విశ్వమున; కున్ = కు; అంకుర = విత్తనము వంటి; **స్వరూపంబుగావున** - స్వరూపంబున్ = రూపము కలది ; కావునన్ = అందుచేత; **సప్తావరణావృతంబగు** - సప్తావరణ = సప్తావరణలచే {సప్తావరణలు - 1మహత్తు 2అహంకారము 3పంచభూతములు ఐదు అనెడి ఈ ఏడు ( 7) ఆవరణలు}; ఆవృతంబున్ = ఆవరింపబడినది; అగు = అయిన; **లోకంబను** - లోకంబున్ = లోకము; అను = అనెడి; **స్వదేహంబు** - స్వదేహంబున్ = తన శరీరమును ; **విస్తరింపఁజేయు** - విస్తరింపన్ = విస్తరించునట్లు; చేయున్ = చేయును; **గుణాభిమానులగు** - గుణ = త్రిగుణముల అందు {త్రిగుణములు - సత్త్వరజస్తమోగుణములు}; అభిమానులు = ఆపేక్ష కలవారు; అగు = అయిన; **బ్రహ్మాదులు** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులు = మొదలగువారు; **సర్వేశ్వరునిచేత** - సర్వేశ్వరుని = భగవంతుని {సర్వేశ్వరుడు - సర్వులపైన ఈశ్వరుడు , విష్ణువు}; చేతన్ = చేత; **జగత్సర్గంబునందు** - జగత్తున్ = విశ్వము; సర్గంబున్ = సృష్టి {నవవిధసర్గములు - 1మహత్సర్గము 2అహంకారసర్గము 3భూతసర్గము 4ఇంద్రియసర్గము 5దేవసర్గము 6తమస్సర్గము 7వనస్పత్యాదిసర్గము 8 తిర్యక్సర్గము 9మనుష్యసర్గము ఇవికాక కుమారసర్గము ఒకటుంది అదికూడ వానిలోని భాగమే }; అందున్ = అందు; **నియోగింపఁబడి** - నియోగింపబడి = ఆజ్ఞాపించబడి; **ప్రతిదినంబునయ్యయి** - ప్రతిదినంబున్ = నిత్యమును; అయ్యయి = ఆయా; **సర్గంబుసేయనప్రమత్తులై** - సర్గంబున్ = సృష్టికార్యములు; చేయన్ = చేయుట యందు; అప్రమత్తులు = జాగరూకులు; ఐ = అయ్యి; **యుండుదురు** - ఉండుదురు = ఉంటారు; **పిత్రాదులు** - పిత్ర = పిత్రుదేవతలు; ఆదులు = మొదలగువారు; **పుత్రోత్పత్తిఁజేయుదురు** - పుత్ర = సంతానమును; ఉత్పత్తి = పుట్టించుట; చేయుదురు = చేసెదరు; కాలుండు = కాలము అను దేవుడు, యముడు; **మృత్యుసహాయుండై** - మృత్యు = మృత్యుదేవత; సహాయుండు = సహాయము కలవాడు; ఐ = అయ్యి; **మారకుండై** - మారకుండు = చంపువాడు; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; అని = అని; చెప్పి = చెప్పి; కపిలుండు = కపిలుడు; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-973-క.| **నెఱినిట్టి** - నెఱిన్ = పూర్తిగ; ఇట్టి = ఇటువంటి; నిఖిలలోకేశ్వరుని = సర్వేశ్వరుని; **పరాక్రమముఁదెలియ** - పరాక్రమమును = సామర్థ్యము {పరాక్రమము - పర (గొప్ప) క్రమము (విధానము)}; తెలియన్ = తెలిసికొనగల; **సామర్థ్యంబెవ్వరికినిఁగలుగదు** - సామర్థ్యము = నేర్పు; ఎవ్వరికిని = ఎవరికీ; కలుగదు = ఉండదు; **మేఘముగరువలివిక్రమముఁదెలియఁగాలేని** - మేఘము = మేఘము; కరువలి = గాలి యొక్క; విక్రమమున్ = సామర్థ్యమును; తెలియగన్ = తెలిసికొన; లేని = లోని; గతిన్ = విధముగ;

3-974-క.| మగువా = తల్లీ; విను = వినుము; **సుఖహేతుకమగునర్థము** - సుఖ = సుఖమునకు; హేతువు = కారణము; అగు = అగునట్టి; అర్థమున్ = వస్తువు; **దొరకమికి** - దొరకమి = లభించకపోవుట; కి = చేత; **మహాదుఃఖమునందగులుదురిది** - మహా = మిక్కిలి; దుఃఖమునన్ = దుఃఖమునందు; తగులుదురు = చెందెదురు; ఇది = ఇది; **యంతయునా** - అంతయున్ = అంతా; **భగవంతుని** - భగవంతునిన్ = భగవంతుని; **యాజ్ఞఁజేసి** - ఆజ్ఞ = ఆజ్ఞను; చేసి = అనుసరించి; ప్రాణులు = జీవులందరు; మఱియున్ = మరియును;

3-975-సీ.| పూని = పూని; **యసత్యంబులైన** - అసత్యంబులు = నిజము కానివి; ఐన = అయినట్టి; గృహ = ఇల్లు; క్షేత్ర = పొలము; పశు = పశువులు; ధన = ధనము; సుత = సంతానము; వధూ = భార్య; **బాంధవాది** - బాంధవ = బంధువు; ఆది = మొదలైన; వివిధ = రకరకముల; వస్తువులను = వస్తువులను; ధ్రువముగా = స్థిరమైనవిగా; **మదినమ్మి** - మదిన్ = మనసున; నమ్మి = నమ్మి; వఱలు = ప్రవర్తిల్లు; దుర్మతి = దుర్బుద్ధి; **యగువాఁడు** - అగువాడు = అయినవాడు; **జంతుసంఘాతమగు** - జంతు = జంతువుల; సంఘాతము = గుంపులోది; అగు = అయిన; **దేహసంబంధమున** - దేహ = శరీరముతోని; సంబంధమునన్ = సంబంధములందు; నిల్చి = ఉండి; **యర్థినయ్యె** - అర్థిన్ = కోరి; అయ్యె = ఆయా; **యోనులందుఁజొరఁగననుగమించును** - యోనులు = గర్భముల; అందున్ = లో; చొరగన్ = ప్రవేశించినవాడై; అనుగమించును = వెంటబడును; **వానియందు** - వాని = వాటి; అందున్ = అందే; విరక్తుండు = విరక్తి చెందినవాడు; కాక = కాకుండగ; **యుండును** - ఉండును = ఉండును; **నరకస్థుఁడైన** - నరకస్థుడు = నరకమునకు పోవువాడు; ఐనన్ = అయినను;

3-975.1-తే.| దేహి = జీవుడు; **యాత్మీయదేహంబుదివిరి** - ఆత్మీయ = తన యొక్క; దేహంబున్ = శరీరమును; తివిరి = పూనుకొని; **వదలలేక** - వదలన్ = వదలిపెట్ట; లేక = లేక; **తనకది** - తన = తన; కున్ = కు; అది = అది; **పరమసౌఖ్యాకరంబుగాఁగ** - పరమ = అత్యంత; సౌఖ్య = సౌఖ్యమును; కరంబున్ = ఇచ్చునది; కాగన్ = అయినట్లు; **వర్తించునదియునుగాక** - వర్తించున్ = నడచును; అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **యతఁడు** - అతడు = అతడు; **దేవమాయావిమోహితభావుఁడగుచు** - దేవ = దేవుని; మాయా = మయయందు; విమోహిత = మిక్కిలి మోహము చెందుటను; భావుడు = పొందినవాడు; అగుచున్ = అవుతూ;

3-976-క.| **ఘనముగఁబుత్రవధూపశు** - ఘనముగన్ = గొప్పగా; పుత్ర = కొడుకులు; వధూ = భార్య; పశు = పశువులు; **ధనగృహరక్షణమునందుదత్తత్క్రియలన్** - ధన = సంపద; గృహ = ఇళ్ళ యొక్క; రక్షణము = కాపాడుట; అందున్ = లోను; తత్తత్ = ఆయా; క్రియలన్ = పనులను; **మనమునఁదలపోయుచు** - మనమునన్ = మనసులో; తలపోయుచున్ = స్మరిస్తూ; దినదినమున్ = రోజురోజుకిని; **దందహ్యమానదేహుండగుచున్** - దందహ్యమాన = దహించుకుపోతున్న; దేహుండున్ = దేహము కలవాడు; అగుచున్ = అవుతూ;

3-977-క.| అతి = మిక్కిలి; **మూఢహృదయుఁడగుచు** - మూఢ = మోహముచెందిన; హృదయుడు = హృదయము కలవాడు; అగుచున్ = అవుతూ; **దురితకర్మారంభమునఁజరించుచుఁదరుణీ** - దురిత = పాపపు; కర్మ = పనులను; ఆరంభమునన్ = సంకల్పించుచు; చరించున్ = ప్రవర్తిల్లును; తరుణీ = స్త్రీలచే {తరుణి - తరుణ వయస్సున ఉన్నామె, స్త్రీ}; **కృతగోప్యభాషణములను** - కృత = చేయబడు; గోప్య = రహస్యపు; భాషణములను = మాటలను; **సుతలాలనభాషణములఁజొక్కుచు** - సుత = సంతానము యొక్క; లాలన = బుజ్జగింపు; భాషణములన్ = మాటలకును; చొక్కుచున్ = పరవశించిపోతూ; మఱియున్ = ఇంకను;

3-978-క.| **వినుమింద్రియపరవశుఁడై** - వినుము = వినుము; ఇంద్రియ = ఇంద్రియములందు; పరవశుడు = మిక్కిలి లొంగినవాడు; ఐ = అయ్యి; మునుకొని = పూనుకొని; **తత్కూటధర్మములుగల** - తత్ = ఆ; కూట = మోసపు; ధర్మములు = విధులందు; కల = ఉన్నట్టి; **దుఃఖంబనయము** - దుఃఖంబున్ = దుఃఖమును; అనయము = అత్యంతమైన; **సుఖరూపంబుగ** - సుఖ = సుఖము యొక్క; రూపంబుగన్ = రూపము అయినట్లు; **మనమునఁదలపోసి** - మనమునన్ = మనస్సులో; తలపోసి = అనుకొని; **తదభిమానుండగుచున్** - తత్ = వాని యందు; అభిమానుండు = అభిమానము కలవాడు; అగుచున్ = అవుతూ;

3-979-క.| **సతతముఁదమతమ** - సతతమున్ = ఎల్లప్పుడును; తమతమ = తమతమ; **సంపాదితమగునర్థములచేత** - సంపాదితము = సంపాదించినవి; అగున్ = అయిన; అర్థముల = ధనముల; చేతన్ = చేత; **ధృతిఁబరులకుఁగుత్సితమతి** - ధృతిన్ = ధైర్యముతో; పరుల్ = ఇతరుల; కున్ = కు; కుత్సిత = నీచపు; మతిన్ = బుద్ధితో; **హింసలు** - హింసలున్ = బాధలను; **చేయుచునతిమూఢమనస్కులగుచునాత్మజనములన్** - చేయుచున్ = పెడుతూ; అతి = మిక్కలి; మూఢ = మోహమున పడిన; మనస్కులు = మనస్సులు కలవారు; అగుచున్ = అవుతూ; ఆత్మ = తన; జనములన్ = వారిని;

3-980-తే.| పూని = పూని; **రక్షించుచును** - రక్షించుచున్ = కాపాడుతూ; **వారిభుక్తశేషమనుభవించుచునంత** - వారి = వారి యొక్క; భుక్తశేషమునున్ = ఎంగిలిని, అనుభవించగా మిగిలినది; అనుభవించుచున్ = అనుభవిస్తూ; అంతన్ = అంతట; **జీవనమువోకఁగడఁగి** - జీవనము = బ్రతుకు తెరువు; ఒకన్ = గడవక; కడగి = పూని; మఱిమఱి = మరిమరి; **యపరార్థకాముఁడగుచు** - అపర = ఇహలోకము; అర్థ = కోసమైన; కాముడు = కోరికలు కలవాడు; అగుచున్ = అవుతూ;

**సత్త్వమెడలి** - సత్త్వము = సత్తువ; ఎడలి = తగ్గిపోయి; **కుటుంబపోషణమునందు** - కుటుంబ = కుటుంబమును; పోషణమున్ = పోషించుట; అందున్ = కొరకు;

3-981-సీ.| **బలిమిసాలక** - బలిమి = శక్తి; చాలకన్ = సరిపడక; **మందభాగ్యుఁడైకుమతియై** - మంద = మందగించిన; భాగ్యుడు = అదృష్టము కలవాడు; ఐ = అయ్యి; కుమతి = దుర్బుద్ధి; ఐ = అయ్యి; పూని = పూని; **యపుడు** - అపుడున్ = అప్పుడు; **క్రియాహీనుఁడగుచుదవిలి** - క్రియా = పని; హీనుడు = లేనివాడు; అగుచున్ = అవుతూ; తవిలి = చిక్కుకొని; **వృథాప్రయత్నంబులుసేయుచు** - వృథా = వ్యర్థపు; ప్రయత్నంబులున్ = ప్రయత్నములు; చేయుచున్ = చేస్తూ; **మూఢుఁడై** - మూఢుడు = మోహమున పడినవాడు; ఐ = అయ్యి; **కార్పణ్యమునఁ జరించునట్టి** - కార్పణ్యమున = దీనత్వముతో; చరించున్ = ప్రవర్తిల్లుతుండు; అట్టి = అటువంటి; **యకించనుఁడగువానిఁజూచి** - అకించనుడు = దరిద్రుడు; అగు = అయిన; వానిన్ = వానిని; చూచి = చూసి; **తద్దారసుతాదులాత్మలను** - తత్ = ఆ; దార = భార్య; సుత = సంతానము; ఆదులు = మొదలైనవారు; ఆత్మలను = మనస్సులలో; **వీఁడుగడునశక్తుఁడు** - వీడు = వీడు; కడున్ = మిక్కిలి; అశక్తుడు = బలహీనుడు; **ప్రోవఁగాఁజాలఁడితఁడని** - ప్రోవగాన్ = పోషించుటకు; చాలడు = సమర్థుడుకాదు; ఇతడు = ఇతడు; అని = అని; **సెగ్గింతురర్థిఁగృషీవలుండు** - సెగ్గింతురు = రోయుదురు, అసహ్యించుకొందురు; అర్థిన్ = కోరి; కృషీవలుండు = రైతు;

3-981.1-తే.| బడుగు = కృశించిన; **ముసలెద్దు** - ముసలి = ముసలి; ఎద్దున్ = ఎద్దును; **రోసినపగిదినంతనతఁడునేవెంటలను** - రోసిన = అసహ్యించుకొనిన; పగిదిన్ = విధముగా; అంతన్ = అంతట; అతడు = అతడు; ఏ = ఏ; వెంటలను = దారిలోను; **సుఖంబందలేక** - సుఖంబున్ = సుఖమును; అంద = పొంద; లేక = లేక; **తానుబోషించుజనులుదన్** - తానున్ = తను; పోషించు = పోషించెడి; జనుల్ = జనములు; తన్ = తనను; **తనరఁబ్రోవ** - తనరన్ = అతిశయించి; ప్రోవన్ = పోషిస్తుండగ; **బ్రతుకు** - బ్రతుకున్ = జీవించును; **ముదిమియు** - ముదిమి = ముసలి తనము; మిక్కిలి = అధికముగ; **బాధపఱుప** - బాధ = బాధలు; పఱుపన్ = పెడుతుండగా;

3-982-క.| **వెడరూపుదాల్చి** - వెడ = వికృత; రూపు = రూపము; తాల్చి = ధరించి; **బాంధవులడలఁగ** - బాంధవులున్ = బంధువులు; అడలగన్ = భయపడుతుండగ; **నిర్యాణమునకునభిముఖుఁడై** - నిర్యాణమున్ = మరణమున; కున్ = కు; అభిముఖుడు = ఎదురుపడ్డవాడు; ఐ = అయ్యి; **యిల్వెడలఁగజాలక** - ఇల్లు = ఇంటినుండి; వెడలగన్ = బయటకు పోవుటకు; చాలకన్ = శక్తిలేక; శునకము = కుక్క; **వడువునఁగుడుచుచును** - వడువునన్ = వలె; కుడుచుచున్ = తింటూ; **మేను** - మేనున్ = శరీరము; వడవడ = గజగజ; **వడఁకన్** - వడకన్ = వణుకుతుండగా;

3-983-సీ.| **అతిరోగపీడితుండై** - అతి = అధికముగ; రోగ = రోగములతో; పీడితుండు = బాధింపబడువాడు; ఐ = అయ్యి; **మందమగు** - మందము = తగ్గినది; అగు = అయిన; **జఠరాగ్నిచే** - జఠరాగ్ని = జీర్ణశక్తి; చేన్ = చేత; **మిగులనల్పాశి** - మిగులన్ = మిక్కిలి; అల్ప = కొంచమే; ఆశి = తినువాడు; **యగుచు** - అగుచున్ = అవుతూ; మెఱసి = ఉద్రేకించిన; **వాయువుచేత** - వాయువు = వాయువు; చేతన్ = వలన; **మీఁదికినెగసిన** - మీది = పై; కిన్ = కి; ఎగసిన = ఎగసిన;

కన్నులు = కళ్ళు; కఫమునఁగప్పబడిన - కఫమునన్ = శ్లేష్మముచే; కప్పబడిన = పూడుకుపోయిన; నాళంబులనుగంఠనాళంబునను - నాళంబులను = నాసాది నాళములును; కంఠ = కంఠము యొక్క; నాళమునను = నాళమునుండి; ఘురఘురమను - ఘురఘుర = గురగుర; అను = అనెడి; శబ్దముదొరయ - శబ్దమున్ = ధ్వనులు; తొరయన్ = కలుగుతుండగ; బంధుజనులమధ్యంబున - బంధు = బంధువులైన; జనుల = జనములు; మధ్యంబునన్ = మధ్యలో; శయనించి = పడుకొని; బహువిధములఁదన్నుఁబిలువంగబలుకలేక - బహు = అనేక; విధములన్ = విధములుగా; తన్నున్ = తనను; పిలువంగా = పిలవగా; పలుక = మారు పలుక; లేక = లేక;

3-983.1-తే.| చటులతరకాలపాశవశంగతాత్ముఁడగుచు - చటులతర = మిక్కిలి భయంకరమైన {చటులము- చటుల తరము - చటులతమము}; కాలపాశ = యముని పాశములకు; వశంగత = లొంగిపోయిన; ఆత్ముడున్ = ఆత్మకలవాడు; అగుచున్ = అవుతూ; బిడ్డలఁబెండ్లామునరసిప్రోచు - బిడ్డలన్ = పిల్లలను; పెండ్లామున్ = భార్యను; అరసి = విడిచి; ప్రోచు = పోవుతున్న; చింత - చింతన్ = బాధతో; వికలములైన - వికలములు = కలవరపెడుతున్నవి; ఐన = అయిన; హృషీకములునుగలిగి - హృషీకములును = ఇంద్రియములును; కలిగి = ఉండి; విజ్ఞానమునుబాసి - విజ్ఞానమున్ = తెలివి; పాసి = తప్పిపోయి; కష్టుఁడగుచు - కష్టుడు = కష్టపడుతున్నవాడు; అగుచున్ = అవుతూ;

3-984-వ.| అంత - అంతన్ = అంతట; మరణావస్థంబొందు - మరణ = చనిపోవు; అవస్థన్ = పరిస్థితిని; పొందు = పొందెడి; సమయంబుననతిభయంకరాకారులు - సమయంబునన్ = సమయములో; అతి = మిక్కిలి; భయంకర = భయంకరమైన; ఆకారులు = ఆకారములు కలవారు; సరభసేక్షణులునగు - సరభస = తొందరపాటు; ఈక్షణులు = దృష్టి కలవాడు; అగు = అయిన; యమదూతలిద్దఱుదన - యమదూతలు = యమకింకరులు; ఇద్దఱు = ఇద్దరు; తన = తన; ముందఱ = ముందు; నిలిచినంజూచి - నిలచినన్ = నిలువగా; చూచి = చూసి; త్రస్తహృదయుండై - త్రస్త = భయపడిన; హృదయుండు = హృదయము కలవాడు; ఐ = అయ్యి; శకృన్మూత్రంబులు - శకృత్ = మలము; మూత్రంబులున్ = మూత్రములు; విడుచుచు - విడుచుచున్ = విడుస్తూ; యమపాశంబులచే - యమపాశంబుల్ = యమపాశముల; చేన్ = చేత; గళంబున - గళంబునన్ = కంఠమున; బద్ధుండై - బద్ధుండు = కట్టబడినవాడు; ఐ = అయ్యి; శరీరంబువలన - శరీరంబున్ = శరీరము; వలనన్ = నుండి; నిర్గమించి = విడిచి; యాతనాశరీరంబునవలంబించి - యాతనాశరీరంబున్ = యాతనాశరీరమును {యాతనాశరీరము - మరణ సమయమున భౌతిక దేహము విడిచి యమలోకపు శిక్షలకు అనువగుటకు జీవుడు దాల్చు దేహము }; అవలంబించి = ధరించి; బలాత్కారంబున - బలాత్కారంబునన్ = బలవంతముగ; దీర్ఘంబై - దీర్ఘంబున్ = పొడవైనదియును; దుర్గమంబగు - దుర్గమంబున్ = చొరరానిదియును; అగు = అయిన; మార్గంబునుబొంది - మార్గంబునున్ = దారిని; పొంది = చెంది; రాజభటులచేనీయమానుండగుచు - రాజభటుల = యమభటుల; చేన్ = చేత; ఈయమానుండు = ఈడ్చబడుతున్నవాడు; అగుచున్ = అవుతూ; దండనంబునకభిముఖుండై - దండనంబున్ = శిక్షించబడుట; కున్ = కు; అభిముఖుండు = ఎదురుపడువాడు; ఐ = అయ్యి; చనునపరాధి - చను = వెళ్ళు; అపరాధి = తప్పుచేసినవాని; చందంబునఁజనుచుండి - చందంబునన్ = వలె; చనుచున్ = వెళ్ళుతూ; ఉండి = ఉండి;

3-985-చ.| **అనయము** - అనయమున్ = మిక్కిలి; **మూర్ఛనొందు** - మూర్ఛన్ = మూర్ఛను; పొందుచున్ = చెందుతూ; **శునకావళిచేతను** - శునక = కుక్కల; ఆవళి = గుంపు; చేతను = చేత; **భక్ష్యమాణుఁడై** - భక్ష్యమానుండు = తినబడుతున్నవాడు; ఐ = అయ్యి; **యనుపమకాలకింకరభయంకరతర్జనగర్జనంబులన్** - అనుపమ = సాటిలేని; కాలకింకర = యమభటుల; భయంకర = భయంకరమైన; తర్జన = అదలింపులకును; గర్జనలు = కోపించుటలును; **మనముగలంగ** - మనమున్ = మనస్సు; కలంగ = కలతపడగా; దేహము = శరీరము; **సమస్తముఁ గంపము వొందగాఁ బురాతన** - సమస్తమున్ = అంతయు; కంపమున్ = వణుకును; పొందగా = చెందగా; పురాతన = పాత; **భవపాపకర్మసముదాయముఁజిత్తములోఁదలంచుచున్** - భవ = సంసారపు; పాప = పాపపు; కర్మ = కర్మల; సముదాయమున్ = సమూహములను; చిత్తము = మనస్సు; లోన్ = లో; తలంచుచున్ = స్మరిస్తూ;

3-986-సీ.| **అనుపమక్షుత్తృష్ణలంతర్వ్యధలఁజేయ** - అనుపమ = సాటిలేని; క్షుత్ = ఆకలి; తృష్ణలన్ = దాహములు; అంతర్ = లోపలనుండి; వ్యధలన్ = బాధలను; చేయన్ = కలుగజేయగా; **ఝంఝానిల జ్వలజ్జ్వలన చండభాను ప్రదీప్తంబైన** - ఝంఝానిల = పెనుగాలియును; జ్వలత్ = మండుచున్న; జ్వలన = మంటలవలె; చండ = భయంకరమైన; భాను = సూర్యునిచే; ప్రదీప్తంబున్ = వెలిగించబడుతున్నది; ఐన = అయినట్టి; **వాలుకామార్గానుగత** - వాలుకా = ఇసుక; మార్గ = దారిని; అనుగత = అనుసరించు; **తప్యమానగాత్రుఁడై** - తప్యమాన = కాలుతున్న; గాత్రుడు = దేహము కలవాడు; ఐ = అయ్యి; **వీఁపుఁగశలచేనడువంగ** - వీపున్ = వీపున; కశల్ = కొరడాల; చేన్ = చేత; అడువంగ = బాదుతుండగా; **వికలాంగుఁడగుచు** - వికల = విరిగిన; అంగుడున్ = అవయవములు కలవాడు; అగుచున్ = అవుతూ; **మార్గమునందునచటనచటఁజాల** - మార్గమున్ = దారి; అందున్ = లో; అచటనచటన్ = అక్కడక్కడ; చాలన్ = ఎక్కువగా; **మూర్ఛిల్లి** - మూర్ఛిల్లి = మూర్ఛపడి; **యాశ్రయశూన్యమగు** - ఆశ్రయ = దిక్కు; శూన్యము = మాలినవి; అగు = అయిన; **నీళ్ళ** - నీళ్ళన్ = నీటిలో; **మునుఁగుచు** - మునుగుచున్ = ములుగుతూ; **లేచుచు** - లేచుచున్ = లేస్తూ; మొనసి = ముసిరిన; పాప = పాపము యొక్క;

3-986.1-తే.| **రూపమున** - రూపమునన్ = రూపములో ఉన్న; **తమముచే** - తమము = చిమ్మచీకటి; చేన్ = చేత; **నిరూఢుఁడగుచు** - నిరూఢుండు = వాడబడుతున్నవాడు; అగుచున్ = అవుతూ; **వెలయఁదొంబదితొమ్మిదివేల** - వెలయన్ = ప్రసిద్ధముగ; తొంబదితొమ్మిదివేల = తొంభైతొమ్మిదివేల (99, 000); యోజనముల = యోజనముల; **దూరంబుగల** - దూరంబున్ = దూరము; కల = కలిగిన; **యమనగరమునకుఁబూని** - యమనగరంబున్ = యమపురి; కున్ = కి; పూని = పూని; యమభటుల్ = యమకింకరులు; **కొంపోవఁబోవునంత** - కొంపోవపోవునంత = తీసుకెళ్ళిపోతుండగా;

3-987-వ.| ఇట్లు = ఈ విధముగ; **మహాపాపాత్ముండైనవాఁడు** - మహా = ఎక్కువైన; పాపాత్ముండు = పాపములు చేసినవాడు; ఐన = అయినట్టి; వాడు = వాడు; **ముహూర్తత్రయకాలంబునను** - ముహూర్త = ముహూర్తముల; త్రయ = మూటి; కాలంబునన్ = కాలములో; **సామాన్యదోషియగువాఁడు** - సామాన్య = సామాన్యమగు; దోషి = పాపములు

చేసినవాడు; అగు = అయినట్టి; వాడు = వాడు; **ముహూర్తద్వయంబుననునేగి** - ముహూర్త = ముహూర్తముల; ద్వయంబునను = రెంటిలోను; ఏగి = వెళ్ళి; **యాతనంబొందును** - యాతనన్ = బాధలను; పొందును = చెందును; **అందు** - అందున్ = అక్కడ;

3-988-క.| పట్టుదురు = కాల్చెదరు; కొఱవులను = కొరవులతో; **వడిఁబెట్టుదురు** - వడిన్ = వేగముగ; పెట్టుదురు = పెట్టెదరు; **రసిపత్రికలనుబెనుమంటలయందొట్టుదురొడళ్ళు** - రసిపత్రికలను = చిత్రికలను; పెను = పెద్ద; మంటలన్ = మంటల; అందున్ = లోనికి; తొట్టుదురు = తోయుదురు; ఒడళ్ళు = ఒళ్ళు; నలియన్ = నలిగిపోయేలా; **మట్టుదురప్పాపచిత్తుమత్తుంబెలుచన్** - మట్టుదురు = తొక్కెదరు; ఆ = ఆ; పాప = పాపపు; చిత్తున్ = మనస్సుకలవానిని; మత్తున్ = మదించినవానిని; పెలుచన్ = సుళువుగా;

3-989-ఉ.| ముంతురు = ముంచెదరు; **తప్తతోయముల** - తప్త = కాగిన; తోయములన్ = నీటిలోకి; **మొత్తుదురుగ్రగదాసిధారలందెంతురుపొట్టప్రేవులు** - మొత్తుదురు = మొత్తెదరు; ఉగ్ర = భయంకరమైన; గదన్ = గదలతో; అసి = కత్తుల; ధారలన్ = పదునులతో; తెంతురు = తెంచివేసెదరు; పొట్ట = పొట్టలోని; ప్రేవులన్ = పేగులను; వధింతురు = నరకెదరు; **మీఁద** - మీదన్ = మీదకి; **నిభేంద్ర** - నిభ = ఏనుగులలో; ఇంద్ర = పెద్దవాని; **పంక్తి** - పంక్తిన్ = వరుసగా; ఱొప్పింతురు = తోలెదరు; **ఘోరభంగిఁగఱపింతురు** - ఘోర = భయంకరమైన; భంగిన్ = విధముగ; కఱపింతురు = కరిపించెదరు; **పాములచేత** - పాముల = పాముల; చేతన్ = చేత; **బిట్టుద్రొబ్బింతురు** - బిట్టున్ = మిక్కలి; ద్రొబ్బింతురు = తొక్కించెదరు; **మీఁద** - మీదన్ = మీద; **గుండ్లుదినిపింతురు** - గుండ్లున్ = గుండ్రాళ్ళతో; తినిపింతురు = తినిపించెదరు; **దేహముఁగోసి** - దేహమున్ = శరీరమును; కోసి = కోసి; కండలన్ = కండలను;

3-990-వ.| **మఱియుఁగుటుంబపోషణంబునఁగుక్షింభరుండగుచునధర్మపరుండై** - మఱియున్ = ఇంకను; కుటుంబ = కుటుంబమును; పోషణంబునన్ = పోషించుటలో; కుక్షిభరుండు = కడుపుకోసమైనవాడు {కుక్షిభరుడు - పొట్టపోసుకొనుట మాత్రము తెలిసినవాడు }; అగుచున్ = అవుతూ; అధర్మ = అధర్మమునకు; పరుండు = చెందినవాడు; ఐ = అయ్యి; **భూతద్రోహంబుననతిపాపుండై** - భూత = జీవులకు; ద్రోహంబునన్ = ద్రోహము చేయుటచే; అతి = మిక్కలి; పాపుండు = పాపి; ఐ = అయ్యి; **నిరయంబునుంబొంది** - నిరయంబున్ = నరకమును; పొంది = పొంది; **నిజధనంబులుగోలుపడి** - నిజ = తన; ధనంబులున్ = ధనములను; కోలుపడి = పోగొట్టుకొని; **మొఱపెట్టునాపన్నుని** - మొఱపెట్టున్ = మొత్తుకొనుచున్న; ఆపన్నుని = ఆపదచెందినవాని; **చందంబునంబరస్పర** - చందంబునన్ = విధముగ; పరస్పర = ఒకదానికొకటి; **సంబంధంబునఁగల్పింపబడిన** - సంబంధంబునన్ = సంబంధించునట్లు; కల్పింపబడిన = కలుపబడిన; **తమిస్రాంధతామిస్రరౌరవాదులగు** - తమిస్ర = చీకట్లు నరకము ; అంధతామిస్ర = గుడ్డిచీకట్లు నరకము; రౌరవ = రురువులు అనబడు పురుగులచే తినిపించుట; ఆదులు = మొదలగునవి; అగు = అయిన; **నరకంబులంబడి** - నరకంబులన్ = నరకములలో; పడి = పడి; **తీవ్రంబులయిన** - తీవ్రంబులు = తీవ్రమైనవి; అయిన = అయినట్టి; **బహుయాతనలననుభవించి** - బహు = అనేక; యాతనలన్ = బాధలను; అనుభవించి = అనుభవించి; **క్షీణపాపుండై** -

క్షీణ = తగ్గిన; పాపుండు = పాపములుకలవాడు; ఐ = అయ్యి; పునర్నరత్వంబునుంబొందునని - పునర్ = మరల; నరత్వంబున్ = మానవుడు అగుటను; పొందును = పొందును; అని = అని; చెప్పి = చెప్పి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-991-సీ.| కైకొని = చేపట్టి; మఱి = మరి; పూర్వకర్మానుగుణమున - పూర్వ = పూర్వపు జన్మలందలి; కర్మ = కర్మములకి; అనుగుణంబునన్ = అనుగుణముగా; శశ్వత్ప్రకాశకుండీశ్వరుండు - శశ్వత్ప్రకాశుండు = హరి {శశ్వత్ప్రకాశుడు - శశ్వత్ (శాశ్వతమైన) ప్రకాశకుండు (ప్రకాశము కలవాడు), విష్ణువు}; ఈశ్వరుండు = హరి {ఈశ్వరుండు - ప్రభువు, విష్ణువు}; ఘటకుండుగావునఁగ్రమ్మఱ - ఘటకుండు = సంఘటనలను కూర్చువాడు; కావునన్ = కనుక; క్రమ్మఱన్ = మరల; జీవుండు = జీవుడు; దేహసంబంధంబుఁదివిరి - దేహ = శరీరముతో; సంబంధంబునన్ = సంబంధమును; తివిరి = ప్రయత్నించి; తాల్ప - తాల్పన్ = ధరించుటకు; దొరఁకొని - దొరకొని = పూనుకొని; పురుషరేతోబిందుసంబంధి - పురుష = పురుషుని; రేతస్ = శుక్ర; బిందు = బిందువు తో; సంబంధి = సంబంధమును కలవాడు; యై - ఐ = అయ్యి; వధూగర్భంబునందుఁజొచ్చి - వధూ = స్త్రీ యొక్క; గర్భంబున్ = కడుపు; అందున్ = లోకి; చొచ్చి = ప్రవేశించి; కైకొని = చేపట్టి; యొకరాత్రిగలిలంబు - ఒక = ఒక; రాత్రి = రాత్రికి; కలిలంబున్ = బురదగను; పంచరాత్రములబుద్బుదమును - పంచ = అయిదు; రాత్రములన్ = రాత్రులకు; బుద్బుదమున్ = బుడగగను; దశమదివసమందుగర్కంధువంతయౌనంతమీఁదఁబేశి - దశమ = పదవ; దివసము = దినము; అందున్ = వరకు; కర్కంధువు = రేగుపండు; అంతన్ = అంతయును; అంతమీద = ఆపైన; పేశి = మాంసము కలదియును;

3-991.1-తే.| యగునంతమీఁదటఁబేర్చి - అగున్ = అగును; అంతమీదటన్ = ఆపైన; పేర్చి = పెరిగి; యండకల్పమగునొక్క - అండ = అండముగ; కల్పము = ఏర్పడుట; అగున్ = జరుగును; ఒక్క = ఒక; నెల = మాసమునకు; మస్తకమును = తలయును; మాస = నెలలు; యమళమైననుగరచరణములుఁబొడమ - యమళమున్ = రెండు; ఐనను = అయినచో; కర = చేతులు; చరణములు = కాళ్ళు; పొడము = పొడచూపును;

3-992-వ.| మఱియు - మఱియున్ = ఇంకనూ; మాసత్రయంబున - మాస = నెలలు; త్రయంబునన్ = మూటికి; నఖరోమాస్థిచర్మంబులు - నఖ = గోర్లు; రోమ = వెంట్రుకలు; అస్థి = ఎముకలు; చర్మంబులున్ = చర్మములును; లింగచ్ఛిద్రంబులుగలిగి - లింగ = కామావయవ; ఛిద్రంబులున్ = రంధ్రములును; కలిగి = కలిగి; నాలవమాసంబున - నాలవ = నాల్గవ; మాసంబునన్ = నెలలో; సప్తధాతువులునుబంచమమాసంబున - సప్తధాతువులును = సప్తధాతువులును {సప్తధాతువులు - వసాదులు (వస, అసృక్కు, మాంసము, మేధస్సు, అస్థి, మజ్జ, శుక్లములు) - రోమాది (రోమ, త్వక్, మాంస, అస్థి, స్నాయువు, మజ్జ, ప్రాణములు)}; పంచమ = అయిదవ (5); మాసంబునన్ = నెలలో; క్షుత్తృష్ణలునుగలిగి - క్షుత్ = ఆకలి; తృష్ణలను = దప్పులను; కలిగి = కలిగి; షష్ఠమాసంబున - షష్ఠ = ఆరవ; మాసంబునన్ = నెలలో; మావిచేతంబొదువంబడి - మావి = గర్భంలోని మావి; చేతన్ = చేత; పొదువంబడి = చుట్టబడి; తల్లికుక్షిని - తల్లి = తల్లి యొక్క; కుక్షిని = పొట్టలో; దక్షిణభాగంబునందిరుగుచు - దక్షిణ = కుడి; భాగంబునన్ = పక్క;

తిరుగుచున్ = తిరుగుతూ; **మాతృభుక్తాన్నపానంబులవలనఁదృప్తిబొందుచునేధమాన** - మాతృ = తల్లి; భుక్త = తిన్నట్టి; అన్న = అన్నము, ఆహారము; పానంబుల్ = తాగినవాని; వలనన్ = వలన; తృప్తిన్ = తృప్తిని; బొందుచున్ = పొందుతూ; ఏధమాన = వృద్ధిచెందుతున్న; **ధాతువులుగల్గి** - ధాతువులున్ = ధాతువులు; కల్గి = కలిగి; **జంతుసంకీర్ణంబగు** - జంతు = జంతువులతో; సంకీర్ణంబు = కలిసిపోయినది; అగు = అయిన; **విణ్మూత్రగర్తంబందుఁదిరుగుచుఁక్రిమిభక్షితశరీరుండై** - విట్ = మలము; మూత్ర = మూత్రములు కల; గర్తంబున్ = గుంట; అందున్ = లో; తిరుగుచున్ = తిరుగుతూ; క్రిమి = క్రిములచే; భక్షిత = తినబడుతున్న; శరీరుండు = దేహము కలవాడు; ఐ = అయ్యి; **మూర్ఛలంబొందుచుఁదల్లి** - మూర్ఛలన్ = మూర్ఛలను; పొందుతూ = చెందుతూ; తల్లి = తల్లి; భక్షించిన = తిన్నట్టి; **కటుతిక్తోష్ణలవణక్షారామ్లాద్యుల్బణంబులైన** - కటు = కారపు; తిక్త = చేదు; ఉష్ణ = వేడి; లవణ = ఉప్పని; క్షార = ఘాటు; ఆమ్ల = పులుపు; ఆది = మదలగు; ఉల్బణంబులు = తీక్షములు; ఐన = అయినట్టి; **రసంబులచేతఁబరితప్తాంగుండగుచు** - రసంబులున్ = రుచుల; చేతన్ = చేత; పరి = మిక్కలి; తప్త = తాపము చెందిన; అంగుడు = దేహము కలవాడు; అగుచున్ = అవుతూ; **జరాయువునఁ గప్పంబడి** - జరాయువునన్ = మావిచే; కప్పంబడి = కప్పబడి; **బహిప్రదేశంబునందునాత్రంబులచేత** - బహిః = బయటి; ప్రదేశంబున్ = ప్రదేశము; అందున్ = లో; ఆత్రంబులన్ = పేగుల; చేతన్ = చేత; **బద్ధుండై** - బద్ధుండు = కట్టబడినవాడు; ఐ = అయ్యి; **కుక్షియందు** - కుక్షి = కడుపు; అందున్ = మీద; **శిరంబు** - శిరంబున్ = శిరస్సును; మోపికొని = ఆన్చుకొని; **భుగ్నంబైన** - భుగ్నంబున్ = వంగినట్టిది; ఐన = అయిన; **పృష్ఠగ్రీవోదరుండై** - పృష్ఠ = వీపు; గ్రీవ = మెడ; ఉదరుండు = కడుపు కలవాడు; ఐ = అయ్యి; **స్వాంగ** - స్వ = తన యొక్క, స్వంత; అంగ = అవయవముల; **చలనంబునందునసమర్థుండగుచుఁబంజరంబందుండు** - చలనంబున్ = కదిలించుట; అందున్ = అందు; అసమర్థుడు = చేతకానివాడు; అగుచున్ = అవుతూ; పంజరంబున్ = పంజరములో; అందున్ = లోపల; ఉండు = ఉండెడి; **శకుంతంబు** - శకుంతంబున్ = శకుంతపక్షి; **చందంబుననుండి** - చందంబునన్ = వలె; ఉండి = ఉండి; **దైవకృతంబైన** - దైవ = దేవునిచే; కృతంబు = చేయబడినది; ఐన = అయినట్టి; **జ్ఞానంబునంబూర్వజన్మ** - జ్ఞానంబున్ = జ్ఞానముతో; పూర్వ = కిందటి; జన్మ = జన్మములందలి; **దుష్కృతంబులదలంచుచు** - దుష్కృతంబులున్ = చెడ్డపనులు; తలంచుచున్ = స్మరించుకొనుచు; **దీర్ఘోచ్ఛ్వాసంబుసేయుచునే** - దీర్ఘ = పెద్దగా; ఉచ్ఛ్వాసంబున్ = ఊపిర్లు; చేయుచున్ = తీస్తూ; **సుఖలేశంబునుంబొందక** - సుఖ = సుఖము; లేశంబునున్ = కుంచముకూడ; పొందక = కలుగక; **వర్తించు** - వర్తించున్ = తిరుగును; **అంతనేడవనెల** - అంతన్ = అంతట; ఏడవ = ఏడవ (7); నెల = మాసము; **యందు** - అందున్ = లో; **లబ్ధజ్ఞానుండై** - లబ్ధ = పొందిన; జ్ఞానుండు = జ్ఞానము కలవాడు; ఐ = అయ్యి; **చేష్టలుగలిగి** - చేష్టలు = కదలికలు; కలిగి = పొంది; **విట్క్రిమిసోదరుండై** - విట్ = మలము; క్రిమి = క్రిములతో; సోదరుండు = సహ గర్భవాసము కలవాడు; ఐ = అయ్యి; **యొక్కదిక్కుననుండక** - ఒక్క = ఒక; దిక్కున = పక్క; ఉండకన్ = ఉండకుండగ; **సంచరించుచుంబ్రసూతిమారుతంబులచేతనతివేపితుండగుచు** - సంచరించుచున్ = తిరుగుతూ; ప్రసూతి = పురిటి; మారుతంబులు = నెప్పులు; చేతన్ = చేత; అతి = అధికముగ; వేపితుండు = వేగుచున్నవాడు; అగుచున్ = అవతూ; యోచమానుండు = యోచించుచున్న వాడును; **దేహాత్మదర్శియుఁబునర్గర్భవాసంబునకు** - దేహ = దేహమును; ఆత్మ = ఆత్మలను; దర్శియున్ = వేరుగా చూడకలవాడును; పునర్ = మరల; గర్భ = గర్భమున; వాసంబున్ = నివసించుట;

కున్ = కు; **భీతుండునగుచు** - భీతుండున్ = భయపడుతున్నవాడును; అగుచున్ = అవుతూ; **బంధనభూతంబగు** - బంధన = కట్లు; భూతంబులున్ = వంటివి; అగు = అయిన; **సప్తధాతువులచే** - సప్తధాతువులున్ = సప్తధాతువులును; చేన్ = చేత; **బద్ధుండై** - బద్ధుండు = కట్టబడినవాడు; ఐ = అయ్యి; **కృతాంజలిపుటుండు** - కృత = ఒగ్గిన; అంజలి = దోసిలి; పుటుండు = పట్టినవాడు; **దీనవదనుండునై** - దీన = దీనమైన; వదనుండును = ముఖము కలవాడును; ఐ = అయ్యి; **జీవుండుదానెవ్వనిచేనుదరంబున** - జీవుండు = జీవుడు; తాన్ = తను; ఎవ్వరి = ఎవరి; చేన్ = చేత; ఉదరంబునన్ = గర్భములో; **వసియింపఁబడెనట్టి** - వసియింపబడెన్ = నివసింపజేయబడెనో; అట్టి = అటువంటి; **సర్వేశ్వరునినిట్లని** - సర్వేశ్వరుని = భగవంతుని {సర్వేశ్వరుడు - సర్వులకును ఈశ్వరుడు (ప్రభువు), విష్ణువు}; ఇట్లు = ఈ విదముగ; అని = అని; **స్తుతియించు** - స్తుతియించున్ = స్తోత్రము చేయును;

3-993-క.| అనయమును = అవశ్యమును; **భువనరక్షణమునకై** - భువన = విశ్వములను; రక్షణమున్ = రక్షించుట; కై = కోసమై; **స్వేచ్ఛానురూపమునఁబుట్టెడి** - స్వేచ్ఛా = స్వతంత్రమైన; అనురూపమునన్ = అవతారములలో; పుట్టెడి = అవతరించెడి; విష్ణుని = విష్ణుమూర్తి యొక్క; **భయవిరహితమగు** - భయ = భయము; విరహితము = లేనిది; అగు = అయిన; **పదవనజయుగంబర్థిఁగొల్తు** - పద = పాదములు అనెడి ; వనజ = పద్మముల {వనజము - వనము (నీటి)లో పుట్టునది, పద్మము}; యుగంబున్ = జంటను; అర్థిన్ = కోరి; కొల్తున్ = సేవించెదను; **వారనిభక్తిన్** - వారని = ఎడతెగని; భక్తిన్ = భక్తితో;

3-994-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **పంచభూతవిరహితుఁడయ్యుం బంచభూత విరచితం బైన** - పంచభూత = పంచబూతములును; విరహితుండ = లేనివాడను; అయ్యున్ = అయినప్పటికిని; పంచభూత = పంచభూతములచే; విరచితంబున్ = చేయబడినది; ఐన = అయిన; **శరీరంబునందుఁగప్పంబడి** - శరీరంబున్ = దేహము; అందున్ = లో; కప్పంబడి = కప్పబడి; **యింద్రియగుణార్థచిదాభాసజ్ఞానుండైన** - ఇంద్రియ = ఇంద్రియముల; గుణ = ఇంద్రియ గుణములు; అర్థ = ఇంద్రియార్థములు యొక్క; చిత్ = విషయ జ్ఞానమున; అభాస = సందిగ్ద; జ్ఞానుండను = జ్ఞానము కలవాడను; ఐన = అయినట్టి; నేను = నేను;

3-995-సీ.| **ఎవ్వఁడు** - ఎవ్వడున్ = ఎవరైతే; **నిఖిలభూతేంద్రియమయమగు** - నిఖిల = సమస్తమైన; భూత = భూతములచేతను; ఇంద్రియ = ఇంద్రియములచేతను; మయము = నిండినది; అగు = అయిన; **మాయావలంబున** - మాయా = మాయను; అవలంబమున్ = అవలంభించుటయందు; **మహితకర్మబద్ధుఁడై** - మహిత = అధికముగ; కర్మ = కర్మములచే; బద్ధుడు = బంధిపబడినవాడు; ఐ = అయ్యి; **వర్తించు** - వర్తించున్ = ప్రవర్తించెడి; **పగిది** - పగిదిన్ = విధమున; **దందహ్యమానంబగు** - దందహ్యమానంబున్ = దహించుచున్నది; అగు = అయిన; **జీవచిత్తంబునందు నవికారమై** - జీవ = జీవుని; చిత్తంబున్ = చిత్తము; అందున్ = లో; అవికారము = మార్పులుచెందనిది; ఐ = అయ్యి; **శుద్ధమై** - శుద్ధము = స్వచ్ఛము; ఐ = అయ్యి; **యఖండజ్ఞానమునునుండువానికి** - అఖండ = అఖండమైన; జ్ఞానమునన్ = జ్ఞానములో; ఉండు = ఉండెడి; వాని = వాని; కిన్ = కి; **ముఖ్యచరితునకు నకుంఠిత శౌర్యునకుఁ** - ముఖ్య = మఖ్యమైన;

చరితున్ = వర్తన కలవాని; కున్ = కి; అకుంఠిత = కుంటుపడని; శౌర్యమున్ = శౌర్యము కలవాని; కున్ = కి; **పరంజ్యోతికి** - పరంజ్యోతి = అన్నిటికిని అతీతమైన ప్రకాశమున ; కిన్ = కి; **సర్వజ్ఞునకుఁ గృపాశాంతమతికిఁ గడఁగియుఁ బ్రకృతిపురుషులకంటెఁ బరముఁ డయినవానికి** - సర్వజ్ఞున్ = సర్వమును తెలియువాని; కున్ = కిని; కృపాశాంతమతి = దయాశాంతములు కలవావి; కిన్ = కిని; కడగి = పూని; ప్రకృతి = ప్రకృతి; పురుషుల్ = పురుషులు; కంటెన్ = కంటెను; పరముండు = అతీతడు; అయిన = అయినట్టి; వాని = వాని; కిన్ = కిని;

3-995.1-తే.| **మ్రొక్కెదనస్మదీయ** - మ్రొక్కె దన్ = కొలిచెదను; అస్మదీయ = నా యొక్క; **దుర్భరోదగ్రభీకరగర్భనరక** - దుర్భర = భరింపరాని; ఉదగ్ర = చెలరేగుతున్న; భీకర = భయంకరమైన; గర్భ = గర్భస్థితి అనెడి; నరక = నరకము యొక్క; **వేదనలఁజూచి** - వేదనలన్ = బాధలను; చూచి = చూసి; **శాంతిఁగావించుకొఱకు** - శాంతి = శాంతిని; కావింతు = కలిగించు; కొఱకున్ = కోసమై;

3-996-సీ.| అనవుడు = అనగా; **సుతునకు** - సుతున్ = పుత్రుని; కున్ = కి; జనని = తల్లి; **యిట్లనుఁదగ** - ఇట్లు = ఈ విధముగ; అనున్ = అనెను; తగ = అవశ్యము; మహితాత్మ = గొప్పవాడ; **యెవ్వని** - ఎవ్వని = ఎవని; **మహిమచేత** - మహిమ = మహిమ; చేత = వలన; **ఘనమోహులై** - ఘన = మిక్కిలి; మోహులు = మోహము చెందినవారు; ఐ = అయ్యి; **గుణకర్మనిమిత్తసాంసారికమార్గసంచారములను** - గుణ = గుణములు; కర్మ = కర్మముల; నిమిత్తంబున్ = నిమిత్తకారణములును కల; సాంసారిక = సంసారమందు బద్ధమైన; మార్గ = దారిలో; సంచారములన్ = సంచరించుటలుచే; **ధృతిసెడి** - ధృతిన్ = ధైర్యము; చెడి = తప్పి; **యలసి** - అలసి = అలసిపోయి; **యేదిక్కునెఱుంగక** - ఏ = ఏ విధమైన; దిక్కున్ = దిక్కును; ఎఱుంగక = తెలియక; **హరిపాదధ్యానంబునాత్మ** - హరి = విష్ణుమూర్తి యొక్క; పాద = పాదములను; ధ్యానంబునన్ = ధ్యానించుటలో; ఆత్మన్ = మనసున; మఱచి = మఱచిపోయి; **యుండువారలకునే** - ఉండు = ఉండెడి; వారల = వారి; కున్ = కి; ఏ = ఏ విధమైన; **యుక్తియునమ్మహాపురుషుననుగ్రహబుద్ధిలేక** - యుక్తియున్ = ఉపాయమునను; ఆ = ఆ; మహా = గొప్ప; పురుషుని = పురుషుని; అనుగ్రహ = అనుగ్రహించు; బుద్ధి = బుద్ధి; లేక = లేకుండగ;

3-996.1-తే.| **తద్గుణధ్యానతన్మూర్తి** - తత్ = అతని; గుణ = గుణములను; ధ్యాన = ధ్యానము; తత్ = అతని; మూర్తిన్ = స్వరూపము; **దర్శనములు** - దర్శనములున్ = దర్శించుటలు; **గోచరించుటయెట్లు** - గోచరించుట = తెలియుట; ఎట్లు = ఏ విధముగానగును; **నాకునుఁబ్రబోధ** - నాకునున్ = నాకును; ప్రబోధ = తెలివితో; **కలితముగఁబల్కుమనవుడుఁగపిలుఁడనియెనంబతోడను** - కలితముగన్ = కూడినది అగునట్లు; పల్కుము = చెప్పుము; అనవుడు = అనగా; కపిలుడున్ = కపిలుడు; అనియెన్ = పలికెను; అంబ = తల్లి; తోడన్ = తోటి; **సుగుణకదంబతోడ** - సుగుణ = సుగుణముల; కదంబ = వల్లి, కలగలపు మాల; తోడన్ = తోటి;

3-997-వ.| అట్టి = అటువంటి; **యీశ్వరుండుగాలత్రయంబునందును** - ఈశ్వరుండు = భగవంతుడు; కాలత్రయంబున్ = ముక్కాలముల {కాలత్రయము - 1 భూత 2భవిష్య 3వర్తమాన కాలములు మూడును }; అందునున్ = అందును;

జంగమస్థావరాంతర్యామియగుటంజేసి - జంగము = జంతువులు మొదలైనవి {తిర్యక్కులు - తమంతతాము తిరుగు సామర్థ్యము కలవి , జంతువులు}; స్థావర = వృక్షాదులు {స్థావరములు - స్థిరముగ ఒకే స్థలమున ఉండునవి, వృక్షములు మొదలైనవి}; అంతర్యామి = లోపలను వ్యాపించి ఉండువాడు ; అగుటన్ = అగుట; చేసి = వలన; జీవకర్మమార్గంబులంబ్రవర్తించువారు - జీవ = జీవుల యొక్క ; కర్మమార్గంబులన్ = కర్మమార్గములలో; ప్రవర్తించు = తిరిగెడి; వారు = వారు; తాపత్రయనివారణంబుకొఱకు - తాపత్రయ = తాపత్రయముల {తాపత్రయములు - 1ఆధిభౌతికము 2ఆధ్యాత్మికము 3ఆధిదైవికము అనెడి బాధాకారణముల మూడు }; నివారణంబు = పోగొట్టుకొనుట; కొఱకున్ = కోసము; భజియింతురు = కొలుతురు; అని = అని; చెప్పి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-998-క.| జనయిత్రి = తల్లి {జనయిత్రి - జననమును ఇచ్చినామె, తల్లి}; గర్భమందును - గర్భము = కడుపు; అందునున్ = లోపల; ఘనక్రిమివిణ్మూత్రరక్తగర్తములోనన్ - ఘన = అనేకమైన; క్రిమి = క్రిములు; విట్ = మలము; మూత్ర = మూత్రము; రక్త = రక్తములు కల; గర్తము = మురుకి గుంట; లోనన్ = లోపల; మునుఁగుచు - మునుగుచున్ = ములుగుతూ; జఠరాగ్నిని - జఠరాగ్నినిన్ = ఆకలితో; దినదినమును = రోజురోజుకి; సంతప్యమాన దేహుం డగుచున్ - సంతప్యమాన = మిక్కిలి తపించిపోతున్న; దేహుండు = శరీరము కలవాడు; అగుచున్ = అవుతూ;

3-999-ఆ.| దీనవదనుఁడగుచు - దీన = దీనమైన; వదనుండున్ = ముఖము కలవాడు; అగుచున్ = అవుతూ; దేహి = దేహమును ధరించువాడు, జీవుడు; యీా - ఈ = ఈ; దేహంబువలన - దేహంబున్ = శరీరమును; వలనన్ = నుండి; నిర్గమింపఁదలంచి - నిర్గమింపన్ = వెడలవలెనని; తలంచి = అనుకొని; చనిన = గడచిన; నెలలనెన్నికొనుచు - నెలలన్ = నెలలను; ఎన్నికొనుచున్ = లెక్కించుకొనుచును; నెలకొని = పూనుకొని; గర్భంబువలన - గర్భంబున్ = గర్భము; వలనన్ = వలన; వెడలఁద్రోయువారుగలరే - వెడలన్ = వెలువడునట్లు; త్రోయు = తోసెడి; వారున్ = వారు; కలరే = ఉన్నారా;

3-1000-వ.| అని = అని; తలంచుచు - తలంచుచున్ = అనుకొనుచు; దీనరక్షకుండయిన - దీన = దీనులను; రక్షకుండు = రక్షించువాడు; అయిన = అయినట్టి; పుండరీకాక్షుండుదన్ను - పుండరీకాక్షుండు = నారాయణుడు {పుండరీకాక్షుడు - పుండరీకము (పద్మము)ల వంటి కన్నులు కలవాడు , విష్ణువు}; తన్ను = తనను; గర్భనరకంబువలన - గర్భ = గర్భము అనెడి; నరకంబున్ = నరకము; వలనన్ = నుండి; విముక్తునిం జేయనమ్మహాత్మునికిఁ బ్రత్యుపకారంబుసేయలేమికినంజలిమాత్రంబు సేయందగు నట్టి - విముక్తునిన్ = విడుదల; చేయన్ = చేసినందుకు; ఆ = ఆ; మహాత్మున్ = మహాత్ముని; కిన్ = కి; ప్రత్యుపకారంబున్ = ప్రత్యుపకారము; చేయన్ = చేయ; లేమి = లేకపోవుట; కిన్ = కు; అంజలి = నమస్కారము; మాత్రము = మత్రమే; చేయన్ = చేయ; తగు = కలిగిన; అట్టి = అటువంటి; జీవుండనైన - జీవుండన్ = జీవుడను; ఐన = అయినట్టి; నేను - నేనున్ = నేను; శమదమాదియుక్తుంబైన - శమ = శమము; దమ = దమము; ఆది = మొదలైనవానిని; యుక్తంబున్ = కూడినది; ఐన = అయినట్టి; శరీరంబునందు -

శరీరంబునన్ = దేహము; అందున్ = లోపల; **విజ్ఞాన దీపాంకురంబునం బురాణపురుషు** - విజ్ఞాన = విజ్ఞానము అనెడి; దీప = దీపపు; అంకురంబునన్ = అంకురమునందు; పురాణపురుషున్ = నారాయణునికై {పురాణపురుషుడు - పురాతన కాలము నుండియు ఉన్నవాడు, విష్ణువు}; **నిరీక్షింతును** - నిరీక్షింతున్ = ఎదురుచూచెదను; అని = అని; **మఱియు** - మఱియున్ = ఇంకనూ;

3-1001-సీ.| నెలకొని = పూనుకొని; **బహుదుఃఖములకునాలయమైన** - బహు = అనేకమైన; దుఃఖముల్ = దుఃఖముల; కున్ = కు; ఆలయమున్ = స్థానము; ఐన = అయినట్టి; **యీ** - ఈ = ఈ; **గర్భనరకము** - గర్భ = గర్భము అనెడి; నరకమున్ = నరకమును; **నేను** - నేనున్ = నేను; **వెడలఁజాల** - వెడలన్ = బయటపడ; చాలన్ = లేను; **బహిఃప్రదేశమునకు** - బహిర్ = వెలుపలి; ప్రదేశము = చోటున; కున్ = కు; **వచ్చిననునుపమ** - వచ్చినన్ = వచ్చినను; అనుపమ = సాటిలేని; **దేవమాయావిమోహితాత్ముండనై** - దేవ = దేవుని యొక్క; మాయా = మాయచే; విమోహిత = మిక్కిలి మోహమున పడిన; ఆత్ముడను = ఆత్మకలవాడను; ఐ = అయ్యి; **ఘోరమైనట్టి** - ఘోరము = ఘోరము; ఐనట్టి = అయినట్టి; **సంసారచక్రమందునుబరిశ్రమశీలినై** - సంసార = సంసారము అనెడి; చక్రమున్ = చక్రము; అందున్ = లోపల; పరిశ్రమ = మిక్కిల కష్టపడు; శీలిన్ = స్వభావము కలవాడను; ఐ = అయ్యి; **యుండవలయుఁదానదిగాక** - ఉండన్ = ఉండ; వలయున్ = వలసినదే; అది = అంతే; కాక = కాకుండగా; **గర్భంబునందుండు** - గర్భంబున్ = గర్భము; అందు = లోపల; ఉండు = ఉండెడి; **శోకంబునపనయించి** - శోకంబున్ = దుఃఖమును; అపనయించి = తొలగించి;

3-1001.1-తే.| **యాత్మకనయంబు** - ఆత్మ = ఆత్మ; కున్ = కు; అనయంబున్ = నిత్యము; **సారథియైన** - సారథి = మార్గదర్శి; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **రుచిరవిజ్ఞానమునఁదమోరూపమైన** - రుచిర = చక్కటి; విజ్ఞానమునన్ = విజ్ఞానముతో; తమస్ = చీకటి; రూపము = స్వరూపము; ఐన = అయిన; **భూరిసంసారసాగరోత్తారణంబుసేసి** - భూరి = అతిమిక్కిలిపెద్దదైన {భూరి - అతి పెద్దసంఖ్య 1 తరవాత 34 సున్నాలు కలది అదే లక్ష అయితే 5 సున్నాలు మాత్రమే}; సంసార = సంసారము అనెడి; సాగర = సముద్రమును; ఉత్తరణంబున్ = దాటుటను; చేసి = చేసి; **యీ** - ఈ = ఈ; **యాత్మనరసి** - ఆత్మనున్ = ఆత్మను; అరసి = తెలుసుకొని; రక్షించుకొందు = రక్షించుకొనెదను;

3-1002-వ.| మఱియును = ఇంకను;

3-1003-చ.| **పరఁగుచునున్న** - పరగుచున్ = ప్రసిద్ధమగుచు; ఉన్న = ఉన్నదియు; **దుర్వ్యసనభాజనమై** - దుర్వ్యసన = చెడ్డబాధలకు; భాజనము = నెలవు; ఐ = అయ్యి; **ఘనదుఃఖమూలమై** - ఘన = అత్యధికమైన; దుఃఖ = దుఃఖమునకు; మూలమున్ = కారణము; ఐ = అయ్యి; **యరయఁగఁబెక్కుతూంట్లుగలదై** - అరయగన్ = తెలిసికొనిన; పెక్కు = అనేకమైన; తూంట్లు = కన్నములు; కలది = ఉన్నది; ఐ = అయ్యి; **క్రిమిసంభవమైన** - క్రిమి = క్రిములు; సంభవము = కలది; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **దుస్తరగర్భవాసములసంగతి** - దుస్తర = దాటరాని; గర్భ = గర్భమునందు; వాసముల్ = వసించుటలుతో; సంగతిన్ = కూడుటలను; **మాన్పుటకై** - మాన్పుట = మానునట్లు చేయుట; కై = కోసము;

భజించెదన్ = కొలచెదను; సరసిజనాభ భూరిభవసాగరతారక పాదపద్మముల్ - సరసిజనాభ = నారాయణుని {సరసిజనాభుడు - సరసిజము (పద్మము) నాభి (బొడ్డు)న కలవాడు, విష్ణువు}; భూరి = మిక్కిలి పెద్దదైన; భవ = సంసారము అనెడి; సాగర = సముద్రమును; తారక = తరింపజాలిన; పాద = పాదములు అనెడి; పద్మముల్ = పద్మములు;

3-1004-క.| అని = అని; కృతనిశ్చయుఁడయి - కృతనిశ్చయుడు = నిశ్చయించుకొన్నవాడు; అయి = అయ్యి; యేచిన - ఏచిన = అతిశయించిన; విమలజ్ఞానియగుచు - విమల = స్వచ్ఛమైన; విజ్ఞాని = మంచి జ్ఞానము కలవాడు; అగుచున్ = అవుతూ; జీవుఁడు - జీవుడు = జీవుడు; గర్భంబున - గర్భంబునన్ = గర్భము నుండి; వెడలనొల్లకుండంజనియెడు - వెడలన్ = బయటపడుటకు; ఒల్లకుండన్ = అంగీకరింపకుండగా; చనియెడున్ = గడచును; నవమాసములును - నవ = తొమ్మిది (9); మాసములున్ = నెలలును; జననీయంతన్ - జననీ = తల్లీ {జనని - జన్మను ఇచ్చిన ఆమె, అమ్మ}; అంతన్ = అంతట;

3-1005-వ.| దశమమాసంబున - దశమ = పదవ (10); మాసంబునన్ = నెలలో; వాని నధోముఖుం గావించిన నుచ్ఛ్వాసనిశ్శ్వాసంబులులేక - వానిని = అతనిని; అధోముఖునిన్ = తలకిందులుగా; కావించినను = చేయగా; ఉచ్ఛ్వాసనిశ్శ్వాసంబులున్ = ఊపిరి; లేక = ఆడక; ఘనదుఃఖభాజనుండు - ఘన = అద్యధికమైన; దుఃఖ = దుఃఖము; భాజనుండున్ = విస్తరించినవాడును; విగతజ్ఞానుండు - విగత = విడిచిపోయిన; జ్ఞానుండును = జ్ఞానము కలవాడును; రక్తదిగ్ధాగుండునై - రక్త = రక్తముచే; దిగ్ధాగుండును = పూర్తిగా పులుమబడినవాడును; ఐ = అయ్యి; విష్ఠాస్థక్రిమియుంబోలెనేలంబడి - విట్ = మలము; అస్థ = అందలి; క్రిమియున్ = క్రిమిని; పొలెన్ = వలె; నేలన్ = నేలపై; పడి = పడి; యేడ్చుచు - ఏడ్చుచున్ = ఏడుస్తూ; జ్ఞానహీనుండై - జ్ఞాన = జ్ఞానము; హీనుండు = లేనివాడు; ఐ = అయ్యి; జడుడునుంబోలెనుండి - జడుడున్ = తెలివితక్కువవాడిని; పోలెన్ = వలె; ఉండి = ఉండును; యంత - అంతన్ = ఆ తరువాత; నిజభావానభిజ్ఞులగునితరుల - నిజ = తన; భావన్ = భావములను; అనభిజ్ఞులు = ఎరుగనివారు; అగు = అయిన; ఇతరులన్ = ఇతరుల; వలన = చేత; వృద్ధింబొందుచునభిమతార్థంబులంజెప్పనేరక - వృద్ధిన్ = పెంచబడుటను; పొందుచున్ = పొందుతూ; అభిమత = ఇష్టమైన; అర్థములు = వస్తువులను; చెప్పన్ = చెప్ప; నేరకన్ = లేక; యనేకకీటసంకులంబయిన - అనేక = అనేకమైన; కీటన్ = పురుగులచే; సంకులంబున్ = కలిసిపోయినది; అయిన = అయినట్టి; పర్యంకంబునందు - పర్యంకంబున్ = శయ్య; అందున్ = మీద; శయానుండై - శయానుండు = పండుకొనబెట్టిన వాడు; ఐ = అయ్యి; యవయవంబులుగండూయమానంబులైనఁగోఁకనేరక - అవయవంబులున్ = అవయవములు; కండూయ మానంబున్ = దురద పెట్టుచున్నవి; ఐనన్ = అయనను; గోక = గోకుకొన; నేరకన్ = లేక; యాసనోత్థాన గమనంబుల నశక్తుండై - ఆసన = కూర్చొనుట; ఉత్థాన = లేచుట; ఆగమనంబులన్ = నడచుటలందు; అశక్తుండ = శక్తిలేనివాడు; ఐ = అయ్యి; తన = తన; శరీరచర్మంబు - శరీర = దేహము యొక్క ; చర్మంబున్ = చర్మము; మశకమత్కుణమక్షికాదులు - మశక = దోమలు; మత్కుణ = నల్లులు; మక్షిక = ఈగలు; ఆదులు = మొగలగునవి; పొడువగ్రిములచే - పొడువన్ = కుట్టగ; క్రిముల్ = క్రిములు; చేన్ = చేత; వ్యధంబడు - వ్యధన్ = బాధ; పడు = పడెడి; క్రిమియుంబోలె - క్రిమియున్ = క్రిమిని; పొలెన్ = వలె; దోదూయమానుండై - దోదూయమానుండు = చేతులతో పొరాడు

వాడు; ఐ = అయ్యి; **రోదనంబుసేయుచు** - రోదనంబున్ = ఏడుస్తుండుట; చేయుచు = చేస్తూ; **విగతజ్ఞానుండై** - విగత = విడిచిన; జ్ఞానుండు = జ్ఞానము కలవాడు; ఐ = అయ్యి; **మెలంగుచు** - మెలంగుచున్ = మెల్లిగా తిరుగుతూ; **శైశవంబునందతత్క్రియానుభవంబుఁగావించి** - శైశవంబునన్ = శైశవములో; తత్తత్ = ఆయా; క్రియా = పనులందు; అనుభవంబున్ = అనుభవమును; కావించి = పొంది; **పౌగండవయస్సునఁదదనురూపంబులగునధ్యయనాది** - పౌగండ = పౌగండము (5 ఏండ్లు) దాటిన; వయసునన్ = వయస్సులో; తత్ = దానికి; అనురూపంబులు = తగినవి; అగు = అయిన; అధ్యయన = చదువుకొనుట; ఆది = మొదలైన; **దుఃఖంబులనుభవించి** - దుఃఖంబులను = బాధలను; అనుభవించి = అనుభవించి; తదనంతరంబ = ఆ తరువాత; **యౌవనంబు** - యౌవనంబున్ = యౌవనము; **ప్రాప్తంబైననభిమతార్థఫలప్రాప్తికి** - ప్రాప్తంబున్ = వచ్చినది; ఐన = అయిన; అభిమత = ఇష్టమైన; అర్థ = కోరికలు; ఫల = ఫలించుటను; ప్రాప్తి = పొందుట; కున్ = కు; **సాహసపూర్వకంబులగు** - సాహస = సాహసముతో; పూర్వకంబులు = కూడినవి; అగు = అయిన; **వృథాగ్రహంబులుసేయుచుఁగాముకుండై** - వృథా = అనవసరపు; ఆగ్రహంబులున్ = కోపములు; చేయుచున్ = చేస్తూ; కాముకుండు = కామోద్రేకము కలవాడు; ఐ = అయ్యి; **పంచమహాభూతారబ్ధంబగు** - పంచమహాభూత = పంచబూతములుతో {పంచమహాభూతములు - 1ఆకాశము 2తేజస్సు 3వాయువు 4నీరు 5పృథ్వి}; ఆరబ్ధంబున్ = చేయబడినది; అగు = అయినట్టి; **దేహంబందుఁబెక్కుమాఱులహంకారమమకారంబులంజేయుచుఁదదర్థంబులైన** - దేహంబున్ = శరీరము; అందున్ = పై; పెక్కు = అనేక; మాఱులు = సార్లు; అహంకార = అహంకారములు; మమకారంబులన్ = మమకారములను; చేయుచున్ = చేస్తూ; తత్ = వాని; అర్థంబులు = కోసము; ఐన = అయిన; **కర్మంబులాచరించుచు** - కర్మంబులన్ = పనులను; ఆచరించుచున్ = చేస్తూ; **సంసారబద్ధుడగచు** - సంసార = సంసారమున; బద్ధుడు = బంధములలో చిక్కుకున్నవాడు; అగుచున్ = అవుతూ; **దుష్పురుషసంగమంబున** - దుష్పురుష = చెడ్డవారితో; సంగమంబునన్ = సహవాసము వలన; **శిశ్నోదరపరాయణుండై** - శిశ్న = కామము యందు; ఉదర = తిండి యందు; పరాయణుండు = లగ్నము అయినవాడు; ఐ = అయ్యి; **వర్తించుచునజ్ఞానంబునంజేసి** - వర్తించుచున్ = ప్రవర్తిస్తూ; అజ్ఞానంబునన్ = అజ్ఞానము; చేసి = వలన; **వర్ధిష్యమానరోషుండగుచుఁదత్ఫలంబులగు** - వర్ధిష్యమాణ = పెరుగుతున్న; రోషుండున్ = రోషము కలవాడు; అగుచున్ = అవుతూ; తత్ = వాని; ఫలంబులున్ = ఫలితములు; అగు = అయిన; **దుఃఖంబులనుభవించుచుఁగాముకుండై** - దుఃఖంబులన్ = బాధలను; అనుభవించుచున్ = అనుభవిస్తూ; కాముకుండు = కామమోద్రేకము కలవాడు; ఐ = అయ్యి; **నిజనాశంబునకు** - నిజ = తన; నాశంబునన్ = నాశనమున; కున్ = కు; **హేతువులగు** - హేతువులు = కారణములు; అగు = అయిన; **కర్మంబులంబ్రవర్తించుచుండు** - కర్మంబులన్ = పనులలో; ప్రవర్తించుచుండు = తిరుగుతుండును; మఱియును = ఇంకను;

3-1006-సీ.| జనయిత్రి = తల్లీ; **సత్యంబు** - సత్యంబున్ = సత్యమును; **శౌచంబు** - శౌచంబున్ = శౌచమును, శుచియును; **దయయును** - దయయునున్ = దయయును; **ధృతియు** - ధృతియున్ = ధైర్యమును; **మౌనంబు** - మౌనంబునున్ = మౌనము; **బుద్ధియును** - బుద్ధియునున్ = బుద్ధియును; సిగ్గు = సిగ్గును; **క్షమయును** - క్షమయునున్ = ఓర్పును; **యశమును** - యశమునున్ = కీర్తియును; **శమమును** - శమమునున్ = శమమును; **దమమును** - దమమునున్ =

దమమును; మొదలుగాగల = మొదలైన; **గుణంబులు** - గుణంబులున్ = గుణములు; **నశించు** - నశించున్ = చెడిపోవును; **జనులకసత్సంగముననని** - జనుల్ = జనముల; కున్ = కు; అసత్సంగమునన్ = చెడుసహవాసములు వలన; అని = అని; **యెఱిఁగించి** - ఎఱిగించి = తెలిపి; **వెండియునిట్లను** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అను = పలికెను; వినుము = వినుము; **మూఢహృదయులు** - మూఢ = మోహము చెందిన ; హృదయులు = హృదయములు కలవారు; **శాంతివిహీనులు** - శాంతి = శాంతి; విహీనులు = లేనివారు; **దేహాత్మబుద్ధులునంగనామోహపాశబద్ధకేళీమృగంబుల** - దేహ = దేహమే; ఆత్మ = తాము; బుద్ధులు = అనుకొనువారు; అంగనా = స్త్రీ; మోహ = మోహము అనెడి; పాశ = పాశములచే; బద్ధ = బంధింపబడిన; కేళీ = పెంపుడు; మృగంబుల్ = జంతువుల;

3-1006.1-తే.| **పగిదిఁదగిలి** - పగిదిన్ = వలె; తగిలి = తగుల్కొని; **పరవశస్వాంతముల** - పరవశ = పరవశించుచున్న; స్వాంతములన్ = మనస్సులతో; **శోచ్యభావులైన** - శోచ్య = శోకింపదగిన, శోచనీయమైన; భావులు = భావములు కలవారు; ఐన = అయినట్టి; **వారిసంగతి** - వారి = వారి యొక్క ; సంగతిన్ = సాంగత్యమును; **విడువంగవలయునందునంగనాసంగమము** - విడువంగవలయున్ = విడిచిపెట్టవలసినది; అందున్ = వానిలోను; అంగనా = స్త్రీలతో; సంగమము = సాంగత్యము; **దోషమండ్రుగాన** - దోషము = మిక్కిలి చెడ్డది; అండ్రు = అందురు; కాన = కావున;

3-1007-వ.| **దీనికొక్క** - దీని = దీని; కిన్ = కి; ఒక్క = ఒక; **యితిహాసంబుగలదు** - ఇతిహాసము = ప్రాచీన కథనము; కలదు = ఉన్నది; తొల్లి = పూర్వము; **యొక్కనాడు** - ఒక్కనాడు = ఒకదినమున; **ప్రజాపతిదన** - ప్రజాపతి = బ్రహ్మదేవుడు; తన = తన; **కూఁతురయిన** - కూతురు = పుత్రిక; అయిన = అయినట్టి; **భారతి** - భారతిన్ = భారతిని; **మృగీరూపధారిణియై** - మృగీ = ఆడులేడి; రూప = రూపమును; ధారిణి = ధరించినది; ఐ = అయ్యి; **యుండంజూచి** - ఉండన్ = ఉండగా; చూచి = చూసి; తదీయ = ఆమె యొక్క; **రూపరేఖావిలాసంబులకునోటువడి** - రూప = అందము; రేఖా = సౌష్టవము; విలాసంబుల్ = విలాసముల; కున్ = కు; ఓటుపడి = లొంగిపోయి; **వివశీకృతాంతరంగుండును** - వివశీ = పరవశము; కృత = చెందిన; అంతరంగుండును = మనస్సు కలవాడును; **విగతత్రపుండునునై** - విగత = విడిచిన; త్రపుండును = సిగ్గుకలవాడును; ఐ = అయ్యి; తానును = తన కూడ; **మృగరూపంబునొంది** - మృగ = మగ లేడి ; రూపంబున్ = రూపమును; ఒంది = ధరించి; **తదనుధావనంబు** - తత్ = దానిని; అనుధావనంబున్ = వెంటపడుట; **హేయంబని** - హేయంబున్ = ఏవగింపుకలిగించునది; అని = అని; తలంపక = చూడక; **ప్రవర్తించెంగావుననంగనాసంగమంబువలవదస్మదీయ** - ప్రవర్తించెన్ = ప్రవర్తించెను; కావునన్ = కనుకనే; అంగనా = స్త్రీలతో; సంగమంబున్ = సాంగత్యము; వలవదు = వద్దు; అస్మదీయ = నా యొక్క; **నాభికమలసంజాతచతుర్ముఖనిర్మిత** - నాభీ = బొడ్డు; కమల = పద్మమున; సంజాత = పుట్టిన; చతుర్ముఖ = చతుర్ముఖ బ్రహ్మదేవునిచే; నిర్మిత = సృష్టింపబడిన; **మరీచ్యాద్యుద్భూత** - మరీచి = మరీచి; ఆది = మొదలైనవారికి; ఉద్భూత = పుట్టిన; **కశ్యపాదికల్పిత** - కశ్యప = కశ్యపుడు; ఆది = మొదలగువారిచే; కల్పిత = సృష్టింపబడిన; **దేవమనుష్యాదులందు** - దేవ = దేవతలును;

మనుష్య = మానవులును; ఆదులు = మొదలైనవారి; అందున్ = అందు; మాయాబలంబునంగామినీజనమధ్యంబున - మాయా = మహిమ యొక్క ; బలంబునన్ = శక్తితో; కామినీ = స్త్రీ; జన = జనముల; మధ్యంబునన్ = నడుమ; విఖండితమనస్కుండుగాకుండఁబుండరీకాక్షుండైన - విఖండిత = బాగదెబ్బతిన్న; మనస్కుండు = మనస్సు కలవాడు; కాకుండన్ = కాకుండా ఉండుట; పుండరీకాక్షుండు = గోవిందునికి {పుండరీకాక్షుడు - పుండరీకము (పద్మము)ల వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; ఐన = అయినట్టి; నారాయణఋషికిం దక్కనన్యులకు నెవ్వరికిందీరదు - నారాయణ = నాయణుడు అను {నారాయణుడు - నారము (నీరు)లందు వసించువాడు, విష్ణువు}; ఋషి = ఋషి {ఋషి - ఇంద్రియ నిగ్రహము కలవాడు}; కిన్ = కి; తక్కన్ = తప్పించి; అన్యులకున్ = ఇతరులకు; ఎవ్వరికిన్ = ఎవరికిని; తీరదు = వీలుకాదు; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-1008-తే.| రూఢి - రూఢిన్ = అవశ్యము; నా = నా యొక్క; మాయగామినీరూపముననుబురుషులకునెల్ల - మాయ = మాయ; కామినీ = స్త్రీల {కామిని - కామము కలామె, స్త్రీ}; రూపముననున్ = రూపములో; పురుషుల్ = పురుషుల; కున్ = కు; ఎల్లన్ = అందరకు; మోహంబుఁబొందజేయుఁగాన - మోహంబున్ = మోహమును; పొందన్ = చెందునట్లు; చేయున్ = చేయును; కాన = కావున; పురుషులు = పురుషులు; సతులసంగంబు - సతుల = స్త్రీలతో; సంగంబున్ = తగులము; మాని = విడిచి; యోగవృత్తిఁజరించుచునుండవలయు - యోగ = యోగ; వృత్తిన్ = మార్గమున; చరించుచున్ = వర్తించుచు; ఉండవలయున్ = ఉండవలయును;

3-1009-క.| ధీరతతో - ధీరత = ధైర్యము; తోన్ = తోటి; మత్పదసరసీరుహసేవానురక్తిఁజెందినవారల్ - మత్ = నా యొక్క; పద = పాదములు అనెడి; సరసీరుహ = పద్మముల; సేవా = కొలుచుట యందు; అనురక్తిన్ = కూరిమిని; చెందిన = కలిగించుకొన్న; వారల్ = వారు; నారీసంగము - నారీ = స్త్రీలతోడి; సంగము = తగులము; నిరయద్వారముగా - నిరయ = నరకమునకు; ద్వారముగ = ప్రవేశింపజేయునదిగా; మనములందు దలఁపుదురెప్పుడున్ - మనములన్ = మనస్సులలో; తలపుదురు = తలచెదరు; ఎపుడున్ = ఎప్పుడును;

3-1010-క.| హరిమాయావిరచితమై - హరి = విష్ణు; మాయా = మాయచేత; విరచితము = చక్కగా చేయబడినది; ఐ = అయ్యి; తరుణీ రూపంబుఁదాల్చి - తరుణీ = స్త్రీ {తరుణి - తరుణమైన (తగిన) వయసు కల ఆమె, స్త్రీ}; రూపంబున్ = రూపము; తాల్చి = ధరించి; ధరఁబర్విన - ధరన్ = భూమిపైన; పర్విన = వ్యాపించిన; బంధుర = బాగా పెరిగిన; తృణపరివృతకూపము - తృణ = గడ్డితో; పరివృత = ఆవరింపబడిన; కూపమున్ = నూతి, బావి; కరణినదియు - కరణిన్ = వలె; అదియున్ = అదికూడ; మృత్యురూపకంబగు - మృత్యు = మృత్యువు యొక్క ; రూపకంబున్ = స్వరూపము; అగున్ = అగును; మఱియున్ = ఇంకను;

3-1011-చ.| ధనపశుమిత్రపుత్రవనితాగృహకారణభూతమైన - ధన = సంపద; పశు = పశువులు; మిత్ర = మిత్రులు; పుత్ర = పుత్రులు; వనితా = భర్య; గృహ = ఇల్లు లకు; కారణభూతము = కారణాంశముగ; ఐన = ఉన్నట్టి; యీ - ఈ = ఈ; తనువుననున్న - తనువునన్ = దేహమున; ఉన్న = ఉన్నట్టి; జీవుఁడు - జీవుడు = జీవుడు, దేహి; పదంపడి =

తరవాత; **యట్టి** - అట్టి = అటువంటి; **శరీరమెత్తి** - శరీరమున్ = దేహమున; ఎత్తి = ధరించి; **తాననుగతమైన** - తాన్ = తాను; అనుగతము = అనుసరించునది; ఐన = అయిన; **కర్మఫలమందకపోవఁగరాదు** - కర్మ = కర్మముల; ఫలమున్ = ఫలితమును; అందకన్ = చెందకుండగా; పోవగరాదు = పోవుట వీలుకాదు; **మింటఁబోయిన** - మింటన్ = ఆకాశమునకు; పోయినన్ = వెళ్ళినను; **భువిఁదూరినన్** - భువిన్ = భూమిలోనికి; దూరినన్ = దూరినను; **దిశలకేగిననెచ్చటనైన** - దిశల్ = దిక్కుల; కున్ = కు; ఏగినన్ = వెళ్ళినను; ఎచ్చటన్ = ఎక్కడ; ఐనన్ = అయినా; **డాగినన్** - డాగినన్ = దాగు కొనినను;

3-1012-వ.| **అట్టిపురుషరూపంబునొందిన** - అట్టి = అటువంటి; పురుష = పురుషుని; రూపంబున్ = రూపమున; పొందిన = చెందిన; జీవుండు = జీవుడు, దేహి; **నిరంతరస్త్రీసంగంబుచే** - నిరంతర = ఎడతెగని; స్త్రీ = స్త్రీ; సంగంబున్ = సాంగత్యము; చేన్ = వలన; **విత్తాపత్యగృహాదిప్రదంబగు** - విత్తా = ధనము; అపత్య = సంతానము; గృహా = ఇళ్లు; ఆది = మొదలైన వానికి; ప్రదంబున్ = కలుగుటకు కారణము; అగు = అయిన; **స్త్రీత్వంబునొందు** - స్త్రీత్వంబున్ = స్త్రీగా జన్మమును; పొందున్ = పొందును; ఈ = ఈ; **క్రమంబుననంగనారూపుండగు** - క్రమంబునన్ = విధముగనే; అంగనా = స్త్రీ; రూపుండు = రూపమున ఉన్నవాడు; అగు = అయిన; జీవుండు = జీవుడు, దేహి; **మన్మాయచేఁబురుషరూపంబునొంది** - మత్ = నా యొక్క; మాయ = మాయ; చేన్ = చేత; పురుష = పురుషునిగా; రూపంబున్ = రూపమును; పొంది = పొంది; **ధనాదిప్రదుండగు** - ధన = ధనము; ఆది = మొదలైనవి; ప్రదుండు = కలిగించువాడు; అగు = అయిన; **భర్తనునాత్మబంధకారణంబగు** - భర్తను = భర్తను; ఆత్మ = తన; బంధ = బంధనములకు; కారణంబున్ = కారణము; అగు = అయిన; **మృత్యువునుగనెఱుంగవలయు** - మృత్యువును = మరణము; కాన్ = అగునట్లు; ఎఱుంగ = తెలిసికొన; వలయున్ = వలసినది; **మఱియు** - మఱియున్ = ఇంకను; **జీవోపాధిభూతంబగు** - జీవ = జీవన; ఉపాధి = ఆధారము; భూతంబున్ = అయినది; అగు = అయిన; **లింగదేహంబుచే** - లింగదేహము = లింగదేహము; చేన్ = చేత; **స్వావాసభూతలోకంబుననుండి** - స్వ = తన యొక్క; ఆవాసభూతంబు = నివాసమైన; లోకంబునన్ = లోకములో; ఉండి = ఉండి; **లోకాంతరంబునొందుచుంబ్రారబ్ద** - లోక = లోకము; అంతరంబున్ = వేరొకటిని; పొందుచున్ = పొందుతూ; ప్రారబ్ద = ప్రారబ్ద {ప్రారబ్దము - శరీరమును ఎత్తించెడి కర్మవిశేషము}; **కర్మఫలంబులననుభవించుచు** - కర్మ = కర్మముల; ఫలంబులన్ = ఫలితములను; అనుభవించుచున్ = అనుభవిస్తూ; **మరలంగర్మాదులందాసక్తుఁడగుచు** - మరలన్ = మళ్ళీ; కర్మ = కర్మములు; ఆదులు = మొదలైనవాటి; అందున్ = అందు; ఆసక్తుడు = ఆసక్తి కలవాడు; అగుచున్ = అవుతూ; **మృగయుండుగాననంబునననుకూలసుఖప్రదుండైనను** - మృగయుండు = వేటగాడు; కాననంబునన్ = అడవిలో; అనుకూల = అనుకూలమైన; సుఖ = సుఖములు; ప్రదుండు = అమర్చు వాడు; ఐనను = అయినప్పటికిని; **మృగంబునకు** - మృగంబున్ = జంతువున; కున్ = కు; **మృత్యువగుచందంబున** - మృత్యువున్ = మృత్యువే; అగు = అయ్యెడి; చందంబునన్ = విధముగనే; జీవుండు = జీవుడు, దేహి; **భూతేంద్రియ** - భూత = పంచభూతములు; ఇంద్రియ = ఇంద్రియములు; **మనోమయంబైన** - మనస్ = మనస్సులతో; మయంబున్ = కూడినది; ఐన = అయిన; **దేహంబుగలిగియుండు** - దేహంబున్ = శరీరమును; కలిగి = కలిగి; ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; **దేహనిరోధంబె** - దేహ = శరీరము యొక్క; నిరోధంబె = అడ్డగింపె; **మరణంబు** - మరణంబున్ = మరణము; **ఆవిర్భావంబె**

- ఆవిర్భవంబె = ఏర్పడుటే; **జన్మంబునుంగాన** - జన్మంబునున్ = పుట్టుకయును; కాన = కావున; సకల = సమస్తమైన; **వస్తువిషయ** - వస్తు = వస్తువులకు; విషయ = సంబంధించిన; **జ్ఞానంబుగలుగుటకు** - జ్ఞానంబున్ = తెలివిని; కలుగుట = కలిగించుట; కున్ = కు; **జీవునకు** - జీవున్ = జీవుని; కున్ = కి; సాధనంబు = సాధనము; **చక్షురింద్రియంబగు** - చక్షురింద్రియంబు = కన్ను; అగున్ = అగును; **ద్రష్టదర్శనీయయోగ్యతాప్రకారంబున** - ద్రష్ట = చూచువాడు; దర్శనీయ = చూడతగినది; యోగ్యత = సమత్వమును చూడగలుగుట; ప్రకారంబునన్ = విధములో; **జీవునకు** - జీవున్ = జీవున; కున్ = కు; **జన్మమరణంబులు** - జన్మమరణంబులున్ = జననమరణములు; **లేవుగావున** - లేవు = లేవు; కావున = అందుచేత; **భయకార్పణ్యంబులు** - భయ = భయములు; కార్పణ్యంబులున్ = దీనత్వములు; విడిచి = వదిలేసి; **సంభ్రమంబు** - సంభ్రమంబున్ = కంగారుపడుటను; మాని = మానేసి; **జీవప్రకారంబు** - జీవ = జీవన; ప్రకారంబున్ = విధానమును; **జ్ఞానంబునందెలిసి** - జ్ఞానంబున్ = జ్ఞానమును; తెలిసి = తెలిసికొని; **ధీరుండై** - ధీరుండు = ధైర్యము కలవాడు; ఐ = అయ్యి; **ముక్తసంగుండగుచు** - ముక్త = విడిచిన; సంగుండు = తగులములు కలవాడు; అగుచున్ = అవుతూ; **యోగవైరాగ్యయుక్తంబైన** - యోగ = యోగమును; వైరాగ్య = వైరాగ్యమును; యుక్తంబున్ = కూడినది; ఐన = అయిన; **సమ్యగ్జ్ఞానంబున** - సమ్యగ్జ్ఞానంబునన్ = సరియగు జ్ఞానముతో; **మాయావిరచితంబైన** - మాయా = మాయతోకూడి; విరచితంబున్ = సృష్టింపబడినది; ఐన = అయినట్టి; **లోకంబున** - లోకంబునన్ = లోకములో; **దేహాదులందాసక్తి** - దేహ = శరీరము; ఆదులు = మొదలగు వానిపై; ఆసక్తి = అసక్తిని; మాని = వదిలేసి; **వర్తింపవలయునని** - వర్తింపన్ = ప్రవర్తింప; వలయున్ = వలసినది; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-1013-సీ.| **గృహమందు** - గృహము = గృహము; అందున్ = లో; వర్తించు = వసించు; **గృహమేధులగువారు** - గృహమేధులు = గృహస్తులు; అగు = అయిన; వారు = వారు; **మహితధర్మార్థకామములకొఱకు** - మహిత = గొప్పవి యైన; ధర్మ = ధర్మము; అర్థ = అర్థము; కామముల = కామముల; కొఱకున్ = కొరకు; **సంప్రీతులగుచుఁదత్సాధనానుష్ఠాననిరతులై** - సంప్రీతులు = మిక్కిలి కోరుతున్నవారు; అగుచున్ = అవుతూ; తత్ = వానిని; సాధనా = సాధించుటకైనవి; అనుష్ఠాన = చేయుటలో; నిరతులు = నిష్టకలవారు; ఐ = అయ్యి; **వేదనిర్ణీతభూరిభగవత్సుధర్మ** - వేద = వేదములందు; నిర్ణీత = నిర్ణయింప బడిన ప్రకారము; భూరి = అత్యధికమైన; భగవత్ = భగవంతునివి యైన; సు = మంచి; ధర్మ = ధర్మముల వర్తనము; **తద్భక్తి** - తత్ = వాని పై; భక్తి = భక్తి యందు; **పరాఙ్ముఖులై** - పరాఙ్ముఖులు = విముఖులు; ఐ = అయ్యి; **దేవగణములననుదినంబు** - దేవ = దేవతల; గణములన్ = సమూహములను; అనుదినంబున్ = ప్రతినిత్యము; భజియించుచును = పూజించుచును; **భక్తిఁబైత్రుకర్మముల్** - భక్తిన్ = భక్తిగా; పైత్ర = పితృ; కర్మముల్ = కర్మలు; **సేయుచునెప్పుడు** - సేయుచున్ = చేస్తూ; ఎప్పుడున్ = ఎల్లప్పుడును; **శిష్టచరితులగుచుఁదగ** - శిష్ట = పెద్దలు యొక్క ; చరితులున్ = ప్రవర్తన కలవారు; అగుచున్ = అవుతూ; తగన్ = అవశ్యము;

3-1013.1-తే.| దేవపిత్రుసువ్రతాఢ్యులయిన - దేవ = దేవతల; పితృ = పితృదేవతల; సు = మంచిగ; వ్రత = పూజించుటలో; ఆఢ్యులు = గొప్పదనము కలవారు; అయిన = అయిన; కామ్యచిత్తులు - కామ్య = కోరికలందు; చిత్తులు = మనస్సు కలవారు; ధూమాదిగతులఁజంద్రలోకమునకుజెంది - ధూమ = పొగ; ఆది = మొదలైన వాని; గతులన్ = విధములుగా; చంద్రలోకమున్ = చంద్రలోకమున; కున్ = కు; చెంది = వెళ్ళి; పుణ్యంబు - పుణ్యంబున్ = (చేసిన) పుణ్యము; లుప్తమయిన - లుప్తము = లోపించినది; అయినన్ = అవ్వగా; మరలివత్తురు - మరలి = వెనుకకు మరలి; వత్తురు = వచ్చెదరు; భువికి - భువికిన్ = భూమికి; జన్మంబునొంద - జన్మంబున్ = (పునర్) జన్మమును; పొందన్ = పొందుటకు;

3-1014-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-1015-తే.| ప్రవిమలానంతభోగితల్పంబునందు - ప్రవిమల = మిక్కిలి స్వచ్ఛమైనవాడు; అనంత = అనంతుడు అనెడి; భోగి = సర్ప; తల్పంబున్ = శయ్య; అందున్ = పైన; యోగనిద్రాళుపై - యోగనిద్రా = యోగనిద్రను; ఆళువు = చెందినవాడు; ఐ = అయ్యి; హరి = నారాయణుడు; యున్నవేళనఖిలలోకంబులును - ఉన్న = ఉన్నట్టి; వేళన్ = సమయమున; అఖిల = సమస్తమైన; లోకంబులునున్ = లోకములును; విలయంబునొందునట్టి - విలయంబున్ = ప్రళయమును; పొందున్ = పొందును; అట్టి = అటువంటి; సర్వేశ్వరునిగూర్చి - సర్వేశ్వరుని = భగవంతుని; గూర్చి = గురించి; యలఘుమతులు - అలఘు = గొప్ప; మతులు = వారు;

3-1016-మ.| పరికింపన్ = పరిశీలించిచూసిన; నిజభక్తియుక్తిగరిమంబాటిల్లు - నిజ = తన; భక్తి = భక్తితో; యుక్తిన్ = కూడినది యైన; గరిమన్ = గొప్పదనము; పాటిల్లున్ = కలిగి ఉందురు; పంకేరుహోదరవిన్యస్త - పంకేరుహోదర = విష్ణుమూర్తి యందు {పంకేరుహోదరుడు - పంకేరుహము (పద్మము) ఉదరమున కలవాడు , విష్ణువు}; విన్యస్త = సమర్పించబడిన; సమస్తధర్మముల - సమస్త = సమస్తమైన; ధర్మములన్ = ధర్మములతో; శాంతస్వాంతులై - శాంత = శాంతమైన; స్వాంతులు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; సంగముంబరివర్జించి - సంగమున్ = తగులములను; పరివర్జించి = పూర్తిగా వదిలేసి; విశుద్ధచిత్తులగుచుంబంకేజపత్రేక్షణేతరధర్మైకనివృత్తులై - విశుద్ధ = మిక్కిలి స్వచ్ఛమైన; చిత్తులు = మనస్సుకలవారు; అగుచున్ = అవుతూ; పంకేజపత్రేక్షణ = నారాయణునికి {పంకేజపత్రేక్షణుడు - పంకేజము (పద్మము) యొక్క పత్ర (రేకు) ల వంటి కన్నులు ఉన్నవాడు , విష్ణువు}; ఇతర = ఇతరమైన; ధర్మ = ధర్మములు; ఏక = సమస్తము నుండి; నివృత్తులు = దూరముగ ఉండువారు; ఐ = అయ్యి; సతతమున్ = నిత్యము; దైత్యారిఁజింతించుచున్ - దైత్యారిన్ = విష్ణుమూర్తినే {దైత్యారి - దైత్యులు (రాక్షసుల)కు అరి (శత్రువు), విష్ణువు}; చింతించుచున్ = స్మరిస్తూ;

3-1017-సీ.| మఱియునహంకారమమకారశూన్యులై - మఱియున్ = ఇంకను; అహంకార = అహంకారము, నేను అను భావము; మమకార = మమకారములు, నాది అను భావములు; శూన్యులు = లేనివారు; ఐ = అయ్యి; యర్థి - అర్థిన్ = కోరి; వర్తించుచునర్చిరాదిమార్గగతుండును - వర్తించుచున్ = ప్రవర్తిస్తూ; అర్చి = వెలుగును; ఆది = గుర్తుగాకల; మార్గ =

మార్గముల వెంట; గతుండున్ = వెళ్ళువాడును; **మహనీయచరితుండు** - మహనీయ = గొప్ప; చరితుండు = వర్తనలు కలవాడును; **విశ్వతోముఖుఁడును** - విశ్వతః = అత్యధికమైన; ముఖుడును = ప్రయత్న శీలియును; **విమలయశుఁడు** - విమల = స్వచ్ఛమైన; యశుడు = కీర్తికలవాడును; **జగదుద్భవ స్థాన సంహారకారణుం డవ్యయుం డజుఁడుఁ బరాపరుండుఁ బురుషోత్తముఁడు** - జగత్ = విశ్వముల యొక్క ; ఉద్భవ = సృష్టి; స్థాన = స్థితి; సంహార = లయ; కారణుండున్ = కారకుడు; అవ్యయుండున్ = నాశము లేనివాడును; అజుడున్ = పుట్టుకలేనివాడును; పరాపరుండున్ = పరము అపరము తానే అయినవాడు ; పురుషోత్తముండు = పురుషులలో ఉత్తనుడు; **నవపుండరీకాక్షుండునైన** - నవపుండరీకాక్షుండు = నవకమైన పద్మముల వంటి కన్నులు ఉన్నవాడును ; **సర్వేశ్వరునందుబొంది** - సర్వేశ్వరున్ = భగవంతుని; అందున్ = అందు; పొంది = పొంది;

3-1017.1-తే.| **మానితాపునరావృత్తి** - మానిత = పూజనీయమైన; అపునరావృత్తి = వెనుకకు తిరిగి రానక్కరలేని; **మార్గమయిన** - మార్గమునన్ = మార్గమున; **ప్రవిమలానందతేజోవిరాజమాన** - ప్రవిమల = అతిస్వచ్ఛమైన; ఆనంద = ఆనందము; తేజస్ = తేజస్సులతో; విరాజమాన = విరాజిల్లుతున్న; **దివ్యపదమున** - దివ్య = దివ్యమైన; పదమునన్ = లోకమున; సుఖియించు = సుఖముగ ఉండెడి; ధీరమతులు = జ్ఞాన మనస్కులు; **మరలిరారెన్నఁటికిని** - మరలి = వెనుకకుతిరిగి; రారు = రారు; ఎన్నటికిని = ఎప్పటికిని; **జన్మములఁబొంద** - జన్మములన్ = జన్మలను; పొందన్ = పొందుటకు;

3-1018-వ.| **మఱియుఁబరమేశ్వరదృష్టిచే** - మఱియున్ = ఇంకను; పరమేశ్వర = పరమేశ్వరుడు అను; దృష్టి = దృష్టి; చేన్ = చేత; **హిరణ్యగర్భునుపాసించువారు** - హిరణ్యగర్భున్ = బ్రహ్మదేవుని; ఉపాసించు = సేవించెడి; వారు = వారు; సత్యలోకంబున = సత్యలోకమున; **ద్విపరార్థావసానంబగు** - ద్వి = రెండు; పరార్థ = పరార్థముల; అవసానంబున్ = చివరది; అగు = అయిన; **ప్రళయంబుదనుకఁబరుండగు** - ప్రళయంబున్ = ప్రళయము; దనుక = వరకు; పరుండు = పరుడు; అగు = అయిన; **చతురాననుంబరమాత్మరూపంబున** - చతురాననున్ = బ్రహ్మదేవుని {చతురాననుడు - చతుర (నాలుగు, 4) ఆననములు (ముఖములు) కలవాడు, బ్రహ్మదేవుడు}; పరమాత్మ = పరమాత్మ; రూపంబునన్ = రూపములో; **ధ్యానంబుసేయుచునుండి** - ధ్యానంబున్ = ధ్యానము; చేయుచున్ = చేస్తూ; ఉండి = ఉండి; **పృథివ్యాప్తేజోవాయ్వాకాశమానసేంద్రియశబ్దాది** - పృథివి = పృథ్వి; అప్పు = నీరు; తేజస్ = తేజస్సు; వాయ్వు = వాయువు; ఆకాశ = ఆకాశములు; మానస = మనస్సు; ఇంద్రియ = ఇంద్రియములు; శబ్దాది = తన్మాత్తలు; **భూతాదులతోడంగూడ** - భూత = భూతములు; ఆదులు = మొదలగువాని; తోడన్ = తోటి; కూడ = కూడా; **లోకంబునుబ్రకృతియందు** - లోకంబునున్ = లోకమును; ప్రకృతి = ప్రకృతి; అందున్ = అందు; **లీనంబుసేయ** - లీనంబున్ = లీనము; చేయన్ = చేయగా; సర్వేశ్వరుండు = భగవంతుడు; **సకలసంహర్త** - సకల = సమస్తమును; సంహర్త = సంహరించువాడు; **యగు** - అగు = అయిన; **సమయంబున** - సమయంబునన్ = సమయములో; **గతాభిమానంబులుగలిగి** - గత = విడిచిన; అభిమానంబులున్ = అభిమానములు; కలిగి = ఉండి; **బ్రహ్మలోకవాసులగునాత్మలు** - బ్రహ్మలోక = బ్రహ్మలోకమునందలి; వాసులు = నివాసులు; అగు = అగు; ఆత్మలు =

ఆత్మలు; బ్రహ్మతోడంగూడి - బ్రహ్మ = బ్రహ్మదేవుని; తోడన్ = తోటి; కూడి = కూడి; పరమానందరూపుండును - పరమ = అతీతమైన; ఆనంద = ఆనందము యొక్క; రూపుండును = రూపముగ కలవాడును; సర్వోత్కృష్టుండుననగు - సర్వ = సమస్తమైన విధములుగను; ఉత్కృష్టుండును = శ్రేష్టుడును; అగు = అయిన; పురాణపురుషుంబొందుదురు - పురాణపురుషున్ = పురాతన కాలమునుండియు ఉన్నవానిని; పొందుదురు = పొందెదరు; కావున = అందుచేత; నీవు = నీలు; సర్వభూతహృదయపద్మనివాసుండును - సర్వ = సమస్తమైన; భూత = జీవుల; హృదయ = హృదయము అనెడి; పద్మ = పద్మమున; నివాసుండును = నివసించువాడును; శ్రుతానుభావుండును - శ్రుతానుభావుడును = వినబడుటచే తెలియబడువాడును; నిష్కళంకుడును = మచ్చలేనివాడును; నిరంజనుండును = అసహాయ దర్శనుడును; నిర్ద్వంద్వుండుననగు - నిర్ద్వంద్వుండు = ద్వంద్వములు లేనివాడును; అగు = అయిన; పురుషుని = పురుషుని యొక్క; భావంబుచే - భావంబు = భావము, తలచుట; చేన్ = చేత; శరణంబునొందుమని - శరణంబు = శరణము; పొందుము = పొందుము; అని = అని; చెప్పి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-1019-మ.| సకలస్థావరజంగమప్రతతికించర్చింపఁదానాఢ్యుఁడై - సకల = సమస్తమైన; స్థావర = వృక్షాదులు {స్థావరములు - స్థిరముగ ఒకే స్థలమున ఉండునవి, వృక్షములు మొదలైనవి}; జంగమ = జంత్వాదులు యొక్క {జంగమములు - తిరుగగలవి, జంతువులు మొదలైనవి}; ప్రతతి = విస్తారమున; కిన్ = కును; చర్చింపన్ = పరిశీలించిచూసిన; తాన్ = తానే; ఆఢ్యుడు = నాథుడు; ఐ = అయ్యి; యకలంకశ్రుతిగర్భుండుంబరముండున్ననట్టి - అకలంక = నిర్మలమైన; శ్రుతి = వేదములకు; గర్భుండు = పుట్టుటకు మూలస్థానమైన వాడు ; పరముండు = అతీతమైన వాడును; ఐనట్టి = అయినటువంటి; యీశుండు - ఈశుండు = విష్ణుమూర్తి {ఈశుడు - ప్రభావము చూపగలవాడు, విష్ణువు}; సేవక = సేవకులు అయిన; యోగీంద్రకుమారసిద్ధమునిదేవశ్రేణియోగప్రవర్తకమై - యోగి = యోగులలో; ఇంద్ర = శ్రేష్టులును; కుమార = సనకాదులు {కుమార చతుష్కయము - సనకాదులు, 1సనకుడు 2సనందనుడు 3సనత్కుమారుడు 4సనత్సుజాతుడు}; సిద్ధ = సిద్ధులు; ముని = మునులు; దేవ = దేవతలు యొక్క; శ్రేణి = సమూహముల; యోగ = భక్తి యోగములందు; ప్రవర్తకము = నడపబడునది; ఐ = అయ్యి; తన్ను = తనను; భజింపఁజూపు - భజింపన్ = సేవించగా; చూపున్ = దర్శనమిచ్చును; సగుణబ్రహ్మంబు = గుణములతోకూడిన అంతర్యామిగా; లీలాగతిన్ - లీలా = లీలలు; గతిన్ = వలె;

3-1020-సీ.| అట్టి = అటువంటి; సర్వేశ్వరుండయ్యయికాలంబులందునుదద్గుణవ్యతికరమున - సర్వేశ్వరుండు = నారాయణుడు {సర్వేశ్వరుడు - సర్వులకును ఈశ్వరుడు (ప్రభువు), విష్ణువు}; అయ్యయి = ఆయా; కాలంబులన్ = కాలముల; అందును = లోను; తత్ = ఆయా; గుణ = గుణముల; వ్యతికరమున = సమ్మేళనములతో; జనియించుచుండునీచాడ్పున - జనియించుచున్ = అవతరించుచును; ఉండున్ = ఉండును; ఈ = ఈ; చాడ్పునన్ = విధముననే; ఋషిదేవ - ఋషి = ఋషులు; దేవ = దేవతలు; గణములుదమతమ - గణములు = సమూహములు; తమతమ = తమతమ; కర్మనిర్మితైశ్వర్యపారమేష్ఠ్యములందుఁబురుషత్వమునఁబొంది - కర్మ = కర్మములచే; నిర్మిత = నిర్మింపబడినట్టి; ఐశ్వర్య = ఐశ్వర్యములు; పారమేష్ఠ్యములు = పరమేష్ఠిత్వముల; అందున్ = లోను; పురుషత్వమును = పుట్టుకలను; పొంది =

పొంది; **యధికారములు** - అధికారములున్ = అధికారములను; వహించి = చేపట్టి; వర్తించి = జీవించి; **క్రమ్మఱ** - క్రమ్మఱన్ = మరలి; వత్తురు = వచ్చెదరు; **మఱికొందఱారూఢకర్మానుసారమైన** - మఱికొందఱు = మరికొంతమంది; ఆరూఢ = అధిష్టించిన; కర్మ = కర్మలను; అనుసారము = అనుసరించునది; ఐన = అయినట్టి;

3-1020.1-తే.| **మనములనుగలిగి** - మనములను = సంకల్పములు; కలిగి = కలిగి ఉండి; ధర్మముల = ఆయా ధర్మముల; **యందు** - అందున్ = లో; **శ్రద్ధతోఁగూడి** - శ్రద్ధన్ = శ్రద్ధ; తోన్ = తోటి; కూడి = కలిగి ఉండి; **యప్రతిసిద్ధమైన** - అప్రతిసిద్ధము = విశిష్టము; ఐన = అయిన; **నిత్యనైమిత్తికాచారనిపుణులగుచుఁదగి** - నిత్య = నిత్య కర్మలు; నైమిత్తిక = నిమిత్తమునకైన కర్మలు; ఆచార = ఆచారములు లలో; నిపుణులున్ = నైపుణ్యములు కలవారు; అగుచున్ = అవుతూ; తగిన్ = అవశ్యము; **రజోగుణకలితచిత్తములుగలిగి** - రజోగుణ = రజోగుణములతో; కలిత = కూడిన; చిత్తములు = మనస్సులు; కలిగి = కలిగి ఉండి;

3-1021-వ.| **సకాములై** - సకాములు = కోరికలు కలవారు ; ఐ = అయ్యి; **యింద్రియజయంబులేక** - ఇంద్రియ = ఇంద్రియములను; జయంబున్ = జయింపగలుగుట; లేక = లేక ఉండి; **పితృగణంబులనెల్లప్పుడుఁబూజించుచు** - పితృగణంబులన్ = పిత్రుదేవతలను; ఎల్లప్పుడు = ఎప్పుడును; పూజించుచున్ = పూజిస్తూ; **గృహంబులయందు** - గృహంబులన్ = గృహముల; అందు = లో; వర్తించి = ప్రవర్తిల్లుతూ; **హరిపరాఙ్ముఖులగువారు** - హరి = విష్ణుమూర్తికి; పరాఙ్ముఖులు = విముఖములు; అగు = అయిన; వారున్ = వారు; **త్రైవర్గికపురుషులని** - త్రైవర్గికపురుషులు = త్రైవర్గికపురుషులు {త్రైవర్గములు - ధర్మ అర్థ కామములు మూడును}; అని = అని; చెప్పంబడుదురు = పిలువబడుతారు;

3-1022-చ.| **వినుతగుణోత్తరుండునురువిక్రముఁడైన** - వినుతగుణోత్తరుండున్ = భగవంతుడు {వినుతగుణోత్తరుండు - వినుత (స్థుతింపబడిన) గుణములతో విశిష్టుడు, విష్ణువు}; ఉరువిక్రముండున్ = భగవంతుడు {ఉరువిక్రముండు - ఉరు (అత్యధికమైన) పరాక్రమము కలవాడు , విష్ణువు}; ఐన = అయినట్టి; హరిన్ = నారాయణుని; భజించి = కొలిచి; **తన్మననలసత్కథామృతము** - తత్ = అతని; మననలన్ = స్మరణములును; లసత్ = చక్కటి; కథా = కథలు అనెడి; అమృతమున్ = అమృతమును; **మానుగఁగ్రోలుట** - మానుగ = మనోజ్ఞముగ; గ్రోలుటన్ = తాగుట; మాని = మానేసి; దుష్కథల్ = చెడ్డకథలను; విని = విని; **ముదమందుచుందురు** - ముదమున్ = సంతోషమును; అందుచున్ = పొందుతూ; ఉందురు = ఉండెదరు; **వివేకవిహీనతనూరఁబంది** - వివేక = వివేకము; విహీనతన్ = మిక్కిలిగ క్షీణించుటచే; ఊరబంది = ఊర పంది; **యాత్మను** - ఆత్మను = మనస్పూర్తిగ; **మధురాజ్యభక్ష్యములు** - మధుర = రుతికరమైన; ఆజ్య = నేతి; భక్ష్యములున్ = పిండి వంటలను; మాని = వదిలేసి; **పురీషముకేగుచాడ్పునన్** - పురీషమున్ = మలమున; కున్ = కు; ఏగు = వెళ్ళు; చాడ్పునన్ = విధముగ;

3-1023-చ.| అలవడ = తగిన; **ధూమమార్గగతులై** - ధూమ = పొగ; మార్గ = దారిలలో; గతులు = వెళ్ళు వారు; ఐ = అయ్యి; **పితృలోకముఁబొంది** - పితృలోకమున్ = పితృలోకములను; పొంది = పొందినవారై; **పుణ్యముంబొలిసినవారుదొంటి** - పుణ్యమున్ = చేసుకొన్న పుణ్యము; పొరసినన్ = వ్యయమైపోగా; వారున్ = వారు; తొంటిన్ = పూర్వపు;

తమపుత్రులకుందగఁదాము - తమ = తమ యొక్క; పుత్రులకున్ = సంతానమునకు; తగన్ = అవశ్యము; తాము = తాము; పుట్టి = పుట్టి; విహ్వాలమతి - విహ్వాల = భయముచే స్వాధీనము తప్పిన ; మతి = మనస్సులతో; గర్భగోళపతనాది - గర్భ = గర్భము అనెడి; గోళ = గోళములో; పతన = పడుట; ఆది = మొదలు; పరేతధరాగతాంతమై - పరేత = స్మశాన; ధరా = భూమికి; గత = పోవు; అంతమై = పర్యంతము; వెలసిన = కలిగిన; కర్మమిందనుభవింతురుగావున - కర్మమున్ = కర్మఫలములను; ఇందున్ = ఇక్కడే; అనుభవింతురు = అనుభవించెదరు; కావునన్ = అందుచేత; నీవు - నీవున్ = నీవు; భామినీ = తల్లీ {భామిని - స్త్రీ};

3-1024-క.| విను = వినుము; సర్వభావములఁబరమునిననఘుననంతునీశుఁబురుషోత్తము - సర్వ = అన్ని; భావములన్ = రకములుగను; పరమునిన్ = విష్ణుమూర్తిని {పరము - సమస్తమునకు అతీతమైనవాడు, విష్ణువు}; అనఘున్ = విష్ణుమూర్తిని {అనఘుడు - పాపములు లేనివాడు, విష్ణువు}; అనంతున్ = విష్ణుమూర్తిని {అనంతుడు - అంతములేని వాడు, విష్ణువు}; ఈశున్ = విష్ణుమూర్తిని {ఈశుడు - ప్రభుత్వము కలవాడు, విష్ణువు}; పురుషోత్తమున్ = విష్ణుమూర్తిని {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు, విష్ణువు}; సన్మనమున - సత్ = మంచి; మనమునన్ = మనస్సుతోటి; భజియింపుము = కొలువుము; ముదమునఁబునరావృత్తిలేని - ముదమునన్ = సంతోషముతో; పునరన్ = మరల; ఆవృత్తి = వచ్చెడిది; లేని = లేనట్టి; ముక్తి - ముక్తిన్ = ముక్తి; లభించున్ = లభ్యమగును;

3-1025-వ.| అనిచెప్పి - అని = అని; చెప్పి = చెప్పి; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; భగవంతుండగు - భగవంతుండు = గోవిందుడు {భగవంతుడు - విశ్వమునకు భగము (పుట్టుకకు స్థానము) అయినవాడు, విష్ణువు}; అగు = అయిన; వాసుదేవుని = గోవిందుని {వాసుదేవుడు - సర్వభూతములందును అంతర్యామిగా వసించువాడు, విష్ణువు}; యందుంబ్రయుక్తంబగు - అందున్ = అందు; ప్రయుక్తంబు = ప్రయోగింపబడినది; అగు = అయిన; భక్తియోగంబు - భక్తియోగంబ = భక్తయోగము మాత్రమే; బ్రహ్మసాక్షాత్కారసాధనంబులగు - బ్రహ్మ = పరబ్రహ్మ {పరబ్రహ్మ - సర్వాతీతమైన విశ్వకారణభూతుడు, విష్ణువు}; సాక్షాత్కార = సాక్షాత్కారమునకు; సాధనంబులు = పనిముట్లు {సాధనంబులు - సాధించుటకు ఉపయోగపడునవి, పనిముట్లు}; అగు = అయిన; వైరాగ్యజ్ఞానంబులంజేయు - వైరాగ్య = వైరాగ్యము; జ్ఞానంబులన్ = జ్ఞానములను; చేయున్ = కలుగజేయును; అట్టి = అటువంటి; భగవద్భక్తియుక్తంబైన - భగవద్భక్తి = భగవద్భక్తికి; యుక్తంబు = తగినట్టిది; ఐన = అయిన; చిత్తంబింద్రియవృత్తులచే - చిత్తంబు = మనస్సు; ఇంద్రియ = ఇంద్రియముల; వృత్తుల్ = ప్రవృత్తుల; చేన్ = వలన; సమంబులగునర్థంబులందు - సమంబులు = సమత్వముకలది; అగు = అగును; అర్థంబులు = ప్రయోజనములు; అందున్ = ఎడల; వైషమ్యంబునుబ్రియాప్రియంబులునులేక - వైషమ్యంబునున్ = భేదభావములు; ప్రియా = ప్రియభావములు; అప్రియంబులును = అప్రియభావములును; లేక = లేకుండగ; నిస్సంగంబు - నిస్సంగంబున్ = తగులములులేనిదియును; సమదర్శనంబు - సమదర్శనంబును = సమదృష్టియును; హేయోపాదేయవిరహితంబునై - హేయ = ఏవగింపులును; ఉపాదేయ = ఇష్టపడుటలు; విరహితంబున్ = లేకుండుటయును; ఐ = అయ్యి; యారూఢంబైన - ఆరూఢంబున్ = అరోపించుకొన్నది; ఐన = అయిన; యాత్మపదంబునాత్మచేఁజూచుచుండు - ఆత్మపదంబున్ =

ఆత్మస్థితిని; ఆత్మ = మనస్సు; చేన్ = వలన; చూచుచుండు = దర్శించుచుండును; జ్ఞానపురుషుండునుబరబ్రహ్మంబునుబరమాత్ముండునునీశ్వరుండునునగు - జ్ఞానపురుషుండును = వాసుదేవుడు {జ్ఞానపురుషుండు - జ్ఞానమే పురుషరూపము అయినవాడు, విష్ణువు}; పరబ్రహ్మంబును = వాసుదేవుడు {పరబ్రహ్మంబు - అత్యుత్తమ బ్రహ్మము, విష్ణువు}; పరమాత్ముండును = వాసుదేవుడు {పరమాత్ముండు - అతీతమైన ఆత్మ ఐనవాడు, విష్ణువు}; ఈశ్వరుండును = వాసుదేవుడు {ఈశ్వరుండు - ఈశత్వము కలవాడు, విష్ణువు}; అగు = అయిన; పరమపురుషుండేకరూపంబుగలిగి - పరమపురుషుండు = వాసుదేవుడు {పరమపురుషుడు - అతీతమైన పురుషత్వము కలవాడు, విష్ణువు}; ఏక = సమస్తమును తానైన; రూపంబున్ = స్వరూపమును; కలిగి = కలిగి; యుండియు - ఉండియున్ = ఉండియును; దృశ్యద్రష్టృకరణంబులచేతంబృథగ్భావంబుబొందుచుండు - దృశ్య = చూడబడునదియును; ద్రష్ట = చూచువాడును; కరణంబుల్ = ఇంద్రియములును; చేతన్ = వలన; పృథగ్భావంబున్ = వేరగు భావమును; పొందుచున్ = పొందుతూ; ఉండును = ఉండును; ఇదియ = ఇదే; యోగికి - యోగి = యోగి; కిన్ = కి; సమగ్రంబగు - సమగ్రంబున్ = పరిపూర్ణము; అగు = అయిన; యోగంబునంజేసి - యోగంబునన్ = యోగసాధనము; చేసి = వలన; ప్రాప్యంబగు - ప్రాప్యంబున్ = పొందదగినది; అగున్ = అయ్యెడి; ఫలంబు - ఫలంబున్ = ఫలితము; కావున = అందుచేత; విషయవిముఖంబులగునింద్రియంబులచేత - విషయ = ఇంద్రియార్థముల నుండి; విముఖంబులున్ = మరలినవి; అగు = అయిన; ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; చేతన్ = వలన; జ్ఞానరూపంబును - జ్ఞాన = జ్ఞానము యొక్క; రూపంబును = స్వరూపమును; హేయగుణరహితంబునునగు - హేయ = ఏవగించుకొను; గుణ = గుణములు; రహితంబును = లేనిదియును; అగు = అయిన; బ్రహ్మంబు - బ్రహ్మంబున్ = బ్రహ్మము; మనోవిభ్రాంతింజేసి - మనస్ = మనస్సు యొక్క; విభ్రాంతిన్ = చలించుటలు; చేసి = వలన; శబ్దాదిధర్మంబగునర్థరూపంబునందోఁచు - శబ్దాది = శబ్దము మొదలైన ; ధర్మంబున్ = ధర్మములు; అగు = అయిన; అర్థ = ప్రయోజనముల; రూపంబునన్ = రూపములలో; తోచున్ = తోచును, గ్రహింపబడును; అది = అది; యెట్టులర్థాకారంబునందోఁచునని - ఎట్టుల = ఏ విధముగా ; అర్థ = ప్రయోజనముల; ఆకారంబునన్ = స్వరూపములో; తోచున్ = తోచును, గ్రహింపబడును; అని = అని; యడిగితివేనినహంకారంబు - అడిగితివి = అడిగిన; ఏని = అట్లయితే; గుణరూపంబునంజేసి - గుణ = గుణముల; రూపంబునన్ = రూపముల; చేసి = వలన; త్రివిధంబును - త్రి = మూడు (3) {త్రిగుణములు - 1సత్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; విధంబునున్ = విధములును; భూతరూపంబునంబంచవిధంబునునింద్రియరూపంబుననేకాదశవిధంబునునై - భూత = భూతముల; రూపంబునన్ = రూపములో; పంచ = అయిదు (5) {పంచభూతములు - 1ఆకాశము 2తేజస్సు 3వాయువు 4జలము 5పృథ్వి}; విధంబునున్ = విధములుగను; ఇంద్రియ = ఇంద్రియముల; రూపంబునన్ = రూపములలో; ఏకాదశ = ఇరవైయొక్క (11) {ఏకాదశేంద్రియములు - పంచజ్ఞానేంద్రియములును, 1కన్నులు 2ముక్కు 3చెవులు 4నాలుక 5చర్మము పంచకర్మేంద్రియములు, 6కాళ్ళు 7చేతులు 8వాక్కు 9పాయువు 10ఉపస్థు మరియును 11మనస్సు}; విధంబునున్ = విధములుగను; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; జీవరూపుండగు - జీవ = జీవుని; రూపుండు = రూపము కలవాడు; అగు = అయిన; విరాట్పురుషుండు = విష్ణుమూర్తి {విరాట్పురుషుడు - విశ్వమేస్వరూపమైనవాడు, విష్ణువు}; జీవవిగ్రహంబైన - జీవవిగ్రహంబు = సజీవమైనరూపమును; ఐన = అయిన; యండంబగు - అండంబు = అండము; అగు

= అయిన; జగంబునందోఁచుచుండు - జగంబునన్ = విశ్వములో; తోఁచుచున్ = తోఁచుచును, గ్రహింపబడుచును; ఉండు = ఉండును; దీని - దీనిన్ = దీనిని; శ్రద్ధాయుక్తంబయిన - శ్రద్ధా = శ్రద్ధతో; యుక్తంబున్ = కూడినది; అయిన = అయిన; భక్తిచేత - భక్తి = భక్తి; చేతన్ = చేతను; యోగాభ్యాసంబునంజేసి - యోగ = యోగమును; అభ్యాసంబునన్ = సాధనచేయుట; చేసి = వలనను; సమాహితమనస్కుండై - సమాహిత = కూడగట్టుకొన్న; మనస్కుండు = మనస్సు కలవాడు; ఐ = అయ్యి; నిస్సంగత్వంబున - నిస్సంగత్వంబునన్ = సర్వవిధ సంగములు వదలుటచే ; విరక్తుండైన - విరక్తుండు = వైరాగ్యము కలవాడు; ఐన = అయిన; వాడు = వాడు; పొడగనుచుండు - పొడగనుచున్ = దర్శించుచున్; ఉండు = ఉండును; అది = అది; యంతయు - అంతయున్ = అంతయును; బుధజనపూజనీయచరిత్రవుగావున - బుధ = జ్ఞానులు అయిన ; జన = జనములచే; పూజనీయ = పూజింప తగిన; చరిత్రవు = వర్తనలు కలామెవు; కావునన్ = కనుక; నీకుంజెప్పితి - నీకున్ = నీకు; చెప్పితిన్ = చెప్పితిని; సర్వయోగసంప్రాప్యుండగు - సర్వ = సర్వవిధములు అయిన; యోగ = యోగసాధనములచేతను; ప్రాప్యుండు = పొందదగినవాడు; అగు = అయిన; నిర్గుణుండు = గుణరహితుడు; భగవంతుండని - భగవంతుండు = విష్ణుమూర్తి; అని = అని; చెప్పిన = చెప్పినట్టి; జ్ఞానయోగంబును = జ్ఞానయోగమును; మదీయభక్తియోగంబునునను - మదీయ = నా యొక్క ; భక్తియోగంబునున్ = భక్తియోగమును; అను = అనెడి; రెండునొకటియ - రెండున్ = రెండును (2); ఒకటియ = ఒకటే (1); యింద్రియంబులు - ఇంద్రియంబులు = ఇంద్రియములు; భిన్నరూపంబులుగావుననేక - భిన్న = విభిన్నమైన; రూపంబులున్ = రూపములు కలవి; కావునన్ = కనుక; అనేక = అనేకమైన; రూపంబయిన - రూపంబు = రూపములు కలది ; అయిన = అయినట్టి; యర్థంబనేకవిధంబులగునట్లేకంబగు - అర్థంబ = ఇంద్రియార్థము మాత్రము; ఏక = ఒకే; విధంబున్ = విధమైనది; అగున్ = అగును; అట్లే = ఆ విధముగనే; ఏకంబున్ = ఏకమే; అగు = అయిన; బ్రహ్మంబనేకవిధంబులుగఁదోఁచు - బ్రహ్మంబున్ = బ్రహ్మము కూడ; అనేక = అనేకమైన; విధంబులన్ = విధములుగా; తోఁచున్ = తోఁచును, గ్రహింపబడును; మఱియును = ఇంకను;

3-1026-సీ.| అంబ = తల్లీ; నారాయణుండఖిలశాస్త్రములను - నారాయణుండు = భగవంతుడు {నారాయణుడు - నారము (నీరు)లు అందు వసించువాడు , విష్ణువు}; అఖిల = సమస్తమైన; శాస్త్రములనున్ = శాస్త్రముల వలనను; సమధికానుష్ఠితసవనతీర్థదర్శన - సమధిక = సమృద్ధిగా; అనుష్ఠిత = అనుష్ఠానములు; సవన = యాగములు; తీర్థదర్శన = తీర్థయాత్రలు; జపతపోధ్యయనయోగక్రియా - జప = జపములు; తపస్ = తపస్సులు; అధ్యయన = అధ్యయనములు; యోగక్రియా = యోగక్రియలు; దానకర్మంబులఁగానఁబడక - దాన = దానములు; కర్మంబులన్ = కర్మలును వలనను; కానబడక = కనబడక; యేచినమనము - ఏచిన = విజృంభించిన; మనమున్ = మనస్సు; బాహ్యేంద్రియంబుల - బాహ్య = బహిర్ముఖంబులు అయిన; ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; గెల్చి = జయించి; సకలకర్మత్యాగసరణినొప్పి - సకల = సమస్తమైన; కర్మ = కర్మములను; త్యాగ = త్యజించు; సరణిన్ = విధముగా; ఒప్పి = ఒప్పుగా ఉండి; తలకొని = పూనుకొని; యాత్మతత్త్వజ్ఞానమునమించి - ఆత్మ = ఆత్మ; తత్త్వ = తత్త్వము యొక్క; జ్ఞానమునన్ = జ్ఞానమును; మించి = పెంచుకొని; యుడుగక - ఉడుగక = వదలని; వైరాగ్యయుక్తిఁదనరి - వైరాగ్య = వైరాగ్యమునందలి; యుక్తిన్ = నేర్పులో; తనరి = అతిశయించి;

3-1026.1-తే.| మహితఫలసంగరహితధర్మమునఁదనరునట్టి - మహిత = గొప్పదైన; ఫల = ఫలితములతో; సంగ = తగులము; రహిత = లేని; ధర్మమునన్ = ధర్మమునందు; తనరున్ = అతిశయించెడి; అట్టి = అటువంటి; పురుషుండుదలపోయనఖిలహేయగుణములనుఁబాసి - పురుషుండు = పురుషుడు; తలపోయన్ = పరిశీలించిన; సకల = సమస్తమైన; హేయ = రోయదగిన; గుణములనునున్ = గుణములకు; పాసి = దూరమై; కల్యాణగుణవిశిష్టుఁడైన - కల్యాణ = శుభమైన; గుణ = గుణములు; విశిష్టుడు = విశిష్టముగ కలవాడు; ఐన = అయిన; హరినొందుఁబరమాత్మునసఘుఁడగుచు - హరిన్ = భగవంతుని; పొందున్ = చెందును; పరమాత్మున్ = పరమాత్ముని; అనఘుడు = పుణ్యుడు; అగుచున్ = అవుతూ;

3-1027-వ.| అదిగావున - అదిగావునన్ = అందుచేత; నీకుంజతుర్విధభక్తియోగప్రకారంబుఁదేటపడఁనెఱింగించింతి - నీకున్ = నీకు; చతుర్ = నాలుగు (4) {చతుర్విధభక్తియోగములు - 1ఆర్తునకైనభక్తియోగము 2జిజ్ఞాసువుకైనభక్తియోగము 3అర్థార్థికైనభక్తియోగము 4జ్ఞానికైనభక్తియోగము}; విధ = విధములైన; భక్తియోగ = భక్తియోగముల; ప్రకారంబున్ = విధములను; తేటపడగన్ = తేటతెల్లమగునట్లు; ఎఱింగించితిన్ = తెలిపితిని; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; కామరూపయగు - కామ = కోరికల; రూప = రూపమైనది; అగు = అయిన; మదీయగతి - మదీయ = నా యొక్క ; గతి = వర్తనము; జంతువుల - జంతువులన్ = జీవుల; యందునుత్పత్తివినాశరూపంబులనుండునవిద్యాకర్మనిర్మితంబులైన - అందున్ = లో; ఉత్పత్తి = జనన; వినాశ = మరణ; రూపంబులన్ = రూపములలో; ఉండున్ = ఉండును; అవిద్యా = అవిద్యతో కూడిన; కర్మ = కర్మములచే; నిర్మితంబులు = నిర్మిపబడినవి; ఐన = అయిన; జీవునిగతులనేక - జీవుని = జీవుని; గతులు = వర్తనలు; అనేక = అనేకమైన; ప్రకారంబులై - ప్రకారంబులన్ = విధములు; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; అదియు - అదియున్ = అదికూడ; జీవాత్మ = జీవాత్మ; వాని = వాని; యందుంబ్రవర్తించి - అందున్ = లో; ప్రవర్తించి = ప్రవర్తించుటచే; యాత్మగతి - ఆత్మగతి = ఆత్మగతి; యిట్టిదని - ఇట్టిది = ఇటువంటిది; అని = అని; యెఱుంగక - ఎఱుంగక = తెలియక; యుండునని - ఉండున్ = ఉండును; అని = అని; చెప్పి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; ఇట్టి = ఇటువంటి; యతిరహస్యంబగు - అతి = పరమ; రహస్యంబున్ = రహస్యమైనది, దాచుకొనదగినది; అగు = అయిన; సాంఖ్యయోగప్రకారంబు - సాంఖ్యయోగ = సాంఖ్యయోగము; ప్రకారంబున్ = విధానమును; ఖలునకునవినీతునకు - ఖలునకున్ = దుర్జనునికిని; అవినీతునకునున్ = అణకువలేనివానికిని; జడునకు - జడునకున్ = తెలివితక్కువవానికిని; దురాచారునకు - దురాచారునకున్ = చెడువర్తనలుకలవానికిని; డాంబికునకునింద్రియలోలునకుఁబుత్రదారాగారాద్యంత్యతాసక్తచిత్తునకు - డాంబికునకున్ = గర్వము కలవానికిని; ఇంద్రియలోలునకున్ = ఇంద్రియములకు వశుడై చరించు వానికిని; పుత్ర = పుత్రుల; దార = భార్య; ఆగార = ఇల్లు; ఆది = మొదలైనవాని యందు; అత్యంత = మిక్కిలి; ఆసక్త = తగులము కల, ఆపేక్ష కల; చిత్తునన్ = మనస్సు కలవాని; కున్ = కిని; భగవద్భక్తిహీనునకు - భగవత్ = భగవంతుని ఎడ; భక్తి = భక్తి; హీనున్ = లేనివాని; కున్ = కిని; విష్ణుదాసుల - విష్ణు = విష్ణుమూర్తి యొక్క; దాసుల = సేవాపరాయణుల; యందు - అందున్ = ఎడల;

**ద్వేషపడువానికినుపదేశింపవలవదు** - ద్వేష = ద్వేషము; పడు = చెందు; వానికిన్ = వానికిని; ఉపదేశింప = చెప్పుట; వలవదు = వద్దేవద్దు; **శ్రద్ధాసంపన్నుండును** - శ్రద్ధా = శ్రద్ధ అనెడి; సంపన్నుండును = సంపద కలవాడును; భక్తుండును = భక్తి కలవాడును; **వినీతుండునునసూయారహితుండును** - వినీతుండను = వినయము కలవాడును; అసూయా = అసూయ; రహితుండును = లేనివాడును; **సర్వభూతమిత్రుండును** - సర్వ = సమస్తమైన; భూత = జీవులకును; మిత్రుండును = మిత్రుడును; **శుశ్రూషాభిరతుండును** - శుశ్రూష = వినవలెనని; అభిరతుండును = మిక్కిలి సంకల్పము కలవాడును; **బాహ్యార్థజాతవిరక్తుండును** - బాహ్య = బయటి ప్రపంచప ; అర్థ = విషయములందు; జాత = కలిగిన; విరక్తుండును = విరక్తి కలవాడును; **శాంతచిత్తుండును** - శాంత = ప్రశాంతమైన; చిత్తుండును = మనస్సు కలవాడును; నిర్మత్సరుండును = మత్సరము లేనివాడును; **శుద్ధాత్ముండును** - శుద్ధ = స్వచ్ఛమైన; ఆత్ముండును = ఆత్మకలవాడును; **మద్భక్తుండునునగు నధికారికి నుపదేశింపనర్హంబగు** - మత్ = నా యొక్క ; భక్తుండును = భక్తుడును; అగు = అయిన; అధికారి = యోగ్యున; కిన్ = కు; ఉపదేశింపన్ = ఉపదేశించుటకు; అర్హంబున్ = తగినది; అగున్ = అయి ఉండును; ఈ = ఈ; **యుపాఖ్యానంబే** - ఉపాఖ్యానంబున్ = ఉపాఖ్యానమును; ఏ = ఏ; **పురుషుండేనిఁబతివ్రతయగునుత్తమాంగనయేని** - పురుషుండున్ = పురుషుడు; ఏని = కాని; పతివ్రత = పతివ్రత; అగున్ = అయిన; ఉత్తమ = శ్రేష్టమైన; అంగన = స్త్రీ {అంగన - మంచి అంగ సౌష్టవము కలామె, స్త్రీ}; ఏని = కాని; **శ్రద్ధాభక్తులుగలిగి** - శ్రద్ధా = శ్రద్ధయును; భక్తులు = భక్తియును; కలిగి = కలిగి ఉండి; **మదర్పితచిత్తంబునన్** - మత్ = నాకు; అర్పిత = అర్పింపబడిన; చిత్తంబునన్ = మనస్సుతో; **వినుఁబఠియించునట్టి** - వినున్ = వినినను; పఠియించున్ = చదువినను; అట్టి = అటువంటి; పుణ్యాత్ములు = పుణ్యాత్ములు; **మదీయదివ్యస్వరూపంబుఁబ్రాపింతురని** - మదీయ = నా యొక్క ; దివ్య = దివ్యమైన; స్వరూపంబున్ = స్వరూపమును; ప్రాపింతురు = పొందుదురు; అని = అని; చెప్పెను = చెప్పెను; అని = అని; మైత్రేయుండు = మైత్రేయుడు; **విదురునకు** - విదురున్ = విదురుని; కున్ = కి; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; ఈ = ఈ; **ప్రకారంబునంగర్దమదయిత** - ప్రకారంబునన్ = విధముగా; కర్దమ = కర్దముని; దయిత = భార్య; **యైన** - ఐన = అయిన; **దేవహూతిగపిలుని** - దేవహూతి = దేవహూతి; కపిలుని = కపిలుని; **వచనంబులు** - వచనంబులున్ = ఉపదేశములను; విని = విని; **నిర్ముక్తమోహపటల** - నిర్ముక్త = పూర్తిగా విడిచిన; మోహ = మోహముల; పటల = సమూహములుకలామె; **యగుచు** - అగుచున్ = అవుతూ; **సాష్టాంగదండప్రణామంబులాచరించి** - సాష్టాంగదండప్రణామంబులన్ = సాష్టాంగనమస్కారములను {సాష్టాంగదండప్రణామము - కూడగట్టుకొన్న అష్ట (ఎనిమిది 1నుదురు 2కళ్ళు 3ముక్కు 4చెవులు 5 గడ్డము 6రొమ్ము 7ఉదరము 8కాళ్ళు) అంగములతోను దండము (కర్ర) వలె నేలపై పండుకొని చేయు నమస్కారము}; ఆచరించి = చేసి; **తత్త్వవిషయాంకిత** - తత్త్వ = తత్త్వము యొక్క ; విషయ = విషయములు; అంకిత = ఎంచబడినట్టి; **సాంఖ్యజ్ఞానప్రవర్తకంబగు** - సాంఖ్య = సాంఖ్యవేదము నందలి; జ్ఞాన = జ్ఞానము; ప్రవర్తకంబున్ = ప్రవర్తించునట్టి; **స్తోత్రంబుసేయనుపక్రమించి** - స్తోత్రంబున్ = స్తోత్రమును; చేయన్ = చేయుటను; ఉపక్రమించి = ప్రారంభించి; **కపిలునకిట్లనియె** - కపిలున్ = కపిలుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-1028-సీ.| **అనయంబు** - అనయంబున్ = ఎల్లప్పుడును; **వినుమింద్రియార్థమనోమయంబును** - వినుము = వినుము; ఇంద్రియ = ఇంద్రియములచే; అర్థ = గుర్తింపబడునవియును; మనస్ = మనస్సు; మయంబున్ = తో కూడినది; **భూతచయమయంబునునశేషభూరిజగద్బీజభూతంబును** - భూతచయ = పంచ భూతముల సమూహమును; మయంబునున్ = తో కూడినది; అశేష = సమస్తమైన; భూరి = లెక్కించరాని {భూరి - అతి పెద్దసంఖ్య 1 తరువాత 34 సున్నాలు ఉండు సంఖ్య }; జగత్ = లోకముల మహా సృష్టికి; బీజ = విత్తనము; భూతంబునున్ = వంటిదియును; **గుణప్రవాహకారణమును** - గుణ = గుణముల; ప్రవాహ = వ్యాప్తికి; కారణమును = కారణమైనదియును; వలను = నేర్పుతో; మెఱయు = ప్రకాశించునదియును; **నారాయణాభిఖ్యనాఁగల** - నారాయణ = నారాయణుడు అని; అభి = చక్కని; ఆఖ్యన్ = పేరు; నాన్ = తెలియబడుట; కల = కలిగినట్టి; భవదీయ = నీ యొక్క; **దివ్యమంగళమూర్తిఁదేజరిల్లు** - దివ్య = దివ్యమైన; మంగళ = శుభకరమైన; మూర్తిన్ = స్వరూపముతో; తేజరిల్లు = అతిశయించు; **చారుభవద్గర్భసంజాతుఁడగునట్టి** - చారు = అందమైన; భవత్ = నీ యొక్క; గర్భ = గర్భమున; సంజాతుడు = పుట్టినవాడు; అగునట్టి = అయినట్టి; **కమలగర్భుండు** - కమలగర్భుండున్ = బ్రహ్మదేవుడు; **సాక్షాత్కరింప** - సాక్షాత్కరింపన్ = దర్శించను;

3-1028.1-తే.| లేక = లేక; **మనమునఁగనియెననేకశక్తి** - మనమునన్ = మనస్సులో; కనియెన్ = చూసెను; అనేక = అనేకమైన; శక్తి = శక్తి యొక్క; **వర్గములుగల్గి** - వర్గములు = విభాగములు; కల్గి = కలిగి; **సుగుణప్రవాహరూపమంది** - సుగుణ = సుగుణముల; ప్రవాహ = వ్యాప్తియైన; రూపమున్ = రూపమును; అంది = పొంది; **విశ్వంబుదాల్చి** - విశ్వంబున్ = విశ్వమును; తాల్చి = ధరించి; **సహస్రశక్తి** - సహస్ర = అత్యధికమైన; శక్తి = శక్తితో; **కలితుఁడై** - కలితుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **సర్వకార్యముల్** - సర్వ = సమస్తమైన; కార్యముల్ = కార్యములను {కార్యములు - కార్యకారణసంబంధముచే కారణముల వలన అగు కార్యములు}; **కలుగఁజేయు** - కలుగజేయు = సృష్టించును;

3-1029-వ.| **అంత** - అంతన్ = అంతట;

3-1030-తే.| **అతులభూరియుగాంతంబునందుఁగపట** - అతుల = సాటిలేని; భూరి = అత్యధికమైన; యుగాంతంబున్ = ప్రళయముల; అందున్ = సమయములలో; కపట = మాయా; **శిశువవై** - శిశువవు = శిశువు; ఐ = అయ్యి; **యొంటి** - ఒంటిన్ = ఒంటరిగ; **కుక్షినిక్షిప్తనిఖిల** - కుక్షి = కడుపున; నిక్షిప్త = దాచిన; నిఖిల = సమస్తమైన; **భువననిలయుండవై** - భువన = విశ్వములకును; నిలయుండవు = నివాసమైనవాడవు; ఐ = అయ్యి; **మహాంభోధినడుమజారు** - మహా = మహా; అంభోధి = సముద్రము; నడుమన్ = మధ్యలో; చారు = అందమైన; **వటపత్రతల్పసంస్థాయివగుచు** - వట = రావి; పత్ర = ఆకు అనెడి; తల్ప = పాన్పుపై; సంస్థాయివి = చక్కగా ఉన్నవాడవు; అగుచున్ = అవుతూ;

3-1031-తే.| **లీలనాత్మీయపాదాంగుళీవినిర్గతామృతము** - లీలన్ = లీలగా; ఆత్మీయ = తన యొక్క; పాద = పాదము యొక్క; అంగుళీ = బొటకనవేలు నుండి; వినిర్గత = వెడలుచున్న; అమృతమున్ = అమృతమును; **గ్రోలినట్టి** - గ్రోలునట్టి =

తాగుచున్నట్టి; **మహాత్మ** - మహాత్మా = మహాత్ముడా; **నీవుగడఁగి** - నీవున్ = నీవు; కడగి = యత్నించి; నా = నా యొక్క; **పూర్వభాగ్యంబుకతననిపుడు** - పూర్వ = పూర్వజన్మములందలి; భాగ్యంబు = భాగ్యము; కతన = వశమున; ఇపుడు = ఇప్పుడు; పూని = పూని; నా = నా యొక్క; **గర్భమున** - గర్భమునన్ = గర్భములో; నేడు = ఇప్పుడు; **పుట్టితయ్య** - పుట్టితి = పుట్టితివి; అయ్య = తండ్రి;

3-1032-వ.| అట్టి = అటువంటి; **పరమాత్ముండవయిన** - పరమాత్ముడవు = భగవంతుడవు {పరమాత్మ - అన్నిటికిని అతీతమైన ఆత్మ కలవాడు, విష్ణువు}; అయిన = అయినట్టి; **నీవు** - నీవున్ = నీవు;

3-1033-సీ.| **వరుస** - వరసన్ = వరుసగా; **విగ్రహపారవశ్యంబుననుజేసి** - విగ్రహ = ఆకారముల యందలి ; పారవశ్యంబునను = పరవశము చెందుట; చేసి = వలన; **రఘురామకృష్ణవరాహనారసింహాది** - రఘురామ = శ్రీరామచంద్రుడు; కృష్ణ = శ్రీకృష్ణుడు; వరాహ = ఆదివరహావతారము; నరసింహ = నరసింహుడు; ఆది = మొదలగు; **మూర్తులంచితలీలధరియించి** - మూర్తులన్ = స్వరూపములలో; అంచిత = పూజనీయమైన; లీలన్ = లీలలతో; ధరియించి = అవతరించి; **దుష్టనిగ్రహమును** - దుష్ట = దుష్టులను; నిగ్రహమును = శిక్షించుటయును; **శిష్టపాలనమునుగావించుచు** - శిష్ట = శిష్టులను; పాలనమును = పాలించుటయును; కావించుచున్ = చేయుచు; **నయమున** - నయమునన్ = చక్కగా; **సద్ధర్మ** - సత్ = మంచి; ధర్మ = ధర్మములందు; **నిరతచిత్తులకు** - నిరత = నిరతమైన; చిత్తుల్ = మనస్సులు కలవారి; కున్ = కి; **వర్ణింపఁదగిన** - వర్ణింపన్ = వర్ణించుటకు; తగిన = తగిన; చతురాత్మతత్త్వ = చతురాత్మతత్త్వమున {చతురాత్మతత్త్వము - చతుర్వ్యూహముల ( 1వాసుదేవుడు 2సంకర్షణుడు 3అనిరుద్ధుడు 4ప్రద్యుమ్నుడు) సృష్టికి చతురహంకారములను ( 1మనస్సు 2బుద్ధి 3చిత్తము 4అహంకారము) ప్రసాదించిన తత్త్వము}; **విజ్ఞానప్రదుండవై** - విజ్ఞాన = విజ్ఞానమును; ప్రదుండవున్ = ఇచ్చువాడవును; ఐ = అయ్యి; **వర్తింతువనఘ** - వర్తింతువు = ప్రవర్తింతువు; అనఘ = పుణ్యుడా; **భవన్మహత్త్వమజునకయినను** - భవత్ = నీ యొక్క; మహత్వమున్ = మహిమము; అజున్ = బ్రహ్మదేవుని; కిన్ = కి; అయినను = అయినప్పటికిని;

3-1033.1-తే.| **వాక్రువ్వనలవిగాదు** - వాక్రువ్వ = చెప్పుటకు; అలవి = వీలు; కాదు = కాదు; **నిగమజాతంబులయిన** - నిగమ = వేదముల; జాతంబులు = సమూహములు; అయినన్ = అయినప్పటికిని; **వర్ణింప** - వర్ణింపన్ = వర్ణించను; లేవ = లేవు; **యెఱిఁగి** - ఎఱిగి = తెలిసి; సంస్తుతి = చక్కగా స్తుతి; **చేయ** - చేయన్ = చేయుటకు; **నేనెంతదాన** - నేను = నేను; ఎంత = ఎంత; దాన = దానిని; **వినుతశీల** - వినుత = కీర్తింపబడిన; శీల = వర్తన కలవాడ; మాటలు = మాటలు; **వేయునేల** - వేయున్ = వేలకొలది; ఏలన్ = ఎందులకు;

3-1034-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-1035-క.| **ధీమహిత** - ధీ = బుద్ధిబలమున; మహిత = మహనీయుడా; **భవన్మంగళ** - భవత్ = నీ యొక్క; మంగళ = శుభకరమైన; **నామస్మరణానుకీర్తనముగల** - నామ = నామములను; స్మరణ = స్మరించుట; అనుకీర్తనమున్ =

ఇతరులతో కలిసి పాడుట; కల = కలిగినట్టి; హీనుల్ = పేదవారు; **శ్రీమంతులగుదురగ్నిష్టోమాది** - శ్రీమంతులు = ధనవంతులు; అగుదురు = అగుదురు; అగ్నిష్టోమ = అగ్నిష్టోమము; ఆది = మొదలగు; **కృదాళికంటె** - కృత్ = యజ్ఞములుచేయువారి; ఆళి = సమూహములు; కంటెన్ = కంటెను; **శుద్ధులుదలఁపన్** - శుద్ధులు = స్వచ్ఛమైనవారు; తలపన్ = పరిశీలించిన;

3-1036-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

3-1037-క.| **నీనామస్తుతి** - నీ = నీ యొక్క ; నామ = నామములను; స్తుతి = స్తుతించుట; **శ్వపచుండైనను** - శ్వపచుండు = నీచకులస్తుడు {శ్వపచుడు - కుక్కలను వండుకొని తినువాడు , నీచకులస్తుడు}; ఐనను = అయినను; **జిహ్వాగ్రమందుననుసంధిపన్** - జిహ్వ = నాలుక; అగ్రము = చివర; అందుననున్ = లోనైను; సంధింపన్ = తగిలించిన ఎడల; **వానికి** - వానికిన్ = వానికి; సరి = సమానమైనవాడు; **భూసురుఁడుంగానేరఁడు** - భూసురుడున్ = బ్రాహ్మణుడును {భూసురుఢు - భూమికి సురుడు (దేవత), బ్రాహ్మణుడు}; కానేరడు = కాలేడు; **చిత్రమిది** - చిత్రము = విచిత్రమైనది; ఇది = ఇది; **జగంబులనరయన్** - జగంబులన్ = లోకములో; అరయన్ = పరిశీలించినచో;

3-1038-ఉ.| ఈ = ఈ; **విధమాత్మలందెలిసి** - విధమున్ = విధముగా; ఆత్మలన్ = మనస్సులలో; తెలిసి = తెలిసికొని; **యెప్పుడు** - ఎప్పుడున్ = ఎల్లప్పుడును; **సజ్జనసంఘముల్** - సత్ = మంచి; జన = జనముల; సంఘముల్ = సమూహములు; **జగత్పావనమైన** - జగత్ = లోకములకు; పావనము = పవిత్రము చేయునవి; ఐన = అయిన; నీ = నీ; **గుణకథామృతమాత్మలఁగ్రోలి** - గుణ = గుణములు; కథా = కథలు అనెడి; అమృతమున్ = అమృతమును; ఆత్మలన్ = మనస్పూర్తిగా; గ్రోలి = ఆస్వాదించుట; **సర్వతీర్థావళిఁగ్రుంకినట్టి** - సర్వ = సమస్తమైన; తీర్థ = తీర్థముల; ఆవళిన్ = సమూహమున; క్రుంకిన = స్నానమాచరించిన; అట్టి = అటువంటి; **ఫలమందుదురంచు** - ఫలమున్ = ఫలితమును; అందుదురు = పొందుదురు; అంచున్ = అనుచూ; **సమస్తవేదముల్** - సమస్త = సమస్తమైన; వేదముల్ = వేదములు; **వావిరిఁబల్కుఁగావునను** - వావిరిన్ = ఉత్కృష్టముగా; పల్కున్ = స్తుతించును; కావునన్ = అందుచేత; వారలు = వారు; ధన్యులు = ధన్యజీవులు; **మాన్యులుత్తముల్** - మాన్యులు = పూజనీయులు; ఉత్తముల్ = ఉత్తములు;

3-1039-వ.| **అదిగావునఁబరబ్రహ్మంబవునుబరమపురుషుండవునుబ్రత్యక్మనోవిభావ్యుండవును** - అదిగావునన్ = అందుచేత; పరబ్రహ్మంబవునున్ = పరబ్రహ్మము అయినవాడవును; పరమ = అత్యుత్తమ; పురుషుండవునున్ = పురుషుడవును; ప్రత్యక్ = ప్రత్యక్షముగను; మనస్ = మనస్సునందును; విభావ్యుండవునున్ = భావింప తగినన వాడవును; **సమస్తజనపాపనివారకస్స్వయంప్రకాశుండవును** - సమస్త = సమస్తమైన; జన = జనముల; పాప = పాపములను; నివారక = నివారించెడి; స్వయంప్రకాశుండవును = స్వయంప్రకాశము కలవాడవును; **వేదగర్భుండవును** - వేద = వేదములు; గర్భుండవును = గర్భమున కలవాడవును; **శ్రీమహావిష్ణుడవునునగు** - శ్రీమహావిష్ణుడవును = శ్రీమహావిష్ణువు అయినవాడవును; అగు = అయిన; **నీకు** - నీకున్ = నీకు; **వందనంబులాచరించెదను** - వందనంబులున్ = నమస్కారములు; ఆచరించెదను = చేసెదను; అని = అని; **స్తుతించినంబరమపురుషుండును** - స్తుతించినన్ =

స్తుతించగా; పరమ = అతీతమైన; పురుషుండును = పురుషుడును; **మాతృవత్సలుండునునగు** - మాతృ = తల్లి ఎడల; వత్సలుండును = వాత్సల్యము కలవాడును; అగు = అయిన; **కపిలుండుగరుణారసార్ద్రహృదయకమలుండై** - కపిలుండు = కపిలుడు; కరుణా = దయా; రస = రసముచే; ఆర్ద్ర = ద్రవించిన; హృదయ = హృదయము అనెడి; కమలుండు = కమలము కలవాడును; ఐ = అయ్యి; **జననికిట్లనియె** - జనని = తల్లికి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

3-1040-తే.| తవిలి = పూని; **సుఖరూపమును** - సుఖ = సుఖము యొక్క ; రూపమును = స్వరూపమును; **మోక్షదాయకంబునైన** - మోక్ష = మోక్షమును; దాయకంబున్ = ఇచ్చునదియును; ఐన = అయిన; **యీ** - ఈ = ఈ; **యోగమార్గమేనంబ** - యోగమార్గము = యోగమార్గమును; ఏన్ = నేను; అంబ = తల్లి; **నీకునెఱుఁగ** - నీకున్ = నీకు; ఎఱుగన్ = తెలియునట్లు; వివరించి = వివరించి; **చెప్పితినిది** - చెప్పితిన్ = చెప్పితిని; ఇది = ఇది; **దృఢంబుగాఁగ** - దృఢంబున్ = గట్టిపడినది; కాగ = అగునట్లు; **భక్తిననుష్ఠింపు** - భక్తిన్ = భక్తిని; అనుష్ఠింపుము = శ్రద్ధగా చేయుము; కమలనయన = తల్లీ {కమలనయన - కమలముల వంటి నయనములు (కన్నులు) ఉన్నామె, స్త్రీ};

3-1041-క.| జీవన్ముక్తి = జీవన్ముక్తి {జీవన్ముక్తి - దేహమున ఉండగనే లభించు ముక్తి}; **లభించుంగావుననేమఱక** - లభించున్ = దొరకును; కావునన్ = కనక; ఏమఱక = ఏమరుపాటు లేకుండగ; **తలఁపు** - తలంపు = జ్ఞప్తిన ఉంచుకొనుము; కైకొని = చేపట్టి; దీనిన్ = దీనిని; **వావిరినొల్లనివారికిదావలమగు** - వావిరిన్ = ఎక్కువగా; ఒల్లని = ఒప్పని; వారికిన్ = వారికి; తావలము = దగ్గర; అగున్ = అగును; **మృత్యుభయము** - మృత్యు = మృత్యువు వలని; భయమున్ = భయము; **దవ్వగు** - దవ్వు = దూరము; అగు = అగును; సుఖమున్ = సుఖమును;

3-1042-క.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; **దేవహూతికి** - దేవహూతి = దేవహూతి; కిన్ = కి; **మనమలరఁగగపిలుఁడాత్మమార్గంబెల్లన్** - మనమున్ = మనస్సు; అలరగన్ = సంతోషపడునట్లు; కపిలుడు = కపిలుడు; ఆత్మమార్గమున్ = తన సాంఖ్య యోగమార్గమును; వినిపించి = చెప్పి; **చనియెనని** - చనియెన్ = వెళ్ళెను; అని = అని; **విదురునకున్** - విదురునన్ = విదురుని; కున్ = కి; **మైత్రేయమునివరుండెఱిఁగించెన్** - మైత్రేయ = మైత్రేయుడు అను; ముని = మునులలో; వరుండు = శ్రేష్టుడు; ఎఱిగించెన్ = తెలిపెను;

3-1043-వ.| అట్లు = ఆ విధముగ; **కపిలుండేఁగినఁబిదప** - కపిలుండు = కపిలుడు; ఏగిన = వెళ్ళిన; పిదప = తరువాత; **దేవహూతియుంబుత్రుండుసెప్పిన** - దేవహూతియున్ = దేవహూతికూడ; పుత్రుండు = పుత్రుడు; చెప్పిన = చెప్పిన; **యోగమార్గంబున** - యోగమార్గంబునన్ = యోగమార్గమున; **విజ్ఞానంబుగలిగి** - విజ్ఞానంబున్ = విజ్ఞానము; కలిగి = కలిగి; **యుండియుంబెనిమిటి** - ఉండియున్ = ఉండియును; పెనిమిటి = భర్త; **యైన** - ఐన = అయిన; **కర్దమునిందనయుండైన** - కర్దమునిన్ = కర్దమునికిని; తనయుండు = పుత్రుడు; ఐన = అయిన; **కపిలునింబాసి** - కపిలునిన్ = కపిలునికిని; పాసి = దూరమై; **నష్టవత్సయగు** - నష్ట = పోయిన; వత్స = దూడ కలిగినది; అగు = అయిన; **గోవు** - గోవున్ = ఆవు; **చందంబునం దల్లడిల్లుచుఁ గపిలమహామునిం దలంచుచుం గర్ద తపస్సామర్థ్యంబుననైన** - చందంబునన్ = వలె; తల్లడిల్లుచు = తల్లడిల్లుపోవుతూ; కపిల = కపిలుడు అను; మహా = గొప్ప; మునిన్ = మునిని;

తలంచుచున్ = గుర్తుచేసుకొంటూ; కర్దమ = కర్దముని; తపస్ = తపస్సు యొక్క; సామర్థ్యంబునన్ = శక్తివలన; ఐన = అయిన; యట్టి - అట్టి = అటువంటి;

3-1044-ఉ.| మానితసౌరభప్రసూనమంజుల - మానిత = మంచి; సౌరభ = సువాసనలు కల; ప్రసూన = పూలు; మంజుల = పొదరిళ్ళతోను; పక్వఫలప్రవాళభారానతచూతపోతవిటపాగ్రనికేతన - పక్వ = పండిన; ఫల = పండ్లయొక్క; ప్రవాళ = చిగుర్లుయొక్క; భారా = బరువుతో; నత = వంగిన; చూత = మామిడి; పోత = లేత; విటప = చెట్ల; అగ్ర = చిగుర్లు యందు; నికేతన = వసించుతున్న; రాజకీర = రామచిలుకలచే; సమ్మాని = చక్కని; సుఖానులాపపరిమండిత - సుఖ = సుఖకరమగ; అనులాప = పలుకులచే; పరిమండిత = చక్కగా అలంకరింప బడిన; కర్దమతాపసాశ్రమోద్యానవనప్రదేశ - కర్దమ = కర్దముడు అను; తాపస = తపసి యొక్క; ఆశ్రమ = ఆశ్రమము అందలి; ఉద్యానవన = ఉద్యానవనము యొక్క; ప్రదేశ = ప్రదేశమందలి; కమలాకరతీరనికుంజపుంజముల్ - కమలాకర = సరస్సుల {కమలాకరము - కమలములకు ఆకరము (వాసము), సరస్సు}; తీర = తీరమందలి; నికుంజ = పొదరిండ్ల; పుంజముల్ = సమూహములను;

3-1045-వ.| వెండియు - వెండియున్ = మరియును;

3-1046-సీ.| అంచితస్ఫటికమయస్తంభదీప్తిచేఁగొమరారు - అంచిత = అందమైన; స్ఫటిక = స్ఫటికములుతో; మయ = నిండిన; స్తంభ = స్తంభముల; దీప్తిన్ = ప్రకాశముచే; కొమరారు = మనోజ్ఞమగుతున్న; మరకతకుడ్యములను - మరకత = పచ్చల; కుడ్యములను = గోడలను; సజ్జాతివజ్రాలసజ్జాలరుచులచే - సత్ = మంచి; జాతి = జాతికిచెందిన; వజ్రాల = వజ్రముల; సజ్జాల = సజ్జలు అను అలంకారముల; రుచుల్ = కాంతుల; చేన్ = చేత; భాసిల్లు = ప్రకాశించుతున్న; నీలసోపానములును - నీల = నీలముల; సోపానములును = మెట్లును; దీపించు = ప్రకాశించెడి; చంద్రకాంతోపలవేదుల - చంద్రకాంత = చంద్రకాంత చలువరాళ్ళ; ఉపలవేదులన్ = అరుగులును; విద్రుమగేహళీవిలసితముల - విద్రుమ = పగడాల; గేహళీ = గడపలతో; విలసితముల = విలాసముల; హాటకరత్నకవాటశోభితములనలరిన - హాటక = బంగారపు; రత్న = రత్నాల; కవాట = తలుపులచే; శోభితములన్ = సొగసులతోను; అలరిన = చక్కగా ఉన్న; సౌధశాలాంగణముల - సౌధ = మేడలు; శాల = చావళ్ళు; అంగణముల = ముంగిళ్ళ;

3-1046.1-తే.| వరపయఃఫేనపటలపాండురకరీంద్రదంతనిర్మిత - వర = శ్రేష్ఠమైన; పయస్ = నీటి; ఫేనపటల = నురగల వలె; పాండుర = తెల్లని; కరి = ఏనుగులలో; ఇంద్ర = శ్రేష్ఠమైన వాని; దంత = దంతములతో; నిర్మిత = చేసిన; ఖట్వాంగధవళపట్ట - ఖట్వ = మంచము; అంగ = కోళ్ళు; ధవళ = తెల్లని; పట్ట = బట్టలతో; రచిత = ఏర్పరచిన; శయ్యాళులునుజతురంతయాన - శయ్య = పాన్పుల; ఆళులును = వరుసలును; జతురంతయాన = పల్లకీలు; కనకపీఠాది - కనక = బంగారపు; పీఠ = పీటలు; ఆది = మొదలైన; వస్తుసంఘములనెల్ల - వస్తు = వస్తు; సంఘమున్ = సముదాయము; ఎల్లన్ = అంతటిని;

3-1047-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **వికచకమల కుముద సౌగంధికబంధుర గంధానుబంధి గంధవహ శోభితంబును** - వికచ = వికసించిన; కమల = తామరలు; కుముద = కలువలు యొక్క; సౌగంధిక = సౌగంధిక పుష్పముల; బంధుర = నిండైన; గంధా = సువాసనలు; అనుబంధి = కలసిన; గంధవహ = గాలిచే; శోభితమున్ = ప్రకాశమొందినదియును; **యరవిందనిష్యంద కందళిత మరందరసపాన మదవదిందిరసందోహ ఝుంకార సంకులంబునునై** - అరవింద = పద్మముల నుండి ; నిష్యంద = చిందుటచే; కందళిత = అంకురించిన; మరందరస = మకరందరసమును; పాన = గ్రోలుటచే; మదవత్ = మదించిన; ఇందిందిర = తుమ్మెదల; సందోహ = సమూహము యొక్క; ఝుంకార = ఝూమ్మనుశబ్దము; సంకులంబునున్ = వ్యాపించినది; ఐ = అయ్యి; చెలువారు = సొగసుపొందిన; **బావులుగలిగి** - బావులు = నూతులు; కలిగి = కలిగి; **పురందరసుందరీవందితంబైన** - పురందర = దేవతా; సుందరీ = స్త్రీలచే; వందితంబు = స్తుతింపబడినది; ఐన = అయిన; **కర్దమాశ్రమంబుఁబరిత్యజించి** - కర్దమ = కర్దముని; ఆశ్రమంబున్ = ఆశ్రమమును; పరిత్యజించి = వదలి; **కుటిలంబులైన** - కుటిలంబులు = చిక్కుపడినవి; ఐన = అయిన; కుంతలంబులు = కేశములు; జటిలంబులుగా = జటలుచుట్టబడినవిగా; ధరియించి = ధరించి; **సరస్వతీబిందుసరోవరంబులందుత్రిషవణస్నానంబుగావించుచునుగ్రతపోభారంబునంగృశీభూతశరీరయై** - సరస్వతీ = సరస్వతీనదియును; బిందు = బిందు అనెడి; సరోవరంబులన్ = సరోవరము లలో; త్రిషవణ = మూడుపూటల; స్నానంబున్ = స్నానములు; కావించుచున్ = చేస్తూ; ఉగ్ర = భయంకరమైన; తపస్ = తపస్సు యొక్క; భారంబునన్ = భారము వలన; కృశీభూత = చిక్కిపోయిన; శరీర = దేహము గలది; ఐ = అయ్యి; **నిజకుమారుండునుబ్రసన్నవదనుండునుగపిలనామధేయుండునునగు** - నిజ = తన; కుమారుండును = పుత్రుడును; ప్రసన్న = ప్రసన్నమైన; వదనుండును = మోము కలవాడును; కపిల = కపిలుడు అను; నామధేయుండును = పేరు కలవాడును; అగు = అయిన; నారాయణుని = భగవంతుని {నారాయణుడు - నారములు (నీరు) అందు వసించువాడు, విష్ణువు}; **సమస్తన్యస్తచింతలచే** - సమస్త = సమస్తమందు; న్యస్త = ఉంచబడిన; చింతల్ = ఆలోచనల; చేన్ = చేత; **ధ్యానంబుసేయుచుఁబ్రవాహరూపంబైన** - ధ్యానంబున్ = ధ్యానమును; చేయుచున్ = చేస్తూ; ప్రవాహ = ప్రవాహ; రూపంబున్ = రూపము; ఐన = అయిన; **భక్తియోగంబుననునధికవైరాగ్యంబునను** - భక్తియోగంబుననున్ = భక్తియోగము చేతను; అధిక = మిక్కిలి; వైరాగ్యంబుననున్ = వైరాగ్యముతోను; **యుక్తానుష్ఠానజాతంబై** - యుక్తా = యుక్తమైన; అనుష్ఠాన = అనుష్ఠానముల, దీక్షల; జాతంబున్ = సమూహము కలది; ఐ = అయ్యి; **బ్రహ్మాత్వాపాదకంబగు** - బ్రహ్మాత్వ = బ్రహ్మాత్వమును; పాదకంబున్ = ప్రసాదించునది; అగు = అయిన; **జ్ఞానంబునను** - జ్ఞానంబుననున్ = జ్ఞానముతోను; **విశుద్ధమనంబునుగలిగి** - విశుద్ధ = పరిశుద్ధమైన; మనంబునున్ = మనస్సును; కలిగి = కలిగి ఉండి;

3-1048-సీ.| **అనయంబునాత్మ** - అనయంబున్ = ఎల్లప్పుడును; ఆత్మ = తన; **నాయకుఁడును** - నాయకుడును = నాయకుడును; **విశ్వతోముఖుఁడనంతుఁడు** - విశ్వతోముఖుడు = విశ్వతోముఖుడు {విశ్వతోముఖుడు - విశ్వము అంతటికిని ముఖ్యుడు}; అనంతుడు = అంతములేనివాడు; **పరముఁడునజుండు** - పరముడు = సర్వమునకు అతీతమైనవాడు; అజుండు = పుట్టుకలేనివాడు; చతురుండు = చతురమైన జ్ఞానము కలవాడు ;

నిజపరిజ్ఞానదీపాంకురమహిమ - నిజ = తన; పరిజ్ఞాన = విజ్ఞానము అనెడి; దీప = దీపము; అంకుర = వత్తి యొక్క; మహిమన్ = మహిమముచే; నిరస్తసమస్తభూరి - నిరస్త = తొలగింపబడిన; సమస్త = సమస్తమైన; భూరి = అత్యధికమైన; మాయాంధకారుఁడమేయుఁడీశ్వరుఁడగు - మాయా = మాయ అనెడి ; అంధకారుడు = అంధకారము కలవాడు; అమేయుడు = కొలతలకు అతీతుడు; ఈశ్వరుడు = ప్రభువు; అగు = అయిన; నాపరబ్రహ్మంబునందవిరత - ఆ = ఆ; పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మము; అందు = లో; అవిరత = ఎడతెగని; బద్ధతత్త్వజ్ఞానపరతచే - బద్ధ = లగ్నముచేయబడిన; తత్త్వజ్ఞాన = తత్త్వజ్ఞానమునందలి; పరత = నిష్ట; చేన్ = చేత; నిర్ముక్త - నిర్ముక్త = చక్కగ తొలగిన; జీవభావమున - జీవ = జీవుడు అను; భావమున = భావమున; విశిష్టయోగ - విశిష్ట = శ్రేష్టమైన; యోగ = యోగముచే;

3-1048.1-తే.| భవ్యసంప్రాప్తనిర్మలబ్రహ్మభావములనుగలిగి - భవ్య = శుభకరముగ; సంప్రాప్త = లభించిన; నిర్మల = స్వచ్ఛమైన; బ్రహ్మ = బ్రహ్మముగా; భావములను = భావములను; కలిగి = కలిగి; సమాధిచేనెలమిఁదనరునపునరావృత్తమగు - సమాధి = యోగసమాధి; చేన్ = వలన; ఎలమిన్ = వికాసముతో; తనరున్ = అతిశయించును; అపునరావృత్తము = మరలతిరిగిరానిది; అగు = అయిన; త్రిగుణప్రధాన - త్రిగుణ = త్రిగుణ; ప్రధాన = ప్రధానమైన; తత్త్వములనొప్పి - తత్త్వములన్ = తత్త్వములచే; ఒప్పి = ఒప్పినవాడై; సంతతోదారనియతి - సంతత = నిత్యమైన; ఉదార = పెద్ద; నియతిన్ = నియమములతో;

3-1049-తే.| కలనఁదోఁచిన - కలనన్ = కలలో; తోచిన = కనిపించిన; వస్తుసంఘముల - వస్తు = వస్తువుల; సంఘములన్ = సముదాయములను; మేలుకొని = మెలుకువ వచ్చిన తరువాత; కనుంగొనలేని - కనుంగొన = చూడ; లేని = లేని; మనుజులపోల్కిఁబొలతిదన - మనుజుల = మానవుల; పోల్కి = వలె; పొలతి = స్త్రీ; తన = తన; యాత్మను - ఆత్మను = ఆత్మను; మఱచి = మరచి; యిమ్ములనధూమమైన - ఇమ్ములన్ = మనోజ్ఞముగ; అధూమము = పొగలేనిది; ఐన = అయినట్టి; పావకుగతినుండెనంతలోన - పావకున్ = అగ్నిహోత్రుని; గతిన్ = వలె; ఉండెన్ = ఉండెను; అంతలోన = అంతలో;

3-1050-క.| గురుయోగశక్తిచేనంబరతలమునకెగసి - గురు = గొప్ప; యోగశక్తి = యోగశక్తి; చేన్ = చేత; అంబర = ఆకాశ; తలమున = మండలమున; కున్ = కు; ఎగసి = ఎగిరి; సత్కృపామయుండగునా - సత్ = మంచి; కృపా = దయతో; మయుండు = కూడినవాడు; అగున్ = అయినట్టి; ఆ = ఆ; పరవాసుదేవుచరణాంబురుహాయుగన్యస్త - వర = శ్రేష్టమైన; వాసుదేవ = భగవంతుని; చరణ = పాదములు అనెడి; అంబురుహా = పద్మముల; యుగ = జంట యందు; న్యస్త = ఉంచబడినట్టి; చిత్తమునుగలదగుచున్ - చిత్తమునున్ = చిత్తమును; కలది = కలామె; అగుచున్ = అవుతూ;

3-1051-వ.| ఇట్లు = ఈ విధముగ; కపిలోక్తమార్గంబున - కపిల = కపిలునిచే; ఉక్త = చెప్పబడిన; మార్గంబునన్ = మార్గములో; దేవహూతి = దేవహూతి; శ్రీహరి = శ్రీహరి; యందుఁగలసె - అందున్ = అందు; కలసెన్ = కలసెను; అయ్యంగనారత్నంబు - ఆ = ఆ; అంగనా = స్త్రీలలో; రత్నంబు = రత్నము వంటిది; మోక్షంబునకుంజనిన - మోక్షంబున్ = మోక్షమున; కున్ = కు; చనినన్ = వెళ్ళిన; క్షేత్రంబుసిద్ధిపదంబను - క్షేత్రంబు = క్షేత్రము; సిద్ధిపదంబున్ = సిద్ధిపదము;

అను = అను; **పేరంబరఁగి** - పేరన్ = పేరుతో; పరఁగి = తెలియబడుతూ; **ప్రసిద్ధివహించె** - ప్రసిద్ధి = ప్రసిద్ధి; వహించెన్ = పొందెను; **అంతనక్కడఁగపిలుండు** - అంతన్ = అంతట; అక్కడ = అక్కడ; కపిలుండు = కపిలుడు; **తల్లిచేతనను** - తల్లి = తల్లి; చేతనను = చేతను; **జ్ఞాతుండై** - జ్ఞాతుండు = తెలియబడినవాడు; ఐ = అయి; **సిద్ధచారణగంధర్వాప్సరోమునినివహసంస్తూయమానుండగుచు** - సిద్ధ = సిద్ధులు; చారణ = చారణులు; గంధర్వ = గంధర్వులు; అప్సరస్ = అప్సర్సలు; ముని = మునుల; నివహ = సమూహములచే; సంస్తూయమానుండు = చక్కగా స్తుతింపబడువాడు; అగుచున్ = అవుతూ; **సముద్రునిచేత** - సముద్రుని = సముద్రుని; చేతన్ = చేత; **దత్తార్హణపూజానికేతంబులువడసి** - దత్త = ఒసగబడిన; అర్హణ = అర్చనలు; పూజా = పూజ యొక్క; నికేతంబులున్ = గుర్తులు; వడసి = పొంది; **సాంఖ్యాచార్యాభిష్టుతంబగు** - సాంఖ్యాచార్య = సాంఖ్యాచార్యులచే; అభిష్టుతంబున్ = స్తుతింపబడినది; అగు = అయిన; **యోగంబునవలంభించి** - యోగంబున్ = యోగమును; అవలంభించి = అవలంభించి; **లోకత్రయశాంతికొఱకు** - లోకత్రయ = ముల్లోకముల; శాంతి = శాంతి; కొఱకున్ = కోసము; **సమాహితుండై** - సమాహితుండు = నిష్టకుచెందినవాడు; ఐ = అయ్యి; **స్వపితాశ్రమంబు** - స్వ = స్వంత; పితా = తండ్రి యొక్క; ఆశ్రమంబున్ = ఆశ్రమమును; విడిచి = వదలి; **యుదగ్భాగంబునకుజనియె** - ఉత్ = ఉత్తర; భాగంబున్ = దిక్కున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అని = అని; **మైత్రేయమహాముని** - మైత్రేయ = మైత్రేయుడు అను; మహా = గొప్ప; ముని = ముని; **విదురునకిట్లనియె** - విదురునన్ = విదురుని; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; తండ్రీ = అయ్యా; **యీ** - ఈ = ఈ; **యుపాఖ్యానంబు** - ఉపాఖ్యానంబున్ = ఇతిహాసమును {ఉపాఖ్యానము - ఇతిహాసము, జరిగినదానికి సంబంధించిన కథనము}; **నాకు** - నాకున్ = నాకు; **గోచరంచినరీతి** - గోచరించిన = అగపడిన; రీతిన్ = విధముగ; **నీకుంజెప్పితి** - నీకున్ = నీకు; చెప్పితి = చెప్పితిని; ఇది = ఇది; **కపిలదేవహూతిసంవాదంబత్యంతపావనంబు** - కపిలదేవహూతిసంవాదంబున్ = కపిలదేవహూతిసంవాదంబు; అత్యంత = మిక్కిలి; పావనంబు = పవిత్రమైనది; **కపిలప్రణీతంబునయిన** - కపిల = కపిలునిచే; ప్రణీతంబున్ = రచింపబడినది; అయిన = అయినట్టి; **యోగంబు** - యోగంబున్ = యోగము; **దీనింబరమభక్తియుక్తుండై** - దీనిన్ = దీనిని; పరమ = ఉత్తమమైన; భక్తిన్ = భక్తితో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **యెవ్వండు** - ఎవ్వండున్ = ఎవరైతే; **పఠించునెవ్వండు** - పఠించున్ = చదువునో; ఎవ్వండున్ = ఎవరైతే; **వినునట్టిపుణ్యాత్ములు** - వినున్ = వినునో; అట్టి = అటువంటి; పుణ్యాత్ములు = పుణ్యాత్ములు; **విగతపాపులై** - విగత = తొలగిన; పాపులు = పాపములు కలవారు; ఐ = అయ్యి; **గరుడధ్వజుండైన** - గరుడధ్వజుండు = విష్ణువు {గరుడధ్వజుడు - గరుడధ్వజము కలవాడు, విష్ణువు}; ఐన = అయిన; పుండరీకాక్షుని = నారాయణుని {పుండరీకాక్షుడు - పుండరీకముల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; **శ్రీచరణారవిందంబులంబొందుదురని** - శ్రీ = శుభకరమైన; చరణ = పాదములు అనెడి; అరవిందంబులన్ = పద్మములను; పొందుదురు = పొందెదరు; అని = అని; మైత్రేయుండు = మైత్రేయుడు; **విదురునకెఱింగించిన** - విదురునన్ = విదురుని; కిన్ = కి; ఎఱింగించిన = తెలిపిన; **విధంబున** - విధంబునన్ = విధముగ; **శుకయోగీంద్రుడు** - శుక = శుకుడు అనెడి; యోగి = యోగులలో; ఇంద్రుడు = శ్రేష్టుడు; **పరీక్షిన్నరేంద్రునకుంజెప్పెను** - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నర = నరులకు; ఇంద్రునన్ = ప్రభువున; కున్ = కు; చెప్పెను = చెప్పెను; అని = అని; **సూతుండుసెప్పిన** - సూతుండు = సూతుడు; చెప్పినన్ = చెప్పగా; విని = విని;

**ప్రహృష్టహృదయులై** - ప్రహృష్ట = సంతోషింపజేయబడినట్టి; హృదయులు = హృదయములు కలవారు; ఐ = అయ్యి; **మునికులోత్తమా** - ముని = మునుల; కుల = వంశములకు; ఉత్తమా = ఉత్తముడా; **భవద్వాక్పూరంబగు** - భవత్ = నీ యొక్క; వాక్ = పలుకుల; పూరంబున్ = ప్రవాహములు; అగు = అయిన; **భగవత్కథామృతంబుగ్రోలుచుండ** - భవత్ = నీ యొక్క; కథా = కథలు అనెడి; అమృతంబున్ = అమృతమును; గ్రోలుచున్ = ఆస్వాదించుచు; ఉండన్ = ఉండగా; **మామానసంబులుదనివోవవింకనుదరువాతి** - మా = మా యొక్క; మానసంబులున్ = మనస్సులు; తనివిన్ = తృప్తిని; పోవవు = చెందవు; ఇంకన్ = ఇంకను; తరువాతి = తరవాతది అయిన; **వృత్తాంతంబులు** - వృత్తాంతంబులున్ = వృత్తాంతములు; **మాకు** - మాకున్ = మాకు; **విశదంబులుగ** - విశదంబుగన్ = వివరముగా; **వినిపింప** - వినిపింపన్ = వినిపించుటకు; నీవ = నీవే; **యర్హుండవని** - అర్హుండవు = తగినవాడవు; అని = అని; **యడుగుటయు** - అడుగుటయున్ = అడిగిరి;

3-1052-చ.| **జనకసుతామనోవిమలసారసకోమలచంచరీక** - జనక = జనకుని; సుతా = పుత్రిక యొక్క; మనస్ = మనస్సు అనెడి; సారస = పద్మము నందలి; కోమల = మృదువైన; చంచరీక = తుమ్మెదా; చందన = చందనము; **శరదిందుకుందహరతారమరాళపటీరచంద్రికా** - శరత్ = శరత్కాలపు; ఇందు = చంద్రుని; కుంద = మల్లెపువ్వు; హర = శివుని; తార = చుక్కల; మరాళ = హంస; పటీర = మంచిగంధము; చంద్రికా = వెన్నెలల వంటి; **వినుతయశోవిశాల** - వినుత = స్తుతింపబడిన; యశస్ = కీర్తి; విశాల = విరివిగా కలవాడా; **రఘువీర** - రఘు = రఘువంశపు; వీర = వీరుడా; **దరస్మితపద్మపత్రలోచన** - దరస్మిత = చిరునవ్వుకల; పద్మ = పద్మముల; పత్ర = రేకుల వంటి; లోచన = కన్నుల కలవాడా; **నిటలాంబకప్రకటచాపవిఖండన** - నిటలాంబక = శంకరుని {నిటలాంబకుడు - నిటలము (నుదురు) అందు అంబకము (కన్ను) కలవాడు, శివుడు}; ప్రకట = ప్రసిద్ధమైన; చాప = విల్లును; విఖండ = విరిచినవాడా; **వంశమండనా** - వంశ = వంశమును; మండనా = అలంకారము అయినవాడా;

3-1053-త.| **పరమపావన** - పరమ = అత్యుత్తమమైన; పావన = పవిత్రత కలవాడా; **విశ్వభావన** - విశ్వ = విశ్వమంతటను; భావన = తలచుకొనబడువాడా; **బాంధవప్రకరాననా** - బాంధవ = బంధువుల; ప్రకర = సమూహములకు; ఆనన = రక్షించువాడా; **శరధిశోషణ** - శరధి = సముద్రమును; శోషణ = ఆవిరిచేసినవాడా; **సత్యభాషణ** - సత్య = సత్యము; భాషణ = మాట్లాడువాడా; **సత్కృపామయభూషణా** - సత్ = మంచి; కృపా = దయతో; మయ = కూడుట అను; భూషణా = భూషణము కలవాడా; **దురితతారణ** - దురిత = పాపులను; తారణ = తరింప చేయువాడా; **సృష్టికారణ** - సృష్టి = సృష్టికి; కారణా = కారణము అయినవాడా; **దుష్టలోకవిదారణా** - దుష్ట = దుష్టులగు; లోక = జనులను; విదారణ = సంహరించువాడా; **ధరణిపాలన** - ధరణి = భూమిని; పాలన = పాలించునాడా; **ధర్మశీలన** - ధర్మ = ధర్మబద్ధమైన; శీలన = శీలము కలవాడా; **దైత్యమర్దనఖేలనా** - దైత్య = రాక్షసులను; మర్దన = శిక్షించుట అను; ఖేలనా = క్రీడ కలవాడా;

3-1054-మా.| **దివిజగణశరణ్యా** - దివిజ = దేవతల; గణ = సమూహమునకు; శరణ్యా = శరణమగువాడా; **దీపితానంతపుణ్యా** - దీపిత = ప్రకాశించెడి; అనంత = అనంతమైన; పుణ్యా = పుణ్యములు కలవాడా; **ప్రవిమలగుణజాలా** - ప్రవిమల = మిక్కిలి స్వచ్ఛమైన; గుణ = సుగుణముల; జాలా = సమూహములు కలవాడా; **భక్తలోకానుపాలా** - భక్త = భక్తులగు; లోకాన్ = జనులను; అనుపాలా = పరిపాలించువాడా; **భవతిమిరదినేశా** - భవ = సంసారము అనెడి; తిమిర = చీకటికి; దినేశ = సూర్యుడా {దినేశుడు - దినము (పగలు)నకు ఈశుడు (ప్రభువు), సూర్యుడు}; **భానుకోటిప్రకాశా** - భాను = సూర్యులు; కోటి = కోటిమందికి సమానమైన; ప్రకాశా = ప్రకాశము కలవాడా; **కువలయహితకారీ** - కువలయ = భూమండలమునకు; హిత = మేలు; కారీ = చేయువాడా; **ఘోరదైత్యప్రహారీ** - ఘోర = భయంకరమైన; దైత్య = రాక్షసులను; ప్రహారీ = సంహరించువాడా;

3-1055-గ.| ఇది = ఇది; **శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్రకేసనమంత్రిపుత్రసహజ** - శ్రీ = శ్రీ; పరమేశ్వర = భగవంతుని {పరమేశ్వరుడు - ఉత్కృష్టమైన ఈశ్వరుడు}; కరుణా = దయవలన; కలిత = పుట్టిన; కవితా = కవిత్వ రచనలో; విచిత్ర = విశేషమైన చిత్రములు కలవాడును ; కేసనమంత్రి = కేసనమంత్రికి; పుత్ర = పుత్రుడును; సహజ = స్వాభావికమైన; **పాండిత్యపోతనామాత్యప్రణీతంబయిన** - పాండిత్య = పాండిత్యము కలవాడును; పోతనామాత్య = పోతనామాత్యునిచే; ప్రణీతంబున్ = చక్కగా రచింపబడినది; ఐన = అయినట్టి; **శ్రీమహాభాగవతంబను** - శ్రీ = శుభకరమైన; భాగవతంబున్ = భాగవతము; అను = అనెడి; **మహాపురాణంబునందు** - మహా = గొప్ప; పురాణంబున్ = పురాణము; అందున్ = లో; విదురనీతియు = విదురనీతియును; విదురుని = విదురుని యొక్క; **తీర్థాగమనంబును** - తీర్థా = తీర్థములకు; ఆగమనంబును = ప్రయాణములును; **యుద్ధవసందర్శనంబును** - ఉద్ధవ = ఉద్ధవుని; సందర్శనంబునున్ = సందర్శించుటయును; కౌరవ = కౌరవులు; యాదవ = యాదవులు; **కృష్ణాది** - కృష్ణ = కృష్ణుడు; ఆది = మొదలైనవారి; **నిర్యాణంబును** - నిర్యాణంబునున్ = మరణములును; **గంగాద్వారంబున** - గంగా = గంగ; ద్వారంబునన్ = వద్ద; విదురుండు = విదురుడు; **మైత్రేయునింగనుగొనుటయు** - మైత్రేయునిన్ = మైత్రేయుని; కనుగొనుటయున్ = దర్శించుటయును; **విదురమైత్రేయసంవాదంబును** - విదుర = విదురుని; మైత్రేయ = మైత్రేయుని; సంవాదంబును = సంభాషణములును; **జగదుత్పత్తి** - జగత్ = విశ్వము యొక్క ; ఉత్పత్తి = సృష్టి; **లక్షణంబును** - లక్షణంబునున్ = రహస్యములును; **మహదాదుల** - మహత్ = మహత్తు; ఆదుల = మొదలగువాని; సంభవ = పుట్టుక; **ప్రకారంబును** - ప్రకారంబునున్ = విధములును; **మహదాదులు** - మహత్ = మహత్తు; ఆదులు = మొదలగునవి; **నారాయణునభినందించుటయు** - నారాయణున్ = నారాయణుని; అభినందించుటయున్ = స్తుతించుటయును; **విరాడ్విగ్రహప్రకారంబును** - విరాడ్విగ్రహ = విరాడ్విగ్రహము యొక్క; ప్రకారమును = వివరములును; శ్రీమహాభాగవత = శ్రీమహాభాగవత; **భక్తి** - భక్తిన్ = భక్తియోగమునకు; **కారణంబగు** - కారణంబున్ = కారణము; అగు = అయిన; **పద్మసంభవుజన్మప్రకారంబును** - పద్మసంభవు = బ్రహ్మదేవుని {పద్మసంభవుడు - పద్మమున సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; జన్మ = పుట్టుక; ప్రకారంబునున్ = వివరములును; **బ్రహ్మతపంబునుబరమేష్టికిఁబుండరీకాక్షుండు** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; తపంబున్ = తపస్సును; పరమేష్టి = బ్రహ్మదేవుని {పరమేష్టి - పరమము (ఉత్తమమైన) ఇష్టి (యజ్ఞము)

అయినవాడు, బ్రహ్మదేవుడు}; కిన్ = కి; పుండరీకాక్షుండు = విష్ణుమూర్తి {పుండరీకాక్షుడు - పుండరీకముల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; ప్రత్యక్షంబగుటయు - ప్రత్యక్షంబున్ = ప్రత్యక్షము; అగుటయున్ = అగుటయును; బ్రహ్మకృతంబైన - బ్రహ్మ = బ్రహ్మదేవునిచే; కృతంబున్ = చేయబడినది; ఐన = అయినట్టి; విష్ణుస్తోత్రంబునుగమలసంభవుని - విష్ణు = విష్ణుమూర్తి యొక్క; స్తోత్రంబునున్ = స్తోత్రమును; కమలసంభవుని = బ్రహ్మదేవుని {కమలసంభవుడు - కమలము (పద్మము)న సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; మానససర్గంబునుబరమాణువుల - మానస = మనస్సునుండి జరిగిన; సర్గంబును = సృష్టియును; పరమాణు = పరమాణువుల; పుట్టువును = పుట్టుకయును; భూర్భువస్సురాది - భూః = భూలోకము; భువః = భువర్లోకము; సువః = సువర్లోకము; ఆది = మొదలగు; లోకవిస్తారంబునుగాల - లోక = లోకముల; విస్తారంబునున్ = విస్తరిల్లుటయును; కాల = కాలము; దివస = దినము; మాస = నెలలు; వత్సరాది - వత్సర = సంవత్సరములు; ఆది = మొదలగువాని; నిర్ణయంబునునాయుఃపరిమాణంబునుజతుర్యుగ - నిర్ణయంబును = నిర్ణయమును; ఆయుఃపరిమాణంబునున్ = ఆయుఃపరిమాణములును; చతుర్యుగ = చతుర్యుగముల; పరిమాణంబునుబద్మసంభవు - పరిమాణంబునున్ = పరిమాణమును; పద్మసంభవు = బ్రహ్మదేవుని; సృష్టిభేదనంబును - సృష్టి = సృష్టిలోని; భేదనంబునున్ = భేదములును; సనకాదుల - సనక = సనకుడు; ఆదుల = మొదలగువారి; జన్మంబును = పుట్టుకయును; స్వాయంభువమనువు - స్వాయంభువ = స్వాయంభువ; మనువు = మనువు యొక్క; జన్మంబును - జన్మంబునున్ = పుట్టుకయును; శ్రీహరి = విష్ణుమూర్తి; వరాహావతారంబును - వరహావతారంబునున్ = వరహావతారమును; భూమ్యుద్ధరణంబును - భూమి = భూమియొక్క; ఉద్ధరణంబునున్ = ఉద్ధరణమును; సూకరాకారుండైన - సూకర = వరాహము యొక్క ; ఆకారుండు = ఆకారము కలవాడు; ఐన = అయిన; హరిని = విష్ణుమూర్తిని; విధాత = బ్రహ్మదేవుడు; స్తుతించుటయు - స్తుతించుటయునున్ = స్తోత్రముచేయుటయును; దితికశ్యపసంవాదంబునుగశ్యపుండు - దితి = దితి; కశ్యప = కశ్యపుల; సంవాదంబునున్ = సంభాషణములును; కశ్యపుండు = కశ్యపుడు; రుద్రునిబ్రశంసించుటయుఁగశ్యపువలన - రుద్రునిన్ = శంకరుని; ప్రశంసించుటయున్ = స్తుతించుటయును; కశ్యపు = కశ్యపుని; వలనన్ = వలన; దితి = దితి; గర్భంబు - గర్భంబున్ = గర్భమును; ధరించుటయుఁదత్ప్రభావంబునకు - ధరించుటయున్ = ధరిచుటయును; తత్ = దాని; ప్రభావంబున్ = ప్రభావమున; కున్ = కు; వెఱచి = భయమంది; దేవతలు = దేవతలు; బ్రహ్మసన్నిధికింజని - బ్రహ్మ = బ్రహ్మదేవుని; సన్నిధికిన్ = సమీపమున; కిన్ = కి; చని = వెళ్ళి; దితిగర్భప్రకారంబువిన్నవించుటయు - దితి = దితి యొక్క ; గర్భ = గర్భము యొక్క; ప్రకారంబున్ = విధమును; విన్నవించుటయున్ = తెలుపుటయును; సనకాదులు - సనక = సనకుడు; ఆదులు = మొగలగువారు; వైకుంఠంబునకరుగుటయునందు - వైకుంఠమున్ = వైకుంఠమున; కున్ = కు; అరుగుటయున్ = వెళ్ళుటయును; అందున్ = అక్కడ; జయవిజయులకలిగి - జయ = జయుడు; విజయుల్ = విజయుల; కున్ = ఎడల; అలిగి = కోపించి; సనకాదులు - సనక = సనకుడు; అదులు = మొదలగువారు; శపించుటయు - శపించుటయున్ = శపించుటయును; శ్రీహరిదర్శనంబును - శ్రీహరి = శ్రీమహావిష్ణువు; దర్శనంబునున్ = దర్శనమును; సనకాదులు - సనక = సనకుడు; ఆదులు = మొదలగువారు; హరిని = విష్ణుమూర్తిని; నుతించుటయు - నుతించుటయున్ = స్తుతించుటయును; బ్రాహ్మణ = బ్రాహ్మణులను; ప్రశంసయు - ప్రశంసయున్ = ప్రశంసించుటయును; హిరణ్యకశిపు =

హిరణ్యకశిపుడు; **హిరణ్యాక్షులజన్మప్రకారంబును** - హిరణ్యాక్షుల = హిరణ్యాక్షుల; జన్మ = పుట్టుక; ప్రకారంబునున్ = విధమును; హిరణ్యాక్షుని = హిరణ్యాక్షుని; **దిగ్విజయంబును** - దిగ్విజయంబునున్ = దిక్కులను జయించుటయును; **సవనవరాహహిరణ్యాక్షుల** - సవన = యజ్ఞ; వరాహ = వరాహము; హిరణ్యాక్షుల = హిరణ్యాక్షుల; **యుద్ధంబును** - యుద్ధంబునున్ = యుద్ధమును; **బ్రహ్మస్తవంబును** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; స్తవంబునున్ = స్తవమును; **హిరణ్యాక్షవధయునమరగణంబులు** - హిరణ్యాక్ష = హిరణ్యాక్షుని; వధయున్ = సంహారమును; అమర = దేవతా; గణంబులు = సమూహములు; **శ్రీహరినభినందించుటయు** - శ్రీహరిన్ = విష్ణుమూర్తిని; అభినందించుటయున్ = స్తుతించుటయును; హరి = నారాయణుడు; వరాహావతార = వరాహావతారమును; **విసర్జనంబు** - విసర్జనంబున్ = ఉపసంహారమును; **సేయుటయును** - చేయుటయున్ = చేయుటయును; **దేవతిర్యఙ్మనుష్యాదుల** - దేవ = దేవతలు; తిర్యక్ = జంతువులు; మనుష్య = మనుష్యులు; ఆదుల = మొదలగువారి; **సంభవంబునుగర్దమమహాముని** - సంభవంబునున్ = సృష్టియును; కర్దమ = కర్దముడు అనెడి; మహా = గొప్ప; ముని = ముని; **తపంబునకు** - తపంబున్ = తపస్సున; కున్ = కు; సంతసించి = సంతోషించి; శ్రీహరి = విష్ణుమూర్తి; **ప్రత్యక్షంబగుటయుఁగర్దముండు** - ప్రత్యక్షంబున్ = ప్రత్యక్షము; అగుటయున్ = అగుటయును; కర్దముండు = కర్దముడు; **స్వాయంభువమనుపుత్రి** - స్వాయంభువ = స్వాయంభువ; మను = మనువు యొక్క; పుత్రి = కూతురు; **యైన** - ఐన = అయిన; **దేవహూతింబరిణయంబగుటయు** - దేవహూతిన్ = దేవహూతిని; పరిణయంబున్ = వివాహము; అగుటయున్ = చేయుకొనుటయును; **దేవహూతి** - దేవదూతి = దేవహూతి; **పరిచర్యలకు** - పరిచర్యల్ = పరిచర్యల్; కున్ = కు; సంతసిల్లి = సంతోషించి; కర్దముండు = కర్దముడు; **నిజయోగకలితంబగు** - నిజ = తన యొక్క; యోగ = యోగ శక్తిచే; కలితంబున్ = సృష్టింప బడినది; అగు = అయిన; **విమానంబునందు** - విమానంబున్ = విమానము; అందున్ = లో; నిలిచి = వసించి; **సహస్రదాసీపరివృతయైన** - సహస్ర = వేయిమంది; దాసీ = దాసీలుతో; పరివృత = సేవింపబడుతున్నది; ఐన = అయిన; **దేవహూతింగూడి** - దేవహూతిన్ = దేవహూతితో; కూడి = కలిసి; **భారతాదివర్షంబులుగలయంగ్రుమ్మరుటయు** - భారత = భారతవర్షము; ఆది = మొదలగు; వర్షంబులున్ = వర్షములను; కలయన్ = కలియ; గ్రుమ్మరుటయున్ = తిరుగుటయును; **దేవహూతిగర్దమునివలనఁగన్యకానవకంబునుగపిలునిగనుటయు** - దేవహూతి = దేవహూతి; కర్దముని = కర్దముని; వలనన్ = వలన; కన్యకా = ఆడపిల్లలు; నవకంబునున్ = తొమ్మండ్రుగురిని; కపిలునిన్ = కపిలుని; కనుటయున్ = జన్మనిచ్చుటయును; **దత్కన్యకావివాహంబులునుగర్దముని** - తత్ = ఆ; కన్యకా = ఆడపిల్లల; వివాహంబులును = వివాహములును; కర్దముని = కర్దముని; **తపోయాత్రయుఁగపిలదేవహూతి** - తపస్ = తపస్సు కోసమైన; యాత్రయున్ = యాత్రయును; కపిల = కపిలుని; దేవహూతి = దేవహూతీల; **సంవాదంబును** - సంవాదంబునున్ = సంభాషణములును; **శబ్దాదిపంచతన్మాత్రల** - శబ్దాది = శబ్దము మొదలగు; పంచతన్మాత్రల = పంచతన్మాత్రల; జన్మ = పుట్టుక; **ప్రకారంబును** - ప్రకారంబునున్ = విధమును; **బ్రహ్మండోత్పత్తియు** - బ్రహ్మండ = బ్రహ్మండము; ఉత్పత్తియున్ = పుట్టుటయును; **విరాట్పురుషకర్మేంద్రియ** - విరాట్పురుష = విరాట్పురుషుని; కర్మేంద్రియ = కర్మేంద్రియములు; పరమాత్మ = పరమాత్మల; **ప్రకారంబునుబ్రకృతిపురుష** - ప్రకారంబునున్ = విధమును; ప్రకృతి = ప్రకృతి; పురుష = పురుషుల; వివేకంబును = జ్ఞానమును; **నారాయణుని** - నారాయణునిన్ = విష్ణుమూర్తి యొక్క; **సర్వాంగస్తోత్రంబును** - సర్వ =

సమస్తమైన; అంగ = అవయవముల; స్తోత్రంబునున్ = స్తోత్రమును; **సాంఖ్యయోగంబును** - సాంఖ్యాయోగంబును = సాంఖ్యాయోగమును; **భక్తియోగంబును** - భక్తియోగంబునున్ = భక్తియోగంబును; **జీవునకైన** - జీవున్ = జీవుని; కిన్ = కి; ఐన = అయిన; **గర్భసంభవ** - గర్భ = గర్భమున; సంభవ = ఉండు; **ప్రకారంబునుజంద్రసూర్యమార్గంబునుబిత్రుమార్గంబును** - ప్రకారంబునున్ = విధమును; చంద్ర = చంద్రలోక; సూర్య = సూర్యలోక; మార్గంబునున్ = గతులున్; పిత్రు = పిత్రులోక; మార్గంబునున్ = గతియును; దేవహూతి = దేవహూతి; **నిర్యాణంబునుగపిలమహాముని** - నిర్యాణంబునున్ = మరణమును; కపిల = కపిలుడు అను; మహా = గొప్ప; ముని = ముని; **తపంబునకుజనుటయునను** - తపంబున్ = తపస్సున; కున్ = కు; చనుటయున్ = వెళ్ళుటయును; అను = అనెడి; **కథలుగల** - కథలు = కథలు; కల = కలిగినట్టి; తృతీయస్కంధము = తృతీయస్కంధము; సంపూర్ణము = సంపూర్ణము;

# పోతన తెలుగు భాగవతము

# చతుర్థ స్కంధము

# టీక - టిప్పణులు

4-1-I శ్రీవిలసితధరణీతనయావదనసరోజవాసరాధిప = శ్రీరామ {శ్రీవిలసితధరణీతనయావదనసరోజవాసరాధిప - శ్రీ (లక్ష్మీదేవివలె, శుభకరమైన) విలసిత (ప్రకాశముగల) ధరణీ (భూదేవియొక్క) తనయా (పుత్రిక, సీతాదేవి) వదన (మోము అనెడి) సరోజ (పద్మమునకు) వాసరాధిప (వారములకు అధిపతి, సూర్యుడా), శ్రీరామ}; సితరాజీవదళనయన = శ్రీరామ {సితరాజీవదళనయన - సిత (తెల్లని) రాజీవ (పద్మము) దళ (రేకుల) వంటి నయన (కన్నులుగల వాడు) , శ్రీరామ}; నిఖిలధరావరనుతసుగుణధామ = శ్రీరామ {నిఖిలధరావరనుతసుగుణధామ - నిఖిల (సమస్తమైన) ధరావర (రాజుల) చేత నుత (స్తోత్రము చేయబడిన) గుణములకు ధామ (నిలయమైనవాడ), శ్రీరామ}; రాఘవరామా = శ్రీరామ {రాఘవరామా - రాఘవ (రఘు వంశమునకు చెందిన) రామ , శ్రీరామ}.

4-2-I మహనీయగుణగరిష్ఠులగునమ్మునిశ్రేష్ఠులకు - మహనీయ = గొప్ప; గుణ = గుణములుగలవారిలో; గరిష్ఠులు = ఉత్తములు; అగు = అయినట్టి; ఆ = ఆ; ముని = యోగులలో; శ్రేష్ఠులు = గొప్పవారల, శౌనకాదుల; కున్ = కు; నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండైన - నిఖిల = సమస్తమైన; పురాణ = పురాణములను; వ్యాఖ్యాన = సవివరముగ చెప్పు; వైఖరీ = నేర్పు; సమేతుండు = కలిగినవాడు; ఐన = అయినట్టి; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను; అట్లు = ఆవిధముగ; ప్రాయోపవిష్టుండైన - ప్రాయోపవిష్టుండు = దేహము విడుచు దీక్షలోనున్నవాడు; ఐన = అయినట్టి; పరీక్షిన్నరేంద్రునకు - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రున్ = రాజున {నరేంద్రుడు - నరులకు ప్రభువు, రాజు}; కున్ = కు; శుకయోగీంద్రుండిట్లనియె - శుక = శుకుడు అనెడి; యోగీంద్రుడు = యోగులలో శ్రేష్ఠుడు; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-3-I జననాథ = రాజ {జననాథుడు - జన (ప్రజల) కు నాథుడు (ప్రభువు) , రాజు}; విను = వినుము; విదురునకును - విదురున్ = విదురుని; కును = కి; మైత్రేయ = మైత్రేయుడను; మునినాథచంద్రుడిట్లనియె - ముని = ముని; నాథ = ముఖ్యులలో; చంద్రుడు = శ్రేష్ఠుడు; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను; మరల = మరి; స్వాయంభువునకర్థి - స్వాయంభువున్ = స్వాయంభువుని {స్వాయంభువుడు - స్వయంభువుని (తనంతతాను ఉద్భవించినవాని , బ్రహ్మదేవుని) పుత్రుడు}; కిన్ = కి; అర్థిన్ = కోరి; శతరూపవలనను - శతరూప = శతరూప; వలనను = యందు; గూఁతులు - కూతులు = పుత్రికలు; ముప్పురాకూతి - ముప్పురు = ముగ్గురు (3); ఆకూతి = ఆకూతి {ఆకూతి - కుతూహలము}; దేవహూతి =

దేవహూతి; ప్రసూతులునొనరఁబ్రియవ్రతోత్తానపాదులునను - ప్రసూతులున్ = ప్రసూతిలును; ఒనరన్ = పొందికగ; ప్రియవ్రత = ప్రియవ్రతుడు; ఉత్తానపాదులున్ = ఉత్తానపాదుడులును; అను = అనెడి; తనయయుగము - తనయ = కొడుకులు; యుగము = ఇద్దరు; జనియింపనందగ్రసంభవ - జనియింప = పుట్టగ; అందు = వారిలో; అగ్ర = ముందు; సంభవ = పుట్టినామె; యైన - ఐన = అయినట్టి; యాకూతిని - ఆకూతిని = ఆకూతిని; సుమహిత - సు = మంచి; మహిత = గొప్ప; భ్రాతృమతినిఁదనకు - భాతృమతినిన్ = సోదరులుకలదానిని; తన = తన; కున్ = కు; సంతానవిస్తరార్థంబుగాఁగఁబుత్రికాధర్మమొంది - సంతానవిస్తరార్థంబున్ = వంశవృద్ధి {సంతానవిస్తరార్థము - కుమారులున్ననూ ఇంకను కుమారులు పొందుటకు }; కాఁగ = జరుగుటకు; పుత్రికాధర్మమున్ = పుత్రికాధర్మము {పుత్రికాధర్మము - ఈమె సోదరులు లేనిది ఈమెను నీకిచ్చుచున్నాను ఈమె యందు కలుగువాడు నా పుత్రుడు కాగలడు అని పలుకుచు కన్యాదానము చేయుట}; ఒంది = స్వీకరించి; యా - ఆ = ఆ; పువ్వుఁబోఁడిఁబ్రకటమూర్తి - పువ్వుబోడిన్ = స్త్రీని; ప్రకటమూర్తి = ప్రసిద్ధుడగు; రుచిప్రజాపతికినిచ్చె - రుచి = రుచి అనెడి {రుచి - ప్రకాశము, వెలుగు}; ప్రజాపతి = ప్రజాపతి; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; మనువు = స్వాయంభువ మనువు; ముదమొంది - ముదము = సంతోషమును; ఒంది = కలిగి; శతరూప = శతరూప; యనుమతింప - అనుమతింప = అనుమతించగా.

4-4-| అట్లు = ఆవిధముగ; వివాహంబైన - వివాహంబు = కల్యాణము; ఐన = అయినట్టి; రుచి = రుచి అనెడి; ప్రజాపతి = ప్రజాపతి; బ్రహ్మవర్చస్వియుఁబరిపూర్ణగుణుండునుగావునఁజిత్తైకాగ్రతంజేసి - బ్రహ్మవర్చస్వియున్ = బ్రహ్మదేవుని వంటి వర్చస్సు కలవాడును; పరిపూర్ణుడునున్ = పరిపూర్ణవ్యక్తిత్వము కలవాడును; కావునన్ = అగుటవలన; చిత్త = చిత్తము యొక్క; ఏగ్రతన్ = ఏకాగ్రత; జేసి = వలన; యాకూతియందు - ఆకూతి = ఆకూతి; అందు = కి; శ్రీవిష్ణుండు = విష్ణుమూర్తి; యజ్ఞరూపధరుండగు - యజ్ఞరూప = యజ్ఞరూపమును; ధరుండు = ధరించినవాడు; అగు = అయినట్టి; పురుషుండుగను - పురుషుండు = మగబిడ్డ; కాను = అయ్యి; జగదీశ్వరి = లోకములపై అధికారి; యగునాదిలక్ష్మి - అగు = అయినట్టి; ఆదిలక్ష్మి = లక్ష్మీదేవి; యమ్మహాత్మునకు - ఆ = ఆ; మహాత్మున్ = గొప్పవాని; కున్ = కి; నిత్యానపాయినిగావునఁదదంశంబున - నిత్య = ఎల్లప్పుడును; అనపాయిని = విడువకుండునది; కావునన్ = అగుటవలన; తత్ = తన; అంశంబునన్ = అంశముతో; దక్షిణ = దక్షిణ; యను - అను = అనెడి; కన్యకారత్నంబుగను - కన్యకారత్నంబున్ = ఉత్తమమైన స్త్రీ; కాన్ = అయ్యి; మిథునంబు = జంట; సంభవించె = పుట్టిరి; అందు = వారిలో; స్వాయంభువుండు = స్వాయంభువుండు; సంతుష్టాంతరంగుండగుచుఁబుత్రికాపుత్రుండును - సంతుష్టాంతరంగుండు = సంతోషించుచున్న మనసుకలవాడు; అగుచున్ = అవుతూ; పుత్రికాపుత్రుండును = మనుమడును; వితతతేజోధనుండును - వితత = విస్తారమైన; తేజస్ = తేజస్సును; ధనుండును = సంపదగాకలవాడును; శ్రీవిష్ణుమూర్తిరూపుండునునగు - శ్రీవిష్ణుమూర్తిరూపుండును = విష్ణుమూర్తి స్వరూపము యైనవాడును ; అగు = అయినట్టి; యజ్ఞునిఁదన - యజ్ఞుని = యజ్ఞుడిని; తన = తనయొక్క; గృహంబునకుఁదెచ్చి - గృహంబున్ = ఇంటి; కున్ = కి; తెచ్చి = తీసుకొచ్చి; యునిచె - ఉనిచె = ఉంచెను; రుచియుఁగామగమన - రుచియున్ = రుచిప్రజాపతికూడ; కామగమన = కోరినవిధముగ వర్తించెడియామె; యైన - ఐన = అయినట్టి; దక్షిణ = దక్షిణ; యను - అను = అనెడి; కన్యకాలలామంబునుదన -

కన్యకాలలామంబును = కన్యలలోపూజ్యురాలును; తన = తన; యొద్దన - ఒద్దన్ = దగ్గర; నిలిపె = ఉంచెను; అంత = అంతట; సకలమంత్రాధిదేవత - సకల = సమస్తమైన; మంత్ర = మంత్రములకును; అధిదేవత = అధిదేవత; యగు - అగు = అయినట్టి; శ్రీయజ్ఞుండుదనుఁబతిఁగంగోరెడు - శ్రీయజ్ఞుండు = శ్రీయజ్ఞుండు; తనున్ = తనను; పతిగన్ = భర్తగా; కోరెడు = కోరుతున్న; దక్షిణ = దక్షిణ; యను - అను = అనెడి; కన్యకంబరిణయంబయ్యె - కన్యకం = కన్యను; పరిణయంబయ్యె = పెళ్లిచేసుకొనెను; వారలాది - వారలు = వారు; ఆది = మొదటి; మిథునంబుగావుననది - మిథునంబు = జంట; కావునన్ = కనుక; అది = అది; నిషిద్ధంబుగాకుండెనని - నిషిద్ధంబు = అనంగీకారమైనది; కాకుండెను = కాకుండా ఉన్నది; అని = అని; చెప్పి = చెప్పి; మైత్రేయుండు = మైత్రేయుడు; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-5-| ధీమహిత = బుద్ధిబలముచేగొప్పవాడ; యంత - అంత = అంతట; వారల - వారలన్ = వారు; యామాఖ్యులుగలుగు - యామ = యామములనెడి; ఆఖ్యులున్ = పేర్లు; కలుగు = ఉన్నట్టి; దేవతావళిగడఁకన్ - దేవత = దేవతల; ఆవళి = సమూహము; కడకన్ = పూని; వేమఱునభినందించుచునా - వేమఱు = వేయిమార్లు, అనేకసార్లు; అభినందించుచున్ = స్తోత్రముచేయుచు; ఆ = ఆ; మిథునమువలనఁబుట్టెనతిబలయుతమై - మిథునము = జంట; వలనన్ = కు; పుట్టెన్ = పుట్టిరి; బలయుతమై = బలశాలులై.

4-6-| వారుతోషుండునుబ్రతోషుండును - వారు = వారు; తోషుండును = తోషుడు {తోషుడు - తుష్టికలవాడు}; ప్రతోషుండును = ప్రతోషుడు {ప్రతోషుడు - సంతతివలన తుష్టికలవాడు}; సంతోషుండును = సంతోషుడు {సంతోషుడు - సంతోషము కలవాడు}; భద్రుండును = భద్రుడు {భద్రుడు - క్షేమము కలవాడు}; శాంతియు నిడస్పతియు నిధ్మండును గవియు - శాంతియున్ = శాంతి {శాంతి - శాంతికలవాడు }; ఇడస్పతియున్ = ఇడస్పతి {ఇడస్పతి – యౌవనమున కధిపతైనవాడు}; ఇధ్మండున్ = ఇధ్మడు {ఇధ్మడు - సమిధలు కలవాడు}; కవియు = కవి {కవి - రూపములల్లువాడు, శుక్రధాతువు}; విభుండును = విభుడు {విభుడు - ప్రభుత్వముకలవాడు}; వహ్నియు - వహ్నియున్ = వహ్ని {వహ్ని - అగ్నిదేవుడు}; సుదేవుండును - సుదేవుండునున్ = సుదేవుడు {సుదేవుడు - మంచిదేవుడు}; రోచనుండుననునం బన్నిద్దఱు - రోచనుండునున్ = రోచనుడు {రోచనుడు - (కంటికి) వెలుగు యైనవాడు }; అనన్ = అనెడి; పన్నిద్దఱు = పన్నెండు (12) మంది; సంభవించిరి = పుట్టిరి; వారలు = వారు; స్వాయంభువాంతరంబునందుషితులను - స్వాయంభువ = స్వాయంభువుని; అంతరంబునందు = కాలమున; దుషితులు = తుష్టికారకులు; అను = అనెడి; దేవగణంబులై - దేవగణంబులు = దేవతలసమూహములు; ఐ = అయ్యి; వెలసిరి = అవతరించిరి; మఱియు = ఇంకను; మరీచి = మరీచి; ప్రముఖులైన = మొదలైన ముఖ్యులు; మునీశ్వరులును = మునులలోశ్రేష్టులు; యజ్ఞుండును = యజ్ఞుండు; దేవేంద్రుండును = దేవేంద్రుడు; మహాతేజస్సంపన్నులయిన - మహా = గొప్ప; తేజస్ = తేజస్సును; సంపన్నులు = సంపదగాకలవారు; అయిన = అయినట్టి; ప్రియవ్రతోత్తానపాదులునుంగలిగి - ప్రియవ్రత = ప్రియవ్రతుడు; ఉత్తానపాదులున్ = ఉత్తానపాదుడులును; కలిగి = పుట్టి; పుత్రపౌత్రనప్తృవంశంబులచే - పుత్ర = పిల్లలు; పౌత్ర =

మనుమలు; నప్తృ = అల్లుళ్ళ; వంశంబులన్ = సంతతి; చేన్ = చేతను; వ్యాప్తంబయి - వ్యాప్తంబున్ = వ్యాపించినది; అయి = అయ్యి; యా - ఆ = ఆ; మన్వంతరంబు = మన్వంతరము; పాలితంబగుచు - పాలితంబు = పరిపాలింపడినది; అగుచున్ = అవుతూ; వర్తిల్లె = వర్ధిల్లినది; మనువు = స్వాయంబువమనువు; ద్వితీయ = రెండవ (2); పుత్రి = కుమార్తె; యైన - ఐన = అయినట్టి; దేవహూతింగర్దమునకిచ్చి - దేవహూతిన్ = దేహూతిని; కర్దమున్ = కర్దముని; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; తద్వంశవిస్తారంబుగావించెనని - తత్ = ఆ; వంశ = వంశము; విస్తరంబున్ = వృద్ధియగునట్లు; కావించెన్ = చేసెను; అని = అని; మున్న = పూర్వమె, ఇంతకుముందె; యెఱింగించితి - ఎఱింగించితిన్ = తెలిపితిని; వెండియునమ్మనువు - వెండియున్ = తరవాత; ఆ = ఆ; మనువు = స్వాయంభువ మనువు; మూఁడవచూలైన - మూడవ = మూడవ (3); చూలు = గర్భమున పుట్టినామె; ఐన = అయినట్టి; ప్రసూతి = ప్రసూతి {ప్రశూతి - శిశుప్రసవము}; యను - అను = అనెడి; కన్యకను = బాలను; బ్రహ్మపుత్రుండగు - బ్రహ్మపుత్రుండు = బ్రహ్మదేవుని కుమారుడు; అగు = అయినట్టి; దక్షప్రజాపతికినిచ్చె - దక్షప్రజాపతి = దక్షుడను ప్రజాపతి; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; ఆ = ఆ; దక్షునకుఁబ్రసూతివలననుదయించిన - దక్షున్ = దక్షున; కున్ = కి; ప్రసూతి = ప్రసూతి; వలన = అందు; ఉదయించిన = కలిగిన; ప్రజాపరంపరలచేత - ప్రజా = సంతతుల; పరంపరల = సమూహములు; చేతన్ = వలన; ముల్లోకంబులు - ముల్లోకంబులున్ = మూడు (3) లోకములు; విస్తృతంబులయ్యె - విస్తృతంబులు = విస్తరింపబడినవి; అయ్యె = అయ్యెను; మఱియుఁగర్దమపుత్రికాసముదయంబు - మఱియున్ = ఇంకను; కర్దమ = కర్దముని; పుత్రికా = కూతరుల యొక్క; సముదయంబు = సమూహము; బ్రహ్మర్షిభార్యలగుటంజేసి - బ్రహ్మర్షి = బ్రహ్మర్షుల యొక్క; భార్యలున్ = పత్నులు; అగుటన్ = అగుట; చేసి = వలన; వారివలనంగలిగిన - వారి = వారి; వలనన్ = వలన; కలిగిన = పుట్టిన; సంతాన = సంతతి; పరంపరల - పరంపరలన్ = వరుసలను; వివరించెద - వివరించెదన్ = వివరముగ తెలిపెదను.

4-7-| ఘనుఁడౌ - ఘనుడౌ = గొప్పవాడైన; మరీచికిఁగర్దమాత్మజ - మరీచి = మరీచి {మరీచి - సూర్యకిరణము}; కిన్ = కి; కర్దమాత్మజ = కర్దమునిపుత్రి; యగు - అగు = అయినట్టి; కళ = కళ; యనునంగనవలనఁగశ్యపుండను - అను = అనెడి; అంగన = స్త్రీ {అంగన - మంచి అంగములు కలామె, స్త్రీ}; వలనన్ = అందు; కశ్యపుండు = కశ్యపుడు {కశ్యపుడు - గ్రహముల ఆవరించి యుండు ఆకాశము}; అను = అనెడి; కొడుకునుబూర్ణిమ - కొడుకును = కొడుకును; పూర్ణిమ = పూర్ణిమ {పూర్ణిమ - చంద్రుని పూర్ణ బింబము}; యనునాఁడుబిడ్డయుఁబుట్టిరి - అను = అనెడి; ఆడుబిడ్డయున్ = ఆడపిల్ల; పుట్టిరి = జన్మించిరి; పేర్చి - పేర్చి = కూడి, అతిశయించి; వారి = వారి; వలనఁబుట్టిన - వలనన్ = వలన; పుట్టిన = జన్మించిన; ప్రజావళిపరంపరలచే - ప్రజా = సంతతుల; ఆవళి = సమూహముల; పరంపరల్ = వరుసలు; చేన్ = చేత; భువనంబులెల్లనాపూర్ణమగుచు - భవనంబులు = లోకములు; ఎల్లన్ = అన్నియును; ఆపూర్ణము = నిండినవి; అగుచున్ = అగుట; జరగెనుబూర్ణిమ - జరిగెను = జరిగెను; పూర్ణిమ = పూర్ణిమ; జన్మాంతరంబున - జన్మాంతరంబున = మరొకజన్మలో; హరిపదప్రక్షాళితాంబువులను - హరిపదప్రక్షాళితాంబులు = విష్ణుమూర్తిపాదములుకడిగిననీళ్ళు; అను = అనెడి.

4-7.1-| గంగ = గంగ; యను - అను = అనెడి; పేరఁబుట్టి - పేరన్ = పేరుతో; పుట్టి = జన్మించి; యక్కన్య - ఆ = ఆ; కన్య = స్త్రీ; దేవకుల్య = దేవకుల్య {దేవకుల్య - దేవనది}; యను - అను = అనెడి; దానినొక్కతెగూఁతునఖిలవిష్టపవ్యాపకుండగు - దానిన్ = దానిని; ఒక్కతెన్ = ఒకర్తెను; కూతున్ = పుత్రికను; అఖిల = సమస్తమైన; విష్టప = లోకములను; వ్యాపకుండు = వ్యాపించినవాడు; అగు = అయినట్టి; విరజుఁడనెడి - విరజుడు = విరజుడు {విరజుడు - రజోగుణములేనివాడు }; అనెడి = అనెడి; తనయునొక్కనిఁగాంచె - తనయున్ = పుత్రుని; ఒక్కనిన్ = ఒక్కడిని; కాంచె = పుట్టించెను; మోదంబుతోడ - మోదంబు = సంతోషము; తోడన్ = తో.

4-8-| అనఘుండత్రిమహాముని - అనఘుండు = పాపములేనివాడు; అత్రి = అత్రి అనెడి; మహా = గొప్ప; ముని = ముని; యనసూయాదేవివలననజహరిపురసూదనుల - అనసూయాదేవి = అనసూయాదేవి; వలనన్ = అందు; అజ = బ్రహ్మదేవుడు {అజుడు - పుట్టుకలేనివాడు, బ్రహ్మదేవుడు}; హరి = విష్ణుమూర్తి; పురసూదనుల = శివుడులయొక్క {పురసూదనుడు - పురములను కూల్చినవాడు, శంకరుడు}; కళాంశంబులనందనులను - కళ = కళలయొక్క; అంశంబులన్ = అంశలతో; నందనులనున్ = పుత్రులను; ముఁవ్వురనుగాంచెఁదద్దయుఁబ్రీతిన్ - ముువ్వురనున్ = ముగ్గురిని ( 3); కాంచెన్ = కనెను; దద్దయు = మిక్కిలి; ప్రీతిన్ = ప్రీతితో.

4-9-| అనవుడు = అని చెప్పగా; విదురుఁడు = విదురుడు; మైత్రేయునిఁగనుఁగొని - మైత్రేయునిన్ = మైత్రేయుడిని; కనుఁగొని = చూసి; పలికె = అనెను; మునిజనోత్తమ - ముని = మునులైన; జన = ప్రజలలో; ఉత్తమ = ఉత్తమమైనవాడ; జగతిన్ = లోకమున; జననస్థితిలయకారణులన - జననస్థితిలయకారణులు = సృష్టి; స్థితి = స్థితి; లయ = లయములకు; కారణులు = కారణభూతులు; అన = అనగా; వెలసిన = అవతరించిన; పద్మగర్భహరిహరులెలమిన్ - పద్మగర్భ = బ్రహ్మదేవుడు {పద్మగర్భ - పద్మమున జన్మించినవాడు, బ్రహ్మదేవుడు}; హరి = నారాయణుడు; హరులు = శివుడు; ఎలమిన్ = కోరి.

4-10-| ఏమినిమిత్తంబత్రిమహాముని - ఏమి = ఏమి; నిమిత్తంబునన్ = కారణముచేత; అత్రి = అత్రి అనెడి; మహాముని = గొప్పముని; మందిరమునందుననసూయకునుద్దామగుణులుదయమైరననా - మందిరము = ఇంటి; అందు = లో; అనసూయ = అనసూయాదేవి; కున్ = కు; ఉద్దామ = ఉత్తమమైన; గుణులు = గుణములు కలవారు; ఉదయమైరి = జన్మించిరి; అనన్ = అని పలుకగా; ఆ = ఆ; = మైత్రేయుండు = మైత్రేయుడు; పలికెనవ్విదురునితోన్ - పలికెన్ = చెప్పెను; ఆ = ఆ; విదురుని = విదురుని; తోన్ = తో.

4-11-| సుచరిత్ర = మంచి వర్తనకలవాడ; విను = వినుము; విధిచోదితుండై - విధి = బ్రహ్మదేవునిచే; చోదితుండు = ప్రేరేపింబడినవాడు; ఐ = అయ్యి; యత్రిదపమాచరింపఁగాంతాసమేతుఁడయి - అత్రి = అత్రి; తపము = తపస్సు; ఆచరింపన్ = చేయుటకు; కాంతా = భార్యా; సమేతుండు = తోకూడినవాడు; అయి = అయ్యి; ఋక్షనామకులాద్రితటంబున - ఋక్ష = ఋక్ష అనెడి ; నామ = పేరుగల; కులాద్రి = కులపర్వతము; తటంబున = సానువునందు; ఘుమఘుమారావసంకుల

విలోలకల్లోలజాల సంకలితనిర్వింధ్యానదీజలపరిపుష్టరాజిత - ఘుమఘుమారావ = ఘుమఘుమ యను శబ్దములు; సంకుల = వ్యాపించుతూ; విలోల = ప్రవహిస్తున్న; కల్లోల = పెద్ద అలల; జాల = సమూహములతో; సంకలిత = కూడిన; నిర్వింధ్యా = నిర్వింధ్య అనెడి; నదీ = నదియొక్క; జల = నీటిచే; పరిపుష్ట = చక్కగా పోషింపబడుతున్న; రాజిత = విలసిల్లుతున్న; = ప్రసూనగుచ్ఛస్వచ్ఛ - ప్రసూన = పూల; గుచ్ఛ = గుత్తుల; స్వచ్ఛ = స్వచ్ఛతతో; మానితాశోకపలాశ - మానిత = గౌరవింపబడిన; అశోక = నరమామిడి చెట్లు; పలాశ = మోదుగ చెట్ల; కాంతారస్థలమునకెలమినరిగి - కాంతార = అటవీ; స్థలమున్ = ప్రదేశమున; కిన్ = కి; ఎలమిన్ = వికాసముగా, సంతోషముగా; అరిగి = వెళ్ళి.

4-11.1-| యచ్చట - అచ్చట = అక్కడ; నిర్ద్వంద్వుఁడగుచుఁబ్రాణనియమముననేకపదమున - నిర్ద్వందుడు = ద్వంద్వములు విడచినవాడు {నిర్ద్వందుడు - సుఖదుఃఖ శీతోష్ణాది ద్వంద్వములను అధిగమించినవాడు }; అగుచున్ = అవుతూ; ప్రాణనియమమున = ప్రాణాయామపూర్వకముగ; ఏకపదమున = ఒంటికాలిమీద; నిలిచి = నిలబడి; గాలిఁదివుటఁగ్రోలి - గాలిన్ = గాలిని; తివుటన్ = కోరి; గ్రోలి = త్రాగుతూ; కృశీభూతదేహుఁడగుచుఁదపముఁగావించె - కృశీభూత = శుష్కించిపోయిన; దేహుడు = శరీరముకలవాడు; అగుచున్ = అవుతూ; తపమున్ = తపస్సును; కావించెన్ = చేసెను; దివ్యవత్సరశతంబు - దివ్యవత్సర = దివ్యసంవత్సరములు {దివ్యవత్సరము - 365 దివ్యదినములు ( 365 మానవసంవత్సరములు)}; శతమున్ = నూరింటిని (100).

4-12-| ఇట్లతిఘోరంబైన - ఇట్లు = ఈవిధముగ; అతి = మిక్కిలి; ఘోరంబు = భయంకరము; ఐన = అయినట్టి; తపంబుచేయుచుఁదన - తపంబున్ = తపస్సును; చేయుచున్ = చేస్తూ; తన = తనయొక్క; చిత్తంబున - చిత్తంబునన్ = మనసులో.

4-13-| ఏవిభుఁడు - ఏ = ఏ; విభుండున్ = ప్రభువు యైతే; జగదధీశ్వరుఁడా - జగత్ = భువనమునకు; అధీశ్వరుడు = ప్రభువో; ఆ = ఆ; విభు - విభున్ = ప్రభువును; శరణంబునొత్తునతఁడాత్మసమంబై - శరణంబు = శరణము; నొత్తున్ = వేడెదను; అతడు = అతను; ఆత్మ = తనకు; సమంబు = సమానము; ఐ = అయ్యి; వెలసిన = విలసిల్లు; సంతతిని = సంతానమును; దయావరమతినిచ్చుఁగాక - దయా = దయతోకూడిన; వరమతి = వరము ప్రసాదించే మనసుతో; ఇచ్చు = ఇయ్యి; కాక = వలసినది; యని - అని = అని; తలఁచునెడన్ - తలచున్ = అనుకొను; ఎడన్ = సమయములో.

4-14-| మునుకొని = పూనుకొని; యత్తపోధనుని - ఆ = ఆ; తపోధనుని = తపస్సు అను ధనముకలవాని; మూర్ధజమైన = శిరస్సునపుట్టినట్టి; తపఃకృశానుచేతనుద్రిజగంబులుంగరఁగి - తపస్ = తపస్సు యొక్క; కృశాను = కృశానువు, అగ్ని; చేతను = వలన; త్రిజగములున్ = ముల్లోకములును; కరగి = కాగి; తప్తములైననుజూచి - తప్తములు = కాలినవి; ఐనను = కాగా; చూచి = చూసి; పంకజాసన = బ్రహ్మదేవుడు {పంకజాసనుడు - పంకజము (నీటపుట్టినది, పద్మము) యందు ఆసనుడు (ఉండువాడు), బ్రహ్మదేవుడు}; మురశాసన = విష్ణుమూర్తి {మురశాసనుడు - ముర యను రాక్షసుని శాసించినవాడు , నారాయణుడు}; త్రిపురశాసనులచ్చటికేఁగిరప్సరోజనసురసిద్ధసాధ్యమునిసన్నుత - త్రిపురశాసనులు = శివుడును

{త్రిపురశాసనుడు - త్రిపురములను కూల్చినవాడు , శంకరుడు}; అచ్చటికిన్ = అక్కడికి; ఏగిరి = వెళ్ళిరి; అప్సరస్ = అప్సరసలు; జన = సమూహము; సుర = దేవతలు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; ముని = మునులతో; సన్నుత = చక్కగా స్తోత్రము చేయబడుతున్న ; భూరియశోభిరాములై - భూరి = అత్యధికమైన {భూరి - సంఖ్యాలలో 1 తరువాత 34 సున్నాలతో చాల పెద్దది అదే కోటియాతే 7 సున్నాలే ఉంటాయి , అత్యధికమైన}; యశో = కీర్తితో; అభిరాములు = ప్రకాశించువారు; ఐ = అయ్యి.

4-15-| అట్లు = అలా; మునీంద్రునాశ్రమంబు - మునీంద్రు = మునులలో శ్రేష్ఠుని; ఆశ్రమంబున్ = ఆశ్రమము; డాయంజనునవసరంబున - డాయన్ = దగ్గరకు; జను = వెళ్ళు; అవసరంబున = సమయమున.

4-16-| అనఘతపోభిరాముఁడగునత్రిమునీంద్రుఁడుగాంచెఁదప్తకాంచనఘనచంద్రికారుచిర - అనఘ = పవిత్రమైన; తపస్ = తపస్సుచే; అభిరాముడు = ఒప్పుతున్నవాడు; అగు = అయిన; అత్రి = అత్రి అనెడి; మునీంద్రుడున్ = మునులలోశ్రేష్ఠుడు; కాంచెన్ = చూసెను; తప్త = బాగాకాలిన {తప్తకాంచనరుచిరశరీరి - తప్తకాంచనము (పుటముపేసిన బంగారము) వంటి రుచిర (రంగుకలిగిన) శరీరి (దేహము కలవాడు), బ్రహ్మదేవు}; కాంచన = బంగారము; ఘన = మేఘము {ఘనరుచిరశరీరి - ఘన (మేఘము) వంటి రుచిర (రంగుకలిగిన) శరీరి (దేహము కలవాడు) , విష్ణువు}; చంద్రికా = వెన్నెలల వంటి {చంద్రికారుచిరశరీరి - చంద్రిక (వెన్నెల) వంటి రుచిర (రంగుకలిగిన) శరీరి (దేహము కలవాడు), శివుడు}; రుచిర = రంగులతో; చారుశరీరుల - చారు = అందమైన; శరీరుల = దేహములు కలవారిని; హంసనాగసూదనవృషభేంద్ర - హంస = హంస {హంస - బ్రహ్మదేవుని వాహనము}; నాగసూదన = గరుత్మంతుడు {గరుత్మంతుడు - విష్ణుని వాహనము }; వృషభేంద్ర = శ్రేష్ఠమైన వృషభము {వృషభము - శివుని వాహనము }; వాహులనుదార - వాహులన్ = వాహనములుగా కలవారిని; ఉదార = గొప్ప; కమండలుచక్రశూలసాధనుల - కమండలు = కమండలము; చక్ర = చక్రము; శూల = త్రిశూలము; సాధనులన్ = ఆయుధములుగా కలవారిని; విరించివిష్ణుపురదాహుల - విరించి = బ్రహ్మదేవుడు {విరించి - వివరముగ రచించువాడు, బ్రహ్మదేవుడు}; విష్ణు = విష్ణుమూర్తి {విష్ణువు - ప్రకాశింపజేయువాడు, నారాయణుడు}; పురదాహుల = శంకరులను {పురదాహు - త్రిపురములను దహింపజేసినవాడు, శివుడు}; వాక్కమలాంబికేశులన్ - వాక్కు = సరస్వతిదేవి; కమల = లక్ష్మీదేవి; అంబిక = పార్వతీదేవి; ఈశులన్ = భర్తలని.

4-17-| మఱియుఁగృపావలోకన - మఱియున్ = ఇంకను; కృపావలోకన = దయతోకూడిన చూపులు; మందహాస = చిరునవ్వులు కల; సుందరవదనారవిందంబులుగల - సుందర = అందమైన; వదన = మోములు అనెడి; అరవిందంబులున్ = పద్మములు; కల = కలిగిన; మహాత్ముల = గొప్పవారిని; సందర్శించి = చక్కగా చూసి; యమందానందకందళితహృదయారవిందుండై - అమంద = మిక్కిలి {అమంద - తక్కువకాని }; ఆనంద = ఆనందముతో; కందళిత = వికసించిన; హృదయ = హృదయమనెడి; అరవిందుండు = పద్మముకలవాడు; ఐ = అయ్యి; సాష్టాంగదండప్రణామంబులాచరించి - సాష్టాంగదండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు {సాష్టాంగదండప్రణామము - స (తోకూడిన) అష్టాంగ (ఎనిమిది అంగములు , 1నుదురు 2కళ్ళు 3ముక్కు 4చెవులు 5నోరు 6వక్షము 7కాళ్లు 8చేతులు) దండ

{కర్రవలె తిన్ననైన} విధముగనుండి చేయు ప్రణామము (నమస్కారము)}; ఆచరించి = చేసి; పుష్పాంజలిగావించి - పుష్పాంజలిన్ = పుష్పాంజలిని {పుష్పాంజలి - పుష్పములుగల దోసిలి జోడించి చేయు నమస్కారము }; కావించి = చేసి; నిటలతటఘటితకరపుటుండై - నిటలతట = నుదురుప్రదేశమున; ఘటిత = చేర్చబడిన; కరపుటుండు = దోసిలి కలవాడు; ఐ = అయ్యి; దుర్నిరీక్ష్యంబైన - దుర్నిరీక్ష్యంబు = తేరిపారచూడ శక్యముకానిది; ఐన = అయినట్టి; తత్తేజోవిశేషంబుదేఱి - తత్ = ఆ; తేజః = తేజస్సు యొక్క; విశేషంబు = గొప్పదనమును; తేఱి = తేరిపార; చూడంజాలక - చూడన్ = చూచుటకు; చాలక = సామర్థ్యము సరిపడక; ముకుళితనేత్రుండై - ముకుళిత = ముకుళించిన, దించిన; నేత్రుండు = కన్నులు కలవాడు; ఐ = అయ్యి; తత్పదాయత్త - తత్ = వారి; పద = పాదములందు; ఆయత్త = లగ్నమైన; చిత్తుండగుచు - చిత్తుండు = మనసుకలవాడు; అగుచున్ = అవుతూ; సర్వలోకగరిష్ఠంబులైన - సర్వ = సమస్తమైన; లోక = లోకములందు; గరిష్ఠంబులు = గొప్పవి; ఐన = అయినట్టి; మృదుమధురగంభీరభాషణంబులనిట్లని - మృదు = సున్నితమైన; మధుర = మధురమైన; గంభీర = గంభీరమైన; భాషణంబులన్ = మాటలతో; ఇట్లు = ఈవిధముగ; అని = పలికి; స్తుతియించె = స్తోత్రములు చేసెను.

4-18-| ప్రతికల్పమందు - ప్రతి = అన్ని; కల్పము = కల్పముల; అందు = లోను; సర్వప్రపంచోద్భవ - సర్వ = సమస్తమైన; ప్రపంచన్ = ప్రపంచములకు; ఉద్భవ = సృష్టి; స్థితి = స్థితి; వినాశంబులఁజేయునట్టి - వినాశంబులన్ = లయములను; చేయునట్టి = కలిగించెడి; మహితమాయాగుణమయదేహములఁ బొల్చునజవాసుదేవ శివాభిధానములు గల్గు - మహిత = గొప్ప; మాయా = మాయతోనేర్పడిన; గుణ = గుణములుతో; మయ = కూడిన; దేహంబులన్ = శరీరములందు; పొల్చు = ఒప్పుతున్నవారు; అజ = బ్రహ్మదేవుడు {అజ - పుట్టుకలేనివాడు, బ్రహ్మదేవుడు}; వాసుదేవ = విష్ణుమూర్తి {వాసుదేవ - వసించి ఉండు దేవుడు, విష్ణుమూర్తి}; శివ = శివుడును {శివ - శుభకరమైనవాడు, శంకరుడు}; అభిదానములు = పేర్లు; కల్గు = కలిగియున్నట్టి; = మీ = మీ; పాదజలజాతములకు - పాద = పాదములనెడి; జలజాతముల్ = పద్మములు; కున్ = కు; నేనతిభక్తి - నేన్ = నేను; అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; వందనంబాచరింతు - వందనంబు = నమస్కారములు; ఆచరింతు = చేసెదను; యఖిలచేతనమానసాగమ్యమననొప్పు - అఖిల = సమస్తమైన; చేతన = చేతనములకు; మానస = మనస్సులకు; అగమ్యము = అందనిది; అనన్ = అనుటకు; ఒప్పు = సరిపడు; మూర్తులుగల్గు - మూర్తులున్ = స్వరూపములు; కల్గు = కలిగియుండు; మీ = మీరు; ముప్పురందుఁబరగ - ముప్పురు = ముగ్గురు; అందు = లో; పరగన్ = ప్రసిద్ధముగ.

4-18.1-| నాచేతఁబిలువంగఁబడిన - నా = నా; చేతన్ = చేత; పిలువంగబడిన = పిలువబడ్డ; ధీరుఁడెవ్వఁడేనొక్కరునిఁ బిల్వనిపుడు - ధీరుడు = గొప్పవాడు; ఎవ్వడు = ఎవరు; ఏని = అయినా; ఒక్కరున్ = ఒక్కరిని; పిల్వ = పిలవగా; ఇపుడు = ఇప్పుడు; మీరు = మీరు; ముప్పురేతెంచుటకు - ముప్పురు = ముగ్గురు; ఏతెంచుటకు = వచ్చుటకు; నాదుబుద్ధి - నాదు = నాయొక్క; బుద్ధి = మనస్సు; విస్మయంబుగదిరెడిఁజెప్పరే - విస్మయంబున్ = ఆశ్చర్యము; కదిరెడిన్ = కలుగుచున్నది; చెప్పరే = తెలియజెప్పండి; యనఘులార అనఘులార = మహాత్ములార.

4-19-| **అదియునుంగాక** - అదియునుం = అంతే; కాక = కాకుండ; సంతానార్థంబు = సంతానముకోరి; **నానావిధపూజలుగావించి** - నానావిధ = అనేక విధములైన; పూజలు = పూజలు; కావించి = చేసి; నా = నా యొక్క; **చిత్తంబున** - చిత్తంబునన్ = మనసులో; ధరియించిన = నిలుపుకొన్న; **మహాత్ముండొక్కరుండ** - మహాత్ముండు = గొప్పవాడు {మహాత్ముడు - గొప్పఆత్మకలవాడు, గొప్పవాడు}; ఒక్కరుండ = ఒక్కడినే; **యనిననమ్ముమ్వురు** - అనినన్ = అనగా; ఆ = ఆ; మువ్వురు = ముగ్గురు; **విబుధశ్రేష్ఠులునతనింగనుంగొని** - విబుధ = దేవతలలో; శ్రేష్ఠులు = శ్రేష్ఠులు; అతనిన్ = అతనిని; కనుంగొని = చూసి; **సుధామధురంబులయిన** - సుధా = అమృతము వలె ; మధురంబులు = తీయనివి; అయిన = అయినట్టి; **వాక్యంబులనిట్లనిరి** - వాక్యంబులన్ = మాటలతో; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-20-| విను = వినుము; మేము = మేము; **ముగురమయ్యుననుపమతిఁదలఁపనేకమై** - ముగురము = ముగ్గురము; అయ్యును = అయినప్పటికిని; అనుపమతిన్ = చక్కటి బుద్ధితో; తలపన్ = తరచిచూసిన; ఏకమై = ఒకరిగనే; **యుందుము** - ఉందుము = తెలియుదుము; నీ = నీ యొక్క; **మనమందునేమిగోరితివనయమునా** - మనము = మనసు; అందున్ = లో; ఏమి = ఏదైతే; కోరితివి = కోరుకొంటివో; అనయము = తప్పక; ఆ = ఆ; కోర్కి = కోరిక; **సఫలమయ్యెడుఁజుమ్మీ** - సఫలమున్ = తీరినది; అయ్యెడి = అగును; చుమ్మీ = సుమా.

4-21-| మా = మా; మువ్వుర = ముగ్గురియొక్క; **యంశంబుల** - అంశంబులన్ = అంశలతోను; ధీమంతులు = బుద్ధిబలముగలవారు; సుతులు = పుత్రులు; పుట్టి = జన్మించి; **త్రిభువనములలో** - త్రిభువనముల = ముల్లోకముల; లోన్ = అందు; నీ = నీ యొక్క; **మంగళగుణకీర్తిన్** - మంగళ = శుభ; గుణ = గుణముల; కీర్తిన్ = కీర్తిని; **శ్రీమహితము** - శ్రీ = గొప్పదనముతో; మహితము = కూడినదిగా; **చేయఁగలరు** - చేయగలరు = చేయగలరు; సిద్ధము = నిక్కము; సుమ్మీ = సుమా.

4-22-| అని = అని; **మునిచంద్రుఁడుదన** - మునిచంద్రుడు = మునులలో చక్కనివాడు; తన = తనయొక్క; **మనమునఁగామించినవరంబు** - మనమున = మనసులో; కామించిన = కోరుకున్న; వరంబున్ = వరమును; బుధవరులు = జ్ఞానశ్రేష్ఠులు; **ముదంబుననొసఁగి** - ముదంబునన్ = సంతోషముతో; ఒసగి = ఇచ్చి; **యతనిచేఁ బూజనములఁబరితృప్తులగుచుఁజనిరి** - అతనిన్ = అతని; చేన్ = చేత; పూజనములన్ = పూజింపబడుటయందు; తృప్తులు = తృప్తిచెందినవారు; అగుచున్ = అవుతూ; చనిరి = వెళ్ళిరి; యథేచ్ఛన్ = ఇష్టానుసారము.

4-23-| ఆ = ఆ; **సుచరిత్రదంపతులుదంచితలీలఁగనుంగొనంగనబ్జాసనునంశమందునమృతాంశుఁడు** - సుచరిత్ర = మంచిచరిత్రగల; దంపతులు = భార్యాభర్తలు; ఉదంచిత = ఉత్తేజితులై; లీలన్ = లీలవలె; కనుగొనన్ = చూస్తుండగా; అబ్జాసనున్ = బ్రహ్మదేవుని; అంశము = అంశ; అందు = తో; అమృతాంశుడు = చంద్రుడు; **విష్ణుకళన్** - విష్ణు = విష్ణుమూర్తియొక్క; కళన్ = అంశతో; **సుయోగవిద్యాసుభగుండు** - సు = చక్కటి; యోగవిద్యా = యోగవిద్యతో కూడిన; సుభగుండు = సౌభాగ్యముగలవాడు; **దత్తుఁడుఁబురాంతకుభూరికళాంశమందు** - దత్తుడున్ = దత్తుడు; పురాంతకు =

శివుని {పురాంతకుడు - త్రిపురములను దహింపజేసినవాడు, శంకరుడు}; భూరి = అత్యధికమైన; కళాంశము = అంశ; అందున్ = లో; దుర్వాసుఁడునై - దుర్వాసుడున్ = దుర్వాసుడు; ఐ = అయ్యి; జనించిరనవద్యపవిత్రచరిత్రులిమ్ములన్ - జనించిరి = పుట్టిరి; అనవద్య = వంకలులేని; పవిత్ర = పుణ్య; చరిత్రులు = వర్తనలు కలవారు; ఇమ్ములన్ = ఇంపుగా.

4-24-| అంగిరసుఁడనెడు - అంగిరసుడు = అంగిరసుడు; అనెడు = అను; మునికిఁగులాంగన - మునికిన్ = మునికి; కులాంగన = భార్య; యగు - అగు = అయిన; శ్రద్ధ = శ్రద్ధ; యందునంచితసౌందర్యాంగులుగూఁతులు - అందున్ = అందు; అంచిత = పవిత్రమైన; సౌందర్యాంగులు = అందగత్తెలు {సౌందర్యాంగులు - సౌందర్యముతో కూడిన అంగములు (అవయవములు) కలవారు}; కూతులు = పుత్రికలు; నలువురు = నలుగురు; మంగళవతులుదయమైరి - మంగళవతులు = శుభలక్షణములు కలవారు; ఉదయమైరి = జన్మించిరి; మాన్యచరిత్రా = గౌరవింపదగిన నడవడిక కలవాడా.

4-25-| వారు = వారు; సినీవాలి - సినీవాలి = సినీవాలి {సినీవాలి - అమావాస్యాభేదము, అంతకుముందు తెల్లవారుఝామున సన్నటి చంద్రరేఖ తూర్పున కనబడు అమావాస్య }; యనఁగుహూరాకానుమతులనఁగనొప్పిరి - అనన్ = అని; కుహూ = కుహూ {కుహూ - అమావాస్యాభేదము, అంతకుముందు తెల్లవారుఝామున కూడ చంద్రరేఖ కనబడని అమావాస్య }; రాకా = రాకా {రాకా - పూర్ణిమాభేదము, నిండుపున్నమి, సంపూర్ణ కళలుగల చంద్రునితోగూడిన పౌర్ణమి}; అనుమతులు = అనుమతీలు {అనుమతి - పూర్ణిమాభేదము, ఒక కళ తక్కువైన చంద్రుడుగల పౌర్ణమి }; అనగన్ = అనగా; ఒప్పిరి = తగియుండిరి; మఱియుంగోర - మఱియున్ = మరల; కోరన్ = కోరగా; సుతయుగముగలిగెను - సుత = కుమారుల; యుగము = ద్వయము (2); కలిగెను = పుట్టిరి; స్వారోచిషమనువు - స్వారోచిష = స్వారోచిష యనెడి {స్వారోచిష - స్వ (తనంతతాను) రోచిష (ప్రకాశము కలవాడు)}; మనువు = మనువు యొక్క; వేళ = మన్వంతరమునందు; శస్తఖ్యాతిన్ - శస్త = శ్రేష్ఠమైన; ఖ్యాతిన్ = కీర్తితో.

4-26-| వారలెవ్వరనిన - వారలు = వారు; ఎవ్వరు = ఎవరు; అనినన్ = అంటే; భగవంతుడగునుచథ్యుండును - భగవంతుడు = సర్వశక్తులు కలవాడు; అగు = అయిన; ఉచథ్యుండును = ఉచథ్యుడు {ఉచథ్యుడు - ఔచిత్యముగలవాడు}; బ్రహ్మనిష్ఠుండగు - బ్రహ్మనిష్టుండు = బ్రహ్మజ్ఞాననిష్టగలవాడు; అగు = అయిన; బృహస్పతియుననంబ్రసిద్ధివహించిరి - బృహస్పతియున్ = బృహస్పతి {బృహస్పతి - బ్రహ్మవిద్యకు అధిపతి }; అనన్ = అని; ప్రసిద్ధివహించిరి = పేరుపొందిరి; పులస్త్యుండు = పులస్త్యుడు; హవిర్భుక్కను - హవిర్భుక్కు = హవిర్భుక్కు {హవిర్భుక్కు - హవిస్సు (హోమద్రవ్యము) భుజించునది}; అను = అనెడి; నిజభార్య - నిజ = తనయొక్క; భార్య = భార్య; యందునగస్త్యునింబుట్టించెనా - అందున్ = అందు; అగస్త్యుని = అగస్త్యుని; పుట్టించెన్ = కనెను; ఆ = ఆ; యగస్త్యుండు - అగస్త్యుండు = అగస్త్యుడు; జన్మాంతరంబున - జన్మ = జన్మము; అంతరంబున = మరియొకదానిలో; జఠరాగ్నిరూపంబై - జఠరాగ్ని = జఠరాగ్ని {జఠరాగ్ని - కడుపులోని ఆహారమును జీర్ణముచేయు అగ్ని}; రూపంబు = స్వరూపముగ కలవాడు; ఐ = అయ్యి; ప్రవర్తించె = నడచెను; వెండియునా - వెండియున్ = ఇంకనూ; ఆ = ఆ; పులస్త్యుండు = పులస్త్యుడు; విశ్రవసునింగలిగించె - విశ్రవసునిన్ = విశ్రవసుని; కలిగించెన్ = పుట్టించెను; ఆ = ఆ; విశ్రవసునకునిలబిల - విశ్రవసున్ = విశ్రవసుని; కున్ = కు; ఇలబిల = ఇలబిల {ఇలబిల

- నాసారంధ్రములు}; యను - అను = అనెడి; భార్యవలనంగుబేరుండునుగైకసి - భార్య = భార్య; వలనన్ = అందు; కుబేరుండునున్ = కుబేరుడుని {కుబేరుడు - గుహ్యకులనాయకుడు, గుటకవేయుటకు మ్రింగుటకునాయకుడు}; కైకసి = కైకసి {కైకసి - కీకసము (కంఠమందలి స్వరపేటిక) కలది }; యనుదానివలన - అనుదాని = అనెడి ఆమె ; వలనన్ = అందు; రావణకుంభకర్ణవిభీషణులునుంబుట్టిరి - రావణ = రావణుడు {రావణుడు - రవము కలవాడు}; కుంభకర్ణ = కుంభకర్ణుడు {కుంభకర్ణుడు - కుండలవంటి చెవులు కలవాడు}; విభీషణులునున్ = విభీషణుడును {విభీషణుడు - భయముపోగొట్టువాడు}; పుట్టిరి = జనించిరి; పులహునకు - పులహున్ = పులహున; కున్ = కు; గతి = గతి {గతి - గమనము}; యను - అను = అనెడి; భార్యవలనఁగర్మశ్రేష్ఠుండును - భార్య = భార్య; వలనన్ = అందు; కర్మశ్రేష్ఠుండును = కర్మశ్రేష్టుడు {కర్మశ్రేష్టుడు - కర్మములు (పనిచేయుట) యందు ఉత్తముడు }; వరీయాంసుండును = వరీయాంసుడు {వరీయాంసుడు - కోరదగినవారిలో గొప్పవాడు, సామర్థ్యముగలవాడు}; సహిష్ణుండునునను - సహిష్ణుండును = సహిష్ణుడు {సహిష్ణుడు - సహనముకలవాడు}; అను = అనెడి; ముగ్గురుగొడుకులు - ముగ్గురు = ముగ్గురు; కొడుకులు = తనయులు; జనియించిరి = పుట్టిరి; మఱియుఁగ్రతువునకుఁగ్రియ - మఱియున్ = ఇంకను; క్రతువున్ = క్రతువు {క్రతువు - జరపబడు విధానము}; కున్ = కి; క్రియ = క్రియ {క్రియ - జరుపు పని}; యను - అను = అనెడి; భార్య = భార్య; యందు - అందు = అందు; బ్రహ్మతేజంబున - బ్రహ్మతేజంబునన్ = బ్రహ్మజ్ఞానమువలని ప్రకాశముతో; జ్వలించుచున్న - జ్వలించుచున్ = వెలిగిపోతున్నట్టి; షష్టిసహస్ర = ఆరువేలు (6000); సంఖ్యలుగల - సంఖ్యలు = లెక్కకు; కల = ఉన్నట్టి; వాలఖిల్యులను - వాలఖిల్యులు = వాలఖిల్యులు {వాలఖిల్యులు - వాలము (తోక) ఖిల్యులు మిగిలినవారు , అంతరిక్షమున సుర్యుని స్తోత్రము చేయుచు తలక్రిందులుగనుండు వారు, అహోరాత్రము అరువది గడియలుగను ఒక్కొక గడియ వేయి వాలఖిల్యములుగను లెక్కించబడును}; అను = అనెడి; మహర్షులుగలిగిరి - మహర్షులు = గొప్పఋషులు; కలిగిరి = పుట్టిరి; వశిష్ఠుండూర్జ - వశిష్ఠుండు = వశిష్ఠుడు; ఊర్జ = ఊర్జ {ఊర్జ - ఫాల్గుణమాసము, ఆహారమునుండి పుట్టుబలము}; యను - అను = అనెడి; భార్య = భార్య; యందుఁజిత్రకేతుండును - అందున్ = అందు; చిత్రకేతుండును = చిత్రకేతుడు {చిత్రకేతుడు - రంగురంగుల కేతనము(జండా) కలవాడు}; సురోచియు - సురోచియున్ = సురోచి {సురోచి - సు (మంచి) రోచి (వెలుగు కలవాడు)}; విరజుండును = విరజుడు {విరజుడు - ధూళి అంటనివాడు}; మిత్రుండునునుల్బణుండును - మిత్రుండును = మిత్రుడు {మిత్రుడు - మితి (కొలతలకి) అధిపతి}; ఉల్బణుండును = ఉల్బణుడు {ఉల్బణుడు - ఉబ్బిన వాడు}; వసుభృద్ధ్యానుండును - వసుభృద్ధ్యానుండును = వసుభృద్ధ్యానుడు {వసుభృద్ధ్యానుడు - వసు (సంపదలను) భృత్ (భరించు) ధ్యానుడు (ధ్యానము కలవాడు) }; ద్యుమంతుండునునను - ద్యుమంతుండును = ద్యుమంతుడు; అను = అనెడి; సప్తఋషులను - సప్త = ఏడుగురు; ఋషులను = ఋషులను; భార్యాంతరంబున - భార్య = భార్యా; అంతరంబునన్ = భేదమున; శక్తి = శక్తి; ప్రముఖ = మొదలైన ప్రముఖులగు; పుత్రులనుంబుట్టించె - పుత్రులన్ = సుతులను; పుట్టించెన్ = కనెను; అథర్వుండనువానికిఁజిత్తి - అథర్వుండు = అథర్వుండు {అథర్వుండు - అథర్వణవేదముననధికారి, క్రిందనుండువాడు}; అను = అనెడి; వానికి = అతనికి; చిత్తి = చిత్తి {చిత్తి - ద్రవ్యము (పదార్థము)నుకూడబెట్టునది, చిత్తముతానైనది}; యను - అను = అనెడి; భార్య = భార్య; యందు - అందున్ = కి; ధృతవ్రతుండునశ్వశిరస్కుండునయిన - ధృతవ్రతుండున్ = ధృడమైన వ్రతము కలవాడును;

అశ్వశిరస్కుండునున్ = గుర్రపుతలకలవాడు {అశ్వశిరస్కుడు - హయగ్రీవుడు, అశ్వనితో మొదలగు కాలమానవిశేషము}; దధ్యంచుండు = దధ్యంచుడు {దధ్యంచుడు - దధి (పెరుగు) అంచుడు (కారణుడు), దధన (ధీ) శక్తియైనవాడు}; పుట్టె - పుట్టెన్ = జన్మించెను; మహాత్ముండగు - మహాత్ముండు = గొప్పవాడు; అగు = అయిన; భృగువు = భృగువు {భృగువు - తెల్లని తేజస్సు}; ఖ్యాతి = ఖ్యాతి {ఖ్యాతి - ప్రసిద్ధి}; యను - అను = అనెడి; పత్ని = భార్య; యందు - అందు = తో; ధాతయువిధాతయునను - ధాతయున్ = ధాత {ధాత - బ్రహ్మ , ధరించువాడు, పగలుకి అధిపతి}; విధాతయున్ = విధాత {విధాత - బ్రహ్మ, మన్మథుడు, రాత్రికి అధిపతి}; అను = అనెడి; పుత్రద్వయంబును - పుత్ర = సుతులను; ద్వయంబును = ఇద్దరను; భగవత్పరాయణ = భగవంతునియందు లగ్నమైనామె; యగు - అగు = అయిన; శ్రీ = శ్రీ {శ్రీ - సంపద, భార్గవి (భృగువుసుత)}; యను - అను = అనెడి; కన్యకంబుట్టించె - కన్యకంబున్ = ఆడపిల్లను; పుట్టించెన్ = పుట్టించెను; ఆ = ఆ; ధాతృవిధాతృలు - ధాతృ = ధాతయు; విధాతృ = విధాతయు; మేరువనువాని - మేరువు = మేరువు {మేరువు - మేరుపర్వతము, వెన్నుపూస}; అనువాని = అనెడువాని; కూఁతులైన - కూతులు = కుమార్తెలు; ఐన = అయిన; యాయతినియతులను - యాయతి = యాయతి; నియతులు = నియతి; అను = అనెడి; భార్యలవలన - భార్యల = భార్యలు; వలనన్ = అందు; మృకండప్రాణులను - మృకండ = మృకండుడు {మృకండుడు - మృకండ (మృత్యువు) కలవాడు}; ప్రాణులున్ = ప్రాణుడు {ప్రాణుడు - ప్రాణము కలవాడు}; అను = అనెడి; కొడుకులంబుట్టించిరి - కొడుకులన్ = పుత్రులను; పుట్టించిరి = కంటిరి; అందు = వారిలో; మృకండునకు - మృకండున్ = మృకండున; కున్ = కు; మార్కండేయుండునుబ్రాణునకు - మార్కండేయుండున్ = మార్కండేయుడు {మార్కండేయుడు - మార్కము (మృత్యువు)ను జయించినవాడు}; ప్రాణున్ = ప్రాణుని; కున్ = కి; వేదశిరుండను - వేదశిరుండు = వేదశిరుడు {వేదశిరుడు - వేదమునకు శిరస్సు, ఓంకారము}; అను = అనెడి; మునియుంబుట్టిరి - మునియున్ = ముని; పుట్టిరి = జన్మించిరి; భార్గవునకునుశన - భార్గవున్ = భార్గవుని; కును = కి; ఉశన = ఉశన {ఉశన - వసించుట}; యను - అను = అనెడి; కన్యయందుఁగవి - కన్య = స్త్రీ; అందున్ = అందు; కవి = కవి {కవి - రూపములను వ్యాపింపజేయువాడు, ఉశనసుడు, శుక్రుడు}; యనువాఁడు - అను = అనెడి; వాడు = వాడు; పుట్టె - పుట్టెన్ = జన్మించెను; ఇట్లు = ఈవిధముగ; కర్దమదుహితలయిన - కర్దమ = కర్దముని యొక్క; దుహితలు = పుత్రికలు; అయిన = అయినట్టి; కన్యకానవకంబువలనఁగలిగిన - కన్యకా = ఆడబిడ్డల; నవకంబున్ = తొమ్మండుగురు; వలనన్ = అందు; కలిగిన = పుట్టిన; సంతానపరంపరలచేత - సంతాన = సంతతి; పరంపర = వరసలు; చేత = తో; సమస్తలోకంబులుఁబరిపూర్ణంబులయ్యె - సమస్త = సమస్తమైన; లోకంబులున్ = లోకములు; పరిపూర్ణంబులు = నిండినవి; అయ్యెన్ = అయినవి; అట్టి = అటువంటి; సద్యఃపాపహరంబును = అప్పుడేపాపమునుపోగొట్టునది; శ్రేష్ఠతమంబునునైన - శ్రేష్ఠతమంబును = అత్యంత శ్రేష్ఠమైనది {శ్రేష్ఠము - శ్రేష్ఠతరము - శ్రేష్ఠతమము }; ఐన = అయినట్టి; కర్దమదౌహిత్రసంతానప్రకారంబు - కర్దమ = కర్దముని; దౌహిత్ర = దుహితల (సుతల) యొక్క; సంతాన = సంతతి; ప్రకారము = వృత్తాంతము; శ్రద్ధాగరిష్ఠచిత్తుండవగు - శ్రద్ధా = శ్రద్ధచేత; గరిష్ఠ = గొప్పదియైన; చిత్తుండవు = చిత్తము కలవాడవు; అగు = అయిన; నీకుంజెప్పితి - నీకున్ = నీకు; చెప్పితిన్ = చెప్పేను; ఇంక = మరి; దక్షప్రజాపతి = దక్షప్రజాపతి; వంశంబెఱింగింతు - వంశంబున్ = వంశవృత్తాంతమును; ఎఱింగింతున్ = తెలిపెదను; వినుము = వినుము.

4-27-| **వనజజునివలన** - వనజజుని = బ్రహ్మదేవుని {వనజజుడు - వనము(నీరు)నందు జ (పుట్టినది) (పద్మము) అందు జుడు (పుట్టినవాడు) బ్రహ్మదేవుడు}; వలనన్ = కి; **భవమందిన** - భవము = జన్మము; అందిన్ = పొందిన; **యా** - ఆ = ఆ; **దక్షప్రజాపతికి** - దక్షప్రజాపతి = దక్షప్రజాపతి; కిన్ = కి; మను = మనువు యొక్క; **నిజనందన** - నిజ = స్వంత; నందన = కూతురు; **యగు** - అగు = అయిన; **ప్రసూతిసతియందనఘా** - ప్రసూతిసతి = ప్రసూతీదేవి; అందున్ = కి; అనఘా = పుణ్యుడా; **పదయార్వ్రురుదయమందిరి** - పదయార్వ్రర్ = పదహారుగురు; ఉదయమందిరి = పుట్టిరి; కన్యల్ = ఆడపిల్లలు.

4-28-| **ఇట్లావిర్భవించిన** - ఇట్లు = ఇలా; ఆవిర్భవించిన = పుట్టిన; **శ్రద్ధయు** - శ్రద్ధయున్ = శ్రద్ధ; **మైత్రియు** - మైత్రియున్ = మైత్రి {మైత్రి - స్నేహము}; **దయయు** - దయయున్ = దయ; **శాంతియుఁదుష్టియుఁబుష్టియుఁ బ్రియయుఁ నున్నతియు** - శాంతియున్ = శాంతి {}; తుష్టియున్ = తుష్టి {తుష్టి - సంతృప్తి}; పుష్టియున్ = పుష్టి {పుష్టి - బలము}; ప్రియయున్ = ప్రియ; ఉన్నతియున్ = ఉన్నతి {ఉన్నతి - అభివృద్ధి}; **బుద్ధియు** - బుద్ధియున్ = బుద్ధి; **మేధయుఁదితిక్షయు** - మేధయున్ = మేధ {మేధ - తెలివి }; తితిక్షయున్ = తితిక్ష {తితిక్ష - ఓర్పు}; **హ్రీయు** - హ్రీయున్ = హ్రీ {హ్రీ - లజ్జ }; **మూర్తియునను** - మూర్తియున్ = మూర్తి {మూర్తి - అందము }; అను = అనెడి; **నామంబులుగల** - నామంబులు = పేర్లు; కల = కలిగిన; పదుమువ్వురను = పదమూడుమందిని (13); **ధర్మరాజునకిచ్చె** - ధర్మరాజున్ = ధర్మరాజు; కిన్ = కి; ఇచ్చెన్ = వివాహముచేసెను; ఒక్క = ఒక; **కన్యకనగ్నిదేవునకుననొక్కతెంబిత్రుదేవతలకుననొక్కతె** - కన్యకన్ = ఆడపిల్లను; అగ్నిదేవున్ = అగ్నిదేవున; కునున్ = కి; ఒక్కతెన్ = ఒకర్తెను; ప్రిత్రుదేవతల్ = ప్రిత్రుదేవతల; కును = కి; ఒక్కతెన్ = ఒకర్తెను; **జన్మమరణాదినివర్తకుండగునభవునకుంబెండ్లి** - జన్మ = జన్మములు; మరణ = మృతి; ఆది = మొదలైనవానిని; నివర్తకుండు = నియమించువాడు; అగు = అయిన; అభవున్ = శివుని; కున్ = కి; పెండ్లి = వివాహము; **చేసె** - చేసెన్ = చేసెను; **అంతనా** - అంతన్ = అంతట; ఆ = ఆ; ధర్ముని = ధర్మునియొక్క; **పత్నుల** - పత్నులు = భార్యలు; **యందు** - అందున్ = అందు; **శ్రద్ధవలన** - శ్రద్ధ = శ్రద్ధ; వలనన్ = అందు; శ్రుతంబును = శ్రుతము {శ్రుతము - వినబడినది, శాస్త్రము}; **మైత్రివలనఁబ్రసాదంబును** - మైత్రి = మైత్రి; వలనన్ = అందు; ప్రసాదంబును = ప్రసాదము {ప్రసాదము - ప్రసన్నత, అనుగ్రహము}; **దయవలననభయంబును** - దయ = దయ; వలనన్ = అందు; అభయంబును = అభయము; **శాంతివలన** - శాంతి = శాంతి; వలనన్ = అందు; **సుఖంబునుదుష్టివలన** - సుఖంబును = సుఖము; తుష్టి = తుష్టి; వలనన్ = అందు; **ముదంబునుబుష్టివలన** - ముదంబును = ముదము {ముదము - సంతోషము }; పుష్టి = పుష్టి; వలనన్ = వలన; **స్మయంబునుగ్రియవలన** - స్మయంబును = స్మయము {స్మయము - గర్వము , ఆశ్చర్యము}; క్రియ = క్రియ; వలనన్ = అందు; **యోగంబునునున్నతివలన** - యోగంబును = యోగము; ఉన్నతి = ఉన్నతి; వలనన్ = అందు; దర్పంబును = దర్పము; **బుద్ధివలననర్థంబును** - బుద్ధి = బుద్ధి; వలనన్ = అందు; అర్థంబును = అర్థము {అర్థము - ప్రయోజనము, ధనము}; **మేధవలన** - మేధ = మేధ; వలనన్ = అందు; **స్మృతియుఁదితిక్షవలన** - స్మృతియున్ = స్మృతి {స్మృతి - జ్ఞాపకము}; తితిక్ష = తితిక్ష; వలనన్ = అందు; క్షేమంబును = క్షేమము; **హ్రీవలనఁబ్రశ్రయంబును** - హ్రీ = హ్రీ; వలనన్ = అందు; ప్రశ్రయంబును = ప్రశ్రయము {ప్రశ్రయము - అనునయము}; **మూర్తివలన** - మూర్తి = మూర్తి {మూర్తి - అందము ,

స్వరూపము}; వలనన్ = అందు; సకలకల్యాణగుణోత్పత్తిస్థానభూతులగు - సకల = సమస్తమైన; కల్యాణ = శుభకరమైన; గుణ = గుణములకును; ఉత్పత్తిస్థానభూతులు = జన్మస్థానము అయినవారు; అగు = అయిన; నరనారాయణులను - నరనారాయణులు = నరనారాయణులు; అను = అనెడి; ఋషులిద్దఱును - ఋషులు = ఋషులు; ఇద్దఱును = ఇద్దరివి; సంభవించిరి = పుట్టిరి; వారల = వారి; జన్మకాలంబున - జన్మ = జీవించి యున్న, జీవిత; కాలంబున = కాలములో.

4-29-| గంధవాహుఁడు - గంధవాహుడు = వాయుదేవుడు {గంధవాహుడు - గంధ (వాసనను) వాహుడు (మోసుకెళ్ళువాడు), వాయుదేవుడు}; మందగతిననుకూలుఁడై - మందగతి = మెల్లిగ; అనుకూలుడు = అనుకూలముగనున్నవాడు; ఐ = అయ్యి; వీచెనల్దిక్కులు - వీచెన్ = వీచెను; నల్దిక్కులు = నాలుగు (4) దిక్కులు; విశదమయ్యెనఖిలలోకంబులునానందమునుబొందెఁదుములమై - విశదము = తేటపడినవి; అయ్యెన్ = అయినవి; అఖిల = సమస్తమైన; లోకంబులున్ = లోకములు; ఆనందమునున్ = సంతోషమును; పొందెన్ = పొందినవి; తుములము = సందడిచేయునవి; ఐ = అయ్యి; = దేవదుంభులు - దేవదుందుభులు = దేవతాభేరీలు; మ్రోసెఁగరమొప్ప - మ్రోసెన్ = మ్రోగినవి; కరము = మిక్కిలి; ఒప్పన్ = శోభతో; జలధుల - జలధులన్ = సముద్రములందు {జలధి - జలము (నీటి)కి నిలయము, సముద్రము}; కలఁకలడంగెను - కలకలలు = సంక్షోభములు; అడంగెన్ = అణిగినవి; మించినగతిఁబ్రవహించె - మించిన = మిక్కిలి; గతిన్ = వేగముతో; ప్రవహించె = ప్రవహించినవి; నదులు = నదులు; గంధర్వకిన్నర - గంధర్వ = గంధర్వుల; కిన్నర = కిన్నరల; గానముల్ = పాటలు; వీతెంచెనప్సరోజనములాస్యములుఁజెలఁగె - వీతెంచె = వినవచ్చెను; అప్సరస్ = అప్సరసల; జనములు = సమూహముల; లాస్యములు = నాట్యములు; చెలగె = చెలరేగెను.

4-29.1-| సురలుగురియించిరందంద - సురలు = దేవతలు; కురియించిరి = కురిపించిరి; అందంద = అక్కడక్కడ; విరులవాన - విరుల = పూల; వాన = వర్షము; మునిజనంబులు - ముని = మునుల; జనంబులు = సమూహములు; సంతోషమునఁజెలంగి - సంతోషమునన్ = సంతోషముతో; చెలంగి = చెలరేగి; వినుతులొనరించిరవ్వేళ - వినుతుల్ = స్తోత్రములు; ఒనరించిరి = చేసిరి; ఆ = ఆ; వేళ = సమయమున; విశ్వమెల్లఁబరమమంగళమై - విశ్వము = భువనము; ఎల్లన్ = అంతయు; పరమ = మిక్కిలి; మంగళము = శుభకరము; ఐ = అయ్యి; యొప్పె - ఒప్పెన్ = చక్కగనుండెను; భవ్యచరిత = యోగ్యమైన నడవడిక కలవాడ.

4-30-| ఆ = ఆ; సమయంబున = సమయమున; బ్రహ్మాదిదేవతలమ్మహాత్ములకడకుఁజనుదెంచి - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగు; దేవతలు = దేవతలు; ఆ = ఆ; మహాత్ముల = గొప్పవారి; కడకున్ = దగ్గరకు; చనుదెంచి = వచ్చి; యిట్లని - ఇట్లని = ఇలా; స్తుతించిరి = స్తోత్రములు చేసిరి.

4-31-| గగనస్థలిందోఁచు - గగనస్థలి = ఆకాశమునందు; తోచు = కనబడు ( మేఘములు); గంధర్వనగరాది - గంధర్వనగర = గంధర్వుల నగరములు; ఆది = మొదలైన; రూపభేదములట్లు - రూప = ఆకారముల; భేదములు = రకములు; అట్లు = వలె; రూఢిమెఱసి - రూఢిన్ = చక్కగ; మెఱసి = ప్రకాశించి; యే - ఏ = ఏ; యాత్మయందేనినేపారుమాయచేనీ - ఆత్మ =

పరమాత్మ; అందు = లో; ఏని = అయితే; ఏపారు = విస్తరిల్లు; మాయ = మాయ; చేన్ = చేత; ఈ = ఈ; **విశ్వమిటు** - విశ్వమున్ = జగము; ఇటు = ఈవిధముగ; **రచియింపఁబడియెనట్టి** - రచియింపన్ = ఏర్పరుప; పడియెన్ = చేయబడినదో; అట్టి = అటువంటి; **యాత్మప్రకాశార్థమై** - ఆత్మ = ఆత్మ; ప్రకాశార్థము = ప్రసిద్ధము చేయుట కొరకు; ఐ = అయ్యి; **మునిరూపముల** - ముని = మునుల; రూపములన్ = రూపములతో; **ధర్మగృహమునఁబుట్టినట్టి** - ధర్మ = ధర్ముని యొక్క ; గృహమునన్ = ఇంట; పుట్టిన = జన్మించిన; అట్టి = అటువంటి; పరమపురుష = మహాపురుషుడ; **నీకుఁబ్రణమిల్లెదమదియుఁగాక** - నీకున్ = నీకు; ప్రణమిల్లెదము = నమస్కరించెదము; **యీ** - ఈ = ఈ; **సృష్టి** - సృష్టిన్ = సృష్టిలో; **దుష్కర్మవృత్తి** - దుష్కర్మ = చెడుపనుల, పాపముల; వృత్తి = విస్తారము.

4-31.1-| **జరగనీకుండుకొఱకునై** - జరగనీకుండు = పెరగకుండుట; కొఱకున్ = కోసము; ఐ = అయ్యి; సత్త్వగుణము = సత్త్వగుణము; **చే** - చేన్ = తో; సృజించిన = సృష్టించిన; **మమ్మిట్లు** - మమ్ము = మమ్ములను; ఇట్లు = ఈవిధముగ; **శ్రీనివాసమైన** - శ్రీ = సంపదలకు; నివాసము = నిలయము; ఐన = అయిన; **సరసీరుహప్రభనపహసించు** - సరసీరుహ = పద్మముల {సరసీరుహము - సరసునందు ఈరుహము(పుట్టునది), పద్మము}; ప్రభన్ = శోభను; అపహసించు = పరిహసించు; నీ = నీ యొక్క; **కృపాలోకనంబుల** - కృపా = దయతోకూడిన; ఆలోకనంబులన్ = చూపులతో; **నెమ్మిఁజూడు** - నెమ్మిన్ = ప్రేమగా; చూడు = చూడుము.

4-32-| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఇలా; **దేవగణములు** - దేవ = దేవతల; గణములు = సమూహములు; **వినుతింపఁగృపాకటాక్ష** - వినుతింపన్ = స్తుతింపగా; కృపా = దయతోకూడిన; కటాక్ష = కడకంటి; **వీక్షణములచేఁగని** - వీక్షణముల్ = చూపుల; చేన్ = తో; కని = చూసి; వారు = వారు; **గంధమాదనమునకేగిరి** - గంధమాదనమున్ = గంధమాదనపర్వతమున; కున్ = కు; ఏగిరి = వెళ్ళిరి; **తండ్రిముదము** - తండ్రి = తండ్రి యొక్క; ముదము = సంతోషము; **ముప్పిరిగొనఁగన్** - ముప్పిరిగొనగన్ = ఉప్పొంగగ {ముప్పిరిగొను - మూడు పేటల పెరుగు, ఉప్పొంగు}.

4-33-| **ధరణీభరముడుపుటకా** - ధరణీ = భూ, భూమియొక్క; భరమున్ = భారమును; ఉడుపుటకు = తగ్గించుటకు; ఆ = ఆ; నరనారాయణులు = నరనారాయణులు; **భువిజననమనయమునొందిరి** - భువిన్ = భూమిపైన; జననమున్ = జన్మమును; అనయమున్ = అవశ్యము, తప్పకుండగ; ఒందిరి = పొందిరి; **యర్జునకృష్ణాఖ్యలఁగురు** - అర్జున = అర్జునుడు; కృష్ణ = కృష్ణుడు; ఆఖ్యలన్ = పేర్లతో; కురు = కౌరవ; **యదువంశముల** - యదు = యాదవ; వంశములన్ = వంశముల యందు; **సత్త్వగుణయుతులగుచున్** - సత్త్వగుణ = సత్త్వగుణము; యుతులు = కలవారు; అగుచున్ = అవుతూ.

4-34-| **మఱియునగ్నిదేవునకు** - మఱియున్ = ఇంకను; అగ్నిదేవున్ = అగ్నిదేవుని; కున్ = కి; **దక్షపుత్రియైన** - దక్ష = దక్షుని; పుత్రి = కుమార్తె; ఐన = అయిన; స్వాహాదేవి = స్వాహాదేవి; **యను** - అను = అనెడి; భార్య = భార్య; **యందు** - అందున్ = అందు; **హుతభోజనులగు** - హుత = హోమముచేయబడినద్రవ్యములు; భోజనులు = తినువారు; అగు =

అయిన; పావకుండునుబవమానుండును - పావకుండును = పావకుడు {పావకుడు - పవిత్రము చేయువాడు}; పవమానుండు = పవమానుడు {పవమానుడు - వాయుదేవుడు}; శుచియునను - శుచియున్ = శుచి {శుచి - పరిశుద్ధి యైనవాడు}; అను = అనెడి; ముప్వురుగొడుకులుగలిగిరి - ముప్వురు = ముగ్గురు; కొడుకులున్ = పుత్రులు; కలిగిరి = పుట్టిరి; వారివలనంబంచచత్వారింశత్సంఖ్యలంగల - వారి = వారి; వలన = వలన; పంచచత్వారింశత = నలభైయైదు (45); సంఖ్యలుగల = లెక్కకువచ్చు; యగ్నులుత్పన్నంబులయ్యెనిట్లు - అగ్నులు = అగ్నులు; ఉత్పన్నంబులు = పుట్టినవి; అయ్యెన్ = అయినవి; ఇట్లు = ఈవిధముగ; పితృపితామహ - పితృ = తండ్రి; పితామహ = తాతలతో; యుక్తంబుగానేకోనపంచాశత్సంఖ్యలుగల - యుక్తంబుగాన్ = కలిపి; ఏకోనపంచాశత = ఒకటితక్కువఏభై (49); సంఖ్యలుగల = లెక్కకువచ్చు; యగ్నులు - అగ్నులు = అగ్నులు; బ్రహ్మవాదులచే - బ్రహ్మవాదులు = వేదమునుచ్చరించువారి; చేన్ = చేత; యజ్ఞకర్మంబులందగ్నిదేవతాకంబులైన - యజ్ఞ = యజ్ఞముల; కర్మములు = పనుల; అందున్ = లో; అగ్ని = అగ్ని; దేవతాకంబులు = దేవతలుగాకలవి; ఐన = అయినట్టి; యిష్టులు దత్తన్నామంబులచేతఁ జేయంబడుచుండు - ఇష్టులన్ = యాగములందు {ఇష్టి - కోరికల సాదనకై చేయు యజ్ఞములు }; తత్తత్ = ఆయా; నామంబుల్ = పేర్ల; చేతన్ = తో; చేయంబడుచున్ = చేయబడుతూ; ఉండు = ఉండును; ఆ = ఆ; యగ్నులెవ్వరనిననగ్నిష్వాత్తులు - అగ్నులు = అగ్నులు; ఎవ్వరు = ఎవరు; అనినన్ = అనగా; అగ్నిష్వాత్తులు = అగ్నిష్వాత్తులు {అగ్నిష్వాత్తులు - అగ్నికలవారు}; బర్హిషదులు = బర్హిషదులు {బర్హిషదులు - బర్హి (దర్భ)లందు కలవారు }; సౌమ్యులుబితలునాజ్యపులు - సౌమ్యులు = సౌమ్యులు {సౌమ్యులు - సోమమునకు చెందినవారు}; పితలు = పితలు {పితలు - పూర్వ వంశీకులకు చెందినవారు , పిహ (దహింప)చేయువారు}; ఆజ్యపులు = ఆజ్యపులు {ఆజ్యపులు - ఆజ్యము (నేతి)ని తాగువారు }; సాగ్నులు = సాగ్నులు {సాగ్నులు - మంటలతోనుండువారు}; నిరగ్నులుననునేడుదెఱంగులై - నిరగ్నులు = నిరగ్నులు {నిరగ్నులు - మంటలేకనుండువారు}; అనన్ = అనగా; ఏడు = ఏడు ( 7); తెఱంగులు = విధములుగ; ఐ = అయ్యి; యుందురు - ఉందురు = ఉంటారు; దాక్షాయణి = దక్షునిపుత్రిక; యగు - అగు = అయిన; స్వధ = స్వధ {స్వధ - స్వయముగ (తనకుతానై) ధరించునామె, సత్తువ}; యను - అను = అనెడి; ధర్మపత్ని = భార్య; యందు - అందున్ = అందు; వారలవలన - వారల = వారి; వలన = వలన; వయునయు - వయునయున్ = వయున {వయున - వయనము (అల్లికల)లోనేర్పరి}; ధారిణియునునిద్దఱు - ధారిణియున్ = ధారిణి {ధారిణి - ధారణాశక్తిలో నేర్పరి }; అను = అనెడి; ఇద్దఱున్ = ఇద్దరు; కన్యలుదయించి - కన్యలు = ఆడపిల్లలు; ఉదయించి = పుట్టి; జ్ఞానవిజ్ఞానపారగలగుచు - జ్ఞాన = జ్ఞానము; విజ్ఞాన = విజ్ఞానములలో; పారగులు = బహునేర్పరులు; అగుచున్ = అవుతూ; బ్రహ్మనిష్ఠలయి - బ్రహ్మనిష్ఠలు = బ్రహ్మనిష్ఠ కలవారు; ఐ = అయ్యి; పరఁగిరి - పరిగిరి = ప్రసిద్ధిచెందిరి; వెండియు - వెండియున్ = తరువాత.

4-35-| దక్షప్రజాపతితనయ - దక్షప్రజాపతి = దక్షప్రజాపతి యొక్క; తనయ = పుత్రిక; యా - ఆ = ఆ; భవుని = శివుని; భార్య = భార్య; యననఁదగు - అనన్ = అనుటకు; తగు = తగిన; సతి = సతీదేవి {సతి - సత్ అను అస్తిత్వము యైన శక్తిరూపి}; యను - అను = అనెడి; లతాంగి = స్త్రీ {లతాంగి - లతవంటి అంగి (అంగములు , దేహము) కలామె , స్త్రీ}; సతతంబుఁబతిభక్తి - సతతంబున్ = ఎల్లప్పుడును; పతిభక్తి = పతియెడలిభక్తి; సలుపుచుండియుఁదనూజాత -

సలుపుచుండియున్ = చేస్తున్నప్పటికిని; తనూజాత = సంతాన {తనూజాత - తనువు (దేహమున) జాతము (పుట్టినది) , సంతానము}; లాభమునందఁజాలదయ్యె - లాభమున్ = సాఫల్యమును; అందజాలదు = పొందలేనిది; అయ్యెన్ = ఆయెను; భర్గునిదెసఁ జాలఁబ్రతికూలుఁడైనట్టి - భర్గుని = శివుని; దెసన్ = వైపు; చాలన్ = మిక్కిలి; ప్రతికూలుడు = వ్యతిరిక్తము కలవాడు; ఐనట్టి = అయినట్టి; తమతండ్రిమీఁది - తమ = తమ యొక్క; తండ్రి = తండ్రి; మీది = అందు కలిగిన; రోషమునఁ జేసి - రోషమునన్ = రోషము; చేసి = వలన; వలనేది = పేరుపాయములేనిద్రై; తాముగ్ధవలె - తాన్ = తను; ముగ్ధ = అమాయకురాలు; వలె = వలె; నిజయోగమార్గంబుననాత్మదేహంబు - నిజ = తన; యోగ = యోగమునకు చెందిన; మార్గంబునన్ = విధానములో; ఆత్మ = తన; దేహంబున్ = శరీరమును; విడిచెనని - విడిచె = వదిలెను; అని = అని.

4-35.1-| మునీంద్రుఁడు - ముని = మునులలో; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; వినిపింపనమ్మహాత్ముఁడైన - వినిపింపన్ = చెప్పగా; ఆ = ఆ; మహాత్ముడు = గొప్పఆత్మ కలవాడు; ఐన = అయిన; విదురుండు = విదురుడు; మనముననద్భుతంబుగదురఁదత్కథ - మనమునన్ = మనసులో; అద్భుతంబు = ఆశ్చర్యకరమైన యాసక్తి; కదురన్ = విజృంభించగ; తత్ = ఆ; కథన్ = కథను; విన - వినన్ = వినుటకు; వేడ్కగడలుకొనఁగ - వేడ్క = కుతూహలము; కడలుకొనగా = ఉప్పొంగగ {కడలుకొను - కడ (చివర) వరకు కొను (తీసుకుపోవు), మిక్కిలి వ్యాపించు}; మునివరేణ్యునిఁజూచి - ముని = మునులలో; వరేణ్యునిన్ = ఉత్తముని; చూచి = చూసి; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియెన్ = పలికెను; మఱియు - మఱియున్ = ఇంకను.

4-36-| చతురాత్మ = చతురమైన స్వభావము కలవాడ; దుహితృవత్సలుఁడైన - దుహితృ = పుత్రికలందు; వత్సలుండు = వాత్సల్యము అధికముగ కలవాడు; ఐన = అయిన; దక్షుండుదనకూఁతు - దక్షుండు = దక్షుడు; తన = తన యొక్క; కూతున్ = పుత్రికను; సతిననాదరము - సతి = సతీదేవిని; అనాదరము = అనాపేక్ష; చేసి = చేసి; యనయంబునఖిలచరాచరగురుఁడు - అనయంబున్ = అవశ్యము; అఖిల = సమస్తమైన; చరాచర = చరాచరములన్నిటికిని; గురుడు = కాపాడువాడు; నిర్వైరుండు - నిర్వైరుండు = శత్రుత్వము లేనివాడు; శాంతవిగ్రహుఁడు - శాంతవిగ్రహుడు = శాంతమైన స్వరూపము కలవాడు; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; జగములకెల్లనుజర్చింప - జగముల్ = భువనముల; ఎల్లన్ = అన్నిటికిని; చర్చింపన్ = తరచిచూసిన; దేవుండునంచితాత్మారాముఁడలఘుమూర్తి - దేవుండు = దేవుడు; అంచిత = ఒప్పుతున్న; ఆత్మారాముడు = ఆత్మయందు విహరించువాడు; అలఘుమూర్తి = గొప్పవాడు {అలఘుమూర్తి - అలఘు (చిన్నదికాని, పెద్దదైన) మూర్తి (మూర్తిత్వము కలవాడు), గొప్పవాడు}; = శీలవంతులలోన - శీలవంతులు = శీలము కలవారి; లోనన్ = అందు; శ్రేష్ఠుండునగునట్టి - శ్రేష్ఠుండు = ఉత్తముడు; అగునట్టి = అయినట్టి; భవునందు - భవుని = శివుని; అందున్ = ఎడల; విద్వేషపడుటకేమి - విద్వేష = మిక్కిలి ద్వేషము; పడుటకున్ = చెందుటకు; ఏమి = ఏమిటి.

4-36.1-| కారణము = కారణము; సతిదానేమి - సతి = సతీదేవి; ఏమి = ఏమి; కారణమున = కారణమువలన; విడువరానట్టి - విడువరాని = వదలకూడని; ప్రాణముల్ = ప్రాణములను; విడిచె - విడిచెన్ = వదలెను; మఱియు -

మఱియున్ = ఇంకను; శ్వశురజామాతృవిద్వేషసరణి - శ్వశుర = మామ; జామాతృ = అల్లుళ్ళ; విద్వేష = విరోధము యొక్క; సరణి = తీరు; నాకుఁదెలియనానతి - నాకున్ = నాకు; తెలియన్ = తెలియునట్లు; ఆనతిమ్ము = సెలవు; యిమ్ము - ఇమ్ము = చేయుము; సుధీవిధేయ = సద్బుద్ధికలవారికి విధేయుడ.

4-37-| అని = అని; యడిగిననవ్విదురునిఁగనుఁగొని - అడిగిన = అడగగ; ఆ = ఆ; విదురునిన్ = విదురుని; కనుగొని = చూసి; మైత్రేయుఁడనియెఁగౌతుకమొప్పన్ - మైత్రేయుడు = మైత్రేయుడు; అనియెన్ = పలికెను; కౌతుకము = కుతూహలము; ఒప్పన్ = అతిశయించగ; వినుమనఘ - వినుము = వినుము; అనఘ = పుణ్యుడ; తొల్లి = పూర్వము; బ్రహ్మలు = బ్రహ్మవేత్తలు; జననుతముగఁజేయునట్టి - జన = ప్రజలు; నుతముగ = స్తుతింపబడునట్లు; చేయున్ = చేస్తున్న; అట్టి = అటువంటి; సత్రముఁజూడన్ - సత్రమున్ = యజ్ఞము; చూడన్ = చూచుటకు.

4-38-| సరసిజగర్భ = బ్రహ్మదేవుడు {సరసిజగర్భుడు - సరసిజ (పద్మము)న గర్భుడు (పుట్టినవాడు) , బ్రహ్మదేవుడు}; యోగిజన - యోగి = యోగులైన; జన = జనులు; శర్వ = శివుడు; సుపర్వ = దేవతలు; మునీంద్ర = మునులలో శ్రేష్ఠులు; హవ్యభుక్పరమఋషి - హవ్యభుక్ = అగ్నిహోత్రుడు {హవ్యభుక్కు - హవ్యములను భుజించువాడు, అగ్నిహోత్రుడు}; పరమఋషి = గొప్పఋషులు; ప్రజాపతులు - ప్రజాపతులున్ = ప్రజాపతులు; భక్తిఁమెయిఁజనుదెంచి - భక్తిన్ = భక్తి; మెయిన్ = కలిగి; చనుదెంచి = వచ్చి; యుండనత్తరణిసమానతేజుఁడగు - ఉండన్ = ఉండగ; ఆ = ఆ; తరణి = సూర్యునితో; సమాన = సమానమైన; తేజుడు = తేజస్సు కలవాడు; అగు = అయినట్టి; దక్షుఁడు - దక్షుడు = దక్షుడు; వచ్చినఁదత్సదస్యులాదరమున - వచ్చినన్ = రాగా; తత్ = ఆ; సదస్యులు = సభ్యులు; ఆదరమునన్ = ఆదరముతో; లేచిరప్పుడు - లేచిరి = నిలబడిరి; అప్పుడు = అప్పుడు; పితామహభర్గులుదక్కనందఱున్ - పితామహ = బ్రహ్మదేవుడు; భర్గులున్ = శంకరులు; తక్క = తప్పించి; అందఱున్ = అందరు.

4-39-| చనుదెంచిన = వచ్చిన; యా - ఆ = ఆ; దక్షుఁడు - దక్షుడు = దక్షుడు; వనజజునకు - వనజజున్ = బ్రహ్మదేవుని {వనజజుడు - వనజము (పద్మము)న జుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; కున్ = కి; మ్రొక్కి = నమస్కరించి; భక్తివశులై - భక్తిన్ = భక్తికి; వశులు = చెందినవారు; ఐ = అయ్యి; సభ్యుల్ = సభలోనివారు; తనకిచ్చిన - తనకున్ = తనకు; ఇచ్చిన = చేసిన; పూజలుగైకొని - పూజలు = గౌరవములను; కైకొని = స్వీకరించి; యర్ఘ్యాసనమునందుఁగూర్చుండి - అర్ఘ = అర్ఘమైన; ఆసనమున్ = పీఠమున; అందున్ = లో; కూర్చొండి = కూర్చుని; తగన్ = తగినట్లు.

4-40-| తన్నుఁబొడగని - తన్నున్ = తనను; పొడగని = చూసి; సభ్యులందఱును - సభ్యులు = సభలోనివారు; అందఱునున్ = అందరు; లేవనాసనము - లేవన్ = లేవగా; ఆసనమున్ = ఆసనమును; దిగనట్టి - దిగని = లేవని; అట్టి = అటువంటి; పురారివలనుగన్నుఁగవలను - పురారి = శంకరుని; వలను = వైపు; కన్ను = కళ్ళ; గవలను = జంటయందు; విస్ఫులింగములుచెదరఁజూచి - విస్ఫులింగములు = అగ్నికణములు; చెదరన్ = గ్రక్కుతుండగ; చూచి = చూసి; యిట్లను - ఇట్లు = ఇలా; అను = అనెను; రోషవిస్ఫురణ - రోష = రోషము; విస్ఫురణ = అతిశయము; మెఱయ = బయల్పడుతుండగ.

4-41-| **వినుఁడు** - వినుడు = వినండి; మీరలు = మీరు; **రొదమాని** - రొద = శబ్దముచేయుట; మాని = మాని; **విబుధమునిహుతాశనాది** - విబుధ = దేవతలు; ముని = మునులు; హుతాశన = అగ్నిహోత్రుడు; ఆది = మొదలైన; సురోత్తములార = దేవతలలో ఉత్తములార; **మోహమత్సరోక్తులుగావు** - మోహ = మోహముతోను; మత్సర = మత్సరముతోను కూడిన; ఉక్తులు = చెప్పుతున్నవి; కావు = కావు; నా = నా యొక్క; **మాటలనుచు** - మాటలు = మాటలు; అనుచున్ = అంటూ; **వారికందఱకా** - వారి = వారి; కిన్ = కి; అందఱ = అందఱి; కిన్ = కి; ఆ = ఆ; **పురవైరిఁజూపి** - పురవైరి = శివుని {పురవైరి - త్రిపురాసురుని వైరి, శంకరుడు}; చూపి = చూపిస్తూ.

4-42-| **పరికింపనితఁడు** - పరికింపన్ = చర్చించి చూడ ; ఇతడు = ఇతను; **దిక్పాలయశోహానికరుఁడీ** - దిక్పాల = దిక్పాలకుల యొక్క {దిక్పాలకులు - అష్టదిక్పాలకులు - 1 ఇంద్రుడు తూర్పు దిక్కునకు 2 అగ్ని ఆగ్నేయ దిక్కునకు 3 యముడు దక్షిణ దిక్కునకు 4 నిరృతి నైఋతి దిక్కునకు 5 వరుణుడు పడమటి దిక్కునకు 6 వాయువు వాయవ్య దిక్కునకు 7 కుబేరుడు ఉత్తర దిక్కునకు 8 ఈశానుడు ఈశాన్య దిక్కునకు పరిపాలకులు }; యశస్ = కీర్తికి; హాని = నష్టము; కరుడు = కలిగించువాడు; ఈ = ఈ; **క్రియాశూన్యపరునిచేతఁగరమొప్ప** - క్రియా = చేయు పనులు ; శూన్య = ఏమిలేక; పరుని = ఉండువాని; చేతన్ = చేత; కరమొప్పన్ = నిశ్చయముగ; **సజ్జనాచరితమార్గము** - సజ్జన = మంచివారిచే; ఆచరిత = ఆచరింపబడుతున్న; మార్గము = విధానము; **దూషితంబయ్యెనెన్న** - దూషితంబు = దూషింపబడినది; అయ్యెన్ = అయినది; ఎన్నన్ = ఎంచిచూడగ; గతత్రపుండు = సిగ్గులేనివాడు {గతత్రపుడు - గత (పోయిన) త్రపుడు (సిగ్గు కలవాడు) }; **మహితసావిత్రీసమానను** - మహిత = గొప్ప; సావిత్రీ = సావిత్రీదేవికి; సమానను = సమానమైనామెను; **సాధ్వినస్మత్తనూజను** - సాధ్విన్ = స్త్రీని {సాధ్వి - సాధుస్వభావురాలు, స్త్రీ}; అస్మత్ = నా యొక్క; తనూజనున్ = పుత్రికను; **మృగశాబనేత్ర** - మృగశాబనేత్రన్ = స్త్రీని {మృగశబనేత్ర - లేడివంటి కన్నులు కలామె , స్త్రీ}; సకల = సమస్తమైన; **భూమీసురజనసమక్షమున** - భూమీసుర = బ్రాహ్మణ {భూమీసురులు - భూమి మీది దేవతలు , బ్రాహ్మణులు}; జన = జనముల; సమక్షమున = సమక్షములో; **మర్కటలోచనుఁడు** - మర్కట = ఎగుడుదిగుడు; లోచనుడు = కన్నులు కలవాడు; **కరగ్రహణమర్థిఁజేసి** - కరగ్రహణము = చేపట్టుట {కరగ్రహణము - చేతిని గ్రహించి, వివాహముచేసికొనుట}; అర్థిన్ = కోరి; చేసి = చేసి.

4-42.1-| **తా** - తాన్ = తను; **శిష్యభావంబుఁజెందుటాత్మఁదలఁచి** - శిష్యభావమున్ = శిష్య సమాన భావము; చెందుటన్ = చెందుటను; ఆత్మన్ = మనసున; తలచి = తలచుకొని; **ప్రత్యుద్గమాభివందనములెలమి** - ప్రత్యుద్గమ = లేచివచ్చి; అభివందనములున్ = గౌరవపూర్వక నమస్కారములు; ఎలమిన్ = ఆసక్తిగ; **నడపకుండిన** - నడపకుండినన్ = చేయకపోతే; మాననీ = పోనీ; **నన్నుఁగన్న** - నన్నున్ = నన్ను; కన్న = చూసినందుకు; **నోరిమాటకుఁదనకేమిగోరువోయె** - నోరిమాట = నోటిమాటకు; తనకున్ = తనకి; ఏమి = ఏమి; గోరు = చిన్నతనము; పోయెన్ = అయిపోతుంది.

4-43-| **అనయంబు** - అనయంబున్ = ఎప్పుడు, నీతికానట్టి; **లుప్తక్రియాకలాపుఁడు** - లుప్త = శూన్యమైమపోయిన; క్రియా = పనులు, యఙ్ఞకర్మములు; కలాపుడు = చేయుటలు కలవాడు; **మానహీనుఁడు** - మాన = శీలము,

అభిమానము; హీనుడు = లేనివాడు; **మర్యాదలేనివాఁడు** - మర్యాద = మర్యాద,నియమములు; లేనివాడు = లేనట్టివాడు; **మత్తప్రచారుఁడున్మత్తప్రియుఁడు** - మత్తప్రచారుడు = మత్తెక్కితిరుగువాడు, మిక్కిలిప్రచారముకలవాడు; ఉన్మత్తప్రియుడు = పిచ్చివారికిష్టుడు, మిక్కిలి(వెఱ్ఱి) ప్రేమస్వభావి; **దిగంబరుఁడు** - దిగంబరుడు = దిక్కులే అంబరముగా కలవాడు; **భూతప్రేతపరివృతుండుదామసప్రమథభూతములకు** - భూతప్రేత = భూతప్రేతములుచేత; పరివృతుండు = చుట్టబడి యుండువాడు; తామస = తమోగుణము కల; ప్రమథ = ప్రమథ; భూతముల్ = గణముల; కున్ = కి; నాథుండు = నాయకుడు; **భూతలిప్తుండస్థిభూషణుండు** - భూత = బూడిద, విభూతి; లిప్తుండు = పూసుకొనువాడు; అస్థి = ఎముకలు; భూషణుండు = అలంకారములుగ కలవాడు; **నష్టశౌచుండునున్మదనాథుఁడును** - నష్టశౌచుండు = కోల్పోయినశుచిత్వముకలవాడు; **దుష్టహృదయుఁడుగ్రుఁడునుబరేతభూనికేతనుఁడు** - దుష్టహృదయుడు = దుష్టమైన మనసుకలవాడు; ఉగ్రుడు = ఉగ్రరూపము కలవాడు; పరేతభూమినికేతనుడు = శ్మశానవాసి; = **వితతప్రస్తకేశుఁడశుచి** - వితతప్రస్త = మిక్కిలి విరబోసుకొన్న; కేశుడు = కేశములు కలవాడు; అశుచి = శుచిత్వము లేనివాడు; **యయిన** - అయిన = అయినట్టి; **యితనికి** - ఇతని = ఇతని; కిన్ = కి; **శివనాముఁడను** - శివ = శివ యనెడి ; నాముడు = పేరుబడ్డవాడు; అను = అనెడి; **ప్రవాదమెటులుగలిగెనశివుఁడగునితనినెఱిఁగియెఱిఁగి** - ప్రవాదము = తప్పుడు ప్రచారము; ఎటులన్ = ఎలా; కలిగెన్ = కలిగినది; అశివుడు = అశుభమైనవాడు; అగు = అయినట్టి; ఇతనినన్ = ఇతనిని; ఎఱిగియెఱిగి = బాగతెలిసికూడ; = **వేదంబు** - వేదంబున్ = వేదములను; **శూద్రునకిచ్చినటులు** - శూద్రున్ = శూద్రుని; కిన్ = కి; ఇచ్చినటుల = ఇచ్చినట్లు.

4-44-| **ఇతనికినస్మత్తనూజను** - ఇతని = ఇతని; కిన్ = కి; అస్మత్ = నా యొక్క; తనూజనున్ = పుత్రికను {**తనూజ - దేహమున పుట్టినది, సుత**}; **విధిప్రేరితుండనై** - విధి = కర్మచేత, బ్రహ్మదేవునిచేత; ప్రేరితుడను = ప్రేరేపింపబడినవాడను; ఐ = అయ్యి; **యిచ్చితి** - ఇచ్చితి = వివాహము చేసితి.

4-45-| అని = అని; **యిట్టులు** - ఇట్టుల = ఈవిధముగ; **ప్రతికూలవచనములు** - ప్రతికూల = వ్యతిరేకపు; వచనములు = మాటలు; దక్షుండు = దక్షుడు; పలికి = పలికి; శపియింతును = శపిస్తాను; **శర్వునినని** - శర్వుని = శంకరుని; అని = అని; **జలములుగొని** - జలములు = నీరు; కొని = తీసుకొని; కరమున = చేతిలో; నిలిపి = ఉంచుకొని; **యిటులనె** - ఇటుల = ఇలా; అనెన్ = పలికెను; **రోషముననసఘాత్మ** - రోషమునన్ = రోషముతో; అనఘాత్మ = పుణ్యాత్మ.

4-46-| **ఇతఁడింద్రోపేంద్రపరీవృతుఁడై** - ఇతడు = ఇతడు; ఇంద్ర = ఇంద్రునిచేతను; ఉపేంద్ర = విష్ణువుచేతను; పరీవృతుడు = పరివేష్టింబడినవాడు; ఐ = అయ్యి; **మఖసమయమున** - మఖ = యజ్ఞముల; సమయమునన్ = సమయములలో; హవిర్భాగము = హవిస్సునందలి భాగము; **దేవతలంగూడఁగ** - దేవతలన్ = దేవతలతో; కూడగ = కలిసి గ్రహించు; మహిత = గొప్ప; **నియతిఁబొందక** - నియతిన్ = భాగ్యమును; పొందకన్ = పొందకుండగ; **యుండుఁగాక** - ఉండుగాక = పోవుగాక; **యని** - అని = అని; శపియించెన్ = శపించెను.

4-47-| ఇట్లు = ఈవిధముగ; దక్షుండు = దక్షుడు; పల్కిన = పలికినట్టి; గర్హితవాక్యంబులు - గర్హిత = నిందాపూర్వక; వాక్యంబులు = పలుకులు; వినిందితంబులగుంగాని - వినిందితంబులు = మిక్కిలి నిందించుటలు; అగున్ = అవుతాయి; కాని = కాని; యాథార్థ్యంబున - యథార్థ్యంబునన్ = నిజానికి, అర్థానుసారము; వాస్తవంబులగుచు - వాస్తవంబులున్ = వాస్తవములు; అగుచున్ = అవుతూ; భగవంతుండగు - భగవంతుండు = భగవంతుడు; అగు = అయిన; రుద్రునందు - రుద్రున్ = శివుని {రుద్రుడు - రౌద్రము (కోపము) కలవాడు, శివుడు}; అందున్ = ఎడల; నిందితంబులుగాక - నిందితంబులు = నిందలు; కాక = కాకుండగ; స్తుతిరూపంబుననొప్పెఁదదనంతరంబ - స్తుతి = పొగడుచున్; రూపంబునన్ = విధముగ; ఒప్పెన్ = ఒప్పినవి; తదనంతరంబ = తరువాత; రుద్రునకు - రుద్రున్ = శివుని; కున్ = కి; శాపంబిచ్చిన - శాపంబున్ = శాపమును; ఇచ్చిన = ఇచ్చిన; కారణంబున - కారణంబునన్ = కారణమువలన; దక్షుండు = దక్షుడు; సదస్యముఖ్యులచేనకృత్యంబని - సదస్య = సభలోని; ముఖ్యుల = పెద్దల; చేన్ = చేత; అకృత్యంబు = కానిపని; అని = అని; నిషేధింపబడి = నిషేధింపబడి; ప్రవృద్ధంబయిన - ప్రవృద్ధంబున్ = పెచ్చుమీరినది; అయిన = అయిన; క్రోధంబుతోడ - క్రోధంబున్ = కోపము; తోడన్ = తోటి; నిజనివాసంబునకుంజనియె - నిజ = తన; నివాసంబున్ = గృహమున; కున్ = కు; చనియె = వెళ్ళెను; అంత = అంతట; గిరిశానుచరాగ్రేసరుండగు - గిరిశ = శివుని {గిరిశుడు - గిరి (కైలసగిరి)కి ఈశుడు, శంకరుడు}; అనుచర = అనుచరులలో; అగ్రేసరుండు = మొదటివాడు; అగు = అయిన; నందికేశ్వరుండు = నందీశ్వరుడు; దక్షుండు = దక్షుడు; నిటలాక్షుని = శివుని {నిటలాక్షుడు - నిటలమున (నుదుట) అక్షి (కన్ను) కలవాడు , శంకరుడు}; శపియించిన = శపించిన; శాపంబునతనిఁబల్కిన - శాపంబున్ = శాపమును; అతనిన్ = అతనిచేత; పల్కిన = పలుకబడిన; యనర్హవాక్యంబులును - అనర్హ = తగని; వాక్యంబులును = పలుకులు; విని = విని; కోపారుణితలోచనుండై - కోపారుణితలోచనుండు = కోపముచేత యెఱ్ఱబడిన కన్నులు కలవాడు ; ఐ = అయ్యి; యిట్లనునీ - ఇట్లు = ఇలా; అను = అనెను; ఈ = ఈ; దక్షుండు = దక్షుడు; మర్త్యశరీరంబు - మర్త్య = మృతిచెందు, మానవ; శరీరంబున్ = భౌతిక దేహమును; శ్రేష్ఠంబుగాఁదలఁచి - శ్రేష్ఠంబు = ఉత్తమమైనది; కాన్ = అగునట్లు; తలచి = అనుకొని; యప్రతిద్రోహియైన - అప్రతిద్రోహి = ద్రోహిపై ప్రతీకారము చేయనివాడు ; ఐన = అయినట్టి; భగవంతునందు - భగవంతుని = మహామహిమాన్వితుండు; భేదదర్శియై - భేదదర్శి = వైమనస్యము చూపువాడు; ఐ = అయ్యి; యపరాధంబుఁగావించె - అపరాధంబు = తప్పు; కావించెన్ = చేసెను; ఇట్టి = ఇటువంటి; మూఢాత్ముండుదత్త్వవిముఖుండగు - మూఢాత్ముండు = అవివేకపు మనసున్నవాడు; తత్త్వ = నిజస్వరూపమును; విముఖుండు = తిరస్కరించువాడు; అగు = అయిన; మఱియుంగూటధర్మంబులయిన - మఱియున్ = ఇంకను; కూటధర్మంబులు = కపటవిధానములు కలవి; అయిన = అయినట్టి; నివాసంబుల - నివాసంబులన్ = గృహములందు; గ్రామ్యసుఖకాంక్షలంజేసి - గ్రామ్యసుఖకాంక్షలన్ = మోటుకామములపైకాంక్షల; చేసి = అందు; సక్తుండై - సక్తుండు = చిక్కుకొన్నవాడు; ఐ = అయ్యి; యర్థవాదంబులైన - అర్థవాదంబులు = స్తుతిమాత్రములు; ఐన = అయినట్టి; వేదంబులచేత - వేదంబుల్ = వేదముల; చేతన్ = వలన; నష్టమనీషంగలిగి - నష్టమనీషన్ = కోల్పోయినప్రజ్ఞ; కలిగి = కలిగి; కర్మతంత్రంబు = వ్రతవిధానములను; విస్తృతంబుచేయు - విస్తృతముచేయున్ = ఎక్కువగాచేయును; వెండియు - వెండియున్ = ఇంకను;

దేహాదికంబులుపాదేయంబులుగాఁదలఁచుచు - దేహ = శరీరము; ఆదికంబులున్ = మొదలైనవానిసే; ఉపాదేయంబులున్ = గ్రహించదగినవి; కాన్ = అగునట్లు; తలచుచున్ = అనుకొనుచు; బుద్ధిచేతనాత్మతత్త్వంబు - బుద్ధి = మనసు; చేతన్ = అందు; ఆత్మతత్త్వంబున్ = అసలు సత్యమును; మఱచి = మరచిపోయి; వర్తించుచుఁబశుప్రాయుండై - వర్తించుచు = ప్రవర్తిస్తూ; పశుప్రాయుండు = జంతుసమానుడు; ఐ = అయ్యి; స్త్రీకాముండునగునిదియునుంగాక - స్త్రీకాముండున్ = సురతకాముడు; అగున్ = అగును; ఇదియునున్ = ఇంతే; కాక = కాకుండగ; దక్షుండచిరకాలంబున - దక్షుండు = దక్షుడు; అచిర = కొద్ది; కాలంబునన్ = కాలములోనే; మేషముఖుండగునని - మేషముఖుండు = మేషముఖముకలవాడు; అగున్ = అవును; అని = అని; మఱియు = ఇంకా.

4-48-| అనయంబుందన - అనయంబున్ = అవశ్యము; తన = తన యొక్క; మానసంబుననవిద్యన్ - మానసంబునన్ = మనసులో; అవిద్యన్ = అవిద్యను; ముఖ్యతత్త్వంబుగాఁగని - ముఖ్యతత్వంబు = ముఖ్యమైన జ్ఞానము; కాన్ = అగునట్లు; కని = దర్శించి; గౌరీశుఁదిరస్కరించిన - గౌరీశున్ = శివుని {గౌరీశుడు - గౌరీదేవి భర్త, శంకరుడు}; తిరస్కరించిన = తెగడినట్టి; యసత్కర్మాత్ముని - అసత్కర్మాత్మున్ = అబద్దపుకర్మలుకలవానిని; ఈ = ఈ; దక్షునిన్ననువర్తించినవారు - దక్షునిన్ = దక్షుని; అనువవర్తించువారు = అనుసరించి వర్తించువారు; సంసరణకర్మారంభులై - సంసరణ = సాంసారిక; కర్మారంభులు = కర్మాసక్తులు; ఐ = అయ్యి; నిచ్చలున్ = ఎల్లప్పుడున్; జననంబందుచుఁజచ్చుచున్ - జననంబున్ = పుడుతూ; చచ్చున్ = మరణిస్తూ; మరలనోజంబుట్టుచున్ - మరలన్ = మళ్లీ; పుట్టుచున్ = పుడుతూ; వర్తిలున్ - వర్తిల్లున్ = ప్రవర్తించును.

4-49-| అదియునుంగాక - అదియున్ = అంతే; కాక = కాకుండగ; యీ - ఈ = ఈ; హరద్వేషులైన - హరద్వేషులు = శివునిద్వేషించువారు; ఐన = అయిన; ద్విజులర్థవాదబహుళంబులైన - ద్విజులు = బ్రహ్మణులు; అర్థవాద = స్తుతిమాత్రము, పురుషార్థమాత్రము; బహుళంబులు = పెచ్చుమీరినట్టివి; ఐన = అయిన; వేదవాక్యంబులవలన - వేదవాక్యంబుల్ = వేదసూత్రాలు; వలనన్ = వలన; మధుగంధసమంబైన - మధుగంధ = కల్లుకంపుకి; సమంబు = సమానము; ఐన = అయిన; చిత్తక్షోభంబుచేత - చిత్తక్షోభంబు = మానసికక్షోభ; చేతన్ = చేత; విమోహితమనస్కులై - విమోహిత = మిక్కిలిగ మోహముచెందిన; మనస్కులు = మనసు కలవారు; అ = అయ్యి; కర్మాసక్తులగుదురు - కర్మా = కర్మల యందు; సక్తులు = చిక్కుకొన్నవారు; అగుదురు = అవుతారు; మఱియును = ఇంకను; భక్ష్యాభక్ష్యవిచారశూన్యులై - భక్ష్యాభక్ష్య = తినిదగినవి తగనివాటి గురించి ; విచారశూన్యులు = భేదములు తెలియనివారు; ఐ = అయ్యి; దేహాదిపోషణంబుకొఱకు - దేహ = శరీరము; ఆదిన్ = మొదలైనవాటి; పోషణంబున్ = పోషించుకొనుటకు; ధరియింపఁబడిన - ధరియింపబడిన = గ్రహించిన; విద్యాతపోవ్రతంబులుగలవారలై - విద్యా = విద్యలు; తపస్ = తపస్సులు; వ్రతంబులు = వ్రతములను; కలవారలు = చెందువారు; ఐ = అయ్యి; ధనదేహేంద్రియంబులయందుఁబ్రీతింబొంది - ధన = సంపదలు; దేహ = శారీరకము; ఇంద్రియంబుల = ఇంద్రియముల; అందున్ = అందు; ప్రీతిని = మమకారమును; పొంది = పెపొందించుకొని; యాచకులై - యాచకులు = అడుగుకొనువారు;

ఐ = అయ్యి; విహరింతురు = ప్రవర్తింతురు; అని = అని; నందికేశ్వరుండు = నందీశ్వరుడు; బ్రాహ్మణజనంబుల - బ్రాహ్మణజనంబులన్ = బ్రాహ్మణులను; శపియించిన - శపియించినన్ = శపించినట్టి; వచనంబులు = పలుకులు; విని = విని; భృగుమహాముని - భృగు = భృగువు అనెడి ; మహాముని = గొప్పముని; మరల - మరలన్ = మారు; శపియింపంబూని - శపియింపన్ = శపించుటకు; పూని = పూనుకొని; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

4-50-| వసుధనెవ్వారు - వసుధన్ = భూమిపైన; ఎవ్వారు = ఎవరైతే; ధూర్జటివ్రతులు - దూర్జటి = శివుని; వ్రతులు = దీక్షాపరాయణులో; వారు = వారు; వారికనుకూలురగుదురెవ్వారు - వారి = వారి; కిన్ = కి; అనుకూలురు = అనుకూలముగ వర్తించువారు; అగుదురు = అయినవారు; ఎవ్వరు = ఎవరో; వారునట్టి - వారున్ = వారును; అట్టి = అటువంటి; సచ్ఛాస్త్రపరిపంథులైనవారునవనిఁబాషండులయ్యెదరని - సత్ = మంచి; శాస్త్ర = శాస్త్రములకు; పరిపంథులున్ = శత్రువులు; ఐన = అయినట్టి; వారు = వారు; అవనిని = భూమ్మీద; పాషండులు = పాషండులు; అయ్యదరు = అగుదురు; అని = అని; శపించె = శపించెను.

4-51-| సకలవర్ణాశ్రమాచార - సకల = సమస్తమైన; వర్ణ = వర్ణముల {చాతుర్వర్ణములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర}; ఆశ్రమ = ఆశ్రమముల {చతురాశ్రమములు - 1బ్రహ్మచర్య 2గృహస్థ 3వానప్రస్థ 4సన్యాస}; ఆచార = ఆచారముల {ఆచారములు - 1విధి 2నిషేధములు అని ద్వి విధములు }; హేతువు = కారణమైనది; లోకమునకు - లోకమున్ = జగమున; కున్ = కు; మంగళమార్గమును - మంగళ = శుభకరమైన; మార్గమునున్ = విధానము; సనాతనముఁబూర్వఋషిసమ్మతము - సనాతనము = శాశ్వతము పురాతనము; పూర్వ = పూర్వకాలపు; ఋషి = ఋషుల; సమ్మతము = అంగీకారము కలది; జనార్దనమూలమును - జనార్దన = విష్ణువే; మూలమును = మూలాధారముగ కలది; నిత్యమును = శాశ్వతమును; శుద్ధమును = పరిశుద్ధమైనదియును; శివంబునార్యపథానుగంబగు - శివంబున్ = శుభకరమైనదియును; ఆర్య = పూజ్యుల; పథా = మార్గమునకు; అనుగంబున్ = అనుగుణమైనదియును; అగు = అయిన; వేదమును - వేదమునున్ = వేదమును; విప్ర = బ్రాహ్మణుల; గణము - గణమున్ = సమూహమంతటిని; నిందించిన = శపించిన; కారణముననే - కారణమున = కారణమువలన; ఏ = ఏ; శివదీక్షయందేని - శివదీక్ష = శివదీక్ష; అందేని = లోనైనా; మధ్యమపూజ్యుఁడై - మధ్యమపూజ్యుడు = మాధ్యమపూజ్యుడు; ఐ = అయ్యి; భూతపతి = శివుడు {భూతపతి - సమస్త భూతములకు నాథుడు, శివుడు}; దైవమగుచునుండునందు - దైవము = దేవుడు; అగుచున్ = అవుతూ; ఉండున్ = ఉండును; అందున్ = వానిలో.

4-51.1-| మీరలు = మీరు; భస్మజటాస్థిధారణములఁదగి - భస్మ = విభూది; జట = జటలుగట్టినశిరోజములు; అస్థి = ఎముకలు; ధారణములున్ = ధరించుటలుతో; తగి = కలిగి; మూఢబుద్ధులు - మూఢ = మూర్ఖపు; బుద్ధులు = బుద్ధులు; నష్టశౌచులై - నష్టశౌచులు = పోయిన శుచిత్వము కలవారు ; ఐ = అయ్యి; నశింతురు = నాశనమైపోతారు; పాషండులగుచుననుచు - పాషండులు = పాషండులు; అగుచున్ = అవుతూ; అనుచున్ = అంటూ; శాపమొనరించెనా -

శాపము = శాపమును; ఒనరించెన్ = ఇచ్చెను; ఆ = ఆ; ద్విజసత్తముండు - ద్విజ = బ్రహ్మణులలో {ద్విజుడు - రెండు జన్మలుగలవాడు, బ్రాహ్మణుడు}; సత్తముండు = శ్రేష్ఠుడు.

4-52-| ఇట్లన్యోన్యంబును - ఇట్లు = ఈవిధముగ; అన్యోన్యంబును = ఒకరినొకరు; శాపంబులంబొందియు - శాపంబులన్ = శాపములను; పొందియున్ = పొందినప్పటికిని; భగవదనుగ్రహంబుగలవారలగుటంజేసి - భగవత్ = భగవంతుని యొక్క; అనుగ్రహంబున్ = అనుగ్రహము; కలవారు = కలిగినవారు; అగుటన్ = అవుట; చేతన్ = చేత; నాశంబునొందరైరి - నాశంబున్ = నాశనమును; ఒందరు = పొందనివారు; ఐరి = అయిరి; అట్టియెడ - అట్టి = అటువంటి; ఎడన్ = సమయములో; విమనస్కుండగుచుననుచరసమేతుండై - విమన్కుండు = విరిగిన మనసు కలవాడు; అగుచున్ = అవుతూ; అనుచర = అనుచరులతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; భవుండు = శివుడు {భవుడు - భవము (శుభము యైనవాడు), శివుడు}; చనియెనంత - చనియెన్ = వెళ్ళిపోయెను; అంత = అప్పుడు.

4-53-| అనఘాత్మ - అనఘాత్మా = పుణ్యాత్మా; యే - ఏ = ఏ; యజ్ఞమందు - యజ్ఞము = యజ్ఞము; అందున్ = లోనైతే; సర్వశ్రేష్ఠుఁడగు - సర్వ = అందరికంటెను; శ్రేష్ఠుడు = గొప్పవాడు; అగు = అయిన; హరి = విష్ణువు; సంపూజ్యుఁడై - సంపూజ్యుడు = చక్కగపూజింపబడినవాడు; ఐ = అయ్యి; వెలుంగునట్టి - వెలుంగున్ = ప్రకాశించునో; అట్టి = అటువంటి; యజ్ఞంబు = యజ్ఞము; సమ్యగ్విధానమున - సమ్యక్ = చక్కటి; విధానమునన్ = పద్ధతిలో; సహస్ర = వెయ్యి; వత్సరములునజుఁడొనర్చెఁగరమొప్పనమర - వత్సరములున్ = సంవత్సరములు; అజుడున్ = బ్రహ్మదేవుడు {అజుడు - జన్మములేనివాడు, బ్రహ్మదేవుడు}; ఒనర్చెన్ = చేసెను; కరము = మిక్కిలి; ఒప్పన్ = చక్కటి; అమరన్ = విధముగ; గంగాయమునాసంగమావనిఁగలుగు - గంగా = గంగ; యమునా = యమునల; సంగమ = సంగమ, కలియు; ఆవనిన్ = స్థలమున; కలుగు = ఉన్న; ప్రయాగ = ప్రయాగ; యందునవభృథస్నానంబులతిభక్తిఁగావించి - అందున్ = లో; అవభృథ = పవిత్ర {అవభృథము - యజ్ఞము కడపట న్యూనాతిరిక్తదోష పరిహారార్థము చేయు కర్మము }; స్నానంబులన్ = స్నానములను; అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; కావించి = చేసి; = గతకల్మషాత్ములై - గత = పోయిన; కల్మషాత్ములు = పాపములు కలవారు; ఐ = అయ్యి; ఘనతకెక్కి - ఘనత = ప్రసిద్ధి; కిన్ = ని; ఎక్కి = పొంది.

4-53.1-| తగ - తగన్ = చక్కగ; నిజాశ్రమభూములఁదలఁచి - నిజ = తమ; ఆశ్రమ = నివాస; భూములన్ = స్థలములను; తలచి = తలచుకొని; వారలందఱును - వారలు = వారు; అందఱున్ = అందరును; వేడ్కతోఁజనిరనుచు - వేడ్క = సంతోషము; తోన్ = తోటి; చనిరి = వెళ్ళిరి; అనుచున్ = అంటూ; విదురునకును - విదురున్ = విదురుని; కును = కి; మైత్రేయుఁడను - మైత్రేయుండు = మైత్రేయుడు; అను = అనెడి; మునినాయకుండునెఱుఁగ - ముని = మునులకు; నాయకుండు = నాయకుడు; ఎఱుగన్ = తెలియునట్లు; వినిపించి = చెప్పి; వెండియునిట్టులనియె - వెండియున్ = ఇంకను; ఇట్టుల = ఈవిధముగ; అనియె = పలికెను.

4-54-| అంత = అంతట; శ్వశురుండగు - శ్వశురుండు = మామ, భార్యతండ్రి; దక్షునకు - దక్షున్ = దక్షుని; కున్ = కి; జామాత = అల్లుడు; యైన - ఐన = అయినట్టి; భర్గునకునన్యోన్య - భర్గున్ = శివుని; కున్ = కిని; అన్యోన్య = వారిలోవారికి, మధ్యన; విరోధంబు - విరోధంబున్ = శత్రుత్వము; పెరుఁగుచుండనతిచిరంబగు - పెరుగుచున్ = ఎక్కువవుతూ; ఉండన్ = ఉండగా; అతి = మిక్కిలి; చిరంబు = ఎక్కువైనది; అగు = అయినట్టి; కాలంబరిగెనంత - కాలంబున్ = కాలము; అరిగెన్ = గడచెను; అంత = అంతట; దక్షుండు = దక్షుడు; రుద్రవిహీనంబగు - రుద్ర = శివుడు {రుద్రుడు - మిక్కిలికోపిష్టి, శివుడు}; విహీనంబున్ = లేనిది; అగు = అయినట్టి; యాగంబులేనిది - యాగంబున్ = యజ్ఞము; లేనిది = లేనిది; యైనను - ఐనను = అయినను; శర్వుతోడి - శర్వు = శివుని; తోడి = తోటి; పూర్వవిరోధంబుననుబరమేష్టికృతంబైన - పూర్వ = పూర్వపు; విరోధంబునన్ = శత్రుత్వముచేతను; పరమేష్టి = బ్రహ్మదేవుడు {పరమేష్టి - పరమ (అత్యుత్తమ) ఇష్టి (కోరదగినవాడు) యైనవాడు, బ్రహ్మదేవుడు}; కృతంబున = నియమింపబడుటచే; ఐన = అయిన; సకలప్రజాపతివిభుత్వగర్వంబుననుంజేసి - సకల = సమస్తమైన; ప్రజాపతి = ప్రజాపతులపైన; విభుత్వ = విభుడిగానుండు యధికారపు; గర్వంబున్ = గర్వము; జేసి = వలన; బ్రహ్మనిష్ఠులగునీశ్వరాదుల - బ్రహ్మనిష్ఠులు = వేదములందు నిష్ఠకలవారు; అగు = అయిన; ఈశ్వర = శివుడు {ఈశ్వరుడు - ఈశత్వము ప్రభుత్వము కలవాడు , శివుడు}; ఆదులన్ = మొదలైనవారిని; ధిక్కరించి = కాదని; యరుద్రకంబుగా - అరుద్రకంబున్ = రుద్రుడు లేనిది; కాన్ = అగునట్లు; వాజపేయసవనంబుగావించి - వాజపేయ = వాజపేయము అనెడి {వాజపేయము - ఆహారస్వీకార ప్రధానమైన యాగము}; సవనంబున్ = యజ్ఞమును; కావించి = చేసి; తదనంతరంబ = తరవాత; బృహస్పతిసవననామకంబైన - బృహస్పతిసవన = బృహస్పతము అనెడి {బృహస్పతిసవనము - వాగుచ్చారణ ప్రధానమైన యాగము}; నామకంబు = పేరుకలది; ఐన = అయిన; మఖంబు - మఖంబున్ = యజ్ఞమును; చేయనుపక్రమించిననచ్చటికింగ్రమంబున - చేయన్ = చేయుటకు; ఉపక్రమించిన = ప్రారంభించగా; అచ్చటికిన్ = అక్కడకి; క్రమంబునన్ = క్రమముగా.

4-55-| కరమనురక్తినమ్మఖముఁగన్గొను - కరము = మిక్కిలి; అనురక్తిన్ = కూరిమితో; ఆ = ఆ; మఖమున్ = యాగమును; కన్గొను = చూసెడి; వేడుక = కుతూహలము; తొంగలింపఁగాఁబరమముని - తొంగలింపగా = తొందరపెట్టగా; పరమ = గొప్ప; ముని = మునులు; ప్రజాపతి = ప్రజాపతులు; సుపర్వ - సపర్వ = దేవతలు; మహర్షి = గొప్పఋషులలో; వరుల్ = శ్రేష్ఠులు; సభార్యులై - సభార్యులు = సదస్యులు {సభార్యులు - సభా (సదస్సునకు) ఆర్యులు (పెద్దలు)}; ఐ = అయ్యి; పరువడి - పరువడిన్ = వరుసగా; వచ్చి = వచ్చి; యందఱు - అందఱున్ = అందరును; శుభస్థితి - శుభస్థితిన్ = శుభమగునట్లు; దీవనలిచ్చి - దీవనలు = ఆశీర్వచనములు; ఇచ్చి = చేసి; దక్షుచేఁబొరిఁబొరినచ్చటన్ - దక్షున్ = దక్షుని; చేన్ = చేత; పొరిపొరిన్ = మాటిమాటికిని; విహిత = విధివత్ప్రకారమైన; పూజలనొందిరి - పూజలన్ = గౌరవములను; ఒందిరి = పొందిరి; సమ్మదంబునన్ = సంతోషముతోకూడి.

4-56-| దక్షతనయ - దక్ష = దక్షుని; తనయ = పుత్రిక; సతీదేవివిదవిలి - సతీదేవి = సతీదేవి; తవిలి = పూని; యాత్మ - ఆత్మ = తన; సదనముననుండి - సదనమున్ = భవనము; నుండి = నుంచి; జనకుని = తండ్రి; సవనమహిమ - సవన =

యాగము యొక్క; మహిమన్ = గొప్పదనమును; గగనచరులు = ఆకాశన తిరుగు దేవతలు; **నుతింపనా** - నుతింపన్ = స్తుతింపగా; ఆ = ఆ; **కలకలంబు** - కలకలంబున్ = శబ్దములను; విని = వినుటచే; కుతూహలిని = కుతూహలముకలామె; **యయి** - అయి = అయ్యి; **విన్వీథిఁజూడ** - విన్వీథిన్ = ఆకాశమార్గమును; చూడన్ = చూడగా.

4-57-| **అయ్యవసరంబునఁదదుత్సవదర్శన** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; తత్ = ఆ; ఉత్సవము = ఉత్సవమును; దర్శన = చూసెడి; **కుతూహలులై** - కుతూహలులు = కుతూహలముకలవారు; ఐ = అయ్యి; **సర్వదిక్కుల** - సర్వ = అన్ని; దిక్కులన్ = దిక్కులందు; **వారునుజనుచుండిరాసమయంబున** - వారున్ = ఉండువారు; చనుచుండిరి = వెళ్ళుతుండిరి; ఆ = ఆ; సమయంబునన్ = సమయములో.

4-58-| తనరారు = అతిశయించిన; నవరత్న = నవరత్నములు పొదిగిన; **తాటంకరోచులు** - తాటంక = చెవిదిద్దులు; రోచులు = కాంతులు; **చెక్కుటద్దములతోఁజెలిమి** - చెక్కుడు = చెంపలను; అద్దముల్ = అద్దములు; తోన్ = తోటి; చెలిమి = స్నేహము; **చేయఁ** - చేయన్ = చేస్తుండగ; మహనీయ = గొప్ప; **తపనీయమయ** - తపనీయ = బంగారముతో; మయ = చేయబడిన; **పదకద్యుతులంసభాగంబులనావరింపనంచిత** - పదక = పతకముల; ద్యుతులు = కాంతులు; అంసభాగములన్ = భుజములపైన; ఆవరింపన్ = పరచుకొనగా; అంచిత = పూజనీయమైన; **చీనిచీనాంబరప్రభలతో** - చీనిచీనాంబర = సన్ననిపట్టువస్త్రముల {చీనిచీనాంబరము - చీనీ (చైనా దేశమునుండి వచ్చిన) చీనాంబరము (చైనాగుడ్డ , పట్టువస్త్రము)}; ప్రభల్ = ప్రకాశములు; తోన్ = తోటి; **మేఖలాకాంతులు** - మేఖలా = వడ్డాణపు; కాంతులు = వెలుగులు; **మేలమాడఁజంచలసారంగ** - మేలము = పరిహాసములు; ఆడన్ = చేస్తుండగ; చంచల = చలిస్తున్న; సారంగ = లేడికన్నులవంటి; చారు = అందమైన; విలోచన = కన్నుల; **ప్రభలునల్దిక్కులఁబ్రబ్బికొనఁగ** - ప్రభలు = ప్రకాశములు; నల్దిక్కులన్ = నాలుగు దిక్కులందును {నాలుగుదిక్కులు - 1తూర్పు 2దక్షిణము 3పడమర 4ఉత్తర దిక్కులు}; ప్రబ్బికొనగ = పరచుకొనగ.

4-58.1-| **మించువేడుక** - మించి = అతిశయిచిన; వేడుకన్ = కుతూహలముతో; **భర్తృసమేతలగుచు** - భర్తృసమేతలు = భర్తతోకూడినవారు; అగుచున్ = అవుతూ; **మానితంబుగ** - మానితంబు = స్తుతింపదగినవి; కాన్ = అగునట్లుగ; **దివ్యవిమానయానలగుచునాకాశపథముననరుగుచున్న** - దివ్య = దివ్యమైన; విమాన = విమానములందు; యానలు = ప్రయాణించువారు; అగుచున్ = అవుతూ; ఆకాశ = ఆకాశ; పథంబునన్ = మార్గమున; అరుగుచున్ = వంలుతూ; ఉన్న = ఉన్నట్టి; = ఖచర = ఆకాశమున సంచరిస్తున్న; గంధర్వ = గంధర్వ; **కిన్నరాంగనలఁజూచి** - కిన్నర = కిన్నర; అంగనలన్ = స్త్రీలను {అంగనలు - అంగములు చక్కగ యున్నవారు స్త్రీలు}; చూచి = చూసి.

4-59-| **సతిదన** - సతి = సతీదేవి; తన = తనయొక్క; పతి = భర్త; **యగునా** - అగు = అయిన; ఆ = ఆ; **పశుపతిఁజూచి** - పశుపతిన్ = శివుని {పశుపతి - పాశములచే బంధించబడిన సకల జీవులను పాలించు అధిపతి , శివుడు}; చూచి = చూసి; **సముత్సుకతను** - సముత్సుకతను = మంచి; ఉత్సుకతనున్ = ఉత్సాహముతో; **భాషించె** - భాషించెన్ = మాట్లాడెను;

ప్రజాపతి = ప్రజాపతి; మీ = మీ యొక్క; మామ = మావగారు; మఖము - మఖమున్ = యాగమును; సువ్రతమతినొనరించుచున్నవాఁడఁట - సువ్రత = బాగుగాచేయు; మతిన్ = ఉద్దేశ్యముతో; ఒనరించుచున్ = చేస్తూ; ఉన్నవాడట = ఉన్నాడట; వింటే = విన్నావా.

4-60-| కావుననయ్యజ్ఞమునకునీ - కావునన్ = అందుచేత; ఆ = ఆ; యజ్ఞమున్ = యాగమున; కున్ = కు; ఈ = ఈ; విబుధగణంబులర్థినేగెదరదిగో - విబుధ = దేవతల; గణంబుల్ = సమూహములు; అర్థిన్ = కోరి; ఏగెదరు = వెళుతున్నారు; అదిగో = అదిగో; దేవ = దేవుడ; మనమిప్పుడచటికిఁబోవలెనను - మనము = మనము; ఇపుడున్ = ఇప్పుడు; అచటికిన్ = అక్కడకి; పోవలెను = వెళ్ళవలెను; అని = అని; వేడ్క = వేడుక; నాకుఁబుట్టెడునభవా - నాకున్ = నాకు; పుట్టెడున్ = పుడుతున్నది; అభవా = శివుడ {అభవ - పుట్టుక లేనివాడు, శివుడు}.

4-61-| ఆ = ఆ; యజ్ఞముఁగనుగొనఁగా - యజ్ఞమున్ = యాగమును; కనుగొనగాన్ = చూడవలెనని; నా = నా యొక్క; యనుజులు - అనుజులు = సహోదరులు; భక్తిఁబ్రాణనాథులతోడంబాయకవత్తురు - భక్తిన్ = భక్తితో; ప్రాణనాథుల = భర్తల; తోడన్ = తోటి; పాయక = తప్పక; వత్తురు = వస్తారు; మనముంబోయిన - మనమున్ = మనముకూడ; పోయినన్ = వెళ్ళినచో; నే - నేన్ = నేను; వారినచటఁబొడగనఁగల్గున్ - వారిన్ = వారిని; అచటన్ = అక్కడ; పొడగనగల్గున్ = చూడగలను.

4-62-| జనకుని = తండ్రి; మఖమునకర్థింజని - మఖమున్ = యాగమున; కున్ = కు; అర్థిన్ = కోరి; చని = వెళ్ళి; నీతోఁబారిబర్హసంజ్ఞికతఁగడుందనరిన - నీ = నీ; తోడన్ = తోటి; పారిబర్హ = పారిబర్హమని; సంజ్ఞికతన్ = పేరుతో; కడున్ = మిక్కిలి; తనరిన = అతిశయించిన; భూషణములఁగైకొన - భూషణములన్ = ఆభరణములను; కైకొన్ = తీసుకొనవలెనని; వేడ్క = వేడుక, సరదా; జనించెనీశ - జనించెన్ = పుట్టినది; ఈశా = శివా {ఈశుడు - ఈశత్వము కలవాడు, ప్రభువు, శివుడు}; కుజనవినాశా - కుజనవినాశ = శివా {కుజనవినశుడు - కుజనులను (దుష్టులను) వినాశ (నాశనము చేయువాడు) శివుడు}.

4-63-| నాతోడను - నా = నా; తోడను = తోటి; స్నేహముగల - స్నేహము = ప్రేమ; కల = ఉన్నట్టి; మాతనుదత్సోదరీ సమాజము - మాతను = తల్లిని; తత్ = ఆమె; సోదరీ = సోదరిల; సమాజమున్ = సమూహమును; ఋషిసంఘాత - ఋషి = ఋషుల; సంఘాత = సమూహము; కృతమఖసమంచిత - కృత = చేసిన; మఖ = యాగయు యొక్క; సమ = చక్కగ; అంచిత = అలంకరింపబడిన; కేతువుఁగన - కేతువున్ = ధ్వజమును; కనన్ = చూడవలెనని; వేడ్క - వేడ్కన్ = వేడుక; గగనకేశ = శివ {గగనకేశుడు - గగన (ఆకాశమే) కేశుడు (శిరోజములు కలవాడు) శివుడు}; జనించెన్ = పుట్టెను.

4-64-| అదియునుంగాక - అదియున్ = అంతే; కాక = కాకుండగ; దేవా = దేవుడా; మహాశ్చర్యకరంబై - మహా = గొప్ప; ఆశ్చర్యకరంబు = ఆశ్చర్యకరము; ఐ = అయ్యి; గుణత్రయాత్మకంబగు - గుణత్రయ = త్రిగుణ {త్రిగుణములు - సత్త్వరజస్తమోగుణములు}; ఆత్మకంబు = కూడినది; అగు = అయిన; ప్రపంచంబు = జగము {ప్రపంచంబు - పంచ ( 5) పంచములు ( 1పంచభూతములు 2పంచకర్మేంద్రియములు 3పంచజ్ఞానేంద్రియములు 4పంచతన్మాత్రలు 5పంచవాయువులు)చేత

ఏర్పడిన సృష్టి, జగము}; భవదీయమాయావినిర్మితంబగుటంజేసి - భవదీయ = నీ యొక్క; మాయా = మాయచేత; వినిర్మితంబు = విచిత్రముగ నిర్మింపబడినది; అగుటన్ = అగుట; చేసి = వలన; నీకునాశ్చర్యకరంబుగాదు - నీకున్ = నీకు; ఆశ్చర్యకరంబు = ఆశ్చర్యకరము; కాదు = కాదు; ఐనను = అయినను; భవదీయతత్త్వంబెఱుంగఁజాలక - భవదీయ = నీ యొక్క; తత్త్వంబున్ = తత్త్వమును; ఎఱుంగన్ = తెలిసికొన; చాలక = చాలక; కామినీస్వభావంబుగలిగి - కామినీ = స్త్రీ, కోరికలుకోరు; స్వభావంబు = స్వభావము; కలిగి = కలిగినట్టి; కృపణురాలనై - కృపణురాలను = దీనురాలను; ఐ = అయ్యి; మదీయ = నా యొక్క; జన్మభూమిఁగనుంగొననిచ్ఛగించితినని - జన్మభూమిన్ = పుట్టిల్లును; కనుగొనన్ = చూడవలెనని; ఇచ్ఛగించితిని = కోరుతుంటిని; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

4-65-| ముదమునఁదన్మఖోద్భవ - ముదమునన్ = సంతోషముతో; తత్ = ఆ; మఖ = యాగమున; ఉద్భవ = కలుగు; విభూతిఁగనుంగొననన్యకామినుల్ - విభూతిన్ = వైభవములను; కనుంగొనన్ = చూచుటకు; అన్య = ఇతర; కామినులు = స్త్రీలు {కామిని - కోరదగినది, స్త్రీ}; పదవులుగట్టి = వరుసలుకట్టి; భూషణవిభాసితలై - భూషణ = అలంకారములచే; విభాసితలు = మిక్కిలిప్రకాశిస్తున్నవారు; ఐ = అయ్యి; నిజనాథయుక్తలై - నిజ = తమ; నాథ = భర్తలతో; యుక్తలు = కూడినవారు; ఐ = అయ్యి; మదకలహంసపాండురసమంచితదివ్యవిమానయానలై - మద = పరవశిస్తున్న; కలహంస = కలహంసల; పాండుర = తెల్లదనముతో; సమ = చక్కగ; అంచిత = అలంకరింపబడిన; దివ్య = దివ్యమైన; విమాన = విమానములలో; యానలు = ప్రయాణిస్తున్నవారు; ఐ = అయ్యి; యదె - అదె = అదిగో; చనుచున్నవారు గనుమభ్రపథంబున - చనుచున్నవారు = వెళ్తున్నారు; కనుము = చూడుము; అభ్ర = ఆకాశ; పథంబునన్ = మార్గములో; నీలకంధరా - నీలకంధర = శివ {నీలకంధరుడు - నీల (నల్లని) కంధర (కంఠము) కలవాడు, శివుడు}.

4-66-| అనఘా = పుణ్యుడ; విను = వినుము; లోకంబుల - లోకంబులన్ = ప్రపంచములో; జనకుని = తండ్రి; గేహమునఁగలుగు - గేహమునన్ = గృహమున; కలుగు = జరుగు; సకల = సమస్తమైన; సుఖంబుల్ = సుఖములు, సుభములు; తనయలుచని - తనయులు = పుత్రికలు; చని = వెళ్లి; సంప్రీతింగనుఁగొనకేరీతి - సంప్రీతిన్ = మిక్కిలి యిష్టముతో; కనుగొనకన్ = చూడక; ఏరీతిన్ = ఎలా; నిలుచుఁగాయములభవా - నిలుచున్ = నిలబడును; కాయములు = శరీరములు; అభవా = శివ {అభవ - పుట్టుక లేనివాడు, శివుడు}.

4-67-| అనయముఁబిలువక - అనయమున్ = అవశ్యము; పిలువక = పిలవకుండ; యుండంజననుచితమంటివేని - ఉండన్ = ఉండగ; జనన్ = వెళ్ళుట; అనుచితము = తగనిది; అంటివేని = అంటే; జనక = తండ్రి; గురు = గురువు; సుహృజ్జననాయక - సుహృత్ = స్నేహితుడు; జననాయక = రాజు {జననాయక - ప్రజలకు నాయకుడు, రాజు}; గేహములకుఁజనుచుందురు - గేహముల్ = గృహముల; కున్ = కు; చనుచుందురు = వెళ్తుంటారు; పిలువకున్న - పిలవకున్నన్ = పిలవకపోయిన; సజ్జనులభవా - సజ్జనలు = మంచివారు; అభవా = శివ.

4-68-| అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఇలా; అనియెన్ = పలికెను; దేవా = దేవుడ; నా = నా; యందుఁబ్రసన్నుండవై - అందున్ = ఎడల; ప్రసన్నుండవు = సుముఖుడవు; ఐ = అయ్యి; మదీయ = నా యొక్క; మనోరథంబుందీర్పనర్హుండవు - మనోరథంబున్ = కోరికను {మనోరథము - మనసున ధరించినది, కోరిక}; తీర్పన్ = తీర్చుటకు; అర్హుండవు = తగినవాడవు; సమధిక - సమ = మిక్కిలి; అధిక = అధికమైన; జ్ఞానంబుగల - జ్ఞానంబు = జ్ఞానము; కల = కలిగినట్టి; నీచేత - నీ = నీ; చేతన్ = చేత; నేను = నేను; భవదీయ = నీ యొక్క; దేహంబునందర్థంబున - దేహంబునన్ = దేహమందు; అర్థంబునన్ = సగములో; ధరియింపంబడితినట్టి - ధరియింపంబడితిని = ధరింపబడితిని; అట్టి = అటువంటి; నన్నుననుగ్రహింపవలయునని - నన్నున్ = నన్ను; అనుగ్రహింపవలయును = అనుగ్రహించవలసినది; అని = అని; ప్రార్థించిన = ప్రార్థించగ; మందస్మితవదనారవిందుండగుచు - మందస్మిత = చిరునవ్వుగల; వదన = మోము యనెడి; అరవిందుండు = పద్మముగలవాడు; అగుచున్ = అవుతూ; జగత్స్రష్టల - జగత్ = లోకములకు; స్రష్టలు = సృష్టికారకుల; సమక్షంబున - సమక్షంబునన్ = ఎదుట; దక్షుండు = దక్షుడు; తన్నాడిన - తన్నున్ = తనను; ఆడిన = అడినట్టి; మర్మభేదంబులైన - మర్మభేదంబులు = మనసుకు కష్టము కలిగించునవి; ఐన = అయినట్టి; కుహక = కపట; వాక్యసాయకంబులందలంచుచునిట్లనియె - వాక్య = మాటలు యనెడి; సాయకంబులన్ = బాణములను; తలంచుచున్ = తలచుకొంటూ; ఇట్లు = ఇలా; అనియెన్ = పలికెను.

4-69-| కల్యాణి = కల్యాణములుకలిగించుదానా; నీ = నీ; మాటగడునొప్పు - మాటన్ = మాటలు; కడున్ = మిక్కిలి; ఒప్పు = సరియైనవి; బంధువుల్ = బంధువులు; పిలువకుండినను - పిలవకుండినను = పిలవకపోయినను; సంప్రీతిఁజనుదురంటివిదియు - సంప్రీతిన్ = ప్రీతితో; చనుదురు = వెళ్తారు; అంటివి = అన్నావు; ఇదియున్ = ఇదికూడ; లెస్స = సరియైనదే; యైనను - ఐనను = అయినప్పటికిని; దేహాభిమానమదముననమర్షముననుగడఁగి - దేహ = దేహమునందలి; అభిమాన = అభిమానమువలని; మదమునన్ = పొగరు; అమర్షమునను = ఓర్వలేనితనమునను; కడగి = పూని; = యారోపితఘనకోపదృష్టులుగారేనిఁబోఁదగుఁగాని - ఆరోపిత = ఎక్కింపబడిన; ఘన = అధికమైన; కోప = కోపముతోకూడిన; దృష్టులు = చూపులు కలవారు; కారేని = కాకపోతే; పోన్ = వెళ్ళుటకు; తగున్ = తగును; కాని = కాని; వినుము = వినుము; వినుతవిద్యాతపోవిత్తవయోరూప - వినుత = ప్రసిద్ధి చెందిన; విద్యా = విద్యలు; తపస్ = తపోశక్తి; విత్త = ధనము; వయస్ = వయస్సు; రూప = సౌందర్యము; కులములు = కులములు; సుజనులకును - సుజనుల్ = మంచివారి; కును = కి యైతే; గుణంబులివియ - గుణంబులు = సుగుణములు.

4-69.1-| ఇవియ = ఇవే; కుజనులయెడ - కుజనుల = దుష్టుల; ఎడన్ = అందు; దోషహేతుకంబులై - దోష = పాపమునకు; హేతుకంబులు = కారణభూతములు; ఐ = అయ్యి; వివేకంబు - వివేకంబున్ = వివేకమును; చెఱుచు - చెఱచున్ = చెడగొట్టును; మహాత్ములైన - మహాత్ములు = గొప్పవారు; ఐన = అయిన; వారి = వారి; మహాత్మ్యమాత్మ - మహాత్మ్యము = గొప్పదనము; ఆత్మ = తమ; గర్వమునఁజేసి - గర్వమునన్ = గర్వము; చేసి = వలన; జడులు =

తెలివితక్కువవాడు; పొడగానఁజాలరు - పొడగనజాలరు = చూడలేరు; జలజనేత్ర = స్త్రీ {జలజనేత్ర - జలజము (నీటపుట్టు పద్మము) వంటి కన్నులు ఉన్నామె, స్త్రీ}.

4-70-| వినుమట్టి - వినుము = వినుము; ఇట్టి = ఇటువంటి; కుటిలులగు - కుటిలులు = వంకరబుద్ధికలవారు; అగు = అయిన; దుర్జనుల = దుష్టుల; గృహంబులకు - గృహంబుల్ = ఇళ్ళ; కున్ = కి; బంధుసరణినిబోవంజనదు - బంధు = బంధుత్వపు; సరణిన్ = వరసచూసి; పోవన్ = పోవుట; చనదు = తగదు; వినీతులకదిగడుననుచితమైనట్ల - వినీతుల్ = మిక్కిలి నీతిమంతుల; కున్ = కి; అది = అది; కడున్ = మిక్కిలి; అనుచితమున్ = ఉచితముకానిది; ఐనట్లు = అయినవిధముగ; యుండునది - ఉండున్ = ఉండును; అది = అది; యెట్లనినన్ - ఎట్లు = ఎలా; అనినన్ = అంటే.

4-71-| కుటిలబుద్ధులయిన - కుటిలబుద్ధులు = వంకరబుద్ధికలవారు; అయిన = అయినట్టి; కుజనుల = చెడ్డవారి; యిండ్లకునార్యులేగ - ఇండ్ల = గృహముల; కున్ = కి; ఆర్యులు = పూజనీయులు; ఏగన్ = వెళ్లగా; వారనాదరమున - వారున్ = వారు; అనాదరమునన్ = తిరస్కారముతో; బొమలు = కనుబొమలు; ముడిపడంగ = చిట్లించి; భూరిరోషాక్షులై - భూరి = అత్యధికమైన {భూరి - అతిపెద్దదైన సంఖ్య 10 తరువాత 34 సున్నాలు అదే కోటికైతే 7 సున్నాలే}; రోష = రోషముతో కూడిన; అక్షులు = కన్నులు కలవారు; ఐ = అయ్యి; చూతురదియుఁగాక - చూతురు = చూసెదరు; అదియున్ = అంతే; కాక = కాకుండ; సుదతి = స్త్రీ; వినుము = వినుము.

4-72-| సమదరిపుప్రయుక్తపటుసాయకజర్జరితాంగుఁడయ్యు - సమద = మదముతోకూడిన; రిపు = శత్రువుచే; ప్రయుక్త = ప్రయోగింపబడిన; పటు = గట్టి; సాయక = బాణములచేత; జర్జరిత = పెక్కుగాయములయిన; అంగుడు = దేహముకలవాడు; అయ్యున్ = అయినప్పటికిని; దుఃఖమునుదొఱంగి - దుఃఖమునున్ = దుఃఖమునుండి; తొఱంగి = విడిచిపెట్టి; నిద్రఁగనుఁగాని - నిద్రన్ = నిద్రను; కనున్ = పొందును; కాని = కాని; కృశింపఁడు - కృశింపడు = కృశించిపోడు; మానవుండునో - మానవుండు = మానవుడు, మానము కలవాడు; ఓ = ఓ; యుమ - ఉమ = పార్వతీదేవి; వినుమిష్టబాంధవదురుక్తులు - వినుము = వినుము; ఇష్ట = కావలసిన; బాంధవ = బంధువుల; దురుక్తులు = చెడ్డమాటలు; మర్మములంటనాఁటఁజిత్తముననహర్నిశంబుఁబరితాపమునొంది - మర్మములన్ = మనసులోతులను, జీవస్థానమును; అంటనాట = గట్టిగగుచ్చుకోగా; చిత్తముననన్ = మనసులో; అహర్నిశము = రాత్రింబవళ్లు; పరితాపమున్ = సంతాపమును; ఒంది = పొంది; కృశించునెప్పుడున్ - కృశించున్ = కృశించిపోవును; ఎప్పుడున్ = ఎప్పుడైనాసరే.

4-73-| విను = వినుము; లోకోత్కృష్టుఁడు - లోకన్ = లోకమునకి; ఉత్కృష్టుడు = శ్రేష్టుడు; దక్షునికిఁదనూభవలలోనఁ గూరిమిసుతవైనను - దక్షుని = దక్షుని; కిన్ = కి; తనూభవలు = సంతానము {తనూభవ - తనూ (దేహమున) భవ (పుట్టినవారు)}; లోనన్ = అందు; కూరిమి = ఇష్టమైన; సుతవు = కూతురవు; ఐనను = అయినప్పటికిని; = నా = నా ఎడలి; సంబంధంబున - సంబంధంబునన్ = సంబంధమువలన; జనకునిచేఁబూజఁబడయఁజాలవు - జనకుని = తండ్రి; చేన్ = చేత; పూజన్ = పూజలను; పడయజాలవు = పొందలేవు; తరుణీ = స్త్రీ {తరుణి - తరుణ వయసునున్నామె, స్త్రీ}.

4-74-| అది = అది; యెట్లతనిచేత - ఎట్లు = ఏలా; అతని = అతని; చేతన్ = చేత; భవత్సంబంధంబునంజేసి - భవత్ = నీయందలి; సంబంధంబునన్ = సంబంధము; చేసి = వలన; పూజఃబడయమికినతనికి - పూజన్ = పూజలను; పడయమి = పొందలేకపోవుట; కిన్ = కి; అతని = అతని; కిన్ = కి; నీకు = నీకు; విరోధంబునకు - విరోధంబున్ = శతృత్వమున; కున్ = కు; హేతువెట్టిదని - హేతువు = కారణము; ఎట్టిది = ఎటువంటిది; అని = అని; యంటివేని - అంటివేని = అంటుంటే.

4-75-| నిరహంకారనిరస్తపాపసుజనానింద్యోల్లసత్కీర్తిఁగొందఱు - నిరహంకార = అహంకారములేని; నిరస్త = పోగొట్టుకొనిన; పాప = పాపములు కలిగిన; సుజనా = మంచివారి; అనింద్య = నిదింపదగనివారి; ఉల్లసత్ = ప్రకాశిస్తున్న; కీర్తిన్ = కీర్తిని; కొందఱు = కొంతమంది; కామించి = కోరుకొని; యశక్తులై - అశక్తులు = శక్తిలేనివారు; ఐ = అయ్యి; మనములన్ = మనసులలో; దందహ్యమానేంద్రియాతురులై - దందహ్యమాన = దహింపబడుతున్న; ఇంద్రియ = ఇంద్రియముల; ఆతురులు = బాధలుగలవారు; ఐ = అయ్యి; యూరక - ఊరక = ఉట్టినే; మచ్చరింతురు = ఈర్ష్యవహింతురు; మహాత్ముండీశ్వరుడైన - మహాత్ముండు = గొప్పవాడు; ఈశ్వరుడున్ = భగవంతుడును; ఐన = అయిన; యా - ఆ = ఆ; హరితో - హరి = విష్ణువు; తోన్ = తోటి; బద్ధవిరోధముందొడరు - బద్ధ = మిక్కిలి; విరోధమున్ = శతృత్వమున; తొడరు = పూనుకొను; దైత్యశ్రేణి - దైత్య = దానవుల {దైత్యులు - దితి యొక్క పుత్రులు , దానవులు}; శ్రేణి = సమూహము; చందంబునన్ = వలె.

4-76-| అదియునుంగాక - అదియున్ = అంతే; కాక = కాకుండగ; నీవతనికింబ్రత్యుత్థానాభివందనంబులు గావింపకుండుటంజేసి - నీవు = నీవు; అతనికిన్ = అతనికి; ప్రత్యుత్థాన = లేచి ఎదుర్కొనుట; అభివందనంబులున్ = నమస్కారములు; కావింపకుండుటన్ = చేయకపోవుట; చేసి = వలన; యతండు - అతండు = అతడు; తిరస్కృతుండయ్యెనంటివేని - తిరస్కృతుండు = వ్యతిరేకభావమందినవాడు; అయ్యెన్ = ఆయెను; అంటివేని = అన్నట్లయితే; లోకంబున - లోకంబునన్ = లోకములో; జనులన్యోన్యంబునుబ్రత్యుత్థానాభివందనంబులుగావింతురదియ - జనులు = ప్రజలు; అన్యోన్యంబును = ఒకరికొకరు; ప్రత్యుత్థాన = లేచి ఎదుర్కొనుట; అభివందనంబులున్ = నమస్కారములు; కావింతురు = చేయుదురు; అదియ = అదే; ప్రాజ్ఞులయినవారు - ప్రాజ్ఞులు = ప్రజ్ఞకలవారు; అయినవారు = అయినవారు; సర్వభూతాంతర్యామి - సర్వ = అన్ని; భూత = భూతముల; అంతర్యామి = లోపలనుండువాడు; యైన - ఐన = అయిన; పరమపురుషుండు = పరమపురుషుడు; నిత్యపరిపూర్ణుండుగావునఁగాయికవ్యాపారంబయుక్తంబని - నిత్య = శాశ్వతుడు; పరిపూర్ణుండున్ = పరిపూర్ణుడును; కావునన్ = అగుటచేత; కాయిక = శారీరిక; వ్యాపారంబు = కృత్యము; అయుక్తంబు = తగినదికాదు; అని = అని; తదుద్దేశంబుగా - తత్ = ఆ; ఉద్దేశంబుగా = భావముతో; మనంబునంద - మనంబున్ = మనసు; అంద = లోనే; నమస్కారాదికంబులుగావింతురుగాని - నమస్కార = నమస్కారము; ఆదికంబున్ = మొదలైనవి; కావింతురు = చేసెదరు; కాని = కాని; దేహాభిమానంబులుగలుగు - దేహ = దేహములయందు; అభిమానములు = మమకారములు; కలుగు = కలిగుండు; పురుషులందుఁగావింపరు - పురుషుల =

పురుషులు; అందున్ = ఎడల; కావింపరు = చేయరు; కాన = కావున; **యేనును** - ఏనును = నేనుకూడ; **వాసుదేవశబ్దవాచ్యుండు** - వాసుదేవ = వాసుదేవుడు అనెడి; శబ్ద = మాటచే; వాచ్యుండు = చెప్పదగినవాడు; **శుద్ధసత్త్వమయుండునంతఃకరణంబునందునావరణ** - శుద్ధ = అమలిన; సత్త్వ = సత్త్వగుణములతో; మయుండు = కూడినవాడు; అంతఃకరణంబు = మనసుల; అందున్ = లో; ఆవరణ = పొరలు; **విరహింతుడునయి** - విరహితుండు = పూర్తిగ లేనివాడు; అయి = అయ్యి; ప్రకాశించు = విలసిల్లు; **వాసుదేవునకు** - వాసుదేవున్ = వాసుదేవుని; కున్ = కి; నా = నా; **హృదయంబుననెల్లప్పుడు** - హృదయంబునన్ = మనసులో; ఎల్లప్పుడున్ = ఎప్పుడును; **నమస్కరించుచుండుదు** - నమస్కరించుచున్ = నమస్కరిస్తూ; ఉండుదు = ఉంటాను; **ఇట్లనపరాధినైన** - ఇట్లు = ఈవిధముగ; అనపరాధిని = అపరాధములేనివాడను; ఐన = అయిన; **నన్నుఁబూర్వంబున** - నన్నున్ = నన్ను; పూర్వంబునన్ = ఇంతకుముందు; బ్రహ్మలు = బ్రాహ్మనిష్ఠులు; చేయు = చేసెడి; **సత్రంబునందు** - సత్రంబున్ = యాగము; అందున్ = లో; **దురుక్తులంజేసి** - దురుక్తులున్ = చెడుమాటలు, తిట్లు; చేసి = వలన; పరాభవించి = అవమానించి; **మద్ద్వేషి** - మత్ = నన్ను; ద్వేషి = ద్వేషించువాడు; **యైన** - ఐన = అయిన; దక్షుండు = దక్షుడు; **భవజ్జనకుండైననతఁడునుదదనువర్తులయిన** - భవత్ = నీ యొక్క; జనకుండు = తండ్రి; ఐనన్ = అయినప్పటికిని; అతడు = అతడు; తత్ = అతని; అనువర్తులు = అనుసరించి వర్తించువారు; అయిన = అయిన; **వారలునుజూడఁదగరు** - వారలును = వారుకూడ; చూడన్ = దర్శించుటకు; తగరు = తగినవారుకాదు; **కావున** - కావునన్ = అందుచేత; **మద్వచనాతిక్రమంబునంజేసి** - మత్ = నా యొక్క ; వచన = మాటలను; అతిక్రమంబునన్ = ఉల్లంఘించుట; చేసి = చేసి; **యరిగితివేనినచట** - అరిగితివేని = వెళితే; అచటన్ = అక్కడ; **నీకుఁబరాభవంబు** - నీకున్ = నీకు; పరాభవంబున్ = అవమానములు; **సంప్రాప్తంబగు** - సంప్రాప్తంబు = కలుగుట; అగు = జరుగును; **లోకంబున** - లోకంబునన్ = లోకములో; **బంధుజనంబులవలనఁబూజబడయక** - బంధుజనంబుల = బంధువులు అయిన జనముల; వలనన్ = వలన; పూజన్ = గౌరవములు; పడయక = పొందక; **తిరస్కారంబువొందుట** - తిరస్కారంబున్ = వ్యతిరిక్తతను; ఒందుట = పొందుట; చచ్చుటయ = చనిపోవుటయే; కాదే = కాదా; **యని** - అని = అని; పలికి = చెప్పి; **మఱియునభవుండు** - మఱియున్ = మరి; అభవుండు = శివుడు; పొమ్మని = వెళ్ళుటకు; **యనుజ్ఞ** - అనుజ్ఞ = అనుమతి; **యిచ్చిననచ్చటనవమానంబునంజేసి** - ఇచ్చిన = ఇస్తే; అచ్చటన్ = అక్కడ; అవమానంబునన్ = అవమానములు; చేసి = వలన; **యశుభంబగుననియునిచ్చటఁబొమ్మనక** - అశుభంబున్ = అశుభాలు; అగున్ = అవును; అనియున్ = అని మరి; ఇచ్చటన్ = ఇక్కడ; పొమ్మనక = పోవద్దని; నివారించిన = ఆపిన; మనోవేదన = మానసికవ్యధ; **యగుననియు** - అగును = అవుతుంది; అనియున్ = అని; **మనంబునందలపోయుచునూరకుండె** - మనంబునన్ = మనసు; అందల = లోపల; తలపోయుచు = అనుకొనుచు; ఊరకుండె = ఊరుకున్నాడు; అంత = అంతట.

4-77-| సతి = సతీదేవి; **సుహృద్దర్శనేచ్ఛాప్రతికూలదుఃఖస్వాంత** - సుహృత్ = బంధువులను; దర్శన = చూసే; ఇచ్ఛా = కోరికకు; ప్రతికూల = వ్యతిరేకమువలని; దుఃఖ = దుఃఖముకల; స్వాంత = మనసుకలిగినది; **యగుచునంగములు** - అగుచున్ = అవుతూ; అంగములు = అవయవములు; **వడఁకనందంద** - వడకన్ = వణుకుతుండగ; అందంద = అక్కడక్కడ; **తొరఁగెడునశ్రుపూరంబులు** - తొరగెడు = జారెడు; అశ్రుపూరంబులు = కన్నీటిజాళ్ళు; **గండభాగంబులఁ**

గడలుకొనఁగ నున్నతస్తనమండలోపరి - గండభాగంబులన్ = చెక్కిళ్ళపై; కడలుకొనగ = వ్యాపిస్తుండగ; ఉన్నత = ఎత్తైన; స్తన = కుచ; మండల = ప్రాంతము; ఉపరి = పైనున్న; హారముల్ = హారములు; వేఁడినిట్టూర్పుల - వేడి = వెచ్చటి; నిడు = దీర్ఘమైన; ఊర్పులన్ = ఊపిరులవలన; వెచ్చఁగందనతిశోకరోషాకులాత్యంత - వెచ్చన్ = వేడిని; అందన్ = చెందగ; అతి = మిక్కిలి; శోక = శోకము; రోషా = రోషములతో; ఆకుల = చీకాకుచేత; అత్యంత = అతిమిక్కిలి; దోదూయమానమై - దోదూయమానము = చలించిపోయినది; ఐ = అయ్యి; హృదయంబు - హృదయంబున్ = మనసు; మలఁగుచుండ - మలగుచున్ = బాధపడుతుండగ.

4-77.1-| మఱియుఁగుపితాత్మ - మఱియున్ = ఇంకను; కుపిత = కోపముచెందిన; ఆత్మ = మనలుకలది; యై - ఐ = అయ్యి; స్వసమానరహితునాత్మదేహంబు - స్వ = తనకు; సమాన = సమానమైనవారు; రహితున్ = లేనివాని; ఆత్మ = తన; దేహంబున్ = దేహమును; సగమిచ్చినట్టి - సగము = అర్థము; ఇచ్చిన = ఇచ్చిన; అట్టి = అటువంటి; భవుని = శివుని; విడిచి = వదలి; మూఢాత్మ = తెలివిహీన; యగుచునవ్వెలఁదిజనియె - అగుచున్ = అవుతూ; ఆ = ఆ; వెలది = స్త్రీ; చనియెన్ = వెళ్ళెను; జనకుఁజూచెడు - జనకున్ = తండ్రి; చూచెడు = చూసే; వేడుక = కుతూహలము; సందడింప - సందడింపన్ = తొందరపెట్టగ.

4-78-| ఇట్లతిశీఘ్రగమనంబున - ఇట్లు = ఈవిధముగ; అతి = మిక్కిలి; శీఘ్ర = వేగమైన; గమనంబున = గమనముతో, పోకతో.

4-79-| మానిని = స్త్రీ {మానిని - మానముగలామె, స్త్రీ}; చనుచుండ - చనుచుండన్ = వెళ్ళుతుండగ; మణిమన్మదాది - మణిమత్ = మణిమంతుడు; మద = మదుడు; ఆది = మొదలగువారు; సహస్ర = వేల; సంఖ్యాతరుద్రానుచరులు - సంఖ్యాక = కొలది; రుద్ర = శివుని; అనుచరులు = అనుయాయులు; యక్షులు = యక్షులు; నిర్భయులై - నిర్భయులు = భయములేనివారు; ఐ = అయ్యి; వృషభేంద్రుని = నందీశ్వరుని; మున్నిడుకొనుచునమ్ముదితతాల్చు - ముందు = ముందట; ఇడుకొనుచు = ఉండుకొని; ఆ = ఆ; ముదిత = స్త్రీ {ముదిత - ముదము (సంతోషమును) ఇచ్చునది, స్త్రీ}; తాల్చు = ధరించు; కందుకాంబుజ - కందుక = చెండ్లు; అంబుజ = పద్మములు; శారికా = చిలుకలు; తాళవృంత = తాటాకు విసనకర్రలు; దర్పణ = అద్దము; ధవళాతపత్ర - ధవళ = తెల్లని; అతపత్ర = గొడుగు; ప్రసూన = పూల; మాలికా - మాలిక = మాలలు; సౌవర్ణమణివిభూషణ - సౌవర్ణ = బంగారు; మణి = రత్న; విభూషణ = ఆభరణములు; ఘనసార = పచ్చకర్పూరము; కస్తూరికా - కస్తూరిక = కస్తూరి; చందనాది - చందన = గంధము; ఆది = మొదలైన.

4-79.1-| వస్తువులుగొంచునేగి - వస్తువులు = సామాను; కొంచున్ = తీసుకొని; ఏగి = వెళ్ళి; శర్వాణిఁగదిసి - శర్వాణిన్ = సతీదేవిని {శర్వాణి - శర్వుని భార్య, సతి}; కదిసి = చేరి; శంఖదుందుభివేణునిస్వనములొప్ప - శంఖ = శంఖము; దుందుభి = దుందుభి; వేణు = వేణువుల; నిస్వనములు = శబ్దములు; ఒప్పన్ = ఒప్పునట్లు; మానితంబైన - మానితంబు = గౌరవింపదగినది; ఐన = అయిన; వృషభేంద్రయానఁజేసి - వృషభేంద్రుని = శ్రేష్ఠమైన ఎద్దువాహనము; యానన్ =

ఎక్కినదానిని; చేసి = చేసి; యజ్ఞభూమార్గులై - యజ్ఞ = యజ్ఞము జరుగు ; భూ = ప్రదేశమునకు వెళ్ళు; మార్గులు = మార్గమున పోవువారు; ఐ = అయ్యి; యర్థినరిగియరిగి - అర్థిన్ = కోరి; అరిగియరిగి = వెళ్ళి.

4-80-| ముందట - ముందటన్ = ఎదుట.

4-81-| మనమున - మనమునన్ = మనసులో; మోదమందుచునుమాతరుణీమణిగాంచెఁజారు - మోదమున్ = సంతోషమును; అందుచున్ = చెందుతూ; ఉమా = ఉమ అనెడి; తరుణీ = స్త్రీ లలో {తరుణి - తరుణ వయసునున్నామె, స్త్రీ}; మణి = రత్నములాంటామె; కాంచెన్ = చూసెను; చారు = అందమైన; మృత్కనకకుశాజినాయస - మృత్ = మట్టితోను; కనక = బంగారముతోను; కుశ = దర్భలు; అజిన = లేడిచర్మము; అయస = ఇనుము; నికాయ = సమూహముచే; వినిర్మిత = చక్కగ నిర్మింపబడ్డ; పాత్రసీమమున్ననుపమ - పాత్ర = పాత్రలుగల; సీమమున్ = భూమిని; అనుపమ = గొప్ప {అనుపమ - ఉపమానమునకు అందనిది , గొప్ప}; వేదఘోష - వేద = వేదముల; ఘోష = శబ్దములు; సుమహత్పశుబంధనకర్మభూమమున్ - సు = మంచి; మహత్ = గొప్ప; పశు = యజ్ఞపశువుని; బంధన = బంధించిన; భూమమున్ = స్థలమును; మునివిబుధాభిరామము - ముని = మునులతోను; విబుధ = దేవతలతోను; అభిరామము = చక్కనైనదానిని; సముజ్జ్వలహోమము - సమ = చక్కగా; ఉజ్జ్వల = జ్వలిస్తున్న; హోమము = హోమము కలదానిని; యాగధామమున్ - యాగ = యజ్ఞ; ధామమున్ = భూమిని.

4-82-| ఇట్లుగనుంగొని - ఇట్లు = ఈవిధముగ; కనుంగొని = చూసి; యజ్ఞశాలంబ్రవేశించిన - యజ్ఞశాలన్ = యజ్ఞశాలను; ప్రవేశించినన్ = ప్రవేశించగా.

4-83-| చనుదెంచిన = వచ్చిన; యమ్మగువను - ఆ = ఆ; మగువను = స్త్రీని; జననియు = తల్లి; సోదరులుఁదక్క - సోదరులున్ = తోడబుట్టినవారు; తక్క = తప్పించి; సభఁగల - సభన్ = సదస్సున; కల = ఉన్న; జనులెల్లను - జనులు = ప్రజలు; ఎల్లను = అందరును; దక్షువలని - దక్షు = దక్షుని; వలని = అందలి; భయముననయమునపుడాదరింపరైరి - భయముననన్ = భయముతో; అనయమున్ = మృదుత్వములేక; అపుడు = అప్పుడు; ఆదరింపరు = అదరింపనివారు; ఐరి = అయ్యారు; మహాత్మా = గొప్పవాడ.

4-84-| నెఱిఁదల్లియుఁబినతల్లులుఁబరిరంభణమాచరింపఁబరితోషాశ్రుల్ - నెఱిన్ = నిండుగ; తల్లియున్ = తల్లి; పినతల్లులన్ = పినతల్లులు; పరిరంభణము = కౌగలింతలు; ఆచరింపన్ = చేయగ; పరితోష = ఆనంద; అశ్రుల్ = భాష్పములు; = దొరఁగఁగ - తొరగగ = కారగా; డగ్గతికతో - డగ్గుతిక = గద్గదస్వరము; తోన్ = తో; సరసిజముఖి = సతీదేవి {సరసిజముఖి - సరసిజము (సరసున పుట్టు పద్మము) వంటి ముఖము కలామె , స్త్రీ}; సేమమరయ - సేమము = క్షేమము; అరయన్ = విచారించగ; సతిదానంతన్ - సతిన్ = సతీదేవి; తాన్ = తను; అంతన్ = అంతట.

4-85-| **జనకుండవమానించుటయును** - జనకుండు = తండ్రి; అవమానించుటయునున్ = అవమానముచేయుటచేత; **సోదరులర్థిఁదనకునుచితక్రియఁజేసిన** - సోదరులు = తోబుట్టువులు; తన్ = తన; కున్ = కు; ఉచిత = తగిన; క్రియన్ = విధముగ; చేసిన = చేసినట్టి; **పూజలనందక** - పూజలన్ = గౌరవమర్యాదలను; అందక = చెందక; **శోభనమరసిన** - శోభనము = కుశలము; అరసిన = విచారించగ; మాఱుమాట = సమాధానము; పలుకక = పలక్కుండ; **యుండెన్** - ఉండెన్ = ఉండెను.

4-86-| ఇట్లు = ఇలా; **తండ్రిచేనాదరింపబడనిదై** - తండ్రి = తండ్రి; చేన్ = చేత; ఆదరిపంబడనిది = మన్ననలు పొందనిది; ఐ = అయ్యి; **విభుండైన** - విభుండు = భర్త; ఐన = అయన; **యీశ్వరునందునాహ్వానక్రియాశూన్యత్వరూపంబైన** - ఈశ్వరున్ = శివుని; ఆహ్వాన = పిలిచుటనే; క్రియా = ఆచారించుటలు; శూన్యత్వ = లేకపోవుట యొక్క; రూపంబు = విధము; ఐన = అయినట్టి; **తిరస్కారంబునునరుద్రభాగంబైన** - తిరస్కారంబునున్ = అనాదరముచేయుటను; అరుద్ర = రుద్రుడులేని; భాగంబు = భాగము; ఐన = అయినట్టి; **యజ్ఞంబునుంగనుంగొని** - యజ్ఞంబున్ = యాగమును; కనుంగొని = చూసి; **నిజరోషానలంబున** - నిజ = తమ; రోషా = రోషము అనెడి; అనలంబునన్ = అగ్నిలో; **లోకంబులు** - లోకంబులున్ = లోకములను; **భస్మంబు** - భస్మంబున్ = బూడిద; **చేయంబూనిన** - చేయన్ = చేయుటకు; పూనినన్ = పూనుకొను; **తెఱంగుననుద్రేకించి** - తెఱంగునను = విధముగ; ఉద్రేకించి = ఉద్రేకిస్తూ; **రుద్రద్వేషియుఁగ్రతుకర్మాభ్యాస** - రుద్ర = శివుని యెడల; ద్వేషియున్ = శత్రుత్వము కలవాడును; కర్మ = వేదవిధికర్మలు; అభ్యాస = చేయుట యందు; **గర్విష్ఠుండునగు** - గర్విష్టుండున్ = గర్వముకలవాడును; అగు = అయినట్టి; దక్షుని = దక్షుని; **వధియింతుమనుచు** - వధియింతుము = సంహరించెదము; అనుచున్ = అంటూ; లేచిన = లేచినట్టి; **భూతగణంబుల** - భూతగణంబులన్ = భూతగణములను; నివారించి = ఆపి; **రోషవ్యక్తభాషణంబులనిట్లనియె** - రోష = రోషము; వ్యక్త = వ్యక్తమౌతున్న; భాషణంబులన్ = మాటలతో; ఇట్లు = ఇలా; అనియెన్ = పలికెను; లోకంబున = లోకములో; **శరీరధారులైన** - శరీర = దేహమును; ధారులు = ధరించినవారు; ఐన = అయినట్టి; **జీవులకుఁబ్రియాత్మకుండైన** - జీవుల్ = ప్రాణుల; కున్ = కి; ప్రియ = ప్రియమైన; ఆత్మకుండు = స్వరూపముకలవాడు; ఐన = అయినట్టి; **యీశ్వరునకుఁబ్రియాప్రియలునునధికులును** - ఈశ్వరున్ = శివుని; కున్ = కి; ప్రియా = ఇష్టులును; అప్రియలును = అయిష్టులును; అధికులన్ = గొప్పవారును; లేరు = లేరు; అట్టి = అటువంటి; సకల = సమస్తమునకును; కారణుండును = కారణమైనవాడును; **నిర్మత్సరుండునునైన** - నిర్మత్సరుండును = మాత్సర్యములేనివాడును; ఐన = అయినట్టి; **రుద్రునందు** - రుద్రున్ = శివుని; అందున్ = యెడల; **నీవుదక్కనెవ్వండు** - నీవున్ = నీవే; తక్క = తప్పించి; ఎవ్వండున్ = ఎవరును; **ప్రతికూలంబాచరించు** - ప్రతికూలంబున్ = వ్యతిరేకమును; ఆచరించు = చేయును; **అదియునుంగాక** - అదియునన్ = అంతే; కాక = కాకుండగ; **మిముబోఁటివారలు** - మిమున్ = మీ; పోటి = లాంటి; వారలు = వారు; **పరులవలనిగుణంబులందు** - పరుల = ఇతరుల; వలని = అందలి; గుణంబులు = గుణములు; అందున్ = లో; దుర్గుణంబులన = దుర్గుణములనే; **యాపాదింతురు** - ఆపాదింతురు = ఆరోపించెదరు; **మఱియుంగొందఱు** - మఱియున్ = ఇంకను; కొందఱు = కొంతమంది; **మధ్యస్థులైన** - మధ్యస్థులు = మధ్యమగుణములుకలిగిన; వారలు = వారు; పరుల = ఇతరుల; **దుర్గుణంబుల** - దుర్గుణంబులన్ = దుర్గుణములు;

**యందు** - అందున్ = లో; **దోషంబులనాపాదింపరు** - దోషంబులన్ = దోషములను; ఆపాదింపరు = ఆరోపించరు; కొందఱు = కొంతమంది; **సాధువర్తనంబుగలవారలు** - సాధు = మంచి; వర్తనంబులు = ప్రవర్తనలు; కల = కలిగిన; వారలు = వారు; **పరులదోషంబులనైన** - పరుల = ఇతరుల; దోషంబులన్ = దోషములను; ఐనన్ = అయినట్టి; **గుణంబులుగాననుగ్రహింతురు** - గుణంబులు = గుణములు; కాన్ = అగునట్లు; అనుగ్రహింతురు = పరిగ్రహించెదరు; **మఱియుంగొందఱుత్తమోత్తములు** - మఱియున్ = ఇంకను; కొందఱు = కొందరు; ఉత్తమ = ఉత్తములలో; ఉత్తములు = ఉత్తములు; పరుల = ఇతరుల; **యందు** - అందున్ = యెడల; **దోషంబులనాపాదింపక** - దోషంబులన్ = దోషములను; ఆపాదింపక = ఆరోపించక; **తుచ్ఛగుణంబులుగలిగినను** - తుచ్ఛ = నీచమైన; గుణంబులు = గుణములు; కలిగినను = ఉన్నను; **సద్గుణంబులుగాఁగైకొందురు** - సత్ = మంచి; గుణంబులు = గుణములు; కాన్ = అగునట్లు; కైకొందురు = స్వీకరింతురు; **అట్టిమహాత్ముల** - అట్టి = అటువంటి; మహాత్ములన్ = గొప్పవారి; **యందు** - అందున్ = యెడల; **నీవు** - నీవున్ = నీవు; **పాపబుద్ధిగల్పించితివని** - పాప = పాపపు; బుద్ధిన్ = బుద్ధిని; కల్పించితివి = లేనివి ఆరోపించితివి; అని = అని; **వెండియునిట్లను** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; **మహాత్ములగువారల** - మహాత్ములు = గొప్పవారు; అగు = అయిన; వారల = వారి; **పాదధూళిచే** - పాదఘూళి = పాదధూళి; చేన్ = వలన; **నిరస్తప్రభావులై** - నిరస్త = తొలగింపబడిన; ప్రభావులు = ప్రభావము కలవారు; ఐ = అయ్యి; **జడస్వభావంబుగల** - జడ = జడత్వపు; స్వభావంబు = స్వభావము; కల = కలిగినట్టి; **దేహంబునాత్మ** - దేహంబున్ = శరీరమును; ఆత్మ = తాము; **యని** - అని = అని; పల్కు = పలికెడి; **కుజనులగువారు** - కుజనులు = చెడ్డమానవులు; అగు = అయిన; వారు = వారు; **మహాత్ముల** - మహాత్ములన్ = గొప్పవారిని; నిందించుట = నిందించుట; **కార్యంబుగాదు** - కార్యంబు = తగినపని; కాదు = కాదు; **అదియు** - అదియున్ = అది; **వారికనుచితంబగునని** - వారి = వారి; కిన్ = కి; అనుచితంబు = ఉచితముకానిది; అగును = అవుతుంది; అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-87-| **అనయంబు** - అనయంబున్ = అవశ్యమును; శివ = శివ; **యనునక్షరద్వయమర్థి** - అను = అనెడి; అక్షర = అక్షరముల; ద్వయము = రెంటిని; అర్థిన్ = కోరి; **వాక్కునఁబలుక** - వాక్కునన్ = నోటితో; పలుకన్ = పలుకుతే; **భావమునఁదలఁప** - భావమునన్ = భావములో; తలపన్ = తలచుకొన్న; **సర్వజీవులపాపసంఘముల్** - సర్వ = సమస్తమైన; జీవుల్ = ప్రాణుల; పాప = పాపముల; సంఘముల్ = సమూహములు; **చెడునట్టి** - చెడును = నాశనమగును; అట్టి = అటువంటి; **మహితాత్మునందునమంగళుండవగు** - మహితాత్ము = మహిమాన్వితమైనఆత్మ కలవాడు; అందున్ = ఎడల; అమంగళుండవు = అశుభకరమైనవాడవు; అగు = అయిన; **నీవు** - నీవున్ = నీవు; **విద్వేషివగుటకాశ్చర్యంబునందెద** - విద్వేషివి = శత్రుత్వము కలవాడవు; అగుటన్ = అవుటకు; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యమును; అందెదన్ = పోయెదను; వినుము = వినుము; **నీవదియుఁగాక** - నీవున్ = నీవు; అదియున్ = అంతే; కాక = కాకుండగ; **చర్చింపనెవ్వని** - చర్చింపన్ = చర్చించి చూసినచో; ఎవ్వని = ఎవని; **చరణపద్మంబులనరసి** - చరణ =

పాదములు అనెడి; పద్మంబులన్ = పద్మములను; అరసి = ఎరిగి; **బ్రహ్మానందమను** - బ్రహ్మానందము = బ్రహ్మానందము; అను = అనెడి; **మరందమతుల** - మరందము = మధువుని; అతుల = మిక్కలి.

4-87.1-| **భక్తినిదమహృదయంబులనెడి** - భక్తిన్ = భక్తితో; తమ = తమయొక్క; హృదయంబులు = మనసులు; అనెడి = అనెడి; **తుమ్మెదలచేతఁగ్రోలి** - తుమ్మెదలన్ = తుమ్మెదల; చేతన్ = వలన; గ్రోలి = త్రాగి; **సంతుష్టచిత్తులగుదురత్యంతవిజ్ఞానులట్టి** - సంతుష్ట = సంతోషించిన; చిత్తులు = చిత్తములు కలవారు; అగుదురు = అవుతారో; అత్యంత = అత్యధికమైన; విజ్ఞానులు = చక్కటి జ్ఞానము కలవారు; అట్టి = అటువంటి; **దేవునందు** - దేవుని = దేవుని; అందున్ = ఎడల; ద్రోహంబు = ద్రోహము; **చేసితేమందు** - చేసితి = చేసావు; ఏమి = ఏమని; అందున్ = అంటాను; నిన్ను = నిన్ను.

4-88-| **మఱియునునమ్మహితాత్ముని** - మఱియును = ఇంకను; ఆ = ఆ; మహితాత్ముని = గొప్పవానిని; **చరణసరోజాతయుగము** - చరణ = పాదములు అనెడి; సరోజాత = పద్మముల {సరోజాతము - సరసున జాతము (పుట్టునది), పద్మము}; యుగమున్ = జంటను; **సకలజగంబుల్** - సకల = సమస్తమైన; జగంబుల్ = జగముల; **నెఱిఁగొలువఁగోరు** - నెఱిన్ = నిండుగ; కొలువన్ = పూజించగా; కోరు = కోరుకొనెడి; **కోర్కులుదరిమిడి** - కోర్కులు = కోరికలు; తరిమిడి = వరుసగ; **వర్ధించునతనిఁదగునే** - వర్ధించు = సఫలమగును; అతనిన్ = అతనిని; తగనే = తగునా ఏమి; తెగడన్ = దూషించగ.

4-89-| **పరగఁజితాస్థిభస్మనృకపాలజటాధరుఁడుంబరేతభూచరుఁడు** - పరగన్ = ప్రసిద్ధముగ; చితా = చితిపైనున్న; అస్థి = ఎముకలు; భస్మ = భస్మము; నృ = నరుని; కపాల = పుర్రెలు; జటా = జటలుకట్టిన శిరోజములు; ధరుడు = ధరించువాడు; పరేత = శ్మశాన; భూ = భూమి యందు; చరుడు = తిరుగువాడు; **పిశాచయుక్తుఁడని** - పిశాచ = పిశాచములతో; యుక్తుడు = కూడి యుండువాడు; అని = అని; **శర్వునమంగళుగాఁదలంపరెవ్వరునొక్కఁడివీవుదక్క** - శర్వున్ = శివుని; అమంగళున్ = అశుభకరుని; కాన్ = అగునట్లు; తలపరు = అనుకొనరు; ఎవ్వరున్ = ఎవరూ; ఒక్కడ = ఒక్కడివి; ఈవు = నీవు; తక్కన్ = తప్పించి; మఱి = మరి; **వాక్పతిముఖ్యులునమ్మహాత్ముసచ్చరణసరోజరేణువులు** - వాక్పతి = బ్రహ్మదేవుడు {వాక్పతి - వాక్కు (సరస్వతీదేవి)కి భర్త, బ్రహ్మదేవుడు}; ముఖ్యులు = మొదలైన ప్రముఖులు; ఆ = ఆ; మహాత్ము = గొప్పవాని; సత్ = మంచి; చరణ = పాదములు అనెడి; సరోజ = పద్మముల; రేణువులు = ధూళిని; **సమ్మతిఁదాల్తురు** - సమ్మతి = అంగీకరించి; తాల్తురు = ధరించెదరు; మస్తకంబులన్ = శిరస్సులందు.

4-90-| నెలకొని = స్థిరమైన; **ధర్మపాలనవినిర్మలు** - ధర్మపాలన = ధర్మపరిపాలన చేయువాని; వినిర్మలున్ = మిక్కిలి నిర్మలమైనవాని; **భర్గుఁదిరస్కరించునకలుషుని** - భర్గున్ = శివుని; తిరస్కరించు = తెగడునట్టి; ఆ = ఆ; కలుషునిన్ = పాపి యొక్క; **జిహ్వఁగోయఁదగుఁగాకటు** - జిహ్వన్ = నాలుకను; కోయన్ = కోసివేయుట; తగున్ = సరియైనపని; కాక = కాకుండగ; అటు = అలా; **చేయఁగనోపఁడేనిదాఁబొలియుటయొప్పు** - చేయగన్ = చేయుటకు; ఓపడు = శక్తిలేనివాడు; ఏని

= అయితే; తాన్ = తనే; పొలియుట = మరణించుట; ఒప్పు = తగినపని; రెంటికిఁబ్రభుత్వముచాలమిఁగర్ణరంధ్రముల్ - రెంటికిన్ = రెండింటికిని; ప్రభుత్వము = సామర్థ్యము; చాలమిన్ = సరిపోకపోయినచో; కర్ణ = చెవుల; రంధ్రముల్ = కన్నములను; బలువుగ - బలువుగన్ = బలముగ; మూసికొంచుఁజనఁబాడి - మూసికొంచున్ = మూసికొంటూ; చనన్ = వెళ్ళిపోవుట; పాడి = నీతి; యటందురు - అటన్ = అని; అందురు = అంటారు; ధర్మవర్తనుల్ - ధర్మ = ధర్మము ప్రకారము; వర్తనుల్ = ప్రవర్తించువారు.

4-91-| అదిగావున = అందుచేత.

4-92-| జనుఁడజ్ఞానమునన్ - జనుడు = మనిషి; అజ్ఞానమునన్ = అజ్ఞానముచేత; భుజించిన = తినినటువంటి; జుగుప్సంబైన - జుగుప్సంబు = అసహ్యకరము; ఐన = అయిన; యన్నంబు - అన్నంబు = అన్నము; సయ్యన = వెంటనే; వెళ్ళించి = కక్కివేసి; పవిత్రుఁడైన - పవిత్రుడు = శుద్ధుడు; ఐన = అయిన; గతి - గతిన్ = విధముగ; దుష్టాత్ముండవై - దుష్టాత్ముండవు = దుష్టస్వభావముకలవాడవు; ఐ = అయ్యి; యీశ్వరున్ - ఈశ్వరున్ = శివుని; ఘను - ఘనున్ = గొప్పవానిని; నిందించిన = దూషించిన; నీ = నీ యొక్క; తనూభవ - తనూభవన్ = పుత్రికను {తనూభవ - తనువు (దేహము)న భవ పుట్టినది, పుత్రిక}; యనంగానోర్వనీ - అనంగాన్ = అనుటకు; ఓర్వన్ = భరించలేను; ఈ = ఈ; హేయభాజనమైనట్టి - హేయ = ఏవగింపులకు; భాజనము = స్థానము; ఐనట్టి = అయినట్టి; శరీరమున్ = దేహమును; విడిచి = విడిచిపెట్టి; భాస్వచ్ఛుద్ధిఁబాటిల్లెదన్ - భాస్వత్ = అగ్ని; శుద్ధిన్ = శుద్ధిని; పాటిల్లెదన్ = కలిగించుకొనెదను.

4-93-| అదియునుంగాక - అదియున్ = అంతే; కాక = కాకుండగ; దేవతలకాకాశగమనంబును - దేవతల్ = దేవతల; కున్ = కు; ఆకాశ = ఆకాశ; గమనంబును = యానమును; మనుష్యులకు - మనుష్యుల్ = మానవుల; కున్ = కు; భూతల = భూమి యందు; గమనంబును = యానమును; స్వాభావికంబులయినట్లు - స్వాభావికంబులు = స్వభావసిద్ధమైనవి; అయినట్లు = అయినవిధముగ; ప్రవృత్తినివృత్తి - ప్రవృత్తి = విధి; నివృత్తి = నిషేధ; లక్షణ = లక్షణములుకలిగిన; కర్మంబులు = కర్మములు; రాగవైరాగ్యాధికారంబులుగా - రాగ = రాగము; వైరాగ్య = వైరాగ్యము; అధికారంబులు = అధికారములు; కాన్ = అగునట్లు; వేదంబులు = వేదములు; విధించుటంజేసి - విధించుటన్ = విధించుట; చేసి = వలన; రాగయుక్తులై - రాగ = రాగములతో; యుక్తులు = కూడినవారు; ఐ = అయ్యి; కర్మతంత్రులయిన - కర్మ = కర్మములతో కూడిన; తంత్రులు = విధానములు కలవారు; అయిన = అయిన; సంసారులకు - సంసారుల = సంసారుల; కున్ = కు; వైరాగ్యయుక్తులయి - వైరాగ్య = వైరాగ్యముతో; యుక్తులు = కూడియుండువారు; అయి = అయ్యి; యాత్మారాములయిన - ఆత్మారాములు = తమయాత్మనందే ఆనందించువారు; అయిన = అయిన; యోగిజనులకు - యోగి = యోగులైన; జనుల్ = జనుల; కున్ = కి; విధినిషేధరూపంబులయిన - విధి = చేయవలసినవి; నిషేధ = చేయరానివి అనెడి; రూపంబులు = రూపములో ఉండేవి; అయిన = అయిన; వైదికకర్మంబులుగలుగుటయు - వైదిక = వేదములకి సంబంధించిన; కర్మంబులు = కర్మములు; కలుగుటయు = చెందుటయును; లేకుండుటయు = చెందకపోవుటయును; నైజంబులగుటంజేసి - నైజంబులు = సహజములు; అగుటన్ = అయివుండుట; చేసి = వలన; స్వధర్మనిష్ఠుండగు - స్వధర్మ = తమధర్మమునందు; నిష్ఠుండు

= నిష్ఠకలవాడు; అగు = అయిన; వాని - వానిన్ = వానిని; నిందింపంజనదు - నిందింపన్ = తెగడుట; చనదు = తగదు; ఆ = ఆ; యుభయకర్మశూన్యుండు - ఉభయ = రెండువిధములైన; కర్మ = కర్మములు; శూన్యుండు = లేనివాడు; బ్రహ్మభూతుండునయిన - బ్రహ్మ = పరబ్రహ్మము; భూతుండు = అయినవాడు; అయిన = అయినట్టి; సదాశివునిఁగ్రియాశూన్యుండని - సదాశివునిన్ = శివుని {సదాశివుడు - శాశ్వతమైన శుభము యైనవాడు , శంకరుడు}; క్రియాశూన్యుండు = పనిలేనివాడు; అని = అని; నిందించుట = తిట్టుట; పాపంబగు - పాపంబు = పాపము; అగున్ = అవును; దండ్రీ - తండ్రీ = తండ్రీ; సంకల్పమాత్ర - సంకల్ప = సంకల్పముచేసినంత; మాత్ర = మాత్రముననే; ప్రభవంబులగుటంజేసి - ప్రభవంబులు = ప్రభావముచూపునవి; అగుటన్ = అవుట; చేసి = వలన; మహాయోగిజనసేవ్యంబులయిన - మహా = గొప్ప; యోగి = యోగులైన; జన = జనములచే; సేవ్యంబులు = సేవింపబడునవి; అయిన = అయినట్టి; యస్మదీయంబులగునణిమాద్యష్టైశ్వర్యంబులు - అస్మదీయంబులు = మాకు చెందినవి; అగు = అయిన; అణిమాదష్టైశ్వర్యంబులు = అష్టైశ్వర్యములు {అష్టైశ్వర్యములు - 1అణిమ, 2మహిమ, 3లఘిమ, 4గరిమ, 5ప్రాప్తి, 6ప్రాకామ్యము, 7వశిత్వము, 8ఈశత్వము}; నీకు - నీకున్ = నీకు; సంభవింపవు = కలుగనేరవు; భవదీయంబులగునైశ్వర్యంబులు - భవదీయంబులు = నీకు చెందినవి; అగు = అయినట్టి; ఐశ్వర్యములు = భాగ్యములు; ధూమమార్గప్రవృత్తులై - ధూమ = పొగచూరిన; మార్గ = దారిలో; ప్రవృత్తులు = తిరుగువారు; ఐ = అయ్యి; యాగాన్నభోక్తలైన - యాగా = యజ్ఞములలో; అన్న = అన్నమును; భోక్తలు = భుజించువారు; ఐన = అయిన; వారిచేత - వారి = వారి; చేత = చేత; యజ్ఞశాలయందె - యజ్ఞశాల = యజ్ఞశాల; అందే = లోనే; చాల - చాలన్ = మిక్కిలి; నుతింపంబడి = స్తుతింపబడి; యుండుఁగాన - ఉండున్ = ఉంటాయి; కాన = కావున; నీ = నీ యొక్క; మనంబున - మనంబునన్ = మనసులో; నేనధికసంపన్నుండననియుఁజితాభస్మాస్థి - నేను = నేను; అధిక = ఎక్కువ; సంపన్నుండను = ధనవంతుడను; అనియున్ = అనియు; చితా = చితిపైనున్న; భస్మ = భస్మము; అస్థి = ఎముకలు; ధారణుండైన - ధారణుండు = ధరించువాడు; ఐన = అయిన; రుద్రుండు = శివుడు; దరిద్రుండనియును - దరిద్రుండు = దరిద్రుడు; అనియున్ = అనియు; గర్వింపంజనదని - గర్వింపన్ = గర్వించుట; చనదు = చెల్లదు; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగ; అనియున్ = పలికెను.

4-94-| నీలగళాపరాధి - నీలగళా = శివుని యెడల {నీలగళుడు - నీల (నల్లని) గళ (గొంతుక) కలవాడు, శివుడు}; అపరాధి = అపరాధము చేసినవాడు; యగు - అగు = అయిన; నీకుఁదనూభవనౌట - నీకున్ = నీకు; తనూభవన్ = పుత్రికను; అగుటన్ = అవుట; చాలదా = సరిపోదా; చాలుఁగుమర్త్య - చాలున్ = చాలు; కుమర్త్య = చెడుమనిషి; నీదు = నీ యొక్క; తనూజాతననన్ - తనూజాతన్ = కూతురను; అనన్ = అనగా; మది - మదిన్ = మనసున; సిగ్గు = లజ్జ; పుట్టెడిన్ = పుడుతున్నది; నేల - ఏల = ఎందులకు; ధరన్ = భూమిమీద; మహాత్ములకునెగ్గొనరించెడి - మహాత్ముల్ = గొప్పవారి; కిన్ = కి; ఎగ్గు = అపకారము; ఒనరించెడి = చేసెడి; వారి = వారియొక్క; జన్మముల్ = పుట్టుకలు; గాలుపనే - కాలుపనే = కాల్చుటకా ఏమి; తలంప = తలచుకొంటే; జనకా = తండ్రీ; కుటిలాత్మక - కుటిలాత్మకా = వంకరబుద్ధికలవాడ; యెన్ని - ఎన్ని = ఎంచి; చూడఁగన్ - చూడగన్ = చూస్తే.

4-95-| వర = శ్రేష్టమైన; **వృషకేతనుండు** - వృష = వృషభము; కేతనుడు = వసించువాడు, వాహనుడు; **భగవంతుఁడునైన** - భగవంతుడు = భగవంతుడును; ఐన = అయిన; హరుండు = శివుడు {హరుడు - హరించువాడు, లయకారుడు, శివుడు}; **నన్నునాదరపరిహాసవాక్యముల** - నన్ను = నన్ను; ఆదర = ప్రీతితో; పరిహాస = నవ్వులాట; వాక్యములన్ = మాటలలో; దక్షతనూభవ = దక్షునికూతురా {తనూభవ - తనువున భవ (పుట్టినామె), స్త్రీ}; **యంచుఁబిల్వ** - అంచున్ = అంటూ; పిల్వ = పిలవగా; **నేఁబురపురఁబొక్కుచున్** - నేన్ = నేను; పురపుర = పురపురమని; బొక్కుచున్ = దుఃఖిస్తూ; **ముదముఁబొందక** - ముదమున్ = సంతోషమును; పొందక = పొందకుండ; **నర్మవచఃస్మితంబులందొఱఁగుదు** - నర్మవచస్ = చమత్కారపుమాటలు; స్మితంబులు = చిరునవ్వులతో; తొఱగుదు = తప్పించుకొందు; నీ = నీ యొక్క; **తనూజనను** - తనూజన్ = కూతురను; అను = అనెడి; **దుఃఖముకంటెనుజచ్చుటొప్పగున్** - దుఃఖము = దుఃఖము; కంటెను = కంటే; చచ్చుట = మరణించుట; ఒప్పు = తగి; అగున్ = ఉండును.

4-96-| అని = అని; **యిట్లు** - ఇట్ల = ఈవిధముగ; **యజ్ఞసభామధ్యంబునంబ్రతికూలుండగు** - యజ్ఞ = యజ్ఞ; సభా = సదస్సు యొక్క; మధ్యంబున = మధ్యభాగములో; ప్రతికూలుండు = వ్యతిరేకి; అగు = అయిన; **దక్షునుద్దేశించి** - దక్షున్ = దక్షుని; ఉద్దేశించి = ఉద్దేశించి; పలికి = పలికి; **కామక్రోధాదిశత్రువిఘాతిని** - కామ = కామము {కామక్రోధాదిశత్రువులు - అరిషడ్వర్గములు, 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములు}; క్రోధ = క్రోధము; ఆది = మొదలైన; శత్రు = శత్రువులను; విఘాతిని = నశింపజేయునది; **యగు** - అగు = అయిన; సతీదేవి = సతీదేవి; **యుదఙ్ముఖి** - యదత్ = తూర్పునకు; ముఖి = తిరిగినది; **యయి** - అయి = అయ్యి; **జలంబులనాచమనంబు** - జలంబులన్ = నీటిని; ఆచమనంబు = ఆచమనము; చేసి = చేసి; **శుచియై** - శుచి = శుచి; ఐ = అయ్యి; **మౌనంబు** - మౌనంబున్ = మౌనమును; ధరియించి = స్వీకరించి; **జితాసనయై** - జిత = జయించిన; ఆసన = ఆసనముకలది; ఐ = అయ్యి; **భూమియందాసీన** - భూమి = నేల; అందు = పైన; ఆసీన = కూర్చున్నది; **యగుచు** - అగుచు = అవుతూ; **యోగమార్గంబునంజేసి** - యోగ = యోగమునకు చెందిన; మార్గంబునన్ = విధానము; చేసి = అందు; **శరీరత్యాగంబు** - శరీర = దేహమును; త్యాగంబున్ = విడుచుట; **చేయందలంచి** - చేయన్ = చేయవలెనని; తలంచి = అనుకొని.

4-97-| **వరుసఁబ్రాణాపానవాయునిరోధంబుగావించి** - వరుసన్ = వరుసగా; ప్రాణ = ప్రాణవాయువు; అపాన = అపాన; వాయు = వాయువులను; నిరోధము = ఆపుట; కావించి = చేసి; **వానినేకముగ** - వానిన్ = వాటిని; ఏకముగ = ఒకటిగకలిపి; నాభి = బొడ్డు; **తలమునఁగూర్చి** - తలమునన్ = ప్రాంతమున; కూర్చి = చేర్చి; **యంతట నుదానముదాఁక నెగయించి** - అంతటన్ = అప్పుడు; ఉదానము = ఉదానస్థానము; దాకన్ = వరకు; ఎగయించి = ఎక్కించి; బుద్ధితో = బుద్ధిపూర్వకముగ; **హృదయపద్మమున** - హృదయ = హృదయము అనెడి; పద్మమున = పద్మమున; నిల్పి = నిలబెట్టి; **వాని** - వానిని = వాటిని; మెల్లన = మెల్లగ; **కంఠమార్గముననను** - కంఠ = కంఠము; మార్గమున = దారియమ్మటను; మఱి = మరి; **భూమధ్యమున** - భూమధ్యమునన్ = భృమధ్యమునను; **వసింపఁజేసి** - వసింపన్ = ఉండునట్లు; చేసి = చేసి; **శివాంఘ్రిరాజీవచింతనముచే** - శివ = శివుని యొక్క; అంఘ్రి = పాదములు అనెడి; రాజీవ = పద్మముల; చింతనము =

ధ్యానము; చేత = వలన; నాథునిఁదక్కనన్యంబుఁజూడకమ్మహాత్ముని - నాథునిన్ = భర్తను; తక్క = తప్పించి; అన్యంబున్ = ఇతరమును; చూడక = చూడకుండగ; ఆ = ఆ; మహాత్ముని = గొప్పవాని.

4-97.1-| యంకపీఠమ్ము నందునాదరంబుననుండు - అంక = ఒడి అనెడి ; పీఠమ్ము = ఆసనము; అందున్ = పైన; ఆదరంబునన్ = ప్రీతిగ; ఉండు = ఉండెడి; దేహంబు - దేహంబున్ = శరీరమును; దక్షు - దక్షున్ = దక్షని; వలని = మూలమున; దోషంబునను = దోషముచేత; విడువంగఁదలఁచి - విడువంగ = విడిచిపెట్ట; తలచి = నిర్ణయించుకొని; తాల్చెఁదనువుననలాగ్ని - తాల్చెన్ = ధరించెను; తనువునన్ = దేహమందు; అనిల = వాయువును; అగ్నిన్ = అగ్నుల; ధారణములు = ధారణములు.

4-98-| ఇట్లు = ఈవిధముగ; ధరియించి = ధరించి; గతకల్మషంబైన - గత = పోయిన; కల్మషంబు = మలములు; ఐన = అయినట్టి; దేహంబుగల - దేహంబున్ = శరీరము; కల = కలిగిన; సతీదేవి = సతీదేవి; నిజయోగ - నిజ = తన; యోగ = యోగముయొక్క; సమాధిజనితంబయిన - సమాధిన్ = సమాధిలో; జనితంబున్ = పుట్టినది; అయిన = అయిన; వహ్నిచేఁదత్క్షణంబ - వహ్ని = అగ్ని; చేన్ = చేత; తత్ = ఆ; క్షణంబె = క్షణములోనే; దగ్ధ = కాలిపోయినది; యయ్యె - అయ్యెన్ = అయ్యెను; అంత = అంతట.

4-99-| అదిగనుఁగొని - అది = దానిని; కనుగొని = చూసి; హాహాధ్వని - హాహా = హాహాయనెడి; ధ్వని = శబ్దములను; వొదలఁగనిట్లనిరి - ఒదలగన్ = వదుల్తూ; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; మానవులుఁద్రిదశులునీ - మానవులున్ = మానవులును; త్రిదశులున్ = దేవతలును; ఈ = ఈ; మదిరాక్షి = సతీదేవి {మదిరాక్షి - మదము కప్పిన అక్షి (కన్నులు కలది), స్త్రీ}; యకట - అకట = అయ్యో; దేహము - దేహమున్ = శరీరమును; వదలెఁగదా - వదలెన్ = విడిచినది; కదా = కదా; దక్షుతోడి - దక్షున్ = దక్షుని; తోడి = తోటి; వైరముకతనన్ - వైరము = శతృత్వము; కతనన్ = వలన.

4-100-| మఱియునిట్లనిరి - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-101-| సకలచరాచరజనకుఁడైనట్టి - సకల = సమస్తమైన; చర = చలనము కలవాటికి; అచర = చలనరహితమైనవాటికి; జనకుడు = తండ్రి {జనకుడు - జననమునకు కారణభూతుడు, తండ్రి}; ఐనట్టి = అయినట్టి; యీా - ఈ = ఈ; దక్షుండుదన - దక్షుండు = దక్షుడు; తన = తన యొక్క; కూర్మితనయ - కూర్మి = ప్రియ; తనయ = పుత్రిక; మానవతి = అబిమానముకలామె; పూజనీయ = పూజింపదగినది; యీా - ఈ = ఈ; సతిదనచేనవమానంబునొంది - సతి = సతీదేవి; తన = తన; చేన్ = చేత; అవమానంబున్ = అవమానమును; ఒంది = పొంది; సమక్షంమందుఁగాయంబు దొఱఁగంగఁ గనుఁగొనుచున్నవాఁడిట్టి - సమక్షమందు = ఎదురుగ; కాయంబున్ = శరీరమును; తొఱగంగన్ = విడుచుచుండగ; కనగొనుచున్ = చూస్తూ; ఉన్నవాడు = ఉన్నాడు; ఇట్టి = ఇటువంటి; = దురాత్ముఁడెందేనిఁగలఁడె - దురాత్ముడు = దుర్మార్గుడు; ఎందేని = ఎక్కడైన; కలడె = ఉన్నాడా; యనుచుఁజిత్తంబులనాశ్చర్యములఁబొందిరదియునుఁగాక -

అనుచున్ = అంటూ; చిత్తంబుల్ = మనసులలో; ఆశ్చర్యములన్ = ఆశ్చర్యములను; పొందిరి = పొందారు; అదియునున్ = అంతే; కాక = కాకుండ; యిట్లనిరి - ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; యిట్టి - ఇట్టి = ఇటువంటి. 4-101.1-I దుష్టచిత్తుండు - దుష్టచిత్తుడు = దుర్మార్గపు మనసుకలవాడు; బ్రహ్మబంధుండునయిన - బ్రహ్మబంధుండు = చెడిపోయిన బ్రాహ్మణుడు {బ్రహ్మబంధుడు - భ్రష్టుపట్టిన బ్రాహ్మణునికి వాడే జాతీయము }; యీతఁడనయంబుఁదా నపఖ్యాతిఁబొందు - ఈతడు = ఇతగాడు; అనయంబున్ = అవశ్యము; తాన్ = తను; అపఖ్యాతిన్ = చెడ్డపేరును; పొందున్ = పొందును; నిందఁబడి - నిందబడి = తిట్టబడి, దూషింపబడి; మీఁద - మీద = తరువాత; దుర్గతిఁజెందుగాక - దుర్గతిన్ = నరకమునకు; చెందుగాక = పడుగాక; యనుచు - అనుచున్ = అంటూ; జనములు = జనులు; పలుకునయ్యవసరమున - పలుకు = పలికెడి; ఆ = ఆ; అవసరంబున = సమయములో.

4-102-I దేహమువిడిచిన = మరణించిన; సతిఁగని - సతిన్ = సతీదేవిని; కని = చూసి; బాహాబలమొప్ప - బాహా = బాహువుల యొక్క; బలము = శక్తి; ఒప్పన్ = అతిశయించగ; రుద్రపార్షదులునుదద్ద్రోహిం ద్రుంచుటకై - రుద్ర = శివుని; పార్షదులు = అనుచరులు; తత్ = ఆ; ద్రోహిన్ = ద్రోహిని; త్రుంచుట = సంహరించుట; కై = కోసము; యుత్సాహంబున - ఉత్సాహంబునన్ = పట్టుదలతో; లేచిరసిగదాపాణులునై - లేచిరి = లేచిరి; అసి = కత్తులు; గదా = గదలు; పాణులు = చేతులలో ధరించినవారు; ఐ = అయ్యి.

4-103-| ఆ = ఆ; రవముపుడీక్షించి - రవము = చప్పుళ్లు; అపుడు = అప్పుడు; ఈక్షంచి = చూసి; మహారోషముతోడ - మహా = గొప్ప; రోషము = రోషము; తోడ = తోటి; భృగుమహాముని - భృగు = భగువు అనెడి; మహా = గొప్ప; ముని = ముని; క్రతుసంహారకమారకమగునభిచారకహోమంబొనర్చె - క్రతు = యజ్ఞమును; సంహారక = నాశనము చేయుదానికి; మారకము = మృత్యువు; అగు = అయ్యెడి; అభిచారక = చెడుచేయుటకైనట్టి; హోమంబు = కర్మకాండ; ఒనర్చె = చేసెను; = సరభసవృత్తిన్ - సరభస = త్వరతతోకూడిన; వృత్తిన్ = విధముగ.

4-104-| ఇట్లు = ఈవిధముగ; దక్షిణాగ్ని = దక్షిణాగ్ని {త్రేతాగ్నులు - 1గార్హపత్యాగ్ని 2ఆహవనీయాగ్ని 3దక్షిణాగ్ని}; యందు - అందు = లో; వేల్చిననందుఁదపంబొనర్చి - వేల్చినన్ = హోమముచేయగ; అందున్ = దానిలో; తపంబు = తపించుట; ఒనర్చి = చేసి; సోమలోకంబుననుండు - సోమలోకంబునన్ = సోమలోకమున {సోమలోకము - సోములు అనెడి గంధర్వుల లోకము}; ఉండు = ఉండెడి; సహస్రసంఖ్యలుగల - సహస్ర = వేల; సంఖ్యలు = కొలది; కల = ఉన్న; ఋభునామధేయులైన - ఋభు = ఋభువులు అనెడి {ఋభువులు - ఋతువులకు సంబంధించిన దేవతలు}; నామ = పేరు కలిగినవారు; ఐన = అయిన; దేవతలుదయించి - దేవతలు = దేవతలు; ఉదయించి = పుట్టి; బ్రహ్మతేజంబునంజేసి - బ్రహ్మతేజంబునన్ = బ్రాహ్మణతేజస్సు; చేసి = వలన; దివ్యవిమానులై - దివ్య = దివ్యమైన; విమానులు = విమానమెక్కినవారు, విశిష్ట మానములు కలవారు; ఐ = అయ్యి; యుల్ముకంబులు - ఉల్ముకంబులు = మండుతున్న కొరివిలను; సాధనంబులుగా - సాధనంబులు = ఆయుధములు; కాన్ = అగునట్లు; ధరియించి = ధరించి; రుద్రపార్షదులయిన - రుద్ర = శివుని; పార్షదులు = అనుచరులు; అయిన = అయిన; ప్రమథగుహ్యకగణంబులఁబాఱందోలిన - ప్రమథ = ప్రమథులు; గుహ్యక = గుహ్యకులను

యక్షులు; గణంబులన్ = సమూహములను; పాఱందోలిన = పారదోలిన, తరిమేసిన; **వారునుబరాజితులైరి** - వారును = వారుకూడ; పరాజితులు = ఓడినవారు; ఐరి = అయిరి; తదనంతరంబ = తరువాత; నారదు = నారదుని; **వలననభవుండుదండ్రిచేనసత్కృతురాలగుటంజేసి** - వలనన్ = ద్వారా; అభవుండు = శివుడు {అభవుడు - పుట్టుక లేనివాడు, శివుడు}; తండ్రి = తండ్రి (దక్షుడు); చేన్ = చేత; అసత్ కృతురాలు = చెడు మర్యాదలు పొందినామె; అగుటన్ = అగుట; చేసి = వలన; భవాని = సతీదేవి; **పంచత్వంబునొందుటయుంబ్రమథగణంబులు** - పంచత్వంబున్ = మరణము {పంచత్వంబు - పంచతత్వములను భూతములను చెందుట, మరణము}; ఒందుటయున్ = పొందుట; ప్రమథగణంబులు = ప్రమథగణములు; **ఋభునామక** - ఋభు = ఋభువులు అనెడి ; నామకః = పేరు కలిగిన; **దేవతలచేఁబరాజితులగుటయు** - దేవతల = దేవతల; చేతన్ = వలన; పరాజితులు = ఓడినవారు; అగుటయున్ = అగుట; విని = విని.

4-105-| **ఆద్యుండుగ్రుఁడు** - ఆద్యుండు = శివుడు {ఆద్యుండు - మొదటివాడు, శంకరుడు}; ఉగ్రుడు = శివుడు {ఉగ్రుడు - భయంకరుడు, శంకరుడు}; **నీలకంఠుఁడిభదైత్యారాతి** - నీలకంఠుడు = శివుడు {నీలకంఠుడు - నల్లని కంఠము కలవాడు, శంకరుడు}; ఇభదైత్యారాతి = శివుడు {ఇభదైత్యారాతి - ఇభ (గజ) దైత్య (అసురుని) సంహరించినవాడు, శంకరుడు}; **దష్టోష్ఠుఁడై** - దష్ట = కరచిన; ఓష్ఠుడు = పెదవి కలవాడు; ఐ = అయ్యి; **మాద్యద్భూరిమృగేంద్రఘోషమున** - మాద్యత్ = మధించిన; భూరి = బాగాపెద్ద; మృగ = జంతువులలో; ఇంద్ర = శ్రేష్టుని (సింహపు); ఘోషమునన్ = గర్జనముల; **భీమప్రక్రియన్** - భీమ = భయంకర; ప్రక్రియన్ = విధముగ; నవ్వుచున్ = నవ్వుతూ; **విద్యుద్వహ్ని శిఖాసముచ్చయరుచిన్** - విద్యుత్ = మెఱుపుల; వహ్ని = నిప్పు; శిఖా = మంటల; సముచ్చయ = గుంపుల; రుచిన్ = వలె; వెల్గొందు = ప్రకాశిస్తున్న; **చంచజ్జటన్** - చంచత్ = చలిస్తున్న; జటన్ = శిరోజముల జటను; **సద్యఃక్రోధముతోడఁబుచ్చివయిచెన్** - సద్యత్ = అప్పటికప్పుడు పుట్టిన; క్రోధము = కోపము; తోడన్ = తోటి; పుచ్చి = పెఱికి; వయిచెన్ = వైచెను, విసిరెను; **క్ష్మాచక్రమధ్యంబునన్** - క్ష్మాచక్ర = భూమి, నేల; మధ్యంబునన్ = మధ్యలో.

4-106-| ఇట్లు = ఈవిధముగ; పెఱికి = పీకి; **వైచిన** - వైచినని = పడవేయగ; **రుద్రుని** - రుద్రుని = శివుని; జట = జట; **యందు** - అందు = నుండి.

4-107-| **అభ్రంలిహోదభ్ర** - అభ్రంలిహ = ఆకాశమును నాకుచున్న; అదభ్ర = మహావిస్తారమై; **విభ్రమాభ్రభ్రమకృన్నీల** - విభ్రమ = పరిభ్రమిస్తున్న; అభ్ర = మేఘముల వంటి; భ్రమకృత్ = సుడులు తిరుగుచున్న; నీల = నల్లని; దీర్ఘ = పొడవైన; **శరీరమమరఁబ్రజ్వలజ్జ్వలన** - శరీరము = దేహము; అమరన్ = అమరి యుండగ; ప్రజ్వల = బాగామండుతున్న; జ్వలన = మంటల; **దీప్తజ్వాలికాజాల** - దీప్త = వెలుగుతున్న; జ్వాలికా = మంటల; జాల = సమూహముల వలె; జాజ్వల్యమాన = మండిపోతున్నట్టున్న; కేశములు = శిరోజములు; **మెఱయఁజండ** - మెఱయన్ = మెరుస్తుండగ; చండ = భయంకరమైన; **దిగ్వేదండశుండాభదోర్దండ** - దిగ్వేదండ = దిగ్గజముల యొక్క; శుండా = తొండములు; అభ = వంటి; దోర్దండ = చేతులు; **సాహస్రధృతహేతిసంఘమొప్ప** - సాహస్ర = వేనవేలు; ధృత = ధరింపబడిన; హేతి = ఆయుధముల; సంఘము = సమూహము; ఒప్ప = ఒప్పుతుండగ; **వీక్షణత్రయలోకవీక్షణద్యుతి** - వీక్షణ = కన్నుల; త్రయ = మూడింటి; లోక =

లోకములను; వీక్షణ = చూసెడిచూపుల; ద్యుతిన్ = కాంతి; లోక = లోకములందలి; **వీక్షణతతి** - వీక్షణ = చూసేవారి; తతి = సమూహమునకు; **దుర్నిరీక్ష్యముగనుగ్రకచకఠినకరాళదంష్ట్రలు** - దుర్నిరీక్ష్యముగను = చూడశక్యముకాకుండగ.

4-107.1-| క్రకచ = అంపమువలె; కఠిన = కరుకైన; కరాళ = వంకర్లు తిరిగిన; దంష్ట్రలు = కోరలు; వెలుంగ = ప్రకాశిస్తుండగ; **ఘనకపాలాస్థివనమాలికలునుదనరనఖిలలోకభయంకరుఁడగుచు** - ఘన = పెద్ద; కపాల = పుర్రెలు; అస్థి = ఎముకలు కూర్చిన; వనమాలికలు = ఆకులుపూలదండలు; తనరన్ = అతిశయించగ; అఖిల = సమస్తమైన; లోక = లోకములకు; భయంకరుడు = భీకరుడు; అగుచున్ = అవుతూ; **వీరభద్రుఁడుదయించె** - వీరభద్రుడు = వీరభద్రుడు; ఉదయించెన్ = పుట్టెను; **మాఱటరుద్రుఁడగుచు** - మాఱట = కలహాల; రుద్రుడు = భయంకరుడు; అగుచున్ = అవుతూ.

4-108-| వీరభద్రుండు = వీరభద్రుడు; **విహతవిద్వేషి** - విహత = చంపబడిన; విద్వేషి = శత్రువులనుకూర్చుటవలన; **భద్రుఁడగుచుఁదన** - భద్రుడు = క్షేమము కలిగించువాడు; అగుచున్ = అవుతూ; వేయి = వెయ్యి (1000); చేతులు = చేతులు; మొగిచి = ముడిచి; **వినయమెసఁగ** - వినయుము = వినయము; ఎసగ = అతిశయించగ; **నేనేమి** - నేను = నేను; ఏమి = ఏమి; **చేయుదునెఱుఁగ** - చేయుదున్ = చేయవలెను; ఎఱుగన్ = తెలియునట్లు; **నాకునానతిమ్మన్ననతనికయ్యభవుఁడనియె** - నాకు = నాకు; ఆనతిమ్ము = ఆజ్ఞాపించుము; అన్న = అనగా; అతని = అతని; కినే = కి; ఆ = ఆ; అభవుడు = శివుడు; అనియె = పలికెను; =

4-109-| **గురుభుజశౌర్య** - గురు = మిక్కిలి; భుజ = బాహు; శౌర్య = బలమతిశయించినవాడ; **భూరిరణకోవిద** - భూరి = బహుమిక్కిలి; రణ = యుద్ధముచేయుటలో; కోవిద = నేర్పరి; **మద్భటకోటికెల్ల** - మత్ = నా యొక్క; భట = సేనా; కోటి = సమూహము; ఎల్లన్ = అంతటకును; **నీవరయ** - నీవు = నీవు; అరయ = పూని; **వరూధినీవరుఁడవై** - వరూధినీ = సేనా; వరుడవు = నాయకుడవు; ఐ = అయ్యి; చని = వెళ్ళి; **యజ్ఞముగూడ** - యజ్ఞమున్ = యజ్ఞమున; కూడన్ = తో పాటు; దక్షునిన్ = దక్షని; **బరువడిఁద్రుంపుమీవచట** - పరువడిన్ = వెంటనే; త్రుంపుము = సంహరించుము; ఈవు = నీవు; అచటన్ = అక్కడ; **బ్రాహ్మణతేజమజేయమంటివేనరిది** - బ్రాహ్మణతేజము = బ్రాహ్మణతేజము; అజేయము = జయింపశక్యముకానిది; అంటివేమి = అంటే; అరిదిని = దుర్లభముగ; **మదంశసంభవుఁడవై** - మత్ = నా యొక్క; అంశ = అంశతో; సంభవుడవు = పుట్టినవాడవు; ఐ = అయ్యి; తగు = తగినవాడవు; **నీకునసాధ్యమెయ్యెడన్** - నీకున్ = నీకు; అసాధ్యము = అసాధ్యము; ఎయ్యెడన్ = ఎక్కడిది.

4-110-| అని = అని; **కుపితచిత్తుండై** - కుపిత = కోపించిన; చిత్తుండు = చిత్తము కలవాడు; ఐ = అయ్యి; **యాజ్ఞాపించిననట్లకాక** - ఆజ్ఞాపించినన్ = ఆజ్ఞాపించగా; అట్లకాక = అలానేయగుగాక; **యని** - అని = అని.

4-111-| **అనఘుఁడు** - అనఘుడు = పుణ్యుడు; **రుద్రుఁజేరి** - రుద్రున్ = రుద్రుని; చేరి = చేరి; **ముదమారఁబ్రదక్షిణమాచరించి** - ముదమార = సంతోషపూర్వకముగ; ప్రదక్షిణము = ప్రదక్షిణ {ప్రదక్షిణ - కుడివైపుగా

(సవ్యముగ) చుట్టును తిరుగుట ); ఆచరించి = చేసి; వీడ్కొని = సెలవుతీసుకొని; యనివార్యవేగమునఁగుంభినిగ్రక్కదలన్ - అనివార్య = వారింపరాని; వేగమునన్ = వేగముతో; కుంభిని = భూమి; క్రక్ = మిక్కిలి; కదలన్ = కదిలిపోగా; ఝుళంఝుళ = ఝుళంఝుళ యనెడి; ధ్వని - ద్వని = చప్పుడు; మణినూపురంబులు = మణులుతాపడముచేసిన అందెలు; పదంబుల - పదంబులన్ = అడుగులతో; మ్రోయఁగ - మ్రోయగ = మోగుతుండగ; భీషణప్రభల్ - భీషణ = భయంకరమైన; ప్రభల్ = కాంతులు; దనరఁగృతాంతకాంతకశితస్ఫుటశూలముఁబూని - తనరన్ = అతిశయించగ; కృతాంతక = యముని సైతం; అంతక = అంతముచేయునట్టి; శిత = వాడితనము; స్ఫుట = స్పష్టమగుచున్న; శూలమున్ = శూలమును; పూని = ధరించి; చెచ్చెరన్ = అతివేగముగ.

4-112-| సరభసవృత్తినట్లరుగు - సరభస = తొందరపడుతున్న; వృత్తిన్ = విధముగ; అట్లు = ఆవిధముగ; అరుగు = వెళుతున్న; సైన్యపదాహతధూత - సైన్య = సన్యము యొక్క ; పదా = అడుగుల; హత = తాకిడిచే; ధూత = ఎగురకొట్టబడిన; ధూళిధూసరిత - ధూళి = దుమ్ముృవలన; ధూసరిత = దుమ్ముకొట్టుకుపోయిన;

4-113-| ఈ = ఈ; ధూళి = ధూళియొక్క; పుట్టుటకెయ్యది - పుట్టుట = జనించుట; కున్ = కు; ఎయ్యది = ఏది; హేతువో = కారణమో; కుబేరదిక్తటము - కుబేర = ఉత్తరపు; దిక్ = దిక్కు; తటము = దిగంతము; సభ్యులు = సదస్యులు; దక్షుఁడుఁజూచి - దక్షుడు = దక్షుడు; చూచి = చూసి; యెట్టి - ఎట్టి = ఎటువంటి; భీకరతమమంచనందమముగాదు - భీకర = భయంకరమైన; తమము = చీకటి; అంచున్ = అంటూ; అనన్ = అనగ; తమము = చీకటి; కాదు = కాదు; విలయసమీరమా - విలయ = ప్రళయమునకు చెందిన; సమీరమా = వాయువులా; పొలయదిపుడు - పొలయన్ = సమీపించదు; ఇపుడు = ఇప్పుడు; రజఃపటలంబటంచు - రజస్ = ధూళియొక్క; పటలంబు = సమూహము; అటంచున్ = అంటూ; నివ్వెఱపడి = మిక్కిలి ఆశ్చర్యపడి; ప్రాచీనబర్హిధరాపతి - ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి; ధరాపతి = రాజుగ; మహితోగ్ర - మహిత = అత్యంత; ఉగ్ర = గట్టిగ; పల్కిరాత్మల - పల్కిరి = పలికిరి; ఆత్మల = మనసులలో; వివేకవిహీనతఁబొంది - వివేక = వివేకము; విహీనతన్ = నష్టమగుటను; పొంది = పొంది; వెండియున్ = మరల; శాసనుఁడిపుడు - శాసనుడు = పాలించువాడు; ఇపుడు = ఇప్పుడు; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యమును; చేయఁజోరసంఘములకో - చేయన్ = చేస్తుండగ; చోర = దొంగల; సంఘముల్ = గుంపులు; కో = కు ఐతే; రారాదు = వచ్చుటకు వీలులేదు; మఱి = మరి; గోగణాళిరాకకు - గో = గోవుల; గణాళి = గణముల సమూహములు; రాక = వచ్చుట; కున్ = కు; సమయంబుగాదు - సమయంబున్ = సమయము; కాదు = కాదు; కావుననిప్పుడు - కావున = అందుచేత; ఇప్పుడు = ఇప్పుడు; కల్పావసానంబుగాఁబోలుఁగాదటుగాక - కల్ప = కాలకల్పము; అవసానంబున్ = అంతము; కాబోలు = అవ్వచ్చు; అటు = అలా; కాక = కాకుండగ; యున్ననిట్టి - ఉన్న = ఉంటే.

4-113.1-| ఇట్టి = ఇటువంటి; యౌత్పాతికరజమెందేనిఁగలదె - ఔత్పాదిక = జనించిన; రజము = ధూళి; ఎందేని = ఎక్కడేనా; కలదే = ఉందా ఏమి; యనుచు - అనుచున్ = అంటూ; మనముల - మనముల్ = మనసులలో; భయమందిరచటి - భయమున్ = భయమును; అందిరి = చెందిరి; అచటి = అక్కడి; జనులు = మానవులు; సురలు =

దేవతలు; **దక్షుఁడునంతఁబ్రసూతి** - దక్షుడు = దక్షుడు; అంతన్ = అంతట; ప్రసూతి = ప్రసూతి; **ముఖ్యులయిన** - ముఖ్యులు = మొదలైన ప్రముఖులు; అయిన = అయిన; **భూసురకాంతలిట్లనిరి** - భూసుర = బ్రాహ్మణ {**భూసురులు - భూమికి దేవతలు, బ్రాహ్మణులు**}; కాంతలు = స్త్రీలు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; మఱియు = ఇంక.

4-114-| తన = తనయొక్క; **కూఁతులు** - కూతులు = పుత్రికలు; **చూడఁగ** - చూడగన్ = చూస్తుండగ; నిజ = తనయొక్క; తనయను = పుత్రికను; **సతిననపరాధఁదగవఱి** - సతిన్ = సతీదేవిని; అనపరాధన్ = అపరాధములేనిది; తగవఱి = న్యాయముతప్పి; **యిట్లెగ్గొనరించిన** - ఇట్లు = ఈవిధముగ; ఎగ్గు = అవమానము; ఒనరించిన = చేసిన; **యీ** - ఈ = ఈ; **దక్షుని** - దక్షునిన్ = దక్షుని యొక్క ; **ఘనపాపవిపాకమిదియుఁగాఁదగుననుచున్** - ఘన = అత్యధికమైన; పాప = పాపముయొక్క; విపాకము = గట్టిఫలము; కాదగు = అయ్యుండవచ్చు; అనుచున్ = అంటూ.

4-115-| **వెండియునిట్లనిరి** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; **కుపితాత్ముండైన** - కుపిత = కోపముతో కూడిన; ఆత్ముండు = మనసు కలవాడు; ఐన = అయిన; **దక్షుండుదనకూఁతుతో** - దక్షుండు = దక్షుడు; తన = తనయొక్క; కూతున్ = కూతురు; తోన్ = తోటి; **విరోధంబుచాలక** - విరోధంబున్ = శతృత్వము; చాలక = సరిపోక; **జగత్సంహారకారణుండయిన** - జగత్ = భువనము యొక్క ; సంహార = లయమునకు; కారణుండు = కారణభూతుడు; అయిన = అయిన; **రుద్రునిఁగ్రోధింపఁజేసె** - రుద్రునిన్ = శివుని; క్రోధింపన్ = కోపించునట్లు; చేసెన్ = చేసెను; **అమ్మహాత్ముండెంతటివాఁడన్నఁబ్రళయకాలంబున** - ఆ = ఆ; మహాత్ముండు = గొప్పవాడు; ఎంతటివాడు = ఎంతవాడు; అన్నన్ = అనగా; ప్రళయ = విలయ; కాలంబునన్ = సమయములో.

4-116-| సుమహిత = చాలాగొప్పదైన; నిశిత = వాడియైన; **త్రిశూలాగ్రసంప్రోత** - త్రిశూల = త్రిశూలము; అగ్ర = కొనలందు; సంప్రోత = గుచ్చబడిన; నిఖిల = సమస్తమైన; **దిక్కరిరాజనివహుఁడగుచుఁజటులోగ్రనిష్ఠురస్తనిత** - దిక్కరిరాజ = దిగ్గజముల; నివహుడు = గుంపుకలవాడు; అగుచున్ = అవుతూ; చటుల = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; నిష్టుర = వినుటకు కఠినమైన; స్తనిత = ఉరుముల శబ్దములవలె; **గంభీరాట్టహాస** - గంభీర = గంభీరమైన; అట్టహాస = విరగబడినవ్వుటచేత; **నిర్భిన్నాఖిలాశుఁడగుచు** - నిర్భిన్న = బాగాపగిలిపోయిన; అఖిల = సమస్తమైన; ఆశుడు = దిక్కులుకలవాడు; అగుచున్ = అవుతూ; **భూరికరాళవిస్ఫార** - భూరి = అతిపెద్దవైన; కరాళ = వంపులుతిరిగిన; విస్ఫార = విప్పారిన; **దంష్ట్రాహతి** - దంష్ట్రా = కోరలచే; హతి = కొట్టబడుటచేత; పతిత = పడిపోయిన; **తారాగణ** - తారా = తారల; గణ = గుంపుల; **ప్రచయుఁడగుచు** - ప్రచయుడు = సమూహముకలవాడు; అగుచున్ = అవుతూ; వివిధ = రకరకములైన; **హేతివ్రాతవిపులప్రభాపుంజమండిత** - హేతి = ఆయుధముల; వ్రాత = సమూహము యొక్క; విపుల = విశాలమైన; ప్రభా = కాంతుల; పుంజ = గుంపులచే; మండిత = అలంకరింపబడిన; **చండదోర్దండుఁడగుచు** - చండ = భయంకరమైన; దోర్దండుడు = బాహుదండములు కలవాడు; అగుచున్ = అవుతూ.

4-116.1-| వికటరోషభయంకరభ్రుకుటి - వికట = వికృతమైన; రోష = రోషము వలన; భయంకర = భయంకరమైన; భ్రుకుటిన్ = కనుబొమముడితో; దుర్నిరీక్ష్య = చూడశక్యముగాని; దుస్సహా = భరింపశక్యముగాని; తేజోమహిమఁదనర్చి - తేజస్ = తేజస్సుయొక్క; మహిమన్ = గొప్పదనముచే; తనర్చి = అతిశయించి; ఘన = గొప్ప; వికీర్ణజటాబంధకలితుఁడగుచునఖిల - వికీర్ణ = విరబోసుకొన్న; జటా = జటల; బంధ = కట్టబడులుతో; కలితుడు = కూడినవాడు; అగుచున్ = అవుతూ; అఖిల = సమస్తము; సంహారకారణుఁడయి - సంహార = సంహరింపబడుటకు; కారణుడు = కారణమైనవాడు; అయి = అయ్యి; నటించు - నటించున్ = నాట్యముచేయును.

4-117-| అట్టిదేవునిఁద్రిపురసంహారకరునిఁజంద్రశేఖరు - అట్టి = అటువంటి; దేవుని = దేవుని; త్రిపురసంహారకుని = శివుని {త్రిపురసంహారకుడు - త్రిపురములను కూల్చివేసినవాడు, శివుడు}; చంద్రశేఖరు = శివుని {చంద్రశేఖరుడు - చంద్రవంక సిగదండగ కలవాడు, శివుడు}; సద్గుణసాంద్రునభవు - సత్ = మంచి; గుణ = గుణములు; సాంద్రున్ = మిక్కిలిగా కలవాని; అభవున్ = శివుని {అభవుడు - పుట్టుకలేనివాడు, శివుడు}; మనము - మనమున్ = మానసమును; రోషింపఁజేసిన - రోషింపన్ = కోపింపను; చేసిన = చేసినచో; మంగళములఁబొందవచ్చునె - మంగళములన్ = శుభములను; పొంద = పొందుట; వచ్చునె = శక్యమా ఏమి; పద్మగర్భునకునైన - పద్మగర్భున్ = బ్రహ్మదేవుని; కున్ = కి; ఐనన్ = అయినప్పటికిని.

4-118-| అని = అని; యివ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; భయవిహ్వలలోచనలై - భయ = భయముచే; విహ్వల = చలిస్తున్న; లోచనులు = కన్నులు కలవారు; ఐ = అయ్యి; పలుకుచున్న - పలుకుచున్ = పలుకుతూ; ఉన్న = ఉన్నట్టి; సమయంబున - సమయంబునన్ = సమయములో; మహాత్ముండైన - మహాత్ముండు = గొప్పవాడు; ఐన = అయినట్టి; దక్షునకు - దక్షున్ = దక్షుని; కున్ = కి; భయావహంబులై - భయ = భయమును; ఆవహంబులు = కలిగించునవి; ఐ = అయ్యి; సహస్ర = వేనవేల; సంఖ్యాతంబులైన - సంఖ్యాతంబులు = సంఖ్యలలో ఉన్నవి; ఐన = అయిన; మహోత్పాతంబులు - మహా = గొప్ప; ఉత్పాతంబులు = అపశకునములు; భూనభోంతరంబులఁగానంబడుచుండె - భూ = భూమి; నభస్ = ఆకాశముల; అంతరంబులన్ = లోపల; కానంబడుచున్ = కనబడుతూ; ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయములో; రుద్రానుచరులు - రుద్ర = రుద్రుని యొక్క ; అనుచరులు = అనుచరులు; నానావిధాయుధంబులు - నానవిధ = రకరకములైన; ఆయుధంబులున్ = ఆయుధములను; ధరియించి = ధరించి; కపిలపీతవర్ణంబులుగలిగి - కపిల = గోరోజనమువంటి చామనఛాయ; పీత = పసుపు; వర్ణంబులు = రంగులు; కలిగి = కలిగి ఉండు; వామనాకారులు - వామన = పొట్టి; ఆకారులు = ఆకారములు కలవారు; మకరోదరాననులునై - మకర = మొసలి వంటి ; ఉదర = పొట్ట; ఆననులు = ముఖములు కలవారు; ఐ = అయ్యి; యజ్ఞశాలాప్రదేశంబునంబరువులు - యజ్ఞశాలా = యజ్ఞశాలలు ఉన్న ; ప్రదేశంబునన్ = స్థలములలో; పరువులు = పరుగులు; పెట్టుచుఁగదియంజనుదెంచి - పెట్టుచు = పెడుతూ; కదియన్ = దగ్గరకు; చనుదెంచి = చేరి; దక్షాధ్వరవాటంబులు - దక్షా = దక్షుని; అధ్వర = యజ్ఞము యొక్క; వాటంబులు = వాటికలు; విటతాటంబులు = చెల్లాచెదురు; చేయుచుంగొందఱు - చేయుచున్ = చేస్తూ; కొందఱు = కొంతమంది; ప్రాగ్వంశంబునుగొందఱు -

ప్రాగ్వంశంబు = ప్రాగ్వంశమును {ప్రాగ్వంశము - యజ్ఞశాల ప్రాంత గృహము }; కొందఱు = కొంతమంది; పత్నీశాలయు = పత్నీశాలను {పత్నీశాల - యజమాని భార్య యొక్క శాల}; కొందఱు = కొంతమంది; సదస్యశాలయుఁగొందఱాగ్నీధ్రశాలయు - సదస్యశాలయున్ = సభాస్థలి {సదస్యశాల - సభాస్థలిగల శాల}; కొందఱు = కొంతమంది; అగ్నీధ్రశాలయున్ = అగ్నీధ్రశాల {అగ్నీధ్రశాల -అగ్నిని ధరించు ఋత్విక్కు యొక్క శాల }; కొందఱు = కొంతమంది; యజమానశాలయుఁగొందఱు - యజమానశాలయున్ = యజమానశాల {యజమానశాల - యజమాని (యజ్ఞమును చేయువాని) యొక్క శాల}; కొందఱు = కొంతమంది; మహానసగృహంబును = వంటశాల; విధ్వంసంబులుగావించిరి - విధ్వంసంబు = నాశనము; కావించిరి = చేసిరి; మఱియుఁగొందఱు - మఱియున్ = ఇంకను; కొందఱు = కొంతమంది; యజ్ఞపాత్రంబులనగ్నులంజెఱిచిరి - యజ్ఞపాత్రంబులన్ = యజ్ఞపాత్రలను; అగ్నులన్ = అగ్నికుండములను; చెఱిచిరి = పాడుచేసిరి; వెండియుఁగొందఱు - వెండియున్ = అటుతరువాత; కొందఱు = కొంతమంది; హోమాగ్నులార్చిరి - హోమ = హోమములందలి; అగ్నులు = అగ్నులను; ఆర్చిరి = ఆర్పివేసారు; పదంపడి = అటుతరువాత; కొందఱు = కొంతమంది; హోమకుండంబుల - హోమకుండంబులన్ = హోమకుండముల; యందు - అందున్ = లో; మూత్రంబులు = మూత్రములు, నీరుడులు; విడిచిరి = వదిలిరి; కొందఱుత్తరవేదికామేఖలలుద్రెంచిరి - కొందఱు = కొంతమంది; ఉత్తర = ఉత్తరపు దిక్కునకల; వేదికా = వేదికలయందలి; మేఖలలు = తోరణములు; త్రెంచిరి = తెంపివేసారు; కొందఱు = కొంతమంది; మునుల = మునులను; బాధించిరి = బాధపెట్టిరి; కొందఱు = కొంతమంది; తత్పత్నుల - తత్ = వారి; పత్నులన్ = భార్యలను; వెఱపించిరి = బెదిరించిరి; మఱికొందఱు = మరికొంతమంది; దేవతానిరోధంబుఁగావించిరి - దేవతా = దేవతలను; నిరోధంబున్ = అడ్డుపెట్టుటలు; కావించిరి = చేసిరి; అంత - అంతన్ = అంతట; మణిమంతుండు = మణిమంతుడు; భృగువును = భృగువును; వీరభద్రుండు = వీరభద్రుడు; దక్షునిఁజండీశుండు - దక్షునిన్ = దక్షుని; చండీశుండు = చండీశుడు; పూషుని = పూషుని; భగుని = భగుని; నందీశ్వరుండునుబట్టిరి - నందీశ్వరుండును = నందీశ్వరుడును; పట్టిరి = పట్టుకొనిరి; ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; సదస్య = సభ్యుల; దేవ = దేవతల; ఋత్విఙ్నికాయంబుల - ఋత్విక్ = ఋత్విక్కుల; నికాయంబులన్ = సమూహములను; శిలలఱువ్వియు - శిలల్ = రాళ్ళు; ఱువ్వియున్ = విసిరి; జానువులఁబొడిచియునఱచేతులనడచియు - జానువుల్ = మోకాళ్ళ; పొడిచియున్ = పొడిచి; అఱచేతులన్ = అరచేతుల; అడచియున్ = నలగ్గొట్టి; గుల్పంబులఁబొడిచియు - గుల్పంబులన్ = చీలమండల; పొడిచియున్ = పొడిచి; వివిధబాధలు - వివిధ = రకరకములైన; బాధలు = బాధలు; పఱచిన = పెట్టిన; వారు = వారు; కాందిశీకులై - కాందిశీకులు = భయముచేత పారిపోవువారు; ఐ = అయ్యి; యెక్కడెక్కడేనింజనిరి - ఎక్కడెక్కడేని = ఎక్కెక్కడికో; చనిరి = వెళ్ళిపోయిరి; మఱియును = ఇంకను.

4-119-| మును = ఇంతకుముందు; దక్షుఁడభవుఁబలుకఁగఁగనుగీఁటిన - దక్షుడు = దక్షుడు; అభవున్ = శివుని; పలుకగ = తిడుతుండగ; కనుగీటిన = కనుగీటినట్టి; భగునిఁబట్టి - భగుని = భగుని యొక్క; కన్నులు = కళ్ళు; పెకలించెను = పీకెను; నందీశ్వరుఁడచ్చటి - నందీశ్వరుడు = నందీశ్వరుడు; అచటి = అక్కడి; జనములు = జనులు; హాహారవంబు - హాహా = హాహా అనెడి; రవంబున్ = శబ్దములను; సందడిగొలుపన్ = గగ్గోలుపెట్టగ.

4-120-| **కుపితుఁడై** - కుపితుడు = కోపము కలవాడు; ఐ = అయ్యి; **నాఁడు** - నాడు = ఆవేళ; భవుని = శివుని; **దక్షుఁడు** - దక్షుడు = దక్షుడు; **శపింపఁబరిహసించిన** - శపింపన్ = శపిస్తుండగ; పరిహసించిన = విపరీతముగ నవ్విన; పూషుని = పూషుని; పండ్లు = దంతములు; **డుల్లఁగొట్టె** - డుల్లగొట్టెను = ఊడగొట్టెను; **బలభద్రుఁడా** - బలభద్రుడు = బలభద్రుడు; ఆ = ఆ; **కళింగునిరదంబులెలమి** - కళింగుని = కళింగుడు అనెడివాని; రదంబులు = పండ్లు; ఎలమిన్ = పౌరుషముతో; డులిచిన = ఊడగొట్టిన; **పగిదిఁజండీశ్వరుండు** - పగిదిన్ = విధముగ; చండీశ్వరుండు = చండీశ్వరుడు.

4-121-| **తగవేది** - తగవు = రీతి; ఏది = తప్పి; **దక్షుఁడా** - దక్షుడు = దక్షుడు; ఆ = ఆ; **సభ** - సభన్ = సభలో; **నగచాపుఁదిరస్కరించునాఁడట** - నగచాపున్ = శివుని {నగచాపుడు - మేరుపర్వతమును చాపము (ధనుస్సు)గా పట్టినవాడు, శివుడు}; తిరస్కరించు = దూషించు; నాడు = ఆవేళ; అట = అక్కడ; **శ్మశ్రుల్** - శ్మశ్రువుల్ = మీసములు; **నగచుంజూపుటనా** - నగుచున్ = నవ్వుతూ; చూపుటన్ = చూపించుటచేత; ఆ = ఆ; భృగు = భృగువుపైని; **పగకై** - పగ = పగ; కై = కోసము; శ్మశ్రువులు = మీసములు; **వీరభద్రుఁడు** - వీరభద్రుడు = వీరభద్రుడు; పెఱికెన్ = పీకెను.

4-122-| **అతులదర్పోద్ధతుండై** - అతుల = సాటిలేని; దర్ప = దర్పముతో; ఉద్ధతుండు = చెలరేగినవాడు; ఐ = అయ్యి; **వీరభద్రుండుగైకొని** - వీరభద్రుండు = వీరభద్రుడు; కైకొని = చేపట్టి; దక్షు = దక్షుని; **వక్షంబుఁద్రొక్కి** - వక్షంబున్ = వక్షస్థలమును; త్రొక్కి = తొక్కి; **ఘనశితధారాసిఁగొని** - ఘన = గొప్ప; శిత = వాడియైన; ధారా = పదును కలిగిన; అసిన్ = కత్తిని; కొని = తీసుకొని; మేను = చర్మము; **వొడచియు** - ఒలిచియు = ఒలిచినప్పటికిని; **మంత్రసమన్వితమహిత శస్త్రజాలావినిర్భిన్న** - మంత్ర = మంత్రశక్తులతో; సమన్విత = కూడినది; మహిత = గొప్ప; శస్త్ర = శస్త్రములు; జాలా = సమూహములముతోనైనా; అవినిర్భిన్న = చినిగిపోనట్టి; **చర్మంబుగల** - చర్మంబున్ = చర్మము; కల = కలిగిన; **దక్షుఁజంపఁగాలేక** - దక్షున్ = దక్షుని; జంపగాలేక = చంపలేక; **విస్మయమునొంది** - విస్మయమున్ = ఆశ్చర్యమును; ఒంది = పొంది; **తద్వధోపాయంబుదనచిత్తమునఁజూచి** - తత్ = అతనిని; వధ = చంపెడి; ఉపాయంబున్ = ఉపాయమును; తన = తనయొక్క; చిత్తమున = మనసులో; చూచి = కనుగొని; **కంఠనిష్పీడనగతిఁదలంచి** - కంఠ = గొంతు; నిష్పీడన్ = నులుము; గతిన్ = విధమును; తలంచి = ఆలోచించుకొని.

4-122.1-| **మస్తకముఁదున్మియంచితామర్షణమున** - మస్తకమున్ = శిరస్సును; దున్మి = తునిమి; అంచిత = మించుతున్న; అమర్షణమున = రోషముతో; దక్షిణాలమున = దక్షిణాగ్నిలో; **వేల్చెఁదదనుచరులు** - వేల్చెన్ = హోమముచేసెను; తత్ = అతని; అనుచరులు = అనుచరులు; **హర్షమునుబొందనచటి** - హర్షమును = సంతోషమును; పొందన్ = పొందగ; అచటి = అక్కడి; **బ్రాహ్మణజనంబులాత్మలనుజాల** - బ్రాహ్మణ = బ్రహ్మణులైన; జనంబులు = జనులు; ఆత్మలనున్ = మనసులలో; చాలన్ = మిక్కిలి; **దుఃఖంబులందుచుండ** - దుఃఖంబులు = దుఃఖములు; అందుచున్ = చెందుతూ; ఉండన్ = ఉండగ.

4-123-| ఇట్లు = ఈవిధముగ; వీరభద్రుండు = వీరభద్రుడు; **దక్షునియాగంబు** - దక్షునిన్ = దక్షుని; యాగంబు = యజ్ఞమును; **విధ్వంసంబుగావించి** - విధ్వంసంబున్ = నాశనము; కావించి = చేసి; నిజ = తనయొక్క; **నివాసంబైన** - నివాసంబు = నివాసము; ఐన = అయినట్టి; **కైలసంబునకుఁజనియెనయ్యవసరంబున** - కైలాసంబున్ = కైలాసమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో.

4-124-| **హరభటకోటిచేత** - హర = శివుని; భట = భటుల; కోటి = సమూహము; చేతన్ = చేత; **నిశితాసి** - నిశిత = వాడియైన; అసి = ఖడ్గములు; గదా = గదలు; కరవాల = పొడపైనకత్తులు; శూల = శూలములు; ముద్గర = ఇనపగుదియలు; **ముసలాది** - ముసల = రోకళ్ళు; ఆది = మొదలగు; **సాధనవిదారిత** - సాధన = ఆయుధములచే; విదారిత = చీల్చబడిన; **జర్జరితాఖిలాంగులై** - జర్జరిత = పెక్కుతూట్లుపరపబడిన; అఖిల = సమస్తమైన; అంగులు = అవయవములు కలవారు; ఐ = అయ్యి; సురలు = దేవతలు; **భయాకులాత్ములగుచున్** - భయ = భయము; ఆకుల = చీకాకుపడిన; ఆత్ములు = మనసులు కలవారు; అగుచున్ = అవుతూ; **సరసీరుహజాతుఁజేరి** - సరసీరుహజాతున్ = బ్రహ్మదేవుని {సరసీరుహజాతుడు - సరసీరుహము (పద్మము)న జాతుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; చేరి = దగ్గరకువెళ్ళి; **తచ్చరణసరోరుహంబులకు** - తత్ = అతని; చరణ = పాదముల; సరోరుహంబుల్ = పద్మములు {సరోరుహంబులు - సరసున ఈరుహము (పుట్టినది) , పద్మము}; కున్ = కు; **సమ్మతిఁజాఁగిలి** - సమ్మతిన్ = కోరి, మనస్ఫూర్తిగ; జాగిలి = నేలకువాలి; మ్రొక్కి = నమస్కరించి; **నమ్రులై** - నమ్రులు = వనయముతో వంగినవారు; ఐ = అయ్యి.

4-125-| **తము** - తమున్ = తమను; **ధూర్జటిసైనికులగు** - దూర్జటి = శివుని; సైనికులు = సైనికులు; అగు = అయినట్టి; ప్రమథులు = ప్రమథగణములు; దయమాలి = నిర్దాక్షిణ్యముగ; **పెలుచ** - పెలుచన్ = అతిశయించి; బాధించుట = బాధపెట్టుట; **సర్వముఁజెప్పిరనుచు** - సర్వమున్ = అంతయును; చెప్పిరి = చెప్పారు; అనుచున్ = అంటూ; మైత్రేయ = మైత్రేయుడు అనెడి; **మునీంద్రుఁడు** - ముని = మునులలో; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; **విదురుతోడననియెన్** - విదురు = విదురుని; తోడన్ = తోటి; అనియెన్ = పలికెను; మఱియున్ = ఇంకను.

4-126-| ఇంతయును = ఇదంతా; మున్ను = ముందే; **మనముననెఱిఁగి** - మనమున్ = మనసులలో; ఎఱిగి = తెలిసి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; కతన = కారణముచేత; **విశ్వాత్మకుండునుగమలలోచనుండుననొప్పు** - విశ్వాత్మకుండును = విష్ణువు {విశ్వాత్మకుడు - విశ్వమే తన స్వరూపమైన వాడు, విష్ణువు}; కమలలోచనుండును = విష్ణువు {కమలలోచనుడు - కమలముల వంటి కన్నుల కలవాడు , విష్ణువు}; అనన్ = అనగా; ఒప్పు = ఒప్పెడి; **నారాయణుండునజుఁడుఁజూడరారైరి** - నారాయణుండున్ = విష్ణువు {నారాయణుడు - నారములు (నీరు)యందు ఉండువాడు, విష్ణువు}; అజుడున్ = బ్రహ్మదేవుడు {అజుడు - జన్మములేనివాడు, బ్రహ్మదేవుడు}; చూడన్ = చూడటానికి; రారు = రానివారు; ఐరి = అయిరి; మున్ను = ముందటి; **దక్షునిమఖంబు** - దక్షునిన్ = దక్షుని; మఖంబున్ = యాగమును.

4-127-| **అనిచెప్పి** - అని = అని; చెప్పి = చెప్పి; **సురలిట్లు** - సురలు = దేవతలు; ఇట్లు = ఈవిధముగ; **విన్నవించినఁ జతుర్ముఖుండు** - విన్నవించినన్ = చెప్పుకొనగ; చతుర్ముఖుండు = బ్రహ్మదేవుడు {చతుర్ముఖుడు - నాలుగు ముఖములు కలవాడు, బ్రహ్మదేవుడు}; **వారలకిట్లనియె** - వారల = వారి; కున్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-128-| **ఘనతేజోనిధి** - ఘన = గొప్ప; తేజస్ = తేజస్సునకు; నిధి = నిధివంటివాడు; **పురుషుండనయంబుఁ గృతాపరాధుఁడయిననుదామల్లన** - పురుషుండు = పౌరుషవంతుడు; అనయంబున్ = అవశ్యము; కృత = చేసిన; అపరాధుడు = అపరాధముకలవాడు; అయినను = అయినప్పటికిని; తాము = తాము; అల్లన = మెల్లగ; = **ప్రతీకారముఁగావించినజనులకు** - ప్రతీకారమున్ = ప్రతీకారమును; కావించినన్ = చేసినట్టి; జనుల = జనముల; కున్ = కు; **లోకమందు** - లోకము = ప్రపంచము; అందు = లో; **సేమముగలదే** - సేమము = క్షేమము; కలదే = ఉన్నదా ఏమి.

4-129-| అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-130-| **క్రతుభాగార్హుండగు** - క్రతు = యాగములందు; భాగా = భాగమునకు; అర్హుండు = అర్హతకలవాడు; అగు = అయిన; **పశుపతినీశ్వరునభవు** - పశుపతిన్ = శివుని {పశుపతి - పాశములచే కట్టబడినవారికి (జీవులకు) పతి, శివుడు}; ఈశ్వరున్ = శివుని {ఈశ్వరుడు - ప్రభువు, శివుడు}; అభవున్ = శివుని {అభవుడు - భవము (పుట్టుక)లేనివాడు, శివుడు}; **శర్వు** - శర్వున్ = శివుని; భర్గుని = శివుని; దూరీకృత = దూరముచేయబడిన; **యజ్ఞభాగుఁజేసిన** - యజ్ఞ = యజ్ఞమునందలి; భాగున్ = భాగముకలవానిని; చేసిన = చేసినట్టి; **యతిదోషులు** - అతి = మిక్కిలి; దోషులు = దోషముచేసినవారు; **దుష్టమతులునగు** - దుష్ట = చెడు; మతులు = బుద్ధులు కలవారు; అగు = అయిన; **మీరింకన్** - మీరు = మీరు; ఇంకన్ = ఇంక.

4-131-| పూని = పూనుకొని; **యే** - ఏ = ఏ; దేవుని = దేవుని యొక్క; **బొమముడిమాత్రన** - బొమముడి = కనుబొమలుముడిపడిన; మాత్రన = మాత్రముచేతనే; లోకపాలకులును = లోకములనుపాలించువారును; లోకములును = భువనములును; **నాశమొందుదురట్టి** - నాశనము = నాశనమును; ఒందుదురు = పొందుతారో; అట్టి = అటువంటి; **యీశుండు** - ఈశుండు = శివుడు {ఈశుడు - ప్రభువు, శివుడు}; ఘన = గొప్ప; **దురుక్త్యస్త్రనికాయ** - దురుక్తి = దుష్టపుమాటలు అనెడి; శస్త్ర = శస్త్రములు; నికాయ = సమూహములచేత; **విద్ధాంతరంగుఁడునుప్రియావిరహితుండును నైనవాఁడమ్మహాత్ముని౯త్రిపురసంహారకరుని** - విద్ధ = దెబ్బతిన్న; అంతరంగుండును = మనసుకలవానిని; ప్రియా = ప్రియమైనభావన, భార్య; విరహితుండును = లేనివాడును; ఐనవాడు = అయినవాడు; ఆ = ఆ; మహాత్ముని = గొప్పవాని; త్రిపురసంహారకరుని = శివుని {త్రిపురసంహారకరుడు - త్రిపురములను నాశనముచేసినట్టివాడు, శివుడు}; **మఖ పునస్సంధానమతినపేక్షించు** - మఖ = యజ్ఞమును; పునః = మరల; సంధాన = ఏర్పరచెడి; మతిన్ = విధమును; అపేక్షించు = కోరు; మీరలు = మీరు; చేరి = కూడి; **శుద్ధాంతరంగులగుచు** - శుద్ధా = పరిశుద్ధమైన; అంతరంగులు = మనసులు కలవారు; అగుచున్ = అవుతూ.

4-131.1-| భక్తినిష్ఠలఁదత్పాదపద్మయుగళ - భక్తి = భక్తి; నిష్ఠలన్ = నిష్ఠలతో; తత్ = అతని; పాద = పాదములు అనెడి; పద్మ = పద్మముల; యుగళ = జంటను; ఘనపరిగ్రహపూర్వంబుగాఁగనతని - ఘన = గొప్పగా; పరిగ్రహ = పట్టుకొనుటతో; పూర్వకంబు = కూడినది; కాగ = అగునట్లు; అతనిన్ = అతనిని; శరణమొందుఁడతండు - శరణమున్ = శరణమును; ఒందుడు = పొందండి; అతండు = అతడు; ప్రసన్నుఁడయినఁదివిరి - ప్రసన్నుడు = సంతుష్టుడు; అయినన్ = అయినచో; తివిరి = కోరు; మీకోర్కి - మీ = మీ; కోర్కి = కోరిక; సిద్ధించు - సిద్ధించు = సఫలమగును; దివిజులార = దేవతలార.

4-132-| అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను; అద్దేవునిడాయంజన - ఆ = ఆ; దేవుని = దేవుని; డాయన్ = దగ్గరకు; చనన్ = వెళ్ళుటకు; వెఱతుమని - వెఱతుము = భయపడుతున్నాము; అని = అని; తలంపకుండు = అనుకొనకండి; అతనిఁజేరునుపాయంబెఱింగిపుమంటిరేని - అతనిన్ = అతనిని; చేరున్ = చేరెడి; ఉపాయంబున్ = ఉపాయములు; ఎఱిగింపుము = తెలుపుము; అంటిరేని = అంటే; నేనునింద్రుండును - నేనున్ = నేను; ఇంద్రుండును = ఇంద్రుడు; మునులును = మునులు; మీరలును = మీరు; మఱియు - మఱియున్ = ఇంక; దేహధారులెవ్వరేనినమ్మహాత్ముని - దేహధారులు = శరీరముధరించినవారు; ఎవ్వరేని = ఎవరైనాసరే; ఆ = ఆ; మహాత్ముని = గొప్పవాని; రూపంబునతని - రూపంబున్ = స్వరూపము; అతనిన్ = అతని; బలపరాక్రమంబులకొలఁదియునెఱుంగజాలము - బల = బలము; పరాక్రమంబుల = పరాక్రమములను; కొలదియున్ = కొంచమైనా, కొలతను; ఎఱుంగన్ = తెలిసికొనుటకు; చాలము = సరిపోము; అతండు = అతడు; స్వతంత్రుండుగావునఁదదుపాయంబెఱింగింపనెవ్వఁడు - స్వతంత్రుండు = స్వతంత్రుడు {స్వతంత్రుడు - తన సంకల్పముగా తను వర్తించువాడు}; కావునన్ = కనుక; తత్ = ఆ; ఉపాయంబున్ = ఉపాయములను; ఎఱింగిపన్ = తెలుపుటకు; ఎవ్వడు = ఎవడు; సమర్థుండగు - సమర్థుండు = సామర్థ్యము కలవాడు; అగు = అవును; అయిననిపుడు - అయినన్ = అయినప్పటికిని; ఇపుడు = ఇప్పుడు; భక్తపరాధీనుండును - భక్త = భక్తుల; పరాధీనుండును = ఎడల అధీనుడును; శరణాగతరక్షకుండునగునీశునిఁజేరంబోవుదము - శరణు = శరణమును; ఆగత = వేడువానిని; రక్షకుండున్ = రక్షించువాడును; అగు = అయిన; ఈశునిన్ = శివుని; చేరన్ = దగ్గరకు; పోవుదము = వెళ్ళెదము; అని = అని; పలికి = చెప్పి; పద్మసంభవుండు = బ్రహ్మదేవుడు {పద్మసంభవుడు - పద్మమున సంభవించినవాడు , బ్రహ్మదేవుడు}; దేవపితృగణప్రజాపతులంగూడి - దేవ = దేవతలు; పితృగణ = పితృగణములు; ప్రజాపతులన్ = ప్రజాపతులను; కూడి = కలిసి; కైలాసాభిముఖుఁడై - కైలాస = కైలాసము; అభిముఖుడు = వైపువెళ్ళువాడు; ఐ = అయ్యి; చనిచని = వెళ్ళి.

4-133-| భాసురలీలఁగాంచిరి - భాసుర = ప్రకాశిస్తున్న; లీలన్ = విధమును; కాంచిరి = చూసిరి; సుపర్వులు = దేవతలు; భక్తజనైకమానసోల్లాసముఁగిన్నరీజనవిలాసము - భక్త = భక్తులైన; జన = జనుల; ఏక = ముఖ్యమైన; మనస్ = మనసునకు; ఉల్లాసము = సంతోషమునుకలిగించునది; కిన్నరీ = కిన్నరీ; జన = స్త్రీల; విలాసము = నివాసము; నిత్యవిభూతిమంగళావాసము - నిత్య = శాశ్వతమైన; విభూతి = వైభవములకు; మంగళ = శుభములకు; ఆవాసము = నివాసము; సిద్ధగుహ్యకనివాసము - సిద్ధ = సిద్ధులకు; గుహ్యక = గుహ్యకులకు; నివాసము = నివాసము;

**రాజతభూవికాసి** - రాజత = వెండివంటికాంతులను; భూ = పుట్టించి; వికాసి = వెలుగొందుచున్నది; **కైలాసముఁగాంతినిర్జిత** - కైలాసమున్ = కైలాసమును; కాంతి = కాంతిచేత; నిర్జిత = జయింపబడిన; **కులక్షితిభృత్సుమహద్విలాసమున్** - కులక్షితిభృత్ = కులపర్వతముల యొక్క; సుమహత్ = చాలా గొప్ప; విలాసమున్ = శోభగలది.

4-134-| **ధాతువిచిత్రితోదాత్తరత్నప్రభా** - ధాతు = ధాతువులచే; విచిత్రిత = విచిత్రముగా చిత్రింపబడిన; ఉదాత్త = గొప్ప; రత్న = రత్నముల; ప్రభా = కాంతులతో; **సంగతోజ్జ్వలతుంగశృంగములునుగిన్నర** - సంగత = కూడి; ఉజ్వలత్ = ప్రకాశిస్తున్న; తుంగ = ఎత్తైన; శృంగములును = శిఖరములును; కిన్నర = కిన్నర; గంధర్వ = గంధర్వ; **కింపురుషాప్సరోజననికరాకీర్ణ** - కింపురుష = కింపురుష; అప్సరస = అప్సరస; జన = స్త్రీల; నికర = సమూహములతో; ఆకీర్ణ = నిండియున్నట్టి; సానువులును = చరియలును; మానిత = మన్నింపదగిన; **నిఖిలవైమానిక** - నిఖిల = సమస్తమైన; వైమానిక = విమానములలో తిరుగు; **మిథునసద్విహారణైక** - మిథున = జంటల; సత్ = చక్కటి; విహారణ = విహరించుటలుకల; ఏక = కలిసి ఉన్న; **శుభప్రదేశములునుగమనీయ** - శుభ = శోభకల; ప్రదేశములును = ప్రదేశములును; కమనీయ = చూడచక్కని; **నవమల్లికాసుమనోవల్లికామతల్లీలసత్కందరములునమర** - నవమల్లికా = తాజామల్లె; సుమనస్ = పూల; వల్లిక = తీగలఅల్లికలు; కామతల్ = కాడలతో; లీలన్ = లీలగా; లసత్ = ప్రకాశిస్తున్న; కందరములును = గుహలును; అమరన్ = అమరి యుండఁగ; =

4-134.1-| **సిద్ధాంగనాశోభితాశ్రమములు** - సిద్ధ = సిద్ధుల; అంగనా = స్త్రీలతో; శోభిత = శోభకలిగిన; ఆశ్రమములు = ఆశ్రమములు; **విబుధజనయోగ్యసంపన్నివేశములునుగలిగి** - విబుధ = దేవతా; జన = జనులకు; యోగ్య = తగిన; సంపత్ = సంపదలతో కూడిన; నివేశములును = గృహములును; కలిగి = కలిగినట్టి; **బహువిధపుణ్యభోగములనొప్పు** - బహువిధ = రకరకముల; పుణ్య = పవిత్ర; భోగములన్ = భోగములతోను; ఒప్పు = ఒప్పెడి; **వినుతసుకృతములకు** - వినుత = ప్రసిద్ధమైన; సుకృతముల = పుణ్యముల; కున్ = కు; దండ = కూర్పులతో దండవంటిది; వెండికొండ = కైలాసపర్వతము.

4-135-| అది = అది; మఱియును = ఇంకను; మందార = మందారచెట్లు; పారిజాత = పారిజాతవృక్షములు; సరళ = తెల్లతెగడచెట్లు; తమాల = కానుగచెట్లు; సాల = మద్దిచెట్లు; తాల = తాడిచెట్లు; తక్కోల = తక్కోలచెట్లు; కోవిదార = ఎర్రకాంచనచెట్లు; **శిరీషార్జున** - శిరీష = శిరీషపూలచెట్లు; అర్జున = తెల్లమద్దిచెట్లు; చూత = తియ్యమామిడిచెట్లు; కదంబ = కడిమిచెట్లు; నీప = మంకెన, కడిమి చెట్లు; నాగ = నాగమల్లి, సర్పగంధి చెట్లు; పున్నాగ = సురపొన్న చెట్లు; చంపక = సంపెంగ చెట్లు; **పాటలాశోక** - పాటల = కలిగొట్టు చెట్లు; అశోక = అశోకవృక్షములు; వకుళ = పొగడచెట్లు; కుంద = మొల్ల; కురవక = ఎర్రగోరింటచెట్లు; కనకామ్ర = కనకాంబరముచెట్లు; శతపత్ర = తామర; **కింశుకైలా** - కింశుక = మోదుగచెట్లు; ఏలా = ఏలక్కాయ చెట్లు; లవంగ = లవంగచెట్లు; మాలతీ = జాజి; మధూక = ఇప్పచెట్లు; మల్లికా = మల్లెచెట్లు; పనస = పనసచెట్లు; మాధవీ = మాదీఫలచెట్లు, పూలగురివింద; **కుటజోదుంబురాశ్వత్థ** - కుటజ = కొండమల్లి; ఉదుంబర = అత్తి, మేడిచెట్లు; అశ్వత్థ = రావిచెట్లు; ప్లక్ష = జువ్విచెట్లు; వట = మర్రిచెట్లు; హింగుళ = ఇంగువచెట్లు; భూర్జ = బూజపత్త్ర,

కాగితపుచెట్లు; పూగ = పోకచెట్లు; జంబూ = నేరేడుచెట్లు; **ఖర్జూరామ్రాతక** - ఖర్జూర = ఖర్జూర, రాజపూగచెట్లు; ప్రియాళు = మోరటిచెట్లు; **నారికేళేంగుద** - నారికేళ = కొబ్బరిచెట్లు; ఇంగుద = అందుగచెట్లు; వేణు = గారివెదురు; కీచక = బొంగువెదురుచెట్లు; ముఖర = మొదలైన; తరు = చెట్లతో; శోభితంబును = శోభిల్లుతున్నది; కలకంఠ = కోకిలలు; కాలకంఠ = నెమళ్ళు; కలవింక = పావురములు; రాజకీర = రామచిలుకలు; మత్తమధుకర = మదించినతుమ్మెదలు; **నానావిహంగకోలాహలనినదబధిరీభూతరోదోంతరాళంబును** - నానావిధ = రకరకముల; విహంగ = పక్షుల; కోలాహల = కోలాహలము; నినద = అరుపులతో; బధిరీ = చెవుడు; భూత = కలిగిస్తున్న; రోదస్ = ఆకాశ; అంతరాళంబును = అంతయును {అంతరాళము - ఎల్లదిక్కులకు నడిమి చోటు }; సింహ = సింహములు; తరక్షు = సివంగి; శల్య = ముళ్ళపందులు; గవయ = అడవిదున్నలు; శరభ = శరభమ-గములు; శాఖామృగ = కోతులు; వరాహ = అడవిపందులు; వ్యాఘ్ర = పెద్దపులులు; కుర్కుర = కుక్కలు; రురు = నల్లచారల దుప్పులు; మహిష = అడవిదున్నలు, ఎనుబోతులు; వృక = తోడేళ్ళు; సారంగ = లేళ్ళు; ప్రముఖ = మొదలైన ప్రసిద్ధమైన; వన్య = అడవి; సత్త్వ = జంతువులకు; **సమాశ్రయ** - సమ = చక్కటి; ఆశ్రయ = ఆశ్రయముగా; విరాజితంబును = విరాజిల్లుతున్నదియును; **కదళీషండమండిత** - కదళీ = అరటి; షండ = తోపుల, సమూహములతో; మండిత = అలంకృతమైన; కమల = పద్మములు, తామరపూలు; కహ్లార = తెల్లకలువలు; **కైరవకలిత** - కైరవ = ఎర్రకలువలు; కలిత = కూడిన; **పులినతల** - పులిన = ఇసుక; తల = ప్రదేశములు; లలిత = అందమైన; కమలాకర = సరోవరములు; విహరమాణ = ఎగురుతున్న; కలహంస = రాయంచ; కారండవ = కొక్కిరాలు; సారస = బెగ్గురుపక్షులు; **చక్రవాక** - చక్ర = చక్రవాకపక్షులు; బక = కొంగలు; **జలకుక్కుటాది** - జలకుక్కుట = నీటికోళ్ళు; ఆది = మొదలైన; **జలవిహంగకుల** - జలవిహంగ = నీటిపక్షుల; కుల = సమూహముల; కూజిత = కూతలతో; సంకులంబును = కలగలపులుకలదియును; **సలిలకేళీవిహరమాణ** - సలిల = జల; కేళీ = క్రీడలలో; విహరమాణ = విహరించుటచేత; సతీరమణీ = అందమైనస్త్రీల, సతీదేవి; రమణీయ = అందమైన; కుచమండల = స్థనప్రదేశముల; విలిప్త = చక్కగా అలదుకొన్న; మృగమద = కస్తూరి; మిళిత = కలిసిన; హరిచందన = గంధము; గంధ = సువాసనతోకూడిన; **సుగంధిజలపూరిత** - సుగంధి = పరిమళపు; జల = నీటితో; పూరిత = నిండిన; గంగా = గంగ అనెడి; **తరంగణీ** - తరంగిణీ = నదిచేత; **సమావృతంబునునైన** - సమ = చక్కగా; ఆవృతంబును = అవరింపబడినదియును; ఐన = అయిన; **కైలసపర్వతంబు** - కైలాసపర్వతంబున్ = కైలాసపర్వతమును; పొడగని = గుర్తుపట్టి; **యరవిందసంభవ** - అరవిందసంభవ = బ్రహ్మదేవుడు; **పురందరాది** - పురందర = ఇంద్రుడు; ఆది = మొదలైన; **దేవగణంబులత్యద్భుతానందంబులంబొంది** - దేవ = దేవతల; గణంబులు = సమూహములు; అతి = మిక్కిలి; అద్భుత = అద్భుతము; ఆనందంబులన్ = ఆనందములను; పొంది = పొంది; **ముందటఁదార** - ముందటన్ = ఎదురుగ; తార = తారకలు; హీర = మంచు; **హేమమయ** - హేమ = బంగారము; మయ = తోకూడిన; **విమానసంకులంబును** - విమాన = విమానములతో; సంకులంబును = కలిగియున్నదియును; పుణ్యజన = రాక్షస; మానినీ = స్త్రీలతో; **శోభితంబునునైన** - శోభితంబును = శోభిల్లుతున్నది; ఐన = అయిన; **యలకాపురంబుగడచి** - అలకాపురంబున్ = అలకాపురమును; కడచి = దాటి; **తత్పుర** - తత్ = ఆ; పుర = పట్టణము; బాహ్య = వెలుపలి; **ప్రదేశంబునందీర్థపాదుండైన** - ప్రదేశంబునన్ = ప్రదేశములో; తీర్థపాదుండు =

పవిత్రమైనపాదములుకలవాడు; ఐన = అయిన; **పుండరీకాక్షుపాదారవిందరజఃపావనంబును** - పుండరీకాక్షు = విష్ణుమూర్తి {పుండరీకాక్షుడు - పుడరీకములు (పద్మములు) వంటి కన్నులు కలవాడు , నారాయణుడు}; పాద = పాదములు అనెడి; అరవింద = పద్మముల యొక్క; రజస్ = ధూళిచేత; పావనంబును = పవిత్రమైనదియును; **రతికేళీవ్యాసంగ పరిశ్రమనివారకసలిలకేళీవిలోల** - రతి = శృంగార; కేళీ = క్రీడలలో; వ్యాసంగ = మునిగితేలుటవలని; పరిశ్రమ = అలసటను; నివారక = పోగొట్టునట్టి; సలిల = జల; కేళీ = క్రీడలందు; విలోల = విహరిస్తున్న; **దేవకామినీ** - దేవ = దేవతా; కామినీ = స్త్రీల; **పీనవక్షోజవిలిప్తకుంకుమపంకసంగత** - పీన = బలమైన; వక్షోజ = కుచములందు; విలిప్త = చక్కగపులిమిన; కుంకుమ = కుంకుమ; పంక = ముద్ద; సంగత = కూడిన; **పిశంగవర్ణ** - పిశంగ = గోరోజనము; వర్ణ = రంగు; **వారిపూర** - వారి = నీటితో; పూర = నిండి; **విలసితంబునునై** - విలసితంబును = విలసిల్లుతున్నవియును; ఐ = అయ్యి; **నందాలకనందాభిధానంబులుగల** - నంద = నంద; అలకనంద = అలకనంద అనెడి; అబిదానంబులు = పేర్లు; కల = కలిగినట్టి; నదీ = నదుల; ద్వితయంబు = యుగళము, రెంటిని; **దాఁటి** - దాటి = దాటి; **తత్పురోభాగంబున** - తత్ = వాటి; పురః = ముందు; భాగంబున = భాగములో; **వనగజ** - వన = అడవి; గజ = ఏనుగులచే; సంఘృష్ట = మిక్కిలి ఒరసుకొనబడుటవలని; మలయజ = మంచిగంధము; పరిమిళిత = చక్కగా కలిసిన; **మలయపవనాస్వాదన** - మలయ = వీచు; పవన = గాలిని; ఆస్వాదన = ఆస్వాదించుటచే; **ముహుర్ముహురున్ముదిత** - ముహుర్ముహుర్ = మళ్ళీమళ్ళీ; ముదిత = సంతోషిస్తున్న; మానస = మనసులుకలిగిన; **పుణ్యజనకామినీ** - పుణ్యజన = రాక్షస; కామినీ = స్త్రీల; కదంబంబును = గుంపులు కలిగినదియును; **వైదూర్యసోపానసమంచిత** - వైదూర్య = పచ్చలు పొదిగిన ; సోపాన = మెట్లుతో; సమ = చక్కగ; అంచిత = అలంకరించబడిన; **కనకోత్పల** - కనక = బంగారపురంగు; ఉత్పల = కలువపూలుకలిగిన; వాపీ = బావులతోను; **విభాసితంబునుగింపురుష** - విభాసితంబును = విలసిల్లుతున్నది; కిపురుష = కింపురుషులతో; సంచార = విహారమునకు; **యోగ్యంబునునగు** - యోగ్యంబును = తగినది; అగు = అయిన; **సౌగంధికవన** - సౌగంధిక = సౌగంధికము అనెడి; వన = వనము; **సమీపంబునందు** - సమీపంబున్ = దగ్గర; అందు = లో.

4-136-| **ఉజ్జ్వలంబయి** - ఉజ్జ్వలంబు = ప్రకాశిస్తున్నది; అయి = అయ్యి; **శతయోజనంబుల** - శత = వంద ( 100); యోజనంబుల = యోజనముల; **పొడవొగిఁబంచసప్తతి** - పొడవు = పొడవు; ఒగిన్ = వరుసగా; పంచసప్తతి = డెబ్బై ఐదు (75); **యోజనముల** - యోజనంబుల = యోజనముల; **పఱపునుగల్గి** - పఱపును = వెడల్పును; కల్గి = కలిగి ఉండి; **యేపట్టునఁదఱుగని** - ఏపట్టున = ఎక్కడైన; తఱుగని = తగ్గని; నీడ = నీడ; **శోభిల్ల** - శోభిల్లన్ = శోభిల్లుట; **నిర్ణీతమగుచుఁబర్ణశాఖాసమాకీర్ణమై** - నిర్ణీతము = నిశ్చయము; అగుచున్ = అవుతూ; పర్ణ = ఆకులతోను; శాఖా = కొమ్మలతోను; సమ = చక్కగా; ఆకీర్ణము = వ్యాపించినది; అగున్ = అవుతూ; **మాణిక్యములఁబోలఁగల** - మాణిక్యములన్ = మాణిక్యములను; పోలన్ = పోల్చుటకు; కల = తగిన; **ఫలములఁదనర్చి** - ఫలములన్ = పండ్లతో; తనర్చి = అతిశయించి; **కమనీయసిద్ధయోగక్రియామయమయి** - కమనీయ = మనోహరమైన; సిద్ధ = సిద్ధుల; యోగ = యోగమునకు చెందిన; క్రియా = క్రియలతో; మయ = కూడినట్టిది; అయి = అయిన; **యనఘముముక్షుజనాశ్రయంబు** - అనఘ = పుణ్యులైన; ముముక్షు = మోక్షముకోరెడి; జన = వారికి; ఆశ్రయంబును = ఆస్థానమైనదియును.

4-136.1-| **భూరిసంసారతాప** - భూరి = అత్యధికమైన; సంసార = సంసారమునకు చెందిన; తాప = బాధలను; **నివారకంబునగుచుఁదరురాజమనఁగఁబెంపగ్గలించి** - నివారకంబును = పోగొట్టునది; అగుచున్ = అవుతూ; తరు = వృక్షములలో; రాజము = శ్రేష్ఠమైనది, పెద్దది; అనగన్ = అనగా; పెంపగ్గలించి = అతిశయించి; **భక్తజనులకు** - భక్త = భక్తులైనట్టి; జనుల్ = వారి; కున్ = కి; **నిచ్చలుఁబ్రమదమెసఁగ** - నిచ్చలున్ = నిత్యము; ప్రమదము = సంతోషము; ఎసగ = అతిశయించుటకు; వలయు = కావలసిన; **సంపదలందునావటము** - సంపదలన్ = సంపదలను; అందు = కలిగి ఉండుటలో, అందించుటకు; ఆవటము = నివాసము; వటము = మఱ్ఱిచెట్టు.

4-137-| ఆ = ఆ; **వృక్షమూలతలంబున** - వృక్ష = వృక్షముయొక్క; మూల = మొదలు దగ్గరి; తలంబున = ప్రదేశమునందు.

4-138-| ఇద్ధసనందాదిసిద్ధసంసేవితు = శివుని {ఇద్ధసనందాదిసిద్ధసంసేవితు - ఇద్ధ (ప్రసిద్ధులైన) సనంద (సనందుడు) ఆది (మొదలైన) సిద్ధ (సిద్ధులచే) సంసేవితు (చక్కగా సేవించబడుతున్నవాడు), శివుడు}; శాంతవిగ్రహుని = శివుని {శాంతవిగ్రహుని - శాంతమైన స్వరూపము కలవానిని , శివుని}; **వాత్సల్యగుణునిఁగమనీయలోకమంగళదాయకుని** - వాత్సల్యగుణునిఁ = శివుని {వాత్సల్యగుణుడు - వాత్సల్య(సంతానము యెడనుండు స్నేహభావము) పూరితమైన గుణములు కలవాని , శివుని}; కమనీయలోకమంగళదాయకుని = శివుని {కమనీయలోకమంగళదాయకుడు - కమనీయ (మనోహరమైన) లోక (విశ్వజనీన) మంగళ (శుభములను) దాయకుని (ఇచ్చువాని, శివుని}; శివు = శివుని; విశ్వబంధుని = శివుని {విశ్వబంధువు - లోకమునకు మంచి కోరువాడు, శివుడు}; జగద్వినుతయశుని = శివుని {జగద్వినుతయశుడు - విశ్వమున వినుత (ప్రసిద్ధమైన) యశస్సు కలవాడు, శివుడు}; గుహ్యకసాధ్యరక్షోయక్షనాథకుబేరసేవితుని = శివుని {గుహ్యకసాధ్యరక్షోయక్షనాథకుబేరసేవితుడు - గుహ్యకసాధ్యరక్షోయక్షలకునాయకుడైన కుబేరునిచే సేవింపబడువాడు , శివుడు}; **దుర్వారబలునినుదితవిద్యా తపో యోగయుక్తుని** - దుర్వారబలుని = శివుని {దుర్వారబలుడు - వారింపశక్యముకాని బలము కలవాడు , శివుడు}; ఉదితవిద్యాతపోయోగయుక్తుని = శివుని {ఉదితవిద్యాతపోయోగయుక్తుడు - ఉద్భవించిన విద్యలు తపస్సు యోగములుతో కూడినవాడు, శివుడు}; బాలచంద్రభూషణుని = శివుని {బాలచంద్రభూషణుడు - బాలచంద్రుడు (చంద్రవంక) భూషణముగ కలవాడు, శివుడు}; **మునీంద్రనుతునిఁదాపసాభీష్టకరు** - మునీంద్రనుతుని = శివుని {మునీంద్రనుతుడు - మునులలోశ్రేష్ఠులచే నుతింపబడువాడు, శివుడు}; తాపసాభీష్టకరున్ = శివుని {తాపసాభీష్టకరు - తాపసుల అభీష్టము (కోరికలు) కరుడు (తీర్చువాడు), శివుడు}; భస్మదండలింగఘనజటాజినధరుని = శివుని {భస్మదండలింగఘనజటాజినధరుడు - భస్మము (విభూతి) దండము లింగము ఘన (గొప్ప)జటలు అజిన(లేడిచర్మము) ధరించినవాడు , శివుడు}; భక్తప్రసన్ను = శివుని {భక్తప్రసన్నుడు - భక్తుల యెడ ప్రసన్నముగ యుండువాడు, శివుడు}; వితతసంధ్యాభ్రరుచివిడంబితవినూత్నరక్తవర్ణు = శివుని {వితతసంధ్యాభ్రరుచివిడంబితవినూత్నరక్తవర్ణుడు - వితత (విస్తారమైన) సంధ్యాకాల అభ్ర (మేఘము) ని పోలిన వినూత్న (ప్రశస్తమైన) రక్త(ఎఱ్ఱని) వర్ణుడు (రంగువాడు), శివుడు}; సనాతను = శివుని {సనాతనుడు - శాశ్వతుడు, శివుని}; బ్రహ్మమయుని = శివుని {బ్రహ్మమయుడు - బ్రహ్మ స్వరూపుడు, శివుని}.

4-139-| మఱియును = ఇంకను.

4-140-| **అంచితవామపాదాంభోరుహము** - అంచిత = ఒప్పుతున్న; వామ = ఎడమ; పాద = పాదము అనెడి; అంభోరుహమున్ = పద్మమును {అంభోరుహము - అంబువు (నీట) ఉరుహము (పుట్టునది), పద్మము}; **దక్షిణోరుతలంబుననొయ్యనునిచి** - దక్షిణ = కుడి; ఊరు = తొడ; తలంబుననన్ = ప్రదేశమునందు; ఒయ్యన = తీర్పుగ; ఉనిచి = ఉంచి; = **సవ్యజానువుమీఁద** - సవ్య = ఎడమ; జానువు = మోకాలి; మీద = పైన; **భవ్యబాహువు** - భవ్య = శుభమైన; బాహువు = హస్తమును; **సాఁచి** - సాచి = చాచి; **వలపలిముంజేత** - వలపలి = కుడి; ముంజేత = మంజేతి యందు; **సలలితాక్షమాలిక** - సలలిత = అందమైన; అక్షమాలిక = జపమాల; ధరియించి = ధరించి; **మహనీయతర్కముద్రా** - మహనీయ = గొప్ప; తర్కముద్రా = ధ్యానముద్రతో; **యుక్తుఁడగుచుఁజిత్తంబులోన నవ్యయంబయిన** - యుక్తుడు = కూడినవాడు; అగుచున్ = అవుతూ; చిత్తంబు = మనసు; లోనన్ = అందు; అవ్యయంబు = తరుగని; **బ్రహ్మానందకలితసమాధినిష్ఠుఁడు** - బ్రహ్మానంద = బ్రహ్మానందముతో; సంకలిత = కూడిన; సమాధి = సమాధి; నిష్ఠుడు = నిష్ఠకలవాడు; **వీతమత్సరుండు** - వీత = తొలగిన; మత్సరుండు = మాత్సర్యముకలవాడు.

4-140.1-| **యోగపట్టాభిరాముఁడై** - యోగ = యోగము; పట్టాభిరాముడు = అందుఒప్పుతున్నవాడు; ఐ = అయ్యి; **యుచితవృత్తి** - ఉచిత = తగిన; వృత్తి = విధముగ; **రోషసంగతిఁబాసి** - రోష = రోషముఎడల; సంగతిన్ = సంగమునుండి; పాసి = దూరమై; **కూర్చున్నజముని** - కూర్చున్న = కూర్చుని ఉన్న ; జముని = యముని; **యనువునను** - అనువునను = వలె; **దర్భరచిత** - దర్భ = దర్భలతో; రచిత = కూర్చిన; **బ్రుస్యాసనముననున్న** - బ్రుసి = వ్రతాభ్యాసమునకైన; ఆసనమున = ఆసనము; ఉన్న = ఉన్నట్టి; **మునిముఖ్యనంచితయోగనిరతు** - ముని = మునులలో; ముఖ్య = ప్రముఖుని; అంచిత = పూయనీయమైన; యోగ = యోగమునందు; నిరతున్ = నిష్ఠకలవాని.

4-141-| **అలఘునినభవుని** - అలఘుని = గొప్పవాని; అభవుని = శివుని; **యోగీంద్రులు** - యోగ = యోగులలో; ఇంద్రులు = శ్రేష్టులు; **వినుచుండంగ** - వినుచున్ = వింటూ; ఉండగ = ఉండగా; **నారదునితోఁబ్రియభాషలు** - నారదుని = నారదుని; తోన్ = తోటి; ప్రియ = ప్రియకరమైన; భాషలు = మాటలు; **జరుపుచున్న** - జరుపుతున్ = చేస్తూ; ఉన్న = ఉన్నట్టి; **రుద్రుని** - రుద్రునిన్ = శివుని; **సలలితపన్నగవిభూషు** - సలలిత = అందముకలిగిన; పన్నగ = నాగేంద్రునిచే; విభూషు = చక్కగా అలంకరితునిని; **సజ్జనపోషున్** - సత్ = మంచి; జన = వారిని; పోషున్ = పోషించువానిని.

4-142-| కని = చూసి; లోకపాలురును = లోకపాలకులును; **మునిజనులును** - ముని = ముని; జనులును = జనములును; **సద్భక్తినతని** - సత్ = మంచి; భక్తిన్ = భక్తితో; అతని = అతని; **చరణంబులకున్** - చరణంబుల = పాదముల; కున్ = కి; **వినతులయిరప్పుడబ్జాసనుఁగని** - వినతులు = నమస్కరించినవారు; అయిరి = అయ్యారు; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; అబ్జాసనుని = బ్రహ్మదేవుని {అబ్జాసనునడు - అబ్జము (పద్మము)న ఆసనుడు

(కూర్చున్నవాడు), బ్రహ్మదేవుడు}; కని = చూసి; యయ్యభవుఁడధికసంభ్రమమొప్పన్ - ఆ = ఆ; అభవుడు = శివుడు; అధిక = మిక్కిలి; సంభ్రమము = సంతోషము; ఒప్పన్ = ఒప్పునట్లు.

4-143-| అనఘు = పుణ్యుడు; మహాత్ముండగు - మహాత్ముండు = మహాత్ముడు; అగు = అయిన; వామనుఁడాకశ్యపునకొగి - వామనుడు = వామనుడు; ఆ = ఆ; కశ్యపున్ = కశ్యపుని; కున్ = కి; ఒగిన్ = చక్కగ; నమస్కారము = నమస్కారము; చేసిన = చేసిన; గతినజునకునభివందనమొగిఁగావించె - గతిన్ = విధముగ; అజున్ = బ్రహ్మదేవునికిన్; అభివందనము = నమస్కారము; ఒగిన్ = చక్కగ; కావించెన్ = చేసెను; హరుఁడు - హరుడు = శివుడు; దద్దయుఁబ్రీతిన్ - దద్దయున్ = మిక్కిలి; ప్రీతిన్ = ప్రీతితో.

4-144-| అంత = అంతట; రుద్రానువర్తులైనట్టి - రుద్ర = రుద్రుని; అనువర్తులు = అనుచరులు; ఐనట్టి = అయినట్టి; సిద్ధ = సిద్ధుల; గణ = సమూహము; మహర్షి = మహర్షులైన; జనంబులుగని - జనంబులు = వారు; కని = చూసి; పయోజగర్భునకు - పయోజగర్భున్ = బ్రహ్మదేవుని {పయోజగర్భుడు - పయోజము (పద్మము)న పుట్టినవాడు , బ్రహ్మదేవుడు}; కున్ = కి; మ్రొక్కిరంతనాకమలభవుఁడు - మ్రొక్కిరి = నమస్కరించిరి; అంతన్ = అంతట; ఆ = ఆ; కమలభవుడు = బ్రహ్మదేవుడు {కమలభవుడు - కమలము (పద్మము)న భవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; శర్వుఁగని - శర్వున్ = శివుని; కని = చూసి; పల్కె = పలికెను; మందహాసంబుతోడ - మందహాసంబు = చిరునవ్వు; తోడన్ = తోటి.

4-145-| జగములకునెల్ల - జగముల్ = లోకముల; కున్ = కి; ఎల్లన్ = అన్నిటికిని; యోనిబీజంబులైన - యోని = గర్భము; బీజంబులు = విత్తనములు; ఐన = అయిన; శక్తిశివకారణుండవై - శక్తి = శక్తితత్త్వము; శివ = శివత్త్వములకు; కారణుండవు = ప్రాప్తిస్థానమునవు; ఐ = అయ్యి; జగతి - జగతిన్ = లోకముల; నిర్వికారబ్రహ్మంబవగు - నిర్వికారబ్రహ్మంబవు = నిర్వికారబ్రహ్మవు; అగు = అయ్యేడి; నిన్నుఁగడఁగి - నిన్నున్ = నిన్ను; విశ్వనాథుఁగానెఱిఁగెద - విశ్వనాథున్ = విశ్వనాథుని; కాన్ = అగునట్లు; ఎఱిగెదన్ = తెలియుదును; నా = నా యొక్క; మనముననభవ - మనమునన్ = మనసులో.

4-146-| సమతనదిగాక - సమతన్ = చక్కగా; అది = అంతే; కాక = కాకుండగ; తావకాంశంబులైన - తావక = నీయొక్క; అంశంబులు = అంశలు; ఐన = అయిన; శక్తిశివరూపములఁగ్రీడ - శక్తి = శక్తి; శివ = శివ; రూపములన్ = రూపములతో; క్రీడన్ = ఆటలాగ; సలుపుదూర్ణనాభిగతి - సలుపు = చేసెడి; తూర్ణనాభి = సాలీడు; గతిన్ = వలె; విశ్వజనన - విశ్వ = జగము యొక్క ; జనన = సృష్టి; వినాశ = లయ; వృద్ధి - వృద్ధిన్ = పోషణలకు; హేతుభూతుండవగుచుందువీశ - హేతుభూతుండవు = కారణమాత్రుడవు; అగుచున్ = అవుతూ; ఉందువు = ఉంటావు; ఈశ = శివుడ; రుద్ర = శివుడ.

4-147-| అనఘు = పుణ్యుడ; లోకంబుల = లోకములు; యందు - అందున్ = లో; వర్ణాశ్రమ - వర్ణ = వర్ణ ధర్మములకు {వర్ణధర్మములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర అనెడి చతుర్వర్ణముల ధర్మములు }; ఆశ్రమ = ఆశ్రమ ధర్మములకు

{ఆశ్రమధర్మములు - 1బ్రహ్మచర్య 2గార్హస్త్య 3వానప్రస్థ 4సన్యాస అనెడి చతురాశ్రమముల ధర్మములు }; **సేతువులనఁగఁబ్రఖ్యాతినొంది** - సేతువులు = నియమించునవి; అనగన్ = అని; ప్రఖ్యాతిని = ప్రసిద్ధిని; ఒంది = పొంది; బలసి = వృద్ధిపొంది; **మహాజన** - మహా = గొప్ప; జన = వారిచే; **పరిగృహీతంబులై** - పరిగృహీతంబులు = స్వీకరింపబడినవి; ఐ = అయ్యి; **యఖిలధర్మార్థదాయకములైన** - అఖిల = సమస్తమైన; ధర్మ = ధర్మములు; అర్థ = సంపదలను; దాయకంబులు = ఇచ్చునవి; ఐన = అయిన; వేదంబులను = వేదములను; మఱి = ఇంకా; **వృద్ధినొందించుటకొఱకునై** - వృద్ధిన్ = అభివృద్ధిని; ఒందించుట = పొందించుట; కొఱకున్ = కోసము; ఐ = అయ్యి; నీవ = నీవే; దక్షుని = దక్షుని; **నిమిత్తమాత్రునిఁజేసి** - నిమిత్తమాత్రునిన్ = కారణమగుట మాత్రమైన వానిగా ; చేసి = నియమించి; **యమ్ముఖముఁగావించితివటుగాన** - ఆ = ఆ; ముఖమున్ = పేరుతో; కావించితివి = చేసితివి; అటుగాన = అందుచేత; **శుభమూర్తివైన** - శుభమూర్తివి = శుభమేస్వరూపము; ఐన = అయిన; **నీవుగడఁగి** - నీవు = నీవు; కడగి = పూని.

4-147.1-| జనముల = జనులలో; **మంగళకర్ములయిన** - మంగళ = శుభకరమైన; కర్ములు = పనులుచేసెడివారు; అయిన = అయినట్టి; **వారి** - వారిన్ = వారికి; **ముక్తినమంగళాచారులయిన** - ముక్తిన్ = ముక్తిని; అమంగళ = అశుభములను; ఆచారులకు = చేయువారు; అయిన = అయినట్టి; **వారి** - వారిన్ = వారికి; **నరకంబునొందింతు** - నరకంబున్ = నరకమును; ఒందింతు = పొందింతువు; **భూరిమహిమ** - భూరి = అత్యధికమైన; మహిమన్ = మహిమతో; భక్తజనపోష = శివ {భక్తజనపోషుడు - భక్తులయినవారిని కాపాడువాడ , శివుడు}; రాజితఫణివిభూష = శివ {రాజితఫణివిభూషణుడ - విరాజిల్లుతున్న నాగేశ్వరునితో చక్కగ అలంకరింపబడినవాడు శివుడు}.

4-148-| **అట్లగుటందత్కర్మంబులొకానొకనికి** - అట్లు = ఆవిధముగ; అగుటన్ = అవుట; చేసి = వలన; తత్ = ఆ; కర్మంబులు = పనులు; ఒకానొకనికి = ఏవరో ఒకనికి; **విపర్యాసంబునొందుటకుఁగారణంబెయ్యదియో** - విపర్యాయంబు = వ్యత్యాసము; ఒందుట = కలుగుట; కున్ = కి; కారణంబున్ = హేతువు; ఎయ్యదియో = ఏదో; **భవదీయరోషంబు** - భవదీయ = నీ యొక్క; రోషంబు = కోపము; **హేతువని** - హేతువు = కారణము; అని = అని; **తలంచితినేనిఁద్వదీయ** - తలంచితిన్ = అనుకొందము; ఏనిన్ = అంటే; త్వదీయ = నీయొక్క; **పాదారవిందనిహితచిత్తులై** - పాద = పాదములు అనెడి; అరవింద = పద్మములందు; నిహిత = లగ్నమైన; చిత్తులు = మనసులుకలవారు; ఐ = అయ్యి; **సమస్తభూతంబుల** - సమస్త = సమస్తమైన; భూతంబుల = భూతముల; **యందు** - అందున్ = లోను; **నినుంగనుంగొనుచు** - నినున్ = నిన్నే; కనుంగొనుచున్ = దర్శిస్తూ; **భూతంబులనాత్మయందు** - భూతంబులన్ = భూతములను; ఆత్మ = తమ; అందున్ = లో; **వేఱుగాఁజూడక** - వేఱు = వేరు; కాన్ = అగునట్లు; చూడక = చూడకుండగ; వర్తించు = ప్రవర్తించు; **మహాత్ములయందునజ్ఞలైనవారి** - మహాత్ముల = గొప్పవారి; అదున్ = లో; అజ్ఞులు = జ్ఞానములేనివారు; ఐన = అయిన; వారిన్ = వారి; **యందుఁబోలె** - అందున్ = లో; పోలెన్ = వలె; **రోషంబుదఱచు** - రోషంబున్ = కోపము; తఱచు = తరచుగా; **వొరయదఁట** - ఒరయదట = కలుగదట; **నీకుఁగ్రోధంబుగలదే** - నీకున్ = నీకు; క్రోధంబున్ = కోపము; కలదే = ఉందా ఏమి; **యని** - అని = అని.

4-149-| మఱి = మరి; భేదబుద్ధిఁగర్మప్రవర్తనముల - భేద = వైమనస్యమైన; బుద్ధిన్ = బుద్ధితో; కర్మ = కర్మలందు; ప్రవర్తనముల = నడచుటలలో; మదయుతులయి - మద = మదముతో; యుతులు = కూడినవారు; ఐ = అయ్యి; దుష్టహృదయులగుచుఁబరవిభవాసహ్యభవ - దుష్ట = దుర్మార్గపు; హృదయులు = హృదయములు కలవారు; అగుచున్ = అవుతూ; పర = ఇతరుల; విభవ = వైభవములవలన; అసహ్య = సహించలేకపోవుటచే; భవ = కలిగిన; మనోవ్యాధులఁదగిలి - మనస్ = మానసిక; వ్యాధులన్ = వ్యాధులకు; తగిలి = తగుల్కొని; మర్మాత్మభేదకములయిన - మర్మా = ప్రాణముల; ఆత్మ = మూలముల; భేదకములు = బద్దలుకొట్టునవి; అయిన = అయినట్టి; బహుదురుక్తులచేతఁ బరులఁబీడించుచునుండు - బహు = అనేకమైన; దురుక్తుల్ = చెడుమాటల; చేతన్ = తోటి; పరులన్ = ఇతరులను; పీడించుచున్ = బాధిస్తూ; ఉండు = ఉండెడి; మూఢులను = మూర్ఖులను; దైవోపహతులఁగాఁదలపోసి - దైవోపహతులు = మాయోవిమోహితులు; కాన్ = అగనట్లు; తలపోసి = అనుకొని; యక్కపటచిత్తులకు - ఆ = ఆ; కపట = మోసపూరిత; చిత్తులు = మనసులుకలవారి; కున్ = కి; నీ = నీ; వంటి = లాంటి; సత్పురుషుఁడేవలననైన - సత్ = మంచి; పురుషుడు = పురుషుడు; ఏవలనన్ = ఏవిధముగ; ఐన = అయిన.

4-149.1-| హింసఁగావింపకుండు - హింస = హింసించుట; కావింపకుండు = చేయకుండును; సమిద్ధచరిత - సమ = చక్కటి; ఇద్ధ = ప్రసిద్ధ; చరిత = వర్తనకలవాడ; నీలలోహిత = శివ {నీలలోహితుడు - నీలవర్ణము లోహితవర్ణములతో కూడినవాడు, శివుడు}; మహితగుణాలవాల = శివ {మహితగుణాలవాలుడు - మహిత (గొప్ప) గుణాల (గుణముల)అలవాల (పాదువంటివాడు), శివుడు}; లోకపాలనకలిత = శివ {లోకపాలనకలిత - లోకములను పాలించువాడు, శివుడు}; గంగాకలాప = శివ {గంగాకలాప - గంగ (గంగదేవి)ని కలాప (భూషణముగ కలవాడు), శివుడు}; హర = శివ {హరుడు - లయకారుడు, శివుడు}; జగన్నుతచారిత్ర = శివ {జగన్నుతచారిత్ర - జగత్ (లోకములచే) నుత (కీర్తింపబడు) చారిత్ర (చరిత్ర కల వాడు) , శివుడు}; యదియుఁగాక - అదియున్ = అంతే; కాక = కాకుండగ.

4-150-| అమర - అమరన్ = అమరునట్లు; సమస్తదేశములందునఖిల - సమస్త = సమస్తమైన; దేశములు = ప్రదేశములు; అందున్ = లోను; అఖిల = సమస్తమైన; కాలములందుఁదలఁప - కాలముల్ = కాలముల; అందున్ = లోను; తలంప = తలచిన; దుర్లంఘ్యమహిముఁడగు - దుర్లంఘ్య = దాటరాని; మహిముడు = మహిమకలవాడు; అగు = అయిన; పద్మనాభు = విష్ణువు యొక్క {పద్మనాభుడు - పద్మము నాబి (బొడ్డు)న కలవాడు , విష్ణువు}; మాయామోహితాత్మకులై - మాయా = మాయచేత; మోహిత = మోహింపబడిన; ఆత్మకులు = ఆత్మలు కలవారు; ఐ = అయ్యి; భేదదర్శనులైనవారి - భేద = వైమనస్యముతో; దర్శనులు = చూసెడివారు; ఐన = అయినట్టి; వారి = వారి; వలనను = మూలమున; ద్రోహంబుగలిగిననైననునది - ద్రోహంబున్ = ద్రోహము; కలిగిన = కలిగినది; ఐనను = అయినప్పటికి; అది = అది; దైవకృతమని - దైవకృతము = దేవునిచేత చేయబడినది; అని = అని; యన్యదుఃఖములకోర్వలేక - అన్య = ఇతరుల; దుఃఖములు = దుఃఖములు; కున్ = కు; ఓర్వ = ఓర్వ; లేక = లేక; సత్పురుషుండు = మంచివాడు; దయచేయుఁగాని - దయచేయు = వెళ్ళిపోవును; కాని = కాని; హింసింపఁడుగాన -

హింసింపడు = బాధించడు; కాన = కావున; **నీవునచ్యుతుని** - నీవున్ = నీవు కూడ ; అచ్యుతుని = విష్ణుదేవుని {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు, విష్ణువు}.

4-150.1-| **మాయమోహమునందకుంటఁజేసి** - మాయ = మాయచేత; మోహమునన్ = మోహమును; అందకుంట = చెందకుండుట; చేసి = వలన; **సర్వజ్ఞుఁడవు** - సర్వజ్ఞుడవు = సర్వముతెలిసినవాడవు; **మాయచేత** - మాయ = మాయ; చేతన్ = చేత; **మోహితాత్ములై** - మోహిత = మోహింపబడిన; ఆత్ములు = ఆత్మలు కలవారు; ఐ = అయ్యి; **కర్మవర్తనులయినవారి** - కర్మ = కర్మలందు; వర్తనులు = తిరుగువారు; అయిన = అయిన; వారి = వారి; వలన = వలన; **ద్రోహంబుగలిగిన** - ద్రోహంబున్ = ద్రోహములు; కలిగినన్ = కలిగినప్పటికిని; **వలయుఁబ్రోవ** - వలయున్ = వలసినది; ప్రోవన్ = కాపాడగ.

4-151-| అదిగావున = ఆకారణముచేత; **యజ్ఞభాగార్హుండవయిన** - యజ్ఞ = యజ్ఞములందలి హవ్యములలో; భాగ = భాగమునకు; అర్హుండవు = అర్హతకలవాడవు; అయిన = అయిన; నీకు = నీకు; **సవనభాగంబు** - సవన = యజ్ఞములందలి హవ్యములలో; భాగంబున్ = భాగమును; సమర్పింపని = ఇవ్వని; కతన = కారణమువలన; **నీచేత** - నీ = నీ; చేతన్ = చేత; **విధ్వంస్తంబయి** - విధ్వస్తంబు = విధ్వంసముచేయబడిన; **పరిసమాప్తినొందని** - పరిసమాప్తి = పూర్తి; ఒందని = పొందని; **దక్షాధ్వరంబు** - దక్ష = దక్షుని; అధ్వరంబున్ = యజ్ఞమును; **మరలనుద్ధరించి** - మరలన్ = మళ్ళీ; ఉద్ధరించి = ఉద్ధరించి; **దక్షునిఁబునర్జీవితుంజేయుము** - దక్షునిన్ = దక్షుని; పునర్జీవుతున్ = మరలజీవించువానిగ; చేయుము = చేయుము; భగుని = భగుని యొక్క; నేత్రంబులును = కన్నులు; భృగుముని = భృగుముని యొక్క; **శ్మశ్రువులునుబూషుని** - శ్మశ్రువులును = మీసములు; పూషుని = పూషుని; **దంతంబులునుగృపఁజేయుము** - దంతంబులును = పండ్లు; కృపజేయుము = దయచేయుము; **భగ్నాంగులయిన** - భగ్నాంగులు = విరిగిన అవయవములు కలవారు ; అయిన = అయిన; దేవ = దేవతలు; **ఋత్విఙ్నికాయంబులకునారోగ్యంబుగావింపుము** - ఋత్విక్ = ఋత్విక్కులు; నికాయంబుల = సమూహముల; కున్ = కు; ఆరోగ్యంబున్ = ఆరోగ్యమును; కావింపుము = కలిగించుము; ఈ = ఈ; **మఖావశిష్టంబు** - మఖ = యజ్ఞము యొక్క ; అవశిష్టంబు = మిగిలిన భాగము; యజ్ఞ = యజ్ఞము; **పరిపూర్తిహేతుభూతంబయిన** - పరిపూర్తి = సంపూర్తికి; హేతు = కారణ; భూతంబున్ = భూతము; అయిన = అయిన; **భవదీయభాగంబగుంగాక** - భవదీయ = నీ యొక్క; భాగంబున్ = భాగము; అగుంగాక = అవుగాక.

4-152-| అని = అని; చతురాననుండు = బ్రహ్మదేవుడు {చతురాననుడు - చతుర (నాలుగు, 4) ఆననుడు (ముఖములు కలవాడు), బ్రహ్మదేవుడు}; **వినయంబున** - వినయంబునన్ = వినయముగ; **వేఁడినిందుమౌళి** - వేడినన్ = వేడికొనగ; ఇందుమౌళి = శివుడు {ఇందుమౌళి - ఇందు (చంద్రుడు)ని మౌళి (సిగ)లో కలవాడు , శివుడు}; **సయ్యనఁబరితుష్టిఁబొంది** - సయ్యన = గబుక్కున; పరితుష్టి = సంతుష్టి; పొంది = పొంది; దరహాసము = చిరునవ్వు; **మోమునఁదొంగలింపనిట్లను** - మోమున = ముఖమున; తొంగిలింపన్ = తొంగిచూడగ; ఇట్లు = ఈవిధముగ; అను = అనెను; **హరిమాయచేతననయంబునుబామరులైనవారుచేసిన** - హరి = విష్ణువు యొక్క ; మాయ = మాయ; చేతన్ = వలన;

అనయంబున్ = అవశ్యము; పామరులు = పామరులు; ఐన = అయిన; వారు = వారు; చేసిన = చేసిన; **యపరాధదోషములు** - అపరాధ = తప్పులు; దోషములు = పాపములు; **చిత్తములో** - చిత్తము = మనసు; లోన్ = లో; **గణియింపనెన్నఁడున్** - గణియింపన్ = ఎంచను; ఎన్నడును = ఎప్పుడును.

4-153-| **అట్లయ్యును** - అట్లు = ఆవిధముగ; అయ్యును = అయినప్పటికిని.

4-154-| **బలియురఁ** - బలియురన్ = బలవంతులను; దండించుట = దండించుట; **దుర్బలజనరక్షణము** - దుర్బల = దుర్బలులు అయిన; జన = వారిని; రక్షణము = రక్షించుట; **ధర్మపద్ధతి** - ధర్మ = ధర్మబద్ధమైన; పద్ధతి = విధానము; **యగుటంగలుషాత్ములనపరాధము** - అగుటన్ = అవుటచేత; కలుషాత్ములన్ = దుష్టులను; అపరాధము = తప్పుల; = **కొలఁదిని** - కొలదిని = ప్రకారము; **దండించుచుందుఁగొనకొని** - దండించుచున్ = దండిస్తూ; ఉందున్ = ఉంటాను; కొనకొని = పూనుకొని; **యేనున్** - ఏనున్ = నేను.

4-155-| అని = అని; **దగ్ధశీర్షుండయిన** - దగ్ధ = కాలిపోయిన; శీర్షుండు = తల కలవాడు; అయిన = అయిన; **దక్షుండజముఖుండగు** - దక్షుండు = దక్షుడు; అజ = గొర్రె; ముఖుండు = గొర్రెతల కలవాడు; అగు = అగును; భగుండు = భగుడు; **బర్హిస్సంబంధభాగంబులుగలిగి** - బర్హి = దర్భలకి; సంబంధ = సంబంధించిన; భాగములు = భాగములు; కలిగి = పొంది; **మిత్రనామధేయ** - మిత్ర = మిత్ర అనెడి ; నామధేయ = పేరుగల; **చక్షుస్సునంబొడగాంచు** - చక్షుస్సునన్ = చక్షుస్సులో; పొడగాంచు = పొందును; పూషుండు = పూషుడు; **పిష్టభుక్కగుచు** - పిష్టభుక్కు = పిండములను తినువాడు; అగుచున్ = అవుతూ; **యజమానదంతంబులచే** - యజమాన = యజమానియొక్క; దంతంబులున్ = దంతములు; చేన్ = చేత; భక్షించు = తినును; దేవతలు = దేవతలు; **యజ్ఞావశిష్టంబు** - యజ్ఞ = యజ్ఞము యొక్క ; అవశిష్టంబు = మిగిలిన భాగము; **నాకొసగుటంజేసి** - నాకున్ = నాకు; ఒసగుటన్ = ఇచ్చుట; చేసి = వలన; **సర్వావయవపూర్ణులై** - సర్వ = సమస్తమైన; అవయవ = అవయవములు; పూర్ణులు = నిండుగ ఉన్నవారు; ఐ = అయ్యి; వర్తింతురు = నడచెదరు; **ఖండితాంగులైన** - ఖండితాంగులు = విరిగిన అవయవములు కలవారు ; ఐన = అయిన; **ఋత్విగాది** - ఋత్విక్ = ఋత్విక్కులు; ఆది = మొదలైన; **జనంబులశ్వనీదేవతల** - జనంబులు = వారు; అశ్వనీదేవతల = అశ్వనీదేవతల; **బాహువులచేతనుబూషుని** - బాహువుల = చేతుల; చేతను = చేతను; పూషుని = పూషుని; **హస్తంబులచేతను** - హస్తంబుల = అరిచేతుల; చేతను = చేతను; **లబ్ధబాహుహస్తులై** - లబ్ధ = పొందిన; బాహుహస్తులు = బాహుహస్తములు కలవారు; ఐ = అయ్యి; జీవింతురు = జీవించెదరు; **భృగువుబస్తశ్మశ్రువులుగలిగి** - భృగువు = భృగువు; బస్త = మేక; శ్మశ్రువులు = మీసములు; కలిగి = పొంది; వర్తించు = నడచును; అని = అని; **శివుండానతిచ్చిన** - శివుండు = శివుడు; ఆనతిచ్చిన = అనుగ్రహించగ; **సమస్తభూతంబులును** - సమస్త = సమస్తమైన; భూతంబులును = జీవులును; **సంతుష్టాంతరంగంబులై** - సంతుష్టాంతరంగులు = సంతుష్టి చెందిన మనసులు కలవారు ; ఐ = అయ్యి; తండ్రీ = అయ్యా; **లెస్సయ్యెనని** - లెస్స = సరిగ; అయ్యెన్ = అయినది; అని = అని; **సాధువాదంబులనభినందించిరి** - సాధువాదంబులన్ = మంచిది మంచిది అనెడి పలుకులతో; అభినందించిరి = అభినందించిరి; **అంతనా** - అంతన్ = అంతట; ఆ = ఆ; శంభుని =

శివుని; **యామంత్రణంబువడసి** - ఆమంత్రణంబు = అనుమతి; పడసి = పొంది; **సునాసీరప్రముఖులగు** - సునాసీర = ఇంద్రుడు; ప్రముఖులు = మొదలగు ముఖ్యులు; అగు = అయిన; దేవతలు = దేవతలు; **ఋషుల** - ఋషులన్ = ఋషులను; **తోడంగూడిరానజుండును** - తోడన్ = తోటి; కూడి = కలిసి; రాన్ = రాగా; అజుండును = బ్రహ్మదేవుడును; **రుద్రునింబురస్కరించుకొని** - రుద్రునిన్ = శివుని; పురస్కరించుకొని = ముందిడుకొని; **దక్షాధ్వర** - దక్ష = దక్షుని; అధ్వర = యజ్ఞము యొక్క; **వాటంబుకుంజనియె** - వాటంబు = వాటిక; కున్ = కి; చనియె = వెళ్ళెను; అంత = అప్పుడు.

4-156-| **శర్వునియోగక్రమమున** - శర్వు = శివుని; నియోగ = నియమించిన; క్రమమున = ప్రకారము; **సర్వావయవములుఁగలిగి** - సర్వ = సమస్తమైన; అవయవములున్ = అవయవములును; కలిగి = పొంది; **సన్మునిఋత్విగ్గీర్వాణ** - సత్ = మంచి; ముని = మునులు; ఋత్విక్ = ఋత్విక్కులు; గీర్వాణ = దేవతల; **ముఖ్యలొప్పిరి** - ముఖ్యులు = ప్రముఖులు; ఒప్పిరి = చక్కగ ఉండిరి; **పూర్వతనుశ్రీలనార్యభూషణ** - పూర్వ = పూర్వపు; తను = దేహ; శ్రీలన్ = సంపదలతో; ఆర్యభూషణా = గొప్పవారిచే మన్నిపబడేవాడ; **యంతన్** - అంతన్ = అంతట.

4-157-| విను = వినుము; **దక్షునంత** - దక్షున్ = దక్షుని; అంత = అప్పుడు; **మేషముఖునిఁజేసిన** - మేష = గొర్రె; ముఖునిన్ = తల కలవానిగ; చేసినన్ = చేయగా; **నిద్ర** - నిద్రన్ = నిద్రనుండి; మేలుకొని = మేల్కొని; లేచిన = లేచిన; పోల్కిని = విధముగ; **నిలిచె** - నిలిచెన్ = నిలబడెను; **దక్షుఁడభవుఁడు** - దక్షుడు = దక్షుడు; అభవుడు = బ్రహ్మదేవుడు; **కనుఁగొనుచుండంగనాత్మఁగౌతుకమొప్పన్** - కనుగొనుచుండగన్ = చూస్తుండగా; ఆత్మన్ = మనసున; కౌతుకము = కుతూహలము; ఒప్పన్ = ఒప్పగ.

4-158-| ఇట్లు = ఈవిధముగ; లేచి = లేచి; నిలిచి = నిలబడి; **ముందఱనున్న** - ముందఱ = ఎదుట; ఉన్న = ఉన్నట్టి; **శివునింగనుంగొనినమాత్రన** - శివునిన్ = శివుని; కనుగొనిన = చూసి; మాత్రన = మాత్రముచేతనే; **శరత్కాలంబుననకల్మషంబైన** - శరత్కాలంబునన్ = శరత్కాలమునందు; అకల్మషంబున్ = నిర్మలము; ఐన = అయిన; **సరస్సునుంబోలెఁబూర్వరుద్రవిద్వేష** - సరస్సునున్ = సరోవరము; పోలెన్ = వలె; పూర్వ = పాతకాలపు; రుద్ర = శివ; విద్వేష = ద్వేషించుటచేత; **జనితంబులైన** - జనితంబులు = పుట్టినవి; ఐన = అయిన; **కల్మషంబులంబాసి** - కల్మషంబులన్ = దోషములను; పాసి = తొలగి; **నిర్మలుండై** - నిర్మలుండు = అమలినుడు; ఐ = అయ్యి; **యభవుని** - అభవుని = శివుని; **నుతియింపందొడంగి** - నుతియింపన్ = స్తోత్రముచేయ; తొడగి = మొదలెట్టి; **మృతిఁబొందిన** - మృతి = మరణము; పొందిన = పొందిన; **సతీతనయందలంచి** - సతీ = సతి అనెడి; తనయన్ = పుత్రికను; తలంచి = తలచుకొని; **యనురాగోత్కంఠల** - అనురాగ = ప్రేమ; ఉత్కంఠలన్ = వేగిరిపాటులవలన; **బాష్పపూరితలోచనుండును** - బాష్ప = కన్నీటితో; పూరిత = నిండిన; లోచనుండును = కన్నులు కలవాడును; **గద్గదకంఠుండునునై** - గద్గద = గద్గదమైన; కంఠుండును = కంఠముకలవాడును; ఐ = అయ్యి; **పలుకంజాలక** - పలుకన్ = పలుక; చాలక = లేక; **యెట్టకేలకు** - ఎట్టకేలకు = ఆఖరికి; **దుఃఖంబు** - దుఃఖంబున్ = దుఃఖమును; సంస్తంభించుకొని = చక్కగఆపుకొని; **ప్రేమాతిరేకవిహ్వాలుండగుచు** - ప్రేమా = ప్రేమ; అతిరేక = అతిశయముచే; విహ్వాలుడు = విహ్వాలుడు; అగచున్ =

అవుతూ; సర్వేశ్వరుండగు - సర్వేశ్వరుండు = సమస్తమునకు ప్రభువు; అగు = అయిన; హరునకిట్లనియె - హరున్ = శివుని; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-159-| విను = వినుము; నీకపరాధుఁడనగు - నీకున్ = నీ ఎడల; అపరాధుడను = అపరాధముచేసినవాడను; అగు = అయిన; నను = నన్ను; దండించుటది - దండించుట = శిక్షించుట; అది = అది; దండనముగాదు - దండనము = దండనము; కాదు = కాదు; మదిన్నను - మదిన్ = అది; నను = నన్ను; రక్షించుటగా - రక్షించుట = రక్షించుట; కాన్ = అగునట్లు; మనమునఁదలఁతును - మనమునన్ = మనసులో; తలంతును = తలుస్తాను; దేవ = దేవుడ {దేవ - దేవుడు, శివుడు}; యభవ - అభవ = శివుడ {అభవ - పుట్టుకలేనివాడు , శివుడు}; పురహర = శివుడ {పురహర - త్రిపురములను హరించినవాడు, శివుడు}; రుద్రా = శివుడ {రుద్రుడు - రౌద్రము కలవాడు, శివుడు}.

4-160-| అనఘాత్మ = పుణ్యాత్మ; తగ - తగన్ = తగ; నీవునబ్జనాభుండునుబరికింపఁ - నీవున్ = నీవును; అబ్జనాభుండును = విష్ణువు {అబ్జనాభుడు - అబ్జము (పద్మము) నాబిన కలవాడు , విష్ణువు}; పరికింప = సరిగచూసిన; బ్రాహ్మణాభాసులయిన - బ్రాహ్మణ = బ్రహ్మణులలో; అభాసులు = భ్రష్టులు; అయిన = అయిన; వారలయెడలనెవ్వలననుపేక్షింపరఁట - వారల = వారి; ఎడ = అందు; ఎవ్వలనను = ఏవిధముగ; ఉపేక్షింపరట = నిర్లక్ష్యముచేయరట; దృఢవ్రతచర్యులైనవారి - దృఢ = గట్టి; వ్రతచర్యులు = విధముగ చరించువారు; ఐన = అయిన; వారి = వారి; యెడ - ఎడ = అందు; నీకుపేక్ష - నీకున్ = నీకు; ఉపేక్ష = అశ్రద్ధ; యెక్కడిది - ఎక్కడిది = ఎక్కడిది; సర్గాదినినామ్నాయసంప్రదాయ - సర్గ = సృష్టి; ఆదిని = మొదటిలో; ఆమ్నాయ = వేదముల; సంప్రదాయమున్ = సంప్రదాయమును; ప్రవర్తనమునెఱింగించుటకమర - ప్రవర్తనమున్ = విధానమును; ఎఱింగించుట = తెలుపుట; కున్ = కు; అమర = దేవతలను; విద్యాతపోవ్రతపరాయణులైన - విద్యా = విద్య; తపస్ = తపస్సు; వ్రత = వ్రతములందు; పరాయణులు = నిష్ఠకలవారు; ఐన = అయిన; బ్రాహ్మణులను - బ్రాహ్మణులను = బ్రహ్మణులను.

4-160.1-| వరుసఁబుట్టించితివి - వరుసన్ = వరుసగా; పుట్టించితివి = పుట్టించితివి; కాన = కావున; వారినెపుడుఁగేల - వారినిన్ = వారిని; ఎపుడున్ = ఎప్పుడును; కేలన్ = చేతితో; దండంబుఁబూని - దండంబున్ = కర్ర; పూని = ధరించి; గోపాలకుండు = గోవులుకాచెడివాడు; బలసి - బలిసి = అతిశయించి; గోవుల - గోవులన్ = ఆవులను; రక్షించు = కాపాడు; పగిది = విధముగ; నీవునరసి - నీవున్ = నీవును; అరసి = చక్కగచూసి; రక్షించుచుందుగదయ్య - రక్షించుచుందు = కాపాడుతుంటావు; కదు = కదా; అయ్య = తండ్రి; రుద్ర - రుద్రా = శివ.

4-161-| తలపోయనవిదితతత్త్వవిజ్ఞానుండనైన - తలపోయన్ = ఆలోచించినచో; అదిత = తెలియని; తత్త్వవిజ్ఞానుండను = తత్త్వవిజ్ఞానము కలవాడను; ఐన = అయిన; నాచేత - నా = నా; చేతన్ = చేత; సభాంతరముననతి - సభా = సభ; అంతరమున = లోన; అతి = మిక్కిలి; దుర్యుక్త్యంబకక్షతుఁడవయ్యును - దుర్యుక్త = దుష్టవాక్యములు అనెడి; అంబక = బాణములవలన; క్షతుండవు = గాయపడినవాడవు; అయ్యును = అయినప్పటికిని; మత్కృతాపరాధము - మత్ =

నాచేత; కృత = చేయబడిన; అపరాధమున్ = తప్పును; హృదయంబునందుఁదలఁపక - హృదయంబున్ = మనసు; అందున్ = లోన; తలపక = తలచక; సుజననిందాదోషముననధోగతిఁబొందుచున్న - సు = మంచి; జన = వారిని; నిందా = నిందించిన; దోషమున = పాపమువలన; అధోగతి = దిగజారుటను; పొందుచున్న = పొందుతున్న; దుష్కర్ము - దుష్కర్మున్ = పాపిని; నన్నుఁగరుణఁగాచిన - నన్నున్ = నన్ను; కరుణన్ = దయతో; కాచిన = కాపాడిన; నీకుఁగడఁగి - నీకున్ = నీకు; కడగి = పూని; ప్రత్యుపకారమెఱిఁగి - ప్రత్యుపకారము = ప్రత్యుపకారము; ఎఱిగి = తెలిసి; కావింప - కావింపన్ = చేయుటకు; నేనెంతవాఁడ - నేను = నేను; ఎంతవాడ = ఎంతవాడను.

4-161.1-| నుతచరిత్ర = స్తుతింపబడిన వర్తన కలవాడ; భవత్పరానుగ్రహానురూపకార్యంబుచేత - భవత్ = నీ యొక్క; పర = ఇతరులను; అనుగ్రహ = అనుగ్రహించుట; అను = అనెడి; రూపంబు = రూపముకల; కార్యంబు = పనుల; చేతన్ = చేత; నిరూఢమైన = ప్రసిద్ధమైన; తుష్టి - తుష్టిన్ = సంతుష్టిని; నీ = నీ యొక్క; చిత్తమందునొందుదువుగాక - చిత్తము = మనసు; అందున్ = లో; అందుదువుగాక = పొందుదువుగాక; క్షుద్రసంహార = శివ {క్షుద్రసంహార - క్షుద్రులను సంహరించువాడు, శివుడు}; కరుణాసముద్ర = శివ {కరుణాసముద్ర - సముద్రము అంత దయ కలవాడ, శివుడు}; రుద్ర - రుద్రా = శివ.

4-162-| అని = అని; యిట్లు - ఇట్లు = ఈవిధముగ; రుద్రక్షమాపణంబుగావించి - రుద్ర = రుద్రునికి; క్షమాపణ = క్షమాపణకోరుట; కావించి = చేసి; పద్మసంభవుచేతననుజ్ఞాతుండై - పద్మసంభవు = బ్రహ్మదేవుని; చేతన్ = చేత; అనుజ్ఞాతుండు = అనుజ్ఞ పొందినవాడు; ఐ = అయ్యి; దక్షుండుపాధ్యాయఋత్విగ్గణసమేతుండగుచుఁగ్రతుకర్మంబు - దక్షుండు = దక్షుడు; ఉపాధ్యాయ = గురువులు; ఋత్విక్ = ఋత్విక్కుల; గణ = సమూహముతో; సమేతుండు = కూడినవాడు; అగుచున్ = అవుతూ; క్రతు = యజ్ఞ; కర్మంబున్ = కర్మలను; నిర్వర్తించు = చేసెడి; సమయంబున = సమయములో; బ్రాహ్మణజనంబులు - బ్రాహ్మణ = బ్రాహ్మణ; జనంబులు = జనులు; యజ్ఞంబులు = యజ్ఞములు; నిర్విఘ్నంబులై - నిర్విఘ్నంబులు = ఆటంకములులేనివి; ఐ = అయ్యి; సాగుటకుఁబ్రమథాది - సాగుట = జరుగుట; కున్ = కు; ప్రమథ = ప్రమథగణములు; ఆది = మొదలైన; వీరసంసర్గకృతదోష - వీర = వీరత్వముగల; సంసర్గ = గుంపులు; కృత = చేసిన; దోష = దోషముల; నివృత్త్యర్థంబుగా - నివృత్తి = పోగొట్టుట; అర్థంబుగా = కోసము; విష్ణుదేవతాకంబునుద్రికపాలపురోడాశద్రవ్యకంబునునైన - విష్ణు = విష్ణువు; దేవతాకంబును = దేవతగా కలది; త్రికపాల = మూడు గిన్నెల; పురోడాశ = యజ్ఞార్థమైన అపూపములకైన {పురోడాశము - యాగార్థమైన అపూపము (పిండితో చేసిన పిడచలు లేదా ముద్దలు)}; ద్రవ్యకంబును = పదార్థముతో కూడినది; ఐన = అయిన; కర్మంబుఁగావింపనధ్వర్యుకృత్యప్రవిష్టుండగు - కర్మంబున్ = యజ్ఞకర్మమును; కావింపన్ = చేయుటకు; అధ్వర్యు = అధ్వర్యుడు అనెడి {అధ్వర్యుడు - యజ్ఞమునందు అథర్వణవేదతంత్రము నడపువాడు }; కృత్య = చేయుట; ప్రవిష్టుండు = ప్రవేశముకలవాడు; అగు = అయిన; భృగువుతోడంగూడి - భృగువు = భృగువు; తోడన్ = తోటి; కూడి = కలిసి; నిర్మలాంతఃకరణుండగుచు - నిర్మల = పరిశుద్ధమైన; అంతఃకరణుండు = అంతఃకరణము కలవాడు; అగుచున్ = అవుతూ; దక్షుఁడు - దక్షుడు = దక్షుడు; ద్రవ్యత్యాగంబుఁగావింపఁబ్రసన్నుండై - ద్రవ్య = ద్రవ్యములను; త్యాగంబున్ = త్యజించుట;

కావింపన్ = చేయగా; ప్రసన్నుండు = ప్రసన్నుడు; ఐ = అయ్యి; సర్వేశ్వరుండు = విష్ణుమూర్తి {సర్వేశ్వరుడు - సర్వులకును ఈశ్వరుడు, విష్ణువు}.

4-163-| మానిత = మన్నింపదగు; శ్యామాయమానశరీరదీధితులు - శ్యామాయమాన = నల్లనిదైన; శరీర = దేహ; దీధితులు = కాంతులు; నల్దిక్కుల - నల్దిక్కులన్ = నాలుగు (4) దిక్కులను {నాలుగు దిక్కులు - 1తూర్పు 2దక్షిణము 3పశ్చిమము 4ఉత్తరము}; దీటుకొనఁగఁగాంచనమేఖలాకాంతులతోడఁగౌశేయచేలద్యుతుల్ - దీటుకొనగ = పరచుకొనగ; కాంచన = బంగారపు; మేఖలా = మొలనూలు యొక్క; కాంతుల = ప్రకాశముల; తోడన్ = తోటి; కౌశేయచేల = పట్టుబట్ట; ద్యుతుల్ = మెరుపులు; = చెలిమిచేయ - చెలిమి = స్నేహము; చేయన్ = చేస్తుండగ; లక్ష్మీసమాయుక్త - లక్ష్మీ = లక్ష్మీదేవితో; సమాయుక్త = కూడిఉన్న; లలితవక్షంబున - లలిత = అందమైన; వక్షంబున = వక్షస్థలమున; వైజయంతీప్రభల్ - వైజయంతీ = వైజయంతిమాల; ప్రభల్ = కాంతులు; వన్నెచూప = ప్రకాశిస్తుండగ; హాటకరత్నకిరీటకోటిప్రభల్ - హాటక = బంగారపు; రత్న = రత్నములు తాపిన; కిరీట = కిరీటము యొక్క; కోటి = అతిశయిస్తున్న; ప్రభల్ = కాంతులు; బాలార్కరుచులతో - బాల = ఉదయిస్తున్న; అర్క = సూర్యుని; రుచుల = కాంతుల; తోన్ = తో; మేలమాడ = పరిహాసమాడ.

4-163.1-| లలితనీలాభ్రరుచిఁగుంతలములుదనరఁబ్రవిమలాత్మీయ - లలిత = అందమైన; నీల = నల్లని; అభ్ర = మేఘముల; రుచిన్ = కాంతులతో; కుంతలములు = ముంగురులు; తనరన్ = అతిశయించ; ప్రవిమల = మిక్కిలినిర్మలమైన; ఆత్మీయ = స్వంత; దేహజప్రభ - దేహజ = శరీరమునుండి జనించు; ప్రభ = కాంతి; సరోజభవ = బ్రహ్మదేవుడు {సరోజభవ - సరోజము (పద్మము)న భవ (జనించినవాడు) బ్రహ్మదేవుడు}; భవామరముఖ్యుల - భవా = శివుడు మొదలగు; అమర = దేవ; ముఖ్యుల = ప్రముఖుల; ప్రభలుమాపనఖిలలోకైకగురుఁడు - ప్రభలు = కాంతులు; మాపన్ = తగ్గింపజేయగ; అఖిలలోకైకగురుడు = విష్ణువు {అఖిలలోకైకగురుడు - సమస్తమైన లోకములకు ఒకడేయైన పెద్ద , హరి}; నారాయణుండు - నారయణుండు = విష్ణువు {నారాయణుడు - నారములు (నీటి) యందు వసించువాడు, హరి}.

4-164-| సలలిత = అందమైన; శంఖ = శంఖము; చక్ర = చక్రము; జలజాత = పద్మము; గదా = గద; శర = విల్లు; చాప = బాణము; ఖడ్గ = ఖడ్గములయొక్క; నిర్మలరుచులున్ - నిర్మల = నిర్మలమైన; రుచులున్ = కాంతులు; సువర్ణరుచిమన్మణికంకణముద్రికాప్రభావళులునుదేజరిల్లు - సువర్ణ = బంగారు; రుచిమత్ = ప్రకాశవంతమైన; మణి = రత్నములు తాపిన; కంకణ = చేతికి ధరించు కంకణములు; ముద్రికా = ఉంగరముల; ప్రభా = కాంతుల; ఆవళులును = పుంజములు; తేజరిల్లు = విలసిల్లు; భుజవర్గమనర్గళకాంతియుక్తమై - భుజ = భుజముల; వర్గము = సమూహము; అనర్గళ = సాటిలేని; కాంతి = కాంతులతో; యుక్తము = కూడినది; ఐ = అయ్యి; విలసిత = అందమగు, పుష్పించిన; కర్ణికారపృథివీరుహముంబురుడింపఁబిట్టుగన్ - కర్ణికార = కొండగోగు; పృథివీరుహమున్ = చెట్టును; పురుడింపన్ = పోలియుండెను; బిట్టుగన్ = అధికముగ.

4-165-| సరసోదారసమంచిత - సరస = సరసమైన; ఉదార = ఔదార్యముతో; సమంచిత = చక్కగకూడిన; దరహాసవిలోకనములఁదగ - దరహాస = చిరునవ్వుల; విలోకనములన్ = చూపులు; తగన్ = తగి; లోకములం బరితోషమునొందించుచుఁబరమోత్సవమొప్ప - లోకములన్ = లోకములను; పరితోషమున్ = సంతోషమును; ఒందించుచున్ = కలిగిస్తూ; పరమ = అత్యధికమైన; ఉత్సవము = వైభవము; ఒప్పన్ = ఒప్పియుండగ; = విశ్వబంధుండగుచున్ - విశ్వబంధుండు = విశ్వమునకు బంధువు; అగుచున్ = అవుతూ.

4-166-| మఱియును = ఇంకనూ; రాజహంసరుచిమద్భ్రమణీకృత - రాజహంస = రాజహంస వలె; రుచిమత్ = మెరుస్తూ; భ్రమణీకృత = తిరుగుతున్న; తాలవృంతచామరములు - తాలవృంత = తాటియాకు; చామరములు = విసనకర్రలు; వీవఁగా - వీవగా = వీస్తుండగ; దివిజమానినులచ్ఛసుధామరీచివిస్ఫురణ - దివిజ = దేవతా; మానినులు = స్త్రీలు; అచ్ఛ = స్వచ్ఛమైన; సుధా = చంద్రుని; మరీచి = వెన్నెలలా; విస్ఫురణన్ = మెరుస్తున్న; సితాతపత్రరుచిపుంజము - సిత = తెల్లని; అతపత్ర = గొడుగు; రుచి = కాంతుల; పుంజము = సమూహము; దిక్కులఁబిక్కటిల్లఁగాఁగరివరదుండు - దిక్కులన్ = దిక్కులమ్మట; పిక్కటిల్లగ = నిండగ; కరివరదుండు = విష్ణుమూర్తి {కరివరదుడు - కరి (గజేంద్రుని)కి వరదుడు (వరము ప్రసాదించినవాడు), హరి}; వచ్చె - వచ్చెన్ = వచ్చెను; సుభగస్తుతివర్ణసుపర్ణయానుఁడై - సుభగ = సౌభాగ్యకరమైన; స్తుతి = స్తుతుల, చక్కటి; వర్ణ = వర్ణింపబడు, రంగుకల; సుపర్ణ = గరుత్మంతునిపై {సుపర్ణుడు - సు (మంచి) పర్ణుడు (రెక్కలుకలవాడు) గరుత్మంతుడు}; యానుడు = విహరించువాడు; ఐ = అయ్యి.

4-167-| ఘనరుచినట్లు - ఘన = గొప్ప; రుచిన్ = విధముగ; అట్లు = అలా; వచ్చిన = రాగా; వికారవిదూరు - వికారవిదూరున్ = నారాయణునిని {వికారవిదూరుడు - వికారములు మిక్కిలి దూరముగ ఉంచువాడు , విష్ణువు}; ముకుందుఁజూచి - ముకుందున్ = నారాయణునిని; చూచి = చూసి; బోరననరవిందనందన - బోరన = వేగముగ; అరవిందనందన = బ్రహ్మదేవుడు {అరవిందనందన - అరవిందము (పద్మము) నందనుడు (పుత్రుడు) , బ్రహ్మదేవుడు}; పురందరచంద్రకళాధరామృతాశనముఖులర్థి - పురందర = ఇంద్రుడు; చంద్రకళాధర = శివుడు {చంద్రకళాధర - చంద్రవంకను ధరించినవాడు, శివుడు}; అమృతాశన = దేవతా {అమృతాశనులు - అమృతము అశన (తినువారు) దేవతలు }; ముఖులు = ప్రముఖులు; అర్థిన్ = కోరి; లేచి = నిలబడి; యతి - అతి = మిక్కిలి; సంభ్రమమొప్ప - సంభ్రమము = ఉత్సాహము; ఒప్పన్ = ఒప్పియుండగ; నమోనమోదయాపననిధయే - నమః = నమస్కారము; నమః = నమస్కారము; దయాపననిధయే = కృపకు సముద్రమైనవాడ; యటంచుననివారణ - అటంచున్ = అంటూ; అనివారణన్ = అడ్డులేని విధముగ; మ్రొక్కిరి = నమస్కరించిరి; భక్తియుక్తులై - భక్తి = భక్తితో; యుక్తులు = కూడినవారు; ఐ = అయ్యి.

4-168-| అట్లు = ఆ విధముగ; కృతప్రణాములైన - కృత = చేసిన; ప్రణాములు = నమస్కరించినవారు; ఐ = అయ్యి; యనంతరంబ - అనంతరంబ = తరువాత.

4-169-| ఆ = ఆ; నళినాయతాక్షుని = నారాయణునిని {నళినాయతాక్షుడు - నళిని (కమలముల) ఆయత (వలె విశాలమైన) అక్షుడు (కన్నులు కలవాడు) , విష్ణువు}; యనంతపరాక్రమదుర్నిరీక్ష్యతేజోనిహతస్వదీప్తులగుచున్నుతిసేయనశక్తులై - అనంత = అనంతమైన; పరాక్రమ = పరాక్రమములు; దుర్నిరీక్ష్య = చూచుటకు వీలుకాని; తేజస్ = తేజస్సుచేత; నిహత = బాగా కొట్టబడిన; స్వ = తమ; దీప్తిలు = కాంతులు కలవారు; అగుచున్ = అవుతూ; నుతి = స్తుతులు; చేయన్ = చేయుటకు; అశక్తులు = శక్తిలేనివారు; ఐ = అయ్యి; భయగ్లాని - భయ = భయము; గ్లాని = దౌర్బల్యములను; వహించి = చెంది; బాష్పములుగ్రమ్మఁగ - బాష్పములు = కన్నీరు; క్రమ్మగ = కమ్ముకొనగ; గద్గదకంఠులై - గద్గద = బొంగురుపోయిన; కంఠులు = కంఠములు కలవారు; ఐ = అయ్యి; తనుల్ = దేహములు; ప్రూనుపడంగనవ్విభుని - ప్రూనుపడంగ = నిశ్చేష్టితములుకాగ; ఆ = ఆ; విభున్ = ప్రభువు; మన్ననఁగైకొని - మన్ననన్ = అనుగ్రహములను; కైకొని = స్వీకరించి; యెట్టకేలకున్ - ఎట్టకేలకున్ = చివరికి.

4-170-| నిటలతటఘటితకరపుటులై - నిటలతట = నుదిటిపై; ఘటిత = హత్తించిన; కరపుటులు = జోడించినచేతులు కలవారు; ఐ = అయ్యి; యమ్మహాత్ముని - ఆ = ఆ; మహాత్ముని = మహాత్ముని; యపారమహిమంబెఱిఁగి - అపార = అంతులేని; మహిమన్ = మహిమను; ఎఱిగి = తెలిసి; నుతియింప = స్తుతించుటకు; శక్తులుగాక - శక్తులు = సామర్థ్యముల కలవారు; కాక = కాకపోయి; యుండియుఁగృతానుగ్రహవిగ్రహుండగుటంజేసి - ఉండియున్ = ఉండినప్పటికిని; కృత = చేసిన; అనుగ్రహ = అనుగ్రహముల; విగ్రహుండు = విస్తారముగ కలవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; తమతమ = ఎవరికివారు వారి; మతులకు - మతుల్ = మనసున; కున్ = కు; గోచరించిన = కనిపించిన; కొలంది = వరకు; నుతియింపఁదొడంగిరి - నుతియింపన్ = స్తుతియింప; తొడగిరి = మొదలిడిరి; అందు - అందున్ = వారిలో; గృహీతంబులగు - గృహీతంబులు = స్వీకరించిన; అగు = అయిన; పూజాద్యుపచారంబులుగలిగి - పూజ = పూజ; ఆది = మొదలగు; ఉపచారంబులు = సేవలు; కలిగి = కలిగుండి; బ్రహ్మాదులకు - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులు = మొదలైనవారి; కున్ = కి; జనకుండును = తండ్రి, సృష్టికారణుండు; సునంద = సునందుడు; నందాది - నంద = నందుడు; ఆది = మొదలైన; పరమభాగవతజనసేవితుండును - పరమ = అత్యుత్తమ; భాగవత = బాగవతులచే; సేవితుండును = సేవింపబడువాడు; యజ్ఞేశ్వరుండుననగు - యజ్ఞ = యజ్ఞములకు; ఈశ్వరుండు = ప్రభువును; అగు = అయిన; భగవంతుని = విష్ణుమూర్తిని; శరణ్యునింగాఁదలంచి - శరణ్యునిన్ = శరణువేడదగినవాడు; కాన్ = అగునట్లు; తలంచి = అనుకొని; దక్షుండిట్లనియె - దక్షుండు = దక్షుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; దేవా = భగవంతుడా; నీవుస్వస్వరూపంబునందున్నయప్పుడుపరతంబులుగాని - నీవు = నీవు; స్వ = స్వంత; స్వరూపంబున్ = స్వరూపములో; ఉన్నయప్పుడు = ఉన్నప్పుడు; ఉపరతంబులు = ఉడిగినవి; కాని = కానట్టి; రాగాద్యఖిలబుద్ధ్యవస్థలచే - రాగ = రాగము; ఆది = మొదలైన; అఖిల = సమస్తమైన; బుద్ధి = బుద్ధి యొక్క; అవస్థల = స్థితులు; చే = చేతను; విముక్తుండవునునద్వితీయుండవునుజిద్రూపకుండవును - విముక్తుండవును = విడువబడినవాడవు; అద్వితీయుండవును = సాటిలేనివాడవు; చిద్రూపకుండవును = చైతన్యస్వరూపుడవు; భయరహితుండవునునై - భయ = భయము; విరహితుండవును = అసలులేనివాడవు; ఐ = అయ్యి; మాయందిరస్కరించి - మాయన్ = మాయను;

తిరస్కరించి = తిరస్కరించి; మఱియునా - మఱియును = ఇంకను; ఆ = ఆ; మాయననుసరించుచు - మాయను = మాయను; అనుసరించుచు = అనుసరిస్తూ; లీలామానుషరూపంబులనంగీకరించి - లీలా = లీలగాధరించిన; మానుష = మానవుల; రూపంబులనన్ = రూపములను; అంగీకరించి = స్వీకరించి; స్వతంత్రుండవయ్యును - స్వతంత్రుడవు = స్వతంత్రుడవు; అయ్యును = అయినప్పటికిని; మాయాపరతంత్రుడపై - మాయా = మయకు; పరతంత్రుడవు = లొంగినవాడవు; ఐ = అయ్యి; రాగాది - రాగ = రాగము; ఆది = మొదలైనవానితో; యుక్తుండునుంబోలె - యుక్తుండవున్ = కూడినవాని; పోలెన్ = వలె; రామకృష్ణాద్యవతారంబులఁగానంబడుచుందువు - రామ = రాముడు; కృష్ణ = కృష్ణుడు; ఆది = మొదలగు; అవతారంబులన్ = వతారములలో; కానంబడుచున్ = కనబడుతూ; ఉందువు = ఉండెదవు; కావుననీ - కావున = అందుచేత; ఈ = ఈ; లోకంబులకు - లోకంబులు = లోకముల; కున్ = కు; నీవ = నీవే; యీశ్వరుండవనియునితరులైన - ఈశ్వరుండవు = ప్రభువు; అనియు = అని; ఇతరులు = మిగతావారు; ఐన = అయిన; బ్రహ్మరుద్రాదులు - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్ర = శివుడు; ఆదులు = మొదలైనవారు; భవన్మాయావిభూతులగుటంజేసి - భవత్ = నీ యొక్క; మాయా = మాయ యొక్క; విభూతులు = వైభవములు, జనించినవారు; అగుటన్ = అగుట; చేసి = వలన; లోకంబులకునీశ్వరులుగారనియును - లొకంబుల్ = లోకముల; కున్ = కు; ఈశ్వరులు = ప్రభువులు; కారు = కారు; అనియును = అని; భేదదృష్టిగలనన్ను - భేద = వైవనస్య; దృష్టి = దృక్పదము; కల = కల; నన్ను = నన్ను; రక్షింపుము = కాపాడుము; ఈ = ఈ; విశ్వకారణులైన - విశ్వ = విశ్వమునకు; కారణులు = హేతువులు; ఐన = అయిన; ఫాలలోచనుండును = శివుడు {ఫాలలోచనుడు - ఫాలము (నుదురు) యందు లోచనుండు (కన్నులు కలవాడు) , శివుడు}; బ్రహ్మయు - బ్రహ్మయున్ = బ్రహ్మదేవుడు; దిక్పాలురును = దిక్పాలకులును {దిక్పాలకులు - అష్టదిక్పాలకులు - 1 ఇంద్రుడు తూర్పు దిక్కునకు 2 అగ్ని ఆగ్నేయ దిక్కునకు 3 యముడు దక్షిణ దిక్కునకు 4 నిరృతి నైఋతి దిక్కునకు 5 వరుణుచు పడమటి దిక్కునకు 6 వాయువు వాయవ్య దిక్కునకు 7 కుబేరుడు ఉత్తర దిక్కునకు 8 ఈశానుడు ఈశాన్య దిక్కునకు పరిపాలకులు }; సకల = సమస్తమైన; చరాచర - చర = చలనము కల; అచర = చలనము లేని; జంతువులును = జీవులును; నీవ = నీవే; భవద్వ్యతిరిక్తంబు - భవత్ = నీకంటె; వ్యతిరిక్తంబు = వేరైనది; జగంబున - జగంబునన్ = లోకమున; లేదని - లేదు = లేదు; అని = అని; విన్నవించినందదనంతరంబ - విన్నవించిన = మనవిచేసిన; తదనంతరంబ = తరువాత; ఋత్విగ్గణంబులిట్లనిరి - ఋత్విక్ = ఋత్విక్కుల; గణంబులు = సమూహములు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

4-171-| వామదేవుని = నందీశ్వరుని; శాపవశమునఁజేసి - శాప = శాపమునకు; వశమునన్ = లొంగుట; చేసి = వలన; కర్మానువర్తులము - కర్మ = కర్మల; అనువర్తులము = అనుసరించువారము; మేమైనకతన - మేము = మేము; ఐన = అయిన; కతన = కారణముచేత; బలసి = అతిశయించి; వేదప్రతిపాద్యధర్మోపలక్ష్యంబైనయట్టి - వేద = వేదమునందు; ప్రతిపాద్య = ప్రతిపాదింపబడిన; ధర్మ = ధర్మముచే; ఉపలక్ష్యంబు = గుర్తింపదగినది; ఐనట్టి = అయినటువంటి; మఖంబునందు - మఖంబున్ = యజ్ఞము; అందున్ = లో; దీపింపనింద్రాది - దీపింపన్ = ప్రకాశించగ; ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మొదలైన; దేవతాకలితరూపవ్యాజమునఁబొంది - దేవతా = దేవతలతో; కలిత = కూడిన; రూప = రూపముల; వ్యాజమునన్ = మిషతో; పొంది = పొంది; పరఁగ - పరగ = ప్రవర్తిల్లు; నిన్ను = నిన్ను; యజ్ఞస్వరూపుండవని - యజ్ఞ =

యజ్ఞముయొక్క; స్వరూపుండవు = స్వరూపుడవు; అని = అని; కాని = కాని; కేవలనిర్గుణుండవు - కేవల = కేవలము; నిర్గుణుండవు = త్రిగుణములునులేనివాడవు; నిత్యనిర్మలుఁడవునరయనవద్యమూర్తివి - నిత్యనిర్మలుడవు = శాశ్వతమువిమలమైనవాడవు; అరయన్ = తరచిచూసిన; అనవద్యమూర్తివి = వంకపెట్టరానివాడవు.

4-171.1-| యైన - ఐన = అయిన; నీదు = నీయొక్క; లలిత = చక్కటి; తత్త్వస్వరూపంబుఁదెలియఁజాలమయ్య - తత్త్వ = తత్త్వముయొక్క; స్వరూపంబున్ = స్వరూపమును; తెలియజాలన్ = తెలిసికోలేను; అయ్య = తండ్రి; మాధవ = విష్ణుమూర్తి {మాధవ - మనసును రంజింపజేయువాడు, విష్ణువు}; గోవింద = విష్ణుమూర్తి {గోవింద - గో (ఆవులకు, జీవులకు) విందుడు, పాలించువాడు, విష్ణువు}; హరి = విష్ణుమూర్తి; ముకుంద = విష్ణుమూర్తి; చిన్మయాకార = విష్ణుమూర్తి {చిన్మయాకార - చిత్ (చైతన్యముతో) మయ (కూడిన) ఆకార (స్వరూపము కలవాడు), విష్ణువు}; నిత్యలక్ష్మీవిహార = విష్ణుమూర్తి {నిత్యలక్ష్మీవిహార - నిత్యమును లక్ష్మి (లక్ష్మీదేవితో, సంపదలలో) విహరించువాడు, విష్ణువు}.

4-172-| సదస్యులిట్లనిరి - సదస్యులు = సభ్యులు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-173-| శోకదావాగ్నిశిఖాకులితంబు - శోక = దుఃఖము అనెడి; దావాగ్ని = కారుచిచ్చు; శిఖ = మంటలు; ఆకులితంబున్ = చీకాకులుకలిగినది; పృథుక్లేశఘనదుర్గదుర్గమంబు - పృథు = పెద్ద; క్లేశ = చిక్కులు అనెడి; ఘన = గొప్ప; దుర్గ = దుర్గములతో; దుర్గమంబు = దాటరానిది; = దండధరక్రూరకుండలిశ్లిష్టంబు - దండధర = యముడు అనెడి ; క్రూర = క్రూరమైన; కుండలి = సర్పములచే; శ్లిష్టంబు = చుట్టుముట్టబడినది; పాపకర్మవ్యాఘ్రపరివృతంబు - పాప = పాపపు; కర్మ = కర్మములు అనెడి; వ్యాఘ్ర = పెద్దపులులుచే; పరివృతంబు = ఆక్రమించబడినది; గురుసుఖదుఃఖకాకోలపూరితగర్తమగుచుననాశ్రయమైనయట్టి - గురు = పెద్ద; సుఖ = సుఖములు; దుఃఖ = దుఃఖములు అనెడి; కాకోల = కాకోలవిషముతో; పూరిత = నిండిన; గర్తము = గొయ్యి; అగుచున్ = అవుతూ; అనాశ్రయము = ఆశ్రయములేనిది; ఐన = అయిన; అట్టి = అటువంటి; = సంసారమార్గసంచారులై - సంసార = సంసారపు; మార్గ = మార్గమున; సంచారులు = సంచరించువారు; ఐ = అయ్యి; మృగతృష్ణికలఁబోలు - మృగతృష్టికలన్ = ఎడమావులను; పోలు = పోలెడి; విషయసంఘమునహమ్మమేతిహేతుక - విషయ = ఇంద్రియలక్ష్యాంశములు; సంఘమున్ = సమూహమును; అహం = నేను; మమ = నాది; ఇతి = అనెడి; హేతుక = కారణములు కలిగిన.

4-173.1-| దేహనికేతనములునయి - దేహ = శరీరములు అనెడి; నికేతనములున్ = నివాసములు; అయి = అయ్యి; మహాభారవహులైనయట్టి - మహా = పెద్ద; భార = బరువులను; ఆవహులు = మోయువారు; ఐన = అయిన; అట్టి = అటువంటి; మూఢజనములేనాఁట - మూఢ = మూర్ఖులైన; జనములు = వారు; ఏనాట = ఏసమయమున; మీ = మీ యొక్క; పదాబ్జములుగానఁజాలువారలు - పద = పాదములు అనెడి; అబ్జములు = పద్మములు; కానన్ = దర్శించుటకు; చాలువారలు = సమర్థులు; భక్తప్రసన్న = నారాయణ {భక్తప్రసన్న - భక్తులకు అనుగ్రహము కలవాడు , విష్ణువు}; దేవ = నారాయణ.

4-174-| రుద్రుండిట్లనియె - రుద్రుండు = శివుడు; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-175-| వరద = నారాయణ {వరదుడు - వరములను దుడు (ఇచ్చువాడు) , విష్ణువు}; నిరీహాయోగిజనవర్గసుపూజిత = కోరికలులేని {నిరీహాయోగిజనవర్గసుపూజితుడు - నిర్ (లేని) ఈహ (కోరికలు కల) యోగి (యోగులైన) జన (వారి) వర్గ (సమూహము)చే పూజితుడు, విష్ణువు}; నీ = నీ యొక్క; పదాబ్జముల్ - పద = పాదములు అనెడి ; అబ్జములు = పద్మములు; నిరతమునంతరంగముననిల్పి - నిరతము = ఎల్లప్పుడు; అంతరంగమునన్ = హృదయమున; నిల్పి = ధరించి; భవత్సదనుగ్రహాదిక - భవత్ = నీ యొక్క; సత్ = మంచి; అనుగ్రహ = అనుగ్రహము; ఆదిక = మొదలగు వాని; స్ఫురణఁదనర్చు - స్ఫురణన్ = స్ఫురణతో; తనర్చు = అతిశయించు; నన్నునతిమూఢులవిద్యులు - నన్ను = నన్ను; అతి = మిక్కిలి; మూఢులు = మూర్ఖులు; అవిద్యులు = అవిద్య కలవారు; మున్నమంగళావరణుఁడటంచుఁబల్కిన - మున్న = ముందు; మంగళ = శుభములను; ఆవరణుడు = ఇచ్చువాడు; అటంచున్ = అంటూ; పల్కిన = అంటుంటే; భవన్మతి - భవత్ = నిన్ను స్మరించెడి; మతిన్ = మనసుతో; నే - నేన్ = నేను; గణియింపనచ్యుతా - గణియింపన్ = ఎంచను; అచ్యుత = నారాయణ {అచ్యుత - చ్యుతము (పతనము)లేనివాడు, విష్ణువు}.

4-176-| భృగుండిట్లనియె - భృగుండు = భృగువు; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-177-| అరవిందోదర = నారాయణ {అరవిందోదర - అరవిందము (పద్మము) ఉదరమున కలవాడు , విష్ణువు}; తావకీన ఘనమాయామోహితస్వాంతులై - తావకీన = నీ యొక్క; ఘన = గొప్ప; మాయ = మాయచే; మోహిత = మోహములో పడిన; స్వాంతులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; పరమంబైన - పరమంబు = గొప్పది; ఐన = అయిన; భవన్మహామహిమముంబాటించి - భవత్ = నీయొక్క; మహా = గొప్ప; మహిమమున్ = మహిమమును; పాటించి = విచారించియు; కానంగనోపరు - కానంగన్ = తెలిసికొన; ఓపరు = సమర్థులుకారు; బ్రహ్మాది - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగు; శరీరులజ్ఞులయి - శరీరులు = దేహములు కలవారు; అజ్ఞులు = అజ్ఞానులు; అయి = అయ్యి; యో - ఓ = ఓ; పద్మాక్ష = నారయణ {పద్మాక్ష - పద్మములవంటి కన్నులు కలవాడు , విష్ణువు}; భక్తార్తిసంహారణాలోకన = నారాయణ {భక్తార్తిసంహరణాలోకన - భక్తుల ఆర్తి (బాధలను) సంహరణ (నాశము) చేయుటకు ఆలోకన (చూసెడివాడు) , విష్ణువు}; నన్నుఁగావఁదగు - నన్ను = నన్ను; కావదగు = కాపాడుము; నిత్యానందసంధాయివై – నిత్యానందసంధాయివి = నారాయణుడవు {నిత్యానందసంధాయి - నిత్యమైన ఆనందమును కూర్చెడివాడు, విష్ణువు}; ఐ = అయ్యి.

4-178-| బ్రహ్మ = బ్రహ్మదేవుడు; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-179-| తవిలి = పూని; పదార్థభేదగ్రాహకములైన - పదార్థ = పదార్థముల; భేద = భేదములను; గ్రాహకములు = గ్రహించగలవి; ఐన = అయిన; చక్షురింద్రియముల - చక్షురింద్రియములు = కన్నులు; సరవిఁజూడఁగలుగు - సరవిన్ = క్రమముగ; చూడగలుగు = చూడగలుగు; నీరూపంబుగడఁగి - నీ = నీ యొక్క; రూపంబున్ = రూపమును; కడగి = పూని;

మాయామయంబగునసద్వ్యతిరిక్తమగుచు - మాయా = మాయతో; మయంబున్ = నిండినది; అసత్ = అసత్యమునకు; వ్యతిరేకము = కానిది; అగుచున్ = అవుతూ; మఱియు - మఱియున్ = ఇంకను; జ్ఞానార్థకారణసత్త్వాదిగుణముల కాశ్రయభూతమై - జ్ఞాన = జ్ఞానము యొక్క ; అర్థ = ప్రయోజనములకు; కారణ = కారణమైన; సత్త్వాది = సత్త్వము మొదలు {సత్త్వాది - సత్త్వ రజస్తమో గుణములు అనెడి త్రిగుణములు}; గుణముల్ = గుణముల; కున్ = కు; ఆశ్రయభూతము = ఆధారము; ఐ = అయ్యి; యలరుచున్న - అలరుచున్న = విలసిల్లుతున్న; నిరుపమాకారంబు - నిరుపమ = పోల్చదగినవి ఏమిలేని; ఆకారంబున్ = ఆకారము; నీకు - నీకున్ = నీకు; విలక్షణమై - విలక్షణము = ప్రత్యేకత; ఐ = అయ్యి; యుండుననుచునేనాత్మఁదలఁతు - ఉండున్ = ఉండును; అనుచున్ = అంటూ; నేను = నేను; ఆత్మన్ = మనసులో; తలతున్ = అనుకొనెదను.

4-179.1-| నిర్వికార = నారాయణ {నిర్వికార - మార్పులు లేని వాడు, విష్ణువు}; నిరంజన = నారాయణ {నిరంజన - కంటికి పొరలులేనివాడు, విష్ణువు}; నిష్కళంక = నారాయణ {నిష్కళంక, కళంకములు లేనివాడు, విష్ణువు}; నిరతిశయ = నారాయణ {నిరతిశయ - మించినది లేనివాడు, విష్ణువు}; నిష్క్రియారంభ = నారాయణ {నిష్క్రియారంభ - క్రియలందు సంకల్పములు లేనివాడు, విష్ణువు}; నిర్మలాత్మ = నారాయణ {నిర్మలాత్మ - పరిశుద్ధమైన ఆత్మ కలవాడు , విష్ణువు}; విశ్వసంబోధ్య = నారాయణ {విశ్వసంబోధ్య - విశ్వ (లోకమునకు) సంబోధ్య (మేల్కొలుపువాడు), విష్ణువు}; నిరవద్య = నారాయణ {నిరవద్య - వంకలు పెట్టుటకురానివాడు, విష్ణువు}; వేదవేద్య = నారాయణ {వేదవేద్య - వేదములచే వేద్య (తెలియువాడు) , విష్ణువు}; ప్రవిమలానంద = నారాయణ {ప్రవిమలానంద - మిక్కిలి నిర్మలమైన ఆనందమైనవాడు , విష్ణువు}; సంసారభయవిదూర = నారాయణ {సంసారభయవిదూర - సంసారము యొక్క భయమును బాగా దూరముచేయువాడు విష్ణువు}.

4-180-| ఇంద్రుఁడిట్లనియె - ఇంద్రుడు = ఇంద్రుడు; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-181-| దితిసంతానవినాశసాధనసముద్దీప్తాష్టబాహాసమన్వితమై - దితి = దితి యొక్క; సంతాన = సంతానమునకు; వినాశ = వినాశనముచేయుటకు; సాధన = సాధనములు, ఆయుధములతో; సమ = చక్కగా; ఉద్దీప్త = ప్రకాశిస్తున్న; అష్ట = ఎనిమిది (8); బాహా = చేతులతో; సమ = చక్కగా; ఆన్వితము = కూడినది; ఐ = అయ్యి; యోగిమనోనురాగ - యోగి = యోగుల; మనసు = మనసులందలి; అనురాగ = కూరిమికి; పదమై - పదము = ఆస్థానము; ఐ = అయ్యి; వెల్గొందు = ప్రకాశించెడి; నీ = నీ యొక్క; దేహమాయతమైనట్టి - దేహము = దేహము; ఆయతము = విస్తారము; ఐనట్టి = అయినట్టి; ప్రపంచముంబలెను - ప్రపంచమున్ = లోకము; వలెను = వలె; మిథ్యాభూతముంగామి - మిథ్యాభూతంబు = అసత్యమైనది; కామిన్ = కాపోవుట వలన; శాశ్వతముంగా - శాశ్వతమున్ = శాశ్వతమైనది; కాన్ = అగునట్లు; మదిలోఁదలంతు - మది = మనసు; లోన్ = లో; తలంతున్ = అనుకొనెదను; హరి = నారాయణ; దేవా = నారాయణ; దైవచూడామణీ = నారాయణ {దైవచూడామణి - దైవములలో శిరోమణి వంటివాడు, విష్ణువు}.

4-182-| ఋత్విక్పత్నులిట్లనిరి - ఋత్విక్ = ఋత్విక్కుల; పత్నులు = భార్యలు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-183-| **కడఁగి** - కడగి = పూని; **భవత్పాదార్చనకుఁగానిటు** - భవత్ = నీ యొక్క; పద = పాదములు; అర్చన = పూజ; కున్ = కు; కాన్ = అగునట్లు; ఇటు = ఈవిధముగ; **దక్షునిచే** - దక్షుని = దక్షుని; చేన్ = చేత; **రచింపఁగాఁబడి** - రచింపగాబడి = ఏర్పరుపబడి; **శితికంఠరోషమున** - శితికంఠ = శివుని {శితికంఠుడు - శితి (నల్లని) కంఠుడు (కంఠముకలవాడు), శివుడు}; రోషమునన్ = క్రోధముచే; **భస్మమునొంది** - భస్మమున్ = కాలిబూడిద; ఒంది = అయ్యి; **పరేతభూమి** - పరేత = శ్మశాన; భూమి = భూమి; **యై** - ఐ = అయ్యి; చెడి = చెడిపోయి; కడు = మిక్కిలి; **శాంతమేధమునఁజెన్నఱియున్న** - శాంత = ఆగిపోయిన; మేధమునన్ = బలులుతో; చెన్నఱి = కళా విహీనమై; ఉన్న = ఉన్నట్టి; **మఖంబుఁజూడుమేర్పడ** - మఖంబున్ = యజ్ఞమును; చూడుము = చూడుము; ఏర్పడ = ఏర్పడునట్లు; **జలజాభనేత్రములఁబావనమైవిలసిల్లునచ్యుతా** - జలజ = పద్మములు; అభ = వంటి; నేత్రములన్ = కన్నులతో; పావనము = పవిత్రము; ఐ = అయ్యి; విలసిల్లున్ = విలసిల్లును; అచ్యుత = నారాయణ.

4-184-| **ఋషులిట్లనిరి** - ఋషులు = ఋషులు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-185-| అనఘా = పుణ్యుడ; మాధవ = హరి; నీవు = నీవు; **మావలెనె** - మా = మా; వలెనె = లానే; **కర్మారంభివై** - కర్మా = కర్మను; ఆరంభివి = సంకల్పించెడివాడవు; ఐ = అయ్యి; **యుండియున్** - ఉండియున్ = ఉన్నప్పటికిని; విను = వినుము; **తత్కర్మఫలంబునొందవితరుల్** - తత్ = ఆ; కర్మ = కర్మ యొక్క; ఫలంబున్ = ఫలితమును; ఒందవు = పొందవు; ఇతరుల్ = ఇతరులు; విశ్వంబునన్ = లోకమున; **భూతికై** - భూతి = ఐశ్వర్యము; కై = కోసము; **యనయంబున్** - అనయంబున్ = ఎల్లప్పుడు; **భజియించునిందిరగరంబర్థిన్** - భజియించు = పూజించు; ఇందిర = లక్ష్మీదేవి; కరంబున్ = మిక్కిలిగ; అర్థిన్ = కోరి; **నినుంజేరఁగైకొనవేమందుము** - నినున్ = నిన్ను; చేరన్ = చేరగ; కైకొనవు = చేపట్టవు; ఏమి = ఏమి; అందుము = అనెదము; నీ = నీ యొక్క; **చరిత్రమునకున్** - చరిత్రమున్ = వర్తనమున; కున్ = కు; గోవింద = నారాయణ; **పద్మోదరా** - పద్మోదర = నారాయణ.

4-186-| **సిద్ధులిట్లనిరి** - సిద్ధులు = సిద్ధులు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-187-| హరి = నారాయణ; **భవదుఃఖభీషణదవానలదగ్ధతృషార్తమన్మనోద్విరదము** - భవ = సంసారమునందలి; దుఃఖ = దుఃఖము అనెడి; భీషణ = భయంకరమైన; దవానల = కార్చిచ్చుచే; దగ్ధ = కాలి; తృష = దప్పిక; ఆర్త = బాధపడిన; మత్ = నా యొక్క; మనస్ = మనసు అనెడి; ద్విరదము = ఏనుగు; **శోభితంబునుబవిత్రమునైన** - శోభితంబున్ = శోభిల్లుతున్నది; పవిత్రమున్ = పవిత్రము; ఐన = అయిన; **భవత్కథాసుధా** - భవత్ = నీ యొక్క; కథా = కథలు అనెడి; సుధా = అమృతపు; **సరిదవగాహనంబునను** - సరిత్ = ప్రవాహములో; అవగాహనంబునను = స్నానముచేయుట వలన; **సంసృతితాపము** - సంసృతి = సంసార; తాపమున్ = బాధను; వాసి = పోగొట్టుకొని; క్రమ్మఱందిరుగదు = మరలిరాదు; **బ్రహ్మముంగనిన** - బ్రహ్మమున్ = పరబ్రహ్మమును; కనిన = దర్శించిన; **ధీరునిభంగిఁబయోరుహోదరా** - ధీరుని =

విద్వాంసుని; భంగిన్ = వలెను; పయోరుహోదరా = నారాయణ {పయోరుహోదరుడు - పయోరుహము (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}.

4-188-| యజమాని = యజమానుని భార్య; యగు - అగు = అయిన; ప్రసూతి = ప్రసూతి; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-189-| కరచరణాదికాంగములుగల్గియు - కర = చేతులు; చరణ = కాళ్ళు; ఆది = మొదలైన; అంగములు = అవయవములు; కల్గియు = ఉండియు; మస్తములేని - మస్తము = తల; లేని = లేని; మొండెముంబరువడి నొప్పకున్నగతిఁబంకజలోచన - మొండెమున్ = మొండెము; పరువడి = చక్కగా; ఒప్పకున్న = శోభిల్లకున్న; గతిన్ = విధముగ; పంకజలోచన = నారాయణ {పంకజలోచన - పద్మములవంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; నీవు = నీవు; లేని = లేని; యధ్వరము - అధ్వరము = యజ్ఞము; ప్రయాజులంగలిగి - ప్రయాజులన్ = యజ్ఞపరికరములను; కలిగి = కలిగున్నప్పటికిని; తద్దయునొప్పకయున్నదీ - తద్దయున్ = తథ్యము; ఒప్పక = శోభలేక; ఉన్నది = ఉన్నది; ఈ = ఈ; యెడన్ - ఎడన్ = సమయమునందు; హరి = నారాయణ; యిటు - ఇటు = ఈవిధముగ; నీదు = నీయొక్క; రాక = వచ్చుట; శుభమయ్యె - శుభము = మంచిది; అయ్యెన్ = అయినది; రమాధిప = నారాయణ {రమాధిప - రమ (లక్ష్మీదేవి) యొక్క అధిప (భర్త), విష్ణువు}; మమ్ముఁగావవే - మమ్మున్ = మమ్ములను; కావవే = రక్షింపుము.

4-190-| లోకపాలకులిట్లనిరి - లోకపాలకులు = లోకపాలకులు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-191-| దేవాదిదేవ - దేవాధిదేవ = నారాయణ {దేవాధిదేవ - దేవతలకే అధిదేవత, విష్ణువు}; యీ - ఈ = ఈ; దృశ్యరూపంబగు - దృశ్య = కనబడెడి; రూపంబున్ = రూపము; అగు = అయినట్టి; సుమహిత - సు = మంచి; మహిత = మహిమకలగిన; విశ్వంబుఁజూచు - విశ్వంబున్ = జగమును; చూచు = చూసెడి; ప్రత్యగాత్మభూతుండవైనట్టి - ప్రత్యగాత్మభూతుండవు = ప్రత్యగాత్మభూతుడవు; ఐనట్టి = అయినట్టి; నీవునసత్ప్రకాశరూపంబులైగలుగు - నీవు = నీవు; అసత్ = సత్యముకాని; ప్రకాశ = ప్రకాశము యొక్క; రూపంబులు = రూపులము; ఐ = అయ్యి; కలుగు = ఉండెడి; మామకేంద్రియంబులచేతనీశ్వర - మామక = మాయొక్క; ఇంద్రియంబుల = ఇంద్రియముల; చేతన్ = చేత; ఈశ్వర = నారాయణ; నీ = నీ; మాయనొందించి - మాయన్ = మాయను; ఒందించి = చెంది; పంచభూతోపలక్షితంబగు - పంచభూత = పంచభూతములందు; ఉపలక్షితంబు = ప్రవర్తించునది; అగు = అయిన; దేహి = దేహముకలవాని; విధంబుననఁగానంగఁబడుదువుగాని - విధంబునన్ = విధముగ; కానంగబడుదువు = కనబడెదవు; కాని = కాని; యేర్పడిన - ఏర్పడిన = సిద్ధించిన; శుద్ధ = పరిశుద్ధమైన.

4-191.1-| సత్త్వగుణయుక్తమైన - సత్త్వగుణ = సత్త్వగుణముతో; యుక్తము = కూడినది; ఐన = అయినట్టి; భాస్వత్స్వరూపధరుఁడవై - భాస్వత్ = ప్రకాశవంతమైన; రూప = రూపము; ధరుడవు = ధరించినవాడవు; ఐ = అయ్యి;

కానఁబడవుగా - కానబడవుగా = కనబడవుకదా; పరమపురుష = నారాయణ {పరమపురుషుడు - సర్వమునకు పరమము (అతీతము) యైన పురుషుడు , విష్ణువు}; యవ్యయానంద - అవ్యయానంద = నారాయణ {అవ్యయానంద -అవ్యయము (తగ్గిపోని) ఆనందము కలవాడు వాడు , విష్ణువు}; గోవింద = నారాయణ {గోవింద - గోవులకు ఒడయుడు }; యట్లుగాన - అట్లుగాన = అందుచేత; యెనయ - ఎనయన్ = పొందుటకు; మా = మా యొక్క; జీవనములింకనేమి - జీవనములన్ = జీవితములలో; ఇంక = ఇంకను; ఏమి = ఏమి; కలవు = ఉన్నది.

4-192-| యోగీశ్వరులిట్లనిరి - యోగీ = యోగులలో; ఈశ్వరులు = శ్రేష్ఠులు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-193-| విశ్వాత్మ = నారాయణ {విశ్వాత్మ - విశ్వమే ఆత్మ(స్వరూపము)గా కలవాడు, విష్ణువు}; నీ = నీ; యందు - అందు = నుండి; వేఱుగా = ఇతరము అగునట్లు; జీవులఁగనఁడెవ్వఁడటువానికంటెఁబ్రియుఁడు - జీవులన్ = సమస్తజీవములను; కనడు = చూడడు; ఎవ్వడు = ఎవడో; అటువాని = అటువంటివాని; కంటెన్ = కంటె; ప్రియుండు = ఇష్టుడు; = నీకు - నీకున్ = నీకు; లేఁడయినను - లేడు = లేడు; అయినను = అయినప్పటికిని; నిఖిలవిశ్వోద్భవ - నిఖిల = సమస్తమైన; విశ్వ = భువన; ఉద్భవ = సృష్టి; స్థితివిలయంబులకతన - స్థితి = స్థితి; లయంబుల = లమముల; కతన = కోసము; దైవ = దైవత్వ; సంగతి - సంగతిన్ = కూడుటచేత; నిర్భిన్న = నశించని; సత్త్వాదిగుణవిశిష్టాత్మీయ - సత్త్వాదిగుణ = త్రిగుణములతో {సత్త్వాది - సత్త్వ రజస్తమో గుణములు అనెడి త్రిగుణములు }; విశిష్ట = ప్రత్యేకమైన; ఆత్మీయ = స్వంత; మాయచేనజభవాది - మాయన్ = మాయ; చేన్ = చేత; అజ = బ్రహ్మదేవుడు; భవ = శివుడు; ఆది = మొదలైన; వివిధభేదములొందుదువు - వివిధ = రకరకముల; భేదములన్ = భేదములుకల రూపములను; ఒందుదువు = పొందుతావు; స్వస్వరూపంబునందుండుదువు - స్వ = స్వంత; స్వరూపంబున్ = స్వరూపము; అందున్ = లోను; ఉండుదువు = ఉంటావు; వినిహతవిమోహివగుచునుండువుగద - వినిహత = బాగుగాపోగొట్టబడిన; విమోహివి = మోహము కలిగినవాడవు; అగుచున్ = అవుతూ; ఉందువు = ఉంటావు; కదా = కదా.

4-193.1-| నిన్ననన్యభక్తి - నిన్ను = నిన్ను; అనన్య = అనితరమైన; భక్తిన్ = భక్తితో; భృత్యభావంబుఁదాల్చి - భృత్యు = సేవక; భావంబున్ = భావమును; తాల్చి = ధరించి; సంప్రీతిఁగొల్చు - సంప్రీతిన్ = మిక్కిలిప్రీతితో; కొల్చు = సేవించు; మమ్ము - మమ్మున్ = మమ్ములను; రక్షింపవే = కాపాడుము; కృపామయ = దయామయ; రమేశ = నారాయణ {రమేశ - రమ (లక్ష్మీదేవి) యొక్క ఈశ (భర్త) , విష్ణువు}; పుండరీకాక్ష = నారాయణ {పుండరీకాక్ష - పుండరీకము (పద్మము)ల వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; సంతతభువనరక్ష = నారాయణ {సంతతభువనరక్ష - సంతత (ఎల్లప్పుడు) భువన (జగత్తును) రక్ష (రక్షించువాడు), విష్ణువు}.

4-194-| శబ్దబ్రహ్మ = శబ్దబ్రహ్మ {శబ్దబ్రహ్మ - ఆకాశమనబడుదేవుడు, పరాపశ్యంతిమధ్యమవైఖరి అనబడు నాలుగు వాక్కులుగ శబ్దబ్రహ్మ ఉచ్చరింపబడును}; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-195-| హరి = నారాయణ; భవదీయ = నీ యొక్క; తత్త్వము = స్వరూపము; **సమంచితభక్తినెఱుంగ** - సమ = చక్కగా; అంచిత = ఒప్పుతున్న; భక్తిన్ = భక్తితో; ఎఱుంగన్ = తెలియుటకు; **నేనునా** - నేనున్ = నేను; ఆ = ఆ; **సరసిజసంభవాదులునుజాలము** - సరసిజసంభవ = బ్రహ్మదేవుడు; ఆదులును = మొదలైనవారమును; చాలము = సమర్థులముకాము; సత్త్వగుణాశ్రయుండవున్ = నారాయణుడవు {సత్త్వగుణాశ్రయుండు - సత్త్వగుణములను ఆశ్రయించి యుండువాడు, విష్ణువు}; **బరుఁడవు** - పరుడవు = నారాయణుడవు {పరుడవు - సమస్తమునకు పరము (అతీతము) యైనవాడు, విష్ణువు}; నిర్గుణుండవును = నారాయణుడవు {నిర్గుణుడు - సత్త్వాది త్రిగుణములను లేనివాడు , విష్ణువు}; **బ్రహ్మమునై** - బ్రహ్మమున్ = నారాయణుడవు {బ్రహ్మము - పరబ్రహ్మస్వరూపుడు, విష్ణువు}; ఐ = అయ్యి; తగు = తగిన; **నీకునెప్డునిందఱముఁజతుర్విధార్థఫలదాయక** - నీకున్ = నీకు; ఎప్డును = ఎప్పుడును; ఇందఱమును = మేమందఱము; చతుర్విధఫలప్రదాయక = నారాయణ {చతుర్విధఫలప్రదాయక - చతుర్విధ (నాలుగు విధములైన) ఫల (పురుషార్థములను , 1ధర్మ 2అర్థ 3కామ 4మోక్షములను) ప్రదాయక (చక్కగానిచ్చువాడు) , విష్ణువు}; **మ్రొక్కెదమాదరింపవే** - మ్రొక్కెదము = నమస్కరించెదము; ఆదరింపవే = ఆదరింపుము.

4-196-| **అగ్నిదేవుండిట్లనియె** - అగ్నిదేవుండు = అగ్నిదేవుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-197-| **హవరక్షాచరణుండవై** - హవ = యజ్ఞమును; రక్షా = రక్షించుటను; ఆచరణుండవు = చేయువాడవు; ఐ = అయ్యి; **నెగడుదీవయ్యగ్నిహోత్రాదిపంచవిధంబున్** - నెగడుదువు = అతిశయించుదువు; ఈవ = నీవే; అగ్నిహోత్రాది = అగ్నిహోత్రది {అగ్నిహోత్రది పంచకము- 1 అగ్నిహోత్రము 2 హవిస్సు 3 వేదిక 4నేయి 5 హోమముచేయువాడు}; పంచ = ఐదు (5); విధంబున్ = విధములును; **మఱిమంత్రపంచక** - మఱి = మరియు; మంత్రపంచక = ఐదు (5) మంత్రములుచే; **సుస్పృష్టంబై** - సు = చక్కగా; స్పృష్టంబు = చేయబడినది; ఐ = అయ్యి; **తగంబొల్చునా** - తగన్ = చక్కగా; పొల్చు = విలసిల్లు; ఆ = ఆ; **హవరూపంబగు** - హవ = యజ్ఞ; రూపంబు = స్వరూపము; అగు = అయిన; **నీకు** - నీకున్ = నీకు; మ్రొక్కెదను = నమస్కరించెదను; నీ = నీ యొక్క; **యాజ్ఞన్** - ఆజ్ఞన్ = ఆజ్ఞతో; భువిన్ = లోకమున; హవ్యముల్ = హవ్యము {హవ్యము - అగ్నుహోత్రమున వేల్చుటకు ఇగిర్చిన అన్నము ,నేయి}; సవనవ్రాతములన్ = యజ్ఞమందలి స్తోత్రముల సమూహములు ; వహింతు = నిర్వహింతును; హరి = నారాయణ; **యుష్మత్తేజముంబూనుచున్** - యుష్మత్ = నీ యొక్క ; తేజమున్ = తేజమును; పూనుచున్ = ధరించి.

4-198-| **దేవతలిట్లనిరి** - దేవతలు = దేవతలు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-199-| మును = పూర్వము; **కల్పాంతమునందుఁగుక్షినఖిలంబున్** - కల్పాంతము = కల్పము యొక్క అంతము; అందున్ = సమయమునందు; కుక్షిన్ = కడుపులో; అఖిలంబున్ = సమస్తమును; **దాఁచి** - దాచి = దాచి; **యేకాకివై** - ఏకాకివి = ఉన్నవాడవు ఒక్కడవే; ఐ = అయ్యి; **జనలోకోపరిలోకవాసులును** - జనలోక = జనలోకము; ఉపరి = పైనున్న; లోక = లోకముల నుండు; వాసులును = వసించువారును; **యుష్మత్తత్త్వమార్గంబు** - యుష్మత్ = నీ యొక్క ;

తత్త్వమార్గంబున్ = తత్త్వ విధానమును; **చింతనముంజేయఁబయోధియందునహిరాట్తల్పంబునంబవ్వళించిన** - చింతనమున్ = ఆలోచన; చేయన్ = చేయగా; పయోధి = సముద్రము; అందున్ = లో; అహిరాట్ = శేష {అహిరాట్టు - అహి (సర్పము) లందు రాట్టు (రాజు), ఆదిశేషుడు}; తల్పంబునన్ = శయ్యయందు; పవ్వళించిన = శయనించిన; = నీ = నీ యొక్క; **రూపము** - రూపమున్ = స్వరూపమును; **నేఁడుచూపితివి** - నేడు = ఈవేళ; చూపితివి = చూపించితివి; లక్ష్మీనాథ = విష్ణుమూర్తి; దేవోత్తమా = దేవతలలో ఉత్తముడ.

4-200-| **గంధర్వులిట్లనిరి** - గంధర్వులు = గంధర్వులు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-201-| **హరపంకేజభవామరాదులు** - హర = శివుడు; పంకేజభవ = బ్రహ్మదేవుడు; అమర = దేవతలు; ఆదులు = మొదలగువారు; **మరీచ్యాది** - మరీచి = మరీచి; ఆది = మొదలగు; **ప్రజానాథులో** - ప్రజానాథులు = ప్రజాపతులు; ఓ = ఓ; **యరవిందాక్ష** - అరవిందాక్ష = విష్ణుమూర్తి; రమాహృదీశ = విష్ణుమూర్తి; **భవదీయాంశాంశసంభూతులై** - భవదీయ = నీ యొక్క; అంశ = భాగములో; అంశ = భాగమున; సంభూతులు = జనించినవారు; **పరఁగందావకలీలయై** - పరగన్ = ప్రసిద్ధముగ; తావక = నీ యొక్క; లీల = లీలకొరకు; ఐ = అయ్యి; **నెగడునీ** - నెగడున్ = వర్థిల్లు; ఈ = ఈ; బ్రహ్మాండమున్ = బ్రహ్మాండమును; దేవ = హరి; **యీ** - ఈశ్వర = హరి; **నీకేమతిభక్తి** - నీకున్ = నీకు; ఏము = మేము; అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; మ్రొక్కెదము = నమస్కరించెదము; దేవా = హరి; శ్రీశ = హరి {శ్రీశ - శ్రీ (లక్ష్మిదేవి, సంపదలు)కి ఈశ (ప్రభువు), విష్ణువు}; రక్షింపుమా = కాపాడుము.

4-202-| **విద్యాధరులిట్లనిరి** - విద్యాధరులు = విద్యాధరులు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-203-| నళినాక్ష = హరి {నళినాక్షుడు - నళినము (పద్మము) వంటి అక్షుడు (కన్నులు కలవాడు), విష్ణువు}; విను = వినుము; **భవన్మాయావశంబున** - భవత్ = నీ యొక్క; మాయన్ = మాయ; వశంబునన్ = లొంగుటచేత; **దేహంబుఁదాల్చి** - దేహంబున్ = శరీరమును; దాల్చి = ధరించి; **తద్దేహమందునాత్మనహమ్మమేత్యభిమానమును** - తత్ = ఆ; దేహము = శరీరము; అందున్ = లో; ఆత్మన్ = మనసులో; అహం = నేను; మమ = నాది; ఇతి = అని; అభిమానమును = గర్వమును; **బొంది** - పొంది = పొంది; పుత్ర = పుత్రులు; జాయా = భార్య; గృహ = గృహములు; క్షేత్ర = భూములు; బంధు = బంధువులు; ధన = సంపదలు; పశు = పశువులు; ముఖ = మొదలగు; **వస్తుతతుల** - వస్తు = పదార్థముల; తతులు = సమూహముల; **సంయోగవియోగ** - సంయోగ = సంయోగములు; వియోగ = వియోగములవలన; **దుఃఖంబుల నొందుచుండు** - దుఃఖంబులన్ = దుఃఖములను; ఒందుచుండు = పొందుతుండును; **ధృతివిహీనుఁడు నసద్విషయాతి లాలసుఁడతి** - ధృతి = ధైర్యము; విహీనుడు = లేనివాడు; అసత్ = అసత్యమైన; విషయా = విషయార్థములందు; అతి = మిక్కిలి; లాలసుడు = ఆసక్తిచెందువాడు; అతి = మిక్కిలి; **దుష్టమతియునైనట్టివాఁడుదవిలి** - దుష్టమతి = చెడ్డ; మతియున్ = హృదయముకలవాడు; ఐనట్టి = అయినటువంటి; వాడు = వాడు; **భవదీయగుణసత్కథా విలోలుఁ డయ్యేనేనియునాత్తమోహంబువలనఁబాసి** - భవదీయ = నీ యొక్క; గుణ = గుణములు; సత్ = మంచి; కథా = కథల

యందు; విలోలుడు = మిక్కిలి వర్తించువాడు; అయ్యేనేనియున్ = అయినప్పటికి; ఆ = ఆ; తమో = తమస్సు; మోహంబు = మోహములు; వలన = వలన; పాసి = విడిచి; = వర్తించు = వర్తించును; విజ్ఞానపరతగలిగి - విజ్ఞాన = విజ్ఞానము యందు; పరతన్ = ఆసక్తి; కలిగి = కలిగుండి; చిరదయాకార = హరి {చిరదయాకార - చిర (మిక్కిలి) దయ (కృప)కి స్వరూపమైనవాడు, విష్ణువు}; యిందిరాచిత్తచోర - ఇందిరాచిత్తచోర = హరి {ఇందిరాచిత్తచోర - ఇందిర (లక్ష్మీదేవి) చిత్తము (మనసు)ను చోరుడు (దొంగిలించినవాడు), విష్ణువు}.

4-204-| బ్రాహ్మణజనంబులిట్లనిరి - బ్రాహ్మణ = బ్రాహ్మణులు యైన; జనులు = వారు; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; దేవా = భగవంతుడ; యీ - ఈ = ఈ; క్రతువును = యజ్ఞమును; హవ్యంబునునగ్నియు - హవ్యంబును = హవ్యము; అగ్నియు = అగ్ని; మంత్రంబులును = మంత్రములు; సమిద్దర్భాపాత్రంబులును - సమ = చక్కటి; ఇద్ధ = ప్రసిద్ధమైన; దర్భా = దర్బలు; పాత్రంబులును = పాత్రలును; సదస్యులును = సదస్యులును; ఋత్విక్కులును = ఋత్విక్కులు; దంపతులును = యజమాన దంపతులు; దేవతలునునగ్నిహోత్రంబులును - దేవతలును = దేవతలు; అగ్నిహోత్రంబులును = అగ్నిహోత్రములు; స్వధయు = స్వధ {స్వధ - తనను తాను ధరించి పోషించునది , పితృదేవతల ఆహారము}; సోమంబునునాజ్యంబునుబశువును - సోమంబును = సోమరసము; ఆజ్యంబును = నెయ్యి; పశువును = బలిపశువు; నీవ = నీవే; నీవుదొల్లి - నీవు = నీవు; తొల్లి = పూర్వము; వేదమయసూకరాకారంబు - వేద = వేదముతో; మయ = నిండిన; సూకర = వరాహ; ఆకారంబు = రూపము; ధరియించి = ధరించి; దంష్ట్రాదండంబున - దంష్ట్రా = కోరలు అనెడి; దండంబునన్ = కర్రలతో; వారణేంద్రంబు - వారణ = ఏనుగులలో; ఇంద్రంబున్ = శ్రేష్ఠమైనది; నళినంబు - నళినంబున్ = కలువపూలను; ధరియించు = ధరించు; చందంబున - చందంబునన్ = విధముగ; రసాతలగత - రసాతల = రసాతలము, పాతాళము నకు; గత = పోయినది; యైన - ఐన = అయిన; భూమినెత్తితివి - భూమిని = భూమిని; ఎత్తితివి = ఎత్తావు; అట్టి = అటువంటి; యోగిజనస్తుత్యుండవును - యోగి = యోగులైన; జన = వారిచేత; స్తుత్యుండవును = స్తుతింపబడువాడవు; యజ్ఞక్రతురూపకుండవునునైన - యజ్ఞ = యజ్ఞము యందలి; క్రతు = కర్మములు; రూపుండవు = రూపముకలవాడవు; ఐన = అయిన; నీవు = నీవు; పరిభ్రష్టకర్ములమై - పరిభ్రష్ట = మిక్కిలిచెడ్డ; కర్ములము = పనులుచేయువారము; ఐ = అయ్యి; యాకాంక్షించు - ఆకాంక్షించు = కోరుతున్న; మాకుంబ్రసన్నుండవగుము - మాకున్ = మాకు; ప్రసన్నుండవు = దయకలవాడవు; అగుము = అగుము; భవదీయనామకీర్తనంబుల - భవదీయ = నీ యొక్క; నామ = నామములను; సంకీర్తనంబులన్ = చక్కగాకీర్తించుటవలన; సకలయజ్ఞవిఘ్నంబులు - సకల = సమస్తమైన; యజ్ఞ = యజ్ఞముయొక్క; విఘ్నంబులు = ఆటంకములు; నాశంబునొందునట్టి - నాశంబున్ = నాశనమును; ఒందున్ = పొందును; అట్టి = అటువంటి; నీకు - నీకున్ = నీకు; నమస్కరింతుము = నమస్కరించెదము.

4-205-| అని = అని; తన్ను - తన్నున్ = తనను; సకలజనములు - సకల = సమస్తమైన; జనములున్ = వారు; వినుతించిన - వినుతించినన్ = విజ్ఞప్తిచేయగ; హరి = నారాయణుడు; భవుండు = శివుడు; విఘ్నముగావించిన - విఘ్నమున్ = అంతరాయము; కావించిన = కలిగించిన; యా - ఆ = ఆ; దక్షుని = దక్షుని; యజ్ఞము = యాగమును;

ఘనముగఁజెల్లించెఁగొఱఁతగాకుండగన్ - ఘనముగన్ = గొప్పగ; చెల్లించెన్ = పూర్తిచేయించెను; కొఱత = కొరత; కాకుండగన్ = లేకుండగా.

4-206-| సకలాత్ముఁడుదానగుటను - సకల = సమస్తమును; ఆత్ముడు = తానైనవాడు; తాన్ = తాను; అగుటను = అగుటచేత; సకల = సమస్త; హవిర్భోక్త - హవిస్ = హవిస్సులకు; భోక్త = భుజించువాడు; యయ్యు - అయ్యున్ = అయినప్పటికిని; జలజాక్షుండుంబ్రకట - జలజాక్షుండు = హరి {జలజాక్షుడు - జలజము (పద్మము) వంటి అక్షుడు (కన్నులు కలవాడు), విష్ణువు}; ప్రకటన్ = ప్రసిద్ధముగ; స్వభాగముననయ్యకళంకుఁడు - స్వ = తన; భాగమునను = భాగముతోనే; ఆ = ఆ; అకళంకుడు = మచ్చలేనివాడు; తృప్తిఁబొందియనె - తృప్తిన్ = సంతృప్తిని; పొంది = పొంది; అనె = అనెను; దక్షునితోన్ - దక్షుని = దక్షుని; తోన్ = తోటి.

4-207-| అనఘా = పుణ్యుడ; యేనునుబ్రహ్మయుశివుండునీ - ఏనున్ = నేను; బ్రహ్మయు = బ్రహ్మదేవుడు; శివుండున్ = శివుడు; ఈ = ఈ; జగంబులకుఁగారణభూతులము - జగంబుల్ = లోకముల; కున్ = కు; కారణభూతులము = కారణము యైనవారము; అందునీశ్వరుఁడునునుపద్రష్టయు - అందున్ = అందులో; ఈశ్వరుండను = ప్రభువును; ఉపద్రష్టయు = పర్యవేక్షకుడను; స్వయంప్రకాశుండునైన - స్వయంప్రకాశుండును = స్వంతమైన ప్రకాశము కలవాడను; ఐన = అయిన; నేను = నేను; గుణమయంబయిన - గుణ = త్రిగుణ; మయంబున్ = కూడినది; అయిన = అయిన; యాత్మీయమాయంబ్రవేశించి - ఆత్మీయ = నా యొక్క; మాయన్ = మాయను; ప్రవేశించి = చేరి; జనన = పుట్టుక; వృద్ధి = వృద్ధి; విలయంబులకు - విలయంబుల = విలయముల; కున్ = కు; హేతుభూతంబులగు - హేతుభూతంబులు = కారణము యైనవి; అగు = అయిన; తత్తత్క్రియోచితంబులయిన - తత్తత్ = అయా; క్రియా = పనులకు; ఉచితంబులు = తగునవి; అయిన = అయిన; బ్రహ్మరుద్రాది - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్ర = శివుడు; ఆది = మొదలగు; నామధేయంబులనొందుచుండుదట్టి - నామధేయంబులన్ = పేర్లను; ఒందుచున్ = పొందుతూ; ఉండుదు = ఉంటాను; అట్టి = అటువంటి; యద్వితీయబ్రహ్మరూపకుండనైన - అద్వితీయ = రెండవదిలేనట్టి, తిరుగులేని; బ్రహ్మ = పరబ్రహ్మ; రూపకుండను = రూపము కలవాడను; ఐన = అయిన; నా = నా; యందునజభవాదులను - అందున్ = నుండి; అజ = బ్రహ్మదేవుడు; భవ = శివుడు; ఆదులను = మొదలైనవారిని; భూతగణంబులను - భూత = జీవ; గణంబులను = జాలములను; మూఢుండగువాడు - మూఢుండు = తెలివిలేనివాడు; అగువాడు = అయినవాడు; వేఱుగాఁజూచు - వేఱుగా = వేరువేరుగా; చూచు = చూచును; మనుజుండు = మానవుడు; శరీరంబునకుఁగరచరణాదులు - శరీరంబున్ = దేహమున; కున్ = కు; కర = చేతులు; చరణ = కాళ్ళు; ఆదులు = మొదలగునవి; వేఱుగాఁదలంపని - వేఱుగా = వేరువేరుగా; తలంపని = తలచని; చందంబున - చందంబునన్ = వలెనే; మద్భక్తుండగువాఁడు - మత్ = నా యొక్క; భక్తుండు = భక్తుడు; అగువాడు = అయినవాడు; నా = నా; యందు - అందున్ = ఎడల; భూతజాలంబు - భూత = జీవ; జాలంబున్ = గణములను; భిన్నంబుగాఁదలంపఁడు - భిన్నంబు = వేరు; కాన్ = అగునట్లు; తలంపడు = అనుకోనడు; కావున - కావునన్ = అందుచేత; మా = మా; ముువ్వురనెవ్వండు - ముువ్వురన్ = ముగ్గురను; ఎవ్వండు = ఎవరైతే;

వేఱుచేయకుండు = వేరుగాచూడకుండునో; **వాఁడు** - వాడు = వాడు; కృతార్థుండు = ప్రయోజనము తీర్చుకొన్నవాడు; అని = అని; **యానతిచ్చిన** - ఆనతిచ్చిన = శలవుచేసిన; దక్షుండును = దక్షుడును.

4-208-| విని = విని; **విష్ణుదేవతాకంబనఁగాఁద్రికపాలకలితమగునా** - విష్ణు = విష్ణువు; దేవతాకంబున్ = దేవతగాకలది; అనగాన్ = అన్నట్లుగా; త్రికపాల = మూడు కుండలు; కలితము = కలిగినది; అగు = అయిన; ఆ = ఆ; **యాగంబునఁదగనవ్విష్ణుని** - యాగంబునన్ = యజ్ఞములో; తగన్ = తగినట్లు; ఆ = ఆ; విష్ణుని = నారాయణుని; **పదవనజంబులు** - పద = పాదములు అనెడి; వనజంబులు = పద్మములు {వనజము - వనము (నీరు) యందు జము (పుట్టినది), పద్మము}; పూజ = పూజ; చేసి = చేసి; వారని = హద్దులేని; భక్తిన్ = భక్తితో.

4-209-| మఱియును = ఇంకను.

4-210-| **అంగప్రధానక** - అంగ = భాగములతో కూడిన; ప్రధానక = ప్రధానమైనట్టి; **యాగంబులనుజేసి** - యాగంబులను = యజ్ఞములు; చేసి = వలన; **యమరుల** - అమరుల = దేవతలను; **రుద్రునినర్థిఁబూజచేసి** - రుద్రుని = శివుని; అర్థిన్ = కోరి; పూజ = పూజ; చేసి = చేసి; **విశిష్టేష్ట** - విశిష్ట = ప్రత్యేకమైన; ఇష్ట = యాగమును; **శిష్టభాగముననుదవసాన** - శిష్ట = ప్రధాన; భాగముననను = భాగమున; ఉదవసాన = ఉద్వసానము అనెడి {ఉదవసానము - ఉత్ (నీరు) తో అవసానము (పూర్తి అగునప్పుడు చేయునట్టిది), ఉద్వాసనము}; **కర్మంబుఁదవిలి** - కర్మంబున్ = కర్మములను; తవిలి = పూని; తీర్చి = పూర్తిచేసి; తాను = తాను; **ఋత్విక్కులుఁదగ** - ఋత్విక్కులున్ = ఋత్విక్కులు; తగన్ = తగ్గట్లు; **సోమపులఁగూడి** - సోమపులన్ = సోమయాజులు {సోమపులు - యాగముచేసి అవశిష్టమైన సోమలతరసములు తాగినవారు, సోమయాజులు}; కూడి = కూడి; **యవభృథస్నాంబులాచరించి** - అవభృతస్నానము = యజ్ఞాంతస్నానము; ఆచరించి = చేసి; **కడఁకనవాప్త సకలఫల కాముఁడై** - కడకన్ = పూనికతో; అవాప్త = ప్రాప్తించిన; సకల = సమస్తమైన; ఫల = ఫలించిన; కాముడు = కామములు కలవాడు; ఐ = అయ్యి; తనరు = అతిశయించిన; **దక్షునిఁజూచి** - దక్షునిన్ = దక్షుని; చూచి = చూసి; **ధర్మబుద్ధిగలిగి** - ధర్మబుద్ధి = ధర్మబుద్ధి; కలిగిన = కలిగి.

4-210.1-| **సుఖవృత్తి** - సుఖ = సుఖమైన; వృత్తిన్ = విధముగ; **జీవింతుఁగాక** - జీవింతుగాక = జీవించెదవుగాక; **యనుచుఁబలికి** - అనుచున్ = అంటూ; పలికి = పలికి; దివిజులు = దేవతలు; మునులును = మునులు; **బ్రాహ్మణులునుజనిరి** - బ్రాహ్మణులును = బ్రాహ్మణులు; చనిరి = వెళ్ళిరి; **నిజమందిరములకా** - నిజ = తమ; మందిరముల్ = మందిరముల; కున్ = కు; ఆ = ఆ; జలజనయన = విష్ణువు; భవులు = శివుడు; **వేంచేసిరాత్మీయ** - వేంచేసి = వెళ్ళిరి; ఆత్మీయ = స్వంత; **భవనములకు** - భవనముల్ = నివాసముల; కున్ = కు.

4-211-| అంత = అంతట; దాక్షాయణి = దక్షుని పుత్రిక; **యయిన** - అయిన = అయిన; సతీదేవి = సతీదేవి; **పూర్వకళేబరంబు** - పూర్వ = పాత; కళేబరంబున్ = శరీరమును; విడిచి = వదలి; హిమవంతునకు = హిమవంతునకు;

మేనకయందు - మేనక = మేనక; అందున్ = అందు; జనియించి = పుట్టి; విలయకాలంబునంబ్రసుప్తంబయిన - విలయ = ప్రళయ; కాలంబునన్ = సమయమునందు; ప్రసుప్తంబు = బాగనిద్రించినది; అయిన = అయిన; శక్తి = శక్తి; సృష్టికాలంబుననీశ్వరునిఁబొందు - సృష్టికాలంబునన్ = సృష్టికాలమున; ఈశ్వరుని = శివుని; పొందు = చెందు; చందంబునఁబూర్వదయితుండగు - చందంబునన్ = విధముగ; పూర్వ = పూర్వపు; దయితుండు = ప్రియుడు; అగు = అయిన; రుద్రుని = శివుని; వరించెనని - వరించెన్ = వరించెను; అని = అని; దక్షాధ్వరధ్వంసకుండగు - దక్ష = దక్షుని; అధ్వర = యాగమును; ధ్వంసకుడు = ధ్వంసము చేసినవాడు; అగు = అయిన; రుద్రుని = శివుని; చరిత్రంబు - చరితంబున్ = వర్తనమును; బృహస్పతి = బృహస్పతి; శిష్యుండైన - శిష్యుండు = శిష్యుడు; ఐన = అయిన; యుద్ధవునకునెఱింగించె - ఉద్ధవున్ = ఉద్ధవుని; కున్ = కి; ఎఱింగించె = తెలిపెను; అతండు = అతడు; నాకుంజెప్పె - నాకున్ = నాకు; చెప్పెన్ = చెప్పెను; నేను = నేను; నీకుంజెప్పితి - నీకున్ = నీకు; చెప్పితిన్ = చెప్పాను; అని = అని; మైత్రేయుండు = మైత్రేయుడు; వెండియు - వెండియున్ = మరల; విదురునకిట్లనియె - విదురున్ = విదురున; కున్ = కు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-212-| ఈ = ఈ; యాఖ్యానముఁజదివిన - ఆఖ్యానమున్ = కథను; చదివిన = చదివిన; ధీయుతులకు - ధీ = బుద్ధిబలముతో; యుతులకు = కూడినవారికి; వినినయట్టి - వినిన = విన్న; అట్టి = అటువంటి; ధీరులకైశ్వర్యాయుఃకీర్తులుగలుగునుబాయును - ధీరుల్ = బుద్ధిబలముకలవారి; కిన్ = కి; ఐశ్వర్య = ఐశ్వర్యము; ఆయుస్ = జీవితకాలము; కీర్తిలున్ = కీర్తి; కలుగును = కలుగును; పాయును = దూరమగును; = దురితములుదొలఁగు - దురితములున్ = పాపములు; తొలగున్ = తొలగిపోవును; భవబంధంబుల్ = సంసారబంధములు.

4-213-| అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-214-| విను = వినుము; సనకాదులు - సనక = సనకుడు; ఆదులు = మొగలగువారు; నారదుఁడును - నారదుడును = నారదుడు; హంసుఁడునరుణియు - హంసుడున్ = హంసుడు; అరుణియు = అరుణి; ఋభుఁడు - ఋభుడు = ఋభుడు; యతియుఁగమలాసనజులు - యతియున్ = యతియును; కమలాసనజులు = బ్రహ్మపుత్రులు {కమలాసనుజులు - కమలాసనుడు (పద్మమున ఆసీనుడు , బ్రహ్మదేవుడు)కి జులు (పుట్టినవారు) , బ్రహ్మపుత్రులు}; నైష్టికులనికేతనులగుటన్ - నైష్టికులు = నిష్టకలవారికి; అనికేతనులు = సన్యాసులు {అనికేతనులు - నికేతనములు (నివాసములను) విడిచినవారు , సన్యాసులు}; అగుటన్ = అగుటవలన; సాగవయ్యెఁదద్వంశంబుల్ - సాగవు = సాగనివి; అయ్యెన్ = అయ్యెను; తత్ = వారి; వంశంబుల్ = వంశములు.

4-215-| మఱియునధర్మునకు - మఱియును = ఇంకను; అధర్మున్ = అధర్ముని; కున్ = కి; మృష = మృష {మృష - అసత్యము}; యను - అను = అనెడి; భార్య = భార్య; యందు - అందున్ = అందు; దంభుండును = దంభుడు {దంభుడు - దబాయింపు}; మాయ = మాయ; యనునంగనయుంబుట్టిరి - అను = అనెడి; అంగనయున్ = స్త్రీ; పుట్టిరి = జనించిరి;

అధర్మసంతానంబగుట - అధర్మ = అధర్మ; సంతానంబు = సంతానము; అగుటన్ = అగుటచేత; వారిరువురును - వారు = వారు; ఇరువురును = ఇద్దరును; మిథునంబైరి - మిధునంబున్ = భార్యాభర్తలు; ఐరి = అయిరి; వారిని = వారిని; సంతానహీనుండగు - సంతాన = సంతానము; హీనుండు = లేనివాడు; అగు = అయిన; నిర్బతిగైకొనియె - నిర్బతి = నిర్బతి {నిర్బతి - అభాగ్యము , ఋతము (సత్యమైనది) లేనివాడు}; కైకొనియెన్ = తీసుకొనెను; వారలకు = వారికి; లోభుండును = లోభుడు {లోభుడు - పిసినారి}; నికృతి = నికృతి {నికృతి - వంచన, తిరస్కారము}; యను - అను = అనెడి; సతియునుంగలిగి - సతియునున్ = స్త్రీ; కలిగి = జనించి; మిథునంబైరి - మిధునంబున్ = భార్యాభర్తలు; ఐరి = అయిరి; ఆ = ఆ; మిథునంబునకుఁగ్రోధుండు - మిధునంబున్ = భార్యాభర్తలు; కున్ = కి; క్రోధుండు = క్రోధుడు {క్రోధుడు - కోపము}; హింసయనునంగనయుంబుట్టి - హింస = హింస {హింస - బాధించుట}; అను = అనెడి; అంగనయున్ = స్త్రీ; పుట్టి = జనించి; మిథునంబైరి - మిధునంబున్ = భార్యాభర్తలు; ఐరి = అయిరి; ఆ = ఆ; మిథునంబునకుఁగలియు - మిధునంబున్ = భార్యాభర్తలు; కున్ = కు; కలియు = కలి {కలి - జగడము}; దురుక్తి = దురుక్తి {దురుక్తి - నింద}; యనునతివయుంజన్మించి - అను = అనెడి; యువతియున్ = స్త్రీ; జన్మించి = పుట్టి; దాంపత్యంబుగయికొనిరి - దాంపత్యంబున్ = దాంపత్యమును; కైకొనిరి = చేపట్టిరి; ఆ = ఆ; దంపతులకు - దంపతుల్ = దంపతుల; కున్ = కి; భయ = భయము {భయము - జరగబోవుదావి గురించి ఆందోళన }; మృత్యువులను - మృత్యువులు = మృత్యువులు {మృత్యువు - మరణము}; అను = అనెడి; మిథునంబుగలిగె - మిధునంబున్ = భార్యాభర్తలు; కలిగెన్ = అయిరి; దానివలన - దాని = ఆ మిథునము; వలన = వలన; యాతనయు = యాతన {యాతన - తీవ్రవేదన}; నిరయంబునుబుట్టిరి - నిరయంబును = నిరయంబు {నిరయంబు - నరకము }; పుట్టిరి = పుట్టిరి; వీరలు = వీరు; సంసారహేతువగునధర్మతరుశాఖలయి - సంసార = సంసారమునకు; హేతువు = కారణము; అగు = అయిన; అధర్మ = అధర్మమము అనెడి; తరు = వృక్షమునకు; శాఖలు = కొమ్మలు; అయి = అయ్యి; నెగడిరి = వర్ధిల్లిరి; వీని - వీనిన్ = వీటిని; శ్రేయస్కాముండగు - శ్రేయస్ = శుభములను; కాముండు = కోరువాడు; అగు = అయిన; జనుండీషణ్మాత్రంబుననువర్తింపంజనదు - జనుండు = వాడు; ఈషణ్మాత్రంబునను = కొంచముకూడ; అనువర్తింపను = అనుసరించి నడచుట; చనదు = తగినదికాదు; ఇవ్విధంబునంబ్రతిసర్గంబును - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; ప్రతిసర్గంబును = మన్వాదిసృష్టి; సంగ్రహంబున = సంగ్రహముగ; వినిపించితి = చెప్పితిని; ఇప్పుణ్యకథనెవ్వండేని - ఈ = ఈ; పుణ్య = పుణ్య; కథను = కథను; ఎవ్వండేని = ఎవడైనను; ముమ్మాఱు = మూడు (3) మారులు; వినినతండు - వినిన్ = వినినచో; అతండు = అతడు; ముమ్మాటికి = తప్పకుండగ; నిష్పాపుండగును - నిష్పాపుండు = పాపములేనివాడు; అని = అని; చెప్పి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియును = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-216-| విను = వినుము; నిఖిలభువనపరిపాలనమునకై - నిఖిల = సమస్తమైన; భువన = లోకముల; పరిపాలనమున్ = పరిపాలనము; కై = కోసము; చంద్రధరకళాకలితుండై - చంద్రధర = శివుని {చంద్రధరుడు - చంద్రుని ధరించినవాడు, శివుడు}; కళా = కళతో; కలితుండు = కూడినవాడు; వనజజునకు - వనజజున్ = బ్రహ్మదేవుని {వనజజుడు - వనజము (నీట పుట్టినది, పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; స్వాయంభువ = స్వాయంభువ అనెడి {స్వాయంభువుడు - స్వయంభువుల

(పుట్టినవారి) పుత్రుడు }; మనువపుడుదయించెఁగీర్తిమంతుండగుచున్ - మనువు = మనువు; అపుడు = అప్పుడు; ఉదయించెన్ = జనియించెను; కీర్తిమంతుడు = కీర్తికలవాడు; అగుచున్ = అవుతూ.

4-217-| రూఢినమ్మనునకు - రూఢిన్ = ప్రసిద్ధముగ; ఆ = ఆ; మనున = మనువున; కున్ = కు; శతరూపవలన - శతరూప = శతరూప; వలన = అందు; భూనుతులగు - భూ = భూమి యందు; నుతులు = స్తుతింపబడినవారు; అగు = అయిన; ప్రియవ్రతోత్తానపాదులనఁగనిద్దఱు - ప్రియవ్రత = ప్రియవ్రతుడు {ప్రియవ్రతుడు - ప్రియమే వ్రతముగా కలవాడు }; ఉత్తానపాదులు = ఉత్తానపాదుడు {ఉత్తానపాదుడు - ఎత్తినపాదము కలవాడు, సిద్ధముగ ఉన్నవాడు }; అనగన్ = అనగ; ఇద్ధఱు = ఇద్దరు; పుత్రులైరందులోనఁ - పుత్రులు = కొడుకులు; ఐరి = పుట్టిరి; అందులోన = వారిలో; భవ్యచారిత్రుఁడుత్తానపాదునకును - భవ్య = యోగ్యమైన; చారిత్రుడు = ప్రవర్తన కలవాడు; ఉత్తానపాదున్ = ఉత్తానపాదున; కును = కు.

4-218-| వినుము = వినుము; సునీతియు = సునీతి {సునీతి - సు (మంచి) నీతి కలామె}; సురుచియునను - సురుచియు = సురుచి {సురుచి - సు (మంచి) కాంతి కలామె }; అను = అనెడి; భార్యలుగలరు - భార్యలు = భార్యలు; కలరు = ఉన్నారు; వారి = వారి; యందును - అందును = లో; ధ్రువునింగనిన - ధ్రువునిన్ = ధ్రువుని; కనిన = కన్నట్టి; సునీతియు నప్రియయును - సునీతియు = సునీతి; అప్రియయును = ప్రియముకానిది; సురుచియుఁబ్రియయునగుచునున్నట్టి - సురుచియు = సురుచి; ప్రియయున్ = ప్రియమైనది; అగుచున్ = అగుచు; ఉన్నట్టి = ఉన్నటువంటి; యెడన్ - ఎడన్ = సమయములో.

4-219-| ఒకనాఁడు - ఒకనాడు = ఒకనాడు; సుఖలీలనుత్తానపాదుండు - సుఖ = సుఖమైన; లీలన్ = విధముగ; ఉత్తానపాదుండు = ఉత్తానపాదుడు; మఱిఁబ్రియురాలైన - మఱి = మరి; ప్రియురాలు = ప్రియురాలు; ఐన = అయిన; సురుచిగన్న - సురుచి = సురుచి; కన్న = కన్నట్టి; కొడుకునుత్తముఁదన - కొడుకున్ = పుత్రుని; ఉత్తమున్ = ఉత్తముని {ఉత్తముడు - మంచివాడు}; తొడలపైనిడుకొని - తొడల = తొడల; పైన్ = మీద; ఇడుకొని = ఉంచుకొని; యుపలాలనము - ఉపలాలనము = బుజ్జగిస్తుండగ; చేయుచున్న = చేస్తున్న; వేళనర్థిఁదదారోహణాపేక్షితుండైన - వేళ = సమయములో; అర్థిన్ = కోరి; తత్ = ఆ; ఆరోహణ = ఎక్కుట; ఆపేక్షితుడు = కోరినవాడు; = ధ్రువునిఁగనుంగొని - ధ్రువునిన్ = ధ్రువుని; కనుంగొని = చూసి; తివకనాదరింపకుండుటకు - తివక = దగ్గరకు తీయక; ఆదరింపకుండుట = ఆదరించకుండుట; కున్ = కు; గర్వించి = గర్వము చెంది; యా - ఆ = ఆ; సురుచియు = సురుచి; సవతిబిడ్డండైన - సవతి = సవతియొక్క; బిడ్డడు = కొడుకు; ఐన = అయిన; ధ్రువునిఁజూచి - ధ్రువునిన్ = ధ్రువుని; చూచి = చూసి.

4-219.1-| తండ్రితొడనెక్కు - తండ్రి = తండ్రి యొక్క; తొడన్ = తొడను; ఎక్కు = ఎక్కెడి; వేడుకదగిలెనేనిఁబూని - వేడుక = ఆపేక్ష; తగిలినేని = కలిగినట్లయితే; పూని = యత్నించి; నాగర్భమున - నా = నా యొక్క; గర్భమున = గర్భములో; నాఁడె - నాడె = ఆవేళనే; పుట్టకన్య - పుట్టక = పుట్టకుండ; అన్య = ఇతరమైన; గర్భమునఁబుట్టి - గర్భమున = గర్భములో; పుట్టి

= జన్మించి; కోరినఁగలదె - కోరినన్ = కోరితే; కలదె = కలుగుతుందా; నేఁడు - నేడు = ఈవేళ; జనకుతొడనెక్కు - జనకున్ = తండ్రి యొక్క; తొడను = తొడను; ఎక్కు = ఎక్కెడి; భాగ్యంబు = అదృష్టము; సవతికొడుక - సవతి = సపత్నీ; కొడుక = సుతుడ.

4-220-| అదిగాన = అందుచేత; నీవధోక్షజు - నీవు = నీవు; అధోక్షజు = విష్ణుని; పదపద్మములాశ్రయింపు - పద = పాదములు అనెడి; పద్మములు = పద్మములు; ఆశ్రయింపు = అశ్రయించుము; పాయక = విడువకుండ; హరి = విష్ణువు; నా = నా యొక్క; యుదరమునఁబుట్టఁజేయును - ఉదరమున = కడుపులో; పుట్టన్ = పుట్టునట్లు; చేయును = చేయును; వదలక = తప్పక; యట్లయిన - అట్లు = ఆవిధముగ; అయిన = అయినచో; ముదము = సంతోషము; వఱలెడి = వర్థిల్లును; నీకున్ = నీకు.

4-221-| అని = అని; యీరీతినసహ్యవచనములు - ఈ = ఈ; రీతిన్ = విధముగ; అసహ్య = సహింపరాని; వచనములు = మాటలు; పినతల్లి = పినతల్లి; యపుడు - అపుడు = అప్పుడు; జనకుఁడు - జనకుడు = తండ్రి; వినగాఁదనునాడిన - వినగాన్ = వింటుండగ; తనున్ = తనను; ఆడిన = అనిన; దుర్భాషాఘనశరములు - దుర్భాషా = తిట్లు అనెడి; ఘన = పెద్ద; శరములన్ = బాణములు; మనము - మనమున్ = మనసున; నాఁటి - నాటి = తగిలి; కాఱియపెట్టన్ - కాఱియ = బాధ; పెట్టన్ = పెట్టగా.

4-222-| తనునట్లుపేక్ష - తనున్ = తనను; అట్లు = ఆవిధముగ; ఉపేక్ష = నిర్లక్ష్యము; చేసిన = చేసినట్టి; జనకునికడఁబాసి - జనకుని = తండ్రి; కడ = దగ్గరనుండి; పాసి = దూరమై; దుఃఖజలనిధిలోనన్ - ధుఃఖ = దుఃఖము అనెడి; జలనిధి = సముద్రము {జలనిధి - జలమునకు నిధివంటిది, సముద్రము}; లోనన్ = లో; మునుఁగుచును - మునుగుచున్ = మునిగిపోతూ; దండతాడిత - దండ = కర్రచేత; తాడిత = కొట్టబడిన; ఘనభుజగముఁబోలె - ఘన = పెద్ద; భుజగము = సర్పము; పోలెన్ = వలె; రోషకలితుండగుచున్ - రోష = కోపముతో; కలితుండు = కూడినవాడు; అగుచున్ = అవుతూ.

4-223-| ఘనరోదనంబు - ఘన = అధికమైన; రోదనంబున్ = ఏడుపు; చేయుచుఁగనుఁగవలను - చేయుచూ = చెందుతూ; కనుగవలను = కళ్ళజంటవెంట; శోకభాష్పకణములుదొరఁగన్ - శోక = దుఃఖపు; బాష్ప = కన్నీటి; కణములు = బొట్లు; తొరగన్ = స్రవిస్తుండగా; జననికడకేగుటయు - జనని = తల్లి; కడకున్ = వద్దకు; ఏగుటయు = వెళ్లెను; నిజ = తన; తనయునిఁగని - తనయుని = పుత్రుని; కని = చూసి; యా - ఈ = ఈ; సునీతిదద్దయుఁబ్రేమన్ - సనీతియు = సునీతి; దద్దయున్ = మిక్కిలి; ప్రేమన్ = ప్రేమతో.

4-224-| తొడలపైనిడుకొని - తొడల = తొడల; పైన్ = మీద; ఇడుకొని = ఉంచుకొని.

4-225-| కరమనురక్తిని - కరము = మిక్కిలి; అనురక్తిన్ = ప్రేమతో; మోము = ముఖము; నివిరి = నివిరి; తద్వృత్తాంతమెల్ల - తత్ = ఆ; వృత్తాంతము = సమాచారము; వెలఁదులునంతఃపురవాసులుఁజెప్పిన - వెలదులు = స్త్రీలు;

అంతఃపుర = అంతఃపురమున; వాసులు = నివసించువారు; చెప్పినన్ = చెప్పగ; విని = విని; పఱపుగ = పొడపైన; నిట్టూర్పులెసఁగ - నిట్టూర్పులు = విట్టూర్పులు; ఎసగన్ = అతిశయించగ; భాష్పాకుల - భాష్ప = కన్నీటి చే; ఆకుల = వ్యాకులము చెందినది; యై - ఐ = అయ్యి.

4-226-| సవతి = సపత్ని; యాడిన - ఆడిన = పలికిన; మాటలు = పలుకులు; సారెఁదలఁచికొనుచుఁబేర్చిన - సారెన్ = మరలమరల; తలచికొనుచున్ = తలచుకొంటూ; పేర్చిన = అతిశయించిన; దుఃఖాగ్నిఁగుందుచుండెఁ - దుఃఖ = దుఃఖము అనెడి; అగ్నిన్ = నిప్పులో; కుందుచుండె = శోకించుచుండె; దావపావక - దావ = కార్చిచ్చు; పావక = అగ్ని; శిఖలచేఁదగిలి - శిఖల = మంటల; చేన్ = చేత; తగిలి = చిక్కుకొని; కాంతి = కాంతి; వితతిఁగందిన - వితతిని = పుజములను; కందిన = కందిపోయిన; మాధవీలతికబోలె - మాధవీ = మాధవి అనెడి; లతిక = పూలతీగ; పోలెన్ = వలె.

4-227-| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; సునీతి - సనీతి = సునీతి; బాలునింజూచి - బాలునిన్ = పిల్లవానిని; చూచి = చూసి; తండ్రీ = తండ్రీ; దుఃఖింపకుమని - దుఃఖింపకుము = దుఃఖించకుము; అని = అని; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-228-| అనఘా = పుణ్యుడ; యీా - ఈ = ఈ; దుఃఖమునకుఁబనిలేదన్యులకు - దుఃఖమున్ = దుఃఖమున; కున్ = కు; పనిలేదు = అవసరములేదు; అన్యుల = ఇతరుల; కున్ = కి; నొలయ - నొలయన్ = నిందించవలసిన; బలవంతంబై - బలవంతంబు = శక్తికలది; ఐ = అయ్యి; తన = తనయొక్క; పూర్వజన్మదుష్కృత - పూర్వ = కిందటి; జన్మ = జన్మమునకుచెందిన; దుష్కృత = పాపపు; ఘనకర్మము - ఘన = గొప్ప; కర్మము = కర్మము; వెంటనంటఁగానెవ్వలనన్ - వెంటనంటన్ = కూడరాగ; ఎవ్వలనన్ = ఏలాగైనాసరే.

4-229-| కావున - కావున = అందుచేత.

4-230-| పెనిమిటిచేతనుబెండ్లామనికాదు - పెనిమిటి = భర్త; చేతను = చే; పెండ్లాము = భార్య; అని = అని; కాదు = కాదు; నికృష్టదాసి - నికృష్ట = నీచమైన; దాసి = పనిమనిషి; యనియునుబిలువంగనుజాలని - అనియును = అనైన; పిలువంగను = పిలుచుటకైన; చాలని = తగని; దుర్భగురాలనఁగల - దుర్భగురాలను = దౌర్భాగ్యురాలను; అనగల = అనగలిగిన; = నా = నా; కుక్షినుదయమందిన - కుక్షిన్ = కడుపున; ఉదయమందిన = పుట్టిన; కతనన్ = కారణముచేతను.

4-231-| నినునాడిన - నిను = నిన్ను; ఆడిన = అన్నట్టి; యా - ఆ = ఆ; సురుచి = సురుచి; వచనములు = మాటలు; సత్యంబులగును - సత్యంబులు = నిజము; అగును = అవును; సర్వశరణ్యుండనఁగల - సర్వ = అందరికిని; శరణ్యుండు = శరణమిచ్చువాడు; అనగల = అనగలిగిన; హరిచరణంబులుగను - హరి = హరి; చరణంబులు = పాదములు; కను =

పొందుము; జనకుని = తండ్రి; యంకమెక్కఁగాఁదలఁతేనిన్ - అంకము = ఒడిని; ఎక్కగాన్ = ఎక్కనలెనని; తలతేనిన్ = తలుస్తే.

4-232-| కావునంబినతల్లి - కావునన్ = అందుచేత; పినతల్లి = పిన్ని, పిన్నమ్మ; యైన - ఐన = అయిన; యా - ఆ = ఆ; సురుచి = సురుచి; యాదేశంబుననధోక్షజునాశ్రయింపుము - ఆదేశంబునన్ = ఆజ్ఞాపించిన ప్రకారము; అధోక్షజున్ = హరిన్; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-233-| పరికింపనీ - పరికింపన్ = పరిశీలించి చూసిన; ఈ = ఈ; విశ్వపరిపాలనమునకై - విశ్వ = లోకములను; పరిపాలనమున్ = పరిపాలించుట; కై = కోసము; యర్థి - అర్థిన్ = కోరి; గుణవ్యక్తుఁడైనయట్టి - గుణ = గుణములచే; వ్యక్తుడు = తెలియబడువాడు; ఐనయట్టి = అయినటువంటి; నారాయణుని = హరి {నారాయణుడు - నారములు (నీరు) యందు వసించువాడు, విష్ణువు}; పాదనళినముల్ - పాద = పాదములు అనెడి ; నళినముల్ = పద్మములు; సేవించి = పూజించి; తగ - తగన్ = అవశ్యము; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; బ్రహ్మపదంబునొందె - బ్రహ్మపదంబున్ = బ్రహ్మపదమును; ఒందెన్ = పొందెను; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; మీ = మీ; తాత = తాత; యా - ఆ = ఆ; మనువు = స్వాయంభువ మనువు; సర్వాంతరయామిత్వమగునేకమైన - సర్వ = సమస్తము; అంతర = లోను; యామిత్వము = వ్యాపించునది; అగు = అయిన; ఏకమైన = ఏకాగ్ర; దృష్టిఁ - దృష్టిన్ = దృష్టి; జేసి - చేసి = తో; యాగముల = యజ్ఞములచే; యజించి = అర్చించి; తా - తాన్ = తను; భౌమసుఖములను - భౌమ = భూలోక; సుఖములను = సుఖములను; దివ్యసుఖముల - దివ్య = దేవలోక; సుఖములను = సుఖములను; మోక్ష = మోక్షము అనెడి.

4-233.1-| సుఖములనుబొందెనట్టి - సుఖములను = సుఖములను; పొందెన్ = పొందెను; అట్టి = అటువంటి; యచ్యుతునిఁబరుని - అచ్యుతుని = నారాయణుని {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు , విష్ణువు}; పరుని = నారాయణుని {పరుడు - అతీతమైన వాడు , విష్ణువు}; వితతయోగీంద్రనికరగవేష్యమాణచరణసరసిజయుగళు = నారాయణుని {వితతయోగీంద్రనికరగవేష్యమాణచరణసరసిజయుగళు - విస్తారమైన యోగీంద్ర సమూహములచే గవేష్యమాణ (వెదకబడుతున్న) పాదపద్మముల యుగళము (ద్వయము) కలవాడు , విష్ణువు}; శశ్వత్ప్రకాశు = నారాయణుని {శశ్వత్ప్రకాశుడు - శాసస్వతమైన ప్రకాశము కలవాడు, విష్ణువు}; భక్తవత్సలు = నారాయణుని {భక్తవత్సలుడు - భక్తులయెడ వాత్సల్యము కలవాడు, విష్ణువు}; విశ్వసంపాద్యు = నారాయణుని {విశ్వసంపాద్యుడు - విశ్వ (లోకములను) సంపాద్యుడు (సంపాదింపదగినవాడు), విష్ణువు}; హరిని = నారాయణుని.

4-234-| మఱియును - మఱియును = ఇంకను.

4-235-| కరరాజీవగృహీతాంబురుహయగుచుఁబద్మగర్భముఖ - కర = చేతులు అనెడి ; రాజీవ = ఎఱ్ఱకలువ యందు; గృహీత = చేపట్టిన; అంబురుహ = పద్మము కలామె; అగుచున్ = అవుతూ; పద్మగర్భ = బ్రహ్మదేవుడు; ముఖ =

మొదలగు; గీర్వాణుల్ = దేవతలు; పరికింపంగల = ఎదురుచూడగల; **లక్ష్మీతరుణీమణిచేత** - లక్ష్మీ = లక్ష్మి అనెడి; తరుణీ = స్త్రీలలో; మణి = రత్నమువంటి యామె; చేతన్ = చే; **వెదకఁదగు** - వెదకన్ = వెతుకబడుతూ; తగు = ఒప్పియున్న; పరమేశున్ = విష్ణుమూర్తిని.

4-236-| **నిజధర్మపరిశోభితంబైన** - నిజధర్మ = స్వధర్మముచే; పరిశోభితంబు = చక్కగ శోభకలిగినది; ఐన = అయిన; **యేకాగ్రచిత్తంబున** - ఏకాగ్ర = ఏకాగ్రమైన; చిత్తంబునన్ = మనసులో; నిలిపి = నిలుపుకొని; సేవింపుము = పూజింపుము; **అమ్మహాత్మునికంటె** - ఆ = ఆ; మహాత్ముని = మహాత్ముని; కంటె = కంటె; నీ = నీ యొక్క; **దుఃఖంబపనయించువాఁడన్యుండొక్కరుండుగలండే** - దుఃఖంబున్ = దుఃఖమును; అపనయించువాడు = పోగొట్టువాడు; అన్యుండు = ఇతరమైనవాడు; ఒక్కరుండు = ఒక్కడు; కలండే = ఉన్నాడా ఏమి; **యని** - అని = అని; **పలికినఁబరమార్థప్రాప్తిహేతుకంబులైన** - పలికినన్ = అనగా; పరమార్థ = మోక్షము, ఉత్తమ ప్రయోజనముల; ప్రాప్తి = లభించుటకు; హేతుకంబులు = కారణమైనవి; ఐన = అయిన; తల్లి = తల్లి యొక్క; వాక్యంబులు = మాటలు; విని = విని; **తన్నుఁదాన** - తన్ను = తనను; తాన = తనే; నియమించుకొని = ఆజ్ఞాపించుకొని; **పురంబు** - పురంబున్ = ఊరినండి; వెడలి = బయటబడి; **చనునవసరంబున** - చను = వెళ్ళు; అవసరంబునన్ = సమయమునందు; నారదుండు = నారదుడు; **తద్వృత్తాంతంబెఱింగి** - తత్ = ఆ; వృత్తాంతము = సమాచారము; ఎఱింగి = తెలిసి; **యచ్చటికింజనుదెంచి** - అచ్చటికి = అక్కడికి; చనుదెంచి = వచ్చి; **యతని** - అతని = అతని యొక్క; **చికీర్షితంబుదెలిసి** - చికీర్షితంబు = చేయనిచ్చగించినది, సంకల్పించినది; తెలిసి = తెలిసికొని; **పాపనాశకరంబైన** - పాప = పాపమును; నాశకరంబు = నాశనము చేయగలది; ఐన = అయిన; తన = తన యొక్క; **కరతలంబునా** - కరతలంబున్ = అరచేతిని; ఆ = ఆ; ధ్రువుని = ధ్రువుని; **శిరంబునంబెట్టి** - శిరంబునన్ = తలపైన; పెట్టి = పెట్టి; **మానభంగంబునకు** - మానభంగంబున్ = అభిమానునకు దెబ్బతగులుట; కున్ = కు; సహింపని = సహించని; క్షత్రియుల = రాజవంశీయుల; **ప్రభావంబద్భుతంబుగదా** - ప్రభావంబు = తేజస్సు; అద్భుతంబున్ = అద్భుతమైనది; కదా = కదా; **బాలకుండయ్యుఁబినతల్లి** - బాలకుండు = చిన్నపిల్లవాడు; అయ్యున్ = అయినప్పటికిని; పినతల్లి = పిన్ని; **యాడిన** - ఆడిన = పలికిన; దురుక్తులు = తిట్లు; **చిత్తంబునంబెట్టి** - చిత్తంబునన్ = హృదయములో; పెట్టి = పెట్టుకొని; **చనుచున్నవాఁడని** - చనుచున్నవాడు = వెళుతున్నాడు; అని = అని; **మనంబుననాశ్చర్యంబునొంది** - మనంబునన్ = మనసులో; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యమును; ఒంది = పొంది; **యో** - ఓ = ఓ; బాలక = పిల్లవాడ; **సకలసంపత్సమృద్ధంబగు** - సకల = సమస్తమైన; సంపత్ = సంపదలతోను; సమృద్ధంబు = సమృద్ధగ ఉన్నవి; అగు = అయిన; **మందిరంబుదెగడి** - మందిరంబున్ = గృహమును; తెగడి = నిందించి; **యొంటినెందునేగెదవు** - ఒంటిన్ = ఒంటరిగ; ఎందున్ = ఎక్కడకి; ఏగెదవు = వెళ్ళెదవు; **స్వజనకృతంబగునవమానంబుచే** - స్వ = స్వంత; జన = వారిచే; కృతంబు = చేయబడిన; అవమానంబు = అవమానము; చేన్ = చేత; నిను = నిన్ను; **సంతప్తుంగాఁదలంచెదననిన** - సంతప్తున్ = మిక్కిలి బాధపడినవాడు; కాన్ = అగునట్లు; తలచెదన్ = అనుకొనెదను; అనినన్ = అనగా; **ధ్రువుండిట్లనియె** - ధ్రువుండు = ధ్రువుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; **సపత్నీమాతృవాగిషుక్షతంబగు** - సపత్నీ = సవితి; మాతృ = తల్లి యొక్క; వాక్ = మాటలు అనెడి; ఇషు = బాణములచే; క్షతంబున్ = గాయపడినది; అగు = అయిన;

వ్రణంబు = పుండు; **భగవద్ధ్యానయోగరసాయనంబున** - భగవత్ = భగవంతుని; ధ్యాన = ధ్యానించుట అనెడి; యోగ = యోగ; రసాయనంబున = ఔషధమును; **మాపినకొందుననిన** - మాపికొందు = మాన్పుకొంటాను; అనినన్ = అనగా; విని = విని; **ధ్రువునికి** - ధ్రువుని = ధ్రువుని; కిన్ = కి; **నారదుండిట్లనియె** - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-237-| విను = వినుము; పుత్రక = అబ్బాయి; **బాలుఁడవై** - బాలుడవు = పిల్లవాడవు; ఐ = అయ్యి; **యనయంబును గ్రీడలందునాసక్తమనంబునఁదిరిగెడునిక్కాలంబున** - అనయంబునున్ = ఎల్లప్పుడును; క్రీడలు = ఆటల; అందున్ = లో; ఆసక్తము = ఆసక్తిగల; మనంబునన్ = మనసులో; తిరిగెడు = వర్తించెడి; ఈ = ఈ; కాలంబునన్ = కాలములో; = **నీకవమానమానములులేవెందున్** - నీకున్ = నీకు; అవమానములు = అవమానములు; లేవు = లేవు; ఎందున్ = ఎక్కడను.

4-238-| కాన = కావున; **మనమునఁదద్వివేకంబు** - మనమునన్ = మనసులో; తత్ = ఆ; వివేకంబునన్ = తెలివిడి; **నీకుఁగలిగెనేనియు** - నీకున్ = నీకు; కలిగెన్ = ఉన్నట్లు; ఏనియు = అయితే; **సంతోషకలితులయిన** - సంతోష = సంతోషముతో; కలితులు = కూడినవారు; అయిన = అయిన; **పురుషులాత్మీయకర్మ** - పురుషులు = మానవులు; ఆత్మీయ = తమ యొక్క; కర్మ = కర్మల; **విస్ఫురణఁజేసి** - విస్ఫురణన్ = కంపనలు; చేసి = వలన; **వితతసుఖదుఃఖములనుభవింతురెపుడు** - వితత = విస్తారమైన; సుఖ = సుఖములను; దుఃఖములనన్ = దుఃఖములనను; అనుభవింతురు = అనుభవిస్తారు.

4-239-| **కావున** - కావునన్ = అందుచేత; **వివేకంబుగల** - వివేకంబున్ = తెలివిడి; కల = కలిగిన; **పురుషుండుదనకుంబ్రాప్తంబులగు** - పురుషుండు = మానవుడు; తన = తన; కున్ = కు; ప్రాప్తంబులు = లభించినవి; అగు = అయిన; సుఖదుఃఖంబులు = సుఖదుఃఖంబులను; **దైవవశంబులుగాఁదలంచి** - దైవ = దేవునికి; వశంబులు = వశమైనవి; కాన్ = అయినట్లు; తలంచి = అనుకొని; **తావన్మాత్రంబునంబరితుష్టుండగు** - తావత్ = అంత; మాత్రంబునన్ = మాత్రముచేత; పరితుష్టుండు = సంతోషముకలవాడు; అగు = అవుతాడు; **నీవునుదల్లి** - నీవునున్ = నీవుకూడ; తల్లి = తల్లి; చెప్పిన = చెప్పిన; **యోగమార్గప్రకారంబున** - యోగమార్గ = యోగమార్గము; ప్రకారంబునన్ = ప్రకారముగ; **సర్వేశ్వరానుగ్రహంబుఁబొందెదనంటివేని** - సర్వేశ్వర = విష్ణుమూర్తి; అనుగ్రహంబున్ = అనుగ్రహమును; పొందెదన్ = పొందుతాను; అంటివేని = అంటుంటే; =

4-240-| అనఘాత్మ = పుణ్యాత్మా; **యోగీంద్రులనయంబు** - యోగ = యోగులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; అనయంబున్ = అవశ్యము; **ధరఁబెక్కుజన్మంబులందు** - ధరన్ = భూమిపైన; పెక్కు = అనేకమైన; జన్మంబులు = జన్మలు; అందున్ = లో; **నిస్సంగమైన** - నిస్సంగము = సంగములేనిది; ఐన = అయిన; **మతినిఁబ్రయోగ** - మతిన్ = బుద్ధితో; ప్రయోగ = ఆచరణతో కూడిన; **సమాధినిష్ఠలఁజేసి** - సమాధి = యోగసమాధి; నిష్ఠలన్ = నిష్ఠల; చేసి = వలన;

యైననుదెలియలేరతనిమార్గమదిగాననతఁడు - ఐనను = అయినప్పటికిని; తెలియన్ = తెలిసికొన; లేరు = లేరు; అతని = అతని; మార్గమున్ = త్రోవ; అదిగాన = అందుచేత; అతడు = అతడు; దురారాధ్యుఁడగు - దురారాధ్యుడు = ఆరాధించుట కష్టమైనవాడు; అగు = అగును; నీకునుడుగుము - నీకున్ = నీకు; ఉడుగుము = వదులుము; నిష్ఫలోద్యోగమిపుడుగాక - నిష్ఫల = ఫలితములేని; ఉద్యోగమున్ = ప్రయత్నమును; ఇపుడు = ఇప్పుడు; కాక = లేదా; నిశ్శ్రేయస = మోక్షమును; కాముఁడవగుదేనిఁదండ్రి - కాముడువు = కోరువాడవు; అగుదేని = అయినట్లయితే; వర్తించు = వర్తించు; తత్కాలమందుఁ - తత్ = ఆ; కాలము = కాలము; అందున్ = లో.

4-240.1-| బూని - పూని = పూనుకొని; సుఖదుఃఖములు - సుఖ = సుఖము; దుఃఖములు = దుఃఖములు; రెంటిలోనసెద్ది - రెంటి = రెండింటి; లోనన్ = లోను; ఎద్ది = ఏది; దైవవశమునఁజేకుఱుదానఁజేసి - దైవ = దేవునికి; వశమునన్ = వశమై; చేకుఱున్ = చేకూరుతుందో; దానన్ = దాని; చేసి = తో; డెందమునఁజాల - డెందమునన్ = హృదయములో; చాలన్ = మిక్కిలి; సంతుష్టినొందువాఁడు - సంతుష్టిన్ = సంతృప్తిని; ఒందు = పొందెడి; వాడు = వాడు; విమలవిజ్ఞాని - విమల = నిర్మలమైన; విజ్ఞాని = మంచిజ్ఞానముకలవాడు; యన - అన = అనగా; భువి - భువిన్ = భూమిమీద; వెలయుచుండు - వెలయుచున్ = ప్రసిద్ధికెక్కుతూ; ఉండు = ఉండును.

4-241-| మఱియు = ఇంకను; గుణాఢ్యుండగువానింజూచి - గుణ = గుణమములలో; ఆఢ్యుండు = శ్రేష్ఠుడు; అగు = అయిన; వానినన్ = వానిని; చూచి = చూసి; సంతోషించుచునాభాసుండగువానింజూచి - సంతోషించుచున్ = సంతోషిస్తూ; ఆభాసుండున్ = గుణవంతుని వలె నటించువాడు; అగు = అయిన; వానిన్ = వానిని; చూచి = చూసి; కరుణించుచు - కరుణించుచున్ = దయచూపుతూ; సమానుని = సమానమైన వాని; యెడ - ఎడన్ = అందు; మైత్రి = స్నేహము; సలుపుచు - సలుపుచున్ = చేస్తూ; వర్తించుచున్నవాఁడు - వర్తించుచున్ = ఉండెడి; వాడు = వాడు; తాపత్రయాదికంబులందొలంగునని - తాపత్రయ = తాపత్రయములు {తాపత్రయములు - 1ఆధ్యాత్మికము 2ఆదిదైవితము 3 ఆదిభౌతికము అనబడు మూడు ( 3) కారణములచే కలుగు తాపములు (బాధలు)}; ఆదికంబులన్ = మొదలైనవానివలన; తొలంగును = తొలగును; అని = అని; నారదుండు = నారదుడు; పలికిన = పలుకగా; విని = విని; ధ్రువుండిట్లనియె - ధ్రువుండు = ధ్రువుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; అనఘా = పుణ్యుడా; యీ - ఈ = ఈ; శమంబు = శమము {శమము - శాంతగుణము, మనోవ్యాపారంబులను ఉపశమింపచేయుట}; సుఖదుఃఖహతాత్ములగు - సుఖ = సుఖము; దుఃఖ = దుఃఖములచే; హత = దెబ్బతిన్న; ఆత్ములు = మనసులు కలవారు; అగు = అయిన; పురుషులకు - పురుషులు = మానవుల; కున్ = కు; దుర్గమంబని - దుర్గమంబు = ఆచరించలేనిది; అని = అని; కృపాయత్తుండవైన - కృపాయత్తుండవు = దయగలవాడవు; ఐన = అయిన; నీచేత - నీ = నీ; చేతన్ = చేత; వినంబడె - వినంబడెన్ = చెప్పితివి; అట్లయినంబరభయంకరంబగు - అట్లు = ఆవిధముగ; అయినన్ = అయినప్పటికిని; పర = శత్రువులకు; భయంకరంబు = భయముగొల్పునది; అగు = అయిన; క్షాత్త్రధర్మంబునొందిన - క్షాత్త్ర = క్షత్రియ; ధర్మంబున్ = స్వభావమును; ఒందిన = పొందిన; యవినీతుండనగు - అవినీతుండను = జితేంద్రియుడనుకానివాడను; అగు = అయిన; నేను = నేను;

సురుచిదురుక్తులను - సురుచి = సురుతి యొక్క; దురుక్తులు = తిట్లు; అను = అనెడి; బాణంబులవలన - బాణంబులన్ = బాణములు; వలన = వలన; వినిర్భిన్నహృదయుండనగుట - వినిర్భిన్న = ముక్కచెక్కలైన; హృదయుండన్ = హృదయము కలవాడను; అగుటన్ = ఔటవలన; మదీయచిత్తంబున - మదీయ = నా యొక్క ; చిత్తంబునన్ = మనసులో; శాంతి - శాతి = శాంతి; నిలువదు = నిలబడదు; కావునంద్రిభువనోత్కృష్టంబుననన్యాధిష్ఠితంబునగు - కావునన్ = అందుచేత; త్రిభువన = ముల్లోకములందు {ముల్లోకములు - 1భూః 2భువస్ 3భువ లోకములు}; ఉత్కృష్టంబున్ = ఉత్తమమైనది; అనన్య = అనితరులచే; అధిష్ఠితంబున్ = ఎక్కబడినిది; అగు = అయిన; పదంబునుబొంద - పదంబునున్ = స్థానమును; పొందన్ = పొందవలెనని; నిశ్చయించిన = నిశ్చయించుకొన్న; నాకు - నాకున్ = నాకు; సాధుమార్గంబునెఱింగింపుము - సాధు = చక్కటి; మార్గంబున్ = దారి; ఎఱింగింపుము = తెలుపుము; నీవు = నీవు; భగవంతుండగునజుని - భగవంతుండు = భగవంతుడు; అగు = అయిన; అజుని = బ్రహ్మదేవుని; యూరువువలన - ఊరువు = తొడ; వలన = నుండి; జనించి = పుట్టి; వీణావాదనకుశలుండవై - వీణా = వీణను; వాదన = వాయించుట యందు; కుశలుండవు = నేర్పరివి; ఐ = అయ్యి; జగద్ధితార్థంబు - జగత్ = లోకములకు; హిత = మంచి; అర్థంబున్ = కొరకు; సూర్యుండునుంబోలె - సూర్యునిన్ = సూర్యుని; పోలెన్ = వలె; వర్తింతువు = తిరిగెదవు; అనిన - అనినన్ = అనగా; విని = విని.

4-242-| నారదుఁడిట్లనుననఘ - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈవిధముగ; అను = అనెను; అనఘ = పుణ్యుడా; కుమారక = అబ్బాయి; విను = విను; నిన్ను = నిన్ను; మోక్షమార్గంబునకున్ - మోక్ష = మోక్షము యొక్క; మార్గంబున్ = దారి; కున్ = కి; బ్రేరేచినవాఁడిప్పుడు - ప్రేరేచిన = పురికొల్పిన; వాడు = వాడు; ఇప్పుడు = ఇప్పుడు; ధీరజనోత్తముఁడు - ధీర = ధీరులైన; జన = వారికి; ఉత్తముడు = ఉత్తముడు; వాసుదేవుండగుటన్ - వాసుదేవుండు = విష్ణుమూర్తి; అగుటన్ = అయినందువలన.

4-243-| నీవునమ్మహాత్మునినజస్రధ్యానప్రవణచిత్తుండవై - నీవు = నీవు; ఆ = ఆ; మహాత్మునిన్ = మహాత్ముని; అజస్ర = నిరంతరమైన; ధ్యాన = ధ్యానమునందు; ప్రవణ = మొగ్గిన; చిత్తుండవు = చిత్తముకలవాడవు; ఐ = అయ్యి; భజియింపుము = సేవించుము.

4-244-| పురుషుఁడుదవిలి - పురుషుడు = మానవుడు; తవిలి = పూని; చతుర్విధపురుషార్థశ్రేయమాత్మఁ బొందెదననినన్ - చతుర్విధపురుషార్థ = చతుర్విధపురుషార్థముల {చతుర్విధపురుషార్థములు - 1ధర్మ 2అర్థ 3కామ 4మోక్షములు}; శ్రేయమున్ = శ్రేయస్సును; పొందెదను = పొందుతాను; అనినన్ = అన్నచో; = ధరఁదత్ప్రాప్తికి - ధరన్ = భూమ్మీద; తత్ = దాని; ప్రాప్తి = పొందుట; కున్ = కు; హేతువు = దారి; హరిపదయుగళంబుదక్కనన్యముగలదే - హరి = హరి; పద = పాదములు అనెడి; యుగళంబున్ = ద్వయము; తక్క = తప్పించి; అన్యమున్ = ఇతరమైనది; కలదే = ఉన్నదా ఏమి.

4-245-| కావున - కావునన్ = అందుచేత.

4-246-| వర = శ్రేష్టమైన; యమునానదితటమునఁ - యమునా = యమున అనెడి; నది = నది యొక్క; తటమునన్ = ఒడ్డున; హరి = విష్ణుమూర్తి; సాన్నిధ్యంబు - సాన్నిధ్యంబున్ = సాన్నిధానము; శుచియునతిపుణ్యమునై - శుచియు = శుచి; అతి = మిక్కిలి; పుణ్యమున్ = పుణ్యము; ఐ = అయ్యి; పరఁగిన - పరగిన = ప్రసిద్ధమైన; మధువనమునకును - మధువనమున్ = మధువనము; కున్ = కు; సరసగుణా = మనోహర గుణములు కలవాడ; చనుము = వెళ్ళు; మేలు = మేలు; సమకుఱునచటన్ - సమకూఱున్ = కలుగును.

4-247-| ఆ = ఆ; యమునాతటినీ - యమునా = యమున యొక్క ; తటనీ = ఒడ్డున; శుభ = శుభ్రమైన; తోయములంగ్రుంకి - తోయములన్ = నీటిలో; క్రుంకి = స్నానము చేసి; నిష్ఠతోనచట - నిష్ఠ = నిష్ఠ; తోన్ = తో; అచ్చట = అక్కట; నారాయణునకును - నారాయణన్ = నారాయణన; కును = కు; నమస్కృతులాయతమతిఁజేసి - నమస్కృతులు = నమస్కారములు; ఆయత = పూనిన; మతిన్ = మనస్సు; చేసి = తో; చేయు = చేయుము; యమనియమములన్ = యమనియమముల సాధన.

4-248-| మఱియు - మఱియున్ = ఇంకను; బాలుండవగుటంజేసి - బాలుండవు = పిల్లవాడవు; అగుటన్ = అయినందుచేత; చేసి = వలన; వేదాధ్యయనాద్యుచితకర్మానర్హుండవయ్యునుచితంబులగు - వేద = వేదములను; అధ్యయన = అధ్యయనము; ఆది = మొదలగు; ఉచిత = ఉచిత; కర్మా = కర్మలకు; అనర్హుండవు = అర్హతలేనివాడవు; అయ్యున్ = అయినప్పటికిని; ఉచితంబులు = ఉచితములు; అగు = అయిన; కుశాజినంబులంజేసి - కుశ = దర్భలు; అజినంబులన్ = జింకచర్మములను; చేసి = పొంది; స్వస్తికప్రముఖాసనంబులంగల్పించుకొని - స్వస్తిక = స్వస్తికాసనము; ప్రముఖ = మొదలైనముఖ్య; ఆసనంబులన్ = ఆసనములను; కల్పించుకొని = వేసి; త్రివృత్ప్రాణాయామంబులచేతం బ్రాణేంద్రియమనోమలంబులను - త్రివృత్ = మూడు (3) ఆవృత్తుల; ప్రాణాయామంబుల్ = ప్రాణాయామముల; చేతన్ = చేత; ప్రాణ = ప్రాణముల; ఇంద్రియ = ఇంద్రియముల; మనః = మానసిక; మలంబులను = మలినములను; చాంచల్యదోషంబులఁబ్రత్యాహరించి - చాంచల్య = చంచలము అనెడి ; దోషంబులన్ = దోషములను; ప్రత్యాహరించి = పరిహరించి; స్థిరంబయిన - స్థిరంబు = స్థిరము; అయిన = అయినట్టి; చిత్తంబున - చిత్తంబునన్ = చిత్తముయందు.

4-249-| ఆశ్రితసత్ప్రసాదాభిముఖుండును - ఆశ్రిత = ఆశ్రయించినవారికి; సత్ = మంచి; ప్రసాద = వరములనిచ్చుటయందు; అభిముఖుండును = ముందుండువాడును; స్నిగ్ధప్రసన్నాననేక్షణుండు - స్నిగ్ధ = మృదువైన; ప్రసన్న = ప్రసన్నమైన; ఆనన = ముఖముతో; ఈక్షణుండు = చూసెడివాడు; సురుచిరనాసుండు - సు = చక్కటి; రుచిర = ప్రకాశవంతమైన; నాసుండును = ముక్కుకలవాడును; సుభ్రూయుగుండును - సు = చక్కటి; భ్రూయుగుండును = భ్రూయుగ్మము కలవాడును; సుకపోలతలుఁడును - సు = చక్కటి; కపోలతలుడును = చెంపలు కలవాడును; సుందరుండు = అందమైనవాడు; హరినీలసంశోభితాంగుండుఁదరుణుండు నరుణావలోకనోష్ఠాధరుండుఁ

**గరుణాసముద్రుండుఁ బురుషార్థనిధియునుబ్రణతాశ్రయుండు** - హరినీల = ఇంద్రనీలము వలె ; సంశోభిత = చక్కగ శోభకలిగిన; అంగుండు = అవయవములు కలవాడు; తరుణుండు = తరుణవయస్సున యుండువాడు; అరుణా = ఎఱ్ఱని; అవలోకన = చూపులు; ఓష్ఠ = పైపెదవి; అధరుండు = క్రింది పెదవి కలవాడు; కరుణా = దయకు; సముద్రుండున్ = సముద్రుడును; పురుషార్థ = చతుర్విధపురుషార్థములకు {చతుర్విధపురుషార్థములు - 1ధర్మ 2అర్థ 3కామ 4మోక్షములు}; నిధియున్ = నిధివంటివాడును; ప్రణత = నమస్కరించినవారికి; ఆశ్రయుండును = ఆశ్రయము ఇచ్చువాడును; = = **శోభనకరుండు** - శోభన = మంగళ; కరుండు = ఒనగూర్చువాడును.

4-249.1-| **లలితశ్రీవత్సలక్షణ** - లలిత = అందమైన; శ్రీవత్స = శ్రీవత్సము అనెడి; లక్షణ = పుట్టుమచ్చచేత; లక్షితుండు = కలవాడును; **సర్వలోకశరణ్యుండు** - సర్వ = సమస్తమైన; లోక = లోకములకు; శరణ్యుండు = శరణ్యము యైనవాడు; **సర్వసాక్షి** - సర్వ = అన్నిటికిని; సాక్షి = సాక్షియైనవాడు; **పురుషలక్షణయుక్తుండుఁబుణ్యశాలి** - పురుష = పురుషుని; లక్షణ = లక్షణములు; యుక్తుండు = కలగినవాడు; పుణ్యశాలి = పుణ్యస్వరూపుడు; **యసితమేఘనిభశ్యాముఁడవ్యయుండు** - అసిత = నల్లని; మేఘ = మేఘముతో; నిభ = సమానమైన; శ్యాముడు = శ్యాముడు. 4-250-| మఱియును = ఇంకను.

4-251-| హార = హారము; కిరీట = కిరీటము; కేయూర = భూజకీర్తులు; కంకణ = కంకణములు; ఘన = గొప్ప; **భూషణుండాశ్రితపోషణుండు** - భూషణుండు = ఆభరణములు ధరించినవాడు; ఆశ్రిత = ఆశ్రయించినవారిని; పోషణుండు = పాలించువాడు; **లాలితకాంచీకలాపశోభిత** - లాలిత = అందమైన; కాంచీ = మొలనూలు; కలాపము = ఆభరణముతో; శోభిత = శోభిల్లుతున్న; **కటిమండలుండంచితకుండలుండు** - కటి = కటి; మండలుండు = ప్రదేశము కలవాడు; అంచిత = అలంకరింపబడిన; కుండలుండు = కుండలములు కలవాడు; = **మహనీయకౌస్తుభమణిఘృణి** - మహనీయ = గొప్ప; కౌస్తుభ = కౌస్తుభము అనెడి; మణి = మణి యొక్క; ఘృణి = కాంతులు కలవాడు; **చారుగ్రైవేయకుండానందదాయకుండు** - చారు = అందమైన; గ్రైవేయకుండు = కంఠహారములు కలవాడు; ఆనంద = ఆనందమును; దాయకుండు = ఇచ్చువాడు; = **సలలితఘన** - సలలిత = అందముగల; ఘన = గొప్ప; శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదా = గద; పద్మ = పద్మము; హస్తుండు = చేత కలవాడు; **భువనప్రశస్తుఁడజుఁడు** - భువన = లోకముల; ప్రశస్తుడు = ప్రశంసించబడువాడు; అజుడు = జన్మములేనివాడు.

4-251.1-| **కమ్రసౌరభవనమాలికాధరుండు** - కమ్ర = కమ్మని; సౌరభ = సువాసనలు కల; వనమాలికా = వనమాలలు {వనమాల - పూలు పత్రములు కూర్చిన దండ }; ధరుండు = ధరించినవాడు; **హతవిమోహుండు** - హత = పోగొట్టబడు; విమోహుండు = మోహములవాడు; **నవ్యపీతాంబరుండు** - నవ్య = కొత్త; పీతాంబరుండు = పట్టుబట్టలు కలవాడు; **లలితకాంచననూపురాలంకృతుండు** - లలిత = అందమైన; కాంచన = బంగారు; నూపుర = అందెలచే; అలంకృతుండు = అలంకరించబడినవాడు; **నిరతిశయసద్గుణుఁడు** - నిరతిశయ = అతిశయము కాని ; సత్ = మంచి; గుణుండు =

గుణములుకలవాడు; దర్శనీయతముఁడు = అత్యధికమైన చూడదగ్గవాడు {దర్శనీయుడు - దర్శనీయతరుడు - దర్శనీయతముఁడు}.

4-252-| సరసమనోలోచనముత్కరుఁడును - సరస = సరసమైన; మనః = మనస్సు అనెడి; లోచన = కన్నులకు; ముత్కరుడును = సంతోషము కలిగించువాడు; హృత్పద్మకర్ణికానివసిత - హృత్ = హృదయము అనెడి; పద్మ = పద్మము యొక్క; కర్ణికా = బొడ్డునందు; నివసిత = నివసించెడి; విస్ఫురదురునఖమణి - విస్ఫురత్ = మెరుస్తున్న; ఉరు = పెద్దవైన; నఖ = గోర్లు అనెడి; మణి = మణులచే; శోభిత = శోభిల్లుతున్న; చరణసరోజాతుఁడతులశాంతుఁడు - చరణ = పాదములు అనెడి; సరోజాతుడు = పద్మములు కలవాడు; అతుల = సాటిలేని; శాంతుడు = శాంతము కలవాడు; ఘనుఁడున్ - ఘనుడున్ = గొప్పవాడు.

4-253-| అయిన = అయినట్టి; పురుషోత్తముఁబూజించుచు - పురుష = పురుషులలో; ఉత్తమున్ = ఉత్తముని; పూజించుచున్ = పూజిస్తూ; హృదయగతుండును - హృదయ = హృదయమునందు; గతుండును = ఉన్నవాడు; సానురాగవిలోకనుండును - సానురాగ = అనురాగముతోకూడిన; విలోకనుండును = చూపులు కలవాడు; వరదశ్రేష్ఠుండునునగు - వరద = వరములను ఇచ్చుటలో; శ్రేష్ఠుండు = ఉత్తముడు; అగు = అయినట్టి; నారాయణునేకాగ్రచిత్తంబునంబరమనివృత్తిమార్గంబున - నారాయణున్ = విష్ణుమూర్తిని; ఏకాగ్ర = ఏకాగ్రత కల; చిత్తంబునన్ = మనసులో; పరమ = అత్యుత్తమమైన; నివృత్తి = వైరాగ్య; మార్గంబునన్ = మార్గమున; ధ్యానంబు - ధ్యానంబున్ = ధ్యానమును; చేయుచు - చేయుచున్ = చేస్తూ; ధ్యాతుండైన - ధ్యాతుండు = ధ్యానింపబడువాడ; ఐన = అయినట్టి; పురుషోత్తముని = విష్ణుమూర్తి; దివ్యమంగళస్వరూపంబు - దివ్య = దివ్యమైన; మంగళ = శుభకరమైన; స్వరూపంబున్ = స్వరూపమును; చిత్తంబునందగిలిన - చిత్తంబునన్ = మనసులో; తగిలినన్ = లగ్నమైనచో; మరల = మరల; మగుడనేరదు = వెనుదిరిగిపోలేదు; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ; యే - ఏ = ఏ; మంత్రంబేని - మంత్రంబు = మంత్రము; ఏని = అయితే; సప్తవాసరంబులు - సప్త = ఏడు (7); వాసరంబులు = దినములు; పఠియించిన - పఠియించినన్ = పఠించినచో; ఖేచరులంగనుంగొనుసామర్థ్యంబుగలుగు - ఖేచరులన్ = ఆకాశమున చరించువారిని; కనుంగొన = చూచుటకు; సామర్థ్యంబు = సామర్థ్యము; కలుగున్ = కలుగుతుందో; అట్టి = అటువంటి; ప్రణవయుక్తంబగు - ప్రణవ = ఓంకారముతో; యుక్తంబు = కూడినది; అగు = అయిన; ద్వాదశాక్షరకలితంబును - ద్వాదశా = పన్నెండు (12); అక్షర = అక్షరములు; కలితంబున్ = కలిగినదియు; దేశకాలవిభాగవేదిబుధానుష్ఠితంబునునయిన - దేశ = దేశము; కాల = కాలము; విభాగ = విభాగములు; వేది = తెలిసిన; బుధ = జ్ఞానులచే; అనుష్ఠితంబును = అనుష్ఠానము చేయబడునదియు; అయిన = అయినట్టి; ఓంనమోభగవతేవాసుదేవాయ = ఓంనమోభగవతేవాసుదేవాయ; యనెడి - అనెడి = అనెడి; వాసుదేవ = వాసుదేవ; మంత్రంబునంజేసి - మంత్రంబున్ = మంత్రము; చేసి = వలన.

4-254-| **దూర్వాంకురంబుల** - దూర్వార = గఱిక అనెడి గడ్డి; అంకురంబులన్ = లేత చివుళ్ళతో; **దూర్వాంకురశ్యాము** - దూర్వారాంకురశ్యాము = లేతగఱికవలె నవనవలాడు శ్యాముని; **జలజంబులనుజారు జలజనయనుఁ దులసీదళంబులఁ దులసికాదాముని** - జలజంబులను = పద్మములతో; చారు = అందమైన; జలజనయనున్ = పద్మములవంటి కన్నులు కలవాని; తులసీదళంబులన్ = తులసిదళములతో; తులసీకాదామునిన్ = తులసిమాల ధరించినవాని; = **మాల్యంబులను** - మాల్యంబులన్ = మాలలతో; **సునైర్మల్యచరితుఁబత్రంబులనుబక్షిపత్త్రునిఁగడువన్య** - సు = మంచి; నైర్మల్య = నిర్మలమైన; చరితున్ = వర్తన కలవానిని; పత్రంబులన్ = ఆకులతో; పక్షి = గరుత్మంతుని; పత్త్రుని = రెక్కలకలవానిని; కడు = అనేకమైన; వన్య = అడవి; = **మూలంబులనునాదిమూలఘనునినంచిత** - మూలంబులను = దుంపలతో; ఆదిమూలఘనుని = సృష్టికి మొదటి దుంప వంటి వానిని; అంచిత = చక్కటి; **భూర్జత్వగాదినిర్మిత** - భూర్జ = బూరుగుదూది; త్వక్ = బట్ట; ఆది = మొదలైనవానిచే; నిర్మిత = చేయబడిన; **వివిధాంబరంబులను** - వివిధ = రకరకముల; అంబరములను = వస్త్రములచేత; **పీతాంబరధరుఁదనరుభక్తిని** - పీతాంబరధరునిన్ = విష్ణుమూర్తిని; తనరు = అతిశయించిన; భక్తిని = భక్తితో.

4-254.1-| **మృచ్ఛిలాదారురచిత** - మృత్ = మట్టి; శిలా = శిల; దారు = కర్ర; రచిత = చేయబడిన; **రూపముల** - రూపములన్ = బొమ్మలు; **యందుఁగాని** - అందు = వలన; కాని = కాని; నిరూఢమైన = ప్రసిద్ధమైన; సలిలముల = జలముల; **యందుఁగాని** - అందు = లో; కాని = కాని; **సుస్థలములందుఁగాని** - సుస్థలముల = మంచి ప్రదేశముల; అందు = లో; కాని = కాని; **పూజింపవలయునక్కమలనాభు** - పూజింపవలయున్ = పూజించవలెను; ఆ = ఆ; కమలనాభున్ = విష్ణుమూర్తిని {కమలనాభుడు - పద్మము నాభి యందు కలవాడు, విష్ణువు}.

4-255-| **ధృతచిత్తుఁడు** - ధృత = ధారణగల; చిత్తుడు = చిత్తముకలవాడు; **శాంతుండు** - శాంతుడు = శాంతము కలవాడు; **నియతపరిభాషణుఁడు** - నియత = నియమించిన; పరిభాషణుండు = సంభాషణలు కలవాడు; **సుమహితాచారుఁడు** - సు = మంచి; మహిత = గొప్ప; ఆచారుడు = ఆచరణలు కలవాడు; వర్ణిత = వర్ణిస్తున్న; **హరిమంగళగుణుఁడును** - హరి = విష్ణుమూర్తి; మంగళ = శుభకరమైన; గుణుండును = గుణములు కలవాడు; **మితవన్యాశనుఁడునగుచు** - మిత = మితమైన; వన్య = అడవిలో దొరుకువానిని; అశనుడు = తినువాడు; అగుచున్ = అవుతూ; **మెలఁగఁగవలయును** - మెలగవలయును = తిరుగవలెను.

4-256-| **ఉత్తమశ్లోకుండగు** - ఉత్తమ = ఉత్తములచే; శ్లోకుండు = స్తుతింపబడువాడు; అగు = అయిన; పుండరీకాక్షుండు = హరి; **నిజమాయాస్వేచ్ఛావతారచరితంబులచేతనంచింత్యముగానెద్ది** - నిజ = తన; మాయా = మాయతోకూడిన; స్వేచ్ఛా = తన ఇచ్ఛానుసారము; అవతార = అవతరించుట; చరితంబులన్ = వర్తనల; చేతన్ = చే; చింత్యముగా = చింతింపదగినదిగ; ఎద్ది = ఏదయితే; **చేయునద్ది** - చేయున్ = చేయునో; అద్ది = దానిని; హృదయగతంబుగా = హృదయమందుల; **ధ్యానంబుచేయందగు** - ధ్యానంబున్ = ధ్యానము; **మఱియుఁగార్యబుద్ధింజేసి** - మఱియున్ = ఇంకను; కార్య = పూనిన; బుద్ధిన్ = బుద్ధి; **చేయంబడు** - చేసి = తో; చేయంబడు = చేసెడి; **పూజావిశేషంబులు** - పూజా = పూజల; విశేషంబులన్ =

విశేషములను; **వాసుదేవమంత్రంబున** - వాసుదేవమంత్రంబునన్ = వాసుదేవమంత్రముతో; **సర్వేశ్వరునికి** - సర్వేశ్వరుని = హరి; కిన్ = కి; సమర్పింపవలయు = చక్కగ అర్పింపవలెను; ఇట్లు = ఈవిధముగ; **మనోవాక్కాయకర్మంబులచేత** - మనస్ = మనస్సు; వాక్ = మాటలు; కర్మంబుల = చేయుపనుల; చేతన్ = చే; **మనోగతంబగునట్లుగా** - మనః = మనసునకు; గతంబు = చేరినది; అగునట్లుగా = అయ్యేటట్లుగా; **భక్తియుక్తంబులయిన** - భక్తి = భక్తితో; యుక్తంబులు = కూడినవి; అయిన = అయిన; **పూజలచేతఃబూజింపంబడి** - పూజల = పూజలు; చేతన్ = చే; పూజింపంబడి = పూజింపబడి; సర్వేశ్వరుండు = విష్ణుమూర్తి; **మాయాభిభూతులుగాక** - మాయా = మాయకి; అభిభూతులు = లొంగినవారు; కాక = కాకుండగ; సేవించు = సేవించెడి; పురుషులకు = పురుషులకు; ధర్మాది = ధర్మాది {ధర్మాది - 1ధర్మ 2అర్థ 3కామ 4మోక్షములు అనెడి చతుర్విధపురుషార్థములు }; **పురుషార్థంబులలోననభిమతార్థంబునిచ్చు** - పురుషార్థంబులన్ = పురుషార్థములు; లోనన్ = లో; అభిమతార్థంబున్ = కోరినది; ఇచ్చున్ = ఇచ్చును; **విరక్తుండగువాఁడు** - విరక్తుండు = వైరాగ్యము కలవాడు; అగువాడు = అయినవాడు; నిరంతర = ఎడతెగని; **భావంబయిన** - భావంబున్ = భావము; అయిన = అయిన; **భక్తియోగంబునంజేసి** - భక్తి = భక్తి; యోగంబునన్ = యోగము; చేసి = వలన; **మోక్షంబుకొఱకు** - మోక్షంబున్ = మోక్షము; కొఱకున్ = కోసము; భజియించు = సేవించు; అని = అని; చెప్పిన = చెప్పగ; విని = విని; ధ్రువుండు = ధ్రువుడు; **నారదునకుంబ్రదక్షిణపూర్వకంబుగా** - నారదున = నారదున; కున్ = కు; ప్రదక్షిణ = ప్రదక్షిణతో; పూర్వకంబుగా = కూడినదిగా; నమస్కరించి = నమస్కరించి; మహర్షి = మహర్షులైన; **జనసేవ్యంబై** - జనంబు = వారిచే; సేవ్యంబు = సేవింపబడినది; ఐ = అయ్యి; **సకలసిద్ధులనొసంగుచు** - సకల = సమస్తమైన; సిద్ధులను = సిద్ధులను; ఒసంగుచున్ = ఇస్తూ; **భగవత్పాదసరోజాలంకృతంబయిన** - భగవత్ = భగవంతుని; పాద = పాదములు అనెడి; సరోజ = పద్మములచే; అలంకృతంబు = అలంకరింపబడినది; అయిన = అయిన; **మధువనంబునకుంజనియె** - మధు = మధు అనెడి; వనంబున్ = వనమున; కున్ = కు; చనియె = వెళ్ళెను; అంత = అంత.

4-257-| **పద్మభవసూనుఁడుత్తానపాదు** - పద్మభవ = బ్రహ్మదేవుని; సూనుడు = పుత్రుడు; ఉత్తానపాదు = ఉత్తానపాదుని; **కడకునరిగి** - కడకున్ = దగ్గరకు; అరిగి = వెళ్ళి; **యా** - ఆ = ఆ; **రాజుచే** - రాజు = రాజు; చేన్ = చేత; **వివిధార్చనములనంది** - వివధ = రకరకముల; అర్చనములన్ = పూజనములను; అంది = పొంది; **సంప్రీతుఁడై** - సంప్రీతుడు = సంతుష్టుడు; ఐ = అయ్యి; **యున్నతాసనముననెలమిఁగూర్చుండి** - ఉన్నత = ఎత్తైన; ఆసనమునన్ = ఆసనమున; ఎలమిన్ = అతిశయించి; కూర్చుండి = కూర్చుని; **యాతని** - ఆతని = అతని; వలను = వైపు; చూచి = చూసి.

4-258-| **ఇట్లనియె** - ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికె.

4-259-| భూనాయక = రాజ {భూనాయకుడు - భూమికి నాయకుడు, రాజు}; **నీవిపుడామ్లానాస్యుఁడవగుచుఁజాల** - నీవున్ = నీవు; ఇపుడున్ = ఇప్పుడు; ఆమ్లాన = మిక్కిలి వాడిన; ఆస్యుడవు = మోము కలవాడవు; అగుచున్ = అవుతూ; చాలన్ = మిక్కిలి; = **మదిలోఁజింతంబూనుటకేమి** - మది = మనసు; లోన్ = లో; చింతన్ = చింతను; పూనుట = కలిగి యుండుట; కున్ = కు; ఏమి = ఏమి; **కతంబననా** - కతంబు = కారణము; అనన్ = అనగ; ఆ = ఆ;

**నారదుతోడనాతఁడనియెన్** - నారదున్ = నారదుని; తోడన్ = తోటి; ఆతడున్ = అతడు; అనియెన్ = పలికెను; మరలన్ = మరల.

4-260-| **మునివర** - ముని = మునులలో; వర = శ్రేష్ఠుడ; **వివేకశాలియుననఘుఁడునైదేండ్ల** - వివేకశాలియు = వివేకముకలవాడు; అనఘుడు = పుణ్యుడు; ఐదేండ్ల = అయిదు సంవత్సరముల; **బాలుఁడస్మత్ప్రియనందనుఁ డదయుఁడనగు** - బాలుడు = బాలుడు; అస్మత్ = నా యొక్క; ప్రియ = ప్రియమైన; నందనుండు = పుత్రుడు; అదయుండను = దయమాలినవాడిని; అగు = అయిన; **నాచేతనుబరిభవమొంది** - నా = నా; చేతన్ = చేత; పరిభవంబున్ = పరాభవమును; ఒంది = పొంది; **చనియెఁదొల్లియఁదానున్** - చనియెన్ = వెళ్ళెను; తొల్లియున్ = ఇంతకు ముందు; తానున్ = తాను.

4-261-| చని = వెళ్ళి; **యుగ్రాటవిఁజొచ్చి** - ఉగ్ర = భయంకరమైన; అటవిన్ = అడవిని; చొచ్చి = ప్రవేశించి; **యచ్చటఁబరిశ్రాంతుండు** - అచ్చటన్ = అక్కడ; పరిశ్రాంతుండున్ = మిక్కిలి అలసినవాడు; **క్షుత్పీడితుండునుని** - క్షుత్పీడితుండును = ఆకలిచేపీడింపబడువాడు; **ఆసమ్లానముఖాంబుజుండుననఘుండున్** - ఆమ్లాన = వడలిపోయిన; ముఖ = ముఖము అనెడి; అంబుజుండున్ = పద్మముకలవాడు; **బాలకుండైనమత్తనయున్** - బాలకుండు = చిన్న పిల్లవాడు; ఐన = అయిన; మత్ = నా యొక్క; తనయున్ = పుత్రుని; ఘోర = భయంకరమైన; **వృకాహి** - వృక = తోడేళ్ళు; అహి = పాములు; భల్ల = ఎలుగుబంట్లు; ముఖ = మొదలైన; **సత్త్వశ్రేణి** - సత్త్వ = జంతువుల; శ్రేణి = సమూహము; నిర్జించెనో = సంహరించెనో; **యని** - అని = అని; **దుఃఖించెద** - దుఃఖించెదన్ = దుఃఖిస్తున్నాను; నాదు = నా యొక్క; **చిత్తముననార్యస్తుత్య** - చిత్తముననన్ = మనసులో; ఆర్యస్తుత్య = గొప్పవారిచే స్తుతింపబడువాడ; **యిట్లౌటకున్** - ఇట్లు = ఈవిధముగ; ఔటకున్ = అగుటకు.

4-262-| అట్టి = అటువంటి; **యుత్తమబాలు** - ఉత్తమ = ఉత్తముడైన; బాలున్ = బాలుని; నా = నా యొక్క; **యంకపీఠమందుఁగూర్చుండనీక** - అంక = అంకము అనెడి ; పీఠము = పీఠము; అందున్ = లో; కూర్చుండనీక = కూర్చోనీయక; నిరాకరించి = నిరాకరించి; **యంగనాసక్తచిత్తుండనైన** - అంగనా = స్త్రీ యెడల ; ఆసక్త = చిక్కుకొన్న; చిత్తుండను = మనసు కలవాడను; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; నాదు = నా యొక్క; **దౌరాత్మ్యమిది** - దౌరాత్మ్యము = దురాత్ముని భావము; ఇది = ఇది; **మునినాథచంద్ర** - ముని = మునులకు; నాథ = నాయకులలో; చంద్ర = చంద్రునివంటివాడ.

4-263-| నా = అనగా; విని = విని; నారదుండు = నారదుడు; **నరనాథునకిట్లను** - నరనాథున్ = రాజున; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అను = అనెను; నీ = నీ యొక్క; **కుమారుఁడా** - కుమారుడు = పుత్రుడు; ఆ = ఆ; **దేవకిరీటరత్నరుచి దీపితపాదసరోజుఁడైన** - దేవకిరీటరత్నరుచిదీపితపాదసరోజుఁడు = విష్ణుమూర్తి {దేవకిరీటరత్నరుచిదీపితపాదసరోజుఁడు - దేవతలకిరీటముల కాంతులచే ప్రకాశిస్తున్న పాదములు అనెడి పద్మములు కలవాడు, విష్ణువు}; ఐన = అయిన; రాజీవదళాక్ష = విష్ణుమూర్తిచే; **రక్షితుఁడశేషజగత్పరికీర్తనీయకీర్తివిభవప్రశస్తసుచరిత్రుఁడు** - రక్షితుడు = రక్షింపబడుతున్నవాడు; అశేష =

అనంతమైన; జగత్ = లోకములచే; పరి = మిక్కలి; కీర్తనీయ = కీర్తింపదగిన; కీర్తి = కీర్తి యొక్క; విభవ = వైభవముచే; ప్రశస్త = శ్రేష్ఠమైన; సు = మంచి; చరిత్రుడు = ప్రవర్తన కలవాడు; **వానికి** - వానికిన్ = అతనికోసము; **దుఃఖమేటికిన్** - దుఃఖము = దుఃఖము; ఏటికిన్ = ఎందులకు.

4-264-| **కావుననమ్మహాత్ముఁడు** - కావునన్ = అందుచేత; ఆ = ఆ; మహాత్ముడు = మహాత్ముడు; **సుకర్మముచేత** - సు = మంచి; కర్మము = కర్మములు; చేతన్ = చేత; **సమస్తలోకపాలావళికందరాని** - సమస్త = సమస్తమైన; లోకపాల = లోకపాలకుల; ఆవళి = సమూహమున; కిన్ = కి; అందరాని = అదుకోలేని; **సముదంచితనిత్యపదంబునంబ్రభుశ్రీ** - సమ = మిక్కలి; ఉదంచిత = గౌరవనీయమైన; నిత్య = శాశ్వతమైన; పదంబున్ = పదమునందు; ప్రభు = ప్రభుత్వము అనెడి; శ్రీ = సంపదతో; **విలసిల్లఁజెందుఁదులసీదళదాము** - విలసిల్లన్ = విలసిల్లుటను; చెందు = చెందును; తులసీదళదాము = నారాయణుని {తులసీదళదాము - తులసీదళముల దండ ధరించినవాడు, విష్ణువు}; భజించి = పూజించి; **యా** - ఆ = ఆ; **జగత్పావనుఁడైన** - జగత్ = లోకములను; పావనుడు = పవిత్రముచేయువాడు; ఐన = అయిన; నీ = నీ యొక్క; **సుతుప్రభావమెఱుంగవు** - సుతు = పుత్రుని; ప్రభావమున్ = గొప్పదనము; ఎఱుంగవు = తెలియవు; నీవు = నీవు; **భూవరా** - భూవర = రాజ.

4-265-| **అదియునుంగాక** - అదియున్ = అంతే; కాక = కాకుండగ.

4-266-| నీ = నీ యొక్క; కీర్తియు = కీర్తినికూడ; **జగముల** - జగములన్ = లోకముల; **యందాకల్పమునొందఁజేయు నంచిత** - అందున్ = లో; ఆకల్పమున్ = కల్పాంతము వరకు; ఒందన్ = పొందునట్లు; చేయు = చేసెడి; అంచిత = చక్కటి; **గుణరత్నాకరుఁడిటకేతెంచును** - గుణ = గుణములనెడి; రత్నాకరుడు = సముద్రము వంటివాడు {రత్నాకరుడు - రత్నములసమూహము కలవాడు, సముద్రుడు}; ఇటకున్ = ఇక్కడకు; ఏతెంచును = వచ్చును; = **శోకింపకుమతనిఁగూర్చి** - శోకింపకుము = దుఃఖింపకుము; అతని = అతని; గూర్చి = గురించి; **సుభగచరిత్రా** - సుభగ = సౌభాగ్యమైన; చరిత్రా = ప్రవర్తనకలవాడ.

4-267-| అని = అని; నారదుండు = నారదుడు; పలికిన = పలుకగా; విని = విని; **మనమున** - మనమునన్ = మనసులో; విశ్వసించి = నమ్మి; **విభుఁడునుబ్రియనందనుఁజింతించుచునాదరమునఁజూడండయ్యె** - విభుడును = రాజు; ప్రియ = ప్రియమైన; నందనున్ = పుత్రునికై; చింతించుచున్ = ఆలోచిస్తూ; ఆదరమునన్ = ఆదరముతో; చూడండు = చూడనివాడు; అయ్యెన్ = ఆయెను; = **రాజ్యమునుబూజ్యముగన్** - రాజ్యమున్ = రాజ్యమును; పూజ్యముగన్ = శ్రద్ధగా.

4-268-| **అంతనక్కడనా** - అంతన్ = అంత; అక్కడ = అక్కడ; ఆ = ఆ; ధ్రువుండు = ధ్రువుడు.

4-269-| చని = వెళ్ళి; **ముందటఁగనుఁగొనె** - ముందటన్ = ఎదురుగ; కనుగొనెన్ = చూసెను; **మధువనమును** - మధు = మధు అనెడి; వనమునున్ = వనమును; **మునిదేవయోగివర్ణితగుణపావనమును** - ముని = మునుల; దేవ = దేవతల;

యోగి = యోగుల; గుణ = గుణములచే; పావనమును = పవిత్రమైనది; **దుర్భవజలదపవనమును** - దుర్భవ = చెడ్డసంసారమనెడి; జలద = మేఘములకు; పవనమును = వాయువు వంటిది; **నిఖిలైకపుణ్యవరభవనంబున్** - నిఖిల = సమస్తము; ఏక = అఖండ; పుణ్య = పుణ్యములకు; వర = శ్రేష్ఠమైన; భవనంబున్ = నివాసమును.

4-270-| **అట్లుగనిడాయంజని** - అట్లు = ఆవిధముగ; డాయన్ = దగ్గరకు; చని = వెళ్ళి; **యమునానదింగృతస్నానుండై** - యమునా = యమున అనెడి ; నదిన్ = నదిలో; కృత = చేసిన; స్నానుండు = స్నానము చేసినవాడు; ఐ = అయ్యి; నియతుండును = నియమములనుపూనినవాడు; **సమాహితచిత్తుండునునై** - సమ = చక్కగా; ఆహిత = కూడగట్టుకొనిన; చిత్తుండును = మనసు కలవాడు; ఐ = అయ్యి; సర్వేశ్వరుని = విష్ణుమూర్తిని; **ధ్యానంబు** - ధ్యానంబున్ = ధ్యానము; **చేయుచుంబ్రతిత్రిరాత్రాంతంబునఁగృతకపిత్థబదరీఫలపారణుండగుచు** - చేయుచున్ = చేస్తూ; ప్రతి = ప్రతి; త్రి = మూడు (3); రాత్రంబునన్ = రాత్రులకొకమారు; కృత = చేసిన; కపిత్థ = వెలగ; బదరీ = రేగు; ఫల = పండ్లను; పారణుండు = భోజనము కలవాడు; అగుచున్ = అవుతూ; దేహ = శరీర; **స్థితిననుసరించి** - స్థితిని = స్థితిని; అనుసరించి = ప్రకారము; **యిటులనొక్కమాసంబు** - ఇటుల = ఈ విధముగ; ఒక్క = ఒక; మాసంబు = నెల; **హరింబూజించి** - హరిన్ = విష్ణుని; పూజించి = పూజించి; **యంతనుండి** - అంతన్ = అప్పటి; నుండి = నుండి; **యాఱేసి** - ఆఱేసి = ఆరు చొప్పున ; **దినంబులకొక్కపరి** - దినంబుల = దినముల; కున్ = కి; ఒక్క = ఒక; పరి = మారు; **కృతజీర్ణతృణపర్ణాహారుండగుచు** - కృత = చేసిన; జీర్ణ = ఎండిన; తృణ = గడ్డి; పర్ణ = ఆకులు; ఆహారుండు = భోజనము కలవాడు; అగుచున్ = అవుతూ; రెండవ = రెండో (2); **మాసంబున** - మాసంబునన్ = నెలలో; **విష్ణుసమారాధనంబు** - విష్ణు = విష్ణుమూర్తిని; సమ = చక్కగా; ఆరాధనంబు = పూజ; చేసి = చేసి; **యంతనుండి** - అంత = అప్పటి; నుండి = నుండి; **నవరాత్రంబులకొకమాఱుదకభక్షణంబు** - నవ = తొమ్మిది (9); రాత్రంబుల = రాత్రుల; కున్ = కి; ఒక = ఒక; మాఱున్ = మారు; ఉదక = నీటిని; భక్షణంబున్ = తీసుకొనుట; **చేయుచు** - చేయుచున్ = చేస్తూ; **మూఁడవ** - మూడవ = మూడో (3); **మాసంబున** - మాసంబునన్ = నెలలో; **మాధవునర్చించి** - మాధవున్ = విష్ణుమూర్తిని; అర్చించి = పూజించి; **యంతనుండి** - అంత = అప్పటి; నుండి = నుండి; ద్వాదశ = పన్నెండు (12); **దినంబులకొకమాఱు** - దినంబుల = దినముల; కున్ = కి; ఒక = ఒక; మాఱున్ = మారు; **వాయుభక్షణండగుచు** - వాయు = వాయువును; భక్షణుండు = తినువాడు; అగుచున్ = అవుతూ; **జితశ్వాసుండై** - జిత = జయించిన; శ్వాసుండు = శ్వాసకలవాడు; **నాలవమాసంబునంబుండరీకాక్షుని** - నాలవ = నాలుగో (4); మాసంబునన్ = నెలలో; పుండరీకాక్షునిన్ = విష్ణుమూర్తిని; భజియించి = పూజించి; **యంతనుండి** - అంత = అప్పటి; నుండి = నుండి; **మనంబుననలయక** - మనంబునన్ = మనసులో; అలయక = అలసిపోకుండగ; **నిరుచ్ఛ్వాసుండై** - నిరుచ్ఛ్వాసుండు = ఊపిరివిడుచుట లేనివాడు; ఐ = అయ్యి; **యేకపదంబున** - ఏక = ఒంటి; పదంబునన్ = కాలుమీద; నిలిచి = నిలబడి; **పరమాత్మఁజింతించుచునచేతనంబైన** - పరమాత్మన్ = పరమాత్మను; చింతించుచున్ = ధ్యానిస్తూ; అచేతనంబున్ = కదలికలులేనిది; ఐన = అయిన; **స్థాణువుంబోలెనైదవమాసంబునుజరిపె** - స్థాణువున్ = రాయి; పోలెన్ = వలె; ఐదవ = అయిదవ (5); మాసంబునున్ = నెలను; జరిపెన్ = గడిపెను; అంత = అంతట.

4-271-| **సకలభూతేంద్రియాశ్రయమగు** - సకల = సమస్తమైన; భూత = భూతములకు; ఇంద్రియ = ఇంద్రియములకు; ఆశ్రయము = శరణ్యమైనది; అగు = అయిన; **హృదయంబునందు** - హృదయంబున్ = హృదయము; అందున్ = లోను; **విషయములఁజెందనీక** - విషయములన్ = ఇంద్రియార్థములను, శబ్దాది విషయ సుఖములను ; చెందనీక = చెందనీయకుండగ; మహదాది = మహత్తు మొదలైన {మహదాది - చతుర్వింశతితత్వంబులు , (1)మహత్తు ( 1)పురుషుడు (1)ప్రకృతి (5)పంచభూతములు (5)పంచతన్మాత్రలు (5)పంచకర్మేంద్రియములు (5)పంచజ్ఞానేంద్రియములు మరియు (1)అంతఃకరణము మొత్తము 1+1+1+5+5+5+5+1 = 24}; **తత్త్వసమాజమ్ములకునునాధారభూతమునుబ్రధానపూరుషేశ్వరుఁడైనట్టి** - తత్త్వ = తత్త్వముల; సమాజమ్ముల్ = సమూహముల; కున్ = కి; ఆధారభూతమును = ఆధారమైనది; ప్రధాన = ప్రధానము అనబడెడి మూలత్త్వమునకు; పూరుష = పురుషుడు అనబడెడి జీవునకు; ఈశ్వరుడు = ప్రభువు; ఐనట్టి = అయినట్టి; = **శాశ్వతబ్రహ్మంబుఁదనదైన** - శాశ్వతబ్రహ్మంబున్ = శాశ్వతబ్రహ్మమును; తనది = తనది; ఐన = అయిన; **హృదయపద్మమున** - హృదయ = హృదయము అనెడి ; పద్మమున = పద్మము యందు; నిలిపి = నిలిపికొని; **హరిరూపమునకంటెనన్యంబునెఱుఁగక** - హరి = హరి యొక్క; రూపమున్ = రూపమున; కంటెన్ = కంటెను; అన్యంబున్ = ఇతరమును; ఎఱుగక = తెలియక; **చిత్తమవ్విభునందుఁజేర్చి** - చిత్తమున్ = మనసును; ఆ = ఆ; విభున్ = ప్రభువు; అందున్ = అందు; చేర్చి = చేర్చి; **యున్న** - ఉన్న = ఉండిన.

4-271.1-| కతన = కారణముచేత; **ముల్లోకములు** - ముల్లోకములున్ = ముల్లోకములును; **చాలఁగంపమొందె** - చాలన్ = మిక్కిలిగ; కంపమున్ = వణకుట; ఒందెన్ = చెందెను; **వెండియునుబేర్చి** - వెండియును = ఇంకను; పేర్చి = అతిశయించి; **యయ్యర్భకుండు** - ఆ = ఆ; అర్భకుండు = పిల్లవాడు; **ధరణినొక్కపాదంబు** - ధరణిన్ = భూమిపైన; ఒక్క = ఒంటి; పాదంబున్ = పాదమును; చేర్చి = ఆధారముగా చేసికొని; నిల్చున్న = నిలబడిన; **వేళఁబేర్చి** - వేళన్ = సమయములో; పేర్చిన్ = అతిశయించిన; **యబ్బాలునంగుష్టపీడఁజేసి** - ఆ = ఆ; బాలున్ = పిల్లవాని; అంగుష్ట = కాలి బొటకనవేలి; పీడన్ = పీడనము, ఒత్తిడి; చేసి = వలన.

4-272-| **వసుమతీతలమర్ధము** - వసుమతీ = భూమి; తలము = తలము; అర్ధము = సగము; **వంగఁజొచ్చె** - వంగన్ = ఒరిగిపోవుట; చొచ్చెన్ = చెందెను; **భూరిమదదుర్నివారణ** - భూరి = అత్యధికమైన; మద = మదముచేత; దుర్నివారణ = నివారింపరాని; **వారణేంద్రమెడమఁగుడినొరగఁగనడుగడుగునకునుజలనమొందు** - వారణ = ఏనుగులలో; ఇంద్రము = శ్రేష్ఠమైనది; ఎడమన్ = ఎడమపక్కకి; కుడిన్ = కుడిపక్కకి; ఒరగన్ = ఒరుగుతుండగ; అడుగడుగున్ = అడుగడుగున; కున్ = కి; చలనమొందు = కదలిపోవు; = **ఉదస్థిత** - ఉదత్ = నీటియందు; స్థిత = ఉన్న; **కలమువోలె** - కలము = పడవ; పోలెన్ = వలె.

4-273-| **అతఁడుననన్యదృష్టినిజరాచర** - అతడు = అతడు; అనన్య = అనితరమైన; దృష్టిని = దృష్టితో; చర = చలనము కల; అచర = చలనము లేని; **దేహిశరీరధారణా** - దేహి = జీవుల; శరీర = శరీరములందు; ధారణా = ధారణ యొక్క; **స్థితిగల** - స్థితి = స్థితిలో; కల = ఉన్న; **యీశునందుఁదన** - ఈశున్ = ఈశ్వరుని; అందున్ = అందు; తన = తన యొక్క;

జీవితమున్ = ప్రాణమును; **ఘటియింపఁజేసి** - ఘటియింపన్ = కూర్చుట; చేసి = వలన; **యేకతఁగనఁదన్నిరోధమునఁగైకొని** - ఏకతన్ = ఐక్యమును; కనన్ = పొందగ; తత్ = దాని; నిరోధమునన్ = నిరోధమును; కైకొని = గ్రహించి; **కంపమునొందెనీశ్వరుండతఁడు** - కంపమున్ = కంపించుటను; ఒందెన్ = పొందెను; ఈశ్వరుండు = ఈశ్వరుడు; అతడు = అతడు; **చలింపనిజ్జగములన్నియుఁజంచలమయ్యె** - చలింపన్ = చలించగ; ఈ = ఈ; జగములున్ = లోకములు; అన్నియున్ = సర్వము; చంచలము = మిక్కిలి చలించునవి; అయ్యెన్ = అయినవి; భూవరా = రాజా.

4-274-| **ఆలోకభయంకరమగునా** - ఆలోక = చూచుటకు; భయంకరము = భీకరము; అగున్ = అయిన; ఆ = ఆ; **లోకమహావిపద్దశాలోకనులైనా** - లోక = లోకములకు; మహా = గొప్ప; విపత్ = ప్రమాదముల; దశా = దశను; ఆలోకనులు = చూసినవారు; ఐన = అయినట్టి; ఆ = ఆ; **లోకపాలురందఱునా** - లోకపాలురు = లోకపాలకులు; అందఱున్ = అందరు; ఆ = ఆ; **లోకశరణ్యుఁగాననరిగిరి** - లోకశరణ్యున్ = నారాయణుని {లోకశరణ్యుడు - లోకములన్నిటికిని శరణ్యము యైనవాడు, విష్ణువు}; కానన్ = చూచుటకు; అరిగిరి = వెళ్ళిరి; భీతిన్ = భయముతో.

4-275-| **అట్లరిగి** - అట్లు = ఆవిధముగ; అరిగి = వెళ్ళి; **నారాయణునుద్దేశించి** - నారాయణున్ = హరిని; ఉద్దేశించి = ఎడల; **కృతప్రణాములై** - కృత = చేసిన; ప్రణాములు = నమస్కారములు కలవారు; ఐ = అయ్యి; **కరంబులు** - కరంబులున్ = చేతులు; ముకుళించి = జోడించి; **యిట్లనిరి** - ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-276-| హరి = విష్ణుమూర్తి; పరమాత్మ = విష్ణుమూర్తి; కేశవ = విష్ణుమూర్తి; **చరాచరభూతశరీరధారివై** - చర = చలనము కల; అచర = చలనము లేని; శరీర = జీవులయందు; ధారివి = ధారణ కలవాడవు; ఐ = అయ్యి; **పరఁగుదువీవునిట్టులుగఁబ్రాణనిరోధమెఱుంగమెందు** - పరగుదువు = ప్రవర్తిల్లువాడవు; ఈవు = నీవు; ఇట్టులగన్ = ఈవిధముగ; ప్రాణ = ప్రాణముల; నిరోధమున్ = నిరోధమును; ఎఱుంగము = తెలియము; ఎందున్ = ఎక్కడను; **ముందిరవుగ** - ముందు = ఇంతకుముందు; తిరవుగన్ = నిశ్చయముగ; దేవదేవ = హరి {దేవదేవుడు - దేవుళ్ళకి దేవుడు, విష్ణువు}; జగదీశ్వర = హరి {జగదీశ్వరుడు - జగత్తునకు ఈశ్వరుడు, విష్ణువు}; సర్వశరణ్య = హరి {సర్వశరణ్యుడు - సర్వులకి (అందరికి) శరణ్యుడు, విష్ణువు}; నీ = నీ యొక్క; **పదాంబురుహములర్థిమై** - పద = పాదములు అనెడి; అంబురుహముల్ = పద్మములు; అర్థిమై = కోరి; **శరణుబొందెదమార్తి** - శరణు = శరణము; పొందెదమున్ = పొందుచున్నాము; ఆర్తిన్ = ఆర్తిని, బాధను; హరించి = పోగొట్టి; కావవే = కాపాడుము.

4-277-| అని = అని; దేవతలు = దేవతలు; **విన్నవించిననీశ్వరుండు** - విన్నవించిన = విన్నవించగ; ఈశ్వరుండు = నారాయణుడు; **వారలకిట్లనియె** - వారల = వారి; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను; **ఉత్తానపాదుండనువాని** - ఉత్తానపాదుండు = ఉత్తానపాదుడు; అను = అనెడు; వాని = వాని; తనయుండు = పుత్రుడు; **విశ్వరూపుండనయిన** - విశ్వ = విశ్వము; రూపుండను = రూపముగా కలవాడను; అయిన = అయిన; నా = నా; **యందుఁదన** - అందున్ = అందు; తన = తన యొక్క; **చిత్తంబైక్యంబు** - చిత్తంబున్ = చిత్తమును; ఐక్యంబున్ = ఐక్యము;

చేసి = చేసి; తపంబుగావించుచుండ - తపంబున్ = తపస్సును; కావించుచుండన్ = చేస్తుండగా; దానంజేసి - దానన్ = దాని; చేసి = వలన; భవదీయ = మీ యొక్క; ప్రాణనిరోధంబయ్యె - ప్రాణ = ప్రాణమునకు; నిరోధంబు = నిరోధము; అయ్యెన్ = కలిగినది; అట్టి = అటువంటి; దురత్యయంబైన - దురంత్యయంబు = దాటరానిది; ఐన = అయిన; తపంబు - తపంబున్ = తపస్సును; నివర్తింపఁజేసెద - నివర్తింపన్ = మానిపింప; చేసెదన్ = చేసెదను; వెఱవక = బెదరక; మీమీ = మీమీ; నివాసంబులకుంజనుండని - నివాసంబుల్ = నివాసముల; కున్ = కు; చనుండు = వెళ్ళండి; అని = అని; యానతిచ్చిననా - ఆనతిచ్చిన = చెప్పగా; ఆ = ఆ; దేవతలు = దేవతలు; నిర్భయాత్ములై - నిర్భయ = భయములేని; ఆత్ములు = మనసులు కలవారు; ఐ = అయ్యి; యీశ్వరునకుఁబ్రణామంబులాచరించి - ఈశ్వరున్ = హరి; కున్ = కి; ప్రణామంబులు = నమస్కారములు; ఆచరించి = చేసి; త్రివిష్టపంబునకుంజనిరి - త్రివిష్టపంబు = స్వర్గమున, ముల్లోకముల; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; తదనంతరంబ = తరువాత.

4-278-| హరి = విష్ణువు; యీశ్వరుండు - ఈశ్వరుండు = విష్ణువు; విహంగకులేశ్వర = గరుడుని {విహంగకులేశ్వరుడు - విహంగ (పక్షుల)కు ప్రభువు, గరుడుడు}; యానుఁడై - యానము = వాహనము ఎక్కినవాడు; ఐ = అయ్యి; నిజభృత్యుఁడైన - నిజ = తన యొక్క ; భృత్యుడు = సేవకుడు; ఐన = అయిన; ధ్రువునిఁగనుఁగొను - ధ్రువుని = ధ్రువుని; కనుగొను = చూసెడి; వేఁడుక - వేడుక = కుతూహలము; జనియింపనా - జనియింపన్ = పుట్టగా; ఆ = ఆ; మధువనమునకప్పుడు - మధువనమున్ = మధువనమున; కున్ = కు; అప్పుడు = అప్పుడు; చని = వెళ్ళి; ధ్రువుండు = ధ్రువుడు; పరువడి = క్రమముగ; యోగవిపాకతీవ్రంబైన - యోగ = యోగము యొక్క ; విపాకము = పరిపక్వముచేత; తీవ్రంబు = తీక్షణము; ఐన = అయిన; బుద్ధిచే - బుద్ధి = బుద్ధి; చేన్ = చేత; నిజమనోంబురుహముకుళమందుఁదటిత్ప్రభాయతమూర్తి - నిజ = తన యొక్క; మనః = మనస్సు అనెడి; అంబురుహ = పద్మపు; ముకుళము = మొగ్గ; అందున్ = లో; తటిత్ = మెరపు; ప్రభా = ప్రకాశముతో; ఆయత = విస్తారమైన; మూర్తిన్ = స్వరూపము; యటఁదిరోధానంబుననుబొంది - అటన్ = అక్కడ; తిరోధానంబునను = అదృశ్యమును; పొంది = పొంది; తత్క్షణంబ - తత్క్షణంబ = అదేక్షణములో.

4-278.1-| తన = తన యొక్క; పురోభాగమందు - పురోభాగము = ఎదుటి ప్రదేశము; అందున్ = లో; నిల్చిననుబూర్వ - నిల్చినన్ = నిలబడగా; పూర్వ = ఇంతకుముందు; సమధికజ్ఞాననయనగోచరసమగ్రమూర్తిఁగనుఁగొని - సమధిక = మిక్కిలి అదికమైన; జ్ఞాన = జ్ఞానము అనెడి; నయన = కన్నులకు; గోచర = కనబడిన; సమగ్ర = సమగ్రమైన; మూర్తిన్ = స్వరూపమును; కనుగొని = దర్శించి; సంభ్రమమునను = సంభ్రమము వలన; సమ్మదాశ్రువులు - సమ్మద = ఆనంద; ఆశ్రువులు = బాష్పములు; రాలఁబులకీకృతాంగుఁడగుచు - రాలన్ = రాలుతుండగ; పులకీకృత = పులకరిస్తున్న; అంగుడు = దేహము కలవాడు; అగుచున్ = అవుతూ.

4-279-| నయనముల - నయనములన్ = కళ్ళతో; విభుమూర్తిఁబానంబు - విభు = ప్రభువు యొక్క ; మూర్తిన్ = స్వరూపమును; పానంబు = తాగుట; చేయు = చేస్తున్న; పగిదిఁదన - పగిదిన్ = విధముగ; తన = తన; ముఖముననుజుంబనము - ముఖమునను = ముఖమును; చుంబనము = ముద్దు; చేయు = పెట్టుకుంటున్న; లీలఁదగ

- లీలన్ = విధముగ; తగ = తగినట్లు; భుజములనునాలింగనంబు - భుజములను = భుజములను; ఆలింగనంబున్ = కౌగలించుకొనుట; చేయుగతి - చేయు = చేస్తున్న; గతిన్ = విధముగ; దండవన్నమస్కృతులొనర్చె - దండవన్నమస్కృతుల్ = సాష్టాంగనమస్కారములు {దండవన్నమస్కృతులు - దండము (కర్ర)వలె పడి నమస్కరించుటలు}; ఒనర్చెన్ = చేసెను.

4-280-‌| ఇట్లు = ఈవిధముగ; దండప్రణామంబులాచరించి - దండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు; ఆచరించి = చేసి; కృతాంజలి - కృత = చేసిన; అంజలి = నమస్కారము కలవాడు; యై - ఐ = అయ్యి; స్తోత్రంబు = స్తోత్రము; చేయ = చేయవలెనని; నిశ్చయించియు = సంకల్పించుకొని; స్తుతిక్రియాకరణసమర్థుండుఃగాక - స్తుతి = స్తోత్రము; క్రియా = చేయుటకు; కరణ = చేసెడి; సమర్థుండు = సమర్థత కలవాడు; కాక = కాకుండగ; యున్న - ఉన్న = ఉన్నట్టి; ధ్రువునకును - ధ్రువున్ = ధ్రువుని; కున్ = కి; సమస్తభూతంబులకునంతర్యామి - సమస్త = సమస్తమైన; భూతంబుల్ = జీవుల; కున్ = కి; అంతర్యామి = లోనుండువాడు; యైన - ఐన = అయిన; యీశ్వరుండాతని - ఈశ్వరుండు = హరి; అతని = అతని; తలంపెఱింగి - తలంపున్ = ఊహను; ఎఱింగి = తెలిసి; వేదమయంబయిన - వేద = వేదములతో; మయంబున్ = నిండినది; అయిన = అయినట్టి; తన = తన; శంఖంబుచేతనబ్బాలుని - శంఖంబు = శంఖము; చేతన్ = తోటి; ఆ = ఆ; బాలునిన్ = పిల్లవాని; కపోలతలంబంటిన - కపోల = చెక్కిలి; తలంబున్ = ప్రదేశమును; అంటిన = తాకిన; జీవేశ్వరనిర్ణయజ్ఞుండును - జీవ = జీవుని; ఈశ్వర = ఈశ్వరుని అనెడి; నిర్ణయజ్ఞుండును = నిర్ణయించు జ్ఞానము కలవాడు; భక్తిభావనిష్ఠుండునునగు - భక్తిభావ = భక్తిభావమునందు; నిష్ఠుండును = నిష్ఠకలవాడును; అగు = అయిన; ధ్రువుండు = ధ్రువుడు; నిఖిలలోకవిఖ్యాతకీర్తిగల - నిఖిల = సమస్తమైన; లోక = లోకములందు; విఖ్యాతి = ప్రసిద్ధమైన; కీర్తి = కీర్తి; కల = కలిగిన; యీశ్వరుని - ఈశ్వరుని = హరిని; భగవత్ప్రతిపాదితంబులగుచు - భగవత్ = భగవంతునిగ; ప్రతిపాదితంబులు = నిర్మయించెడివి; అగుచున్ = అవుతూ; వేదాత్మకంబులైన - వేద = వేదముల; ఆత్మకంబులు = స్వరూపంబులు; ఐన = అయిన; తన = తన; వాక్కులనిట్లని - వాక్కులన్ = పలుకులతో; ఇట్లు = ఈవిధముగ; అని = అని; స్తుతియించె = స్తుతియించెను; దేవా = భగవంతుడా; నిఖిలశక్తిధరుండవునంతఃప్రవిష్టుండవునైన - నిఖిల = సమస్తమైన; శక్తి = సామర్థ్యములను; ధరుండవు = ధరించినవాడవు; అంతః = లోపల; ప్రవిష్టుండవు = ప్రవేశించినవాడవు; ఐన = అయిన; నీవు = నీవు; లీనంబులైన - లీనంబులు = లీనమైపోయినవి; ఐన = అయిన; మదీయ = నా యొక్క; వాక్యంబులం బ్రాణేంద్రియంబులం గరచరణశ్రవణత్వగాదులను జిచ్ఛక్తిచేఁగృపంజేసి - వాక్యంబులన్ = మాటను; ప్రాణ = ప్రాణములను; ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; కర = చేతులు; చరణ = కాళ్ళు; శ్రవణ = చెవులు; త్వక్ = చర్మము; ఆదులనున్ = మొదలగువాటిని; చిత్ = చేతన; శక్తి = శక్తి; చేన్ = చేత; కృపంజేసి = దయచేసి; జీవింపంజేసిన - జీవింపన్ = జీవించునట్లు; చేసిన = చేసిన; భగవంతుండవునుబరమపురుషుండవునునైన - భగవంతుండవును = మహామహిమాన్వితుండవును {భగవంతుండు - మహామహిమాన్వితుడు}; పరమపురుషుండవును = పరమాత్మవవును {పరమపురుషుడు - సర్వాతీతమై సకల పురముల (దేహముల)లోను ఉండువాడు పరమాత్మ}; ఐన = అయిన; నీకు - నీకున్ = నీకు; నమస్కరింతు = నమస్కరించెదను; నీవొక్కరుండవయ్యు - నీవు = నీవు; ఒక్కరుండవు = ఒకడివే; అయ్యు = అయి

యుండియు; **మహదాద్యంబైన** - మహదాద్యంబు = మహదాదులతో కూడినది; ఐన = అయిన; **యీ** - ఈ = ఈ; **యశేషవిశ్వంబు** - అశేష = అనంతమైన; విశ్వంబున్ = విశ్వమును; **మాయాఖ్యంబయిన** - మాయా = మాయ అనెడి; ఆఖ్యంబు = పేరుకలది; అయిన = అయిన; **యాత్మీయశక్తిచేతంగల్పించి** - ఆత్మీయ = ఆత్మయొక్క; శక్తిన్ = శక్తి; చేతన్ = చేత; కల్పించి = సృష్టించి; **యందుంబ్రవేశించి** - అందున్ = వాటిలో; ప్రవేశించి = చేరి; **యింద్రియంబులందు** - ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; అందున్ = లో; **వసించుచుఁదత్తద్దేవతారూపంబులచే** - వసించుచున్ = నివసిస్తూ; తత్తత్ = ఆయా; దేవతా = దేవతల; రూపంబులన్ = రూపముల; చేన్ = చేత; నానా = వివిధ; **ప్రకారంబుల** - ప్రకారంబులన్ = రకములుగ; **దారువులందున్న** - దారువులు = కర్రల; అందున్ = లోపల; ఉన్న = ఉండెడి; వహ్ని = అగ్ని; **చందంబునంబ్రకాశింతువు** - చందంబునన్ = వలె; ప్రకాశింతువు = ప్రకాశిస్తుంటావు; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

4-281-| **వరమతినార్తబాంధవ** - వర = శ్రేష్టమైన; మతిన్ = బుద్ధితో; ఆర్తబాంధవ = బాధలలో ఉన్నవారికి చుట్టము వంటివాడ; **భవద్ఘనబోధసమేతుఁడై** - భవత్ = నీ యొక్క; ఘన = గొప్ప; బోధ = జ్ఞానము, బోధము; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **భవచ్చరణముఁబొందినట్టి** - భవత్ = నీ యొక్క; చరణమున్ = పాదమును; పొందిన = చెందిన; అట్టి = అటువంటి; **విధిసర్గము** - విధి = బ్రహ్మదేవుని; సర్గమున్ = సృష్టిని; **సుప్తజనుండు** - సుప్త = నిండ్రించిన; జనుండు = వాడు; **బోధమందరయఁగఁజూచురీతిఁగనునట్టి** - బోధము = మెలుకువ; అందున్ = లో; అరయగన్ = విచారించి; చూచున్ = చూసెడి; రీతిన్ = విధముగ; కనునట్టి = కనబడెడి; **ముముక్షుశరణ్యమైన** - ముముక్ష = మోక్షముకోరెడివారికి; శరణ్యము = దిక్కు; ఐన = అయిన; నీ = నీ; **చరణములంగృతజ్ఞుఁడగు** - చరణములన్ = పాదములను; కృతజ్ఞుండు = కృతజ్ఞుడు; అగు = అయినట్టి; **సజ్జనుఁడెట్లుదలంపకుండెడున్** - సత్ = మంచి; జనుడు = వాడు; ఎట్లు = ఏవిధముగ; తలంపకన్ = ధ్యానించకుండ; ఉండెడున్ = ఉండగలడు.

4-282-| మహితాత్మ = హరి {మహితాత్మ - మహిమ కలవాడ, విష్ణువు}; మఱి = మరి; **జన్మమరణ** - జన్మ = జన్మలు; మరణ = మరణములను; ప్రణాశన = పూర్తిగ నాశింపజేయుటకు; **హేతుభూతుండవునిద్ధకల్పతరువవునగు** - హేతుభూతుండవు = కారణమైనవాడవు; ఇద్ధ = ప్రసిద్ధమైన; కల్పతరువవు = కల్పతరువువంటివాడవు; అగు = అయిన; **నిన్నుఁదగనెవ్వరేనేమి** - నిన్నున్ = నిన్ను; తగన్ = తగి; ఎవ్వరు = ఎవరు; ఏనేమి = అయినాసరే; పూని = నిశ్చయముతో; నీ = నీ; **మాయావిమోహితాత్ములగుచు** - మాయా = మాయచేత; విమోహిత = బాగుగ మోహములోపడిన; ఆత్ములు = వారు; అగుచున్ = అవుతూ; **ధర్మార్థకామాదులకొఱకుఁదామర్చించుచునుద్రిగుణాభమైన** - ధర్మ = ధర్మము; అర్థ = అర్థము; కామ = కామము; ఆదుల = మొదలగువాటి; కొఱకున్ = కోసము; తాము = తాము; అర్చించుచున్ = పూజిస్తూ; త్రిగుణ = సత్త్వరజస్తమో (త్రి) గుణములతో; ఆభము = ప్రదీప్తము; ఐన = అయిన; = **దేహోపభోగ్యమై** - దేహ = శరీరమునకు; ఉపభోగ్యము = అనుభవించదగినవి; ఐ = అయ్యి;

దీపించు = ప్రకాశించు; సుఖములనెనయంగ - సుఖములన్ = సుఖములను; ఎనయంగన్ = పొందుటకు; మదిలోననెంతురట్టి - మదిన్ = మనసు; లోనన్ = లోను; ఎంతురు = ఎంచుకొనెదరు; అట్టి = అట్టి.

4-282.1-| విషయసంబంధజన్యమై - విషయ = విషయములకు; సంబంధ = సంబంధముతో; జన్యము = పుట్టినది; ఐ = అయ్యి; వెలయు = విలసిల్లు; సుఖము - సుఖమున్ = సుఖములు; వారికి = వారికి; నిరయమందును - నిరయము = నరకము; అందును = లో కూడ; వఱలు = ప్రవర్తిల్లు; దేవ = దేవుడ; భూరిసంసారతాపనివారగుణకథామృతాపూర్ణ = విష్ణుమూర్తి {భూరిసంసారతాపనివారగుణకథామృతాపూర్ణ - అత్యధికమైనసంసారతాపములను నివారించుగుణముకల కథల అమృతమున నిండినవాడు, విష్ణువు}; యీశ - ఈశ = విష్ణుమూర్తి; మాధవా = విష్ణుమూర్తి; ముకుంద = విష్ణుమూర్తి.

4-283-| అరవిందోదర = విష్ణుమూర్తి {అరవిందోదరుడు - అరవిందము (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}; తావకీన = నీ యొక్క; చరణధ్యానానురాగోల్లసచ్చరితాకర్ణనజాత - చరణ = పాదములను; ధ్యాన = ధ్యానించుట యందు; అనురాగన్ = ప్రీతిని; ఉల్లసత్ = ఉత్సాహపరిచెడి; చరిత్ర = కథలు; ఆకర్ణన = వినుటలువలన; జాత = పుట్టెడు; భూరిసుఖముల్ - భూరి = అత్యధికమైన; సుఖముల్ = సౌఖ్యములు; స్వానందకబ్రహ్మమందరయన్ - స్వానందకబ్రహ్మము = ఆత్మానందకబ్రహ్మము; అందన్ = లోకూడ; పరికింపన్ = వెదకిచూసిన; లేవట - లేవట = లేవు అట ; దండభృద్భటవిమానాకీర్ణులై - దండభృత్ = యమధర్మరాజు; భట = భటులచే; విమాన = విమానములందు; ఆకీర్ణులు = చెదరిపోయినవారు; ఐ = అయ్యి; కూలునా - కూలున్ = కూలెడి; ఆ = ఆ; సురలోకస్థులఁజెప్పనేల - సురలోకస్థులన్ = దేవతలను; చెప్పన్ = చెప్పుట; ఏలన్ = ఎందులకు; సుజనస్తోమైకచింతామణీ - సు = మంచి; జన = వారిచే; స్తోమ = సమూహము; ఏక = ఒక్కడేయైన; చింతా = కోరినవి; మణీ = ఇచ్చెడి రత్నము వలె శ్రేష్టుడ.

4-284-| హరి = నారాయణ; భజనీయమార్గనియతాత్మకులై - భజనీయ = పూజించదగిన; మార్గ = విధమున; నియతా = నియమించుకొనిన; ఆత్మకులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; భవదీయమూర్తిపై - భవదీయ = నీ యొక్క ; మూర్తిన్ = స్వరూపము; పైన్ = మీద; వఱలిన = ప్రవర్తిల్లు; భక్తియుక్తులగువారల - భక్తి = భక్తి; యుక్తులు = కూడినవారు; అగు = అయిన; వారలన్ = వారి; సంగతిఁగల్గఁజేయు - సంగతిన్ = సహవాసమును; కల్గన్ = కలుగునట్లు; చేయు = చేయుము; సత్పురుష - సత్ = మంచి; పురుష = పురుషుల; సుసంగంతిన్ - సు = మంచి; సంగతిన్ = సహవాసమునను; వ్యసనదుస్తరసాగరమప్రయత్నతన్ - వ్యసన = దోషములనెడి {వ్యసనము - కామక్రోధములవలన పుట్టిన దోషము }; దుస్తర = దాటరాని; సాగరమున్ = సముద్రమును; అప్రయత్నన్ = అప్రయత్నముగ; సరసభవత్కథామృతరసంబున - సరస = మనోహరమైన; భవత్ = నీ యొక్క; కథా = కథలనెడి; అమృతంబునన్ = అమృతముచేత; మత్తుఁడనై - మత్తుడను = మత్తెక్కినవాడను; ఐ = అయ్యి; తరించెదన్ = దాటెదను.

4-285-| నిరతముఁదావకీన - నిరతమున్ = ఎల్లప్పుడు; తావకీన = నీ యొక్క; భజనీయపదాబ్జసుగంధ లబ్ధి నెవ్వరి మదివొందఁగాఁగలుగు - భజనీయ = పూజించదగిన; పద = పాదములు అనెడి; అబ్జ = పద్మముల; సుగంధ =

సువాసనలు; లబ్ధిన్ = దొరకుటను; ఎవ్వరి = ఎవరి; మదిన్ = మనసు; పొందగాన్ = పొందుటను; కలుగు = సాధించకలిగిన; వారలు = వారు; తత్ప్రియ - తత్ = వారి; ప్రియ = ప్రియమగు; మర్త్యదేహముంగరము - మర్త్య = మానవ; దేహమున్ = శరీరమును; కరము = మిక్కిలి; తదీయదారసుతకామసుహృద్గృహబంధువర్గమున్ - తదీయ = అతని; దార = భార్య; సుత = బిడ్డలు; కామ = హితులు; సుహృత్ = స్నేహితులు; గృహ = గృహములు; బంధు = బంధువుల; వర్గమున్ = సమూహమును; మఱతురు = మరచిపోతారు; విశ్వతోముఖ = హరి {విశ్వతోముఖ - విశ్వమునంతటికిని ప్రధానము యైనవాడు, విష్ణువు}; రమాహృదయేశ = హరి {రమాహృదయేశ - రమ (లక్ష్మీదేవి) హృదయమునకు ప్రభువు , విష్ణువు}; ముకుంద = హరి; మాధవా = హరి.

4-286-। పరమాత్మ = హరి {పరమాత్మ - అతీతమైన ఆత్మకలవాడు, విష్ణువు}; మర్త్య = మానవ; సుపర్వ = దేవతల; తిర్యఙ్మృగ - తిర్యక్ = అడ్డముగపోవునట్టి జంతువులు; మృగ = వేట జంతువులు; దితిజ = రాక్షసులు; సరీసృప = పాకెడి జంతువులు; ద్విజగణాది - ద్విజ = పక్షులు; గణ = సమూహములు; ఆది = మొదలైనవాటిలో; సంవ్యాప్తమును = చక్కగ వ్యాపించినది; సదసద్విశేషంబునుగైకొని - సత్ = మంచివి; అసత్ = చెడ్డవి; విశేషంబును = విశిష్టమైనవి; కైకొని = పూని; మహదాది = మహదాదులు; కారణంబునైన - కారణంబును = కారణముగ కలది; ఐన = అయిన; విరాడ్విగ్రహంబు - విరాడ్విగ్రహంబున్ = విరాడ్రూపమును; నేనెఱుంగుఁదుఁగాని - నేన్ = నేను; ఎఱుంగుదున్ = తెలియుదును; కాని = కాని; తక్కిన = దీనికి అతీతమైన; సుమంగళమునైన - సు = మిక్కిలి; మంగళము = శుభకరము; ఐన = అయిన; సంతత = నిరంతర; సుమహితైశ్వర్య - సుమహిత = మిక్కిలి గొప్పదైన; ఐశ్వర్య = మహిమలతో కూడినట్టి; రూపంబును = రూపమును; భూరిశబ్దాదివ్యాపారశూన్యమైన - భూరి = అత్యధికమైన; శబ్దాది = శబ్దము మొదలగు {శబ్దాది - 1శబ్దము 2స్పర్శము 3రూపము 4రుచి 5 వాసన}; వ్యాపార = వ్యాపారముల; శూన్యము = లేనిది; ఐన = అయిన.

4-286.1-। బ్రహ్మస్వరూపమేనాత్మనెఱుఁగఁబ్రవిమలాకార - బ్రహ్మ = బ్రహ్మము అనెడి; స్వరూపమున్ = స్వరూపమును; నేన్ = నేను; ఎఱుగన్ = ఎరగను; ప్రవిమాలాకార = హరి {ప్రవిమాలాకార - మిక్కిలి నిర్మలమైన ఆకారము కలవాడు, విష్ణువు}; సంసారభయవిదూర = హరి {సంసారభయవిదూర - సంసారము ఎడలి భయమును దూరము చేయువాడు , విష్ణువు}; పరమమునిగేయ = హరి {పరమమునిగేయ - అత్యుత్తమైన మునులచే కీర్తింపబడువాడు, విష్ణువు}; సంతతభాగధేయ = హరి {సంతతభాగధేయ - ఎడతెగని కర్మఫలముల రూపమైన వాడు , విష్ణువు}; నళిననేత్ర = హరి {నళిననేత్ర - పద్మములవంటి కన్నులు కలవాడు, విష్ణువు}; రమాలలనాకళత్ర = హరి {రమాలలనాకళత్ర - లక్ష్మీదేవికి భర్త, విష్ణువు}.

4-287-। సర్వేశ = హరి; కల్పాంత = ప్రళయ; సమయంబునందునీ - సమయంబున్ = కాలము; అందున్ = లో; ఈ = ఈ; యఖిల - అఖిల = సమస్తమైన; ప్రపంచంబునాహరించి - ప్రపంచంబున్ = ప్రపంచమును; ఆహరించి = మింగి; యనయంబు - అనయంబున్ = అవశ్యము; శేషసహాయుండవై - శేష = శేషుని; సహాయుండవు = సహాయము కలవాడవు; ఐ = అయ్యి; శేష = శేషుడు అనెడి; పర్యంకతలమునఁబవ్వళించి - పర్యంకతలమునన్ = శయ్యాతల్పముపై; పవ్వళించి = పండుకొని; యోగనిద్రారతినుండి - యోగనిద్రా = యోగనిద్రయందు; రతిన్ = కుతూహలమున; ఉండి =

ఉండి; **నాభీసింధుజ** - నాభీ = బొడ్డు అనెడి ; సింధు = సముద్రమును; జ = పుట్టిన; **స్వర్ణలోకకంజాతగర్భమందుఁ జతుర్ముఖునమరఁబుట్టించుచు** - స్వర్ణ = బంగారు; లోక = విశ్వ; కంజాత = పద్మము యొక్క; గర్భము = గర్భము; అందున్ = లో; చతుర్ముఖున్ = చతుర్ముఖబ్రహ్మను; అమరన్ = చక్కగ; పుట్టించుచున్ = సృష్టిస్తూ; = **రుచినొప్పు** - రుచిన్ = ప్రకాశముతో; ఒప్పు = చక్కగ ఉండెడి; **బ్రహ్మస్వరూపివైన** - బ్రహ్మ = పరబ్రహ్మ యొక్క ; స్వరూపివి = స్వరూపముగ కలవాడవు; ఐన = అయిన.

4-287.1-| **నీకు** - నీకున్ = నీకు; **మ్రొక్కెదనత్యంత** - మ్రొక్కె దన్ = నమస్కరించెదను; అత్యంత = మిక్కిలి; **నియమమొప్ప** - నియమము = నియమము; ఒప్పన్ = ఒప్పునట్లు; భవ్యచారిత్ర = హరి; పంకజపత్రనేత్ర = హరి; చిరశుభాకార = హరి; నిత్యలక్ష్మీవిహార = హరి; **యవ్యయానంద** - అవ్యయానంద = హరి; గోవింద = హరి; హరి = హరి; ముకుంద = హరి.

4-288-| అట్లు = ఆ విధముగ; **యోగనిద్రాపరవశుండవయ్యును** - యోగనిద్రా = యోగనిద్ర యందు; పరవశుండవు = మామరచి ఉన్నవాడవు; అయ్యును = అయినప్పటికిని; **జీవులకంటెనత్యంత** - జీవుల = జీవులు; కంటెన్ = కంటెను; అత్యంత = మిక్కిలి; **విలక్షణుండవై** - విలక్షణుండవు = వేరైన లక్షణములు కలవాడవు; ఐ = అయ్యి; **యుండుదువు** - ఉండుదువు = ఉంటావు; అది = అది; **యెట్లనిన** - ఎట్లు = ఏవిధముగ; అనినన్ = అనగా; **బుద్ధ్యవస్థాభేదంబుననఖండితంబయిన** - బుద్ధి = బుద్ధియొక్క; అవస్థా = అవస్థలలోని; భేదంబునన్ = భేదము వలన; అఖండితంబు = ఎడతెగనిది; ఐన = అయిన; **స్వశక్తింజేసి** - స్వ = స్వంత; శక్తిన్ = శక్తి; చేసి = వలన; చూచు = చూచెడి; **లోకపాలన** - లోక = లోకములను; పాలన = పాలించెడి; **నిమిత్తంబు** - నిమిత్తంబున్ = కొరకు; **యజ్ఞాధిష్ఠాతవుగావున** - యజ్ఞ = యజ్ఞమునకు; అధిష్టాతవు = అధిపతిస్థానము వహించినవాడవు; కావునన్ = కనుక; నీవు = నీవు; **నిత్యముక్తుండవునుబరిశుద్ధుండవును** - నిత్య = శాశ్వతముగ; ముక్తుండవును = ముక్తికలవాడవు; పరిశుద్ధుండవును = మిక్కిలి శుద్ధమైనవాడవు; **సర్వజ్ఞుండవునునాత్మవునుగూటస్థుండవునునాదిపురుషుండవును** - సర్వజ్ఞుండవును = సర్వమును తెలిసినవాడవు; ఆత్మవు = ఆత్మవు; కూటస్థుండవును = దేహములందుండువాడవు; ఆదిపురుషుండవును = ఆదిపురుషుడవు; **భగవంతుండవును** - భగవంతుడవును = మహామహిమాన్వితుడవు; **గుణత్రయాధీశ్వరుండవునునై** - గుణత్రయాధీశ్వరుండవును = త్రిగుణములకు అధిపతివి; ఐ = అయ్యి; వర్తింతువు = ప్రవర్తింతువు; **భాగ్యహీనుండైన** - భాగ్యహీనుండు = భాగ్యహీనుడు; ఐన = అయిన; జీవుని = జీవుని; **యందునీ** - అందున్ = లో; ఈ = ఈ; **గుణంబులుగలుగవు** - గుణంబులు = లక్షణములు; కలుగవు = ఉండవు; ఏ = ఏ; **సర్వేశ్వరునందేమి** - సర్వేశ్వరున్ = భగవంతుని; అందేమి = అందులోనైతే; **విరుద్ధగతులై** - విరుద్ధ = వ్యతిరిక్త; గతులు = గమనములు కలవి; ఐ = అయ్యి; **వివిధశక్తియుక్తంబులైన** - వివిధ = రకరకముల; శక్తిన్ = సామర్థ్యములు; యుక్తంబుల్ = కూడినవి; ఐన = అయిన; **యవిద్యాదులానుపూర్వ్యంబునంజేసి** - అవిద్యా = అవిద్య; ఆదులు = మొదలైనవి; అనుపూర్వ్యంబు = క్రమబద్ధము; చేసి = అనుసరించి; **ప్రలీనంబులగుచుండు** - ప్రలీనంబులున్ = లయములు; అగుచుండు = అవుతుండును; అట్టి = అటువంటి;

**విశ్వకారణంబునేకంబుననంతంబునాద్యంబునానందమాత్రంబునవికారంబునగు** - విశ్వ = విశ్వము పుట్టుటకు; కారణంబును = కారణమును; అనంతంబును = అంతములేనిది; ఆద్యంబున్ = సృష్టికి ఆది అయినది; ఆనందమాత్రంబున్ = ఆనందముఒక్కటే యైనది; అవికారంబున్ = మార్పులులేనిది; అగు = అయిన; = **బ్రహ్మంబునకు** - బ్రహ్మంబున్ = బ్రహ్మమున; కున్ = కు; **నమస్కరించెద** - నమస్కరించెదన్ = నమస్కరించెదను; మఱియు = ఇంకను; దేవా = దేవుడ; నీవ = నీవె; **సర్వవిధఫలంబని** - సర్వవిధ = అన్నిరకముల; ఫలంబున్ = ఫలితములును; అని = అని; **చింతించు** - చితించు = ధ్యానించెడి; **నిష్కాములయినవారికి** - నిష్కాములు = కోరికలులేనివారు; అయిన = అయిన; వారి = వారి; కిన్ = కి; **రాజ్యాదికామితంబులలోనఁబరమార్థంబయిన** - రాజ్య = రాజ్యము; ఆది = మొదలగు; కామితంబుల = కోరదగినవాటి; లోనన్ = లో; పరమ = అత్యుత్తమ; అర్థంబున్ = ప్రయోజనములు; అయిన = అయిన; **ఫలంబు** - ఫలంబున్ = పలితము; **సర్వార్థరూపుండవైన** - సర్వ = సమస్తమైన; అర్థ = ప్రయోజనంబుల; రూపుండవు = స్వరూపము యైనవాడవు; ఐన = అయిన; **భవదీయపాదపద్మసేవనంబ** - భవదీయ = నీ యొక్క; పాద = పాదములు అనెడి; పద్మ = పద్మముల; సేవనంబ = భజియించుటయె; ఇట్లు = ఈ విధముగ; నిశ్చితంబ = నిశ్చయింపబడినదే; **యైనను** - ఐనను = అయినప్పటికిని; **సకాములయిన** - సకాములు = కోరికలు కలవారు; అయిన = అయిన; దీనులను = దీనులను; గోవు = ఆవు; వత్సంబును = దూడను; **స్తన్యపానంబు** - స్తన్య = పాలు; పానంబున్ = తాగించుట; చేయించుచు = చేయిస్తూ; **వృకాదిభయంబువలన** - వృక = తోడేలు; ఆది = మొదలగు వాటి; భయంబున్ = భయము; వలన = నుండి; రక్షించు = కాపాడెడి; **చందంబునంగామప్రదుండవై** - చందంబునన్ = వలె; కామ = కోరినవి; ప్రదుండవు = ఇచ్చువాడవు; ఐ = అయ్యి; **సంసారభయంబువలనబాపుదువు** - సంసార = సంసారమందలి; భయంబున్ = భయము; వలనను = నుండి; పాపుదువు = పోగొట్టెదవు; అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; సత్యసంకల్పుండును = గట్టి సంకల్పముకలవాడు; **సుజ్ఞానియునయిన** - సుజ్ఞానియు = మంచిజ్ఞానము కలవాడు; అయిన = అయిన; **ధ్రువునిచేత** - ధ్రువుని = ధ్రువుని; చేతన్ = చేత; వినుతింపంబడి = స్తుతింపబడి; **భృత్యానురక్తుండైన** - భృత్య = సేవకుని ఎడల ; అనురక్తుండు = ప్రీతి కలవాడు; ఐన = అయిన; భగవంతుండు = హరి; **సంతుష్టాంతరంగుండై** - సంతుష్ట = సంతుష్టి చెందిన; అంతరంగుండు = హృదయము కలవాడు; ఐ = అయ్యి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-289-| ధీరవ్రత = బుద్ధిబలము దీక్షగా కలవాడ; **రాజన్యకుమారక** - రాజన్య = రాజోత్తముని; కుమారక = కుమారుడ; నీ = నీ; **హృదయమందు** - హృదయము = మనసు; అందున్ = లో; మసలిన = కదులుతున్న; **కార్యంబారూఢిగా నెఱుంగుదు నారయనదిపొందరానిదైననునిత్తున్** - కార్యంబున్ = కోరికను; ఆరూఢిగ = నిశ్చయముగ; నేన్ = నేను; ఎఱుంగుదున్ = తెలియుదును; ఆరయ = పరికించిచూసిన; అది = అది; పొందరానిది = పొందలేనిది; ఐనను = అయినప్పటికిని; ఇత్తును = ఇచ్చెదను; = =

4-290-| అది = అది; **యెట్టిదనినఁెందేని** - ఎట్టిది = ఎటువంటిది; అనిన్ = అనినచో; ఎందేని = ఎక్కడైతే; **మేధియందుఁబరిభ్రామ్యమాణగోచక్రంబునుంబోలె** - మేధి = కట్రాట {మేధి - ధాన్యము నూర్పునప్పుడు ఎడ్లను తిప్పుటకు

నడుమ పాతెడి రాట , కట్రాట}; అందున్ = అందు; పరిభ్రామ్యమాణ = చుట్టునుతిరుగుచున్న; గో = పశువుచేయు; చక్రంబునున్ = చక్రము; వోలెన్ = వలె; గ్రహనక్షత్రతారాగణజ్యోతిశ్చక్రంబు - గ్రహ = గ్రహములు; నక్షత్ర = నక్షత్రములు; తారా = తారలు; గణ = సమూహము; జ్యోతిశ్చక్రంబున్ = జ్యోతిశ్చక్రము; నక్షత్ర = నక్షత్రముల; రూపంబులయిన - రూపంబులు = రూపములు; అయిన = అయిన; ధర్మాగ్ని - ధర్మ = ధర్ముడు; అగ్ని = అగ్ని; కశ్యప = కశ్యపుడు; శక్రులును = ఇంద్రుడును; సప్తర్షులునుదారకాసమేతులై - సప్తర్షులును = ఏడుగురు ఋషులు ; తారకా = తారకల; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; ప్రదక్షిణంబుదిరుగుచుండుదురు - ప్రదక్షిణంబున్ = ప్రదక్షిణరూపముగ; తిరుగుచున్ = తిరుగుతూ; ఉండుదురు = ఉంటారు; అట్టి = అటువంటి; దురాపంబునుననన్యాధిష్ఠితంబును - దురాపంబును = చేరుటకుశక్యముకానిది; అనన్యాధిష్టితంబును = ఇంకొకరిచే ఆక్రమింపబడనిది; లోకత్రయప్రళయకాలంబునందునశ్వరంబుగాక - లోకత్రయ = ముల్లోకముల {లోకత్రయము - భూః భువః సువః లోకములు}; ప్రళయ = విలయ; కాలంబున్ = సమయము; అందున్ = లోను; నశ్వరంబు = నశించుట; కాక = కాకుండగ; ప్రకాశమానంబునునయిన - ప్రకాశమానంబు = ప్రకాశవంతము; అయిన = అయిన; ధ్రువక్షితియను - ధ్రువక్షితి = ధ్రువపదము; అను = అనెడి; పదంబు - పదంబున్ = పదమును; ముందటనిరువదియాఱువేలేండ్లు - ముందటన్ = రాబోవుకాలమున; ఇరువదియాఱువేల = ఇరవైయారువేల (26000); ఏండ్లు = సంవత్సరములు; చనంబ్రాపింతువు - చనన్ = గడిచిన తరువాత; ప్రాపింతువు = పొందుదువు; తత్పద - తత్ = ఆ; పద = పదము; ప్రాప్తిపర్యంతంబు - ప్రాప్తి = పొందెడి; పర్యంతంబున్ = వరకు; భవదీయ = నీ యొక్క; జనకుండు = తండ్రి; వనవాసగతుండైనందద్రాజ్యంబు - వనవాస = వనవాసమునకు; గతుండు = వెళ్ళినవాడు; ఐనన్ = అయిన; తత్ = ఆ; రాజ్యంబున్ = రాజ్యమును; పూజ్యంబుగా = పూజనీయంబుగా; ధర్మమార్గంబున - ధర్మ = ధర్మబద్ధమమైన; మార్గంబునన్ = విధముగ; జితేంద్రియుండవై - జిత = జయించిన; ఇంద్రియుండవు = ఇంద్రియములు కలవాడు; ఐ = అయ్యి; చేయుదువు = చేసెదవు; భవదనుజుండగునుత్తముండు - భవత్ = నీ యొక్క ; అనుజుండు = సోదరుడు; అగున్ = అయిన; ఉత్తముండు = ఉత్తముడు; మృగయార్థంబు - మృగయా = వేట; అర్థంబున్ = నిమిత్తంబున; వనంబునకుంజని - వనంబున్ = అడవి; కున్ = కి; చని = వెళ్ళి; మృతుండగు - మృతుండు = మరణించినవాడు; అగున్ = అగును; తదన్వేషణార్థంబు - తత్ = అతని; అన్వేషణా = వెదకెడి; అర్థంబునన్ = కోసము; తదాహితచిత్త - తత్ = అతని యందు; ఆహిత = నిలిపిన; చిత్త = మనసుకలామె; యై - ఐ = అయ్యి; తన్మాతయు - తత్ = అతని; మాతయు = తల్లికూడ; వనంబునకుంజని - వనంబున్ = అడవి; కున్ = కి; చని = వెళ్ళి; యందు - అందున్ = అందు; దావదహననిమగ్నయగు - దావ = దావాగ్ని యందు; దహన = మంటలలో; నిమగ్న = పడినది; అగున్ = అగును; వెండియు - వెడియు = ఇంక.

4-291-| అనఘాత్మ = పుణ్యాత్మ; మఱి = మరి; నీవు = నీవు; యజ్ఞరూపుండనఁదగు - యజ్ఞ = యజ్ఞము; రూపుండు = స్వరూపముగాకలవాడు; అనన్ = అనుటకు; తగు = తగిన; నన్ను = నన్ను; సంపూర్ణ = పూర్తి; దక్షిణంబులగు - దక్షిణంబులు = దక్షిణలుకలిగినవి; అగున్ = అయిన; మఖంబులచేతనర్చించి - మఖంబులన్ = యజ్ఞముల; చేతన్ = చేత; అర్చించి = పూజించి; సత్యంబులగునిహ - సత్యంబులు = సత్యమైనవి; అగు = అయిన; ఇహ = ఈలోకపు;

సౌఖ్యంబులనుభవించి - సౌఖ్యంబులన్ = సౌఖ్యములను; అనుభవించి = అనుభవించి; యంత్యకాలమున నన్నాత్మఁదలంచుచు - అంత్య = మరణ; కాలంబుననన్ = సమయములో; నన్ = నన్ను; ఆత్మన్ = మనసులో; తలచుచున్ = ధ్యానము చేస్తూ; మఱి = మరి; సర్వలోకనమస్కృతమును - సర్వ = అన్ని; లోక = లోకములచేతను; నమస్కృతముమును = నమసేకరింపబడునది; మహిఁబునరావృత్తిరహితంబు - మహిన్ = భూమిపై; పునరావృత్తి = మరల వచ్చుట, జననమరణములు; రహితంబును = లేనిది; సప్తర్షిమండలోన్నతమగు - సప్తర్షి = ఏడుగురు ఋషులు; మండల = పదమునకు; ఉన్నతము = పైనది; అగు = అయిన; మామకీన = నా యొక్క.

4-291.1-| పదముదగఁబొందఁగలవని - పదమున్ = స్థానము; పొందగలవు = పొందగలవు; అని = అని; పరమపురుషుఁడతని - పరమపురుషుడు = విష్ణువు; అతని = అతని; యభిలషితార్థంబులర్థినిచ్చి - అభిలషితార్థంబులు = కోరిన ప్రయోజనములు; అర్థిన్ = కోరి; ఇచ్చి = ఇచ్చి; యతఁడుగనుఁగొనుచుండంగనాత్మపురికి - అతడు = అతడు; కనుగొనుచుండన్ = చూస్తుండగ; ఆత్మ = స్వంత; పురికి = నగరికి; గరుడగమనుఁడు - గరుడగమనుడు = విష్ణువు {గరుడగమనుడు - గరుడవాహనము పై తిరుగువాడు, విష్ణువు}; వేంచేసెఁగౌతుకమున - వేంచేసె = వెళ్ళను; కౌతుకము = కుతూహలము; ఒప్పన్ = ఒప్పునట్లుగ.

4-292-| అంత = అంతట; ధ్రువుఁడునుఁబంకేరుహాక్షపాదకమలసేవోపపాదిత - ధ్రువుడును = ధ్రువుడు; పంకేరుహాక్ష = హరి {పంకేరుహాక్షుడు - పంకేరుహము (నీటిలో పుట్టునది, పద్మము) వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; పాద = పాదములు అనెడి; కమల = పద్మముల; సేవా = సేవించుటవలన; ఉపాదిత = పొందిన; ఘనమనోరథములఁదనరియుఁదనదు - ఘన = గొప్ప; మనోరథములన్ = కోరికలందు; తనరియున్ = అతిశయించియును; తనదు = తన యొక్క; చిత్తంబులోనఁదుష్టిఁబొందక - చిత్తంబు = మనసు; లోనన్ = లో; తుష్టి = తృప్తి; పొందక = పొందలేక; చనియె = పోయెను; విశిష్టచరిత = అతిశ్రేష్టమైన వర్తన కలవాడ.

4-293-| అని = అని; మైత్రేయుఁడు - మైత్రేయుడు = మైత్రేయుడు; ధ్రువుఁడట్లనయము - ధ్రువుడు = ధ్రువుడు; అట్లు = ఆవిధముగ; అనయము = పూర్తిగ; హరిచేఁగృతార్థుఁడైన - హరి = విష్ణువు; చేన్ = చేత; కృతార్థుడు = కోరినది పొందినవాడు; ఐన = అయిన; విధంబెల్లను - విధంబున్ = విధము; ఎల్లను = అంతయు; వినిపించిన = చెప్పగా; విదురుఁడు - విదురుడు = విదురుడు; విని = విని; మునివరుఁజూచి - ముని = మునులలో; వరున్ = ఉత్తముని; చూచి = చూసి; పలికె - పలికెన్ = పలికెను; వినయంబెసఁగన్ - వినయంబున్ = వినయము; ఎసగన్ = అతిశయించగ.

4-294-| మునినాయక - ముని = మునులకు; నాయక = నాయకుడ; విను = వినుము; కాముక = కోరికలుగల; జనదుష్ప్రాపంబు - జన = వారిచే; దుష్ప్రాపంబున్ = పొందరానిది; విష్ణుచరణాంబురుహార్చన - విష్ణు = హరి; చరణ = పాదములు అనెడి; అంబురుహ = పద్మముల; అర్చన = పూజించెడి; మునిజనసంప్రాప్యముననఁగల - ముని =

మునులైన; జన = వారిచే; సంప్రాప్యమున్ = చక్కగ పొందబడునది; అనగల = అనగలిగిన; **పంకేరుహాక్షునవ్యయపదమున్** - పంకేరుహాక్షు = విష్ణువు; అవ్యయ = తరుగనట్టి; పదమున్ = స్థానము.

4-295-| పెక్కు = అనేకమైన; **జన్మంబులంగాని** - జన్మంబులన్ = జన్మములకు; కాని = కాని; పొందరాని = పొందరాని; **పదంబుదానొక్క** - పదంబున్ = పదమును; తాన్ = తాను; ఒక్క = ఒకటే; **జన్మంబునన్** - జన్మంబునన్ = జన్మములోనే; **పొందియుండన** - పొందియున్ = పొందినప్పటికిని; తన = తన యొక్క; **మనంబునందప్రాప్తమనోరథుండనని** - మనంబునన్ = మనసులో; ప్రాప్త = పొందిన; మనోరథుండను = కోరికలుగలవాడను; అని = అని; **పురుషార్థవేది** - పురుషార్థ = పురుషార్థములు {పురుషార్థములు - ధర్మార్థకామమోక్షములు}; వేది = తెలిసినవాడు; **యైన** - ఐన = అయిన; **ధ్రువుండెట్లుదలంచెననిన** - ధ్రువుండు = ధ్రువుడు; ఎట్లు = ఏవిధముగ; తలంచెన్ = భావించెను; అనిన = అనగ; **మైత్రేయుండిట్లనియె** - మైత్రేయుడు = మైత్రేయుడు; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-296-| **అనఘా** - అనఘ = పుణ్యుడ; ఆ = ఆ; **పినతల్లిదన్నుఁబల్కిన** - పినతల్లి = పినతల్లి; తన్ను = తనను; పల్కిన = అనిన; దురుక్తి = తిట్లు అనెడి; **బాణవిద్ధాత్ముఁడగుచుఁదద్భాషణములు** - బాణ = బాణములచే; విద్ధాత్ముడు = దెబ్బతిన్నవాడు; అగుచున్ = అవుతూ; తత్ = ఆ; భాషణములు = పలుకులు; **చిత్తమందుఁదలంచుటఁజేసి** - చిత్తము = మనసు; అందున్ = లో; తలంచుటన్ = తలచుట; చేసి = వలన; **ముక్తిఁగోరమికినాత్మలో** - ముక్తిన్ = ముక్తిని; కోరమికిన్ = కోరుకొనకుండుటకు; ఆత్మ = మనసు; లోన్ = లో; **వగఁగూరుచుండె** - వగన్ = విచారములో; కూరుచుండె = కూరుకుపోతుండెను.

4-297-| **అంతనా** - అంతన్ = అంతట; ఆ = ఆ; ధ్రువుండు = ధ్రువుడు.

4-298-| అనఘ = పుణ్యుడ; **జితేంద్రియుల్** - జిత = జయిచిన; ఇంద్రియుల్ = ఇంద్రియములు కలవారు; **సుమహితాత్ములునైన** - సు = గొప్ప; మహిత = మహిమగల; ఆత్ములున్ = వారు; ఐనన్ = అయినప్పటికిని; **సనందనాదులెందనయమనేక** - సనందన = సనందనుడు; ఆదులు = మొదలగువారు; ఎంత = ఎంతో; అనయము = అతిశయించి; అనేక = అనేకమైన; **జన్మసముపార్జిత** - జన్మ = జన్మముల; సమ = గొప్పగ; ఉపార్జిత = కూడబెట్టుకొన్న; **యోగసమాధిఁజేసి** - యోగసమాధి = యోగసమాధి; చేసి = వలన; **యెవ్వని** - ఎవ్వని = ఎవని యొక్క ; **చరణారవిందములు** - చరణ = పాదములు అనెడి ; అరవిందములు = పద్మములు; వారని = హద్దులేని, లోటులేని; **భక్తినెఱుంగుచుందురా** - భక్తిన్ = భక్తితో; ఎఱుంగుచుందురు = తెలియుచుందురు; ఆ = ఆ; **ఘనుఁబరమేశునీశునవికారునమేయునజేయునాద్యునిన్** - ఘనున్ = హరిని {ఘనుడు - గొప్పవాడు , విష్ణువు}; పరమేశున్ = హరిని {పరమేశు - అత్యున్నత ప్రభువు , విష్ణువు}; ఈశున్ = హరిని {ఈశుడు - ఈశ్వరుడు, విష్ణువు}; అవికారున్ = హరిని {అవికారుడు - వికారములు (మార్పులు) లేనివాడు , విష్ణువు}; అమేయున్ = హరిని {అమేయుడు -

మేరలులేనివాడు, విష్ణువు}; అజేయున్ = హరిని {అజేయుడు - జయింపరానివాడు, విష్ణువు}; ఆద్యునిన్ = హరిని {ఆద్యుడు - పురాతనుడు}.

4-299-| ఏను = నేను; **షణ్మాసంబులు** - షట్ = ఆరు ( 6); మాసంబులు = నెలలు; భజియించి = సేవించి; **తత్పాదపద్మచ్ఛాయంబ్రాపించియు** - తత్ = అతని; పాద = పాదములు అనెడి; పద్మ = పద్మముల; ఛాయన్ = నీడను; ప్రాపించియున్ = పొందియు; **భేదదర్శనుండనైతినక్కటా** - భేద = భేద; దర్శనుండను = దృష్టి కలవాడను; ఐతిన్ = అయిపోతిని; అక్కటా = అయ్యో; ఇట్టి = ఇటువంటి; **భాగ్యహీనుండనైన** - భాగ్యహీనుండను = దురదృష్టవంతుడను; ఐన = అయిన; **యేను** - ఏను = నేను; **భవనాశకుండైన** - భవ = సంసారమును; నాశకుండు = నశింపజేయువాడు; ఐన = అయిన; **యతనింబొడఁగనియునశ్వరంబులైన** - అతనిన్ = అతనిని; పొడగనియున్ = దర్శించియు; నశ్వరంబులు = నశించిపోవునవి; ఐన = అయిన; **కామ్యంబులడిగితినిట్టి** - కామ్యంబులు = కోరికలు; అడిగితిని = అడిగాను; ఇట్టి = ఇటువంటి; **దౌరాత్మ్యంబెందేనింగలదే** - దౌరాత్మ్యంబున్ = చెడ్డవాని లక్షణము; ఎందేని = ఎక్కడైనా; కలదే = ఉందా ఏమి; తమ = తమ యొక్క; **పదంబులకంటెనున్నత** - పదంబుల = స్థానము; కంటెన్ = కంటె; ఉన్నత = పైనున్న; **పదంబునొందుదునో** - పదంబున్ = స్థానమును; ఒందుదునో = పొందుదునేమో; **యని** - అని = అని; **సహింపంజాలని** - సహింపజాలని = సహింపలేని; **యీ** - ఈ = ఈ; **దేవతలచేత** - దేవతల = దేవతల; చేతన్ = చేత; మదీయ = నా యొక్క; **మతిగలుషితంబయ్యెంగాక** - మతిన్ = బుద్ధి; కలుషితంబున్ = కలకబారినది; అయ్యెంగాక = అయినదికాబోలు; **నాఁడు** - నాడు = ఆవేళ; **నారదుండాడిన** - నారదుండు = నారదుడు; ఆడిన = పలికిన; మాట = మాట; **తథ్యంబయ్యె** - తథ్యంబున్ = నిజము; అయ్యెన్ = అయినది; **అతని** - అతనిన్ = అతని యొక్క; **వాక్యంబులంగీకరింపక** - వాక్యంబులు = మాటలు; అంగీకరింపక = ఒప్పుకొనక; **యేనసత్తముండనై** - ఏన్ = నేను; అసత్తముండను = చెడ్డవాడిని; ఐ = అయ్యి; **స్వప్నావస్థలంబొందినవాఁడు** - స్వప్న = కలలుకనే; అవస్థలన్ = అవస్థలను; పొందినవాడు = పొందినవాడు; **ద్వైతికంబైన** - ద్వైతికంబు = ద్వైతికమైనది; ఐన = అయిన; **మాయంజెంది** - మాయన్ = మాయను; చెంది = చెంది; భిన్న = భేద; **దర్శనుండగు** - దర్శనుండను = దృష్టి కలవాడను ; అగు = అయిన; **చందంబున** - చందంబునన్ = విధముగ; **నేనద్వితీయుండనైనను** - నేన్ = నేను; అద్వితీయుండను = రెండవది లేనివాడను; ఐనను = అయినప్పటికిని; **భ్రాతయను** - భ్రాత = సోదరుడు; అను = అనెడి; **శత్రువుచేఁబ్రాప్తంబైన** - శత్రువు = శత్రువు; చేన్ = వలన; ప్రాప్తంబు = పొందబడినది; ఐన = అయిన; **దుఃఖంబునొంది** - దుఃఖంబున్ = దుఃఖమును; ఒంది = పొంది; **జగదాత్మకుండును** - జగత్ = విశ్వమును; ఆత్మకుండును = రూపకుడు; **సుప్రసాదుండును** - సు = గొప్ప; ప్రసాదుండును = వరములనిచ్చువాడు; **భవనాశకుండునునైన** - భవ = సంసార; నాశకుండును = నశింపజేయువాడు; ఐన = అయిన; **యీశ్వరునారాధించి** - ఈశ్వరున్ = భగవంతుని; ఆరాధించియు = పూజించి; **తత్ప్రసాదంబుబడసియునాయుర్విహీనుండైన** - తత్ = అతని; ప్రసాదంబున్ = వరప్రసాదము; పడసియు = పొందియు; ఆయుర్ = ఆయుష్షు; విహీనుండు = లేనివాడు; ఐన = అయిన; **రోగికింబ్రయోగించునౌషధంబుంబోలె** - రోగి = వ్యాధిగ్రస్తుని; కిన్ = కి; ప్రయోగించు = వేసిన; ఔషధంబుం = మందు; పోలెన్ = వలె; **నిరర్థకంబులైననశ్వరంబులైన** - నిరర్థకంబులు = ప్రయోజనశూన్యములు; ఐన = అయిన; నశ్వరంబులు =

నశించునట్టివి; ఐన = అయిన; యీా - ఈ = ఈ; కామితంబులుగోరితినని - కామితంబులున్ = కోరికలను; కోరితిని = కోరుకొంటిని; అని = అని; వెండియు = మరల.

4-300-| ధనహీనుండు = పేదవాడు; నృపాలుఁజేరి - నృపాలున్ = రాజును {నృపాలుడు - నృ (నరులను) పాలించువాడు, రాజు}; చేరి = దగ్గరకు వెళ్ళి; మిగులన్ = మిక్కిలి; ధాటిన్ = ధాటిగా, గట్టిగా; ఫలీకారమిమ్మని - ఫలీకారము = ఊకతోకూడిన నూకలు; ఇమ్ము = ఇమ్ము; అని = అని; యర్థించినరీతి - అర్థించిన = కోరిన; రీతి = విధముగ; ముక్తిఫలదుండైనట్టి - ముక్తిన్ = మోక్షమును; ఫలదుండు = ఫలితమును ఇచ్చువాడు; ఐనట్టి = అయినట్టి; పంకేజలోచనుఁడే = విష్ణుమూర్తే {పంకేజలోచనుఁడు - పద్మముల వంటి కన్నులుగలవాడు, విష్ణువు}; చాలఁబ్రసన్నుఁడైననతనిన్ - చాలన్ = మిక్కిలి; ప్రసన్నుడు = ప్రసన్నమైనవాడు; ఐనన్ = అవ్వగా; అతనిన్ = అతనిని; సాంసారికంబర్థిఁగోరిన - సాంసారికంబు = సంసారమునకు సంబంధించినవి; అర్థిన్ = కావాలని; కోరిన = కోరినట్టి; నావంటి - నా = నా; వంటి = వంటి; విమూఢమానసులు - విమూఢ = మిక్కలి మూర్ఖపు; మానసులు = మనస్సు కలవారు; ధాత్రింగల్గిరే - ధాత్రిన్ = భూమిని; కల్గిరే = ఉన్నారా ఏమి; యెవ్వరున్ - ఎవ్వరున్ = ఎవరైనను.

4-301-| అని = అని; యిట్లు - ఇట్లు = ఈవిధముగ; చింతించెననుచునమైత్రేయ - చింతించెన్ = విచారించెను; అనుచున్ = అంటూ; మైత్రేయ = మైత్రేయుడు అనెడి; ముని = ముని; విదురునకునిట్లనియెఁదండ్రి - విదురున్ = విదురుని; కున్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను; తండ్రీ = అయ్యా; కమనీయ = అందమైన; హరిపాదకమలరజోభిసంస్కృత - హరి = విష్ణుని; పాద = పాదములు అనెడి; కమల = పద్మములు; రజస్ = ధూళిచేత; అభిసంస్కృత = చక్కగ అలంకరింపబడిన; శరీరులును - శరీరులనున్ = దేహములు కలవారు ; యాదృచ్ఛికముగ - యాదృచ్ఛికముగన్ = తనంతటతను; సంప్రాప్తమగు - సంప్రాప్తము = లభించినది; అగు = అయిన; దాన - దానన్ = దానితో; సంతుష్టచిత్తులై - సంతుష్ట = సంతృప్తిపడిన; చిత్తులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; వఱలుచునుండు - వఱలుచున్ = తిరుగుతూ; ఉండు = ఉండెడి; మీవంటి - మీ = మీ; వంటి = లాంటి; వారుదగ - వారు = వారు; తగన్ = తగి; భగవత్పాదదాస్యంబుదక్కంగనితర - భగవత్ = భగవంతుని; పాద = పాదముల; దాస్యంబున్ = సేవ; తక్కంగ = తప్పించి; ఇతర = ఇతరమైన; పదార్థంబులెడఁదలందు - పదార్థంబుల = వస్తువులు; ఎడదలు = హృదయముల; అందున్ = లో.

4-301.1-| మఱచియునుగోరనొల్లరు - మఱచియునున్ = మరిచిపోయి యైన; కోరన్ = కోరుటను; ఒల్లరు = ఒప్పుకొనరు; మనుచరిత్ర = మనువు వంటి చరిత్రకలవాడ; తవిలి = పూని; యిట్లు - ఇట్లు = ఈవిధముగ; హరిప్రసాదంబునొంది - హరి = విష్ణుని; ప్రసాదంబున్ = అనుగ్రహమును; ఒంది = పొంది; మరలి = తిరిగి; వచ్చుచునున్న = వస్తున్న; కుమారువార్తఁజారుచే - కుమారు = పుత్రుని; వార్త = సమాచారాము; చారున్ = వేగుల; చేన్ = వలన; విని = విని; యుత్తానచరణుఁడపుడు - ఉత్తానచరణుడు = ఉత్తానపాదుడు; అపుడు = అప్పుడు.

4-302-| మనమునని ట్లని - మనమునన్ = మనసులో; ఇట్లు = ఈవిధముగ; అని = అని; తలంచె = అనుకొనెను.

4-303-| చచ్చిన = చనిపోయిన; **వారలుగ్రమ్మఱ** - వారలు = వారు; క్రమ్మఱన్ = మరల; వచ్చుటయే = రావటమే; కాక = కాకుండగ; **యిట్టి** - ఇట్టి = ఇటువంటి; **వార్తలుగలవే** - వార్తలు = సమాచారములు; కలవే = ఉన్నవా ఏమి; **నిచ్చలునమంగళుఁడనగునిచ్చట** - నిచ్చలున్ = నిత్యము; అమంగళుండను = అశుభకరుడను; అగు = అయిన; ఇచ్చటన్ = ఇక్కడ; మఱి = మరి; **నాకు** - నా = నా; కున్ = కు; **శుభములేల** - శుభములు = శుభములు; ఏలన్ = ఏవిధముగ; ఘటించున్ = సంభవించును.

4-304-| అని = అని; విశ్వసింపకుండియు = నమ్మకపోయినప్పటికిని; **మనముననా** - మనమునన్ = మనస్సులో; ఆ = ఆ; **నారదుఁడుగుమారుఁడు** - నారదుడు = నారదుడు; కుమారుడు = సుతుడు; **వేగంబునరాఁగలఁడనుచునుబలికిన** - వేగంబునన్ = తొందరలోనే; రాగలడు = వచ్చును; అనుచున్ = అంటూ; పలికిన = చెప్పిన; = **పలుకులుదలఁచి** - పలుకులున్ = మాటలను; తలచి = తలచికొని; నమ్మి = నమ్మి; **కృతకృత్యుండై** - కృతకృత్యుండు = సఫలీకృతుడు {కృతకృత్యుండు - చేయవలసినది నెరవేర్చినవాడు, ధన్యుడు}; ఐ = అయ్యి.

4-305-| తన = తన యొక్క; సుతుని = పుత్రుని; రాక = వచ్చుటను; చెప్పిన = చెప్పిన; **ఘనునకు** - ఘనునకున్ = గొప్పవానికి; ధనములును = డబ్బులు; **మౌక్తికపుహారములున్** - మౌక్తికపు = ముత్యాల; హారములున్ = హారములు; **మనమలరనిచ్చి** - మనమునన్ = మనసు; అలరన్ = సంతోషించునట్లుగ; ఇచ్చి = ఇచ్చి; **తనయునిఁగనుఁగొను** - తనయునిన్ = పుత్రుని; కనుగొను = చూసెడి; **సంతోషమాత్మఁగడలుకొనంగన్** - సంతోషము = సంతోషము; ఆత్మన్ = మనసున; కడలుకొనగన్ = ఉప్పొంగగ.

4-306-| వలనుమీఱిన = వడిగల; **సైంధవంబులఁబూన్చిన** - సైంధవంబులన్ = గుఱ్ఱములను; పూన్చిన = పూన్చిన; **కనకరథంబునుత్కంఠనెక్కి** - కనక = బంగారు; రథంబున్ = రథమును; ఉత్కంఠను = ఉత్సాహముతో; ఎక్కి = ఎక్కి; బ్రాహ్మణ = బ్రాహ్మణులు; కులవృద్ధ = వంశమున పెద్దలు; బంధు = చుట్టములు; **జనామాత్య** - జనా = ప్రజలు; అమాత్య = మంత్రులచే; **పరివృతుండగుచు** - పరివృతుండు = చుట్టునునున్నవాడు; అగుచున్ = అవుతూ; **విస్ఫురణమెఱసి** - విస్ఫురణన్ = వైభవముతో; మెఱసి = విలసిల్లి; బ్రహ్మనిర్ఘోష = వేదఘోష; తూర్యస్వన = వాయిద్యముల శబ్దములు; శంఖ = శంఖము; కాహళ = బాకాలు; వేణు = వేణువుల; **రవములందంద** - రవములున్ = శబ్దములు; అందంద = మరిమరి; **చెలఁగ** - చెలగన్ = చెలరేగగ; **శిబికలెక్కియు** - శిబికలు = పల్లకీలు; ఎక్కియు = ఎక్కి; **విభూషితలై** - విభూషితలు = అలంకరింపబడినవారు; ఐ = అయ్యి; సునీతి = సునీతి; **సురుచులుత్తముండునారూఢి** - సురుచులు = సురుచియును; ఉత్తముండు = ఉత్తముడును; ఆరూఢిన్ = ఎక్కి; నడువ = అనుసరింపగ.

4-306.1-| గరిమ = వైభవము; **దీపింపనతిశీఘ్రగమనమొప్పనాత్మనగరంబు** - దీపింపన్ = ప్రకాశిస్తుండగ; అతి = మిక్కిలి; శీఘ్ర = వేగవంతమైన; గమనము = ప్రయాణము; ఒప్పన్ = ఒప్పుతుండగ; ఆత్మ = స్వంత; నగరంబున్ = నగరమునుండి; వెలువడి = బయవుదేరి; **యరుగుచుండి** - అరుగుచుండి = వెళ్ళుతూ; **బలసి** - బలిసి = గుంపుగ;

నగరోపవన - నగర = నగరముయొక్క; ఉపవనమునన్ = వెలుపలి తోట; సమీపంబునందు - సమీపమునందు = దగ్గరలో; వచ్చు = వస్తున్న; ధ్రువుఁగని - ధ్రువున్ = ధ్రువుని; కని = చూసి; మేదినీశ్వరుఁడునంత - మేదినీశ్వరుడు = రాజు {మేదినీశ్వరుడు - మేదిని (భూమి)కి ఈశ్వరుడు (ప్రభువు), రాజు}; అంత = అంతట.

4-307-| అరదము = రథము; డిగ్గి = దిగి; ప్రేమదొలఁకాడ - ప్రేమ = ప్రేమ; తొలకాడ = తొణికిసలాడ; ససంభ్రముఁడై - ససంభ్రముడు = మిక్కిలి కుతూహలముకలవాడు; ఐ = అయ్యి; రమామనోహరు = హరి {రమామనోహరుడు - రమ (లక్ష్మీదేవి) మనోహరుడు (భర్త), విష్ణువు}; చరణారవిందయుగళార్చన - చరణ = పాదములు అనెడి; అరవింద = పద్మముల; యుగళ = జంటను; అర్చన = పూజించుటచే; నిర్దళితాఖిలాఘునీశ్వరకరుణావలోకనసుజాతసమగ్రమనోరథున్ - నిర్దళిత = చక్కగభేదించబడిన; అఖిల = సమస్తమైన; అఘున్ = పాపములు కలవానిని; ఈశ్వర = హరి; కరుణ = దయతో; ఆలోకన = చూచుటచేత; సు = చక్కగ; జాత = కలిగిన; సమగ్ర = పరిపూర్తిచెందిన; మనోరథున్ = కోరికలుగలవానిని; సుతుంగరమనురక్తి - సుతున్ = పుత్రుని; కరము = మిక్కలి; అనురక్తిన్ = ప్రీతితో; డాసి = దగ్గరకువెళ్ళి; పులకల్ = పులకరింతలు; ననలొత్తఁబ్రమోదితాత్ముఁడై - ననలొత్త = చిగురించగ; ప్రమోదితాత్ముడు = సంతోషించినమనసు కలవాడు; ఐ = అయ్యి.

4-308-| బిగియఁగౌఁగిటఁజేర్చి - బిగియన్ = గట్టిగ; కౌగిటజేర్చి = కౌగిలించుకొని; నెమ్మొగము - నెజి = నిండు; మొగమున్ = ముఖమును; నివిరి = నివిరి; శిరము - శిరమున్ = తలను; మూర్కొని = వాసనచూసి; చుబుకంబు - చుబుకంబున్ = గడ్డము; చేతఁబుణికి - చేతన్ = చేతితో; పుణికి = పుణికి; యవ్యయానందబాష్పధారాభిషిక్తుఁజేసి - అవ్యయ = అంతులేని; ఆనంద = ఆనందపు; బాష్ప = కన్నీటి; ధార = ధారలతో; అభిషిక్తున్ = తడసినవానిని; చేసి = చేసి; యాశీర్వదింపనా - ఆశీర్వాదింపన్ = ఆశీర్వదించగ; ఆ = ఆ; చిరయశుండు - చిర = మిక్కిలి; యశుండు = యశస్సు కలవాడు.

4-309-| జనకుని = తండ్రి; యాశీర్వచనములనయముఁగైకొని - ఆశీర్వచనమున్ = ఆశీర్వచనములు; అనయమున్ = ఆవశ్యము; కైకొని = స్వీకరించి; ప్రమోదియై - ప్రమోది = సంతోషించినవాడు; ఐ = అయ్యి; తత్పదముల్ - తత్ = అతని; పాదముల్ = పాదములను; దన - తన = తన యొక్క; ఫాలతలము = నుదురు; సోఁకఁగ - సోకగన్ = తగులునట్లు; వినతులుగావించి - వినతులు = నమస్కారములు; కావించి = చేసి; భక్తి - భక్తిన్ = భక్తిచే; విహ్వలుఁడగుచున్ - విహ్వలుడు = తూగుతున్నవాడు; అగుచున్ = అవుతూ.

4-310-| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; సజ్జనాగ్రణి - సత్ = మంచి; జన = వారిలో; అగ్రణి = గొప్పవాడు; యైన - ఐన = అయిన; ధ్రువుఁడుదల్లులకు - ధ్రువుడు = ధ్రువుడు; తల్లులకు = తల్లులకు; భక్తి - భక్తిన్ = భక్తితో; వినతులుదగనొనర్చి - వినతులు = నమస్కారములు; తగన్ = తగ; ఒనర్చి = చేసి; సురుచికిని - సురుచి = సురుచి; కిని

= కి; మ్రొక్కనర్భకుఁజూచి - మ్రొక్క = నమస్కరించగ; అర్భకుని = పిల్లవానిని; చూచి = చూసి; యెత్తి = లేవనెత్తి; నగు = నవ్వు; మొగంబుననాలింగనంబు - మొగంబునన్ = ముఖముతో; ఆలింగనంబు = కౌగలించుకొనుట; చేసి = చేసి.

4-311-| కరమొప్పనానంద - కరము = అతిశయించి; ఒప్పన్ = చక్కనైన; ఆనంద = ఆనందమువలన; గద్గదస్వరమున - గద్గదము = బొంగురుపోయిన; స్వరమున = గొంతుకతో; జీవింపుమనుచునాశీర్వదించె - జీవింపుము = జీవింపుము; అని = అని; ఆశీర్వదించె = ఆశీర్వదించెను; భగవంతుఁడెవ్వనిపై - భగవంతుడు = విష్ణువు; ఎవ్వని = ఎవని; పై = పైన; మైత్రి = స్నేహము; పాటించు - పాటించున్ = చూపునో; సత్కృపానిరతిఁబ్రసన్నుఁడగుచునతనికిఁదమయంతననుకూలమై - సత్ = మంచి; కృప = దయ యొక్క; నిరతి = శ్రద్ధతో; ప్రసన్నుడు = ప్రసన్నమైనవాడు; అగుచున్ = అవుతూ; అతనికిన్ = అతనికి; తమయంతన = తమంతతామే; అనుకూలము = అనుకూలము; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; సర్వభూతంబులు - సర్వ = సమస్తమైన; భూతంబులు = జీవులును; సమతఁబేర్చి - సమతన్ = సమత్వము; పేర్చి = అతిశయించగ; మహిఁదలపోయ - మహిన్ = భూమిపైన; తలపోయ = ఆలోచించినచో; నిమ్నప్రదేశములకుననయంబుఁజేరు - నిమ్న = పల్లపు; ప్రదేశముల్ = చోటి; కున్ = కి; అనయంబున్ = అవశ్యము; చేరు = చేరెడి; తోయముల - తోయములన్ = నీటి; పగిదిగాన - పగిది = పగిదిన్; కాన = కావున.

4-311.1-| ఘనునమ్మహాత్మునిగారవించె - ఘనున్ = గొప్పవానిని; ఆ = ఆ; మహాత్మునిన్ = మహాత్ముని; గారవించె = గౌరవించెను; సురుచి = సురుచి; పూర్వంబుదలఁపక - పూర్వంబున్ = పాత సంగతులు ; తలపకన్ = స్మరించక; సుజనచరిత = మంచివారి నడవడిక గలవాడ ; విష్ణుభక్తులు = విష్ణుమూర్తి యొక్క భక్తులు ; ధరనుబవిత్రులగుట - ధరనున్ = భూమికి; పవిత్రులు = పవిత్రమైనవారు; అగుటన్ = అవుటచేత; వారికలుగరు - వారి = వారి; కిన్ = కి; అలుగరు = కోపించరు; ధరణినెవ్వారు - ధరణిన్ = భూమిపైన; ఎవ్వారున్ = ఎవరుకూడ; మఱియు = ఇంకను.

4-312-| కావుననుత్తముండును - కావునన్ = అందుచేత; ఉత్తముండును = ఉత్తముడును; ధ్రువుండునుబ్రేమవిహ్వాలులగుచునన్యోన్యాలింగితులై - ధ్రువుండును = ధ్రువుడును; ప్రేమ = ప్రేమతో; విహ్వాలులు = చలిస్తున్నవారు; అగుచున్ = అవుతూ; అన్యోన్య = ఒకరినొకరు; ఆలింగితులు = కౌగలించుకొన్నవారు; ఐ = అయ్యి; పులకాంకురాలంకృతశరీరులై - పులకా = పులకరింతలు; అంకుర = చిగురించుట అనెడి; అలంకృత = అలంకారము ధరించిన; శరీరులు = దేహములు కలవారు; ఐ = అయ్యి; యానందబాష్పములనొప్పిరి - ఆనంద = ఆనందము వలని; బాష్పములన్ = అశ్రువులచే; ఒప్పిరి = ఒప్పి యుండిరి; అంత - అంతన్ = అంత; సునీతియుందన - సునీతియున్ = సునీతి; తన = తన యొక్క; ప్రాణంబులకంటెఁబ్రియుండైన - ప్రాణంబుల్ = ప్రాణములు; కంటెన్ = కంటె; ప్రియుండు = ఇష్టుడు; ఐన = అయిన; సుతునుపగూహనంబు - సుతున్ = పుత్రుని; ఉపగూహనంబున్ = కౌగలింతలు; చేసి = చేసి; తదవయవస్పర్శనంబుచేతనానందంబునొంది - తత్ = అతని; అవయవ = అవయవముల; స్పర్శనంబున్ = స్పర్శించుట; చేతన్ = చే; ఆనందంబునున్ = సంతోషమును; ఒంది = పొంది; విగతశోక - విగత = పోయిన; శోక = శోకము కలది; యయ్యెనప్పుడు - అయ్యెన్ = అయినది; అప్పుడు = అప్పుడు; సంతోషబాష్పధారాసిక్తంబులై - సంతోష =

ఆనంద; బాష్ప = ఆశ్రువుల; ధారా = ధారలతో; సిక్తంబులు = తడసినవి; ఐ = అయ్యి; **చనుఁబాలునుంగురిసెనంత** - చనుబాలునున్ = స్తన్యముకూడ; కురిసెన్ = కురిసినది; అంతన్ = అంతట.

4-313-| **ఉన్నతసంతోషముప్పతిల్లఁగఁబౌరజనములా** - ఉన్నత = అదికమైన; సంతోషమున్ = ఆనందము; ఉప్పతిల్లగన్ = పొంగిపొర్లిపోగా; పౌరజనములు = పౌరులు; ఆ = ఆ; **ధ్రువుతల్లినెనయఁజూచి** - ధ్రువు = ధ్రువుని; తల్లిన్ = తల్లిని; ఎనయన్ = పొందికగ; చూచి = చూసి; తొడరిన = కలిగిన; **భవదీయదుఃఖనాశకుఁడైన** - భవదీయ = నీ యొక్క; దుఃఖ = దుఃఖమును; నాశకుడు = నాశనముచేసిన వాడు; ఐన = అయిన; **యిట్టి** - ఇట్టి = ఇటువంటి; **తనూజుఁడెందేని** - తనూజుడు = పుత్రుడు {తనూజుడు - తనువున పుట్టినవాడు , పుత్రుడు}; ఎందేని = ఎక్కడైన; పెద్ద = చాలా; కాలంబు = కాలము; **క్రిందటఁగడఁగి** - క్రిందటన్ = కిందట; కడగి = పూని; **నష్టుండైన** - నష్టుండు = పోయినవాడు; ఐన = అయిన; **వాఁడిప్డు** - వాడు = వాడు; ఇప్డు = ఇప్పుడు; నీ = నీ యొక్క; **భాగ్యవశముచేతఁబ్రతిలబ్ధుఁడయ్యెనునితఁడు** - భాగ్యవశము = అదృష్టము; చేతన్ = కొలది; ప్రతిలబ్ధుడు = తిరిగిదొరకినవాడు; అయ్యెను = ఆయెను; ఇతడున్ = ఇతడు; **భూమండలమెల్లను** - భూమండలము = మొత్తము భూలోకము; ఎల్లను = సమస్తమును; **రక్షించునిద్ధమహిమ** - రక్షించు = కాపాడు; ఇద్ధ = ప్రసిద్ధ; మహిమన్ = మహిమతో.

4-313.1-| **కమలలోచనుఁజింతించు** - కమలలోచను = విష్ణుని; చింతించు = ధ్యానించు; ఘనులు = గొప్పవారు; **లోకదుర్జయంబైన** - లోక = లోకమంతటను; దుర్జయంబు = జయింపరానిది; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **మృత్యువును** - మృత్యువునున్ = మృత్యువును కూడ ; **గెల్తురట్టి** - గెల్తురు = గెలుస్తారు; అట్టి = అటువంటి; **ప్రణతార్తిహరుఁడైన** - ప్రణత = ప్రపన్నులైన భక్తుల; ఆర్తి = బాధను; హరుడు = హరించువాడు; ఐన = అయిన; **యబ్జనాభుఁడర్థి** - అబ్జనాభుడు = విష్ణువు {అబ్జనాభుడు - అబ్జము (పద్మము) నాభిన కలవాడు , విష్ణువు}; అర్థిన్ = కోరి; **నీచేతఁబూజితుండగుట** - నీ = నీ; చేతన్ = చేత; పూజితుడు = పూజింపబడినవాడు; అగుటన్ = అయియుండుట; నిజము = నిజము.

4-314-| అని = అని; ప్రశంసించిరి = పొగిడిరి; అట్లు = అలా; **పౌరజనంబులచేతనుపలాల్యమానుండగు** - పౌరజనంబుల = పౌరుల; చేతన్ = చేత; ఉపలాల్యమానుండు = బుజ్జగింపబడుతున్నవాడు; అగు = అయిన; **ధ్రువుని నుత్తానపాదుండుత్తమసమేతంబుగా** - ధ్రువుని = ధ్రువుని; ఉత్తానపాదుడు = ఉత్తానపాదుడు; ఉత్తమ = ఉత్తముని; సమేతంబుగా = తో కూడ; **గజారూఢునింజేసి** - గజా = ఏనుగును; ఆరూఢునిన్ = ఎక్కినవానిగా; చేసి = చేసి; **సంస్తూయమానుండును** - సంస్తూయమానుండునున్ = స్తుతింపబడుతున్నవాడును; **ప్రహృష్టాంతరంగుండునునగుచుఁ బురాభిముఖుండై** - ప్రహృష్ట = సంతోషముతో కూడిన; అంతరంగుండు = అంతరంగముకలవాడు; అగుచున్ = అవుతూ; పుర = నగరము; అభిముఖుండు = వైపునకుపోవువాడు; ఐ = అయ్యి; చనుదెంచి = వచ్చి.

4-315-| **స్వర్ణపరిచ్ఛదస్వచ్ఛకుడ్యద్వార** - స్వర్ణ = బంగారు; పరిచ్ఛద = ఇండ్ల పైకప్పులు; స్వచ్ఛ = నిర్మలమైన; కుడ్య = గోడలు; ద్వార = గుమ్మములు; **లాలితగోపురాట్టాలకంబు** - లాలిత = అందమైన; గోపుర = గోపురములు; అట్టాలకంబున్ = కోటబురుజులు కలది; **ఫలపుష్పమంజరీకలిత** - ఫల = పండ్లు; పుష్ప = పువ్వులు; మంజరీ = పూలగుత్తులు; కలిత = కూడిన; **రంభాస్తంభ** - రంభా = అరటి; స్తంభ = స్తంభములు; **పూగపోతాది** - పూగపోత = పోకచెట్లబోదెలు; ఆది = మొదలగు; **విభూషితంబు** - విభూషితంబున్ = చక్కగా అలంకరిపబడినది; **ఘనసారకస్తూరికాగంధజలబంధురాసిక్త** - ఘనసార = కర్పూరము; కస్తూరికా = కలస్తూరిలతోకూడిన; గంధ = సువాసనల; జల = నీటిచో; బంధుర = చిక్కగా; ఆసిక్త = బాగుగా తడపబడిన; **విపణిమార్గాంచితంబు** - విపణి = వాణిజ్యపు; మార్గ = దారి; అంచితంబున్ = అలంకరింపబడినది; మానిత = గౌరవింపదగ్గ; **నవరత్నమయరంగవల్లీవిరాజిత** - నవరత్న = నవరత్నములతో {నవరత్నములు - 1మౌక్తికము (ముత్యము) 2పద్మరాగము 3వజ్రము 4ప్రవాళము 5మరకతము 6నీలము 7గోమేధికము 8పుష్యరాగము 9వైఢూర్యము}; మయ = కలిగిన; రంగవల్లీ = ముగ్గులతో; విరాజిత = విసిల్లుతున్న; **ప్రతిగృహప్రాంగణంబు** - ప్రతి = ప్రతి; గృహ = గృహము యొక్క; ప్రాగణంబు = ముంగిలులుకలది.

4-315.1-| **శుభనదీజలకుంభసంశోభితంబు** - శుభ = శుభమైన; నదీ = నది; జల = నీటి; కుంభ = కుండలతో; సంశోభితంబున్ = చక్కగాశోభిల్లుతున్నది; **తండులస్వర్ణలాజాక్షత** - తండుల = బియ్యము; స్వర్ణ = బంగారము; లాజ = పేలాల; అక్షత = అక్షతలు; ప్రసూన = పూలు; ఫల = పండ్లు; **బలివ్రాత** - బలి = బలుల; వ్రాత = సమూహముల; కలిత = కూడి; **విభ్రాజితంబునగుచు** - విభ్రాజితంబున్ = ప్రకాశిస్తున్నది; అగుచున్ = అవుతూ; **సర్వతోలంకృతమైన** - సర్వతః = అన్నిదిక్కులను, అన్నిరకములుగ; అలంకృతము = అలంకరింపబడినది; ఐన = అయిన; **పురము** - పురమున్ = నగరమును.

4-316-| ప్రవేశించి = ప్రవేశించి; **రాజమార్గంబునఁజనుదెంచునప్పుడు** - రాజమార్గంబునన్ = ప్రధానవీధిలో; చనుదెంచు = వెళ్ళెడి; అప్పుడు = సమయమున.

4-317-| **హరిమధ్యల్** - హరి = సింహమువంటి {హరిమధ్యలు - హరి (సింహము) వంటి మధ్యలు (నడుములుకలవారు) స్త్రీలు}; మధ్యల్ = నడుములకలవారు; **పురకామినీతతులు** - పుర = నగర; కామినీ = స్త్రీ; తతులు = సమూహములు; **సౌధాగ్రంబులందుండి** - సౌధా = మేడల; అగ్రంబులన్ = పైన; ఉండి = ఉండి; **భాస్వరసిద్ధార్థఫలాక్షత ప్రసవ దూర్వావ్రాతదధ్యంబువుల్** - భాస్వర = తళుకుమంటున్న; సిద్ధార్థ = తెల్లావాలు; ఫల = పండ్లు; అక్షత = అక్షింతలు; ప్రసవ = పూలు; దూర్వా = గరికల; వ్రాత = కూడిన; దధి = పెరుగు; అంబువుల్ = నీళ్ళు; = **కరవల్లీమణిహేమకంకణ ఝణత్కారంబు** - కర = చేతులు అనెడి ; వల్లీ = పూలతీగల; మణి = మణులుపొదిగిన; హేమ = బంగారు; కంకణ = కంకణముల; ఝణత్కారంబున్ = ఝణఝణమనెడి ధ్వనులు; **శోభిల్లఁజల్లిరి** - శోభిల్లన్ = శోభిల్లుతుండగ; చల్లిరి = చల్లిరి; **యా** - ఆ = ఆ; **భాగవతోత్తమోత్తమునిపై** - భాగవత = భాగవతులలో; ఉత్తమోత్తము = అత్యుత్తము; పైన్ = పైని; **లీలాప్రమేయంబుగన్** - లీలా = విలాసముల; ప్రమేయంబుగాన్ = సంగతులుగా.

4-318-| ఇట్లు = ఈవిధముగ; వాత్సల్యంబునంజల్లుచు - వాత్సల్యంబునన్ = అభిమానముతో; జల్లుచున్ = జల్లతూ; సత్యవాక్యంబుల - సత్యవాక్యంబులన్ = సత్యవాక్యములతో; దీవించుచు - దీవించుచున్ = దీవిస్తూ; సువర్ణ = బంగారు; పాత్రరచితమణిదీపనీరాజనంబుల - పాత్ర = పాత్రలుచే; రచిత = చేసిన; మణిదీప = మణిదీపముల; నీరాజనంబులన్ = మంగళహారతులను; నివాళింపంబౌరజానపదమిత్రామాత్యబంధుజనపరివృతుండై - నివాళింపన్ = హారతులివ్వగా; పౌర = పౌరులు; జానపద = జానపదులు; మిత్ర = మిత్రులు; అమాత్య = మంత్రులు; బంధు = బంధువులు; జన = ప్రజలుచే; పరివృతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; చనుదెంచి = వచ్చి.

4-319-| కాంచనమయమరకతకుడ్యమణిజాలసంచయరాజితసౌధములను - కాంచన = బంగారమున; మయ = తాపిన; మరకత = పచ్చల; కుడ్య = గోడల; మణి = మణుల; జాల = కిటికీల; సంచయ = సమూహములుకలిగిన; సౌధములను = మేడలను; = వరసుధాఫేనపాండురరుక్మపరికరోదాత్తపరిచ్ఛదతల్పములను - వర = శ్రేష్ఠమైన; సుధా = అమృతపు; ఫేన = నురుగ వలె; పాండుర = తెల్లని; రుక్మ = బంగారపు; పరికర = చుట్టంచులుగల; ఉదాత్త = ఉత్తమమైన; పరిచ్ఛద = దుప్పట్లుగల; తల్పములను = మంచములును; = సురతరుశోభితశుకపికమిధునాళి గానవిభాసితోద్యానములను - సురతరు = కల్పవృక్షములతో {సురతరువు - దేవతల చెట్టు, కల్పవృక్షము}; శోభిత = శోభిల్లుతున్న; శుక = చిలుకలు; పిక = నెమళ్ళు; మిధునా = జంటలు; ఆళి = తుమ్మెదలు; గాన = గానములతో; విభాసిత = ప్రకాశిస్తున్న; ఉద్యానములను = ఉద్యానవనములును; = సుమహితవైడూర్యసోపానవిమలశోభితజలపూర్ణ - సు = మంచి; మహిత = గొప్ప; వైడూర్య = వైడూర్యముల; సోపాన = మెట్లుగల; విమల = నిర్మలముగ; శోభిత = శోభిస్తున్న; జల = నీటితో; పూర్ణ = నిండిన; వాపీచయముల - వాపీ = నడబావుల, కోనేర్ల; చయముల = సమూహముల.

4-319.1-| వికచకహ్లారదరదరవిందకైరవప్రదీపిత - వికచ = వికసించిన; కహ్లార = కలువలు; దరత్ = అరవిచ్చిన; అరవింద = కమలములు; కైరవ = తెల్లకలువలతో; ప్రదీపిత = విరాజిల్లుతున్న; బక = కొంగ; చక్రవాక = చక్రవాకములు; రాజహంస = రాయంచలు; సారస = బెగ్గరు పక్షులు; కారండవ = కణుచు పక్షులు; ఆది = మొదలగు; జలవిహంగ - జల = నీటి పక్షుల; నినదాభిరామ - నినద = అరుపులతో; అభిరామ = మనోహరంబగుచున్న; పద్మాకరముల = సరస్సుల.

4-320-| మఱియును = ఇంకను.

4-321-| చారుబహువిధవస్తువిస్తారమొప్పనంగనాయుక్తమగుచుఁబెంపగ్గలించి - చారు = అందమైన; బహువిధ = అనేక; వస్తు = పదార్థములు; విస్తారమున్ = పుష్కలముగా; ఒప్పన్ = కలిగియుండి; అంగనా = స్త్రీలతో; యుక్తము = కూడినది; అగుచున్ = అవుతూ; పెంపగ్గలించి = అతిశయించి; = యర్థిఁదనరారు - అర్థిన్ = సంపదలతో; తనరారు = విలసిల్లుతున్న; జనకుగృహంబు - జనకు = తండ్రి; గృహంబున్ = ఇంటిని; చొచ్చెనెలమిఁద్రిదివంబు - చొచ్చెన్ = ప్రవేశించెను; ఎలమిన్ = సంతోషముతో; త్రిదివంబున్ = స్వర్గమును; చొచ్చు = ప్రవేశించు; దేవేంద్రు = దేవేంద్రుని; పగిది - పగిదిన్ = వలె.

4-322-| ఇట్లు = ఈవిధముగ; ప్రవేశించిన = ప్రవేశించగా; రాజర్షి = రాజులలో ఋషి; యైన - ఐన = అయిన; యుత్తానపాదుండు - ఉత్తానపాదుండు = ఉత్తానపాదుడు; సుతుని = పుత్రుని; యాశ్చర్యకరంబైన - ఆశ్చర్యకరంబులు = ఆశ్చర్యమును కలిగించెడివి; ఐన = అయిన; ప్రభావంబు - ప్రభావంబులు = ప్రభావములను; వినియుంజూచియుం - వినియున్ = విని; చూచియున్ = చూసి; మనంబున - మనంబునన్ = మనసపలో; విస్మయంబునొంది - విస్మయంబును = ఆశ్చర్యమును; ఒంది = పొంది; ప్రజానురక్తుండునుబ్రజాసమ్మతుండును - ప్రజ = ప్రజల యందు ; అనురక్తుండును = అనురాగము కలవాడును; ప్రజా = ప్రజల; సమ్మతుండును = అంగీకారమైనవాడును; నవయౌవ్వనపరిపూర్ణుండునునైన - నవయౌవ్వన = నవయౌవ్వనముతో; పరిపూర్ణుండును = నిండుగనున్నవాడును; ఐన = అయిన; ధ్రువుని - ధ్రువునిన్ = ధ్రువుని; రాజ్యాభిషిక్తుంజేసి - రాజ్యాభిషిక్తున్ = రాజ్యాభిషిక్తునిగా; చేసి = చేసి; వృద్ధవయస్కుండైన - వృద్ధ = ముసలి; వయస్కుండు = వయస్కుడు; ఐన = అయిన; తన్నుఁదాన - తన్నుదాన = తననుతాను; యెఱింగి - ఎఱింగి = తెలిసికొని; యాత్మగతిఁబొంద - ఆత్మ = ఆత్మదర్శన; గతిన్ = మార్గమును; పొందన్ = పొందుటను; నిశ్చయించి = నిశ్చయించి; విరక్తుండై - విరక్తుండు = వైరాగ్యము చెందినవాడు; ఐ = అయ్యి; వనంబునకుంజనియె - వనంబున్ = అడవికి; చనియెన్ = వెళ్ళెను; అంతనా - అంతన్ = అంతట; ధ్రువుండు = ధ్రువుడు; శింశుమార = శింశుమార {శింశుమార చక్రము – గ్రహ నక్షత్ర మండలములు తిరిగెడు చక్రము }; ప్రజాపతి = ప్రజాపతి; కూఁతురైన - కూతురు = పుత్రిక; ఐన = అయిన; భ్రమి = భ్రమి {భ్రమి – భ్రమించెడిది}; యను - అను = అనెడి; దాని - దానిన్ = ఆమెని; వివాహంబై - వివాహంబున్ = పెండ్లి; ఐ = అయ్యి; దానివలనఁగల్పవత్సరులనునిద్దఱుగొడుకులంబడసి - దానిన్ = ఆమె; వలనన్ = అందు; కల్ప = కల్పుడును; వత్సరులు = వత్సరుడును {వత్సరము - సంవత్సరము}; అను = అనెడి; ఇద్దఱున్ = ఇద్దరిని; కొడుకులన్ = పుత్రులను; పడసి = పొంది; వెండియు - వెండియున్ = మరల; వాయుపుత్రియైన - వాయు = వాయుదేవుని; పుత్రి = పుత్రిక; ఐన = అయిన; యిల - ఇల = ఇల; యను - అను = అనెడి; భార్య = భార్య; యందునుత్కలనామకుఁడైన - అందున్ = అందు; ఉత్కల = ఉత్కలుడు; నామకుడు = అనెడి పేరుకలవాడు; ఐన = అయిన; కొడుకునతిమనోహర - కొడుకున్ = పుత్రుని; అతి = మిక్కలి; మనోహర = అందమైనది; యైన - ఐన = అయిన; కన్యకారత్నంబునుంగనియె - కన్యకా = కన్యలలో; రత్నంబున్ = రత్నమువంటి యామెను; కనియెన్ = కనెను; అంతదద్భ్రాత - అంతన్ = అంతట; తత్ = అతని; భ్రాత = సోదరుడు; యైన - ఐన = అయిన; యుత్తముండు - ఉత్తముండు = ఉత్తముడు; వివాహంబు - వివాహంబున్ = పెండ్లి; లేకుండి = కాకయుండి; మృగయార్థంబు - మృగయా = వేట; అర్థంబున్ = కోసము; వనంబునకరిగి - వనంబున్ = అడవికి; అరిగి = వెళ్ళి; హిమవంతంబున - హిమవంతంబునన్ = హిమవత్పర్వతమునందు; యక్షునిచేత - యక్షుని = యక్షుని; చేతన్ = చేత; హతుండయ్యె - హతుండు = మరణించినవాడు; అయ్యెన్ = ఆయెను; అతని = అతని; తల్లియుఁదద్దుఃఖంబున - తల్లియున్ = తల్లికూడ; తత్ = ఆ; దుఃఖంబునన్ = దుఃఖముతో; వనంబునకేఁగి - వనంబున్ = అడవికి; ఏగి = వెళ్ళి; యందు - అందున్ = అందులో; గహనదహనంబున - గహనదహనంబునన్ = కారుచిచ్చులో; మృతింబొందె - మృతిన్ = మరణమును; పొందెన్ = పొందెను; ధ్రువుండు = ధ్రువుడు; భ్రాతృమరణంబు - భ్రాతృ = సోదరుని; మరణంబున్ =

మరణమును; విని = విని; **కోపామర్షశోకవ్యాకులిత** - కోప = కోపము; అమర్ష = రోషము; శోక = దుఃఖములతో; వ్యాకులిత = చీకాకుపడిన; **చిత్తుండై** - చిత్తుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; **జైత్రంబగు** - జైత్రంబు = జయించులక్షణము కలది; అగు = అయిన; **రథంబెక్కి** - రథంబున్ = రథమును; ఎక్కి = ఎక్కి; **యుత్తరాభిముఖుండై** - ఉత్తర = ఉత్తరపు దిక్కు; అబిముఖుండు = వైపువెళ్ళువాడు; ఐ = అయ్యి; చని = వెళ్ళి; హిమవద్ద్రోణి = హిమాలయ పర్వతపంక్తి; **యందు** - అందున్ = అందు; **భూతగణసేవితంబును** - భూత = భూతముల; గణ = సమూహములచే; సేవితంబునున్ = సేవింపబడుతున్నది; ఐన = అయిన; **గుహ్యకసంకులంబునునైన** - గుహ్యక = గహ్యకులచే; సంకులంబున్ = వ్యాపించినది; ఐన = అయిన; **యలకాపురంబుబొడగని** - అలకాపురంబున్ = అలకాపురమును; పొడగని = కాంచి; **యమ్మహానుభావుండు** - ఆ = ఆ; మహానుభావుండు = మహానుభావుడు.

4-323-| **ఘనశౌర్యోన్నతితోడ** - ఘన = గొప్ప; శౌర్య = శూరత్వ; ఉన్నతిన్ = అతిశయము; తోడన్ = తోటి; **సర్వకకుభాకాశంబులందుంబ్రతిధ్వనులోలిన్** - సర్వ = అన్ని; కకుభ = దిక్కుల; అందున్ = అందు; ప్రతిధ్వనులు = ప్రతిధ్వనులు; ఓలిన్ = క్రమముగ; నిగుడంగ = వ్యాపించగ; **శంఖము** - శంఖమున్ = శంఖము; **మహోద్యల్లీలఁబూరింపఁదన్నినదంబున్** - మహా = గొప్పగ; ఉద్యత్ = గట్టిశబ్దము కలిగెడి; లీలన్ = విధముగ; పూరింన్ = పూరించగ; తత్ = దాని; నినదంబున్ = శబ్దమును; విని = విని; **యక్షకాంతలు** - యక్ష = యక్ష; కాంతలు = స్త్రీలు; **భయాన్వీతాత్మలైరుగ్రసాధనులై** - భయ = భయముతో; ఆన్విత = కూడిన; ఆత్మలు = మనసులు కలవారు; ఐరి = అయిరి; ఉగ్ర = భయంకరమైన; సాధనులు = ఆయుధములు కలవారు; ఐ = అయ్యి; **యక్షభటుల్** - యక్ష = యక్షుల; భటుల్ = సైనికులు; పురిన్ = పురము నుండి; **వెడలిరుత్సాహంబు** - వెడలి = బయటకు వచ్చి ; ఉత్సాహంబున్ = ఉత్సాహము; సంధిల్లగన్ = కలుగునట్లు.

4-324-| ఇట్లు = ఈవిధముగ; వెడలి = బయలుదేరి; **యా** - ఆ = ఆ; **ధ్రువునిందాఁకిన** - ధ్రువునిన్ = ధ్రువుని; తాకినన్ = ఎదిరింపగా.

4-325-| కరము = మిక్కలి; మహారథుండు = గొప్పశూరుడు {మహారథుడు - పదకొండువేలమంది (11000) విలుకాండ్రతో పోరాడెడి యోధుడు, తనను సారథిని గుర్రములను కాపాడుకొనుచు పోరాడెడి యోధుడు 2)అతిరథుడు - పెక్కువిలుకాండ్రతో పోరాడెడి యొధుడు 3)సమరథుడు - ఒకవిలుకానితో సరిగనిలిచి పోరాడెడి యోధుడు 4)అర్థరథుడు - ఒక్కవిలుకానితో పోరాడెడి యోధుడు}; **భుజగర్వపరాక్రమశాలియున్** - భుజ = బాహు; గర్వ = బలము; పరాక్రమ = శౌర్యము; శాలియున్ = స్వాభావికముగ కలవాడు; **ధనుర్ధరుఁడును** - ధనుర్ధరుడును = విలుకాడు {ధనుర్ధరుడు - ధనుస్సును ధరించినవాడు, విలుకాడు}; **శూరుఁడౌ** - శూరుడు = రణసాహసము కలవాడు; ఔ = అగు; **ధ్రువుఁడుదన్నునెదిర్చిన** - ధ్రువుడు = ధ్రువుడు; తన్నున్ = తనను; ఎదిర్చిన = ఎదిరించిన; **యక్షకోటిఁజెచ్చరఁబదుమూఁడువేలనొకచీరికిఁగైకొనకొక్కపెట్ట** - యక్ష = యక్షుల; కోటిన్ = సమూహమును; చెచ్చెరన్ = వెంటవెంటనే; పదుమూడువేలన్ = పదమూడువేలమందిని (13000); ఒకచీరికిన్ = ఇంచుకేని; కైకొనక = లక్ష్యపెట్టక; ఒక్క = ఒకే; పెట్టన్ = మారుగ; భీకరముగ = భయంకరముగ;

మూఁడుమూఁడు = మూడేసి (3); శితకాండములందగగ్రువ్వనేసినన్ - శితకాండములన్ = బాణములతో; తగ = తెగ; క్రువ్వన్ = గ్రుచ్చియెత్తి, గుత్తంగా; ఏసినన్ = కొట్టగా.

4-326-| వారు = వారు; లలాటముల్ = నుదుర్లు; పగిలి = పగిలిపోయి; వారక = అనివార్యముగ; సోలియుఁదేఱి - సోలియున్ = ఒరిగినను; తేఱి = మరల తేరుకొని; యమ్మహోదారు - ఆ = ఆ; మహోదారుడు = మిక్కిలి గొప్పవాని; పరాక్రమప్రకటధైర్యముఁదత్కరలాఘవంబుఁబల్మాఱు - పరాక్రమ = శత్రువులను ఆక్రమించుటలో; ప్రకట = ప్రసిద్ధమగ; ధైర్యమున్ = ధైర్యమును; తత్ = అతని; కర = చేతుల; లాఘవంబున్ = ఒడుపును; పరు = అనేక; మాఱు = పర్యాయములు; నుతించుచుంగుపితమానసులై - నుతించుచున్ = మెచ్చుకొనుచు; కుపిత = కోపించిన; మానసులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; పదతాడితప్రదుష్టోరగ - పద = కాలితో; తాడిత = తొక్కబడిన; ప్రదుష్ట = మహాచెడ్డ; ఉరగ = పాముల; కోటిఁబోలెఁజటులోగ్రభయంకరరోషమూర్తులై - కోటిన్ = సమూహము; పోలెన్ = వలె; చటుల = మిక్కలి; ఉగ్ర = కోపముతో ఊగిపోతున్న; భయంకర = భీకరమైన; రోష = రోషము కల; మూర్తులు = స్వరూపములు కలవారు; ఐ = అయ్యి.

4-327-| ఆ = ఆ; రథికోత్తముందొడరి - రథిక = రథముపైన యుద్ధము చేయువారిలో; ఉత్తమున్ = ఉత్తముని; తొడరి = సమీపించి; యందఱునొక్కటఁజుట్టుముట్టి - అందఱున్ = అందరును; ఒక్కటన్ = ఒకేమారు; చుట్టుముట్టి = చుట్టుముట్టి; పెంపారఁగ - పెంపారగ = అతిశయించగ; బాణషట్కములనంగములంబగులంగనేసి - బాణ = బాణముల; షట్కములన్ = ఆరేసింటితో; అంగములన్ = అవయవములను; పగులంగన్ = పరిలిపోయేలా; ఏసి = కొట్టి; విస్ఫార = బాగాపెద్ద; గదా = గదలు; శర = బాణములు; క్షురిక = చురకత్తులు, ఛురిక; పట్టిస = ఆయుధవిశేషము, అడ్డకత్తి; తోమర = ఆయుధవిశేషము, చిల్లకోల; శూల = శూలములు; ఖడ్గముల్ = కత్తులు; సారథియుక్తుడైన - సారథి = సారథి {సారథి - రథముతోలువాడు}; యుక్తుడు = కూడినవాడు; ఐన = అయిన; రథిసత్తముపైఁగురిపించిరేపునన్ - రథసత్తము = రథయుద్ధము చేయుటలో; సత్తము = బహుసేర్పరి; పై = పైన; కురిపించిరి = వర్షము వలె కురిపించిరి; ఏపునన్ = చెలరేగి.

4-328-| అట్లుగురియించిననతండు - అట్లు = అలా; కురియించినన్ = కురిపించగ; అతండు = అతడు.

4-329-| పెంపఱి - పెంపు = విజృంభణము; అఱి = తగ్గిపోయి; యుండెను - ఉండెను = ఉండెను; ధారా = వర్షపు ధారలు; సంపాతచ్ఛన్నమైన - సంపాత్త = అధికముగ పడుటచే ; ఛన్నము = కప్పబడినది; ఐన = అయిన; శైలముభంగిన్ - శైలమున్ = కొండ; భంగిన్ = వలె; గుంపులుకొని - గుంపులు = గుంపులు; కొని = కూడి; యాకసమునఁగంపించుచునపుడు - ఆకసమునన్ = ఆకాశమునందు; కంపించుచున్ = వణికిపోతూ; అపుడున్ = అప్పుడు; సిద్ధగణములు - సిద్ధ = సిద్ధుల; గణములు = సమూహములు; వరుసన్ = వరుసగా.

4-330-| హాహాకారములెసఁగఁగ - హాహాకారములు = హాహా యనెడి రవములు; ఎసగగన్ = అతిశయించగ; నోహో - ఓహో = ఓహో; యారీతి - ఈ = ఈ; రీతిన్ = విధముగ; ధ్రువపయోరుహహితుఁడుత్సాహము - ధ్రువ = ధ్రువుడు అనెడి ; పయోరుహహితుడు = సూర్యుడు {పయోరుహహితుడు - పయస్ (నీటి) యందు ఈరుహ (పుట్టినవి) పద్మములకు హితుడు (ఇష్టుడు), సూర్యుడు}; ఉత్సాహము = విజృంభణము; చెడి = నశించి; యిటుదైత్యసమూహార్ణవమందు - ఇటు = ఇలా; దైత్య = రాక్షసుల {దైత్యులు - దితిసంతానము, రాక్షసులు}; సమూహ = సమూహము అనెడి; ఆర్ణవము = సముద్రము; అందున్ = లో; నేఁడు - నేడు = ఈనాడు; మునిఁగెనె - మునిగెనె = మునిగిపోయెనే; యకటా - అక్కటా = అయ్యో.

4-331-| అని = అని; చింతించు - చితించు = విచారించు; సమయంబున - సమయంబునన్ = సమయమందు.

4-332-| తామాతని - తాము = తాము; అతనిన్ = అతనిని; గెలిచితిమని - గెలిచితిమి = గెలిచాము; అని = అని; యామనుజాశనులు - ఆ = ఆ; మనుజా = మానవులను, నరమాంస; అశనలు = భుజించువారు, భక్షకులు; పలుకనట - పలుకన్ = పలుకగా; అటన్ = అప్పుడు; నీహారస్తోమము = మంచుతెర; సమయించు = మాయముచేయు; మహోద్ధాముండగు - మహా = గొప్ప; ఉద్ధాముండు = గొప్పవాడు; అగు = అయిన; సూర్యుఁబోలి - సూర్యున్ = సూర్యుని; పోలి = వలె; తద్ధయుఁదోఁచెన్ - తద్దయున్ = మిక్కలి; తోచెన్ = తలపించెను.

4-333-| అట్లుదోఁచిన - అట్లు = ఆవిధముగ; తోచినన్ = కనిపించిన.

4-334-| అరిదుఃఖావహమైన - అరి = శత్రువులకు; దుఃఖ = దుఃఖమును; ఆవహము = కలిగించునది; ఐన = అయిన; కార్ముకము = విల్లు; శౌర్యస్ఫూర్తితోఁదాల్చి - శౌర్య = శూరత్వము; స్ఫూర్తిన్ = స్ఫురించుట; తోన్ = కలిగి; తాల్చి = ధరించి; భీకరబాణావళిఁబింజపింజఁగఁబవంగనేసి - భీకర = భయంకరమైన; బాణ = బాణముల; ఆవళిన్ = సమూహమును; పింజపింజగఁబవంగన్ = వరుసలువరుసలుగ {పింజ - బాణమునకు వెనుక చివర }; వేసి = వేసి; ఝుంఝానిలుండురు - ఝుంఝానిలుండు = వాయుదేవుడు, పెనుగాలి; ఉరు = విరివియైన; మేఘావళిఁబాఱఁదోలుగతినత్యుగ్రాహిత క్రూర బంధురశస్త్రావళి - మేఘా = మేఘముల; ఆవళిన్ = సమూహమును; పాఱదోలు = చెదరగొట్టు; గతిన్ = విధముగ; అతి = మిక్కిలి; ఉగ్ర = భయంకరత్వము; ఆహిత = కలిగిన; క్రూర = క్రూరత; బంధుర = నిండిన; శస్త్రా = శస్త్రముల; ఆవళిన్ = సమూహముతో; రూపుమాపె = నశింపజేసెను; విలసద్దోర్లీల - విలసత్ = విలసిల్లుతున్న; దోః = బాహువుల; లీల = లాఘవము; సంధిల్లఁగన్ - సంధిల్లగన్ = కలుగునట్లు.

4-335-| మఱి = మరి; యపుడమ్మహాత్ముఁడసమానబలుండు - అపుడున్ = అప్పుడు; ఆ = ఆ; మహాత్ముడు = గొప్పవాడు; అసమాన = సమానులులేనంత; బలుండు = బలముకలవాడు; మహోగ్రబాణముల్ - మహా = గొప్ప; ఉగ్ర = భయంకరమైన; బాణముల్ = బాణములను; కరగఱిఁదాఁకనేసి - కరన్ = తీక్షమముగ; కఱిన్ = బాణమురెక్కలను; తాకన్ = తాకుతున్నట్లు; ఏసి = వేసి; భుజగర్వమెలర్ప - భుజ = బాహు; గర్వము = గర్వము; ఎలర్పన్ = ప్రసిద్ధమగునట్లు;

**విరోధిమర్మముల్** - విరోధి = శత్రువుల; మర్మముల్ = జీవస్థానములు {మర్మములు - ప్రాణములు దాగిన దేహభాగములు, జీవస్థానములు}; పఱియలు = బద్దలు; చేసి = కొట్టి; **యంగములు** - అంగములు = అవయవములు; **భంగమునొందఁగఁజేసె** - భంగము = విరుగుటను; ఒందగన్ = పొందునట్లు; చేసెన్ = చేసెను; ప్రేల్మిడిన్ = చిటికలో; గిఱికొని = చుట్టుముట్టి; **పర్వతంబులనొగిందెగఁగొట్టెడునింద్రుకైవడిన్** - పర్వతంబులన్ = పర్వతములను; ఒగిన్ = వరసగ; తెగగొట్టెడి = రెక్కలువిరిచెడి; ఇంద్రున్ = ఇంద్రుని; కైవడిన్ = వలె.

4-336-| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో.

4-337-| **అలఘుచరిత్రుఁడమ్మనుకులాగ్రణిచే** - అలఘు = గొప్ప; చరిత్రుడు = వర్తనము కలవాడు; ఆ = ఆ; మను = మనువు యొక్క; కుల = వంశమునందు; అగ్రణి = గొప్పవాని; చేన్ = చేత; **వికలాంగులైనవారల** - వికలాంగులు = అవయవములు విరిగినవారు; ఐన = అయిన; వారల = వారి; **సకిరీటకుండలవిరాజితమస్తకకోటిచే** - స = కలిగిన; కిరీట = కిరీటములు; కుండల = చెవికుండలముల; విరాజిత = విలసిల్లుతున్న; మస్తక = తలలు; కోటిన్ = అనేకము; చేన్ = తో; **సముజ్జ్వలమణికంకణాంగదలసద్భుజవర్గముచేత** - సముజ్జ్వల = మిక్కిలిప్రకాశిస్తున్న; మణి = మణులు పొదిగిన; కంకణ = మురుగులు; అంగద = బాహుపురులు కలిగిన; సత్ = మంచి; భుజ = బాహువుల; వర్గమున్ = సమూహము; చేతన్ = తో; **సంగరస్థలమతిరమ్యమై** - సంగర = యుద్ధ; స్థలము = భూమి; అతి = మిక్కలి; రమ్యము = అందమైనది; ఐ = అయ్యి; **తనరె** - తనరెన్ = అతిశయించెను; **సంచితవీరమనోహరాకృతిన్** - సంచిత = కలగలిసిన; వీర = వీరత్వము; మనోహర = మనోజ్ఞత్వముల; ఆకృతిన్ = రూపముతో.

4-338-| అంత = అంతట; **హతశేషులు** - హత = మరణించగా; శేషులు = మిగిలినవారు.

4-339-| **వరబలుఁడగు** - వర = శ్రేష్ఠమైన, వరసిద్ధిచే; బలుడు = బలముకలవాడు; అగు = అయిన; మను = మనువు యొక్క; మనుమని = మనుమడు యొక్క; **శరసంఛిన్నాంగులగుచు** - శర = బాణములువలన; సంఛిన్న = బాగుగా చితికిన; అంగులు = అవయనములుకలవారు; అగుచున్ = అవుతూ; **సమరవిముఖులై** - సమర = యుద్ధముచేయుటకు; విముఖులు = వ్యతిరేకులు; ఐ = అయ్యి; **హరిరాజముఁగని** - హరి = సింహములలో; రాజమున్ = గొప్పదానిని; కని = చూసి; పఱచెడు = పారిపోయెడి; **కరిబృందముఁబోలెఁజనిరి** - కరి = ఏనుగుల; బృందమున్ = గుంపును; పోలెన్ = వలె; చనిరి = వెళ్ళిపోయిరి; **కళవళపడుచున్** - కళవళ = తొట్రుపాటు; పడుచున్ = పడుతూ.

4-340-| అప్పుడు = అప్పుడు; **రాక్షసమాయలుగప్పిన** - రాక్షస = రాక్షసుల యొక్క; మాయలు = మాయలు; కప్పిన = ముసురుకొనగ; **ధ్రువుఁడసురవరులకార్యంబెఱుఁగంజొప్పడక** - ధ్రువుడు = ధ్రువుడు; అసుర = రాక్షసులలో {అసుర - సురలుకానివారు, రాక్షసులు}; వరుల = శ్రేష్ఠుల; కార్యంబున్ = పనులను; ఎఱుగన్ = తెలియు; చొప్పడక = దారితెలియక;

వారిఁబొడగనదెప్పరమగుటయును - వారిన్ = వారిని; పొడగనన్ = కనగొన; దెప్పరము = దుస్సహము; అగుటయును = అవుటచేత; సారథింగని - సారథిన్ = రథసారథిని; కని = చూసి; యంతన్ - అంతన్ = అంతట.

4-341-| తలపోయఁగ - తలపోయగన్ = ఆలోచించినచో; భువి - భువిన్ = భూమ్మీద; మాయావుల = మాయలు చేయువారి; కృత్యంబెఱుఁగనెవరువోలుదురనుచుంబలుకుచుఁదత్పురిఁజొరఁగాఁదలఁపఁగనదిగానరాక - కృత్యంబులు = పనులు; ఎఱుగన్ = తెలియుటకు; ఎవరు = ఎవరు; ఓలుదురు = సమర్థులు; అనుచున్ = అంటూ; పలుకుచు = మాట్లాడుతూ; తత్ = ఆ; పురిన్ = పురమును; చొరగన్ = ప్రవేశింపవలెనని; తలపగన్ = అనుకొంటుండగ; అది = అది; కానరాక = కనబడక; = తద్దయు - తద్ధయున్ = పూర్తిగా; మానెన్ - మానెను = మాయమైపోయెను.

4-342-| అట్లు = ఆవిధముగ; పురంబునకరుగుట - పురంబున్ = పురమునకు; అరుగుట = వెళ్ళుట; మాని = మాని; చిత్రరథుండైన - చిత్ర = విశిష్టమైన; రథుండు = రథముపై ఎక్కినవాడు; ఐన = అయిన; యా - ఆ = ఆ; ధ్రువుండు = ధ్రువుడు; సప్రయత్నుండయ్యునుబరప్రతియోగశంకితుండై - సప్రయత్నుండు = ప్రయత్నముతోకూడినవాడు; అయ్యున్ = అయినప్పటికిని; పర = శత్రువుల; ప్రతియోగ = ప్రతిక్రియలందు; శంకితుండు = సందేహపడుతున్నవాడు; ఐ = అయ్యి; యుండెనయ్యెడ - ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; ఎడన్ = స్థలములో; మహాజలధిఘోషంబుననుకరించుశబ్దంబు - మహా = గొప్ప; జలధి = సముద్రమును; అనుకరించు = పోలెడి; శబ్దంబున్ = సవ్వడి; వినంబడెనంత - వినంబడెన్ = వినబడెను; అంత = అంతలోనే; సకలదిక్తటంబుల - సకల = అన్ని; దిక్తటంబులు = దిగంతములందు; వాయుజనితంబయిన - వాయు = గాలిచే; జనితంబున్ = పుట్టినది; అయిన = అయిన; రజఃపటలంబుదోఁచెదత్క్షణంబ - రజస్ = ధూళి; పటలంబు = తెరలు; తోచెన్ = కనబడినట్లనిపించెను; తత్క్షణంబ = వెంటనే; యాకాశంబున - ఆకాశంబునన్ = ఆకాశములో; విస్ఫురత్తటిత్ప్రభాకలితగర్జారవయుక్త - విస్ఫుర = మెరుస్తున్న; తటత్ = మెరుపుల; ప్రభా = కాంతులతో; కలిత = కూడిన; గర్జా = ఘుర్జనల; రవ = శబ్దములతో; యుక్త = కలిసిన; మేఘంబులమోఘంబులై - మేఘంబులు = మేఘములు; అమోఘంబులు = అమోఘంబులు; ఐ = అయ్యి; భయంకరాకారంబులై - భయంకర = భీకరమైన; ఆకారంబులు = రూపములుకలవి; ఐ = అయ్యి; తోఁచె - తోచెన్ = కనబడినట్లనిపించెను; అంత = అంతట.

4-343-| అనయంబున్ = అధికముగా; ధ్రువుమీఁద - ధ్రువు = ధ్రువుని; మీదన్ = పైన; దైత్యకృతమాయాజాలమట్లేచి - దైత్య = రాక్షసులచే; కృత = ప్రయోగింపబడిన; మాయా = మాయల; జాలమున్ = వల, సమూహము; అట్లు = ఆవిధముగ; ఏచి = చికాకు పరచి; బోరన = ధారాపాతముగ; మస్తిష్కపురీషమూత్రపలదుర్గంధాస్థిమేదశ్శరాసన - మస్కిష్క = పుర్రెలు; పురీష = మలము; మూత్ర = మూత్రము; పల = మాంసము; దుర్గంధ = దుర్గంధము కల; అస్థి = ఎముకలు; మేదస్ = మెదళ్ళు; శరాసన = విల్లులు; నిస్త్రింశ - నిస్త్రింశ = ఖడ్గములు; శరాసి - శర = బాణములు; అసి = కత్తులు; తోమర = ఈటెలు; గదా = గదలు; చక్ర = చక్రాయుధములు; త్రిశూలాది - త్రిశూల = త్రిశూలములు; ఆది = మొదలైన; సాధన = సాధనములు; భూభృద్భుజగావళింగురిసెనుద్దండక్రియాలోలతన్ - భూభృత్ = పర్వతములు;

భుజగ = సర్పముల; ఆవళిన్ = సమూహములు; కురిసెన్ = కురిసెను; ఉద్దండ = భయంకరమైన; క్రియాలోలతన్ = విధముగ.

4-344-| మఱియు - మఱియున్ = ఇంకను; మత్తగజసింహవ్యాఘ్రసమూహంబులునునూర్మి - మత్త = మదించిన; గజ = ఏనుగులు; సింహ = సింహములు; వ్యాఘ్ర = పెద్దపులుల; సమూహంబులును = గుంపులును; ఊర్మి = అలలతో; భయంకరంబై - భయంకరంబు = భయంకరము; ఐ = అయ్యి; సర్వతఃప్లవనంబయిన - సర్వతః = అన్నివైపులకును; ప్లవనంబు = ప్రవహిస్తున్నది; అయిన = అయినట్టి; సముద్రంబునుగానంబడియె - సముద్రంబున్ = సముద్రమును; కానంబడియె = కనిపించెను; వెండియుంగల్పాంతంబునందుంబోలె - వెండియున్ = తరవాత; కల్ప = కాలకల్పము; అంతంబున్ = అంతము; అందున్ = లో; పోలెన్ = వలె; భీషణంబైన - భీషణంబు = భయంకరము; ఐన = అయిన; మహాప్రాదంబునుందోఁచెనవ్విధంబున - మహా = గొప్ప; ప్రాదంబునున్ = సరస్సును; తోఁచెన్ = కనబడినట్లనిపించెను; ఆ = ఆ; విధంబునన్ = విధముగ; నానావిధంబులుననేకంబులునవిరళభయంకరంబులునయిన - నానా = రకరకాల; విధంబులున్ = విధములుగను; అనేక = అనేకమైనవియును; అవిరళ = ఎడతెగని; భయంకరంబులును = భీకలములును; అయిన = అయిన; యసురమాయలుగ్రూరప్రవర్తునులగు - అసుర = రాక్షసుల; మాయలు = మాయలు; క్రూర = క్రూరమైన; వర్తనులు = నడవడికగలవారు; అగు = అయిన; యక్షులచేత - యక్షుల = యక్షుల; చేతన్ = చేత; సృజ్యమానంబులై - సృజ్యమానంబు = సృష్టింపబడినవి; ఐ = అయ్యి; యడరెనా - అడరెన్ = అతిశయించెను; ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయములో.

4-345-| అనయంబుననయ్యక్షుల - అనయంబున్ = అవశ్యము; ఆ = ఆ; యక్షుల = యక్షుల; ఘనమాయనెఱింగి - ఘన = గొప్ప; మాయన్ = మాయలను; ఎఱింగి = తెలిసి; మునినికాయము - ముని = మునుల; నికాయము = సమూహము; వరుసన్ = వరుసగా; మనుమనుమని - మను = మనువు యొక్క; మనమని = మనుమడిని; మను = జీవింపుము; మనుము = జీవింపుము; అని = అని; మనమునఁదలఁచుచునుదత్సమక్షంబునకున్ - మనమునన్ = మనసులలో; తలచుచున్ = దీవిస్తూ; తత్ = అతని; సమక్షంబున్ = ఎదురన; కున్ = కు.

4-346-| చనుదెంచి = వచ్చి; యా - ఆ = ఆ; ధ్రువుంగని - ధ్రువున్ = ధ్రువుని; కని = చూసి; యిట్లనిరి - ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలకిరి.

4-347-| అనఘాత్మ = పుణ్యాత్మ; లోకులెవ్వనిదివ్యనామంబు - లోకులు = జనులు; ఎవ్వని = ఎవని; దివ్య = దివ్యమైన; నామంబున్ = పేరును; సమతనాకర్ణించి - సమతన్ = చక్కగా; ఆకర్ణించి = విని; సంస్మరించి = చక్కగా; సంస్మరించి - స్మరించి = ధ్యానించి; దుస్తరంబైన - దుస్తరంబు = దాటరాని; మృత్యువునైన - మృత్యువున్ = మృత్యువును; ఐనన్ = అయినప్పటికిని; సుఖవృత్తిఁదరియింతురట్టి - సుఖ = సుళువైన; వృత్తిన్ = విధముగ; తరియింతురు = దాటెదరు; అట్టి = అటువంటి; యాశ్వరుఁడు - ఈశ్వరుడు = విష్ణువు {ఈశ్వరుడు - ప్రభువు, విష్ణువు}; పరుఁడు - పరుడు = విష్ణువు {పరుడు -

అతీతమైనవాడు, విష్ణువు}; భగవంతుఁడును - భగవంతుడును = విష్ణువు {భగవంతుడు - మహామహిమాన్వితుడు, విష్ణువు}; శార్ఙ్గపాణియు - శార్ఙ్గపాణి = విష్ణువు {శార్ఙ్గపాణి - శార్ఙ్గము అనెడి విల్లు ధరించువాడు, విష్ణువు}; భక్తజనార్తిహరుండునునైన - భక్తజనార్తిహరుండునున్ = విష్ణువు {భక్తజనార్తిహరుండు - భక్తులైనవారి ఆర్తి (బాధలను) హరించువాడు , విష్ణువు}; ఐన = అయిన; విభుఁడు - విభుడు = విష్ణువు; భవదీయవిమతులఁబరిమార్చుఁగాకని - భవదీయ = నీ యొక్క; విమతులన్ = శత్రువులను; పరిమార్చుగాక = సంహరించుగాక; అని = అని; పలికిన = పలికిన; మునుల = మునుల యొక్క; సంభాషణములు = మాటలు.

4-347.1-| విని = విని; కృతాచమనుఁడయి - కృత = చేసిన; ఆచమనుండు = ఆచమనము చేసినవాడు; అయి = అయ్యి; యావిభునిపాదకమలముఁదలంచి - ఆ = ఆ; విభుని = ప్రభువు యొక్క; పాద = పాదములు అనెడి; కమలమున్ = పద్మములను; తలంచి = తలచుకొని; రిపుభయంకరమహోగ్ర - రిపు = శత్రు; భయంకర = భయంకరము; మహా = మిక్కిలి; ఉగ్ర = భీషణములు; కలిత = కలిగిన; నారాయణాస్త్రంబుఁగార్ముకమునఁబూనఁదడవఁదదీయ - నారాయణా = నారాయణము అనెడి ; అస్త్రంబున్ = అస్త్రమును; కార్ముకమునన్ = వింటిని; పూనన్ = ఎక్కుపెట్టడము; తడవు = ఆలస్యము; తదీయ = దాని యొక్క; సంధానముననను - సంధానమునన్ = ఎక్కుపెట్టడమువలన.

4-348-| కడఁగి - కడగి = పూని; గుహ్యకమాయాంధకారమపుడు - గుహ్యక = గుహ్యకుల; మాయా = మాయయొక్క; అంధకారము = చీకటి; అపుడున్ = అపుడు; వెరవుచెడి - వెరవు = యుక్తి; చెడి = చెడిపోయి; దవ్వుదవ్వుల - దవ్వుదవ్వులన్ = దూరందూరంగా; విరిసిపోయె - విరిసిపోయెన్ = విరిగి (చెదరి) పోయెను; విమలమైన - విమలము = నిర్మలమైన; వివేకోదయమునఁజేసి - వివేక = జ్ఞానము; ఉదయమునన్ = కలుగుట; చేసి = వలన; సమయు = నశించు; రాగాదికంబులసరణినంత - రాగ = రాగము; ఆదికంబుల = మొదలైనవాని; సరణిన్ = వలె; అంత = అంతట.

4-349-| వరనారాయణదేవతాస్త్రభవ - వర = శ్రేష్టమైన; నారాయణ = నారాయణము అనెడి; దేవతా = దివ్య; అస్త్ర = అస్త్రమున; భవ = పుట్టిన; దుర్వారప్రభాహేమపుంఖరుచిస్ఫారమరాళరాజసితపక్షక్రూరధారాపతచ్ఛరసాహస్రములోలి - దుర్వార = వారిపరాని; ప్రభా = కాంతులుగల; హేమ = బంగారు; పుంఖ = పిడులతో; రుచిస్ఫార = కాంతులువెదజల్లుతున్న; మరాళరాజ = రాజహంసల; సిత = తెల్లని; పక్ష = ఈకలుగల; క్రూర = నిర్దాక్షిణ్యమైన; ధారాపతత్ = ధారాపాతముగ; శర = బాణముల; సాహస్రములు = వేనవేలు; ఓలిన్ = వరుసగా; = భీషణ - భీషణన్ = భయంకరమైన; విపక్షశ్రేణిపై - విపక్ష = శత్రుపక్ష; శ్రేణి = వరుసల; పైన్ = పైన; వ్రాలె - వ్రాలెన్ = పడెను; భీకరరావంబునఁగానఁజొచ్చు - భీకర = భీషణమైన; రావంబున్ = శబ్దముతో; కానన్ = అడవిని; చొచ్చు = చొచ్చుకుపోవు; శిఖిసంఘాతంబు - శిఖి = మంటల; సంఘాతంబు = సమూహము; చందంబునన్ = వలె.

4-350-| అట్లేసిన - అట్లు = ఆవిధముగ; ఏసినన్ = వేయగ.

4-351-| **ఖరనిశితప్రదీప్తఘనకాండపరంపరవృష్టిచేఁబొరింబొరి** - ఖర = కఠినమైన; శిత = వాడియైన; ప్రదీప్త = ప్రకాశమానమైన; ఘన = పెద్దపెద్ద; కాండ = బాణముల; పరంపర = వరుసల; వృష్టి = వర్షము; చేన్ = చేత; పొరింబొరి = వరుసవరుసలుగ, కట్టలుకట్టలుగ; **వికలాంగులై** - వికలాంగులు = అవిటివారు; ఐ = అయ్యి; **యడరి** - అడరి = భయపడి; పుణ్యజనుల్ = రాక్షసులు; **పృథుహేతిపాణులై** - పృథు = స్థూలములైన; హేతి = ఆయుధములు; పాణులు = ధరించినవారు; ఐ = అయ్యి; **గరుడునిఁజూచి** - గరుడునిన్ = గరత్మతుని; చూచి = చూసి; **భూరిభుజగప్రకరంబులెదిర్చి** - భూరి = బహుమిక్కిలి; భుజగ = సర్పముల; ప్రకరంబులు = సమూహములు; పేర్చి = సైన్యములను కూర్చుకొని; **చెచ్చెరనడతెంచు** - చెచ్చెరన్ = వేగముగ; అడతెంచు = బయలుదేరు; **చందమునఁజిత్రరథంబులుపూని** - చందమునన్ = విధముగ; చిత్ర = చిత్రమైన; రథంబులున్ = రథములను; పూని = కట్టుకొని; **తాఁకినన్** - తాకినన్ = ముట్టడించగా.

4-352-| **వారలఁజండతీవ్రశరవర్గముచేత** - వారలన్ = వారిని; చండ = భయంకరమైన; తీవ్ర = వాడియైన; శర = బాణముల; వర్గమున్ = సమూహము; చేతన్ = చేత; **నికృత్తపాదజంఘోరుశిరోధరాంటకకరోదరకర్ణులఁజేసి** - నికృత్త = కత్తిరింపబడిన; పాద = పాదములు; జంఘా = పిక్కలు; ఊరు = తొడలు; శిరస్ = తలలు; ఉదర = పొట్టలు; కర్ణులన్ = చెవులును కలవారిని; చేసి = చేసి; యోగి = యోగి యైనవాడు; **పంకేరుహమిత్రమండల** - పంకేరుహమిత్ర = సూర్య {పంకేరుహమిత్రుడు - పంకేరుహము (పద్మము)నకు మిత్రుడు, సూర్యుడు}; మండల = మండలమును; **సకృద్భిదనెట్టిపదంబుఁజెందునా** - సకృత్ = ఒకమారు; భిదన్ = భేదించుటవలన; ఎట్టి = ఎటువంటి; పదంబున్ = స్థానమును; చెందున్ = చెందునో; ఆ = ఆ; **భూరిపదంబునంటెలుచఁబొందఁగఁబంపె** - భూరి = అతిగొప్ప; పదంబున్ = స్థానమునకు; పెలుచన్ = సుళువుగా; పొందగన్ = పొందునట్లు; పంపెన్ = పంపెను; **భుజావిజృంభియై** - భుజా = బాహుబలము; విజృంభి = విజృంభించినవాడు; ఐ = అయ్యి.

4-353-| **ఇవ్విధంబుననా** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; ఆ = ఆ; **చిత్రరథుండగు** - చిత్రరథుండు = సూర్యనివంటివాడు; అగు = అయినట్టి; **ధ్రువునిచేత** - ధ్రువుని = ధ్రువుని; చేతన్ = చేత; నిహన్యమానులును = చంపబడినవారును; **నిరపరాధులునునయిన** - నిరపరాధులును = అపరాధములులేనివారును; అయిన = అయినట్టి; **గుహ్యకులంజూచి** - గుహ్యకులన్ = గుహ్యకులను; చూచి = చూసి; **యతని** - అతని = అతని యొక్క; **పితామహుండైన** - పితామహుండు = తాత; ఐన = అయినట్టి; స్వాయంభువుండు = స్వాయంభువ మనువు; **ఋషిగణపరివృతుండై** - ఋషి = ఋషుల; గణ = సమూహముచే; పరివృతుండు = చుట్టునుయున్నవాడు; ఐ = అయ్యి; చనుదెంచి = వచ్చి; **ధ్రువునింజూచి** - ధ్రువునిన్ = ధ్రువుని; చూచి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; వత్సా = పుత్రా; **నిరపరాధులైన** - నిరపరాధులును = అపరాధములులేనివార; ఐన = అయినట్టి; **యీ** - ఈ = ఈ; **పుణ్యజనులనెట్టి** - పుణ్యజనులన్ = రాక్షసులను; ఎట్టి = ఎటువంటి; **రోషంబున** - రోషంబునన్ = రోషముతో; **వధియించితివట్టి** - వధియించితివి = సంహరించావో; అట్టి = అటువంటి; **నిరయహేతువైన** - నిరయ = దుర్గతికి; హేతువు = కారణము; ఐన = అయినట్టి; **రోషంబుచాలు** - రోషంబున్ = రోషము; చాలు = చాలు; **భ్రాతృ** - భ్రాతృవత్సల = సోదరప్రేమకలవాడ;

భ్రాతృవధాభితప్తుండవై - భ్రాతృ = సోదరుని; వధా = సంహారమునకు; అభితప్తుండవు = మిక్కిలిబాధపడినవాడవు; ఐ = అయ్యి; కావించు = చేసెడి; నీ = నీ; యత్నంబుడుగుము - యత్నంబు = ప్రయత్నమును; ఉడుగుము = మానుము.

4-354-| అనఘా = పుణ్యుడా; మనుకులమునకిది - మను = మనువుల; కులమున్ = వంశస్థుల; కున్ = కి; ఇది = ఇది; యనుచితకర్మంబ - అనుచిత = తగని; కర్మంబ = పని; యొకనికై - ఒక్కని = ఒక్కని; కై = కోసము; పెక్కండ్రిట్లనిమొనఁద్రుంగిరి - పెక్కండ్రన్ = చాలామందిని; ఇట్లు = ఈవిధముగ; అని = యుద్ధము; మొనన్ = ముఖమున; త్రుంగిరి = ఖండింపబడిరి; యిదినీకనయంబును - ఇది = ఇది; నీ = నీ; కున్ = కు; అనయంబునున్ = అస్సలు; వలవదుడుగుమయ్య - వలవదు = వద్దు; ఉడుగుము = మానుము; అయ్య = తండ్రి; కుమారా = పుత్రా.

4-355-| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; దేహాభిమానంబునంబశుప్రాయులై - దేహ = శరీరముపైని; అభిమానంబునన్ = అభిమానమువలన; పశుప్రాయులు = పశువులవంటివారు; ఐ = అయ్యి; భూతహింసగావించుట - భూత = జీవులను; హింస = హింస; కావించుట = చేయుట; హృషీకేశానువర్తనులైన - హృషీకేశ = విష్ణుని {హృషీకేశుడు - హృషీకములు (ఇంద్రియములు)కు ఈశుడు, విష్ణువు}; అనువర్తులు = మార్గమనుసరించువారు; ఐన = అయినట్టి; సాధువులకుందగదు - సాధువుల్ = మంచివారి; కున్ = కి; తగదు = తగినపనికాదు; నీవు = నీవు; సర్వభూతంబులనాత్మభావంబునఁదలంచి - సర్వ = అన్ని; భూతంబులన్ = జీవులను; ఆత్మ = తానను; భావమునన్ = భావముతో; తలంచి = తలచి; సర్వభూతావాసుండును - సర్వ = అన్ని; భూత = జీవులందును; ఆవాసుండు = వసించువాడును; దురారాధ్యుండునునైన - దురారాధ్యుండును = ఆరాధించుట కష్టమైనవాడును; ఐన = అయినట్టి; విష్ణునిపదంబులఁబూజించి - విష్ణుని = విష్ణుమూర్తి యొక్క; పదంబులన్ = పాదములను; పూజించి = పూజించి; తత్పరమపదంబునుబొందితివి - తత్ = అతని యొక్క ; పరమ = అత్యుత్తమమైన; పదంబునున్ = స్థానమును; పొందితివి = పొందితివి; అట్టి = అటువంటి; భగవంతుని = విష్ణువుని; హృదయంబుననునుధ్యాతుండవు - హృదయంబునన్ = హృదయమందు; అనుధ్యాతుండవు = అనుకూలముగ ధ్యానము చేయబడినవాడవు; భాగవతుల = భాగవతుల యొక్క; చిత్తంబులకును - చిత్తంబుల్ = మనసుల; కున్ = కు; సమ్మతుండవు = అంగీకారము పొందిన వాడవు; మఱియు - మఱియున్ = ఇంకను; సాధువర్తనుండవననొప్పు - సాధు = మంచి; వర్తనుండవు = నడవడిక కలవాడవు; అనన్ = అనుటకు; ఒప్పు = తగనట్టి; నీవీ - నీవు = నీవు; ఈ = ఈవిధమైన; పాపకర్మంబెట్లు - పాప = పాపపు; కర్మంబున్ = కర్మమును; ఎట్లు = ఏ విధముగ; చేయసమకట్టితివి - చేయన్ = చేయుటకు; సమకట్టితివి = పూనుకొంటివి; ఏ = ఏ; పురుషుండైననేమి - పురుషుండు = మానవుడు; ఐననేమి = అయితే; మహాత్ములయందుఁదితిక్షయు - మహాత్ముల = గొప్పవారి; అందున్ = ఎడల; తితిక్షయున్ = సహనము; సములయందు - సముల = సమానమైనవారి; అందున్ = ఎడల; మైత్రియు - మైత్రియున్ = స్నేహము; హీనులయందుఁగృపయునితరంబులగు - హీనులు = తక్కువ వారి; అందున్ = ఎడల; కృపయున్ = దయ; ఇతరంబులు = ఇతరము; ఐన = అయినట్టి; సమస్తజంతువులయందు - సమస్త = సమస్తమైన; జంతువులు = ప్రాణుల; అందున్ =

ఎడల; **సమత్వంబునుగలిగి** - సమత్వంబును = సమత్వము; కలిగి = ఉండి; **వర్తించువాని** - వర్తించు = నడచు; వాని = వాని; **యందు** - అందున్ = ఎడల; **సర్వాత్మకుండైన** - సర్వ = అందరిలోను; ఆత్మకుండు = ఆత్మరూపమున ఉండువాడు; ఐన = అయినట్టి; **భగవంతుడు** - భగవంతుండు = నారాయణుడు; **ప్రసన్నుండగు** - ప్రసన్నుండు = ప్రసన్నతకలవాడు; అగు = అగును; అతండు = అతడు; **ప్రసన్నుండయిన** - ప్రసన్నుండు = ప్రసన్నుండు; అయిన = అయినచో; **వాఁడు** - వాడు = వాడు; **ప్రకృతిగుణంబులంబాసి** - ప్రకృతిగుణంబులన్ = ప్రకృతిగుణములను {ప్రకృతిగుణములు - త్రిగుణ సమ్మేళనము వలన పుట్టిన వ్యక్తిగతమైన ప్రత్యేక స్వభావమునందలి గుణములు}; పాసి = తొలగి; **లింగశరీరభంగంబుగావించి** - లింగశరీర = లింగశరీరమును {లింగశరీరము - తన ప్రత్యేక స్వభావ సంస్కారముల గుర్తులుగల ప్రవర్తనాత్మకమయిన దేహము}; భంగంబున్ = బద్దలుకొట్టుటను; కావించి = చేసి; **బ్రహ్మానందంబునుంబొందు** - బ్రహ్మానందబునున్ = బ్రహ్మానందమును; పొందున్ = పొందును; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **కార్యకారణసంఘాత** - కార్య = కార్యము; కారణ = కారణముల; సంఘాత = కూడిన; **రూపంబైన** - రూపంబు = రూపముకలది; ఐన = అయినట్టి; **విశ్వంబీశ్వరునందునయస్కాంతసన్నిధానంబుగలిగిన** - విశ్వంబు = జగత్తు; ఈశ్వరుని = భగవంతుని; అందున్ = లో; అయస్కాంత = అయస్కాంతము యొక్క; సన్నిధానంబు = సామీప్యము; కలిగిన = ఉన్నట్టి; **లోహంబు** - లోహంబున్ = ఇనుము; **చందంబున** - చందంబునన్ = వలె; వర్తించు = ప్రవర్తించును; **అందు** - అందున్ = అందులో; సర్వేశ్వరుండు = భగవంతుడు; **నిమిత్తమాత్రంబుగాఁబరిభ్రమించు** - నిమిత్తమాత్రంబుగా = నిమిత్తమాత్రముగా; పరిభ్రమించు = తిరుగుతుండును; అట్టి = అటువంటి; **యీశ్వరుని** - ఈశ్వరుని = భగవంతుని; **మాయాగుణవ్యతికరంబుననారబ్ధంబులైన** - మాయా = మాయయొక్క; గుణ = గుణముల; వ్యతికరంబున్ = అల్లిక, పరస్పరమేళనంబువలన; ఆరబ్ధంబులు = ఆరంభింపబడినవి, కల్పింపబడినవి; ఐన = అయినట్టి; **పంచభూతంబులచేత** - పంచభూతంబుల = పంచభూతముల {పంచభూతంబులు - 1ఆకాశము 2వాయువు 3తేజస్సు 4 జలము 5భూమి}; చేతన్ = చేత; **యోషిత్పురుషవ్యవాయంబు** - యోషిత్ = స్త్రీ; పురుష = పురుష; వ్యవాయంబున్ = లక్షణముల సమ్మేళనము; **వలన** - వలనన్ = వలన; **యోషిత్పురుషాదిరూపసంభూతి** - యోషిత్ = స్త్రీ; పురుష = పురుషులు; ఆది = మొదలగు; రూప = రూపముల; సంభూతి = పుట్టుకలు; **యగు** - అగు = అగును; **ఇవ్విధంబునఁదత్సర్గంబుఁదత్సంస్థానంబుఁదల్లయంబునగుచునుండు** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; తత్ = ఆ; సర్గంబును = సృష్టి; తత్ = దాని; సంస్థానంబున్ = స్థితి; తత్ = దాని; లయంబున్ = లయమును; అగుచున్ = అవుతూ; ఉండున్ = ఉండును; ఇట్లు = ఈవిధముగ; **దుర్విభావ్యంబైన** - దుర్విభావ్యంబు = భావింపశక్యముకానిది; ఐన = అయినట్టి; **కాలశక్తింజేసి** - కాలశక్తిన్ = కాలము అనెడి శక్తి; చేసి = వలన; **గుణక్షోభంబున** - గుణ = గుణముల; క్షోబంబునన్ = సమ్మేళనమునందు; **విభజ్యమానవీర్యుండుననంతుండునాదియునై** - విభజ్యమాన = విభజింపబడుతున్న; వీర్యుండు = శక్తికలవాడు; అనంతుడు = అంతములేనివాడు; అనాదియున్ = మొట్టమొదటినుండి ఉన్నవాడు; ఐ = అయ్యి; **జనంబులచేత** - జనంబుల = జనముల; చేతన్ = చేత; **జనంబులంబుట్టించుచుండుటంజేసి** - జనంబులన్ = జనులను; పుట్టించుచున్ = పుట్టిస్తూ; ఉండుటన్ = ఉండుట; చేసి = వలన; **యాదికరుండును** - ఆదికరుండును = మొదలు అనెడి దానిని చేయువాడు; **మృత్యుహేతువున** - మృత్యు = మరణము అనెడి; హేతువున్ =

కారణముచే; **జనంబుల** - జనంబులన్ = జనములను; **లయంబునొందించుటంజేసి** - లయంబున్ = లయమును; ఒందించుటన్ = పొందిస్తుండుట; చేసి = వలన; **యంతకరుండుననాదియగుటంజేసి** - అంతకరుండును = అంతము అనెడి దానిని కలిగించువాడు ; అనాది = మొదలుఅనెడిది లేనివాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **యవ్యయుండుననైన** - అవ్యయుండును = వ్యయము కానివాడు; ఐన = అయిన; భగవంతుండు = భగవంతుడు; **జగత్కారణుండగుంగావుననీ** - జగత్ = లోకములకు; కారణుండు = కారణము యైనవాడు; అగున్ = అగును; కావునన్ = అందుచేత; ఈ = ఈ; సృష్టి = సృష్టి; **పాలనవిలయంబులకుంగర్తగానివాని** - పాలన = స్థితి; విలయంబుల = లయముల; కున్ = కు; కర్తకానివాని = కర్తకానివాని; **వడుపున** - వడుపునన్ = విధముగ; **దానిఁజేయుచుండు** - దానిన్ = దానిని; చేయుచుండు = చేస్తుండును; ఇట్లు = ఈ విధముగ; **మృత్యురూపుండునుబరుండును** - మృత్యు = మృత్యువు యొక్క; రూపుండును = రూపము కలవాడును; పరుండును = అతీతుడును; **సమవర్తియునైన** - సమవర్తియున్ = సమత్వముతో వర్తించువాడును; ఐన = అయిన; **యీశ్వరునికి** - ఈశ్వరుని = ఈశ్వరుని; కిన్ = కి; **స్వపక్షపరపక్షంబులు** - స్వ = తన; పక్షంబున్ = వారు; పర = ఇతరులు యైన; పక్షంబున్ = వారు; లేవు = అనెడిభేదములులేవు; **కర్మాధీనంబులైన** - కర్మ = కర్మకు; ఆధీనంబులు = ఆధీనము యైనవి; ఐన = అయిన; **భూతసంఘంబులు** - భూత = జీవ; సంఘంబులున్ = సమూహములు; **రజంబు** - రజంబున్ = ధూళిరేణులు; **మహావాయువుననుసరించుచాడ్పుననస్వతంత్రంబులగుచునతనిననువర్తించునీశ్వరుండును** - మహా = గొప్ప; వాయువు = గాలిని; అనుసరించు = అనుసరించెడి; చాడ్పున = విధముగ; అస్వతంత్రబులు = స్వతంత్రము లేనివి; అగుచున్ = అవుతూ; అతనిన్ = అతనిని; అనువర్తించు = అనుసరించును; ఈశ్వరుండును = భగవంతుడును; **జంతుచయాయురుపచయాపచయ** - జంతు = జంతువుల; చయ = సమూహములు; ఆయుః = ఆయుర్దాయములను; ఉపచయ = సమకూర్చుట; అపచయ = రూపుమాపుట; **కరణంబులందస్పృష్టుండుననగు** - కరణంబులు = చేయుటల; అందున్ = లో; అస్పృష్టుండును = తాకనివాడును; అగున్ = అగును; **జీవుండుగర్మబద్ధుండగుటంజేసి** - జీవుండు = ప్రాణి; కర్మ = కర్మలచే; బద్ధుండు = కట్టబడినవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; కర్మంబ = కర్మమే; **వానికినాయురుపచయాపచయంబులంజేయుచుండు** - వాని = వాని; కిన్ = కి; ఆయుః = ఆయుర్దాయములను; ఉపచయ = సృష్టించుటయునప; అపచయంబులన్ = లయంబును; చేయుచుండు = చేస్తుండును; **మఱియు** - మఱియున్ = ఇంకను; **సర్వజగత్కర్మసాక్షి** - సర్వ = అన్ని; జగత్ = లోకములకు; కర్మ = కర్మములకు; సాక్షి = తెలిసి చూచెడివాడు; **యగు** - అగు = అయిన; సర్వేశ్వరుని = సర్వేశ్వరుని.

4-356-| కొందఱు = కొంతమంది; **స్వభావమందురు** - స్వభావము = స్వభావము; అందురు = అంటారు; **కొందఱు** - కొందఱున్ = కొందరు; **కర్మంబటండ్రు** - కర్మంబున్ = కర్మము; అట = అట; అండ్రు = అంటారు; కొందఱు = కొంతమంది; **కాలంబందురు** - కాలంబు = కాలము; అందురు = అంటారు; కొందఱు = కొందరు; **దైవంబందురు** - దైవంబున్ = దైవము; అందురు = అంటారు; **కొందఱొగిఁగామమండ్రు** - కొందఱు = కొంతమంది; ఒగిన్ = వరుసగా; కామము = కామము; అండ్రు = అంటారు; మహాత్మ = గొప్పవాడ.

4-357-| ఇట్టులవ్యక్తరూపుండుననప్రమేయుండును - ఇట్టులు = ఈవిధముగ; అవ్యక్తరూపుండును = వ్యక్తముకాని రూపముకలవాడు; అప్రమేయుండును = యదార్థస్వరూపమెరుగరానివాడు; నానాశక్త్యుదయహేతుభూతుండునునైన - నానాశక్త్యుదయహేతుభూతుండునున్ = సర్వశక్తులు పుట్టుటకు కారణమైనవాడు ; ఐన = అయిన; భగవంతుండు - భగవంతుడు = వీర్యవంతుడు; చేయు = చేసెడి; కార్యంబులు = పనులు; బ్రహ్మరుద్రాదులెఱుంగరఁననతని - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్ర = శివుడు {రుద్రుడు - రౌద్రముకలవాడు, శివుడు}; ఆదులు = మొదలగువారు; ఎఱుంగరు = ఎరుగరు; అనన్ = అనగా; అతనిన్ = అతని; తత్త్వంబునెవ్వరెఱుంగనోపుదురు - తత్త్వంబు = తత్త్వమును; ఎవ్వరు = ఎవరు; ఎఱుంగన్ = తెలియుటకు; నోపుదురు = సమర్థులు అగుదురు; అదిగావునఁబుత్రా - అదిగావున = అందుచేత; పుత్రా = పుత్రుడా; యిట్లుత్పత్తిస్థితిలయంబులకు - ఇట్లు = ఈవిధముగ; ఉత్పతి = సృష్టి; స్థితి = స్థితి; లయంబుల = లయముల; కున్ = కు; దైవంబు - దైవంబున్ = దైవము; కారణంబై - కారణంబున్ = కారణము; ఐ = అయ్యి; యుండనీ - ఉండన్ = ఉండగా; ఈ = ఈ; ధనదానుచరులు - ధనద = కుబేరుని; అనుచరులు = అనుచరులు; భవదీయభాతృహంతలగుదురే - భవదీయ = నీ యొక్క; భాతృ = సోదరుని; హంతలు = సంహరించినవారు; అగుదురే = అవుతారా ఏమి; భూతాత్మకుండు = నారాయణుడు {భూతాత్మకుండు - జీవుల యందుఆత్మగ ఉండువాడు , విష్ణువు}; భూతేశుండు = నారాయణుడు {భూతేశుండు - సర్వ భూతములకు ప్రభువు , విష్ణువు}; భూతభావనుండు - భూతభావనుండును = నారాయణుడు {భూతభావనుండును - జీవులను కల్పనజేయువాడు, విష్ణువు}; సర్వేశ్వరుండుఁబరాపరుండునగునీశుండ - సర్వేశ్వరుండున్ = నారాయణుడు {సర్వేశ్వరుండున్ - సర్వులకును ఈశ్వరుడు, విష్ణువు}; పరాపరుండున్ = నారాయణుడు {పరాపరుండున్ - అతీతుడునుఅంతర్యామివి, విష్ణువు}; అగున్ = అయిన; ఈశుండ = ఈశ్వరుడే; మాయాయుక్తుండై - మాయా = మాయతో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; స్వశక్తిచే - స్వ = తన యొక్క ; శక్తి = శక్తి; చేతన్ = వలన; సృష్టిస్థితిలయంబులంజేయును - సృష్టి = సృష్టి; స్థితి = స్థితి; లయంబులన్ = లయములను; చేయును = కలుగజేయును; ఐననహంకారంబునంజేసి - ఐనన్ = అయినప్పటికిని; అహంకారంబునన్ = అహంకారము; చేసి = వలన; గుణకర్మంబులచేనస్పృశ్యుండగుచు - గుణ = గుణముల; కర్మంబులన్ = కర్మముల; చేన్ = చేత; అస్పృశ్యుండు = తాకనివాడు; అగుచున్ = అవుతూ; వర్తించు = ప్రవర్తించును; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; యీ - ఈ = ఈ; ప్రజాపతులు = ప్రజాపతులు; విశ్వస్సృణ్ణామంబుల - విశ్వ = విశ్వమును; సృట్ = సృష్టించువారు; నామంబులన్ = అనుపేర్లతో; నియంత్రితులై - నియంత్రితులు = నియమించబడినవారు; ఐ = అయ్యి; ముకుద్రాళ్ళుపెట్టిన - ముకుద్రాళ్ళు = ముక్కుతాళ్ళుతో; పెట్టిన = కట్టబడిన; పశువులుంబోలెనెవ్వని - పశువులన్ = పశువులవంటివారు; పోలెన్ = వలె; ఎవ్వని = ఎవని; యాజ్ఞాధీనకృత్యులై - ఆజ్ఞా = ఆజ్ఞకు; ఆధీన = లొంగి; కృత్యులు = పనులు చేయువారు; ఐ = అయ్యి; వర్తింతురట్టి - వర్తింతురు = నడచెదరో; అట్టి = అటువంటి; దుష్టజనమృత్యువును - దుష్ట = దుష్టులు యైన; జన = వారికి; మృత్యువును = మరణమును; సుజనామృతస్వరూపుండును - సు = మంచి; జన = వారికి; అమృత = అమృత; రూపుండును = స్వరూపుడును; సర్వాత్మకుండును = సర్వమునందును ఉండువాడును; జగత్పరాయణుండునునైన - జగత్ = లోకములకు; పరాయణుండును = ఉత్తమమైనగతియైనవాడును; ఐన = అయిన;

యీశ్వరుని - ఈశ్వరుని = భగవంతుని; సర్వప్రకారంబుల - సర్వ = అన్ని; ప్రకారంబులన్ = విధములుగను; శరణంబుఁబొందుము - శరణంబు = శరణ్యము; పొందుము = పొందుము; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

4-358-| అనఘాత్మ = పుణ్యాత్ముడా; నీవు = నీవు; పంచాబ్దవయస్కుండవై - పంచ = ఐదు (5); అబ్ద = సంవత్సరముల; వయస్కుండవు = వయసుకలవాడవు; ఐ = అయ్యి; పినతల్లి = పినతల్లి; నిన్నాడినట్టి - నిన్ను = నిన్ను; ఆడిన = పలికిన; అట్టి = అటువంటి; మాటలనిర్భిన్నమర్ముండవగుచును - మాటలన్ = మాటలచే; నిర్భిన్న = బాగుగ చితికిపోయిన; మర్ముండవు = మనసు కలవాడవు; అగుచునున్ = అవుతూ; జనయిత్రి = తల్లిని; దిగనాడి = విడచిపెట్టి; వనముకేగి - వనమున్ = అడవికి; ఏగి = వెళ్ళి; తపమాచరించి - తపము = తపస్సు; ఆచరించి = చేసి; యచ్చపుభక్తినీశ్వరుఁబూజించి - అచ్చపు = నిజమైన; భక్తిన్ = భక్తితో; ఈశ్వరున్ = నారాయణుని; పూజించి = పూజించి; మహితవిభూతి - మహిత = మహా; విభూతిన్ = వైభవముతో; మెఱసి = విరాజిల్లి; రమణఁద్రిలోకోత్తరంబైనపదమును - రమణన్ = మనోజ్ఞముగ; త్రిలోక = ముల్లోకముల; ఉత్తరంబు = పైది; ఐన = అయిన; పదమునున్ = స్థానమును; బొందితివదిగాన - పొందితివి = పొందితివి; అదిగాన = అందుచేత; భూరిభేద - భూరి = అత్యధికమైన; భేద = భేదములు కలిగిన.

4-358.1-| రూపమైన - రూపము = స్వరూపములుకలది; ఐన = అయిన; ప్రపంచంబు - ప్రపంచంబున్ = ప్రపంచము; రూఢినేమహాత్మునందుఁబ్రతీతమై - రూఢిన్ = నిశ్చయముగ; ఏ = ఏ; మహాత్మున్ = మహాత్ముని; అందు = అందు; ప్రతీతము = ప్రసిద్ధము; ఐ = అయ్యి; యలరునట్టి - అలరున్ = విలసిల్లు; అట్టి = అటువంటి; యగుణుఁడద్వితీయుండునునక్షరుండునైన - అగుణుడు = హరి {అగుణుడు - గుణములు లేనివాడు, త్రిగుణాతీతుడు, విష్ణువు}; అద్వితీయుండు = హరి {అద్వితీయుండు - రెండవవాడులేనివాడు, అంతాతానైనవాడు, విష్ణువు}; అక్షరుండును = హరి {అక్షరుండును - క్షయములేనివాడు, శాశ్వతుడు, విష్ణువు}; ఐన = అయిన; యీశ్వరుఁబరమాత్మననుదినంబు - ఈశ్వరున్ = హరి {ఈశ్వరున్ - ఈశత్వము కలవాడు, విష్ణువు}; పరమాత్మున్ = హరి {పరమాత్మున్ - పరమమైన ఆత్మకలవాడు, విష్ణువు}; అనుదినంబును = ప్రతిదినము.

4-359-| కైకొని = చేపట్టి; శుద్ధంబు = పరిశుద్ధమైనది; గతమత్సరంబుననమలంబునగు - గత = పోయిన; మత్సరంబును = మత్సరము యైనది; అమలంబును = మలములు లేనివాడు; హృదయంబునందు - హృదయంబున్ = హృదయము; అందు = అందు; సొలయకన్వేషించుచునుబ్రత్యగాత్ముండు - సొలయకన్ = అలసిపోకుండగ; అన్వేషించుచున్ = వెదకికొనుచు; ప్రత్యగాత్ముండు = హరి {ప్రత్యగాత్ముడు - ఎదురుగకనబడువాడు, విష్ణువు}; భగవంతుఁడునుబరబ్రహ్మమయుఁడునానందమాత్రుండునవ్యయుఁడుపపన్నసకలశక్తియుతుండు - భగవంతుడును = హరి {భగవంతుడు - ఐశ్వర్యవంతుడు, విష్ణువు}; పరబ్రహ్మమయుడున్ = హరి {పరబ్రహ్మమయుడు - పరబ్రహ్మముయైనవాడు, విష్ణువు}; ఆనందమాత్రుండున్ = హరి {ఆనందమాత్రుండు - ఆనందము తానే ఐన వాడు , విష్ణువు}; అవ్యయుడు = హరి {అవ్యయుడు - తరుగుటలేనివాడు, అనంతుడు, విష్ణువు}; ఉపపన్నసకలశక్తియుతుండు = హరి {ఉపపన్నసకలశక్తియుతుండు

- ఉపపన్న (ఎదుట సిద్ధమైన) సకల (సమస్తమైన) శక్తులు కలవాడు, విష్ణువు}; = సగుణుఁడజుఁడునయిన - సగుణుడు = హరి {సగుణుడు - దివ్యగుణములు కలవాడు, విష్ణువు}; అజుడు = హరి {అజుడు - జన్మములేనివాడు, విష్ణువు}; అయిన = అయిన; సర్వేశ్వరునందుత్తమంబైన - సర్వేశ్వరున్ = హరి {సర్వేశ్వరుడు - సర్వులకును ఈశ్వరుడు, విష్ణువు}; అందున్ = ఎడల; ఉత్తమంబు = ఉత్తమమైనది; ఐన = అయిన; సద్భక్తిఁజేయుచు - సత్ = మంచి; భక్తిన్ = భక్తితో; చేయుచున్ = చేస్తూ; సమతనొప్పి - సమతన్ = సమత్వముతో; ఒప్పి = ఒప్పియుండి.

4-359.1-| రూఢి - రూఢిన్ = నిశ్చయముగ; సోహమ్మమేతి - సోऽహమ్మమేతి = భేదభావములతో {సోऽహమ్మమేతి - సోऽహం (వాడు నేను) మమ (నాది) ఇతి (అనెడి) , భేదభావము}; ప్రరూఢమగుచు - ప్రరూఢమున్ = మిక్కిలి ప్రసిద్ధమైనది; అగుచున్ = అవుతూ; ఘనతకెక్కునవిద్యయన్ - ఘనతన్ = పేరుపొందినట్టి; అవిద్యన్ = అవిద్య; అన్ = అనెడి; గ్రంథి - గ్రంథిన్ = పీటముడిని, బంధనమును; నీవుద్రెంచివైచితి - నీవు = నీవు; త్రెంచివైతివి = తెంపేసికొన్నావు; కావున - కావునన్ = అందుచేత; ధీవరేణ్య = బుద్ధిబలముకలవాడ; సర్వశుభహాని - సర్వ = సర్వుల; శుభ = శౌభాగ్యమునకు; హాని = నష్టము కలిగించునది; యైన - ఐన = అయిన; రోషంబు - రోషంబున్ = రోషము; వలదు = వద్దు.

4-360-| విను = వినుము; రోషహృదయు - రోష = రోషముతో కూడిన ; హృదయున్ = హృదయము కలవాని; చేతనునయము - చేతనున్ = వలన; అనయమున్ = అవశ్యము, ఎల్లప్పుడు; లోకము - లోకమున్ = లోకము; నశించునౌషధములచే - నశించున్ = నశించును; ఔషధముల = మందుల; చేన్ = వలన; ఘనరోగములు - ఘన = పెద్దపెద్ద; రోగములు = జబ్బులు; నశించిన = తగ్గిపోయిన; యనువుననదిగాన - అనువునన్ = విధముగ; అదిగాన = అందుచేత; రోషమడఁపు - రోషమున్ = రోషమును; అడపు = అణచికొనుము; మహాత్మా = గొప్పవాడ.

4-361-| అనఘు = పుణ్యుడ; నీదు = నీ యొక్క; సహోదరహంతలనుచుఁబెనఁచి - సహోదర = సోదరుని; హంతలు = సంహరించినవారు; అనుచున్ = అంటూ; పెనచి = పెనగులాడి; యీ - ఈ = ఈ; పుణ్యజనులఁజంపితి - పుణ్యజనులన్ = యక్షులను; చంపితి = సంహరించితివి; కడంగి - కడగి = పూని; పరఁగనిదియె - పరగన్ = ప్రసిద్ధముగ; ఇదియె = ఇదె; సదాశివభ్రాతయైన - సదాశివభ్రాత = కుబేరుడు {సదాశివభ్రాత - సదాశివుని భ్రాత (సోదరుడు), కుబేరుడు}; ఐన = అయిన; యర్థవిభునకునపరాధమయ్యెఁగాన - అర్థవిభున్ = కుబేరుని {అర్థవిభుడు - అర్థము (ఘనము)నకు విభుడు (ప్రభువు) , కుబేరుడు}; కున్ = కి; అపరాధము = అపకారము; అయ్యెన్ = అయ్యెను; కానన్ = కనుక.

4-362-| నతినుతులచేత - నతి = నమస్కారములు; నుతుల = స్తోత్రముల; చేతన్ = వలన; నీవిపుడతనిఁబ్రసన్నునిఁగఁజేయుమని - నీవు = నీవు; అతనిన్ = అతనిని; ప్రసన్నునిన్ = ప్రసన్నమైనవాని; కాన్ = అగునట్లు; చేయుము = చేయుము; అని = అని; మనువు = మనువు; దయామతిఁజెప్పి - దయా = కృపగల; మతిన్ = మనసుతో; చెప్పి = చెప్పి; ధ్రువునిచే - ధ్రువునిన్ = ధ్రువుని; చేన్ = చేత; సత్కృతుఁడై - సత్కృతుడు =

సత్కరింపబడినవాడు; ఐ = అయ్యి; **నయమొప్పఁజనియె** - నయము = న్యాయము; ఒప్పన్ = ఒప్పునట్లు; చనియెన్ = వెళ్ళెను; **ఋషియుక్తుండై** - ఋషి = ఋషులతో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి.

4-363-| **అంత** - అంతన్ = అంతట.

4-364-| **యక్షచారణసిద్ధవిద్యాధరాది** - యక్ష = యక్షులు; చారణ = చారణులు; సిద్ధ = సిద్ధులు; విద్యాధర = విద్యాధరులు; ఆది = మొదలగు; **జనగణస్తూయమానుఁడై** - జన = వారి; గణ = సమూహముచే; స్తూయమానుండు = స్తుతింపబడువాడు; ఐ = అయ్యి; **ధనదుఁడంతఁబుణ్యజనవైశసనివృత్తు** - ధనదుడు = కుబేరుడు {ధనదుడు - ధనముకలవాడు, కుబేరుడు}; అంతన్ = అంతట; పుణ్యజన = గుహ్యకులను; వైశసన్ = హానిచేయుటను; నివృత్తున్ = చాలించినవానిని; **భూరిరోషరహితుఁడైనట్టి** - భూరి = మిక్కిలి; రోష = రోషము; రహితుడు = లేనివాడు; ఐనట్టి = అయినట్టి; **ధ్రువునిఁజేరంగవచ్చె** - ధ్రువునిన్ = ధ్రువుని; చేరంగ = దగ్గరకు; వచ్చె = వచ్చెను.

4-365-| చనుదెంచి = వచ్చి; **వెసఁగృతాంజలి** - వెసన్ = వెంటనే; కృతాంజలి = నమస్కారము చేసినవాడు; **యైన** - ఐన = అయిన; **ధ్రువుఁజూచి** - ధ్రువున్ = ధ్రువుని; చూచి = చూసి; **తివుటనిట్లనియె** - తివుటన్ = కోరి; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను; క్షత్రియకుమార = రాకుమార; తగ = చక్కగ; భవదీయ = నీయొక్క; **పితామహాదేశంబునను** - పితామహ = తాత యొక్క ; మహా = గొప్పగ; ఆదేశంబు = చెప్పినప్రకారము; **దుస్త్యజంబైన** - దుస్త్యజంబు = విడుచుటకుకష్టమైనది; ఐన = అయిన; **ఘనవిరోధముడిగితివటుగాననొనరంగనిపుడు** - ఘన = అతిమిక్కిలి; విరోధమున్ = పగను; ఉడిగితివి = వదిలితివి; అటుగాన = అందుచేత; ఒనరంగన్ = చక్కగ; ఇపుడు = ఇప్పుడు; నీ = నీ; **యందుఁబ్రసన్నుండనైతి** - అందున్ = ఎడల; ప్రసన్నుడన్ = ప్రసన్నతకలవాడను; ఐతి = అయితిని; భూత = జీవుల; **జననలయంబులకనయంబుఁగాలంబె** - జనన = పుట్టుకకు; లయంబుల్ = మరణముల; కున్ = కు; అనయంబు = అవశ్యము; కాలంబె = కాలమె; కర్త = కారణము; **యై** - ఐ = అయ్యి; **వర్తించుఁగాన** - వర్తించున్ = ఉండును; కాన = కావున; **యుష్మదనుజుఁజంపినవారలీ** - యుష్మత్ = నీ యొక్క; అనుజున్ = తోబుట్టువును; చంపిన = సంహరించిన; వారలు = వారు; ఈ = ఈ.

4-365.1-| **యక్షవరులుగారు** - యక్ష = యక్షులలో; వరులు = ఉత్తములు; కారు = కారు; **తలపోయనీ** - తలపోయన్ = తరచిచూసిన; ఈ = ఈ; **యక్షగణమునిట్లు** - యక్ష = యక్షులను; ఇట్లు = ఈవిధముగ; **నెఱివధించినవాఁడవు** - నెఱి = మిక్కిలి; వధించినవాడవు = సంహరించినవాడవు; **నీవుగావు** - నీవు = నీవు; కావు = కావు; **వినుతగుణశీల** - వినుత = స్తుతింపబడిన; గుణ = సద్గుణములుగల; శీల = నడవడికకలవాడ; **మాటలువేయునేల** - మాటలు = మాటలు; వేయున్ = వెయ్యి (1000); ఏల = ఎందులకు.

4-366-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **యేబుద్ధింజేసి** - ఏ = ఏ; బుద్ధిన్ = సంకల్పమును; చేసి = అనుసరించి; **కర్మసంబంధదుఃఖాదికంబులు** - కర్మ = కర్మమమునకు; సంబంధ = సంబంధించిన; దుఃఖ = దుఃఖము; ఆదికంబులు = మొదలైనవి; **దేహాత్మానుసంధానంబునంజేసి** - దేహ = శరీరమునకు; ఆత్మ = ఆత్మకును; సంధానమునన్ = జతపరచుట; చేసి = వలన; **సంభవించునట్టి** - సంభవించున్ = జరుగునో; అట్టి = అటువంటి; **యహంత్వమ్మనునపార్థజ్ఞానంబు** - అహం = నేను; త్వం = నీవు; అనున్ = అనెడి; అపార్థ = పొరపాటుగ; జ్ఞానము = గ్రహించుట; **స్వప్నమందుంబోలెఁబురుషునకుందోఁచు** - స్వప్నము = కల; అందున్ = లో; పోలెన్ = వలె; పురుషున్ = మానవుని; కున్ = కి; తోచున్ = అనిపించును; అదిగావున = అందుచేత; **సర్వభూతాత్మవిగ్రహుండుసునధోక్షజుండును** - సర్వభూతాత్మవిగ్రహుండును = హరి {సర్వభూతాత్మవిగ్రహుండు - సర్వమైన భూత (జీవుల) ఆత్మ (ఆత్మలను) విగ్రహుండు (నయమించువాడు), విష్ణువు}; అధోక్షజుండును = హరి {అధోక్షజుండు - అథః (కిందకు) ఉక్ష (జీవులుగ) జుడు (పుట్టువాడు) , విష్ణువు}; భవచ్ఛేదకుండును = హరి {భవచ్ఛేదకుండు - భవ (సంసారబంధములను) చేదించువాడు , విష్ణువు}; **భజనీయపాదారవిందుండునునసంతామేయశక్తియుక్తుండును** - భజనీయపాదారవిందుండును = హరి {భజనీయపాదారవిందుండు - భజనీయ (పూజింపదగిన) పాదపద్మములు కలవాడు, విష్ణువు}; అనంతామేయశక్తియుక్తుండును = హరి {అనంతామేయశక్తియుక్తుండు - అనంతమైన అమేయమైన (పరిమితిలేని) శక్తులు యుక్తి (సమర్థతలు) కలవాడు, విష్ణువు}; **గుణమయియగునాత్మమాయచేవిరహితుండునునైన** - గుణమయియగునాత్మమాయచేవిరహితుండును = హరి {గుణమయియగునాత్మమాయచేవిరహితుండు - త్రిగుణములతో నిండిన ఆత్మమాయ (తన యొక్క మాయ) వలన విరహితుండు (అసలు లేకుండెడివాడు), విష్ణువు}; ఐన = అయినట్టి; **యీశ్వరుని** - ఈశ్వరుని = హరిని; సేవింపుము = కొలువుము; **నీకు** - నీకున్ = నీకు; **భద్రంబయ్యెడు** - భద్రంబున్ = క్షేమము; అయ్యెడున్ = అగును; **భవదీయమనోగతంబైన** - భవదీయ = నీ యొక్క; మనస్ = మనస్సునందు; గతంబు = ఉన్నది; ఐన = అయిన; **వరంబుఁగోరుము** - వరంబున్ = వరమును; కోరుము = కోరుకొనుము; **నీవంబుజనాభపాదారవిందసేవనంబుఁదిరంబుగఁజేయుదువని** - నీవున్ = నీవు; అంబుజనాభ = నారాయణుని {అంబుజనాభుడు - అంబుజము (పద్మము) నాభిన కలవాడు, విష్ణువు}; పాద = పాదములనెడి; అరవింద = పద్మముల; సేవనంబు = పూజించుటలు; తిరంబుగన్ = స్థిరముగా; చేయుదువు = చేసెదవు; అని = అని; **యెఱుంగుదునని** - ఎఱుంగుదున్ = ఎరుగుదును; అని = అని; **రాజరాజుచేతనట్లు** - రాజరాజు = కుబేరుడు; చేతన్ = చేత; అట్లు = ఆవిధముగ; **మహామతియు** - మహామతియున్ = గొప్పబుద్ధిబలము కలవాడు; **భాగవతోత్తముండునైన** - భాగవత = భాగవతులలో; ఉత్తముండు = శ్రేష్టుడు; ఐన = అయిన; ధ్రువుండు = ధ్రువుడు; **ప్రేరేపింపంబడి** - ప్రేరేపింపబడి = ప్రోత్సహించబడి; **యే** - ఏ = ఏ; **హరిస్మరణంబుచేతనప్రయత్నంబున** - హరి = విష్ణుని; స్మరణంబు = స్మరించుట; చేతన్ = వలన; అప్రయత్నంబునన్ = ప్రయత్నములేకనే; **దురత్యయంబైన** - దురత్యయంబు = దాటుటకు కష్టమైనది; ఐన = అయిన; **యజ్ఞానంబుఁదరియింతురట్టి** - అజ్ఞానంబున్ = అజ్ఞానమును; తరియింతురు = దాటెదరు; అట్టి = అటువంటి; **హరిస్మరణంబచలితంబగునట్లొసంగుమని** - హరి = నారాయణుని; స్మరణంబు = ధ్యానించుట; అచలితంబు = నిశ్చలమైనది; అగున్ = అయ్యెడి; అట్లు = విధమును; ఒసంగుము = ఇమ్ము; అని = అని; **యడగిననట్లగాక** - అడిగినన్ =

అడుగగా; అట్లకాక = అలానేఆగుగాక; యని - అని = అని; యంగీకరించి - అంగీకరించి = సమ్మతించి; యంతంగుబేరుండు - అంతన్ = అతట; కుబేరుండు = కుబేరుడు; సంప్రీతచిత్తుండయి - సంప్రీత = ప్రీతితోకూడిన; చిత్తుండు = మనసు కలవాడు; ఐ = అయ్యి; ధ్రువునికి - ధ్రువునిన్ = ధ్రువుని; కిన్ = కి; శ్రీహరిస్మరణంబట్ల - శ్రీహరి = విష్ణుని; స్మరణంబు = ధ్యానము; అట్ల = ఆవిధముగ; యనుగ్రహించి - అనుగ్రహించి = ప్రసాదించి; యంతర్ధానంబునొందె - అంతర్ధానంబున్ = కనుమరుగు; ఒందెన్ = అయ్యెను; అంత = అంతట; ధ్రువుండు = ధ్రువుడు; యక్షకిన్నరకింపురుషగణసంస్తూయమానవైభవుండగుచునాత్మీయపురంబునకు - యక్ష = యక్షులు; కిన్నర = కిన్నరలు; కింపురుష = కిపురుషులచే; సంస్తూయమాన = చక్కగస్తుతింపబడిన; వైభవుండు = విభవములు కలగినవాడు; అగుచున్ = అవుతో; ఆత్మీయ = స్వంత; పురంబున్ = నగరమున; కున్ = కు; మరలి = తిరిగి; చనుదెంచి = వచ్చి.

4-367-| గణుతింప - గణుతింపన్ = ఎంచిచూసిన; భూరిదక్షిణలచేఁగడునొప్పు - భూరి = అత్యధికమైన; దక్షిణలు = దక్షిణలు {దక్షిణ - యజ్ఞాదుల యందు క్రియలు చేసినవారికి ఇచ్చెడు ధనాదులు }; చేన్ = చేత; కడున్ = మిక్కిలి; ఒప్పు = చక్కనైన; యజ్ఞముల్ = యాగములను; చేయనయ్యజ్ఞవిభుఁడు - చేయన్ = చేయుటలో; ఆ = ఆ; విభుండు = విభుడు; ద్రవ్యక్రియాదేవతాఫలరూపసత్కర్మఫలప్రదాత - ద్రవ్య = పదార్థములు; క్రియ = యజ్ఞక్రియలు; దేవతా = దేవతలు; ఫల = ఫలితములు; రూప = అనెడి రూపములుగల; సత్ = మంచి; కర్మ = పనుల; ఫల = ఫలితమును; ప్రదాత = చక్కగ ఇచ్చువాడు; యయి - అయి = అయ్యి; యొప్పు - ఒప్పు = ఒప్పెడి; పురుషోత్తమునినర్థిఁబూజించి - పురుషోత్తముని = నారాయణుని; అర్థిన్ = కోరి; పూజించి = పూజించి; మఱియు - మఱియున్ = ఇంకను; సర్వోపాధివర్జితుఁడుత్తముండు - సర్వోపాధివర్జితుడు = హరి {సర్వోపాధివర్జితుడు - సమస్తమైన ఉపాధులను (ఆధారములను , జాతి గుణ క్రియా సంజ్ఞా రూపమైనవి) వర్జితుండు (వదలినవాడు) , విష్ణువు}; ఉత్తముండు = హరి; = సర్వాత్మకుఁడునగు - సర్వాత్మకుడు = హరి {సర్వాత్మకుడు - సర్వజీవులకును ఆత్మయైనవాడు, విష్ణువు}; అగు = అయిన; జలజాక్షునందుఁదీవ్రంబై - జలజాక్షున్ = హరి {జలజాక్షుడు - జలజము (పద్మము)ల వంటి కన్నులు ఉన్నవాడు, విష్ణువు}; అందున్ = ఎడల; తీవ్రంబు = తీవ్రమైనది; ఐ = అయ్యి; ప్రవాహరూపంబునైన - ప్రవాహ = పారెడి, నిత్యనూతనమైన; రూపంబునన్ = స్వరూపముకలిగినది; ఐన = అయిన.

4-367.1-| భక్తి - భక్తిన్ = భక్తిని; సలుపుచునఖిలప్రపంచమందునలరఁదనయందునున్న - సలుపుచున్ = చేస్తూ; అఖిల = సమస్తమైన; ప్రపంచమున్ = జగత్తు; అందున్ = లోను; అలరన్ = విలసిల్లుతూ; తన = తన; అందున్ = లో; ఉన్న = ఉన్నట్టి; మహాత్ము - మహాత్మున్ = గొప్పవానిని; హరినిఁజిదచిదానందమయుని - హరినిన్ = నారాయణుని; చిదచిదానందమయుని = నారాయణుని {చిదచిదానందమయుడు - చిత్ (చైతన్యవంతములు) అచిత్ (జడములు) సర్వములోను మయుడు , విష్ణువు}; లక్ష్మీవరుఁబరమునీశ్వరేశ్వరుఁబొడఁగనెనిద్ధచరిత - లక్ష్మీవరున్ = నారాయణుని {లక్ష్మీవరుడు - లక్ష్మీదేవి భర్త , విష్ణువు}; పరమున్ = నారాయణుని {పరము - సర్వమునకు అతీతమైనవాడు, విష్ణువు};

ఈశ్వరేశ్వరున్ = నారాయణుని {ఈశ్వరేశ్వరుడు - శ్రేష్ఠమైన ఈశ్వరుడు , విష్ణువు}; పొడగనె = చూడగలిగె, దర్శించెను; ఇద్ధచరిత = ప్రసిద్ధమైన వర్తన కలవాడ; =

4-368-| ఇట్లు = ఈవిధముగ; సుశీలసంపన్నుండును - సు = మంచి; శీల = నడవడిక; సంపన్నుండును = మిక్కిలిగకలవాడు; బ్రహ్మణ్యుండును = వేదమనెడి బ్రహ్మమందు నిష్ఠకలవాడు ; ధర్మసేతురక్షకుండును - ధర్మసేతు = ధర్మసేతువును; రక్షకుండును = రక్షించువాడు; దీనవత్సలుండునయి - దీన = దీనుల ఎడల ; వత్సలుండును = వాత్సల్యము కలవాడు; అయి = అయ్యి; యవని - అవనిన్ = భూమిని; పాలించు = పాలించెడి; ధ్రువుండుదన్నుఁబ్రజలుదండ్రి - ధ్రువుండు = ధ్రువుడు; తన్ను = తనను; ప్రజలు = జనులు; తండ్రి = తండ్రి; యని - అని = అని; తలంపనిరువదియాఱువేలేండ్లు - తలంపన్ = అనుకొనునట్లు; ఇరువదియాఱువేల = ఇరవైయారువేలు (26000); ఏడ్లు = సంవత్సరములు; భోగంబులచేతంబుణ్యక్షయంబునునభోగంబులైన - భోగంబులన్ = అనుభవింపదగినవాటి; చేతన్ = వలన; పుణ్య = చేసిన పుణ్య ఫలము యొక్క ; క్షయంబును = వ్యయమగుటను; అభోగంబులు = అశుభశాంతికరములు; ఐన = అయిన; యాగాదులచేతనశుభక్షయంబునుంజేయుచు - యాగ = యజ్ఞము; ఆదులు = మొదలగువాని; చేతన్ = వలన; అశుభ = పాప; క్షయంబునున్ = వ్యయమగుటను; చేయుచున్ = చేస్తూ; బహుకాలంబుదనుకఁద్రివర్గసాధనంబుగా - బహు = చాలా; కాలంబున్ = కాలము; దనుకన్ = పర్యంతము; త్రివర్గ = ధర్మము అర్థము కామము {త్రివర్గ - ధర్మము అర్థము కామము అనెడి మూడు ( 3) వర్గములు}; సాధనంబున్ = సాధించునది; కాన్ = అగునట్లు; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యమును; చేసి = చేసి; కొడుకునకుఁబట్టంబుగట్టి - కొడుకున్ = పుత్రుని; కున్ = కి; పట్టంబుగట్టి = పట్టాభిషేకము చేసి; యచలితేంద్రియుండై - అచలిత = నిష్చలమైన; ఇంద్రియుండు = ఇంద్రియములు కలవాడు; ఐ = అయ్యి; యవిద్యారచిత - అవిద్య = అజ్ఞానము చేత ; రచిత = నిర్మింపబడిన; స్వప్నగంధర్వనగరోపమంబయిన - స్వప్న = కలలో చూసిన; గంధర్వ = గంధర్వుల; నగర = నగరమును; ఉపమంబున్ = పోల్చదగినది; అయిన = అయినట్టి; దేహాదికంబగు - దేహ = శరీరము; ఆదికంబున్ = మొదలైనవి; అగు = అయన; విశ్వంబు = జగత్తు; భగవన్మాయారచితంబని - భగవత్ = భగవంతుని; మాయా = మాయచేత; రచితంబున్ = నిర్మిపబడినది; అని = అని; యాత్మందలంచుచు - ఆత్మన్ = మనసులో; తలంచుచున్ = అనుకొనుచు; వెండియు - వెండియున్ = మరల.

4-369-| మనునిభుఁడంత - మను = మనువంశపు; నిభుడు = ప్రభువు; అంత = అంత; భృత్యజన - భృత్యు = సేవకులు; జన = ప్రజలు; మంత్రి = మంత్రులు; పురోహిత = పురోహితులు; బంధు = బంధువులు; మిత్ర = మిత్రులు; నం - నందన = పుత్రులు; పశు = పశువులు; విత్త = ధనము; రత్న = రత్నములు; వనితా = స్త్రీలు; గృహ = గృహములు; రమ్యవిహార - రమ్య = అందమైన; విహార = విహరింప దగిన స్థలములు; శైలవారినిధిపరీతభూతల - శైల = పర్వతములు; వారినిధి = సముద్రము; పరీతభూతల = హద్దులుగలభూమి; హరి = గుర్రములు; ద్విప = ఏనుగులు; ముఖ్యపదార్థ - ముఖ్య = మొదలగు; పదార్థ = పదార్థముల; జాలముల్ = సమూహములు; ఘనమతిచేననిత్యములుగాఁదలపోసి - ఘన = గొప్ప;

మతిన్ = బుద్ధిచే; అనిత్యములు = అశాశ్వతములు; కాన్ = అగునట్లు; తలపోసి = అనుకొని; **విరక్తచిత్తుఁడై** - విరక్త = వైరాగ్యమునకు చెందిన; చిత్తుడు = చిత్తము కలవాడు; ఐ = అయ్యి.

4-370-| పురము = నగరము; వెల్వడి = బయల్పడి; చని = వెళ్ళి; **పుణ్యభూబదరికా** - పుణ్య = పుణ్యవంతమైన; భూ = భూమియైన; బదరికా = బదరికాశ్రమ సమీప; **ఘనవిశాలానదీకలిత** - ఘన = గొప్ప; విశాలా = విశాల అనెడి; నదీ = నదిలో; కలిత = ఉన్న; **మంగళాంబుపూరంబులనను** - మంగళ = శుభకరములైన; అంబుపూరంబులననున్ = నదీజలలో; **రక్తిమైఁగ్రుంకి** - రక్తిమై = ప్రీతిగా; క్రుంకి = స్నానముచేసి; **కమనీయపరిశుద్ధకరణుఁడగుచుఁబద్మాసనస్థుఁడై** - కమనీయ = మనోహరమైన; పరిశుద్ధ = క్షాళనమైన; కరణుడు = ఇంద్రియములు కలవాడు; అగుచున్ = అవుతూ; పద్మాసనస్థుడు = పద్మాసనమునఉన్నవాడు; ఐ = అయ్యి; పవనుని = ప్రాణవాయువుని; బంధించి = బంధించి; నెలకొని = స్థిరుడై; **ముకుళితనేత్రుఁడగుచు** - ముకుళిత = మూసిన; నేత్రుడు = కన్నులు; అగుచున్ = అవుతూ; **హరిరూపవైభవధ్యానంబు** - హరి = నారాయణుని; రూప = రూపము; వైభవ = వైభవములను; ధ్యానంబు = ధ్యానించుట; **చేయుచు** - చేయుచున్ = చేస్తూ; **భగవంతునచ్యుతుఁబద్మనేత్రునందు** - భగవంతున్ = విష్ణుమూర్తి {భగవంతుడు - మహిమాన్వితుడు, విష్ణువు}; అచ్యుత = విష్ణుమూర్తి {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు , విష్ణువు}; పద్మపత్రనేత్రున్ = విష్ణుమూర్తి {పద్మపత్రనేత్రుడు - తామర ఆకుల వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; అందున్ = ఎడల.

4-370.1-| **సతతంబు** - సతతంబున్ = ఎడతెగని; నిశ్చలమైన = నిశ్చలమైన; **యట్టి** - అట్టి = అటువంటి; **భక్తిఁబ్రవహింపఁజేయుచుఁబరమమోదబాష్పధారాభిషిక్తుండు** - భక్తిన్ = భక్తి; ప్రవహింపన్ = ప్రవహించునట్లు; చేయుచున్ = చేస్తూ; పరమ = అత్యంత; మోద = సంతోష; బాష్ప = ఆశ్రువుల; ధారా = ధారలచే; అభిషిక్తుండు = అభిషేకింపబడినవాడు; **భవ్యయశుండుఁబులకితాంగుండునగుచునిమ్ములఁదనర్చి** - భవ్య = దివ్యమైన; యశుండు = కీర్తికలవాడు; పులకిత = పులకరించిన; అంగుండు = అవయవములుకలవాడు; అగుచున్ = అవుతూ; ఇమ్ములన్ = కుతూహలముతో; తనర్చి = అతిశయించి;

4-371-| **మఱియు** - మఱియున్ = ఇంకను; విగత = విడిచిన; క్లేశుండును = క్లేశములు (చిక్కులు) కలవాడు ; **ముక్తలింగుండునునై** - ముక్త = తొలగిన; లింగుండును = లింగశరీముకలవాడు; ఐ = అయ్యి; ధ్రువుండు = ధ్రువుడు; **తన్నుఁదా** - తన్ను = తనను; తాన్ = తను; మఱచి = మరచిపోయి; **యుండు** - ఉండు = ఉండెడి; **సమయంబున** - సమయంబునన్ = సమయములో; **దశదిక్కులనుద్యద్రాకానిశానాయకుండునుంబోలె** - దశ = పది (10); దిక్కులను = దిక్కులను {దశదిక్కులు - నాలుగు ( 4)దిక్కులు ( 1తూర్పు 2దక్షిణము 3పడమర 4ఉత్తరము) నాలుగు ( 4) మూలలు (5ఈశాన్యము 6ఆగ్నేయము 7నైరుతి 8వాయవ్యము) 9పైన 10 కింద}; ఉద్యత్ = ఉదయించుచున్న; రాకా = పూర్ణిమ; నిశానాయకుండును = చంద్రుని {నిశానాయకుండు - నిశ (రాత్రి)కి నాయకుడు , చంద్రుడు}; పోలెన్ = వలె; **వెలింగించుచునాకాశంబుననుండి** - వెలిగించుచున్ = ప్రకాశవంతముచేయుచు; ఆకాశమున్ = ఆకాశము; నుండి = నుండి; **యొక్క** - ఒక్క = ఒక; **విమానంబు** - విమానంబున్ = విమానము; **చనుదేరనందు** - చనుదేరన్ = రాగా; అందున్

= దానిలో; **దేవశ్రేష్ఠులునుజతుర్భుజులును** - దేవ = దేవతలలో; శ్రేష్ఠులును = గొప్పవారును; చతుర్ = నాలుగు (4); భుజులును = భుజములు కలవారును; **రక్తాంబుజేక్షణులును** - రక్త = ఎర్రని; అంబుజ = పద్మమువవంటి; ఈక్షణులును = కన్నులుకలవారు; **శ్యామవర్ణులును** - శ్యామ = నల్లని; వర్ణులున్ = రంగుకలవారు; **గదాధరులును** - గదా = గదను; ధరులును = ధరించినవారును; **సువాసులునుగిరీటహారాంగదకుండలధరులును** - సువాసులును = సువాసనలు కలవారు; కిరీట = కిరీటము; హార = హారములు; అంగద = భుజకీర్తులు; కుండల = చెవికుండలములను; ధరులును = ధరించినవారు; **కౌమారవయస్కులునునుత్తమశ్లోకకింకరులునయిన** - కౌమార = కౌమార, కోడె; వయస్కులును = వయస్సుకలవారు; ఉత్తమశ్లోక = విష్ణుని {ఉత్తమశ్లోకుడు - ఉత్తములచే శ్లోకుడు (కీర్తింపబడువాడు), విష్ణువు}; కింకరులు = సేవకులు; అయిన = అయిన; **వారలనిద్దఱంగని** - వారలన్ = వారిని; ఇద్దఱన్ = ఇద్దరిని; కని = చూసి; **సంభ్రమంబున** - సంభ్రమమమునన్ = తొట్రుపాటుతో; లేచి = లేచి నిలబడి; **మధుసూదనునామంబులు** - మధుసూదనున్ = విష్ణుని {మధుసూదనుడు - మధు అనెడి రాక్షసుని సంహరించినవాడు , విష్ణువు}; **సంస్మరించుచు** - సంస్మరించుచున్ = చక్కగా కీర్తిస్తూ; **వారల** - వారలన్ = వారిని; **భగవత్కింకరులంగాఁదలంచి** - భగవత్ = విష్ణుమూర్తి యొక్క; కింకరులుంగా = సేవకులుగా; తలంచి = అనుకొని; **దండప్రణామంబులాచరించినంగృష్ణపాదారవిందవిన్యస్తచిత్తుండుఁగృతాంజలియు** - దండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు; ఆచరించినన్ = ఆచరించగా; కృష్ణ = కృష్ణుని; పాద = పాదములు అనెడి; అరవింద = పద్మములందు; విన్యస్త = లగ్నముచేసిన; చిత్తుండున్ = చిత్తముకలవాడు; కృత = చేసిన; అంజలియున్ = నమస్కారము కలవాడు; **వినమితకంధరుండునైన** - వినమిత = వినయముతోవంగిన; కంధరుండును = మెడ కలవాడు; ఐన = అయిన; **ధ్రువునింగనుంగొని** - ధ్రువునిన్ = ధ్రువుని; కనుంగొని = చూసి; **పుష్కరనాభభక్తులైన** - పుష్కరనాభ = విష్ణుమూర్తి {పుష్కరనాభు - పుష్కర (పద్మము) నాభినకలవాడు, విష్ణువు}; భక్తులు = భక్తులు; ఐన = అయిన; **సునందనందులు** - సునంద = సునందుడును; నందులు = నందుడను; **ప్రీతియుక్తులై** - ప్రీతి = ప్రీతితో; యుక్తులు = కూడినవారు; ఐ = అయ్యి; **మందస్మితులగుచునిట్లనిరి** - మందస్మితులు = చిరునగవు కలవారు; అగుచున్ = అవుతూ; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-372-| ఓ = ఓ; నృప = రాజ; **నీకు** - నీకున్ = నీకు; **భద్రమగునొప్పగుచున్న** - భద్రము = శుభము; అగున్ = అగును; ఒప్పు = చక్కటివి; అగుచున్న = అవుతున్న; **మదీయవాక్యముల్** - మదీయ = నా యొక్క; వాక్యముల్ = మాటలు; **వీనులయందుఁజొన్పుము** - వీనుల = చెవులు; అందు = లో; చొన్పుము = పెట్టుము; **వివేకముతోనయిదేండ్లనాఁడు** - వివేకము = వివేకము {వివేకము - దేహాత్మాదిబేధజ్ఞానముకలిగియుండుట}; తోన్ = కలగి యుండి; అయిదు = అయిదు (5); ఏండ్ల = సంవత్సరముల వయస్సు; నాడు = అప్పుడు; **మేధానిధివై** - మేధా = బుద్ధి బలమునకు; నిధివి = స్థానము యైనవాడివి; ఐ = అయ్యి; **యొనర్చిన** - ఒనర్చిన = ఆచరించిన; **యుదాత్తతపోవ్రతనిష్ఠచేతఁదేజోనయశాలియైన** - ఉదాత్త = గొప్పవారును; తపస్ = తపస్సు; వ్రత = వ్రతముల; నిష్ఠ = నిష్ఠ; చేతన్ = చేత; తేజస్ = ప్రకాశము; నయ = నీతి; శాలి = కలవాడు; ఐన = అయిన; **మధుసూదనుఁదృప్తి** - మధుసూదనున్ = విష్ణుమూర్తిని; తృప్తి = సంతుష్టి; **వహింపఁజేయవే** - వహింపన్ = చెందునట్లు; చేయవే = చేయులేదా.

4-373-‌| అట్టి = అటువంటి; శార్ఙ్గపాణి = విష్ణుమూర్తి {శార్ఙ్గపాణి - శార్ఙ్గము యనెడి విల్లుధరించినవాడు , విష్ణువు}; యఖిలజగద్భర్త - అఖిలజగద్భర్త = విష్ణుమూర్తి {అఖిలజగద్భర్త - సమస్త జగత్తునకు భర్త (ప్రభువు) , విష్ణువు}; దేవదేవుఁడతులదివ్యమూర్తి - దేవదేవుడు = విష్ణుమూర్తి {దేవదేవుడు - దేవుళ్ళకేదేవుడు, విష్ణువు}; అతులదివ్యమూర్తి = విష్ణుమూర్తి {అతులదివ్యమూర్తి - అతుల (సాటిలేని) దివ్యమైన మూర్తి (స్వరూపమైనవాడు) , విష్ణువు}; మమ్ముఁబనుప - మమ్మున్ = మమ్మల్ని; పనుప = పంపగా; మేము = మేము; మాధవపదమునకర్థి - మాధవ = విష్ణు; పదమున్ = స్థానము; కున్ = కి; నిన్నుఁగొనుచునరుగుటకును - నిన్నున్ = నిన్ను; కొనుచున్ = తీసుకొని; అరుగుట = వెళ్ళుట; కున్ = కు.

4-374-‌| వచ్చితిమి = వచ్చేము; ఏ = ఏ; పదంబునేని - పదంబునేమి = స్థానముఅయితే; సూరిజనంబులు - సూరి = విద్వాంసులైన; జనంబులు = వారు; సర్వోత్తమంబని - సర్వోత్తమంబు = అత్యుత్తము; అని = అని; పొందుదురు = పొందుతారు; దేనిఁజంద్రదివాకరగ్రహనక్షత్రతారాగణంబులు - దేనిన్ = దేనిని; చంద్ర = చంద్రుడు; దివాకర = సూర్యుడు {దివాకరుడు - దివమునకు ఆకరుడు (చేయువాడు), సూర్యుడు}; గ్రహ = గ్రహములు; నక్షత్ర = నక్షత్రములు; తారా = తారల యొక్క; గణంబులు = సమూహములు; ప్రదక్షిణంబుగాఁదిరుగుచుండు - ప్రదక్షిణంబుగా = ప్రదక్షిణగాచుట్టును; తిరుగుచున్ = తిరుగుతూ; ఉండున్ = ఉండును; మఱియు - మఱియున్ = ఇంకను; నీదుపితరులచేతనునన్యులచేతనుననధిష్ఠితంబును - నీదు = నీ యొక్క; పితరుల = ముందటితరమువారి; చేతను = చేత; అన్యుల = ఇతరుల; చేతను = చేత; అనధిష్ఠితంబును = ఆక్రమించబడనిది; జగద్వంద్యంబునభక్తజనాతిదుర్జయంబునునయిన - జగత్ = లోకముచేత; వంద్యంబును = నమస్కరింపబడునది; అభక్త = భక్తులుకానివారు; జనా = వారికి; అతి = మిక్కిలి; దుర్జయంబునున్ = జయింపరానిది; అయిన = అయినట్టి; విష్ణుపదంబుంబొందుదువురమ్మిదె - విష్ణు = విష్ణుని యొక్క; పదంబున్ = స్థానము; పొందుదువు = పొందుతావు; రమ్ము = రావలసినది; ఇదె = ఇదిగో; విమానశ్రేష్ఠంబుత్తమశ్లోకజనమౌళిమణియైన - విమాన = విమానములలో; శ్రేష్ఠంబున్ = ఉత్తమమైనది; ఉత్తమ = ఉత్తములైన; శ్లోక = కీర్తింపబడు; జన = వారి; మౌళి = శిఖన ధరించు; మణి = మణివంటివాడు; ఐన = అయిన; శ్రీహరి = విష్ణుమూర్తి; పుత్తెంచె - పుత్తెంచెన్ = పంపించెను; దీనినెక్కనర్హుండవనిననురుక్రమప్రియుండయిన - దీనిన్ = దీనిన్; ఎక్కన్ = ఎక్కుటకు; అర్హుండవు = అర్హత కలవాడవు; అనినన్ = అనగా; ఉరుక్రమ = విష్ణునికి; ప్రియుండు = ఇష్టుడు; అయిన = అయిన; ధ్రువుండు = ధ్రువుడు; తన్మధురవాక్యంబులు - తత్ = ఆ; మధుర = మధురమైన; వాక్యంబులన్ = మాటలను; విని = విని; కృతాభిషేకుండయి - కృత = చేయబడిన; అభిషేకుండు = స్నానము కలవాడు; ఐ = అయ్యి; యచ్చటి - అచ్చటి = అక్కడి; మునులకుఁబ్రణమిల్లి - మునుల = మునుల; కున్ = కు; ప్రణమిల్లి = నమస్కరించి; తదాశీర్వాదంబులుగైకొని - తత్ = వారి; ఆశీర్వాదంబులున్ = ఆశీర్వాదములు; కైకొని = స్వీకరించి; విమానంబునకుంబ్రదక్షిణార్చనంబులుగావించి - విమానంబున్ = విమానమున; కున్ = కు; ప్రదక్షిణ = ప్రదక్షిణగాచుట్టుతిరుగుట; అర్చనంబులు = పూజించుటలు; కావించి = చేసి; హరిపార్షదులైన - హరి = విష్ణుని; పార్షదులు = అనుచరులు {పార్షదులు - పార్శ్వమున (పక్కన) ఉండువారు, అనుచరులు}; ఐన = అయిన; సునందనందులకు - సునంద = సునందుడు; నందుల = నందుల; కున్ = కు;

వందనంబాచరించి - వందనంబు = నమస్కరించుట; ఆచరించి = చేసి; భగవద్రూపవిన్యస్తచక్షురంతఃకరణాదికుండగుచు - భగవత్ = విష్ణుని యొక్క; రూప = రూపము యందు; విన్యస్త = ఉంచబడిన; చక్షుస్ = కన్నులు; అంతఃకరణ = మనస్సు; ఆదికుండు = మొదలగునవి కలవాడు; అగుచున్ = అవుతూ; విమానాధిరోహణంబుగావించుటకు - విమాన = విమానమును; అధిరోహణంబున్ = ఎక్కుటను; కావించుట = చేయుట; కున్ = కు; హిరణ్మయ = బంగారంలాంటి; రూపంబు - రూపంబున్ = రూపమును; ధరియించె - ధరియించెన్ = ధరించెను; అప్పుడు = అప్పుడు.

4-375-| సురదుందుభిపణవానక - సుర = దేవతల; దుందుభి = దుందుభులు, నగారాలు; పణవ = భేరి; ఆనక = డోళ్ళు; మురజాదులు - మురజ = మద్దెలలు; ఆదులు = మొదలగునవి; మొరసె = మోగినవి; విరులముసురుగురిసెగిన్నెర - విరుల = పూల; ముసురు = వాన; కురిసెన్ = కురిసినవి; కిన్నెర = కిన్నెరలు; గంధర్వులపాటలు - గంధర్వుల = గంధర్వుల; పాటలు = పాటలు; భరితములై - భరితములు = నిండినవి; ఐ = అయ్యి; చెలఁగెనపుడు - చెలగెన్ = చెలరేగెను; అపుడు = అప్పుడు; భవ్యచరిత్రా - భవ్య = దివ్యమైన; చరిత్రా = నడవడిక కలవాడా.

4-376-| అట్టి = అటువంటి; సమయంబున - సమయంబునన్ = సమయములో; ధ్రువుండు = ధ్రువుడు; దుర్గమంబగు - దుర్గమంబు = ప్రవేశించుటకురానిది; అగు = అయిన; త్రివిష్టపంబునకునేగు - త్రివిష్టపంబున్ = స్వర్గము; కున్ = కు; ఏగు = వెళ్ళెడి; వాఁడగుచు - వాడు = వాడు; అగుచున్ = అవుతూ; దీన = దీనురాలు; యగు - అగు = అయిన; జననిందిగనాడి - జననిన్ = తల్లిని; దిగనాడి = వదలివేసి; యెట్లువోవుదునని - ఎట్లు = ఏవిధముగ; పోవుదును = వెళ్ళుదును; అని = అని; చింతించువానింబార్శ్వదులవలోకించి - చింతించు = విచారించెడి; వానిన్ = వానిని; పార్శ్వదులు = అనుచరులు; అవలోకించి = చూసి; యగ్రభాగంబున - అగ్ర = ముందు; భాగంబునన్ = ప్రక్క; విమానారూఢయై - విమాన = విమానమును; ఆరూఢ = ఎక్కినది; ఐ = అయ్యి; యేగుచున్న - ఏగుచున్న = వెళ్తున్న; జననింజూపిన - జననిన్ = తల్లిని; చూపినన్ = చూపించగా; సంతుష్టాంతరంగుండగుచు - సంతుష్ట = సంతోషించిన; అంతరంగుడు = మనస్సు కలవాడు; అగుచున్ = అవుతూ.

4-377-| జనని - జననిన్ = తల్లిని; సునీతిని = సునీతిని; మును = ముందు; కనుఁగొని - కనుగొని = చూసి; యవల - అవల = తరవాత; విమానమెక్కిగొనకొని - విమానము = విమానము; ఎక్కి = ఎక్కి; కొనకొని = పూని; విబుధుల్ = దేవతలు; దనమీఁదఁబుష్పవర్షములనయముఁగురియింప - తన = తన; మీదన్ = పైన; పుష్ప = పూల; వర్షముల్ = వానలు; అనయమున్ = అవశ్యము; కురియింపన్ = కురిపించగా; ధ్రువుఁడు - ధ్రువుడు = ధ్రువుడు; హర్షముతోడన్ - హర్షము = సంతోషము; తోడన్ = తోటి.

4-378-| చనిచని = వెళ్ళివెళ్ళి; వెస - వెసన్ = శీఘ్రమే; గ్రహమండలమునుద్రైలోక్యంబు - గ్రహ = గ్రహములుండెడి; మండలమును = మండలమును; త్రైలోక్యంబున్ = ముల్లోకములను {ముల్లోకములు - 1భూలోకము 2భువర్లోకము 3సువర్లోకము}; సప్తమునిమండలమున్ - సప్త = ఏడుగురు (7); ముని = ఋషి; మండలమునున్ = మండలమును;

ఘనుఁడుత్తరించి - ఘనుడు = గొప్పవాడు; ఉత్తరించి = దాటి; యవ్వలఁదనరెడు - అవ్వలన్ = ఆపైన; తనరెడు = విలసిల్లెడు; హరిపదమునొందెఁదద్దయుఁబ్రీతిన్ - హరి = విష్ణుని; పదమున్ = స్థానమును; ఒందెన్ = పొందెను; తద్దయున్ = మిక్కిలి; ప్రీతిన్ = ప్రీతితో.

4-379-| అది = అది; మఱియు - మఱియున్ = ఇంకను; నిజకాంతిచేతంద్రిలోకంబులంబ్రకాశింపంజేయుచు - నిజ = తన; కాంతి = వెలుగు; చేతన్ = చేత; త్రిలోకంబులన్ = ముల్లోకములను; ప్రకాశింపన్ = ప్రకాశించునట్లు; చేయుచున్ = చేస్తూ; నిర్దయాగమ్యంబును - నిర్దయ = దయలేనివారికి; అగమ్యంబునున్ = చేరానిది; శాంతులు = శాంతమైన నడవడిక కలవారు; సమదర్శనులు = జీవులలయెడ సమదృష్టికలవారు; శుద్ధులు - శుద్ధులు = పరిశుద్ధమైన వర్తనకలవారు; సర్వభూతానురంజనులునచ్యుతభక్తబాంధవులునయిన - సర్వ = సమస్తమైన; భూత = జీవుల; అనురంజనులు = సంతోషముకలిగించెడివారు; అచ్యుత = విష్ణుని; భక్త = భక్తుల యొక్క; బాంధవులును = బంధువులును; అయిన = అయినట్టి; భద్రాచారులకు - భద్ర = శుభమైన; ఆచారుల = ఆచారములు కలవారు; కున్ = కు; సుగమ్యంబునునయి - సు = సులభముగ; గమ్యంబును = ప్రవేశింపవీలగునది; అయి = అయ్యి; గంభీరవేగంబునవిమిషంబునగు - గంభీర = అత్యధికమైన; వేగంబున = వేగమున; అనిమిషంబున్ = దివ్యమైనది; అగు = అయిన; జ్యోతిశ్చక్రంబు - జ్యోతిశ్చక్రంబున్ = జ్యోతిశ్చక్రము {జ్యోతిశ్చక్రమ - గ్రహనక్షత్రతారకాదులు దిరిగెడు చక్రము}; సమాహితంబై - సమాహితంబున్ = కూడినది; ఐ = అయ్యి; గోగణంబు - గోగణంబున్ = పశువులు; మేధియందుంబోలెనెందుఁబరిభ్రమించుచుండునట్టి - మేధి = ఇరుసు; అందున్ = అందు; పోలెన్ = వలె; ఎందున్ = ఎక్కడైతే; పరిభ్రమించుచున్ = తిరుగుతూ; ఉండున్ = ఉండునో; అట్టి = అటువంటి; యచ్యుతపదంబునుంబొంది - అచ్యుత = విష్ణు; పదంబున్ = స్థానమును; పొంది = పొంది; విష్ణుపరాయణుండైన - విష్ణు = విష్ణువు యెడల ; పరాయణుండున్ = లగ్నమైనమనసుకలవాడు; ఐన = అయిన; ధ్రువుండు = ధ్రువుడు; త్రిలోకచూడామణియై - త్రిలోక = ముల్లోకములకు; చూడామణి = శిరోరత్నము వంటివాడు; ఐ = అయ్యి; యొప్పుచుండె - ఒప్పుచున్ = ఒప్పి; ఉండె = ఉండెను; అప్పుడు = అప్పుడు; భగవంతుండైన - భగవంతుడు = మహిమాన్వితుడు; ఐన = అయిన; నారదుండు = నారదుడు; ధ్రువుని - ధ్రువునిన్ = ధ్రువుని; మహిమంగనుంగొని - మహిమన్ = మహత్యమును; కనుంగొని = చూసి; ప్రచేతస్సత్త్రంబునందు - ప్రచేతస్ = ప్రచేతస్సుల {ప్రచేతస్సులు - ప్ర (మిక్కిలి) చేతస్సులు (చైతన్యము కలవారు) }; సత్త్రంబున్ = యాగము; అందున్ = అందు; వీణ - వీణన్ = వీణను; వాయించుచు = వాయిస్తూ.

4-380-| పతియె = భర్తే; దైవంబుగా - దైవంబు = దేవుడు; కాన్ = అగనట్లు; భావంబులోపలఁదలఁచు - భావంబున్ = మనసు; లోపలన్ = లో; తలచు = అనుకొనెడి; సునీతినందనుతపఃప్రభావముక్రియ - సునీతి = సునీతి యొక్క; నందను = పుత్రుని; తపః = తపస్సు; ప్రభావము = ప్రభావము; క్రియన్ = వలె; ధర్మభవ్యనిష్ఠలఁబొందఁజాలరు - ధర్మ = ధర్మబద్ధమైన; భవ్య = దివ్యమైన; నిష్ఠలన్ = నిష్ఠలను; పొందన్ = పొందుటకు; చాలరు = సమర్థులుకారు; బ్రహ్మర్షిజనములనిన - బ్రహ్మర్షి = బ్రహ్మఋషిలు అయిన; జనములున్ = వారు; అనినన్ = అనగాఇంక;

**క్షత్రియకులునెన్నఁగానేల** - క్షత్రియకులున్ = క్షత్రియ వంశములలో పుట్టినవారిని; ఎన్నగాన్ = ఎంచుట; ఎందులకు = ఎందులకు; **యెవ్వఁడు** - ఎవ్వడు = ఎవడైతే; **పంచసంవత్సరప్రాయమునను** - పంచ = ఐదు (5); సంవత్సర = ఏండ్ల; ప్రాయమునను = వయసులో; **సురుచిదురుక్త్యుగ్రశరభిన్నహృదయుఁడై** - సురుచి = సురుచి యొక్క; దురుక్త = తిట్లను; ఉగ్ర = భయంకరమైన; శర = బాణములచే; భిన్న = బద్దలైన; హృదయుడు = హృదయముకలవాడు; ఐ = అయ్యి; **మద్వాక్యహితబోధమతిఁదనర్చి** - మత్ = నా యొక్క; వాక్య = మాటలను; హిత = హితమును; మతిన్ = మనసులో; తనర్చి = అతిశయించి.

4-380.1-| **వనమునకుసేగి** - వనమున = అడవి; కున్ = కి; వెళ్ళి = వెళ్ళి; **హరిభక్తివశతనొంది** - హరి = విష్ణుని; భక్తిన్ = భక్తికి; వశతన్ = వివశత్వమును; ఒంది = పొంది; **యజితుఁడగు** - అజితుడు = ఓడింపరానివాడు; **హరిఁ** - హరి = హరి; తన = తనకి; **వశుఁడై** - వశుడు = వశమై; **చరింపఁజేసి** - చరింపన్ = వర్తించుట; చేసి = వలన; **వెసఁదత్పదంబునుజెందెనట్టి** - వెసన్ = శీఘ్రమే; తత్ = అతని; పదంబున్ = లోకమును; చెందెన్ = పొందెను; అట్టి = అటువంటి; **హరిపదంబునుబొందనెవ్వరికిఁదరము** - హరి = విష్ణుని; పదంబున్ = లోకమును; పొందన్ = పొందుట; ఎవ్వరికిని = ఎవరికి; తరము = సాధ్యము.

4-381-| అని = అని; **పాడెననుచు** - పాడెన్ = పాడెను; అనుచున్ = అంటూ; **విదురునకనఘుఁడు** - విదురున్ = విదురుని; కిన్ = కి; అనఘుడు = పుణ్యుడు; **మైత్రేయుఁడనియెనంచితభక్తిన్** - మైత్రేయుడు = మైత్రెయుడు; అనియెన్ = పలికెను; అంచిత = చక్కటి; భక్తిన్ = భక్తితో; **వినుతోద్దామయశస్కుండనఁగల** - వినుత = స్తుతింపబడుట; ఉద్దామ = అతిశయించిన; యశస్కుండు = కీర్తికలవాడు; అనన్ = అనుటకు; కల = తగిన; **యా** - ఆ = ఆ; **ధ్రువుని** - ధ్రువునిన్ = ధ్రువుని; **చరితమార్యస్తుత్యా** - చరితము = కథ; ఆర్యస్తుత్యా = గొప్పవారిచే కీర్తింపబడువాడ.

4-382-| **మహితసత్పురుషసమ్మతమును** - మహిత = గొప్ప; సత్ = మంచి; పురుష = పురుషుల; సమ్మతమును = అంగీకారము; **ధన్యంబు** - ధన్యంబున్ = ధన్యమైనది; **స్వర్గప్రదంబు** - స్వర్గ = స్వర్గలోక ప్రాప్తిని; ప్రదంబున్ = ఇచ్చునది; **యశస్కరంబునాయుష్కరంబుఁబుణ్యప్రదాయకమును** - యశస్కరంబున్ = కీర్తిని కలుగజేయునది; ఆయుష్కరంబున్ = జీవితకాలమునుపెంచునది; పుణ్యప్రదాయకమును = పుణ్యమునుకలిగించెడిది; = **మంగళకరమఘమర్షణంబు** - మంగళకరము = శుభకరము; అఘ = పాపములను; మర్షణము = హరించునది; **సౌమనస్యముఁబ్రశంసాయోగ్యమును బాపహరమును** - సౌమనస్యము = మంచిమనసుకలిగియుండుట; ప్రశంసా = కీర్తించుటకు; యోగ్యమును = తగినదియును; పాప = పాపములను; హరమును = హరించుచున్నది; **ధ్రువపదప్రాపకంబునై** - ధ్రువ = ధ్రువుని; పద = స్థానమును; ప్రాపకంబున్ = లభించునదియును; ఐ = అయ్యి; **యొప్పునీ** - ఒప్పు = ఒప్పెడి; ఈ = ఈ; **యుపాఖ్యానంబుఁదగనీకునెఱిఁగించితిని** - ఉపాఖ్యానంబున్ = ఉపాఖ్యానమున్; తగ = చక్కగ; నీకున్ = నీకు; ఎఱిగించితిని = తెలిపితిని; **దీనినెవ్వఁడేని** - దీనిన్ = దీన్ని; ఎవ్వడు = ఎవరు; ఏనిన్ = అయినను.

4-382.1-| తివుట - తివుటన్ = కోరి; శ్రద్ధాగరిష్ఠుఁడై - శ్రద్ధా = శ్రద్ధ; గరిష్టుడు = ఎక్కువగా కలవాడు; ఐ = అయ్యి; తీర్థపాద = విష్ణుమూర్తి యొక్క {తీర్థపాదుడు - పుణ్యతీర్థమునకు స్థానమైన పాదములు కలవాడు , విష్ణువు}; చరణసరసీరుహ ద్వయాశ్రయుఁడునైన - చరణ = పాదములు అనెడి ; సరసీరుహ = పద్మముల; ద్వయ = జంటను; ఆశ్రయుండు = ఆశ్రయించినవాడు; ఐన = అయిన; భవ్యచరితు - భవ్య = దివ్యమైన; చరితున్ = వర్తనకలవానిని; దినాంత = సాయంకాలము; ప్రభాతవేళలను - ప్రభాత = ఉదయపు; వేళలను = సమయములందు; సినీవాలి - సినీవాలీ = చంద్రకళ కానవచ్చెడి అమావాస్య; పూర్ణిమలందు - పూర్ణిమల = పౌర్ణమిల; అందున్ = లో; మఱియు - మఱియున్ = ఇంకను.

4-383-| ద్వాదశినిఁబద్మబాంధవవాసరమున - ద్వాదశినిన్ = ద్వాదశినాడు; పద్మబాంధవవాసరమునన్ = ఆదివారమునాడు; శ్రవణ = శ్రవణము; నక్షత్రమున = నక్షత్రమునందు; దినక్షయమునందుఁబరఁగ - దినక్షయము = శూన్యతిథి {దినక్షయము - తిథిక్షయము - ఒకేదినమున మూడు తిథులు కలుగుట }; అందున్ = సమయమందు; పరగన్ = ప్రసిద్ధమగు; సంక్రమణవ్యతీపాతలందు - సంక్రమణ = సంక్రమణదినములు {సంక్రమణము - సూర్యుడు ఒకరాశినుండి మరియొకరాశికి మారుట}; వ్యతీపాతలు = వ్యతీపాతయోగములు; అందున్ = లోను; సభల - సభలన్ = సభలలోను; భక్తిని - భక్తిన్ = భక్తితో; వినునట్టి - వినున్ = వినెడి; అట్టి = అటువంటి; సజ్జనులకు - సత్ = మంచి; జనుల్ = వారి; కున్ = కి.

4-384-| క్లేశనాశనంబును - క్లేశ = క్లేశములు, చీకాకులు; నాశనంబును = నాశనమగుట; మహాప్రకాశంబునునైన - మహా = గొప్ప; ప్రకాశంబునున్ = ప్రకాశవంతము; ఐన = అయిన; భగవద్భక్తియు - భగవత్ = భగవంతునియెడ; భక్తియున్ = భక్తి; శీలాది - శీల = శీలము, మంచినడవడిక; ఆది = మొదలగు; గుణంబులునుగలుగు - గుణంబులును = గుణములును; మఱియుఁదేజఃకామునకుఁదేజంబును - మఱియున్ = ఇంకను; తేజస్ = తేజస్సును; కామున్ = కోరెడివాని; కున్ = కి; తేజంబును = తేజస్సును; మనఃకామునకు - మనః = మానసికశక్తిని; కామున్ = కోరెడివాని; కున్ = కి; మనంబును = మానసికశక్తిని; నిష్కామునకుఁదత్త్వవిజ్ఞానంబునుగలుగు - నిష్కామున్ = విరాగుని; కున్ = కి; తత్త్వ = తత్త్వ; విజ్ఞానంబును = విజ్ఞానమును; కలుగున్ = కలుగును; దీని - దీనిన్ = దీనిని; వినిపించువారికి - వినిపించు = వినపించెడి; వారి = వారి; కిన్ = కి; దేవతానుగ్రహంబుగలుగు - దేవతా = దైవ; అనుగ్రహంబున్ = కరుణ; కలుగున్ = కలుగును; ఇట్టి = ఇటువంటి; యుపాఖ్యానంబు - ఉపాఖ్యానంబున్ = ఉపాఖ్యానమును {ఉపాఖ్యానము - ఇతిహాసము, ఒక కథాకథనమున వచ్చెడి మరియొక కథ }; నీకెఱింగించితినని - నీ = నీ; కున్ = కి; ఎఱింగించితిని = తెలిపితిని; అని = అని; మైత్రేయుండు = మైత్రేయుడు; విదురునకుఁజెప్పిన - విదురున్ = విదురుని; కున్ = కి; చెప్పినన్ = చెప్పినట్టి; క్రమంబున - క్రమంబు = విధముగ; శుకయోగి - శుక = శుకుడు అనెడి ; యోగి = యోగి; పరీక్షితునకెఱింగించిన - పరీక్షితున్ = పరీక్షితుని; కిన్ = కి; ఎఱింగించిన = తెలిపిన; తెఱంగున - తెఱంగునన్ = విధముగ; సూతుండు = సూతుడు; శౌనకాదులకు - శౌనక = శౌనకుడు; ఆదులు = మొదలగు వారి; కున్ = కి; వినిపించి = చెప్పి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; అట్లు = అలా; చెప్పిన - చెప్పినన్ = చెప్పినట్టి;

మైత్రేయునింగని - మైత్రేయునిన్ = మైత్రేయుని; కని = చూసి; విదురుండిట్లనియె - విదురుండు = విదురుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-385-‌| అనఘాత్మ = పుణ్యాత్ముడా; నారదమునిపతి - నారద = నారదుడు అనెడి ; ముని = మునుల; పతి = నాయకుడు; ధ్రువచరిత్రము - ధ్రువ = ధ్రువుని; చరిత్రమున్ = చరిత్రను; ప్రచేతసులసత్త్రంబునందునర్థిమైగీర్తించెనంటి - ప్రచేతసుల = ప్రచేతసుల; సత్త్రంబున్ = సత్త్రము; అందున్ = లో; అర్థిన్ = కోరి; కీర్తించెన్ = కీర్తించెను; అంటి = అన్నావు; ప్రచేతసులనసెవ్వరెవ్వరి - ప్రచేతసులు = ప్రచేతసులు {ప్రచేతసులు - ప్ర (గొప్ప) చేతస్సు (చైతన్యము) కలవారు }; అనన్ = అనగా; ఎవ్వరు = ఎవరు; ఎవ్వరి = ఎవరి; తనయులెట్టి - తనయులు = పుత్రులు; ఎట్టి = ఎటువంటి; వంశజుల్ = వంశమువారు; సత్త్రమెవ్వలననుజేసిరధ్వరమందు - సత్త్రమున్ = యాగమును; ఎవ్వలననున్ = ఎందులకు; చేసిరి = చేసితిరి; అధ్వరము = యజ్ఞము; అందున్ = లో; నిజకులధర్మశీలురగు - నిజ = తమ; కుల = వంశము యొక్క; ధర్మ = ధర్మమున; శీలురు = మంచినడవడికగలవారు; అగు = అయిన; ప్రచేతసులచే - ప్రచేతసుల్ = ప్రచేతసుల; చే = చేత; యజియింపఁగాఁబడె - యజియింపగాబడెన్ = అర్చింపబడిన; యజ్ఞపూరుషుఁడెట్టులచ్యుతాంఘ్రి - యజ్ఞపురుషుడు = యజ్ఞపురుషుడు; ఎట్టులన్ = ఏవిధముగ; అచ్యుత = హరి {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు, విష్ణువు}; అంఘ్రి = పాదముల.

4-385.1-‌| భక్తియుక్తుఁడు - భక్తి = భక్తితో; యుక్తుడు = కూడినవాడు; విదిత = ప్రసిద్ధమగు; సద్భాగవతుఁడుదివిరి - సత్ = మంచి; భాగవతుడు = బాగవత ధర్మానుయాయి; తివిరి = పూని; హరిపాదసేవావిధిప్రయుక్త - హరి = విష్ణుని; పాద = పాదములను; సేవా = సేవించెడి; విధి = విధానమున; ప్రయుక్త = ప్రయోగించిన; దేవదర్శనుఁడగునట్టి - దేవ = దివ్యమైన; దర్శనుడు = తెలివికలవాడు; అగు = అయిన; అట్టి = అటువంటి; దివ్యయోగి - దివ్య = దివ్యమైన; యోగి = యోగి; నారదుండెట్లుగొనియాడె - నారదుండు = నారదుడు; ఎట్లు = ఏవిధముగ; కొనియాడెన్ = కీర్తించెను; శౌరికథలు - శౌరి = విష్ణు; కథలు = కథలు.

4-386-‌| నాకిపుడెఱిఁగింపుము - నాకున్ = నాకు; ఇపుడున్ = ఇప్పుడు; ఎఱిగింపుము = తెలుపుము; సుశ్లోకుని = నారాయణుని {సుశ్లోకుడు - మంచిగ కీర్తింపబడువాడు , విష్ణువు}; చరితామృతంబు - చరితా = వర్తనములు అనెడి; అమృతంబున్ = అమృతమును; శ్రోత్రాంజలులంబైకొనిజుఱ్ఱియుఁదనివింగైకొనకున్నది - శ్రోత్రా = చెవులు అనెడి ; అంజలులన్ = దోషిళ్ళతో; పైకొని = మీఱి, మిక్కిలి; జుఱ్ఱియున్ = జుర్రినప్పటికిని {జుర్రుట - జుర్ అని శబ్దము తో పీల్చుకొనుచు ఇష్టముతోకూడిన ఆత్రుత కలిగి తినుట}; తనివి = తృప్తి; కైకొనకున్నది = పొందకున్నది; = మనంబుగరుణోపేత - మనంబున్ = మనసు; కరుణన్ = దయతో; ఉపేత = కూడినవాడ.

4-387-‌| అని = అని; యడిగిన - అడిగిన = అడుగగా; విదురునిఁగనుఁగొని - విదురునిన్ = విదురుని; కనుగొని = చూసి; మైత్రేయుండు = మైత్రేయుడు; పలికెగొనకొని - పలికెన్ = పలికెను; కొనకొని = పూని; ధ్రువుఁడున్ - ధ్రువుడున్ = ధ్రువుడు;

వనమునకుఁజనిననాతని - వనమున్ = అడవి; కున్ = కి; చనినన్ = వెళ్ళగ; అతని = అతని; తనయుండగునుత్కళుండు - తనయుండు = పుత్రుడు; ఉత్కళుండు = ఉత్కళుడు; దళితాఘుండై - దళిత = పోగొట్టబడిన; అఘుండు = పాపములు కలవాడు; ఐ = అయ్యి.

4-388-| చతురుఁడాజన్మప్రశాంతుండు - చతురుడు = నేర్పరుడు; ఆజన్మ = జన్మించినప్పటినుండి; ప్రశాంతుండు = ప్రశాంతమైన మనసుకలవాడు; నిస్సంగుఁడును - నిస్సంగుడును = సంగములలేనివాడు; సమదర్శనుండును - సమ = సమత్వముతోకూడిన; దర్శనుండును = బుద్ధికలవాడు; ఘనుండునై - ఘనుండున్ = గొప్పవాడు; ఐ = అయ్యి; యాత్మయందు - ఆత్మ = మనసు; అందున్ = లో; లోకావళి - లోక = లోకులు; ఆవళిన్ = సమూహమందరిని; లోకంబులందునాత్మనుజూచుచనఘుమైన - లోకంబుల్ = లోకుల; అందున్ = లో; ఆత్మనున్ = తనను; చూచుచున్ = చూస్తూ; అనఘము = పుణ్యము; ఐన = అయిన; = యనుపమయోగక్రియాపావకాదగ్ధ - అనుపమ = సాటిలేని; యోగక్రియా = యోగక్రియలు అనెడి; పావక = అగ్ని చే; ఆదగ్ధ = మిక్కిలికాలిపోయిన; కర్మమలాశయకలనఁబేర్చి - కర్మ = కర్మల; మల = మలములైన; ఆశయ = సంకల్పముల; కలనన్ = కలుగుటచే; పేర్చి = అతిశయించి; జడునికైవడిఁజీఁకు - జడుని = జడుని; కైవడిన్ = వలె; చీకు = గుడ్డివాని; చందంబునను - చందంబుననున్ = వలె; మూఢు = మూఢుని; పగిదినున్మత్తునిభంగిఁజెవిటి - పగిదిన్ = వలె; ఉన్మత్తుని = పిచ్చివాని; భంగిన్ = వలె; చెవిటి = చెవిడివాని.

4-388.1-| వడువుననుగానఁబడుచు - వడుపుననున్ = వలె; కానబడుచు = కనబడుతూ; సర్వజ్ఞుఁడై - సర్వజ్ఞుడు = అన్నీతెలిసినవాడు; ఐ = అయ్యి; ప్రశాంతకీలహుతాశను = నివురుగప్పిననిప్పు {ప్రశాంతకీలహుతాశను - ప్రశాంత (చల్లారిన) కీలన్ (మంటలు) కల హుతాశన (అగ్ని) , నివురుగప్పిననిప్పు}; సరణిఁబొల్చి - సరణిన్ = వలె; పొల్చి = అతిశయించి; సతతశాంతంబునంచితజ్ఞానమయమునైన - సతత = ఎల్లప్పుడును; శాంతంబునన్ = శాంతమునందు; అంచిత = చక్కటి; జ్ఞాన = జ్ఞానముతో; మయమున్ = నిండినది; ఐన = అయిన; బ్రహ్మస్వరూపంబునాత్మఁదలఁచి - బ్రహ్మ = పరబ్రహ్మ; స్వరూపంబున్ = స్వరూపమును; ఆత్మన్ = మనసులో; తలచి = తలచి.

4-389-| తనకంటెనితరమొకటెఱుఁగనికతమున - తన = తన; కంటెన్ = కంటె; ఇతరమున్ = వేరైనది; ఒకటిన్ = ఏమియును; ఎఱుగని = తెలియని; కతమునన్ = కారణముచేత; సార్వభౌమకశ్రీఁబొందన్ - సార్వభౌమక = సార్వభౌమత్వము; శ్రీ = సంపదను; పొందన్ = పొందుటకు; మనమునఁగోరకయుండుటఁగని - మనమునన్ = మనసులో; కోరక = కోరుకొనకుండగ; ఉండుట = ఉండుట; కని = చూసి; కులవృద్ధులును - కుల = వంశమునందలి; వృద్ధులును = పెద్దవారు; మంత్రిగణములునంతన్ - మంత్రి = మంత్రుల; గణములున్ = సమూహములు; అంతన్ = అంతట.

4-390-| అతనినున్మత్తునింగాఁదెలసి - అతనిన్ = అతనిని; ఉన్మత్తుని = పిచ్చివానిగ; తెలిసి = తెలిసికొని; తదనుజుండైన - తత్ = అతని; అనుజుండు = సోదరుడు; ఐన = అయిన; వత్సరునికిఁబట్టంబుగట్టిరి - వత్సరుని = వత్సరుని; కిన్ = కి; పట్టంబున్ = పదవీకృతుని; కట్టిరి = చేసిరి; ఆ = ఆ; వత్సరునికి - వత్సరుని = వత్సరుని; కిన్ = కి; సర్వర్ధి = సర్వర్ధి {సర్వర్ధి

- సమస్తమైన ప్రయోజనములు}; యను - అను = అనెడి; భార్య = పత్ని; యందుఁ బుష్పార్ణుండును జంద్రకేతుండును నిషుండును నూర్జుండును - అందున్ = అందు; పుష్పార్ణుండును = పుష్పార్ణుడు {పుష్పార్ణుడు - పుష్పముల అర్ణుడు (ప్రవాహమైనవాడు)}; చంద్రకేతుండును = చంద్రకేతుడు {చంద్రకేతువు - చంద్రుని గుర్తుకల జండాకలవాడు }; ఇషుండును = ఇషుడు {ఇషుడు - ఇష (ఇచ్ఛ) కలవాడు , ఆశ్వయుజమాసము}; ఊర్జుండును = ఊర్జుడు {ఊర్జుడు - ఊర్జ (ఉత్సాహము) కలవాడు, కార్తీకమాసము}; వసువును = వసువును {వసువు - సంపద కలవాడు}; జయుండుననననార్వురు - జయుండు = జయుడు {జయుడు - జయముకలవాడు}; అనన = అనెడి; ఆర్వురు = ఆరుగురు (6); తనయులుగలిగిరి - తనయులున్ = పుత్రులు; కలిగిరి = పుట్టిరి; అందుఁబుష్పార్ణుండనువానికిఁబ్రభయు - అందున్ = వారిలో; పుష్పార్ణుండు = పుష్పార్ణుడు; అను = అనెడి; వాడు = వాడు; కిన్ = కి; ప్రభయున్ = ప్రభ; దోషయునునిద్దఱు - దోషయున్ = దోష; అను = అనెడి; ఇద్దఱు = ఇద్దరు (2); భార్యలైరి - భార్యలు = బార్యలు; ఐరి = కలరు; అందుఁబ్రభయనుదానికిం బ్రాతర్మధ్యందినసాయంబులను - అందున్ = వారిలో; ప్రభ = ప్రభ {ప్రభ - వెలుగు, పగలు}; అను = అనెడి; దాని = ఆమె; కిన్ = కి; ప్రాతః = ప్రాతః {ప్రాతః - ఉదయము}; మధ్యందిన = మధ్యాహ్న {మధ్యాహ్న - మధ్యాహ్నము}; సాయంబులు = సాయము {సాయము - సాయంత్రము}; అను = అనెడి; సుతత్రయంబును - సుత = పుత్రుల; త్రయంబునున్ = ముగ్గురు (3); దోషయనుదానికింబ్రదోష - దోష = దోష {దోష - రాత్రి }; అను = అనెడి; దాని = ఆమె; కిన్ = కి; ప్రదోష = ప్రదోష {ప్రదోష - సూర్యాస్తమయము తరువాతి కాలము}; నిశీథవ్యుష్టులనువారు - నిశీథ = నిశీథ {నిశీథ - అర్ధరాత్రి కాలము}; వ్యుష్టి = వ్యుష్టి {వ్యుష్టి - తెల్లవారకపూర్వపు కాలము}; అను = అనెడి; వారు = వారు; ముగ్గురునుబుట్టిరి - ముగ్గురు = ముగ్గురు (3); పుట్టిరి = పుట్టిరి; అందు - అందున్ = వారిలో; వ్యుష్టుండనువానికిఁబుష్కరిణి - వ్యుష్టుండు = వ్యుష్టుడు; అను = అనెడి; వాడు = వాడు; కిన్ = కి; పుష్కరిణి = పుష్కరిణి {పుష్కరిణి - విచ్చుకొంటున్న పద్మము}; యను - అను = అనెడి; పత్ని = భార్య; యందు - అందున్ = అందు; సర్వతేజుండను - సర్వతేజుండు = సర్వతేజుడు; అను = అనెడి; సుతుండుపుట్టె - సుతుండు = పుత్రుడు; పుట్టెన్ = పుట్టెను; వానికినాకూతి - వాడు = వాడు; కిన్ = కి; ఆకూతి = ఆకూతి {ఆకూతి - ఊహ}; యను - అను = అనెడి; మహిషివలనఁజక్షుస్సంజ్ఞుండయిన - మహిషి = భార్య; వలన = అందు; చక్షుస్సు = చక్షుస్సు {చక్షుస్సు - కన్నులైనవాడు}; సంజ్ఞుండు = పేరుకలవాడు; అయిన = అయిన; మనువు = మనువు; జనియించె - జనియించెన్ = పుట్టెను; వానికినడ్వల - వాడు = వాడు; కిన్ = కి; అడ్వల = అడ్వల; యను - అను = అనెడి; భార్యయందుఁబురువునుగుత్సుండునుద్రితుండునుద్యుమ్నుండును - భార్య = భార్య; అందున్ = అందు; పురువును = పురువు; కుత్సుండును = కుత్సుడు; త్రితుండు = త్రితుడు; ఉద్యుమ్నుండును = ఉద్యుమ్నుడు; సత్యవంతుండును = సత్యవంతుడు; ఋతుండును = ఋతుడు; వ్రతుండుననగ్నిష్టోముండుననతిరాత్రుండును - వ్రతుండును = వ్రతుడు; అగ్నిష్టోముండును = అగ్నిష్టోముడు; అతిరాత్రుండును = అతిరాత్రుడు; సుద్యుమ్నుండును = సుద్యుమ్నుడు; శిబియునునుల్ముకుండుననను - శిబియును = శిబి; ఉల్ముకుండును = ఉల్ముతుడు; అను = అనెడి; పన్నిద్దఱు - పన్నిద్దఱు = పన్నిండుమంది (12); తనయులుగలిగిరి - తనయులు = పుత్రులు; కలిగిరి = పుట్టిరి; అందునుల్ముకునికిఁబుష్కరిణి - అందున్ = వారిలో; ఉల్ముకున్ = ఉల్ముకుని; కిన్ = కి; పుష్కరిణి = పుష్కరిణి;

**యనుదానివలననంగుండును** - అను = అనెడి; దాని = ఆమె; వలనన్ = అందు; అంగుండును = అంగుడు; సుమనసుండును = సుమనసుడు; **ఖ్యాతియుఁగ్రతువునునంగిరసుండును** - ఖ్యాతియున్ = ఖ్యాతి; క్రతువును = క్రతువు; అంగిరసుండు = అంగిరసుడు; **గయుండునునను నార్వురుగొడుకులు** - గయుండునున్ = గయుడు; అను = అనెడి; ఆర్వురు = ఆరుగురు (6); కొడుకులున్ = పుత్రులు; పుట్టిరి = పుట్టిరి; **అందునంగునికి** - అందున్ = వారిలో; అంగున్ = అంగుని; కిన్ = కి; సునీథ = సునీథ; **యను** - అను = అనెడి; **ధర్మపత్నివలన** - ధర్మపత్ని = భార్య; వలనన్ = అందు; **వేనుండను** - వేనుండు = వేనుడు; అను = అనెడి; **పుత్రుండుదయించిన** - పుత్రుండు = కొడుకు; ఉదయించినన్ = పుట్టగా.

4-391-| **క్షితినాథోత్తముఁడాత్మనందనుని** - క్షితిన్ = భూమికి; నాథన్ = ప్రభువులలో; ఉత్తముడు = ఉత్తమమైనవాడు; ఆత్మ = తన; నందనునిన్ = పుత్రుని; దుశ్శీలంబు = చెడునడవడిక; వీక్షించి = చూసి; **దుఃఖితుఁడై** - దుఃఖితుడు = దుఃఖము కలవాడు ; ఐ = అయ్యి; **యొంటిగఁదత్పురిన్** - ఒంటిగన్ = ఒంటరిగ; తత్ = ఆ; పురిన్ = నగరమును; వెడలియేగెన్ = వెళ్ళిపోయెను; **వేగమెందేనిఁదద్గతి** - వేగమ = శీఘ్రముగ; ఎందేని = ఎక్కడకో; తత్ = అతని; గతిన్ = నడవడికను; వీక్షించి = చూసి; **మునీశ్వరుల్గుపితులై** - ముని = మునులలో; ఈశ్వరులు = శ్రేష్ఠులు; కుపితులు = కోపముకలవారు; ఐ = అయ్యి; **దంభోళిసంకాశ** - దంభోళి = పిడుగు; సంకాశ = వంటి; **వాక్యతతిం జావ** - వాక్య = మాటల; తతిన్ = సమూహముతో; చావన్ = మరణించమని; **శపింప** - శపింపన్ = శపించగా; **వాఁడపుడు** - వాడు = వాడు; అపుడు = అప్పుడు; **వీఁకంగూలెనమ్మేదినిన్** - వీకన్ = దైన్యముగ; కూలెన్ = కూలిపోయెను; మేదినిన్ = నేలపైన.

4-392-| క్రైకొని = పూని; **యపుడు** - అపుడు = అప్పుడు; **లోకంబరాజకమైనఁబ్రజలుదస్కరపీడఁబల్లటిల్లఁగనుఁగొని** - లోకంబున్ = లోకము; అరాజకంబు = రాజులేనిపరిస్థితి; ఐనన్ = అవ్వగా; ప్రజలు = జనులు; తస్కర = దొంగల; పీడన్ = బాధ వలన; పల్లటిల్ల = కళవళబడగా; కనుగొని = చూసి; = దుఃఖించి = శోకించి; మునులు = మునులు; **గతాసుఁడై** - గత = పోయిన; ఆసుడు = ప్రాణములు కలవాడు; ఐ = అయ్యి; పడిన = పడిపోయిన; **వేనుని** - వేనునిన్ = వేనుని; వలపలి = కుడి; **భుజంబునర్థిమథింప** - భుజంబున్ = భుజమును; అర్థిన్ = కోరి; మథింపన్ = మథించగ, చిలకగ; **నారాయణాంశంబుననాదిరాజననొప్పునట్టి** - నారాయణ = విష్ణుని; అంశంబునన్ = అంశతో; ఆది = మొదటి; రాజు = రాజు; అనన్ = అనగ; ఒప్పు = ఒప్పెడి; అట్టి = అటువంటి; **పృథుఁడు** - పృథుడు = పృథువు; **జనియించెననవుడు** - జనియించెన్ = పుట్టెను; అనవుడు = చెప్పగా; విని = విని; **విదురుఁడు** - విదురుడు = విదురుడు; **మునిఁగనుఁగొని** - మునిన్ = మునిని; కనుగొని = చూసి; **పలికెనో** - పలికెన్ = పలికెను; ఓ = ఓ; **యనఘచరిత** - అనఘ = పుణ్య; చరిత = వర్తనుడ.

4-392.1-| సాధువు = సాధుస్వభావి; **సుశీలనిధియును** - సు = మంచి; శీల = నడవడిక కలిగియుండుటలో; నిధియును = నిధివంటివాడు; **సజ్జనుండునలఘుబ్రహ్మణ్యుఁడునునైన** - సత్ = మంచి; జనుండు = వాడు; అలఘు = గొప్ప; బ్రహ్మణ్యుండునున్ = వేదధర్మమును అనుష్టించువాడు; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **యంగ** - అంగ =

అంగుడు అనెడి ; **ధరణివిభునకు** - ధరణివిభున్ = రాజు {ధరణివిభుడు - ధరణి (భూమి)కి విభుడు, రాజు}; కున్ = కి; **దుష్టసంతానమెట్లుగలిగెనయ్యంగపతి** - దుష్ట = చెడ్డ; సంతానము = సంతానము; ఎట్లు = ఏవిధముగ; కలిగెన్ = పుట్టెను; అంగ = అంగుడు అనెడి; పతి = రాజు; **యేమి** - ఏమి = ఏమి; కారణమున = కారణముచేత.

4-393-| **విమనస్కుండగుచుఁబురంబువిడిచె** - విమనస్కుండు = విరిగిన మనసు కలవాడు; అగుచున్ = అవుతూ; పురంబున్ = నగరమును; విడిచెన్ = విడిచిపెట్టెను; **ధర్మకోవిదులైన** - ధర్మ = ధర్మశాస్త్రము; కోవిదులు = బాగుగా తెలిసినవారు; ఐన = అయిన; మునులు = మునులు; **దండవ్రతధరుండును** - దండ = (తప్పుచేసినవానిని) దండించుటయే; వ్రత = వ్రతముగ; ధరుండును = తాల్చినవాడు; **రాజునునగు** - రాజును = రాజు; అగు = అయిన; **వేనుని** - వేనునిన్ = వేనుని; **యందునే** - అందున్ = ఎడల; ఏ = ఏమి; **పాపంబు** - పాపంబున్ = పాపమును; నిరూపించి = ఆరోపించి; **బ్రహ్మదండంబొనర్చిరదియునుంగాక** - బ్రహ్మదండంబున్ = మరణశిక్ష {బ్రహ్మదండనము - బ్రహ్మ (అతిపెద్దదైన) దండనము (శిక్ష), మరణశిక్ష}; ఒనర్చిరి = వేసిరి; అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **లోకంబున** - లోకంబునన్ = లోకములో; రాజులు = రాజులు; **లోకపాలతేజోధరులు** - లోకపాలకుల = (సమస్త) లోకపాలకుల యొక్క ; తేజస్ = తేజస్సును; ధరులు = తాల్చినవారు; **ప్రజాపాలనాసక్తులుఁగావునఁగల్మషంబుగలిగినంబ్రజలచేతనవజ్ఞానర్హులై** - ప్రజా = ప్రజలను; పాలనా = పాలిచుట యందు; ఆసక్తులు = ఆసక్తికలవారు; కావునన్ = కనుక; కల్మషంబులు = తప్పుచేయుట; కలిగినన్ = జరిగినను; ప్రజల = జనుల; చేతన్ = చేత; అవజ్ఞ = తెగడబడుటకు; అనర్హులు = తగనివారు; ఐ = అయ్యి; **యుందురుగావుననా** - ఉందురు = ఉంటారు; కావునన్ = అందుచేత; ఆ = ఆ; **వేనుని** - వేనునిన్ = వేనుని; **చరిత్రంబు** - చరిత్రంబున్ = చరిత్రను; **శ్రద్ధాగరిష్ఠుండు** - శ్రద్ధా = శ్రద్ధకలిగియుండుటలో; గరిష్టుండు = మిక్కలిపెద్దవాడు; **భక్తుండునైన** - భక్తుండున్ = భక్తుడు; ఐన = అయిన; **నాకుంబరాపరవిధగ్రేసరుండవయిన** - నాకున్ = నాకు; పరా = పరలోకపు విషయములు; అపర = ఇహలోకపు విషయములు; విధ = తెలిసినవారిలో; అగ్రేసరుండవు = మొదటివాడవు; అయిన = అయినట్టి; **నీవెఱింగింపనర్హుండవనిన** - నీవున్ = నీవు; ఎఱింగింపన్ = తెలుపుటకు; అర్హుండవు = తగినవాడవు; అనినన్ = అనగా; **మైత్రేయుండతనికిట్లనియె** - మైత్రేయుండు = మైత్రేయుడు; అతనిన్ = అతని; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-394-| అనఘాత్మ = పుణ్యాత్ముడ; రాజర్షి = రాజులలో ఋషియైనవాడు; **యైనట్టి** - ఐనట్టి = అయినట్టి; **యయ్యంగ** - ఆ = ఆ; అంగ = అంగుడు అనెడి; **మేదినీవిభుఁడశ్వమేధమఖముగావింప** - మేదినీ = భూమికి; విభుడు = ప్రభువు; అశ్వమేధమఖమున్ = అశ్వమేధయాగమును; కావింపన్ = చేయగా; **ఋత్విఙ్నికాయంబుచేతనాహూతమయ్యును** - ఋత్విక్ = యజ్ఞముచేయిస్తున్న ఋత్విక్కుల; నికాయంబున్ = సమూహము; చేతన్ = చేత; ఆహూతము = పిలవబడినవారు; అయ్యును = అయినప్పటికిని; **సురవ్రాతమందునాత్మహవిర్భాగమంద** - సుర = దేవతల; వ్రాతమున్ = సమూహము; అందున్ = అక్కడ; ఆత్మ = తమ; హవిర్భాగమున్ = హవిస్సునందలి భాగమును {హవిస్సు - యజ్ఞమునందు వేల్చబడిన ఇగిర్చిన యన్నము నెయ్యి }; అందన్ = అందుకొనుటకు; **రాకుండిననప్పుడు** - రాకుండినన్ =

రాకపోయిన; అప్పుడు = అప్పుడు; ఋత్విక్కులద్భుతంబునందుచు - ఋత్విక్కులు = యజ్ఞముచేయిస్తున్న ఋత్విక్కులు; అద్భుతంబు = ఆశ్చర్య; అందుచున్ = పడుతూ; యజమానుఁడైన - యజమానుడు = యజమానుడు; ఐన = అయిన; యయ్యంగ - ఆ = ఆ; అంగ = అంగుడనెడు; మహీవరుఁజూచి - మహీవరున్ = రాజును {మహీవరుడు - మహీ (భూమి)కి వరుడు, రాజు}; చూచి = చూసి; రాజేంద్ర - రాజ = రాజులలో; ఇంద్ర = శ్రేష్ఠుడ; యిట్లు - ఇట్లు = ఈవిధముగ.

4-394.1-| త్రిదశులిదె - త్రిదశులు = దేవతలు {త్రిదశులు - మూడు దశలలోను ముల్లోకముల (భూర్భువస్సువర్లోకముల) లోను వర్తించువారు, దేవతలు}; ఇదె = ఇదిగో; పిల్వఁబడియునుదివిరి - పిల్వఁబడియునున్ = పిలవబడినప్పటికిని; తివిరి = పూని; యాత్మ - ఆత్మ = తమ; భాగములఁబొంద - భాగములన్ = భాగములను; పొందన్ = పొందుటకు; రారైరి - రారు = రాకుండిరిరానివారు; ఐరి = అయిరి; భవ్యచరిత - భవ్య = దివ్యమైన; చరిత = వర్తనకలవాడ; యేమి - ఏమి = ఏమి; హేతువొ - హేతువో = కారణమో; యిది - ఇది = ఇది; మాకునెఱుఁగఁబడదు - మాకున్ = మాకు; ఎఱుగబడదు = తెలియుటలేదు; కనఁగ - కనగన్ = చూడగా; హోమంబు - హోమంబున్ = హోమము; దుష్టంబుగాదు - దుష్టంబున్ = దోషపూరితము; కాదు = కాదు; మఱియు = ఇంకా.

4-395-| శ్రద్ధాయుక్తులై - శ్రద్ధా = శ్రద్ధతో; యుక్తులు = కూడినవారు; ఐ = అయ్యి; ధృతవ్రతులైన - ధ్రుత = దీక్ష; వ్రతులు = నియమించుకొన్నవారు; ఐన = అయిన; యీ - ఈ = ఈ; బ్రహ్మవాదులచేత - బ్రహ్మవాదులు = వేదధర్మమును అనుష్టించువారి; చేతన్ = చేత; సంప్రయుక్తంబులైన - సంప్రయుక్తంబులు = చక్కగా ప్రయోగించబడినవి; ఐన = అయిన; యీ - ఈ = ఈ; ఛందస్సులు = మంత్రములు; వీర్యవంతంబులయి - వీర్యవంతంబులు = శక్తిపూరితంబులు; అయి = అయ్యి; యున్నయవి - ఉన్నయవి = ఉన్నవి; ఇందు - ఇందున్ = ఇందులో; దేవతాపరాధంబణుమాత్రంబయిననెఱుంగము - దేవతా = దేవతలయెడ; అపరాధంబు = అపరాధము; అణుమాత్రంబు = కొంచము {అణుమాత్రంబు - అణువు అంత యైనను, కొంచమైనను}; అయినన్ = అయినను; ఎఱుంగము = తెలియము; ఇట్టిచోటంగర్మసాక్షులయిన - ఇట్టి = ఇటువంటి; చోటన్ = చోట; కర్మసాక్షులు = కర్మములకు సాక్షీభూతులు; అయిన = అయిన; దేవతలు = దేవతలు; స్వకీయ = స్వంత; భాగంబులంగీకరింపకుండుటకుఁగతంబెయ్యదియో - భాగంబులన్ = భాగములను; అంగీకరింపకుండుట = అంగీకరించపోవుట; కున్ = కు; కతంబున్ = కారణము; ఎయ్యదియో = ఏమిటో; యనిననయ్యంగుండు - అనినన్ = అనగా; ఆ = ఆ; అంగుండు = అంగుడు; దుఃఖితస్వాంతుండై - దుఃఖిత = దుఃఖముతోకూడిన; స్వాంతుడు = మనసు కలవాడు; ఐ = అయ్యి; తన్నిమిత్తంబు - తత్ = దానికి; నిమిత్తంబు = కారణము; సదస్యులనడుగందలంచి - సదస్యులన్ = సదస్యులను {సదస్యులు - సత్ (మంచి) అస్యులు (వాక్కు) కలవారు}; అడుగన్ = అడగవలెనని; తలచి = అనుకొని; వారల = వారి; యనుమతింబడసి - అనుమతిన్ = అనుమతిని; పడసి = పొంది; మౌనంబు - మౌనంబున్ = మౌనమును; మాని = విడిచి; యిట్లనియె - ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-396-| అనఘచరితులార - అనఘ = పుణ్య; చరితులార = నడవడికకలవారా; యాహూతులయ్యు - ఆహుతులు = పిలువబడినవారు; అయ్యున్ = అయినప్పటికిని; సుపర్వగణములాత్మ - సుపర్వ = దేవతల; గణములు =

సమూహములు; ఆత్మ = తమ; భాగములను = భాగములను; స్వీకరింపరేనుజేసిన - స్వీకరింపరు = తీసుకొనరు; ఏను = నేను; చేసిన = చేసినట్టి; యపరాధమెట్టిదనిన - అపరాధమున్ = తప్పు; ఎట్టిది = ఎటువంటిది; అనినన్ = అనగా; వారలిట్టులనిరి - వారలు = వారు; ఇట్టులు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-397-| నరనాథా - నరనాథ = రాజా {నరనాథుడు - నరులకు ప్రభువు, రాజు}; యిది - ఇది = ఇది; యిప్పుడు - ఇప్పుడు = ఇప్పుడు; వొరసినదుష్కృతముగాదు - ఒరసిన = పొందిన; దుష్కృతము = అపరాధము {దుష్కృతము - దుష్ (పాపపు) కృతము (పని), అపరాధము}; కాదు = కాదు; పూర్వభవమునంబరఁగిన - పూర్వ = పూర్వ; భవమునన్ = జన్మమున; పరగినన్ = జరిగిన; దురితంబిది - దురితంబున్ = పాపము; ఇది = ఇది; యాదరముననెఱిగింతుమింత - ఆదరమునన్ = మన్ననతో; ఎఱిగింతుము = తెలిపెదము; ఇంతన్ = ఇదంతా; ధన్యచరిత్రా - ధన్య = సార్థకమైన; చరిత్రా = నడవడికకలవాడా.

4-398-| నీవింతవాఁడవయ్యును - నీవున్ = నీవు; ఇంతవాడవు = ఇంతటిమహనీయుడవు; అయ్యున్ = అయినప్పటికిని; భూవర = రాజా {భూవరుడు - భూమికి వరుడు (పతి), రాజు}; సంతానలాభమునుబొందమినా - సంతాన = సంతానము అనెడి ; లాభమును = లాభమును; పొందమిన్ = పొందకపోవుటచేత; ఆ = ఆ; దేవతలు = దేవతలు; యాగభాగములీవేళ - యాగ = యాగమందలి; భాగముల్ = భాగములను; ఈ = ఈ; వేళ = సమయమున; భుజింపరైరి - భుజింపరు = భుజింపనివారు; ఐరి = అయిరి; యిందుకు - ఇందుకు = అందుచేత; నీవున్ = నీవు.

4-399-| పుత్రకామేష్టిఁగావించి - పుత్రకామేష్టిన్ = పుత్రకామేష్టిని {పుత్రకామేష్టి - పుత్రుడు కామ (కావలెనని కోరి చేసెడి) ఇష్టి (యజ్ఞము)}; కావించి = చేసి; పుత్రుఁబడయుమట్లొనర్చిన - పుత్రున్ = పుత్రుని; పడయుము = పొందుము; అట్లు = ఆవిధముగ; ఒనర్చినన్ = చేసినచో; దేవతలాత్మభాగమర్థినంగీకరింతురయ్యజ్ఞపురుషు - దేవతలు = దేవతలు; ఆత్మ = తమ; భాగమున్ = భాగములను; అర్థిన్ = కోరి; అంగీకరింతురు = ఒప్పుకొనెదరు; ఆ = ఆ; యజ్ఞపురుషున్ = విష్ణుమూర్తిని {యజ్ఞపురుషుడు - యజ్ఞమే తానైన పురుషుడు , విష్ణువు}; = హరి - హరిన్ = విష్ణుమూర్తిని; భజించిన - భజించినన్ = ఆరాధించిన; సకల = సమస్తమైన; కార్యములుఁగలుగు - కార్యములున్ = పనులును; కలుగున్ = సిద్ధించును.

4-400-| అనినసాతండు - అనినన్ = అనగా; అతండు = అతడు; సంతానార్థంబు - సంతాన = సంతానము; అర్థంబున్ = కోసము; శిపివిష్టదేవతాకంబయిన - శిపివిష్ట = విష్ణుమూర్తి {శిపివిష్టుడు - శిపి (పశువులు, కిరణములు) యందు విష్టుడు (వ్యాపించువాడు, సేవింపబడువాడు), విష్ణువు}; దేవతాకంబు = దేవతగాకలది; అయిన = అయిన; పురోడాశంబుచే - పురోడాంశంబున్ = యజ్ఞార్థమైన పిండము; చేన్ = చేత; హోమంబుగావించినందదీయ - హోమంబున్ = హోమము; కావించినన్ = చేయగా; తదీయ = ఆయొక్క; హోమకుండంబునందు - హోమకుండంబున్ = హోమకుండము; అందున్ = లో; హేమమాల్యాంబరాభరణుండయిన - హేమ = బంగారము; మాల్య = మాలలు; అంబర = వస్త్రములు; ఆభరణుండు =

ఆభరణములు కలవాడు; అయిన = అయిన; పురుషుండు = పురుషుడు; హిరణ్మయ - హిరణ్ = బంగారము; మయ = మయమైన; పాత్రంబున - పాత్రంబునన్ = పాత్రలో; సిద్ధపాయసంబుగొనుచునుదయించిననప్పుడు - సిద్ధ = సిద్ధముగ ఉన్న; పాయసంబున్ = పాయసము; కొనుచున్ = పట్టుకొని; ఉదయించినన్ = వచ్చిన; అప్పుడు = అప్పుడు; విప్రానుమతంబుననా - విప్ర = బ్రాహ్మణ; అనుమతంబున = అనుమతితో; రాజుదత్పాయసంబునంజలిచే - రాజు = రాజు; తత్ = ఆ; పాయసంబున్ = పాయసమును; అంజలి = దోసిలి; చేన్ = చేత; గ్రహించి = తీసుకొని; సంతోషయుక్తుండగుచు - సంతోష = సంతోషముతో; యుక్తుండు = కూడినవాడు; అగుచున్ = అవుతూ; భార్యకొసంగె - భార్య = భార్య; కిన్ = కి; ఒసంగెన్ = ఇచ్చెను; అంత = అంతట.

4-401-క కమలదళాక్షి = స్త్రీ {కమలదళాక్షి - కమల (పద్మముల) దళ (రేకుల) వంటి అక్షి (కన్నులు కలామె), స్త్రీ}; పాయసముగౌతకమొప్ప - పాయసమున్ = పాయసమును; కౌతుకము = సంతోషము; ఒప్పన్ = చక్కగా; భుజించి = భుజించి; భవ్యసంగమమునఁజేసి - భవ్య = దివ్యమైన; సంగమమునన్ = సంగమము; చేసి = వలన; తత్క్షణమ = వెంటనే; గర్భముఁదాల్చి - గర్భము = గర్భము; తాల్చి = ధరించి; కుమారుఁగాంచెనక్కొమరుఁడునంత - కుమారున్ = కుమారునికి; కాంచెన్ = జన్మయిచ్చెను; ఆ = ఆ; కొమరుడున్ = కుమారుడు; అంతన్ = అంతట; మాతృజనకుండగు - మాతృ = తల్లి యొక్క; జనకుడు = తండ్రి; అగు = అయిన; మృత్యువుఁబోలి - మృత్యువున్ = మృత్యువును; పోలి = పోలి; తానధధర్మమునఁజరించుచుండె - తాన్ = తను; అధర్మమునన్ = అధర్మమార్గమున; చరించుచున్ = వర్తిస్తూ; ఉండెన్ = ఉండెను; గుణమండన - గుణ = సుగుణములచే; మండన = అలంకరింపబడినవాడ; వేనుఁడనంగ - వేనుడు = వేనుడు; అనంగ = అనగా; నిచ్చలున్ = నిత్యము.

4-402-ఇ ఎనయఁగ - ఎనయగ = అతిశయించి; బాల్యమందుఁదనయీడు - బాల్యము = చిన్నతనము; అందున్ = లో; తన = తనతో; ఈడు = సమాన వయసుకలిగిన; కుమారులఁగ్రీడఁబోలె - కుమారులన్ = పిల్లలను; క్రీడన్ = ఆటలో; పోలెన్ = వలె; నెమ్మనమున - నెఱి = నిండు; మనమునన్ = మనసులో; భీతిలేక - భీతి = భయము; లేక = లేకుండగ; కృపమాలి - కృప = దయ; మాలి = లేకుండగ; పశుప్రకరంబునొంచు - పశు = పశువుల; ప్రకరంబున్ = సమూహామును; ఒంచు = సంహరించిన; పోల్కినరికట్టి - పోల్కిని = విధముగ; అరికట్టి = అడ్డగించి; చంపుచునుగిల్బిషలుబ్దకవృత్తిమై - చంపుచును = సంహరించును; కిల్బిష = పాపియగు; లుబ్దక = వేటగాని; వృత్తిమై = విధముగ; శరాసనశరముల్ - శరాసన = విల్లు; శరముల్ = అంబులు; ధరించి = ధరించి; మృగజాతినసాధుగతిన్ - మృగ = జంతు; జాతిన్ = సమూహములను; అసాధు = క్రూరమైన; గతిన్ = విధముగ; వధించుచున్ = చంపుతూ.

4-403-ఇ ఇట్లు = ఈవిధముగ; మాతామహదోషంబునంబాపవర్తనుండై - మాతామహ = తల్లి యొక్క తండ్రి వలని ; దోషంబునన్ = దోషమువలన; పాప = పాపపు మార్గమున; వర్తనుండు = తిరుగువాడు; ఐ = అయ్యి; చరియించు = నడిచెడి; కొడుకుంజూచి - కొడుకున్ = పుత్రుని; చూచి = చూసి; యంగుండు - అంగుండు = అంగుడు; వివిధ = అనేకరకములుగ; శాసనంబుల - శాసనంబులన్ = శిక్షలతో; దండించియునతని - దండించియున్ = దండించినప్పటికిని;

అతని = అతని యొక్క; **దుశ్చేష్టితంబులు** - దుష్ట = చెడ్డ; చేష్టితంబులు = పనులు; **మానుపంజాలక** - మానుపన్ = మానునట్లు; చాలకన్ = చేయలేక; **దుఃఖితాత్ముండై** - దుఃఖిత = దుఃఖపడుతున్న; ఆత్ముండు = మనసు కలవాడు; ఐ = అయ్యి; **మనంబున** - మనంబునన్ = మనసులో.

4-404-| **అనయమునిట్టి** - అనయమున్ = ఎల్లప్పుడు; ఇట్టి = ఇటువంటి; **కుపుత్రునిఁగని** - కు = చెడ్డ; పుత్రునిన్ = కొడుకును; కని = పొంది; **పరితాపంబుఁబొందుకంటెను** - పరితాపంబున్ = మిక్కలి బాధను; పొందు = పడుట; కంటెను = కంటె; **ధరలోననపత్యుండగుటొప్పును** - ధర = భూమి; లోనన్ = అందు; అనపత్యుండు = పిల్లలులేనివాడు; అగుటన్ = అవుట; ఒప్పును = సరియగును; = **వనజాక్షు** - వనజాక్షున్ = విష్ణుని; **భజించునట్టి** - భజించున్ = ఆరాధించెడి; అట్టి = అటువంటి; **వాఁడగువాఁడున్** - వాడు = వాడు; అగు = అయిన; వాడు = వాడు.

4-405-| అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-406-| జనులకు = మానవులకు; **దుష్పుత్రకునిచేతనపకీర్తియునధర్మమును** - దుష్ = చెడ్డ; పుత్రకుని = కుమారుని; చేతన్ = వలన; అపకీర్తియును = చెడ్డపేరు; అధర్మమునున్ = అధర్మము; **సర్వజనవిరోధమును** - సర్వ = సమస్తమైన; జన = జనులతోను; విరోధమును = శతృత్వము; **మనోవ్యథయుననయముఁబ్రాపించునట్టి** - మనోవ్యధయును = మానసికబాధ; అనయమున్ = అవశ్యము; ప్రాపించున్ = కలుగును; అట్టి = అటువంటి; **కుపుత్రుమోహంబు** - కు = చెడ్డ; పుత్ర = కొడుకుపై; మోహంబున్ = మోహము; **విడువఁజాలక** - విడువన్ = వదల; చాలకన్ = లేకుండగ; **బహుమానసంగతిఁగనునెవ్వఁడతని** - బహు = మిక్కిలి; మాన = అభిమానముతో; సంగతిన్ = కూడి; కనున్ = చూచెడివాడు; ఎవ్వడు = ఎవడో; అతని = అతని యొక్క; గేహంబు = గృహము; **దుఃఖాలయంబునగునని** - దుఃఖా = దుఃఖములకు; ఆలయంబున్ = నిలయము; అగును = అవుతుంది; అని = అని; **మఱియునిట్లను** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనున్ = పలికెను; మనుజుండు = మానవుడు; **శోకస్థానమగు** - శోక = శోకమునకు; స్థానము = జన్మస్థానము; అగు = అయిన; **పుత్రుకతనఁజేసి** - పుత్రు = కొడుకు; కతన = కారణము; చేసి = వలన.

4-406.1-| **యనుపమక్లేశభాజనంబయిన** - అనుపమ = చెప్పరాని, సాటిలేని; క్లేశ = బాధల; భాజనంబున్ = స్థానము; అయిన = అయినట్టి; **గృహము** - గృహమున్ = ఇల్లు; **విడుచుఁగావుననిట్టి** - విడుచున్ = వదలిపేయును; కావునన్ = అందుచేత; ఇట్టి = ఇటువంటి; **వివేకహీనుఁడగు** - వివేక = మంచిచెడుతెలియుట; హీనుడు = లేనివాడు; అగు = అయిన; **కుపుత్రు** - కు = చెడ్డ; పుత్రున్ = కొడుకును; **సుపుత్రుఁగానాత్మఁదలఁతుననుచునా** - సు = మంచి; పుత్రున్ = కుమారుని; కాన్ = అగునట్లు; ఆత్మన్ = మనసున; తలతు = అనుకొనెదను; అనుచున్ = అంటూ; ఆ = ఆ; రాజు = (అంగ) రాజు; **బహుదుఃఖితాత్ముఁడగుచు** - బహు = మిక్కిలి; దుఃఖిత = దుఃఖపడుతున్న; ఆత్ముడు = మనసుకలవాడు; అగుచున్ = అవుతూ.

4-407-| తగు = చక్కటి; **సుమహైశ్వర్యోదయమగు** - సు = మంచి; మహా = గొప్ప; ఐశ్వర్య = సంపదలు; ఉదయము = కలిగెడిది; అగు = అయిన; **గృహమునుబ్రజల** - గృహమునున్ = ఇంటిని; ప్రజలన్ = జనులను; **నిద్రనందిన** - నిద్రన్ = నిద్ర; అందిన = పొయిన; భార్యన్ = భార్యను; దిగవిడిచి = వదలిపేసి; **యెక్కడేనిని** - ఎక్కడేనిని = ఎక్కడకో; **జగతీశుఁడు** - జగతీశుడు = రాజు {జగతీశుడు - జగతి (భూమి)కిన్ ఈశుడు (ప్రభువు), రాజు}; చనె = వెళ్ళిపోయెను; నిశీథి = రాత్రి; **సమయమునందున్** - సమయమున్ = వేళ; అందున్ = లో.

4-408-| **అంతఁదద్వృత్తాంతబంతయు** - అంతన్ = అంతట; తత్ = ఆ; వృత్తాంతంబు = విషయము; అంతయున్ = అంతా; **సుహృద్బాంధవ** - సుహృత్ = స్నేహితులు; బాంధవ = బంధువులు; **పురోహితామాత్య** - పురోహిత = పురోహితులు; అమాత్య = అమాత్యులు; **ప్రభృతులయిన** - ప్రభృతులు = మొదలగువారు; అయిన = అయిన; **ప్రజలెఱిఁగి** - ప్రజలు = ప్రజలు; ఎఱిగి = తెలిసి; దుఃఖించుచున్న = దుఃఖిస్తున్న; **సమయంబున** - సమయంబునన్ = సమయములో; **భూమియందెల్ల** - భూమి = భూమి; అందున్ = అందు; ఎల్లన్ = అన్ని; **యెడలఁదదన్వేషణంబాచరించి** - ఎడలన్ = పక్కలను; తత్ = అతని కొరకు; అన్వేషణంబు = వెదకుట; ఆచరించి = చేసి; **గూఢుండయిన** - గూఢుండు = దాగియుండెడివాడు; అయిన = అయిన; **పరమపురుషునింగానలేని** - పరమపురుషునిన్ = నారాయణుని {పరమపురుషుడు - పరమము (అతీతమున) యైన పురుషుడు , విష్ణువు}; కానలేని = దర్శించలేని; **కుయోగి** - కు = చెడ్డవాడైన; యోగి = యోగి; **చందంబుననా** - చందంబునన్ = వలె; **రాజుంబొడగానలేక** - రాజున్ = రాజును; పొడ = జాడ; కాన = చూడ; లేక = లేక; **విఫలోద్యోగులయి** - విఫల = నిష్ఫలమైన; ఉద్యోగులు = ప్రయత్నముచేసినవారు; అయి = అయ్యి; మగిడి = వెనుదిరిగి; **పురంబునకు** - పురంబున్ = నగరమున; కున్ = కు; వచ్చిరి = వచ్చిరి; **తదనంతరంబ** - తదనంతరంబ = తరువాత.

4-409-| **సమధిక** - సమ = మిక్కిలి; అధిక = అధికమైన; **బ్రహ్మనిష్ఠాతిగరిష్ఠులౌ** - బ్రహ్మనిష్ఠా = వేదధర్మవర్తనయెడల నిష్ఠకలవారు; అతి = మిక్కిలి; గరిష్ఠులు = గొప్పవారు; ఔ = అయిన; **భృగ్వాదిమౌనీంద్రబృందమపుడు** - భృగువు = భృగువు; ఆది = మొదలగు; మౌని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠుల; బృందము = సమూహము; అపుడున్ = అప్పుడు; **లోకావనైకావలోకనోత్సుకులైన** - లోక = లోకములను; అవన = రక్షించుటే; ఏక = ముఖ్యమైనదిగ; అవలోకన = చూచెడి; ఉత్సుకులు = ఉత్సాహముకలవారు; ఐన = అయిన; జనులు = వారు; **స్వరక్షకజనవిభుండు** - స్వ = తమ; రక్షక = రక్షించెడి; జన = వాడైన; విభుండు = ప్రభువు; **లేమిఁబశుప్రాయులై** - లేమిన్ = లేకపోవుటచే; పశు = పశువులతో; ప్రాయులు = సమానమైనవారు; ఐ = అయ్యి; **మెలంగుటఁగని** - మెలంగుటన్ = తిరుగుటను; కని = చూసి; **యంత** - అంత = అంతట; **వేనునిమాత** - వేనుని = వేనుడి యొక్క; మాతన్ = తల్లి; **యగు** - అగు = అయిన; సునీథ = సునీథ; **యనుమతినఖిల** - అనుమతిన్ = అనుమతితో; అఖిల = సమస్తమైన; **ప్రజావళికప్రియుండైననవ్వేనుఁబట్టాబిషిక్తుఁజేసిరంతట** - ప్రజా = ప్రజల; ఆవళి = సమూహమున; కిన్ = కిని; అప్రియుండు = అయిష్టుడు; ఐన = అయిన; ఆ = ఆ; వేనున్ = వేనుని; పట్టాభిషిక్తున్ = పట్టాభిషేకుని {పట్టాభిషేకము - రాజ్యాధికారము స్వీకరించు సమయమున చేసెడి

పట్టము కట్టుట అభిషేకము మొదలైన కర్మములు, రాజ్యాధికారదత్తము}; చేసిరి = చేసిరి; అంతట = అంతట; = మహితోగ్రశాసనుఁడగు - మహిత = గొప్ప; ఉగ్ర = భయంకరముగ; శాసనుండు = శిక్షించెడివాడు; అగు = అయిన; వేనుఁబట్టంబుగట్టుట - వేనున్ = వేనునికి; పట్టంబు = రాజ్యపాలనకు పట్టము; కట్టుట = కట్టుట; విని = విని; సమస్త = సమస్తమైన; తస్కరులు = దొంగలు; సర్పభీతిచేఁదలఁగు - సర్ప = పాము యందలి; భీతి = భయము; చేన్ = చేత; తలగు = తొలగిపోవు; మూషికములకైవడినడఁగిరి - మూషికముల = ఎలుకల; కైవడిన్ = విధముగ; అడగిరి = అణగియుండిరి; గహనములను = అడవులలో.

4-410-| అంతనతండు - అంతన్ = అంతట; అతండు = అతడు.

4-411-| పరువడినష్టలోకపరిపాలకముఖ్యవిభూతియుక్తుఁడై - పరువడి = ఆపైన; నష్ట = ఓడింపబడిన; లోకపరిపాలక = లోకపాలకులు; ముఖ్య = మొదలగువారి; విభూతిన్ = వైభవము; యుక్తుడు = కలిగినవాడు; ఐ = అయ్యి; పరఁగి - పరగి = ప్రసిద్ధుడై; నృపాసనంబున - నృపా = నరులను పాలించెడి; ఆసనమునన్ = పదమున; విభాసితుఁడౌట - విభాసితుడు = విలసిల్లుచున్నవాడు; ఔటన్ = అగుటచేత; స్వభావసిద్ధమై - స్వభావసిద్ధము = స్వభావమును అనుసరించినది; ఐ = అయ్యి; వఱలు = అతిశయించెడి; మహావలేపమున - మహా = గొప్ప; అవలేపనమునన్ = గర్వముతో; వారక = బెదురులేక; సంతతమాననీయ - సంతత = ఎల్లప్పుడు; మాననీయ = మన్నింపదగిన; సత్పురుషులనెల్లనెందుఁ బరిభూతులఁజేయుచునుండె - సత్ = మంచి; పురుషులన్ = పురుషులను; ఎల్లన్ = అందరిని; ఎందున్ = అన్నిచోట్ల; పరిభూతులన్ = అవమానములు; చేయుచున్ = చేస్తూ; నిచ్చలున్ - ఉండె = ఉండెను.

4-412-| మఱియునతండు - మఱియున్ = ఇంకను; అతండు = అతడు; భూగగనమార్గములందొకవేళనొక్కఁడే - భూ = నేలపైన; గగన = ఆకాశములో; మార్గములన్ = దారుల; అందు = లో; ఒకవేళ = ఒక్కోసారి; ఒక్కడే = ఒక్కడే; యరదమునెక్కి - అరదము = రథమును; ఎక్కి = ఎక్కి; క్రుమ్మరు = తిరిగును; నిరంకుశవృత్తిఁజరించు - నిరంకుశ = హద్దులులేని {నిరంకుశ - అంకుశములేని (ఏనుగువలె), హద్దులులేని}; వృత్తిన్ = నడవడికతో; చరించున్ = తిరుగును; మత్తసింధురవిభు - మత్త = మదించిన; సింధుర = ఏనుగుల; విభు = రాజు; పోల్కి - పోల్కి = వలె; సత్పురుషదూషితవర్తననొప్పుచున్ - సత్ = మంచి; పురుష = వారిచే; దూషిత = నిందింపబడెడి; వర్తన = ప్రవర్తన; ఒప్పచున్ = కలుగునట్లు; నిరంతర = ఎడతెగని; సుజనాపరాధకృతితత్పరమానసుఁడై - సు = మంచి; జనా = వారియెడల; అపరాధ = అపరాధము; కృతి = చేయుటయందు; తత్పర = లగ్నమైన; మానసుండు = బుద్ధికలవాడు; ఐ = అయ్యి; క్రమంబునన్ = ఆవిధముగ.

4-413-| దివ్యులు = దేవతలు; వెఱఁగందఁగఁబృథ్వీ - వెఱగంద = ఆశ్చర్యపోవునట్లు; పృథ్వీ = భూమి; వ్యోమములగల - వ్యోమములు = ఆకాశములు; అగల = పగిలిపోవునట్లు; భేరి = దండోరా; వ్రేయించెనయష్టవ్యమదాతవ్యమహోతవ్యంవిప్రా - వ్రేయించెన్ = వేయించెను; అ = వద్దు; ఇష్టవ్యము = యజ్ఞములుచేయుట; అ = వద్దు; దాతవ్యము = దానములుచేయుట;

అ = వద్దు; హోతవ్యం = హోమములుచేయుట; విప్రః = బ్రాహ్మణులారా; = **యనుచునుదాత్తధ్వనులన్** - అనుచున్ = అంటూ; ఉదాత్త = పెద్దపెద్ద; ధ్వనులన్ = ధ్వనులతో.

4-414-| అని = అని; **యిట్టులు** - ఇట్టులు = ఈవిధముగ; **భేరీరవమునఁజేసి** - భేరీరవము = శాసనము దండోరావేయుట; చేసి = వలన; సమస్త = సమస్తమైన; ధర్మములు = వేదధర్మములు; వారింపన్ = నిరోధించగా; **మునులవినీతుండగు** - మునులు = మునులు; అవినీతుండు = అణకువలేనివాడు; అగు = అయిన; వేనుని = వేనుని యొక్క; దుశ్చరితంబు = చెడునడవడిక; **జనమనోభయమగుటన్** - జన = ప్రజల; మనస్ = మనసులలో; భయము = భయము; అగుటన్ = కలుగుటను.

4-415-| కని = చూసి; **కృపాయత్తులగుచునిట్లనిరి** - కృప = దయ; ఆయత్తులు = కలిగినవారు; అగుచున్ = అవుతూ; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; **యిట్టి** - ఇట్టి = ఇటువంటి; **రాజచోరభయంబులీ** - రాజ = రాజువలన; చోర = దొంగలవలన; భయంబున్ = భయములు; ఈ = ఈ; భూజనులను = ప్రజలను; బలసి = అతిశయించి; **యిరువంకలను** - ఇరు = రెండు (2); వంకలను = పక్కలను; బాధ = బాధ; **పఱుపఁజొచ్చె** - పఱుపన్ = పెట్టుట; చొచ్చెన్ = మొదలెట్టెను; **దారువందుల** - దారువు = కట్టె; అందులన్ = లో; వహ్ని = నిప్పు; **చందమునఁబెలుచ** - చందంబునన్ = వలె; పెలుచన్ = పీడిస్తూ.

4-416-| **అరయనరాజకంబగు** - అరయన్ = చూడగ; అరాజకంబు = రాజులేకపోవుటవలన; అగు = కలుగు; **మహాభయముందొలఁగింపఁగోరి** - మహా = గొప్ప; భయమున్ = భయమును; తొలగింపన్ = పోగొట్టుటను; కోరి = కోసము; **యిట్లెఱుఁగక** - ఇట్లు = ఈవిధముగ; ఎఱుగక = తెలియక; **యీాయనర్హుని** - ఈ = ఈ; అనర్హుని = యోగ్యతలేనివానిని; **మహీపతిఁజేసిన** - మహీపతిన్ = రాజుగా {మహీపతి - మహి (భూమి)కి పతి , రాజు}; చేసిన = చేసిన; **యట్టి** - అట్టి = అటువంటి; **దోషముంబరువడిఁజెందె** - దోషమున్ = దోషము; పరువడి = వెంటనే; చెందెన్ = తగిలినది; **దుగ్ధరసపానమునంబరివృద్ధినొందునయ్యురగముభీతి** - దుగ్ధ = పాలను; రస = రుచిగ; పానమునన్ = తాగుటచే; పరివృద్ధి = బాగాపెరుగుట; ఒందు = పొందెడి; ఆ = ఆ; ఉరగము = పాములవలని; భీతి = భయము; **పోషకునినొందినరీతిననర్థహేతువై** - పోషకునిన్ = పోషించినవానిని; ఒందిన = పొందిన; రీతి = విధముగ; అనర్థ = ఆపదలకు; హేతువు = కారణము; ఐ = అయ్యి.

4-417-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

4-418-| మునుకొని = పూని; **సునీథగర్భంబున** - సునీథ = సునీథ యొక్క; గర్భంబునన్ = కడుపున; జనియించియు = పుట్టినప్పటికిని; స్వభావమున = స్వభావముచేత; **దుర్జనుఁడై** - దుర్జనుడు = దుష్టుడు; ఐ = అయ్యి; **యెనయఁబ్రజాపాలనమునకునుబాల్పడి** - ఎనయన్ = తెగబడి; ప్రజా = ప్రజలను; పాలనమునన్ = పాలించుట; కును =

కు; పాల్పడి = పూనుకొని; ప్రజలమన్నిగొనఁజొచ్చెఁగదే - ప్రజలన్ = ప్రజలను; మన్నిగొనన్ = బలితీసుకొనుట; చొచ్చెన్ = చేస్తుండెను; కదే = కదా.

4-419-| అదిగాననీ - అదిగానన్ = అందుచేత; వేనుండు = వేనుడు; పూర్వంబున - పూర్వంబునన్ = ఇంతకుముందు; జ్ఞానసంపన్నులచేత - జ్ఞాన = జ్ఞానము అనెడి ; సంపన్నుల = సంపదకలవారి; చేతన్ = చేత; రాజుగాఁజేయంబడియెఁగావుననిట్టివాని - రాజ = రాజు; కాన్ = అగునట్లు; చేయంబడియె = చేయబడెను; కావునన్ = అందుచేత; ఇట్టి = ఇటువంటి; వానిన్ = వానిని; మనమందఱమునుగూడి - మనము = మనము; అందఱమున్ = అందరము; కూడి = కలిసి; ప్రార్థింతము = ప్రార్థించెదము; లోకరక్షణార్థంబగుటఁదద్దోషంబు - లోక = లోకమును; రక్షణ = కాపాడుట; అర్థంబున్ = కోసము; అగుటన్ = అయియుండుటచే; తత్ = దాని; దోషంబున్ = పాపము; మనల - మనలన్ = మనల్ని; స్పృశింపదు = అంటదు; సమీచీనోక్తులంజేసి - సమీచీన = తగిన; ఉక్తులన్ = మాటలు; చేసి = వలన; వీనిననునయింప - వీనిన్ = ఇతనిని; అనునయింప = నచ్చచెప్పగ; వాని - వానిన్ = వాటిని; గ్రహింపకుండెనేని = గ్రహించకపోతే; మున్న = ముందే; లోకధిక్కారాగ్నిసందగ్ధుండగు - లోక = లోకమును; దిక్కార = దిక్కరించుట యనెడి; అగ్నిన్ = నిప్పులో; సందగ్ధుడు = బాగాకాలిపోయినవాడు; అగు = అయిన; వీని - వీనిన్ = వీని; మన = మనయొక్క; తేజోమహాగ్నిచేత - తేజస్ = తేజస్సు అనెడి; మహా = గొప్ప; అగ్నిన్ = అగ్ని; చేతన్ = చే; భస్మీభూతుంజేయుదమని - భస్మీభూతున్ = భస్మమైపోయినవానిగ; చేయుదము = చేద్దాము; అని = అని; యాలోచించి - ఆలోచించి = అనుకొని; గూఢమన్యులగుచు - గూఢ = మరుగుపరచిన; మన్యులు = క్రోధముకలవారు; అగుచున్ = అవుతూ; వేనునింగదియంజని - వేనునిన్ = వేనుడిని; కదియన్ = దగ్గరకు; చని = చేరి; యతనికిట్లనిరి - అతని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-420-| నరపాలక = రాజ {నరపాలక - నరులను పాలించువాడ, రాజు}; నీకాయువు - నీకున్ = నీకు; ఆయువున్ = ఆయుష్షు; సిరియును = సంపద; బలమును = శక్తి; యశంబుఁజేకఱు - యశంబున్ = కీర్తి; చేకుఱున్ = సమకూరును; వృద్ధింబొరయుదుగాకనుచు - వృద్ధిన్ = అభివృద్ధిని; పొరయుదుగాక = పొందెదవుగాక; అనుచున్ = అంటూ; మనోహరముగనాశీర్వదించి - మనోహరముగన్ = మనసుదోచెడిపలుకులతో; ఆశీర్వదించి = ఆశీర్వదించి; యతివినయమునన్ - అతి = మిక్కిలి; వినయమునన్ = వినయముతో.

4-421-| ఇట్లనిరి - ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నరులకు ఇంద్రుడు (ప్రభువు), రాజు}; యేమొక్కటి - యేము = మేము; ఒక్కటి = ఒకటి; విన్నవించెదమవధరింపుము - విన్నవించెదము = మనవిచేసెదము; అవధరింపుము = వినుము; పురుషులకు - పురుషుల్ = పురుషులు; కున్ = కు; వాఙ్మనఃకాయవృత్తులవలననాచరించు - వాక్ = మాటలు; మనస్ = మనస్సు; కాయన్ = శారీరక; వృత్తుల = కర్మల; వలనన్ = అందు; ఆచరించు = ఆచరించెడి; ధర్మంబు = ధర్మము; సమస్త = సమస్తమైన; లోకంబులను = లోకములను; విశోకంబులంజేయునసంగులయిన - విశోకంబులన్ = దుఃఖములులేనివిగ; చేయున్ = చేయును; అసంగులు = నిష్కాములు; అయిన = అయిన; వారికి -

వారు = వారు; కిన్ = కి; **మోక్షంబునిచ్చును** - మోక్షంబున్ = మోక్షమును; ఇచ్చును = ఇచ్చును; అట్టి = అటువంటి; ధర్మంబు = ధర్మము; **ప్రజలకు** - ప్రజల్ = ప్రజల; కున్ = కి; **క్షేమకారణంబుగావున** - క్షేమ = క్షేమములుకలుగుటకు; కారణంబున్ = కారణము; కావునన్ = కనుక; నీ = నీ; **యందుఁజెడకుండుంగాక** - అందున్ = ఎడల; చెడకుండుగాక = తప్పకుండుగాక; **యని** - అని = అని; పలికి = చెప్పి; **మఱియు** - మఱియున్ = ఇంకా; ధర్మంబు = ధర్మము; **నాశంబునొందినసైశ్వర్యంబుచే** - నాశంబున్ = నాశనము; ఒందిన = పొందినచో; ఐశ్వర్యంబు = సంపదలు; చే = వలన; రాజు = రాజు; **విడువంబడునని** - విడువంబడును = దూరముచేయబడును; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియునిట్లనిరి** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; **దుష్టచిత్తులగునమాత్యులవలనను దస్కరులవలననుబ్రజలు** - దుష్ట = చెడ్డ; చిత్తులు = మనస్సుకలవారు; అగు = అయిన; అమాత్యుల = మంత్రులు; వలనను = మూలముగను; తస్కరులు = దొంగలు; వలనను = మూలముగను; ప్రజలు = జనులు; **నాశంబునొందకుండ** - నాశంబున్ = నష్టమును; ఒందకుండ = చెందకుండగ; **రక్షించుచు** - రక్షించుచున్ = కాపాడుతూ; యథాన్యాయంబుగ = న్యాయానుసారముగ; **వారలచేఁగరంబుగొనుచునుండు** - వారల = వారి; చేన్ = నుండి; కరంబు = పన్నులు; కొనుచున్ = తీసుకొంటు; ఉండు = ఉండును; **మహీపతి** - మహీపతిన్ = రాజు; **యిహపరసౌఖ్యంబులనందును** - ఇహ = ఈలోకము; పర = పైలోకముల; సౌఖ్యంబులన్ = సౌఖ్యములను; అందును = పొందును; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **యెవ్వని** - ఎవ్వని = ఎవని; **రాష్ట్రంబుననేపురంబున** - రాష్ట్రంబునన్ = దేశమున; ఏ = ఏ; పురంబునన్ = నగరములో; **యజ్ఞేశ్వరుండయిన** - యజ్ఞేశ్వరుండు = యజ్ఞములకు ప్రభువు; అయిన = అయిన; పురుషోత్తముండు = విష్ణువు; **నిజవర్ణాశ్రమోచితంబయిన** - నిజ = తమ; వర్ణ = వర్ణము {వర్ణములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర అనెడి చాతుర్వర్ణములు}; ఆశ్రమ = ఆశ్రమములలో {ఆశ్రమములు - 1బ్రహ్మచర్యము 2గార్హస్తము 3వానప్రస్తము 4సన్యాసము అనెడి చతురాశ్రమములు}; ఉచితంబున్ = తగినవి; అయిన = అయిన; **దర్మంబుగలవారిచేత** - ధర్మంబు = ధర్మము {ధర్మము - వేదధర్మము}; కల = కలిగిన; వారి = వారి; చేతన్ = చేత; **యజియింపంబడునట్టి** - యజియింపంబడున్ = యజ్ఞములు చేయబడునో; అట్టి = అటువంటి; **నిజశాసనవర్తి** - నిజ = సత్యమైన; శాసనవర్తి = శాసనములను నడిపించువాడు; **యగు** - అగు = అయిన; రాజు = రాజు; వలన = వలన; సర్వభూతభావనుండును = హరియును {సర్వభూతభావనుడు - సమస్తమైన భూతముల (జీవుల)ను భావనుడు (భావించి సృష్టించువాడు) , విష్ణువు}; మహాభాగుండును = హరియును {మహాభాగుడు - గొప్ప భాగుడు (వైభవములు కలవాడు) , విష్ణువు}; **భగవంతుండునగు** - భగవంతుండును = హరియును {భగవంతుడు - సృష్టికి జన్మస్థానము (భగము) వంటివాడు , విష్ణువు}; అగు = అయిన; సర్వేశ్వరుండు = హరి {సర్వేశ్వరుడు - సర్వులకు ఈశ్వరుడు, విష్ణువు}; **సంతుష్టుండగును** - సంతుష్టుండు = తృప్తిచెందినవాడు; అగును = అగును; అట్టి = అటువంటి; **సకలజగదీశ్వరుండైన** - సకలజగదీశ్వరుండు = విష్ణుమూర్తి {సకలజగదీశ్వరుడు - సమస్తమైన జగత్తులకు ఈశ్వరుడు, విష్ణువు}; ఐన = అయిన; సర్వేశ్వరుండు = విష్ణుమూర్తి; సంతోషించిన = సంతోషిస్తే; **రాష్ట్రాధిపతికి** - రాష్ట్రాధిపతి = రాజు {రాష్ట్రాధిపతి - రాష్ట్రము (దేశము , దేహము)నకు అధిపతి}; కిన్ = కి; **సర్వసౌఖ్యంబులుఁబ్రాపించు** - సర్వ = సమస్తమైన; సౌఖ్యంబులున్ = సౌఖ్యములు; ప్రాపించున్ = లభించును; **లోకపాలకులగువారు** - లోక = లోకములను; పాలకులు =

పాలించెడివారు; అగు = అయిన; వారు = వారు; **సర్వేశ్వరునికొఱకు** - సర్వేశ్వరుని = విష్ణుమూర్తి; కొఱకున్ = కోసము; **బలిప్రదానంబులు** - బలి = బలులు; ప్రదానంబులు = ఇచ్చుటలు; చేయుదురు = చేసెదరు; **సమస్తలోకదేవతాయజ్ఞాది సంగ్రహుండును** - సమస్త = సమస్తమైన; లోక = లోకములను; దేవతా = దేవతలను; యజ్ఞ = యజ్ఞములను; సంగ్రహుండును = గ్రహించువాడు; **వేదమయుండును** - వేద = వేదములందు; మయుండును = నిండియుండవాడు; **ద్రవ్యమయుండునుదపోమయుండునగు** - ద్రవ్య = పదార్థములందు; మయుండును = నిండియుండవాడు; తపస్ = తపస్సునందు; మయుండును = నిండియుండవాడు; అగు = అయిన; నారాయణుని = హరి యొక్క; **విచిత్రంబులైన** - విచిత్రంబులు = ఆశ్చర్యకరములైన; ఐన = అయిన; **యజ్ఞంబులచేత** - యజ్ఞంబులన్ = యాగములచే; **యజనంబుచేసిన** - యజనంబు = ఆరాధనము; చేసిన = చేసినచో; **నీకునభయంబగు** - నీకు = నీకు; అభయంబున్ = భయములేకుండుట; అగున్ = జరుగును; **మోక్షంబునుంగలుగుంగావున** - మోక్షంబున్ = ముక్తికూడ; కలుగున్ = కలుగును; కావునన్ = అందుచేత; **నీరాజ్యంబున** - నీ = నీ యొక్క; రాజ్యంబునన్ = రాజ్యములో; మఖంబులు = యజ్ఞములను; చేయుమని = చేయమని; **యాజ్ఞాపింపుము** - ఆజ్ఞాపింపుము = ఆజ్ఞను యిమ్ము ; నీ = నీ యొక్క; **దేశంబునఁజేయంబడిన** - దేశంబునన్ = దేశములో; చేయంబడిన = చేయబడిన; **యజ్ఞంబులచేత** - యజ్ఞంబులన్ = యజ్ఞముల; చేతన్ = చేత; **హరికళాయుక్తంబులగుదేవగణంబులు** - హరి = విష్ణుమూర్తి; కళా = అంశలుతో; యుక్తంబులు = కూడినవి; అగు = అయిన; దేవ = దేవతల; గణంబులున్ = సమూహములు; **స్విష్టంబులై** - స = చక్కగా; ఇష్టంబులు = ప్రీతిచెందినవి; ఐ = అయ్యి; **తుష్టంబులగుచు** - తుష్టంబులు = సంతృప్తిచెందినవి; అగుచున్ = అవుతూ; **భవదీయవాంఛితార్థంబుల నిత్తురుగావున** - భవదీయ = నీ యొక్క; వాంఛిత = కోరిన; అర్థంబులన్ = సంపదలను; ఇత్తురు = ఇచ్చెదరు; కావునన్ = అందుచేత; **దేవతాతిరస్కారంబు** - దేవతా = దేవతలను; తిరస్కారంబున్ = తిరస్కరించుట; **నీకు** - నీకున్ = నీకు; **యుక్తంబుగాదు** - యుక్తంబున్ = ఉచితమైనది; కాదు = కాదు; **వేదచోదితంబులగు** - వేద = వేదములచే; చోదితంబులు = నడపబడునవి; అగు = అయిన; **ధర్మంబులందాసక్తుండవుగమ్మనిన** - ధర్మంబుల = ధర్మముల; అందున్ = ఎడ; ఆసక్తుండవు = ఆసక్తికలవాడవు; కమ్ము = అగుము; అనిన = అనగా; **వేనుండిట్లనియె** - వేనుండు = వేనుడు; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-422-| **మునులార** - మునులారా = మునులూ; **మీరలిప్పుడు** - మీరలు = మీరు; ఇప్పుడు = ఇప్పుడు; **ననునీగతిఁబడుచుఁదనమునంబలికితిరైననునది** - ననున్ = నన్ను; ఈ = ఈ; గతిన్ = విధముగ; పడుచుదనము = చాలానేర్పుగా, అతితెలివితో; పలికితిరి = చెప్పినారు; ఐనను = అయినప్పటికిని; అది = అది; **యధర్మమందులనెనయఁగ** - అధర్మము = ధర్మవిరుద్ధము; అందులన్ = వానిలో; ఎనయంగన్ = ఎంచగా; **ధర్మమనఁగలదె** - ధర్మము = ధర్మము; అనన్ = అన్నది; కలదె = ఉన్నదా ఏమి, లేదు; **యెచ్చటనైనన్** - ఎచ్చటైనను = ఎక్కడైనను.

4-423-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

4-424-| ఎనయఁగ - ఎనయగన్ = తరచి చూసిన; జారకామిని - జార = వ్యభిచారియైన; కామిని = స్త్రీ; నిజేశుని - నిజ = స్వంత; ఈశుని = భర్తని; మ్రుచ్చిలి = మోసముచేసి; జారపూరుషుందనపతిఁగాఁదలంచుగతిఁదద్దయు - జారపురుషున్ = విటుని; తన = తన యొక్క; పతి = ఏలిక; కాన్ = అగునట్లు; తలంచు = అనుకొనెడి; గతిన్ = విధముగ; తద్దయున్ = మిక్కిలి; మూఢమనస్కులై - మూఢ = అవివేకపు, మూర్ఖపు; మనస్కులు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; తనర్చిన = అతిశయించిన; నరపాలరూపము - నరపాల = రాజు యొక్క {నరపాలుడు - నరులను పాలించువాడు, రాజు}; రూపము = స్వరూపమును; ధరించిన = తాల్చిన; యీశ్వరునన్నెఱుంగకన్యుని - ఈశ్వరున్ = భగవంతుని; నన్నున్ = నన్ను; ఎఱుంగక = తెలిసికొనలేక; అన్యుని = ఇతరమైన వానిని; భజియింప - భజియింపన్ = ఆరాధించినచో; మీరిహపరోన్నతసౌఖ్యములందరెన్నఁడున్ - మీరు = మీరు; ఇహ = ఈలోకపు; పర = పరలోకపు; ఉన్నత = గొప్ప; సౌఖ్యములన్ = సౌఖ్యములను; అందరు = పొందరు; ఎన్నడున్ = ఎప్పుడు.

4-425-| అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను; యజ్ఞపురుషుండననెవ్వండెవ్వని - యజ్ఞపురుషుండు = యజ్ఞపురుషుడు; అనన్ = అంటే; ఎవ్వండు = ఎవడు; ఎవ్వనిన్ = ఎవని; యందు - అందు = ఎడల; మీకు - మీకున్ = మీకు; భక్తిస్నేహంబులుదయించె - భక్తి = భక్తి; స్నేహంబులు = ప్రేమలు; ఉదయించెన్ = కలిగినవి; భర్తృస్నేహవిదూరలైన - భర్తృ = భర్త యొక్క; స్నేహ = ప్రేమ నుండి; విదూరలు = బాగాదూరమైనవారు; ఐన = అయిన; కుయోషిద్గణంబులు - కు = చెడ్డ; యోషిత్ = స్త్రీ; గణంబులున్ = సమూహములు; జారునందుఁజేయు - జారున్ = విటుని; అందున్ = ఎడల; చేయు = చేసెడి; భక్తి = భక్తి; చందంబునఁబలికెదరు - చందంబునన్ = వలె; పలికెదరు = మాట్లాడెదరు; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

4-426-| హరి = విష్ణుమూర్తి {హరి – ప్రళయకాలమున సర్వము తన గర్భమున హరించుకొనువాడు, విష్ణువు}; హర = శివుడు {హర - లయమునకు అధిపతి, శివుడు}; హిరణ్యగర్భ = బ్రహ్మదేవుడు {హిరణ్యగర్భుడు - బంగారుగర్భమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; స్వరధీశ్వర = ఇంద్రుడు {స్వరధీశ్వరుడు - స్వరమునకు అధిపతి, ఇంద్రుడు}; వహ్ని = అగ్నిదేవుడు {వహ్ని - హవిస్సులను వహించువాడు, అగ్నిదేవుడు}; శమన = యముడు {శమనుడు – సర్వేంద్రియముల వర్తనను శమింప జేయువాడు, యముడు}; జలధిపతి = వరుణుడు {జలధిపతి - జలధి (సముద్రము)నకు అధిపతి, వరుణుడు}; మరున్నరవాహన - మరుత్ = వాయుదేవుడు {మరుతి - మారుతము (వాయువునకు) అధిపతి, వాయుదేవుడు}; నరవాహన = నిర్చతి, కుబేరుడు {నరవాహనుడు - నరుని వాహనముగ కలవాడు, నిర్చతి, కుబేరుడు}; శశి = చంద్రుడు {శశి - శశ (కుందేలు) గుర్తుగలవాడు, చంద్రుడు}; భూ = భూదేవి {భూమి – భరించునది}; రవి = సూర్యుడు {రవి - కిరణములు కలవాడు, సూర్యుడు}; సురముఖ్యులు - సుర = దేవతా {సుర – సురాపానము చేయువారు, దేవతలు}; ముఖ్యులు = ప్రముఖులు; నృపశరీర సూచకులగుటన్ - నృప = రాజు యొక్క; శరీర = శరీరమునందు; సూచకులు = తెలియబడువారు; అగుటన్ = అగుటను.

4-427-| పరికించినను - పరికించి = విచారించుకొని; ననున్ = నన్ను; భజింపుఁడు - భజింపుడు = ఆరాధించండి; ధరణీశుఁడు - ధరణీశుడు = రాజు {ధరణీశుడు - ధరణి (భూమి)కి ఈశుడు, రాజు}; సర్వదేవతామయుఁడగు - సర్వ =

సమస్తమైన; దేవతా = దేవతలతో; మయుడు = నిండినవాడు; అగు = అయిన; **మత్సరముడుగుఁడు** - మత్సర = మాత్సర్యము; ఉడుగుడు = మానుడు; **నాకంటెనుబురుషుఁడు** - నాకు = నాకు; కంటెన్ = కంటెను; పురుషుడు = సమర్థుడు; **మఱియెవ్వఁడగ్రపూజార్హుఁడిలన్** - మఱి = ఇంక; ఎవ్వడు = ఎవడు; అగ్ర = ముఖ్యమైన; పూజా = ఆరాధనకి; అర్హుడు = అర్హతకలవాడు; ఇలన్ = భూమిపైన.

4-428-| అదిగాన = అందుచేత; మీరు = మీరు; **నాయందు** - నా = నా; అందున్ = ఎడల; **బలివిధానంబులు** - బలి = బలులు; విధానంబులు = విధానములు; చేయుండు = చేయండి; అని = అని; **పాపకర్ముండునసత్ప్రవర్తకుండు** - పాప = పాపపు; కర్ముండున్ = పనులుచేయువాడు; అసత్ = చెడ్డ; ప్రవర్తకుండున్ = నడవడికకలవాడు; **నష్టమంగళుండు** - నష్ట = నాశనమైన; మంగళుండున్ = శుభములు కలవాడు; **విపరీతజ్ఞానుండునగు** - విపరీత = వ్యతిరిక్త; జ్ఞానుండున్ = జ్ఞానము కలవాడు; అగు = అయిన; వేనుండు = వేనుడు; **పండితమానియగుచుంబలికి** - పండితమాని = తెలిసినవాడిని యని యనుకొనెడివాడు; అగుచున్ = అవుతూ; పలికి = పలికి; **మునులవచనంబులు** - మునుల = మునుల యొక్క; వచనంబులు = మాటలు; నిరాకరించి = తిరస్కరించి; **యూరకున్ననమ్మునులు** - ఊరకున్నన్ = ఊరకుండగా; ఆ = ఆ; మునులు = మునులు; **భగ్నమనోరథులై** - భగ్న = విఫలమైన; మనోరథులు = కోరికకలవారు; ఐ = అయ్యి; **తమలోనిట్లనిరి** - తమలోన్ = తమలోతాము; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; ఈ = ఈ; **దారుణకర్ముండయిన** - దారుణ = క్రూరమైన; కర్ముండున్ = పనులుచేయువాడు; అయిన = అయిన; పాతకుండు = పాపి; **హతుండగుంగాక** - హతుండు = మరణించినవాడు; అగుంగాక = అయిపోవుగాక; **వీఁడు** - వీడు = ఇతడు; జీవించెనేని = బతికిఉంటే; **వీనిచేతన్** - వీని = ఇతని; చేతన్ = చేత; ఈ = ఈ; జగంబులు = లోకములు; **భస్మంబులుగాఁగలవు** - భస్మంబులు = కాలిబూడిదైపోయినవి; కాగలవు = అయిపోగలవు; ఇది = ఇది; నిశ్చితంబు = తప్పకజరుగును; **దుర్వృత్తుండగు** - దుర్ = చెడ్డ; వృత్తుండు = నడవడికకలవాడు; అగు = అయిన; వీడు = ఇతను; **మహారాజసింహాసనంబునకర్హుండుగాఁడు** - మహారాజ = మహారాజు యొక్క; సింహాసనంబున = పదవి; కున్ = కి; అర్హుండు = తగినవాడు; కాడు = కాడు; **వీఁడు** - వీడు = ఇతడు; **మున్నునేసర్వేశ్వరుననుగ్రహంబుననిట్టి** - మున్నున్ = ఇంతకు ముందు ; ఏ = ఏ; పరమేశ్వరున్ = భగవంతుని; అనుగ్రహంబునన్ = అనుగ్రహమువలన; ఇట్టి = ఇటువంటి; **విభూతియుక్తుండయ్యెనట్టి** - విభూతిన్ = వైభవమును; యుక్తుండు = కూడినవాడు; అయ్యెన్ = అయ్యెనో; అట్టి = అటువంటి; యజ్ఞపతి = యజ్ఞములకు అధిపతి; **యైన** - ఐన = అయిన; శ్రీవిష్ణుని = విష్ణుమూర్తిని; **నిందించుచున్నవాఁడుగావున** - నిందించుచున్ = నిందిస్తూ; ఉన్నవాడు = ఉన్నాడు; కావునన్ = అందుచేత; **నిర్లజ్జుండైన** - నిర్లజ్జుండు = సిగ్గులేనివాడు; ఐన = అయిన; **హరినిందకుని** - హరి = విష్ణుమూర్తిని; నిందకుని = నిందించువానిని; **హననంబు** - హననంబున్ = చంపుట; **చేయవలయునని** - చేయవలయును = చేయవలెను; అని = అని; **మునులుద్యోగించి** - మునులు = మునులు; ఉద్యోగించి = సంకల్పించి; **యాత్మప్రకాశితంబైన** - ఆత్మ = తమ; ప్రకాశితంబున్ = వెలుగుతున్నది; ఐన = అయిన; **క్రోధంబునంజేసి** - క్రోధంబునన్ = రోషము; చేసి = వలన; **హుంకారమాత్రంబుననా** - హుంకార = హుం అనెడి శబ్దము; మాత్రంబునన్ = మాత్రముచేతనే; ఆ

= ఆ; **యీశ్వరనిందాహతుండగు** - ఈశ్వర = హరి; నిందా = నిందించుటచే; హతుండు = దెబ్బతిన్నవాడు; అగు = అయిన; **వేనునింబొలియించిరి** - వేనునిన్ = వేనుని; పొలియించిరి = సంహరించిరి; అంత = అంతట.

4-429-| అరసి = తెలిసికొని; సునీథయు = సునీథ; **శోకాతుర** - శోక = దుఃఖముచే; ఆతుర = చీకాకుపరచబడినది; **యై** - ఐ = అయ్యి; తన = తన యొక్క; **సుతుఁడుడనువుఁదొఱఁగినఁదదనంతరమునను** - సుతుడున్ = సుతుని; తనువున్ = దేహమును; తొఱగినన్ = విడిచిపోయిన; తదనంతరమునను = తరువాత; **యోగశక్తింబరువడి** - యోగశక్తిన్ = యోగశక్తితో; పరువడి = శీఘ్రమే; **నిజతనయుతనువుఁబరిపాలించెన్** - నిజ = తన యొక్క ; తనయున్ = పుత్రుని; తనువున్ = శరీరమును; పరిపాలించెన్ = కాపాడెను.

4-430-| **అంతనొక్కనాఁడు** - అంతన్ = అంతట; ఒక్క = ఒక; నాడు = దినమున.

4-431-| **మునివరేణ్యులు** - ముని = మునులలో; వరేణ్యులు = ఉత్తములు; **భక్తిదనర** - భక్తిన్ = భక్తి; తనర = అతిశయించగ; సరస్వతీ = సరస్వతీనదీ; **సలిలంబులనుగృతస్నానులగుచు** - సలిలంబులను = నీటిలో; కృత = చేసిన; స్నానులు = స్నానముకలవారు; అగుచున్ = అవతూ; మునుకొని = పూని; **తత్తీరముననగ్నిహోత్రముల్** - తత్ = దాని; తీరమునన్ = గట్టుపైన; అగ్నిహోత్రముల్ = అగ్నిహోత్రములు; విలసిల్ల = ఒప్పియుండగ; **నియతిఁగావించి** - నియతిన్ = నియమమును; కావించి = చేసికొని; **యచటఁదవిలి** - అచటన్ = అక్కడ; తవిలి = పూని; **సత్పురుషకథావినోదంబులు** - సత్ = మంచి; పురుష = పురుషుల; కథా = కథలనుసంకీర్తనచేసెడి; వినోదంబులు = ఉల్లాసములు; **సలుపుచునుండంగ** - సలుపుచుండగ = చేస్తుండగా; **సకలలోకభయదంబులగుమహోత్పాతముల్** - సకల = సమస్తమైన; లోక = లోకములకు; భయదంబులు = భయముగొల్పునవి; అగు = అయిన; మహా = గొప్ప; ఉత్పాతముల్ = దుశ్శకునములు; **దోఁచిన** - తోచినన్ = తోచగా; మసలి = కలతపడి; **లోకంబులమంగళములు** - లోకంబులు = లోకములు; అమంగళములు = అశుభములు.

4-431.1-| **వొరయకుండెడుఁగాకని** - ఒరయకండెడుగాక = కలుగకుండుగాక; అని = అని; **బుద్ధిలోనఁదలఁచుచుండఁగఁబెలుచనుదగ్రమగుచు** - బుద్ధి = మనసు; లోనన్ = లో; తలచుచుండగన్ = అనుకొంటుండగ; పెలుచన్ = మిక్కిలి; ఉదగ్రము = చెలరేగినవి; అగుచున్ = అవుతూ; = సర్వ = సకల; **దిశలనుబాంసువర్షంబుగురిసెఁదస్కరులు** - దిశలనున్ = దిక్కులందు; పాంసు = ధూళి; వర్షంబులు = వర్షములువలె; కురిసెన్ = కురిసెను; తస్కరులు = దొంగలు; **సర్వజనులవిత్తములుగొనిరి** - సర్వజనుల = అందరి; విత్తములున్ = ధనములను; కొనిరి = తీసుకుపోయిరి.

4-432-| ఇట్టి = ఇటువంటి; **లోకోపద్రవంబెఱింగి** - లోక = లోకములకు; ఉపద్రవంబున్ = కలిగిన ఆపదలు; ఎఱింగి = తెలిసి; **జననాథుండుపరతుండగుటంజేసి** - జననాథుండు = రాజు {జననాథుడు - జనులకు (ప్రజలకు) నాథుడు (ప్రభువు), రాజు}; ఉపరతుండు = మరణించినవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **జనపదంబులరాజకంబులై** - జనపదంబులు =

ఊర్లు; అరాజకంబులు = రాజులేనివి; ఐ = అయ్యి; యన్యోన్యహింసలనొందుచుండస్కరబాధితంబులగుచునుండుట - అన్యోన్య = వాటిలోయవి; హింసలన్ = హింసలను; ఒందుచున్ = పొందుతూ; తస్కరులు = దొంగల; బాధితంబులు = బాధలనుపొందినవారు; అగుచున్ = అవుతూ; ఉండగా = ఉండగా; యెఱింగియుఁదన్నివారణంబునకు - ఎఱింగియున్ = తెలిసి; తత్ = వానిని; నివారణంబున్ = నివారించుట; కున్ = కు; సమర్థులయ్యునుఁజోరాదిబాధలంగనుంగొనుచు - సమర్థులు = సమర్థతకలవారు; అయ్యునున్ = అయినప్పటికిని; చోర = దొంగతనము; ఆది = మొదలైన; బాధలన్ = బాధలను; కనుంగొనుచు = చూస్తూ; మునులు = మునులు; వారింపక = వారించకుండ; యుండిరి - ఉండిరి = ఉండిపోయారు; మఱియు - మఱియున్ = ఇంకను; సమదర్శనుండు = సమత్వదృష్టి కలవాడు; శాంతుండు = శాంతస్వభావము కలవాడు; మననశీలుండునగు - మననశీలుడున్ = వేదశాస్త్రములను మననముచేసికొనెడివాడు; అగు = అయిన; బ్రాహ్మణుండు = బ్రాహ్మణుడు; దీనులనుపేక్షించిననతని - దీనులన్ = దీనుల యెడ; ఉపేక్షించినన్ = ఉదాశీనత చూపినచో; అతని = అతని; తపంబు - తపంబున్ = తపస్సు; భిన్నభాండగతంబయిన - భిన్న = విరిగిన; భాండ = కుండలో; గతంబున్ = ఉన్నవి; అయిన = అయిన; క్షీరంబుచందంబున - క్షీరంబు = పాలు; చందంబునన్ = వలె; క్షయించుంగావుననంగవసుధాధీశవంశోద్భవులు - క్షయించున్ = నష్టపోవును; కావునన్ = అందుచేతను; అంగ = అంగ; వసుధాధీశ = రాజు యొక్క {వసుధాధీశుడు - వసుధ (భూమి)కి అధీశుడు (పతి) , రాజు}; వంశోద్భవులు = సంతానము {వంశోద్భవులు - వంశమున ఉద్భవులు (పుట్టినవారు) , సంతానము}; హరిపదాశ్రయులగుటంజేసియునమోఘు - హరి = నారాయణుని; పద = పాదములను; ఆశ్రయులు = ఆశ్రయించినవారు; అగుటన్ = అవుట; చేసియున్ = వలనను; అమోఘు = వ్యర్థముకాని, అమోఘమైన; సత్త్వనిష్ఠులగుటంజేసియు - సత్త్వ = శక్తి; నిష్ఠులు = శ్రద్ధగలవారు; అగుటన్ = అగుట; చేసియున్ = వలనను; వీరలవంశంబు - వీరల = వీరి; వంశంబు = వంశము; విచ్ఛిత్తినొందింపననర్హంబుగాన - విచ్ఛిత్తి = నాశనము; ఒందింపన్ = పొందించుట; అనర్హంబు = తగినదికాదు; కాన = కనుక; స్థాపనీయంబగునని - స్థాపనీయంబు = స్థాపించతగినది; అగున్ = అగును; అని = అని; నిశ్చయించి = నిశ్చయించి; మృతుండైన - మృతుండు = మరణించినవాడు; ఐన = అయిన; వేనుని - వేనునిన్ = వేనుని; కళేబరంబు - కళేబరంబున్ = శవము; డగ్గఱవచ్చి - డగ్గఱన్ = దగ్గరకి; వచ్చి = వచ్చి; తదూరు - తత్ = వాని; ఊరున్ = తొడను; మథనంబుగావింపనందు - మథనంబున్ = మథించుట; కావింపన్ = చేయగా; అందు = దానిలో.

4-433-| ఘనకాకకృష్ణసంకాశవర్ణుండును - ఘన = మిక్కలి; కాక = కాకి; కృష్ణ = నలుపుకి; సంకాశ = సమానమైన; వర్ణుండును = రంగుకలవాడు; హ్రస్వావయవుఁడు - హ్రస్వ = పొట్టి; అవయవుడు = అవయవములుకలవాడు; మహాహనుండు - మహా = పెద్ద; హనుండు = చెక్కిళ్ళుకలవాడు; హ్రస్వబాహుండును - హ్రస్వ = కురచ; బాహుండును = చేతులుకలవాడు; హ్రస్వపాదుండును - హ్రస్వ = కురచ; పాదుండును = కాళ్ళుకలవాడు; నిమ్ననాసాగ్రుండు - నిమ్న = తప్పటి, ఎత్తులేని; నాసాగ్రుండును = ముక్కుకలవాడు; నెఱయ - నెఱయన్ = నిండా; రక్త = ఎర్రని; నయనుండుఁదామ్రవర్ణశ్మశ్రుకేశుండునతి - నయనుండున్ = కన్నులుకలవాడు; తామ్ర = రాగి; వర్ణ = రంగుకల; శ్మశ్రు = మీసములు; కేశుండు = శిరోజములు కలవాడు; అతి = మిక్కిలి; దీనవదనుండునైన - దీన = దీనమైన; వదనుండును =

ముఖము కలవాడు; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **యొక్క** - ఒక్క = ఒక; **నిషాదకుండుదయించి** - నిషాదకుండు = అడవిమనిషి; ఉదయించి = పుట్టి; **యేమి** - ఏమి = ఏమిటి; **చేయుదునని** - చేయుదున్ = చేసెదను; అని = అని; **పలుకుచునున్నఁజూచి** - పలుకుచునున్నన్ = అడుగుతున్న; చూచి = చూసి.

4-433.1-| **వరమునులు** - వర = శ్రేష్ఠమైన; మునులు = మునులు; నిషీద = కూర్చో; **యనుచుఁబలుకుటయును** - అనుచున్ = అంటూ; పలుకుటయును = అనిరి; **దాన** - దానన్ = దానివలన; **వాఁడు** - వాడు = అతడు; **నిషాదాభిదానుఁడయ్యెనతనివంశ్యులు** - నిషాద = నిషాదుడు అనెడి ; అభిదానుడు = పేరుకలవాడు; అయ్యెన్ = అయ్యెను; అతని = అతని యొక్క; వంశ్యులు = వంశమువారు; **గిరికాననాళి** - గిరి = కొండలు; కానన = అడవి; ఆళిన్ = సమూహములందు; **వేను** - వేనున్ = వేనుని; **కల్మషముఁదెల్పుచుండిరి** - కల్మషమున్ = పాపమును; తెల్పుచున్ = తెలియజేయుతూ; ఉండిరి = ఉన్నారు; **కడఁక** - కడకన్ = చివరకి; **మఱియు** - మఱియున్ = ఇంకను.

4-434-| కని = చూసి; **వారనపత్యుండగు** - వారు = వారు; అనపత్యుండు = పిల్లలులేనివాడు; అగు = అయిన; మనుజేంద్రుని = రాజు యొక్క; **బాహులంత** - బాహులు = భుజములు; అంత = అంతట; **మథియించిననందనఘంబగునొక** - మథియించినన్ = మథించగా; అందు = అందులో; అనఘంబు = పవిత్రమైనది; అగు = అయిన; ఒక = ఒక; మిథునము = స్త్రీపురుషులజంట; జనియించెను = పుట్టినది; సకల = సమస్తమైన; జనులు = వారు; **సమ్మదమందన్** - సమ్మదము = సంతోషము; అందన్ = పొందగా.

4-435-| **అందు** - అందున్ = దానిలో; **లోకరక్షణార్థంబుగా** - లోక = లోకములను; రక్షణ = కాపాడుట; అర్థంబుగా = కోసము; **నారాయణాంశంబుననొక్క** - నారాయణ = విష్ణుమూర్తి యొక్క; అంశంబునన్ = అంశతో; ఒక్క = ఒక; **పురుషుండు** - పురుషుండును = మగవాడును; **హరికి** - హరి = విష్ణుమూర్తి; కిన్ = కి; **నిత్యానపాయినియైన** - నిత్య = ఎల్లప్పుడును; అనపాయిని = విడిచిపెట్టనిది; ఐన = అయిన; **లక్ష్మీకళాకలితయు** - లక్ష్మీ = లక్ష్మీదేవి యొక్క; కళా = అంశతో; కలితయు = కూడినది; **గుణంబులను** - గుణంబులు = సుగుణములు; అను = అనెడి; **భూషణంబులకునలంకారప్రదాత్రియునగు** - భూషణముల్ = అలంకారముల; కున్ = కు; అలంకార = అలంకారమనెడి లక్షణము; ప్రదాత్రియున్ = కలిగించునది; అగు = అయిన; కామినియు = స్త్రీ; **జనియించె** - జనియించెన్ = పుట్టినది; **అందుఁబృథుశ్రవుండునుబృథుయశుండునగుటనతండు** - అందున్ = వారిలో; పృథు = పెద్ద; శ్రవుండున్ = చెవులు కలవాడును; పృథు = పెద్ద; యశుండున్ = కీర్తికలవాడును; అగుటన్ = అగుటచేత; అతండు = అతడు; పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; **యనుపేరంప్రసిద్ధుండయ్యె** - అను = అనెడి; పేరన్ = పేరుతో; ప్రసిద్ధుడు = ఖ్యాతిపొందినవాడు; అయ్యెన్ = ఆయెను; **అయ్యంగనయునర్చి** - ఆ = ఆ; అంగనయున్ = స్త్రీ; అర్చి = అర్చి; **యను** - అను = అనెడి; **నామంబునందనరుచునతని** - నామంబునన్ = పేరుతో; తనరుచున్ = అతిశయించి; అతని = అతనిని; **వరియించెనా** - వరియించెన్ = పెండ్లాడెను; ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయములో.

4-436-| అందంద = అక్కడక్కడ; కురియించిరమరులు - కురియించిరి = కురుపించిరి; అమరుల్ = దేవతలు; మునినాథ - ముని = మునులలో; నాథ = గొప్పవారి; వితతి = సమూహము; మోదంబంద - మోదంబున్ = సంతోషమును; అందన్ = పొందగా; విరులవానఁబరమానురక్తి - విరుల = పూల; వానన్ = వాన; పరమ = మిక్కిలి; అనురక్తిన్ = ఆదరముతో; శుంభల్లీలఁజూపట్టె - శుంభత్ = తీరైన; లీలన్ = విధముగ; చూపట్టెన్ = కనబడెను; సురపతివీటనచ్చరల - సురపతివీటన్ = అమరావతిలో {సురపతివీడు - సురపతి (ఇంద్రుడు) యొక్క వీడు (పట్టణము), అమరావతి}; అచ్చరల = అప్సరసల; యాట - ఆట = నాట్యము; కర్ణరసాయనక్రమమున - కర్ణ = చెవులకు; రసాయన = ఇంపైన; క్రమమున = విధముగ; వీతెంచెఁబరపైన - వీతెంచెన్ = వినబడెను; బరపైన = చిక్కటి; తేట = నిర్మలమైన; కిన్నరులపాట - కిన్నరుల = కిన్నరుల; పాట = పాట; యనిమిషకరహతంబై - అనిమిష = దేవతల యొక్క {అనిమిషులు - రెప్పపాటులేనివారు, దేవతలు}; కర = చేతులచే; హతంబు = కొట్టబడినవి; ఐ = అయ్యి; చాలఁజెలఁగెను - చాలన్ = మిక్కిలి; చెలగెన్ = చెలరేగెను; విభవోత్సవంబు - విభవ = వైభవములు; ఉత్సవంబున్ = ఉత్సవములు; దుందుభిరవంబు - దుందుభి = భేరీల; రవంబున్ = శబ్దములు.

4-436.1-| మునినుతి - ముని = మునుల; నుతి = స్తోత్రములు; చెలంగె = చెలరేగెను; శిఖి = అగ్నులు; గుండముల - గుండములన్ = హోమగుండములందు; వెలింగెనంతనచటికి - వెలింగెన్ = ప్రకాశించెను; అంతన్ = అంతట; సరసీరుహాసనుండు - అచటికిన్ = అక్కడకి; సరసీరుహాసనుండు = బ్రహ్మదేవుడు {సరసీరుహాసనుడు - సరసీరుహము (పద్మము)న ఆసీనుడు (కూర్చుండువాడు), బ్రహ్మదేవుడు}; గరుడ = గరుడులు; గంధర్వ = గంధర్వులు; కిన్నర = కిన్నరల; గణముతోడనర్థిఁజనుదెంచె - గణము = సమూహము; తోడన్ = తోటి; అర్థిన్ = కోరి; చనుదెంచెన్ = వచ్చెను; సమ్మోదమతిశయిల్ల - సమ్మోదము = సంతోషము; అతిశయిల్ల = అతిశయించగా.

4-437-| అంత - అంతన్ = అంతట.

4-438-| అరయఁగ - అరయగన్ = పరిశీలించిన; వైన్యుని = పృథుచక్రవర్తి {వైన్యుడు - వేనుని కొడుకు , పృథుడు}; దక్షిణహస్తమునందు - దక్షిణ = కుడి; హస్తము = అరచేతి; అందున్ = లో; రమారమణీసుమనోహరు = విష్ణుమూర్తి {రమారమణీసుమనోహరుడు - రమారమణి (లక్ష్మీదేవి) మనోహరుడు (భర్త), విష్ణువు}; లలితాయుధచిహ్నములంఘ్రులయందు - లలిత = సుందరమైన; ఆయుధ = ఆయుధముల; చిహ్నములు = గుర్తులు; అంఘ్రులు = పాదముల; అందున్ = లో; సమగ్రహలాంకుశభాస్వర - సమగ్ర = సంపూర్ణమైన; హల = నాగలి; అంకుశ = అంకుశము; భాస్వర = ప్రకాశమానమైన; కులిశధ్వజ = వజ్రము {కులిశధ్వజము - కులిశుడు (ఇంద్రుడు) యొక్క ధ్వజము , వజ్రము}; చాప = ధనుస్సు; సరోరుహ = పద్మము; శంఖ = శంఖము లతో; విరాజితరేఖలు - విరాజిత = విలసిల్లిన; రేఖలున్ = రేఖలును; విస్ఫుర = స్పష్టమైన; గతినొప్పఁబితామహముఖ్యులు - గతిన్ = విధముగ; ఒప్పన్ = ఒప్పియుండగ; పితామహ = బ్రహ్మదేవుడు; ముఖ్యులు = మొదలగువారు; చూచి = చూసి; సవిస్మయులైరితగన్ - సవిస్మయులు = ఆశ్చర్యము కలవారు; ఐరి = అయిరి; తగన్ = అవశ్యము.

4-439-| ఇతండు = ఇతడు; నారాయణాంశసంభూతుండునితని - నారాయణ = విష్ణుని; అంశ = అంశతో; సంభూతుండున్ = చక్కగపుట్టినవాడు; ఇతనిన్ = ఇతని; యంగన - అంగన = భార్య; రమాంశసంభూతయుంగానోపుదురు - రమ = లక్ష్మీదేవి యొక్క; అంశ = అంశతో; సంభూతయున్ = చక్కగపుట్టినామె; కానోపుదురు = అయ్యుంటారు; అని = అని; తలంచి = అనుకొని; యయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబున = సమయమున; బ్రహ్మవాదులగు - బ్రహ్మవాదులు = వేదధర్మమందు నిష్ఠకలవారు; అగు = అయిన; బ్రాహ్మణోత్తములతనికి - బ్రాహ్మణ = బ్రాహ్మణులలో; ఉత్తములు = ఉత్తములు; అతని = అతని; కిన్ = కి; విధ్యుక్తప్రకారంబున - విధి = వేదవిధులలో; ఉక్త = చెప్పబడిన; ప్రకారంబునన్ = విధముగ; రాజ్యాభిషేకంబుగావించిరి - రాజ్యాభిషేకంబున్ = రాజ్యమునకు పట్టాభిషేకము; కావించిరి = చేసిరి; తదనంతరంబ = తరువాత.

4-440-| సరిదంభోనిధి - సరిత్ = నదులు; అంభోనిధి = సముద్రము; ఖగ = పక్షులు; మృగ = జంతువులు; ధరణీ - ధరణి = భూమి; సురవర్త్మ = ఆకాశము {సురవర్తము - దేవతలు తిరుగునది, ఆకాశము}; పర్వత = కొండలు, పర్వతములు; ప్రముఖములై - ప్రముఖములు = మొదలగునవి; ఐ = అయ్యి; పరఁగిన - పరగిన = ప్రసిద్ధపొందిన; భూతశ్రేణులు - భూత = సమస్తభూతముల; శ్రేణులు = సమూహములు; నరవరునకుఁదగనుపాయనములిచ్చెనొగిన్ - నరవరున్ = రాజు; కున్ = కి; తగన్ = తగినట్లు; ఉపాయనములు = కానుకలు; ఇచ్చెన్ = ఇచ్చెను; ఒగిన్ = వరసగా.

4-441-| సమధిక = బహుమిక్కిలి; ఖ్యాతినా - ఖ్యాతిన్ = కీర్తితో; ఆ = ఆ; పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; దేవియగునర్చితోఁగూడ - దేవి = భార్య; అగు = అయిన; అర్చి = అర్చి; తోన్ = తో; కూడ = కలిసి; దివ్యవస్త్ర - దివ్య = దివ్యమైన; వస్త్ర = వస్త్రములు; గంధమాల్యవిభూషణకలితుఁడగుచుఁబావకుఁడుఁబోలె - గంధ = సువాసనగల; మాల్య = మాలలుతో; విభూషణ = చక్కటి యలంకారములతో; కలితుడు = కూడినవాడు; అగుచున్ = అవుతూ; పావకుండున్ = అగ్నిదేవుని; పోలెన్ = వలె; సత్ప్రభాభాసి - సత్ = మంచి; ప్రభా = కాంతితో; భాసి = ప్రకాశిస్తున్నవాడు; యయ్యె - అయ్యె = అయ్యెను.

4-442-| రాజరాజా - రాజరాజు = కుబేరుడు {రాజరాజు - రాజ (వైభవములకు) రాజు అధిపతి, కుబేరుడు}; పృథురాజుకు - పృథురాజు = పృథుచక్రవర్తి; కున్ = కు; హేమమయంబైన - హేమ = బంగారముతో; మయంబు = నిండినది; ఐన = అయిన; వీరవరాసనంబు - వీర = వీరులలో; వర = ఉత్తముల; ఆసనంబు = ఆసనము; జలపతి = వరణుడు {జలపతి - నీటికి అధిపతి, వరుణుడు}; జలకణస్రావకంబగు - జల = నీటి; కణ = కణములచే; అస్రావకంబు = చెమర్చనిది; అగు = అయిన; పూర్ణచంద్రసన్నిభసితచ్ఛత్రము - పూర్ణ = నిండు; చంద్ర = చంద్రబింబముతో; మఱి - సన్నిభ = సమానమైన; సిత = తెల్లని; ఛత్రము = గొడుగు; పవమానుఁడమలశోభనమగు - పవమానుడు = వాయుదేవుడు; అమల = స్వచ్ఛమైన; శోభనము = శోభకలిగినది; అగు = అయిన; వాలవ్యజనసమంచిత - వాల = చమరీమృగము యొక్క; వ్యజన = తోకకుచ్చుతో; సమంచిత = చక్కగకూర్చిన; సితచామరములు - సిత = తెల్లని; చామరములు = వింజామరములు; ధర్ముండు = ధర్ముడు; నిర్మలోద్యత్కీర్తిమయమగు - నిర్మల = స్వచ్ఛమైన; ఉద్యత్ = ఉన్నతమైన; కీర్తి = ప్రకాశముతో;

మయము = నిండినది; అగు = అయిన; **మహనీయనవపుష్పమాలికయును** - మహనీయ = గొప్ప; నవ = నవనవలాడుతున్న, తాజా; పుష్ప = పూల; మాలికయును = మాల.

4-442.1-| జంభవైరి = ఇంద్రుడు {జంభవైరి - జంభాసురునికి శత్రువు, ఇంద్రుడు}; **కిరీటంబు** - కిరీటంబున్ = కిరీటము; **శమనుఁడఖిలజననియామకదండంబు** - శమనుడు = యముడు {శమనుడు - శమన (చీకటి)లోకమునకు అధిపతి, యముడు}; అఖిల = సమస్తమైన; జన = జనులను; నియామక = నియమించెడి; దండంబున్ = దండమును; **జలజభవుఁడు** - జలజభవుడు = బ్రహ్మదేవుడు {జలజభవుడు - జలజ (పద్మమున) భవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; **నిగమమయకవచంబు** - నిగమ = వేదములతో; మయ = నిర్మింపబడిన; కవచంబున్ = కవచము; వాణీలలామ = సరస్వతీదేవి {వాణీలలామ - వాణి (వాక్కునకు దేవి) అనెడి లలామ (ఉత్తమ స్త్రీ) , సరస్వతీదేవి}; **స్వచ్ఛమగు** - స్వచ్ఛము = నిర్మలమైనది; అగు = అయిన; **నవ్యహారమొసఁగిరి** - నవ్య = కొంగ్రొత్త; హారము = ముత్యాలదండ; ఒసిగిరి = ఇచ్చిరి; మఱియు = ఇంకా.

4-443-| దామోదరుండు = విష్ణుమూర్తి {దామోదరుడు - దామము (పద్మము) ఉదరుడు (ఉదరమునకలవాడు), విష్ణుమూర్తి}; **సుదర్శనచక్రంబునవ్యాహతైశ్వర్యమబ్జపాణి** - సుదర్శన = సుదర్శనము అనెడి; చక్రంబున్ = చక్రాయుధము; అవ్యాహత = తిరుగులేని; ఐశ్వర్యము = సంపదలను; అబ్జపాణి = లక్ష్మీదేవి {అబ్జపాణి - పద్మమును చేత ధరించినామె , లక్ష్మీదేవి}; = **చంద్రార్ధధరుఁడర్ధచంద్రరేఖాంకిత** - చంద్రార్ధధరుడు = శివుడు {చంద్రార్ధధరుడు - అర్ధచంద్రుని ధరించువాడు, శివుడు}; చంద్రరేఖ = చంద్రవంక; అంకిత = అలంకరించిన; **కమనీయకోశసంకలితఖడ్గమంబిక** - కమనీయ = అందమైన; కోశ = ఒరతో; కలిత = కూడిన; ఖడ్గము = కత్తి; అంబిక = పార్వతీదేవి; **శతచంద్రమనుఫలకముఁజంద్రుడమృతమయ** - శతచంద్రము = శతచంద్రము {శతచంద్రము - నూరుగురు చంద్రుళ్ళుకలది, ఒక డాలు పేరు}; అను = అనెడి; ఫలకము = డాలు; చంద్రుడు = చంద్రుడు; అమృత = అమృతము (అంతులేని శక్తి); మయ = నిండిన; **శ్వేతహయచయంబుఁద్వష్ట** - శ్వేత = తెల్లని; హయ = గుర్రముల; చయంబున్ = సమూహమును; త్వష్ట = విశ్వకర్మ {త్వష్ట - విశ్వకర్మ, ద్వాదశాదిత్యులలోనొకడు}; **రూపాశ్రయోదాత్తరథంబును** - రూప = రూపము, అందము; ఆశ్రయ = ఆశ్రయించిన, కలిగిన; ఉదాత్త = గొప్ప; రథంబును = రథము; భానుండు = సూర్యుడు; **ఘృణిమయబాణములును** - ఘృణి = వెలుగులు; మయ = నిండిన; బాణములును = బాణములు.

4-443.1-| **శిఖియునజగోవిషాణసంచితమహాజగవమనందగు** - శిఖియును = అగ్నిదేవుడు; అజ = గొర్రె; గో = ఎద్దుల; విషాణ = కొమ్ములతో; సమంచిత = చక్కగాకూర్చిన; మహాజగవము = మహాజగవము; అనన్ = అనుటకు; తగు = తగిన; **చాపంబునవనిదేవి** - చాపంబున్ = విల్లు; అవనిదేవి = భూదేవి; **యోగమయమైన** - యోగమయము = యోగమయము; ఐన = అయిన; **పాదుకాయుగము** - పాదుకా = పాదుకల, కాలిజోళ్ళ; యుగమున్ = జంట; గగనచరులు = ఖేచరులు; **గీతంబులిచ్చిరి** - గీతంబులు = గీతములు; ఇచ్చిరి = ఇచ్చిరి; సంతసమున = సంతోషముతో.

4-444-| **వెండియుంబ్రతిదివసంబునాకాశంబు** - వెండియున్ = ఇంకను; ప్రతి = ప్రతీ ఒక్క; దివసంబున్ = దినమును; ఆకాశంబు = ఆకాశము; **పుష్పంబులుగురియింప** - పుష్పంబులు = పూలను; కురియింప = కురిపిస్తుండగ; **మహర్షులు** - మహా = గొప్ప; ఋషులు = ఋషులు; **సత్యంబులైన** - సత్యంబులు = చక్కటివి; ఐన = అయిన; **యాశీర్వచనంబులుసలుప** - ఆశీర్వచనంబులు = ఆశీర్వాదములు; సలుప = చేస్తుండగ; సముద్రుండు = సముద్రుడు; శంఖంబును = శంఖము; నదంబులు = పడమటికి ప్రవహించడి నదులు; పర్వతంబులు = పర్వతములు; నదులును = తూర్పుకి ప్రవహించెడి నదులు; **రథమార్గంబునొసంగెఁదదనంతరంబ** - రథ = రథము వెళ్ళుటకు; మార్గంబున్ = దారి; ఒసంగెన్ = ఇచ్చెను; తదనంతరంబ = తరువాత; సూత = సూతులు; మాగధ = మాగధులు; వంది = వంది; **జనంబులుదన్ను** - జనంబులు = జనులు; తన్ను = తనను; **నుతియించినంబ్రతాపశాలి** - నుతియించినన్ = స్తోత్రముచేయగ; ప్రతాపశాలి = శౌర్యవంతుడు; **యగునవ్వైన్యుండు** - అగు = అయిన; వైన్యుండు = పృథుచక్రవర్తి {వైన్యుడు - వేనునికొడుకు, పృథుడు}; **మందస్మితసుందరవదనారవిందుండై** - మందస్మిత = చిరునవ్వుతోకూడిన; సుందర = అందమైన; వదన = ముఖము అనెడి; అరవిందుండు = పద్మము కలవాడు; ఐ = అయ్యి; **చతురవచనుండగుచు** - చతుర = నేర్పుతోకూడిన; వచనుండు = మాటలుకలవాడు; అగుచున్ = అవుతూ; **మేఘగంభీర** - మేఘ = మేఘముల వలె; గంభీర = గంభీరమైన; **భాషణంబుల** - భాషణంబులు = మాటలతో; **వారలకిట్లనియె** - వారల్ = వారి; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-445-| **వందిమాగధసూతవరులార** - వంది = వంది; మాగధ = మాగధులు; సూత = సూతులు యందు; వరులారా = ఉత్తములారా; నా = నా; **యందుఁగమనీయ** - అందున్ = అందు; కమనీయ = చూడదగ్గ; **గుణములుగలిగేనేనినర్థంబు** - గుణములు = సుగుణములు; కలిగినేని = ఉంటే; అర్థంబున్ = తగును; **నుతిచేయనవి** - నుతిచేయన్ = స్తోత్రముచేయగ; అవి = అవి; లేవు = లేవు; నా = నా; **యందునదిగాన** - అందున్ = అందు; అదిగాన = అందుచేత; మీ = మీ యొక్క; నుతి = స్తోత్రము; **వ్యర్థమయ్యెనిటమీఁద** - వ్యర్థము = పనికిరానిది; అయ్యె = అయినది; ఇటమీద = ఇకపై; **గుణములనేపారి** - గుణములన్ = సుగుణములు; ఏపారి = అతిశయించి; **యుండిననపుడు** - ఉండిన = ఉన్నచో; అపుడు = అప్పుడు; **నుతించెదరగుట** - నుతించెదరు = స్తుతించెదరు; అగుటన్ = ఉండుటను; మీరు = మీరు; **సభ్యనియుక్తులై** - సభ్య = సభలోనివారిచేత; నియుక్తులు = నియమింపబడినవారు; ఐ = అయ్యి; **చతురతనుత్తమశ్లోకుని** - చతురతన్ = చమత్కారములతో; ఉత్తమశ్లోకుని = విష్ణుమూర్తి యొక్క {ఉత్తమశ్లోకుడు - ఉత్తములచే కీర్తింపబడువాడు , విష్ణువు}; **గుణములన్శోకభూప్రసిద్ధములుగాన** - గుణములన్ = గుణములను; అస్తోక = సమస్తమైన; భూ = భూమియందును; ప్రసిద్ధములు = ఖ్యాతికెక్కినవి; కాన = కనుక.

4-445.1-| **సన్నుతి** - సత్ = మంచిగ; నుతి = స్తోత్రము; **చేయుఁడజునితని** - చేయుడు = చేయండి; అజుని = విష్ణుమూర్తి {అజుడు - జన్మములేనివాడు, విష్ణువు}; అతని = అతని; **బహువిధభావంబులభినుతింపనలవిగాకయె** - బహు = అనేక; విధ = రకములైన; భావంబుల = స్వభావములను; నుతింపన్ = స్తోత్రముచేయగ; అలవి = శక్యము; కాకయె =

కాకుండగనె; యుండుదురదియుఁగాక - ఉండుదురు = ఉంటారు; అదియున్ = అంతే; కాక = కాకుండ; చతురమతులార - చతుర = చమత్కార; మతులార = బుద్ధికలవారా; మాగధజనములార - మగధజనములార = మాగధులూ.

4-446-| మఱియు - మఱియున్ = ఇంకను; మహాత్ములగుణంబులుదనయందు - మహాత్ముల = గొప్పవారి; గుణంబులున్ = గుణములు; తన = తన; అందున్ = లో; సంభావితంబులు - సంభావితంబులున్ = సంభవించునవిగ; చేయ = చేయగల; సామర్థ్యంబులుగలిగిననందు - సామర్థ్యంబులు = సమర్థతలు; కలిగినన్ = ఉన్నప్పటికని; అందున్ = అప్పుడు; మహాత్ములగుణంబులు - మహాత్ముల = గొప్పవారి; గుణంబులున్ = గుణములు; ప్రసిద్ధంబులుగావునందత్సమంబుగానెట్లు - ప్రసిద్ధములు = ప్రసిద్ధమైనవి; కావునన్ = కనుక; తత్ = వానికి; సమంబులు = సమానమైనవి; కాన్ = అయినట్లు; ఎట్లు = ఎలా; నుతింపవచ్చును - నుతింపన్ = స్తోత్రముచేయగ; వచ్చును = కుదురును; ఎవ్వండేనొకండు - ఎవ్వండేని = ఎవరైన; ఒకండు = ఒకడు; శాస్త్రాభ్యాసంబునందనకు - శాస్త్ర = శాస్త్రములను; అభ్యాసంబునన్ = అభ్యసించుటచే; తన = తన; కున్ = కు; విద్యాతపోయోగగుణంబులుగలుగునని - విద్యా = విద్యలు; తపస్ = తపస్సు; యోగ = యోగము; గుణంబులున్ = గుణములు; కలుగును = ఉన్నవి; అని = అని; పలికిన - పలికినన్ = అన్నచో; వానింజూచి - వానిన్ = వానిని; చూచి = చూసి; సభ్యులు = మర్యాదస్తులు; పరిహసింతురు = నవ్వుదురు; అది = దానిని; కుమతి - కు = చెడ్డ; మతి = బుద్ధికలవాడు; యగువాఁడెఱుంగండు - అగు = అయిన; వాడు = వాడు; ఎఱుంగండు = తెలియలేడు; అదియునుంగాక - అదియున్ = అంతే; కాక = కాకుండగ.

4-447-| అతివిశ్రుతులు - అతి = మిక్కిలి; విశ్రుతులు = విస్తారమైన పాండిత్యముకలవారు; సులజ్జాన్వితులు - సు = చక్కటి; లజ్జా = సిగ్గుతో; ఆన్వితులు = కూడినవారు; మహోదారులధిక - మహా = గొప్ప; ఉదారులు = ఔదార్యము కలవారు; అధిక = మిక్కిలి; నిర్మలులాత్మస్తుతి - నిర్మలులు = స్వచ్ఛమైన మనసుకలవారు; ఆత్మ = తమనుతాము; స్తుతి = స్తోత్రుచేసికొనుట; పరనిందలు - పర = ఇతరులను; నిందలు = నిందించుటలు; దోషములతిహేయములని - దోషములు = పాపములు; అతి = మిక్కలి; హేయములు = అసహ్యకరములు; అని = అని; తలంతురాత్మలనెపుడున్ - తలంతురు = అనుకొనెదరు; ఆత్మలన్ = మనసులలో; ఎపుడున్ = ఎప్పుడూ.

4-448-| వందిజనంబులు - వంది = వంది; జనంబులు = జనులు; లోకములందునవిదితవరకర్ములగు - లోకముల్ = లోకముల; అందున్ = లో; అవిదిత = అసలేలేని; వర = ఉత్తమ, మంచి; కర్ములు = కర్మలు కలవారు; అగు = అయిన; భూపతులన్ = రాజులను {భూపతి - భూమికి ప్రభువు, రాజు}; నందించుటవశ్యంబైనందగదు - నందించుట = పొగడుట; అవశ్యంబు = తప్పనిసరైనది; ఐనన్ = అయినను; తగదు = తగినదికాదు; నుతింప - నుతింపన్ = పొగడుట; శిశుజనంబుల - శిశు = పసిపిల్ల; జనంబుల = వాళ్ళ; పగిదిన్ = వలె.

4-449-| అన - అనన్ = అనగా; సూత = సూత; వంది = వంది; మాగధ = మాగధ; జనులా - జనులు = జనులు; ఆ = ఆ; నరనాయకుని = రాజు యొక్క {నరనాయకుడు - నరులకు నడిపించువాడు, రాజు}; వచనములు = మాటలు; వినియున్ =

విన్నప్పటికిని; మునిచోదితులై - ముని = మునులచే; చోదితులు = ప్రేరేపింపబడినవారు; ఐ = అయ్యి; క్రమ్మఱననురాగములుప్పతిల్లనమ్మనుజేంద్రున్ - క్రమ్మఱన్ = మరల; అనురాగములు = ఆదరములు; ఉప్పతిల్లన్ = పొంగిపోయేలా; ఆ = ఆ; మనుజేంద్రుని = రాజుని;

4-450-| అమృతోపమానంబులయిన - అమృత = అమృతముతో; ఉపమానంబులు = సమానములు; అయిన = అయిన; మధురవాక్యంబులనిట్లనిరి - మధుర = తియ్యటి; వాక్యంబులన్ = మాటలతో; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-451-| వేనాంగసంభవుండవు - వేన = వేనుని యొక్క; అంగ = అవయవమునందు; సంభవుండవు = పుట్టినవాడవు; శ్రీనాథకళాంశజుఁడవు - శ్రీనాథ = విష్ణుమూర్తి {శ్రీనాథుడు - శ్రీ (లక్ష్మీదేవి)కి భర్త, విష్ణువు}; కళ = కళ యొక్క; అంశ = అంశతో; జుడవు = పుట్టినవాడవు; చిరతరగుణసమ్మానార్హుండవతర్కితమైన - చిరతర = బహుమిక్కిలి {చిర - చిరతర - చిరతము}; గుణ = గుణములచే; సమ్మాన = సన్మానింప; అర్హుండవు = తగినవాడవు; అతర్కితము = ప్రశ్నింపరాని; = భవన్మహిమఁబొగడనలవియె - భవత్ = నీ యొక్క ; మహిమన్ = గొప్పదనము; పొగడన్ = పొగడుటకు; అలవియె = శక్యమా కాదు; మాకున్ = మాకు.

4-452-| అని = అని; వెండియునిట్లనిరైననునొకమార్గంబుగలదు - వెండియు = మరల; ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి; ఐనను = అయినప్పటికిని; ఒక = ఒక; మార్గంబున్ = దారి; కలదు = ఉన్నది; నందింప - నందింపన్ = పొగడుటకు; భవద్ఘన - భవత్ = నీ యొక్క ; ఘన = గొప్ప; చరితామృతపానంబునఁజేసియు - చరిత = వర్తనలసెడి; అమృత = అమృతమును; పానంబునన్ = తాగుట; చేసియున్ = వలన; మునులవచనములఁజేసి - మునుల = మునులు యొక్క; వచనములన్ = మాటల; చేసి = వలన; తగన్ = తప్పక.

4-453-| శ్లాఘ్యంబులైన - శ్లాంఘ్యంబులు = పొగడదగినవి; ఐన = అయిన; భవదీయ = నీ యొక్క; చరిత్రంబుల - చరిత్రంబులన్ = నడవడికలను; స్తుతియించెదము = స్తోత్రముచేసెదము; అని = అని; యిట్లనిరి - ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-454-| ఈ = ఈ; వైన్యుఁడఖిలలోకావళి - వైన్యుడు = పృథుచక్రవర్తి {వైన్యుడు - వేనునికొడుకు, పృథుడు}; అఖిల = సమస్తమైన; లోక = లోకముల; ఆవళి = సమూహములను; ధర్మానువర్తనములనెప్డు - ధర్మ = ధర్మమును; అనువర్తనములన్ = అనుసరింపబడుటలను; ఎప్డు = ఎప్పుడు; వఱలఁజేసి - వఱలన్ = ప్రవర్తిల్లునట్లు; చేసి = చేసి; ఘనధర్మమార్గవర్తనులలో - ఘన = గొప్ప; ధర్మ = ధర్మబద్ధమైన; మార్గ = మార్గములో; వర్తనుల = నడచెడివారి; లోన్ = లో; ధన్యుఁడై - ధన్యుడు = సార్థకుడు; ఐ = అయ్యి; ధర్మసేతువుఁబ్రీతిఁదగిలి - ధర్మ = ధర్మమును; సేతువున్ = రక్షించెడిదానిని; ప్రీతిన్ = ఆదరముతో; తగిలి = నిష్ఠతో; ప్రోచు - ప్రోచున్ = కాపాడును; ధర్మశాత్రవులను - ధర్మ = ధర్మమునకు; శాత్రవులను = విరుద్ధులను; దండించునష్టదిక్పాలక - దండించున్ = శిక్షించును; అష్టదిక్పాలక =

అష్టదిక్పాలకుల; **మూర్తిసంకలితుఁడగుచునయ్యయికాలంబులందు** - మూర్తిన్ = స్వరూపములను; కలితుడు = కలిగినవాడు; అగుచున్ = అవుతూ; అయ్యయి = ఆయా; కాలంబులు = సమయముల; అందున్ = లో; **భాషణదానములఁబ్రజారంజనములఁదనర్చు** - భాషణ = మాటలు; దానములన్ = దానములలో; ప్రజా = ప్రజలను; రంజనములన్ = సంతోషపెట్టువిధానములలో; తనర్చు = అతిశయించు; =

4-454.1-| **సవనసద్వృష్టికరణాదిసక్తుఁడగుటనుభయలోకంబులకుఁబ్రీతినొదవఁజేయు** - సవన = యజ్ఞములు; సత్ = మంచి; వృష్టి = వర్షములను; కరణా = కురిపించుట; ఆది = మొదలగు; సక్తుడు = ఆసక్తికలవాడు; అగుటను = అగుటచేత; ఉభయ = పరాపరములు రెండు; లోకంబుల్ = లోకముల; కున్ = కు; ప్రీతిన్ = సంతోషము; ఒదవన్ = కలుగునట్లు; చేయు = చేయును; = **న్యాయమార్గంబునను** - న్యాయ = న్యాయమైన; మార్గంబునను = మార్గములో; **భూజనాళిధనముఁబుచ్చుకొనునిచ్చు** - భూజన = మానవ {భూజన - భూమియందలిజనులు , మానవులు}; ఆళి = సమూహము యొక్క; ధనమున్ = ధనమును; పుచ్చుకొను = తీసుకొనును; ఇచ్చున్ = ఇచ్చును; **సూర్యుఁడుఁబోలెనితఁడు** - సూర్యుడు = సూర్యుని; పోలెన్ = వలె; ఇతడు = ఇతను.

4-455-| **మఱియును** - మఱియున్ = ఇంకను.

4-456-| **సర్వభూతములకు** - సర్వ = సమస్తమైన; భూతముల = జీవుల; కున్ = కు; **సముఁడునుబర్యతిక్రమమున** - సముడును = సమత్వభావముకలవాడు; పరి = మిక్కిలి; అతిక్రమమున = వ్యతిరేకముతో; **లోకాపరాధములనునతి** - లోక = లోకమునకు; అపరాధములను = అపరాధములను; అతి = మిక్కలి; **కాంతిసంయుక్తుఁడై** - కాంతి = శోభతో; సంయుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **సహించుచునార్తులగు** - సహించుచున్ = సహిస్తూ; ఆర్తులు = బాధలలో యున్నవారు; అగు = అయిన; వారి = వారి; **యెడఁగృపాయత్తుఁడగుచు** - ఎడ = ఎడల; కృప = దయతో; ఆయత్తుడు = కలిగినవాడు; అగుచున్ = అవుతూ; **నరరూపధారియౌ** - నర = నరుని; రూప = రూపమును; ధారి = ధరించినవాడు; ఔ = అయినట్టి; **హరిమూర్తిగావుననింద్రుండు** - హరి = విష్ణువు యొక్క; మూర్తిన్ = స్వరూపమువాడు; కావున = కనుక; ఇంద్రుండు = ఇంద్రుడు; వర్షించి = వర్షము కురిపించి; **యెల్ల** - ఎల్ల = సమస్తమైన; ప్రజల = జనులను; **రక్షించుగతిఁదాను** - రక్షించు = కాపాడెడి; గతిన్ = విధముగ; తాను = తను; **రక్షించునమృతాంశు** - రక్షించున్ = కాపాడును; అమృతాంశు = చంద్రుని; **సన్నిభవదనాబ్జసస్మితానురాగ** - సన్నిభ = సమానమైన; వదన = మోము అనెడి; అబ్జ = పద్మము యొక్క; సస్మిత = చిరునవ్వుకల; అనురాగ = ఆదరముతో.

4-456.1-| **మిళితావలోకనరాజిఁజేసి** - మిళిత = కూడిన; అవలోకన = చూపుల; రాజిన్ = వరుసల; చేసి = వలన; **సకలజనులకు** - సకల = సమస్తమైన; జనుల = వారి; కున్ = కి; సంప్రీతి = చక్కటి ప్రియము; **సంభవింపఁజేయు** - సంభవింపన్ = కలుగునట్లు; చేయున్ = చేయును; సంతతమును = ఎల్లప్పుడు; **గూఢచిత్తుఁడగుచు** - గూఢ =

నిగూఢమైన; చిత్తుడు = చిత్తము కలవాడు; అగుచున్ = అవుతూ; **శత్రువరులకసాధ్యుఁడై** - శత్రు = శత్రువులలో; వరులు = ఉత్తములు; కున్ = కి; అసాధ్యుడు = అగమ్యుడు; ఐ = అయ్యి; సంచరించు = సంచరించును.

4-457-| అని = అని; **పెండియుఁబ్రవేశనిర్గమశూన్యమార్గనిరూఢకార్యుండునుసపరిమితమహత్త్వాదిగుణ గణైక ధాముండును** - పెండియున్ = ఇంకను; ప్రవేశ = చొచ్చుటకు; నిర్గమ = వెలువడుటకు; శూన్య = లేనట్టి; మార్గ = విధమున; నిరూఢ = నేర్పుగ; కార్యుండును = పనులు సాధించువాడు; అపరిమిత = అనంతమైన; మహత్ = ప్రభావకరము; ఆది = మొదలైన; గుణ = గొప్పగుణములు; గణ = ఎంచదగ్గవి; ఏక = అనేకమైనవానికి; ధాముండును = నివాసమైనవాడును; **సముద్రునిభంగి** - సముద్రుని = సముద్రుని; భంగి = వలె; గంభీర = లోతైన; చిత్తుండును = మనసుకలవాడు; **సుగుప్తవిత్తుండును** - సుగుప్త = చక్కగభద్రపరచెడి; విత్తుండును = సంపదలుకలవాడును; **వరుణుండునుబోలె** - వరుణున్ = వరుణదేవుని; పోలెన్ = వలె; **సంవృతాత్ముండును** - సంవృత = సంయతమైన; ఆత్ముండును = స్వభావముకలవాడు; **శాత్రవాసహ్యప్రతాపయుక్తుండును** - శాత్రవ = శత్రువులకు; అసహ్య = సహింపలేని; ప్రతాప = శౌర్యము; యుక్తుండును = కలిగినవాడు; **దురాసదుండును** - దురాసదుడును = అలక్ష్యముచేయుటకు వీలుకానివాడును; **సమీపవర్తియయ్యును** - సమీపవర్తి = దగ్గరగనుండువాడు; అయ్యును = అయినప్పటికిని; **దూరస్థునిభంగి** - దూరస్థుని = దూరముగనుండువాని; భంగి = వలె; **వర్తించుచు** - వర్తించుచున్ = ప్రవర్తిస్తూ; **వేనారణిజనిత** - వేనా = వేనుడు అనెడి; అరణిన్ = అరణి యందు; జనిత = పుట్టిన; **హుతాశనుండుగావున** - హుతాశనుండు = అగ్నిదేవుడు; కావున = కనుక; హుతాశను = అగ్నిదేవుని; **చందంబుననన్యదుస్స్పర్శనుండునునై** - చందంబునన్ = వలె; అన్య = శత్రువులకు; దుస్స్పర్శనుండును = స్పృశింపరానివాడును; ఐ = అయ్యి; **చారులవలన** - చారుల = వేగుల; వలన = ద్వారా; **సకలప్రాణి** - సకల = సమస్తమైన; ప్రాణి = జీవుల; **బాహ్యాభ్యంతరకర్మంబులందెలియుచు** - బాహ్య = వెల్లడిగను; అభ్యంతర = రహస్యముగను; కర్మంబులన్ = చేయువానిని; తెలియుచున్ = తెలిసికొనుచు; **దేహధారులకునాత్మభూతుండై** - దేహధారుల్ = జీవులందరి; కున్ = కిని; ఆత్మభూతుండును = ప్రాణమైనవాడును; **సూత్రాత్మకుండైన** - సూత్రాత్మకుండు = ఆధారభూతుడు {సూత్రాత్మకుడు - పువ్వులలోని దారము పువ్వులకు ఆధారమైనవిధముగువాడు, ఆధారభూతుడు}; ఐన = అయిన; **వాయువుభంగి** - వాయువు = వాయుదేవుని; భంగిన్ = వలె; **వర్తించుచునాత్మస్తుతినిందలవలననుదాసీనుండగుచు** - వర్తించుచున్ = ప్రవర్తిస్తూ; ఆత్మ = తన; స్తుతి = పొగడ్తలు; నింద = నిందించుటలు; వలన = ఎడల; ఉదాసీనుండు = పట్టించుకొననివాడును; అగుచున్ = అవుతూ; **ధర్మపథంబున** - ధర్మ = ధర్మబద్ధమైన; పథంబున = మార్గమున; **వర్తించుచునాత్మీయ** - వర్తించుచున్ = నడుస్తూ; ఆత్మీయ = తనకు దగ్గరి; **సుహృద్బంధువుల** - సుహృత్ = హితులు; బంధువుల = బంధువుల; **వలనందప్పుగలిగినను** - వలనన్ = వలనైనను; తప్పు = అపరాధము; కలిగినను = చేయబడినచో; **దండించుచునాత్మశత్రువులనైననదండ్యుల** - దండించుచున్ = శిక్షించుచున్; ఆత్మ = స్వంత; శత్రువులన్ = శత్రువులను; ఐనన్ = అయినప్పటికిని; అదండ్యుల = అనపరాధులను; దండింపక = శిక్షింపక; **ధర్మమార్గగతుండగుచుఁదన** - ధర్మ = ధర్మబద్ధమైన; మార్గ = దారిలో; గతుండు = నడచువాడు; అగుచున్ = అవుతూ; తన = తన యొక్క;

యాజ్ఞాచక్రంబప్రతిహతంబగుచు - ఆజ్ఞా = ఆజ్ఞ అనే ; చక్రంబున్ = చక్రబంధుము; అప్రతిహతంబున్ = తిరుగులేనిది; అగుచున్ = అవుతూ; మానసాచలపర్యంతంబు - మానస = మానసోత్తరము, లోకాలోకము అనెడి ; అచల = పర్వతంబున్; పర్యంతంబున్ = వరకు; వర్తింప - వర్తింపన్ = చెల్లుతుండగ; సూర్యుండు = సూర్యుడు; నిజకిరణంబులచేతనెంత - తన = తన యొక్క; కిరణంబుల్ = కిరణముల; చేతన్ = చేత; ఎంత = ఎంత; పర్యంతంబు - పర్యంతంబున్ = వరకు; భూమింబ్రకాశింపంజేయునంత - భూమిన్ = భూమిని; ప్రకాశింపన్ = వెలుగుకలుగునట్లు; చేయున్ = చేయునో; అంత = అంత; పర్యంతంబు = వరకు; నిజగుణంబులచేత - నిజ = తన; గుణముల్ = సుగుణముల; చేతన్ = వలన; లోకంబుల - లోకంబులన్ = లోకములను; రంజిల్లంజేయు - రంజిల్లన్ = సంతోషించునట్లు; చేయున్ = చేయును; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; ప్రకృతిరంజకంబులైన - ప్రకృతి = సప్తాంగములు, స్వభావసిద్ధముగ {ప్రకృతి - స్వభావముచేతనే, సప్తాంగములు (1స్వామి 2మంత్రులు 3మిత్రులు 4కోశము 5రాష్ట్రము 6దుర్గము 7సైన్యము)}; రంజకంబులు = సంతోషింపజేయునవి; ఐన = అయిన; గుణంబులచేత - గుణంబుల్ = గుణముల; చేతన్ = వలన; దృఢవ్రతుండును - దృఢ = గట్టిగ; వ్రతుండును = ఆచరించువాడును; సత్యసంధుండును - సత్య = సత్యమునందు; సంధుండును = కట్టుబడినవాడు; బ్రహ్మణ్యుండును = వేదవిధిని వర్తించువాడు; సర్వభూతశరణ్యుండును - సర్వ = సమస్తమైన; భూత = జీవులకును; శరణ్యుండునున్ = శరణమునిచ్చువాడు; వృద్ధ = పెద్దల ఎడ; సేవకుండును - సేకుండును = గౌరవముచూపెడివాడు; మానప్రదుండును - మాన = మన్నన; ప్రదుండును = చక్కగఇచ్చువాడును; దీనవత్సలుండునుబరవనితా - దీన = దీనుల ఎడ; వత్సలుండును = వాత్సల్యము కలవాడు; పర = ఇతర; వనితా = స్త్రీలను; మాతృభావనుండును - మాతృ = తల్లి వలె ; భావనుండును = భావించువాడు; తనపత్నినర్ధశరీరంబుగాఁదలంచువాఁడునునగుచుంబ్రజల - తన = తన యొక్క; పత్నిన్ = భార్యను; అర్ధ = సగభాగము; శరీరంబున్ = దేహముగా (సమానత్వముతో); తలంచువాడును = తలచెడివాడును; అగుచున్ = అవుతూ; ప్రజలన్ = ప్రజల; యెడఁదండ్రివలెఁబ్రీతి - ఎడన్ = అందు; తండ్రి = తండ్రి; వలెన్ = వలె; ప్రీతిన్ = ప్రేమించుట; చేయుచు - చేయుచున్ = చేస్తూ; రక్షించుచుండు = కాపాడుచుండును; మఱియును - మఱియునున్ = ఇంకను.

4-458-| తలపోయ = పరికించగ; బ్రహ్మవిద్యానిష్ఠజనములకనయంబుఁగింకరుండైనవాఁడునఖిల - బ్రహ్మవిద్యా = బ్రహ్మవిద్యయందు; నిష్ఠ = పారంగతులైన; జనముల = వారి; కిన్ = కి; అనయంబున్ = ఎల్లప్పుడు; కింకరుండు = సేవించువాడు; ఐనవాడు = అయినవాడు; అఖిల = సమస్తమైన; = శరీరగుఁడాప్తసుహృజ్జనతానందకరుఁడననలరువాఁడు - శరీరగుడు = జీవులయెడనుండువాడు; ఆప్త = ఆప్తులైనట్టి; సహృత్ = హితులైన; జనత్ = వారికి; ఆనంద = ఆనందమును; కరుండు = కలుగజేయువాడు; అనన్ = అనునట్లు; అలరువాడు = విలసిల్లెడివాడు; = సంసార ఘనకర్మ సంగహీనుల - సంసార = సంసారమందలి; ఘన = మిక్కిలిపెద్దవైన; సంగ = కర్మబంధములు; హీనుల్ = లేనివారి; యందు - అందున్ = ఎడల; సంగసంప్రీతుఁడై - సంగ = కూడుటయందు; సంప్రీతుడు = ఆదరముకలవాడు; ఐ = అయ్యి; జరగువాఁడు - జరగువాడు = వర్తించెడివాడు; దుర్మార్గమనుజసందోహంబునకునుగ్ర - దుర్మార్గ = దుష్ట; మనుజ = మానవుల; సందోహంబున్ = సమూహముల; కున్ = కు; ఉగ్ర = భయంకరమైన; దండధరుండనఁదనరువాఁడుఁ బ్రకృతి

పురుష కాపేశుఁడై - దండధరుండు = శిక్షించువాడు, యమునివంటివాడు; అనన్ = అనగా; తనరు = అతిశయించు; వాడు = వాడు; ప్రకృతిన్ = స్వభావసిద్ధముగ; పురుష = మానవులకు; కున్ = కు ఆపేశుడు = స్ఫూర్తిప్రధాతయైనవాడు; ఐ = అయ్యి.

4-458.1-| పరఁగువాఁడు - పరగువాడు = నడచుకొనును; భగవదవతారయుక్తుఁడై - భగవత్ = భగవంతుని; అవతార = అవతారమై; యుక్తుండు = కూడియుండువాడు; ఐ = అయ్యి; నెగడువాఁడునగుచు - నెగడువాడు = వర్ధిల్లువాడు; అగుచున్ = అవుతూ; వర్తించు - వర్తించున్ = నడచుకొనును; సమ్మోదమతిశయిల్లఁజారుతరమూర్తి - సమ్మోదము = సంతోషము; అతిశయిల్లన్ = అతిశయించగ; చారుతర = బహుచక్కని {చారు - చారుతర - చారుతమ }; మూర్తిన్ = మూర్తిత్వముకలవాడు; యీ - ఈ = ఈ; రాజచక్రవర్తి - రాజ = విశిష్టమైన; చక్రవర్తి = చక్రవర్తి.

4-459-| మఱియుంద్ర్యధీశుండుఁగూటస్థుండుఁబరమాత్మయు - మఱియునున్ = ఇంకను; త్రి = త్రిగుణములకు; అధీశుండున్ = అధిపత్యము వహించువాడు; కూటస్థుండున్ = దేహములందలి జీవుడుగ వసించువాడు {కూటస్థుండు - సర్వదేహములందు సర్వకాల సర్వావస్థలందు ఒక్కవిధముగ జీవుడుగా వసించెడివాడు }; పరమాత్మయున్ = పరమాత్మయైనవాడు {పరమాత్మ - పరమ (సర్వాతీతము) యైన ఆత్మతత్వముయైనవాడు }; బ్రహ్మకళారూపుండునగువాఁడునునై - బ్రహ్మ = పరమబ్రహ్మము యొక్క; కళా = కళయే; రూపుండు = రూపుదాల్చినవాడు; అగు = అయిన; వాడును = వాడు; ఐ = అయ్యి; యుదయించెంగావుననితని - ఉదయించెన్ = అవతరించెను; కావునన్ = కనుక; ఇతనినన్ = ఇతని; యందునవిద్యారచితంబైన - అందున్ = ఎడల; అవిద్యా = అవిద్యచే, మాయచే; రచితంబైన = ఏర్పడెడినది; ఐన = అయిన; భేదంబు - భేదంబున్ = భేదభావము; నిరర్ధకంబగునని - నిర్థకంబు = నిష్ప్రయోజనమైనది; అగున్ = అగును; అని = అని; పెద్దలగువారలు - పెద్దలు = జ్ఞానులు; అగున్ = అయిన; వారు = వారు; చూతురు = దర్శించెదరు, తెలిసికొందురు; మఱియును - మఱియునున్ = ఇంకనూ.

4-460-| ఉదయాద్రి = పొద్దుపొడుచుకొండ {ఉదయాద్రి - పొద్దుపొడుచుకొండ, తూర్పుదిగంతమునందలిపర్వతము, పురోగమనమునకు సంజ్ఞామాత్రము}; పర్యంతముర్వీతలంబేక - పర్యంతమున్ = వరకు; ఉర్వీతలంబున్ = భూభాగమునకు; ఏక = ఏకైక {ఏకవీరుడు - ఏకైకశూరుడు, మంచినిష్టకలవాడు}; వీరుఁడై - వీరుడు = శూరుడు; ఐ = అయ్యి; రక్షించి = పాలించుతూ; వెలయునీతఁడొకనాఁడు - వెలయున్ = ప్రసిద్ధమగు; ఈతడు = ఇతడు; ఒక = ఒక; నాడు = దినమున; విజయయాత్రోత్సవంబేపార - విజయ = దిగ్విజయ, జైత్ర {విజయయాత్ర - జైత్రయాత్ర, సాధనపరిపక్వత}; యాత్ర = యాత్ర; ఉత్సవంబున్ = ఉత్సాహము; ఏపారన్ = అతిశయించగా; సన్నద్ధుఁడై - సన్నద్ధుడు = సంసిద్ధుడు; ఐ = అయ్యి; మణిస్యందనంబునెక్కి - మణి = మణులుతాపడముచేసిన {మణిసన్నద్ధుడు - అణిమాదిసిద్ధుడు}; స్యందనమున్ = రథమును; ఎక్కి = ఎక్కి; చాపముఁబూని - చాపమున్ = విల్లును (సూర్యమార్గపథము) {చాపము - విల్లు , సూర్యుడు గమనము చేసెడి మార్గము }; పూని = ధరించి; దిక్కుల - దిక్కులన్ = సర్వదిక్కులను; సూర్యుని = సూర్యుని; పగిదిని - పగిదిన్ = వలె; శత్రుభూపాలతమము - శత్రు = శత్రువులైన; భూపాల = రాజులనెడి {భూపాల - భూమినిపాలించెడివారు,

రాజులు}; తమము = చీకటి {తమము - చీకటి, తమోగుణావరణ}; విరియింతుననని - విరియింతున్ = విడిపింతును, పోగొట్టెదను; అని = అని; చాల = మిక్కిలి; వెలుఁగొందుచును - వెలుగొందుచునున్ = ప్రకాశిస్తూ; ధరాచక్రప్రదక్షిణశాలి - ధరా = భూమిని {ధరాచక్రప్రదక్షిణశాలి - భూమిచుట్టునుతిరుగుట, దేహసంబంధిలన్నిటిని చుట్టబెట్టుట }; చక్ర = చుట్టును గుండ్రముగా; ప్రదక్షిణశాలి = తిరుగువాడు; యగుచుఁదిరుగునెడ - అగుచున్ = అవుతూ; తిరుగు = తిరిగెడు; ఎడన్ = సమయములో.

4-460.1-| సర్వదిక్పాలవరసమేత - సర్వ = సమస్తమైన; దిక్పాల = దిక్పాలురు {దిక్పాలులు - ఇంద్రాదులు, ఇంద్రియసందోహము}; వర = ఉత్తములు {వర - ఉత్తమ, ఇయ్యబడిన}; సమేత = సహితముగ; పార్థివోత్తమనికర ముపాయనంబులిచ్చి - పార్థివ = రాజులలో {పార్థివోత్తముడు - ఉత్తమ రాజు, ఉత్తపార్థివశరీరము (తగులములులేని) కలవాడు}; ఉత్తమ = ఉత్తముల; నికరమున్ = సమూహము; ఉపాయనంబుల్ = కానుకలు {ఉపాయనంబులు - కానికలు, సాధనకి ఉపయోగించునవి}; ఇచ్చి = ఇచ్చి; తనుఁజక్రపాణినినెనయునాదిధరణివిభుఁడని - తనున్ = తనను; చక్రపాణినిన్ = విష్ణ్వంశభూతుడుగ {చక్రపాణి - చక్రమును ధరించువాడు, విష్ణువు, భ్రమణమును నియమించువాడు}; ఎనయున్ = ఎంచిచూడ {ఆదిధరణి విభుడు - మొట్టమొదటిరాజు , ఇంద్రియమూలములను నియమించువాడు }; ఆది = మొట్టమొదటి; ధరణి = భూప్రపంచమునకు; విభుడు = ప్రభువు, రాజు; అని = అని; నుతియించి = స్తుతించి; తలఁతురెదల - తలతురు = భావించెదరు; ఎదలన్ = మనసులలో.

4-461-| ఈ = ఈ; నృపతి = రాజు {నృపతి - నృ (నరులకు) ప్రభువు , రాజు}; ధరాచక్రము - ధరా = భూ; చక్రము = మండలము; ధేనువుగాఁజేసి - ధేనువు = ఆవు; కాన్ = అగునట్లు; చేసి = చేసి; పిదుకు = పితుకు; ధృతినఖిలపదార్థానీకము - ధృతిన్ = అవశ్యము; అఖిల = సమస్తమైన; పదార్థన్ = వస్తువుల; అనీకమున్ = సమూహములను; విబుధులు = జ్ఞానులు {విబుధులు - విశిష్టమైనబుద్ధికలవారు, జ్ఞానులు}; సన్మానింపఁగఁబ్రజకు - సన్మానింపగన్ = గౌరవించునట్లు; ప్రజ = ప్రజలు; కున్ = కు; జీవనప్రదుఁడగుచున్ - జీవన = జీవనాధారములను; ప్రదుడు = సమకూర్చువాడు; అగుచున్ = అవుతూ.

4-462-| అమరవరేణ్యుఁబోలి - అమర = దేవతలలో {అమరులు - మరణములేనివారు, దేవతలు}; వరేణ్యున్ = శ్రేష్ఠులను; పోలిన్ = వలె; యనయంబునితండును - అనయంబున్ = ఎల్లప్పుడును; ఇతడునున్ = ఇతను; గోత్రభేదనత్వమునఁ జెలంగుఁదానజగవ - గోత్ర = శత్రువులవంశములను; భేదనత్వమునన్ = నశింపచేయుటలో; చలంగున్ = చెలరేగును; తాన్ = తాను; అజగవ = అజగవమనెడి {అజగవ - అజ (గొర్రె) గవ (గోవు) , ఎద్దు)ల కొమ్ములు కలది }; ప్రదరాసనశింజనీనినాదమున - ప్రదరాసన = విల్లు యొక్క {ప్రదరాసనము - ప్రదరము (బాణము)నకు ఆసనము , విల్లు}; శింజనీ = శిం యనెడి వింటినారిమోత యొక్క; నినాదమునన్ = శబ్దముచేత; విరోధిభూపతులుదల్లడమంద నసహ్యసింహవిక్రమమున - విరోధి = శత్రువులైన; భూపతులు = రాజులు; తల్లడము = కళవెళపడుటను; అందన్ = చెందెడి; అసహ్య = సహింపరాని; సింహ = సింహమువంటి; విక్రమమునన్ = పరాక్రమముతో; సంచరించుననని -

సంచరించున్ = తిరుగును; అని = అని; కౌతుకమొప్పఁగఁబల్కి - కౌతుకము = కుతూహలము; ఒప్పన్ = కలుగునట్లుగ; పల్కి = పలికి; వెండియున్ = ఇంకనూ.

4-463-| ఇట్లనిరి - ఇట్లు = ఈవిధముగ; అనిరి = పలికిరి.

4-464-| సకలజగన్నుతుండితఁడు - సకల = సమస్తమైన; జగత్ = జగములచేత; సన్నుతుండు = స్తోత్రముచేయబడువాడు; ఇతడున్ = ఇతడు; చారుయశోనిధి - చారు = చక్కటి; యశస్ = కీర్తికి; నిధి = నిధివంటివాడు; యశ్వమేధముల్ - అశ్వమేధముల్ = అశ్వమేధయాగములను; ప్రకటముగ - ప్రకటముగన్ = ప్రసిద్ధముగ; శతంబుదగఁబావనమైన - శతంబున్ = నూటిని ( 100); తగన్ = చక్కగ; పావనము = పవిత్రము; ఐన = అయిన; సరస్వతీతటీనికట - సరస్వతీ = సరస్వతి అనెడి నది యొక్క ; తటీ = ఒడ్డునకు; నికట = దగ్గరి; ధరిత్రిఁజేయుతఱి - ధరిత్రిన్ = నేలను, ప్రదేశమున; చేయు = చేసెడి; తఱిన్ = సమయములో; నేర్పుననంతిమయాగమందుఁగొండొక - నేర్పునన్ = చక్కగ; అంతిమ = చివరి; యాగము = యజ్ఞము; అందున్ = లో; కొండొక = ఒకానొక; మఖసాధనాశ్వమును - మఖ = యజ్ఞము యొక్క; సాధన = పరికరము యైన; అశ్వమున్ = గుర్రమును; జంభవిరోధి = ఇంద్రుడు {జంభవిరోధి - జంభాసురునికి శత్రువు, ఇంద్రుడు}; హరించునుద్ధతిన్ - హరించున్ = దొంగిలించును; ఉద్ధతిన్ = అతిశయముతో.

4-465-| ఒకనాఁడు - ఒక = ఒక; నాడున్ = దినమున; నిజమందిరోపాంతవనముకుఁజని - నిజ = తన; మందిర = గృహముయొక్క; ఉపాంత = సమీపమునందలి; వనమున్ = తోట, అడవి; కున్ = కి; చని = వెళ్ళి; యందు - అందున్ = దానిలో; సద్గుణశాలి - సత్ = మంచి; గుణ = గుణములను; శాలి = స్వభావముగ కలవాడు; యైన - ఐన = అయిన; ఘనుని - ఘనునిన్ = గొప్పవానిని; సనత్కుమారునిఁగాంచి - సనత్కుమారునిన్ = సమత్కుమారుని; కాంచి = దర్శించి; యమ్మునివరు - ఆ = ఆ; ముని = మునులలో; వరున్ = శ్రేష్ఠుని; బ్రహ్మతనయుఁగానెఱిఁగి - బ్రహ్మ = బ్రహ్మదేవుని యొక్క; తనయున్ = పుత్రుడు; కాన్ = అగునట్లు; ఎఱిగి = తెలిసి; బూజించి - భక్తిన్ = భక్తితో; పూజించి = సేవించి; విజ్ఞానమునుబొందునచ్చట - విజ్ఞానమును = తత్త్వజ్ఞానమును; పొందున్ = పొందును; అచటన్ = అక్కడ; బ్రహ్మవేత్తలు = బ్రహ్మణులు {బ్రహ్మవేత్తలు - వేద ధర్మములు బాగుగనెరిగినవారు , బ్రాహ్మణులు}; ముని = సనత్కుమారునిచే; మానితలబ్ధవిజ్ఞానులై - మానిత = మన్నింపబడుటచేత; లబ్ధ = లభించిన; విజ్ఞానులు = విజ్ఞానముకలవారు; ఐ = అయ్యి; వర్తింతురిమ్మహారాజు - వర్తింతురు = తిరిగెదరు; ఈ = ఈ; మహారాజు = మహారాజు; మహీతలంబునందు - మహీ = భూ; తలంబున్ = మండలము; అందున్ = లో.

4-465.1-| విశ్రుతవిక్రముఁడగుచు - విశ్రుత = మిక్కిలిగవినబడెడి, ప్రసిద్ధమైన; విక్రముడు = పరాక్రమము కలవాడు; అగుచున్ = అవుతూ; మిగులఁదనకథావళి - మిగులన్ = ఎక్కువగ; తన = తనయొక్క; కథా = కథల; ఆవళిన్ = సమూహమును; భూప్రజాతతి - భూ = భూమియందలి; ప్రజా = ప్రజల; తతిన్ = సమూహములు; నుతింపనక్కడక్కడ - నుతింపన్ = స్తోత్రముచేయుచుండ; అక్కడక్కడ = అక్కడక్కడ; వినుచు - వినుచున్ = వింటూ; శౌర్యముననఖిల -

శౌర్యమునన్ = పరాక్రమముతో; అఖిల = సర్వ; **దిక్కులను** - దిక్కులనున్ = దిక్కులను; గెల్చి = గెలిచి; **వర్తించు** - వర్తించున్ = తిరుగును; **ధీరయశుఁడు** - ధీర = బుద్ధిబలము; యశుడు = కీర్తియుకలవాడు.

4-466-| ఇట్లు = ఈవిధముగ; **విపాటితవిరోధిమనశ్శల్యుండు** - విపాటిత = బాగనాటిన; విరోధి = శత్రువుల; మనస్ = మనసులలోని; శల్యుండు = ముల్లువంటివాడు; **సురాసురజేగీయమాననిజవైభవుండునై** - సుర = దేవతలచేత; అసుర = రాక్షసులచేత; జేగీయమాన = కీర్తింపబడెడి; నిజ = తన; వైభవుండు = వైభవముకలవాడు; ఐ = అయ్యి; **ధరాచక్రంబునకీతండు** - ధరా = భూ; చక్రంబున్ = మండలమున; కున్ = కు; ఇతండు = ఇతడు; **రాజయ్యెడినని** - రాజు = రాజు; అయ్యెడిని = అగును; అని = అని; **యివ్విధంబున** - ఈ = ఈ; విధమునన్ = విధముగ; **స్తోత్రంబుచేసిన** - స్తోత్రంబున్ = స్తోత్రము; చేసినన్ = చేసినట్టి; **వందిమాగధసూతజనంబులంబృథుచక్రవర్తి** - వంది = వందిజనులు; మాగధ = మాగధులు; సూత = సూతులుయైన; జనంబులన్ = వారిని; పృధుచక్రవర్తి = పృథుచక్రవర్తి; పూజించి = గౌరవించి; **మఱియుం** - మఱియున్ = ఇంకనూ; **బ్రాహ్మణ** - బ్రాహ్మణ = బ్రహ్మణులు; **భృత్యామాత్య** - భృత్య = సేవకులు; అమాత్య = మంత్రులు; పురోహిత = పురోహితులు; పౌర = పౌరులు; జానపద = జానపదులు; తైలిక = తైలమర్ధనములుచేయువారు; తాంబూలిక = తాంబులములను చుట్టిచ్చువారు; నియోజ్య = నియోగింపబడినవారు; **ప్రముఖాశేషజనంబులందత్తదుచిత** - ప్రముఖ = మొదలైన; అశేష = అనేకమైన; జనంబులన్ = జనులను; తత్తత్ = ఆయా; ఉచిత = తగిన; **క్రియలంబూజించె** - క్రియలన్ = విధములుగ; పూజించె = గౌరవించెను; అని = అని; మైత్రేయుండు = మైత్రేయుడు; **చెప్పిన** - చెప్పినన్ = చెప్పగా; విని = విని; **విదురుండిట్లనియె** - విదురుండు = విదురుడు; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-467-| ఏమి = ఏమి; **నిమిత్తమై** - నిమిత్తము = కారణము; ఐ = వలన; భూమి = భూదేవి; **గోరూపిణి** - గో = గోవు, ఆవు; రూపిణి = రూపముధరించినది; **యయ్యె** - అయ్యెన్ = అయినది; **దానికి** - దాని = దాని; కిన్ = కి; **వత్సమయ్యెనెద్దిగొనకొని** - వత్సము = దూడ; అయ్యెన్ = అయినది; ఎద్ది = ఏది; కొనకొని = పూని; **దోహనమునకునర్హంబైన** - దోహనమున్ = పాలుపితుకుట; కున్ = కు; అర్హంబున్ = తగినది; ఐన = అయిన; **పాత్రమెయ్యదిదలఁపంగ** - పాత్రము = గిన్నె; ఎయ్యది = ఏది; తలపంగన్ = పరిశీలించిచూసిన; **దోగ్ధ** - దోగ్ధ = పితికెడివాడు; **యైన** - ఐన = అయిన; **యా** - ఆ = ఆ; **పృథువే** - పృథువు = పృథువు; ఏ = ఏవి; పదార్థముల్ = వస్తువులను; **పిదికెనుబరికింపనవని** - పిదికెను = పితికెను; పరికింపన్ = పరిశీలించిచూసిన; అవని = భూమి; స్వభావమునను = సహజ స్వభావము ప్రకారము; **విషమమై** - విషమము = ఎగుడుదిగుడైనది; ఐ = అయ్యి; **యుండియు** - ఉండియున్ = ఉండినప్పటకిని; **వెలయంగనేరీతి** - వెలయంగన్ = ప్రసన్నమగునట్లు; ఏరీతిన్ = ఏవిధముగ; **సమగతిఁజెందెను** - సమగతిన్ = ఎగుడుదిగుడులులేనివిధమును; చెందెను = చెందినది; జంభవైరి = ఇంద్రుడు {జంభవైరి - జంభాసురునికి శత్రువు, ఇంద్రుడు}.

4-467.1-| **క్రతుహయంబునుగొనిపోవఁగార్యమెద్ది** - క్రతు = యాగ; హయంబున్ = అశ్వమును; కొనిపోవన్ = తీసుపోవలసిన; కార్యము = పని, కారణము; ఎద్ది = ఏమి; **ధీరనిధియైన** - ధీరనిధి = బుద్ధిబలమునకునిధివంటివాడు; ఐన = అయిన; **బ్రహ్మకుమారువలనఁగలిత** - బ్రహ్మకుమారు = సనత్కుమారుని {బ్రహ్మకుమారుడు - బ్రహ్మదేవుని

పుత్రుడు, సనత్కుమారుడు}; వలనన్ = నుండి; కలిత = పొందిన; విజ్ఞానుఁడగుచునేగతినిఁబొందెననఘచారిత్ర - విజ్ఞానుడు = విజ్ఞానము కలవాడు; అగుచున్ = అవుతూ; ఏగతిన్ = ఎటువంటి సుగతిని; పొందెన్ = పొందెను; అనఘచారిత్ర = పుణ్యవర్తనుడా; మైత్రేయ = మైత్రేయడా; యదియుఁగాక - అదియున్ = అంతే; కాక = కాకుండగ.

4-468-| మఱియుఁబరబ్రహ్మంబును - మఱియున్ = ఇంకను; పరబ్రహ్మంబునున్ = కృష్ణుని {పరబ్రహ్మంబు - పరబ్రహ్మస్వరూపుడు, కృష్ణుడు}; భగవంతుండునుబుణ్యశ్రవణకీర్తనుండును - భగవంతుడునున్ = కృష్ణుని {భగవంతుడు - మహిమాన్వితుడు, కృష్ణుడు}; పుణ్యశ్రవణకీర్తనుండును = కృష్ణుని {పుణ్యశ్రవణకీర్తనుండు - పుణ్యవంతమై వినదగ్గ కీర్తనలు కలవాడు, కృష్ణుడు}; సర్వనియామకుండుననగు - సర్వనియామకుండునున్ = కృష్ణుని {సర్వనియామకుండును - సర్వులను నియమించువాడు, కృష్ణుడు}; అగు = అయిన; కృష్ణుని = కృష్ణుని; యవతారాంతరాశ్రయంబగు - అవతార = అవతారము; అంతర = అందులో; ఆశ్రయంబున్ = ఆధారముకలవి; అగు = అయిన; దివ్యకథలను - దివ్య = దివ్యమైన; కథలను = కథలను; భగవంతుండైన - భగవంతుండునున్ = విష్ణువు {భగవంతుడు - వీర్యవంతుడు, విష్ణువు}; ఐన = అయిన; పుండరీకాక్షుండు = విష్ణువు {పుండరీకాక్షుడు - పుండరీకము (పద్మము)లవంటి కన్నులుకలవాడు , విష్ణువు}; పృథ్వవతారంబు - పృథు = పృథునిగా; అవతారంబున్ = అవతారమును; ధరియించి = తాల్చి; గోరూపిణి - గో = గోవు, ఆవు; రూపిణి = రూపముధరించినది; యగు - అగు = అయిన; పృథివింబిదికినది - పృథివిన్ = భూమిని; పిదికినది = పితుకుట; మొదలగు = మొదలైన; కథలన్నియు - కథలు = కథలు; అన్నియున్ = అన్నిటిని; నీకునధోక్షజునకు - నీకున్ = నీకు; అధోక్షజున్ = విష్ణుమూర్తి; కున్ = కిని; దాసుండనయిన - దాసుండన్ = సేవకుడను; అయిన = అయిన; నాకునెఱింగింపుము - నాకున్ = నాకు; ఎఱింగింపుము = తెలుపుము; అనిన - అనినన్ = అనగా; వాసుదేవకథాసంప్రీతచేతస్కుండగు - వాసుదేవ = విష్ణుమూర్తి; కథా = కథలచే; సంప్రీత = మిక్కిలికూర్మిగల; చేతస్కుండు = చిత్తము కలవాడు; అగు = అయిన; విదురుంబ్రశంసించి - విదురున్ = విదురుని; ప్రశంసించి = పొగిడి; మైత్రేయుండిట్లనియె - మైత్రేయుండు = మైత్రేయుడు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను; అట్లు = ఆవిధముగ; బ్రాహ్మణజనంబులచేత - బ్రాహ్మణ = బ్రాహ్మణులైన; జనంబుల్ = వారి; చేతన్ = చేత; రాజ్యంబునందభిషిక్తుండగుచు - రాజ్యంబున్ = రాజ్యమును ఏలుట; అందున్ = కొరకు; అభిషిక్తుండు = పట్టముకట్టబడినవాడు; అగుచున్ = అగుచూ; సకల = సమస్తమైన; ప్రజాపాలన - ప్రజా = ప్రజలను; పాలన = పాలించుటయందు; నియుక్తుండై - నియుక్తుండు = నియమింపబడినవాడు; ఐ = అయ్యి; పృథువు = పృథువు; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యపాలన; చేయుచుండునంత - చేయుచుండున్ = చేస్తున్న; అంతన్ = సమయములో; నీరస = సారములేనిది; యగు - అగు = అయిన; ధరిత్రియందన్నరహితులగుచుంబ్రజలు - ధరిత్రిన్ = భూమి; అందున్ = వలన; అన్న = అన్నము, ఆహారము; రహితులున్ = లేనివారు; అగుచున్ = అవుతూ; ప్రజలు = జనులు; క్షుత్పీడాక్షీణదేహులై - క్షుత్ = ఆకలిచేకలిగిన; పీడా = బాధవలన; క్షీణ = క్షీణించిన; దేహులు = శరీరములుకలవారు; ఐ = అయ్యి; వైన్యునింజూచి - వైన్యునిన్ = పృథుచక్రవర్తిని {వైన్యుడు - వేనుని పుత్రుడు, పృథువు}; చూచి = చూసి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

4-469-| అరయఁగనేము - అరయగన్ = పరికించినచో; ఏము = మేము; బుభుక్షా - బుబుక్షా = ఆకలిచేత;

పరిపీడంబడితిమయ్య - పరి = మిక్కిలి; పీడంబడితిమి = బాధింపబడితిమి; అయ్య = తండ్రీ; పైకొని = పూనుకొని; తరుకోటరజనిత - తరు = చెట్టు; కోటరన్ = తొర్రలో; జనిత = పుట్టిన; వహ్నిచేతను - వహ్ని = నిప్పు; చేతనున్ = వలన; దరికొను = కాలిపోవు; వృక్షములుఁబోలె - వృక్షములున్ = చెట్లు; పోలెన్ = వలె; ధరణీనాథా = రాజా {ధరణీనాథుడు - ధరణి (భూమి)కి నాథుడు, రాజు}.

4-470-| శరణశరణ్యుఁడవగు - శరణ = రక్షణకోరెడివారికి; శరణ్యుడవు = అభయమునిచ్చెడివాడవు; అగు = అయిన; నిను - నినున్ = నిన్ను; శరణము = రక్షణము; వేఁడెదము - వేడెదము = కోరుతున్నాము; మాకు - మాకున్ = మాకు; సత్కృపనన్నంబరసి - సత్ = మంచి; కృపన్ = దయతో; అన్నంబున్ = ఆహారము దొరకునుపాయము; అరసి = విచారించి; కృపచేసి - కృపన్ = దయతో; చేసి = చూపి; ప్రోవుము = కాపాడుము; నరనాయక = రాజ {నరనాయకుడు - నరుల (మానవుల)కు నాయకుడు, రాజు}; యనుచుఁబ్రజలు - అనుచున్ = అంటూ; ప్రజలు = జనులు; నతులై - నతులు = వినయముతో వంగినవారు; ఐ = అయ్యి; పలుకన్ = ప్రార్థించగా.

4-471-| విని = విని; దానికి - దానిన్ = దాని; కిన్ = కి; సదుపాయము - సత్ = మంచి; ఉపాయమున్ = ఏర్పాటును, ఉపాయమును; జననాయకుఁడాత్మఁదలఁచి - జననాయకుడు = రాజు; ఆత్మన్ = మనసున; తలచి = ఆలోచించుకొని; సక్రోధుండై - సక్రోధుండు = కోపముకలవాడు; ఐ = అయ్యి; ధనువున - ధనువునన్ = వింటికి; బాణముఁదొడిగెను - బాణమున్ = బాణమును; తొడిగెను = సంధించెను; ఘనరౌద్రుండైన - ఘన = బహుమిక్కిలి; రౌద్రుండు = రౌద్రముకలవాడు; ఐన = అయిన; త్రిపురఘస్మరుపగిదిన్ - త్రిపురఘస్మరున్ = శివుని {త్రిపురఘస్మరుడు - త్రిపురములను భస్మముచేసినవాడు, శివుడు}; పగిదిన్ = వలె.

4-472-| ఇట్లుదొడిగిన - ఇట్లు = ఈ విధముగ; తొడగినన్ = సంధించగా.

4-473-| మహిపతినప్పుడుగనుఁగొని - మహిపతిన్ = రాజును {మహిపతి - మహి (భూమి)కి పతి , రాజు}; అప్పుడు = అప్పుడు; కనుగొని = చూసి; మహి = భూదేవి; గోరూపమునఁగంప్యమానయునగుచున్ - గో = గోవు, ఆవు; రూపమునన్ = రూపములో; కంప్యమానయున్ = వణికిపోవుచున్నది; అగుచున్ = అవుతూ; గుహకుండగు - కుహకుండు = కపటవృత్తిగలవాడు; అగు = అయిన; లుబ్ధకుఁగని - లుబ్ధకున్ = వేటగానినన్; కని = చూసి; గహనంబునఁబాఱు - గహనంబునన్ = అడవిలోనికి; పాఱున్ = పారిపోవు; హరిణికైవడిఁబాఱెన్ - హరిణిన్ = లేడి; కైవడిన్ = వలె; పాఱెన్ = పరుగెత్తెను.

4-474-| ఇట్లు = ఈవిధముగ; ధరణి = భూదేవి; పాఱిననతండు - పాఱినన్ = పరుగెట్టగా; అతండు = అతడు; కుపితారుణేక్షణుండై - కుపిత = కోపముచే; అరుణ = ఎర్రబడ్డ; ఈక్షణుండు = కన్నులుకలవాడు; ఐ = అయ్యి; వెంటందగిలి = వెన్నంటి; దిక్కులను = దిక్కులకి; విదిక్కులను = మూలలకి; భూభాగనభోభాగంబులనెక్కడఁజనియెనక్కడికి -

భూభాగ = భూమ్మీదిప్రదేశములు; నభోభాగంబులన్ = ఆకాశమందలి ప్రదేశములలోనికి; ఎక్కడన్ = ఎక్కడకు; చనియెన్ = వెళ్ళితే; అక్కడన్ = ఆప్రదేశమున; కిన్ = కు; వెనుదగిలి = వెన్నంటి; యుద్యతాయుధుండై - ఉద్యత్ = ఎత్తిపట్టిన; ఆయుధుండు = ఆయుధముకలవాడు; ఐ = అయ్యి; చనుచుండనవ్వైన్యునింగని - చనుచుండన్ = వెళుతుండగా; ఆ = ఆ; వైన్యునిన్ = పృథుచక్రవర్తిని; కని = చూసి; మృత్యుగ్రస్తులగు - మృత్యు = మరణము; గ్రస్తులు = కమ్మిన, చే పట్టుకొనబడిన; ప్రజల - ప్రజలన్ = జనులు; చందంబుననన్యశరణ్యయై - చందంబునన్ = వలె; అనన్యశరణ్య = శరణజొచ్చుటకింకొకరులేనిది; ఐ = అయ్యి; యతిభయంబునంబరితప్యమానహృదయ - అతి = మిక్కిలి; భయంబునన్ = భయముచేత; పరి = మిక్కిలి; తప్యమాన = తాపముచెందిన; హృదయ = హృదయముకలది; యగుచు - అగుచున్ = అవుతూ; వైన్యా = పృథుచక్రవర్తి; ధర్మవత్సలుండవునునాపన్నరక్షకుండవును - ధర్మ = ధర్మముయెడల; వత్సలుండవునున్ = వాత్సల్యముకలవాడవు {వాత్సల్యము - వత్స (సంతానము) ఎడలనుండెడిలాంటి కూర్మి }; ఆపన్న = ఆపదచెందినవానిని; రక్షకుండవునున్ = రక్షించెడివాడవును; మహాత్ముండవును - మహాత్ముండవునున్ = గొప్పఆత్మకలవాడవును; సకలప్రాణిపరిపాలనావస్థితుండవునునయిన - సకల = సమస్తమైన; ప్రాణి = జీవుల; పరిపాలనా = పరిపాలించుటయందు; అవస్థితుండవు = నియమితుడవు; అయిన = అయిన; నీవీ - నీవున్ = నీవు; ఈ = ఈ; దీనయుుంబాపరహితయుుంగామినియునగు - దీనయున్ = దీనురాలను; పాప = పాపము; రహితయున్ = లేనిదానను; కామినియున్ = ఆడదానిని; అగు = అయిన; నన్నువధియింపంబూని - నన్నున్ = నన్ను; వధియింపన్ = సంహరించెడి; పూని = నిశ్చయముతో; యేల - ఏలన్ = ఎందులకు; వెనుదగులుచున్నవాఁడవు - వెనుదగులుచున్ = వెన్నంటుతూ; ఉన్నవాడవు = ఉన్నావు; ధర్మతత్త్వంబెఱుంగువారు - ధర్మ = ధర్మముయొక్క; తత్త్వంబున్ = లక్షణమును; ఎఱుంగువారు = తెలిసినవారు; సతీజనంబులుగృతాపరాధలైనందీనవత్సలతంజేసి - సతీజనంబులున్ = ఆడువారిని; కృత = చేసిన; అపరాధలన్ = తప్పులుచేసినవారు; ఐనన్ = అయినప్పటికిని; దీన = దీనుల యెడచూపెడి; వత్సలతన్ = వాత్సల్యము; చేసి = వలన; వధింపరని - వధింపరు = సంహరించరు; అని = అని; పలికి = పలికి; మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; ధరణీదేవి = భూదేవి; పృథుచక్రవర్తికిట్లనియె - పృథుచక్రవర్తి = పృథువు; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

4-475-| జననాథచంద్ర - జననాథ = రాజులలో; చంద్ర = చంద్రునివంటివాడ; యీ - ఈ = ఈ; భూజనకోటికి - భూజన = మానవ; కోటి = సమూహమునకు; కిన్ = కు; యానపాత్రసదృశస్థితితో - యానపాత్ర = నౌకవంటి; సదృశ = సమానమైన; స్థితిన్ = పరిస్థితి; తోన్ = కలిగి; ఘనదృఢశరీర - ఘన = బహుమిక్కిలి; దృఢ = గట్టిదియైన; శరీర = దేహముకలదానను; యగు - అగు = అయిన; నేననయమునాధారభూతనగుచుఁజరింతున్ - నేన్ = నేను; అనయమున్ = ఎల్లప్పుడును; ఆధారభూతమున్ = ఆధారముగయుండెడిదానను; అగుచున్ = అవుతూ; చరింతున్ = వర్తింతును; =

4-476-| ఇట్టినన్నుఁగృపామతి - ఇట్టి = ఇటువంటి; నన్నున్ = నన్ను; కృపా = దయగల; మతిన్ = మనసు; యెడలి - ఎడలి = వదలి; యిటు - ఇటు = ఈ విధముగ; విపాటనముచేసి - విపాటనము = చీల్చుట; చేసి = చేసి; త్రుంచెదు -

త్రుంచెదవు = చెండాడెదవు; **ప్రజలు** - ప్రజలున్ = జనులను; **నీట** - నీటన్ = నీటిలో; **మునుఁగకుండంగనేరీతిననఘచరిత** - మునుగకుండగన్ = మునిగిపోకుండా; ఏరీతిన్ = ఏవిధముగ; అనఘచరిత్ర = పుణ్యవర్తన; **యరసి** - అరసి = పరికించి; **రక్షింతువననతండవనికనియె** - రక్షింతువు = కాపాడెదవు; అనన్ = అనగా; అతండు = అతడు; అవని = భూదేవి; కిన్ = కి; అనియెన్ = పలికెను.

4-477-| ధరిత్రీ = భూదేవీ; **మదీయాజ్ఞోల్లంఘనంబు** - మదీయ = నాయొక్క; ఆజ్ఞన్ = ఆజ్ఞను; ఉల్లంఘనంబున్ = దాటుట; **చేయుచున్నదానవు** - చేయుచున్ = చేస్తూ; ఉన్నదానవు = ఉన్నావు; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **నీవు** - నీవున్ = నీవు; **యజ్ఞంబులందు** - యజ్ఞముల్ = యజ్ఞముల; అందున్ = లో; **హవిర్భాగంబులననుభవించుచు** - హవిర్భాగంబులన్ = హవిస్సునందలిభాగమును; అనుభవించుచున్ = అనుభవిస్తూ; **ధాన్యాదికంబుల** - ధాన్య = ధాన్యములు; ఆదికంబులున్ = మొదలైనవానిని; **విస్తరింపంజేయక** - విస్తరింపన్ = పెరుగునట్లు; చేయకన్ = చేయకుండా; **గోరూపంబు** - గో = గోవు యొక్క; రూపంబున్ = రూపమును; ధరియించి = తాల్చి; **యనయంబుఁదృణభక్షణంబు** - అనయంబున్ = ఎల్లప్పుడును; తృణ = గడ్డిని; భక్షణంబున్ = తినుటలు; **చేయుచుఁబాలంబిదుకక** - చేయుచున్ = చేస్తూ; పాలన్ = పాలను; పితుకకన్ = ఇయ్యకుండగ; **నీయంద** - నీ = నీ; అందన్ = లోనే; **యడంచికొంటివి** - అణచికొంటివి = అణచేసుకొన్నావు; **నీయందున్న** - నీ = నీ; అందున్ = అందు; ఉన్న = ఉన్నట్టి; **యోషధీబీజంబులు** - ఓషధీ = ధాన్యముల; బీజంబులున్ = విత్తనములు; **బ్రహ్మచేతంబూర్వంబునందె** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; చేతన్ = వలన; పూర్వంబున్ = పూర్వకాలము; అందె = లోనే; **కల్పింపంబడినయవి** - కల్పింపబడినయవి = సృష్టింపబడినవి; వానిని = వాటిని; నీ = నీ; **దేహంబునంద** - దేహంబున్ = దేహము; అందన్ = లోనే; **యడంచికొని** - అడంచికొని = అణచేసుకొని; **యిప్పుడీయక** - ఇప్పుడు = ఇప్పుడు; ఈయకన్ = ఇవ్వకుండగ; **మూఢహృదయవు** - మూఢ = మూర్ఖపు; హృదయవున్ = హృదయముకలదానవు; **మందమతివియునై** - మందమతియున్ = తెలివితక్కువదానివి; ఐ = అయ్యి; **యపరాధంబు** - అపరాధంబున్ = అపరాధము; చేసిన = చేసినట్టి; **దురాత్మురాలవగు** - దురాత్మురాలవు = దుష్టస్వభావముకలదానవు; అగు = అయిన; **నిను** - నినున్ = నిన్ను; **నాబాణంబులచే** - నా = నాయొక్క; బాణంబుల్ = బాణముల; చేన్ = తో; **జర్జరీభూతశరీరంజేసి** - జర్జరీభూత = ముక్కలుముక్కలయిన; శరీరన్ = దేహముకలదానిని; చేసి = చేసి; వధియించి = సంహరించి; **నీమేనిమాంసంబునంజేసి** - నీ = నీ; మేని = శరీరమందలి; మాసంబునన్ = మాంసము; చేసి = వలన; **క్షుద్బాధితులు** - క్షుత్ = ఆకలిచే; బాధితులున్ = బాధపడుతున్నవారు; **దీనులునగునీ** - దీనులున్ = దీనులును; అగు = అయిన; నీ = నీ; **ప్రజలయార్తి** - ప్రజల = జనులయొక్క; ఆర్తిన్ = బాధను; **నివారించెద** - నివారించెదన్ = పోగొట్టెదను; **నీవు** - నీవున్ = నీవు; **కామినినంటివి** - కామినిన్ = స్త్రీని; అంటివి = అన్నావు; **స్త్రీపురుషనపుంసకులలోనెవ్వరేని** - స్త్రీ = స్త్రీలు; పురుష = పురుషులు; నపుంసకుల = నపుంసకులు; లోనన్ = లోను; ఎవ్వరేని = ఎవరైనాసరే; **భూతదయలేక** - భూత = జీవులయెడ; దయ = కృప; లేక = లేకుండగ; స్వమాత్ర = తనకుమాత్రమే; **పోషకులగుచు** - పోషకులు = పోషించుకొనెడివారు; అగుచున్ = అవుతూ; **నిరనుక్రోశంబుగ** - నిరనుక్రోశంబుగన్ = జాలిలేకుండగ; **భూతద్రోహులై** - భూత = జీవులయెడ; ద్రోహులు = అన్యాయముచేయువారు; ఐ =

అయ్యి; వర్తింతురు = తిరిగెదరో; **వారిని** - వారినిన్ = వారిని; రాజులు = రాజులు; వధించినన్ = సంహరించినను; **వధంబుగాదుగాన** - వధంబున్ = సంహారము; కాదు = కాదు; కాన = కావున; **దానఁబాపంబువొరయదు** - దానన్ = దానివలన; పాపంబున్ = పాపము; ఒరయదు = కలుగదు; **నీవు** - నీవున్ = నీవు; **కామినివైనను** - కామినివి = స్త్రీవి; ఐనను‌న్ = అయినప్పటికిని; **దుర్మదవు** - దుర్ = చెడ్డ; మదవు = గర్వముకలదానవు; **స్తబ్ధవునగుచు** - స్తబ్ధవు = చేష్టారహితవు; అగుచున్ = అవుతూ; **మాయాగోరూపంబునంబాఱిపోవుచున్న** - మాయా = మాయ; గో = గోవు యొక్క; రూపంబునన్ = రూపములో; పాఱిపోవుచున్న = పారిపోతున్న; **నిన్నుఁదిలలంతల** - నిన్నున్ = నిన్ను; తిలలు = నువ్వుగింజలు; అంతల = అంతేసి; **ఖండంబులుచేసి** - ఖండంబులున్ = ముక్కలుగ; చేసి = చేసి; నా = నాయొక్క; **యోగమహిమంబ్రాణికోటినుద్ధరించెదనని** - యోగ = యోగముయొక్క; మహిమన్ = గొప్పదనముతో; ప్రాణి = జీవ; కోటిన్ = జాలమును; ఉద్ధరించెదను = కాపాడెదను; అని = అని; పలికి = పలికి; **రోషభీషణాకారంబు** - రోష = రోషముతో; భీషణ = భయంకరమైన; ఆకారంబున్ = ఆకారము; ధరియించి = తాల్చి; **దండధరునివడువున** - దండధరునిన్ = యముని; వడువునన్ = వలె; వర్తించు = ప్రవర్తించెడి; **పృథునింజూచి** - పృథునిన్ = పృథుచక్రవర్తిని; చూచి = చూసి; **వడంకుచు** - వడంకుచున్ = వణికిపోతూ; మేదిని = భూదేవి; **ప్రాంజలియై** - ప్రాంజలి = అంజలిఘటించినది; ఐ = అయ్యి; **యిట్లని** - ఇట్లు = ఈ విధముగ; అని = అని; **నుతియింపందొడంగె** - నుతియింపన్ = స్తుతింప; తొడంగెన్ = మొదలిడెను.

4-478-| **ఓనాథ** - ఓ = ఓ; నాథ = ప్రభువ; **పరమపురుషుఁడవై** - పరమపురుషుడవు = విష్ణుమూర్తివి {పరమపురుషుడు - అత్యుత్తమపురుషుడు, నారాయణుడు}; ఐ = అయ్యి; **నిజమాయాగుణంబులందినకతనన్** - నిజ = స్వంత; మాయా = మాయయొక్క; గుణంబుల్ = లక్షణములను; అందినన్ = చెందిన; కతనన్ = కారణముచేత; **నానావిధదేహములంబూనుదు** - నానా = అనేక; విధ = రకముల; దేహములన్ = దేహములను; పూనుదు = ధరించెదవు; **సగుణండవగుచు** - సగుణుండవు = గుణములతోకూడినవాడవు; అగుచున్ = అవుతూ; **బుధనుతచరితా** - బుధ = జ్ఞానులచే; నుత = కీర్తింపబడెడి; చరితా = నడవడికకలవాడ.

4-479-| అట్టి = అటువంటి; **నీవు** - నీవున్ = నీవు.

4-480-| **నను** - ననున్ = నన్ను; సకల = సమస్తమైన; **జీవతతికిని** - జీవ = ప్రాణి; తతి = సమూహమున; కిన్ = కిని; మును = పూర్వము; **నీవాధారభూతముగ** - నీవ = నీవే; ఆధారభూతముగన్ = ఆధారమైనదిగా; నిర్మింపన్ = సృష్టింపగా; విను = వినుము; **నాయందుఁజతుర్విధ** - నా = నా; అందున్ = అందు; చతుర్ = నాలుగు {చతుర్విధభూతసృష్టి - 1అచర 2భూచర 3జలచర 4గగనచర జీవసృష్టి}; విధ = రకముల; **ఘనభూతవిసర్గమర్థిఁగైకొనవలసెన్** - ఘన = గొప్ప; భూత = జీవజాలము; విసర్గమున్ = సృష్టిని; అర్థిన్ = కోరి; కైకొనవలసెన్ = చేపట్టవలసివచ్చినది.

4-481-| **అట్లయి** - అట్లు = ఆవిధముగ; అయి = అయ్యి; **యుండ** - ఉండన్ = ఉండగా.

4-482-| **ననునుద్యతాయుధుఁడవై** - ననున్ = నన్ను; ఉద్యత్ = ఎత్తబడిన; ఆయుధవుండవు = ఆయుధము ధరించినవాడవు; ఐ = అయ్యి; మనుజేంద్ర = రాజా {మనుజేంద్రుడు - మనుజులకు ప్రభువు, రాజు}; **వధింపఁబూని** - వధింపన్ = సంహరింప; పూని = పూనుకొని; మసలెదు = తిరిగెదవు; **నీకంటెనునన్యునిెవ్వని** - నీ = నీ; కంటెన్ = కంటే; అన్యునిన్ = ఇతరుని; ఎవ్వని = ఎవరిని; **నే** - నేన్ = నేను; ఘనముగ = గొప్పగ; **శరణంబునొత్తుఁగరుణాభరణా** - శరణంబున్ = రక్షించమని; చొత్తున్ = వేడెదను; కరుణాభరణా = దయని ఆభరణముగకలవాడ.

4-483-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

4-484-| అనఘ = పుణ్యుడ; **స్వకీయంబునై** - స్వకీయంబున్ = తనది; ఐ = అయ్యి; **యతర్కితమునై** - అతర్కితము = తర్కమునకందనిది; ఐ = అయ్యి; **మహిమనొప్పిన** - మహిమన్ = గొప్పదనముతో; ఒప్పిన = ఒప్పుతున్న; **భవన్మాయచేత** - భవత్ = నీ యొక్క; మాయ = మాయ; చేతన్ = వలన; **సకలచరాచరసర్గంబు** - సకల = సమస్తమైన; చర = చలనముకలిగిన; అచర = చలనములేని; సర్గంబున్ = సృష్టిని; నిర్మించి = సృష్టించి; **ధర్మార్థపరుఁడవై** - ధర్మ = ధర్మము; అర్థ = రక్షించెడి; పరుడవు = దీక్షకలవాడవు; ఐ = అయ్యి; **తనరుదీశ** - తనరుదు = విలసిల్లెదవు; ఈశ = ప్రభువ; **నీవిక్రమము** - నీ = నీ యొక్క ; విక్రమమున్ = పరాక్రమము; నవనీరజలోచన = తాజాపద్మములవంటి కన్నులుకలవాడ; **సకలలోకులకు** - సకల = సమస్తమైన; లోకుల్ = ప్రజల; కున్ = కు; **దుర్జయముదలఁపఁదగునట్టి** - దుర్జయమున్ = జయింపరానిది; తలపన్ = అనుకొనుటకు; తగున్ = తగిన; అట్టి = అటువంటి; **నీవు** - నీవున్ = నీవు; **స్వతంత్రుఁడవగుటను** - స్వతంత్రుడవు = స్వతంత్రుడవు; అగుటనున్ = అగుటచేత; **బ్రహ్మఁబుట్టించి** - బ్రహ్మన్ = బ్రహ్మదేవుని; పుట్టించి = సృష్టించి; **యా** - ఆ = ఆ; **బ్రహ్మచేత** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; చేతన్ = చేత.

4-484.1-| సకల = సమస్తమైన; **జగములఁజేయింతు** - జగములన్ = లోకములను; చేయింతు = సృటింపజేసెదవు; **సమతఁబేర్చి** - సమతన్ = మిక్కిలి; పేర్చి = అతిశయించి; **యేకమయ్యుమహాత్మ** - ఏకము = ఒక్కడవే; అయ్యున్ = అయినప్పటికిని; మహాత్మ = గొప్పవాడ; **యనేకవిధములగుచు** - అనేక = అనేకమైన; విధములున్ = విధములుగా; అగుచున్ = అవుతూ; **వెలుగొందుచుందువీ** - వెలుగొందుచుందువు = ప్రకాశించెదవు; ఈ = ఈ; **యఖిలమందుఁజారుతరమూర్తి** - అఖిలము = సమస్తము; అందున్ = లోను; చారుతరమూర్తి = అత్యంతఅందమైనరూపముకలవాడ {చారు - చారుతర - చారుతము}; **యో** - ఓ = ఓ; పృథుచక్రవర్తి = పృథువు అనెడి చక్రవర్తి.

4-485-| **మఱియు** - మఱియున్ = ఇంకను; **మహాభూతేంద్రియ** - మహాభూత = పంచమహాభూతములు {పంచమహాభూతములు - 1గగనము 2వాయువు 3తేజస్సు 4జలము 5భూమి}; ఇంద్రియ = పంచేంద్రియములు {పంచేంద్రియములు - 1కన్ను 2చెవులు 3ముక్కు 4నాలిక 5చర్మము}; **కారకచేతనాహంకారంబులను** - కారక = పంచకర్మేంద్రియములు {పంచకర్మేంద్రియములు - 1కాళ్ళు 2చేతులు 3నోరు 4గుదము 5మర్మావయవము}; చేతన = చిత్తము; అహంకారంబులు = అహంకారములు; అను = అనెడి; **శక్తులంజేసి** - శక్తులున్ = శక్తుల; చేసి = వలన; **యా** - ఈ = ఈ;

**జగంబులకుత్పత్తిస్థితిలయంబులఁగావించుచు** - జగంబుల్ = లోకముల; కున్ = కు; ఉత్పత్తిన్ = సృష్టి; స్థితిన్ = స్థితి; లయంబున్ = లయములను; కావించుచున్ = ఏర్పరుస్తూ; **సముత్కట** - సమ = మిక్కిలి; ఉత్కటన్ = విజృంభించిన; **విరుద్ధశక్తులుగల** - విరుద్ధ = పరస్పరఘర్షణచెందెడి; శక్తులున్ = శక్తులు; కల = కలిగిన; **పురుషునకు** - పురుషున్ = పురుషుని; కున్ = కి; **నమస్కరించెదనట్టి** - నమస్కరించెదన్ = నమస్కరించెదను; అట్టి = అటువంటి; **పరమపురుషుండవయిన** - పరమపురుషుడవు = నారాయణుడవు; అయిన = అయిన; **నీవు** - నీవున్ = నీవు; **నిజనిర్మితంబును** - నిజ = స్వంత; నిర్మితంబునున్ = సృష్టియైనది; **భూతేంద్రియాంతఃకరణాత్మకంబునునైన** - భూత = పంచభూతములు; ఇంద్రియ = పంచేంద్రియములు; అంతఃకరణ = అంతఃకరణ; ఆత్మకంబు = కలిగినది; ఐన = అయిన; **యీ** - ఈ = ఈ; **విశ్వంబు** - విశ్వంబున్ = జగము; **సంస్థాపింపంబూని** - సంస్థాపింపన్ = చక్కగాస్థాపించుటకు; పూని = పూనుకొని.

4-486-| **ఆదివరాహంబవై** - ఆదివరాహంబవు = వరాహావతారుడవు; ఐ = అయ్యి; **యా** - ఆ = ఆ; **రసాతలగతనైన** - రసాతల = పాతాళమున; గత = ఉన్నది; ఐన = అయిన; **నన్నునక్కటికతోడనుద్ధరించితివట్టి** - నన్నున్ = నన్ను; అక్కటిక = జాలి; తోడన్ = తోటి; ఉద్ధరించితివి = కాపాడితివి; అట్టి = అటువంటి; **యుదకాగ్రభాగంబునందర్థినున్న** - ఉదక = నీటి; అగ్ర = పై; భాగంబున్ = భాగము; అందున్ = అందు; అర్థిన్ = కోరి; ఉన్న = ఉన్నట్టి; **నేననెడినావ** - నేను = నేను; అనెడి = అనెడి; నావన్ = నౌక; **యందున్న** - అందున్ = అందు; ఉన్న = ఉన్నట్టి; నిఖిల = సమస్తమైన; **ప్రజావళి** - ప్రజా = ప్రజల; ఆవళిన్ = సమూహమును; **రక్షింపఁగోరి** - రక్షింపన్ = కాపాడవలెనని; కోరి = ఆకాక్షించి; **యీ** - ఈ = ఈ; **పృథురూపధారివైతివట్టి** - పృథు = పృథుచక్రవర్తి; రూప = రూపమును; ధారివి = ధరించినవాడవు; ఐతి = అయితివి; **భూభరణుండవైన** - భూ = భూమిని; భరణుండవు = భరించెడివాడవు; ఐన = అయిన; **నీవిపుడు** - నీవున్ = నీవు; ఇపుడున్ = ఇప్పుడు; **పయోనిమిత్తంబుగానుగ్రచరుఁడవగుచు** - పయస్ = పాలు; నిమిత్తంబుగన్ = కొరకు; ఉగ్ర = భీకరముగ; చరుడవు = తిరుగుతున్నవాడవు; అగుచున్ = అవుతూ;

4-486.1-| **నన్ను** - నన్నున్ = నన్ను; **వధించెదననుచు** - వధించెదన్ = సంహరించెదను; అనుచున్ = అంటూ; **బుద్ధిఁదలఁచుచున్నాఁడవిది** - బుద్ధిన్ = మనసులో; తలచుచున్నాడవు = సంకల్పిస్తున్నావు; ఇది = ఇది; **విచిత్రంబుగాదె** - విచిత్రంబున్ = విచిత్రము; కాదె = కాదా, ఏమి; విశ్వసంపాద్య = విశ్వమునుచక్కగపాలించెడివాడ; నిరవద్య = వంకపెట్టుటకులేనివాడ; వేదవేద్య = జ్ఞానముచేతెలియబడువాడ; భవ్యగుణసాంద్ర = దివ్యమైనగుణములు దట్టముగకలవాడ; **వైన్యభూపాలచంద్ర** - వైన్య = వేనునిపుత్రుడైన (పృథువులనెడి); భూపాల = భూమిని పరిపాలించెడి రాజులలో; చంద్ర = చంద్రునివంటివాడ.

4-487-| **కావుననీశ్వరగుణసర్గరూపంబైనమాయచే** - కావునన్ = అందుచేత; ఈశ్వర = భగవంతుని; గుణ = గుణముల; సర్గ = స్వభావముల, సృష్టించెడి; రూపంబునన్ = స్వరూపము; ఐన = అయిన; మాయ = మాయ; చేన్ = చేత; **మోహితాంతఃకరణులమైన** - మోహిత = మోహములోపడిన; అంతఃకరణులము = అంతకరణములుకలవారము; ఐన = అయిన; **మావంటివారలచేత** - మా = మా; వంటి = వంటి; వారల = వారి; చేతన్ = చేత; **హరిభక్తులచేష్టితం**

**బెఱుంగఁబడదన్న** - హరి = విష్ణుని; భక్తుల = భక్తులు; చేష్టితంబున్ = చేసెడిపని; ఎఱుంగబడదు = తెలిసికొనలేనిది; అన్నన్ = అనినచో; హరి = విష్ణుమూర్తి; **చేష్టితంబెట్లెఱుంగంబడు** - చేష్టితంబున్ = చేసెడిపని; ఎట్లు = ఏ విధముగ; ఎఱుంగంబడు = తెలిసికొనబడును; అట్టి = అటువంటి; **జితేంద్రియయశస్కరులయిన** - జిత్ = జయించిన; ఇంద్రియ = ఇంద్రియములుకలవారనెడి; యశస్ = ప్రసిద్ధి; కరులున్ = పొందినవారు; అయిన = అయిన; **వారలకు** - వారలన్ = వారి; కున్ = కి; **నమస్కరింతు** - నమస్కరింతున్ = నమస్కరించెదను; **అనుచునివ్విధంబునంగోపప్రస్ఫురితాధరుండైన** - అనుచున్ = అంటూ; ఈ = ఈ; విధంబునన్ = విధముగ; కోప = రోషముచేత; ప్రస్ఫురిత = అదురుతున్న; అధరుండు = పెదవికలవాడు; ఐన = అయిన; **పృథునినభినుతించి** - పృథునిన్ = పృథుచక్రవర్తిని; అభినుతించి = స్తోత్రముచేసి; **ధైర్యంబవలంబించి** - ధైర్యంబున్ = ధైర్యమును; అవలంభించి = చేపట్టి; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకనూ; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-488-| విమలాత్మ = నిర్మలమైన ఆత్మకలవాడ; **నాకునభయము** - నాకున్ = నాకు; అభయమున్ = శరణము; **సమకూరెడునట్లుగాఁగ** - సమకూరెడున్ = కలుగెడి; అట్లుగాగ = విధముగ; **సన్మతి** - సత్ = మంచి; మతిన్ = మనసుతో; **నీక్రోధమునుపశమించి** - నీ = నీ యొక్క; క్రోధమున్ = కోపమును; ఉపశమించి = శాంతింపజేసి; కరుణింపుము = కాపాడుము; **నావిన్నపము** - నా = నా యొక్క; విన్నపమున్ = విజ్ఞాపనను; వినుము = వినుము; **పురుషనిధానా** - పురుష = పౌరుషమునకు; నిధానా = నిధియైనవాడ.

4-489-| **ధర** - ధరన్ = ప్రపంచములో; **విరులుగందకుండఁగ** - విరులున్ = పూవులు; కందకుండగ = కందిపోకుండా; **సరసగతింబూవుఁదేనెఁజవిగొనునిందిందిరవిభుకైవడి** - సరస = సున్నితమైన; గతిన్ = విధముగ; పూవుదేనెన్ = మకరందమును; చవిగొనున్ = తాగెడి; ఇందిందిరవిభున్ = గండుతుమ్మెద; కైవడిన్ = వలె; **బుధుఁడగు** - బుధుడు = జ్ఞాని; అగు = అయిన; **పురుషుఁడు** - పురుషుడు = మానవుడు; **సారాంశమాత్మఁబూని** - సారాంశమున్ = అవసరమైనదానిని; ఆత్మన్ = మనసున; పూని = పూనుకొని; గ్రహించున్ = సంపాదించుకొనును.

4-490-| **వినవయ్య** - విను = వినుము; అయ్య = తండ్రి; **తత్త్వదర్శనులైనయట్టి** - తత్త్వదర్శనులు = తత్త్వజ్ఞానముకలవారు; **సన్మునులచేనైహికాముష్మికంబులైన** - సత్ = మంచి; మునుల్ = మునుల; చేన్ = చేత; ఐహిక = ఇహలోకపు; ఆముష్మికంబులు = పరలోకపువి; ఐన = అయిన; = **ఫలప్రాప్తికర్థిఁగృష్యాద్యగ్నిహోత్రా ద్యుపాయంబులుర్విమీఁద** - ఫల = ఫలములను; ప్రాప్తి = పొందుట; కిన్ = కై; అర్థిన్ = పూని; కృషి = వ్యవసాయము; ఆది = మొదలగునవి; అగ్నిహోత్ర = నిప్పు; ఆది = మొదలగునవి; ఉపాయంబులున్ = ఉపాయములను; ఉర్వి = భూమి; మీదన్ = పైన; = **దృష్టంబులునునాచరితములునగుచుఁదానెనయఁదగునుపాయమెవ్వఁడాచరించును** - దృష్టంబులునున్ = నిరూపించబడినవానిలో; ఆచరితంబులున్ = ఆచరింపతగినవి; అగుచున్ = అవుతూ; తాన్ = తను; ఎనయన్ = ఎన్నుకొన; తగున్ = తగినట్టి; ఉపాయమున్ = ఉపాయమును; ఎవ్వడున్ = ఎవరైతే; ఆచరించున్ = ఉపయోగించునో; = **వాఁడు** - వాడున్ = వాడు; **ప్రాపించుఁదత్ఫలమును** - ప్రాపించున్ = పొందును; తత్ = ఆ; ఫలమున్ = ప్రయోజనమును;

విద్వాంసుఁడైనను - విద్వాంసుడు = పండితుడు; ఐనన్ = అయినప్పటికిని; వెలయ - వెలయన్ = ప్రసిద్ధముగ; దీనినాదరింపక - దీనిన్ = దీనిని; ఆదరింపక = లక్ష్యపెట్టక.

4-490.1-| తనయంతనాచరించెనేనినాయాసమే - తనయంతన్ = తనంతతానే; ఆచరించెనేనిన్ = ఆచరించినచో; ఆయాసమే = శ్రమమాత్రమే; యగుఁగాని - అగున్ = అగును; కాని = కాని; తత్ఫలమునుబొందఁడు - తత్ = దాని; ఫలమున్ = ఫలితమును; పొందడు = పొందడు; బహుళకాలమునకైన - బహుళ = చిర; కాలమున్ = కాలమున; కిన్ = కి; ఐనన్ = అయినను; వినుతగుణశీల - వినుత = స్తుతింపబడిన; గుణ = సుగుణములుకల; శీల = స్వభావముకలవాడు; మాటలు = మాటలు, వర్ణనలు; వేయునేల - వేయున్ = వెయ్యి (1000), వేయుట; ఏలన్ = ఎందులకు.

4-491-| అని = అని; మఱియు - మఱియున్ = ఇంకనూ; మహి = భూదేవి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-492-| జలరుహగర్భుచేత - జలరుహగర్భు = బ్రహ్మదేవునిచే {జలరుహగర్భుడు - జలరుహము (నీటపుట్టినది, పద్మము)న గర్భుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; మును = పూర్వము; చాల - చాలన్ = మిక్కిలిగ; సృజింపఁగఁబడ్డ - సృజింపగబడ్డ = సృష్టింపబడిన; యోషధుల్ - ఓషధుల్ = ధాన్యములు; కలుషమతిన్ - కలుష = పాపపు; మతిన్ = బుద్ధితో; ధృతవ్రతులుగాని - ధృతవ్రతులు = దీక్షకలవారు; కాని = కానట్టి; యసజ్జనభుజ్యమానమై - అసజ్జన = దుర్జనములచే; భుజ్యమానమున్ = అనుభవింపబడినవి; ఐ = అయ్యి; వెలయుటఁజూచి - వెలయుటన్ = ప్రసిద్ధమగుటను; చూచి = చూసి; యే - ఏ = ఎట్టి; నృపతివీరులు - నృపతి = రాజులు; వీరులున్ = శూరులును; మాన్పమిఁజోరబాధలన్ - మాన్పమిన్ = మానిపించకపోవుటచే; చోర = దొంగల; బాధలన్ = బాధలను; బలుమఱుఁబొంది - పలుమఱు = అనేకమార్లు; పొంది = పొంది; యేనపరిపాలితనై - ఏన్ = నేను; అపరిపాలితను = పరిపాలించెడివారులేనిదానను; ఐ = అయ్యి; కృశియించి = చిక్కిపోయి; వెండియున్ = ఇంకను.

4-493-| అనుపమమఖకర్మక్రియలనయము - అనుపమ = సాటిలేని; మఖకర్మ = యజ్ఞకర్మలు; క్రియలున్ = చేయుటలు; అనయమున్ = అవశ్యము; లేకుంట - లేకుంటన్ = లేకపోవుటచేతను; నేననాదృతనగుచున్ - నేన్ = నేను; అనాదృతన్ = ఆదరింపబడనిదానను; అగుచున్ = అవుతూ; జననాయక = రాజా; యీ - ఈ = ఈ; లోకము - లోకమున్ = లోకము; ఘనచోరీభూతమగుటఁగనుఁగొని - ఘన = పెద్ద; చోరీభూతము = దొంగిలింపబడుతున్నది; అగుటన్ = అగుటను; కనుగొని = చూసి; యంతన్ - అంతన్ = అంతట.

4-494-| సవనాదిసిద్ధికొఱకై - సవన = యాగము; ఆది = మొదలైనవి; సిద్ధి = ఫలించుటకు; కొఱకై = కోసమైన; తవిలి = పూని; తదీయౌషధీవితతులను - తదీయ = ఆ యొక్క; ఓషధీ = ధాన్యముల; వితతులను = సమూహమును; ధరణీధవ = రాజా {ధరణీధవుడు - ధరణి (భూమికి) ధవుడు (భర్త) , రాజు}; యేనపుడు - ఏన్ = నేను; అపుడున్ = అప్పుడు;

గ్రసించితినవియును - గ్రసించితిన్ = మ్రింగితిని; అవియునున్ = అవికూడ; నా = నా; యందు - అందున్ = లో; జీర్ణమయ్యెఁగడంకన్ - జీర్ణము = కలిసి; అయ్యెన్ = పోయినవి; కడంకన్ = చివరకు.

4-495-| విను = వినుము; వానినొక - వానిన్ = వాటిని; ఒక = ఒక; యుపాయంబునఁగ్రమ్మఱఁబడయవచ్చు - ఉపాయంబునన్ = ఉపాయముతో; క్రమ్మఱన్ = మరల; పడయన్ = పొంద; వచ్చును = వీలగును; భూవరచంద్రా - భూవర = రాజులలో; చంద్ర = చంద్రునివంటివాడ; వినుమది - వినుము = వినుము; అదిన్ = దానిని; యెఱిఁగించెద - ఎఱిగించెదన్ = తెలిపెదను; నీకును - నీ = నీ; కును = కు; వత్సలురాలనగుట - వత్సలురాలను = వాత్సల్యముపొందినదానను; అగుటన్ = అగుటచేత; గురుతరచరితా - గురుతర = మిక్కిలిగొప్ప {గురు – గురుతరము – గురుతమము}; చరితా = నడవడికకలవాడ.

4-496-| అనయము - అనయమున్ = అవశ్యము, తప్పక; నాకొక - నా = నా; కున్ = కు; ఒక = ఒక; వత్సమునను రూప - వత్సము = దూడను; అనురూప = అనుకూలమైన; సుదోహనమ్మునను రూపక - సు = మంచి; దోహనమ్మున్ = పాలిపితికెడిపాత్రను; అనురూపక = అనుకూలమైన; దోగ్ధనుగల్పింపుము - దోగ్ధనున్ = పాలుపితికెడివాడను; కల్పింపుము = ఏర్పరుచుము; యట్లయిననునీ - అట్లు = ఆ విధముగ; అయినను = అయినచో; ఈ = ఈ; భూతములకవనినాయక - భూతముల్ = జీవుల; కున్ = కి; అవనినాయక = రాజా; దానన్ = దానివలన.

4-497-| పరఁగనభీప్సితములు - పరగన్ = ప్రసిద్ధముగ; అభీప్సితములున్ = కోరినవాటిని; బలకరములునగునన్న - బలకరములు = బరవర్ధకములు; అగు = అయిన; అన్న = ఆహారమును; దుగ్ధకలితములగు - దుగ్ధ = పాలుతోను; కలితములు = కూడినవి; అగు = అయిన; భాసుర = గొప్ప; కామంబులఁబిదికెద - కామంబులన్ = కోరికలను; పిదికెదన్ = ఇచ్చెదను; నరనాయకచంద్ర - నరనాయక = రాజులలో; చంద్ర = చంద్రునివంటివాడ; వినుము = వినుము; నావచనంబుల్ - నా = నా యొక్; వచనంబుల్ = మాటలను.

4-498-| మనుజవరేణ్య = మానవులలోఉత్తముడా; యేను - ఏను = నేను; విషమస్థలినై - విషమ = సమముకాని, ఎగుడుదిగుడు; స్థలిని = స్థలముకలదానిని; ఐ = అయ్యి; యిపుడున్న దాననొయ్యన - ఇపుడు = ఇప్పుడు; ఉన్నదానన్ = ఉన్నాను; ఒయ్యన్ = చటుక్కున; జలదాగమోదితపయఃప్రకరంబు - జలద = మేఘములు, వర్షరుతువు; ఆగమ = రాగా; ఉదిత = పడిన; పయస్ = నీటి; ప్రకరంబున్ = మొత్తములు; తదాగమంబువోయిననుదదంబువుల్ - తత్ = అలా; ఆగమంబున్ = వచ్చి; ఓయిన = పోగా; తత్ = ఆ; అంబువుల్ = నీరు; పుడమినింకక - పుడమిన్ = నేలలోకి; ఇంకకన్ = ఇంకిపోకుండగ; యంతట - అంతటన్ = అక్కడనే; నిల్చునట్లుగా - నిల్చునట్లుగాన్ = నిలబడేటట్లుగా; మనునిభ = మనువంశోద్ధారక; నన్నునిప్పుడు - నన్నున్ = నన్ను; ఇప్పుడున్ = ఇప్పుడు; సమస్థలినై - సమ = సమతలమైన; స్థలిని = స్థలముకలదానిని; ఐ = అయ్యి; పెనుపొందఁజేయవే - పెంపొందన్ = విస్తరించునట్లుగా; చేయవే = చేయుము.

4-499-| అని = అని; యివ్విధముననా - ఈ = ఈ; విధమునన్ = విధముగ; ఆ = ఆ యొక్క; భూవనితామణి = భూదేవి {భూవనితామణి - భూమి అనెడిస్త్రీలలో మణివంటియామె, భూదేవి}; పలుకు - పలుకున్ = పలికిన; మధురవచనంబులుదా - మధుర = తీయని; వచనంబులున్ = మాటలను; తాన్ = తను; విని = విని; యనురాగముదనమనమునఁగడలుకొనంగ - అనురాగమున్ = కూరిమి; తన = తన యొక్క; మనమునన్ = మనసులో; కడలుకొనంగన్ = పొంగిపొర్లగా; రాజముఖ్యుండంతన్ - రాజముఖ్యుండు = మహారాజు; అంతన్ = అంతట.

4-500-| మనువును - మనువునున్ = మనువుని; దూడఁజేసి - దూడన్ = దూడగా; చేసి = చేసికొని; గరిమన్ = గొప్పగా; నిజపాణితలంబు - నిజ = తన యొక్క; పాణితలంబున్ = అరచేతిని; లీల - లీలన్ = లీలగా; దోహనముగఁజేసి - దోహనమున్ = పాలుపితికెడిపాత్రగా; చేసి = చేసి; యందు - అందున్ = దానిలో; సకలౌషధులంబిదికెంగ్రమంబునం దనరఁగఁదద్విధంబుననుదత్పృథువత్సల - సకల = సమస్తమైన; ఔషధులనున్ = ధాన్యాదులను; పిదికెదన్ = పితికెను; క్రమంబునన్ = క్రమముగా; తనరన్ = విలసిల్లునట్లుగ; తత్ = ఆ; విధంబుననున్ = విధముగ; తత్ = ఆ; పృథు = పృథుచక్రవర్తిచే; వత్సల = వాత్సల్యముపొందినది; యైన - ఐన = అయిన; భూమియందనయము - భూమి = భూదేవి; అందున్ = నుండి; అనయమున్ = అవశ్యము; వారువారునుబ్రియంబగు - వారువారునున్ = వారందరును; ప్రియంబున్ = ఇష్టము; అగు = అయిన; కోర్కులు - కోర్కులున్ = కోరికలను; వొందిరున్నతిన్ - ఒందిరిన్ = పొందిరి; ఉన్నతిన్ = అభివృద్ధితో, ఔన్నత్యముతో.

4-501-| బలసి = కూడి; ఋషుల్ = ఋషులు; బృహస్పతి = బృహస్పతిని; వత్సకంబుగానర్థించి - వత్సకంబున్ = దూడగా; అర్థించి = కోరి; తమ = తమ యొక్క; యింద్రియంబులందునంచితచ్ఛందోమయక్షీరమును - ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; అందున్ = లో; అంచిత = అందమైన; ఛందస్ = ఛందస్సుతో; మయ = నిండిన; క్షీరమున్ = పాలను; దేవతలు - దేవతలున్ = దేవతలు; సురరాజు - సురరాజున్ = ఇంద్రుని {సురరాజు - సుర (దేవతల)కి రాజు , ఇంద్రుడు}; వత్సంబుగాఁగఁగనక - వత్సంబున్ = దూడ; కాగన్ = అగునట్లు; కనక = బంగారపు; పాత్రమునందుఁదనరునోజోబల - పాత్రమున్ = పాత్ర; అందున్ = లో; ఒజస్ = తేజస్సు; బల = శక్తి; వీర్యామృతంబునై - వీర్య = వీర్యము యనురూపమైన; అమృతంబున్ = అమృతము; ఐ = అయ్యి; వెలయు = ప్రసిద్ధమగు; పయసు - పయసున్ = పాలను; దైత్యదానవులు - దైత్య = దితిసంతానమైన; దానవులున్ = రాక్షసులు; దైత్యశ్రేష్ఠుఁడగు - దైత్య = రాక్షసులలో; శ్రేష్ఠుడు = ఉత్తముడు; అగు = అయిన; గుణశాలిఁబ్రహ్లాదు - గుణ = సుగుణములుకల; శాలిన్ = స్వభావముకలవాడు; ప్రహ్లాదున్ = ప్రహ్లాదుని; వత్సంబుఁజేసి - వత్సంబున్ = దూడగా; చేసి = చేసికొని.

4-501.1-| ఘనసురాసవరూపదుగ్ధంబు - ఘన = గొప్ప; సుర = పెద్ద; ఆసవ = మకరందపు, కల్లు; రూప = రూపముకల; దుగ్ధంబున్ = పాలను; వరుసనప్సరోజన - వరుసన్ = వరుసగా; అప్సరః = అప్సరలుయైన; జన = వారు; గంధర్వులలరి - గంధర్వులు = గంధర్వులు; అలరి = సంతోషించి; యపుడుదనర - అపుడున్ = అప్పుడు; తనరన్ = అతిశయముతో; విశ్వావసువు - విశ్వావసువున్ = విశ్వావసువును; వత్సమునుగఁజేసి - వత్సమునుగన్ = దూడగా; చేసి = చేసి;

పద్మమయనిర్మితంబైన - పద్మ = పద్మముల; మయ = తోనిండుగ; నిర్మితంబున్ = తయారచేయబడినది; ఐన = అయిన; పాత్రమందు - పాత్రమున్ = పాత్ర; అందున్ = లో.

4-502-I మాధుర్య = మధురమైన; సౌందర్యసహిత - సౌందర్య = అందముతో; సహిత = కూడినదియైన; గాంధర్వక్షీరంబునుబిత్రుదేవతలు - గాంధర్వ = సంగీతమనెడి; క్షీరంబునున్ = పాలను; పిత్రుదేవతలు = పిత్రుదేవతలు; సూర్య = సూర్యుని; వత్సకంబుగా - వత్సకంబుగాన్ = దూడగా; నామపాత్రంబునందుఁగవ్యంబను - ఆమ = ఆవమునకాల్చిన; పాత్రంబున్ = కుండ; అందున్ = లో; కవ్యంబున్ = కవ్యము {కవ్యము – పితృదేవతలకీయదగిన యన్నము}; అను = అనెడి; దుగ్ధంబును - దుగ్ధంబునున్ = పాలను; సిద్ధులుగపిలవత్సకంబుగానాకాశపాత్రమందు - సిద్ధులున్ = సిద్ధులు; కపిల = కపిలుని; వత్సకంబుగాన్ = దూడగా; ఆకాశ = అవకాశము అనెడి; పాత్రమున్ = పాత్ర; అందున్ = లో; సంకల్పనారూపాణిమాదిసిద్ధి - సంకల్పన = సంకల్పమనెడి; రూపాణి = రూపముకల; అణిమాది = అణిమాది {అణిమాదిఅష్టసిద్ధులు - 1అణిమ (అణువుగ సూక్ష్మత్వము నందుట) 2మహిమ (పెద్దగ అగుట) 3గరిమ (బరువెక్కుట) 4లఘిమ (తేలికగనౌట) 5ప్రాప్తి (కోరినది ప్రాప్తించుట) 6ప్రాకామ్యము (కోరిక తీర్చుట) 7ఈశత్వము (ప్రభావము చూపగలుగుట) 8వశిత్వము (వశీకరణము) }; సిద్ధి = సిద్ధించుట; యను - అను = అనెడి; క్షీరంబును - క్షీరంబునున్ = పాలను; విద్యాధరాదులు - విద్యాధర = విద్యాధరులు; ఆదులు = మొదలగువారు; తద్వత్సకంబునుదత్పాత్రకంబునుంగా - తత్ = అదే (కపిలుడే); వత్సకంబునున్ = దూడను; తత్ = అదే (ఆకాశమే); పాత్రంబునున్ = పాత్ర; కాన్ = కాగా; ఖేచరత్వాది - ఖేచరత్వ = గగనవిహారము; ఆది = మొదలగు; వ్యాపారరూప - వ్యాపార = ఉద్యోగముల; రూప = రూపముకల; క్షీరంబునుగింపురుషాదులు - క్షీరంబునున్ = పాలను; కింపురుష = కింపురుషులు; ఆదులున్ = మొదలగువారు; మయవత్సకంబునునాత్మపాత్రంబునుంగా - మయ = మయుని; వత్సకంబునున్ = దూడగా; ఆత్మ = తామే; పాత్రంబునున్ = పాత్ర; కాన్ = కాగా; సంకల్పమాత్ర = సంకల్పించిన; సంకల్పమాత్ర - మాత్ర = మాత్రముతోనే; ప్రభవంబునంతర్ధానాద్భుతాత్మసంబంధియునగు - ప్రభవంబున్ = కలిగెడి; అంతర్ధాన = మాయమగుట; ఆది = మొదలైన; అద్భుత = అద్భుతమైనవి; ఆత్మ = ఆత్మకు; సంబంధియున్ = సంబంధించినవి; అగు = అయిన; మాయయను - మాయ = మాయ; అను = అనెడి; క్షీరంబును - క్షీరంబునున్ = పాలను; యక్షరక్షోభూతపిశాచంబులు - యక్ష = యక్షులు; రక్షః = రాక్షసులు; భూత = భూతములు; పిశాచంబులున్ = పిశాచములును; భూతేశవత్సకంబుఁగపాల - భూతేశు = కుబేరుని {భూతేశు - సర్వభూతములకు ప్రభువు , కుబేరుడు}; వత్సకంబున్ = దూడగా; కపాల = పుర్రెని; పాత్రంబునుంగా - పాత్రంబునున్ = పాత్ర; కాన్ = కాగా; రుధిరాసవంబను - రుధిర = రక్తము; ఆసవంబున్ = పానము; అను = అనెడి; క్షీరంబునునహిదందశూకసర్ప - క్షీరంబునున్ = పాలను; అహి = అహి, పాము; దందశూక = దందశూకము, పాము; సర్ప = సర్పము, పాము; నాగంబులుదక్షకవత్సంబును - నాగంబులున్ = నాగులు, పాములు; తక్షక = తక్షకుని; వత్సకంబునున్ = దూడగా; బిలపాత్రంబునుంగా - బిల = కన్నము; పాత్రంబునున్ = పాత్ర; కాన్ = కాగా; విషరూపక్షీరంబునుబశువులు - విష = విషము యనెడి; రూప = రూపముకల; క్షీరంబునున్ = పాలను; పశువులున్ = పశువులు; గోవృషవత్సకంబునరణ్యపాత్రంబునుంగాఁదృణంబను - గోవృష = గిత్త (మగదూడ)ను; వత్సకంబున్ =

దూడగా; అరణ్య = అరణ్యమును; పాత్రంబునున్ = పాత్ర; కాన్ = కాగా; తృణంబు = గడ్డి; అను = అనెడి; **క్షీరంబునుగ్రవ్యాదమృగంబులు** - క్షీరంబునున్ = పాలను; క్రవ్యాద = మాంసాహార; మృగంబులున్ = జంతువులు; **మృగేంద్రవత్సకంబునునాత్మకళేబరపాత్రకంబునుంగాఁగ్రవ్యంబను** - మృగేంద్ర = సింహమును; వత్సకంబున్ = దూడగా; ఆత్మ = తమ యొక్క; కళేబర = కళేబరము; పాత్రకంబునున్ = పాత్ర; కాన్ = కాగా; క్రవ్యంబున్ = మాంసము; అను = అనెడి; **దుగ్ధంబును** - దుగ్ధంబునున్ = పాలను; **విహంగంబులు** - విహంగంబులున్ = పక్షులు; **సుపర్ణవత్సకంబు** - సుపర్ణ = గరుడుని {సుపర్ణుడు - సు (మంచి) పర్ణ (రెక్కలు) కలవాడు , గరుత్మతుడు}; వత్సకంబున్ = దూడగా; **నిజకాయపాత్రంబునుంగాఁగీటకఫలాదికంబను** - నిజ = తమ యొక్క; కాయంబున్ = దేహములు; పాత్రంబునున్ = పాత్ర; కాన్ = కాగా; కీటక = కీటకములు; ఫల = ఫలములు; ఆదికంబున్ = మొదలైనవి; అను = అనెడి; **దుగ్ధంబును** - దుగ్ధంబునున్ = పాలను; **వనస్పతులు** - వనస్పతులున్ = ఒకరకమైన చెట్లు {వనస్పతులు - రావి మర్రి అత్తి మొదలగు పూలు పుయ్యకుండగ కాసెడి చెట్లు }; **వటవత్సకంబుగా** - వట = రావిచెట్టు; వత్సకంబుగాన్ = దూడగా; **భిన్నరోహరూపపయస్సును** - భిన్న = వివిధరకములైన; ఆరోహ = ఎత్తులుకలిగిన; రూప = రూపముకల; పయస్సునున్ = పాలను; గిరులు = కొండలు; **హిమవద్వత్సకంబును** - హిమవత్ = హిమవతపర్వతము; వత్సకంబునున్ = దూడగా; **నిజసానుపాత్రకంబునుంగా** - నిజ = తమ యొక్క ; సాను = సానువులు; పాత్రకంబునున్ = పాత్ర; కాన్ = కాగా; **నానాధాతువులను** - నానా = రకరకముల; ధాతువులు = ఖనిజములు; అను = అనెడి; **దుగ్ధంబునుంగానివ్విధంబున** - దుగ్ధంబునున్ = పాలను; కాన్ = కాగా; ఈ = ఈ; విధంబునన్ = విధముగా; సమస్త = సమస్తమైన; చరాచర = కదలగలకదలలేని ప్రాణుల; **వర్గంబు** - వర్గంబున్ = సమూహములును; **స్వముఖ్యవత్సకంబును** - స్వ = తమలోని; ముఖ్య = ముఖ్యులను; వత్సకంబునున్ = దూడలుగా; **స్వస్వపాత్రకంబునుంగా** - స్వస్వ = తమతమ; పాత్రకంబునున్ = పాత్రలుకాగా; **భిన్నరూపంబులైన** - భిన్న = వివిధరకముల; రూపంబులున్ = రూపములు; ఐన = అయినట్టి; **క్షీరంబులంబిదికె** - క్షీరంబులన్ = క్షీరములను; పిదికెన్ = పితికిరి; అని = అని; చెప్పి = చెప్పి; **మఱియును** - మఱియునున్ = ఇంకను.

4-503-| **క్రమముననిటు** - క్రమముననన్ = వరుసగా; ఇటు = ఇలా; **పృథ్వాదులుదమతమ** - పృథు = పృథుచక్రవర్తి; ఆదులు = మొదలగువారు; తమతమ = తమతమ; **కామితములనఁగఁదగు** - కామితంబులు = కోరికలు; అనన్ = అనుటకు; తగిన = తగినట్టి; **భిన్నక్షీరము** - భిన్న = రకరకముల; క్షీరమున్ = పాలను; **దోహనవత్సకభేదమునందగఁబిదికిరంత** - దోహన = పితికెడిపాత్రలు; వత్సక = దూడలు యొక్క; భేదమున్ = భేదము; అందగన్ = పొందునట్లుగ; పిదికిరి = పితికిరి; అంతన్ = అంతట; **ధరణీధవుఁడున్** - ధరణీధవుడున్ = రాజుకూడ {ధరణీధవుడు - ధరణి (భూమికి) ధవుడు (భర్త), రాజు}.

4-504-| **సముచితానందమునుబొంది** - సముచిత = చక్కటి; ఆనందమును = ఆనందమును; పొంది = పొంది; **సర్వకామదుఘు** - సర్వ = సమస్తమైన; కామ = కామితములను; దుఘు = ఇచ్చునది; **యనందగు** - అనన్ = అనుటకు;

తగు = తగినట్టి; **భూమిని** - భూమినిన్ = భూమిని; **దుహితఁగాఁగఁగోరి** - దుహిత = కూతురు; కాగన్ = కాగా; కోరి = పూని; కైకొని = చేపట్టి; **నిజధనుఃకోటిచేత** - నిజ = తన; ధనుస్ = విల్లుల; కోటిన్ = సమూహము; చేతన్ = చేత; **భూరిగిరికూటములఁజూర్ణములుగఁజేసి** - భూరి = అతిపెద్ద; గిరి = కొండల; కూటములు = వరుసలను; చూర్ణములుగన్ = పిండిపిండిగ; చేసి = చేసి.

4-505-| **చండదోర్దండలీల** - చండ = భయంకరమైన; దోర్దండ = భుజముల; లీలన్ = విలాసములతో; **భూమండలంబు** - భూమండలంబున్ = భూప్రదేశములను; **సమతలంబుగఁజేసి** - సమతలంబున్ = ఎగుడుదిగుడులేనిప్రదేశముగ; చేసి = చేసి; **శశ్వత్ప్రసిద్ధినొంది** - శశ్వత్ = శాశ్వతమైన; ప్రసిద్ధిన్ = కీర్తిని; ఒందెన్ = పొందెను; **యవ్విభుఁడీలోకమందునెల్ల** - ఆ = ఆ; విభుడు = ప్రభువు; ఈ = ఈ; లోకము = జగము; అందున్ = లో యున్న; ఎల్ల = అందరు; **ప్రజకుఁదండ్రియు** - ప్రజ = జనుల; కున్ = కిని; తండ్రియు = తండ్రి; **జీవనప్రదుఁడునగుచు** - జీవన = జీవికను, జీవనోపాధిని; ప్రదుడున్ = సమకూర్చువాడు; అగుచున్ = అవుతూ.

4-506-| **అక్కడక్కడఁబూర్వంబునందు** - అక్కడక్కడ = అక్కడక్కడ; పూర్వంబున్ = ఇంతకుముందుకాలము; అందున్ = లో; లేని = లేనట్టి; గ్రామ = గ్రామములు; పట్టణ = పట్టణములు; దుర్గ = కోటలు; ఖర్వట = కొండపల్లెలు; పుళింద = బోయగూడెములు; ఖేట = కాపు పేటలు; శబరాలయ = శబరులగూడెములు; వ్రజ = పశువులశాలలు; వాట = వీధులు; ఘోష = గొల్లపల్లెలు; **వివిధనిలయములర్థిగావించెనంత** - వివిధ = రకరకముల; నిలయములున్ = జనవాసములు; అర్థిన్ = కోరి; కావించెన్ = ఏర్పరచెను.

4-507-| వారును = వారుకూడ; **భయవిరహితులై** - భయ = భయములు; విరహితులు = ఏమిలేనివారు; ఐ = అయ్యి; **బోరనఁదత్తన్నివాసములయందు** - బోరనన్ = శీఘ్రమే; తత్తత్ = అయా; నివాసములు = జనవాసముల; అందున్ = లో; సుఖ = సుఖము; **శ్రీరుచినొప్పుచునుండిరి** - శ్రీ = సంపదలుతో; రుచిన్ = ప్రకాశించుతూ; ఒప్పుచున్ = చక్కగా; ఉండిరి = ఉండిర్; **వారక** - వారకన్ = అవశ్యము; **యాపృథునిఁబొగడ** - ఆ = ఆ; పృథున్ = పృథుచక్రవర్తిని; పొగడన్ = స్తుతించుట; **వశమె** - వశమే = సాధ్యమా ఏమి; ధరిత్రిన్ = భూమిపైన.

4-508-| అని = అని; చెప్పి = చెప్పి; **మునినాథుఁడైన** - ముని = మునులలో; నాథుడు = ముఖ్యుడు; ఐన = అయిన; **మైత్రేయుఁడవ్విదురునకిట్లను** - మైత్రేయుడు = మైత్రేయుడు; ఆ = ఆ; విదురున్ = విదురుని; కిన్ = కిని; ఇట్లు = ఈ విధముగ; అను = పలికెను; **వేడ్కతోడననఘాత్మ** - వేడ్క = కుతూహలము; తోడన్ = తోటి; అనఘాత్మ = పుణ్యాత్మా; **రాజర్షి** - రాజ = రాజులలో; ఋషి = ఋషి; **యైన** - ఐన = అయిన; **వైన్యుండశ్వమేధశతంబు** - వైన్యుండు = పృథుచక్రవర్తి; అశ్వమేధ = అశ్వమేధయాగములు; శతంబున్ = నూటిని; **సన్మేధతోడఁగావింతునని** - సత్ = మంచి; మేధ = తెలివితేటల; తోడన్ = తోటి; కావింతున్ = చేసెదను; అని = అని; **దీక్షగైకొని** - దీక్షన్ = సంకల్పము; కైకొని = చేపట్టి; **వ్రతనిష్ఠఁదివిరి** - వ్రత = వ్రత; నిష్ఠన్ = దీక్ష; తివిరి = పూని; **బ్రహ్మావర్తదేశమందునలరు** - బ్రహ్మావర్త = బ్రహ్మావర్తము అనెడి; దేశము = దేశము;

అందున్ = లో; అలరు = విలసిల్లెడి; **మనుక్షేత్రమందు** - మనుక్షేత్రము = మనుక్షేత్రము; అందున్ = లో; **సరస్వతీనది** - సరస్వతీ = సరస్వతీ అనెడి ; నది = నది; **పొంతఁదా** - పొంతన్ = దగ్గర; తాన్ = అతను; **మహోన్నతినొనర్చు** - మహా = గొప్ప; ఉన్నతిన్ = అతిశయముతో; ఒనర్చు = చేసెడి.

4-508.1-| **సవనకర్మక్రియకునతిశయవిశేషఫలముగలిగెడినని** - సవనకర్మ = యజ్ఞకర్మలు; క్రియన్ = పని; కున్ = కి; అతిశయ = మిక్కిలి; విశేష = విశేషమైన; ఫలమున్ = ఫలితము; కలిగెడిని = లభించును; అని = అని; **బుద్ధిఁదలఁచి** - బుద్ధిన్ = మనసులో; తలచి = అనుకొని; **యచట** - అచటన్ = అక్కడ; **వరుసఁగావించునతిశయాధ్వరమహోత్సవము** - వరుసన్ = వరుసగా; కావించు = చేసెడి; అతిశయ = గొప్ప; అధ్వర = యాగము యొక్క; ఉత్సవమున్ = సందడిని; **సహింపకయుండెనయ్యమరవిభుఁడు** - సహింపకన్ = సహించకుండగ; ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; అమరవిభుడు = ఇంద్రుడు {అమరవిభుడు - అమరుల (దేవతల)కి విభుడు, ఇంద్రుడు}.

4-509-| అట్టి = అటువంటి; **యధ్వరకర్మమందు** - అధ్వరకర్మము = యజ్ఞకర్మలు; అందున్ = లో; **సాక్షాద్భగవంతుఁడు** - సాక్షాత్ = స్వయముగా; భగవంతుడు = విష్ణుమూర్తి {భగవంతుడు - మహామహిమాన్వితుడు, విష్ణువు}; హరి = విష్ణుమూర్తి; **రమేశ్వరుఁడు** - రమేశ్వరుడు = విష్ణుమూర్తి {రమేశ్వరుడు - రమ (లక్ష్మీదేవి)కి ఈశ్వరుడు (భర్త), విష్ణువు}; **లోకగురుఁడును** - లోకగురుడును = విష్ణుమూర్తి {లోకగురుడు - లోక (సమస్తలోకముల)కు గురుడు (పెద్దవాడు), విష్ణువు}; సర్వాత్మకుండును = విష్ణుమూర్తి {సర్వాత్మకుడు - సర్వుల (అందరి)కినిఆత్మయైనవాడు, విష్ణువు}; **విభుఁడును** - విభుడును = విష్ణుమూర్తి {విభుడు - ప్రభువు, విష్ణువు}; **నీరజభవభవాన్వితుఁడు** - నీరజభవ = బ్రహ్మదేవుడు {నీరజభవుడు - నీరజము (పద్మము)న భవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; భవ = శివుడు; ఆన్వితుడు = తోకూడినవాడు; లోకపాలక = లోకపాలకులు; **నిఖిలసుపర్వానుగుండును** - నిఖిల = సమస్తమైన; సుపర్వ = దేవతలచే; అనుగుండునున్ = సేవింపబడినవాడును; **యజ్ఞాంగుఁడఖిలాధ్వరాదివిభుఁడు** - యజ్ఞాంగుడు = విష్ణుమూర్తి {యజ్ఞాంగుడు - యజ్ఞమేదేహముగాకలవాడు, విష్ణువు}; అఖిలాధ్వరాదివిభుడు = విష్ణుమూర్తి {అఖిలాధ్వరాదివిభుడు - అఖిల (సమస్తమైన) అధ్వర (యజ్ఞము)లకు ఆది (మొదలి) విభుడు (ప్రభువు), విష్ణువు}; గంధర్వ = గంధర్వులు; ముని = మునులు; సిద్ధగణ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; **విద్యాధరాప్సరోదైత్య** - విద్యాధర = విద్యాధరులు; అప్సరస = అప్సరసలు; దైత్య = రాక్షసులు; గుహ్యాళి = గుహ్యకులసమూహము; **దానవాది** - దానవ = దానవులు; ఆది = మొదలగువారిచే.

4-509.1-| **జేగీయమానుఁడత్యలఘుయశుఁడు** - జేగీయమానుడు = కీర్తింపబడినవాడు; అతి = మిక్కిలి; అలఘు = గొప్ప; యశుడు = కీర్తికలవాడు; **ప్రకటనందసునందాది** - ప్రకటన్ = ప్రసిద్ధముగ; నంద = నందుడు; సునంద = సునందుడు; ఆది = మొదలైన; పార్షదుండు = అనుచరులుకలవాడు; కపిల = కపిలుడు; నారద = నారదుడు; **సనకాదిక** - సనక = సనకుడు {సనకాది - 1సనక 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాతులు}; ఆదిక = మొదలగు; ప్రముఖ్య = అతిముఖ్యమైన; **మహితయోగీంద్రసంస్తూయమానుఁడజుఁడు** - మహిత = గొప్ప; యోగి = యోగులలో; ఇంద్ర = శ్రేష్టులచే; సంస్తూయమానుడు = చక్కగాస్తుతింపబడినవాడు; అజుడు = జన్మములేనివాడు.

4-510-| **మఱియుంబరమభాగవత** - మఱియున్ = ఇంక; పరమ = అత్యుత్తమ; భాగవత = భాగవతులచే; సేవితుండును = పూజింపబడువాడు; **నారాయణాంశప్రభవుండునునైన** - నారాయణ = విష్ణుమూర్తి; అంశ = అంశతో; ప్రభవుండును = పుట్టినవాడును; ఐన = అయిన; **పృథుచక్రవర్తికి** - పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; కిన్ = కి; భూమి = నేల; **హవిరాదిదోగ్ధి** - హవిస్ = హవిస్సు; ఆది = మొదలగునవి; దోగ్ధి = పితుకనిచ్చునది; **యయ్యును** - అయ్యును = అయిననూ; సర్వ = సమస్తమైన; **కామదుఘయై** - కామ = కామితములను; దుఘ = ఇచ్చునది; ఐ = అయ్యి; **సమస్తపదార్థంబులంబిదుకుచుండె** - సమస్త = సమస్తమైన; పదార్థంబులన్ = వస్తువులను; పితుకుచుండెన్ = పితుకుచుండెను; **మఱియుఁదరువులు** - మఱియున్ = ఇంకను; తరువులు = చెట్లు; **ఘనతరాకారంబులుగలిగి** - ఘనతర = అతిపెద్ద {ఘన - ఘనతర - ఘనతమ }; ఆకారంబులున్ = ఆకారములు; కలిగి = కలిగుండి; **మకరందస్రావులగుచునిక్షు** - మకరంద = మకరందము; స్రావులు = స్రవించునవి; అగుచున్ = అవుతూ; ఇక్షు = చెరకు; **ద్రాక్షాదిరసంబులును** - ద్రాక్ష = ద్రాక్ష; ఆది = మొదలగు; రసంబులును = రసములను; **దధిక్షీరాజ్యతక్రపానకాదికంబులును** - దధి = పెరుగు; క్షీర = పాలు; ఆజ్య = నెయ్యి; తక్ర = మజ్జిగ; పానకా = తాగుటకనువైనవి; ఆదికంబులున్ = మొదలగునవి; **వర్షింపనవి** - వర్షింపన్ = వర్షించగా; అవి = అవి; **యెల్లనదులు** - ఎల్ల = సమస్తమైన; నదులున్ = నదులును; **వహించె** - వహించెన్ = ధరించినవి; సముద్రంబులు = సముద్రములు; **హీరాదిరత్నవిశేషంబులనీనుచుండె** - హీర = వజ్రము; ఆది = మొదలగు; రత్న = రత్నముల; విశేషంబులన్ = విశిష్టవస్తువులను; ఈనుచుండెన్ = పుట్టించుచుండెను; **పర్వతంబులు** - పర్వతంబులున్ = పర్వతములు; **భక్ష్యభోజ్యలేహ్యచోష్యంబులను** - భక్ష్య = భక్షించదగినవి {భక్ష్యములు - కొరుకి తినవలసినవి, పండ్లు పిండివంటలు వంటివి}; భోజ్య = భుజించదగినవి {భోజ్యములు - కొరకనక్కరలేకతినునవి, అన్నము ద్రాక్ష మొదలగునవి }; లేహ్య = నాకుటకువీలయినవి {లేహ్యములు - నాకుటకువీలైనవి, తేనె మొదలగునవి}; చోష్యంబులు = పీల్చదగినవి {చోష్యంబులు - పీల్చుటకువీలైనవ}; అను = అనెడి; **చతుర్విధాన్నంబులుగురియుచుండె** - చతుర్ = నాలుగు {చతుర్విధాన్నంబులు - భక్ష్య భోజ్య లేహ్య చోష్యములు అనెడి నాలుగువిధముల ఆహారములు }; విధ = రకముల; అన్నంబులున్ = ఆహారములు; కురియుచున్ = కురుస్తూ; ఉండెన్ = ఉండెను; **లోకపాలసమేతులైన** - లోకపాల = లోకపాలురతో; సమేతులు = కూడియుండినవారు; ఐన = అయిన; సకల = సమస్తమైన; **జనంబులునుపాయానంబులుదెచ్చి** - జనంబులున్ = వారును; ఉపాయనంబులు = కానుకలు; తెచ్చి = తీసుకొచ్చి; **యిచ్చుచుండిరి** - ఇచ్చుచుండిరి = ఇస్తున్నారు; ఇట్టి = ఇటువంటి; పరిపూర్ణ = సంపూర్ణమైన; **విభవాభిరాముండై** - విభవ = వైభవములతో; అబిరాముండు = చక్కనైనవాడు; ఐ = అయ్యి; **యధోక్షజసేవాపరాయణుండగు** - అధోక్షజ = నారాయణుని {అధోక్షజుడు - అధః (క్రింది) అక్షము (తలము)నకు (తనకిపైన తలములులేవుకనుక) జుడు (కలుగువాడు) , విష్ణువు}; సేవా = సేవించుట యందు; పరాయణుండు = ఆసక్తికలవాడు; అగు = అయిన; పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; **యేకోనశతాశ్వమేధంబులు** - ఏకోనశత = ఒకటితక్కువవంద (99); అశ్వమేధంబులున్ = అశ్వమేధయాగములు; **సన్మేధంబునంగావించి** - సత్ = మంచి; మేధంబునన్ = తెలివితేటలుతో; కావించి = ఆచరించి; నూఱవ = వందవ (100); **యాగంబునందు** - యాగంబున్ =

యాగము; అందున్ = లో; యజ్ఞపతియైన - యజ్ఞపతి = నారాయణుడు {యజ్ఞపతి - యజ్ఞములకు అధిపతి, విష్ణువు}; ఐన = అయిన; పుండరీకాక్షుని - పుండరీకాక్షునిన్ = నారాయణుని యెడ; యజించుచుండందదీయ - యజించుచుండన్ = యజ్ఞముచేస్తుండగ; తదీయ = ఆ యొక్క; పరమోత్సవంబు - పరమ = గొప్ప; ఉత్సవంబున్ = ఉత్సవమును; సహింపంజాలక - సహింపంలేక = సహించలేక.

4-511-| అమరేంద్రుఁడు - అమరేంద్రుడు = ఇంద్రుడు; ఘనరోషోద్గముఁడై - ఘన = మిక్కిలి; రోష = క్రోధము; ఉద్గముడు = ఉద్భవించినవాడు; ఐ = అయ్యి; పాషండవేషకలితతిరోభావమునందన్మఖపశువుంగ్రమమేది - పాషండ = పాషండునివంటి; వేష = వేషము; కలిత = కలిగిన; తిరోభావమున = అదృశ్యరూపమున; తత్ = ఆ; మఖపశువున్ = యజ్ఞపశువు (అశ్వము)ను; క్రమమున్ = క్రమపద్ధతిని; ఏది = విడిచి; = హరించి = దొంగిలించుకొని; చనియె - చనియెన్ = పోయెను; గగనంబునకున్ - గగనంబున్ = ఆకాశమున; కున్ = కు.

4-512-| అట్లు = ఆ విధముగ; చనునప్పుడు - చనున్ = వెళ్ళే; అప్పుడు = సమయములో.

4-513-| అనఘుండగునత్రిమహాముని - అనఘుండు = పుణ్యుడు; అగున్ = అయిన; మహా = గొప్ప; ముని = మునిచే; చోదితుఁడగుచుఁబృథునిపుత్రుఁడు - చోదితుడు = ప్రేరేపించబడుతున్నవాడు; అగుచున్ = అవుతూ; పృథున్ = పృథుచక్రవర్తి; పుత్రుడు = కుమారుడు; బాణాసన = విల్లు; తూణీరధరుండై - తూణీర = అమ్ములు; ధరుండు = ధరించినవాడు; ఐ = అయ్యి; యనిమిషపతి - అనిమిషపతి = ఇంద్రుడు {అనిమిషపతి - అనిమిషు (దేవతల)కి పతి, ఇంద్రుడు}; వెనుకఁజనియెనతిదర్పమునన్ - వెనుకన్ = వెంట; చనియెన్ = పడెను; అతి = మిక్కిలి; దర్పమునన్ = దర్పముతో.

4-514-| అట్లు = ఆవిధముగ; చనిచని = వెళ్ళి; ముందట - ముందటన్ = ఎదురుగ.

4-515-| యజ్ఞసాధన - యజ్ఞ = యజ్ఞమునకు; సాధన = పరికరమైన; పశుహరణుని - పశున్ = బలిపశువు (అశ్వము); హరణుని = ఎత్తుకుపోవువానిని; వధియించు = సంహరించెడి; ధర్మంబునందునధర్మమనెడి - ధర్మంబు = ధర్మము; అందున్ = లో; అధర్మము = అధర్మము; అనెడి = అనెడి; బుద్ధిఁబుట్టఁగఁజేయ - బుద్ధిన్ = భావమును; పుట్టగన్ = కలుగునట్లు; చేయన్ = చేయుటకు; భూరిమాయావేషధారియై - భూరి = అతిమిక్కిలి; మాయా = మాయతోకూడిన; వేష = వేషమును; ధారి = ధరించినవాడు; ఐ = అయ్యి; యరుగు - అరుగు = వెళ్లెడి; సుత్రాముఁగదిసి - సుత్రామున్ = ఇంద్రుని; కదిసి = దగ్గరకువెళ్ళి; నిలునిలుమని - నిలునిలు = ఆగుము; అని = అని; యార్చి - ఆర్చి = అరిచి; నిజగుణధ్వనిచేసి - నిజ = తన; గుణ = వింటినారిని; ధ్వనిన్ = శబ్దము; చేసి = చేసి; ఘనజటాభస్మాస్థికలితమయిన - ఘన = గొప్ప; జటా = జటలు; భస్మ = విభూతి; అస్థి = ఎముకలు; కలితము = కలిగినది; అయిన = అయినట్టి; మూర్తిఁగనుంగొని - మూర్తిన్ = స్వరూపమును; కనుంగొని = చూసి; మూర్తీభవించిన = రూపుదాల్చిన; ధర్మంబకాబుద్ధిఁదలఁచి - ధర్మంబ = ధర్మమే; కాన్

= అయినట్లు; తలచి = అనుకొని; యమరనాయకునిమీఁద - అమరనాయకుని = ఇంద్రుని {అమరనాయకుడు - అమరుల (దేవతల) నాయకుడు, ఇంద్రుడు}; మీదన్ = పైన.

4-515.1-| సాయకమేయఁజాలకున్నఁగనుఁగొని - సాయకమున్ = బాణములను; ఏయన్ = వేయ; చాలక = లేకుండగ; ఉన్నన్ = ఉండగ; కనుగొని = చూసి; యత్రి - అత్రి = అత్రి; విద్వన్నుతుండు - విద్వత్ = విద్వాంసులచే; నుతుండు = స్తుతింపబడువాడు; వైన్యజునకనె - వైన్యజున్ = పృథువుపుత్రుని; కిన్ = కి; అనె = చెప్పెను; వాసవువలను - వాసవున్ = ఇంద్రుని; వలను = వైపు; చూపి = చూపించి; మనములోపల - మనము = మనసు; లోపలన్ = లోపలనుండి; రోషంబు - రోషంబున్ = రోషము; మల్లడింప - మల్లడింపన్ = పొడుచుకురాగా.

4-516-| వినుమితఁడు - వినుము = వినుము; ఇతడున్ = ఇతడు; యజ్ఞహంతయుననిమిషనికరాధిపుండు నగునింద్రుఁడుగావుననితని - యజ్ఞ = యజ్ఞము; హంతయున్ = ధ్వంసముచేసినవాడు; అనిమిష = దేవతల; నికర = సమూహమునకు, నిశ్చయమైన; అధిపుండు = అధిపతి; కావునన్ = కనుక; ఇతనిన్ = ఇతనిని; = జయింపుము = జయించు; నీవని - నీవు = నీవు; అని = అని; ముమ్మాఱుచ్చరింపనవ్వైన్యజుఁడున్ - ముమ్మాఱు = మూడు (3) మార్లు; ఉచ్చరింపన్ = పలుకగా; ఆ = ఆ; వైన్యజుడున్ = పృథునిపుత్రుడు.

4-517-| వినువీథింజను - వినువీధిన్ = ఆకాశమార్గమున; చనున్ = పోయెడి; దేవవల్లభునిపై - దేవవల్లభునిన్ = ఇంద్రుని; పైన్ = మీద; వీరుండుగ్రోధాంతరంగనిరూఢిన్ - వీరుండు = శూరుడు; క్రోధ = రోషముతోకూడిన; అంతరంగ = చిత్త; నిరూఢిన్ = స్థైర్యముతో; మృగరాట్కిశోరము - మృగరాట్ = సింహపు; కిశోరము = పిల్ల; మహాగంధద్విపేంద్రంబుమీఁదను - మహా = గొప్ప; గంధ = మదించిన; ద్విప = ఏనుగులలో; ఇంద్రమున్ = శ్రేష్ఠమైనదాని; మీదనున్ = పైకి; లంఘించువిధంబునంబడిననాతండశ్వచౌర్యైకసాధనరూపంబుఁదదశ్వమున్ - లంఘించు = దూకెడి; విధంబునన్ = విధముగ; పడినన్ = ఉరికగా; అతండు = అతడు; అశ్వ = అశ్వమును; చౌర్య = దొంగిలించుటకు; ఏక = కొరకు; సాధన = సాధనమైన; రూపంబున్ = స్వరూపమును; తత్ = ఆ; అశ్వమున్ = గుర్రమును; విడిచి = విడిచిపెట్టి; యంతర్ధానముంబొందినన్ - అంతర్ధానమున్ = అదృశ్యము; పొందినన్ = చెందగా.

4-518-| వీరుఁడు - వీరుడు = శూరుడు; పృథుభూపాలకుమారుఁడు - పృథు = పృథువు అనెడి ; భూపాల = రాజు యొక్క; కుమారుడు = పుత్రుడు; నిజయజ్ఞపశువు - నిజ = తమ; యజ్ఞపశువున్ = యజ్ఞపశువుని; మరలంగొని = వెనుకకుమరలించుకొని; దుర్వారబలుఁడగుచు - దుర్వార = వారింపరాని; బలుడు = బలముకలవాడు; అగుచున్ = అవుతూ; జనకుని - జనకునిన్ = తండ్రి యొక్క ; భూరిసవనరాజపుణ్యభూమికి - భూరి = అతిపెద్ద; సవన = యాగములలో; రాజ = శ్రేష్టముయొక్క; పుణ్య = పుణ్యవంతమైన; భూమి = ప్రదేశమున; కిన్ = కి; వచ్చెన్ = వచ్చెను.

4-519-| అయ్యవసరంబుననచ్చటనున్న - ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో; అచటన్ = అక్కడ; ఉన్నన్ = ఉన్నటువంటి; పరమర్షిపుంగవులతని - పరమ = గొప్ప; ఋషి = ఋషులలో; పుంగవులు = ఉత్తములు; అతని = అతని; యద్భుత - అద్భుత = అద్భుతమైన; కర్మంబుగనుంగొని - కర్మంబున్ = కార్యమును, పనిని; కనుంగొని = చూసి; యాశ్చర్యంబునొంది - ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యమును; ఒంది = పొంది; యతనికిజితాశ్వుండనునన్వర్థనామంబు - అతని = అతని; కిన్ = కి; జితాశ్వుండు = జితాశ్వుడు {జితాశ్వుడు - జిత (జయించిన) అశ్వముకలవాడు, పృథునికొడుకు}; అను = అనెడి; అన్వర్థ = సార్థకమైన; నామంబున్ = పేరును; పెట్టి = పెట్టి; యున్న - ఉన్న = ఉన్నటువంటి; సమయంబున - సమయంబునన్ = సమయములో.

4-520-| మఱియును - మఱియునున్ = మరల; దేవతాపతి = ఇంద్రుడు; తమఃపటలంబు - తమః = చీకటి; పటలంబున్ = తెరలను; జనింపఁజేసి - జనింపన్ = కలుగ; చేసి = చేసి; యెవ్వరుఁదనుఁగానకుండననివారణఁగాంచనపాశబద్ధమై - ఎవ్వరున్ = ఎవరుకూడ; తనున్ = తనను; కానకుండన్ = చూడకుండ; అనివారణన్ = అడ్డులేక; కాంచన = బంగారు; పాశ = తాటిచే; బద్ధము = కట్టబడినది; ఐ = అయ్యి; = సురుచిరయూపదారుపరిశోభితమైన - సు = మంచి; రుచిర = అందమైన; యూపదారు = యూపస్తంభమున {యూపదారువు - యజ్ఞమునందు పశుబంధనార్థము నాటిన పైపట్టలేని కొయ్య (స్తంభము)}; పరి = మిక్కిలి; శోభితము = శోభిల్లుతున్నది; ఐన = అయిన; హయంబుఁగొంచుఁజెచ్చెఱ - హయంబున్ = గుర్రమును; కొంచున్ = తీసుకుపోతూ; చెచ్చెఱన్ = వేగముగా; వినువీధినేగఁగ - వినువీధిన్ = ఆకాశమార్గమున; ఏగగాన్ = వేళుతుండగ; ఋషిప్రవరుండగునత్రి - ఋషి = ఋషులలో; ప్రవరుండు = శ్రేష్టుడు; అగు = అయిన; అత్రి = అత్రి; చెప్పినన్ = చెప్పగా.

4-521-| విని = విని; పృథుభూవరతనయుఁడు - పృథు = పృథువు అనెడి ; భూవర = రాజు యొక్క; తనయుడు = పుత్రుడు; ఘనబలమునఁజని - ఘన = అత్యధికమైన; బలమునన్ = బలముతో; చని = వెళ్ళి; కపాలఖట్వాంగములోలిధరియించి - కపాల = పుర్రెను; ఖట్వాంగముల్ = జపదండము, మంచముకోడు; ఓలిన్ = అవశ్యము; ధరియించి = తాల్చి; రయంబునఁజనునింద్రునిఁగాంచిఒంపఁజాలక - రయంబునన్ = శీఘ్రముగా; చనున్ = పోయెడి; ఇంద్రునిన్ = ఇంద్రునిని; కాంచి = చూసి; ఒంపన్ = చంప; చాలక = లేక; యంతన్ - అంతన్ = అంతట.

4-522-| క్రమ్మఱనత్రిచేఁదెలుపఁగాఁబడి - క్రమ్మఱన్ = మరల; అత్రి = అత్రి; చేన్ = చేత; తెలుపగాబడి = తెలుపబడి; వైన్యతనూభవుండు - వైన్య = పృథువు; తనూభవుండు = పుత్రుడు; రోషమ్మునఁదోఁకఁద్రొక్కినభుజంగమపుంగవుఁబోలి - రోషమునన్ = రోషముతో; తోకన్ = తోకను; తొక్కిన = తొక్కిన; భుజంగమ = సర్ప; పుంగవున్ = శ్రేష్ఠము; పోలి = వలె; యుగ్రుఁడై - ఉగ్రుడు = క్రోధముకలవాడు; ఐ = అయ్యి; యమ్మరిఁబోసినంగని - అమ్మున్ = బాణమును; అరిన్ = వింటిమధభాగమున; పోసినన్ = సంధించగా; కని = చూసి; సురాధిపుఁడెప్పటియట్లఁబాఱెనశ్వమ్ము ను - సురాధిపుడు = ఇంద్రుడు {సురాధిపుడు - సురలు (దేవతల)కి అదిపతి , ఇంద్రుడు}; ఎప్పటియట్ల = ఎప్పట్లాగే; పాఱెన్ = పారిపోయెను;

అశ్వమ్మునున్ = గుర్రమును; రూపమున్ = (మాయా) స్వరూపమును; విడిచి = వదిలేసి; చాలఁదిరోహితుఁడై - చాలన్ = చలించిపోయి; తిరోహితుడు = మాయమైనపోయినవాడు; ఐ = అయ్యి; రయంబునన్ = వేగముగా.

4-523-| అట్లు = అలా; చనినంబశువుంగొని - చనిన్ = పోగా; పశువున్ = యజ్ఞపశువుని (గుర్రమును); కొని = తీసుకొని; మరలి = వెనుతిరిగి; యవ్వీరోత్తముండు - ఆ = ఆ; వీర = వీరులలో; ఉత్తముండు = ఉత్తముడు; పితృయజ్ఞశాలకుంజనుదెంచెనంత - పితృ = తండ్రి యొక్క; యజ్ఞ = యాగ; శాల = శాల; కున్ = కి; చనుదెంచెన్ = వచ్చెను; అంత = అప్పుడు;

4-524-| హరిహయుండధ్వరహయహరణార్థమై - హరిహయుడు = ఇంద్రుడు {హరిహయుడు - హరి (ఐరావతము అనెడి ఏనుగు) వాహనముగ కలవాడు, ఇంద్రుడు}; అధ్వర = యాగ; హయ = అశ్వమును; హరణ = తీసుకుపోవుట; అర్థము = కోసము; ఐ = అయ్యి; మించి = అతిశయించి; కైకొని = చేపట్టి; విసర్జించినట్టి = వదలివేసినట్టి; భూరి = అతిమిక్కిలి; యమంగళభూతమాయారూపములను - అమంగళభూత = అశుభమైన; మాయా = మాయా; రూపములనున్ = స్వరూపములను; ధరించిరి = తాల్చిరి; మూఢజనులు - మూఢ = మూర్ఖపు; జనులు = జనములు; పాషండచిహ్నముల్ - పాషండ = వేదధర్మస్పందించనివారి; చిహ్నముల్ = గుర్తులుగ; పఱఁగుట - పఱగుటన్ = ప్రసిద్ధమగుటచే; వారలు = వారు; జగతిపై - జగతి = లోకము; పైన్ = మీద; నగ్నవేషములుగలుగు - నగ్న = దిగంబర; వేషములున్ = వేషములు యందు; కలుగు = ఉండెడి; జైనులు = జైనులు; భూరికాషాయవస్త్రంబులు - భూరి = బహుపెద్ద; కాషాయ = కాషాయపురంగు; వస్త్రంబులున్ = వస్త్రములను; ధరియించు = ధరించెడి; బౌద్ధులుఁదగ - బౌద్ధులున్ = బౌద్ధులు; తగ = తెగ; జటాస్థి - జటా = జటలు; అస్థి = ఎముకలు.

4-524.1-| భస్మధారులునయినకాపాలికాదులనఁగ - భస్మ = వీభూది; ధారులు = ధరించెడివారు; అయిన = అయిన; కాపాలిక = కాపాలికులు; ఆదులు = మొదలగువారు; అనగన్ = అని; వెలసిరి = ప్రసిద్ధులైరి; లోకంబులందుఁజాలఁదలఁప - లోకంబునన్ = లోకముల; అందున్ = లో; చాలన్ = ఎక్కువగా; తలపన్ = తరచిచూసిన; ధర్మోపమంబనఁదగునధర్మమందునభిరతివొడమినయజ్ఞజనులు - ధర్మ = వేదధర్మమునకు; ఉపమంబున్ = పోల్చదగ్గది; అనన్ = అనుటకు; తగు = తగిన; అధర్మము = అధర్మము; అందున్ = ఎడల; అభిరతి = అభిరుచి; ఒడమిన్ = కలిగిన; అయజ్ఞ = తెలిసికొనలేని; జనులు = వారు; =

4-525-| తదీయచిహ్నంబులు - తదీయ = ఆయా; చిహ్నంబులున్ = గుర్తులను; పారంపర్యంబుగా - పారంపర్యంబుగాన్ = సంప్రదాయముగా; ధరియింపందొడంగిరి - ధరియింపన్ = ధరించుట; తొడంగిరి = మొదలిడిరి; తద్వృత్తాంతంబు - తత్ = ఆ; వృత్తాంతంబున్ = వృత్తాంతమును; భగవంతుండయిన - భగవంతుండు = మహిమాన్వితుడు; అయిన = అయిన; పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; యెఱింగి - ఎఱింగి = తెలిసి; కుపితుండై - కుపితుండు = కోపముకలవాడు; ఐ = అయ్యి; యుద్యతకార్ముకుండగుచునింద్రునిమీఁద - ఉద్యత్ = ఎత్తిపట్టిన; కార్ముకుండు = విల్లుకలవాడు; అగుచున్ = అవుతూ;

ఇంద్రునిన్ = ఇంద్రుని; మీదన్ = పైన; **బాణంబుఁనేయనుద్యమించిన** - బాణంబున్ = బాణములను; ఏయన్ = వేయుటకు; ఉద్యమించినన్ = సిద్ధపడగా; ఋత్విక్కులు = యజ్ఞముచేసెడివారు; **శక్రవధోద్యుక్తుండునసహ్యరంహుండునయిన** - శక్ర = ఇంద్రుని; వధ = వధించుటకు; ఉద్యుక్తుండున్ = సిద్ధపడినవాడు; అసహ్య = సహింపరాని; రంహుండున్ = వడికలవాడు; అయిన = అయినట్టి; **పృథుచక్రవర్తింగనుంగొని** - పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; కనుంగొని = చూసి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

4-526-| జననాయక = రాజా; **యజ్ఞములందనుపమవిధిచోదితంబులనఁదగు** - యజ్ఞముల్ = యాగముల; అందున్ = లో; అనుపమ = సాటిలేని; విధి = విధానములచే; చోదితంబులు = నడపబడునవి; అనన్ = అనుటకు; తగు = తగిన; **పశుబంధన** - పశు = యజ్ఞపశువును; బంధన = బంధించుట; **హింసలకాకితరుల** - హింసలు = సంహారములు; కాక = కాకుండ, తప్పించి; ఇతరులన్ = ఇతరులను; **ఘనదీక్షితునకు** - ఘన = గొప్ప; దీక్షితున్ = దీక్షలోయున్నవాని; కున్ = కి; **వధింపఁగాదండ్రు** - వధింపన్ = సంహరించుట; కాదు = సరికాదు; అండ్రు = అంటారు; బుధుల్ = జ్ఞానులు.

4-527-| **కావున** - కావునన్ = అందుచేత; **నీవిపుడింద్రవధోద్యోగంబుపసంహరింపుము** - నీవున్ = నీవు; ఇంద్ర = ఇంద్రుని; వధ = వధించెడి; ఉద్యోగంబున్ = ప్రయత్నమును; ఉపసంహరింపుము = విడువుము; భవదీయ = నీ యొక్క; ధర్మ = ధర్మబద్దమైన; **విరోధియైనయట్టి** - విరోధిన్ = శత్రువు; ఐనయట్టి = అయినట్టి; **యింద్రుని** - ఇంద్రునిన్ = ఇంద్రుని.

4-528-| జనపాల = రాజా {జనపాలుడు - జనులను పరిపాలించెడివాడు, రాజు}; **వీర్యవంతములనఁదగు** - వీర్యవంతములు = శక్తిమంతములు; అనన్ = అనుటకు; తగు = తగిన; **మంత్రములచేతనాహ్వానము** - మంత్రములన్ = మంత్రముల; చేతన్ = చేత; ఆహ్వానము = పిలుచుట; **చేసిననతఁడిచటికి** - చేసినన్ = చేసినచో; అతడున్ = అతడు; ఇచటి = ఇక్కడ; కిన్ = కి; **వచ్చునుజనుదెంచిన** - వచ్చును = వచ్చును; చనుదెంచిన = వచ్చిన; **యమరవిభుని** - అమరవిభునిన్ = ఇంద్రుని; **సరభసతదగన్** - సరభసతన్ = తొందరగా; తగన్ = తగినట్లు.

4-529-| ధృతి = ధైర్యము; **చెదరఁబట్టి** - చెదరన్ = చెదిరిపోవునట్లుగా; పట్టి = పట్టుకొని; **శిఖికాహుతిఁగా** - శిఖి = అగ్ని; కిన్ = కి; ఆహుతి = ఆహుతి, కాలిపోవునట్లు; కాన్ = అగునట్లు; వేల్చెదము = హోమముచేసెదము, కాల్చెదము; **దానన్నుర్వీవర** - దానన్ = దానివలన; ఉర్వీవర = రాజా {ఉర్వీవరుడు - ఉర్వి (భూమి)కి వరుడు , రాజు}; నీ = నీ యొక్క; వితత = విస్తారమైన; **మహోహతవీర్యోన్నతుఁడై** - మహస్ = తేజస్సుచే; హత = కొట్టబడిన; వీర్య = శౌర్యముయొక్క; ఉన్నతుడు = అతిశయముకలవాడు; ఐ = అయ్యి; **చెడిపోవునమరనాథుఁడంతన్** - చెడిపోవున్ = చెడిపోవును; అమరనాథుడున్ = ఇంద్రుడు; అంతన్ = అప్పుడు.

4-530-| అని = అని; **పృథుని** - పృథునిన్ = పృథుచక్రవర్తిని; వారించి = ఆపి; **ఋత్విగ్జనంబులుగుపితస్వాంతులై** - ఋత్విక్ = యజ్ఞముచేయువారైన; జనంబులు = వారు; కుపిత = కోపించిన; స్వాంతులు = మనసులుకలవారు; ఐ =

అయ్యి; హస్తంబుల - హస్తంబులన్ = చేతులందు; స్రుక్స్రువంబులు - స్రుక్ = హోమమునకు నేతిని తీసెడి తెడ్డు ; స్రువంబులున్ = హోమమున నేతిని వేల్చెడి తెడ్డు ; ధరియించి = దాల్చి; వేల్చు = వేల్చెడి; సమయంబునంజతుర్ముఖుండు - సమయంబునన్ = సమయములో; చతుర్ముఖుండు = బ్రహ్మదేవుడు {చతుర్ముఖుడు - నాలుగు ముఖములు కలవాడు , బ్రహ్మదేవుడు}; చనుదెంచి = వచ్చి; ఋత్విజులంగనుంగొని - ఋత్విజులన్ = యజ్ఞముచేయువారిని; కనుంగొని = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; యజ్ఞంబులందు - యజ్ఞముల్ = యాగముల; అందున్ = లో; యజింపంబడు = యాగముచేయబడు; దేవతలెవ్వని - దేవతలు = దేవతలు; ఎవ్వని = ఎవని; యంశంబులెవ్వండు - అంశంబుల్ = అంశలుకలవారు; ఎవ్వండు = ఎవడు; యజ్ఞనామకంబగు - యజ్ఞ = యజ్ఞము అనెడి; నామకంబున్ = పేరుకలిగినది; అగు = అయిన; భగవదంశంబగునట్టి - భగవత్ = భగవంతుని; అంశంబున్ = అంశము; అగును = అగును; అట్టి = అటువంటి; యింద్రుండు - ఇంద్రుండు = ఇంద్రుడు; మీచేత - మీ = మీ; చేతన్ = చేత; వధార్హుండుగాఁడితండు - వధ = వధింపబడుటకు; అర్హుండు = తగినవాడు; కాడు = కాడు; ఇతండున్ = ఇతడు; భగవదంశసంభవుండగుటన్ - భగవత్ = భగవంతుని; అంశ = అంశచే; సంభవుండు = పుట్టునవాడు; అగుటన్ = అగుటచేత; ఈ = ఈ; యజ్ఞ = యజ్ఞముయొక్క; కర్మ = కర్మలను; విధ్వంసనేచ్ఛుండయి - విధ్వంసన = నాశనముచేసెడి; ఇచ్ఛుండు = కోరువాడు; అయి = అయ్యి; కావించు = చేసెడి; ధర్మవ్యతికరంబులు - ధర్మ = వేదధర్మమునకు; వ్యతికరంబులు = వ్యతిరేకమైనవి; చూచుచుండవలయుంగాని - చూచుచున్ = చూస్తూ; ఉండవలయున్ = ఉండవలెను; కాని = అంతేకాని; ప్రతీకారంబులుగర్తవ్యంబులుగావు - ప్రతీకారంబులు = ప్రతీకారములుచేయుట; కర్తవ్యంబులు = తగినపనులు; కావు = కావు; ఈ = ఈ; పృథుకీర్తి - పృథు = మిక్కిలి; కీర్తి = కీర్తికలవాడు; యగునీ - అగు = అయిన; ఈ = ఈ; పృథునకునేకోనశతంబగునధ్వరప్రయోగఫలంబు - పృథున్ = పృథువున; కున్ = కు; ఏకోనశతంబున్ = ఒకటితక్కువనూరు (99); అగు = అయిన; అధ్వర = యాగములను; ప్రయోగ = చేసిన; ఫలంబున్ = ఫలితము; సిద్ధించుంగాక = పొందునుగాక; యని - అని = అని; పృథుచక్రవర్తికిట్లనియె - పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; కిన్ = కి; ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

4-531-| మనుజేంద్ర = రాజా {మనుజేంద్రుడు - మనుజులకి ఇంద్రుడు వంటివాడు, రాజు}; మోక్షధర్మమునెఱింగిన - మోక్ష = మోక్షము యొక్క; ధర్మమున్ = ధర్మమును; ఎఱింగిన = తెలిసిన; నీకు - నీకున్ = నీకు; సవనముల్ = యజ్ఞములు; చేయుట = చేయుట; చాలు = ఇంకచాలు; మఱియునేవిధంబుననైన - మఱియున్ = ఇంకను; ఏవిధంబునన్ = ఏవిధముగాను; ఐనన్ = అయినప్పటికిని; దేవేంద్రు - దేవేంద్రున్ = ఇంద్రునియెడల; మనమునఁగైకొని - మనమునన్ = మనసులో; కైకొని = చేపట్టి; రోషంబుగదురకుండ - రోషంబున్ = రోషమును; కదురకుండగన్ = స్థిరపడకుండగా; వర్తింపవలయును = నడవవలెను; వాసవుండును = ఇంద్రుడును; నీవుఁబూని - నీవున్ = నీవు; పూని = ధరించిన; సుశ్లోకులుగాన - సుశ్లోకులు = విష్ణుమూర్తులే; కాన = కావున; మీకు - మీకున్ = మీకు; మంగళంబగుఁగాక - మంగళంబున్ = శుభములు; అగుగాక = అగునుగాక; మానవనాథ = రాజా; నీ = నీ యొక్క; చిత్తంబులోపలఁ జింతఁ దొఱఁగి - చిత్తంబు = మనసు; లోపలన్ = లోపల; చింతన్ = వ్యాకులమును; తొఱగి = తొలగించుకొని.

4-531.1-| మించి = మిక్కిలిగ; **మద్వాక్యములనాదరించి** - మత్ = నా యొక్క; వాక్యంబులన్ = మాటలను; ఆదరించి = కూర్మితో; వినుము = వినుము; **దైవహతమగు** - దైవ = దేవునిచేత; హతము = దెబ్బతిన్నది; అగు = అయిన; **యజ్ఞంబుఁదగిలిచేయుకొఱకు** - యజ్ఞంబున్ = యజ్ఞమును; తగిలి = కోరి; చేయు = చేయుట; కొఱకున్ = కోసము; **భవదీయచిత్తంబుగుంది** - భవదీయ = నీ యొక్క; చిత్తంబున్ = మనసున; కుంది = దుఃఖపడి; రోష = రోషముచేత; **కలుషితంబైనఙ్ఞాన** - కలుషితంబున్ = కలుషితము; ఐనన్ = అయినచో; అఙ్ఞాన = అఙ్ఞానముతో; **కలితమగును** - కలితము = కూడినది; అగును = అగును.

4-532-| భవదీయ = నీ యొక్క; **యజ్ఞహననార్థంబశ్వహరణుండైన** - యజ్ఞ = యజ్ఞమును; హనన = నాశనముచేయుట; అర్థంబు = కొరకు; అశ్వ = గుఱ్ఱమును; హరణుండు = దొంగిలించినవాడు; ఐనన్ = అయినట్టి; **యింద్రుండు** - ఇంద్రుండు = ఇంద్రుడు; **దేవతలలోనన్** - దేవతల = దేవతల; లోనన్ = లో; **దురాగ్రహుండగుటంజేసి** - దురాగ్రహుండు = బాగపట్టుదలకలవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **యతనిచేత** - అతని = అతని; చేతన్ = చే; నిర్మింపంబడి = సృష్టింపబడి; **చిత్తాకర్షకంబులైన** - చిత్త = మనసునకు; ఆకర్షకంబులు = ఆకర్షించునవి; ఐన = అయిన; **యీ** - ఈ = ఈ; **పాషాండధర్మంబులచేత** - పాషాండ = వేదస్పందనలేని; ధర్మంబుల్ = ధర్మముల; చేతన్ = వలన; **ధర్మవ్యతికరంబుగలుగుంగాన** - ధర్మ = ధర్మము; వ్యతికరంబున్ = చెదరుట; కలుగున్ = ఏర్పడును; కాన = కావున; **యీ** - ఈ = ఈ; **యజ్ఞంబు** - యజ్ఞంబున్ = యాగమును; చాలింపుము = ఆపివేయుము; అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-533-| **అదిగాక** - అది = అదే; కాక = కాకుండగ; వినుము = వినుము; **వేనాపచారంబునఁబూని** - వేనా = వేనుని యొక్క; అపచారంబునన్ = అపచారమును; పూని = ధరించి; **విలుప్తంబులైనయట్టి** - విలుప్తంబులు = నశించిపోయినవి; ఐనయట్టి = అయినట్టి; **యలఘు** - అలఘు = గొప్ప; **నానాసమయానుధర్మంబులఁబరిపాలనము** - నానా = వివిధ; సమయా = కాలముము; అను = అనుసరించెడి; ధర్మంబులన్ = ధర్మములను; పరిపాలనము = రక్షించుట; **చేయఁబరఁగి** - చేయన్ = చేయుటకై; పరగి = ప్రసిద్ధముగను; వేను = వేనుని యొక్క; **దేహంబువలననుదివిరి** - దేహంబు = శరీరము; వలనను = నుండి; తివిరి = కోరి; జనించియున్నాడవు = పుట్టినావు; **నారాయణాంశజుఁడవుగావుననీ** - నారాయణ = హరి యొక్క; అంశజుడవు = అంశతోపుట్టినవాడవు; కావునన్ = అందుచేత; ఈ = ఈ; **నరకలితలోకంబునఁబుట్టిన** - నర = మానవులతో; కలిత = నిండిన; లోకంబునన్ = లోకములో; పుట్టిన = పుట్టినట్టి; **తెఱఁగు** - తెఱగున్ = విధమును; **నీబుద్ధిఁదలఁచి** - నీ = నీ యొక్క; బుద్ధిన్ = మనసులో; తలచి = తరచిచూసి.

4-533.1-| **యెవరిచేనేమిటికి** - ఎవరి = ఎవరి; చేన్ = చేత; ఏమిటి = ఎందుల; కిన్ = కు; **సృజియింపబడితివట్టి** - సృజియింపబడితివి = సృష్టింపబడితివి; అట్టి = అటువంటి; **యా** - ఆ = ఆ; **బ్రహ్మసంకల్పమవనినాథ** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; సంకల్పమున్ = ఉద్దేశ్యమును; అవనినాథ = రాజా; **తప్పకుండంగఁబాలింపు** - తప్పకుండగ =

తప్పిపోకుండగ; పాలింపు = అనుసరించుము; **ధర్మగతినిఁజారుశుభమూర్తి** - ధర్మ = ధర్మబద్ధమైన; గతినిన్ = విధానముగ; చారు = చక్కటి; శుభమూర్తి = శుభకర స్వరూపముకలవాడ; **యో** - ఓ = ఓ; పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి.

4-534-| అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **ఉపధర్మమాతయుంబ్రచండపాషండమార్గంబునైన** - ఉపధర్మ = అప్రధానధర్మమును; మాతయున్ = పుట్టించినది; ప్రచండ = భయంకరమైన; పాషండ = వేదబాహ్యమైన; మార్గంబునున్ = విధానము; ఐన = అయినట్టి; **యీ** - ఈ = ఈ; **యింద్రకృతంబగు** - ఇంద్ర = ఇంద్రునిచేత; కృతంబున్ = చేయబడినది; అగు = అయిన; **మాయను** - మాయనున్ = మాయను; జయింపుము = నిరోధించుము; అని = అని; **వనజసంభవుండానతిచ్చినంబృథుచక్రవర్తియుఁదదాజ్ఞాపితుండై** - వనజసంభవుండు = బ్రహ్మదేవుడు; ఆనతిచ్చినన్ = ఆజ్ఞాపించగా; పృథుచక్రవర్తియున్ = పృథుచక్రవర్తి; తత్ = అతనిచే; ఆజ్ఞాపితుండు = ఆజ్ఞపింబడినవాడు; ఐ = అయ్యి; **దేవేంద్రునితోడ** - దేవేంద్రుని = ఇంద్రుని; తోడన్ = తోటి; **బద్ధసఖ్యుండయ్యె** - బద్ధ = గట్టి; సఖ్యుండు = స్నేహముకలవాడు; అయ్యెన్ = ఆయెను; **అంతనవభృథానంతరంబున** - అంతన్ = తరువాత; అవభృథ = అవభృథస్నానము {అవభృథము - యజ్ఞదీక్షాంతంబునచేసెడి స్నానము}; అనంతరంబునన్ = తరువాత.

4-535-| **సురుచిరలబ్ధదక్షిణలసొంపునఁబొంపిరిపోయి** - సు = మిక్కిలి; రుచిర = చక్కగా; లబ్ధ = లభించిన; దక్షిణల = దక్షిణల; సొంపునన్ = సొంపువలన; పొంపిరిపోయి = ఉబ్బిపోయి; **భూసురల్** - భూసురుల్ = బ్రాహ్మణులు; **వరుసనుపెక్కుదీవనలవారణనిచ్చిరి** - వరుసన్ = వరుసగా; పెక్కు = అనేకమైన; దీవనలన్ = దీవెనలను; అవారణన్ = అడ్డులేనివిధమున; ఇచ్చిరి = చేసిరి; **సర్వదేవతల్** - సర్వ = సమస్తమైన; దేవతల్ = దేవతలు; **భరితముదంతరంగములఁబాయనిపేడ్క** - భరిత = సంతృప్తిచెందిన; ముద = సంతోషించిన; అంతరంగములన్ = మనసులతో; పాయని = అఖండమైన; పేడ్కన్ = కుతూహలముతో; **వరంబులిచ్చిరా** - వరంబుల్ = వరములను; ఇచ్చిరి = ఇచ్చిరి; ఆ = ఆ; **నరవరుఁడైన** - నరవరుడు = రాజు; ఐన = అయిన; **వైన్యునకు** - వైన్యున్ = పృథువున; కున్ = కు; **నందితకీర్తికిఁబుణ్యమూర్తికిన్** - నందిత = పొగడబడిన; కీర్తి = కీర్తికలవాని; కిన్ = కి; పుణ్య = పుణ్యవంతమైన; మూర్తి = స్వరూపముకలవాని; కిన్ = కి.

4-536-| **అంతనచ్చటి** - అంతన్ = అంతట; అచ్చటి = అక్కడి; **జనంబులిట్లనిరి** - జనంబుల్ = వారు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

4-537-| అనఘ = పుణ్యుడా; **నీచేతనాదృతులైరి** - నీ = నీ; చేతన్ = వలన; ఆదృతులు = ఆదరిపబడినవారు; ఐరి = అయిరి; **సర్వజనులు** - సర్వ = సమస్తమైన; జనులున్ = వారును; మఱి = మఱి; **దానమానోపచారములను బిత్రుకదేవర్షిమానవవితతి** - దాన = దానములు; మాన = గౌరవించుటలు; ఉపచారములను = సేవించుటలతోను; పిత్రుక = పితరులు; దేవ = దేవతలు; ఋషి = ఋషులు; మానవ = మనుష్య; వితతి = సమూహములు; **పూజనొంది** - పూజన్ =

పూజనములను; ఒంది = పొంది; **సంచితమోదంబునొందెనయ్య** - సంచిత = మిక్కిలి, పోగుపడ్డ; మోదంబున్ = సంతోషమును; ఒందెన్ = పొందెను; అయ్య = తండ్రీ.

4-538-| అని = అని; **పలుకుసమయంబున** - పలుకు = పలికెడి; సమయంబుననన్ = సమయములో; **యజ్ఞభోక్తయు** - యజ్ఞ = యజ్ఞమును; భోక్తయున్ = అనుభవించువాడును; **యజ్ఞవిభుండును** - యజ్ఞ = యజ్ఞమునకు; విభుండునున్ = ప్రభువు; **భగవంతుండునునైన** - భగవంతుడున్ = భగవంతుడును; ఐన = అయినట్టి; **సర్వేశ్వరుండింద్రసమేతుండై** - సర్వేశ్వరుండు = విష్ణుమూర్తి; ఇంద్ర = ఇంద్రునితో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **యచ్చటికింజనుదెంచి** - అచ్చటి = అక్కడి; కిన్ = కి; చనుదెంచి = వచ్చి; **యా** - ఆ = ఆ; **పృథునకిట్లనియె** - పృథున్ = పృథువున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-539-| జనవర = రాజా; **భవదీయంబై** - భవదీయంబు = నీది; ఐ = అయ్యి; **జననుతమగునశ్వమేధశతమునకిపుడీ** - జన = జనులచే; నుతము = స్తుతింపబడెడివి; అగు = అయిన; అశ్వమేధ = అశ్వమేధయాగములు; శతమున్ = నూరింటి (100); కిన్ = కి; ఇపుడున్ = ఇప్పుడు; ఈ = ఈ; **యనిమిషపతి** - అనిమిషపతి = ఇంద్రుడు {అనిమిషపతి - అనిమిష (దేవతల)కి పతి, ఇంద్రుడు}; **భంగముచేసినకతన** - భంగము = భగ్నము; చేసిన = చేసిన; కతనన్ = కారణముచేత; **క్షమాపణంబు** - క్షమాపణంబున్ = క్షమాపణలడుగుట; **చేసెడిఁగంటే** - చేసెడిన్ = చేయుచుండెను; కంటే = చూస్తే.

4-540-| **కావుననితని** - కావునన్ = అందుచేత; ఇతనిన్ = ఇతనిని; క్షమింపుము = క్షమించుము; **సత్పురుషులగువారు** - సత్ = మంచివారైనట్టి; పురుషులు = పురుషులు; అగు = అయిన; వారు = వారు; **దేహాభిమానులుగాకుండుటంజేసి** - దేహాబిమానులు = స్వార్థముకలవారు; కాకుండుటన్ = కాకపోవుట; చేసి = వలన; **భూతంబులయెడ** - భూతంబుల = జీవుల; ఎడ = అందు; **ద్రోహంబాచరింపరు** - ద్రోహంబున్ = ద్రోహమును; ఆచరింపరు = చేయరు; **అట్లగుటంజేసి** - అట్లు = ఆ విధముగ; అగుటన్ = అగుట; చేసి = వలన; **నీవంటి** - నీ = నీ; వంటి = వంటి; మహాత్ములు = గొప్పవారు; **దేవమాయామోహితులై** - దేవ = దేవుని; మాయా = మాయచేత; మోహితులు = మోహములోపడినవారు; ఐ = అయ్యి; **పరోపతాపంబులు** - పర = ఇతరులకు; ఉపతాపంబులున్ = సంతాపములు; చేసిరేని = కలుగచేసినచో; **దీర్ఘతరంబైన** - దీర్ఘతరంబు = మిక్కిలిదీర్ఘకాలముచేసినది {దీర్ఘము - దీర్ఘతరము - దీర్ఘతమము}; ఐన = అయిన; **వృద్ధజనసేవ** - వృద్ధ = పెద్ద; జన = వారి; సేవ = సేవించుటలు; **వ్యర్థంబుగాదె** - వ్యర్థంబున్ = వ్యర్థము; కాదే = కాదా; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **యీ** - ఈ = ఈ; **శరీరంబవిద్యాకామకర్మంబులచేతనారబ్ధంబని** - శరీరంబు = దేహము; అవిద్యా = అవిద్యతోకూడిన {అవిద్య - విద్య (తత్త్వజ్ఞానమున)కు ఇతరమైనది}; కామ = కోరికలు; కర్మంబుల్ = కర్మములు; చేతన్ = వలన; ఆరబ్ధంబున్ = కలిగినది; అని = అని; తెలిసిన = తెలిసికొన్నట్టి; **పరమజ్ఞాని** - పరమ = మహాగొప్ప; జ్ఞాని = జ్ఞాని; **యీ** - ఈ = ఈ; **దేహంబునందుననుషక్తుండుగాకుండుట** - దేహంబున్ = శరీరము; అందున్ = ఎడల; అనుషక్తుండు = అంటుకొనినవాడు, తగులముకలవాడు; కాకుండుట = కాకపోవుట; **సహజంబన** - సహజంబున్ = స్వభావసిద్ధమైనది; అనన్ = అనగా;

దేహోత్పాదితంబులైన - దేహ = దేహమునందు; ఉత్పాదితంబులు = ఏర్పడినవి; ఐన = అయిన; గృహదారాదులయందు - గృహ = ఇల్లు; దార = భార్య; ఆదులు = మొదలగువైరి; అందున్ = ఎడల; మమత్వంబులేకుండుటంజెప్పనేల - మమత్వంబులున్ = మమకారములు; లేకుండుటన్ = లేకపోవుటను; చెప్పన్ = చెప్పుట; ఏల = ఎందులకు; ఇట్టి = ఇటువంటి; దేహంబునందున్న - దేహంబున్ = శరీరము; అందున్ = లో; ఉన్న = ఉన్నట్టి; యాత్మ - ఆత్మ = ఆత్మ; యేకంబును - ఏకంబునున్ = ఒకటియైయున్నది; శుద్ధస్వరూపంబును - శుద్ధ = పరిశుద్ధమైన; స్వరూపంబునున్ = స్వరూపము; స్వయంజ్యోతియు - స్వయంజ్యోతియున్ = స్వయంప్రకాశమైనది; నిర్గుణంబును - నిర్గుణంబునున్ = త్రిగుణాతీతమైనది; గుణాశ్రయంబును - గుణాశ్రయంబున్ = త్రిగుణములకు ఆధారమై యుండెడిది ; వ్యాప్యవ్యాపకంబునునసంవృతంబును - వ్యాప్య = వ్యాప్యమును {వ్యాప్యము - వ్యాపించుటకు అనువగు అవకాశము }; వ్యాపకంబునున్ = వ్యాపకమును {వ్యాపకము - వ్యాపించెడిది}; అసంవృతంబును = నిరావరణమును, మూయబడనిది; సాక్షిభూతంబును - సాక్షిభూతంబును = సర్వమునకు సాక్షిమాత్రమై యుండెడిది ; నిరాత్మకంబునునగు - నిరాత్మకంబును = దేహములేనిది; అగు = అయిన; దీని - దీనిన్ = గీనిని; దేహంబుకంటె - దేహంబున్ = శరీరము; కంటెన్ = కంటె; వేఱుగానెవ్వండు - వేఱుగా = ఇతరమైనదిగ; ఎవ్వండు = ఎవడు; తెలియు - తెలియున్ = తెలిసికొన్నట్టి; వాఁడు - వాడు = వాడు; మత్పరుండగుటంజేసి - మత్ = నా యందు; పరుండున్ = లగ్నమైనమనసుకలవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; దేహధారియైయుండియుఁదద్గుణంబులంబొరయక - దేహ = శరీరమును; ధారి = ధరించినవాడు; ఐ = అయ్యి; ఉండియున్ = ఉన్నప్పటికిని; తత్ = ఆ; గుణంబులన్ = త్రిగుణములను; పొరయకన్ = పొందక; వర్తించు - వర్తించున్ = ప్రవర్తించును; మఱియునెవ్వండేని - మఱియున్ = ఇంకను; ఎవ్వండు = ఎవడు; ఏని = అయితే; స్వధర్మాచారపరుండును - స్వ = తన; ధర్మ = ధర్మమును; ఆచార = ఆచరిచుటయందు; పరుండునున్ = లగ్నమైనవాడు; నిష్కాముండును = కోరికలులేనివాడు; శ్రద్ధాయుక్తుండునై - శ్రద్ధా = శ్రద్ధతో; ఆయుక్తుండునున్ = కూడినవాడు; ఐ = అయ్యి; నన్నెల్లప్పుడు - నన్నున్ = నన్ను; ఎల్లప్పుడున్ = సతతము; భజియించునట్టి - భజియించునట్టి = సేవించెడి; వానిమనంబు - వాని = వాని యొక్క ; మనంబున్ = మనసు; క్రమంబునంబ్రసన్నంబగునట్లు - క్రమంబునన్ = క్రమముగా; ప్రసన్నంబు = ప్రసన్నము; అగున్ = అగును; అట్లు = ఆ విధముగ; ప్రసన్నమనస్కుండునుద్రిగుణాతీతుండును - ప్రసన్న = ప్రసన్నమైన; మనస్కుండును = మనసుకలవాడును; త్రిగుణ = త్రిగుణములకు; అతీతుండును = అతీతమైనవాడు; సమ్యగ్దర్శనుండునునైన - సమ్యగ్దర్శనుండును = ఆత్మదర్శనముపొందినవాడు; ఐన - అయిన = ఐన; యతండు - అతండున్ = అతడు; మదీయ = నా యొక్క; సమవస్థానరూపశాంతినొందును - సమ = పరిపూర్ణమైన; అవస్థాన = అస్థిత్వము; రూప = రూపమును; శాంతిన్ = శాంతిని; ఒందును = పొందును; అదియ = అదే; కైవల్యపదంబనంబడు - కైవల్యపదంబున్ = కైవల్యపదము {కైవల్యపదము - కేవలము తానే యైన పరమ స్థితి }; అనంబడు = అనబడును; కూటస్థంబైన - కూటస్థంబున్ = కూటస్థము {కూటస్థము - దేహము అనెడి గూటిలో ఉండెడిది , ఆత్మ}; ఐన = అయిన; యీ - ఈ = ఈ; యాత్మ - ఆత్మ = ఆత్మ; యుదాసీనభూతంబైనను - ఉదాసీనభూతంబున్ = కల్పించుకొనకయుండినది; ఐనను = అయినప్పటికిని; దీని = దీనిని;

ద్రవ్యజ్ఞానక్రియామనంబులకునీశ్వరుంగానెవ్వండుదెలియు - ద్రవ్య = పదార్థములు, వస్తువు; జ్ఞాన = జ్ఞానము; క్రియ = క్రియలు; మనంబుల్ = మనసుల; కున్ = కు; ఈశ్వరుండు = ప్రభువు; కాన్ = అగునట్లు; ఎవ్వండున్ = ఎవడు; తెలియున్ = తెలియునో; వాఁడు - వాడు = వాడు; భవంబునొందకుండు - భవంబున్ = జన్మమును; ఒందకుండున్ = పొందడు; ఈ = ఈ; సంసారంబు = ప్రపంచము; ద్రవ్యక్రియాకారకచేతనాత్మకంబగుటంజేసి - ద్రవ్య = వస్తువు; క్రియా = పని; కారక = పనిచేయువాడు; చేతనా = పనిచేయుమెలకువ; ఆత్మకంబున్ = కూడినది; అగుటన్ = అగుట; చేసి = వలన; ప్రభిన్నదేహోపాధికంబుగావునఁబ్రాప్తంబులైన - ప్రభిన్న = వేరువేరైన; దేహ = దేహమనెడి; ఉపాదికంబున్ = ఆధారములు కలది; కావునన్ = కనుక; ప్రాప్తంబులు = లభించినట్టివి; ఐన = అయిన; యాపత్సంపదలయందు - ఆపత్ = ఆపదలు; సంపదల = సంపదలు; అందున్ = ఎడల; మత్పరులైన - మత్ = నాయందు; పరులు = భక్తికలవారు; ఐన = అయిన; మహాత్ములు = గొప్పవారు; వికారంబునొందరు - వికారంబున్ = మార్పునకులోనగుటను; ఒందరు = పొందరు; కావున - కావునన్ = అందుచేత; నీవు - నీవున్ = నీవు; సుఖదుఃఖంబుల - సుఖ = సుఖము; దుఃఖంబుల = దుఃఖములు; యందు - అందున్ = ఎడల; సమ = సమానమైన; చిత్తుండవును = భావముకలవాడవు; సమానోత్తమమధ్యమాధముండవును - సమాన = సమానముగాచూడబడెడి; ఉత్తమ = ఉత్తములు; మధ్యమ = మధ్యములు; అధముండవు = అధములుకలవాడవు; జితేంద్రియాశయుండవునునై - జిత = జయించిన; ఇంద్రియ = ఇంద్రియముల; ఆశయుండవును = కోరికలుగలవాడవు; ఐ = అయ్యి; వినిష్పాదితాఖిలామాత్యాది - వినిష్పాదిత = విశిష్టముగాసిద్ధపరుపబడిన; అఖిల = సమస్త; అమాత్య = మంత్రులు; ఆది = మొదలగువారితో; సంయుతుండవై - సంయుతుండవు = కలిసున్నవాడవు; ఐ = అయ్యి; యఖిలలోకరక్షణంబు - అఖిల = సమస్తమైన; లోక = లోకములకు; రక్షణంబున్ = రక్షించుట; చేయుమని - చేయుము = చేయుము; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = మరియును; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-541-| పార్థివోత్తములఁకుఁబ్రజల - పార్థివోత్తముల్ = రాజుల {పార్థివోత్తముడు - పార్థివులు (పృథివి (మట్టి)నుండి పుట్టినవారి)లో ఉత్తముడు, రాజు}; కున్ = కు; ప్రజలన్ = ప్రజలను; రక్షించుట = పాలించుట; పరమధర్మంబగు - పరమ = అత్యుత్తమమైన; ధర్మంబున్ = ధర్మము, విధి; అగున్ = అగును; నరవరేణ్య = రాజా; ధరణీశులకుఁబ్రజాపరిపాలనంబునఁబూని - ధరణీశుల్ = రాజుల; కున్ = కు; ప్రజా = ప్రజలను; పరిపాలనంబునన్ = పరిపాలించుటలో; పూని = అవశ్యము; లోకులు = ప్రజలు; చేయు = చేసెడి; పుణ్యమందు - పుణ్యము = పుణ్యము; అందున్ = లో; షష్టాంశమర్థిని - షష్టాంశము = ఎనిమిదోవంతు (1/8); అర్థిన్ = కోరి; సంప్రాప్తమగునట్లు - సంప్రాప్తము = లభించుట; అగున్ = అయ్యెడి; అట్లు = విధముగా; ప్రజలఁబ్రోవనిరాజు - ప్రజలన్ = లోకులను; ప్రోవని = పాలించని; రాజు = రాజు; ప్రజలచేతనపహృతసత్పుణ్యుఁడై - ప్రజల్ = లోకులను; చేతన్ = చేత; అపహృత = అపహరింపబడిన; సత్ = సత్కార్యముల; పుణ్యుడు = పుణ్యఫలముకలవాడు; ఐ = అయ్యి; వారుగావించు - వారు = ఆ ప్రజలు; కావించు = చేసెడి; ఘనపాపఫలముఁదాననుభవించు - ఘన = మిక్కిలి; పాప = పాపముల; ఫలమున్ = ఫలితమును; తాన్ = తను; అనుభవించు = అనుభవించును.

4-541.1-| కాన = కావున; నీవును = నీవుకూడ; **విప్రవరానుమతము** - విప్ర = బ్రహ్మణ; వర = ఉత్తములచే; అనుమతము = అంగీకరింపబడినది; **సాంప్రదాయికవిధమునై** - సాంప్రదాయిక = సంప్రదాయానుసారమైన; విధమున్ = విధముగా; ఐ = అయ్యి; **జరగుధర్మమహిమఁజేపట్టి** - జరుగు = వర్తింపుము; ధర్మ = ధర్మము యొక్క; మహిమన్ = మహిమను; చేపట్టి = కైకొని; **యర్థకామముల** - అర్థ = సంపదలు; కామముల = కామితంబులు; **యందు** - అందున్ = ఎడల; **సమతనమ్మూఁటి** - సమతన్ = సమత్వముతో; మూటి = ధర్మార్థకామములనెడి మూడింటి (3); **యందునాసక్తి** - అందున్ = లోను; ఆసక్తి = తగులము; లేక = లేకుండగా.

4-542-| **ఇవ్విధంబున** - ఇవ్విధంబునన్ = ఈ విధముగ.

4-543-| **జనులకుననురక్తుఁడవై** - జనుల్ = లోకులకు; అనురక్తుండవు = కూర్మికలవాడవు; ఐ = అయ్యి; జననాయక = రాజా; నీవు = నీవు; **ధరణి** - ధరణిన్ = రాజ్యమును; **సమచిత్తుఁడవై** - సమ = సమత్వ; చిత్తుండవు = భావముకలవాడవు; ఐ = అయ్యి; **యనయముఁబరిపాలించిన** - అనయమున్ = సతతము, ఎల్లప్పుడు; పరిపాలించినన్ = పరిపాలించినచో; **సనకాదులఁగాంతువాత్మసదనమునందున్** - సనక = సనకుడు {సనకాది - 1సనక 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాతులు}; ఆదులన్ = మొదలగువారిని; కాంతువు = చూసెదవు; ఆత్మ = స్వంత; సదనమున్ = నివాసము; అందున్ = లో.

4-544-| భూవర = రాజా; **యోగతపోముఖంబులచేతఁగైకొని** - యోగ = యోగము; తపస్ = తపస్సు; ముఖంబులున్ = యాగముల; చేతన్ = వలన; కైకొని = పూని; **సులభుండఁగాని** - సులభుండన్ = సులువుగాలభించువాడను; కాని = కానట్టి; **యేను** - ఏను = నేను; **సమచిత్తులైన** - సమ = సమత్వ; చిత్తులు = భావముకలవారు; ఐన = అయిన; **సజ్జనుల** - సత్ = మంచి; జనుల = వారి; **చిత్తంబుల** - చిత్తంబులన్ = మనసులలో; **వర్తించుచుండెడివాఁడనగుటఁజేసి** - వర్తించుచుండెడి = తిరిగెడి; వాడను = వాడిని; అగుటన్ = అగుట; చేసి = వలన; **తావకశమశీలవిమత్సర** - తావక = నీ యొక్క; శమ = ఓర్పు; శీల = మంచినడవడిక; విమత్సర = మాత్సర్యములేకపోవుట; **కీర్తనముల** - కీర్తనములన్ = సంకీర్తనములచే; **వశీకృతుఁడనైతి** - వశీకృతుండను = (నీకు) వశుడను; ఐతిన్ = అయితిని; **నే** - నేన్ = నేను; **నీకునొక** - నీవు = నీవు; కున్ = కు; **వరంబిచ్చెద** - వరంబున్ = వరములను; ఇచ్చెదన్ = అనుగ్రహించెదను; **వేఁడుము** - వేడుము = కోరుకొనుము; నావుడు = అనగా; విని = విని; మేదినీవరుండు = రాజు {మేదినీవరుడు - మేదిని (భూమి)కి వరుడు (పతి), రాజు}.

4-544.1-| **లోకగురుఁడైన** - లోక = లోకములకు; గురుడు = పెద్దవాడు; ఐన = అయిన; **యప్పుండరీకనయనుఁడానతిచ్చిన** - ఆ = ఆ; పుండరీకనయనుడు = విష్ణుమూర్తి; ఆనతిచ్చిన = చెప్పిన; **మృదులలితామృతోపమాన** - మృదు = మెత్తని; లలిత = సుకుమారమైన; అమృత = అమృతముతో; ఉపమాన = సమానమైన; **వాక్యములాత్మీయమస్తకమునఁదాల్చి** - వాక్యముల్ = మాటలను; ఆత్మీయ = తన యొక్క;

మస్తకమునన్ = శిరమున; తాల్చి = ధరించి; సమ్మోదితాత్ముఁడై - సమ = మిక్కలి; మోదిత = సంతోషించిన; ఆత్ముడు = మనసుకలవాడు; ఐ = అయ్యి; ధరణివిభుఁడు - ధరణివిభుడు = రాజు {ధరణివిభుడు - ధరణి (భూమి)కి విభుడు, రాజు}.

4-545-| తనపాదములకు - తన = అతని; పాదముల్ = పాదముల; కున్ = కు; భక్తిన్ = భక్తితో; వినతుండై - వినతుండు = నమస్కరించినవాడు; ఐ = అయ్యి; యాత్మకర్మవితతికి - ఆత్మ = తను చేసిన; కర్మ = పనుల; వితతి = సమూహమున; కిన్ = కి; లజ్జందనరుచునున్న - లజ్జన్ = సిగ్గు; తనరుచున్ = విజృంభిస్తుండగా; ఉన్న = ఉన్నట్టి; సురేంద్రునిఁగనుఁగొని - సురేంద్రునిన్ = ఇంద్రుని; కనుంగొని = చూసి; సత్ప్రేమమొదవఁగౌఁగిటఁజేర్చెన్ - సత్ = మంచి; ప్రేమ = కూర్మి; ఒదవన్ = పుట్టగా; కౌగిటన్ = కౌగలింతలతో; చేర్చెన్ = చేరదీసెను.

4-546-| ఇట్లుగౌఁగిటంజేర్చి - ఇట్లు = ఈ విధముగ; కౌగిటంజేర్చి = కౌగిలించుకొని; గతద్వేషుండై - గత = పోయిన; ద్వేషుండు = ద్వేషముకలవాడు; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్న; యనంతరంబ - అనంతరంబ = తరువాత.

4-547-| భగవంతుండును = గొప్పమహాత్యముకలవాడు, పూజ్యుడు; విశ్వరూపకుఁడునై - విశ్వరూపకుండున్ = విశ్వమేస్వరూపమైనవాడు; ఐ = అయ్యి; భాసిల్లునవ్విష్ణుఁడా - భాసిల్లున్ = విలసిల్లెడి; ఆ = ఆ; విష్ణుడు = విష్ణుమూర్తి; ఆ = ఆ; జగతీనాథకృతార్చనానతులచే - జగతీనాథ = పృథుచక్రవర్తిచే; కృత = చేయబడిన; అర్చన = పూజలు; నతులు = స్తోత్రములు; చేన్ = వలన; సంప్రీతచేతస్కుఁడున్ - సంప్రీత = మిక్కలిప్రీతిచెందిన; చేతస్కుడును = మనసుకలవాడు; నిగృహీతాంఘ్రిసరోరుహద్వయుఁడునై - నిగృహీత = చక్కగాగ్రహించబడిన; అంఘ్రి = పాదములు అనెడి; సరోరుహ = పద్మముల; ద్వయుడున్ = జంటకలవాడు; ఐ = అయ్యి; నిల్చెంబ్రయాణాభిముఖ్యగరిష్ఠాత్మకుఁడయ్యునా - నిల్చెన్ = నిలబడెను; ప్రయాణ = బయలుదేరుటకు; అభిముఖ్య = సిద్ధపడెడి; గరిష్ట = గట్టిదైన; ఆత్మకుండు = భావనకలవాడు; అయ్యున్ = అయినప్పటికిని; ఆ = ఆ; పృథునిపైఁగారుణ్యమేపారఁగన్ - పృథుని = పృథుచక్రవర్తి; పైన = మీద; కారుణ్యము = కృప; ఏపారగన్ = పొంగుతుండగ.

4-548-| ఇట్లుదనమీఁది - ఇట్లు = ఈ విధముగ; తన = తన; మీది = పైనగల; యనుగ్రహంబునంజేసి - అనుగ్రహంబునన్ = అనుగ్రహము; చేసి = వలన; విలంబితుండగుటయునయ్యాదిరాజన్యుండైన - విలంబితుడు = ఆలస్యముచేయుచున్నవాడు; అగుటయున్ = అయ్యెను; ఆ = ఆ; ఆది = మొదటి; రాజన్యుండు = రాజు; ఐన = అయిన; పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; యమ్ముకుందసందర్శనానంద - ఆ = ఆ; ముకుంద = విష్ణుని; సందర్శన = చక్కగదర్శంచెడి; ఆనంద = ఆనందపు; బాష్పజలబిందుసందోహకందళితనయనారవిందుండై - బాష్పజల = కన్నీటి; బిందు = చుక్కల; సందోహ = సమూహముతో; కందళిత = గంతవలెకప్పబడిన; నయన = కన్నులు అనెడి; అరవిందుడు = పద్మములుకలవాడు; ఐ = అయ్యి; యవ్విభు - ఆ = ఆ; విభు = ప్రభువుయొక్క; మూర్తింగనుంగొని - మూర్తిన్ = స్వరూపమును; కనుంగొనిన్ = చూసియు; కనుంగొనలేక = కానలేక; గద్గదకంఠుండై - గద్గద = బొంగురుపోయిన; కంఠుండు = కంఠముకలవాడు; ఐ = అయ్యి; పలుకలేక = మాట్లాడలేక; యుండియునెట్టకేలకుఁదన - ఉండియున్ =

ఉండికూడ; ఎట్టకేలకున్ = చిట్టచివరకి; తన = తన యొక్క; హృదయంబుననద్దేవునినుపగూహనంబుగావించి - హృదయంబునన్ = హృదయములో; ఆ = ఆ; దేవునిన్ = దేవుడిని; ఉపగూహనంబున్ = కౌగిలించుకొనుట; కావించి = చేసి; తన్మూర్తి - తత్ = అతని; మూర్తిన్ = స్వరూపమును; ధరియించి = నిలుపుకొని; కన్నులందొరఁగు నానందబాష్పంబులు దుడిచికొని - కన్నులన్ = కళ్ళమ్మట; తొరగు = జారెడు; ఆనందబాష్పంబులున్ = సంతోషాశ్రువులను; తుడిచుకొని = తుడుచుకొని; విలోకనంబుచేయుచునతృప్తదృగ్గోచరుండును - విలోకనంబున్ = బాగాదర్శించుట; చేయుచున్ = చేస్తూ; అతృప్త = సంతృప్తిచెందనివిధముగ; దృక్ = కన్నులకు; గోచరుండును = కనిపించెడివాడు; గరుడ = గరుత్మంతుని; స్కంధవిన్యస్తహస్తుండును - స్కంధ = రెక్కపైన; విన్యస్త = ఉంచబడిన; హస్తుండును = చేయికలవాడును; వసుధాతలస్థితపాదకమలుండునునై - వసుధాతల = నేలపైన; స్థిత = ఉంచబడిన; పాద = పాదములు అనెడి; కమలుండును = పద్మములుకలవాడు; ఐ = అయ్యి; యొప్పునద్దివ్యపురుషునకిట్లనియె - ఒప్పున్ = చక్కగనున్న; ఆ = ఆ; దివ్య = దివ్యమైన; పురుషున్ = వాని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-549-| వరదా = వరములనిచ్చెడివాడ; యీశ్వర - ఈశ్వర = ప్రభువా; నిను - నినున్ = నిన్ను; సత్పురుషుఁడు - సత్ = మంచి; పురుషుడు = వాడు; దేహాభిమాన - దేహ = దేహముమీది; అభిమాన = మమకారములు; భోగములకునై - భోగముల్ = భోగములు; కున్ = కోసము; ఐ = అయ్యి; వరమెట్లుగోరునిహసుఖ - వరమున్ = వరమును; ఎట్లు = ఏ విధముగ; కోరున్ = కోరును; ఇహ = ఈలోకపు; సుఖ = సౌఖ్యములు; వరములు = ప్రియమైనకోరికలు; నారకులకైన - నారకుల్ = నరకమునుండెడివారి; కిన్ = కి; ఐనన్ = అయినా; వఱలవె = తీరవా ఏమి; చెపుమా = చెప్పు.

4-550-| ఘనమగుదేవ - ఘనము = గొప్పవాడవు; అగు = అయిన; దేవా = దేవుడా; యీా - ఈ = ఈ; వరమెకాదు - వరమె = వరమే; కాదు = కాదు; మహాత్మకవాగ్వినిర్గతంబనఁదగు - మహాత్మక = మహాత్ముల యొక్క; వాక్ = నోటినుండి; వినిర్గతంబున్ = చక్కగవెలువడినది; అనన్ = అనుటకు; తగు = తగిన; తావకీన = నీ యొక్క; చరణాంబుజచారుమరందరూపమై - చరణ = పాదములు అనెడి ; అంబుజ = పద్మముల {అంబుజము - అంబువు (నీరు)యందు జము (పుట్టునది) , పద్మము}; చారు = చక్కటి; మరంద = తేనె; రూపము = రూపముకలది; ఐ = అయ్యి; తనరినకీర్తియున్ - తనరిన = అతిశయించెడి; కీర్తియున్ = కీర్తిని; విని = వినుటచే; ముదంబునుబొందఁగలేని - ముదంబునున్ = సంతోషమును; పొందగన్ = పొందుటకు; లేని = లేనట్టి; మోక్షమైనను - మోక్షము = ముక్తి; ఐనను = అయినప్పటికిని; మదిఁగోరనొల్లనఘనాశ - మదిన్ = మనసులో; కోరన్ = కోరుటను; ఒల్లన్ = ఒప్పుకొనను; అఘనాశ = నారాయణా {అఘనాశ - పాపమును నాశనముచేయువాడు, విష్ణువు}; రమేశ = నారాయణా {రమేశుడు - రమ (లక్ష్మీదేవి)కి ఈశుడు, విష్ణువు}; సరోజలోచనా = నారాయణా {సరోజలోచనుడు - సరోజ (పద్మముల) వంటి కన్నులు కలవాడు విష్ణువు}.

4-551-| అదిగాన = అందుచేత; పద్మలోచన = నారాయణా; సదమలభవదీయఘనయశము - సత్ = మిక్కిలి; అమల = స్వచ్ఛమైన; భవదీయ = నీ యొక్క; ఘన = గొప్ప; యశమున్ = కీర్తిని; వినుటకునై - వినుట = వినుట; కున్ = కోసము;

ఐ = అయ్యి; పదివేల = పదివేలు (10000); చెవులు = చెవులు; కృపనిమ్మదియే - కృపన్ = దయతో; ఇమ్ము = ఇమ్ము; అదియే = అదే; నా = నా యొక్క; యభిమతంబునిపుడు - అభిమతంబున్ = కోరిక; ఇపుడు = ఇప్పుడు; ముకుందా = నారాయణా.

4-552-| అనఘ = పుణ్యుడ; మహాత్మవాగ్గళితమైన - మహాత్మ = మహాత్ముల యొక్క; వాక్ = నోటినుండి; గళితము = జారినవి; ఐన = అయిన; భవత్పదపంకజాతసంజనిత - భవత్ = నీ యొక్క; పద = పాదములు అనెడి; పంకజాత = పద్మములనుండి {పంకజాతము - పంక (నీరు , బురద) జాతము (పుట్టినది) , పద్మము}; జనిత = పుట్టిన; సుధాకణానిలవశంబున - సుధా = అమృతపు; కణా = బిందువులనెడి; అనిల = వాయువునకు; వశంబునన్ = వశమగుటవలన; విస్మృతతత్త్వమార్గవర్తనులగు - విస్మృత = మరచిన; తత్త్వ = తత్త్వము యొక్క; మార్గ = మార్గమున; వర్తనులు = నడచెడివారు; అగు = అయిన; దుష్టయోగులకుఁగ్రమ్మఱఁదత్త్వముఁజూపఁజాలునిట్లొనరుటదక్కనన్య - దుష్ట = చెడ్డ; యోగుల్ = యోగులు; కున్ = కు; క్రమ్మఱన్ = మరల; తత్త్వమున్ = తత్త్వమును; చూపన్ = చూపుటకు; చాలున్ = సమర్థముకలవి; ఇట్లు = ఈ విధముగ; ఒనరుట = అగుట; తక్కన్ = తప్పించి; అన్య = ఇతరమైన; వరమొల్లఁ బయోరుహపత్రలోచనా - వరమున్ = వరమును; ఒల్లన్ = ఒప్పుకొనను; పయోరుహపత్రలోచనా = నారాయణా {పయోరుహపత్రలోచనుడు - పయస్ (నీరు) అందు ఉరుహ (పుట్టు) తామర పత్ర (ఆకుల) వంటి లోచనా (కన్నులున్నవాడు) , విష్ణువు}.

4-553-| వినుతమంగళయశోవిభవ = నారాయణా {వినుతమంగళయశోవిభవుడు - స్తోత్రము చేయబడుతున్న శుభకరమైన కీర్తి యొక్క వైభవము కలవాడు , విష్ణువు}; సర్వేశ్వర = నారాయణా; యిందిర - ఇందిర = లక్ష్మీదేవి యొక్క; గుణసంగ్రహేచ్ఛఁజేసి - గుణ = గుణములను; సంగ్రహ = చక్కగగ్రహించెడి; ఇచ్ఛన్ = కోరిక; చేసి = వలన; యే - ఏన్ = నేను; నీదు = నీ యొక్క; శివతరంబైన - శివతరంబు = మిక్కిలిశుభప్రభమైనది {శివము - శివతరము - శివతమము}; ఐన = అయిన; సత్కీర్తినినర్థిమై - సత్ = గొప్ప; కీర్తినిని = యశస్సును; అర్థిమై = పూని; వరియించెనట్టికీర్తి - వరియించెన్ = వరించెను; అట్టి = అటువంటి; కీర్తిన్ = కీర్తిని; కలితసత్పురుషసంగమముగల్గుచునుండ - కలిత = కలిగిన; సత్పురుష = మంచివారి; సంగమమున్ = కలియుట; కల్గుచున్ = కలుగుతూ; ఉండన్ = ఉండగా; ధృతినెవ్వఁడేని - ధృతిన్ = పూని; ఎవ్వడేని = ఎవరైనా; యాదృచ్ఛికతనుజేసియునొకమాటు - యాదృచ్ఛికతనున్ = తలవనితలంపుగా; కతనున్ = కారణము; చేసియున్ = వలనను; ఒకమాటు = ఒకమారు; చెవులార = చెవులనిండుగా; విన్నవాఁడనయంబును - విన్నవాడు = వినినవాడు; అనయంబునున్ = అవశ్యము; గుణజ్ఞుఁడయ్యేనేని - గుణజ్ఞుడు = సుగుణములుకలవాడు; అయ్యేనేని = అయినచో.

4-553.1-| విరతినేరీతిబొందును - విరతిన్ = అయిష్టతను; ఏ = ఏ; రీతిన్ = విధముగ; పొందునున్ = పొందును; ధరణిఁబశువుఁదక్కఁదక్కినతజ్ఞుండు - ధరణిన్ = భూమిపైన; పశువున్ = జంతువు; తక్క = తప్పించి; తక్కిన = ఇతరమైన; తత్ = అది; జ్ఞుండున్ = తెలిసినవాడు; దనుజభేదిగాన - దనుజభేది = నారాయణా {దనుజభేది - దనుజ

(రాక్షసులను) భేది (శత్రువు), విష్ణువు}; కాన = కనుక; యుత్సుకమతినైన - ఉత్సుక = కుతూహలముగల; మతిని = బుద్ధికలవాడను; ఐన = అయిన; యేను - ఏను = నేను; లక్ష్మి = లక్ష్మీదేవి; కరణి = వలె; నిన్ను - నిన్నున్ = నిన్ను; భజింతునో - భజింతున్ = సేవింతును; ఓ = ఓ; పరమపురుష = నారాయణా.

4-554-‌| ఇట్లు = ఈ విధముగ; భవదీయ = నీ యొక్క; సేవాతత్పరులమైన - సేవా = సేవించుట యందు; తత్పరులము = దీక్షగొన్నవారము; ఐన = అయిన; యిందిరయు - ఇందిరయున్ = లక్ష్మీదేవి; నేనునేకపదార్థాభిలాషంజేసి - నేనున్ = నేను; ఏక = ఒకటే; పదార్థ = వస్తువును; అభిలాషన్ = కోరుచుండుట; చేసి = వలన; స్పర్థమానులమగుచున్న - స్పర్థమానులము = పోటీపడుతున్నవారము; అగుచున్న = అవుతున్న; మా = మా; యిద్దఱకునుబర్యాయసేవంజేసి - ఇద్దఱ = ఇద్దరి; కునున్ = కిని; పర్యాయ = వంతులవారి; సేవన్ = సేవించుట; చేసి = వలన; కలహంబులేకుండనిమ్మట్లుగాక - కలహంబు = కలహము; లేకుండనిమ్ము = కలుగకుండగజూడుము; కాక = కాకపోతే; భవదీయచరణసరోరుహసేవాసక్తమనోవిస్తారులమగుటంజేసి - భవదీయ = నీ యొక్క ; చరణ = పాదములు అనెడి; సరోరుహ = పద్మములు; సేవా = సేవయందు; ఆసక్త = ఆసక్తికలిగిన; మనోవిస్తారులము = మనోవికాసముకలవారము; అగుటన్ = అగుట; చేసి = వలన; యేనయేన - ఏనయేన = నేనంటేనేను; మున్ను - మున్న = ముందు; భజియింతునను - భజియింతును = సేవింతును; అను = అనెడి; తలంపులంగలహంబయిననుంగానిమ్ము - తలంపులన్ = భావముల వలన; కలహంబున్ = కలహము; అయినను = కలిగినను; కానిమ్ము = కలుగనిమ్ము; దేవా = దేవుడా; యని - అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-555-‌| జగదీశ = హరి {జగదీశుడు - జగత్తు (లోకముల)కు ఈశ (ప్రభువు) , విష్ణువు}; దేవ - దేవా = హరి; యుష్మత్పదకైంకర్య - యుష్మత్ = నీ యొక్క ; పద = పాదములను; కైంకర్య = సేవించెడి; పరతఁదనర్చు - పరతన్ = దీక్షలో; తనర్చు = అతిశయించెడి; సాగరతనూజ = లక్ష్మీదేవి చేసెడి {సాగరతనూజ - సాగర (సముద్రుని) తనూజ (పుత్రిక) , లక్ష్మి}; కృత్యంబునందునకిల్బిష - కృత్యంబున్ = పనులు; అందున్ = లో; అకిల్బిష = కల్మషములేని; బుద్ధి = భావముతో; నేఁబ్రీతిఁగోరుట - నేన్ = నేను; ప్రీతిన్ = కూర్మితో; కోరుటన్ = కోరుటవలన; జగన్మాత = జగత్తునకేతల్లి; యైన - ఐన = అయిన; యా - ఆ = ఆ; రమాసతితోడి - రమాసతి = లక్ష్మీదేవి; తోడి = తోటి; వైరమవశ్యంబుఁగల్గునైనను - వైరమున్ = కలహము; అవశ్యంబున్ = తప్పక; కల్గున్ = కలుగును; ఐనన్ = అయినప్పటికిని; దయాకర = కృపచేయువాడ; నీవు = నీవు; దీనవత్సలుఁడవుగాన - దీన = దీనులఎడ; వత్సలుడవు = వాత్సల్యముకలవాడవు; కాన = కనుక; స్వల్పంబైననధికంబు - స్వల్పంబున్ = కొంచము; ఐనన్ = అయినను; అధికంబున్ = అధికఫలితమును; చేయుదువట్లుగాన - చేయుదువు = కలుగజేయుదువు; అట్లుగాన = అందుచేత.

4-555.1-‌| భవ్యచరిత = దివ్యమైననడవడికకలవాడ; నిజస్వరూపంబునందునభిరతుఁడవైన - నిజ = స్వంత; స్వరూపంబున్ = స్వరూపము; అందున్ = ఎడల; అభిరతుండవు = అనురక్తికలవాడవు; ఐన = అయిన; నీవు = నీవు; నన్నాదరించు - నన్ను = నన్ను; ఆదరించు = ఆదరించెడి; పగిదినిందిరనాదరింపవు - పగిదిన్ = విధముగ; ఇందిరన్ =

లక్ష్మీదేవిని; ఆదరింపవు = ఆదరింపవు; మహాత్మ = హరి; భక్తజనలోకమందార = హరి {భక్తజనలోకమందార - భక్తులైనజనులు సమస్తమునకు కల్పవృక్షమువంటివాడు , విష్ణువు}; భవవిదూర = హరి {భవవిదూర - భవ (సంసారబంధనములను) విదూర (పోగొట్టువాడు) విష్ణువు}.

4-556-| ఇట్లగుటంజేసి - ఇట్లు = ఈ విధముగ ; అగుటన్ = అగుట; చేసి = వలన; సత్పురుషులైనవారలు - సత్పురుషులు = మంచివారు; ఐన = అయినట్టి; వారు = వారు; నిరస్తమాయాగుణసముదయంబుగల - నిరస్త = తొలగింపబడిన; మాయా = మాయ యొక్క; గుణ = గుణముల; సముదయంబున్ = సమూహము; కల = ఉన్నట్టి; నిన్ను - నిన్నున్ = నిన్ను; భజియింతురు = సేవింతురు; వారలు = వారు; భవత్పాదానుస్మరణరూపంబయిన - భవత్ = నీ యొక్క ; పాద = పాదములను; అనుస్మరణ = ధ్యానించెడి; రూపంబున్ = రూపముకలది; అయిన = అయినట్టి; ప్రయోజనంబుదక్కనితర - ప్రయోజనంబున్ = ప్రయోజనము; తక్క = తప్పించి; ఇతర = ఇతరమైన; ప్రయోజనంబులనెఱుంగరు - ప్రయోజనంబులన్ = ప్రయోజనములను; ఎఱుంగరు = తెలిసికొనరు; దేవా = భగవంతుడా; సేవక = భక్తులైన; జనంబులను = వారిని; వరంబులు - వరంబులున్ = వరములు; వేఁడుమని - వేడుము = కోరుకొనుము; అని = అని; జగద్విమోహనంబులైన - జగత్ = లోకములకు; విమోహనంబులు = మిక్కిలిచక్కటివి; ఐన = అయిన; వాక్యంబులు - వాక్యంబులున్ = మాటలను; పలుకుదువు = పలికెదవు; యట్టి - అట్టి = అటువంటి; భవదీయ = నీ యొక్క; వాక్య = మాటల; తంత్రీనిబద్ధులు - తంత్రీ = తీగలచే; నిబద్ధులు = బాగాకట్టబడినవారు; లోకులుగాకుండిరేని - లోకులు = జనులు; కాకుండిరి = కాకుండినట్లు; ఏని = అయితే; ఫలకాములై - ఫల = ఫలితములను; కాములు = కోరువారు; ఐ = అయ్యి; కర్మంబులనెట్టులాచరింతురు - కర్మంబులన్ = కర్మములను; ఎట్టులు = ఏ విధముగ; ఆచరింతురు = చేసెదరు; యీశా - ఈశా = హరి; భవదీయ = నీ యొక్క; మాయావిమోహితులై - మాయా = మాయచేత; విమోహితులు = మోహమునపడినవారు; ఐ = అయ్యి; జనులేమి - జనులు = ప్రజలు; ఏమి = ఎటువంటి; కారణంబున - కారణంబునన్ = కారణముచేత; నీకంటెనితరంబులఁగోరుచుందురిట్లగుటంజేసి - నీకున్ = నీకు; కంటెన్ = కంటె; ఇతరంబులన్ = వేరైనవాటిని; కోరుచుందురు = కోరుతుంటారు; ఇట్లు = ఈ విధముగ; అగుటన్ = అగుట; చేసి = వలన; తండ్రిదనంతన - తండ్రి = తండ్రి; తనంతన = తనంతతానే; బాలహితంబాచరించునట్లు - బాల = పిల్లలకి; హితంబున్ = ఇష్టమైనవి; ఆచరించునట్లు = చేయునట్లు; మాకు - మాకున్ = మాకు; నీవ = నీవే; హితాచరణంబాచరింపనర్హుండవని - హిత = హితమైనది; ఆచరణంబున్ = చేయుటను; ఆచరింపన్ = జరుపుటకు; అర్హుండవు = తగినవాడవు; అని = అని; పలికిననాదిరాజర్షి - పలికినన్ = పలికినట్టి; ఆది = మొట్టమొదటి; రాజర్షి = రాజులలోఋషితుల్యుడు; యైన - ఐన = అయిన; పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; యర్థవంతంబులయిన - అర్థవంతంబులు = చక్కటి అర్థములుకలవి; అయిన = అయిన; వచనంబులు - వచనంబులున్ = మాటలు; విని = విని; విశ్వద్రష్టయగు - విశ్వద్రష్ట = హరి {విశ్వద్రష్ట - విశ్వమునందు సమస్తమును ద్రష్ట (చూసెడివాడు , తెలియువాడు), విష్ణువు}; అగు = అయిన; నారాయణుండు = హరి; సంతుష్టాంతరంగుండై - సంతుష్ట = సంతృప్తిచెందిన; అంతరంగుండు = మనసు కలవాడు; ఐ = అయ్యి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ ; అనియె = పలికెను; మహారాజా = చక్రవర్తి; దైవప్రేరితుండవై - దైవ = దేవునిచే; ప్రేరితుడవు =

పురిగొల్పబడినవాడవు; ఐ = అయ్యి; నా = నా; **యెడనిట్టి** - ఎడన్ = అందు; ఇట్టి = ఇటువంటి; **బుద్ధిగలుగుటంజేసి** - బుద్ధిన్ = బుద్ధి; కలుగుటన్ = కలుగుట; చేసి = వలన; **యచలాచలంబగు** - అచల = కొండవలె; అచలంబున్ = నిశ్చలమైనది; అగు = అయిన; **భక్తివొడము** - భక్తి = భక్తి; ఒడమున్ = కలుగును; **దానిచే** - దాని = దాని; చేన్ = వలన; **దుస్తరంబగు** - దుస్తరంబున్ = దాటరానిది; అగు = అయిన; **మదీయమాయందరింతువు** - మదీయ = నాయొక్క; మాయన్ = మాయను; తరింతువు = దాటెదవు; నీవు = నీవు; **నాచేనాదిష్టంబగు** - నా = నా; చేన్ = చేత; అదిష్టంబు = ఆదేశింపబడినది; అగు = అయిన; **కృత్యంబప్రమత్తుండవగుచునాచరించిన** - కృత్యంబున్ = కార్యక్రమమును, పనిని; అప్రమత్తుండవు = ఏమరుపాటులేనివాడవు; అగుచున్న = అవుతూ; ఆచరించినన్ = ఆచరించినచో; సకల = సమస్తమైన; **శుభంబులంబొందుదువు** - శుభంబులన్ = శుభములను; పొందుదువు = పొందెదవు; మదీయ = నా యొక్క; **భక్తజనంబులు** - భక్త = భక్తులైన; జనంబులు = వారు; **స్వర్గాపవర్గనరకంబులందుల్యంబులుగానవలోకింతురుగావున** - స్వర్గ = స్వర్గము; అపవర్గ = ముక్తి; నరకంబులన్ = నరకనములను; అందున్ = ఎడల; తుల్యంబులు = సమానమైనవి; కాన్ = అయినట్లు; అవలోకింతురు = చూసెదరు; కావునన్ = అందుచేత; నీ = నీ యొక్క; **యధ్యవసాయంబునట్టిదియ** - అద్యవసాయంబున్ = నిశ్చయము; అట్టిదియ = అటువంటిది; **మఱియు** - మఱియున్ = ఇంకను; **మదీయాదేశంబున** - మదీయ = నా యొక్క; ఆదేశంబునన్ = ఆదేశము; **దుస్త్యజంబగు** - దుస్త్యజంబున్ = విడువరానిది; అగు = అయిన; **రోషంబునుద్యజించి** - రోషంబున్ = రోషమును; త్యజించి = విడిచి; **నాయెడ** - నా = నా; ఎడన్ = అందు; **భక్తి** - భక్తిన్ = భక్తిని; **సలిపితివిగాన** - సలిపితివి = చేసితివి; కాన = కనుక; **యదియె** - అదియె = అదే; **నాకుఁబరమహర్షదంబగు** - నాకున్ = నాకు; పరమ = మిక్కిలి; హర్షదంబు = సంతోషముకలిగించునది; అగున్ = అగును; అని = అని; **యభినందించి** - అభినందించి = పొగిడి; **యనుగ్రహించి** - అనుగ్రహించి = కరుణించి; **యతండుగావించు** - అతండు = అతడు; కావించు = చేసెడి; **పూజలుగయికొని** - పూజలున్ = సేవించుటలను; కయికొని = స్వీకరించి; **గమనోన్ముఖుండయ్యె** - గమన = వెళ్ళుటకు; ఉన్ముఖుండు = సిద్ధపడినవాడు; అయ్యెన్ = అయ్యెను; **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

4-557-| నర = నరులు; సిద్ధ = సిద్ధుల; చారణ = చారణులు; సుర = దేవతలు; ముని = మునులు; గంధర్వ = గంధర్వులు; కిన్నర = కిన్నరలు; పితృ = పితరులు; సాధ్య = సాధ్యులు; **పన్నగులునునఖిలజనంబులు** - పన్నగులునున్ = నాగులు; అఖిల = సమస్తమైన; జనంబులున్ = వారు; **హరిపార్శ్వవర్తులునానందమగ్నాంగులగుచు** - హరి = విష్ణుమూర్తి; పార్శ్వవర్తులున్ = అనుచరులు {పార్శ్వవర్తులు - పక్కన నడచెడివారు, అనుచరులు}; ఆనంద = ఆనందమున; మగ్న = మునిగిన; అంగులు = దేహములుకలవారు; అగుచున్ = అవుతూ; **వేడ్క** - వేడ్కన్ = కుతూహలముతో; **యజ్ఞేశచింతనుండైన** - యజ్ఞేశ = నారాయణుని {యజ్ఞేశుడు - యాగములకు ఈశుడు (ప్రభువు), విష్ణువు}; చింతనుండు = ధ్యానించెడివాడు; ఐన = అయిన; **యా** - ఆ = ఆ; **పృథువుచే** - పృథువు = పృథుచక్రవర్తి; చేన్ = చేత; **సత్కారములఁబొంది** - సత్కారంబులన్ = సత్కారములను; పొంది = పొంది; **సమ్మదమునఁజనిరి** - సమ్మదమునన్ = సంతోషముతో; చనిరి = వెళ్ళిరి; **నిజాధివాసములకు** - నిజ = తమ; అధివాసముల్ = నివాసముల; కున్ = కు; **భగవంతుఁడైన** - భగవంతుడు =

హరి; ఐన = అయిన; నారాయణుండచ్యుతుండుదగనుపాధ్యాయసహితుఁడై - నారాయణుండు = హరి; అచ్యుతుండున్ = హరి; తగన్ = తగినట్లు; ఉపాధ్యాయ = ఉపాధ్యాయులతో {ఉపాధ్యాయుడు - వేదమును చదివించువాడు}; సహితుడు = కూడినవాడు; ఐ = అయ్యి.

4-557.1-| తనరు = అతిశయించెడి; పృథుని = పృథుచక్రవర్తిని; విమలమతులయి - విమల = నిర్మలమైన; మతులు = మనసులుకలవారు; అయి = అయ్యి; చూచుచునమరవరులుదన్ను - చూచుచున్ = చూస్తూ; అమర = దేవతా {అమరులు - మరణములేనివారు, దేవతలు}; వరులు = ఉత్తములు; తన్ను = తనను; జయజయకలితశబ్దములఁబొగడఁజనియెనప్పుడు - జయజయ = జయజయ యనెడి శబ్దములుతో; కలిత = కూడిన; శబ్దములన్ = మాటలతో; పొగడన్ = పొగుడుతుండగా; చనియెన్ = వెళ్ళెను; అప్పుడు = అప్పుడు; వైకుంఠసదనమునకు - వైకుంఠ = వైకుఠము యనెడి; సదనమున్ = పురమున; కున్ = కు.

4-558-| అంతఁబృథుచక్రవర్తియునింద్రియాగోచరుండయ్యును - అంతన్ = అంతట; పృథుచక్రవర్తియున్ = పృథుచక్రవర్తి; ఇంద్రియ = ఇంద్రియములకు; అగోచరుండు = పొడగనరానివాడు; అయ్యునున్ = అయినను; దర్శితాత్ముండును - దర్శిత = దర్శనము కలిగించిన; ఆత్ముండునున్ = మనసు కలిగించువాడు; దేవదేవుండునునయిన - దేవదేవుండును = దేవుళ్ళకేదేవుడు; అయిన = అయిన; వాసుదేవునకు - వాసుదేవున్ = విష్ణుమూర్తి; కున్ = కి; నమస్కరించి = నమస్కరించి; నిజ = తన; పురంబునకుంజనుదెంచు - పురంబున్ = నగరమునకు; చనుదెంచు = వచ్చెడి; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; మౌక్తికకుసుమమాలికా - మౌక్తిక = ముత్యాలదండలు; కుసుమ = పూల; మాలికా = మాలికలు; దుకూలస్వర్ణతోరణాలంకృతంబును - దుకూల = తెల్లనివస్త్రములు; స్వర్ణ = బంగారపు; తోరణ = తోరణములతోను; అలంకృతంబును = అలంకరింపబడినది; లలితసుగంధధూపవిలసితంబును - లలిత = సుకుమార; సుగంధ = సువాసనల; ధూప = ధూపములతో {ధూపము - సుగంధ మూలికలను నిప్పులపై తపింపజేయుటవలన కలుగు సువాసనలపొగ పట్టించుట }; విలసితంబును = విలసిల్లుతున్నది; రత్నమయరంగవల్లికావిరాజితంబును - రత్న = రత్నములు; మయ = నిండిన; రంగవల్లికా = ముగ్గులుతో; విరాజితంబును = విరాజిల్లుతున్నది; ఫలపుష్పలాజాక్షత - ఫల = పండ్లు; పుష్ప = పువ్వులు; లాజ = పేలాలు; అక్షత = అక్షింతలు; దీపమాలికాస్తంభపూగపోతాభిరామప్రతిగృహప్రాంగణంబును - దీప = దీపముల; మాలికా = వరుసలుకల; స్తంభ = స్తంభములు; పూగ = పోకచెట్టు; పోత = బోదెలతో; ప్రతి = ప్రతి ఒక్క; గృహ = ఇంటి; ప్రాంగణంబును = ముంగిలులుకలది; మృగమద = కస్తూరి; ఘనసారచందనాగరువాఃపూరసంసిక్తరథ్యావళీవిభాసితంబును - ఘనసార = పచ్చకర్పూరము; చందన = మంచిగంధముల; అగరు = అగరు కలిపిన; వాః = నీటి, కళ్ళాపి; పూర = జల్లుటచే; సంసిక్త = చక్కగతడిసిన; రథ్య = రాజమార్గముల; ఆవళీ = సమూహముతో; విభాసితంబునున్ = చక్కగాభాసిల్లుతున్నది; దరుపల్లవాభిశోభితంబునునైన - తరు = చెట్ల; పల్లవా = చివుళ్ళతో; అభి = చక్కగా; శోభితంబును = శోభిల్లుతున్నది; ఐన = అయిన; పురంబుఁబ్రవేశించి - పురంబున్ = నగరమును; ప్రవేశించి = చొచ్చి; రాజమార్గంబునంజనుదేర -

రాజమార్గంబునన్ = రాచవీథమ్మట; చనుదేర = రాగా; మండితరత్నకుండలమణిమరీచులు - మండిత = అలంకరింపబడిన; రత్న = రత్నములుతాపిన; కుండల = చెవికుండలముల; మణి = మణుల; మరీచులు = కాంతులు; గండఫలకంబులందాండవంబులు - గండఫలకంబులన్ = చెక్కిటద్దాలపై; తాండవములు = నర్తనములు; సలుపంబురకామినులుగనకపాత్రవిరచితంబులయిన - సలుపన్ = ఆడుతుండగా; పుర = నగరమందలి; కామినులు = స్త్రీలు; కనక = బంగారు; పాత్ర = పాత్రలందు; విరచితంబులు = చక్కగాయేర్పరచినవి; అయిన = అయిన; యశేషమంగళనీరాజనంబుల - అశేష = సమస్తమైన; మంగళనీరాజనంబులు = మంగళహారతులు; నివాళింప - నివాళింపన్ = హారతిపట్టగా {నివాళించుట - హారతి గ్రహీత ఎదురుగా మంగళహారతిపళ్ళెరములను ప్రదక్షిణగా చుట్టుతిప్పి తరువాత నివాళించెడివారి కుడిఅరచేతులతో అందలి ధూపమును గ్రహీతవైపునకు చూపుట, హారతి పట్టుట}; శంఖ = శంఖము; దుందుభిప్రముఖతూర్యఘోషంబులును - దుందుభి = భేరీ, రాండోళ్ళు; ప్రముఖ = మొదలగు; తూర్య = వాద్యముల; ఘోషంబులును = శబ్దములు; ఋత్విజ్నికాయాశీర్వచనంబులునుజెలంగ - ఋత్విక్ = ఋత్విక్కుల; నికాయా = సమూహాము యొక్క; ఆశీర్వచనంబులును = ఆశీర్వచనములు; చెలంగన్ = చెలరేగగా; వందిమాగధజనసంస్తూయమానుండగుచు - వంది = వందించెడి {వంది - స్తుతిచేసి జీవించెడివాడు}; మాగధ = మాగధులైన {మాగధుడు - వంశవీర్యాదులను పొగడి జీవించెడివాడు }; జన = వారిచేత; సంస్తూయమానుండు = స్తుతింపబడినవాడు; అగుచున్ = అవుతూ; విగతగర్వుండై - విగత = విడిచిన; గర్వుండు = గర్వముకలవాడు; అగుచున్ = అవుతూ; యంతఃపురంబుంబ్రవేశించి - అంతఃపురంబున్ = అంతఃపురమును; ప్రవేశించి = చొచ్చి; యనంతరంబ - అనంతరంబ = తరువాత.

4-559-| సమధికమతిఁబౌరజన - సమధిక = అతిశయించిన; మతిన్ = విధముగ; పౌరజన = పురజనులు; జానపదులచేఁదనరారు - జానపదుల్ = జానపదులు; చేన్ = చేత; తనరారు = విలసిల్లెడి; వివిధపూజనములొంది - వివిధ = రకరకముల; పూజనములున్ = పూజలను; ఒంది = పొంది; రాజు = పృథుచక్రవర్తి; సంతుష్టాంతరంగుండుఁబ్రియవరప్రదుఁడునై - సంతుష్ట = సంతృప్తిచెందిన; అంతరంగుండు = మనసుకలవాడు; ప్రియ = ఇష్టమైన; వర = వరములను; ప్రదుడున్ = ఇచ్చెడివాడు; ఐ = అయ్యి; వారల - వారలన్ = వారిని; బహువిధములఁబూజించెనివ్విధంబున - బహు = అనేకమైన; విధములన్ = విధములుగ; పూజించెన్ = గౌరవించెను; ఇవ్విధంబునన్ = ఈ విధముగ; మహత్తరములైనట్టి - మహత్తరములు = మిక్కిలి గొప్పవి {మహత్తు - మహత్తరము - మహత్తమము}; ఐనట్టి = అయ్యినట్టి; కర్మంబులనాచరించుచును - కర్మంబులన్ = కర్మములను; ఆచరించుచునున్ = చేయుచూ; నిరవద్యచేష్టుండై - నిరవద్య = అనింద్య, పవిత్రములైన; చేష్టుండు = చేష్టలు కలవాడు; ఐ = అయ్యి; మహత్తముఁడననొప్పునా - మహత్తముడు = బహుమిక్కిలిగొప్పవాడు {మహత్తుడు - మహత్తరముడు - మహత్తముడు }; అనన్ = అనుటకు; ఒప్పు = తగిన; ఆ = ఆ; పృథుమనుజవిభుఁడు - పృథు = పృథువు అనెడి ; మనుజవిభుఁడు = చక్రవర్తి {మనుజవిభుడు - మనుజులకు ప్రభువు, రాజు}.

4-559.1-| మించి = అతిశయించి; భూమండలంబుఁబాలించి - భూమండలంబున్ = సామ్రాజ్యమును; పాలించి = పరిపాలించి; విశద = స్వచ్ఛమైన; యశము - యశమున్ = కీర్తిని; సర్వధరాచక్రమందు - సర్వ = సమస్తమైన; ధరాచక్రము = భూచక్రము; అందున్ = లోను; నిలిపి = స్థాపించి; చారుశుభమూర్తి - చారు = చక్కటి; శుభ = శుభకరమైన; మూర్తి = స్వరూపముకలవాడు; రాజన్యచక్రవర్తి - రాజన్య = రాజులకు; చక్రవర్తి = రారాజు; పరమమోదమునఁబరమపదమునొందె - పరమ = అత్యున్నతమైన; మోదముననన్ = సంతోషముగా; పరమపదమున్ = మోక్షమును; ఒందె = పొందెను.

4-560-| అని = అని; మైత్రేయమహాముని - మైత్రేయ = మైత్రేయుడు అనెడి; మహాముని = గొప్పముని; యనఘుఁడు - అనఘుడు = పుణ్యుడు; విదురునకుఁజెప్పెనని - విదురున్ = విదురుని; కున్ = కి; చెప్పెన్ = చెప్పెను; అని = అని; శుకుఁడభిమన్యునిసుతునకుఁజెప్పిన - శుకుడు = శుకుడు; అభిమన్యునిసుతున్ = పరీక్షితున; కున్ = కు; చెప్పిన = చెప్పిన; తెఱఁగని - తెఱగు = విధము; అని = అని; సూతుఁడు - సూతుడు = సూతుడు; చెప్పె - చెప్పెన్ = చెప్పెను; శౌనకాదులతోడన్ - శౌనక = శౌనకుడు; ఆదుల = మొదలగువారి; తోడన్ = తోటి.

4-561-| అట్లెఱింగించి - అట్లు = ఆ విధముగ; ఎఱింగించి = తెలిపి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; ఇవ్విధంబుననశేషగుణవిజృంభితంబును - ఇవిధంబునన్ = ఈ విధముగ ; అశేష = సమస్తమైన; గుణ = సుగుణములచేత; విజృంభితంబును = విజృంభించినది; నిర్దోషంబును = దోషములు లేనిది; సత్పురుషసత్కృతంబునునగు - సత్పురుష = మంచివారిచేత; సత్కృతంబునున్ = మన్ననలను పొందినది; అగు = అయిన; పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి యొక్క; యశంబునుబ్రకటంబుగాఁజేయంజాలు - యశంబును = కీర్తిని; ప్రకటంబుగాన్ = ప్రసిద్ధమగునట్లు; చేయంజాలు = చేయగలిగిన; మైత్రేయునింజూచి - మైత్రేయున్ = మైత్రేయుని; చూచి = చూసి; మహాభాగవతుండైన - మహా = గొప్ప; భాగవతుండు = భాగవతుడు; ఐన = అయిన; విదురుండిట్లనియె - విదురుండు = విదురుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-562-| మునినాథ - ముని = మునులలో; నాథుడు = శ్రేష్టుడు; విను = వినుము; పృథుజనపాలచంద్రుండు - పృథు = పృథువు అనెడి; జనపాల = రాజులలో; చంద్రుడు = చంద్రునివంటివాడు; నొబఁగొప్ప - నొబగు = సౌందర్యము; ఒప్పన్ = అతిశయించగ; మేదినీసురులచేత - మేదినీసురుల్ = బ్రాహ్మణుల {మేదినీసురులు - మేదిని (భూమి)కి సురులు , బ్రాహ్మణులు}; చేతన్ = చేత; రాజ్యాభిషేకసంపూజ్యుఁడై - రాజ్యాభిషేక = పట్టాభిషేకముచేత; సంపూజ్యుడు = చక్కగగౌరవింపబడినవాడు; ఐ = అయ్యి; దేవతాగణముచే - దేవతా = దేవతల; గణము = సమూహము; చేన్ = వలన; లబ్ధార్థగుణుఁడునగుచు - లబ్ధ = పొందిన; అర్థ = తగిన; గుణుడు = ఫలితములుకలవాడు; అగుచున్ = అవుతూ; వైష్ణవతేజంబు - వైష్ణవ = వైష్ణవము యొక్క; తేజంబున్ = తేజస్సును; వలనొప్ప = తగినవిధముగ; ధరియించి = తాల్చి; యర్థినేయే - అర్థిన్ = కోరి; ఏయే = ఏయే; కర్మమాచరించెనది - కర్మమున్ = కర్మములను; ఆచరించెన్ = ఒనర్చెను; అది = అది; నాకునెఱిఁగింపుమనఘాత్మ - నాకున్ = నాకు; ఎఱిగింపుము = తెలుపుము; అనఘాత్మ = పుణ్యాత్మా; భూమి =

భూదేవి; యే - ఏ = ఏ; రూఢి - రూఢిన్ = విధముగ; గవాకృతి - గవ = గోవు; ఆకృతిన్ = రూపముతో; రూఢ - రూఢన్ = స్థిరపడి; యెవని - ఎవని = ఎవని.

4-562.1-| విక్రమోద్దీప్తమై - విక్రమ = పరాక్రమముచే; ఉద్దీప్తము = ప్రకాశించెడిది; ఐ = అయ్యి; యొప్పి - ఒప్పి = చక్కనై; వెలయునట్టి - వెలయున్ = విలసిల్లెడిది; అట్టి = అయినట్టి; కర్మముననిప్డు - కర్మమునన్ = కర్మములతో; ఇప్డు = ఇప్పుడు; రాజన్యగణముబ్రతుకునట్టి - రాజన్య = రాజుల; గణము = సమూహము; బ్రతుకు = బతుకుతున్నదో; అట్టి = అటువంటి; పృథుకీర్తి - పృథు = గొప్ప; కీర్తి = కీర్తిని; ధరలోననతివివేకిదవిలి - ధర = భూప్రపంచము; లోనన్ = లో; అతి = మిక్కిలి; వివేకి = వివేకముకలవాడు; తవిలి = కోరి; యెవ్వఁడు - ఎవ్వడున్ = ఎవడు; వినకుండు = వినకుండావుండును; ధన్యచరిత - ధన్య = సార్థకమైన; చరిత = నడవడికకలవాడ.

4-563-| నావుడు = అనగా; విని = విని; మైత్రేయుండా - మైత్రేయుండు = మైత్రేయుడు; ఆ = ఆ; విదురునిఁజూచి - విదురునిన్ = విదురుని; చూచి = చూసి; పలికెనతివినయమునంబావనచరితుఁడు - పలికెన్ = పలికెను; అతి = మిక్కిలి; వినయమునన్ = వినయముతో; పావన = పవిత్రమైన; చరితుడు = వర్తనకలవాడు; పృథుఁడు - పృథుడు = పృథుచక్రవర్తి; ధరావరనుతుఁడలఘుయశుఁడు - ధరావర = రాజులచే {ధరావరులు - ధర (భూమి)కి వరులు, రాజులు}; నుతుడు = స్తుతింపబడినవాడు; అలఘు = గొప్ప; యశుడు = కీర్తికలవాడు; ప్రమదంబలరన్ - ప్రమదంబు = సంతోషము; అలరన్ = వికసించగా.

4-564-| రంగదుత్తుంగతరంగగంగాయమునా - రంగత్ = నాట్యమాడుతున్న; ఉత్తుంగ = ఎత్తైన; తరంగ = అలలుగల; గంగా = గంగానది; యమునా = యమునానది; మధ్యమందునున్నతి - మధ్యము = నడుమప్రదేశము; అందున్ = లో; ఉన్నతిన్ = అతిశయముతో; వసించి = ఉండి; కైకొని = పూని; ప్రారబ్ధకర్మక్షయార్థమై - ప్రారబ్ధకర్మ = ప్రారంభమైనకర్మఫలము; క్షయ = క్షీణింపచేయుట; అర్థము = కోసము; ఐ = అయ్యి; యఖిలపుణ్యంబుల ననుభవించుచును - అఖిల = సమస్తమైన; పుణ్యంబులన్ = పుణ్యములను; అనుభవించుచునున్ = అనుభవిస్తూ; సర్వదేశంబులనుదనయాజ్ఞ - సర్వ = అన్ని; దేశంబులనున్ = దేశములను; తన = తన యొక్క; ఆజ్ఞ = ఆజ్ఞ; యప్రతిహతసత్ప్రతాపమునఁజెల్లఁబూని - అప్రతిహతము = ఎదురులేని; సత్ = మంచి; ప్రతాపమునన్ = శౌర్యము; చెల్లన్ = చెల్లునట్లు; పూని = పూని; = సర్వద్వీపములకుదాఁనొక్కండ - సర్వ = అఖిల; ద్వీపముల్ = ద్వీపముల; కున్ = కు; తాన్ = తాను; ఒక్కండ = ఒకడే యయ్యి; వైష్ణవభూసురావళికిఁదక్కఁదక్కుఁగల్గిన - వైష్ణవ = వైష్ణవులైన; భూసుర = బ్రాహ్మణ; ఆవళి = సమాజము; కిన్ = కి; తక్క = తప్పించి; తక్కున్ = ఇంకా; కల్గిన = ఉన్నట్టి.

4-564.1-| ప్రజకెల్ల - ప్రజ = జనుల; కిన్ = కి; ఎల్లన్ = అందరకి; దండధరునిఁబోలి - దండధరుని = యముని; పోలి = వలె; వర్తించుచునుగొంతకాలమరుగఁదవిలి - వర్తించుచును = నడుస్తూ; కొంత = కొంత; కాలమున్ = కాలము; అరుగన్ = జరుగగా; తవిలి = పూని; యొకనాడు - ఒక = ఒక; నాడు = దినమున; దీర్ఘసత్త్రంబు - దీర్ఘ = చిరకాలముజరిగెడి;

సత్రంబున్ = యాగమును; చేయనర్థిఁగైకొని - చేయన్ = చేయవలెనని; అర్థిన్ = కోరి; కైకొని = చేపట్టి; దీక్షితుండయ్యెనందు - దీక్షితుండు = దీక్షవహించినవాడు; అయ్యెన్ = అయ్యెను; అందున్ = దానిలో.

4-565-| రాజఋషి = రాజర్షులు; దేవఋషి = దేవర్షులు; పితృబ్రహ్మఋషులు - పితృ = పితరులు; బ్రహ్మఋషులు = బ్రహ్మర్షులు; జనవరునిచేత - జనవరున్ = రాజు; చేతన్ = చేత; విహితపూజనములొంది - విహిత = శాస్త్రోక్తవిధానమున; పూజనములున్ = పూజలను; ఒంది = పొంది; సమధికైశ్వర్యగతినున్న - సమధిక = అతిశయించిన; ఐశ్వర్య = ఐశ్వర్యముకల; గతిన్ = విధముగ; ఉన్న = ఉన్నట్టి; సమయమునను - సమయముననున్ = సమయములో; చిరశుభాకారుఁడా - చిర = మిక్కిలి; శుభ = మంగళకరమైన; ఆకారుడు = స్వరూపముకలవాడు; ఆ = ఆ; రాజశేఖరుండు = రాజోత్తముడు.

4-566-| ఉన్నతోన్నతుఁడు - ఉన్నతోన్నతుడు = మిక్కలిపొడగరి; సముత్తుంగభుజుఁడు - సమ = మిక్కలి; ఉత్తుంగ = ఎత్తైన; భుజుడు = భుజములుకలవాడు; సన్మహనీయతర - సత్ = స్వచ్ఛమైన; మహనీయతర = మిక్కలిగొప్పగా {మహనీయము - మహనీయతరము - మహనీయకమము}; శోభమాననముఖుఁడుఁజారు - శోభాయమాన = శోభిల్లుతున్న; ముఖుండు = ముఖముకలవాడు; చారు = అందముగా; సంపుల్లకంజారుణేక్షణుఁడు - సంపుల్ల = వికసించిన; కంజ = పద్మము వంటి; అరుణ = ఎర్రని; ఈక్షణుడు = కన్నులుకలవాడు; సునాసాపుటుండు - సు = మంచి; నాసాపుటుండు = ముక్కుపుటములుకలవాడు; మందస్మితుండు = చిరునవ్వుకలవాడు; వక్రసూక్ష్మస్నిగ్ధవరనీలకేశుండుఁగమనీయ - వక్ర = ఉంగరాలుతిరిగిన; సూక్ష్మ = సన్నని; స్నిగ్ధ = చిక్కనైన; నీల = నల్లని; కేశుండు = శిరోజములు కలవాడు; కమనీయ = మనోహరమైన; రుచికంబుకంధరుండు - రుచి = కాంతివంతమైన; కంబు = శంఖమువంటి; కంధరుండు = కంఠముకలవాడు; సుభగవిశాలవక్షుండునుద్రివళిశోభిత - సుభగ = సౌభాగ్యకరమైన; విశాల = విశాలమైన; వక్షుండునున్ = వక్షస్థలముకలవాడు; త్రి = మూడు (3); వళి = ముడుతలుతో; శోభిత = శోభిల్లుతున్న; మధ్యభాగుండుఁబృథునితంబమండలుండునావర్త - మధ్యభాగుండు = నడుముకలవాడు; పృథు = పెద్ద; నితంబ = పిరుదులు; మండలుండు = గుండ్రముగాకలవాడు; ఆవర్త = సుడిగుండమునకు.

4-566.1-| సమాననాభివివరుండునుగాంచనస్తంభ - సమాన = సమానమైన; నాభివివరుండడును = బొడ్డుకలవాడు; కాంచన = బంగారు; స్తంభ = స్తంభములవలె; విలసదూరు - విలసత్ = విలసిల్లెడి; ఊరు = తొడలచే; రాజితుండునునరుణచరణుఁడును - రాజితుండును = విరాజిల్లుతున్నవాడు; అరుణ = ఎర్రని; చరణుండును = పాదములుకలవాడు; ధృత = ధరించిన; నవదుకూలోత్తరీయుఁడున్నతయశుండు - నవ = కొత్త; దుకూల = పట్టువస్త్రము; ఉత్తరీయుండును = ఉత్తరయముగాకలవాడు; ఉన్నత = గొప్ప; యశుండును = కీర్తికలవాడును.

4-567-| మఱియు - మఱియున్ = ఇంకను; నియమనిమిత్తంబునంబరిత్యక్తభూషణుండగుటంజేసి - నియమ = వ్రతనియమము; నిమిత్తంబునన్ = కోసము; పరిత్యక్త = విడిచిన; భూషణుండు = అలంకరములుకలవాడు; అగుటన్ =

అగుట; చేసి = వలన; వ్యక్తాశేషగాత్రశ్రీకుండనుగృష్ణాజినధరుండును - వ్యక్త = వెల్లడగుచున్న; అశేష = సమస్తమైన; గాత్ర = శరీరము యొక్క; శ్రీకుండును = శోభకలవాడును; కృష్ణాజిన = నల్లనిలేడిచర్మము; ధరుండును = దరించినవాడును; శ్రీమంతుండునుగుశహస్తుండునుగృతోచితుండును - శ్రీమంతుండును = ధనవంతుడును; కుశ = దర్భలు; హస్తుండును = చేతిలోకలవాడును; కృత = చేయుచున్న; ఉచితుండును = తగినపనులుకలవాడును; శిశిరస్నిగ్ధతారాక్షుండునునైన - శిశిర = చల్లని; స్నిగ్ధ = మృదువైన; తారా = నక్షత్రములవలె మెరిసెడి; అక్షుండును = కన్నులుకలవాడును; ఐన = అయిన; = పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; సభామధ్యంబునందారాగణమధ్యవిభాసితుండును - సభా = సభకు; మధ్యంబునన్ = మద్యభాగములో; తారా = తారల; గణ = సమూహము; మధ్య = నడుమ; విభాసితుండును = మిక్కలిప్రకశించెడివాడు; సకలజనాహ్లాదకరుండునునగు - సకల = సమస్త; జనా = జనులకు; ఆహ్లాదకరుండును = ఆనందముకలిగించెడివాడు; అగు = అయిన; సుధాకరుండునుంబోలె - సుధాకరుండు = చంద్రుని {సుధాకరుండు - సుధ (వెన్నెల)ని కరుండు (కలుగజేయువాడు), చంద్రుడు}; పోలెన్ = వలె; వెలుంగుచు - వెలుంగుచున్ = ప్రకాశించుతూ; లేచి = లేచి; నిలుచుండి = నిలబడి; సదస్యసంతోషదాయకంబులునుజిత్రపదవిరాజితంబులునుబ్రసన్నంబులును బరిశుద్ధంబులును - సదస్య = సభ్యులకు; సంతోష = ఆనందమును; దాయకంబును = కలుగచేయునవి; చిత్ర = చిత్రమైన; పద = పదములుచే; విరాజితంబును = విరాజిల్లెడివి; ప్రసన్నంబులును = ప్రసన్నతకనిపించెడివి; పర = మిక్కిలి; శుద్ధంబులును = స్వచ్ఛమైనవి; గంభీరార్థంబులునునవ్యాకులంబులునునైన - గంభీర = గంభీరమైన; అర్థంబులునున్ = అర్థములుకలవి; అవ్యాకులంబులు = వ్యాకులపాటులేనివియును; ఐన = అయిన; భాషణంబులనిట్లనియె - భాషణంబులన్ = మాటలతో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-568-| వినుఁడీ - వినుడీ = వినండి; సభ్యులు = సదస్యులు; ధర్మముననయమునెఱుఁగంగఁగోరునట్టి - ధర్మమున్ = ధర్మమును; అనయమున్ = అవశ్యము; ఎఱుగంగన్ = తెలిసికొన; కోరునట్టి = కోరెడి; జనుఁడుదాఁదనతలఁపునఁగల - జనుడు = వాడు; తాన్ = తను; తన = తన; తలపున = మనసున; కల = ఉన్నట్టి; యర్థముఁజనునెఱిఁగింపంగ - అర్థమున్ = ప్రయోజనమును; చనున్ = తగును; ఎఱిగింపంగ = తెలుపుట; ధీర = ధీబుద్ధికలిగిన; సత్పురుషులకున్ - సత్పురుషులు = మంచివారి; కున్ = కి.

4-569-| ఏనునీ - ఏనున్ = నేనును; ఈ = ఈ; లోకవితానంబునెల్లను - లోక = లోకముల; వితానంబు = సమూహములను; ఎల్లన్ = అన్నిటిని; శాసించి = పాలించి; భూప్రజాసంతతులనుదత్తద్విహిత - భూప్రజా = భూలోకవాసులగా; సంతతులను = పుట్టినవారిని; తత్తత్ = వారివారికి; విహిత = విధించబడిన; వృత్తి - వృత్తిన్ = వృత్తులను; దానంబులనుజేసి - దానములను = ఇచ్చుట; చేసి = వలన; రక్షింప - రక్షింపన్ = కాపాడగా; వివిధమర్యాదఁదప్పిపోకుండ - వివిధ = వివిధములైన; మర్యాదన్ = విధినిషేధములు; తప్పిపోకుండన్ = తప్పిపోకుండగా; నిలుపుటకై - నిలుపుట = నిలబెట్టుట; కై = కోసము; కమలజుచే - కమలజున్ = బ్రహ్మదేవుని {కమలజుడు - కమలమున (పద్మమున) పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; చేన్ = చేత; నియోగింపఁబడితినిట్లొనరియుండనట్టి -

నియోగింపబడి = నియమించబడితిని; ఇట్లు = ఈ విధముగ; ఒనరి = పొసగి; ఉండన్ = ఉండగా; అట్టి = అటువంటి; = **ప్రజాపాలనాద్యనుష్ఠాన** - ప్రజా = ప్రజలను; పాలనా = పరిపాలించుట; ఆది = మొదలైనవి; అనుష్ఠాన = నేరవేర్చుటకు; **వశంబునఁబ్రాక్కర్మసాక్షి** - వశంబునన్ = విధేయతలో; ప్రాక్కర్మసాక్షి = భగవంతుడు {ప్రాక్కర్మసాక్షి - ప్రాక్ (సృష్టిలో మొదటి)కర్మకి సాక్షియైనవాడు, విష్ణువు}; **యీశుఁడెట్టివానికి** - ఈశుడు = భగవంతుడు; ఎట్టివానికిన్ = ఎటువంటివానికి.

4-569.1-| **సంతుష్టినెసగుచుండునట్టివానికినే** - సంతుష్టిన్ = సంతృప్తితో; ఎసగుచుండున్ = అతిశయించుండును; అట్టి = అటువంటి; వాని = వాని; కిన్ = కి; ఏ = ఏ; **లోకమండ్రు** - లోకము = లోకము ప్రాప్తించును; అండ్రు = అంటుంటారు; బుధులు = జ్ఞానులు; **కామదుఘములునైన** - కామ = కామితములను; దుఘములు = పితుకునవి; ఐన = అయినట్టి; **లోకములునాకు** - లోకములున్ = లోకములు; నాకున్ = నాకు; **సరవిఁగలుగుననుష్ఠానపరుఁడనగుట** - సరవిన్ = క్రమముగా; కలుగున్ = పొందును; అనుష్ఠాన = ఆచరించుటలో; పరుడను = నిష్టకలవాడను; అగుటన్ = అగుటవలన.

4-570-| ఇట్లు = ఈ విధముగ; ప్రజలను = ప్రజలను; ధర్మంబుల = ధర్మమార్గవర్తన; **యందుననుశాసింపక** - అందున్ = అందు; అనుశాసింపకన్ = శిక్షింపకుండగ; **యర్థకాముండై** - అర్థ = ధనమును; కాముండు = కోరెడివాడు; ఐ = అయ్యి; **వారివలననప్పనంబులుగొనెనేని** - వారి = వారి; వలనన్ = నుండి; అప్పనంబులున్ = కానుకలు; కొనెనేని = తీసుకొన్నచో; వారల = వారి యొక్క; **పాపంబుదనకుఁబ్రాపింపందేజోహీనుండై** - పాపంబున్ = పాపము; తన = తన; కున్ = కు; ప్రాపింపన్ = చెందగా; తేజస్ = తేజస్సు; హీనుండు = తగ్గిపోయినవాడు; ఐ = అయ్యి; భూవిభుండు = రాజు; **చెడుంగావునంబ్రజలు** - చెడున్ = చెడిపోవును; కావునన్ = అందుచేత; ప్రజలు = ప్రజలు; భూపతి = రాజు; **హితార్థంబునకు** - హిత = మేలు; అర్థంబున్ = జరుగుట; కున్ = కోసము; **స్వార్థంబునకునసూయారహితులై** - స్వార్థంబున్ = తమప్రయోజనము; కున్ = కోసము; అసూయ = అసూయ; రహితులు = లేనివారు; ఐ = అయ్యి; **వాసుదేవార్పణ** - వాసుదేవ = విష్ణుమూర్తికి; అర్పణ = సమర్పించు; **బుద్ధింజేసి** - బుద్దిన్ = భావము; చేసి = కలిగి; **ధర్మంబునెప్పుడునాచరింపవలయునిదియ** - ధర్మంబున్ = ధర్మమార్గవర్తన; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; ఆచరింపన్ = చేయ; వలయును = వలెను; ఇదియ = ఇదే; **నన్ననుగ్రహించుట** - నన్నున్ = నన్ను; అనుగ్రహించుట = అనుగ్రహించుట; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **పితృదేవర్షితుల్యులగు** - పితృ = పితృదేవతలు; దేవర్షి = దేవఋషిలకు; తుల్యులు = సరితూగువారు; అగు = అయిన; **మీరలనుమోదించి** - మీరలన్ = మిమ్ములను; అనుమోదించి = అంగీకరించి; **కర్తయుననుశాసకుండుననుజ్ఞాతయునయిన** - కర్తయున్ = కర్త; శాసకుండున్ = పరిపాలకుడు; అనుజ్ఞాతయున్ = అనుజ్ఞయిచ్చువాడు; అయిన = అయిన; **నాకుఁబరలోకంబుననే** - నాకున్ = నాకు; పరలోకంబునన్ = పైలోకమున; ఏ = ఎట్టి; **ఫలంబుగలుగునట్టి** - ఫలంబున్ = ఫలితము; కలుగన్ = కలుగుతుందో; అట్టి = అటువంటి; **ఫలంబునకు** - ఫలంబున్ = ఫలితమున; కున్ = కు; **సదృశంబైన** - సదృశంబున్ = సరిపడునది; ఐన = అయిన; **కర్మంబాచరింపవలయునట్లయిన** - కర్మంబున్ = కర్మములను; ఆచరింపన్ = చేయ; వలయున్ = వలెను; అట్లు = ఆ విధముగ; అయిన = అయినచో; **సంతోషంబునొందుదుననిన** - సంతోషంబున్ =

సంతోషమును; ఒందుదును = పొందెదను; అనినన్ = అనగా; వారలా - వారలు = వారు; ఆ = ఆ; రాజేంద్రునకిట్లనిరి - రాజ = రాజులలో; ఇంద్రున్ = ఇంద్రుని వంటివాని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

4-571-| జననాయక = రాజ; ప్రజలిరవొందిన - ప్రజలు = ప్రజలకి; ఇరవొందిన = అమరిన; ధర్మములెల్ల - ధర్మముల్ = ధర్మములు; ఎల్లన్ = సమస్తము; వాసుదేవార్పణబుద్ధినిఁజేయవలయునంటివి - వాసుదేవ = నారాయణదేవునికి; అర్పణంబున్ = సమర్పణముచేయు; బుద్ధినిన్ = భావముతో; చేయవలెన్ = చేయవలెను; అంటివి = అన్నావు; = యనయంబును - అనయంబునున్ = ఎల్లప్పుడును; వాసుదేవుఁడనఁగలఁడెమహిన్ - వాసుదేవుడు = విష్ణుమూర్తి; అనన్ = అనెడివాడు; కలడె = ఉన్నాడ; మహిన్ = భూమ్మీద.

4-572-| అనవిని - అనన్ = అనగ; విని = విని; వారికి - వారి = వారి; కిన్ = కి; మనుజేశుఁడనునర్హతములార - మనుజేశ్వరుడు = రాజు; అను = అనెను; అర్హతములార = అత్యంతయోగ్యులారా {అర్హులు - అర్హతరులు - అర్హతములు }; వినుఁడయ్య - వినుడు = వినండి; అయ్య = తండ్రులు; తవిలి = తగిలి; మీరు = మీరు; యజ్ఞాధిపతియైన - యజ్ఞాధిపతి = యజ్ఞములకధిపతి; ఐన = అయిన; యఖిలేశ్వరుఁడుగొన్ని - అఖిలేశ్వరుడు = హరి {అఖిలేశ్వరుడు - సమస్తమునకు ఈశుడు, విష్ణువు}; కొన్ని = కొందరి; మతములఁగలఁడు - మతములన్ = వాదనలలో; కలడు = ఉన్నాడు; ధీమంతులార = ధీశక్తికలవారలారా; యట్లైన - అట్లు = ఆ విధముగ; అయినన్ = అయియుండగ; మీరలునందుకు - మీరలు = మీరు; అందుకు = దానికి; విప్రతిపత్తిగల్గుటనుబ్రపన్నమరయగాదంటిరేనినా - విప్రతిపత్తి = విరుద్ధవాదనమున; కలుగుటను = ఉండుటచేత; ప్రపన్నమున్ = భక్తినిచూపుట; అరయన్ = తరచిచూసిన; కాదు = సరికాదు; అంటిరేని = అన్నచో; ఆ = ఆ; = ఘనునిచే - ఘనునిన్ = గొప్పవాని; చేన్ = చేత; రచితమై - రచితము = సృష్టింపబడినది; ఐ = అయ్యి; కాంతిమంతమగు - కాంతివంతము = ప్రకాశవంతము; అగు = అయిన; జగంబుగానఁబడుచున్నది - జగంబున్ = ప్రపంచము; కానబడుచున్నది = కనపడుతున్నది.

4-572.1-| యిట్టి - ఇట్టి = ఇటువంటి; ప్రపంచరచిత - ప్రపంచ = లోకములందు; రచిత = సృష్టింపబడిన; కర్మవైచిత్ర్యమమ్మేటిగలుగకున్నమరునను - కర్మ = కర్మల; వైచిత్ర్యము = చిత్రవిచిత్రములు; ఆ = ఆ; మేటి = గొప్పవాడు; కలుగకున్నన్ = లేనిచో; అమరున్ = కుదురును; అను = అనెడి; తదుక్తులుపపన్నములు - తత్ = ఆ; ఉక్తులు = మాటలు; ఉపపన్నములు = అంగీకారయోగ్యములు; కావు = కావు; కానవ్వాసుదేవుండుగలఁడు - కానన్ = కావున; ఆ = ఆ; వాసుదేవుడు = నారాయణుడు; కలడు = ఉన్నాడు; మఱియు - మఱియున్ = ఇంకను.

4-573-| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; యీ - ఈ = ఈ; జగద్వైచిత్ర్యంబు - జగత్ = సృష్టి యందలి; వైచిత్ర్యంబున్ = విచిత్రములకు; కర్తయైన - కర్త = ఆచరించినవాడు; ఐన = అయినట్టి; యీశ్వరుండులేకున్నంగర్మవశంబునంజేసి - ఈశ్వరుండు = పరమేశ్వరుడు; లేకున్నన్ = లేకపోయినను; కర్మ =

కర్మలకు, కర్మసూత్రమునకు {కర్మసూత్రము - కర్మమునకు ఫలితము ఉండును అనెడి సూత్రము}; వశంబునను = లోబడుట; చేసి = వలన; యుపపన్నంబగునంటిరేని - ఉపపన్నంబున్ = అంగీకారము; అగున్ = అగును; అంటిరేని = అన్నచో; =

4-574-| పూని = నిశ్చయించి; ప్రియవ్రతోత్తానపాదధ్రువ - ప్రియవ్రత = ప్రియవ్రతుడు; ఉత్తానపాద = ఉత్తానపాదుడు; ధృవ = ధృవుడు వంటి; మనులకస్మత్పితామహుఁడనంగఁదగునంగమేదినీధవునకు - మనుల్ = మానవుల; కున్ = కు; అస్మత్ = మా యొక్క; పితామహుడు = తాత; అనగన్ = అనుటకు; తగు = తగిన; అంగ = అంగుడనెడి; మేధినీధవున్ = రాజున; కున్ = కు; మఱియును - మఱియున్ = ఇంకను; వినుతికెక్కినపృథివీపతులకుఁబద్మసంభవ - వినుతి = ప్రసిద్ధి; కిన్ = కి; ఎక్కిన = ఎక్కినట్టి; పృథివీపతుల్ = రాజుల; కున్ = కిని; పద్మసంభవ = బ్రహ్మదేవుడు; భవ = శివుడు; ప్రహ్లాద = ప్రహ్లాదుడు; బలిచక్రవర్తి = బలిచక్రవర్తి; ప్రముఖ = మొదలగు ప్రముఖులు; భాగవతులకర్థి - భాగవతుల్ = భాగవతులు; అర్థివర్గ = కోరికలసమూహము; సుస్వర్గాపవర్గంబులకుననుగతకారణుండన - సుస్వర్గ = మంచిస్వర్గసుఖములు; అవర్గంబుల్ = మోక్షములు; కున్ = కు; అనుగత = అనువర్తించెడి, స్వాభావిక; కారణుండు = కారణమైనవాడు; అనన్ = అనగా; ఘనతకెక్కి - ఘనతన్ = ప్రసిద్ధి; కిన్ = కి; ఎక్కి = ఎక్కి.

4-574.1-| హీనులగు - హీనులు = తక్కువవాడు; అగు = అయిన; మృత్యుదౌహిత్రుఁడైన - మృత్యు = యమధర్మరాజు; దౌహిత్రుడు = కూతురుకొడుకు, మనుమడు; ఐన = అయిన; వేన = వేనుడు; ముఖ = మొదలగు; దురాత్ములు - దురాత్ములున్ = దుర్మార్గులు; ధర్మవిమోహితులునుదక్కఁదక్కినవారికిఁదాఁబ్రసన్నవరదుఁడై - ధర్మ = ధర్మమార్గ; విమోహితులును = వ్యతిరిక్తులు; తక్క = తప్పించి; తక్కినవారు = ఇతరుల; కిన్ = కి; తాన్ = తను; ప్రసన్న = ప్రసన్నమై; వరదుడు = వరములనుఇచ్చువాడు; ఐ = అయ్యి; = యిచ్చునభిమతావళులనతఁడు - ఇచ్చు = ఇచ్చును; అభిమత = కామితముల; ఆవళులన్ = సమూహములను; అతడు = అతడు.

4-575-| ఇట్టి = ఇటువంటి; విద్వదనుభవంబున - విద్వత్ = విజ్ఞుల, జ్ఞానపూర్వక; అనుభవంబునన్ = అనుభవమువలన; భువనహితుండగు - భువన = లోకములకు; హితుండు = మేలుకోరెడివాడు; అగు = అయిన; వాసుదేవుండు = హరి; లేఁడనుట - లేడు = లేడు; అనుట = అనెడివాదనకు; యుపపన్నంబుగాదు - ఉపపన్నంబున్ = ఉపపత్తికలది, అంగీకారయోగ్యము; కాదు = కాదు; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

4-576-| భూరితపోభిరామమునిపూజనమెవ్వని - భూరి = అత్యధికమైన; తపః = తపస్సుయొక్క; అభిరామ = చక్కదనముకల; ముని = మునుల; పూజనమున్ = ధ్యానములు; ఎవ్వని = ఎవరియొక్క; పాదపద్మసేవారతి - పాద = పాదములు అనెడి; పద్మ = పద్మములను; సేవా = సేవించుటయందలి; రతిన్ = ఆసక్తివలన; వృద్ధిఁబొంది - వృద్ధిన్ = అభివృద్ధిని; పొంది = పొంది; యనివారణఁబూర్వభవానుసారసంసార - అనివారణన్ = అడ్డులేకుండ, తప్పక; పూర్వభవ = పూర్వజన్మలనుండి; అనుసార = అనుసరించివచ్చిన; సంసార = ప్రాపంచిక; మహోగ్రతాపము - మహా = గొప్ప; ఉగ్ర = భయంకరమైన; తాపమున్ = బాధలను; భృశంబుగఁబాపఁగనోపుఁదత్పదాంభోరుహజాత - భృశంబుగన్ = సమస్తమును;

పాపగన్ = పోగొట్ట; ఓపున్ = చాలిన; తత్ = అతని; పాద = పాదములు అనెడి; అంభోరుహ = పద్మములందు; జాత = పుట్టిన; **దేవనదిఁబోలి** - దేవనదిన్ = గంగానదిని; పోలి = వలె; **యశేషమనోఘహారియై** - అశేష = సమస్తమైన; మనః = మనసులందలి; అఘ = పాపములను; హారి = పోగొట్టునది; ఐ = అయ్యి.

4-577-| మఱియు = వెండియు.

4-578-| **అనుపమభక్తినెవ్వని** - అనుపమ = సాటిలేని; భక్తిన్ = భక్తితో; ఎవ్వని = ఎవని యొక్క; **పదాంబుజమూలము** - పద = పాదములు అనెడి; అంబుజ = పద్మముల; మూలమున్ = మూలమును; **మందిరంబుగాననయముఁబొందు** - మందిరంబుగాన్ = నివాసముగా; అనయమున్ = తప్పక; పొందున్ = పొందును; **వాఁడు** - వాడు = వాడు; **నిహతాఖిలభూరిమనోమలుండు** - నిహత = పూర్తిగాపోగొట్టిన; అఖిల = సమస్తమైన; మనః = మనసునందలి; మలుండు = మలములు కలవాడు; **సద్వినుత** - సత్ = సజ్జనులచే; వినుత = స్తుతింపబడిన; **విరక్తిబోధధృతివీర్యవిశేషసమన్వితుండు దాననఁదగి** - విరక్తి = వైరాగ్యము; బోధ = జ్ఞానము; ధృతి = ధైర్యము; వీర్య = తేజస్సుల; విశేష = విశిష్టమైన; సమన్వితుండ = కలయికకలవాడు; తాన్ = తాను; అనన్ = అనుటకు; తగి = అర్హుడై; **భూరిసంసృతిమహత్తరదుఃఖమునందఁడెన్నఁడున్** - భూరి = అత్యధికమైనట్టి {భూరి - అతి పెద్దసంఖ్య 1 తరవాత 34 సున్నాలు కలది అదే లక్ష అయితే 5 సున్నాలు మాత్రమే}; సంసృతి = సంసారము అనెడి; మహత్తర = మిక్కిలిగొప్ప {మహత్తు - మహత్తరము - మహత్తమము}; దుఃఖమున్ = దుఃఖమును; అందడు = పొందడు; ఎన్నడున్ = ఎప్పటికి.

4-579-| నారాయణుండు = హరి; **జగదాధారుండగునీశ్వరుండుదలఁపనతనికిన్** - జగదాధారుండున్ = విష్ణుమూర్తి {జగదాధారుండు - జగత్ (విశ్వనము)నకు ఆధారమైనవాడు, విష్ణువు}; అగు = అయిన; ఈశ్వరుండు = విష్ణుమూర్తి; తలపన్ = తరచిచూసిన; **లేరెందుసములునధికులు** - లేరు = లేరు; ఎందున్ = ఏవిధముగను; సములు = సమానమైనవారు; అధికులు = గొప్పవారు; **ధీరోత్తముఁడతఁడునద్వితీయుండగుటన్** - ధీరోత్తముడు = విష్ణుమూర్తి {ధీరోత్తముడు - ధీరులు (జ్ఞానులు)లో ఉత్తముడు, విష్ణువు}; అతడు = అతడు; అద్వితీయుండు = ద్వితీయమన్నదిలేనివాడు.

4-580-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

4-581-| **కర్మవశంబునన్** - కర్మ = కర్మసూత్రము {కర్మసూత్రము - ప్రతికర్మ (పని)కి కారణము (చేసినవాడు) ఉండును }; వశంబునన్ = వశమై, అనుసరించి; **జగముగల్గును** - జగము = విశ్వము; కల్గును = పుట్టును; **హెచ్చునడంగునన్నచోఁగర్మముఁబుద్ధిఁజూడ** - హెచ్చున్ = పెరుగును; అడంగును = అణగిపోవును; అన్నచో = అంటే; కర్మమున్ = కర్మమును; బుద్ధిన్ = ఆలోచించి; చూడన్ = చూసినచో; **జడకార్యముగాని** - జడ = చైతన్యములేనిది; కార్యము = కర్మము; కాని = అంతేకాని; **ప్రపంచకల్పనా** - ప్రపంచ = ప్రపంచమును; కల్పనా = సృష్టించెడి; **కర్మమునందుఁగర్తయననఁగా** - కర్మమున్ = పని; అందున్ = లో; కర్త = పనిచేసినది, కారణము; అనగా = అన;

**విలసిల్లఁగఁజాలదీ** - విలసిల్లగ = ప్రసిద్ధమగుటకు; చాలదు = సరిపడదు; ఈ = ఈ; **జగత్కర్మక** - జగత్ = భువనము; కర్మక = సృష్టించెడికర్మ అనెడి; **కార్యకారణముగావుననీశుఁడు** - కార్య = కార్యమునకు; కారణము = కర్త, చేసినవాడు; కావునన్ = కనుక; **విష్ణుఁడారయన్** - విష్ణుడు = విష్ణుమూర్తి; అరయన్ = తరచిచూసిన; =

4-582-| **కావున** - కావునన్ = అందుచేత; **మీరలవ్వాసుదేవునినధికారానుసారంబున** - మీరలు = మీరు; ఆ = ఆ; వాసుదేవుని = విష్ణుమూర్తిని; అధికార = అర్హతలను; అనుసారంబునన్ = అనుసరించి; **నిశ్చితార్థఫల** - నిశ్చిత = నిశ్చయించుకొనిన; ఫల = ఫలితముల; **సిద్ధిగలవారలై** - సిద్ధి = పొందుట; కలవారలు = ఉన్నవారు; ఐ = అయ్యి; **మనోవాక్కాయకర్మంబుల** - మనః = మనస్సు; వాక్ = మాట; కాయ = దేహము; కర్మంబులన్ = కర్మములను; నిష్కపట = మర్మములేని; **వృత్తిందగిలి** - వృత్తిన్ = విధముగ; తగిలి = నిశ్చయముతో; **వినుతినతిపరిచర్యాపూర్వకంబుగాఁ గామదుఘంబులయిన** - వినుతిన్ = చక్కగస్తుతించుట; అతి = గట్టి; పరిచర్య = సేవలు; పూర్వకంబుగా = కలిగినవిధముగా; కామ = కామితములను; దుఘములు = పితుకునవి, తీర్చునవి; **యతని** - అతని = అతని; **పాదపంకజంబులు** - పాద = పాదములు అనెడి; పంకజంబులు = పద్మములు {పంకజము - పంకము (నీరు, బురద) యందు జము (పుట్టునది), పద్మము}; **భజియింపుండదియునుంగాక** - భజియింపుడు = సేవించండి; అదియునున్ = అంతే; కాక = కాకుండ.

4-583-| **రూఢినీశ్వరుఁడు** - రూఢిన్ = నిశ్చయముగా; ఈశ్వరుడు = హరి; **స్వరూపంబునంజేసి** - స్వ = తన; రూపంబునన్ = రూపము; చేసి = వలన; పూని = ధరించిన; **విశుద్ధవిజ్ఞానఘనుఁడునగుణుండునయినఁదానరయని** - విశుద్ధ = పరిశుద్ధమైన; విజ్ఞాన = విజ్ఞానమైన; ఘనుడున్ = గొప్పవాడు; అగుణుండు = త్రిగుణాతీతుడు; అయిన = అయినట్టి; తాన్ = అతను; అరయని = పరిశీలింపరాని; **కర్మమార్గమునందు** - కర్మమార్గమున్ = యజ్ఞకర్మమార్గము; అందున్ = లో; **వ్రీహ్యాదిద్రవ్యములును** - వ్రీహ = గోధుమలు; ఆది = మొదలగు; ద్రవ్యములను = పదార్థములును; **శుక్లాదిగుణము** - శుక్ల = తెలుపు; ఆది = మొదలైన; గుణమున్ = గుణములును; **విస్ఫురదవఘాతాది** - విస్ఫురత్ = వికసించిన; అవఘాత = దంచుట; ఆది = మొదలగు; **సత్క్రియలును** - సత్ = మంచి; క్రియలును = పనులును; **మంత్రసంచయంబు** - మంత్ర = మంత్రముల; సంచయంబున్ = సమూహము; **సంకల్పమును** - సంకల్పమునున్ = సంకల్పము; **యాగసాధ్యమైనట్టి** - యాగ = యజ్ఞము వలన ; సాధ్యము = సాధ్యము; ఐనట్టి = అగునట్టి; **యఖండోపకారంబు** - అఖండ = నిరంతరాయమైనట్టి; ఉపకారంబున్ = ప్రయోజనములు; **ఘనపదార్థ** - ఘన = గొప్ప; పదార్థ = పదార్థములు.

4-583.1-| శక్తియు = శక్తి; మఱి = ఇంక; **జ్యోతిష్టోమసవనముఖ్య** - జ్యోతిష్టోమసవన = జ్యోతిష్టోమయాగము; ముఖ్య = మొదలైన; **నామత** - నామతన్ = పేర్లతోను; **బహువిశేషగుణతను** - బహు = మిక్కలి; విశేష = విస్తారమైన; గుణతను = గుణములుకలిగి యుండుటతోను; **మెఱయు** - మెఱయునట్టి = ప్రకాశించునట్టి; **యధ్వరరూపమై** - అధ్వర = యజ్ఞము యొక్క; రూపమై = స్వరూపమై; **యఖిలజగమునందుననిశంబుఁబ్రఖ్యాతినొందుచుండు** - అఖిల = సమస్తమైన;

జగమున్ = లోకములు; అందున్ = లోను; అనిశంబున్ = ఎల్లప్పుడు; ప్రఖ్యాతిన్ = ప్రసిద్దిను; ఒందుచుండు = పొందుతుండును; =

4-584-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **దారుస్థితంబైన** - దారు = కట్టెలందు; స్థితంబున్ = ఉండునది; ఐన = అయిన; **యనలంబు** - అనలంబున్ = అగ్ని; **తద్దారుగుణంబులయిన** - తత్ = ఆ; దారు = కొయ్య యొక్క; గుణంబులు = గుణములు; అయిన = అయినట్టి; **దైర్ఘ్యవక్రత్వాదికంబులననుసరించు** - దైర్ఘ్య = పొడవు; వక్రత్వ = వంకరానుండుట; ఆదికంబులన్ = మొదలైనవానిని; అనుసరించు = అనుసరించెడి; **చందంబుననవ్యక్తంబు** - చందంబునన్ = విధముగ; అవ్యక్తంబున్ = వ్యక్తముకానిది, కాలము; **తత్క్షోభకంబయినకాలంబును** - తత్ = దానిని (అవ్యక్తమును); క్షోభకంబు = కరిగించెడిది, కర్మ; **వాసనయునదృష్టంబుననుకారణంబులచేతంబుట్టిన** - వాసన = సంస్కారము; అదృషంబున్ = అదృష్టములు; అను = అనెడి; కారణంబుల్ = కారణముల; చేతన్ = వలన; పుట్టిన = జనించిన; **శరీరంబునందు** - శరీరంబున్ = దేహము; అందున్ = లో; **విషయాకారంబయినబుద్ధినొంది** - విషయ = ఇంద్రియార్థములు; ఆకారంబున్ = స్వరూపముగాకలది; అయిన = అయిన; బుద్ధిన్ = బుద్ధిని; ఒంది = పొంది; **తద్విషయాభివ్యంగ్యంబైన** - తత్ = ఆ; విషయ = విషయములచే; అభివ్యంగ్యంబు = అనుభవసారము {అభివ్యంగ్యము - వెలువడు గుర్తులచే తెలియబడునది , అనుభవసారము}; ఐన = అయిన; **యానందస్వరూపుండగుచుం గ్రియాఫలంబునంబ్రసిద్ధినొందును** - ఆనంద = ఆనందముయొక్క; స్వరూపుండు = స్వరూపముకలవాడు; అగుచున్ = అవుతూ; క్రియా = యజ్ఞక్రియలకు; ఫలంబునన్ = ఫలితమునందు; ప్రసిద్ధిన్ = తెలియబడుటను; ఒందును = పొందును; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియునిట్లను** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనున్ = పలికెను; **మదీయజనంబులిమ్మేదినీతలంబున** - మదీయజనంబుల్ = నావారు; ఈ = ఈ; మేదినీతలంబునన్ = భూమండలమున; **దృఢవ్రతులై** - దృఢ = గట్టి; వ్రతులు = నియమములు కలవారు; ఐ = అయ్యి; **యజ్ఞభుగీశ్వరుండును** - యజ్ఞ = యజ్ఞమును; భుగ్ = అనుభవించెడి; ఈశ్వరుండును = విభుడును; **గురుండునునయిన** - గురుండును = గొప్పవాడు; అయిన = అయినట్టి; **సర్వేశ్వరుని** - సర్వేశ్వరునిన్ = విష్ణుమూర్తిని; హరిని = విష్ణుమూర్తిని; నిరంతరంబును = ఎల్లప్పుడు; స్వధర్మ = స్వంతధర్మమున; **యోగంబునంబూజించుచున్నవారలు** - యోగంబునన్ = కూడియుండి; పూజించుచున్న = సేవిస్తున్న; వారలున్ = వారు; **వారునన్నాశ్చర్యకరంబుగాననుగ్రహించువారు** - వారున్ = వారు; నన్నున్ = నన్ను; ఆశ్చర్యకరంబుగాన్ = ఆశ్చర్యకరముగా; అనుగ్రహించు = అనుగ్రహించెడి; వారున్ = వారు; అని = అని; **హరిభక్తిరతులైన** - హరి = నారాయణుని; భక్తిన్ = భక్తి యందు; రతులున్ = ఆసక్తికలవారు; ఐన = అయిన; **మహాత్ములనుతియించి** - మహాత్ములన్ = గొప్పవారిని; నుతియించి = స్తుతించి; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-585-| వర = శ్రేష్ఠమైన; **సంపద్విభవప్రతాపసుమహైశ్వర్యంబులంబొల్చునీ** - సంపత్ = సంపదలు; విభవ = వైభవము; ప్రతాప = శౌర్యము; సు = మంచి; మహా = గొప్ప; ఐశ్వర్యంబులన్ = ఐశ్వర్యములందు; పొల్చు = ఒప్పెడి; ఈ = ఈ;

ధరణీనాథులతేజమంచితతపోదాంతిక్షమావిద్యలంగరమొప్పారు - ధరణీనాథుల = రాజుల; తేజము = తేజస్సు; అంచిత = చక్కటి; తపః = తపస్సు; దాంతి = మనోనిగ్రహము; క్షమ = ఓర్పు; విద్యలన్ = విద్యలందు; కరము = మిక్కిలి; ఒప్పారు = చక్కగానుండును; ధరాసుపర్వహరిభక్తశ్రేణులందెప్పుడున్ - ధరాసుపర్వ = బ్రాహ్మణులైన {ధరాసుపర్వులు - ధర (భూమి) పైన సుపర్వులు (దేవతలు) , బ్రాహ్మణులు}; హరి = విష్ణు; భక్త = భక్తుల; శ్రేణుల్ = సమూహముల; అందున్ = అందు; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; = ధరలోనంబ్రభవింపకుండునని - ధర = లోకము; లోనన్ = లో; ప్రభవింపకుండున్ = ప్రభావముచూపకుండుగాక; అని = అని; యద్ధాత్రీవిభుండిట్లనున్ - ఆ = ఆ; ధాత్రీవిభుండున్ = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనున్ = పలికెను.

4-586-| అరయఁగనే - అరయగన్ = పరిశీలించినచో; ఏ = ఎట్టి; ధరామరపదాంబుజరేణువులర్థిఁదాల్చి - ధరామర = బ్రాహ్మణుల; పద = పాదములు అనెడి; అంబుజ = పద్మములకంటిన; రేణువులన్ = ధూళిరేణువులను; అర్థిన్ = కోరి; తాల్చి = ధరించి; యప్పరమపురాణపూరుషుఁడు - ఆ = ఆ; పరమ = అత్యంత; పురాణ = పాతకాలపు; పూరుషుండు = వ్యక్తి; బ్రాహ్మణదేవుఁడునైనయట్టి - బ్రాహ్మణ = వేదార్థమైనట్టి; దేవుడు = హరి; ఐనయట్టి = అయినట్టి; యీశ్వరుఁడు - ఈశ్వరుడు = హరి; సదానపాయినిని - సదా = ఎల్లప్పుడు; అనపాయినిని = విడువని యామెను; సాగరకన్యను = లక్ష్మీదేవిని {సాగరకన్య - సాగరునికి పుట్టినామె, లక్ష్మి}; సర్వలోక - సర్వ = సకల; లోక = లోకములలోను; విస్ఫురిత = విస్తరించిన; పవిత్రకీర్తియునుబొంది - పవిత్ర = పుణ్యవంతమైన; కీర్తియును = యశస్సు; పొంది = పొంది; విభూతిఁదనర్చెఁగావునన్ - విభూతిన్ = వైభవముతో; తనర్చెన్ = అతిశయించెను; కావునన్ = కనుక.

4-587-| ఏ = ఏ; వసుధామరసేవనుజేసి - వసుధామర = బ్రాహ్మణులను; సేవనున్ = సేవించుటను; చేసి = వలన; యశేషగుణాన్విత - అశేష = సమస్తమైన; గుణ = గుణములు; ఆన్విత = కలిగియుండెడి; స్థితిఁదనర్చు - స్థితిన్ = స్థితిని; తనర్చు = అతిశయించు; సర్వేశ్వరుఁడు - సర్వేశ్వరుడు = విష్ణుమూర్తి; మఱి = మిక్కిలి; సంతుష్టుఁడగునట్టి - సంతుష్టుడు = సంతృప్తిచెందినవాడు; అగున్ = అగునో; అట్టి = అటువంటి; ధరణిదివిజులఁదద్ధర్మపరులునలఘువినీతులునై - ధరణిదివిజులన్ = బ్రాహ్మణులను {ధరణిదివిజులు - ధరణి (భూమి)కి దివిజులు (దేవతల), బ్రాహ్మణులు}; తత్ = ఆ వేదమార్గ; ధర్మ = ధర్మమునందు; పరులున్ = నిష్టకలవారు; అలఘు = గొప్ప; వినీతులు = వినయముకలవారు; యవశ్యంబును - అవశ్యంబును = తప్పక; సేవింపరే = సేవించెదరు; ధరాదేవనిత్య - ధరాదేవ = బ్రాహ్మణులను; నిత్య = నిత్యము; సేవచేఁబురుషుఁడు - సేవన్ = సేవించుట; చేన్ = చేత; పురుషుడు = మానవుడు; చిరతరజ్ఞానవిద్యాభ్యాసిగాకున్ననైననతఁడు - చిరతర = అత్యధికమైన {చిరము - చిరతరము - చిరతమము}; జ్ఞాన = జ్ఞానము; విద్యా = విద్యలను; అభ్యాసి = చదివినవాడు; కాకున్నన్ = కాకపోయినవాడు; ఐనన్ = అయినప్పటికిని; అతడు = అతడు; =

4-587.1-| వేగముననంతరంగంబు - వేగముననన్ = తొందరలోనే; అంతరంగంబున్ = మనసును; విశదమగుటఁజేసి - విశదము = స్వచ్ఛమైనది, నిర్మలమైనది; అగుటన్ = అగుట; చేసి = వలన; కైవల్యపదమునుజెందునట్లుగాన - కైవల్యపదమును = మోక్షమును; చెందున్ = పొందును; అట్లుగాన = అందుచేత; లోకులు = ప్రజలు;

భూదేవతానికరముఁదగిలి - భూదేవతా = బ్రాహ్మణుల; నికరమున్ = సమూహమును; తగిలి = పూని; భజియింపవలయునుదాత్తమతిని - భజియింపవలయున్ = సేవింపవలెను; ఉదాత్త = ఉత్తమమైన; మతిన్ = బుద్ధితో.

4-588-| మఱియు = ఇంకా.

4-589-| విజ్ఞానఘనుఁడన - విజ్ఞాన = చక్కటిజ్ఞానముకలిగిన; ఘనుడున్ = గొప్పవాడు; అనన్ = అనగా; వెలయునీశ్వరుఁడు - వెలయు = ప్రసిద్ధచెందిన; ఈశ్వరుడు = నారాయణుడు; తత్త్వజ్ఞానయుతులైన - తత్త్వ = తత్త్వము యొక్క; జ్ఞాన = జ్ఞానముతో; యుతులు = కలవారు; ఐన = అయిన; వారిచేత - వారి = వారి; చేతన్ = చేత; దీపింపనింద్రాది - దీపింపన్ = ప్రకాశిస్తుండగా; ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మొదలగు; దేవతోద్దేశంబునను - దేవతా = దేవతలను; ఉద్దేశ్యంబునను = ఉద్దేశించి; భూమిసురముఖంబున - భూమిసుర = బ్రాహ్మణుల; ముఖంబునన్ = ద్వారా; హుతంబులగు - హుతంబున్ = సమర్పించబడినది; అగు = అయిన; = హవిస్సులఁదృప్తినందినగతినచేతనమైన - హవిస్సులన్ = హోమముచేయుద్రవ్యములుచే {హవిస్సులు - అగ్నిహోత్రమున హోమముచేయుద్రవ్యములు (ఇగర్చబెట్టినఅన్నము నెయ్యి)}; తృప్తిన్ = తృప్తిని; అందిన = చెందిన; గతిన్ = విధముగా; అచేతనమాన = జడపదార్థమైన; = యా - ఆ = ఆ; హుతాశనముఖంబువలన - హుతాశన = అగ్నిహోత్రుని {హుతాశనుడు - హుతముచేయబడినవానిని భుజించువాడు, అగ్ని}; ముఖంబువలన = ద్వారా; వేల్చిన = హోమముచేయబడిన; హవిస్సులచేతఁదృప్తుండుగాకుండు - హవిస్సులన్ = హోమముచేయుద్రవ్యములు; చేతన్ = వలన; తృప్తుండు = తృప్తిందెందినవాడు; కాకుండు = కాడు; కావున - కావునన్ = అందుచేత; లోకమందునగ్ని - లోకమున్ = లోకము; అందున్ = లో; అగ్ని = అగ్నిహోత్రుని.

4-589.1-| ముఖమునకంటె - ముఖమున = నోరు; కంటెన్ = కంటె; ధరామరేంద్ర - ధరామర = బ్రాహ్మణ; ముఖము - ముఖమున్ = మోము; పరిశుద్ధమత్యంతముఖ్యమనఁగఁదనరునదిగాన - పరిశుద్ధము = స్వచ్ఛమైనది; అత్యంత = మిక్కలి; ముఖ్యమున్ = ముఖ్యమైనది; అనగన్ = అనగా; తనరున్ = అతిశయించును; అదిగాన = అందుచేత; భూసురార్చనము - భూసుర = బ్రహ్మణుల {భూసురుడు - భూమికి దేవత, బ్రాహ్మణుడు}; అర్చనము = సేవించుట; సకల = సమస్తమైన; జనులుఁగావింపఁదగునార్యజనములార - జనులున్ = వారును; కావింపన్ = చేయుటకు; తగున్ = తగినది; ఆర్యజనములారా = ఉత్తములారా.

4-590-| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

4-591-| ఏ = ఏ; వేదమందేనినీ - వేదము = వేదము; అందేనిని = అంద్దైతే; ఈ = ఈ; విశ్వమెల్లను - విశ్వము = లోకములు; ఎల్లను = సమస్తమును; దర్పణప్రతిబింబితమగు - దర్పణ = అద్దములో; ప్రతిబింబితము = ప్రతిఫలించినవి; అగు = అయిన; వస్తు = వస్తువుల; నివహంబుకైవడిఁదివిరి - నివహంబున్ = సమూహము; కైవడిన్ = విధముగా; తివిరి = పూని; ప్రకాశించునట్టి - ప్రకాశించున్ = ప్రకాసించునో; అట్టి = అటువంటి; విరజమునవ్యయంబునగుచు - విరజమున్ =

రజోగుణములేనిది; అవ్యయంబున్ = తరిగిపోనిది; అగుచున్ = అవుతూ; **సనాతనంబగు** - సనాతనంబున్ = పురాతమైనది; అగు = అయిన; **వేదమే** - వేదము = వేదము; ఏ = ఏ; **ధరాదేవతాజనమనుదినముఁదగిలి** - ధరాదేవతాజనము = బ్రాహ్మణులు; అనుదినమున్ = ప్రతిరోజు; తగిలి = నిష్ఠతో; = **మహితశ్రద్ధాతపోమంగళ** - మహిత = గొప్ప; శ్రద్ధ = శ్రద్ధ; తపః = తపస్సు; మంగళ = శుభకరమైన; **మౌనసంయమ** - మౌన = మౌనము; సంయమ = ఇంద్రియనిగ్రహము; **సమాధులఁబొలుపారుచుండి** - సమాధులన్ = యోగసమాధిలలో; బొలుపారుచుండి = అతిశయించుతూ.

4-591.1-| **యర్థిసదసద్విచారులై** - అర్తిన్ = కోరి; సత్ = సత్యమును; విచారులు = తర్కించుకొనువారు; ఐ = అయ్యి; **యధికరింతురట్టివారల** - అధికరింతురు = అతిశయించెదరు; అట్టి = అటువంటి; వారలు = వారు; **పదరజంబర్థిఁదాల్చునలఘులకు** - పద = పాదముల; రజంబున్ = ధూళిని; తాల్చు = ధరించు; అలఘుల్ = గొప్పవారి; కున్ = కి; **సర్వపాపక్షయంబునఖిల** - సర్వ = సమస్తమైన; పాప = పాపముల; క్షయంబునున్ = నశించుట; అఖిల = సర్వ; **సద్గుణావాప్తియునునగుఁజతురులార** - సద్గుణ = మంచిగుణముల; వ్యాప్తియును = వృద్ధి; అగున్ = కలుగును; చతురులారా = నేర్పరులారా.

4-592-| **కావుననట్టి** - కావునన్ = అందుచేత; అట్టి = అటువంటి; **విప్రపాదసరోజరేణువులేనునుగిరీటంబున** - విప్ర = బ్రాహ్మణుల; పాద = పాదములు అనెడి; సరోజ = పద్మము; రేణువులన్ = ధూళిరేణువులను; ఏనునున్ = నేనుకూడ; కిరీటంబున్ = కిరీటమున; **ధరియింతు** - ధరియింతున్ = ధరించెదను; ఇట్లు = ఈ విధముగ; **బ్రాహ్మణభజనంబునంజేసి** - బ్రాహ్మణ = బ్రాహ్మణుల; భజనంబునన్ = సేవించుట; చేసి = వలన; **యవాప్తసకలగుణుండును** - అవాప్త = సంప్రాప్త; సకల = సర్వ; గుణుండు = సుగుణములుకలవాడు; **శీలధనుండునుగృతజ్ఞుండును** - శీల = మంచినడవడిక అనెడి; ధనుండును = సంపదకలవాడు; కృతజ్ఞుండును = కృతజ్ఞతకలవాడు; **శ్రద్ధాయుక్తుండునునైన** - శ్రద్ధా = శ్రద్ధతో; యుక్తుండును = కలిగియుండవాడు; ఐన = అయిన; **మహాత్ముననఖిల** - మహాత్మున్ = గొప్పవానికి; అఖిల = సమస్తమైన; **సంపదలఁబ్రాపించుంగావున** - సంపదలన్ = సంపదలు; ప్రాపించును = లభించును; కావునన్ = అందుచేత; **గోబ్రాహ్మణకులంబుననుచరసమేతుండయిన** - గో = గోవులును; బ్రాహ్మణ = బ్రాహ్మణుల; కులంబునున్ = సమూహమును; అనుచర = అనుచరులతో; సమేతుండు = కూడినవాడు; అయిన = అయిన; జనార్దనుండును = విష్ణుమూర్తియును; **నాయెడంబ్రసన్నులయ్యెదరుగాక** - నా = నా; ఎడన్ = అందు; ప్రసన్నులు = ప్రసన్నతకలవారు; అయ్యెదరుగాక = అగుగాక; **యని** - అని = అని; పలుకుచున్న = అనుచున్న; **పృథుచక్రవర్తింగనుంగొని** - పృథుచక్రవర్తిన్ = పృథుచక్రవర్తిని; కనుంగొని = చూసి; **పితృదేవద్విజసత్పురుషులు** - పితృ = పితరులు; దేవ = దేవతలు; ద్విజ = బ్రాహ్మణులు {ద్విజులు - ద్వి (రెండు) జులు (జన్మములు కలవారు) , బ్రాహ్మణులు}; సత్పురుషులు = మంచివారు; **సంతుష్టాంతరంగులై** - సంతుష్టాంతరంగులు = సంతృప్తిచెందిన మనసుకలవారు; ఐ = అయ్యి;

**సాధువాదంబులనభినందించి** - సాధువాదంబులన్ = బాగుబాగు అనుచు ; అభినందించి = అభినందించి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

4-593-| మనుజేంద్ర = రాజా {మనుజేంద్రుడు - మనుజులలో ఇంద్రునివంటివాడు, రాజు}; **నీకతంబుననునుపమ** - నీ = నీ; కతంబునన్ = కారణముచే; అనుపమ = సాటిలేని; **ఘనబ్రహ్మదండహతుఁడత్యఘవర్తనుఁడునగునట్టి** - ఘన = గొప్ప; బ్రహ్మదండ = మరణశిక్షవలన; హతుడు = చంపబడినవాడు; అతి = మిక్కిలి; అఘ = పాపపు; వర్తనుడు = నడవడికకలవాడు; అగున్ = అయిన; అట్టి = అటువంటి; **వేనుండనయము** - వేనుండు = వేనుడు; అనయమున్ = ఎల్లప్పుడు; **నరకంబువలననర్థిఁదరించెన్** - నరకంబు = నరకము; వలన = నుండి; అర్థిన్ = కోరి; తరించెన్ = విముక్తుడాయెను.

4-594-| **కావునంబుత్రేణలోకాన్** - కావునన్ = అందుచేత; పుత్రేణ = పుత్రులు వలన; లోకాన్ = లోకములను; జయతి = జయించును; **యను** - అను = అనెడి; **వేదవచనంబు** - వేద = వేదములందలి; వచనంబు = వాక్యములు; **నిశ్చయంబు** - నిశ్చయంబున్ = నిశ్చయమైనవి; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

4-595-| **పురుషవరేణ్య** - పురుష = పురుషులలో; వరేణ్య = ఉత్తముడ; హేమకశిపుండు = హిరణ్యకశిపుండు; **రమాలలనేశునిందచే** - రమాలలనేశున్ = విష్ణుమూర్తిని; నింద = నిందించుట; చేన్ = చేత; **నరకమునొందఁగోరియు** - నరకమున్ = నరకమును; ఒందగోరియున్ = పొందవలసియుండియు; **గుణజ్ఞుఁడు** - గుణజ్ఞుడు = సుగుణములుకలవాడు; **భాగవతుండునైన** - భాగవతుండున్ = బాగవతుడును; ఐన = అయిన; **యా** - ఆ = ఆ; **వరతనయప్రభావమున** - వర = శ్రేష్టమైన; తనయ = పుత్రుని; ప్రభావమున = ప్రభావము వలన; **వాసికినెక్కి** - వాసి = ప్రసిద్ధి; కిన్ = ని; ఎక్కి = చెంది; **విధూతపాపుఁడై** - విధూత = పోగొట్టబడిన; పాపుడు = పాపముకలవాడు; ఐ = అయ్యి; **నిరయముఁబొందఁడయ్యెనతి** - నిరయమున్ = నరకమును; పొందడు = పొందనివాడు; అయ్యెన్ = అయ్యెను; అతి = మిక్కలి; **నిర్మలకీర్తిఁదనర్చెఁగావునన్** - నిర్మల = స్వచ్ఛమైన; కీర్తిన్ = యశస్సుయందు; తనర్చెన్ = అతిశయించెను; కావునన్ = అందుచేత.

4-596-| అని = అని; పలికి = పలికి; **వీరవర్యుండనఁదగు** - వీర = వీరులలో; వర్యుండు = శ్రేష్టుడు; అనన్ = అనుటకు; తగు = తగిన; **పృథుచక్రవర్తినయుతాబ్దంబుల్** - పృథుచక్రవర్తిన్ = పృథుచక్రవర్తిని; అయుత = పదివేలు, అనేకమైన; అబ్దంబుల్ = సంవత్సరములు; **దనరఁగ** - తనరగన్ = అతిశయించి; **జీవింతువుగాకని** - జీవింతువుగాక = జీవించెదవుగాక; అని = అని; **తగనాశీర్వదించి** - తగన్ = తగినట్లు; ఆశీర్వదించి = ఆశీర్వదించి; **యభిమతమొప్పన్** - అభినుతము = పొగడ్తలు; ఒప్పన్ = ఒప్పునట్లు.

4-597-| **వెండియునిట్లనిరి** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి; దేవా = భగవంతుడా; **నీకు** - నీకున్ = నీకు; **సకలలోకభర్త** - సకల = సమస్తమైన; లోక = లోకములకును; భర్త = ప్రభువు; **యగు** - అగున్ = అయిన;

**నారాయణునందునిట్టి** - నారాయణున్ = హరి; అందున్ = ఎడల; ఇట్టి = ఇటువంటి; **భక్తివొడముటంజేసియు** - భక్తి = భక్తి; ఒడముటన్ = కలుగుట; చేసియున్ = వలన; **బ్రహ్మణ్యదేవుండునుత్తమశ్లోకుండునైన** - బ్రహ్మణ్య = బ్రాహ్మణులుకొలిచెడి; దేవుండున్ = దేవుడు; ఉత్తమ = ఉత్తములచే; శ్లోకుండు = స్తుతింపబడువాడు; ఐన = అయిన; సర్వేశ్వరుని = నారాయణుని; **సత్కథాజాలంబు** - సత్కథల్ = మంచికథల; జాలంబున్ = సమూహమును; **వ్యక్తంబుచేయుచున్న** - వ్యక్తంబున్ = తెలియునట్లు; చేయుచున్న = చేయుచున్న; **నీవు** - నీవున్ = నీవు; **మాకు** - మాకున్ = మాకు; **నాథుండవగుటంజేసియు** - నాథుండవు = ప్రభువవు; అగుటన్ = అగుట; చేసియున్ = వలన; నేము = మేము; **ముకుందదాసులమైతిమి** - ముకుంద = విష్ణుని; దాసులము = సేవించువారము; ఐతిమి = అయినాము; భవదీయ = నీ యొక్క; **ప్రజ్ఞానుశాసనంబు** - ప్రజ్ఞ = సమర్థమైన; అనుశాసనంబున్ = పరిపాలన; **ప్రజానురాగంబు** - ప్రజా = ప్రజల యెడ; అనురాగము = కూర్మి; **కారుణ్యమూర్తులైన** - కారుణ్య = దయాపూర్వక; మూర్తులు = స్వరూపముకలవారు; ఐన = అయిన; **మహాత్ములకు** - మహాత్ముల్ = గొప్పవారి; కిన్ = కి; **స్వభావంబులుగావుననాశ్చర్యంబుగాదు** - స్వభావంబులున్ = స్వభావములు; కావునన్ = కనుక; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యకరము; కాదు = కాదు; **దైవసంజ్ఞితంబులయిన** - దైవ = దేవుని; సంజ్ఞితంబులు = సూచించునవి; అయిన = అయిన; **కర్మంబులచేత** - కర్మంబుల్ = కర్మముల; చేతన్ = చేత; **వినష్టజ్ఞానులమై** - వినష్ట = మిక్కిలి; నష్ట = నష్టమైన; జ్ఞానులము = జ్ఞానముకలవారము; ఐ = అయ్యి; పరిభ్రమించు = తిరిగెడి; **మాదగు** - మాది = మాది; అగు = అయిన; **తమఃపారంబుఁగంటిమి** - తమః = అజ్ఞానము యొక్క; పారమున్ = అంతమును; కంటిమి = చూడగలిగితిమి; ఏ = ఏ; సర్వేశ్వరుండు = నారాయణుడు; **బ్రాహ్మణజాతినధిష్ఠించి** - బ్రాహ్మణ = బ్రాహ్మణుల; జాతిన్ = జాతిని; అధిష్టించి = ఆశ్రయించి యుండి; **క్షత్రియులను** - క్షత్రియులనున్ = రాజవంశమును; **క్షత్రియజాతినధిష్ఠించి** - క్షత్రియ = క్షత్రియ; జాతిన్ = జాతిని; అధిష్టించి = ఆశ్రయించి యుండి; **బ్రాహ్మణులనునీ** - బ్రాహ్మణులనున్ = బ్రాహ్మణులను; ఈ = ఈ; **యుభయంబునధిష్ఠించి** - ఉభయంబున్ = ఇద్దరిని; అధిష్టించి = ఆశ్రయించి యుండి; **విశ్వంబును** - విశ్వంబునున్ = జగత్తును; **భరించునట్టి** - భరించున్ = పాలించెడి; వివృద్ధ = మిక్కలిఅతిశయించిన; సత్త్వుండు = శక్తిమంతుడు; **సర్వరూపుండు** - సర్వ = అన్ని; రూపుండు = రూపములుతానేయైనవాడు; **మహాపురుషుండునైన** - మహా = గొప్ప; పురుషుండున్ = పౌరుషముకలవాడు; ఐన = అయిన; **పృథునకునీశ్వరబుద్ధింజేసి** - పృథున్ = పృథుచక్రవర్తి; కున్ = కి; ఈశ్వర = భగవంతుడను; బుద్ధిన్ = ఉద్దేశము; చేసి = కలిగి; **యేము** - ఏము = మేము; నమస్కరింతుము = నమస్కరించెదము; అను = అనెడి; సమయంబున = సమయములో.

4-598-| **వినువీథినుండి** - వినువీథి = ఆకాశమార్గము; నుండి = నుండి; మెల్లన = మెల్లగా; చనుదెంచిరి = వచ్చిరి; **బాలసూర్యసంకాశతనుల్** - బాల = ఉదయ; సూర్య = భానుని; సంకాశ = సమానమైన ప్రకాశముకల; తనుల్ = దేహములు కలవారు; **జనవినుత** - జన = లోకులచే; వినుత = స్తుతింపబడినవాడ; **సిద్ధవర్యులు** - సిద్ధ = సిద్ధులలో; వర్యులు = శ్రేష్ఠులు; **సనకాదులు** - సనక = సనకుడు {సనకాది - 1సనక 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాతులు};

ఆదులున్ = మొదలగువారు; **శేముషీవిచక్షణులంతన్** - శేముషీ = ప్రజ్ఞ అనబడెడి ; విచక్షణులు = విచక్షణాజ్ఞానము కలవారు; అంతన్ = అంతట.

4-599-| ఇట్లు = ఈ విధముగ; చనుదెంచి = వచ్చి.

4-600-| **అనఘాత్ములతిధిరూపంబున** - అనఘాత్ములు = పుణ్యాత్ములు; అతిథి = అతిథి; రూపంబునన్ = రూపములో; **రా** - రాన్ = రాగా; **గృహమేధిప్రాణములునుద్గతిచేఁదనరినఁబ్రత్యుద్గతివందనముల** - గృహమేధి = గృహస్థుని; ప్రాణములున్ = ప్రాణములు; ఉద్గతిన్ = గర్వము; చేన్ = చేత; తనరినన్ = అతిశయించినను; ప్రత్యుద్గతి = ఎదురువెళ్లుట; వందనములన్ = నమస్కరించుటలుచే; = **మరలంబ్రతిష్ఠితములగుననుచున్** - మరలన్ = మళ్ళీ; ప్రతిషితంబులు = చక్కగానిలబడినవి; అగున్ = అగును; అనుచున్ = అంటూ.

4-601-| **వినఁబడు** - వినబడు = వినబడెడి; **వచనన్యాయంబుననుద్గతములగు** - వచన = వాక్యముల; న్యాయంబున = న్యాయముప్రకారము; ఉద్గతములు = లేచిపోయినవి; అగు = అయిన; **ప్రాణములఁగ్రమ్మఱఁబొందనుగోరువాడునుం బలెననుచర** - ప్రాణములన్ = ప్రాణములను; క్రమ్మఱన్ = మరల; పొందను = పొందుటను; కోరువాడునున్ = కోరెడివాడు; వలె = వలె; అనుచర = అనుసరిస్తున్న; = = **ఋత్విక్సదస్యుఁడై** - ఋత్విక్ = ఋత్విక్కులు; సదస్యుడు = సభ్యులుకలవాడు; ఐ = అయ్యి; **పృథుఁడంతన్** - పృథుడున్ = పృథుచక్రవర్తి; అంతన్ = అంతట.

4-602-| **ఇంద్రియేశుఁడు** - ఇంద్రియేశుడు = జీవుడు {ఇంద్రియేశుడు - ఇంద్రియములకు ప్రభువు , జీవుడు}; **గంధాదికేష్టగుణముఁగూర్చి** - గంధ = సువాసన; ఆదిక = మొదలగు; ఇష్ట = ఇష్టమైన; గుణమున్ = గుణములను; కూర్చి = గురించి; **యుద్గమనక్రియఁగోరి** - ఉద్గమన = లేచుట అనెడి ; క్రియన్ = పనిని; కోరి = కోరి; చేయు = చేసెడి; **పగిదిఁబృథుచక్రవర్తి** - పగిదిన్ = విదముగ; పృథుచక్రవర్తిన్ = పృథుచక్రవర్తి; **సంభ్రమముతోడ** - సంభ్రమము = సంతోషముతోకూడిన తడబాటు; తోడన్ = తోటి; **మహితభక్తినిబ్రత్యుద్గమంబు** - మహిత = గొప్ప; భక్తిని = భక్తితో; ప్రత్యుద్గమము = లేచిఎదురేగుట; చేసె = చేసెను.

4-603-| **ఘనగౌరవముననమ్ముని** - ఘన = గొప్ప; గౌరవమునన్ = గౌరవముతో; ఆ = ఆ; ముని = మునులైన; **జనచిత్తవశీకృతుండు** - జన = వారి; చిత్త = చిత్తములకు; వశీకృతుండున్ = వశమైనవాడు; **సభ్యుఁడుఁబ్రియుఁడున్** - సభ్యుడున్ = మర్యాదకలవాడు; ప్రియుడున్ = కూర్మికలవాడు; **వినయానతకంధరుఁడై** - వినయ = వినయముచే; ఆనత = మిక్కిలి వంచిన; కంధరుడు = మెడకలవాడు; ఐ = అయ్యి; **జనవరుఁడా** - జనవరుడు = రాజు {జనవరుడు - జన (ప్రజల)కు వరుడు (పతి), రాజు}; ఆ = ఆ; **పరమయోగిచంద్రులనెలమిన్** - పరమ = అత్యుత్తమ; యోగి = యోగులలో; చంద్రులన్ = చంద్రునివంటివారిని; ఎలమిన్ = సంతోషముతో.

4-604-| పూని = పూనుకొని; **యర్హాసనాసీనులఁగావించి** - అర్హ = తగిన; ఆసనా = ఆసనములందు; ఆసీనులన్ = కూర్చొనినవారిని; కావించి = చేసి; **కరమర్థివిధివత్ప్రకారముననుబూజించి** - కరము = అదికముగ; అర్థిన్ = కోరి; విధివత్ప్రకారము = పద్ధతిప్రకారము; పూజించి = పూజించి; **తత్పాదాంభోరుహక్షాళన** - తత్ = వారి; పాద = పాదములు అనెడి; అంభోరుహ = పద్మములు; క్షాళన = కడిగిన; **సలిలంబులాత్మమస్తకమునఁదాల్చి** - సలిలంబున్ = నీటిని; ఆత్మ = స్వంత; మస్తకంబునన్ = తలపైన; తాల్చి = ధరించి; **హాటకకలితసింహాసనాసీనులై** - హాటక = బంగారముతో; కలిత = చేయబడిన; సింహాసన = సింహాసనములందు; ఆసీనులన్ = కూర్చున్నవారు; ఐ = అయ్యి; **విహితాగ్నులనుబోలి** - విహిత = అనుకూలమైన; అగ్నులన్ = అగ్నుల; పోలి = వలె; **వెలుఁగుచున్న** - వెలుగుచున్న = ప్రకాశించుతున్న; **శర్వాగ్రజన్ముల** - శర్వ = శివుని కంటె {శర్వాగ్రజన్ములు - సృష్టాదిని బ్రహ్మదేవుడు సనకాదుల సృష్టించెను. తరువాత అతని కనుబొమముడినుండి రుద్రరూపమున శివుడు జన్మించెను. అందుచేత శివుని యగ్రజన్ములు సనకాదులు. }; అగ్రజన్ములన్ = ముందుపుట్టినవారిని; **సనకాదులనుజూచి** - సనక = సనకుడు {సనకాదులు - 1సనకుడు 2సనందనుడు 3సనత్కుమారుడు 4సనత్సుజాతుడు}; ఆదులన్ = మొదలగువారిని; చూచి = చూసి; **యతులశ్రద్ధాసంయమాన్వితుండుఁబరమసంప్రీతమతియునై** - అతుల = మిక్కిలి; శ్రద్ధా = శ్రద్ధతో; సంయమ = నిగ్రహములతో; సమాన్వితుండు = కూడినవాడు; పరమ = మిక్కిలి; సంప్రీత = ప్రేమకలిగిన; మతియున్ = భావముకలవాడు; ఐ = అయ్యి.

4-604.1-| **పలికె** - పలికెన్ = పలికెను; రాజు = రాజు; **గోరి** - కోరి = కోరి; **యో** - ఓ = ఓ; **మంగళాయనులార** - మంగళ = శుభ; ఆయనులారా = ప్రదులారా; పూర్వ = ఇంతకుముందటి; **భవమునందెద్ది** - భవమునన్ = జన్మములందు; ఎద్ది = ఏదో; **మంగళప్రదసుకర్మమేనుజేసితి** - మంగళ = శుభమును; ప్రద = కలిగించునదియైన; సు = మంచి; కర్మమున్ = కర్మమును; ఏను = నేను; చేసితిన్ = చేసితిని; **మిముఁజూడనిపుడుగలిగె** - మిమున్ = మిమ్ములను; చూడన్ = చూచుట; ఇపుడున్ = ఇప్పుడు; కలిగె = కలిగినది; =

4-605-| అని = అని; వెండియు = ఇంకను.

4-606-| **భువినెవ్వని** - భువిన్ = భూమిపై; ఎవ్వని = ఎవని; **యెడ** - ఎడన్ = అందు; **విప్రులు** - విప్రులున్ = బ్రాహ్మణులు; **భవుఁడును** - భవుడునున్ = శివుడు; **విష్ణుఁడుఁదదీయ** - విష్ణుడున్ = నారాయణుడును; తదీయ = అతని; **భక్తులునుబ్రసన్నవదనులగుదురు** - భక్తులును = భక్తులును; ప్రసన్న = ప్రసన్నమైన; వదనులు = ముఖముకలవారు; అగుదురు = అయ్యెదరో; **వానికి** - వాని = వాని; కిన్ = కి; = **భువిదివినసాధ్యకర్మములులేవరయన్** - భువిన్ = ప్రపంచములోను; దివిన్ = స్వర్గములోను; అసాధ్య = సాధ్యముకాని; కర్మములు = కర్మములు; లేవు = లేవు; అరయన్ = తరచిచూసిన.

4-607-| అని = అని; **మఱియుననఘాత్ములార** - మఱియున్ = ఇంకను; అనఘాత్ములులారా = పుణ్యాత్ములులారా; **లోకంబులనీక్షించుచుంబర్యటనంబు** - లోకంబులన్ = లోకములను; ఈక్షించుచున్ = వీక్షించుతూ; పర్యటనంబున్ =

తిరుగుట; చేయు = చేసెడి; మిమ్ము - మిమ్ముఁన్ = మిమ్ములను; సర్వదర్శనుండయిన - సర్వ = సమస్తమును; దర్శనుండు = చూడగలిగెడివాడు; అయిన = అయినను; యాత్మంగనుంగొనఁజాలని - ఆత్మన్ = ఆత్మను; కనుగొనజాలని = పొడగనలేని; సర్వదృశ్యంబు - సర్వ = సర్వసామాన్యమైన; దృశ్యంబు = దృశ్యము; చందంబుననీలోకంబు గనుంగొనఁజాలకుండు - చందంబునన్ = వలె; ఈ = ఈ; లోకంబున్ = లోకమున; కనుంగొనజాలకుండు = పొడగనలేకుండును; అట్టి = అటువంటి; మహాత్ములరయిన - మహాత్ములరు = గొప్పవారు; అయిన = అయిన; మీ = మీ యొక్క; దర్శనంబునంజేసి - దర్శనంబునన్ = దర్శనము; చేసి = వలన; యేను - ఏను = నేను; ధన్యుండనైతి - ధన్యుండన్ = ధన్యుడను; ఐతి = అయితి; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

4-608-| అరయ - అరయన్ = తరచిచూసిన; ధరిత్రినెవ్వని - ధరిత్రిన్ = భూమిమీద; ఎవ్వని = ఎవని యొక్క; గృహంబు - గృహంబున్ = నివాసమున; మహార్హజనోపభోగ్య - మహా = గొప్ప; అర్హ = అర్హతలుగల; జన = వారిచే; ఉపభోగ్య = ఉపయోగింపబడుతున్న; విస్ఫురిత = ప్రకాశిస్తున్న; తృణాంబు - తృణ = కొబ్బరి; అంబు = నీరు; భృత్యగృహభూములసారెఁదనర్చునట్టి - భృత్య = సేవకులు; గృహభూములన్ = ఇంటిపెరడులందు; సారెన్ = మరలమరల; తనర్చు = అతిశయించెడి; మందిరపతి = గృహస్తుడు {మందిరపతి - మందిరము (నివాసము)నకధిపతి, గృహస్థుడు}; పేద = పేదవాడు; యైన - ఐనన్ = అయినను; జగతింగడుధన్యుఁడటండ్రుగాన - జగతిన్ = లోకమున; కడు = మిక్కిలి; ధన్యుడు = ధన్యుడు; అట = అని; అండ్రు = అంటారు; సుస్థిరమతి = మిక్కిలినిశ్చయముగ; మీరు = మీరు; వచ్చుటనశేషశుభంబుల - వచ్చుటన్ = వచ్చుటచే; అశేష = అనంతమైన; శుభంబులన్ = శుభములను; నేనుబొందెదన్ - నేనున్ = నేను; పొందెదన్ = పొందెదను.

4-609-| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

4-610-| వరమతులార - వర = శ్రేష్ఠమైన; మతులారా = మనసులు కలవారా; యెవ్వని - ఎవ్వని = ఎవని యొక్క; నివాసముఁదీర్థపదాంతరంగులై - నివాసమున్ = గృహమున; తీర్థపద = విష్ణుని {తీర్థపదుడు, తీర్థపాదుడు - పుణ్యతీర్థము (గంగ) కలిగిన పాదమునకలవాడు , విష్ణువు}; అంతరంగులు = అంరంగికులు; ఐ = అయ్యి; పరఁగినయట్టి - పరగిన = ప్రసిద్ధిచెందిన; అట్టి = అటువంటి; భాగవతపాదజలంబులునోఁకపేనిఁదత్పురుషుఁడు - భాగవత = భాగవత జనుల; పాద = పాదములనుకడిగిన; జలంబులున్ = నీరు; నోకపేని = తగలకపోయినచో; తత్ = ఆ; పురుషుడు = మానవుడు; భూరిసంపదలఁబొంపిరిబోయిననైన - భూరి = అత్యధికమైన {భూరి - అతి పెద్దసంఖ్య 1 తరవాత 34 సున్నాలు కలది అదే లక్ష అయితే 5 సున్నాలు మాత్రమే }; సంపదలన్ = సంపదలతో; పొంపిరిపోయినైనన్ = వర్ధిల్లతుండినను; వానిమందిరమురగప్రకీర్ణ - వాని = అతని; మందిరము = నివాసము; ఉరగ = పాములచే; ప్రకీర్ణ = చుట్టుకోబడిన; జగతీజముఁబోలునటండ్రు - జగతీజమున్ = చెట్టుని {జగతీజము - జగతి (నేల) యందు జము (పుట్టినది), చెట్టు}; పోలున్ = సరిపోలును; అటన్ = అని; అండ్రు = అంటారు; కోవిదుల్ - కోవిదులు = పండితులు.

4-611-| అని = అని; పలికి = పలికి; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-612-| **పరమపావనులార** - పరమ = మిక్కలి; పావనులారా = పవిత్రమైనవారా; **బాల్యంబునందుండి** - బాల్యంబున్ = చిన్నతనము; అందుండి = నుండి; **మానితశ్రద్ధాసమన్వితులును** - మానిత = మన్నింపదగిన; శ్రద్ధా = శ్రద్ధతో; సమన్వితులును = కూడినవారు; **గుణనిధుల్** - గుణ = సగుణములకి; నిధుల్ = నిధులవంటివారు; **ధైర్యయుక్తులు** - ధైర్య = ధైర్యము; యుక్తులు = కలవారు; **ముముక్షువులునై** - ముముక్షువులున్ = మోక్షార్థులు; ఐ = అయ్యి; **యధికవ్రతంబులనాచరింతురట్టి** - అధిక = పెక్కు; వ్రతంబులన్ = వ్రతములను; ఆచరింతురు = ఆచరిస్తుండెదరు; అట్టి = అటువంటి; పుణ్యులు = పుణ్యాత్ములు; **భవదాగమనంబు** - భవత్ = మీ యొక్క ; ఆగమనంబున్ = రాకకు; **స్వాగతమయ్య** - స్వాగతము = స్వాగతము; అయ్య = తండ్రి; **సత్కృపాకలితులార** - సత్ = మంచి; కృపా = దయ; కలితులారా = కలవారా; **యనివారితవ్యసనార్ణవంబయినట్టి** - అనివారిత = వారింపరాని; వ్యసన = ఆపదల; ఆర్ణవంబు = సముద్రము; అయిన = అయిన; అట్టి = అటువంటి; **భూరిదుర్లంఘ్యసంసారమందు** - భూరి = అత్యంత; దుర్లంఘ్య = దాటరాని; సంసారము = సంసారము; అందున్ = లో.

4-612.1-| **మతివిహీనస్వకీయకర్మములఁజేసి** - మతి = బుద్ధి; విహీన = లేని; స్వకీయ = మాచే చేయబడిన; కర్మములన్ = కర్మములు, పనులు; చేసి = వలన; **యడరి** - అడరి = అతిశయించి; **మగ్నులమై** - మగ్నులము = మునిగినవారము; ఐ = అయ్యి; **యింద్రియార్థములనె** - ఇంద్రియార్థములనె = విషయములనె, కోరికలనె; తివిరి = పూని; **పురుషార్థములుగాఁదెలియు** - పురుషార్థములు = కర్తవ్యములు; కాగన్ = అయినట్లు; తెలియు = భావించెడి; **మాకుఁగుశలమున్నదె** - మాకున్ = మాకు; కుశలము = క్షేమము; ఉన్నదె = ఉన్నదా ఏమి; **లోకైక** - లోక = లోకములకు; ఏక = ముఖ్యమైన; కుశలులార = క్షేమకరులారా.

4-613-| **మీరలాత్మారాములగుటంజేసి** - మీరలు = మీరు; ఆత్మారాములు = ఆత్మానందస్వరూపులు; అగుటన్ = అగుట; చేసి = వలన; **మీయందుగుశలాకుశలరూపంబు** - మీ = మీ; అందున్ = ఎడల; కుశల = క్షేమము యుండు; అకుశల = క్షేమము లేకుండెడి; రూపంబుల్ = రూపములు; అయిన = కలిగిన; **మతివృత్తులు** - మతి = మానసిక; వృత్తులు = భావనలు; **సంభవింపవుగావునంగుశలప్రశ్నంబుపపన్నంబుగాదు** - సంభవింపవు = కలుగవు; కావునన్ = అందుచేత; కుశలప్రశ్నంబు = కుశలమునువిచారిండుట; ఉపపన్నంబు = ఉచితము; కాదు = కాదు; కాన = కనుక; **నేనుగృతవిశ్వాసుండనై** - నేనున్ = నేను; కృత = పొందిన; విశ్వాసుండను = నమ్మకముకలవాడను; ఐ = అయ్యి; **సంతప్తులయినవార** - సంతప్తులు = మనస్తాపముచెందినవారు; అయిన = అయిన; వారల = వారి; కున్ = కి; **సుహృత్తులైన** - సుహృత్తులు = మనసునకు దగ్గరైనవారు; ఐన = అయిన; మిమ్ము = మిమ్ములను; **నాకునీసంసారంబునందునేమిట** - నాకున్ = నాకు; ఈ = ఈ; సంసారంబున్ = సంసారము; అందున్ = నుండి; ఏమిటన్ = దేనితో; వేగంబె = తొందరగా; **క్షేమంబుగలుగును** - క్షేమంబున్ = రక్షణ; కలుగును = కలుగును; **యని** - అని = అని;

యడిగెద - అడిగెదన్ = అడుగుతున్నాను; ఆత్మవంతులకునాత్మయునాత్మభావనుండునయిన - ఆత్మవంతుల్ = ఆత్మజ్ఞానులు; కున్ = కు; ఆత్మయున్ = ఆత్మ; ఆత్మభావనుండు = ఆత్మఅనెడిభావమయినవాడు; అయిన = అయిన; యీశ్వరుండు - ఈశ్వరుండు = ఈశ్వరుడు; భక్తానుగ్రహంబుకొఱకునీ - భక్తా = భక్తులను; అనుగ్రహంబున్ = అనుగ్రహించుట; కొఱకున్ = కోసము; ఈ = ఈ; లోకంబున - లోకంబునన్ = లోకమునందు; మీవంటి - మీ = మీ; వంటి = వంటి; సిద్ధరూపంబున - సిద్ధ = సిద్ధుల; రూపంబునన్ = రూపములో; వర్తించుచుండునని - వర్తించుచుండును = తిరుగుచుండును; అని = అని; పలికిన = పలుకగా; యతని - అతని = అతని యొక్క; గంభీరార్థగౌరవంబులును - గంభీర = లోతైన; అర్థ = అర్థములుకలవి; గౌరవంబులును = గౌరవములుకలిగినవి; శుభకరంబులును - శుభ = శౌభాగ్యములు; కరంబులు = కలిగించునవి; న్యాయసహితంబులును = న్యాయబద్దంబులును; మితాక్షరంబులును - మితా = పరిమితమైన; అక్షరంబులును = అక్షరములుకలవి; శ్రోత్రప్రియంబులునునయిన - శ్రోత్ర = వినుటకు; ప్రియంబులును = ఇంపైనవి; అయిన = అయినట్టి; వచనంబులు = మాటలు; విని = విని; సంప్రీతచేతస్కుండును - సంప్రీత = మిక్కిలిప్రీతిచెందిన; చేతస్కుండును = మనసుకలవాడు; మందస్మితుండునునై - మందస్మితుండును = చిరునవ్వుకలవాడు; ఐ = అయ్యి; సనత్కుమారుండిట్లనియె - సనత్కుమారుండు = సనత్కుమారుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-614-| ధరణీశోత్తమ - ధరణీశ = రాజులలో; ఉత్తమ = ఉత్తముడా; సర్వభూతహితచేతస్కుండవై - సర్వ = అఖిలమైన; భూత = జీవులకు; హిత = ప్రీతికలిగించెడి; చేతస్కుండవు = మనసుకలవాడవు; ఐ = అయ్యి; ధర్మసుస్థిరభాగ్యోదయశాలివై - ధర్మ = ధర్మపాలనయందు; స్థిర = నిశ్చలమైన; భాగ్య = సంపదలు; ఉదయశాలివి = కలిగెడివాడివి; ఐ = అయ్యి; యెసఁగు - ఎసగు = మించుతుండెడి; నీచే - నీ = నీ; చేన్ = చేత; సాధులోకోత్తరోత్తరసంప్రశ్నము - సాధు = మంచి; లోక = లోకులలో; ఉత్తరోత్తర = ఒకదాని పై మరొకటిగ చేసిన ; సంప్రశ్నము = చక్కటి విచారించుట; చేయఁగాఁబడె - చేయగాబడె = చేయబడినది; మహాత్మా = మహాత్మా; సాధులోకైకసచ్చరితంబుండలపోయనిట్టిద - సాధు = మంచి; లోక = లోకులలో; ఏకైక = ముఖ్యుల; సత్ = మంచి; చరితంబున్ = వర్తనలు; తలపోయన్ = విచారించిన; ఇట్టిద = ఇటువంచిదే; కదా = కదా; చర్చింపలోకత్రయిన్ - చర్చింపన్ = చర్చించిచూసిన; లోకత్రయన్ = ముల్లోకములలోను.

4-615-| ధరణి - ధరణిన్ = లోకమున; సజ్జనసంగంబుదలఁపనుభయ - సత్ = మంచి; జన = వారితో; సంగంబున్ = సంగమము; తలపన్ = ఆలోచించినచో; ఉభయ = ఇద్దరకును; సమ్మతంబగువారలు - సమ్మతంబున్ = అంగీకారము; అగు = అగును; వారలు = వారు; సలుపునట్టి - సలుపున్ = జరిపెడి; అట్టి = అటువంటి; సరససంభాషణప్రశ్నసరణి - సరస = రసవంతమైన; సంభాషణ = సంభాషణములు; ప్రశ్న = విచారించెడి; సరణి = విధానము; నిఖిల = సమస్తమైన; జనములకు - జనముల్ = లోకుల; కున్ = కు; సుఖకరమగు - సుఖ = సుఖమును; కరము = కలిగించెడివి; అగున్ = అగును; జనవరేణ్య = రాజా {జనవరేణ్యుడు - జనులచే వరేణ్యుడు (పూజింపదగినవాడు) రాజు}.

4-616-| అని = అని; యభినందించి - అభినందించి = అభినందించి; మోక్షసాధనోపదేశకాముండైన - మోక్ష = మోక్షమును; సాధన = సాధించెడి విధానమును; ఉపదేశ = ఉపదేశమును; కాముండు = కోరెడివాడు; ఐన = అయిన; పృథుచక్రవర్తికి - పృథుచక్రవర్తిన్ = పృథుచక్రవర్తి; కిన్ = కి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-617-| ధరణీశ = రాజా {ధరణీశుడు - ధరణి (భూమి)కి ఈశుడు, రాజు}; మధునిషూదనుఁడైనయట్టి - మధునిషూదనుడు = హరి {మధునిషూదనుడు - మధు అనెడి రాక్షసుడిని నిషూదనుడు (సంహరించినవాడు), విష్ణువు}; ఐనయట్టి = అయినట్టి; నారాయణు - నారాయణున్ = హరిని; లలితపాదారవింద - లలిత = అందమైన; పాద = పాదములు అనెడి; అరవింద = పద్మములు; వరగుణధ్యానధీపరిణతత్త్వంబున - వర = శ్రేష్ఠమైన; గుణ = గుణములను; ధ్యాన = ధ్యానించెడి; ధీ = బుద్ధి; పరిణత = పరిణితిపొందిన; తత్త్వంబునన్ = స్వభావముతో; సకలాత్మమలవిమోచనములైన - సకల = సమస్తమైన; ఆత్మ = ఆత్మ యొక్క; మల = దోషములకు; విమోచనములు = విడిపించునవి; ఐన = అయినట్టి; రతియును = మిక్కిలి ఆసక్తి; నిత్యవైరాగ్యంబు - నిత్య = శాశ్వతమైన; వైరాగ్యంబున్ = వైరాగ్యము; మొదలుగా - మొదలు = మొదలగునవి; కాన్ = ఉండుటలు; లోకోత్తరుఁడవైన - లోక = లోకమంతటికిని; ఉత్తరుడవు = మిక్కిలి గొప్పవాడవు; ఐన = అయిన; నీకుఁగలవు - నీకున్ = నీకు; కలవు = ఉన్నవి; సమ్యగ్విచారశాస్త్రములందు - సమ్యక్ = చక్కటి; విచార = తత్త్వ విచారపు; శాస్త్రముల్ = శాస్త్రముల; అందు = అందు; జనులకు - జనులు = ప్రజల; కున్ = కి; సేమంబునకును - సేమంబున్ = క్షేమమున; కును = కు; నిశ్చితములయిన - నిశ్చితములు = నిశ్చయమైనట్టివి; అయిన = అయిన.

4-617.1-| యాత్మవ్యతిరిక్తవస్తువులందు - ఆత్మ = తత్త్వ విచారమునకు; వ్యతిరిక్త = వ్యతిరేకమైన; వస్తువులు = విషయములు; అందున్ = ఎడల; వీతరాగతఁదలంప - వీతరాగతన్ = వైరాగ్యమున; తలపన్ = తరచిచూసిన; నిర్గుణబ్రహ్మమయిన - నిర్గుణబ్రహ్మము = గుణాతీతమైనతత్త్వముకలది; అయిన = అయిన; యాత్మయందుల - ఆత్మ = ఆత్మ; అందులన్ = ఎడల; రతియునుననఁగనివియ - రతియునున్ = మిక్కిలి ఆసక్తి; అనగన్ = అనెడి; ఇవియ = ఇవే; హేతువులు = కారణభూతములు; బుద్ధిఁజింతింపనిద్ధచరిత - బుద్ధిన్ = ఆలోచించి; చింతింపన్ = విచారించినచో; ఇద్ధచరిత = ప్రసిద్ధమైన నడవడికకలవాడ.

4-618-| కావున - కావునన్ = అందుచేత; శ్రద్ధయు - శ్రద్ధయున్ = శ్రద్ధ; భగవద్ధర్మచర్యయుఁదద్విశేష - భగవత్ = భగవంతునియెడ; ధర్మ = నిష్టగల; చర్యయున్ = వర్తనలు; తత్ = దానియందు; విశేష = గొప్ప; జిజ్ఞాసయునాధ్యాత్మికయోగనిష్ఠయు - జిజ్ఞాసయున్ = మిక్కిలి ఆసక్తి; ఆధ్యాత్మికయోగ = ఆధ్యాత్మికతత్త్వానుష్టానమునందు; నిష్టయున్ = లగ్నమై యుండుట; యోగీశ్వరోపాస్తియుఁబుణ్యోపాశ్రయుండును బుణ్యశ్రవణుండునునైన - యోగి = యోగులలో; ఈశ్వర = శ్రేష్టులను; ఉపాస్తియున్ = ఉపాసించుట; పుణ్య = పుణ్యకర్మములకు; ఉపాశ్రయుండును = ఆధారమైనవాడు; పుణ్య = పుణ్యమును కలిగించెడి; శ్రవణుండును = కథాశ్రవణముకలవాడు; ఐన = అయిన; నారాయణకథాలాపంబులునర్థేంద్రియా - నారాయణ = విష్ణుని; కథా = కథలను;

ఆలాపంబులన్ = సంభాషణములు; అర్థ = సంపదలను; ఇంద్రియా = ఇంద్రియవిషయములందు; ఆరాములు = ఆసక్తికలవారు; ఐన = అయిన; **వారలతోడి** - వారల = వారి; తోడి = తోటి; **సంగతియందు** - సంగతిన్ = సహవాసములు; అందు = ఎడల; **విరక్తియు** - విరక్తియున్ = అయష్టమును; **వారలకభిమతంబులైన** - వారలు = వారి; కున్ = కి; అభిమతంబులు = ఇష్టమైనవి; ఐన = అయిన; **యర్థకామంబులందునవాకాంక్షయు** - అర్థ = సంపదలు; కామంబులు = కోరికలు; అందున్ = ఎడల; అనాకాంక్షయున్ = కోరికలేకపోవుట; సర్వేశ్వరుని = నారాయణుని; గుణ = గుణముల; **కీర్తనామృతపానంబుదక్కనితరపదార్థంబులందు** - కీర్తన = స్తోత్రములనెడి; అమృత = అమృతమును; పానంబున్ = తాగుట; తక్క = తప్పించి; ఇతర = ఇతరమైన; పదార్థంబులు = వస్తువుల; అందున్ = ఎడల; **వైరాగ్యంబునొంది** - వైరాగ్యంబున్ = నిరాసక్తి; పొంది = పొంది; **యాత్మారామతగలిగి** - ఆత్మారామతన్ = ఆత్మానందముకలిగియుండుట; కలిగి = కలిగి; **విజనస్థలంబులందు** - విజన = నిర్జన; స్థలంబుల్ = ప్రదేశముల; అందున్ = ఎడల; **రుచిగలుగుటయును నహింసయు** - రుచి = ప్రీతి; కలుగుటయునున్ = ఉండుటలు; అహింసయున్ = అహింస; **శమాదిప్రధానవృత్తియు నాత్మహితానుసంధానంబును** - శమ = శమము; ఆది = మొదలగునవి; ప్రధాన = ముఖ్యమైన; వృత్తియున్ = నడవడిక; ఆత్మ = ఆత్మజ్ఞానమునకు; హితవు = మేలైనవానిని; అనుసంధానము = కలుపుకొనుట; **భగవత్కథానుస్మరణంబునునకామ్యంబులయిన** - భగవత్ = భగవంతుని; కథా = కథలను; అనుస్మరణంబును = ధ్యానించుట; అకామ్యంబులు = కోరికలుకానివి; అయిన = అయిన; **యమనియమంబులునునితరభక్తిమార్గాగర్హణంబును** - యమ = యమము {యమము - నిషిద్ధములను ఆచరించకుండుట }; నియమంబులునున్ = నియమములును {నియమము- నియమించుకొని తప్పక ఆచరించుట }; ఇతర = ఇతరమలైన; భక్తి = భక్తి; మార్గా = విధాలములను; అగర్హణంబునున్ = నిందించకుడుట; **యోగక్షేమార్థక్రియారాహిత్యంబును** - యోగ = వస్తులాభములు; క్షేమ = క్షేమమును; అర్థన్ = సంపదలకొరకైన; క్రియా = ప్రయత్నములు; రాహిత్యంబునున్ = లేకపోవుట; **శీతోష్ణాదిద్వంద్వసహిష్ణుతయు** - శీత = చలి; ఉష్ణ = వేడి; ఆది = మొదలగునవైన; ద్వంద్వ = ద్వంద్వములను; సహిష్ణుతయున్ = సహించగలుగట; **భాగవతకర్ణాలంకారభూతంబగు** - భాగవత = భాగవతుల యొక్క ; కర్ణ = చెవులకు; అలంకారభూతంబున్ = అలంకారము; అగు = అయిన; **భగవద్గుణాభిధానంబులునను** - భగవత్ = భగవంతుని; గుణ = గుణముల; అభిధానంబులున్ = అభివర్ణనములు, చెప్పుట; అను = అనెడి; **వీనిచేత** - వీని = వీటి; చేతన్ = వలన; **విజృంభమాణంబైన** - విజృంభమాణంబున్ = విజృంభించినట్టిది; ఐన = అయిన; **భక్తియోగంబునంజేసి** - భక్తియోగంబునన్ = భక్తియోగము; చేసి = వలన; **యనాత్మయందునసంగంబునుగార్యకారణ** - అనాత్మ = ఆత్మజ్ఞానముకానివాని; అందున్ = అందు; అసంగంబునున్ = సహవాసములేకపోవుట; కార్య = కార్యము; కారణ = కారణముల; **రూపంబగు** - రూపంబున్ = సంబంధించినది; అగు = కలుగునో; **నిర్గుణబ్రహ్మంబునందు** - నిర్గుణబ్రహ్మంబున్ = నిర్గుణబ్రహ్మ; అందున్ = ఎడల; **రతియునునెప్పుడుగలుగునప్పుడ** - రతియునున్ = ఆసక్తి; ఎప్పుడు = ఎప్పుడైతే; కలుగున్ = కలుగుతుందో; అప్పుడు = అప్పుడు; **సదాచార్యానుగ్రహవంతుండయిన** - సత్ = మంచి; ఆచార్య = గురువు యొక్క; అనుగ్రహవంతుండు = అనుగ్రహముకలవాడు; అయిన = అయినట్టి; **పురుషుండు** - పురుషుండున్ = మానవుడు; **బ్రహ్మనిష్ఠులతోడఁజెలిమి** -

బ్రహ్మనిష్ఠుల = బ్రహ్మజ్ఞానమందు నిష్ఠకలవారి; తోడన్ = తోటి; చెలిమి = సహవాసము; **చేయుచునీషణత్రయంబు** - చేయుచున్ = చేస్తూ; ఈషణత్రయంబున్ = ఈషణత్రయమును {ఈషణత్రయము - 1దారేషణ 2ధనేషణ 3 పుత్రేషణలు అనెడి ఆత్రములు}; వర్జించి = వదలివేసి; **ప్రకృతింజేరక** - ప్రకృతిన్ = సంసారబంధములను; చేరక = చెందక; **జ్ఞానవైరాగ్యవేగంబునంజేసి** - జ్ఞాన = జ్ఞానము; వైరాగ్య = వైరాగ్యముల సాధనల; వేగంబునన్ = గట్టిదనము; చేసి = వలన.

4-619-| అనఘ = పుణ్యుడ; **సాక్షాత్కారమగు** - సాక్షాత్కారము = సాక్షాత్కారము {సాక్షాత్కారము - స (కలియుట) అక్ష (చూపునందు) కారము (అగుట), కంటపడుట}; అగు = అయిన; **భక్తియోగాగ్నిఁగడఁగి** - భక్తియోగ = భక్తియోగము యొక్క; అగ్నిన్ = అగ్ని యందు; కడగి = పూని; **జీవాధారకమును** - జీవ = జీవుడు; ఆధారకమునున్ = ఆధారముగకలది; **బంధభూతాత్మకంబునై** - బంధభూతాత్మకంబున్ = ముడిపడుట; ఆత్మకంబున్ = తానైనది; ఐ = అయ్యి; పొలుచు = కనబడెడి; **హృద్గ్రంథినిబూని** - హృత్ = హృదయము అనెడి {హృద్గ్రంథి - హృదయమునందలి యజ్ఞానము యనెడి ముడి }; గ్రంథినిన్ = ముడిని; పూని = ధరించి; **స్వకారణభూతమయిన** - స్వ = తనకి; కారణభూతము = కారణమైనది; అయిన = అయిన; **యరణి** - అరణిన్ = అరణిన్ {అరణి - అగ్నిని చేయు కర్రతోచేసిన సాధనము}; **దహించు** - దహించున్ = కాల్చివేయును; **హుతాశనునికైవడి** - హుతాశనుని = అగ్నిదేవుని {హుతాశనుడు - హుతములను అశనుడు (భుజించువాడు), అగ్నిదేవుడు}; కైవడి = వలె; **నిర్దహించిననిట్లునెఱిసి** - నిర్దహించినన్ = మిక్కిలి కాల్చేయగా; ఇట్లు = ఈ విధముగ; నెఱిసి = పూర్తిగా; **దగ్ధ** - దగ్ధ = కాలిపోయిన; **చిత్తుఁడై** - చిత్తుడు = చిత్తవృత్తులుకలవాడు; ఐ = అయ్యి; **ముక్తనిశ్శేషాత్మగుణుఁడు** - ముక్త = విడువబడిన; నిశ్శేష = సమస్తమైన; ఆత్మ = ఆత్మ యొక్క; గుణుడు = గుణములుకలవాడు; **సద్ధర్ముఁడునైన** - సత్ = సత్యమే; ధర్ముడు = ధర్మముగాకలవాడు; ఐన = అయిన; **యతండు** - అతండు = అతడు; **మిగులనర్థి** - మిగులన్ = మిక్కిలిగా; అర్థిన్ = కోరి.

4-619.1-| **బాహ్యంబులయిన** - బాహ్యంబులున్ = (దేహమునకు) వెలుపలివి; అయిన = అయిన; **ఘటాదికములునాంతరములైన** - ఘట = కుండ; ఆదికములున్ = మొదలగునవి; ఆంతరములు = లోనివి; ఐన = అయిన; **సౌఖ్యదుఃఖాదికములునను** - సౌఖ్యదుఃఖ = సుఖదుఃఖ; ఆదికంబులున్ = మొదలగునవి; అను = అనెడి; **విభేదములాత్మభేదనములగుటనయ్యుపాధివినాశంబునందగలఁడు** - విభేదముల్ = విభేదములు; ఆత్మ = భావనలలోని; భేదనములు = విభేదములు; అగుటన్ = అగుటవలన; ఆ = ఆ; ఉపాధివినాశంబున్ = శరీరస్పురణ నశించుటను; అందగలడు = చెందగలడు; =

4-620-| అది = అది; **యెట్లనిన** - ఎట్లు = ఏ విధముగ; అనినన్ = అన్నచో.

4-621-| **పురుషుఁడు** - పురుషుడు = మానవుడు; **నిద్రవోఁగలలఁబొందిన** - నిద్రవోన్ = నిద్రించగా; కలలన్ = కలలో; పొందిన = పొందినట్టి; **యాత్మసుఖైక** - ఆత్మ = తన; సుఖ = సుఖములకు; ఏక = ముఖ్య; **హేతువై** - హేతువు = కారణము; ఐ = అయ్యి; **పరఁగిన** - పరగిన = విలసిల్లిన; **రాజభృత్యజనభావగుణంబులు** - రాజ = రాజు; భృత్యుజన =

భటులు; భావ = అనెడిభావముల; గుణంబులు = లక్షణములు; **సంప్రబోధమందరయఁగ** - సంప్రబోధము = మెలుకవ; అందున్ = కలిగినప్పుడు; అరయగా = విచారించిన; **మిథ్యయైనగతినాంతరబాహ్యగుణప్రభేదముల్** - మిథ్య = అసత్యము; ఐన = అయిన; గతిన్ = విధముగ; అంతర = లోని; బాహ్య = వెలుపలి; గుణ = అనెడి గుణముల; ప్ర = ప్రముఖ; భేదముల్ = భేదములు; **పరువడిఁగానకుండ** - పరువడిన్ = శీఘ్రమే; కానకుండున్ = కనబడకుండును; **జనపాలనశీలన** - జనపాలన = ప్రజాపరిపాలన; శీలా = స్వభావముగాకలవాడ; **నిత్యఖేలనా** - నిత్య = శాశ్వతమైన; ఖేలనా = లీల యైనవాడ.

4-622-| మఱియును = ఇంకను; **ద్రష్టయైన** - ద్రష్ట = చూచెడివాడు; ఐన = అయిన; **యాత్మయు** - ఆత్మయున్ = తాను; **దృశ్యంబయిన** - దృశ్యంబున్ = కనబడునది; అయిన = అయిన; **యింద్రియార్థంబునను** - ఇంద్రియార్థంబున్ = విషయములు; అను = అనెడి; **వీనికినహంకారంబు** - వీనికి = వీటికి; అహంకారంబున్ = అహంకారము; **సంబంధహేతువగుటంజేసి** - సంబంధ = సంబంధమును కల్పించెడి; హేతువు = కారణము; అగుటన్ = అగుట; చేసి = వలన; **యది** - అది = అది; **యంతఃకరణంబునంగలుగుచుండు** - అంతఃకరణంబున్ = అంతఃకరణము, మనసు; అందున్ = లోపల; కలుగుచుండున్ = కలిగెడి; **జాగ్రత్స్వప్నంబులయందీభేదంబుగనుంగొనుచుండు** - జాగ్రత్ = మెళకువ; స్వప్నంబుల = కలల; అందు = అందలి; ఈ = ఈ; భేదంబున్ = భేదమును; కనుగొనుచుండున్ = తెలిసికొనును; ఇట్టి = ఇటువంటి; **యంతఃకరణంబులేనిది** - అంతఃకరణంబున్ = అంతఃకరణము; లేనిది = లేనిది; **యగు** - అగు = అయిన; సుషుప్తి = సుషుప్తి; **కాలంబునంబురుషుండుజలదర్పణాదినిమిత్తాభావంబగునప్పుడు** - కాలంబునన్ = సమయములో; పురుషుండున్ = మానవుడు; జల = నీరు; దర్పణ = అద్దము; ఆది = మొదలైన; నిమిత్త = కారణములుమాత్రమేయైనవి; అభావంబున్ = లేనివి; అగున్ = అయిన; అప్పుడు = అప్పుడు; **బింబప్రతిబింబభేదంబుగనుంగొనని** - బింబ = బింబము; ప్రతిబింబ = ప్రతిబింబముల; భేదంబున్ = భేదమును; కనుంగొనని = చూడలేని; **చందంబున** - చందంబునన్ = విధముగ; **దృశ్యభేదంబుగనుంగొనకుండుంగావుననంతఃకరణవిలయంబునొందిన** - దృశ్య = దృశ్యముల; భేదంబున్ = భేదమును; కనుగొనకుండున్ = చూడలేకుండును; కావునన్ = అందుచేత; అంతఃకరణ = అంతఃకరణము యొక్క; విలయంబున్ = పూర్తిగా లీనమైపోవుట; ఒందినన్ = పొందినచో; **బాహ్యాంతర** - బాహ్య = వెలుపల; అంతర = లోపల అనెడి; **భేదంబుగనకుండుట** - భేదంబున్ = భేదములను; కనకుండుట = కనబడకపోవుట; **నిశ్చయంబని** - నిశ్చయంబు = తప్పకకలుగునది; అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-623-| **భువి** - భువిన్ = లోకమున; **విషయాకృష్టభూతంబులయిన** - విషయ = విషయములచే; ఆకృష్టభూతంబులు = ఆకర్షింపబడినవి; అయిన = అయినట్టి; **యింద్రియములచేతనుదివిరి** - ఇంద్రియముల్ = ఇంద్రియముల; చేతనున్ = వలన; తివిరి = పూని; **మనముదగ** - మనము = మనస్సు; తగన్ = అవశ్యము; **విషయాసక్తిఁదగిలి** - విషయ = విషయములందు; ఆసక్తిన్ = ఆసక్తికి; తగిలి = తగుల్కొని; **యాంతరమైన** - ఆంతరము = అంతరంగములోనిది; ఐన = అయిన; **మహితవిచారసామర్థ్యమెల్ల** - మహిత = గొప్ప; విచార = చర్చించుకొనెడి; సామర్థ్యము = సమర్థత; ఎల్లన్ =

సమస్తము; **శరకుశాదిస్తంబజాలంబు** - శర = రెల్లుగడ్డి; కుశ = దర్భలు; ఆది = మొదలగు; స్తంబ = కాడల; జాలంబున్ = సమూహములు; **ప్రదతోయములు** - ప్రద = సరసునందలి; తోయములున్ = నీటిని; **గ్రోలుగతిఁగ్రమంబున** - గ్రోలు = తాగెడి; గతిన్ = విధముగ; క్రమంబునన్ = క్రమముగా; **హరించునీరీతినంతర్విచార** - హరించున్ = పీల్చివేయును; ఈ = ఈ; రీతిన్ = విధముగ; అంతర్విచార = అంతరంగములోచర్చించుకొనెడి; **సామర్థ్యంబునపహృతంబయినఁబూర్వాపరానుమేయసంధానురూపసంస్కృతి** - సామర్థ్యంబున్ = సమర్థత; అపహృతంబున్ = హరించబడినది; అయినన్ = అయినచో; పూర్వ = ముందు; పర = తరువాతది; అనుమేయ = అనుకొనెడివాని; సంధాన్ = అనుసంధానమునకు; అనురూప = సమానమైన; సంస్కృతి = స్మరణము; =

4-623.1-| **నశించునది** - నశించున్ = నశించిపోవును; అది = అది; **నశించిన** - నశించినన్ = నశించిపోయినచో; **విజ్ఞానమంతఁదొలఁగునట్టి** - విజ్ఞానము = అవిద్య; అంతన్ = అంతా; తొలగున్ = హరించిపోవును; అట్టి = అటువంటి; **విజ్ఞాననాశంబునార్యజనులు** - విజ్ఞాననాశంబున్ = విజ్ఞాననాశనమును; ఆర్యజనులు = శ్రేష్టమైనవారు; **స్వాత్మకది** - స్వాత్మ = అంతరాత్మ; కిన్ = కి; అది = అది; **సకలాపహ్నవంబటండ్రు** - సకల = మొత్తం; అపహ్నవము = మరుగుపరచునది; అండ్రు = అంటారు.

4-624-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **యాత్మనస్తుకామాయసర్వంప్రియంభవతి** - ఆత్మనః = మనసునందు; తు = ఐన; కామాయ = కోరినట్టివి; సర్వం = సమస్తము; ప్రియం = ఇష్టమైనవి; భవతి = అగుచున్నవి; **యను** - అను = అనెడి; **వేదవచనంబునంజేసి** - వేద = వేదములందు చెప్పిన; వచనంబునన్ = మాటల; చేసి = వలన; **విషయంబులకుంబ్రియతమత్వంబై** - విషయంబుల్ = ఇంద్రియార్థములు; కున్ = కి; ప్రియతమత్వంబు = అత్యంత ప్రియమైనవగుట యనెడి లక్షణము {ప్రియము - ప్రియతరము - ప్రియతమము}; ఐ = జరిగి; **యాత్మోపాధికంబునొందిఁ** - ఆత్మ = ఆత్మకి; ఉపాదికంబున్ = కారణమగుటను; ఒంది = పొంది; **యాత్మాపహ్నవంబునంబాటిల్లు** - ఆత్మ = ఆత్మ; అపహ్నవంబున్ = మరుగుపడుటయందు; పాటిల్లు = జరిగెడి; **స్వార్థనాశంబెద్దిగలుగు** - స్వార్థనాశంబున్ = స్వార్థనాశనము; ఎద్ది = ఏదైతే; కలుగున్ = కలుగునో; **దానికంటె** - దాని = దానికి; కంటెన్ = కంటె; **లోకంబుననధికంబైన** - లోకంబునన్ = లోకమునకు; అధికంబున్ = గొప్పది; ఐన = అయిన; **స్వార్థనాశంబులేదు** - స్వార్థనాశంబున్ = స్వార్థనాశనము; లేదు = లేదు; అది = అది; **యెట్లనిన** - ఎట్లు = ఏవిధముగ; అనినన్ = అన్నచో; **సర్వార్థనాశంబునకు** - సర్వార్థనాశంబున్ = సర్వార్థనాశనమున; కున్ = కు; **స్థైర్యంబునొందించునట్టి** - స్థైర్యంబున్ = ధైర్యమును; ఒందించున్ = పొందించే; అట్టి = అటువంటి; **యర్థకామాభిధ్యానంబునందద్ధేతుకంబైన** - అర్థ = సంపదలు; కామా = కోరికలు; అభిధ్యానంబునన్ = మిక్కిలి ధ్యానమున; తత్తత్ = ఆయా; హేతుకంబున్ = కారణమగుట; ఐన = అయిన; **స్వార్థనాశంబునంబరోక్షాపరోక్షరూప** - స్వార్థనాశంబునన్ = స్వార్థనాశములో; పరోక్ష = మరుగునయున్నది; అపరోక్ష = ఎదురుగున్నది; రూప = అనెడి రూపమున కలిగెడి; = జ్ఞానంబు = తెలివి; **నశించుంగావుననాత్మాపహ్నవంబునకంటెనధికతరంబైన** - నశించున్ = నశించును; కావునన్ = అందుచేత; ఆత్మ =

ఆత్మ; అపహ్నవంబున్ = మరుగుపడినదగుట; కంటెన్ = కంటె; అధికతరంబున్ = మిక్కిలి అధికమైన {అధికము - అధికతరము - అధికతమము }; ఐన = అయిన; సర్వార్థనాశంబులేదని - సర్వార్థనాశంబున్ = సర్వార్థనాశనము; లేదు = లేదు; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-625-| అనఘ = పుణ్యుడా; యీ - ఈ = ఈ; సంసారమతిశయంబునఁదరియింపంగ - సంసారమున్ = సంసారమును; అతిశయంబునన్ = అతిశయించి; తరియింపన్ = దాటవలెనని; మదినిశ్చయించువాఁడుగైకొని - మదిన్ = మనసున; నిశ్చయించు = నిశ్చయించుకొన్న; వాడు = వాడు; కైకొని = పూని; ధర్మార్థకామమోక్షములకునతివిఘాతుకమెద్ది - ధర్మ = ధర్మము; అర్థ = ధనము; కామ = కామము; మోక్షముల్ = మోక్షముల; కున్ = కు; అతి = మిక్కిలి; విఘాతము = అడ్డుతగులునది; ఎద్ది = ఏదైతే; యట్టిదానివలన - అట్టి = అటువంటి; దాని = దాని; వలన = అందు; సంగము = సహవాసము; చేయవలవదా - చేయన్ = చేయుట; వలవదు = వద్దు; ఆ = ఆ; ధర్మాదులందుఁద్రివర్గంబునంతకోగ్ర - ధర్మ = ధర్మము {ధర్మాదులు - 1ధర్మ 2అర్థ 3కామ 4మోక్షములు}; ఆదులు = మొదలగువాని; అందున్ = అందలి; త్రివర్గంబున్ = మూటికి {త్రివర్గము - 1ధర్మ 2అర్థ 3కామములు}; అంతక = యముని వలన; ఉగ్ర = మిక్కలి; = భయయుతంబగుటనుబరమమోక్షంబె - భయ = భయముతో; యుతంబున్ = కూడినవి; అగుటన్ = అగుటవలన; పరమమోక్షంబె = అత్యున్నతమోక్షమే; ముఖ్యార్థమై - ముఖ్య = ముఖ్యముగా; అర్థము = కోరదగినది; ఐ = అయ్యి; విలసిల్లునండ్రు - విలసిల్లున్ = ప్రకాశించును; అండ్రు = అంటారు; బుధులు = జ్ఞానులు.

4-625.1-| భువి - భువిన్ = జగత్తులో; గుణవ్యతికరమునఁబుట్టినట్టి - గుణ = గుణముల; వ్యతికరమునన్ = ఘర్షణ వలన; పుట్టిన = జనించిన; అట్టి = అటువంటి; యబ్జజాతాదులకునస్మదాదులకునుగాల - అబ్జజాత = బ్రహ్మదేవుడు; ఆదుల్ = మొదలగువారి; కునున్ = కి; అస్మదాదుల్ = మావంటివారి; కునున్ = కి; కాల = కాలముచేత; విధ్వంసితాఖిల = సర్వనాశన, మరణ; క్రమముగల్గుఁగలుగదెన్నఁడుసేమంబుగాన - క్రమమున్ = విధానము; కల్గున్ = కలుగును; కలుగదు = కలుగదు; ఎన్నడుసేమంబున్ = శాశ్వతక్షేమము; కానన్ = కావున; వినుము = వినుము.

4-626-| మోక్షంబె = మోక్షముమాత్రమే; పరమపురుషార్థంబని - పరమ = అత్యుత్తమ; పురుషార్థంబు = ప్రయోజనము {పురుషార్థము - పురుషులు సాధించదగిన ప్రయోజనము , కర్తవ్యము}; అని = అని; చెప్పి = చెప్పి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; నరేంద్రా = రాజా {నరేంద్రుడు -నరులలో ఇంద్రుడు, రాజు}; దేహేంద్రియ - దేహ = శరీరము; ఇంద్రియ = ఇంద్రియములు {ఇంద్రియములు - పంచజ్ఞానేంద్రియములు పంచకర్మేంద్రియములు}; ప్రాణ = ప్రాణము; బుద్ధ్యహంకార - బుద్ధి = బుద్ధి; అహంకార = అహంకారము; పరివృతంబులయిన - పరివృతంబున్ = పొరలుగకలిగినవి; అయిన = అయిన; యీ - ఈ = ఈ; స్థావర = కదలలేనివి; జంగమంబుల - జంగమంబులన్ = కదలగలవివాటి; హృదయంబులందు - హృదయంబుల్ = హృదయములు; అందున్ = లో; వ్యాపకుండుఁబ్రత్యక్షభూతుండుఁబ్రత్యగ్రూపుండు - వ్యాపకుండు = వ్యాపించి యున్నవాడు; ప్రత్యక్షభూతుండు = కనిపించెడివన్నీ తానైనవాడు; ప్రత్యగ్రూపుండు = తనఎదుట తనరూపము కలవాడు; భగవంతుండునయిన -

భగవంతుండు = భగవంతుడు; అయిన = అయిన; యీశ్వరుండంతర్యామి - ఈశ్వరుండు = ప్రభుత్వముకలవాడు; అంతర్యామి = లోపలఉండువాని; రూపంబునంబ్రకాశించుచుండు - రూపంబునన్ = రూపములో; ప్రకాశించుచుండు = ప్రకాశించుతుండును; అది = అది; నారాయణుని = విష్ణుమూర్తి యొక్క; సద్రూపంబుగాఁదెలియుమని - సత్ = సత్యమైన; రూపంబున్ = స్వరూపము; కాన్ = అగునట్లు; తెలియుము = తెలిసికొనుము; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-627-| భూవర = రాజా {భూవర - భూమికి భర్త, రాజు}; యే - ఏ = ఏ యొక్క; మహాపురుషభూషణునందులనీ - మహా = గొప్ప; పురుష = పురుషులకే; భూషణున్ = భూషణమువంటివాని; అందులన్ = అందులో; ఈ = ఈ; సమస్త = సమస్తమైన; విశ్వావళి - విశ్వ = భువనములు; ఆవళి = సమూహములు; లీనమై - లీనము = కలిసిపోయినది; ఐ = అయ్యి; సదసదాత్మకభావమునొంది - సత్ = సత్యమైనది; అసత్ = కల్పితమైనది; భావము = అనెడిభావము; ఒంది = పొంది; భూరిమాయావిభవంబులందగి - భూరి = బహువిస్తారమైన; మాయా = మాయ యొక్క; విభవంబులన్ = వైభవములందు; తగి = చక్కగా; సమగ్రవివేకనిరోధిస్రగ్ఘనాశీవిషబుద్ధిదోఁచుచు - సమగ్ర = సంపూర్ణమైన; వివేక = వివేకమును; నిరోధి = నిరోధించెడి; స్రక్ = పూలమాలను; ఘన = పెద్ద; ఆశీవిష = సర్పము అనెడి; బుద్ధిన్ = భావము; తోఁచుచున్ = కలిగెడి; విశేషగతిన్ - విశేష = ప్రత్యేకమైన; గతిన్ = విధముగ; వెలుఁగొందునెన్నఁడున్ - వెలుగొందున్ = ప్రకాశించును; ఎన్నడున్ = ఎల్లప్పుడు.

4-628-| సుమహితనిత్యముక్తపరిశుద్ధవిబుద్ధసుతత్త్వుఁడై - సు = మిక్కిలి; మహిత = గొప్పదైనది; నిత్య = ఎల్లప్పుడు; ముక్త = బంధములులేనిది; పరిశుద్ధ = స్వచ్ఛమైనది; విబుద్ధ = విశిష్టమైన తెలివికలది; సు = సత్యమైన; తత్త్వుడు = స్వభావముకలవాడు; ఐ = అయ్యి; యురుక్రముఁడభిభూతసత్ప్రకృతికర్మకళంకుఁడునైన - ఉరుక్రముడు = విష్ణుమూర్తి {ఉరుక్రముడు - ఉరు (గొప్ప, తీక్షణమైన) క్రమము (విధానము) కలవాడు , విష్ణువు}; అభిభూత = తిరస్కరింపబడిన; సత్ = సత్యము; ప్రకృతి = స్వభావము; కర్మ = కర్మములనెడి; కళంకుడు = కళంకము కలవాడు; ఐన = అయిన; యట్టి - అట్టి = అటువంటి; యుత్తమచరితుంగృపాకరునుదాత్తగుణోన్నతునీశ్వరేశుఁజిత్తమునఁదలంపుమయ్య - ఉత్తమ = ఉత్తమమైన; చరితున్ = ప్రవర్తనకలవానిని; కృపాకరున్ = దయాకరుని; ఉదాత్త = గొప్ప; గుణ = గుణముల; ఉన్నతున్ = ఉన్నతికలవానిని; ఈశ్వరేశున్ = పరమేశ్వరుని; చిత్తమునన్ = మనసులో; తలంపుము = భావింపుము; అయ్య = తండ్రి; = జనతాపరిరక్షణ = ప్రజలనుపరిపాలించువాడా; దుష్టశిక్షణా = దుష్టులను శిక్షించువాడా. 4-629-| వసుమతీనాథ - వసుమతీనాథ = రాజా {వసుమతీనాథుడు - వసుమతి (భూమి)కి నాథుడు (పతి), రాజు}; యెవ్వని - ఎవ్వని = ఎవని యొక్క; పాదపద్మపలాశవిలాస - పాద = పాదములు అనెడి ; పద్మ = పద్మముల; పలాశ = రేకులందు; విలాస = విలాసమునందు; సల్లలితభక్తి - సత్ = సత్యమైన; లలిత = చక్కటి; భక్తిన్ = భక్తి; సంస్మరణంబుచే - సంస్మరణంబున్ = స్తోత్రముల; చేన్ = చేత; సజ్జనప్రకరంబు - సత్ = మంచి; జన = వారి; ప్రకరంబున్ = సమూహము; ఘనకర్మసంచయగ్రథితమగునహంకారమను - ఘన = గట్టి; కర్మ = కర్మములు; సంచయ = కూడబెట్టినవానిచే; గ్రథితము

= ముడిపెట్టబడినది; అగు = అయిన; అహంకారము = అహంకారము; అను = అనెడి; హృదయగ్రంథిఁజెఱతురు - హృదయగ్రంథిన్ = హృదయగ్రంథిని; చెఱతురు = చెరిపివేసెదరు; వివరింపనిట్లు - వివరింపన్ = విచారించినచో; ఇట్లు = ఈ విధముగ; నిర్విషయమతులు - నిర్విషయ = ఇంద్రియార్థములనుచెందని; మతులు = మనసుకలవారు; మహి - మహిన్ = లోకమున; నిరుద్ధేంద్రియమార్గులునైనట్టి - నిరుద్ధ = నియమింపబడిన; ఇంద్రియ = ఇంద్రియముల; మార్గులు = వర్తనలుకలవారు; ఐనట్టి = అయినట్టి; యతులకుఁజేరంగనలవిగాని - యతుల్ = యతుల; కున్ = కైనను; చేరంగన్ = అందుకొనుటకు; అలవి = సాధ్యము; కాని = కాని.

4-629.1-| యట్టి - అట్టి = అటువంటి; పరమేశుఁగేశవునాదిపురుషు - పరమేశున్ = విష్ణుమూర్తిని; కేశవున్ = విష్ణుమూర్తిని; ఆదిపురుషున్ = విష్ణుమూర్తిని; వాసుదేవుని - వాసుదేవునిన్ = విష్ణుమూర్తిని; భువనపావనచరిత్రునర్థి - భువనపావనచరిత్రు = విష్ణుమూర్తిని {భువనపావనచరిత్రుడు - భువన (జగత్తును) పావన (పవిత్రముచేయు) చరిత్ర కలవాడు , విష్ణువు}; అర్థిన్ = కోరి; శరణంబుగాఁదత్పదాంబుజములు - శరణంబున్ = శరణము; కాన్ = అగుటకు; తత్ = అతని; పద = పాదములు అనెడి; అంబుజములున్ = పద్మములను; భక్తిసేవింపు - భక్తిన్ = భక్తితో; సేవింపుము = పూజింపుము; గుణసాంద్ర = గుణములు చిక్కగాకలవాడ; పార్థివేంద్ర = రాజా {పార్థివేంద్రుడు - పార్థివుల (పృథివీసంబంధ దేహము కలవారి)లో ఇంద్రునివంటివాడా, రాజు}.

4-630-| అరిషడ్వర్గమహోర్మినక్రనికరవ్యాకీర్ణ - అరిషడ్వర్గ = శత్రువులుఆరుగురిగుంపు {అరిషడ్వర్గములు - 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములు}; మహా = పెద్దపెద్ద; ఊర్మి = అలలు; నక్ర = మొసళ్ళు; నికర = సమూహములతో; వ్యాకీర్ణ = కల్లోలమైన; సంసారసాగరమబ్జోదరకీర్తనాతరణి - సంసార = సంసారమనెడి; సాగరమున్ = సముద్రమును; అబ్జోదర = విష్ణుమూర్తి; కీర్తనా = స్తోత్రములు అనెడి; తరణి = ఓడ; సాంగత్యంబునంబాసి - సాంగత్యమునన్ = సహవాసమువలన; పాసి = తొలగించుకొని; తామరుదారంగనఘాపహ - తాము = వారు; అరుదారగన్ = ఆశ్చర్యకరముగ; అఘ = పాపములను; అపహన్ = పోగొట్టెడి; ప్రకటయోగాది - ప్రకట = ప్రసిద్ధమైన; యోగ = యోగవిద్యా; ఆది = మొదలగువానిని; క్రియాయుక్తిచేఁదరియింపన్ - క్రియా = ఆచరించెడి; యుక్తిన్ = యుక్తి; చేన్ = చేత; తరియింపన్ = దాటుటను; మదిఁగోరువారలకు - మదిన్ = మనసులలో; కోరు = కోరెడి; వారల = వారి; కున్ = కి; దుర్గాంతంబగుంగావునన్ - దుర్గాంతంబున్ = లొంగదీయరానిది; అగున్ = అయినది; కావునన్ = కనుక.

4-631-| ధరణీశోత్తమ - ధరణీశ = రాజులలో; ఉత్తమ = ఉత్తముడ; నీవు = నీవు; కేవలసముద్యద్భక్తి - కేవల = కేవలము; సమ = చక్కటి; ఉద్యత్ = ప్రయత్నముకలిగిన; భక్తిన్ = భక్తి; ధీయుక్తిమై = యోగముతో {ధీయుక్తిమై - బుద్ధితోకూడిననేర్పుకలిగి, యోగముతో}; వరగోవిందపదారవిందయుగభాస్వన్నావ - వర = శ్రేష్ఠమైన; గోవింద = హరి; పాద = పాదములు అనెడి; అరవింద = పద్మముల; యుగ = జంట అనెడి; భాస్వత్ = ప్రకాశిస్తున్న; నావ = నావని; సంధించి = ప్రయోగించి; దుస్తర = దాటరాని; భూరివ్యసనాకరోల్లసితదుర్గాంతోగ్రగంభీర - భూరి = అతిపెద్ద; వ్యసన = బాధలకు; ఆకర = నివాసమై; ఉల్లసిత = ఉప్పొంగుతున్న; దుర్గాంత = దురంతమైన; ఉగ్ర = భయంకరమైన; గంభీర = లోతైన;

**సంసరణాంభోధిఁదరింపవయ్య** - సంసరణ = సంసారమనెడి; అంభోనిధిన్ = సాగరమును; తరింపు = దాటుము; అయ్య = తండ్రి; **పరమోత్సాహంబు** - పరమ = అత్యధికమైన; ఉత్సాహంబున్ = ఉత్సాహము; దీపింపగన్ = అతిశయించగా.

4-632-| అని = అని; **యీా** - ఈ = ఈ; **గతిఁబంకేరుహాసనసుతుఁడును** - గతిన్ = విధముగ; పంకేరుహాసన = బ్రహ్మదేవుని; సుతుడునున్ = పుత్రుడును; **బ్రహ్మబోధశాలియునగునా** - బ్రహ్మబోధశాలియున్ = బ్రహ్మజ్ఞాని; అగున్ = అయిన; ఆ = ఆ; **ఘనయోగివల్లభునిచేతనుదెలియఁగఁబడిన** - ఘన = గొప్ప; యోగి = యోగిలలో; వల్లభుని = ప్రభువు (సనత్కుమారుడు); చేతనున్ = చేత; తెలియగబడిన = తెలుపబడిన; **బ్రహ్మతత్త్వుండగుచున్** - బ్రహ్మతత్త్వుండు = బ్రహ్మజ్ఞానముకలవాడు; అగుచున్ = అవుతూ.

4-633-| జనపతి = రాజు; **మునిఁబొగడి** - మునిన్ = మునిని; పొగడి = స్తుతించి; **ముదంబుననిట్లనుఁబూర్వజన్మమున** - ముదంబునన్ = సంతోషముతో; ఇట్లు = ఈ విధముగ; అనున్ = అనెను; పూర్వ = కిందటి; జన్మమునన్ = జన్మలో; **నే** - నేన్ = నేను; **దీనావనుఁడైన** - దీనా = దీనులను; ఆవనుడు = కాపాడెడివాడు; ఐన = అయిన; **యీాశ్వరునిచేతను** - ఈశ్వరుని = భగవంతుని; చేతనున్ = చేత; **నిక్కమనుగ్రహింపఁదగితి** - నిక్కమున్ = నిజముగ; అనుగ్రహింపన్ = అనుగ్రహించుటకు; తగితిన్ = తగ్గవాడనైతిని; **మునీంద్రా** - మునిన్ = మునులలో; ఇంద్ర = ఇంద్రునివంటివాడ.

4-634-| **వినుఁడట్టి** - వినుడు = వినండి; అట్టి = అటువంటి; **యనుగ్రహసాధనమునకై** - అనుగ్రహ = అనుగ్రహమును; సాధనమున్ = పొందింపజేయుట; కై = కోసము; **మీరలిపుడుదగనిచ్చటికింజనుదెంచితిరి** - మీరలు = మీరు; ఇపుడున్ = ఇప్పుడు; తగన్ = తప్పక; ఇచట = ఇక్కడ; కిన్ = కు; చనుదెంచితిరి = వచ్చితిరి; **దయాళురుననఘులు** - దయాళురున్ = దయాస్వభావులు; అనఘులున్ = పుణ్యులున్; **భాగవతవరులునగునుత్తములున్** - భాగవత = భాగవతులలో; వరులున్ = శ్రేష్టులు; అగు = అయిన; ఉత్తములున్ = ఉత్తములు.

4-635-| **నిరతంబు** - నిరతంబున్ = ఎల్లప్పుడు; **నాయందు** - నా = నా; అందున్ = ఎడల; **నిష్పాదితములగు** - నిష్పాదితంబులు = కల్పింపబడినవి; అగు = అయిన; **దేహసమేతమదీయరాజ్య** - దేహ = శరీరముతో; సమేత = సహా; మదీయ = నా యొక్క; **సర్వసంపదలును** - సర్వ = అఖిలమైన; సంపదలునున్ = సంపదలు; **సద్ద్విజదత్తముల్** - సత్ = సత్యమైన; ద్విజ = బ్రాహ్మణులకు; దత్తములు = దానముచేయబడినవి; **గావునఁబ్రాణకాంతా** - కావునన్ = అందుచేత; ప్రాణ = ప్రాణములు; కాంతా = భార్య; విభూతి = వైభవము; మందిర = గృహములు; సుత = పుత్రులు; రాజ్య = రాజ్యము; మహి = భూములు; బల = సైన్యము; కోశ = ధనాగారము; **పరిచ్ఛదంబులనెల్ల** - పరిచ్ఛదంబులన్ = పరివారము; ఎల్లన్ = సమస్తము; **ధృతిఁదలంప** - ధృతిన్ = స్థైర్యముతో; తలంపన్ = ఆలోచించిన; **రాజుకు** - రాజున్ = రాజు; కున్ = కి; భృత్యుండు = సేవకుడు; **రాజకీయములగు** - రాజకీయములు = రాచమర్యాదలు; అగు = అయిన; **తాంబూలముఖపదార్థములఁజేసి** - తాంబూల = తాంబూలము {తాంబూలము - తమలపాకు వక్క సున్నము సుగంధద్రవ్యములతో చేయబడునది}; ముఖ = మొదలైన; పదార్థములన్ = పదార్థములు; చేసి = వలన.

4-635.1-| **రమణ** - రమణన్ = మనోహరముగ; **సంతర్పణోపచారములు** - సంతర్పణ = తృప్తిపరచెడి; ఉపచారములున్ = సేవలను; నడపు = సాగించు; **గతిని** - గతినిన్ = విధముగ; **వారలకవి** - వారల్ = వారి; కిన్ = కి; అవి = అవి; **నివేదితములయ్యెఁగాన** - నివేదితములు = సమర్పింపబడినవి; అయ్యెన్ = అయినవి; కాన = కావున; **మీకుపచారమేగతినొనర్తునతులగుణసాంద్రులార** - మీకున్ = మీకు; ఉపచారమున్ = సేవలు; ఏగతిన్ = విధముగ; ఒనర్తున్ = చేయుదును; అతుల = మిక్కలి; గుణ = సుగుణముల; సాంద్రులారా = చిక్కదనముకలవారా; **మహాత్ములార** - మహాత్ములారా = మహాత్ములులారా.

4-636-| అది = అది; **యెట్లు** - ఎట్లున్ = ఏ విధముగ; **బ్రాహ్మణాధీనంబంటిరేని** - బ్రాహ్మణ = బ్రాహ్మణులకు; అధీనంబున్ = ఆదీనముయైనది; అంటిరేని = అనుచున్నచో; **సేనాధిపత్యరాజ్యదండనేతృత్వ** - సేనా = సైన్యమునకు; ఆదిపత్య = నాయకత్వము; రాజ్య = రాజ్యమును; దండ = ఏలుట; నేతృత్వ = నాయకత్వము; **సర్వలోకాధిపత్యంబులు** - సర్వ = సకల; లోక = లోకములకు; అధిపత్యంబులు = నాయకత్వములు; **వేదశాస్త్రవేదియైన** - వేదశాస్త్ర = వేదశాస్త్రములను; వేది = తెలిసినవాడు; ఐన = అయిన; బ్రాహ్మణునక = బ్రాహ్మణులకే; కాని = కాని; **యితరులకు** - ఇతరుల్ = ఇతరుల; కున్ = కి; **యోగ్యంబులుగావు** - యోగ్యంబులు = తగినవి; కావు = కావు; **కావున** - కావునన్ = అందుచేత; **బ్రాహ్మణులకు** - బ్రాహ్మణుల్ = బ్రాహ్మణుల; కున్ = కి; **భోజనవసన** - భోజన = బోజనము; వసన = నివాసము; దానంబులు = దానములు; **స్వకీయంబులై** - స్వకీయంబులున్ = స్వంతమైనవి; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **క్షత్రియాదులకు** - క్షత్రియ = రాజులు; ఆదుల్ = మొదలగువారి; కున్ = కి; **బ్రాహ్మణానుగ్రహంబుననన్నమాత్రంబు దక్కందక్కిన** - బ్రాహ్మణ = బ్రాహ్మణుల యొక్క; అనుగ్రహంబునన్ = దయవలన; అన్న = అన్నము; మాత్రంబున్ = మాత్రము; తక్కన్ = తప్పించి; తక్కిన = మిగతా; **వస్తుస్వాతంత్ర్యంబు** - వస్తు = వస్తువులపై; స్వాతంత్ర్యంబున్ = స్వతంత్రత; లేదు = లేదు; **కావున** - కావునన్ = అందుచేత; **మీకు** - మీకున్ = మీకు; గురుదక్షిణ = గురుదక్షిణగా; **యేమి** - ఏమి = ఏది; **సమర్పించువాఁడనదియునుంగాక** - సమర్పించు = ఇవ్వగల; వాడన్ = వాడిని; అదియున్ = అంతే; కాక = కాకుండగ; **స్వాతంత్ర్యంబుగలిగిననిట్టి** - స్వాతంత్ర్యంబున్ = స్వాతంత్ర్యము; కలిగిన = ఉన్న; ఇట్టి = ఇటువంటి; **యధ్యాత్మవిచారులు** - అధ్యాత్మ = ఆత్మవిద్యను; విచారులు = విచారించెడివారు; **వేదాంతవేదులునై** - వేదాంత = వేదాంతమును; వేదులున్ = తెలిసినవారు; ఐ = అయ్యి; **భగవద్భక్తినుపదేశించెడు** - భగవత్ = భగవంతునిఎడలి; భక్తిన్ = భక్తిని; ఉపదేశించెడు = ఉపదేశముచేసెడి; **మీవంటి** - మీ = మీ; వంటి = వంటి; **పుణ్యాత్ములకుంబరిహాసాస్పదుండుదక్కఁదక్కినవాఁడెవ్వండంజలిమాత్రంబుదక్కఁదక్కిన** - పుణ్యాత్ముల్ = పుణ్యాత్ముల; కున్ = కి; పరిహాస = నవ్వుల; ఆస్పదుండు = పాలగువాడు; తక్కన్ = తప్పించి; తక్కిన = ఇతరమైన; వాడు = వాడు; ఎవ్వండు = ఏఒక్కడు; అంజలి = అంజలిఘటించుట; మాత్రంబున్ = మాత్రము; తక్కన్ = తప్పించి; తక్కిన = ఇతరమైన; = **ప్రత్యుపకారంబు** - ప్రతి = బదులుతీర్చెడి; ఉపకారంబున్ = ఉపకారము; **చేయందలంచును** - చేయన్ = చేయవలెనని; తలంచును = అనుకొనును; **అదిగావున** - అదిగావునన్ = అందుచేత; **దయాళువులైన** - దయాళువులు = కృపాకరులు; ఐన = అయిన; మీరలు = మీరు; **స్వకృతోపచారంబులంజేసి** - స్వ = తమకితాము; కృత = చేసుకొనెడి; ఉపచారంబులన్ = సేవలు; చేసి = వలన;

సంతుష్టాంతరంగులగుదురుగాకని - సంతుష్ట = సంతృప్తిచెందిన; అంతరంగులు = మనసులుకలవారు; అగుదురుగాక = అవుదురుగాక; అని = అని; పలుకుచున్న = పలుకుతున్నట్టి; యాదిరాజయిన - ఆదిరాజు = మొట్టమొదటిరాజు; అయిన = అయినట్టి; పృథుచక్రవర్తిచేతఁబూజితులై - పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; చేతన్ = వలన; పూజితులు = పూజింపబడినవారు; ఐ = అయ్యి; యాత్మయోగనిష్ఠులైన - ఆత్మయోగ = ఆత్మపరమాత్మసంయోగవిద్యలో; నిష్ఠులు = నిష్ఠకలవారు; ఐన = అయిన; సనకాదులతని - సనక = సనకుడు {సనకాది - 1సనక 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాతులు}; ఆదులు = మొదలగువారు; అతని = అతని; స్వభావంబుబ్రశంసించుచు - స్వభావంబున్ = స్వభావమును; ప్రశంసించుచున్ = స్తుతించుతూ; సమస్తజనంబులుఁజూచుచుండనాకాశగమనంబుననంజనిరి - సమస్త = సమస్తమైన; జనంబులున్ = ప్రజలును; చూచుచున్ = చూస్తుండగా; ఉండన్ = ఉండగా; ఆకాశ = గగన; గమనంబునన్ = మార్గమున; చనిరి = వెళ్లిరి; అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో.

4-637-| విను = వినుము; మహాత్మ = గొప్పవాడ; ముఖ్యుఁడనవొప్పు - ముఖ్యుడు = ప్రముఖుడు; అనన్ = అనుటకు; ఒప్పు = తగినవాడగు; వైన్యుఁడేకాగ్రచిత్తుఁడగుచునాత్మనిష్ఠుఁడైన - వైన్యుడు = పృథువు {వైన్యుడు - వేనుని పుత్రుడు, పృథువు}; ఏకాగ్ర = ఏకాగ్రమయిన; చిత్తుడు = మనసుకలవాడు; అగుచున్ = అవుతూ; ఆత్మ = ఆత్మవిద్యయందు; నిష్ఠుడు = నిష్ఠకలవాడు; ఐన = అయిన; = యట్టి - అట్టి = అటువంటి; తనునవాప్తకామునిఁగాఁగ - తనున్ = తనను; అవాప్త = తీరిన; కామునిన్ = కోరికలుకలవాని; కాగన్ = అగునట్లు; బుద్ధిలోనఁదలఁచె - బుద్ధి = మనసు; లోనన్ = లో; తలచెన్ = అనుకొనెను; భూవరుండు = రాజు.

4-638-| అంత = అంతట.

4-639-| కర్మంబులను - కర్మంబులనున్ = వేదకర్మములను; యథాకాలదేశోచిత - యథా = తగిన; కాల = కాలము; దేశ = ప్రదేశములకు; ఉచిత = ఉచితమైన; బలవిత్తములుగాఁగబరఁగు - బల = బ్రాహ్మణ సేవకాది బలము; విత్తములున్ = ధనములు; కాగన్ = ఉండగ; పరగు = ప్రసిద్ధమగు; ధర్మములను - ధర్మములనున్ = ధర్మములను; బ్రహ్మార్పణబుద్ధినిఁజేసి - బ్రహ్మ = పరబ్రహ్మమునకు; అర్పణ = అర్పించెడి; బుద్ధినిన్ = భావము; చేసి = చేసికొని; కర్మాసక్తుఁడగుచు - కర్మ = వేదకర్మములుయందు; ఆసక్తుండు = ఆసక్తికలవాడు; అగుచున్ = అవుతూ; సమాహితుండు - సమాహితుండున్ = సిద్ధమైనవాడు; ప్రకృతికంటెనుదన్నుఁబరమైన - ప్రకృతి = ప్రకృతి; కంటెనున్ = కంటె; తన్నున్ = తనను; పరమైన = ఇతరమైనవాడు; యాత్మనుగర్మసంచయసాక్షిఁగాఁగ - ఆత్మనున్ = మనసునన్; కర్మ = కర్మల; సంచయ = సమూహమునకు; సాక్షి = సాక్షిమాత్రము; కాగన్ = అయినట్లు; బుద్ధినర్థిఁదలంచుచునాచరించుచునట్ల - బుద్ధిన్ = విచారించుతూ; అర్థిన్ = కోరి; తలంచుచున్ = భావించుతూ; ఆచరించుచున్ = ఆచరించుతూ; అట్ల = ఆ విధముగ; = మెఱసి = విలసిల్లుతూ; సామ్రాజ్యలక్ష్మీసమేత - సామ్రాజ్య = సామ్రాజ్యము అనెడి; లక్ష్మీ = సంపదలతో; సమేత = కూడిన.

4-639.1-| మందిరోద్యానవనభూములందు - మందిర = భవనములు; ఉద్యానవన = తోటలు; భూములు = పొలములు; అందున్ = అందు; రాజ్య = రాజ్యము యొక్క; గరిమ - గరిమన్ = గొప్పదనము; వర్తింపఁగానహంకారరహితుఁడగుచుఁదన - వర్తింపగా = వర్తిస్తుండగా; అహంకార = అహంకారము; రహితుండు = లేనివాడు; అగుచున్ = అవుతూ; తన = తన యొక్క; చిత్తముననింద్రియార్థములనుదగులకయ - చిత్తముననన్ = మనసున; ఇంద్రియార్థములనున్ = విషయములను; తగులకయ = సక్తుడుకాకుండగ; యుండె - ఉండెన్ = ఉండెను; సన్మహోదారుఁడగుచు - సత్ = సత్యమైన; మహా = గొప్ప; ఉదారుడు = ఉదారబుద్ధికలవాడు; అగుచున్ = అవుతూ.

4-640-| ఇట్లధ్యాత్మయోగనిష్ఠుండై - ఇట్లు = ఈ విధముగ; అధ్యాత్మ = తత్త్వ; యోగ = యోగమునందు; నిష్ఠుండు = నియమించుకొన్నవాడు; ఐ = అయ్యి; కర్మంబులనాచరించుచునర్చియను - కర్మంబులన్ = కర్మవిధులను; ఆచరించుచున్ = ఆచరించుతూ; అర్చి = అర్చి; అను = అనెడి; భార్య = భార్య; యందు - అందున్ = అందు; విజితాశ్వుండు = విజితాశ్వుడు {విజితాశ్వుడు - విజిత (జయించిన) అశ్వుడు (అశ్వముకలవాడు) }; ధూమ్రకేశుండు = ధూమ్రకేశుడు {ధూమ్రకేశుడు - ధూమ్ర (పొగవంటి) కేశుడు (శిరోజములు కలవాడు) }; హర్యశ్వుండు = హర్యశ్వుడు {హర్యశ్వుడు - హరి (పచ్చని) రంగుకల గుర్రము కలవాడు }; ద్రవిణుండు = ద్రవిణుడు {ద్రవిణుడు - బంగారము}; వృకుండుననునాత్మసములైన - వృకుండు = వృకుడు {వృకుడు - తోడేలు }; అను = అనెడి; ఆత్మ = తనకు; సములు = సమానమైనవారు; ఐన = అయిన; పుత్రులనేవురంగనియె - పుత్రులన్ = కొడుకులను; ఏవురన్ = ఐదుగురను (5); కనియెన్ = పుట్టించెను; అంత = అంత.

4-641-| జనవినుత - జన = ప్రజలచే; వినుత = స్తుతింపబడువాడ; భూమివలనను - భూమి = నేల; వలనను = నుండి; ధనముల - ధనములన్ = సంపదలను; మర్యాదఁగొనుచు - మర్యాదన్ = గౌరవమును; కొనుచున్ = తీసుకొనుచు; దాననిమిత్తంబునఁగ్రమ్మఱఁదానిచ్చుచు - దాన = దానము; నిమిత్తంబునన్ = పేరుతో; క్రమ్మఱన్ = మరల; తాన్ = తను; ఇచ్చుచున్ = ఇస్తూ; = దిననాయకుఁబోలి - దిననాయకున్ = సూర్యుని {దిననాయకుడు - దిన (పగలు)కి నాయకుడు, సూర్యుడు}; పోలి = వలె; వసుమతీపతి = రాజు {వసుమతీపతి - వసుమతి (భూమి)కి పతి , రాజు}; యొప్పెన్ - ఒప్పెన్ = చక్కగా యుండెను.

4-642-| అతండు = అతడు; మఱియునగ్ని - మఱియున్ = ఇంకను; అగ్ని = అగ్ని; చందంబునందేజోదుర్ధర్షుండును - చందంబునన్ = వలె; తేజః = తేజస్సుతో; దుర్ధర్షుండును = చూడరానివాడు; మహేంద్రుని = ఇంద్రుని; పగిది - పగిదిన్ = వలె; దుర్జయుండును = జయింపరానివాడు; ధరణికరణి - ధరణి = భూదేవి; కరణి = వలె; సతతక్షమాయుక్తుండును - సతత = ఎల్లప్పుడు; క్షమాయుక్తుండును = ఓర్పుకలవాడు; స్వర్గంబునుంబోలెనభీష్టదుండునుబర్జన్యునిభాతిఁగామిత - స్వర్గంబునున్ = స్వర్గమును; పోలెన్ = వలె; అభీష్టదుండును = కోరికలనుతీర్చువాడు; పర్జన్యుని = వానదేవుని; భాతిన్ = వలె; కామిత = కోరికలను; ప్రవర్షణుండును = చక్కగావర్షించువాడును; సముద్రురీతి - సముద్రున్ = సముద్రుని; రీతిన్ = వలె; గాంభీర్యయుక్తుండును = గాంభీర్యముకలవాడు; మేరువు = మేరుపర్వతము; పోలిక - పోలికన్ = వలె;

సత్త్వవంతుండును - సత్త్వవంతుడును = సత్త్వగుణముకలవాడు; ధర్మరాజుకైవడిననుశాసకుండును - ధర్మరాజు = ధర్మరాజు; కైవడిన్ = వలె; అనుశాసకుండును = పరిపాలించెడివాడు; మహేంద్రుని = మహేంద్రుని; విధంబుననైశ్వర్యవంతుండునుగుబేరుని - విధంబునన్ = వలె; ఐశ్వర్యవంతుండును = ఐశ్వర్యముకలవాడు; కుబేరుని = కుబేరుని; మాడ్కి - మాడ్కిన్ = వలె; ధనవంతుండును = ధనముకలవాడు; వరుణునిసరణి - వరుణుని = వరుణుని; సరణిన్ = వలె; గుప్తార్థుండును = దాచినసొమ్ముకలవాడు; సర్వాత్మకుండగు - సర్వాత్మకుండు = అన్నిటిలోను యుండెడివాడు; అగు = అయిన; వాయువు = వాయుదేవుని; చెలువున = వలె; బలౌజస్తేజోయుక్తుండును - బల = బలము, శక్తి; తేజోయుక్తుండు = వేగములుకలవాడు; రుద్రుని = శివుని; పగిదినసహ్యతేజుండునుగందర్పుని - పగిదిన్ = వలె; అసహ్య = సహింపరాని; తేజుండును = తేజస్సుకలవాడు; కందర్పుని = మన్మథుని; యనువున - అనువునన్ = వలె; సౌందర్యవంతుండును = అందముకలవాడును; మృగరాజునోజనధిక - మృగరాజు = సింహము {మృగరాజు - మృగములందు రాజువంటిది, సింహము}; ఓజన్ = వలె; అధిక = అధికమైన; శౌర్యోపేతుండును = శౌర్యముకలవాడు; మనువుననువున - మనువున్ = మనువు; అనువునన్ = వలె; వాత్సల్యయుక్తుండునునజుని - వాత్సల్యయుక్తుండును = కూర్మికలవాడును; అజుని = బ్రహ్మదేవుని; చందంబునంబ్రభుత్వసమేతుండును - చందంబునన్ = వలె; ప్రభుత్వసమేతండును = ప్రభుత్వముకలవాడు; బృహస్పతిగరిమ - బృహస్పతి = బృహస్పతి; గరిమన్ = వలె; బ్రహ్మవాదియు - బ్రహ్మవాదియున్ = వేదముచదువువాడు; సర్వేశ్వరునిజాడ - సర్వేశ్వరుని = విష్ణుని; జాడన్ = వలె; జితేంద్రియుండునునై - జితేంద్రియుడును = ఇంద్రియములను జయించినవాడు; విష్వక్సేను నానువర్తనులైన - విష్వక్సేనున్ = విష్వక్సేనుని {విష్వక్సేనుడు - విష్ణుమూర్తి యొక్క సేనానాయకుడు }; అనువర్తులున్ = అనుసరించువారు; ఐన = అయిన; గో = గోవులు; గురు = పెద్దలు; విప్రజనంబులందు - విప్ర = విప్రులైన; జనంబుల్ = వారి; అందున్ = ఎడల; భక్తిగలిగి - భక్తిన్ = భక్తి; కలిగి = ఉండి; లజ్జావినయశీలంబులందును బరోపకారంబునందును - లజ్జ = సిగ్గు; వినయ = వినయము; శీలంబుల్ = సత్ప్రవర్తనల; అందును = లోను; పరోపకారంబున్ = ఇతరులకుఉపకారముచేయుట; అందును = లోను; నిరుపముండై - నిరుపముండున్ = సాటిలేనివాడు; ఐ = అయ్యి; యివ్విధంబున - ఇవ్విధంబునన్ = ఈ విధమున ; సర్వలోకపాలక - సర్వ = సకల; లోక = లోకములను; పాలక = పరిపాలించుట; పృథగ్విధగుణంబులనన్నింటినిందానొక్కరుండ - పృథక్ = మొదలగు; విధ = విధములైన; గుణంబులన్ = గుణములను; అన్నింటిని = అన్నిటిని; తాన్ = తన; ఒక్కరుండ = ఒకడే; ధరియించి = ధరించి.

4-643-| అనఘాత్మక = పుణ్యాత్మ; లోకత్రయమున - లోకత్రయమునన్ = ముల్లోకములలోను; సజ్జనకర్ణరంధ్రముల - సత్ = మంచి; జన = వారి; కర్ణరంధ్రములన్ = చెవుల రంధ్రములద్వారా; వినఁబడునా - వినబడు = వినబడెడి; ఆ = ఆ; వినుతయశోమహనీయుఁడు - వినత = స్తుతింపబడిన; యశః = కీర్తిగల; మహనీయుడు = గొప్పవాడు; జనవినుతుండైన - జన = ప్రజలచే; వినుతుండున్ = స్తుతింపబడినవాడు; ఐన = అయిన; రామచంద్రుని = శ్రీరాముని; మాడ్కిన్ = వలె.

4-644-| **సరసవచోర్థసత్పురుషసంఘసమంచిత** - సరస = రసవంతమైన; వచస్ = మాటల; అర్థ = అర్థముకలిగి; సత్పురుష = మంచివారి; సంఘ = సమూహముతో; సమంచిత = ఒప్పుతున్న; గీయమాన = పాడబడుతున్; సుస్థిర = మంచిగానిలబడిన; **వరకీర్తిపూరము** - వర = ఉత్తమమైన; కీర్తి = కీర్తి; పూరమున్ = ప్రవాహము; **సుధీజనకర్ణములందు** - సుధీజన = మంచివారి; కర్ణముల్ = చెవుల; అందున్ = లో; నించి = నింపి; **తా** - తాన్ = తను; **నిరుపమసౌమ్యభాషణమనీషలచేతఁబ్రజానురక్తుఁడై** - నిరుపమ = సాటిలేని; సౌమ్య = మెత్తని; భాషణ = మాట్లాడెడి; మనీషల్ = నేర్పుల; చేతన్ = వలన; ప్రజా = లోకులకు; అనురక్తుడు = ప్రీతికలవాడు; ఐ = అయ్యి; **ధరణిని** - ధరణిన్ = భూమిని; **రాజనామమునఁదాఁదగు** - రాజ = రాజు అనెడి; నామమున్ = పేరు ప్రకారము; తాన్ = తాను; తగు = తగును; రెండవ = రెండవ (2); **చంద్రుఁడో** - చంద్రుడో = చంద్రుడేమో; **యనన్** - అనన్ = అనగా.

4-645-| **మఱియునమ్మహాత్ముండు** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; మహాత్ముండు = గొప్పవాడు; విజ్ఞానియు = మిక్కిలి జ్ఞానముకలవాడు; **వర్ధితాశేషస్వానుసర్గుండునుబ్రజాపాలకుండును** - వర్ధిత = వృద్ధిచెందిన; అశేష = సమస్తమును; స్వ = తనే; అనుసర్గుండును = చేసినవాడును; ప్రజా = ప్రజలను; పాలకుండును = పరిపాలించెడివాడు; **స్థావరజంగమవృత్తిదాయకుండును** - స్థావర = నిలకడగనొకచోట చేసెడి; జంగమ = తిరుగుట అవసరమైనట్టి; వృత్తిన్ = జీవనోపాధులను; దాయకుండు = ఇచ్చువాడు; సత్పురుష = మంచివారి; **ధర్మవర్తనుండును** - ధర్మ = ధర్మమును; వర్తనుండు = ప్రవర్తించువాడు; **నిష్పాదితేశ్వరాదేశకుండునునైన** - నిష్పాదిత = విశిష్టముగనిర్వహింపబడిన; ఈశ్వర = భగవంతుని; ఆదేశకుండునున్ = ఆజ్ఞలుకలవాడు; ఐన = అయిన; **పృథుండొక్కనాఁడుదన** - పృథుండు = పృథుచక్రవర్తి; ఒక్క = ఒక; నాడు = దినమున; తన = తన యొక్క; **వార్ధకంబునీక్షించి** - వార్ధక్యంబున్ = ముసలితనమును; ఈక్షించి = చూసి; **నిజాత్మజనాత్మజులయందు** - నిజ = తన; ఆత్మజన్ = ఆలోచనను; ఆత్మజుల్ = పుత్రుల; అందున్ = అందు; నిలిపి = తెలిపి; ప్రజలు = లోకులు; **చింతాతురచిత్తులగుచుండ** - చింత = దుఃఖముచే; ఆతుర = ఆతృతపడుతున్; చిత్తులు = మనసులు కలవారు; అగుచుండన్ = అగుతుండగా; **నిజభార్యాసమేతుండై** - నిజ = తన; భార్యా = భార్యతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **యప్రతిహతనియమంబున** - అప్రతిహత = ఎదురులేని; నియమంబునన్ = నియమములతో; **వైఖానససమ్మతంబైన** - వైఖానస = వైఖానసులకు {వైఖానసులు - అడవిలో దుంపలుతిను నిష్ఠకలవారు}; సమ్మతంబున్ = అంగీకారయోగ్యమైనది; ఐన = అయిన; **యుగ్రతపంబునందుఁబూర్వంబున** - ఉగ్ర = భయంకరమైన; తపంబున్ = తపస్సుచేయుట; అందున్ = అందు; పూర్వంబునన్ = ఇంతకుముందు; **దిగ్విజయప్రవృత్తుండగు** - దిగ్విజయ = దిగ్విజయముచేసెడి; ప్రవృత్తుండు = నడవడికకలవాడు; అగు = అయిన; **చందంబునంబ్రవృత్తుండై** - చందంబునన్ = విధమగు; ప్రవృత్తుండు = నడవడికకలవాడు; ఐ = అయ్యి; **తపోవనంబునకుంజని** - తపోవనంబున్ = తపస్సుకైనయడవి; కున్ = కి; చని = వెళ్ళి; **యందు** - అందున్ = అక్కడ.

4-646-| **కందమూలఫలాశియై** - కందమూల = కందదుంపలు; ఫల = పండ్లు; ఆశి = ఆహారముగకలవాడు; ఐ = అయ్యి; **బహుకాలముగ్రతపఃపరిస్పందుఁడై** - బహు = చిర; కాలమున్ = కాలము; ఉగ్ర = భయంకరమైన; తపః = తపస్సును;

పరిస్పందుడు = నిర్మించుకొన్నవాడు; ఐ = అయ్యి; యటమీఁదటందృణపర్ణభక్షణ - అటమీదటన్ = ఆపైన; తృణ = గడ్డిపరకలు; పర్ణ = ఆకులు; భక్షణ = తినుట; చేసి = చేసి; యా - ఆ = ఆ; చందమేది - చందమున్ = విధమును; ఏది = వదిలివేసి; జలాశియై - జల = నీటిని; ఆశి = తినువాడు; ఐ = అయ్యి; నృపసత్తముండది - నృప = రాజులలో; సత్తముండు = శక్తికలవాడు; అది = దానిని; మాని = మానివేసి; తా - తాన్ = అతను; మందగంధవహాశి - మంద = మెల్లని; గంధవహా = గాలిని {గంధవాహుడు - వాసనలను మోసుకుపోయెడివాడు, వాయువు}; ఆశి = భుజించువాడు; యయ్యెఁగ్రమంబునన్ - అయ్యెన్ = అయ్యెను; క్రమంబునన్ = క్రమముగా; దృఢచిత్తుఁడై - దృఢ = గట్టి; చిత్తుండు = నిర్ణయముకలవాడు; ఐ = అయ్యి.

4-647-| ఇట్లు = ఈ విధముగా; వర్తించుచు = ప్రవర్తించుతూ.

4-648-| మెండుగా - మెండుగ = మిక్కిలి; మిటమిటమండు - మిటమిట = మిటమిటమని; మండు = మండెడి; వేసవియందుఁదప్త - వేసవి = వేసంకాలము; అందున్ = లో; తప్త = మండుతున్న; పంచాగ్ని = పంచాగ్నుల {పంచాగ్నులు - 1దక్షిణాగ్ని కామాగ్ని వెన్నెముక దిగువ భాగమునకు (దక్షిణము)నకు చెందినది 2గార్హపత్యము ఆకలి ఉదరస్థానమైనది 3ఆహవనీయము జ్ఞానాగ్ని తలలోనుండును 4సభ్యము ప్రాణాగ్ని వక్షముననుండును 5అవసథ్యము ఆత్మాగ్ని ప్రకృతి నుండి తనను వేరుగ గుర్తింపజేయునది}; మధ్యమున - మధ్యమునన్ = మధ్యన; నిలిచి = నిలబడి; మానక - మానకన్ = వదలక; జడిగొన్న = జడివాన పడుతున్న; వానకాలంబునఁబైఁగోకవేయక - వానకాలంబునన్ = వానాకాలామునందు; పైగోక = పైపంచ; వేయక = ధరించకుండ; బయటనిలిచి - బయటన్ = బయలుప్రదేశమున; నిలిచి = నిలబడి; జనులు = లోకులు; హూహూయను = హూహూ అనుచువణకెడి; చలివేళఁగుత్తుకబంటి - చలివేళన్ = చలికాలములో; కుత్తుకబంటి = గొంతులోతు; తోయములలోపల - తోయముల = నీటి; లోపల = లోపల; వసించి = ఉండి; శిశిరంబు - శిశిరంబున్ = ఆకురాలుకాలము; చాల = మిక్కిలి; నల్దిశలఁబర్వినవేళ - నల్దిశలన్ = నాలుగుదిక్కుల; పర్విన = వ్యాపించిన; వేళ = సమయములో; వెలయ - వెలయన్ = ప్రసిద్ధముగ; భూశయనుఁడై - భూశయనుండు = నేలపైపండుకొనినవాడు; ఐ = అయ్యి; విశ్రమించి = నిద్రించి.

4-648.1-| మహితనియతిఁదితిక్షా - మహిత = గొప్ప; నియతిన్ = నియమములతో; తితిక్షా = ఓర్పు; సమన్వితుండు = కలవాడు; నియత = నియమింపబడిన; పరిభాషణుఁడు - పరిభాషణుండున్ = సంభాషణుండు; జితానిలుఁడు - జిత = జయించిన; అనిలుడున్ = (ప్రాణ) వాయువులు కలవాడు; దాంతుఁడిద్ధమతి - దాంతుడున్ = ఇంద్రియనిగ్రహముకలవాడు; ఇద్ధ = ప్రశస్తమైన; మతి = మనసుకలవాడు; యీశ్వరార్పిత - ఈశ్వర = భగవంతునికి; అర్పిత = అర్పించబడిన; బుద్ధి = బుద్ధికలవాడు; యనఘుఁ - అనఘుడు = పుణ్యుడు; డూర్ధ్వరేతస్కుఁడునునై - ఊర్ధ్వరేతస్కుడు = బ్రహ్మచర్యమునున్నవాడు {ఊర్ధ్వరేతస్కుడు - పైకిప్రసరించినరేతస్సుకలవాడు, బ్రహ్మచర్యమునున్నవాడు}; ఐ = అయ్యి; క్రమోచితముగ - క్రమ = క్రమముగా; ఉచితముగ = తగినట్లు.

4-649-| **అతిఘోరంబయినతపంబాచరించె** - అతి = మిక్కలి; ఘోరంబున్ = ఘోరము; అయిన = అయినట్టి; తపంబున్ = తపస్సును; ఆచరించెన్ = చేసెను; **ఇవ్విదంబునంగ్రమానుసిద్ధంబయిన** - ఇవ్విధంబునన్ = ఈ విధముగా ; క్రమ = క్రమబద్ధముగ; అను = అనుసరింపబడుటచేత; సిద్ధంబున్ = సిద్ధించినది; అయిన = అయిన; **తపంబున** - తపంబునన్ = తపస్సులో; **విధ్వస్తాశేషకర్మమలాశయుండునుబ్రాణాయామంబులచే** - విద్వస్త = నాశనమైనట్టి; అశేష = సమస్తమైన; కర్మ = కర్మముల; మల = దోషములు; ఆశయుండును = కలవాడు; ప్రాణాయామంబుల = ప్రాణాయామములు; చేన్ = చేత; **జితారిషడ్వర్గుండును** - జిత = జయించిన; అరిషడ్వర్గుండును = అరిషడ్వర్గములుకలవాడు {అరిషడ్వర్గములు - 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములు అనెడి శత్రువులు ఆరు గుంపులు}; **ఛిన్నబంధనుండునునైబురుషశ్రేష్ఠుండైన** - ఛిన్న = తెగగొట్టబడిన; బంధనుండును = సంసారబంధాలు కలవాడు; ఐ = అయ్యి; పురుష = పురుషులలో; శ్రేష్ఠుండు = ఉత్తముడు; ఐన = అయిన; పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; **భగవంతుండైన** - భగవంతుండు = మహామహిమాన్వితుండు; ఐన = అయిన; **సనత్కుమారుండెఱింగించినయోగమార్గంబున** - సనత్కుమారుండు = సనత్కుమారుండు; ఎఱింగించిన = తెలిపిన; యోగమార్గంబునన్ = యొగవిద్యాపద్ధతిలో; **సర్వేశ్వరభజనంబుగావించెనిట్లు** - సర్వేశ్వర = నారాయణుని; భజనంబున్ = పూజించుట; కావించెన్ = చేసెను; ఇట్లు = ఈ విధముగా; **భగవద్ధర్మపరుండు** - భగవత్ = నారాయణుని; ధర్మ = భక్తి; పరుండునున్ = నిష్టకలవాడు; **సాధువర్తనుండునుశ్రద్ధాసమన్వితుండునునైనపృథునకు** - సాధు = మంచి, సాధువులవంటి; వర్తనుండును = నడవడికకలవాడు; శ్రద్ధా = శ్రద్ధతో; సమన్వితుండును = కూడినవాడు; ఐన = అయిన; పృథున్ = పృథుచక్రవర్తి; కున్ = కి; **నారాయణునందు** - నారాయణున్ = నారాయణుని; అందున్ = ఎడల; **భక్తియనన్యవిషయంబై** - భక్తిన్ = భక్తి; అనన్య = ఇతరములేని; విషయంబున్ = విషయము; ఐ = అయ్యి; **ప్రవృద్ధంబయ్యెనివ్విధంబున** - ప్రవృద్ధంబున్ = వృద్ధిచెందినది; అయ్యెన్ = అయ్యెను; ఇవ్విధంబునన్ = ఈ విధముగా.

4-650-| **నరలోకోత్తర** - నరలోక = మానవులందరిలోకి; ఉత్తర = గొప్పవాడా; **భగవత్పరిచర్యారాధనమునం బరిశుద్ధాంతఃకరణుండగునా** - భగవత్ = నారాయణుని; పరిచర్యా = సేవిండెడి; ఆరాధనన్ = పూజించుట వలన; పరిశుద్ధ = పరిశుద్ధమైన; అంతఃకరణుండు = ఆత్మకలవాడు; అగు = అయిన; ఆ = ఆ; = **పృథునకు** - పృథున్ = పృథుచక్రవర్తి; కున్ = కి; **సరసిరుహోదరుకథానుసంస్మరణమునన్** - సరసిహోదరున్ = నారాయణుని; కథా = కథలను; అనుసంస్మరణమునన్ = ధ్యానించుటచేత.

4-651-| **పరిపూర్ణంబగు** - పరిపూర్ణంబు = పరిపూర్ణము; అగు = ఐన; **భక్తినిగరమనిశము** - భక్తిని = భక్తిని; కరము = మిక్కిలి; అనిశమున్ = ఎల్లప్పుడు; **సంశయాత్మకంబై** - సంశయ = అనుమానాస్పద; ఆత్మకంబు = దృక్పదము కలవారు; ఐ = అయ్యి; చాలన్ = మిక్కిలి; వఱలిన = ప్రవర్తిల్లిన; **హృదయగ్రంథిని** - హృదయ = హృదయమునందలి; గ్రంథిని = ముడిని; నిరసించు = తిరస్కరించెడి, విడిచెడి; **విరక్తియుత** - విరక్తి = వైరాగ్యముతో; యుత = కూడిన; మనీష = ప్రజ్ఞ, నేర్పు; జనించెన్ = పుట్టినది.

4-652-| **దానంజేసి** - దానన్ = దాని; చేసి = వలన; **యతండు** - అతండు = అతడు; **సంఛిన్నదేహాత్మజ్ఞానుండునధిగతాత్మస్వరూపుండునునై** - సంఛిన్న = పూర్తిగాతెగగొట్టబడిన; దేహాత్మ = దేహమే ఆత్మ అనెడి; జ్ఞానుండున్ = జ్ఞానము కలవాడు; అధిగత = తెలిసికొనబడిన; ఆత్మ = ఆత్మ (తన) యొక్క; స్వరూపుండున్ = స్వరూపముకలవాడు; ఐ = అయ్యి; **గదాగ్రజుండయిన** - గదా = బలరాముడు {గదా - గదను ధరించినవాడు, బలరాముడు}; అగ్రజుండు = అన్నగారు; అయిన = అయిన; **శ్రీకృష్ణునికథాసక్తినొంది** - శ్రీకృష్ణుని = శ్రీకృష్ణుని; కథా = కథలయందు; ఆసక్తిన్ = అనురక్తిని; ఒంది = పొంది; **సమస్తయోగ** - సమస్త = సమస్తమైన; యోగ = యోగమువలన కలిగెడి; **సిద్ధులందు** - సిద్ధులు = సిద్ధించెడివాని; అందున్ = ఎడల; **నిస్పృహుండగుటను** - నిస్పృహుండు = నిరాసక్తుడు; అగుటనున్ = అగుటచేత; **హృదయగ్రంథి** - హృదయ = హృదయమునందలి; గ్రంథి = ముడి; **విచ్ఛేదకంబయిన** - విచ్ఛేదకంబున్ = పూర్తిగాతెగగొట్టబడినది; అయినన్ = అయిన; జ్ఞానయోగంబును = జ్ఞానయోగమును; విడిచి = విడిచిపెట్టి; **యాత్మయందునాత్మయోగంబుఁగావించి** - ఆత్మ = ఆత్మను; ఆత్మ = ఆత్మయందు; యోగంబున్ = కలిసినదిగా; కావించి = చేసి; **బ్రహ్మభూతుండయి** - బ్రహ్మభూతుండు = తానేబ్రహ్మయైనవాడు; అయి = అయ్యి; **నిజకళేబరంబు** - నిజ = తన; కళేబరంబున్ = కళేబరమును {కళేబరము - ప్రాణము మినహా శరీరము}; **విడువ** - విడువన్ = విడుచుటకు; నిశ్చయించి = నిశ్చయించుకొని.

4-653-| కోరి = పూని; **మడమలచే** - మడమల = కాలిమడమల; చేన్ = చేత; **గుదపీడనము** - గుద = గుదస్థానమును; పీడనము = ఒత్తుట; చేసి = చేసి; పూని = సిద్ధించిన; **యుక్తాసనాసీనుఁడగుచుఁదనరు** - యుక్త = ఉచిత; ఆసన = యోగాసనమున; ఆసీనుడు = కూరచున్నవాడు; అగుచున్ = అగుచు; తనరున్ = అతిశయించెడి; **మూలాధారముననుండి** - మూలాధార = మూలాధారచక్రము; నుండి = నుండి; **వాయువునొయ్యననెగయించి** - వాయువున్ = వాయువును; ఒయ్యనన్ = శ్రీఘ్రమే; ఎగయించి = పైకి నెట్టి; **యొనర** - ఒనరన్ = చక్కగా; **నాభి** - నాభిన్ = నాభిని; **కలితంబుగావించి** - కలితంబున్ = కలిసినదిగా; కావించి = చేసి; క్రమమున = క్రమముగా; **హృద్వక్షకంఠశిరఃకోష్ఠకములఁజేర్చి** - హృత్ = హృదయము (గుండెకాయ); వక్ష = వక్షస్థలము; కంఠ = కంఠము; శిరః = శిరస్సు; కోష్టకములన్ = కపాలములకు; చేర్చి = చేర్చి; = కైకొని = పూని; **మూర్ధభాగమునకునెగయించి** - మూర్ధ = మాడు; భాగమున్ = భాగమున; కున్ = కు; ఎగయించి = ఎక్కించి; ప్రాణముల్ = ప్రాణములను; విడిచి = విడిచి; **యా** - ఆ = ఆ; **పవనుఁబవనునందునాకాశమాకాశమందుఁదేజమందుఁదేజంబునుదకంబునందునుదకమర్థిఁగాయంబు** - పవనున్ = ప్రాణవాయువును; పవనున్ = వాయువు; అందున్ = అందు; ఆకాశమున్ = ఆకాశమును; ఆకాశము = ఆకాశము; అందున్ = అందు; తేజము = తేజము; అందున్ = అందు; తేజంబున్ = తేజమును; ఉదకంబున్ = నీటి; అందున్ = అందు; ఉదకమున్ = నీటిని; అర్థిన్ = కోరి; కాయంబున్ = శరీరమును.

4-653.1-| మేదిని = భూమి; **యందుఁగలిపెఁబూని** - అందున్ = అందు; కలిపెన్ = కలిపెను; పూని = ధరించి; **వాని** - వానిన్ = వాటిని; **యథోచితస్థానములుగ** - యథా = ఆయా; ఉచిత = తగిన; స్థానములుగా = తావులుగా.

4-654-| **మఱియు** - మఱియున్ = ఇంకను; **భూమినుదకంబునందునునుదకంబునుదేజమందుఁదేజంబును** - భూమిన్ = భూమిని; ఉదకంబున్ = నీటి; అందున్ = లోను; ఉదకంబునున్ = నీటిని; తేజము = తేజము; అందున్ = లోను; తేజంబున్ = తేజమును; **వాయువున** - వాయువునన్ = గాలిలోను; **వాయువునాకాశంబునందునాకాశంబును** - వాయువున్ = గాలిని; ఆకాశంబున్ = ఆకాశము; అందున్ = లోను; ఆకాశంబునున్ = ఆకాశమును; **మనంబున** - మనంబునన్ = మనసునందు; **మనంబునింద్రియంబులనింద్రియంబుల** - మనంబున్ = మనసును; ఇంద్రియంబులన్ = ఇంద్రియములందు; ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; **తన్మాత్రలఁదన్మాత్రల** - తన్మాత్రలన్ = తన్మాత్రలలోను; తన్మాత్రలన్ = తన్మాత్రలను; **భూతాదియైన** - భూత = భూతములలో {భూతములు - 1అహంకారము 2మహత్తు మరియు పంచభూతములు(5)}; ఆది = మొదటిది; ఐన = అయిన; **యహంకారంబునందునహంకారంబు** - అహంకారంబున్ = అహంకారము; అందున్ = అందును; అహంకారంబున్ = అహంకారమును; **మహత్తత్త్వంబునందునుగూర్చి** - మహత్తత్త్వంబున్ = మహత్తత్త్వము; అందున్ = లోను; కూర్చి = కలిపి; **యట్టి** - అట్టి = అటువంటి; **సర్వకార్యహేతుభూతంబైన** - సర్వ = సకల; కార్య = కార్యములకు; హేతుభూతంబున్ = కారణమైనది; ఐన = అయిన; **మహత్తత్త్వంబును** - మహత్తత్త్వంబున్ = మహత్తత్త్వమును; **జీవోపాధిభూతంబయిన** - జీవ = జీవమునకు; ఉపాధిభూతంబున్ = ఆధారమైనది; అయిన = అయిన; **ప్రకృతియందుఁగలిపి** - ప్రకృతి = ప్రకృతి; అందున్ = లో; కలిపి = కలిపి; **జీవభూతుండయిన** - జీవభూతుండున్ = జీవుడుయైపోయినవాడు; అయిన = అయిన; పృథుండు = పృథువు; **జ్ఞానవైరాగ్యంబులచేత** - జ్ఞాన = జ్ఞానము; వైరాగ్యంబుల్ = వైరాగ్యముల; చేతన్ = వలన; **బ్రహ్మనిష్ఠుండై** - బ్రహ్మ = పరబ్రహ్మముయందు; నిష్ఠుండు = స్థితుండు; ఐ = అయ్యి; **మాయోపాధింబాసి** - మాయోపాధిన్ = మాయకునాధారములను (బంధనములను); పాసి = విడిచిపెట్టి; **ముక్తుండయ్యె** - ముక్తుండు = ముక్తిని పొందినవాడు; అయ్యెన్ = అయ్యెను; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-655-| **అంతనా** - అంతన్ = అంతట; ఆ = ఆ; **పృథుని** - పృథునిన్ = పృథువు యొక్క; భార్యామణి = రత్నమువంటి భార్య; **యగునర్చి** - అగు = అయిన; అర్చి = అర్చి; **పుడమిపై** - పుడమి = భూమి; పైన్ = మీద; **వడినడుగిడినఁగందు** - వడిన్ = వేగముగ; అడుగిడినన్ = అడుగులేస్తే; కందు = కందిపోయే; **సుకుమారపాదాబ్జ** - సుకుమార = సుకుమారమైన; పాద = పాదములు అనెడి; అబ్జన్ = పద్మములు కలామెను; **సుందరీరత్నంబునతులపతివ్రత** - సుందరీ = సుందరిలయందు; రత్నంబున్ = రత్నమువంటిది; అతుల = సాటిలేని; పతివ్రత = పతివ్రత; **యగుటఁజేసి** - అగుటన్ = అగుట; చేసి = వలన; **యాత్మేశకృత** - ఆత్మ = తన; ఈశ = భర్త; కృత = చేయబడిన; **సువ్రతాచరణంబును** - సు = చక్కటి; వ్రత = దీక్షల; ఆచరణంబునున్ = ఆచరించుట; **సుమహితభక్తి** - సు = మంచి; మహిత = గొప్ప; భక్తిన్ = భక్తి; **శుశ్రూషణమునునార్షేయమగు** - శుశ్రూషణమును = పరిచర్యలు; ఆర్షేయము = ఋషులమార్గము; అగు = వంటి; **దేహయాత్రయునను** - దేహయాత్రయున్ = జీవనశైలి; అను = అనెడి; వీని = వీటి; **చేత** - చేతన్ = వలన; **మిక్కిలిఁగృశీభూతదేహ** - మిక్కిలిన్ = మిక్కిలిగా; కృశీభూత = చిక్కిపోయిన; దేహ = శరీరముకలది.

4-655.1-| **యయ్యుఁబ్రియనాథకృతకరుణావలోక** - అయ్యున్ = అయినప్పటికిని; ప్రియ = కూర్మికలు; నాథ = భర్తచే; కృత = చేయబడిన; కరుణ = దయతో; అవలోక = చూచుట; **కరతలస్పర్శనాది** - కరతల = అరచేత; స్పర్శ = తాకుట; ఆది = మొదలగు; **సత్కారములనునబల** - సత్కారములను = గౌరవములవలన; అబల = స్త్రీ {అబల - బలము లేనిది, స్త్రీ}; **సుఖవృత్తిఁజెంది** - సుఖ = సుఖముగనున్న; వృత్తిన్ = భావమును; చెంది = చెంది; **యయ్యడవులందుఁగృశత** - ఆ = ఆ; అడవుల్ = అడవుల; అందున్ = లో; కృశతన్ = చిక్కిపోవుటను; **మదిఁదోఁపకుండఁజరించునపుడు** - మదిన్ = మనసులో; తోపకుండన్ = తలచుకొనకుండగ; చరించున్ = తిరుగును; అపుడున్ = అప్పుడు.

4-656-| **తనమనముననే** - తన = తన యొక్క; మనమునన్ = మనసులో; ఏ = ఏ; **దుఃఖముననయంబునెఱుంగనట్టి** - దుఃఖమున్ = దుఃఖమును; అనయంబున్ = ఎప్పుడును; ఎఱుంగన్ = తెలియని; అట్టి = అటువంటి; **యర్చి** - అర్చి = అర్చి; **నిజాధీశుని** - నిజ = తన; అధీశునిన్ = భర్తయొక్క; = **ప్రాణరహితదేహముగనుఁగొని** - ప్రాణ = ప్రాణములు; రహిత = లేని; దేహమున్ = కళేబరమును; కనుగొని = పొడగని; విలపించి = పెద్దగా ఏడ్చి; **విగతకౌతుక** - విగత = విడిచిన; కౌతుక = కూతూహలములకలది; **యగుచున్** - అగుచున్ = అవుతూ.

4-657-| **మానితమందరసాను** - మానిత = మన్నింపదగిన; మందర = మందరపర్వత; సాను = కొండచరియ; **ప్రదేశంబునందుఁజితారోపమర్థిఁజేసి** - ప్రదేశంబున్ = ప్రదేశము; అందున్ = లో; చితిన్ = చితిని; ఆరోపమున్ = నిర్మించి; అర్థిన్ = కోరి; చేసి = చేసి; = **లలితమహానదీసలిలసుస్నాతయై** - లలిత = చక్కటి; మహా = పెద్ద; నదీ = నదియొక్క; సలిలన్ = నీటిలో; సు = చక్కగా; స్నాత = స్నానముచేసినది; ఐ = అయ్యి; **కలితమహోదారకర్ముఁడయిన** - కలిత = చేసిన; మహా = గొప్ప; ఉదార = విస్తృతమైన; కర్ముడు = వేదకర్మలు చేసినవాడు; అయిన = అయిన; **నాథునకుదకదానక్రియల్** - నాథున్ = భర్త; కున్ = కి; ఉదకదాన = తర్పణ; క్రియల్ = క్రియలు; **గావించి** - కావించి = ఆచరించి; **యతిభక్తి** - అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; **సురలకు** - సురల్ = దేవతల; కున్ = కి; **నతులొనర్చి** - నతులు = స్తోత్రములు; ఒనర్చి = చేసి; **వహ్నికి** - వహ్ని = అగ్ని; కిన్ = కి; ముమ్మాటు = మూడు (3) మార్లు; వలగొని = ప్రదక్షిణచేసి; **పతిపాదకమలయుగంబుఁజిత్తమున** - పతి = భర్తయొక్క; పాద = పాదములు అనెడి; కమల = పద్మముల; యుగమున్ = జంటను; చిత్తమునన్ = మనసులో; నిలిపి = నిలిపికొని.

4-657.1-| **వీరవరుఁడైన** - వీర = వీరులలో; వరుడున్ = ఉత్తముడు; ఐన = అయిన; **పృథుపృథివీతలేశునందు ననుగమనము** - పృథు = పృథువు అనెడి; పృథివీతలేశు = రాజు {పృథివీతలేశుడు - పృథివీతలము (భూమి)కి ఈశుడు, రాజు}; అందున్ = తోటి; అనుగమనంబున్ = సహగమనము; **చేయునట్టి** - చేయున్ = చేసెడి; అట్టి = అటువంటి; సాధ్వి = స్త్రీ {సాధ్వి - సాధుస్వభావము కలామె, స్త్రీ}; **నర్చిఁగనుఁగొని** - అర్చిన్ = అర్చిని; కనుగొని = చూసి; **దేవాంగనాళి** - దేవ = దేవతా; అంగన = స్త్రీల; ఆళి = సమూహము; **యప్పుడాత్మనాథులఁగూడి** - అప్పుడు = అప్పుడు; ఆత్మ = తమ; నాథులన్ = భర్తలను; కూడి = కలిసియుండి; **నెయ్యంబుతోడ** - నెయ్యంబున్ = కూర్మి; తోడన్ = తోటి.

4-658-| **పరమోత్కంఠనునమ్మందరగిరి** - పరమ = అత్యధికమైన; ఉత్కంఠను = ఉత్సుకతతో; ఆ = ఆ; మందరగిరి = మందరపర్వతము యొక్క; **సానుప్రదేశతలమున** - సాను = కొండచరియల; ప్రదేశతలంబునన్ = ప్రదేశమునందలితలములందు; **వరుసంగురియించిరి** - వరుసన్ = వరుసగా; కురియించిరి = కురిపించిరి; **నవసురభిత** - నవ = సరికొత్త; సురభిత = సువాసనలుకలిగిన; **వరమందారప్రసూనవర్షములంతన్** - వర = మంచి; మందార = మందార; ప్రసూన = పువ్వుల; వర్షములు = వర్షములు; అంతన్ = అంతట.

4-659-| తరమిడి = వెంటవెంటనే; **యచ్చరలాడిరి** - అచ్చరలు = అప్సరసలు; ఆడిరి = నాట్యములాడిరి; మొరయించిరి = మోయించిరి; **శంఖతూర్యములు** - శంఖ = శంఖములు; తూర్యములున్ = మంగళవాద్యములను; దివిజులు = దేవతలు; పాడిరి = గీతములుపాడిరి; కిన్నరజనులు = కిన్నరులు; **పరస్పరనుతులొనరించిరా** - పరస్పర = ఒకరినొకరు; నుతులు = స్తోత్రములు; ఒనర్చిరి = చేసుకొనిరి; ఆ = ఆ; **సుపర్వాంగనలున్** - సుపర్వ = దేవతా; అంగనలున్ = స్త్రీలు {అంగన - అంగములు (అవయవములు) చక్కగనున్నామె}.

4-660-| **మఱియునిట్లనిరి** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

4-661-| **చర్చింపనిట్టి** - చర్చింపన్ = చర్చించిచూసినచో; ఇట్టి = ఇటువంటి; **యాశ్చర్యమెందేనియుఁగనుఁగొంటిరే** - ఆశ్చర్యము = విచిత్రము; ఎందేనియున్ = ఎక్కడయినను; కనుగొంటిరే = చూసేరా; **యర్చి** - అర్చి = అర్చి; **యను** - అను = అనెడి; లతాంగి = స్త్రీ {లతాంగి - లతవలె సన్నని అంగి (దేహము కలామె) }; **ధన్యాత్ముఁరాలుగదా** - ధన్యాత్మురాలు = సార్థకమైనామె; కదా = కదా; తన = తన యొక్క; **విభుతోఁగూడి** - విభున్ = భర్త; తోన్ = తోటి; కూడి = కలిసి; **యిందిరారమణి** - ఇందిరారమణి = లక్ష్మీదేవి; **యజ్ఞేశుఁగూడి** - యజ్ఞేశున్ = విష్ణుమూర్తిని; కూడి = కలసి; **వెనుచనుకైవడిననుగమనము** - వెను = వెనకనే; చను = వెళ్ళెడి; కైవడి = విధముగ; అనుగమనము = సహగమనము; **చేసెనియ్యమ** - చేసెన్ = చేసెను; ఈ = ఈ; అమ = అమ్మ; **నిజహృదయేశుఁడయిన** - నిజ = తన యొక్క; హృదయ = హృదయమునకు; ఈశుడు = ప్రభువు; అయిన = అయిన; **ఘను** - ఘనున్ = గొప్పవానిని; **వైన్యునూర్ధ్వలోకమ్మునుబొందును** - వైన్యున్ = పృథువును; ఊర్ధ్వలోకమ్మునున్ = పైలోకములను; పొందును = పొందును; **నేఁడింతపట్టును** - నేడు = నేడు; ఇంత = ఇది; పట్టును = మట్టుకు, మాత్రము; నిశ్చితంబు = తప్పదు.

4-661.1-| **పరమయోగీంద్రులకు** - పరమ = అత్యుత్తమ; యోగి = యోగులలో; ఇంద్రుల్ = ఇంద్రినివంటివారి; కిన్ = కి; **దుర్విభావ్యమైన** - దుర్విభావ్యము = భావింపరాని; ఐన = అయిన; **దృఢసుకర్మమువలననతిక్రమించి** - దృఢ = గట్టి; సుకర్మము = పుణ్యకార్యము; వలనన్ = వలన; అతిక్రమించి = అతిశయించి; **వైన్యభూమీశు** - వైన్య = పథు; భూమీశున్ = చక్రవర్తిని; **వెనుచని** - వెను = వెంట; చని = వెళ్లి; **వరుసనూర్ధ్వగామినియునయ్యెనీ** - వరుసన్ = క్రమముగా; ఊర్ధ్వగామినియున్ = పైలోకములుపోవునామె; అయ్యెన్ = అయ్యెను; ఈ = ఈ; **యింతి** - ఇంతి = స్త్రీ; **ఘనతనొంది** - ఘనతన్ = గొప్పదనమును; ఒంది = పొంది.

4-662-| కాన = కనుక; **పతివ్రతలకునసాధ్యంబెందునుంగలదే** - పతివ్రతల్ = పతివ్రతల {పతివ్రత - పతినే దైవముగా వ్రతముగా నిష్ఠకలయామె}; అసాధ్యంబున్ = అసాధ్యమైనది; ఎందునున్ = ఎక్కడను; కలదే = కలదా ఏమి (లేదు); **యని** - అని = అని; **మఱియును** - మఱియున్ = ఇంకను.

4-663-| **పరికింపఁగనే** - పరికింపన్ = విచారించిన; ఏ = ఏ; **మనుజుఁడు** - మనుజుడు = మానవుడు {మనుజుడు - మనువు యొక్క వంశము వారు }; **హరిపదమునుబొందఁజేయునట్టి** - హరి = విష్ణుమూర్తి; పదమునున్ = పాదములను; పొందజేయున్ = పోందజేసెడిది; అట్టి = అయినట్టి; వివేక = జ్ఞానమును; **స్ఫురణందనర్చు** - స్ఫురణన్ = తోచటచే; తనర్చు = అతిశయించు; **వానికిఁ** - వానికిన్ = వానికి; పరువడిన్ = శీఘ్రముగ; **బరువడినిలఁబొందరాని** - పొందరాని = పొందరాని; **పదముంగలదే** - పదమున్ = స్థానము; కలదే = కలదా ఏమి (లేదు).

4-664-| అట్టి = అటువంటి; **యపవర్గసాధనమైన** - అపవర్గ = మోక్షమును పొందుటకు; సాధనమున్ = పరికరము వంటిది; ఐన = అయిన; మనుజ = మానవ; **భావమొందియు** - భావము = జన్మము; ఒందియున్ = పొందినప్పటికిని; **విషయసంబద్ధుఁడగుచు** - విషయ = ఇంద్రియార్థములకు; సంబద్ధుడు = మిక్కిలి బంధింపబడినవాడు; అగుచున్ = అవుతూ; **వసుధనెవ్వఁడు** - వసుధన్ = లోకమున; ఎవ్వడు = ఎవడైతే; **వర్తించు** - వర్తించున్ = ప్రవర్తించునో; **వాఁడు** - వాడు = వాడు; **ధరణిననయము** - ధరణిన్ = లోకమున; అనయమున్ = అవశ్యము; **నిజాత్మవంచకుఁడనఁబరఁగు** - నిజ = తను; ఆత్మన్ = తననే; వంచకుడు = వంచించుకొనెడివాడు; అనన్ = అనగా; పరగున్ = ప్రసిద్ధమగును.

4-665-| అని = అని; **వారలుదన్నర్థిని** - వారలు = వారు; తన్నున్ = తనను; అర్థిన్ = కోరి; **వినుతింపఁగనర్చి** - వినుతింపన్ = స్తుతించగా; అర్చి = అర్చి; **యాత్మవిభు** - ఆత్మ = తన; విభున్ = భర్త; **వెనువెంటంజని** - వెనువెంటన్ = వెనువెంట; చని = వెళ్ళి; **యచ్యుతలోకంబుననునుపమ** - అచ్యుతలోకంబున్ = వైకుంఠమున {అచ్యుతలోకము - అచ్యుతుని (వైకుంఠుని) లోకము, వైకుంఠము}; అనుపమ = సాటిలేని; **విభవమునుబొందెనని** - విభవమునున్ = వైభవములను; పొందెన్ = పొందెను; అని = అని; **విదురునకున్** - విదురున్ = విదురుని; కున్ = కి.

4-666-| **మునివరుఁడగు** - ముని = మునులలో; వరుడున్ = ఉత్తముడు; అగు = అయిన; **మైత్రేయుఁడు** - మైత్రేయుడు = మైత్రేయుడు; **వినయంబుననెఱుఁగఁజెప్పి** - వినయంబునన్ = వినయముతో; ఎఱుగన్ = తెలియ; చెప్పి = చెప్పి; **వెండియుఁదగ** - వెండియున్ = ఇంకను; తగన్ = అవశ్యము; **నిట్లనునమ్మహానుభావుండనఘుఁడు** - ఇట్లు = ఈ విధముగ; అనున్ = అనెను; ఆ = ఆ; మహానుభావుండు = గొప్పవాడు; అనఘుడు = పుణ్యుడు; = **భగవద్వరుండునగుఁబృథుఁడనఘా** - భగవత్ = భగవంతునికి; వరుండున్ = ఇష్టుడు; అగు = అయిన; పృథుడు = పృథుచక్రవర్తి; అనఘా = పుణ్యుడా.

4-667-| **ఏనీకిప్పుడు** - ఏన్ = నేను; నీ = నీ; కున్ = కు; ఇప్పుడు = ఇప్పుడు; చెప్పితి = చెప్పితిని; **మానుగనీ** - మానుగన్ = మనోజ్ఞముగ; ఈ = ఈ; **పుణ్యకథను** - పుణ్య = పుణ్యవంతమైన; కథను = కథను; **మహితశ్రద్ధాధీనుండై** - మహిత = గొప్ప; శ్రద్ధా = శ్రద్ధ; ఆధీనుండు = కలిగినవాడు; ఐ = అయ్యి; **విస్ఫురదవధానుండై** - విస్ఫురత్ = వికసించిన; అవధానుండు = ధారణకలవాడు; ఐ = అయ్యి; **యెవ్వఁడేనిఁదనరిన** - ఎవ్వడు = ఎవడైనాసరే; తనరినన్ = అతిశయించిన; భక్తిన్ = భక్తితో.

4-668-| **వినినఁబఠించిన** - వినినన్ = విన్నచో; పఠించినన్ = చదివినచో; వ్రాసిన = రాసినచో; వినిపించిన = వినిపించినచో; **వాఁడు** - వాడు = వాడు; **పృథుఁడు** - పృథుడు = పృథుచక్రవర్తి; **విమలగతింబొం** - విమల = స్వచ్ఛమైన; గతిన్ = మార్గమున; పొందిన = పొందినట్టి; **దినక్రియ** - క్రియన్ = విధముగ; **హరిపదమొందెడుననయము** - హరిపదమున్ = వైకుంఠమును {హరిపదము - విష్ణుమూర్తి స్థానము, వైకుంఠము}; ఒందెడున్ = పొందును; అనయమున్ = అవశ్యమున్; **నిర్ధూతపాపుఁడగుచు** - నిర్ధూత = తొలగించిన; పాపుడు = పాపములుకలవాడు; అగుచున్ = అవుతూ; మహాత్మా = మహాత్మా.

4-669-| **బ్రాహ్మణుఁడంచిత** - బ్రాహ్మణుడు = బ్రహ్మణుడు; అంచిత = చక్కటి; **భక్తిఁబఠించిన** - భక్తిన్ = భక్తితో; పఠించినన్ = చదివినచో; **బ్రహ్మవర్చసము** - బ్రహ్మ = వేదజ్ఞానికుండెడివంటి; వర్చసమున్ = తేజస్సు; **సంప్రాప్తమగును** - సంప్రాప్తము = చక్కగాలభించినది; అగునున్ = అగును; **క్షత్రియుండర్థిమైఁజదివిన** - క్షత్రియుండు = రాజు; అర్థిమై = పూని; చదివినన్ = చదివినను; విన్నను = వినినను; **జగతీవిభుత్వంబు** - జగతీ = లోకమునకు; విభుత్వంబున్ = ప్రభుత్వము; **సంభవించు** - సంభవించున్ = కలుగును; **వైశ్యుండు** - వైశ్యుండున్ = వైశ్యుడు; విని = వినుటవలన; **ధనవంతుఁడై** - ధనవంతుడు = ధనముకలవాడు; ఐ = అయ్యి; **యొప్పును** - ఒప్పును = ఒప్పియుండును; **శూద్రుండు** - శూద్రుండున్ = శూద్రుడు; **వినిన** - వినినన్ = విన్నచో; **సుశ్లోకుఁడగును** - సు = గొప్పగా; శ్లోకుండు = స్తుతింపబడువాడు; అగునున్ = అగును; **మఱియును** - మఱియున్ = ఇంకను; **భక్తి** - భక్తిన్ = భక్తితో; **ముమ్మాఱు** - మూడు = మూడు (3); మాఱున్ = సార్లు; **పఠించిన** - పఠించినన్ = చదివినన్; **విత్తవిహీనుండు** - విత్త = ధనము; విహీనుండు = బొత్తిగలేనివాడు; **విత్తపతియునప్రసిద్ధుఁడు** - విత్తపతియున్ = ధనవంతుడును; అప్రసిద్ధుడు = పేరులేనివాడు, ఖ్యాతిలేనివాడు.

4-669.1-| ప్రఖ్యాత = ప్రసిద్ధిపొందిన; **యశుఁడుఁబ్రజలు** - యశుడు = కీర్తికలవాడు; ప్రజలు = సంతానము; లేని = లేనట్టి; **యధముఁడు** - అధముడు = అధముడు; **వితతసంతానయుతుఁడు** - వితత = విస్తారమైన; సంతాన = సంతానము; యుతుడు = కలవాడు; **మూర్ఖచిత్తుండు** - మూర్ఖ = తెలివితక్కువ; చిత్తుండు = మనస్సు కలవాడు; **విజ్ఞానబోధమతియునగుచు** - విజ్ఞాన = మంచి జ్ఞానము ; బోదమతియున్ = తెలిసినవాడు; అగుచున్ = అవుతూ; **నుతికెక్కుదురు** - నుతి = కీర్తి; కిన్ = తో; ఎక్కుదురు = అతిశయించురు; మహితాత్మ = గొప్పస్వభావముకలవాడ; **మఱియు** - మఱియున్ = ఇంకను.

4-670-‌| ఈ = ఈ; లోకంబునంబురుషులకు - లోకంబునన్ = లోకమునందు; పురుషుల్ = పురుషుల; కున్ = కు; స్వస్త్యయనంబునునమంగళనివారణంబును - స్వస్తి = శుభము; ఆయనంబునున్ = కలుగుట; అమంగళ = అశుభములు; నివారణంబునున్ = తొలగుట; ధనప్రదంబును - ధన = ధనము; ప్రదంబునున్ = కలిగించెడిది; యశస్కరంబునునాయుష్కరంబును - యశః = కీర్తి; కరంబునున్ = కలిగించెడిది; ఆయుష్ = ఆయుష్షును, జీవితకాలమును; కరంబునున్ = కలిగించెడిది; స్వర్గదాయకంబునుగలిమలాపహంబునునైన - స్వర్గ = స్వర్గమును; దాయకంబునున్ = ప్రాప్తింపజేయునది; కలి = కలివలన కలిగెడి; మలా = దోషములు; అపహంబున్ = పోగొట్టునది; యీ - ఈ = ఈ; పుణ్యచరిత్రంబు - పుణ్య = పుణ్యవంతమైన; చరిత్రంబున్ = చరిత్రని; చతుర్విధపురుషార్థకాములైన - చతుర్విధపురుషార్థ = చతుర్విధపురుషార్థములు {చతుర్విధపురుషార్థములు - ధర్మార్థ కామ మోక్షములు అనెడి నాలుగు (4)}; కాములు = కోరెడివారు; ఐన = అయిన; వారికిఁజతుర్విధపురుషార్థకారణంబగుంగావున - వారికిన్ = వారికి; చతుర్విధపురుషార్థ = చతుర్విధపురుషార్థములుకి; కారణంబున్ = కలిగించెడిది; అగున్ = అగును; కావునన్ = అందుచేత; వినందగు - వినన్ = వినుటకు; తగున్ = తగును; సంగ్రామాభిముఖుండైన - సంగ్రామ = యుద్ధమునకు; అబిముఖుండు = సిద్దపడినవాడు; ఐన = అయిన; రాజీ - రాజు = రాజు; ఈ = ఈ; చరిత్రంబుననుసంధించి - చరితంబున్ = కథను; అనుసంధించి = ఎక్కుపెట్టి; విరోధినెదిర్చిననవ్విరోధి - విరోధిన్ = శత్రువును; ఎదిర్చినన్ = ఎదిరించినచో; ఆ = ఆ; విరోధిన్ = శత్రువు; పృథునకుంబోలెఁగప్పంబులిచ్చు - పృథున్ = పృథుచక్రవర్తి; కున్ = కి; పోలెన్ = వలె; కప్పంబులున్ = కప్పములు, పన్నులు; ఇచ్చును = ఇచ్చును; ముక్తాన్యసంగుండును - ముక్త = వదిలేసిన; అన్య = ఇతర; సంగుండును = సాంగత్యములుకలవాడు; భగవద్భక్తుండునునైనవాఁడు - భగవత్ = భగవంతునికి; భక్తుండునున్ = భక్తుడు; ఐన = అయిన; వాడు = వాడు; పుణ్యంబును = పుణ్యమును; వైన్యమహాత్మ్యసూచకంబునునైన - వైన్య = పృథుచక్రవర్తి; మహాత్మ్య = గొప్పదనము; సూచకంబున్ = సూచించునది; ఐన = అయిన; యీ - ఈ = ఆ; చరిత్రంబు - చరిత్రంబున్ = కథను; వినుచుంబఠియించుచుంగృతమతియై - వినుచున్ = వినుచూ; పఠియించుచున్ = చదువుతూ; కృత = నిశ్చయించుకొన్న; మతి = బుద్ధికలవాడు; ఐ = అయ్యి; దినదినంబునునాదరంబునంబ్రకటంబు - దినదినంబునున్ = ప్రతిదినము; ఆదరంబునన్ = అనురక్తితో; ప్రకటంబున్ = ప్రసిద్దముగ; చేయువాఁడు - చేయు = చేసెడి; వాడు = వాడు; భవసింధుపోతపాదుండైన - భవ = సంసారము అనెడి ; సింధు = సముద్రమునుతరింపజేసెడి; పోత = ఓడ వంటి; పాదుండు = పాదములుకలవాడు; ఐన = అయిన; సర్వేశ్వరుని - సర్వేశ్వరునిన్ = విష్ణుమూర్తిని {సర్వేశ్వరుడు – సమస్తమైనవారికి ఈశ్వరుడు, విష్ణువు}; యందునచలంబయిన - అందున్ = ఎడల; అచలంబున్ = చలనములేనిది; అయిన = అయిన; భక్తిగలిగి - భక్తిన్ = భక్తి; కలిగి = పొంది; పృథుచక్రవర్తిబొందిన - పృథుచక్రవర్తి = పృథుచక్రవర్తి; పొందిన = పొందినట్టి; విష్ణుపదంబుం - విష్ణుపదంబున్ = వైకుంఠమును; పొందున్ = పొందును; = అని = అని; యిప్పుణ్యచరిత్రంబు - ఈ = ఈ; పుణ్య = పుణ్యవంతమైన; చరిత్రంబున్ = కథను; మైత్రేయుండు = మైత్రేయుడు; విదురునకెఱింగించి - విదురున్ = విదురున; కున్ = కు; ఎఱింగించి = తెలిపి; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-671-| **పృథునకునర్చికిఁబుట్టిన** - పృథున్ = పృథుచక్రవర్తి; కున్ = కి; అర్చి = అర్చి; కిన్ = కిని; పుట్టిన = జన్మించిన; **పృథుకీర్తిధనుండు** - పృథు = దట్టమైన; కీర్తి = యశస్సు అనెడి; ధనుండు = ధనముకలవాడు; **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడు; **పృథుతుల్యుండై** - పృథు = పృథుచక్రవర్తి; తుల్యుండు = సమానమైనవాడు; ఐ = అయ్యి; **పృథుశౌర్యధైర్యధుర్యుఁడు** - పృథు = విశాలమైన; శౌర్య = శౌర్యము; ధైర్యుడు = ధైర్యముకలవాడు; ధుర్యుడు = బాధ్యతవహించువాడు; **పృథివిన్విజితాశ్వుఁడొప్పె** - పృథివిన్ = భూమిపైన; విజితాశ్వుడు = విజితాశ్వుడు; ఒప్పెన్ = చక్కగానుండెను; **పృథివీపతియై** - పృథివీపతి = రాజు; ఐ = అయ్యి.

4-672-| **వినుమంతర్ధానగతిందనరు** - వినుము = వినుము; అంతర్ధాన = మాయమయ్యెడి; గతిన్ = విధముగ; తనరు = అతిశయించెడి; **సునాసీరువలనఁదగ** - సునాసీరున్ = ఇంద్రుని; వలనన్ = వలన; తగ = చక్కగా; **విజితాశ్వుండును** - విజితాశ్వండును = విజితాశ్వుడు; మఱి = ఇంకా; **యంతర్ధానుండనుపేరఁబ్రసిద్ధుఁడయ్యెనతి** - అంతర్ధానుండున్ = అంతర్ధానుడు; అను = అనెడి; పేరన్ = పేర్లతో; ప్రసిద్దుడు = ప్రసిద్ధుడు; అయ్యెన్ = అయ్యెను; అతి = మిక్కిలి; **చతురుండై** - చతురుండు = నేర్పరి; ఐ = అయ్యి; =

4-673-| **స్థిరమతి** - స్థిర = నిశ్చలమైన; మతిన్ = మనసుకలవాడు; **రాజ్యాభిషిక్తుఁడై** - రాజ్య = రాజ్యమున; అభిషిక్తుడు = పట్టముకట్టబడినవాడు; ఐ = అయ్యి; **యమ్మేటి** - ఆ = ఆ; మేటి = గొప్పవాడు; **సమమతినయ్యనుజన్ములైన** - సమ = సమత్వ; మతిన్ = భావముతో; ఆ = ఆ; అనుజన్ములు = సోదరులు; ఐన = అయిన; **హర్యశ్వునకు** - హర్యశ్వున్ = హర్యశ్వుని; కున్ = కి; **సమాదరమునఁదూర్పు** - సమ = చక్కటి; ఆదరమునన్ = కూర్మితో; తూర్పున్ = తూర్పుదిక్కును; దక్షిణ = దక్షిణ; **దిశఁదగ** - దిశన్ = దిక్కును; తగన్ = అవశ్యము; **ధూమ్రకేశునకునుబరఁగంగ** - ధూమ్రకేశున్ = ధూమ్రకేశుని; కునున్ = కి; పరగంగన్ = ప్రసిద్దమగునట్లు; **వృకునకుఁబశ్చిమభాగంబు** - వృకున్ = వృకుని; కున్ = కి; పశ్చిమ = పడమర; భాగంబున్ = భాగమును; **ద్రవిణునకర్థినుత్తరపుదిశనుగొమరొప్ప** - ద్రవిణున్ = ద్రవిణుని; కిన్ = కి; అర్థిన్ = కోరి; ఉత్తరపు = ఉత్తర; దిశనున్ = దిక్కును; కొమరొప్పన్ = చక్కదను ఒప్పునట్లు; **నలువురకునుబంచియిచ్చె** - నలువురు = నలుగురు (4); పంచి = పంచి; ఇచ్చెన్ = పెట్టెను; **స్వకాంతయైనట్టి** - స్వ = తన; కాంత = భార్య; ఐనట్టి = అయినటువంటి; **శిఖండినికిని** - శిఖండిని = శిఖండిని; కిని = కిని.

4-673.1-| **మనుజయోనిని** - మనుజ = మానవ; యోనిని = గర్భమున; **జనియింపుఁడనుచు** - జనియింపుడు = పుట్టుడు; అనుచున్ = అనుచూ; మున్ను = ఇంతకుపూర్వము; **పలికినట్టి** - పలికిన = శపించిన; అట్టి = అటువంటి; **వసిష్ఠుశాపమునఁజేసి** - వసిష్ఠున్ = వసిష్ఠుని; శాపమునన్ = శాపము; చేసి = వలన; పూని = నిశ్చయించుకొని; **త్రేతాగ్నులతనికిఁబుత్రులగుచు** - త్రేతాగ్నులు = త్రేతాగ్నులు {త్రేతాగ్నులు - 1గార్హపత్యము 2దక్షిణాగ్ని 3ఆహవనీయము అనెడి మూడు (3) అగ్నులు}; అతని = అతని; కిన్ = కి; పుత్రులు = కుమారులు; అగుచున్ = అవుతూ; **జననమొందిరి** - జననమున్ = జన్మమును; ఒందిరి = పొందిరి; **సజ్జనస్తవ్యచరిత** - సత్ = మంచి; జన = వారిచే; స్తవ్య = స్తుతింపబడిన; చరిత = నడవడికకలవాడ.

4-674-| వారలు = వారు; **పావకుండుఁబవమానుండు** - పావకుండన్ = పావకుడు; పవమానుండు = పవమానుడు; **శుచియుననునామంబుల** - శుచియున్ = శుచి; అను = అనెడి; నామంబులన్ = పేర్లతో; **మనుష్యయోనింబుట్టియునాత్మప్రభావంబునంగ్రమ్మఱనగ్నులయి** - మనుష్య = మానవ; యోనిన్ = గర్భమున; పుట్టియున్ = జనించినను; ఆత్మ = తమ; ప్రభావంబునన్ = ప్రభావమువలన; క్రమ్మఱన్ = మరల; అగ్నులు = అగ్నులు; ఐ = అయ్యి; చనిరి = వెళ్ళిపోయిరి; తదనంతరంబ = తరువాత.

4-675-| **అతఁడునభస్వతి** - అతడు = అతడు; నభస్వతి = నభస్వతి {నభస్వతి - నభస్ (ఆకాశము) వంటిరూపముకలది}; **యనియెడి** - అనియెడి = అనెడి; **ద్వితీయపత్నివలనను** - ద్వితీయ = రెండవ (2); పత్ని = భార్య; వలననున్ = వలన; **హవిర్ధానుఁడు** - హవిర్ధానుడు = హవిర్ధానుడు {హవిర్ధానుడు - హవిస్సును ధరించినవాడు}; నా = అనెడి; **సుతుఁగని** - సుతున్ = పుత్రుని; కని = పుట్టించి; **విజితాశ్వుండానతవిమతుఁడు** - విజితాశ్వుండు = విజితాశ్వుడు {విజితాశ్వుడు - విజిత (విశిష్ఠముగ జయించిన) అశ్వుడు (అశ్వము కలవాడు) }; ఆనత = లొంగిన; విమతుడు = శత్రువులు కలవాడు; **రాజ్యవర్తనముదలపోయన్** - రాజ్య = రాజ్యమును; వర్తనమున్ = నడపుటలో; తలపోయన్ = ఆలోచించుటచేత.

4-676-| విమలాత్మ = స్వచ్ఛమైనమనసుకలవాడు; కరాదానము = పన్నులు వసూలు చేయుట; **దమశుల్కాదికముగరము** - దమశుల్క = అపరాధశుల్కము, జరిమానా; ఆదికము = మొదలగునవి; కరము = మిక్కిలి; **దారుణమని** - దారుణము = కఠినము; అని = అని; **ధైర్యమునన్** - ధైర్యమునన్ = ధైర్యముగా; **దీర్ఘమఖవ్యాజమునందద్వర్తనంబు** - దీర్ఘమఖ = చిరకాలయాగము; వ్యాజమునన్ = వంకతో; తత్ = ఆ; వర్తనంబున్ = పద్ధతిని; **సమమతి** - సమ = సమత్వపు; మతిన్ = భావముతో; విడిచెన్ = వదలివేసెను.

4-677-| ఇట్లు = ఈ విధముగ; విడిచి = వదలివేసి.

4-678-| **అతఁడాత్మదర్శనుండయి** - అతడు = అతడు; ఆత్మ = ఆత్మను; దర్శనుండు = దర్శించినవాడు; ఐ = అయ్యి; **చతురతఁబరమాత్ము** - చతురతన్ = నేర్పరితనముతో; పరమాత్మున్ = పరమాత్మను; హంసు = పరమహంసను; **సర్వేశ్వరుఁదత్క్రతువున** - సర్వేశ్వరున్ = భగవంతుని; తత్ = ఆ; క్రతువునన్ = యాగములో; యజించి = యజ్ఞముచేసి; **కుశలాద్భుత** - కుశల = నేర్పరితనముకలిగిన; అద్భుత = అద్భుతమైన; **యోగసమాధి** - యోగసమాధిన్ = యోగసిద్ధి ద్వారా; **ముక్తిఁబొందె** - ముక్తిన్ = మోక్షమును; పొందెన్ = పొందెను; **మహాత్మా** - మహాత్మ = గొప్పవాడ.

4-679-| **అంత** - అంతన్ = అంతట; విజితాశ్వుండు = విజితాశ్వుడు; **పరలోకగతుండయిన** - పరలోకగతుండు = మరణించినవాడు; అయిన = కాగా; హవిర్ధానుండు = హవిర్ధానుడు; హవిర్ధాని = హవిర్ధాని; **యను** - అను = అనెడి; **భార్యవలన** - భార్య = భార్య; వలనన్ = వలన; **బర్హిష్మదుండు** - బరిష్మదుండు = బరిష్మదుడు {బర్హిష్మదుండు - దర్భలుకలిగి మిక్కిలినవాడు}; గయుండు = గయుడు; **శుక్లుండుఁగృష్ణుండు** - శుక్లుండు = శుక్లుడు; కృష్ణుండు = కృష్ణుడు; సత్యుండు =

సత్యుడు; **జితవ్రతుండునను** - జితవ్రతుండున్ = జితవ్రతుడు; అను = అనెడి; **పుత్రులనార్వురంగాంచెనందు** - పుత్రులన్ = కుమారులు; ఆర్వురన్ = ఆరుగురిని (6); కాంచెన్ = పుట్టించెను; అందున్ = వారిలో; బర్హిష్మదుండు = బర్హిష్మదుడ.

4-680-| సంతత = ఎల్లప్పుడును; సవన = యజ్ఞ; **దీక్షాశాలి** - దీక్షా = దీక్షలో; శాలి = వసించెడువాడు; **యగుచు** - అగుచున్ = అవుతూ; **ధరాతలంబెల్లనుగ్రతువులకును** - ధరాతలంబున్ = భూమండలము; ఎల్లన్ = అంతటను; క్రతువులు = యజ్ఞక్రతువుల; కును = కొరకు; = విలసిల్లు = విలాసముగనుండు; యజనశాలలు = యాగశాలలు; వేఱువేఱ = విడివిడిగా; కల్పించి = నిర్మింపజేసి; **యజ్ఞములుగావించుచుండి** - యజ్ఞములు = యజ్ఞములు; కావించుచుండి = చేస్తుండి; **చిరకీర్తి** - చిర = మిక్కలి; కీర్తిన్ = కీర్తిని; **యతఁడు** - అతడు = అతడు; **ప్రాచీనాగ్రకుశలచే** - ప్రాచీన = తూర్పునకు; అగ్ర = చివర్లుండునట్లు పరచిన; కుశలు = దర్భలు; చేన్ = చేత; **క్షితితలంబెల్లనాస్తృతము** - క్షితితలంబున్ = భూమండలము; ఎల్లన్ = సమస్తమును; ఆస్తృతము = పరచుట; **చేయ** - చేయన్ = చేయగా; **వసుధ** - వసుధన్ = నేల; **యెల్లను** - ఎల్లను = అంతా; **యజ్ఞవాటమై** - యజ్ఞవాటము = యజ్ఞస్థలము; ఐ = అయ్యి; **విలసిల్ల** - విలసిల్లన్ = ప్రకాశించగా; **సత్క్రియాకాండనిష్ణాతుఁడగుచు** - సత్ = మంచి; క్రియాకాండ = యజ్ఞకర్మలనుచేసెడివిధానమున; నిష్ణాతుడు = బహునేర్పరి; అగుచున్ = అవుతూ.

4-680.1-| సుభగయోగసమాధినిష్ఠుఁడు = సుభగయోగసమాధినిష్ఠుఁడు {సుభగయోగసమాధినిష్ఠుఁడు - సౌభాగ్యములకైన యోగమును సిద్ధి యందు నిష్ఠలో యుండువాడు}; ప్రజాపతి = ప్రజాపతి; **యగునని** - అగున్ = అగును; అని = అని; **తన్ను** - తన్నున్ = తనను; జనము = ప్రజలు; **నుతింప** - నుతింపన్ = స్తుతింపన్; **వెలయునట్టి** - వెలయున్ = ప్రసిద్ధికెక్కిన; అట్టి = అట్టి; **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడు; హవిర్ధాని = హవిర్ధానునికొడుకు; **యఖిల** - అఖిల = సమస్తమైన; **జగతిఁబఱపి** - జగతిన్ = లోకమున; పఱపి = పరిపించి; **కుశలనుబ్రాచీనబర్హి** - కుశలను = దర్భలను; ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి {ప్రాచీనబర్హి - తూర్పునకుపరచినదర్భలు కలవాడు}; **యయ్యె** - అయ్యె = అని పేరుపడెను.

4-681-| **మఱియునతండు** - మఱియున్ = ఇంకను; అతండు = అతడు.

4-682-| **అలవడనే** - అలవడన్ = తగినట్లు; ఏ = ఏ; **సతీమణి** - సతీమణిన్ = స్త్రీరత్నమును; **సమంచితలీల** - సమంచిత = మిక్కిలిగౌరవింపదగిన; లీలన్ = విధముగ; **వివాహవేళనుత్కలికఁబ్రదక్షిణంబులిడఁగాఁగని** - వివాహ = కల్యాణ; వేళనున్ = సమయమున; ఉత్కలికన్ = ఉత్సుకతతో; ప్రదక్షిణంబుల్ = ప్రదక్షిణలు; ఇడగాన్ = చేస్తుండగా; కని = చూసి; **హవ్యవహుండుదొల్లి** - హవ్యవాహనుండు = అగ్నిదేవుడు {హవ్యవాహనుడు - హవిస్సులను తీసుకుపోవువాడు , అగ్నిదేవుడు}; తొల్లి = పూర్వము; **యిమ్ముల** - ఇమ్ములన్ = ఇంపుగా; **శుకిఁజూచి** - శుకిన్ = శుకియను కన్యను; చూచి = చూసి; **మోహమునుబొందినరీతి** - మోహమునున్ = మోహమును; పొందిన = పొందిన; రీతిన్ = విధముగ; **విమోహియయ్యెనా** - విమోహి = మిక్కిలి మోహమున చిక్కినవాడు ; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ; **లలిత**

వినూత్నభూషణయలంకృత - లలిత = అందమైన; నూత్న = కొత్త; భూషణ = నగలచే; అలంకృత = అలంకరింపబడినది; చారుశుభాంగి - చారు = చక్కటి; శుభ = శుభకరమైన; అంగి = అవయవములు కలది; వెండియున్ = ఇంకా.

4-683-| సురుచిర - సు = మిక్కిలి; రుచిర = ప్రకాశవంతమైన; భంగినా - భంగిన్ = విధముగా; ఆ = ఆ; సతి = స్త్రీ; కిశోర = కిశోర; వయఃపరిపాకయై - వయః = వయస్సు; పరిపాక = నిండినది; ఐ = అయ్యి; రణద్వరమణిహేమనూపురరవంబు - రణత్ = ధ్వనిస్తున్న; వర = ఉత్తమమైన; మణి = మణులుపొదిగిన; హేమ = బంగారపు; నూపుర = కాలి యందెల; రవంబున్ = శబ్దము; చెలంగఁగనాడుచున్ - చలంగగన్ = చెలరేగగా; ఆడుచున్ = ఆడుతూ; దివాకర = సూర్యుని; రుచిరేఖనొప్పెసఁగఁగాంచి - రుచి = కాంతి; రేఖన్ = కిరణము వలె; ఒప్పు = చక్కదనము; ఎసగన్ = పెచ్చుమీరగ; కాంచి = చూసి; వినిర్జితులైరి - వినిర్జితులు = మిక్కిలిఓడిపోయినవారు; ఐరి = అయ్యిరి; దేవ = దేవతలు; కిన్నర = కిన్నరులు; నర = నరులు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; ముని = మునులు; నాగ = సర్పములు; నభశ్చర = గగనయానముచేసెడివారిలో; ముఖ్యులందఱున్ - ముఖ్యులు = ప్రముఖులు; అందఱున్ = అందరూ.

4-684-| అట్టి = అటువంటి; సౌందర్యఖనియు - సౌందర్య = సౌందర్యమునకు; ఖనియున్ = గనివంటిది; సముద్రపుత్రియునయిన - సముద్ర = సముద్రుని; పుత్రియున్ = పుత్రిక; అయిన = అయినట్టి; శతధృతి = శతధృతి {శతధృతి - శత (నూరు)(100) ధృతి (యజ్ఞములు)}; యను - అను = అనెడి; కన్యంబ్రహ్మదేశంబునంబాణిగ్రహణంబుచేసెనా - కన్యన్ = కన్యను; బ్రహ్మ = బ్రహ్మదేవుని; ఆదేశంబునన్ = ఆజ్ఞానుసారము; పాణిగ్రహణము = వివాహము; చేసెన్ = చేసుకొనెను; ఆ = ఆ; శతధృతివలనంబ్రాచీనబర్హికిఁబదుగురు - శతధృతి = శతధృతి; వలనన్ = వలన; ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి; కిన్ = కి; పదుగురు = పదిమంది; కొడుకులు = పుత్రులు; జనియించిరి = పుట్టిరి; వారలు = వారలు; తుల్యనామవ్రతులును - తుల్య = సమానమైన; నామ = పేర్లు; వ్రతులును = వ్రతములును కలవారు; ధర్మపారగులునునయిన - ధర్మ = వేదధర్మమున; పారగులును = జ్ఞానులు {పారగులు - పారము (తుది) చూసినవారు}; ప్రచేతసులు = ప్రచేతసులు {ప్రచేతసులు - ప్ర (ఉత్తమమైన) చేతస్ (మానసము) కలవారు }; వారు = వారు; ప్రజాసర్గంబునందుఁదండ్రిచేతనాజ్ఞాపితులయి - ప్రజా = సంతానమును; సర్గంబునన్ = పుట్టించుటయందు; తండ్రి = తండ్రి; చేతన్ = చేత; ఆజ్ఞాపితులు = ఆజ్ఞాపించబడినవారు; అయి = అయ్యి; తపంబుగావింప - తపంబున్ = తపస్సు; కావింపన్ = చేయుటకు; వనంబునకుంజను - వనంబున్ = అడవి; కున్ = కి; చను = వెళ్ళిన; సమయంబునందన్మార్గంబునఁబ్రసన్నుండగుచు - సమయంబున్ = సమయము; అందున్ = అందు; తత్ = ఆ; మార్గంబునన్ = దారిలో; ప్రసన్నుండు = ప్రసన్నమైనవాడు; అగుచున్ = అవుతూ; దృశ్యమానుండైన - దృశ్యమానుండు = ప్రత్యక్షమైనవాడు; ఐన = అయినట్టి; రుద్రునిచేతనేది - రుద్రుని = శివుని; చేతన్ = వలన; ఏది = ఏదైతే; యుపదేశింపబడె - ఉపదేశింపబడెన్ = ఉపదేశింపబడినదో; దాని - దానిన్ = దానిని; జపధ్యాన - జప = జపించుట {జపించుట - యథోచితముగ మరల మరల మననము చేయుట }; ధ్యాన = ధ్యానము చేయుట {ధ్యానము - మనసున ధరించుట }; పూజానియమంబుల - పూజా = పూజించుటలతోను; నియమంబులన్ = యమనియమములతోను;

**సేవించుచుఁదపఃపతి** - సేవించుచున్ = సేవించుతూ; తపః = తపస్సునకు; పతి = ప్రభువు; **యైన** - ఐన = అయిన; **నారాయణుఁబదివేల** - నారాయణున్ = హరిని; పదివేల = పదివేలు (10,000); **దివ్యవత్సరంబులు** - దివ్యవత్సరంబులున్ = దివ్యసంవత్సరములు; **పూజించిరని** - పూజించిరి = పూజించిరి; అని = అని; **చెప్పిన** - చెప్పినన్ = చెప్పగా; విని = విని; విదురుండు = విదురుడు; **మైత్రేయునకిట్లనియె** - మైత్రేయున్ = మైత్రేయున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-685-| **తాపసోత్తమ** - తాపస = తాపసులలో; ఉత్తమ = ఉత్తముడా; **ప్రచేతసులకునా** - ప్రచేతసుల్ = ప్రచేతసుల; కున్ = కి; ఆ = ఆ; వన = ఆడవి; **మార్గంబునందునా** - మార్గంబున్ = దారిలో; అందున్ = లో; ఆ = ఆ; **భర్గుతోడ** - భర్గున్ = శివుని; తోడన్ = తోటి; **సంగమెట్లయ్యెఁబ్రసన్నుఁడై** - సంగము = సాంగత్యము; ఎట్లు = ఏ విధముగ; అయ్యెన్ = కలిగెను; ప్రసన్నుడు = ప్రసన్నమైనవాడు; ఐ = అయ్యి; **హరుఁడెద్ది** - హరుడు = శివుడు; ఎద్ది = దేనిని; **తివుట** - తివుటన్ = కోరి; **వారలకుపదేశమిచ్చె** - వారల్ = వారి; కిన్ = కి; ఉపదేశము = ఉపదేశము; ఇచ్చెన్ = ఇచ్చెను; **జీవరాశులకునా** - జీవ = ప్రాణుల; రాశుల్ = సమూహముల; కున్ = కు; ఆ = ఆ; **శివుతోడి** - శివు = శివుని; తోడి = తోటి; **సంగంబుగడు** - సంగంబున్ = సాంగత్యము; కడు = మిక్కిలి; **దుర్లభంబీ** - దుర్లభంబు = పొందరానిది; ఈ = ఈ; **జగంబునందుఁజర్చింపనమ్మేటి** - జగంబున్ = భువనము; అందున్ = లో; చర్చింపన్ = విచారించిచూసిన; ఆ = ఆ; మేటి = గొప్పవాడు; **సన్మునీంద్రులకును** - సత్ = సత్యమైన; ముని = మునులులో; ఇంద్రుల్ = ఇంద్రును వంటివారి; కునున్ = కి; సంచిత = చక్కగా; **ధ్యానగోచరుఁడుగాని** - ధ్యాన = ధ్యానమున; గోచరుడు = కనిపించెడివాడు; కాని = కాని.

4-685.1-| **పుడమిఁబ్రత్యక్షమునఁగానఁబడఁడు** - పుడమిన్ = భూమిమీద; ప్రత్యక్షమునన్ = కంటికి ఎదురుగా; కానబడడు = కనిపించడు; **మఱియునంచితాత్మ** - మఱియున్ = ఇంకను; అంచితాత్మ = శివుడు {అంచితాత్మ - పూజింపదగిన ఆత్మ (వాడు), శివుడు}; **సదారాముఁడఖిలలోక** - సదారాముడు = శివుడు {సదారాముడు - సదా (ఎల్లప్పుడును) ఆరాముడు (ఆనందమున యుండువాడు), శివుడు}; అఖిల = సమస్తమైన; లోక = లోకములను; **రక్షణార్థంబుగా** - రక్షణ = రక్షించు; **విరూపాక్షుఁడాత్మ** - విరూపాక్షుడు = శివుడు {విరూపాక్షుడు - విరూపమైన కన్నులుకలవాడు, శివుడు}; ఆత్మ = తన; **శక్తితోఁగూడి** - శక్తి = శక్తి, భార్య; తోన్ = తో; కూడి = కలిసి; **జగతిపై** - జగతిన్ = భూమి; పైనే = మీద; **సంచరించు** - సంచరించున్ = తిరుగును.

4-686-| **కావున** - కావునన్ = అందుచేత; భగవంతుండును = భంగవంతుడు; **దేవాధీశుండునయిన** - దేవాధీశుడు = దేవతలకే ప్రభువు; అయిన = అయిన; **దేవునిసంగంబే** - దేవునిన్ = శివుని; సంగంబున్ = సాంగత్యము; ఏ = ఎట్టి; **వెరవున** - వెరపునన్ = ఉపాయముచేత; **ఘటియించెనో** - ఘటియించెనో = కుదిరినదో; **యావిధమంతయునుదెలియనానతియీవే** - ఆ = ఆ యొక్క; విధమున్ = విధము; అంతయున్ = అంతటిని; తెలియన్ = తెలియునట్లు; ఆనతియీవే = చెప్పుము.

4-687-| అనవుడు = అనగా; **విదురునకమ్మునిజన** - విదురున్ = విదురుని; కున్ = కి; ఆ = ఆ; ముని = మునులైన; జన = వారిలో; **నాయకుఁడనియెనట్టి** - నాయకుడు = శ్రేష్ఠుడు; అనియె = పలికెను; అట్టి = అటువంటి; **సాధుమనీషందనరు** - సాధు = సాధనయందు; మనీషన్ = నేర్పుతో; తనరున్ = అతిశయించెడి; ప్రచేతసులును = ప్రచేతసులును; నిజ = తమ; జనకుని = తండ్రి యొక్క; **సద్భాషణములు** - సత్ = మంచి; భాషణములున్ = మాటలను; **సమ్మతితోడన్** - సమ్మతి = అంగీకారము; తోడన్ = తోటి.

4-688-| **శిరమున** - శిరమునన్ = తలపై; వహించి = ధరించి, స్వీకరించి; **ప్రాగ్దిశకరిగెడి** - ప్రాక్ = తూర్పు; దిశన్ = దిక్కు; కున్ = కి; అరిగెడి = వెళ్ళెడి; **సమయమునఁనెదురనంబుధికంటెంబఱపగునొకసరసి** - సమయమునన్ = సమయములో; ఎదురన్ = ఎదురుగా; అంబుధి = సముద్రము; కంటెన్ = కంటె; పఱపు = విస్తారము; అగు = అయిన; ఒక = ఒక; సరసిన్ = సరస్సును; **మనోహరనిర్మల** - మనోహరము = అందమైన {మనోహరము - మనసును దొంగిలించెడిది, అందమైనది}; నిర్మల = స్వచ్ఛమైన; **సలిలపూర్ణయై** - సలిల = నీటితో; ఆపూర్ణ = నిండినది; ఐ = అయ్యి; **యది** - అది = అది; మఱియున్ = ఇంకను.

4-689-| **రక్తోత్పలేందీవర** - రక్త = ఎఱ్ఱ; ఉత్పల = కలువలు; ఇందీవర = తెల్లతామరలు; **ప్రఫుల్లాంభోజ** - ప్రఫుల్ల = చక్కగావిరిసిన; అంభోజ = కమలములు; **కమనీయకహ్లారకలితమగుచుఁ** - కమనీయ = మనోహరమైన; కహ్లార = తెల్లకలువలు; **గంజాతకింజల్కపుంజ** - కంజాత = పద్మములు యొక్క ; కింజల్క = కేసరముల; పుంజ = గుంపుచే; విక్షేపక = విరజిమ్మబడిన; **మందగంధానిలానందమగుచు** - మంద = దట్టమైన; గంధా = సువాసనకల; అనిల = గాలి వలన; ఆనందము = ఆనందించినవి; అగుచున్ = అగుచూ; **రమణీయహంససారసచక్రవాకకారండవ** - రమణీయ = అందమైన; హంస = హంసలు; సారస = తెల్ల కొంగలు; చక్రవాక = చక్రవాక పక్షులు; కారండవ = అడవి పావురములు యొక్క; **నినదాభిరామమగుచు** - నినద = అరుపులతో; అభిరామము = చక్కగాఆనందిస్తున్నవి; అగుచున్ = అగుచూ; **వరమత్తమధుపసుస్వరమోదపల్లవాంకురిత** - వర = శ్రేష్ఠమైన; మత్త = మత్తెక్కిన; మధుప = తుమ్మెదల; సు = మంచి; స్వర = పాటలతో; మోద = సంతోషించిన; పల్లవ = చివుళ్ళు; అంకురిత = చిగురించిన; **లతాతరు** - లతా = లతలు; తరు = చెట్లుతోను; **భరితమగుచు** - భరితము = నిండినది; అగుచున్ = అగుచూ.

4-689.1-| **సిద్ధచారణగంధర్వసేవ్యమగుచుఁబుణ్యములకాలయంబయి** - సిద్ధ = సిద్ధులు; చారణ = చారణులు; గంధర్వ = గంధర్వులతోను; సేవ్యము = సేవింపబడుతున్నది; అగుచున్ = అగుచూ; పుణ్యముల్ = పుణ్యముల; కున్ = కి; ఆలయంబు = నిలయము; అయి = అయ్యి; **పొలుపుమిగిలి** - పొలుపు = అందము; మిగిలి = మిక్కుటమై; **లలితమై** - లలితము = మనోహరము; ఐ = అయ్యి; **చూడనొప్పగు** - చూడన్ = చూచుటకు; ఒప్పు = చక్కనివి; అగు = అయిన; **లక్షణములఁబరఁగి** - లక్షణములన్ = లక్షణములతో; పరగి = ప్రసిద్ధమై; **శుచిలఘుమధురాంబు** - శుచి = పరిశుద్ధమైన; లఘు = చక్కనైన; మధుర = తీయని; అంబున్ = నీటిచే; **భవ్యమగుచు** - భవ్యము = దివ్యము; అగుచున్ = అగుతూ.

4-690-| **సజ్జనుని** - సత్ = మంచి; జనుని = వారి; **హృదయముఁబోలి** - హృదయమున్ = హృదయము; పోలి = వలె; **స్వచ్ఛమగుచు** - స్వచ్ఛము = నిర్మలము; అగుచున్ = అగుచూ; **హరిపదాకృతి** - హరిపదా = వైకుంఠము {హరిపదము - విష్ణుని స్థానము, వైకుంఠము}; ఆకృతిన్ = వలె; **దివిజవిహారమగుచు** - దివిజ = దేవతల; విహారము = విహరించుట; అగుచున్ = కలిగి; **ఘనునిసిరిభంగినర్హజీవనమునగుచు** - ఘనుని = గొప్పవాని; సిరి = సంపద; భంగిన్ = వలె; అర్హ = గౌరవనీయమైన, తగిన; జీవనము = జీవనవిధానము, జీవులుకలిగియుండుట; అగుచున్ = కలిగి; **మానవతివృత్తిగతిని** - మానవతి = అభిమానముగల స్త్రీ; వృత్తి = నడవడిక; గతిని = వలె; **నిమ్నంబునగుచు** - నిమ్నంబున్ = గంభీరమైనది, లోతైనవి; అగుచున్ = అగుచూ.

4-691-| **శశికరంబులుఁబోలి** - శశి = చంద్రుని; కరంబున్ = కిరణములను; పోలి = వలె; **విశదములగుచు** - విశదము = తెల్లనివి; అగుచున్ = అగుచూ; **హరికథలఁబోలి** - హరి = విష్ణు; కథలన్ = కథలను; పోలి = వలె; **కల్మషహారములగుచు** - కల్మష = పాపము, మకిలి; హారములు = పోగొట్టునవి; అగుచున్ = అగుచూ; **వహ్నులనుబోలి** - వహ్నులు = అగ్నులను; పోలి = వలె; **భువనపావనములగుచుఁబొగడఁదగు** - భువన = జగములను; పావనములు = పవిత్రము, పరిశుద్ధము చేయునవి ; అగుచున్ = అగుచూ; పొగడదగు = ప్రశస్తమైన; **నీరములచేఁబ్రపూర్ణమగుచు** - నీరములు = నీటి; చేన్ = చేత; ప్రపూర్ణము = నిండినది; అగుచున్ = అగుచూ.

4-692-| ఒప్పునట్టి = చక్కనైనట్టి; **సరోవరంబుఁబొడగని** - సరోవరంబున్ = సరస్సును; పొడగని = కనుగొని; **యందునొక్క** - అందున్ = దానిలో; ఒక్క = ఒక; **దివ్యపురుషునింగనిరి** - దివ్యపురుషునిన్ = దివ్యపురుషుని; కనిరి = చూసిరి; **అతండునువారు** - అతండును = అతడును; వారు = వారును.

4-693-| **సమదశ్రీకమృదంగవేణుముఖభాస్వన్నాదమై** - సమతన్ = చక్కగా; శ్రీక = ఉచ్ఛస్వరముతో; మృదంగ = మృదంగము; వేణు = వేణువు; ముఖ = మొదలైనవాటి; భాస్వత్ = ప్రకటమగుచున్; నాదము = నాదము; ఐ = కలిగి; **దివ్యమార్గ** - దివ్య = దివ్యమైన; మార్గ = విధముగ; **మనోరంజకమై** - మనోరంజకము = మనసునురంజిల్లజేయునది; ఐ = అయ్యి; తనర్చు = అతిశయించెడి; **విలసద్గాంధర్వగానంబు** - విలసత్ = విలాసవంతమైన; గాంధర్వ = గంధర్వులు పాడెడి; గానంబున్ = గానమును; నెయ్యము = ప్రీతి; **సంధిల్లఁగ** - సంధిల్లగ = కలుగుతుండగ; **వించుఁదన్మహిమకత్యాశ్చర్యముం బొంది** - వించున్ = వింటూ; తత్ = దాని; మహిమన్ = గొప్పదనము; కున్ = కి; అతి = మిక్కిలి; ఆశ్చర్యమున్ = అద్భుతమును; పొంది = పొంది; **వేగమునందత్కమలాకరంబు** - వేగమునన్ = శీఘ్రమే; తత్ = ఆ; కమలాకరంబున్ = సరస్సు {కమలాకరము - కమలములకు నివాసము, కొలను}; **వెడలెంగౌతూహలోల్లాసియై** - వెడలెన్ = బయటకొచ్చెను; కుతూహల = కుతూహలము; ఉల్లాసమున్ = ఉత్సాహముకలవాడు; ఐ = అయ్యి.

4-694-| ఇట్లు = ఈ విధముగ; వెడలి = బయటకు; వచ్చిన = రాగా.

4-695-| కనిరా - కనిరి = చూసిరి; ఆ = ఆ; తాపసపుంగవుల్ - తాపస = తాపసులలో; పుంగవులు = ఉత్తములు; దివిజలోకశ్రేష్ఠునిందప్తకాంచనవర్ణున్ - దివిజ = దేవ; లోక = లోకపు; శ్రేష్ఠుని = ఉత్తముని; తప్త = పుటముపెట్టిన; కాంచన = బంగారు వంటి పచ్చని; వర్ణున్ = రంగుకలవానిని; సనకాదియోగిజనభాస్వద్గీయమానుంద్రిలోచను - సనక = సనకుడు {సనకాది - 1సనక 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాతులు}; ఆది = మొదలగు; యోగిజన = యోగులచే; భాస్వత్ = ప్రకటముగ; గీయమానున్ = కీర్తింపబడువానిని; త్రిలోచనున్ = ముక్కంటిని, శివుని {త్రిలోచనుడు - మూడు (3) కన్నులు కలవాడు, శంకరుడు}; భక్తానుగుణానుగున్ - భక్త = భక్తుల; అనుగుణ = అర్హత ప్రకారము; అనుగున్ = అనుకూలమగువానిని; సుమహితైశ్వర్యుంబ్రసాదాభిశోభనవక్త్రున్ - సు = మిక్కలి; మహిత = గొప్ప; ఐశ్వర్యున్ = ఐశ్వర్యములు కలవాడు; ప్రసాద = ప్రసన్నమైన; అభిశోభిత = మిక్కలిశోభిల్లుతున్న; వక్త్రున్ = ముఖముకలవానిని; నిహతాఘకర్తృజనసంపద్భద్రునిన్ - నిహత = పోగొట్టబడిన; అఘ = పాపములు; కర్తృన్ = కలుగ చేసి; జన = లోకులకు; సంపత్ = సంపదలు; భద్రునిన్ = క్షేమములను కలుగజేయువానిని; రుద్రునిన్ = శివునిన్ {రుద్రుడు - రౌద్రము కలవాడు, శివుడు}.

4-696-| కని = చూసి; వారలుదమమనములననురాగమునద్భుతంబుననయముఃబొడమన్ - వారలున్ = వారు; తమ = తమ యొక్క; మనములన్ = మనసులందు; అనురాగము = ప్రీతి; అద్భుతము = అద్భుతము; పొడమన్ = పొడచూపగ; = వినయముదోఁపగఁదత్పద - వినయమున్ = వినయము; తోపగన్ = కనపడునట్లు; తత్ = అతని; పద = పాదములు అనెడి; వనజములకుమ్రొక్కి - వనజముల్ = పద్మముల; కున్ = కి; మ్రొక్కి = మొక్కి; భక్తివశగతులగుచున్ - భక్తిన్ = భక్తికి; వశగతులు = వశమైనవారు; అగుచున్ = అగుచూ.

4-697-| భగవంతుండునునఖిలధర్ముండునుగృపాళుండును - భగవంతుండునున్ = శివుడు {భగవంతుడు - మహిమాన్వితుడు, శివుడు}; అఖిలధర్ముండును = శివుడు {అఖిలధర్ముడు - సర్వ ధర్మములు తానైనవాడు , శివుడు}; కృపాళుండును = శివుడు {కృపాళుడు - దయామయుడు, శివుడు}; భక్తవత్సలుండునునఖిలపాపహరుండునునయిన - భక్తవత్సలుండును = శివుడు {భక్తవత్సలుడు - భక్తులఎడ వాత్సల్యముకలవాడు, శివుడు}; అఖిలపాపహరుండును = శివుడు {అఖిలపాపహరుడు - సర్వపాపములను హరించువాడు, శివుడు}; అయిన = అయిన; హరుండు = శివుడు {హరుడు - హరము (లయము) కారణుడు , శివుడు}; ప్రీతుండగుచుంబ్రసన్నాంతఃకరణులు - ప్రీతుడు = సంతోషించినవాడు; అగుచున్ = అగుచూ; ప్రసన్న = ప్రసన్నమైన; అంతఃకరణులు = మనసు కలవారు; ధర్మజ్ఞులు - ధర్మజ్ఞులున్ = వేదధర్మముతెలిసినవారు; శీలసంపన్నులు - శీల = మంచినడవడికలు యనెడి; సంపన్నులు = సంపదలు కలవారు; సంప్రీతులునయిన - సంప్రీతులు = చక్కటిసంతోషముకలవారు; అయిన = అయినట్టి; వారలకిట్లనియె - వారల్ = వారి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-698-| వినుఁడు - వినుడు = వినండి; నృపాలనందనులార - నృపాలనందనులారా = రాకుమారులారా; మీమదిఁగల - మీ = మీ యొక్క ; మదిన్ = మనసున; కల = ఉన్నట్టి; తలంపెల్లనుగానవచ్చె - తలంపున్ = ఆలోచన; ఎల్లన్ =

సమస్తము; కానవచ్చెన్ = తెలిసినది; **మీకు** - మీ = మీ; కున్ = కు; **భద్రంబగు** - భద్రంబున్ = శుభము; అగున్ = కలుగును; మీ = మీ; **యెడ** - ఎడన్ = అందు; **నేననుగ్రహ** - నేన్ = నేను; అనుగ్రహ = అనుగ్రహించెడి; **బుద్ధిచేనిటుగానఁబడితిఁగైకొని** - బుద్ధి = ఉద్దేశ్యము; చేన్ = చేత; ఇటున్ = ఇలా; కనబడితిన్ = కనిపించితిని; కైకొని = పూని; **యిపుడు** - ఇపుడు = ఇప్పుడు; **సూక్ష్మముఁద్రిగుణాత్మకమునగు** - సూక్ష్మమున్ = సూక్ష్మమైనది; త్రిగుణాత్మకమున్ = త్రిగుణములుకలది; అగు = అయిన; **నాప్రకృతికంటెను** - నా = నా యొక్క; ప్రకృతి = స్వభావము; కంటెనున్ = కంటె; **ధరణినిబరఁగు** - ధరణినిన్ = భూమిమీద; పరగు = ప్రసిద్ధమగు; **జీవునికంటెఁబరుఁడైన** - జీవుని = మానవుని; కంటెన్ = కంటె; పరుడు = పరమైనవాడు; ఐన = అయిన; **వాసుదేవుని** - వాసుదేవునిన్ = విష్ణుని; **చరణాబ్జముల్** - చరణ = పాదములు అనెడి ; అబ్జముల్ = పద్మములను; **దనరుభక్తినర్థినెవ్వరు** - తనరు = అతిశయించెడి; భక్తిన్ = భక్తితో; అర్థిన్ = కోరి; ఎవ్వరున్ = ఎవరైతే.

4-698.1-| **భజియింతురట్టి** - భజియింతురు = పూజింతురో; అట్టి = అటువంటి; వారు = వారు; **నాకుఁబ్రియతముల్** - నాకున్ = నాకు; ప్రియతముల్ = అత్యంతప్రీతికలవారు {ప్రియలు - ప్రియతరులు - ప్రియతములు }; **వారికి** - వారికిన్ = వారికి; **నయచరిత్రులార** - నయ = చక్కటి; చరిత్రులారా = చరిత్రకలవారా; **యేనుబ్రియుండనై** - ఏను = నేను; ప్రియుండను = ప్రీతికలవాడను; ఐ = అయ్యి; **భూరిమహిమ** - భూరి = అత్యధికమైన; మహిమన్ = మహిమతో; **వెలయుచుండుదునదిగాక** - వెలయుచుండుదున్ = విలసిల్లుతుండుదును; అది = అంతే; కాక = కాకుండ; **వినుఁడు** - వినుడు = వినండి; మీరు = మీరు.

4-699-| **స్వధర్మనిరతుండైన** - స్వధర్మ = స్వంత ధర్మముతో; నిరతుండున్ = మిక్కిలిఆసక్తికలవాడు; ఐన = అయిన; **పురుషుండనేకజన్మాంతరసుకృతవిశేషంబులంజతుర్ముఖత్వంబునొంది** - పురుషుండు = మానవుడు; అనేక = అనేకమైన; జన్మ = జన్మముల; అంతర = లలోని; సుకృత = పుణ్యముల; విశేషంబువలన్ = విశిష్టతచే; చతుర్ముఖత్వంబున్ = బ్రహ్మపదవిని {చతుర్ముఖత్వము - చతుర్ముఖు (నాలుగు ముఖములవాని, బ్రహ్మదేవుని) తత్వము (పదవి), బ్రహ్మత్వము}; ఒంది = పొంది; **తదనంతరందబునంబుణ్యాతిరేకంబున** - తదనంతరంబునన్ = తరువాత; పుణ్య = పుణ్యము యొక్క; అతిరేకంబునన్ = అతిశయమువలన; **నన్నుంబొంది** - నన్నున్ = నన్ను (శివత్వమును); పొంది = పొంది; **యధికారాంతంబున** - అధికార = అర్హతఉన్నకాలము; అంతంబునన్ = అంతములో; **నేనును** - నేనునున్ = నేనుకూడ; **దేవతాగణంబులునునవ్యాకృతంబైన** - దేవతా = దేవతల; గణంబులునున్ = సమూహములును; అవ్యాకృతంబు = విశదపరచుటకురానిది; ఐన = అయిన; **యేహరిపదంబునుబొందుదుమట్టిపదంబు** - ఏ = ఏ; హరి = విష్ణుని; పదంబునున్ = స్థితిని; పొందుదుమున్ = పొందెదము; అట్టి = అటువంటి; పదంబున్ = పదవిని; **భాగవతుండుదనంతనె** - భాగవతుండున్ = భాగవతమార్గనుయాయి; తనంతనె = తనంతతనే; **పొందుంగావున** - పొందున్ = పొందును; కావునన్ = కనుక; మీరు = మీరు; **భాగవతత్త్వంబునొందుటం** - భాగవత = భాగవతము యొక్క; తత్త్వమున్ = తత్త్వమును; ఒందుటన్ = పొందుట; **జేసి** - చేసి = వలన; **నాకుంబ్రియులై** - నాకున్ = నాకు; ప్రియులు =

ప్రీతికలవారు; ఐ = అయ్యి; యుండుదురు - ఉండుదురు = ఉంటారు; భాగవతజనంబులకు - భాగవత = భాగవతులు యైన; జనంబుల్ = వారి; కున్ = కి; నాకంటెనధిక - నా = నా; కంటెన్ = కంటె; అధిక = అధికమైన; ప్రియుండులేఁడుగాన - ప్రియుండు = ప్రీతిపాత్రుడు; లేడు = లేడు; కాన = కావున; వివిక్తంబును - వివిక్తంబునున్ = వివేకముకలది; జప్యంబునుబవిత్రంబును - జప్యంబునున్ = జపింపదగినది; పవిత్రంబునున్ = పావనమైనది; మంగళంబును = శుభకరమైనది; నిశ్శ్రేయసకరంబునునైన - నిశ్శ్రేయస = మోక్షమును; కరంబునున్ = కలిగించునది; ఐన = అయిన; నా = నా యొక్క; వచనంబునాకర్ణింపుఁడు - వచనంబున్ = మాటలను; ఆకర్ణింపుడు = వినుడు; సర్గాదిని - సర్గ = సృష్టి; ఆదిని = మొదటిలో; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; నిజనందనులకెఱింగించిన - నిజ = తన; నందనుల్ = పుత్రుల; కిన్ = కి; ఎఱింగించిన = తెలిపిన; శ్రీహరిస్తోత్రంబు - శ్రీహరి = విష్ణుమూర్తి; స్తోత్రంబున్ = స్తోత్రమును; మీకునెఱింగింతు - మీకున్ = మీకు; ఎఱింగింతున్ = తెలిపెదను; వినుడు = వినండి; అది = అది; యెట్టిదనిన - ఎట్టిది = ఎటువంటిది; అనినన్ = అన్నచో.

4-700-| వనజాసనుఁడాత్మజులగు - వనజాసనుడున్ = బ్రహ్మదేవుడు {వనజాసనుడు - వనమున (నీట) జము పుట్టినది (పద్మము) ఆసనముగా కలవాడు , బ్రహ్మదేవుడు}; ఆత్మజులు = పుత్రులు; అగు = అయిన; సనకాదులఁజూచి - సనక = సనకుడు; ఆదులన్ = మొదలగు వారిని; చూచి = చూసి; పలికె - పలికెన్ = పలికెను; సమ్మతితోడన్ - సమ్మతి = అంగీకారము; తోడన్ = తోటి; వినుఁడు - వినుడు = వినండి; కుమారకులారా = పిల్లలు; వనజోదరు - వనజోదరున్ = విష్ణుమూర్తి యొక్క {వనజోదరుడు - వనజము (పద్మము)న పుట్టినవాడు, విష్ణువు}; మంగళస్తవంబెఱిఁగింతున్ - మంగళ = శుభకరమైన; స్తవంబున్ = స్తోత్రమును; ఎఱిగింతున్ = తెలిపెదను.

4-701-| అనిహరినుద్దేశించి - అని = అని; హరిన్ = నారాయణుని; ఉద్దేశించి = గురించి; వారలు = వారు; విననిట్లనియెనో - వినన్ = వినునట్లు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; యీశా - ఈశా = నారాయణా {ఈశుడు - ప్రభుత్వము కలవాడు, భగవంతుడు}; యాత్మవేదులైనవారలకు - ఆత్మ = ఆత్మజ్ఞానము; వేదులు = తెలిసినవారు; ఐన = అయిన; వారలు = వారి; కున్ = కి; భవదీయోత్కర్షంబు - భవదీయ = నీ యొక్క ; ఉత్కర్షంబున్ = స్తుతించుట; స్వానందలాభకరంబుగావుననట్టి - స్వానంద = స్వ (తనకు) ఆనందమును, సు (మంచి) ఆనందమును ; లాభ = ప్రయోజనమును; కరంబున్ = కలిగించునది; కావునన్ = అందుచేత; అట్టి = అటువంటి; స్వానందలాభంబు - స్వానందలాభంబున్ = స్వానందలాభములు; మాకుంగలుగవలయు - మాకున్ = మాకుకూడ; కలుగవలయున్ = కలుగవలెను; నీవు - నీవున్ = నీవు; పరిపూర్ణానంద - పరిపూర్ణ = సంపూర్ణ; ఆనంద = ఆనందము; స్వరూపుండవు = స్వరూపముగాకలవాడవు; ఇట్టి = ఇటువంటి; సర్వాత్మకుండవైన - సర్వాత్మకుండవు = సర్వము తానైనవాడవు; ఐన = అయిన; నీకు - నీ = నీ; కున్ = కు; నమస్కరింతునని - నమస్కరింతును = నమస్కరించెదను; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-702-‌| పంకజనాభాయ = హరి {పంకజనాభుడు - పద్మము నాభిన కలవాడు, విష్ణువు}; సంకర్షణాయ = హరి {సంకర్షణుడు - చతుర్వ్యూహములలోని సంకర్షణుడు, అహంకారమునకు అధిష్టాత, విష్ణువు}; శాంతాయ = హరి {శాంతుడు - శాంతముకలవాడు, విష్ణువు}; విశ్వప్రభోధాయ = హరి {విశ్వప్రభోధాయ - జగతికి చైతన్యము కలిగించువాడు, విష్ణువు}; భూతసూక్ష్మేంద్రియాత్మనే = హరి {భూతసూక్ష్మేంద్రియాత్మన - జీవులకు సూక్ష్మేంద్రియములు (తన్మాత్రలు , ఇంద్రియములు) తానైన వాడు , విష్ణువు}; సూక్ష్మాయ = హరి {సూక్ష్ముడు - సూక్ష్మమే తానైనవాడు , విష్ణువు}; వాసుదేవాయ = హరి {వాసుదేవుడు - చతుర్వ్యూహములలోని వాసుదేవుడు, బుద్ధికి అధిష్టానదేవత, సమస్తమందు వసించెడి దేవుడు, విష్ణువు}; పూర్ణాయ = హరి {పూర్ణుడు - విశ్వమంతా నిండియున్నవాడు , పరిపూర్ణమైనవాడు, విష్ణువు}; పుణ్యాయ = హరి {పుణ్యుడు - పుణ్యమే తానైనవాడు, విష్ణువు}; నిర్వికారాయ = హరి {నిర్వికారుడు - వికారములు (మార్పులు) లేనివాడు, విష్ణువు}; కర్మవిస్తారకాయ = హరి {కర్మవిస్తారకాయుడు - వేదకర్మలను విస్తరింపజేయువాడు, విష్ణువు}; క్షేత్రపాలాయ = హరి {క్షేత్రపాలుడు - శరీరములు అనెడి క్షేత్రములను పాలించువాడు , విష్ణువు}; త్రైలోక్యపాలకాయ = హరి {త్రైలోక్యపాలకుడు - త్రైలోక్య (ముల్లోకములను) పాలకుడు, విష్ణువు}; సోమరూపాయ = హరి {సోమరూపుడు - స ఉమ (శివుని) రూపము కలవాడు , విష్ణువు}; తేజోబలాఢ్యాయ = హరి {తేజోబలాఢ్యుడు - తేజము బలము మిక్కిలిగా కలవాడు , విష్ణువు}; స్వయంజ్యోతిషే = హరి {స్వయంజ్యోతిషుడు - స్వయముగా ప్రకాశము కలవాడు , విష్ణువు}; **దురన్త్యాయ** - దురన్తాయ = హరి {దురన్తుడు - దురితములను అంతముచేయువాడు, విష్ణువు}; కర్మసాధనాయ = హరి {కర్మసాధనుడు - వేదకర్మలకు సాధనమైనవాడు, విష్ణువు}.

4-702.1-‌| పురాపురుషాయ = హరి {పురాపురుషుడు - పురాణపురుషుడు, విష్ణువు}; యజ్ఞరేతసే = హరి {యజ్ఞరేతస్సుడు - యజ్ఞమునకు రేతస్సువంటివాడు (కారణుడు) , విష్ణువు}; జీవతృప్తాయ = హరి {జీవతృప్తుడు - జీవమనెడు తృప్తము (పురోడాశము, యజ్ఞార్థమైన ఆపూపము) కలవాడు, విష్ణువు}; పృథ్వీరూపకాయ = హరి {పృథ్వీరూపకుడు - భూమికి రూపము యిచ్చినవాడు, విష్ణువు}; లోకాయ = హరి {లోకుడు - లోకము స్వరూపముగ కలవాడు, విష్ణువు}; **నభసేన్తకాయ** - నభసే = హరి {నభస్సు - ఆకాశము తానైనవాడు, విష్ణువు}; అన్తకాయ = హరి {అన్తకుడు - లయకారకుడు, విష్ణువు}; విశ్వయోనయే = హరి {విశ్వయోని - విశ్వమునకు ఉత్పత్తిస్థానమైనవాడు, విష్ణువు}; విష్ణవే = హరి {విష్ణువు - వ్యాపించెడివాడు, విష్ణువు}; జిష్ణవే = హరి {జిష్ణువు - జయించెడివాడు, విష్ణువు}; నమోస్తు = నమస్కారము.

4-703-‌| **స్వర్గాపవర్గసుద్వారాయ** - స్వర్గాపర్గసుద్వారాయ = హరి {స్వర్గాపర్గసుద్వారము - స్వర్గమునకు అపవర్గము (మోక్షము)నకు మంచిద్వారమువంటివాడు, విష్ణువు}; సర్వరసాత్మనే = హరి {సర్వరసాత్మ - సమస్త రసములకు అంతర్యామి, విష్ణువు}; పరమహంసాయ = హరి {పరమహంస - అత్యున్నతమైన ఆత్మ , పరమాత్మ, విష్ణువు}; ధర్మపాలాయ = హరి {ధర్మపాల - ధర్మమును కాపాడెడివాడు, విష్ణువు}; సద్ధితఫలరూపకాయ = హరి {సద్ధితఫలరూపకుడు - సత్ (మంచివారి)కి ఫలితమే రూపము యైనవాడు, విష్ణువు}; కృష్ణాయ = హరి {కృష్ణుడు - నల్లనివాడు, విష్ణువు}; ధర్మాత్మనే = హరి {ధర్మాత్మ - సకల ధర్మములకు అంతర్యామి , విష్ణువు}; సర్వశక్తియుక్తాయ = హరి {సర్వశక్తియుక్తుడు - సమస్తమైన శక్తులుకలవాడు,

విష్ణువు}; ఘనసాంఖ్యయోగీశ్వరాయ = హరి {ఘనసాంఖ్యయోగీశ్వరుడు - ఘన (గొప్ప) సాంఖ్యయోగులకు ఈశ్వరుడు , విష్ణువు}; హిరణ్యవీర్యాయ = హరి {హిరణ్యవీర్యుడు - హిరణ్యగర్భాండమునకు వీర్యము (కారణభూతము) యైనవాడు, విష్ణువు}; రుద్రాయ = హరి {రుద్రుడు - రౌద్రము కలవాడు, విష్ణువు}; శిష్టనాథాయ = హరి {శిష్టనాథాయ - శిష్టు (జ్ఞాను)లకు నాథుడు (రక్షకుడు), విష్ణువు}; దుష్టవినాశాయ = హరి {దుష్టవినాశ - చెడును (పాపులను) నాశనము చేయువాడు , విష్ణువు}; **శూన్యప్రవృత్తాయకర్మణే** - శూన్యప్రవృత్తాయ = హరి {శూన్యప్రవృత్తుడు - శూన్యమైన ప్రవృత్తులు కలవాడు , విష్ణువు}; అకర్మణే = హరి {అకర్మణుడు - కర్మములు అంచరించనివాడు, విష్ణువు}; మృత్యవే = హరి {మృత్యువు - మృత్యుస్వరూపుడు, విష్ణువు}; **విరాట్ఛరీరాయ** - విరాట్ఛరీరాయ = హరి {విరాట్ఛరీరుడు - విరాట్ (విశ్వము సమస్తమును) దేహముయైన వాడు, విశ్వరూపుడు, విష్ణువు}.

4-703.1-| నిఖిలధర్మాయ = హరి {నిఖిలధర్ముడు - సమస్తమైన ధర్మములు తానైనవాడు, విష్ణువు}; వాగ్విభూతయే = హరి {వాగ్విభూతుడు - వాక్కు అనెడి వైభవముయైనవాడు , విష్ణువు}; నివృత్తాయ = హరి {నివృత్తుడు - ప్రవృత్తులు లేనివాడు, విష్ణువు}; **సత్పుణ్యభూరివర్చసేఖిలధర్మదేహాయచాత్మనేనిరుద్ధాయ** - సత్పుణ్యభూరివర్చసే = హరి {సత్పుణ్యభూరివర్చస్సు - సత్(సత్యమైన) భూరి గొప్ప వర్చస్ (పర్కాశముగలవాడు , విష్ణువు}; అఖిలధర్మదేహాయ = హరి {అఖిలధర్మదేహుడు - సమస్త ధర్మముల స్వరూపమైనవాడు, విష్ణువు}; చ = మరియు; ఆత్మనే = హరి {ఆత్మ - పరమాత్మ, విష్ణువు}; అనిరుద్ధాయ = హరి {అనిరుద్ధుడు - అడ్డుకొనరానివాడు, చతుర్వ్యూహములలోని అనిరుద్ధుడు (చిత్తమునకు సంకేతము), విష్ణువు}; = నిభృతాత్మనే = హరి {నిభృతాత్మ - వృద్ధిక్షయములులేని స్థిరమైన ఆత్మ, విష్ణువు}; నమోస్తు = నీకు నమస్కారము.

4-704-| **సర్వసత్త్వాయ** - సర్వసత్తాయ = హరి {సర్వసత్తుడు - అఖిలమైన సత్తువలు (సామర్థ్యములు) తానైన వాడు , విష్ణువు}; దేవాయ = హరి {దేవ - దేవుడు, విష్ణువు}; సన్నియామకాయ = హరి {సన్నియామకుడు - సత్ (సత్యమైన) నియామకుడు, విష్ణువు}; బహిరన్తరాత్మనే = హరి {బహిరన్తరాత్మ - పరమాత్మ మరియు అంతరాత్మ అయినవాడు , విష్ణువు}; కారణాత్మనే = హరి {కారణాత్మ - కారణభూతమైన ఆత్మ, విష్ణువు}; సమస్తార్థలిఙ్గాయ = హరి {సమస్తార్థలిఙ్గము - సమస్త ప్రయోజనములకు లింగము (చిహ్నము) యైనవాడు , విష్ణువు}; నిర్గుణాయ = హరి {నిర్గుణుడు - త్రిగుణాతీతుడు, విష్ణువు}; వేధసే = హరి {వేధ - బ్రహ్మదేవుని స్వరూపము యైనవాడు, విష్ణువు}; జితాత్మకసాధవే = హరి {జితాత్మకసాధు - చిత్తమనెడి ఆత్మను జయించిన సాధుస్వరూపుడు, విష్ణువు}; నమోస్తు = నమస్కారము.

4-705-| అని = అని; **మఱియుఁబ్రద్యుమ్నుండవునునంతరాత్మవును** - మఱియున్ = ఇంకను; ప్రద్యుమ్నుండవు = హరి {ప్రద్యుమ్నుడు - చతుర్వ్యూహములలోని ప్రద్యుమ్నుండు, అహంకారము సంజ్ఞగాకలవాడు, విష్ణువు}; అంతరాత్మవును = హరి {అంతరాత్మ - లోపల నుండెడి ఆత్మ, విష్ణువు}; సమస్తశేషకారణుండవును = హరి {సమస్తశేషకారణుడు - సమస్తము తనలోని భాగముకాగా శేషము(మిగిలినదాని)నకు కారణము యైనవాడు , విష్ణువు}; **చాతుర్హోత్రరూపుండవునునంతకుండవును** - చాతుర్హోత్రరూపుండవును = హరి {చాతుర్హోత్రరూపుడు - చాతుర్హోత్రము స్వరూపమైనవాడు, విష్ణువు}; అంతకుండవును = హరి

{అంతకుడు - లయకారణుడు, విష్ణువు}; సర్వజ్ఞుండవును = హరి {సర్వజ్ఞుడు - సమస్తమైన జ్ఞానము కలవాడు , విష్ణువు}; జ్ఞానక్రియారూపుండవునునంతఃకరణవాసివియునునైన - జ్ఞానక్రియారూపుండవును = హరి {జ్ఞానక్రియారూపుడు - తత్త్వజ్ఞానము వేదక్రియలు స్వరూపము యైనవాడు , విష్ణువు}; అంతఃకరణవాసివియున్ = హరి {అంతఃకరణవాసివి - అంతఃకరణములో నివసించెడివాడు, విష్ణువు}; ఐన = అయిన; నీకు - నీకున్ = నీకు; నమస్కరింతునని - నమస్కరింతును = నమస్కరించెదను; అని = అని.

4-706-| అనఘా = పుణ్యుడా; దేవ = దేవుడ; భవత్పదవనరుహసందర్శనేచ్ఛ - భవత్ = నీ యొక్క; పద = పాదములు అనెడి; వనరుహ = పద్మమును; సందర్శన = చూసెడి; ఇచ్చన్ = కోరికతో; వఱలిన = వర్తిల్లెడి; మాకున్ - మా = మా; కున్ = కు; విను = వినుము; వైష్ణవసత్కృతమై - వైష్ణవ = విష్ణుభక్తులచేత; సత్కృతము = పూజింపబడినది; ఐ = అయ్యి; యెనయు = అతిశయించు; భవర్దర్శనంబునీవె - భవత్ = నీ యొక్క ; దర్శనంబున్ = దర్శనమును; ఈవె = ఇమ్ము; మహాత్మ = గొప్పవాడ.

4-707-| అది = అది; యెట్టిదనిన - ఎట్టిది = ఎటువంటిది; అనిన = అన్నచో.

4-708-| అనఘ = పుణ్యుడా; సకలేంద్రియగుణాంజనమును - సకల = సర్వ; ఇంద్రియ = ఇంద్రియముల; గుణాన్ = లక్షణములకు; అంజనమున్ = అంజనము , కాటుక; భక్తప్రియంబు - భక్త = భక్తులకు; ప్రియంబున్ = ప్రీతికరము; జలదశ్యామంబును - జలద = మేఘమువలె; శ్యామంబునున్ = నల్లనిది; సౌందర్యసమగ్రమునసుపమమును - సౌందర్య = అందమునకు; సమగ్రము = సంపూర్ణత్వము; అనుపమును = సాటిలేనిది; నిఖిలమంగళావహమగుచున్ - నిఖిల = సర్వ; మంగళ = శుభములకు; ఆవహము = కలుగజేయునది; అగుచున్ = అగుచూ.

4-709-| మఱియును - మఱియున్ = ఇంకను.

4-710-| అళికులోపమ - అళి = తుమ్మెదల; కుల = గుంపుతో; ఉపమ = పోల్చదగిన; లసదలకశోభితమగునమృతాంశు రేఖానిభాననమును - లసత్ = మెరుస్తున్న; అలక = ముంగురులతో; శోభితము = శోభిల్లుతున్నది; అగు = అయిన; అమృతాంశురేఖా = వెన్నెలకిరణము {అమృతాంశుడు - అమృతము వంటి అంశ (వెన్నెల) కలవాడు, చంద్రుడు}; నిభ = వంటి; ఆననమున్ = ముఖము; = సమకర్ణదివ్యభూషాప్రభాకలితంబు - సమ = చక్కటి; కర్ణ = చెవుల; దివ్య = దివ్యమైన; భూష = భూషణముల; ప్రభా = కాంతులు; కలితంబున్ = కలిగినది; సుందరభ్రూనాససురుచిరంబు - సుందర = అందమైన; భ్రూ = కనుబొమలు; నాస = ముక్కుతో; సు = మిక్కిలి; రుచిరంబున్ = తేజోవంతమైనది; సలలితకుందకుట్మలసన్నిభ ద్విజపూరితస్నిగ్ధకపోలయుగము - సలలిత = అందముగల; కుంద = మల్లె; కుట్మల = మొగ్గల; సన్నిభ = వంటి; ద్విజ = పళ్ళతో; పూరిత = నిండైన; స్నిగ్ధ = నున్నటి; కపోల = బుగ్గల, చెక్కిళ్ళ; యుగ్మము = యుగళము; = పద్మపలాశశోభనలోచనంబును - పద్మ = పద్మముల; పలాశ = రేక వలె; శోభన = శోభకలిగిన; లోచనంబులును =

కన్నులు; మందస్మితాపాంగసుందరమును - మందస్మిత = చిరునవ్వుతోకూడిన; అపాంగ = కడకంటిచూపుతో; సుందరమును = అందమైనది.

4-710.1-| సస్మితాలోకసతతప్రసన్నముఖముఁగంబుసుందరరుచిరమంగళగళంబు - సస్మిత = చిరునవ్వుతోకూడిన; ఆలోక = చూపులతో; ప్రసన్న = ప్రసన్నమైన; ముఖమున్ = మోమును; కంబు = శంఖమువలె; సుందర = అందమైన; రుచిర = చక్కటి; మంగళ = శుభకరమైన; గళంబును = కంఠమును; హారమణికుండలప్రభాపూరకలిత - హార = హారములు; మణి = మణులు పొదిగిన; కుండల = చెవికుండలముల; ప్రభా = కాంతులతో; పూర = నిండుదనము; కలిత = కలిగిన; చారుమృగరాజసన్నిభస్కంధయుతము - చారు = అందమైన; మృగరాజ = సింహము {మృగరాజు - మృగములలో రాజువంటిది, సింహము}; సన్నిభ = వంటి; స్కంధ = భుజములు; యుతము = కలది.

4-711-| వెండియు - వెండియున్ = ఇంకను; శంఖచక్రగదాపద్మకలితాయతబాహుచతుష్టయంబును - శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదా = గద; పద్మ = పద్మములతో; కలిత = కలిగిన; ఆయత = విస్తారమైన; బాహు = చేతుల; చతుష్టయంబునున్ = నాలుగు (4); వైజయంతీవనమాలికాకౌస్తుభమణిశ్రీవిరాజితంబును - వైజయంతీ = వైజయంతిపూలుగల; వనమాలికా = వనమాలికలు {వనమాలికలు - ఆకులు పూలుతో అల్లిన మాలికలు }; కౌస్తుభమణి = కౌస్తుభమణిల; శ్రీ = శోభతో; విరాజితంబునున్ = విరాజిల్లుతున్నది; నిత్యానపాయిని - నిత్య = ఎప్పుడును; అనపాయిని = ఎడబాయనిది; యయిన - అయిన = అయిన; యిందిరాసుందరీరత్న - ఇందిర = లక్ష్మి అనెడి; సుందరీ = అందగత్తెలలో; మణి = మణి అనెడి; పరిస్పందంబునందనరి - పరిస్పందంబునన్ = దర్పణమును, అద్దమును; తనరి = అతిశయించి; తిరస్కృతనికషోపలంబైనవక్షస్థలంబును - తిరస్కృత = మెడ్డించెడి, ఓడించెడి; నికషోపలంబున్ = గీటురాయివంటిది; ఐన = అయిన; వక్షస్థలంబును = రొమ్ముభాగము; యుచ్ఛ్వాసనిశ్వాసంబులంజంచలంబులైన - ఉచ్ఛ్వాసనిశ్వాసంబులన్ = ఊపిరితీయుటవదలుటలవలన; చంచలంబులు = కదులుతున్నవి; ఐన = అయిన; వళిత్రయ - వళి = ముడుతల; త్రయ = మూటి (3); రుచిరప్రకాశమానదళోదరంబును - రుచిర = చక్కటి; ప్రకాశమాన = ప్రకాశించుతున్న; దళ = దట్టమైన; ఉదరంబును = పొట్ట; పూర్వ = పూర్వకాలమున; వినిర్గత = బయటపడిన; నిఖిల = సమస్తమైన; విశ్వంబునుంబ్రవిష్టంబుఁజేయురీతినొందుసలిలావర్తసన్నిభ - విశ్వంబునున్ = జగత్తును; ప్రవిష్టంబున్ = ప్రవేశపెట్టుట; చేయు = చేసెడి; రీతిన్ = విధమును; ఒందు = పొందు; సలిలావర్త = సుడిగుండము; సన్నిభ = వంటి; గంభీరనాభివివరంబును - గంభీర = లోతైన; నాభి = బొడ్డు; వివరంబునున్ = గుంట, కన్నము; పంకజకింజల్కవిభాసితదుకూలనిబద్ధ - పంకజ = పద్మముల; కింజల్క = కేసరముల వంటి; విభాసిత = వైభవముకలిగిన; దుకూల = పట్టుబట్టలు; నిబద్ధ = చక్కగాకట్టబడిన; కనకమేఖలాకలాపశోభితశ్యామపృథునితంబబింబంబును - కనక = బంగారు; మేఖలా = మొలనూలు; కలాప = భూషణముతో; శోభిత = శోభకలిగిన; శ్యామ = నల్లని; పృథు = విస్తారమైన; నితంబ = పిరుదులు; బింబంబునున్ = గుండ్రమైనవి; నీలకదళీస్తంభరుచిరోరుయుగళంబును - నీల = నల్లని; కదళీ = అరటి; స్తంభ = స్తంభముల; రుచిర = చక్కదనముగల; ఊరు = తొడల; యుగళంబును = జంట; సమచారుజంఘంబును -

సమ = చక్కటి; చారు = అందమైన; జంఘుంబునున్ = పిక్కలు; **నిమ్నజానుయుగళంబునుబద్మపత్ర భాసురపాదద్వయంబును** - నిమ్న = గభీరమైన; జాను = మోకాళ్ళ; యుగళంబును = జంట; పద్మ = తామర; పత్ర = ఆకులవలె; భాసుర = ప్రకాశించెడి; పాద = పాదముల; ద్వయంబును = జంట; **మదీయాంతరంగతమోనివారకనిర్మల చంద్రశకల సన్నిభనఖంబునుగిరీట** - మదీయ = నాయొక్క; అంతరంగ = మనసులోపలి; తమః = చీకటిని; నివారక = పోగొట్టెడి; నిర్మల = స్వచ్ఛమైన; చంద్ర = చంద్రుని; శకల = వంకకు; సన్నిభ = సమానమైన; నఖంబునున్ = గోర్లు; కిరీట = కిరీటము; కుండల = చెవికుండలములు; **గ్రైవేయహార** - గ్రైవేయ = దండలు; హార = హారములు; కేయూర = చేతికడియములు; వలయ = మురుగులు; ముద్రికా = ఉంగరములు; **మణినూపురాది** - మణి = మణులు పొదిగిన; నూపుర = కడియములు; **వివిధభూషణభూషితంబును** - వివిధ = రకరకముల; భూషణ = నగలతో; భూషితంబును = అలంకరింపబడినది; **నిరస్తసమస్తనతజనసాధ్వసంబును** - నిరస్త = పోగొట్టబడిన; సమస్త = అఖిల; నత = నమస్కరించెడి; జన = వారి; సాధ్వసంబును = భయములు; **భక్తజనమనోహరంబును** - భక్త = భక్తులైన; జన = వారి; మనోహరంబును = సుందరమైనది; **సర్వమంగళాకరంబునునైన** - సర్వ = అఖిల; మంగళ = శుభములకు; ఆకరమునున్ = నివాసమును; ఐన = అయిన; **భగవద్దివ్యరూపంబుఁదామసజన** - భగవత్ = భగవంతుని; దివ్య = దివ్యమైన; రూపంబున్ = రూపమును; తామస = తమోగుణముగల; జన = వారిని; **సన్మార్గప్రదర్శకుండవైన** - సత్ = మంచి; మార్గ = దారిలో; ప్రదర్శకుండవు = చక్కగాచూపెడివాడవు; ఐన = అయిన; **మమ్ముఁగృతార్థులంజేయుమని** - మమ్మున్ = మమ్ములను; కృతార్థులన్ = సార్థకమైనవారిని; చేయుము = చేయుము; అని = అని; **మాకుంజూపి** - మాకున్ = మాకు; చూపి = చూపించి; నీవు = నీవు; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; =

4-712-| **ఆత్మకుఁబరిశుద్ధినర్థించువారికి** - ఆత్మ = ఆత్మ; కున = కి; పరిశుద్ధిన్ = స్వచ్ఛతను; అర్థించు = కోరెడి; వారు = వారు; కిన్ = కి; **ధ్యేయవస్తువు** - ధ్యేయ = ధ్యానింపదగిన; వస్తువు = వస్తువు; **భవద్దివ్యమూర్తి** - భవత్ = నీ యొక్క; దివ్య = దివ్యమైన; మూర్తిన్ = స్వరూపము; **యంచితస్వర్గరాజ్యాభిషిక్తునకైన** - అంచిత = గౌరవప్రదమైన; స్వర్గ = స్వర్గమున; రాజ్య = రాజ్యమునకు; అభిషిక్తున్ = పట్టముగట్టబడినవాని; కైనన్ = అయినను; **సమధికస్పృహణీయతముఁడవీవు** - సమ = మిక్కిలి; అధిక = అధికమైన; స్పృహణీయతముడవు = కోరదగినవారిలో అత్యుత్తముడవు {స్పృహణీయుడు - స్పృహణీయతరుడు - స్పృహణీయతముడు}; ఈవు = నీవు; **సద్భక్తియుతభక్తజనసులభుండవు** - సత్ = సత్యమైన; భక్తి = భక్తి; యుత = కలిగుండెడి; జన = వారికి; సులభుండవు = సుళువుగాలభించువాడవు; **దుష్టాత్ములకుఁగడు** - దుష్ట = చెడ్డ; ఆత్ముల్ = మనసుకలవారల; కున్ = కు; కడు = మిక్కిలి; **దుర్లభుండవాత్మదర్శనులకునరయగమ్యుండవునై** - దుర్లభుండవు = కష్టసాధ్యుడవు; ఆత్మదర్శనుల్ = తత్త్వదర్శనులకు; అరయన్ = విచారించిన; గమ్యుండవు = లక్ష్యము యైనవాడవు; ఐ = అయ్యి; = **యర్థి** - అర్థిన్ = కోరి; **విలసిల్లుదనఘచరిత** - విలసిల్లుదు = విరాజిల్లెదవు; అనఘ = పుణ్య; చరిత = నడవడికకలవాడ.

4-712.1-| యిట్టినిఖిలదురారాధ్యునీశు - ఇట్టి = ఇటువంటి; నిఖిల = సమస్తమైనవారికి; దురారాధ్యున్ = ఆరాధించుటకు కష్టమైనవాని; ఈశున్ = భగవంతుని; నిన్ను - నిన్నున్ = నిన్ను; నెఱయ - నెఱయన్ = నిండుగా; సుజనులకైన - సుజనుల్ = దేవతలు; కైనన్ = కి అయినను; వర్ణింపరాదు = స్తుతింపజాలరు; వఱలనెవ్వఁడు - వఱలన్ = వర్తించి; ఎవ్వడు = ఎవరైతే; పూజించు = సేవించునో; వాఁడు - వాడు = వాడు; విడువఁజాలునే - విడువన్ = విడుచుట; పద్మదళనేత్ర = నారాయణ {పద్మదళనేత్రుడు - పదమ్మమురేకులవంటి కన్నులు కలవాడు, విష్ణువు}; సచ్చరిత్ర - సచ్చరిత్ర = మంచి కథలుకలవాడ; విడువఁజాలునే - చాలునే = చేయగలుగునా.

4-713-| ఎనసిన = విస్తరించిన, సిద్ధించిన; భక్తియోగముననే - భక్తియోగముననన్ = భక్తియోగమున; భవదీయపదాబ్జమొందఁగాననయమున్ననయముఁగోరువాఁడు - భవదీయ = నీ యొక్క; పదా = పాదములు అనెడి; అబ్జము = పద్మములను; పొందగా = పొందగా; అనయమున్ = ఎల్లప్పుడు; కోరువాడు = కోరెడివాడు; చటులాగ్రహభీషణవీర్యశౌర్యతర్జనములచేననూనగతి - చటుల = భయంకరము; ఆగ్రహ = కోపము; భీషణ = భీషణము; వీర్య = శౌర్యము; తర్జనముల్ = భయపెడుతూ {తర్జనము - చూపుడు వేలుతో బెదిరించుట}; చేన్ = చేత; అనూన = దేనికిని తగ్గని; గతిన్ = విధముగా; సర్వజగంబులు - సర్వ = అన్ని; జగంబులున్ = లోకములను; సంహరించు నయ్యనుపముఁడైన - సంహరించున్ = సంహరించెడి; ఆ = ఆ; అనుపముడున్ = సాటిలేనివాడు; ఐన = అయిన; కాలునిభయంబునుబొందఁడు - కాలునినన్ = యముని వలన; భయంబునున్ = భయమును; పొందడున్ = పొందడు; సుమ్ము = సుమా; కావునన్ = అందుచేత.

4-714-| ఇట్టి = ఇటువంటి; నీ = నీ యొక్క; పాదమూలంబులెవ్వఁడేనిబొంది - పాదమూలంబున్ = అరికాలును; ఎవ్వడు = ఎవరు; ఏని = అయితే; పొంది = ధ్యానించి; ధన్యాత్ముఁడౌనట్టి - ధన్యాత్ముడు = ధన్యమైనఆత్మకలవాడు; ఔను = అగునో; అట్టి = అటువంటి; పుణ్యుఁడొండు - పుణ్యుడు = పుణ్యవంతుడు; ఒండు = మరింకొకటి; మనములోపలఁగోరునే - మనము = మనసు; లోపలన్ = లో; కోరునే = కోరునా ఏమి, కోరడు; మఱచియైననవ్యయానంద - మఱచి = మరచిపోయి; ఐనన్ = అయినా; అవ్యయానంద = విష్ణుమూర్తి {అవ్యయానందుడు - తరుగని ఆనందస్వరూపుడు, విష్ణువు}; గోవింద = విష్ణుమూర్తి; హరి = విష్ణుమూర్తి; ముకుంద = విష్ణుమూర్తి.

4-715-| హరి = విష్ణుమూర్తి; నీ = నీ యొక్క; భక్తులతోడను - భక్తుల్ = భక్తులు; తోడను = తోటి; నిరుపమగతిఁజెలిమిచేయు - నిరుపమ = సాటిలేని; గతిన్ = విధముగా; చెలిమిన్ = స్నేహము; చేయు = చేసెడి; నిమిషార్థముతో - నిమిష = రెప్పపాటుకాలములో; అర్థమున్ = సగము; తో = తోటి; సరిగాదు - సరి = సమానము; కాదు = కాదు; మోక్షమనినన - మోక్షము = ముక్తి; అనిన్ = అని; అనన్ = అనగా; చిరశుభమగు - చిర = మిక్కిలి; శుభము = శుభము; అగు = అయిన; మర్త్యసుఖముఁజెప్పఁగనేలా - మర్త్య = లౌకికి; సుఖమున్ = సుఖమును; చెప్పగన్ = చెప్పుట; ఏల = ఎందులకు.

4-716-| **దురితవినాశకపదపంకరుహ** - దురిత = పాపములను; వినాశక = నాశనము చేసేటటువంటి; పద = పాదములు అనెడి; పంకరుహము = పద్మములు కలవాడ; **భవత్కీర్తితీర్థకణచయబాహ్యాంతర** - భవత్ = నీ యొక్క; కీర్తి = కీర్తి అనెడి; తీర్థ = నీటి; కణ = కణముల; చయ = సమూహముచే; బాహ్య = బయటలను; అంతర = లోపలను; **సేకధూతకల్మష** - సేక = తడపబడుటవలన; ధూత = పోగొట్టబడిన; కల్మష = కల్మషములుగల; పురుషులు = మానవులు; **ధరమీఁదఁ దీర్థభూతులుగారే** - ధర = భూమి; మీదన్ = పైన; తీర్థభూతులు = తీర్థములుతామైనవారు; కారే = కారా ఏమి, అగుదురు.

4-717-| అట్టి = అటువంటి; **భూతదయాసమేతులును** - భూత = జీవుల ఎడ ; దయా = కృప; సమేతులు = కలిగి యుండువారు; **రాగాదివిరహితచిత్తులునునార్జవాది** - రాగ = రాగద్వేషములు; ఆది = మొదలైనవి; విరహిత = బొత్తిగలేని; చిత్తులున్ = మనసులుకలవారు; ఆర్జవ = ఋజువర్తన, సూటిగానడచుట; ఆది = మొదలగు; **గుణయుక్తులునునయిన** - గుణ = సుగుణములు; యుక్తులున్ = కలవారు; అయిన = అయినట్టి; **భాగవతజనుల** - భాగవత = భాగవతులు యయిన; జనులన్ = వారి; **సంగంబు** - సంగంబున్ = సాంగత్యము; **మాకుంగలుగఁజేయుము** - మాకున్ = మాకు; కలుగన్ = కలుగునట్లు; చేయుము = చేయుము; ఇదియ = ఇదే; **మమ్మనుగ్రహించుట** - మమ్ముున్ = మమ్ములను; అనుగ్రహించుట = అనుగ్రహించుట; **యని** - అనిన్ = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-718-| సరసిజనాభ = విష్ణుమూర్తి {సరసిజనాభుడు - సరసిజము (పద్మము) నాభి (బొడ్డు)న కలవాడు , విష్ణువు}; **సత్పురుషసంగసమంచితభక్తియోగవిస్ఫురణననుగ్రహింపబడి** - సత్ = మంచి; పురుష = వారి; సంగమ = సాంగత్యము వలన; సమంచిత = చక్కగాకలిగిన; భక్తియోగ = భక్తియోగము; విస్ఫురణన్ = విస్తరించుట; అనుగ్రహింపబడి = ఇవ్వబడి; **శుద్ధమునొందినవాని** - శుద్ధమున్ = శుద్ధిచేయబడుటను; ఒందిన = పొందిన; వాని = వాని యొక్క; **చిత్తమస్థిర** - చిత్తమున్ = మనసు; అస్థిర = చంచలమైన; **బహిరంగముంగనదు** - బహిరంగమున్ = బయటి ప్రపంచమును; కనదున్ = చూడదు; **చెందదు** - చెందదున్ = చెందదు; **భూరితమస్స్వరూపసంసరణగుహాంజిరంబుగనఁజాలు** - భూరి = అత్యధికమైన; తమస్ = తమోగుణ, చీకటి; స్వరూప = రూపముగల; సంసరణ = సంసారము యనెడి; గుహన్ = గుహను; చిరంబున్ = స్థిరముగ; కనజాలున్ = చూడగలుగును; **భవన్మహనీయతత్త్వమున్** - భవత్ = నీ యొక్క; మహనీయ = గొప్ప; తత్త్వమున్ = తత్త్వమును.

4-719-| అది = అది; **యెట్టిదనిన** - ఎట్టిది = ఎటువంటిది; అనినన్ = అనినచో.

4-720-| **అరయంగనేమిటి** - అరయగన్ = తరచిచూసిన; ఏమిటి = దేని; **యందునీ** - అందున్ = వలన; ఈ = ఈ; **విశ్వంబు** - విశ్వంబున్ = జగత్తును; **విదితమైయుండునీ** - విదితమున్ = తెలియబడునది; ఐ = అయ్యి; ఈ = ఆ; **విశ్వమందునేది** - విశ్వము = భువనము; అందున్ = లో; ఏది = ఏది; **ప్రకాశించునెప్పుడునట్టి** - ప్రకాశించున్ = ప్రకాశించునో; ఎప్పుడున్ = ఎప్పుడును; అట్టి = అటువంటి; స్వయంజ్యోతి = స్వయముగ ప్రకాశించెడి దీపము ;

**నిత్యంబునవ్యయంబునాకాశమునుబోలి** - నిత్యంబున్ = శాశ్వతమైనది; అవ్యయంబున్ = తరుగనిది; ఆకాశమున్ = ఆకాశమును; పోలి = వలె; **యవిరళవ్యాపకమగునాత్మతత్త్వంబునధిక** - అవిరళ = సందులేకుండగ; వ్యాపకమున్ = వ్యాపించినది; అగు = అయిన; ఆత్మ = ఆత్మ యొక్క; తత్త్వంబున్ = తత్త్వము; అధిక = అదికమైన; **మహిమనమరు** - మహిమన్ = మహిమతో; అమరు = చక్కగాయుండెడిది; **పరబ్రహ్మమగునని** - పరబ్రహ్మము = పరబ్రహ్మము; అగును = అయియుండును; అని = అని; పల్కి = పలికి; **యిట్లనియెనవిక్రియుండైనవాఁడునెవ్వఁడాతఁడుదనయందునెపుడునాత్మ** - ఇట్లనియెన్ = ఈ విధముగ; అనియెన్ = పలికెను; అవిక్రియుండు = స్థితిభేదములు లేనివాడు; ఐన = అయిన; వాడు = వాడు; ఎవ్వడు = ఎవరో; అతడు = అతడు; తన = తన; అందున్ = లో; ఎపుడున్ = ఎప్పుడును; ఆత్మ = తన; =

4-720.1-| = కార్యకరణ = పనులుతనేచేసుకొనెడి; **సమర్థంబుగాని** - సమర్థంబున్ = సమర్థతకలవి అగును; కాని = కాని; భేద = భేద; **బుద్ధిజనకంబునాఁదగు** - బుద్ధి = భావమును; జనకంబున్ = పుట్టించునది; నా = అనుటకు; తగు = తగనది; **భూరిమాయఁజేసి** - భూరి = అత్యధికమైన; మాయన్ = మాయ; చేసి = వలన; **విశ్వంబు** - విశ్వంబున్ = భువనములను; **సత్యంబుగా** - సత్యంబున్ = నిజమైనది; కాన్ = అగునట్లు; **సృజించె** - సృజించెన్ = సృష్టించెను.

4-721-| **మరలఁమరలఁబెక్కుమాఱులీ** - మరలమరలన్ = మళ్ళీమళ్ళీ; పెక్కు = అనేక; మారులున్ = సార్లు; ఈ = ఈ; **విశ్వంబు** - విశ్వంబున్ = జగత్తును; **జననవృద్ధివిలయసంగతులనునందఁజేయుచుండునట్టి** - జనన = సృష్టి; వృద్ధి = స్థితి; విలయ = విలయము యొక్క; సంగతులనున్ = సాంగత్యములను; అందన్ = చెందునట్లు; చేయుచుండు = చేస్తుండెడి; అట్టి = అటువంటి; **యీశ్వరుఁడవై** - ఈశ్వరుడవు = భగవంతుడవు; ఐ = అయ్యి; తనరు = అతిశయించెడి; **నిన్ను నాత్మతత్త్వముగను** - నిన్నున్ = నిన్ను; ఆత్మ = ఆత్మయొక్క; తత్త్వముగను = తత్త్వముగా.

4-722-| **తెలియుదుమని** - తెలియుదుము = తెలిసికొంటిమి; అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **యోగపరాయణులగువారు** - యోగ = యోగమునందు; పరాయణులు = నిష్టకలవారు; అగు = అయిన; వారు = వారు; **శ్రద్ధాసమన్వితులై** - శ్రద్ధా = శ్రద్ధ; సమన్వితులు = కలిగినవారు; ఐ = అయ్యి; **క్రియాకలాపంబులనంతఃకరణోపలక్షితంబయిన** - క్రియ = తమపనులను; కలాపంబులన్ = చేసెడివిధానములలో; అంతఃకరణ = మనసుచే; ఉపలక్షితంబున్ = గమనింపబడినది; అయిన = అయిన; భవదీయ = నీ యొక్క; **రూపంబు** - రూపంబున్ = రూపమును; యజింతురు = పూజింతురు; వారు = వారు; **వేదాగమతత్త్వజ్ఞానులు** - వేద = వేదములు; ఆగమ = ఆగమశాస్త్రములు; తత్త్వ = తత్త్వశాస్త్రములు యందు; జ్ఞానులు = విజ్ఞానము కలవారు; **నీవాద్యుండవుననాదియునద్వితీయుండవును** - నీవున్ = నీవు; ఆద్యుండవునున్ = మొట్టమొదటివాడవు; అనాదియున్ = పుర్వమునుండి యున్నవాడవు; అద్వితీయుండవును = సాటిలేనివాడవు; **మాయాశక్తియుక్తుండవునునై** - మాయాశక్తియుక్తుండవును = మాయ అనెడి శక్తికలవాడవు; ఐ = అయ్యి; **విలసిల్లుచుండుదువట్టి** - విలసిల్లుచుండుదువు = ప్రకాశించుచుందువు; అట్టి = అటువంటి; **మాయాశక్తిచేత** - మాయా = మాయయొక్క; శక్తి = శక్తి; చేత = వలన.

4-723-| చతురాత్మ = నేర్పరితనముగలవాడ; సత్త్వరజస్తమోగుణములు = త్రిగుణములు; **వరుస** - వరుసన్ = వరుసగా; జనించెను = పుట్టెను; **వానివలన** - వాని = వాటి; వలనన్ = వలన; **మహదహంకారతన్మాత్ర** - మహత్ = మహత్తు; అహంకార = అహంకారము; తన్మాత్ర = తన్మాత్రలు; **నభోమరుదనల** - నభస్ = ఆకాశము; మరుత్ = వాయువు; అనల = అగ్ని; **జలావని** - జల = నీరు; అవని = భూమి; ముని = మునులు; సుపర్వ = దేవతలు; **భూతగణాత్మక** - భూతగణ = జీవజాలము; ఆత్మక = కూడినట్లు; **స్ఫురణన్** - స్ఫురణన్ = అనిపించెడి; **విశ్వంబు** - విశ్వంబున్ = భువనమును; **భిన్నరూపముననుత్పన్నమయ్యె** - భిన్న = వివిధ; రూపముననను = రూపములతో; ఉత్పన్నము = సృష్టింపబడునవి; అయ్యెన్ = అయ్యెను; దేవ = భగవంతుడ; **యీ** - ఈ = ఈ; **గతి** - గతిన్ = విధముగ; భవదీయ = నీ యొక్క; **మాయనుజేసి** - మాయను = మాయ; చేసి = వలన; **రూఢిఁజతుర్విధరూపమైన** - రూఢిన్ = స్థిరముగా; చతుర్ = నాలుగు; విధరూపము = విధములు, వ్యూహములు; ఐన = అయిన.

4-723.1-| **పురమునాత్మాంశమునఁజెందు** - పురమున్ = పురము అనెడి శరీరము; ఆత్మ = తన యొక్క; అంశమునన్ = అంశచేత; చెందు = చెందెడి; **పురుషుఁడింద్రియములచే** - పురుషుండు = మానవుడు; ఇంద్రియముల్ = ఇంద్రియములు; చేన్ = చేత; **విషయసుఖములనుభవించు** - విషయ = ఇంద్రియార్థములనెడి; సుఖముల్ = సుఖములను; అనుభవించున్ = అనుభవించును; మహిని = భూమిమీద; **మధుమక్షికాకృతమధువుఁబోలి** - మధుమక్షికా = తేనెటీగచే; కృత = చేయబడిన; మధువున్ = తేనెను; పోలి = వలె; **యతనిఁబురవర్తి** - అతనిన్ = అతనిని; పురవర్తి = పురములోనుండెడివాడు; **యగు** - అగు = అయిన; **జీవుఁడండ్రు** - జీవుడు = జీవుడు; అండ్రు = అంటారు; **మఱియు** - మఱియున్ = ఇంకను.

4-724-| ఇట్టి = ఇటువంటి; **జగత్స్రష్టకుండవైన** - జగత్ = ప్రపంచమును; సర్జకుండవు = సృష్టించువాడవు; ఐన = అయిన; **నీవు** - నీవున్ = నీవు.

4-725-| **భూతగణంబులచేతనె** - భూతగణంబుల్ = జీవరాశులు; చేతనె = వలననే; **భూతగణంబులను** - భూతగణంబులు = జీవరాశులు; అను = అను; **మేఘపుంజముల** - మేఘ = మేఘముల; పుంజములన్ = గుంపులను; **నిర్ఘాతముగఁజేయుననిలుని** - నిర్ఘాతముగన్ = చెదిరిపోవునట్లు; చేయున్ = చేసెడి; అనిలుని = వాయువు; = **భాతినిజరియింపఁజేసి** - భాతిని = వలె; చరియింపన్ = చరించునట్లు (సృష్టి స్థితి లయములలో) ; చేసి = చేసి; **పౌరుషమొప్పన్** - పౌరుషము = పురుషునిలక్షణము; ఒప్పన్ = ఒప్పునట్లు.

4-726-| **రూఢిఁదత్తత్క్రియాలబ్ధరూపుడవును** - రూఢిన్ = నిశ్చయముగా; తత్తత్ = ఆయా; క్రియా = క్రియలయందు; లబ్ధ = లభించిన; రూపుడవునున్ = స్వరూపములు కలవాడవును; **సుమహితస్ఫురదమితతేజుఁడవుఁజండ** - సు = మిక్కలి; మహిత = గొప్ప; స్ఫురత్ = మెరుస్తున్న; అమిత = మిక్కిలి; తేజుడవు = తేజస్సు కలవాడవు; చండ = భయంకరమైన; **వేగుఁడవునయి** - వేగుడవు = వేగము కలవాడవు; **ఘనభుజావిపులమహిమ** - ఘను = గొప్ప; భుజా = భుజముల;

విపుల = విస్తారమైన; మహిమన్ = మహిమతో; విశ్వసంహారమర్థిఁగావింతువీశ - విశ్వ = జగత్తును; సంహారమున్ = నాశనముచేయుట; అర్థిన్ = కోరి; కావింతువు = చేసెదవు; ఈశ = భగవంతుడా.

4-727-| అది = అది; యెట్లనిన - ఎట్లు = ఏ విధముగ; అనినన్ = అన్నచో.

4-728-| ఇతికర్తవ్యవిచారక - ఇతి = ఇది, ఇట్లు చేయుట; కర్తవ్య = చేయవలసినది యనెడి; విచారక = చర్చించుకొనెడి; మతిచేఁదగనెప్పుడుంబ్రమత్తుంబును - మతిన్ = బుద్ధి; చేన్ = చేత; ఎప్పుడున్ = ఎప్పుడు; ప్రమత్తుంబునున్ = మిక్కిలి మత్తెక్కినవానివలె; సంచిత = కూడబెట్టుకొన్న; విషయలాలసమునూర్జిత - విషయ = విషయముల యందు ; లాలసమునున్ = దౌర్బల్యము; ఊర్జిత = కూడబెట్టుకొన్న; లోభమునైనయట్టి - లోభమున్ = లోభగుణము; ఐన = అయిన; అట్టి = అటువంటి; సృష్టిగడంకన్ - సృష్టిన్ = సృష్టిని; కడంకన్ = పట్టుదలతో.

4-729-| అప్రమత్తుండవగుచుఁబద్మాక్ష - అప్రమత్తుండవు = ఏమరుపాటులేనివాడవు; అగుచున్ = అవుతూ; పద్మాక్ష = నారాయణా; నీవు - నీవున్ = నీవు; మ్రింగుదువు = లయింపచేసుకొనెదవు; చాలనాఁకటమ్రేఁగుచుండి - చాలన్ = చాలా; ఆకటన్ = ఆకలితో; మ్రేగుచుండి = వేగుతుండి; నాలుకలుగ్రోయు - నాలుకలున్ = నాలుకలను; గ్రోయు = చాచుచునుండెడి; భూరిపన్నగమువాతఁబడిన - భూరి = అతిపెద్ద; పన్నగము = పాము; వాతన్ = నోట; పడిన = పడ్డ; యెలుకను - ఎలుకనున్ = ఎలుకని; భక్షించు = మింగెడి; పగిదిననఘ - పగిదిన్ = వలె; అనఘ = పుణ్యుడ.

4-730-| అనిశమునస్మదీయగురుఁడైన - అనిశమున్ = ఎల్లప్పుడు; అస్మదీయ = మా యొక్క; గురుడున్ = తండ్రి {గురువు - 1ఉపాధ్యాయుడు 2బృహస్పతి 3కులముపెద్ద 4తండ్రి 5 తండ్రితోడబుట్టినవాడు 6తాత 7అన్న 8 మామ 9 మేనమామ 10రాజు మరియు 11కాపాడెడివాడు}; ఐన = అయిన; సరోరుహసంభవుండునమ్మనువులునాత్మసంశయముమాని - సరోరుహసంభవుండున్ = బ్రహ్మదేవుడు {సరోరుహసంభవుడు - సరోరుహము (పద్మము)న సంభవించినవాడు, బ్రహ్మదేవుడు}; ఆ = ఆ; మనువులున్ = మనువులు; ఆత్మ = తమలో; సంశయమున్ = అనుమానములను; మాని = వీడి; భజించు = పూజించెడి; భవత్పదాబ్జముల్ - భవత్ = నీ యొక్క; పద = పాదములు అనెడి; అబ్జముల్ = పద్మములు {అబ్జములు - అప్పు (నీరు) యందు జములు (పుట్టునవి) , పద్మములు}; మనమునునిల్పి - మనమునన్ = మనసులో; నిల్పి = ధరించి; యుష్మదవమానమహావ్యథఁజెందునట్టి - యుష్మత్ = నీవు చేసెడి; అవమాన = అవమానముల, విఘ్నముల; మహా = గొప్ప; వ్యథన్ = బాధను; చెందున్ = చెందెడి; అట్టి = అట్టి; సజ్జనుఁడు - సత్ = మంచి; జనుడు = వాడు; పరిత్యజించునె = వదలునా ఏమి; భుజంగమతల్పక = హరి {భుజంగమతల్పకుడు - భుజంగమ (సర్పము, ఆదిశేషు)ని తల్పముగా కలవాడు, విష్ణువు}; భక్తకల్పకా = హరి {భక్తకల్పకుడు - భక్తులకు కల్పవృక్షమువంటివాడు, విష్ణువు}.

4-731-| కావున - కావునన్ = అందుచేత; నాకును - నాకున్ = నాకు; సూరిజనావళికిని - సూరి = జ్ఞానులు యైన; జన = వారి; ఆవళి = అందరు; కిని = కిని; సర్వసంశయంబులు - సర్వ = సకల; సంశయంబులున్ = సంశయములను;

వాపంగావనుబ్రోవనుదగు - వాపన్ = పోగొట్టుట; కావన్ = కాపాడుటకు; బ్రోవన్ = పోషించుటకు; తగు = తగిన; గతి - గతిన్ = దిక్కు; నీవని - నీవున్ = నీవే; అని = అని; వినుతించినట్టి - వినుతించిన్ = స్తుతించిన; అట్టి = అటువంటి; యీ - ఈ = ఈ; స్తవమెలమిన్ - స్తవమున్ = స్తవమును; ఎలమిన్ = కుతూహలముతోటి.

4-732-| రుద్రుండు = శివుడు {రుద్రుడు - రౌద్రము కలవాడు, శివుడు}; ప్రచేతసులకెఱిగించి - ప్రచేతసుల్ = ప్రచేతసుల; కున్ = కి; ఎఱిగించి = తెలిపి; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; ప్రచేతసులారా = ప్రచేతసులూ; యిట్టి - ఇట్టి = ఇటువంటి; యోగాదేశనామకంబైన - యోగాదేశ = యోగాదేశము అనెడి {యోగాదేశము - యోగమును ఆదేశించినది (తెలిపెడిది)}; నామకంబున్ = పేరు కలది; ఐన = అయిన; యీ - ఈ = ఈ; స్తోత్రంబు - స్తోత్రంబున్ = స్తోత్రమును; బహువారావృత్తిచేఁబఠించి - బహు = అనేక; వార = పర్యాయముల చేసెడి; వృత్తిన్ = విధానము; చేన్ = చేత; పఠించి = చదివి; మనంబున - మనంబునన్ = మనసులో; ధరియించి = నిలుపుకొని; సమాహితచిత్తులై - సమాహిత = నిశ్చలమైన; చిత్తులు = మనసుకలవారు; ఐ = అయ్యి; మీరందఱునాదరంబున - మీరు = మీరు; అందఱున్ = అందరు; ఆదరంబునన్ = కూర్మితో; విశ్వాసయుక్తులును - విశ్వాస = నమ్మిక; యుక్తులును = కలవారు; స్వధర్మాచారవంతులును - స్వ = స్వంత; ధర్మ = ధర్మమును; ఆచారవంతులు = ఆచరించెడివారు; భగవదర్పితాశయులునునై - భగవత్ = భగవంతునికి; అర్పితములున్ = సమర్పింపబడినవి; ఐ = అయ్యి; జపియించుచు - జపియించుచున్ = జపిస్తూ; సర్వభూతావస్థితుండునాత్మారాముండునైన - సర్వ = నిఖిల; భూత = జీవులందు; అవస్థింతుడున్ = వసించి యున్నవాడు; ఆత్మారాముండు = అంతస్థితుండు; ఐన = అయిన; సర్వేశ్వరునినుతించుచు - సర్వేశ్వరుని = నారాయణుని; నుతించుచున్ = స్తుతించుతూ; ధ్యానంబుచేయుచుఁబూజించుచుండుఁడు - ధ్యానంబున్ = ధ్యానము; చేయుచున్ = చేస్తూ; పూజించుచున్ = పూజించుతూ; ఉండుడు = ఉండండి; తొల్లి = పూర్వము; యీ - ఈ = ఈ; స్తోత్రంబు - స్తోత్రంబున్ = స్తోత్రమును; భగవంతుండైన - భగవంతుండు = మహామహిమాన్వితుడు; ఐన = అయిన; పద్మసంభవుండు = బ్రహ్మదేవుడు; సిసృక్షువగుచునాత్మజులమైన - సిసృక్షువు = సృష్టింపగోరువాడు; అగుచున్ = అగుచూ; ఆత్మజులము = పుత్రులము; ఐన = అయిన; మాకును - మా = మా; కును = కును; సృజియింపనిచ్ఛగించు - సృజియింపన్ = సృష్టింపను; ఇచ్ఛగించు = కోరెడి; భృగ్వాదులకునునెఱింగించె - భృగువు = భృగువు; ఆదుల్ = మొదలగువారల; కునున్ = కిని; ఎఱిగించె = తెలిపెను; మేమునా - మేమున్ = మేము కూడ ; ఆ = ఆ; భృగ్వాదులునుబ్రజాసర్గంబునందు - భృగువు = భృగువు; ఆదులును = మొదలగువారు; ప్రజా = సంతానములను; సర్గంబున్ = సృష్టి; అందున్ = అందు; బ్రహ్మచోదితులమై - బ్రహ్మ = బ్రహ్మదేవుని చేత; చోదితులము = ప్రేరేపింపబడినవారము; ఐ = అయ్యి; యీ - ఈ = ఈ; స్తోత్రంబునంజేసి - స్తోత్రంబున్ = స్తోత్రమును; విధ్వస్తసమస్తతమోగుణులమై - విధ్వస్త = మిక్కిలి నాశనము చేయబడిన ; సమస్త = సమస్తమైన; తమోగుణులము = తమోగుణము కలవారము; ఐ = అయ్యి; వివిధప్రజాసర్గంబుగావించితిమి - వివిధ = అనేకరకముల్లైన; ప్రజా = సంతానములను; సర్గంబున్ = సృష్టించుట; కావించితిమి = చేసితిమి; కావుననీ - కావునన్ = అందుచేత; ఈ = ఈ; స్తోత్రంబునెల్లప్పుడునేకాగ్రచిత్తుండును - స్తోత్రంబున్ = స్తోత్రమును; ఎల్లప్పుడున్ = ఎప్పుడు; ఏకాగ్ర

= ఏకాగ్రత కల; చిత్తుండును = మనసు కలవాడు; వాసుదేవపరాయణుండునై - వాసుదేవ = విష్ణుమూర్తి యందు; పరాయణుడు = లగ్నమైనవాడు; ఐ = అయ్యి; యెవ్వండు - ఎవ్వండు = ఎవరైతే; జపియించు - జపియించున్ = జపించునో; వాఁడు - వాడు = వాడు; వేగంబె = శీఘ్రమే; శ్రేయస్సునుబొంది - శ్రేయస్సును = ముక్తిని; పొంది = పొంది; తదీయ = ఆ; జ్ఞానప్లవంబున - జ్ఞాన = జ్ఞానము యనెడి; ప్లవంబునన్ = తెప్పచే; వ్యసనార్ణవరూపంబయిన - వ్యసన = బాధ యనెడి ; అర్ణవంబు = సముద్రము; అయిన = అయిన; సంసారంబును - సంసారంబునున్ = సంసారమును; సుఖతరంబుగఁదరియించు - సుఖతరంబుగా = మిక్కలి సుఖముగ {సుఖము - సుఖతరము - సుఖతమము}; తరియించు = తరించెడి; అట్టి = అటువంటి; మదుపదిష్టంబయిన - మత్ = నాచే; ఉపదిష్టంబున్ = ఉపదేశింపబడినది; అయిన = అయిన; యీ - ఈ = ఈ; శ్రీహరిస్తవంబునెవ్వండు - శ్రీహరి = విష్ణుమూర్తి; స్తవంబున్ = స్తవమును; ఎవ్వండు = ఎవరైతే; చదువుచు - చదవుచున్ = చదువుతూ; దురారాధ్యుండైన - దురారాధ్యుండున్ = ఆరాధించుట కష్టమైనవాడు; ఐన = అయిన; శ్రీహరింబూజించువాఁడు - శ్రీహరిన్ = విష్ణుని; పూజించు = పూజించెడి; వాడు = వాడు; మదుక్త - మత్ = నాచే; ఉక్త = చెప్పబడిన; స్తోత్రగానసంతుష్టుండును - స్తోత్ర = స్తోత్రము; గాన = గానములచే; సంతుష్టుండును = సంతృప్తిచెందినవాడు; శ్రేయస్సులకునేకాశ్రయభూతుండునునగు - శ్రేయస్సుల్ = శుభముల; కున = కు; ఏక = ఒకటే యైన; ఆశ్రయభూతుండున్ = ఆశ్రయముయైనవాడు; అగు = అయినట్టి; శ్రీమన్నారాయణునివలన - శ్రీమత్ = మిక్కలిగౌరవనీయమైన; నారాయణుని = విష్ణుని; వలనన్ = వలన; సమస్తాభీష్టంబులంబొందు - సమస్త = సమస్తమైన; అభీష్టంబులన్ = కామితంబులను; పొందున్ = పొందును; ఎవ్వండేనిఁబ్రభాతంబున - ఎవ్వండేని = ఎవరైతే; లేచి = లేచి; ప్రాంజలియు - ప్రాంజలియున్ = అంజలిఘటించినవాడు; శ్రద్ధాసమన్వితుండునై - శ్రద్ధా = శ్రద్ధ; సమన్వితుండున్ = కలవాడు; ఐ = అయ్యి; యీ - ఈ = ఈ; మంగళస్తవరాజంబును - మంగళ = శుభకరమైన; స్తవ = స్తోత్రములలో; రాజంబునున్ = శ్రేష్ఠమైనది; వినిన - వినినన్ = వినినను; వినిపించినంగర్మబంధవిముక్తుండగును - వినిపించినన్ = చెప్పినను; కర్మ = కర్మమువలని; బంధ = బంధములనుండి; విముక్తుండు = విడిపించబడినవాడు; అగునున్ = అగును; అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-733-| నరదేవతనయులారా - నరదేవత = బ్రాహ్మణ; తనయులారా = బాలకులూ; పురుషాధీశుండు - పురుషాధీశుండున్ = విష్ణుడు {పురుషాధీశుడు - పురుషులకు (పురములలోనుండెడివారికి) అధీశుడు (ప్రభువు) , విష్ణువు}; పరమపురుషుఁడునగునీశ్వరునుస్తోత్రము - పరమపురుషుడున్ = విష్ణుడు {పరమపురుషుడు - పరమ (అతీతమైన) పురుషుడు, విష్ణువు}; అగున్ = అయిన; ఈశ్వరున్ = విష్ణుని; స్తోత్రమున్ = స్తోత్రమును; మీకాదరమునఁదెలిపితిని - మీ = మీ; కున్ = కు; ఆదరమునన్ = ఆదరముతో; తెలిపితిని = తెలియజేసితిని; మీరుఁదద్దయుభక్తిన్ - మీరున్ = మీరు; తద్దయు = మిక్కిలి; భక్తిన్ = భక్తితో.

4-734-| ఏకాగ్రచిత్తులును - ఏకాగ్ర = ఏకాగ్రతకలిగిన; చిత్తలును = మనసుకలవారు; సుశ్లోకులునై - సుశ్లోకులున్ = చక్కగా స్తుతింపబడువారు; ఐ = అయ్యి; జపము - జపమున్ = జపము; చేయుచును - చేయుచున్ = చేస్తూ;

**ఘనతపముంగైకొని** - ఘన = గొప్ప; తపమున్ = తపస్సు; కైకొని = పూని; చేసిన = చేసిన; **మీకునుజేకుఱు** - మీ = మీ; కునున్ = కు; చేకూఱున్ = కలుగును; **మహితేప్సితార్థసిద్ధిగడంకన్** - మహిత = గొప్ప; ఈప్సిత = కోరికలలో; అర్థన్ = కోరెడివానిని; సిద్ధిన్ = తీరుట; కడంకన్ = తప్పకకలుగును.

4-735-| అని = అని; **యీగతినుపదేశంబొనరించి** - ఈ = ఈ; గతిన్ = విధముగ; ఉపదేశంబున్ = ఉపదేశము; ఒనరించి = చేసి; **సదాశివుండునొగి** - సదాశివుండున్ = శివుడు {సదాశివుడు - సదా (ఎల్లప్పుడు) శివుడు (శుభమైనవాడు), శివుడు}; ఒగిన్ = వెంటనే; **వారలచేతనుబూజితుఁడై** - వారల్ = వారి; చేతను = చేత; పూజితుడు = పూజింపబడినవాడు; ఐ = అయ్యి; వారలు = వారు; **గననంతర్ధానుఁడయ్యెఁగౌతుకమొప్పన్** - కనన్ = చూచుండగా; అంతర్ధానుడు = మాయమైనవాడు; అయ్యెన్ = అయ్యెను; కౌతుకము = కుతూహలము; ఒప్పన్ = ఒప్పుతుండగ.

4-736-| **అంత** - అంతన్ = అంతట.

4-737-| **తివుట** - తివుటన్ = కోరి; **వారలు** - వారలున్ = వారు; **రుద్రోపదిష్టమైన** - రుద్ర = శివునిచే; ఉపదిష్టము = ఉపదేశింపబడినది; ఐన = అయిన; **యచ్యుతస్తవము** - అచ్యుత = విష్ణుని; స్తవమున్ = స్తోత్రమును; **జపించుచయుతసంఖ్య** - జపించుచున్ = జపముచేస్తూ; అయుత = పదివేల; సంఖ్య = సంఖ్యలకొలది; **వత్సరములుగ్రతపము** - వత్సరములున్ = సంవత్సరములు; ఉగ్ర = భయంకరమైన; తపమున్ = తపస్సును; **దుర్వారవారి** - దుర్వార = వారింపరాని; వారి = నీటి; **మధ్యమునఁజేయుచున్న** - మధ్యమునన్ = మధ్యలో; చేయుచున్న = చేస్తున్న; **సమయమునందు** - సమయమున్ = సమయము; అందున్ = లో.

4-738-| **ఘనకర్మాసక్తచిత్తుండైయున్న** - ఘన = అతిమిక్కిలి; కర్మ = కర్మలను చేయుట యందు; ఆసక్త = లగ్నమైన; చిత్తుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; **ప్రాచీనబర్హికడకునధ్యాత్మవేదియుంగృపాళువునైన** - ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి; కడ = దగ్గర; కున్ = కు; అధ్యాత్మ = అధ్యాత్మ తత్త్వము; వేదియున్ = తెలిసినవాడు; కృపాళువున్ = దయకలవాడును; ఐన = అయిన; నారదుండు = నారదుడు; చనుదెంచి = వచ్చి; **యా** - ఆ = ఆ; **రాజునకు** - రాజున్ = రాజున; కున్ = కు; **జ్ఞానబోధంబు** - జ్ఞాన = జ్ఞానమును; బోధంబున్ = బోధించుట; **చేయుకొఱకునతనితోనిట్లనియె** - చేయున్ = చేయుట; కొఱకున్ = కోసము; అతని = అతని; తోన్ = తోటి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; రాజా = రాజా; **యీ** - ఈ = ఈ; **కర్మంబునంజేసి** - కర్మంబునన్ = కర్మముల; చేసి = వలన; **యెట్టి** - ఎట్టి = ఎటువంటి; **శ్రేయస్సునభిలషించుచున్నవాఁడవట్టి** - శ్రేయస్సున్ = శుభములను; అభిలషించుచున్నవాడవు = కోరుతున్నావు; అట్టి = అటువంటి; **యనిష్టనిరసనంబునభీష్టప్రాప్తికరంబునయిన** - అనిష్ట = యిష్టములేనివి; నిరసంబున్ = తొలగించుట; అభీష్ట = కోరికలు; ప్రాప్తి = లభించునట్లు; కరంబున్ = చేసినవి; అయిన = అయినట్టి; **శ్రేయంబీ** - శ్రేయంబు = శుభములు; ఈ = ఈ; **కర్మంబువలన** - కర్మంబున్ = యజ్ఞకర్మల; వలన = వలన; **లభింపదనినంబ్రాచీనబర్హి** - లభింపదు = దొరకదు;

అనినన్ = అనగా; ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి; నారదునకిట్లనియె - నారదున్ = నారదున; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-739-| అనఘ = పుణ్యుడ; మునీంద్ర - ముని = మునులలో; ఇంద్ర = ఇంద్రుని వంటివాడ; మహాభాగ = నిర్మలమనసుకలవాడ; యేనుగర్మాపహత - ఏనున్ = నేను; కర్మా = కర్మలచేత; అపహత = గొట్టబడిన; జ్ఞానినగుచు - జ్ఞానిన్ = జ్ఞానము గలవానిని; అగుచున్ = అవుతూ; మోక్ష - మోక్షమున్ = మోక్షమును; మెఱుఁగంగలేనైతినిట్టి - ఎఱుగంగ = తెలియ; లేను = లేనివాడను; ఐతిన్ = అయితిని; ఇట్టి = ఇటువంటి; నాకిప్పుడుగడు - నా = నా; కున్ = కు; ఇప్పుడున్ = ఇప్పుడు; కడున్ = మిక్కిలి; విమలంబునుగర్మబంధనాశకంబునునగు - విమలంబున్ = స్వచ్ఛమైనది; కర్మ = కర్మములవలని; బంధ = బంధనములను; నాశకంబును = పోగొట్టునది; అగున్ = అయిన; జ్ఞానోపదేశంబుగావింపుమతిదయాకార - జ్ఞానంబున్ = జ్ఞానమును; ఉపదేశంబున్ = ఉపదేశించుట; కావింపుము = చేయుము; అతి = మిక్కిలి; దయాకర = కృపాకర; కూటధర్మంబులగు - కూట = కపటమైన; ధర్మంబులున్ = ధర్మములు; అగు = అయిన; గేహతతులందుఁజెంది - గేహ = గృహముల; తతుల్ = సమూహములు; అందున్ = లో; చెంది = చెంది; జాయా = భార్యలు; తనూజాత = పుత్రులు; ధనాదికములె - ధన = ధనములు; ఆదికములో = మొదలగునవే.

4-739.1-| భూరి = అత్యధికమైన; పురుషార్థములుగాఁగ - పురుషార్థములున్ = ప్రయోజనములు; కాగ = అగునట్లు; బుద్ధిఁదలఁచు - బుద్ధిన్ = మనసున; తలచున్ = తలచెడి; మతివిహీనుండు - మతి = బుద్ధి; విహీనుండు = లేనివాడు; సంసారమార్గములనుదగఁబరిభ్రామ్యమాణుఁడై - సంసార = సంసారము యొక్క; మార్గములను = మార్గములలో; తగన్ = అవశ్యము; పరిభ్రామ్యమాణ్యుడు = తిరుగుతున్నవాడు; ఐ = అయ్యి; యొగిని - ఒగినిన్ = తప్పక; మోక్ష = ముక్తి; పదమునొందగఁజాలఁడు - పదమున్ = మార్గమును; ఒందగజాలడు = పొందజాలడు; భవ్యచరిత = దివ్యమైనవర్తనకలవాడు.

4-740-| అనవుఁడునతనికినతఁడనుననఘా - అనవుడు = అనగా; అతని = అతని; కిన్ = కి; అతడు = అతడు; అను = అనెను; అనఘా = పుణ్యుడా; యీ - ఈ = ఈ; యధ్వరంబులందునుగృపమాలిన - అధ్వరంబుల్ = యజ్ఞముల; అందునున్ = లో; కృప = దయ; మాలిన = లేని; నీచే - నీ = నీ; చేన్ = చేత; విశసింపంజని - విశసింపన్ = సంహారింప; చని = బడి; కూలిన = మరణించిన; పసుల - పసులన్ = పశువులను; వేల = వేల; సంఖ్యలఁగనుమా - సంఖ్యన్ = సంఖ్యలకొలది; కనుమా = చూడుము.

4-741-| కావునంబశువ్రాతంబులు - కావునన్ = అందుచేత; పశు = పశువుల; వ్రాతంబులు = సమూహములు; త్వదీయ = నీ యొక్క; వైశసంబును = సంహరించుటను; స్మరించుచున్నవై - స్మరించుచున్నవి = తలచుకొనుచున్నవి; ఐ = అయ్యి; లోహాయంత్రమయ - లోహ = ఇనప; యంత్ర = యంత్రములు; మయ = తాపిన; శృంగంబులచేతనెప్పుడు - శృంగంబుల్ = కొమ్ములు; చేతన్ = తోటి; ఎప్పుడున్ = ఎప్పుడు; నీవు - నీవున్ = నీవు; పరలోకంబునొందెదవప్పుడు -

పరలోకంబున్ = పరలోకమును; ఒందెదవు = పొందెదవో; అప్పుడు = అప్పుడే; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **హింసింతుమని** - హింసింతుము = బాధించెదము, పొడిచెదము; అని = అని; భవదీయ = నీ యొక్క; **మృతికిసెదురుచూచుచున్నవిట్టి** - మృతి = మరణమున; కిన్ = కి; ఎదురుచూచుచున్ = ఎదురుచూచును; ఉన్నవి = ఉన్నవి; ఇట్టి = ఇట్టి; **సంకటంబునొందంగల** - సంకటంబున్ = ఇబ్బందికరమైన పరిస్థితి; ఒందంగల = పొందబోయే; **నీకు** - నీకున్ = నీకు; **నిస్తారకంబయిన** - నిస్తారకంబున్ = తరింపజేయునట్టిది; అయిన = అయిన; **యొక్క** - ఒక్క = ఒక; **యితిహాసంబుగలదెఱింగింతు** - ఇతిహాసమున్ = జరిగిన కథ; కలదు = ఉన్నది; ఎఱిగింతున్ = తెలిపెదను; **వినుమని** - వినుము = వినుము; అని = అని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-742-| భూమీశ = రాజా {భూమీశ - భూమికి ప్రభువు, రాజు}; **వినుమయ్య** - వినుము = వినుము; అయ్య = తండ్రి; **పూర్వకాలమునఁబురంజనుండనునొక్క** - పూర్వ = పూర్వపు; కాలమునన్ = కాలములో; పురంజనుండును = పురంజనుడు {పురంజనుడు - పురమున (దేహమున) వసించెడివాడు (ఉండెడివాడు), జీవుడు, ఆత్మ}; అను = అనెడి; ఒక్క = ఒక; **రాజుగలఁడు** - రాజున్ = రాజు; కలడు = ఉన్నాడు; **అతనికవిజ్ఞాతుఁడనుపేరఁదగిలి** - అతనిన్ = అతని; కిన్ = కి; అవిజ్ఞాతుడు = అవిజ్ఞాతుడు; అను = అనెడి; పేరన్ = పేరుతో; తగిలి = పూని; **విజ్ఞాతచేష్టితుఁడగు** - విజ్ఞాత = తెలిసిన; చేష్టితుడు = చేష్టలుగలవాడు; అగు = అయిన; **సఖుఁడు** - సఖుడున్ = స్నేహితుడు; **కలఁడు** - కలడు = ఉన్నాడు; ఆ = ఆ; **పురంజనుఁడు** - పురంజనుడు = పురంజనుడు; **పురాన్వేషియై** - పుర = పురమును; అన్వేషి = వెదకెడివాడు; ఐ = అయ్యి; **ధరాచక్రంబుఁగలయంగ** - ధరా = భూ; చక్రంబున్ = మండలము; కలయంగన్ = కలియ; సంచరించి = తిరుగుతూ; **తనకనురూపమై** - తన = తన; కున్ = కు; అనురూపము = అనుకూలమైనది; ఐ = అయ్యి; **పెనుపొందు** - పెనిపొందు = అతిశయించెడి; **పురమెందు** - పురమున్ = పురము; ఎందున్ = ఎక్కడను; **వీక్షింపఁజాలక** - వీక్షింపజాలక = చూడలేక; **విమనుఁడగుచునే** - విమనుడు = వికలమైనమనస్సుకలవాడు; అగుచున్ = అగుతూ; ఏ = ఏ.

4-742.1-| **పురములుర్విఁబొడఁగనెనా** - పురముల్ = పురములు; ఉర్విన్ = భూమిని; పొడగనెన్ = కాంచెను; ఆ = ఆ; **పురములుగామములఁగోరు** - పురములు = పురములు; కామముల్ = కోరికలను; కోరు = కోరెడి; **తనకునక్కామములనుబొందుటకు** - తన = తన; కున్ = కు; కామములను = కోరికలను; పొందుట = పొందుట; కున్ = కు; **వానినినవర్థములుగఁదన** - వానిని = వాటిని; అనర్థములుగన్ = తగినవి కానట్లుగ; తన = తన; **మనమునఁదలఁచి** - మనమునన్ = మనసులో; తలచి = భావించి; **యొకానొకనాఁడతండు** - ఒకానొక = ఒక్క; నాడున్ = దినమున; అతండున్ = అతడు.

4-743-| చనుచున్న = వెళుతున్న; సమయంబున = సమయములో; హిమవత్పర్వత = హిమాలయపర్వతము; **దక్షిణసానువులందు** - దక్షిణ = దక్షిణవైపు; సానువులు = చరియలు; అందున్ = లో.

4-744-| వర = శ్రేష్టమైన; **నవద్వారకవాటగవాక్షతోరణ** - నవ = తొమ్మిది; ద్వార = ద్వారములు; కవాట = తులుపులు; గవాక్ష = కిటికీలు; తోరణ = తోరణములు; దేహళీ = వాకిళ్ళు; **గోపురములనొప్పి** - గోపురములన్ = గోపురములతో; ఒప్పి = చక్కగనుండి; ప్రాకారయంత్ర = ప్రహారీయంత్రములు; **వప్రప్రతోళీపరిఘట్టాలకోపవనాళిఁదనరి** - వప్ర = బురుజులు; ప్రతోళీ = పెద్దవీధులు; పరిఘ = కందకములు; అట్టాలక = ప్రాకారములు; ఉపవనా = పెరటితోటలు; ఆళిన్ = సమూహములతో; తనరి = అతిశయించి; = **సౌవర్ణరౌప్యాయస** - సౌవర్ణ = బంగారపు; రౌప్య = వెండి; ఆయస = ఇనుప; ఘన = పెద్ద; శృంగంబుల = శిఖరములతో; రమణీయ = మనోహరమైన; **వివిధ** - వివధ = రకరకములైన; **గేహముల** - గేహములన్ = గృహములతో; మించి = అతిశయించి; **రథ్యాసభా** - రథ్యా = రథమార్గములు; సభా = కొలువుకూటములు; చత్వర = నాలుగుదార్ల కూడళ్ళు; ధ్వజ = ధ్వజస్తంభములు; క్రీడాయతన = ఆటస్తలములు; **సుచైత్యాపణతతిఁదనర్చి** - సుచైత్య = మంచిఅరుగులు; అపణ = వస్తువుల; తతిన్ = సమూహములతో; తనర్చి = అతిశయించి.

4-744.1-| మరకత = పచ్చలు; స్ఫటిక = స్ఫటికములు; విదూర = వైదూర్యములు; మణి = మణులు; వినూత్న = కొంగ్రొత్త; **మౌక్తికాయుతఖచితహర్మ్యములుగలిగి** - మౌక్తిక = ముత్యాలు; ఆయుత = సిద్ధపరచిన; ఖచిత = పొదగబడిన; హర్మ్యములున్ = మేడలు; **విద్రుమద్రుమవేదుల** - విద్రుమద్రుమ = పగడాలచెట్లు; వేదులన్ = అరుగులు; **వెలయునొక్క** - వెలయు = విలసిల్లెడి; ఒక్క = ఒక; **పురముఁగనియె** - పురమున్ = పురమును; కనియెన్ = చూసెను; **భోగవతినిఁబోలుదాని** - భోగవతినిన్ = భోగవతీనగరమును {భోగవతి - భోగములకి నివాసము, భోగవతి అనెడి నాగలోకపు ముఖ్యపట్టణము}; పోలు = పోలెడి; దానిన్ = దానిని.

4-745-| **ఇట్లుగనుంగొని** - ఇట్లు = ఈ విధముగ ; కనుంగొని = చూసి; **యనంతరంబ** - అనంతరంబ = తరువాత; **ముందటంబురబాహ్యాంతరంబున** - ముందటన్ = ఎదురుగ; పుర = పురముయొక్క; బాహ్య = బయట; అంతరంబునన్ = ఆవరణమునందు; **దివ్యద్రుమలతాకుంజపుంజంబును** - దివ్య = దివ్యమైన; ద్రుమ = చెట్లు; లతా = లతలు; కుంజ = పొదరిళ్ళ; పుంజంబునున్ = గుంపులు; **సమద** - సమతన్ = చక్కటి; **నదద్విహంగమత్తమధుకరకుల** - నద = నదులు; విహంగ = పక్షులు; మత్త = మత్తెక్కిన; మధుకర = తేనెటీగలచే; కుల = సమూహముల; **కోలాహలసంకులజలాశయశోభితంబును** - కోలాహల = కోలాహలములు; సంకుల = వ్యాపించిన; జలాశయ = సరస్సులతో; శోభితంబునున్ = శోభిల్లుతున్నది; **హిమనిర్ఝరబిందుసందోహ** - హిమ = మంచు; నిర్ఝర = సెలయేళ్ళ; బిందు = నీటిబిందువుల; సందోహ = సమూహములతోకలిగి; **పరిస్పందకందళిత** - పరిస్పంద = కదలుతున్న; కందళిత = వికసించిన; **మందమలయమరుదుచ్చలితప్రవాళవిటపనళినీతటంబును** - మంద = మెల్లని; మలయ = గంధం చెట్లనుండి వస్తున్న; మరుత్ = గాలిచే; ఉచ్చలిత = ఊపబడుతున్న; ప్రవాళ = చిగురుటాకులుకలిగిన; విటప = చెట్లుగల; నళినీ = పద్మములుయున్న; తటంబును = చెరువులు; **పాంథజనమనోరంజనాహ్వానబుద్ధిజనక** - పాంథ = బాటసారులుయైన; జన = వారి; మనో = మనసును; రంజన = రంజిల్లజేయుటకు; ఆహ్వాన = పిలుస్తున్న; బుద్ధి = భావము; జనక = కలిగిస్తున్న; కలహంస = కలహంసలు; రాజకీర = రామచిలుకలు; **కోకిలాలాపవిరాజమానంబును** - కోకిల = కోకిలల;

ఆలాప = పాటలతో; విరాజమానంబునున్ = విరాజిల్లుతున్నది; మునివ్రత - ముని = మునుల; వ్రత = సమూహములు; నానావిధ - నానా = రకరకముల; విధ = విధములైన; వనమృగవ్రాత - వన = అడవి; మృగ = జంతువుల; వ్రాత = సమూహముల; బాధారహితంబునునైన - బాధా = బాధలు; రహితంబును = లేనిది; ఐన = అయిన; పురబాహ్యోద్యానవనంబునందు - పుర = పురము యొక్క; బాహ్య = బయటి; ఉద్యానవనంబునన్ = తోటలో; అందున్ = లో; యాదృచ్ఛికంబుగనేకైకశతనాయకంబైన - యాదృచ్ఛికంబు = అనుకోకుండగ; ఏకైక = ఒక్కొక్కరికి; శత = నూరుమందికి (100); నాయకంబున్ = నాయకత్వముకలిగినవారు; ఐన = అయిన; యనుచరదశకంబునుబంచమస్తకసర్పప్రతీహారుండునుదోడరాఁజనుదెంచుచున్న - అనుచర = అనుచరుల; దశకంబును = పదిమందికలది; పంచ = ఐదు (5); మస్తక = తలల; సర్ప = పాము యైన; ప్రతీహారుండును = ద్వారపాలకుడు; తోడన్ = కూడాసహాయకరముగ; రాన్ = వస్తుండగా; చనుదెంచుచున్న = వెళుతున్న; భర్తన్వేషిణియుంగామరూపిణియు - భర్త = భర్త యొక్క; అన్వేషియున్ = వెతుకుతున్నట్టి; కామరూపిణియున్ = కోరినరూపముధరించగలది; నవోఢయునయినట్టి - నవోఢయున్ = కొత్తగా యౌవనముకలిగినది; అయినట్టి = అయినట్టి.

4-746-| ఘనసమవిన్యస్త - ఘన = గొప్పగా; సమ = చక్కగా; విన్యస్త = పెట్టుకొన్న; కర్ణకుండలరుచుల్ - కర్ణ = చెవుల; కుండల = కుండలముల; రుచుల్ = కాంతులు; గండభాగంబుల - గండభాగంబులన్ = చెక్కిళ్ళపైన; నిండిపర్వఁదమ్మిఱేకులసిరిఁదటమటింపగఁజాలు - నిండి = నిండి; పర్వన్ = పరుచుకొనగా; తమ్మి = పద్మముల; ఱేకుల = రేకుల; సిరిన్ = శోభని; అటమటింపగన్ = తొట్రుపడవేయ; చాలు = కలిగిన; = మెఱుఁగుఁగన్నులుదలఁదిరిగిరాఁగ - మెఱుగు = మెరుస్తున్న; కన్నులు = కన్నులు; తలదిరిగిరాగ = తలచుట్టుతిరిగివచ్చినంతేసియై; జఘనసంకలిత - జఘన = పిరుదులపై; సంకలిత = చక్కగాకట్టబడిన; పిశంగనీవీద్యుతి - పిశంగ = వంగపండురంగు; నీవీ = మొలకట్టు; కనకకాంచీరుచిఁగరము - కనక = బంగారపు; కాంచీ = ఒడ్డాణము; రుచిన్ = కాంతి; కరమున్ = మిక్కిలి; పెనుపఁజరణసరోజ - పెనుపన్ = అతిశయింపగా; చరణ = పాదములు అనెడి; సరోజ = పద్మములయొక్క; భాసుర = మెరుస్తున్న; చలన్నూపుర - చలత్ = చలిస్తున్న; నూపుర = అందెల; ఝుణఝుణధ్వని - ఝుణఝుణ = ఝుణఝుణమనెడి; ధ్వని = శబ్దము; నర్మసరణిఁజూప - నర్మసరణిన్ = భావగర్భితముగ; చూపన్ = కనబడగా.

4-746.1-| లలితయౌవనలక్ష్మీవిలాసభాసురోదయవ్యంజిత - లలిత = అందమైన; యౌవన = యౌవన; లక్ష్మీ = శోభ; విలాస = లీలగా; భాసుర = ప్రకాశిస్తున్న; ఉదయ = సూర్యోదయమున; వ్యంజిత = వ్యక్తమగుతున్న; ప్రభాయుక్తపీన - ప్రభా = కాంతులతో; యుక్త = కూడిన; పీన = బలిసిన; సమనిరంతరకుచకుట్మలముల - సమ = చక్కటి; నిరంతర = సందులేని; కుచ = కుచములనెడి; కుట్మలములన్ = మొగ్గలను; వ్రీడఁజెంది - వ్రీడన్ = సిగ్గు; చెంది = పడి; పయ్యెదఁగప్పుబాలేందుముఖిని - పయ్యెదన్ = పైటతో; కప్పు = కప్పెడి; బాలేందుముఖిని = స్త్రీని {బాలేందుముఖి - బాల ఇందు (బాల చంద్రుని వంటి) ముఖి (మోముకలామె) స్త్రీ}.

4-747-| మఱియును = ఇంకను; **బాలయు** - బాలయున్ = చిన్నపిల్ల యైన; **సుదతియు** - సుదతి = స్త్రీ {సుదతి - మంచిపలువరుసకలామె, స్త్రీ}; **గజగామినియునయిన** - గజగామిని = స్త్రీ {గజగామిని - ఏనుగువంటి నడకకలామె, స్త్రీ}; అయిన = అయిన; **యొక్క** - ఒక్క = ఒకామెను; **ప్రమదోత్తమంగాంచి** - ప్రమద = స్త్రీలలో {ప్రమద - మిక్కిలి యౌవనసంపదకలామె, స్త్రీ}; ఉత్తమన్ = ఉత్తమురాలిని; కాంచి = కనుగొని.

4-748-| **తరమిడి** - తరిమిడి = బలవత్తరమైన; **ప్రేమోద్గమమై** - ప్రేమ = ప్రేమ; ఉద్గమము = పుట్టినది; ఐ = అయ్యి; **మరువిండ్లంబోలు** - మరు = మన్మధుని; విండ్లను = ధనుస్సుల; పోలు = వంటి; **కన్బొమలుగల** - కన్బొమలు = కనుబొమలు; కల = కలిగిన; తరుణీ = స్త్రీ; **సరసాపాంగవిలోకన** - సరస = రసస్ఫూర్తిగల; అపాంగ = కడకంటి; విలోకన = చూపులనెడి; **శరపరివిద్ధాంగుఁడగుచు** - శర = బాణములచే; పరివిద్ధ = బాగాకొట్టబడిన; అంగుడు = దేహముకలవాడు; అగుచున్ = అగుతూ; **జనవిభుఁడనియెన్** - జనవిభుడున్ = రాజు {జన విభుడు - జన (ప్రజల)కు విభుడు (ప్రభువు), రాజు}; అనియెన్ = పలికెను.

4-749-| **ఎవ్వరిదానవు** - ఎవ్వరి = ఎవరి; దానవు = దానివి; **జనకుండెవ్వఁడు** - జనకుండు = తండ్రి; ఎవ్వడు = ఎవడు; **పేరేమి** - పేరు = పేరు; ఏమి = ఏమిటి; **భృత్యులీ** - భృత్యుల్ = సేవకులు; ఈ = ఈ; **పదియొకరిందెవ్వరు** - పదియొకరు = పదకొండుమంది; ఇందు = వీరు; ఎవ్వరు = ఎవరు; **సతులెవ్వరు** - సతులు = చెలికత్తెలు; ఎవ్వరు = ఎవరు; మఱి = మరింక; **యివ్వనముననుండఁగార్యమెద్ది** - ఈ = ఈ; వనమునన్ = అడవిలో; ఉండన్ = ఉండుటకు; కార్యమున్ = కారణము; ఎద్ది = ఏమిటి; మృగాక్షీ = స్త్రీ {మృగాక్షీ - లేడివంటి కన్నులు కలామె, స్త్రీ}.

4-750-| భవదీయ = నీ యొక్క; **పురస్సరుఁడగు** - పురస్సరుడు = ముందునడచెడివాడు; అగు = అయిన; **పవనాశనుఁడెవ్వఁడతికృపామతి** - పవనాశనుడున్ = పాము {పవనాశుడు - పవనము (గాలి)ని అశనుడు (తినివాడు), పాము}; ఎవ్వడు = ఎవడు; అతి = మిక్కిలి; కృపా = దయా; మతిన్ = భావముతో; నాకున్ = నాకు; **వివరింపుమనుచు** - వివరింపుము = వివరముగా తెలుపుము; అనుచున్ = అంటూ; **వెండియు** - వెండియున్ = ఇంకను; **ధవళేక్షణఁజూచి** - ధవళేక్షణన్ = స్త్రీని {ధవళేక్షణ - ధవళ (తెల్లని, స్వచ్ఛమైన) ఈక్షణ (చూపులు ఉన్నామె) , స్త్రీ}; చూచి = చూసి; **ధరణిధవుఁడిట్లనియెన్** - ధరణిధవుడున్ = రాజు {ధరణిధవుడు - ధరణి (భూమి)కి ధవుడు (భర్త), రాజు}; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-751-| తరళాక్షి = స్త్రీ {తరళేక్షణ - తరళ (చలించెడి) అక్షి (కన్నులుగలామె), స్త్రీ}; **పతియగు** - పతి = భర్త; అగు = అయిన; **ధర్మునన్వేషింపఁజరియించు** - ధర్మున్ = ధర్మదేవతను; అన్వేషింపన్ = వెదకుటకు; చరియించు = తిరుగుతున్న; **హ్రీయను** - హ్రీ = హ్రీ; అను = అనెడి; సతివొ = సతివి ఏమో; కాక = కాకపోతే; **రుద్రునన్వేషించు** - రుద్రున్ = శివుని; అన్వేషించు = వెదికెడి; రుద్రాణివో = పార్వతీ దేవివి ఏమో {రుద్రాణి - రుద్రుని (శివుని) రాణి (భార్య), పార్వతి}; కాక = కాకపోతే; బ్రహ్మను = బ్రహ్మదేవుని; వెదకు = వెదకెడి; భారతివొ = భారతీదేవివి ఏమో; కాక = కాకపోతే; నారాయణుని =

విష్ణుమూర్తిని; భక్తిఁగోరి - భక్తిన్ = భక్తితో; కోరి = కోరి; యన్వేషించునిందిరవో - అన్వేషించు = వెదకెడి; ఇందిరవొ = లక్ష్మీదేవివి ఏమో; కాక = కాకపోతే; యెవ్వరీవు - ఎవ్వరు = ఎవరు; ఈవు = నీవు; త్వత్పాదకామనత్వమునను - త్వత్ = నీ యొక్క; పాద = పాదములను; కామనత్వమునననున్ = కోరుటలను; సంప్రాప్త = చక్కగా లభించెడి; సకలకాముండగు - సకల = సర్వమైన; కాముండు = కోరికలుకలవాడు; అగు = అయిన; సరసునెట్టి - సరసున్ = రసస్ఫూర్తిగలవానిని; ఎట్టి = ఎటువంటి.

4-751.1-| వాని - వానిన్ = వానిని; వెదకెదు = వెదుకుతున్నావు; తరుణీ = స్త్రీ {తరుణి - తరుణ వయసున ఉన్నామె, స్త్రీ}; భవత్కరాగ్ర - భవత్ = నీ యొక్క ; కరాగ్ర = అరచేతిలో గల; పద్మకోశంబు - పద్మ = పద్మము; కోశంబున్ = మొగ్గ; నేఁడెందుఁబతితమయ్యె - నేడు = ఈ నాడు ; ఎందు = ఎక్కడ; పతితము = పడినది; అయ్యెన్ = అయ్యెను; నాకునెఱిఁగింపఁదగుదు - నాకున్ = నాకు; ఎఱిగింపన్ = తెలుపుటకు; తగుదు = అర్హత కలవాడివి; వివేకచరిత = వివేకము కలిగి వర్తించెడియామె; యని - అని = అని; నృపాలుఁడు - నృపాలుడు = రాజు {నృపాలుడు - నృ (నరులకు) పాలుడు (పాలించెడివాడు), రాజు}; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; సతికి - సతి = స్త్రీ; కిన్ = కి.

4-752-| కరమొప్పఁగ - కరము = మిక్కలి; ఒప్పగా = చక్కగా; నీవిటు - నీవు = నీవు; ఇటు = ఇలా; భూచరవగుటను - భూచరవు = నేలపై తిరిగెడియామెవు; అగుటను = అగుటచేత; హ్రీవి - హ్రీవిన్ = హ్రీవి; శివవు - శివవున్ = పార్వతీ దేవివి; శారదవును - శారదవున్ = శారదవును; సాగరకన్యవుఁగాకుండుటఁదరుణీ - సాగరకన్యవున్ = లక్ష్మీదేవివి; కాకుండుటన్ = కాకపోవుటను; తరుణీ = స్త్రీ; = పొడగంటినని - పొడగంటిని = కనుగొంటిని; అని = అని; పదంపడి = అటు పైన; పలికెన్ = పలికెను.

4-753-| మొనసి = పూని; యదభ్రకర్ముఁడనైన - అదభ్ర = విస్తారమైన; కర్ముడను = కర్మలను చేయువాడను; ఐన = అయిన; నాచేతనిపుడు - నా = నా; చేతన్ = చేత; ఇపుడున్ = ఇప్పుడు; పాలితమైన - పాలితమున్ = పాలింపబడుతున్నది; ఐన = అయిన; యీ - ఈ = ఈ; పురంబు - పురంబున్ = పురమును; సరసిజోదరుని - సరసిజోదరునిన్ = విష్ణుని {సరసిజోదరుడు - సరసిజము (పద్మము) ఉదరమున కలవాడు , విష్ణువు}; భుజాపాలితోదాత్త - భుజా = భుజబలముతో; పాలిత = పాలింపబడుతున్న; ఉదాత్త = గొప్పది; లలిత = అందమైన; వైకుంఠమలంకరించునిందిరాసుందరి - వైకుంఠమున్ = వైకుంఠమును; అలంకరించు = అలంకరించెడి; ఇందిరాసుందరి = లక్ష్మీదేవి; చందంబునను - చందంబుననున్ = వలె; నీవలంకరింపఁగడంగు - నీవున్ = నీవు; అలంకరింపన్ = అలంకరించుటకు; కడంగు = పూనుకొనుము; పంకజాక్షి = స్త్రీ {పంకజాక్షి - పంకజము (పద్మము)లవంటి అక్షి (కన్నులుగలామె), స్త్రీ}; యదిగాక - అది = అదే; కాక = కాకుండగ; తావకీనాపాంగరుచి - తావకీన = నీ యొక్క; అపాంగ = కడకంటిచూపు యొక్క; రుచిన్ = అందము వలన; మోహితాంతరంగుండనైనట్టి - మోహిత = మోహింపబడిన; అంతరంగుండను = మనసుకలవాడను; ఐన = అయిన; అట్టి = అటువంటి; నన్ను - నన్నున్ = నన్ను.

4-753.1-| మహిత = గొప్ప; సవ్రీడభావ - సవ్రీడ = సిగ్గుతోకూడిన; భావ = భావముగల; సన్మందహాస - సత్ = మంచి; మందహాస = చిరునవ్వులతో; చారు = అందముగా; విభ్రమ = చలిస్తున్న; భ్రూలతాప్రేరితుఁడుగఁదనరు - భ్రూ = కనుబొమలు యనెడి ; లతా = లతలచే; ప్రేరితుడుగన్ = ప్రేరేపింపబడినవానిగా; తనరు = అతిశయించెడి; భగవంతుఁడగునట్టి - భగవంతుడు = మహాత్మ్యముగలవాడు; అగునట్టి = అయినట్టి; మనసిజుండు = మన్మథుడు; పడఁతి - పడతి = స్త్రీ; యుడుగక - ఉడుగుక = వదలక; పీడింపఁదొడఁగెనిపుడు - పీడింపన్ = పీడించుట; తొడగె = మొదలిడెను; ఇపుడున్ = ఇప్పుడు.

4-754-| కావున - కావునన్ = అందుచేత.

4-755-| తరుణి = స్త్రీ {తరుణి - తరుణ వయసున యున్నామె, స్త్రీ}; సుతారలోచనయుతంబును - సుతార = సున్నితమైన; లోచన = చూపులు; యుతంబునున్ = కలిగినది; మంజుసుధాసమానభాసుర - మంజు = మనోజ్ఞమైన; సుధా = అమృతమునకు; సమాన = సమానమైన; భాసుర = ప్రకాశించెడి; మృదువాక్యయుక్తమును - మృదు = మృదువైన; వాక్య = మాటలతో; యుక్తమును = కూడినది; శోభితకోమలలంబమానసుందరచికురాభిరామమునుదారమునైన - శోభిత = శోభిల్లుతున్న; కోమల = సుకుమారమైన; లంబమాన = పొడుగైన; సుందర = అందమైన; చికుర = ముంగురులతో; అభిరామమునున్ = చక్కనైనది; ఉదారమున్ = విస్తారమైనది; ఐన = అయినట్టి; భవన్ముఖాబ్జమున్ - భవత్ = నీ యొక్క; ముఖ = మోము అనెడి; అబ్జమున్ = పద్మముతో; సురుచిరలీలనెత్తిననుఁజూడుము - సు = చక్కటి; రుచిర = ప్రీతికరమైన; లీలన్ = విధముగ; ననున్ = నన్ను; చూడుము = చూడుము; సిగ్గునుజెందనేటికిన్ - శిగ్గున్ = సిగ్గును; చెందన్ = పడుట; ఏటికిన్ = ఎందులకు.

4-756-| అని = అని; యివ్విధంబుననధీరుండై - ఇవ్విధంబునన్ = ఈ విధముగ; అధీరుండు = ధైర్యములేనివాడు; ఐ = అయ్యి; పలుకు = పలికెడి; పురంజనుంజూచి - పురంజనునన్ = పురంజనుని {పురంజనుడు - పురమున (దేహమున) వసించెడివాడు (ఉండెడివాడు), జీవుడు, ఆత్మ}; చూచి = చూసి; యా - ఆ = ఆ; ప్రమదోత్తమ - ప్రమద = స్త్రీలలో {ప్రమద - యౌవ్వనాది మదముగలామె, స్త్రీ}; ఉత్తమ = ఉత్తమురాలు; వీరమోహితయై - వీరమోహిత = మిక్కిలి మోహములో పడినది; ఐ = అయ్యి; సస్మితానన - సస్మిత = నవ్వుకలిగిన; ఆనన = మోము కలిగినది; యగుచునానందంబునొంది - అగుచున్ = అగుచూ; ఆనందంబున్ = ఆనందమును; ఒంది = పొంది; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-757-| పురుషవర - పురుష = పురుషులలో; వర = ఉత్తముడ; నాకు - నాకున్ = నాకు; నీకును - నీకునున్ = నీకును; గురువును = గురువు; నామమునుగులముఁగోరి - నామమున్ = పేరు; కులమున్ = కులము; కోరి = యత్నించిన; యెఱుంగనీ - ఎఱుంగన్ = నాకు తెలియదు ; ఈ = ఈ; పురముననుండుదుఁగాకి - పురమునన్ = పురములో; ఉండుదున్ = ఉంటాను; కాక = కాని; ఈ = ఈ; పురము - పురమున్ = పురమును; నిర్మించినట్టి - నిర్మించిన = సృష్టించిన; అట్టి = అటువంటి; పురుషునెఱుంగన్ - పురుషున్ = పురుషుని; ఎఱుంగన్ = తెలియను.

4-758-| వీరలు = వీరు; నా = నా; సఖులీ - సఖులు = సఖులు; ఈ = ఈ; లలనారత్నములార్యవినుత - లలనా = స్త్రీలలో {లలన - విలసనశీలయైనామె, స్త్రీ}; రత్నములు = రత్నములవంటివారు; ఆర్యవినుత = పెద్దలుమెచ్చుకొనెడివాడ; నాచెలులీ - నా = నా యొక్క; చెలులు = చెలికత్తెలు; వృద్ధోరగమే - వృద్ధ = ముసలి; ఉరగమున్ = పాము; ఏన్ = నేను; నిద్రింపఁగ - నిద్రింపగన్ = నిద్రించినపుడు; ధీరత - ధీరతన్ = ధీశక్తితో; మేల్కాంచి = మెళకువగానుండి; పురము - పురమున్ = పురమును; ధృతిఁబాలించున్ - ధృతిన్ = పూని; పాలించున్ = కాపాడును.

4-759-| వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-760-| మనుజనాయక = రాజా {మనుజనాయక - మనుజ (మనువుకిపుట్టినవారు, మానవుల) యొక్క నాయకుడు, రాజు}; నీవు - నీవున్ = నీవు; మద్భాగ్యవశముననిటకునేతెంచితివిపుడు - మత్ = నా యొక్క; భాగ్య = అదృష్టము; వశమున = వలన; ఇట = ఇక్కడ; కున్ = కి; ఏతెంచితివి = వచ్చితివి; ఇపుడున్ = ఇప్పుడు; నీకు - నీ = నీ; కున్ = కు; మంగళంబగు - మంగళంబున్ = శుభములు; అగు = కలుగును; నీవు - నీవున్ = నీవు; మహితేంద్రియగ్రామభోగ్యంబులగు - మహిత = గొప్ప; ఇంద్రియ = ఇంద్రియముల; గ్రామ = సమూహములచే; భోగ్యంబులున్ = అనుభవించదగినవి; అగు = అయినట్టి; కామపుంజములనునర్థి - కామ = కోరికల; పుంజములు = సమూహములను; అర్థిన్ = కోరి; సంపాదింతువనఘాత్మ - సంపాదింతువు = పొందెదవు; అనఘాత్మ = పుణ్యాత్మ; యీ - ఈ = ఈ; నవద్వార - నవ = తొమ్మిది; ద్వార = గుమ్మములచే; ప్రయుక్తమై - ప్రయుక్తము = చక్కగాకలది; ఐ = అయ్యి; తనరు - తనరున్ = అతిశయించెడి; పురము - పురమున్ = పురము; నీవుగైకొని - నీవున్ = నీవు; కైకొని = పూని; యేలు - ఏలున్ = పాలించుటకు; నీకంటె - నీ = నీ; కంటెన్ = కంటె; దీనికినధిపుఁడన్యుండులేఁడనఘ - దీని = దీని; కిన్ = కి; అధిపుడు = గొప్పవాడు; అన్యుడు = ఇతరుడు; లేడు = లేడు; అనఘ = పుణ్యుడా; యిందు - ఇందున్ = దీనిలో.

4-760.1-| మదుపనీతములైన - మత్ = నాచేత; ఉపనీతంబులు = తీసుకొనిరాబడినవి; ఐన = అయినట్టి; కామములననుభవింపఁగా - కామమములను = కోరికలను; అనుభవింపగా = అనుభవించుటకు; సమాశతమధిష్టింపుమెలమిఁగోరి - సమాశతమున్ = వందేళ్ళు; అధిష్టింపుము = ఆశ్రయించి యుండుము; కోరి = పూని; నీకంటెఁబ్రియులునెవ్వారు - నీ = నీ; కంటెని = కంటే; ప్రియులు = ఇష్టమైనవారు; ఎవ్వారు = ఇంక ఎవరు; నాకునరసి - నాకున్ = నాకు; అరసి = తరచి; చూడంగ = చూచినచో; మనుజేంద్ర = రాజా {మనుజేంద్రుడు - మనుజుల (మానవుల)లో ఇంద్రునివంటి వాడు, రాజు}; యదియుఁగాక - అదియున్ = అంతే; కాక = కాకుండగ.

4-761-| మఱియు - మఱియున్ = ఇంకను; రతిజ్ఞానవిహీనుండునకోవిదుండునిహపరచింతాశూన్యుండుఁ బశుప్రాయుండుఁ ద్వదన్యుండునైన - రతి = రతి; జ్ఞాన = జ్ఞానము; విహీనుడునున్ = లేనివాడు; అకోవిదుండును = నైపుణ్యములేనివాడు; ఇహ = భూలోకేచ్చలందు; పర = లగ్నమైన; చింత = వలపు; శూన్యుండు = లేనివాడు; పశు = పశువుతో; ప్రాయుడు = సమానమైనవాడు; త్వత్ = నీకంటె; అన్యుండున్ = ఇతరమైనవాడు; ఐన = అయినట్టి;

**వానినెవ్వని** - వానిన్ = వీనిని; ఎవ్వనిన్ = ఎవనిని; **వరియింతు** - వరియింతున్ = వరించెదను; **గృహస్థాశ్రమమందు** - గృహస్థాశ్రమమున్ = గృహస్థాశ్రమము; అందున్ = లో; **ధర్మార్థకామమోక్షప్రజానందంబులును** - ధర్మ = ధర్మము; అర్థ = సంపదలు; కామ = కోరికలు; మోక్ష = ముక్తి; ప్రజా = సంతానము; ఆనందంబులును = సంతోషములును; యశంబును = కీర్తి; **యతివేద్యంబులుగాని** - అతి = మిక్కలి; వేద్యంబులుకాని = తెలియుటకు వీలుకాని; **రజస్తమోవిహీన పుణ్యలోకంబులునుగలుగు** - రజః = రజోగుణము; తమః = తమోగుణము; విహీన = లేనట్టి; పుణ్య = పుణ్యవంతమైన; లోకంబులునున్ = లోకములును; కలుగున్ = కలుగును; **పితృదేవర్షిమర్త్యభూతగణంబులకుందనకునీ** - పితృ = పితృదేవతలు, పితరులు; దేవర్షి = దేవఋషులు; మర్త్య = మానవులు; భూత = జంతు; గణంబుల్ = సమూహముల; కున్ = కు; తన = తన; కున్ = కి; ఈ = ఈ; **లోకంబున** - లోకంబునన్ = లోకములో; **గృహస్థాశ్రమంబు** - గృహస్థాశ్రమంబున్ = గృహస్థాశ్రమము; **సర్వక్షేమార్థంబయిన** - సర్వ = అఖిల; క్షేమ = శుభములు; అర్థంబున్ = కలిగించెడిది; అయిన = అయినట్టి; **యాశ్రమంబండ్రుగావున** - ఆశ్రమంబున్ = ఆశ్రమము; అండ్రు = అంటారు; కావున = అందుచేత; వదాన్యుండవు = మనోహరముగామాట్లాడువాడవు; **వీరవిఖ్యాతుండవుఁబ్రియదర్శనుండవు** - వీరవిఖ్యాతుండవు = వీరునిగా ప్రసిద్ధిపొందినవాడవు; ప్రియదర్శనుండవు = ప్రీతిగాచూచువాడవు; **స్వయంప్రాప్తుండవునయి** - స్వయంప్రాప్తుండవు = తనంతతానుకలిగినవాడవు; అయి = అయ్యి; **భోగిభోగసదృశభుజాదండంబులచేనొప్పు** - భోగి = భోగములను, పాము; భోగ = అనుభవించుటకు, పడగ; సదృశ = వంటి; భుజా = భుజములు అనెడి; దండంబుల = దండముల; చేన్ = చేత; **భవాదృశుందగిలి** - భవ = నీ; ఆదృశుని = వంటివానిని; **మాదృశ** - మా = మా; దృశ = వంటివారు; **యగు** - అగు = అయిన; కన్య = స్త్రీ; వరియింపకుండునే = వరింపదా ఏమి; **యని** - అని = అని; **వెండియు** - వెండియున్ = ఇంకను.

4-762-| **కరుణారస** - కరుణా = దయా; రస = రసము; పరిపూర్ణ = నిండుగా; **స్ఫురితస్మితరుచివిలోకపుంజముచేతం గరమర్థి** - స్ఫురిత = స్ఫురించెడి; స్మిత = చిరునవ్వుల; రుచిన్ = కాంతితో; విలోక = చక్కటి చూపుల; పుంజము = సమూహము; చేతన్ = వలన; కరమున్ = మిక్కలి; అర్థిన్ = కోరి; **దీనజనభయహరణుఁడవై** - దీన = దీనులైన; జన = వారి; భయ = భయమును; హరణుడవు = పోగొట్టువాడవు; ఐ = అయ్యి; **సంచరింపుమఖిలజగములన్** - సంచరింపుము = చక్కగాతిరుగుము; అఖిల = సమస్తమైన; జగములన్ = లోకములను.

4-763-| అని = అని; **యీ** - ఈ = ఈ; **గతిఁబలికిన** - గతిన్ = విధముగ; పలికిన = పలుకగా; **యా** - ఆ = ఆ; **వనజాక్షిఁబురంజనుండు** - వనజాక్షిన్ = స్త్రీని {వనజాక్షి - వనజము (పద్మములవంటి) అక్షి (కన్నుగలామె), స్త్రీ}; పురంజనుండు = పురంజనుడు {పురంజనుడు - పురమున (దేహమున) వసించెడివాడు (ఉండెడివాడు), జీవుడు, ఆత్మ}; వరియించి = వరించి; **ముదంబుననన్యోన్యప్రీతిందనరుచుఁదత్పురము** - ముదంబునన్ = సంతోషముతో; అన్యోన్య = ఒకరినొకరు; ప్రీతిన్ = ప్రేమ యందు; తనరుచున్ = అతిశయించుచున్; తత్ = ఆ; పురమున్ = పురమును; = చొచ్చి = ప్రవేశించి; **ధన్యుండగుచున్** - ధన్యుండు = భాగ్యవంతుడు; అగుచున్ = అవుతూ.

4-764-| **శతసమకాలముప్పురినజస్రము** - శత = వంద (100); సమ = సంవత్సరముల; కాలమున్ = కాలము; ఆ = ఆ; పురిన్ = పురమున; అజస్రము = ఎల్లప్పుడు; **భూరిసమస్తసౌఖ్యసంగతులఁదనర్చి** - భూరి = అత్యధికమైన {భూరి - అతి పెద్దసంఖ్య 1 తరవాత 34 సున్నాలు కలది అదే లక్ష అయితే 5 సున్నాలు మాత్రమే }; సమస్త = సమస్తమైన; సౌఖ్య = సుఖకరమైన; సంగతులన్ = సాంగత్యములందు; తనర్చి = అతిశయించి; **వందిజనగాయకసద్వినుతోరుగానమోదితమతినొప్పి** - వంది = స్తోత్రముచేయు; జన = వారు; గాయక = సంగీతము పాడెడివారి యొక్క; సత్ = చక్కగా; వినుత = వినబడెడి; ఉరు = గొప్ప; గాన = గానములచే; మోదిత = సంతోషించిన; మతిన్ = మనసుతో; ఒప్పి = ఒప్పియుండి; **సుందరసతీజనసేవితుఁడై** - సుందర = అందమైన; సతీజన = స్త్రీజనముచే; సేవితుండు = సేవింపపడినవాడు; ఐ = అయ్యి; **నృపాలకోచిత** - నృపాల = రాజులకు; ఉచిత = తగిన; **లలితస్థలంబుల** - లలిత = సుందరమైన; స్థలంబులన్ = ప్రదేశములలో; **వసించుచుఁగ్రీడలు** - వసించుచున్ = ఉంటూ; క్రీడలు = సుఖించుట; **సల్పుచుండఁగన్** - సలుపుచుండగన్ = చేయుచుండగా.

4-765-| **నరనాథుఁడు** - నరనాథుడు = రాజు {నరనాథుడు - నరులకు నాథుడు (పాలించువాడు), రాజు}; **లోకభయంకరగతి** - లోక = లోకములకు; భయంకర = భయముగొలిపెడి; గతిన్ = విధముగ; వర్తించు = నడచెడి; **గ్రీష్మకాలముదోఁపందరళ** - గ్రీష్మ = వేసవి; కాలమున్ = కాలము; తోపన్ = తెలియుచుండగా; **లహరీమనోహర** - తరళ = చలిస్తున్న; లహరీ = అలలతో; మనోహర = అందమైన; **వరప్రోదిని** - వర = చక్కటి; ప్రోదినిన్ = సరసునందలి; **సలిలమందు** - సలిలము = నీటి; అందున్ = లో; **వసియించెఁదగన్** - వసియించెన్ = నివసించెను; తగన్ = చక్కగా.

4-766-| ఇట్లు = ఈ విధముగ; వసియించి = నివసించి; **కతిపయదినంబులరుగు** - కతిపయి = కొన్ని; దినంబులు = దినములు; అరుగు = జరిగిన; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

4-767-| **అవనీశ్వరోత్తమ** - అవనీశ్వర = రాజులలో {అవనీశ్వరుడు - అవని (భూమి)కి ఈశ్వరుడు (ప్రభువు), రాజు}; ఉత్తమ = ఉత్తముడ; **యప్పురంబున** - ఆ = ఆ; పురంబునన్ = పురములో; నాల్గు = నాలుగు (4); **వంకలనున్న** - వంకలన్ = వైపులను; ఉన్న = ఉన్నట్టి; **గవఁకులు** - గవకులు = ద్వారములు; వినుము = వినుము; **తూర్పుదిక్కునకునైదును** - తూర్పు = తూర్పు; దిక్కునన్ = వైపున; ఐదును = అయిదు (5); **దక్షిణోత్తరంబుల** - దక్షిణ = దక్షిణపు; ఉత్తరంబులన్ = ఉత్తపు వైపున; **రెండుఁబశ్చిమంబుననను** - రెండు = రెండు (2); పశ్చిమంబుననున్ = పశ్చిమము వైపున; **రెండుగాఁగనా** - రెండు = రెండు ( 2); కాగన్ = అగునట్లు; ఆ = ఆ; తొమ్మిది = తొమ్మిది (9); **గవఁకులనుపరి** - గవకులన్ = ద్వారములలోను; ఉపరి = పై; **దిక్కుననేఁడుగ్రింద** - దిక్కునన్ = వైపున; ఏడున్ = ఏడు (7); క్రింద = కింది; **దిక్కునను** - దిక్కుననున్ = వైపున; **రెండునయి** - రెండున్ = రెండు (2); అయి = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; మఱి = ఇంక; **వానియందుఁపృథగ్విధ** - వాని = దాని; అందున్ = లో; పృథక్ = విస్తారమైన; విధ = విధములైన; **విషయగత్యర్థమై** - విషయ = ఇంద్రియార్థముల; గతిన్ = వర్తనను; అర్థము = పొందుట కొరకు; ఐ = అయ్యి;

వెలయునీశ్వరుండొకండరయఁగలండు - వెలయున్ = విలసిల్లెడి; ఈశ్వరుండు = ప్రభువు; ఒకండు = ఒకడు; అరయన్ = తరచిచూసిన; కలండు = ఉండెను.

4-767.1-| రూఢిఁదత్పురంబుఁబాలించునట్టి - రూఢిన్ = నమ్మకముగ; తత్ = ఆ; పురంబున్ = పురమును; పాలించున్ = పరిపాలించుండెడు; అట్టి = అటువంటి; పురంజనుండునా - పురంజనుండున్ = పురంజనుడు; ఆ = ఆ; పుర = పురము యొక్క; ద్వారనవకంబునందులోనన్నర్థిఁబ్రాగ్ద్వారపంచకమందు - ద్వార = ద్వారముల; నవకంబున్ = తొమ్మిదింటి (9); అందులోననన్ = అందలోను; అర్తిన్ = కోరి; ప్రాక్ = పశ్చిమము వైపు; ద్వార = ద్వారముల; పంచక = ఐదింటి (5); అందున్ = లోను; వరుస - వరుసన్ = క్రమముగా.

4-768-| ఖద్యోతయు - ఖద్యోతయున్ = ఖద్యోత {ఖద్యోత - ఖ (ఆకాశము , అవకాశము, సమస్తము) ద్యోత (వెలిగించెడిది , చూపెడిది), నల్లగుడ్డు}; హవిర్ముఖియునను - హవిర్ముఖియున్ = హవిర్ముఖి {హవిర్ముఖి - హవిస్ (ధరించెడి) ముఖి (ముఖ్యకార్యముగాకలది, ఆకారముకలది), తెల్లగుడ్డు}; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లు; కల = కలిగిన; ద్వారయుగంబున - ద్వార = ద్వారముల; యుగంబున్ = ద్వయము (2); ద్యుమత్సఖుఁడై - ద్యుమత్సఖుడు = ద్యుమత్సఖుడు {ద్యుమత్సఖుడు - ద్యుమత్ (వెలుగు) అనెడి సఖుడు (స్నేహితుడు) }; ఐ = అయ్యి; విభ్రాజితాఖ్యజనపదంబునుబొందు - విభ్రాజిత = విభ్రాజితము అనెడి {విభ్రాజితము - మిక్కిలి రాజితమగుట, వెలుగొందుట}; ఆఖ్య = పేరుకలిగిన; జనపదంబున్ = ఊరును; పొందున్ = పొందును; వెండి - వెండియున్ = ఇంకను; నళినియు - నళినియున్ = నళిని; నాళినియునను - నాళినియున్ = నాళిని; అను = అనెడి; పేళ్ళుగల - పేళ్ళు = పేర్లు; కల = కలిగిన; వాకిళ్లు - వాకిళ్ళు = వీధిగుమ్మములు; రెంటి = రెండింటి; యందునవధూతసఖుండై - అందున్ = లోను; అవధూత = అవధూత అనెడి; సఖుండు = స్నేహితుడుకలవాడు; ఐ = అయ్యి; సౌరభరూపంబులయిన - సౌరభ = వాసనల; రూపంబులన్ = రూపములుగలవి; అయిన = అయిన; విషయంబులంబొందు - విషయంబులన్ = విషయములు, విషయార్థములను; పొందున్ = పొందును; మఱియు - మఱియున్ = ఇంకను; ముఖ్యానామకంబైన - ముఖ్య = ముఖ్య అనెడి, నోరు అనెడి; నామకంబున్ = పేరుగలది; ఐన = అయిన; ప్రధానప్రాగ్ద్వారంబున - ప్రధాన = ముఖ్యమైన; ప్రాక్ = తూర్పు; ద్వారంబునన్ = ద్వారమునందు; రసజ్ఞవిపణాన్వితుండై - రసజ్ఞ = రసజ్ఞ అనెడి, రుచిజ్ఞానమును; విపణా = అంగడి, అందించెడివాని; సమాన్వితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; యాపణబహూదనంబులను - ఆపణ = ఆపణ, అన్నము {అపణ - అమ్మకూడనిది , అన్నము}; బహూదనంబులును = బహూదనము, పానీయము; అను = అనెడి; విషయంబులనొందుబిత్పహూ - విషయంబులన్ = విషయములు, విషయార్థములను; పొందున్ = పొందును; పితృహూ = పితృహూ {పితృహూ - పిత్రుదేవతలను ఆహ్వానించెడి }; నామకంబయిన - నామకంబున్ = పేరుకలది; అయిన = అయిన; దక్షిణద్వారంబున - దక్షిణ = దక్షిణపు; ద్వారంబునన్ = ద్వారమునందు; శ్రుతధరాన్వితుండై - శ్రుతధర యనెడి = శ్రుతధరుడు యనెడి {శ్రుతధరుడు - శ్రుతులను (వేదములను, వినుటను) ధరించినవాడు}; అన్వితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; దక్షిణ = దక్షిణపు; పాంచాలంబను - పాంచాలంబు = పాంచాలము {పాంచాల - పంచేంద్రియములు ప్రసరించగలుగు

ప్రదేశములు}; అను = అనెడి; రాష్ట్రంబునొందు - రాష్ట్రంబున్ = దేశమును; ఒందున్ = పొందును; దేవహూ = దేవహూ యనెడి {దేవహూ - దేవతలను పిలుచుట }; నామకంబయిన - నామకంబున్ = పేరుకలది; అయిన = అయినట్టి; యుత్తరపువాకిట - ఉత్తరపు = ఉత్తరపు; వాకిటన్ = వాకిట్లో; శ్రుతధరాన్వితుండై - శ్రుతధర యనెడి = శ్రుతధరుడు యనెడి {శ్రుతధరుడు - శ్రుతులను (వేదములను , వినుటను) ధరించినవాడు }; అన్వితుండు = కూడినవాడు; యుత్తరపాంచాలంబను - ఉత్తరపాంచాలంబున్ = ఉత్తరపాంచాలము; అను = అనెడి; రాష్ట్రంబునొందు - రాష్ట్రంబున్ = దేశమును; ఒందున్ = పొందును; పెండియుంబడమటివాకిళ్ళ - పెండియున్ = ఇంకను; పడమటి = పశ్చిమవైపు; వాకిళ్ళ = వాకిళ్ళలో; రెంటియందునాసురీ - రెంటి = రెండిటి; అందున్ = లోను; ఆసురీ = ఆసురి యనెడి {ఆసురి - (అసుర సంబంధ) రాక్షసపు లక్షణములుకలది}; నామకంబైన - నామకంబున్ = పేరుకలది; ఐ = అయ్యి; వాకిట - వాకిటన్ = వాకిట్లో; దుర్మదసమేతుండై - దుర్మద = దుర్మద యనెడివాని {దుర్మద - దుర్ (చెడ్డది) మద (మదము) కలది}; సమేతుండు = కూడినవాడు; గ్రామక = గ్రామక అనెడి {గ్రామకము - మోటుతనము , సురతము}; నామకంబైన - నామకంబున్ = పేరుకలది; ఐన = అయిన; విషయంబును - విషయంబున్ = విషయములను; నిర్ృతి = నిర్ృతి యనెడి; నామకంబయిన - నామకంబున్ = పేరుకలది; అయిన = అయిన; వాకిటయందు - వాకిటన్ = వాకిట్లో; లుబ్ధకయుక్తుండై - లుబ్ధక = పిసినిగొట్టువానితో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; పైశసంబను - పైశసంబునున్ = పైశసంబు, విసర్జకంబు; అను = అనెడి; విషయంబునొందుచుండు - విషయంబున్ = విషయమును; ఒందుచుండు = పొందుచుండు; పెండియుంబురంజనుండప్పురంబునంబౌరజనంబులందు - పెండియున్ = ఇంకను; పురంజనుండు = పురంజనుడు {పురంజనుడు - పురమున (దేహమున) వసించెడివాడు (ఉండెడివాడు), జీవుడు, ఆత్మ}; ఆ = ఆ; పురంబునన్ = పురమున; పౌర = పురముననుండెడి {పౌరులు - పురముననుండెడివారు}; జనంబుల్ = వారి; అందున్ = అందు; నిర్వాక్పేశస్కరులనునిద్దఱంధులుగలరు - నిర్వక్పేశస్కరులున్ = నిర్వక్పేశస్కరులు {నిర్వక్పేశస్కరులు - నిర్వక్ (మూగవాడు) పేశస్కరుడు (కుంటివాడు) }; అను = అనెడి; ఇద్దఱు = ఇద్దరు; అంధులున్ = గుడ్డివారు; కలరు = ఉండిరి; వారలచేత - వారలన్ = వారి; చేతన్ = వలన; గమనకరణంబులను - గమన = నడచుట; కరణంబులునున్ = పనిచేయుట; అను = అనెడి; క్రియలనొందుచునంతఃపురగతుండగునప్పుడు - క్రియలన్ = పనులను; ఒందుచున్ = పొందుతూ; అంతఃపుర = అంతఃపురమునకు (మనసు); గతుండు = వెళ్ళువాడు; అగు = అయిన; అప్పుడు = సమయమునందు; విషూచీసమన్వితుండై - విషూచి = విషూచి అనునామెతో {విషూచి - వెళ్ళగక్కుట}; సమన్వితుడు = కూడినవాడు; ఐ = అయ్యి; జాయాత్మజోద్భవంబులైన - జాయా = భార్య; ఆత్మజ = బిడ్డల వలన; ఉద్భవంబులున్ = కలిగినవి; ఐన = అయిన; మోహప్రసాదహర్షంబులనొందుచుండు - మోహ = మోహములు; ప్రసాద = అనుకూలతలు; హర్షంబులు = సంతోషములు; ఒందుచుండు = పొందుతుండును; ఇవ్విధంబునంగర్మాసక్తుండుఁగామాసక్తుండునై - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; కర్మా = కర్మలు యెడ; ఆసక్తుండున్ = ఆసక్తికలవాడు; కామ = కామములయెడ; ఆసక్తుండున్ = ఆసక్తికలవాడు; ఐ = అయ్యి; బుద్ధియను - బుద్ధి = బుద్ధి; అను = అనెడి; మహిషిచేత - మహిషి = పట్టపురాణి; చేతన్ =

వలన; **వంచితుండయ్యె** - వంచితుడు = వంచనచేయబడినవాడు; అయ్యెన్ = అయ్యెను; **అక్కామినియు** - ఆ = ఆ; కామినియున్ = స్త్రీ {కామిని - కామములయందు ఆసక్తికలామె, స్త్రీ}.

4-769-| **పానంబు** - పానంబున్ = తాగుట; **చేసినఁదానుఁబానము** - చేసినన్ = చేసినచో; తానునున్ = తను కూడ; పానమున్ = తాగుట; **చేయుఁగుడిచినఁదానునుగుడుచు** - చేయున్ = చేయును; కుడిచినన్ = తినినచో; తానునున్ = తను కూడ; కుడుచున్ = తినును; **మఱియు** - మఱియున్ = ఇంకను; **భక్షింపఁదానును** - భక్షింపన్ = భక్షించినచో; తానునున్ = తను కూడ; **భక్షించు** - భక్షించున్ = భక్షించును; **నడచిన** - నడచినన్ = మడచినచో; నడచును = నడచును; **నవ్విన** - నవ్వినన్ = నవ్వినచో; **నవ్వునేడ్వ** - నవ్వున్ = నవ్వును; ఏడ్వన్ = ఏడ్చినచో; **నేడుచుఁబాడినఁబాడు** - ఏడుచున్ = ఏడుచును; పాడినన్ = పాడినచో; పాడున్ = పాడును; **విన్నను** - విన్నన్ = విన్నచో; **వినుఁజూచినఁజూచుఁగూర్చున్ననుండు** - వినున్ = వినును; చూచినన్ = చూచినచో; చూచున్ = చూచును; కూర్చున్నన్ = కూర్చొనినచో; ఉండు = ఉండును; = **దుఃఖింప** - దుఃఖింపన్ = దుఃఖించినచో; **దీనుఁడై** - దీనుడు = దీనమైనవాడు; ఐ = అయ్యి; **దుఃఖించు** - దుఃఖించున్ = దుఃఖించును; **నిలిచిన** - నిలిచినన్ = నిలిచినచో; **నిలుచు** - నిలుచున్ = నిలబడును; **నిద్రింపఁగ** - నిద్రింపన్ = నిద్రించినచో; **నిద్రపోవు** - నిద్రపోవున్ = నిద్రపోవును.

4-769.1-| **ముట్టినను** - ముట్టినన్ = ముట్టుకొన్నచో; ముట్టు = ముట్టుకొనును; **మూర్కొన్న** - మూర్కొన్నన్ = వాసనచూసిన; **మూరుకొనునుబలుకఁబలుకునుబవళింపఁబవ్వళించు** - మూరుకొనును = వాసనచూసును; పలుకన్ = మాట్లాడిన; పలుకున్ = మాట్లాడును; పవ్వళింపన్ = పడుకొనిన; పవ్వళించున్ = పడుకొనును; = **హర్షమునుబొందనాత్మను** - హర్షమును = సంతోషమును; పొందన్ = పొందినచో; ఆత్మను = తనుకూడ; **హర్షమొందు** - హర్షమున్ = సంతోషమును; ఒందున్ = పొందును; **మోదమునుబొందఁదానును** - మోదమునున్ = ఆనందమును; పొందన్ = పొందినచో; తానునున్ = తనుకూడ; **మోదమందు** - మోదమున్ = ఆనందమును; అందున్ = పొందును.

4-770-| **ఇవ్విధంబుననతండు** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; అతండు = అతడు; **మహిషీవిప్రలబ్ధుండును** - మహిషి = పట్టపురాణిచేత; విప్రలబ్ధుండును = మిక్కిలి మోసగింపబడినవాడు; **వంచితస్వభావుండునునై** - వంచిత = మోసగించెడి; స్వభావుండును = స్వభావము కలవాడును; ఐ = అయ్యి; **పారవశ్యంబునంజేసి** - పారవశ్యంబునన్ = పరవశత; చేసి = వలన; **యజ్ఞుండునునితరేచ్ఛావిరహితుండునునై** - అజ్ఞుండును = తెలివిలేనివాడును; ఇతర = మరియొక; ఇచ్ఛా = కోరిక; విరహితుండును = లేనివాడును; ఐ = అయ్యి; **క్రీడామృగంబుచాడ్పున** - క్రీడా = పెంపుడు; మృగంబున్ = జంతువు; చాడ్పునన్ = విధముగా; **వర్తించుచునా** - వర్తించుచున్ = తిరుగుతూ; ఆ = ఆ; **పురంబునఁగాపురంబుండఁగొన్ని** - పురంబునన్ = పురమునందు; కాపురంబున్ = కాపురము; ఉండన్ = ఉండగా; కొన్ని = కొన్ని; **దినంబులకా** - దినంబుల్ = దినముల; కున్ = కి; ఆ = ఆ; **పురంజనుండొకానొక** - పురంజనుండు = పురంజనుడు; ఒకానొక = ఒకానొక; **దినంబున** - దినంబునన్ = దినమున; **ధనుర్ధరుండై** - ధనుర్ధరుండు = ధనుస్సు; ధరుండు = ధరించినవాడు; ఐ = అయ్యి.

4-771-| పంచాశ్వయుక్తంబు - పంచ = అయిదు (5); అశ్వ = గుర్రములు {పంచాశ్వములు - పంచజ్ఞానేంద్రియములు}; యుక్తంబున్ = కలిగినది; పంచబంధనముఁజక్ర - పంచ = అయిదు (5); బంధనమున్ = కట్లు కలది {పంచబంధనములు - పంచప్రాణములు}; చక్ర = చక్రములు {చక్రద్వితయము - పాపపుణ్యములు}; ద్వితయమును - ద్వితయమునున్ = రెండు (2) కలిగినది; యుగద్వయంబు - యుగ = కాడులు {యుగద్వయము - 1సంవత్సరము 2వయస్సులు}; ద్వయంబును = రెండు (2) కలిగినది; నాశువేగంబునేకాక్షంబు - ఆశువేగంబున్ = మిక్కిలివేగము {ఆశువేగము - ఆశుగము(వాయు) వేగము}; ఏకాక్షంబున్ = ఒకేవోలుగర్ర గలది (1) {ఏకాక్షము - వోలుకర్ర , ప్రధానము, మాయ}; కూబర = యుగములు, గూడులు {కూబర ద్వయము - 1శోక 2మోహములు}; ద్వయముఁబతాకాత్రితయయుతంబునేక - ద్వయమును = రెండు (2) కలిగినది; పతాకా = జెండాలు {పతాకాత్రితయము - 1సత్వ 2రజస్ 3 తమస్ అనెడి త్రిగుణములు }; త్రితయ = మూటిని(3); యుతంబునున్ = కలిగినది; ఏక = ఒకటే(1); రశ్మియుతంబునేకసారథికంబు - రశ్మి = పగ్గము {ఏకరశ్మి - మనసు }; యుతంబునున్ = కలిగినది; ఏక = ఒకేఒక (1); సారథికంబున్ = సారథికలగినది {ఏక సారథి - బుద్ధి }; సప్తవరూధంబు - సప్త = ఏడు (7); వరూధంబున్ = కవచములుకలిగినది {సప్తవరూధము - సప్తధాతువులు}; స్వర్ణభూషమునుబంచ - స్వర్ణ = బంగారు; భూషమునున్ = అలంకారముకలిగినది {భూషము - స్వాప్నికమైన విచిత్ర సృష్టి }; పంచ = అయిదు (5); విక్రమమునునేకనీడంబుఁబ్రకట - విక్రమమున్ = నడకలుకలిగినది {పంచవిక్రమము - పంచేంద్రియ ఇంద్రియముల వ్యాపారము}; ఏక = ఒకేఒక; నీడంబునున్ = నీడముకలది {నీడము - రథముపై రథికుడు కూర్చుండు చోటు, హృదయము}; ప్రకట = ప్రసిద్ధముగ; పంచప్రహరణమునయిన - పంచ = అయిదు (5); ప్రహరణమున్ = ఆయుధములు కలిగినది {ప్రహరణములు ఐదు - పంచకర్మేంద్రియములు}; అయిన = అయిన.

4-771.1-| రథము - రథమున్ = రథమును {రథము - దేహము }; కాంచనరచితవర్మము - కాంచన = బంగారముతో {బంగారము - రజోగుణము}; రచిత = చేయబడిన; వర్మము = కవచముకలిగినది; ధరించి = పూని; విలసదక్షయతూణీరకలితుఁడగుచుఁగడఁక - విలసత్ = విలసిల్లుతున్న; అక్షయ = తరుగని; తూణీర = అమ్ములపొది {అక్షయ తూణీరము - అనంత వాసనా రూపమైన అహంకార ఉపాధి }; కలితుడు = కలిగినవాడు; అగుచున్ = అవుతూ; కడకన్ = పట్టుదల; దీపింపనెక్కి - దీపింపన్ = ప్రకాశించుతుండగా; ఎక్కి = ఎక్కి; యేకాదశప్రసంఖ్య - ఏకాదశ = పదకొండు (11); ప్రసంఖ్య = ప్రసంఖ్యలుగల {ప్రసంఖ్యల సేనలు - పదకొండు ఇంద్రియ వృత్తులు }; సేనాసమేతుఁడై - సేనా = సేనలుతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; సరభసముగ = త్వరితముతోకూడి {సరభసము - కాలము}.

4-772-| పురంబు - పురంబున్ = పురమును; వెడలి = వెలువడి; పంచప్రస్థంబను - పంచప్రస్థంబున్ = పంచప్రస్థము {పంచప్రస్థము - పంచేద్రియము ప్రవృత్తులు}; అను = అనెడి; వనంబునకుంజని - వనంబున్ = అడవి; కున్ = కి; చని = వెళ్ళి; యందు - అందున్ = దానికోసము; విడువరాని = విడువకూడని; మహిషిని = భార్యను {మహిషి - స్వంతబుద్ధి}; విడిచి = వదలి; మృగయాసక్తుండైధృష్టుండగుచు - మృగయా = వేటయందు; ఆసక్తుండు = ఆసక్తి కలవాడు; అయ్యి = అయ్యి; ధనుర్బాణంబులు = విల్లమ్ములు; ధరియించి = ధరించి; సంచరించుచునాసురవర్తనంబునందగిలి - సంచరించుచున్ =

తిరుగుతూ; ఆసుర = రాక్షస (క్రూరమైన); వర్తనంబునన్ = ప్రవర్తనములను; తగిలి = తగుల్కొని; ఘోరాత్ముండునదయుండునై - ఘోర = ఘోరమైన; ఆత్మకుండున్ = మనసుకలవాడు; అదయుండున్ = దయమాలినవాడు; ఐ = అయ్యి; నిశాతసాయకంబులచేతనమ్మృగవ్రాతంబులంబరిమార్చె - నిశాత = వాడియైన; సాయకంబుల్ = బాణములతో; ఆ = ఆ; మృగ = జంతు; వ్రాతంబులన్ = జాలమును; పరిమార్చె = సంహరించెను; రాజులకు - రాజుల్ = రాజుల; కున్ = కు; మృగయావినోదంబు - మృగయా = వేటయనెడి; వినోదము = క్రీడ; విహితానుష్ఠానంబగుచుండనాసురవృత్తి - విహిత = విధింపబడిన; అనుష్ఠానంబున్ = కర్మము; అగుచుండన్ = అవుతుండగా; ఆసుర = రాక్షస (క్రూరమైన); వృత్తి = విధానము; యెట్లయ్యెనని - ఎట్లు = ఏ విధముగ ; అయ్యెన్ = అయినది; అని = అని; యంటివేనినిది - అంటివేని = అన్నట్లయితే; రాగప్రాప్తంబగుటను - రాగ = ఆసక్తి; ప్రాప్తంబున్ = కలిగినది; అగుటను = అగుటచేత; విహితంబుగాదు - విహితంబు = పద్దతి; కాదు = కాదు; వినుము = వినుము; శ్రాద్ధాదులందే - శ్రాద్ధా = శ్రద్ధగాచేయవలసిన పితృకర్మలు; ఆదులు = మొదలగువాని; అందే = లోమాత్రమే; ప్రఖ్యాతశ్రాద్ధ - ప్రఖ్యాత = ప్రసిద్దమైన; శ్రాద్ధ = పితృకర్మలు చేసెడి; దివసంబుల - దివసంబులన్ = దినములు; యందే - అందే = లోమాత్రమే; రాజైనవాఁడేమేధ్యంబులయిన - రాజు = రాజు; ఐన = అయిన; వాడే = వాడుమాత్రమే; మేధ్యంబులు = యజ్ఞమునకు తగినవి; అయిన = అయిన; పశువులనే = పశువులను మాత్రమే; వనంబునందే - వనంబున్ = అడవి; అందే = లోమాత్రమే; యధోపయుక్తంబుగానే - యధా = అవసరానుసారము; ఉపయుక్తంబుగానే = ఉపయోగమునకు తగినట్లు మాత్రమే ; వధియింపంజనునను - వధియింపన్ = సంహరించుటకు; చనును = తగినది; అను = అనెడి; నియమమాత్రంబుగలదుగావున - నియమమాత్రంబున్ = నియమము; కలదు = ఉన్నది; కావున = అందుచేత; జ్ఞాని = జ్ఞానము కలవాడు; యైన - ఐన = అయిన; విద్వాంసుండాచరింపండుగాక - విద్వాంసుడు = పండితుడు; ఆచరింపడు = చేయడు; కాక = అలాకాక; యాచరించినంగర్మానుష్టాన - ఆచరించినన్ = చేసినచో; కర్మ = వేదకర్మలను; అనుష్టాన = అనుసరించుచుండుటచే; జనితంబయిన - జనితంబున్ = కలిగినది; అయిన = అయినట్టి; జ్ఞానంబునంజేసి - జ్ఞానంబునన్ = జ్ఞానము; చేసి = వలన; యందుఁబొరయండు - అందున్ = దానిలో; పొరయండు = పొందడు; అట్లుగాక - అట్లు = ఆ విధముగా; కాక = కాకుండగ; నియమోల్లంఘనంబునంగర్మాచరణుండగువాఁడభిమానంబునొంది - నియమ = నియమమును; ఉల్లంఘనంబునన్ = దాటెడి; కర్మా = పనులను; ఆచరణుండు = చేయువాడు; అగు = అయిన; వాడు = వాడు; అభిమానంబున్ = ఆసక్తమును; ఒంది = పొంది; కర్మబద్ధుండై - కర్మ = కర్మలకు; బద్ధుండు = బంధింపబడినవాడు; ఐ = అయ్యి; గుణప్రవాహపతితుండును - గుణ = గుణములనెడి; ప్రవాహ = ప్రవాహమునందు; పతితుండును = పడిపోయినవాడు; నష్టప్రజ్ఞుండునునై - నష్ట = పోయిన; ప్రజ్ఞుండునున్ = ప్రజ్ఞకలవాడు; ఐ = అయ్యి; యధోగతింగూలునిట్లగుటంజేసి - అధోగతిన్ = అదోగతిని; కూలున్ = కూలిపోవును; ఇట్లు = ఈ విధముగ; అగుటన్ = అగుట; చేసి = వలన; సాధుజనులకు - సాధు = మంచి; జనుల్ = వారి; కున్ = కి; సర్వప్రకారంబులనాసురవృత్తి - సర్వ = సకల; ప్రకారంబులన్ = విధములుగను; ఆసుర = రాక్షస (క్రూరమైన); వృత్తి = విధానము; మానందగునని - మానన్ = మానుటకు; తగును = తగినది; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ;

అనియెన్ = పలికెను; **అంతంబురంజనుండవ్వనంబున** - అంతన్ = అంతట; పురంజనుండు = పురంజనుడు; ఆ = ఆ; వనంబునన్ = అడవిలో.

4-773-| **వరచిత్రపక్షసునిశిత** - వర = ఉత్తమమైన; చిత్ర = విచిత్రమైన; పక్ష = రెక్కలుకలిగిన; నిశిత = వాడియైన; **శరములచే** - శరముల్ = బాణముల; చేన్ = చేత; శశ = కందేళ్ళు; వరాహ = అడవిపందులు; చమరీ = చమరీ మృగములు; **రురు** - రురు = నల్లచారల దుప్పులు; కాసర = అడవిదున్నలు; గవయ = గురుపోతులు; శల్య = ముండ్లపంది; హరిణీ = ఆడుజింకలు; కరి = ఏనుగులు; హరి = సింహములు; వృక = తోడేళ్ళు; పుండరీక = పెద్దపులి; కపి = కోతులు; ఖడ్గములన్ = ఖడ్గమృగములను.

4-774-| వధియించి = సంహరించి; మఱియును = ఇంకను.

4-775-| **వరుస** - వరుసన్ = వరసపెట్టి; **మేధ్యామేధ్యవనమృగంబుల** - మేధ్యా = యజ్ఞమునకు తగినవి; అమేధ్య = యజ్ఞమునకు అనర్హములైనవి యైన ; వన = అడవి; మృగంబులన్ = మృగములను; ఘృణసన = దయతప్పి; **దుస్సహక్రీడ** - దుస్సహ = సహింపరాని; క్రీడన్ = విధముగా; సంహరించి = వేటాడి; **శ్రమయుక్తుఁడై** - శ్రమ = అలసట; యుక్తుడు = కలిగినవాడు; ఐ = అయ్యి; **వేఁట** - వేటన్ = వేటను; చాలించి = ఆపి; మరలి = వెనుదిరిగి; **మందిరమునకర్థినేతెంచి** - మందిరమున్ = గృహమున; కున్ = కు; అర్థిన్ = కోరి; ఏతెంచి = వచ్చి; **యందు** - అందున్ = దానిలో; సముచిత = తగిన; **స్నానభోజన** - స్నాన = స్నానము; భోజన = భోజనములు వంటి; **కృత్యములుదీర్చి** - కృత్యంబులున్ = పనులను; తీర్చి = చేసికొని; **యతిపరిశ్రాంతిశయానుఁడగుచుఁబరిమళ** - అతి = మిక్కిలి; పరిశ్రాంతి = అలసట; శయానుడు = పడుకొనెడివాడు; అగుచున్ = అగుచూ; పరిమళ = సువాసనలు; **మిళితధూపవ్రాతవాసిత** - మిళిత = కలిపిన; ధూప = ధూపముల; వ్రాత = సమూహములు; వాసిత = పట్టిన; **సర్వాంగుఁడగుచు** - సర్వ = సకలమైన; అంగుండు = అవయవములు కలవాడు; అగుచున్ = అవుతూ; **స్రక్చందనములు** - స్రక్ = పూలదండలు; చందనములు = మంచిగంధములు.

4-775.1-| **వివిధభూషణచేలముల్** - వివిధ = అనేకరకములైన; భూషణ = అలంకారములు; చేలముల్ = వస్త్రములు; **వెలయఁదాల్చి** - వెలయన్ = ప్రసిద్ధముగ; తాల్చి = ధరించి; **తుష్టుఁడును** - తుష్టుండును = తృప్తి చెందినవాడు; **హృష్టుఁడున్** - హృష్టుండును = సంతోషించినవాడు; మఱి = ఇంకా; **దృష్టుఁడై** - దృష్టుడు = చూడతగినవాడు; ఐ = అయ్యి; **యనన్యజాకృష్ట** - అనన్యజా = మన్మథునిచేత; ఆకృష్ట = ఆకర్షింపబడిన; **చిత్తుండునై** - చిత్తుండ = మనసుకలవాడు; ఐ = అయ్యి; **రతిప్రసంగ** - రతి = సంభోగ; ప్రసంగ = భాషణములందు; **కౌతుకమాత్మనుదొంగలింప** - కౌతుకమున్ = ఆసక్తి; ఆత్మన్ = మనసును; తొంగిలింపన్ = ఆక్రమించుకోగా.

4-776-| **అంత** - అంతన్ = అంతట; **స్వకీయప్రాణవల్లభయగు** - స్వకీయ = తన యొక్క; ప్రాణవల్లభ = ప్రియభార్య; అగు =

అయిన; **మహిషియందు** - మహిషి = పట్టపురాణి; అందున్ = ఎడల; **మనంబుననిచినన్** - మనంబున్ = మనసు; ఉనిచినన్ = పెట్టిన; ఆ = ఆ; **వరారోహయు** - వరారోహయున్ = ఉత్తమ స్త్రీ {వరారోహ - గొప్పపిరుదులుగలామె, ఉత్తమస్త్రీ}; **గృహమేధినియునయిన** - గృహమేధినియున్ = ఇంటియజమానురాలు; అయిన = అయిన; **గృహిణింగానక** - గృహిణిన్ = ఇల్లాలు; కానక = కనిపించక; **విమనస్కుండై** - విమనస్కుండు = దిగాలుపడిన మనసుకలవాడు; ఐ = అయ్యి; **నిజాంతఃపుర** - నిజ = తన; అంతఃపుర = పురములోపలయుండెడి; **కామినులంగనుంగొని** - కామినులన్ = స్త్రీలను {కామిని - కోరదగినామె, స్త్రీ}; కనుంగొని = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-777-| **రామాజనసంఘములారా** - రామాజన = స్త్రీల {రామాజనము - రామా (ఆనందమును) ఇచ్చువారైన జనము, స్త్రీలు}; సంఘములారా = సమూహములోనువారా; **మానవతీలలామ** - మానవతీ = స్త్రీలలో {మానవతి - మానముకలామె , స్త్రీ}; లలామ = అందమైనామె; **రామామణి** - రామా = స్త్రీలలో {రామ - రమించెడియామె, స్త్రీ}; మణి = మణివంటియామె; **సా** - స = కలిగిన; ఆ = ఆ; **రామలకృపచే** - రామల = స్త్రీ యొక్క; కృప = దయ; చేన్ = చేత; **మెలఁగుదురా** - మెలగుదురా = వర్తించెదరా; **మానుగఁగుశలమా** - మానుగన్ = చక్కగా; కుశలమా = క్షేమమేనా; పరామర్శింపన్ = పరిశీలించినచో.

4-778-| **సారవివేకలార** - సార = లోతైన; వివేకలారా = విచక్షణజ్ఞానము గలవారా; **గృహసంపదలీయెడఁ బూర్వరీతిచేనారాయఁగా** - గృహ = ఇంటిలోని; సంపదల్ = సంపదలు; ఈ = ఈ; ఎడన్ = సమయములో; పూర్వ = ఇంతకుముందు; రీతిన్ = విధము; చేన్ = వలన; అరయగాన్ = పరిశీలించినచో; రుచింపవు = ఇష్టమగుటలేదు; **గృహస్థునకుంగృహమందు** - గృహస్థున్ = గృహస్థుని; కున్ = కి; గృహము = ఇంటి; అందున్ = లో; **మాతగానీ** - మాత = తల్లి; కానీ = కాని; **రమణానుకూలరమణీమణి** - రమణన్ = ప్రీతిగా, మగనికి; అనుకూల = అనుకూలమునుండెడి; రమణీ = స్త్రీలలో {రమణి - క్రీడించునట్టియాడది, స్త్రీ, భార్య}; మణి = మణివంటియామె; **యై** - ఐ = అయ్యి; తనరారు = అతిశయించెడి; **భార్యగానీ** - భార్య = భార్య; కానీ = కాని; **రుచినొందకున్నఁగననేర్చునే** - రుచిన్ = మనోజ్ఞముగా; ఒందకున్నన్ = ఉండకపోతే; కననేర్చునే = పొడగననగలుగునా ఏమి; **తద్గృహమేధి** - తత్ = ఆ; గృహమేధి = ఇంటియజమాని; సౌఖ్యముల్ = సుఖప్రదములను.

4-779-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

4-780-| **పొగడొందుజననిగానీ** - పొగడ = పొగడ్తలను; ఒందు = పొందెడి; జనని = తల్లి; కానీ = కాని; **తగవున** - తగవునన్ = న్యాయముగ, పద్ధతిగ; **వర్తించునట్టి** - వర్తించున్ = నడచు; అట్టి = అటువంటి; దయితయ = భార్య; కానీ = కాని; **తగనుండని** - తగన్ = తప్పక; ఉండని = ఉండనట్టి; **గృహముననుంటగుఁజక్రవిహీన** - గృహమునన్ = ఇంట; ఉంటన్ = ఉండుట; చక్ర = చక్రములు; విహీన = లేనట్టి; **రథమునందుంటరయన్** - రథమున్ = రథము; అందున్ = లో; ఉంటన్ = ఉండుటతోసమానము; అరయన్ = పరికించినచో.

4-781-| కావున - కావునన్ = అందుచేత.

4-782-| తలకొని = పూని; నాకుఁదాను - నాకున్ = నాకు; తాను = తను; సుపథంబునఁబ్రజ్ఞ - సు = మంచి; పథంబునన్ = మార్గములో; ప్రజ్ఞ = తెలివి; జనింపఁజేసి - జనింపన్ = పుట్టునట్లు; చేసి = చేసి; సంచలదురుదుర్భరవ్యసనసాగరమగ్నుఁడనైన - సంచలత్ = చలించిపోతుండెడి; ఉరు = మిక్కిలి; దుర్భర = భరింపరాని; వ్యసన = బాధలనెడి; సాగర = సముద్రమున; మగ్నుడను = మునిగిపోతున్నవాడను; ఐన = అయిన; నన్ను - నన్నున్ = నన్ను; నిశ్చలమతినుద్ధరించి - నిశ్చల = స్థిరమైన; మతిన్ = బుద్ధితో; ఉద్ధరించి = ఉద్ధరించి; యనిశంబును - అనిశంబున్ = ఎల్లప్పుడు; మత్ప్రియ - మత్ = నా యొక్క ; ప్రియ = ఇష్టురాలు; యైన - ఐన = అయిన; భార్య = భార్య; యేవలనఁజరించుచున్నదనివారణ - ఏవలనన్ = ఎక్కడైతే; చరించుచున్నది = వర్తించుతున్నదో; అనివారణన్ = అడ్డులేక, తప్పక; నాకెఱింగింపరే - నాకున్ = నాకు; ఎఱిగింపరే = తెలుపరే; దయన్ = దయతో.

4-783-| అనవుడు = అనగా; విని = విని; యక్కాంతలు - ఆ = ఆ; కాంతలు = స్త్రీలు {కాంతలు - కోరదగినామె, మనోహరమైనామె, స్త్రీలు}; జనపతికిట్లనిరి - జనపతి = రాజు {జనపతి - జనులకు (ప్రజలకు) పతి (ప్రభువు) , రాజు}; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి; రాజసత్తమ - రాజ = రాజులలో; సత్తమ = శ్రేష్టుడు; యిదిగోఁదన - ఇదిగో = ఇదిగో; తన = తన; కొంగైననుబఱపుగనొనరింపక - కొంగు = కొంగు; ఐననున్ = అయినప్పటికి; పఱపగన్ = పరుచుకొనుట; ఒనరింపకన్ = చేయకుండగ; నేలఁబొరలుచున్నది - నేలన్ = నేలమీద; పొరలుచున్నది = దొర్లుచున్నది; వగలన్ = శోకించుతూ.

4-784-| ఏమికతమునన్నదో - ఏమికతమునన్ = ఏకారణముచేత; ఉన్నదో = ఉన్నదో; యెఱుఁగమేము - ఎఱుగము = తెలియము; మేము = మేము; నీవు - నీవున్ = నీవు; చూడుమటన్నా - చూడుము = చూడుము; అటన్ = అని; అన్నన్ = అనగా; ఆ = ఆ; భూవరుండు = రాజు {భూవరుండు - భూమికి వరుండు (పతి) , రాజు}; నేలఁబడి - నేలన్ = నేలమీద; పడి = పడి; పొరలెడు = దొర్లుతున్న; భార్యఁబోలఁజూచి - భార్య = భార్య; పోలన్ = వైపు; చూచి = చూసి; మనములో - మనమున్ = మనసు; లోన్ = లో; దుఃఖతాపంబు - దుఃఖ = దుఃఖమువలన; తాపంబున్ = సంతాపము; మల్లడింప - మల్లడింపన్ = అతిశయించగా.

4-785-| అంత - అంతన్ = అంతట.

4-786-| జలజనేత్రప్రణయసంజాతరోషభావముననయినయట్టి - జలజనేత్ర = స్త్రీ; ప్రణయ = ప్రేమ బావము వలన; సంజాత = పుట్టిన; రోష = రోషపు; భావమునన్ = భావమున; అయిన = అయిన; అయిన = అటువంటి; వక్రదృష్టి - వక్ర = వంకరగా; దృష్టి = చూచుటను; జనవిభుండు = రాజు; చూచి = చూసి; యనునయకోవిదుఁడగుచునప్పయోరుహాక్షిఁజేరి -

అనునయ = అనుయించుట యందు; కోవిదుడు = బహునేర్పరి; అగుచున్ = అవుతూ; ఆ = ఆ; పయోరుహాక్షిన్ = స్త్రీని {పయోరుహాక్షి - పయోరుహము (పద్మము)లవంటి కన్నులుగలామె స్త్రీ}; చేరి = దగ్గరకుచేరి; =

4-787-| పొలఁతుకఁదనయుత్సంగంబులనిడి - పొలతుకన్ = స్త్రీని; తన = తన యొక్క; ఉత్సంగంబులన్ = తొడలపైన; ఇడి = ఉంచి; తత్పాదయుగళమునునంటుచు - తత్ = ఆమె; పాద = పాద; యుగళమునున్ = ద్వయమును; అంటుచున్ = ముట్టుకొనుచు; మంజుల = మనోజ్ఞమైన; మృదుభాషణములనా - మృదు = మృదువైన; భాషణములన్ = మాటలతో; ఆ = ఆ; లలనామణిఁజూచి - లలనా = స్త్రీలలో {లలన - విలాసవంతశీల యైన ఆడుది , స్త్రీ}; మణిన్ = మణివంటియామెను; చూచి = చూసి; పలికె - పలికెన్ = పలికెను; లాలనమొప్పన్ - లాలనము = బుజ్జగింపు; ఒప్పన్ = ఒప్పుతుండగా.

4-788-| రమణిరో = ఓ స్త్రీ {రమణి - మనోజ్ఞమైనామె, స్త్రీ}; భృత్యులందునపరాధముగల్గిన - భృత్యుల్ = సేవకుల; అందున్ = అందు; అపరాధము = తప్పులు; కల్గినన్ = జరిగినను; నాయకుల్ = యజమానులు; స్వపక్షముఁదలపోసి - స్వపక్షమున్ = తనవర్గమువారు యని; తలపోసి = భావించి; యుగ్రతరశాసనముఁదెగి - ఉగ్రతర = మిక్కిలి భయంకరముగా {ఉగ్రము - ఉగ్రతరము - ఉగ్రతమము }; శాసనమున్ = శాసించుటను; తెగిన్ = తెగించి; చేయరట్లుగాక - చేయరున్ = చేయరు; అట్లు = ఆ విధముగా; కాక = కాకపోతే; మనములోనికిన్కఁదమకంబుననాజ్ఞ - మనమున్ = మనసు; లోని = లోపలి; కిన్కన్ = అలక వలని; తమకంబునన్ = మత్తులో; ఆజ్ఞ = శాసించుటను; యొనర్చిరేని - ఒనర్చి = చేసిరి; ఏని = అయితే; నిక్కముగననుగ్రహించుటయ - నిక్కముగన్ = నిజముగా; అనుగ్రహించుటయ = అనుగ్రహించుటే; కాక = కాకపోతే; తలంపఁగనాజ్ఞ - తలపగన్ = విచారించినచో; ఆజ్ఞ = శిక్షించుట; చేయుటే = చేయుటా ఏమి.

4-789-| కమలానన = స్త్రీ {కమలానన - కమలము వంటి ఆనన (మోము) కలామె , స్త్రీ}; బాంధవకృత్యముఁదలఁపక - బాంధవ = బంధుత్వమున; కృత్యమున్ = చేయవలసినపనులు; తలపక = తలచుకొనక; రోషచిత్తుఁడగు - రోష = రోషముగల; చిత్తుడు = భావముగలవాడు; అగు = అయిన; కుటిలాత్మున్ - కుటిల = కపటపు; ఆత్మున్ = మనసుకలవానిని; సమదామర్షుఁడు - స = కలిగిన; మద = మదము; అమర్షణుడు = రోషముగలవాడు; నీతి = నీతి; క్రమరహితుఁడునైన - క్రమ = నియమము; రహితుడున్ = లేనివాడు; ఐన = అయిన; బాలుఁగానెన్నఁదగున్ - బాలున్ = పిల్లవానిగా; ఎన్న = తీసుకొన; తగున్ = తగును.

4-790-| అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; సుదతీ = స్త్రీ {సుదతి - చక్కని పలువరుసకలామె, స్త్రీ}; హృదయేశ్వరివైన - హృదయేశ్వరి = హృదయరాణి; ఐన = అయిన; నీవు - నీవున్ = నీవు.

4-791-| సరసోదార - సరస = రసస్ఫూర్తిగల; ఉదార = వికాసముగల; సుధారసోపమవచశ్చాతుర్యసౌభాగ్యమై - సుధారస = అమృత; ఉపమ = సాటియైన; వచస్ = పలుకుల; చాతుర్య = నేర్పరితనము; సౌభాగ్యమున్ = శుభకరములు; ఐ = అయ్యి; హరినీలోపమ - హరినీల = ఇంద్రనీల; ఉపమ = సమానమైన; కోమల = మృదువైన; అలక = ముంగురులు; యుతంబున్ = కూడినది; ఐ = అయ్యి; కోమలాలకయుతంబై - కోమల = మృదువైన; అలక = ముంగురులు; యుతంబున్ = కూడినది; ఐ = అయ్యి; విభ్రమభ్రూలతా - విభ్రమ = మిక్కిలిచలిస్తున్న; భ్రూ = కనుబొమలు అనెడి; లతా = లతలచే; పరిజుష్టస్మితసద్విలోకనమునై - పరుజుష్ట = చక్కగాకలిసిన; స్మిత = చిరునవ్వు; సత్ = స్వచ్ఛమైన; విలోకన = చూపులుకలది; ఐ = అయ్యి; భాసిల్లు = ప్రకాశించుతున్న; యుష్మన్ముఖాంబురుహంబున్ - యుష్మత్ = నీ యొక్క; ముఖ = మోము యనెడి; అంబురుహంబున్ = పద్మము; భవదీయదాసునకుఁబూఁబోఁడీ - భవదీయ = నీ యొక్క; దాసున్ = సేవకుని; కున్ = కి; పూబోడీ = స్త్రీ {పూబోడి - పూలవంటిసౌకుమార్యముకలామె, స్త్రీ}; కృపంజూపవే - కృపన్ = దయతో; చూపవే = చూపుము.

4-792-| విను = వినుము; వీరపత్ని = వీరుని భార్యా; నీ = నీ; యెడననయంబును - ఎడన్ = అందు; అనయంబునున్ = ఎల్లప్పుడును; బ్రాహ్మణులును = బ్రాహ్మణులును; హరిభక్తులుఁదక్కనునితరులెగ్గు - హరి = విష్ణుని; భక్తులు = భక్తులు; తక్కను = తప్పించి; ఇతరుల్ = మరింకెవరైనను; ఎగ్గు = అపకారము; చేసిన - చేసినన్ = చేసినచో; వనితా = స్త్రీ {వనిత - మిక్కిలి అనురాగము కలామె , సేవింపబడినామె, స్త్రీ}; శిక్షింతునెంతవారలనయినన్ - శిక్షింతున్ = శిక్షంచెదను; ఎంత = ఎంతటి; వారలన్ = వారిని; ఐనన్ = అయినప్పటికిని.

4-793-| ఈ = ఈ; ముల్లోకములందును - ముల్లోకముల్ = మూడులోకముల {ముల్లోకములు - భూరభువస్సువర్లోకములు అనెడి త్రిలోకములు}; అందునున్ = లోను; నామనమున - నా = నా యొక్క; మనమునన్ = మనసులో; రోషమొదవినన్ - రోషము = కోపము; ఒదవినన్ = పుట్టినచో; భయరహితుండై - భయ = భయము; రహితుండు = లేనివాడు; ఐ = అయ్యి; మదిలోఁబరితోషముతో - మది = మనసు; లోన్ = లో; పరితోషమున్ = సంతోషము; తోన్ = తోటి; మెలఁగెడువానిఁగానఁదోయజనేత్రా - మెలగెడు = తిరిగెడు; వానిన్ = వానిని; కానన్ = చూడలేదు; తోయజనేత్ర = స్త్రీ {తోయజనేత్ర - తోయజము (పద్మము) వంటి నేత్రములు కలామె, స్త్రీ}.

4-794-| ఇందీవరేక్షణ = స్త్రీ {ఇందీవరేక్షణ - ఇందీవరము (నల్లకలువల వంటి) ఈక్షణ (కన్నులుగలామె) స్త్రీ}; యేనెందు - ఏను = నేను; ఎందున్ = ఎప్పుడును; భవదీయ = నీ యొక్క; తిలకవిరహితము - తిలక = తిలకము; విరహితమున్ = లేనట్టిది; మలినయుతము - మలిన = మాసిపోవుట; యుతమున్ = కూడినది; హర్షశూన్యంబు - హర్ష = సంతోషము; శూన్యంబున్ = లేనిది; మనోప్రకాశకమునై - మనస్ = మనసునకు; అప్రకాశమున్ = వికాసము కలిగించ లేనిది ; యత్యమర్షయుతంబునయిన - అతి = మిక్కిలి; అమర్ష = రోషము; యుతంబున్ = కూడినది; అయిన = అయినట్టి; ముఖముగళితాశ్రుబిందుసంకలిత - ముఖమున్ = మోమును; గళిత = కారుతున్న; బిందు = బిందువులుతో; సంకలిత = కూడిన; సంచితశోభమాన - సంచిత = పూజ్యనీయమైన; శోభమాన = శోభించుతున్న; పీనస్తనమండలమును - పీన =

బలిసిన; స్తనమండలము = చనుకట్టు; **రమణీయతాంబూలరాగ** - రమణీయ = మనోజ్ఞమైన; తాంబూల = తాంబూలముయొక్క; రాగ = రంగు; **విహీనమైనట్టి** - విహీనము = లేనిది; ఐ = అయ్యి; అట్టి = అటువంటి; **సుపక్వబింబాధరంబుగాఁగనిట్లుంటకిపుడేమికతము** - సు = చక్కగా; పక్వ = పండిన; బింబ = దొండపండు వంటి; అధరంబున్ = కిందిపెదవి; కాగ = అగునట్లు; ఇట్లు = ఈ విధముగ; ఉంట = ఉండుట; కున్ = కి; ఇపుడున్ = ఇప్పుడు; ఏమి = ఏమిటి; కతమున్ = కారణము.

4-794.1-| **నాకునర్థినెఱిఁగింపవే** - నాకున్ = నాకు; అర్థిన్ = కోరి; ఎఱిగింపవే = తెలుపుము; **మృగయాతిసక్తినబల** - మృగయా = వేటాడే; అతిసక్తిన్ = మిక్కిలి ఆసక్తి వలన; అబల = స్త్రీ {అబల - బలము లేనిది, స్త్రీ}; **నీకెఱిఁగింపక** - నీ = నీ; కున్ = కు; ఎఱిగింపక = తెలుపక; **యరిగినట్టి** - అరిగిన = వెళ్ళిన; అట్టి = అటువంటి; **తప్పుసైరించి** - తప్పు = అపరాధమును; సైరించి = సహనము వహించి; **కావంగఁదగుదు** - కావగన్ = కాపాడుటకు; తగుదున్ = తగినవాడను; నేను = నేను.

4-795-| **వనితాజనపరవశుఁడై** - వనితాజన = స్త్రీలయెడ; పరవశుడు = పరవశించినవాడు; ఐ = అయ్యి; **మనసిజశరబాధ్యమానమానసుఁడగు** - మనసిజ = మన్మధుని {మనసిజుడు – మనసున కలుగువాడు, మన్మధుడు}; శర = బాణములచేత; బాధ్యమాన = బాధింపబడిన; మానసుడు = మనసుకలవాడు; అగు = అయిన; **వానినిదగఁగర్తవ్యార్థములను** - వానిని = వానిని; తగన్ = శ్రీఘ్రమే; కర్మవ్య = కర్తవ్యములైన; అర్థములను = అవసరములను; = **భజియింపక** - భజియింపకన్ = సేవించకుండగ; తొలంగు = తొలగెడి; **లలనలుగలరే** - లలనలు = స్త్రీలు {లలన - విలాసవంతమైన శీలముగలామె స్త్రీ}; కలరే = ఉన్నారా ఏమి.

4-796-| **అనుచుందదీయ** - అనుచున్ = అంటూ; తదీయ = ఆమె చుట్టును; **విభ్రమవశంగతుండై** - విభ్రమ = మిక్కిలి తిరుగుటయందు; వశన్ = లగ్నమై; గతుండు = మెలగెడివాడు; ఐ = అయ్యి; **పలికిన** - పలికినన్ = పలుకగా; విని = విని.

4-797-| కంజాతపత్రనేత్ర = స్త్రీ {కంజాతపత్రనేత్ర - కంజాతము (తామర) పత్ర (ఆకులు) వంటి నేత్ర (కన్నులు ఉన్నామె) , స్త్రీ}; **పురంజనుదెస** - పురంజను = పురంజనుని; దెసన్ = వైపు; **రోషముడిగి** - రోషము = ఉక్రోషము; ఉడిగి = చాలించి; రమణీయశ్రీ = మనోజ్ఞమైన శోభతో; **మంజులమృదూక్తుల** - మంజుల = వినుటకింపైన; మృదు = మృదువైన; ఉక్తులు = పలుకులతో; **మనము** - మనమున్ = మనసును; **రంజించుచుఁబలికె** - రంజించుచున్ = ఆనందింపజేయుచు; పలికెన్ = పలికెను; **సదనురాగమెలర్పన్** - సత్ = సత్యమైన; అనురాగము = ప్రీతి; ఎలర్పన్ = వికసించగా.

4-798-| **అంత** - అంతన్ = అంతట.

4-799-| **అమ్మహాదేవి** - ఆ = ఆ; మహా = గొప్ప; దేవి = రాణి; **నెయ్యంబున** - నెయ్యంబునన్ = స్నేహముతో; మంగళ = మంగళస్నానములు; **స్నాతయై** - స్నాత = స్నానముచేసినది; ఐ = అయ్యి; మృదుల = మృదువైన; **వస్త్రములుగట్టి** -

వస్త్రములు = బట్టలు; కట్టి = కట్టుకొని; స్రక్చందనాది - స్రక్ = పూలదండలు; చందన = మంచిగంధము; ఆది = మొదలైన; భూషణములు = అలంకారములు; ధరియించి = ధరించి; కమనీయమోహనాకార - కమనీయ = మనోహరమైన; మోహన = మోహింపజేసెడి; ఆకార = ఆకారముకలది; యగుచుఁబతికడ - అగుచున్ = అవుతూ; పతి = భర్త; కడన్ = వద్ద; నిలిచిననతఁడు - నిలిచినన్ = నిలబడగా; అతడు = అతడు; సంతుష్టాంతరంగుఁడై - సంతుష్ట = మిక్కిలి తృప్తిచెందిన; అంతరంగుడు = మనసుగలవాడు; ఐ = అయ్యి; యభ్యంతరముననుండి - అభ్యంతరమున = అంతఃపురమున; ఉండి = ఉండి; యన్యోన్యసరసగాఢాలింగనంబులుగావించి - అన్యోన్య = ఒకరినొకరు; సరస = సరసమైన; గాఢ = గట్టి; ఆలింగనములు = కౌగిలింతలు; కావించి = చేసికొని; గోప్యవాక్యములచేతనతఁడు - గోప్య = గూఢార్థముల; వాక్యముల్ = మాటల; చేతన్ = చేత; అతడు = అతడు.

4-799.1-| ప్రమదాపరిగ్రహవ్యసనముననుగడఁకనపకృష్టఘనవివేకంబుగలిగి - ప్రమద = స్త్రీ; పరిగ్రహ = స్వీకరించెడి; వ్యసనమునను = అభ్యాసములో; కడకన్ = పూని; అపకృష్ట = తొలగిపోయిన; ఘన = గొప్ప; వివేకంబున్ = విచక్షణాజ్ఞానము; కలిగి = కలిగి; = పగలురేయని - పగలు = పగలు; రేయి = రాత్రి; అని = అని; ప్రొద్దులేర్పఱుపరాక - ప్రొద్దులు = పొద్దులను; ఏర్పఱుపరాక = తేడాతెలిసికొనలేక; యెనసి - ఎనసి = చెందిన; యాయుర్వ్యయంబుదానెఱుఁగఁడయ్యె - ఆయుర్ = ఆయుష్షు; వ్యయంబున్ = తరగిపోవుటను; తాన్ = తాను; ఎఱుగడు = తెలియనివాడు; అయ్యె = అయ్యెను.

4-800-| మఱియునతండున్నద్ధమదుండును - మఱియున్ = ఇంకను; అతండున్ = అతడు; ఉన్నద్ధ = మిక్కలి అతిశయించిన; మదుండును = మదముకలవాడును; మహామనుండునునర్హశయ్యాశయనుండును - మహా = గొప్ప; మనుండును = మనసుకలవాడును; అర్హ = తగిన; శయ్యా = పాన్పున; శయనుండును = శయనించెడివాడును; మహిషీభుజోపధానుండునునై - మహిషీ = పట్టపురాణి యొక్క; భుజ = భుజముపైన; ఉపధానుండును = తలగడగా కలవాడు; ఐ = అయ్యి; యజ్ఞానాభిభూతుండఁగుటంజేసి - అజ్ఞాన = అజ్ఞానముచే; అభిభూతుండు = ఓడింపబడినవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; స్వరూపభూతపరమపురుషార్థంబునెఱుంగక - స్వ = తన యొక్క; రూపభూతము = రూపము యైనట్టి; పరమ = పరమమైన; పురుషార్థంబున్ = పురుషార్థమును; ఎఱుంగక = తెలియక; నిజ = తన యొక్క; మహిషియె - మహిషి = పట్టపురాణియే; పరమపురుషార్థంబుగాఁదలంచుచు - పరమ = పరమమైన; పురుషార్థంబున్ = పురుషార్థమును; కాన్ = అగునట్లు; తలంచుచున్ = అనుకొనుచు; రమించుచుంగామకశ్మలచిత్తుండైన - రమించుచున్ = క్రీడించుతూ; కామ = కామముతో; కశ్మల = కల్మషముకలిగిన; చిత్తుండు = మనసుగలవాడు; ఐన = అయినట్టి; యతనికి - అతని = అతని; కిన్ = కి; నవయౌవనంబైన - నవ = నవ; యౌవనంబున్ = యౌవనము; ఐన = కలిగిన; కాలంబు - కాలంబున్ = కాలము; క్షణార్థంబునుంబోలె - క్షణ = క్షణములో; అర్థంబునున్ = సగము; పోలె = వలె; గతంబయ్యె - గతంబున్ = అయిపోయినది; అయ్యెన్ = అయ్యెను; అంత = అప్పుడు.

4-801-౹ **విశదయశోజలనిధి** - విశద = స్వచ్ఛమైన; యశః = కీర్తికి; జలనిధి = సముద్రమువంటివాడు; **యా** - ఆ = ఆ; **శశిముఖియగు** - శశిముఖి = చంద్రుని వంటి మోముకలిగిన; అగు = అయినట్టి; **భార్యవలన** - భార్య = భార్య; వలన = వలన; **సమ్మతినేకాదశశత** - సమ్మతి = కోరికతో; ఏకాదశశత = పదకొండువందలమంది (1100); **పుత్రుల** - పుత్రులన్ = కొడుకులను; **రణకర్కశ** - రణ = యుద్ధకళయందు ఆరితేరి; కర్కశ = కఠినమైన; **దేహులఁగాంచి** - దేహులన్ = శరీరములు కలవారిని; కాంచి = పొంది; **కౌతుకంబున** - కౌతుకంబునన్ = కుతూహలముతో; మఱియున్ = ఇంకను.

4-802-౹ **గురుశీలౌదార్యగుణోత్తరలను** - గురు = గొప్ప; శీల = మంచినడవడిక; ఉదార = దయగల; గుణ = గుణముచే; ఉత్తరలను = ఉత్తములను; **సల్లలితగుణకదంబలఁబ్రియలన్** - సత్ = సత్యమైన; లలిత = మనోజ్ఞమైన; గుణ = సుగుణముల; కదంబలన్ = కలయికలు కలవారు; ప్రియలన్ = ఇష్టమైనవారిని; **వరకులపావనల** - వర = ఉత్తమమైన; కుల = వంశ; పావనులన్ = పవిత్రముచేయువారిని; దశోత్తరశత = నూటపది మంది(110); **దుహితలనుగాంచెఁదత్సతివలనన్** - దుహితలనున్ = పుత్రికలను; కాంచెన్ = పొందెను; తత్ = ఆ; సతి = భార్య; వలనన్ = వలన.

4-803-౹ ఇట్లు = ఈ విధముగ; **పుత్రపుత్రికాజనంబులంగని** - పుత్ర = పుత్రు; పుత్రిక = పుత్రికలు యైన; జనంబులన్ = వారిని; కని = పొంది; **యున్నంత** - ఉన్నంత = ఉండగా.

4-804-౹ **వినుమాతని** - వినుము = వినుము; **యాయువులోననునర్థంబరిగెనంత** - ఆయువు = మొత్తము ఆయుష్షు; లోననున్ = లో; అర్థంబున్ = సగము; అరిగెన్ = జరిగెను; అంత = అంతట; నరపతి = రాజు; **కులవర్ధనులగు** - కుల = వంశ; వర్ధనులు = ఉద్ధారకులు; అగు = అయినట్టి; **సుతులకుఁబరిణయ** - సుతుల్ = పుత్రుల; కున్ = కు; పరిణయమున్ = వివాహము; **మొనరించెన్** - ఒనరించెన్ = చేసెను; సదృశలయిన = తగినవారు; **సదృశలయిన** - అయిన = అయిన; **యువిదలతోడన్** - యువిదల్ = స్త్రీల; తోడన్ = తోటి.

4-805-౹ **నరనాథుఁడాఁడుబిడ్డల** - నరనాథుడు = రాజు; ఆడుబిడ్డలన్ = ఆడపిల్లలను; **వరరూపవయోవిలాసవైభవములచేఁబరఁగిన** - వర = ఉత్తమమైన; రూప = సౌందర్యము; వయస్ = వయస్సు; విలాస = సొగసు; వైభవముల్ = వైభవములు; చేన్ = చేత; పరగిన = ప్రసిద్ధమైన; **నిజతనయల** - నిజ = తన; తనయలన్ = పుత్రికలను; సమ = సమానమైన; **వరులకు** - వరుల్ = వరుల; కున్ = కి; **సంప్రీతితో** - సంప్రీతి = ఇష్టముతో; వివాహము = వివాహము; చేసెన్ = చేసెను.

4-806-| అట్లు = ఆ విధముగ; **వివాహంబులుగావించి** - వివాహంబులున్ = వివాహములు; కావించి = చేసి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **సమయంబున** - సమయంబునన్ = సమయములో.

4-807-| విను = వినుము; తత్సుతులొక్కకనికిననయముఁబాంచాలదేశమందులఁబౌరంజనకులవర్ధనులగుచున్ - తత్ = ఆ; సుతులున్ = పుత్రులు; ఒక్కొక్కనికిన్ = ఒక్కొక్కరికి; అనయమున్ = ఎల్లప్పుడు; పాంచాల = పాంచాల; దేశము = దేశములు; అందులన్ = అందులోని; పౌరంజన = పురంజనుని; కుల = వంశమును; వర్ధనులు = ఉద్ధరించెడివారు; అగుచున్ = అవుతూ; = = జనియించిరి = పుట్టిరి; నూర్వురేసి - నూర్వురు = వందమంది ( 100); ఏసి = చొప్పున; శౌర్యబలాఢ్యుల్ - శౌర్య = వీరత్వము; బల = శక్తిలందు; ఆఢ్యులు = శ్రేష్ఠులు.

4-808-| అనఘ = పుణ్యుడ; యట్టి - అట్టి = అటువంటి; రిక్థహారులు = ఆస్తిపంచుకొనెడివారు; గేహకోశానుజీవయుతులునయినయట్టి - గేహ = గృహములు; కోశ = సంపదలు; అనుజీవయుతులు = ఆశ్రయించి జీవించువారు; అయిన = అయిన; అట్టి = అట్టి; నందనాదులందుఁజెందినమమత - నందన = పుత్రులు; ఆదులు = మొదలగువారు; అందున్ = ఎడల; చెందిన = చెందినట్టి; మమతన్ = నాదియనెడి అభిమానమున; నిబద్ధుఁడయ్యెనంతఁబార్థివుండు - నిబద్ధుడు = బంధింపబడినవాడు; అయ్యెన్ = అయ్యెను; అంతన్ = అంతట; పార్థివుండున్ = రాజు {పార్థివుడు - పృథివికి సంబంధించినవాడు, రాజు}; =

4-809-| తిరమగునిష్ఠతోనతఁడు - తిరము = స్థిరము; అగు = అయిన; నిష్ఠ = దీక్ష; తోన్ = తోటి; అతడున్ = అతడు; దీక్షితుఁడై - దీక్షితుడు = దీక్షపట్టినవాడు; ఐ = అయ్యి; పశుమారకంబులున్ - పశు = బలిపశువులను; మారకంబులున్ = సంహరించునవి; సరవి - సరవిన్ = వరుసగా; భయంకరంబులగు - భయంకరము = భీకరములు; అగు = అయిన; సన్మఖముల్ - సత్ = మంచి; మఖముల్ = యజ్ఞములను; దగఁబెక్కు - తగన్ = అవశ్యము; పెక్కు = అనేకము; చేసి = చేసి; యాదరమున - ఆదరముతో = ప్రీతితో; నీవునుంబలెనుదత్తదనూనఫలాప్తికాముఁడై - నీవున్ = నీ; వలెనున్ = వలె; తత్తత్త = ఆయా; అనూన = సాటిలేని; ఫల = ఫలితములను; ఫలాప్తి = పొందుటను; కాముడున్ = కోరెడెడువాడు; అయ్యి = అయ్యి; సురపితృభూతసంఘమునసూయఁదనర్ప - సుర = దేవతలు; పితృ = పితృదేవతలు; భూత = జీవుల; సంఘమున్ = సమూహముల; అసూయన్ = అసూయను; తనర్పన్ = అతిశయించునట్లు; భజించె - భజించెన్ = పూజించెను; భూవర = రాజా.

4-810-| ఇట్లాత్మహితంబులైన - ఇట్లు = ఈ విధముగ; ఆత్మ = తనకు; హితంబులు = మేలుకలిగించెడివి; ఐన = అయిన; కర్మంబులయందనవహితుండునుగుటుంబాసక్తమానసుండునై - కర్మంబులు = కర్మములు; అందున్ = అందు; అనవహితుండును = శ్రద్ధలేనివాడు; కుటుంబ = కుటుంబము నందు; ఆసక్త = ఆసక్తిగల; మానసుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్న; యతనికి - అతని = అతని; కిన్ = కి; విరోధియై - విరోధి = శత్రువు; ఐ = అయ్యి; ప్రియాంగనాజనంబులకునునప్రియంబగు - ప్రియాంగనా = భార్య {ప్రియాంగన - ప్రియమైనఅంగన (స్త్రీ), భార్య}; జనంబుల్ = కుటుంబములోనివారి; కునున్ = కి; అప్రియంబున్ = అయిష్టము; అగు = అయిన; కాలంబు - కాలంబున్ = కాలము; సంభవించినంజండవేగవిఖ్యాతుండను - సంభవించినన్ = రాగా; చండవేగా = చండవేగుడు యని; విఖ్యాతుండు = ప్రసిద్ధుడు; అను = అనెడి; గంధర్వాధీశుండు - గంధర్వ = గంధర్వులకు; అధీశుండు = ప్రభువు;

**షష్ట్యుత్తరశతత్రయసంఖ్యాకులైన** - షష్ట్యత్తరశతత్రయ = మూడువందల ఆరు (306); సంఖ్యాకులు = మంది; ఐన = అయిన; **గంధర్వులునునందఱు** - గంధర్వులును = గంధర్వులు; అందఱున్ = అంతేమంది; **గంధర్వీజనంబులును** - గంధర్వీ = గంధర్వస్త్రీ; జనంబులును = జనములు; **సితాసితవర్ణంబులుగలిగి** - సితా = తెలుపు; అసిత = నలుపుల; వర్ణంబులున్ = రంగులు; కలిగి = కలిగి; **మిథునీభూతులగుచుననుగమింపంజనుదెంచి** - మిథునీభూతంబులున్ = జంటకట్టినవారు; అగుచున్ = అవుతూ; అనుగమింపన్ = అనుసరించుతుండగా; చనుదెంచి = వచ్చి; **స్వపరిభ్రమణంబు** - స్వ = తన; పరిభ్రమణంబున్ = మెలగుట; చేతనే = వలననే; **సర్వకామంబుల** - సర్వ = సకల; కామంబులన్ = కోరికలు; **నిర్మితంబగునాపురంబు** - నిర్మితంబున్ = తయారగునవి; అగు = అయిన; ఆ = ఆ; పురంబునన్ = పురమును; **నిరోధించిననప్పుడా** - నిరోధించినన్ = అడ్డగించగా; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; **చండవేగానుచరులైన** - చండవేగా = చండవేగుని {చండవేగ - భయంకరమైన వేగము కలవాడు }; అనుచరులు = అనుచరులు; ఐన = అయిన; **గంధర్వులాపురంజనుపురంబు** - గంధర్వులున్ = గంధర్వులు; ఆ = ఆ; పురంజనునున్ = పురంజనుని; పురంబున్ = పురమును; **వ్యాకులత్వంబునొందించుచునపహరింపనుపక్రమించు** - వ్యాకులత్వంబున్ = చీకాకు; ఒందించుచున్ = పెట్టుతూ; అపహరింపన్ = తీసుకుపోవ; ఉపక్రమించున్ = ప్రయత్నిస్తున్న; **సమయంబునఁబురంజనపురాధ్యక్షుండైన** - సమయంబునన్ = సమయములో; పురంజన = పురంజనుని; పురాధ్యక్షుండు = పురమునకు అధ్యక్షుడు; ఐన = అయిన; **ప్రజాగరుండనువాడు** - ప్రజాగరుండు = ప్రజాగరుడు {ప్రజాగరుడు - ప్రజల యొక్క మగతనము యైనవాడు}; అను = అనెడి; వాడు = వాడు; **వింశత్యుత్తరసప్తశతంబులైన** - వింశత్యుత్తరసప్తశతంబులు = ఏడువందలయిరవైమంది 720; ఐన = అయిన; **గంధర్వగంధర్వీజనంబుల** - గంధర్వ = గంధర్వులు; గంధర్వీ = గంధర్వస్త్రీలు యైన; జనంబులన్ = వారిని; నివారించి = అడ్డుకొని; **బలవంతుండై** - బలవంతుండు = శక్తిమంతుడు; ఐ = అయ్యి; **సంవత్సరశతంబు** - సంవత్సర = సంవత్సరములు; శతంబున్ = నూటిని; **యుద్ధంబుగావించి** - యుద్ధంబున్ = యుద్ధమును; కావించి = చేసి; **యొక్కరుండయ్యునప్పెక్కండ్రతోనిట్లు** - ఒక్కరుండున్ = ఒకడే; అయ్యున్ = అయినప్పటికిని; ఆ = ఆ; పెక్కండ్ర = అనేకమంది; తోన్ = తోటి; ఇట్లు = ఈవిధముగా; **పోరిక్షీణుండైనంబురంజనుండు** - పోరి = యుద్ధముచేసి; క్షీణుండున్ = చిక్కిపోయినవాడు; ఐనన్ = కాగా; పురంజనుండు = పురంజనుడు; **దాన** - తాన = తనే; నిలిచి = నిలబడి; **తత్పురంబుననల్పసుఖంబులనుభవించుచుఁబాంచాలదేశంబులందు** - తత్ = ఆ; పురంబున్ = పురమునందు; అల్ప = అల్పమైన; సుఖంబులన్ = సుఖములను; అనుభవించుచున్ = అనుభవించుతూ; పాంచాల = పాంచాల యనెడి; దేశంబున్ = దేశముల; అందున్ = అందు; **నిజపార్షదులచేతనానీతంబులైన** - నిజ = తన; పార్షదుల్ = పరివారము; చేతన్ = వలన; ఆనీతంబులు = తీసుకురాబడినవి; ఐన = అయిన; **పదార్థంబులనొందుచుంగామినీ** - పదార్థంబులన్ = వస్తువులు, అంగార్థములు; కామినీ = స్త్రీ {కామిని - ఇచ్ఛగలామె, స్త్రీ}; **జనసమేతుండై** - జన = జనులతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **భయపర్యాలోచనంబు** - భయ = భయముగూర్చి; పర్యావలోచనంబున్ = గమనించుటలు; చేయనేరక = చేయలేక; **రాష్ట్రపుర** - రాష్ట్ర = దేశము, ఉపద్రవము; పుర = పౌరులు; బాంధవ = బంధువులు; **సమేతుండై** -

సమేతుండు = తో కూడినవాడు; ఐ = అయ్యి; యార్తినొంది - ఆర్తిన్ = బాధను; ఒంది = పొంది; చింతాక్రాంతుండై - చింతా = దుఃఖముచే; ఆక్రాంతుండు = ఆక్రమించినవాడు; ఐ = అయ్యి; యుండెనంత - ఉండెన్ = ఉండెను; అంతన్ = అంతట.

4-811-| అనయంబుఁగాలపుత్రిక - అనయంబున్ = ఎల్లప్పుడు; కాలపుత్రిక = కాలపుత్రిక {కాలపుత్రిక - అవసాన కాలమున జనించునది }; యనునొకకామిని - అను = అనెడి; ఒక = ఒక; కామిని = స్త్రీ; వరేచ్ఛనఖిలజగంబుందనయంతఁగలయఁదిరుగుచుఁజనిజని - వర = వరించెడి; ఇచ్ఛన్ = కోరికతో; అఖిల = సమస్తమైన; జగంబుల్ = లోకములు; తనయంతన్ = తనంతతనే; కలయన్ = కలియ; తిరుగుచున్ = తిరుగుతూ; చనిచని = వెళ్ళి; = యొకనాడు - ఒక = ఒక; నాడు = దినమున; రాజసత్తమ = రాజులలో మిక్కిలి సత్తువ ఉన్నవాడా; వింటే = విన్నావా.

4-812-| అనఘాత్మ - అనఘాత్మా = పుణ్యాత్మా; రాజర్షి = రాజులలో ఋషివంటివాడు; యైన - ఐన = అయిన; యయాతికుమారకుండయినట్టి - యయాతి = యయాతి యొక్క {యయాతి - యానము చేయువాడు}; కుమారుండు = కుమారుడు; అయినట్టి = అయిటువంటి; పూరుచేత - పూరు = పూరుడు {పూరుడు - తండ్రి యైన యయాతి జరాభారమును ధరించిన వాడు}; చేతన్ = చేత; వరియింపఁగాఁబడి - వరియింపగాబడి = వరింపబడి; వలనొప్పనతనికి - వలనొప్పన్ = తగినట్లు; అతను = అతను; కిన్ = కి; వరమిచ్చి - వరమున్ = వరమును; ఇచ్చి = ఇచ్చి; దౌర్భాగ్యవశతనొంది - దౌర్భాగ్యవశతన్ = దుర్భగత్వమునకు వశమగుటను {దౌర్భాగ్యవశత - దుర్భగత్వమునవశమగుట, మర్మావయవములు చెడిపోవుట}; ఒంది = చెంది; ప్రఖ్యాతిగనుట - ప్రఖ్యాతిన్ = ప్రసిద్ధిని; కనుటన్ = పొందుటవలన; దుర్భగ = దుర్భగ; యనుపేరనుబరఁగునక్కాంతనే - అను = అనెడి; పేరనున్ = పేరుతో; పరగున్ = ప్రసిద్ధిచెందుటవలన; ఆ = ఆ; కాంతన్ = స్త్రీని; ఏ = ఏ ఒక్క; పురుషవరుఁడు - పురుష = పురుషులలో; వరుడున్ = ఉత్తముడును; వరియింపఁడయ్యెనా - వరియింపడున్ = వరించనివాడు; అయ్యెన్ = అయ్యెను; తరుణియునొకనాఁడుగరమొప్ప - తరుణియున్ = ఆమె; ఒక = ఒక; నాడు = దినమున; కరమున్ = మిక్కిలి; ఒప్పన్ = ఒప్పియుండి; బ్రహ్మలోకముననుండి - బ్రహ్మలోకమున = బ్రహ్మలోకమున; నుండి = నుండి; వసుధకేతెంచి - వసుధ = భూమి; కిన్ = కి; ఏతెంచి = వెళ్ళి; విను = వినుము; బృహద్వ్రతుఁడనయిన - బృహత్ = మిక్కిలి విస్తారమైన; వ్రతుడు = దీక్షగలవాడు; అయిన = అయిన; నన్ను - నన్నున్ = నన్ను; వరియింపఁగోరి - వరియింపన్ = వరించ; కోరి = కోరి; మనమునఁగామ - మనమునన్ = మనసులో; కామ = మన్మథుని; శరవిమోహితయై - శర = బాణముచే; విమోహిత = మిక్కిలిమోహమునపడినది; ఐ = అయ్యి; వేఁడఁగరము - వేడన్ = వేడగా; కరమున్ = మిక్కిలి; నేను - నేనున్ = నేను; సమ్మతింపక - సమ్మతింపకన్ = అంగీకరింపకుండగ; యున్న - ఉన్నన్ = ఉండగా; రోషముననలిగి - రోషమునన్ = కోపముతో; అలిగి = అలిగి.

4-813-| ఇట్లను - ఇట్లు = ఈ విధముగ ; అనున్ = అనెను; మునీంద్ర - ముని = మునులలో; ఇంద్ర = ఇంద్రుడ; మదీయాశావిముఖుండవైన - మదీయ = నా యొక్క ; ఆశా = కోరిక; విముఖుండవు = అంగీరించనివాడవు; ఐన = అయిన; నీకునేకత్రావస్థానంబు - నీకున్ = నీకు; ఏకత్రః = ఒకచోట; అవస్థానంబున్ = వసించుట; లేక = లేకుండగ; యుండుంగాక - ఉండుంగాక = అగుగాక; యని - అని = అని; శపించి = శాపము ఇచ్చి; విహతసంకల్ప - విహత =

దెబ్బతిన్న; సంకల్ప = నిశ్చయముకలామె; యై - ఐ = అయ్యి; మదుపదేశంబునంజని - మత్ = నా యొక్క ; ఉపదేశంబునన్ = ఉపదేశము ప్రకారమున; చని = వెళ్ళి; యవనేశ్వరుండును - యవన = యవన దేశమునకు ; ఈశ్వరుండును = ప్రభువు; భయనామకుండునునయిన - భయ = భయుడు అనెడి ; నామకుండున్ = పేరుకలవాడు; అయిన = అయిన; వానింగదిసి - వానిన్ = వాని; కదిసి = దగ్గరకు చేరి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-814-| అవనీపతి = రాజా {అవనీపతి - భూమికి ప్రభువు, రాజు}; భయనామక - భయ = భయుడు అనెడి ; నామకః = పేరుకలవాడు; యవనకులాధీశ్వరుండవగు - యవన = యవనుల {యవనులు - యవనిక (తెరచాటు)నందుండువారు}; కుల = వంశమునకు; అధీశ్వరుండవు = ప్రభువవు; అగు = అయిన; నినుఁబతిఁగాఁదవిలి - నినున్ = నిన్ను; పతిగాన్ = భర్తగా; తవిలి = పూని; వరింపఁగ - వరింపగన్ = వరించుటకై; వచ్చితి - వచ్చితిన్ = వచ్చితిని; సవినయముగ = వినయపూర్వకముగ; వినుము = వినుము; భూతసంకల్పమునన్ - భూత = చేసుకొన్న; సంకల్పమునన్ = నిశ్చయముతో.

4-815-| కలుగు - కలుగున్ = కలిగిన; మత్కామితంబు - మత్ = నా యొక్క; కామితంబున్ = కోరికలు; వృథగాదు - వృథ = వ్యర్థము; కాదు = కాదు; లోకంబున - లోకంబునన్ = లోకమున; వేదంబులందు - వేదంబుల్ = వేదముల; అందు = లో; దేయగ్రాహ్యరూపంబైన - దేయ = ఇచ్చుట; గ్రాహ్య = తీసుకొనుట యనెడి; రూపంబున్ = రూపము కలవాడు; ఐన = అయిన; వస్తువు - వస్తువున్ = వస్తువును; యాచ్యమానంబగుచుండనెవ్వండొసంగండెవ్వండిందు - యాచ్యమానంబున్ = అడగబడినది; అగుచుండన్ = అగుచుండగా; ఎవ్వండు = ఎవరైతే; ఒసంగండు = ఇవ్వడో; ఎవ్వండు = ఎవరైతే; ఇందున్ = దీనిలో; దీయమానంబగుచుండంగోరండట్టి - దీయమానంబు = ఇవ్వబడుతున్నది; అగుచుండన్ = అగుచుండగా; కోరండు = కోరడో; అట్టి = అటువంటి; వీరలిద్దఱును - వీరలు = వీరు; ఇద్దఱున్ = ఇద్దరును; జడస్వభావులని - జడస్వభావులు = మూర్ఖులు; అని = అని; సత్పురుషులు - సత్ = మంచి; పురుషులు = వారు; శోకంబునొందుదురు - శోకంబున్ = దుఃఖమును; ఒందుదురు = పొందెదరు; కావున - కావునన్ = అందుచేత; నిన్ను - నిన్నున్ = నిన్ను; భజియించుచున్న = వేడుకొంటున్న; నన్నుంగరుణార్ద్రచిత్తుండవై - నన్నున్ = నన్ను; కరుణ = దయతో; అర్ద్ర = తడసిన; చిత్తుండను = మనసుకలవాడవు; ఐ = అయ్యి; భజియింపుమిట్టి - భజియింపుము = అవధరింపుము; ఇట్టి = ఇటువంటి; యార్తానుకంపయుఁబురుషధర్మంబని - ఆర్తిన్ = బాధలోనున్నవారికి; అనుకంపయున్ = జాలిచూపుట; పురుష = పురుషుల యొక్క; ధర్మంబు = ధర్మము; అని = అని; పలికిన - పలికినన్ = పలుకగా; యక్కాలపుత్రిక - ఆ = ఆ; కాలపుత్రిక = కాలపుత్రిక; వచనంబులు = మాటలు; విని = విని; యవనేశ్వరుండు - యవన = యవనులకు; ఈశ్వరుండును = ప్రభువు; దేవగుహ్యచికీర్షువగు - దేవగుహ్య = దేవరహస్యమును; చికీర్షువు = ఆచరింపగోరుతున్నామెవు; అగు = అయిన; దానింగనుంగొని - దానిన్ = దానిని; కనుంగొని = చూసి;

మందస్మితవదనుండగుచునిట్లనియె - మందస్మిత = చిరునవ్వుగల; వదనుండు = మోముకలవాడు; అగుచున్ = అగుచూ; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-816-| విను = వినుము; తరుణి = స్త్రీ {తరుణి - తరుణమైన వయసుగలామె , స్త్రీ}; యాచ్యమానంబనఁదగునీ - యాచ్యమానంబున్ = కోరబడినది; అనన్ = అనుటకు; తగున్ = తగినయట్టి; ఈ = ఈ; లోకమందునత్యశుభవు - లోకమున్ = లోకము; అందున్ = లో; అతి = మిక్కిలి; అశుభవున్ = అశుభము యైనదానవు; సజ్జనములకసమ్మతవునగు - సత్ = మంచి; జనముల్ = వారల; కున్ = కి; అసమ్మతవున్ = అంగీకారము కానిదానవు; అగు = అయిన; = నినునభినందింపకుండ్రునెఱినెవ్వారున్ - నినున్ = నిన్ను; అభినందింపకుండ్రు = అభినందించరు; నెఱిన్ = చక్కగా; ఎవ్వారున్ = ఎవరూకూడ.

4-817-| కావున - కావునన్ = అందుచేత; నేను - నేనున్ = నేను; జ్ఞానదృష్టింజేసి - జ్ఞాన = జ్ఞానముగల; దృష్టిన్ = దృష్టి; చేసి = తో; నీకుంబతినిరూపణంబు - నీకున్ = నీకు; పతి = భర్తను; నిరూపణంబున్ = నిర్ణయించుట; చేసెద - చేసెదన్ = చేసెదను; అది = అది; యెట్లనిన - ఎట్టు = ఏ విధము; అనిన్ = అనగా; మదీయసేవాసాహాయ్యంబుబడసి - మదీయ = నా యొక్క; సేవా = సేవలు; సాహాయంబున్ = సహాయమును; పడసి = పొంది; ప్రజానాశంబొనరించునట్టి - ప్రజా = ప్రజలను; నాశంబున్ = నాశనము; ఒనరించు = చేసెడి; అట్టి = అటువంటి; నీవవ్యక్తగతివై - నీవు = నీవు; అవ్యక్త = అంతుపట్టని; గతివి = గమనముకలామెవు; ఐ = అయ్యి; కర్మనిర్మితంబైన - కర్మ = కర్మఫలితములచే; నిర్మితంబున్ = ఏర్పరుపబడినది; ఐన = అయిన; లోకంబుననుభవింపుము - లోకంబున్ = లోకమును; అనుభవింపుము = ఆక్రమించుము; ఈ = ఈ; ప్రజ్వారుండనువాఁడు - ప్రజ్వారుండు = ప్రజ్వారుడు {ప్రజ్వారుడు - పెద్ద జ్వరమైనవాడు}; అను = అనెడి; వాడు = వాడు; నాకు - నాకున్ = నాకు; సహోదరుండు = తోడబుట్టినవాడు; నీవు = నీవు; మదీయ = మదీయ; భగినివి = తోబుట్టువవు; మీరిద్దఱుంగూడి - మీరున్ = మీరు; ఇద్దఱున్ = ఇద్దరు (2); యీ - ఈ = ఈ; లోకంబునందునవ్యక్తుండును - లోకంబున్ = లోకము; అందున్ = లో; అవ్యక్తుండును = తెలియరాక యుండువాడను; భీమసైనికుండునునై - భీమ = భయంకరమైన; సైనికుండను = సైనికులు కలవాడను; ఐ = అయ్యి; యేను - ఏను = నేను; వర్తింతునినినా - వర్తింతున్ = ప్రవర్తింతును; అనిన = అనగా; ఆ = ఆ; భయనామకుండయిన - భయ = భయుడు; నామకుండున్ = అనెడి పేరుకలవాడు; అయిన = అయిన; యవనేశ్వరునిదిష్టకారులైన - యవన = యవనులకు {యవనులు - యవనిక (తెరచాటు)నందుండువారు}; ఈశ్వరుని = ప్రభువు యొక్క; దిష్టకారులు = ఆజ్ఞను పాలించువారు; ఐన = అయిన; సైనికులు = సైనికులు; ప్రజ్వార = ప్రజ్వారుడు; కాలకన్యా - కాలకన్య = కాలకన్య; యుక్తులై - యుక్తులు = కూడినవారు; ఐ = అయ్యి; భూమండలంబెల్లఁదిరుగుచునొక్కనాఁడతివేగంబున - భూమండలంబున్ = భూలోకము; ఎల్లన్ = అంతయు; తిరుగుచున్ = తిరుగుతూ; ఒక్క = ఒక; నాడు = దినమున; అతి = మిక్కిలి; వేగంబునన్ = త్వరితముగ; భౌమభోగాఢ్యంబును - భౌమ = భౌతికమైన; భోగా = భోగములలో; ఆఢ్యంబునున్ = శ్రేష్టమైనది; జరత్పన్నగపాలితంబునునయిన - జరత్ = ముసలి; పన్నగ = సర్పముచే; పాలితంబునున్ = పరిపాలింపబడుతున్నది;

అయిన = అయిన; పురంజనుపురంబునావరించి - పురంజను = పురంజనుని; పురంబున్ = పురమును; ఆవరించి = చుట్టుముట్టి; యున్నంత - ఉన్నన్ = ఉన్నట్టి; అంతన్ = సమయమున; స్వాభిభూతుండయిన - స్వ = తమచే; అభిభూతుండు = ఓడింపబడినవాడు; అయిన = అయిన; పురుషునకు - పురుషున్ = మానవుని; నిస్సారత్వంబుగలిగించునట్టి - నిస్సారత్వంబున్ = శక్తిశూన్యమును; కలిగించు = కలిగించెడి; అట్టి = అటువంటి; కాలకన్యక = కాలకన్యక {కాలకన్యక - కాలము వలన జన్మించెడియామె , ముసలితనము}; బలాత్కారంబుననా - బలాత్కారంబునన్ = బలాత్కరించుట వలన; ఆ = ఆ; పురంజనుపురంబుననుభవించె - పురంజను = పురంజనుని; పురంబున్ = పురమును; అనుభవించెన్ = ఆక్రమించెను; అట్లు = ఆ విధముగ; కాలకన్యకోపభుజ్యమానంబైనపురంబు - కాలకన్యక = కాలకన్యకచే; ఉపభుజ్యమానంబున్ = అనుభవింపబడుతున్నది; ఐన = అయిన; పురంబున్ = పురమును; సర్వ = సకల; ద్వారంబులందును - ద్వారంబుల్ = ద్వారములు; అందున్ = అందును; సర్వతోధికంబుగానయ్యవనులు - సర్వతః = అంతటను; అధికంబుగాన్ = ఎక్కువగా; ఆ = ఆ; యవనులు = యవనులు {యవనులు - యవనిక (తెరచాటు)నందుండువారు}; ప్రవేశించి = చేరి; తత్పురంబు - తత్ = ఆ; పురంబున్ = పురమును; సమస్తంబునుబీడింపనిట్లు - సమస్తంబును = అంతటిని; పీడింపన్ = పీడిస్తుండగా; ఇట్లు = ఈ విధముగ; పురంబు - పురంబున్ = పురము; ప్రపీడ్యమానంబగుచుండనభిమానియైన - ప్రపీడ్యమానంబు = మిక్కిలి పీడింపబడుతున్నది; అగుచుండన్ = అవుతుండగా; అభిమాని = అభిమానముకలవాడు {అభిమాని - అభిమానము (సంరక్షణ ప్రేమ) కలవాడు}; ఐన = అయిన; పురంజనుండు = పురంజనుడు.

4-818-| అనఘ - అనఘా = పుణ్యుడా; యెంతయు - యెంతయున్ = మిక్కలి; మమతాకులచిత్తుఁడై - మమతా = మమకారము వలన {మమత - మమకారము (నాదియనెడిభావము) }; ఆకుల = చీకాకుపడుతున్న; చిత్తుడు = మనసుకలవాడు; ఐ = అయ్యి; బహువిధభూరితాపములఁబొందె - బహు = అనేక; విధ = రకములైన; భూరి = అత్యధికమైన; తాపములన్ = బాధలను; పొందెన్ = చెందెను; ఘనకుటుంబియుఁగాలకన్యోపగూఢుండు - ఘన = పెద్ద; కుటుంబియున్ = కుటుంబము కలవాడును; కాలకన్య = కాలకన్యచే; ఉపగూఢుండున్ = కౌగిలింపబడినవాడు; నష్టసంపదుఁడు - నష్ట = పోయిన; సంపదుడున్ = సంపదలు (దంతాది) కలవాడు; వినష్టమతియు - వినష్టమతియున్ = మిక్కలిమతిమరపు కలవాడు; విషయాత్మకుండును - విషయాత్మకుండునున్ = ఇంద్రియార్థములకు మిక్కలి చెందినవాడు; వినిహతైశ్వర్యుండుఁ - వినిహత = బాగాదెబ్బతిన్న; ఐశ్వర్యుండున్ = సామర్థ్యములుకలవాడు; కృపణుండు - కృపణుండున్ = దీనుడు; చాలనకించనుండునగు - చాలన్ = మిక్కిలి; అకించనుండు = నీచవర్తనుడు; అగు = అయిన; పురంజనుఁడు - పురంజనుడు = పురంజనుడు; శోకావిలభావుఁడై - శోకా = దుఃఖముచే; ఆవిల = మలిన్యమును; భావుడు = చెందినవాడు; ఐ = అయ్యి; గంధర్వయవనసంఘములచేతనోజచెడి - గంధర్వ = గంధర్వులు; యవన = యవనులు; సంఘముల్ = సమూహముల; చేతన్ = వలన; ఓజన్ = తేజస్సు; చెడి = చెడిపోయి.

4-818.1-| **వికలతనొందు** - వికలతన్ = కలవరము; ఒందు = పొందెడి; **నైజపురముఁదవిలి** - నైజ = తన యొక్క; పురమున్ = పురమును; తవిలి = తగుల్కొని; **ప్రతికూలురుననాదరణయుతులునయిన** - ప్రతికూలురు = వ్యతిరిక్తులు; అనాదరణయుతులు = తిరస్కారబుద్ధికలవారు; అయిన = ఐన; **పుత్రులఁబౌత్రులననుచరులను** - పుత్రులన్ = కుమారులను; పౌత్రులన్ = మనుమలను; అనుచరులనున్ = అనుచరులను; సచివ = మంత్రులు; **పౌరోహితులనిజసతినిఁజూచి** - పౌరోహితులన్ = పురోహితులైనవారిని; నిజ = తన యొక్క; సతినిన్ = భార్యను; చూచి = చూసి.

4-819-| **మఱియుంగాలకన్యాగ్రస్తుండయిన** - మఱియున్ = ఇంకను; కాలకన్య = కాలకన్యచే; గ్రస్తుండు = మింగబడినవాడు; అయిన = ఐన; **తన్నునునరిదూషితంబులైన** - తన్నున్ = తనను; అరి = శత్రువులచే; దూషితంబులున్ = దుష్టముచేయబడినవాడు; ఐన = అయిన; **పాంచాలబలంబునుంజూచి** - పాంచాల = పాంచాల {పాంచాల - పంచేంద్రియములు ప్రసరించగలుగు ప్రదేశములు }; బలంబులను = సైనికులను, శక్తులను; చూచి = చూసి; **యపారచింతనొంది** - అపార = విస్తారమైన; చింతన్ = బాధలను; ఒంది = పొంది; **తత్ప్రతీకారంబు** - తత్ = దానికి; ప్రతీకారంబున్ = విరుగుడును; **చేయనెఱుంగక** - చేయన్ = చేయుమార్గమును; ఎఱుంగక = తెలియక; **కాలకన్యాపహృతవీర్యంబులయినంగామంబులనభిలషించుచు** - కాలకన్యా = కాలకన్యచే; అపహృతంబులు = అపహరింపబడిన; వీర్యంబులున్ = సామర్థ్యములు; అయినన్ = కలిగినను; కామంబులన్ = కోరికలను; అభిలషించుచున్ = కోరుతూ; దీనుండును = దర్పము ఉడిగినవాడు; **విగతాత్మగతికుండును** - విగత = నష్టపోయిన; ఆత్మ = ఆత్మ; గతికుండును = కలవాడును; **స్నేహంబునంజేసి** - స్నేహంబునన్ = ప్రీతి; చేసి = వలన; **పుత్రదారోపలాలనపరుండునునై** - పుత్ర = పుత్రులు; దార = భార్యలను; ఉపలాలనపరుండును = బుజ్జగించెడివాడు; ఐ = అయ్యి; **కాలకన్యోపమర్దితంబును** - కాలకన్య = కాలకన్యచే; ఉపమర్థితంబునున్ = నలుగగొట్టబడినది; గంధర్వ = గంధర్వులు {గంధర్వులు - గంధ (వాసనలు) మోసుకొచ్చెడివారు (అహోరాత్రులు) }; **యవనాక్రాంతంబునునైన** - యవన = యవనులచే {యవనులు - యవనిక (తెరచాటు)నందుండువారు}; ఆక్రాంతంబున్ = ఆక్రమింపబడినది; ఐన = అయిన; **పురంబు** - పురంబున్ = పురమును {పురము - దేహము }; **విడువనిచ్చలేకయు** - విడువన్ = విడిచి వెళ్ళుటకు; ఇచ్చ = ఇష్టము; లేకయున్ = లేకుండగ; **విడువనుపక్రమించెనప్పుడు** - విడువన్ = విడుచుటకు; ఉపక్రమించెన్ = సిద్దపడెను; అప్పుడు = అప్పుడు; =

4-820-| అనఘా = పుణ్యుడా; **భయనామాగ్రజుఁడనఁగల** - భయ = భయుడు; నామ = అనెడి పేరుగలవానికి; అగ్రజుడు = అన్నగారు {అగ్రజుడు - ముందుపుట్టినవాడు, అన్నగారు}; అనన్ = అనుటకు; కల = తగిన; **ప్రజ్వారుఁడపుడ** - ప్రజ్వారుడు = ప్రజ్వారుడు {ప్రజ్వారుడు - పెద్దదైన జ్వరము యైనవాడు }; అపుడు = అప్పుడు; **యరుదెంచి** - అరుదెంచి = వచ్చి; **పురంబును** - పురంబునున్ = పురమును; **సకలంబును** - సకలంబునున్ = సమస్తమును; **భయనామునికింబ్రీతిగ** - భయ = భయుడు యనెడి; నామున్ = పేరుగలవాని; కిన్ = కి; ప్రీతిగన్ = కోరి; **దహించె** - దహించెన్ = ఆహుతిచేసెను; మునుకొని = పూనుకొని; **యంతన్** - అంతన్ = అంతట.

4-821-| అట్లు = ఆ విధముగ; **పురంబు** - పురంబున్ = పురము; **దహ్యమానంబగుచుండఁబౌర** - దహ్యమానంబున్ = కాలిపోవుట; అగుచుండన్ = జరుగుతుండగా; పౌర = పౌరులు; **భృత్యవర్గాది** - భృత్య = సేవకులు; వర్గ = సమూహములు; ఆది = మొదలగునవి; **సమన్వి** - సమన్వితుండును = కూడినవాడు; కౌటుంబికుడును = కుటుంబవంతుడును; పుత్ర = పుత్రులు; ఆది = మొదలగువారు; సమన్వితుండును = కూడినవాడు; **యవనోపరుద్ధాలయుండునుగాలకన్యాగ్రస్తుండును నయిన** - యవన = యవనులుచే; ఉపరుద్ధ = ముట్టడిచేయబడిన; ఆలయుండును = పురముకలవాడును; కాలకన్యా = కాలకన్యచే; గ్రస్తుండునున్ = ఆక్రమింపబడినవాడు; అయిన = అయిన; **పురంజనుండప్పురంబునందుఁ బ్రజ్వారసంస్పృష్టుండై** - పురంజనుండు = పురంజనుడు {పురంజనుడు - పురమున వసించెడివాడు}; ఆ = ఆ; పురంబున్ = పురమున; ప్రజ్వార = ప్రజ్వారునిచే; సంస్పృష్టుండు = మిక్కిలిగా తగుల్కొన్నవాడు; ఐ = అయ్యి; = **యనుతాపంబునొంది** - అనుతాపంబున్ = వగపు; ఒంది = పొంది; **తత్పురపాలనంబునందు** - తత్ = ఆ; పుర = పురమును; పాలనంబున్ = పరిపాలనము; అందున్ = చేయుటకు; **సమర్థుండుగాక** - సమర్థుండు = నేర్పరి; కాక = కాలేక; **పురుకృచ్ఛ్రోరువేపథుండయి** - పురు = అధికమైన; కృచ్ఛ = కష్టములచే; ఉరు = మిక్కిలి; వేపథుండు = వణకిపోవుతున్నవాడు; అయి = అయ్యి; **యందుండనశక్తుండయ్యెనంత** - అందున్ = దానిలో; ఉండన్ = ఉండుటకు; అశక్తుండు = శక్తిచాలనివాడు; అయ్యెన్ = అయ్యెను; అంతన్ = అంత.

4-822-| **దవశిఖియుత** - దవశిఖి = దావానలము; యుత = కలిగిన; **తరుకోటర** - తరు = చెట్టు; కోటర = తొఱ్ఱ యందు; నివసిత = వసించి యుండు; పన్నగము = పాము; **పగిది** - పగిదిన్ = వలె; **నిజపురి** - నిజ = తన; పురిన్ = పురమును; **వెడలందివురుచునతఁడు** - వెడలన్ = వెలువడుటకు; తివురుచున్ = ప్రయత్నిస్తూ; అతడు = అతడు; **శిథిలదవయవుఁడును** - శిథిల = శిథిలమైన; అవయవుండును = అవయవములు కలవాడు; **గంధర్వగణవిహతశౌర్యుండున్** - గంధర్వ = గంధర్వుల; గణ = సమూహముచే; విహత = మిక్కిలినష్టపరుపబడిన; శౌర్యుండున్ = శౌర్యముకలవాడును.

4-823-| అయి = అయ్యి; **చాల** - చాలన్ = పెద్దగా; **ఘురఘురమనుశబ్దమడరంగ** - ఘురఘురము = గురగుర; అను = అనెడి; శబ్దము = శబ్దము; అడరంగ = వ్యాపించుతుండగా; **మనమునఁజింతానిమగ్నుఁడగుచుఁగొడుకులఁ గోడండ్రఁ గూతుల నల్లుర** - మనమునన్ = మనసులో; చింతన్ = దుఃఖమున; నిమగ్నుడు = మునిగినవాడు; అగుచున్ = అవుతూ; కొడుకులన్ = కుమారులను; కోడండ్రన్ = కోడళ్ళను; కూతులన్ = కుమార్తెలను; అల్లురన్ = అల్లుళ్ళను; = **మనుమలనాప్తులననుచరాళిననయంబునల్పమాత్రావశిష్టంబైన** - మనుమలన్ = మనుమలను; ఆప్తులన్ = దగ్గరవారిని; అనుచర = అనుచరుల; ఆళిన్ = సమూహమును; అనయంబున్ = ఎల్లప్పుడు; అల్ప = కొద్దిగా; మాత్ర = మాత్రమే; అవశిష్టంబున్ = మిగిలినది; ఐన = అయిన; = **గృహకోశనివహపరిచ్ఛదముల** - గృహ = ఇళ్ళు; కోశ = ధనము; నివహ = సమూహముల; పరిచ్ఛదములన్ = పరివారములయందు; **మసలునహంకారమమకారములఁజేసి** - మసలు = తిరిగెడి; అహంకార = నేను యనెడి భావన; మమకారముల్ = నాది అనెడి భావములు; చేసి = వలన;

**మతిహీనుఁడగుచునెమ్మనములోనఁగడఁకఁదలఁచుచు** - మతి = మతి; విహీనుండు = పోయినవాడు; అగుచున్ = అవుతూ; నెఱిన్ = నిండు; మనమునన్ = మనసు; లోనన్ = లో; కడకన్ = పూని; తలచుచున్ = తలచుకొనుచు.

4-823.1-| **విప్రయోగమునఁదానుగటకటా** - విప్రయోగమునన్ = ఎడబాటున; తానున్ = తను; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **పరలోకగతుఁడనైన** - పరలోకగతుడను = మరణించినవాడను {పరలోకగతుడు - పరలోకమునకు పోవువాడు, మరణించినవాడు}; ఐన = అయినచో; **యిట్టిభార్య** - ఇట్టి = ఇటువంటి; భార్య = భార్య; **యనాథయై** - అనాథ = దిక్కులేనిది; ఐ = అయ్యి; **యీ** - ఈ = ఈ; కుమార = పుత్ర; **వరులనేరీతిఁబ్రోచునో** - వరులన్ = ఉత్తములను; ఏరీతిన్ = ఏ విధముగ; ప్రోచునో = కాపాడునో; **యరసి** - అరసి = పూని; **యనుచు** - అనుచున్ = అనుకొనుచు.

4-824-| **మఱియునిట్లని** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అని = అని; తలంచు = భావించును.

4-825-| **పడఁతి** - పడతిన్ = స్త్రీని; **యే** - ఏన్ = నేను; మును = ముందుగా; **భుజింపక** - భుజింపకన్ = తినక; భుజింపదు = తినదు; నేను = నేను; నిద్ర = నిద్ర; పోవక = పోకుండగ; మఱి = మరి; **నిద్రపోదు** - నిద్ర = నిద్ర; పోదు = పోదు; నేను = నేను; నీళ్ళాడక = స్నానము చేయక; **నీళ్ళాడనొల్లదు** - నీళ్ళాడన్ = స్నానము చేయుటకు; ఒల్లదు = ఒప్పుకొనదు; పదరి = కోపించి; **యేఁగోపింప** - ఏన్ = నేను; కోపింపన్ = కోపపడిన; **భయమునొందు** - భయమున్ = భయమును; ఒందున్ = పొందును; **భర్జించినను** - భర్జించిననున్ = బెదిరించినను; మాఱుపలుకక = మారుమాట్లాడక; **వాయోడు** - వాయున్ = నోరు విప్పు; ఓడున్ = భయపడును; **బుద్ధిహీనుఁడనైన** - బుద్దిహీనుడన్ = తెలివితక్కువవాడను; ఐనన్ = అయినచో; బుద్ధి = సలహాలు; **చెప్పు** - చెప్పున్ = చెప్పును; **లలిమీఱనిట్టి** - లలిన్ = క్రమము; మీఱని = తప్పని; ఇట్టి = ఇటువంటి; **కళత్రంబుతో** - కళత్రంబు = భార్య; తోన్ = తోటి; **నేనుగడఁగి** - నేను = నేను; కడగి = పూని; **దేహాంతరగతుఁడనైననయమునుదానుబుత్రిణి** - దేహాంతరగతుడను = మరణించినవాడను {దేహాంతరగతుడు - మరియొకదేహమునకు పోవువాడు, మరణించినవాడు}; ఐనన్ = అయినచో; అనయమును = అవశ్యము; తానున్ = తను; పుత్రిణి = పుత్రులుకలది.

4-825.1-| **యగుటఁజేసి** - అగుటన్ = అగుట; చేసి = వలన; **యాత్మశోచిని** - ఆత్మ = తన గురించి; శోచిని = శోకించునది; **యగుచు** - అగుచున్ = అవుతూ; **గృహస్థధర్మమాచరించుచునుండునో** - గృహస్థ = గృహ నిర్వహించెడి; ధర్మము = పద్ధతి; ఆచరించునో = నడచునో; **యనుగమనము** - అనుగమనమున్ = (సతీ) సహగమనము; చేయునో = చేయునో; **యని** - అని = అని; **మనమునఁజింతనొంది** - మనమునన్ = మనసులో; చింతన్ = విచారమును; ఒంది = పొంది.

4-826-| **తనపుత్రులుఁదనపౌత్రులునయముఁదాఁజనినయెడ** - తన = తన యొక్క; పుత్రులు = కుమారులు; తన = తన; పౌత్రులు = మనుమలు; అనయమున్ = తప్పక; తాన్ = తను; చనిన = చనిపోయిన; ఎడన్ = చో; **నిరాశ్రయులగుచున్** - నిరాశ్రయులు = దిక్కులేనివారు; అగుచున్ = అగుతూ; **వననిధిమధ్యంబుననవిసిన** - వననిధి =

సముద్రము {వననిధి - వనము (నీరు)నకు నిధివంటిది, సముద్రము}; మధ్యంబునన్ = మధ్యలో; అవిసిన = పగిలిన; **కలముంబోలెనెట్లు** - కలమున్ = ఓడ; పోలెన్ = వలె; ఎట్లు = ఏ విధముగ; జీవించెదరో = బతికెదరో.

4-827-| అని = అని; **యివ్విధమునఁగృపణుని** - ఇవ్విధమునన్ = ఈ విధముగ; కృపణున్ = దీనుని; **యనువున** - అనువుననన్ = వలె; **ఘనదుఃఖవిహ్వాలానర్థుండయ్యును** - ఘన = అతిమిక్కిలి; దుఃఖ = దుఃఖమువలన; విహ్వాల = విలవిలలాడుటకు; అనర్థుండు = అర్థత లేనివాడు; అయ్యును = అయినప్పటికిని; దుఃఖించు = దుఃఖించెడి; **పురంజనుననయముఁగొనిపోవ** - పురంజనున్ = పురంజనుని; అనయమున్ = అవశ్యము; కొనిపోవన్ = తీసుకొనిపోవ; **నిశ్చితాత్ముండగుచున్** - నిశ్చితాత్ముడు = నిశ్చయించుకొనినవాడు; అగుచున్ = అగుచూ.

4-828-| చనుదెంచెను = వచ్చెను; **భయనాముండనువాఁడప్పుడు** - భయనాముండు = భయనాముడు; అను = అనెడి; వాడున్ = వాడు; అప్పుడున్ = అప్పుడు; **పురంజనాఖ్యుఁడు** - పురంజన = పురంజనుడు; ఆఖ్యుడు = అని పేరుగలవాడు; పెలుచన్ = కాఠిన్యముతో; **వినుతాత్మ** - వినుతతాత్మ = స్తుతింబడువాడ; **పశువుభంగిని** - పశువున్ = పశువును; భంగిన్ = వలె; **మనముగలఁగ** - మనమున్ = మనసులో; కలగన్ = కలతచెందగా; **యవననీయమానుండయ్యెన్** - యవన = యవనునిచే; ఈయమానుండున్ = కొనిపోబడినవాడు; అయ్యెన్ = అయ్యెను.

4-829-| **అనుచరవర్గంబు** - అనుచర = అనుచరుల; వర్గంబున్ = సమూహములు; **భృశాతురులును** - భృశ = మిక్కిలిగా; ఆతురులును = ఆదుర్దాపడెడివారు; **దుఃఖితులునై** - దుఃఖితులున్ = దుఃఖించెడివారు; ఐ = అయ్యి; **వెనుచనుచుండనుపరుద్ధంబగు** - వెను = వెంట; చనుచుండన్ = పోవుచుండగా; ఉపరుద్ధంబున్ = అడ్డగించునది; అగు = అయిన; **భుజంగమంబప్పురంబునెప్పుడువాసెనప్పుడాపురంబు** - భుజంగమమున్ = పాము {పాము - శ్వాసకు గుర్తు}; ఆ = ఆ; పురంబున్ = పురమును; ఎప్పుడున్ = ఎప్పుడైతే; వాసెను = విడిచెనో; అప్పుడున్ = అప్పుడే; ఆ = ఆ; పురంబున్ = పురము; **పురంజనుబాసి** - పురంజనున్ = పురంజనునికి; పాసి = దూరమై; **విశీర్ణంబై** - విశీర్ణంబున్ = శిథిలమైనది; ఐ = అయ్యి; **ప్రకృతింబొందె** - ప్రకృతిన్ = ప్రకృతిని; పొందెన్ = చెందెను; **బలవంతుండయిన** - బలవంతుండు = బలశాలి; అయిన = ఐన; **యవనునిచేత** - యవనునిన్ = యవనుని; చేతన్ = చేత; **బలాత్కారంబున** - బలాత్కారంబునన్ = బలవంతముగా; **వికృష్యమాణుండైన** - వికృష్యమానుండు = లాగబడినవాడు; ఐన = అయిన; **పురంజనుండుదమఃపిహితుండై** - పురంజనుండు = పురంజనుడు; తమః = చీకటిచే; పిహితుండున్ = కప్పబడినవాడు; ఐ = అయ్యి; **పూర్వసుహృత్తగు** - పూర్వ = మునుపటి; సుహృత్ = స్నేహితుడు; అగు = అయిన; **సఖునీశ్వరునెఱుంగకుండె** - సఖున్ = సఖుడు; ఈశ్వరున్ = భగవంతుని; ఎఱుంగకుండె = తెలియకుండెను; **అంతంబరలోకగతుండైన** - అంతన్ = అంతట; పరలోకగతుండున్ = మరణించినవాడు {పరలోకగతుడు - పరలోకమునకు పోవువాడు, మరణించినవాడు}; ఐన = అయిన; **పురంజనుంగదిసి** - పురంజనున్ = పురంజనుని; కదిసి = దగ్గరకుచేరి; **పూర్వంబుననదయుండైన** - పూర్వంబునన్ = మునుపు; అదయుండు = దయలేనివాడు; ఐన = అయిన; **యతనిచేత** - అతనిన్ = అతని; చేతన్ = చేత; హింసింపబడిన = సంహరింపబడిన; **యజ్ఞపశువులు** - యజ్ఞ = యజ్ఞమునకైన; పశువులున్ = పశువులు;

క్రోధోద్రేకంబునఁగుఠారంబులనతని - క్రోధ = కోపము యొక్క; ఉద్రేకంబునన్ = ఉద్రేకముతో; కుఠారంబులన్ = గొడ్డళ్ళతో; అతనిన్ = అతనిని; నఱకె - నఱకెన్ = నఱికెను; ఇవ్విధంబునఁబ్రమదాసంగదోషధూషితుండునునపార తమోనిమగ్నుండును - ఇవ్విధంబునన్ = ఈ విధముగ; ప్రమదా = స్త్రీలతోటి; సంగ = సాంగత్య; దోష = దోషము వలన; దూషితుడునున్ = చెడిపోయినవాడు; అపార = అంతులేని; తమః = తమోగుణమున, చీకటిలో; నిమగ్నుండును = మునిగినవాడు; నష్టజ్ఞానుండునునయి - నష్ట = పోయిన; జ్ఞానుండునున్ = జ్ఞానము కలవాడు; అయి = ఐ; పురంజనుండనేక - పురంజనుండు = పురంజనుడు; అనేక = చాలా; కాలంబు - కాలంబున్ = కాలము; పరలోకంబుననార్తిననుభవించి - పరలోకంబునన్ = పరలోకమున; ఆర్తిన్ = బాధను; అనుభవించి = అనుభవించి; తద్భార్యయైన - తత్ = అతని; భార్య = భార్య; ఐన = అయిన; ప్రమదోత్తమంజిత్తంబుననశ్రాంతంబును దలంచుచుండం దదీయ - ప్రమద = స్త్రీలలో; ఉత్తమన్ = ఉత్తమురాలిని; చిత్తంబునన్ = మనసులో; అశ్రాంతంబున్ = విసుగులేక; తలంచుచుండన్ = తలచుకొనుచుండగా; తదీయ = ఆమెను; సంస్మరణంబునంజేసి - సంస్మరణంబునన్ = తలచుకొనుట; చేసి = వలన; తరవాతి - తరువాతి = తరువాతి; జన్మంబున - జన్మంబునన్ = పుట్టుకలో; విదర్భరాజగృహంబునం బ్రమదోత్తమ - విదర్భ = విదర్భదేశపు {విదర్భ - విశిష్టమైన దర్భలుగల దేశము, కర్మప్రధానమని భావించెడివాడు}; రాజ = రాజుయొక్క; గృహంబునన్ = ఇంటిలో; ప్రమద = స్త్రీ లలో; ఉత్తమన్ = ఉత్తమురాలు; యై - ఐ = అయ్యి; జన్మించెనంత - జన్మించెన్ = పుట్టెను; అంతన్ = అంత.

4-830-| అవనీశ = రాజా {అవనీశుడు - అవని (భూమి)కి ఈశుడు, రాజు}; వీర్యపణాత్తయైనట్టి - వీర్య = పరాక్రమమే; పణా = వెలగా; ఆత్త = కొనబడినది; ఐన = అయిన; అట్టి = అటువంటి; వైదర్భిని = విదర్భరాజుకూతురును; మలయకేతనుఁడనంగఁబరపురంజయుఁడైన - మలయకేతనుడు = మలయకేతనుడు {మలయకేతనుడు - మలయ (విష్ణుభక్తి ప్రధానముగా కల దక్షిణ దేశము) అందు కేతనుడు (శ్రేష్టుడు)}; అనంగన్ = అనెడి; పర = శత్రువుల, ఇతరుల; పురన్ = పురములను; జయుడు = జయించెడివాడు; ఐన = అయిన; పాండ్యభూమీశుండు - పాండ్య = పాండ్యదేశపు {పాండ్యభూమీశుడు - పండా (నిశ్చయబుద్ధి) కలవాడు (పాండ్యుడు) వారిదేశము పాండ్యము , పాండ్యదేశపురాజు, మలయకేతనుడు}; భూమీశుండు = రాజు {భూమీశుడు - భూమికి ప్రభువు , రాజు}; దారుణ = దారుణమైన; సంగరస్థలమునందు - సంగర = యుద్ధ; స్థలమున్ = భూమి; అందున్ = లో; శక్తిననేక - శక్తిన్ = బలముతోటి; అనేక = అనేకమైన; రాజన్యుల - రాజ = రాజులు; అన్యులన్ = ఇతరులను; నిర్జించి = ఓడించి; పరిణయంబయ్యెనా - పరిణయంబున్ = వివాహము; అయ్యెన్ = చేసికొనెను; ఆ = ఆ; గురుభుజుండునా - గురు = మిక్కిలి; భుజుండున్ = భుజబలముకలవాడు; ఆ = ఆ; విదర్భాత్మజ - విదర్భ = విదర్భుని; ఆత్మజన్ = పుత్రికను; యందసితేక్షణ - అందున్ = అందు; అసిత = నల్లని {అసితేక్షణ - నల్లని కన్నులుకలామె, అసిత (నల్లనివాడైన కృష్ణుని యందు) ఈక్షణ చూపుకలామె) , కృష్ణునిసేవించుట యందు రుచికలామె }; ఈక్షణ = కన్నులుకలామె; యైన - ఐన = అయిన; కూఁతును - కూతున్ = పుత్రికను; ద్రవిడాధినాథులైన - ద్రవిడ = ద్రవిడదేశపు {ద్రవిడాధినాథులైననేడ్వురు వీర్యుని కొడుకులు - శ్రవణము కీర్తనము మొదలైన ఏడువిధములైన భక్తిమార్గములు}; అధినాథులు = రాజులు; ఐన = అయినట్టి.

4-830.1-| **కొడుకులనేడ్వురనర్థిఁగనియె** - కొడుకులన్ = కుమారులను; ఏడ్వురన్ = ఏడుగురిని (7); అర్థిన్ = కోరి; కనియెన్ = పుట్టించెను; **వారలకునెల్లనొక్కొక్క** - వారల్ = వారి; కున్ = కి; ఎల్లన్ = అందరకు; ఒక్కొక్క = ఒక్కొక్కరికి; **వరుసనర్బుదార్బుద** - వరుసన్ = వరుసగా; అర్బుదార్బుద = అనేకమైన {అర్బుదార్బుదములు - క్షితి (1 తరవాత 20సున్నాలు) అర్బుదము (1 తరువాత 10సున్నాలు, వేయికోట్లు) అనేకము}; సుతులు = కుమారులు; **సంజాతులైరి** - సంజాతులు = పుట్టినవారు; ఐరి = అయిరి; **యతని** - అతనిన్ = అతనియొక్క; సుత = కుమార్తె (లోపాముద్ర); **ధృతవ్రతనా** - ధృతవ్రతన్ = వ్రతదీక్షకలామెను; ఆ = ఆ; **యగస్త్యుఁడు** - అగస్త్యుడు = అగస్త్యుడు {అగస్త్యుడు - మనస్సునకు సంకేతము}; **వరించె** - వరించెన్ = వివాహమాడెను.

4-831-| **అతఁడా** - అతడున్ = అతడు; ఆ = ఆ; **కన్యకవలననునుజతురుండై** - కన్యక = స్త్రీ; వలనను = అందు; చతురుండు = నేర్పరి; ఐ = అయ్యి; **యిధ్మవాహజనకుఁడగు** - ఇధ్మవాహ = ఇధ్మవాహకుని {ఇధ్మవాహకుడు - ఇధ్మము (సమిధ)లను వాహకుండు (మోసెడివాడు), సమిత్పాణి}; జనకుడున్ = తండ్రి; అగు = అయిన; **దృఢచ్యుతుఁడను** - దృఢచ్యుతుడు = దృఢచ్యుతుడు {దృఢచ్యుతుడు - దృఢ అచ్యుతుడు, జారనట్టి దీక్షకలవాడు, సత్యలోకాది భోగములనుండి చ్యుతుడు (జారినవాడు), ఐహికాముష్మిక భోగముల ఎడ విరాగముకలవాడు}; అను = అనెడి; **మునీంద్రుఁగనియెను** - ముని = మునులలో; ఇంద్రునిన్ = ఇంద్రుని వంటివానిని; కనియెన్ = పుట్టించెను; **మతినంత** - మతిన్ = మనసున; అంతన్ = అంతట; **విరక్తుఁడగుచు** - విరక్తుడు = వైరాగ్యభావము చెందినవాడు; అగుచున్ = అవుతూ; **మలయధ్వజుఁడున్** - మలయకేతనుడు = మలయకేతనుడు.

4-832-| **క్ష్మాతలంబెల్ల** - క్షామాతలంబు = భూమండలము; ఎల్లన్ = అంతటిని; **నిజతనూజాతులకునుబంచి** - నిజ = తన; తనూజాతుల్ = పుత్రుల; కున్ = కి; పంచి = పంచి, భాగించి; **యిచ్చి** - ఇచ్చి = ఇచ్చి; **సరోజాక్షపాదపంకజార్చనాయత్తుఁడగుచుఁగులాద్రికరుగనంత** - సరోజాక్ష = నారాయణుని {సరోజాక్షుడు - సరోజము (పద్మము)లవంటి కన్నులు కలవాడు, విష్ణువు}; పాద = పాదములు అనెడి; పంకజ = పద్మముల {పంకజము - పంకము (బురద, నీరు)యందు జ (జన్మించినది), పద్మము}; అర్చనా = పూజించుటయందు; ఆయత్తుడు = మెలకువగా యుండెడివాడు; అగుచున్ = అగుచూ; కులాద్రి = కులపర్వతము; కిన్ = కి; అరుగన్ = వెళ్ళగా; అంతన్ = అప్పుడు; = **మదిరాక్షిసతియగునా** - మదిరాక్షిసతి = స్త్రీ {మదిరాక్షిసతి - మదిర (మత్తుగా యుండెడి) అక్షి(కన్నులు కలిగిన) సతి (స్త్రీ)}; అగు = అయిన; ఆ = ఆ; విదర్భి = విదర్భరాకుమారి.

4-833-| **కడఁక** - కడకన్ = పూని; **గృహములునఖిల** - గృహములున్ = ఇండ్లు; అఖిల = సర్వ; **భోగములు** - భోగములున్ = సిరిసంపదలను; విడిచి = విడిచిపెట్టి; **చంద్రు** - చంద్రున్ = చంద్రుని; వెనుచను = వెనకాతలే వెళ్ళెడి; చంద్రిక = వెన్నెల; **చందమునను** - చందముననున్ = వలె; **భక్తిదళుకొత్తఁబాండ్యభూపాలుఁడయిన** - భక్తిన్ = భక్తి; తళుకొత్తన్ = మిక్కిలి ప్రకాశించునట్లుగా; పాండ్య = పాండ్యదేశపు; భూపాలుడు = రాజు {భూపాలుడు - భూమిని

పాలించెడివాడు, రాజు}; అయిన = అయినట్టి; మలయకేతను - మలయకేతనున్ = మలయకేతనుని; వెనుకొని = కూడా; మగువ = స్త్రీ; చనియె - చనియెన్ = వెళ్ళెను.

4-834-| అట్లు = ఆ విధముగ; ధర్మపత్ని = భార్య {ధర్మపత్ని - అగ్నిసాక్షిగా పెండ్లాడిన భార్య}; వెంటరాఁజని - వెంటన్ = కూడా; రాన్ = రాగా; చని = వెళ్ళి; యందుఁజంద్రమసా - అందున్ = అక్కడ; చంద్రమసా = చంద్రమసు; తామ్రపర్ణీ - తామ్రపర్ణి = తామ్రపర్ణి; నవోదకలను - నవోదకలున్ = నవోదకలు; అను = అనెడి; నదుల = నదులలోని; పుణ్యజలంబుల - పుణ్య = పుణ్యవంతమైన; జలంబులన్ = నీటిలో; సుస్నాతుండయి - సుస్నాతుండు = చక్కగాస్నానము చేసినవాడు; అయిన్ = అయ్యి; ప్రక్షాళిత = చక్కగాశుభ్రపరచబడిన; బాహ్యాభ్యంతరమలుండునుగందమూల - బాహ్య = వెలుపలి; అభ్యంతర = లోపలి; మలుండు = మలములుకలవాడు; కందమూల = కంద దుంపలు; ఫల = ఫలములు; బీజ = గింజలు; పుష్ప = పూలు; పర్ణ = ఆకులు; తృణ = గడ్డి; తోయాహారుండునై - తోయ = నీరు; ఆహారుండున్ = ఆహారముగాకలవాడు; ఐ = అయ్యి; కాయకర్శనంబైన - కాయ = దేహమును; కర్శనంబున్ = కృశింపజేయునది; ఐన = అయిన; తపంబాచరించుచు - తపంబున్ = తపస్సును; ఆచరించుచున్ = చేయుచూ; శీతోష్ణవర్ష - శీత = చల్లదనము; ఉష్ణ = వేడిమి; వర్ష = వర్షము; వాతంబులు = వాయువులు; క్షుత్పిపాసలుఁబ్రియాప్రియంబులు - క్షుత్ = ఆకలి; పిపాసలు = దప్పులు; ప్రియ = ఇష్టమైనవి; అప్రియంబులున్ = అయిష్టమైనవి; సుఖదుఃఖంబులునను - సుఖ = సుఖములు; దుఃఖ = దుఃఖములు; అను = అనెడి; ద్వంద్వంబుల - ద్వంద్వంబులన్ = ద్వంద్వభావములను; సమదర్శనుండై - సమ = సమానమైన; దర్శనుండు = చూచెడివాడు; ఐ = అయ్యి; జయించి = లొంగదీసుకొని; తపోవిద్యాయమ - తపః = తపస్సు; విద్యా = జ్ఞానము; యమ = యమము; = నియమంబులంజేసి - నియమంబులన్ = నియమములను; చేసి = వలన; పక్వకషాయుండై - పక్వకషాయుండు = పరిపక్వుడు {పక్వకషాయుడు - పరిపక్వముచెందినవిషయాభిలాషములుకలవాడు, విషయములపై కోరికలు లేనివాడు }; ఐ = అయ్యి; బ్రహ్మంబునందు - బ్రహ్మంబున్ = పరబ్రహ్మము; అందున్ = అందు; నిజాత్మననుసంధించి - నిజ = తన యొక్క; ఆత్మన్ = ఆత్మను; అనుసంధించి = లగ్నముచేసి; విజితేంద్రియప్రాణచిత్తుండై - విజిత = జయించిన; ఇంద్రియ = ఇంద్రియములు; ప్రాణ = ప్రాణములు; చిత్తుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; స్థాణువుంబోలె - స్థాణువున్ = కదలికలేనిదాని రాయి; పోలెన్ = వలె; దివ్యవర్ష = దివ్యసంవత్సరముల; శతంబుదపంబు - శతంబున్ = నూటిని; తపంబున్ = తపస్సు; చేసి = చేసి; భగవంతుండయిన - భగవంతుండు = విష్ణుమూర్తి {భగవంతుడు - మహిమాన్వితుడు, విష్ణువు}; అయిన = అయిన; వాసుదేవుని = విష్ణుమూర్తి {వాసుదేవుడు - వసించెడివాడు, విష్ణువు}; యందుఁబ్రీతివహించుచునన్యంబెఱుంగక - అందున్ = ఎడల; ప్రీతి = ఆసక్తి; వహించున్ = కలిగియుండెను; అన్యంబున్ = ఇతరమును; ఎఱుంగక = తెలియక; వర్తించుచుఁదన్ను - వర్తించుచున్ = ప్రవర్తిస్తూ; తన్నున్ = తనను; స్వప్నమందు - స్వప్న = కల; అందున్ = లో; మమేదంశిరశ్ఛిన్నమితి - మమ = నాది; ఇదమ్ = ఇదిగో; శిరస్ = తల; ఛిన్నమ్ = తెగగొట్టబడినది; ఇతి = అయ్యెన్; యను - అను = అనెడి; ప్రతీతియందుంబోలె - ప్రతీతి = నానుడి; అందున్ = లో; పోలెన్ = వలె; వ్యతిరిక్తునిగా - వ్యతిరిక్తునిన్ = దేహమునకు భిన్నమైనవాని; తన = అగునట్లు;

వ్యాపకునిఁగానంతఃకరణవృత్తిసాక్షినింగానెఱింగి - వ్యాపకునిన్ = సర్వ వ్యాపకుని ; కాన్ = అగునట్లు; అంతఃకరణ = మనస్సు యొక్క; వృత్తి = ప్రవర్తనలకు; సాక్షినిన్ = సాక్షి; కాన్ = అగునట్లు; ఎఱింగి = తెలిసి.

4-835-| సాక్షాత్కృతుండును - సాక్షాత్కృతుండునున్ = స్వయముగా తానే కర్త యైనవాడును ; సర్వేశ్వరుండును - సర్వేశ్వరుండునున్ = అఖిలమునకును ఈశ్వరుండును; భగవంతుఁడునుగృపాపరుఁడునైన - భగవంతుండు = మహాత్మ్యముకలవాడును; కృపాపరుడునున్ = దయయేతానైనవాడును; ఐన = అయిన; హరి = విష్ణుమూర్తి; యను - అను = అనెడి; లోకైకగురునిచేనుక్తమై - లోక = లోకములకు; ఏక = ఒకడే యైన; గురుని = గురువు; చేన్ = చేత; ఉక్తమున్ = చెప్పబడినది; ఐ = అయ్యి; సర్వతోముఖమును - సర్వతః = అన్ని; ముఖమునున్ = వైపులకునుప్రసరించునది; స్వప్రకాశితమునగు - స్వ = తనంతతానే; ప్రకాశితమున్ = వెల్లడి యగునది; అగు = అయిన; మహిత = గొప్పదియైన; శుద్ధజ్ఞానదీపప్రభాతతిచేఁబరబ్రహ్మమందుదన్నును దనయందుఁదగఁ బరబ్రహ్మంబునెనయఁ గన్గొనుచు - శుద్ధ = స్వచ్ఛమైన; జ్ఞాన = జ్ఞానము అనెడి; దీప = దీపము యొక్క; ప్రభా = కాంతుల; తతిన్ = పుంజముల; చేన్ = చేత; పరబ్రహ్మము = పరబ్రహ్మము; అందున్ = లోను; తన్నున్ = తనను; తన = తన; అందున్ = అందును; పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మమును; ఎనయన్ = సంపూర్ణముగా; కన్గొనుచున్ = దర్శించుతూ; = = దగ్ధేంధనాగ్ని - దగ్ధ = కాలుతున్న; ఇంధన = కర్రలలోని; అగ్ని = నిప్పు.

4-835.1-| భంగినీషణములఁబెడఁబాసి - భంగిన్ = వలె; ఈషణములన్ = కోరికలు; ఎడబాసి = తొలగి; భూరి = అత్యధికమైన; వ్యసనసాగరసంసృతివలనఁజాలనుపరతుండయ్యెనా - వ్యసన = బాధల; సాగర = సముద్రము యైన; సంసృతిన్ = సంసారము; వలనన్ = వలన; చాలన్ = మిక్కిలి; ఉపరతుండు = ఉడుగుట కలవాడు; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ; మహితోన్నతుండునవనినాయక - మహిత = గొప్ప; ఉన్నతుండు = ఉన్నతమైనవాడు; అవనినాయక = రాజా {అవనినాయకుడు - భూమికి నాయకుడు, రాజు}; వినుమప్పుడతనిభార్య - వినుము = వినుము; అప్పుడు = అప్పుడు; అతనిన్ = అతని యొక్క; భార్య = భార్య.

4-836-| పతిదైవతశీలసమంచిత = పతివ్రత {పతిదైవతశీలసమంచిత - పతియే దైవముగ భావించెడి శీలముగలామె, పతివ్రత}; వేణీభూతచికురచీరాంబర - వేణీభూత = జడ అల్లబడిన; చికుర = ముంగురులు కలామె; చీరాంబర = నారచీరలు కలామె; సువ్రతచర్యాక్షామాంగి - సు = చక్కటి; వ్రత = వ్రతములు; చర్యా = చేయుటచే; క్షామ = చిక్కిన; అంగి = దేహముకలామె; విగతదోష - విగత = పోయిన; దోష = దోషములుకలామె; విదర్భరాజకన్యక - విదర్భ = విదర్భ; రాజకన్యక = రాకుమారి; యచటన్ - అచటన్ = అక్కడ.

4-837-| కమలలోచన = స్త్రీ {కమలలోచన - పద్మములవంటి కన్నులుకలామె, స్త్రీ}; నిఖిలభోగములఁదొఱఁగి - నిఖిల = అఖిలమైన; భోగములన్ = సౌఖ్యములనుండి; తొఱగి = తొలగి; మలయకేతనుఁబరమధర్మజ్ఞుఁజేరి - మలయకేతనున్ = మలయకేతనుని; పరమ = ఉన్నతమైన; ధర్మ = ధర్మము; జ్ఞ = జ్ఞానములు కలవాని; చేరి = దగ్గరకుచేరి;

నిరుపమైకపతివ్రతానియమమొప్ప - నిరుపమ = సాటిలేని; ఏక = ఏకాగ్రమైన; పతివ్రతా = పతివ్రతల యొక్క {పతివ్రత - పతిదైవతశీలసమంచిత, పతియే దైవతముగా ధరించెడి శీలము (స్వభావము)తో చక్కనామె}; నియమమున్ = నియమములు; ఒప్పన్ = ఒప్పియుండ; సాధ్వియై - సాధ్వి = సాధుస్వభావము కలామె; ఐ = అయ్యి; భక్తిఁబరిచర్యసలుపుచుండె - భక్తిన్ = భక్తితో; పరిచర్యన్ = సేవలు; సలుపుచుండె = చేయుచుయుండెను.

4-838-| విమలమతి - విమల = స్వచ్ఛమైన; మతిన్ = మనసుతో; నిజేశు - నిజ = తన; ఈశున్ = భర్తకు; సమీపమునన్ = దగ్గరకు; సతి = పతివ్రత; ధూమరహిత - ధూమ = పొగ; రహిత = లేని; పవమానసఖాగ్రమున - పవమానసఖ = అగ్ని {పవమానసఖుడు - పవమాన (వాయుదేవుని) సఖుడు (స్నేహితుడు) , అగ్నిదేవుడు}; అగ్ర = పైభాగమున; వెలుఁగొందు - వెలుగొందు = ప్రకాశించెడిది; కీలవిధమునఁబ్రకాశించుచుచుండెఁదద్దయు - కీల = మంట; విధమునన్ = విధముగ; ప్రకాశించుచుచున్ = కాంతివంతమగుచు; ఉండెన్ = ఉండెను; తద్దయున్ = మిక్కిలి; వేడ్కన్ = వేడుకగా.

4-839-| సతిదన - సతి = పతివ్రత; తన = తన యొక్క; ప్రాణేశ్వరుఁడుపరతుఁడగుట - ప్రాణేశ్వరుడు = భర్త; ఉపరతుడు = మరణించినవాడు; అగుటన్ = అగుటను; మనంబులోనరయకయె - మనంబున్ = మనసు; లోన్ = లో; అరయకయె = తెలియకయె; పూర్వ = ఇదివరకు; స్థితినుపచారక్రియలంచితమతిఁగావింపఁదలఁచి - స్థితిన్ = విధముగనే; ఉపచార = సేవా; క్రియలన్ = కార్యక్రమములను; అంచిత = పూజనీయ; మతిన్ = భావముతో; కావింపన్ = చేయవలెనని; తలచి = అనుకొని; చిరతరభక్తిన్ - చిరతర = అతిమిక్కిలి {చిరము - చిరతరము - చిరతమము}; భక్తిన్ = భక్తితో.

4-840-| అనుపమసుస్థిరనియమాసనుఁడగు - అనుపమ = సాటిలేని; నియమ = నియమముతో; ఆసనుడు = యోగాసనమున ఉన్నవాడు; అగు = అయిన; నిజనాథుడాయఁజని - నిజ = తన; నాథున్ = పతిని; డాయన్ = దగ్గరకు; చని = వెళ్ళి; పూర్వగతిన్ - పూర్వ = ముందటి; గతిన్ = వలెనే; వినమిత = వినయముతో వంగినది; యై - ఐ = అయ్యి; సతి = పతివ్రత; తత్పదవనజములర్చించునపుడు - తత్ = అతని యొక్క; పద = పాదములు అనెడి; వనజములన్ = పద్మములను; అర్చించున్ = పూజించెడి; అప్పుడున్ = సమయములో; వరుపాదములన్ - వరున్ = భర్త; పాదములన్ = పాదములను.

4-841-| వినుమూష్మత - విను = వినుము; ఊష్మతన్ = వేడి; లేకున్ననుగని - లేకున్ననున్ = లేకపోవుటను; కని = చూసి; యూథభ్రష్టహరిణికైవడి - యూథ = గుంపునుండి; భ్రష్ట = చెదిరిపోయిన; హరిణి = ఆడులేడి; కైవడి = వలె; సతి = స్త్రీ; నెమ్మనమున - నెఱి = అత్యధికముగ; మనమునన్ = మనసు; బెగడుచు - బెగడుచున్ = బెదిరిపోతూ; దీనతననయంబును - దీనతన్ = దీనత్వమునందు; అనయంబునున్ = మరలమరల; బంధురహిత - బంధు = బంధువులు; రహిత = (దగ్గర) లేనిది; యై - ఐ = అయ్యి; శోకించెన్ = దుఃఖించెను.

4-842-| అనయమునిట్లు - అనయమున్ = అత్యంతము; ఇట్లు = ఈ విధముగ; శోకవిపులాశ్రుపయఃకణసిక్తమానితస్తనయుగయై - శోక = దుఃఖము; విపుల = విస్తారమైన; అశ్రు = కన్నీటి; కణ = బిందువులు; సిక్త = తడయుటచే; మానిత = పవిత్రమైన; స్తన = కుచ; యుగ = ద్వయముకలామె; ఐ = అయ్యి; వియోగపరితాపమునన్ - వియోగ = భర్తృవియోగ; పరితాపమునన్ = సంతాపమువలన; హృదయంబుగంద - హృదయంబున్ = హృదయమును; కందన్ = కందుతుండగా; శోభనలలితాధరోష్ఠనవపద్మము - శోభన = శుభకరమైన; లలిత = మృదువైన; అధర = కింది; ఓష్ఠ = పెదవి అనెడి; నవ = కొత్త; పద్మము = పద్మము; శోషిల - శోషిలన్ = వడలిపోగా; సుస్వరంబుగా - సు = చక్కటి; స్వరంబుగాన్ = స్వరముతో; వనజదళాక్షి = స్త్రీ {వనజదళాక్షి - వనజము (తామర) దళ (ఆకు) వంటి అక్షి (కన్నులు) కలవారు , స్త్రీ}; యేడ్చెననివారణదద్విపినాంతరంబునన్ - ఏడ్చెన్ = దుఃఖించెను; అనివారణన్ = ఆపుకోలేనంతగా; తత్ = ఆ; విపిన = అరణ్యము; అంతరంబునన్ = లోపల.

4-843-| హా = అయ్యో; నరనాథ = రాజా; హా = అయ్యో; సుమహితాత్మక - సు = మంచి; మహిత = గొప్ప; ఆత్మక = మనసుకలవాడ; హా = అయ్యో; గుణశాలి = సుగుణస్వభావములు కలిగినవాడ; యింకనంభోనిధి - ఇంకన్ = మరి; అంభోనిధి = సముద్రము; మేఖలాకలితభూమి - మేఖల = సరిహద్దులుగా; కలిత = కలిగిన; భూమిన్ = నేలను; యధార్మికరాజచోరపీడానిరతింగృశింపనకటా - అధార్మిక = వేదధర్మవిరుద్ధులైన; రాజ = రాజుల; చోర = దొంగల; పీడన్ = బాధవలన; నిరతిన్ = నిరంతరము; కృశింపన్ = చిక్కిపోగా; అకటా = అయ్యో; తగునయ్య - తగునా = తగినదా; అయ్యా = నాయనా; యుపేక్షచేయ - ఉపేక్షన్ = అలక్ష్యము; చేయన్ = చేయుట; శోభానయశాలి = శుభకరమైన నేర్పరితనము కలవాడ; నీవు - నీవున్ = నీవు; పరిపాలన = చక్కగపాలించుట; చేయుదు = చేసెదవుగాని; లెమ్ము = లే; భూవర = రాజ.

4-844-| అని = అని; విలపించుచున్ = దుఃఖించుతూ; సరసిజాక్షి = స్త్రీ {సరసిజాక్షి - సరసిజము (పద్మముల) వంటి అక్షి (కన్నులుకలవాడు), స్త్రీ}; నిజేశుపదారవిందముల్ - నిజ = తన; ఈశున్ = భర్త; పద = పాదములు అనెడి; అరవిందముల్ = పద్మములు; దననిటలంబునొోఁకఁబరితాపమునంబడిబిట్టు - తన = తన యొక్క; నిటలతలంబున్ = నుదుటి భాగము; సోకన్ = తగులునట్లు; పరితాపమున్ = సంతాపము; పడి = పడి; బిట్టున్ = గట్టిగా; చాల - చాలన్ = గట్టిగా; రోదనమొనరించుచుండగిలి - రోదనమున్ = ఏడ్చుట; ఒనరించుచున్ = చేయుచూ; తగిలి = పూని; దారువులంజితిఁబేర్చి - దారువులన్ = కర్రలతో; చితిన్ = పోగును, చితిని {చితి - శవదహనార్థమైన కట్టెల పోగు }; పేర్చి = పోగుచేసి; యందులోఁబెనుపగు - అందులోన్ = దానిపైన; పెనుపు = పెద్దది; అగు = అయిన; తత్కళేబరముఁబెట్టి - తత్ = అతని యొక్క; కళేబరమున్ = కళేబరము {కళేబరము - ప్రాణరహితమైన దేహము, శవము}; పెట్టి = పెట్టి; శిఖిందరికొల్పి - శిఖిన్ = మంటలను; తరికొల్పి = రగుల్కొలిపి; యిమ్ములన్ - ఇమ్ములన్ = యుక్తముగా.

4-845-| తాననుగమనము - తాన్ = తాను; అనుగమనమున్ = సహగమనము; చేయంబూనుటయునునంతలోనఁ బూర్వసఖుఁడు - చేయన్ = చేయుటకు; పూనుటయున్ = సిద్ధపడుతుండగ; అంత = ఆ సమయము; లోనన్ = లో; పూర్వ = పాతకాలపు; సఖుడు = స్నేహితుడు; విజ్ఞానస్వరూపుఁడమలుఁడునైన - విజ్ఞాన = విశిష్ట జ్ఞానము;

స్వరూపుడున్ = స్వరూపముగాకలవాడు; అమలుడున్ = స్వచ్ఛమైనవాడు; ఐన = అయిన; = ధరాదివిజుఁడొక్కడబలం గనుచున్ - ధరాదివిజుడు = బ్రాహ్మణుడు; ఒక్కడున్ = ఒకడు; అబలన్ = స్త్రీని {అబల - బలము లేనామె, స్త్రీ}; కనుచున్ = చూస్తూ.

4-846-| చనుదెంచి = వచ్చి; యత్తలోదరి - ఆ = ఆ; తలోదరిన్ = స్త్రీని {తలోదరి - తల (సన్నని) ఉదరము కలామె , స్త్రీ}; సునయోక్తులననునయించుచుందగననియెన్ - సు = చక్కటి; నయ = మెత్తటి; ఉక్తులన్ = మాటలతో; అనునయించుచున్ = బుజ్జగించుతూ; తగన్ = తగినట్లు; అనియెన్ = పలికెను; వనితా = స్త్రీ; నీవెవ్వతెవెవ్వనిదాన వితండెవండు - నీవున్ = నీవు; ఎవ్వతెవున్ = ఎవరివి; ఎవ్వనిదానవున్ = ఎవరిదానవు; ఇతండున్ = ఇతడు; ఎవండున్ = ఎవడు; వగచెదవేలా - వగచెదవున్ = దుఃఖించెదవు; ఏలా = ఎందులకు.

4-847-| అని = అని; యడిగి - అడిగి = అడిగి; వెండియుననునిట్లనియెనునీ - వెండియునున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; ఈ = ఈ; సృష్టి - సృష్టిన్ = సృష్టికి; పూర్వమందును - పూర్వము = ముందు; అందున్ = సమయములో; నీవెవ్వనితోడి - నీవున్ = నీవు; ఎవ్వని = ఎవని; తోడన్ = తోటి; సఖ్యసౌఖ్యములనవరతము ననుభవించితట్టి - సఖ్య = స్నేహము యొక్క ; సౌఖ్యముల్ = సౌఖ్యములు; అనవరతమున్ = ఎల్లప్పుడున్; అనుభవించితివి = అనుభవించితివో; అట్టి = అటువంటి; సఖుండన్ = స్నేహితుడను.

4-848-| నన్నెఱుగుదేని - నన్నున్ = నన్ను; ఎఱుగుదు = తెలియుదువు; ఏని = అయినచో; మనమున - మనమునన్ = మనసులో; నన్నెఱుఁగక - నన్నున్ = నన్ను; ఎఱుగకన్ = తెలియకన్; యున్ననైన - ఉన్నన్ = ఉండినట్లు; ఐనన్ = అయినను; నళినదళాక్షీ = స్త్రీ {నళినదళాక్షి - నళినము (పద్మము) దళ (రేకుల) వంటి అక్షి (కన్నులుగలామె) , స్త్రీ}; నన్నుఁ బురాతన - నన్నున్ = నన్ను; పురాతన = పాతకాలపు; సఖుఁగానెన్నంగలదానవైననెఱుఁగవె - సఖున్ = స్నేహితునిగా; ఎన్నంగల = ఎంచగలిగిన; దానవు = దానివి; ఐనన్ = అయినచో; ఎఱుగవె = ఎరుగవా; చెపుమా = చెప్పుము.

4-849-| కావున - కావునన్ = కనుక; నీవును - నీవునున్ = నీవు; నేనునుంబూర్వంబునందు - నేనున్ = నేను; పూర్వంబు = పూర్వము; అందున్ = అందు; మానసనివాసులమైన - మానస = మానససరోవరమున; నివాసులము = ఉండెడివారము; ఐన = అయిన; హంసలమై - హంసలము = హంసలము; ఐ = అయ్యి; యుండి - ఉండి = ఉండి; గృహంబుఁబాసి - గృహంబున్ = గృహమునకు; పాసి = దూరమై; సహస్రవత్సరంబులు - సహస్ర = వెయ్యి ( 100); వత్సరంబులున్ = సంవత్సరములు; సఖులమై - సఖులము = స్నేహితులము; ఐ = అయ్యి; వర్తించునంత - వర్తించున్ = తిరుగుతుండు; అంతన్ = సమయములో; నీవు = నీవు; నన్నుంబాసి - నన్నున్ = నన్ను; పాసి = తొలగి; భౌమభోగరతుండవై - భౌమ = భౌతిక; భోగ = సౌఖ్యములు; రతుండవు = ఆసక్తికలవాడవు; ఐ = అయ్యి; పదంబునిచ్ఛగించుచు - పదంబున్ = పదవిని; ఇచ్ఛగించున్ = కోరుతూ; మహీమండలంబుగలయంగ్రుమ్మరునప్పు డొక్క - మహీమండలంబున్ = భూమండలము; కలయన్ = కలియ; క్రుమ్మరున్ = తిరిగెడి; అప్పుడు = సమయములో;

ఒక్క = ఒక; **కామినీనిర్మితంబుఁబంచారామంబు** - కామినీ = స్త్రీచే; నిర్మితంబున్ = తయారుచేయబడిన; పంచారామంబున్ = ఐదు తోటలు (విషయములు) గలది {పంచారామములు - పంచ (ఐదు) ఆరామములు (ఇంద్రియగోచరమగు విషయములు, తోటలు)}; **నవద్వారసమేతంబునేకపాలకంబుఁద్రికోష్ఠంబు** - నవ = తొమ్మిది; ద్వార = గుమ్మములు, కన్ను మొదలగు రంధ్రములు ; సమేతంబున్ = కలిగినది; ఏక = ఒకే; పాలకంబునున్ = పాలకుడు (మనసు) కలది; త్రి = మూడు (3); కోష్ఠంబునున్ = గాదెలు (లోకములు) కలది ; **షట్కులంబుఁబంచవిపణంబుఁబంచప్రకృతియు** - షట్ = ఆరు (6); కులంబున్ = విభాగములు కలది (జ్ఞానేంద్రియములు మనసు); పంచ = అయిదు (5); విపణంబున్ = దుకాణములు (కర్మేంద్రియములు); **స్త్రీనాయకంబునైన** - స్త్రీ = ఆడమనిషి (బుద్ధి); నాయకంబునున్ = నాయకుడుగాకలది; ఐన = అయిన; **యొక్క** - ఒక్క = ఒక; **పురంబుపొడగంటివి** - పురంబున్ = పురమును (దేహమును); పొడగంటివి = కనుగొంటివి; అది = అది; **యెట్టిదనినంబంచారామంబులనంబంచేంద్రియార్థంబులు** - ఎట్టిది = ఎటువంటిది; అనినన్ = అన్నచో; పంచారామంబుల్ = పంచారామములు; అనన్ = అనగా; పంచేంద్రియార్థంబులున్ = ఐదు ఇంద్రియార్థ విషయములు ; = **నవద్వారంబులన** - నవద్వారంబుల్ = నవద్వారములు; అనన్ = అనగా; **నాసికాదిద్వారంబులేకపాలకంబనంబ్రాణపాలనంబు** - నాసిక = ముక్కు; ఆది = మొదలగు; ద్వారంబుల్ = రంధ్రములు; ఏకపాలకంబున్ = ఏకపాలకము; అనన్ = అనగా; ప్రాణ = ప్రాణముచే; పాలనంబున్ = పాలింపబడునది; **త్రికోష్ఠంబులనందేజోభిన్నంబులు** - త్రికోష్టంబుల్ = త్రికోష్టములు; అనన్ = అనగా; తేజోభిన్నంబులు = తేజస్సులలోని బేధములు {తేజోభిన్నంబులు - భూర్భువస్సువర్లోకములు అనెడి ద్రవ్య శక్తి ప్రజ్ఞా మయలోకములు , వసు రుద్ర ఆదిత్య లోకములు, దేహము ప్రాణము మనస్సు }; **షట్కులంబులననింద్రియసంగ్రహంబు** - షట్కులంబులున్ = షట్కులములు; అనన్ = అనగా; ఇంద్రియసంగ్రహంబున్ = పంచేంద్రియములు మనస్సు {ఇంద్రియ సంగ్రహము - పంచేంద్రియములు (1కళ్ళు 2ముక్కు 3చెవులు 4నాలిక 5చర్మము) మరియు 6మనస్సు}; **విపణంబులనఁగర్మేంద్రియంబులు** - విపణంబులు = విపణములు; అనన్ = అనగా; కర్మేంద్రియములు = కర్మేంద్రియములు {కర్మేంద్రియములు - కాళ్ళు చేతులు నోరు ఉపస్థ గుదము}; **పంచప్రకృతియనంబంచభూతంబులుబ్రకృతి** - పంచప్రకృతి = పంచప్రకృతి; అనన్ = అనగా; పంచభూతంబులున్ = పంచభూతములు {పంచభూతములు - 1పృథ్వి 2వాయు 3జల 4అగ్ని 5గగనములు}; ప్రకృతి = ప్రకృతి; **యను** - అను = అనెడి; కామిని = స్త్రీ; **యన** - అనన్ = అనగా; **బుద్ధి** - బుద్ధి = బుద్ధి; ఇట్టి = ఇటువంటి; **పురంబునంబ్రవిష్టుండైన** - పురంబునన్ = పురములో; ప్రవిష్టుండు = ప్రవేశించినవాడు; ఐన = అయిన; **పురుషుండంగనా** - పురుషుండు = పురుషుడు; అంగనా = స్త్రీ యందు {అంగన - చక్కటి అంగములు (అవయవములు) కలామె, స్త్రీ}; **పరతంత్రుఁడునజ్ఞుండునైన** - పరతంత్రుడు = లగ్నమైనవాడు; అజ్ఞుండు = తెలివిలేనివాడు; ఐన = అయిన; నీవ = నీవే; **యప్పురంబునంగామినీ** - ఆ = ఆ; పురంబునన్ = పురములో; కామినీ = స్త్రీచేత {కామిని - కోరిక కలామె, స్త్రీ}; **సంస్పృష్టుండవై** - సంస్పృష్టుండవు = మిక్కిలి తగులుకొన్నవాడవు; ఐ = అయ్యి; **రమియించుచుఁదత్సంగమంబున** - రమియించుచున్ = భోగించుచున్; తత్ = ఆమెతో; సంగమంబునన్ = కలయిక వలన; **నష్టస్మృతివై** - నష్ట = పోయిన; స్మృతివి = జ్ఞాపకముకలవానివి; ఐ = అయ్యి; **వైదర్భీజనసంభావిత** - వైదర్భీ = విదర్భరాకుమారి అనెడి; జన = దానివిగా; సంభావిత = అనుకొనెడి; **సుఖాభాసంబులగు**

- సుఖ = సుఖములు అనెడి ; అభాసంబులు = అబద్ధములు; అగు = అయిన; **దుఃఖంబులచేనిట్టి** - దుఃఖంబుల్ = దుఃఖముల; చేన్ = చేత; ఇట్టి = ఇటువంటి; **పాపిష్ఠంబైన** - పాపిష్ఠంబు = పాపముతోకూడినది; ఐన = అయిన; **దశంబొందితివి** - దశన్ = దశను; పొందితివి = పొందితివి; **కావున** - కావునన్ = అందుచేత.

4-850-| **నీవు** - నీవున్ = నీవు; **వైదర్భివిగావు** - వైదర్భివి = విదర్భరాకుమారివి; కావు = కావు; **వీరుఁడితండు** - వీరుడు = శూరుడు; ఇతండు = ఇతడు; **వివరింపఁగాఁగాఁడు** - వివరింపగా = తరచిచూడగా; కాడున్ = కాడు; **విభుఁడు** - విభుడు = భర్త; **నీకునొగి** - నీకున్ = నీకు; ఒగిన్ = వరుసగా; మున్ను = పూర్వము; **పురమునునుపరుద్ధుఁజేసిన** - పురమునునున్ = పురములో; అనుపరుద్ధు = ఆపబడినవానినిగా; చేసిన = చేసినట్టి; **యా** - ఆ = ఆ; **పురంజనపతి** - పురంజన = పురంజనుడు అనెడి; పతివి = భర్తవి; **వరయఁగావు** - అరయన్ = తరచిచూసిన; కావు = కావు; **మఱియు** - మఱియున్ = ఇంకను; **నీవన్యసీమంతిని** - నీవున్ = నీవు; అన్య = వేరే; సీమంతిని = స్త్రీవి; **యనియునుజర్చింపఁగాబూర్వజన్మమందుఁబురుషుండవనియును** - అనియునున్ = అని; చర్చింపన్ = విచారించగా; పూర్వ = పాత; జన్మము = జన్మము; అందున్ = లో; పురుషుండవు = పురుషుడవు; అనియునన్ = అని; = **బుద్ధిఁదలంచుట** - బుద్ధిన్ = మనసులో; తలంచుట = భావించుట; **యరయంగనీ** - అరయంగన్ = తరచిచూసిన; ఈ = ఈ; **యుభయమునసత్యమింతయును** - ఉభయమున్ = రెండును; అసత్యమున్ = నిజముకాదు; ఇంతయునున్ = ఇదియంతయు.

4-850.1-| **మామకీనమై** - మామకీనము = నాచేచేయబడినది; ఐ = అయ్యి; **యెసఁగుమాయఁజేసి** - ఎసగు = అతిశయించెడి; మాయన్ = మాయ; చేసి = వలన; **కల్పితమయ్యెఁజర్చింప** - కల్పితమున్ = కల్పింపబడినట్టిది; అయ్యెన్ = అయినది; చర్చింపన్ = తర్కించిచూసిన; మనము = మనము; పూర్వమున = పూర్వకాలమున; హంసలము = హంసలమే; **యని** - అని = అని; పూని = నిశ్చయముగా; **యెఱుఁగఁబలికితిఁదెలియు** - ఎఱుగన్ = తెలియునట్లు; పలికితి = చెప్పితిని; తెలియుము = తెలిసికొనుము; **మనలరూపంబుఁజూడు** - మనల = మన యొక్క ; రూపంబున్ = స్వరూపమును; చూడు = చూడుము.

4-851-| ఏనే = నేనే; **నీవుగాని** - నీవున్ = నీవు; కాని = కాని; **యన్యుండవుగావు** - అన్యుండవు = ఇతరుడవు; కావు = కావు; నీవే = నీవే; **నేఁగాని** - నేన్ = నేను; కాని = కాని; **యన్యుండఁగానిట్లని** - అన్యుండన్ = ఇతరుడను; కాను = కాను; ఇట్లు = ఈ విధముగ; అని = అని; **యెఱుంగుము** - ఎరుంగుము = తెలిసికొనుము; విద్వాంసులు = జ్ఞానులు; మన = మనలను; **యిద్దఱ** - ఇద్దఱన్ = ఇద్దరి; **యందునంతరంబునీక్షింపరు** - అందున్ = మధ్యన; అంతరంబున్ = తేడాను; ఈక్షింపరు = చూడరు; **పురుషుండుదన్నొక్కనినె** - పురుషుండున్ = మానవుడు; తన్నున్ = తనను; ఒక్కనినే = ఒకడినే; **యాదర్శచక్షువులందు** - ఆదర్శచక్షువులు = అద్దములు, ఆదర్శములనెడి కన్నులు ; అందున్ = లో; **భిన్నరూపునింగాఁదలంచు** - భిన్న = విభిన్న; రూపునిన్ = స్వరూపముగా; తలంచున్ = అనుకొనెడి; **చందంబున** - చందంబునన్ = విధముగనే; మన = మనకు; **యిద్దఱికిని** - ఇద్దఱి = ఇద్దరి; కినిన్ = కి; **భేదంబుగలిగినయట్ల** - భేదంబున్ = వేరువేరు అనేడి భావము; కలిగిన = ఉన్నట్టి; అట్ల = విధముగా; **తోఁచునని** - తోచున్ = అనిపించును; అని = అని;

యివ్విధంబుననతండతనిచేత - ఇవ్విధంబునన్ = ఈ విధముగ; అతండున్ = అతడు; అతని = అతని; చేతన్ = చేత; నీవు - నీవున్ = నీవు; పూర్వంబున - పూర్వంబునన్ = మొదటినుండి; మదీయసఖుండవైన - మదీయ = నా యొక్క; సఖుండవు = స్నేహితుడవు; ఐన = అయిన; హంసవని - హంసవు = హంసవే; అని = అని; తెలుపంబడి = తెలియజేయబడి; స్వస్థుండై - స్వస్థుండు = చిత్తశాంతి కలవాడు, నిజస్థితిలో ఉన్నవాడు ; ఐ = అయ్యి; తద్వియోగనష్టంబైన - తత్ = ఆ; వియోగ = వియోగమునందు; నష్టంబున్ = నష్టపోయినది; ఐన = అయిన; జ్ఞానంబుగ్రమ్మఱంబొందె - జ్ఞానంబున్ = జ్ఞానమును; క్రమ్మఱన్ = మరల; పొందెన్ = పొందెను; అని = అని; చెప్పి = చెప్పి; నారదుండు = నారదుడు; ప్రాచీనబర్హింజూచి - ప్రాచీనబర్హిన్ = ప్రాచీనబర్హిని; చూచి = చూసి; యీ - ఈ = ఈ; యధ్యాత్మతత్త్వంబు - అధ్యాత్మ = అధ్యాత్మ; తత్త్వంబున్ = తత్త్వమును; రాజకథామిషంబున - రాజ = రాజు యొక్క; కథా = కథ యనెడి; మిషంబునన్ = వంకతో; నీకునెఱింగించితి - నీకున్ = నీకు; ఎఱింగించితిన్ = తెలిపితిని; అనిన = అనగా.

4-852-| విని = విని; భూమీశుఁడు - భూమీశుండు = రాజు {భూమీశుడు - భూముకి ప్రభువు, రాజు}; నారద = నారదుడు యనెడి; మునికను - ముని = ముని; కిన్ = కి; అను = అనెను; భవదీయవచనములు - భవదీయ = నీ యొక్క ; వచనంబులు = మాటలు; సూరులుదక్కనుగర్మమోహితులమై - సూరులు = జ్ఞానులు; తక్కనున్ = తప్పించి; కర్మ = కర్మములందు; మోహితులము = మోహముచెందెడివారము; ఐ = అయ్యి; = వనరెడు = శోకించెడు; నేమెట్టుదెలియు వారము - నేము = మేము; ఎట్టు = ఏ విధముగా; తెలియు = తెలిసికొనగల; వారము = వాళ్ళమగుదుము; చెపుమా = చెప్పుము.

4-853-| అనిన - అనినన్ = అనగా; యోగీంద్రుండు - యోగి = యోగులలో; ఇంద్రుండు = ఇంద్రుని వంటివాడు; రాజేంద్రునకిట్లనియె - రాజ = రాజులలో; ఇంద్రున్ = ఇంద్రుని వంటివాని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; నరేంద్ర = రాజా {నరేంద్ర - నరులలో ఇంద్రుని వంటి వాడు , రాజు}; యేమి - ఏమి = ఏమి; కతంబుననాత్మచేత - కతంబునన్ = కారణముచేత; ఆత్మ = ఆత్మ; చేతన్ = చేత; యేక - ఏక = ఒకటే (1) {ఏకపాదులు - ఒకటే మూలము కలవి, చెట్లు}; ద్వి = రెండు (2) {ద్విపాదులు - రెండు పాదములు కలవి , మానవులు పక్షులు}; చతుష్పాదంబును - చతుష్ = నాలుగు (4) {చతుష్పాదులు - నాలుగు పాదములు కలవి, జంతువులు మొదలైనవి}; పాదంబునున్ = పాదములు కలవి; బహుపాదంబుననపాదంబునగుచుఁబురంజనుదేహంబు - బహుపాదంబునున్ = అనేకపాదములు కలవి {బహుపాదులు - అనేకపాదములు కలవి, కీటకాదులు}; అపాదంబునున్ = పాదములు లేనివి {అపాదములు - పాదములు లేనివి, పాములు మొదలగునవి }; అగుచున్ = అగుతూ; పురంజను = పురంజనుని; దేహంబున్ = శరీరము; ప్రకటంబొనర్చునా - ప్రకటంబున్ = వెల్లడి; ఒనర్చున్ = చేయునో; ఆ = ఆ; కతంబునబురంజనుండు - కతంబునన్ = కారణముచేత; పురంజనుండు = పురంజనుడు; పురుషుండయ్యె - పురుషుండు = పురుషుడు; అయ్యెన్ = అయ్యెను; అట్టి = అటువంటి; పురుషునకు - పురుషున్ = పురుషుని; కున్ = కి; నామ = పేర్లు; క్రియా = పనులు; గుణంబుల - గుణంబులన్ = గుణములతో; విజ్ఞాతుండుగాకుండుటంజేసి - విజ్ఞాతుండు = తెలియబడువాడు; కాకుండుటన్ =

కాకపోవుట; చేసి = వలన; **యవిజ్ఞాతశబ్దంబునంజెప్పంబడు** - అవిజ్ఞాత = అవిజ్ఞాత (తెలియబడినివాడు); శబ్దంబునన్ = పదముచేత, మాటచేత; చెప్పంబడున్ = చెప్పెదరు; **సఖుండీశ్వరుండు** - సఖుండు = స్నేహితుడు; ఈశ్వరుండు = పరమాత్మ; **పురుషుండు** - పురుషుండున్ = పురుషుడు; **సాకల్యంబునంజేసి** - సాకల్యంబునన్ = స్వప్నకలితము; చేసి = వలన; దేహ = శరీరము; **పరిగ్రహంబు** - పరిగ్రహంబున్ = స్వీకరించుట; **చేయ** - చేయన్ = చేయుటకు; **నిశ్చయించునప్పుడు** - నిశ్చయించున్ = నిర్ణయించుకొను; అప్పుడున్ = అప్పుడు; **నవద్వార** - నవ = తొమ్మిది (9); ద్వార = రంధ్రములు; కలితంబును = కలిగినది; **ద్విహస్తచరణయుక్తంబునునయిన** - ద్వి = రెండు (2); హస్త = చేతులు; చరణ = పాదములు; యుక్తంబునున్ = కలిగినది; అయిన = అయినట్టి; **పురంబేదిగలదది** - పురంబున్ = దేహము; ఏది = ఏదైతే; కలదు = కలదో; అది = అదే; లెస్స = సరియగునది; **యని** - అని = అని; **తలఁచి** - తలచి = భావించి; **యప్పురంబను** - ఆ = ఆ; పురంబున్ = పురము; అను = అనెడి; **దేహంబునందుఁబురుషుండింద్రియంబులంజేసియే** - దేహంబున్ = శరీరము; అందున్ = లో; పురుషుండు = పురుషుడు; ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; చేసియే = వలననే; **బుద్ధినధిష్ఠించి** - బుద్ధిన్ = బుద్ధిని; అధిష్టించి = ఆశ్రయించి; **విషయంబులననుభవించునహంకార** - విషయంబులన్ = ఇంద్రియగోచరములను; అనుభవించున్ = అనుభవించును; అహంకార = నేను యనెడి అభావము; **మమకారంబులకునేబుద్ధి** - మమకారంబుల్ = నాది యనెడి అభావములు; కున్ = కు; ఏ = ఏ; బుద్ధి = బుద్ధి; **తత్త్వంబుగారణంబగునట్టి** - తత్త్వంబున్ = లక్షణము; కారణంబున్ = కారణము; అగున్ = అగునో; అట్టి = అటువంటి; **బుద్ధి** - బుద్ధిన్ = బుద్ధిని; ప్రమదోత్తమ = ఉత్తమస్త్రీ {ప్రమదోత్తమ - ప్ర (మిక్కలి) మద (మదించిన, మత్తుకలిగుండెడి) ఆమె (స్త్రీ) వారిలో ఉత్తమురాలు, ఉత్తమస్త్రీ}; **యనంబడె** - అనంబడె = అనబడినది; **దానికి** - దాని = దాని; కిన్ = కి; సఖులు = స్నేహితులు; **జ్ఞానకర్మకారణంబులైన** - జ్ఞాన = జ్ఞానములకు; కర్మ = కర్మలకు; కారణంబులున్ = కారణములు; ఐన = అయినట్టి; **యింద్రియగుణంబులు** - ఇంద్రియ = ఇంద్రియముల యొక్క; గుణంబులున్ = లక్షణములు; **సఖీజనంబులుదదీయవృత్తులు** - సఖీజనంబులున్ = స్నేహితురాళ్లు; తదీయ = వాని; వృత్తులు = నడవడికలు; **పంచముఖోరగంబనంబంచవృత్తియైన** - పంచ = ఐదు (5); ముఖ = ముఖములు, పడగలుగల; ఉరగంబున్ = పాము; అనన్ = అనగా; పంచ = ఐదు (5); వృత్తి = ప్రవృత్తి; ఐన = అయిన; **ప్రాణంబు** - ప్రాణంబున్ = ప్రాణము {పంచప్రాణములు - 1 ప్రాణము 2 అపానము 3 వ్యానము 4 ఉదానము 5 సమాన వాయువులు}; ఏకాదశ = పదకొండు (11); **మహాభటులన** - మహా = గొప్ప; భటులు = భటులు; అనన్ = అనగా; **బృహద్బలుండునుభయేంద్రియనాయకుండునైన** - బృహత్ = అతిమిక్కిలి; బలుండును = బలము కలవాడును; ఉభయ = రెండు (2) జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు; ఇంద్రియ = ఇంద్రియములకును; నాయకుండును = నియమించువాడు; ఐన = అయిన; **మనంబు** - మనంబున్ = మనస్సు; **నవద్వారసమేతంబైన** - నవ = తొమ్మిది ( 9); ద్వార = రంధ్రములు; సమేతంబున్ = కలిగినది; ఐన = అయిన; **యప్పురంబు** - ఆ = ఆ; పురంబున్ = పురము; **చుట్టివచ్చిన** - చుట్టి = చుట్టును; వచ్చిన = వచ్చిన; **పాంచాలదేశంబులనంబంచవిషయంబులు** - పాంచాలదేశంబులు = పాంచాలదేశములు; అనన్ = అనగా; పంచ = ఐదు (5); విషయంబులున్ = ఇంద్రియార్థములు; **నవద్వారంబులననక్షి** - నవ = తొమ్మిది (9); ద్వారంబులు = గుమ్మములు;

అనన్ = అనగా; అక్షి = కన్నులు; నాసికా = ముక్కు; కర్ణ = చెవులు; ముఖ = నోరు; గుద = మలద్వారము; శిశ్నంబులు = మూత్రద్వారము; **అందునక్షినాసాస్యంబులైదునుంబ్రాగ్ద్వారపురస్కృతంబులు** - అందున్ = వానిలో; అక్షి = కన్నులు; నాస = ముక్కు రంధ్రములు; అస్యంబున్ = నోరు; ఐదునున్ = అయిదు (5); ప్రాక్ = తూర్పు; ద్వార = గుమ్మములు; పురస్కృతంబులు = ముందున్నవి; **దక్షిణోత్తరకర్ణంబులు** - దక్షిణ = కుడి పక్క; ఉత్తర = ఎడమ పక్క; కర్ణంబులున్ = చెవులు; **దక్షిణోత్తరద్వారంబులు** - దక్షిణ = దక్షిణపు దిక్కు; ఉత్తర = ఉత్తరపు దిక్కు; ద్వారంబులున్ = గుమ్మములు; **గుదశిశ్నంబులు** - గుద = మలద్వారము; శిశ్నంబులు = మూత్రద్వారములు; పశ్చిమ = పడమటిదిక్కు; **ద్వారంబులు** - ద్వారంబులున్ = గుమ్మములు; **అందునేకస్థలనిర్మితంబులైన** - అందున్ = వానిలో; ఏక = ఒకే; స్థల = ప్రదేశమున; నిర్మితంబులు = ఏర్పరుపబడినవి; ఐన = అయిన; **ఖద్యోతా** - ఖద్యోత = ఖద్యోతుడు **{ఖద్యోతుడు - ఆకాశమును వెలుగువాడు, సూర్యుడు};** **విర్ముఖులు** - అవిర్ముఖులు = అవిర్ముఖులు **{అవిర్ముఖుడు - స్పష్టమైన ముఖము కలవాడు , చంద్రుడు};** నేత్రంబులు = కన్నులు; **విభ్రాజితంబన** - విభ్రాజితంబున్ = విభ్రాజితము; అనన్ = అనగా; **రూపంబు** - రూపంబున్ = రూపము; **ద్యుమంతుడనం** - ద్యుమంతుడు = ద్యుమంతుడు; అనన్ = అనగా; **చక్షురింద్రియంబు** - చక్షుః = చూసెడి; ఇంద్రియంబున్ = ఇంద్రియము; **నళినీనాళినులన** - నళిని = నళిని; నాళినులు = నాళినులు; అనన్ = అనగా; **నాసికాద్వారంబులు** - నాసికా = ముక్కు; ద్వారంబులు = రంధ్రములు; **సౌరభంబన** - సౌరభంబున్ = సౌరభము; అనన్ = అనగా; **గంధంబు** - గంధంబున్ = వాసన; అవధూత = అవధూత; **యన** - అనన్ = అనగా; **ఘ్రాణేంద్రియంబు** - ఘ్రాణేంద్రియంబున్ = వాసనచూసెడి ఇంద్రియము; ముఖ్య = ముఖ్యము; **యననాస్యంబు** - అనన్ = అనగా; ఆస్యంబున్ = నోరు; **విపణంబన** - విపణంబున్ = విపణము, దుకాణము; అనన్ = అనగా; వాక్కు = వాగింద్రియము; **రసజ్ఞుండన** - రసజ్ఞుండు = రసజ్ఞుడు; అనన్ = అనగా; **రసంబు** - రసంబున్ = రుచి; **ఆపణంబన** - ఆపణంబున్ = ఆపణము, వ్యాపారము; అనన్ = అనగా; **వ్యవహారంబు** - వ్యవహారంబున్ = లోకవ్యవహారము; **బాహూదనంబన** - బాహూదనంబున్ = బాహూదనము; అనన్ = అనగా; **వివిధాన్నంబు** - వివిధ = పలురకములైన; అన్నంబున్ = ఆహారములు; **పితృహువన** - పితృహువు = పితృహువు; అనన్ = అనగా; **దక్షిణకర్ణంబు** - దక్షిణ = కుడి పక్క ; కర్ణంబున్ = చెవి; **దేవహూవననుత్తరకర్ణంబు** - దేవహువు = దేవహువు; అనన్ = అనగా; ఉత్తర = ఎడమ పక్క; కర్ణంబున్ = చెవి; **చండవేగుండనంగాలోపలక్షకంబైన** - చండ = భయంకరమైన; వేగుండు = వేగముకలవాడు; అనన్ = అనగా; కాల = కాలముయొక్క; ఉపలక్షకంబున్ = ఉప లక్షణము యైనది; ఐన = అయిన; **సంవత్సరంబు** - సంవత్సరము = సంవత్సరము; **గంధర్వులన** - గంధర్వులు = గంధర్వులు; అనన్ = అనగా; దివంబులు = పగళ్ళు; **గంధర్వీజనంబులన** - గంధర్వీజనంబులు = గంధర్వస్త్రీలు; అనన్ = అనగా; రాత్రులు = రాత్రుళ్ళు; **పరీవర్తనంబననాయుర్హరణంబు గాలకన్యకయన** - పరీవర్తనంబున్ = పరీవర్తనంబు, మారిపోవుట; అనన్ = అనగా; ఆయుః = ఆయుష్షు; హరణంబున్ = వ్యయమగుట; కాలకన్యక = కాలకన్యక; అనన్ = అనగా; జర = ముసలితనము; **యవనేశ్వరుండన** - యవనేశ్వరుండు = యవనేశ్వరుడు; అనన్ = అనగా; మృత్యువు = మరణదేవత; అతని = అతని యొక్క; **సైనికులననాధివ్యాధులు** - సైనికుల్ = సైనికులు; అనన్ = అనగా; ఆధి = మానసిక; వ్యాదులు = బాధలు; **ప్రజ్వారుండనంబ్రాణిహింస** - ప్రజ్వారుండు =

ప్రజ్వారుండు, మిక్కిలి జ్వరము; అనన్ = అనగా; ప్రాణి = ప్రాణుల; హింస = మరణసమయము; **యందు** - అందున్ = లో; **శీఘ్రువేగంబుగలిగి** - శీఘ్రు = త్వరతగల; వేగంబున్ = వేగము; కలిగి = ఉండి; **శీతోష్ణభేదంబులంద్వివిధంబైన** - శీత = చల్లదనము; ఉష్ణ = వేడి; భేదంబులన్ = తేడాలతో; ద్వి = రెండు (2); విధంబున్ = రకములు; ఐన = అయిన; **జ్వరంబు** - జ్వరంబున్ = జ్వరము; **దక్షిణపాంచాలంబనంబిత్రులోకప్రాపకంబునుబ్రవృత్తిరూపకంబునైన** - దక్షిణపాంచాలంబున్ = దక్షిణపాంచాలము; అనన్ = అనగా; పిత్రులోక = పిత్రులోకమును; ప్రాపకంబున్ = లభింపజేయు; ప్రవృత్తి = కర్మల వర్తించవలసిన; రూపకంబున్ = పద్ధతులు కలవి; ఐన = అయిన; **శాస్త్రంబు** - శాస్త్రంబున్ = శాస్త్రములు; **ఉత్తరపాంచాలంబన** - ఉత్తరపాంచాలంబున్ = ఉత్తరపాంచాలము; అనన్ = అనగా; **దేవలోకప్రాపకంబు** - దేవలోక = దేవలోకమును; ప్రాపకంబున్ = లభింపజేయు; **నివృత్తిసంజ్ఞికంబునయిన** - నివృత్తి = నివృత్తి, వైరాగ్యము; సంజ్ఞికంబున్ = పేరుకలవి; అయిన = ఐన; **శాస్త్రంబు** - శాస్త్రంబున్ = శాస్త్రములు; **శ్రుతధరుండన** - శ్రుతధరుండు = శ్రుతధరుండు; అనన్ = అనగా; **శ్రోత్రంబు** - శ్రోత్రంబున్ = శ్రోత్రేంద్రియము; **ఆసురీనామకంబనంబశ్చాద్ద్వారంబైన** - ఆసురీనామకంబున్ = ఆసురీనామకంబున్, రాక్షససంబంధమైన; అనన్ = అనగా; పశ్చాత్ = పడమటిదిక్కు; ద్వారంబున్ = ద్వారము; ఐన = అయిన; **మేఢ్రంబు** - మేఢ్రంబున్ = పురుషావయవము; **గ్రామకంబన** - గ్రామకంబు = గ్రామకంబు; అనన్ = అనగా; **సురతసుఖంబు** - సురతసుఖంబున్ = సంభోగము; **దుర్మదుండన** - దుర్మదుండు = దుర్మదుండు; అనన్ = అనగా; గుహ్యేంద్రియంబు = రహస్యేంద్రియము; **నిరృతినామకంబైన** - నిరృతి = నిరృతి అనెడి; నామకంబున్ = పేరుకలది; ఐన = అయిన; **పశ్చిమద్వారంబన** - పశ్చిమ = పడమటిదిక్కు; ద్వారంబున్ = ద్వారము; అనన్ = అనగా; గుదంబు = మలద్వారము; **వైశసంబన** - వైశసంబున్ = వైశసము; అనన్ = అనగా; **నరకంబు** - నరకంబున్ = నరకము; **లుబ్ధకుండనంబాయువునంధులన** - లుబ్ధకుండు = లుబ్ధకుండు, పిసినారి; అనన్ = అనగా; పాయువు = మలవిసర్జనము చేయు తావు; అంధులు = అంధులు; అనన్ = అనగా; **హస్తపాదంబులు** - హస్త = చేతులు; పాదంబులున్ = కాళ్ళు; **అంతఃపురంబన** - అంతఃపురంబున్ = అంతఃపురము; అనన్ = అనగా; **హృదయంబు** - హృదయంబున్ = హృదయము; విషూచి = విషూచి, చొచ్చుకుపోవునది; **యన** - అనన్ = అనగా; **మనంబు** - మనంబున్ = మనస్సు; అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-854-| అనఘాత్మ = పుణ్యాత్మ; వినుము = వినుము; **జాయాత్మజులనుగుణాక్తంబగు** - జాయా = భార్య; ఆత్మజుల్ = పుత్రులకు; అనుగుణా = అనుకూలముగా; ఆక్తంబున్ = ప్రవర్తించునది; అగు = అయిన; మఱి = ఇంక; **బుద్ధితత్త్వమర్థి** - బుద్ధి = బుద్ధి యొక్క; తత్త్వము = తత్త్వము; అర్థిన్ = కోరి; **వెలయనేయేగతి** - వెలయన్ = ప్రకటమగునో; ఏయే = ఏయే; గతిన్ = విధముగ; **వికృతి** - వికృతిన్ = మార్పులను; చేయంబడు = చేయబడునో; **చేయంబడు** - ఏయే = ఏయే; తెఱంగులన్ = విధములుగ; ఇంద్రియములున్ = ఇంద్రియములును; ఏయే = ఏయే; తెఱంగులన్ = విధములుగ; ఇంద్రియములున్ = ఇంద్రియములు; **నేయేతెఱంగులనింద్రియములు** - ఏయే = ఏయే; తెఱంగులన్ = విధములుగ; **వికృతినిబొందునావిధమునఁదద్గుణాన్వితుఁడును** - వికృతిన్ = మార్పులను; పొందున్ = పొందునో; ఆ = ఆ; విధమునన్ = విధముగా; తత్ = ఆయా; గుణ = గుణములతో; అన్వితుండునున్ = కూడినవాడు; **వరుసఁదద్వృత్తులకును** - వరుసన్ =

వరుసగా; తత్ = ఆయా; వృత్తులు = వర్తనలు; కునున్ = కు; ఘనుఁడునుపద్రష్టయునుదగునాత్మయుఁదద్వృత్తులను - ఘనుడునున్ = గొప్పవాడు; ఉపద్రష్టయునున్ = గమనించువాడు; తగున్ = అన తగిన; ఆత్మయున్ = ఆత్మ; తత్ = ఆయా; వృత్తులను = వర్తనలను; బలాత్కారముననునుకరింపంగనర్థిఁజేయంగఁబడుటననవరతమాత్మమహిషిని ననుసరించుటయు నెఱుఁగఁగఁజెప్పి - బలాత్కారముననను = బలవంతముగ; అనుకరింపంగన్ = అనుకరించుటలు; అర్థిన్ = కోరి; చేయంగబడుటన్ = చేయబడుటలు; అనవరతమున్ = ఎల్లప్పుడు; ఆత్మ = తనయొక్క; మహిషిన్ = పట్టపురాణిని; అనుసరించుటయున్ = అనుయరించుట; ఎఱుగంగగన్ = తెలియునట్లు; చెప్పి = చెప్పి.

4-854.1-| యిటులనియెను - ఇటులు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; మఱియు - మఱియున్ = ఇంకనూ; జనవరేణ్యునితో - జనవరేణ్యుని = రాజు {జనవరేణ్యుడు - జనులచే గౌరవింపబడువాడు, రాజు}; తోన్ = తో; యోగిసత్తముండు - యోగి = యోగులలో; సత్తముండు = సత్తువగలవాడు.

4-855-| మఱియునరదంబన - మఱియున్ = ఇంకను; అరదంబున్ = రథము; అనన్ = అనగా; దేహంబుదురంగంబులనింద్రియంబులు - దేహంబున్ = శరీరము; తురంగంబులున్ = గుఱ్ఱములు; అనన్ = అనగా; ఇంద్రియంబులున్ = ఇంద్రియములు; ఈషాద్వయంబన - ఈషా = కాడులు; ద్వయంబున్ = రెండు (2); అనన్ = అనగా; సంవత్సరంబునుందత్కృతవయస్సును - సంవత్సరంబున్ = సంవత్సరమును; తత్ = వానితో; కృత = జరుగు; వయస్సునున్ = వయస్సు; చక్రద్వయంబనంబుణ్యపాపకర్మద్వయంబు - చక్ర = చక్రములు; ద్వయంబున్ = రెండు (2); అనన్ = అనగా; పుణ్య = పుణ్యవంతమైన; పాప = పాపపు; కర్మ = కర్మముల; ద్వయంబున్ = రెండు (2); వేణుత్రయంబన - వేణు = వేణు, వెదురు కర్రలు; త్రయంబున్ = మూడు; అనన్ = అనగా; గుణత్రయంబు - గుణత్రయంబున్ = త్రిగుణములు {గుణత్రయము - సత్వరస్తమోగుణములు మూడు}; పంచబంధనంబనంబంచప్రాణంబులు - పంచ = ఐదు (5); బంధనంబు = కట్లు; అనన్ = అనగా; పంచ = ఐదు (5); ప్రాణంబులున్ = ప్రాణములు {పంచప్రాణములు - 1 ప్రాణము 2 అపానము 3 వ్యానము 4 ఉదానము 5 సాన వాయువులు}; రశ్మియన - రశ్మి = పగ్గము; అనన్ = అనగా; మనంబు - మనంబున్ = మనసు; సారథియన - సారథి = సారథి; అనన్ = అనగా; బుద్ధి = బుద్ధి; రథికోపవేశస్థానంబన - రథిక = రథమునెక్కినవాడు; ఉపవేశ = కూర్చుండు; స్థానంబున్ = స్థానము; అనన్ = అనగా; హృదయంబు - హృదయంబున్ = హృదయము; కూబరంబులన - కూబరంబుల్ = కూబరము, నొగలు, సారథి ఉండు స్థానము ; అనన్ = అనగా; శోకమోహంబులు - శోక = దుఃఖము; మోహంబులున్ = మోహముచెందుటలు; పంచప్రహరణంబులనంబంచేంద్రియార్థ ప్రక్షేపంబు - పంచ = ఐదు ( 5); ప్రహరణంబులు = ప్రహరణములు, గంటలు; అనన్ = అనగా; పంచ = ఐదు ( 5); ఇంద్రియార్థ = విషయముల; ప్రక్షేపము = ప్రయోగించుట; పంచవిక్రమంబనంగర్మేంద్రియంబులు - పంచ = ఐదు ( 5); విక్రమంబున్ = విక్రమములు, శౌర్యములు; పంచ = ఐదు ( 5); కర్మేంద్రియంబులున్ = కర్మేంద్రియములు; సప్తవరూధంబులన - సప్త = ఏడు (7); వరూధంబులు = కవచములు; అనన్ = అనగా; ధాతువులు = సప్తధాతువులు; హైమోపస్కరంబన - హైమ = బంగారపు; ఉపస్కరంబున్ = అలంకారములు; అనన్ = అనగా; రజోగుణంబు -

రజోగుణంబున్ = రజోగుణము; **అక్షయతూణీరంబననంతవాసనాహంకారోపాధి** - అక్షయతూణీరంబున్ = అక్షయతూణీరము; అనన్ = అనగా; అనంత = అంతులేని; వాసనా = పూర్వజన్మవాసనలు, సంస్కారములకు; అహంకార = అహంకారము అనెడి; ఉపాధి = ఆధారమైనది; **ఏకాదశచమూపతియననేకాదశేంద్రియంబైన** - ఏకాదశ = పదకొండు (11); చమూ = సైన్యమునకు; పతి = అధిపతి; అనన్ = అనగా; ఏకాదశ = పదకొండు (11); ఇంద్రియంబున్ = ఇంద్రియములు {ఏకాదశేంద్రియములు - మనసు పంచజ్ఞానేంద్రియములు పంచకర్మేంద్రియములు}; ఐన = అయిన; **మనంబు** - మనంబున్ = మనసు; **ఆసురీవృత్తియనం** - ఆసురీవృత్తి = రాక్షసవర్తన; అనన్ = అనగా; **బాహ్యవిక్రమంబు** - బాహ్య = బయటి ప్రపంచము లోనికి; విక్రమంబున్ = విజృంభించుట; **పంచేంద్రియంబులచేత** - పంచేంద్రియంబుల్ = పంచేంద్రియముల; చేతన్ = చేత; **మృగయావినోదంబు** - మృగయా = వేట; వినోదంబున్ = క్రీడ; **చందంబున** - చందంబునన్ = వలె; **హింసాదులంజేసి** - హింస = హింసించుట; ఆదులన్ = మొదలగువాని; చేసి = వలన; **విషయంబులననుభవించుటయ** - విషయంబులన్ = ఇంద్రియగోచరంబులను; అనుభవించుటయ = అనుభవించుటే; **మృగయాచరణంబు** - మృగయాచరణంబున్ = వేటాడుట; **ఈవిధంబుననుండ** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; ఉండన్ = ఉండగా; జీవుండు = జీవుడు; **దేహంబున** - దేహంబునన్ = శరీరమునందు; **స్వప్నసుషుప్తిజాగ్రదవస్థల** - స్వప్న = స్వప్నావస్థ; సుషుప్తి = సుషుప్తి అవస్థ; జాగ్రదావస్థల్ = జాగ్రదావస్థల; **యందునాధ్యాత్మికాధిదైవికాధిభౌతికంబులైన** - అందున్ = అందు; ఆధ్యాత్మిక = ఆధ్యాత్మికము; ఆధిదైవిక = ఆధిదైవికము; ఆధిభౌతికంబులు = ఆధిభౌతికములు; ఐన = అయిన; **బహువిధదుఃఖంబులంజేసి** - బహు = అనేక; విధ = రకముల; దుఃఖంబులన్ = దుఃఖములు; చేసి = వలన; **క్లేశంబులననుభవించుచునజ్ఞానావృతుండయి** - క్లేశంబులన్ = చింతలను, తిప్పలను; అనుభవించుచున్ = అనుభవించుతూ; అజ్ఞాన = అజ్ఞానముచేత; ఆవృతుండు = కప్పబడినవాడు; అయి = అయ్యి; **వర్షశతంబు** - వర్ష = సంవత్సరములు; శతంబున్ = నూటిని; **నిర్గుణుండయ్యునుప్రాణేంద్రియమనోధర్మంబులం దనయందునధ్యవసించి** - నిర్గుణుండున్ = గుణరహితుండున్; అయ్యున్ = అయినప్పటికిని; ప్రాణ = ప్రాణములు; ఇంద్రియ = ఇంద్రియములు; మనః = మనస్సు; ధర్మంబులన్ = ధర్మముల; అందున్ = అందు; అధ్యవసించి = నివసించి; = **కామలవంబుల** - కామ = కోరికలు; లవంబున్ = చిన్నచిన్నవాటిని; **ధ్యానంబు** - ధ్యానంబున్ = ధ్యానము; **చేయుచునహంకారమమకారసహితంబుగాఁగర్మాచరణంబు** - చేయుచున్ = చేయుచూ; అహంకార = నేననెడివృత్తి; మమకార = నాదియనెడివృత్తి; సహితంబుగాన్ = కూడినదిగా; కర్మ = కర్మములను; ఆచరణంబున్ = చేయుట; **చేయుచుండు** - చేయుచున్ = చేయుచూ; ఉండు = ఉండును.

4-856-| **పురుషుఁడు** - పురుషుడు = జీవుడు; **నిజప్రకాశతఁబరగియునలఘుఁడుఁబరుండు** - నిజ = స్వయం; ప్రకాశతన్ = ప్రకాశతయందు; పరగియున్ = ప్రసిద్ధుడయ్యును; అలఘుడు = గొప్పవాడు; పరుండు = ప్రకృతికి పరమైనవాడు; భగవంతుండున్ = ఐశ్వర్యవంతుండును; **గురుఁడునునగునయ్యాత్మనుబరువడినెఱుఁగంగలేక** - గురుడును = గొప్పవాడు; అగు = అయిన; ఆ = ఆ; ఆత్మనున్ = పరమాత్మను; పరువడిన్ = శీఘ్రమే; ఎఱుగంగన్ = తెలియ; లేక = లేకుండగ; **ప్రకృతిగుణములన్** - ప్రకృతి = ప్రకృతి యొక్క; గుణములన్ = గుణములను.

4-857-| **వినుమెపుడుదగులునప్పుడ** - వినుము = వినుము; ఎపుడున్ = ఎప్పుడున్; తగులున్ = ఆసక్తి కలవాడగు; అప్పుడు = అప్పుడు; **యొనరంగ** - ఒనరంగన్ = పొసగునట్లుగా; **గుణాభిమానియునుగర్మవశుండనఁదగునా** - గుణా = గుణములయందు; అభిమానియున్ = అభిమానముకలవాడు; కర్మ = కర్మమములకు; వశుండును = లొంగినవాడును; అనన్ = అనుటకు; తగు = తగును; ఆ = ఆ; **పురుషుఁడుదా** - పురుషుడు = పురుషుడు; తాన్ = తను; **ఘనమగు** - ఘనము = గొప్పది; అగు = అయిన; **త్రైగుణ్యకర్మ** - త్రైగుణ్య = త్రిగుణాత్మకమైన; కర్మ = కర్మములు; **కలితుండగుచున్** - కలితుండున్ = కలిగినవాడు; అగుచున్ = అగుచూ.

4-858-| **ధృతినొప్పుచున్న** - ధృతిన్ = ధారణతో; ఒప్పుచున్న = ఒప్పియున్నట్టి; **సాత్వికకర్మముననుబ్రకాశభూయిష్ఠ లోకముల** - సాత్విక = సత్త్వగుణముకల; కర్మముననున్ = కర్మములవలన; ప్రకాశ = ప్రభలు; భూయిష్ఠ = మిక్కుటమైన; లోకములన్ = లోకములను; భూరి = అత్యధికమైన; రాజస = రజోగుణముతో; ప్రకట = వ్యక్తమగు; **కర్మమున** - కర్మమునన్ = కర్మలలో; **దుఃఖోదర్క** - దుఃఖ = దుఃఖము కలుగుటకు; ఉదర్క = అనుకూలమైన; **లోలక్రియాయాసలోకములనుగైకొని** - లోల = చంచలములైన; క్రియా = పనులవలన; ఆయాస = కష్టపడునట్టి; లోకములనున్ = లోకములను; కైకొని = పూని; తామస = తమోగుణముకల; **కర్మంబుననుదమశ్శోకమోహోత్కట** - కర్మంబునన్ = కర్మములలో; తమః = అజ్ఞానము, చీకటి; శోక = దుఃఖము కలుగుట; మోహ = మోహములోపడుట; ఉత్కట = మోసపూరిత; **లోకములనుబొందుచుఁబుంస్త్రీనపుంసక** - లోకములనున్ = లోకములను; పొందుచున్ = పొందుతూ; పుం = పురుష; స్త్రీ = స్త్రీ; నపుంసక = నపుంసకములైన; **మూర్తుల** - మూర్తులన్ = రూపములను; దేవ = దేవతా, దైవత్వ; **తిర్యఙ్మర్త్య** - తిర్యక్ = జంతు, తిరుగట; మర్త్య = మానవ, మరణము యనెడి; **భావములనుగలుగుఁగర్మానుగుణములుగాఁగ** - భావములను = జన్మములను, భావములను; కలుగున్ = పొందును; కర్మా = కర్మములకు; అనుగుణములు = అనకూలములు; కాగన్ = అగునట్లు.

4-858.1-| **జగతిఁబుట్టి** - జగతిన్ = ప్రపంచములో; పుట్టి = జన్మంచి; **చచ్చుచుఁగ్రమ్మఱఁబుట్టుచిట్లుదివిరి** - చచ్చుచున్ = చనిపోతూ; క్రమ్మఱన్ = మరల; పుట్టుచున్ = పుడతూ; ఇట్లు = ఈ విధముగా; తివిరి = యత్నిస్తూ; **కామాశయుండైనదేహి** - కామా = కామములయందు; ఆశయుండు = మనసుకలవాడు; ఐన = అయిన; దేహి = జీవుడు {దేహి - దేహమును ధరించెడివాడు, జీవుడు}; **యెప్డునున్నతానతపదములనొందుచుండు** - ఎప్డు = ఎల్లప్పుడును; ఉన్నత = ఉత్తమమైన, అభివృద్ధిగల; నత = స్తుతింపదగిన; పదములన్ = స్థితులను; ఒందుచుండున్ = పొందుచుండును; =

4-859-| అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-860-| ఎనయన్ = మిక్కిలిగా; **క్షుత్పరిపీడఁగుంది** - క్షుత్ = ఆకలిచే; పరిపీడన్ = బాధయందు; కుంది = దుఃఖపడి; **శునకంబింటిటింకింబోవఁబూనినఁదద్దైవికమైన** - శునకంబున్ = కుక్క; ఇంటింటికిని = ప్రతి ఇంటికి; పోవన్ = వెళ్ళగా; పూనిన = దొరకిన; తత్ = తత్కాలపు; దైవికము = యాదృచ్ఛికతను, దేవనిర్ణయానుసారము; ఐన = అయిన;

దండహతిఁగానీకాక - దండహతిన్ = కర్రదెబ్బలు; కానీ = కానీ; కాక = కాకపోతే; చౌర్యాన్నమైననుగానీ - చౌర్య = దొంగతనము చేయబడిన; అన్నము = ఆహారము; ఐననున్ = అయిన; కానీ = కానీ; తగఁబొందు - తగన్ = అవశ్యము; పొందున్ = పొందెడి; చందముననెన్నన్ - చందమునన్ = విధముగా; ఎన్నన్ = ఎంచిచూసిన; దైవయోగంబు - దైవ = దేవుని యొక్క ; యోగంబున్ = కలసివచ్చుట; పెంపుననీ - పెంపునన్ = అతిశయించుట వలన ; ఈ = ఈ; జీవుఁడుదాఁబ్రియాప్రియములంబొందుంద్రిలోకంబులన్ - జీవుడు = పురుషుడు; తాన్ = తాను; ప్రియా = ఇష్టమైనవి; అప్రియములన్ = అయిష్టమైనవి; పొందున్ = పొందును; త్రిలోకంబునన్ = ముల్లోకములలోను {ముల్లోకములు - 1భూలోకము 2భువర్లోకము 3సువర్లోకము}.

4-861-| గొనకొని = పూని; యిట్టి - ఇట్టి = ఇటివంటి; దుఃఖములకుంబ్రతికారము - దుఃఖముల్ = దుఃఖముల; కున్ = కి; ప్రతీకారము = విరుగుడు; మానవేంద్ర = రాజా {మానవేంద్రుడు - మానవులకు ప్రభువు , రాజు}; కల్గిన - కల్గినన్ = ఉన్నప్పటికిని; విను = వినుము; తత్ప్రతిక్రియ - తత్ = ఆ; ప్రతిక్రియ = విరుగుడు; యకించనవృత్తి - అకించన = దరిద్రుని; వృత్తిన్ = విధముగానున్న; జనుండు = వాడు; మస్తకంబుననిడు - మస్తకంబున్ = తలపైని; ఇడు = పెట్టుకొన్న; మోపు = బరువును; మూఁపుననుబూనినఁదద్భరదుఃఖమాత్మఁబాయనిగతి - మూపునన్ = భుజముపైకి; పూనినన్ = ధరించినను; తత్ = ఆ; భర = బరువు వలని; దుఃఖమున్ = బాధ; ఆత్మన్ = తనను; పాయని = విడువని; గతిన్ = వలె; జీవుఁడుంద్రివిధమై - జీవుడు = జీవుడు; త్రివిధము = మూడు (3) రకములు {త్రివిధదుఃఖములు - 1ఆదిభౌతికము 2అధ్యాత్మికము 3అధిదైవికము}; ఐ = అయ్యి; తగు = ఒప్పు; దుఃఖముఁబాయఁడెన్నడున్ - దుఃఖము = దుఃఖము; పాయదు = తొలగదు; ఎన్నడున్ = ఎప్పటికిని.

4-862-| ఘనదుఃఖ - ఘన = అత్యధికమైన; దుఃఖ = దుఃఖమునకు; హేతుకర్మంబునుదత్ప్రతికారకర్మమునునివి - హేతు = కారణమైన; కర్మంబునున్ = కర్మము; తత్ = దానికి; ప్రతీకార = విరుగుడు; కర్మమునున్ = కర్మము; ఇవి = ఈకర్మములు; మాయా = మయవలన; జననములగుటనుబురుషుఁడుగనుఁగలలోఁదోఁచినట్టి - జననములున్ = పుట్టినవి; అగుటను = అగుటచేత; పురుషుడు = పురుషుడు; కనున్ = కన్నట్టి; కల = స్వప్నము; లోన్ = లో; తోచిన = అనిపించిన; అట్టి = అటువంటి; కల = స్వప్నము; చందమునన్ = వలె.

4-863-| సవాసనోచ్ఛేదకంబుగాదని - సవాసనన్ = వాసనలోకలిపి, సహ వాసమువలన ; ఉచ్ఛేదకంబు = నాశముచేయునవి; కాదు = కాదు; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

4-864-| నరనాథ = రాజా {నరనాథుడు - నరుల (మానవుల)కు నాథుడు , రాజు}; వినుము = వినుము; స్వప్నంబు - స్వప్నంబున్ = కల; చందంబుననజ్ఞానవిలసితంబగుటఁజేసి - చందంబునన్ = వలె; అజ్ఞాన = అజ్ఞానముతో; విలసితంబున్ = విలసిల్లునది; అగుటన్ = అగుట; చేసి = వలన; = తివిరి = పూని; మిథ్యాభూతదేహాదికమునకునరయ -

మిథ్యాభూత = మిథ్యయైనట్టి; దేహ = శరీరము; ఆదికమున్ = మొదలగువాని; కున్ = కి; అరయన్ = తరచిచూసిన; **నివర్తనాయాసమేటికని** - నివర్తన = మానిపించెడి; ఆయాసము = శ్రమ; ఏటికి = దేనికి; అని = అని; **యంటివేనియునర్థంబు** - అంటివేనియున్ = అనినచో; అర్థంబున్ = ప్రయోజనము; **లేకున్ననర్థి** - లేకున్నన్ = లేనిచో; అర్థిన్ = కోరి; **సోపాధికంబైన** - స ఉపాధికంబున్ = ధారణములుతో కూడినది; ఐన = అయిన; **మనము** - మనమున్ = మనసు; **వాంఛతో** - వాంఛ = కోరిక; తోన్ = తోటి; **స్వప్నము** - స్వప్నమున్ = కలలో; **వర్తింపఁబురుషునిఁబూని** - వర్తింపన్ = ప్రవర్తిల్లిన; పురుషునిన్ = పురుషుని; పూని = యత్నముతో; **జాగ్రద్బోధచేనుపాధి** - జాగ్రత్ = మెలకువలోని; ఉద్బోధ = తెలియగలుగట; చేన్ = అందును; ఉపాధిన్ = ధారణమును.

4-864.1-| **చెడక** - చెడకన్ = చెరపివేయక; స్వాప్నిక = కలలోని; **సంసృతి** - సంసృతిన్ = ప్రవృత్తిని; **విడువనట్లు** - విడువన్ = వదలని; అట్లు = విధముగా; **తత్త్వవిజ్ఞానముననవిద్యానివృత్తి** - తత్త్వ = తత్త్వము, యదార్థస్థితిని; విజ్ఞానమున్ = విజ్ఞానమున, తెలియుటవలన; అవిద్యా = అజ్ఞానమును; నివృత్తిన్ = పోగొట్టుకొనుటద్వారా; దార = క్రమముగా; **దేహాదినివృత్తిదగులకున్నఁదివుట** - దేహ = శరీరము; ఆదిన్ = మొదలగువానిని; నివృత్తిన్ = తొలగుట; తగులకున్నన్ = స్పృశింపకపోయినను; తివుటన్ = కోరికతో; **సంసృతి** - సంసృతిన్ = సంసారము; **దానివర్తింపకుండు** - దానిన్ = దానిలో; వర్తింపకుండు = ప్రవర్తిల్లదు.

4-865-| **ఘనపురుషార్థభూతమనఁగాఁదగునాత్మకునే** - ఘన = పరమ; పురుష = పురుష; అర్థభూతము = ప్రయోజనమైనట్టిది; అనగాన్ = అనుటకు; తగున్ = తగిన; ఆత్మ = ఆత్మ; కున్ = కు; ఏ = ఏ; **నిమిత్తమై** - నిమిత్తమున్ = కారణముగా; ఐన్ = అయితే; **యొనరననర్థహేతువననూల్కొను** - ఒనరన్ = సమకూరు; అనర్థ = కీడునకు; హేతువు = కారణము; అనన్ = అనగా; నూల్కొని = పూనుకొని; **సంసృతి** - సంసృతిన్ = సంసారము; **సంభవించునట్లనయముఁదన్నిమిత్తపరిహారకమర్థి** - సంభవించున్ = కలుగునో; అట్లు = ఆ విధముగ; అనయమున్ = ఎల్లప్పుడు; తత్ = దాని; నిమిత్త = కారణమును; పరిహారకము = తొలగించునది; అర్థిన్ = అవశ్యము; **జగద్గురుండునాఁదనరిన** - జగత్ = భువనమునకు; గురుండున్ = గురువు; నాన్ = అనగా; తనరిన = విస్తరించిన; **వాసుదేవపదతామరసస్ఫుటభక్తి** - వాసుదేవ = విష్ణుమూర్తి యొక్క; పద = పాదములు అనెడి; తామరసన్ = పద్మములయెడ; స్ఫుట = వికసించిన; భక్తి = భక్తియే; **యారయన్** - ఆరయన్ = చరచిచూసినచో.

4-866-| **పూనినతద్భక్తి** - పూనిన = ధరించిన; తత్ = ఆ; భక్తిన్ = భక్తి; సమీచీన = ఉచితమగు; **గతిందెలియననఘ** - గతిన్ = విధముగా; తెలియన్ = తెలిసికొన్నచో; అనఘ = పుణ్యుడా; **చిరవైరాగ్య** - చిర = మిక్కిలి; వైరాగ్య = వైరాగ్యము; **జ్ఞానజనకమగుభక్తినిధానము** - జ్ఞాన = జ్ఞానములను; జనకము = కలిగించునది; అగు = అయిన; భక్తిని = భక్తి యొక్క; నిధానమున్ = స్థానము; **గోవిందవరకథాశ్రయము** - గోవింద = విష్ణుమూర్తి యొక్క; వర = ఉత్తమమైన; కథా = కథలను; ఆశ్రయమున్ = ఆశ్రయించి యుండునది; **యగున్** - అగున్ = అగును.

4-867-| **కావుననది** - కావునన్ = అందుచేత; అది = అది, ఆభక్తి; **తత్కథాకర్ణనగాననిరతుండు** - తత్ = ఆ; కథా = కథలను; ఆకర్ణన = వినుట; గాన = పాడుటలందు; నిరతుండు = మిక్కిలి ఆసక్తికలవాడు; **విశ్వాససంయుక్తుండునైన** - విశ్వాస = నమ్మికతో; సంయుక్తుడు = చక్కగాకూడినవాడు; ఐన = అయిన; **వానికి** - వాడు = వాడు; కిన్ = కి; **సంభవించు** - సంభవించున్ = కలుగును; **మఱియును** - మఱియున్ = ఇంకను.

4-868-| **ధర** - ధరన్ = భూమిపైన; **సాధులు** - సాధులున్ = సాధనచేయువారు; **విమలాంతఃకరణులు** - విమల = స్వచ్ఛమైన; అంతఃకరణులు = మనసులుకలవారు; **భగవద్గుణానుకథనశ్రవణ** - భగవత్ = భగవంతుని; గుణ = గుణములను; అనుకథన = చెప్పుకొనుట; శ్రవణ = వినుటలవలన; **స్ఫురితస్వాంతులునసఘులు** - స్ఫురిత = కలిగెడి; స్వాంతులు = స్వాంతన చెందినవారు; అనఘులు = పుణ్యులు; **వరధిషణులునైన** - వర = శ్రేష్ఠమైన; ధిషణులున్ = ధీశక్తి(బుద్ధిబలము)కలవారు; ఐన = అయిన; **భాగవతజనుల** - భాగవత = భాగవతానుయాయులైన; జనుల = వారియొక్క; సభన్ = సమావేశమున.

4-869-| **సరసోదారమహాత్మ** - సరస = రసపూరితములు; ఉదార = ఉదారమైనట్టి; మహాత్మ = మహాత్ములచే; **ముఖరితములగు** - ముఖరితములు = పలుకబడినవి; అగు = అయిన; మధువిరోధి = విష్ణుమూర్తి యొక్క {మధువిరోధి - మధుడు అనెడి రాక్షసుని శత్రువు, హరి}; కమనీయ = కోరదగిన; **గుణోత్కర** - గుణ = గుణముల; ఉత్కర = సమూహము యొక్క; **సురుచిర** - సు = చక్కని; రుచిర = కాంతివంతమైన; **చరితామృత** - చరిత = వృత్తాంతములు యనెడి; అమృత = అమృతముతో; పరిపూరిత = నింపబడిన; **వాహినులనుబరమప్రీతిన్** - వాహినులనున్ = ప్రవాహములను; పరమ = మిక్కిలి; ప్రీతిన్ = ప్రీతితో.

4-870-| **మనమలరఁగ** - మనమున్ = మనసు; అలరగన్ = సంతోషించగా; **శ్రోత్రాంజలులనుబానము** - శ్రోత్రా = చెవులు యనెడి; అంజలులనున్ = దోసిళ్ళతో; పానమున్ = తాగుట; చేయు = చేసెడి; **పుణ్యులకు** - పుణ్యుల = పుణ్యుల; కున్ = కు; **క్షుత్తృష్ణ** - క్షుత్ = ఆకలి; తృష్ణ = దప్పులు; **ఘనభయశోకవిమోహములనయంబునునోఁకకుండనవనీనాథా** - ఘన = గొప్ప; భయ = భయము; శోక = దుఃఖములు; విమోహముల్ = మిక్కిలి మోహములు; అనయంబున్ = ఎల్లప్పుడును; నోకకుండున్ = తగలకుండును; అవనీనాథ = రాజా; =

4-871-| **కావుననిట్టి** - కావునన్ = అందుచేత; ఇట్టి = ఇటువంటి; **భాగవతసహవాసంబు** - భాగవత = భాగవతులతోడి; సహవాసము = సాంగత్యము; **లేక** - లేకన్ = లేకుండగనే; **తనంతన** - తనంతనన్ = తనంతటతనే; **భగవద్భాగవత** - భగవత్ = భగవంతుని; భాగవత = భాగవతుల; **గుణాభివర్ణనకథానుచింతనాదులయందుంబ్రవర్తించిననాలస్యాది** - గుణ = గుణముల; అభివర్ణన = కీర్తించుట; కథా = కథలను; అనుచింతన = సంస్మరించుట; ఆదుల్ = మొదలగువాని; అందున్ = అందు; ప్రవర్తించినన్ = మెలగినను; ఆలస్య = ఆలస్యము; ఆది = మొదలైన; **దోషంబులొంది** - దోషంబుల్ = దోషములు; ఒంది = పొంది; **యీ** - ఈ = ఈ; **జీవలోకంబు** - జీవ = మానవ; లోకంబున్ = లోకమున; **సహజక్షుధాదికంబున**

నుపద్రుతంబై - సహజ = సహజసిద్ధమైన; క్షుత్ = ఆకలి; ఆదికంబునన్ = మొదలగువానిచే; ఉపద్రుతంబున్ = పీడింపబడినది; ఐ = అయ్యి; సర్వేశ్వరకథామృతవాహిని - సర్వేశ్వర = భగవంతుని; కథా = కథలు యనెడి; అమృత = అమృతపు; వాహిని = ప్రవాహము; యందు - అందున్ = అందు; రతింజేయదిది - రతిన్ = ప్రీతిని; చేయదు = కలుగజేయదు; ఇది = ఇది; నిశ్చితంబని - నిశ్చితంబున్ = నిశ్చయము; అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకనూ; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

4-872-| పద్మసంభవుఁడును - పద్మసంభవుడును = బ్రహ్మదేవుడు; భవుఁడును - భవుడును = శివుడును; మనుకుల - మను = మనువు యొక్క; కుల = వంశస్థుల; సమితి - సమితిన్ = సమూహము; దక్షాది - దక్ష = దక్షుడు; ఆది = మొదలైన; ప్రజాపతులును = ప్రజాపతులును {ప్రజాపతులు - ప్రజా (సంతానాభివృద్ధిచేసెడి) పతులు (ప్రభువులు)}; నైష్ఠికులైన - నైష్ఠికులున్ = నిష్ఠాపరులు; ఐన = అయిన; సనకముఖ్యమునులుఁబులస్త్యుండు - సనక = సనకుడు; ముఖ్య = మొదలగు; మునులున్ = మునులు; పులస్త్యుండు = పులస్త్యుడు; భృగువుఁబులహుఁడుఁగ్రతువునత్రి - భృగువు = భృగువు; పులహుడు = పులహుడు; క్రతువు = క్రతువు; అత్రి = అత్రి; మరీచియునంగిరసుండునరుంధతీవిభుఁడును - మరీచియున్ = మరీచి; అంగిరసుండున్ = అంగిరసుడు; అరుంధతీవిభుడునున్ = వసిష్ఠుడు; రూఢిమెఱయ - రూఢిన్ = నిశ్చయముగా; మెఱయన్ = ప్రకాశించెడి; బహుపుణ్యులే - బహు = మిక్కిలి; పుణ్యులే = పుణ్యవంతులే; కడపలగాఁగ - కడపలన్ = చివరికి; కాగన్ = అయిన; బ్రహ్మవాదులనందఱు - బ్రహ్మవాదుల్ = బ్రహ్మవాదులే; అందఱున్ = అందరును; వాక్కులకునుసెనయనీశ్వరులై - వాక్కులకున్ = చెప్పవలెనంటే; ఎనయన్ = ఎంచిచూసిన; ఈశ్వరులు = దైవసమానులు; ఐ = అయ్యి.

4-872.1-| యుండియును - ఉండియునున్ = ఉన్నప్పటికిని; సమగ్ర = సంపూర్ణమైన; మతిఁదపోయోగవిద్యాసమాధి - మతిన్ = విధముగ; తపః = తపస్సు; యోగవిద్యా = యోగవిద్యా; సమాధిన్ = సమాధులలో; వరవిచారులై - వర = శ్రేష్ఠమైన; విచారులు = జ్ఞానులు; ఐ = అయ్యి; యుండియును - ఉండియునున్ = ఉన్నప్పటికిని; సర్వసాక్షి - సర్వ = అఖిలమునకు; సాక్షి = సాక్షీభూతమైనవాడు; యైన - ఐన = అయిన; యీశ్వరుని - ఈశ్వరుని = భగవంతుని; వెదకియుఁగానరిద్ధచరిత - వెదకియున్ = వెతికినప్పటికిని; కానరు = చూడలేరు; ఇద్ధచరిత = ప్రసిద్ధమైననడవడికగలవాడా.

4-873-| అది = అది; యెట్లంటేని - ఎట్లు = ఏ విధముగ; అంటేని = అనినచో.

4-874-| ఘనవిస్తారమపారమద్వయమనంగానొప్పు - ఘన = అత్యధికముగా; విస్తారమున్ = పెద్దది; అపారము = అంతులేనిది; అద్వయము = సాటిలేనిది; అనంగాన్ = అనగా; ఒప్పు = తగినది; వేదంబుదామనువర్తించుచు - వేదంబున్ = వేదము; తామున్ = తాము; అనువర్తించుచున్ = అనుసరించుతూ; మంత్రయుక్తి - మంత్ర = మంత్రములతో; ఉక్తిన్ = ప్రయోగించుట యందు; వివిధంబైనట్టి - వివిధంబున్ = అనేకరకములుగలది; ఐనట్టి = అయినట్టి; దేవాఖ్య - దేవ =

దేవుళ్ళు; ఆఖ్యన్ = పేర్లు; శోభన = శోభాకరమగు; సామర్థ్యముచేతనింద్రముఖరూపంబిష్టదైవంబుగాఁగని - సామర్థ్యము = సమర్థతల; చేతన్ = చేత; ఇంద్ర = ఇంద్రుడు; ముఖ = మొదలగు; రూపంబున్ = రూపులను; ఇష్ట = యజించెడి; దైవంబుగన్ = దేవతలుగా; కని = గ్రహించి; వేడ్కన్ = వేడుకతో; భజియించువారలుగనంగా - భజియించు = పూజించెడి; వారలున్ = వారు; కనంగాన్ = దర్శించుట; నేర్తురే = చేయగలరా ఏమి (లేరు); యీశ్వరున్ - ఈశ్వరున్ = భగవంతుని.

4-875-| వినుమాత్మభావితుండననెనసిన - వినుము = వినుము; ఆత్మన్ = మనసున; భావితుండు = భావింపదగినవాడు; అనన్ = అనగా; ఎనసిన = అతిశయించిన; భగవంతుఁడెప్పుడెవ్వనిఁగరుణందనరుచు ననుగ్రహించును - భగవంతుడు = ఈశ్వరుడు; ఎప్పుడున్ = ఎప్పుడు; ఎవ్వని = ఎవరిని; కరుణన్ = దయతో; తనరుచున్ = వృద్ధిగలుగునట్లు; అనుగ్రహించునున్ = అనుగ్రహించునో; = మనుజేశ్వర = రాజా; యపుడ - అపుడున్ = అప్పుడు; వాఁడు - వాడున్ = వాడు; మహితాత్మకుఁడై - మహిత = గొప్ప; ఆత్మకుడు = ఆత్మగలవాడు; ఐ = అయ్యి.

4-876-| ధీరతనీ - ధీరతన్ = బుద్ధిబలముతో; ఈ = ఈ; లోకవ్యవహారంబును - లోక = లౌకిక; వ్యవహారంబునున్ = వ్యవహారములను; వైదికంబుననఁదగు - వైదికంబున్ = వేదములకు చెందినవి; అనన్ = అనుటకు; తగు = తగిన; కర్మాచారములందు - కర్మా = కర్మములను; ఆచారముల్ = ఆచరించువిధములు; అందున్ = లో; వినిష్ఠితమై - వినిష్టితము = చక్కటిస్థిరమగునది; ఐ = అయ్యి; రూఢిఁదనర్చు - రూఢిన్ = నిశ్చయముగా; తనర్చు = అతిశయించు; బుద్ధినర్థిన్ - బుద్ధిన్ = బుద్దిని; అర్థిన్ = కోరి; విడుచున్ = వదలివేయును.

4-877-| కావున - కావునన్ = అందుచేత; రాజేంద్ర - రాజ = రాజులలో; ఇంద్ర = ఇంద్రునివంటివాడా; నీవునుబరమార్థ - నీవునున్ = నీవు; పరమార్థ = పరమార్థము యొక్క; రూపంబులగుచుఁబ్రోచమానములునుగర్ణప్రియంబులు నగునస్పృష్ట - రూపంబుల్ = రూపములు కలవి ; అగుచున్ = అగుచూ; ప్రోచమానములునున్ = మిక్కిలి కాంతివంతములు; కర్ణ = చెవులకు; ప్రియంబులున్ = ఇంపైనవి; అగు = అయిన; అస్పృష్ట = తాకబడని; = వస్తువులునునై - వస్తువులునున్ = వస్తువులు; ఐ = అయ్యి; వివిధ = అనేకవిధములైన; కర్మములయందుఁబురుషార్థబుద్ధి గావింపకుమతి - కర్మముల్ = కర్మములు; అందున్ = ఎడల; పురుషార్థ = పరమార్థములు యనెడి; బుద్ధిన్ = అనుకొనుట; కావింపకుము = చేయకుము; అతి = మిక్కిలి; = ఘనస్వాంతులైనట్టి - ఘన = నిండైన; స్వాంతులు = మనసుకలవారు; ఐనట్టి = అయినట్టి; వారు - వారున్ = వారు; పరఁగు - పరగున్ = ప్రసిద్ధమగు; జనార్ధన = నారాయణుని {జనార్ధన - జనులకు పరమ ప్రయోజనము యైనవాఁడు, విష్ణువు}; ప్రతిపాదకంబైన - ప్రతిపాదికంబులున్ = స్థాపించునవి; ఐన = అయిన; శ్రుతిఁగర్మపరమని - శ్రుతికర్మ = వేదవిధులే; పరము = పరమార్థము; అని = అని; చూపుచుండు = చూపెడి.

4-877.1-| వారు - వారున్ = వారు; వేదజ్ఞులనఁదగువారుగారు - వేద = వేదములను; జ్ఞలున్ = తెలిసినవారు, జ్ఞానులు; అనన్ = అనటకు; తగు = తగిన; వారు = వారు; కారు = కారు; రూఢి - రూఢిన్ = నిశ్చయముగా; మఱి = మఱి; వారు = వారు; నిత్యస్వరూపభూతమైన - నిత్య = శాశ్వత; స్వరూపభూతము = స్వరూపమైనట్టిది; ఐన = ఐయిన; యీా - ఈ = ఈ;

**యాత్మతత్త్వంబునలరు** - ఆత్మతత్త్వంబున్ = ఆధ్యాత్మతత్వములో; అలరు = ఒప్పియుండెడి; వేద = వేదములందు; **కలితతాత్పర్యమని** - కలిత = కల; తాత్పర్యము = పరమార్థము; అని = అని; **యాత్మఁదెలియలేరు** - ఆత్మన్ = మనసులో; తెలియన్ = తెలిసికొన; లేరు = సమర్థులుకారు.

4-878-| **కావునంబ్రాగగ్రంబులైన** - కావునన్ = అందుచేత; ప్రాక్ = తూర్పునకు; అగ్రంబులు = చివరలు యున్నట్టివి; ఐన = అయిన; **దర్భలచేత** - దర్భలు = దర్భల; చేతన్ = చేత; సకల = సమస్తమైన; **క్షితిమండలాస్తరణంబుగావించి** - క్షితి = భూమి; మండల = ప్రదేశమును; ఆస్తరణంబున్ = పరచుట; కావించి = చేసి; **యహంకార** - అహంకార = అహంకారముతో; **యుక్తుండవునవినీతుండవునై** - యుక్తుండవు = కూడినవాడవు; అవినీతుండవున్ = వినయములేనివాడవు; ఐ = అయ్యి; పెక్కు = అనేకమైన; **పశువులఁజంపనే** - పశువులన్ = జంతువులను; చంపనే = చంపుటే; కాని = కాని; **కర్మస్వరూపంబును** - కర్మ = కర్మలయొక్క; స్వరూపంబునున్ = స్వభావమును; **విద్యాస్వరూపంబునునెఱుంగవు** - విద్యా = జ్ఞానము యొక్క ; స్వరూపంబునున్ = స్వభావమును; ఎఱుంగవు = తెలియవు; **ఆకర్మవిద్యాస్వరూపంబు లెట్టివనిన** - ఆ = ఆ; కర్మ = కర్మలు; విద్యా = జ్ఞానములు; ఎట్టివి = ఎటువంటివి; అనినన్ = అనగా; **సర్వేశ్వరపరితోషకంబేది** - సర్వేశ్వర = భగవంతుని; పరితోషకంబున్ = సంతోషకరములు; ఏది = ఏదైతే; **యదియ** - అదియ = అదే; **కర్మంబు** - కర్మంబున్ = కర్మము; ఆ = ఆ; సర్వేశ్వరుని = భగవంతుని; **యందునేమిట** - అందున్ = ఎడల; ఏమిటన్ = దేనివలన; మతి = మనస్సు; **సంభవించునదియ** - సంభవించున్ = పుట్టునో; అదియ = అదే; విద్య = జ్ఞానము; అతండే = అతడే; **దేహులకునాత్మయునీశ్వరుండునగుచుండుఁగావునఁబురుషులకు** - దేహుల్ = శరీరుల; కున్ = కు; ఆత్మయున్ = ఆత్మ; ఈశ్వరుండున్ = ఈశ్వరుడును; అగుచుండున్ = అగుచూయుండును; కావునన్ = అందుచేత; పురుషుల్ = మానవుల; కున్ = కు; **క్షేమకరంబయిన** - క్షేమ = శుభ; కరంబున్ = చేయునవి; అయిన = అయినట్టి; **యాశ్రయంబుదత్పాదమూలంబ** - ఆశ్రయంబున్ = ఆశ్రయించదగినవి; తత్ = అతని; పాద = పాదముల; మూలంబ = ద్వారామాత్రమే; **అతండు** - అతండున్ = అతడు; **ప్రియతముండును** - ప్రియతముండునున్ = అత్యంతప్రియమైనవాడు {ప్రియుడు - ప్రియతరుడు - ప్రియతముడు }; **సేవ్యమానుండునునగుచుండనణుమాత్రంబయిన** - సేవ్య = సేవింపను; మానుండునున్ = తగినవాడును; అగుచుండను = అగుచూయుండును; అణు = అణువు; మాత్రంబు = అంత; అయినన్ = అయినను; **దుఃఖంబు** - దుఃఖంబున్ = దుఃఖము; లేదు = లేదు; అట్టి = అటువంటి; **యా** - ఆ = ఆ; **భగవన్స్వరూపంబెవ్వండెఱుంగు** - భగవత్ = భగవంతుని; స్వరూపంబున్ = స్వరూపమును; ఎవ్వడు = ఎవరైతే; ఎఱుంగున్ = తెలియునో; **వాఁడు** - వాడున్ = వాడే; విద్వాంసుండును = విద్వాంసుడు; గురుండును = గొప్పవాడు; **హరియునని** - హరియున్ = కిరణము, ప్రసరించెడివాడు; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకనూ; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-879-| అవనీశ = రాజా; **యీ** - ఈ = ఈ; **విధంబున** - విధంబునన్ = విధముగ; **భవదీయప్రశ్నమిట్లు** - భవదీయ = నీ యొక్క; ప్రశ్నము = అనుమానము; ఇట్లు = ఈ విధముగ; **పరిహృతమయ్యెందవిలి** - పరిహృతమున్ =

తొలగింపబడినది; అయ్యెన్ = అయినది; తవిలి = పూనుకొని; యింకనొక్కగోప్యము - ఇకన్ = ఇంక; ఒక్క = ఒక; గోప్యమున్ = రహస్యమును; వివరించెదఁజిత్తగింపు - వివరించెదన్ = వివరముగా చెప్పెదను; చిత్తగింపుము = శ్రద్ధగావినుము; విమలచరిత్రా = స్వచ్ఛమైనవర్తనకలవాడా.

4-880-| లలి - లలిన్ = చక్కగా; సుమనోవాటికలయందునల్పప్రసూన - సుమనః = పుష్పముల; వాటికలు = వరుసలు; అందున్ = లోని; అల్ప = చిన్న; ప్రసూన = పూల యందలి; మరందగంధానుమోద - మరంద = మకరందము యొక్క; గంధా = సువాసనలచే; అనుమోద = సంతోషించుచు; సంచారియును - సంచారియున్ = చక్కగాతిరుగునది; మృగీసహితముఁదన్నివేశితచిత్తమును - మృగీ = ఆడులేడితో; సహితమున్ = కూడియున్నది; తత్ = దానియందు; నివేశిత = లగ్నమైన; చిత్తమును = మనస్సుగలది; మధువ్రతనినాద - మధువ్రత = తేనెటీగల; నినాద = శబ్దములతో; మేదురశ్రవణానుమోదితమునుపురోభాగ - మేదుర = దట్టమైన; శ్రవణ = వినుటకు; అనుమోదితమును = సంతోషించుచుయున్నది; పురో = ఎదుట; భాగ = వైపున; చరన్నిజప్రాణహారి - చరత్ = చరించుతున్న; నిజ = తన; ప్రాణ = ప్రాణములను; హారి = హరించు; దీపితవృకగణాధిష్ఠితమును - దీపిత = చెలరేగిన; వృక = తోడేళ్ల; గణ = గుంపుచే; అధిష్ఠితము = దగ్గరనిలుచున్నది; లుబ్ధక - లుబ్ధక = వేటగాని యొక్క; క్రూరఘనసాయకప్రభిన్న - క్రూర = క్రూరమైన; ఘన = పెద్ద; సాయక = బాణముచే; ప్రభిన్న = బద్దలైన.

4-880.1-| పృష్ఠభాగంబునై - పృష్ఠ = వెనుక; భాగంబున్ = భాగముకలది; ఐ = అయ్యి; తగనెదను - తగన్ = మిక్కిలి; ఎదను = హృదయమున; మృత్యు = మరణము యొక్క; భీతి = భయము; వాటిల్లనొండుదప్పింపవెరవుగాన కడవిఁజరించు - వాటిల్లన్ = కలుగుతుండగా; ఒండు = ఏ విధముగను; తప్పింపన్ = తప్పించుకొన; వెరవున్ = ఉపాయము; కానకన్ = కనుగొనలేక; అడవిన్ = అడవిలో; చరించు = తిరిగెడి; మృగంబుపగిది - మృగంబున్ = లేడి; పగిదిన్ = వలె; భూవరోత్తమ - భూవర = రాజులలో; ఉత్తమ = శ్రేష్ఠుడా; వినవయ్య - వినవు = వినుము; అయ్యా = తండ్రీ; పురుషుఁడెపుడు - పురుషుడు = పురుషుడు; ఎపుడున్ = ఎప్పుడును.

4-881-| అంగనానివాసంబుల - అంగనా = స్త్రీల; నివాసంబులన్ = నివాసముల; యందు - అందున్ = లోని; క్షుద్రతమంబగు - క్షుద్రతమంబున్ = అత్యధికముహింసించెడి ఆడుదాని , బహుమిక్కిలితుచ్ఛమైనది, {క్షుద్రము - క్షుద్రతరము - క్షుద్రతమము}; కామ్యకర్మపరిపాక - కామ్యకర్మ = కోరికలతోనిండిన పనులుచేయుటయందు; పరిపాక = ఫలించుట; జనితంబైన - జనితంబున్ = కలిగినవి; ఐన = అయిన; జిహ్వోపస్థాది - జిహ్వ = నాలుక; ఉపస్థ = జననేంద్రియము; ఆది = మొదలగువానిచే; కామజనిత - కామ = కోరికలవలన; జనిత = కలిగెడి; సుఖలేశంబులనన్వేషించుచుఁగామినీ - సుఖ = సుఖము యొక్క; లేశంబులన్ = చిన్నిముక్కలను; అన్వేషించుచున్ = వెతుకుకొనుచూ; కామినీ = స్త్రీలతో; యుక్తుండునుదన్నివేశితమానసుండునునతి - యుక్తుండును = కూడినవాడు; తత్ = వారియందు; నివేశిత = లగ్నమైన; మానసుండునున్ = మనస్సుకలవాడు; అతి = మిక్కిలి; మనోహర = మనసును హరించెడి; వనితాజనాలాపశ్రవణతత్పరచిత్తుండునుబ్రత్యక్షంబుననాయుర్హరణకారణాహోరాత్రాది - వనితా = స్త్రీ; జన =

జనముల; ఆలాప = పలుకులను; శ్రవణన్ = వినుటయందు; తత్పర = లగ్నమైన; చిత్తుండునున్ = మనస్సుకలవాడు; ఆయుః = ఆయుష్షునకు; హరణ = హరింపబడుటకు; కారణ = హేతువులైన; అహము = పగలు; రాత్రి = రాత్రి; ఆది = మొదలగు; **కాలవిశేషగణనాపరుండునుగాక** - కాల = కాలము యొక్క ; విశేష = విభాగములను; గణనా = లెక్కించుకొనుటయందు; పరుండును = లగ్నమైన వాడు; కాక = కాకుండగ; **పరోక్షంబునంగృతాంతశరనిర్భిన్న** - పరోక్షంబునన్ = గోచరింపకుండగ; కృతాంత = యముని; శర = బాణములచే; నిర్భిన్న = ముక్కలు చేయబడుతున్న; **గాత్రుండునునగుచునీజీవుండు** - గాత్రుండునున్ = దేహము కలవాడును ; అగుచున్ = అగుచూ; **విహరించుచుండుగావున** - విహరించుచున్ = విహరిస్తూ; ఉండున్ = ఉండును; కావున = కనుక; **నీవునీ** - నీవున్ = నీవు; ఈ = ఈ; జీవుని = జీవుని; **మృగచేష్టితునిఁగా** - మృగ = జంతువు వంటి; చేష్టితునిన్ = చేష్టలుకలవాని; కాన్ = అగునట్లు; విచారించి = భావించి; **శ్రోత్రాదులందున్న** - శ్రోత్రా = చెవులు; ఆదులు = మొదలగువాని; అందున్ = లో; ఉన్న = ఉన్నట్టి; **శబ్దాదులంబోలె** - శబ్ద = శబ్దము; ఆదులన్ = మొదలగువాని; పోలెన్ = వలె; **బాహ్యావృత్తులగు** - బాహ్య = వెలుపలి ప్రపంచపు; వృత్తులు = ప్రవర్తనములు; అగు = అయిన; **శ్రౌతస్మార్తాదిరూప** - శ్రౌత = శ్రుతులకు సంబంధించినవి; స్మార్త = స్మృతులసంబంధించినవి; ఆది = మొదలగు; రూప = రూపకలిగిన; కర్మంబులను = కర్మములను; **హృదయంబునందు** - హృదయంబున్ = హృదయము; అందున్ = లో; **నియమించుచునసజ్జనయూథ** - నియమించుచున్ = పూనుకొనుచూ; సత్ = మంచి; జన = వారి; యూథ = సమూహముల; **వార్తాసహితంబైన** - వార్తా = వృత్తాంతములతో; సహితంబున్ = కూడినది; ఐన = అయిన; **గృహాశ్రమంబు** - గృహ = గృహస్థ; ఆశ్రమంబున్ = ఆశ్రమమును; విడువుము = వదలివేయుము; సకల = అఖిల; **జీవాశ్రయుండైన** - జీవా = జీవములకు; ఆశ్రయుండున్ = ఆశ్రయించదగినవాడు; ఐన = అయిన; **యీశ్వరుని** - ఈశ్వరునిన్ = భగవంతుని; భజియింపుము = పూజింపుము; ఇట్లు = ఈ విధముగ; **సర్వతోవిరక్తుండవుగమ్మని** - సర్వతః = అన్ని విధములగను; విరక్తుండవు = వైరాగ్యము కలవాడవు; కమ్ము = అగుము; అని = అని; **నారదుండు** - నారదుండున్ = నారదుడు; **పలికినంబ్రాచీనబర్హి** - పలికినన్ = పలుకగా; ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-882-| **మునివర** - ముని = మునులలో; వర = ఉత్తముడా; **భగవంతుండవుననుపమ** - భగవంతుండవు = మహితాత్ముడవు; అనుపమ = సాటిలేని; **విజ్ఞాననిధివిననఁదగు** - విజ్ఞాన = విజ్ఞానమునకు; నిధివిన్ = నిధివంటివాడవు; అననన్ = అనుటకు; తగు = తగిన; **నీచేతను** - నీ = నీ; చేతనున్ = చేత; **వివరింపగాఁదగి** - వివరింపగాన్ = వివరముగా చెప్పుటకు; తగి = తగియుండి; **యెనసిన** - ఎనసిన = అతిశయించిన; **యీ** - ఈ = ఈ; **యాత్మతత్త్వమిటు** - ఆత్మతత్త్వమున్ = ఆత్మతత్త్వమును; ఇటు = ఈ విధముగ; **నాచేతన్** - నా = నా; చేతన్ = చేత.

4-883-| **శ్రుతంబును** - శ్రుతంబునున్ = వినబడినది; **విచారితంబునునయ్యెగర్మనిష్ఠులగునుపాధ్యాయులైన** - విచారితంబునున్ = తర్కించితెలియబడినది; అయ్యెన్ = అయ్యెను; కర్మ = కర్మములాచరించుటయందు; నిష్ఠులు = నిష్ఠగలవారు; అగు = అయిన; ఉపాధ్యాయులు = తెలియజెప్పువారు; ఐన = అయినట్టి; **వారలీ** - వారలు = వారు; ఈ =

ఈ; యాత్మతత్త్వంబునెఱుంగరు - ఆత్మతత్త్వంబున్ = ఆత్మతత్త్వమును; ఎఱుంగరు = తెలియరు; ఎఱింగిరేనినుపదేశింపరు - ఎఱింగిరేనిన్ = తెలిసినను; ఉపదేశింపరు = తెలియజెప్పరు; కావునఁదత్కృతంబైన - కావునన్ = అందుచేత; తత్ = వారిచే; కృతంబున్ = కలిగించబడినవి; ఐన = అయిన; మహాసంశయంబు - మహా = గొప్ప; సంశయంబున్ = అనుమానములు; నీచేత - నీ = నీ; చేతన్ = చేత; నివృత్తంబయ్యె - నివృత్తంబున్ = తీర్చబడినవి; అయ్యెన్ = అయినవి; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-884-| అనఘాత్మ - అనఘాత్మ = పుణ్యాత్మ; యేమిటి - ఏమిటి = దేని; యందునీ - అందున్ = అందు; ఈ = ఈ; యింద్రియ - ఇంద్రియ = ఇంద్రియముల; వృత్తులుదగఁబ్రవర్తింపకుండుటనుజేసి - వృత్తులు = వర్తనలు; తగన్ = శీఘ్రమే; ప్రవర్తింపకన్ = వర్తించకుండగ; ఉండుటనున్ = ఉండుట; చేసి = వలన; ఋషులైన - ఋషులు = ఋషులు; ఐన = అయిన; ఘనముగ - ఘనముగన్ = గొప్పగా; మోహింతురట్టి - మోహింతురు = మోహించెదరో; అట్టి = అటువంటి; యర్థమునందునాత్మసంశయముగల్గుచున్నది - అర్థమున్ = ప్రయోజనము; అందున్ = అందు; ఆత్మన్ = మనసులో; సంశయమున్ = సంశయము; కల్గుచున్నది = కలుగుతున్నది; యదియెట్టిదనినను బురుషుఁడేయే - అది = అది; ఎట్టిది = ఎటువంటిది; అనినను న్ = అనినచో; పురుషుండు = పురుషుడు; ఏయే = ఏయే; దేహమును నుజేసి - దేహమునను న్ = శరీరము; చేసి = వలన; కర్మముల్ = కర్మములు; చేసి = చేసి; తత్కాయంబునీ - తత్ = ఆయా; కాయంబున్ = దేహములను; ఈ = ఈ; లోకమందునే - లోకమున్ = లోకము; అందునే = లోనే; విడిచి = వదలివేసి; తానన్యదేహమర్థితో - తాన్ = తను; అన్య = ఇంకొక; దేహమున్ = దేహమును; అర్థితోన్ = కోరి.

4-884.1-| ఘటియించి = పొంది; లోకాంతరమునుబొంది - లోక = లోకము; అంతరమునున్ = ఇంకొకదానిని; పొంది = పొంది; తత్కర్మఫలమునుబొందుననుచుఁబ్రకటముగ - తత్ = ఆ; కర్మ = కర్మముయొక్క; ఫలమును = ఫలితమును; పొందును = పొందును; అనుచున్ = అని; ప్రకటముగన్ = ప్రసిద్ధముగ; వేదవేత్తలు - వేద = వేదము; వేత్తలు = తెలిసినవారు; పలుకుచుందురన్ననది - పలుకుచుందురు = చెప్పుతుంటారు; అన్నన్ = అనగా; అది = అది; యెట్లు - ఎట్లు = ఏ విధముగ; విననుపపన్నమగును - వినన్ = అంగీకరించుటకు; ఉపపన్నము = సమంజసమైనది; అగును = అగుతుంది.

4-885-| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; యాచరితంబైన - ఆచరితంబునున్ = ఆచరింపబడినది; ఐన = అయిన; కర్మంబు - కర్మంబున్ = కర్మము; తత్క్షణంబ = వెంటనే; వినష్టంబగుటంజేసి - వినష్టంబున్ = పూర్తిగాపోయినది; అగుటన్ = అగుట; చేసి = వలన; జీవుండు = పురుషుడు; దేహాంతరంబున - దేహ = దేహము; అంతరంబునన్ = మరియొకదానితో; లోకాంతరగామియైన - లోక = లోకము; అంతర = మరియొకదానికి; గామి = పోయిన; ఐన = ఎడల; ఫలంబెట్లు - ఫలంబున్ = ఫలితమును; ఎట్లు = ఏ విధముగ; సంభవించును = కలుగును; అనిన - అనినన్ = అనగా; ప్రాచీనబర్హికి - ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి; కిన్ = కి; నారదుండిట్లనియె - నారదుండున్ = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; నరేంద్రా - నరేంద్ర = రాజా {నరేంద్రుడు - నరులకు ఇంద్రుని వంటివాడు,

రాజు}; స్వప్నావస్థ - స్వప్న = కలగనెడి; అవస్థ = పరిస్థితి; యందు - అందున్ = లో; లింగశరీరాధిష్ఠాతయైన - లింగశరీర = లింగశరీరమున {లింగశరీరము - సంస్కారశరీరము, తనను గుర్తించుకొను కర్మమయ భావమయ దేహము }; అధిష్ఠాత = అధిష్టించి యుండువాడు; ఐన = అయిన; జీవుండు - జీవిండు = పురుషుడు; జాగ్రద్దేహాభిమానంబు - జాగృత్ = మెలకువయందున్న, భౌతిక; దేహ = శరీరమందలి; అభిమానంబున్ = ఆసక్తిని; విడచి - విడిచి = వదలి; తాదృశంబ = అటువంటిది; కాని = కాని; యతాదృశంబ - అతాదృశంబ = వేరొకరకవిధమైనది; కాని = కాని; యైన - ఐన = అయినట్టి; శరీరాంతరంబునొంది - శరీర = దేహము; అంతరంబున్ = ఇంకొకటి; పొంది = పొంది; మనంబునందు - మనంబున్ = మనసు; అందున్ = లో; సంస్కారరూపంబుననాహితంబైన - సంస్కార = వాసనా; రూపంబునన్ = రూపములో; ఆహితంబు = వచ్చినది; ఐన = అయిన; కర్మంబుననుభవించు - కర్మంబున్ = కర్మఫలితమును; అనుభవించు = అనుభవించెడి; చందంబునంబురుషుండే - చందంబునన్ = విధముగా; పురుషుండు = పురుషుడు; లింగశరీరంబునంజేసి - లింగశరీరంబునన్ = లింగశరీరము {లింగశరీరము - సంస్కారశరీరము, తనను గుర్తించుకొను కర్మమయ భావమయ దేహము }; చేసి = వలన; కర్మంబునాచరించునాలింగశరీరంబున - కర్మంబున్ = కర్మములను; ఆచరించున్ = ఆచరించును; ఆ = ఆ; లింగశరీరంబునన్ = లింగశరీరముతోనే; లోకాంతరంబున - లోక = లోకము; అంతరంబునన్ = మరియొకదానిలోకూడ; దేహవిభేదంబునొందక - దేహ = లింగశరీర; విభేదంబున్ = మార్పును; ఒందకన్ = పొందకనే; తత్ఫలంబనుభవించును - తత్ = వాని; ఫలంబున్ = ఫలితమును; అనుభవించును = అనుభవించును; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; దాన = దానము; ప్రతిగ్రహాదుల - ప్రతిగ్రహ = పుచ్చుకొనుట; ఆదుల = మొదలగువాని; యందు - అందున్ = అందు; స్థూలదేహంబునకుంగర్తృత్వంబుగలదంటివేని నహంకారమమకారయుక్తుండయిన - స్థూల = భౌతిక; దేహంబున్ = దేహమున; కున్ = కు; కర్తృత్వంబున్ = చేయునధికారము; కలదు = ఉన్నది; అంటివేని = అనినచో; అహంకార = నేనడిభావము; మమకారము = నాదనెడిభావము; యుక్తుండున్ = తో కూడినవాడు; అయిన = అయిన; పురుషుండు = పురుషుడు; మనంబునంజేసి - మనంబునన్ = మనసు; చేసి = వలన; యేయే - ఏయే = ఏయే; దేహంబు - దేహంబున్ = దేహములను; పరిగ్రహించునాయా - పరిగ్రహించున్ = ధరించు; ఆయా = ఆయా; దేహంబున - దేహంబునన్ = దేహములలో; సిద్ధంబైన - సిద్ధంబున్ = ప్రాప్తించినవి; ఐన = అయిన; కర్మంబాజీవుండనుభవించు - కర్మంబున్ = కర్మములను; ఆ = ఆ; జీవుండు = పురుషుడు; అనుభవించున్ = అనుభవించును; అట్లుగాకున్నఁగర్మంబు - అట్లు = ఆ విధముగ ; కాకున్నన్ = కాకపోయినచో; కర్మంబున్ = కర్మము; పునరుద్భవ - పునురుద్భవ = పునర్జన్మమునకు; కారణంబగుట - కారణంబున్ = కారణము; అగుటన్ = అగుట; యుపపన్నంబుగాకుండుఁగావున - ఉపపన్నంబున్ = సాధ్యపడినది; కాకుండున్ = కాకపోవును; కావునన్ = అందుచేత; మనఃప్రధానంబైన - మనః = మనసు; ప్రధానంబున్ = ప్రధానమైనది; ఐన = అయిన; లింగశరీరంబునకే - లింగశరీరంబునన్ = లింగశరీరమున {లింగశరీరము - సంస్కారశరీరము, తనను గుర్తించుకొను కర్మమయ భావమయ దేహము }; కే = కే; కర్తృత్వంబుపపన్నంబగునని - కర్తృత్వంబున్ = కర్తగాబాధ్యత; ఉపపన్నంబున్ =

సాధ్యపడినది; అగును = అగును; అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-886-| **క్షితినుభయేంద్రియకర్మ** - క్షితిన్ = భూలోకమున; ఉభయ = రెండు (2), జ్ఞాన కర్మ ; ఇంద్రియ = ఇంద్రియములచే; కర్మ = చేయబడినకర్మల; **స్థితులనుభవమందఁబడిన** - స్థితులను = పరిస్థితుల యొక్క; అనుభవమున్ = అనుభవమును; అందబడిన = అందుకోబడిన; **చిత్తముపగిదిన్** - చిత్తము = మనసు; పగిదిన్ = వలె; **ధృతిఁజిత్తవృత్తులను** - ధృతిన్ = ధరించిన; చిత్తవృత్తులను = ప్రవర్తనములను; **లక్షితమగుఁదత్పూర్వదేహకృత** - లక్షితము = గమనింపబడినది; అగున్ = అగును; తత్ = దాని; పూర్వ = ముందటి; దేహ = శరీరముచే; కృత = చేయబడిన; కర్మంబుల్ = కర్మములు.

4-887-| **అదియెట్లనినన్** - అది = అది; ఎట్లు = ఏ విధముగ; అనినన్ = అనినచో; ఈ = ఈ; **దేహంబునంజేసి** - దేహంబునన్ = దేహము; చేసి = వలన; **యే** - ఏ = ఏ; **రూపంబునే** - రూపంబునన్ = రూపములో; ఏ = ఏ; **ప్రకారంబుననెప్పుడెచ్చటనగునది** - ప్రకారంబునన్ = విధముగా; ఎప్పుడున్ = ఎప్పుడు; ఎచ్చటన్ = ఎక్కడ; అగున్ = అగును; అది = అది; **యననుభూతంబుననదృష్టంబుననశ్రుతంబునునై** - అననుభూతంబు = అనుభవింపబడనిది; అదృష్టంబును = చూడబడనిది; అశ్రుతంబునున్ = వినబడనిది; ఐ = అయ్యి; **యుండునట్టిది** - ఉండున్ = ఉండునో; అట్టిది = అటువంటిది; **యొకానొక** - ఒకానొక = ఒక్కొక; **కాలంబున** - కాలంబునన్ = సమయములో; **వాసనాశ్రయుండయిన** - వాసనా = పూర్వసంస్కారములను; ఆశ్రయుండున్ = ఆశ్రయించినవాడు; అయిన = అయిన; **పురుషునకుఁదదనుభవాదియుక్తంబగు** - పురుషున్ = పురుషుని; కున్ = కి; తత్ = ఆ; అనుభవాది = అనుభవములు; ఆది = మొదలగువానితో; యుక్తంబున్ = కూడినది; అగు = అయిన; **పూర్వదేహంబున** - పూర్వ = పూర్వజన్మమందలి; దేహంబునన్ = దేహములో; **ననుభూతంబును** - అనుభూతంబు = అనుభవింపబడినవి; దృష్టంబును = చూడబడినది; **శ్రుతంబుననని** - శ్రుతంబునున్ = వినబడనిది; అని = అని; విశ్వసింపుము = నమ్ముము; ఈ = ఈ; **మనంబుననననుభూతార్థంబుగోచరింపఁజాలదు** - మనంబునన్ = మనసులో; అనభూతంబును = అనుభూతముకానిది; అర్థమున్ = వంటిదానిని; గోచరింప = చూచుటకు; చాలదు = వీలుకాదు; ఈ = ఈ; మనంబె = మనసే; **పురుషులకు** - పురుషుల్ = పురుషుల; కున్ = కు; **శుభాశుభనిమిత్తంబులైన** - శుభ = శుభములకు; అశుభ = అశుభములకును; నిమిత్తంబులు = కారణభూతములు; ఐన = అయిన; **పూర్వాపరదేహంబులంబ్రకాశింపంజేయుచుండు** - పూర్వ = ముందటి; పరా = తరువాతి; దేహంబులన్ = దేహములను; ప్రకాశింపన్ = బయల్పడునట్లు; చేయుచుండున్ = చేయుచుండును; ఈ = ఈ; **మనంబునందునదృష్టంబునశ్రుతంబునైన** - మనంబున్ = మనసు; అందున్ = లో; అదృష్టంబును = కనబడనిది; అశ్రుతంబునున్ = వినబడనిది; ఐన = అయిన; **యర్థంబు** - అర్థంబున్ = విషయములు; **స్వప్నాదికమందుందోఁచునంటివేనినది** - స్వప్న = కలలు; ఆదికంబున్ = మొదలగువాని; అందున్ = లో; తోచున్ = తోచును; అంటివేని = అనినచో; అది = అది; **దేశకాలక్రియాశ్రయంబని** - దేశ = దేశము; కాల = కాలము; క్రియా =

పనులకు; ఆశ్రయంబు = ఆశ్రయించునది; అని = అని; తలంపందగు - తలంపన్ = భావింపను; తగు = తగును; ఈ = ఈ; సమస్త = సమస్తమైన; విషయంబులుఁగ్రమానురోధంబున - విషయంబులున్ = విషయములును; క్రమ = క్రమమును; అనురోధంబునన్ = అనుసరించినడచుట వలన; మనంబునంజేసి - మనంబునన్ = మనసు; చేసి = వలన; భోగ్యంబులగునని - భోగ్యంబులు = అనుభవింపదగినవి; అగున్ = అగును; అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-888-| సుమహితశుద్ధసత్త్వగుణ - సు = మిక్కలి; మహిత = గొప్పదైన; శుద్ధ = స్వచ్ఛమైన; సత్త్వగుణ = సత్త్వగుణములచే; శోభితమున్ = శోభించెడిది; సరసీరుహోదరోత్తమగుణచింతనాపరము - సరసీరుహోదర = విష్ణుని {సరసీరుహోదరుడు - సరసీరుహము (పద్మము) ఉదరమునగలవాడు , విష్ణుమూర్తి}; ఉత్తమ = ఉత్తమమైన; గుణ = గుణములను; చింతనా = ధ్యానించుటయందు; పరమున్ = లగ్నము; ధన్యమునైన - ధన్యమున్ = పుణ్యవంతము; ఐన = అయిన; మనంబునందు - మనంబున్ = మనసు; అందున్ = అందు; భూరమణ = రాజా {భూరమణుడు - భూమికిమగడు, రాజు}; సుధాంశునందునుపరాగమునన్ - సుధాంశున్ = చంద్రుని; అందున్ = లో; ఉపరాగమునన్ = గ్రహణసమయమునందు; దివిఁదోచురాహుచందమునను - దివిన్ = ఆకాశమున; తోచున్ = తోచెడి; రాహు = రాహువు; చందముననున్ = వలె; గోచరంబగునుదారతనీ - గోచరంబున్ = కనిపించెడిది; అగున్ = అగును; ఉదారతన్ = గొప్పగా; ఈ = ఈ; యఖిల - అఖిల = సమస్తమైన; ప్రపంచమున్ = లోకమును.

4-889-| అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; లింగదేహమునకుఁగర్తృత్వభోక్తృత్వంబులు - లింగదేహమున్ = లింగశరీరమున {లింగదేహము - సంస్కారశరీరము, తనను గుర్తించుకొను కర్మమయ భావమయ దేహము }; కున్ = కు; కర్తృత్వ = కర్తయగులక్షణములు; భోక్తృత్వంబులు = భోక్తయగులక్షణములు; స్థూలదేహద్వారకంబులగుటంజేసి - స్థూలదేహ = భౌతికదేహము; ద్వారకంబులు = ద్వారాకలుగునవి; అగుటన్ = అగుట; చేసి = వలన; స్థూలదేహవినాశంబుగలుగన్ - స్థూలదేహ = భౌతికదేహము; వినాశంబున్ = మరణము; కలుగన్ = కలిగిన; జీవునకుఁగర్తృత్వభోక్తృత్వంబులు - జీవున్ = జీవుని; కున్ = కి; కర్తృత్వ = కర్తృత్వ; భోక్తృత్వంబులు = భోక్తృత్వంబులు; లేకుండుటంజేసి - లేకుండుటన్ = లేకపోవుట; చేసి = వలన; ముక్తిగలుగునంటివేనినీ - ముక్తి = ముక్తి; కలుగున్ = కలుగును; అంటివేని = అనినచో; స్థూలదేహసంబంధంబు - స్థూలదేహ = భౌతికదేహముతో; సంబంధంబున్ = సంబంధము; జీవుని = జీవుని; యందు - అందున్ = అందు; బుద్ధిమనోమోక్షార్థ - బుద్ధి = బుద్ధికి; మనః = మనసునకు; మోక్ష = విమోచనముకలుగుట; అర్థ = ప్రయోజనము; గుణవ్యూహరూపాదిలింగశరీరభంగపర్యంతంబుగలుగుచుండును - గుణ = గుణము; వ్యూహ = రచన; రూప = ఆకారము; ఆది = మొదలగు; లింగశరీర = లింగదేహము; భంగ = తొలగు; పర్యంతంబున్ = వరకు; కలుగుచుండునున్ = కలుగుతుండును; సుషుప్తి = నిద్ర; మూర్ఛాదుల - మూర్ఛ = మూర్ఛ; ఆదుల్ = మొదలగువాని; యందునిష్టవియోగాది - అందున్ = అందు; ఇష్ట = ఇష్టమైనవి; వియోగ = దూరమగునవి; ఆది = మొదలగువానివలన;

దుఃఖమందునహంకారంబుగలిగియుండునది - దుఃఖమున్ = దుఃఖము; అందున్ = లోను; అహంకారంబున్ = నాదియనెడిభావము; కలిగి = కలిగి; ఉండునది = ఉండెడిది; యింద్రియోపహతింజేసి - ఇంద్రియ = ఇంద్రియముల; ఉపహతిన్ = ఉద్రేకము; చేసి = వలన; యమావాస్య - అమావాస్య = అమావస్య; యందలి - అందలి = అందలి; చంద్రుండునుంబోలెఁదరుణ - చంద్రుండునున్ = చంద్రుడును; పోలెన్ = వలె; తరుణ = యుక్తవయసునందలి; పురుషునకు - పురుషున్ = పురుషుని; కున్ = కి; గర్భబాల్యావస్థల - గర్భ = గర్భస్థమగు; బాల్య = బాల్యమునందలి; అవస్థలన్ = స్థితుల; యందునింద్రియపౌష్కల్యంబులేకుండుటంజేసి - అందున్ = లో; ఇంద్రియ = రేతస్సుయొక్క; పౌష్కల్యము = సమృద్ధి; లేకుండుటన్ = లేకపోవుట; చేసి = వలన; యేకాదశేంద్రియస్ఫురణసమర్థంబైన - ఏకాదశేంద్రియ = ఏకాదశేంద్రియముల {ఏకదశేంద్రియములు - పంచజ్ఞానేంద్రియములు (5) పంచకర్మేంద్రియములు (5) మనస్సు (1) మొత్తము పదకొండు(11) ఇంద్రియములు}; స్ఫురణ = వ్యక్తమునకు; సమర్థంబున్ = సామర్థ్యముకలిగినది; ఐన = అయిన; యహంకారంబు - అహంకారంబున్ = అహంకారము, నేననెడిభావము; గర్భాదులకుఁబ్రకాశింపని - గర్భా = గర్భావస్థ; ఆదుల్ = మొదలగువాని; కున్ = కి; ప్రకాశింపని = వెల్లడికలుగని; చందంబునందోఁపకుండుఁగావున - చందంబునన్ = విధముగ; తోపకుండు = తోచకుండును; కావునన్ = అందుచేత; స్థూలదేహవిచ్ఛేదకంబు - స్థూలదేహ = భౌతికదేహము; విచ్ఛేదకంబున్ = నశించుట; లేకుండుటంజేసి - లేకుండుటన్ = లేకపోవుట; జేసి = వలన; వస్తుభూతార్థంబు - వస్తుభూత = వస్తువులైనవాని; అర్థంబున్ = సత్యత్వము; లేకున్ననీ - లేకున్నన్ = లేకపోయినను; ఈ = ఈ; సంసారంబు = సంసారము యొక్క; విషయంబులయందాసక్తుండగు - విషయంబుల్ = విషయముల; అందున్ = లో; ఆసక్తుండు = ఆసక్తికలవాడు; అగు = అయిన; జీవునకు - జీవున్ = జీవుని; కున్ = కి; స్వాప్నికానర్థాగమనంబునుంబోలె - స్వాప్నిక = కలతాలూకు; అనర్థ = కీడు; ఆగమనంబునున్ = కలుగుట; పోలెన్ = వలె; నివర్తింపదు = ఉడుగదు; ఈ = ఈ; తీరునఁబంచతన్మాత్రాత్మకంబునుద్రిగుణాత్మకంబును - తీరునన్ = విధముగ; పంచతన్మాత్రకంబున్ = ఐదుతన్మాత్రలుకలది {పంచతన్మాత్రలు - 1శబ్ద 2స్పర్శ 3రూప 4రస 5గంధతన్మాతలు అయిదు}; త్రిగుణాత్మకంబునున్ = గుణత్రయముకలది {త్రిగుణములు - సత్త్వరజస్తమోగుణములు మూడు}; షోడశవికారాత్మకంబునైన - షోడశవికారాత్మకంబున్ = పదహారు వికారములు కలది {షోడశవికారములు - పదహారు (16)మనోవికారములు, 1 కామము 2 క్రోధము 3 లోభము 4 మోహము 5 మదము 6 మాత్సర్యము 7 రోగము 8 ద్వేషము 9 ఈర్ష్య 10 అసూయ 11 దర్పము 12 దంభము 13 భయము 14 అహంకారము 15 స్వప్నము 16 భ్రాంతి}; ఐన = అయిన; విస్తుతంబునునయిన - విస్తృతంబును = విస్తారముకలది; అయిన = అయినట్టి; లింగశరీరంబునధిష్ఠించి - లింగశరీరంబున్ = లింగశరీరమును; అధిష్టించి = ఆశ్రయించి; చేతనాయుక్తుండైన - చేతనా = చైతన్యము; యుక్తుండున్ = తోకూడినవాడు; ఐన = అయిన; జీవుండని - జీవుండు = జీవుడు; అని = అని; చెప్పంబడు - చెప్పంబడున్ = చెప్పబడును; మఱియును = ఇంకను.

4-890-| తివిరి = పూని; యప్పురుషుండు - ఆ = ఆ; పురుషుండు = పురుషుడు; దేహంబుననుజేసి - దేహంబునను = శరీరము; చేసి = వలన; యనయంబుఁబెక్కుదేహాంతరములనంగీకరించుచునవి - అనయంబున్ = ఎల్లప్పుడు; పెక్కు = అనేక; దేహ = దేహముల; అంతరములన్ = భేదములను; అంగీకరించుచున్ = అంగీకరించుతూ; అవి = వానిని;

విసర్జించుచు - విసర్జించుచున్ = వదలివేయుచూ; సుఖదుఃఖభయమోహాశోకములనుబొలుపొందు - సుఖ = సుఖములు; దుఃఖ = దుఃఖములు; భయ = భయములు; మోహ = మోహములు; శోకములను = శోకములందు; పొలుపొందున్ = ఒప్పుతూ; తద్దేహములనె - తత్ = ఆ; దేహములనె = శరీరములనే; పొందుచునుండునది - పొందుచున్ = పొందుతూ; ఉండున్ = ఉండును; అది = అది; యెట్టులన్ననునగ్రభాగ - ఎట్టులు = ఏ విధముగ; అన్ననున్ = అనినను; అగ్రభాగ = పైకొస; తృణమూఁది - తృణము = గడ్డిపరకని; ఊది = పట్టుకొని; మఱి = మరి; పూర్వతృణ - పూర్వ = ముందటి; తృణ = గడ్డిపరకని; పరిత్యాగంబుగావించు - పరిత్యాగంబున్ = వదలుట; కావించున్ = చేసెడి; తృణజలూకయునుబోలె - తృణజలూకయునున్ = ఆకుపురుగు, గడ్డిజలగ; పోలెన్ = వలె.

4-890.1-| జీవుఁడవనిఁగొంత - జీవుడవు = జీవుడవు; అని = అని; కొంత = కొంతకాలము; జీవించి = బ్రతికి; మ్రియమాణుఁడగుచునొండు - మ్రియమాణుడు = మరణించినవాడు; అగుచున్ = అగుచూ; ఒండు = మరియొక; దేహమర్థిఁజెంది - దేహమున్ = దేహమును; అర్థిన్ = కోరి; చెంది = చెందిన; కాని = కాని; పూర్వమైన - పూర్వము = పాతది; ఐన = అయిన; కాయంబు - కాయంబున్ = శరీరమును; విడువఁడుగాన - విడువడు = వదలడు; కాన = కనుక; మనమె = మనసే; జన్మకారణంబు - జన్మ = పునర్జన్మమునకు; కారణంబున్ = కారణభూతము.

4-891-| నరవరోత్తమ - నరవర = రాజులలో; ఉత్తమ = ఉత్తమమైనవాడ; యట్లుగాన - అట్లు = ఆ విధముగ; కాన = అగుటచేత; మనంబె = మనసే; జీవులకెల్ల - జీవుల్ = జీవుల; కున్ = కు; ఎల్లన్ = అన్నిటికి; సంసరణకారణమట్టి - సంసరణ = సంసారము యొక్క; కారణము = కారణము; అట్టి = అటువంటి; కర్మవశంబునన్ - కర్మ = కర్మమునకు; వశంబునన్ = వశమగుటచే; సకలేంద్రియాచరణుఁడౌటనవిద్యగల్గును - సకల = సర్వ; ఇంద్రియా = ఇంద్రియములవెనుక; చరణుడు = చరించెడివాడు; ఔటన్ = అగుటచేత; అవిద్య = ఆత్మవిద్యకానిది; కల్గును = కలుగును; సంతతంబునవిద్యచేఁబరఁగుటన్ - సంతతంబున్ = ఎల్లప్పుడు; అవిద్య = అవిద్య; చేన్ = చేత; పరగుటన్ = ప్రసిద్ధుడు యగుటవలన; బహుదేహకర్మనిబంధముల్ - బహు = అనేక; దేహ = శరీరములు; కర్మ = కర్మములు; నిబంధముల్ = గట్టి బంధములు; గలుగుంజుమీ - కలుగున్ = కలుగును; చుమీ = సుమా.

4-892-| వినుమదిగాన - వినుము = వినుము; అదిగాన = అందుచేత; భూవర = రాజా; యవిద్యలయించుటకై - అవిద్య = అవిద్య; లయించుట = హరించుట; కై = కై; రమాపతిన్ - రమాపతినిన్ = విష్ణుమూర్తిని {రమాపతి - రమ (లక్ష్మీదేవి)కి పతి (భర్త), విష్ణువు}; ఘనజననస్థితిప్రళయకారణభూతునిఁబద్మపత్రలోచనుఁబరమేశునీశ్వరుని - ఘనజననస్థితిప్రళయకారణభూతునిన్ = విష్ణుమూర్తిని {ఘనజననస్థితిప్రళయకారణభూతుడు - గొప్పసృష్టిస్థితిలయలకు కారణమైనవాడు, విష్ణువు}; పద్మపత్రలోచనున్ = విష్ణుమూర్తిని {పద్మపత్రలోచనుడు - పద్మ (తామర) పత్ర (ఆకుల)వంటి లోచనుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; పరమేశున్ = విష్ణుమూర్తిని {పరమేశుడు - అత్యున్నతమైన ఈశత్వముకలవాడు, విష్ణువు}; ఈశ్వరుని = విష్ణుమూర్తిని; సర్వజగంబుఁదదాత్మకంబుగాఁగనుగొనుచుందదీయపదకంజములర్థి - సర్వ = సకల; జగంబున్ = జగత్తును; తత్ = అతని; ఆత్మకంబున్ = ఆత్మగాగలది; కాన్ = అగునట్లు; కనుగొనుచున్ =

తెలిసికొనుచూ; తదీయ = అతని యొక్క; పద = పాదములు యనెడి; పంకజమున్ = పద్మములను; అర్థిన్ = కోరి; **భజింపుమెప్పుడున్** - భజింపుము = సేవింపుము; ఎప్పుడున్ = ఎల్లప్పుడు.

4-893-| అని = అని; **యీ** - ఈ = ఈ; **గతి** - గతిన్ = విధముగ; **భగవంతుండనఘుఁడు** - భగవంతుండు = భగవంతుడు; అనఘుడు = పుణ్యుడు; **భాగవతముఖ్యుఁడగు** - భాగవత = భాగవతులలో; ముఖ్యుడు = ముఖ్యమైనవాడు; అగు = అయిన; **నారదుఁడా** - నారదుడు = నారదుడు; ఆ = ఆ; **ఘనునకు** - ఘనున్ = గొప్పవాని; కున్ = కి; **జీవేశ్వరగతి** - జీవ = జీవుడు; ఈశ్వర = ఈశ్వరుల; గతిన్ = మార్గములను; **ఘనకృపనెఱిఁగించి** - ఘన = గొప్ప; కృపన్ = దయతో; ఎఱిగించి = తెలిపి; **సిద్ధగతిఁజనిన** - సిద్ధ = పరమహంసల; గతిన్ = మార్గమున; చనినన్ = వెళ్ళిన; **యెడన్** - ఎడన్ = సమయములో.

4-894-| రాజర్షి = రాజులలో ఋషితుల్యుడు; **యైనట్టి** - ఐనట్టి = అయినట్టి; **ప్రాచీనబర్హిదాదగఁబ్రజాపాలనార్థంబు** - ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి; తాన్ = తను; తగ = శీఘ్రముగ; ప్రజాపాలన్ = పరిపాలించెడి; అర్థంబున్ = కొరకు; **సుతుల** - సుతులన్ = పుత్రులను; **ధరకు** - ధర = భూమి; కున్ = కి; నియోగించి = ఏర్పరచి; **తపము** - తపమున్ = తపస్సును; **చేయుటకునై** - చేయుట = చేయుట; కున్ = కు; ఐ = అయ్యి; **కపిలాశ్రమంబునకపుడుపోయి** - కపిల = కపిలుని; ఆశ్రమంబున్ = ఆశ్రమము; కున్ = కి; అపుడున్ = అప్పుడు; పోయి = పోయి; **యచ్చట** - అచ్చట = అక్కడ; **నియతినేకాగ్రచిత్తుండును** - నియతిన్ = నియమించుకొనిన; ఏకాగ్ర = ఏకాగ్రమైన; చిత్తుండును = మనసుకలవాడు; **ముక్తసంగుండును** - ముక్త = తొలగిన; సంగుండును = కోరికలుకలవాడు; **భూరిధైర్యయుక్తుండునగుచును** - భూరి = అత్యధికమైన; ధైర్య = ధైర్యము; యుక్తుండున్ = కలగినవాడు; అగుచున్ = అగుతూ; **భక్తియోగంబుననఘ** - భక్తియోగంబునన్ = భక్తిమార్గమున; అనఘ = పాపములులేనివాడ; **గోవిందపదారవిందచింతనామృతపాన విశేషచిత్తుఁడగుచు** - గోవింద = హరి; పద = పాదములు యనెడి; అరవింద = పద్మములను; చింతన = ధ్యానించుటయనెడి; ఆమృత = అమృతమును; పాన = తాగుటచేత; విశేష = విశిష్టమైన; చిత్తుడున్ = మనసుకలవాడు; అగుచున్ = అగుతూ.

4-894.1-| = **విధిరుద్రముఖ్యులకందరాని** - విధి = బ్రహ్మదేవుడు; రుద్ర = శివుడు; ముఖ్యుల్ = మొదలగువారి; కున్ = కిని; అందరాని = అందుకోలేని; **యవ్యయానందమయపదమందెనప్పుడనుచు** - అవ్యయ = తరుగని; ఆనంద = ఆనందముతో; మయ = నిండిన; పదమున్ = స్థితిని; అందెన్ = అందుకొనెను; అప్పుడు = అప్పుడు; అనుచున్ = అనుచూ; **మైత్రేయముని** - మైత్రేయ = మైత్రేయుడు యనెడి; ముని = ముని; **విదురునకుఁజెప్పి** - విదురున్ = విదురుని; కున్ = కి; చెప్పి = చెప్పి.

4-895-| **వెండియునిట్లనియె** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; ఇట్లు = ఈ విధముగ; **ముకుందయశంబునంజేసి** - ముకుంద = విష్ణుమూర్తి; యశంబునన్ = కీర్తి; చేసి = వలన; **భువనపావనంబు** - భువన = లోకములను; పావనంబున్ = పవిత్రముచేయునది; **మనశ్శుద్ధికరంబు** - మనస్ = మనస్సును; శుద్ధికరంబు = శుద్ధిచేయునది; **సర్వోత్కృష్టఫలప్రదాయకంబు** - సర్వ = అన్నిటికన్నను; ఉత్కృష్ట = శ్రేష్టమైన; ఫల = ఫలితములను;

ప్రదాయకంబున్ = చక్కగాకలుగజేయునది; దేవర్షివర్య - దేవర్షి = దేవఋషులలో; వర్యా = శ్రేష్టుని; ముఖవినిస్సృతంబునైన - ముఖ = నోటినుండి; వినిస్సృతంబున్ = చక్కగావినిపింపబడినది; ఐన = అయిన; యీ - ఈ = ఈ; యధ్యాత్మపారోక్ష్యంబునెవ్వండు - అధ్యాత్మ = ఆధ్యాత్మిక; పారోక్ష్యంబున్ = ఉపాఖ్యానమును; ఎవ్వండు = ఎవరైతే; పఠియించునెవ్వండు - పఠియించు = చదివునో; ఎవ్వండు = ఎవరైతే; వినునట్టివారు - వినున్ = వినునో; అట్టి = అటువంటి; వారున్ = వారు; లింగశరీరవిధూననంబుగావించి - లింగశరీర = లింగశరీరమును; విధూననంబున్ = విడువబడినదిగా; కావించి = చేసి; ముక్తసమస్తబంధుడయి - ముక్త = విముక్తమైన; సమస్త = సమస్తమైన; బంధులు = బంధములు కలవాడు; అయి = అయ్యి; విదేహకైవల్యంబునొంది - విదేహ = దేహరహితమైన; కైవల్యమున్ = ముక్తిని; ఒంది = పొంది; సంసారమునందుఁబరిభ్రమింపడనిన - సంసారమున్ = ఇక సంసారము ; అందున్ = అందు; పరిభ్రమింపరు = తిరుగరు; అనినన్ = అనగా; మైత్రేయునకు - మైత్రేయున్ = మైత్రేయుని; కున్ = కి; విదురుండిట్లనియె - విదురుండు = విదురుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-896-| మునినాథ - ముని = మునియైన; నాథ = ప్రభువా; ప్రచేతసులా - ప్రచేతసులు = ప్రచేతసులు; ఆ = ఆ; ఘనమగు - ఘనము = మిక్కిలిగొప్పది; అగు = అయిన; రుద్రోపదిష్ట - రుద్ర = శివునిచే; ఉపదిష్ట = ఉపదేశింపబడిన; కమలోదరకీర్తనముననేగతిఁబొందిరి - కమలోదర = విష్ణుమూర్తి {కమలోదరుడు - కమలము ఉదరమున కలవాడు , విష్ణువు}; కీర్తనమునన్ = స్తోత్రమును; ఏ = ఏ; గతిన్ = విధముగ; పొందిరి = పొందిరి; = వనజాక్షుఁడు - వనజాక్షుడు = విష్ణుమూర్తి {వనజాక్షుఁడు - వనజము (పద్మము) వంటి కన్నులు యున్నవాడు , విష్ణువు}; సంతసింప - సంతసింపన్ = సంతోషించునట్లు; వారనఘాత్మా - వారున్ = వారు; అనఘాత్మ = పుణ్యాత్ముడా.

4-897-| కడఁగి - కడగి = పూని; మఱి = మరి; వారు - వారున్ = వారు; యాదృచ్ఛికతనుజేసి - యాదృచ్ఛికతనున్ = అప్రయత్నత; జేసి = వలననైనను; హరికి - హరి = విష్ణుమూర్తి; కిన్ = కి; నిత్యప్రియుండగు - నిత్య = శాశ్వతమైన; ప్రియుండు = ప్రియమైనవాడు; హరునిఁగాంచి - హరుని = శివుని; కాంచి = దర్శించి; యతనివలని - అతని = అతని; వలని = నుండి; యనుగ్రహమంది - అనుగ్రహమున్ = అనుగ్రహమును; అంది = పొంది; మోక్షమందిరని - మోక్షమున్ = ముక్తిని; అందిరి = పొందిరి; అని = అని; చెప్పితది - చెప్పితి = చెప్పితివి; అది = అది; నిశ్చయంబు - నిశ్చయంబున్ = నిశ్చయమే; మఱియు - మఱియున్ = ఇంకను.

4-898-| హరిదర్శన - హరి = విష్ణుమూర్తి; దర్శన = దర్శనమునకు; పూర్వంబిహ - పూర్వమున్ = పూర్వము; ఇహ = ఇక్కడివి; పరలోకములందునా - పర = పైవియైన; లోకముల్ = లోకములు; అందున్ = లోను; ఆ = ఆ; నృపాలతనయులందిరి - నృపాలతనయులన్ = రాకుమారులు; అందిరి = పొందిరి; యే - ఏ = ఎలాంటి; ఫలములనందఱు - ఫలములన్ = ఫలితములను; అందఱున్ = వారందరు; నిరతినెఱింగింపుమన - నిరతిన్ = మిక్కిలి ఆసక్తితో; ఎఱిగింపుము = తెలుపుము; అనన్ = అనగా; మునివరుఁడు - ముని = మునులలో; వరుడు = శ్రేష్ఠుడు; పలికెన్ = పలికెను.

4-899-| విను = వినుము; **జనకాదేశము** - జనక = తండ్రి యొక్క ; ఆదేశమున్ = ఆజ్ఞను; **ముదమునఁదాల్చి** - ముదమున్ = సంతోషముతో; తాల్చి = ధరించి, స్వీకరించి; **నృపాత్మజులు** - నృపాత్మజులున్ = రాకుమారులు; **సముద్రోదరమందనుపమ** - సముద్ర = సముద్రము; ఉదరమున్ = కడుపు; అందున్ = లో; అనుపమ = సాటిలేని; **జపయజ్ఞంబుననొనరఁదపంబూని** - జపయజ్ఞంబునన్ = జపయజ్ఞము; ఒనరన్ = పొసగునట్లుగా; తపంబున్ = తపస్సునకు; పూని = పూనుకొని; **ముదమునొందుచునుండన్** - ముదమున్ = సంతోషమును; ఒందుచున్ = పొందుతూ; ఉండగన్ = ఉండగా.

4-900-| **పదివేలేఁడులు** - పదివేల = పదివేల (10, 000); ఏడులు = సంవత్సరములు; నిష్ఠను = నియమపాలనను; వదలక = వదలిపెట్టకుండగా; **తపమాచరింప** - తపమున్ = తపస్సును; ఆచరింపన్ = చేయగా; **వారలకర్థిన్** - వారల్ = వారి; కిన్ = కి; అర్థిన్ = కోరి; **సదయాంతరంగుఁడభయప్రదుఁడు** - సదాయాంతరంగుడున్ = హరి {సదాయాంతరంగుడు - సత్ (మిక్కలి) దయా (కృపగల) అంతరంగుడు (మనసుగలవాడు) , విష్ణువు}; అభయప్రదుడున్ = హరి {అభయప్రదుడు - అభయము ఇచ్చువాడు, విష్ణువు}; **సనాతనుఁడునైన** - సనాతనుడున్ = హరి {సనాతనుడు - పురాతనుడు, విష్ణువు}; **ఐన** - అయిన = ఐన; **పద్మోదరుఁడున్** - పద్మోదరుడున్ = హరి {పద్మోదరుడు - పద్మము ఉదరమునను్నవాడు, విష్ణువు}.

4-901-। అనుపమ = సాటిలేని; **శాంతములగు** - శాంతములున్ = శాంతముకలవి; అగు = అయిన; నిజ = తన; **తనురశ్ములచే** - తను = శరీరముయొక్క; రశ్మలు = కాంతులు; చేన్ = చేత; **నృపాలతనయతపోవేదనలు** - నృపాలతనయ = రాజకుమారుల; తపః = తపస్సు యొక్క; వేదనలున్ = బాధలను; **శమింపఁగఁజేయుచుననయముఁబ్రత్యక్షమయ్యెనచ్యుతుఁడంతన్** - శమింపగన్ = శాంతించునట్లు; చేయుచున్ = చేస్తూ; అనయమున్ = అవశ్యము; ప్రత్యక్షము = ప్రత్యక్షము; అయ్యెన్ = అయ్యెను; అచ్యుతుడు = హరి {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు, విష్ణువు}; అంతన్ = అంతట; =

4-902-। **ఘనమేరుశృంగసంగతనీలమేఘంబు** - ఘన = గొప్ప; మేరు = మేరు; శృంగ = పర్వతశిఖరము; సంగతన్ = సాంగత్యముగల; నీలమేఘంబున్ = నీలిమేఘము వలె; **నెఱి** - నెఱిన్ = నిండుగా; **గరుడస్కంధనివసితుండుఁగమనీయ** - గరుడ = గరుత్మంతుని; స్కంధ = మూపున; నివసితుండున్ = వసించుతున్నవాడు; కమనీయ = మనోజ్ఞమైన; **నిజదేహకాంతి** - నిజ = తన; దేహ = శరీర; కాంతి = కాంతిచే; **విపాటితాభీలాఖిలాశాంతరాళ** - విపాటిత = విరగగొట్టబడిన; ఆభీల = భయంకరమైన; అఖిలా = సమస్తమైన; ఆశాంత = దిక్కుల; అంతరాళ = లోపలి; **తముఁడు** - తముండు = చీకటిగలవాడు; **సుమహితాష్టాయుధ** - సు = మిక్కిలి; మహిత = గొప్ప; అష్ట = ఎనిమిది; ఆయుధ = ఆయుధములు {విష్ణుని అష్టాయుధములు - 1 శంఖము 2చక్రము 3శార్జ్ఞము అనెడి విల్లు , 4కత్తి 5పద్మము 6గదా 7దండము 8శూలము}; **సుమనోమునీశ్వర** - సుమనః = దేవతలు; ముని = మునులలో; ఈశ్వర = శ్రేష్ఠులు; **సేవకపరిజనసేవితుండు** - సేవక = సేవకులు; పరిజన = పరివారములుచేతను; సేవితుండు = సేవింపబడుతున్నవాడు; **మండితకాంచనకుండలరుచిరోపలాలిత** - మండిత = అలంకృతమైన; కాంచన = బంగారపు;

కుండల = చెవికుండలములు; రుచిర = కాంతులచే; ఉపలాలిత = బుజ్జగింపబడుతున్న; **వదనకపోలతలుఁడు** - వదన = మోము; కపోల = చెక్కిళ్ళు; తలుడు = ప్రదేశములు కలవాడు.

4-902.1-I **చారునవరత్నదివ్యకోటీరధరుఁడు** - చారు = అందమైన; నవరత్న = నవరత్నములు పొదిగిన; దివ్య = దివ్యమైన; కోటీర = కిరీటము; ధరుడు = ధరించినవాడు; **కౌస్తుభప్రవిలంబమంగళగళుండు** - కౌస్తుభ = కౌస్తుభమణి; ప్రవిలంబ = చక్కగావేళ్ళాడుతున్; మంగళ = శుభప్రదమైన; గళుండు = కంఠముగలవాడు; **లలితపీతాంబరప్రభాలంకృతుండు** - లలిత = అందమైన; పీతాంబర = పట్టుబట్టల; ప్రభా = కాంతులచే; అలంకృతుడు = అలంకరింపబడినవాడు; **హారకేయూరవలయమంజీరయుతుఁడు** - హార = హారములు; కేయూర = బాహుపురులు; వలయ = కంకణములు; మంజీర = అందెలు; యుతుడు = కలిగినవాడు.

4-903-| **లలితాయతాష్టభుజమండలమధ్యస్ఫురితరుచివిడంబితలక్ష్మీలలనాకాంతిస్పర్ధాకలిత లసద్వైజయంతికా శోభితుఁడున్** - లలిత = అందమైన; అష్ట = ఎనిమిది; భుజ = భుజముల; మధ్యస్ = మధ్యభాగము, వక్షస్థలము; స్ఫురిత = విలసిల్లి; రుచి = వెలుగులు; విడంబిత = వెదజల్లుతున్న; లక్ష్మీలలన = లక్ష్మీదేవి; కాంతి = కాంతితో; స్పర్థా = పోటీకి; ఆకలిత = వచ్చుచున్న; లసత్ = అందమైన; వైజయింతికా = వైజయింతికా మాలచే; శోభితుండు = శోభిల్లుతున్నవాడు;

4-904-| **సురగరుడయక్షకిన్నర** - సుర = దేవతలు; గరుడ = గరుడులు; యక్ష = యక్షులు; కిన్నర = కిన్నరలచే; **నిరుపమజేగీయమాననిఖిలాశాసంభరిత** - నిరుపమ = సాటిలేని విధముగ; జేగీయమాన = స్తుతింపబడుటచే; నిఖిల = సకల; ఆశా = దిక్కులు; సంభరిత = నిండిపోయిన; **యశోమహనీయస్ఫురణుండునగునప్పురాణపురుషుండెలమిన్** - యశో = కీర్తిగలిగిన; మహనీయ = గొప్పగా; స్ఫురణుండు = తెలియబడువాడు; అగు = అయిన; ఆ = ఆ; పురాణపురుషుండు = హరి; ఎలమిన్ = సంతోషముతో; =

4-905-| **కరుణావలోకనంబులునిరవొంద** - కరుణ = దయతోకూడిన; అవలోకనంబులున్ = చూపులు; ఇరవొంద = విలసిల్లగా; **నృపాలసుతులనీక్షించి** - నృపాలసుతులన్ = రాజకుమారులను; ఈక్షించి = చూసి; **రమావరుఁడంబుదగంభీరమధురభాషలఁబలికెఁబ్రియముదూఁకొనుచుండన్** - రమావరుడు = విష్ణుమూర్తి; అంబుద = సముద్రము వంటి; గంభీర = గంభీరమైన; మధుర = తియ్యని; భాషలన్ = పలుకులతో; పలికెన్ = పలికెను; ప్రియము = ప్రేమ; దూకొనుచుండన్ = తొణికిసలాడుచుండగా; = =

4-906-| **తాపసోత్తములగు** - తాపస = తాపసులలో; ఉత్తములు = ఉత్తమమైనవారు; అగు = అయిన; ప్రచేతసులు = ప్రచేతసులు; **వేడ్క** - వేడ్కన్ = వేడుకతో; **వినుఁడు** - వినుడు = వినండి; మీరలు = మీరు; **సౌహార్దముననభిన్నధర్ములగుట** - సౌహార్దమునన్ = స్నేహముతో; అభిన్న = ఒకేవిధమైన; ధర్ములు = ధర్మములుగలవారు; అగుటన్ = అగుటచేత; **భవత్సౌహృదమునకేనుజాలఁబరితోషమందితి** - భవత్ = మీమధ్యగల;

సౌహృదమున్ = స్నేహముభావముల; కున్ = కు; ఏనున్ = నేను; చాలన్ = మిక్కిలి; పరితోషమున్ = సంతోషమును; అందితి = పొందితి; **సమత** - సమతన్ = చక్కగా; **నేఁడు** - నేడు = ఈనాడు.

4-907-| **అనయమును** - అనయమునున్ = అవశ్యము; మీ = మీ యొక్క; **మనోరథమొనరింతునెఱుంగఁబలుకుఁడుత్తములగు** - మనోరథమున్ = కోరికలను; ఒనరింతున్ = తీర్చెదను; ఎఱుంగన్ = తెలియునట్లు; పలుకుడు = చెప్పండి; ఉత్తములు = శ్రేష్ఠులు; అగు = అయిన; **మిమ్మనుదినమునెవ్వఁడు** - మిమ్మున్ = మిమ్ములను; అనుదినమున్ = ఎల్లప్పుడు; ఎవ్వడున్ = ఎవరైతే; **సుఖశయనుఁడై** - సుఖ = సుఖముగా; శయనుడు = విశ్రాంతితీసుకొనుచున్నవాడు; ఐ = అయ్యి; **మదిలోనఁదలఁచునా** - మదిన్ = మనసు; లోన్ = లోపల; తలచున్ = తలచుతుండునో; ఆ = ఆ; **నరుఁడెపుడున్** - నరుడున్ = మానవుడు; ఎపుడున్ = ఎప్పుడు.

4-908-| **భ్రాతృజన** - భ్రాతృ = సోదరులైన; జన = వారి; **సౌహృదంబును** - సౌహృదంబునున్ = స్నేహమును; **భూతదయాగుణము** - భూత = జీవులయెడ; దయా = దయకలిగి యుండెడి; గుణమున్ = లక్షణమును; **విమలబుద్ధియు** - విమల = స్వచ్ఛమైన; బుద్ధియున్ = బుద్ధి; సుజన = మంచివారి; **ప్రీతియుఁగల్గి** - ప్రీతియున్ = ప్రేమను; కల్గి = కలిగియుండి; **సుఖించును** - సుఖించునున్ = సుఖములనుభవించుచుండును; **వీతసమస్తాఘుఁడగుచు** - వీత = వదలివేసిన; సమస్తా = సమస్తమైన; అఘుడు = పాపములు కలవాడు; అగుచున్ = అవుతూ; **విశ్వములోనన్** - విశ్వము = జగతి; లోనన్ = లోపల.

4-909-| **మఱియు** - మఱియున్ = ఇంకనూ; **రుద్రగీతంబయిన** - రుద్ర = శివునిచే; గీతంబున్ = స్తోత్రము చేయబడినది; అయిన = అయిన; **మదీయస్తవంబెవ్వరనుదినంబును** - మదీయ = నా యొక్క; స్తవంబున్ = స్తుతిని; ఎవ్వరున్ = ఎవరైతే; అనుదినంబున్ = ప్రతిదినము; **స్తోత్రంబు** - స్తోత్రంబున్ = కీర్తించుట; చేయుదురు = చేసెదరో; **వారలకభిమతవరంబులు** - వారల్ = వారి; కిన్ = కి; అభిమత = కోరిన; వరంబులున్ = వరములను; **శోభనకరంబగు** - శోభనకరంబున్ = శోభను యిచ్చెడిది యగు; **ప్రజ్ఞయునిత్తు** - ప్రజ్ఞయున్ = ప్రజ్ఞను; ఇత్తున్ = ఇచ్చెదను; మీరలు = మీరు; **ముదన్వితులై** - ముదన్వితులు = సంతోషముకలవారు; ఐ = అయ్యి; **జనకాదేశంబంగీకరించుటంజేసి** - జనక = తండ్రి; ఆదేశంబున్ = ఆజ్ఞను; అంగీకరించుటన్ = అంగీకరించుట; చేసి = వలన; **మీకీర్తి** - మీ = మీ యొక్క; కీర్తిన్ = యశస్సును; **లోకంబుల** - లోకంబులన్ = లోకములన్నిటను; విస్తరిల్లు = వ్యాపించును; **మీకుననూనబ్రహ్మగుణుండునాత్మసంతతింజేసి** - మీ = మీ; కున్ = కు; అనూన = వెలితిలేనంత; బ్రహ్మ = గొప్ప; గుణుండున్ = గుణములుగలవాడు; ఆత్మ = తన; సంతతిన్ = సంతానము; చేసి = వలన; **లోకత్రయపరిపూర్ణ** - లోకత్రయ = ముల్లోకములను; పరిపూర్ణ = నిండుదనముచేయగల; **గుణాకరుండునైన** - గుణా = గుణములకు; ఆకరుండు = నివాసమైనవాడు; అగు = అయిన; పుత్రుండు = కుమారుడు; **సంభవింపంగలండు** - సంభవింపంగలడు = పుట్టగలడు; **కండుమహాముని** - కండు = కండుడు అనెడి; మహా = గొప్ప; ముని = ముని; **తపోవినాశార్థంబుగానింద్రునిచేతఁబ్రేషిత** - తపః = తపస్సును; వినాశ = భంగము; అర్థంబున్ = చేయుట; కాన్ = కొరకు; ఇంద్రునిన్ = ఇంద్రుని; చేతన్ = చేత; ప్రేషిత = ప్రేరేపింపబడినది; **యగు** - అగు =

అయిన; ప్రమ్లోచ = ప్రమ్లోచ; యనునప్సరస - అనున్ = అనెడి; అప్సరస = అప్సరస {అప్సరసలు - 1రంభ 2ఊర్వశి 3తిలోత్తమ 4మేనక ఆది దేవనర్తకిలు}; గర్భంబుదాల్చి - గర్భంబున్ = గర్భమును; తాల్చి = ధరించి; యమ్మునీంద్రుని - ఆ = ఆ; ముని = మునులలో; ఇంద్రునిన్ = శ్రేష్ఠుని; వీడ్కొని = వదలి; దివంబునకుంజను - దివంబున్ = స్వర్గమున; కున్ = కు; చను = వెళ్ళెడి; సమయంబునంబ్రసూతయై - సమయంబునన్ = సమయములో; ప్రసూత = ప్రసవించినది; ఐ = అయ్యి; తత్పుత్రిని - తత్ = ఆ; పుత్రిని = కుమార్తెను; వృక్షంబులందుఁబెట్టి - వృక్షంబుల్ = చెట్లు; అందున్ = లో; పెట్టి = ఉంచి; చనిన - చనినన్ = వెళ్ళగా.

4-910-| ఆ = ఆ; శిశువపుడు - శిశువు = శిశువు; అపుడున్ = అప్పుడు; పేరాఁకలిచేఁగుంది - పేరాకలి = అత్యధికమైన ఆకలి; చేన్ = చేత; కుంది = భాధపడి; వావిచ్చి = నోరువిప్పి; బిట్టు = గట్టిగా; వాపోవుచుండనాలించి - వాపోవుచుండన్ = ఏడ్చుచుండగా; ఆలించి = విని; యటకు - అట = అక్కడ; కున్ = కి; రాజైన - రాజు = ప్రభువు; ఐన = అయినట్టి; సోముఁడు - సోముడు = సోముడు; వచ్చి = వచ్చి; వలనొప్ప - వలనొప్పన్ = నేర్పు; ఒప్పన్ = ఒప్పునట్లుగా; నవసుధావర్షియైన - నవ = మృదువైన; సుధా = అమృతమును; వర్షి = స్రవించెడి; ఐన = అయిన; యాత్మీయ - ఆత్మీయ = తన యొక్క; తర్జనినర్థిఁబానమ్ము - తర్జని = చూపుడువేలు; అర్థిన్ = కోరి; పానమ్మున్ = తాగునట్లు; చేయింపంగఁబెరిఁగి - చేయింపగన్ = చేయించగా; పెరిగి = పెరిగి; యయ్యిందువదనఁగన్యావరారోహఁగడఁక - ఆ = ఆ; ఇందు = చంద్రుని వంటి; వదనన్ = మోముకలామెని; కన్యా = కన్యలలో; వర = ఉత్తములలో; ఆరోహ = గొప్పామెని; కడకన్ = పూని; మారిష = మారిష; యను - అను = అనెడి; చెలువఁబుణ్యుండు - చెలువన్ = స్త్రీని {చెలువ - చిన్నవయసుకల, స్త్రీ}; పుణ్యుండు = పుణ్యుడు; ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి.

4-910.1-| యన్నృపునిచేఁబ్రజా - ఆ = ఆ; నృపునిన్ = రాజు; చేన్ = చేత; ప్రజా = సంతానము; విసర్గావసరమునందు - విసర్గా = పుట్టించెడి; అవసరంబునన్ = పని; అందున్ = లో; వేడ్కఁదదాదిష్టులైన - వేడ్కన్ = కోరి; తత్ = దానియందు; ఆదిష్టులు = ఆనతియ్యబడినవారు; మీరలందఱును - మీరలు = మీరు; అందఱునున్ = అందరును; నెయ్యమున - నెయ్యమునన్ = స్నేహముతో; వివాహంబుగండ - వివాహంబున్ = వివాహము; కండు = చేసికొనుడు; యని - అని = అని; సరోరుహనయనుఁడిట్లనియె - సరోరుహనయనుడు = విష్ణుమూర్తి {సరోరహనయనుడు - సరోరుహము (పద్మము) వంటి నయనుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; మఱియు - మఱియున్ = ఇంకనూ.

4-911-| అనఘాత్ములారా = పుణ్యాత్ములారా; యభిన్నధర్మశీలురయిన - అభిన్న = ఒకేవిధమైన; ధర్మ = ధర్మమున; శీలురు = నడచెడివారు; అయిన = అయినట్టి; మీకునందఱకునా - మీ = మీ; కున్ = కు; అందఱు = అందరు; కున్ = కి; ఆ = ఆ; సుమధ్యయైన - సు = చక్కటి; మధ్య = నడుముకలిగినామె; ఐన = అయిన; కన్య = స్త్రీ; యభిన్నధర్మశీలయు - అభిన్న = సమగ్రమైన; ధర్మ = ధర్మముగల; శీలయున్ = నడవడికకలామె; భవదర్పితాశయయునయిన - భవత్ = మీ యందు; అర్పిత = అర్పింపబడిన; ఆశయమున్ = ఆశయములుకలామె; అయిన = అయిన; భార్య = భార్య; యగు -

అగు = అగును; మీరలప్రతిహత - మీరలు = మీరు; అప్రతిహత = తిరుగులేని; తేజస్కులై - తేజస్కులు = తేజస్సుగలవారు; ఐ = అయ్యి; దివ్యవర్షసహస్రంబులు - దివ్య = దివ్యమైన; వర్ష = సంవత్సరములు; సహస్రంబులున్ = వేలకొలది; భౌమదివ్యభోగంబులు - భౌమ = భౌతికమైన; దివ్య = దివ్యమైన; భోగంబులున్ = భోగములను; మదనుగ్రహులై - మత్ = నా యొక్క; అనుగ్రహులు = అనుగ్రహముగలవారు; ఐ = అయ్యి; యనుభవించెదరంత - అనుభవించెదరు = అనుభవించెదరు; అంత = అంతట; నాయందులు - నా = నా; అందలన్ = ఎడ; భక్తింజేసి - భక్తిన్ = భక్తి; చేసి = వలన; నిర్మలాంతఃకరణులై - నిర్మల = స్వచ్ఛమైన; అంతఃకరణులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; యీ - ఈ = ఈ; భోగంబులు - భోగంబులున్ = భోగములను; నిరయ = నరకమునకు; ప్రాయంబులుగాఁదలంచి - ప్రాయంబులును = సమానమైనవి; కాన్ = అగునట్లు; తలంచి = భావించి; మదీయస్థానంబునొందెదరని - మదీయ = నా యొక్క; స్థానంబున్ = స్థానమును; ఒందెదరు = పొందెదరు; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; =

4-912-| అరయ - అరయన్ = తరచిచూసినచో; గృహస్థులయ్యును - గృహస్థులు = గృహస్థులు; అయ్యును = అయినప్పటికిని; మదర్పితకర్ములునస్మదీయ - మత్ = నాకు; అర్పిత = అర్పింపబడిన; కర్ములున్ = కర్మములు చేయువారు; అస్మదీయ = నా యొక్క; సుందర = అందమైన; చరితామృతశ్రవణతత్పరమానసయాతయాములున్ - చరిత = వర్తనలు యనెడి; అమృత = అమృతమును; శ్రవణ = వినుట యనెడి; తత్ = వాటియందు; పర = లగ్నమైన; మానస = మనసులు; యాత = గడచిన; యాములున్ = జాములుగలవారు; సరసగుణాఢ్యులై - సరస = సరసమైన; గుణా = గుణములు యనెడి; ఆఢ్యులు = సంపదగలవారు; ఐ = అయ్యి; తనరు = అతిశయించెడి; సాధులకీ - సాధుల్ = మంచివారి; కిన్ = కి; గృహముల్ = గృహములు; దలంప - తలంపన్ = భావింపగా; దుష్కర = కష్టములుకలిగించెడి; భవబంధహేతువులుగావు - భవబంధ = భవబంధములనుకలిగించుటకు; హేతువులు = కారణములు; కావు = కావు; నృపాత్మజులార - నృపాత్మజలులారా = రాకుమారులారా; యెన్నఁడున్ - ఎన్నడున్ = ఎల్లప్పుడును.

4-913-| అదియెట్లంటిరేని - అది = అది; ఎట్లు = ఏ విధముగా; అంటిరేని = అనినచో.

4-914-| అనుపమబ్రహ్మవాదులగునంచితయోగిజనానుగీయమాన - అనుపమ = సాటిలేని; బ్రహ్మవాదులు = ఆధ్యాత్మికవాదులు; అగు = అయిన; అంచిత = మనోహరమైన; యోగి = యోగులుయైన; జనా = వారిచే; అనుగీయమాన = కీర్తింపబడెడి; నిజకథాసముత్సుకుఁడనందగు - నిజ = తన; కథా = కథలుయందు; సమ = మిక్కిలి; ఉత్సుకుండున్ = ఉత్సాహముగలవాడు; అనన్ = అనుటకు; తగు = తగిన; నేను = నేను; మదీయులందనూతనముగనుందుఁ గావుననుదారత - మదీయులు = నావారు; అందున్ = ఎడల; అనూతనముగన్ = అరమరికలేకుండగ; ఉందున్ = ఉంటాను; కావునన్ = కనుక; ఉదారతన్ = విస్తారముగ; వారికినీ - వారి = వారి; కిన్ = కి; ఈ = ఈ; గృహావళుల్ - గృహ = గృహస్థ; ఆవళుల్ = సమూహములు; ఘనభవబంధహేతువులుగావిది - ఘన = మిక్కిలి; భవ = సంసారమనెడి; బంధ =

బంధములను కలిగించెడి; హేతువులు = కారణములు; కావు = కావు; ఇది = ఇది; యంతయు - అంతయున్ = అంతా; నిక్కమారయన్ - నిక్కమున్ = నిజమైనది; అరయన్ = తరచిచూసినచో.

4-915-| సరసుఁడనగు - సరసుడను = సరసముగా యుండెడివాడను; అగు = అయిన; ననుఁబొందిన - ననున్ = నన్ను; పొందిన = పొందినట్టి; పురుషులు = మానవులు; ఘనశోకమోహమోదంబులఁబొందరుగావుననెనయఁగను త్రిపురుషాధీశ్వరుఁడ - ఘన = అత్యధికమైన; శోక = దుఃఖము; మోహ = వ్యామోహముల; మోదంబులన్ = పరిమళములను; పొందరు = పొందరు; కావునన్ = అందుచేత; ఎనయగన్ = ఎంచిచూసినచో; త్రిపురుషాధీశ్వరుడన్ = త్రిపురుషాత్మకమైన ప్రభువును {త్రిపురుషాధీశ్వరుడు - త్రిపురుష ( 1క్షరపురుషుడైన వ్యక్తి 2అక్షర పురుషుడైన జీవుడు 3అంతర్యామియైన పురుషోత్తముడు) తానేయైన ప్రభువు }; = బ్రహ్మభూతుఁడనగుదున్ - బ్రహ్మభూతుండు = పరబ్రహ్మయైనవాడను; అగుదున్ = అవుతాను.

4-916-| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; పలుకుచున్న = పలుకుతున్న; పురుషార్థభాజనుండగు - పురుషార్థ = పురుషార్థములను {పురుషార్థములు - ధర్మార్థకామమోక్షములు అనెడి చతుర్విధములు }; భాజనుండున్ = ఆధారమైనవాడు; అగు = అయిన; జనార్దనుని - జనార్ధనునిన్ = హరిని; దర్శించి = దర్శించి; తద్దర్శనవిధ్వస్త రజస్తమోగుణులయిన - తత్ = అతని; దర్శన = దర్శినమువలన; విధ్వస్త = ధ్వంసము చేయబడిన; రజస్ = రజోగుణము; తమః = తమోగుణములు; గుణులు = గుణములుకలవారు; అయిన = అయిన; ప్రచేతసులు = ప్రచేతసులు.

4-917-| కరసరసీరుహంబులెసకంబెసఁగన్ - కర = చేతులుయనెడి; సరసీరుహంబుల = పద్మముల {సరసీరుహము - సరసున పుట్టునది, పద్మము}; ఎసకము = అతిశయము; ఎసగన్ = అతిశయించగా; ముకుళించి = ముడిచి; గద్గద = బొంగురుపోయిన; స్వరములఁజేసి - స్వరములన్ = కంఠముల; చేసి = తో; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి; సర్వశరణ్యునగణ్యునిందిరావరునజితున్ - సర్వశరణ్యున్ = విష్ణుమూర్తిని {సర్వశరణ్యుడు - నిఖిలములకు శరణముయైనవాడు, విష్ణువు}; అగణ్యున్ = విష్ణుమూర్తిని {అగణ్యుడు - గణించుటకురానివాడు, విష్ణువు}; ఇందిరావరున్ = విష్ణుమూర్తిని {ఇందిరావరుడు - ఇందిర (లక్ష్మీదేవి యొక్క) వరుడు (భర్త) , విష్ణువు}; అజితున్ = విష్ణుమూర్తిని {అజితుడు - గెలుచటకు సాధ్యము కానివాడు, విష్ణువు}; గుణాఢ్యుననవద్యచరిత్రుఁబవిత్రునచ్యుతుంబరుఁబరమేశునీశు - గుణాఢ్యున్ = విష్ణుమూర్తిని {గుణాఢ్యుడు - సుగుణములు యనెడి సంపదగలవాడు , విష్ణువు}; అనవద్యచరిత్రున్ = విష్ణుమూర్తిని {అనవద్యచరిత్రుడు - మచ్చలేని నడవడికగలవాడు, విష్ణువు}; పవిత్రున్ = విష్ణుమూర్తిని {పవిత్రుడు - పవిత్రతేతానైనవాడు, విష్ణువు}; అచ్యుతున్ = విష్ణుమూర్తిని {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు , విష్ణువు}; పరున్ = విష్ణుమూర్తిని {పరుడు - అతీతమైనవాడు, విష్ణువు}; పరమేశున్ = విష్ణుమూర్తిని {పరమేశుడు - పరమమైన (అత్యుత్తమమైన) ఈశుడు , విష్ణువు}; ఈశున్ = విష్ణుమూర్తిని {ఈశుడు - ఈశత్వము (ప్రభుత్వము)గలవాడు , విష్ణువు}; భవబంధవిమోచనుఁ

బద్మలోచనున్ - భవబంధవిమోచనున్ = విష్ణుమూర్తిని {భవబంధవిమోచనుడు - సంసారబంధనములనుండి విముక్తిని ప్రసాదించువాడు, విష్ణువు}; పద్మలోచనున్ = విష్ణుమూర్తిని {పద్మలోచనుడు - పద్మముల వంటి కన్నులుగలవాడు, విష్ణువు}.

4-918-| కేశవ = నారాయణ {కేశవ - మంచివెంట్రుకలుగలవాడు, కేవలము శుభమైనవాడు, విష్ణువు}; సంతతక్లేశనాశనుఁడవు - సంతతక్లేశనాశనుడవు = నారాయణ {సంతతక్లేశనాశనుడవు - నిత్యము క్లేశముల (చిక్కుల)ను నాశనముచేయువాడవు , విష్ణువు}; = {క్లేశములు - చిత్తవృత్తులనుండి జనించునవి యైదు 1ప్రమాణము (త్రివిధప్రమాణములు అవ 1ఇంద్రియగోచరము 2అనుమానము 3శబ్దప్రమాణము) 2విపర్యయము (ప్రమాణాతీతమైనది) 3మిథ్య (ఉన్న స్థితికి వేరుగ దర్శించుట) 4నిద్ర (గుర్తించెడి సామర్థ్యము లోపించుట) 5స్మృతి (ప్రమాణము లేనప్పటికిని గుర్తించుట) } గురుసన్మనోవాగగోచరుఁడవు నిద్ధమనోరథహేతుభూతోదారగుణనాముఁడవు - గురుసన్మనోవాగగోచరుడవు = నారాయణ {గురుసన్మనోవాగగోచరుడవు - మిక్కిలి మంచివారి మనస్సులకు వాక్కులకు గోచరుడవు (అందెడివాడవు) , విష్ణువు}; ఇద్ధమనోరథహేతుభూతోదార గుణనాముడవు = నారాయణ {ఇద్ధమనోరథహేతుభూతోదారగుణనాముడవు - ఇద్ధ (ప్రసిద్ధమైన) మనోరథ (శ్రేయస్సులకు)హేతుభూత (కారణమైన) ఉదార (ప్రసాదించెడి) గుణ (సుగుణములకు)నాముడవు (పేరుబడ్డవాడవు) , విష్ణువు}; = సత్త్వగుణుఁడవఖిలవిశ్వోద్భవస్థితివిలయార్థధృతనిత్యవిపులమాయాగుణవిగ్రహుఁడవు - సత్త్వగుణుడవు = నారాయణ {సత్త్వగుణుడవు - సత్త్వగుణముగలవాడవు, విష్ణువు}; అఖిలవిశ్వోద్భవస్థితివిలయార్థధృత నిత్యవిపులమాయా గుణవిగ్రహుడవు = నారాయణ {అఖిలవిశ్వోద్భవస్థితివిలయార్థధృతనిత్యవిపులమాయాగుణవిగ్రహుడవు - సమస్తమైన లోకములకు ఉద్భవ (సృష్టి) స్థితి లయముల అర్థ (ప్రయోజనములకు) ధృత(ధరింపబడిన) నిత్య (శాశ్వతమైన) విపుల (విస్తారమైన) మాయా (మాయతోకూడిన) గుణ (గుణములు) విగ్రహుడవు (రూపముకలవాడ , విష్ణువు}; = = మహితాఖిలేంద్రియ మార్గనిరధిగతమార్గుఁడవతిశాంతమానసుఁడవు - మహితాఖిలేంద్రియమార్గనిరవధిగతమార్గుడవు = నారాయణ {మహితాఖిలేంద్రియమార్గనిరవధిగతమార్గుడవు - మహిత (గొప్ప) అఖిల (సర్వ) ఇంద్రియముల (నడవడికకు) నిరవధిక (ఎడతెగని) గత (వెళ్ళిన మార్గమున) (అధిగతుతుడవు), విష్ణువు}; అతిశాంతిమానసుడవు = నారాయణ {అతిశాంతిమానసుడవు - మిక్కిల శాంతిస్వభావముగలవాడవు,విష్ణువు};

4-918.1-| తవిలిసంసారహారిమేధస్కుఁడవును - తవిలిసంసారహారిమేధస్కుడవును = నారాయణ {తవిలిసంసారహారి మేధస్కుడవు - తవిలి (తగులుకొన్న) సంసార (భవబంధములను) హారి (హరించునట్టి) మేధస్కుడవు (బుద్ధిబలముగలవాడవు), విష్ణువు}; దేవదేవుఁడవును - దేవదేవుడవును = నారాయణ {దేవదేవుడవు - దేవవుళ్ళకే దేవుడవు , విష్ణువు}; వాసుదేవుఁడవును - వాసుదేవుడవును = నారాయణ {వాసుదేవుడవు - వసుదేవుని పుత్రుడవు , కృష్ణుడవు}; సర్వభూతనివాసివి = నారాయణ {సర్వభూతనివాసివి - సర్వ (సకల) భూతముల (జీవుల) యందును నివసించెడివాడవు , విష్ణువు}; సర్వసాక్షివైన - సర్వసాక్షివిన్ = నారాయణ {సర్వసాక్షివి - సమస్తమునకు సాక్షీభూతుడవు, విష్ణువు}; ఐన = అయిన; నీకు - నీకున్ = నీకు; నమస్కారమయ్య - నమస్కారమున్ = నమస్కారము; అయ్య = తండ్రి; కృష్ణా = కృష్ణుడా.

4-919-| మఱియును = ఇంకను.

4-920-| తోయరుహోదరాయ = విష్ణుమూర్తి {తోయరుహోదరాయ - తోయరుహము (పద్మము) ఉదరాయ (గర్భమునగలవాడ), విష్ణువు}; భవదుఃఖహరాయ = విష్ణుమూర్తి {భవదుఃఖహరాయ - భవ (సంసారము)యొక్క దుఃఖములను హరాయ (హరించెడివాడ), విష్ణువు}; నమోనమః = నమస్కారము; పరేశాయ = విష్ణుమూర్తి {పరేశాయ - పర (అత్యున్నతమైన) ఈశ (దైవమా), విష్ణువు}; సరోజకేసరపిశఙ్గవినిర్మలదివ్యభర్మవస్త్రాయ = విష్ణుమూర్తి {సరోజకేసరపిశఙ్గవినిర్మలదివ్యభర్మవస్త్రాయ - సరోజ (పద్మము)ల కేసరముల వలె పిశంగ (పసుపురంగు)గల వినిర్మల (స్వచ్ఛమైన) దివ్య (దివ్యమైన) భర్మ (బంగారు) వస్త్రాయ (బట్టలుధరించినవాడ), విష్ణువు}; పయోజసన్నిభపదాయ = విష్ణుమూర్తి {పయోజసన్నిభపదాయ - పయోజ (పద్మము) సన్నిభ (సమానమైమ) పదాయ (పాదములుగలవాడ), విష్ణువు}; సరోరుహమాలికాయ = విష్ణుమూర్తి {సరోరుహమాలికాయ - సరోరుహ (పద్మము)ల మాలికధరించినవాడ, విష్ణువు}; కృష్ణాయ = విష్ణుమూర్తి {కృష్ణాయ - కృష్ణ (నల్లనివాడు) అయినవాడ}; పరాపరాయ = విష్ణుమూర్తి {పరాపరాయ - పరము అపరమూ కూడ అయినవాడ , పరలోకములకే పరమైనవాడ, విష్ణువు}; సుగుణాయ = విష్ణుమూర్తి {సుగుణాయ - సుగుణములుగలవాడ, విష్ణువు}; సురారిహరాయ = విష్ణుమూర్తి {సురారిహరాయ - సురారుల (రాక్షసుల)ను హరాయ (హరించువాడ) విష్ణువు}; వేధసే = విష్ణుమూర్తి {వేధసే - సృష్టికర్తయైనవాడ, విష్ణువు}.

4-921-| అని = అని; వినుతించి = స్తుతించి.

4-922-| కమలదళాక్ష = హరి {కమలదళాక్ష - కమలముల వంటి అక్ష (కన్ను)లుగలవాడ) , విష్ణువు}; **దుఃఖలయకారణమై** - దుఃఖ = శోకములను; లయ = నాశనముచేయుటకు; కారణము = కారణభూతుడు; ఐ = అగుటకు; తగు = తగిన; తావకీన = నీ యొక్క; **రూపముననివార్య** - రూపమున్ = స్వరూపమును; అనివార్య = వారింపరాని; దుర్భర = భరింపరాని; **విపద్దశ** - విపత్ = ఆపదలచెందెడి; దశన్ = పరిస్థితి యందలి; **దుఃఖమునొందు** - దుఃఖమున్ = దుఃఖమును; ఒందు = పొందెడి; **మాకు** - మాకున్ = మాకు; నీ = నీ యొక్క; **సుమహితసత్కృపాగరిమఁజూపుటకంటె ననుగ్రహంబు** - సు = మిక్కిలి; మహిత = గొప్పదైన; సత్ = సత్యవంతమైన; కృపా = దయ యొక్క; గరిమన్ = విస్తృతిని; చూపుట = చూపించుట; కంటెన్ = కంటెను; అనుగ్రహంబు = కరుణించుట; **లోకమునఁదలఁపనొండొకటిగల్గునె** - లోకమునన్ = జగత్తులో; తలపన్ = తరచి చూసిన; ఒండొకటిన్ = ఇంకొకటి; కల్గునె = ఉండునా ఏమి, ఉండదు; భక్తఫలప్రదాయకా = హరి {భక్తఫలప్రదాయకా - భక్త(భక్తులకు) ఫల (మంచి ఫలితములను) ప్రదాయకా (చక్కగాయిచ్చువాడు) విష్ణువు}.

4-923-| భూరిశివేతరాపహవిభూతిసమేత = హరి {భూరిశివేతరాపహవిభూతిసమేత - భూరి (గొప్ప) శివ (శుభములకు) ఇతర (వ్యతికరమైనవాటిని) అపహ (పోగొట్టెడి) విభూతి (వైభవము) సమేత (తో కూడి యుండెడివాడ) , విష్ణువు}; మహాత్మ = హరి {మహాత్మ - మహా (గొప్ప, పరమ)ది యైన ఆత్మ, విష్ణువు}; **దీనరక్షారతినొప్పు** - దీన = దీనులను; రక్షా = రక్షించుటయందు; రతిన్ = ప్రీతితో; ఒప్పు = ఒప్పెడి; **నీవు** - నీవున్ = నీవు; **చిరకాలమునన్** - చిర = ఎంతో; కాలమునన్ = కాలమునుండి; **సుఖవృత్తి** - సుఖ = చక్కటి; వృత్తిన్ = విధముగా; **వీరు** - వీరున్ = వీరు; మా = మా యొక్క; **వారలటంచు** - వారలు = వాళ్ళు; అటన్ = అని; అంచున్ = అనుచూ; **బుద్ధిననవద్య** - బుద్ధిన్ = మనసున; అనవద్య = హరి {అనవద్య - నిందలేనివాడ, విష్ణువు}; **తలంచిన** - తలంచినన్ = భావించిన; **యంతమాత్ర** - అంతమాత్రన్ = అంతమాత్రము; **సత్కారమె**

- సత్కారమే = గౌరవమే; చాలునట్లగుటగాకిటు - చాలున్ = మాకు చాలు; అట్లు = ఆ విధముగ; అగుటన్ = అగుటయే; కాక = కాకుండగ; ఇటున్ = ఈ విధముగ; సన్నిధిపైతివీశ్వరా - సన్నిధి = ఎదుటకివచ్చినవాడవు; ఐతివి = అయినావు; ఈశ్వరా = భగవంతుడా.

4-924-| అరయఁగ - అరయగన్ = పరిశీలించినచో; క్షుద్రభూతహృదయంబులయందులనంతరాత్మవై - క్షుద్ర = అల్పమైన; భూత = జీవుల; హృదయంబులన్ = హృదయముల; అందున్ = లోపల; అంతరాత్మవున్ = అంతరాత్మవు; ఐ = అయ్యి; తిరముగనుండు - తిరముగన్ = స్థిరముగా; ఉండు = ఉండెడి; నీవు - నీవున్ = నీవు; భవదీయ = నీ యొక్క; పదాంబురుహద్వయార్చనాపరమతులైన - పద = పాదములు యనెడి ; అంబుజ = పద్మముల {అంబురుహము - అంబువు (నీరు యందు) ఈరుహము (పుట్టినది) , పద్మము}; ద్వయ = జంటను; అర్చనా = పూజించుట యందు; పర = లగ్నమైన; మతులు = మనసులుగరవారు; ఐన = అయిన; మాకును - మాకున్ = మాకు; శుభప్రదభూరిమనోరథంబులీవరుదుగనీవె - శుభ = శుభములను; ప్రద = ఇచ్చెడి; భూరి = గొప్ప; మనోరథంబుల్ = కోరికలను; ఈవున్ = నీవు; అరుదుగన్ = అపూర్వముగై; ఈవే = ఈయవా ఏమి, ఇచ్చెదవు; భక్తహృదయ = హరి {భక్తహృదయ - భక్తుల హృదయమున ఉండెడివాడ, విష్ణువు}; ప్రమదప్రద = హరి {ప్రమదప్రద - ప్రమద (సంతోషము)ను ప్రద (ఇచ్చెడివాడ), విష్ణువు}; ముక్తినాయకా = హరి {ముక్తినాయకా - మోక్షమునకు ప్రభువా, విష్ణువు}.

4-925-| అయినను - అయిననున్ = అయినప్పటికిని; విను = వినుము; సరోజాయతలోచన = హరి {సరోజాయతలోచన - సరోజ (పద్మముల) వంటి ఆయత (పెద్ద) లోచన (కన్నులుగలవాడ) , విష్ణువు}; వరమోక్షమార్గప్రవర్తకుఁడవుఁ బురుషార్థభూత విస్తరుఁడవునగు - పరమ = అత్యుత్తమమైన; మోక్ష = మోక్షము యొక్క; మార్గ = మార్గమున; ప్రవర్తకుడవు = నడచెడివాడవు; పురుషార్థభూత = ధర్మార్థకామమోక్షములైనవానిని; విస్తరుడవు = అతిశయింపజేయువాడవు; అగున్ = అయినట్టి; నీవుదగిలి - నీవున్ = నీవు; తగిలి = పూని; ప్రసన్నుఁడవగుట - ప్రసన్నుడవు = ప్రసన్నమైనవాడవు; అగుటన్ = అగుట; మాకునర్థి - మాకున్ = మాకు; అర్థిన్ = కోరి; మనోభీష్టమైన - మనోభిష్టము = కోరిన కోరికలు ; అయినన్ = అయిన; వరంబయ్యెనైనను - వరంబున్ = వరము; అయ్యెన్ = అయ్యెను; ఐనన్ = అయినను; నాథ = ప్రభువా; పరాపరుండవైన - పరాపరుండవు = భగవంతుడవు; ఐన = అయిన; నిన్నొకవరంబర్థింతుమనినను - నిన్నున్ = నిన్ను; ఒక = ఒక; వరంబున్ = వరమును; అర్థింతుమున్ = కోరెదము; అనిననున్ = అన్నప్పటికిని; భువిఁదావకీన - భువిన్ = ప్రపంచములో; తావకీన = నీ యొక్క; విభూతులెన్ననంతమెఱుఁగంగరామినినంతుఁడనుచుఁబలుకుదురు - విభూతుల్ = వైభవములను; ఎన్నన్ = ఎంచుటకు; అంతమున్ = పూర్తిగా; ఎఱుగంగరామిన్ = తెలియరాకపోవుటచేత; అనంతుడన్ = అనంతుడవు; అనుచున్ = అనుచూ; పలుకుదురు = పలుకుతారు.

4-925.1-| = నిన్ననదిగానఁబరమపురుష - నిన్నున్ = నిన్ను; అదిగాన = అందుచేత; పరమపురుష = నారాయణ; యేవరంబని - ఏ = దేనిని; వరంబున్ = వరము; అని = అని; కోరుదు - కోరుదుము = కోరెదము; మేము = మేము;

దప్పిగొన్న - దప్పికన్ = దాహము; కొన్న = వేసిన; బాలకుఁడబ్ధినీళ్ళెన్నిగ్రోలు - బాలకుడు = పిల్లవాడు; అబ్ధిన్ = సముద్రమునుండి; నీళ్లు = నీళ్ళు; ఎన్ని = ఎన్ని; గ్రోలు = తాగును.

4-926-| ఇదియునుంగాక - అదియునున్ = ఇంతే; కాక = కాకుండగ.

4-927-| పూని = యత్నించి; భవత్పదాంబురుహమూలనివాసులమైన - భవత్ = నీ యొక్క ; పద = పాదములు యనెడి; అంబురుహ = పద్మముల; మూల = అరికాలు వద్ద; నివాసులము = ఆశ్రయించి ఉండెడివారము; ఐన = అయిన; మేము = మేము; మేధానిధి = జ్ఞాని {మేధానిధి - బుద్ధిబలమునకు నిధివంటివాడు , జ్ఞాని}; నీవిలోకనముఁదక్కఁగ నన్యముఁగోరనేర్తుమే - నీ = నీ యొక్క; విలోకనమున్ = దర్శనమును; తక్కన్ = తప్పించి; అన్యమున్ = ఇతరములను; కోరన్ = కోరుటను; నేర్తుమే = చేయగలమా ఏమి, చేయలేము; మానితపారిజాతకుసుమస్ఫుట నవ్యమరంద లుబ్దశోభానయశాలి - మానిత = పూజనీయమైన; పారిజాతకుసుమ = పారిజాతపుష్పము; స్ఫుటన్ = వెలువడెడి; నవ్య = సరికొత్త; మరంద = పూదేనె; లబ్ద = లభించుటచే; శోభానయ = శోభనుపొందిన; శాలి = వర్తనగలిగినది; యైన - ఐన = అయిన; మధుపంబు - మధుపంబున్ = తేనెటీగ; భజించునె - భుజించునే = తాగునా ఏమి, తాగదు; యన్యపుష్పముల్ - అన్య = ఇతర; పుష్పముల్ = పూలయందు.

4-928-| హరి = నారాయణ; భవదీయమాయననయంబునుజెందిననేము - భవదీయ = నీ యొక్క ; మాయన్ = మాయలో; అనయంబున్ = ఎల్లప్పుడు; చెందిన = పడెడి; ఏము = మేము; నిచ్చలుంగరమనురక్తినేది - నిచ్చలున్ = నిత్యము; కరమున్ = మిక్కిలి; రక్తిన్ = ఆసక్తితో; ఏది = ఏదయితే; తుదగా - తుద = అత్యంత ప్రయోజనము; కాన్ = అగునట్లు; భవకర్మలమై - భవ = సంసారపు; కర్మలమున్ = కర్మలుచేయువారము; ఐ = అయ్యి; ధరిత్రిపైఁదిరుగుదుమంతదాఁక - ధరిత్రి = భూమి; పైన్ = మీద; తిరుగుదుము = వర్తించెదమో; అంతదాక = అప్పటిదాకా; భవదీయజనంబులతోడి - భవదీయ = నీ యొక్క ; జనంబుల్ = వారి; తోడి = తోటి; సంగతిన్ = సాంగత్యమును; గురుమతి - గురు = పెద్ద; మతిన్ = మనసుతో; జన్మజన్మములకున్ = అన్నిజన్మలందుకూడ; సమకూరఁగఁజేయు - సమకూరగన్ = కలుగునట్లు; చేయు = చేయుము; మాధవా = నారాయణ.

4-929-| కమలాధీశ్వర = నారాయణ {కమలాధీశ్వర - కమల (లక్ష్మీదేవి) కి అధీశ్వర (భర్త) , విష్ణువు}; తావకీనవరభక్తవ్రాతసంసర్గలేశముతోడన్ - తావకీన = నీయొక్క; వర = శ్రేష్ఠమైన; భక్త = భక్తు; వ్రాత = సమూహముతోడి; సంసర్గ = సాంగత్యము యొక్క; లేశము = చిన్నభాగము; తోడన్ = తోటి; సరిగాఁదలంపమెలమిన్ - సరి = సమానము; కాన్ = అగునట్లు; తలపము = భావించము; ఎలమిన్ = తెలివికలిగి; స్వర్గాపవర్గాది - స్వర్గ = స్వర్గము; అపవర్గ = మోక్షము; ఆది = మొదలగు; సౌఖ్యములన్నన్ - సౌఖ్యములన్ = సౌఖ్యములను; అన్నన్ = అనినచో; వినుమానుషంబులగునీ - విను = వినుము; మానుషంబులు = మానవకల్పితములు; అగున్ = అయిన; ఈ = ఈ; కామంబులంజెప్పనేల - కామంబులన్ = కోరికలను; చెప్పన్ = చెప్పుట; ఏలన్ = ఎందులకు;

మునీంద్రస్తుతపాదపద్మసుజనాలాపానుమోదాత్మకా - ముని = మునులలో; ఇంద్ర = ఇంద్రుని వంటివారిచే; స్తుత = స్తోత్రముచేయబడెడి; పాద = పాదములు యనెడి; పద్మ = పద్మములను గురించి; సు = మంచి; జన = వారి; ఆలాప = మాటల వలన; అనుమోద = సంతోషించెడి; ఆత్మకా = మనసుకలవాడా.

4-930-| మఱియు - మఱియున్ = ఇంకను; భగవద్భక్తసంగంబుల - భగవత్ = భగవంతుని; భక్త = భక్తులతోటి; సంగంబులన్ = సాంగత్యములు; యందుఁదృష్ణాప్రశమనంబులైన - అందున్ = అందు; తృష్ణ = మిక్కిలి ఆశను; అప్రశమనంబులున్ = పోగొట్టునవి; ఐన = అయిన; మృష్టకథలు - మృష్ట = రుచికరములైన; కథలు = కథలు; చెప్పఁబడుటచే - చెప్పబడుటన్ = చెప్పబడుట; చేన్ = చేత; భూతంబుల - భూతంబుల్ = జీవుల; యందు - అందున్ = ఎడల; వైరంబునునుద్వేగంబును - వైరంబున్ = శతృత్వమును; ఉద్వేగంబునున్ = ఆతురతలు; లేకుండునని - లేకుండును = లేకుండగాపోవును; అని = అని.

4-931-| వనముల - వనములన్ = అడవులలో; ముక్తసంగులగువారు - ముక్త = వదిలేసిన; సంగులు = తగులములుగలవారు; అగున్ = అయిన; వారు = వారు; నుతింపఁదనర్తువీవుగావుననిలఁబుణ్యతీర్థములఁబోలఁబవిత్రము - నుతింపన్ = స్తుతింపగా; తనర్తువు = తృప్తిచెందెదవు; ఈవున్ = నీవు; కావునన్ = కనుక; ఇలన్ = భూమిపైన; పుణ్య = పుణ్యవంతములైన; తీర్థములన్ = తీర్థములను; పోలన్ = వలె; పవిత్రమున్ = పవిత్రమును; చేయఁబూని - చేయన్ = చేయవలెనని; పూని = పూనుకొని; యర్థినిఁబదచారులై - అర్థినిన్ = కోరి; పదచారులు = పాదచారులు; ఐ = అయ్యి; ధరఁజరించు - ధరన్ = భూమిపైన; చరించు = వర్తించెడి; భవత్పదభక్తసంగమంబనుపమభూరిసంసృతిభయస్థునిబుద్ధి - భవత్ = నీ యొక్క; భక్త = భక్తులతోడి; సంగమంబునున్ = సాంగత్యములు; అనుపమ = సాటిలేని; సంసృతి = భవ, సంసార; భయస్థునిన్ = భయముచెందినవాని; బుద్ధిన్ = బుద్ధికి; రుచింపకుండునే - రుచింపకన్ = రుచించకుండగా; ఉండునే = ఉండునా ఏమి, ఉండదు.

4-932-| కావున - కావునన్ = అందుచేత.

4-933-| వనరుహపత్రలోచన = నారాయణ {వనరుహపత్రలోచన - వనరుహము (తామర) యొక్క పత్రము (ఆకు)లవంటి లోచన (కన్నులుగలవాడ), విష్ణువు}; భవత్సఖుఁడైన - భవత్ = నీ యొక్క; సఖుండున్ = స్నేహితుడు; ఐన = అయిన; సుధాంశుమౌళితోడి - సుధాంశుమౌళి = శివుని {సుధాంశుమౌళి - సుధ (చంద్రుని) అంశ (రేఖ)ని మౌళి (శిరోలంకారముగా ధరించినవాడు), శివుడు}; తోడి = తోటి; నిమిషమాత్ర - నిమిష = నిమిషము పాటు సమయము; మాత్ర = మాత్రమైన; సంగతిఁగడిందివ్రణంబును - సంగతిన్ = సాంగత్యమువలన; కడింది = పెద్ద; వ్రణంబునున్ = పుండును; దుశ్చికిత్సమున్ననఁదగు - దుశ్చికిత్సమున్ = మాన్పరానిది; అనన్ = అనుటకు; తగు = తగినట్టి; జన్మరోగమునకర్మిలి - జన్మరోగమున్ = పుట్టుకలు అనెడి రోగమున; కున్ = కు; వైద్యుఁడవైననిన్నునేమనయముఁజూడఁగంటిమి - వైద్యుడవు = పోగొట్టువాడవు; ఐన = అయిన; నిన్నున్ = నిన్ను; ఏము = మేము; అనయమున్ = అవశ్యము; చూడగంటిమి =

చూడగలిగితిమి; **కృతార్థులమై** - కృతార్థులము = సార్థకమైన జన్మ కలవారము; ఐ = అయ్యి; **తగమంటిమీశ్వరా** - తగన్ = చక్కగా; మంటిమి = కాపాడబడితిమి; ఈశ్వరా = నారాయణ.

4-934-| దేవా = భగవంతుడా; **మదీయస్వాధ్యాయాధ్యయనంబులును** - మదీయ = మా యొక్క; స్వాధ్యాయము = వేదాధ్యయము; అధ్యయనంబు = అద్యయనము; **గురుప్రసాదంబును** - గురు = గురుదేవుల; ప్రసాదంబునున్ = అనుగ్రహము; **విప్రవృద్ధానువర్తనంబునునార్యజననమస్కరణంబును** - విప్ర = బ్రాహ్మణుల; వృద్ధ = పెద్దల; అనువర్తనంబున్ = అనుసరించుటలు; ఆర్య = పూజనీయమైన; జన = వారికి; నమస్కరణంబునున్ = నమస్కరించుటలు; **సర్వభూతానసూయయునన్నవిరహితంబుగాననేక** - సర్వ = అఖిల; భూతా = జీవుల; అనసూయయున్ = అసూయలేకపోవుటను; అన్న = ఆహారము; విరహితంబుగాన్ = లేకుండగా; అనేక = ఎక్కువ; **కాలంబుదకంబులయందు** - కాలంబున్ = కాలము; ఉదకంబుల్ = నీళ్ళ; అందున్ = లో; **సుతప్తంబయిన** - సు = మిక్కిలి; తప్తంబున్ = తపింపబడినది; అయిన = అయిన; **తపంబు** - తపంబున్ = తపస్సును; **చేయుటయునివి** - చేయుటయున్ = చేయుట; ఇవి = ఇవి; **యన్నియునుబురాణపురుషుండవైన** - అన్నియునున్ = అన్ని; పురాణపురుషుండవున్ = పూరాణకాలము నుండియు ఉన్న పురుషుడవు ; ఐన = అయిన; **భవదీయపరితోషంబుకొఱకునగుంగాక** - భవదీయ = నీ యొక్క; పరితోషంబున్ = సంతోషము; కొఱకున్ = కోసము; అగుగాక = అగుగాక; **యని** - అని = అని; **విన్నవించెదము** - విన్నవించెదమున్ = చెప్పుకొనెదము; అని = అని; **వెండియునిట్లనిరి** - వెండియున్ = మరల; ఇట్లు = ఇట్లు; అనిరి = అనిరి.

4-935-| మను = మనువు; పద్మాసన = బ్రహ్మదేవుడు; **ధూర్జటి** - దూర్జటి = శివుని; **ప్రముఖధీమంతుల్** - ప్రముఖ = మొదలగు; ధీమంతుల్ = ధీశక్తియుతులు; **తపోజ్ఞానసత్త్వ** - తపో = తపస్సు; జ్ఞాన = జ్ఞానము; సత్త్వ = సత్తువల; **నిరూఢిందగువారు** - నిరూఢిన్ = నేర్పరితనములతో; తగు = తగినవారు; **నీమహిమమున్** - నీ = నీ యొక్క ; మహిమమున్ = మహత్యము; **వర్ణింపఁబారంబెఱుంగనివారయ్యునునోపినంత** - వర్ణింపన్ = వర్ణించుటకు; పాఱంబున్ = పరిమితిలు; ఎఱుంగనివారు = తెలియనివారు; అయ్యున్ = అయినప్పటికిని; ఓపినంత = సామర్థ్యమున్నంతవరకు; **వినుతుల్** - వినతుల్ = స్తుతించుటలు; **గావింతురట్లౌటనేమును** - కావింతురు = చేసెదరు; అట్లు = ఆ విధముగ; ఔటన్ = అగుటవలన; ఏమునున్ = మేము; **నిన్నర్థి** - నిన్నున్ = నిన్ను; అర్థిన్ = కోరి; **నుతింతుమీశ** - నుతింతుము = స్తుతింతుము; ఈశ = భగవంతుడా; వరదా = నారాయణ {వరదా - వరములను దా (ఇచ్చువాడ) , విష్ణువు}; **బుద్ధ్యాదిమూలంబుగన్** - బుద్ధిన్ = బుద్ధి; ఆది = మొదలగువాని; మూలంబునన్ = ద్వారా.

4-936-| అని = అని; **మఱియు** - మఱియున్ = ఇంకను; **సముండవునాదిపురుండవుఁబరుండవు** - సముండవు = హరివి {సముండవు - ఇంద్రియాదులందు సమముగా వర్తించువాడవు, విష్ణువు}; ఆదిపురుషుండవు = హరివి {ఆదిపురుషుండవు - సృష్టికి ఆది నుండి యున్న పురుషుడవు , విష్ణువు}; పరుండవు = హరివి {పరుండవు - సమస్తమునకు అతీతమైనవాడవు, విష్ణువు}; శుద్ధుండవు = హరివి {శుద్ధుండవు - పరిశుద్ధమైనవాడవు, విష్ణువు}; వాసుదేవుండవు = హరివి

{వాసుదేవుండవు - వసుదేవుని పుత్రుడవు, విష్ణువు}; సత్త్వమూర్తివియు - సత్త్వమూర్తివియున్ = హరివి {సత్త్వమూర్తివి - సత్త్వ గుణముస్వరూపమైనవాడవు, విష్ణువు}; భగవంతుండవునైన - భగవంతుడవున్ = హరివి {భగవంతుండవు - ఐశ్వర్యములుగలవాడవు, విష్ణువు}; ఐన = అయిన; నీకు - నీకున్ = నీకు; నమస్కరించెదము = నమస్కరింతుము; అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ ; ప్రచేతసులచేత - ప్రచేతసుల్ = ప్రచేతసుల; చేతన్ = చేత; నుతింపంబడి - నుతింపబడి = స్తుతింపబడి; శరణ్యవత్సలుండగు - శరణ్య = శరణుజొచ్చినవారి యెడల; వత్సలుండు = వాత్సల్యముగలవాడు; అగు = అయిన; హరి = నారాయణుడు; సంతుష్టాంతరంగుండై - సంతుష్టాంతరంగుండు = సంతృప్తిపొందిన మనసుగలవాడు; ఐ = అయ్యి; వారల = వారు; కోరినయట్ల - కోరిన = కోరిన; అట్ల = విధముగా; వరంబులిచ్చిన - వరంబున్ = వరములు; ఇచ్చిన = ఇవ్వగా.

4-937-| అనయమూ - అనయమున్ = అవశ్యము; నృపనందనుల్ = రాజకుమారులు; ముదమారసన్నుతిఁజేయఁగాఁ మనములోఁ బరితోషమంది - ముదమార = సంతోషస్ఫూర్తిగా; సన్నుతిన్ = స్తుతించుటలు; చేయగాన్ = చేయగా; మనము = మనసు; లోన్ = లో; పరితోషమున్ = సంతోషమును; అంది = చెంది; రమాహృదీశుఁడు - రమాహృదీశుండు = నారాయణుడు {రమాహృదీశుడు - రమ (లక్ష్మీదేవి)కి హృదీశుడు (భర్త) , విష్ణువు}; భక్తపాలనకరుండు = నారాయణుడు {భక్తపాలనకరుడు - భక్తులను పాలించుట చేయువాడు , విష్ణువు}; తదీయదర్శనలాలసాత్మకులాత్మలందనివి - తదీయ = అతనిని; దర్శన = దర్శించవలెననెడి; లాలస = మిక్కిలి ఆసక్తిగల; ఆత్మకులు = మనసుగలవారు; ఆత్మలన్ = మనసులలో; తనివిన్ = తృప్తిని; చాలక = తీరక; చూడనాత్మపదంబుకేఁగె - చూడన్ = చూస్తుండగా; ఆత్మ = తన; పురంబున్ = నగరమున; కున్ = కి; ఏగెన్ = వెళ్ళెను; రయంబునన్ = వేగముగా.

4-938-| తదనంతరంబ = తరువాత; ప్రచేతసులు = ప్రచేతసులు; భగవదాజ్ఞ - భగవత్ = హరి యొక్క; ఆజ్ఞన్ = ఆజ్ఞను; శిరంబుల - శిరంబులన్ = తల; ధరియించి = దాల్చి; సముద్రసలిల - సముద్ర = సాగర; సలిల = నీటినుండి; నిర్గతులయి - నిర్గతులు = వెలువడినవారు; అయి = అయ్యి.

4-939-| భూరిసమున్నతి - భూరి = అత్యధికమైన; సమున్నతిన్ = ఎత్తుగా; నాకద్వారనిరోధంబుగాఁగఁదగఁబెరిఁగిన - నాక = స్వర్గము యొక్క; ద్వార = ద్వారమునకు; కాగన్ = అగునట్లుగా; తగన్ = మిక్కిలిగా; పెరిగిన = పెరిగిపోయిన; యా - ఆ = ఆ; భూరుహసంఛన్నాఖిల - భూరుహ = చెట్లచే; సంఛన్నా = కప్పబడిన; అఖిల = సమస్తమైన; ధారుణినీక్షించి - ధారుణిన్ = భూమిని; ఈక్షించి = చూసి; రాజతనయులు - రాజతనయలు = రాకుమారులు; వరసన్ - వరుసన్ = వరసగా.

4-940-| ఘనకుపితాత్ములై - ఘన = గొప్ప; కుపిత = కోపముగల; ఆత్మలున్ = మనసులుగలవారు; ఐ = అయ్యి; విలయకాలభయంకరహవ్యవాహలోచను - విలయ = ప్రళయ; కాల = కాలమునందలి; భయంకర = భయంకరమైన; హవ్యవాహనలోచనున్ = శివుని {హవ్యవాహనలోచనుడు - హవ్యవాహనుడు (అగ్ని) లోచనుడు (కన్నులగలవాడు), శివుడు};

గతినుగ్రులై - గతిన్ = వలె; ఉగ్రులు = కోపముగలవారు; ఐ = అయ్యి; ధరణిచక్రము - ధరణి = భూ; చక్రమున్ = మండలమును; నిర్వసుధారుహంబుగాననయముఁజేయఁబూనిన - నిర్వసుధారుహంబున్ = చెట్లులేనిది; కాన్ = అగునట్లు; అనయమున్ = తప్పకుండ; చేయన్ = చేయవలెనని; పూనినన్ = సంకల్పించిన; జనాధిపసూనుల - జనాధిపసూనులన్ = రాకుమారుల {జనాధిపసూనులు - జనాధిప (రాజు యొక్క) సూనులు (పుత్రులు) , రాకుమారులు}; మోములందుఁదామనలసమీరముల్ - మోముల్ = ముఖములు, నోర్లు; అందున్ = నుండి; తాము = తాము; అనల = అగ్నిదేవుడు; సమీరముల్ = వాయుదేవుడు; జననమంది - జననమున్ = పుట్టుటను; అంది = చెంది; కుజంబులఁగాల్పఁజొచ్చినన్ - కుజంబులన్ = చెట్లను {కుజంబులు - కు (భూమి) నుండి జంబులు (పుట్టినవి), చెట్లు}; కాల్పన్ = కాల్చివేయుట; చొచ్చినన్ = మొదలిడెను.

4-941-| నలినభవుఁడామహీజ - నలినభవుడున్ = బ్రహ్మదేవుడు {నలినభవుడు - నలినము (పద్మము) అందు భవుడు (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; ఆ = ఆ; మహీజ = వృక్షములు; ప్రళయముఁగని - ప్రళయమున్ = ప్రళయమును; కని = చూసి; వచ్చి = వచ్చి; ధరణిపాలతనూజాతుల - ధరణీపాల = రాజు యొక్క ; తనూజాతులన్ = కుమారులను; మధురోక్తులనుపశాంతులఁగావించుచును - మధుర = తీయని; ఉక్తులన్ = మాటలతో; ఉపశాంతులన్ = శాంతించినవారిని; కావించుచునున్ = చేయుచూ; నయముదూఁకొనఁబలికెన్ - నయమున్ = మృదుత్వము; దూకొనన్ = అతిశయించుతుండగా; పలికెను = పలికెను.

4-942-| అట్లు = ఆవిధముగ; పలికి = చెప్పి; వారలనుపశమితక్రోధులంజేసిన - వారలన్ = వారిని; ఉపశమిత = శాంతించిన; క్రోధులన్ = కోపముగలవారు; చేసినన్ = చేసిన; యనంతరంబ - అనంతరంబ = తరువాత.

4-943-| అవశిష్టధరణీరుహంబులు - అవశిష్ట = మిగిలిన; ధరణీరుహంబులున్ = చెట్లు {ధరణీరుహంబులు - ధరణి (భూమి)నుండి పుట్టినవి , చెట్లు}; భయమంది - భయమున్ = భయమును; అంది = చెంది; తివిరి = పూని; చతుర్ముఖాదేశముననను - చతుర్ముఖ = బ్రహ్మదేవుని {చతుర్ముఖుడు - నాలుగు ముఖములుగలవాడు, బ్రహ్మదేవుడు}; ఆదేశముననున్ = ఆదేశముప్రకారము; మారిష = మారిష; యను - అను = అనెడి; సతీమణిఁదమకూఁతునునా - సతీమణిన్ = స్త్రీలలో మణివంటియామెను; ఆ = ఆ; ప్రచేతసులకునర్థినిచ్చెనా - ప్రచేతసుల్ = ప్రచేతసులు; కున్ = కు; అర్థిన్ = కోరి; ఇచ్చెన్ = ఇచ్చెను; నరపాలకసూనులు - నరపాలకసూనులున్ = రాజకుమారులు; దక్షునకరయంగ - దక్షన్ = దక్షున; కున్ = కు; అరయంగన్ = చూడగా; మున్నీశ్వరాపరాధమునఁబ్రాప్తమైనట్టి - మున్ను = పూర్వము; ఈశ్వర = శివుని యెడల; అపరాధమునన్ = చేసినతప్పువలన; ప్రాప్తము = కలిగిన; అట్టి = అటువంటి; జనపాలజన్మంబునకుఁగారణంబైన - జనపాల = రాజవంశమున; జన్మంబునన్ = పుట్టుట; కున్ = కు; కారణంబున్ = కారణము; ఐన = అయిన; నలిననయననాదరంబునఁగమలజునాజ్ఞఁజేసి - నలిననయనన్ = స్త్రీని {నలిననయన - నలినము (పద్మము)ల వంటి నయన (కన్నులుగలామె) , స్త్రీ}; ఆదరమునన్ = మన్ననతో; కమలజున్ = బ్రహ్మదేవుని {కమలజుడు - కమలమున పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; ఆజ్ఞన్ = ఆజ్ఞ; చేసి = ప్రకారము.

4-943.1-| = కడఁక - కడకన్ = పూని; దీపింప - దీపింపన్ = ప్రకాశముగా; విధివత్ప్రకారముననను - విధివత్ = విధింబడిన; ప్రకారముననునున్ = ప్రకారముగా; వరుసనందఱుఁగూడి - వరుసన్ = వరుసగా; అందఱున్ = అందరు; కూడి = కలిసి; వివాహమైరిగడవ - వివాహమైరి = పెండ్లిచేసుకొనిరి; కడవన్ = దాటుటకు; వచ్చునె = వచ్చునా ఏమి, రాదు; దైవసంకల్పమెందు - దైవ = దేవుని; సంకల్పమున్ = సంకల్పమును; ఎందున్ = ఎక్కడైనా.

4-944-| కలదే = ఉన్నదా; జగతింబదురు - జగతిన్ = ప్రపంచములో; పదురు = పదిమంది; నృపులకిలనొక - నృపాల = రాజుల; కిన్ = కి; ఇలన్ = భూమిమీద; ఒక = ఒక; భార్య = భార్య; యెందుఁబొసఁగునె - ఎందున్ = ఎక్కడైనా; పొసగునె = జరుగునా ఏమి; వినఁగా - వినగన్ = వినెదమన్నను; నలినోదరు = హరి {నలినోదరుడు - నలినము (పద్మము) ఉదరమునగలవాడు, విష్ణువు}; ఘనమాయా - ఘన = గొప్ప; మాయా = మాయవలన; కలితాద్భుతములకు - కలిత = కలిగిన; అద్భుతముల్ = అద్భుతముల; కున్ = కు; నతులుగావింపఁదగున్ - నతులున్ = స్తుతులు; కావింపన్ = చేయుట; తగున్ = తగును.

4-945-| అంతఁజాక్షుషమన్వంతరంబున - అంతన్ = అంతట; చాక్షుస = చాక్షుస అనెడి; మన్వంతరంబునన్ = మన్వంతరములో {మన్వంతరములు - పద్నాలుగ, 1స్వాయంభువ 2స్వారోచిష 3ఉత్తమ 4తామస 5రైవత 6చాక్షుస 7వైవస్వత 8సూర్యసావర్ణి 9దక్షసావర్ణి 10బ్రహ్మసావర్ణి 11ధర్మసావర్ణి 12రుద్రసావర్ణి 13రౌచ్య 14భౌచ్య మన్వంతరములు ( పాఠాంతరములు కూడ కలవు) ప్రస్తుతము వైవశ్వతమన్వంతరము జరుగుచున్నది }; దైవచోదితుండై - దైవ = దైవముచేత; చోదితుండు = ప్రేరేపింపబడినవాడు; ఐ = అయ్యి; యిష్టప్రజాసర్గంబుగావించుచుఁబ్రసిద్ధుండైన - ఇష్ట = యజ్ఞరూపమైన; ప్రజా = సంతానము; సర్గంబున్ = సృష్టించుట; కావించుచున్ = చేయుచూ; ప్రసిద్ధుండున్ = ప్రసిద్ధిపొందినవాడు; ఐనన్ = అయినట్టి; దక్షుండు = దక్షుడు; పూర్వదేహంబుగాలవిద్రుతంబగుచుండంబ్రచేతసులకునమ్మారిష - పూర్వ = పాత; దేహంబున్ = శరీరమును; కాల = కాలమున; విద్రుతంబున్ = కరిగింపబడినది; అగుచుండన్ = అగుతుండగా; ప్రచేతసుల్ = ప్రచేతసుల; కున్ = కు; ఆ = ఆ; మారిష = మారిష; యను - అను = అనెడి; భార్య = భార్య; యందు - అందున్ = అందు; సంభవించి = పుట్టి; నిజకాంతింజేసి - నిజ = తన; కాంతిన్ = ప్రభలు; జేసి = వలన; సమస్తతేజోధనుల తేజంబును బిహితంబుగాఁ జేయుచుఁగర్మదాక్ష్యంబున - సమస్త = సమస్తమైన; తేజః = తేజస్సు; ధనుల్ = సంపదగాగలవారి; తేజంబునున్ = తేజస్సులను; పిహితంబునున్ = కప్పబడినవి; చేయుచున్ = చేయుచూ; కర్మ = యజ్ఞకర్మలుచేయుటయందు; దాక్ష్యంబునన్ = దక్షత, సమర్థతవలన; దక్షుండను - దక్షుండు = దక్షుడు; అను = అనెడి; నామంబువహించి - నామంబున్ = పేరు; వహించి = ధరించి; బ్రహ్మచేతంబ్రజాసర్గరక్షయందు - బ్రహ్మ = బ్రహ్మదేవుని; చేతన్ = చేత; ప్రజా = సంతానమును; సర్గ = సృష్టిని; రక్ష = రక్షించుట; అందున్ = అందు; నియోగింపంబడి = నియమించబడి; మరీచ్యాదులందత్తద్వ్యాపారంబులందు - మరీచి = మరీచి; ఆదులన్ = మొదలగువారి; అందున్ = యెడల; తత్తత్ = ఆయా; వ్యాపారంబుల్ = వ్యవహారములు; అందున్ = లో; నియోగించి = నియమించి; యుండె - ఉండెన్ = ఉండెను; అంత = అంతట.

4-946-| **ఒనరఁబ్రచేతసులుత్పన్న** - ఒనరన్ = చక్కగా; ప్రచేతసుల్ = ప్రచేతసులు; ఉత్పన్న = కలిగిన; **విజ్ఞానులగుచు** - విజ్ఞానులున్ = విజ్ఞానులు; అగుచున్ = అగుతూ; వేగంబ = శీఘ్రముగా; **నారాయణోక్తిఁదలఁచుచునాత్మనందనుకడ** - నారాయణ = హరి; ఉక్తిన్ = స్తుతులను; తలచుచున్ = తలచుకొనుచూ; ఆత్మ = తమ; నందను = కుమారుని; కడ = వద్ద; **నిజభార్యనిడి** - నిజ = తమ; భార్యన్ = భార్యను; ఇడి = ఉంచి; **వనవాసులై** - వన = అడవిలో; వాసులు = నివసించెడివారు; ఐ = అయ్యి; **కడఁగి** - కడగి = పూని; మున్ను = పూర్వము; జాబలి = జాబాలి; **యను** - అను = అనెడి; **మునీశ్వరుఁడు** - ముని = మునులలో; ఈశ్వరుడు = నాథుడు; **సిద్ధుండైన** - సిద్ధుండున్ = సిద్ధుడు; ఐనన్ = కాగా; **భూరిపశ్చిమవార్థితీరమునను** - భూరి = అతిపెద్ద, మహా; పశ్చిమ = పడమటి; వార్ధిన్ = సముద్రపు; తీరమునను = తీరముయందు; **సర్వభూతాత్మవిజ్ఞానంబుగల** - సర్వ = సకల; భూత = భూతములయొక్క; ఆత్మ = ఆత్మనుగూర్చిన; విజ్ఞానంబున్ = విజ్ఞానము; కల = కలిగిన; **యాత్మ** - ఆత్మన్ = మనసులో; ఘన = గొప్పగా; **విమర్శకృతసంకల్పులైరి** - విమర్శ = విచారించుకొని; కృత = చేసుకొన్న; సంకల్పులు = సంకల్పములుగలవారు; ఐరి = అయిరి.

4-946.1-| **యంతనటికి** - అంతన్ = అంతట; అచటి = అక్కడ; కిన్ = కి; **సమ్మోదమతిశయిల్ల** - సమ్మోదము = సంతోషము; అతిశయిల్లన్ = ఉప్పొంగుతుండగా; **నరసురాసురయక్షకిన్నరవరేణ్య** - నర = మానవులు; సుర = దేవతలు; అసుర = రాక్షసులు; యక్ష = యక్షులు; కిన్నర = కిన్నరులయందు; వరేణ్యులు = ప్రముఖులచేత; **మానితోన్నతసంపూజ్యమానుఁడైన** - మానిత = గౌరవింపబడెడి; ఉన్నత = ఉన్నతముగా; సంపూజ్యమానుడు = మిక్కలిపూజింపబడెడివాడి; ఐనన్ = అయినట్టి; నారదుండు = నారదుడు; **వివేకవిశారదుండు** - వివేక = మంచిచెడులు విమర్శించుకొనెడి; విశారదుండు = నేర్పుగలవాడు.

4-947-| చనుదెంచి = వచ్చి; **నిర్జితప్రాణమనోవాగ్దర్శనులును** - నిర్జిత = జయించిన; ప్రాణ = ప్రాణవాయువులు; మనః = మనసు; వాక్ = నోరు; దర్శనులునున్ = కన్నులుగలవారు; **జితాసనులును** - జిత = జయించిన; ఆసనులును = ఆసనములుగలవారు; **శాంతులునుసమానవిగ్రహులును** - శాంతులు = శాంతస్వభావముగలవారు; అసమాన = సాటిలేని; విగ్రహులునున్ = నిగ్రహముగలవారు; **నిర్మలంబైన** - నిర్మలంబు = స్వచ్ఛము; ఐనన్ = అయినట్టి; **పరబ్రహ్మంబునందు** - పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మము; అందున్ = అందు; **నియోజితంబైన** - నియోజితంబున్ = నియమించబడినది; ఐనన్ = అయినట్టి; **యంతఃకరణంబుగలవారునునైన** - అంతఃకరణంబున్ = మనసు; కలవారునున్ = కలవారును; ఐనన్ = అయిన; **రాజనందనుల** - రాజనందనుల్ = రాజకుమారులు; **కడ** - కడన్ = వద్ద; **నిలిచిన** - నిలిచినన్ = నిలబడగా.

4-948-| చనుదెంచిన = వచ్చిన; **నారదమునిఁగనుఁగొని** - నారద = నారదుడు యనెడి; మునిన్ = మునిని; కనుగొని = చూసి; **నృపసుతులు** - నృపసుతులున్ = రాజకుమారులు; లేచి = లేచి నిలబడి; **కౌతుకమొప్పన్** - కౌతుకమున్ = కుతూహలము; ఒప్పన్ = ఒప్పుతుండగా; **వినమితులై** - వినమితులు = నమస్కరించినవారు; ఐ = అయ్యి;

**సముచితపూజనములఁబరితుష్టుఁజేసి** - సముచిత = మిక్కిలి ఉచితమగు; పూజనములన్ = పూజలతో; పరితుష్టున్ = సంతృప్తిచెందినవానిగా; చేసి = చేసి; **సద్వినయమునన్** - సత్ = చక్కటి; వినయమునన్ = వినయముతో.

4-949-| అనఘ = పుణ్యుడా; **మునీంద్రచంద్ర** - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్టులైనవారిలో; చంద్ర = చంద్రునివంటివాడ; **భవదాగమనంబు** - భవత్ = నీ యొక్క ; ఆగమనంబున్ = రాక; **సమస్తలోకశోభనమగు నస్మదీయమగు** - సమస్త = సమస్తమైన; లోక = లోకములకు; శోభనమున్ = శుభములనుకలిగించెడిది; అగు = అయిన; అస్మదీయమున్ = మాదియైనట్టిది; అగు = అయిన; **భాగ్యవశంబున** - భాగ్య = అదృష్టము; వశంబునన్ = వలన; **నేడు** - నేడున్ = ఈ నాడు ; విశ్వపావన = జగత్తును పవిత్రముజేయువాడ; **నినుఁజూడఁగంటిమనివార్య** - నినున్ = నిన్ను; చూడగంటిమి = చూడగలిగితిమి; అనివార్యము = వారింపరాని; **భవద్భ్రమణంబు** - భవత్ = నీ యొక్క ; భ్రమణంబున్ = సంచారములు; **లోకలోచను** - లోకలోచనున్ = సూర్యుని; **గతిపోలెఁబ్రాణులకు** - గతిన్ = సంచారములు; పోలెన్ = వలె; ప్రాణుల్ = జీవుల; కున్ = కు; **సర్వభయాపహరంబుగావునన్** - సర్వ = అన్ని; భయ = భయములను; అపహరంబున్ = పోగొట్టునవి; కావునన్ = కనుక.

4-950-| అని = అని; **మఱియునిట్లనిరి** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

4-951-| అనఘాత్మ = పుణ్యాత్మా; **భగవంతులైన** - భగవంతులు = దేవుళ్ళు; ఐనన్ = అయిన; **కేశవవామదేవులచేనుపదిష్టమైన** - కేశవ = విష్ణుమూర్తి; వామదేవుల్ = శివుడు; చేన్ = చేత; ఉపదిష్టము = ఉపదేశింపబడినది; ఐన = అయిన; = **యాత్మతత్త్వంబు** - ఆత్మతత్త్వంబున్ = ఆత్మతత్త్వమును; **గృహస్థులమగుమాకుననయంబు** - గృహస్థులము = గృహస్థాశ్రమమునుండెడి; మాకున్ = మాకు; అనయంబున్ = ఎల్లప్పుడు; **విస్మృతంబయ్యెనట్టి** - విస్మృతంబున్ = మరపునబడినది; అయ్యెన్ = అయినది; అట్టి = అటువంటి; **కలితతత్త్వార్థ** - కలిత = సమగ్రమైన; తత్త్వ = తత్త్వ; అర్థ = జ్ఞానమును; **ప్రకాశకంబును** - ప్రకాశంబునున్ = ప్రకాశింపజేయునది; భూరి = అత్యధికమైన; **ఘోరసంసారాబ్ధితారకంబునై** - ఘోర = భయంకరమైన; సంసార = సంసారము యనెడి; అబ్ధిన్ = సముద్రమును; తారకంబున్ = దాటించెడిది; ఐ = అయ్యి; **కరమొప్పారునాత్మతత్త్వము** - కరము = మిక్కలి; ఒప్పారు = చక్కనౌ; ఆత్మతత్త్వమున్ = ఆత్మతత్త్వమును; **నేడు** - నేడు = ఇవాళ; **చిరదయామతిఁబ్రకాశింపఁజేయుమని** - చిర = మిక్కలి; దయా = కృపగల; మతిన్ = మనసుతో; ప్రకాశింప = ప్రకాశించునట్లు; చేయుము = చేయుము; అని = అని.

4-951.1-| **ప్రచేతసులర్థిఁబల్కినఁజెలంగి** - ప్రచేతసుల్ = ప్రచేతసులు; అర్థిన్ = కోరి; పల్కినన్ = పలుకగా; చెలంగి = చెలరేగి; **భగవదాయత్త** - భగవత్ = భగవంతుని యందు ; ఆయత్త = ఆధీనమైన; చిత్తుండు = మనసుగలవాడు; **భవ్యగుణుఁడునఖిల** - భవ్య = శుభమైన; గుణుడున్ = గుణములుగలవాడు; అఖిల = సమస్తమైన; **లోకవిహారుండునైన** - లోక = లోకములందు; విహారుండున్ = విహరించెడివాడు; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **నారదుఁడు** -

నారదుడు = నారదుడు; **పల్కెనా** - పల్కెన్ = పలికెను; ఆ = ఆ; **రాకుమారులకున్** - రాకుమారుల్ = రాకుమారుల; కున్ = తోటి.

4-952-| **చర్చింప** - చర్చింపన్ = చర్చించిచూడగా; **నరులకే** - నరుల్ = మానవుల; కున్ = కు; **జన్మకర్మాయుర్మనోవచనంబులన్** - జన్మ = పుట్టుక; కర్మ = కర్మములు; ఆయుర్ = ఆయుర్దాయము; మనః = మనసు; వచనంబులన్ = వాక్కులతో; **దేవదేవుఁడఖిలవిశ్వాత్మకుండైన** - దేవదేవున్ = నారాయణుని; అఖిల = సమస్తమైన; విశ్వ = జగత్తునకు; ఆత్మకుండు = ఆత్మయైనవాడు; ఐన = అయిన; **గోవిందుండు** - గోవిందుండున్ = నారాయణుడు; విలసిల్లు = విలసిల్లెడి; **భక్తి** - భక్తిన్ = భక్తితో; **సేవింపఁబడెడునవియపో** - సేవింపబడెడున్ = సేవింపబడును; అవియపో = అవే; **జన్మకర్మాయుర్మనోవచనములను** - జన్మ = పుట్టుక; కర్మ = కర్మములు; వచనములనున్ = వాక్కులను; **ధరణినెన్నఁగఁదగును** - ధరణిన్ = భూమిపైన; ఎన్నఁగన్ = ఎంచుటకు; తగును = తగియుండును; **వనరుహనాభసేవారహితములైన** - వనరుహనాభ = విష్ణు; సేవా = సేవించుటలు; రహితములు = లేనట్టివి; ఐన = అయిన; **జననోపనయనదీక్షాకృతంబులైన** - జనన = పురిటిశుద్ధి; ఉపనయన = వడుగు; దీక్షా = దీక్షలు; కృతంబులు = పట్టుటలు; ఐన = కలిగిన.

4-952.1-| **జన్మంబులేల** - జన్మంబుల్ = జన్మలు; ఏలన్ = ఎందులకు; **దీర్ఘాయువేల** - దీర్ఘ = పెద్దదైన; ఆయుర్ = ఆసుర్దాయము; ఏలన్ = ఎందులకు; **వేదచోదిత** - వేద = వేదములప్రకారము; చోదిత = నడపబడెడివి; **యగు** - అగు = అయిన; కర్మ = కర్మల; **వితతి** - వితతిన్ = సమూహము; **యేల** - ఏలన్ = ఎందులకు; **జపతపశ్శ్రుత** - జపః = జపము; తపః = తపస్సు; శ్రుత = వేదపఠనము; **వాగ్విలాసంబులేల** - వాగ్విలాపంబులున్ = నోటితో చర్చలు; ఏలన్ = ఎందులకు; **మహితనానావధాన** - మహిత = గొప్ప; నానా = రకరకముల; అవధాన = అవధరించెడి; **సామర్థ్యమేల** - సామర్థ్యము = నేర్పులు; ఏలన్ = ఎందులకు.

4-953-| **మఱియు** - మఱియున్ = ఇంకను; **హరివిరహితంబైన** - హరి = నారాయణ; విరహితంబున్ = లేనిది; ఐన = అయిన; **యింద్రియపాటవంబును** - ఇంద్రియ = శక్తి; పాటవంబునున్ = సామర్థ్యములు; నిపుణ = నైపుణ్యముగలది; **యైన** - ఐన = అయిన; **బుద్ధియుఁబ్రాణాయామాది** - బుద్ధియున్ = బుద్ధి; ప్రాణాయామ = ప్రాణాయామము; ఆది = మొదలగు; **యోగంబును** - యోగంబునున్ = యోగములు; **దేహాదివ్యతిరిక్తాత్మ** - దేహ = శరీరము; ఆది = మొదలగు; వ్యతిరిక్తాత్మ = ఆత్మతత్త్వమునకుపేరైన; **జ్ఞానంబును** - జ్ఞానంబునున్ = జ్ఞానమును; **సన్న్యాసాధ్యాయనంబులునుదక్కిన** - సన్న్యాస = సన్యసించుట; అధ్యనంబులును = వేదాధ్యయనములు; తక్కిన = తతిమా; వ్రత = వ్రతములు; **వైరాగ్యాది** - వైరాగ్య = వైరాగ్యము; ఆది = మొదలగు; **శ్రేయస్సాధనంబులునునేల** - శ్రేయస్ = మేళ్ళను; సాధనంబులును = సాధనములు; ఏలన్ = ఎందులకు; సర్వేశ్వరుండును = విష్ణుమూర్తి; సమస్త = సమస్తమైన; **శ్రేయస్స్వరూపుండును** - శ్రేయస్ = శ్రేయస్సే; స్వరూపుండును = స్వరూపముగాగలవాడు; సమస్త = సమస్తమైన; **శ్రేయోవధిభూతుండును** - శ్రేయస్ = శ్రేయస్సునకు; అవధిభూతుండును = హద్దుయైనవాడు; **సర్వభూతావాసుండును** - సర్వ = అఖిల; భూత =

జీవులయందును; వాసుండును = నివసించెడివాడును; **సర్వభూతాత్మప్రదుండును** - సర్వ = సమస్తమైన; భూత = జీవులకును; ఆత్మ = ఆత్మయై; ప్రదుండును = కలిగించుచుండువాడు; **సర్వభూతప్రియుండును** - సర్వ = సమస్తమైన; భూత = జీవులకును; ప్రియుండును = ప్రియమైనవాడు; సర్వ = అన్నిటియందు; **వ్యాపకుండునుంగావున** - వ్యాపకుండునున్ = వ్యాపించియుండువాడు; కావునన్ = కనుక.

4-954-| **కమలాధీశ్వరుఁబూజ** - కమలాధీశ్వరున్ = విష్ణుని; పూజన్ = పూజలు; చేయుట = చేయుటలు; **సమగ్రప్రీతిఁబ్రాణోపహారము** - సమగ్ర = సంపూర్ణ; ప్రీతిన్ = ప్రేమతో; ప్రాణ = ప్రాణమునకు, ప్రాణవాయువను; ఉపహారమున్ = కానుకలవంటివి, ఉప ఆహారము; **సర్వేంద్రియ** - సర్వ = అన్ని; ఇంద్రియ = ఇంద్రియములకు; **తృప్తి** - తృప్తిన్ = సంతృప్తికి; **హేతువును** - హేతువునున్ = కారణము; **సర్వక్ష్మాజమూలాభిషేకము** - సర్వ = సమస్తమైన; క్ష్మాజ = చెట్టు {క్ష్మాజము - క్ష్మ (భూమి)నుండి పుట్టినది , చెట్టు}; మూల = మొదలునకు; అభిషేకము = నీరుపోయుట; **శాఖాభుజపుష్టిదంబునగు** - శాఖా = కొమ్మలను; భుజ = భుజించువారికి; పుష్టిదంబున్ = పుష్టిని ఇచ్చునవి; అగు = అయిన; రేఖన్ = విధముగా; **సర్వదేవార్హణ** - సర్వ = నిఖిల; దేవా = దేవతలు; అర్హణ = పూజించెడి; **క్రమమైయొప్పు** - క్రమము = విధానము; ఐ = అయ్యి; ఒప్పు = ఒప్పెడిని; **ధరావరేణ్యసుతులార** - ధరావరేణ్యసుతులారా = రాజకుమారులారా; **బుద్ధినూహించినన్** - బుద్ధిని = బుద్ధితో; ఊహించినన్ = ఆలోచించినచో.

4-955-| **అదియునునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

4-956-| **పెనుపగు** - పెనుపు = విస్తారము; అగు = అయిన; **వర్షాకాలంబున** - వర్షాకాలంబునన్ = కాలములో; **దిననాయకునివలనఁబొడమిన** - దిననాయకుని = సూర్యుని {దిననాయకుడు - దినమునకు నాయకుడు , సూర్యుడు}; వలనన్ = వలన; పొడమిన = కలిగిన; **సలిలంబనయముఁగ్రమ్మఱ** - సలిలంబున్ = నీరు; అనయమున్ = అవశ్యము; క్రమ్మఱన్ = మరల; **గ్రీష్మంబున** - గ్రీష్మంబునన్ = వేసవికాలమున; సూర్యుని = సూర్యుని; **యందు** - అందున్ = లో; డిందు = లీనమగు; **పోలిక** - పోలికన్ = వలె; మఱియున్ = ఇంకను.

4-957-| **ధరణిఁజరాచరభూతములరయఁగ** - ధరణిన్ = భూమినుండి; చర = కదలగలవి; అచర = కదలలేనివి యైన; భూతముల్ = జీవులు; అరయగన్ = తరచిచూసినచో; జనియించి = పుట్టి; **యందె** - అందె = దానిలోనే; **యడఁగినపగిదిన్** - అడగిన = అణగిపోవు; పగిదిన్ = విధముగా; **హరిచేఁబుట్టిన** - హరి = నారాయణు; చేన్ = వలన; పుట్టిన = పుట్టిన; **విశ్వము** - విశ్వమున్ = జగత్తు; హరి = నారాయణుని; **యందె** - అందె = లోనే; **లయంబునొందునది** - లయంబున్ = లయమును; ఒందున్ = పొందును; అది = అది; **యెట్లన్నన్** - ఎట్లు = ఏవిధముగ; అన్నన్ = అనగా.

4-958-| **అరుదౌనభ్రతమఃప్రభల్** - అరుదౌ = దుర్లభమైన; అభ్ర = మేఘములలోని; తమః = చీకట్లు; ప్రభల్ = కాంతులు; **మునునభంబందొప్పగాఁదోచియున్** - మునున్ = ముందు; నభంబున్ = ఆకాశము; అందున్ = లో; ఒప్పగా = చక్కగా;

తోఁచియున్ = తోచినప్పటికిని; **మఱలంజూడఁగనందె** - మఱలన్ = మరల; చూడగన్ = చూచినచో; అందె = అక్కడే; **లేనిగతి** - లేని = లేకపోవు; గతిన్ = విధముగా; **బ్రహ్మంబందునీ** - బ్రహ్మంబున్ = పరబ్రహ్మము; అందున్ = లో; ఈ = ఈ; **శక్తులుంబరికింపంద్రిగుణప్రవాహముననుత్పన్నంబులై** - శక్తులున్ = శక్తులను; పరికింపన్ = పరికించిచూసినచో; త్రిగుణ = త్రిగుణముల; ప్రవాహముననున్ = ప్రవహించుటచేత; ఉత్పన్నంబులు = పుట్టినవి; ఐ = అయ్యి; క్రమ్మఱన్ = మరల; **విరతింబొందుచునుండుఁగావున** - విరతిన్ = లయమగుట; పొందుచున్ = పొందుతూ; ఉండున్ = ఉండును; కావునన్ = కనుక; హరిన్ = నారాయణుని; విష్ణున్ = విష్ణుని; **భజింపందగున్** - భజింపన్ = సేవించుట; తగున్ = తగును.

4-959-| **మఱియును** - మఱియున్ = ఇంకను; **సమస్తదేహులకునాత్మయు** - సమస్త = సమస్తమైన; దేహుల్ = శరీరుల; కున్ = కు; ఆత్మయున్ = ఆత్మయైనవాడు; **నిమిత్తభూతుండునునద్వితీయుండును** - నిమిత్తభూతుండున్ = కారణముయైనవాడు; అద్వితీయుండునున్ = ఏకమాత్రుడును; **శశ్వత్ప్రకాశుండునుబ్రధానపురుషుండును** - శశ్వత్ = శాశ్వతమైన; ప్రకాశుండునున్ = ప్రకాశముగలవాడును; ప్రధానపురుషుండునున్ = మూలప్రకృతియందలి పురుషుడు; **స్వతేజోవిధ్వస్తగుణప్రవాహుండును** - స్వ = తన; తేజస్ = తేజస్సువలన; విధ్వస్త = నాశనముచేయబడెడి; గుణ = త్రిగుణముల; ప్రవాహుండునున్ = వర్తనలుగలవాడును; **మానసబుద్ధిసుఖేచ్ఛాద్వేషాది** - మానస = మానసిక; బుద్ధి = బౌద్ధిక; సుఖ = సౌఖ్యములందు; ఇచ్ఛ = ఇష్టము; ద్వేష = అయిష్టము; ఆది = మొదలగు; **వికల్పరహితుండును** - వికల్ప = భ్రాంతులు; రహితుండును = లేనివాడును; **సగుణుండును** - సగుణుండును = త్రిగుణములుగలవాడు; **దేహాత్మభ్రమ** - దేహ = శరీరము; ఆత్మ = ఆత్మ అనెడి; భ్రమ = భ్రాంతులను; **నివృత్త్యుపలభ్యుండును నాదిమధ్యాంతరహితుండును** - నివృత్తి = పోగొట్టుకొనుటచే; ఉపలభ్యుండున్ = పొందదగినవాడు; ఆది = మొదలు; మధ్య = మధ్య; అంత = చివరలు; రహితుండును = లేనివాడును; **నిత్యానందస్వరూపుండును** - నిత్య = శాశ్వతమైన; ఆనంద = ఆనందముయొక్క; స్వరూపుండునున్ = స్వరూపమైనవాడును; **సర్వజ్ఞుండునుబరమేశ్వరుండునునైన** - సర్వజ్ఞుండునున్ = సమస్తమైన జ్ఞానములుగలవాడును; పరమేశ్వరుండును = భగవంతుడును; ఐన = అయిన; **నారాయణునభేదబుద్ధిం జేసి** - నారాయణున్ = హరిని; అబేధబుద్ధిన్ = బేధభావములేనిబుద్ధి; చేసి = వలన; **భజింపుఁడు** - భజింపుడు = సేవించండి; అతండు = అతడు; **సర్వభూతదయాళువులునునెంతమాత్రంబు** - సర్వ = సమస్తమైన; భూత = జీవులయెడ; దయాళువులునున్ = దయకలిగియుండెడివారు; ఎంత = ఎంత; మాత్రంబున్ = మాత్రము; **సంభవించునంతమాత్రంబున** - సంభవించున్ = లభించిన; అంత = అంత; మాత్రంబునన్ = మాత్రముతోనే; **సంతుష్టచిత్తులును** - సంతుష్ట = సంతృప్తిచెందిన; చిత్తులును = మనసుగలవారు; **సర్వేంద్రియోపశాంతులునునగు** - సర్వ = సమస్తమైన; ఇంద్రియ = ఇంద్రియములను; ఉపశాంతులును = శాంతింపజేసుకొన్నవారు; అగు = అయిన; పురుషుల = పురుషుల; **యెడ** - ఎడన్ = అందు; **సంతుష్టుండగునని** - సంతుష్టుండు = సంతృప్తిచెందినవాడు; అగున్ = అగును; అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

4-960-| **చతురతనట్టి** - చతురతన్ = నేర్పరితనముతో; అట్టి = అటువంటి; **యాశ్వరుఁడు** - ఈశ్వరుడు = భగవంతుడు; **సజ్జనలోకనిరస్తసర్వకామిత** - సత్ = మంచి; జన = వారి; లోక = సమూహమునకు; నిరస్త = పోగొట్టబడిన; సర్వ = సమస్తమైన; కామిత = కోరికలతో; **విమలాంతరంగమున** - విమల = స్వచ్ఛమైన; అంతరంగమునన్ = మనసు; **మిశ్రితభావనఁజేసి** - మిశ్రిత = కూడియున్న; భావనన్ = భావము; చేసి = వలన; **సన్నిధాపితుఁడగుచున్** - సన్నిధాపితుండున్ = సన్నిధిచేయబడినవాడు; అగుచున్ = అగుచనూ; **దయాకరగభీరగుణంబులఁజాలనొప్పి** - దయా = కృపకు; ఆకర = నివాసమై; **యాశ్రితజనపారతంత్ర్యమునుజేకొని** - ఆశ్రిత = ఆశ్రయించిన; జన = వారి; పారతంత్రమునున్ = పరతంత్రమునుకలిగుండుటను; చేకొని = చేపట్టి; **పాయకయుండు** - పాయకన్ = విడువక; ఉండున్ = ఉండును; **నిచ్చలున్** - నిచ్చలున్ = ఎల్లప్పుడు.

4-961-| **శ్రుతధనకులకర్మసమున్నతమదములఁజేసి** - శ్రుత = కీర్తి; ధన = సంపదలు; కుల = వంశగౌరవము; కర్మ = గొప్పపనులవలన; సమున్నత = మిక్కిలి అధికమైన; మదములన్ = గర్వములు; చేసి = వలన; **సజ్జనప్రతతికి** - సత్ = మంచి; జన = వారి; ప్రతతి = సమూహమున; కున్ = కు; **సంతతమునునెగ్గొనరించు** - సంతతమునున్ = ఎల్లప్పుడు; ఎగ్గున్ = కీడును; ఒనరించు = కలిగించెడి; **కుమతులర్థింజేయుపూజ** - కు = చెడు; మతులున్ = బుద్ధిగలవారు; అర్థిన్ = కోరి; చేయు = చేసెడి; పూజన్ = పూజలు; **మతిఁగొనఁడెందున్** - మతిన్ = మనసులోకి; కొనడున్ = స్వీకరించడు; ఎందున్ = ఏవిధముగను.

4-962-| అది = అది; **యెట్లనిన** - ఎట్లు = ఏ విధముగ; అనినన్ = అనినచో.

4-963-| **వలనొప్పఁదనుననువర్తించు నిందిరాకామినీమణిఁదదాకాంక్షులగుచు** - వలనొప్పన్ = తగినట్లు; తనున్ = తనను; అనుసరించు = అనుసరించెడి; ఇందిరాకామినీమణిన్ = లక్ష్మీదేవిని {ఇందిరాకామినీమణి - ఇందిర (లక్ష్మి) యనెడి కామినీ (స్త్రీలలో) మణివంటియామె, లక్ష్మీదేవి}; తత్తత్ = ఆయా; కాంక్షలు = కోరికలుకోరెడివారు; అగుచున్ = అగుచునూ; **ధృతిననువర్తించు** - ధృతిన్ = పూని; అనువర్తించు = అనుసరించెడి; **దేవేంద్రముఖ్యులనైననెవ్వఁడుచూడఁడాత్మనట్టి** - దేవేంద్ర = దేవేంద్రుడు; ముఖ్యులన్ = మొదలగువారును; ఐన = అయిన; ఎవ్వడున్ = ఎవరైతే; చూడడున్ = చూడరో; ఆత్మన్ = మనసుపెట్టి; అట్టి = అటువంటి; = నిత్యస్వతంత్రుని = హరిని {నిత్యస్వతంత్రుని - శాశ్వతమైనస్వతంత్రుడిని, విష్ణువు}; **నిజభక్తవరదుని** - నిజభక్తవరదునిన్ = హరిని {నిజభక్తవరదునిన్ - సత్యమైన భక్తులకు వరములను ఇచ్చెడివానిని, విష్ణువు}; **దీనవత్సలు** - దీనవత్సలున్ = హరిని {దీనవత్సలున్ - దీనులయెడవాత్సల్యముగలవానిని, విష్ణువు}; **గుణాధీశునజునిఁబురుషోత్తముని** - గుణాధీశునిన్ = హరిని {గుణాధీశునిన్ - త్రిగుణములు అధీనమున యుంచుకొనెడి వానిని, విష్ణువు}; పురుషోత్తమునిన్ = హరిని {పురుషోత్తమునిన్ - పురుషులలో ఉత్తముని, విష్ణువు}; **జగద్భరితు** - జగద్భరితున్ = హరిని {జగద్భరితున్ - భువనములను భరించెడివానిని, విష్ణువు}; **సర్వేశ్వరు** - సర్వేశ్వరున్ = హరిని {సర్వేశ్వరున్ - సర్వులకును ఈశ్వరుడు, విష్ణువు}; **నారాయణునిఁజిదానందమయునినజితునచ్యుతుఁబుండరీకాయతాక్షుఁదవిలి** - నారాయణునిన్ = హరిని {నారాయణునిన్ - నీటిలో వసించెడివానిని, విష్ణువు};

చిదానందమయునిన్ = హరిని {చిదానందమయునిన్ - చిత్ (చైతన్యవంతమైన) ఆనందముతో మయుని (నిండినవానిని) , విష్ణువు}; అజితున్ = హరిని {అజితున్ - జయింపరానివానిని, విష్ణువు}; అచ్యుతున్ = హరిని {అచ్యుతున్ - చ్యుతము (పతనము) లేని వాడు, విష్ణువు}; పుండరీకాయతాక్షున్ = హరిని {పుండరీకాయతాక్షున్ - పుండరీకములు (తామర) ఆయత (పత్రముల) వంటి అక్షున్ (కన్నులుగలవానిని) విష్ణువు}; తవిలి = పూని.

4-963.1-| = సేవింపకుండునే - సేవింపకన్ = సేవించకుండగా; ఉండునే = ఉండునా ఏమి, ఉండడు; ధర - ధరన్ = భూమిపైన; రసజ్ఞుఁడైన - రసజ్ఞుడు = రస జ్ఞానముగలవాడు; ఐన = అయిన; పురుషుండు = పురుషుడు; సమ్మోదితాత్ముఁడగుచుఁజారుమతులార - సమ్మోదిత = సంతోషించిన; ఆత్ముడు = మనసుగలవాడు; అగుచున్ = అగుచును; చారు = చక్కని; మతులారా = మనసలుగలవారా; రాజకుమారులార - రాజకుమారులారా = రాకుమారులారా.

4-964-| అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకనూ; ఇట్లు = ఈ విధముగా; అనియెన్ = పలికెను; భవదీయవంశధుర్యుండుఁజిత్రరథుండునగు - భవదీయ = నీ యొక్క ; వంశ = వంశమునందలి; ధుర్యుండున్ = భారమువహించెడివాడు; అగు = అయిన; ధ్రువుండు - ధ్రువుండున్ = ధ్రువుడు; సపత్నీమాతృవాగ్బాణభిన్న హృదయుండై - సపత్ని = సవితి; మాతృ = తల్లి యొక్క; వాక్ = మాటలు యనెడి; బాణ = బాణములచే; భిన్న = ముక్కలైన; హృదయుండున్ = హృదయముగలవాడు; ఐ = అయ్యి; పంచ = ఐదు ( 5); వర్షార్భకుండగుచుఁదపోవనంబున కరుగునపుడు - వర్షా = సంవత్సరముల; అర్భకుండున్ = బాలకుడు; అగుచున్ = అగుచు; తపోవనంబున్ = తపసు చేసుకొనెడి అడవి; కున్ = కు; అరుగున్ = వెళ్ళు; అప్పుడున్ = సమయములో; మార్గంబున - మార్గంబునన్ = దారిలో; నాచేనుపదిష్టంబైన - నా = నా; చేన్ = చేత; ఉపదిష్టంబు = ఉపదేశింపబడినది; ఐన = అయిన; క్రమంబున - క్రమంబునన్ = విధముగా; భగవంతుఁడగు - భగవంతుడు = మహైశ్వర్యములుగలవాడు; అగు = అయిన; పుండరీకాక్షునారాధించి - పుండరీకాక్షున్ = విష్ణుమూర్తిని; ఆరాధించి = సేవించి; యితరులచేనొందరాని - ఇతరుల్ = ఇతరుల; చేన్ = చేత; ఒందరాని = పొందరాని; సర్వోత్తమంబగు - సర్వ = సమస్తమైనవానికంటెను; ఉత్తమంబున్ = శ్రేష్ఠమైనది; అగు = అయిన; పదంబునొందె - పదంబున్ = స్థానమును; ఒందెన్ = పొందెను; కాన = కనుక; మీరును - మీరునున్ = మీరు కూడ; రుద్రోపదేశక్రమంబున - రుద్ర = శివునిచేత; ఉపదేశ = ఉపదేశించిన; క్రమంబునన్ = విధముగా; సర్వభూతాంతర్యామి = విష్ణుమూర్తి {సర్వభూతాంతర్యామి - అఖిల జీవులకును అంతర్యామి (లోపలనుండెడివాడు), విష్ణువు}; యగునీశ్వరు - అగున్ = అయిన; ఈశ్వరున్ = భగవంతుని; భవచ్ఛేదంబునకై - భవత్ = భవబంధముల; ఛేదంబున్ = తెంపుట; కై = కోసము; భజియింపుడు = సేవించండి.

4-965-| అని = అని; యివ్విధంమున - ఇవ్విధంబునన్ = ఈ విధముగా; నారదముని - నారద = నారదుడు యనెడి; ముని = ముని; రాజకుమారులకును - రాజకుమారుల్ = రాకుమారుల; కున్ = కు; ముదముదలిర్పన్ - ముదమున్ = సంతోషము; తలిర్పన్ = చిగురించునట్లుగా; వనజోదరుసచ్చరితము - వనజోదరున్ = హరి యొక్క {వనజోదరుడు -

వనజము (పద్మము) ఉదరమునగలవాడు, విష్ణువు}; సత్ = చక్కటి; చరితమున్ = వర్తనములను; వినిపించి = వినిపించి; సరోజభవుని = బ్రహ్మదేవుని {సరోజభవుడు - సరోజ (పద్మమున) భవుని (పుట్టినవాడు) , బ్రహ్మదేవుడు}; వీటికిఁజనియెన్ - వీటి = నివాసమున; కిన్ = కిని; చనియెన్ = వెళ్లెను.

4-966-| ఇట్లు = ఈ విధముగా; నారదుండు = నారదుడు; చనిన - చనినన్ = వెళ్ళిపోయిన; యనంతరంబ - అనంతరంబ = తరువాత.

4-967-| నరవరనందనుల్ = రాజకుమారులు; గడఁక - కడకన్ = దీక్షతో; నారదవక్త్రవినిర్గతంబు - నారద = నారదుని; వక్త్ర = నోటినుండి; వినిర్గతంబున్ = వెలువడినది; సుందరమును - సుందరమునున్ = అందమైనది; మంగళావహము - మంగళ = శుభములు; ఆవహమున్ = కలిగించునది; ధన్యము - ధన్యమున్ = సార్థకమును; లోకమలాపహంబునై - లోక = లోకముల యందలి; మల = మలములను; అపవహంబున్ = పోగొట్టునది; ఐ = అయ్యి; పరఁగిన - పరగిన = ప్రసిద్ధమైన; విష్ణుసద్యశము - విష్ణు = విష్ణుమూర్తి యొక్క; సత్ = చక్కని; యశమున్ = కీర్తిని; భక్తినుతించి - భక్తిన్ = భక్తితో; ముకుందచింతనా - ముకుంద = విష్ణుమూర్తి; చింతనా = ధ్యానించెడి; నిరుపమభక్తిఁజెంది - నిరుపమ = సాటిలేని; భక్తిన్ = భక్తిని; చెంది = పొంది; హరినిత్యపదంబునుబొందిరున్నతిన్ - హరిన్ = విష్ణుని; నిత్య = శాశ్వతమైన; పదంబున్ = స్థానమును; పొందిరి = పొందిరి; ఉన్నతిన్ = ఔన్నత్యముతో.

4-968-| అనిమైత్రేయుండు - అని = అని; మైత్రేయుండు = మైత్రేయుడు; విదురునకిట్లనియె - విదురున్ = విదురుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియెన్ = పలికెను; మహాత్మ = గొప్పవాడ; నీవు - నీవున్ = నీవు; నన్నడిగిన - నన్నున్ = నన్ను; అడిగిన = అడిగినట్టి; ప్రచేతోనారదసంవాదరూపంబైన - ప్రచేతస్ = ప్రచేతసులు; నారద = నారదుల; సంవాద = సంభాషణ; రూపంబున్ = రూపమునకలది; ఐన = అయిన; హరికీర్తనంబు - హరిన్ = విష్ణుని; కీర్తనంబున్ = స్తోత్రమును; మనుపుత్రుండైన - మను = మనువు యొక్క ; పుత్రుండు = కుమారుడు; ఐన = అయిన; యుత్తానపాదుని - ఉత్తానపాదుని = ఉత్తానపాదుని {ఉత్తానపాదుడు - ఉత్తాన (ఎత్తిన) పాదుడు (పాదముగలవాడు) , ముందుకు సాగుట మొదలుపెట్టినవాడు}; వంశప్రకారంబునుజెప్పితిని - వంశ = వంశము యొక్క ; ప్రకారంబున్ = విధమును; చెప్పితిని = చెప్పితిని; అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను; నారదువలనంబ్రియవ్రతుండాత్మవిజ్ఞానంబునొంది - నారదున్ = నారదుని; వలనన్ = వలన; ప్రియవ్రతుండు = ప్రియవ్రతుడు {ప్రియవ్రతుడు - ప్రీతి కలిగి యుండుటే వ్రతముగా గలవాడు}; ఆత్మవిజ్ఞాన = ఆత్మతత్త్వమును; ఒంది = పొంది; మహీమండలంబుఁబరిపాలించి - మహీ = భూ; మండలంబున్ = మండలమును; పరిపాలించి = ఏలి; యనంతరంబునఁబుత్రులకు - అనంతరంబునన్ = తరవాత; పుత్రుల్ = కుమారుల; కున్ = కు; రాజ్యంబుఁబంచి - రాజ్యంబున్ = రాజ్యమును; పంచి = భాగించి; యిచ్చి - ఇచ్చి = ఇచ్చివేసి; పరలోకగతుండయ్యె - పరలోక = పరలోకమునకు; గతుండున్ = వెళ్లినవాడు; అయ్యెన్ = అయ్యెను; అనిన - అనినన్ = అనగా.

4-969-| విని = విని; విదురుండామునివరు - విదురుండు = విదురుడు; ఆ = ఆ; ముని = మునులలో; వరున్ = ఉత్తమముని; ఘనచరణములాత్మమస్తకంబున - ఘన = గొప్ప; చరణముల్ = పాదములను; ఆత్మ = తన; మస్తకంబునన్ = తలపైన; మధుసూదను - మధుసూదనున్ = హరి యొక్క {మధుసూదనుడు - మధు యనెడి రాక్షసుని సంహరించినవాడు, విష్ణువు}; చరణాంభోరుహములు - చరణ = పాదములు యనెడి; అంభోరుహములు = పద్మములు; మనమునఁదగఁదాల్చిపలికె - మనమునన్ = మనసులో; తగన్ = చక్కగా; తాల్చి = ధరించి; పలికెన్ = పలికెను; మైత్రేయునితోన్ - మైత్రేయుని = మైత్రేయుని; తోన్ = తోటి.

4-970-| మునినాథచంద్ర - ముని = మునులకు; నాథ = నాయకులలో; చంద్ర = చంద్రునివంటివాడ; కరుణావననిధి - కరుణా = దయా; వననిధి = సముద్రుడా; నీచేత - నీ = నీ; చేతన్ = చేత; భక్తవత్సలుఁడగునా - భక్త = భక్తుల యెడ; వత్సలుడు = వాత్సల్యముగలవాడు; అగు = అయిన; ఆ = ఆ; వనజాక్షు - వనజాక్షున్ = విష్ణుని {వనజాక్షుడు - వనజము (పద్మము) వంటి అక్షుడు (కన్నులుగలవాడు) , విష్ణువు}; తత్త్వమెఱిఁగితినని - తత్త్వమున్ = తత్త్వమును; ఎఱిగితిన్ = తెలిసితిని; అని = అని; తత్పదములకు - తత్ = అతని; పదముల్ = పాదముల; కున్ = కు; వినతుఁడై - వినతుడు = నమస్కరించినవాడు; ఐ = అయ్యి; వినయమునన్ = వినయముతో.

4-971-| ఆ = ఆ; మునిచేనామంత్రితుఁడై - ముని = ముని; చేన్ = చేత; ఆమంత్రితుండు = వీడ్కోలు పొందినవాడు; ఐ = అయ్యి; మనమున - మనమునన్ = మనసులో; బంధుదర్శనాకాంక్షితుఁడై - బంధు = బంధువులను; దర్శన = చూచుటను; కాంక్షితుండు = కోరువాడు; ఐ = అయ్యి; ధీమహితుఁడైన - ధీ = ధీశక్తికలుగుటచే; మహితుడు = గొప్పవాడు; ఐన = అయిన; విదురుఁడు - విదురుడు = విదురుడు; సామజపురమునకుఁజనియె - సామజపురమున్ = హస్తినాపురము; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; సమ్మదమొప్పన్ - సమ్మదము = సంతోషము; ఒప్పన్ = కలుగునట్లుగా.

4-972-| అని = అని; శుకుఁడు - శుకుడు = శుకుడు; పరీక్షిత్తునకనుకంపంజెప్పెనీ - పరీక్షిత్తున్ = పరీక్షితుని; కున్ = కి; అనుకంపన్ = ఆదరముతో; చెప్పెన్ = చెప్పెను; ఈ = ఈ; యుపాఖ్యానంబున్ - ఉపాఖ్యానంబున్ = వృత్తాంతమును; వినువాఁడైశ్వర్యాయుర్ధన - విను = వినెడి; వాడు = వాడు; ఐశ్వర్య = ఐశ్వర్యము; ఆయుర్ = ఆయుష్షు; ధన = సంపదలు; కీర్తిస్వస్తిగతులఁదగఁబ్రాపించున్ - కీర్తిన్ = యశస్సు; స్వస్తి = క్షేమములు; గతులన్ = మార్గములను; తగన్ = తప్పక; ప్రాపించున్ = ప్రాప్తినిపొందును.

4-973-| అని = అని; శుకయోగి - శుక = శుకుడు యనెడి; యోగి = యోగి; పరీక్షిజ్జనపాలసుధాపయోధిచంద్రునకర్థిన్ - పరీక్షిత్ = పరీక్షితుడు యనెడి; జనపాల = రాజు యనెడి {జనపాలుడు - జనులను పాలించెడివాడు , రాజు}; సుధా = అమృతపు; పయోధి = సముద్రమునకు; చంద్రున్ = చంద్రుని వంటివాని; కిన్ = కి; అర్థిన్ = కోరి; = వినిపించిన = చెప్పిన;

కథ - కథన్ = కథను; మోదంబున - మోదంబునన్ = సంతోషముతో; సూతుఁడు - సూతుడు = సూతుడు; శౌనకాది - శౌనక = శౌనకుడు; ఆది = మొదలగు; మునులకుఁజెప్పెన్ - మునుల్ = మునుల; కున్ = కు; చెప్పెన్ = చెప్పెను.

4-974-| సరసవచోవిలాస = రామచంద్ర {సరసవచోవిలాస - సరస (మనోహరమైన) వచస్ (పలుకలతో) విలాస (శోభిల్లువాడ) , రాము}; గుణసాగర = రామచంద్ర {గుణసాగర - సుగుణములకు సాగర (సముద్రము వంటివాడు) , రాముడు}; సాగరమేఖలామహీభరణధురంధర = రామచంద్ర {సాగరమేఖలామహీభరణధురంధర - సాగర (సముద్రములే) మేఖలా (సరిహద్దులుగాగల) మహీ (భూమండలమును) భరణ (పాలించుట యందు) ధురంధర (మిక్కిలి నేర్పుగలవాడు) , రాముడు}; ప్రకటభవ్యభుజాభుజగేంద్ర = రామచంద్ర {ప్రకటభవ్యభుజాభుజగేంద్ర - ప్రకట (ప్రసిద్ధమైన) భవ్య (శుభమైన) భుజ (భుజములనెడి) భుజగేంద్ర (గొప్పసర్పములు గలవాడు), రాముడు}; రాజశేఖర = రామచంద్ర {రాజశేఖర - రాజులలో (శ్రేష్టమైనవాడు), రాముడు}; ఖరదూషణప్రముఖగాఢతమఃపటలప్రచండభాస్కర = రామచంద్ర {ఖరదూషణప్రముఖగాఢతమఃపటలప్రచండభాస్కర - ఖర (వాడియైన, ఖరయనెడిరాక్షసుడు) దూషణ (దూషించదగినది , దూషణుడు యనెడి రాక్షసుడు) ప్రముఖ (మొదలగు) గాఢ (గాఢమైన) తమః (చీకట్ల) పటల (తెరలకు) ప్రచండ (భయంకరమైన) భాస్కర (సూర్యునివంటివాడు) , రాముడు}; కఱకంఠకార్ముకవిఖండనఖేలన = రామచంద్ర {కఱకంఠకార్ముకవిఖండనఖేలన - కఱకంఠ (శివ) కార్ముక (ధనుస్సును) విఖండన (విరిచుట యనెడి) ఖేలన (క్రీడ గలవాడు) , రాముడు}; భక్తపాలనా = రామచంద్ర {భక్తపాలనా - భక్త (భక్తులను) పాలన (పరిపాలించెడివాడు), రాముడు}.

4-975-| శరవిదళితసారంగా = రామచంద్ర {శరవిదళితసారంగా - శర (బాణముచే) విదళిత (మిక్కిలిగా బేధింపబడిన) సారంగా (లేడిగలవాడు), రాముడు}; సరసదయాపాంగ = రామచంద్ర {సరసదయాపాంగ - సరస (చక్కటి) దయా (దయతోకూడిన) అపాంగ (కటాక్షముగలవాడు), రాముడు}; భక్తజలధితరంగా = రామచంద్ర {భక్తజలధితరంగా - భక్త (భక్తులు యనెడి) జలధి (సముద్రపు) తరంగా (కెరటములు గలవాడు), రాముడు}; దురితధ్వాంతపతంగా = రామచంద్ర {దురితధ్వాంతపతంగా - దురిత (పాపములు యనెడి) ధ్వాంత (చీకటికి) పతంగా (సూర్యుని వంటివాడు) , రాముడు}; వరజనకసుతానుషంగ = రామచంద్ర {వరజనకసుతానుషంగ - వర (ఉత్తమురాలైన) జనకసుత (జానకి యందు) అనుషంగ (ప్రేమగలవాడు) రాముడు}; వననిధిభంగా = రామచంద్ర {వననిధిభంగా - వననిధి (సముద్రమునకు) భంగా (గర్వభంగము చేసినవాడు) రాముడు}.

4-976-| సురవిమతవిదారీ = రామచంద్ర {సురవిమతవిదారీ - సుర (దేవతలకి) విమత (శత్రువులైన వారిని) విదారి (సంహరించినవాడు), రాముడు}; సుందరీశంబరారీ = రామచంద్ర {సుందరీశంబరారీ - సుందరీ (అందమైన వారికి) శంబరారి (శంబరాసురుని శత్రువు యైన మన్మథుడు వంటివాడు) రాముడు}; సరసవినుతగుణసూరీ = రామచంద్ర {సరసవినుతగుణసూరీ - సరస (రసస్ఫూర్తితో) వినుత (స్తుతించెడి) గుణ (సుగుణములుగల) సూరి (పండితులు గలవాడు), రాముడు}; సర్వలోకోపకారీ = రామచంద్ర {సర్వలోకోపకారీ - సర్వ (సమస్తమైన) లోక (లోకములకు) ఉపకారి (ఉపకారము చేసినవాడు) , రాముడు}; నిరుపమగుణహారీ = రామచంద్ర {నిరుపమగుణహారీ - నిరుపమ (సాటిలేని) గుణ (సుగుణములనెడి) హారి (దండను ధరించినవాడు), రాముడు}; నిర్మలానందకారీ = రామచంద్ర {నిర్మలానందకారీ - నిర్మల (స్వచ్ఛమైన) ఆనంద (ఆనందమును)

కారి (కలిగించెడివాడు), రాముడు}; గురుసమరవిహారీ = రామచంద్ర {గురుసమరవిహారీ - గురు (గొప్ప) సమర (యుద్ధమున) విహారి (వీరవిహారమువాడు) , రాముడు}; ఘోరదైత్యప్రహారీ = రామచంద్ర {ఘోరదైత్యప్రహారీ - ఘోర (భయంకరమైన) దైత్య (రాక్షసులను) ప్రహారి( సంహరించినవాడు) రాముడు}.

4-977-| ఇది = ఇది; శ్రీపరమేశ్వరకరుణాకలిత - శ్రీ = శ్రీ; పరమేశ్వర = పరమశివుని; కరుణా = కృపవలన; కలిత = జన్మించిన; కవితావిచిత్ర - కవితా = కవిత్వమురచించుటలో; విచిత్ర = విశేషమైన చిత్రములు కలిగిన; కేసనమంత్రిపుత్ర - కేసనమంత్రి = కేసనమంత్రి యొక్క; పుత్ర = కుమారుడైన; సహజపాండిత్య - సహజ = సహజసిద్దమైన; పాండిత్య = పాండిత్యముకలిగిన; పోతనామాత్య - పోతనా = పోతన యనెడి ; అమాత్య = శ్రేష్టునిచేత; ప్రణీతంబైన - ప్రణీతంబున్ = సంస్కరింపబడినది; ఐన = అయిన; శ్రీమహాభాగవతంబను - శ్రీ = శ్రీ; మహాభాగవతంబు = మహాభాగవతము; అను = అనెడి; మహా = గొప్ప; పురాణంబునందు - పురాణంబున్ = పురాణము; అందున్ = లోని; స్వాయంభువమనువునకు నాకూతి - స్వాయంభువ = స్వాయంభువ యనెడి; మనువున్ = మనువున; కున్ = కు; ఆకూతి = ఆకూతి; దేవహూతి = దేవహూతి; ప్రసూతి = ప్రసూతి; ప్రియవ్రతోత్తానపాదులు - ప్రియవ్రత = ప్రియవ్రతుడు; ఉత్తానపాదులు = ఉత్తానపాదుడు; జన్మించుటయునందునాకూతిని - జన్మంచుటయున్ = పుట్టుట; అందున్ = వారిలో; ఆకూతినిన్ = ఆకూతిని; రుచిప్రజాపతికినిచ్చుటయునా - రుచి = యనెడి; ప్రజాపతి = ప్రజాపతి; కిన్ = కి; ఇచ్చుడయున్ = వివాహముచేయుట; ఆ = ఆ; రుచిప్రజాపతికినాకూతిదేవియందు - రుచి = రుచి యనెడి; ప్రజాపతి = ప్రజాపతి; కిన్ = కి; ఆకూతిదేవి = ఆకూతి; అందున్ = అందు; శ్రీవిష్ణుమూర్త్యంశజుండైన - శ్రీ = శ్రీ; విష్ణుమూర్తి = హరి యొక్క; అంశజుండు = అంశతోజన్మించినవాడు; ఐన = అయిన; యజ్ఞుండును - యజ్ఞుండునున్ = యజ్ఞుడు; లక్ష్మీకళాంశజ - లక్ష్మీ = లక్ష్మీదేవి యొక్క; కళాంశజ = కళతోజన్మించినయామె; యగు - అగు = అయిన; దక్షిణ = దక్షిణ; యను - అను = అనెడి; కన్యకయునుద్భవించుటయు - కన్యకయునున్ = ఆడుబిడ్డ; ఉద్భవించుటయున్ = పుట్టుట; మనుపుత్రి - మను = మునువు యొక్క ; పుత్రి = కుమార్తె; యైన - ఐన = అయిన; దేవహూతినిఁగర్దమునకిచ్చుటయుఁబ్రసూతిం - దేవహూతిని = దేవహూతిని; కర్దమ = కర్దముని; కిన్ = కి; ఇచ్చుటయున్ = వివాహముచేయుట; ప్రసూతిన్ = ప్రసూతిని; దక్షప్రజాపతికిచ్చుటయుఁబ్రసూతి - దక్ష = దక్షుడు యనెడి ; ప్రజాపతి = ప్రజాపతి; కిన్ = కి; ఇచ్చుటయున్ = వివాహముచేయుట; ప్రసూతి = ప్రసూతి; దక్షులవలనంబ్రజాపరంపరలుగలుగుటయు - దక్షుల = ధక్షులు; వలనన్ = వలన; ప్రజా = సంతాన; పరంపరలు = వరసలు; కలుగుటయున్ = పుట్టుట; మఱియుంగర్దమప్రజాపతి - మఱియున్ = ఇంకను; కర్దమ = కర్దముడు యనెడి; ప్రజాపతి = ప్రజాపతి; పుత్రికాసముదయంబును - పుత్రికా = కుమార్తెల; సముదయంబునున్ = సమూహమును; క్షత్ర - క్షత్ర = క్షత్రియ; బ్రహ్మర్షులకిచ్చుటయుఁగర్దమపుత్రి - బ్రహ్మ = బ్రాహ్మణ; ఋషుల్ = ఋషుల; కిన్ = కి; ఇచ్చుటయున్ = ఇచ్చుట; కర్దమ = కర్దముని; పుత్రి = కుమార్తె; యైన - ఐన = అయిన; కళవలన - కళ = కళ; వలనన్ = వలన; మరీచికిఁగశ్యపుండను - మరీచి = మరీచి; కిన్ = కి; కశ్యపుండు = కశ్యపుడు; అను = అనెడి; పుత్రుండునుబూర్ణిమ - పుత్రుండు = కుమారుడు; పూర్ణిమ = పూర్ణిమ; యను - అను = అనెడి; కూఁతునుంబుట్టుటయునుబూర్ణిమవలన - కూతునున్ = కుమార్తె; పుట్టుటయునున్ = జన్మించుట; పూర్ణిమ = పూర్ణిమ; వలనన్ = వలన; గంగయు - గంగయున్ =

గంగ; **విరజుండనెడు** - విరజుండు = విరజుడు; అనెడు = అనెడి; **కుమారుండును** - కుమారుండునున్ = పుత్రుడు; **జన్మించుటయుఁగశ్యపప్రజాపతివలననయిన** - జన్మించుటయున్ = పుట్టుట; కశ్యప = కశ్యపుడు యనెడి; ప్రజాపతి = ప్రజాపతి; వలనన్ = వలన; అయిన = కలిగిన; **ప్రజాపరంపరలచే** - ప్రజా = సంతాన; పరంపరలు = వరసలు; చేన్ = చేత; **ముల్లోకంబులాపూర్ణంబులగుటయు** - ముల్లోకంబులున్ = ముల్లోకములు; ఆపూర్ణంబులున్ = నిండినవి; అగుటయున్ = అగుట; **అత్రిమహాముని** - అత్రి = అత్రి యనెడి; మహా = గొప్ప; ముని = ముని; **తపంబుననతనికి** - తపంబునున్ = తపస్సు; అతని = అతని; కిన్ = కి; **హరిహరబ్రహ్మలు** - హరి = విష్ణువు; హర = శివుడు; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; **ప్రత్యక్షంబగుటయు** - ప్రత్యక్షము = ప్రత్యక్షము; అగుటయున్ = అగుట; **అనసూయాపాతివ్రత్యమాహాత్మ్యంబువలననసూయాత్రులకుంద్రిమూర్తులకళాంశజులయిన** - అనసూయా = అనసూయ యొక్క ; పాతివ్రత్య = పాతివ్రత్యపు; మహాత్మ్యంబు = మహత్యము; వలనన్ = వలన; అనసూయ = అనసూయ; అత్రుల్ = అత్రిల; కున్ = కు; త్రిమూర్తుల = త్రిమూర్తుల యొక్క; కళ = కళలోని; అంశజులు = భాగముతోపుట్టినవారు; అయిన = ఐన; చంద్ర = చంద్రుడు; దత్తాత్రేయ = దత్తాత్రేయుడు; దుర్వాసుల = దూర్వాసుల యొక్క; **జన్మంబును** - జన్మంబునున్ = జన్మించుట; **దక్షాత్మజల** - దక్ష = దక్షుని యొక్క; ఆత్మజల = కుమార్తెల; **జన్మంబును** - జన్మంబునున్ = పుట్టుక; **భృగువువలన** - భృగువు = భృగువు; వలనన్ = వలన; ఖ్యాతి = కీర్తి; **యనునంగనకు** - అను = అనెడి; అంగన = స్త్రీ; కు = కి; **శ్రీమహాలక్ష్మిజన్మించుటయును** - శ్రీ = శ్రీ; మహాలక్ష్మి = మహాలక్ష్మి; జన్మించుటయున్ = పుట్టుట; **భృగుపౌత్రుండయిన** - భృగు = భృగువు యొక్క ; పౌత్రుండు = మనుమడు; అయిన = అయిన; **మార్కండేయజన్మంబును** - మార్కండేయ = మార్కండేయుని; జన్మంబునున్ = పుట్టుక; **ధర్మునకు** - ధర్మున్ = ధర్ముని; కున్ = కి; **మూర్తివలన** - మూర్తి = మూర్తి; వలనన్ = వలన; నరనారాయణులు = నరనారాయణులు; సంభవించుటయును = కలుగుట; **సత్త్రయాగంబునందు** - సత్రయాగంబున్ = సత్రయాగము; అందున్ = లో; దక్షుండు = దక్షుడు; శివుని = పరమశివుని; **నిందించుటయును** - నిందించుటయున్ = నిందించుట; **దక్షాధ్వరధ్వంసంబును** - దక్షా = దక్షుని యొక్క ; అధ్వర = యజ్ఞ; ధ్వంసంబును = ధ్వంసము; **బ్రహ్మచేఁబ్రార్థితుండై** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; చేన్ = చేత; ప్రార్థితుండు = ప్రార్థింపబడినవాడు; ఐ = అయ్యి; శివుండు = శివుడు; **దక్షాదులననుగ్రహించుటయును** - దక్ష = దక్షుడు; ఆదులనున్ = మొదలగువారి యెడ; అనుగ్రహించుటయును = దయచూపుట; **దక్షాది** - దక్ష = దక్షుడు; ఆది = మొదలగువారిచే; కృత = చేయబడిన; **శ్రీహరిస్తవంబును** - శ్రీహరి = విష్ణుమూర్తి యొక్క; స్తవంబునున్ = స్తోత్రము; శ్రీహరి = విష్ణుమూర్తి; **ప్రసన్నుండై** - ప్రసన్నుండు = ప్రసన్నమైనవాడు; ఐ = అయ్యి; దక్షుని = దక్షుని యొక్క; **యజ్ఞంబు** - యజ్ఞంబున్ = యజ్ఞమును; **సఫలంబుగాననుగ్రహించుటయును** - సఫలంబున్ = సార్థకము; కాన్ = అగునట్లు; అనుగ్రహించుటయును = అనుగ్రహించుట; సతీదేవి = పార్వతీదేవి; **హిమవంతునకు** - హిమవంతున్ = హిమవంతుడి; కున్ = కి; జనించి = పుట్టి; **హరునకుబ్రాపించుటయునుత్తానపాదుని** - హరున్ = మహేశ్వరున; ప్రాపించుటయున్ = పొందుట; ఉత్తానపాదునిన్ = ఉత్తానపాదుని యొక్క; **వృత్తాంతంబును** - వృత్తాంతంబునున్ = వృత్తాంతము; ధృవోపాఖ్యానంబును = ధృవోపాఖ్యానము; **ధృవుండుదండ్రిచేతనవమానితుండై** - ధృవుండున్ = ధృవుడు; తండ్రి = తండ్రి; చేతన్ = చే; అవమానితుడు =

అవమానింపబడినవాడు; ఐ = అయ్యి; **నారదోపదేశంబున** - నారద = నారదుని యొక్క; ఉపదేశంబునన్ = ఉపదేశము వలన; **మధువనంబునకుంజని** - మధువనంబున్ = మధువనమున; కున్ = కి; చని = వెళ్ళి; **తపంబు** - తపంబున్ = తపస్సు; చేయుటయును = చేయుట; హరి = నారాయణుడు; **ప్రసన్నుండై** - ప్రసన్నుండు = ప్రసన్నమైనవాడు; ఐ = అయ్యి; **యతని** - అతని = అతని యొక్క ; **మనోరథంబులిచ్చుటయునునతండు** - మనోరథంబున్ = కోరికలను; ఇచ్చుటయునున్ = తీర్చుట; అతండు = అతడు; **మరలఁబురంబునకు** - మరలన్ = మళ్ళీ; పురంబున్ = పురమున; కున్ = కు; **వచ్చుటయుఁగుబేరానుచరులైన** - వచ్చుటయున్ = వచ్చుట; కుబేర = కుబేరుని యొక్క; అనుచరులు = అనుచరులు; ఐన = అయిన; **యక్షులతోడి** - యక్షులు = యక్షుల; తోడి = తోటి; యుద్ధంబును = యుద్ధము; **ధ్రువుండు** - ధ్రువుండున్ = ధ్రువుడు; **యజ్ఞంబులు** - యజ్ఞంబులున్ = యజ్ఞములు; **చేయుచు** - చేయుచున్ = ఆచరించుచుతూ; **రాజ్యభోగంబులందనిసి** - రాజ్య = రాజ్య; భోగంబులన్ = భోగములందు; తనిసి = తృప్తి చెంది; **తనయునుల్కలునింబట్టంబుగట్టి** - తనయున్ = పుత్రుని; ఉల్కలునిన్ = ఉల్కలునికి; పట్టంబున్ = రాజ్యమును; కట్టి = కట్టబెట్టి; **హరియనుగ్రహంబున** - హరి = నారాయణుని; అనుగ్రహంబునన్ = అనుగ్రహము వలన; **ధ్రువక్షితిని** - ధ్రువ = ధ్రువ; క్షితినిన్ = పదమునందు; **నిలుచుటయునుల్కలుండు** - నిలుచుటయును = పొందుట; ఉల్కలుండు = ఉల్కలుడు; **వత్సరుండను** - వత్సరుండును = వత్సరుడు; అను = అనెడి; తన = తన యొక్క; **సుతునిఁబట్టంబుగట్టి** - సుతునిన్ = కుమారునికి; పట్టంబున్ = రాజ్యమును; కట్టి = కట్టబెట్టి; **హరించేరుటయు** - హరిన్ = నారాయణుని; చేరుటయున్ = చేరుట; వత్సరుని = వత్సరుని యొక్క; **వంశపరంపరయునందునంగుని** - వంశ = వంశము; పరంపరయున్ = వరుస; అందున్ = దానిలో; అంగుని = అంగుని యొక్క; **సుతుండయిన** - సుతుండున్ = కుమారుడు; అయిన = అయిన; **వేనుకళేబరంబున** - వేను = వేనుని యొక్క; కళేబరంబునన్ = శవమునుండి; **లక్ష్మీనారాయణుల** - లక్ష్మీ = లక్ష్మీదేవి; నారాయణుల = నారాయణులయొక్క; **యంశంబుననర్చియుఁబృథుండును** - అంశంబునన్ = అంశతోజన్మించిన; అర్చియున్ = అర్చి; పృథుండునున్ = పృథుడు; **జన్మించుటయుఁబృథుండు** - జన్మించుటయున్ = పుట్టుట; పృథుండున్ = పృథుడు; **భూమింగామధేనువురీతినఖిల** - భూమిన్ = భూమిని; కామధేనువు = కామధేనువు; రీతిన్ = వలె; అఖిల = సమస్తమైన; **వస్తువులుంబిదుక** - వస్తువులున్ = వస్తువులను; పితుకన్ = పిండబడునట్లు; నియమించి = నియమించి; **సమస్థలింజేసి** - సమ = సమతలమగు; స్థలిన్ = స్థలముగా; చేసి = చేసి; **యింద్రుండు** - ఇంద్రుండు = ఇంద్రుడు; **వశవర్తియైయుండ** - వశవర్తి = అనుకూలముగావర్తించువాడు; ఐ = అయ్యి; ఉండన్ = ఉండగా; **బహుయజ్ఞంబులు** - బహు = అనేకమైన; యజ్ఞంబులున్ = యజ్ఞములను; **చేసిననతనికి** - చేసిన = చేయగా; అతని = అతని; కిన్ = కి; హరి = నారాయణుడు; **ప్రత్యక్షంబగుటయునధ్యాత్మ** - ప్రత్యక్షంబున్ = ప్రత్యక్షము; అగుటయున్ = అగుట; అధ్యాత్మ = ఆధ్యాత్మిక; **ప్రబోధంబునునింద్రునివలనఁబాషండసంభవంబునునింద్రుని** - ప్రబోధంబును = ప్రబోధము; ఇంద్రుని = ఇంద్రుని; వలనన్ = వలన; పాషండ = పాషండస్వరూపములు; సంభవంబును = పుట్టుట; ఇంద్రుని = ఇంద్రుని; జయించిన = జయించిన; **విజితాశ్వునినతని** - విజితాశ్వని = విజితాశ్వని; అతని = అతని యొక్క; **తమ్ములనుబృథివీపాలనంబునకు** - తమ్ములను = తమ్ముళ్ళను; పృథవీ = భూమిని; పాలనంబున్ = పరిపాలించుట;

కున్ = కు; నిలిపి = నియమించి; **పృథుండునర్చియుంబరమపద** - పృథుండు = పృథువు; అర్చియున్ = అర్చి; పరమపద = మోక్షమును; **ప్రాప్తులగుటయు** - ప్రాప్తులు = పొందినవారు; అగుటయున్ = అగుట; **వసిష్ఠుశాపంబునఁద్రేతాగ్నులు** - వసిష్ఠు = వసిష్ఠుని; శాపంబునన్ = శాపము వలన; త్రేతాగ్నులు = త్రేతాగ్నులు; **విజితాశ్వునికిఁదనయులై** - విజితాశ్వుని = విజితాశ్వుని; కిన్ = కి; తనయులు = పుత్రులు; ఐ = అయ్యి; **జనియించుటయుఁబృథుని** - జనియించుటయున్ = పుట్టుట; పృథునిన్ = పృథువుని యొక్క; **పౌత్రుండయిన** - పౌత్రుండు = మనుమడు; అయిన = ఐన; ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి; **రాజ్యంబునునతని** - రాజ్యంబునున్ = రాజ్యపాలన; అతని = అతని యొక్క; **యజ్ఞంబులసంఖ్యాతంబులైన** - యజ్ఞంబుల్ = యాగములు; అసంఖ్యాతంబులున్ = లెక్కకుమిక్కిలినవి; ఐన = అయిన; **నారదుండు** - నారదుండున్ = నారదుడు; **మాన్పందలంచి** - మాన్పన్ = మానిపించవలెనని; తలంచి = భావించి; **పురంజనుకథనధ్యాత్మ** - పురంజనున్ = పురంజనుడి; కథన్ = కథను; అధ్యాత్మ = ఆధ్యాత్మిక; **ప్రపంచంబుగాఁదెలుపుటయుఁబ్రాచీనబర్హి** - ప్రపంచంబుగాన్ = విస్తరణగా; తెలుపుటయున్ = తెలుపుట; ప్రాచీనబర్హి = ప్రాచీనబర్హి; **సుతులయిన** - సుతులు = పుత్రులు; అయిన = ఐన; ప్రచేతసులు = ప్రచేతసులు; **పదువురకు** - పదువుర = పదిమంది (10); కున్ = కి; **శ్రీమహాదేవుండు** - శ్రీ = శ్రీ; మహాదేవుండు = పరమశివుడు; **ప్రత్యక్షంబై** - ప్రత్యక్షంబున్ = ప్రత్యక్షము; ఐ = అయ్యి; **హరిస్తవంబుపదేశించుటయుఁబ్రచేతసులతపంబునకు** - హరి = విష్ణు; స్తవంబున్ = స్తోత్రమును; ఉపదేశించుటయున్ = ఉపదేశించుట; ప్రచేతసుల = ప్రచేతసుల యొక్క; తపంబున్ = తపస్సున; కున్ = కు; మెచ్చి = మెచ్చుకొని; **హరిబ్రత్యక్షంబగుటయు** - హరి = విష్ణువు; ప్రత్యక్షంబు = ప్రత్యక్షము; అగుటయున్ = అగుట; **వారికి** - వారి = వారి; కిన్ = కి; మారిష = మారిష; **వలన** - వలనన్ = వలన; దక్షుండు = దక్షుడు; **పూర్వకాలంబున** - పూర్వ = ఇంతకు ముందు ; కాలంబునన్ = కాలమునందు; **శివవిద్వేషప్రయుక్త** - శివ = పరమశివునిపై; విద్వేష = మిక్కలి ద్వేషము వలన; ప్రయుక్త = ప్రయోగింపబడిన; **శాపంబునంబుత్రుండై** - శాపంబునన్ = శాపము వలన ; పుత్రుండు = కుమారుడు; ఐ = అయ్యి; **జనియించుటయునుబ్రచేతసులు** - జనియించుటయును = పుట్టుట; ప్రచేతసులు = ప్రచేతసులు; **ముక్తికింజనుటయును** - ముక్తి = మోక్షమును; కున్ = కు; చనుటయును = వెళ్ళుట; విదురుండు = విదురుడు; మైత్రేయుని = మైత్రేయుని; వీడ్కొని = వీడ్కోలుతీసుకొని; **హస్తిపురంబుకరుగుటయునను** - హస్తిపురంబున్ = హస్తినాపురమున; కున్ = కు; అరుగుటయున్ = వెళ్ళుట; అను = అనెడి; **కథలుగల** - కథలు = కథలు; కల = కలిగిన; **చతుర్థస్కంధము** - చతుర్థ = నాలుగవ (4); స్కంధము = స్కంధము; సమాప్తము = సంపూర్ణము.

# పోతన తెలుగు భాగవతము

## పంచమ స్కంధము – ప్రథమాశ్వాసము

## టీక - టిప్పణులు

5.1-1- శ్రీకర = శ్రీకృష్ణ {శ్రీకర - శుభకరమైనవాడ, శ్రీకృష్ణ}; కరుణాసాగర = శ్రీకృష్ణ {కరుణాసాగర - దయాసముద్రుడ, శ్రీకృష్ణ}; ప్రాకటలక్ష్మీకళత్ర = శ్రీకృష్ణ {ప్రాకటలక్ష్మీకళత్ర - ప్రాకట (ప్రసిద్ధమైన) లక్ష్మీదేవికి కళత్ర (భర్త), శ్రీకృష్ణ}; భవ్యచరిత్రా = శ్రీకృష్ణ {భవ్యచరిత్రా - దివ్యమైన వర్తనలుగలవాడ, శ్రీకృష్ణ}; లోకాతీత = శ్రీకృష్ణ {లోకాతీత - భువనములకు అతీతమైనవాడ, శ్రీకృష్ణ}; గుణాశ్రయ = శ్రీకృష్ణ {గుణాశ్రయ - త్రిగుణములకు ఆశ్రయమైనవాడ, శ్రీకృష్ణ}; గోకులవిస్తారనందగోపకుమారా - గోకులవిస్తార = శ్రీకృష్ణ {గోకులవిస్తార - గోకులమునకు వృద్ధికారక, శ్రీకృష్ణ}; నందగోపకుమారా = శ్రీకృష్ణ {నందగోపకుమారా - నందుడనెడి గోపకుని పుత్రుడ, శ్రీకృష్ణ}.

5.1-2- సకలపురాణార్థజ్ఞానవిఖ్యాతుండగు - సకల = సమస్తమైన; పురాణ = పురాణములందలి; అర్థ = విషయముల; జ్ఞాన = విజ్ఞానములు కలిగియుండుట యందు; విఖ్యాతుండు = ప్రసిద్ధమైనవాడు; అగు = అయిన; సూతుండు = సూతుడు; శౌనకాది - శౌనక = శౌనకుడు; ఆది = మొదలగు; మహా = గొప్ప; మునులకిట్లనియె - మునుల్ = మునుల; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-3- భూనాథుఁడుత్తరాత్మజుఁడైన - భూనాథుడు = రాజు {భూనాథుడు - భూమికి భర్త, రాజు}; ఉత్తరాత్మజుడు = ఉత్తరయొక్క పుత్రుడు; ఐన = అయిన; పరీక్షిన్నరేంద్రుఁడభిమన్యుసుతుండానందమంది - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రుడు = మహారాజు {నరేంద్రుడు - నరులలో ఇంద్రునివంటివాడు, మహారాజు}; అభిమన్య = అభిమన్యుని; సుతుండు = పుత్రుడు; ఆనందమున్ = సంతోషమును; అంది = పొంది; ఘనసుజ్ఞానుండగు - ఘన = గొప్ప; సు = మంచి; జ్ఞానుండు = జ్ఞానముగలవాడు; అగు = అయిన; శుకునిఁగాంచి - శుకునిన్ = శుకుని; కాంచి = చూచి; సరసతఁబలికెన్ - సరసతన్ = మనోహరముగా; పలికెన్ = పలికెను.

5.1-4- మునీంద్రా - ముని = మునులలో; ఇంద్రా = ఇంద్రునివంటివాడ; పరమభాగవతుండునాత్మారాముండునైన - పరమ = అత్యుత్తమ; భాగవతుండు = భాగవతానుయాయి; ఆత్మారాముండును = ఆత్మ యందే ఆనందము అనుభవించెడివాడు; ఐన = అయినప్పటికి; ప్రియవ్రతుండు = ప్రియవతుడు; గృహంబుననుండి - గృహంబునన్ = నివాసము; నుండి = నుండి; యెట్లు - ఎట్లు = ఏ విధముగ; రమించె = అనుభవించెను; కర్మబంధంబులయిన - కర్మ = కర్మలవలని; బంధంబుల్ =

బంధములు; అయిన = అయినట్టి; పరాభవంబులుగల - పరాభవంబులు = అవమానములు; కల = కలిగిన; గృహంబులయందు - గృహంబుల్ = నివాసముల; అందున్ = లో; ముక్తసంబంధులైన - ముక్త = వదలివేసిన; సంబంధులు = బంధములుకలిగి యుండెడివారు; ఐన = అయిన; పురుషులకు - పురుషుల్ = మానవుల; కున్ = కు; సంతోషంబుగానేరదు - సంతోషంబున్ = సంతోషము;కానేరదు = కలుగుట అసాధ్యము; ఉత్తమశ్లోకుండైన - ఉత్తమశ్లోకుండు = హరి {ఉత్తమశ్లోకుండు - ఉత్తములచేత శ్లోకుండు (స్తుతింపబడువాడు), విష్ణువు}; ఐన = అయిన; పుండరీకాక్షుని - పుండరీకాక్షునిన్ = హరిని {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మములు) వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; పాదచ్ఛాయంజేసి - పాద = పాదములయొక్క; ఛాయన్ = నీడ; చేసి = వలన; నిర్వృతచిత్తులైన - నిర్వృత = ఊరటచెందిన; చిత్తులు = మనసుగలవారు; ఐన = అయిన; మహాత్ములు = గొప్పవారు; కుటుంబంబునందు - కుటుంబంబున్ = కుటుంబము; అందున్ = ఎడల; నిస్పృహత = కోరికలేకుండుట; చేయుదురుగానఁబ్రియవ్రతునికి - చేయుదురు = అవలంభింతురు; కానన్ = కనుక; ప్రియవ్రతున్ = ప్రియవ్రతుని; కిన్ = కి; సంసారంబునందుఁదగులంబుగలుగుటెట్లు - సంసారంబున్ = సంసారము; అందున్ = ఎడల; తగులంబున్ = లాలస; కలుగుటన్ = కలుగుట; ఎట్లు = ఏ విధముగననగును; దారాగారసుతాదులందుఁదగులంబుగలుగ - దార = భార్య; ఆగార = ఇల్లు; సుత = బిడ్డలు; ఆదులు = మొదలగువాని; అందున్ = ఎడల; తగులంబున్ = లాలస; కలుగన్ = కలుగగా; వానికినెట్లు - వాని = వాని; కిన్ = కి; ఎట్లు = ఏ విధముగ; సిద్ధిగలుగు - సిద్ధి = సిద్ధి; కలుగు = కలుగును; శ్రీహరియందస్ఖలితమతి - శ్రీహరి = విష్ణుని; అందు = అందు; అస్ఖలిత = చెదరని; మతి = బుద్ధి; యెట్లుగలుగునీ - ఎట్లు = ఏ విధముగ; కలుగున్ = కలుగును; ఈ = ఈ; సంశయంబుఁదేటపఱుపుమని - సంశయంబున్ = అనుమానమును; తేటపఱుపుము = తీర్చుము; అని = అని; పరీక్షిన్నరేంద్రుడడిగిన - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రుడు = మహారాజు; అడిగినన్ = అడుగగా; శుకయోగీంద్రుండిట్లనియె - శుక = శుకుడు అనియెడి; యోగి = యోగులలో; ఇంద్రుడున్ = ఇంద్రునివంటివాడ; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;=

5.1-5-| హరిచరణాంబుజమకరందరసావేశితమనఃప్రధానుండగు - హరి = విష్ణుమూర్తి; చరణ = పాదములు యనెడి; అంబుజ = పద్మముల; మకరంద = మకరందపు; రస = రుచి; ఆవేశిత = ఆవేశించిన; మనః = మనసే; ప్రధానుండు = ముఖ్యముగా కలవాడు; అగు = అయిన; సత్పురుషుఁడొకవేళ - సత్ = మంచి; పురుషుడు = మానవుడు; ఒకవేళ = ఏ కారణముచేతనైన; విఘ్నముఁబొరసినఁదన - విఘ్నమున్ = ఆటంకమును; పొరసినన్ = పొందినను; తన = తన యొక్క; పూర్వమార్గమును - పూర్వ = మొదటి; మార్గమును = మార్గమును; విడువఁడిలన్ - విడువడు = వదలడు; ఇలన్ = భూమిపైన.

5.1-6-| ధరణీవల్లభ = రాజా {ధరణీవల్లభుడు - ధరణీ (భూమికి) వల్లభుడు (భర్త), రాజు}; వినుమా = వినుము; నరవరుఁడు - నరవరుడు = రాజు {నరవరుడు - నరులకు వరుడు (భర్త), రాజు}; ప్రియవ్రతుండు = ప్రియవ్రతుడు; నారదముని - నారద = నారదుడు యనెడి; ముని = ముని; సచ్చరణోపసేవఁజెందుచునరుదుగనధ్యాత్మ - సత్ = సత్యమైన; చరణ = పాదముల;

సేవన్ = సేవించుటను; చెందుచున్ = కలిగుండి; అరుదుగన్ = అపూర్వముగా; అధ్యాత్మ = ఆధ్యాత్మిక;=సత్రయాగంబందున్ - సత్రయాగంబున్ = సత్రయాగము; అందున్ = లో.

5.1-7-| దీక్షితుండై - దీక్షితుండు = దీక్షవహించినవాడు; ఐ = అయ్యి; ధరిత్రిపాలనముఁదండ్రి - ధరిత్రీ = భూమిని; పాలనమున్ = పాలించుటయందు; తండ్రి = జనకుడు; పనిచిన = నియమించగా; సుజ్ఞానభంగమనుచునంగీకరింపమి నంతయుఁదెలిసి - సు = మంచి; జ్ఞాన = విజ్ఞానమునకు; భంగము = అడ్డగించును; అనుచున్ = అనుచూ; అంగీకరింపమి = ఒప్పుకొనకపోవుటచే; అంతయున్ = సమస్తమును; తెలిసి = తెలిసికొని; పద్మాసనుఁడతనికినతులరాజ్యమందుల - పద్మాసనుడు = బ్రహ్మదేవుడు {పద్మాసనుడు - పద్మము ఆసనముగాగలవాడు, బ్రహ్మ}; అతని = అతని; కిన్ = కి; అతుల = సాటిలేని; రాజ్యము = రాజ్యము; అందులన్ = ఎడల;=మిక్కిలి = అధికమైన; యాసక్తిఁబుట్టింతుననుచునుదన - ఆసక్తిన్ = ఆసక్తిని; పుట్టింతున్ = కలిగించెదను; అనుచున్ = అనుచూ; తన = తనయొక్క; చిత్తమందుఁదలఁచి - చిత్తము = మనసు; అందున్ = లో; తలచి = భావించి; తారకాపరివృతతారాధిపుని - తారకా = తారలచే; పరివృత = చుట్టబడిన; తారాధిపుని = చంద్రుని {తారాధిపుడు - తారకలకు అధిపుడు (ప్రభువు), చంద్రుడు}; మాడ్కి - మాడ్కిన్ = వలె; శ్రుతులతోఁగూడి - శ్రుతుల్ = వేదములు; తోన్ = తోటి; కూడి = కలసి; యచ్యుతవిభూతి - అచ్యుత = విష్ణుమూర్తిచే ప్రసాదించబడిన; విభూతిన్ = వైభవముకలిగి.

5.1-7.1-| హంసవాహనుఁడగుచునింద్రాదులెల్లఁగదిసి - హంస = హంసను; వాహనుడు = వాహనముగా కలవాడు; అగుచున్ = అగుచూ; ఇంద్ర = ఇంద్రుడు; ఆదులు = మొదలగువారు; ఎల్లన్ = అందరు; కదిసి = చేరి; సేవింప - సేవింపన్ = స్తుతించుచుండగా; బ్రహ్మలోకముననుండి - బ్రహ్మలోకమునన్ = బ్రహ్మలోకము; నుండి = నుండి; సన్మునీంద్రులుదన్నుఁబ్రశంసచేయనల్లనల్లన - సత్ = సత్యమైన; ముని = మునులలో; ఇంద్రులు = ఇంద్రునివంటివారు; తన్నున్ = తనను; ప్రశంస = కీర్తించుట; చేయన్ = చేస్తుండగా; అల్లనల్లనన్ = మెల్లగా; యుడువీథినరుగుదెంచె - ఉడు = ఆకాశ; వీథిన్ = మార్గమున; అరుగుదెంచెన్ = వచ్చెను.

5.1-8-| మఱియునయ్యె - మఱియున్ = ఇంకను; అయ్యె = ఆయా; మార్గంబులయందు - మార్గంబుల = దారులలో; అందున్ = లో; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; గంధర్వ = గంధర్వులు; చారణ = చారణులు; గరుడ = గరుడులు; కింపురుషులిరుదెసల - కింపురుష = కింపురుషులు; ఇరుదెసలన్ = రెండుప్రక్కల; స్తోత్రంబులు - స్తోత్రంబులున్ = కీర్తించుట; చేయుచుండ - చేయుచుండన్ = చేయుచుండగా; గంధమాదన = గంధమాదనము యనెడి; ద్రోణులంబ్రకాశంబునొందించుచుజనుదెంచిన - ద్రోణులన్ = పర్వతశ్రేణులకు; ప్రకాశంబున్ = కాంతి; ఒందించుచున్ = పొందించుచు; చనుదెంచిన = వచ్చిన; పద్మాసనునకు - పద్మాసనుడు = బ్రహ్మదేవుని {పద్మాసనుడు - పద్మము ఆసనముగాగలవాడు, బ్రహ్మ}; కున్ = కి; నారదుండు = నారదుడు; స్వాయంభువ = స్వాయంభువుడు; ప్రియవ్రతులతోఁగూడి - ప్రియవ్రతుల = ప్రియవ్రతులు; తోన్ = తోటి; కూడి = కలిసి; ముకుళిత = మోడ్చిన; కరకమలుండై - కర = చేతులు యనెడి; కమలుండు = పద్మములుకలవాడు; ఐ = అయ్యి; యెదురు - ఎదురు = ఎదురు; చనుదెంచి = వచ్చి; సంస్తుతిస్తబకంబులంబూజించిరి - సంస్తుతి = స్తుతించుట; స్తబకంబులన్ = స్తోత్రములతో; పూజించిరి = పూజచేసిరి;

విరించి = బ్రహ్మదేవుడు; సంతసించి = సంతోషించి; ప్రియవ్రతునింజూచి - ప్రియవ్రతునిన్ = ప్రియవ్రతుని; చూచి = చూసి; నవ్వుచునిట్లనియె - నవ్వుచున్ = నవ్వుతూ; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = అనియె.

5.1-9-| హరి = నారాయణుడు; నాముఖమున - నా = నాయొక్క; ముఖమునన్ = నోటిద్వారా; నీకునుగరమెఱిగింపంగఁ బనిచెఁగావుననిదె - నీకునున్ = నీకు; కరమున్ = గట్టిగా; ఎఱిగింపంగన్ = తెలుపుటకు; పనిచెన్ = నియమించెను; కావునన్ = కనుక; ఇదె = ఇదిగో; సుస్థిరమతి - సుస్థిర = నిశ్చలమైన; మతిన్ = బుద్ధితో; వినుమంతయు - వినుము = వినుము; అంతయున్ = అంతటిని; శ్రీహరివాక్యముగానెఱింగి - శ్రీహరి = విష్ణుమూర్తి యొక్క; వాక్యమున్ = మాటలు; కాన్ = అగునట్లు; ఎఱింగి = తెలిసికొని; యవనీనాథా - అవనీనాథ = రాజా {అవనీనాథుడు - అవని (భూమికి) నాథుడు (ప్రభువు), రాజు}.

5.1-10-| కోరి = నిశ్చయించుకొని; వేడ్క - వేడ్కన్ = ఆపేక్షతో; నీవు - నీవున్ = నీవు; నారదుండును - నారదుండునున్ = నారదుడు; నేనునందఱమునునీశ్వరాజ్ఞఁబూని - నేనున్ = నేను; అందఱమునున్ = అందరము; ఈశ్వరున్ = భగవంతుని; ఆజ్ఞన్ = ఆజ్ఞను; పూని = పూని;=యుడుగకెపుడుజేయనున్నవారముగాననతని - ఉడుగుక = వదలక; ఎపుడున్ = ఎల్లప్పుడును; చేయనున్నవారము = చేసెడివారము; కాన = కనుక; అతని = అతని; యాజ్ఞఁదప్పనలవిగాదు - ఆజ్ఞన్ = ఆజ్ఞను; తప్పన్ = దాటుటకు; అలవిగాదు = వీలుకాదు.

5.1-11-| మఱియు - మఱియున్ = ఇంకను; శ్రీహరి = నారాయణుని; యాజ్ఞను - ఆజ్ఞనున్ = ఆజ్ఞను; జీవుండు = మానవుడు; తపోవిద్యలను - తపస్ = తపస్సు; విద్యలను = విద్యలను; యోగ = యోగము; వీర్య = వీరత్వము; జ్ఞానార్థ - జ్ఞాన = విజ్ఞానము; అర్థ = సంపదలు; ధర్మంబులనుదనచేతనొరులచేతందప్పింప - ధర్మంబులనున్ = ధర్మములను; తన = తన; చేతన్ = చేత; ఒరుల్ = ఇతరుల; చేతన్ = చేతను; తప్పింపన్ = తప్పించుటకు; సమర్థుండుగాఁడుత్పత్తిస్థితి నాశంబులకు - సమర్థుండు = సామర్థ్యముగలవాడు; కాడు = కాడు; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; నాశంబుల్ = లయముల; కున్ = కు; శోకమోహభయసుఖదుఃఖంబులకునీశ్వరాధీనుండె - శోక = విచారము; మోహ = మోహము; భయ = భయము; సుఖ = సుఖము; దుఃఖంబుల్ = దుఃఖములు; కున్ = కు; ఈశ్వర = భగవంతునిపైన; ఆధీనుండె = ఆధారపడువాడె; కాని = కాని; జీవుండు = మానవుడు; స్వతంత్రుండుగాఁడు - స్వతంత్రుండు = స్వాతంత్రముకలవాడు; కాడు = కాడు; శ్రీహరి = నారాయణుని; వాగ్రూపంబులయిన - వాక్ = వాక్కుల, మాటల; రూపంబుల్ = రూపమునయుండునవి; అయిన = అయినట్టి; శ్రుతులందు - శ్రుతులు = వేదములు; అందున్ = అందు; గుణత్రయంబను - గుణత్రయంబున్ = త్రిగుణములు; అను = అనెడి; రజ్జువున - రజ్జువునన్ = తాడుతో; బంధింపంబడిన - బంధింపబడిన = కట్టబడినట్టి; యస్మదాదులము - అస్మదాదులము = మావంటివారము; ముకుద్రాటిచేఁబశువు - ముకుద్రాటి = ముకుతాడు, కళ్ళెము; చేతన్ = వలన; పశువు = గొడ్డు; మనుష్యులకు - మనుష్యుల్ = మానవుల; కున్ = కు; వశంబయిన - వశంబున్ = లొంగినది; అయిన = అయిన; చందంబుననీశ్వరాజ్ఞంబ్రవర్తించుచుందుము - చందంబునన్ = విధముగ; ఈశ్వర = భగవంతుని; ఆజ్ఞన్ = ఆజ్ఞను; వర్తించుచుందుము = అనుసరించి నడచెదము; నరుండు = మానవుడు; సుఖదుఃఖానుభవంబులకునీశ్వరాధీనుండు - సుఖ = సుఖముల; దుఃఖా = దుఃఖముల; అనుభవంబుల్ =

అనుభవముల; కున్ = కి; ఈశ్వర = భగవంతునిపైన; ఆధీనుండు = ఆధారపడిన వాడు; నేత్రంబులుగలవాని - నేత్రంబులున్ = కన్నులు, చూపు; కల = కలిగిన; వాని = వాని; చేతఁదివియంబడిన - చేతన్ = వలన; తివియంబడిన = తీసుకెళ్లబడు; యంధుండునుబోలెనీశ్వరుండిచ్చిన - అంధుండునున్ = గుడ్డివాని; పోలెన్ = వలె; ఈశ్వరుండున్ = భగవంతుడు; ఇచ్చిన = ఇచ్చినట్టి; సుఖదుఃఖంబులనుభవించుచున్నవారము - సుఖ = సుఖములు; దుఃఖంబులన్ = దుఃఖములను; అనుభవించుచున్నారము = అనుభవించుతున్నాము; స్వప్నంబునంగన్న - స్వప్నంబునన్ = కలలో; కన్న = చూసిన; పదార్థంబు - పదార్థంబున్ = పదార్థములు; మేల్కాంచి = నిద్రలేచి; మిథ్యగాఁదలంచిన - మిథ్య = అబద్ధము; కాన్ = అగునట్లు; తలంచిన్ = అనుకొన్న; చందంబున - చందంబునన్ = విధముగా; మోక్షార్థియైన - మోక్ష = ముక్తిని; అర్థి = కోరెడివాడు; ఐన = అయిన; సుజ్ఞానవంతుండు - సు = మంచి; జ్ఞానవంతుండు = విజ్ఞానముగలవాడు; ప్రారబ్ధ - ప్రారబ్ధ = కర్మవిశేషముగాకలిగెడి; సుఖదుఃఖంబులనుభవించుచు - సుఖ = సుఖములు; దుఃఖంబులన్ = దుఃఖములను; అనుభవించుచున్ = అనుభవించుతూ; దేహాంతరారంభ - దేహ = శరీరము; అంతర = మరియొకదాని యందు; ఆరంభ = మొదలయినట్టి; కర్మంబులంబాయనొల్లఁడు - కర్మంబులన్ = కర్మములను; పాయన్ = విడచుటకు; ఒల్లడు = అంగీకరించడు; వనవాసి = అడవిలోనున్నవాడు; యైనను - ఐనను = అయినప్పటికిని; జితేంద్రియుండుగాకుండెనేనిఁగామాది - జితేంద్రియుండు = ఇంద్రియములను జయించినవాడు; కాకుండెనేని = కాకపోయినట్లయితే; కామాది = అరిషడ్వర్గములతో {కామాది - అరిషడ్వర్గములు, 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములు}; సహితుండగుటంజేసి - సహితుండు = కూడినవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; సంసారబంధంబులుగలుగు - సంసార = సంసారమనెడి; బంధంబులు = బంధనములు; కలుగు = కలిగెడి; గృహస్థాశ్రమంబందును - గృహస్థాశ్రమంబున్ = గృహస్థాశ్రమము; అందున్ = లో; జితేంద్రియుండై - జిదేంద్రియుండు = ఇంద్రియములను జయించినవాడు; ఐ = అయ్యి; యాత్మజ్ఞానంబుగల - ఆత్మజ్ఞానంబున్ = ఆత్మజ్ఞానము; కల = కలిగిన; పురుషునకు - పురుషున్ = పురుషుని; కున్ = కి; మోక్షంబు - మోక్షంబున్ = ముక్తి; సిద్ధించు - సిద్ధించున్ = కలుగును; శత్రువుల - శత్రువులన్ = శత్రువులను; గెలువనిశ్చయించిన - గెలువన్ = జయించుటకు; నిశ్చయించిన = నిశ్చయించినట్టి; పురుషుండు - పురుషుండున్ = మానవుడు; దుర్గంబాశ్రయించి - దుర్గంబున్ = కోట; ఆశ్రయించి = రక్షణలోనుండి; శత్రువుల - శత్రువులన్ = శత్రువులను; జయించినమాడ్కిని - జయించిన = జయించిన; మాడ్కిని = విధముగ; మోక్షార్థి - మోక్ష = ముక్తిని; అర్థిన్ = కోరెడివాడు; యగు - అగు = అయిన; నీవును - నీవునున్ = నీవుకూడ; గృహాశ్రయుండవగుచు - గృహ = గృహస్థాశ్రమము; ఆశ్రయుండవు = రక్షణలోనున్నవాడవు; అగుచున్ = అగుతూ; శ్రీనారాయణచరణారవిందంబులను - శ్రీనారాయణ = శ్రీమన్నారాయణుని; చరణ = పాదములు యనెడి; అరవిందంబులు = పద్మములు; అను = అనెడి; దుర్గంబాశ్రయించి - దుర్గంబున్ = కోటను; ఆశ్రయించి = రక్షణలోయుండి; యరిషడ్వర్గంబు - అరిషడ్వర్గంబున్ = కామాది ఆరుశత్రువులను; జయించి = జయించి; ముక్తసంగుండవై - ముక్త = విడచిన; సంగుండవు = తగులములుగలవాడవు; ఐ = అయ్యి; యీశ్వరకల్పితంబులగు - ఈశ్వర = భగవంతునిచే; కల్పితంబులు = ఏర్పరుపబడినవి; అగు = అయిన; భోగంబులననుభవించి - భోగంబులన్ = భోగములను {భోగములు - భోగించుటకు (భాగ్యవంతముగ యనుభవించుటకు) తగినవి}; అనుభవించి = అనుభవించి; ముక్తింబొందుమనినఁ - ముక్తిన్ = మోక్షమును;

చెందుము = పొందుము; అనినన్ = అనగా; ప్రియవ్రతుండు = ప్రియవ్రతుడు; త్రిభువనగురుండయిన - త్రిభువనగురుండు = త్రిలోకాధిపతి; అయిన = అయినట్టి; చతురానను = బ్రహ్మదేవుని {చతురాననుడు - చతుర (నాలుగు, 4) ఆననుడు (ముఖములు గలవాడు), బ్రహ్మదేవుడు}; వాక్యంబులవనతమస్తకుండై - వాక్యంబుల్ = మాటలను; అవనత = వంచిన; మస్తకుండు = తలగలవాడు; ఐ = అయ్యి; బహుమానపూర్వకంబుగనంగీకరించె - బహుమాన = గౌరవము; పూర్వకంబున్ = తోసహా; అంగీకరించెన్ = ఒప్పుకొనెను; అంత = అంతట.

5.1-12-| సరసిజాసనుండు = బ్రహ్మదేవుడు {సరసిజాసనుండు - సరసిజము (పద్మము) ఆసనుండు (ఆసనముగాగలవాడు), బ్రహ్మదేవుడు}; స్వాయంభువునిచేతనధికమైన - స్వాయంభువుని = స్వాయంభువుని; చేతన్ = చేత; అధికము = అధికము; ఐన = అయిన; పూజలంది - పూజలున్ = సేవలను; అంది = పొంది; నారదుండునా - నారదుండున్ = నారదుడును; ఆ = ఆ; ప్రియవ్రతుండునుజూడంగఁజనియెఁదనదు - ప్రియవ్రతుండునున్ = ప్రియవ్రతుడు; చూడంగన్ = చూచుచుండగా; చనియెన్ = వెళ్ళెను; తనదు = తనయొక్క; పూర్వ = తొలి; సదనమునకు - సదనమున్ = నివాసమువ; కున్ = కు.

5.1-13-| సత్యసంధుఁడైన - సత్యసంధుఁడు = సత్యమునందులగ్నమైనవాడు; ఐన = అయినట్టి; స్వాయంభువుండను - స్వాయంభువుండు = స్వాయంభువుడు; అను = అనెడి; మనువు = మనువు {మనువు - వైవస్వాది చతుర్దశ మనువులందలివాడు}; బ్రహ్మచేత - బ్రహ్మ = బ్రహ్మదేవుని; చేతన్ = చేత; మన్ననఁదగనంది - మన్ననన్ = గౌరవములను; తగన్ = మిక్కిలిగా; అంది = పొంది; యంత - అంతన్ = అంతట; నారదానుమతంబునఁదనదు - నారద = నారదుని; అనుమతంబునన్ = అనుమతితో; తనదు = తమయొక్క; సుతుని - సుతునిన్ = పుత్రుని; రాజ్యమునను = రాజ్యమందు; నిలిపె - నిలిపెన్ = నియమించెను.

5.1-14-| ఇట్లు = ఈ విధముగ; స్వాయంభువమనువు - స్వాయంభువ = స్వాయంభువుడు యనెడి; మనువు = మనువు; భూచక్రపరిపాలనంబునకుఁబ్రియవ్రతునిఁబట్టంబుగట్టి - భూచక్ర = భూమండలమును; పరిపాలనంబున్ = పరిపాలించుట; కున్ = కు; ప్రియవ్రతునిన్ = ప్రియవ్రతుని; పట్టంబున్ = పట్టాభిషిక్తునిగా; కట్టి = నియమించి; విషమంబులగువిషయంబులవలన - విషమంబులున్ = దాటరానివి; అగు = అయిన; విషయంబుల్ = ఇంద్రియార్థవిషయముల; వలన = నుండి; విముక్తుండై - విముక్తుండు = విడివడినవాడు; ఐ = అయ్యి; వనంబునకుంజనియె - వనంబున్ = అడవుల; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అంత = అంతట.

5.1-15-| ధరణీవల్లభుఁడా - ధరణీవల్లభుడు = రాజు {ధరణీవల్లభుడు - ధరణీ (భూమికి) వల్లభుడు (భర్త), రాజు}; ప్రియవ్రతుఁడు - ప్రియవ్రతుడు = ప్రియవ్రతుడు; మోదంబందుచున్ - మోదంబున్ = సంతోషమును; అందుచున్ = పొందుతూ; లీలనీశ్వర - లీలన్ = లీలవలె; ఈశ్వర = భగవంతుని; వాక్యంబునఁగర్మతంత్రపరుఁడై - వాక్యంబునన్ = ఆజ్ఞానుసారము; కర్మ = కర్మములను; తంత్ర = చేయుటయందు; పరుడు = లగ్నమైనవాడు; ఐ = అయ్యి; సంగంబులంబాపు - సంగంబులన్ = బంధనములను; బాపు = పోగొట్టెడి; శ్రీహరిపాదాంబుజచింతనందగిలి - శ్రీహరి =

నారాయణుని; పాద = పాదములు యనెడి; అంబుజ = పద్మములఎడల; చింతనన్ = ధ్యానమునందు; తగిలి = లగ్నమై; నిత్యానందముంబొంది - నిత్య = శాశ్వతమైన; ఆనందమున్ = ఆనందమును; పొంది = పొంది; దుర్భరరాగాదులఁబాఱఁదోలి - దుర్భర = భరింపరాని; రాగ = రాగము, లాలస; ఆదులన్ = మొదలగువానిని; పాఱదోలి = వదలివేసి; ప్రజలంబాలించెనత్యున్నతిన్ - ప్రజలన్ = లోకులను; పాలించెన్ = పరిపాలించెను; అతి = మిక్కిలి; ఉన్నతిన్ = ఔన్నత్యముతో.

5.1-16-| ఇట్లు = ఈ విధముగ; ప్రియవ్రతుండు = ప్రియవ్రతుడు; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యమును; చేయుచు - చేయుచున్ = చేయుచూ; విశ్వకర్మప్రజాపతిపుత్రిక - విశ్వకర్మ = విశ్వకర్మ యనెడి; ప్రజాపతి = ప్రజాపతి యొక్క; పుత్రిక = కుమార్తె; యగు - అగు = అయిన; బర్హిష్మతి - బరిష్మతి = బరిష్మతి; యనుదానింబత్నిగాఁబడసి - అను = అనెడి; దానిన్ = ఆమెను; పత్ని = భార్య; కాన్ = అగునట్లు; పడసి = పొంది; యా - ఆ = ఆ; సతివలన - సతి = భార్య; వలనన్ = అందు; శీల = శీలమునందు; వృత్త = వర్తనమునందు; గుణ = సుగుణములందు; రూప = అందమునందు; వీర్యౌదార్యంబులందనకు - వీర్య = శౌర్యమునందు; ఔదార్యంబులన్ = ఔదార్యమలు; అందున్ = అందును; తన = తన; కున్ = కు; సమానులైన - సమానులు = సరియగువారు; ఐన = అయిన; యాగ్నీధ్రేధ్మజిహ్వ - ఆగ్నీధ్ర = ఆగ్నీధ్రుడు; ఇధ్మజిహ్వ = ఇధ్మజిహ్వుడు; యజ్ఞబాహు = యజ్ఞబాహువు; మహావీర = మహావీరుడు; హిరణ్యరేతోఘృతపృష్ఠ - హిరణ్యరేతః = హిరణ్యరేతసుడు; ఘృతపృష్ఠ = ఘృతపృష్ఠుడు; సవన = సవనుడు; మేధాతిధి = మేధాతిధి; వీతిహోత్ర = వీతిహోత్రుడు; కవులను - కవి = కవి; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లు; కల = కలిగిన; పుత్రదశకంబునునూర్జస్వతి - పుత్ర = కుమారుల; దశకంబును = పదిమందిని; ఊర్జస్వతి = ఊర్జస్వతి; యనునొక్క - అను = అనెడి; ఒక్క = ఒక; కన్యకనుగాంచెనందుఁగవి - కన్యకన్ = పుత్రికను; కాంచెన్ = కనెను; అందున్ = వారిలో; కవి = కవి; మహావీర = మహావీరుడు; సవనులు - సవనులున్ = సవనుడును; బాలకులయ్యునూర్ధ్వరేతస్కులై - బాలకులు = పిల్లవాండ్రు; అయ్యున్ = అయినప్పటికిని; ఊర్ధ్వరేతస్కులు = బ్రహ్మచారులు {ఊర్ధ్వరేతస్కులు - ఊర్ధ్వ (పైకి ప్రసరించెడి) రేతస్కులు (రేతస్సుగలవారు), బ్రహ్మచారులు}; ఐ = అయ్యి; బ్రహ్మవిద్యానిష్ణాతులై - బ్రహ్మవిద్యా = బ్రహ్మవిద్యయందు; నిష్ణాతులు = మిక్కిలి నేర్పరులు; ఐ = అయ్యి; యుపశమనశీలురగుచుంబారమహంస్యయోగంబాశ్రయించి - ఉపశమన = శాంతించిన; శీలురు = స్వభావములుగలవారు; అగుచున్ = అగుచూ; పారమహంస్య = పరమహంసలకు చెందిన; యోగంబున్ = యోగమును; ఆశ్రయించి = ప్రాపునుపొంది; సర్వజీవనికాయవాసుండును - సర్వ = అఖిలమైన; జీవ = ప్రాణుల; నికాయ = సమూహమున; వాసుండునున్ = నివసించెడివాడు; భవభీతజనశరణ్యుండును - భవ = సంసారముఎడ; భీత = భయముచెందిన; జన = వారికి; శరణ్యుండునున్ = శరణమునిచ్చువాడు; సర్వాంతర్యామియు - సర్వ = అఖిలమైనజీవుల; అంతర్యామియున్ = లోపలనునుండెడివారు; భగవంతుండునగు - భగవంతుడును = మహాత్మ్యముగలవాడును; అగు = అయిన; వాసుదేవుని - వాసుదేవునిన్ = విష్ణుమూర్తియొక్క; చరణారవిందావిరతస్మరణానుగత - చరణ = పాదములు యనెడి; అరవిందా = పద్మములను; ఆవిరత = విరామములేని; స్మరణ = ధ్యానమునందు; అనుగత = అనుసరించెడి; పరమభక్తియోగానుభావంబున - పరమ = అత్యధికమైన; భక్తియోగ = భక్తియోగమునందు; అనుభావంబునన్ = అనుభవపూర్వకముగా; విశోధితాంతఃకరణులగుచునీశ్వరు - విశోధిత =

పరిశుద్ధిచేయబడిన; అంతఃకరణులు = మనసులుగలవాడు; అగుచున్ = అగుచు; ఈశ్వరున్ = భగవంతునియెడల; తాదాత్మ్యంబుఁబొందిరి - తాదాత్మ్యంబున్ = అదితానేయగుటను; పొందిరి = పొందిరి; అంత - అంతన్ = అంతట.

5.1-17-| వసుధేశ = రాజా {వసుధేశుడు - వసుధ (భూమికి) ఈశుడు (ప్రభువు), రాజు}; యా - ఆ = ఆ; ప్రియవ్రతుఁడొండు - ప్రియవ్రతుడు = ప్రియవ్రతుడు; ఒండు = మరియొక; కాంతయందధికుల - కాంత = భార్య; అందున్ = అందు; అధికులన్ = గొప్పవారిని; మన్వంతరాధిపతుల - మన్వంతర = మన్వంతరములకు; అధిపతులన్ = ప్రభువులను; మఱియునుత్తముఁడు - మఱియున్ = ఇంకను; ఉత్తముండు = ఉత్తముడు; తామసుఁడు - తామసుడు = తామసుడు; రైవతుఁడను - రైవతుడున్ = రైవతుడు; అను = అనెడి; సుతులనుబుట్టించె - సుతులన్ = పుత్రులను; పుట్టించెన్ = పొందెను; సుమహితులను = చాలగొప్పవారిని; మున్ను = ముందు; జన్మించిన = పుట్టిన; మువ్వురు = ముగ్గురు; పుత్రులునవ్యయపదవికినరుగుటయునునంతఁబ్రియవ్రతుఁడఖిల - పుత్రులున్ = కుమారులును; అవ్యయ = శాశ్వతమైన; పదవి = స్థితి (ముక్తి); కిన్ = కి; అరగుటయున్ = వెళ్ళుట; అంతన్ = అంతట; ప్రియవ్రతుండున్ = ప్రియవ్రతుడు; అఖిల = సర్వమైన;=శాత్రవకోటిఁదన - శాత్రవ = శత్రువుల; కోటిన్ = సమూహమును; తన = తన యొక్క; బాహుబలముచేతను - బాహుబలము = భుజబలము; చేతను = వలన; జయించి = జయించి.

5.1-17.1-| యతఁడు - అతడు = అతడు; బర్హిష్మతీకాంతయందుఁబ్రీతిగలిగి - బరిష్మతీ = బరిష్మతి యనెడు; కాంత = భార్య; అందున్ = ఎడల; ప్రీతిన్ = ఇష్టమున; కలిగి = కలిగుండి; యౌవనలీలావికాసహాసహేలనాదులఁజిత్తంబుగీలుకొల్పి - యౌవన = యౌవన; లీలా = క్రీడలందు; వికాస = వికసించుటలు; హాస = నవ్వులు; హేలన = ఆనందించుటలు; ఆదులన్ = మొదలగువానియందు; చిత్తంబున్ = మనసును; కీలుకొల్పి = ప్రేరేపించుకొని;=గతవివేకుండుబోలె - గత = నశించిన; వివేకుండును = వివేకముగలవాడు; పోలెన్ = వలె; భోగములఁబొందె - భోగములన్ = భోగములను; పొందె = పొందెను.

5.1-18-| ఇట్లు = ఈ విధముగ; ప్రియవ్రతుండేకాదశార్బుద - ప్రియవ్రతుండు = ప్రియవ్రతుడు; ఏకాదశ = పదకొండు (11); అర్బుద = అర్బుదముల {అర్బుదము -వెయ్యి కోట్లు, 1 తరువాత 10 సున్నాలు}; పరివత్సరంబులు = సంవత్సరములు; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యము; చేసి = చేసి; యొక్కనాడు - ఒక్క = ఒక; నాడు = దినమున; మేరునగప్రదక్షిణంబు - మేరు = మేరువు అనెడి; నగ = పర్వతమును; ప్రదక్షిణంబున్ = చుట్టు తిరుగుట; చేయు = చేసెడి; సూర్యునకునపరభాగంబునంబ్రవర్తించునంధకారంబు - సూర్యున్ = సూర్యుని; కున్ = కి; అపరభాగంబునన్ = వెనుకభాగము, రాత్రులందు; ప్రవర్తించు = కలిగెడి; అంధకారంబున్ = చీకట్లను; నివర్తింపంబూని - నివర్తింపన్ = పోగొట్టుటను; పూని = స్వీకరించి; భగవదుపాసనా - భగవత్ = భగవంతుని; ఉపాసనా = సేవించుటచే; జనితాతిపురుష - జనిత = పుట్టిన; అతిపురుష = మానవాతీతమైన; ప్రభావుండై - ప్రభావుండున్ = ప్రభావముగలవాడు; ఐ = అయ్యి; సవితృరథసదృక్ష - సవితృ = సూర్యుని; రథ = రథమునకు; సదృక్ష = సమానమైన; వేగంబుగలిగి - వేగంబున్ = వేగము; కలిగి = కలిగి; తేజోమయంబైన - తేజస్ = తేజస్సుతో; మయంబున్ = నిండినది; ఐన = అయిన; రథంబునారోహణంబు -

రథంబున్ = రథమును; ఆరోహణంబు = ఎక్కుట; చేసి = చేసి; రాత్రులనెల్ల - రాత్రులన్ = రాత్రులను; ఎల్లన్ = అన్నిటిని; దినంబులొనర్తునని - దినంబులున్ = పగళ్ళువలె; ఒనర్తును = చేసెదను; అని = అని; సప్తరాత్రంబులు - సప్త = ఏడు (7); రాత్రంబులున్ = రాత్రుళ్ళు; ద్వితీయ = రెండవ; తపనుండునుంబోలెనరదంబు - తపనుండునున్ = సూర్యుని {తపనుండు - తపింపజేయువాడు, సూర్యుడు}; పోలెన్ = వలె; అరదంబున్ = రథమును; పఱపుటయునా - పఱపుటయున్ = పరుగెత్తించుటయు; ఆ = ఆ; రథనేమి - రథ = రథచక్రముల; నేమి = చాళ్ళయొక్క; మార్గంబులు - మార్గంబులున్ = దారులలో; సప్తసముద్రంబులునునా - సప్త = ఏడు (7); సముద్రంబులునున్ = సముద్రములును {సప్తసముద్రములు - 1క్షార(కారపు సముద్రము) 2ఇక్షురస(చెరకురసముసముద్రము) 3సుర(సురాసముద్రము) 4ఆజ్య(నేయ్యిసముద్రము) 5క్షీర(పాలసముద్రము) 6దధి(పెరుగుసముద్రము) 7ఉదకంబులు(నీటిసముద్రము)}; ఆ = వాని; మధ్య = మధ్యభాగమందలి; భూసంధులు = భూభాగములు; సప్త = ఏడు (7); ద్వీపంబులునయ్యెనందు - ద్వీపంబులున్ = ద్వీపములును {సప్తద్వీపములు - 1జంబూ(జంబూద్వీపము) 2ప్లక్ష(ప్లక్షద్వీపము) 3శాల్మలిద్వీప(శాల్మలీద్వీపము) 4కుశ(కుశద్వీపము) 5క్రౌంచ(క్రౌంచద్వీపము) 6శాక(శాకద్వీపము) 7పుష్కరములు(పుష్కరద్వీపములు)}; అయ్యెన్ = అయినవి; అందున్ = వానిలో.

5.1-19-| సరస = చక్కటి; జంబూ = జంబూద్వీపము; ప్లక్ష = ప్లక్షద్వీపము; శాల్మలిద్వీప = శాల్మలీద్వీపము; కుశ = కుశద్వీపము; క్రౌంచ = క్రౌంచద్వీపము; శాక = శాకద్వీపము; పుష్కరములనఁగనలరునా - పుష్కరములు = పుష్కరద్వీపములు; అనగన్ = అనగా; అలరు = అలరారెడి; ఆ = ఆ; ద్వీపంబులందు - ద్వీపంబులున్ = ద్వీపములు {సప్తద్వీపములు - 1జంబూ(జంబూద్వీపము) 2ప్లక్ష(ప్లక్షద్వీపము) 3శాల్మలిద్వీప(శాల్మలీద్వీపము) 4కుశ(కుశద్వీపము) 5క్రౌంచ(క్రౌంచద్వీపము) 6శాక(శాకద్వీపము) 7పుష్కరములు(పుష్కరద్వీపములు)}; అందున్ = అందు; జంబూద్వీపమొనరంగ - జంబూద్వీపమున్ = జంబూద్వీపము; ఒనరంగన్ = చక్కగా; లక్షయోజనములయ్యెనట - లక్ష = లక్ష (100000); యోజనములున్ = యోజనములు {యోజనములు - యోజనము అనెడి పదమునకు శాస్త్రీయమైన అర్థము కాలగర్భమున కలసిపోయినది, కొందరు పదిమైళ్ళనియు, కొందరు ఎనిమిది అని ఏడున్నర మైళ్ళు యనియు చెప్పుతున్నారు కాని సరియగు సమాధానము దొరుకుటలేదు}; అయ్యెన్ = అయినది; అట = దానికి; యుత్తరోత్తరాయత - ఉత్తరోత్తర = ఒకదానికంటెనొకటి; ఆయత = విస్తారమైన; సంఖ్యఁదా - సంఖ్యన్ = కొలతలలో; తాన్ = తాను; ద్విగుణితమయి - ద్విగుణితము = రెట్టింపు; అయి = అయ్యి; యొండొంటికతిశయిల్లు - ఒండొంటి = ఒకదానికొకటి; కిన్ = కి; అతిశయిల్లు = అధికమైన; క్షారేక్షురస - క్షార = కారపు సముద్రము; ఇక్షురస = చెరకురసముసముద్రము; సురాజ్య - సుర = సురాసముద్రము; ఆజ్య = నెయ్యిసముద్రము; క్షీర = పాలసముద్రము; దధ్యుదకంబులుగలుగు - దధి = పెరుగుసముద్రము; ఉదకంబులు = నీటిసముద్రము; కలుగు = ఉండెడి; సాగరములేడు - సాగరములు = సముద్రములు {సప్తసముద్రములు - 1క్షార(కారపు సముద్రము) 2ఇక్షురస(చెరకురసముసముద్రము) 3సుర(సురాసముద్రము) 4ఆజ్య(నేయ్యిసముద్రము) 5క్షీర(పాలసముద్రము) 6దధి(పెరుగుసముద్రము) 7ఉదకంబులు(నీటిసముద్రము)}; ఏడున్ = ఏడు (7).

5.1-19.1-| ద్వీప = ద్వీపముల {సప్తద్వీపములు - 1జంబూ(జంబూద్వీపము) 2ప్లక్ష(ప్లక్షద్వీపము) 3శాల్మలిద్వీప(శాల్మలీద్వీపము) 4కుశ(కుశద్వీపము) 5క్రౌంచ(క్రౌంచద్వీపము) 6శాక(శాకద్వీపము) 7పుష్కరములు(పుష్కరద్వీపములు)}; పరిమాణములుగల్గి - పరిమాణములు = కొలతలు; కల్గి = కలిగుండి; విస్తరిల్లు =

విస్తరించును; సంధిసంధినిబరిఖల - సంధిసంధిని = ప్రతి కలయికయొక్క; పరిఖల = కందకముల; చందమునసుగ్రమముదప్పక - చందమునసున్ = వలె; క్రమమున్ = పద్ధతి; తప్పకన్ = తప్పకుండగ; యొండొంటిఁగలయకుండు - ఒండొంటిన్ = ఒకదానిలోనొకటి; కలయకుండున్ = కలిసిపోకుండనుండును; సకల = అఖిలమైన; జీవులకెల్లనాశ్చర్యముగను - జీవుల్ = ప్రాణుల; కిన్ = కి; ఎల్లన్ = అందరకును; ఆశ్చర్యముగనున్ = ఆశ్చర్యకరముగా.

5.1-20-| అట్టి = అటువంటి; ద్వీపంబుల - ద్వీపంబులన్ = ద్వీపములు; యందుఁబరిపాలనంబునకుంబ్రియవ్రతుం డాత్మభవులునాత్మసమానశీలురునైన - అందున్ = లోను; పరిపాలనంబున్ = పరిపాలించుట; కున్ = కు; ప్రియవ్రతుండు = ప్రియవ్రతుడు; ఆత్మ = తనకు; భవులున్ = పుట్టినవారిని; ఆత్మ = తనకు; సమాన = సమానమైన; శీలురున్ = ప్రవర్తనలుకలవారును; ఐన = అయిన; యాగ్నీధ్రేధ్మజిహ్వ - ఆగ్నీధ్ర = ఆగ్నీధ్రుడు; ఇధ్మజిహ్వ = ఇధ్మజిహ్వుడు; యజ్ఞబాహు = యజ్ఞబాహుడు; హిరణ్యరేతో - హిరణ్యరేతః = హిరణ్యరేతసుడు; ఘృతపృష్ఠ - ఘృతపృష్ఠ = ఘృతపృష్ఠుడు; మేధాతిథి = మేధాతిథి; వీతిహోత్రులనొక్కొక్కనినొక్కొక - వీతిహోత్రులన్ = వీతిహోత్రులను; ఒక్కొక్కని = ఒక్కొక్కని; కిన్ = కి; ఒక్కొక్క = ఒక్కొక్క; ద్వీపంబునకుంబట్టంబుగట్టి - ద్వీపంబున్ = ద్వీపమున; కున్ = కు; పట్టంబుగట్టి = పట్టాభిషేకముచేసి; యూర్జస్వతి - ఊర్జస్వతి = ఊర్జస్వతి; యను - అను = అనెడి; కన్యకను - కన్యకనున్ = పుత్రికను; భార్గవునకిచ్చిననా - భార్గవున్ = భార్గవుని; కిన్ = కి; ఇచ్చినన్ = ఇవ్వగా; ఆ = ఆ; భార్గవునకునూర్జస్వతి - భార్గవున్ = భార్గవుని; కున్ = కి; ఊర్జస్వతి = ఊర్జస్వతి; యందు - అందున్ = అందు; దేవయాని = దేవయాని; యను - అను = అనెడి; కన్యారత్నంబు - కన్యా = ఆడపిల్లలో; రత్నంబున్ = రత్నమువంటియామె; జనించె = పుట్టెను; అట్టి = అటువంటి; బలపరాక్రమవంతుండైన - బల = బలము; పరాక్రమవంతుండున్ = పరాక్రమములుగలవాడు; ఐన = అయిన; ప్రియవ్రతుండు = ప్రియవ్రతుడు; విరక్తుండై - విరక్తుండు = వైరాగ్యముగలవాడు; ఐ = అయ్యి; యొక్కనాఁడు - ఒక్కనాడు = ఒకదినమున; నిజ = తన; గురువగు - గురువు = గురువు; అగు = అయినట్టి; నారదుని = నారదుని; చరణానుసేవానుపతిత - చరణ = పాదములు; అనుసేవ = సేవించుటచే; అనుపతిత = లభించిన; రాజ్యాది - రాజ్య = రాజ్యము; ఆది = మొదలగు; ప్రపంచసంసర్గంబుఁదలంచి - ప్రపంచ = ప్రపంచ; సంసర్గమునున్ = సృష్టిని; తలంచి = భావించుకొని; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-21-| అక్కట = అయ్యో; యేనింద్రియములచేఁగట్టంగఁబడి - ఏన్ = నేను; ఇంద్రియముల్ = ఇంద్రియముల; చేన = చేత; కట్టంగబడి = బంధనములలో; యుండి - ఉండి = ఉండిపోయి; యందులఁబాయలేక - అందులన్ = వాటినుండి; పాయలేక = విడువడలేక; యజ్ఞాన - అజ్ఞాన = అజ్ఞానముచే; విరచితంబగు - విరచితంబున్ = ఏర్పరుపబడినవి; అగు = అయిన; సర్వవిషయములనునంధకూపంబులందునడఁగి - సర్వ = సకలమైన; విషయముల్ = ఇంద్రియార్థ విషయములు; అను = అనెడు; అంధ = చీకటి; కూపంబుల్ = కూపములు; అందున్ = అందు; అడగి = అణగిపోయి;=తరుణులకే - తరుణుల్ = స్త్రీల; కిన్ = కి; ఏన్ = నేను; వినోదమృగంబనై - వినోద = క్రీడా; మృగంబన్ = జంతువును; ఐ = అయ్యి; యుంటి - ఉంటిన్ = ఉంటిని; యవి - అవి = వాటిని; యెల్ల - ఎల్లన్ = అన్నిటిని; నేనొల్లననుచు - నేన్ = నేను; ఒల్లన్ = అంగీకరించను;

అనుచున్ = అనుచూ; రోసి = అసహ్యించుకొని; హరికృపచేనప్పుడబ్బిన - హరి = నారాయణుని; కృప = దయ; చేన్ = వలన; అప్పుడు = అప్పుడు; అబ్బిన = అబ్బినట్టి; యాత్మవిద్యనుగల్గి - ఆత్మవిద్య = ఆత్మవిద్యను; కల్గి = కలిగుండి;=తనవెంటనరుగుదెంచు - తన = తనకు; వెంటన్ = వెంటను; అరుగుదెంచు = వచ్చెడి.

5.1-21.1-| కొడుకులకునెల్ల - కొడుకులను = పుత్రులను; ఎల్లన్ = అందరను; రాజ్యముగుదురుపఱచి - రాజ్యమున్ = రాజ్యమును; కుదురుపఱచి = స్థిరపరచి; తనదు = తనయొక్క; పత్నులదిగనాడి - పత్నులన్ = భార్యలను; దిగనాడి = వదలిపెట్టి; ధనము = సంపదలను; విడిచి = వదలివేసి; హరివిహారంబు - హరి = నారాయణుని; విహారంబున్ = వర్తనను; చిత్తంబునందు - చిత్తంబున్ = మనసు; అందు = లో; నిలిపి = నిలుపుకొని; పరఁగనల్లన - పరగన్ = ప్రసిద్ధముగ; అల్లన = మెల్లగా; నారదపదవికరిగె - నారద = నారదుని; పదవి = స్థానము; కిన్ = కి; అరిగె = వెళ్ళెను.

5.1-22-| ఇట్లుదన - ఇట్లు = ఈ విధముగ; తన = తన యొక్క; రథమార్గంబులు - రథ = రథమువెళ్ళెడి; మార్గంబులున్ = దారులు; సప్తద్వీపసాగరంబులుగాఁజేసి - సప్త = ఏడు (7); ద్వీప = ద్వీపములు {సప్తద్వీపములు - 1జంబూ(జంబూద్వీపము) 2ప్లక్ష(ప్లక్షద్వీపము) 3శాల్మలీద్వీప(శాల్మలీద్వీపము) 4కుశ(కుశద్వీపము) 5క్రౌంచ(క్రౌంచద్వీపము) 6శాక(శాకద్వీపము) 7పుష్కరములు(పుష్కరద్వీపములు)}; సాగరంబులు = సముద్రములు {సప్తసముద్రములు - 1క్షార(కారపు సముద్రము) 2ఇక్షురస(చెరకురససముసముద్రము) 3సుర(సురాసముద్రము) 4ఆజ్య(నేయ్యిసముద్రము) 5క్షీర(పాలసముద్రము) 6దధి(పెరుగుసముద్రము) 7ఉదకంబులు(నీటిసముద్రము)}; కాన్ = అగునట్లు; సూర్యు - సూర్యున్ = సూర్యుని; కున్ = కు; నకుఁబ్రతిసూర్యుండై - ప్రతి = రెండవ; సూర్యుండు = సూర్యుడు; ఐ = అయ్యి; సరిద్గిరివనాదులచే - సరిత్ = నదులు; గిరి = పర్వతములు; వన = అడవులు; ఆదులు = మొదలగువాని; చేన్ = చేత; భూతనిర్వృత్తికొఱకుఁబ్రతి - భూత = జీవుల; నిర్వృత్తి = తృప్తి; కొఱకున్ = కోసము; ప్రతి = ప్రతి యొక్క; ద్వీపంబునకునవధులుగల్పించి - ద్వీపంబున్ = ద్వీపమున; కున్ = కు; అవధులు = హద్దులు; కల్పించి = ఏర్పరచి; ద్వీపవర్ష - ద్వీప = ద్వీపము; వర్ష = వర్షములనెడి; నిర్ణయంబులంబుట్టించి - నిర్ణయంబులన్ = నిర్ణయములను; పుట్టించి = ఏర్పరచి; పాతాళ = పాతాళపు; భూ = భూలోకపు; స్వర్గాది - స్వర్గ = స్వర్గలోకపు; ఆది = మొదలగు; సుఖంబులు - సుఖంబులున్ = సుఖములను; నరకసమానంబులుగాఁదలంచి - నరక = నరకలోకపుబాధలతో; సమానంబులు = సమానమైనవి; కాన్ = అగునట్లు; తలంచి = భావించి; విరక్తింబొంది - విరక్తిన్ = వైరాగ్యమును; పొంది = పొంది; నిరంతరభగవద్ధ్యానవిమలీకృతాశయుండగుచు - నిరంతర = ఎడతెగని; భగవత్ = భగవంతుని; ధ్యాన = ధ్యానమువలని; విమలీకృత = స్వచ్ఛముచేయబడిన; ఆశయుండు = భావములుగలవాడు; అగుచున్ = అగుచూ; హరిభక్తిప్రియుండయిన - హరి = నారాయణుని ఎడల; భక్తి = భక్తియందు; ప్రియుండు = ఇష్టముగలవాడు; అయిన = ఐనట్టి; ప్రియవ్రతునిచరిత్రంబులీశ్వరునకుఁదక్కనన్యుల కెఱుంగఁ దరంబుగాదతని - ప్రియవ్రతునిన్ = ప్రియవ్రతునియొక్క; చరిత్రంబున్ = చరితములు; ఈశ్వరున్ = ఈశ్వరుని; కున్ = కి; తక్క = తప్పించి; అన్యుల్ = ఇతరుల; కిన్ = కి; ఎఱుంగన్ = తెలిసికొన; తరంబు = సాధ్యము; కాదు = కాదు; అతని = అతని; మహిమంబులు - మహిమంబులున్ = గొప్పదనములను; నేడుఁనుంగొనియాడుదురని - నేడునున్ = ఇప్పటికిని;

కొనియాడుదురు = కీర్తించెదరు; అని = అని; శుకుండు = శుకుడు; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-23-| హరిసేవనాప్రియవ్రతుఁడరయఁగఁగైవల్యపదవినందుట - హరి = నారాయణుని; సేవనా = సేవించుటందు; ప్రియవ్రతుడు = ప్రీతినిష్టకలవాడు; అరయన్ = తరచిచూసిన; కైవల్య = ముక్తి; పదవిన్ = స్థానమును; అందుట = అందుకొనుట; యరుదే - అరుదే = అపూర్వమా ఏమి; ధరఁజండాలుండైనను - ధరన్ = భూమిపైన; చండాలుండు = నీచజన్మగలవాడు; ఐననున్ = అయినప్పటికిని; హరినామస్మరణఁజెందునవ్యయపదమున్ - హరి = నారాయణ; నామ = నామమును; స్మరణన్ = స్మరించుటవలన; చెందున్ = పొందును; అవ్యయ = తరగని; పదమున్ = స్థితిని.

5.1-24-| అని = అని; పలికి = చెప్పి; శుకుండు = శుకుడు; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకనూ; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-25-| జనకుండిట్లు - జనకుండు = తండ్రి; ఇట్లు = ఈ విధముగ; విరక్తుఁడైననుదదాజ్ఞంజేసి - విరక్తుండు = వైరాగ్యముగలవాడు; ఐననున్ = కాగా; తత్ = అతని; ఆజ్ఞన్ = ఆజ్ఞను; చేసి = వలన; యాగ్నీధ్రుఁడేపున - ఆగ్నీధ్రుడ = ఆగ్నీధ్రుడు; ఏపున = అతిశయముతో; ధర్మప్రతిపాలనుండగుచు - ధర్మ = ధర్మమును; ప్రతిపాలనుండు = పరిపాలించువాడు; అగుచున్ = అగుచూ; జంబూద్వీపమున్నేలుచుందన - జంబూద్వీపమున్ = జంబూద్వీపమును; ఏలుచున్ = ఏలుతూ; తన = తన యొక్క; సత్పుత్రులమాడ్కినెల్ల - సత్పుత్రుల = మంచికొడుకులను; మాడ్కిన్ = వలె; ఎల్లన్ = అఖిలమైన; ప్రజలందాత్పర్య - ప్రజలన్ = ప్రజలను; తాత్పర్య = వారియందులగ్నమైన; చిత్తంబునన్ = మనసుతో; ఘనతంబ్రోచెనేకకాలమిలఁబ్రఖ్యాతంబుగా - ఘనతన్ = గొప్పదనముతో; ప్రోచెన్ = కాపాడెను; ఏకకాలము = ఒకసమయమున; ఇలన్ = నేలపైన; ప్రఖ్యాతంబుగాన్ = ప్రసిద్ధముగా; భూవరా = రాజా {భూవరుడు - భూమికి వరుడు (భర్త), రాజు}.

5.1-26-| ఇట్లగ్నీధ్రుండు - ఇట్లు = ఈ విధముగ; అగ్నీధ్రుండు = అగ్నీధ్రుడు; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యమును; చేయుచునొక్కనాఁడు - చేయుచున్ = చేయుచూ; ఒక్కనాడు = ఒకదినమున; పుత్రకాముండై - పుత్ర = పుత్రసంతానమును; కాముండు = కోరెడివాడు; ఐ = అయ్యి; మందరాద్రి - మందర = మందర యనెడి; అద్రి = పర్వతము; సమీపంబుననఖిలోపచారంబులనేకాగ్రచిత్తుండై - సమీపంబునన్ = దగ్గర; అఖిల = సమస్తమైన; ఉపచారంబులన్ = ఉపచారములను; ఏకాగ్ర = ఏకాగ్రతగల; చిత్తుండు = మనసుగలవాడు; ఐ = అయ్యి; యర్చించినంగమలసంభవుండు - అర్చించినన్ = సేవించగా; కమలసంభవుండు = బ్రహ్మదేవుడు {కమలసంభవుడు - కమలమున సంభవుడు (జన్మించినవాడు), బ్రహ్మదేవుడు}; సంతసిల్లి = సంతోషించి; తన = తనయొక్క; సమ్ముఖంబున - సమ్ముఖంబునన్ = ఎదుట; సంగీతంబుచేయు - సంగీతంబు = సంగీతమును; చేయు = పాడెడి; పూర్వచిత్తియనునప్సరోంగనంబంపుటయునా - పూర్వచిత్తి = పూర్వచిత్తి {పూర్వచిత్తి - ముందుజాగ్రత్త}; అను = అనెడి; అప్సర = అప్సరసయైన; అంగనన్ = స్త్రీని; పంపుటయున్ = పంపగా; ఆ = ఆ; యప్సరోంగన - అప్సరః = అప్సరసయైన; అంగన = స్త్రీ; చనుదెంచి = వచ్చి; రమణీయ =

మనోహరమైన; వివిధ = రకరకముల; నిబిడ = నిండియున్న; విటపి = చిగురించినకొమ్మలు; విటప = వృక్షములుతోను; సమాశ్లిష్ట = అల్లుకుపోయిన; సమీప = దగ్గరలోనున్న; **సువర్ణలతికారూఢస్థల** - సు = మంచి; వర్ణ = రంగులుగల; లతికా = తీగలతోను; ఆరూఢ = అల్లుకుపోయిన; స్థల = ప్రదేశమున; **విహంగమమిథునోచ్చార్యమాణ** - విహంగమ = పక్షులయొక్క; మిథున = జంటల; ఉచ్చార్యమాణ = పలుకబడుతున్న; షడ్జాది = షడ్జమము మొదలగు సప్త స్వరములవలెనున్న; **స్వరంబులచే** - స్వరంబుల్ = స్వరములు; చేన్ = వలన; బోధ్యమాన = పిలవబడుతున్న; సలిలకుక్కుట = నీటికోళ్ళు; కారండవ = పొట్టిబాతులు; బక = కొంగలు; **కలహంసాది** - కలహంస = కలహంసలు; ఆది = మొదలగు; విచిత్ర = చిత్రమైన; కూజిత = కూతలతో; **సంకులంబులయిన** - సంకులంబు = సందడిగానున్నది; అయిన = అయినట్టి; **నిర్మలోదక** - నిర్మల = స్వచ్ఛమైన; ఉదక = నీరుగల; **కమలాకరంబులుగల** - కమలాకరంబులు = సరస్సులు; కల = కలిగిన; **తదాశ్రమోపవనంబునందు** - తత్ = ఆ; ఆశ్రమ = ఆశ్రమముయొక్క; ఉపవనంబున్ = పెరటితోట; అందున్ = లో; **విహరించుచు** - విహరించుచున్ = విహరిస్తూ; విలాస = విలాసవంతమైన; విభ్రమ = సంభ్రమముగల; **గతివిశేషంబులంజలనంబునొందు** - గతి = నడకల; విశేషంబులన్ = విశేషములతో; చలనంబున్ = కదులుతున్న; ఒందు = పొందెడి; **స్వర్ణచరణాభరణస్వనంబన్నరదేవకుమారుండాలించి** - స్వర్ణ = బంగారు; చరణా = పాదముల; ఆభరణ = ఆభరణముల; స్వనంబున్ = శబ్దమును; నరదేవ = రాజుయొక్క {నరదేవుడు - నరులకు దేవుడు, రాజు}; కుమారుండు = పుత్రుడు; ఆలించి = విని; **యోగసమాధింజేసి** - యోగసమాధిన్ = యోగసమాధిలోయుండుట; చేసి = వలన; **ముకుళితనేత్రుండై** - ముకుళిత = ముకుళించిన; నేత్రుండు = కన్నులుగలవాడు; ఐ = అయ్యి; **యుండి** - ఉండి = కలిగి; **యల్లన** - అల్లన = మెల్లగా; **కనువిచ్చి** - కను = కనులను; విచ్చి = విప్పుకొని; చూచి = చూసి; తన = తనకు; **సమీపంబున** - సమీపంబునన్ = దగ్గరలోనున్న; **మధుకరాంగనయుంబోలెఁబుష్పాఘ్రాణంబు** - మధుకర = తుమ్మెదలలో; అంగనయున్ = స్త్రీ; పోలెన్ = వలె; పుష్పా = పూలను; ఆఘ్రాణంబు = వాసనచూచుట; **చేయుచు** - చేయుచున్ = చేయుచూ; **దేవమానవుల** - దేవ = దేవతల; మానవుల = మానవుల యొక్క; **మనోనయనంబులకాహ్లాదంబు బుట్టించుచున్నగతి** - మనః = మనసుయనెడి; నయనంబులు = కన్నులకు; ఆహ్లాదంబున్ = సంతోషమును; పుట్టించుచున్న = కలిగిస్తున్న; గతిన్ = నడకలు; **విహారవినయావలోకన** - విహార = విహరించుటలు; వినయ = వినయముగా; అవలోకన = చూచుట; సు = మంచి; **స్వరావయవంబుల** - స్వర = స్వరము; అవయవంబులన్ = అవయవములను; **మన్మథశరపరంపరంలనొందించుచు** - మన్మథ = మన్మథుని; శరః = బాణముల; పరంపరలన్ = వరుసలను; ఒందించుచున్ = తగిలించుతూ; **ముఖకమలవిగళితామృతసమానహాసభాషణామోదమదాంధంబులయిన** - ముఖ = మోము యనెడి; కమల = పద్మమునుండి; విగళిత = జాలువారుతున్న; అమృత = అమృతముతో; సమాన = సమానమైన; హాస = నవ్వుల; భాషణ = మాటలు; ఆమోద = స్వీకరించుట వలని; మద = మదించుటచే; అంధంబులు = కన్నుగానవివి; అయిన = అయినట్టి;=మధుకర = తుమ్మెద; **మిథునంబుల** - మిథునంబులన్ = జంటలను; వంచించి = మించిపోయి; **శీఘ్రగమనంబునంజలించు** - శీఘ్ర = వేగవంతమైన; గమనంబున్ = కదలికతో; చలించు = చలించెడి; కుచ = స్తనముల; **కచమేఖలలుగల** - కచ = శిరోజములు; మేఖలలున్ = మొలనూలులు; కల = కలిగిన; **దేవింగనుంగొని** - దేవిన్ = స్త్రీని; కనుంగొని = చూసి; **చిత్తచలనంబునొంది** - చిత్త = మనసు; చలనంబున్ = చలించుటను; ఒంది = పొంది;

మన్మథపరవశుండై - మన్మథ = మన్మథ ప్రభావమునకు; పరవశుండు = లొంగిపోయినవాడు; ఐ = అయ్యి; జడుని = తెలివిహీనుని; చందంబుననిట్లనియె - చందంబునన్ = వలె; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-27-| సతి = స్త్రీ; నీవెవ్వతెవీ - నీవు = నీవు; ఎవ్వతెవు = ఎవరివి; ఈ = ఈ యొక్క; పర్వతమునకేమైనఁగోరివచ్చిన - పర్వతమున్ = పర్వతమున; కున్ = కు; ఏమైన = ఎద్దైన; కోరి = ఆశించి; వచ్చిన = వచ్చిన; వనదేవతవో = వనదేవతవేమో; శారదవో = శారదాదేవివేమో; రతిపతి = మన్మథునిచే; పంచిన = పంపించిన; మాయవో = మాయవేమో; తపస్సారమవో - తపస్ = తపస్సు యొక్క; సారమవో = పరమార్థమవేమో.

5.1-28-| అంగజుఁడెక్కుడించిన - అంగజుడు = మన్మథుడు; ఎక్కుడించిన = ఎక్కుపెట్టిన; శరాసనమున్ = విల్లు; ధరియించి = ధరించి; యంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; యంగజుపేట - అంగజుపేట = మన్మథక్రీడకై {అంగజుడు - ఇంద్రియములందు పుట్టెడివాడు, మన్మథుడు}; మానవమృగావళి సూటిగఁనేచుదానవో - మానవ = మానవులుయనెడి; మృగా = జంతువుల; ఆవళిన్ = సమూహమును; సూటిగన్ = గురిచూసి; యేచు = వేటాడెడి; దానవో = ఆమెవేమో; రంగునీ - రంగు = మేలు; అగు = అయిన; ఈ = ఈ; నిజాకృతి - నిజ = స్వంత; ఆకృతిన్ = ఆకారము; తెఱంగెఱుఁగంగ - తెఱంగు = విధానము; ఎఱుగంగ = తెలియునట్లు; నిజంబు - నిజంబున్ = నిజమును; పల్కుమా = తెలుపుమా; యంగన - అంగన = స్త్రీ; నిన్నుఁగన్గొనిన - నిన్నున్ = నిన్ను; కన్గొనిన = చూసిన; యంతననంగుఁడు - అంతన్ = అంతట; అనంగుడు = మన్మథుడు {అనంగుడు - దేహములేనివాడు, మన్మథుడు}; సందడించెడున్ = గోలచేయుచుండెను.

5.1-29-| పొలుపగుచున్న - పొలుపు = చక్కటిది; అగుచున్న = అగుతున్న; విలాసంబులనంగజు - విలాసంబులన్ = విలాసములతో; అంగజు = మన్మథుని; బాణములనుబోలెడినీ - బాణములను = బాణములను; పోలెడిన్ = వంటి; నీ = నీ యొక్క; చంచల = చలిస్తున్న; సత్కటాక్షవీక్షణములనెవ్వనినింతి - సత్ = చక్కటి; కటాక్ష = కడగంటి; వీక్షణములన్ = చూపులతో; ఎవ్వనిన్ = ఎవనిని; ఇంతి = స్త్రీ; చిత్తమునఁగలఁచెదవే - చిత్తమునన్ = మనసులో; కలచదవే = కలవరపెట్టెదవు.

5.1-30-| చెదరఁగ - చెదరగ = తుళ్లిపడునట్లు; వేదముల్ = వేదములు; చదువు = చదివెడి; శిష్యులపైఁదగఁబుష్పవృష్టి - శిష్యుల్ = శిష్యుల; పైన్ = పైన; తగ = అవశ్యము; పుష్ప = పూల; వృష్టి = వాన; సమ్మదముననంతలోఁగురియు - సమ్మదమునన్ = సంతోషముతో; అంతన్ = అంత; లోన్ = లోపల; కురియు = కురిసెడి; మాడ్కిని - మాడ్కిన్ = విధముగా; మన్మథసామగానముల్ - మన్మథ = మన్మథ; సామ = వేద; గానముల్ = గానములు; చదివెడు = చదువుతున్న; శిష్యులో = శిష్యులేమో; యనఁగ - అనగన్ = అన్నట్లు; షట్పదపంక్తులు - షట్పద = తుమ్మెదల {షట్పదము - ఆరుకాళ్ళుగలది, తుమ్మెద}; పంక్తులు = గుంపులు; చేరిమ్రోయఁగాఁబదపడి - చేరి = కూడి; మ్రోయగాన్ = ఝుంకారముచేస్తుండగా; పదపడి = పూని; మీఁదరాలుఁగచభారమునందుల - మీదన్ = పైన; రాలున్ = రాలుతున్నవి; కచ = శిరోజముల; భారము = ఒత్తు; అందులన్ = నుండి; జాఱుక్రొవ్విరుల్ - జాఱు = జారెడి; క్రొవ్విరుల్ = తాజాపూలు.

5.1-31-| అందియలు - అందియలున్ = అందెలు; టిట్టిభంబుల = లకుముకి పిట్టల; చందమునంబాదపంకజంబుల - చందమునన్ = వలె; పాద = పాదములు యనెడి; పంకజంబులన్ = పద్మముల; అందున్ = అందు; యందంద - అందంద = అక్కడక్కడ; మ్రోయుచును - మ్రోయుచున్ = మ్రోగుతూ; నా = నాయొక్క; డెందంబునఁదగిలి - డెందంబునన్ = మనసునకు; తగిలి = తగిలి; సందడించెడిఁదరుణీ - సందడించెడిన్ = గోలచెసెడిని; తరుణీ = స్త్రీ {తరుణి - తరుణ వయసుగలామె, స్త్రీ}.

5.1-32-| పాయక = విడువక; కదంబ = కడిమి; పుష్ప = పూల; చ్ఛాయంగల - ఛాయన్ = రంగు; కల = కలిగిన; వస్త్రకాంతి - వస్త్ర = బట్టల; కాంతి = ప్రకాశము; చల్లెడుఁగంటే - చల్లెడున్ = ప్రసరించెడిని; కంటే = చూసితివా; యా - ఆ = ఆ; యెడ - ఎడన్ = సమయమున; నితంబరోచులుగాయుచునెడతెగక - నితంబ = పిరుదుల; రోచులున్ = వెలుగులు; కాయుచున్ = కాస్తూ; ఎడతెగకన్ = విడువక; తఱిమి - తఱిమిన్ = తరముతూ; కప్పెడుఁదన్వీ - కప్పెడున్ = కప్పివేయుతున్నవి; తన్వీ = స్త్రీ {తన్వీ - మంచి తనువు (దేహము) కలామె, స్త్రీ}.

5.1-33-| నిరతము - నిరతమున్ = ఎల్లప్పుడు; నీ = నీ యొక్క; తనుమధ్యముఁ - తనుమధ్యమున్ = నడుము; గరమరుదుగనరసి - కరము = మిక్కిలి; అరుదు = అపూర్వముగా; అరసి = తరచి; చూడఁగానంబడదీ - చూడన్ = చూడగా; కానంబడదు = కనపడదు; ఈ = ఈ; కరికుంభంబులఁబోలెడి - కరి = ఏనుగు; కుంభంబులన్ = కుంభములను; పోలెడిన్ = పోలు; గురు = పెద్ద; కుచములనెట్లు - కుచములన్ = స్తనములను; ఎట్లు = ఏవిధముగ; నిలుపుకొంటి = నిలుపుకొనగలిగితివి; లతాంగీ - లతాంగి = స్త్రీ {లతాంగి - లతలవంటి అంగములుకలామె, స్త్రీ}.

5.1-34-| వొంకములగు - వొంకములు = తీరైనవి; అగు = అయిన; కుచములపైఁగుంకుమపంకంబుఁబూసికొని - కుచముల్ = స్తనముల; పైన్ = మీద; కుంకుమ = కుంకుమపువ్వు; పంకము = పాలు ముద్ద; పూసుకొని = అలదుకొని; వాసనలంగొంకక - వాసనలన్ = వాసనలతో; కొంకక = జంకగుండగ; వెదచల్లెడు = వెదజల్లుతున్న; నీ = నీ యొక్క; బింకంబగు - బింకంబు = పట్టుగలవి; అగు = అయిన; చన్నుదోయి - చన్ను = స్తనముల; దోయి = జంట; పెంపో = అతిశయమేఅతిశయము; సొంపో = అందమేయందము.

5.1-35-| ఏ = ఏ; లోకంబుననుండి - లోకంబున్ = లోకము; నుండి = నుండి; వచ్చితివి = వచ్చినావు; నీవిచ్చోటికిన్ - నీవున్ = నీవు; ఇచ్చోటికిన్ = ఈ స్థలమునకు; మున్ను = ఇంతకుపూర్వము; నేనే - నేన్ = నేను; ఏ = ఏ; లోకంబునఁజెప్పఁజూపనెఱుఁగన్నీ - లోకంబునన్ = లోకములోను; చెప్పన్ = చెప్పగా; చూపన్ = చూపించగా; ఎఱుగన్ = తెలియను; ఈ = ఈ; సుందరాకారమున్నీ - సుందర = అందమైన; ఆకారమున్ = స్వరూపము; ఈ = ఈ; లాలిత్యముల్ - లాలిత్యముల్ = మనోహరత్వములు; ఈ = ఈ; వినోదములు - వినోదముల్ = వినోదములు; నీకిట్లొప్పునే - నీకున్ = నీకు మాత్రమే; ఇట్లు = ఈ విధముగ; ఒప్పునే = కుదిరును; కామినీ = స్త్రీ {కామిని - కామములుగలామె, స్త్రీ}; భూలోకంబునకెట్లు - భూలోకంబున్ = భూలోకమున; కిన్ = కి; ఎట్లు = ఏ విధముగ; వచ్చితివి = వచ్చినావు; నా = నా యొక్క; పుణ్యంబగణ్యంబుగన్ - పుణ్యంబున = పుణ్యము; అగణ్యంబుగన్ = లెక్కింపరానిదయినట్లు.

5.1-36-| **హాసావలోకనంబుల** - హాస = చిరునవ్వులతోకూడిన; అవలోకనంబులన్ = చూపులతో; **భాసిల్లెడు** - భాసిల్లెడున్ = వెలుగుతున్నట్టి; నీ = నీ యొక్క; **ముఖంబు** - ముఖంబున్ = మోము; **పలుమఱునిపుడే** - పలుమఱు = మాటిమాటికి; ఇపుడే = ఇప్పుడు; **యాసలు** - ఆసలు = కోరికలు; **పుట్టింపఁగ** - పుట్టింపగన్ = కలిగించుతుండగా; **నేనాసగొనెద** - నేన్ = నేను; ఆసగొనెదన్ = ఆశపడెదను; **నిన్నుఁజూచి** - నిన్నున్ = నిన్ను; చూచి = చూసి; **యంబుజనేత్ర** - అంబుజనేత్ర = స్త్రీ {అంబుజనేత్ర - అంబుజము (పద్మములవంటి) నేత్ర (కన్నులుగలామె), స్త్రీ}.

5.1-37-| **కందులేని** - కందు = మచ్చ; లేని = లేనట్టి; **యిందుకళ** - ఇందు = చంద్ర; కళన్ = కళతో; మించి = అతిశయించి; **నెమ్మోము** - నెఱ = నిండు; మోమున్ = ముఖము; కాంతి = కాంతి; **యుక్తమగుచుఁగానుపించెఁగాన** - యుక్తమున్ = వంతము; అగుచున్ = అగుచూ; కానుపించె = కనిపించె; కాన = కనుక; **విష్ణుకళయుఁగాఁబోలునని** - విష్ణు = విష్ణువు యొక్క; కళయున్ = కళ; కాబోలు = అయ్యుండవచ్చును; అని = అనుకొని; నా = నా యొక్క; **మనంబునందుఁదోఁచె** - మనంబున్ = మనసు; అందున్ = లో; తోచెన్ = అనిపించెను; నళిననేత్ర = స్త్రీ {నళిననేత్ర - నళినము (పద్మముల) వంటి నేత్రములుగలామె, స్త్రీ}.

5.1-38-| పటుతాటంక = పట్టిన దుద్దులు యనెడి; రథాంగ = చక్రవాకముల; **యుగ్మమునకుంబల్మాఱు** - యుగ్మమున్ = జంటకు; పల్మాఱు = మాటిమాటికి; భీతిల్లుచున్ = భయముచెందుతూ; **నటనంబందెడు** - నటనంబున్ = నాట్యమాడుట; అందెడున్ = పొందుతున్న; **గండుమీనములతోనాసన్న** - గండుమీనంబుల్ = గండుచేపల; తోన్ = తో; ఆసన్న = సమానమైన; **నీలాలకోత్కట** - నీల = నల్లని; అలక = ముంగురుల; ఉత్కట = ఉత్సాహముచెందిన; **భృంగావళితో** - భృంగ = తుమ్మెదల; ఆవళిన్ = గుంపులు; తోన్ = తోటి; **ద్విజావళి** - ద్విజ = పక్షులసమూహముల, పలువరుస; **లసత్కాంతిన్** - లసత్ = ప్రకాశించుతున్న; కాంతిన్ = కాంతితోటి; విడంబించు = అనుకరించెడి; మాఱట = రెండవ; **కాసారముఁబోలి** - కాసారమున్ = సరోవరమును; పోలి = పోలుతూ; **నెమ్మొగముదా** - నెఱ = నిండు; మొగమున్ = మోము; తాన్ = తను; **రంజిల్లునత్యున్నతిన్** - రంజిల్లున్ = విరాజిల్లుతున్నది; అతి = మిక్కిలి; ఉన్నతిన్ = అతిశయముతో.

5.1-39-| **కరువలిఁబాయు** - కరువలిన్ = గాలికి; పాయు = జారెడి; **వస్త్రమునుగట్టనెఱుంగవు** - వస్త్రమున్ = బట్టను; కట్టన్ = కట్టుకొనుట; ఎఱుంగవు = మరచెదవు; **చూడ్కి** - చూడ్కిన్ = చూపులను; **దిక్కులంబఱపుచుఁజంచరీకముల** - దిక్కులన్ = దిక్కులులమ్మట; పఱపుచున్ = పరుచుచూ; చంచరీకములన్ = తుమ్మెదల; **భాతిఁజెలంగెడు** - భాతిన్ = వలె; చెలంగెడు = చెలరేగెడు; **కంధరంబునంబొరలెడు** - కంధరంబునన్ = మెడపైన; పొరలెడు = కదలెడి; **ముక్తకేశభరముందుఱుమంగఁదలంపవిప్పుడిట్లరుదుగ** - ముక్త = విరబోసుకొన్న; కేశ = శిరోజముల; భరమున్ = ఒత్తైన సమూహమును; తుఱుమన్ = ముడువవలెనని; తలంపవు = భావింపవు; ఇప్పుడు = ఇప్పుడు; ఇట్లు = ఈ విధముగ; అరుదుగా = అపూర్వముగా; **రత్నకందుక** - రత్న = రత్నాల; కందుక = బంతితో; విహారము = క్రీడించుట; **సల్పెడు** - సల్పెదు = చేసెడి; సంభ్రమంబునన్ = సందడిలో.

5.1-40-| **మఱియునిట్లనుఁదపోధనులగువారల** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అను = అనెను; తపః = తపస్సు యనెడి; ధనులు = సంపదగలవారు; వారల = వారి యొక్క; **తపంబులనునీ** - తపంబులన్ = తపస్సులను; ఈ = ఈ; **రూపంబుననపహ్నవించినదానవీ** - రూపంబునన్ = రూపముతో; అపహ్నవించినదానవు = కప్పిపుచ్చెడిదానవు; ఈ = ఈ; **చక్కదనంబేమి** - చక్కదనంబున్ = అందమును; ఏమి = ఏ విధమైన; **తపంబున** - తపంబునన్ = తపస్సువలన; **సంపాదించితివి** - సంపాదించుతివి = పొందితివి; **నాతోడంగూడి** - నా = నా; తోడన్ = తోటి; కూడి = కలిసి; **తపంబు** - తపంబున్ = తపస్సును; చేయుము = చేయుము; **సంసారంబు** - సంసారంబున్ = సంసారమును; **వృద్ధిఁబొందంజేయుము** - వృద్ధిన్ = పెంపు; పొందన్ = పొందునట్లు; చేయుము = చేయుము; పద్మాసనుండు = బ్రహ్మదేవుడు {పద్మాసనుడు - పద్మము ఆసనముగాగలవాడు, బ్రహ్మదేవుడు}; **నాకుంబ్రత్యక్షంబై** - నాకున్ = నాకు; ప్రత్యక్షంబున్ = ప్రత్యక్షము; ఐ = అయ్యి; **నిన్నునిచ్చినవాఁడుఁగావున** - నిన్నున్ = నిన్ను; ఇచ్చినవాడు = ఇచ్చినాడు; కావునన్ = అందుచేత; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; విడువంజాలను = విడువలేను; నీ = నీ యొక్క; **సఖీజనంబులు** - సఖీ = సఖులైన; జనంబులు = వారు; నా = నా యొక్క; **వాక్యంబులకుననుకూలింతురుగాక** - వాక్యంబుల్ = మాటల; కున్ = కు; అనుకూలింతురుగాక = అనుకూలముగానుండమను; **నీవు** - నీవున్ = నీవు; **చనుచోటికి** - చను = వెళ్ళు; చోటు = ప్రదేశముల; కిన్ = కి; **నన్నుందోడ్కొని** - నన్నున్ = నన్ను; తోడ్కొని = తీసుకొని; **చనుమని** - చనుము = వెళ్ళండి; అని = అని; **స్త్రీలకుననుకూలంబుగాఁబలుకనేర్చిన** - స్త్రీల్ = స్త్రీలు; కున్ = కు; అనుకూలంబుగాన్ = అనుకూలమగునట్లు; పలుకన్ = మాట్లాడ; నేర్చినన్ = నేర్చుకొనగా; **యాగ్నీధ్రుండు** - ఆగ్నీధ్రుండు = ఆగ్నీధ్రుడు; **పెక్కుభంగులంబలికిననా** - పెక్కు = అనేకమైన; భంగులన్ = విధములుగా; పలికినన్ = పలుకగా; ఆ = ఆ; **పూర్వచిత్తియునతని** - పూర్వచిత్తియున్ = పూర్వచిత్తి; అతని = అతని; **యనునయ** - అనునయ = బుజ్జగింపు; **వాక్యంబులకు** - వాక్యంబుల్ = మాటల; కున్ = కు; సమ్మతించి = అంగీకరించి; **వీరశ్రేష్ఠుండగునా** - వీర = వీరులలో; శ్రేష్ఠుండు = గొప్పవాడు; అగు = అయిన; ఆ = ఆ; **రాజవర్యుని** - రాజ = రాజులలో; వర్యుని = ఉత్తముని; బుద్ధి = మంచి బుద్ధులు; రూప = చక్కదనములు; **శీలౌదార్య** - శీల = వర్తనలు; ఔదార్య = ఔదార్యములు; విద్యా = విద్య; **వయశ్శ్రీలచేఁబరాధీనచిత్త** - వయస్ = యౌవనము; శ్రీలు = సంపదలు; చేన్ = వలన; పరాధీన = లొంగిపోయిన; చిత్త = మనసుకలామె; **యగుచు** - అగుచున్ = అగుచూ; **జంబూద్వీపాధిపతి** - జంబూద్వీప = జంబూద్వీపమునకు; అధిపతి = ప్రభువు; **యగునా** - అగు = అయిన; ఆ = ఆ; **రాజశ్రేష్ఠునితోడంగూడి** - రాజ = రాజులలో; శ్రేష్ఠునిన్ = గొప్పవాని; తోడన్ = తోటి; కూడి = కలిసి; శతసహస్ర = నూరువేల; **సంవత్సరంబులు** - సంవత్సరంబులున్ = సంవత్సరములు; **భూస్వర్గభోగంబులనుభవించెనంతనాగ్నీధ్రుండా** - భూ = భూలోకపు; స్వర్గ = స్వర్గ; భోగంబుల్ = సుఖములు; అనుభవించెన్ = అనుభవించెను; అంతన్ = అంతట; ఆగ్నీధ్రుండు = ఆగ్నీధ్రుడు; ఆ = ఆ; **పూర్వచిత్తివలన** - పూర్వచిత్తి = పూర్వచిత్తి; వలనన్ = వలన; నాభి = నాభి; కింపురుష = కిపురుషుడు; **హరివర్షేలావృత** - హరివర్ష = హరివర్షుడు; ఇలావృత = ఇలావృతుడు; రమ్యక = రమ్యకుడు; హిరణ్మయ = హిరణ్మయుడు; కురు = కురువు; **భద్రాశ్వ** - భద్రాశ్వ = భద్రాశ్వుడు; కేతుమాల = కేతుమాలుడు; **సంజ్ఞలుగల** - సంజ్ఞలు = పేర్లు; కల = కలిగిన; **కుమారులఁబ్రతిసంవత్సరంబునొక్కొక్కనిఁగఁదొమ్మండ్రంగాంచె** - కుమారులన్ = పుత్రులను; ప్రతి = ప్రతి; సంవత్సరంబున్ = సంవత్సరమును; ఒక్కొక్కని = ఒకరుచొప్పున; తొమ్మండ్రన్ = తొమ్మిదిమందిని; కాంచె = పొందెను; **అంతనా** - అంతన్ =

అంతట; ఆ = ఆ; పూర్వచిత్తి = పూర్వచిత్తి; యా - ఆ = ఆ; యర్భకుల - అర్భకులన్ = పిల్లలను; గృహంబున - గృహంబునన్ = ఇంటిలో; విడిచి = వదలిపేసి; యాగ్నీధ్రుంబాసి - ఆగ్నీధ్రున్ = ఆగ్నీధ్రుని; పాసి = విడిచిపెట్టి; బ్రహ్మలోకంబునకుంజనిననా - బ్రహ్మలోకంబున్ = బ్రహ్మలోకము; కున్ = కు; చనిన = వెళ్ళిన; ఆ = ఆ; యాగ్నీధ్రపుత్రులు - ఆగ్నీధ్ర = ఆగ్నీధ్రుని; పుత్రులు = కుమారులు; మాతృసామర్థ్యంబునంజేసి - మాతృ = తల్లియొక్క; సామర్థ్యంబునన్ = సమర్థత; చేసి = వలన; స్వభావంబుననశరీరబలయుక్తులగుచుఁదండ్రిచేతననుజ్ఞాతులై - స్వభావంబునన్ = స్వభావములోను; శరీర = శారీరక; బల = బలము; యుక్తులు = కలవారు; అగుచున్ = అగుచూ; తండ్రి = తండ్రి; చేతన్ = వలన; అనుజ్ఞాతులు = అనుమతిపొందినవారు; ఐ = అయ్యి; తమ = తమయొక్క; నామంబులఁబ్రసిద్ధంబులయిన - నామంబులన్ = పేర్లతో; ప్రసిద్ధంబులు = పేరుపొందినవి; అయిన = అయినట్టి; జంబూద్వీపాది - జంబూద్వీప = జంబూద్వీపము; ఆది = మొదలగు; వర్షంబులంబాలించుచుండిరి - వర్షంబులన్ = వర్షములను, భూఖండములను; పాలించుచుండిరి = పరిపాలించుచుండెడివారు; అంతనాగ్నీధ్రుండునా - అంతన్ = అంతట; ఆగ్నీధ్రుండున్ = ఆగ్నీధ్రుడు; ఆ = ఆ; పూర్వచిత్తివలనంగామోపభోగంబులందృప్తింబొందక - పూర్వచిత్తి = పూర్వచిత్తి; వలనన్ = వలన; కామ = సంసారిక; ఉప = సంబంధించిన; భోగంబులన్ = సుఖములందు; తృప్తిన్ = తృప్తిని; పొందక = తీరక; పూర్వచిత్తిందలంచుచు - పూర్వచిత్తిన్ = పూర్వచిత్తిని; తలంచుచున్ = తలచుకొనుచు; వేదోక్తంబులగు - వేద = వేదములందు; ఉక్తంబులు = ఉదహరింపబడిన; అగు = అయిన; కర్మంబులంజేసి - కర్మలన్ = కర్మలను; చేసి = ఆచరించి; తత్సలోకంబగు - తత్ = వానికి సమానమైన; లోకంబున్ = లోకము; అగు = అయిన; బ్రహ్మలోకంబునకుంజనియెనిట్లుదండ్రి - బ్రహ్మలోకంబున్ = బ్రహ్మలోకమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; ఇట్లు = ఈ విధముగ; తండ్రి = నాన్న; పరలోకంబునకుంజనిన - పరలోకంబున్ = పైలోకమున; కున్ = కు; చనిన = వెళ్ళగా; నాభిప్రముఖులగునాగ్నీధ్రకుమారులుదొమ్మండ్రును - నాభి = నాభి; ప్రముఖులు = మొదలగు; ఆగ్నీధ్ర = ఆగ్నీధ్రుని; కుమారులు = పుత్రులు; తొమ్మండ్రును = తొమ్మిదిమంది; మేరుదేవియుఁబ్రతిరూప - మేరుదేవి = మేరుదేవి; ప్రతిరూపయును = ప్రతిరూప; యునుగ్రదంష్ట్రయు - ఉగ్రదంష్ట్రయున్ = ఉగ్రదంష్ట్ర; లతయు - లతయున్ = లత; రమ్యయు - రమ్యయున్ = రమ్య; శ్యామయు - శ్యామయున్ = శ్యామ; నారియు - నారియున్ = నారి; భద్రయు - భద్రయున్ = భద్ర; దేవవతియునను - దేవవతియున్ = దేవవతి; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లు; కల = కలిగిన; మేరుపుత్రికలగు - మేరు = మేరువు యొక్క; పుత్రికలు = కుమార్తెలు; అగు = అయిన; తొమ్మండ్రు - తొమ్మండ్రున్ = తొమ్మిదిమంది; కన్యకలను = స్త్రీలను; వివాహంబైరి - వివాహంబున్ = వివాహము; ఐరి = చేసుకొనిరి; అంత - అంతన్ = అంతట.

5.1-41-| నరవరేణ్యుఁడైన - నర = నరులలో; వరేణ్యుడు = ఉత్తముడు; ఐన = అయిన; నాభి = నాభి; సంతానార్థమంగనయునుదాను - సంతాన = సంతానము; అర్థమున్ = కోసము; అంగనయున్ = భార్య; తానున్ = తను; యజ్ఞ = యజ్ఞమునకు; పురుషుఁడయిన - పురుషుడు = భర్త; అయిన = అయిన; వాసుదేవునతులభక్తిశ్రద్ధలనుజెలంగి - వాసుదేవున్ = విష్ణుదేవుని; అతుల = సాటిలేని; భక్తి = భక్తితోను; శ్రద్ధలను = శ్రద్ధలతోను; చలంగి = విజృంభించి; పూజలొనరఁజేసి - పూజల్ = పూజలను; ఒనరన్ = చక్కగా; చేసి = చేసి.

5.1-42-| మఱియుంబ్రవర్గ్య - మఱియున్ = ఇంకను; ప్రవర్గ్య = ప్రవర్గ్యము యనెడి {ప్రవర్గ్యము - యాగవిశేషము, సోమయాగమునకు ముందు చేయబడునొక యజ్ఞ క్రతువు, గానమునకు ముందు గాత సంకల్పమునకు సంకేతము (ప్రవరచదువుట వంటిదా ?)}; సంజ్ఞికంబులగు - సంజ్ఞకంబులు = పేర్లుగలవి; అగు = అయిన; ధర్మంబులు - ధర్మంబులున్ = క్రతువులను; శ్రద్ధావిశుద్ధ - శ్రద్ధా = శ్రద్ధతోను; విశుద్ధ = పరిశుద్ధమైన; ద్రవ్య = పదార్థములు; దేశ = ప్రదేశములు; కాల = సమయములు; మంత్రర్త్విగ్దక్షిణా - మంత్ర = మంత్ర; ఋత్విక్ = యజ్ఞములుచేయువారు; దక్షిణా = బ్రాహ్మణాదులకిచ్చెడి ధనాదులు; విధాన = పద్ధతులు; యోగంబులంబరమేశ్వరుని - యోగంబులన్ = యోగములచేత; పరమేశ్వరుని = భగవంతుని; మెప్పించినవెవ్వరికింబ్రసన్నుండుగాని - మెప్పించినన్ = అనుగ్రహము వచ్చునట్లుచేసిన; ఎవ్వరికిని = ఎవరికిని; ప్రసన్నుండు = ప్రసన్నము; కాని = కానట్టి; పుండరీకాక్షుండు = విష్ణుమూర్తి {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మములు) వంటి కన్నులుగలవాడు, విష్ణువు}; భక్తవత్సలుండై - భక్త = భక్తులయెడ; వత్సలుండు = వాత్సల్యముగలవాడు; ఐ = అయ్యి; సురుచిరావయవంబులతోన్ - సు = చక్కటి; రుచిర = కాంతివంతమైన; అవయవంబుల్ = అవయవముల; తోన్ = తోటి; యజనశీలంబయిన - యజన = యజ్ఞములుచేసెడి; శీలంబున్ = స్వభావములుకలిగినది; అయిన = అయినట్టి; యాతని - ఆతని = అతని యొక్క; హృదయంబునందుఁబాయని - హృదయంబున్ = హదయము; అందున్ = లోని; పాయని = విడువని; రూపంబుగలిగి - రూపంబున్ = స్వరూపము; కలిగి = కలిగిన; మనోనయనానందక రావయవంబులుగల - మనః = మనసునకు; నయనా = కన్నులకు; ఆనంద = సంతోషమును; కర = కలిగించెడి; అవయవంబుల్ = అవయవముల; కల = కలిగిన; తన = తన యొక్క; స్వరూపంబాతనికిఁజూపందలంచి - స్వరూపంబున్ = స్వరూపమును; ఆతని = అతని; కిన్ = కి; చూపన్ = చూపించవలెనని; తలంచి = భావించి.

5.1-43-| అంతనావిష్కృత - అంతన్ = అంతట; ఆవిష్కృత = ప్రత్యక్షము చేయబడిన; కాంత = మనోహరమైన; చతుర్భుజంబులునుబీతాంబరంబును - చతుర్భుజంబులునున్ = నాలుగు చేతులును; పీత = పట్టు; అంబరంబున్ = బట్టలును; వెలుంగ - వెలుంగన్ = ప్రకాశించుతుండగా; శ్రీవత్సకౌస్తుభ - శ్రీవత్స = శ్రీవత్సము {శ్రీవత్సము - విష్ణుమూర్తి వక్షస్థలముపైనుండెడి పుట్టుమచ్చ}; కౌస్తుభ = కౌస్తుభ మణి; శ్రీరమాచిహ్నంబులురమందురమ్యమై - శ్రీరమా = లక్ష్మీదేవి యనెడి; చిహ్నంబులు = గుర్తులు; ఉరము = వక్షము; అందున్ = పైన; రమ్యము = మనోహరముగానున్నవి; ఐ = అయ్యి; యిరవుపడఁగ - ఇరవుపడగ = నివాసము యేర్పరుచుకొనగ; శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదాంబుజాత - గద = గద; అంబుజాత = పద్మము; ఖడ్గాది - ఖడ్గ = ఖడ్గము; ఆది = మొదలగు; దివ్యాయుధంబులు - దివ్య = గొప్ప; ఆయుధంబులున్ = ఆయుధములు; చేతులందు - చేతులు = చేతుల; అందున్ = లో; మెఱయనతులిత - మెఱయన్ = ప్రకాశించుతుండగా; అతులిత = సాటిలేని; నవరత్నహాటకాంకిత - నవరత్న = నవరత్నములు; హాటక = బంగారమున; అంకిత = పొదిగిన; నూత్న = కొత్త; ఘనకిరీటద్యుతుల్గడలుకొనఁగఁగర్ణకుండల - ఘన = గొప్ప; కిరీట = కిరీటము యొక్క; ద్యుతుల్ = కాంతులు; కడలు = దిక్కులందు; కొనగన్ = వ్యాపించగా; కర్ణకుండల = చెవులకుండలములు.

5.1-43.1-| కటిసూత్ర = మొలనూలు; కనకరత్నహార = బంగారురత్నహారములు; కేయూర = భుజకీర్తులు; వరనూపురాది - వర = శ్రేష్ఠమైన; నూపుర = కాలియందియలు; ఆది = మొదలగు; భూషణముల - భూషణములన్ =

అలంకారములతో; భూషితుఁడైన - భూషితుడున్ = అలంకరింపబడినవాడు; ఐన = అయిన; శ్రీనాయకుండు = విష్ణుమూర్తి {శ్రీనాయకుండు - శ్రీ (లక్ష్మీదేవికి) నాయకుండు (ప్రభువు), విష్ణువు}; దంపతులకప్పుడెదురఁబ్రత్యక్షమయ్యె - దంపతుల్ = భార్యాభర్తల; కిన్ = కి; అప్పుడు = అప్పుడు; ఎదురన్ = ఎదురుగా; ప్రత్యక్షమున్ = ప్రత్యక్షము; అయ్యెన్ = అయ్యెను.

5.1-44-| ఇట్లు = ఈ విధముగ; ప్రత్యక్షమగు - ప్రత్యక్షమున్ = ప్రత్యక్షము; అగు = అయిన; పరమేశ్వరునకుఁబెన్నిధానంబుఁగనుఁగొన్న - పరమేశ్వరున్ = పరమేశ్వరుని; కున్ = కు; పెన్నిధానంబున్ = పెద్దనిధిని; కనుగొన్న = కనుక్కొన్న; పేదమాడ్కి - పేద = పేదవాని; మాడ్కిన్ = వలె; హర్షమున - హర్షముననన్ = సంతోషముతో; ఋత్విగాదికులవనతాస్యులగుచునభినుతిచేసిరిట్లనుచునపుడు - ఋత్విక్ = యజ్ఞమునడిపించువారు; ఆదికులు = మొదలగువారు; అవనత = వంచిన; ఆస్యులు = మోములుగలవారు; అగుచున్ = అగుచూ; అభినుతిచేసిరి = స్తుతించిరి; ఇట్లు = ఈ విధముగ; అనుచున్ = అనుచూ; అపుడున్ = అప్పుడు;=

5.1-45-| పరిపూర్ణుఁడవై - పరిపూర్ణుడవు = పరిపూర్ణుడవు; ఐ = అయ్యి; యుండియు - ఉండియున్ = ఉండికూడ; మఱువక = మరచిపోకుండగ; మా = మా యొక్క; పూజలెల్ల - పూజలు = సేవలు; ఎల్లన్ = అన్నిటిని; మన్నింతువు = మన్నించెదవు; నీ = నీ యొక్క; చరణారవిందసేవయు - చరణ = పాదములు యనెడి; అరవింద = పద్మముల; సేవయున్ = సేవించుటలు; ధరఁబెద్దలు - ధరన్ = భూమిపై; పెద్దలు = పెద్దలు; వినిచినటులదగఁజేసెదమౌ - వినిచినటులన్ = చెప్పిన విధముగ; తగన్ = అవశ్యము; చేసెదము = చేయుదుము; ఔ = ఔను చేసెదము.

5.1-46-| ఏమిపుడు - ఏము = మేము; ఇపుడున్ = ఇప్పుడు; చేయు = చేసెడి; సంస్తుతి = స్తోత్రము; నీమహిమనెఱింగికాదు - నీ = నీ యొక్క; మహిమన్ = మహత్యమును; ఎఱింగి = తెలిసి; కాదు = కాదు; నిరతముఁబెద్దల్ - నిరతమున్ = ఎల్లప్పుడును; పెద్దల్ = పెద్దవారు; దామెది - తాము = వారు; ఎది = ఏదైతే; యుపదేశించిరొ - ఉపదేశించిరో = నేర్పుకొనునట్లు చెప్పిరో; యామతమునఁబ్రస్తుతింతుమయ్య - ఆ = ఆ; మతమునన్ = విధముగా; ప్రస్తుతింతుము = స్తుతింతుము; అయ్య = తండ్రి; మహాత్మ - మహాత్మా = గొప్పవాడ.

5.1-47-| మఱియు - మఱియున్ = ఇంకను; నీవు - నీవున్ = నీవు; సంసారాసక్తమతిగలిగినవారికి - సంసార = సంసారమునందు; ఆసక్త = ఆసక్తిగల; మతిన్ = బుద్ధి; కలిగిన = కలిగిన; వారి = వారి; కిన్ = కి; వశ్యుండవుగావు - వశ్యుండవు = వశమగువాడవు; కావు = కావు; యీశ్వరుండవునుబ్రకృతిపురుషవ్యతిరిక్తుండవును బరమపురుషుండవునునయిన - ఈశ్వరుండవును = ప్రభువునవు; ప్రకృతిపురుషువ్యతిరిక్తుండవును = ప్రకృతి పురుషలకు యతీతమైనవాడవు; పరమపురుషుండవును = అత్యుత్తమ పురుషుడవును; అయిన = అయినట్టి; నిన్నుఁబొందని - నిన్నున్ = నిన్ను; పొందని = పొందని; ప్రపంచాంతర్గతంబులయిన - ప్రపంచ = ప్రపంచము యొక్క; అంతర్గతంబులు = లోపలనుండునవి; అయిన = అయినట్టి; నామరూపంబులుగల - నామ = పేర్లు; రూపంబులున్ = స్వరూపములు; కల = కలిగినట్టి; యస్మదాదులచేత - అస్మదాదుల్ = నావంటివారి; చేతన్ = వలన; నిరూపింపనశక్యంబగు - నిరూపింపన్ = నిరూపించుటకు; అశక్యంబు = అసాధ్యము; అగు = అగును; సర్వజీవులంబొందిన

- సర్వ = సకల; జీవులన్ = ప్రాణులను; చెందిన = చెందినట్టి; దురితసంఘంబుల - దురిత = పాపముల యొక్క; సంఘంబులన్ = సమూహములను; నిరసించు = తిరస్కరించెడి; స్వభావంబుగల - స్వభావంబున్ = స్వభావము; కల = కలిగిన; నీ = నీ యొక్క; యుత్తమగుణంబులందునేకదేశంబగాని - ఉత్తమ = ఉత్తమమైన; గుణంబుల్ = గుణములు; అందున్ = లలో; ఏకదేశంబ = అనన్యముగ, ఒక భాగము లేక అంశము మాత్రమె; కాని = కాని; సర్వగుణనిరూపణంబు - సర్వ = సకల; గుణ = గుణములను; నిరూపణంబున్ = నిరూపించుటకు; చేయశక్యంబుగానేరదు - చేయన్ = చేయుటకు; శక్యంబున్ = సాధ్యము; కాదు = కాదు; నీభక్తులు - నీ = నీ యొక్క; భక్తులు = భక్తులు; మిక్కిలి = అధికమైన; భక్తింజేసి - భక్తిన్ = భక్తి; చేసి = వలన; సంస్తుతించు = స్తుతించెడి; గద్గదాక్షరంబులను - గద్గద = బొంగురుపోతున్న గొంతుతో పలికెడి; అక్షరంబులను = పలుకులను; సలిలశుద్ధపల్లవతులసీదళదుర్వాంకురంబులను - సలిల = నీరు; శుద్ధ = స్వచ్ఛమైన; పల్లవ = చిగుర్లు; తులసీదళ = తులసీదళములు; దూర్వారాంకరంబులును = గరిక మొలకలు; సంపాదించినపూజను - సంపాదించిన = సమీకరించికొనిచెసిన; పూజనున్ = పూజలతో; సంతసిల్లెడి = సంతోషించెడి; నీకు - నీకున్ = నీకు; బహువిధద్రవ్యసంపాదనంబుగలిగి - బహు = అనేక; విధ = రకముల; ద్రవ్య = పదార్థములను; సంపాదనంబున్ = సమీకరించుకొనుట; కలిగి = కలిగి; విభవయుక్తంబులయిన - విభవ = వైభవముతో; యుక్తంబులు = కూడుకొన్నవి; అయిన = అయినట్టి; యశ్వమేధాదులునుదృప్తికరంబులుగానేరవు - అశ్వమేధ = అశ్వమేధము; ఆదులన్ = మొదలగువానిచే; తృప్తి = తృప్తిని; కరంబులునున్ = కలిగించునవి; కానేరవు = కాలేవు; స్వభావంబున - స్వభావమునన్ = స్వభావమునందు; సర్వకాలంబులందును - సర్వ = సకల; కాలంబుల్ = కాలముల; అందునున్ = లోను; సాక్షాత్కరించి = సాక్షాత్కరించి; యతిశయంబై - అతిశయంబు = అతిశయించినది; ఐ = అయ్యి; వర్తించుచునశేషపురుషార్థ - వర్తించుచున్ = వర్తించెడి; అశేష = సమస్తమైన; పురుషార్థంబున్ = ధర్మార్థకామమోక్ష ప్రయోజనముల; స్వరూపంబుఁ బరమానంద రూపంబునైనవాఁడవగుటంజేసి - స్వరూపంబున్ = స్వరూపమును; పరమ = అత్యధికమైన; ఆనంద = ఆనందము యొక్క; రూపంబున్ = స్వరూపమును; ఐన = అయినట్టి; వాడవు = వాడవు; అగుటన్ = అగుట; చేసి = వలన; యజ్ఞాదుల - యజ్ఞ = యజ్ఞములు; ఆదులన్ = మొదలగువాని; యందు - అందున్ = అందు; నీకుఁదృప్తిలేక - నీకున్ = నీకు; తృప్తి = తనివినొందుట; లేక = లేకుండగ; యున్ననస్మదాదుల - ఉన్నన్ = ఉండికూడ; అస్మదాదులన్ = నాలాంటివారి; కోరికలకుపచరించుకతంబున - కోరికల్ = కోరికల; కున్ = కు; ఉపచరించు = సమ్మతించు, ఉపకరించు; కతంబునన్ = కారణముచేత; యజ్ఞాదులనొనరింతుము - యజ్ఞ = యజ్ఞములు; ఆదులన్ = మొదలగువానిని; ఒనరింతుము = ఆచరింతుము; అని = అని; మఱియునిట్లనిరి - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

5.1-48-| బాలిశులమగుచు - బాలిశులము = మూర్ఖులము; అగుచున్ = అగుచూ; మిక్కిలి = అదికమైన; మేలెఱుగని - మేలు = మంచి; ఎఱుగని = తెలియని; మమ్ము - మమ్మున్ = మమ్ములను; నీదు = నీ యొక్క; మించిన = అతిశయించిన; దయచేఁబాలింతువిత్తువెప్పుడుఁజాలఁగనిహపరములందు - దయ = కృప; చేన్ = తోటి; పాలింతువు = పరిపాలించెదవు; ఇత్తువు = ఇచ్చెదవు; ఎపుడున్ = ఎల్లప్పుడును; చాలగన్ = అదికముగా; ఇహ = ఇహలోకము; పరములు = పరలోకమున; అందున్ = లోను;=సకల = సమస్తమైన; సుఖములున్ - సుఖములన్ = సౌఖ్యములను.

5.1-49-| ఇపుడు - ఇపుడున్ = ఇప్పుడు; మేము - మేమున్ = మేము; నీకునిష్టంబులగుపూజలాచరింపకున్ననైన నధికమయిన - నీకున్ = నీకు; ఇష్టంబులు = ప్రీతికరములు; అగు = అయిన; పూజలున్ = పూజలను; ఆచరింపకున్నన్ = ఆచరింపకపోయి; ఐనను‌న్ = అయినను; అధికమయిన = మిక్కిలి;=నీకృపాకటాక్షవీక్షణములఁజక్కఁజూచి - నీ = నీ యొక్క; కృపా = దయతోకూడిన; కటాక్ష = కడగంటి; వీక్షణములన్ = చూపులతో; చక్కన్ = చక్కగా; చూచి = చూసి; తగఁబ్రసన్నుఁడగుచు - తగన్ = అవశ్యము; ప్రసన్నుడు = ప్రసన్నమైనవాడు; అగుచున్ = అగుచూ.

5.1-50-| వరమీయఁదలఁచి - వరమున్ = వరములను; ఈయన్ = ఇవ్వవలెనని; తలచి = భావించి; మమ్ముంగరుణించితిగాక - మమ్మున్ = మమ్ములను; కరుణించితి = దయచూపితివి; కాక = అంతేకాని; నిన్నుఁగనుగొనుటకునై - నిన్నున్ = నిన్ను; కనుగొనుట = తెలిసికొనుట; కున్ = కోసము; ఐ = అయ్యి; యరసినుతింపఁగ - అరసి = తరచిచూసుకొని; నుతింపగన్ = స్తుతించుటకు; మాకుందరమగునే - మాకున్ = మాకు; తరమున్ = సాధ్యము; అగునే = అగునా ఏమి; వరద = నారాయణ {వరద - వరములను ద (ఇచ్చువాడు), విష్ణువు}; నీరదశ్యామాంగా = నారాయణ {నీరదశామాంగ - నీరదము (మేఘము) వంటి శ్యామాంగ (నల్లని దేహముగలవాడు), విష్ణువు}.

5.1-51-| మఱియు - మఱియున్ = ఇంకను; నిస్సంగులై - నిస్సంగులు = విరాగులు {నిస్సంగులు - సాంగత్యములన్నిటిని విసర్జించినవారు, విరాగులు}; నిశితజ్ఞానంబునంజేసి - నిశిత = వాడియైన; జ్ఞానంబునన్ = జ్ఞానము; చేసి = వలన; దోషరహితులై - దోష = పాపములు; రహితులు = లేనివారు; ఐ = అయ్యి; భగవత్స్వభావులునాత్మారాములునగు - భగవత్ = భగవంతుని వంటి; స్వభావులు = స్వభావములుగలవారు; ఆత్మారాములు = ఆనందము ఆత్మగా కలవారు; అగు = అయిన; మునులకు - మునులు = మునుల; కున్ = కు; స్తుతియింపఁదగిన - స్తుతియింపన్ = స్తుతించుటకు; తగిన = తగినట్టి; గుణంబులుగలవాడవగుచుండియుఁబ్రసన్నుండవు - గుణంబులున్ = సుగుణములు; కలవాడవు = కలిగినవాడవు; అగుచుండియు = అయినప్పటికిని; ప్రసన్నుండవు = ప్రసన్నమైనవాడవు; స్ఖలనక్షుతపతనజృంభణాది - స్ఖలన = జారుట; క్షుత = తుమ్ముట; పతన = పడుట; జృంభణ = ఆవులింతలు; ఆది = మొదలగు; దురవస్థలందును - దురవస్థలు = చెడుస్థితుల; అందునున్ = లోను; జరామరణాది - జర = ముసలితనము; మరణ = మరణము; ఆది = మొదలగు; దుర్దశలందును - దుర్దశల్ = చెడుసమయములు; అందున్ = లోను; వివశులమగు - వివశులము = స్వాధీనముతప్పెడివారము; అగు = అయిన; మాకుఁగల్మషనాశకరంబులయిన - మాకున్ = మాకు; కల్మష = పాపములను; నాశ = నాశనము; కరంబులు = చేసెడివి; అయిన = అయినట్టి; భవద్దివ్యనామంబులు - భవత్ = నీ యొక్క; దివ్య = దివ్యమైన; నామంబులు = నామములు; మావచనగోచరంబులగుంగాక - మా = మా యొక్క; వచన = మాటలకు; గోచరంబులున్ = అందునవి; అగుగాక = అగుగాక; మఱియునీరాజర్షి - మఱియున్ = ఇంకను; ఈ = ఈ; రాజర్షి = రాజులలో ఋషివంటివాడు; పుత్రకాముండై - పుత్ర = కొడుకులను; కాముండు = కోరెడివాడు; ఐ = అయ్యి; నీ = నీ; తోడ - తోడన్ = తోటి; సమానుండయిన - సమానుండు = సమానమైనవాడు; అయిన = అయినట్టి; కుమారునింగోరి - కుమారునిన్ = పుత్రుని; కోరి = కోరుతూ; కామంబుల - కామంబులన్ = కోరికలను; స్వర్గాపవర్గంబులనీనోపిన - స్వర్గ = స్వర్గము; అపవర్గంబుల్ = ముక్తులను; ఈన్ = ఇచ్చుటకు; ఓపిన = సమర్థతకలిగిన; నినుంబూజించి - నినున్ = నిన్ను; పూజించి =

సేవించి; ధనకాముండైనవాఁడు - ధన = సంపదలను; కాముండు = కోరెడివాడు; ఐన = అయిన; వాడు = వాడు; ధనవంతునింజేరి - ధనవంతునిన్ = భాగ్యశాలిని; చేరి = సమీపించి; తుషమాత్రంబడిగిన - తుష = వట్టి ఊకను; మాత్రంబున్ = మాత్రమే; అడిగిన = కోరిన; చందంబున - చందంబునన్ = వలె; మోక్షనాథుండవైన - మోక్ష = ముక్తికి; నాథుండవు = ప్రభువు; ఐన = అయిన; నీవలన - నీ = నీ; వలనన్ = వలన; సంతానంబుగోరుచున్నవాఁడు - సంతానంబున్ = సంతానమును; కోరుచున్నవాడు = కోరెడివాడు; జయింపరాని = జయించుటకు సాధ్యముగాని; నీమాయచేతనెవ్వండున్ - నీ = నీ యొక్క; మాయన్ = మాయ; చేతన్ = వలన; ఎవ్వండున్ = ఎవడైతే; మోహంబునొంది - మోహంబున్ = మోహమును; ఒంది = పొంది; విషయాసక్తుండుగాకయుండునర్థకాములము - విషయ = విషయములు యందు; ఆసక్తుండు = ఆసక్తిగలవాడు; కాక = కాకుండగా; ఉండు = ఉడెడి; అర్థ = సంపదలను; కాములము = కోరెడివారము; మదాంధులమునగు - మద = గర్వముతో; అంధులము = గుడ్డివారము; అగు = అయిన; మేము - మేమున్ = మేము; నిన్నునాహ్వానంబు - నిన్నున్ = నిన్ను; ఆహ్వానంబు = ఆహ్వానించుట; చేసిన = చేసినట్టి; యపరాధంబు - అపరాధంబున్ = తప్పులను; సర్వాత్మకుండవగుటంజేసి - సర్వ = నిఖిలమైన జీవుల; ఆత్మకుండు = ఆత్మలయందు ఉండెడివాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; సామ్యంబుచే - సామ్యంబున్ = సమదృష్టి; చేన్ = తోటి; మన్నింపదగుదువు - మన్నింపన్ = మన్నించుటకు; తగుదువు = తగినవాడవు; మమ్ము - మమ్మున్ = మమ్ములను; దయఁజూడుమని - దయన్ = కృపతో; చూడుము = చూడుము; అని = అని; ప్రణమిల్లిన = నమస్కరించిన; సర్వేశ్వరుండు = నారాయణుడు {సర్వేశ్వరుడు - అఖిలమైనవారికిని ఈశ్వరుడు, విష్ణువు}; వర్గాధిపతి - వర్గ = వర్గములకు; అధిపతి = అధికారి; యగు - అగు = అయిన; నాభిచేతను - నాభి = నాభి; చేతను = చేతను; ఋత్విక్కులచేతను - ఋత్విక్కుల్ = యజ్ఞమునడపెడివారి; చేతను = చేతను; వంద్యమానుండై - వంద్యమానుండు = వందనముచేయబడినవాడు; ఐ = అయ్యి; దయా = కృప; కలితుండగుచు - కలితుండు = కలిగినవాడు; అగుచున్ = అగుచూ; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-52-| మునులార = ఓ మునులు; వేదవాక్యములనుబ్రస్తుతిచేసి - వేద = వేదములందలి; వాక్యములను = పలుకులతో; ప్రస్తుతి = స్తోత్రము; చేసి = చేసి; సర్వలక్షణముల - సర్వ = సకలమైన; లక్షణములన్ = లక్షణములలోను; నాకెనయగు - నా = నా; కున్ = కు; ఎనయు = సాటి; అగు = అయిన; పుత్రునినిమ్మని - పుత్రునిన్ = కుమారుని; ఇమ్ము = ఇవ్వవలసినది; అని = అని; వినఁబలికితిరిపుడు - వినబలికితిరి = అడిగితిరి; ఇపుడున్ = ఇప్పుడు; మిగుల - మిగులన్ = మిక్కిలి; వేడుకతోడన్ - వేడుక = సంతోషము; తోడన్ = తోటి.

5.1-53-| నాకాదిలోకములలో - నాక = స్వర్గము; ఆది = మొదలగు; లోకములలోన్ = లోకములయందు; నాకున్ = నాకు; సరివచ్చునట్టినందనునెటునాలోకింపలేరుగావున - సరివచ్చునట్టి = సాటియైనట్టి; నందనున్ = పుత్రుని; ఎటున్ = ఏ విధముగను; ఆలోకింపలేరు = చూడలేరు; కావునన్ = కనుక;=నాకున్ = నాకు; సరినేనకా - సరి = సాటి; నేన = నేనుమాత్రమే; కాన్ = అయినట్లు; మనముననెఱుఁగుఁడీ - మనమునన్ = మనసులలో; ఎఱుగుడీ = తెలిసికొనండి.

5.1-54-| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; భూసురోత్తములు - భూసుర = బ్రాహ్మణులలో {భూసురులు - భూమిపైన సురులు (దేవతలు), బ్రాహ్మణులు}; ఉత్తములు = ఉత్తములు; నాముఖంబగుటంజేసి - నా = నా యొక్క; ముఖంబున్ = ముఖము; అగుటన్ = అగుట; చేసి = వలన; విప్రవాక్యంబుదప్పింపరాదు - విప్ర = బ్రాహ్మణుల; వాక్యంబున్ = వాక్కు; తప్పింపన్ = తప్పించుటకు; రాదు = వీలుకాదు; మీరు = మీరు; నా = నా యొక్క; యీడు - ఈడు = సాటియగు; కుమారునడిగితిరిగావున - కుమారున్ = పుత్రుని; అడిగితిరి = అడిగినారు; కావునన్ = కనుక; నాభిపత్ని - నాభి = నాభి యొక్క; పత్ని = భార్య; యగు - అగు = అయిన; మేరుదేవి = మేరుదేవి; యందు - అందున్ = అందు; నేన = నేనే; పుత్రుండనై - పుత్రుడను = కుమారుడను; ఐ = అయ్యి; జనియించెదనని - జనియించెదన్ = పుట్టెదను; అని = అని; పలికి = పలికి; పరమేశ్వరుండాగ్నీధ్రీయపత్ని - పరమేశ్వరుండు = నారాయణుడు {పరమేశ్వరుడు - పరమమైనట్టి ఈశ్వరుడు, విష్ణువు}; ఆగ్నీధ్రీయ = ఆగ్నీధ్రుని పుత్రుని; పత్ని = భార్య; యగు - అగు = అయిన; మేరుదేవి = మేరుదేవి; చూచుచుండనా - చూచుచుండన్ = చూస్తుండగా; ఆ = ఆ; యజ్ఞంబుననంతర్ధానంబునొంది - యజ్ఞంబునన్ = యజ్ఞమునందు; అంతర్ధానంబున్ = మాయమగుటను; ఒంది = పొంది; యా - ఆ = ఆ; నాభిమీఁది - నాభి = నాభి; మీఁది = పైనున్న; దయంజేసి - దయన్ = దయ; చేసి = వలన; దిగంబరులునుదపస్వులును - దిగంబరులునున్ = అవధూతలు {దిగంబరులు - దిక్కులే అంబరము (బట్టలు)గాగలవారు, బట్టలుకట్టనివారు, అవధూతలు}; తపస్వులును = మునులు; జ్ఞానులునునూర్ధ్వరేతస్కులునునగు - జ్ఞానులును = మిక్కిలి జ్ఞానముగలవారు; ఊర్ధ్వరేతస్కులును = బ్రహ్మచారులు {ఊర్ధ్వరేతస్కులు - పైకి మరలించబడిన ఇంద్రియములు కలవారు, బ్రహ్మచారులు}; అగు = అయిన; నైష్ఠికులకు - నైష్ఠికుల్ = నిష్ఠగలవారల; కున్ = కు; యోగధర్మంబులనెఱింగింపందలంచి - యోగ = యోగము యొక్క; ధర్మంబులన్ = లక్షణములను; ఎఱిగింపన్ = తెలుప; తలంచి = భావించి; పుండరీకాక్షుండు = హరి; నాభిపత్నియగు - నాభి = నాభి యొక్క; పత్ని = భార్య; అగు = అయిన; మేరుదేవి = మేరుదేవి; గర్భాగారంబునంబ్రవేశించెనంత - గర్భాగారంబునన్ = గర్భాశయములో; ప్రవేశించెన్ = ప్రవేశించెను; అంతన్ = అంతట.

5.1-55-| మేరుదేవియందు - మేరుదేవి = మేరుదేవి; అందున్ = అందు; మేరుధీరుండగు - మేరు = మేరునగమంతటి; ధీరుండు = ధీరత్వముగలవాడు; అగు = అయిన; హరి = విష్ణువు; సమస్తలక్షణాన్వితుండు - సమస్త = సమస్తమైన; లక్షణ = లక్షణములను; అన్వితుండు = కూడినవాడు; శమదమాదిగుణ - శమదమాది = శమదమాది; గుణ = సుగుణములతో; విశారదుండుదయించె - విశారదుండు = నేర్పరియైనవాడు; ఉదయించెన్ = పుట్టెను; సకలజనులకపుడు - సకల = అఖిలమైన; జనులు = వారల; కిన్ = కి; అపుడున్ = అప్పుడు; సంతసముగ = సంతోషముకలుగ.

5.1-56-| ధవళకాంతియుక్తిఁదనరు - ధవళ = తెల్లని; కాంతి = ప్రకాశముతో; యుక్తిన్ = కూడి; తనరు = అతిశయించెడి; దేహంబును - దేహంబునున్ = శరీరము; మహితబలపరాక్రమంబు - మహిత = గొప్ప; బల = శక్తి; పరాక్రమంబున్ = పరాక్రమములు; వీర్యమునుదలంచి - వీర్యమున్ = శౌర్యములు; తలంచి = ఆలోచించి; చూచి = చూసి; జనకుండు = తండ్రి; పేరిడె - పేరు = పేరు; ఇడెన్ = పెట్టెను; సుతుని = పుత్రుని; ఋషభుఁడనుచు - ఋషభుడు = ఋషభుడు; అనుచున్ = అని; సొంపుతోడ - సొంపు = చక్కదనము; తోడన్ = తోటి.

5.1-57-| ధరణీసురులును = బ్రాహ్మణులు; మంత్రులుఁబరివారము - మంత్రులున్ = మంత్రులు; పరివారమున్ = సేవకులు; హితులుఁబ్రజలు - హితులున్ = స్నేహితులు; ప్రజలున్ = ప్రజలు; బాంధవులును - బాంధవులునున్ = బంధువులు; సుస్థిరమతినా - సుస్థిరమతిన్ = నిశ్చలమైనమనసుతో; ఆ = ఆ; బాలకునింగరమనురాగమున - బాలకునిన్ = పిల్లవానిని; కరము = మిక్కిలి; అనురాగమునన్ = ప్రీతితో; రాజుగాఁజూచిరిలన్ - రాజుగా = రాజు యగునట్లు; చూచిరి = చూసిరి; ఇలన్ = నేలపైన.

5.1-58-| పురుహూతుఁడతని - పురుహూతుడు = ఇంద్రుడు; అతని = అతని యొక్క; మహిమలు - మహిమలున్ = గొప్పదనము; సరగున - సరగునన్ = శీఘ్రముగా; విని = విని; చిత్తమునకు - చిత్తమున్ = మనసున; కున్ = కు; సహ్యముగామింబరికించి - సహ్యము = సహింపగలది; కామిన్ = కాకపోవుట; పరికించి = గమనించుకొని; ఋషభఁడేలెడి - ఋషభుడు = ఋషభుడు; ఏలెడి = పరిపాలించెడి; ధరణిననావృష్టి - ధరణిన్ = భూమిపైన; అనావృష్టిన్ = వానలులేకపోవుటను; మిగుల - మిగులన్ = మిక్కిలి; దట్టము - దట్టముగా = గట్టిగా; చేసెన్ = చేసెను.

5.1-59-| అదియెఱింగి - అది = దానిని; ఎఱింగి = తెలిసి; ఋషభుఁడంతట - ఋషభుడు = ఋషభుడు; అంతటన్ = అంతట; యోగమాయా = యోగమాయ యొక్క; బలంబుకతనఖిలరాజ్యమందుఁగురియఁజేసెనత్యంత - బలంబున్ = బలము; కతన = వలన; అఖిల = సమస్తమైన; రాజ్యము = రాజ్యము; అందున్ = అంతటను; కురియన్ = కురియునట్లు; చేసెను = చేసెను; అత్యంత = అత్యధికమైన; సంపూర్ణ = నిండు; వృష్టి - వృష్టిన్ = వర్షమును; దినదినంబు - దినదినంబున్ = ప్రతిదినము; వృద్ధిఁబొంద - వృద్ధి = అధికము; పొందన్ = అగునట్లు.

5.1-60-| ఇట్లు = ఈ విధముగ; ఋషభుండు - ఋషభుడు = ఋషభుడు; పురందరుండు - పురంధరుడు = ఇంద్రుడు; చేయు = చేసెడి; దౌష్ట్యంబునకు - దౌష్ట్యంబున్ = దుష్టత్వమున; కున్ = కు; నవ్వి = హేళనగానవ్వి; యజనాభంబను - అజనాభంబున్ = అజనాభము {అజనాభము - ఒక రాష్ట్రము పేరు, అజము (మేషము) నాభము (ప్రముఖమైనవి), రాశిచక్రము}; అను = అనెడి; తనమండలంబు - తన = తన యొక్క; మండలము = దేశము; సుభిక్షంబుగాఁజేసె - సుభిక్షంబు = సుసంపన్నము {సుభిక్షము - సు (చక్కటి) భిక్షముదొరకునది, సుసంపన్నము}; కాన్ = అగునట్లు; చేసెన్ = చేసెను; నాభియుందన - నాభియున్ = నాభికూడ; తన = తను; కోరినచందంబునంబుత్రుండు - కోరిన = కోరిన; చందంబునన్ = విధముగా; పుత్రుండు = కుమారుడు; జనియించి = పుట్టి; వర్ధిల్లుటకు - వర్ధిల్లుట = పెరుగుట; కున్ = కు; సంతసిల్లి = సంతోషించి; తనచేతనంగీకరింపంబడు - తన = తన; చేతన్ = చేత; అంగీకరింపంబడు = సమ్మతింపబడెడి; నరలోకధర్మంబుగల - నరలోక = భూలోకపు; ధర్మంబున్ = ధర్మములు; కల = కలిగిన; పుండరీకాక్షుని = నారాయణుని; మాయా = మాయ యొక్క; విలసితంబునంజేసి - విలసితంబునన్ = విలాసము; చేసి = వలన; బాలకా = పిల్లవాడా; నాతండ్రి = నాయనా; యని - అని = అని; మోహంబుననుపలాలించుచుఁబ్రజానురాగంబున - మోహంబునన్ = మోహములోపడి; ఉపలాలించుచున్ = బుజ్జగించుచు; ప్రజా = సంతానము ఎడ; అనురాగంబునన్ = అనురాగముతో; సర్వసమ్మతుండయిన - సర్వ = అందరకును; సమ్మతుండు = అంగీకారమైనవాడు; అయిన = అయిన; పుత్రుని = కుమారుని; సమయసేతురక్షణంబునకుఁబూజ్యంబయిన - సమయ = ఆచారముల; సేతు = కట్టుబాట్లకు; రక్షణంబున్ =

కాపాడుటకు; పూజ్యంబున్ = ఉత్తమమైనది; అయిన = అయినట్టి; రాజ్యంబునందభిషిక్తుంజేసి - రాజ్యంబున్ = రాజ్యము; అందున్ = అందు; అభిషిక్తుంజేసి = పట్టముగట్టి; భూసురులకుఁబ్రధానవర్గంబునకునప్పగించి - భూసురుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; ప్రధాన = మంత్రి; వర్గంబున్ = సమూహమున; కున్ = కు; అప్పగించి = అప్పజెప్పి; మేరుదేవింగూడి - మేరుదేవిన్ = మేరుదేవితో; కూడి = కలసి; నరనారాయణస్థానంబయిన - నరనారాయణ = నరనారాయణుని; స్థానంబున్ = స్థలము; అయిన = అయిన; బదరికాశ్రమంబునకుంజని - బదరికా = బదరిక యనెడి; ఆశ్రమంబున్ = ఆశ్రమమున; కున్ = కు; చని = వెళ్ళి; యచ్చట - అచ్చటన్ = అచ్చట; మహాయోగసమాధిచే - మహా = గొప్ప; నరనారాయణాఖ్యుండుఁబురుషోత్తముండునగు - నరనారాయణ = నరనారాయణుడు యనెడి; ఆఖ్యుండ = పేరుగలవాడు; పురుషోత్తముండు = విష్ణువు; అగు = అయిన; వాసుదేవునారాధించి - వాసుదేవునిన్ = విష్ణుమూర్తిని; ఆరాధించి = సేవించి; క్షీణదేహుండై - క్షీణ = చిక్కిపోయిన; దేహుండు = శరీరముగలవాడు; ఐ = అయ్యి; యానాభి - ఆ = ఆ; నాభి = నాభి; హరి = విష్ణుని; తాదాత్మ్యంబునొందె - తాదాత్మ్యంబున్ = యందు కలసిపోవుటను; ఒందెన్ = పొందెను; అంత - అంతన్ = అంతట.

5.1-61-| సరసతనే - సరసతన్ = చక్కగా; ఏ = ఏ; నృపాలకుని = రాజు యొక్క {నృపాలకుడు - నృ (నరులను) పాలకుడు (పరిపాలించెడివాడు), రాజు}; జన్మమునందును - జన్మము = పుట్టుక; అందును = సమయములో; భూసురోత్తముల్ - భూసురుల్ = బ్రాహ్మణులలో; ఉత్తముల్ = ఉత్తములు; సరసిజనాభునిందగఁబ్రసన్నతఁబెట్టిననంత - సరసిజనాభునిన్ = విష్ణుని {సరసిజనాభుడు - సరసిజము (పద్మము) నాభుడు (నాభినగలవాడు), విష్ణువు}; తగన్ = అవశ్యము; ప్రసన్నతన్ = అనుగ్రహమున; పెట్టిన = కలిగించిన; అంతన్ = అంతట; మెచ్చి = మెచ్చుకొని; యీశ్వరుఁడుదనంత - ఈశ్వరుడున్ = విష్ణువు; తనంత = తనంతతనే; గర్భమున - గర్భమునన్ = గర్భములో; వచ్చి = చేరి; తనూభవుఁడై - తనూభవుడు = పుత్రుడు {తనూభవుడు - శరీరమున పుట్టినవాడు, పుత్రుడు}; ఐ = అయ్యి; జనించెనా - జనించెన్ = పుట్టెను; ఆ = ఆ; నరపతి = రాజు {నరపతి - నరులకు ప్రభువు, రాజు}; నాభికిన్ - నాభి = నాభి; కిన్ = కి; సరియనందగునే - సరి = సాటి; అనన్ = అనుటకు; తగునే = తగునా ఏమి; నరనాథ = రాజ {నరనాథుడు - నరులకు ప్రభువు, రాజు}; యన్యులన్ - అన్యులన్ = ఇతరులను.

5.1-62-| అంత - అంతన్ = అంతట.

5.1-63-| భూవరుఁడగు - భూవరుడు = రాజు {భూవరుడు - భూమికి వరుడు (భర్త), రాజు}; అగు = అయిన; ఋషభుఁడుదన - ఋషభుడు = ఋషభుడు; తన = తన యొక్క; రాజ్యంబుఁగర్మభూమిఁగనాత్మఁగాంచి - రాజ్యంబున్ = రాజ్యమును; కర్మభూమిగన్ = కర్మభూమిగా; ఆత్మన్ = మనసున; కాంచి = చూసి; జనులకందఱకునుబ్రియంబగునట్లు - జనుల్ = ప్రజల; కున్ = కు; అందఱకున్ = అందరికిని; ప్రియంబున్ = ఇష్టము; అగునట్లు = అగునట్లు; కర్మ = వేదకర్మల; తంత్రంబెల్లఁదెలుపంగఁదలంచి - తంత్రంబున్ = విధానమును; తెలుపన్ = తెలుసుకొన; తలంచి = భావించి; కర్మములు - కర్మములున్ = వేదకర్మలను; చేయుటకు - చేయుట = చేయుట; కున్ = కు; గురువులయొద్ద - గురువుల = గురువుల; యొద్దన్ = వద్ద; వేదంబు - వేదంబున్ = వేదములను; చదివి = చదువుకొని; వారల = వారి యొక్క; యనుజ్ఞను -

అనుజ్ఞనున్ = అనుమతిని; వహించి = స్వీకరించి; శతమన్యుఁడిచ్చిన - శతమన్యుడు = శతమన్యుడు; ఇచ్చిన = ఇచ్చినట్టి; సతి - సతిన్ = స్త్రీని; జయంతీకన్యఁబరిణయంబై - జయంతీ = జయంతి యనెడి; కన్యన్ = కన్యను; పరిణయంబున్ = వివాహము; ఐ = అయ్యి; యట్టి - అట్టి = ఆ యొక్క; పడఁతివలన - పడతి = స్త్రీ; వలన = వలన.

5.1-63.1-| భరతుఁడాదిగ - భరతుడు = భరతుడు; ఆదిగ = మొదలైన; సుతులనూర్వురనుగాంచెనట్టి - సుతులన్ = పుత్రులను; నూర్వురన్ = నూరుమందిని; కాంచెన్ = పుట్టించెను; అట్టి = అటువంటి; భరతుని = భరతుని; పేరనునవనితలము - పేరను = పేరుతో; అవనితలమున్ = భూమండలము; పురవరాశ్రమగిరితరుపూర్ణమగుచునమరి - పురవర = ఉత్తమమైన పురములు; ఆశ్రమ = ఆశ్రమములు; గిరి = పర్వతములు; తరు = వృక్షములతో; పూర్ణము = నిండినది; అగుచున్ = అగుచూ; అమరి = చక్కగానుండెడి; భారతవర్షనామమున - భారతవర్ష = భారతవర్షముయనెడి; నామమునన్ = పేరుతో; మించె - మించెన్ = అతిశయించెను.

5.1-64-| ఆ = ఆ; మహాభారతవర్షంబునందుఁదమతమ - మహా = గొప్ప; భారతవర్షంబున్ = భారతవర్షము; అందున్ = అందు; తమతమ = వారివారి; పేరంబరఁగు - పేరన్ = పేర్లతో; భూములకుఁగుశావర్తేలావర్త - భూముల్ = దేశములు; కున్ = కు; కుశావర్త = కుశావర్తుడు {కుశావర్తము - నేర్పరులు కల దేశము}; ఇలావర్త = ఇలావర్తుడు {ఇలావర్తము - గో భూమి}; బ్రహ్మావర్తార్యావర్త - బ్రహ్మావర్త = బ్రహ్మావర్తుడు {బ్రహ్మావర్తము - బ్రహ్మ జ్ఞానులు తిరిగెడి నేల}; ఆర్యావర్త = ఆర్యావర్తుడు {ఆర్యావర్తము - ఆర్యులు తిరిగెడి నేల}; మలయకేతు = మలయకేతుడు {మలయకేతు - మలయు (తపసు చేయుటకు) కేతు (గుర్తు కలది), తపో భూమి}; భద్రసేనేంద్రస్పృగ్విదర్భ - భద్రసేన = భద్రసేనుడు {భద్రసేన - శుభము అధికముగ కల ప్రదేశము}; ఇంద్రస్పృశ = ఇంద్రస్పృశుడు {ఇంద్రస్పృశ -ఇంద్రియములను స్పర్శించెడ ప్రదేశము}; విదర్భ = విదర్భుడు {విదర్భ - శ్రేష్టమైన దర్భలు గల దేశము}; కీకటులను - కీకటుల్ = కీకటుడు {కీకట - గ్రామ ప్రదేశము}; అను = అనెడి; తొమ్మండ్రు - తొమ్మండ్రన్ = తొమ్మిదిమంది; కుమారులనుదక్కుంగల - కుమారులన్ = పుత్రులను; తక్కుంగల = మిగిలినవారైన; తొమ్మండ్రు - తొమ్మండ్రున్ = తొమ్మిదిమంది; పుత్రులకుఁబ్రధానులంజేసెనంతంగవి - పుత్రుల = కుమారుల; కున్ = కు; ప్రధానులన్ = ప్రధానులుగ; చేసెన్ = చేసెను; అంతన్ = అంతట; కవి = కవి; హర్యంతరిక్ష - హరి = హరి; అంతరిక్ష = అంతరిక్షుడు; ప్రబుద్ధ = ప్రబుద్ధుడు; పిప్పలాయనావిర్హోత్ర - పిప్పలాయన = పిప్పలాయనుడు; అవిర్హోత్ర = అవిర్హోత్రుడు; ద్రమీఢ - ద్రమీఢ = ద్రమీఢుడు; చమస = చమసుడు; కరభాజనులనువారు - కరభాజనులు = కరభాజనుడు; అను = అనెడి; వారు = వారు; తొమ్మండ్రును - తొమ్మండ్రునున్ = తొమ్మిదిమంది; భాగవత = భాగవత; ధర్మప్రకాశకులైరి - ధర్మ = ధర్మమును; ప్రకాశకులు = విస్తరించువారు; ఐరి = అయిరి; భగవన్మహిమోపబృంహితంబులగు - భగవత్ = భగవంతుని; మహిమ = గొప్పదనమును; ఉపబృంహితంబులు = వ్యాప్తిచేయునవి; అగు = అయిన; వారల = వారి యొక్క; చరిత్రంబులు - చరిత్రంబులున్ = వర్తనలు; ముందరెఱింగించెదఁదక్కిన - ముందఱన్ = ముందు; ఎఱింగించెదన్ = తెల్పెదను; తక్కిన = మిగిలిన; యెనుబదియొక్క - ఎనుబదియొక్క = ఎనభైఒక్క (81); కుమారులు - కుమారులున్ = పుత్రులు; పిత్రాదేశకరులునతివినీతులు - పిత్రు = తండ్రి; ఆదేశ = ఆజ్ఞలను; కరులున్ = పాలించువారు; అతి = మిక్కిలి; వినీతులున్ = నీతిమంతులు; మహాశ్రోత్రియులు - మహా = గొప్ప; శ్రోత్రియులున్ = వేదమార్గ నిష్టగలవారు;

యజ్ఞశీలురుఁగర్మనిష్ఠులునయిన - యజ్ఞ = యజ్ఞములను; శీలురు = స్వభావముగలవారు; కర్మ = వేదకర్మాచరణలో; నిష్ఠులున్ = నిష్ఠగలవారు; అయిన = అయిన; బ్రాహ్మణోత్తములైరి - బ్రాహ్మణ = బ్రాహ్మణులలో; ఉత్తములు = ఉత్తములు; ఐరి = అయ్యిరి; ఋషభుండు = ఋషభుడు; స్వతంత్రుండై - స్వతంత్రుండు = స్వతంత్రుడు; ఐ = అయ్యి; సంసారధర్మంబులంబొరయక - సంసార = గృహస్థు; ధర్మములన్ = ధర్మములను; పొరయక = చెందక; కేవలానందానుభవుండయిన - కేవల = కేవలము; ఆనంద = ఆనందమును; అనుభవుండు = అనుభవించుచుండెడివాడు; అయిన = అయినట్టి; యీశ్వరుండై - ఈశ్వరుండు = భగవంతుడు; ఐ = అయ్యి; యుండియుఁబ్రాకృతుండునుంబోలెఁగాలానుగతంబులగు - ఉండియున్ = ఉన్నప్పటికిని; ప్రాకృతుండునున్ = పామరుని; పోలెన్ = వలె; కాల = కాలమునకు; అనుగతంబులు = అనుసరించునవి; అగు = అయిన; ధర్మంబులనాచరించుచు - ధర్మంబులన్ = ధర్మములను; ఆచరించుచున్ = ఆచరించుతూ; దర్మప్రవర్తకులకు - ధర్మ = ధర్మమును; ప్రవర్తకుల్ = నడిపించెడివారి; కున్ = కి; సముండునునుపశాంతుండును - సముండునున్ = తగినవాడును; ఉపశాంతుండునున్ = ఉపశమనముకూర్చెడివాడు; మైత్రుండునుగారుణికుండునునై - మైత్రుండునున్ = మిత్రుడును; కారుణికుండును = ప్రయోజనములనుకలిగించెడివాడు; ధర్మార్థయశఃప్రజానందామృతావరోధంబుచే - ధర్మ = ధర్మము; అర్థ = సంపదలు; యశః = కీర్తి; ప్రజా = సంతానము; ఆనంద = ఆనందములు; అమృత = అమృతముల; అవరోధంబున్ = ఊడలుదిగట; చేన్ = వలన; గృహస్థాశ్రమంబులంబ్రజలనియమించుచుఁగొంత - గృహస్థ = గార్హస్థ; ఆశ్రమంబులన్ = ఆశ్రమములో; ప్రజలన్ = లోకులను; నియమించుచున్ = నియమిస్తూ; కొంత = కొంత; కాలంబు - కాలంబున్ = సమయము; నీతిమార్గంబుదప్పక - నీతి = నీతి; మార్గంబున్ = దారి; తప్పకన్ = తప్పిపోకుండగ; ప్రజాపాలనంబు - ప్రజా = ప్రజలను; పాలనంబున్ = పరిపాలించుట; చేయుచు - చేయుచున్ = చేయుచూ; వేదరహస్యంబులగు - వేద = వేదములందలి; రహస్యంబులు = రహస్యములు; అగు = అయిన; సకల = సర్వ; ధర్మంబులును - ధర్మంబులునున్ = ధర్మములు; స్వవిదితంబులయినను - స్వ = తనకు; విదితంబులు = తెలిసినవే; అయినను = అయినప్పటికి; బ్రాహ్మణోపదేశపూర్వకంబుగా - బ్రాహ్మణ = బ్రాహ్మణులచే; ఉపదేశ = ఉపదేశింపబడుట; పూర్వకంబుగాన్ = కూడినదిగాను; ద్రవ్యదేశకాలవయశ్శ్రద్ధర్త్విగ్విధోద్దేశోపచితంబులుగనొక్కొక్క - ద్రవ్య = పదార్థములు; దేశ = ప్రదేశముల; కాల = సమయముల; వయస్ = వయస్సులు; శ్రద్ధా = శ్రద్ధ; ఋత్విక్ = యజ్ఞనిర్వహకులు; విధ = విధానములు; ఉద్దేశ = ఉద్దేశ్యములు; ఉపచితంబులుగన్ = సరియగునవి సంపాదించి; ఒక్కొక్క = ప్రతిఒక్క; క్రతువును = యజ్ఞమును; శతవారంబు - శత = నూరు (100); వారంబున్ = వారములు; యథావిధిగఁజేసి - యథావిధిగన్ = పద్ధతిప్రకారముగ; చేసి = చేసి; సుఖంబుండెనంత - సుఖంబున్ = సుఖముగా; ఉండెన్ = ఉండెను; అంత = అంతట.

5.1-65-| జనవర = రాజ; ఋషభుని = ఋషభుని; రాజ్యంబుననైహికఫలముఁగోరు - రాజ్యంబునన్ = రాజ్యములో; ఐహిక = ఇహలోకపు; ఫలమున్ = ఫలితములను; కోరు = కోరెడి; పురుషునినొకనింగనుఁగొననెఱుంగమెన్నఁడు నినతేజుండతనిమహిమలేమని - పురుషునిన్ = మానవుని; ఒకనిన్ = ఒక్కనినైన; కనుగొన = చూడగలుగుట; ఎఱుంగము = తెలియము; ఎన్నడున్ = ఎప్పుడును; ఇన = సూర్యునితో సమానమైన; తేజుండు = తేజస్సుగలవాడు; అతని = అతని యొక్క; మహిమల్ = గొప్పదనములు; ఏమని = ఏమని; చెప్పన్ = చెప్పను. 5.1-66-| ఆ = ఆ;

ఋషభుండు = ఋషభుడు; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యమును; చేయుచునుండి = చేయుచూ; యంతటనొక్కనాఁడాత్మయందుఁదలపోసి - అంతటన్ = అంతట; ఆత్మ = మనసు; అందున్ = లో; తలపోసి = భావించి; భూలోకఫలమపేక్షింపక - భూలోక = భూలోకమునకు సంబంధించిన; ఫలమున్ = ఫలితములను; అపేక్షింపకన్ = ఆశించకుండగ; మోహంబు - మోహంబున్ = మోహమును; దిగనాడి = వదలివేసి; పుత్రులకునుదనరాజ్యమెల్లనప్పనజేసి - పుత్రులు = కుమారుల; కునున్ = కు; తన = తనయొక్క; రాజ్యము = రాజ్యము; ఎల్లన్ = అంతటిని; అప్పనజేసి = అప్పజెప్పి; వెనువెంటఁగొడుకులు - వెనువెంటన్ = కూడా; కొడుకులున్ = కుమారులు; మంత్రులుఁగొలిచిరాఁగనల్లన - మంత్రులున్ = మంత్రులు; కొలిచి = సేవించుతూ; రాగ = వస్తుండగా; అల్లన = మెల్లగా; యరిగి - అరిగి = వెళ్ళి; బ్రహ్మవర్తదేశంబునందులనపుడు - బ్రహ్మవర్త = బ్రహ్మవర్తము యనెడి; దేశంబున్ = దేశముల; అందులన్ = లో; అపుడున్ = అప్పుడు; మహాత్ములయిన - మహాత్ములు = గొప్పవారు; అయిన = అయిన.

5.1-66.1-| యట్టి - అట్టి = అటువంటి; మునిజన - ముని = మునులైన; జన = వారి; సమ్ముఖంబందుఁజేరి - సమ్ముఖంబున్ = ఎదుటి; అందున్ = అందు; చేరి = చేరి; తనదు = తన యొక్క; పుత్రులనందఱ - పుత్రులన్ = కుమారులను; అందఱన్ = అందరిని; డాయఁబిలిచి - డాయన్ = దగ్గరకు; పిలిచి = పిలిచి; పరమపుణ్యుండు - పరమ = అత్యుత్తమ; పుణ్యుండు = పుణ్యముగలవాడు; ఋషభుండు = ఋషభుడు; ప్రణయమొప్ప = ప్రేమయుప్పొంగగా; హర్షమందుచునప్పుడిట్లనుచుఁబలికె - హర్షమున్ = సంతోషమును; అందుచున్ = పొందుతూ; అప్పుడున్ = అప్పుడు; ఇట్లు = ఈ విధముగ; అనుచున్ = అంటూ; పలికెన్ = పలికెను.

5.1-67-| తనయులార - తనయులారా = కుమారులారా; వినుఁడు - వినుడు = వినండి; ధరలోనఁబుట్టిన - ధర = భూమి; లోనన్ = అందు; పుట్టిన = పుట్టిన; పురుషులకును - పురుషుల్ = పురుషుల; కునున్ = కు; శునకములకులేని - శునకముల్ = కుక్కల; కున్ = కైనను; లేని = లేనట్టి; కష్టములనుదెచ్చుఁగానఁగామంబుల - కష్టములన్ = కష్టములను; తెచ్చున్ = తీసుకువచ్చును; కాన = కనుక; కామంబులన్ = కోరికల; వలన - వలనన్ = వలన; బుద్ధి = మనసు; చేయవలదు = పడవద్దు; మీరు = మీరు.

5.1-68-| నరులకునే - నరుల్ = మానవుల; కున్ = కు; ఏ = ఏ విధమైన; తపంబుననంత - తపంబునన్ = తపస్సుతో; అనంత = అనంతమైన, అత్యధికమైన; సుఖంబులుగల్గుచుండు - సుఖంబులున్ = సుఖములు; కల్గుచుండున్ = కలుగుతూ యుండును; శ్రీకరమతినా - శ్రీ = శుభ; కర = కరమమైన; మతిన్ = మనసున; ఆ = ఆ; తపంబుఁదగఁగైకొని - తపంబున్ = తపస్సును; తగన్ = అవశ్యము; కైకొని = చేపట్టి; చేసిన = చేసినట్టి; బ్రహ్మసౌఖ్యముందిరముగఁగల్గు - బ్రహ్మసౌఖ్యమున్ = బ్రహ్మానందము (ముక్తి); తిరముగన్ = స్థిరముగ; కల్గు = కలిగించెడి; వృద్ధులను - వృద్ధులనున్ = ముసలివారిని; దీనులఁబ్రోవుఁడు - దీనులన్ = దీనులను; ప్రోవుడు = కాపాడండి; దుష్టవర్తనన్ - దుష్ట = చెడ్డ; వర్తనన్ = ప్రవర్తనతో; జరుగుచునుండు = నడచెడి; కాముకులసంగతిఁబోకుఁడు - కాముకులన్ = కాముకుల; సంగతిన్ = సాంగత్యమునకు; పోకుడు = పోకండి; మీఁదమేలగున్ - మీదన్ = రాబోవు కాలములో; మేలున్ = మంచి; అగున్ = అగును.

5.1-69-| మఱియునంగనాసక్తులగు - మఱియున్ = ఇంకను; అంగనా = స్త్రీల యెడ; ఆసక్తులు = లాలసగలవారు; అగున్ = అయిన; కాముకుల - కాముకులన్ = కాముకుల తోడి; సంగంబు - సంగంబున్ = సాంగత్యము; నిరయరూపంబయిన - నిరయ = నరక; రూపంబు = రూపమనునున్నది; అయిన = అయిన; సంసారంబగు - సంసారంబు = సంసారము; అగున్ = అగును; మహత్సంగంబు - మహత్ = గొప్పవారి తోడి; సంగంబున్ = సాంగత్యము; మోక్షద్వారంబగునట్టి - మోక్ష = ముక్తికి; ద్వారంబున్ = దారితీయించెడిది; అగున్ = అగును; అట్టి = అటువంటి; మహాత్ములెవ్వరనిన - మహాత్ములు = గొప్పవారు; ఎవ్వరు = ఎవరు; అనినన్ = అన్నచో; శత్రుమిత్రవివేకంబులేక - శత్రు = శత్రువులు; మిత్ర = మిత్రులు; వివేకంబు = అనెడి ఆలోచన; లేక = లేకుండగ; సమచిత్తులును - సమ = సమత్వముగల; చిత్తులును = మనసుగలవారు; శాంతులునుగ్రోధరహితులును - శాంతులును = శాంతస్వభావులు; క్రోధ = కోపము; రహితులును = లేనివారు; సకలభూతదయాపరులును - సకల = సర్వ; భూత = జీవుల యెడ; దయాపరులును = దయగలవారును; సాధువులునునగువారలు - సాధువులును = సాధుస్వభావులును; అగు = అయిన; వారలు = వారు; మహాత్ములనందగుదురట్టి - మహాత్ములు = గొప్పవారు; అనన్ = అనుటకు; తగుదురు = తగినవారు; అట్టి = అటువంటి; మహాత్ములు = గొప్పవారు; నా = నా; యందలి - అందలి = ఎడ; స్నేహంబె = ప్రీతిమాత్రమే; ప్రయోజనంబుగాఁగలిగి - ప్రయోజనంబుగా = లాభముగా; కలిగి = కలిగి; యుండుటంజేసి - ఉండుటన్ = అండుట; చేసి = వలన; విషయవార్తాప్రవృత్తులగు - విషయ = ఇంద్రియార్థముల యందు; వార్తా = వర్తించుట; ప్రవృత్తులు = ప్రవర్తనగాకలవారు; అగు = అయిన; కుజనులందుఁదమ - కు = చెడ్డ; జనులు = వారు; అందున్ = ఎడల; తమ = తమ; దేహగృహమిత్ర - దేహ = శరీరము; గృహ = ఇల్లు; మిత్ర = హితులు; దారాత్మజాదులందుఁబ్రీతిలేక - దార = భార్య; ఆత్మజ = సంతానము; ఆదులు = మొదలగువారి; అందున్ = ఎడల; ప్రీతి = మిక్కిలి ఆసక్తి; లేక = లేకుండగ; యుండుదురు - ఉండుదురు = ఉంటారు; విషయాసక్తుఁడయినవాఁడు - విషయ = ఇంద్రియార్థములందు; ఆసక్తుడు = తగులుకొన్నవాడు; అయిన = అయినట్టి; వాడు = వాడు; వ్యర్థకర్మంబులంజేయునట్టి - వ్యర్థ = అనవసర; కర్మంబులన్ = కర్మములను; చేయున్ = చేయును; అట్టి = అటువంటి; దుష్కృత = చెడ్డపనులైన; కర్మంబులంజేయువాఁడెప్పుడునుబాపకర్ముండగుచుంగ్లేశదంబగు - కర్మంబులన్ = కర్మములను; చేయువాడు = చేసెడివాడు; ఎప్పుడునున్ = ఎప్పుడును; పాపకర్ముండు = పాపముచేసినవాడు; అగుచున్ = అగుచూ; క్లేశదంబున్ = చిక్కులనుకలిగించెడివి; అగు = అయిన; దేహంబునొందుచుండుఁగావునఁ బాపమూలంబులయిన - దేహంబున్ = జన్మములను; ఒందుచుండు = పొందుచుండును; కావునన్ = అందుచేత; పాప = పాపమును; మూలంబులు = కలిగించునవి; అయిన = అయిన; కామంబులుగోరకుఁడీ - కామంబులన్ = కామములను; కోరకుడు = కోరుకొనకండి; ఈ = ఈ విధమైన; జ్ఞానంబెంతకాలంబుఁలేకయుండునంతకాలంబునాత్మతత్త్వంబెఱుంగంబడదా - జ్ఞానంబున్ = జ్ఞానము; ఎంతకాలంబున్ = ఎంతకాలమైతే; లేక = లేకుండగా; ఉండున్ = ఉండునో; అంతకాలము = అంతవరకు; ఆత్మతత్త్వంబున్ = ఆత్మతత్త్వము; ఎఱుంగబడదు = తెలియదు; ఆ = ఆ; తత్త్వంబెఱుంగకుండుటజేసి - తత్త్వంబున్ = తత్త్వము; ఎఱుంగకుండుట = తెలియకపోవుట; చేసి = వలన; దేహికి - దేహి = జీవుని {దేహి - దేహము ధరించినవాడు, జీవుడు}; కిన్ = కి; దుఃఖంబధికంబై - దుఃఖంబు = దుఃఖము; అధికంబున్ = ఎక్కువగా; ఐ = కలిగి; యుండు - ఉండు = ఉండును; లింగదేహంబెంతదడవుండునంతదడవును - లింగదేహంబు = లింగదేహము {లింగదేహము -

పూర్వసంస్కార రూపమైన దేహము}; ఎంతతడవున్ = ఎంతవరకు; ఉండున్ = ఉండునో; అంతతడవునున్ = అంతవరకు; మనంబు - మనంబున్ = మనసు; కర్మవశంబై - కర్మ = కర్మములకు; వశంబున్ = లొంగినది; ఐ = అయ్యి; జ్ఞానవంతంబుగాక - జ్ఞానవంతంబున్ = జ్ఞానముగలిగినది; కాక = కాకుండగా; యవిద్యంబాయకుండు - అవిద్యన్ = మాయను {అవిద్య - ఆత్మతత్త్వ విద్యకు అన్యమైనది, మాయ}; పాయకన్ = విడువడక; ఉండున్ = ఉండును; శరీరంబుగర్మమూలంబగుటవలనఁగర్మంబులు - శరీరంబు = జన్మములు; కర్మ = కర్మములు; మూలంబులు = ఆధారభూతముగాకలవి; అగుటన్ = అగుట; వలనన్ = వలన; కర్మంబులున్ = కర్మములను; చేయఁజనదు - చేయన్ = చేయుట; చనదు = తగదు; వాసుదేవుండగు - వాసుదేవుండు = నారాయణుడు {వాసుదేవుడు - (సర్వభూతములందు) వసించెడిదేవుడు, విష్ణువు}; అగు = అయిన; నాయందుఁబ్రీతి - నా = నా; అందున్ = ఎడల; ప్రీతిన్ = భక్తిని; యెంతతడవు - ఎంతతడవున్ = ఎంతవరకు; లేక - లేక= లేకుండగ; యుండునంతదడవును - ఉండున్ = ఉండునో; అంతతడవునున్ = అంతవరకు; దేహధర్మంబులు - దేహ = శారీరక; ధర్మంబులు = ధర్మములు; బాధించు - బాధించున్ = బాధించును; విద్వాంసుడైనను - విద్వాంసుడు = జ్ఞాని; ఐననున్ = అయినప్పటికని; దేహేంద్రియాదులయందుఁబ్రీతి - దేహ = దేహమునందు; ఇంద్రియ = ఇంద్రియార్థముల; అందున్ = ఎడల; ప్రీతిన్ = మిక్కిలి ఆసక్తి; చేసిన = కలిగిన; మిథునీభావ - మిథునీ = దాంపత్య; భావ = భావమునందలి; సుఖప్రధానంబగు - సుఖ = సుఖములు; ప్రధానంబు = ముఖ్యమగునవి; అగు = అయిన; గృహస్థాశ్రమంబునంగీకరించి - గృహస్థాశ్రమంబున్ = గృహస్థుజీవితమును; అంగీకరించి = స్వీకరించి; స్వరూపస్మృతిశూన్యుండై - స్వరూప = తన తత్త్వము యొక్క; స్మృతి = జ్ఞానము, తలపు; శూన్యుండు = లేనివాడు; ఐ = అయ్యి; మూఢుండగుచునందు - మూఢుండున్ = తెలివిలేనివాడు; అగుచున్ = అగుచూ; అందున్ = దానిలో; సంసారతాపంబులఁబొందుఁబురుషుండు - సంసార = సాంసారిక; తాపంబులన్ = బాధలను; పొందున్ = పొందెడి; పురుషుండు = పురుషుడు; స్త్రీతోడంగూడి - స్త్రీ = స్త్రీ; తోడన్ = తోటి; కూడి = కలిసి; యేకీభావంబునొందుటదనకు - ఏకీభావంబున్ = కలియుట; ఒందుట = పొందుట; తన = తన; కున్ = కు; హృదయగ్రంథి = హృదయమనెడి బంధనము; యై - ఐ = అయ్యి; యుండునందు - ఉండున్ = ఉండును; అందున్ = దానిలో; జనునకు - జనున్ = మానవుని; కున్ = కి; గృహక్షేత్ర - గృహ = ఇల్లు; క్షేత్ర = భూములు; సుతాప్త - సుత = పుత్రులు; ఆప్త = బంధువులు; విత్తంబులందు - విత్తంబున్ = సంపదలు; అందున్ = ఎడల; నేను = నేను, అహంకారము; నాయది = నాది, మమకారము; యనియెడి - అనియెడి = అనెడి; మోహంబుగలుగునట్టి - మోహంబున్ = మోహములు; కలుగును = ఏర్పడును; అట్టి = అటువంటి; స్త్రీపురుష = స్త్రీపురుషుల; మిథునీభావంబుచే - మిథునీ = దాంపత్య; భావంబు = భావము; చేన్ = వలన; సంతానంబుగలుగునా - సంతానంబున్ = పిల్లలు; కలుగున్ = కలుగును; ఆ = ఆ; సంతానకారణంబున - సంతాన = సంతానము; కారణంబునన్ = వలన; గృహక్షేత్ర - గృహ = ఇళ్ళు; క్షేత్ర = భూములు; విత్తాదులు - విత్త = సంపదలు; ఆదులు = మొదలగునవి; సంపాదింపంబడునందు - సంపాదింపంబడు = సంపాదింపబడును; అందున్ = వానియెడ; మోహంబధికంబగుటంజేసి - మోహంబున్ = మోహము; అధికంబున్ = ఎక్కువ; అగుటన్ = అగుట; చేసి = వలన; మోక్షమార్గంబుదవ్వగునిట్లు - మోక్ష = ముక్తికి చేరెడి; మార్గంబున్ = దారి; దవ్వగు = దూరమగును; ఇట్లు = ఈ విధముగ; సంసారంబునందుండియు - సంసారంబున్ = సంసారము; అందున్ = లో; ఉండియున్ = ఉండికూడ; మనంబుననెపుడు - మనంబునన్ = మనసులో;

ఎప్పుడున్ = ఎల్లప్పుడు; ముక్తిచింతంజేయునప్పుడు - ముక్తి = మోక్షమును గూర్చిన; చింతన్ = చింతనను; చేయున్ = చేయునో; అప్పుడున్ = అప్పుడు; సంసారంబునుబాయు - సంసారంబునున్ = సంసారమును; పాయును = దూరమగును; మోక్షోపాయంబులు - మోక్ష = ముక్తిని పొందెడి; ఉపాయంబులున్ = ఉపాయములు; పరమగురుండనైన - పరమ = అత్యుత్తమ; గురుండను = గురువును; ఐన = అయిన; నాయందులభక్తి - నా = నా; అందులన్ = ఎడల; భక్తి = భక్తిని; చేయుటయు = కలిగియుండుట; విగతతృష్ణయు - విగత = వదలివేసిన; తృష్ణయున్ = వాంఛలు; ద్వంద్వతితిక్షయు - ద్వంద్వ = శీతోష్ణాది ద్వంద్వములను; తితిక్షయున్ = ఓర్చుకొనుట; సర్వలోకంబులందుల - సర్వ = అన్ని; లోకంబులన్ = లోకముల; అందులన్ = లోని; జంతు = జంతువుల; వ్యసనావగతియునీశ్వరవిషయకజ్ఞానాపేక్షయుఁదపంబును - వ్యసన = బాధలను; అవగతియున్ = అర్థముచేసికొనుట; ఈశ్వర = భగవంతునికి; విషయక = చెందినవిషయములయొక్క; జ్ఞాన = విజ్ఞానమునందు; అపేక్షయున్ = ఆసక్తి; తపంబునున్ = తపస్సు; విగతేచ్ఛయు - విగత = విడిచిపెట్టిన; ఇచ్ఛయున్ = కోరికలు; మత్కృతకర్మంబులు - మత్ = నా చేత; కృత = చేయబడెడి; కర్మంబులున్ = పనులు; మత్కథలు - మత్ = నా యొక్క; కథలు = కథలు; వినుటయు - వినుటయున్ = వినుట; నన్నెదైవంబుగానెఱుంగుటయునస్మద్గుణకీర్తనంబులును - నన్నె = నన్ను మాత్రమే; దైవంబు = భగవంతుని; కాన్ = అగునట్లు; ఎఱుంగుటయున్ = తెలియుట; అస్మత్ = నా యొక్క; గుణ = సుగుణముల; కీర్తనంబులున్ = స్తుతించుటలు; నిర్వైరత్వసామ్యోపశమంబులును - నిర్వైరత్వ = వైరభావము లేకపోవుట; సామ్య = సమత్వభావము; ఉపశమంబులున్ = శాంతములు; దేహగేహంబులందునాత్మబుద్ధిజిహాసయునధ్యాత్మ - దేహ = శరీరము; గేహంబులున్ = ఇళ్లయందు; అందున్ = ఎడల; ఆత్మ = నాది, మమకారము; బుద్ధి = బుద్ధిని; జిహాసయున్ = విడుచుట; అధ్యాత్మ = ఆధ్యాత్మిక; యోగంబునునేకాంతసేవయుఁబ్రాణేంద్రియాత్మలఁగెలుచుటయుఁగర్తవ్యాపరిత్యాగంబును - యోగంబునున్ = యోగము; ఏకాంతసేవయున్ = అనన్యసేవయు; ప్రాణ = ప్రాణములు; ఇంద్రియ = ఇంద్రియములు; ఆత్మలన్ = ఆత్మలను; గెలుచుటయున్ = గెలుచుట; కర్తవ్య = చేయవలసిన పనులను; అపరిత్యాగంబును = విడువకుండుట; సచ్ఛ్రద్ధయు - సత్ = మంచి యందు; శ్రద్ధయున్ = శ్రద్ధ; బ్రహ్మచర్యంబునుగర్తవ్యకృత్యంబులందులనప్రమత్తుండగుటయు - బ్రహ్మచర్యంబును = బ్రహ్మచర్యము; కర్తవ్య = చేయవలసిన; కృత్యంబులు = పనులు; అందులన్ = లలో; అప్రమత్తుండు = ఏమరుపాటు లేకుండువాడు; అగుటయున్ = అగుట; వాఙ్నియమనంబును - వాక్ = మాటలనువాడుట యందు; నియమనంబును = సంయమనము; సర్వంబునన్నుకాదలంచుటయు - సర్వంబున్ = సమస్తమును; నన్ను = నన్ను మాత్రమే; కాన్ = అగునట్లు; తలంచుటయున్ = భావించుట; జ్ఞానంబును - జ్ఞానంబునున్ = జ్ఞానము; విజ్ఞానవిజృంభితంబైన - విజ్ఞాన = విజ్ఞానమువలన; విజృంభితంబు = అతిశయించినది; ఐన = అయిన; యోగంబును - యోగంబునున్ = యోగము; ధృత్యుద్యమంబును - ధృతి = ధైర్యము; ఉద్యమంబునున్ = వహించి యుండుట; సాత్త్వికంబునునాదిగాఁగల - సాత్త్వికంబున్ = సత్త్వగుణము కలిగియుండుట; ఆది = మొదలగునవి; కాగల = ఐయున్న; తెఱంగులచేత - తెఱంగులన్ = విధానముల; చేతన్ = వలన; లింగదేహంబు - లింగదేహంబున్ = లింగదేహమును; జయించి = గెలిచి; దేహి = జీవుడు; కుశలుండగుచునుండవలయు - కుశలుండు = క్షేమముగలవాడు; అగుచునుండవలయున్ = అగుచూయుండవలెను.

5.1-70-| అరయఁగర్మరూపమగునవిద్యాజన్మమైన - అరయన్ = తరచిచూడగా; కర్మ = కర్మముల యొక్క; రూపము =

స్వరూపము; అగు = అయిన; అవిద్యన్ = అవిద్యనుండి; జన్మము = పుట్టినది; ఐన = అయిన; హృదయబంధనాది - హృదయ = హదయమనెడి; బంధన = గ్రంథి; ఆది = మొదలగు; లతలనప్రమత్తయోగమను - లతలన్ = అల్లుకొనెడి తీగలను; అప్రమత్త = ఏమరుపాటు లేకుండెడి; యోగము = యోగము; అను = అనెడి; మహాఘురికచేఁద్రెంపవలయుననంతఁదెంపుతోడ - మహా = గొప్ప; ఘురిక = చురకత్తి; చేన్ = తోటి; త్రెంపవలయున్ = తెంపేయవలెను; అంతన్ = అంతట; తెంపు = తెగింపు; తోడన్ = తోటి;

5.1-71-| ఒనరనిట్లు - ఒనరన్ = తగినట్లు; ఇట్లు = ఈ విధముగ; యోగయుక్తుండు - యోగ = యోగముతోటి; యుక్తుండు = కలిసియున్నవాడు; గురుఁడైన - గురుడున్ = గురువును; ఐన = అయిన; భూపుఁడైన - భూపుడు = రాజు; ఐన = అయిన; శిష్యపుత్రవరుల - శిష్య = శిష్యులలో; పుత్ర = పుత్రులలో; వరులన్ = ఉత్తములను; యోగయుతులఁజేయనొప్పు గావలయును గర్మపరులఁజేయఁగాదుకాదు - యోగ = యోగముతోటి; యుతులన్ = కలిగినవారిగా; చేయన్ = చేయుట; ఒప్పు = చక్కగా; కావలయును = కావలెను కాని; కర్మ = కర్మలందు; పరులన్ = లగ్నమైనవారినిగా; చేయన్ = చేయుట; కాదుకాదు = సరికానేకాదు;=

5.1-72-| జనులెల్లనర్థవాంఛలఁజేసి - జనులు = ప్రజలు; ఎల్లన్ = అందరు; అర్థ = ప్రయోజనములందలి; వాంఛలన్ = కోరికల; చేసి = వలన; యత్యంత - అత్యంత = మిక్కలి; మూఢులై - మూఢులు = మూర్ఖులు; ఐ = అయ్యి; యైహికంబులు - ఐహికంబులు = ఇహలోకపు ప్రయోజనములు; మనంబులందునుగోరుదురల్ప - మనంబునన్ = మనసులు; అందునున్ = లలో; కోరుదురు = ఆశించెదరు; అల్ప = నీచమైన; సౌఖ్యములకునన్యోన్య - సౌఖ్యముల్ = సుఖకరముల; కున్ = కొరకు; అన్యోన్య = వారిలోవారికి; వైరంబులంది - వైరంబున్ = శత్రుత్వమును; అంది = చెంది; దుఃఖములఁబొందుదురుగాన - దుఃఖములన్ = దుఃఖములను; పొందుదురు = పొందుతారు; కాన = కావున; మునుకొని = పూనుకొని; గురుఁడైనవాఁడు - గురుడున్ = గురువు; ఐన = అయిన; వాడు = వాడు; మాయామోహవశుఁడునెంత - మాయా = మాయవలన; మోహ = మోహమునకు; వశుడు = లొంగిపోయినవాడు; జడుఁడునైనట్టి - జడుడు = తెలివితక్కువవాడు; ఐనట్టి = అయినటువంటి; యా - ఆ = ఆ; జంతువునందును - జంతువున్ = పశుప్రాయుని; అందునున్ = ఎడల; దయగల్గి - దయ = కృప; కల్గి = కలిగి; మిక్కిలి = అధికమైన; ధర్మబుద్ధిఁగన్నులున్నవాఁడుగాననివానికిదెరువుఁజూపినట్లుదెలియఁబలికి - ధర్మబుద్ధిన్ = ధర్మబుద్ధితో; కన్నులు = కళ్ళు; ఉన్నవాడు = కలవాడు; కాననివాని = అంధుని; కిన్ = కి; తెరువున్ = దారి; చూపినట్లు = చూపెడి విధముగా; తెలియన్ = తెలిసేటట్లు; పలికి = చెప్పి.

5.1-72.1-|= =యతులమగుచు - అతులము = సాటిలేనిది; అగుచున్ = అగుచూ; దివ్యమైన - దివ్యము = దివ్యము; ఐన = అయిన; యా - ఆ = ఆ; మోక్షమార్గంబుఁజూపవలయు - మోక్ష = ముక్తిని చెందించు; మార్గంబున్ = దారిని; చూపవలయున్ = చూపించవలెను; రమణతోడ - రమణ = ప్రీతి; తోడన్ = తోటి.

5.1-73-| మఱియుఁబిత్ప - మఱియున్ = ఇంకను; పిత్ప = తండ్రి; గురు = గురువు; జననీ = తల్లి; బంధు = బంధువు; పతి = భర్త; దైవతంబులలోనెవ్వరైనను - దైవతంబుల్ = దైవత్వముగలవారల; లోన్ = అందు; ఎవ్వరైనను = ఎవరైన సరే;

సంసారరూపమృత్యురహితంబైన - సంసార = సంసార యొక్క; రూప = రూపములోనున్న; మృత్యు = మృత్యువు; రహితంబు = లేనిది; ఐన = అయిన; మోక్షమార్గంబుంజూపకుండిరేని - మోక్ష = ముక్తిని చెందించు; మార్గంబున్ = దారిని; చూపకుండిరేని = చూపనిచో; వారెవ్వరును - వారు = వారు; ఎవ్వరును = ఎవరూకూడ; హితులుగానేరరు - హితులు = మంచికోరువారు; కానేరరు = కాలేరు; నాదు = నా యొక్క; శరీరంబు - శరీరంబున్ = దేహము; దుర్విభావ్యంబు - దుర్విభావ్యంబున్ = భావింపలేనిది; నాదు = నా యొక్క; మనంబు - మనంబున్ = మనసు; సత్త్వయుక్తంబును - సత్త్వ = సత్త్వగుణముతో; యుక్తంబునున్ = కూడినది; ధర్మసమేతంబునుబాపరహితంబునగుటంజేసి - ధర్మ = ధర్మముతో; సమేతంబునున్ = కూడినది; పాప = పాపములు; రహితంబున్ = లేనిది; అగుటన్ = అగుట; చేసి = వలన; పెద్దలు = పెద్దవారు; నన్ను - నన్నున్ = నన్ను; ఋషభుడండ్రుగావున - ఋషభుడు = ఋషభుడు; అండ్రు = అనెదరు; కావునన్ = అందుచేత; శుద్ధ = పరిశుద్ధమైన; సత్త్వమయంబైన - సత్త = సత్త్వగుణముతో; మయంబున్ = కూడినది; ఐన = అయిన; శరీరంబునంబుట్టిన - శరీరంబునన్ = దేహమునందు; పుట్టిన = జన్మించిన; కుమారులైన - కుమారులు = పుత్రులు; ఐన = అయిన; మీరలందఱును - మీరలు = మీరు; అందఱును = అందరూ; సోదరుండును = సహోదరుడు; మహాత్ముండునునగ్రజుండునునైన - మహాత్ముండునున్ = గొప్పవాడు; అగ్రజుండునున్ = అన్నగారు {అగ్రజుడు - ముందుపుట్టినవాడు, అన్న}; ఐన = అయిన; భరతునన్నెకాఁజూచి - భరతున్ = భరతుడిని; నన్నె = నేను; కాన్ = అగునట్లు; చూచి = చూసి; యక్లిష్టబుద్ధిచే - అక్లిష్ట = శిథిలముగాని; బుద్ధి = బుద్ధి; చేన్ = తోటి; భజింపుండదియనాకు - భజింపుండు = సేవించండి; అదియ = అదే; నాకున్ = నాకు; శుశ్రూషణంబు = సేవించుట; ప్రజాపాలనంబు - ప్రజా = ప్రజలను; పాలనంబున్ = పరిపాలించుట; చేయుట = చేయుట; మీకునుబరమ - మీకునున్ = మీకుకూడ; పరమ = అతిముఖ్యమైన; ధర్మంబని - ధర్మంబున్ = ధర్మము; అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకనూ; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-74-| భూతజాలములందు - భూత = ప్రాణి; జాలము = కోట్ల; అందున్ = లో; భూజముల్ = చెట్లు {భూజము - భూమి యందు జము (పుట్టినది), చెట్టు}; వర్యముల్ = ఉత్తమములు; భూరుహములకంటె - భూరుహముల్ = చెట్ల {భూరుహము - భూమి యందు పుట్టినది, చెట్టు}; కంటెన్ = కంటె; భోగి = సర్పము, సుఖదుఃఖములు అనుభవించెడి జీవుల; కులము = సమూహములు; భోగి = భోగుల; సంతతికన్న - సంతతి = కులము; కన్నన్ = కంటె; బోధనిష్ఠులు = తెలివిగలవారు; బోధమాన్యులకన్నను - బోధమాన్యులు = తెలివిగలవారు; కన్నను = కంటె; మనుజవరులు = రాజులు; వీరికన్నను - వీరి = వీరి; కన్నను = కంటె; సిద్ధ = సిద్ధులు; విబుధ = జ్ఞానులు; గంధర్వులు = గంధర్వులు; వారికన్నను - వారి = వాళ్ళ; కన్నను = కంటె; సురుల్ = దేవతలు; వారికన్ననింద్రాది - వారి = వారి; కన్నన్ = కంటె; ఇంద్ర = ఇంద్రుడు {ఇంద్రుడు - ఇంద్రియములకు అధిపతి, దేవేంద్రుడు}; ఆది = మొదలగు; దేవతలిందఱికన్నను - దేవతలున్ = దేవతలు; ఇందఱి = వీరందరి; కన్నను = కంటెను; దక్షాది - దక్ష = దక్షుడు; ఆది = మొదలగు; సన్మునుల్దలఁపనెక్కుడంతకన్నను - సత్ = సత్యమైన; మునుల్ = మునులు; తలపన్ = ఆలోచించిచూసిన; ఎక్కుడు = ఎక్కువ; అంతకన్నను = అంతకంటె.

5.1-74.1-| భర్గుఁడా - భర్గుడు = శివుడు {భర్గుడు - భరించువాడు, శివుడు}; ఆ = ఆ; యభవుకన్నఁగమలభవుఁడెక్కుఁడాతనికంటె - అభవున్ = శివుని {అభవుడు - భవము (పుట్టుక) లేనివాడు, శివుడు}; కన్నన్ = కంటె; కమలభవుడున్ = బ్రహ్మదేవుడు {కమలసంభవుడు - కమలమున సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మ}; ఎక్కుడు = ఎక్కువ; ఆతని = అతని; కంటెన్ = కంటె; విష్ణుఁడధికుఁడాతఁడు - విష్ణుడు = విష్ణుమూర్తి; అధికుడు = గొప్పవాడు; ఆతడు = అతడు; విప్రులనాదరించుఁగాన - విప్రులన్ = బ్రాహ్మణులను; ఆదరించున్ = గౌరవించును; కానన్ = కావున; విప్రుండు = బ్రాహ్మణుడు; దైవంబు - దైవంబున్ = దైవము; మానవునకును - మానవుల్ = మనుష్యుల {మానవులు - మనువు నుండి పుట్టినవారు, మనుష్యులు}; కును = కు.

5.1-75-| భూసురులకు - భూసురుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; సరి = సాటి; దైవంబీ - దైవంబున్ = దైవమును; ఈ = ఈ; సచరాచరమునందునెఱుఁగను - సచరాచరమున్ = ప్రపంచము {సచరాచరము - స (కలిసి యున్న) చర (కదలికగలవి) అచర (కదలికలేనివి) కలది, ప్రపంచమంతయు}; అందున్ = లోను; ఎఱుగను = తెలియదు; నాకున్ - నా = నా; కున్ = కు; భూసురులుగుడుచునప్పటి - భూసురుల్ = బ్రాహ్మణులు; కుడుచున్ = భుంజించెడి; అప్పటి = ఆసమయమునందలి; యా - ఆ = ఆ; సంతోషంబుదోఁపదగ్నులయందున్ - సంతోషంబున్ = సంతోషము; తోపదున్ = తోచదు; అగ్నులన్ = అగ్నిహోత్రమున సమర్పించుట; అందున్ = అందు.

5.1-76-| మంగళంబైన - మంగళంబున్ = శుభకరమైనది; ఐన = అయిన; బ్రహ్మస్వరూపంబును - బ్రహ్మ = పరబ్రహ్మ; స్వరూపంబును = స్వరూపము; వేదరూపంబుననాది - వేద = వేదముల; రూపంబున్ = స్వరూపము; అనాది = మొదలులోనిది; రూపమగుచున్న - రూపమున్ = స్వరూపమును; అగుచున్ = అగుచున్న; నాదు = నా యొక్క; దేహము - దేహమున్ = శరీరము; బ్రాహ్మణోత్తముల్ - బ్రాహ్మణ = బ్రాహ్మణులైన; ఉత్తముల్ = ఉత్తములు; ధరియింతురెప్పుడుఁదత్త్వబుద్ధి - ధరియింతురు = ధరించెదరు; ఎప్పుడున్ = ఎల్లప్పుడును; తత్త్వబుద్ధిన్ = తత్త్వస్వరూపమును తెలియు బుద్ధితో; శమదమానుగ్రహ - శమ = శాంతి; దమ = నిగ్రహము; అనుగ్రహ = దయచూపుట; సత్యతపస్తితిక్షలుగల్గు - సత్య = సత్యము; తపస్ = తపస్సు; తితిక్ష = ఓర్పు; కల్గు = కలిగిన; విప్రుండు = బ్రాహ్మణుడు; సద్గురుండుగాన - సత్ = సత్యమైన; గురుండు = గురువు; కానన్ = కావున; మిక్కిలి = అదికమైన; భక్తిగల్గి - భక్తి = భక్తి; కల్గి = కలిగి; యకించనులైన - అకించనులు = దరిద్రుడు; ఐనన్ = అయినను; భూసురుల = బ్రాహ్మణుల; దేహములవలననందుచుండును - దేహమున్ = శరీరము; వలన = వలన; అందుచుండును = అందుతూనుండును.

5.1-76.1-| నాదు = నా యొక్క; దేహంబుగాఁగనెఱిఁగి - దేహంబున్ = శరీరము; కాగ = అగునట్లు; ఎఱిగి = తెలిసి; వరులగు - వరులు = శ్రేష్ఠులు; అగు = అయిన; విప్రులనెల్ల - విప్రులన్ = బ్రాహ్మణులను; ఎల్లన్ = అందరను; భక్తిఁబూజచేయుటయే - భక్తిన్ = భక్తితో; పూజచేయుటయే = పూజించుటే; నన్నుఁబూజచేయుటనుచు - నన్నున్ = నన్ను; పూజచేయుట = పూజించుట; అనుచున్ = అనుచూ; వినిపించి = చెప్పి; మఱియునిట్లనుచుఁబలికె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనుచున్ = అనుచూ; పలికె = పలికెను.

5.1-77-| ఈ = ఆ; తెఱఁగుఁదెలిసి - తెఱగున్ = విధమును; తెలిసి = తెలిసికొని; భూసురజాతింబూజించునట్టి - భూసురజాతిన్ = బ్రాహ్మణజాతిని; పూజించు = పూజించెడి; అట్టి = అటువంటి; జనుఁడును - జనుడును = మానవుడు; మాయాతీతుండై - మాయా = మాయ యొక్క ప్రభావమునకు; అతీతుండు = అతీతమైనవాడు; ఐ = అయ్యి; నిక్కంబుగ - నిక్కంబుగన్ = నిజముగ; భూతలమున - భూతలమునన్ = భూమండలముపైన; మోక్షమార్గమునుబొడగాంచున్ - మోక్ష = ముక్తి; మార్గమును = దారిని; పొడగాంచున్ = దర్శించగలుగును.

5.1-78-| ఇట్లు = ఈ విధముగ; సదాచారులగు - సత్ = మంచి; ఆచారులు = ఆచరణలుగలవారు; అగు = అయిన; కుమారులకు - కుమారుల్ = పుత్రుల; కున్ = కు; లోకానుశాసనార్థంబాచారంబులుపదేశించి - లోక = లోకులను; అనుశాసన = పరిపాలించెడి; అర్థంబున్ = కోసమైన; ఆచారంబున్ = విధానములను; ఉపదేశించి = తెలియజెప్పి; మహాత్ముండునుబరమసుహృత్తునునగు - మహాత్ముండునున్ = గొప్పవాడు; పరమ = అత్యుత్తమ; సుహృత్తు = స్నేహితుడు; అగు = అయిన; భగవంతుండు = భగవంతుడు; ఋషభాపదేశంబునంగర్మత్యాగంబుచేసి - ఋషభ = ఋషభుని; అపదేశంబు = నెపమున; కర్మత్యాగంబున్ = కర్మములను విడిచుట; చేసి = వలన; యుపశమశీలురగు - ఉపశమశీలురు = శాంతించిన స్వభావముగలవారు; అగు = అయిన; మునులకు - మునుల్ = మునుల; కున్ = కు; భక్తిజ్ఞానవైరాగ్యలక్షణంబులుగల - భక్తి = భక్తి; జ్ఞాన = జ్ఞానము; వైరాగ్య = వైరాగ్యము; లక్షణంబులు = లక్షణములుగా; కల = కలిగిన; పారమహంస్యధర్మంబుపదేశింపఁగలవాఁడగుచుఁబుత్రశతంబునందగ్రజుండునుబరమభాగవతుండును - పారమహంస్య = పరమహంసలకు చెందిన; ధర్మంబున్ = ధర్మములను; ఉపదేశింపన్ = ఉపదేశించుటకు; కలవాడు = సమర్థుండు; అగుచున్ = అగుచున్న; పుత్ర = కుమారులు; శతంబున్ = నూరుగురి; అందున్ = లోను; అగ్రజుండునున్ = పెద్దవాడును; పరమ = అత్యధికమైన; భాగవంతుండును = భాగవతజనుడును;=భగవజ్జనపరాయణుండునునగు - భగవజ్జన = భాగవతజనుల యెడ; పరాయణుండును = ఆసక్తిగలవాడు; అగు = అయిన; భరతుని - భరతునిన్ = భరతుడిని; ధరణీపాలనంబునకుఁబట్టంబుగట్టి - ధరణీ = భూమిని; పాలనంబున్ = పరిపాలనమున; కున్ = కు; పట్టంబుగట్టి = పట్టాభిషేకము చేసి; తాను = తాను; గృహమందెదేహమాత్రావలనంబుచేసి - గృహము = ఇంటి; అందె = అందే; దేహ = శరీరపోషణకు; మాత్ర = మాత్రమే; అవలనంబు = నిలుపుకొనుటను; చేసి = చేసి; దిగంబరుండై - దిగంబరుండు = నగ్నముగనుండువాడు {దిగంబరుడు - దిక్కులే అంబరము (బట్టగా) కలవాడు, నగ్నుడు}; ఐ = అయ్యి; యున్మత్తాకారుండగుచుబ్రకీర్ణకేశుండై - ఉన్మత్త = పిచ్చివాని; ఆకారుండు = ఆకారముగలవాడు; అగుచున్ = అగుచూ; ప్రకీర్ణ = చెదరిన; కేశుండు = శిరోజములుగలవాడు; ఐ = అయ్యి; యగ్నులనాత్మారోపణంబుచేసి - అగ్నులన్ = యోగాగ్నులను; ఆత్మన్ = తనయందు; ఆరోపణంబున్ = ఆరోపించుకొనుట; చేసి = చేసికొని; బ్రహ్మవర్తదేశంబునుబాసి - బ్రహ్మవర్త = బ్రహ్మవర్తము యనెడి; దేశంబునున్ = దేశమును; పాసి = విడిచిపెట్టి; జడాంధ - జడ = తెలివిహీనుని; అంధ = గుడ్డివాని; బధిర = చెవిటివాని; మూక = మూగవాని; పిశాచోన్మాదులుంబోలెనవధూతవేషంబునొంది - పిశాచ = పిశాచమును; ఉన్మాదులున్ = పిచ్చివాని; పోలెన్ = వలె; అవధూత = అవధూత {అవధూత - దిగంబర సన్యాసి, భగవంతుని తన అవధానమున నిలుపుకొన్నవాడు, విడువబడిన ఇహలోకార్థములుగలవాడు}; వేషంబున్ = వేషమును; ఒంది = పొంది; జనులకు - జనుల్ = లోకుల; కున్ = కు; మాఱుపలుకక = మారు మాట్లాడకుండగ; మౌనవ్రతంబునంబుర - మౌన =

మౌనమునందు; వ్రతంబునన్ = వ్రతదీక్షచేపట్టి; పుర = పట్టణములు; గ్రామాకర - గ్రామ = పల్లెలు; ఆకర = ఇండ్లు; జనపదారామ - జనపద = జానపదములు; ఆరామ = విశ్రాంతి గృహములు; శిబిర = శిబిరములు; వ్రజ = గొల్లపల్లెలు; ఘోష = గొడ్లపాకలు; సార్థ = ప్రయాణికులు విడది గృహములు; గిరి = కొండలు; వనాశ్రమాదుల - వన = అడవులు, తోటలు; ఆశ్రమ = ఆస్రమములు; ఆదులు = మొదలగువాని; యందు - అందు = అందు; వెంటఁజనుదెంచు - వెంటన్ = వెనుక; చనుదెంచు = వచ్చెడి; దుర్జనతర్జన - దుర్జన = చెడ్డవారి; తర్జన = అదలింపులు; తాడనావమాన - తాడన = కొట్టుటలు; అవమాన = అవమానము చేయుటలు; మేహన = మూత్రముపోయుటలు; నిష్ఠీవన = ఉమ్మివేయుటలు; పాషాణ = రాళ్ళు; శకృద్రజః - శకృత్ = మలములు; రజః = దుమ్ము; ప్రక్షేపణ = విసరుట; పూతివాత = కుళ్ళినవానిని విసరుట; దురుక్తులంబరిభూతుండయ్యును - దురుక్తులన్ = తిట్లతోటి; పరిభూతుండున్ = అవమానింపబడినవాడు; అయ్యున్ = అయినప్పటికిని; గణనంబెట్టక = లెక్కపెట్టకుండ; వనమదేభంబు - వన = అడవి; మదేభంబున్ = ఏనుగు; మక్షికాదికృతోపద్రవంబునుంబోలెఁగైకొనక - మక్షిక = ఈగలు; ఆది = మొదలైనవానిచే; కృత = చేయబడిన; ఉపద్రవంబునున్ = కీడులను; పోలెన్ = వలె; కైకొనక = లెక్కపెట్టకుండ; దేహాభిమానంబునంజిత్తచలనంబునొందక - దేహ = శరీరమునందు; అభిమానంబునన్ = అభిమానము వలన; చిత్త = మానసిక; చలనంబున్ = చలించుట; ఒందక = పొందకుండ; యేకాకియై - ఏకాకి = ఒంటరి; ఐ = అయ్యి; చరియించుచుండనతిసుకుమారంబులగు - చరియించుచుండన్ = వర్తించుచుండగా; అతి = మిక్కిలి; సుకుమారంబులు = సుకుమారమైనవి; అగు = అయిన; కరచరణోరస్థ్సలంబులు - కర = చేతులు; చరణ = కాళ్ళు; ఉరస్థలంబులు = వక్షస్థలములు; విపులంబులగు - విపులంబులు = విస్తారమైనవి; అగు = అయిన; బాహ్వంస - బాహు = భుజములు; అంస = గూడలు; కంఠ = మెడ; వదనాద్యవయవ - వదన = మోము; ఆది = మొదలగు; అవయవ = అవయవముల; విన్యాసంబులుంగలిగి - విన్యాసంబులున్ = రచనలు; కలిగి = ఉన్నట్టి; ప్రకృతి = వైయక్తిక; సుందరంబగుచు - సుందరంబున్ = అందము; అగుచున్ = కలిగి; స్వతస్సిద్ధదరహాసరుచిరముఖారవిందంబై - స్వతస్సిద్ధ = సహజసిద్ధమగు; దరహాస = చిరునవ్వుతో; రుచిర = వెలుగుతున్న; ముఖ = మోము యనెడి; అరవిందంబు = పద్మము; ఐ = కలిగి; నవనళినదళంబులంబోలి - నవ = నవనవలాడెడి; నళిన = పద్మము యొక్క; దళంబులన్ = రేఖలను; పోలి = పోలెడి; శిశిర = చల్లని; కనీనికలంజెలువొంది - కనీనికలన్ = కనుపాపలతో; చెలువొంది = చక్కనైన; యరుణాయతంబులగు - అరుణ = ఎర్రని; ఆయతంబులు = విశాలమైనవి; అగు = అయిన; నయనంబులచేనొప్పి - నయనంబుల్ = కన్నుల; చేన్ = తోటి; ఒప్పి = ఒప్పియుండి; యన్యూనాధికంబులగు - అన్యూనాధికంబులు = తక్కువెక్కువలులేనివి; అగు = అయిన; కపోల = ముంగురులు; కర్ణ = చెవులు; కంఠ = మెడ; నాసాదండంబులచేఁదేజరిల్లుచు - నాసాదండము = ముక్కుదూలముల; చేన్ = తోటి; తేజరిల్లుచున్ = ప్రకాశించుతూ; నిగూఢస్మితవదనవిభ్రమంబులంబ్రకాశించు - నిగూఢ = దాగిన; స్మిత = చిరునవ్వులుకలిగిన; వదన = ముఖము యొక్క; విభ్రమంబులన్ = శోభలతో; ప్రకాశించు = ప్రకాశించెడి; తన = తన యొక్క; దివ్యమంగళ - దివ్య = దివ్యమైన; మంగళ = శుభకరమైన; విగ్రహంబుచేఁబురసుందరుల - విగ్రహంబున్ = రూపము; చేన్ = వలన; పుర = పురమునందలి; సుందరుల = సుందరీజనముల; మనంబులకత్యంత - మనంబుల్ = మనసుల; కున్ = కు; అత్యంత = అత్యధికమైన; మోహంబుగలుగఁజేయుచు - మోహంబున్ = మోహమును; కలుగ = కలుగునట్లు; చేయుచున్ = చేయుచూ.

5.1-79-| ధూళిచేత - ధూళి = ధూళి; చేత = తోటి; మిగుల - మిగులన్ = మిక్కిలి; ధూసరితంబునై - ధూసరితంబున్ = దుమ్ముకొట్టుకుపోయినది; ఐ = అయ్యి; జడలుగట్టి = జడలుగట్టి; కడుఁబిశంగవర్ణమునగు - కడు = మిక్కిలి; పిశంగ = నలుపుకలసిన పసుపు; వర్ణమున్ = రంగుకలది; అగు = అయిన; కేశపాశమును - కేశ = వెంట్రుకల; పాశమును = సమూహములను; వెలిఁగించుచునితరులెవరుఁదన్నునెఱుఁగకుండ - వెలిగించుచున్ = ప్రకాశింపజేయుచు; ఇతరులు = ఇతరులు; ఎవరున్ = ఎవ్వరు; తన్నున్ = తనను; ఎఱుగకుండ = తెలిసికొనలేకుండ;=

5.1-80-| అవధూతవేషముననిట్లవనిన్ - అవధూత = అవధూత యొక్క; వేషమునన్ = వేషములో; ఇట్లు = ఈ విధముగ; అవనిన్ = భూమిపైన; మలినంబులైన - మలినంబులు = మాసిపోయినవి; ఐన = అయిన; యవయవములతోఁదవిలి - అవయవముల = అవయవముల; తోన్ = తోటి; తవిలి = తగుల్కొని; చరించుచునుండును - చరించుచున్ = తిరుగుతూ; ఉండును = ఉండును; భువి - భువిన్ = నేలపైన; భూతాక్రాంతుఁడయిన - భూత = దయ్యము; ఆక్రాంతుడు = పట్టినవాడు; అయిన = అయిన; పురుషునిమాడ్కిన్ - పురుషుని = మానవుని; మాడ్కిని = వలె.

5.1-81-| జనులకిట్లు - జనుల్ = లోకుల; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; యోగసంచారమెల్ల - యోగసంచారము = యోగపూర్వకసంచారము; ఎల్లన్ = అంతయు; విరుద్ధమనుచునాత్మబుద్ధిఁజూచి - విరుద్ధము = వ్యతిరేకము; అనుచున్ = అనుచూ; ఆత్మ = తనయొక్క; బుద్ధిన్ = మనసులో; చూచి = చూసి;=యజగరంబుమాడ్కినవనిపైనుండె - అజగరంబున్ = కొండచిలువ; మాడ్కిన్ = వలె; అవని = భూమి; పైన్ = మీద; ఉండె = పడియుండెను; బీభత్స = అసహ్యకరమైన; కర్మమునకుఁబాలుపడుచు - కర్మమున్ = కర్మమున; కున్ = కు; పాలుపడుచున్ = పూనుకొనుచు.

5.1-82-| ఇట్లు = ఈ విధముగ; బీభత్సరూపంబున - బీభత్స = అసహ్యకరమైన; రూపంబునన్ = రూపముతో; వసుంధరంబడియుండి - వసుంధరన్ = భూమిపై; పడియుండి = పడియుండి; యన్నంబు - అన్నంబున్ = అన్నమును; భుజించుచు - భుజించుచున్ = తినుచూ; నీరుద్రావుచు - నీరు = నీరు; త్రావుచు = తాగుతూ; మూత్రపురీషంబులు - మూత్ర = మూత్రము; పురీషంబులున్ = మలములు; విడుచుచునవి - విడుచుచున్ = వదలుతూ; అవి = వానిని; శరీరంబునంటంబొరలుచుండు - శరీరంబునన్ = దేహమున; అంటన్ = అంటుకొనుచుండ; పొరలుచుండు = దొర్లుతుండును; మఱియుఁదత్పురీష - మఱియున్ = ఇంకను; తత్ = ఆ; పురీష = మలము యొక్క; సౌగంధ్యయుక్తంబగు - సౌగంధ్య = సుగంధముతో; యుక్తంబు = కూడినది; అగు = అయిన; వాయువు = గాలి; దశదిశలన్ - దశ = పది {దశదిశలు - 1తూర్పు 2ఆగ్నేయము 3దక్షిణము 4నైరుతి 5పశ్చిమము 6వాయవ్యము 7ఉత్తరము 8ఈశాన్యము 9 క్రింద 10 పైన}; దిశలన్ = దిక్కులలోను; దశయోజనపర్యంతంబు - దశ = పది; యోజన = యోజనముల; పర్యంతంబు = వరకు; పరిమళింపంజేయుచుండ - పరిమళింపన్ = పరిమళించునట్లు; చేయుచుండన్ = చేయుచుండగా; గోమృగకాకచర్యలంజరించుచు - గో = పశువుల; మృగ = జంతువుల; కాక = కాకుల వంటి; చర్యలన్ = చర్యలను; చరించుచున్ = వర్తించుచు; భగవదంశంబైన - భగవత్ = భగవంతుని యొక్క; అంశంబు = అంశ; ఐన = అయిన; ఋషభుండు = ఋషభుడు; మహానందంబుననుభవించుచుఁదనయందు - మహానందంబున్ = మహానందమును; అనుభవించున్ = అనుభవించుచుతూ; తన = తన; అందున్ = అందు; సర్వభూతాంతర్యామి - సర్వ = సకల; భూత = జీవుల;

అంతర్యామి = లోననుండువాడు; యగు - అగు = అయిన; వాసుదేవునింబ్రత్యక్షంబుగాఁగనుంగొనుచు - వాసుదేవుని = నారాయణుని; ప్రత్యక్షంబునన్ = ప్రత్యక్షముగా; కనుగొనుచున్ = చూచుచూ; సిద్ధింబొందిన - సిద్ధిన్ = సిద్ధి; పొందిన = పొందినట్టి; వైహాయసమనోజవ - వైహాయస = ఆకాశమున తిరుగుట; మనోజవ = మనసుతో సమానమైన వేగమున తిరుగుట; పరకాయప్రవేశాంతర్ధాన - పరకాయప్రవేశ = ఇతర దేహములలో ప్రవేశించుట; అంతర్ధాన = అదృశ్యమగుట; దూరగ్రహణ = దూరముగానున్నవానిని గ్రహించుట; శ్రవణాది - శ్రవణ = వినుట; ఆది = మొదలగు; యోగసిద్ధులుదమంత - యోగసిద్ధులు = ఐశ్వర్యములు; తమంత = తమంతతామె; వచ్చినంగైకొనకయుండె - వచ్చినన్ = వచ్చినప్పటికిని; కైకొనక = చేపట్టక; ఉండెన్ = ఉండెను; అని = అని; పలికిన = పలికినట్టి; శుక = శుకుడు యనెడి; యోగీంద్రునకుంబరీక్షిన్నరేంద్రుడిట్లనియె - యోగి = యోగులలో; ఇంద్రున్ = ఇంద్రుని వంటివాని; కున్ = కి; పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రుడున్ = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-83-| మునివర - ముని = మునులలో; వర = శ్రేష్ఠుడ; యోగజ్ఞానంబునఁజెఱుపంబడ్డ - యోగ = యోగముయొక్క; జ్ఞానంబునన్ = విజ్ఞానమువలన; చెఱుపంబడ్డ = పోగొట్టబడిన; కర్మములుగల - కర్మములు = కర్మములు; కల = కలిగిన; పెద్దల్ - పెద్దల్ = గొప్పవారు; కనియుండెడి = చూడగలిగెడి; యైశ్వర్యంబును - ఐశ్వర్యంబునున్ = ఐశ్వర్యములు; ఋషభుండెఱిఁగి - ఋషభుండు = ఋషభుడు; ఎఱిగి = తెలిసితెలిసి; యేల - ఏల = ఎందులకు; పొందక = చేపట్టక; యుండెన్ - ఉండెన్ = ఉండెను.

5.1-84-| అనిన - అనినన్ = అనగా; శుకుండిట్లనియె - శుకుండున్ = శుకుడు; ఇట్లు= ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-85-| ధరణీవల్లభ = రాజా {ధరణీవల్లభుడు - ధరణి (భూమికి) వల్లభుడు (భర్త), రాజు}; నీదు = నీ యొక్క; వాక్యములు - వాక్యములున్ = మాటలు; తథ్యంబింతయుందప్పదెట్లరయన్ - తథ్యంబున్ = నిజమే; ఇంతయున్ = ఇదంతా; తప్పదు = తప్పనిది; ఎట్లు = ఏవిధముగ; అరయన్ = చూసిన; వన్యమృగంబు - వన్యమృగంబున్ = అడవిజంతువు; పట్టుబడితానావేళనా - పట్టుబడి = దొరికిపోయి; తాన్ = తను; ఆవేళ = ఆసమయమునకు; ఆ = ఆ; లుబ్ధకున్ - లుబ్ధకున్ = వేటగానిని, బోయను; ధర - ధరన్ = తెలివిగా; వంచించినమాడ్కినింద్రియములన్ - వంచించిన = మోసగించెడి; మాడ్కిన్ = విధముగా; ఇంద్రియములన్ = ఇంద్రియములను; దండించి = నియమించుకొని; చిత్తంబు = మనసు; నిర్భర = భరింపలేని; కామాదులకాసయిచ్చుఁగడు - కామ = కోరికలు; ఆదులన్ = మొదలగువానికి; ఆస = అవకాశము; ఇచ్చున్ = ఇచ్చును; కడు = మిక్కిలి; సంరంభంబుతోఁగ్రక్కునన్ - సంరంభంబుతో = వేడుకతో; క్రక్కునన్ = చటుక్కున.

5.1-86-| చిరకాలతపమునైనను - చిర = ఎక్కువ; కాల = కాలము చేయబడిన; తపమున్ = తపస్సును; ఐననున్ = అయినప్పటికిని; హరియింపఁగనోపుఁజిత్తమని - హరియింపన్ = నాశనముచేయుటకు; ఓపున్ = సమర్థతగలది; చిత్తము = మనసు; అని = అని; పెద్దలు - పెద్దలు = గొప్పవారు; నమ్మరు = విశ్వసింపరు; జారులకున్ - జారుల్ = వ్యభిచారుల; కున్ = కి; జారిణి = వ్యభిచారి; కరణినినడరించు - కరణిన్ = వలె; అడరించు = ఉద్రేకింపజేయును; మనసు = మనసు; కామాదులకున్ - కామ = కోరికలు; ఆదులన్ = మొదలగువాని; కున్ = కి.

5.1-87-| కామక్రోధాదికముల్ = కామక్రోధాదులు {కామక్రోధాదులు - 1కామ 2క్రోధ 3మోహ 4లోభ 5మద 6మాత్సర్యములను అరిషడ్వర్గములు}; భూమీశ్వర = రాజా {భూమీశ్వరుడు - భూమికి ఈశ్వరుడు (ప్రభువు), రాజు}; కర్మబంధములు - కర్మ = కర్మముల; బంధములు = బంధనములు; మఱియునుజేతోమూలములగుటనుదారీ - మఱియునున్ = మిక్కిలిగా; చిత్ = మనసును; మూలములు = కారణముగాకలవి; అగుటన్ = అగుటచే; తారు = వారు; ఈ = ఈ;=మహిలో - మహి = భూమి; లోన్ = పైన; మనసునమ్మరెప్పుఁడు - మనసున్ = మనసుని; నమ్మరు = విశ్వసింపరు; ఎపుడున్ = ఎప్పటికిన్; పెద్దల్ - పెద్దల్ = గొప్పవారు.

5.1-88-| అదిగాన = అందుచేత; యెన్నఁడునైశ్వర్యములనుజేపట్టఁజూడఁడు - ఎన్నడున్ = ఎప్పుడును; ఐశ్వర్యములను = ఐశ్వర్యములను; చేపట్టజూడడు = స్వీకరింపదలచడు; లోకభవ్యులైన - లోక = లోకమున; భవ్యులు = యోగ్యులు; ఐన = అయిన; వారలచేనభివందనంబులుపొంది - వారల = వారి; చేతన్ = చేత; అభివందనంబుల = స్తుతించుటలు; ఒంది = పొంది; వెలయంగనవధూతవేషభాషణంబులనెఱిఁగికొనఁగరాని - వెలయంగ = ప్రసిద్దముగా; అవధూత = అవధూత; వేష = వేషము; భాషణంబులన్ = వాక్కులతో; ఎఱిగికొనగరాని = తెలియలేని; భగవత్స్వరూపంబుగలిగి - భగవత్ = భగవంతుని; స్వరూపంబున్ = స్వరూపమును; కలిగి = కలిగుండి; యారూపమందుఁబరమ - ఆ = ఆ; రూపమున్ = రూపము; అందున్ = అందు; పరమ = అత్యుత్కృష్టమైన; యోగధ్యానపరులకునెల్ల - యోగధ్యాన = యోగధ్యానమునందు; పరులు = నిష్ట కలవారి; కున్ = కి; ఎల్లన్ = అందరకు; దేహత్యాగ = శరీరమును త్యజించెడి; సమయంబునంతలోనఁజూపుచుండియు - సమయంబున్ = కాలమును; అంతలోన్ = అంతలోనే; చూపుచుండియున్ = చూపెడుతూ.

5.1-88.1-| దేహంబుఁబాపనిచ్చగించెనచ్చట - దేహంబున్ = శరీరమును; పాపన్ = విడువవలెనని; ఇచ్చగించెన్ = భావించెను; అచ్చటన్ = అక్కడ; దివ్యయోగీంద్రుఁడాద్యుఁడతుల - దివ్య = గొప్ప; యోగి = యోగులలో; ఇంద్రుండున్ = ఇంద్రునివంటివాడు; ఆద్యుడున్ = మొదటివాడు; అతుల = సాటిలేని; దివ్యప్రకాశకుఁడమరవరుడు - దివ్య = దివ్యమైన; ప్రకాశకుడు = ప్రకాశముగలవాడు; అమర = దేవతలలో; వరుడు = శ్రేష్ఠుడు; పరమపురుషుండు - పరమ = అత్యుత్తమమైన; పురుషుండు = పురుషుడు; ఋషభుండు = ఋషభుడు; పార్థివేంద్ర = రాజా.

5.1-89-| అంత - అంతన్ = అంతట; విముక్తలింగుండు - విముక్తలింగుడు = పరమహంస {విముక్తలింగుడు - లింగదేహము (తనను గుర్తించెడి చిహ్నములు) నుండి విడువబడినవాడు, పరమహంస}; భగవంతుండునగు - భగవంతుండు = భగవంతుడు; అగు = అయిన; ఋషభుండు = ఋషభుడు; మనంబున - మనంబునన్ = మనసులో; దేహాభిమానంబు - దేహ = శరీరముపైన; అభిమానంబున్ = ఆసక్తిని; విసర్జించి = విడిచిపెట్టి; కులాల = కుమ్మరి; చక్రంబు - చక్రంబున్ = చక్రము; కులాలునిచేత - కులాలుని = కుమ్మరివాని; చేతన్ = చేత; భ్రమియింపంబడి = తిప్పబడి; విసృష్టంబయ్యు - విసృష్టంబున్ = విడువబడినది; ఆయ్యున్ = అయినప్పటికిని; భ్రమించు = తిరిగెడు; గతింబ్రాచీన - గతిన్ = విధముగా; ప్రాచీన = పూర్వకర్మము యొక్క; సంస్కార = సంస్కారములు; విశేషంబగునభిమానాభాసంబున - విశేషంబున్ = విశేషమైనవి; అగు = అయిన; అభిమాన = అభిమానము యొక్క; అభాసంబునన్ = లేకపోవుటచే; దేహచలనాదికంబులనొప్పి - దేహ =

దేహము; చలన = కదులుట; ఆదికంబులన్ = మొదలగువానితో; ఒప్పి = చక్కగా; యుండియు - ఉండియున్ = ఉండినప్పటికిని; యోగమాయా = యోగమాయ; వాసనచే - వాసన = అగరుల; చేన్ = తోటి; యుక్తుండయ్యె - యుక్తుండు = కూడియున్నవాడు; అయ్యెన్ = అయ్యెను; మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; ఋషభుండొక్క - ఋషభుండు = ఋషభుడు; ఒక్క = ఒక; దినంబునంగొంకణవంక - దినంబునన్ = దినమున; కొంకణ = కొంకణి; వంక = వంగ; పట = పటము; కుటకంబులను - కుటకంబులు = కుటకములు; అను = యనెడి; దక్షిణ = దక్షిణ; కర్ణాట = కర్నాటకము; దేశంబులకు - దేశంబుల్ = దేశముల; కున్ = కి; యదృచ్ఛంజని - అదృచ్ఛన్ = అప్రయత్నముగా; చని = వెళ్ళి; కుటకాచలోపవనంబున - కుటక = కుటకముయనెడి; అచల = పర్వతముయొక్క; ఉపవనంబునన్ = ఉపవనమునందు; నిజాస్యకృత - నిజ = తన; అస్య = నోటితో; కృత = చేసిన; శిలాకబళుండగుచునున్మత్తుని - శిలా = రాళ్ళ; కబళుండు = భుజించువాడు; అగుచున్ = అగుచూ; ఉన్మత్తుని = పిచ్చివాని; చందంబున - చందంబునన్ = వలె; వికీర్ణకేశుండు - వికీర్ణ = చెదరిన; కేశుండు = వెంట్రుకలు గలవాడు; దిగంబరుండునై - దిగంబరుండున్ = నగ్నముగానున్నవాడు; ఐ = అయ్యి; సంచరింప - సంచరింపన్ = తిరుగుతుండగ; వాయువేగ - వాయు = వాయువుల; వేగ = వేగమువలన; విధూత = ఊపబడిన; వేణు = వెదురుకర్రల; సంఘర్షణ = రాపిడి వలన; సంజాతంబగునుగ్రదావానలంబు - సంజాతంబు = పుట్టినది; అగు = అయిన; ఉగ్ర = భయంకరమైన; దావానలంబున్ = కారుచిచ్చు; తద్వనంబు - తత్ = ఆ; వనంబున్ = అడవిని; దహింపనందు - దహింపన్ = కాల్చివేయగా; అందున్ = దానిలో; దగ్ధుండయ్యెనంతనతని - దగ్ధుండున్ = కాలిపోయినవాడు; అయ్యెన్ = అయ్యెను; అంతన్ = అంతట; అతని = అతని; కృత్యంబులు - కృత్యంబులున్ = పనులు; తద్దేశవాసులగు - తత్ = ఐ; దేశ = దేశమందు; వాసులు = నివాసముండెడివారు; అగు = అయిన; జనంబులుచెప్పనర్హన్నామకుండగుదద్రాష్ట్రాధిపతి - జనంబులున్ = జనులు; చెప్పన్ = చెప్పగా; అర్హన్ = అర్హతుడు యనెడి; నామకుండు = పేరుగలవాడు; అగు = అయిన; తత్ = ఆ; రాష్ట్రా = దేశమునకు; అధిపతి = రాజు; విని = విని; నిజధర్మంబులంబరిత్యజించి - నిజ = తన; ధర్మంబులన్ = మతములను; పరిత్యజించి = విడిచి; స్వదేశస్థులతోడంగూడిదానా - స్వ = స్వంత; దేశస్థులన్ = దేశవాసుల; తోడన్ = తోటి; కూడి = కలిసి; తాన్ = అతను; ఆ = ఆ; యాచారంబులనంగీకరించి - ఆచారంబులన్ = ఆచారములను; అంగీకరించి = స్వీకరించి; యధర్మబహుళంబగు - అధర్మ = అధర్మము; బహుళంబున్ = పెచ్చుపెరిగినది; అగు = అయిన; కలియుగంబున - కలియుగంబునన్ = కలియుగములో; భవితవ్యతచే - భవితవ్యత = జరుగవలసినదాని; చేన్ = గురించి; విమోహితుండై - విమోహితుండు = మిక్కిలి మోహమున పడినవాడు; ఐ = అయ్యి; మనుజులనసమంజసంబగు - మనుజులన్ = మానవులలో; అసమంజసంబున్ = అవలంబింప తగనిది; అగు = అయిన; పాషాండ = పాషాండ, వేదమార్గవ్యతికర; మతాభినివేశులంజేసె - మతా = మతములందు; అభినివేశులన్ = శ్రద్ధగలవారిగా; చేసెన్ = చేసెను; మఱియునుగలియుగంబునందు - మఱియున్ = ఇంకను; కలియుగంబున్ = కలియుగము; అందున్ = లో; మనుజాధములు - మనుజ = మానవులైన; అధములు = నీచులు; దేవమాయామోహితులై - దేవ = దేవుని యొక్క; మాయా = మాయచే; మోహితులు = మోహమునపడినవారు; ఐ = అయ్యి; శాస్త్రోక్త - శాస్త్ర = వేదశాస్త్రములలో; ఉక్త = చెప్పబడిన; శౌచారంబులు - శౌచ = శుచియైన; ఆచారంబులన్ = ఆచారములను; విడిచి = విడిచిపెట్టి; నిజేచ్ఛంజేసి - నిజ

= తమ; ఇచ్చంజేసి = ఇష్టానుసారము; దేవతాహేళనంబులు - దేవతా = దేవతలను; హేళనంబున్ = అపహాస్యము; చేయుచునస్నానాచమనాశౌచ - చేయుచున్ = చేయుచూ; అస్నాన = స్నానముచేయకపోవుట; అనాచమన = అచమనముచేయకపోవుట; అశౌచ = శుద్ధిచేసుకొనని; కేశోల్లుంఛనాదికాపవిత్ర - కేశ = శిరోజములను; ఉల్లుంఛన = కత్తిరించుట, క్షౌరము; ఆదిక = మొదలగు; అపవిత్ర = పవిత్రముకాని; వ్రతంబులంజేయుచునధర్మ - వ్రతంబులన్ = పనులను; చేయుచున్ = చేయుచూ; అధర్మ = అధర్మముల; బహుళంబగు - బహుళంబున్ = అధికము; అగు = అయిన; కలియుగంబునంజెఱుపంబడ్డ - కలియుగంబునన్ = కలియుగములో; చెఱుపంబడ్డ = పోగొట్టబడిన; బుద్ధి - బుద్ధిన్ = బుద్ధి; ధర్మంబులంగలిగి - ధర్మంబులన్ = ధర్మములును; కలిగి = కలిగి; వేదబ్రాహ్మణయజ్ఞపురుషుల - వేద = వేదములను; బ్రాహ్మణ = బ్రాహ్మణులను; యజ్ఞపురుషులన్ = యజ్ఞపురుషులను; దూషించుచు - దూషించుచున్ = దూషించుతూ; లోకంబులందమతము - లోకంబుల్ = లోకముల; అంద = లో; తమతమ = వారివారి; మతంబులకుందామే - మతంబుల్ = మతముల; కున్ = కు; తామే = వారే; సంతసిల్లుచునవేదమూలంబగు - సంతసిల్లుచున్ = సంతృప్తిపడిపోతూ; అవేద = వేదములుకాని; మూలంబు = ప్రమాణములుగలవి; అగు = అయిన; స్వేచ్ఛంజేసి = ఇష్టానుసారము; ప్రవర్తించి = తిరుగుతూ; యంధపరంపరచే - అంధ = గుడ్డి; పరంపర = ఆచారపుసమూహముల; చేన్ = అందు; విశ్వాసంబుచేసి - విశ్వాసంబున్ = నమ్మకట; చేసి = చేసిన; తమంతన = వారంతటవారే; యంధతమసంబునంబడుచునుండుదురీ - అంధతమసంబునన్ = గుడ్డిచీకటిలో; పడుచునుండుదురు = పడుతుందురు; ఈ = ఈ; ఋషభుని = ఋషభుని; యవతారంబు - అవతారంబున్ = అవతారము; రజోవ్యాప్తులగు - రజః = రజోగుణములు; వ్యాప్తులు = అతిశయించినవారు; అగు = అయిన; పురుషులకు - పురుషుల్ = వ్యక్తుల; కున్ = కు; మోక్షమార్గంబునుపదేశించుటకునయ్యెనదియునుంగాక - మోక్ష = ముక్తికి; మార్గంబున్ = దారిని; ఉపదేశించుట = తెలియజెప్పుట; కున్ = కు; అయ్యెన్ = అయినది; అదియునున్ = అంతే; కాక = కాకుండగ; సప్తసముద్రపరివృతంబులగునీ - సప్తసముద్ర = సప్తసముద్రములచే; పరివృతంబులు = చుట్టబడినవి; అగు = అయిన; ఈ = ఈ; భూద్వీపవర్షంబులందలి - భూ = భూమండలపు; ద్వీప = ద్వీపములు; వర్షంబులున్ = వర్షములు; అందలి = వానిలోని; జనంబులు - జనంబులున్ = జనులు; దివ్యావతారప్రతిపాదకంబులతిశుద్ధంబులునగునెవ్వని - దివ్య = దేవుని యొక్క; అవతార = అవతారములను; ప్రతిపాదికంబులున్ = స్థాపించునవి; అతి = మిక్కలి; శుద్ధంబులున్ = పరిశుద్ధమైనవి; అగు = అయిన; ఎవ్వని = ఎవని; కృత్యంబులుగీర్తింతురు - కృత్యంబులున్ = పనులను; కీర్తింతురు = స్తుతింతురో; మఱియునెవ్వని - మఱియున్ = ఇంకను; ఎవ్వని = ఎవని యొక్క; యశంబుననతికీర్తిమంతుండగు - అంశంబునన్ = అంశతోటి; అతి = మిక్కలి; కీర్తిమంతుడు = కీర్తిగలవాడు; అగు = అయిన; ప్రియవ్రతుండుగలిగెనెందు - ప్రియవ్రతుండు = ప్రియవ్రతుడు; కలిగెన్ = జన్మించెనో; ఎందున్ = ఎక్కడైతే; జగదాద్యుండగు - జగత్ = విశ్వమునకు; అద్యుండు = కారణభూతుడు; అగు = అయిన; పురాణపురుషుండవతారంబునొంది - పురాణపురుషుండు = విష్ణువు; అవతారంబున్ = అవతారమును; ఒంది = పొంది; కర్మహేతుకంబులుగాని - కర్మ = కర్మములకు; హేతుకంబులు = కారణములు; కాని = కాని; మోక్షధర్మంబులందెలిపె - మోక్ష = ముక్తి యొక్క; ధర్మంబులన్ = లక్షణములను; తెలిపెను = తెలిపెను; వెండియునెవ్వండు - వెండియున్ = మరల; ఎవ్వండు = ఎవరైతే; యోగమాయాసిద్ధులనసద్భూతంబు

లగుటంజేసి - యోగమాయాసిద్ధులను = ఐశ్వర్యములను; అసద్భూతంబులు = సత్యదూరమైనట్టివి; అగుటన్ = అగుట; చేసి = వలన; నిరసించెనట్టి - నిరసించెన్ = తిరస్కరించెను; అట్టి = అటువంటి; ఋషభునితోడఁదత్సిద్ధికృతప్రయత్నులగునితరయోగీశ్వరులు - ఋషభుని = ఋషభుని; తోడన్ = తోటి; తత్ = ఆ యొక్క; సిద్ధిన్ = సిద్ధులకై; కృత = చేసిన; ప్రయత్నులు = ప్రయత్నములుగలవారు; అగు = అయిన; యోగి = యోగులలో; ఈశ్వరులు = శ్రేష్ఠులు; మనోరథంబుననైననెట్లు - మనోరథంబునన్ = కోరికలలోన; ఐనన్ = అయినప్పటికి; ఎట్లు = ఏవిధముగ; సరి = సాటి; యగుదురిట్లు - అగుదురు = అయ్యెదరు; ఇట్లు = ఈ విధముగ; సకలవేదలోక - సకల = అఖిల; వేద = వేదములకు; లోక = లోకములకు; దేవబ్రాహ్మణులకు - దేవ = దేవతలకు; బ్రాహ్మణ = బ్రాహ్మణుల; కున్ = కు; గోవులకుంబరమగురుండు - గోవుల్ = ఆవుల; కున్ = కు; పరమ = అత్యున్నతమైన; గురుండు = గురువు; భగవంతుండునగు - భగవంతుండున్ = భగవంతుడు; అగు = అయిన; ఋషభుని = ఋషభుని; చరిత్రంబు - చరిత్రంబున్ = చరిత్ర; విసినవారలకు - విసిన = విన్న; వారల్ = వారి; కున్ = కి; దుశ్చరితంబులుదొలంగు - దుశ్చరితంబులు = పాపపు వర్తనములు; తొలంగు = తొలగిపోవును; మంగళంబులు - మంగళంబులున్ = శుభకరములు; సిద్ధించు - సిద్ధించున్ = కలుగును; మిక్కిలి = అధికమైన; శ్రద్ధతోడనెవ్వండు - శ్రద్ధ = శ్రద్ధ; తోడన్ = తోటి; ఎవ్వండున్ = ఎవరైతే; విను - వినున్ = వినునో; వినిపించు - వినిపించున్ = వినిపించునో; వానికి - వాడు = వాడు; కిన్ = కి; హరిభక్తి - హరి = విష్ణువు పైన; భక్తి = భక్తి; దృఢంబగునట్టి - దృఢంబున్ = గట్టిపడుట; అగున్ = జరుగును; అట్టి = అటివంటి; హరిభక్తి - హరి = విష్ణువు పైన; భక్తి = భక్తి యందు; తాత్పర్యంబునంబెద్దలు - తాత్పర్యంబునన్ = నిష్ఠ వలన; పెద్దలు = గొప్పవారు; భాగవతులగుటంజేసి - భాగవతులు = భాగవతానుయాయులు; అగుటన్ = అగుట; చేసి = వలన; సంప్రాప్తసర్వపురుషార్థులగుచు - సంప్రాప్త = లభించిన; సర్వ = సమస్తమైన; పురుషార్థులు = పురుషార్థములుగలవారు {పురుషార్థంబులు - ధర్మార్థకామమోక్షములు, పురుషులు అర్థించదగినవి (కోరదగినవి)}; అగుచున్ = అగుచూ; వివిధ = అనేకమైన; వృజిన = పాపములకు; హేతుకంబగు - హేతుకంబు = కారణభూతములు; అగు = అయిన; సంసారతాపంబునుబాసి - సంసార = సాంసారిక; తాపంబులన్ = బాధలనుండి; పాసి = విడువడి; యవిరతంబుఁదద్భక్తియోగామృతస్నానంబుచేసి - అవితరంబున్ = ఎడతెగని; తత్ = అతనియొక్క; భక్తియోగ = భక్తియోగము యనెడి; అమృత = అమృతమునందు; స్నానంబున్ = స్నానములు; చేసి = చేసిన; పరమపురుషార్థంబయిన - పరమ = అత్యున్నతమైన; పురుషార్థంబున్ = పురుషార్థము; అయిన = ఐనట్టి; మోక్షంబునుజెందుదురని - మోక్షంబునున్ = మోక్షమును; చెందుదురు = చెందుదురు; అని = అని; సప్తద్వీపవాసులవారు - సప్తద్వీప = సప్తద్వీపములందు {సప్తద్వీపములు - 1జంబూ(జంబూద్వీపము) 2ప్లక్ష(ప్లక్షద్వీపము) 3శాల్మలిద్వీప(శాల్మలీద్వీపము) 4కుశ(కుశద్వీపము) 5క్రౌంచ(క్రౌంచద్వీపము) 6శాక(శాకద్వీపము) 7పుష్కరములు(పుష్కరద్వీపములు)}; వాసులవారు = నివసించువారు; నేఁడునుంగొనియాడుచుండుదురు - నేడునున్ = ఈనాటికిని; కొనియాడుచుందురు = కీర్తించుతుందురు.

5.1-90-| యాదవులకు - యాదవుల్ = యాదవుల; కున్ = కు; మీకునత్యంత - మీరు = మీరు; కున్ = కును; అత్యంత = అత్యున్నతమైన; కులగురువైన - కులగురువు = కులగురువు; ఐనన్ = అయినట్టి; కృష్ణుఁడెచటనైనఁగలఁడు - కృష్ణుడు = కృష్ణుడు; ఎచటన్ = ఎక్కడను; ఐనన్ = అయినను; కలడు = ఉన్నాడు; కొలుచువారికెల్ల - కొలుచు = సేవించెడి; వారు =

వారి; కిన్ = కి; ఎల్లన్ = అందరకు; సులభుఁడై - సులభుడు = సుళువుగా లభించువాడు; ఐ = అయ్యి; మోక్షంబునిచ్చుఁజింతచేయనేల - మోక్షంబున్ = ముక్తిని; ఇచ్చున్ = ఇచ్చును; చింతచేయన్ = వగచుట; ఏల = ఎందులకు; నీకు - నీకున్ = నీకు.

5.1-91-| నిత్యానుభూతమౌ - నిత్య = శాశ్వతమైన; అనుభూతము = అనుభవింపబడుతున్నది; ఔ = అయిన; నిజరూపలాభనివృత్తమై - నిజరూప = స్వస్వరూపము; లాభ = జ్ఞానమువలన; నివృత్తమై = తొలగింపబడినదై; తగు = తగిన; మహాతృష్ణగలిగి - మహాతృష్ణ = తరుగనికోరికలు; కలిగి = పొంది; యతులితవిపులమాయారచితంబైన - అతులిత = సాటిలేని; విపుల = విస్తారమైన; మాయా = మాయచేత; రచితంబున్ = ఏర్పరుపబడినది; ఐనన్ = అయినట్టి; లాభంబునకుఁదగులంబులేని - లాభంబున్ = ప్రయోజనమున; కున్ = కు; తగులంబు = లాలస; లేని = లేనట్టి; మతిగల్గి - మతిన్ = బుద్ధి; కల్గి = ఉండి; లోకులనతివేడ్కఁగరుణించి - లోకులన్ = ప్రజలను; అతి = మిక్కిలి; వేడ్కన్ = సంతోషముతో; కరుణించి = దయచూపి; యభయదానంబిచ్చి - అభయ = అభయ, రక్షణ; దానంబున్ = ప్రదానము; ఇచ్చి = ఇచ్చి; యందఱికిలనవ్యయంబై - అందఱ = అందరి; కిన్ = కి; ఇలన్ = భూమిపైన; అవ్యయంబు = తరుగనిది; ఐ = అయ్యి; దివ్యమై - దివ్యము = దివ్యమైనది; ఐ = అయ్యి; మహానందమై - మహానందము = గొప్ప ఆనందము; ఐ = కలిగి; యత్యంతసేవ్యమై - అత్యంత = అత్యున్నతమైన; సేవ్యము = సేవింపదగినది; ఐ = అయ్యి; యతులమైన - అతులమున్ = సాటిలేనిది; ఐనన్ = అయినట్టి.

5.1-91.1-| తనదు = తనయొక్క; లోకంబు - లోకంబున్ = లోకమును; చూపంగఁదగిన - చూపంగన్ = చూపుటకు; తగిన = తగినది; యట్టి - అట్టి = అటువంటి; మోక్షమార్గంబునెఱిఁగించి - మోక్ష = ముక్తిని చేరెడి; మార్గంబున్ = దారిని; ఎఱిగించి = తెలిపి; ముక్తదేహుఁడగుచుఁదాదాత్మ్యమొందెఁబ్రత్యక్షవిష్ణుపైన - ముక్తదేహుడు = మరణించినవాడు {ముక్తదేహుడు - విడిచిన దేహముగలవాడు, మరణించినవాడు}; అగుచున్ = అగుచూ; తాదాత్మ్యంబున్ = తాదాత్మ్యమును; ఒందెన్ = పొందెను; ప్రత్యక్ష = సాక్షాత్; విష్ణువు = విష్ణుమూర్తి; ఐనన్ = అయినట్టి;=ఋషభుండు = ఋషభుడు; జనులకునద్భుతముగ - జనులు = ప్రజలు; కున్ = కి; అద్భుతముగ = ఆశ్చర్యకరమగునట్లు.

5.1-92-| భరతుండంత - భరతుండు = భరతుడు; అంతన్ = అంతట; ధరాతలంబుఁగడకంబాలించుచున్ - ధరాతలంబున్ = భూమండలమును; కడకన్ = పూని; పాలించుచున్ = పరిపాలించుచూ; ధారుణీశ్వరచంద్రుండగు - ధారుణీశ్వర = రాజులలో {ధారుణీశ్వరుడు - ధరణికి ఈశ్వరుడు, రాజు}; చంద్రుండు = చంద్రునివంటివాడు; అగు = అయిన; విశ్వరూపునకు - విశ్వరూపున్ = విశ్వరూపుని; కున్ = కి; మున్ = ఇంతకుముందు; సంజాతయై - సంజాత = జన్మించినది; ఐ = అయ్యి; యుండి - ఉండి = ఉండి; నిర్భరకాంతిన్ - నిర్భర = నిబ్బరమైన; కాంతిన్ = ప్రకాశముతో; విలసిల్లు = విరాజిల్లెడి; పంచజని = పంచజని; పేరంగల్లు - పేరన్ = పేరు; కల్లు = ఉన్నట్టి; కాంతామణింగరమర్థిన్ - కాంతా = స్త్రీలలో {కాంత - మనోహరమైనయామె, స్త్రీ}; మణిన్ = మణివంటియామెను; కరము = మిక్కలిగ; అర్థిన్ = కోరినవాడై; ధరఁబెండ్లియాడె - ధరన్ = మనస్ఫూర్తిగా; పెండ్లియాడెన్ = పెండ్లాడెను; శుభలగ్నంబందు - శుభ = శుభకరమైన; లగ్నంబున్ = ముహూర్తము; అందున్ = అందు; భూవల్లభా = రాజా {భూవల్లభుడు - భూమికి వల్లభుడు (పతి), రాజు}.

5.1-93-| ఇట్లు = ఈ విధముగ; వివాహితుండై - వివాహితుండు = వివాహముచేసుకొన్నవాడు; ఐ = అయ్యి; యా - ఆ = ఆ; పంచజనివలననహంకారంబునంబంచతన్మాత్రలుజనించిన - పంచజని = పంచజని; వలనన్ = వలన; అహంకారంబునన్ = అహంకారము వలన; పంచతన్మాత్రలు = పంచతన్మాత్రలు {పంచతన్మాత్రలు - 1 శబ్దము 2 స్పర్శము 3 రూపము 4 రుచి 5 వాసన}; జనించిన = పుట్టెడి; తెఱంగున - తెఱంగునన్ = విధముగ; సుమతి = సుమతి; రాష్ట్రభృత్సుదర్శనాచరణ - రాష్ట్రభృత్ = రాష్ట్రభృత్తు; సుదర్శన = సుదర్శనుడు; ఆచరణ = ఆచరణుడు; ధూమ్రకేతువులనుసేవురు - ధూమ్రకేతువు = ధూమ్రకేతువు; అను = అనెడి; ఏవురన్ = ఐదుగురిని; పుత్రులంబుట్టించెనటమున్న - పుత్రులన్ = కుమారులను; పుట్టించెన్ = పుట్టించెను; అటమున్న = అంతకుపూర్వము; యజనాభంబను - అజనాభంబు = అజనాభము {అజనాభము - అజ (మేషము) రాశి నాభము (ముఖ్యముగాగలది), రాశిచక్రము}; అను = అనెడి; పేరంబరఁగు - పేరన్ = పేరుతో; పరగు = ప్రసిద్ధమైన; వర్షంబు - వర్షంబున్ = వర్షము, భూఖండము; భరతుండు = భరతుడు; పాలించు = పాలించిన; కతంబున - కతంబునన్ = కారణముచేత; భారతవర్షంబునాఁబరగెనంత - భారతవర్షంబున్ = భారతవర్షము; నా = అని; పరగెన్ = ప్రసిద్ధమైనది; అంతన్ = అంతట;=

5.1-94-| భరతుఁడు - భరతుడు = భరతుడు; నిజపితలేలిన - నిజ = తన; పితలు = తండ్రులు, పూర్వులు; ఏలిన = పాలించిన; కరణినిగర్మములనెల్లఁగైకొని - కరణిన్ = విధముగ; కర్మములన్ = సత్కర్మలను; ఎల్లన్ = అన్నిటిని; కైకొని = స్వీకరించి; ప్రజలన్ = ప్రజలను; హరికృపనొందుచునేలెను - హరి = విష్ణుమూర్తి; కృపన్ = కరుణను; ఒందుచున్ = పొందుతూ; ఏలెన్ = పరిపాలించెను; ధరణీసురవరులు - ధరణీసుర = బ్రాహ్మణులలో; వరులు = ఉత్తములు; పొగడ - పొగడన్ = కీర్తించగా; ధరణీనాథా = రాజా {ధరణీనాథ - ధరణి (భూమికి) నాథుడు, రాజు}.

5.1-95-| భగవంతుఁడగు - భగవంతుడు = హరి; అగు = అయిన; జగద్భరితునల్పంబులునధికంబులైన - జగద్భరితున్ = నారాయణుని {జగత్భరితుడు - జగత్తును భరించెడివాడు, విష్ణువు}; అల్పంబులున్ = చిన్నవి; అధికంబులున్ = పెద్దవి; ఐన = అయినట్టి; పెక్కధ్వరముల - పెక్కు = అనేకమైన; అధ్వరములన్ = యజ్ఞములచే; దర్శపూర్ణిమలచేఁదగను జాతుర్మాస్యములనగ్నిహోత్రమువలనఁగడఁకఁబశుసోమములచేతఁబలుమాఱుఁబూజించి - దర్శ = అమావాస్యనాటి యాగములు; పూర్ణిమ = పున్నమినాటి యాగములు; చేన్ = వలన; చాతుర్మాస్యములన్ = త్రికాలములందు {చాతుర్మాసములు - నాలుగు నెలలచొప్పున యుండెడి త్రికాలములు (ఎండాకాలము, వర్షాకాలము, చలికాలము)}; అగ్నిహోత్రము = హోమము; వలనన్ = తోటి; కడకన్ = పూని; పశుసోమముల్ = పశుయాగముల {పశుసోమములు - పశువులను బలిచ్చెడి సోమములు (యజ్ఞములు)}; చేతన్ = చేత; పలుమఱు = మాటిమాటికిని; పూజించి = పూజించి;= =వేదోక్తమైన - వేద = వేదములందు; ఉక్తము = ఉదహరింపబడినవి; ఐన = అయిన; యా - ఆ = ఆ; విమలకర్మములఁగల్గు - విమల = స్వచ్ఛమైన; కర్మములన్ = కర్మలలో; కల్గు = ఉండెడి; ధర్మంబుఁబురుషోత్తమార్పణంబుగఁజేయుచును - ధర్మంబున్ = ధర్మములను; పురుషోత్తమ = నారాయణునికి {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు, విష్ణువు}; అర్పణంబుగన్ = అర్పించెడిది యగునట్లు; చేయుచున్ = చేయుచూ; మఖంబులను - మఖంబులనున్ = యాగములయందు; మంత్రములనుబలికెడునా - మంత్రములను = మంత్రములను; పలికెడు = ఉచ్చరించెడి; ఆ = ఆ.

5.1-95.1-| ద్రైవములను = బ్రాహ్మణులను; శ్రీశునవయవంబులుగాఁగ - శ్రీశు = విష్ణుని; అవయవంబులున్ = అవయవములు; కాగన్ = అన్నట్లు; భూధవుఁడు - భూధవుడు = రాజు {భూధవుడు - భూమికి భర్త, రాజు}; ప్రేమననుదినంబునుబాయక - ప్రేమన్ = ప్రీతిపూర్వకముగ; అనుదినంబును = ప్రతిదినమును; పాయకన్ = విడువక; ఘనతఁదలఁచి - ఘనతన్ = గొప్పగా; తలచి = భావించుతూ; యఖిల - అఖిల = సమస్తమైన; రాజ్యానుసంధానుఁడగుచునుండె - రాజ్య = రాజ్యమును; అనుసంధానుడు = కూర్చెడివాడు; అగుచునుండె = అగుతుండె.

5.1-96-| ఈరీతిఁగర్మసిద్ధులనారయనత్యంతశుద్ధమగు - ఈ = ఈ; రీతిన్ = విధముగ; కర్మ = వేదకర్మములు; సిద్ధులన్ = సిద్ధించుటలను; ఆరయన్ = తరచిచూసిన; అత్యంత = మిక్కలి; శుద్ధము = స్వచ్ఛమైనది; అగు = అయిన; చిత్తముతోనా - చిత్తము = మనసు; తోన్ = తోటి; ఆ = ఆ; రాచపట్టి = రాకుమారుడు; భరతుఁడు - భరతుడు = భరతుడు; ధారుణిఁబాలించెనధికధర్మాన్వితుఁడై - ధారుణిన్ = భూమండలమును; పాలించెన్ = పరిపాలించెను; అధిక = మిక్కిలి; ధర్మ = ధర్మములతో; అన్వితుడు = కూడినవాడు; ఐ = అయ్యి.

5.1-97-| మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; భరతుండు = భరతుడు; శ్రీవత్స = శ్రీవత్సమనెడు పుట్టుమచ్చ; కౌస్తుభ = కౌస్తుభమణి; వనమాలాలంకృతుండును - వనమాల = వనమాలలచే; అలంకృతుండును = అలంకరింపబడినవాడు; సుదర్శనాద్యాయుధోపలక్షితుండును - సుదర్శన = సుదర్శన చక్రము; ఆది = మొదలగు; ఆయుధ = ఆయుధములతో; ఉపలక్షితుండును = దర్శింపబడువాడు; నిజభక్తజనహృదయారవింద - నిజ = తన; భక్త = భక్తులైన; జన = వారి; హృదయ = హృదయములనెడి; అరవింద = పద్మములందు; నివాసుండును బరమపురుషుండునునైన - నివాసుండును = నివసించెడివాడు; పరమపురుషుడు = పరమపురుషుడు; ఐన = అయినట్టి; వాసుదేవుని = నారాయణుని {వాసుదేవుడు - వసించెడి (స్థితికి) దేవుడు, విష్ణువు}; యందునధికభక్తిననుదినంబునుజేయుచుఁనేఁబదిలక్షలవేలేండ్లు - అందున్ = ఎడల; అధిక = అధికమైన; భక్తిన్ = సేవించుటను; అనుదినంబున్ = ప్రతిదినమును; చేయుచున్ = ఆచరించుతూ; ఏబదిలక్షల = ఏభైలక్షల (50, 00, 000); వేలేండ్లు = దివ్యసంవత్సరములు; రాజ్యంబుచేసి - రాజ్యంబున్ = రాజ్యమును; చేసి = పాలించి; పితృపితామహాద్యాయాతంబగునా - పితృపితామహాది = వంశపారంపర్యముగా {పితృపితామహాది - తండ్రి తాత మొదలగు వారినుండి వచ్చెడివి, వంశపారంపర్యము}; ఆయతంబున్ = వచ్చినది; అగున్ = అయిన; ఆ = ఆ; ధనంబును - ధనంబునున్ = సంపదలను; యథార్థంబుగఁబుత్రులకుఁబంచియిచ్చి - యథా = తగిన; అర్థంబుగన్ = అర్హతల ప్రకారముగ; పుత్రుల్ = కుమారులు; కున్ = కి; పంచియిచ్చి = పంచేసి; బహువిధ - బహు = అనేక; విధ = విధములైన; సంపదలుగల - సంపదలు = సంపదలు; కల = ఉన్నట్టి; గృహంబునుబాసి - గృహంబునున్ = ఇంటిని; పాసి = విడిచి; పులహాశ్రమంబునకరిగెనంత - పులహ = పులహుని; ఆశ్రమంబున్ = ఆశ్రమమున; కున్ = కు; అరిగెన్ = వెళ్లెను; అంత = అప్పుడు.

5.1-98-| ఏ = ఏ; యాశ్రమంబుననిందిరాధీశ్వరుఁడచ్చటి - ఆశ్రమంబునన్ = ఆశ్రమములో; ఇందిరాధీశ్వరుడు = విష్ణుమూర్తి {ఇందిరాధీశ్వరుడు - ఇందిర (లక్ష్మీదేవి)కి ఈశ్వరుడు (భర్త), విష్ణువు}; అచటి = అక్కడి; వారలనాదరించి - వారలన్ = జనులను; ఆదరించి = మన్నించి; ప్రత్యక్షముననుండుఁబాయక - ప్రత్యక్షమునన్ = ప్రత్యక్షముగ; ఉండున్ = ఉండనో;

పాయకన్ = విడువక; యెప్పుడునట్టి - ఎప్పుడున్ = ఎల్లప్పుడు; అట్టి = అటువంటి; రమ్యంబైన - రమ్యంబు = చక్కటిది; ఐన = అయిన; యాశ్రమమున - ఆశ్రమమున = ఆశ్రమమునందు; నిలిచి = ఉండి; సాలగ్రామములుగల - సాలగ్రామములున్ = సాలగ్రామశిలలు {సాలగ్రామము - విష్ణుమూర్తి చిహ్నాంకిత శిలావిశేషము}; కల = కలిగిన; గండకీ = గండకి యనెడి; నది = నది; యెందునెంతయుఁగదిసి - ఎందున్ = ఎక్కడైతే; ఎంతయున్ = మిక్కలి; కదిసి = సమీపించి; యుండు - ఉండున్ = ఉండనో; నచ్చోటనేకాకి - అచ్చోటన్ = అక్కడ; ఏకాకి = ఒంటరి; యగుచును - అగుచునున్ = అగుచు; భరతుండు = భరతుడు; బహువిధనవపుష్పపల్లవములనతుల - బహు = అనేక; విధ = రకములైన; నవ = కొత్త; పుష్ప = పూలు; ఫలములన్ = పండ్లతోను; అతుల = సాటిలేని.

5.1-98.1-| తులసీదళంబులనంబువులనుగందమూలాది - తులసీదళంబులన్ = తులసీదళములతోను; అంబువులను = నీటితోను; కందమూల = కందదుంపలు; ఆది = మొదలగు; ఫలములఁగంజములను - ఫలములన్ = పండ్లతోను; కంజములను = పద్మములతోను; ఘనతనర్చించి - ఘనతన్ = గొప్పగా; అర్చించి = పూజించి; నిచ్చలుఁదనివిలేక - నిచ్చలున్ = నిత్యము; తనివి = తృప్తి; లేక = తీరక; సేవచేయుచునుండెనా - సేవచేయుచున్ = సేవించుతూ; ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; శ్రీపు = నారాయణుని {శ్రీపు - శ్రీ (లక్ష్మీదేవి) యొక్క పు (పురుషుడు), విష్ణువు}; హరిని = నారాయణుని.

5.1-99-| దానంజేసి - దానన్ = దాని; చేసి = వలన; విగత = నశించిన; విషయాభిలాషుండై - విషయ = ఇంద్రియార్థములందు; అభిలాషుండు = ఆసక్తిగలవాడు; ఐ = అయ్యి; శమదమాది - శమ = శాంతి {శమము - కామక్రోధాదిలేకయుండుట, శాంతి}; దమ = ఇంద్రియనిగ్రహము, ఓర్పు; ఆది = మొదలగు; గుణంబులుగలిగి - గుణంబులున్ = సుగుణములు; కలిగి = కలిగి; యథేచ్ఛంజేసి - యథేచ్ఛ = ఇష్టానుసారము; చేసి = వలన; యెడతెగక - ఎడతెగక = వ్యవధానములేకుండ; పరమపురుషుని = నారాయణుని; పరిచర్యా = సేవించుట; భక్తిభరంబున - భక్తిన్ = పూజించుటవలని; భరంబునన్ = భారముతో; శిథిలీకృత - శిథలీ = విప్పివేయుట; కృత = చేయబడిన; హృదయగ్రంథిఁగలిగి - హృదయ = హృదయమనెడి; గ్రంథి = ముడి; కలిగి = కలిగి; సంతోషాతిశయంబునంబులకితాంగుండు నానందబాష్పనిరుద్ధావలోకనయనుండునగుచు - సంతోష = సంతోషము; అతిశయంబునన్ = అధికమగుటచేత; పులకిత = పులకరించిన; అంగుండున్ = దేహముగలవాడు; ఆనంద = ఆనందము యొక్క; బాష్ప = బాష్పముల వలన; నిరుద్ధ = అడ్డుపడుతున్న; అవలోకన = చూపుగల; నయనుండున్ = కన్నులుగలవాడు; అగుచున్ = అగుచు; నిజ = తనయొక్క; స్వామి = ప్రభువు; యైన - ఐన = అయినట్టి; హరిచరణారవిందానుధ్యానపరిచిత - హరి = నారాయణుని; చరణ = పాదములు యనెడి; అరవింద = పద్మములను; అనుధ్యాన = మిక్కిలిధ్యానించుటచే; పరిచిత = అలవాటైన; భక్తియోగంబునంబరమానందగంభీరహృదయంబనునమృతహ్రదంబున - భక్తియోగంబునన్ = భక్తియోగమువలన; పరమానంద = పరమానందముకలిగినది; గంభీర = గంభీరమైనది యైన; హృదయంబు = హృదయము; అను = అనెడి; అమృత = అమృతపు; హ్రదంబునన్ = సరస్సులో; నిమగ్నుండగుచుఁదానపుడు - నిమగ్నుండు = నిండామునిగినవాడు; అగుచున్ = అగుచూ; తాన్ = తాను; అపుడున్ = అప్పుడు; పూజించు = పూజించెడి; పూజనెఱుంగక - పూజన్ = పూజను; ఎఱుంగక = తెలియక; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; భగవద్వ్రతంబు - భగవత్ = భగవంతుని యెడ; వ్రతంబున్

= నిష్ఠను; ధరియించి = పూని; యేణాజినవాసస్త్రిషవణస్నానంబులనార్ద్రకుటిలకపిశవర్ణ - ఏణ = లేడి; అజిన = చర్మపు; వాసత్ = వస్త్రము; త్రిషవణస్నానంబులన్ = త్రిషవణస్నానములతో {త్రిషవణస్నానములు - ముప్పొద్దులచేయుస్నానములు, మూడు సవనముల ముందు చేయు స్నానములు}; ఆర్ద్ర = తడిసి; కుటిల = ఉంగరాలు తిరిగిన; కపిశ = కందు, పసుపుకలసిన యెరుపు; వర్ణ = రంగుగల; జటాకలాపంబులుగలిగి - జటా = జటల; కలాపంబులున్ = చుట్టలు; కలిగి = కలిగి; మార్తాండాంతర్గతుండయిన - మార్తాండ = సూర్యమండలము; అంతర్గతుండు = లోపల యున్నవాడు; అయిన = అయిన; పరమేశ్వరుని = భగవంతుని; హిరణ్మయ - హిరణ్ = బంగారముతో, కిరణములతో; మయ = నిండిన; పురుషునింగాఁదలంచుచునిట్లనియె - పురుషునిన్ = పురుషునిగా; తలంచుచున్ = భావించుతూ; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

5.1-100-| కర్మఫలంబులఁగడఁకనిచ్చుచు - కర్మ = చేసిన కర్మలకు; ఫలంబులన్ = ఫలితములను; కడకన్ = పూని; ఇచ్చుచున్ = ఇచ్చుచూ; మనోవ్యాపారముననిట్టి - మనః = మనసు యొక్క; వ్యాపారముననన్ = వర్తనముతో; ఇట్టి = ఇటువంటి; యఖిలలోకములఁజేసి - అఖిల = సర్వ; లోకములన్ = జగములను; చేసి = సృష్టించి; యా - ఆ = ఆ; లోకములకునంతర్యామి - లోకముల్ = జగముల; కున్ = కు; అంతర్యామి = లోనవ్యాపించియుండువాడు; యగుచుఁబ్రవేశించి - అగుచున్ = అగుచు; ప్రవేశించి = చొచ్చి; యంతమీఁదనానందరూపమైనట్టి - అంతమీదన్ = ఆ తరువాత; ఆనంద = ఆనందమే; రూపము = స్వరూపముగలిగినది; ఐనట్టి = అయినట్టి; బ్రహ్మముఁగోరుచున్న - బ్రహ్మమున్ = పరబ్రహ్మమును; కోరుచున్న = కోరుకుంటున్న; జీవునిఁదనలోని - జీవునిన్ = వానిని; తన = తన; లోని = లో యున్న; యోగశక్తిచేఁదగననిశంబుఁబాలనచేయుచుండి - యోగశక్తి = యోగశక్తి; చేన్ = తోటి; తగన్ = అవశ్యము; అనిశంబున్ = ఎల్లప్పుడు; పాలన = పరిపాలించుట; చేయుచుండి = చేయుచూ;=యంతటను - అంతటను = అప్పుడు; మార్తాండమధ్యవర్తియగుచునిట్లు - మార్తాండ = సూర్యమండలము; మధ్యన్ = మధ్యలో; వర్తి = వర్తించెడివాడు; అగుచున్ = అగుచూ; ఇట్లు = ఈ విధముగ.

5.1-100.1-| వఱలుచు - వఱలుచున్ = ప్రసిద్ధిచెందుతూ; జగముల - జగములన్ = లోకముల; యందునుండి - అందున్ = అందు; ఉండి = ఉండి; ప్రకృతిఁబొందకంతనతులదివ్యమూర్తియైన - ప్రకృతిన్ = ప్రకృతిని; పొందకన్ = చెందకుండ; అంతన్ = అంతట; అతుల = సాటిలేని; దివ్య = దివ్యమైన; మూర్తి = స్వరూపముగలవాడు; ఐన = అయినట్టి; యానందరూపమును - ఆనంద = అనందమే; రూపమునున్ = స్వరూపమైనవాని; శరణమొందె - శరణము = శరణు; ఒందెన్ = పొందెను; భరతవిభుఁడు - భరత = భరతుడు యనెడి; విభుడు = ప్రభువు.

5.1-101-| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; భరతుండొక్కనాఁడా - భరతుండు = భరతుడు; ఒక్క = ఒక; నాడు = దినమున; ఆ = ఆ; మహానదింగృతాభిషేకుండయి - మహా = గొప్ప; నదిన్ = నదిలో; కృత = చేసిన; అభిషేకుండు = స్నానముచేసినవాడు; అయి = అయ్యి; ముహూర్తత్రయంబంతర్జలంబులందుఁబ్రణవోచ్చారణంబు - ముహూర్త = ముహూర్తములు {ముహూర్తము - అల్పకాలము, అరగంట}; త్రయంబున్ = మూటి సమయము; అంతర్ = లోపలి, లోతున్న; జలంబులన్ = నీటి; అందున్ = అందు; ప్రణవ = ఓంకారము; ఉచ్చారణంబున్ = ఉచ్చరించుట; చేయుచుండు -

చేయుచున్ = చేయుచూ; ఉండు = ఉండెడి; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; నిర్భరగర్భిణియగునొక్కహరిణి - నిర్భర = నిండు; గర్భిణి = గర్భిణి; అగు = అయినట్టి; ఒక్క = ఒక; హరిణి = ఆడులేడి; జలార్థినియై - జల = నీటిని; అర్థిని = కోరునది; ఐ = అయ్యి; యొంటి - ఒంటిన్ = ఒంటరిగా; జలాశయ = నీటికొలను; సమీపంబునకు - సమీపంబున్ = దగ్గర; కున్ = కు; వచ్చి - వచ్చి = వచ్చి; జలపానంబుచేయునెడనా - జల = నీటిని; పానంబుచేయు = తాగెడి; ఎడన్ = సమయములో; ఆ = ఆ; సమీపంబున - సమీపంబునన్ = దగ్గరలోని; మృగపతి = సింహము; గర్జించి = గర్జించి; లోకభయంకరంబుగ - లోక = మిక్కలి; భయంకరంబుగన్ = భయంకరముగ; నాదంబు - నాదంబున్ = శబ్దము; చేయనా - చేయన్ = చేయగా; ఆ = ఆ; హరిణి = లేడి; స్వభావంబున - స్వభావంబునన్ = స్వభావమురీత్యా; భీత = భయపడునది; యగుటంజేసి - అగుటన్ = అగుట; చేసి = వలన; బెగ్గడిలి - బెగ్గడిల్లి = భయపడి; హరి = సింహమును; విలోకనవ్యాకులచిత్తయై - విలోకన = చూసిన; వ్యాకుల్ = వికలమైన, చీకాకుచెందిన; చిత్త = మనసుగలది; ఐ = అయ్యి; దిగ్గననదిరి - దిగ్గన = తటాలున; అదిరి = ఉలికిపడి; గగనంబునకునెగిరి - గగనంబున్ = ఆకాశమున; కున్ = కు; ఎగిరి = గెంతి; యపగత - అపగత = తీరని;తృష్ణ = దాహముగలది; యగుచు - అగుచున్ = అగుచు; నదినుల్లంఘించునెడనధికభయంబునంజేసి - నదిన్ = నదిని; ఉల్లంఘించు = దాటెడి; ఎడన్ = సమయములో; అధిక = అధికమైన; భయంబునన్ = భయము; చేసి = వలన; యా - ఆ = ఆ; గర్భంబు - గర్భంబున్ = గర్భము; యోనిద్వారంబునగళితంబై - యోని = యోని; ద్వారంబునన్ = ద్వారా; గళితంబు = జారినది; ఐ = అయ్యి; జలంబులంబడియెనా - జలంబులన్ = నీటిలో; పడియెన్ = పడిపోయెను; ఆ = ఆ; హరిణి = లేడి; యుల్లంఘనాది - ఉల్లంఘన = దాటుట; ఆది = మొదలైన; భయంబునంజేసి - భయంబునన్ = భయముల; చేసి = వలన; తత్తీరంబుననుండు - తత్ = ఆ; తీరంబునన్ = ఒడ్డున; ఉండు = ఉండెడి; గిరిదరింబడి - గిరి = కొండ; దరిన్ = పక్కన; పడి = పడిపోయి; శరీరంబుఃబాసెనంతనా - శరీరంబున్ = దేహమును; పాసెన్ = విడిచెను; అంతన్ = అంతట; ఆ = ఆ; హరిణపోతంబు - హరిణ = లేడి; పోతంబున్ = పిల్ల; జలంబులందేలుచున్న - జలంబులన్ = నీటిలో; తేలుచున్న = తేలుతుండగా; భరతుండుగనువిచ్చి - భరతుండు = భరతుడు; కనువిచ్చి = కళ్ళువిప్పి; చూచి = చూసి; కరుణార్ద్రచిత్తుండై - కరుణా = దయతో; అర్ద్ర = ఆర్ద్రమైన; చిత్తుండు = మనసుగలవాడు; ఐ = అయ్యి; మృతజననియగునా - మృత = మరణించిన; జనని = తల్లిగలది; అగు = అయినట్టి; ఆ = ఆ; హరిణపోతంబునుదన - హరిణ = లేడి; పోతంబున్ = పిల్లని; తన = తన యొక్క; యాశ్రమంబునకుంగొంపోయి - ఆశ్రమంబున్ = ఆశ్రమమున; కున్ = కు; కొంపోయి = తీసుకువెళ్లి; మిక్కలి - మిక్కలి = అధికమైన; ప్రీతింజేసి - ప్రీతిన్ = ప్రేమ; చేసి = కలిగి; యుపలాలనంబు - ఉపలాలనంబు = బుజ్జగింపు; చేయుచుండఁబోషణపాలనప్రీణనలాలనానుధ్యానంబుల - చేయుచుండన్ = చేయుచుండగా; పోషణ = పోషించుట; పాలన = రక్షించుట; ప్రీణన = తృప్తిపరచుట; లాలన = లాలించుట; అనుధ్యానంబులన్ = దానినే స్మరించుటలవలన; భరతునకునాత్మనియమంబులైన - భరతున్ = భరతుని; కున్ = కి; ఆత్మ = స్వంతముగా ఏర్పరచుకొన్న; నియమంబులు = నియమములు; ఐన = అయినట్టి; యష్టాంగయోగంబులునుబరమపురుష పూజాపరిచర్యాదులు నొక్కొక్కటిగఁ గ్రమక్రమంబునంగొన్ని - అష్టాంగయోగంబులునున్ = అష్టాంగయోగములు {అష్టాంగయోగములు - యోగమునకైన ఎనిమిది విధములు, 1యమము 2నియమము 3ఆసనము 4ప్రాణాయామము 5ప్రత్యాహారము 6ధారణ 7ధ్యానము

ఁసమాధి}; పరమపురుష = భగవంతుని; పూజ = పూజించుట; పరిచర్య = సేవించుట; ఆదులు = మొదలైనవి; ఒక్కొక్కటిన్ = ఒకటొకటే; క్రమక్రమంబునన్ = వరుసగా; కొన్ని = కొన్ని;=దినంబులకు - దినంబుల్ = దినముల; కున్ = కు; సమస్తంబులునుత్సన్నంబయ్యె - సమస్తంబులునున్ = అన్నియును; ఉత్సన్నంబు = మిక్కిలి తగ్గిపోయినవి; అయ్యెన్ = అయినవి; అంత - అంతన్ = అంతట.

5.1-102-| ఘనతపము - ఘన = గొప్ప; తపమున్ = తపస్సు; చలనమొందుటయును - చలనమున్ = చెదిరి; ఒందుటయునున్ = పోవుటను; భరతుండెఱుఁగకాత్మయోగంబునఁజయ్యనఁబాసె - భరతుండు = భరతుడు; ఎఱుగకన్ = తెలిసికొనక; ఆత్మ = స్వంత; యోగంబున్ = యోగాభ్యాసమును; చయ్యన = క్రమక్రమముగా; పాసెన్ = దూరమయ్యెను; హరిణపోతముఁ - హరిణ = లేడి; పోతమున్ = పిల్లని; దనమదిలో - తన = తన యొక్క; మది = మనసు; లోన్ = లో; నిల్పి = నిలుపుకొని; ప్రీతిదప్పక - ప్రీతిన్ = ప్రేమను; తప్పక = వదలక; పలికెన్ = పలికెను.

5.1-103-| అక్కట = అయ్యో; తల్లిఁబాసి - తల్లిన్ = తల్లిని; పాసి = దూరమై; హరిణార్భకమాప్తులులేమిఁజేసి - హరిణ = లేడి; అర్భకమున్ = పిల్ల; ఆప్తులు = తనవారు; లేమి = లేకపోవుట; చేసి = వలన; యే - ఏ = ఏ; దిక్కునులేక - దిక్కున్ = ఆశ్రయము; లేక = లేకుండగ; యున్ననిటఁదెచ్చితి - ఉన్నన్ = ఉండగా; ఇటన్ = ఇక్కడికి; తెచ్చితిన్ = తీసుకొచ్చితిని; నాయెడనీ - నా = నా; ఎడన్ = అందు; ఈ = ఈ; మృగార్భకంబెక్కుడు - మృగ = లేడి; అర్భకంబు = పిల్ల; ఎక్కుడు = మిక్కలి; ప్రేమ - ప్రేమన్ = ప్రేమ; చేసి = కలిగి; చరియించుచున్నది = తిరుగుచు యున్నది; నాదుసన్నిధిన్ - నాదు = నా యొక్క; సన్నిధిని = దగ్గరలో; మక్కువ = ప్రేమ; చేసి = చూపి; దీనిఁగడుమన్ననలందగఁబ్రోతునెంతయున్ - దీనిన్ = దీనిని; కడు = మిక్కిలి; మన్ననలన్ = ఆదరములుతో; తగన్ = అవశ్యము; ప్రోతున్ = కాపాడెదను; ఎంతయున్ = ఎంతగానో.

5.1-104-| శరణని - శరణు = కాపాడు; అని = అని; వచ్చినజంతువుఁగరుణంగనువిచ్చి - వచ్చిన = వచ్చినట్టి; జంతువున్ = జంతువును; కరుణన్ = దయతో; కనువిచ్చి = కళ్ళువిప్పి; చూచికాచిన - చూచి = చూసి; కాపాడినన్ = కాపాడితే; పుణ్యంబరయఁగనధికంబని - పుణ్యంబు = పుణ్యము; అరయగన్ = తరచిచూసిన; అధికంబు = ఎక్కువ; అని = అని; మున్గరమెఱిఁగించిరి - మున్ = పూర్వము; కరమున్ = మిక్కిలిగ; ఎఱిగించిరి = తెలిపిరి; మునీంద్రగణములు - ముని = మునులలో; ఇంద్ర = ఇంద్రుని వంటివారి; గణములున్ = సమూహములు; ప్రేమన్ = ప్రేమతో.

5.1-105-| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విదముగ; హరిణపోతంబుందనయాశ్రమంబుననత్యాసక్తింజేసి - హరిణ = లేడి; పోతంబున్ = పిల్లను; తన = తనయొక్క; ఆశ్రమంబునన్ = ఆశ్రమములో; అతి = మిక్కిలి; ఆసక్తిన్ = లాలస; చేసి = వలన; యాసన - ఆసన = కూర్చొనుట; శయనాటన - శయన = పండుకొనుట; అటన = అటునిటు తిరుగుట; స్నాన = స్నానముచేయుట; సమిత్కుశ - సమిత్ = ఏరితెచ్చెడి; కుశ = సమిధలు; కుసుమ = పూలు; ఫల = పండ్లు; ఫలాశ = పత్రి; మూలోదకాహరణ - మూల = దుంపలు; ఉదక = నీరు; ఆహరణన్ = తెచ్చుట; దేవపూజాజపాదుల - దేవ = దేముని; పూజ = పూజించుట; జప = జపముచేయుట; ఆదులు = మొదలగువాని; యెడందన - ఎడన్ = సమయములో; తన =

తన; యొద్దన - ఒద్దనన్ = దగ్గర; యునిచికొనుచు - ఉనిచికొని = ఉంచుకొనుచు; వృకసాలావృకాది - వృక = తోడేలు; సాలావృక = నక్క; ఆది = మొదలగు; క్రూరమృగంబులవలని - క్రూర = క్రూరమాన; మృగంబుల = జంతువుల; వలని = మూలమున; భయంబున - భయంబునన్ = భయముతో; వనంబుల - వనంబులన్ = అడవులలో; వెనువెంటందిరగుచునధిక - వెనువెంటన్ = కూడాకూడా; తిరుగుచున్ = తిరుగుతూ; అధిక = మిక్కలి; ప్రణయభరపరీతహృదయుండగుచునతిస్నేహంబునంజేసి - ప్రణయ = ప్రేమ; భర = భారముతో; పరీత = నిండిన; హృదయుండు = హృదయముగలవాడు; అగుచున్ = అగుచూ; అతి = మించిన; స్నేహంబునన్ = ప్రీతి; చేసి = వలన; కొంతసేపు - కొంత = కొంచము; సేపు = సమయము; స్కంధంబుల - స్కంధంబులన్ = భుజములపైన; వహించుచు - వహించుచున్ = మోయుచు; మఱికొంత = ఇంకొంచము; తడవురంబుననుత్సంగంబుననునుంచికొని - తడవున్ = సమయము; ఉరంబుననునున్ = గుండెలపైన; ఉత్సంగంబుననున్ = ఒడిలోను; ఉంచికొని = ఉంచికొని; లాలించుచు - లాలించుచున్ = బుజ్జగించుచు; సంతసంబునొందు - సంతసంబున్ = సంతోషమును; ఒందున్ = పొందును; మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; భరతుండు = భరతుడు; నిత్యనైమిత్తికాదిక్రియాకలాపంబు - నిత్య = ప్రతిదినముచెసెడివి; నైమిత్తిక = నియమించుకొని చేసెడివి; ఆది = మొదలగు; క్రియాకలాపంబున్ = కార్యక్రమములు; నిర్వర్తించునెడనంతనంత - నిర్వర్తించున్ = ఆచరించెడి; ఎడన్ = సమయములో; అంతనంత = అప్పుడప్పుడు; లేచి = లేచి; హరిణ = లేడి; కుణకంబుఁజూచుచుఁగించిత్స్వస్థహృదయుండై - కుణకంబున్ = పిల్లను; చూచుచున్ = చూచుచూ; కించిత్ = కొంత; స్వస్థ = కుదుటబడిన; హృదయుండు = హృదయముగలవాడు; ఐ = అయ్యి; దానినాశీఃపరంపరలనభినందించుచుఁ జుంబనాదులఁబ్రీతి - దానిన్ = దానిని; ఆశీస్ = ఆశీర్వాదములుతో; పరంపరలన్ = మరలమరల; అభినందించుచున్ = అభినందించుతూ; చుంబన = ముద్దుపెట్టుకొనుట; ఆదులన్ = మొదలగువానిచే; ప్రీతిన్ = ఆపేక్ష; చేయుచునతిమోహంబునంబెంచుచుండునెడ - చేయుచున్ = చూపుతూ; అతి = మిక్కిలి; మోహంబునన్ = మోహముతో; పెంచుచున్ = పెంచుతూ; ఉండు = ఉండెడి; ఎడన్ = సమయములో.

5.1-106-| గురువులువాఱి = పరుగులుపెడుతూ; బిట్టులికి = గభాలునదుమికుతూ; కొమ్ములఁజిమ్ముచునంతనంత - కొమ్ములన్ = కొమ్ములను; చిమ్ముచున్ = విసురుతూ; అంతనంత = అప్పుడప్పుడు; డగ్గఱుచునుగాలుద్రవ్వుచు - డగ్గఱుచునున్ = దగ్గరకు వచ్చుచు; కాలున్ = కాళ్ళతో; త్రవ్వుచున్ = తవ్వుతూ; నఖంబుల - నఖంబులన్ = గిట్టలతో; గీఱుచుగాసిచేయుచున్నొఱగుచు - గీఱుచున్ = గోకుతూ; గాసి = చీకాకు; చేయుచున్ = చేయుచున్; ఒఱగుచున్ = కూర్చొనుచు; ధారుణీశ్వరుని - ధారుణీశ్వరునిన్ = రాజుని {ధారుణీశ్వరుడు - ధారుణి (భూమి)కి ఈశ్వరుడు, రాజు}; యూరువులన్ - ఊరువులన్ = తొడలపై; శయనించి = పండుకొని; యంతలోనఱకడమెక్కుచుంబొదలి - అంత = ఆ; లోన్ = లో; అఱకడమున్ = మూపుపైన; ఎక్కుచున్ = ఎక్కుతూ; పొదలి = బలిసి; యాడుచునా - ఆడుచున్ = ఆడుతూ; ఆ = ఆ; హరిణంబు - హరిణంబున్ = లేడి; లీలతోన్ = క్రీడచేత.

5.1-107-| గరిమనీగతి - గరిమన్ = గొప్పగా; ఈ = ఈ; గతిన్ = విధముగ; మెల్లన = మెల్లగా; కెరలువొడిచి - కెరలు పొడిచి = విజృంభించి; చెలఁగి - చెలగి = చెలరేగి; యాడంగ - ఆడంగన్ = ఆడుతుండగా; భరతుండు = భరతుడు; చిత్తమందు -

చిత్తమున్ = మనసు; అందున్ = లో; సంతసిల్లుచునుండెనాశ్రమముఁబాసి - సంతసిల్లుచున్ = సంతోషించుతూ; ఉండెన్ = ఉండెను; ఆశ్రమమున్ = ఆశ్రమ స్థలమును (తన వానప్రస్థాశ్రమమును); పాసి = విడిచి; హరిణడింభకమంతలోసురిఁగి - హరిణ = లేడి; డింభకమున్ = పిల్ల; అంత = ఆ; లోన్ = లోపల; సురిగి = కనిపించకుండగ; చనిన - చనినన్ = పోగా.

5.1-108-| భరతుండంతందన్మృగశాబకంబుగానంబడమికి - భరతుండు = భరతుడు; అంతన్ = అంతట; తత్ = ఆ; మృగ = లేడి; శాబకంబున్ = పిల్ల; కానంబడమికిన్ = కనబడకపోవుటకు; వ్యాకులిత = కలతబారిన; చిత్తుండగుచు - చిత్తుండు = మనసుగలవాడు; అగుచున్ = అగుచూ; నష్టధనుండునుంబోలెనతిదీనుండై - నష్ట = పోగొట్టుకొన్న; ధనుండునున్ = ధనముగలవాని; పోలెన్ = వలె; అతి = మిక్కిలి; దీనుండు = దీనుడు; ఐ = అయ్యి; కరుణతోడంగూడి - కరుణ = దయ; తోడన్ = తో; కూడి = కలిసి; తద్విరహవిహ్వలమతియై - తత్ = దాని; విరహ = ఎడబాటునకు; విహ్వల = వాపోవుచున్న; మతి = మనసుకలవాడు; ఐ = అయ్యి; దానిన - దానినిన్ = దానినే; తలంచుచునతిశోకంబుతో - తలంచుచు = తలచుకొనుచూ; అతి = మిక్కలి; శోకంబు = వగ; తోన్ = తోటి; మనంబున - మనంబునన్ = మనసులో; దుఃఖించి = దుఃఖించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

5.1-109-| హరిణపోతంబ - హరిణ = లేడి; పోతంబ = పిల్లా; నీకు - నీకున్ = నీకు; వనాంతమందుఁగ్రూరమృగబాధ - వనాంతము = అడవిమధ్య; అందున్ = లో; క్రూరమృగ = క్రూరజంతువుల; బాధ = బాధ; లేకుండఁగోరుచుండఁదలఁగి - లేకుండన్ = లేకపోవుటను; కోరుచుండన్ = కోరుకుంటుండగా; తలగి = తొలగి; పోయితె = పోయితివికదా; యనుచుఁజిత్తంబునందు - అనుచున్ = అనుచూ; చిత్తంబున్ = మనసు; అందున్ = లో; రాజవృషభుండు - రాజ = రాజులలో; వృషభుండున్ = వృషభమువంటివాడు; భరతుఁడారాటమంది - భరతుడు = భరతుడు; ఆరాటమున్ = ఆరాటమును; అంది = చెంది.

5.1-110-| తల్లి = తల్లి; చచ్చిన = చనిపోయిన; హరిణపోతంబు - హరిణ = లేడి; పోతంబున్ = పిల్ల; వచ్చి - వచ్చి = తిరిగొచ్చి; పుణ్యహీనుండనగు - పుణ్యహీనుండను = దౌర్భాగ్యుండను; అగు = అయిన; నన్నుఁబొంది - నన్నున్ = నన్ను; పొంది = కలిసి; పాసెనేమి - పాసెన్ = దూరమయ్యెను; ఏమి = ఏమిటి; చేయుదున్ = చేయవలెను; నేనింకనెట్లుగందుఁజేరి - నేనున్ = నేను; ఇంకన్ = ఇంక; ఎట్లు = ఏ విధముగ; కందు = చూచెదను; చేరి = చేరి; యేరీతిఁగాంచి - ఏ = ఏ; రీతిన్ = విధముగ; కాంచి = కనుగొని; రక్షించుకొందు - రక్షంచుకొందు = కాపాడుకొనగలను.

5.1-111-| కట్టా = అయ్యో; యీ - ఈ = ఈ; యాశ్రమమునఁబుట్టిన - ఆశ్రమమునన్ = ఆశ్రమములో; పుట్టిన = మొలచిన; తృణచయము - తృణ = గడ్డి; చయమున్ = పరకలను; మేసి = తిని; పొదలిన = బలిసిన; హరిణంబిట్టట్టుఁదిరుగుచుండఁగఁబట్టి - హరిణంబున్ = లేడి; ఇట్టట్టు = ఇటునటు; తిరుగుచున్ = తిరుగుతూ; ఉండగన్ = ఉండగా; పట్టి = పట్టుకొని;=మృగేంద్రుండుగొట్టి - మృగేంద్రుండు = సింహము {మృగేంద్రుడు - మృగములలో ఇంద్రునివంటిది, సింహము}; కొట్టి = కొట్టి; బాధించెనొకో = బాధించినదేమో.

5.1-112-| ఇట్లు = ఈ విధముగ; భరతుండు = భరతుడు; హరిణకుణకక్షేమంబుగోరుచునెప్పుడువచ్చి - హరిణ = లేడి; కుణక = పిల్లయొక్క; క్షేమంబున్ = క్షేమమును; కోరుచున్ = కోరుతూ; ఎప్పుడు = ఎల్లప్పుడు; వచ్చి = చేరవచ్చి; నన్ను - నన్నున్ = నన్ను; సంతోషపఱచు - సంతోష = సంతోష; పఱచున్ = పెట్టును; నానాప్రకారంబులైన - నానా = వివిధ; ప్రకారంబులు = రకములు; ఐన = అయిన; తనగతులచేత - తన = తన యొక్క; గతుల = వర్తనల; చేతన్ = వలన; నన్నునెప్పుడానందంబునొందించు - నన్నున్ = నన్ను; ఎప్పుడు = ఎప్పుడు; ఆనందంబున్ = ఆనందము; ఒందించు = కలిగించును; ధ్యానసమాధినున్నప్పుడు - ధ్యాన = ధ్యానమునందలి; సమాధిన్ = సమాధిస్థితిలో; ఉన్న = ఉండిన; అప్పుడు = సమయములో; నన్నుఁగొమ్ముల - నన్నున్ = నన్ను; కొమ్ములన్ = కొమ్ములతో; గోఁకుచునుండునట్టి - గోకుచున్ = గీరుతూ; ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; వినోదంబులెప్పుడుగనుఁగొందు - వినోదంబుల్ = వేడుకలు; ఎప్పుడున్ = ఎప్పుడు; కనుగొందున్ = చూడగలను; దేవపూజాద్రవ్యంబులుద్రొక్కి - దేవ = భగవంతుని; పూజా = పూజకైన; ద్రవ్యంబులున్ = పదార్థములను; త్రొక్కి = తొక్కి; మూర్కొనినంగోపించి - మూర్కొనినన్ = వాసనచూసినదుకు; కోపించి = కోపముచేసి; చూచినంగుమారుడుంబోలె - చూచినన్ = చూసినచో; కుమారుడున్ = పిల్లవాని; పోలెన్ = వలె; దూరంబునకుంజని - దూరంబున్ = దూరమున; కున్ = కు; చని = వెళ్ళి; నిలిచి = నిలుచుండి; మరలనేఁబిలిచిన - మరలన్ = మరల; ఏన్ = నేను; పిలిచినన్ = పిలిచిన; వెనుక - వెనుకన్ = తరువాత; నిలిచి = నిలబడి; యుండునిట్టి - ఉండున్ = ఉండును; ఇట్టి = ఇటువంటి; మెలఁకువ - మెలకువ = నేర్పుగల; స్వభావంబులుగలుగుట - స్వభావంబుల్ = స్వభావములు; కలుగుట = కలుగుట; యెట్టులు - ఎట్టులు = ఎలావీలయినది; ఈ = ఈ; భూదేవి = భూమాత; యెంత - ఎంత = ఎంతటి; తపంబు - తపంబున్ = తపస్సును; చేసినదియో = చేసెనో; యా - ఆ = ఆ యొక్క; హరిణపాదస్పర్శంబులంబవిత్రయైనభూమి - హరిణ = లేడి; పాద = కాళ్ళ; స్పర్శంబులన్ = తగులుటవలన; పవిత్రము = పవిత్రము; ఐన = అయినట్టి; భూమి = నేల; స్వర్గాపవర్గకాములైన - స్వర్గ = స్వర్గమును; అపవర్గ = మోక్షమును; కాములు = కోరెడివారు; ఐన = అయిన; మునులకు - మునుల్ = మునుల; కున్ = కు; యజ్ఞార్హ - యజ్ఞ = యజ్ఞములుచేయుటకు; అర్హ = తగినది; యగునట్టి - అగున్ = అగునో; అట్టి = అటువంటి; హరిణపోతంబునెట్లుగనుఁగొందు - హరిణ = లేడి; పోతంబున్ = పిల్లను; ఎట్లు = ఏ విధముగా; కనుగొందున్ = కనిపెట్టగలను; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; భగవంతుండగు - భగవంతుండు = భగవంతుడు; అగు = అయిన; చంద్రుండు = చంద్రుడు; మృగపతి = సింహము యొక్క {మృగపతి - మృగములకు ప్రభువు, సింహము}; భయంబున - భయంబునన్ = భయముచేత; మృతజననియు - మృత = మరణించిన; జననియున్ = తల్లిగలది; స్వాశ్రమపరిభ్రష్టంబునైన - స్వ = నా యొక్క; ఆశ్రమ = ఆశ్రమమునుండి; పరిభ్రష్టంబున్ = తప్పిపోయినది; ఐన = అయినట్టి; మృగశాబకంబునుగొనిపోయి - మృగ = లేడి; శాబకంబునున్ = పిల్లను; కొనిపోయి = తీసుకెళ్ళి; పెంచుచున్నవాఁడో - పెంచుచున్ = పెంచుతూ; ఉన్నవాడో = ఉన్నాడేమో; మున్ను = ఇంతకు ముందు; పుత్రవియోగతాపంబునంజంద్రకిరణంబులంబాపుదు - పుత్ర = కుమారుల; వియోగ = ఎడబాటు యొక్క; తాపంబునన్ = బాధల; చంద్ర = చంద్రుని యొక్క; కిరణంబులన్ = కిరణములచేత; పాపుదున్ = పోగొట్టుకొనెదను; ఇప్పుడు = ఇప్పుడు; హరిణపోతంబుదన - హరిణ = లేడి; పోతంబు = పిల్ల; తన = తన యొక్క; శరీరస్పర్శంజేసి - శరీర = దేహము; స్పర్శన్ = తాకుట; చేసి = వలన;

చంద్రకిరణంబులకన్న నధికంబగుచుంబుత్రవియోగతాపంబు - చంద్ర = చంద్రుని యొక్క; కిరణంబుల్ = కిరణముల; కన్నన్ = కంటెను; అధికంబు = ఎక్కువ; అగుచున్ = అగుచూ; పుత్ర = పుత్రుల; వియోగ = ఎడబాటు యొక్క; తాపంబునన్ = సంతాపము; నివర్తింపంజేసెననుచుంటెక్కు - నివర్తింపన్ = తొలగించునట్లు; చేసెన్ = చేసెను; అనుచున్ = అంటూ; పెక్కు = అనేకమైన; భంగుల - భంగులన్ = విధములుగ; హరిణనిమిత్తంబులైన - హరిణ = లేడి; నిమిత్తంబులు = కోసము; ఐన = అయిన; మనోరథంబులచేతంబూర్వకర్మవశంబున - మనోరథంబుల్ = కోరికల; చేతన్ = వలన; పూర్వ = పూర్వకాలపు లేదా జన్మజన్మల; కర్మ = కర్మములకు; వశంబునన్ = విధేయమగుటచే; యోగభ్రష్టుండగు - యోగ = యోగాభ్యాసము; భ్రష్టుండు = జారిపోయినవాడు; అగు = అయిన; భరతుండు = భరతుడు; భగవదారాధనంబువలన - భగవత్ = భగవంతుని; ఆరాధనంబున్ = పూజ; వలన = నుండి; విభ్రంశితుండగుచునితరజాతింబుట్టిన - విభ్రంశితుండు = మిక్కిలి జారిపోయినవాడు; అగుచున్ = అగుచూ; ఇతర = మరియొక; జాతిన్ = జాతిలో; పుట్టిన = జనించిన; హరిణపోతంబుమీఁది - హరిణ = లేడి; పోతంబున్ = పిల్ల; మీది = పైని; మోహంబగ్గలంబగుచుండనుండె - మోహంబు = లాలస; అగ్గలంబు = పెంచుకొనుట; అగుచుండ = చేసుకొనుచు; ఉండెన్ = ఉండెను; అని = అని; పలికి = చెప్పి; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రుండు = ఇంద్రుడు; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-113-| జననాథ = రాజా {జననాథుడు - జనులకు నాథుడు, రాజు}; మున్ను = ఇంతకు ముందు; మోక్షవిరోధమని - మోక్ష = మోక్షమునకు; విరోధము = వ్యతిరేకము; అని = అని; పాయఁగారాని - పాయగరాని = విడువలేని; పుత్రాదికంబునెల్లఁబాసి - పుత్ర = కుమారులు; ఆదికంబున్ = మొదలగునవి; ఎల్లన్ = అన్నిటిని; పాసి = దూరముచేసికొని; తపస్వియై - తపస్వి = తపస్సుచేయువాడు; ఐ = అయ్యి; భరతుండు = భరతుడు; హరిణశాబకపోషణంబునఁబాలనముననతిలాలన - హరిణ = లేడి; శాబక = పిల్లను; పోషణంబునన్ = పోషించుటలోను; పాలనమునన్ = పరిపాలించుటలోను; అతి = మిక్కిలి; లాలన = బుజ్జగించుట;=ప్రీణనానుషంగంబుల - ప్రీణ = ప్రీతికలిగించుట; అనుషంగంబులన్ = సహవాసములతో; మూషకబిలమతిరోషమునను - మూషక = ఎలుక; బిలమున్ = కన్నమున; అతి = మిక్కలి; రోషముననున్ = రోషముతో; సర్పంబు - సర్పంబున్ = పాము; చొచ్చిన = ప్రవేశించిన; చందంబునను - చందముననను = విధముగ; యోగ = యోగాభ్యాసమునకు; విఘ్నంబు = అంతరాయము; మిక్కిలి = అదికముగా; విస్తరిల్లెఁగాన - విస్తరిల్లెన్ = పెరిగిపోయెను; కాన = కావున.

5.1-113.1-| యెంతవానికైననుగాలంబుగడవరామినట్లుగాకపోదు - ఎంత = ఎంతటి; వాని = జనుని; కైనను = కి అయినప్పటికి; కాలంబు = కాలము; కడవరామిన్ = దాటరానిదికనుక; అట్లు = జరగవవలసిన ఆ విధముగ; కాకన్ = కాకుండగ; పోదు = పోదు;=పరమమునులకైనఁబాయవుకర్మంబులొరులనంగనెంత - పరమ = అత్యుత్తమ; మునుల్ = మునుల; కైనన్ = కి అయినప్పటికిని; పాయవు = విడువవు; కర్మంబుల్ = కర్మబంధనములు; ఒరులు = ఇతరులు; అనగన్ = అనగా; ఎంత = ఎంత; నరవరేణ్య = రాజా {నరవరేణ్యుడు - నరులలో వరేణ్యుడు (మన్నింపదగినవాడు), రాజు}.

5.1-114-| ఇట్లు = ఈ విధముగ; భరతుండు = భరతుడు; మృగవియోగతాపంబునొందుచుండునెడనా - మృగ = లేడి; వియోగ = ఎడబాటువలన; తాపంబున్ = సంతాపమును; ఒందుచున్ = పొందుతూ; ఉండున్ = ఉండెడి; ఎడన్ = సమయములో; ఆ = ఆ; మృగశాబకంబు - మృగ = లేడి; శాబకంబున్ = పిల్ల; చనుదెంచిన - చనుదెంచినన్ = రాగా; సంతసిల్లుచుండెనంతనొక్కనాఁడు - సంతసిల్లుచున్ = సంతోషించుతూ; ఉండెన్ = ఉండెను; అంతన్ = అంతట; ఒక = ఒక; నాడు = దినమున.

5.1-115-| భరతుండల్లన - భరతుండు = భరతుడు; అల్లన = మెల్లగా; యంత్యకాలము - అంత్య = మరణ; కాలము = సమయము; వెసంబ్రాపింపఁగానప్పుడా - వెసన్ = వేగముగా; ప్రాపింపగాన్ = సంభవించగా; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; హరిణంబుంగడుభక్తిఁబుత్రగతినత్యాసక్తి - హరిణంబున్ = లేడి; కడు = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; పుత్ర = కొడుకు; గతిన్ = వలె; అతి = మిక్కిలి; ఆసక్తిన్ = ఆపేక్షగా; వీక్షింపనా - వీక్షింపన్ = చూచుచుండగా; ఆ = ఆ; హరిణంబుందన - హరిణంబున్ = లేడిని; తన = తన యొక్క; యాత్మలో - ఆత్మ = మనసు; లోన్ = అందు; నిలిపి = ధరించి; దేహంబంతటంబాసి - దేహంబున్ = దేహమును; అంతటన్ = అప్పుడు; పాసి = విడిచిపెట్టి; తా - తాన్ = తాను; హరిణీగర్భమునన్ - హరిణీ = లేడి యొక్క; గర్భమునన్ = గర్భమునందు; జనించి = పుట్టి; హరిణంబై - హరిణంబున్ = లేడి; ఐ = అయ్యి; యొప్పెఁబూర్వస్మృతిన్ - ఒప్పెన్ = చక్కగానుండెను; పూర్వస్మృతిన్ = పూర్వజన్మజ్ఞప్తితో.

5.1-116-| ఇట్లు = ఈ విధముగ; భరతుండు = భరతుడు; హరిణీగర్భంబునంబుట్టియు - హరిణీ = లేడి యొక్క; గర్భంబునన్ = కడుపులో; పుట్టియున్ = పుట్టినప్పటికిని; భగవదారాధన - భగవత్ = భగవంతుని; ఆరాధన = పూజించుటవలన కలిగిన; సామర్థ్యంబునందన - సామర్థ్యంబునన్ = శక్తి వలన; తన = తన యొక్క; మృగజన్మకారణంబుఁదెలిసి - మృగ = మృగముగా; జన్మ = జన్మించుటకు; కారణంబున్ = కారణమును; తెలిసి = ఎరిగి; కడుందాపంబునొందుచునిట్లనియె - కడున్ = మిక్కిలి; తాపంబున్ = సంతాపమును; ఒందుచున్ = పొందుతూ; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;=

5.1-117-| రాజులు = రాజులు; ప్రస్తుతింప - ప్రస్తుతింపన్ = స్తుతించుచుతుండగా; సురరాజ = ఇంద్రునికి {సురరాజు - సురలు (దేవతలు)కి రాజు, దేవేంద్రుడు}; సమానుఁడనై - సమానుడవున్ = సమానమైనవాడవు; ఐ = అయ్యి; తనూజులన్ = పుత్రులను; రాజులఁజేసి - రాజులన్ = రాజులుగా; చేసి = చేసి; తాపసులు - తాపసులున్ = తపస్సుచేసెడివారు; రాజఋషీంద్రుఁడటంచుఁబల్కఁగాఁదేజమునొంది - రాజఋషి = రాజఋషులలో; ఇంద్రుడు = ఇంద్రునివంటివాడు; అటంచన్ = అనుచూ; పల్కగా = పలుకుతుండగా; తేజమున్ = తేజస్సును; ఒంది = పొంది; యా - ఆ = ఆ; హరిణదేహమునందలి - హరిణ = లేడి; దేహమున్ = దేహము; అందలి = ఎడ; ప్రీతిఁజేసి - ప్రీతిన్ = ఆపేక్ష; చేసి = వలన; నా = నా యొక్క; యోజ = విధానమంతయు; చెడంగ = చెడిపోగా; నేఁజెడితి - నేన్ = నేను; చెడితి = చెడిపోతిని; యోగిజనంబులలోన - యోగి = యోగులైన; జనంబుల్ = వారి; లోనన్ = లో; బేలనై - బేలను = మూఢుడను; ఐ = అయ్యి.

5.1-118-| ఇట్లు = ఈ విధముగ; శ్రీహరిశ్రవణమననసంకీర్తనారాధనానుసరణాభియోగంబులంజేసి - శ్రీహరి = నారాయణుని; శ్రవణ = కథలు వినుట; మనన = నామ జపము చేయుట; సంకీర్తన = సామూహికముగ స్తోత్రములు చదువుట; ఆరాధన = పూజించుట; అనుసరణ = అనుసరించుట; అభియోగ = మిక్కిలి యోగాభ్యాసము చేయుట; చేసి = వలన; యశూన్యసకలయామంబగుకాలంబుగల - అశూన్య = వ్యర్థముకాని; సకల = సమస్త; యామంబు = పొద్దులుగలది; అగు = అయిన; కాలంబు = కాలము; కల = కలిగిన; నాకు = నాకు; హరిణపోతస్మరణంబు - హరిణ = లేడి; పోత = పిల్లని; స్మరణంబు = స్మరించుట యనెడి; కతంబున - కతంబునన్ = కారణమువలన; యోగవిఘ్నంబు - యోగ = యోగసాధనకు; విఘ్నంబు = అంతరాయము; ప్రాప్తంబయ్యె - ప్రాప్తంబు = కలిగినది; అయ్యెన్ = అయ్యెను; మోక్షదూరుండనైతినని - మోక్ష = మోక్షమునకు; దూరుండను = దూరమైనవాడను; ఐతిన్ = అయిపోయాను; అని = అని; నిగూఢనిర్వేదుండగుచుఁదల్లింబాసి - నిగూఢ = లోలోపల; నిర్వేదుండు = నిస్పృహచెందినవాడు; అగుచున్ = అగుచూ; తల్లిన్ = తల్లిని; పాసి = విడిచిపెట్టి; క్రమ్మఱనుపశమశీలమునిగణసేవితంబయి - క్రమ్మఱన్ = మరల; ఉపశమ = శాంత; శీల = స్వభావము కలిగిన; ముని = మునులయొక్క; గణ = సమూహములచే; సేవితంబున్ = సేవింపబడునది; అయి = అయ్యి; భగవత్క్షేత్రంబైన - భగవత్ = భగవంతుని యొక్క; క్షేత్రము = ప్రదేశము; ఐన = అయినట్టి; సాలతరునిబిడతమగ్రామసమీప - సాల = మద్ది; తరు = చెట్లతో; నిబిడతమ = మిక్కిలిదట్టమైన {నిబిడము - నిబిడతరము - నిబిడతమము}; గ్రామ = ఊరుకి, సమూహమునకు; సమీప = దగ్గరగానున్న; పులస్త్యపులహాశ్రమంబులకుంగాలాంజన పర్వతంబువలనఁజనుదెంచి - పులస్త్య = పులస్త్యుని; పులహ = పులహుని; ఆశ్రమంబులన్ = ఆశ్రమముల; కున్ = కు; కాలాంజన = కాలాంజనము యనెడి {కాలాంజనము - కాలము అనెడి అంజనము (చక్కటి దృష్టికి తోడ్పడునది)}; పర్వతంబు = పర్వతము; వలన = తిరిగి; చనుదెంచి = వచ్చి; యందు - అందున్ = వానిలో; మృగదేహత్యాగావసానంబుగోరుచు - మృగ = లేడి యొక్క; దేహ = శరీరమును; త్యాగ = విడుచుటకు; అవసానంబున్ = మరణకాలము; కోరుచు = కోరుకొనుచు; సంగంబు - సంగంబున్ = సాంగత్యములను; విడిచి = విడిచిపెట్టి; యేకాకి - ఏకాకి = ఒంటరి; యగుచు - అగుచున్ = అగుచూ; శుష్కపర్ణతృణవీరుదాహారుఁడై - శుష్కపర్ణ = ఎండుటాకులు; తృణ = గడ్డిపరకలు; విరుత్ = లతల పొదలు; ఆహారుండు = ఆహారముగాగలవాడు; ఐ = అయ్యి; మృగత్వనిమిత్తంబగునా - మృగత్వ = లేడిగా ఉన్న; నిమిత్తంబున్ = కొరకైనది; అగు = అయిన; ఆ = ఆ; నదీతీర్థంబునందునవసానంబుగోరుచుఁదత్తీర్థోదకక్లిన్నంబగుచునుండు - నదీ = నది యొక్క; తీరంబున్ = ఒడ్డు; అందున్ = అందు; అవసానంబున్ = చివరిదినములుగడపుటను; కోరుచు = కోరుకొనుచు; తత్ = ఆ; తీర్థ = తీర్థమునందలి; ఉదక = నీటితో; క్లిన్నంబు = తడసినది; అగుచునుండు = అగుచూ యుండెడి; శరీరంబు - శరీరంబున్ = దేహమును; విడిచెనని - విడిచెన్ = విడిచిపెట్టెను; అని = అని; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు యనెడు; యోగి = యోగులలో; ఇంద్రుడు = ఇంద్రునివంటివాడు; పరీక్షిన్నరేంద్రునకు - పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రున్ = రాజున; కున్ = కు; వినిపించి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

5.1-119-| హరిణదేహముఁబాసి - హరిణ = లేడి; దేహమున్ = శరీరమును; పాసి = విడిచిపెట్టి; యంతనాంగిరసాహ్వాయుండు - అంతన్ = అంతట; అంగిరస = అంగిరసుడు యని; ఆహ్వాయుండు = పిలువబడువాడు;

శుద్ధుఁడు - శుద్ధుండు = పరిశుద్ధమైనవాడు; పవిత్రుండు = పవిత్రమైనవాడు; ఘనుఁడు - ఘనుడున్ = గొప్పవాడు; శమదమఘనతపస్స్వాధ్యాయనిరతుండు - శమ = ఓర్పు; దమ = ఇంద్రియనిగ్రహము; ఘన = గొప్ప; తపస్ = తపస్సు; స్వాధ్యాయ = వేదాధ్యయనమునందు; నిరతుండు = నిష్టగలవాడు; గుణగరిష్ఠుఁడు - గుణ = సుగుణములలో; గరిష్ఠుడు = పెద్దవాడు; నీతికోవిదుండు = నీతిశాస్త్రములో పండితుడు; నీతికోవిదుండు - ఐన = అయిన; బ్రాహ్మణునకునాత్మజుండై - బ్రాహ్మణున్ = బ్రాహ్మణుని; కున్ = కి; ఆత్మజుండు = పుత్రుడు; ఐ = అయ్యి; పుట్టి = జన్మించి; సంగంబువలననుఁజకితుఁడగుచుఁగర్మబంధంబుల - సంగంబు = ఇతరులతో సాంగత్యము; వలననున్ = వలన; చకితుడు = భయపడినవాడు; అగుచున్ = అగుచు; కర్మ = చేసిన కర్మల; బంధంబులున్ = బంధములు; ఖండింపఁజాలునీశ్వరునినచ్యుతునజు - ఖండింపన్ = తెగగొట్టుటకు; చాలున్ = సమర్థతగలవి; ఈశ్వరునిన్ = నారాయణుని; అచ్యుతున్ = నారాయణుని {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు, విష్ణువు}; అజున్ = నారాయణుని {అజుడు - పుట్టుక లేనివాడు, విష్ణువు}; శ్రవణ = వినుట; మననములను = ధ్యానించుటలు.

5.1-119.1-| హరిచరణధ్యానములను - హరి = నారాయణును; చరణ = పాదముల యొక్క; ధ్యానములను = ధ్యానించుటలయందు; విఘ్న = అంతరాయములు కలుగునని; భయమునునుజేసి - భయమునునున్ = భయము; చేసి = వలన; మనమందుఁబాయనీక - మనమున్ = మనసు; అందున్ = నుండి; పాయనీక = దూరముగానీక; నిలిపి = పూనికతో; సంస్తుతి - సంస్తుతిన్ = చక్కగా స్తుతించుటను; చేయుచు - చేయుచున్ = చేయుచూ; నిలిచియుండె = నిలబడెను; భరితయశుఁడైన - భరిత = నిండైన; యశుడు = కీర్తిగలవాడు; ఐన = అయినట్టి; భరతుండు = భరతుడు; పార్థివేంద్ర = రాజా {పార్థివేంద్రుడు - పార్థవ (పృథ్వికి) ఇంద్రునివంటివాడు, రాజు}.

5.1-120-| ఇట్లాంగిరసుండు - ఇట్లు = ఈ విధముగ; ఆ = ఆ; అంగిరసుండు = అంగిరసుడు; ప్రథమభార్య - ప్రథమ = మొదటి; భార్య = భార్య; యందుఁబుత్రనవకంబునుగనిష్ఠభార్య - అందున్ = అందు; పుత్ర = కుమారులను; నవకంబున్ = తొమ్మండుగురను (9); కనిష్ట = చిన్న; భార్య = భార్య; యందు - అందున్ = అందు; స్త్రీపురుషులనిద్దఱనుగలుగంజేసిననందుఁబురుషుండు - స్త్రీ = కుమార్తె; పురుషులన్ = కుమారులను; ఇద్దఱనున్ = ఇద్దరిని; కలుగంజేసినన్ = పుట్టించగా; అందున్ = వారిలో; పురుషుడు = కుమారుడు; పరమభాగవతుండును - పరమ = అత్యుత్తమ; భాగవతుండును = భాగవతుడు; రాజర్షిప్రవరుండునునుత్సృష్టమృగశరీరుండునుం జరమశరీరంబునం బ్రాప్తవిప్రశరీరుండునునగు - రాజర్షి = రాజఋషులలో; ప్రవరుండును = శ్రేష్ఠుడు; ఉత్సృష్ట = విడిచిన {ఉత్సృష్టము - సృష్ట (పుట్టించుటకు) ఉత్ (వ్యతిరేకమైనది)}; మృగ = లేడి; శరీరుండును = జన్మముగలవాడును; చరమ = చివరి; శరీరంబునన్ = జన్మమునందు; ప్రాప్త = లభించిన; విప్ర = బ్రాహ్మణ; శరీరుండునున్ = జన్మముగలవాడును; అగు = అయిన; భరతుండయ్యె - భరతుండు = భరతుడు; అయ్యెన్ = అయ్యెను; అతండాజన్మంబుననన్యజనసంగంబు - అతండు = అతడు; ఆ = ఆ యొక్క; జన్మంబునన్ = జన్మలో; అన్యజన = ఇతరులతో; సంగంబున్ = సాంగత్యములను; జన్మపరంపరలకుఁగారణంబని - జన్మపరంపరల్ = పునర్జన్మముల; కున్ = కు; కారణంబున్ = కారణభూతములు; అని = అని; యత్యంతభయంబునొంది - అత్యంత = అత్యధికమైన; భయంబున్ = భయమును; ఒంది = పొంది;

కర్మబంధవిధ్వంసన - కర్మ = కర్మలవలని; బంధ = బంధముల; విధ్వంసన = నాశనముచేసెడి; శ్రవణస్మరణాదుల - శ్రవణ = వినుట; స్మరణ = ధ్యానించుట; ఆదుల = మొదలగువానివలన; శ్రీహరి = నారాయణుని; యనుగ్రహంబునంబూర్వజన్మపరంపరల - అనుగ్రహంబునన్ = అనుగ్రహమువలన; పూర్వ = ముందటి; జన్మ = జన్మల; పరంపరలన్ = వరుసలను; సంస్మరించుచుఁదన - సంస్మరించుచున్ = జ్ఞాపకముచేసుకొనుచు; తన = తన యొక్క; స్వరూపంబునున్మత్తజడాంధబధిరరూపంబుల - స్వరూపంబున్ = స్వరూపమును; ఉన్మత్త = పిచ్చివాని; జడ = మూఢుని; అంధ = గుడ్డివాని; బధిర = చెవిటివాని; రూపంబులన్ = రూపములో; లోకులకుంజూపుచుండె - లోకుల్ = ప్రజల; కున్ = కు; చూపుచుండె = చూపించుతుండెను; అంత = అతట;

5.1-121-| జనకుండాంగిరసుండునాత్మజుని - జనకుండు = తండ్రి యగు; ఆ = ఆ; అంగిరసుండు = అంగిరసుడు; ఆత్మజునిన్ = కుమారుని {ఆత్మజుడు - ఆత్మ (తనకు) జుడు (పుట్టినవాడు), పుత్రుడు}; వాత్సల్యంబునంబెంచుచుందనరం జౌలముఖాగ్ర్యకర్మములచేతన్ - వాత్సల్యంబునన్ = ఆపేక్షతో; పెంచుచున్ = పెంచుతూ; తనరన్ = అతిశయించి; చౌల = కేశసంస్కారము {చౌలము - చూడాకర్మ, ఉపనయనమునకు ముందు జరిపెడి కేశసంస్కారము}; ముఖ్య = మొదలగు; అగ్ర్య = ముఖ్యమైన; కర్మములన్ = వేదోక్త కర్మలు; చేతన్ = చేత; సంస్కృతుంజేసి - సంస్కృతున్ = సంస్కరింపబడినవానిని; చేసి = చేసి; పాయని = వదలని; మోహంబున - మోహంబునన్ = మోహమును; నిచ్చలుంగడఁక - నిచ్చలున్ = నిత్యము; కడకన్ = పూని; శౌచాచారములు - శౌచ = శౌచములు {శౌచాచారములు - శుచికై స్నానము నీరు పుక్కిలించుట వేదపారాయణము దీక్షలుపట్టుట నియమములుపాటించుట అగ్నిహోత్రాదిసేవించుటలు మొదలగునవి}; ఆచారములున్ = ఆచారములను {ఆచారములు - ఆచరించవలెనని నియమింపబడిన కర్మములు విధానములు}; చెప్పినన్ = చెప్పగా; ఘనుఁడా - ఘనుడున్ = గొప్పవాడు; ఆ = ఆ; భాగవతుండసమ్మతినిదత్కర్మంబులంగైకొనెన్ - భాగవతుండు = భాగవతుడు; అసమ్మతిన్ = అంగీకారములేకుండగనే; తత్ = ఆ; కర్మంబులన్ = కర్మలను; కైకొనెన్ = చేపట్టెను.

5.1-122-| ఇట్లు = ఈ విధముగ; బ్రాహ్మణకుమారుండుగర్మంబులయందునిచ్చలేక - బ్రాహ్మణ = బ్రాహ్మణుని; కుమారుండు = పుత్రుడు; కర్మముల్ = కర్మల; అందున్ = లో; ఇచ్చ = ఇష్టము; లేక = లేకుండా; యుండియునుబితృనియోగనిర్బంధంబునంబితృసన్నిధియందె - ఉండియున్ = ఉన్నప్పటికిని; పితృ = తండ్రిచేత; నియోగ = నియమించుటవలని; నిర్బంధంబునన్ = తప్పనిసరిగా; పితృ = తండ్రి; సన్నిధి = సమీపము; అందె = అందునే; యసమీచీనంబుగా - అసమీచీనంబుగా = అసత్యముగా; వ్యాహృతిప్రణవశిరస్సహితంబగునట్లు - వ్యాహృతి = వ్యాహృతులు {వ్యాహృతులు - 1భూః 2భువః 3సువః అనెడి మంత్రములు}; ప్రణవ = ఓంకారము యనెడి; శిరః = శిరస్సుగా; సహితంబున్ = కలిగి యుండునవి; అగునట్లు = అగు విధముగా; గాయత్రీమంత్రంబు - గాయత్రీమంత్రంబున్ = గాయత్రీమంత్రమును; జపియించుచుఁజైత్రాదిచతుర్మాసంబుల - జపియించుచున్ = జపించుతూ; చైత్ర = చైత్రమాసము; ఆది = మొదలగు; చాతుర్మాసంబులన్ = నాలుగునెలలను; సమవేతంబుగ - సమవేతంబుగా = ఇతరులతోకూడి; వేదంబులనధ్యయనంబు - వేదంబులన్ = వేదములను; అధ్యయనంబున్ = అధ్యయనము; చేయుచుండె - చేయుచుండెన్ = చేస్తుండెను; జనకుండాత్మజుని - జనకుండు = తండ్రి; ఆత్మజునిన్ = పుత్రుని; శిష్టాచారంబుచే - శిష్ట =

మంచివారి యొక్క; ఆచారంబున్ = పద్ధతుల; చేన్ = చేత; శిక్షింపవలయునను - శిక్షింపవలయును = నేర్పవలెను; అను = అనెడి; లోకాచారంబుననువర్తించి - లోకాచారంబున్ = సామాన్యధర్మమును; అనుసరించి = ప్రకారము; యాత్మభూతుండగునాత్మజునందునభినివేశితచిత్తుండగుచు - ఆత్మభూతుండు = తానేయైనవాడు; అగు = అయిన; ఆత్మజున్ = పుత్రుని; అందున్ = ఎడల; అభినివేశిత = పట్టుదల కలగిన; చిత్తుండు = మనసుగలవాడు; అగుచున్ = అగుచూ; శౌచాచమనాధ్యయనవ్రతనియమగుర్వనల - శౌచ = శుచికైనస్నానము; ఆచమన = ఆచమనము; అధ్యయన = వేదాధ్యయనము; వ్రత = దీక్షలుపట్టుట; నియమ = నియమములుపాటించుట; గురు = గొప్ప; అనల = అగ్నిహోత్రము; శుశ్రూషణాదికంబులనభియుక్తంబులయినంబుత్రునిచేనొనరింపించుచునప్రాప్తమనోరథుండయ్యె - శుశ్రూషణ = సేవించుట; ఆదికంబులు = మొదలగువానిని; అనభియుక్తంబులు = వాదింపబడనివి; అయినన్ = అయినప్పటికిని; పుత్రుని = కుమారుని; చేన్ = చేత; ఒనరింపించుచున్ = ఆచరింపజేయుచు; అప్రాప్త = ఫలించని; మనోరథుండు = ప్రయత్నముగలవాడు; అయ్యెన్ = అయ్యెను; అంత = అంతట;

5.1-123-| ఈ = ఈ; రీతినిగొడుకునకాచారంబులుగఱపి - రీతిన్ = విధముగా; కొడుకున్ = కుమారుని; కున్ = కి; ఆచారంబులున్ = ఆచారాములు; కఱపి = నేర్పి; చింత - చింతన్ = వగపుతో; సద్గృహమున - సత్ = మంచి; గృహమునన్ = ఇంటిలో; సంసారి = గృహస్థు; యగుచుండి - అగుచుండి = అయినను; విప్రుఁడు - విప్రుడు = బ్రాహ్మణుడు; బోరన - బోరనన్ = అకస్మాత్తుగా; దేహంబుఁబాసిపోయినమీఁదన్ - దేహంబుబాసిపోయిన = చనిపోయిన {దేహంబుబాసిపోవు - శరీరమును విడిచిపోవుట, మరణించుట}; మీదన్ = తరువాత.

5.1-124-| తల్లి = తల్లి; తండ్రితోడదానగ్నిఁజొచ్చిననతని - తండ్రి = తండ్రి; తోడన్ = తోటి; అగ్నిజొచ్చిన = సహగమనముచేయగా {అగ్నిజొచ్చుట - భర్తదేహముతోపాటు అగ్నిలో ప్రవేశించుట, సహగమనము}; అతని = అతని యొక్క; మహిమలెఱుఁగకంతలోన - మహిమలు = గొప్పదనములు; ఎఱుగక = తెలియక; అంతలోనన్ = అప్పటినుంచి; సవితితల్లికొడుకులవినీతులగుచును - సవతితల్లి = సవతితల్లి యొక్క; కొడుకులు = పుత్రులు; అవినీతులు = నీతిలేనివారు; అగుచునున్ = అగుచూ; శాస్త్రవిద్యలతనిఁజదువనీక - శాస్త్రవిద్య = శాస్త్రము మొదలగు విద్యలు; అతనిన్ = అతనిని; చదువనీక = చదువనీయకుండ.

5.1-125-| ఇట్లు = ఈ విధముగ; బ్రహ్మణకుమారుని - బ్రాహ్మణ = బ్రాహ్మణుని; కుమారుని = పుత్రుని; సవితితల్లికొడుకులు - సవతితల్లి = సవతితల్లి యొక్క; కొడుకులు = కుమారులు; వేదవిద్యవలనంబాపి - వేద = వేదములందలి; విద్య = విజ్ఞానము; వలనన్ = నుండి; పాపి = దూరముచేసి; గృహకర్మంబులనతని - గృహకర్మంబులన్ = ఇంటిపనులలో; అతనిన్ = అతనిని; నియమించిన - నియమించినన్ = పెట్టగా.

5.1-126-| ధరణీసురోత్తముఁడుదానరుదుగఁదమవారు - ధరణీసుర = బ్రాహ్మణులలో; ఉత్తముడు = ఉత్తముడు; తాన్ = తను; అరుదుగన్ = అపూర్వముగా; తమవారు = స్వంతమనుషులు; చెప్పినవి = చెప్పినట్టివి; యెల్లనునేమఱకందుఁబ్రీతిచేయక - ఎల్లన్ = సమస్తమును; ఏమఱకన్ = అశ్రద్ధలేక; అందున్ = వానియెడ; ప్రీతి = ఆపేక్ష;

చేయక = పెట్టుకొనక;=నిరతము - నిరతమున్ = ఎల్లప్పుడు; గృహకర్మమట్లు - గృహకర్మమున్ = ఇంటిపనిని; అట్లు= ఆ విధముగ; నెఱపుచునుండెన్ - నెఱపుచున్ = నెరవేర్చుచు; ఉండెన్ = ఉండెను.

5.1-127-| ఇట్లు = ఈ విధముగ; గృహకర్మప్రవర్తనుండగుచునుండ - గృహకర్మ = ఇంటిపనులలో; ప్రవర్తనుండు = చేయుచున్నవాడు; అగుచున్ = అగుచు; ఉండన్ = ఉండగా; మూఢులగు - మూఢులు = తెలివిలేనివారు; అగు = అయిన; ద్విపాత్పశువులచేనున్మత్త - ద్విపాత్పశువుల్ = పశుప్రాయులు {ద్విపాత్పశువులు - ద్వి (రెండు) పాత్ (కాళ్ళ) పశువులు (జంతువులు), పశుప్రాయులు}; చేన్ = చేత; ఉన్మత్త = పిచ్చివాడు; జడబధిరయని - జడ = మూఢుడు; బధిర = చెవిటివాడు; అని = అని; యాహూయమానుండగునపుడు - ఆహూయమానుండు = పిలువబడినవాడు; అగునప్పుడు = అయినప్పుడు; తదనురూపంబులగు - తత్ = వానికి; అనురూపంబులు = తగినవి; అగు = అయిన; సంభాషణంబులనొనర్చుచుఁబరేచ్ఛాయదృచ్ఛలంజేసి - సంభాషణంబులన్ = మాటలను; ఒనర్చుచున్ = ఆడుతూ; పర = ఇతరుల; ఇచ్ఛా = కోరికలననుసరించి; అదృచ్ఛలన్ = అప్రయత్నసిద్ధముగచేయువాని; చేసి = వలన; విష్టివేతనయాచ్నాదులవలన - విష్టి = వెట్టిపని; వేతన = కూలిపని; యాచ్న = యాచించుట; ఆదుల = మొదలగువాని; వలనన్ = వలన; నియుక్త - నియుక్త = నియమింపబడిన; కర్మంబులంబ్రవర్తించుచు - కర్మంబులన్ = పనులలో; ప్రవర్తించుచు = చేయుచు;=

5.1-128-| అతుల = సాటిలేని; దివ్యాన్నమైనమృష్టాన్నమైననెద్ది - దివ్య = దివ్యమైన; అన్నమున్ = ఆహారము; ఐనన్ = అయినను; మృష్ట = రుచికరమైన; అన్నమున్ = ఆహారము; ఐనన్ = అయినను; ఎద్ది = ఏది; పెట్టినజిహ్వకు - పెట్టినన్ = పెట్టినప్పటికిని; జిహ్వ = నాలుక; కున్ = కు; హితముగానె - హితమున్ = ఇష్టము; కానె = అగునట్లు; తలఁచి - తలచి = భావించి; భక్షించుఁగాకొండుఁదలఁచి - భక్షించున్ = తినును; కాక = కాని; ఒండు = మరియొకవిధముగ; తలచి = భావించి; మిగులఁబ్రీతిచేయఁడు - మిగులన్ = మిక్కలి; ప్రీతిచేయడు = ఇష్టపడడు; రుచులందుఁబెంపుతోడ - రుచులు = రుచులు; అందున్ = ఎడల; పెంపు = అతిశయము; తోడన్ = తోటి.

5.1-129-| మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; విప్రుండాత్మనిత్యానందసుఖలాభంబుగలిగి - విప్రుండు = బ్రాహ్మణుడు; ఆత్మన్ = ఆత్మజ్ఞానమున; నిత్య = నిత్యమైన; ఆనంద = ఆనందము; సుఖ = సుఖము; లాభంబులున్ = లాభములు; కలిగి = ఉండి; బాహ్యసుఖదుఃఖంబులయందు - బాహ్య = బయటి; సుఖ = సుఖము; దుఃఖంబులు = దుఃఖములు; అందున్ = ఎడల; దేహాభిమానంబు - దేహ = శరీరముమీది; అభిమానంబున్ = ఆపేక్ష; చేయక = పెట్టుకొనక; శీతోష్ణవాతవర్షాతపంబులకునోడి - శీత = చలి; ఉష్ణ = వేడి; వాత = గాలి; వర్ష = వాన; ఆతాపంబుల్ = ఎండలకు; కున్ = కు; ఓడి = జంకి; పైచీరగప్పక - పైన్ = శరీరముమీద; చీరన్ = బట్టను; కప్పకన్ = కప్పుకొనక; వృషభంబునుంబోలెఁబీనుండునుగఠినాంగుండునగుచు - వృషభంబునున్ = ఎద్దు; పోలెన్ = వలె; పీనుండునున్ = బలిష్ఠుడు; కఠిన = గట్టి; అంగుండు = శరీరముగలవాడు; అగుచున్ = అగుచూ; స్థండిలశాయియై - స్థండిల = మట్టిదిబ్బలపైన; శాయి = పండుకొనువాడు; ఐ = అయ్యి; రజఃపటలంబునంగప్పబడిన - రజఃపటలంబునన్ = దుమ్ములో; కప్పబడిన = కప్పబడినట్టి; దివ్యమాణిక్యంబునుంబోలెననభివ్యక్తబ్రహ్మవర్చసుండై - దివ్య = గొప్ప; మాణిక్యంబునున్ =

మాణిక్యము; పోలెన్ = వలె; అనభివ్యక్త = వ్యక్తము కాని; బ్రహ్మ = బ్రహ్మజ్ఞనము యొక్క; వర్చసుండునున్ = ప్రకాశముగలవాడు; మలినాంబర - మలిన = మాసిపోయిన; అంబర = బట్ట; పరీతకటితటుండునతిమషీలిప్త యజ్ఞోపవీతుండు నగుటంజేసి - పరీత = చుట్టబెట్టబడిన; కటితటుండున్ = మొలభాగముగలవాడు; అతి = మిక్కలి; మషీ = మసి; లిప్త = పట్టిన; యజ్ఞోపవీతుండున్ = జంధ్యముగలవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; యజ్ఞజనంబులతండు - యజ్ఞ = యజ్ఞమునకు వచ్చిన; జనంబులున్ = వారు; అతండు = అతడు; బ్రాహ్మణాభాసుండు = బ్రాహ్మణభ్రష్టుడు; మందుండునని - మందుండు = తెలివితక్కువవాడు; అని = అని; పలుక - పలుకన్ = అనుచునుండగ; సంచరించుచుండంగర్మమూలంబునంబరులవలననాహారంబుగొనునపుడుదమవారును - సంచరించుచుండన్ = తిరుగుతుండగ; కర్మ = చేసిన పనుల; మూలంబునన్ = వలన; పరుల = ఇతరుల; వలనన్ = నుండి; ఆహారంబున్ = ఆహారము; కొనున్ = తీసుకొనెడి; అపుడున్ = సమయములో; తమవారును = స్వంతమనుషులుకూడ;=వ్యవసాయకర్మంబునందు - వ్యవసాయ = వ్యవసాయపు; కర్మంబున్ = పనుల; అందున్ = లో; నియమించిన - నియమించినన్ = అప్పజెప్పగా; క్షేత్ర = పొలముపనులలో; విహిత = కల; సమవిషమన్యూనాధికంబులనెఱుంగక - సమ = సమంజమైనవి; విషమ = అసమంజసమైనవి; న్యూన = నీచమైనవి; అధికంబులన్ = గొప్పవి యనెడి బేధంబులను; ఎఱుంగక = తెలియక; ప్రవర్తిల్లుచునూక - ప్రవర్తిల్లుచున్ = నడచుకొనుచు; ఊక = ఊక {ఊక - ధాన్యము దంచినప్పుడు వచ్చెడి పై పొరలు}; తవుడు = తవుడు {తవుడు - ధాన్యము దంచినప్పుడు వచ్చెడి మెత్తటిపొడి}; తెలికపిండి = తెలికపిండి {తెలికపిండి - నువ్వులు మొదలగువాని నుండి నూనె తీసినప్పుడు వచ్చెడి అచ్చులు లేదా పొడి}; పొట్టు = పొట్టు {పొట్టు - గింజల యొక్క పై పొర}; మాఁడుద్రబ్బెడ = మాఁడుద్రబ్బెడ {మాఁడుద్రబ్బెడ - మాడిపోయిన పెచ్చులు}; యాదిగాఁగల - ఆదిగాగల = మొదలగు; ద్రవ్యంబుల - ద్రవ్యంబులన్ = పదార్థంబులు; యందునమృతంబుపగిది - అందున్ = లోకూడ; అమృతంబున్ = అమృతము; పగిదిన్ = వలె; రుచిచేసి = మంచిరుచిగలవానిగా; భక్షించుచుంజేని - భక్షించుచున్ = తినుచూ; చేనిని = పొలము; కావలియుండునెడనొక్కనాఁడు - కావలి = కాపలా; ఉండు = ఉండెడి; ఎడన్ = సమయములో; ఒక్క = ఒక; నాడున్ = దినమున;=

5.1-130-| పురిలోన - పురి = పురము; లోనన్ = లోని; వృషలపతిదానరుదుగ - వృషలపతి = శూద్రుల; పతి = పెద్ద; తాన్ = తను; అరుదుగన్ = అపూర్వముగా, ఎప్పుడోకాని జరుగనిదియైన; సంతానకాముఁడై - సంతాన = సంతానమును; కాముడు = కోరెడివాడు; ఐ = అయ్యి; వేడుకతోఁబురుషుఁడగు - వేడుక = జాతర ఊరేగింపు; తోన్ = తోటి; పురుషుడు = మగమనిషి; అగు = అయిన; పశువుఁగాళికిదఱుముకగొనిపోవఁబశువుదలఁగిన - పశువున్ = బలిపశువును; కాళి = కాళికాంబ {కాళి - భయంకర రూపముననున్న శక్తిస్వరూపిణి, కాళికాదేవి}; కున్ = కు; తఱుముకున్ = వెంటబడి; కొనిపోవ = తీసుకొనిపోతుండగా; పశువున్ = బలిపశువు; తలగిన్ = తప్పించుకొనిపోగా; భృత్యుల్ = సేవకులు.

5.1-131-| అరసి = వెదకినను; కానలేక = కనుగొనలేక; యారాత్రి - ఆ = ఆ; రాత్రి = రాత్రి; వీరాసనమునఁజేని - వీరాసనమునన్ = వీరాసనమువేసికొని {వీరాసనము - యోగాసనములలోనొకటి, పాదములు రెండును రెండవ తొడపక్కకి వచ్చెడి భంగిమగల ఆసనము}; చేనిన్ = పొలమును; కాఁపు - కాపు = కాపలాకాసెడి; విమలబుద్ధినెసఁగు - విమల =

నిర్మలమైన; బుద్ధిన్ = బుద్ధితో; ఎసగు = అతిశయించుచున్న; విప్రయోగినీతనిఁబొడగాంచి - విప్ర = బ్రాహ్మణ; యోగిన్ = యోగిని; ఈతనిన్ = ఇతనిని; పొడగాంచి = కనుగొని; పశువు = బలిపశువు; మంచిదనుచుఁబట్టిరతని - మంచిది = బాగున్నది; అనుచున్ = అనుచూ; పట్టిరి = పట్టుకొనిరి; అతనిన్ = అతనిని.

5.1-132-| ఆ = ఆ; రీతిని - రీతిన్ = విధముగ; భూసురవరునారయనా - భూసుర = బ్రాహ్మణులలో; వరున్ = శ్రేష్ఠుని; ఆరయన్ = చూచి; ఆ = ఆ; కాళికాగృహమునకు - కాళికా = కాళిక యొక్క; గృహమున్ = గుడి; కున్ = కి; భృత్యుల్ = సేవకులు; బోరనఁగొని - బోరనన్ = సందడిగా; కొని = తీసుకొని; చని = పోయి; సల్పిరి = చేసిరి; చారుతరాభ్యంజనాది - చారుతర = అతిమనోహరముగ {చారు - చారుతరము - చారుతమము}; అభ్యంజన = తలస్నానము; ఆది = మొదలగు; సంస్కారంబుల్ - సంస్కారముల్ = సిద్దపరచుటలు.

5.1-133-| ఇట్లభ్యంజనాదికృత్యంబులుదీర్చి - ఇట్లు = ఈ విధముగ; నూతన = కొత్త; వసనంబుగట్టనిచ్చి - వసనంబున్ = బట్ట; కట్టన్ = కట్టుకొనుటకు; గంధ - ఇచ్చి = ఇచ్చి; పుష్పాభరణాక్షతాలంకృతునింజేసి - పుష్ప = పూల; ఆభరణ = ఆభరణములతో; అలంకృతునిన్ = అలంకరింపబడినవానిగా; చేసి = చేసి; మృష్టాన్నంబులు - మృష్ట = రుచికరముల్లైన; అన్నంబులున్ = ఆహారములు; భుజియింపంబెట్టి = తినిపించి; ధూపదీపమాల్యలాజకిసలయాంకురఫలోపహారాదులు - ధూప = ధూపము; దీప = దీపము; మాల్య = మాలలు; లాజ = పేలాలు; కిసలయాంకుర = చివుళ్ళు; ఫల = పండ్లు; ఉపహార = ఫలహారములు; ఆదులున్ = మొదలగునవి; సమర్పించి = చక్కగాఇచ్చి; మహావాద్యఘోషంబులతోడనా - మహా = గొప్ప; వాద్య = వాయిద్యముల; ఘోషంబుల్ = గట్టిశబ్దముల; తోడన్ = తోటి; ఆ = ఆ; పురుషపశువుంగాళికాదేవి - పురుష = నరుడైన; పశువున్ = బలిపశువు; కాళికాదేవి = కాళికాదేవి; సమ్ముఖంబుననాసీనుంగావించి - సమ్ముఖంబునన్ = ఎదురుగా; ఆసీనుంగావించి = కూర్చుండ; యా - ఆ = ఆ; వృషలపతి - వృషల = శూద్రుల; పతి = పెద్ద; పురుషపశువురక్తంబున - పురుష = నరుడైన; పశువు = బలిపశువు; రక్తంబునన్ = రక్తముతో; భద్రకాళిసంతోషపెట్టందలంచి - భద్రకాళిన్ = భద్రకాళిని; సంతోషపెట్టన్ = సంతోషపెట్టవలెనని; తలంచి = భావించి; కాళికామంత్రాభిమంత్రితంబునతికరాళంబునైన - కాళికామంత్ర = కాళికాదేవియొక్కమంత్రములతో; అభిమంత్రింతంబున్ = మంత్రింపబడినది; అతి = మిక్కిలి; కరాళంబున్ = భయంకరము; ఐన = అయినట్టి; ఖడ్గంబంది - ఖడ్గంబున్ = కత్తిని; అంది = అందుకొని; నిజాభీష్టసిద్ధికి - నిజ = తన; అభీష్ట = కోరిక; సిద్ధి = తీరుట; కిన్ = కోసము; హింసింపందలంచిన - హింసింపన్ = చంప; తలంచినన్ = అనుకొనుచుండగా.

5.1-134-| సర్వభూతములకు - సర్వ = అఖిలమైన; భూతముల్ = ప్రాణుల; కున్ = కు; సఖుఁడును - సఖుడున్ = స్నేహితుడు; బ్రహ్మభూతాత్ముఁడు - బ్రహ్మభూత = పరబ్రహ్మయైన; ఆత్ముండున్ = ఆత్మగలవాడు; నిర్వైరుఁడయిన - నిర్వైరుండు = వైరము లేనివాడు; అయిన = అయిన; బ్రహ్మసుతుని - బ్రహ్మసుతునిన్ = బ్రాహ్మణబాలునియొక్క; తేజంబంతఁజూడ - తేజంబున్ = తేజస్సును; అంతన్ = అంతట; చూడన్ = చూచుటకు; దుస్సహమైన - దుస్సహము = సహించుటకురానిది; ఐన = అయిన; భయమంది - భయమున్ = భయమును; అంది = చెంది; వడఁకుచు - వడకుచున్ = వణికిపోతూ; భద్రకాళి = భద్రకాళి; క్రోదంబు - క్రోధంబున్ = కోపము; ముమ్మడిగొనఁగ - ముమ్మడిగొనగన్ = ఎక్కువైపోగా

{ముమ్మడిగొను - మూడురెట్లుగా పెరిగిపోవు}; హుంకారంబు = హూంకారము, హూమ్మనుశబ్దము; సలుపుచునట్టహాసంబుచేసి - సలుపుచున్ = చేయుచూ; అట్టహాసంబున్ = వికృతముగానవ్వుటను; చేసి = చేసి; పాపాత్ములును - పాపత్ములును = పాపపు బుద్ధిగలవారు; దౌష్ట్యపరులును = దుర్మార్గముగలవారు; రాజస = రజోగుణములు; తామసకర్మసంధానులగుచు - తామస = తమోగుణములుగల; కర్మ = పనులను; సంధానులు = తలపెట్టినవారు; అగుచున్ = అగుచూ.

5.1-134.1-| విప్రవరునట్లు - విప్ర = బ్రాహ్మణ; వరున్ = శ్రేష్ఠుని; అట్లు = ఆ విధముగ; హింసించు = బాధించు; వృషలపతిని - వృషల = శూద్రుల; పతిని = ప్రభువును; భృత్యవర్గంబుఁదోఁదలల్ - భృత్య = సేవకుల; వర్గంబున్ = సమూహము; తోన్ = తోపాటు; తలల్ = శిరస్సులను; పృథ్విఁగూల్చి - పృథ్వన్ = నేలపైన; కూల్చి = కూల్చివేసి; యపుడు - అపుడు = అప్పుడు; వృషలాధిపుని - వృషల = శూద్రుల; అధిపుని = పెద్ద యొక్క; శిరమంది - శిరమున్ = తలను; అంది = అందుకొని; లీలఁబాడియాడుచునందంద - లీలన్ = క్రీడగా; పాడి = పాడుచు; ఆడుచున్ = నాట్యముచేయుచూ; అందంద = అక్కడక్కడే; క్రీడ - క్రీడన్ = ఆటలు; సలిపె - సలిపెన్ = ఆడెను.

5.1-135-| ధరలోననెవ్వరేనియు - ధర = భూలోకము; లోనన్ = లోపల; ఎవ్వరు = ఎవరు; ఏనియున్ = అయినాసరే; ధరణీసురవరులకెగ్గుదగఁదలచిన - ధరణీసుర = బ్రాహ్మణులలో; వరుల్ = శ్రేష్టుల; కున్ = కు; ఎగ్గు = కీడు; తగన్ = తగుల్కొని; తలచిన = భావించిన; వారరయఁగఁజెడుదురు - వారు = వారు; అరయగన్ = పరిశీలించిచూడగా; చెడుదురు = చెడిపోవుదురు; నిక్కము = ఇది నిజము; హరి = నారాయణుడు; ధరణీసురవరేణ్యులందుండుటచేన్ - ధరణీసుర = బ్రాహ్మణ; వరేణ్యులు = శ్రేష్టుల; అందున్ = ఎడ; ఉండుటన్ = ఉండుట; చేన్ = చేత.

5.1-136-| మఱియును - మఱియునున్ = ఇంకను.

5.1-137-| అచ్చట - అచ్చటన్ = అక్కడ; విప్రసూనుఁడు - విప్ర = బ్రాహ్మణ; సూనుడు = బాలుడు; భయంబొకయించుకలేక - భయంబున్ = భయము; ఒకయించుక = కొంచముకూడ; లేక = లేకుండగ; చంపఁగా - చంపగాన్ = చంపుటకు; వచ్చినవారి - వచ్చిన = వచ్చిన; వారిన్ = వారిని; యందుఁగరవాలమునందునుగాళి - అందున్ = అందు; కరవాలము = కత్తి; అందునున్ = అందు; యందుఁదానచ్యుతభావమునుంచి - కాళి = కాళికాదేవి; అందున్ = అందు; తాన్ = అతను; అచ్యుత = విష్ణువుగా; భావమున్ = భావమున; ఉంచి = ధరించి; హృదయంబునఁబద్మదళాక్షునెంతయున్ - హృదయంబునన్ = హృదయములో; పద్మాక్షున్ = విష్ణుని; ఎంతయున్ = ఎంతో, మిక్కిలి; మచ్చికతోఁడ - మచ్చిక = ఆసక్తి; తోడన్ = తోటి; నిల్పి = నిలుపుకొని; యనుమానమునొందక - అనుమానము = సంశయము; ఒందక = పడక; యుండెనెంతయున్ - ఉండెన్ = ఉండెను; ఎంతయున్ = ఎంతగానో.

5.1-138-| మఱియునా - మఱియున్ = ఇంకా; ఆ = ఆ; విప్రవరుండు - విప్ర = బ్రాహ్మణ; వరుండు = ఉత్తముడు; చండికాగృహంబు - చండికా = కాళికాదేవి; గృహంబున్ = ఆలయము నుండి; వెలువడి = బయటకువచ్చి; క్రమ్మఱంజేని - క్రమ్మఱన్ = మరల; చేనిన్ = పొలమునకు; కావలి = కాపలా; యుండునెడ - ఉండున్ = ఉండెడి; ఎడన్ = సమయములో.

5.1-139-| అంతటఁగొన్ని - అంతటన్ = ఆ తరువాత; కొన్ని = కొన్ని; హాయనములుచన - హాయనములున్ = సంవత్సరములు; చనన్ = గడవగా; సింధుభూపాలనముచేయు - సింధు = సింధుదేశపు; భూపాలనము = పరిపాలన; చేయు = చేసెడి; భూవరుండు = రాజు; ధీరతనిక్షునదీతీరముననున్న - ధీరతన్ = బుద్ధిబలముకలిగి; ఇక్షు = ఇక్షు యనెడి {ఇక్షు - చెరుకు}; నదీ = నదియొక్క; తీరమునన్ = ఒడ్డున; ఉన్న = ఉన్నట్టి; కపిలమహామునిఁగాంచి - కపిల = కపిలుడు యనెడి; మహా = గొప్ప; మునిన్ = మునిని; కాంచి = దర్శించి; తత్త్వ = వేదాంత; విజ్ఞానమెఱిఁగెడు - విజ్ఞానమున్ = విద్యను; ఎఱిగెడు = తెలిసికొనెడు; వేడ్కతోడుత - వేడ్కన్ = కోరికతో; శిబికారోహణముచేసి - శిబిక = పల్లకీ {శిబిక - మనుష్యులు మోసెడి వాహనము, పల్లకి}; ఆరోహణముచేసి = ఎక్కి; యరుగుచుండనాలోననా - అరుగుచుండన్ = వెళుతుండగా; ఆ = ఆ; లోనన్ = మధ్యలో; ఆ = ఆ;=శిబికావహులా - శిబిక = పల్లకీ; ఆవహులు = మోయువారు; ఆ = ఆ; చేనఁగాపున్న - చేనన్ = పొలమున; కాపు = కాపలా; ఉన్న = ఉన్నట్టి; విప్రునిఁగాంచి - విప్రునిన్ = బ్రాహ్మణుని; కాంచి = చూసి; తెచ్చి = తీసుకొచ్చి.

5.1-139.1-| శిబిక - శిబికన్ = పల్లకీని; మోపింతమీతనిచేతననుచుఁబట్టి - మోపింతము = మోయించెదము; ఈతని = ఇతని; చేతన్ = చేత; అనుచున్ = అనుచూ; పట్టి = పట్టుకొని; మూపునఁబల్లకిఁబెట్టి - మూపునన్ = భుజముపైన; పల్లకిన్ = పల్లకీని; పెట్టి = పెట్టి; మోపుమనుచు - మోపుము = మోయుము; అనుచున్ = అనుచూ; మోపించునంత - మోపించున్ = మోయించుచున్న; అంతన్ = సమయములో; ధరామరుండు = బ్రాహ్మణుడు; శిబిక - శిబికన్ = పల్లకీని; మూఁపుననిడి - మూపునన్ = భుజముపైన; ఇడిన్ = ఉంచినా; యందుఁజింతలేక - అందున్ = దానిలో; చింత = ఆలోచన; లేక = లేకుండగ.

5.1-140-| తన = తన యొక్క; మనసుకొలఁదినప్పుడు - మనసుకొలది = ఇష్టమువచ్చినట్లు; అపుడున్ = అప్పుడు; మునుకొని = పూని; యట్లప్రయత్నమున - అట్ల = ఆ విధముగ; అప్రయత్నమునన్ = అప్రయత్నముగా; నడవఁగనా - నడవగాన్ = నడచుచుండగా; ఆ = ఆ; జనపతి = రాజు; నిమ్నోన్నతమై - నిమ్నోన్నతము = ఎగుడుదిగుడు; ఐ = అయ్యి; చనుట - చనుటన్ = వెళ్లుటను; యెఱిఁగి - ఎఱిగి = తెలిసి; శిబిక = పల్లకీ; మోచు = మోసెడి; జనులకుననియెన్ - జనుల్ = వారి; కున్ = తోటి; అనియెన్ = అనెను.

5.1-141-| మీరలిప్పుడిచటఁజేరి - మీరలు = మీరు; ఇప్పుడున్ = ఇప్పుడు; ఇచటన్ = ఇక్కడ; చేరి = చేరి; మిక్కిలి - మిక్కిలి = అధికమైన; ప్రయత్నంబుతోడఁదగిలి - ప్రయత్నంబున్ = ప్రయత్నము; తోడన్ = తోటి; తగిలి = పట్టుదలగా; నడచుచుండ - నడచుచున్ = నడచుచూ; ఉండన్ = ఉండగా; విషమమగుచు - విషమము = అసమము; అగుచున్ = అగుచూ; గమనవేగంబు - గమన = నడక; వేగంబున్ = వేగము; నను - ననున్ = నన్ను; బాధఁబెట్టుచున్నదనిన - బాధన్ = బాధ; పెట్టుచున్నది = పెడుతున్నది; అనినన్ = అనగా; బెస్తలనిరి - బెస్తలు = బోయీలు; అనిరి = పలికిరి.

5.1-142-| దేవా = భగవంతుడా; యీవిషమగమనంబు - ఈ = ఈ; విషమ = అసమముగా; గమనంబు = నడకలు; మావలననైనదిగాదీ - మా = మా; వలనన్ = వలన; ఐనది = అయినది; కాదు = కాదు; ఈ = ఈ; తురీయవాహకుండు -

తురీయ = నాలుగవ; వాహకుండు = మోయువాడు; సుఖగమనంబుగా - సుఖ = సుఖకరమైన; గమనంబుగా = వెళ్ళునట్లు; నడవనేరండు - నడవన్ = నడచుట; నేరండు = తెలియడు; వీనితోడ - వీని = వీడి; తోడన్ = తో; మేము = మేము; నడవనేరము = నడవలేము; యనిన - అనినన్ = అనగా; రహూగణుండనునా - రహూగణుండు = రహూగణుడు యనెడి; ఆ = ఆ; రాజు = రాజు; పాసిత - ఉపాసిత = సేవించుతున్న; వృద్ధజనుండైనను - వృద్ధజనుండు = పెద్దవారుగలవాడు; ఐనను = అయినప్పటికి; బలాత్కారంబునంబుట్టిన - బలాత్కారంబునన్ = బలవంతముగా; పుట్టిన = జనించిన; కోపంబునంగోపించి - కోపంబునన్ = కోపమువలన; కోపించి = కోపగించి; విమర్శదప్పి = వివేచన మరచి; నీఱుగప్పిన - నీఱు = నివురు; కప్పిన = కప్పిన; నిప్పునుంబోలెనెఱుంగరాని - నిప్పునున్ = నిప్పును; పోలెన్ = వలె; ఎఱుంగరాని = తెలియలేని; బ్రహ్మతేజంబుగల - బ్రహ్మ = గొప్ప; తేజంబున్ = తేజస్సు; కల = కలిగిన; బ్రాహ్మణునికింగంటకంబుగా - బ్రాహ్మణునిన్ = విప్రుని; కిన్ = కి; కంటకంబు = ముల్లు; కాన్ = లాంటి; నిష్ఠుర - నిష్ఠుర = కఠినమైన; వాక్యంబులనిట్లనియె - వాక్యంబులన్ = మాటలతో; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

5.1-143-| అలసితివెంతయున్ - అలసితివి = అలసిపోయావు; ఎంతయున్ = ఎంతగానో; ముసలివాఁకట - ముసలివిన్ = ముసలాడివి; ఆకటన్ = ఆకలితో; డస్సితి = నీరసించిపోయావు; వెన్ను = వెన్నుపూస; మిక్కిలింబలుచన - మిక్కిలిన్ = చాలా; పలుచన = సన్నగా; యున్నదీ - ఉన్నది = ఉంది; ఈ = ఈ; శిబిక = పల్లకీయొక్క; భారము - భారమున్ = బరువును; దూరము = చాలాదూరము; మోసితేగతిన్ - మోసితి = మోసినావు; ఏ = ఏ; గతిన్ = విధముగా; నిలిచెదవంచు - నిలిచెదవు = నిలబడగలవు; అంచున్ = అనుచూ; భూవరుఁడు - భూవరుండు = రాజు; నిష్ఠురముల్దగబల్కనాయెడం బలుకక - నిష్ఠురమున్ = ఎత్తిపొడుపుమాటలు; తగన్ = మిగిలి; పల్కన్ = పలుకగా; ఆ = ఆ; ఎడన్ = సమయములో; పలుకక = సమాధానముచెప్పకుండగా; మోసెనా - మోసెన్ = మోసెను; ఆ = ఆ; శిబిక - శిబికన్ = పల్లకీని; బ్రాహ్మణవర్యుఁడు - బ్రాహ్మణ = బ్రాహ్మణులలో; వర్యుడు = వరించదగినవాడు; పార్థివేశ్వరా = రాజా {పార్థివేశ్వరుడు - పృథివికి ఈశ్వరుడు, రాజు}.

5.1-144-| అప్పుడా - అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; విప్రవరుండుదనకుంగడపటిశరీరంబయిన - విప్ర = బ్రాహ్మణులలో; వరుండు = ఉత్తముడు; తన = తన; కున్ = కు; కడపటి = చివరి; శరీరంబున్ = దేహము; అయిన = అయినట్టి; కళేబరంబునందునహంకారమమకారంబులంబొందనీక - కళేబరమున్ = భౌతికశరీరము; అందున్ = ఎడల; అహంకార = అహంకారము; మమకారంబులన్ = మమకారములను; పొందనీక = కలుగనీయక; మిథ్యాజ్ఞానరహితుండై - మిథ్యాజ్ఞాన = అజ్ఞానము; రహితుండు = లేనివాడు; ఐ = అయ్యి; బ్రహ్మభూతుండై - బ్రహ్మభూతుండు = పరబ్రహ్మతానేయైనవాడు; ఐ = అయ్యి; మౌనవ్రతంబుననాశిబిక - మౌనవ్రతంబున = మౌనమేవ్రతముగాగలవాడు; ఆ = ఆ; శిబికన్ = పల్లకిని; మోయుచున్న = మోయుచున్నట్టి; విషమగమనంబుఁజూచి - విషమ = అసమ; గమనంబున్ = నడకను; చూచి = చూసి; యతికుపితుండగుచునా - అతి = మిక్కలి; కుపితుండు = కోపము చెందినవాడు; అగుచున్ = అగుచూ; ఆ = ఆ; భూవరుండు = రాజు; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;=

5.1-145-| ఓరి = ఓరి; దుర్మద = మిక్కిలి మదమెక్కినవాడ; వినరోరి - వినర = విను; ఓరి = ఓరి; జీవన్మృత = జీవచ్ఛవమా {జీవన్మృతుడు - జీవించియున్నను మరణించినవాడు, జీవచ్ఛవము}; నాయాజ్ఞఁదప్పించి - నా = నా యొక్క; ఆజ్ఞన్ = ఆజ్ఞను; తప్పించి = మీరి; నడచెదీవు - నడచెదవు = ప్రవర్తించుతున్నావు; ఈవు = నీవు; ఈవక్రమార్గంబులిన్నియు - ఈ = ఈ విధమైన; వక్ర = వంకర; మార్గంబులు = దార్లు; ఇన్నియున్ = అన్నిటిని; విడిపించి = వదిలించి; నడపింతు - నడపింతున్ = నడపించెదను; నిన్ను - నిన్నున్ = నిన్ను; సన్మార్గమందునని - సన్మార్గము = సరియగుదారి; అందున్ = లో; అని = అని; రాజగర్వాంధుఁడగుచు - రాజ = రాజుననెడి; గర్వ = గర్వమువలన; అంధుడున్ = గుడ్డివాడు; అగుచున్ = అగుచూ; గుణత్రయంబున - గుణత్రయంబునన్ = త్రిగుణములతో; వృద్ధిఁబొందిన - వృద్ధిన్ = అతిశయమును; పొందిన = పొందినట్టి; భూవరుండబద్ధ - భూవరుండు = రాజు; అబద్ధ = నిబద్ధతలేని; ప్రలాపముల్పల్కుచుండినఁజూచి - ప్రలాపముల్ = వాగుడు; పల్కుచుండిన = పలుకుతుండగా; చూచి = చూసి; శమదమాదులచేఁప్రశస్తుఁడగుచు - శమ = శాంతము; దమ = ఇంద్రియ నిగ్రహము; ఆదుల్ = మొదలగువాని; చేన్ = వలన; ప్రశస్తుడు = ప్రసిద్దమైనవాడు; అగుచున్ = అగుచూ.

5.1-145.1-| జగతి - జగతిన్ = జగత్తునందు; బ్రహ్మస్వరూపమై - బ్రహ్మ = పరబ్రహ్మ; స్వరూపము = స్వరూపము; ఐ = అయ్యి; సకలభూతములకునత్యంత - సకల = సర్వ; భూతముల్ = జీవుల; కున్ = కు; అత్యంత = అత్యధికమైన; హితుఁడైన - హితుడు = ఇష్టమైనవాడు; ఐన = అయినట్టి; భూసురుండు = బ్రాహ్మణుడు; యోగివర్తనదెలియలేకున్న - యోగి = యోగియొక్క; వర్తన = ప్రవర్తన; తెలియలేక = తెలిసికొనలేకుండగా; ఉన్న = ఉన్నట్టి; రాజునంత - రాజున్ = రాజుని; అంతన్ = అంతట; వీక్షించియల్లనిట్లనుచుఁబలికె - వీక్షించి = చూసి; అల్లన = మెల్లగా; ఇట్లు = ఈ విధముగ; అనుచున్ = అనుచూ; పలికె = పలికెను.

5.1-146-| నరేంద్రా = రాజా; నీవు - నీవున్ = నీవు; చెప్పునది = చెప్పెడిది; సత్యంబు - సత్యంబున్ = నిజమే; భారంబీ - భారంబు = బరువు; ఈ = ఈ; శరీరంబునకే = దేహమునకుమాత్రమే; కాని = కాని; నాకుంగలుగనేరదు - నా = నా; కున్ = కు; కలుగన్ = కలుగుటకు; నేరదు = సాధ్యముకాదు;=ఐనను - ఐననున్ = అయినప్పటికిని; స్థౌల్యకార్శ్యంబులు - స్థౌల్య = బలముగానుండుట; కార్శ్యంబులు = కృశించియుండుట; వ్యాధులునాధులు - వ్యాధులున్ = జబ్బులు; ఆధులు = మానసికబాధలు; క్షుత్తృష్ణలునిచ్ఛావిరోధభయంబులు - క్షుత్ = ఆకలి; తృష్ణలున్ = దప్పులు, దాహములు; ఇచ్ఛా = ఇష్టములు; విరోధ = అయిష్టములు; భయంబులున్ = భయములు; జరామరణంబులు - జరా = ముసలితనము; మరణంబులు = చావులు; రోషనిద్రాజాగరణంబులునహంకారమమకార - రోష = పౌరుషము; నిద్ర = నిద్రించుట; జాగరణంబులున్ = మెలకువగాయుండుటలు; అహంకార = నేననెడిభావము; మమకార = నాదనెడిభావము; మదశోషణాదులు - మద = మదము; శోషణ = క్షీణించుట; ఆదులు = మొదలగునవి; దేహంబుతోడన - దేహంబు = శరీరము; తోడన = తోటే; జనియించుంగాని - జనియించున్ = పుట్టును; కాని = కాని; నాకుంగలుగనేరవు - నా = నా; కున్ = కు; కలుగన్ = కలుగుటకు; నేరవు = సమర్థములుగావు; జీవన్మృతుండ - జీవన్మృతుండను = జీవచ్ఛవమును; నేన = నేనే; కాదాద్యంతంబులుగలుగుటంజేసి - కాదు = కాదు; ఆది = పుట్టుట; అంతంబులు = గిట్టుటలు; కలుగుటన్ = కలుగుట;

చేసి = వలన; **యందఱ** - అందఱ = అందరి; **యందునుగలిగి** - అందునున్ = ఎడలను; కలిగి = కలిగే; **యుండు** - ఉండున్ = ఉండును; **స్వామిభృత్య** - స్వామి = యజమాని; భృత్య = సేవక; సంబంధంబులు = సంబంధములు; **విధికృతంబులగుచు** - విధి = కర్మలవలన; కృతంబులు = జరుగునవి; అగుచున్ = అగుచు; **వ్యవహారంబులంజేసి** - వ్యవహారంబులన్ = లౌకికవ్యవహారములు; చేసి = వలన; **శరీరంబులకుంగలుగుంగాని** - శరీరంబులకున్ = దేహములు; కున్ = కు; కలుగున్ = కలుగును; కాని = కాని; **జీవునికి** - జీవున్ = జీవుని; కిన్ = కి; **లేకయుండును** - లేక = లేకుండగా; ఉండును = ఉండును; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగా; **రాజాభిమానంబున** - రాజ = రాజుననే; అభిమానంబునన్ = అహంకారముచేత; **నీవు** - నీవున్ = నీవు; **నన్నాజ్ఞాపించెదవేనింబ్రమత్తుండవైన** - నన్ = నన్ను; ఆజ్ఞాపించెదవు = శిక్షించెదవు; ఏనిన్ = అయినచో; ప్రమత్తుండవు = మిక్కిలి మదమెక్కినవాడవు; ఐన = అయిన; **నీకుంబూర్వస్వభావంబెట్లుండె** - నీకున్ = నీకు; పూర్వ = తొలి; స్వభావంబు = స్వభావము; ఎట్లు = ఏ విధముగా; ఉండెన్ = ఉందో; **అట్లుగాకయేనేమి** - అట్లు = ఆ విధముగా; కాక = కాకుండగా; ఏను = నేను; ఏమి = ఏమి; **చేయుదునెఱింగింపుము** - చేయుదున్ = చేయగలను; ఎఱింగింపుము = తెలుపుము; **ఉన్మత్తమూకాంధజడులు** - ఉన్మత్త = పిచ్చివారు; మూక = మూగవారు; అంధ = గుడ్డివారు; జడులు = తెలివిలేనివారు; **సహజస్వభావంబునుంబొందిన** - సహజ = సహజమైన; స్వభావంబునున్ = స్వాభావమును; పొందినన్ = పొందినట్టి; **నాయందు** - నా = నా; అందున్ = అందు; నీ = నీ; శిక్ష = శిక్ష; **యేమిలాభంబుఁబొందింపనేర్చు** - ఏమి = ఏమి; లాభంబున్ = ప్రయోజనమును; పొందింపన్ = కలిగించ; నేర్చును = కలుగును; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగా; స్తబ్ధుండు = స్పందనలులేనివాడు; **మత్తుండునైన** - మత్తుండు = దేహముపైననిర్లక్ష్యముగలవాడు; ఐన = అయిన; **నాకు** - నా = నా; కున్ = కు; నీ = నీ యొక్క; శిక్ష = శిక్ష; **వ్యర్థంబగునని** - వ్యర్థంబు = ప్రయోజనములేనిది; అగున్ = అగును; అని = అని; పలికి = పలికి; **యుపశమశీలుండైన** - ఉపశమ = శాంతించిన; శీలుండు = స్వభావముగలవాడు; ఐన = అయిన; **మునివరుండు** - ముని = మునులలో; వరుండున్ = శ్రేష్ఠుడు; **పూర్వకర్మశేషంబునంగల్గు** - పూర్వ = పూర్వకాలపు; కర్మ = కర్మలయొక్క; శేషంబునన్ = మిగిలినవానివలన; కల్గు = కలిగిన; **భారవాహకత్వంబుందలంగంద్రోయుటకు** - భార = బరువును; వాహకత్వంబున్ = మోయవలసినస్థితిని; తలగంద్రోయుటకున్ = తొలగించుకొనుటకు; **భారంబు** - భారంబున్ = బరువుగా; వహించి = స్వీకరించి; **శిబిక** - శిబికన్ = పల్లకిని; **మోచుచుంజనునెడనా** - మోచుచున్ = మోయుచూ; చను = వెళ్ళెడి; ఎడన్ = సమయములో; ఆ = ఆ; **రాజవల్లభుండుదత్త్వజ్ఞానాపేక్షితుండై** - రాజ = రాజులలో; వల్లభుండు = శ్రేష్ఠుడు; తత్త్వజ్ఞాన = తత్త్వజ్ఞానమును; ఆపేక్షితుండు = కోరెడివాడి; ఐ = అయ్యి; **చనియెడివాఁడగుటందన** - చనియెడి = వెళ్ళెడి; వాడు = వాడు; అగుటన్ = అగుటవలన; తన = తన యొక్క; **హృదయగ్రంథివిమోచకంబులును** - హృదయ = హృదయము యనెడి; గ్రంథి = ముడినుండి; విమోచకంబులును = విడిపించునవి; **బహుయోగగ్రంథసమ్మతంబులునునగు** - బహు = అనేక; యోగ = యోగశాస్త్రముల; గ్రంథ = గ్రంథములందలి విషయములకు; సమ్మతంబులున్ = అంగీకారయోగ్యములు; అగు = అయిన; **బ్రాహ్మణవాక్యంబులు** - బ్రాహ్మణ = విప్రుని; వాక్యంబులు = మాటలు; విని = విని; **యాశిబిక** - ఆ = ఆ; శిబికన్ = పల్లకిని; **దిగ్గనడిగ్గనుఱికి** - దిగ్గన = తటాలున; డిగ్గన్ = దిగుటకు; ఉఱికి = దుమికి; **యావిప్రునికి** - ఆ = ఆ; విప్రున్ = బ్రాహ్మణుని;

కిన్ = కి; సాష్టాంగదండప్రణామంబులాచరించి - సాష్టాంగదండప్రణామంబులు = సాష్టాంగదండప్రణామములు {సాష్టాంగదండప్రణామము - స (కూడిన) అష్ట (ఎనిమిది (శిరస్సు కన్నులు చెవులు ముక్కు గడ్డము వక్షము చేతులు కాళ్ళు)) అంగ (అవయవము)లతో దండ (కర్రవలె పడుకొని చేసెడి) ప్రణామములు (నమస్కారములు)}; ఆచరించి = చేసి; సర్వగర్వవర్జితుండై - సర్వ = పూర్తిగా; గర్వ = గర్వములను; వర్జితుండు = విడిచినవాడు; ఐ = అయ్యి; ముకుళితహస్తుండగుచునిట్లనియె - ముకుళిత = ముకుళించిన; హస్తుండు = చేతులుగలవాడు; అగుచున్ = అగుచు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-147-| ధరణీసురులలోనఁదలఁపనెవ్వఁడవు - ధరణీసురుల్ = బ్రాహ్మణుల; లోనన్ = లో; తలపన్ = తరచిచూసిన; ఎవ్వడవు = ఎవరివి; నీవవధూతవేషివై - నీవున్ = నీవు; అవధూత = అవధూత; వేషివి = వేషము ధరించినవాడవు; ఐ = అయ్యి; యవనియందునేమిటికై - అవనిన్ = భూమి; అందున్ = పైన; ఏమిటి = దేని; కై = కోసమై; చరియింపంగ - చరియింపంగన్ = వర్తించుటకు; వచ్చితిచటనొక్కఁడవునొంటి - వచ్చితి = వచ్చినావు; ఇచటన్ = ఇక్కడ; ఒక్కడవున్ = ఒక్కడవే; ఒంటిన్ = ఒంటరిగా; చనుట = వెళ్ళుట; నేఁడు - నేడు = ఈ దినము; ననుఁగృతార్థునిఁజేయననుకూలుఁడగుచున్న - ననున్ = నన్ను; కృతార్థునిన్ = ధన్యుని; చేయన్ = చేయుటకు; అనుకూలుడు = అనుగ్రహించువాడు; అగుచున్ = అగుచూ; ఉన్న = ఉన్న; యట్టి - అట్టి = అటువంటి; యా - ఆ = ఆ; కపిలమహామునీంద్రుఁడవో - కపిల = కపిలుడు యనెడి; మహా = గొప్ప; ముని = మునులలో; ఇంద్రుడవో = ఇంద్రునివంటివాడివేమో; నీమహత్త్వంబుదవిలి - నీ = నీ యొక్క; మహత్త్వంబున్ = గొప్పదనము; తవిలి = పూని; విచారింపనెఱుఁగక - విచారింపన్ = వివరముగా; ఎఱుగకన్ = తెలిసికొనలేక; చేసితిఁగరుణఁజూడు - చేసితిన్ = చేసినాను; కరుణన్ = దయతో; చూడు = చూడుము.

5.1-147.1-| తప్పుసైరింపు - తప్పు = పొరపాటు; సైరింపుము = కాయుము; నే - నేన్ = నేను; యమదండమునకు - యమదండంబున్ = యమదండమున {యమదండము - యముని ఆయుధము}; కున్ = కైనా; హరుని = శివుని; శూలంబునకును - శూలంబున్ = త్రిశూలమున {త్రిశూలము - శివుని ఆయుధము}; కును = కైనా; వజ్రాయుధమున - వజ్రాయుధమున్ = వజ్రాయుధమున {వజ్రాయుధము - ఇంద్రుని ఆయుధము}; కున్ = కైనా; కనల - అనల = అగ్ని; చంద్రార్కధనదశస్త్రాస్త్రములకు - చంద్ర = చంద్రుడు; అర్క = సూర్యుడు; ధనద = కుబేరుల; శస్త్ర = శస్త్రములు; అస్త్రముల్ = అస్త్రముల; కున్ = కైనా; వెఱవ - వెఱవన్ = జంకను; విప్రునికేమది - విప్రుని = బ్రాహ్మణుని; కిన్ = కి; ఏన్ = నేను; మదిన్ = మనసున; వెఱచినట్లు - వెఱచిన = భయపడిన; అట్లు = విధముగ.

5.1-148-| మఱియు - మఱియున్ = ఇంకను; నిస్సంగుండవయి - నిస్సంగుండవు = సాంగత్యములను విడిచినవాడవు; అయి = అయ్యి; జడుండునుంబోలె - జడుడునున్ = మూఢుని; పోలెన్ = వలె; నిగూఢవిజ్ఞానంబుగలిగి - నిగూఢ = రహస్య; విజ్ఞానంబున్ = విజ్ఞానమును; కలిగి = ఉండి; చరియించుచునున్నవాఁడవు - చరియించుచున్ = వర్తించుచున్; ఉన్నవాడవు = ఉన్నావు; నీ = నీ యొక్క; వచనంబులు - వచనంబులున్ = మాటలు; యోగశాస్త్ర = యోగశాస్త్రములకు; సమానంబులై - సమానంబులున్ = సమానమైనవి; ఐ = అయ్యి; వాఙ్మనసంబులకునభేద్యంబులయి - వాక్ = వాక్కునకు; మానసంబుల్ = మనసుల; కున్ = కు; అభేద్యంబులున్ = భేదములులేనివి; అయి = అయ్యి;

యున్నవేనవ్విష్ణుకళావతీర్ణుండు - ఉన్నవి = ఉన్నవి; ఏన్ = నేను; ఆ = ఆ; విష్ణు = విష్ణుమూర్తియొక్క; కళా = అంశతో; అవతీర్ణుండు = అవతరించినవాడు; సాక్షాద్ధరియునగు - సాక్షాత్ = సాక్షాత్తు, కంటికెదురుగానున్న; హరి = విష్ణుమూర్తి; అగు = అయిన; కపిలమహామునివలన - కపిల = కపిలుడు యనెడి; మహా = గొప్ప; ముని = ముని; వలన = నుండి; బ్రహ్మవిద్యదెలియంగోరి - బ్రహ్మవిద్యన్ = తత్త్వజ్ఞానమును; తెలియన్ = తెలిసికొనుటను; కోరి = అపేక్షించి; చనుచున్నవాఁడ - చనుచున్నవాడన్ = వెళుతున్నవాడను; నీవు - నీవున్ = నీవు; లోకనిరీక్షణార్థంబవ్యక్తలింగుండవై - లోక = లోకమును; నిరీక్షార్థంబున్ = పరిశీలించుటకు; అవ్యక్త = వ్యక్తముగాని; లింగుండవు = గుర్తులుగలవాడవు; ఐ = అయ్యి; చరియించుచున్న = తిరుగుతున్న; కపిలమహామునీంద్రుండవుగాబోలుదువు - కపిల = కపిలుడు యనెడి; మహా = గొప్ప; ముని = మునులలో; ఇంద్రుండవు = ఇంద్రునివంటివాడవు; కాబోలుదువు = అయ్యియుండవచ్చును; మందుండనైన - మందుండను = తెలివితక్కువవాడను; ఐన = అయిన; గృహస్థుండు = గృహస్థుడు; యోగీశ్వరచరిత్రంబులెట్టులెఱుంగనేర్చు - యోగి = యోగులలో; ఈశ్వర = ఈశ్వరునివంటివాని; చరిత్రంబుల్ = వర్తనలను; ఎట్టుల్ = ఏ విధముగా; ఎఱుంగన్ = తెలిసికొన; నేర్చున్ = కలుగును; కర్మవశంబున - కర్మ = కర్మములకు; వశంబునన్ = వశమయి; దృష్టంబైన - దృష్టంబున్ = కనబడునది; ఐన = అయిన; భ్రాంతివహించుచు - భ్రాంతిన్ = భ్రమను; వహించుచున్ = ధరించి; నడచుచునున్న - నడచుచున్న = నడచెడి; యీ - ఈ = ఈ; యాశ్రమంబు - ఆశ్రమంబున్ = ఆశ్రమము; నాకునుంబోలె - నా = నా; కునున్ = కు; పోలెన్ = వలె; నీకునగునని - నీ = నీ; కునున్ = కు; అగును = కలుగును; అని = అని; తోఁచుచున్నది - తోచుచున్నది = అనిపించుతున్నది; అది = అది; యెట్లనిన - ఎట్లు = ఏ విధముగా; అనినన్ = అనగా; ఘటంబులేక - ఘటంబున్ = కుండ; లేక = లేకుండా; జలంబుదేనేరని - జలంబున్ = నీటిన; తేనేరని = తీసుకురాలేని; తెఱంగున - తెఱంగునన్ = విధముగనే; లేనిదిగలుగనేరదుగావునంబ్రమాణమూలంబయిన - లేనిది = లేనట్టిది; కలుగన్ = ఉండుటకు; నేరదు = సాధ్యపడదు; కావునన్ = అందుచేత; ప్రమాణ = ప్రమాణములపైన; మూలంబున్ = ఆధారపడినది; అయిన = అయినట్టి; లోకవ్యవహారంబు - లోక = లోకమునకు సంబంధించిన; వ్యవహారంబున్ = వ్యవహారములు; సత్పథంబున - సత్పథంబుననన్ = సరియగు మార్గమున; సమ్మతంబై - సమ్మతంబున్ = అంగీకారయోగ్యములు; ఐ = అయ్యి; యుండుటంజేసి - ఉండుటన్ = ఉండుట; చేసి = వలన; నీవాడు - నీవున్ = నీవు; ఆడు = పలుకు; వాక్యంబులు = మాటలు; నాకు - నా = నా; కున్ = కు; సమ్మతంబుగానేరవని - సమ్మతంబున్ = అంగీకారము; కానేరవు = కాలేవు; అని = అని; సింధుదేశాధీశ్వరుండు - సింధు = సింధు యనెడి; దేశ = దేశమునకు; అధీశ్వరుండు = ప్రభువు; వినిపించిననా - వినిపించినన్ = చెప్పగా; ఆ = ఆ; విప్రుండు = బ్రాహ్మణుడు; లోకవ్యవహారంబునకు - లోకవ్యవహారంబున్ = లౌకికవ్యవహారముల; కున్ = కు; నిత్యత్వంబౌపాధికంబగుంగాని - నిత్యత్వంబున్ = శాశ్వతత్వము; ఉపాధికంబున్ = ఆదారభూతము; అగున్ = అగును; కాని = కాని; నిత్యంబుగానేరదని - నిత్యంబున్ = శాశ్వతము; కానేరదు = కాలేదు; అని = అని; దృష్టాంతనిదర్శనంబుగానిట్లనియె - దృష్టాంత = ఉదాహరణలతో; నిదర్శనంబు = ఋజువు; కాన్ = అగునట్లు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-149-| పావకశిఖలచే - పావక = అగ్ని; శిఖల్ = శిఖల; చేన్ = చేత; భాండంబుదాఁదప్తమగుఁదప్తఘటముచే నందునున్న - భాండంబున్ = కుండ; తాన్ = తాను; తప్తము = వేడిది; అగున్ = అగును; తప్త = వేడెక్కిన; ఘటము =

కుండ; చేన్ = వలన; అందున్ = దానిలో; ఉన్న = ఉన్నట్టి;=జలము = నీరు; తపించునా - తపించున్ = మరుగును; ఆ = ఆ; జలముచేఁదండులంబులు - జలము = నీటి; చేన్ = వలన; తండులంబులు = బియ్యము; తప్తమొంది - తప్తము = వేడిని; ఒంది = పొంది; యప్పుడు - అప్పుడు = అప్పుడు; విశిష్టమైన - విశిష్టము = చక్కటిది; ఐన = అయిన; యన్నంబగునా - అన్నంబున్ = అన్నము; అగున్ = అగును; ఆ = ఆ; చందముననుదా - చందంబుననున్ = విధముగనే; తాన్ = తాను; దేహేంద్రియంబులఁదెలివితోడనాశ్రయించుక - దేహ = శరీరము; ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; తెలివి = బుద్ధిల; తోడన్ = తోటి; ఆశ్రయించుకన్ = ఆశ్రయించుకొని; యున్నయట్టి - ఉన్నయట్టి = ఉన్నట్టి; జీవునకు - జీవున్ = జీవున; కున్ = కు; దేహంబునఁబ్రాణేంద్రియాదికమున - దేహంబునన్ = శరీరమున; ప్రాణ = ప్రాణము; ఇంద్రియ = ఇంద్రియములు; ఆదికమునన్ = మొదలగునవి;=

5.1-149.1-| జరుగుచుండునిట్లు - జరుగుచుండున్ = నడచుచుండును; ఇట్లు = ఈ విధముగ; సంసారఘటవృత్తిదుండునయిన - సంసార = సంసారము యనెడి; ఘట = కుండ; వృత్తిదుండున్ = వర్తించెడివాడు; అయిన = అయినట్టి; రాజు = రాజు; దుష్టమైన - దుష్టము = చెడ్డవి; ఐన = అయినట్టి; కర్మములకుఁబాసి - కర్మముల = కర్మల; కున్ = కు; పాసి = దూరమై; కంజాక్షపదసేవఁజేసేని - కంజాక్ష = విష్ణుమూర్తి; పద = పాదముల; సేవన్ = సేవించుటను; చేసేని = చేసినచో; భవముఁజెందకుండు - భవమున్ = పునర్జన్మము, సంసారమును; చెందకుండు = చెందకనుండును.

5.1-150-| అనుచు - అనుచున్ = అనుచూ; ధారుణీసురాత్మజుఁడీరీతిబలుకుటయును - ధారుణీసుర = బ్రాహ్మణ; ఆత్మజుడు = పుత్రుడు; ఈ = ఈ; రీతిన్ = విధముగ; పలుకుటయును = చెప్పెను; రాజు = రాజు; పరిణమించి = మార్పుచెంది; వినయవాక్యములను - వినయ = వినయముగల; వాక్యములను = మాటలతో; వినుతించి = స్తుతించి; క్రమ్మఱఁబుణ్యుఁడైన - క్రమ్మఱన్ = మరల; పుణ్యుండు = పుణ్యాత్ముడు; ఐన = అయినట్టి; సింధుభూవరుండు - సింధు = సింధుదేశపు; భూవరుండు = రాజు.

5.1-151-| మహాత్మ = గొప్పవాడ; నేను = నేను; రాజననియెడి - రాజన్ = రాజును; అనియెడి = అనెడి; యభిమానమదాంధుండనై - అభిమాన = అహంకారమువలని; మద = మదముచే; అంధుండను = గుడ్డివాడిని; ఐ = అయ్యి; మహాత్ములందిరస్కరించిన - మహాత్ములన్ = గొప్పవారిని; తిరస్కరించిన = అవమానించిన; నన్నుఁగరుణింపుము - నన్నున్ = నన్ను; కరుణింపుము = దయచూడుము; నీవార్తబంధుండవు - నీవున్ = నీవు; ఆర్త = ఆర్తులకు; బంధుండవు = చుట్టమవు; నీ = నీ యొక్క; కృపాదృష్టింజేసి - కృపా = దయతోకూడిన; దృష్టిన్ = చూపుల; చేసి = వలన; మహాత్ములనవమానంబు - మహాత్ములన్ = గొప్పవారిని; అవమానంబు = అవమానము; చేసిన = ఒనరించిన; దురితంబువలన - దురితంబు = పాపము; వలనన్ = నుండి; విముక్తుండనయ్యెద - విముక్తుండను = వెలువడినవాడను; అయ్యెదన్ = అయ్యెదను; విశ్వసుహృత్తవైన - విశ్వ = జగత్తునకే; సుహృత్తవు = స్నేహితుడవు; ఐన = అయినట్టి; నీకుంగోపంబుగలుగనేరదు - నీ = నీ; కున్ = కు; కోపంబున్ = కోపము; కలుగనేరదు = పుట్టదు; అసమర్థులయిన - అసమర్థులు = చేతకానివారము; అయిన = అయినట్టి; మాబోఁటివారలు - మా = మా; పోటి = వంటి; వారలు = వారు;

మహాజనావమానంబున - మహా = గొప్ప; జన = వారిని; అవమానంబునన్ = అవమానించుటచే; శీఘ్రంబె = వెంటనే; నశింతురుగావున - నశింతురు = నశించెదరు; కావునన్ = అందుచేత; నీవు - నీవున్ = నీవు; దయాళుండవయి - దయాళుండవు = కృపచేయువాడవు; అయి = అయ్యి; నన్ను - నన్నున్ = నన్ను; మన్నింపుమనినా - మన్నింపుము = క్షమింపుము; అనినన్ = అనగా; ఆ = ఆ; విప్రుండిట్లనియె - విప్రుండు = బ్రాహ్మణుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-152-| కడు = మిక్కిలి; వేడ్క - వేడ్కన్ = కుతూహలముగా; నీవవిద్వాంసుఁడవై - నీవున్ = నీవు; అవిద్వాంసుడవు = పండితుండవుకాకపోయి; ఐ = ఉండి; యుండియును - ఉండియునున్ = ఉండినను; మిగులఁజోద్యము - మిగులన్ = మిక్కిలి; చోద్యమున్ = వింతగా; విద్వాంసుఁడుఁబోలెనుబలికెదవిప్పుడు - విద్వాంసుడున్ = పండితుడు; పోలెనున్ = వలె; పలికెదవు = పలుకుచున్నావు; ఇప్పుడు = ఇప్పుడు;=మేలనవచ్చుఁగొంత - మేలు = ఉత్తముడవు; అనవచ్చున్ = అనవచ్చు; కొంతన్ = కొంతవరకు; పురుషులలోనన్ - పురుషుల్ = మానవుల; లోనన్ = అందు.

5.1-153-| పరఁగఁబెద్దలీ - పరగన్ = ప్రసిద్దముగ; పెద్దలు = పెద్దవారు; ఈ = ఈ; ప్రపంచమంతయుఁదథ్యమనరు - ప్రపంచము = జగత్తు; అంతయున్ = అంతటిని; తథ్యము = నిజము; అనరు = అని చెప్పరు; నీవు - నీవున్ = నీవు; తథ్యమనుచుఁబలికితట్లుగాన - తథ్యము = నిజము; అనుచున్ = అని; పలికితి = అంటివి; అట్లుగాన = అందుచేత; నిన్నునధికుండవని - నిన్నున్ = నిన్ను; అధికుండవు = గొప్పవాడవు; అని = అని; పల్కరాదు = చెప్పలేము; నాకుఁజూడ - నా = నా; కున్ = కు; చూడన్ = తరచిచూసినచో; రాజచంద్ర - రాజ = రాజులలో; చంద్ర = చంద్రునివంటివాడ.

5.1-154-| యజ్ఞాదికములందునామ్నాయమున - యజ్ఞ = యజ్ఞము; ఆదికముల్ = మొదలగువాని; అందున్ = అందు; ఆమ్నాయమున్ = వేదము; యందుఁదఱచుగాఁదత్త్వవాదంబు - అందున్ = లోను; తఱచుగా = ఎక్కువగా; తత్త్వవాదంబు = పరబ్రహ్మముగురించినవిచారణ; లేదు = లేదు; స్వప్నంబునందుల - స్వప్నంబున్ = కల; అందులన్ = లో; సౌఖ్యమాకారంబునందుల - సౌఖ్యము = సుఖపడుట యొక్క; ఆకారంబున్ = ఆకారముల; అందులన్ = లో; నిత్యమై - నిత్యము = ఎల్లప్పుడు ఉండునది; ఐ = అయ్యి; యంతలేని - అంతన్ = అంతలోనే; లేని = లేకపోవును; యట్టి - అట్టి = అటువంటి; చందమున - చందమునన్ = విధముగనే; వేదాంతవాక్యంబులు - వేదాంత = వేదాంతములలోని; వాక్యంబులు = సూక్తులు; తత్త్వంబునెఱిఁగించి - తత్త్వంబున్ = తత్త్వమును; ఎఱిగించి = తెలియజేసి; తలఁగుఁగాని - తలగున్ = తొలగిపోవును; కాని = అంతేకాని; నిత్యంబులై - నిత్యంబులు = శాశ్వతములు; ఐ = అయ్యి; యుండనేరవు - ఉండనేరవు = ఉండలేవు; పురుషుని = మానవుని; చిత్తంబు - చిత్తంబున్ = మనసు; గుణములఁజెంది - గుణములన్ = త్రిగుణములకు; చెంది = చెంది; యెంత - ఎంత = ఎంత.

5.1-154.1-| కాలముండును - కాలమున్ = కాలమైతే; ఉండును = ఉండునో; మఱి = మఱి; యంతకాలమందునరయ - అంత = అంత; కాలమున్ = కాలము; అందున్ = వరకు; అరయన్ = తరచిచూసినచో; విజ్ఞానకర్మేంద్రియములచేత - విజ్ఞాన = జ్ఞానేంద్రియములు; కర్మేంద్రియముల్ = కర్మేంద్రియముల; చేత = కు; మరగి = అలవాటుపడి;

ధర్మంబులనునధర్మంబులట్లుదగిలి - ధర్మంబులనున్ = ధర్మములను; అధర్మంబుల్ = అధర్మములు; అట్లున్ = అయినట్లు; తగిలి = పూని; పుట్టించుచుండునత్యంత - పుట్టించుచుండు = కలిగించుతుండును; అత్యంత = అత్యధికమైన; మహిమ = మహత్యముతో.

5.1-155-| మఱియు - మఱియున్ = ఇంకను; ధర్మాధర్మవాసనాయుక్తంబు - ధర్మ = ధర్మముల; అధర్మ = అధర్మముల; వాసనా = సంస్కారములతో; యుక్తంబున్ = కూడియున్నది; విషయానురక్తంబునైన - విషయ = ఇంద్రియార్థములందు; అనురక్తంబున్ = ఆసక్తిగలది; ఐన = అయిన; చిత్తంబు - చిత్తంబున్ = మనసు; గుణప్రవాహంబులచేత - గుణములన్ = త్రిగుణముల యొక్క; ప్రవాహంబుల్ = నడకల; చేత = వలన; వికారంబునొంది - వికారంబున్ = మార్పులను; ఒంది = పొంది; దేవతిర్యఙ్మనుష్య - దేవ = దేవతలు; తిర్యక్ = జంతువులు; మనుష్య = మానవ; రూపంబులయిన - రూపంబుల్ = రూపములు; అయిన = అయిన; దేహంబులంబుట్టించుచుఁగాలప్రాప్తంబులైన - దేహంబుల = శరీరములను; పుట్టించుచున్ = పుట్టించుతూ; కాల = కాలానుగుణముగా; ప్రాప్తంబులు = సంభవించునవి; ఐన = అయిన; సుఖదుఃఖతదుభయఫలంబులననుభవించుచుననవరతంబు - సుఖ = సుఖములు; దుఃఖ = దుఃఖములు; తత్ = ఆ; ఉభయ = రెండు; ఫలంబులన్ = ఫలితములను; అనుభవించుచున్ = అనుభవించుతూ; అనవరతంబున్ = ఎడతెగక; జీవునికింబ్రత్యక్షంబగుచు - జీవుని = జీవుని; కిన్ = కి; ప్రత్యక్షంబున్ = ప్రత్యక్షము; అగుచున్ = అగుతూ; స్థూలసూక్ష్మరూపంబులనుండు - స్థూల = భౌతికముగ తెలియునట్టి; సూక్ష్మ = బౌతికముగా కనిపించని; స్వాంతంబు = మనసు; గుణరహితంబైన - గుణ = త్రిగుణములు; రహితంబున్ = లేనిది; ఐన = అయినచో; ముక్తికారణంబగు - ముక్తి = మోక్షమును; కారణంబున్ = కలిగించునది; అగున్ = అగును; ఘృతవర్తులుగల - ఘృత = నేయి; వర్తులు = వత్తులు; కల = కలిగిన; దీపంబు = దీపము; సధూమ = పొగతోకూడిన; శిఖలంబుట్టించు - శిఖలన్ = జ్వాలలను; పుట్టించున్ = కలుగజేయును; ఘృతవర్తులునాశంబునొందిన - ఘృత = నేయి; వర్తులు = వత్తులు; నాశంబున్ = నాశనమును; ఒందిన = పొందినచో; స్వరూపంబుఁబొందునీతెఱంగున - స్వ = స్వంత; రూపంబున్ = రూపమును; పొందును = పొందును; ఈ = ఈ; తెఱంగునన్ = విధముగనే; మనంబు - మనంబున్ = మనసు; గుణకర్మానుబంధంబైన - గుణ = గుణములతోను; కర్మ = కర్మలతోను; అనుబంధంబులు = సంబంధములు కలవి; ఐన = అయిన; జన్మాదులంబుట్టించు - జన్మ = జన్మలు; ఆదులన్ = మొదలగువానిని; పుట్టించున్ = కలిగించును; గుణకర్మంబులంబాసెనేనింబరతత్త్వంబునొందు - గుణ = గుణములను; కర్మంబులన్ = కర్మములనుండి; పాసెన్ = విడివడినట్లు; ఏని = అయితే; పరతత్త్వంబున్ = పరబ్రహ్మమును; ఒందున్ = పొందును; జ్ఞానేంద్రియంబులేనును - జ్ఞానేంద్రియంబులు = జ్ఞానేంద్రియములు {పంచజ్ఞానేంద్రియములు - 1కన్ను 2చెవి 3ముక్కు 4నాలుక 5చర్మము}; ఏనునున్ = ఐదు (5); విషయంబులమీఁదఁదోఁచుబుద్ధులేనునునభిమానంబుననునేకాదశవృత్తులంగూడిన - విషయంబుల్ = ఇంద్రియార్థముల; మీదన్ = పైన; తోచు = తెలిసెడి; బుద్ధులు = తన్మాత్రలు {పంచతన్మాత్రలు - 1రూపు 2ధ్వని 3వాసన 4రుచి 5స్పర్శ}; ఏనునున్ = ఐదు (5); అభిమానంబునున్ = అహంకారము; అను = అనెడి; ఏకాదశవృత్తులన్ = ఏకాదశవృత్తులను {ఏకాదశవృత్తులు - పంచజ్ఞానేంద్రియములు పంచకర్మేంద్రియములు అహంకారము యనెడి వ్యాపారములు పదకొండు (11)}; కూడిన = కలిసినట్టి; మనంబు - మనంబున్ = మనసు; జీవునికినసంఖ్యంబులయిన - జీవుని = జీవుని;

కిన్ = కి; అసంఖ్యలు = అనేకమైనవి; అయిన = అయినట్టి; జన్మంబులబొందించు - జన్మంబులన్ = జన్మలను; పొందించున్ = కలిగించును; మనోవృత్తులనతిక్రమించిన - మనోవృత్తులన్ = మనోవృత్తులను {మనోవృత్తులు - మనసునకేర్పడు ఏకాదశవృత్తులు}; అతిక్రమించిన = దాటిన; జీవుండు = జీవుడు; పరంజ్యోతియైన - పరంజ్యోతి = పరబ్రహ్మము {పరంజ్యోతి - సర్వాతీతమైన ప్రకాశము, పరబ్రహ్మము}; ఐన = అయినట్టి; నారాయణ = విష్ణుమూర్తి యొక్క; స్వరూపంబుగానెఱుంగుము - స్వ = స్వంత; రూపంబున్ = రూపము; కాన్ = అగునట్లు; ఎఱుంగుము = తెలియుము; స్థావరజంగమంబులయిన - స్థావర = కదలలేనివి; జంగంబులు = కదలగలవి; అయిన = అయినట్టి; జీవులకుంబవనుండు - జీవుల్ = ప్రాణుల; కున్ = కు; పవనుండు = వాయువు; ప్రాణంబై - ప్రాణంబున్ = ప్రాణము; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; చందంబుననీశ్వరుండు - చందంబునన్ = విధముగా; ఈశ్వరుండు = భగవంతుడు; సర్వభూతాంతర్యామియగుచు - సర్వ = సకలమైన; భూత = ప్రాణుల; అంతర్యామి = లోపలవ్యాపించియుండువాడు; అగుచున్ = అగుచూ; జీవాత్మస్వరూపంబుననుండు - జీవాత్మ = జీవాత్మ {జీవాత్మ - జీవుల యొక్క ఆత్మ}; స్వరూపంబునన్ = స్వరూపమున; ఉండున్ = ఉండును; జీవాత్ముండు = కేవలజీవాత్మయైనవాడు; జ్ఞానోదయంబునంజేసి - జ్ఞానోదయంబునన్ = జ్ఞానోదయమున {జ్ఞానోదయము - జ్ఞానముకలిగియుండుట}; చేసి = వలన; మాయనెంత - మాయన్ = మాయను; ఎంత = ఎంత; కాలంబు - కాలంబున్ = కాలము; గెలువకుండునంత - గెలవకుండున్ = జయించకుండునో; అంత = అంత; కాలంబు - కాలంబున్ = కాలము; ముక్తసంగుండుగాఁడు - ముక్తసంగుండు = ముక్తసంగుడు {ముక్తసంగుడు - ముక్త (విడువబడిన) సంగుడు (తగులములు కలవాడు)}; కాడు = కాలేడు; అరిషడ్వర్గంబును = అరిషడ్వర్గమును {అరిషడ్వర్గము - 1కామ 2క్రోధ 3మోహ 4లోభ 5మద 6మాత్సర్యంబులు యనెడి ఆరుగురు శత్రువులు}; జయించి = జయించి; పరతత్త్వంబునెఱింగిననీశ్వరుండగు - పరతత్త్వంబున్ = పరబ్రహ్మమును; ఎఱింగినన్ = తెలిసుకొన్నచో; ఈశ్వరుండు = భగవంతుడు; అగున్ = అగును; చిత్తంబెంత - చిత్తంబున్ = మనస్సు; ఎంత = ఎంత; కాలంబు - కాలంబున్ = కాలమైతే; విషయాసక్తంబగునంతదడవు - విషయ = ఇంద్రియార్థములందు; ఆసక్తంబున్ = తగులుకొన్నది; అగున్ = అగునో; అంత = అంత; తడవు = కాలము; సంసారచక్రంబునందు - సంసారచక్రంబున్ = చావుపుట్టుకలుయనెడి వలయము; అందున్ = లోపలనే; సంచరించుంగావున - సంచరించున్ = తిరుగుతుండును; కావునన్ = అందుచేత; మహావీరుండైననుదనకు - మహా = గొప్ప; వీరుండు = శూరుడు; ఐనను = అయినప్పటికిని; తన = తన; కున్ = కు; శత్రువైన - శత్రువు = శత్రువు; ఐన = అయిన; మనంబున - మనంబునన్ = మనసును; ప్రమత్తుండయి - ప్రమత్తుండు = ఏమరుపాటులేనివాడు; అయి = అయ్యి; యుపేక్షాబుద్ధింజేసి - ఉపేక్షా = నిర్లక్షముగల; బుద్దిన్ = బుద్ధి; చేసి = వలన; యిచ్ఛావిహారంబునజరగనీక - ఇచ్ఛా = ఇష్టానుసారము; విహారంబునన్ = తిరుగుటను; జరగనీక = నడవనీయకుండా; పరమ = అత్యున్నతమైన; గురుండైన - గురుండు = గురువు; ఐన = అయినట్టి; శ్రీహరిచరణోపాసనాస్త్రంబునంజిత్తంబు - శ్రీహరి = విష్ణుమూర్తి యొక్క; చరణ = పాదముల; ఉపాసనా = సేవించుట యనెడి; అస్త్రంబునన్ = ఆయుధముచే; చిత్తంబున్ = మనసును; గెలిచినంబరతత్త్వంబునొందునని - గెలిచినన్ = జయించినచో; పరతత్త్వంబున్ = పరతత్త్వమును; ఒందును = చెందును; అని = అని; విప్రుండు = బ్రాహ్మణుడు; పలికిననతనిమహిమకు - పలికినన్ = పలుకగా; అతని = అతని యొక్క; మహిమ = గొప్పదనమున; కున్ = కు; వెఱగంది - వెఱగున్ = ఆశ్చర్యమును; అంది = పడి; బ్రాహ్మణునకు - బ్రాహ్మణున్ =

బ్రాహ్మణున; కున్ = కు; నమస్కారంబు - నమస్కారంబున్ = నమస్కారములు; చేయుచు - చేయుచున్ = చేయుచూ; భూవరుండిట్లనియె - భూవరుండు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-156-| కారణవిగ్రహంబునురుకాయమునీ - కారణవిగ్రహంబునున్ = కారణజన్మ {కారణవిగ్రము - ప్రయోజనార్థమైన జన్మ}; ఉరు = పెద్ద; కాయమున్ = శరీరము; ఈ = ఈ; యవధూత - అవధూత = అవధూత {అవధూత - దిగంబరసన్యాసి}; వేషమున్ = వేషము; భూరిధరామరత్వమునుబూర్వసమాగమమాత్మభావముంజారువిహారమత్యతులశాంతిగుణంబును - భూరి = అతిగొప్ప; ధరామరత్వమునున్ = బ్రాహ్మణత్వము; పూర్వసమాగమము = తొలిపరిచయము, పూర్వజన్మసమాగతము; ఆత్మభావమున్ = ఆత్మజ్ఞానము; చారు = మనోహరమైన; విహారమున్ = విహరించుటలు; అత్యతుల = మిక్కిలిసాటిలేని; శాంతిగుణంబును = శాంతస్వభావము; గూఢవర్తనంబారయఁగల్లు - గూఢ = నిగూఢమైన; వర్తనంబు = ప్రవర్తనలు; ఆరయన్ = తరచిచూసినచో; కల్లు = కలిగినట్టి; నీకుననయంబును - నీ = నీ; కున్ = కు; అనయంబునున్ = ఎల్లప్పుడు; మ్రొక్కెదఁబెక్కుభంగులన్ - మ్రొక్కెదన్ = నమస్కరించెదను; పెక్కు = అనేక; భంగులన్ = విధములుగా.

5.1-157-| జ్వరితార్తుండగు - జ్వరిత = జ్వరమువలన; ఆర్తుండు = బాధపడెడివాడు; అగు = అయిన; రోగికౌషధమతీష్టంబైన - రోగి = రోగి; కిన్ = కి; ఔషధము = మందు; అతి = మిక్కిలి; ఇష్టంబు = ఇష్టము; ఐన = అగు; చందంబునున్ - చందంబునన్ = విధముగ; ధరలోనాతపతప్తదేహిగడు - ధర = ప్రపంచము; లోనన్ = లో; ఆతప = ఎండకి; తప్త = కాలుతున్న; దేహి = దేహముగలవాడు; కడు = మిక్కలి; శీతంబైన - శీతంబున్ = చల్లటివి; ఐన = అయిన; తోయంబునున్ = నీటిని; గరిమంగోరినరీతినెంతయునహంకారాహిదష్టుండనై - గరిమన్ = గట్టిగా; కోరిన = అపేక్షించెడి; రీతిన్ = విధముగనె; ఎంతయున్ = మిక్కిలి; అహంకార = అహంకారము యనెడి; అహిన్ = పాముచేత; దష్టుండను = కాటువేయబడినవాడను; ఐ = అయ్యి; పరఁగున్ - పరగన్ = ప్రసిద్ధముగ; నాకును - నా = నా; కునున్ = కు; నీవచోమృతముదప్పన్ - నీవున్ = నీవు; వచస్ = పలుకులు యనెడి; అమృతమున్ = అమృతము; తప్పన్ = తప్పించి; మందు = ఔషధము; వేఱున్నదే - వేఱ = వేరే ఇతరమైనది; ఉన్నదే = ఉన్నదా ఏమి, లేదు.

5.1-158-| విప్రవర్య - విప్ర = బ్రాహ్మణులలో; వర్య = ఉత్తముడా; నేను = నేను; వేడ్కతో - వేడ్క = కుతూహలము; తోన్ = తో; నా = నా యొక్క; సంశయంబులెల్ల - సంశయంబులన్ = సంశయములను; ఎల్లన్ = అన్నిటిని; నిన్నునడిగి - నిన్నున్ = నిన్ను; అడిగి = అడిగి; తెలియఁదలఁచి - తెలియన్ = తెలిసికొనవలెనని; తలచి = భావించి; యున్నవాఁడదప్పక - ఉన్నవాడన్ = ఉన్నాను; తప్పక = తప్పకుండ; యెఱిఁగింపుముచిత - ఎఱిగింపుము = తెలుపుము; ఉచిత = తగిన; వృత్తిఁదత్త్వయోగమెల్ల - వృత్తిన్ = విధానములో; తత్త్వయోగము = తత్త్వయోగము {తత్త్వయోగము - ఆత్మతత్త్వమునకు సంబంధించిన యోగము}; ఎల్ల = సమస్తమును.

5.1-159-| అని = అని; యడిగిన - అడిగినన్ = అడుగగా; యా - ఆ = ఆ; రాజునకు - రాజున్ = రాజున; కున్ = కు; విప్రుండిట్లనియె - విప్రుండు = బ్రాహ్మణుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-160-| కాన = కావున; వచ్చిన = కలిగిన; ఫలములు = ఫలితములు; కర్మమూలములగుటనుజేసి - కర్మ = కర్మములు; మూలములు = కారమములుగా కలవి; అగుటను = అగుట; చేసి = వలన; సంసారములనుజిత్తమెపుడువర్తించుచుండఁగానెఱుఁగ - సంసారములనున్ = సంసారములలో; చిత్తము = మనసు; ఎపుడున్ = ఎప్పుడును; వర్తించుచున్ = ప్రవర్తించుతూ; ఉండగాన్ = ఉండగా; ఎఱుగన్ = తెలిసికొన; లేవు = లేవు; తత్త్వయోగంబు = తత్త్వయోగము; మిగుల - మిగులన్ = మిక్కిలి; నిత్యంబటంచు - నిత్యంబున్ = శాశ్వతమైనది; అటన్ = అని; అంచున్ = అనుచూ.

5.1-161-| మఱియునీ - మఱియున్ = ఇంకను; ఈ = ఈ; వసుంధరనున్న - వసుంధరన్ = భూమిపైన; ఉన్న = అన్నట్టి; చరణంబులకునెక్కుడు - చరణంబుల = పాదముల; కున్ = కు; ఎక్కుడు = ఎత్తులో; జంఘలామీఁద - జంఘలున్ = పిక్కలు; ఆ = ఆ; మీదన్ = పైన; జానువులాపొడవుననూరువులందులకునుపరిప్రదేశంబున - జానువులున్ = మోకాళ్ళు; ఆ = ఆ; పొడవునన్ = పైన; ఊరువులున్ = తొడలు; అందుల = వాని; కునున్ = కి; పరి = పై; ప్రదేశంబునన్ = ప్రదేశము; మధ్యంబటమీఁదనురమందులకునెక్కున - మధ్యంబున్ = నడుము; అటన్ = దాని; మీదన్ = పైన; ఉరమున్ = వక్షస్థలము; అందుల = దాని; కున్ = కి; ఎక్కున = పైన; కంఠంబటమీఁద - కంఠంబున్ = కంఠము; అటన్ = ఆ; మీదన్ = పైన; స్కంధంబందుల - స్కంధంబు = మూపు; అందులన్ = అక్కడ; దారువాదారువున - దారువు = కర్ర; దారువునన్ = కర్రకి; శిబిక = పల్లకి; శిబిక = పల్లకి; యందు - అందున్ = లో; రాజననియెడి - రాజన్ = రాజును; అనియెడి = అనెడి; యభిమానంబుగలిగి - అభిమానంబున్ = అహంకారము; కలిగి = ఉండి; నీవున్నవాడవిట్టి - నీవున్ = నీవు; ఉన్నవాడవు = ఉన్నావు; ఇట్టి = ఇటువంటి; చోద్యంబయిన - చోద్యంబు = ఆశ్చర్యకరము; అయిన = అయినట్టి; కష్టదశంబొందిన - కష్ట = కష్టమైన; దశన్ = స్థితిని; పొందిన = పొందినట్టి; నీవు - నీవున్ = నీవు; ప్రజాపాలనంబు - ప్రజా = ప్రజలను; పాలనంబున్ = పరిపాలించుటను; చేయుచున్నవాఁడనను - చేయుచున్న = చేయుచున్నట్టి; వాడను = వాడిని; అను = అనెడి; గర్వంబున - గర్వంబునన్ = గర్వముతో; మావంటి - మా = మా; వంటి = వంటి; మహాత్ముల - మహాత్ములన్ = గొప్పవారిని; సభలలోనంబూజ్యుండవుగాకయున్నవాడవు - సభల = సభల; లోన్ = లోపల; పూజ్యుండవు = గౌరవింపదగినవాడవు; కాక = కాకుండగ; ఉన్నవాడవు = ఉన్నావు; ఈ = ఈ; స్థావరజంగమంబులకు - స్థావర = కదలలేనివి; జంగముల్ = కదలగలవి; కున్ = కు; నివాసస్థానంబు - నివాస = ఉండెడి; స్థానంబున్ = స్థలము; వసుంధరయైన - వసుంధరన్ = భూమి; ఐన = అయిన; చందంబున - చందంబునన్ = విధముగ; సత్క్రియలచేతనెఱుఁగందగిన - సత్క్రియల్ = మంచిపనుల; చేతన్ = చేత; ఎఱుగన్ = తెలిసికొనుటకు; తగిన = తగినట్టి; జగత్కారణంబైన - జగత్ = లోకములకు; కారణంబు = పుట్టుటకు కారణభూతము; ఐన = అయిన; తత్త్వంబునెఱింగించెద - తత్త్వంబున్ = తత్త్వమును; ఎఱింగించెదన్ = తెలిపెదను; పరమాణుసముదయంబీ - పరమాణు = పరమాణువల; సముదయంబున్ = సమూహమే; ఈ = ఈ; ధరిత్రియైన - ధరిత్రి = భూమి; ఐన = అయిన; చందంబుననవిద్యామనంబులచేతంగల్పితంబయిన - చందంబునన్ = విధముగా; అవిద్యా = అజ్ఞానము; మనంబుప్ = మనసుల; చేతన్ = చేత; కల్పితంబున్ = సృష్టించినది; అయిన = అయినట్టి; కృశస్థూలబృహదణుసదసజ్జీవాజీవ - కృశ = సన్నని; స్థూల = లావైన; బృహత్ = మిక్కిలి పెద్దది; అణు = మిక్కిలి చిన్నది; సత్ = సత్యము; అసత్ = అసత్యము; జీవ = ప్రాణులు; అజీవ = నిర్జీవ; ద్రవ్య = పదార్థముల;

స్వభావాశయ - స్వభావ = స్వవభావము; ఆశయ = భావములు; కాల = కాలము; నామ = పేర్లు; బుద్ధిరూపంబైన - బుద్ధిన్ = అభిప్రాయము; రూపంబున్ = రూపముకలది; ఐన = అయిన; మాయచే - మాయ = మాయ; చేన్ = చేత; జగత్తు = విశ్వము; రెండవదియై - రెండవది = అంతర్యామి కన్ను రెండవది; ఐ = అయ్యి; కల్పింపంబడియె - కల్పింపంబడియెన్ = సృష్టింపబడినది; బాహ్యాభ్యంతరంబులంగలిగి - బాహ్య = వెలుపల; అభ్యంతరంబులన్ = లోపల యందు; కలిగి = ఉండి; స్వప్రకాశంబై - స్వ = స్వయముగా; ప్రకాశంబున్ = ప్రకాశముకలది; ఐ = అయ్యి; భగవచ్ఛబ్ద - భగవత్ = భగవంతుడు యనెడి; శబ్ద = పలుకుచేత; వాచ్యంబును = చెప్పబడునది; విశుద్ధంబునుబరమార్థంబును - విశుద్ధంబును = స్వచ్ఛమైనది; పరమార్థంబున్ = అత్యున్నతమైనప్రయోజనము; జ్ఞానరూపంబునునైన - జ్ఞాన = జ్ఞానము యొక్క; రూపంబున్ = స్వరూపము; ఐన = అయినట్టి; బ్రహ్మంబుబొకటి - బ్రహ్మంబున = పరబ్రహ్మము; ఒకటిన్ = ఒకటే; సత్యంబు - సత్యంబున్ = సత్యమైనది; జగత్తసత్యంబగును - జగత్ = ప్రపంచము; అసత్యంబున్ = అసత్యము; అగును = అగును; అని = అని; పలికి = చెప్పి; మఱియును = ఇంకను.

5.1-162-| ధరలోన - ధర = ధరిత్రి; లోనన్ = అందు; బ్రహ్మంబుఁదపమున - బ్రహ్మంబున్ = పరబ్రహ్మమును; తపమునన్ = తపస్సుచేతను; దానంబులను - దానంబులనున్ = దానములుచేతను; గృహధర్మంబులను - గృహ = గృహస్థ; ధర్మబులను = ధర్మములచేతను; జలాగ్ని - జల = జలము; అగ్ని = అగ్ని; సోమసూర్యులచేత - సోమ = చంద్రుడు; సూర్యుల = సూర్యుల; చేతన్ = చేత; శ్రుతులచేనైననుబరమభాగవతుల - శ్రుతుల్ = వేదముల; చేన్ = చేత; ఐననున్ = అయినప్పటికిని; పరమ = అత్యున్నతమైన; భాగవతుల = భాగవతుల యొక్క; పాదసేవఁబొందిన - పాద = పాదములను; సేవన్ = సేవించుటవలన; పొందిన = పొందినట్టి; మాడ్కినిబొందంగరాదని - మాడ్కినిన్ = విధమున; పొందంగరాదు = పొందలేరు; అని = అని; పలుకుదురార్యులుఁబరమమునులు - పలుకుదురు = చెప్పెదరు; ఆర్యులున్ = శ్రేష్ఠులు; పరమ = అత్యుత్తమ; మునులున్ = మునులు; ఘనతపోబాహ్యసౌఖ్యములకు - ఘన = గొప్ప; తపః = తపస్సుకన్న; బాహ్య = ఇతరమైన; సౌఖ్యముల్ = సుఖకరముల; కున్ = కు; విముఖులునై - విముఖులున్ = వ్యతిరిక్తులు; ఐ = అయ్యి; పుణ్యులు - పుణ్యులున్ = పుణ్యులు; హరిగుణానువాద - హరి = నారాయణుని; గుణ = గుణములను; అనువాద = కీర్తించుటలందు {అనువాద - మరలమరలపలుకుట, కీర్తించుట}.

5.1-162.1-| మోదితత్ములునగు - మోదిత = సంతోషించిన; ఆత్ములున్ = మనసులుగలవారు; అగు = అయిన; బుధపాదసేవననుదినంబునుజేసినంతమీఁద - బుధ = జ్ఞానుల; పాద = పాదములను; సేవన్ = సేవించుటను; అనుదినంబున్ = ప్రతిదినము; చేసి = చేసి; అంతమీద = ఆ తరువాత;=మోక్షమార్గంబునకునుబద్మాక్షునందు బట్టుపడియుండునెప్పుడుఁబరఁగబుద్ధి - మోక్ష = మోక్షమును చెందెడి; మార్గంబున్ = మార్గమున; కునున్ = కు; పద్మాక్షున్ = విష్ణుని; అందున్ = అందు; పట్టుపడి = కట్టుబడి; ఉండున్ = ఉండును; ఎప్పుడున్ = నిరతము; పరగన్ = ప్రవర్తిల్లెడి; బుద్ధిన్ = బుద్ధితో;=

5.1-163-| నరేంద్రా = రాజా; యేనుబూర్వంబున - ఏను = నేను; పూర్వంబునన్ = పూర్వపు జన్మలో; భరతుండనురాజను - భరతుండు = భరతుడు; అను = అనెడి; రాజను = రాజును; సర్వసంగపరిత్యాగంబుచేసి -

సర్వసంగపరిత్యాగంబున్ = సర్వసంగపరిత్యాగంబు {సర్వసంగపరిత్యాగంబు - సర్వ (సమస్తమైన) సంగ (తగులములను) పరిత్యాగము (పూర్తిగా విడిచివేయుట)}; చేసి = చేసి; భగవదారాధనంబుచేయుచు - భగవత్ = భగవంతుని; ఆరాధనంబు = పూజించుట; చేయుచున్ = చేయుచూ; మృగంబుతోడి - మృగంబున్ = లేడి; తోడి = తోటి; స్నేహంబు = ప్రీతి; కతన - కతనన్ = వలన; మృగంబనై - మృగంబ = లేడిని; ఐ = అయ్యి; పుట్టియునందును - పుట్టియున్ = జన్మించియును; అందునున్ = దానిలోకూడ; హరిభక్తిదప్పకుండిన - హరి = నారాయణుని; భక్తిన్ = భక్తని; తప్పక = విడువక; ఉండిన = ఉండినట్టి; కతంబుననిప్పుడు - కతంబునన్ = కారణముచే; ఇప్పుడు = ఇప్పుడు; మనుష్యుండనై - మనుష్యుండను = మానవుడను; ఐ = అయ్యి; మనుష్యసంసర్గంబునుబాసి - మనుష్య = మానవులను; సంసర్గంబును = చేరుటలు; పాసి = విడిచిపెట్టి; యేకాకినై - ఏకాకిని = ఒంటరిని; ఐ = అయ్యి; చరియించుచున్నవాఁడ - చరియించుచున్ = తిరుగుతూ; ఉన్నవాడన్ = ఉన్నాను; నరుండు = మనిషి; వృద్ధసంసేవంజేసి - వృద్ధ = పెద్దల; సేవన్ = సేవించుట; చేసి = వలన; సంసారమోహంబునుబాసి - సంసార = సంసారమందలి; మోహంబునున్ = తగులమును; పాసి = విడిచిపెట్టి; హరిధ్యానకథలచే - హరి = నారాయణుని; ధ్యాన = ధ్యానించెడి; కథల్ = కథలు; చేన్ = చేత; లబ్దజ్ఞానుండై - లబ్ద = లభించిన; జ్ఞానుండు = జ్ఞానము కలవాడు; ఐ = అయ్యి; పుండరీకాక్షునింబూజించుచుంబరలోకంబునుంబొందునని - పుండరీకాక్షునిన్ = నారాయణుని; పూజించుచున్ = సేవించుతూ; పరలోకంబునున్ = పరలోకమును; పొందును = పొందును; అని = అని; పలికి = పలికి; విప్రుండు = బ్రాహ్మణుడు; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;=

5.1-164-| ధరణీశ = రాజా; మాయచేతను - మాయ = మాయ; చేతను = వలన; దాఁటఁగారాని - దాటగరాని = దాటలేని; పదమునఁబుట్టంగఁబట్ట - పదమునన్ = స్థితిలో; పుట్టంగబట్ట = పుట్టవలసివచ్చిన; జీవుఁడెలమిమై - జీవుండు = జీవుడు; ఎలమిమై = కుతూహలముకొలది; గుణకర్మములఁజేయుచును - గుణ = త్రిగుణాత్మకమైన; కర్మములన్ = కర్మములను; చేయుచున్ = చేయుచూ; లాభమాశించి - లాభము = ప్రయోజనమును; ఆశించి = అపేక్షించి; తిరుగు = తిరిగెడి; బేహారిమాడ్కి - బేహారి = వ్యాపారి; మాడ్కిన్ = వలె; ఫలమపేక్షించుచుఁబాయక - ఫలమున్ = ప్రయోజనమును; అపేక్షించుచున్ = కోరుతూ; పాయక = విడువక; జీవుండు = జీవుడు; సంసారగహనసంచారియగుచు ననవరతమునుండునా - సంసార = సంసారము యనెడి; గహన = అడవియందు; సంచారి = తిరిగెడివాడు; అగుచున్ = అగుచు; అనవరతము = ఎల్లప్పుడు; ఉండున్ = ఉండును; ఆ = ఆ; మహావనమందుఁగామ - మహా = గొప్ప; వనము = అడవి; అందు = అందు; కామ = కామము; లోభాది - లోభ = లోభము; ఆది = మొదలగు; తస్కరులుగూడి - తస్కరులన్ = దొంగలు; కూడి = కలిసికట్టుగా.

5.1-164.1-| ధరణి - ధరణిన్ = భూమిపైన; విజితేంద్రియుఁడుగాని - విజిత = జయించిన; ఇంద్రియుండు = ఇంద్రియములు కలవాడు; కాని = కానట్టి; నరునిఁబట్టి - నరునిన్ = మానవుని; ధర్మమనియెడి - ధర్మము = ధర్మము; అనియెడి = అనెడి; యా - ఆ = ఆ; మహాధనముసెల్లనరసిగొనిపోవుచుండుదురనుదినంబుఁగాన - మహా = గొప్ప; ధనమున్ = సంపదను; ఎల్లన్ = అంతటిని; అరసి = వెదకి; కొనిపోవుచున్ = పట్టుకుపోవుచు; ఉండుదురు = ఉంటారు;

అనుదినంబున్ = ప్రతిదినము; కాన = కావున;సంసారమందునాకాంక్షవలదు - సంసారము = సంసారము; అందు = ఎడల; ఆకాంక్ష = లాలస; వలదు = వద్దు.

5.1-165-| అరయఁగ - అరయగన్ = తరచిచూసిన; సంసారాటవిఁదరలక - సంసార = సంసారముయనెడి; అటవిన్ = అడవునినుండి; తరలకన్ = తరలిపోక; యా - ఆ = ఆ; పుత్రమిత్రదారాదులనంబరఁగుచునుండెడు - పుత్ర = సంతానము; మిత్ర = స్నేహితులు; దార = భార్య; ఆదుల్ = మొదలగువారు; అనన్ = అనగా; పరగుచున్ = ప్రసిద్ధమగుచు; ఉండెడు = ఉండెడి; వృకములు - వృకములున్ = తోడేళ్ళు; పరువడి - పరువడిన్ = వరుసగా; నరబస్తములను - నర = మానవులు యనెడి; బస్తములనున్ = మేకలను; బక్షించువడిన్ - బక్షించున్ = తినివేయును; వడిన్ = వేగముగా.

5.1-166-| మలసి = విజృంభించి; సంసృతిఘోరకానన - సంసృతి = సంసారము యనెడి; ఘోర = భయంకరమైన; కానన = అడవి; మందిరంబులనెల్లనుంజెలఁగి - మందిరంబులన్ = నివాసములలో; ఎల్లనున్ = అన్నిటను; చెలగి = చెలరేగి; గుల్మలతాతృణాదులచేత - గుల్మ = పొదలు; లతా = తీగలు; తృణ = గడ్డి; ఆదుల్ = మొదలగువాని; చేతన్ = చేత; గహ్వరమైన - గహ్వరము = గుహవంటిది; ఐన = అయిన; నిశ్చలనికుంజములందు - నిశ్చల = కదలని; నికుంజముల్ = పొదరిండ్లు; అందున్ = లో; దుర్జనసంజ్ఞలంగల - దుర్జన = దుర్జనులు యనెడి; సంజ్ఞలన్ = పేర్లతో; కల = ఉండెడి; మక్షికంబుల = తేనెటీగల యొక్క; నిరోధముదన్ను - నిరోధమున్ = అడ్డగింపు; తన్నున్ = తనను; సోఁకినఁబొందుచుండు - సోకినన్ = తగిలినచో; పొందుచుండున్ = పొందుతుండును; విపద్దశన్ - విపత్ = ఆపదల; దశలన్ = స్థితిని.

5.1-167-| మఱియునీ - మఱియున్ = ఇంకను; ఈ = ఈ; గృహస్థమార్గంబునందెల్ల - గృహస్థమార్గంబున్ = గృహస్థాశ్రమమున; అందున్ = లో; ఎల్లన్ = సమస్తమైన; విషయములనుబొంది - విషయములనున్ = ఇంద్రియార్థములను; పొంది = పొంది; విశ్వమెల్లఁగడఁకతోడనిట్లు - విశ్వము = జగత్తు; ఎల్లన్ = అంతా; కడక = పట్టుదల; తోడన్ = తోటి; ఇట్లు = ఈ విధముగా; గంధర్వలోకంబుఁగాఁదలంచి - గంధర్వ = గంధర్వ; లోకంబున్ = లోకము; కాన్ = అయినట్లు; తలంచి = భావించి; మిగుల - మిగులన్ = మిక్కిలి; మోదమందు - మోదము = సంతోషమును; అందు = పొందును.

5.1-168-| మఱచి = మరచిపోయి; కాననమునఁగొఱవిదయ్యముఁగాంచి - కాననమునన్ = అడవిలోన; కొఱవిదయ్యమున్ = కొఱవిదయ్యమును; కాంచి = చూసి; యగ్నిఁగోరి - అగ్నిన్ = నిప్పు; కోరి = కావలెనని; వెంటనరుగుమాడ్కిఁగాంచనంబుగోరి - వెంటన్ = వెనుక; అరుగు = వెళ్ళుట; మాడ్కిన్ = వలె; కాంచనంబున్ = బంగారమును; కోరి = కాంక్షించి; కలవారియిండ్లపంచలనుదిరుగు - కలవారి = ధనవంతుల; ఇండ్ల = నివాసముల యొక్క; పంచలను = గుమ్మములముందు; తిరుగు = తిరిగెడి; నరుఁడు - నరుడు = మానవుడు; చలనమంది - చలనమున్ = చలించుటను; అంది = పొంది.

5.1-169-| బహుకుటుంబి - బహు = పెద్ద; కుటుంబి = కుటుంబముకలవాడు; యగుచు - అగుచున్ = అగుచూ; బహుధనాపేక్షచేనెండమావులఁగని - బహు = మిక్కిలి; ధన = ధనమునందు; ఆపేక్ష = లాలస; చేన్ = చేత;

ఎండమావులన్ = ఎండమావులను; కని = చూసి; యేగు - ఏగు = వెళ్ళిడి; మృగము - మృగమున్ = జంతువు; కరణిఁబ్రేమఁజేసి - కరణి = వలె; ప్రేమన్ = లాలస; చేసి = వలన; గురువులు = పరుగులు; వాఱుచునొక్కచోట - వాఱుచున్ = పెడుతూ; ఒక్క = ఒక; చోటన్ = స్థలములో; నిలువకుండునెపుడు - నిలువకుండున్ = నిలబడకనుండును; ఎపుడు = ఎప్పుడు.

5.1-170-| మఱియునొక్కచోట - మఱియున్ = ఇంకను; ఒక్క = ఒక; చోటన్ = ప్రదేశమున; మత్తుఁడై - మత్తుడు = ఏమరుపాటు కలవాడు; ఐ = అయ్యి; పవనరజోహతాక్షుఁడగుచుఁజూపుదప్పి - పవన = గాలి; రజః = దుమ్ముచే; హత = కొట్టబడిన; అక్షుడు = కన్నులుకలవాడు; అగుచున్ = అగుచు; చూపు = కంటిచూపు; తప్పి = కనబడక;=దిక్కెఱుంగకొండు - దిక్కు = దారి; ఎఱుంగక = తెలిసికొనలేక; ఒండు = వేరొక; దిశకేగు - దిశ = వైపున; కున్ = కు; ఏగు = వెళ్ళిడి; పురుషుని - పురుషునిన్ = మానవుని; కరణిఁదిరుగు - కరణిన్ = విధముగ; తిరుగు = తిరుగుచుండును; నరుఁడు - నరుడు = మానవుడు; నరవరేణ్య = రాజా.

5.1-171-| మఱియునొక్కచోటనులూక - మఱియున్ = ఇంకా; ఒక్క = ఒక; చోటన్ = చోట; ఉలూక = గుడ్లగూబలు; ఝిల్లీస్వనంబులతోడ - ఝిల్లీ = ఈలపురుగుల; స్వనంబుల్ = అరుపుల; తోడన్ = తో; సమానంబులయిన - సమానంబులు = సమానము; అయిన = అయినట్టి; శత్రురాజితిరస్కారంబులకు - శత్రు = శత్రువులైన; రాజి = రాజుల యొక్క; తిరస్కారంబులు = అవమానముల; కున్ = కు; దుఃఖపడుచునొక్కచోట - దుఃఖ = దుఃఖము; పడుచున్ = పడుతూ; ఒక్క = ఒక; చోటన్ = చోట; క్షుధార్దితుండై - క్షుధ = ఆకలితో; అర్థితుండు = కోరువాడు; ఐ = అయ్యి; యపుణ్యఫలవృక్షంబులనాశించుమాడ్కిఁబాపకర్ములు - అపుణ్య = పాప; ఫల = ఫలముల; వృక్షంబున్ = చెట్లను; ఆశించు = అపేక్షించు; మాడ్కిన్ = వలె; పాప = పాపపు; కర్ములనున్ = కర్మలుచేయువారిని; ద్రవ్యహీనులునగువారి నాశ్రయించుచునొక్క - ద్రవ్య = సంపదలు; హీనులున్ = లేనివారు; అగు = అయినట్టి; వారినిన్ = వారిని; ఆశ్రయించుచున్ = ఆశ్రయించుతూ; ఒక్క = ఒక; యెడంబిపాసాతురుండై - ఎడన్ = సమయములో; పిపాసా = దాహముచే; ఆతురుండు = తొందరపడువాడు; ఐ = అయ్యి; జల = నీరు; హీనంబయిన - హీనంబున్ = లేనట్టిది; అయిన = ఐన; నదికిఁజనినరీతినిహపరదూరులైన - నది = నది; కిన్ = కి; చనిన = వెళ్ళిన; రీతిన్ = విధముగ; ఇహ = ఈలోకమునకు; పర = పరలోకమునకు; దూరులు = చెడిపోయినవారు; ఐన = అయినట్టి; పాషండులసేవించుచు - పాషండులన్ = పాషండులను; సేవించుచున్ = సేవించుతూ; మఱియునొక్క - మఱియున్ = ఇంకను; ఒక్క = ఒక; ప్రదేశంబునందగ్నిచేతందప్తుడయినవాఁడు - ప్రదేశంబునన్ = చోట; అగ్నిన్ = నిప్పు; చేతన్ = చేత; తప్తుండు = కాలినవాడు; అయిన = అయిన; వాడు = వాడు; దావాగ్నింజేరి - దావాగ్నిన్ = కారుచిచ్చును; చేరి = చేరి; వ్యధనొందురీతినన్నార్థి - వ్యధన్ = బాధను; ఒందు = పొందెడి; రీతిన్ = విధముగా; అన్నార్థి = అన్నమును కోరువాడు; యగుచు - అగుచున్ = అగచు; దాయాదులంజేరి - దాయాదులన్ = దాయాదుల {దాయాదులు - పిత్రార్జితమును పంచుకొనెడివారు}; చేరి = దగ్గరకుచేరి; దుఃఖించుచు = దుఃఖించుచు; మఱియునొక్కచోటఁబరబాధంజేసి - మఱియున్ = ఇంకను; ఒక్క = ఒక; చోటన్ = చోట; పర = శత్రువులయొక్క; బాధన్ = బాధ; చేసి = వలన; మున్నుగానక - మున్నున్ =

భవిష్యత్తు; కానక = చూడలేక; **రాజ్యాభిలాషంబ్రాణసఖులైన** - రాజ్య = రాజ్యముపైని; అభిలాషన్ = కోరికవలన; ప్రాణసఖులు = ప్రాణస్నేహితులు; ఐనన్ = అయినను; **పితృపుత్రభ్రాతృజ్యేష్ఠులనైనను** - పితృ = తండ్రి; పుత్ర = కొడుకు; భ్రాతృ = సోదరులు; జ్యేష్ఠులన్ = పెద్దవారిని; ఐననున్ = అయినను; **వధియించుచు** - వధియించుచున్ = సంహరించుచుతూ; **మఱియు** - మఱియున్ = ఇంకను; **శూరులచేతంగొట్టుబడి** - శూరుల = వీరుల; చేతన్ = చేత; కొట్టుబడి = కొట్టబడి; **సర్వధనంబునుబోనాడి** - సర్వ = సమస్తమైన; ధనంబును = ధనమును; పోనాడి = పోగొట్టుకొని; **చింతాపరవశుండై** - చింతా = వ్యధలకు; పరవశుండు = లొంగిపోయినవాడు; ఐ = అయ్యి; **దుఃఖించుచునున్నంత** - దుఃఖించుచున్ = దుఃఖించుచు; ఉన్నంతన్ = ఉండగా; **గంధర్వనగరప్రాయంబైన** - గంధర్వనగర = మేఘాలలో గాలిమేడలకు; ప్రాయంబున్ = సమానమైనవి; ఐన = అయిన; **సంసారసుఖంబుననుభవించి** - సంసార = సంసారమునందలి; సుఖంబున్ = సుఖములను; అనుభవించి = అనుభవించి; మోదించుచు = సంతోషించుచుతూ; **మఱియునగారోహణంబుచేయు** - మఱియునున్ = ఇంకను; నగన్ = కొండను; ఆరోహణంబున్ = ఎక్కుట; చేయు = చేసెడి; **నరుండుగంటకపాషాణాదులవలనంబాదపీడితుండగుచు** - నరుండు = మానవుడు; కంటక = ముళ్ళు; పాషాణ = రాళ్ళు; ఆదుల = మొదలగువాని; వలన = వలన; పాద = పాదములందు; పీడితుండు = పీడింపబడువాడు; అగుచున్ = అగుచు; దుఃఖించు = దుఃఖించెడి; **చందంబున** - చందంబునన్ = విధముగ; **గృహాశ్రమోచితమహానుష్ఠానంబునకునుపక్రమించి** - గృహాశ్రమ = గృహస్థాశ్రమమునకు; ఉచిత = తగిన; మహా = గొప్పగొప్ప; అనుష్ఠానంబున్ = ఆచారములకు; ఉపక్రమించి = పూనుకొని; **వ్యసనకంటకశర్కరాపీడితుండై** - వ్యసన = బాధలుయనెడి; కంటక = ముళ్ళు; శర్కరా = గులకరాళ్లుచేత; పీడితుండు = బాధింపబడినవాడు; ఐ = అయ్యి; **దుఃఖించుచునొక్కచోటన్** - దుఃఖించుచున్ = దుఃఖించుచు; ఒక్క = ఒక; చోటన్ = చోట; **జఠరాగ్నిపీడితుండై** - జఠరాగ్ని = ఆకలిచే; పీడితుండు = బాధింపబడువాడు; ఐ = అయ్యి; **కుటుంబంబుమీఁదనాగ్రహించుచు** - కుటుంబంబున్ = కుటుంబసభ్యుల; మీదన్ = పైన; ఆగ్రహించుచు = కోపించుచుతూ; **వనంబుననజగరగళితుండై** - వనంబునన్ = అడవిలో; అజగర = కొండచిలువచే; గళితుండు = మింగబడినవాడు; ఐ = అయ్యి; **జీర్ణితుండైన** - జీర్ణితుండు = అరిగిపోయినవాడు; ఐన = అయిన; **చందంబున** - చందంబునన్ = విధముగ; **రాత్రి** - రాత్రిన్ = రాత్రులలో; **గృహాటవి** - గృహ = ఇల్లు యనెడి; అటవిన్ = అడవి; **యందు** - అందున్ = లో; **నిద్రాపరవశుండై** - నిద్రా = నిద్రకు; పరవశుండు = లొంగినవాడు; ఐ = అయ్యి; **యెఱుంగక** - ఎఱుంగక = తెలియక; **వర్తించుచు** - వర్తించుచున్ = తిరుగుతూ; **మఱియును** - మఱియునున్ = ఇంకను; **వనంబునఁదృణచ్ఛన్న** - వనంబునన్ = అడవిలో; తృణత్ = గడ్డిచే; ఛన్న = కప్పబడిన; **కూపపతితుండగుచు** - కూప = గోతిలో; పతితుండు = పడినవాడు; అగుచున్ = అగుచు; **సర్పదష్టుండైన** - సర్ప = పాముచే; దష్టుండున్ = కాటువేయబడినవాడు; ఐన = అయిన; **తెఱంగున** - తెఱంగునన్ = విధమున; సంసారి = సంసారమునడపువాడు; **యై** - ఐ = అయ్యి; **దుర్జనులచేత** - దుర్జనుల్ = చెడ్డవారి; చేతన్ = చేత; **వ్యధితహృదయుండగుచునంధుండై** - వ్యధిత = బాధింపబడిన; హృదయుండు = హృదయము కలవాడు; అగుచున్ = అగుచు; అంధుండు = గుడ్డివాడు; ఐ = అయ్యి; **యజ్ఞానాంధ** - అజ్ఞాన = అజ్ఞానము యనెడి; అంధ = చీకటి; **కూపంబునంబడుచునొక్కయెడ** - కూపంబునన్ = బావిలో; పడుచున్ = పడుతూ; ఒక్క = ఒక; ఎడన్ = చోట; **జుంటితేనియకునై** - జుంటితేనియ = పట్టుతేనె; కున్ = కోసము; ఐ = అయ్యి; **మక్షికాబాధనత్యంత** - మక్షికా = తేనెటీగలచే;

బాధన్ = బాధతో; అత్యంత = అత్యధికమైన; దుఃఖితుండయిన - దుఃఖితుండు = దుఃఖించువాడు; అయిన = అయిన; మాడ్కిని = వలె; సంసారకాముండై - సంసార = సంసారమునందు; కాముండు = ఆపేక్ష కలవాడు; ఐ = అయ్యి; పరదారద్రవ్యాభిలాషి - పర = ఇతరుల; దార = భార్యను; ద్రవ్య = వస్తువులు ఎడ; అభిలాషి = కోరువాడు; యగుచు - అగుచున్ = అగుచు; భూపాలకులచేతనైనను - భూపాలకుల్ = రాజుల {భూపాలకులు - భూమి (రాష్ట్రము)ని పరిపాలించెడివారు, రాజులు}; చేతన్ = చేత; ఐననున్ = అయినను; గృహపతిచేతనైననుదాడితుండై - గృహపతి = ఇంటి యజమాని; చేతన్ = చేత; ఐననున్ = అయినను; తాడితుండు = కొట్టబడినవాడు; ఐ = అయ్యి; నరకంబునంబడుచు - నరకంబునన్ = నరకములో; పడుచున్ = పడుతూ; యౌవనంబున - యౌవనంబునన్ = యువకవయస్సులో; సంపాదించిన = సంపాదించినట్టి; ద్రవ్యంబులు = వస్తువులు; పరులచేతంబోనాడినవిధంబున - పరుల = ఇతరుల; చేతన్ = చేత; పోనాడిన = పోగొట్టుకొన్న; విధంబునన్ = విధముగ; శీతవాతాద్యనేక - శీతవాతా = చలిగాలి; ఆది = మొదలగు; అనేక = అనేకమైన; ప్రయాసలబ్ధంబైన - ప్రయాసలన్ = శ్రమలచే; లబ్ధంబున్ = లభించినది; ఐన = అయిన; ధనంబుబోనాడి - ధనంబున్ = ధనమును; పోనాడి = పోగొట్టుకొని; సంసారి = సంసారి; యతిచింతాక్రాంతుండై - అతి = మిక్కిలి; చింతా = ఆవేదనలచే; ఆక్రాంతుండు = ఆక్రమింపబడినవాడు; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; మఱియును - మఱియునున్ = ఇంకను; వనంబున - వనంబునన్ = అడవిలో; లుబ్ధకులు = బోయవాండ్రు; సంస్పృష్టంబయిన - సంస్పృష్టంబు = చక్కగాచేసినది; అయిన = అయిన; యల్పామిషంబునకునన్యోన్యవైషమ్యంబునంగలహించిన - అల్ప = కొద్ది, అల్పప్రాణుల; అమిషంబున్ = మాంసమున; కున్ = కోసము; అన్యోన్య = వారిలోవారే; వైషమ్యంబునన్ = విరోధములతో; కలహించిన = దెబ్బలాడుకొనిన; విధంబున - విధంబునన్ = విధముగనే; సంస్పృష్టవ్యవహారియై - సంస్పృష్ట = కల్పించుకొన్నట్టి; వ్యవహారి = వివాదములుచేయు కలవాడు; ఐ = అయ్యి; యల్పద్రవ్యంబులకుంబోరాడుచుండునని - అల్ప = కొద్దిపాటి; ద్రవంబుల్ = ధనముల; కున్ = కు; పోరాడుచుండును = తగవులాడుతూండును; అని = అని; భూపాలునకు - భూపాలున్ = రాజున; కున్ = కు; విప్రుండు = బ్రాహ్మణుడు; సంసారాటవి - సంసార = సంసారమనెడి; అటవిన్ = అడవిని; తెఱంగెఱింగించి - తెఱంగున్ = విధమును; ఎఱింగించి = తెలియజేసి; వెండియునిట్లనియె - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-172-| అల్పధనుఁడు - అల్పధనుడు = బీదవాడు; విశ్రమాస్థానములఁదృప్తిఁబొందకొరుల - విశ్రమ = విశ్రాంతిగల; ఆస్థానములన్ = చోటులందు; తృప్తిన్ = తృప్తిని; పొందకన్ = పొందకుండగ; ఒరుల = ఇతరుల; ధనముఁబొందఁగోరి - ధనమున్ = ధనమును; పొందన్ = పొందవలెనని; కోరి = కోరుచూ; యరిగి - అరిగి = వెళ్ళి; వారివలననవమానములఁ బొంది - వారి = వారి; వలనన్ = వలన; అవమానములన్ = అవమానములను; పొంది = పొంది; యధికమైన - అధికమైన = ఎక్కువ; దుఃఖమనుభవించు - దుఃఖమున్ = దుఃఖమును; అనుభవించున్ = అనుభవించును.

5.1-173-| అంతఁగొందఱల్లనన్యోన్యవిత్తాది - అంతన్ = అంతట; కొందఱు = కొంతమంది; అల్లన = మెల్లగా; అన్యోన్య = వారిలోవారు; విత్త = ధనము; ఆది = మొదలగునవానిని; వినిమయమునఁగడుఁబ్రవృద్ధమైన - వినిమయమునన్ = వాడుకొనుటలలో; కడున్ = మిక్కలి; ప్రవృద్ధమైన = పెచ్చుపెరిగిన; వైరములనుబొంది - వైరములను = విరోధములను;

పొంది = చెంది; పోరాటమొందుదురాత్మచింతలేక - పోరాటమున్ = తగవులను; ఒందుదురు = పెట్టుకొనెదరు; ఆత్మ = ఆత్మగురించిన; చింత = ఆలోచన; లేక = లేకుండగా; యనుదినంబు - అనుదినంబున్ = ప్రతిరోజు.

5.1-174-| సంసారమార్గసంచారుఁడై - సంసార = సంసారపు; మార్గ = దారిలో; సంచారుడు = తిరుగువాడు; ఐ = అయ్యి; యధికప్రయాసంబుననుగూర్చునర్థములను - అధిక = మిక్కిలి; ప్రయాసంబుననున్ = శ్రమలతో; కూర్చు = సమకుర్చుకొన్న; అర్థములను = ప్రయోజనములందు;=విహరించుచునుగొందఱిహలోకఫలములఁగోరుచు - విహరించుచునున్ = తిరుగుతూ; కొందఱు = కొంతమంది; ఇహలోక = భూలోకపు; ఫలములన్ = ఫలితములను; కోరుచున్ = అపేక్షించుతూ; మోక్షంబుగోరకంతఁజెడిపోవుచుందురెపుడుగాని - మోక్షంబున్ = మోక్షమును; కోరక = కోరుకొనకుండగ; అంతన్ = చివరకు; చెడిపోవుచుందురు = చెడిపోతుంటారు; ఎపుడుకాని = ఎప్పుడైనాసరే; యందుకుఁగడపటియోగంబుఁగానలేరు - అందుకున్ = అందువలన; కడపటి = అవసానకాలపు; యోగంబున్ = విలీనమును, లయమును; కానలేరు = చూసుకోలేరు;=మానవంతులుసమానశౌర్యులునగువారు - మానవంతులున్ = అహంకారము కలవారు; అసమాన = సాటిలేని; శౌర్యులు = శూరత్వము కలవారు; అగువారు = ఐనవారు; మిక్కిలియైనవైరబుద్ధినాహవంబున - మిక్కిలి = అధికమైనది; ఐన = అయినట్టి; వైర = విరోధ; బుద్దిన్ = భావముతో; ఆహవంబునన్ = యుద్ధములో.

5.1-174.1-| మడియుదురంతెకాని - మడియుదురు = మరణించెదరు; అంతెకాని = అంతేకాని; మోక్షమార్గంబుగానరు - మోక్ష = మోక్షమును చెందెడి; మార్గంబున్ = దారులను; కానరు = చూడలేరు; మూఢవృత్తిననుచు - మూఢ = తెలివితక్కువ; వృత్తిన్ = వర్తనలతో; అనుచున్ = అనుచూ; సంసారగహనవిహారమెల్లఁదెలిపి - సంసార = సంసారము యనెడి; గహన = అడవియొక్క; విహారమున్ = వర్తనము; ఎల్లన్ = సమస్తము; తెలిపి = తెలియజేసి; క్రమ్మఱననియె - క్రమ్మఱన్ = మరల; అనియె = పలికెను; ధాత్రీసురుండు = విప్రుడు {ధాత్రీసురుడు - ధాత్రీ (భూమికి) సురుడు (దేవత), బ్రాహ్మణుడు}.

5.1-175-| మఱియుంగాలచక్రనియంత్రితుండై - మఱియున్ = ఇంకను; కాల = కాలమనెడి; చక్ర = వలయమున; నియంత్రితుండు = నియమింపబడెడివాడు; ఐ = అయ్యి; చక్రాయుధునింగొల్వక - చక్రాయుధునిన్ = విష్ణుని {చక్రాయుధుడు - చక్రము ఆయుధముగా కలవాడు, విష్ణువు}; కొల్వకన్ = సేవించకుండగ; కాక = కాకులు; గృధ = గద్దలు; బకసమానులైన - బక = కొంగలకు; సమానులు = సమానమైనవారు; ఐన = అయినట్టి; పాషాండులతోడి - పాషాండులు = పాషాండులు {పాషాండులు - వేదోక్త ధర్మములకు దూరమైనవారు}; తోడి = తోటి; సఖ్యంబునంజేసి - సఖ్యంబునన్ = స్నేహములు; చేసి = వలన; వారలచేత - వారల = వారి; చేతన్ = చేత; వంచితుండై - వంచితుండు = మోసగింపబడినవాడు; ఐ = అయ్యి; బ్రాహ్మణకులంబునంజేసి - బ్రాహ్మణ = విప్ర; కులంబునన్ = కులము; చేసి = వలన; శ్రౌతస్మార్తకర్మానుష్ఠానపరుండై - శ్రౌత = వేదములందు విధింపబడినట్టి; స్మార్త = స్మృతులందు విధింపబడినట్టి; కర్మ = కర్మములను; అనుష్ఠాన = ఆచరించుటయందు; పరుండు = లగ్నమైనవాడు; ఐ = అయ్యి; విషయసుఖంబులందుఁదగులుబడి - విషయ = ఇంద్రియార్థ; సుఖంబుల్ = సుఖముల; అందున్ = లో; తగులుబడి =

తగుల్కొని; కాలంబుతుదనెఱుంగక - కాలంబున్ = కాలము యొక్క; తుదన్ = ప్రభావమును; ఎఱుంగక = తెలియలేక; వృక్షంబులుంబోలెనైహికార్థంబులయందుఁదృష్ణగలిగి - వృక్షంబులున్ = చెట్లు; పోలెన్ = వలె; ఐహిక = భౌతిక; అర్థంబులు = ప్రయోజనముల; అందున్ = లో; తృష్ణ = మిక్కిలి లాలస; కలిగి = కలిగి; మైథుననిమిత్తంబు - మైథున = ఇంద్రిసుఖముల; నిమిత్తంబున్ = కోసము; సుతదారాదులయందు - సుత = బిడ్డలు; దార = భార్య; ఆదుల = మొదలగువారి; అందున్ = ఎడల; స్నేహంబుచేయుచుఁబథికుండు - స్నేహంబున్ = ప్రీతి; చేయుచున్ = చేయుచూ; పథికుండు = బాటసారి; మాతంగంబుల = మదపుటేనుగుల; యందు - అందున్ = ఎడలి; భయంబున - భయంబునన్ = భయముచేత; దీర్ఘనిమ్నకూపంబునంబడిన - దీర్ఘ = పెద్దదైన; నిమ్న = లోతైన; కూపంబునన్ = బావిలో; పడిన = పడిపోయిన; తెఱంగున - తెఱంగునన్ = విధముగ; సంసారమృత్యుగజభయంబున - సంసార = సంసారపు; మృత్యు = మరణము యనెడి; గజ = ఏనుగు వలని; భయంబునన్ = భయముచేత; గిరికంధరప్రాయంబయిన - గిరి = కొండ; కంధర = గుహకు; ప్రాయంబున్ = సమానమైనది; అయిన = అయినట్టి; యజ్ఞానతమంబునంబడుంగావున - అజ్ఞానతమంబునన్ = అజ్ఞానము యనెడి చీకటిలో; పడున్ = పడిపోవును; కావునన్ = కనుక; మాయచేత - మాయ = మాయ; చేతన్ = చేత; సంసారమార్గంబైన - సంసార = సాంసారికపు; మార్గంబున్ = పద్ధతిలోనిది; ఐన = అగు; రాజభావంబు - రాజ = రాజు యనెడి; భావంబున్ = భావమును; విడిచి = వదలివేసి; సర్వభూతమైత్రిగలిగి - సర్వ = నిఖిలమైన; భూత = ప్రాణుల యెడ; మైత్రి = స్నేహము; కలిగి = కలిగి; జితేంద్రియుండవై - జిత = జయించిన; ఇంద్రియుండవు = ఇంద్రియములు కలవాడు; ఐ = అయ్యి; జ్ఞానాసిచే - జ్ఞాన = జ్ఞానము యనెడి; అసి = కత్తి; చేన్ = చేత; మార్గంబు - మార్గంబున్ = జీవితమార్గమును; కడపలగనుమని - కడపలన్ = దాటుటను; కనుము = చూడుము; అని = అని; పలికిన - పలికినన్ = పలుకగా; భూపాలుండిట్లనియె - భూపాలుండు = రాజు {భూపాలుడు - భూమిని పాలించెడివాడు, రాజు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-176-| అక్కట = అయ్యో; మానుషజన్మము - మానుష = మానవ; జన్మము = జన్మ; పెక్కువయ్యెయుండు నెపుడభేద మతిం బెంపెక్కిన - పెక్కువ = శ్రేష్ఠము; ఐ = అయ్యి; ఉండున్ = ఉండును; ఎపుడున్ = ఎప్పుడైతే; అభేద = ద్వంద్వాతీత; మతిన్ = జ్ఞానముతో; పెంపెక్కిన = అతిశయించిన; యోగిసమాగమమక్కజముగఁగలిగెనేని నఖిలాత్ములకున్ - యోగి = యోగియొక్క; సమాగమము = సాంగత్యము; అక్కజముగన్ = ఆశ్చర్యకరముగ; కలిగెన్ = కలిగిన; ఏనిన్ = అప్పుడు మాత్రమే; అఖిల = సామాన్య; ఆత్ముల్ = పురుషుల {ఆత్ములు - ఆత్మ కలవారు, జీవులు}; కున్ = కు

5.1-177-| ధరణీసురవర - ధరణీసుర = విప్రులలో; వర = ఉత్తముడా; నీ = నీ యొక్క; శ్రీ = శుభకరమైన; చరణాంబుజయుగళరేణుసంస్పర్శము - చరణ = పాదములు యనెడి; అంబుజ = పద్మముల; యుగళ = జంటయొక్క; రేణు = దూళిరాణువుయొక్క; సంస్పర్శము = చక్కగా తగులుట; నా = నా యొక్క; దురితంబులడఁచెనింతట - దురితంబులు = పాపములు; అడచెన్ = అణచివేసెను; ఇంతట = ఇంతలో; హరిభక్తియునంతకంతకధికంబయ్యెన్ - హరి = నారాయణుని; భక్తియున్ = భక్తికూడ; అంతకంతకున్ = అంతకంతకు; అధికంబు = ఎక్కువ; అయ్యెన్ = అయినది.

5.1-178-| మఱియు - మఱియున్ = ఇంకను; విప్రవరులయందు - విప్ర = బ్రాహ్మణులలో; వరుల = శ్రేష్ఠుల; అందున్ = అందు; యోగీశ్వరులవధూతవేషంబునంజరియించుచుందురుగావున - యోగి = యోగులలో; ఈశ్వరుల్ = ఈశ్వరునివంటివారు; అవధూత = అవధూతల; వేషంబునన్ = వేషములో; చరియించుచుందురు = తిరుగుతుందురు; కావునన్ = అందుచేత; విప్రులు = బ్రాహ్మణులు; పిన్నపెద్దలనక - పిన్న = చిన్నవారు; పెద్దలు = పెద్దవారు; అనకన్ = అనకుండా; యందఱకు - అందఱ = అందరి; కున్ = కి; నమస్కారంబని - నమస్కారంబు = నమస్కారము; అని = అని; స్తుతియించిననా - స్తుతియించినన్ = కీర్తించినచో; ఆ = ఆ; యోగీశ్వరుండును - యోగి = యోగులలో; ఈశ్వరుండును = శ్రేష్ఠుడును; సింధుపతికిఁగరుణాన్వితుండగుచుఁదత్త్వజ్ఞానంబుపదేశించి - సింధు = సింధుదేశపు; పతి = రాజున; కిన్ = కు; కరుణా = దయతో; ఆన్వితుండు = కూడినవాడు; అగుచున్ = అగుచు; తత్త్వజ్ఞానంబు = తత్త్వజ్ఞానమును; ఉపదేశించి = నేర్పి; యారాజుచేత - ఆ = ఆ; రాజు = రాజు; చేతన్ = చేత; వందితచరణుండై - వందిత = వందనములుచేయబడిన; చరణుండు = పాదములు కలవాడు; ఐ = అయ్యి; పూర్ణార్ణవంబునుంబోలె - పూర్ణ = నిండు; ఆర్ణవంబునున్ = సముద్రమును; పోలెన్ = వలె; సంపూర్ణకరుణారసపూరిత - సంపూర్ణ = సంపూర్ణముగ; కరుణా = దయా; రస = రసముతో; పూరిత = నిండిన; స్వాంతుండై - స్వాంతుడు = మనసు కలవాడు; ఐ = అయ్యి; వసుంధరంజరియించుచుండె - వసుంధరన్ = భూమిపైన; చరియించుచుండెన్ = తిరుగుచుండెను; సింధుభూపతియును - సింధు = సింధుదేశపు; భూపతియునున్ = రాజుకూడ; సుజన = మంచివారిని; సమాగమంబున - సమాగమంబునన్ = కలియుటవలన; లబ్ధతత్త్వజ్ఞానుండయి - లబ్ధ = లభించిన; తత్త్వజ్ఞానుండు = తత్త్వజ్ఞానము కలవాడు; అయి = అయ్యి; దేహాత్మభ్రమంబాసె - దేహ = శరీరమే; ఆత్మన్ = తాననెడి; భ్రమన్ = భ్రమను; పాసెన్ = విడిచిపెట్టెను; అని = అని; పలికిన - పలికినన్ = పలికినట్టి; శుకయోగీంద్రునకుంబరీక్షిన్నరేంద్రుండిట్లనియె - శుక = శుకుడు యనెడు; యోగి = యోగులలో; ఇంద్రున్ = ఇంద్రుని వంటివాని; కున్ = కి; పరీక్షత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రుడు = రాజు {నరేంద్రుడు - నరులలో ఇంద్రుని వంటివాడు, రాజు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

5.1-179-| అరయఁగ - అరయగన్ = తరచిచూసిన; మక్షికంబు = ఈగ; వినతాత్మజుఁగూడఁగలేనిరీతి - వినతాత్మజున్ = గరుత్మంతుని; కూడగలేని = (ఎగురుటలో) సాటిరాలేని; రీతిన్ = విధముగ; యీ - ఈ = ఈ; భరతుని = భరతుని; సచ్చరిత్రములు - సత్ = సత్యమైన; చరిత్రములున్ = వర్తనములు; ప్రస్తుతి = స్తోత్రములు; చేయఁగనీ - చేయగన్ = చేయుటకు; ఈ = ఈ; వసుంధరన్ = భూమిపైనగల; నరపతులెల్లనోపరు - నరపతులు = రాజులు {నరపతి - నరులకు ప్రభు, రాజు}; ఎల్లన్ = అందరును; ఓపరు = సరిపోరు; మనంబుననైననునెంచనింకనా - మనంబునన్ = మనసులో; ఐననున్ = అయినప్పటికిని; ఎంచన్ = గణించుటకు; ఇంకన్ = ఇంక; భరతుని = భరతుని యొక్క; పుణ్యవర్తనముఁబ్రస్తుతిచేయఁగ - పుణ్య = పుణ్యవంతమైన; వర్తనమున్ = నడవడికలను; ప్రస్తుతి = స్తోత్రము; చేయగన్ = చేయుటకు; నాకు - నా = నా; కున్ = కు; శక్యమే = సాధ్యమా ఏమి(కాదు).

5.1-180-| నరేంద్రా = రాజా; భరతుండు = భరతుడు; సుతదారరాజ్యాదులనుబూర్వకాలంబునంద - సుత = బిడ్డలు; దార = భార్య; రాజ్య = రాజ్యము; ఆదులనున్ = మొదలగునవానిని; పూర్వ = ఇంతకుముంద; కాలంబునన్ = కాలములోనే;

విడిచి = వదలివేసి; భగవత్పరుండగుచు - భగవత్ = భగవంతుని ఎడ; పరుండు = లగ్నమైనవాడు; అగుచున్ = అగుచు; యజ్ఞరూపంబును - యజ్ఞ = యజ్ఞముయొక్క; రూపంబును = రూపమును; ధర్మస్వరూపంబును - ధర్మ = ధర్మముయొక్క; రూపంబునున్ = రూపమును; సాంఖ్యయోగంబునుబ్రకృతిపురుషస్వరూపంబునునైన - సాంఖ్యయోగంబును = సాంఖ్యయోగమును; ప్రకృతి = ప్రకృతి; పురుష = పురుషుడు; స్వ = తన యొక్క; రూపంబున్ = రూపమే; ఐన = అయినట్టి; నారాయణునకు - నారాయణున్ = నారాయణుని; కున్ = కి; నమస్కారంబనుచు - నమస్కారంబున్ = నమస్కారములు; అనుచున్ = అనుచూ; మృగరూపంబునుబాసెనట్టి - మృగ = లేడి; రూపంబున్ = రూపమును; పాసెన్ = విడిచిపెట్టెను; అట్టి = అటువంటి; భరతుని = భరతుని యొక్క; చరిత్రంబెవ్వరుచెప్పిననెవ్వరు - చరిత్రంబు = చరిత్రను; ఎవ్వరు = ఎవరు; చెప్పినన్ = చెప్పితే; ఎవ్వరు = ఎవరు; వినిననట్టివారలఁబుండరీకాక్షుండు - వినినన్ = వినినను; వారలన్ = వారిని; పుండరీకాక్షుండు = విష్ణుమూర్తి {పుండరీకాక్షుండు - పుండరీకములు (పద్మములు) వంటి అక్షుండు (కన్నులు కలవాడు), విష్ణువు}; రక్షించు - రక్షించున్ = రక్షించును; ఆయురభివృద్ధి - ఆయుర్ = ఆయుర్దాయము; అభివృద్ధి = పెరిగినది; యగు - అగున్ = అగును; ధనధాన్య - ధన = ధనము; ధాన్య = సంపదలు; సమృద్ధియునగుచుండ - సమృద్ధియున్ = మిక్కిలి వృద్ధిపొందినవి; అగుచుండన్ = అగుతుడగా; స్వర్గోపభోగంబులంబొందుదురు - స్వర్గ = స్వర్గమునకు; ఉప = పోల్చదగిన; భోగంబులన్ = భోగములను; పొందుదురు = పొందెదరు; అని = అని.

5.1-181-| నరదేవాసురయక్షరాక్షసమునీంద్రస్తుత్య = శ్రీకృష్ణ {నరదేవాసురయక్షరాక్షసమునీంద్రస్తుత్య - మానవులు దేవతలు దైత్యులు యక్షులు రాక్షసులు మునులలోఇంద్రుని వంటివారుచేత స్తుతింపబడువాడ, శ్రీకృష్ణ}; దివ్యాంబరాభరణాలంకృత = శ్రీకృష్ణ {దివ్యాంబరాభరణాలంకృత - దివ్యమైన వస్త్రములు ఆభరణములచే అలంకరింపబడినవాడ, శ్రీకృష్ణ}; భక్తవత్సల = శ్రీకృష్ణ {భక్తవత్సల -భక్తుల యెడ వాత్సల్యము కలవాడ, శ్రీకృష్ణ}; కృపాపారీణ = శ్రీకృష్ణ {కృపాపారీణ - దయ సంపూర్ణముగా కలవాడ, శ్రీకృష్ణ}; వైకుంఠమందిర = శ్రీకృష్ణ {వైకుంఠమందిర - వైకుంఠము నివాసముగా కలవాడ, శ్రీకృష్ణ}; బృందావనభాసుర = శ్రీకృష్ణ {బృందావనభాసుర - బృందావనమునందు ప్రకాశించువాడ, శ్రీకృష్ణ}; ప్రియధరిత్రీనాథ = శ్రీకృష్ణ {ప్రియధరిత్రీనాథ - ప్రియమైన భూదేవికి భర్తా, శ్రీకృష్ణ}; గోవింద = శ్రీకృష్ణ {గోవింద - కిరణములచే పొందగలవాడ, శ్రీకృష్ణ}; శ్రీకర = శ్రీకృష్ణ {శ్రీకర - శుభములను కలిగించువాడ,శ్రీకృష్ణ}; పుణ్యాకర = శ్రీకృష్ణ {పుణ్యాకర - పుణ్యములకు ఆకర (నివాసమైనవాడ), శ్రీకృష్ణ}; వాసుదేవ = శ్రీకృష్ణ {వాసుదేవ - వసుదేవుని పుత్రుడా, శ్రీకృష్ణ}; త్రిజగత్కల్యాణ = శ్రీకృష్ణ {త్రిజగత్కల్యాణ - త్రిజగత్ (ముల్లోకములకు) కల్యాణ (శుభము చేకూర్చువాడ), శ్రీకృష్ణ}; గోపాలకా = శ్రీకృష్ణ {గోపాలకా - గోవులను పరిపాలించినవాడ, శ్రీకృష్ణ}.

5.1-182-| పరమపదవాస = శ్రీకృష్ణ {పరమపదవాస - పరమపదము (వైకుంఠము)న వాస (వసించెడివాడ), శ్రీకృష్ణ}; దుష్కృతహర = శ్రీకృష్ణ {దుష్కృతహర - దుష్కృతములు (పాపములు) హరించువాడ (పోగొట్టువాడ), శ్రీకృష్ణ}; కరుణాకర = శ్రీకృష్ణ {కరుణాకర - కరుణ (దయకు) ఆకర (స్థానము యైనవాడ), శ్రీకృష్ణ}; మహాత్మ = శ్రీకృష్ణ {మహాత్మ - గొప్ప ఆత్మ కలవాడ , శ్రీకృష్ణ}; హతదితిసుత = శ్రీకృష్ణ {హతదితిసుత - సంహరించిన దితిసుతులు (దైత్యులు) కలవాడ, శ్రీకృష్ణ}; భాసురగోపికామనోహర = శ్రీకృష్ణ {భాసురగోపికామనోహర - భాసుర (ప్రకాశవంతమైన) గోపికా (గోపికల యొక్క) మనః (మనసులను) హర

(దొంగిలించినవాడ),శ్రీకృష్ణ};=సరసిజదళనేత్ర = శ్రీకృష్ణ {సరసిజదళనేత్ర - సరసిజ (పద్మము యొక్క) దళ (రేకు)లవంటి నేత్రములు కలవాడ, శ్రీకృష్ణ}; భక్తజననుతగాత్ర = శ్రీకృష్ణ {భక్తజననుతగాత్ర - భక్తజన (భక్తులైనవారి)చేత నుత (స్తోత్రములు)చేయబడుతున్న గాత్ర (దేహము కలవాడ), శ్రీకృష్ణ}.

5.1-183-| సరసహృదయవాసా = శ్రీకృష్ణ {సరసహృదయవాసా - సరసుల హృదయములందు వసించెడివాడ, శ్రీకృష్ణ}; చారులక్ష్మీవిలాసా = శ్రీకృష్ణ {చారులక్ష్మీవిలాసా - చారు (అందమైన) లక్ష్మీ (లక్ష్మీకళతో) విలాసిల్లెడివాడ, శ్రీకృష్ణ}; భరితశుభచరిత్రా = శ్రీకృష్ణ {భరితశుభచరిత్రా - భరిత (నిండైన) శుభచరిత్ర కలవాడ, శ్రీకృష్ణ}; భాస్కరాబ్జారినేత్రా = శ్రీకృష్ణ {భాస్కరాబ్జారినేత్రా - భాస్కర (సూర్యుడు) అబ్జారి (పద్మములకు శత్రువైన చంద్రుడు) వంటి నేత్రా (కన్నులు కలవాడ), శ్రీకృష్ణ}; నిరుపమఘనగాత్రా = శ్రీకృష్ణ {నిరుపమఘనగాత్రా - నిరుపమ (సాటిలేని) ఘన (గొప్ప, మేఘముల వంటి) గాత్ర (శరీరము కలవాడ), శ్రీకృష్ణ}; నిర్మలజ్ఞానపాత్రా = శ్రీకృష్ణ {నిర్మలజ్ఞానపాత్రా - నిర్మల (స్వచ్ఛమైన) జ్ఞానముచే పాత్ర (తగినవాడ), శ్రీకృష్ణ}; గురుతరభవదూరా = శ్రీకృష్ణ {గురుతరభవదూరా - గురుతర (మిక్కిలిభారమైన) భవ (సంసారబాధలను) విదూర (తొలగించువాడ),శ్రీకృష్ణ}; గోపికాచిత్తచోరా = శ్రీకృష్ణ {గోపికాచిత్తచోరా - గోపికల చిత్తములను దొంగిలించినవాడ, శ్రీకృష్ణ};={గురు - గురుతరము -గురుతమము}

5.1-184-| ఇది = ఇది; సకలసుకవిజనానందకర - సకల = అఖిలమైన; సు = మంచి; కవి = కవులైన; జన = వారికి; ఆనంద = ఆనందమును; కర = కలిగించెడి; బొప్పనామాత్యపుత్ర - బొప్పనామాత్య = బొప్పనామాత్యుని; పుత్ర = పుత్రుడు; గంగనార్యప్రణీతంబైన - గంగన = గంగన యనెడి; ఆర్య = ఉత్తమునిచే; ప్రణీతంబు = సంస్కరింపబడినది; ఐన = అయినట్టి; శ్రీమహాభాగవతపురాణమునందుఁబ్రియవ్రతుని - శ్రీ = శుభకరమైన; మహా = గొప్ప; భాగవత = భాగవతము యనెడి; పురాణము = పురాణము; అందున్ = లో; ప్రియవ్రతుని = ప్రియవ్రతుని యొక్క; సుజ్ఞానదీక్షయు - సు = చక్కటి; జ్ఞాన = జ్ఞానమునందు; దీక్షయున్ = దీక్ష; బ్రహ్మదర్శనంబునునాగ్నీధ్రాదుల - బ్రహ్మ = బ్రహ్మదేవుని; దర్శనంబునున్ = దర్శనము; ఆగ్నీధ్ర = ఆగ్నీధ్రుడు; ఆదుల = మొదలగువారి; జన్మంబునునుత్తమ - జన్మంబునున్ = పుట్టుక; ఉత్తమ = ఉత్తముడు; తామస = తామసుడు; రైవతుల = రైవతుడులయొక్క; జన్మంబునుబ్రియవ్రతుండు - జన్మంబునున్ = పుట్టుక; ప్రియవ్రతుండు = ప్రియవ్రతుడు; వనంబునకుంజనుటయునాగ్నీధ్రుండప్సరసంబరిగ్రహించుటయు - వనంబున్ = అడవి; కున్ = కి; చనుటయున్ = వెళ్ళుట; ఆగ్నీధ్రుండు = ఆగ్నీధ్రుడు; అప్సరసన్ = అప్సరసను; పరిగ్రహించుటయున్ = స్వీకరించుట; వర్షాధిపతుల - వర్ష = వర్షముల యొక్క; అధిపతుల = అధిపతులు; జన్మంబునునాగ్నీధ్రుండు - జన్మంబునున్ = పుట్టుక; ఆగ్నీధ్రుండు = ఆగ్నీధ్రుడు; వనంబునకుంజనుటయు - వనంబున్ = అడవి; కున్ = కి; చనుటయున్ = వెళ్ళుట; నాభిప్రముఖులరాజ్యంబును - నాభి = నాభి; ప్రముఖుల = మొదలగువారి; రాజ్యంబునున్ = రాజ్యపాలనలు; నాభియజ్ఞంబును - నాభి = నాభి యొక్క; యజ్ఞంబును = యజ్ఞము; ఋషభుని = ఋషభుని యొక్క; జన్మంబును - జన్మంబునున్ = పుట్టుక; ఋషభుని = ఋషభుని యొక్క; రాజ్యభిషేకంబును - రాజ్య = రాజ్యమునకు; అభిషేకంబునున్ = పట్టాభిషేకము; భరతునిజన్మంబును - భరతుని = భరతుని యొక్క; జన్మంబునున్ = పుట్టుక; ఋషభుండుదపంబునకుఁజనుచు - ఋషభుండు = ఋషభుడు; తపంబున్ = తపస్సున; కున్ = కు; చనుచున్ =

వెళ్ళుచూ; **సుతులకునతులజ్ఞానంబుపదేశించుటయు** - సుతుల్ = పుత్రుల; కున్ = కు; జ్ఞానంబున్ = జ్ఞానమును; ఉపదేశించుటయున్ = ఉపదేశించుట; **భరతునిపట్టాభిషేకంబును** - భరతుని = భరతుని యొక్క; పట్టాభిషేకంబునున్ = పట్టాభిషేకము; భరతుండు = భరతుడు; **వనంబునకుఁజనుటయు** - వనంబున్ = అడవి; కున్ = కి; చనుటయున్ = వెళ్ళుట; భరతుండు = భరతుడు; **హరిణపోతంబునందలి** - హరిణ = లేడి; పోతంబున్ = పిల్ల; అందలి = ఎడలి; **ప్రీతింజేసి** - ప్రీతిన్ = ఆపేక్ష; చేసి = వలన; **హరిణగర్భంబున** - హరిణ = లేడి; గర్భంబునన్ = కడుపున; **జనించుటయు** - జనించుటయున్ = పుట్టుట; మరల = మరల; **విప్రసుతుండై** - విప్ర = బ్రాహ్మణ; సూతుండు = పుత్రుడు; ఐ = అయ్యి; **జనియించుటయు** - జనించుటయున్ = పుట్టుట; విప్రుండు = బ్రాహ్మణుడు; **చండికాగృహంబున** - చండికా = కాళికాదేవి; గృహంబునన్ = ఆలయములో; **బ్రదికి** - బ్రతికి = ప్రాణములతో; **వచ్చుటయు** - వచ్చుటయున్ = తిరిగివచ్చుట; **సింధుపతి** - సింధు = సింధుదేశపు; పతి = రాజు; **విప్రసంవాదంబునునను** - విప్ర = బ్రాహ్మణుల; సంవాదంబునున్ = సంభాషణము; అను = అనెడి; **కథలుగల** - కథలున్ = కథలు; కల = కలిగిన; **పంచమస్కంధంబునందుఁబ్రథమాశ్వాసము** - పంచమ = ఐదవ; స్కంధంబున్ = స్కంధము; అందున్ = లో; ప్రథమ = మొదటి; ఆశ్వాసము = భాగము; సమాప్తము = సమాప్తము;

# పోతన తెలుగు భాగవతము

# పంచమ స్కంధము – ద్వితీయాశ్వాసము

# టీక - టిప్పణులు

5.2-1-॥ శ్రీకాంతాహృదయప్రియ = శ్రీకృష్ణా {శ్రీకాంతాహృదయప్రియ - శ్రీకాంత (లక్ష్మీదేవి) యొక్క హృదయమునకు ప్రియ (ప్రియమైనవాడు), విష్ణువు}; లోకాలోకప్రచార = శ్రీకృష్ణా {లోకాలోకప్రచార - లోక (లోకములందును) అలోక (లోకములులేనప్పుడును) ప్ర (చక్కగా) చార (వర్తించెడివాడు), లోకాలోకపర్వతములందును ప్రచారముగలవాడు, విష్ణువు}; లోకేశ్వర = శ్రీకృష్ణా {లోకేశ్వరుడు - లోకములన్నిటికిని ఈశ్వరుడు, విష్ణువు}; సుశ్లోక = శ్రీకృష్ణా {సుశ్లోక - సు (మంచివారి)చేత శ్లోక (స్తుతింపబడువాడు), విష్ణువు}; భవభయనివారక = శ్రీకృష్ణా {భవభయనివారకుడు - భవ (సంసారము) వలని భయ (భయమును) నివారకుడు (పోగొట్టువాడు), విష్ణువు}; గోకులమందార = శ్రీకృష్ణా {గోకులమందార - గోకులమునకు మందార (కల్పవృక్షము వంటివాడు), కృష్ణుడు}; నందగోపకుమారా = శ్రీకృష్ణా {నందగోపకుమారుడు - నందగోపుని యొక్క కుమారుడు, కృష్ణుడు};

5.2-2-॥ సకలపురాణార్థజ్ఞానవిఖ్యాతుండగు - సకల = సమస్తమైన; పురాణ = పురాణముల; అర్థ = ప్రయోజనములు; జ్ఞాన = విజ్ఞానములుకలిగుండుటలో; విఖ్యాంతుడు = ప్రసిద్ధుడు; అగు = అయినట్టి; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

5.2-3-॥ మునులారా = మునులూ; బాదరాయణి = శుకుడు {బాదరాయణి - బాదరాయణుని పుత్రుడు, శుకుడు}; యనఘాత్మకుఁడైన - అనఘాత్ముడు = పుణ్యాత్ముడు {అనఘాత్ముడు - అనఘ (పాపములేని) ఆత్ముడు (ఆత్మగలవాడు), పుణ్యాత్ముడు}; ఐన = అయినట్టి; యుత్తరాత్మజునకు - ఉత్తరాత్మజున్ = పరీక్షితున {ఉత్తరాత్మజుడు - ఉత్తర యొక్క ఆత్మజుడు, పరీక్షిత్తు}; కున్ = కు; సద్వినయోక్తి - సత్ = మంచి; వినయ = వినయముతో; ఉక్తి = కలిగి; భరతుచరితము - భరతు = భరతుని యొక్క; చరితము = కథను; వినిపించుచు = చెప్పుతూ; మఱియునిట్లు - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; వినిపించెఁదగన్ - వినిపించెన్ = చెప్పెను; తగన్ = చక్కగా;

5.2-4-॥ పార్థివేంద్ర = మహారాజ {పార్థివేంద్రుడు - పృథ్వికి ఇంద్రునివంటివాడు, రాజు}; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; భరతాత్మజుండైన - భరత = భరతుని యొక్క; ఆత్మజుండు = పుత్రుడు; ఐన = అయినట్టి; సుమతి = సుమతి; ధర్మవర్తనమునఁదిరుగనది - ధర్మ = ధర్మబద్ధమైన; వర్తనమున = మార్గమున; తిరుగునది = ప్రవర్తించుటను; యొఱింగి -

ఎఱింగి = తెలిసి; దుష్టులైన - దుష్టులు = చెడ్డవారు; ఐన = అయినట్టి; పాషాండులు - పాషండులు = వేదమార్గము నిందించువారు; తమమతంబు - తమ = తమయొక్క; మతంబు = మతధర్మములను; మిగులఁదలఁచి - మిగులన్ = అధికముగ; తలచి = భావించుతూ; పొగడి = స్తుతించి;

5.2-5-| ధరణీవల్లభ = రాజ {ధరణీవల్లభుడు - ధరణి (భూమి)కి వల్లభుడు (ప్రభువు), రాజు}; నిన్నును - నిన్నునున్ = నిన్నుకూడ; నిరతంబును - నిరతంబునున్ = ఎల్లప్పుడును; బుద్ధదేవునింగొలిచిన - బుద్ధ = బుద్ధుడు యనెడి {బుద్ధుడు - 1ఆదిబుద్ధుడు ఋషభుడు (సుగతుడు) 2రెండవ బుద్ధుడు భరతుడు (సద్గతుడు) 3మూడవ బుద్ధుడు సుమతి (రెండవ సుగతుడు)... 6ఆరవ బుద్ధుడు గౌతమ బుద్ధుడు (తథాగతుడు) 7ఏడవ బుద్ధుడు మైత్రేయ బుద్ధుడు (భవిష్యత్తులో రాబోవువాడు)}; దేవునిన్ = దేవుడిని; కొలచిన = పూజించెడి; యా - ఆ = ఆ; తెఱఁగునఁగొలిచెదమని - తెఱంగునన్ = విధముగ; కొలిచెదము = పూజించెదము; అని = అని; భాసురమతి - భాసుర = ప్రకాశమైన; మతిన్ = భావములతో; బోధించిరపుడు - బోధించిరి = తెలియజేసిరి;అపుడున్ = అప్పుడు; సుమతింబ్రీతిన్ - సుమతిన్ = సుమతికిని; ప్రీతిన్ = ఇష్టముగ;

5.2-6-| ఇట్లు = ఈ విధముగ; పాషాండబోధితుండైన - పాషాండ = పాషాండమార్గమును; బోధితుండు = ప్రేరింపబడినవాడు; ఐన = అయినట్టి; సుమతికి - సుమతి = సుమతి; కిన్ = కి; ధ్రువసేనయందు - ధ్రువసేన = ధ్రువసేన; అందున్ = వలన; దేవతాజిత్తను - దేవతాజిత్తు = దేవతాజిత్తు; అను = అనెడి; పుత్రుండు = కుమారుడు; జనించె = పుట్టెను; వానికి - వానికిన్ = వానికి; దేవద్యుమ్నుండను - దేవద్యుమ్నుండు = దేవద్యుమ్నుండు; అను = అనెడి; సత్పుత్రుండాసురియందుదయించెనమ్మహాత్మునకు - సత్ = మంచి; పుత్రుండు = కుమారుడు; ఆసురి = ఆసురి; అందున్ = వలన; ఉదయించెన్ = పుట్టెను; ఆ = ఆ; మహాత్మున్ = గొప్పవాని; కిన్ = కి; ధేనుమతియందుఁబరమేష్ఠి - ధేనుమతి = ధేనుమతి; అందున్ = వలన; పరమేష్ఠి = పరమేష్ఠి; జనియించెనతనికి - జనియించెన్ = పుట్టెను; అతని = అతని; కిన్ = కి; సువర్చల = సువర్చల; యందుఁబ్రతీహుండనువాఁడు - అందున్ = వలన; ప్రతీహుండు = ప్రతీహుండు; అనువాడు = అనెడివాడు; సుతుండయ్యె - సుతుండు = కుమారుడు; అయ్యెన్ = పుట్టెను; యప్పరమపురుషుండు - ఆ = ఆ; పరమ = గొప్ప; పురుషుండు = కుమారుడు; సకల = సమస్తమైన; జనులకు - జనుల్ = ప్రజల; కున్ = కు; బ్రహ్మోపదేశంబుజేసి - బ్రహ్మోపదేశంబున్ = బ్రహ్మజ్ఞానము ఉపదేశించుట; చేసి = వలన; తాను - తానున్ = తాను; శుద్ధాత్ముండై - శుద్ధ = పరిశుద్ధమైన; ఆత్ముండు = ఆత్మగలవాడు; ఐ = అయ్యి; హరిస్మరణజేయుచు - హరిన్ = విష్ణుమూర్తిని; స్మరణ = ధ్యానము; చేయుచున్ = చేయుచూ; యజ్ఞకరణనిపుణులగు - యజ్ఞ = యజ్ఞములను; కరణ = చెయుటయందు; నిపుణులు = మిక్కిలి నైపుణ్యముగలవారు; అగు = అయినట్టి; ప్రతిహర్త = ప్రతిహర్త; ప్రస్తోత = ప్రస్తోత; యుద్గాత - ఉద్గాత = ఉద్గాత; యను - అను = అనెడి; సత్పుత్రులంగాంచెను - సత్ = మంచి; పుత్రులన్ = కుమారులను; కాంచెను = పుట్టించెను; ఆ = ఆ; ప్రతిహర్తకు - ప్రతిహర్త = ప్రతిహర్త; కున్ = కు; నుతి = నుతి (స్తుతి); యందు - అందున్ = వలన; వ్యోమభూమనామక - వ్యోమ = వ్యోముడు; భూమ = భూముడు; నామక = పేర్లుగల; పుత్రద్వయంబుత్పన్నంబయ్యెనందు - పుత్ర = కుమారుల; ద్వయంబున్ = జంట; ఉత్పన్నంబున్ = జన్మించుట; అయ్యెన్ = అయ్యెను; అందున్ = వారిలో; భూమునకు - భూమున్ = భూముని; కున్ = కి; ఋషికుల్య = ఋషికుల్య;

యందునుద్గీథుండను - అందున్ = వలన; ఉద్గీథుండు = ఉద్గీథుడు; అను = అనెడి; సుతుండు - సుతుండున్ = కొడుకు; జనించెనతనికి - జనించెన్ = పుట్టెను; అతని = అతని; కిన్ = కి; దేవకుల్య = దేవకుల్య; యందుఁబ్రస్తోతగలిగె - అందున్ = వలన; ప్రస్తోత = ప్రస్తోత; కలిగెన్ = పుట్టెను; యా - ఆ = ఆ; ప్రస్తోతకు - ప్రస్తోత = ప్రస్తోత; కున్ = కు; వరరుత్స = వరరుత్స; యందు - అందున్ = వలన; విభుండను - విభుండు = విభుడు; అను = అనెడి; తనయుండుద్భవించెనతనికి - తనయుండు = కొడుకు; ఉద్భవించెన్ = పుట్టెను; అతని = అతని; కిన్ = కి; భారతి = భారతి; యందుఁబృథుషేణుండుదయించె - అందున్ = వలన; పృథుషేణుండ = పృథుషేణుడు; ఉదయించెన్ = జనించెను; యతనికినాకూతి - అతని = అతని; కిన్ = కి; ఆకూతి = ఆకూతి; యందు - అందున్ = వలన; నక్తుండుగలిగె - నక్తుండున్ = నక్తుడు; కలిగెన్ = పుట్టెను; యానక్తునకు - ఆ = ఆ; నక్తున్ = నక్తుని; కున్ = కి; రాజర్షిశ్రేష్ఠుండగు - రాజర్షి = రాజులలో ఋషియైనవాడు; అగు = అయినట్టి; గయుండను - గయుండు = గయుడు; అను = అనెడి; మహాకీర్తిసంపన్నుండుదయించె - మహా = గొప్ప; కీర్తి = యశస్సు అనెడి; సంపన్నుండు = సంపదగలవాడు; ఉదయించెన్ = పుట్టెను;

5.2-7-| అట్టి = అటువంటి; గయునివలననఖిలజీవులఁబ్రోవఁదలఁచి - గయునిన్ = గయుని; వలనన్ = ద్వారా; అఖిల = సమస్తమైన; జీవులన్ = ప్రాణులను; ప్రోవన్ = కాపాడవలెనని; తలచి = భావించి; సాత్త్వికప్రధానమయిన - సాత్త్విక = సాత్త్వికగుణము; ప్రధానము = ముఖ్యమైన లక్షణముగకలది; అయిన = ఐన; యట్టి - అట్టి = అటువంటి; మేనుదాల్చి - మేనున్ = దేహమును; తాల్చి = ధరించి; యాత్మతత్త్వజ్ఞానుఁడగుచునుండె - ఆత్మతత్త్వ = ఆత్మతత్త్వము యొక్క; జ్ఞానుండు = జ్ఞానముగలవాడు; అగుచున్ = అయ్యి; ఉండెన్ = ఉండెను; హరి = విష్ణుమూర్తి; నిజాంశమునను - నిజ = తన యొక్క; అంశమునను = అంశతో;

5.2-8-| ఇట్టి = ఇటువంటి; మహనీయగుణాకరుండగు - మహనీయ = గొప్పవైన; గుణ = సుగుణములకు; ఆకరుండు = గనివంటివాడు; అగు = అయినట్టి; గయుని - గయునిన్ = గయుని; గాథానువర్ణనంబు - గాథ = కథ; అనువర్ణనంబు = చక్కగావర్ణించుటలు; పురావిదులగు - పురావిదులు = పురాణవేత్తలు; అగు = అయినట్టి; మహాత్ములచేనీ - మహాత్ముల్ = గొప్పవారి; చేన్ = చేత; ఈ = ఈ; తెఱంగున - తెఱంగునన్ = విధముగ; నుతింపంబడుచున్నది - నుతింపబడుచున్నది = స్తుతింపబడుతున్నది; సావధానమనస్కుండవై - సావధాన = శ్రద్ధకలిగిన; మనస్కుండవు = మనసుగలవాడవు; ఐ = అయ్యి; యాలకింపుమని - ఆలకింపుము = వినుము; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

5.2-9-| ధర్మమార్గంబున - ధర్మమార్గంబునన్ = ధర్మబద్దమైనవిధముగ; ధారుణీజనులనుప్రేమతోఁబోషణప్రేషణోపలాలన - ధారుణీ = భూలోకపు; జనులను = ప్రజలను; ప్రేమ = ప్రేమ; తోన్ = తోటి; పోషణ = పోషించు; ప్రేషణ = నియమించు; ఉపలాలన = బుజ్జగించు;=శాసనలక్షణాదులచేతఁబోషించుచును - శాసన = పరిపాలించు; లక్షణ = లక్షణములు; ఆదుల్ = మొదలగువాని; చేతన్ = చేత; పోషించుచును = పోషించుతూ; యజ్ఞమునను = యజ్ఞములవలన; యజ్ఞపురుషునీశ్వరుఁజిత్తమున - యజ్ఞపురుషున్ = హరిని; ఈశ్వరున్ = భగవంతుని; చిత్తమునన్ = మనసులో; నిల్పి = నిలుపుకొని; సేవించి = సేవచేసుకొని; స్వాంతమందున్న - స్వాంతము = తనయందు; ఉన్న = ఉన్నట్టి; యీశ్వరునిఁగాంచి - ఈశ్వరునిన్ = భగవంతుని; కాంచి = దర్శించి; యఖిలజీవతతికినానందమొసఁగుచు - అఖిల = నిఖిలమైన; జీవ =

ప్రాణుల; తతి = సమూహమున; కిన్ = కి; ఆనందమున్ = ఆనందమును; ఒసగుచు = ఇస్తూ; నిరభిమానతమెయి - నిరభిమానతన్ = స్వాభిమానములేకుండట; మెయి = తోటి; ధరణినేలె - ధరణిన్ = భూమిని; ఏలెన్ = పాలించెను;

5.2-9.1-| సత్యమందు - సత్యమున్ = సత్యము; అందున్ = లోను; మిగులు - మిగులన్ = మిక్కిలిగ; సత్సేవ - సత్ = నిజమైన; సేవన్ = సేవ; యందును - అందునున్ = లోను; ధర్మమందు - ధర్మము = ధర్మము; అందున్ = లోను; యజ్ఞకర్మమందు - యజ్ఞకర్మము = యజ్ఞముచేయుట; అందున్ = లోను; గయుఁడు - గయుడు = గయుడు; వసుధలోనఁగంజాక్షుఁడే - వసుధ = భూలోకము; లోనన్ = లో యున్న; కంజాక్షుడే = నారాయణుడే {కంజాక్షుడు - కంజము (పద్మముల)వంటి అక్షుడు (కన్నులుగల వాడు), విష్ణువు}; కాని = కాని; మానవుండుగాఁడు - మానవుండు = మామూలు మనిషి; కాడు = కాడు; మానవేంద్ర = రాజా {మానవేంద్రుడు - మానవులకి ఇంద్రునివంటి వాడు, రాజు};

5.2-10-| అట్టి = అటువంటి; మహాపురుషగుణగణపరిపూర్ణుండగు - మహా = గొప్ప; పురుష = పురుషులయొక్క; గుణ = సుగుణముల; గణ = సమూహమున; పరిపూర్ణుండు = పూర్తిగాగలవాడు; అగు = అయిన; గయునికి - గయుని = గయుని; కిన్ = కి; దక్షకన్యకలగు - దక్ష = దక్షుని యొక్క; కన్యకలు = పుత్రికలు; అగు = అయిన; శ్రద్ధామైత్రీదయాదులుదమయంతన - శ్రద్ధా = శ్రద్ధ; మైత్రి = మైత్రి; దయ = దయ; ఆదులున్ = మొదలగువారు; తమయంతనన్ = తమంతతామె; వచ్చి = వచ్చి; కోరికలొసంగనతని - కోరికలున్ = వరములను; ఒసంగన్ = ఇవ్వగా; అతని = అతని; ప్రజలకు - ప్రజల్ = ప్రజల; కున్ = కు; వసుంధర = భూదేవి {వసుంధర - వసు (సంపదలను) ధర (ధరించెడిది), భూమి}; కామధేనువై - కామధేనువు = కామధేనువు; ఐ = అయ్యి; పిదుక - పిదుకన్ = పితుకుతుండగ; వేదంబులు - వేదంబులున్ = వేదములు; సకలకామంబులనిచ్చుచుండ - సకల = సమస్తమైన; కామంబులన్ = వాంఛితములను; ఇచ్చుచుండన్ = కలుగజేయుచుండగ; సంగరంబున - సంగరంబునన్ = యుద్ధములలో; భంగంబునొందిన - భంగంబున్ = ఓటమిని; ఒందిన = పొందినట్టి; రాజులప్పనంబులొసంగ - రాజులు = రాజులు; అప్పనంబులు = కప్పములు; ఒసంగన్ = ఇచ్చుచుండగ; విప్రులు - విప్రులున్ = బ్రాహ్మణులును; ధర్మంబాఱవ - ధర్మంబున్ = పుణ్యములో; ఆరవ = ఆరవ (1/6); పాలు = వంతు; పంచియిడ = పంచివ్వగ; నిరంతర = ఎడతెగని; సోమపానంబును - సోమపానంబునున్ = సోమపానము {సోమపానము - సోమరసము తాగుట, సామవేదమునందలి స్తోత్రము స్తోమము స్తోభము నుమ్నము శస్త్రము ముదలగువాని గానము ఆశ్వాదించుట}; శ్రద్ధాభక్తియోగంబుఁగలిగి - శ్రద్ధా = శ్రద్ధ; భక్తి = భక్తి; యోగంబులు = యోగములు; కలిగి = కలిగుండి; యొనర్చు - ఒనర్చు = ఆచరించెడి; యజ్ఞంబులనింద్రాది - యజ్ఞంబులన్ = యజ్ఞములతో; ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మొదలగు; దేవతలుదృప్తులై - దేవతలున్ = దేవతలు; తృప్తులు = సంతృప్తిచెందినవారు; ఐ = అయ్యి; యజ్ఞఫలంబులనొసంగ - యజ్ఞ = యజ్ఞములయొక్క; ఫలంబున్ = ఫలితములను; ఒసంగన్ = ఇస్తుండగ; బ్రహ్మాది - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలు; తృణగుల్మలతాంతంబుగా - తృణ = గడ్డిపరక; గుల్మ = పొదలు; లత = లతలు; అంతంబుగాన్ = వరకు; సకలలోకంబులవారినిందృప్తింబొందించుచు - సకల = నిఖిలమైన; లోకంబుల = లోకములలోని; వారినిన్ = వారినందరను; తృప్తిన్ = సంతృప్తులను; పొందించుచున్ = కలిగించుచూ; శ్రీహరిందృప్తిఁబొందఁజేయుచు - శ్రీహరిన్ = నారాయణుని; తృప్తిన్ = సంతృప్తిని; పొందజేయుచున్ = కలిగించుచూ; గయుండు = గయుడు; పెక్కుకాలంబు -

పెక్కు = ఎక్కువ; కాలంబున్ = కాలము; రాజ్యంబుజేసెనట్టి - రాజ్యంబున్ = రాజ్యమును; చేసెన్ = చేసెను; అట్టి = అటువంటి; గయునికి - గయుని = గయుని; కిన్ = కి; జయంతి = జయంతి; యందుఁజిత్రరథ - అందున్ = ద్వారా; చిత్రరథ = చిత్రరథుడు; స్వాత్యవరోధనులను - స్వాతి = స్వాతి; అవరోధనులు = అవరోధనుడు; అను = అనెడి; ముప్వురుగొడుకలు - ముప్వురు = ముగ్గురు; కొడుకులు = పుత్రులు; పుట్టిరి = జన్మించిరి; యా - ఆ = ఆ; చిత్రరథునికినూర్ణ - చిత్రరథుని = చిత్రరథుని; కిన్ = కి; ఊర్ణ = ఊర్ణ {ఊర్ణ - అల్లిక, సాలెగూడు, కనుబొమల ముడియందలి సుడి}; యందు - అందు = వలన; సామ్రాట్టును = సామ్రాట్టు; వానికినుత్కళ - వాని = వాని; కిన్ = కి; ఉత్కళ = ఉత్కళ {ఉత్కళ - నిర్వహకురాలు, ధురీణురాలు}; యందు - అందున్ = వలన; మరీచియునామేటికి - మరీచియున్ = మరీచి {మరీచి - వాయువు}; ఆ = ఆ; మేటి = గొప్పవాని; కిన్ = కి; బిందుమతియందు - బిందుమతి = బిందుమతి; అందున్ = వలన; బిందుమంతుండునునా - బిందుమంతుడునున్ = బిందుమంతుడు; ఆ = ఆ; బిందుమంతునకు - బిందుమంతున్ = బిందుమంతుని; కున్ = కి; సరఘు = సరఘు; యందు - అందున్ = వలన; మధువును = మధువు; మధువునకు - మధువున్ = మధువున; కున్ = కు; సుమనస = సుమనస; యనుదాని - అను = అనెడి; దాని = ఆమె; యందు - అందున్ = ద్వారా; వీరవ్రతుండును = వీరవ్రతుడు; నావీరవ్రతునకు - ఆ = ఆ; వీరవ్రతున్ = వీరవ్రతుని; కున్ = కి; భోజ = భోజ; యందు - అందున్ = వలన; మన్యుప్రమన్యువులనునిరువురునునందు - మన్యు = మన్యువు; ప్రమన్యువుల్ = ప్రమన్యువు; అను = అనెడి; ఇరువురును = ఇద్దరు (2); అందు = వారిలో; మన్యువునకు - మన్యువున్ = మన్యువున; కున్ = కు; సత్య = సత్య; యందు - అందున్ = అందు; భువనుండునునతనికి - భువనుండును = భువనుడు; అతని = అతని; కిన్ = కి; దోష = దోష; యందుఁద్వష్టయునా - అందున్ = వలన; త్వష్టయున్ = త్వష్ట; ఆ = ఆ; త్వష్టకు - త్వష్ట = త్వష్ట; కున్ = కు; విరోచన = విరోచన; యందు - అందున్ = వలన; విరజుండనువాఁడును - విరజుండు = విరజుడు; అనవాడునున్ = అనెడివాడు; జనియించిరి = పుట్టిరి; అంత = అంతట;

5.2-11-| ఆ = ఆ; విరజునకుదయించిరి - విరజున్ = విరజున; కున్ = కు; ఉదయించిరి = పుట్టిరి; భూవినుత = భూలోకమంతను స్తుతింపబడువాడ; విషూచి = విషూచి; యందుఁబుత్రశతంబున్ - అందున్ = వలన; పుత్ర = కుమారులు; శతంబునున్ = వందమంది; ఆవలనొక - ఆవల = తరువాత; ఒక = ఒక; కన్యకయునునావేళ - కన్యకయును = పుత్రిక; ఆవేళ = ఆకాలములో; సమస్తజనులు - సమస్త = సమస్తమైన; జనులు = ప్రజలు; హర్షంబందన్ - హర్షంబున్ = సంతోషమును; అందన్ = పొందగా;

5.2-12-| ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; ప్రియవ్రతువంశంబునకుందుదయై - ప్రియవ్రతున్ = ప్రియవ్రతుని; వంశంబున్ = వంశమున; కున్ = కు; తుద = చివరివాడు; ఐ = అయ్యి; విరజుఁడు - విరజుడు = విరజుడు; భూపతివంశంబునుదానలంకరించెను - భూపతి = రాజు; వంశంబునున్ = వంశమును; తాన్ = తనే; అలంకరించెను = అధిష్టించెను;=వినుమింద్రావరజుఁడయిన - వినుము = వినుము; ఇంద్రావరజుడు = హరి {ఇంద్రావరజుడు - ఇంద్రుని యొక్క తమ్ముడు, విష్ణువు}; అయిన = అయినట్టి; విష్ణునిమాడ్కిన్ - విష్ణుని = హరి; మాడ్కిన్ = వలె;

5.2-13-| అని = అని; పలికిన = చెప్పిన; శుకయోగింగనుఁగొని - శుక = శుకుడు యనెడి; యోగిన్ = యోగిని; కనుగొని = చూసి; యభిమన్యుసుతుఁడుగడు - అభిమన్యుసుతుడు = పరీక్షితు {అభిమన్యుసుతుడు - అభిమన్యుని పుత్రుడు, పరీక్షిత్తు}; కడు = మిక్కిలి; మోదముతో - మోదము = సంతోషము; తోన్ = తోటి; వనజదళాక్షుని = హరి; మహిమలు - మహిమలున్ = మహత్యములు; విని = విని; సంతసమంది - సంతసమున్ = సంతోషమును; అంది = పొంది; యనియె - అనియె = పలికెను; వేడుక - వేడుకన్ = వేడుకగా; మఱియున్ = ఇంకను;

5.2-14-| మునీంద్రా - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్టుడా; సూర్యరశ్మి = సూర్యకాంతి; యెందాఁకంబ్రవర్తిల్లు - ఎందాక = ఎప్పటిదాక; ప్రవర్తిల్లు = ఉండునో; నక్షత్రయుక్తంబైన - నక్షత్ర = నక్షత్రములతో; యుక్తంబున్ = కూడినది; ఐన = అయినట్టి; చంద్రకిరణంబులెంతమేరఁదిరుగునంత - చంద్రకిరణంబుల్ = చంద్రుని యొక్క కాంతి; ఎంత = ఎంత; మేర = వరకు; తిరుగున్ = వర్తించుచుండునో; అంతన్ = అంత; దూరంబు = వరకు; ప్రియవ్రతునిరథనేమి - ప్రియవ్రతుని = ప్రియవ్రతుని; రథనేమి = రథ చక్రముల పట్టీల వలన; ఘట్టనలచేత - ఘట్టనల = నలిగిపోయి; సప్తద్వీపంబులును - సప్త = ఏడు (7); ద్వీపంబులును = దీవులు; సప్తసముద్రంబులునయ్యెనని - సప్త = ఏడు (7); సముద్రంబులును = సముద్రములును; అయ్యెను = కలిగినది అయ్యెను; అని = అని; పలికితివి = చెప్పితివి; ఆ = ఆ; ద్వీపసముద్రంబుల - ద్వీప = ద్వీపంబులు, ఖండములు; సముద్రంబులన్ = మహాసముద్రముల; పరిమాణంబులు - పరిమాణంబున్ = పరిమాణము; సవిస్తరంబుగానెఱింగింపుము - సవిస్తరంబుగా = విపులంబుగా; ఎఱింగింపుము = తెలుపుము; గుణమయంబును - గుణ = సుగుణములతో; మయంబునున్ = నిండినదియును; స్థూలరూపంబునునయిన - స్థూల = స్థూలమైన; రూపంబునున్ = స్వరూపమును; అయిన = అయినట్టి; శ్రీహరిశరీరంబగునీ - శ్రీహరి = నారాయణుని; శరీరంబున్ = దేహము; అగు = అయినట్టి; ఈ = ఈ; లోకంబునందు - లోకంబున్ = లోకము; అందున్ = లో; నిలిపిన = ధరించిన; చిత్తంబగుణంబును - చిత్తంబున్ = మనస్సు; అగుణంబునున్ = నిర్గుణము; సూక్ష్మంబునునాత్మజ్యోతియు - సూక్ష్మంబునున్ = సూక్ష్మమైనది; ఆత్మజ్యోతియున్ = ఆత్మజ్యోతి; బ్రహ్మంబునునయిన - బ్రహ్మంబునున్ = పరబ్రహ్మము; అయిన = అయినట్టి; వాసుదేవుని = నారాయణుని; యందు - అందున్ = ఎడల; నిల్చుంగావున - నిల్చున్ = స్థిర పడును; కావునన్ = అందుచేత; ద్వీపవర్షాది - ద్వీప = ద్వీపములు, ఖండములు; వర్షములు = వర్షములు, దేశములు; ఆది = మొదలగువాని; విస్తారంబు - విస్తారంబున్ = విస్తృతులు, కొలతలు; వినిపింపుము = తెలియజేయుము; యనిన - అనినన్ = అనగా; శుకయోగీంద్రుడిట్లనియె - శుక = శుకుడు యనెడి; యోగిన్ = యోగులలో; ఇంద్రుడు = ఇంద్రుని వంటివాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

5.2-15-| ధరణీవల్లభ = రాజా; విను = వినుము; శ్రీహరిమాయాగుణవిభూతులగు - శ్రీహరి = నారాయణుని; మాయా = మాయ యొక్క; గుణ = గుణములు; విభూతులున్ = వైభవములు; అగు = అయిన; జలనిధులుంబరఁగిన - జలనిధులున్ = సముద్రములు {జలనిధి - జలమునకు నిధి (గని) వంటిది, సముద్రము}; పరగిన = ప్రసిద్ధమగు; దీవులు - దీవులున్ = ద్వీపములు, ఖండములు; వర్షములరయంగఁగొలఁదిపెట్టనలవియె - వర్షములు = వర్షములను,దేశములను; అరయంగ = తెలిసికొనుటకు; కొలదిపెట్టన్ = లెక్కించుట; అలవియె = సాధ్యమా ఏమి; జగతిన్ = విశ్వములో;

5.2-16-| తెలసినంత - తెలిసినంత = నాకు తెలిసన యంతవరకు; నేనుదెలిపెద - నేనున్ = నేను; తెలిపెదన్ = చెప్పెదను; సంక్షేపముననుజిత్తగించి - సంక్షేపముననున్ = క్లుప్తముగా; చిత్తగించి = మనసుపెట్టి; వినుముదెలియననుచుఁజెప్పఁదొడఁగెనభిమన్యుసుతునకునింపుగాను - వినుము = వినుము; తెలియన్ = అర్థమగునట్లు; అనుచున్ = అంటూ; చెప్పదొడగెన్ = చెప్పసాగెను; అభిమన్యుసుతున్ = పరీక్షితున; కున్ = కు; ఇంపుగాను = చక్కగాను;=శుకమునీంద్రుఁడిట్లు - శుక = శుకుడు యనెడి; ముని = మునులలో; ఇంద్రుడు = ఇంద్రుని వంటివాడు; ఇట్లు = ఈ విధముగను;

5.2-17-| నరేంద్ర = రాజా; జంబుద్వీపంబు - జంబుద్వీపంబున్ = జంబూద్వీపము; భూపద్మంబునకు - భూ = భూమి యనెడి; పద్మంబున్ = పద్మమున; కున్ = కు; మధ్యప్రదేశంబున - మధ్య = నడిమిది యైన; ప్రదేశంబునన్ = స్థలము యందు; లక్ష = లక్ష (1,00,000); యోజనంబుల = యోజనముల; వెడల్పునంతియ - వెడల్పు = వెడల్పు; అంతియ = అంతే; నిడుపునుంగలిగి - నిడుపునున్ = పొడుగు; కలిగి = ఉండి; కమలపత్రంబునుంబోలె - కమల = తామర; పత్రంబునున్ = ఆకు; పోలెన్ = వలె; వర్తులాకారంబు - వర్తుల = గుండ్రని; ఆకారంబున్ = ఆకారము; నవసహస్ర = తొమ్మిదివేల (9,000); యోజనపరిమితాయామంబుగల - యోజన = యోజనముల; పరిమిత = వరకు గల; ఆయంబున్ = వైశాల్యమును; కల = కలిగిన; నవవర్షంబులనష్టమర్యాదా - నవ = తొమ్మిది (9); వర్షంబులన్ = వర్షములను; అష్ట = ఎనిమిది; మర్యాదా = సరిహద్దులవలె; గిరులునుంగలిగి - గిరులునున్ = పర్వతములు; కలిగి = ఉండి; విభక్తంబయి - విభక్తంబు = విభజింపబడినది; అయి = అయ్యి; యుండునందు - ఉండున్ = ఉండును; అందున్ = దానిలో; మధ్యవర్షంబిలావృతవర్షంబగునందు - మధ్య = నడిమినిగల; వర్షంబున్ = వర్షము; ఇలావృంబున్ = ఇలావృతవర్షము {ఇలావృతము - ఇల (భూమి)చేత ఆవృతము (చుట్టబడినది), సముద్రము పిసరిహద్దున లేనిది}; అగున్ = అయియున్నది; అందున్ = దానిలో; మధ్యప్రదేశంబున - మధ్య = నడిమి; ప్రదేశంబునన్ = స్థలము యందు; సువర్ణమయంబయి - సువర్ణ = బంగారముతో; మయంబున్ = నిండియున్నది; ఆయి = అయ్యి;

5.2-18-| భూపద్మమునకు - భూ = భూమి యనెడి; పద్మంబున్ = పద్మమున; కున్ = కు; మేరువు - మేరువున్ = మేరుపర్వతము, ఇరుసువలె; దీపించుచుఁగర్ణికాకృతినిబెంపగుచుంబ్రాపై - దీపించుచున్ = ప్రకాశించుతూ; కర్ణిక = బొడ్డు; ఆకృతిన్ = రూపమున; పెంపగుచున్ = అతిశయించుతూ; ప్రాపు = ఆధారము; ఐ = అగుచు; కులగిరిరాజుగఁజూపట్టును - కులగిరి = కుల పర్వతములకు {కులపర్వతములు - ప్రధానపర్వతములు ఇవి (7) - మహేంద్రోమలయస్సహ్యశ్శుక్తిమాన్ గంధమాదనః. వింధ్యశ్చపారియాత్రాశ్చసప్తై తే కులపర్వతాః}; రాజుగన్ = రాజువలె; చూపట్టును = కనబడును; సురగణాళి - సురగ = దేవతల; అళి = సమూహము; చోద్యంబందన్ - చోద్యంబున్ = ఆశ్చర్యమును; అందన్ = పోవునట్లు;

5.2-19-| మఱియుననా - మఱియును = ఇంకను; మేరుగిరి = మేరుపర్వతము; లక్ష = లక్ష (1,00,000); యోజనోన్నతమగుచుండి - యోజన = యోజనముల; ఉన్నతము = పెద్దది; అగుచుండి = అయ్యి; యా - ఆ = ఆ; నడిమి = మధ్య; దళము = భాగము; విదితమై - విదితము = విస్తృతి, తెలియబడునది; ఐ = అయితే; పదియాఱువేల = పదహారువేల (16,000); యోజనములునంతియపాఁతునై - యోజనములున్ = యోజనములు; అంతియ = అంతే;

పాతును = పాదముకలది; ఐ = అయ్యి; యతిశయిల్లునామీఁద - అతిశయిల్లున్ = అతిశయించును; ఆమీదన్ = ఆపైన; విస్తారమరయ - విస్తారము = వైశాల్యము; ముప్పదిరెండువేల = ముప్పైరెండువేల (32,000); యోజనముల - యోజనములన్ = యోజనములతో; వెలసి = విలసిల్లుతూ; యుండునా - ఉండున్ = ఉండును; ఆ = ఆ; గిరికుత్తరంబందు - గిరి = కొండ; కిన్ = కి; ఉత్తరంబున్ = ఉత్తరదిక్కు; అందున్ = వైపు; నీలశ్వేతశృంగపర్వతములు - నీల = నల్లని; శ్వేత = తెల్లని; శృంగ = శిఖరములు కలిగిన; పర్వతములున్ = పర్వతములు; నింగిముట్టి = ఆకాశమునంటుతూ;

5.2-19.1-| యుండు - ఉండున్ = ఉండును; రెండువేల = రెండువేల (2,000); యోజనంబుల = యోజనముల; దాఁకఁబఱపుగలిగి - దాక = వరకు; పఱపున్ = విస్తీర్ణము; కలిగి = ఉండి; పూర్వపశ్చిమాయతంబు - పూర్వ = తూర్పు; పశ్చిమ = పడమరలకు; ఆయతంబున్ = పొడవు; దక్షిణోత్తరంబును - దక్షిణ = దక్షిణము; ఉత్తరంబునున్ = ఉత్తరములకు; విస్తారమగుచు - విస్తారమున్ = వెడల్పును; అగుచున్ = కలిగినదగుచు; మిగుల - మిగులన్ = మిక్కిలి; రమ్యమై - రమ్యము = అందముకలది; ఐ = అయ్యి; నరేంద్ర = రాజా;

5.2-20-| ఇట్లు = ఈ విధముగను; పూర్వపశ్చిమంబులు - పూర్వ = తూర్పు; పశ్చిమంబులు = పడమరలను; లవణసాగరాంతంబులై - లవణసాగర = ఉప్పుసముద్రము; అంతంబులు = వరకుగలవి; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; సీమాపర్వతంబుల - సీమా = సరిహద్దులలోని; పర్వతంబులన్ = పర్వతములు; యందు - అందున్ = అందలి; నీలశ్వేతశృంగవత్పర్వతంబులు - నీల = నల్లని; శ్వేత = తెల్లని; శృంగవత్ = శిఖరములు కలిగిన; పర్వతంబులు = పర్వతములు; నిడివిని = పొడవులో; యథాక్రమంబుగా = వరుసగా; దశమాంశన్యూనప్రమాణ - దశమాంశ = పదవవంతు (1/10వంతు); న్యూన = తక్కువ; ప్రమాణ = కొలతలుకలిగిన; యోజనంబులుగలవిగానుండు - యోజనంబులున్ = యోజనముల; కలవిగాన్ = కలిగినవిగా; ఉండున్ = ఉండును; వీని = వీటియొక్క; మధ్యప్రదేశంబున - మధ్య = నడిమి; ప్రదేంబునన్ = ప్రదేశములో; రమ్యక = రమ్యకవర్షము; హిరణ్మయ = హిరణ్మయవర్షము; కురువర్షంబులను - కురు = కురు; వర్షంబులున్ = వర్షములు; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లు; కల = కలిగిన; వర్షంబులుండు - వర్షంబులున్ = వర్షములు, దేశములు; ఉండున్ = ఉండును; వాని = వాటి; విస్తారంబులు = వైశాల్యములు; నవసహస్ర = తొమ్మిదివేల (9,000); యోజనంబులుగలిగి - యోజనంబులున్ = యోజనములు; కలిగి = ఉండి; లవణసముద్రాంతంబులై - లవణసముద్ర = లవణసముద్రములు; అంతంబులు = వరకుగలవి; ఐ = అయ్యి; క్రమంబున - క్రమంబునన్ = వరుసగా; నీలాదిపర్వత - నీల = నీలికొండలు; ఆది = మొదలైన; పర్వత = పర్వతముల; దీర్ఘపరిమాణంబులనుండు - దీర్ఘ = పొడవైన; పరిమాణంబుల = కొలతలుకలిగి; ఉండున్ = ఉండును; ఇలావృతవర్షంబునకు - ఇలావృత = ఇలావృతమనెడి; వర్షంబున్ = వర్షమున; కున్ = కు; దక్షిణంబున - దక్షిణంబునన్ = దక్షిణమువైపున; నిషధ - నిషధ = నిషధము; హేమకూట - హేమకూట = హేమకూటము; హిమవత్పర్వతంబులను - హిమవత్ = హిమవంతములు యనెడి; పర్వతంబులు = పర్వతములు; అను = అనెడి; సీమాపర్వతంబులునుబూర్వపశ్చిమంబులు - సీమా = సరిహద్దు; పర్వతంబులును = పర్వతములు; పూర్వ = తూర్పు; పశ్చిమంబులు = పడమరలు; నిడుపును - నిడుపునున్ = పొడవులు; దక్షిణోత్తరంబులు - దక్షిణ = దక్షిణము;

ఉత్తరుంవున్ = ఉత్తరములతో; విశాలంబుననగుచునా - విశాలంబున్ = వైశాల్యములు గలవి; అగుచున్ = అగుచూ; ఆ = ఆ; నీలాది - నీల = నీలికొండలు; ఆది = మొదలగు; పర్వతంబులతీరుననుండు - పర్వతంబుల = పర్వతముల; తీరునన్ = వలె; ఉండున్ = ఉండును; ఆ = ఆ; గిరుల = కొండల; మధ్య = మధ్య; ప్రదేశంబున - ప్రదేశంబునన్ = ప్రదేశములో; హరివర్ష = హరివర్షము; కింపురుషవర్ష = కింపురుషవర్షము; భారతవర్షంబులను - భారతవర్షంబులు = భారతవర్షము; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లు; కల = కలిగిన; వర్షంబులుండు - వర్షంబులున్ = దేశములు; ఉండున్ = ఉండును; ఆ = ఆ; యిలావృతవర్షంబునకుఁబశ్చిమంబున - ఇలావృతవర్షంబున్ = ఇలావృతవర్షమున; కున్ = కు; పశ్చిమంబున = పడమరవైపు; మాల్యావత్పర్వతంబునుబూర్వభాగంబున - మాల్యవత్ = మాల్యవంతము యనెడి; పర్వతంబును = పర్వతమును; పూర్వ = తూర్పు; భాగంబునన్ = దిక్కున; గంధమాధనంబును = గంధమాధనపర్వతమును; సీమాపర్వతంబులు - సీమా = సరిహద్దు; పర్వతంబులు = పర్వతములు; పూర్వపశ్చిమంబులు - పూర్వ = తూర్పు; పశ్చిమంబులున్ = పడమరలకు; నిడుపును - నిడుపునున్ = పొడవును; దక్షిణోత్తరంబులు - దక్షిణ = దక్షిణము; ఉత్తరంబులున్ = ఉత్తరములకు; విశాలంబుననగుచు - విశాలంబున్ = వెడల్పును; అగుచు = కలిగియుండి; నీలపర్వత = నీలికొండలు; నిషధపర్వతంబులంగదిసి - నిషధ = నిషధయనెడి; పర్వతంబులన్ = పర్వతములను; కదిసి = చేరి; ద్విసహస్రయోజనంబుల - ద్విసహస్ర = రెండువేల (2,000); యోజనంబులున్ = యోజనముల; విస్తారంబై - విస్తారంబున్ = విస్తృతి కలిగినవి; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; మాల్యవత్పర్వతంబు - మాల్యవత్ = మాల్యవంతము యనెడి; పర్వతంబు = పర్వతము; పశ్చిమసముద్రాంతంబై - పశ్చిమసముద్ర = పశ్చిమసముద్రము; అంతంబు = వరకుగలది; ఐ = అయ్యి; కేతుమాలవర్షంబును = కేతుమాలవర్షము; గంధమాధనపర్వతంబునకుఁబూర్వభాగంబున - గంధమాధనపర్వతంబున్ = గంధమాధనపర్వతమున; కున్ = కు; పూర్వ = తూర్పు; భాగంబునన్ = దిక్కువైపున; సముద్రాంతంబగుచు - సముద్ర = సముద్రము; అంతంబు = వరకుకలది; అగుచున్ = అగుచూ; భద్రాశ్వవర్షంబును = భద్రాశ్వవర్షము; మేరువునకుందూర్పున - మేరువున్ = మేరునగమున; కున్ = కు; తూర్పునన్ = తూర్పువైపున; మందరపర్వతంబును = మందరపర్వతమును; దక్షిణంబున - దక్షిణంబునన్ = దక్షిణమువైపున; మేరుమందరపర్వతంబులునుబడమటి - మేరు = మేరు మరియు; మందర = మందర; పర్వతంబులును = పర్వతములును; పడమటి = పశ్చిమము; పార్శంబులనుత్తరమునంగుముదపర్వతంబులునను - పార్శంబులన్ = వైపుల; ఉత్తరమునన్ = ఉత్తరపువైపు; కుముదపర్వతంబులును = కుముదపర్వతములును; అను = అనెడి; నామంబులుగలిగి - నామంబులున్ = పేర్లు; కలిగి = కలిగినట్టి; యయుత - అయుత = పదివేల (10,000); యోజనోన్నతంబులయి - యోజన = యోజనముల; ఉన్నతంబులున్ = పెద్దవి; అయి = అయ్యి; మేరునగంబను - మేరునగంబు = మేరుశిఖరము; అను = అనెడి; మధ్యోన్నత - మధ్య = నడిమినుండెడి; ఉన్నత = ఎత్తైన; మేధిస్తంభంబునకుంజతుర్ముఖంబుల - మేధిస్తంభంబున్ = నట్రాట, నెడికర్ర, ఇరుసు; కున్ = కు; చతుర్ = నాలుగు (4); ముఖంబులన్ = వైపులను; ప్రాస్వస్తంభములుంబోలెనుండు - ప్రాస్వ = పొట్టి; స్తంభంబులున్ = రాటలు; పోలెన్ = వలె; ఉండున్ = ఉండును; ఆ = ఆ; చతుస్తంభంబుల - చతుః = నాలుగు (4); స్తంభంబులన్ = స్తంభముల; యందునుబర్వతశిఖరంబులఁ - అందున్ = అందలి; పర్వత = పర్వతముల; శిఖరంబులన్ =

కొండకొనలందు; వెలుఁగొందు - వెలుగొందు = ప్రకాశించెడి; కేతువులబోలె - కేతువులన్ = జండాల; పోలెన్ = వలె; చూత = మామిడి; జంబూ = నేరేడు; కదంబ = కడిమి; న్యగ్రోధంబులను = జువ్వి; న్యగ్రోధంబులను - అను = అనెడి; వృక్షరాజంబులుగ్రమంబుననొండొంటికినేకాదశశత - వృక్షరాజంబులున్ = మహావృక్షములు {వృక్షరాజము - వృక్షములలో రాజు వంటివి, మహావృక్షములు}; క్రమంబునన్ = వరుసగా; ఒండొంటికిన్ = ఒకదానికొకటి; ఏకాదశశత = పదకొండువేల (11,000); యోజనాయతంబును - యోజన = యోజనముల; ఆయతంబును = పొడవును; శత = వంద (100); యోజన = యోజనముల; విస్తారంబునుగలిగి - విస్తారంబునున్ = విస్తీర్ణమును; కలిగి = ఉండి; యుండు - ఉండున్ = ఉండును; మఱియునా - మఱియున్ = ఇంకనూ; ఆ = ఆ; పర్వతశిఖరంబులంగ్రమంబునంబయోమధ్విక్షురసమృష్టజలంబులుగలిగి - పర్వతశిఖరంబులన్ = కొండకొనలందు; క్రమంబునన్ = చక్కగా; పయస్ = పాలు; మధు = తేనె; ఇక్షురస = చెరుకురసము; మృష్ట = రుచిగల; జలంబులున్ = నీరును; కలిగి = కలిగినట్టి; శత = నూరు (100); యోజన = యోజనముల; విస్తారంబులయిన - విస్తారంబులున్ = వైశాల్యములు; అయిన = అయిన; సరోవరంబులుదేజరిల్లునందు - సరోవరంబులున్ = సరోవరములు; తేజరిల్లున్ = విలసిల్లును; అందున్ = వానిలో; సుస్నాతులగు - సుస్నాతులు = చక్కగా స్నానముచేసినవారు; అగు = అయిన; వారలకు - వారల్ = వారి; కున్ = కి; యోగైశ్వర్యంబులు - యోగ = అపూర్వవస్తు ప్రాప్తి; ఐశ్వర్యంబులున్ = సంపదలు; స్వభావంబునంగలుగు - స్వభావంబునన్ = సహజసిద్ధముగ; కలుగున్ = కలుగును; మఱియు - మఱియున్ = ఇంకను; నందన = నందనము; చైత్రరథ = చైత్రరథము; వైభ్రాజిక = వైభ్రాజికము; సర్వతోభద్రంబులను - సర్వతోభద్రంబుల్ = సర్వతోభద్రము; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లు; కల = కలిగిన; దేవోద్యానంబులా - దేవ = దివ్యమైన; ఉద్యానంబులున్ = ఉద్యానవనములు; ఆ = ఆ; పర్వతశిఖరంబుల - పర్వతశిఖరంబులన్ = కొండకొనలందు; వెలుఁగొందుచుండునందు - వెలుగొందుచుంచున్ = ప్రకాశిస్తుండును; అందున్ = వానిలో; దేవతాగణంబులు - దేవతా = దేవతల; గణంబులున్ = సమూహములు; దేవాంగనలఁగూడి - దేవాంగనలన్ = దేవతాస్త్రీలను; కూడి = కలిసి; గంధర్వుల = గంధర్వులయొక్క; గీతనృత్యంబులుగనుగొనుచు - గీత = గీతములు, పాటలు; నృత్యంబులున్ = నృత్యములు; కనుగొనుచు = తిలకించుతూ; విహరింతురు = విహరిస్తుంటారు; అంత = అంతట;

5.2-21-| మందరపర్వతంబుతుది - మందర = మందర యనెడి; పర్వతంబున్ = పర్వతము యొక్క; తుదిన్ = కొన, శిఖరమునందు; మామిడిపండ్లమృతోపమానమై - మామిడి = మామిడి; పండ్లు = పండ్లయొక్క; అమృత = అమృతముతో; ఉపమానము = సమానమైనది; ఐ = అయ్యి; మందరశైలశృంగసుసమానములై - మందరశైల = మందరపర్వతము యొక్క; శృంగ = శిఖరమునకు; సు = చక్కగా; సమానములు = సమానము; ఐ = అయిన; గిరిమీఁదనట్టి - గిరి = కొండ, పర్వతము; మీదన్ = పైన; అట్టి = అటువంటి; మాకందఫలామృతంబుగలఁగంబడి - మాకంద = మామిడి; ఫల = పండ్లయొక్క; అమృతంబున్ = అమృతమువంటి రసము; కలగంబడి = కలసిపోయి; జాఱి = జారుతూ; మహాప్రవాహమై - మహా = గొప్ప; ప్రవాహము = వెల్లువలు; ఐ = అయ్యి; యందరుణోదనామముననద్భుతమై - అందు = అక్కడ; అరుణోద = అరుణోదము {అరుణోదము - ఎర్రని నీరు గలది}; నామమునన్ = పేర; అద్భుతము = అద్భుతమైనది; ఐ = అయ్యి; విలసిల్లునెంతయున్ - విలసిల్లున్ = ప్రసిద్ధమగును; ఎంతయున్ = అత్యధికముగ; 5.2-22-| కడుమధురంబునన్ - కడు

= మిక్కిలి; మధురంబునన్ = తీయదనముతో; సురభిగంధముచేనరుణప్రకాశతన్ - సురభి = మనోహరమైనట్టి; గంధము = సువాసన; చేన్ = తోటి; అరుణ = ఎర్రని; ప్రకాశతన్ = ప్రకాశముతో; వడిగొని = మిక్కిలి వేగము కలిగిన; మందరాచలము - మందరాచలమున్ = మందరాచలము; వంతలచెంతల - వంతల = ఏరుల; చెంతలన్ = దగ్గరలో; జాఱి = ప్రవహించుతూ; యంతలోఁదొడితొడినా - అంతలోన్ = అంతలో; తొడితొడిన్ = ససంభ్రమముగా; ఆ = ఆ; యిలావృతముఁదోఁచుచు - ఇలావృతమున్ = ఇలావృతపర్వతమునందు; తోచుచున్ = కనబడుతూ; వింతగఁబూర్వవాహియై - వింతగన్ = అద్భుతముగా; పూర్వ = తూర్పునకు; వాహి = ప్రవహించునది; ఐ = అయ్యి; యడరుఁదరంగసంతతుల నందఱినచ్చటఁజేయు - అడరున్ = అతిశయించును; తరంగ = అలల; సంతతులన్ = వరుసలుతో; అందఱిన్ = అందరిని; అచ్చటన్ = అక్కడ; చేయున్ = చేయును; ధన్యులన్ = ధన్యులుగా;

5.2-23-| ఆనదీజలంబులాడిన - ఆ = ఆ యొక్క; నదీ = నదియందు; జలంబులాడిన = స్నానములు చేసిన; యచ్చటి - అచ్చటి = అక్కడి; యంబికానుచరుల - అంబికా = పార్వతీదేవి; అనుచరులు = చెలికత్తెలు; యంగగంధమంది - అంగ = దేహములందలి; గంధమున్ = సువాసనలను; అంది = పొంది; పవనుఁడంత - పవనుడు = వాయుదేవుడు; అంతన్ = అంతట; మనుజేశ = రాజ {మనుజేశ - మనుజులకు ఈశుడు (ప్రభువు), రాజు}; పది = పది; యోజనములుజుట్టుఁ బరిమళముల - యోజనములున్ = యోజనముల వరకు; చుట్టున్ = చుట్టుపక్కల; పరిమళములన్ = సువాసనలను; నింపు - నింపున్ = నింపును;

5.2-24-| మేరుమందరముల - మేరు = మేరుపర్వతము; మందరములన్ = మందరపర్వతముల; మీఁద - మీదన్ = పైన; జంబూఫలంబులు = నేరేడుపండ్లు; మహాగజోపములుగ - మహా = పెద్ద; గజ = ఏనుగులను; ఉపములుగన్ = సరిపోలుతూ; వ్రాలి = రాలిపడి; యవిసి - అవిసి = బద్దలై; యంతఁదద్రసామృతంబల్లన - అంతన్ = అంతట; తత్ = వాటి; రస = రసము యనెడి; అమృతంబున్ = అమృతము; అల్లన్ = మెల్లగా; యమ్మహానగంబునందుఁబొడమి - ఆ = ఆ; మహా = పెద్ద; నగంబున్ = కొండ, పర్వతము; అందున్ = అందు; పొడమి = జనించి;

5.2-25-| అనుపమమగు - అనుపమము = సాటిలేనిది; అగు = అయిన; జంబూనది = జంబూనది; యను - అను = అనెడి; పేరను = పేరుతో; వెలసి = ప్రసిద్దమై; లీలనరుగుచునంతన్ - లీలన్ = లీలగా; అరుగుచున్ = ప్రవహించును; అంతన్ = అంతట; ఘనతనిలావృతవర్షము - ఘనతన్ = గొప్పగా; ఇలావృతవర్షమున్ = ఇలావృతపర్వతమును; పనుపడఁదడుపుచును - పనుపడన్ = పూని; తడుపుచున్ = తడుపుతూ; ధరణిబ్రవహించుఁదగన్ - ధరణిన్ = నేలపైన; ప్రవహించున్ = ప్రవహించును; తగన్ = చక్కగా;

5.2-26-| ఆ = ఆ; నదినీటఁదోఁగి - నది = నదియొక్క; నీటన్ = నీటితో; దోగి = తడసి; పదనై = నానినది; పదనై - ఐ = అయ్యి; యటు - అటున్ = అలా; మృత్తనిలార్కసంగతింబూని - మృత్త = మన్ను; అనిల = వాయువు; అర్క = సూర్యరశ్మి; సంగతిన్ = కలయికచే; పూని = పూని; కడున్ = మిక్కిలి; విపాకమునఁబొందుచు - విపాకమునన్ = పరిపాకము చెందుటను; పొందుచున్ = పొందుతూ; శుద్ధసువర్ణజాతి - శుద్ధ = స్వచ్ఛమైన; సువర్ణ = బంగారము; జాతి = జాతి;

జాంబూనద = జాంబూనదము యనెడి; నామమొంది - నామమున్ = పేరును; ఒంది = పొంది; సురముఖ్యులకెల్లను - సుర = దేవతలు; ముఖ్యుల్ = మొదలగువారి; కి = కి; ఎల్లన్ = అందరకును; భూషణార్హమై - భూషణా = అలంకరించుకొనుటకు; అర్హము = తగినది; ఐ = అయ్యి; మానుగ = చక్కగా; వన్నెమించి = మిక్కిలి ప్రసిద్ధమై; కడు - కడున్ = మిక్కిలి; మంచిదియై - మంచిది = మంచిది; ఐ = అయ్యి; విలసిల్లునెంతయున్ - విలసిల్లున్ = విరాజిల్లును; ఎంతయున్ = అత్యధికముగ;

5.2-27-| మఱియు - మఱియున్ = ఇంకను; సుపార్శ్వనగాగ్రంబునందుఁబంచవ్యామ - సుపార్శ్వ = సుపార్శ్వము యనెడి; నగ = శిఖరము; అందున్ = అందు; పంచ = ఐదు; వ్యామ = బారలు; పరీణాహ = వైశాల్యమున; బంధురంబులగునైదు - బంధురంబులు = నిండుగానున్నవి; అగు = అయిన; ఐదు = అయిదు (5); మధుధారాప్రవాహంబులు - మధు = తియ్యటి నీటి; ధారా = ధారలతో; ప్రవాహంబులున్ = ప్రవాహములు; పంచముఖంబుల - పంచ = ఐదు (5); ముఖంబులన్ = పక్కలను; వెడలి = వెలువడి; సుపార్శ్వనగశృంగంబులంబడి - సుపార్శ్వ = సుపార్శ్వము యనెడి; నగశృంగంబులన్ = కొండశిఖరములందు; పడి = పడి; యిలావృతవర్షంబు - ఇలావృతవర్షంబున్ = ఇలావృతదేశము; పశ్చిమభాగంబుఁదడపుచుంబ్రవహించు - పశ్చిమ = పడమర; భాగంబున్ = భాగమును; తడపుచున్ = తడుపుతూ; ప్రవహించు = ప్రవహించెడి; ఆ = ఆ; తేనియననుభవించువారల - తేనియన్ = తేనెలను; అనుభవించు = భుజించెడి; వారల = వారి యొక్క; ముఖ = నోటి; మారుత = గాలి యొక్క; సుగంధంబు - సుగంధంబున్ = సువాసన; శత = నూరు; యోజనపర్యంతంబు - యోజన = యోజనముల వరకు; పర్యంతంబున్ = వరకు; పరిమళించు - పరిమళించున్ = పరిమళించును;

5.2-28-| కుముదపర్వతశిఖాగ్రముననుత్పన్నమై - కుముదపర్వత = కుముదపర్వతము యొక్క; శిఖా = శిఖరము; అగ్రమునన్ = కొన యందు; ఉత్పన్నము = పుట్టినది; ఐ = అయ్యి; కనుపట్టు = కనబడెడి; వటతరుస్కంధముననను నుదయించునట్టి - వట = మర్రి; తరు = చెట్టు; స్కంధముననున్ = మ్రాను; ఉదయించున్ = పుట్టెడివి; అట్టి = అటువంటి; పయోదధి - పయస్ = పాలు; ఘృత = నెయ్యి; మధు = తేనె; గుడ = బెల్లము; విశిష్టాన్నంబులుడుగకెపుడునంబర - విశిష్ట = వంటి ప్రత్యేకమైన; అన్నంబులున్ = ఆహారములు; ఉడుగకన్ = విడువక; ఎపుడున్ = ఎప్పుడును; అంబర = వస్త్రములు; శయ్యాసనాభరణాది - శయ్యా = పాన్పులు; ఆసన = ఆసనములు; ఆభరణ = భూషణములు; ఆది = మొదలగునవి; వస్తువులఁగోరికలుదీర్చుచునుగుముదపర్వతాగ్రంబునఁబడి - వస్తువులన్ = వస్తువులను; కోరికలు = కోరికలు; తీర్చుచునున్ = తీర్చుచూ; కుముదపర్వత = కుముదపర్వతము యొక్క; అగ్రంబునన్ = కొనలందు; పడి = పడి;=యిలావృతవర్షమున - ఇలావృతవర్షమున = ఇలావృతవర్షమునందలి; జనులకునెల్ల - జనుల్ = ప్రజల; కున్ = కు; ఎల్లన్ = అందరకు; భోగ్యములను = అనుభవించదగినవానిని;

5.2-28.1-| వదలకొసఁగువారివళిపలితంబులుదలఁగు - వదలకన్ = తప్పకుండగ; ఒసగున్ = ఇచ్చును; వారి = వారి యొక్క; వళి = చర్మము ముడుతలు పడుట; ఫలితంబులున్ = జుట్టు నెరయుట; తలగు = తొలగిపోవును; దుష్టగంధములునుబాయు - దుష్ట = చెడు; గంధములున్ = (నోటి) వాసనలు; పాయున్ = పోగొట్టును; మరణభయము -

మరణ = చావు; భయమున్ = భయమును; ముదిమి - ముదిమిన్ = ముసలితనము; వొరయదెన్నడును - వొరయదు = కలుగదు; ఎన్నడునున్ = ఎప్పుడును; శీతోష్ణబాధజెందకుండుడధిప - శీత = చలి; ఉష్ణ = వేడిల; బాధన్ = బాధను; చెందకన్ = పొందకుండగ; ఉండున్ = ఉండును; అధిప = రాజ;=

5.2-29-| దేవదానవులును - దేవ = దేవతలు; దానవులునున్ = రాక్షసులు; దివ్యమునీంద్ర - దివ్య = దివ్యమైన; ముని = మునులలో; ఇంద్ర = ఇంద్రునివంటివారు; గంధర్వులాదిగాఁగఁదగిలి - గంధర్వులు = గంధర్వులు; ఆదిగాగన్ = మొదలగువారు; తగిలి = పూని; యాశ్రయించి - ఆశ్రయించి = చేరి; యుందురాగిరీంద్ర - యుందురు = ఉంటారు; ఆ = ఆ; గిరి = పర్వతములలో; ఇంద్ర = ఇంద్రునివంటిదాని; మూలమునందు - మూలమున్ = మొదలు; అందున్ = అందు; హర్షమంది - హర్షమున్ = సంతోషమును; అంది = పొంది; ఘనవిహారలీల - ఘన = గొప్ప; విహార = విహారముల; లీలన్ = లీలలతో;

5.2-30-| నరేంద్రా - నరేంద్ర = రాజా {నరేంద్రుడు - నరులలో ఇంద్రునివంటివాడు, రాజు}; కురంగ = కురంగము {కురంగము - లేడి}; కురర = కురరము {కురురము - గొఱ్ఱె}; కుసుంభ = కుసుంభము {కుసుంభము - కుంకుమ పువ్వు}; వైకంకత = వైకంకతము; త్రికూట = త్రికూటము {త్రికూటము - ముడు శిఖరములుగలది}; శిశిర = శిశిరము {శిసిరము - చల్లనిది}; పతంగ = పతంగము {పతంగ - సూర్యుడు}; రుచక = రుచకము; నిషధ = నిషధము {నిషదము - కఠినమైనది}; శితివాస = శితివాసము {శితివాస - శితి (శివుని) వాసము (నివాసము)}; కపిల = కపిలము; శంఖాదులయిన - శంఖ = శంఖము; ఆదులున్ = మొదలగునవి; అయిన = అయినట్టి; పర్వతంబులు - పర్వతంబులున్ = పర్వతములు; మేరుపర్వతకర్ణికకుఁగేసరంబులయి - మేరుపర్వత = మేరుపర్వతము యనెడి; కర్ణిక = బొడ్డున; కున్ = కు; కేసరంబులు = కేసరములు; అయి = అయ్యి; పరివేష్టించి = చుట్టుకొని; యుండునా - ఉండున్ = ఉండును; ఆ = ఆ; మేరునగేంద్రంబునకుఁబూర్వభాగంబున - మేరు = మేరువు యనెడి; నగ = పర్వతములలో; ఇంద్రంబున్ = ఇంద్రునివంటిదాని; కున్ = కి; పూర్వ = తూర్పు; భాగంబునన్ = వైపు; జఠరదేవకూటంబులునుబశ్చిమంబునం బవనపారియాత్రంబులునను - జఠర = జఠరకూటము; దేవకూటంబులునున్ = దేవకూటము; పశ్చిమంబునన్ = పశ్చిమదిక్కున; పవన = పవనయాత్రంబు; పారియాత్రంబులు = పారియాత్రము; అను = అనెడి; పర్వతంబులు - పర్వతంబులున్ = పర్వతములు; నాలుగు = నాలుగు (4); దక్షిణోత్తరంబులొండొంటికినష్టాదశసహస్ర - దక్షిణ = దక్షిణము; ఉత్తరంబులన్ = ఉత్తరములందు; ఒండొంటికి = ఒక్కోదానికి; అష్టాదశసహస్ర = పద్దెనిమిదివేలు (18,000); యోజనంబులనిడుపునుబూర్వపశ్చిమంబులు - యోజనంబులన్ = యోజనముల; నిడుపును = పొడవు; పూర్వ = తూర్పు; పశ్చిమంబులున్ = పడమరలు; ద్విసహస్ర = రెండువేల (2, 000); యోజనంబుల - యోజనంబులన్ = యోజనముల; వెడల్పునునగుచు - వెడల్పునున్ = వెడల్పును; అగుచున్ = అగుచూ; దక్షిణంబునఁగైలాస - దక్షిణంబునన్ = దక్షిణమువైపున; కైలాస = కైలాసపర్వతము; కరవీరంబులునుత్తరంబునద్రిశృంగ - కరవీరంబులు = కరవీరపర్వతములు; ఉత్తరంబునన్ = ఉత్తరదిక్కున; త్రిశృంగ = త్రిశృంగపర్వతము; మకరంబులను - మకరంబులు = మకరపర్వతములు; అను = అనెడి; నామంబులుగల - నామంబులు = పేర్లు; కల = కలిగిన; పర్వతంబులు -

పర్వతంబులున్ = పర్వతములు; నాలుగునుబూర్వపశ్చిమంబులనష్టాదశసహస్ర - నాలుగును = నాలుగు (4); పూర్వ = తూర్పు; పశ్చిమంబులన్ = పడమరలకి; అష్టాదశసహస్ర = పద్దెనిమిదివేలు (18,000); యోజనంబుల - యోజనంబులున్ = యోజనములు; నిడుపును = పొడవు; దక్షిణోత్తరంబుల - దక్షిణ = దక్షిణము; ఉత్తరంబులన్ = ఉత్తరములకి; ద్విసహస్ర = రెండువేల (2, 000); యోజనంబుల = యోజనములు; వెడల్పునగుచునగ్నిపురుషునకుం బ్రదక్షిణంబగు - వెడల్పునున్ = వెడల్పును; అగుచున్ = అగుచు; అగ్నిపురుషున్ = అగ్నిహోత్రున; కున్ = కు; ప్రదక్షిణంబు = చుట్టుకొని యుండునవి; అగు = అయినట్టి; పరిస్తరణంబుల = చుట్టు పరచిన దర్భల; చందంబున - చందంబునన్ = విధముగ; మేరువునకుంబ్రదక్షిణంబుగానష్టనగంబులు - మేరువున్ = మేరు పర్వతమున; కున్ = కు; ప్రదక్షిణంబుగా = చుట్టును; అష్ట = ఎనిమిది (8); నగంబులున్ = కొండలు; నిలిచియుండు - నిలిచి = నిలబడి; ఉండున్ = ఉండును; మేరుశిఖరంబున - మేరు = మేరుపర్వత; శిఖరంబునన్ = శిఖరమునందు; దశసహస్ర = పదివేల (10, 000); యోజనంబుల = యోజనముల; నిడుపునంతియ - నిడుపును = పొడవును; అంతియ = అంతే; విస్తారంబునగుచు - విస్తారంబును = వెడల్పును; అగుచున్ = అగుచూ; సువర్ణమయంబైన - సువర్ణ = బంగారముతో; మయంబున్ = నిండినది; ఐన = అయినట్టి; బ్రహ్మపురంబుదేజరిల్లుచుండునా - బ్రహ్మపురంబున్ = బ్రహ్మపురము; తేజరిల్లుచుండున్ = ప్రకాశిస్తుండును; ఆ = ఆ; పట్టణంబునకునష్టదిక్కుల - పట్టణంబున్ = పట్టణమున; కున్ = కు; అష్ట = ఎనిమిది (8); దిక్కులన్ = దిక్కుల; యందును - అందునున్ = వైపునను; లోకపాలురపురంబులుండు - లోకపాలుర = లోకపాలకుల; పురంబులున్ = పట్టణములు; ఉండున్ = ఉండును;

5.2-31-| పరమేష్ఠిపట్టణంబున - పరమేష్టిపట్టణంబునన్ = బ్రహ్మపురము; హరి = విష్ణుమూర్తి; మున్ను = పూర్వము; త్రివిక్రమణములందన్ - త్రివిక్రమణములున్ = త్రివిక్రమును {త్రివిక్రమము - మూడు పదములతో ముల్లోకములను కొలచిన విక్రమము}; అందన్ = చెందుతుండగా; సర్వేశ్వరచరణాగ్రనఖాహతిఁబరువడినూర్ధ్వాండమంతఁబగిలె - సర్వేశ్వర = విష్ణుని యొక్క; చరణ = కాలి; అగ్ర = వేలు యొక్క; నఖ = గోరుయొక్క; ఆహతిన్ = దెబ్బకి; పరువడిన్ = తటాలున; ఊర్ధ్వాండము = పైనుండు బ్రహ్మండము; అంతన్ = అంతట; పగిలెన్ = పగిలినది;=నరేంద్ర - నరేంద్రా = రాజా;

5.2-32-| ఇట్లు = ఈ విధముగ; చరణనఖస్పర్శంజేసి - చరణనఖ = కాలిగోరు; స్పర్శన్ = తగులుట; చేసి = వలన; భేదింపబడ్డ = పగలగొట్టబడిన; యూర్ధ్వకటాహవివరంబు - ఊర్ధ్వకటాహ = పైకప్పు {ఊర్ధ్వకటాహము - బ్రహ్మండము యొక్క పై కప్పు}; వివరంబున్ = కన్నము; వలననంతఃప్రవేశంబుజేయుచున్న - వలనన్ = ద్వారా; అంతః = లోనికి; ప్రవేశంబున్ = ప్రవేశము; చేయుచున్న = చేస్తున్న; బాహ్యజలధార - బాహ్య = బయటి; జలధార = నీటిధార; శ్రీహరిపాదస్పర్శంజేయుచుఁజనుదెంచె - శ్రీహరి = విష్ణుని; పాద = పాదములను; స్పర్శన్ = తగులుట; చేయుచున్ = చేయుచూ; చనుదెంచె = వచ్చెను; సకలలోకజనంబుల - సకల = నిఖిల; లోక = భువనముల; జనంబుల = ప్రజల యొక్క; దురితంబులు - దురితంబులున్ = పాపములను; వాపుచు - వాపుచున్ = పోగొడుతూ; భగవత్పాదియను - భగవత్పాది = భగవత్పాది {భగవత్పాది - భగవంతుని పాదములందు పుట్టినది}; అను = అనెడి; పేరందేజరిల్లుచు - పేరన్ = పేరుతో; తేజరిల్లుచు = విలసిల్లుతూ; దీర్ఘకాలంబు - దీర్ఘ = పెద్ద; కాలంబున్ = కాలము; స్వర్గంబునవిహరించు -

స్వర్గంబునన్ = స్వర్గమునందు; విహరించున్ = ప్రవహించును; విష్ణుపదంబుననుత్తానపాదపుత్రుండునుబరమ - విష్ణుపదంబునన్ = విష్ణులోకమునందు; ఉత్తానపాద = ఉత్తానపాదుని; పుత్రుండునున్ = కొడుకు; పరమ = అత్యుత్తమ; భాగవతుండునునైన - భాగవతుండునున్ = భాగవతానుయాయి; ఐన = అయిన; ధ్రువుండుదన - ధ్రువుండు = ధ్రువుడు; తన = తన యొక్క; కులదేవతయైన - కులదేవత = కులదేవత {కులదేవత - వంశస్తుల ప్రధాన ఆరాధ్య దైవము}; ఐన = అయిన; శ్రీహరిపాదోదకంబుఁబ్రతిదినంబును - శ్రీహరి = నారాయణుని; పాదోదకంబున్ = కాళ్ళుగడిగిన నీరు; ప్రతి = ప్రతి యొక్క; దినంబునున్ = దినమును; భక్తియోగంబున - భక్తియోగంబునన్ = భక్తిపూర్వకంబుగా; నిమీలితనేత్రుండై - నిమీలిత = అరమోడ్పు; నేత్రుండు = కన్నులు గలవాడు; ఐ = అయ్యి; యానందబాష్పంబుల - ఆనంద = ఆనందముచే కలగిన; బాష్పంబులన్ = కన్నీటితో; రోమాంచితగాత్రుండై - రోమాంచిత = రోమములు గగుర్పాటు చెందిన; గాత్రుండు = దేహము కలవాడు; ఐ = అయ్యి; యత్యాదరంబున - అత్యాదరంబునన్ = మిక్కిలి ఆదరముతో; నేఁడును - నేడునున్ = ఈ నాటికిని; శిరంబున - శిరంబునన్ = తలపైన; ధరియించుచున్నవాఁడు - ధరియించుచున్నవాడు = ధరించుతున్నాడు; యతనికినధోభాగంబుననుండు - అతని = తని; కిన్ = కి; అధోభాగంబునన్ = కిందిపైపున; ఉండు = ఉండెడి; మండలాధిపతులైన - మండలాధిపతులు = సప్తర్షిమండలమునకు అధిపతులు; ఐన = అయిన; సప్తర్షులును = సప్తర్షులు {సప్తర్షులు - 1మరీచి 2అత్రి 3అంగిరుడు 4పులస్త్యుడు 5పులహుడు 6క్రతువు 7వసిష్ఠుడు (మరియొక క్రమమున) 1కశ్యపుడు 2అత్రి 3భరద్వాజుడు 4విశ్వామిత్రుడు 5గౌతముడు 6జమదగ్ని 7వసిష్ఠుడు}; హరిపాదోదకప్రభావంబునెఱింగి - హరి = నారాయణుని; పాదోదక = కాళ్ళుగడిగిన నీటి; ప్రభావంబున్ = ప్రభావమును; ఎఱింగి = తెలిసి; తాము = తాము; పొందు = పొందెడి; తపస్సిద్ధి - తపస్ = తపస్సు; సిద్ధి = సిద్ధియనగా; యాకాశగంగాజలంబుల - ఆకాశగంగా = ఆకాశగంగ యందు; స్నాతులగుటయే - స్నాతులు = స్నానముచేసినవారు; అగుటయే = అగటే; యని - అని = అని; సర్వభూతాంతర్యామి - సర్వ = నిఖిల; భూత = భూతములందు; అంతర్యామి = లోపలనుండెడివాడు; యగునీశ్వరుని - అగు = అయినట్టి; ఈశ్వరుని = భగవంతుని; యందు - అందు = అందు; భక్తి = భక్తి; సలిపి = చేసి; యితర - ఇతర = ఇతరమైన ఏ; పదార్థాపేక్షజేయక - పదార్థ = పదార్థముల యందు; ఆపేక్ష = కోరుట; చేయక = చేయకుండ; మోక్షార్థి = మోక్షమునుఅపేక్షించువాడు; ముక్తిమార్గంబు - ముక్తిమార్గంబున్ = ముక్తిమార్గమును; బహుమానంబుజేయు - బహుమానంబున్ = సమ్మానము; చేయు = చేసెడి; తెఱంగున - తెఱంగునన్ = విధముగా; బహుమానయుక్తంబుగాఁదమ - బహుమానయుక్తంబుగాన్ = గౌరవపూర్వకముగా; తమ = తమ యొక్క; జటాజూటంబుల - జటాజూటంబులన్ = జటల చుట్టల; యందు - అందున్ = అందు; నేడును - నేడునున్ = ఈనాటికిని; ధరియించుచుండుదురు - ధరియించుచుందురు = ధరించెదరు;

5.2-33-| అంతనసంఖ్యంబులైన - అంతన్ = అంతట; అసంఖ్యంబులున్ = లెక్కలేనన్నివి; ఐన = అయిన; దివ్యవిమాన - దివ్య = దేవ; విమాన = విమానముల యొక్క; సంకులంబుల - సంకులంబులన్ = సందడులతో; సువిశాలమైన - సువిశాలము = మిక్కిలి విశాలమైన; దేవమార్గంబున - దేవ = ఆకాశ; మార్గంబునన్ = దారిలో; దిగివచ్చి = దిగివచ్చి; చంద్రమండలముఁదోఁచుచు - చంద్రమండలము = చంద్రలోకము; దోచుచున్ = అనిపించుతూ; మేరునగ శిఖరాగ్రముననునా - మేరునగ = మేరుపర్వతము యొక్క; శిఖర = శిఖరము; అగ్రముననున్ = పైన; ఆ = ఆ;

బ్రహ్మదేవుని = బ్రహ్మదేవుని; పట్టణమునకు - పట్టణమున్ = పట్టణమున; కున్ = కు; వచ్చి = వచ్చి; యందులఁజతుర్ద్వారములను - అందులన్ = దానిలో; జతుర్ = నాలుగు; ద్వారములనున్ = ద్వారములలోను; వరుసతో - వరుస = వరుస; తో = ప్రకారము; దీర్ఘప్రవాహంబులగుచునుబ్రవహించి - దీర్ఘ = పెద్ద; ప్రవాహంబులు = ప్రవాహములు; అగుచునున్ = అగుచు; ప్రవహించి = ప్రవహించి; యమల - అమల = స్వచ్ఛమైన; ప్రభావములనునరుగు - ప్రభావములనున్ = ప్రభావములతో; అరుగున్ = వెళ్ళును, ప్రవహించును;

5.2-33.1-| లవణసాగరాంతంబులుగ - లవణ = ఉప్పు; సాగర = సముద్రములందు; అంతంబులుగన్ = అంతమగునవి; నాల్గు = నాలుగు; మోములందు - మోములు = వైపుల; అందున్ = అందులోను; నాల్గు = నాలుగు; నామములనుదన్నుఁగన్నవారిఁదనవారిఁదోగిన - నామములనున్ = పేర్లతో; తన్ను = తనను; కన్నవారిన్ = దర్శించినవారిని; తన = తన యొక్క; వారిన్ = నీటిలో; తోగిన = స్నానముచేసిన;=వారికెల్లనమృతవారి - వారి = వారి; కిన్ = కి; ఎల్లన్ = అందరకు; అమృతవారి = అమృతవంటి నీరు; యగుచు - అగుచున్ = అగుతూ;

5.2-34-| ఇట్లు = ఈ విధముగ; సీత = సీత; యను - అను = అనెడి; పేర - పేరన్ = పేరుతో; వినుతినొందిన - వినుతిన్ = ప్రసిద్ధి; ఒందిన = పొందినట్టి; యమ్మహానదీప్రవాహంబు - ఆ = ఆ; మహా = పెద్ద; నదీ = నది యొక్క; ప్రవాహంబున్ = ప్రవాహమును; బ్రహ్మసదనపూర్వద్వారంబున - బ్రహ్మసదన = బ్రహ్మపురము; పూర్వ = తూర్పు; ద్వారంబునన్ = ద్వారమునందు; వెడలి = వెలువడి; కేసరావలయంబుఁదడుపుచు - కేసర = కేసరములు; వలయంబున్ = మండలమును; తడుపుచున్ = తడుపుతూ; గంధమాదనాద్రికింజని - గంధమాధనాద్రి = గంధమాదన పర్వతమున; కిన్ = కు; చని = వెళ్ళి; భద్రాశ్వవర్షంబుంబావనంబుజేయుచుఁబూర్వలవణసాగరంబునంబ్రవేశించు - భద్రాశ్వవర్షంబున్ = భద్రాశ్వవర్షమును; పావనంబున్ = పవిత్రము (తడపుట); చేయుచున్ = చేయుచు; పూర్వ = తూర్పు; లవణ = ఉప్పు; సాగరంబున్ = సముద్రమును; ప్రవేశించున్ = చేరును; చక్షువనుపేరందేజరిల్లెడు - చక్షువు = చక్షువు; అను = అనెడి; పేరన్ = పేరుతో; తేజరిల్లెడు = ప్రకాశించెడి; దీర్ఘప్రవాహంబు - దీర్ఘ = పొడవైన; ప్రవాహంబున్ = ప్రవాహము; పశ్చిమద్వారంబున - పశ్చిమ = పడమర; ద్వారంబునన్ = ద్వారమునందు; వెడలి = వెలువడి; మాల్యవత్పర్వతంబునుత్తరించి - మాల్యవత్పర్వతంబున్ = మాల్యవత్పర్వతములను; ఉత్తరించి = దాటి; కేతుమాలవర్షంబుంబవిత్రంబుజేయుచుఁబశ్చిమలవణార్ణవంబునంగలయు - కేతుమాలవర్షంబున్ = కేతుమాలదేశమును; పవిత్రంబున్ = పావనము; చేయుచున్ = చేయుచు; పశ్చిమ = పడమర; లవణ = ఉప్పు; ఆర్ణవంబున్ = సముద్రమును; కలయు = కలియును; భద్ర = భద్ర; యనుపేర - అను = అనెడి; పేరన్ = పేరుతో; వెలుఁగొందిన - వెలుగొందిన = ప్రకాశించెడి; యతుల - అతుల = పెద్ద; ప్రవాహంబుత్తర - ప్రవాహంబున్ = ప్రవాహము; ఉత్తర = ఉత్తరమువైపు; ద్వారంబున - ద్వారంబునన్ = ద్వారమునందు; వెడలి = వెలువడి; కుముదనీలశ్వేతాఖ్య - కుముద = కుముపర్వతములు; నీల = నీలపర్వతములు; శ్వేత = శ్వేత పర్వతములు; ఆఖ్యన్ = పేరుకలిగిన; పర్వతశిఖరంబులంగ్రమంబునఁబ్రవహించుచు - పర్వతశిఖరంబులన్ = కొండకోనలందు; క్రమంబునన్ = వరుసగా; ప్రవహించుచున్ = ప్రవహించుతూ; శృంగనగరంబునకుంజని - శృంగనగరంబున్ = శృంగపట్టణమున; కున్ = కు; చని = వెళ్ళి; మానసోత్తరంబులగునుత్తరకురుభూములఁబవిత్రంబుజేయుచునుత్తర - మానస = మానససరోవరమునకు;

ఉత్తరంబులున్ = ఉత్తరదిక్కున ఉన్నట్టివి; అగు = అయిన; ఉత్తరకురుభూములన్ = ఉత్తరకురుదేశములను; పవిత్రంబున్ = పావనము; చేయుచున్ = చేయుచు; ఉత్తర = ఉత్తరపు; సాగరంబుఁజేరునలకనంద - సాగరంబున్ = సముద్రమును; చేరున్ = చేరును; అలకనంద = అలకనంద; యనంబ్రఖ్యాతిగాంచిన - అనన్ = అని; ప్రఖ్యాతి = ప్రసిద్ధి; కాంచిన = పొందినట్టి; యమ్మహానదీప్రవాహంబు - ఆ = ఆ; మహా = పెద్ద; నదీ = నది యొక్క; ప్రవాహంబున్ = ప్రవాహము; బ్రహ్మసదనదక్షిణద్వారంబున - బ్రహ్మసదన = బ్రహ్మపురము; దక్షిణ = దక్షిణపు; ద్వారంబుననన్ = ద్వారమునందు; వెడలి = వెలువడి; యత్యంతదుర్గమంబులైన - అత్యంతదుర్గమంబులు = ఏ మాత్రమును చొరరానివి; ఐన = అయినట్టి; భూధరంబులఁగడచి - భూధరంబులన్ = పర్వతములను; కడచి = దాటి; హేమకూట = హేమకూటము; హిమకూటనగంబులనుత్తరించి - హిమకూట = హిమకూటము అనెడి; నగంబులన్ = పర్వతశిఖరములను; ఉత్తరించి = దాటి; యతివేగంబునఁగర్మక్షేత్రంబగు - అతి = మిక్కిలి; వేగంబుననన్ = వేగముతో, గతితో; కర్మక్షేత్రంబున్ = కర్మక్షేత్రము; అగు = అయిన; భారతవర్షంబుఁబావనంబుజేయుచు - భారతవర్షంబున్ = భారతదేశమును; పావనంబున్ = పవిత్రము (తడపుట); చేయుచున్ = చేయుచు; దక్షిణలవణాంబుధింగలయునంత - దక్షిణ = దక్షిణపు; లవణ = ఉప్పు; అంబుధి = సాగరమున; కలయున్ = చేరును; అంత = అంతట;=

5.2-35-| జగతిలో - జగతి = లోకము; లో = అందు; మేరువాదిగఁబర్వతములకుఁబుత్రికలైనట్టి - మేరువు = మేరుపర్వతము; ఆదిగన్ = మొదలగు; పర్వతముల్ = పర్వతముల; కున్ = కు; పుత్రికలు = పుట్టినవి; ఐనట్టి = అయినటువంటి; పుణ్యతీర్థములు - పుణ్యతీర్థములున్ = పుణ్యతీర్థములు; వేలసంఖ్యలుగలవు - వేలసంఖ్యలు = వేలకొలది; కలవు = ఉన్నవి; జంబూద్వీపమందు - జంబూద్వీపము = జంబూద్వీపము; అందున్ = లోన; భారతవర్షమరయఁగర్మభూమిదక్కిన - భారతవర్షము = భారతదేశము; అరయన్ = తరచిచూసిన; కర్మభూమి = కర్మభూమి; తక్కిన = ఇతరమైన; వర్షముల - వర్షములన్ = దేశముల; దివంబుననుండి - దివంబున = ఆకాశము, స్వర్గము; నుండి = నుండి; భువికి - భువి = భూమి; కిన్ = కి; వచ్చినవారు - వచ్చిన = వచ్చినట్టి; వారు = జనులు; పుణ్యశేషములు - పుణ్య = పుణ్యఫలములో; శేషములు = మిగిలిన భాగములను; భుజించుచునుండ్రు - భుజించుచున్ = అనుభవించుతూ; ఉండ్రు = ఉంటారు; భూస్వర్గమనఁదగునా - భూస్వర్గము = భూలోకమునున్న స్వర్గము; అనన్ = అనుటకు; తగు = తగిన; ఆ = ఆ; వర్షములనుండునట్టివారలయుతసంఖ్య - వర్షములన్ = దేశముల; ఉండున్ = ఉండెడి; అట్టి = అటువంటి; వారలు = జనులు; అయుత = పదివేలకొలదిగల;

5.2-35.1-| వత్సరాయువులయుత - వత్సర = సంవత్సరముల; ఆయువులు = ఆయుష్షుగలవారు; అయుత = పదివేల; మాతంగబలులు - మాతంగ = ఏనుగులకు సమానమైన; బలులు = బలముగలవారు; దేవతాసమానులతులవజ్రదేహులధిక - దేవతా = దేవతలతో; సమానులు = సమానమైనవారు; అతుల = మిక్కలి; వజ్ర = వజ్రమువలెదృఢమైన; దేహులు = శరీరములు కలవారు; అధిక = ఎక్కువగా; ప్రమోదితులప్రమత్తులార్యులనఘులధిప - ప్రమోదితులు = ఆనందముకలవారు; అప్రమత్తులు = అలక్ష్యములేనివారు; ఆర్యులు = పూజ్యులు; అనఘులు = పుణ్యులు; అధిప = రాజా;=

5.2-36-| మఱియు - మఱియున్ = ఇంకను; సురతసుఖానందంబున - సురత = స్త్రీ సంగమముయొక్క; సుఖ = సుఖము యనెడి; ఆనందంబునన్ = ఆనందములముందు; మోక్షంబునైనంగైకొనక - మోక్షంబున్ = మోక్షమును; ఐనన్ = అనప్పటికి; కైకొనక = గ్రహించక; సకృత్ప్రసూతులగుచుననవరతంబునుద్రేతాయుగకాలంబుగలిగి - సకృత్ = ఎప్పుడైనా ఒకమారు; ప్రసూతులు = పిల్లలుకనువారు; అగుచున్ = అగుచు; అనవరతంబున్ = ఎల్లప్పుడు; త్రేతాయుగంబునన్ = త్రేతాయుగపు; కాలంబున్ = కాలధర్మములు; కలిగి = కలిగి; ప్రవర్తింతురు = ప్రవర్తిస్తుంటారు; ఈ = ఈ; యష్టవర్షంబులయందు - అష్ట = ఎనిమిది (8); వర్షములు = దేశములు; అందున్ = లోను; దేవతాగణంబులుదమ - దేవతా = దేవతల; గణంబులున్ = సమూహములు; తమ = తమయొక్క; భృత్యువర్గంబులత్యుపచారంబులు జేయుచుండనెల్ల - భృత్యు = భక్తుల; వర్గంబులన్ = సమూహములు; అతి = అధికమైన; ఉపాచారములు = సేవలు; చేయుచుండన్ = చేయుచుండగ; ఎల్ల = సమస్తమైన; ఋతువుల - ఋతువులన్ = ఋతువుల; యందుంగిసలయ - అందున్ = లోను; కిసలయ = చిగురుటాకులు; కుసుమ = పూలు; ఫల = పండ్లుతో; భరితంబులైన - భరితంబులున్ = నిండినవి; ఐనన్ = అయినట్టి; లతాదుల - లత = లతలు; ఆదుల = మొదలగువాటితో; శోభితంబులగు - శోభితంబులున్ = శోభిల్లుతున్నవి; అగు = అయినట్టి; వనంబులుగల - వనంబులున్ = అడవులు; కల = కలిగిన; వర్షనిధి = సరోవరములు {వర్షనిధి - వర్షపు నీటికి నిధివంటిది, సరస్సు}; గిరిద్రోణుల = కొండపల్లములు, కుంటలు; యందును - అందునున్ = లోను; వికచ = వికసించిన; వివిధ = అనేకరకముల; నవగమలామోదితంబులగు - నవ = తాజా; కమల = కలువలతో; ఆమోదితంబులు = సంతృప్తిచెందినవి; అగు = అయినట్టి; రాజహంస - రాజహంసలు = రాయంచలు; కలహంసలుగల - కలహంసలు = కలహంసలు; కల = కలిగిన; సరోవరంబుల = సరస్సుల; యందును - అందున్ = లో; జలకుక్కుట = నీటికోళ్ళు; కారండవ = కారండవములు; సారస = బెగ్గురు పక్షులు; చక్రవాకాది - చక్రవాక = చక్రవాక పక్షులు; ఆది = మొదలగువాటి; వినోదంబులుగలిగి - వినోదంబులు = సంతోషములు; కలిగి = ఉండి; మత్తాళిఝుంకృతి - మత్త = మదించిన; అళి = తుమ్మెదల; ఝుంకృతిన్ = ఝుంకారములుచేత; మనోహరంబులై - మనోహరంబులు = బహుచక్కగనైనవి; ఐ = అయ్యి; నానావిధంబులయిన - నానా = అనేక; విధంబులు = విధములు; అయిన = అయిన; కొలంకుల = కొలనుల; యందును - అందునున్ = లోను; దేవాంగనలకామోద్రేకజంబులయిన - దేవాంగనల = దేవతాస్త్రీల; కామ = కామమును; ఉద్రేకజంబులు = ప్రేరేపించునవి; అయిన = అయిన; విలాసహాసలీలావలోకనంబులందివియంబడిన - విలాస = విలాసములు; హాస = నవ్వులు; లీలా = క్రీడలు; అవలోకనంబులన్ = చూపులచే; తివియంబడిన = ఆకర్షించబడిన; మనోదృష్టులుగల - మనః = మనసులు; దృష్టులు = చూపులు; కల = కలిగిన; దేవగణంబులు - దేవ = దేవతల; గణంబులున్ = సమూహములు; విచిత్ర = విచిత్రములైన; వినోదంబులుదగిలి - వినోదంబులు = వేడుకలందు; తగిలి = తగుల్కొని; యిచ్ఛావిహారంబులు - ఇచ్ఛా = ఇష్టమువచ్చినట్లు; విహారంబులు = తిరుగుటలు; సలుపుచుండుదురు = చేయుచుందురు;

5.2-37-| ఈ = ఆ; నవవర్షంబు - నవ = తొమ్మిది {నవవర్షములు - భారతాది, 1భారతము 2రమ్యకము 3కింపురుషము 4హరి 5భద్రాశ్వము 6కురువు 7హిరణ్మయము 8ఇలావృతము 9కేతుమూలము}; వర్షంబు = వర్షముల; యందా - అందున్ = లోను; ఆ = ఆ; నారాయణుఁడు - నారాయణుడు = విష్ణువు; వచ్చి = అవతరించి; యనవరతము - అనవరతంబున్ = ఎల్లప్పుడు;

లోకానుగ్రహమునకై - లోకాన్ = లోకములను; అనుగ్రహమున్ = అనుగ్రహించుట; కై = కొరకు; సుజ్ఞానంబీఁదలఁచి - సు = మంచి; జ్ఞానంబున్ = జ్ఞానమును; ఈన్ = ఇయ్య వలెనని; తలచి = భావించి; లీలఁజరియించుఁదగన్ - లీలన్ = క్రీడగా; చరియించున్ = వర్తించును; తగన్ = అవశ్యము;

5.2-38-| వసుధనిలావృతవర్షాధిపతి - వసుధన్ = భూమిపైన; ఇలావృతవర్ష = ఇలావృతవర్షమునకు; అధిపతి = అధిదేవత; యైన - ఐనన్ = అయినట్టి; పురహరుండా - పురహరుండు = శివుడు {పురహరుడు - పురములను దేహముల హరించువాడు, త్రిపురములను కూల్చినవాడు, శివుడు}; ఆ = ఆ; వర్షమున - వర్షమునన్ = దేశములో; వనంబునందునుండుటకునా - వనంబున్ = అడవి; అందున్ = లే; ఉండుట = ఉండుట; కున్ = వలన; ఆ = ఆ; యంబికాశాపవశంబుననా - అంబికా = పార్వతీదేవి; శాప = శాపము; వశంబునన్ = కారణముచేత; ఆ = ఆ; వనస్థలములందునెవ్వరు - వన = అడవి; స్థలములు = ప్రదేశముల; అందున్ = లో; ఎవ్వరున్ = ఇతరులు ఎవరైనను; వచ్చిననింతులై - వచ్చిన = ప్రవేశించిన; ఇంతుల = స్త్రీలు; ఐ = అయ్యి; యుందురా - ఉందురు = పోతారు; ఆ = ఆ; వనమందుఁబార్వతి - వనమున్ = వనము; అందున్ = లో; పార్వతి = పార్వతీదేవి; యనుదినంబునంగనాజన - అనుదినంబున్ = ప్రతిదినము; అంగనాజన = స్త్రీ జనములు; సహస్రార్బుదంబులతోడనసమానలోచనుఁగొల్చునతుల - సహస్రఅర్బుదంబుల = మహాఖర్వము, $10^{13}$; తోడన్ = తోటి; అసమానలోచనున్ = శివుని {అసమానలోచనుడు - అసమాన (ఎగుడు దిగుడు)గా లోచనుడు (కన్నులు ఉన్నవాడు), శివుడు}; కొల్చున్ = సేవించును; అతుల = సాటిలేని; భక్తినట్టి - భక్తిన్ = భక్తితో; అట్టి = అటువంటి;

5.2-38.1-| శివునిఁగోరి - శివునిన్ = పరమశివుని {శివుడు - శుభకరుడు, శంకరుడు}; కోరి = కోరి; యా - ఆ = ఆ; యిలావృమునఁజరించు - ఇలావృతమునన్ = ఇలావృతవర్షమున; చరించు = తిరుగుతుండెడి; జనులు = ప్రజలు; మోదముననునుగదిసి - మోదముననున్ = సంతోషముతో; కదిసి = చేరి; తత్ప్రకాశకములైన - తత్ = అతని; ప్రకాశకములు = ప్రసిద్ధములు; ఐనన్ = అగు; మంత్రతంత్రములఁబూజజేసి - మంత్ర = మంత్రములు; తంత్రములన్ = తంత్రములచే; పూజజేసి = పూజించి; తలఁతురెపుడు - తలతురు = స్మరింతురు; ఎపుడున్ = ఎల్లప్పుడు;

5.2-39-| భద్రాశ్వవర్షమందుల - భద్రాశ్వవర్షము = భద్రాశ్వవర్షము; అందులన్ = లో; భద్రశ్రవుడనెడి - భద్రశ్రవుడు = భద్రశ్రవుడు; అనెడి = అనెడి; పేరఁబరఁగుచుఁదపనీయాద్రి - పేరన్ = పేరుతో; పరగుచున్ = ప్రసిద్ధమగుచు; తపనీయాద్రి = మేరు పర్వతముతో {తపనీయాద్రి - తపసు చేసుకొన తగినట్టి అద్రి, మేరుపర్వతము}; సమధైర్యుఁడగుచు - సమ = సమానమైన; ధైర్యుడు = ధైర్యముగలవాడు; అగుచున్ = అగుచూ; సముద్రాంతంబైన - సముద్ర = సముద్రము; అంతంబున్ = సరిహద్దు; ఐనన్ = అయినట్టి; జగతిఁబొలుపుగనేలున్ - జగతిన్ = భూమిని; పొలుపుగన్ = ఒప్పుగా, స్థైర్యముతో; ఏలున్ = పరిపాలించును;

5.2-40-| ఆ = ఆ; నరవరునకుఁబ్రియతముఁడైన - నరవరున్ = రాజు; కున్ = కి; ప్రియతముడు = అత్యంత ఇష్టుడు; ఐన = అయిన; హయగ్రీవమూర్తిననవరతంబున్ - హయగ్రీవ = హయగ్రీవుని; మూర్తిన్ = విగ్రహమును; అనవరతంబున్ =

ఎల్లప్పుడు; ధ్యానస్తోత్రజపానుష్ఠానాదులఁబూజచేసి - ధ్యాన = ధ్యానము చేయుట; స్తోత్ర = కీర్తించుట; జప = జపము చేయుట; ఆదులన్ = మొదలగువాటిచే; పూజచేసి = పూజించి; సజ్జనులంతన్ - సత్ = మంచి; జనులు = వారు; అంతన్ = అంతట;

5.2-41-| తత్ప్రకాశకృత్ప్రధానమంత్రార్థసంసిద్ధిఁజేసి - తత్ = ఆ; ప్రకాశకృత = ప్రకాశింపజెయునట్టి; ప్రధాన = ముఖ్యమైన; మంత్ర = మంత్రము; అర్థ = పరమార్థము; సంసిద్ధిన్ = చక్కగా సిద్ధించుట; చేసి = వలన; ముక్తిఁజెందిరప్పుడట్టి - ముక్తిన్ = ముక్తిని; చెందిరి = పొందిరి; అప్పుడు = అప్పుడు; అట్టి = అటువంటి; వర్షమందునా - వర్షము = దేశము; అందున్ = లో; ఆ = ఆ; హయగ్రీవునిఁదలఁచి - హయగ్రీవునిన్ = హయగ్రీవుని; తలచి = స్మరించి; కొలిచి - కొలచి = సేవించి; మిగుల - మిగులన్ = మిక్కిలిగా; ధన్యులగుచు - ధన్యులు = ధన్యులు; అగుచున్ = అగుచు;

5.2-42-| హరివర్షపతియైన - హరివర్ష = హరివర్షమునకు; పతి = ప్రభువు; ఐన = అయిన; నరహరిననిశంబునందున్న - నరహరిన్ = నరసింహుని; అనిశంబున్ = ఎల్లప్పుడును; అందున్ = దానిలో; ఉన్న = ఉన్నట్టి; జనులు = ప్రజలు; మహాత్ములయిన - మహాత్ములు = గొప్పవారు; అయిన = ఐనట్టి; దైత్యదానవకులోత్తములు - దైత్య = దైత్యుల {దైత్యులు - దితి యొక్క కుమారులు, రాక్షసులు}; దానవ = దానవ; కుల = కులములందు; ఉత్తములు = శ్రేష్ఠులు; ప్రహ్లాదాది - ప్రహ్లాద = ప్రహ్లాదుడు; ఆది = మొదలైన; వృద్ధులఁగూడి - వృద్ధులన్ = పెద్దల; కూడి = తో కలిసి; సంప్రీతితోడ - సంప్రీతిన్ = మిక్కిలి ప్రేమతో; సుస్నాతులై - సుస్నాతులు = చక్కగా స్నానములు చేసినవారు; ఐ = అయ్యి; భక్తిఁజూచుచునుందురు - భక్తిన్ = భక్తితో; చూచుచున్ = సేవించుకొనుచు; ఉందురు = ఉంటారు; రమ్యదుకూలాంబరములుదాల్చి - రమ్య = అందమైన; దుకూల = పట్టు; అంబరములు = బట్టలు; తాల్చి = ధరించి; తత్ప్రకాశకమంత్రతంత్రజపస్తోత్రపఠన - తత్ = ఆ; ప్రకాశక = ప్రకాశకరములైన; మంత్ర = మంత్రములు; తంత్ర = తంత్రములు; జప = జపములు; స్తోత్ర = స్తుతులను; పఠన = చదువుట; సుధ్యానతపఃప్రధానమైన - సు = చక్కటి; ధ్యాన = ధ్యానములు; తపస్ = తపస్సులు; ప్రధానము = మొదలగు ముఖ్యము; ఐన = అయినట్టి;

5.2-42.1-| సత్పూజలనుజేసి - సత్ = సత్యమైన; పూజలనున్ = పూజలను; చేసి = వలన; యచలబుద్ధి - అచల = చాంచల్యరహితమైన; బుద్ధి = మనసుతో; శ్రీనృసింహునిఁజేరి - శ్రీ = శుభకరుడైన; నృసింహునిన్ = నరసింహుని; చేరి = చేరి; పూజించి = కొలచి; యతని - అతని = అతని యొక్క; కరుణనొందుచునతుల - కరుణన్ = దయను; ఒందుచున్ = పొందుతూ; అతుల = సాటిలేని; ప్రకాశులగుచు - ప్రకాశులు = ప్రకాశముగలవారు; అగుచున్ = అగుచు; భుక్తిముక్తులఁగైకొంద్రు - భుక్తి = ఇహలోకార్థమైన జీవికాదులు; ముక్తులన్ = పరలోకార్థమైన మోక్షము; కైకొంద్రు = చేపట్టెదరు; భూపవర్య = మహారాజా {భూపవర్యుడు - భూపు (రాజు)లలో వర్యుడు (ఉత్తముడు), మహారాజు};

5.2-43-| మఱియుఁగేతుమాలవర్షంబునందు - మఱియున్ = ఇంకను; కేతుమాలవర్షంబున్ = కేతుమాలవర్షము; అందున్ = లో; భగవంతుండు = నారాయణుడు; శ్రీదేవికి - శ్రీదేవి = లక్ష్మీదేవి; కిన్ = కి; సంతోషంబునొసంగుటకుఁగామదేవరూపంబుననుండును - సంతోషంబున్ = సంతోషమును; ఒసగుట = ఇచ్చుట; కున్ =

కు; కామదేవ = మన్మథుని; రూపంబునన్ = స్వరూపములో; ఉండునున్ = ఉండును; అమ్మహాపురుషుని - ఆ = ఆ; మహా = పరమ; పురుషునిన్ = పురుషుని యొక్క; యస్త్రతేజఃప్రకాశంబునఁబ్రజాపతి - అస్త్ర = అస్త్రములు; తేజస్ = తేజస్సు యొక్క; ప్రకాశంబునన్ = ప్రకాశము వలన; ప్రజాపతి = ప్రజాపతి యొక్క; దుహితలగు - దుహితలు = పుత్రికలు; అగు = అయిన; రాత్ర్యధిదేవతల - రాత్రి = రాత్రులకు; అధిదేవతల = అధికారముగల దేవతల యొక్క; గర్భంబులు - గర్భంబులున్ = గర్భములు; సంవత్సరాంతంబున - సంవత్సర = అహోరాత్రంబుల, సంవత్సరము; అంతంబునన్ = చివరకు; నిర్జీవంబులై - నిర్జీవంబులు = నిర్జీవములు; ఐ = అయ్యి; స్రవించును = స్రవించును; ఆ = ఆ; కామదేవుండునుదన - కామదేవుండునున్ = మన్మథుడును; తన = తన యొక్క; గతివిలాసలీలావిలోకనసుందర - గతి = వర్తన; విలాస = విలాసములు; లీలా = క్రీడలు; విలోకన = దృక్కులు; సుందర = అందమైన; భ్రూమండల = భ్రుకుటి ప్రదేశము; సుభగవదనారవిందకాంతులంజేసి - సుభగ = సౌభాగ్యవంతమైన; వదన = మోను యనెడి; అరవింద = పద్మము యొక్క; కాంతులన్ = ప్రకాశములు; చేసి = వలన; శ్రీరమాదేవిని - శ్రీ = శ్రీ; రమాదేవినిన్ = లక్ష్మీదేవిని; రమింపంజేయు - రమింపన్ = సంతోషింప; చేయున్ = చేయును; భగవన్మాయారూపిణి - భగవత్ = భగవంతుని; మాయా = మాయ యొక్క; రూపిణి = రూపము ధరించినామె; యగు - అగు = అయిన; శ్రీదేవియుఁబ్రజాపతి - శ్రీదేవియున్ = లక్ష్మీదేవికూడ; ప్రజాపతి = ప్రజాపతి యొక్క; పుత్రికలునుబుత్రులునైన - పుత్రికలు = కుమార్తెలు; పుత్రులు = కుమారులు; ఐన = అయినట్టి; రాత్రులంబగళ్ళంగూడి - రాత్రులు = రాత్రులు; పగళ్ళన్ = పగళ్ళతో; కూడి = తో కలసి; కామదేవుని - కామదేవునిన్ = మన్మథుని; స్తోత్రపఠన = స్తుతించుట; పూజాధ్యానాదులంబూజించుచుండు - పూజ = పూజలు; ధ్యాన = ధ్యానములు; పూజించుచుండున్ = కొలచుతుండును; మఱియును - మఱియునున్ = ఇంకను;

5.2-44-| విమలమతిఁజిత్తగింపుము - విమల = స్వచ్ఛమైన; మతిన్ = మనసుతో; చిత్తగింపుము = వినుము; రమణీయంబైన - రమణీయంబు = మనోహరము; ఐన = అయిన; విమల = నిర్మలమైన; రమ్యకమనువర్షమునకునధిదేవతదానమరంగా - రమ్యకము = రమ్యకవర్షము; అను = అనెడి; వర్షమున = వర్షమున; కున్ = కు; అధిదేవతా = ప్రభువు; తాన్ = తను; అమరంగన్ = చక్కగా;-మత్స్యరూపుఁడగు - మత్స్య = చేప; రూపుడు = స్వరూపముగలవాడు; అగు = అయిన; హరిదలపన్ - హరిన్ = నారాయణిని; తలపన్ = తెలుసుకొనుటకు;

5.2-45-| అట్టివర్షమునకునధిపతి - అట్టి = అటువంటి; వర్షమున్ = దేశమున; కున్ = కు; అధిపతి = ప్రభువు; యగుచున్న - అగుచున్న = అయినట్టి; మనువు = మనువు; పుత్రపౌత్రమంత్రివరులఁగూడి - పుత్ర = కుమారులు; పౌత్ర = మనుమలు; మంత్రి = మంత్రులలో; వరులన్ = ఉత్తములను; కూడి = తో కలిసి; మత్స్యమైన - మత్స్యము = మత్స్యావతారము; ఐన = ఎత్తిన; కుంభినీధరుఁజిత్తమతుల - కుంభినీధరున్ = విష్ణుని {కుంభినీధరడు - వరహావతారములో కుంభిని (భూమండలమును) ధరుడు (ధరించిన వాడు), విష్ణువు}; చిత్తము = మనసునన; అతుల = మిక్కిలి; భక్తియుక్తి - భక్తి = భక్తి; యుక్తి = కలిగి; హత్తఁగొలుచు - హత్తన్ = హత్తుకొనునట్లు; కొలుచు = సేవించును;

5.2-46-| తత్ప్రకాశకృత్ప్రధానమంత్రస్తోత్రములను - తత్ = ఆ; ప్రకాశకృత్ = ప్రకాశమును కలుగజేయునవి యైన; ప్రధాన = ముఖ్యమైన; మంత్ర = మంత్రములు; స్తోత్రములనున్ = స్తుతులను; ధర్మకర్మములను - ధర్మ = ధర్మబద్దమైన;

కర్మములనున్ = ఆచరణలు; హోమములను = హోమక్రియలను; జనులు = ప్రజలు; చేసి = ఆచరించి; పుణ్యులై - పుణ్యులు = పుణ్యవంతులు; ఐ = అయ్యి; భుక్తి = జీవికలు; ముక్తులనుబొందుచుందురెలమితోడ - ముక్తులను = మోక్షములను; పొందుచుందురు = పొందెదరు; ఎలమి = వికాసము; తోడన్ = తోటి;=

5.2-47-| వినుము = వినుము; హిరణ్మయవర్షంబునకుంగూర్మావతారమునుదాల్చిన - హిరణ్మయవర్షంబున్ = హిరణ్మయవర్షమున; కున్ = కు; కూర్మావతారమునున్ = కూర్మావతారమును; తాల్చిన = ధరించిన; యా - ఆ = ఆ; వనజోదరుఁడధిదేవత - వనజోదరుడు = నారాయణుడు {వనజోదరుడు - వనజము (పద్మము) ఉదరుడు (ఉదరమునగల వాడు), విష్ణువు}; అధిదేవత = అధికార దేవత; యనఘుఁడు - అనఘుడు = పుణ్యుడు; పితృపతిమహాత్ముఁడర్యముఁడు - పితృపతి = యముడు {పితృపతి - పితరుల ఱేడు, యముడు}; మహాత్ముడు = మహిమాన్వితుడు; అర్యముడు = సూర్యుడు {అర్యముడు - సూర్యడు, పితృదేవతలలోనొకడు}; నృపా = రాజా;

5.2-48-| ఆ = ఆ; వర్షమందునర్యముఁడా - వర్షము = వర్షము, దేశము; అందున్ = లో; అర్యముడు = అర్యముడు; ఆ = ఆ; వర్షజనంబుగూడి - వర్ష = దేశ; జనంబున్ = ప్రజలతో; కూడి = కలిసి; హరిఁజిత్తములో - హరిన్ = నారాయణుని; చిత్తము = మనసు; లోన్ = లోపల; భావించి = ధ్యానించి; సంస్తవంబులుగావించుచుఁగాంతురతని - సంస్తవంబులు = స్తోత్రములు; కావించుచున్ = చేయుచు; కాంతురు = పొందెదరు; అతని = అతని యొక్క; కైవల్యంబున్ = కైవల్యమును;

5.2-49-| ఉత్తరకురుభూములఁదను - ఉత్తరకురుభూములన్ = ఉత్తరకురుదేశములందు; తను = తను; హత్తుకొని = దగ్గరకు తీసుకొని; వరాహదేవుఁడధిపతియైనన్ - వరాహదేవుడు = వరహావతారుడు; అధిపతి = అధిదేవత; ఐనన్ = కాగా; సత్తుగ - సత్తుగన్ = గట్టిగా; భూసతి = భూదేవి; యతనింజిత్తములో - అతనిన్ = అతనిని; చిత్తము = మనసు; లోన్ = లోపల; నిలిపి = నిలుపుకొని; పూజ = కొలచుట; చేయుచునుండున్ = చేయుచుండును;

5.2-50-| ఆ = ఆ; వర్షమందులనుబ్రజలా - వర్షము = వర్షము, దేశము; అందులను = లో; ప్రజలు = జనులు; ఆ = ఆ; విపుల = భూదేవి సహిత; వరాహమూర్తిననవతరంబున్ - వరాహమూర్తిన్ = యజ్ఞవరాహమును; అనవరతంబున్ = ఎడతెగక; సేవించి = పూజించి; కొలిచి = ధ్యానించి; సంస్తుతిఁగావించుచుఁగాంతురంతఁగైవల్యంబున్ - సంస్తుతిన్ = చక్కగా స్తుతించుటను; కావించుచున్ = చేయుచు; కాంతురు = పొందెదరు; అంతన్ = అంతట; కైవల్యంబున్ = మోక్షమును;=

5.2-51-| అరయఁగ - అరయగన్ = చూడగా; సీతాలక్ష్మణ - సీతా = సీతయు; లక్ష్మణ = లక్ష్మణుడు; పరివృతుఁడై - పరివృతుండు = చుట్టునున్నవాడు; ఐ = అయ్యి; వచ్చి = చేరి; రామభద్రుఁడుగడిమింబరఁగునధిదేవతగఁ గింపురుష మహావర్షమునకు - రామభద్రుడు = శ్రీరాముడు; కడిమిన్ = అతిశయముతో; పరగున్ = ప్రసిద్ధమగు; అధిదేవతగన్ = అధిదేవతగ; కింపురుష = కింపురుషము యనెడి; మహా = గొప్ప; వర్షమున్ = వర్షమున; కున్ = కు;=భూపవరేణ్యా - భుపవరేణ్య = మహారాజా {భూపవరేణ్యుడు - భూప (రాజు)లలో వరేణ్యుడు (ముఖ్యుడు), మహారాజు};

5.2-52-| అట్టి = అటువంటి; రామభద్రునంజనీసుతుఁడుగింపురుషగణముఁగూడి - రామభద్రున్ = శ్రీరాముని; అంజనీసుతుడు = ఆంజనేయుడు {అంజనీసుతుడు - అంజనీదేవి యొక్క పుత్రుడు, ఆంజనేయుడు}; కింపురుష = కింపురుషుల; గణమున్ = సమూహముతో; కూడి = కలిసి; పూజ = కొలచుట; చేసి = చేసి; తత్ప్రకాశకప్రధానమంత్రస్తోత్రపఠనములనుదగను - తత్ = అతనిని; ప్రకాశక = ప్రకాశము కలిగించెడు; ప్రధాన = ముఖ్య; మంత్ర = మంత్రములు; స్తోత్ర = స్తుతులను; పఠనములనున్ = చదువుటలను; తగనున్ = అవశ్యము; ప్రాప్తిజేయు = కలుగజేయును;

5.2-53-| భారతవర్షాధిపతియైన - భారతవర్ష = భరతవర్షమునకు; అధిపతి = అధిదేవత; ఐన = అయిన; బదరికాశ్రమముననున్న - బదరికాశ్రమమునన్ = బదరికాశ్రమములో; ఉన్న = ఉన్నట్టి; నారాయణుండు = విష్ణుని; భూనాథ = రాజా; యా - ఆ = ఆ; మహాత్ముని = మహాత్ముడిని; నారదాదులు - నారద = నారదుడు; ఆదులు = మొదలగువారు; భారతవర్షంబు = భరతవర్షమును; ప్రజలఁబ్రేమఁబాయక - ప్రజలన్ = (అందరి) జనులను; ప్రేమన్ = ప్రేమతో; పాయక = విడువక; చేరి = కలిసి; యుపాస్తి - ఉపాస్తి = ఆరాధించుట; చేయుచు - చేయుచున్ = చేయుచు; సాంఖ్యయోగంబునుపదేశముచితవృత్తినంది - సాంఖ్యయోగంబున్ = సాంఖ్యయోగమును; ఉపదేశము = ఉపదేశము {ఉపదేశము - సాధికారముగ అనువర్తనకు నేర్పుట}; ఉచిత = తగిన; వృత్తిన్ = విధముగ; అంది = పొంది;=యందఱునుగృతార్థులై - అందఱునున్ = సర్వులు; కృతార్థులు = ధన్యులు {కృతార్థుడు - కృత (నెరవేరిన) అర్థుడు (ప్రయోజనము గలవాడు), ధన్యుడు}; ఐ = అయ్యి; యట్టినారాయణదేవునారాధనంబు - అట్టి = అటువంటి; నారాయణ = నారాయణుడను; దేవున్ = దేవుని; ఆరాధనంబున్ = పూజించుట;=

5.2-53.1-| చేసి = చేసి; యాత్మఁజాలఁజింతించి - ఆత్మన్ = మనసున; చాలన్ = అధికముగ; చింతించి = ఆలోచించి; తత్ప్రకాశకములయిన - తత్ = అతనిని; ప్రకాశకములు = ప్రకాశము కలిగించునవి; అయిన = ఐన; మంత్రసంస్తవములఁబూజ - మంత్ర = మంత్రములు; సంస్తవములన్ = స్తోత్రములను; పూజన్ = కొలచుట; చేసి = చేసి; ముక్తిఁబొందుచునుండుదురచలమైన - ముక్తిన్ = ముక్తిని; పొందుచునుండుదురు = పొందుతుందురు; అచలము = చలించనిది; ఐన = అయినట్టి; భక్తిననుదినంబు - భక్తిన్ = భక్తితో; అనుదినంబున్ = ప్రతిదినము;

5.2-54-| భారతవర్షమునందుల - భారతవర్షమున్ = భరతవర్షము; అందులన్ = లో; సారాంశములైన - సారాంశములు = సారవంతములు; ఐన = అయినట్టి; పుణ్యశైలంబులు - పుణ్య = పుణ్యవంతములైన; శైలంబులు = పర్వతములు; గంభీర = లోతైన; ప్రవాహములుఁగలవారయనెఱిగింతు - ప్రవాహములు = నదీనదములు; కలవు = ఉన్నవి; ఆరయన్ = వివరముగ; ఎఱిగింతు = తెలిపెద; వానినవనీనాథా - వానినిన్ = వాటిని; అవనీనాథ = రాజా;

5.2-55-| మలయపర్వతంబును - మలయపర్వతంబునున్ = మలయపర్వతము; మంగళప్రస్థంబును - మంగళప్రస్థంబునున్ = మంగళప్రస్థపర్వతము; మైనాకంబునుద్రికూటంబును - మైనాకంబును = మైనాకపర్వతము; త్రికూటంబునున్ = త్రికూట పర్వతము; ఋషభపర్వతంబునుగూటరంబును - ఋషభపర్వతంబునున్ =

ఋషభపర్వతమును; కూటరంబునున్ = కూటర పర్వతము; గోల్లంబును - గోల్లంబునున్ = గోల్లపర్వతము; సహ్యాపర్వతంబును = సహ్యాద్రి; వేదగిరియును = వేదగిరి; ఋష్యమూకపర్వతంబును - ఋష్యమూకపర్వతంబునున్ = ఋష్యమూకపర్వతము; శ్రీశైలంబును - శ్రీశైలంబునున్ = శ్రీశైలము; వేంకటాద్రియునుమహేంద్రంబును - వెంకటాద్రియునున్ = వెంకటాద్రి; మహేంద్రంబునున్ = మహేంద్రగిరి; వారిధరంబును - వారిధరంబునున్ = వారిధరపర్వతము; వింధ్యపర్వతంబును - వింద్యపర్వతంబునున్ = వింధ్యపర్వతములును; శుక్తిమత్పర్వతంబును - శుక్తిమత్పర్వతంబునున్ = శుక్తిమత్ పర్వతములును; ఋక్షగిరియునుపారియాత్రంబును - ఋక్షగిరియును = ఋక్షగిరి; పారియాత్రంబునున్ = పారియాత్ర పర్వతములు; ద్రోణపర్వతంబును - ద్రోణపర్వతంబునున్ = ద్రోణాచలము; చిత్రకూటంబును = చిత్రకూటము; గోవర్థనాద్రియును = గోవర్ధనగిరి; రైవతకంబునుగుకుంభంబును - రైవతకంబునున్ = రైవతక పర్వతములు; కుకుంభంబును = కుకుంభగిరులు; నీలగిరియునుగాకముఖంబునునింద్రకీలంబును - నీలగిరియును = నీలగిరి; కాకముఖంబును = కాకముఖ కొండలు; ఇంద్రకీలంబును = ఇంద్రకీలాద్రి; రామగిరియును నాదిగాఁగల - రామగిరియును = రామగిరి; ఆదిగా = మొదలగునవియై; కల = ఉన్నట్టి; పుణ్యపర్వతంబు లనేకంబులుగలవా - పుణ్య = పుణ్యవంతములైన; పర్వతంబులు = పర్వతములు; అనేకంబులలు = లెక్కకుమిక్కలి; కలవు = ఉన్నవి; ఆ = ఆ; పర్వతపుత్రికలైన - పర్వత = పర్వతముల యొక్క; పుత్రికలు = పుట్టినవి; ఐన = అయిన; చంద్రపటయు దామ్రపర్ణియునవటోదయుఁగృతమాలయు - చంద్రపటయున్ = చంద్రవటము; తామ్రపర్ణియున్ = తామ్రపర్ణి; అవటోదయయున్ = అవటోదయ; కృతమాలయున్ = కృతమాల; వైహాయసియుఁగావేరియు - వైహాయసియున్ = వైహాయసి; కావేరియున్ = కావేరి; వేణియుఁబయస్వినియుఁబయోదయు - వేణియున్ = వేణీ; పయస్వియున్ = పయస్వి; పయోదయున్ = పయోద; శర్కరావర్తయుఁదుంగభద్రయుఁగృష్ణవేణియు - శర్కరావర్తయున్ = శర్కరావర్తి; తుంగభద్రయున్ = తుంగభద్ర; కృష్ణవేణియున్ = కృష్ణవేణి; భీమరథియు - భీమరథియున్ = భీమరథి; గోదావరియు - గోదావరియున్ = గోదావరి; నిర్వింధ్యయుఁబయోష్ణియుఁదాపియు - నిర్వింధ్య = నిర్వింధ్య; పయోష్ణియున్ = పయోష్ణి; తాపియున్ = తాపి; రేవానదియు - రేవానదియున్ = రేవానది; శిలానదియు - శిలానదియున్ = శిలానది; సురసయుఁజర్మణ్వతియు - సురసయున్ = సురస; చర్మణ్వతియున్ = చర్మణ్వతి; వేదస్మృతియు - వేదవతియున్ = వేదవతి; ఋషికుల్యయుఁద్రిసమయుఁగౌశికయు - ఋషికుల్యయున్ = ఋషికుల్య; త్రిసమయున్ = త్రిసమ; కౌశికయున్ = కౌశిక; మందాకినియు - మందాకినియున్ = మందాకిని; యమునయు - యమునయున్ = యమున; సరస్వతియుఁదృషద్వతియు - సరస్వతియున్ = సరస్వతి; తృషద్వతియున్ = తృషద్వతి; గోమతియు - గోమతియున్ = గోమతి; సరయువును - సరయువునున్ = సరయువు; భోగవతియు - భోగవతియున్ = భోగవతి; సుషుమయు - సుషుమయున్ = సుషుమ; శతద్రువునుజంద్రభాగయు - శతద్రువును = శతద్రువ; చంద్రభాగయున్ = చంద్రభాగ; మరుద్వృథయు - మరుద్వృథయున్ = మరుద్వృథ; వితస్తయునసిక్నియు - వితస్తయును = వితస్త; అసిక్నియున్ = అసిక్ని; విశ్వయుననునీ - విశ్వ = విశ్వ; అను = అనెడి; ఈ = ఈ; మహానదులును - మహా = గొప్ప; నదులునున్ = నదులు {నదులు - తూర్పునకు ప్రవహించు ప్రవాహములు}; నర్మద = నర్మద; సింధువు = సింధు; శోణ = శోణ; యను - అను = అనెడి; నదంబులునునైన - నదంబులునున్ = నదములు {నదములు - పడమరకు ప్రవహించు ప్రవాహములు}; ఐన =

అయిన; మహాప్రవాహంబులీ - మహా = గొప్ప; ప్రవాహంబులు = నదీనదములు; ఈ = ఈ; భారతవర్షంబునఁగలవు - భారతవర్షంబునన్ = భరతవర్షమునందు; కలవు = ఉన్నవి; అందు - అందున్ = వాటిలో; స్నాతులైన - స్నాతులు = స్నానముచేసినవారు; ఐన = అయిన; మానవులు = మనుషులు; ముక్తింజెందుదురు - ముక్తిన్ = ముక్తిని; చెందుదురు = పొందుదురు; మఱియునీ - మఱియున్ = ఇంకను; ఈ = ఈ; భారతవర్షంబున - భారతవర్షంబునన్ = భారతవర్షమున; జన్మించిన = పుట్టిన; పురుషులు = జనులు; శుక్ల = తెల్లని; లోహిత = ఎర్రని; కృష్ణవర్ణ - కృష్ణ = నల్లని; వర్ణ = రంగులు కలిగిన; రూపంబులగు - రూపంబులు = రూపములు; అగు = కలిగి; త్రివిధకర్మంబులంజేసి - త్రి = మూడు (3) {త్రివిధకర్మములు - సత్త్వరజోతమోగుణములు కలిగిన కర్మములు}; విధ = విధములైన; కర్మములన్ = కర్మల; చేసి = వలన; క్రమంబుగ - క్రమంబుగన్ = వరుసగా; దేవ = దేవలోక; మనుష్య = మానవలోక; నరక = నరకలోక; గతులను - గతులు = జన్మాంతర ప్రాప్తములు; అను = అనెడి; త్రివిధగతులంబొందుదురు - త్రి = మూడు (3); విధ = రకముల; గతులన్ = జన్మాంతర ప్రాప్తములు; పొందుదురు = పొందెదరు; వినుము = వినుము; రాగద్వేషాదిశూన్యుండునవాఙ్మానసగోచరుండు ననాధారుండునగు - రాగద్వేషాదిశూన్యుండు = నారాయణుడు {రాగద్వేషాదిశూన్యుడు - రాగము ద్వేషములాంటివి లేనివాడు, విష్ణువు}; అవాఙ్మానసగోచరుండు = నారాయణుడు {అవాఙ్మానసగోచరుడు - వాక్కు (వర్ణించుటకు) మానస (ఊహించుటకు) అగోచరుండు (అందనివాడు), విష్ణువు}; అనాధారుండును = నారాయణుడు {అనాధారుడు - పేరు ఆధారము అవసరములేని వాడు, విష్ణువు}; అగు = అయిన; శ్రీవాసుదేవమూర్తియందుఁజిత్తంబునిలిపి - శ్రీ = శుభకరుడైన; వాసుదేవమూర్తి = శ్రీకృష్ణుని {వాసుదేవమూర్తి - వాసుదేవ (వసుదేవుని పుత్రుడు) యొక్క మూర్తి (విగ్రహము), శ్రీకృష్ణుడు}; అందున్ = ఎడల; చిత్తంబున్ = మనసును; నిలిపి = లగ్నముచేసి; భక్తియోగంబుననారాధించెడు - భక్తియోగంబునన్ = భక్తియోగముతో; ఆరాధించెడు = కొలిచెడు; మహాత్ముల - మహాత్ములు = గొప్పవారు; విద్యాగ్రంథి - అవిద్యాగ్రంథి = అవిద్యయనెడిముడి; దహనంబుగావించుటజేసి - దహనంబున్ = నాశనము; కావించుటన్ = చేయుట; చేసి = వలన; పరమ = అత్యుత్తమ; భాగవతోత్తములు - భాగవత = భాగవతులలో; ఉత్తములు = శ్రేష్ఠులు; పొందెడునుత్తమ - పొందెడున్ = పొందెడి; ఉత్తమ = ఉత్తమమైన; గతింజెందుదురు - గతిన్ = గతిని; చెందుదరు = పొందెదరు; కావున - కావునన్ = అందుచేత; భారతవర్షంబు - భారతవర్షంబున్ = భారతవర్షమున; మిగులనుత్తమంబని - మిగులన్ = అధికముగ; ఉత్తమంబు = ఉత్తమమైనది; అని = అని; మహాపురుషులిట్లు - మహా = గొప్ప; పురుషులు = మానవులు; ఇట్లు = ఈ విధముగ; స్తుతించుచుండుదురు - స్తుతించుచుందురు = కీర్తించుతుందురు;

5.2-56-| భారతవర్షజంతువుల - భారతవర్ష = భారతవర్షపు; జంతువుల = ప్రాణుల; భాగ్యములేమని - భాగ్యములు = అదృష్టములు; ఏమని = ఎంతయో ఎలా; చెప్పవచ్చునీ - చెప్పవచ్చును = చెప్పగలము; ఈ = ఈ; భారతవర్షమందు - భారతవర్షమున్ = భారతవర్షము; అందున్ = లో; హరిపల్మఱుఁబుట్టుచు - హరి = నారాయణుడు; పల్మఱు = అనేకసార్లు; పుట్టుచున్ = అవతరించుచుతూ; జీవకోటికిన్ - జీవ = ప్రాణుల; కోటి = సమస్తమున; కిన్ = కు; ధీరతతోడఁదత్త్వముపదేశము - ధీరత = ధీశక్తి; తోడన్ = తోటి; తత్త్వము = తత్త్వమును; ఉపదేశము = ఉపదేశించుట; చేయుచుఁజెల్మిజేయుచున్నారయ - చేయుచున్ = చేయుచు; చెల్మి = చెలిమి, స్నేహము; చేయుచున్ = చేయుచూ; ఆరయన్ = తరచి చూసిన;

బాంధవాకృతిఁగృతార్థులఁజేయుచుండునుసెంతయున్ - బాంధవ = బంధువు; ఆకృతిన్ = వలె; కృతార్థులన్ = ధన్యులను; చేయుచుండును = చేయుచుండును; ఎంతయున్ = అధికముగ;

5.2-57-| తన = తన యొక్క; జన్మకర్మములనుంగొనియాడెడివారికెల్లఁగోరినవెల్లందనియఁగనొసఁగుచు - జన్మ = అవతారములు; కర్మములనున్ = ఆచరణలను; కొనియాడెడి = కొనియాడు; వారి = వారల; కిన్ = కు; ఎల్లన్ = అందరకు; కోరినవి = మనోరథములను; ఎల్లన్ = అన్నిటిని; తనియన్ = తనివితీరునట్లుగ; ఒసగుచున్ = ఇచ్చుచును;=మోక్షంబనయముఁగృపచేయుఁగృష్ణుడవనీనాథా - మోక్షంబు = మోక్షమును; అనయమున్ = తప్పక; కృపచేయు = దయతో కలుగజేయును; కృష్ణుడు = శ్రీకృష్ణుడు; అవనీనాథా = రాజా {అవనీనాథుడు - అవని (భూమికి) నాథుడు (ప్రభువు), రాజు};=

5.2-58-| ఇట్లు = ఈ విధముగ; భారతవర్షంబునందుల - భారతవర్షంబున్ = భారతవర్షము; అందులన్ = లో; జనంబులకునెద్దియునసాధ్యంబు - జనంబుల్ = ప్రజలు; కున్ = కు; ఎద్దియున్ = ఏదీకూడ; అసాధ్యంబు = సాధ్యముకానిది అన్నది; లేదు = లేదు; నారాయణస్మరణంబు - నారాయణ = విష్ణుని; స్మరణంబున్ = ధ్యానించుటవలన; సకల = అఖిల; దురితంబులనడంచు - దురితంబులు = పాపములును; అడంచున్ = అణగజేయును; తన్నామస్మరణ - తత్ = ఆతని; నామ = నామములను; స్మరణ = తలచుటలు; రహితంబులైన - రహితంబులు = లేనివి; ఐన = అయిన; యజ్ఞ = యజ్ఞములు; తపోదానాదులు - తపస్ = తపస్సులు; దాన = దానములు; ఆదులు = మొదలగునవి; దురితంబులనడంప - దురితంబులన్ = పాపములను; అడపన్ = అణచుటలు; లేవు = చేయలేవు; బ్రహ్మకల్పాంతంబుబ్రదికెడి - బ్రహ్మకల్ప = బ్రహ్మకల్పము; అంతంబున్ = చివరివరకు; బ్రతికెడు = జీవించెడు; యితర - ఇతర = మిగిలిన; స్థానంబునంబునర్జన్మభయంబున - స్థానంబున్ = ప్రదేశములలో; పునర్జన్మ = పునర్జన్మల వలన; భయంబునన్ = భయముతో; భీతిల్లుచునుండుటకన్న - భీతిల్లుచున్ = భీతిచెందుతూ; ఉండుట = ఉండుట; కన్నన్ = కంటెను; భారతవర్షంబునందు - భారతవర్షంబున్ = భారతవర్షము; అందున్ = లో; క్షణమాత్రంబు = క్షణము కాలము యైనను; మనంబున - మనంబునన్ = మనసులో; సర్వసంగపరిత్యాగంబు - సర్వసంగపరిత్యాగంబున్ = అఖిల సాంగత్యములను పూర్తిగ వదలుట; చేసిన = చేసినట్టి; పురుషశ్రేష్ఠునకు - పురుష = పురుషులలో; శ్రేష్ఠున్ = శ్రేష్ఠున; కున్ = కు; శ్రీమన్నారాయణపదప్రాప్తి - శ్రీమత్ = శ్రీమంతమైన; నారాయణ = హరి; పద = పదమును; ప్రాప్తిన్ = పొందుటను; యతిసులభంబుగ - అతి = మిక్కలి; సులభంబుగన్ = సుళువుగ; సంభవించుంగావుననట్టి - సంభవించున్ = కలుగును; కావునన్ = అందుచేత; అట్టి = అటువంటి; యుత్తమంబగునీ - ఉత్తమంబు = ఉత్తమమైనది; అగు = అయిన; ఈ = ఈ; భారతవర్షంబె = భారతవర్షమే; కోరుచుండుదురు = కోరుతుందురు; మఱియునెక్కడ - మఱియున్ = ఇంకను; ఎక్కడ = ఎక్కడైతే; వైకుంఠుని = హరి {వైకుంఠుడు - వైకుంఠమున ఉండెడివాడు, విష్ణువు}; కథావాసనలేకుండునే - కథా = కథల; వాసనలు = అనుభూతార్థస్మృతి; లేకుండున్ = లేకుండగ ఉండునో; ఏ = ఏ; దేశంబున - దేశంబునన్ = దేశములోనైతే; సత్పురుషులైన - సత్పురుషులు = మంచివారు; ఐన = అయిన; పరమభాగవతులు - పరమ = అత్యుత్తమ; భాగవతులు = భాగవతులు {భాగవతులు - భాగవతఅనుయాయులు}; లేకుండుదురే - లేకుండుదురు = ఉండరో; ఏ = ఏ; భూమిని -

భూమినిన్ = దేశములోనైతే; యజ్ఞేశ్వరుని - యజ్ఞేశ్వరునిన్ = హరిని {యజ్ఞేశ్వరుడు - యజ్ఞములకు ఈశ్వరుడు, విష్ణువు}; మహోత్సవంబులు - మహా = గొప్ప; ఉత్సవంబులు = ఉత్సవములు; లేక = లేకుండగ; యుండునది - ఉండున్ = ఉండునో; అది = అది; సురేంద్రలోకంబైననుండదగదు - సురేంద్ర = దేవేంద్ర; లోకంబున్ = లోకము; ఐనను = అయినప్పటికిని; ఉండన్ = ఉండుటకు; తగదు = తగినదికాదు; జ్ఞానానుష్ఠానద్రవ్యకలాపంబులచేత - జ్ఞాన = సుజ్ఞానము; అనుష్ఠాన = మంచినడవడిక, ఆచారములు; ద్రవ్య = పదార్థములను; కలాపంబుల = వినియోగములు; చేతన్ = వలన; మనుష్యజాతింబొంది - మనుష్య = మానవ; జాతిన్ = జాతి యందు జనించుటను; పొంది = పొంది; తపంబున - తపంబునన్ = తపస్సువలన; ముక్తింబొందకుండెనేని - ముక్తిన్ = ముక్తిని; పొందకుండెను = పొందకండగ; ఏని = ఉండెనేని; మృగంబులమాడ్కినతండుదనకుందానె - మృగంబుల్ = జంతువుల; మాడ్కిన్ = వలె; అతండు = అతడు; తనకుందానే = తనకు తనే; బంధనంబునొందు - బంధనంబున్ = బంధనములను; ఒందున్ = పొందును; భారతవర్షంబునందుఁబ్రజలచేత - భారతవర్షంబున్ = భారతవర్షము; అందున్ = లో; ప్రజల్ = జనుల; చేతన్ = చేత; శ్రద్ధాయుక్తంబుగాననుష్ఠింపంబడిన - శ్రద్ధా = శ్రద్ధతో; యుక్తంబుగాన్ = కూడినట్టి; అనుష్ఠింపంబడిన = ఆచరింపబడిన; యజ్ఞంబులయందు - యజ్ఞంబుల్ = యాగముల; అందున్ = అందు; వేల్వంబడు = వేల్చబడెడి {వేల్చుట - అగ్నిహోత్రమున నేయి మొదలగునవి సమర్పించుట}; హవిస్సులనుబెక్కు - హవిస్సులన్ = హవిస్సులను {హవిస్సు - అగ్నిహోత్రమున వేల్చుటకైన ఇగర్చబడిన అన్నము నెయ్యి}; పెక్కు = అనేకమైన; నామంబులంబుండరీకాక్షుండంది - నామంబులన్ = పేర్లతో; పుండరీకాక్షుండు = నారాయణుడు; అంది = స్వీకరించి; తనమీఁది - తన = తన; మీది = పైని; భక్తి - భక్తిన్ = భక్తిని; యధికంబుగాఁజేయునట్టి - అధికంబుగాన్ = ఎక్కువగా; చేయున్ = చేసెడి; అట్టి = అటువంటి; భారతవర్షంబునందలి - భారతవర్షంబున్ = భారతవర్షము; అందలి = లోని; ప్రజమీఁదంగరుణించి - ప్రజ = జనుల; మీదన్ = పైన; కరుణించి = దయచూపి; సర్వేశ్వరుండిహపర సౌఖ్యంబుల నొసంగుచుండు - సర్వేశ్వరుండు = హరి; ఇహ = ఈ లోకపు; పర = పరలోకపు; సౌఖ్యంబులన్ = సుఖములను; ఒసగుచుండున్ = ఇచ్చుచుండును; జంబూద్వీపంబున - జంబూద్వీపంబునన్ = జంబూద్వీపమునందు; సగరాత్మజులశ్వమేధాశ్వంబునన్వేషింపంబూని - సగర = సగరుని {సగర - సగరుడు యనెడి చక్రవర్తి, ఇతని మాయమైన యజ్ఞాశ్వము కొరకు భూమిని తవ్విరి అక్కడనే సాగరము ఏర్పడెను}; ఆత్మజులు = పుత్రులు; అశ్వమేధా = అశ్వమేధయాగము యొక్క; అశ్వంబున్ = గుర్రమును; అన్వేషింపన్ = వెదకుటను; పూని = పూనుకొని; భూఖననంబు - భూ = భూమిని; ఖననంబు = తవ్వుట; చేయుటంజేసి - చేయుటన్ = చేయుట; చేసి = వలన; స్వర్ణప్రస్థ = స్వర్ణప్రస్థము; చంద్రశుక్లావర్తన - చంద్రశుక్ల = చంద్రశుక్లము; ఆవర్తన = ఆవర్తనము; రమణకమందేహారుణ - రమణక = రమణకము; మందేహారణ = మందేహారణము; పాంచజన్య = పాంచజన్యము; సింహళ = సింహళము; లంకాద్వీపంబులననెనిమిది - లంకా = లంక యనెడు; ద్వీపంబులు = దీవులను; అనన్ = అనెడి; ఎనిమిది = ఎనిమిది (8); యుపద్వీపంబులుగలిగె - ఉపద్వీపంబులు = ఉపద్వీపములు; కలిగెన్ = ఏర్పడెను;=

5.2-59-| లక్ష = లక్ష (100000); యోజనముల = యోజనముల కొలతగల; లవణాబ్ది - లవణ = ఉప్పు; అబ్దిన్ = సముద్రముచే; పరివృతమగుచు - పరివృతము = చుట్టబడినది; అగుచున్ = అగుచు; జంబూద్వీపమతిశయిల్లు - జంబూద్వీపము = జంబూద్వీపము; అతిశయిల్లు = పెచ్చుమీరును; విను = వినుము; రెండులక్షల = రెండులక్షల

(200000); విస్తృతముగను = వెడల్పుతో; ప్లక్షద్వీపముండునా - ప్లక్షద్వీపము = ప్లక్షద్వీపము; ఉండున్ = ఉండును; ఆ = ఆ; క్షారసాగరముఁజుట్టి - క్షార = ఉప్పు; సాగరమున్ = సముద్రమును; చుట్టి = చుట్టుకొని; యందుల - అందులన్ = అందులో; రమ్యమై - రమ్యము = మనోహరము; ఐ = అయ్యి; యొప్పెడు - ఒప్పెడు = చక్కగనుండెడి; వృక్షంబు = వృక్షము; ప్లక్షంబు = జువ్విచెట్టు; విదితముగనుదనరునా - విదితముగను = ప్రసిద్ధముగను; తనరున్ = అతిశయించును; ఆ = ఆ; ద్వీపంబుదరునామ - ద్వీపంబు = ద్వీపము; తరు = వృక్షము; నామ = కీర్తి యొక్క; మహిమచే - మహిమ = గొప్పదనము; చేన్ = చేత; మిగులఁబ్లక్షంబన - మిగులన్ = మిక్కిలిగ; ప్లక్షంబు = ప్లక్షద్వీపము; అనన్ = అనగా; మించిరహినినందు - మించి = అతిశయించి; అహిని = భూమి; అందున్ = పైన;

5.2-59.1-| సంచరించునట్టి - సంచరించున్ = వర్తించెడి; అట్టి = అటువంటి; వారలకగ్నిదేవుఁడమరునాదిదేవతయుఁగనందులోననా - వారల్ = వారల; కున్ = కు; అగ్నిదేవుడు = అగ్నిదేవుడు; అమరున్ = చక్కగనమరియుండు; ఆదిదేవతయుగ = ముఖ్యదేవతగా; అందులోనన్ = దానిలో; ఆ = ఆ; ప్రియవ్రత = ప్రియవ్రతుని; పుత్రుండునిధ్మజిహ్వుఁడగు - పుత్రుండు = కుమారుడు; ఇధ్మజిహ్వుడు = ఇధ్మజిహ్వుడు; అగు = అయిన; మహీవరుండు = రాజు {మహీవరుడు - మహి (భూమి)కి వరుడు, రాజు};

5.2-60-| నరేంద్రా - నరేంద్ర = రాజా; యా - ఆ = ఆ; యిధ్మజిహ్వుండా - ఇధ్మజిహ్వుండు = ఇధ్మజిహ్వుడు; ఆ = ఆ; ప్లక్షద్వీపంబునేడు - ప్లక్షద్వీపంబున్ = ప్లక్షద్వీపమును; ఏడు = ఏడు (7); వర్షంబులుగ - వర్షంబులుగన్ = వర్షములుగ; విభజించి = భాగములుగజేసి; యందునా - అందున్ = వానికి; ఆ = ఆ; వర్షనామధారులుగానుండు - వర్ష = వర్షములయొక్క; నామ = పేరు; ధారులుగా = ధరించినవారై; ఉండున్ = ఉండెడి; తన = తన యొక్క; పుత్రులగు - పుత్రులు = కుమారులు; అగు = అయిన; శివ = శివ; యశస్య = యశస్య; సుభద్ర = సుభద్ర; శాంత = శాంత; క్షేమాభయామృతులనియెడునేడుగురనేడు - క్షేమ = క్షేమ; అభయ = అభయ; అమృతల్ = అమృత; అనియెడు = అనెడు; ఏడుగురన్ = ఏడుగురను (7); ఏడు = ఏడు (7); వర్షంబులకధిపతులంగావించి - వర్షంబుల్ = వర్షముల; కున్ = కు; అధిపతులన్ = రాజులు; కావించి = చేసి; తపంబునకుంజనియె - తపంబున్ = తపస్సు చేసుకొనుట; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; ఆ = ఆ; వర్షంబుల = వర్షముల, దేశముల; యందు - అందున్ = లో; మణికూట = మణికూటము; వజ్రకూటనింద్రసేన - వజ్రకూట = వజ్రకూటము; ఇంద్రసేన = ఇంద్రసేనము; జ్యోతిష్మద్ధూమ్రవర్ణ - జ్యోతిష్మత్ = జ్యోతిష్మత్తు; ధూమ్రవర్ణ = ధూమ్రవర్ణము; హిరణ్యగ్రీవ = హిరణ్యగ్రీవము; మేఘమాలలను - మేఘమాల = మేఘమాల; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లుగల; సప్తకులపర్వతంబులునునరుణయు - సప్త = ఏడు (7); కులపర్వతంబులునున్ = కులపర్వతములును; అరుణయున్ = అరుణ; నృమణయునాంగీరసయు - నృమణయున్ = నృమణ; ఆంగీరసయున్ = ఆంగీరస; సావిత్రియు - సావిత్రియున్ = సావిత్రి; సుప్రభాతయు - సుప్రభాతయున్ = సుప్రభాత; ఋతంభరయు - ఋతంభరయున్ = ఋతంభర; సత్యంభరయునన - సత్యంభరయున్ = సత్యంభర; అన = అనెడి; సప్తమహానదులునునా - సప్త = ఏడు (7); మహా = గొప్ప; నదులునున్ = నదులు; ఆ = ఆ; నదులయందు - నదుల = నదుల; అందున్ = లో; సుస్నాతులగుచు - సుస్నాతులు = చక్కగ స్నానము చేసినవారు; అగుచున్ = అగుచు;

గతపాపులైన - గత = పోయిన; పాపులున్ = పాపములుగలవారు; ఐన = అయిన; హంస = హంసలు; పతంగోర్ధ్వాయనసత్యాంగులను - పతంగ = పతంగులు; ఊర్ధ్వాయన = ఊర్ధ్వాయనులు; సత్యాంగులు = సత్యాంగులు; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లుగల; చాతుర్వర్ణ్యంబునుగలగి - చాతుర్వర్ణంబునున్ = నాలుగు కులములును; కలిగి = కలిగి; యుండునందుఁబురుషులు - ఉండున్ = ఉండును; అందున్ = దానిలోని; పురుషులు = జనులు; సహస్రవత్సరజీవులును - సహస్ర = వేయి (1000); వత్సర = సంవత్సరములు; జీవులును = జీవించెడివారును; దేవతాసములును - దేవతా = దేవతలకు; సములున్ = సమానమైనవారు; దృష్టిమాత్రంబునంగ్లమస్వేదాదిరహితంబగు నపత్యోత్పాదనంబుగలవారలగుచు - దృష్టి = దర్శన; మాత్రంబున్ = మాత్రముచేత; క్లమ = అలసట; స్వేద = చమట; ఆది = మొదలగు; రహితంబున్ = లేకపోవుట; అగు = కలిగి; అపత్య = సంతతిని; ఉత్పాదనంబు = పుట్టించుట; కలవారలు = కలవారు; అగుచున్ = అగుచు; వేదత్రయాత్మకుండును - వేదత్రయ = ఋగ్వేద యజుర్వేద అధర్వణవేదములు; ఆత్మకుండును = ఆత్మగలవాడును; స్వర్గద్వారభూతుండును - స్వర్గ = స్వర్గము యొక్క; ద్వార = ప్రవేశము; భూతుండును = అయినవాడు; భగవత్స్వరూపియునగు - భగవత్ = భగవంతున్; స్వరూపియున్ = స్వరూపముకలవాడు; అగు = అయిన; సూర్యుని = సూర్యుని; వేదత్రయమ్మున - వేదత్రయమ్మునన్ = వేదత్రయముతో; సేవింపుదురు = కొలచెదరు; ప్లక్షద్వీపంబాదిగామీఁదటి - ప్లక్షద్వీపంబు = ప్లక్షద్వీపము; ఆదిగా = మొదలైన; మీదటి = పైనున్న; ద్వీపపంచకంబునందలి - ద్వీపపంచకంబున్ = ఐదు ద్వీపములు; అందలి = వానిలోని; పురుషులకు నాయురింద్రియ - పురుషుల్ = మానవుల; కున్ = కు; ఆయుః = ఆయుష్షు; ఇంద్రియ = ఇంద్రియముల; పటుత్వంబులునుదేజోబలంబులును దోడనెజనియించుచుండు - పటుత్వంబులున్ = సామర్థ్యములు; తేజస్ = తేజస్సు; బలంబులున్ = శక్తి; తోడనె = పుట్టుకతోనే; జనియించుచుండు = కలిగి ఉండును;=

5.2-61-| ప్లక్షద్వీపము - ప్లక్ష = ప్లక్షము యనెడి {ప్లక్షము - జువ్విచెట్టు}; ద్వీపము = ద్వీపము; ద్విగుణీత - ద్విగుణిత = రెండు {ద్విగుణిత - రెండుచేత గుణింపబడినది, రెట్టింపు, రెండు}; లక్షేక్షురసాబ్ధి - లక్ష = లక్షల; ఇక్షురస = చెరకురసపు; అబ్ధి = సముద్రమును; చుట్టిరా = చుట్టూతా; విలసిల్లున్నిక్షురసోదద్విగుణంబక్షయముగ - విలసిల్లున్ = విరాజిల్లును; ఇక్షురస = చెరకురసపు; ఉదత్ = సముద్రమునకు; ద్విగుణంబు = రెట్టింపునకు; అక్షయముగ = తరుగకుండగ;=శాల్మలీమహాద్వీపమిలన్ - శాల్మలీ = శాల్మలి యనెడు {శాల్మలి - బూరుగుచెట్టు}; ద్వీపము = ద్వీపము; ఇలన్ = భూమండలమున;

5.2-62-| అందు = దానిలో; శాల్మలీవృక్షంబు = బూరుగుచెట్టు; ప్లక్షాయామంబై - ప్లక్ష = జువ్విచెట్లంత; ఆయామంబు = విస్తృతి కలగి; ఐ = అయ్యి; తేజరిల్లునా - తేజరిల్లు = విరాజిల్లును; ఆ = ఆ; వృక్షరాజంబునకు నధోభాగంబునం బతత్రిరాజుగానుండు - వృక్ష = వృక్షములలో; రాజంబున్ = గొప్పదాని; కున్ = కి; అధః = క్రింది; భాగంబునన్ = పక్క; పతత్రి = పక్షులకు {పతత్రి - రెక్కలుగలది, పక్షి}; రాజు = రాజు; కాన్ = అయ్యి; ఉండు = ఉండెడి; గరుత్మంతుండు = గరుత్మంతుడు; నిలుకడగా = స్థిరముగా; వసించునా - వసించున్ = నివసించును; ఆ = ఆ; శాల్మలీవృక్షంబు = బూరుగుచెట్టు; పేరనా - పేరన్ = పేరుతో; ఆ = ఆ; ద్వీపంబు - ద్వీపంబున్ = ద్వీపమును; శాల్మలీద్వీపంబనవిలసిల్లు - శాల్మలీద్వీపంబున్ =

శాల్మలీద్వీపము; అనన్ = అనగా; విలసిల్లున్ = ప్రసిద్ధమగును; ఆ = ఆ; ద్వీపపతియైన - ద్వీప = ద్వీపమునకు; పతి = ప్రభువు; ఐన = అయినట్టి; ప్రియవ్రతాత్మజుండగు - ప్రియవ్రత = ప్రియవ్రతుని; ఆత్మజుండు = పుత్రుడు; అగు = అయినట్టి; యజ్ఞబాహువుదన - యజ్ఞబాహువు = యజ్ఞబాహువు; తన = తనయొక్క; పుత్రులగు - పుత్రులు = కుమారులు; అగు = అయినట్టి; సురోచన = సురోచనుడు; సౌమనస్య = సౌమనస్యుడు; రమణక = రమణకుడు; దేవబర్హ = దేవబర్హుడు; పారిబర్హాప్యాయనాభిజ్ఞాతులనియెడువారి - పారిబర్హ = పారిబర్హుడు; ఆప్యాయన = ఆప్యాయనుడు; అభిజ్ఞాతులు = అభిజ్ఞాతుడు; అనియెడి = అనెడి; వారి = వారియొక్క; పేరనేడు - పేరన్ = పేరుతో; వర్షంబులనేర్పఱచి - వర్షంబులన్ = వర్షములను; ఏర్పరచి = ఏర్పాటుచేసి; యా - ఆ = ఆ; వర్షంబులయందేడ్వురఁగుమారులనభిషిక్తులంజేసెనా - వర్షంబులన్ = వర్షముల; అందున్ = అందును; ఏడ్వురన్ = ఏడుగురు (7); కుమారులన్ = పుత్రులను; అభిషిక్తులన్ = పట్టాభిషిక్తులునుగా; చేసెన్ = చేసెను; ఆ = ఆ; వర్షంబుల - వర్షంబులన్ = వర్షముల, దేశముల; యందు - అందున్ = లో; స్వరస = స్వరసము; శతశృంగ = శతశృంగము; వామదేవ = వామదేవము; కుముద = కుముదము; ముకుంద = ముకుందము; పుష్పవర్ష = పుష్పవర్షము; శతశ్రుతులను - శతశ్రుతులు = శతశ్రుతము; అను = అనెడి; పర్వతసప్తకంబుననుమతియు - పర్వత = పర్వతముల; సప్తకంబునున్ = ఏడును (7); అనుమతియున్ = అనుమతి {అనుమతి - ఒక కళ తక్కువైన చంద్రుడుగల పౌర్ణమి}; సినీవాలియు - సినీవాలియున్ = సినీవాలి {సినీవాలి - చంద్రకళ కనబడెడి అమావాస్య}; సరస్వతియుఁగుహువును - సరస్వతియున్ = సరస్వతి; కుహువునున్ = కుహువు {కుహువు - చంద్రకళ కానరాని అమావాస్య}; రజనియు - రజనియున్ = రజని {రజని - రాత్రి}; నందయు - నందయున్ = నంద {నంద - శుక్లపక్షమునుండి మొదటి ఐదు తిథులు (పాడ్యమి విదియ తదియ చవితి పంచమి)}; రాకయునను - రాకయున్ = రాక {రాక - నిండు పౌర్ణమి, సంపూర్ణ కళలతో కూడిన చంద్రుడుగల పున్నమి}; అను = అనెడి; సప్త = ఏడు; మహానదులునుగలవునందు - మహా = పెద్ద; నదులునున్ = నదులు; కలవు = ఉన్నవి; అందు = వానిలో; శ్రుతధర = శ్రుతధరులు; విద్యాధర = విద్యాధరులు; వసుంధరేధ్మధరసంజ్ఞలగునా - వసుంధర = వసుంధరులు; ఇధ్మధర = ఇధ్మధరులు; సంజ్ఞలన్ = అనెడి పేర్లతో; అగున్ = ఉండెడి; ఆ = ఆ; వర్షపురుషులు - వర్ష = వర్షునందలి, దేశపు; పురుషులున్ = వారు; భగవత్స్వరూపుండు - భగవత్ = భగవంతుని యొక్క; స్వరూపుండు = స్వరూపమైనవాడును; వేదమయుండునాత్మస్వరూపుండునగు - వేద = వేదములతో; మయుండునున్ = నిండినవాడును; ఆత్మ = పరమాత్మ; స్వరూపుండున్ = స్వరూపమైనవాడును; అగు = అయినట్టి; సోముని - సోమునిన్ = సోముడిని; వేదమంత్రంబులచేనారాధింపుదురా - వేద = వేదములందలి; మంత్రంబుల్ = మంత్రముల; చేన్ = చేత; ఆరాధింపుదురు = పూజింతురు; ఆ = ఆ; ద్వీపంబు - ద్వీపంబున్ = ద్వీపము, ఖండము; లక్షచతుష్టయ = లక్షలు నాలుగు (400000); పరిమిత = మేర; యోజనవిస్తృతంబయిన - యోజన = యోజనముల; విస్తృతంబున్ = విస్తృతి కలగినది; అయిన = అయినట్టి; సురాసముద్రంబుచేనావృతంబై - సురా = మధ్యపు, సురారసపు; సముద్రంబున్ = సముద్రము; చేతన్ = వలన; ఆవృతంబున్ = చుట్టబడినది; ఐ = అయ్యి; తేజరిల్లునందు - తేజరిల్లున్ = అతిశయించును; అందు = దానికి;

5.2-63-| భూనాథ = రాజా; యా - ఆ = ఆ; సురాంభోధికిఁజుట్టుగానుండు - సురాంభోధి = సురాసముద్రమున; కిన్ = కు; చుట్టుగాన్ = చుట్టూతా; ఉండు = ఉండెడి; కుశద్వీపమురుర్వీమీఁదఁదోరమై - కుశ = కుశ యనెడి {కుశలు - దర్భలు};

ద్వీపమున్ = ద్వీపము; ఉర్వి = భూమి; మీదన్ = పైన; తోరము = స్థూలము, పెద్దది; ఐ = అయ్యి; తా - తాన్ = అది; ద్విచతుర్లక్ష = ఎనిమిదిలక్షల; యోజనంబులను = యోజనముల; విస్తారమై - విస్తారము = విస్తరించినది; ఐ = అయ్యి; పొలుపుమిగులనందుఁగుశస్తంభమనిశంబు - పొలుపుమిగులన్ = అతిశయించి; అందున్ = దానిలో; కుశస్తంభము = దర్భపుల్ల; అనిశంబున్ = ఎల్లప్పుడు; దేవతాకల్పితంబైనట్టి - దేవతా = దేవతలచేత; కల్పితంబున్ = ఏర్పరుపబడినది; ఐనట్టి = అయినట్టి; కాంతిచేత - కాంతి = ప్రకాశము; చేతన్ = చేత; దిక్కులు - దిక్కులున్ = నల్దిక్కులను; వెలిఁగించు - వెలిగించున్ = వెలుగు నిచ్చును; ద్వీపంబునకుఁదన - ద్వీపంబున్ = ద్వీపము; కున్ = కు; తన = తన యొక్క; పేరను = పేరుతో; సత్కీర్తి - సత్ = మంచి; కీర్తిన్ = ప్రసిద్ధిని; పెంపుజేయునట్టి - పెంపున్ = వృద్ధి; చేయున్ = చేయును; అట్టి = అటువంటి;

5.2-63.1-| దీవికినధిపతియగు - దీవి = ద్వీపమున; కిన్ = కు; అధిపతి = రాజు, ఏలిక; అగు = అయిన; ప్రియవ్రతతనయుండు - ప్రియవ్రత = ప్రియవ్రతుని; తనయుండు = పుత్రుడు; హిరణ్యరేతసుఁడనందనరెడి - హిరణ్యరేతసుడు = అగ్ని, సూర్యుడు; అనన్ = అనగా; తనరెడి = అతిశయించెడి; భూపతి = రాజు; తన = తన యొక్క; సుతనామములను - సుత = పుత్రుల; నామములను = పేర్లుతో; వర్షములఁజేసెనత్యంత - వర్షములన్ = వర్షమును, దేశములను; చేసెన్ = ఏర్పరచెను; అత్యంత = అతిమిక్కిలి; హర్షమునను = సంతోషముతో;

5.2-64-| ఇట్లు = ఈ విధముగ; హిరణ్యరేతసుండు = హిరణ్యరేతసుడు; వసుదాన = వసుదానుడు; దృఢరుచి = దృఢరుచి; నాభి = నాభుడు; గుప్త = గుప్తుడు; సత్యవ్రత = సత్యవ్రతుడు; విప్ర = విప్రుడు; వామదేవులను - వామదేవులు = వామదేవుడు; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లు; కల = కలిగిన; పుత్రులనామంబుల - పుత్రుల = కుమారుల యొక్క; నామంబులన్ = పేర్లతో; సప్త = ఏడు (7); వర్షంబులంగావించి - వర్షంబులన్ = వర్షములను, దేశములను; కావించి = ఏర్పరచి; యా - ఆ = ఆ; కుమారులనందు - కుమారులన్ = పుత్రులను; అందున్ = వాని యందు; నిలిపి = నిలబెట్టి; తానుదపంబునకుంజనియెనా - తాను = తను; తపంబున్ = తపస్సు చేసుకొనుట; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; వర్షంబునందు - వర్షంబున్ = వర్షము, దేశము; అందున్ = లో; బభ్రు = బభ్రువు; చతుశ్శృంగ = చతుశ్శృంగము; కపిల = కపిలము; చిత్రకూట = చిత్రకూటము; దేవానీకోర్ధ్వరోమ - దేవానీక = దేవానీకము; ఊర్ధ్వరోమ = ఊర్ధ్వరోమము; ద్రవిణంబులను - ద్రవిణంబులు = ద్రవిణములు; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = పేర్లు; కల = కలిగిన; సప్తగిరులును - సప్త = ఏడు (7); గిరులును = పర్వతములును; రసకుల్యయు - రసకుల్యయున్ = రసకుల్యము; మధుకుల్యయు - మధుకుల్యయున్ = మధుకుల్యము; శ్రుతవిందయు - శ్రుత విందయు = శ్రుతవింద; మిత్రవిందయు = మిత్రవింద; దేవగర్భయు - దేవగర్భయున్ = దేవగర్భము; ఘృతచ్యుతయు - ఘృతచ్యుత = ఘ్రుతచ్యతము; మంత్రమాలయునను - మంత్రమాలయున్ = మంత్రమాల; అను = అనెడి; సప్తమహానదులునుగలవా - సప్త = ఏడు (7); మహా = పెద్ద; నదులునున్ = నదులు; కలవు = ఉన్నవి; ఆ = ఆ; నదీజలంబులఁగృతమజ్జనులగుచు - నదీ = నదియొక్క; జలములన్ = నీటిలో; కృత = చేసిన; మజ్జనులు = స్నానముచేసినవారు; అగుచున్ = అగుచు; భగవంతుండగు - భగవంతుండు = నారాయణుని {భగవంతుడు - మహత్యముగలవాడు, సృష్టి పుట్టుక స్థానమైనవాడు, మోక్ష

స్థానమైనవాడు, విష్ణువు}; యజ్ఞపురుషునిఁగుశల - యజ్ఞపురుషుని = నారాయణుని {యజ్ఞపురుషుడు - యజ్ఞములకు పతియైనవాడు, విష్ణువు}; కుశల = కుశలులు; కోవిదాభియుక్త - కోవిద = కోవిదులు; అభియుక్త = అభియుక్తులు; కులక = కులకులు; సంజ్ఞలుగల - సంజ్ఞలున్ = అనెడి పేర్లు; కల = కలిగిన; వర్షపురుషులారాధించుచుందురు - వర్ష = వర్షమునందలి, దేశపు; పురుషులున్ = మానవులు; ఆరాధించుచుందురు = పూజింతురు;=

5.2-65-| ఆ = ఆ; కుశద్వీపంబునరికట్టుకొని - కుశద్వీపంబున్ = కుశద్వీపమును; అరికట్టుకొని = సరిహద్దులుగ నుంచుకొని; యుండునెనిమిదిలక్షల - ఉండు = ఉండెడి; ఎనిమిదిలక్షల = ఎనిమిదిలక్షల (800000); ఘన = మిక్కిలి పెద్దదైన {ఘన - పొడవు వెడల్పు లోతు మిక్కిలి యున్నది, పెద్దది}; ఘృతాబ్ధి - ఘృత = నేతి; అబ్ధి = సముద్రము; యా - ఆ = ఆ; ఘృతసాగరంబవ్వల - ఘృతసాగరంబు = ఘృతసముద్రమునకు; అవ్వలన్ = ఆవతల; షోడశలక్ష = పదహారులక్షల (1600000); యోజనముల = యోజనములతో; లలితమగుచునుండుఁగ్రౌంచద్వీపమునుర్వీశ - లలితము = మనోజ్ఞము, లలి (వికాసము)కలిగినది; అగుచున్ = అగుచు; ఉండున్ = ఉండును; క్రౌంచ = క్రౌంచము యనెడు; ద్వీపమున్ = ద్వీపము; ఉర్వీశ = రాజా; యందు - అందున్ = దానిలో; మధ్యప్రదేశంబుననట్టి - మధ్య = నడిమి; ప్రదేశంబునన్ = స్థలములో; అట్టి = అటువంటి; దీని = దీని యొక్క; పేరుగాఁదనపేరఁబెద్దగాఁజేసిన - పేరున్ = పేరును; తన = తన యొక్క; పేరన్ = పేరుగా; పెద్దగాన్ = గొప్పగానగునట్లు; చేసిన = చేసినట్టి; క్రౌంచాద్రిగలదా - క్రౌంచాద్రి = క్రౌంచము యనెడు పర్వతము; కలదు = ఉన్నది; ఆ = ఆ; నగంబు - నగంబున్ = కొండను; మున్ను = ఇంతకు పూర్వము;

5.2-65.1-| షణ్ముఖుండు = కుమారస్వామి {షణ్ముఖుడు - షట్ (ఆరు (6)) ముఖుడు, ముఖములుగలవాడు, కుమారస్వామి}; దివ్యశరమున - దివ్య = దివ్యమైన; శరమునన్ = బాణమును; ఘననితంబంబు - ఘన = పెద్దదైన; నితంబంబున్ = కొండనడుమభాగమున; దూయనేయఁబాలవెల్లి - దూయన్ = ఇటునుండినటుదూరిపోవునట్లు; ఏయన్ = వేయగా; గరిమఁదడుపుచుండు - గరిమన్ = గొప్పగా; తడపుచుండున్ = తడుపుతూనుండును; వరుణుండు = వానదేవుడు; రక్షింపనందు - రక్షింపన్ = రక్షించుతుండగా; అందున్ = అక్కడ; మిగులభయమునొందకుండె - మిగులన్ = మిక్కిలి, అతిశయించి; భయమున్ = భయమును; ఒందకన్ = పొందకుండగ; ఉండెన్ = ఉండెడెదరు;

5.2-66-| నరేంద్రా - నరేంద్ర = రాజా; యా - ఆ = ఆ; క్రౌంచద్వీపపతి - క్రౌంచద్వీప = క్రౌంచద్వీపమునకు; పతి = ప్రభువు; యగు - అగు = అయిన; ఘృతపృష్ఠుండుదన - ఘృతపృష్ఠుండున్ = ఘృతపృష్టుడు; తన = తన యొక్క; కుమారులనా - కుమారులన్ = పుత్రులను; ఆ = ఆ; పేళ్ళుగల - పేళ్ళు = పేర్లు; కల = కలిగిన; యామోద - ఆమోద = ఆమోదము; మధువహ = మధువహము; మేఘపృష్ఠ = మేఘపృష్ఠము; సుదామ = సుదామము; ఋషిజ్య = ఋషిజ్యము; లోహితార్ణ = లోహితార్ణము; వనస్పతులను - వనస్పతులు = వనస్పతము; అను = అనెడి; వర్షంబులకభిషిక్తులంజేసి - వర్షంబుల్ = వర్షములు, దేశములు; కున్ = కు; అభిషిక్తులన్ = పట్టాభిషేకము; చేసి = చేసి; పరమకల్యాణగుణయుక్తుండయిన - పరమ = అత్యుత్తమ; కల్యాణ = శుభకరమైన; గుణ = సుగుణములతో; యుక్తుండు = కూడినవాడు; అయిన = అయిన; శ్రీహరిచరణారవిందంబుల - శ్రీహరి = నారాయణుని; చరణ = పాదములనెడి; అరవిందంబులన్ = పద్మములను; సేవించుచుదపంబునకుంజనియెనా - సేవించుచున్ = కొలచుచు; తపంబున్ = తపస్సు చేసుకొనుట; కున్ = కు;

జనియెన్ = వెళ్ళెను; ఆ = ఆ; వర్షంబుల = వర్షములు, దేశములు; యందు - అందున్ = లో; శుక్ల = శుక్లము; వర్ధమాన - వర్ధమాన = వర్ధమానము; భోజనోపబర్హణానంద - భోజన = భోజనము; ఉపబర్హణ = ఉపబర్హణము; ఆనంద = ఆనందము; నందన = నందనము; సర్వతోభద్రంబులను - సర్వతోభద్రంబుల్ = సర్వతోభద్రము; అను = అనెడి; సప్త = ఏడు (7); సీమాపర్వతంబులునునభయయునమృతౌఘయునార్యకయు - సీమా = సరిహద్దు; పర్వతంబులునున్ = పర్వతములును; అభయమున్ = అభయ; అమృతౌఘయున్ = అమృతౌఘ; ఆర్యకయున్ = ఆర్యక; తీర్థవతియుఁదృప్తిరూపయుఁబవిత్రవతియు - తీర్థవతియున్ = తీర్థవతి; తృప్తిరూపయున్ = తృప్తిరూప; పవిత్రవతియున్ = పవిత్రవతి; శుక్లయునను - శుక్లయున్ = శుక్ల; అను = అనెడి; సప్తనదులునుగలవు - సప్త = ఏడు (7); నదులునున్ = నదులు; కలవు = ఉన్నవి; అందులఁబవిత్రోదకంబులనుభవించుచు - అందులన్ = వానియందలి; పవిత్ర = పవిత్రమైన; ఉదకంబులనున్ = నీటిని; అనుభవించుచున్ = భుజించుచు; గురు = గురువులు; ఋషభ = ఋషభులు; ద్రవిణక = ద్రవిణకులు; దేవకసంజ్ఞలుగలిగి - దేవక = దేవకులు; సంజ్ఞలున్ = అనెడి పేర్లు; కలిగి = ఉండి; వరుణదేవునినుదకాంజలులంబూజించుచున్న - వరుణదేవుని = వరుణదేవుని; ఉదక = నీరుపట్టిన; అంజలులన్ = దోసిళ్ళతో; పూజించుచున్న = ఆరాధించుతున్నట్టి; చాతుర్వర్ణ్యంబుగలిగియుండు - చాతుర్వర్ణ్యంబున్ = నాలుగుకులములు; కలిగి = కలిగి; ఉండున్ = ఉండును;

5.2-67-| జగతీశ = రాజా; వినుము = వినుము; క్రౌంచద్వీపమునుజుట్టి - క్రౌంచద్వీపమునున్ = క్రౌంచద్వీపమును; చుట్టి = చుట్టుకొని; యుండు - ఉండు = ఉండును; షోడశలక్ష = పదహారులక్షల (1600000); యోజనముల = యోజనములతో; విస్తారమై - విస్తారము = విస్తృతి; ఐ = కలదై; పాలవెల్లి = పాలసముద్రము, క్షీరాబ్ధి; యందునను - అందునను = అందలి; శాకద్వీపమతుల - శాక = శాకము యనెడి {శాకము - టేకు}; ద్వీపమున్ = ద్వీపము; అతుల = మిక్కిలి; ప్రకాశమొందు - ప్రకాశమున్ = ప్రసిద్ధిని; ఒందున్ = పొందును; దండిమై = నిండుగా; ముప్పదిరెండులక్షల = ముప్పైరెండులక్షల (3200000); యోజనముల = యోజనములతో; విస్తారమై - విస్తారము = విస్తృతి; ఐ = కలదై; యమరి - అమరి = పొందికగ; యుండునందుల - ఉండున్ = ఉండును; శాకవృక్షామోదమాద్వీపమును - శాకావృక్ష = టేకుచెట్ల; ఆమోదము = సువాసన; ఆ = ఆ; ద్వీపమును = ద్వీపమును; సుగంధంబునఁబెనఁగఁజేసి - సుగంధంబునన్ = మంచివాసనలతో; పెనగన్ = కలియునట్లు; చేసి = చేసి;

5.2-67.1-| యంతఁదనపేర - అంతన్ = అంతట; తన = తన యొక్క; పేరన్ = పేరుతో; దీవి = ద్వీపము; ప్రఖ్యాతమగుటఁజేసి - ప్రఖ్యాతము = ప్రసిద్ధిచెందినది; అగుటన్ = అగుట; చేసి = వలన; యందుల - అందులన్ = అక్కడ; మిగులఁబ్రసిద్ధికెక్కెనందు - మిగులన్ = మిక్కలి; ప్రసిద్ధికెక్కెన్ = పేరుపొందెను; అందున్ = దానిలో; మేధాతిథియుఁగర్త - మేధాతిథియున్ = మేధాతిథి; కర్త = ప్రభువు; యగుచునుండెఁదవిలి - అగుచున్ = అగుచు; ఉండెన్ = ఉండెను; తవిలి = ధరించి; వేడుకఁదనదునందనులఁజూచి - వేడుకన్ = సంబరముతో, వినోదముగ; తనదు = తన యొక్క; నందనులన్ = పుత్రులను; చూచి = చూసి;

5.2-68-| మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; ప్రియవ్రతపుత్రుండయిన - ప్రియవ్రత = ప్రియవ్రతుని; పుత్రుండు = కుమారుడు; అయిన = అయిన; మేధాతిథిదనపుత్రులపేరంగల - మేధాతిథి = మేధాతిథి; తన = తన యొక్క; పుత్రుల = కుమారుల; పేరన్ = పేరు; కల = కలిగిన; పురోజవ = పురోజవము; మనోజవ = మనోజవము; వేపమాన = వేపమానము; ధూమ్రానీక = ధూమ్రానీకము; చిత్రరథ = చిత్రరథము; బహురూప = బహురూపము; విశ్వచారంబులను - విశ్వచారంబులు = విశ్వచారము; అను = అనెడి; సంజ్ఞలుగల - సంజ్ఞలున్ = పేర్లు; కల = కలిగిన; సప్త = ఏడు (7); వర్షంబుల - వర్షంబులన్ = వర్షములు, దేశములు; యందు - అందున్ = లోను; వారలకుఁబట్టంబుగట్టి - వారల్ = వారల; కున్ = కు; పట్టంబుగట్టి = పట్టాభిషేకముచేసి; శ్రీహరిపాదసేవచేయుచుఁదపోవనంబునకుంజనియెనా - శ్రీహరి = నారాయణుని; పాద = పాదములను; సేవ = పూజించుట; చేయుచున్ = చేయుచు; తపోవనంబున్ = తపస్సు చేసుకొనెడి అడవి; కున్ = కి; జనియెన్ = వెళ్ళెను; ఆ = ఆ; శాకద్వీపంబునందునీశానోరుశృంగ - శాకద్వీపంబున్ = శాకద్వీపము; అందున్ = లో; ఈశాన = ఈశానము; ఉరుశృంగ = ఉరుశృంగము; బలభద్ర = బలభద్రము; శతకేసర = శతకేసరము; సహస్రస్రోతో - సహస్రస్రోతః = సహస్రస్రోతము; దేవపాల = దేవపాలము; మహానస = మహానసము; నామంబులుగల - నామంబులన్ = అనెడు పేర్లు; కల = కలిగిన; సీమాగిరులునునఘాయుర్దోభయస్పృష్ట్యపరాజిత - సీమా = సరిహద్దు; గిరులునున్ = పర్వతములును; అనఘ = అనఘ; ఆయుర్దః = ఆయుర్ద; ఉభయస్పృష్ట్య = ఉభయస్పృష్ట్య; అపరాజిత = అపరాజిత; పంచపదీ - పంచపది = పంచపది; సహస్రస్ర్తుతి = సహస్రస్రుతి; నిజధృతులను - నిజధృతులు = నిజధృతులు; అను = అనెడి; సప్తనదులునుగలవా - సప్త = ఏడు (7); నదులున్ = నదులు; కలవు = ఉన్నవి; ఆ = ఆ; నదీజలంబులుపయోగించి - నదీ = నది యొక్క; జలంబులున్ = నీటిని; ఉపయోగించి = వాడుకొని; యచ్చటివారలు - అచ్చటి = అక్కడి; వారలు = వారు; ప్రాణాయామంబుజేసి - ప్రాణాయామంబున్ = ప్రాణాయామము; చేసి = చేసి; విధ్వస్తరజస్తమోగుణులయి - విధ్వస్త = నశింపజేసుకొన్న; రజః = రజోగుణము; తమః = తమోగుణములైన; గుణులు = గుణములుగలవారు; అయి = అయ్యి; పరమసమాధిని - పరమ = అత్యుత్తమ; సమాధిని = సమాధితో; వాయురూపంబైనభగవంతుని = వాయుదేవుని; సేవింతురు = కొలతురు; ఋతువ్రత = ఋతువ్రతులు; సత్యవ్రత = సత్యవ్రతులు; దానవ్రత = దానవ్రతులు; సువ్రత = సువ్రతులు; నామంబులుగల - నామంబులున్ = అనెడి పేర్లు; కల = కలిగిన; చాతుర్వర్ణ్యంబందుగలిగియుండు - చాతుర్వర్ణ్యంబున్ = నాలుగుకులములు; కలిగి = కలిగి; ఉండును = ఉండును;

5.2-69-| అట్టి = అటువంటి; శాకద్వీపమరికట్టి - శాకద్వీపమున్ = శాకద్వీపమును; అరికట్టి = సరిహద్దులుగ నుంచుకొని; తత్ప్రమాణంబున - తత్ = అదే; పరిమాణంబునన్ = పరిమాణములో; దధిసముద్రంబు - దధి = పెరుగు; సముద్రంబున్ = సముద్రము; వెలుఁగునందుకుఁబరివృతంబయి - వెలుగున్ = ప్రకాశించును; అందుకున్ = దానికి; పరివృతంబున్ = చుట్టుకొని యున్నది; అయి = అయ్యి; పుష్కరద్వీపమిలఁజతుష్షష్టిలక్షల - పుష్కర = పుష్కరము యనెడి {పుష్కరము - మెట్టతామర}; ద్వీపము = ద్వీపము; ఇలన్ = భూమండలమున; చతుష్షష్టిలక్షల = అరవైనాలుగు లక్షల (6400000); విశాలమమ్మహాద్వీపమందయుత - విశాలమున్ = విస్తారముగలది; ఆ = ఆ; మహా = పెద్దదైన; ద్వీపమున్ = ద్వీపము; అందున్ = లో; అయుత = పదివేల (10000); కాంచనపత్రములుగల్గి - కాంచన = బంగారు; పత్రములు = రేకులు; కల్గి = కలిగుండి; కమలగర్భునకునాసనంబగు - కమలగర్భున్ = బ్రహ్మదేవుని; కున్ = కి; ఆసనంబున్ = ఆసనము; అగు =

అయిన; పంకేరుహంబుండునా - పంకేరుహంబున్ = పద్మము {పంకేరుహము - పంకమున ఈరుహమైనది (పుట్టినది), పద్మము}; ద్వీపమధ్యంబుననునొక్క - ద్వీప = ద్వీపము యొక్క; మధ్యంబునను = నడిమిభాగమున; ఒక్క = ఒక; మానసోత్తరంబనంగఁబర్వతంబుండుఁదనకుఁబూర్వాపరములనుండునట్టి - మానసోత్తరంబు = మానసోత్తరము; అనంగన్ = అనెడి; పర్వతంబున్ = పర్వతములు; ఉండున్ = ఉండును; తన = తన; కున్ = కు; పూర్వ = ముందటి; పరములన్ = వెనుకవైపు; ఉండునట్టి = ఉండెడి;

5.2-69.1-|=వర్షములకు - వర్షముల్ = వర్షములు, దేశములు; కున్ = కు; రెంటికట్లు - రెంటి = రెండిటి; కిన్ = కి; అట్లు = ఆవిధముగ; నిలిచిన = నిలబడిన; మర్యాదనగమనంగఁజాలఁబొగడ - మర్యాద = మర్యాదకొరకైన; నగము = కొండ; అనంగన్ = అనుటకు; చాలన్ = మిక్కిలి; పొగడన్ = పొగడబడుతు; నెగడు - నెగడున్ = వర్ధిల్లును;

5.2-70-| ఇట్లుదనకు - ఇట్లు = ఈ విధముగ; తన = తన; కున్ = కు; లోపలి = లోపలిప్రక్క; వెలుపలి = వెలుపలి పక్క; వర్షంబులు = వర్షములు, దేశములు; రెంటికి - రెంటి = రెండింటి; కిన్ = కి; మర్యాదాచలంబునుంబోలెనున్న - మర్యాద = సరిహద్దు; చలంబునున్ = పర్వతమును; పోలెన్ = వలె; ఉన్న = ఉన్నట్టి; మానసోత్తరపర్వతంబయుత - మనసోత్తరపర్వతంబు = మానసోత్తర పర్వతము; అయుత = పదివేల (10000); యోజన = యోజనముల; విస్తారంబుననంతియు - విస్తారంబునున్ = విశాలమును; అంతియున్ = అంతే; యౌన్నత్యంబునుంగలిగి - ఔన్నత్యంబునున్ = ఎత్తు; కలిగి = కలిగి; యుండునా - ఉండున్ = ఉండును; ఆ = ఆ; నగంబునకు - నగంబున్ = పర్వతమున; కున్ = కు; నలుదిక్కుల - నలుదిక్కులన్ = నాలుగుపక్కల; యందు - అందున్ = లోను; నాలుగు = నాలుగు; లోకపాలురపురంబులుండునా - లోకపాలుర = లోకపాలకుల; పురంబులు = పట్టణములు; ఉండున్ = ఉండును; ఆ = ఆ; మానసోత్తరపర్వతంబు = మానసోత్తరపర్వతపు; తుద = చివర; సూర్యరథచక్రంబు - సూర్య = సూర్యుని; రథ = రథము యొక్క; చక్రంబున్ = చక్రము; సంవత్సరాత్మకంబయి - సంవత్సర = సంవత్సరము; ఆత్మకంబున్ = స్వరూపము; అయి = అయ్యి; యహోరాత్రంబుల - అహోరాత్రంబుల = రాత్రింబగళ్ళ; యందు - అందున్ = లో; మేరుప్రదక్షిణంబుజేయునందునా - మేరు = మేరువునకు; ప్రదక్షిణంబుజేయున్ = చుట్టునుతిరుగుచుండును; అందున్ = దానియందు; ఆ = ఆ; పుష్కరద్వీపాధిపతియగు - పుష్కరద్వీప = పుష్కరద్వీపమునకు; అదిపతి = ప్రభువు; అగు = అయిన; వీతిహోత్రుండు = వీతిహోత్రుడు; రమణక = రమణకుడు; ధాతక = ధాతకుడు; నామంబులుగల - నామంబులున్ = అనెడి పేర్లు; కల = కలిగిన; పుత్రులనిరువుర - పుత్రులన్ = కుమారులను; ఇరువురన్ = ఇద్దరిని; వర్షద్వయంబునందభిషిక్తులంజేసి - వర్ష = వర్షములు, దేశములు; ద్వయంబున్ = జంట (2); అందున్ = అందు; అభిషిక్తులన్ = పట్టాభిషిక్తులను; చేసి = చేసి; తానుబూర్వజులేగిన - తాను = తను; పూర్వజులు = ముందుపుట్టినవారు; ఏగిన = వెళ్ళిన; తెఱంగున - తెఱంగునన్ = విధముగనే; భగవత్కర్మశీలుండగుచుఁదపంబునకుంజనియె - భగవత్ = భగవంతుని; కర్మ = సేవజేసెడి; శీలుండు = వర్తనగలవాడు; అగుచున్ = అగుచు; తపంబున్ = తపస్సు చేసుకొనుట; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అంత = అంతట;

5.2-71-| మనుజేశ్వర = రాజా; యా - ఆ = ఆ; వర్షంబుననప్పుడు - వర్షంబునన్ = వర్షమునందు; అప్పుడు = అప్పుడు; సంచరించు = తిరిగెడి; పురుషులు - పురుషులున్ = మనుజులు; పద్మాసనునిఁదగనర్చనారాధన - పద్మాసనునిన్ = బ్రహ్మదేవుని; తగన్ = చక్కగా; అర్చన = పూజించుట {అర్చన - పూజ, ముగ్గు సుగంధము అక్షతలు పుష్పము ధూపము దీపము ఉపహారము (నైవేద్యము) తాంబూలము అని ఎనిమిది విధమైనవిగలది}; ఆరాధన = సేవించుట;=చేయుదురచలబుద్ధితాత్పర్యముననన్ - చేయుదురు = చేయుచుందురు; అచల = నిశ్చలమైన; బుద్ధిన్ = బుద్ధి; తాత్పర్యముననన్ = నిష్ఠలతో;

5.2-72-| ధరణీవల్లభ = రాజా; విను = వినుము; పుష్కరమను - పుష్కరము = పుష్కరము; అను = అనెడి; ద్వీపమున - ద్వీపముననన్ = ద్వీపములో; లేరు = లేరు; చాతుర్వర్ణ్యుల్ = నాలుగుకులాలవారని; పరగఁగ - పరగగన్ = ప్రసిద్ధముగ; భేదములేకే - భేదము = తేడాలు; లేకే = లేకుండగనే; సరసత - సరసతన్ = ఒప్పుగా; సములగుదురందు - సములు = సమానమైనవారు; అగుదురు = ఐ ఉందురు; అందున్ = అక్కడ; సకలజనములున్ - సకల = అందరు; జనములున్ = ప్రజలు;

5.2-73-| మఱియు - మఱియున్ = ఇంకను; పుష్కరద్వీపంబు - పుష్కరద్వీపంబున్ = పుష్కరద్వీపము; చతుష్షష్టిలక్ష = అరవైనాలుగు లక్షల (6400000); యోజనవిస్తారంబైన - యోజన = యోజనముల; విస్తారంబున్ = విశాలము; ఐన = అయిన; శుద్ధోదకసముద్రముద్రితంబగుచుండునవ్వల - శుద్ధ = స్వచ్ఛమైన, మంచి; ఉదక = నీటి; సముద్ర = సముద్రముచేత; ముద్రితంబున్ = సరిహద్దులుగలది; అగుచుండున్ = అయ్యి ఉండును; అవ్వలన్ = దానికి ఆవతల; లోకాలోకపర్వతంబుండు - లోకాలోకపర్వతంబున్ = లోకాలోకపర్వతము; ఉండున్ = ఉండును; శుద్ధోదకసముద్ర లోకాలోకపర్వతంబుల - శుద్ధోదకసముద్ర = మంచినీటి సముద్రము; లోకాలోకపర్వతంబుల = లోకాలోకపర్వతముల; నడుమ = మధ్యన; రెండుకోట్ల = రెండుకోట్ల (20000000); యోజనవిస్తారంబయిన - యోజన = యోజనముల; విస్తారంబున్ = విస్తారముగలది; అయిన = అయినట్టి; నిర్జనభూమి - నిర్జన = జనసంచారములేని; భూమి = ప్రజదేశము; దర్పణోదర - దర్పణ = అద్దము; ఉదర = పైతలమునకు; సమానంబై - సమానంబున్ = సమానమైనది; ఐ = అయ్యి; దేవతావాస - దేవతా = దేవతలు; వాస = నివసించుటకు; యోగ్యంబుగానుండునా - యోగ్యంబుగాన్ = తగినదిగా; ఉండున్ = ఉండును; ఆ = ఆ; భూమింజేరిన - భూమిన్ = ప్రదేశమును; చేరిన = చేరినట్టి; పదార్థంబు - పదార్థంబున్ = పదార్థములను; మరలఁబొందనశక్యంబుగానుండు - మరల = వెనుకకు; పొందుట = పొందుట; కున్ = కు; అశక్యంబుగాన్ = అసాధ్యముగా; ఉండున్ = ఉండును; అటమీఁద - అటమీద = తరువాత; లోకాలోకపర్వతంబెనిమిదికోట్ల - లోకాలోకపర్వతంబు = లోకలోకపర్వతము; ఎనిమిదికోట్ల = ఎనిమిదికోట్ల (80000000); యోజనంబులు - యోజనంబులున్ = యోజనములు; సువర్ణభూమియు - సువర్ణభూమియున్ = బంగారుభూమియును; సూర్యాదిధ్రువాంతంబులగు - సూర్య = సూర్యుడు; ఆది = మొదలు; ధ్రువ = ధృవమండలము; అంతంబులు = అంతమగువరకు; అగు = అయిన; జ్యోతిర్గణంబుల = జ్యోతిర్మండలములగుంపుల; మధ్యంబుననుండుటంజేసి - మధ్యంబుననన్ = నడుమ; ఉండుటన్ = ఉండుట; చేసి = వలన; లోకాలోకపర్వతంబనందగి - లోకాలోకపర్వతంబు =

లోకాలోకపర్వతము {లోకాలోకపర్వతము - లోక (ఉన్నది, లోకములకు) అలోక (లేనిదియైన, పరలోకములకు మధ్యనున్నట్టి) పర్వతము}; అనన్ = అనుటకు; తగి = తగినదియై; యుండు - ఉండున్ = ఉండును; పంచాశత్కోటి = యాభైకోట్ల (50,00,00,000); యోజనవిస్తృతంబగు - యోజన = యోజనముల; విస్తృతంబున్ = విస్తారముగలది; అగున్ = అయ్యి ఉండును; భూమండలమానంబునకుదురీయాంశ - భూమండల = భూమండలముపైనుండెడి; మానంబున్ = మానము, కొలతలకు; కున్ = కు; తురీయాంశ = నాలుగవవంతు; ప్రమాణంబుగల - ప్రమాణంబున్ = ప్రమాణములు, కొలతలు; కల = కలిగిన; యా - ఆ = ఆ; లోకాలోకపర్వతంబుమీఁదనఖిలజగద్గురువగు - లోకాలోకపర్వతంబు = లోకాలోకపర్వతము; మీదన్ = పైన; అఖిల = సర్వ; జగత్ = లోకములకు; గురువు = గురువు, పెద్దవాడు; అగు = అయిన; బ్రహ్మచేతఁజతుర్దిశల - బ్రహ్మ = బ్రహ్మదేవుని; చేతన్ = చేత; చతుర్ = నాలుగు; దిశలన్ = దిక్కులు; యందు - అందున్ = లోను; ఋషభ = ఋషభము; పుష్కరచూడ = పుష్కరచూడము; వామనాపరాజిత - వామన = వామనము; అపరాజిత = అపరాజితము; సంజ్ఞలుగల - సంజ్ఞలు = అనెడి పేర్లు; కల = కలిగిన; దిగ్గజంబులు = దిగ్గజములు {దిగ్గజములు - దిక్కులందు ఉండెడి ఏనుగులు}; నాలుగును = నాలుగు; లోకరక్షణార్థంబు - లోక = లోకములను; రక్షణ = రక్షణకలిగించుట; అర్థంబున్ = కొరకు; నిర్మితంబై - నిర్మితంబు = తయారుచేయబడి; యుండు - ఉండు = ఉండును; మఱియును = ఇంకను;

5.2-74-| తనదు = తనయొక్క; విభూతులై - విభూతులు = వైభవములు; ఐ = అయ్యి; తనరిన = అతిశయించిన; యా - ఆ = ఆ; దేవబృందతేజశ్శౌర్యబృంహణార్థమై - దేవ = దేవతల; బృంద = సమూహముయొక్క; తేజస్ = తేజస్సు; శౌర్య = శౌర్యముల; బృంహరణ = విస్తరింపజేయుట; అర్థము = కోసము; ఐ = అయ్యి;=భగవంతుండునాదిదేవుండునునైన - భగవంతుండు = భగవంతుడు {భగవంతుడు - మహిమాన్వితుడు, జగత్సృష్టికి మూలస్థానమైనవాడు, విష్ణువు}; ఆదిదేవుడు = ఆదినారాయణుడు {ఆదిదేవుడు - సృష్ట్యాది నుండినున్న దేవుడు, విష్ణువు}; ఐన = అయినట్టి; జగద్గురుండచ్యుతుండు - జగద్గురుండు = నారాయణుడు {జగద్గురుడు - జగత్తు (విశ్వము) అంతటికి గురువైనవాడు (పెద్దవాడు), విష్ణువు}; అచ్యుతుండు = నారాయణుడు {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు}; సరిలేని = సాటిలేని; ధర్మ = ధర్మము; విజ్ఞాన = విజ్ఞానము; వైరాగ్యాదులయిన - వైరాగ్య = వైరాగ్యము; ఆదులు = మొదలగునవి; అయిన = అయినట్టి; విభూతులనలరి - విభూతులన్ = వైభవములతో; అలరి = వికసించి; యున్న - ఉన్న = ఉండిన; యట్టి - అట్టి = అటువంటి; విష్వక్సేనుడాదిగాఁగలుగు - విష్వక్సేనుడు = విష్వక్సేనుడు {విష్వక్సేనుడు - విష్ణుమూర్తి యొక్క సేనాని, ఇతనినే వైష్ణవ సంప్రదాయమున విఘ్నేశ్వరుడందురు)}; ఆదిగాన్ = మొదలుగా; కలుగు = ఉండెడి; పార్షదులతోఁగూడి - పార్షదులు = కొలువునునుండువారు {పార్షదుడు - పార్శ్వమున (పక్కన) ఉండువాడు, కూడనుండువాడు, కొలువునునుండువాడు}; తోన్ = తోటి; కూడి = కలిసుండి; ప్రశస్తమైన - ప్రశస్తము = ప్రసిద్ధికెక్కినవి; ఐన = అయినట్టి;

5.2-74.1-| నిజవరాయుధదోర్దండనిత్యసత్త్వుఁడగుచునా - నిజ = తన యొక్క; వర = శ్రేష్ఠమైన; ఆయుధ = ఆయుధములుగల; దోః = భుజములనెడి; దండ = దండములచే; నిత్య = శాశ్వతమైన; సత్త్వుడున్ = శక్తిగలవాడు; అగుచున్ = అగుచు; ఆ = ఆ; పర్వతంబుపైనఖిలలోకరక్షణార్థంబు - పర్వతంబు = లోకాలోకపర్వతము; పైన = మీద; అఖిల = నిఖిలమైన; లోక = లోకములను; రక్షణ = రక్షణకలిగించుట; అర్థంబున్ = కోసము; కల్పపర్యంతమతఁడు - కల్ప =

బ్రహ్మకల్పము; పర్యంతము = చివరివరకు; అతడు = అతడు (హరి); యోగమాయా = యోగమాయను; విరచితుఁడై - విరచితుండు = కల్పించువాడు; ఐ = అయ్యి; యొప్పుచుండు - ఒప్పుచుండు = ఒప్పుచుండును;

5.2-75-| ఇట్లు = ఈ విధముగ; వివిధమంత్రగోపనార్థంబా - వివిధ = అనేకరకములైన; మంత్ర = మంత్రముల; గోపన = రహస్యములను; అర్థంబున్ = కాపాడుటకు; ఆ = ఆ యొక్క; నగాగ్రంబుననున్న - నగ = పర్వతము యొక్క; అగ్రంబునన్ = శిఖరమున; ఉన్న = ఉన్నట్టి; భగవంతుండుదక్క - భగవంతుండు = నారాయణుడు; తక్క = తప్పించి; లోకాలోకపర్వతంబునకునవ్వలనొరులకు - లోకాలోకపర్వతంబున్ = లోకాలోకపర్వతమున; కున్ = కు; అవ్వలన్ = ఆవతల; ఒరుల్ = ఇతరుల; కున్ = కు; సంచరింపనశక్యంబయి - సంచరింపన్ = వర్తించుటకు, తిరుగుటకు; అశక్యంబున్ = అసాధ్యము; అయి = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; బ్రహ్మాండంబునకు - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమున {బ్రహ్మాండము - భూగోళ ఖగోళాదికములుగల పెద్ద అండము (గోళము)}; కున్ = కు; సూర్యుండు = సూర్యుడు; మధ్యగతుండై - మధ్య = నడుమ; గతుండు = తిరుగువాడు; ఐ = అయ్యి; యుండునా - ఉండున్ = ఉండును; ఆ = ఆ; సూర్యునకునుభయపక్షంబుల - సూర్యున్ = సూర్యుని; కున్ = కి; ఉభయ = రెండు; పక్షంబులన్ = వైపుల; యందునిరువదేనుకోట్ల - అందున్ = లోను; ఇరువదేనుకోట్ల = ఇరవైదుకోట్ల (25,00,00,000); యోజన = యోజనముల; పరిమాణంబుననండకటాహంబుండునట్టి - పరిమాణంబునన్ = దూరమున; అండకటాహంబున్ = అండకటాహము {అండకటాహము - అండ (బ్రహ్మాండ) కటాహము (పైడిప్ప)}; ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; సూర్యునిచేతనాకాశదిక్స్వర్గాపవర్గంబులును - సూర్యుని = సూర్యభగవానుని; చేతన్ = చేత; ఆకాశ = ఆకాశము; దిక్ = దిక్కులు; స్వర్గ = స్వర్గము; అపవర్గంబులును = మోక్షములును; నరకంబులును = నరకములును; నిర్ణయింపంబడు - నిర్ణయింపంబడున్ = నిర్ణయముచేయబడును; దేవ = దేవతలు; తిర్యఙ్మనుష్య - తిర్యక్ = తిర్యక్కులు {తిర్యక్కు - తిరిగెడివి, జంతువులు మొదలగునవి}; మనుష్య = మానవులు; నాగ = నాగులు; పక్షి = పక్షులు; తృణ = గడ్డిమొక్కలు; గుల్మలతాది - గుల్మ = పొదలు; లత = లతలు; ఆది = మొదలైన; సర్వజీవులకును - సర్వ = నిఖిలమైన; జీవులు = ప్రాణుల; కును = కు; సూర్యుండాత్మ - సూర్యుండు = సూర్యభగవానుడు; ఆత్మ = లోనుండువాడు; యగుచునుండు - అగుచున్ = అగుచు; ఉండు = ఉండును;

5.2-76-| కరమనురాగంబుననీ - కరము = మిక్కలి; అనురాగంబునన్ = ఆపేక్షతో; ఈ = ఈ; ధరణీమండలము - ధరణీమండలమున్ = భూమండలము; సంవిధానంబెల్లన్నెఱింగించితినింతియకాదెఱింగించెద - సంవిధానంబు = కూర్పులను; ఎల్లన్ = సమస్తమును; ఎఱిగించితిని = తెలిపితిని; ఇంతియున్ = ఇంతే; కాదు = కాదు; ఎఱిగించెదన్ = తెలిపెదను;=దివ్యమానమెల్ల - దివ్య = దివ్యమైన; మానమున్ = కొలతలును; ఎల్లన్ = అన్నిటిని; నరేంద్రా - నరేంద్ర = రాజా;

5.2-77-| కమలజాండ = బ్రహ్మాండమునకు {కమలాజాండము - కమలజ (బ్రహ్మ) అండము, బ్రహ్మాండము}; మధ్యగతుఁడైన - మధ్య = నడుమ; గతుడున్ = తిరుగువాడు; ఐన = అయిన; సూర్యుండు = సూర్యుడు; భరితమైన - భరితము = నిండు; ఐన = అయినట్టి; యా - ఆ = ఆ; తపంబుచేత - తపంబున్ = ఎండ, వేడి; చేతన్ = వలన; మూఁడులోకములను - మూడులోకములను = ముల్లోకములను {ముల్లోకములు - 1ద్రవ్యమయ 2శక్తిమయ 3ప్రజ్ఞామయ లోకములు మూడు,

సమస్తలోకములు}; ముంచి = తడిపివేసి; తపింపంగఁజేసి - తపింపంగన్ = తపించునట్లు; చేసి = చేసి; కాంతినొందఁజేయుచుండు - కాంతిన్ = వెలుగును; ఒందన్ = పొందునట్లు; చేయుచుండున్ = చేయుచుండును;

5.2-78-| ఇట్లు = ఈ విధముగ; భాస్కరుండుత్తరాయణ - భాస్కరుండు = సూర్యుడు; ఉత్తరాయణ = ఉత్తరాయణము; దక్షిణాయన = దక్షిణాయనము; విషువులను - విషువులున్ = విషువులు {విషువు - పగలు రాత్రి సమానముగ నుండు దినములు, (1)మార్చి21న వచ్చెడి ఉత్తర (వసంత) విషువు మొదటిది, (2)సెప్టంబరు 21న వచ్చెడి దక్షిణ (శరత్) విషువు రెండవది}; అను = అనెడి; నామంబులుగల - నామంబులున్ = అనెడి పేర్లు; కల = కలిగిన; మాంద్య = మెల్లని; తీవ్ర = వేగవంతమైన; సమానగతులనారోహణావరోహణ - సమాన = సమానమైన; గతులన్ = నడకలతో; ఆరోహణ = పైకెక్కెడి; అవరోహణ = కిందకు దిగెడి; స్థానంబుల - స్థానంబులన్ = స్థానములు; యందు - అందున్ = లోను; దీర్ఘ = పెద్దది; హ్రస్వ = చిన్నవి; సమానంబులుగాఁజేయుచుండు - సమానంబులుగా = మానమైనవిగా; చేయుచుండున్ = కలుగజేయును;

5.2-79-| మేషతులల - మేష = మేషరాశి; తులల = తులారాశుల; యందు - అందున్ = లో; మిహిరుండహోరాత్రమందుఁదిరుగు - మిహిరుండు = సూర్యుండు; అహోరాత్రము = రాత్రింబవళ్లు; అందున్ = అందును; తిరుగున్ = తిరుగును; సమవిహారములనుబరఁగఁగ - సమ = సమానమైన; విహారములనున్ = నడకలతోను; పరగగన్ = ప్రసిద్ధముగ; వృషభాది - వృషభ = వృషభమురాశి; ఆది = మొదలగురాశులు; పంచమాసములనొక్కొక్క - పంచ = ఐదింటతిరిగెడు; మాసములున్ = మాసములందు; ఒక్కొక్క = ఒకటి చొప్పున; గడియ = గడియ; రాత్రిదక్కి - రాత్రి = రాత్రిసమయము; తగ్గి = తగ్గుతూ; నడచు - నడచున్ = నడచును;

5.2-80-| మించి = అతియించి; వృశ్చికాది - వృశ్చిక = వృశ్చికరాశి; ఆది = మొదలగురాశులు; పంచమాసములనొక్కొక్క - పంచ = ఐదింటతిరిగెడు; మాసములున్ = మాసములందు; ఒక్కొక్క = ఒకటి చొప్పున; గడియ = గడియ; రాత్రి = రాత్రిసమయము; నిక్కి = పెరుగుతూ; నడచు - నడచున్ = నడచును; దినములందునెల్ల - దినములు = పగళ్ళు; అందున్ = అందు; ఎల్లన్ = అన్నిటిలోను; దిగజారునొక్కొక్క - దిగజారున్ = తగ్గుతూ; ఒక్కొక్క = ఒకటి చొప్పున; గడియ = గడియ; నెలకుఁదత్ప్రకారమునను - నెలకున్ = మాసమునకు; తత్ = ఆ; ప్రకారముననున్ = ప్రకారముగా;

5.2-81-| మఱియునివ్విధంబున - మఱియున్ = ఇంకను; ఈ = ఈ; విధంబునన్ = విధముగ; దివసంబులుత్తరాయణ - దివసంబులు = పగళ్ళు; ఉత్తరాయణ = ఉత్తరాయణము; దక్షణాయనంబుల - దక్షిణాయనంబులన్ = దక్షిణాయనములందు; వృద్ధిక్షయంబులనొందనొక్క - వృద్ధి = పెరుగుట; క్షయంబులన్ = తగ్గుటలను; ఒందన్ = పొందుతుండగ; ఒక్క = ఒక; యహోరాత్రంబుననేకపంచాశదుత్తరనవకోటి - అహోరాత్రంబునన్ = పగలు రాత్రిసమయములో; ఏకపంచాశదుత్తరనవకోటి = తొమ్మిదికోట్లయేభైయొక్క; యోజనంబుల - యోజనంబులన్ = యోజనముల; పరిమాణంబుగల - పరిమాణంబున్ = పరిమాణము; కల = కలిగిన; మానసోత్తరపర్వతంబున - మానసోత్తర = మానసోత్తరము అనెడి; పర్వతంబునన్ = పర్వతమునందు; సూర్యరథంబుదిరుగుచుండునా - సూర్య = సూర్యుని; రథంబున్ = రథము; తిరుగుచుండున్ = తిరుగుతుండును; ఆ = ఆ; మానసోత్తరపర్వతంబునందుఁదూర్పున -

మానసోత్తరపర్వతంబు = మానసోత్తరపర్వతము; అందున్ = అందు; తూర్పున = తూర్పువైపున; దేవధాని = దేవధాని; యనునింద్రపురంబును - అను = అనెడి; ఇంద్ర = ఇంద్రుని యొక్క; పురంబునున్ = పట్టణము; దక్షిణంబున - దక్షిణంబునన్ = దక్షిణమువైపున; సంయమని = సంయమని; యను - అను = అనెడి; యమనగరంబును - యమ = యముని యొక్క; నగరంబునున్ = పట్టణము; పశ్చిమంబున - పశ్చిమంబునన్ = పడమరవైపున; నిమ్లోచని = నిమ్లోచని; యను - అను = అనెడి; వరుణపట్టణంబునునుత్తరంబున - వరుణ = వరుణుని యొక్క; పట్టణంబునున్ = పట్టణము; ఉత్తరంబునన్ = ఉత్తరమువైపున; విభావరి = విభావరి; యను - అను = అనెడి; సోమునిపుటభేదనంబునుదేజరిల్లుచుండునా - సోముని = సోముని యొక్క; పుటభేదనంబునున్ = పట్టణము; తేజరిల్లుచుండున్ = విలసిల్లుచుండును; ఆ = ఆ; పట్టణంబులయందునుదయ - పట్టణంబులన్ = పట్టణములు; అందునున్ = లోను; ఉదయ = ఉదయము; మధ్యాహ్నాస్తమయ - మధ్యాహ్న = మధ్యాహ్నము; అస్తమయ = అస్తమయము; నిశీథంబులనియెడు - నిశీథంబులు = రాత్రులు; అనియెడు = అనెడు; కాలభేదంబులను - కాల = కాలములందలి; భేదంబులను = రకములతో; భూతప్రవృత్తి - భూత = ప్రాణుల; ప్రవృత్తి = ప్రవర్తించుట; నిమిత్తంబచ్చట - నిమిత్తంబు = కోసము; అచ్చటన్ = అక్కడి; జనులకుఁబుట్టించుచుండు - జనుల్ = ప్రజల; పుట్టించుచుండున్ = సృష్టించుచుండును; సూర్యుండెపుడింద్రనగరంబుననుండి - సూర్యుండు = సూర్యుడు; ఎపుడున్ = ఎప్పుడైతే; ఇంద్ర = ఇంద్రుని యొక్క; నగరంబున్ = పట్టణము (తూర్పునున్నది); నుండి = నుండి; గమనించునది = నడచెడిది {గమనించునది - గమనము చేసెడిది, నడచెడిది}; యాదిగాఁబదియేను - ఆదిగా = మొదలు; పదియేను = పదిహేను; గడియలను = గడియలలో; రెండుకోట్లముప్పదియేడులక్షలడెబ్బదియైదువేల = రెండుకోట్ల ముప్పైయేడులక్షల డెబ్బైయైదువేల (2,37,55,000); యోజనంబులు - యోజనంబులున్ = యోజనములు; నడచునివ్విధంబుననింద్ర - నడచున్ = నడచును; ఈ = ఈ; విధంబునన్ = విధముగ; ఇంద్ర = ఇంద్రుని యొక్క; యమ = యముని యొక్క; వరుణ = వరుణుని యొక్క; సోమ = సోముని యొక్క; పురంబులమీఁదఁజంద్రాది - పురంబులు = పట్టణములు; మీదన్ = పైన; చంద్ర = చంద్రుడు; ఆది = మొదలగు; గ్రహనక్షత్రంబులంగూడి - గ్రహ = గ్రహములు; నక్షత్రంబులన్ = నక్షత్రములను; కూడి = కలిసి; సంచరించుచుంబండ్రెండంచులునాఱుగమ్మలును - సంచరించుచున్ = తిరుగుతూ; పండ్రెండు = పన్నెండు (12); అంచులున్ = అంచులు; ఆఱు = ఆరు (6); కమ్మలు = కమ్మీలు; మూఁడుదొలులుంగలిగి - మూడు = మూడు (3); తొలులు = కుండలు, తొట్లు; కలిగి = కలిగుండి; సంవత్సరాత్మకంబయి - సంవత్సర = సంవత్సరము; ఆత్మకంబున్ = స్వరూపము; అయి = అయ్యి; యేకచక్రంబయిన - ఏక = ఒక; చక్రంబున్ = చక్రముగలది; అయిన = అయిన; సూర్యుని = సూర్యుని యొక్క; రథంబు - రథంబున్ = రథము; ముహూర్తమాత్రంబున - ముహూర్త = ముహూర్తపు; మాత్రంబునన్ = మాత్రపు సమయములో; ముప్పదినాలుగులక్షలనెనమన్నూఱు = ముప్పైనాలుగులక్షలఎనిమిదివందల (34,00,800); యోజనంబులు - యోజనంబులున్ = యోజనములు; సంచరించు - సంచరించున్ = తిరుగును; 5.2-82-| ఇనురథంబునకున్న - ఇను = సూర్యుని; రథంబునన్ = రథముల; కున్ = కు; ఉన్న = ఉన్నట్టి; యిరుసొక్కటియ - ఇరుసు = ఇరుసు; ఒక్కటియ = ఒకటి; మేరు = మేరువు యొక్క; శిఖరంబునందునుజేరియుండునొనరఁజక్రము - శిఖరంబున్ = శిఖరము; అందునున్ = అందు; చేరి = కలిసి; ఒనరన్ = చక్కగ; చక్రము = ఆ రథ చక్రము;

మానసోత్తరపర్వతంబందులఁదిరిగెడునా - మానసోత్తరపర్వతంబు = మానసోత్తరపర్వతము; అందులన్ = అందలో; తిరిగెడున్ = తిరుగుచుండెడి; ఆ = ఆ; రథంబునిరుసుననున్న - రథంబున్ = రథము; ఇరుసునన్ = ఇరుసునకు; ఉన్న = ఉన్నట్టి; రెండిరుసులుదగులంగఁబవనపాశంబుల - రెండు = రెండు (2); ఇరుసులున్ = ఇరుసులు; తగులంగన్ = తగుల్కొనునట్లు; పవన = వాయు; పాశంబులన్ = తాళ్ళతో; బద్ధమగుచు - బద్ధము = కట్టబడినది; అగుచున్ = అగుచు; ధ్రువమండలంబునందులనంటి - ధృవమండలంబున్ = ధృవమండలము; అందులన్ = అందు; అంటి = అంటుకొని; యుండఁగా - ఉండగా = ఉండగా; సంచరించుచునుండు = తిరుగుతుండును; సతతంబునట్టి - సతతంబున్ = ఎల్లప్పుడును; అట్టి = అటువంటి;

5.2-82.1-| యరదంబు - అరదంబున్ = రథము; ముప్పదియాఱులక్షలందునంటిన - ముప్పదియాఱులక్షలందు = ముప్పైయారులక్షలను; అంటిన = వరకు పొడవున్న; కాడిఁయునన్ని - కాడియున్ = కాడి; అన్ని = అన్నే; యోజనముల = యోజనముల; విస్తారమై - విస్తారము = విశాలముగలది; ఐ = అయ్యి; తురంగముల = గుర్రముల; కంధరములఁదగులుచు - కంధరములన్ = మెడలను; తగులుచున్ = తగులుతూ; వెలుఁగొందు - వెలుగొందున్ = ప్రకాశించును; రమణతోడ - రమణ = మనోజ్ఞము; తోడన్ = తోటి;

5.2-83-| ఆ = ఆ; రథంబునకు - రథంబున్ = రథమున; కున్ = కు; గాయత్రీచ్ఛందంబాదిగా - గాయత్రీచ్ఛందంబున్ = గాయత్రీ ఛందస్సు; ఆదిగా = మొదలుగా; సప్తచ్ఛందంబులునశ్వంబులై - సప్తచ్ఛందంబులున్ = ఏడు ఛందస్సులును {సప్తచ్ఛందస్సులు - 1గాయత్రి 2ఉష్ణిక్ 3త్రిష్టుప్ 4అనుష్టుప్ 5జగతీ 6పంక్తి 7బృహతి అనెడి ఏడు ఛందస్సులు}; అశ్వంబులును = గుర్రములు; ఐ = అయ్యి; సంచరించు = తిరుగుచుండెడి; భాస్కరునకునగ్రభాగంబుననరుణుండు - భాస్కరున్ = భాస్కరున; కున్ = కు; అగ్ర = పై; భాగంబునన్ = భాగములో; అరుణుండు = అరుణుడు; నియుక్తుండై - నియుక్తుండు = నియమింపబడినవాడు; ఐ = అయ్యి; రథంబు - రథంబున్ = రథమును; గడపుచుండు - గడుపుచుండున్ = నడుపుచుండును {గడుపుచుండును - సమయమును నడుపుచుండును, నడుపుచుండును}; వెండియునంగుష్టపర్వమాత్ర శరీరంబులుగల - వెండియున్ = ఇంకను; అంగుష్ట = బొటకనవేలి; పర్వ = కణుపు; మాత్ర = అంతమాత్రపు; శరీరంబున్ = దేహము; కల = కలిగిన; యఱువదివేల - అఱువదివేల = అరవైవేలమంది; వాలఖిల్యాఖ్యులగు - వాలఖిల్య = వాలఖిల్యులు; ఆఖ్యులు = అనెడి పేరు కలవారు; అగు = అయిన; ఋషివరులు - ఋషి = ఋషులలో; వరులు = ఉత్తములు; సూర్యుని - సూర్యునిన్ = సూర్యుని; ముందట - ముందటన్ = ముందు; సౌరసూక్తంబుల - సౌరసూక్తంబులన్ = సూర్యస్తోత్రములను; స్తుతియింప - స్తుతియింపన్ = స్తుతించుతుండగా; మఱియుననేకమునులును - మఱియున్ = ఇంకను; అనేక = అనేకమైన; మునులునున్ = మునులు; గంధర్వ = గంధర్వులు; కిన్నర = కిన్నరలు; కింపురుష = కింపురుషులు; నాగాప్సరః - నాగ = నాగులు; అప్సరః = అప్సరసలు; పతంగాదులును - పతంగ = పక్షులు; ఆదులు = మొదలగువారు; నెలనెల = మాసము తరువాత మాసము; వరుస - వరుసన్ = వరసగా; క్రమంబున - క్రమంబునన్ = క్రమముగ; సేవింపందొమ్మిదికోట్లనేబఁదియొకలక్ష - సేవింపన్ = కొలచుతుండగా; పందొమ్మిదికోట్లనేబదియొకలక్ష = పంతొమ్మిదికోట్లయేభైయొక్కలక్షల (19,51, 00,000); యోజనంబుల - యోజనంబులన్ = యోజనముల;

పరిమాణంబుగల - పరిమాణము = పరిమాణము; కల = కలిగిన; భూమండలంబునందొక్క - భూమండలంబున = భూమండలము; అందున్ = లో; ఒక్క = ఒక; క్షణంబున - క్షణంబునన్ = క్షణములో; సూర్యుండు = సూర్యుడు; రెండువేలయేబది - రెండువేలఏబది = రెండువేలయాభై (2,050); యోజనంబులు - యోజనంబులున్ = యోజనములను; సంచరించుచునొక - సంచరించున్ = ప్రయాణించును; ఒక = ఒక; యహోరాత్రంబునందె - అహోరాత్రంబున్ = రాత్రింబవలు; అందె = అందలోనే; యీ - ఈ = ఈ; భూమండలంబంతయు - భూమండలంబున్ = భూమండలము; అంతయున్ = మొత్తమంతా; సంచరించుననిన - సంచరించున్ = ప్రయాణించును; అనిన = అనగా; శుకయోగీంద్రునకుఁ బరీక్షిన్నరేంద్రుండిట్లనియె - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రున్ = ఇంద్రుని వంటివాని; కున్ = కి; పరీక్షిత్ = పరీక్షితుడు యనెడు; నరేంద్రుడు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

5.2-84-| మునివర - ముని = మునులలో; వర = ఉత్తముడ; మేరుధ్రువులకునొనరఁబ్రదక్షిణముదిరుగుచుండెడునజుఁడా - మేరు = మేరువునకు; ధృవులు = ధృవమండలములు; కున్ = కు; ఒనరన్ = చక్కగా; ప్రదక్షిణము = చుట్టును; తిరుగుచుండెడున్ = తిరుతుండెడి; అజుడు = పుట్టుకలేనివాడు; ఆ = ఆ;=యినుఁడభిముఖుఁడై - ఇనుడు = సూర్యుడు; అభిముఖుడు = ఎదురుగ తిరుగువాడు; ఐ = అయ్యి; రాసులకనుకూలతనేగునంటివది - రాసులన్ = రాశుల; కున్ = కు; అనుకూలతన్ = అనుకూలముగ; ఏగును = ప్రయాణించును; అంటివి = చెప్పితివి; అది = అది; యెట్లొప్పున్ - ఎట్లు = ఏవిధముగ; ఒప్పున్ = జరుగును;

5.2-85-| అని = అని; పలికిన = అనిన; భూవరునింగనుగొని - భూవరునిన్ = రాజుని; కనుంగొని = చూసి; శుకయోగి - శుక = శుకుడు యనెడి; యోగి = యోగి; మిగులఁగరుణాన్వితుఁడై - మిగులన్ = మిక్కలి; కరుణ = దయతో; ఆన్వితుడు = కూడినవాడు; ఐ = అయ్యి; మనమున - మనమునన్ = మనసులో; శ్రీహరిఁదలఁచుచు - శ్రీహరిన్ = నారాయణుని; తలచుచున్ = తలచుకొనుచు; వినుమని - వినుము = వినుము; అని = అని; క్రమ్మఱఁగనిట్లు - క్రమ్మఱగన్ = మరల; ఇట్లు = ఈ విధముగ; వినిపించెఁదగన్ - వినిపించెన్ = చెప్పెను; తగన్ = చక్కగా;

5.2-86-| నరేంద్రా = రాజా; యతి - అతి = మిక్కలి; వేగంబునఁదిరుగుచుండు - వేగంబునన్ = వేగముగా; తిరుగుచుండు = తిరుగితుండెడి; కులాలచక్రంబునందుజక్రభ్రమణంబునకు - కులాల = కుమ్మరి; చక్రంబున్ = చక్రము; అందున్ = లో; చక్రభ్రమణంబున్ = గుండ్రముగాతిరుగుట; కున్ = కు; వేఱైన - వేఱు = ఇతరము; ఐన = అయిన; గతినొంది - గతిన్ = గమనమును; ఒంది = పొంది; బంతిసాగి = వరుసకట్టి; తిరిగెడు - తిరుగెడు = తిరుగుచుండెడి; పిపీలకాదుల - పిపీలక = చీమలు; ఆదులన్ = మొదలగువాని; చందంబున - చందంబునన్ = విధముగా; నక్షత్రరాసులతోడంగూడిన - నక్షత్రరాసులు = నక్షత్రరాశుల; తోడన్ = తోటి; కూడిన = కూడిఉన్న; కాలచక్రంబు - కాలచక్రంబున్ = కాలచక్రము; ధ్రువమేరువులంబ్రదక్షిణంబుదిరుగునపుడా - ధృవ = ధృవమండలము; మేరువులన్ = మేరుపర్వతముల; ప్రదక్షిణంబున్ = చుట్టును; తిరుగున్ = తిరుగును; అపుడు = అప్పుడు; ఆ = ఆ; కాలచక్రంబునెదుర - కాలచక్రంబున్ = కాలచక్రము; ఎదురన్ = ఎదురుగా; సంచరించు = ప్రయాణించెడి; సూర్యాదిగ్రహంబులకు - సూర్య = సూర్యుడు; ఆది = మొదలగు; గ్రహంబులు = గ్రహముల; కున్ = కు; నక్షత్రాంతరంబుల - నక్షత్ర = నక్షత్రముల; అంతరంబులన్ =

మధ్యప్రదేశముల; యందును - అందునున్ = లోను; రాశ్యంతరంబుల - రాశి = రాశుల; అంతరంబులన్ = మధ్యప్రదేశముల; యందునునునికిగలుగుటంజేసి - అందునున్ = లోను; ఉనికి = స్థానము; కలుగుటన్ = కలిగుండుట; చేతన్ = వలన; సూర్యాదిగ్రహంబులకుఁజక్రగతిస్వగతులవలన - సూర్య = సూర్యుడు; ఆది = మొదలగు; గ్రహంబులు = గ్రహముల; కున్ = కు; చక్రగతి = చక్రభ్రమణము; స్వ = తన; గతుల = గమనములు; వలన = వలన; గతిద్వయంబుగలుగుచుండు - గతి = గమనముల; ద్వయంబున్ = రెండేసి; కలుగుచుండున్ = ఉండును; మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; సూర్యుండాదినారాయణమూర్తి - సూర్యుండు = సూర్యుడు; ఆదినారాయణమూర్తి = ఆదినారాయణుని విగ్రహము {ఆదినారాయణుడు - ఆది (సృష్టికి ముందు) నారములు (నీటి) యందు వసించెడివాడు, సూర్యుడు}; యగుచు - అగుచున్ = అగుచు; లోకంబుల - లోకంబులన్ = లోకములకు; యోగక్షేమంబులకు - యోగక్షేమంబుల = శుభములు; కున్ = కు; వేదత్రయాత్మకంబై - వేద = వేదములు; త్రయ = మూటి (3); ఆత్మకంబున్ = స్వరూపము; ఐ = అయ్యి; కర్మసిద్ధి - కర్మ = పనులు; సిద్ధి = నెరవేరుట; నిమిత్తంబై - నిమిత్తంబున్ = కోసము; ఐ = అయ్యి; దేవర్షిగణంబులచేత - దేవర్షి = దేవతలలో ఋషియైనవారి; గణంబుల = సమూహముల; చేతన్ = చేత; వేదాంతార్థంబులననవరతంబు - వేదాంత = వేదాంతముల; అర్థంబులన్ = అర్థములను; అనవరతంబున్ = ఎల్లప్పుడును; వితర్క్యమాణంబగుచున్న - వితర్క్యమాణంబు = తర్కింపబడుతున్నవి; అగుచున్న = అగుతున్న; తన = తన యొక్క; స్వరూపంబును = స్వరూపమును; ద్వాదశవిధంబులుగ - ద్వాదశ = పన్నెండు (12); విధంబులుగన్ = విధములుగా; విభజించి = విభజించుతూ; వసంతాది - వసంత = వసంతము; ఆది = మొదలగు; ఋతువులనాయా - ఋతువులన్ = ఋతువులను {ఋతువులు - వసంతాది - 1వసంతఋతువు 2గ్రీష్మఋతువు 3వర్షఋతువు 4శరదృతువు 5హేమంతఋతువు 6శిశిరఋతువు}; ఆయా = ఆయా; కాలవిశేషంబులయందుఁగలుగఁజేయుచుండునట్టి - కాల = కాలముల యొక్క; విశేషంబులు = విశేషముల; అందున్ = లో; కలుగన్ = కలిగునట్లు; చేయుచుండున్ = చేయుచుండును; అట్టి = అటువంటి; పరమపురుషుని - పరమ = అఖిలమునకు పరమమైనట్టి; పురుషునిన్ = పురుషుని; మహిమనీ - మహిమన్ = గొప్పదనమును; ఈ = ఈ; లోకంబున - లోకంబునన్ = లోకములో; మహాత్ములగు - మహాత్ములు = గొప్పవారు; అగు = అయిన; పురుషులుదమతము - పురుషులు = వారు; తమతము = వారివారి; వర్ణాశ్రమాచారములచొప్పున - వర్ణ = వర్ణధర్మములు {వర్ణములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర అనెడి చాతుర్వర్ణములు}; ఆశ్రమ = ఆశ్రమముల ధర్మములు {ఆశ్రమములు - 1బ్రహ్మచర్యము 2గార్హస్త్యము 3వానప్రస్తము 4సన్యాసము అనెడి చతురాశ్రమములు}; ఆచారముల = ఆచారములు; చొప్పున = ప్రకారము; వేదోక్తప్రకారంబుగా - వేద = వేదములందు; ఉక్త = చెప్పబడిన; ప్రకారంబుగా = విధముగా; భక్త్యతిశయంబుననారాధించుచు - భక్తి = భక్తి యొక్క; అతిశయంబునన్ = పెరుగుటచేత; ఆరాధించుచు = సేవించుతూ; క్షేమంబునొందుచుందురట్టి - క్షేమంబున్ = శుభములను; ఒందుచుందురు = పొందుతుందురు; అట్టి = అటువంటి; యాదినారాయణమూర్తి - ఆదినారాయణమూర్తి = ఆదినారాయణుని విగ్రహము; జ్యోతిశ్చక్రాంతర్వర్తియై - జ్యోతిశ్చక్ర = జ్యోతిశ్చక్రము {జ్యోతిశ్చక్రము - గ్రహనక్షత్రాదులైన జ్యోతిర్మండలభ్రమణముగల చక్రము, అంతరిక్షము}; అంతర్వర్తి = లోనతిరిగెడువాడు; ఐ = అయ్యి; స్వకీయతేజఃపుంజదీపితాఖిలజ్యోతిర్గణంబులుగలవాడై - స్వకీయ = తన యొక్క; తేజః = వెలుగుల; పుంజ = పుంజములచేత; దీపిత = ప్రకాశమానమైన; అఖిల = నిఖిలమైన; జ్యోతిర్ = జ్యోతిర్మండలముల;

గణంబులు = సమూహములు; కలవాడు = కలిగినవాడు; ఐ = అయ్యి; ద్వాదశరాసుల - ద్వాదశ = పన్నెండు (12) {ద్వాదశరాశులు - 1మేషము (మేక) 2వృషభము (ఎద్దు) 3మిథునము (దంపతులు 4కర్కాటకము (పీత) 5సింహము 6కన్య (పడచు) 7తుల (త్రాసు) 8వృశ్చికము (తేలు) 9ధనుస్సు (విల్లు) 10మకరము (మొసలి) 11కుంభము (కుండ) 12మీనము (చేప)}; రాసుల = రాశుల; యందునొక - అందున్ = లోను; ఒక = ఒక; సంవత్సరంబున - సంవత్సరంబునన్ = సంవత్సరములో; సంచరించుచుండునట్టి - సంచరించుచుండు = తిరుగుతుండెడి; అట్టి = అటువంటి; యాదిపురుషుని - ఆదిపురుషుని = మూలపురుషుని; గమనవిశేషకాలంబును - గమన = గతుల; విశేష = విశిష్టమైన; కాలంబునున్ = కాలమును; లోకులయన - లోకులు = ప్రజలు; అయన = అయనములు {అయనములు - 1ఉత్తరాయణము 2దక్షిణాయనము}; ఋతు = ఋతువులు; మాస = నెలలు {నెలలు - పన్నెండు, 1చైత్రము 2వైశాఖము 3జేష్ఠము 4ఆషాడము 5శ్రావణము 6బాధ్రపదము 7ఆశ్వయుజము 8కార్తీకము 9మార్గశిరము 10పుష్యమి 11మాఘము 12ఫాల్గుణము}; పక్ష = పక్షములు {పక్షములు - 1శుక్లపక్ష్కు 2కృష్ణపక్షము}; తిథ్యాదులచే - తిథులు = తిథులు {తిథులు - 1పాడ్యమి 2విదియ 3తదియ 4చవితి 5పంచమి 6షష్ఠి 7సప్తమి 8అటమి 9నవమి 10దశమి 11ఏకాదశి 12ద్వాదశి 13త్రయోదశి 14చతుర్దశి 15పున్నమి లేక అమావాస్య}; ఆదులు = మొదలగువాని; చేన్ = చేత; వ్యవహరించుచుందురు = చెప్పుకొనెదరు; మఱియునప్పరమపురుషుండా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; పరమ = సమస్తమునకు పరముయైనట్టి; పురుషుండు = వాడు; ఆ = ఆ; రాసుల = రాశుల; యందు - అందున్ = అందు; షష్ఠాంశ = ఆరవవంతు; సంచారంబునొందిన - సంచారంబున్ = తిరుగుట; అందిన = జరిగిన; సమయంబును - సమయంబునున్ = కాలమును; ఋతువని - ఋతువు = ఋతువు; అని = అని; వ్యవహరింపుదురా - వ్యవహరింపుదురు = అనెదరు; ఆ = ఆ; రాసుల = రాశుల; యందునర్ధాంశ - అందున్ = లో; అర్థాంశ = సగముభాగమును; సంచారమ్మున - సంచారమ్మునన్ = తిరుగుటయందు; రాశిషట్కభోగలబొందిన - రాశి = రాశుల; షట్క = ఆరింటిని; భోగలన్ = అనుభవించుటలు; పొందిన = పొందినట్టి; తఱి = కాలమును; యయనంబని - అయనంబు = అయనము; అని = అని; చెప్పుదురు = చెప్పుతారు; సమగ్రంబుగా = పూర్తిగా; రాశుల - రాశులన్ = అన్ని రాశుల; యందు - అందున్ = లోను; సంచారమొందిన - సంచారమున్ = తిరుగుట; ఒందిన = పొందిన; యెడలనట్టి - ఎడలన్ = అట్లయితే; కాలంబును - కాలంబునున్ = కాలమును; సంవత్సరంబని - సంవత్సరంబున్ = సంవత్సరము; అని = అని; నిర్ణయింపుదురట్టి - నిర్ణయింపుదురు = నిర్ణయించిరి; సమగ్రరాశి - సమగ్ర = సంపూర్ణమైన; రాశి = రాశుల; సంచారంబునందు - సంచారంబున్ = సంచరించుట; అందున్ = లో; శీఘ్రగతి = వేగముగానడచుట; మందగతి = మెల్లగానడచుట; సమగతులనియెడు - సమగతులన్ = సమానముగానడచుట; అనియెడు = అనెడు; త్రివిధగతి = మూడురకములనడకల; విశేషంబులవలన - విశేషంబుల = విశిష్టతల; వలన = వలన; వేఱుపడెడునా - వేఱుపడెడు = ఏర్పడెడు; ఆ = ఆ; వత్సరంబును - వత్సరంబునున్ = వత్సరమును; సంవత్సరంబు = సంవత్సరము; పరివత్సరంబిడావత్సరంబనువత్సరంబిద్వత్సరంబని - పరివత్సరంబు = పరివత్సరము; ఇడావత్సరంబు = ఇడావత్సరము; అనువత్సరంబు = అనువత్సరము; బిద్వత్సరంబు = బిద్వత్సరము; అని = అని; పంచవిధంబులఁజెప్పుదురు - పంచ = ఐదు (5); విధంబులన్ = రకములుగ; చెప్పుదురు = చెప్పెదరు; చంద్రుండునీ - చంద్రుండు = చంద్రుడు; ఈ = ఈ; తెఱంగుననా - తెఱంగునన్ = విధముగా; ఆ = ఆ; సూర్యమండలంబుమీఁద - సూర్యమండలంబు = సూర్యమండలము; మీదన్ = పైన; లక్షయోజనంబులనుండి - లక్ష =

ఒకలక్ష; యోజనంబులన్ = యోజనముల దూరములో; ఉండి = ఉండి; సంవత్సర = సంవత్సరము; పక్ష = పక్షములు; రాశి = రాశుల; **నక్షత్రభుక్తులు** - నక్షత్ర = నక్షత్రముల; భుక్తులు = అనుభవించుటలు; **గ్రహించుచునగ్రచారియై** - గ్రహించుచు = తెలిసికొనుచు; అగ్ర = పైన; సంచారి = తిరిగెడువాడు; **శీఘ్రగతింజరించునంత** - శీఘ్రగతిన్ = వేగముగా వెళ్ళుట; చరించు = సంచరిస్తున్న; అంతన్ = అంతట; **వృద్ధిక్షయరూపంబునంబితృగణంబులకుఁబూర్వపక్షా** - వృద్ధి = అభివృద్ధి; క్షయ = క్షీణించుట; రూపంబున్ = రూపముతో; పితృ = పితృదేవతా; గణంబులన్ = సమూహముల; గణంబులు = గణముల; పూర్వ = శుక్ల; పక్షంబున్ = పక్షములు; **పరపక్షంబులచేతనహోరత్రంబులఁగలుగఁజేయుచు** - అపర = కృష్ణ; పక్షంబుల = పక్షములు; చేతన్ = చేత; అహోరాత్రంబులన్ = రాత్రింబవళ్ళు; కలుగన్ = కలుగునట్లు; **సకలజీవ** - సకల = అఖిల; జీవ = ప్రాణులకు; **ప్రాణంబై** - ప్రాణంబు = ప్రాణాధారము; ఐ = అయ్యి; **యొక్క** - ఒక్క = ఒక్కక్క; **నక్షత్రంబు** - నక్షత్రంబున్ = నక్షత్రమును; **త్రింశన్ముహూర్తంబులనుభవించుచు** - త్రింశ = ముప్పై (30); ముహూర్తంబులను = ముహూర్తములను; అనుభవించుచున్ = అనుభవించుచు; **షోడశకళలుగలిగి** - షోడశ = పదహారు; కళలు = చంద్రకళలు; కలిగి = ఉండి; **మనోమయాన్నమయామృతమయదేహుండై** - మనోమయ = మనస్సుతోను; అన్నమయ = అన్నముతోను; అమృతమయ = అమృతముతోను; దేహుండు = శరీరముగలవాడు; ఐ = అయ్యి; దేవ = దేవతలకు; పితృ = పితృగణములకు; మనుష్య = మానవులకు; భూత = జంతువులకు; పశు = పశువులకు; పక్షి = పక్షులకు; సరీసృప = పొట్టతోపాకెడు ప్రాణులకు; **వీరుత్ప్రభృతులకుఁబ్రాణాప్యాయశీలుండగుటంజేసి** - వీరుత్ = పొదలు దుబ్బులు తీగలు; ప్రభృతుల = ఆదుల; కున్ = కు; ప్రాణ = ప్రాణములకు; ఆప్యాయ = తృప్తిని; శీలుండు = కలిగించెడి తత్వముగలవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **సర్వసముండనంబడు** - సర్వసముండు = సర్వసముడు; అనంబడు = అందురు;

5.2-87-| **చందురునకుమీఁదై** - చందురున్ = చంద్రుని; కున్ = కి; మీదన్ = పైన; ఐ = ఉండి; **యానందంబున** - ఆనందంబున = సంతోషముగ; లక్ష = లక్ష (1,00,000); **యోజనంబులఁదారల్** - యోజనంబులన్ = యోజనముల దూరములో; తారల్ = తారకలు; క్రందుకొని = గుమికూడి; **మేరుశైలంబంది** - మేరుశైలంబున్ = మేరుపర్వతమును; అంది = అందుల; **ప్రదక్షిణముదిరుగునభిజిద్భముతోన్** - ప్రదక్షిణమున్ = చక్రభ్రమణమున; తిరుగున్ = తిరుగును; అభిజిద్భము = అభిజిత్ అనెడి తార; తోన్ = తోటి;

5.2-88-| **అటమీఁదఁదారలకన్నిటికుపరి** - అట = అక్కడనుండి; తారల్ = తారలు; కున్ = కు; అన్నిటి = అన్నిటి; కిన్ = కి; ఉపరి = పైనున్నది; **యై** - ఐ = అయ్యి; రెండులక్షల = రెండులక్షల (2,00,000) ఎత్తులో; **శుక్రుఁడుండి** - శుక్రుడు = శుక్రగ్రహము; ఉండి = ఉండి; భాస్కరుని = సూర్యుని; **ముందఱంబిఱుఁదను** - ముందఱన్ = రాకకు ముందర; పిఱుందను = వెనుక; సామ్య = సామానముగ; మృదు = మెల్లగా; శీఘ్ర = వేగముగ; సంచారములను = తిరుగుటలను; **భాస్కరునిమాడ్కిఁజరియించుచుండును** - భాస్కరుని = సూర్యుని; మాడ్కిన్ = వలె; చరియించుచుండును = వర్తించుచుండును; **జనులకుననుకూలుఁడై** - జనుల్ = ప్రజల; కున్ = కు; అనుకూలుడు = అనుకూలముగ నుండువాడు; ఐ = అయ్యి; **వృష్టినొసఁగుచునంతనంతఁజతురత** - వృష్టిన్ = వర్షమును; ఒసగుచున్ = కలిగించుచు; అంతనంతన్ = అప్పుడప్పుడు; చతురతన్ = నేర్పుగా; **వృష్టివిష్కంభకగ్రహశాంతినొనరించువారలకొసఁగు** - వృష్టి = వర్షమునకు;

విష్కంభక = విఘ్నములకై; గ్రహశాంతి = గ్రహములకు శాంతికర్మలు; ఒనరించు = చేసెడి; వారల = వారి; కిన్ = కి; ఒసగున్ = ఇచ్చును; శుభములుండునామీఁద - శుభములు = శుభములను; ఉండున్ = ఉండును; ఆ = ఆ; మీద = పైన;

5.2-88.1-| సౌమ్యుండు = బుధుడు {సౌమ్యుండు - సోముని (చంద్రుని) పుత్రుడు, బుధుడు}; రెండులక్షలనుజరించుచు - రెండులక్షలను = రెండులక్షల (2,00,000) ఎత్తులో; చరించుచున్ = సంచరించుచు; రవిమండలంబుఁబాసి - రవి = సూర్య; మండలంబున్ = మండలమును; పాసి = విడిచి; కానఁబడినను - కానబడినను = కనపడుతున్నప్పటికిని; జనులకు - జనుల్ = ప్రజల; కున్ = కి; క్షామడాంబరాది - క్షామ = కరువులు; ఆడంబర = యుద్ధసన్నాహాలు; ఆది = మొదలగు; భయములఁబుట్టించునతులమహిమ - భయములన్ = భయములను; పుట్టించు = కలిగించును; అతుల = సాటిలేని; మహిమన్ = మహిమతోటి;

5.2-89-| ధరణీతనూజుఁడంతటిమీఁద - ధరణీతనూజుడు = అంగారకుడు {ధరణీతనూజుడు - ధరణీ (భూమికి) తనూజుడు (పుత్రుడు), అంగారకుడు}; రెండులక్షలనుండి - రెండులక్షలన్ = రెండులక్షల (2,00,000) ఎత్తులో; ఉండి = ఉండి; మూఁడు - మూడు = మూడు (3); పక్షములనొక్క - పక్షములన్ = పక్షములకు; ఒక్క = ఒక; రాశిదాఁటుచునుండుఁగ్రమమున - రాశిన్ = రాశిని; దాటుచున్ = కడచుచు; ఉండున్ = ఉండును; క్రమమున = వరుసగా; ద్వాదశ = పన్నెండు (12); రాసుల = రాశుల; భుజియించు = అనుభవించును; రాజసమున = రజోగుణముతో; వక్రించియైననవక్రతనైననుదఱచుగాఁబీడలు - వక్రించి = వక్రగతియందు; ఐనన్ = అయినను; అవక్రతన్ = వక్రగతిలేకుండగ; ఐననున్ = అయినను; తఱచుగా = బహుళముగా; పీడలు = చీడపీడలు; నరులకొసఁగునంగారకుని - నరుల్ = జనుల; కున్ = కు; ఒసగున్ = ఇచ్చును; అంగారకుని = అంగారకుని; టెంకికావల - టెంకి = నివాసమున; కిన్ = కి; ఆవల = అవతల; రెండులక్షల = రెండులక్షల (2,00,000); యోజనంబుల - యోజనంబులన్ = యోజనముల దూరములో; ఘనత - ఘనతన్ = గొప్పగా; మించి = అతిశయించి;

5.2-89.1-| యొక్క - ఒక్క = ఒక్కక్క; రాశినుండి - రాశిన్ = రాశిలోను; ఉండి = ఉండి; యొక్కొక్క - ఒక్కక్క = ఒక్కక్క; వత్సరంబనుభవించుచుండునమరగురుఁడు - వత్సరంబున్ = సంవత్సరము; అనుభవించుచుండున్ = అనుభవించుతుండును; అమరగురుడు = బృహస్పతి {అమరగురుడు - అమరుల (దేవతల) కు గురువు, బృహస్పతి};=వక్రమందునైన - వక్రమందున్ = వక్రగతిలోనుండి; ఐనన్ = అయినను; వసుధామరులకును - వసుధామరుల్ = బ్రాహ్మణుల {వసుధామరులు - వసుధ (భూమి)కి అమరులు (దేవతలు), బ్రాహ్మణులు}; కునున్ = కి; శుభమునొసఁగునెపుడునభినవముగ - శుభమున్ = శుభములను; ఒసగున్ = ఇచ్చును; ఎపుడున్ = ఎల్లప్పుడును; అభినవముగ = కొత్తకొత్తగ;

5.2-90-| సురగురునకుమీఁదై - సురగురున్ = బృహస్పతి; కున్ = కి; మీద = పైన; ఐ = ఉండి; భాస్కరసుతుఁడిరులక్షలను - భాస్కరసుతుడున్ = శని {భాస్కరసుతుడు - భాస్కర (సూర్యుని) సుతుడు (పుత్రుడు), శనీశ్వరుడు}; ఇరులక్షలను = రెండు లక్షల (2,00,000) దూరములో; జగములకుబీడల్ - జగముల్ = లోకముల; కున్ =

కు; పీడల్ = పీడలను; జరపుచుఁద్రింశన్మాసములరుదుగనొక్కొక్కరాశి - జరుపుచు = కలిగించుచు; త్రింశత్ = ముప్పై (30); మాసములు = నెలలు; అరుదుగ = అపూర్వముగ; ఒక్కొక్క = ఒక్కొక్క; రాశిన్ = రాశి; యందు - అందున్ = లోను; వసించున్ = నివసించును;

5.2-91-| ప్రాకటముగ = ప్రసిద్ధముగ; రవిసుతునకునేకాదశలక్షలను - రవిసుతున్ = శని {రవిసుతుడు - రవి (సూర్యుని) సుతుడు (కుమారుడు), శనీశ్వరుడు}; కున్ = కి; ఏకాదశలక్షలను = పదకొండులక్షలలో (11,00,000); మహీసురులకునీ - మహీసురుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; లోకులకు - లోకుల్ = లోకులు; కు = కు; మేలుగోరుచుఁజోకగ - మేలు = శుభములను; కోరుచున్ = ఆశించుతూ; జోకగ = జతగా; మునిసప్తకంబు - మునిసప్తకంబున్ = సప్తర్షిమండలము {సప్తర్షులు - 1మరీచి 2అత్రి 3అంగిరుడు 4పులస్త్యుడు 5పులహుడు 6క్రతువు 7వసిష్ఠుడు అనెడి ఏడుగురు ఋషులు}; నొంపువహించున్ - నొంపు = చక్కదనము; వహించున్ = కలిగియుండును;

5.2-92-| మునిసప్తకమునకెగువం దనరుచునామీఁదఁ ద్రియుతదశలక్షలఁబెంపున - మునిసప్తకమున్ = సప్తర్షిమండలమున; కిన్ = కి; ఎగువన్ = పైన; తనరుచున్ = అతిశయించుతూ; ఆ = ఆ; మీద = పైన; త్రియుతదశలక్షల = పదమూడులక్షల (13,00,000); పెంపునన్ = ఎత్తున;=శింశుమారచక్రంబనఁగానిన్నిఁటికినుపరి - శింశుమారచక్రంబున్ = శింశుమారచక్రము {శింశుమారము - మొసలి}; అనగాన్ = అనగా; ఇన్నిటికిన్ = అన్నిటికి; ఉపరి = పైనున్నది; యగుచుండు - అగుచుండున్ = అయ్యి ఉండును; నృపా = రాజా;

5.2-93-| ఆ = ఆ; శింశుమారాఖ్యమగు - శింశుమార = శింశుమారము యనెడి; ఆఖ్యము = పేరుగలది; అగు = అయిన; చక్రమున = చక్రమునందు; భాగవతుఁడైన - భాగవతుడు = భాగవతుడు; ఐన = అయిన; ధ్రువుఁడింద్ర - ధ్రువుడు = ధ్రువుడు; ఇంద్ర = ఇంద్రుడు; వరుణ = వరుణుడు; కశ్యపప్రజాపతి - కశ్యప = కశ్యపుడు యనెడి; ప్రజాపతి = ప్రజాపతి; యమ = యముడు; ప్రముఖులతోఁగూడి - ప్రముఖుల్ = మొదలగు ముఖ్యుల; తోన్ = తోటి; కూడి = కలిసి; బహుమానముగ = సమ్మానరూపముగ; విష్ణుపదముఁజేరి - విష్ణుపదమున్ = విష్ణులోకమును; చేరి = ఒంగి; కణఁక - కణక = కడక, యత్నించి; నిచ్చలుఁబ్రదక్షిణముగాఁదిరుగుచుఁజెలఁగియుండునుగల్పజీవి - నిచ్చలున్ = నిత్యము; ప్రదక్షిణమున్ = చుట్టుతిరుగుచు; చెలగి = చక్కగా; ఉండునున్ = ఉండును; కల్పజీవి = బ్రహ్మకల్పాంతము ఉండెడి జీవి; యగుచుననఘుఁడుత్తానపాదాత్మజుఁడార్యుఁడునయిన - అగుచున్ = అగుచు; అనఘుడు = పుణ్యుడు; ఉత్తానపాద = ఉత్తానపాదుని; ఆత్మజుడు = పుత్రుడు; ఆర్యుడు = పూజ్యుడు; అయిన = అయినట్టి;=యాధ్రువుని - ఆ = ఆ; ధ్రువుని = ధ్రువుని; మహత్త్వమెల్లఁదెలిసి - మహత్త్వమున్ = గొప్పదనమును; ఎల్లన్ = అంతటిని; తెలిసి = తెలిసికొని;

5.2-93.1-| వర్ణింప - వర్ణింపన్ = కీర్తించుటకు; బ్రహ్మకునలవిగాదు - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కున్ = కి; అలవి = సాధ్యము; కాదు = కాదు; నేనెఱింగినయంతయు - నేన్ = నేను; ఎఱింగిన = తెలిసినది; అంతయున్ = అంతా; నీకు - నీవు = నీవు; కున్ = కు; మున్న - మున్నన్ = ఇంతకు ముందే; తెలియఁబలికితిఁగ్రమ్మఱఁదలఁచికొనుము - తెలియ = తెలియునట్లు; పలికితిన్ = చెప్పితిని; క్రమ్మఱన్ = మరల; తలచికొనుము = జ్ఞప్తిచేసుకొనుము; జితరిపువ్రాత - జిత = జయించిన; రిపు =

శత్రువుల; వ్రాత = సమూహముగలవాడ; శ్రీపరీక్షిన్నరేంద్ర - శ్రీ = సంపత్కరమైన; పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్ర = రాజా;

5.2-94-| మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; ధ్రువుండుగాలంబుచేత - ధ్రువుండు = ధ్రువుడు; కాలంబున్ = కాలము; చేతన్ = వలన; నిమిషమాత్రంబెడలేక - నిమిష = నిమేష; మాత్రంబున్ = మాత్రమైనా; ఎడలేక = సందులేక, ఏమరుపాటులేక; సంచరించు - సంచరించున్ = తిరుగును; జ్యోతిర్గ్రహ - జ్యోతిః = జ్యోతిర్మండలములు; గ్రహ = గ్రహములు; నక్షత్రంబులకునీశ్వరునిచేత - నక్షత్రంబుల్ = నక్షత్రముల; కున్ = కు; ఈశ్వరుని = భగవంతుని; చేతన్ = చేత; ధాన్యాక్రమణంబునఁబశువులకై - ధాన్యాక్రమణంబునన్ = కళ్ళమున ధాన్యమునూర్చుటకు; పశువుల్ = పశువుల; కై = కోసము; యేర్పఱిచిన - ఏర్పరచిన = ఏర్పాటుచేసిన; మేధిస్తంభంబు = కట్రాట; తెఱంగున - తెఱంగునన్ = విధముగ; మేటిగాఁగల్పింపంబడి - మేటిగాన్ = శ్రేష్ఠముగా; కల్పింపంబడి = ఏర్పాటుచేయబడి; ప్రకాశించుచుండు - ప్రకాశించుచుండున్ = విరాజిల్లుతుండును; గగనంబునందు - గగనంబున్ = ఆకాశము; అందున్ = లో; మేఘంబులును = మేఘములు; శ్యేనాది - శేన్య = డేగ; ఆది = మొదలగు; పక్షులును = పక్షులు; వాయువశంబునంగర్మసారథులై - వాయు = గాలికి; వశంబునన్ = లొంగి; కర్మ = కర్మలను; సారథులు = అనుసరించినవారు; ఐ = అయ్యి; చరించు - చరించున్ = తిరిగెడు; తెఱంగున - తెఱంగునన్ = విధముగ; జ్యోతిర్గణంబులునుబ్రకృతిపురుషయోగగృహీతాశులై - జ్యోతిః = జ్యోతిర్మండలముల; గణంబులును = సమూహములును; ప్రకృతి = ప్రకృతి; పురుష = పరమపురుషుల; యోగ = కూర్పులను; గృహీత = స్వీకరించిన; ఆశులు = దిక్కు (ఆధారము) గలవారు; ఐ = అయ్యి; కర్మనిమిత్త = కర్మానుసార; గతిగలిగి - గతి = చలనము; కలిగి = కలిగుండి; వసుంధరంబడకుందురు - వసుంధరన్ = భూమిపైన; పడకన్ = పడకుండగ; ఉందురు = ఉంటారు;

5.2-95-| పొందుగ - పొందుగన్ = ఒప్పుగా; జ్యోతిర్గణములనందఱనా - జ్యోతిః = జ్యోతిర్మండలరూపుల; గణములన్ = సమూహములను; అందఱన్ = అందరును; ఆ = ఆ; శింశుమారమందులనుండఁగొందఱుదఱచుగఁజెప్పుచునుందురు - శింశుమారము = శింశుమారచక్రము; అందులన్ = లో; ఉండన్ = ఉన్నవని; కొందఱున్ = కొంతమంది; తఱచుగన్ = ఎక్కువగా; చెప్పుచున్ = చెప్పుచు; ఉందురు = ఉంటారు;=వినిపింతు - వినిపింతున్ = (ఆవిషయములు) చెప్పెదను; వినుమనూనచరిత్రా - వినుము = వినుము; అనూన = వెలితిలేని; చరిత్రా = చరిత్రగలవాడా;

5.2-96-| తలక్రిందై - తలక్రింద = తలకిందులుగానున్నది; ఐ = అయ్యి; వట్రువ = గుండ్రముగానున్నది; యై - ఐ = అయ్యి; సలలితమగు - సలలితము = మనోహరత్వముగలది; అగు = అయిన; శింశుమారచక్రమునందున్ - శింశుమారచక్రము = శింశుమారచక్రము; అందున్ = లో; నెలకొనిపుచ్ఛాగ్రంబున - నెలకొని = స్థిరమై; పుచ్ఛ = తోక; అగ్రంబునన్ = చివరయందు; నిలిచి = నిలిచుండి; ధ్రువుండుండునెపుడు - ధ్రువుండు = ధ్రువుడు; ఉండున్ = ఉండును; ఎపుడున్ = ఎల్లప్పుడును; నిర్మలచరితా - నిర్మల = స్వచ్ఛమైన; చరితా = వర్తనగలవాడా;

5.2-97-| మఱియునా - మఱియున్ = ఇంకను; శింశుమారచక్రపుచ్ఛంబునఁబ్రజాపతియునగ్నీంద్ర - శింశుమారచక్ర = శింశుమారచక్రము; పుచ్ఛంబునన్ = తోకయందు; ప్రజాపతియున్ = ప్రజాపతి; అగ్ని = అగ్ని; ఇంద్ర = ఇంద్రుడు; ధర్ములునుబుచ్ఛమూలంబున - ధర్ములును = ధర్ముడులును; పుచ్ఛ = తోక; మూలంబునన్ = మొదలులో; ధాతృవిధాతలునుగటిప్రదేశంబున - ధాతృ = ధాత మరియు; విధాతలును = విధాతలును; కటిప్రదేశంబునన్ = మొలభాగమున; ఋషిసప్తకంబును = సప్తఋషులును; దక్షిణావర్తకుండలీభూతభూతశరీరంబునకు నుదగయననక్షత్రంబులును - దక్షిణ = కుడివైపునకు; ఆవర్త = చుట్టుకున్న; కుండలి = పాము; భూత = వలె ఉన్నట్టి; భూత = భౌతిక; శరీరంబునన్ = శరీరమునందు; ఉదగయన = ఉత్తరాయణ; నక్షత్రంబుల్ = నక్షత్రములు; దక్షిణపార్శ్వంబున - దక్షిణ = కుడి; పార్శ్వంబునన్ = వైపున; దక్షిణాయననక్షత్రంబులునుబృష్ఠంబున - దక్షిణాయన = దక్షిణాయన; నక్షత్రంబులునున్ = నక్షత్రములు; పృష్ఠంబునన్ = వీపునందు; దేవమార్గంబునునాకాశగంగయు నుత్తరభాగంబునఁబునర్వసు - దేవమార్గంబునున్ = దేవయాన, పాలపుంత {దేవయాన, పాలపుంత - అంతరిక్షమున ప్రకాశవంతమైన దారివలెనుండు తారల వరుస}; ఆకాశగంగయును = ఆకాశగంగ; ఉత్తర = ఎడమ; భాగంబునన్ = వైపున; పునర్వసు = పునర్వసు; పుష్యంబులును - పుష్యంబులునున్ = పుష్యమి నక్షత్రములును; దక్షిణభాగంబుననార్ద్రాశ్లేషలును - దక్షిణ = కుడి; భాగంబునన్ = ప్రదేశములో; ఆర్ద్ర = ఆర్ద్ర; ఆశ్లేషలును = ఆశ్లేష నక్షత్రములును; దక్షిణవామపాదంబులనభిజిదుత్తరాషాఢలును - దక్షిణ = కుడి; వామ = ఎడమ; పాదంబులన్ = కాళ్ళవద్ద; అభిజిత్ = అభిజిత్తు; ఉత్తరాషాడలును = ఉత్తరాషాడ నక్షత్రములును; దక్షిణవామనాసారంధ్రంబుల - దక్షిణ = కుడి; వామ = ఎడమ; నాసా = ముక్కు; రంధ్రంబులన్ = పుటములయందు; శ్రవణ = శ్రవణ; పూర్వాషాఢలును - పూర్వాషాడలును = పూర్వాషాడ నక్షత్రములును; దక్షిణవామలోచనంబుల - దక్షిణ = కుడి; వామ = ఎడమ; లోచనంబులన్ = కన్నులయందు; ధనిష్ఠా = ధనిష్ఠ మరియు; మూలలును = మూల నక్షత్రములును; దక్షిణవామకర్ణంబుల - దక్షిణ = కుడి; వామ = ఎడమ; కర్ణంబులన్ = చెవులందు; మఘాద్యష్టనక్షత్రంబులును - మఘ = మఘ {మఘాద్యష్టనక్షత్రములు - 1మఘ 2పుబ్బ 3 ఉత్తర 4హస్త 5చిత్త 6స్వాతి 7విశాఖ 8అనూరాధ యనెడి ఎనిమిది నక్షత్రములు}; ఆది = మొదలగు; అష్ట = ఎనిమిది; నక్షత్రంబులునున్ = నక్షత్రములు; వామపార్శ్వంబున - వామ = ఎడమ; పార్శ్వంబునన్ = పక్కన; దక్షిణాయనంబును = దక్షిణాయనము; దక్షిణపార్శ్వంబునఁగృత్తికాదినక్షత్రత్రయంబును నుత్తరాయణంబును - దక్షిణ = కుడి; పార్శ్వంబునన్ = పక్కన; కృత్తిక = కృత్తిక {కృత్తికాదినక్షత్రత్రయంబు - 1కృత్తిక 2రోహిణి 3మృగశిర యనెడి మూడు నక్షత్రములు}; ఆది = మొదలగు; నక్షత్ర = నక్షత్రములు; త్రయంబునున్ = మూడును; ఉత్తరాయణంబునున్ = ఉత్తరాయణము;=వామదక్షిణస్కంధంబుల - వామ = ఎడమ; దక్షిణ = కుడి; స్కంధంబులన్ = భుజములయందు; శతభిజ్జ్యేష్ఠలునునుత్తమ - శతభిష = శతభిష; జ్యేష్ఠలును = జేష్టా నక్షత్రములును; ఉత్తమ = పై; హనువుననగస్త్యుండునునపర - హనువున = దవడ యందు; అగస్త్యుండును = అగస్త్యుడు; అపర = కింది; హనువున = దవడ యందు; యముండును = యముడును; ముఖంబుననంగారకుండును - ముఖంబునన్ = నోరువద్ద; అంగారకుండును = అంగారకుడు; గుహ్యంబున - గుహ్యంబునన్ = మర్మస్థానముల; శనైశ్చర్యుండును = శనీశ్వరుడును; మేఢ్రంబున - మేఢ్రంబునన్ = పురుషావయవమున; బృహస్పతియును = బృహస్పతి; వక్షంబుననాదిత్యుండును -

వక్షంబునన్ = వక్షస్థలమున; ఆదిత్యుండును = సూర్యుడును; నాభిని = బొడ్డు యందు; శుక్రుండును = శుక్రుడును; మనంబునంజంద్రుండును - మనంబునన్ = మనసువద్ద; చంద్రుండును = చంద్రుడు; స్తనంబులనాశ్వినులును బ్రాణాపానంబుల - స్తనంబులన్ = స్తనముల యందు; ఆశ్వినులును = అశ్వినీదేవతలును; ప్రాణాపానంబులన్ = ఆధారచక్రస్థానమున; బుధుండును = బుధుడు; గళంబున - గళంబునన్ = గొంతు వద్ద; రాహువును = రాహువు; సర్వాంగంబులఁగేతుగ్రహంబును - సర్వాంగంబులన్ = సర్వావయవములందు; కేతు = కేతువు యనెడి; గ్రహంబును = గ్రహము; రోమంబులఁదారలునునుండుననది - రోమంబులన్ = వెంట్రుకలందు; తారలునున్ = తారలు; ఉండునున్ = ఉండును; అది = అది; సర్వదేవతామయంబైన - సర్వ = అఖిలమైన; దేవతా = దేవతలతోను; మయంబున్ = కూడినది; ఐన = అయిన; పుండరీకాక్షుని = నారాయణుని; దివ్యదేహంబు - దివ్య = దివ్యమైన; దేహంబున్ = శరీరము, స్వరూపము; ధ్రువునింగానెఱుంగుము - ధ్రువునింగా = ధ్రువునిదిగా; ఎఱుంగుము = తెలియుము;

5.2-98-| ఇట్టి = ఇటువంటి; దివ్యశరీరమెవ్వఁడు - దివ్య = దివ్యమైన; శరీరమున్ = దేహమును; ఎవ్వడున్ = ఎవరైతే; ప్రతిదినంబందు - ప్రతిదినంబు = ప్రతిదినము; అందున్ = అందు; సంధ్యాకాలమతులభక్తి - సంధ్యాకాలమున్ = సంధ్యాసమయమునందు; అతుల = సాటిలేని; భక్తిన్ = భక్తితో; మనమందు - మనము = మనసు; అందున్ = లో; నిలిపి = నిలుపుకొని; యేమఱక - ఏమఱక = ఏమరుపాటులేకుండగ; మిక్కిలి = అదికమైన; ప్రయత్నంబున - ప్రయత్నంబునన్ = ప్రయత్నముతో; నియతుఁడై - నియతుడు = నియమించుకొన్నవాడు; ఐ = అయ్యి; తత్త్వబుద్ధి - తత్త్వబుద్ధి = తత్తవజ్ఞానముతో; మౌనవ్రతంబునఁబూని - మౌనవ్రతంబునన్ = మౌనదీక్షను; పూని = ధరించి; వీక్షించుచునీ - వీక్షించుచున్ = ఈ శింశుమారమును చూచుచు; ఈ = ఈ యొక్క; సంస్తవంబుదానెంతో - సంస్తవంబున్ = స్తోత్రమును; తాను = తను; ఎంతో = మిక్కిలి; ప్రేమ - ప్రేమన్ = ఆపేక్షతో; జపియించి = జపించి; కడుఁబ్రశస్తమును - కడున్ = మిక్కిలి; ప్రశస్తమునున్ = శ్రేష్ఠమును; మునీంద్రసేవ్యమును - ముని = మునులలో; ఇంద్ర = ఇంద్రుని వంటివారిచే; సేవ్యంబును = కొలువబడునది; జ్యోతిస్స్వరూపమున - జ్యోతి = వెలుగుల; స్వరూపమునన్ = రూపములుకలిగిన; వెలుఁగు - వెలుగు = ప్రకాశించెడి;

5.2-98.1-| విపుల = విస్తారమైన; శింశుమార = శింశుమారము యనెడి; విగ్రహంబునకు - విగ్రహంబున్ = స్వరూపమున; కున = కు; వందనము = నమస్కారము; వందనంబులనుచు - వందనంబులున్ = నమస్కారములు; అనుచున్ = అంటూ; నిలిచి = స్థిరముగా; సన్నుతించెనేని - సన్నుతించెను = స్తుతించిన; ఏని = ఎడల; సకలార్థ - సకల = అఖిలమైన; అర్థ = ప్రయోజనములను; సిద్ధులఁబొంద - సిద్ధులన్ = సిద్ధులను; పొందు = పొందును; మీఁద - మీదన్ = ఆపైన; ముక్తిఁజెందునధిప - ముక్తిన్ = ముక్తిని కూడ; చెందున్ = పొందును; అధిప = రాజా;

5.2-99-| ఇనమండలంబునకుఁగ్రిందను - ఇనమండలంబున్ = సూర్యమండలమున; కున్ = కు; క్రిందను = కిందివైపు; దశసాహస్ర = పదివేల; యోజనంబుల - యోజనంబులన్ = యోజనముల దిగువున; స్వర్భానుని = రాహువు యొక్క; మండలంబు - మండలంబున్ = బింబము; గ్రహమై - గ్రహము = గ్రహము; ఐ = అయ్యి;

ఘనముగనపసవ్యమార్గగతినుండు - ఘనముగన్ = గొప్పగా; అపసవ్య = అప్రదక్షిణ; మార్గ = దారిలో; గతిన్ = గమనముతో; ఉండున్ = ఉండును; నృపా = రాజా;

5.2-100-| అసురాధముఁడగు - అసుర = రాక్షసులలో {అసురుడు - సురలు కానివాడు, దానవుడు}; అధముడు = నీచుడు; అగు = అయిన; రాహువు = రాహువు; బిసరుహసంభవుని = బ్రహ్మదేవుని {బిసరుహసంభవుడు - బిసరుహము (పద్మము)న సంభవుడు (జనించినవాడు), బ్రహ్మ}; వరము = వరము యొక్క; పెంపుననెంతో - పెంపునన్ = అతిశయమున; ఎంతో = అతి మిక్కిలి; పస = సామర్థ్యము; యగునమరత్వంబుననసమానంబైన - అగు = కలిగిన; అమరత్వంబునన్ = మరణరాహిత్యమువలన; అసమానంబున్ = సాటిలేని విధముగా; గ్రహవిహారముఁబొందెన్ - గ్రహ = గ్రహమై; విహారమున్ = సంచరించుటను; పొందెన్ = పొందెను;

5.2-101-| జననాథ = రాజా {జననాథుడు - జనులకు నాథుడు (ప్రభువు), రాజు}; రాహువు = రాహువు; జన్మకర్మంబులు - జన్మ = పుట్టుక; కర్మంబులు = వర్తనలు; వినిపింతు = చెప్పెదను; ముందఱ = ముందుగా; విస్తరించి = విస్తరించి; యయుత - అయుత = పదివేల (10,000); యోజన = యోజనముల; విస్తృతార్కమండలము - విస్తృత = విస్తారముకలిగిన; అర్క = సూర్య; మండలమున్ = మండలమును; ద్విషట్సహస్ర = పన్నెండువేల(12,000); విశాల = విస్తారముకలిగిన; చంద్రమండలముఁబర్వకాలంబులనుద్రయోదశసహస్ర - చంద్రమండలమున్ = చంద్రమండలమును; పర్వకాలంబులను = గ్రహణసమయములలో; త్రయోదశసహస్ర = పదమూడువేల (13,000);=విశాలమై - విశాలము = విస్తారము కలిగినది; ఐ = అయ్యి; మీఁద - మీదన్ = పైన; రాహువుగప్పునది - రాహువున్ = రాహువు; కప్పును = కప్పవేయును; అది = దానిని; చూచి = చూసి; యుపరాగమనుచునుబలుకుదురెల్లవారును - ఉపరాగము = గ్రహణము; అనుచునున్ = అని; పలుకుదురు = అనెదరు; ఎల్లవారును = అందరును; స్వధర్మేచ్ఛులగుచునంతలోననినశశాంకమండలములఁ గరుణఁబ్రోవఁదలచి - స్వ = తమ; ధర్మన్ = విద్యుక్త కర్మమములను; ఇచ్ఛులు = నేరవేర్చదలచినవారు; అగుచున్ = అగుచు; అంతలోనన్ = కొద్దిసమయములోనే; ఇన = సూర్య; శశాంక = చంద్ర; మండలములన్ = మండలములను; కరుణన్ = దయతో; ప్రోవన్ = కాపడవలెనని; తలచి = భావించి;

5.2-101.1-|=హరి = నారాయణుని; సుదర్శనంబు = సుదర్శన చక్రము; వచ్చునను - వచ్చును = వచ్చును; అను = అనెడి; భయంబుననైదాఱు - భయంబునన్ = భయమముతో; ఐదు = ఐదు (5); ఆఱు = ఆరు (6); గడియలకును - గడియల = గడియల సమయమున; కున్ = కే; రాహువు = రాహువు; నడిఁకి - నడిఁకిన్ = బెదురుతో; తొలఁగు - తొలగున్ = తొలగిపోవును;

5.2-102-| నరవర = రాజా; యా - ఆ = ఆ; రాహువునకు - రాహువున్ = రాహువున; కున్ = కు; సరసతనా - సరసతన్ = చక్కగా; ఆ = ఆ; క్రింద - క్రిందన్ = కిందకి; సిద్ధ - సిద్ధ = సిద్ధులు; చారణ = చారణులు; విద్యాధరులయుత - విద్యాధరులు = విద్యాధరులు;అయుత = పదివేల (10,000); యోజనములఁదిరముగ - యోజనములన్ = యోజనములలో; తిరముగన్ = స్థిరపడి; వసియించి = నివసించి; లీలఁదిరుగుదురచటన్ - లీలన్ = క్రీడగా; తిరుగుదురు = తిరుగుతుందురు; అచటన్ =

అక్కడ; 5.2-103-| పరికింప = చూడగా; సిద్ధవిద్యాధరులకుఁబదివేలు - సిద్ధ = సిద్ధులు; విద్యాధరులు = విద్యాధరుల; కున్ = కు; పదివేలు = పదివేలు (10,000); క్రిందదరలక - క్రిందన్ = కిందుగా; తరలక = కదలక; యక్షుల్ = యక్షులు; మఱియును = ఇంకను; భూతప్రేతలుజరియింతురు - భూత = భూతములు {భూతములు - పిశాచ విశేషము}; ప్రేతలున్ = ప్రేతములు {ప్రేతములు - పిశాచ విశేషము}; రాక్షసులు = దానవులు; పిశాచులుగొలువన్ - పిశాచులున్ = పిశాచములు; కొలువన్ = ఆరాధించుతుండగా;

5.2-104-| వారి = వారికి; క్రిందఁదగిలి - క్రిందన్ = క్రిందన; తగిలి = పూని; వాయువశంబున - వాయు = గాలి వాలునకు; వశంబునన్ = అనుకూలముగా; మలయుచుండు = కదులుతుండును; మేఘమండలంబు - మేఘమండలంబున్ = మేఘమండలము; మేఘమండలంబున్ = మేఘమండలము; మీఁదగుచుండు - మీదన్ = పైనున్నది; అగుచుండున్ = అయి ఉండును; భూమండలంబు - భూమండలంబున్ = భూమండలము; క్రిందనుండునధిప - క్రిందన్ = క్రిందన; ఉండును = ఉండును; అధిపా = గొప్పవాడ;

5.2-105-| అట్టి = అటువంటి; భూమండలంబు - భూమండలంబున్ = భూమండలమునకు; క్రింద - క్రిందన్ = క్రిందన; యోజనాయుతాంతరంబుననండకటాహాయామంబుగలిగి - యోజన = యోజనములు; అయుత = పదివేల (10,000); అంతరంబునన్ = దూరములలో; అండకటాహ = గ్రుడ్డు చిప్పవంటిది; ఆయామంబున్ = విస్తరించుకొన్నది; కలిగి = కలిగినట్టియును; క్రమంబుననొండొంటికింగ్రిందగుచునతల - క్రమంబునన్ = వరుసగా; ఒండొంటికిని = ఒకదానికొకటి; క్రిందన్ = క్రిందనుండునవి; అగుచున్ = అగుచు; అతల = అతలము; వితల = వితలము; సుతల = సుతలము; రసాతల = రసాతలము; తలాతల = తలాతలము; మహాతల = మహాతలము; పాతాళలోకంబులుండునట్టి - పాతాళ = పాతాళము యనెడి; లోకంబులున్ = లోకములు; ఉండును = ఉండును; అట్టి = అటువంటి; బిలస్వర్గంబుల - బిల = బిలము {బిలము - భూమి లేదా కొండల యందలి ఖాళీస్థలము లేదా కన్నము}; యందునుపరిస్వర్గంబునకధికంబైన - అందున్ = లలో; ఉపరి = పైనుండెడి; స్వర్గంబున్ = స్వర్గమున; కున్ = కు; అధికంబున్ = పెద్దవి; ఐన = అయినట్టి; కామలోకంబులనైశ్వర్యానందంబులను - కామ = కోరికలు తీర్చుకొను; లోకంబులన్ = లోకములలో; ఐశ్వర్య = సంపదలు; ఆనందంబులనున్ = ఆనందములను; సుసమృద్ధ - సు = చక్కగా; సమృద్ధ = నిండైన; వనోద్యాన - వన = వనములు; ఉద్యాన = తోటలు; క్రీడా = క్రీడించుటకు; విహారస్థానంబులననుభవించుచు - విహార = విహరించుటకు; స్థానంబులనున్ = అనుకూలమైన ప్రదేశములందు; అనుభవించుచున్ = అనుభవించుతు; దైత్య = రాక్షస విశేషము; దానవ = రాక్షస విశేషము; కాద్రవేయాది - కాద్రవేయ = నాగులు; ఆది = మొదలగు; దేవయోనులు = ఉత్తమ జన్మలుగలవారు; నిత్యప్రముదితానురక్తులగుచుఁగళత్రాపత్య - నిత్య = శాశ్వతమైన; ప్ర = మిక్కిలి; ముదిత = ఆనందములు మరియు; అనురక్తులు = ఆపేక్షలుగలవారు; అగుచున్ = అగుచు; సుహృద్బంధు - సుహృత్ = సహృదయులు; బంధు = బంధువులు; దాసి = దాసీజనములు; దాస = సేవకులు; పరిజనులతోఁజేరుకొని - పరిజనులు = పరిచారకులు; తోన్ = తోటి; చేరుకొని = కూడుకొని; మణిగణఖచితంబులగునతిరమణీయగృహంబుల - మణి = మణిమాణిక్యముల; గణ = సమూహములచే; ఖచితంబులు = తాపడముచేయబడినవి; అగు = అయినట్టి; అతి = మిక్కిలి; రమణీయ = అందమైన;

గృహంబుల = ఇండ్ల; యందునీశ్వరునివలనంజేటులేని - అందున్ = లో; ఈశ్వరుని = దైవము; వలనన్ = వలన; చేటు = ఆపదలు; లేని = లేనట్టి; కాయంబులుగలిగి - కాయంబులు = దేహములు; కలిగి = కలిగుండి; వివిధమాయావిశేషవినిర్మిత - వివిధ = అనేకరకములైన; మాయా = మాయల యొక్క; విశేష = విశిష్టములచే; వినిర్మిత = చక్కగా నిర్మింపబడిన; నూతన = సరికొత్త; కేళీసదన - కేళీ = క్రీడా; సదన = గృహములు; విహరణమండప - విహరణ = విహరించుటకైన; మండప = మండపములు; విచిత్రోద్యానాదుల - విచిత్ర = చక్కగా రచింపబడిన; ఉద్యాన = తోటలు; ఆదుల = మొదలగువాని; యందుఁగేళీవినోదంబులు - అందున్ = లో; కేళీ = క్రీడలు; వినోదంబులున్ = వినోదములను; సలుపుచుఁజరియింతురు - సలుపుచున్ = చేయుచు; చరియింతురు = తిరుగుతుందురు; అంత = అంతట;

5.2-106-| అట్టి = అటువంటి; పాతాళంబులందును - పాతాళంబులు = పాతాళలోకముల; అందును = లో; మయకల్పితములగు - మయ = మయునిచేత; కల్పితములు = నిర్మింపబడినవి; అగు = అయినట్టి; పుటభేదనముల - పుటభేదనములన్ = నగరముల; యందు - అందున్ = లో; బహురత్ననిర్మిత - బహు = అనేకమైన; రత్న = రత్నములతో; నిర్మిత = నిర్మింపబడిన; ప్రాకార = ప్రహారిగోడలు; భవన = భవనములు; గోపుర = గోపురములు; సభా = సభామండపములు; చైత్య = గుడులు; చత్వరవిశేషముల - చత్వర = ముంగిళ్ళ; యందునాగాసురుల - అందున్ = లో; నాగ = నాగుల; అసుర = రాక్షసుల; మిథునములచే - మిథునముల్ = జంటల; చేన్ = చేత; శుక = చిలుకల; పిక = కోకిల; శారికానికర - శారిక = గోరువంకల; నికర = గుంపుల; సంకులముల - సంకులములన్ = కలకలారావములతో; శోభిల్లు = శోభాయమానమగుతున్న; కృత్రిమభూములనుగల - కృత్రిమ = మానవనిర్మిత; భూములను = తలములు, నేలలు; కల = కలిగిన; గృహములచేనలంకృతములగుచు - గృహముల్ = ఇండ్లచే; చేన్ = చేత; అలంకృతములు = అలంకరింపబడినవి; అగుచున్ = అగుచు;

5.2-106.1-| కుసుమచయ - కుసుమ = పూల; చయ = గుత్తుల; సుగంధి - సుగంధిన్ = సువాసనలు; కిసలయ = చిగుళ్ళ; స్తబక = గుత్తుల; సంతతులచేత - సంతతుల్ = సమూహముల; చేన్ = చేత; ఫలవితతులచేతనతుల - ఫల = పండ్ల; వితతుల్ = సమృద్ధముల; చేతన్ = వలన; అతుల = మిక్కిలి; రుచిరనవలతాంగనాలింగిత - రుచిర = మనోహరమైన; నవ = లేత; లత = లతలు యనెడి; అంగన = స్త్రీలచే; ఆలంగిత = కౌగలింపబడిన; విటపములనుగలుగు - విటపములను = వృక్షములను; కలుగు = కలిగెడి; విభవములను = వైభవములను;

5.2-107-| మఱియు - మఱియున్ = ఇంకను; మానసేంద్రియంబులకానందకరంబులైన - మానస = మనసులకు; ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; కున్ = కు; ఆనంద = ఆనందమును; కరంబులు = కలిగించునవి; ఐన = అయినట్టి; నానావిధ - నానవిధ = అనేకరకములైన; జలవిహంగమ = నీటిపక్షుల; మిథునంబులుగలిగి - మిథునంబులు = జంటలు; కలిగి = కలిగుండి; నిర్మలజలపూరితంబులై - నిర్మల = స్వచ్ఛమైన; జల = నీటితో; పూరితంబులు = నిండినవి; ఐన = అయినట్టి; మత్స్యకుల - మత్స్య = చేపల; కుల = సమూహముల; సంచారక్షుభితంబులైన - సంచార = తిరుగుటలచే; క్షుభితంబులు = కదలుచున్నట్టివి; ఐన = అయినట్టి; కుముద = తెల్లకలువలు; కువలయ = కలువలు; కహ్లార = ఎర్రకలువలు; లోహిత = ఎర్రని; శతపత్రాదికంబులఁదేజరిల్లెడు - శతపత్ర = తామరపూలు; ఆదికంబులన్ =

మొదలగువానిచే; తేజరిల్లెడు = విరాజిల్లుతున్న; సరోవరంబులుగల - సరోవరంబులు = సరస్సులు; కల = కలిగిన; యుద్యానవనంబుల - ఉద్యానవనంబులన్ = తోటలు; యందుఁగృతనికేతనులై - అందున్ = లో; కృత = క్రీడా; నికేతనులు = గృహములు కలవారు; ఐ = అయ్యి; స్వర్గభూములనతిశయించిన - స్వర్గ = స్వర్గమునందలి; భూములన్ = ప్రదేశములను; అతిశయించిన = మించిన; వివిధవిహారంబులుగలిగి - వివిధ = అనేకరకములైన; విహారంబులు = విహరింపదగినవి; కలిగి = కలిగుండి; యహోరాత్రాది - అహోరాత్ర = రాత్రంబగళ్ళు; ఆది = మొదలగు; కాలవిభాగ - కాల = సమయ; విభాగ = విభాగ భేదముల; భయంబులు = భయములు; లేక = లేకుండగ; మహాహిప్రవరుండయిన - మహా = గొప్ప; అహి = సర్పములలో; ప్రవరుండు = శ్రేష్ఠుడు; అయిన = ఐనట్టి; శేషుని = ఆశేషుడి యొక్క {శేషుడు - మహాప్రళయమున సర్వంసహా లయమైన తరువాత శేషముగా మిగిలి విష్ణుని సేవయందుండువాడు}; శిరోమణి = శిరసునందు అలంకరించిన మణి యొక్క; దీధితులచేనంధకారోపద్రవంబులు - దీధితుల = కాంతుల; చేన్ = వలన; అంధకర = చీకటులనెడి; ఉపద్రవంబులు = ప్రమాదములు; లేక = లేకుండగ; యెల్లప్పుడు - ఎల్లప్పుడు = ఎల్లప్పుడును; దివసాయమానంబుగానుండునా - దివస = పగలుగా; ఆయమానంబుగాన్ = చేయబడినదై; ఉండున్ = ఉండును; ఆ = ఆ; లోకంబునందునఖిల - లోకంబున్ = లోకము; అందున్ = లో; అఖిల = సమస్తమైన; జనులు = ప్రజలు; దివ్యౌషధి - దివ్య = దివ్యమైన; ఔషధి = మూలికల; రస = రసములు; రసాయనంబులననవరతంబునన్న పానంబులుగా - రసాయనంబులు = ఔషధముల, మందుల; అనవరతంబు = ఎడతెగకుండగ; అన్న = ఆహారము; పానంబులుగా = పానీయములుగా; సేవించుటంజేసి - సేవించుటన్ = తీసుకొనుట; చేసి = వలన; యచ్చటివారలకునాధివ్యాధులును - అచ్చటి = అక్కడి; వారల్ = వారల; కున్ = కి; ఆధి = మనోవ్యధలు; వ్యాదులును = శారీరక రుగ్మతలు; వలితఫలితంబులును - వలిత = చర్మము ముడుతలు పడుట; ఫలితంబులును = శిరోజములు నెరయుట; జరారోగంబులును - జరా = ముసలితనములు; రోగంబులు = అనారోగ్యములు; శరీరవైవర్ణ్యంబులును - శరీర = దేహము; వైవర్ణ్యంబులును = పాలిపోవుటలు; స్వేదదౌర్గంధ్యంబులునుగలుగక - స్వేదదౌర్గంధ్యంబలును = చెమట వాసనలును; కలుగక = కలగక; పరమకల్యాణమూర్తులగుచు - పరమ = అత్యుత్తమ; కల్యాణ = శుభకర; మూర్తులు = స్వరూపులు; అగుచున్ = అగుచు; హరిచక్రభయంబుదక్కనన్యంబగు - హరిచక్ర = విష్ణుచక్రమువలని; భయంబున్ = భయము; తక్క = తప్పించి; అన్యంబు = ఇతరములు; అగు = అయిన; మృత్యుభయంబునొందక - మృత్యు = మరణకారకముల; భయంబున్ = భయములు; ఒందక = పొందక; యుందురు - ఉందురు = ఉండెదరు; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

5.2-108-| అట్టి = అటువంటి; పాతాళలోకంబునందు - పాతాళలోకంబున్ = పాతాళలోకముల; అందున్ = లో; విష్ణుచక్రమెప్పుడేనినిబ్రవేశంబునొందునప్పుడెల్లను - విష్ణుచక్రము = విష్ణుచక్రము {విష్ణుచక్రము - విష్ణుమూర్తి యొక్క చక్రాయుధము}; ఎప్పుడు = ఎప్పుడు; ఏనిని = అయినా; ప్రవేశంబున్ = ప్రవేశించుటను; ఒందున్ = పొందునో; అప్పుడున్ = అప్పుడు; ఎల్లను = అందరు;=దైత్యకులాంగనలకు - దైత్య = దైత్యుల యొక్క {దైత్యులు - దితి యొక్క సంతానము, రాక్షసులు}; కులాంగనల్ = కులస్త్రీల; కున్ = కు; గర్భసంపదలందంద - గర్భసంపదల్ = సంతానసౌభాగ్యము {గర్భసంపదలు - గర్భ (గర్భమున పుట్టినవారి క్షేమములు యనెడి) సంపద (సౌభాగ్యము)}; అందంద = అక్కడక్కడ; కరఁగుచుండు - కరగుచుండు = కరిగిపోవుచుండును;

5.2-109-| **అతలమునందునమ్మయుని** - అతలమున్ = అతలము; అందున్ = లో; ఆ = ఆ; మయుని = మయుని యొక్క; **యాత్మజుఁడైన** - ఆత్మజుడు = కుమారుడు; ఐన = అయిన; **బలాసురుండు** - బల = బలుడు యనెడు; అసురుడు = రాక్షసుడు; **సమ్మతిఁజరియించు** - సమ్మతిన్ = ఇచ్ఛాపూర్వకముగ; చరియించున్ = తిరుగుతుండును; షణ్ణవతి = తొంబైయారు (96) {షణ్ణవతి - షట్ (ఆరు, 6) నవతి (తొంబై, 90) - 96}; **మాయలఁగూడి** - మాయలన్ = మాయలతో; కూడి = కలసి; **వినోదమందుచుంగుతలములందు** - వినోదము = వినోదమును; అందుచున్ = పొందుతూ; **నేఁడునొకకొందఱునచ్చటి** - నేడునున్ = ఈనాటికిని; ఒకకొందఱు = కొంతమంది; అచ్చటి = అక్కడి; **మాయఁజెంది** - మాయన్ = మాయలందు; చెంది = పడి; **సంతతముఁజరించుచుండుదురుదప్పక** - సంతతమున్ = ఎల్లప్పుడు; చరించుచుండుదురు = వర్తింతురు; తప్పక = విడువక; **మోహనిబద్ధచిత్తులై** - మోహ = మోహమునందు; నిబద్ధ = బంధింపబడిన; చిత్తులు = మనసులుగలవారు; ఐ = అయ్యి;

5.2-110-| అట్టి = అటువంటి; బలుని = బలాసురుని; **యావలింతలను** - ఆవలింతలను = ఆవలింతలందు; **స్వైరిణులు** - స్వైరిణులుల్ = స్వేచ్ఛగా పురుషులతో తిరిగెడు స్త్రీలు, జారిణి; **కామినులు** - కామినులుల్ = ప్రియసంగమమున మిక్కిలి ఆసక్తిగల స్త్రీలు; **పుంశ్చలులను** - పుంశ్చలుల్ = రంకుటాలు, కులట; అను = అనెడి; **స్త్రీగణంబులు** - స్త్రీ = స్త్రీల; గణంబులున్ = సమూహములు; **జనియించిరా** - జనియించిరి = పుట్టిరి; ఆ = ఆ; **కామినీజనంబులు** - కామినీ = స్త్రీ; జనంబులు = జనములు; **పాతాళంబుఁబ్రవేశించిన** - పాతాళంబున్ = పాతాళమును; ప్రవేశించిన = చేరినట్టి; **పురుషునికి** - పురుషుని = పురుషుని; కిన్ = కి; **హాటకరసంబనియెడు** - హాటకరసంబున్ = హాటకరసము, బంగారపుమందు; అనియెడు = అనెడి; సిద్ధరస = సిద్ధరసపు {సిద్ధరసము - సిద్ధి (వాంఛితప్రాప్తి) కలిగించెడి రసము (ఔషధము)}; **ఘుటికనిచ్చి** - ఘుటికన్ = గుళికను; ఇచ్చి = సేవించుటకు ఇచ్చి; **రససిద్ధునింగావించి** - రససిద్ధునిన్ = శృంగారరస సిద్ధునిగా; కావించి = చేసి; **యతని** - అతని = అతని; **యందు** - అందున్ = తో; **స్వవిలాసావలోకనానురాగస్మిత** - స్వ = తమ; విలాస = విలాసవంతమైన; అవలోకన = చూపులు; అనురాగ = ఆపేక్షపూరిత; స్మిత = చిరునవ్వులు; **సల్లాపోపగూహనాదులనిచ్ఛావిహారంబులు** - సల్లాప = చక్కటి మాటలు; ఉపగూహనంబులు = కౌగిలింతలు; ఇచ్ఛా = ఇష్టానుసార; విహారంబులున్ = వర్తనలు; **సలుపుచుండనా** - సలుపుచుండన్ = చేయుచుండగా; ఆ = ఆ; పురుషుండు = మానవుడు; **మదాంధుండై** - మద = మదముచేత; అంధుండు = కన్నుగాననివాడు; ఐ = అయ్యి; తానె = తనే; **సిద్ధుండననియును** - సిద్ధుండను = శృంగారరస సిద్ధుడను; అనియును = అని; **నాగాయుతబలుండననియునుదలంచి** - నాగ = ఏనుగులు; అయుత = పదివేలకి సమానమైన; బలుండను = బలముగలవాడను; అనియును = అని; తలంచి = భావించుకొని; **నానావిధ** - నానవిధ = అనేకవిధములైన; **రతిక్రీడలఁబరమానందంబునొందుచుండు** - రతిక్రీడలన్ = శృంగారవినోదములందు; పరమ = అత్యధికమైన; ఆనందంబున్ = ఆనందమును; ఒందుచుండు = పొందుచుండును;

5.2-111-| **హాటకేశ్వరుఁడైన** - హాటకేశ్వరుడు = హాటకేశ్వరుడు; ఐన = అయి ఉన్నట్టి; **యంబికాధీశుండు** - అంబికాధీశుండు = శివుడు {అంబికాధీశుండు - అంబిక (పార్వతీదేవి) యొక్క అధీశుడు (భర్త), పరమశివుడు}; **వితలంబునందుల** - వితలంబున్ = వితలము; అందులన్ = లో; **వేడ్క** - వేడ్కన్ = వేడుకగా; నిలిచి = వసించి; తనదు =

తన యొక్క; పార్షద = పరివారమైన; భూతతతులతో - భూత = భూతముల; తతుల = గణముల; తోన్ = తోటి; బ్రహ్మసర్గోపబృంహణమునఁనొక్కచోటఁబార్వతీసంభోగపరుఁడగుచుండఁగా - బ్రహ్మ = బ్రహ్మదేవుని; సర్గ = సృష్టి; ఉపబృంహణమునన్ = సంవృద్ధియందు; ఒక్క = ఒక; చోటన్ = ప్రదేశములో; పార్వతీ = పార్వతీదేవితో; సంభోగపరుడు = కలియుచున్నవాడు; అగుచుండగా = అగుతుండగా;= =వారల = వారి యొక్క; వీర్యంబువలనఁబుట్టినట్టిది - వీర్యంబు = వీర్యము {వీర్యము - శుక్ర శ్రోణితములు}; వలనన్ = వలన; పుట్టినట్టిది = పుట్టినటువంటిది; హాటకి = హాటకి; యనియెడునది - అనియెడునది = అనెడిది; యనిలాగ్నులు - అనిల = వాయువు; అగ్నులున్ = అగ్నిలను; భక్షించి = తిని; యందునుమియునదియు - అందునున్ = దానిలో; ఉమియున్ = ఉమ్మివేయును; అదియున్ = అదే;

5.2-111.1-| హాటకమనుపేరనతిశయిల్లి - హాటకము = బంగారము; అను = అనెడి; పేరన్ = పేరుతో; అతిశయిల్లున్ = మించును; వన్నెమీఱుచు - వన్నెమీఱుచున్ = ప్రసిద్ధమగుచు; శుద్ధ = పరిశుద్ధమైన; సువర్ణమయ్యెనా - సువర్ణము = బంగారము; అయ్యెన్ = అయినది; ఆ = ఆ; సువర్ణంబునా - సువర్ణంబున్ = బంగారము; ఆ = ఆ; లోకమందునున్న - లోకము = లోకము; అందున్ = లోకము; ఉన్న = ఉన్నట్టి; జనులకెల్లను - జనుల్ = ప్రజల; కిన్ = కి; ఎల్లనే = అందరకు; వినుత = ప్రసిద్ధమైన; భూషణములయ్యె - భూషణములు = ఆభరణములు; అయ్యెన్ = అయ్యెను;

5.2-112-| ఆ = దానికి; క్రింది = క్రిందినున్న; సుతలంబునందు - సుతలంబున్ = సుతలము; అందున్ = లో; మహాపుణ్యుఁడగు - మహా = గొప్ప; పుణ్యుడు = పుణ్యవంతుడు; అగు = అయిన; విరోచనపుత్రుఁడైనయట్టి - విరోచన = విరోచనుని; పుత్రుడు = కుమారుడు; ఐనట్టి = అయినటువంటి; బలిచక్రవర్తి - బలి = బలి యనెడి; చక్రవర్తి = మహారాజు; యా - ఆ = ఆ; పాకశాసనునకు - పాకశాసనున్ = ఇంద్రుని {పాకశాసనుడు - పాకాసురుని శాసించినవాడు, ఇంద్రుడు}; కున్ = కి; ముదమొసంగఁగఁగోరి - ముదము = సంతోషము; ఒసగన్ = కలిగించుట; కోరి = కోసము; యదితిగర్భమున - అదితి = అదితి యొక్క; గర్భమునన్ = కడుపున; వామనాకృతిఁబుట్టి - వామన = పొట్టివాని; ఆకృతిన్ = రూపుతో; పుట్టి = అవతరించి; యంతటఁద్రివిక్రమరూపమునను - అంతటన్ = ఆ తరువాత; త్రివిక్రమ = త్రివిక్రమ {త్రివిక్రమ - మూడడుగులతో ముల్లోకములను కొలువగల పరాక్రమము (సామర్థ్యము)}; రూపమునను = స్వరూపముతో; లోకత్రయంబునాక్రమించిన - లోక = లోకములు; త్రయంబున్ = మూటిని; ఆక్రమించిన = విస్తరిల్లిన; దానవారాతిచేత - దానవారాతి = విష్ణుమూర్తి {దానవారాతి - దానవుల (రాక్షసుల)కు ఆరాతి (శత్రువు), విష్ణువు}; చేతన్ = చేత; ముందటన = పూర్వము; యీఁబడినయింద్రత్వమిట్లుగలుగువాఁడు - ఈబడిన = ఇవ్వబడినట్టి; ఇంద్రత్వము = ఇంద్రునిగా ఉండుట; ఇట్లు = ఈవిధముగ (సుతలాధిపతిగా); కలుగువాడు = పొందినవాడు;

5.2-112.1-| పుణ్యకర్మసంధానుండు - పుణ్యకర్మ = పుణ్యకార్యములు; సంధానుండు = చేయువాడు; హరిపదాంబుజార్చనాభిలాషుఁడగుచు - హరి = విష్ణుమూర్తి; పాద = పాదములు యనెడి; అంబుజ = పద్మములను; అర్చన = సేవించెడి; అభిలాషుండు = కోరికగలవాడు; అగుచున్ = అగుచు; శ్రీరమేశునారాధనముచేయుచుండు నెపుడునతి - శ్రీరమేశున్ = విష్ణుమూర్తిని {శ్రీరమేశుడు - శ్రీరమ (శ్రీకరమగు లక్ష్మీదేవి)కి ఈశుడు (భర్త), విష్ణువు}; ఆరాధనము

= పూజించుట; చేయుచుండుడున్ = చేయుచుండును; ఎపుడున్ = ఎల్లప్పుడును; అతి = మిక్కిలి; మహోత్సవమున - మహోత్సవమునన్ = అధికమైన ఉత్సాహముతో;

5.2-113-| నరేంద్రా = రాజా; సకలభూతాంతర్యామియుదీర్థభూతుండునునయిన - సకల = అఖిలమైన; భూత = జీవుల; అంతర్యమియున్ = అంతరాత్మగానుండువాడు; తీర్థభూతుండును = పుణ్యతీర్థ స్వరూపమైనవాడును; అయిన = అయినట్టి; వాసుదేవుని = విష్ణుమూర్తిని; యందుఁజిత్తంబుగలిగి - అందున్ = ఎడల; చిత్తంబున్ = మనసు; కలిగి = కలిగి; యిచ్చిన - ఇచ్చిన = దానమిచ్చినట్టి; భూదానంబునకు - భూదానంబున్ = భూదానమున; కున్ = కు; సాక్షాత్కరించిన = ప్రత్యక్షముగా లభించిన; మోక్షంబు = మోక్షమే; ఫలంబగుంగాని - ఫలంబున్ = ఫలితము; అగున్ = అగుని; కాని = కాని; పాతాళస్వర్గ - పాతాళ = పాతాళమండలి; స్వర్గ = స్వర్గమునకు; రాజ్యంబులు = రాజ్యాధికారములు; ఫలంబులుగానేరవు - ఫలంబులున్ = ఫలితములు; కానేరవు = కాలేవు; అయిననెవ్వరికిని - అయినన్ = అయిప్పటికిని; ఎవ్వరి = ఎవ్వరి; కినిన్ = కి కూడ; మోక్షంబు - మోక్షంబున్ = మోక్షము; సాక్షాత్కృతంబుగాకుండుటంజేసి - సాక్షాత్కృతంబు = ఎదురుగ కనబడునది; కాకుండుటన్ = కాకపోవుట; చేసి = వలన; లోకప్రదర్శనార్థంబు - లోక = లోకములకు; ప్రదర్శన = చక్కగా చూపుట; అర్థము = కోసము; పాతాళస్వర్గరాజ్యంబులనిచ్చె - పాతాళ = పాతాళమండలి; స్వర్గ = స్వర్గమునకు; రాజ్యంబులు = రాజ్యాధికారములు; ఇచ్చెన్ = ఇచ్చెను; క్షుత = తుమ్ముట; పతన = పడుట; ప్రస్ఖలనాదులందును - ప్రస్ఖలన = తొట్రుపాటు; ఆదులు = మొదలగువాని; అందున్ = అందు; వివశుండైన - వివశుండు = వశముతప్పినవాడు; ఐన = అయిన; యెడల - ఎడల = సమయములలో; నామస్మరణంబు - నామ = భగవంతుని నామమును; స్మరణంబు = స్మరించుట; చేయు = చేసెడి; పురుషుండుగర్మబంధంబువలన - పురుషుండు = మానవుడు; కర్మబంధంబున్ = కర్మబంధముల; వలనన్ = నుండి; విముక్తుండగుచు - విముక్తుండు = ముక్తిపొందినవాడు; అగుచున్ = అగుచు; సుజ్ఞానంబునంబొందునట్టి - సుజ్ఞానంబునన్ = మంచి జ్ఞానమును; పొందును = పొందును; అట్టి = అటువంటి; వాసుదేవుండాత్మజ్ఞాన - వాసుదేవుండు = నారాయణుడు; ఆత్మజ్ఞాన = తత్త్వజ్ఞానమును; ప్రపోషణంబుజేయు - ప్రపోషణంబున్ = చక్కగా పోషింపబడినదిగా; చేయున్ = చేయును; మాయామయంబులైన - మాయా = మాయతో; మయంబులు = నిండినవి; ఐన = అయిన; భోగైశ్వర్యంబులనెల్లనెట్లొసంగుననవలదు - భోగ = భోగములు; ఐశ్వర్యంబులన్ = సంపదలు; ఎల్లన్ = సర్వమును; ఎట్లు = ఏవిధము; ఒసంగున్ = ప్రసాదించును; అనవలదు = అనవద్దు; భగవంతుండు - భగవంతుడు = విష్ణుమూర్తి; యాచనజేసి - యాచన = యాచించుట; చేసి = చేసి; సకలసంపదలఁజేకొని - సకల = సర్వ; సంపదలన్ = సంపదలను; చేకొని = స్వీకరించి; శరీరమాత్రావశిష్టునింజేసి - శరీర = దేహము; మాత్ర = మాత్రమే; అవశిష్టునిన్ = మిగిలినవానిగా; చేసి = చేసి; వారుణ = వరుణ; పాశంబులంగట్టి - పాశంబులన్ = తాళ్ళతో; కట్టి = కట్టివేసి; విడిచినప్పుడు - విడిచిన = వదలిన; బలీంద్రుడిట్లనియె - బలి = బలి యనెడి; ఇంద్రుడు = ఇంద్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

5.2-114-| పరమేశ్వరునకునెప్పటి - పరమేశ్వరున్ = విష్ణుమూర్తి; కున్ = కి; ఎప్పటి = ఎటువంటి; పదార్థంబులందుదృష్ణ - పదార్థంబుల్ = వస్తువుల; అందున్ = ఎడలను; తృష్ణ = కాంక్ష; లేకుండుటదెలిసినాఁడనింద్రాదులెల్లనుపేంద్రునిఁబ్రార్థించి -

లేకుండుట = లేకపోవుట; తెలిసినాడన్ = తెలిసికొంటిని; ఇంద్ర = ఇంద్రుడు; ఆదులు = మొదలైనవారు; ఎల్లను = అందరును; ఉపేంద్రుని = విష్ణుమూర్తిని; ప్రార్థించి = వేడుకొని;=యడిగిరిగాని - అడిగిరి = అడిగిరి; కాని = అంతేకాని; శ్రీహరికిఁగోరికలులేవు - శ్రీహరి = నారాయణుని; కిన్ = కి; కోరికలు = కోరికలు; లేవు = లేవు; మిక్కిలి = బహు; గంభీరమగు - గంభీరము = లోతైనది; అగు = అయిన; మహాకాల - మహా = గొప్ప; కాల = కాలమే; స్వభావంబుగలుగుచుండునరయంగ - స్వభావంబు = స్వభావము; కలుగుచున్ = కలిగుంటూ; ఉండున్ = ఉండును; అరయంగ = తెలిసికొన్నచో; మన్వంతరాధిపత్యమును - మన్వంతర = మన్వంతరమునందు; అధిపత్యమును = అధికారము; లోకత్రయంబుననెంతగాన - లోకత్రయంబునున్ = ముల్లోకములందు {ముల్లోకములు - భూః భువః సువః లోకములు మూడు}; ఎంతగాన = ఏమాత్రము; తలపన్ = తలచుకొనుటకు;

5.2-114.1-| మత్పితామహుండు - మత్ = మా యొక్క; పితామహుండు = తాత; మానవంతుండు - మానవంతుడు = మంచివర్తనగలవాడు; ప్రహ్లాద = ప్రహ్లాదుడు యనెడి {ప్రహ్లాదుడు - ప్ర (మిక్కలి) హ్లాదుడు (సంతోషముగలవాడు)}; విభునిఁజూచి - విభునిన్ = ప్రభువును; చూచి = దర్శించి; హర్షమంది - హర్షమున్ = సంతోషమును; అంది = పొంది; యెద్దియైనఁగోరుమిచ్చెదననుటకునంతలోననీశ్వరాజ్ఞఁదెలిసి - ఎద్ది = ఏది; ఐనన్ = అయినను; కోరుము = కోరుకొనుము; ఇచ్చెదను = ఇచ్చెదను; అనుట = అనగా; కున్ = దానికి; అంత = దాని; లోన్ = లోని; ఈశ్వర = భగవంతుని; ఆజ్ఞ = అనుజ్ఞ; తెలిసి = అర్థముచేసికొని;=

5.2-115-| ఇట్లు = ఈ విధముగ; కృతార్థుండై - కృతార్థుండు = సార్థకమైన జన్మగలవాడు; ఐ = అయ్యి; పిత్ర్యంబయిన - పిత్ర్యంబు = పిత్రార్జితంబు; అయిన = అయినట్టి; రాజ్యంబునొల్లక - రాజ్యంబున్ = రాజ్యాధికారమును; ఒల్లకన్ = కోరక; పరమేశ్వరుదాస్యంబ - పరమేశ్వరు = భగవంతుని; దాస్యంబున్ = సేవను; కోరెనా - కోరెన్ = కోరుకొనెను; ఆ = ఆ; ప్రహ్లాదచరిత్రకథనావసరమ్మున - ప్రహ్లాద = ప్రహ్లాదుని యొక్క; చరిత్ర = వర్తనము; కథన = జరిగెడు; అవసరమ్మునన్ = సమయమునందు; నీతండ్రికిని - నీ = నీ యొక్క; తండ్రి = నాన్న; కిని = కంటెను; నీకును - నీకునున్ = నీకంటెను; విశేషంబుగానే - విశేషంబుగాన్ = అధికముగా; ఏ = ఏ యొక్క; పురుషుండు = మానవుడు; భగవదనుగ్రహంబుఁబొందనోపునని - భగవత్ = భగవంతుని; అనుగ్రహంబున్ = అనుగ్రహమును; పొందనోపును = పొందగలడు; అని = అని; పుండరీకాక్షుండానతిచ్చిన - పుండరీకాక్షుండు = నారాయణుడు {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మముల వంటి) అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; ఆనతిచ్చిన = చెప్పినట్టి; వాక్యంబులు - వాక్యంబులున్ = మాటలను; వక్ష్యమాణ - వక్ష్యమాన = రాబోవు; గ్రంథంబున - గ్రంథంబునన్ = పుస్తక భాగములో; విస్తరించెదనా - విస్తరించెదన్ = విస్తరించి చెప్పెదను; ఆ = ఆ; బలిచక్రవర్తి = బలిచక్రవర్తి యొక్క; గృహద్వారంబున నఖిలలోకగురుండయిన - గృహ = గృహ; ద్వారంబునన్ = ద్వారము వద్ద; అఖిల = సర్వమైన; లోక = జగత్తులకు; గురుండు = గురుడు; అయిన = అయినట్టి; శ్రీమన్నారాయణుండు - శ్రీమత్ = శ్రీమంతమైన; నారాయణుండు = నారాయణుడు {నారాయణుడు - నారములు (నీటి) యందు వసించెడివాడు, విష్ణువు}; గదాపాణియును - గదాపాణి = గదను చేత ధరించినవాడు; నిజజనానుకంపితుండును - నిజ = తన; జనా = వారి ఎడల; అనుకంపింతుండును =

డయగలవాడు; శంఖచక్రాద్యాయుధధరుండునునగుచునిప్పుడునుదేజరిల్లుచుండునట్టి - శంఖ = శంఖము; చక్ర = చక్రము; ఆది = మొదలగు; ఆయుధ = ఆయుధములను; ధరుండునున్ = ధరించినవాడు; అగుచును = అగుచు; ఇప్పుడునున్ = ఇప్పుడుకూడ; తేజరిల్లుచుండున్ = విలసిల్లుతుండును; అట్టి = అటువంటి; బలిద్వారంబున - బలి = బలిచక్రవర్తి యొక్క; ద్వారంబునన్ = గుమ్మమును; లోకంబుల - లోకంబులన్ = లోకములను; గెలువనిచ్చగొన్న - గెలువన్ = గెలిచెడి; ఇచ్చగొన్న = కాంక్షించుతున్న; దశగ్రీవుండుల్లంఘిత - దశగ్రీవుండు = రావణాసురుడు {దశగ్రీవుడు - దశ (పది) గ్రీవుడు (కంఠములుగలవాడు), రావణుడు}; ఉల్లంఘిత = అతిక్రమించిన; శాసనుండై - శాసనుండు = ఆజ్ఞగలవాడు; ఐ = అయ్యి; ప్రవేశంబుగావింపనయ్యాదిపురుషుండుదన - ప్రవేశంబున్ = ప్రవేశించుట; కావింపన్ = చేయగా; ఆ = ఆ; ఆదిపురుషుండు = నారాయణుడు {ఆదిపురుషుడు - సృష్టికి మొదటినుండి ఉన్న పురుషుడు (కారకుడు), విష్ణువు}; పాదాంగుష్ఠంబున - పాద = కాలి; అంగుష్ఠంబునన్ = బొటకనవేలితో; యోజనాయుతాయుతంబులంబాఱంజిమ్మె - యోజన = యోజనములు; ఆయుత = పదివేల; ఆయుతంబులన్ = దూరమునకు; పాఱంజిమ్మె = విసిరివేసెను; వినుము = వినుము;

5.2-116-| ఆ = ఆ; సుతలమునకుఁగ్రిందై - సుతలమున్ = సుతలము; కున్ = కు; క్రిందన్ = క్రిందిది; ఐ = అయ్యి; భాసిల్లుఁదలాతలంబు - భాసిల్లున్ = ప్రకాశించును; తలాతలంబున్ = తలాతలము; ప్రభువందు - ప్రభువు = ప్రభువు; అందున్ = అందు; మయుండాసురపురనిర్మాతగ - మయుండు = మయుడు; ఆ = ఆ; అసురపుర = రాక్షసనగరములను; నిర్మాతగా = నిర్మించినవానిగా;=వాసిగఁబొగడొంది - వాసిగన్ = ప్రసిద్ధముగా; పొగడు = కీర్తిని; పొంది = పొంది; యేలు - ఏలు = పరిపాలించును; వసుధాధీశా = రాజా;

5.2-117-| పురహరుచే - పురహరున్ = పరమశివుని {పురహరుడు - త్రిపురములను హరించినవాడు, శివుడు}; చేన్ = చేత; రమేశ్వరుఁడు - రమేశ్వరుడు = హరి {రమేశ్వరుడు - రమ (లక్ష్మీదేవి)కి ఈశ్వరుడు (ప్రభువు), విష్ణువు}; భూతహితార్థముగాఁబురత్రయంబరుదుగ - భూత = భూతములకు; హిత = మేలు; అర్థముగాన్ = కోసము; పురత్రయమును = త్రిపురములను; అరుదుగన్ = అద్భుతముగా; నీఱుజేసె - నీఱుజేసెన్ = భస్మముజేసెను; శరణాగతునా - శరణాగతున్ = శరణుకోరినవానిని; ఆ = ఆ; మయుఁగాచి - మయున్ = మయుని; కాచి = కాపాడి; యెంతయుంగరుణఁదలాతలంబునకుఁగర్తగ - ఎంతయున్ = మిక్కలి; కరుణన్ = దయతో; తలాతలంబున్ = తలాతలమున; కున్ = కు; కర్తగ = భర్తగా; నిల్పిననున్నవాఁడు - నిల్పినన్ = నిలబెట్టగా; ఉన్నవాడు = ఉన్నాడు; శ్రీధరుని = విష్ణుమూర్తి యొక్క; సుదర్శనంబునకుఁదప్పి - సుదర్శనంబున్ = సుదర్శనచక్రమున; కున్ = కు; తప్పి = తప్పించి; విముక్తభయుండుగాఁదగన్ - విముక్త = విడిచిన; భయుండున్ = భయముగలవాడు; కాన్ = అయ్యి; తగన్ = పూర్తిగా;

5.2-118-| తలఁపఁగనా - తలపగన్ = విచారించిన; ఆ = ఆ; క్రింద = క్రిందిది; మహాతలమునఁగద్రువవధూటి - మహాతలమునన్ = మహాతలమునందు; కద్రువ = కద్రువ యనెడు; వధూటి = స్త్రీమూర్తి యొక్క; తనయులు = సంతానము; సర్పంబులుగలవు - సర్పంబులు = పాములు; కలవు = ఉన్నవి; పెక్కు = అనేకమైన;

శిరములునలరంగాఁగ్రోధవశగణావళి - శిరములన్ = శిరస్సులతో; అలరంగన్ = ఒప్పుతుండగా; క్రోధ = క్రోధమునకు; వశ = లొంగినట్టి; గణ = సమూహముల; ఆవళి = ఉపద్రవము; యనఁగఁగన్ - అనగగన్ = అన్నట్లుగ;

5.2-119-| మఱియునుగుహక - మఱియునున్ = ఇంకను; కుహక = కుహకుడు; తక్షక = తక్షకుడు; కాళియ = కాళియుడు; సుషేణాదిప్రధానులయిన - సుషేణ = సుషేణుడు; ఆది = మొదలగు; ప్రదానులు = ముఖ్యులు; అయిన = అయినట్టి; వారలతుల - వారలు = వారు; అతుల = సాటిలేని; శరీరంబులుగలిగి - శరీరంబులున్ = దేహములు; కలిగి = కలిగుండి; యాదిపురుషుని - ఆదిపురుషుని = నారాయణుని; వాహనంబైన - వాహనంబున్ = వాహనము; ఐన = అయినట్టి; పతగరాజభయంబుననవరతంబునుద్వేజితులగుచు - పతగరాజ = గరుత్మంతుని {పతగరాజు - పతంగ (పక్షుల)కు రాజు, గరుత్మంతుడు}; భయంబునన్ = భయమువలన; అనవరతంబు = ఎడతెగక; ఉద్వేజితులు = భయపడుతున్నవారు; అగుచున్ = అగుచు; స్వకళత్రా - స్వ = తమ; కళత్రా = భార్యలు; పత్య - అపత్య = సంతానము; సుహృద్బాంధవ - సుహృత్ = స్నేహితులు; బాంధవ = బంధువుల; సమేతులయి - సమేతులు = కూడినవారు; అయి = అయ్యి; యుండుదురా - ఉండుదురు = ఉండెదరు; ఆ = దానికి; క్రింద - క్రిందన్ = క్రిందను; రసాతలంబున - రసాతలంబునన్ = రసాతలమున; దైత్యులు - దైత్యులున్ = దైత్యులు {దైత్యులు - దితి యొక్క సంతానము, రాక్షసులు}; దానవులునగు - దానవులున్ = దానవులు; అగు = అయినట్టి; నివాత = నివాతులు; కవచ = కవచులు; కాలకేయులను - కాలకేయులు = కాలకేయులు; అను = అనెడి; హిరణ్యపురనివాసులగు - హిరణ్యపుర = హిరణ్యపురమునందు; నివాసులు = నివసించెడివారు; అగున్ = అయిన; దేవతాశత్రువులు - దేవతా = దేవతలకు; శత్రువులు = శత్రువులు; మహా = గొప్ప; సాహసులునుదేజోధికులునునగుచు - సాహసులును = సాహసముగలవారును; తేజస్ = తేజస్సు; అధికులునున్ = అధికముగాగలవారు; అగుచున్ = అగుచు; సకలలోకాధీశ్వరుండైన - సకల = సర్వమైన; లోక = జగత్తులకు; అధీశ్వరుండున్ = ప్రభువు; ఐన = అయిన; శ్రీహరితేజంబునంబ్రతిహతులై - శ్రీహరి = నారాయణుని; తేజంబునన్ = తేజస్సు యందు; ప్రతిహతులున్ = ఓడింపబడువారును; ఐ = అయ్యి; వల్మీకంబునందునడంగి - వల్మీకంబునన్ = పుట్ట; అందున్ = లో; అడంగి = అణగి; యున్న - ఉన్న = ఉన్నట్టి; సర్పంబుల - సర్పంబులన్ = పాముల; చందంబుననింద్రదూత - చందంబునన్ = వలె; ఇంద్ర = ఇంద్రుని యొక్క; దూత = దూత; యగు - అగు = అయిన; సరమచేఁజెప్పబడెడు - సరమ = సరమ; చేన్ = చేత; చెప్పబడెడు = ఉచ్చరింపబడెడు; మంత్రాత్మక = మంత్రపూర్వకములగు; వాక్యంబులకు - వాక్యంబుల్ = వాక్యముల; కున్ = కు; భయంబునొందుచుండుదురు - భయంబున్ = భయమును; ఒందుచుండుదురు = పొందుతుండురు;

5.2-120-| ఇందుకులోద్భవ = పరీక్షితుడా {ఇందుకులోద్భవుడు - ఇందు (చంద్ర) కుల (వంశము) ఉద్భవుడు (పుట్టినవాడు), పరీక్షితుడు}; వినుమా - వినుము = వినుము; ఆ = ఆ; క్రిందటి = క్రిందది యైన; పాతాళముననుగ్రీడించుచునానందమునొందుచునుండును - పాతాళమునను = పాతాళమునందు; క్రీడించుచున్ = క్రీడించుతూ; ఆనందమున్ = సంతోషమును; ఒందుచుండును = పొందుతుండును;=సందడిఁబడి - సందడిబడి = సందడించుచు; నాగకులము = నాగులు; చతురతతోఁడన్ - చతురత = చాతుర్యముల; తోడన్ = తోటి;

5.2-121-| ఇట్లు = ఈ విధముగా; వాసుకిప్రముఖులైన - వాసుకి = వాసుకి; ప్రముఖులు = మొదలగు ముఖ్యులు; ఐన = అయిన; శంఖకుళిక - శంఖ = శంఖుడు; కుళిక = కుళికుడు; మహాశంఖ = మహాశంఖుడు; శ్వేత = శ్వేతుడు; ధనంజయ = ధనంజయుడు; ధృతరాష్ట్ర = ధృతరాష్ట్రుడు; శంఖచూడ = శంఖచూడుడు; కంబళాశ్వతర - కంబళ = కంబళుడు; అశ్వతర = అశ్వతరుడు; దేవదత్తాదులయిన - దేవదత్త = దేవదత్తుడు; ఆదులు = మొదలైనవారు; అయిన = ఐన; మహానాగంబులైదునేడు - మహా = గొప్ప; నాగంబులున్ = నాగములు; ఐదు = అయిదు (5); ఏడు = ఏడు (7); పది = పది (10); నూఱు = వంద (100); వేయు = వెయ్యి (1,000); శిరంబులుగలిగి - శిరంబులున్ = తలలు, పడగలు; కలిగి = కలిగి ఉండి; ఫణామణికాంతులంజేసి - ఫణా = పడగలందలి; మణి = మణుల; కాంతులన్ = వెలుగుల; చేసి = వలన; పాతాళతిమిరంబునుబాపుచుందురు - పాతాళ = పాతాళమందలి; తిమిరంబున్ = చీకటిని; పాపుచుందురు = పోగొట్టుచుందురు;

5.2-122-| పాతాళలోకంబు - పాతాళలోకంబున్ = పాతాళలోకము; పాఁతున - పాతునన్ = అడుగు భాగమున; శేషుండు = ఆదిశేషుడు; వెలయంగ = ప్రసిద్ధముగ; ముప్పదివేల = ముప్పైవేల (30,000); యోజనంబుల - యోజనంబులన్ = యోజనముల; వెడలుపుననుదోఁకఁజుట్టగాజుట్టుక - వెడలుపుననను = విశాలముగా; తోకన్ = తోకను; చుట్టగా = చుట్టగా; చుట్టుకన్ = చుట్టుకొని; యుండు - ఉండున్ = ఉండును; విష్ణుని = నారాయణుని యొక్క; మహోగ్రమైన - మహా = మిక్కిలి; ఉగ్రమైన = క్రోధపూరితమైన; శరీరంబుదానై - శరీరంబున్ = దేహము; తానున్ = తను; ఐ = అయ్యి; యనంతాఖ్యసంకర్షణుండుండు - అనంత = అనంతుడు; ఆఖ్యన్ = పేరుతో; సంకర్షణుండు = సంకర్షణుండు {సంకర్షణుడు- చతుర్వ్యూహములలోని (1వాసుదేవ 2ప్రద్యుమ్న 3అనిరుద్ధ 4సంకర్షణ) సంకర్షణమనబడెడి వ్యూహము}; ఉండున్ = ఉండును; సంతతంబునట్టి - సంతతంబున్ = ఎల్లప్పుడును; అట్టి = అటువంటి; యనంతనామాభిధానుని - అనంత = అనంతుడు; నామ = పేరు; అభిదానుని = గలవాని; మస్తకమున - మస్తకమునన్ = శిరస్సుపైన, పడగపైన; సిద్ధార్థంబు - సిద్ధార్థంబున్ = తెల్ల ఆవగింజ; కరణి - కరణిన్ = వలె; ధరణి = భూమండలము;

5.2-122.1-| యంతనా - అంతన్ = ప్రళయకాలమందు; విభుండునఖిలలోకంబుల - విభుండు = ప్రభువు; అఖిల = సర్వమైన; లోకంబులన్ = లోకములను; సంహరింపఁగోరి - సంహరింపన్ = సంహరింపజేయ; కోరి = కోరుతూ; చండకోపవశత - చండ = భయంకరమైన; కోప = క్రోధమునకు; వశతన్ = లోనగుటచేత; సృజనఁజేయు - సృజనజేయు = సృష్టించును; వరుసనేకాదశరుద్రమూర్తులనెడు - వరుసన్ = వరుసగా; ఏకాదశ = పదకొండుగురు {ఏకాదశరుద్రులు - 1అజుడు 2ఏకపాదుడు3అహిర్బుధ్న్యుడు 4త్వష్ట 5రుద్రుడు 6హరుడు 7శంభుడు 8త్రయంబకుడు 9అపరాజితుడు 10ఈశానుడు 11త్రిభువనుడు}; రుద్రమూర్తులన్ = రుద్రులు యనెడు; రౌద్రమతుల - రౌద్ర = రౌద్రమైన; మతులన్ = మనసులుగలవారిని;

5.2-123-| అట్టి = అటువంటి; రుద్రమూర్తులతుల - రుద్రమూర్తులన్ = రౌద్రమైన స్వరూపులను; అతుల = సాటిలేని; త్రినేత్రులునఖిల - త్రినేత్రులున్ = మూడు (3) కన్నులవారు; శూలహస్తులగుచునుందురందునున్న - శూల = శూలములను; హస్తులు = చేతబట్టినవారు; అగుచున్ = అగుచు; ఉందురు = ఉండెదరు; అందున్ = దానిలో; ఉన్న =

ఉన్నట్టి; ఫణికులాధిపుల్ - ఫణి = నాగ; కుల = వంశ; అధిపులు = గొప్పవారు; శేషుని = ఆదిశేషుని యొక్క; పాదపంకజముల - పాద = పాదములనెడి; పంకజములన్ = పద్మములను; భక్తిఁజేరి - భక్తిన్ = భక్తితో; చేరి = సమీపించి;

5.2-124-| నమ్రులగుచుననుదినంబును - నమ్రులు = నమ్రతగా ఒంగి ఉన్నవారు; అగుచున్ = అగుచు; అనుదినంబునున్ = ప్రతిదినము; మౌళిరత్నములచేతఁగడు - మౌళి = పడగనగల; రత్నముల్ = మణుల; చేతన్ = వలన; కడున్ = మిక్కిలి; ముదంబునొంది - ముదంబున్ = సంతోషమును; ఒంది = పొంది; కోరికలుదలిర్ప - కోరికలున్ = కోరికలు; తలిర్పన్ = చిగురించగా; నీరాజనంబులనిచ్చుచుందురెపుడు - నీరాజనంబులన్ = హారతులను; ఇచ్చుచుందురు = ఇస్తుంటారు; ఎపుడున్ = ఎల్లప్పుడును; మచ్చికలను = చనువుగా;

5.2-125-| మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; సంకర్షణమూర్తింజేరి - సంకర్షణమూర్తిన్ = సంకర్షుణుని; చేరి = దగ్గరకువచ్చి; నాగకన్యకలు - నాగకన్యలు = నాగస్త్రీలు; కోరికలుగలవారలగుచునొప్పెడి - కోరికలున్ = కోరికలు; కలవారలు = కలిగినవారు; అగుచున్ = అగుచు; ఒప్పెడి = చక్కటి; శరీరవిలాసంబులంజేసి - శరీర = దేహము యొక్క; విలాసంబులన్ = విలాసముల; చేసి = వలన; యగరు - అగరు = అగరు; చందన = చందనము; కుంకుమపంకంబులను - కుంకుమ = కుంకుమపువ్వుల; పంకంబుల్ = పైపూతు; అను = అనెడి; లేపనంబులు = లేపనములు; చేయుచు = రాయుచు; సంకర్షణమూర్తి - సంకర్షణమూర్తిన్ = సంకర్షణుని; దర్శన = దర్శించుకొనుట; స్పర్శనాదులననుద్భోధిత - స్పర్శన = స్పర్శించుట; ఆదులనున్ = మొదలగువానిచే; అనుద్భోధిత = మిక్కిలి వికసించిన; మకరధ్వజావేశితచిత్తంబులగలిగి - మకరధ్వజ = మన్మథుని {మకరధ్వజుడు - మకరము (మొసలి) ధ్వజము (జండా) పైగలవాడు, మన్మథుడు}; ఆవేశిత = ఆవేశముపొందిన; చిత్తంబుల్ = మనసులు; కలిగి = కలిగుండి; చిఱునవ్వులొలయనధికాభిలాషంజేసి - చిఱునవ్వులున్ = చిరునవ్వులను; ఒలయన్ = ఒలికించుతుండగా; అధిక = మిక్కలి; అభిలాషన్ = కాంక్షలు; చేసి = వలన; స్మితావలోకనంబుల - స్మిత = చిరునవ్వులుతోకూడిన; అవలోకనంబులన్ = చూపులతో; సవ్రీడితలై - సవ్రీడితలు = సిగ్గులుగలవారు; ఐ = అయ్యి; యవలోకించుచుండననంతగుణంబులుగల - అవలోకించుచుండన్ = చూచుతుండగా; అనంత = అనంతమైన; గుణంబులు = గుణములు; కల = కలిగిన; యనంతదేవుండుపసంహరింపంబడిన - అనంత = అనంతుడు యనెడు; దేవుండు = దేవుడు; ఉపసంహరింపబడిన్ = తగ్గించుకొన్న; క్రోధంబుగలిగి - క్రోధంబున్ = క్రోధమును; కలిగి = కలిగుండి; లోకంబులకు - లోకంబుల్ = జగత్తుల; కున్ = కు; క్షేమంబుగోరుచు - క్షేమంబున్ = మేలును; కోరుచున్ = కోరుతూ; సురాసుర - సుర = దేవతలు; అసుర = రాక్షసులు; సిద్ధ = సిద్ధులు; గంధర్వ = గంధర్వులు; విద్యాధర = విద్యాధరులు; మునిగణంబులనవరతంబు - ముని = మునుల; గణంబులన్ = సమూహములను; అనవరతంబున్ = ఎల్లప్పుడును; ధ్యానంబుజేయ - ధ్యానంబున్ = ధ్యానము; చేయన్ = చేయుచుండగ; సంతతసంతోషాతిశయంబున - సంతత = నిత్యము; సంతోష = సంతోషము యొక్క; అతిశయనంబునన్ = అతిశయముచేత; వ్రాఁగన్నుబెట్టుచు - వ్రాగన్నున్ = అరమోడ్పు కన్నులను; పెట్టుచున్ = పెడుతూ; సలలితగీతావాద్యంబులనానందంబునొందుచుఁదన - సలలితగీత = లలితగీతములతోకూడిన; వాద్యంబులన్ = వాయిద్యములను; ఆనందంబున్ = సంతోషమును; ఒందుచున్ = పొందుతూ; తన = తన యొక్క;

పరిజనంబులనతిస్నేహంబుననవలోకించుచు - పరిజనంబులన్ = పరివారములను; అతి = మిక్కిలి; స్నేహంబునన్ = చనువుగా; అవలోకించుచున్ = చూచుచు; నవతులసీగంధపుష్పరసామోదిత - నవ = సరికొత్త; తులసీ = తులసి; గంధ = సువాసనలుగల; పుష్ప = పూల; రస = మకరందమును; ఆమోదిత = అంగీకరించిన; మధుకరవ్రాతమధురగీతంబులుగల - మధుకర = తుమ్మెదల; వ్రాత = సమూహముల యొక్క; మధుర = తీయని; గీతంబులున్ = పాటలు; కల = కలిగిన; వైజయంతీవనమాలికల - వైజయంతీ = వైజయంతీ; వనమాలికలన్ = మాలలను; ధరియించుచు = ధరించుతూ; నీలాంబరధరుండును - నీల = నల్లని; అంబర వస్త్రములను; ధరుండును = ధరించినవాడును; హలధరుండునునగుచునితండు - హల = హలాయుధమును; ధరుండును = ధరించినవాడును; అగుచున్ = అగుచు; ఇతండు = ఇతడు; మహేంద్రుండో - మహేంద్రుడో = విష్ణువేమో; హరుండో = శివుడేమో; యనుచు - అనుచున్ = అనుచు; జనంబులు = ప్రజలు; పలుకుచుండఁగాంచనాంబరధరుండై - పలుకుచుండగాన్ = అనుచుండగా; కాంచన = బంగారపు, హాటక; అంబర = వస్త్రములను; ధరుండును = ధరించినవాడును; ఐ = అయ్యి; ముముక్షువులు = మోక్షమును వాంఛించెడివారు; ధ్యానంబులు - ధ్యానంబులున్ = ధ్యానములను; చేయనధ్యాత్మవిద్యాయుక్తంబయిన - చేయన్ = చేయగా; అధ్యాత్మ = ఆధ్యాత్మిక; విద్యా = విద్యతో; యుక్తంబున్ = కూడినది; అయిన = అయిన; యానందహృదయగ్రంథినిభేదించునట్టి - ఆనంద = ఆనందకరమైన; హృదయ = హృదయమందలి; గ్రంథినిన్ = గ్రంథిని, ముడిని; భేదించున్ = విడగొట్టును; అట్టి = అటువంటి; శేషుని = ఆదిశేషుని; స్వాయంభువుండగు - స్వాయంభువుండు = తనకుతానెజనించినవాడు; అగు = అయిన; నారదుండు = నారదుడు; తుంబురుప్రభ్రుతులగు - తుంబురు = తుంబురుడు; ప్రభ్రుతులగు = మొదలగు; ఋషిశ్రేష్ఠులతోఁజేరుకొని - ఋషి = ఋషులలో; శ్రేష్ఠుల్ = ఉత్తములు; తోన్ = తోటి; చేరుకొని = కూడుకొని; కమలాసనుని = బ్రహ్మదేవుని {కమలాసనుడు - కమలము ఆసనముగా కలవాడు, బ్రహ్మ}; సభాస్థానమునందునిట్లు - సభా = సభతీరిన; స్థానమున్ = ప్రదేశము; అందున్ = లో; ఇట్లు = ఈ విధముగా; స్తుతియించుచుండు = స్తోత్రముచేయుచుండును;=

5.2-126-| ఒలిమైనెవ్వని - ఒలిమై = వరుసగా; ఎవ్వని = ఎవని యొక్క; లీలావినోదముల్ - లీలా = లీలలు, విధానములు; వినోదముల్ = క్రీడలు; జన్మసంరక్షణక్షయములకును - జన్మ = సృష్టి; సంరక్షణ = స్థితి; లయముల్ = లయములు; కునున్ = కు; హేతువులగుచుండునెవ్వని - హేతువులు = కారణభూతములు; అగుచుండు = అగుచు ఉండును; ఎవ్వని = ఎవని యొక్క; చూపుల - చూపులన్ = దృక్కులందు; జనియించె = పుట్టెను; సత్త్వరజస్తమంబులెవ్వని - సత్త్వరజస్తమంబులు = త్రిగుణములు {త్రిగుణములు - సత్త్వరజస్తమంబులు యనెడి మూడు గుణములు}; ఎవ్వని = ఎవని యొక్క; రూపంబులేకమై - రూపంబులు = రూపములు; ఏకమై = ఏకాగ్రమై; బహువిధంబులను - బహు= అనేక; విధంబులను = విధములుగా; జగత్తులఁబ్రోచుచుండునెవ్వని - జగత్తులను = లోకములను; ప్రోచుచుండున్ = కాపాడుతుండును; ఎవ్వని = ఎవని యొక్క; నామంబులెఱుఁగక - నామంబులు = నామములను; ఎఱుగక = తెలియకనైనా; తలఁచినయంతన - తలచిన = భావించిన; అంతన = అంతనే; దురితంబులఁడఁగుచుండునట్టి - దురితంబులు = పాపములు; అడగుచుండున్ = అణగిపోవుతుండును; అట్టి = అటువంటి;

5.2-126.1-| సంకర్షణాఖ్యుండునవ్యయుండునైన - సంకర్షణ = సంకర్షణుడు; ఆఖ్యుండు = అనెడి పేరుగలవాడు; అవ్యయుండు = నాశనములేనివాడు; ఐన = అయినట్టి; శేషుని = ఆదిశేషుని; వినుతిజేయంగఁదరమె - వినుతిజేయంగన్ = వర్ణించుట; తరమె = సాధ్యమాఏమి; తలఁపనెప్పుడు - తలపన్ = భావించుటకు; ఎప్పుడును = ఎప్పుడైన; వాఙ్మనంబులకునింక - వాక్ = మాటలకు; మనంబులు = మనసుల; కున్ = కును; ఇంక = ఇంకా; మూఁడులోకంబులందును - మూడులోకంబులు = ముల్లోకములు; అందునున్ = లోను; భూతతతికి - భూత = జీవుల; తతి = సమూహముల; కిన్ = కి;

5.2-127-| మఱియుఁబెక్కుగతుల - మఱియున్ = ఇంకను; పెక్కు = అనేక; గతులన్ = విధములుగా; మాబోఁటి - మా = మా; బోటి = వంటి; వారలఁబ్రోవదలఁచి - వారలన్ = వారిని; ప్రోవన్ = కాపాడవలెనని; తలచి = భావించి; శేషమూర్తి = శేషసాయి; సాత్త్వికస్వభావమొందెఁగడఁకతోనట్టి - సాత్త్విక = సాత్త్వికమైన; స్వభావమున్ = స్వభావమును; ఒందెన్ = పొందెను; కడక = ప్రయత్నము; తోన్ = తోటి; అట్టి = అటువంటి; శేషునకు - శేషున్ = శేషసాయి; కున్ = కి; మ్రొక్కుచుందుననుదినంబు - మ్రొక్కుచుందున్ = నమస్కరించెదను; అనుదినంబున్ = ప్రతిదినమునందు;

5.2-128-| మఱియునా - మఱియున్ = ఇంకనూ; ఆ = ఆ; శేషునిసెవ్వండేనినాకస్మికంబుగనయినను నార్తుండగుచునయినను - శేషుని = ఆదిశేషుని; ఎవ్వండేనిన్ = ఎవరైనసరే; ఆకస్మికంబుగన్ = ఏదో అప్పటికప్పుడు; అయినన్ = అయినాసరే; ఆర్తుండు = బాధలలోనున్నవాడు; అగుచున్ = అగుచు; అయినన్ = అయినాసరే; స్మరించినమాత్రన - స్మరించిన = తలచిన; మాత్రన = మాత్రముననే; యఖిల - అఖిల = సర్వమైన; పాపంబులంబాసి - పాపంబులన్ = పాపములు; పాసి = దూరమై; సకల = అఖిలమైన; శ్రేయస్సులంబొందునట్టి - శ్రేయస్సులన్ = శుభములను; పొందున్ = పొందునో; అట్టి = అటువంటి; శేషుని = ఆదిశేషుని; ముముక్షువులాశ్రయించి - ముముక్షువులు = మోక్షమును కాంక్షించువారు; ఆశ్రయించి = చేరి; ధ్యానంబొనర్చి - ధ్యానంబున్ = ధ్యానము; ఒనర్చి = చేసి; భవబంధనిర్ముక్తులగుదురు - భవబంధ = సంసార బంధనములనుండి; నిర్ముక్తులు = పూర్తిగా విముక్తులైన వారు; అగుదురు = అగుదురు; అతని = అతని యొక్క; ఫణంబుల - ఫణంబులన్ = పడగల; యందు - అందున్ = పైన; భూగోళంబణుమాత్రంబగుచునుండునతని - భూగోళంబున్ = భూగోళము; అణు = అణువు; మాత్రంబున్ = అంతమాత్రము; అగుచున్ = అగుచు; ఉండును = ఉండును; అతని = అతని యొక్క; మహిమలు = మహత్వములు; గణుతింప - గణుతింపన్ = గణించుటకు; సహస్రజిహ్వాలుగల - సహస్ర = వేయి (1,000); జిహ్వాలు = నాలుకలు; కల = కలిగిన; పురుషుండైననోపండని - పురుషుండున్ = మానవుడైనను; ఓపండు = సమర్థుడుకాదు; అని = అని; పలుకుచుందురా - పలుకుచుందురు = అనుచుందురు; ఆ = ఆ; యనంతుండు - అనంతుండు = ఆదిశేషుడు {అనంతుడు - (మహాప్రళయాంతముననను) అంతము లేని వాడు, శేషుడు}; పాతాళంబుననుండి - పాతాళంబున = పాతాళలోకమునందు; ఉండి = ఉండి; సకలలోకహితార్థంబు - సకల = సర్వమైన; లోక = జగత్తులకును; హిత = మేలుకలిగించుట; అర్థంబు = కోసము; భూమిని = భూగోళము; ధరియించునని - ధరియించును = శిరసున ధరించును; అని = అని; లోకతిర్యఙ్మనుష్యగతులను - లోక = లోకములు; తిర్యక్ = చలనముగలవాని (జంతువుల); మనుష్య = మానవుల;

గతులను = వర్తనలను; లోకస్థితియును - లోక = లోకముల; స్థితియును = స్థితి; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రుడు = ఇంద్రునివంటివాడు; వినిపించి = చెప్పి; యింకనేమి - ఇంకన్ = ఇంకను; ఏమి = ఏమి; వినిపింతునెఱింగింపుమనినంబరీక్షిన్నరేంద్రుండు - వినిపింతున్ = చెప్పమనెదవో; ఎఱిగింపుము = తెలుపుము; అనినన్ = అనగా; పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రుండు = రాజు; శుకయోగీంద్రునకిట్లనియె - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రుడు = ఇంద్రునివంటివాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;=

5.2-129-| మునివర - ముని = మునులలో; వర = ఉత్తముడా; లోకచరిత్రంబనుపమము - లోక = లోకముల యొక్క; చరిత్రంబు = చరిత్ర; అనుపమము = సాటిలేనిది; మహావిచిత్రమగునట్లుగ - మహా = మిక్కలి; విచిత్రము = ఆశ్చర్యకరముగ; అగునట్లుగ = ఉండునట్లు; నాకును - నా = నా; కునున్ = కు; వినిపించితివంతయుంబనుపడి - వినిపించితి = చెప్పితివి; అంతయున్ = అదంతా; పనుపడి = నాటుకొని; నా = నా యొక్క; చిత్తమందుఁబాయకనిలిచెన్ - చిత్తము = మనసు; అందున్ = లో; పాయక = విడువక; నిలిచెన్ = స్థిరపడినవి;

5.2-130-| అనిన - అనినన్ = అనగా; శుకయోగీంద్రుండిట్లనియె - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రుడు = ఇంద్రునివంటివాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

5.2-131-| జంతుజాలములకు - జంతు = జీవుల; జాలముల్ = సమూహముల; కున్ = కు; శ్రద్ధలు = శ్రద్ధలు, అక్కరలు; త్రిగుణాత్మకములుగాన - త్రిగుణ = సత్త్వరజస్తమోగుణములతో; ఆత్మకములు = కూడినవి; కాన = కావున; వారి = వారి యొక్క; కర్మగతుల - కర్మ = కర్మముల; గతులన్ = వర్తనలననుసరించి; తారతమ్యములునుదగిలి - తారతమ్యములు = హెచ్చుతగ్గులను; తగిలి = అనుసరించి; యిన్నియు - ఇన్నియున్ = ఇలాగే; వివిధంబులగుచు - వివిధంబులు = అనేకరకములు; అగుచు = అగుచు; సంతతంబునుండు - సంతతంబు = ఎప్పుడును; ఉండు = ఉండును;

5.2-132-| నరేంద్రా - నరేంద్ర = రాజా; ప్రతిషిద్ధలక్షణంబగునధర్మంబాచరించునరుని - ప్రతిషిద్ధ = నిషిద్ధమైనట్టి {ప్రతిషిద్ధము - అదికూడదు అని చెప్పెడిది, నిషిద్ధము}; లక్షణంబు = స్వభావముకలది; అగు = అయిన; అధర్మంబున్ = అధర్మమును; ఆచరించు = అనుసరించెడి; నరుని = మానవుని; శ్రద్ధ = శ్రద్ధ; విపరీతంబుగాఁబ్రవర్తిల్లునట్టివానికిఁగలిగెడి - విపరీతముగాన్ = భిన్నముగా; ప్రవర్తిల్లున్ = కలుగుతుండును; అట్టి = అటువంటి; వాని = వారి; కిన్ = కి; కలిగెడి = లభించెడి; కర్మఫలంబును - కర్మ = కర్మముల; ఫలంబును = ఫలితములుకూడ; విపరీతంబుగనే = భిన్నముగనే; యుండుంగావుననవాద్యవిద్యాకామప్రవర్తనలవలనఁబెక్కు - ఉండున్ = ఉండును; కావునన్ = అందుచేత; అనాద్య = అనాదినుండి ఉన్నవి; అవిద్యా = అజ్ఞానము వలన కలిగెడివి; కామప్రవర్తనల = ఇష్టానుసారప్రవర్తనల కలిగెడి; వలన = వలన; పెక్కు = అనేక; తెఱంగులఁగలిగెడి - తెఱంగులన్ = విధముల; కలిగెడి = కలిగెడి; కర్మగతుల - కర్మ = కర్మముల; గతులన్ = పర్యవసానములను; సంగ్రహంబుగనెఱింగించెదననిన - సంగ్రహంబుగా = చక్కగా గ్రహింపగలుగునట్లుగా, సంక్షిప్తముగా; ఎఱింగించెదన్ = తెలిపెదను; అనినన్ = అనగా; శుకునితోఁబరీక్షిన్నరేంద్రుండిట్లనియె - శుకుని = శుకుడు తో; పరీక్షిత్ = పరీక్షత్తు యనెడి; నరేంద్రుడు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

5.2-133-| మునివరేణ్య -ముని = మునులలో; వరేణ్య = శ్రేష్ఠుడా; నరకములు = నరకములు; ముజ్జగంబుల = ముల్లోకములకు; యందో - అందో = లోననా; యంతరాళమందో - అంతరాళమందో = నడిమి భాగములలోనా; వెలినో - వెలినో = అవతలనా; యదియునుఁగాక - అదియునుం = అందికూడ; కాక = కాకుండగ; దేశమందుండు - దేశము = ఉన్న ప్రదేశము; అందున్ = అందు; ఉండు = ఉండెడి; భూవిశేషములయందో - భూ = భూములందలి; విశేషముల = ప్రత్యేకస్థలముల; అందో = లోనా; తెలుపు = చెప్పుము; సంతసమున - సంతసమునన్ = సంతోషకరముగా;

5.2-134-| అనిన - అనినన్ = అనగా; శుకయోగీంద్రుండిట్లనియె - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రుడు = ఇంద్రునివంటివాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

5.2-135-| ఎడతెగక = విడివడకుండగ, సందులేకుండగ; ముజ్జగంబుల = ముల్లోకములకు; కడపలనయ్యామ్యదిశనుగదలక - కడపలన్ = చివరలయందు; ఆ = ఆ; యామ్య = దక్షిణపు; దిశను = దిక్కునందు; కదలక = స్థిరముగ; నిలుచుంగడు - నిలుచున్ = ఉండును; కడు = మిక్కిలి; ఘోరములుగ = ఘోరములైనవిగా; నరకములడరంగానంతరాళమందులనధిపా - నరకములు = నరకములు; అడరంగ = భయంకరముగ; అంతరాళము = లోకముల నడిమి; అందులన్ = లో; అధిప = రాజా;=

5.2-136-| మఱియును - మఱియునున్ = ఇంకను; దక్షిణంబుననగ్నిష్వాత్తాది - దక్షిణంబునన్ = దక్షిణపు దిక్కునందు; అగ్నిష్వాత్ = అగ్నిష్వాత్తులు; ఆది = మొదలగు; పితృగణంబులుదమ - పితృగణంబులున్ = పితృగణములు; తమ = తమ యొక్క; గోత్రజులకు - గోత్రజుల్ = గోత్రములలో పుట్టినవారి; కున్ = కి; మేలుగలుగుటకొఱకు - మేలు = మంచి; కలుగుట = కలుగుట; కొఱకు = కోసము; సత్యంబులగునాశీర్వాదంబులనొసంగుచుండుదురచ్చటి - సత్యంబులు = నిజమైన; ఆశీర్వాదంబులన్ = ఆశీర్వాదములను; ఒసంగుచుండుదురు = ఇస్తుంటారు; అచటి = అక్కడి; పితృపతి = పితృదేవతలకు అధిపతి; యగు - అగు = అయిన; శమనుండుదన - శమనుండు = యముడు {శమనుండు - జీవవ్యాపారమును శమింప (అణగ) చేయువాడు, యముడు}; తన = తన యొక్క; లోకంబునకుంజనుదెంచు - లోకంబున్ = లోకమున; కున్ = కు; చనుదెంచు = వచ్చెడి; జంతువుల - జంతువులన్ = జీవులను; కర్మంబులకుందగిన - కర్మంబుల్ = వారు చేసిన కర్మములు; కున్ = కు; తగిన = సరియగు; ఫలంబులనిచ్చి - ఫలంబులన్ = ఫలితములను; ఇచ్చి = ఇచ్చి; శిక్షించుచునుండునందుఁదామిస్రంబుననంధతామిస్రంబును - శిక్షించుచుండున్ = శిక్షంచుతుండును; అందు = దానిలో (ఆ నరకములో); తామిస్రంబును = తామిస్రమము {తామిస్రమము - చీకటిలోకము, నరక విశేషము}; అంధతామిస్రంబును = అంధతామిస్రము {అంధతామిస్రము - అంధ (గుడ్డి) తామిస్రము (చీకటి), నరక విశేషము}; రౌరవంబును = రౌరవము {రౌరవము - రురురూపమునగల ప్రాణులచేత బాధింపెట్టునది, నరక విశేషములు}; మహారౌరవంబునుగుంభీపాకంబును - మహారౌరవంబును = మహారౌరవము {మహారౌరవము - మిక్కిలి రురురూపమునగల ప్రాణులచేత బాధింపెట్టునది, నరక విశేషములు}; కుంభీపాకంబును = కుంభీపాకము {కుంభీపాకము - కుంభము (కుండల)లో వేసి పాకము (వండుట), నరకవిశేషము}; కాలసూత్రంబునునసిపత్రవనంబును - కాలసూత్రంబును = కాలసూత్రము {కాలసూత్రము - ఇనప తంతులుగలది, నరక విశేషము}; అసిపత్రవనంబును = అసిపత్రవనము {అసిపత్రవనము - అసి (కత్తులే) పత్ర (ఆకులు)గా

కలిగిన వనము, నరకవిశేషము}; సూకరముఖంబునునంధకూపంబునుగ్రిమిభోజనంబును - సూకరముఖంబును = సూకరముఖము {సూకరముఖము - సూకరము (పందుల) ముఖము (నోటి) యందు పడుట, నరక విశేషము}; అంధకూపంబును = అంధకూపము {అంధకూపము - గుడ్డిగొయ్యి, నరక విశేషము}; క్రిమిభోజనంబును = క్రిమిభోజనము {క్రిమిభోజనము - అసహ్యకర క్రిములను భుజింపజేయుట, నరక విశేషము}; సందంశంబునుదప్తోర్మియు - సందంశంబును = సందంశము {సందంశము - పట్టుకొని కరచుటలు, నరక విశేషము}; తప్తోర్మియున్ = తప్తోర్మి {తప్తోర్మి - తెర్లుతూ కాగుతున్న నూనెలలో కాగించుట, నరక విశేషము}; వజ్రకంటకశాల్మలియు - వజ్రకంటకశాల్మలియున్ = వజ్రకంటకశాల్మలి {వజ్రకంటకశాల్మలి - వజ్ర (వజ్రమువలె కఠినమైన) కంటక (ముళ్ళుగల) శాల్మలి (బూరుగు చెట్టు)తో శిక్షించునది, నరక విశేషము}; వైతరణియుఁబూయోదంబునుబ్రాణరోధంబును - వైతరణియున్ = వైతరణి {వైతరణి - నరకమందలి భయంకరమైన నదియందు శిక్షించుట, నరక విశేషము}; పూయోదంబును = పూయోదము {పూయోదము - చీము నెత్తురు మొదలగువాని యందలి శిక్షించుట, నరక విశేషము}; ప్రాణనిరోధంబును = ప్రాణనిరోధము {ప్రాణనిరోధము - ముక్కుమొదలగు ప్రాణద్వారమును బందించుట, నరక విశేషము}; విశసనంబును = విశసనము {విశసనంబు - నరకుటలు, నరక విశేషము}; లాలాభక్షంబును = లాలాభక్షము {లాలాభక్షణము - లాలాజలమును భక్షింపజేయుట, నరక విశేషము}; సారమేయాదనంబునునవీచిరయంబును - సారమేయాదనంబును = సారమేయాదనము {సారమేయాదనము - కుక్కలచే శిక్షించుట, నరక విశేషము}; అవీచిరయంబును = అవీచిరయము {అవీచిరయంబు - మానకవీచి - ఎత్తైన కొండపైనుండి విసరి శిక్షించుట, నరక విశేషము}; రేతఃపానంబుననునేకవిశంతి - రేతఃపానంబును = రేతఃపానము {రేతఃపానము - రేతస్సును తాగించెడి శిక్షలు, నరక విశేషము}; అను = అనెడి; ఏకవిశంతి = ఇరవైఒక్క (21); మహానరకంబులును = మహానరకములు; మఱియును - మఱియునున్ = ఇంకను; క్షారకర్దమంబును = క్షారమర్దమంబు {క్షారమర్దమంబు - క్షార (అతికారపు) కర్దమము (బురద)ను భుజింపజేసెడి శిక్షలు, నరక విశేషము}; రక్షోగణభోజనంబును = రక్షోగణభోజనము {రక్షోగణభోజనము - రాక్షస గణములచే భుజింపబడు శిక్షలు, నరక విశేషము}; శూలప్రోతంబును = శూలప్రోతము {శూలప్రోతము - శూలము పైన గుచ్చి శిక్షించుట, నరక విశేషము}; దందశూకంబునునవటనిరోధనంబునునపర్యావర్తనంబును - దందశూకంబును = దందశూకము {దందశూకము - పాములచే శిక్షింపజేయుట, నరక విశేషము}; అవటనిరోధంబును = అవటనిరోధము {అవటనిరోధము - మలమూత్రాది విసర్జకములను బంధిచెడి శిక్షలు, నరక విశేషము}; అపర్యావర్తనంబును = అపర్యావర్తనము; సూచీముఖంబునునన - సూచీముఖంబును = సూచీముఖము {సూచీముఖము - సూదిమొనలచే శిక్షించుట, నరక విశేషము}; అనన్ = అనెడి; సప్తవిధనరకంబులతోడంగూడి - సప్త = ఏడు (7); విధ = రకములైన; నరకంబుల్ = నరకముల; తోడన్ = తోటి; కూడి = కలిసి; యష్టావింశతి - అష్టావింశతి = ఇరవైఎనిమిది (28); నరకంబులుగలవని - నరకంబులు = నరకములు; కలవు = ఉన్నవి; అని = అని; కొందఱునొడువుదురు - కొందఱున్ = కొంతమంది; ఒడువుదురు = చెప్పెదరు; అందు = వానిలో;

5.2-137-| పరపుత్రకళత్రంబులఁబరికింపక - పర = ఇతరుల; పుత్ర = సంతానమును; కళత్రంబులన్ = భార్యలు యని; పరికింపకన్ = చూడకుండగ; యపహసించు - అపహసించు = వేళాకోళము చేసెడి; పాపాత్ముఁడు - పాపాత్ముడు = పాపి {పాపాత్ముడు - పాపపు ఆత్మ (మనసు)గలవాడు, పాపి}; దుష్కరపాశబద్ధుఁడై - దుష్కర = దట్టమైన; పాశ = తాళ్ళతో; బద్ధుడు

= కట్టబడినవాడు; ఐ = అయ్యి; యమపురుషులచేనధిక - యమపురుషుల = యమభటులు; చేన్ = చేత; అధిక = అధికమైన; బాధఁబొందుచునుండున్ - బాధన్ = బాధలను; పొందుచునుండున్ = పొందుతుండును;

5.2-138-| మఱియునవ్విధంబున - మఱియునున్ = ఇంకను; ఆ = ఆ; విధంబునన్ = విధముగ; బాధితుండగుచుఁదామిస్రనరకంబునంబడి - బాధితుండు = బాధింపబడినవాడు; అగుచున్ = అగుచు; తామిస్రంబునన్ = తామిస్రమమునందు {తామిస్రమము - చీకటిలోకము, నరక విశేషము}; పడి = పడి; యనశనాద్రిపాతన - అనశన = ఆహారములేకపోవుట; అద్రి = కొండపైనుండి; పాతన = పడదోయబడుట; దండతాడన - దండ = బెత్తములతో; తాడన = కొట్టుట; తర్జనాది - తర్జన = బెదిరించుట {తర్జన - తర్జని (చూపుడువేలు)తో బెదిరించుట}; ఆది = మొదలగు; బాధలంజెంది - బాధలన్ = బాధలను; చెంది = పొంది; కడు = మిక్కిలి; భయంబున - భయంబునన్ = భయముతో; మూర్ఛలంబొందుచుండు - మూర్ఛలన్ = స్పృహతప్పుటలు; పొందుచునుండున్ = పొందుతుండును;

5.2-139-| పరకాంతనెవ్వఁడేనింబురుషుండుండంగ - పర = ఇతరుల; కాంతన్ = భార్యను; ఎవ్వడేనిన్ = ఎవరైనా; పురుషుండు = భర్త; ఉండంగన్ = ఉండగా; మొఱఁగి - మొఱగి = వంచించి; పొందిన = అనుభవించినట్లయితే; యమకింకరులతనిఁబట్టి - యమకింకరులు = యమభటులు; అతనిన్ = అతనిని; పట్టి = పట్టుకొని; వడిఁదత్తఱమునఁ బడవైతురంధతామిస్రమునన్ - వడిన్ = విసురుగా; తత్తఱమునన్ = పట్టరాని కోపముతో; పడవైతురు = పడవేయుదురు; అంధతామిస్రంబును = అంధతామిస్రమునందు {అంధతామిస్రము - అంధ (గుడ్డి) తామిస్రము (చీకటి), నరక విశేషము};=

5.2-140-| నరేంద్రా - నరేంద్ర = రాజా; యెవ్వఁడేనింగుటుంబపోషణార్థంబు - ఎవ్వడేని = ఎవరైనా; కుటుంబ = కుటుంభమును; పోషణ = పోషించుట; అర్థంబున్ = కోసము; పరులకు - పరుల్ = ఇతరుల; కున్ = కు; ద్రోహంబుజేయునా - ద్రోహంబున్ = కీడుతలపెట్టుట; చేయున్ = చేయునో; ఆ = ఆ; నరుండు = మానవుడు; రౌరవాదినరకంబునం బడునెవ్వండిహ - రౌరవ = రౌరవము {రౌరవములు - రురురూపమునగల ప్రాణులచేత బాధింపెట్టునవి, నరక విశేషములు}; ఆది = మొదలగు; నరకంబునన్ = నరకములలో; పడున్ = పడును; ఎవ్వండేని = ఎవరైనా; ఇహ = ఈ; లోకంబునందు - లోకంబున్ = లోకము; అందున్ = లోకము; స్వేచ్ఛావిహారంబున - స్వేచ్ఛావిహారంబునన్ = ఇష్టమువచ్చినట్లు తిరుగుటలో; సంచరించుచుఁబరోపద్రవ - సంచరించుచున్ = వర్తించుతూ; పర = ఇతరులకు; ఉపద్రవ = ఆపదలు కలిగించుట యందు; పరాఙ్ముఖంబులయి - పరాఙ్ముఖులు = వ్యతిరిక్తులు; అయి = అయ్యి; యుండు - ఉండు = ఉండెడి; పశుపక్షిమృగాదుల - పశు = పశువులు; పక్షి = పక్షులు; మృగ = జంతువులు; ఆదులన్ = మొదలగువానిని; బాధించునాయా - బాధించున్ = బాధపెట్టునో; ఆయా = ఆయా; మృగంబులు = జంతువులు; రురురూపంబులఁదాల్చి - రురు = రాక్షస; రూపంబులు = స్వరూపములను; తాల్చి = ధరించి; యట్టి - అట్టి = అటువంటి; పాపజనుల - పాపజనులన్ = పాపులను; నానావిధ - నానవిధ = అనేకరకములైన; యాతనల - యాతనలన్ = బాధలను; బాధించుటంజేసి - బాధించుటన్ = బాధించుట; చేసి = వలన; రౌరవనరకంబులనంబడునెవ్వఁడేని - రౌరవనరకంబులు = రౌరవములు {రౌరవములు - రురురూపమునగల ప్రాణులచేత బాధింపెట్టునవి, నరక విశేషములు}; అనంబడు = అనబడును; ఎవ్వడేని = ఎవరైనా; దేహపోషణార్థంబు - దేహ = శరీర; పోషణ = పోషించుట; అర్థంబున్ = కోసము; మూషకాదుల - మూషక =

ఎలుకలు; ఆదులన్ = మొదలగువాని; బిలనిరోధంబుజేసి - బిల = రంధ్రములను; నిరోధంబున్ = మూసివేయుట; చేసి = వలన; వధించునా - వధించున్ = సంహరించును; ఆ = ఆ; నిష్కరుణుండైన - నిష్కరుణుండు = కరుణలేనివాడు; ఐన = అయిన; పురుషునింగుంభీపాకనరకంబుల - పురుషుని = మానవపుని; కుంభీపాక = కుంభీపాకము యనెడి {కుంభీపాకము - కుంభము (కుండల)లో వేసి పాకము (వండుట), నరకవిశేషము}; నరకంబులన్ = నరకముల; యందుఁగల - అందున్ = లో; కల = ఉన్నట్టి; తప్తతైలంబులంబెక్కు - తప్త = కాగుతున్; తైలంబులన్ = నూనెలలో; పెక్కు = అనేకమైన; బాధలంబొందింతురు - బాధలన్ = బాధలను; పొందింతురు = కలిగించెదరు;

5.2-141-| తల్లిదండ్రులకును - తల్లి = మాతా; తండ్రుల్ = పితల; కున్ = కు; ధరణిసురులకునునహితంబుజేసిన - ధరణిసురుల్ = బ్రాహ్మణుల; కునున్ = కు; అహితంబున్ = కీడు; చేసినన్ = చేసినచో; యట్టివాడు - అట్టి = అటువంటి; వాడు = జనుడు; కాలసూత్రంబను - కాలసూత్రంబున్ = కాలసూత్రము {కాలసూత్రము - ఇనప తంతులుగలది, నరక విశేషము}; అను = అనెడి; కడుఁదీవ్ర - కడు = మిక్కిలి; తీవ్ర = తీవ్రమైన; నరకంబునందునునందంద - నరకంబున్ = నరకము; అందున్ = లో; అందంద = అక్కడికక్కడే; యయుత - అయుత = పదివేల; యోజనాయత - యోజన = యోజనముల; ఆయత = విస్తారముగల; పాత్రాదులందుల - పాత్ర = పాత్రలు; ఆదులు = మొదలగువాని; అందులన్ = లో; సూర్యుఁడా - సూర్యుడు = సూర్యుడు; ఆ = ఆ; మీఁదగ్రింద - మీదన్ = పైనుండి; క్రిందన్ = క్రిందనుండి; వహ్ని = మంటలు; మిగుల - మిగులన్ = మిక్కిలి; మండనత్యంత - మండన్ = మండుతుండగా; అత్యంత = అత్యధికమైన; క్షుత్పిపాసాదులచేతను - క్షుత్ = ఆకలి; పిపాసల్ = దప్పుల; చేతను = వలన; బాధితుండగుచుండుఁబాయకెపుడుఁబరువుపెట్టుచున్నఁబడియున్న - బాధితుండున్ = బాధపడుతున్నవాడు; అగుచుండు = అగుచుండును; పాయకన్ = విడువక; ఎపుడున్ = ఎప్పుడును; పరువుపెట్టుచున్నన్ = పరుగిడుతున్నను; పడియున్నన్ = పడిపోయి ఉండిపోయినను;

5.2-141.1-| నిలిచినఁగదలకున్నఁజాలనొదిగియున్న - నిలిచినన్ = నిలబడిపోయినను; కదలకున్న = కదలకపోయినను; చాలన్ = మిక్కిలి; ఒదిగి = ఒదిగిపోయి; ఉన్నన్ = ఉన్నను;-బాధఁబొందుచుండఁబశురోమములలెక్క - బాధన్ = బాధలను; పొందుచుండన్ = పొందుతుండగా; పశు = పశువుల యొక్క; రోమముల = దేహమందలి వెంట్రుకలు; లెక్కన్ = లెక్కలలో; వరుసనపరిమేయవత్సరములు - వరుసన్ = వరుసగా; అపరిమేయ = అపరిమితమైన; వత్సరములున్ = సంవత్సరములు;

5.2-142-| మఱియు - మఱియున్ = ఇంకను; వేదమార్గంబు - వేద = వేదములందు విధించిన; మార్గంబున్ = దారిని; విడిచి = వదలివేసి; పాషాండమార్గంబులాచరించు - పాషాండ = వేదమార్గదూరమైన; మార్గంబులన్ = విధానములను; ఆచరించు = ఆచరించెడి; పురుషునినసిపత్రవనంబునందు - పురుషుని = మానవుని; అసిపత్రవనంబున్ = అసిపత్రవనము {అసిపత్రవనము - అసి (కత్తులే)పత్ర (ఆకులు)గా కలిగిన వనము, నరకవిశేషము}; అందున్ = లో; యమకింకరులు = యమదూతలు; తఱట్లనడచుచుఁబరిహసించుచుండోలునెడనా - తఱట్ల = కొరడాలచేత; అడచుచు= మోదుచు; పరిహసించుచున్ = అవమానించుచు; తోలున్ = తరముచున్న; ఎడన్ = సమయములో; ఆ = ఆ;

యసిపత్రంబులిరుగెలంకుల - అసిపత్రంబులు = కత్తుల ఆకులు; ఇరు = రెండ (2); కెలంకులన్ = వైపులను; శరీరంబుఁద్రెంచుచుండనడుగడుగున - శరీరంబున్ = దేహభాగములు; త్రెంచుచుండన్ = తెంపివేయుచుండగా; అడుగడుగునన్ = ప్రతి అడుగునందు; బిట్టు = మిక్కిలి; మొఱపెట్టుచుండ - మొఱపెట్టుచుండన్ = హాహాకారములు చేయుచుండగ; బాధించుచుండుదురు = బాధపెడుతుందురు;=

5.2-143-| దండింపదగని - దండింపన్ = శిక్షించుటకు; తగని = తగనట్టి; వారల - వారలన్ = వారిని; దండించిన - దండించినన్ = శిక్షించినట్టి; విప్రవరుల - విప్ర = బ్రహ్మణులలో; వరులన్ = ఉత్తముల యొక్క; తనువులు = శరీరములను; ముట్టందండించిన - ముట్టన్ = గట్టిగా; దండించినన్ = కొట్టినట్టి; దుర్మతులందండింతురు - దుర్ = చెడ్డ; మతులన్ = మనసులుగలవారిని; దండింతురు = శిక్షింతురు; కాలసూత్ర = కాలసూత్రము యనెడి; నరకములందున్ - నరకములు = నరకములు; అందున్ = లో;

5.2-144-| మఱియునట్టి - మఱియున్ = ఇంకను; అట్టి = అటువంటి; దుష్టమానవుఁగింకరుల్ - దుష్ట = చెడ్డ; మానవున్ = మానవుని; కింకరుల్ = యమదూతలు; విఱిచి = విరిచేసి; చెఱకుఁగోల - చెఱకుగోల = చెరకుగడ; విఱిచినట్లు = విరిచేసినట్లు; బాధపెట్టుచుండఁబడి - బాధపెట్టుచుండన్ = బాధపెడుతుండగా; పడి = పడిపోయి; మూర్ఛఁజెందుచు - మూర్ఛన్ = స్పృహతప్పిపడుటలు; చెందుచున్ = పొందుతు; మొఱలుపెట్టుచుండు - మొఱలు = హాహాకారములు; పెట్టుచుండున్ = పెడుతుండును; భూపవర్య = రాజా;

5.2-145-| నరేంద్రా - నరేంద్ర = రాజా; యెవ్వండేనినీశ్వరకల్పితవృత్తిగల - ఎవ్వండేని = ఎవరైనా; ఈశ్వర = భగవంతునిచేత; కల్పిత = ఏర్పరచిన; వృత్తి = జీవిక; కల = కలిగిన; జంతువుల - జంతువులన్ = జీవులను; హింసించునట్టివానినంధకూపంబను - హింసించున్ = సంహరించెడి; అట్టి = అటువంటి; వానిన్ = వాడిని; అంధకూపంబు = అంధకూపము; అను = అనెడి; నరకంబునంబడవైచిననందునతండుదొల్లి - నరకంబున్ = నరకములో; పడవైచినన్ = పడేయగా; అందున్ = దానిలో; అతండు = అతడు; తొల్లి = పూర్వము; తానుజేసిన - తాను = తను; చేసిన = చేసినట్టి; భూతద్రోహంబుననచ్చట - భూత = జీవరాశులకు చేసిన; ద్రోహంబునన్ = ద్రోహముల వలన; అచ్చటన్ = అక్కడ; వివిధ = అనేకరకములైన; క్రూర = క్రూరమైన; పక్షి = పక్షులు; మృగ = జంతువుల; పశు = పశువులు; సర్ప = సర్పములు; మశక = దోమలు; మత్కుణ = నల్లులు; మక్షికాదులచేత - మక్షిక = ఈగలు; ఆదుల = మొదలగువాని; చేతన్ = చేత; హింసంబొందుచు - హింసన్ = బాధలను; పొందుచున్ = పొందుతు; మహాంధకారంబునందు - మహా = గొప్ప; అంధకారంబున్ = చీకటి; అందున్ = లో; నిద్రానుభవసుఖలేశంబునులేక - నిద్రా = నిద్రను; అనుభవ = అనుభవించెడి; సుఖ = సుఖము; లేశంబున్ = కొంచముకూడ; లేక = లేకుండగ; కుశరీరంబునందుల - కుశరీరంబు = చెడిపోయినదేహము; అందులన్ = లోని; జీవుండునుంబోలె - జీవుండునున్ = జీవుని; పోలెన్ = వలె; మృతప్రాయుండై - మృతప్రాయుండు = మరణించినవానితో సమానమైనవాడు; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; అంత = అంతట;
5.2-146-| తన = తన యొక్క; కలిమినెవ్వఁడేనిందన - కలిమిన్ = కలిగినదానిని; ఎవ్వండేని = ఎవరైనా; తన = తన యొక్క; బాంధవవరులఁగూడి - బాంధవ = బంధువులలో; వరులన్ = ఉత్తములను; కూడి = కలిసి; తగఁగుడువక - తగన్ =

అవశ్యము; కుడువక = భుజింపక; తానును = తనుమాత్రమే; వాయసంబు = కాకి; భక్షించిన = భుజించిన; మాడ్కిందిన్నవాని - మాడ్కిన్ = వలె; తిన్న = భుజించిన; వానిన్ = వాడిని; శీఘ్రమె - శీఘ్రమే = తొందరలోనే; యచటన్ - అచటన్ = అక్కడ;

5.2-147-| క్రిమిభోజనమనియెడి - క్రిమిభోజనము = క్రిమిభోజనము; అనియెడి = అనెడి; నరకమునంబడి - నరకమునన్ = నరకములో; పడి = పడిపోయి; క్రిములె = క్రిములనె; కూడుగాఁగుడుచుచుఁదాఁగ్రిమి - కూడుగాన్ = భోజనముగా; కుడుచుచున్ = తినుచు; తాన్ = తనే; క్రిమి = క్రిమిగా; యగుచు - అగుచున్ = అగుచు; లక్ష = లక్ష (1,00,000); పరిమాణముఁగల - పరిమాణము = యోజనముల కొలతలు; కల = కలిగిన; క్రిమిగుండమందు - క్రిమిగుండము = క్రిములుకల గోతి; అందున్ = లోకి; నాఁటుక - నాటుకన్ = కూరుకుపోయి; యుండున్ - ఉండున్ = ఉండును;

5.2-148-| మఱియునీ - మఱియున్ = ఇంకను; ఈ = ఈ; భూలోకంబుననెవ్వఁడేనినవిపన్నుండై - భూలోకంబునన్ = భూలోకములో; ఎవ్వడేని = ఎవరైనా; అవిపన్నుండు = కష్టములలోలేనివాడు; ఐ = అయ్యి; చౌర్యవృత్తిచే - చౌర్యవృత్తి = దొంగతనము; చేన్ = చేత; బ్రాహ్మణాదుల - బ్రాహ్మణ = బ్రాహ్మణులు; ఆదుల = మొదలగువారి; హిరణ్యరత్నాది - హిరణ్య = బంగారము; రత్న = రత్నములు; ఆది = మొదలైన; ద్రవ్యంబులనపహరించునట్టి - ద్రవ్యంబులను = సంపదలను; అపహరించున్ = దొంగిలించునో; అట్టి = అటువంటి; పురుషునినగ్నివర్ణంబులగునయఃపిండంబులనగ్ని - పురుషుని = మానవుని; అగ్నివర్ణంబులు = నిప్పులరంగులోనికి మారినవి; అగు = అయిన; అయస్ = ఇనప; పిండంబులన్ = గుండ్లతోను; అగ్నిన్ = నిప్పులో; తప్తంబులగు - తప్తంబులు = కాలినవి; అగు = అయిన; శూలంబులనతని - శూలంబులన్ = శూలములతోను; అతని = అతని యొక్క; శరీరంబునందివియుచుండుదురు - శరీరంబునన్ = దేహమున; తివియుచుండుందురు = కొట్టుచుందురు; మఱియును - మఱియునున్ = ఇంకను; మదనాతురులగుచు - మదన = కామముతో; ఆతురులు = ఆత్రుతలుగలవారు; అగుచున్ = అగుచు; స్త్రీపురుషులగమ్యాగమనంబుజేసిరేనినట్టి - స్త్రీ = స్త్రీలు; పురుషులున్ = పురుషులు; అగమ్య = దారితప్పి; గమనంబున్ = నడచుట; చేసిరేని = చేసినట్లయితే; అట్టి = అటువంటి; వారిని = వారిని; యమలోకంబుననతి - యమలోకంబునన్ = యమలోకములో; అతి = మిక్కిలి; తీక్ష్ణకశాతాడితులంజేసి - తీక్ష్ణ = తీక్షణమైన; కశా = కొరడా; తాడితులన్ = దెబ్బలుతిన్నవారిని; చేసి = చేసి; యగ్నిమయంబులయిన - అగ్నిమయంబులు = నిప్పులతోనిండినవి; అయిన = అయిన; యుక్కుప్రతిమలనాలింగనంబు - ఉక్కు = ఉక్కుతో పోతపోసిన; ప్రతిమలన్ = బొమ్మలను; ఆలింగనంబున్ = కౌగలించుకొనుటలు; చేయింతురు = చేయించెదరు;

5.2-149-| సర్వజంతుజాల - సర్వ = అఖిలమైన; జంతుజాల = జీవజాలములతోను; సంగమమొందెడు - సంగమము = సంభోగము; ఒందెడు = పొందెడు; వానిఁబట్టి - వానిన్ = వాడిని; పట్టి = పట్టికొని; కట్టి = కట్టివేసి; వజ్రదంష్ట్రకములుగలుగునట్టి - వజ్ర = వజ్రమువలె గట్టిపైన; దంష్ట్రలు = ముళ్ళు; కలుగున్ = ఉన్న; అట్టి = అటువంటి;

ఘనతర = మిక్కిలి పెద్దవైన {ఘన - ఘనతరము - ఘనతమము}; శాల్మలీతరువులందుఁజేర్చి - శాల్మలీ = బూరుగు; తరువులు = చెట్లు; అందుజేర్చి = కి వేసి; దంతురెపుడు - దంతురు = దంచెదరు; ఎపుడున్ = ఎప్పుడును;

5.2-150-| పార్థివేంద్ర = రాజా; నరుఁడు - నరుడు = మానవుడు; పాషండదర్శనుఁడగుచు - పాషాండ = పాషాండమార్గ; దర్శనుండు = అనుసరించువాడు; అగుచున్ = అగుచు; ధర్మమార్గమడఁచెనేని - ధర్మ = వేదధర్మము యొక్క; మార్గమున్ = మార్గమును; అడచెనేని = అణచివేసినచో; వాఁడు - వాడు = వాడు; నరకమందు - నరకము = నరకము; అందున్ = లో; వైతరణీనదినుడుగకెపుడుఁబొరలి - వైతరణీ = వైతరణీ యనెడి; నదిన్ = నదిలో; ఎపుడున్ = ఎప్పుడును; ఉడుగక = విడువక; పొరలి = దొర్లి; పడుచునుండు = పడిపోతుండును;

5.2-151-| మఱియునట్టి - మఱియున్ = ఇంకను; వైతరణీనదియందు - వైతరణీనది = వైతరణీనది; అందున్ = లో; జలగ్రాహంబులుదిగిచి - జలగ్రాహంబులు = మొసళ్ళు; తిగిచి = లాక్కొని; భక్షింపంబ్రాణంబులు - భక్షింపన్ = తినుచుండగా; ప్రాణంబులున్ = ప్రాణములు; నిర్గమింపఁదన - నిర్గమింపన్ = పైకిపోతుంటే; తన = తను చేసిన; పాపంబులుచ్చరించుచు - పాపంబులున్ = పాపములను; ఉచ్చరించుచు = తలచుకొనుచు; విణ్మూత్ర - విట్ = మలము; మూత్ర = మూత్రములు; పూయ - పూయన్ = పాచి; శోణిత = రక్తము; కేశ = వెంట్రుకలు; నఖాస్థి - నఖ = గోళ్ళు; అస్థి = ఎముకలు; మేదోమాంస - మేదస్ = మెదడుకొవ్వు; మాంస = మాంసము; వసా = కొవ్వు; వాహిని = ప్రవాహము; యందుఁదప్పుండగుచునుండు - అందున్ = లో; తప్పుండు = కాగుతున్నవాడు; అగుచునుండు = అగుచుండును; విప్రుండు = బ్రాహ్మణుడు; శూద్రకామినులంబొంది - శూద్రకామినులన్ = శూద్రస్త్రీల; పొంది = పొందుపొంది; శౌచాచారంబులంబాసి - శౌచ = శౌచము, శుచి; ఆచారంబులున్ = ఆచారములను; పాసి = విడిచిపెట్టి; గతలజ్జుండై - గత = పోయిన; లజ్జుండు = సిగ్గుగలవాడు; ఐ = అయ్యి; పశువుంబోలెజరియించెనేనినతండు - పశువున్ = పశువులు; పోలెన్ = వలె; చరియించెనేని = వర్తించినచో; అతండు = అతడు; నరకంబునుంబొంది - నరకంబున్ = నరకమును; పొంది = పొంది; యందుఁబూయ - అందున్ = దానిలో; పూయన్ = పాచి; విణ్మూత్ర - విట్ = మలము; మూత్ర = మూత్రము; లాలా = ఉమ్మి; శ్లేష్మ = శ్లేష్మములతో; పూర్ణార్ణవమందు - పూర్ణ = నిండిన; ఆర్ణవము = ప్రవాహము; అందున్ = లోకి; ద్రొబ్బంబడి = తోసివేయబడి; యతి - అతి = మిక్కలి; బీభత్సితంబులగునా - బీభత్సితంబులు = భయంకరములు; అగు = అయిన; ఆ = ఆ; ద్రవ్యంబుల - ద్రవ్యంబులన్ = పదార్థంబులనే; భుజియించుచుండు = తినుచుండును;

5.2-152-| శునకములఁబెంచి - శునకములన్ = కుక్కలను; పెంచి = పెంచుతూ; యెవ్వండనయంబును - ఎవ్వండు = ఎవరు; అనయంబున్ = ఎల్లప్పుడు, అస్తమాను; వేఁట - వేట = వేటాడుట; సలిపి = చేసి; యాత్మార్థముగా - ఆత్మ = తన; అర్థముగాన్ = కోసమై; వనమృగములఁజంపునునా - వన = అడవి; మృగములన్ = జంతువులను; చంపును = సంహరించునో; ఆ = ఆ; మనుజాధమునస్త్రములను - మనుజ = మానవులలో; అధమున్ = అధముని; అస్త్రములన్ = అస్త్రములతో; మర్దింతురొగిన్ - మర్దింతురు = చితకగొట్టుదురు; ఒగిన్ = శీఘ్రమే;

5.2-153-| ద్రవ్యలోభమునను - ద్రవ్య = ధనమునందలి; లోభమునను = పిసినారితనముచేతను; దంభార్థమై - దంభ = గొప్పలు; అర్థమై = కోసము; పశువులనుజంపి - పశువులనున్ = యజ్ఞపశువులుగా; చంపి = బలి పేరుతో సంహరించి; జన్నములనుజేయు - జన్నములనున్ = యజ్ఞములను; చేయు = చేసెడి; వానిఁబట్టి - వానిన్ = వాడిని; పట్టి = పట్టుకొని; యముని = యముని యొక్క; వారలుగోయుచునుందురెపుడు - వారలు = భటులు; కోయుచునున్ = కోసివోయుచు; ఉందురు = ఉంటారు; ఎపుడున్ = ఎప్పుడును; మిగుల = ఎక్కువగా; సందడిలుచు = గొడవ చేయుచు;

5.2-154-| కామమోహితుండై - కామ = కామముచే; మోహితుండు = మోహమున పడినవాడు; ఐ = అయ్యి; యెవ్వండేనిఁదన - ఎవ్వండేని = ఎవరైనా; తన = తన యొక్క; భార్యచేత - భార్య = భార్య; చేతన్ = చేత; రేతఃపానంబు - రేతస్ = శుక్రమును, ఇంద్రియమును; పానంబున్ = తాగుటను; చేయించునా - చేయించున్ = చేయించునో; ఆ = ఆ; పాపాత్ముని = పాపిష్టి మనసుగలవానిని; రేతోహ్రదంబునంద్రోచి - రేతః = ఇంద్రియ ద్రవముల; హ్రదంబునన్ = చెరువులో; త్రోచి = తోసేసి; యా - ఆ = ఆ; రేతంబునె = ఇంద్రియమునే; పానంబుజేయింపుదురు - పానంబున్ = తాగుట; చేయింపుదురు = చేయించెదరు; రాజపుత్రులైననుజోరులైనను - రాజపుత్రుల = రాకుమారులు; ఐనను = అయినను; చోరులు = దొంగలు; ఐననున్ = అయినను; ధనికుల = ధనవంతముల; గ్రామంబులపైఁబడి - గ్రామంబుల = ఊర్లు; పైబడి = పైనబడి; యందు - అందు = వానిలో; గృహదాహంబుజేయువారలను - గృహ = ఇండ్లను; దాహంబు = కాల్చివేయు; వారలను = వారిని; విషాదులవలనన్యులఁజంపెడువారలను - విష = విషము; ఆదుల = మొదలగువాని; వలన = వలన; అన్యులన్ = ఇతరులను; చంపెడు = చంపివేయు; వారలను = వారిని; వజ్రదంష్ట్రలుగల - వజ్ర = వజ్రముల వలె గట్టివి యైన; దంష్ట్రలు = పండ్లు, కోరలు; కల = కలిగిన; వింశత్యుత్తరసప్తశత = ఏడువందలఇరువై (720); శునకంబులెడతెగక - శునకంబులున్ = కుక్కలు; ఎడతెగక = అనవరతము; తిగిచి = లాక్కొని, పీక్కొని; భక్షించుచుండు = తినుచుండును;

5.2-155-| లంచంబుఁగొని - లంచంబున్ = లంచమును; కొని = తీసుకొని; సాక్షి = సాక్ష్యము చెప్పువాడు; వంచించి = మోసము చేసి; యనృతంబు - అనృతంబున్ = అబద్ధమును; పలికెడు = చెప్పునట్టి; పాపాత్ముఁబట్టి - పాపత్మున్ = పాపిష్టి మనసుగలవానిని; పట్టి = పట్టుకొని; కట్టి = కట్టివేసి; యంత - అంతన్ = అంతట; మానకవీచి = మానకవీచి {మానకవీచి - కొండపైనుండి విసరెడి శిక్షలు, నరక విశేషము}; యను - అను = అనెడి; నరకమునందు - నరకమున్ = నరకము; అందున్ = లో; శత = వంద (100); యోజనోన్నత - యోజన = యోజనముల; ఉన్నత = ఎత్తైన; శైలశిఖరమునఁదలక్రిందుగానునిచి - శైల = కొండ; శిఖరమునన్ = కొన యందు; తలక్రిందుగా = తలక్రిందులుగా; ఉనిచి = ఉంచి; యధోముఖంబుగఁబడద్రొబ్బిన - అధోముఖము = కిందివైపునకు; పడద్రొబ్బిన = పడవేసిన; బొబ్బలిడుచుఁగల్లోలములులేని - బొబ్బలు = కేకలు; ఇడుచు = వేయుచు; కల్లోలములు = అలలు కదలికలు; లేని = లేనట్టి; కమలాకరముఁబోలెఁజదరమై - కమలాకరమున్ = సరస్సును; పోలెన్ = వలె; చదరము = చదునుగా; యున్న - ఉన్న = ఉన్నట్టి; పాషాణమందుఁబడిన - పాషాణము = కొండరాతి; అందున్ = అందు; పడిన = పడిపోగా;

5.2-155.1-| యంతన - అంతన = అంతట; దేహంబుపగిలి - దేహము = శరీరము; పగిలి = విరిగిపోయి; పెక్కు = అనేకమైన; తునకలై - తునకలు = చిన్నముక్కలుగా; పాసి = విడిపోయి; యదిగూడుకొనుచునుండనుండి - అది = అదే;

కూడుకొనుచునుండన్ = కూడదీసుకొనుచుండగా; ఉండి = ఉండి; యాకులతనుబొందుచుండుఁగాని - యాకులతను = వ్యాకులతను; పొందుచుండున్ = పొందుతుండును; కాని = కాని; చావులేకుండునా - చావు = మరణము; లేకుండు = లేకపోవును; ఆ = ఆ; దుష్టజంతువునకు - దుష్ట = చెడ్డ; జంతువున్ = జీవి; కున్ = కి;

5.2-156-| సోమయాజిభార్యఁగామించి - సోమయాజి = సోమయాజి యొక్క {సోమయాజి - యజ్ఞము చేసినవాడు}; భార్యన్ = పెండ్లామును; కామించి = పొందు కోరి; పొందిన = పొందినట్టి; వానిఁగపట - వానిన్ = వాడిని; కపట = దొంగచాటుగా; మద్యపాన = మద్యపానము; సోమపానమనుదినంబుఁబానంబుజేయు - సోమపానమున్ = సోమపానములను; అనుదినమున్ = ప్రతిదినము; పానంబున్ = తాగుట; చేయు = చేసెడి; విట్‌క్షత్రియులనుబట్టి - విట్ = వైశ్యులు; క్షత్రియులను = రాజులను; పట్టి = పట్టుకొని; సంభ్రమమున - సంభ్రమమునన్ = తొట్రుపాటుతో;

5.2-157-| ఱొమ్ముఁదొక్కి - ఱొమ్ము = వక్షస్థలమును; త్రొక్కి = తొక్కిపెట్టి; మోము - మోమున్ = ముఖమును; జిమ్మపట్టఁగ - జిమ్మపట్టగన్ = రిమ్మని తిరుగునట్లు; మోది = మొత్తి; యనలముఖమునందునగ్నివర్ణముగనుగాఁచి - అనల = అగ్ని; ముఖమున్ = మంటల; అందున్ = లో; అగ్నివర్ణముగను = ఎర్రగా; కాచి = కాగబెట్టి; వక్త్రమున = నోరు; నిండఁగానుక్కునీరు - నిండగా = నిండిపోవునట్లుగా; ఉక్కు = ఇనుము; నీరు = కరిగిన ద్రవమును; పోతురేచి - పోతురు = పోయుదురు; ఏచి = విజృంభించి; నిష్ఠురముగ - నిష్ఠురముగన్ = నిందాపూర్వకముగా;

5.2-158-| మఱియు = ఇంకా; నీచవర్ణుండు = తక్కువ కులమువాడు; నిష్ఠ - నిష్ఠన్ = నియమ నిష్ఠలు; సలుపుచుఁదపోదాన విద్యాచారంబులఁబెద్దలకవమానంబుజేయువాఁడు - సలుపుచున్ = ఆచరించుచు; తపస్ = తపస్సు చేయుట; దాన = దానము చేయుట; విద్య = విద్య కలిగియుండుట; ఆచారంబులున్ = ఆచారములలోను; పెద్దల = పెద్దవారి; కున్ = కి; అవమానంబున్ = అవమానమును; చేయు = చేసెడి; వాడు = వాడు; క్షారకర్దమంబను - క్షారకర్దమంబు = క్షారకర్దమము {క్షారకర్దమము - క్షార (మిక్కిలి కారముగల) కర్దమము (బురద)ను తిను శిక్ష, నరక విశేషము}; అను = అనెడి; నరకంబునందునధోముఖుండగుచు - నరకంబున్ = నరకము; అందున్ = లో; అధోముఖుండు = తలక్రిందులుగానున్నవాడు; అగుచు = అగుచు; బాధలంబొందు - బాధలన్ = బాధలను; పొందున్ = పొందును; స్త్రీపురుషులెవ్వరేని - స్త్రీ = స్త్రీలుకాని; పురుషులున్ = పురుషులు కాని; ఎవ్వరేని = ఎవరైనా; శరీరరక్షణార్థంబు - శరీర = తన దేహమును; రక్షణ = కాపాడుకొనుట; అర్థంబున్ = కోసము; పశువుల - పశువులన్ = పశువులను; మానవుల - మానవులన్ = మనుషులను; బలియిచ్చిరేని - బలి = బలిగా సంహరించుట; ఇచ్చిరేని = చేసినచో; వారల = వారిని; నిరయంబునందు - నిరయంబున్ = నరకము; అందున్ = లో; యమకింకరులు = యమదూతలు; సురియలందునిమి - సురియలన్ = చురకత్తులతో, ఛురికలతో; దునిమి = నరికి; తద్రక్తంబు - తత్ = వాని; రక్తంబున్ = రక్తమును; పానంబుజేయుచుంబాఱాడుచుందురు - పానంబున్ = తాగుట; చేయుచున్ = చేయుచు; పాఱాడుచున్ = తిరుగుతు; ఉందురు = ఉందురు; గ్రామారణ్యంబులయందు - గ్రామ = గ్రామములు; అరణ్యంబుల = అడవుల; అందున్ = లోను; జంతువుల - జంతువులన్ = జీవములను; శూలప్రోతంబులంగావించి - శూల = శూలములచే; ప్రోతంబులన్ = గుచ్చబడినవిగా; కావించి = చేసి; హింసించుచు = సంహరించుచు; హర్షించుచున్నవారలను - హర్షించుచున్న =

సంతోషించుతున్న; వారలను = వారిని; శూలసూత్రంబను - శూలసూత్రంబున్ = శూలసూత్రము; అను = అనెడి; నరకంబునందు - నరకంబున్ = నరకమున; అందున్ = లో; శూలప్రోతులంజేసిన - శూల = శూలములకు; ప్రోతులన్ = గుచ్చబడినవారిగా; చేసిన = చేయగా; క్షుత్పిపాసాపరవశులగుచుండఁగంక - క్షుత్ = ఆకలి; పిపాసా = దప్పులచే; పరవశులు = వశముదప్పినవారు; అగుచుండన్ = అగుచుండగా; కంక = రాబందులు; గృధాదులుదీక్ష్ణతుండాగ్రంబులందిగిచి - గృధ = గ్రద్దలు; ఆదులు = మొదలగునవి; తీక్ష్ణ = తీక్షణమైన; తుండ = ముక్కుల; అగ్రంబులన్ = కొనలతో; తిగిచి = పీక్కొని; భక్షించుచుండు - భక్షించుచుండున్ = తినుచుండును; మఱియు = ఇంకా; ధూర్తస్వభావంబున - ధూర్త = చెడ్డ; స్వభావంబునన్ = స్వభావముతో; జంతుపీడనంబుఁగావించెడు - జంతు = జీవములను; పీడనంబు = బాధలుపెట్టుట; కావించెడు = చేసేటటువంటి; పాపాత్ముల - పాపాత్ములన్ = పాపిష్టి మనసుగలవానిని; దందశూకంబనునరకంబునందు - దందశూకంబు = దందశూకము {దందశూకము - పాములపుట్ట, నరక విశేషము}; అను = అనెడి; నరకంబున్ = నరకమును; అందున్ = లో; వైవనైదునేడు - వైవన్ = వేయగా; ఐదు = అయిదు (5); ఏడు = ఏడు (7); ముఖంబుల = పడగల, తలల; సర్పంబులుగఱచుచుండు - సర్పంబులు = పాములు; కఱచుచున్ = కరచుచు; ఉండున్ = ఉండును;

5.2-159-| ఎనయ - ఎనయన్ = సరిపోలెడి; దొడ్డిలోననిండ్లలోనైననుబశు - దొడ్డి = పెరడుల; లోనన్ = లోపల; ఇండ్ల = నివాసముల; లోనన్ = లోపల; ఐననున్ = అయినా; పశు = పశువులను; పతంగ = పక్షులను; హరిణ = లేళ్ళను; పంక్తినెల్లఁబట్టి - పంక్తిన్ = వరుసగా; ఎల్లన్ = అన్నిటిని; పట్టి = పట్టుకొని; హింసజేయు - హింస = బాధ; చేయు = పెట్టెడి; పాపాత్మ - పాపాత్మున్ = పాపిష్టివానిని; విషవహ్నిధూమశిఖల - విష = విషములు; వహ్ని = అగ్ని; ధూమ = పొగ; శిఖలన్ = కీలలో; ద్రొబ్బుదురు = తోయుదురు; నృపాల = రాజా;

5.2-160-| తనయింటికి - తన = తన యొక్క; ఇంటి = నివాసమున; కిన్ = కు; వచ్చిన = వచ్చినట్టి; మనుజునినతిథింగ్రోధదృష్టిఁజూచిన - మనుజుని = మనిషిని; అతిథిన్ = అతిథిని; క్రోధ = క్రోధముగల; దృష్టిన్ = చూపులతో; చూచినన్ = చూసినచో; వానింగనుఁగవల - వానిన్ = వానిని; కను = కళ్ళ; గవలన్ = జంటను (2); వజ్రదంష్ట్రలఁదనరిన - వజ్ర = బహు గట్టి; దంష్ట్రలన్ = ముక్కులతో; తనరిన = అతిశయించిన; యా - ఆ = ఆ; కంక = రాబందులు; గృధతతి - గృధ = గద్దల; తతి = గుంపు; భక్షించున్ = తినును;

5.2-161-| ధనవంతుండగు - ధనవంతుడు = సంపన్నుడు; అగు = అయిన; మానవుండుగడఁకన్ - మానవుండు = మనిషి; కడకన్ = పూని; ధర్మోపకారంబులన్ - ధర్మ = దానధర్మములు; ఉపకారంబులన్ = ఉపకారములను; ఘనతంజేయక - ఘనతన్ = మిక్కిలిగా; చేయకన్ = చేయకుండగ; యుండెనేని - ఉండెన్ = ఉండెను; ఏని = అయినచో; యమలోకంబందు - యమలోకంబున్ = యమలోకము; అందున్ = లో; సూచీముఖంబనునా - సూచీముఖంబు = సూచీముఖము; అను = అనెడి; ఆ = ఆ; దుర్గతిఁబట్టి - దుర్గతిన్ = నరకమున; పట్టి = పట్టుకొని; త్రోఁచి - త్రోచి = త్రోసేసి; నిధిగాపైయున్న - నిధిన్ = నిధికి; కాపు = కాపాలాకాసెడివాడు; ఐయున్న = అయినట్టి; భూతంబటంచునుబాశంబులఁబట్టి - భూతంబు = భూతము; అటంచున్ = అనుచు; పాశంబులన్ = తాళ్ళతో; పట్టి = పట్టుకొని; కట్టి = కట్టి;

వడితోనొప్పింతురత్యుగ్రులై - వడి = మెలితిప్పుట చేత; తో = తోటి; నొప్పింతురు = బాధపెట్టెదరు; అతి = మిక్కిలి; ఉగ్రులు = భయంకరులు; ఐ = అయ్యి;

5.2-162-| నరవరేణ్య = రాజా; యిట్టి - ఇట్టి = ఇటువంటి; నరకముల్ = నరకములు; యమలోకమందుఁగలవు - యమలోకము = యమలోకము; అందున్ = లో; కలవు = ఉన్నవి; మఱి = ఇంకా; సహస్రసంఖ్యలందు - సహస్ర = వేలకొలది; సంఖ్యలలో = లెక్కల; అందున్ = లో; శమనదూతలనిశంబు - శమనదూతలు = యమదూతలు; అనిశంబున్ = నిత్యము; బాధింతురవని - బాధింతురు = బాధపెట్టెదరు; అవనిన్ = భూమిపైన; ధర్మదూరులయిన - ధర్మ = ధర్మమార్గమునకు; దూరులు = దూరమైనవారు; అయిన = అయినట్టి; నరుల - నరులన్ = మానవులను;

5.2-163-| ధర్మవంతులెల్లదప్పక - ధర్మవంతులన్ = ధర్మముగలవారిని; ఎల్లన్ = అందరను; తప్పక = తప్పకుండ; స్వర్గంబునందు - స్వర్గంబున్ = స్వర్గము; అందున్ = లో; భోగసమితిఁబొందుచుందురెలమిఁ బుణ్యపాపముల శేషములవల్లఁ బుట్టుచుందు రవనిఁబుణ్యచరిత - భోగ = భోగముల; సమితిన్ = అనేకమును; పొందుచుందురు = పొందుతుందురు; ఎలమిన్ = వికాసముతో; పుణ్య = చేసికొన్న పుణ్యములు; పాపముల = చేసికొన్న పాపముల; శేషములన్ = మిగిలినవాని; వల్లన్ = వలన; పుట్టుచుందురు = పుడుతుంటారు; అవనిన్ = నేలపైన; పుణ్యచరిత = పుణ్యవంతమైన వర్తనగలవాడా;

5.2-164-| నరేంద్రా - నరేంద్ర = రాజా; మోక్షమార్గంబు - మోక్ష = మోక్షమును పొందెడు; మార్గంబున్ = విధానమును; మున్నె - మున్ను = ఇంతకు ముందు; వినిపించితినిప్పుడునీకెఱింగించినవెల్లను - వినిపించితిన్ = చెప్పితిని; ఇప్పుడు = ఇప్పుడు; నీకున్ = నీకు; ఎఱిగించినవి = తెలిపినవి; ఎల్లను = అన్నియును; బ్రహ్మాండకోశంబునంజతుర్దశ - బ్రహ్మాండ = బ్రహ్మాండము యనెడు; కోశంబున్ = భాండాగారములో; చతుర్దశ = పద్నాలుగు (14); కోశంబులుఁగలవని - కోశంబులున్ = భువనములు; కలవు = ఉన్నవి; అని = అని; పురాణంబులు - పురాణంబులున్ = పురాణములు; పలుకుచుండునట్టి - పలుకుచుండున్ = చెప్పుతున్నవి; అట్టి = అటువంటి; బ్రహ్మాండంబు - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండము; శ్రీమన్నారాయణుని = విష్ణుమూర్తి యొక్క {శ్రీమన్నారాయణుడు - శ్రీమత్ (శ్రీమంతమైన) నారాయణుడు, విష్ణువు}; స్థూలశరీరంబగుటంజేసి - స్థూల = భౌతిక; శరీరంబున్ = దేహము; అగుటన్ = అగుట; చేసి = వలన; బ్రహ్మాండంబెవ్వరు - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమును; ఎవ్వరున్ = ఎవరైతే; వర్ణింతురెవ్వరు - వర్ణింతురు = వివరించెదరో; ఎవ్వరున్ = ఎవరైతే; విందురు = వినెదరో; వారలకు - వారల = వారి; కున్ = కి; సకలశ్రేయస్సులుంగలుగునీశ్వర స్థూలశరీరంబుఁదెలిసిన - సకల = సమస్తమైన; శ్రేయస్సులున్ = శుభములును; కలుగున్ = కలుగును; ఈశ్వర = భగవంతుని; స్థూల = భౌతిక; శరీరంబున్ = దేహము; తెలిసిన = తెలుసుకొన్న; వారికి - వారి = వారల; కిన్ = కు; శ్రద్ధాభక్తులంజేసి - శ్రద్ధా = శ్రద్ధ మరియు; భక్తులన్ = భక్తుల; చేసి = వలన; సూక్ష్మదేహంబునెఱుంగవచ్చు - సూక్ష్మదేహమున్ = పరమాత్మని; ఎఱుంగవచ్చున్ = తెలియగలరు; భూ = భూమండలము; ద్వీప = ద్వీపములు; వర్ష = వర్షములు; సరిదద్రి - సరిత్ = నదులు; అద్రి = పర్వతములు; నభస్సముద్ర - నభస్ = ఆకాశము, అంతరిక్షము; సముద్ర = సముద్రములు; పాతాళ = పాతాళము; దిఙ్నరక - దిక్ = దిక్కులు; నరక = నరకములు; తారాగణ - తారా = తారల; గణ =

సమూహములు; లోకసంస్థితంబైన - లోక = లోకములందు; సంస్థితంబు = చక్కగానున్నవి; ఐన = అయిన; సకలజీవనికాయ్యంబై - సకల = సమస్తమైన; జీవ = ప్రాణి; నికాయంబున్ = సమూహములు; ఐ = అయ్యి; యద్భుతంబైన - అద్భుతంబు = అద్భుతము; ఐన = అయినట్టి; శ్రీహరి = విష్ణుమూర్తి యొక్క; స్థూలశరీరప్రకారంబు - స్థూల = భౌతిక; శరీర = శరీరము యొక్క; ప్రకారంబున్ = వివరములను; వినిపించితినని - వినిపించితిన్ = చెప్పితిని; అని = అని;

5.2-165-| జలజభవాదిదేవమునిసన్నుత = శ్రీకృష్ణా {జలజభవాదిదేవమునిసన్నుతుడు -జలజభవ (బ్రహ్మ) ఆది (మొదలైన) దేవతలు మునులు చే (సన్నుతుడు) స్తుతింపబడువాడు, కృష్ణుడు}; తీర్థపదాంబుజాత = శ్రీకృష్ణా {తీర్థపదాంబుజాతుడు - తీర్థ (తీర్థములకు నిలయమైన) పద (పాదములు యనెడి) అంబుజాతుడు (పద్మములుగలవాడు), కృష్ణుడు}; నిర్మలనవరత్ననూపురవిరాజిత = శ్రీకృష్ణా {నిర్మలనవరత్ననూపురవిరాజితుడు - నిర్మల (స్వచ్ఛమైన) నవరత్నములు పొదిగిన నూపుర (అందెలు)తో విరాజిల్లువాడు, కృష్ణుడు}; కౌస్తుభభూషణాంగ = శ్రీకృష్ణా {కౌస్తుభభూషణాంగుడు - కౌస్తుభమణిచే భూషణ (అలంకరింపబడిన) అంగుడు (దేహము కలవాడు), కృష్ణుడు}; యుజ్జ్వలతులసీకురంగమదవాసనవాసితదివ్యదేహ - ఉజ్జ్వలతులసీకురంగమదవాసనవాసితదివ్యదేహ = శ్రీకృష్ణా {ఉజ్జ్వలతులసీకురంగమదవాసనవాసితదివ్యదేహుడు - ఉజ్జ్వలమైన తులసి యొక్క కురంగ మదము (కస్తూరి యొక్క) సువాసనలచే వాసిత (పరిమళించుచున్న) దేహుడు (శరీరముగలవాడు), కృష్ణుడు}; శ్రీనిలయశరీర = శ్రీకృష్ణా {శ్రీనిలయశరీరుడు - శ్రీ (సంపదలకు) నిలయమైన శరీరముగలవాడు, కృష్ణుడు}; కృష్ణ = శ్రీకృష్ణా {కృష్ణ - కృష్ణుడు}; ధరణీధర = శ్రీకృష్ణా {ధరణీధరుడు - ధరణి (భూమిని, మందర పర్వతమును) ధరుడు (మోయువాడు), కృష్ణుడు}; భానుశశాంకలోచనా = శ్రీకృష్ణా {భానుశశాంకలోచనుడు - భాను (సూర్యుడు) శశాంక (చంద్రుడు) లోచనుడు (కన్నులుగా కలవాడు), కృష్ణుడు};

5.2-166-| శ్రీతరుణీహృదయస్థిత = శ్రీకృష్ణా {శ్రీతరుణీహృదయస్థితుడు - శ్రీతరుణీ (లక్ష్మీదేవి) హృదయమందు స్థితుడు (నివసించెడివాడు), కృష్ణుడు}; పాతకహర = శ్రీకృష్ణా {పాతకహరుడు - పాతక (పాపములను) హరుడు (హరించువాడు), కృష్ణుడు}; సర్వలోకపావన = శ్రీకృష్ణా {సర్వలోకపావనుడు - సర్వ (అఖిలమైన) లోకములను పావనుడు (పవిత్రుజేయువాడు), కృష్ణుడు}; భువనాతీతగుణాశ్రయ = శ్రీకృష్ణా {భువనాతీతగుణాశ్రయుడు - భువన (లోకములు అన్నిటికిని) అతీతమైన గుణములకు ఆశ్రయుడు (నిలయమైనవాడు), కృష్ణుడు}; యతివిఖ్యాతసురార్చితపదాబ్జ - అతివిఖ్యాతసురార్చితపదాబ్జ = శ్రీకృష్ణా {అతివిఖ్యాతసురార్చితపదాబ్జ - అతి (మిక్కిలి) విఖ్యాత (ప్రసిద్ధిచెందిన) సురా (దేవతలచే) అర్చిత (పూజింపబడెడి) పద (పాదములు యనెడి) అబ్జుడు (పద్మములుగలవాడు), కృష్ణుడు}; కంసవిదారీ = శ్రీకృష్ణా {కంసవిదారి - కంసుని విదారి (సంహరించివాడు), కృష్ణుడు};

5.2-167-| దండితారిసమూహ = శ్రీకృష్ణా {దండితారిసమూహుడు - దండిత (శిక్షింపబడిన) అరి (శత్రువుల) సమూహము గలవాడు, కృష్ణుడు}; భక్తనిధాన = శ్రీకృష్ణా {భక్తనిధానుడు - భక్తులకు నిధానుడు (నిధియైనవాడు)}; దాసవిహార = శ్రీకృష్ణా {దాసవిహారుడు - దాస (దాసుల యందు) విహారుడు (విహరించెడివాడు), కృష్ణుడు}; మార్తాండమండలమధ్యసంస్థిత = శ్రీకృష్ణా {మార్తాండమండలమధ్యసంస్థితుడు - మార్తాండ (సూర్య) మండలమునకు మధ్యన సంస్థిత (స్థిరముగ నుండువాడు), కృష్ణుడు}; తత్త్వరూప = శ్రీకృష్ణా {తత్త్వరూపుడు - పరతత్త్వమే రూపుడు (తన స్వరూపమైనవాడు), కృష్ణుడు};

గదాసికోదండశంఖసుదర్శనాంక = శ్రీకృష్ణా {గదాసికోదండశంఖసుదర్శనాంకుడు - గదను అసి (కత్తిని) కోదండ (విల్లు)ను శంఖమును సుదర్శనచక్రమును అంకుడు (పార్శ్వమునగలవాడు), కృష్ణుడు}; సుధాకరార్కసునేత్రా = శ్రీకృష్ణా {సుధాకరార్కసునేత్రుడు - సుధాకర (చంద్రుడు) అర్క (సూర్యుడు) సు (చక్కగా) నేత్రుడు (కన్నులుగా కలవాడు), కృష్ణుడు}; భూమండలోద్ధరణార్తపోషణ - భూమండలోద్ధరణా = శ్రీకృష్ణా {భూమండలోద్ధరణుడు - భూమండలమును ఉద్ధరించినవాడు, కృష్ణుడు}; ఆర్తపోషణ = శ్రీకృష్ణా {ఆర్తపోషణుడు - ఆర్తులను (దుఃఖమును పొందినవారిని) పోషణ (రక్షించువాడు), కృష్ణుడు}; మత్తదైత్యనివారణా = శ్రీకృష్ణా {మత్తదైత్యనివారణడు - మత్త (మదించిన) దైత్య (రాక్షసులను) నివారణుడు (తొలగించెడివాడు), కృష్ణుడు};

5.2-168-| ఇది = ఇది; శ్రీసకలసుకవిజనానందకర - శ్రీ = శుభకరమైన; సకల = సమస్తమైన; సు = మంచి; కవి = కవులైన; జన = వారికి; ఆనంద = ఆనందమును; కర = కలిగించెడి; బొప్పనామాత్యపుత్ర - బొప్పనామాత్య = బొప్పనామాత్యుని; పుత్ర = పుత్రుడు; గంగనార్యప్రణీతంబైన - గంగన = గంగన యనెడి; ఆర్య = ఉత్తమునిచే; ప్రణీతంబు = సంస్కరింపబడినది; ఐన = అయినట్టి; శ్రీమద్భాగవతమహాపురాణంబునందు - శ్రీమత్ = శ్రీమంతమైన; భాగవత = భాగవతము యనెడి; మహా = గొప్ప; పురాణంబున్ = పురాణము; అందున్ = లోని; భరతాత్మజుండైన - భరత = భరతుని యొక్క; ఆత్మజుండు = పుత్రుడు; ఐన = అయిన; సుమతికి - సుమతి = సుమతి; కిన్ = కి; రాజ్యాభిషేకంబును - రాజ్య = రాజ్యాధికారమున; అభిషేకంబును = పట్టాభిషేకమును; పాషండదర్శనంబును - పాషాండదర్శనంబును = పాషాండమత దర్శనము; సుమతిపుత్రజన్మవిస్తారంబును - సుమతి = సుమతి యొక్క; పుత్ర = పుత్రుల; జన్మ = జన్మములు; విస్తారంబును = విస్తరించుటలు; గయుని = గయుని యొక్క; చరిత్రంబును = చరిత్ర; గయుని = గయుని యొక్క; సంస్తుతియు = స్తుతులు; భూ = భూమండలము; ద్వీప = ద్వీపములు; వర్ష = వర్షములు; సరిదద్రి - సరిత్ = నదులు; అద్రి = పర్వతములు; నభస్సముద్ర - నభస్ = ఆకాశము; పాతాళ = పాతాళము; దిఙ్నరక - దిక్ = దిక్కులు; నరక = నరకములు; తారాగణ - తారా = తారల; గణ = సమూహముల; సంస్థితియుననుకథలుగల - సంస్థితియున్ = సుస్థిర స్థానములు; అను = అనెడి; కథలు = కథనములు; కల = కలిగిన; పంచమస్కంధంబునందు - పంచమ = ఐదవ (5); స్కంధంబున్ = స్కంధము; అందున్ = లో; ద్వితీయాశ్వాసము - ద్వితీయ = రెండవ (2); ఆశ్వాసము = ఆశ్వాసము; సమాప్తము = సంపూర్ణము;

# పోతన తెలుగు భాగవతము

# షష్ఠ స్కంధము

# టీక - టిప్పణులు

6-1-I **శ్రీవత్సాంకితకౌస్తుభస్ఫురితలక్ష్మీచారువక్షస్థలశ్రీవిభ్రాజితు** – శ్రీవత్సాంకిత కౌస్తుభస్ఫురిత లక్ష్మీచారు వక్షస్థలశ్రీ విభ్రాజితున్ = శ్రీమన్నారాయణుని {శ్రీవత్సాంకితకౌస్తుభస్ఫురితలక్ష్మీచారువక్షస్థలశ్రీవిభ్రాజితుడు - శ్రీవత్సమనెడి పుట్టుమచ్చ అంకిత (గుర్తుగాగలిగి) కౌస్తుభమణిచే స్ఫురిత (ప్రకాశిస్తున్న) లక్ష్మీదేవితోకూడిన చారు (అందమైన) వక్షస్థలసంపదచే విభ్రాజితుడు (విశేషముగా ప్రకాశించుచున్నవాడు), హరి}; **నీలవర్ణు** - నీలవర్ణున్ = శ్రీమన్నారాయణుని {నీలవర్ణుడు - నీలమైన రంగుగల దేహము గలవాడు , హరి}; **శుభు** - శుభున్ = శ్రీమన్నారాయణుని {శుభుడు - శుభప్రదమైనవాడు , హరి}; **రాజీవాక్షుఁ గంజాతభూదేవేంద్రాదిసమస్తదేవమకుటోద్దీప్తోరురత్నప్రభావ్యావిద్ధాంఘ్రిసరోజునచ్యుతుఁగృపావాసుంబ్రశంసించెదన్** - రాజీవాక్షున్ = శ్రీమన్నారాయణుని {రాజీవాక్షుడు - రాజీవ (పద్మదళముల) వంటి అక్షుడు (కన్నులుగలవాడు), హరి}; కంజాత భూదేవేంద్రాదిసమస్తదేవమకుటోద్దీప్తోరురత్నప్రభావ్యావిద్ధాంఘ్రిసరోజున్ = శ్రీమన్నారాయణుని {కంజాతభూ దేవేంద్రాది సమస్తదేవమకుటోద్దీప్తోరురత్నప్రభావ్యావిద్ధాంఘ్రిసరోజుడు - కంజాతభూ (నీటపుట్టునట్టి పద్మమున జనించినవాడు, బ్రహ్మదేవుడు) దేవేంద్రుడు ఆది (మొదలగు) దేవమకుట (దేవతల కిరీటములందు) ఉద్దీప్త (మిక్కిలి ప్రకాశిస్తున్న) ఉరు (పెద్ద) రత్నముల ప్రభా (కాంతులు) వ్యావిద్ధ (విశేషముగా పరచబడిన) అంఘ్రి (పాదములనెడి) సరోజుడు (పద్మములుగలవాడు) , హరి}; అచ్యుతున్ = శ్రీమన్నారాయణుని {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేని వాడు , హరి}; కృపావాసున్ = శ్రీమన్నారాయణుని {కృపావాసుడు - కృప (దయ)కు ఆవాసుడు (నివాసమైనవాడు)}; ప్రశంసించెదన్ = స్తుతించెదను;

6-2-I **నిండుమతిందలంతుఁగమనీయభుజంగమరాజమండలీమండనుఁజంద్రఖండపరిమండితమస్తకుఁ దారమల్లికాపాండురవర్ణుఁ జండతరభండను** - నిండుమతిన్ = సంపూర్ణమైన మనస్సుతో; తలంతు = సంస్మరించెదను; కమనీయభుజంగమరాజమండలీమండనున్ = పరమశివుని {కమనీయభుజంగమరాజమండలీమండనుడు - కమనీయ (మనోహరమైన) భుజంగమ (సర్ప) రాజ (రాజుల) మండల (సమూహములచే) మండనుడు (అలంకరింపబడినాడు), శివుడు}; చంద్రఖండపరిమండితమస్తకున్ = పరమశివుని {చంద్రఖండపరిమండితమస్తకుడు - చంద్రఖండ (చంద్రకళచే) పరిమండిత (చక్కగా అలంకరింపబడిన) మస్తకుడు (శిరస్సుగలవాడు), శివుడు}; తారమల్లికాపాండురవర్ణున్ = పరమశివుని {తారమల్లికాపాండురవర్ణుడు - తార (తారక లేదా వెండి) వంటి మల్లికా (మల్లెపూల) వంటి పాండుర (తెల్లని) వర్ణుడు (రంగు దేహముగలవాడు), శివుడు}; చండతరభండనున్ = పరమశివుని {చండతరభండనుడు - చండ (మిక్కిలి భయంకరముగ) భండనుడు (యుద్ధము చేయువాడు) , శివుడు}; **హేమగిరీంద్రచారుకోదండు** - హేమగిరీంద్రచారుకోదండున్ = పరమశివుని {హేమగిరీంద్రచారుకోదండు - హేమగిరీంద్ర (మేరుపర్వతోత్తమును) చారు (అందమైన) కోదండు (విల్లుగాగలవాడు) , శివుడు};

మహేశు - మహేశున్ = పరమశివుని {మహేశుడు - మహ (గొప్ప) ఈశుడు , శివుడు}; గంధగజదానవభంజను - గంధగజదానవభంజనున్ = పరమశివుని {గంధగజదానవభంజనుడు - గంధ (మదించిన) గజదానవ (గజాసురుని) భంజనుడు (సంహరించినవాడు), శివుడు}; భక్తరంజనున్ = పరమశివుని {భక్తరంజనుడు - భక్తులను రంజనుడు (రంజింపజేయువాడు) , శివుడు};

6-3-ఉ హంసతురంగముంబరమహంసమునంచితదేవతాకులోత్తంసమునాగమాంతవిదితధ్రువపుణ్యరమా వతంసమున్ - హంసతురంగమున్ = బ్రహ్మదేవుని {హంసతురంగము - హంసను తురంగము (వాహనము)గాగలవాడు , బ్రహ్మ}; పరమహంసమున్ = బ్రహ్మదేవుని {పరమహంసము - పరమ హంస యైనవాడు, బ్రహ్మ}; అంచితదేవతాకులోత్తంసమున్ = బ్రహ్మదేవుని {అంచితదేవతాకులోత్తంసము - అంచిత (చక్కగా) దేవతా (దేవతల) కుల (సమూహమునందు) ఉత్తంసము (శ్రేష్ఠమైనవాడు), బ్రహ్మ}; ఆగమాంతవిదితధ్రువపుణ్య రమావతంసమున్ = బ్రహ్మదేవుని {ఆగమాంతవిదితధ్రువపుణ్య రమావతంసము - ఆగమాంత (వేదాంతములో) విదిత (తెలుపబడి)ధ్రువ (నిశ్చయమైన) పుణ్యముయొక్క రమా (శోభను) వతంసము (శిరస్సున ధరించినవాడు), బ్రహ్మ}; కంసజింఘాంసునంశమునుగర్బురసూత్రసమావృతాంసమున్ - కంసజిఘాంసునంశమున్ = బ్రహ్మదేవుని {కంసజింఘాంసునంశము - కంస జింఘు (కంసునిశత్రువు యైన కృష్ణుని)యొక్క అంశము (అంశ అయినవాడు), బ్రహ్మ}; కర్బురసూత్రసమావృతాం సమున్ = బ్రహ్మదేవుని {కర్బురసూత్రసమావృతాంసము - కర్బుర (బంగారు) సూత్ర (యజ్ఞవీతము)చే సమావృత (చక్కగా కలిగిన) అంసము (మూపుగలవాడు) , బ్రహ్మ}; హింసనడంచుబ్రహ్మమునహీనశుభంబులకై - హింసనడంచుబ్రహ్మమున్ = బ్రహ్మదేవుని {హింసనడంచుబ్రహ్మము - హింసను అణచివేసెడి పరబ్రహ్మ, బ్రహ్మ}; అహీన = గొప్ప; శుభముల్ = శుభములు; కై = కొరకు; భజించెదన్ = కొలిచెదను;

6-4-ఉ మోదకహస్తునిన్ = వినాయకుని {మోదకహస్తుడు - మోదక (కుడుములు) హస్తుడు (చేతులోగలవాడు), విఘ్నేశ్వరుడు}; సమదమూషకవాహనునేకదంతు - సమదమూషకవాహనున్ = వినాయకుని {సమదమూషకవాహనుడు - సమద (మదించిన) మూషక (ఎలుక) వాహనుడు (వాహనముగాగలవాడు) విఘ్నేశ్వరుడు}; ఏకదంతున్ = వినాయకుని {ఏకదంతుడు - ఏక (ఒకటే) దంతుడు (దంతముగలవాడు) , విఘ్నేశ్వరుడు}; లంబోదరునంబికాతనయునూర్జితపుణ్యు - లంబోదరున్ = వినాయకుని {లంబోదరుడు - లంబ (దీర్ఘమైన, ప్రేలాడెడి) ఉదరుడు (పొట్టగలవాడు) , విఘ్నేశ్వరుడు}; అంబికాతనయున్ = వినాయకుని {అంబికాతనయుడు - అంబిక (పార్వతీదేవి యొక్క) తనయుడు, విఘ్నేశ్వరుడు}; ఊర్జితపుణ్యున్ = వినాయకుని {ఊర్జితపుణ్యుడు - ఊర్జిత (పోగు పడిన) పుణ్యుడు , విఘ్నేశ్వరుడు}; గణేశు - గణేశున్ = వినాయకుని {గణేశుడు - సర్వ గణములకు ఈశుడు (అధిపతి), విఘ్నేశ్వరుడు}; దేవతాహ్లాదగరిష్ఠు - దేవతాహ్లాదగరిష్ఠున్ = వినాయకుని {దేవతాహ్లాదగరిష్ఠుడు - దేవతా (దేవతలకు) ఆహ్లాద (సంతోషమును కలిగించువారిలో) గరిష్ఠుడు (శ్రేష్ఠుడు) , విఘ్నేశ్వరుడు}; దంతిముఖునంచితభక్తఫలప్రదాయకున్ - దంతిముఖున్ = వినాయకుని {దంతిముఖుడు - దంతి (ఏనుగు) ముఖుడు (ముఖముగలవాడు), విఘ్నేశ్వరుడు}; అంచితభక్తఫలప్రదాయకున్ = వినాయకుని {అంచితభక్తఫలప్రదాయకుడు - అంచిత (చక్కటి) భక్తులకు ఫల (సత్ఫలములను) ప్రదాయకుడు (చక్కగా ఇచ్చువాడు) , విఘ్నేశ్వరుడు}; మోదముతోడ - మోదము =

సంతోషము; తోడన్ = తోటి; హస్తములుమోడ్చి - హస్తములు = చేతులు; మోడ్చి = ముడిచి; భజించెదనిష్టసిద్ధికిన్ - భజించెదన్ = కొలిచెదను; ఇష్ట = కోరిన వరములు; సిద్ధికిన్ = సిద్ధించుటకు;

6-5-। కల్లతనంబుగాక = సత్యముగ; పొడగట్టినపూర్వపురీతి - పొడగట్టిన = దర్శనమిచ్చిన; పూర్వపు = ఇంతకు ముందు; రీతిన్ = వలె; నేఁడు - నేడున్ = ఈ దినమునకూడ ; నా = నా యొక్క; యుల్లమునందునుండుము - యుల్లమున్ = మనసు; అందున్ = లో; ఉండుము = వసించుము; సమున్నతతేజముతోడ - సమున్నత = మిక్కిలి ఉన్నతమైన; తేజము = ప్రకాశము; తోడన్ = తోటి; భక్తి = భక్తి; రంజిల్లినచూపుగూడ - రంజిల్లిన = వెలుగులు వెదజల్లెడు; చూపు = చూపు; కూడన్ = కలిగి; విధిఁజెందినప్రోఢ - విధిన్ = బ్రహ్మదేవుని; చెందిన = చేరిన; ప్రోఢ = ప్రోఢురాలు; బుధాళినీడ - బుధ = జ్ఞానుల; ఆళి = సమూహములకు; నీడ = ఆశ్రయమైనామె; మా = మా యొక్క; తల్లి = అమ్మ; దయామతల్లి - దయామ = కృపాకరురాలైన; తల్లి = అమ్మ; ప్రణతద్రుమకల్పకవల్లి - ప్రణత = నమస్కరించెడివారికి; ద్రుమకల్పక = కల్పవృక్షము వంటి; వల్లి = లతవంటి యామె; భారతీ = సరస్వతీదేవీ;

6-6-| విలసత్కంకణరవరవ - విలసత్ = ప్రకాశిస్తున్న; కంకణరవ = కంకణములశబ్దముల; రవ = శబ్దముతో; కలితంబగునభయవరదకరములబెరయంజెలరేఁగి - కలితంబు = కూడినదైన; అభయ = అభయమును; వర = వరములను; ద = ఇచ్చెడి; కరములన్ = చేతులతో; పెరయన్ = ప్రకాశించుతూ; చెలరేగి = ఉత్సాహించి; భక్తులకు - భక్తుల్ = భక్తుల; కున్ = కు; నల = భాగ్యకరమైన; కలుములు = సంపదలు; దయచేయు = ఇచ్చెడి; జలధికన్యకఁదలతున్ - జలధికన్యకన్ = లక్ష్మీదేవిని {జలధికన్య - జలధి (సముద్రము) యొక్క కన్య (పుత్రిక) లక్ష్మి}; తలతున్ = సంస్మరించెదను;

6-7-| కాళికి - కాళి = పార్వతీదేవి; కిన్ = కి; బహుసన్నుతలోకాళికిఁగమనీయవలయకరకీలితకంకాళికిఁ దాపస మానస కేళికి - బహుసన్నుతలోకాళి = పార్వతీదేవి {బహుసన్నుతలోకాళి - బహు (అనేకమైన) సన్నుత (స్తుతించెడి) లోక (లోకముల) ఆళి (సమూహములుగలామె) , పార్వతి}; కిన్ = కు; కమనీయవలయకరకీలితకంకాళి = పార్వతీదేవి {కమనీయవలయకరకీలితకంకాళి - కమనీయ (మనోహరమైన) వలయ (కంకణములు) కర (చేతులందు) కీలిత (అలంకరింపబడిన) కంక (పుర్రెల) ఆళి (సమూహములుగలామె), పార్వతి}; కిన్ = కి; తాపసమానసకేళి = పార్వతీదేవి {తాపసమానసకేళి - తాపసుల మానస (మనసులందు) కేళి (విహరించెడియామె) , పార్వతి}; వందనము = నమస్కారము; చేసి = చేసి; కీర్తింతుమదిన్ - కీర్తింతున్ = స్తుతింతును; మదిన్ = మనసునందు;

6-8-| అని = అని; యిష్టదేవతా - ఇష్ట = ఇష్టమైన; దేవతా = దేవతలను; ప్రార్థనంబుజేసి - ప్రార్థనంబు = ప్రార్థించుట; చేసి = చేసి;

6-9-| పరమసమాధిధుర్యుఁబటుపావనకర్మవిధేయు - పరమ = అత్యుత్తమమైన; సమాధి = యోగనిష్ఠలో; ధుర్యున్ = ధరించియుండువానిని; పటు = గట్టి; పావన = పుణ్యవంతమైన; కర్మ = కర్మములుచేయుట యందు; విధేయున్ =

విధిగలవానిని {విధి - తివిధములు - 1అపూర్వవిధి 2నియమవిధి 3పరిసంఖ్యావిధి}; దేవతావరనరవంద్యు - దేవతా = దేవతలచేత; వర = శ్రేష్ఠమైన; నర = మానవులచేతను; వంద్యున్ = నమస్కరింపదగినవానిని; సద్విమలవాక్యు - సత్ = మంచి; విమల = స్వచ్ఛమైన; వాక్యున్ = వాక్కుగలవానిని; జనార్దనకీర్తనక్రియాభరణసమర్థు - జనార్దన = విష్ణుమూర్తిని; కీర్తన = కీర్తించుటనెడి; క్రియా = పనిలో; సమర్థున్ = సమర్థుడైనవానిని; వేదచయపారగు - వేద = వేదముల; చయ = సమూహమునందు; పారగున్ = మిక్కిలి నేర్పరుని; భవ్యుఁద్రికాలవేది - భవ్యున్ = యోగ్యుని; త్రికాల = సర్వమును {త్రికాలములు - 1భూత 2భవిష్య 3వర్తమాన కాలములు}; వేదిన్ = తెలిసినవానిని; భాసురమతిఁగొల్చుటొప్పు - భాసుర = ప్రకాశవంతమైన; మతిన్ = మనసుతో; కొల్చుట = పూజించుట; ఒప్పు = సరియైనపని; బుధశోభితుఁబుణ్యుఁబరాశరాత్మజున్ - బుధ = జ్ఞానులచే; శోభితున్ = శోభిల్లువానిని; పుణ్య = పుణ్యవంతుని; పరాశరాత్మజున్ = వేదవ్యాసుని {పరాశరాత్మజుడు - పరాశరుని పుత్రుడు, వ్యాసుడు};

6-10-| వ్యాసుని = వ్యాసుని; భగవత్పదసంవాసునినాగమపురాణవరవిష్ణుకథావాసుని - భగవత్ = భగవంతుని; పద = పాదములవద్ద; సంవాసుని = చక్కగానుండువానిని; ఆగమ = వేదములు; పురాణ = పురాణములు; వర = శ్రేష్ఠమైన; విష్ణు = నారాయణుని; కథా = కథల యందు; వాసుని = విహరించువానిని; నిర్మలకవితాభ్యాసుని - నిర్మల = స్వచ్ఛమైన; కవితా = కవిత్వమును; అభ్యాసుని = చేయువానిని; పదపద్మయుగము - పద = పాదములనెడి; పద్మ = పద్మముల; యుగమున్ = జంటను; భావింతుమదిన్ - భావింతు = సంస్మరింతు; మదిన్ = మనసునందు;

6-11-| వరకవిత్వోద్రేకి - వర = ఉత్తమమైన; కవితా = కవిత్వము చెప్పుటందు; ఉద్రేకిన్ = ఉత్సాహముగలవాడైన; వాల్మీకిఁగొనియాడి - వాల్మీకిన్ = వాల్మీకిని; కొనియాడి = కీర్తించి; భాగవతార్థవైభవముఁబలుకు - భాగవత = భాగవతము యొక్క; అర్థ = అర్థమును, ప్రయోజనమును; వైభవమున్ = వైభవమును, గొప్పదనముల; పలుకు = పలికెడు; శుకమంజులాలాపు - శుక = చిలుకవలె; మంజుల = మనోహరముగా; ఆలాపు = పలికెడు; శుకయోగిఁబ్రార్థించి - శుక = శుకుడు యనెడి; యోగిన్ = యోగిని; ప్రార్థించి = కీర్తించి; బాణ = బాణుని; మయూరుల - మయూరులన్ = మయూరుల యొక్క; ప్రతిభనొడివి - ప్రతిభన్ = ప్రజ్ఞను; నుడివి = పొగిడి; భాస = భాసుని; సౌమల్లిక = సౌమల్లికుని; భారవి = భారవిని; మాఘుల - మాఘులన్ = మాఘులను; ఘనసుధామధురవాక్యములఁదలఁచి - ఘన = గొప్ప; సుధా = అమృతమువంటి; మధుర = తీయని; వాక్యములన్ = మాటలతో; తలచి = సంస్మరించి; కాళిదాసుఁగవీంద్రకల్పవృక్షముఁగొల్చి - కాళిదాసున్ = కాళిదాసుని; కవి = కవులలో; ఇంద్ర = శ్రేష్ఠమైన; కల్పవృక్షమున్ = కల్పవృక్షము వంటివానిని; కొల్చి = పూజించి; నన్నపాచార్యువర్ణనలఁబొగడి - నన్నపాచార్య = నన్నయ యనెడి ఆచార్యుని; వర్ణనలన్ = వర్ణనలను; పొగడి = కీర్తించి;

6-11.1-| వెలయఁదిక్కనసోమయాజుల - వెలయన్ = ప్రసిద్ధముగా; తిక్కన = తిక్కన యనెడి; సోమయాజులన్ = సోమయాజిని; భజించి = పూజించి; యెఱ్ఱనామాత్యు - ఎఱ్ఱన = ఎఱ్ఱన; ఆమాత్యున్ = మంత్రిని; భాస్కరునిచ్చఁగొల్చి - భాస్కరున్ = భాస్కరుని; ఇచ్చన్ = ఇష్టపూర్తిగా; కొల్చి = పూజించి; సుకవిసోముని - సుకవి = మంచి కవి యైన; సోముని

= సోముని; నాచనసోమునెఱిఁగి - నాచనసోముని = నాచనసోముని; ఎఱిగి = తెలిసికొని; కవిమనోనాథు - కవి = కవుల యొక్క; మనస్ = మనసులకు; నాథున్ = పతివంటివాడైన; శ్రీనాథు = శ్రీనాథుని యొక్క; ఘనతమెచ్చి - ఘనతన్ = గొప్పదనమును; మెచ్చి = శ్లాఘించి;

6-12-| ఎమ్మెలు = ప్రగల్భములు; చెప్పనేల - చెప్పన్ = చెప్పుట; ఏల = ఎందులకు; జగమెన్నఁగఁబన్నగరాజశాయికిన్ - జగము = లోకము; ఎన్నగన్ = కీర్తించగా; పన్నగరాజశాయి = నారాయణుని {పన్నగరాజశాయి - పన్నగరాజు (ఆదిశేషుని) శాయి (శయ్యగాకలవాడు), విష్ణువు}; కిన్ = కి; సొమ్ముగ - సొమ్ముగా = అలంకారమైన; వాక్యసంపదలు - వాక్య = మాటలనెడి; సంపదలు = సంపదలను; సూఱలుచేసినవాని - చూఱలుచేసినవానిన్ = కొల్లగొట్టినవానిని; భక్తి - భక్తిన్ = భక్తిగా; లోనమ్మినవాని - లో = మనసులో; నమ్మినవాని = నమ్మినట్టివానిని; భాగవతనైష్ఠికుఁడై - భాగవత = భాగవతులలో; నైష్ఠికుడు = నిష్ఠగలవాడు; ఐ = అయ్యి; తగువానిఁబేర్మితో - తగువానిన్ = తగినవానిని; పేర్మితో = ఆదరముతో; బమ్మెఱపోతరాజుఁగవిపట్టపురాజుఁదలంచి - బమ్మెఱపోతరాజు = బమ్మెఱపోతనను; కవి = కవులలో; పట్టపురాజున్ = పట్టాభిషిక్తుడైన రాజుని; తలంచి = సంస్మరించి; మ్రొక్కెదన్ = కొలిచెదను;

6-13-| అని = అని; సకలసుకవినికరంబులకు - సకల = నిఖిలమైన; సుకవి = మంచికవుల; నికరంబుల్ = సమూహముల; కున్ = కు; ముకుళితకరకమలుండనై - ముకుళిత = మోడ్చిన; కర = చేతులనెడి; కమలుండను = పద్మములుగలవాడను; ఐ = అయ్యి;

6-14-| ఎయ్యది = ఏది ఐతే; కర్మబంధములనెల్ల - కర్మ = కర్మము యొక్క; బంధములన్ = బంధనములను; ఎల్లన్ = సమస్తమును; హరించు = నశింపజేసెడి; విభూతికారణంబెయ్యది - విభూతి = వైభవమునకు; కారణంబు = కారణమైనది; ఎయ్యది = ఏదైతే; సన్మునీంద్రులకునెల్లఁగవిత్వసమాశ్రయంబు - సత్ = మంచి; ముని = మునులలో; ఇంద్రుల్ = ఇంద్రుని వంటివారి; కున్ = కి; ఎల్లన్ = అందరి; కవిత్వ = కవిత్వమునకు; సమాశ్రయంబు = చక్కటి ఆశ్రయమైనది; మున్నెయ్యది - మున్ను = పూర్వము నుండి యున్నది; ఎయ్యది = ఏదైతే; సర్వమంత్రములనేలినదెయ్యది - సర్వ = సమస్తమైన; మంత్రములన్ = మంత్రములను; ఏలినది = పాలించునది; ఎయ్యది = ఏదైతే; మోక్షలక్ష్మీరూపెయ్యది - మోక్ష = మోక్షమనెడి; లక్ష్మి = సంపదల; రూపు = స్వరూపము; ఎయ్యది = ఏదైతే; దానిఁబల్కెద - దానిన్ = దానిని; పల్కెద = చెప్పెదను; సుహృద్యము - సు = మంచి; హృద్యము = మనసులకునచ్చునట్టిది; భాగవతాఖ్యమంత్రమున్ - భాగవత = భాగవతము యనెడి; ఆఖ్య = పేరుగల; మంత్రమున్ = మంత్రము యైనదానిని;

6-15-| అని = అని; శ్రీమహాభాగవతపురాణంబునందు - శ్రీ = శుభకరమైన; భాగవత = భాగవతమనెడి; పురాణంబు = పురాణము; అందున్ = లోని; షష్ఠస్కంధంబాంధ్రభాషరచియింపంబూని - షష్ఠ = ఆరవ (6); స్కంధంబున్ = స్కంధమును; ఆంధ్ర = తెలుగు; భాషన్ = భాషలో; రచియింపన్ = వ్రాయుటకు; పూని = పూనుకొని; యీ - ఈ = దీనిని; కృతికింబతిగానద్దేవుండుగలండని - కృతి = చేయుట; కిన్ = కు; పతిగా = భర్తగా; ఆ = ఆ యొక్క; దేవుండు =

భగవంతుడు; కలండు = ఉన్నాడు; అని = అని; వితర్కించి = విచారించుకొని; **నాకుంగవిత్వమహత్వంబు** - నా = నా; కున్ = కు; కవిత్వ = కవిత్వము యనెడు; మహత్వము = గొప్పదనము; **సంప్రాప్తంబగు** - సంప్రాప్తంబు = కలుగుట; అగు = అయినట్టి; **కాలంబుదలంచి** - కాలంబున్ = కాలమును; తలంచి = తలచుకొని; నారాయణుండే = విష్ణుమూర్తియే; **దైవంబని** - దైవంబు = భగవంతుడు; అని = అని; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **మనోరథంబు** - మనోరథంబున్ = కోరుతున్నవి; **సఫలంబయ్యెనని** - సఫలంబు = తీరుచున్నవని; అయ్యెను = అయినవి; అని = అని; **యీ** - ఈ = ఈ; **కృతిఁగృష్ణార్పణంబు** - కృతిన్ = కావ్యమును; కృష్ణ = శ్రీకృష్ణునికి; అర్పణంబు = సమర్పించుట; చేసితిని = చేసితిని; అది = అది; **యెట్లనిన** - ఎట్టిది = ఎటువంటిది; అనినన్ = అనగా; నేను = నేను; **విద్యాభ్యాసంబునందగిలి** - విద్యాభ్యాసంబునన్ = చదువుకొనుటయందు; తగిలి = లగ్నమై; **కొండొకనైయుండనొక్కనాఁడు** - కొండొకన్ = బాలుని; ఐ = అయ్యి; ఉండన్ = ఉండగా; ఒక్కనాడు = ఒకదినమున; **దివంబున** - దివసంబున = పగలు సమయములో;

6-16-| **కలితవిశేషవస్త్రములుగట్టి** - కలిత = కూర్చబడిన; విశేష = విశిష్టమైన; వస్త్రములున్ = బట్టలు; కట్టి = కట్టుకొని; హిమాంబు = మంచునీటి బిందువుల వంటి ; **సుగంధచందనంబలఁది** - సుగంధ = సువాసనలుగల; చందనంబున్ = చందనమును; అలది = రాసుకొని; **వినూత్నభూషణములారఁగఁదాల్చి** - వినూత్న = సరికొత్త; భూషణములున్ = నగలను; ఆరగన్ = చక్కగా; తాల్చి = ధరించి; **వినోదలీలనింపుల** - వినోదలీలన్ = సంతోషముగా; ఇంపుల = నిండైన; **మృదుశయ్య** - మృదు = మెత్తని; శయ్యన్ = పక్కపై; **నిద్రఁదగఁబొందినచోఁగనుపట్టెఁబల్మఱుండలమునఁగమ్ము** - నిద్రన్ = నిద్రను; తగ = చక్కగా; పొందిన = పొందిన; చోన్ = అప్పుడు; కనుపట్టెన్ = కనబడెను; పల్మఱున్ = అనేకమారులు; తలమునన్ = ఆకాశమున; కమ్ము = కమ్ముకొనెడి; **క్రొమ్మెఱుఁగుదండమురూపున** - క్రొమ్మెఱుగుదండము = కొత్తమెరుపుతీగ; రూపునన్ = స్వరూపముతో; **నిల్చుపోలికిన్** - నిల్చు = సరిపడు; పోలికిన్ = పోలుతున్నట్టిది;

6-17-| **ఉరవడిఁబ్రాగ్వీథినుదయించు** - ఉరవడిన్ = అతివేగముగా; ప్రాగ్వీథిన్ = ఉదయపుదిక్కున; ఉదయించు = ఉదయించెడి; మార్తాండ = సూర్యుల; **కోటిబింబచ్ఛాయగూడినట్లు** - కోటి = అనేకమైన; బింబ = మండలముల; ఛాయన్ = ప్రకాశముతో; కూడినట్లు = కలిసినట్లు; **హరిహరబ్రహ్మలయాత్మలలోనుబ్బి** - హరి = విష్ణుమూర్తి; హర = శివుడు; బ్రహ్మ = బ్రహ్మదేవుడు లయొక్క; ఆత్మలు = మనసుల; లోన్ = లోపల; ఉబ్బి = మిక్కిలి సంతోషించిన; కరుణ = దయ; **యొక్కట** - ఒక్కటన్ = ఒకటైపోయి; **మూర్తిబెరసినట్లు** - మూర్తిన్ = స్వరూపమును; పెరసినట్లు = ఏర్పడినట్లు; **ఖరకరకరతీవ్రగతినిఁగరంగుచు** - ఖరకర = సూర్య {ఖరకరుడు - ఖర (తీవ్రమైన) కరుడు (కిరణములుగలవాడు), సూర్యుడు}; కర = కిరణముల; తీవ్ర = తీవ్రతయొక్క; గతిన్ = విధముచేత; కరంగుచు = కరిగిపోతున్న; హేమాద్రి = హిమాలయముల; **చెంతఁబెల్లెగసినట్లు** - చెంతన్ = దగ్గర; పెల్లెగసినట్లు = అతిశయించినట్లు; **ఫణిరాజఫణరాజిమణిగణవిస్ఫూర్తి** - ఫణిరాజ = ఆదిశేషుని; ఫణ = పడగల; రాజిన్ = సమూహమునందలి; మణి = మణుల; గణ = సమూహముల; విస్ఫూర్తిన్ = మిక్కిలి

ప్రకాశముతో; సుషిరంపు = పాతాళమునుండి చేసికొన్న రంధ్రము ద్వారా ; వెలిఁదలచూపినట్టులుట్టిపడ్డట్లు - వెలిన్ = వెలుపలికి; తలచూపినట్టులు = కనబడినట్లు; ఉట్టిపడ్డట్లు = ఊడిపడినట్లు;

6-17.1-| కట్టెఱ్ఱనూఁదినట్లు - కట్టెన్ = కొరివిని; ఎఱ్ఱగా = ఎర్రగా అగనట్లు; ఊదినట్లు = ఊదినట్లు; తేజమెసఁగంగ - తేజము = ప్రకాశము; ఎసగంగన్ = అతిశయించగా; నా = నాకు; మ్రోల = ఎదురుగా; దివ్యవాణి = సరస్వతీదేవి {దివ్యవాణి - దివ్యమైన వాణిగలామె, సరస్వతి}; పూని = పూనుకొని; సాక్షాత్కరించి = దర్శనమిచ్చి; సంపూర్ణదృష్టిఁజూచి - సంపూర్ణ = పరిపూర్ణమైన; దృష్టిన్ = చూపులతో; చూచి = చూసి; యిట్లని - ఇట్లు = ఈ విధముగా; అని = అని; పలికె = పలికెను; మంజులముగాను = వినుటకింపుగాను;

6-18-| ఆటలుఁబాటలుంజదువులద్భుతముల్ - ఆటలు = ఆటలాడుట; పాటలు = పాటలుపాడుట; చదువుల్ = చదువుటలు; అద్భుతముల్ = ఆశ్చర్యకరములు; విననొప్పు - వినన్ = వినుటకు; ఒప్పు = సరియగు; వాద్యముల్ = వాద్యములను వాయించుటలు; సాటిదలంపరానిబలుసాములు - సాటిదలంపరాని = సాటిలేని; పలు = గట్టి; సాములు = సాముగారడీలు; మున్నగు = మొదలైన; విద్యలెల్ల - విద్యలు = విద్యలు; ఎల్లన్ = సమస్తమునందు; నీకాటఁలుబాటలయ్యె - నీ = నీ; కున్ = కు; బాటలు = నేర్పులు; అయ్యెన్ = అయినవి; వినుమన్నిటికిన్ - వినుము = వినుము; అన్నిటి = వీటన్నిటి; కిన్ = కి; మెఱుఁగిడ్డభంగి - మెఱుగు = మెరుగు; ఇడ్డ = పరచబడిన; భంగిన్ = విధముగ; నా = నా; చాటునఁజాటుకారపదసాధుకవిత్వముఁజెప్పుమింపుగన్ - చాటున = ఆశ్రయముతో; చాటుకార = సరసమైన; పద = పదములతో; సాధు = మృదువైన; కవిత్వమున్ = కవిత్వమును; చెప్పుము = చెప్పుము; ఇంపుగన్ = చక్కగా;

6-19-| అని = అని; యానతిచ్చు - ఆనతిచ్చు = ఆజ్ఞనిచ్చెడి; జగన్మాతృకృపావలోకనసుశ్లోకుండనై - జగన్మాతృ = జగన్మాత యొక్క ; కృప = దయాకలిత; అవలోకన = చూపులచేత; సుశ్లోకుండను = కవిత్వముచెప్పగలవాడను; ఐ = అయ్యి; యేనొక్క - ఏను = నేను; ఒక్క = ఒక; శ్లోకంబునా - శ్లోకంబున్ = శ్లోకమును; ఆ = ఆ; క్షణంబ = క్షణములోనే; నుడివితినది - నుడివితిని = చెప్పితిని; అది = అది; యెట్టిదనిన - ఎట్టిది = ఎటువంటిది; అనినన్ = అనగా;

6-20-| హంసాయ = పరమహంసరూపమైనవాడ; సత్త్వనిలయాయ = సత్త్వగుణములకు నివాసుడ; సదాశ్రయాయ - సదా = ఎల్లప్పుడును; ఆశ్రయాయ = ఆశ్రయుడ; నారాయణాయ = నారాయణుడ; నిఖిలాయ = సర్వము తానైనవాడ; నిరాశ్రయాయ = ఆశ్రయములు అవసరము లేనివాడ ; సత్సంగ్రహాయ - సత్ = సత్యము, మంచిని; సంగ్రహాయ = గ్రహించువాడ; సగుణాయ = సకల గుణములు తనలోనే గలవాడ ; సదీశ్వరాయ - సత్ = సత్యమైన; ఈశ్వరాయ = ఈశ్వరుడ; సంపూర్ణపుణ్యపతయే - సంపూర్ణ = పరిపూర్ణమైన; పుణ్య = పుణ్యములకు; పతయే = భర్తయైనవాడ; హరయే = విష్ణుమూర్తి; నమస్తే - (తే) నమస్తే = నీకు నమస్కారము;

6-21-| ఈ = ఈ; శ్లోకంబద్దేవి - శ్లోకంబున్ = శ్లోకమును; ఆ = ఆ; దేవి = దేవత; యంగీకరించె - అంగీకరించెన్ = అంగీకరించెను; అంత = అంతట; మేలుకాంచి = మేలుకొని; యానందభరితుండనై - ఆనందభరితుండను = ఆనందముతో నిండినవాడిని; ఐ = అయ్యి; నాఁటనుండి - నాట = ఆనాటి; నుండి = నుండి; చంద్రానుగత - చంద్ర = చంద్రుని; అనుగత = అనుసరించునది; యగు - అగు = అయిన; చంద్రికయుంబోలె - చంద్రికయున్ = వెన్నెల; పోలెన్ = వలె; నారాయణాంకితంబయిన - నారాయణ = విష్ణుమూర్తికి; అంకితంబున్ = సమర్పింపబడినది; అయిన = ఐన; కవిత్వతత్త్వజ్ఞానంబుగోచరంబయ్యె - కవిత్వ = కవిత్వము యొక్క; తత్త్వజ్ఞానంబు = లక్షణములు జ్ఞానములు; గోచరంబు = తెలిసినవి; అయ్యెన్ = అయినవి; దానికి = దానికి; ఫలంబుగా = ఫలితముగా; గోపికావల్లభునినుల్లంబుననిడికొని - గోపికావల్లభుని = శ్రీకృష్ణుని; ఉల్లంబునన్ = మనసులో; ఇడుకొని = ఉంచుకొని;

6-22-| పలుకఁగలిగె - పలుక = చెప్పెడి; కలిగె = నేర్పు అలవడెను; మొదల = ముందు; భాగవతార్థంబు - భాగవత = భాగవతము యొక్క ; అర్థంబున్ = అర్థమును, ప్రయోజనమును; భర్తగృష్ణుఁడయ్యె - భర్త = నాయకుడు; కృష్ణుడు = శ్రీకృష్ణుడు; అయ్యెన్ = అయ్యెను; భాగ్యమొదవెనమృతరసముఁగోరనలరు - భాగ్యము = అదృష్టము; ఒదవెన్ = కలిగెను; అమృత = అమృతము యనెడి; రసమున్ = రసమును; కోరన్ = కోరుగొనగా; అలరు = అలరించెడి; చింతామణి = చింతామణి యైన; పాత్ర = గిన్నె; సంభవించుభంగినిపుడు - సంభవించు = లభించు; భంగిన్ = విధముగా; ఇపుడు = ఇప్పుడు;

6-23-| భాగవతముదేటపఱుపనెవ్వఁడుజాలు - భాగవతమున్ = భాగవతమును; తేటపఱుపన్ = తెలియజెప్పుటకు; ఎవ్వడు = ఎవరు; చాలున్ = సరిపోగలరు; శుకుఁడుదక్క - శుకుడు = శుకయోగి; తక్క = తప్పించి; నరునిసఖుఁడుదక్క - నరునిసఖుడు = కృష్ణుడు {నరునిసఖుడు - నరుడు (అర్జునుడు) యొక్క సఖుడు , కృష్ణుడు}; తక్క = తప్పించి; బుద్ధిఁదోచినంత - బుద్ధిన్ = నా బుద్ధికి ; తోచినంత = అందినంతవరకు; బుధులచే - బుధుల్ = జ్ఞానుల; చేన్ = చేత; విన్నంత = వినినంత; భక్తినిగిడినంత - భక్తి = నాభక్తి; నిగిడినంత = సాగినంతవరకు; పలుకువాఁడ - పలుకువాడ = చెప్పెదను;

6-24-| పుట్టిననాఁటనుండియునుబుట్టద - పుట్టిన = జన్మించిన; నాట = దినము; నుండియున్ = నుండికూడ; పుట్టద = లేనిది; యెట్టియదట్టునైనఁజేపట్టినుతింపఁజిత్తము - ఎట్టిది = ఎటువంటి; అదట్టునన్ = పొరపాటున; ఐనన్ = అయినను; పట్టి = కోరి; నుతింపన్ = పొగడుకొననిది; చిత్తము = నా మనసు; శుభంబగు - శుభంబున్ = శుభకరము; అగు = అగును; మద్వరవాక్యసీమకుంబట్టముగట్టినాఁడ - మత్ = నా యొక్క ; వాక్యసీమ = కృతి; కున్ = కి; పట్టముగట్టినాడ = లగ్నమైనాడను; హరిఁబాయక - హరిన్ = నారాయణుని; పాయక = విడువక; తత్కథనామృతంబు - తత్ = అతని; కథ = కథలనెడి; అమృతంబున్ = అమృతమును; నేనుట్టిపడంగఁజెప్పుదు - నేను = నేను; ఉట్టిపడంగ = ఊరికారునట్లు;

చెప్పుదున్ = చెప్పెదను; **బుధోత్తములానుఁడు** - బుధ = జ్ఞానులలో; ఉత్తములు = శ్రేష్ఠులు; ఆనుడు = వినండి; శ్రోత్రపద్ధతిన్ = వినవలసినపద్ధతిలో;

6-25-| అని = అని;

6-26-| **శ్రీవత్సగోత్రుండు** - శ్రీవత్స = శ్రీవత్స యనెడి; గోత్రుండు = గోత్రములో పుట్టినవాడు; **శివభక్తి** - శివ = పరమశివుని ఎడల; భక్తి = భక్తి; **యుక్తుఁడాపస్తంబసూత్రుఁడపారగుణుఁడునేర్పూరిశాసనుండెల్లనప్రెగ్గడ** - యుక్తుడు = కలిగినవాడు; ఆపస్తంబసూత్రుడు = ఆపస్తంబసూత్రమునననుసరించువాడు; అపార = అంతులేని; గుణుడున్ = సుగుణములుగలవాడు; ఏర్పూరి = ఏర్పూరును; శాసనుండు = ఏలెడివాడు; ఎల్లనప్రెగ్గడ = ఎల్లనప్రెగ్గడ; పుత్రుండు = కొడుకు; వీరన = వీరన; **పుణ్యమూర్తికాత్మజుండగు** - పుణ్యమూర్తి = (ఆ) పుణ్యాత్ముని; కిన్ = కి; ఆత్మజుండు = పుత్రుడు; అగు = అయిన; **నాదయామాత్యునకుఁబోలమాంబకు** - నాదయామాత్యున్ = నాదయ అమాత్యుని; కున్ = కి; పోలమాంబ = పోలమాంబ; కున్ = కు; **నందనులమితయశులు** - నందనులు = పుత్రులు; అమిత = అంతులేని; యశులు = యశస్సుగలవారు; కసువనామాత్యుండు = కసువన అమాత్యుడు; **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడును; వీరనమంత్రి = వీరనమంత్రియును; **సింగధీమణియునంచితగుణాఢ్యులుద్భవించిరి** - సింగధీమణియున్ = సింగధీమణియును; అంచిత = చక్కటి; గుణ = సుగుణములుతో; ఆఢ్యులు = గొప్పవారు; ఉద్భవించిరి = పుట్టిరి;

6-26.1-| **తేజంబులూర్జితముగ** - తేజంబుల్ = తేజస్సులు; ఊర్జితముగ = కూడబెట్టుకొని; **సొరదిమూర్తిత్రయంబన** - సొరదిన్ = వరుసగా; మూర్తిత్రయంబు = ముగ్గురు మూర్తులు; అనన్ = అనునట్లు; **శుభ్రకీర్తిఁబరఁగిరందులఁగసువనప్రభువునకును** - శుభ్ర = శుభ్రమైన; కీర్తిన్ = యశస్సుతో; పరగిరి = ప్రసిద్ధులైరి; అందులన్ = వారిలో; కసువనప్రభువున్ = కసువన అమాత్యుని; కును = కి; **ముమ్మడమ్మను** - ముమ్మడమ్మ = ముమ్మడమ్మ; అను = అనెడి; సాధ్వి = సాత్వికురాలకి; **యిమ్ములను** - ఇమ్ములను = అనుకూలముగా; **వెలసె** - వెలసె = వర్ధిల్లెను; 6-27-| ఆడదు = పలుకదు; **భర్తమాటకెదురాడదు** - భర్త = మొగుని; మాట = మాట; కున్ = కు; ఎదురాడదు = ఎదురు చెప్పదు; వచ్చినవారి = ఇంటికి వచ్చినవారిని; **వీడఁగానాడదు** - వీడగాన్ = వదలిపోవునట్లు; ఆడదు = పలుకదు; **పెక్కుభాషలెడనాడదు** - పెక్కు = అనేక; భాషల = మాటల; ఎడన్ = పెడసరముగా; ఆడదు = పలుకదు; వాకిలి = గుమ్మము దాటి బయటకు; వెళ్ళి = వెళ్ళి; కల్ల = అనవసరపు మాటలను; మాటాడదు = మాట్లాడదు; మిన్నకేని = మాట్లాకనుండునుగాని; **సుగుణావళికిందిరగాక** - సుగుణ = (ఆమె) మంచి గుణముల; ఆవళి = సమూహముల; కిన్ = కు; ఇందిర = లక్ష్మీదేవి; కాక = కాకుండ; సాటి = సరిపడగలిగిన; **యే** - ఏ = ఏ ఒక్క; చేడియ = స్త్రీ కూడ; లేదు = లేదు; **చూరికులశేఖరుకస్వయముమ్మడమ్మకున్** - చూరికుల = మంచివంశపు; శేఖరు = ఉత్తముడు; కస్వయ = కసువయుని యొక్క; ముమ్మడమ్మ = ముమ్మడమ్మ; కున్ = కి;

6-28-| ఆ = ఆ; కసువయమంత్రికిఁబుణ్యకల్పశుభాంగి - కసువయమంత్రి = కసువయమంత్రి; కిన్ = కి; పుణ్యకల్ప = పుణ్యవతి; శుభాంగి = శుభకరమైన దేహముగలామె; ముమ్మడమ్మ = ముమ్మడమ్మ; మమున్నవ్యాకులచిత్తుల నిరువుర - మమున్ = మమ్ములను; అవ్యాకుల = తొందరపాటులేని; చిత్తులన్ = మనసులుగలవారను; ఇరువురన్ = ఇద్దరిని; శ్రీకరగుణగణులఁబుణ్యశీలురఁగాంచెన్ - శ్రీకర = శుభకరమైన; గుణ = గుణముల; గణ = సమూహములు గలవారిన్; పుణ్యశీలురన్ = పుణ్యవర్తనులను; కాంచెన్ = జన్మనిచ్చెను;

6-29-| అంగజసమలావణ్యశుభాంగులు - అంగజ = మన్మథునితో; సమ = సమానమైన; లావణ్య = సుకుమారముగల; శుభ = శుభకరమైన; అంగులున్ = శరీరములుగలవారు; హరిదివ్యపదయుగాంబుజవిలసద్భృంగాయమానచిత్తులు - హరి = నారాయణుని; దివ్య = దివ్యమైన; పద = పాదములనెడి; యుగ = జంట; అంబుజ = పద్మములందు; విలసత్ = విలాసముగాతిరిగెడి; భృంగాయమాన = తుమ్మెదవంటి; చిత్తులు = మనసులుగలవారు; సింగయ = సింగయ; తెలగయలు = తెలగయలు; మంత్రిశేఖరులనగన్ - మంత్రి = అమాత్యులలో; శేఖరులు = ఉత్తములు; అనగన్ = అనగా;

6-30-| అందగ్రజుండ - అందు = వారిలో; అగ్రజుండ = పెద్దవాడను; శివపూజందనరినవాఁడ - శివ = శివుని; పూజన్ = పూజించుటలో; తనరినవాడ = మునిగినవాడను; విష్ణుచరితామృతనిష్యందిపటువాగ్విలాసానందోచితమానసుండ - విష్ణు = నారాయణుని; చరిత = చరిత్ర యనెడి; అమృత = అమృతపు; నిష్యంది = చిలికెడు; పటు = ప్రౌఢమైన; వాక్ = పలుకుల; విలాస = విలాసముల; ఆనంద = ఆనందముతో; ఉచిత = చక్కనైన; మానసుండ = మానసుగలవాడను; నయకోవిదుఁడన్ - నయ = మేలైన; కోవిదుండన్ = పండితుడను;

6-31-| కావునంగృష్ణపాదారవిందసందర్శనాదర్శతలాయమానచిత్తుండనై - కావునన్ = అందచేత; కృష్ణ = శ్రీకృష్ణుని; పాద = పాదములనెడి; అరవింద = పద్మదళములను; సందర్శనా = దర్శించవలెననెడి; ఆదర్శ = ఆదర్శమే; తలాయమాన = ముఖ్యమైనట్టి; చిత్తుండను = మనసుగలవాడను;

6-32-| శ్రీపతికి - శ్రీపతి = నారాయణుడు {శ్రీపతి - శ్రీ (లక్ష్మీదేవి) పతి (భర్త) , విష్ణువు}; కిన్ = కి; మత్పతికి - మత్ = నా యొక్క; పతి = దేవుడు; కిన్ = కి; నుతగోపతికిఁద్రిలోకపతికి - నుత = స్తుతింపబడిన; గోపతి = కృష్ణుని {గోపతి - గోవులకు అధిపతి, కృష్ణుడు}; కిన్ = కి; త్రిలోకపతి = నారాయణుడు {త్రిలోకపతి - ముల్లోకములకు భగవంతుడు, విష్ణువు}; కిన్ = కి; గురుజనబుధసంతాపనివారణమతికినిబ్రాపితసనకాదితతికి - గురుజనబుధసంతాపనివారణమతికి = నారాయణుడు {గురుజనబుధసంతాపనివారణమతి - గురుజన (గొప్పవారి) బుధ (జ్ఞానుల) సంతాపములను నివారణ (పోగొట్టెడి) మతి (మనసుగలవాడు), విష్ణువు}; కిన్ = కి; ప్రాపితసనకాదితతి = నారాయణుడు {ప్రాపితసనకాదితతి - ప్రాపిత (తనను పొందిన) సనక (సనకుడు) ఆది (మొదలగువారి) తతి (సమూహము) , విష్ణువు}; కిన్ = కి; బహుతరధృతికిన్ - బహుతరధృతి = నారాయణుడు {బహుతరధృతి - బహుతర (అనేకమైన) ధృతి (సౌఖ్యప్రదాత), విష్ణువు}; కిన్ = కి;

6-33-| హరికి - హరి = నారాయణుడు {హరి - కల్మషములు హరించు వాడు, విష్ణువు}; కిన్ = కి; గురుకలుషకుంజరహారికి - గురుకలుషకుంజరహరి = నారాయణుడు {గురుకలుషకుంజరహరి - గురు (పెద్ద పెద్ద) కలుష (పాపములనెడి) కుంజర (ఏనుగులను) హరి (సంహరించెడివాడు) , విష్ణువు}; కిన్ = కి; బలాభీలహరికినంతస్స్థితగహ్వారికి - బలాభీలహరి = నారాయణుడు {బలాభీలహరి - బలుడు అభీలుడను రాక్షసులను హరి (సంహరించినవాడు) , విష్ణువు}; కిన్ = కి; అంతస్స్థితగహ్వరి = నారాయణుడు {అంతస్స్థితగహ్వరి - అంత అంతరంగములో స్థిత (ఉన్నట్టి) గహ్వరి (గుహలందుండువాడు), విష్ణువు}; కిన్ = కి; నరహరికి - నరహరి = నారాయణుడు {నరహరి - నరసింహామూర్తి యైనవాడు , విష్ణువు}; కిన్ = కి; రక్షితకరికిఁగరాగ్రస్థగిరికి - రక్షితకరి = నారాయణుడు {రక్షితకరి - రక్షిత (కాపాడబడిన) కరి (గజేంద్రుడుగలవాడు), విష్ణువు}; కిన్ = కి; కరాగ్రస్థగిరి = నారాయణుడు {కరాగ్రస్థగిరి - కర (చేతి) అగ్ర (పైన) గిరి (కొండ (గోవర్ధనగిరి) గలవాడు) , కృష్ణుడు}; కిన్ = కి; ఘనతరకిరికిన్ - ఘనతరకిరి = నారాయణుడు {ఘనతరకిరి - ఘనతర (మిక్కిలిగొప్పదైన) కిరి (వరాహావతారుడైనవాడు), విష్ణువు}; కిన్ = కి;

6-34-| గుణికి - గుణి = నారాయణుడు {గుణి - సుగుణముల స్వరూపమైనవాడు, విష్ణువు}; కిన్ = కి; సమాశ్రితచింతామణికి - సమాశ్రితచింతామణి = నారాయణుడు {సమాశ్రితచింతామణి - సమ (చక్కగా) ఆశ్రిత (ఆశ్రయించినవారికి) చింతామణి (కోరిన కోరికలనుగ్రహించు మణివంటివాడు), విష్ణువు}; కిన్ = కి; మహేంద్రాదిదివిజమండలచూడామణికిఁ బ్రకల్పితశయ్యాఫణికి నురోభాగకౌస్తుభప్రియమణికిన్ - మహేంద్రాదిదివిజమండలచూడామణి = నారాయణుడు {మహేంద్రాది దివిజమండల చూడామణి - మహేంద్ర (ఇంద్రుడు) ఆది (మొదలగు) దివిజ (దేవతల) మండలి (సమూహమంతటికి) చూడామణి (తలమానికమణి వంటివాడు), విష్ణువు}; కిన్ = కి; ప్రకల్పితశయ్యాఫణి = నారాయణుడు {ప్రకల్పితశయ్యాఫణి - ప్రకల్పిత (చక్కగా ఏర్పరుపబడిన) శయ్య (పడకయైన) ఫణి (ఆదిశేషుడుగలవాడు) , విష్ణువు}; కిన్ = కి; ఉరోభాగకౌస్తుభప్రియమణి = నారాయణుడు {ఉరోభాగకౌస్తుభప్రియమణి - ఉరోభాగ (వక్షస్థలమున) కౌస్తుభ (కౌస్తుభమనెడి) ప్రియ (ఇష్టమైన) మణి (మణిగలవాడు), విష్ణువు}; కిన్ = కి;

6-35-| కంసాసురసంహారునకంసాంచితకర్ణకుండలాభరణునకున్ - కంసాసురసంహారున్ = నారాయణుడు {కంసాసుర సంహారు - కంస (కంసుడనెడి) అసుర (రాక్షసుని) సంహారు (సంహరించినవాడు) , కృష్ణుడు}; కిన్ = కి; అసాంచిత కర్ణకుండలాభరణున్ = నారాయణుడు {అంసాంచితకర్ణకుండలాభరణుడు - అంస (మూపులపై) అంచిత (అలంకరింపబడిన) కర్ణకుండలములు ఆభరణములుగాగలవాడు, విష్ణువు}; కిన్ = కి; హింసాపరపరమస్తకమాంసకరాళితగదాభిమతహస్తునకున్ - హింసాపరపరమస్తకమాంసకరాళితగదాభిమతహస్తున్ = నారాయణుడు {హింసాపరపరమస్తక మాంసకరాళిత గదాభిమతహస్తుడు - హింసపర (హింస యందు లగ్నమైన) పర (శత్రువుల) మస్తక (శిరస్సులందలి) మాంస (మాంసము) కరాళిత (క్రూరముగాగల) గద (గదాయుధమును) అభిమత (కోరిధరించిన) హస్తున్(హస్తముగలవాడు), విష్ణువు}; కిన్ = కి;

6-36-| వరయోగిమానసాంతఃకరణసుధాంభోధిభావకల్లోలసత్పరతత్త్వశేషశాయికిఁజిరదాయికి – వరయోగి మానసాంతఃకరణ సుధాంభోధిభావకల్లోలసత్పరతత్త్వశేషశాయి = నారాయణుడు {వరయోగిమానసాంతఃకరణ సుధాంభోధి

భావకల్లోలసత్పరతత్త్వశేషశాయి - వర (ఉత్తమ) యోగి (యోగుల) మానస (మనసుల) అంతఃకరణములు యనెడి సుదాంభోధి (పాలసముద్రమునందలి) భావములనెడి కల్లోల (కెరటములపై) లసత్ (ప్రకాశించుతున్న) పరతత్త్వ (పరబ్రహ్మస్వరూపుడైన) శేష (ఆదిశేషుడు) శాయి (శయ్యగగలవాడు), విష్ణువు}; కిన్ = కి; సకలభక్తచింతామణికిన్ - సకలభక్తచింతామణి = నారాయణుడు {సకలభక్తచింతామణి - సకల (సమస్తమైన) భక్త (భక్తులకు) చితామణి (కోరినకోరికలనిచ్చు మణి వంటివాడు) విష్ణువు}; కిన్ = కి;

6-37-| సమర్పింతంబుగా - సమర్పితంబుగా = సమర్పింబడినదిగా; నాయొనర్పంబూనిన - నా = నాచేత; ఒనర్పన్ = చేయుటకు; పూనిన = నిశ్చయించుకొన్న; షష్ఠస్కంధంబునకుఁగథాప్రారంభక్రమంబెట్టిదనిన - షష్ఠ = ఆరవ ( 6); స్కంధంబున్ = స్కంధమున; కున్ = కు; కథా = కథ యొక్క; ప్రారంభ = మొదలు; క్రమంబు = విధానము; ఎట్టిది = ఎటువంటిది; అనినన్ = అనగా; హరిచరణస్మరణపరిణామవినోదులయిన - హరి = నారాయణుని; చరణ = పాదముల; స్మరణ = సంస్మరించెడి; పరిణామ = అనుభవముతో; వినోదులు = వినోదించెడివారు; అయిన = అయినట్టి; శౌనకాదులకు - శౌనక = శౌనకుడు; ఆదుల్ = మొదలగు వారి; కున్ = కి; నిఖిలపురాణేతిహాసనిర్ణయవిఖ్యాతుండైన - నిఖిల = సమస్తమైన; పురాణ = పురాణ; ఇతిహాస = ఇతిహాసముల; నిర్ణయ = నిర్ణయించుటలో; విఖ్యాతుండు = ప్రసిద్ధుడు; ఐన = అయినట్టి; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-38-| శ్రీరమణీరమణకథాపారాయణచిత్తుఁడగుచుఁబలికెఁబరీక్షిద్భూరమణుఁడాదరంబున - శ్రీరమణీరమణ = నారాయణుని {శ్రీరమణీరమణుడు - శ్రీరమణి (లక్ష్మీదేవి) రమణుడు (భర్త) , విష్ణువు}; కథా = కథలను; పారాయణ = పారాయణచేసెడి {పారాయణము - నిష్టగా పూని ఒక పూజాకార్యక్రమమువలె చదువుట }; చిత్తుడు = మనసుగలవాడు; అగుచున్ = అవుతూ; పలికెన్ = అనెను; పరీక్షిత్ = పరీక్షుత్తు యనెడి; భూరమణుడు = మహారాజు {భూరమణుడు - భూమికి రమణుడు (భర్త) , రాజు}; ఆదరమునన్ = ఆదరముతో; సూరిజనానందసాంద్రు - సూరి = జ్ఞానులైన; జన = వారి; ఆనంద = ఆనందమును; సాంద్రు = మిక్కిలికలిగించువాడు; శుకయోగీంద్రున్ - శుక = శుకుడు యనెడి ; యోగి = యోగులలో; ఇంద్రున్ = ఇంద్రుని వంటివానిని;

6-39-| షడ్గుణైశ్వర్యశాశ్వతమూర్తివయినట్టి - షట్ = ఆరు {షడ్గుణములు - భగవంతుని షడ్గుణములు - ఐశ్వర్యాది - 1ఐశ్వర్యము 1వీర్యము 3యశము 4శ్రీ 5జ్ఞానము 6వైరాగ్యము}; గుణ = గుణములు; ఐశ్వర్య = ఈశ్వరలక్షణములుగలిగిన {అణిమాది - అష్టైశ్వర్యములు - 1అణిమ 2మహిమ 3లఘిమ 4గరిమ 5ప్రాప్తి 6ప్రాకామ్యము 7వశిత్వము 8ఈశత్వము}; శాశ్వత = జననమరణాతీతమైన; మూర్తివి = స్వరూపమువు; ఐనట్టి = అయినటువంటి; మునినాథ - ముని = మునులలో; నాథ = నాయకుడా; దయతోఁడ - దయ = కృప; తోడన్ = తోటి; ముక్తిపదము = మోక్షమునుచెందుటను; మున్నుగానేమార్గమున - మున్నుగాన్ = ముందుగా; ఏ = ఏ; మార్గమునన్ = విధముగా; వినిపించితివారయనపవర్గ భూరిమహిమఁగ్రమయోగసంభవ - వినిపించితివి = చెప్పితివి; అరయన్ = విచారించగా; అపవర్గ = ముక్తిమార్గము యొక్క; భూరి = అత్యధికమైన; మహిమన్ = గొప్పదనమును; క్రమ = క్రమమార్గమైన; యోగ = అష్టాంగయోగమువలన; సంభవ = కలిగెడి;

**బ్రహ్మంబుతోఁగూడననువొందనగునని** - బ్రహ్మంబు = పరబ్రహ్మ; తో = తోటి; కూడన్ = కూడెడి; అనువొందన్ = అవకాశము; అగును = సాధ్యము; అని = అని; వినుతికెక్క = ప్రసిద్ధముగను; మఱియు = ఇంకను; **సత్త్వరజస్తమఃప్రభావంబులఁగడిఁదియై** - సత్త్వరజస్తమ = త్రిగుణముల; ప్రభావంబులన్ = ప్రభావములను; కడిది = బలవత్తరమైనది; ఐ = అయినది; **యున్నట్టి** - ఉన్నట్టి = అటువంటి; **కర్మచయమునప్పటప్పటికడఁగని** - కర్మ = కర్మముల; చయమున్ = సమూహమును; అప్పటప్పటికి = ఎప్పటికప్పుడు; అడగని = అణగనిది;

6-39.1-| **యట్టి** - అట్టి = అయిన; **ప్రకృతిగలుగు** - ప్రకృతి = స్వభావము; కలుగు = ఉండెడి; పురుషుని = మానవుని; **భోగార్థఘటనదేహకారణారంభరూపమార్గంబు** - భోగ = అనుభవించుటకు; ఘటన = అయినట్టి; దేహ = శరీరమునకు; కారణ = కారణమైనట్టి; ఆరంభ = మొదటి; రూప = రూపముల; మార్గంబు = విధానములు; మొదలు = మొదలైనవాటిని; **మాటిమాటికినన్నియుఁదేటపడఁగ** - మాటిమాటికిన్ = మరలమరల; అన్నియున్ = సమస్తమును; తేటపడగ = తేటతెల్లముగ తెలియునట్లు;

6-40-| **మఱియుననేక** - మఱియున్ = ఇంకను; అనేక = అనేకమైన; **పాపలక్షణంబులగు** - పాప = పాపముల యొక్క; లక్షణంబులు = ఫలితములు; అగు = అయిన; నానావిధ = రకరకముల; నరకంబులును = నరకములును; **వానికాద్యంతంబులును** - వానికి = వాటికి; ఆద్యంతంబులును = తుదిమొదళ్ళు, వివరములు; **స్వాయంభువసంబంధి** - స్వాయంభువ = స్వాయంభువునికి; సంబంధి = సంబంధించినవి; **యగు** - అగు = అయిన; **మన్వంతరంబును బ్రియవ్రతోత్తానపాదుల** - మన్వంతరంబును = మన్వంతరమును; ప్రియవ్రత = ప్రియవ్రతుని; ఉత్తానపాదుల = ఉత్తానపాదుల యొక్క; **వంశంబునుదచ్చరిత్రంబును** - వంశంబును = వంశములను; తత్ = వాని; చరిత్రంబును = చరిత్రలును; ద్వీప = సప్తద్వీపములు; వర్ష = వర్షములు; **సముద్రాద్రి** - సముద్ర = సప్తసముద్రములు; **నద్యుద్యానవనస్పతులును** - నది = నదులు; ఉద్యాన = ఉద్యానవనములు; వనస్పతులును = వృక్షములును; **భూమండలసంస్థాపనంబును** - భూమండల = భూమండలము; సంస్థాపనంబును = ఏర్పాటును; వాని = వాని యొక్క; **పరిమాణంబును** - పరిమాణంబులు = కొలతలు; **జ్యోతిశ్చక్రచలనప్రకారంబును** - జ్యోతిశ్చక్ర = జ్యోతిర్మండలము; చలన = తిరిగెడి; ప్రకారంబును = విధమును; **విభుండయిన** - విభుండు = భగవంతుడు; అయిన = అయినట్టి; **పరమేశ్వరుండెవ్విధంబున** - పరమేశ్వరుండు = నారాయణుడు; ఏ = ఏ; విధంబునన్ = విధముగా; **నిర్మించెనా** - నిర్మించెన్ = ఏర్పరచెనో; ఆ = ఆ యొక్క; **విధంబంతయునెఱింగించినాడవు** - విధంబున్ = విధము; అంతయున్ = అంతా; ఎఱింగించినాడవు = తెలిపితివి; ఇప్పుడు = ఇప్పుడు;

6-41-| **కడిఁది** - కడిది = అశక్యమైన; **వేదనలకుఁగారణంబై** - వేదనల్ = బాధల; కున్ = కు; కారణంబు = కారణము; ఐ = అయ్యి; **యుండు** - ఉండు = ఉండెడి; **గుఱుతులేని** - గుఱుతు = అంతు; లేని = లేని; **నరకకూపరాశి** - నరక = నరకము యనెడి; కూప = గోతుల; రాశి = సమూహము; పాలుగాక = చెందకుండ; **నరుఁడుబ్రతికెడుమార్గంబు** - నరుడు =

మానవుడు; బ్రతికెడు = బయటపడెడి; మార్గంబున్ = దారిని; పరమపుణ్య = అతిపుణ్యవంతుడా; **తెలియఁబలుకవయ్య** - తెలియన్ = తెలియునట్లు; పలుకు = చెప్పుము; అయ్య = తండ్రి;

6-42-| **అనినంబరీక్షిన్నరేంద్రునకు** - అనినన్ = అనగా; పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నర = నరులలో; ఇంద్రున్ = ఇంద్రుని వంటివాని; కున్ = కి; **శుకయోగీంద్రుండిట్లనియె** - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రుడు = ఇంద్రుని వంటి వాడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను;

6-43-| కట్టా = అయ్యో; **త్రికరణమెఱుఁగక** - త్రికరణమున్ = త్రికరణశుద్ధి {త్రికరణములు - మనోవాక్కాయములు మూడు}; ఎఱుగక = తెలియక; పుట్టిన = కలిగిన; **దురితములనపుడ** - దురితములన్ = పాపములను; అపుడ = అప్పుడు; పొలియింపని = పోగొట్టుకొనని; **యా** - ఆ = ఆ యొక్క ; **కట్టడిదేహంబుడిగినఁగొట్టాడును** - కట్టడి = కట్టుబాట్లులేని; దేహంబున్ = శరీరమును; ఉడిగిన = తొలగిపోగా; కొట్టాడును = కొట్టుమిట్టాడును; **బిట్టునరక** - బిట్టు = మిక్కిలిగ; నరక = నరకములనెడి; **కూపంబులలోన్** - కూపంబుల్ = గోతుల; లోన్ = లోపల;

6-44-| **కావునఁగాలకింకరవికారముగానకమున్న** - కావునన్ = అందుచేత; కాలకింకర = యమకింకరుల; వికారమున్ = తెగులు; కానక = ఎదురుకాక; మున్న = ముందే; **మృత్యుదుర్భావనఁజిత్తమున్** - మృత్యు = మరణము యనెడి ; దుర్భావన = భరింపరాని భావము; చిత్తమునన్ = మనసులో; **వెడఁగుపాటునుజెందకమున్న** - వెడగుపాటును = తడబాటుపడు, తల్లడపడు; చెందక = చెందుటకు; మున్న = ముందే; **మేనిలో** - మేని = శరీరము; లోన్ = అందు; జీవము = ప్రాణము; **వెల్గుచుండఁదన** - వెల్గుచుండన్ = ప్రకాశించుతుండగా; తన = తన యొక్క; **చెల్వముదప్పకమున్న** - చెల్వము = తెలివి; తప్పక = తప్పిపోక; మున్న = ముందే; **పన్నుగాఁబావనచిత్తుఁడై** - పన్నుగా = సిద్ధముగా; పావన = పవిత్రమైన; చిత్తుడు = మనసుగలవాడు; ఐ = అయ్యి; **యఘముఁబాయు** - అఘమున్ = పాపములను; పాయు = తొలగించుకొనెడి; **తెఱంగొనరింపఁగాఁదగున్** - తెఱంగున్ = విధమును; ఒనరింపన్ = సిద్ధపరచుకొనుట; తగున్ = సరియైనది;

6-45-| **కాలంబెడగని** - కాలంబున్ = కాలమును; ఎడగని = విషయము తెలిసికొని; పాపము = పాపము; **మూలముఁజెఱుపంగవలయు** - మూలమున్ = మూలకారణమును; చెఱుపంగవలయు = చెరిపివేసుకొనవలయును; మును = ముందుగానే; **రోగములందేలినదోషమునెఱుఁగుచు** - రోగములన్ = జబ్బులను; తేలిన = కనబడిన; దోషమున్ = దోషములవలన; ఎఱుగుచు = తెలిసికొనుచు; వాలాయము = అవశ్యము; **దాని** - దానిన్ = దానిని; **నడఁచు** - అడచు = అణచివేయు; **వైద్యునిభంగిన్** - వైద్యుని = వైద్యుని; భంగిన్ = విధముగ;

6-46-| **అనవుడునాతనికనియె** - అనవుడు = అనగా; ఆతని = అతని; కిన్ = కి; అనియెన్ = చెప్పెను; **భూకాంతుండు** - భూకాంతుడు = రాజు, పరీక్షితు; కనుకలి = చూచుటవలన; **వినుకలిగలిగినట్టి** - వినుకలి = వినుటవలన; కలిగిన = కలిగెడి;

అట్టి = అటువంటి; **పాపముదనకునొప్పనిదని** - పాపము = పాపము; తన = తన; కున్ = కు; ఒప్పనిది = సరిపడనిది; అని = అని; కని = తెలిసికొని; **చాలఁబరితప్తుఁడయ్యుఁగ్రమ్మఱనొనర్చు** - చాలన్ = మిక్కిలి; పరి = అధికమైన; తప్తుడు = బాధపడువాడు; క్రమ్మఱన్ = మరల; ఒనర్చు = చేసెడి; **మూఢాత్మునకు** - మూఢాత్మున్ = తెలివితక్కువవాని; కున్ = కి; **దోషమోచనంబెయ్యది** - దోష = (ఆ) దోషములనుండి; మోచనంబు = విమోచనము, విడుదల; ఎయ్యది = ఏదైతే; **యారయనెఱిఁగింపుమదియుఁగాక** - ఆరయన్ = తెలియునట్లు; ఎఱిగింపుము = తెలుపుము; అదియున్ = అంతే; కాక = కాకుండగ; **కలుషమొక్కొకచోటఁగావించునొకచోటఁగావింపకుండుఁదత్కర్మమెఱిగి** - కలుషము = పాపము; ఒక్కక = ఒకో; చోటన్ = స్థలములో; కావించున్ = చేయును; ఒకచోటన్ = ఒకో; చోటన్ = స్థలములో; కావింపకుండున్ = చేయకుండును; తత్ = ఆయా; కర్మము = కర్మలను; ఎఱిగి = తెలిసి;

6-46.1-| **యిట్టి** - ఇట్టి = ఇటువంటి; **జనుఁడు** - జనుడు = మానవుడు; **పుణ్యమేరీతిఁజేసిననది** - పుణ్యము = పుణ్యమును; ఏరీతిన్ = విధముగా; చేసినన్ = చేసినప్పటికి; అది = అది; **ఫలింపనేరదని** - ఫలింపన్ = ఫలితమునిచ్చుట; నేరదు = చేయలేదని; అని = అని; తలంతు = భావించెదను; **సలిలమందు** - సలిలము = నీటి; అందున్ = లో; **మేనిమలినంబుఁబోకుండ** - మేని = దేహము; మలినంబున్ = మలినములు; పోకుండ = తుడిచివేయబడకుండ; **గజము గ్రుంకుబెట్టుగతియుఁబోలె** - గజము = ఏనుగు; క్రుంకుపెట్టు = స్నానముచేయు; గతియున్ = విధమును; పోలెన్ = వలె;

6-47-| **అనిన** - అనినన్ = అనగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను;

6-48-| కర్మము = కర్మలు; **కర్మముచేతను** - కర్మము = కర్మలు; చేతను = చేత; **నిర్మూలనముగాదు** - నిర్మూలనము = నాశనము; కాదు = కాదు; **తెలియనేరక** - తెలియన్ = తెలిసికొన; నేరక = లేక; **తానే** - తాను = తను; ఏ = ఏ విధమైన; **కర్మముజేసినఁదత్ప్రతి** - కర్మమున్ = కర్మని; చేసినన్ = చేసినప్పటికి; తత్ = దానికి; ప్రతి = విరుగుడు; **కర్మంబొనరింపవలయుఁగలుషవిదూరా** - కర్మంబున్ = కర్మలను; ఒనరింపవలయున్ = చేయవలెను; కలుషవిదూరా = పాపములనుమిక్కిలిదూరము చేయువాడ;

6-49-| **హితవుగలకుడుపు** - హితవు = ఇష్టము; కల = కలిగినట్టి; కుడుపు = ఆహారము; మఱి = ఇంక; **రుగ్వితతులఁబొడమంగనీని** - రుగ్వితతులన్ = రోగముల సమూహములను; పొడమంగనీని = పుట్టనీయని; **విధముననతి** - విధముననన్ = అట్లు; అతి = మిక్కిలి; **సద్వ్రతుఁడైనవాఁడు** - సత్ = మంచి; వ్రతుడు = నియమనిష్ఠలుగలవాడు; ఐన = అయినట్టి; వాడు = వాడు; నిర్మల = స్వచ్ఛమైన; **మతిచేనఘరాశినెల్ల** - మతిన్ = మనసుచేత; అఘ = పాపపు; రాశిని = సమూహము; ఎల్లన్ = సమస్తమును; **మట్టముజేయున్** - మట్టము = నాశనము; చేయున్ = చేసివేయును;

6-50-| **తపమున** - తపమునన్ = తపస్సువలనకాని; **బ్రహ్మచర్యమున** - బ్రహ్మచర్యమునన్ = బ్రహ్మచర్యమువలనకాని; దానమునన్ = దానములు వలనకాని; శమ = శమమువలన కాని; **సద్దమంబులన్** - సత్ = సత్యమైన; దమంబులన్ =

దమములవలన కాని; **జపమున** - జపమునన్ = జపమువలన కాని; **సత్యశౌచముల** - సత్య = సత్యము; శౌచములన్ = శుచిత్వముల వలన కాని; **సన్నియమాది** - సత్ = మంచి; నియమ = నియమములు; ఆది = మొదలగు; **యమంబులంగృపానిపుణులు** - యమంబులన్ = యమముల వలన కాని ; కృపానిపుణులు = దయామతులు; ధర్మవర్తనులు = ధర్మమార్గానుయాయులు; నిక్కము = నిజముగ; **హృత్తనువాక్యజంపు** - హృత్ = మనసువలన; తను = శరీరమువలన; వాక్య = మాటలవలన; జంపు = పుట్టినట్టిదైన; **పాపపుగుదిఁద్రుంతురగ్ని** - పాపపు = పాపములనియెడు; గుదిన్ = గుదిబండను; త్రుంతురు = తుంచివేయుదురు; అగ్ని = నిప్పు; **శతపర్వవనంబులనేర్చుకైవడిన్** - శతపర్వ = వెదురు; వనంబులన్ = అడవులను; ఏర్చు = కాల్చివేయు; కైవడిన్ = విధముగా;

6-51-| **అదియుంగాక** - అదియున్ = అంతే; కాక = కాకుండు;

6-52-| కొందఱు = కొంతమంది; పుణ్యవర్తనులు = పుణ్యమార్గనుసారులు; గోపకుమార = కృష్ణమూర్తి {గోపకుమారుడు - (నంద) గోపుని యొక్క కుమారుడు , కృష్ణుడు}; **పదారవిందజానందమరందపానకలనారతషట్పదచిత్తులౌచు** - పద = పాదములు యనెడి; అరవింద = పద్మదళముల; జా = పుట్టిన; ఆనంద = ఆనందమనెడి; మరంద = తేనెను; పానకలన = తాగుటయందు; ఆరతన్ = ఆతృతగల; షట్పద = తుమ్మెదలవంటి; చిత్తులు = మనసులుగలవారు; ఔచున్ = అగుచూ; **గోవిందపరాయణుల్** - గోవింద = గోవిందునియెడల; పరాయణుల్ = లగ్నమైనవారు; **విమలవేషులు** - విమల = స్వచ్ఛమైన; వేషులు = వర్తనగలవారు; **దోషమడంతురాత్మలంజెందిన** - దోషమున్ = పాపములను; అడంతురు = అణచివేయుదురు; ఆత్మలన్ = తమ ఆత్మలను; చెందిన = పొందిన; **భక్తిచేత** - భక్తి = భక్తి; చేతన్ = చేత; రవి = సూర్యుడు; చేకొని = పూనుకొని; **మంచునడంచుకైవడిన్** - మంచున్ = మంచుతెరలను; అడంచు = అణచివేయు; కైవడిన్ = వలె;

6-53-| **హరిభక్తిచేతఁగొందఱు** - హరి = విష్ణుమూర్తిపైన; భక్తి = భక్తి; చేతన్ = వలన; కొందఱు = కొంతమంది; పరిమార్తురు = నాశనముచేసెదరు; మొదలుముట్ట = సంపూర్ణముగా; **పాపంబుల** - పాపంబులన్ = పాపములను; **నిష్ఠురతరకరముల** - నిష్ఠురతర = అతితీవ్రమైన {నిష్ఠుర - నిష్ఠురతర - నిష్ఠురతమ }; కరములన్ = కిరణములచేత; **సూర్యుండరదుగఁబెనుమంచుఁబింఛమడఁచిన** - సూర్యుండు = సూర్యుడు; అరుదుగా = అపూర్వముగా; పెను = పెద్ద; మంచున్ = మంచును; పింఛమడచిన = గర్వభంగముచేసిన; భంగిన్ = విధముగా;

6-54-| దంతిపురనాథ = పరీక్షిత్తు {దంతిపురనాథుడు - దంతిపురము (హస్తినాపురము)నకు నాథుడు (రాజు) , పరీక్షిత్తు}; **వినుమొక** - వినుము = వినుము; ఒక = ఒక; **మంతనమెఱిఁగింతు** - మంతనము = రహస్యమును; ఎఱిగింతు = తెలిపెదను; **శమదమంబులునంహోవంతు** - శమ = శమము; దమంబులు = దమములు; అంహోవంతు = పాపము కలవానిని; **శుభవంతుఁజేయవు** - శుభవంతున్ = శుభునిగా; చేయవు = చేయవు; **కంతునిగురుభక్తి** - కంతునిగురు =

విష్ణుమూర్తిపైని {కంతునిగురువు - కంతుడు (మన్మథుడు) యొక్క గరువు (తండ్రి), విష్ణువు}; భక్తి = భక్తి; ముక్తిఁగలిగించుగతిన్ - ముక్తిన్ = మోక్షమును; కలిగించు = కలుగజేయు; గతిన్ = విధముగా;

6-55-| హరికినర్థముఁబ్రాణమర్పితంబుగనుండు - హరి = నారాయణుని; కిన్ = కి; అర్థమున్ = ప్రయోజనములు; ప్రాణము = ప్రాణములు; అర్పితంబుగన్ = అర్పణజేసి; ఉండు = ఉండెడి; వానికైవల్యమెవ్వనికి - వాని = వాని యొక్క; కైవల్యమున్ = ముక్తి; ఎవ్వని = ఎవరి; కిన్ = కిని; లేదు = లేదు; వనజలోచనుభక్తపరుల - వనజలోచను = నారాయణుని {వనజలోచనుడు - పద్మనేత్రుడు, హరి}; భక్త = భక్తిలో; పరులు = లగ్నమైనవారిని; సేవించిన = కొలచిన; వానికైవల్యమెవ్వనికి - వాని = వాని యొక్క; కైవల్యమున్ = ముక్తి; ఎవ్వని = ఎవరి; కిన్ = కిని; లేదు = లేదు; వైకుంఠనిర్మలవ్రతపరుండైనట్టి - వైకుంఠ = నారాయణుని ఎడల {వైకుంఠుడు - వైకుంఠమున నుండువాడు, హరి}; నిర్మల = స్వచ్ఛమైన; వ్రత = దీక్ష యందు; పరుండు = లగ్నమైనవాడు; ఐనట్టి = అయినట్టి; వానికైవల్యమెవ్వనికి - వాని = వాని యొక్క; కైవల్యమున్ = ముక్తి; ఎవ్వని = ఎవరి; కిన్ = కిని; లేదు = లేదు; సరసిజోదరుకథాశ్రవణలోలుండైన - సరసిజోదరు = నారాయణుని {సరసిజోదరుడు - సరసి (పద్మము) ఉదరుడు (ఉదరమునగలవాడు), హరి}; కథ = కథలను; శ్రవణ = వినుట యందు; లోలుండు = మునిగిన; ఐన = అయినట్టి; వానికైవల్యమెవ్వనికి - వాని = వాని యొక్క; కైవల్యమున్ = ముక్తి; ఎవ్వని = ఎవరి; కిన్ = కిని; లేదు = లేదు;

6-55.1-| లేదు = లేదు; తపముల - తపములన్ = తపస్సులందు; బ్రహ్మచర్యాది - బ్రహ్మచర్య = బ్రహ్మచర్యము; ఆది = మొదలైన; నియతి - నియతిన్ = నియమములందు; శమదమాదుల - శమ = శమము; దమ = దమము; ఆదులన్ = మొదలైనవాని యందు; సత్యశౌచముల - సత్య = సత్యము; శౌచములన్ = శౌచములందు; దాన = దానములు; ధర్మ = ధర్మములు; మఖముల - మఖములన్ = యజ్ఞములందు; సుస్థిరస్థానమైన - సుస్థిర = మిక్కిలి స్థిరమైన; స్థానము = స్థానము; ఐన = అయినట్టి; వైష్ణవజ్ఞానజనిత - వైష్ణవ = విష్ణుభక్తి యొక్క; జ్ఞాన = జ్ఞానము చేత; జనిత = కలిగెడి; నిర్వాణపదము = మోక్షమార్గము;

6-56-| అరయనెన్నఁడుఁజేటులేనట్టి - అరయన్ = తరచిచూసిన; ఎన్నడున్ = ఎప్పటికిని; చేటు = నాశనమగుట; లేనట్టి = లేనటువంటి; ముక్తివర్త్మమీ - ముక్తివర్త్మము = మోక్షపథము; ఈ = ఈ; లోకమందునెవ్వరికిఁగలదు - లోకము = లోకము; అందున్ = లో; ఎవ్వరి = ఎవరి; కిన్ = కి; కలదు = ఉన్నది; సాధులునుబుణ్యశీలురు - సాధులును = సాధులును; పుణ్యశీలురు = పుణ్యవంతులును; సజ్జనులును = మంచివారును; హరిపరాయణతత్పరులయినఁగాక - హరి = నారాయణుని; పరాయణ = ఎడల; తత్పరులు = లగ్నమైనవారు; అయిన = అయితే; కాక = తప్ప;

6-57-| అరుదుగ = అపూర్వముగా; నరహరిభక్తింబొరయని - నరహరి = నారాయణుని {నరహరి - నరసింహావతారము ఎత్తినవాడు, హరి}; భక్తిన్ = భక్తిని; పొరయని = పొందని; యా - ఈ = ఈ; పురుషు = మానవుని; సుకృతపుంజంబులు - సుకృత = మంచిపనుల; పుంజములు = సమూహములు; వేమఱుఁబుణ్యఁజేయనేరవు - వేమఱు = అనేకసార్లు;

పుణ్యున్ = పుణ్యవంతునిగా; చేయన్ = చేయుటకు; నేరవు = చాలవు; నరవర = రాజా {నరవరుడు - నరులలో ఉత్తముడు, రాజు}; మధుఘటములఁబెక్కు - మధు = మద్యపు; ఘటము = కుండను; పెక్కు = అనేకమైన; నదులుంబోలెన్ - నదులున్ = నదులను; పోలెన్ = వలె;

6-58-| సతతముఁగృష్ణపాదజలజంబుల - సతతము = ఎల్లప్పుడు; కృష్ణ = కృష్ణుని; పాద = పాదములు యనెడి; జలజంబులన్ = పద్మముల; యందు - అందున్ = అందు; మనంబు - మనంబున్ = మనసును; నిల్పు = నిలిపెడి; సువ్రతులుదదీయ - సు = చక్కటి; వ్రతులు = దీక్షగలవారు; తదీయ = అతని; శుద్ధగుణరాగులుఁగాలుని - శుద్ధ = పరిశుద్ధమైన; గుణ = సుగుణములందు; రాగులు = అనురాగముగలవారు; కాలుని = యముని; యుగ్రపాశసంహతులధరించు - యుగ్ర = భయంకరమైన; పాశ = పాశముల; సంహతులన్ = గట్టిగాకొట్టుటను; ధరించు = ధరించెడి; తత్సుభటకౌఘములంగలలోనఁగానరే - తత్ = అతని; సుభటక = గొప్పభటుల; ఓఘములన్ = సమూహములను; కల = స్వప్నము; లోనన్ = లోనైనను; కానరు = పొందరు; ఏ = ఏ; గతులను = విధముగను; దుష్టకర్మములుగైకొని - దుష్ట = పాపపు, చెడ్డ; కర్మములు = కర్మలు; కైకొని = చేపట్టి; వారలఁజెందనేర్చునే - వారలన్ = వారిని; చెందన్ = చేరుటను; నేర్చునే = కలుగునా;

6-59-| కావుననీ - కావునన్ = అందుచేత; ఈ = ఈ; యర్థంబునకుంబురాతనంబగునొక్క - అర్థంబున్ = విషయమున; కున్ = కు; పురాతనంబు = పూర్వకాలపుది; అగు = అయిన; ఒక్క = ఒక; యితిహాసంబుగలదు - ఇతిహాసము = కథ; కలదు = ఉన్నది; అది = అది; విష్ణుదూతయమదూతసంవాదంబనంబడు - విష్ణుదూత = విష్ణుదూతల; యమదూత = యమదూతల; సంవాదంబు = సంభాషణంబు; అనంబడున్ = అనెడిది; దానినెఱింగింతు - దానిన్ = దానిని; ఎఱింగింతి = తెలిపెద; ఆకర్ణింపుము = శ్రద్ధగావినుము;

6-60-| నరనాథ = రాజా {నరనాథుడు - నరులకు నాథుడు, రాజు}; వినుము = వినుము; కన్యాకుబ్జపురమునఁగలఁడు - కన్యాకుబ్జపురమునన్ = కన్యాకుబ్జపురమునందు; కలడు = ఉన్నాడు; బ్రాహ్మణుఁడజామిళుఁడనంగఁ బాతకుండతుల నిర్భాగ్యుండవజ్ఞుండు - బ్రాహ్మణుడు = బ్రహ్మణుడు; అజామిళుడు = అజామిళుడు; అనంగ = అనెడి; పాతకుండు = పాపిష్ఠివాడు; అతుల = మిక్కలి; నిర్భాగ్యుండు = నిర్భాగ్యుడు; అవజ్ఞుండు = అజ్ఞాని; నష్టసదాచారి - నష్ట = విడిచిన; సదాచారి = మంచి ఆచారములుగలవాడు; కష్టరతుఁడు - కష్టరతుడు = కష్టములను యిష్టపడెడివాడు; జూదంబులందు - జూదంబులు = జూదములు; అందు = ఎడల; దుర్వాదంబులందునుశౌర్యంబునందు - దుర్వాదంబులు = దుష్టవాదనలు; అందును = ఎడలను; చౌర్యంబున్ = దొంగతనములు; అందున్ = ఎడల; మచ్చరముగలిగి - మచ్చరము = మాత్సర్యము; కలిగి = కలిగుండి; తొత్తాత్మపత్నిగా - తొత్తు = దాసి, వేశ్య; ఆత్మ = తనయొక్క; పత్నిగా = భార్యగా; మత్తుఁడై - మత్తుడు = మదించినవాడు; ఐ = అయ్యి; వరియించి = కోరి; కొడుకులఁబదుగురఁబడసి - కొడుకులన్ = పుత్రులను; పదుగురన్ = పదిమందిని (10); పడసి = పొంది; చాల = మిక్కలి;

6-60.1-| **మోహజలధిలోన** - మోహ = మోహము యనెడి; జలధి = సముద్రము; లోనన్ = లోపల; **మునిఁగి** - మునిగి = మునిగిపోయి; **ముచ్చటదీఱ** - ముచ్చట = ముద్దు; తీఱన్ = కొద్దీ; **బాలలాలనాదిలీలఁదగిలి** - బాల = సంతానమును; లాలన = లాలించుట; ఆది = మొదలగు; లీలన్ = తిరుగుడులలో; తగిలి = తగుల్కొని; **పెద్దకాలమతఁడు** - పెద్ద = పెద్ద; కాలము = సమయము; అతడు = అతడు; పెంపార = అతిశయించి; సుఖియించి = సుఖించుతు; **ఫలితమెల్ల** - ఫలితము = ఫలితము; ఎల్లన్ = సమస్తమును; **వదిలి** - వదలి = వదలిపెట్టి; **పతితుఁడయ్యె** - పతితుడు = పాడయిపోయినవాడు; అయ్యెన్ = అయ్యెను;

6-61-| **నిర్మలంబనఁజాలనెఱయుచిత్తంబన** - నిర్మలంబు = నిర్మలమైనది; అనన్ = అనుటకు; చాలన్ = సరిపడనిదని; నెఱయు = అతిశయించిన; చిత్తంబు = మనసు; అనన్ = అన్నట్లు; నల్లని = నల్లగా యుండెడి; వెండ్రుకల్ = వెంట్రుకలు; **తెల్లనయ్యెఁదగు** - తెల్లన్ = తెల్లగా; అయ్యెన్ = అయినవి; తగు = తగుల్కొన్న; **మోహపాశబంధంబు** - మోహ = మోహము యనెడి; పాశ = తాడు యొక్క; బంధంబున్ = బంధనము; **జాఱినమాడ్కిఁబొదలిన** - జాఱిన = జారిపోయిన; మాడ్కిన్ = వలె; పొదలిన = బలిసిన; **యంగముల్** - అంగముల్ = అవయవములు; **వదలివ్రేలెనింద్రియంబుల** - వదలి = వదులైపోయి; వ్రేలన్ = వేలాడిపోయినవి; ఇంద్రియంబుల = విషయవాంఛలందలి; **కోర్కులిఁకనొల్లనను** - కోర్కులు = కోరికలు; ఇక = ఇంకపై; ఒల్లను = ఒప్పుకొనలేను; అను = అనెడి; **భంగినుడుగక** - భంగిన్ = విధముగ; ఉడుగక = వదలకుండగ; తల = శిరస్సు; **చాల** - చాలన్ = మిక్కిలి; **వడఁకఁజొచ్చెఁదమకంబు** - వడఁకన్ = వణకుట; చొచ్చెన్ = మొదలిడెను; తమకంబు = మోహములు; **ప్రాయంబుఁదగిలిపోయినమాడ్కి** - ప్రాయంబున్ = వయసు; తగిలిపోయిన = తరలిపోయిన; మాడ్కిన్ = వలె; **లోచనంబులచూడ్కి** - లోచనంబులన్ = కళ్ళలోని; చూడ్కి = చూపు; నీచమయ్యె = తగ్గిపోయెను;

6-61.1-| వగరు = (నోటిలో) అరుచి ; **పుట్టెనంతఁబొగలె** - పుట్టెన్ = పుట్టెను; అంతన్ = అంతట; పొగలె = కదలె; **దంతంబులునుక్కిసయును** - దంతంబులున్ = పళ్ళు; ఉక్కిసయును = నుస, ఆయాసము; **దగ్గుఁబిక్కటిల్లె** - దగ్గు = దగ్గు; పిక్కటిల్లెన్ = అదికమయ్యెను; **శిరసునొవ్వఁదొడఁగెఁజెదరె** - శిరసు = తల; నొవ్వన్ = నొప్పెట్టుట; తొడగెన్ = మొదలిడెను; చెదరె = చెదిరిపోయెను; **మనంబంతఁగడిఁది** - మనంబున్ = మనస్సు; అంతన్ = అంతట; కడిది = దుర్భరము, అంత్యపుది; **యైన** - ఐన = అయినట్టి; ముప్పు = వార్థకపు; **కాలమునకు** - కాలమున్ = కాలమున; కున్ = కు;

6-62-| **ఎనయనతనికెనుబదెనిమిది** - ఎనయన్ = ఎంచిచూసిన; అతని = అతని; కిన్ = కి; ఎనుబదెనిమిది = ఎనభైఎనిమిది (88); **వర్షంబులంతనరుగుటయును** - వర్షంబులు = ఏళ్లు; అంతన్ = అప్పటికి; అరుగుటయును = వెళ్ళుటయును; **భ్రాంతుఁడగుచుఁగోరి** - భ్రాంతుడు = భ్రాతిచెందినవాడు; అగుచున్ = అగుచూ; కోరి = కోరి; పిన్నకొడుకు = చిన్నకొడుకును; **నారాయణాఖ్యుండు** - నారాయణ = నారాయణ యనెడి; ఆఖ్యుండు = పేరుగలవాడు; **బాలుఁడగుట** -

బాలుడు = చిన్నపిల్లవాడు; అగుటన్ = అగుటవలన; మిగుల - మిగులన్ = మిక్కిలి; భక్తిఁజేసి - భక్తిన్ = ముద్దు; చేసి = చేసి;

6-63-| తనసతియుఁదానుగూరిమి - తన = తనయొక్క; సతియున్ = పత్నియును; తానున్ = తను; కూరిమి = ఆపేక్ష; మనమునఁబెనఁగొనఁగననక్కుమారునినిశంబును - మనమునన్ = మనసులో; పెనగొనగన్ = పెనవేసుకొనగా; ఆ = ఆ; కుమారునిన్ = పుత్రుని; అనిశంబున్ = ఎల్లప్పుడు; ముద్దుజేయుచుండెను - ముద్దుజేయుచున్ = ముద్దుచేస్తూ; ఉండెను = ఉండెను; జనవర = రాజా {జనవర - జనులకు వరుడు (పతి), రాజు}; వాత్సల్యమాత్మ - వాత్సల్యము = ఆపేక్ష; అత్మన్ = మనసును; సందడిఁగొనఁగన్ - సందడిగొనగన్ = సందడించుచుండగా;

6-64-| బాలుని = పిల్లవానిని; ముగ్ధవచోబుజు - ముగ్ధ = ముద్దుగారే; వచస్ = పలుకులు; బుజు = చక్కటి; ఫాలుని = నుదురుగలవానిని; నిజజనకబంధుపరిణామకళాశీలుని - నిజ = తన యొక్క ; జనక = తండ్రి; బంధు = బంధువుల; పరిణామ = వంశపారంపర్యపోలికలు; కళా = ప్రకాశించెడి; శీలుని = లక్షణమైనవానిని; లోలతఁగనుఁగొని - లోలతన్ = అతి యిచ్ఛతో; కనుగొని = చూసి; యాలరి - ఆలరి = దుశ్శీలుడైన; బ్రాహ్మణుఁడునందితాత్ముండగుచున్ - బ్రాహ్మణుడు = బ్రాహ్మణుడు; నందిత = సంతోషించెడి; ఆత్ముండు = మనసుగలవాడు; అగుచున్ = అగుచూ;

6-65-| అత్యంతపానభోజన - అత్యంత = బహుమిక్కిలిగా; పాన = తాగుట; భోజన = తినుట; కృత్యంబులఁబొత్తుగలిగి - కృత్యంబులన్ = పనులలో; పొత్తు = కలిసియుండుట; కలిగి = కలిగి; క్రీడలఁదత్సాంగత్యంబు - క్రీడలన్ = ఆటలలో; తత్ = వాని; సాంగత్యంబున్ = సన్నిహితమును; వదలకాగత - వదలక = వదిలిపెట్టకుండగ; ఆగత = వస్తున్న; మృత్యువుఁగన - మృత్యువున్ = మరణమును; కనన్ = చూడ; నేరఁడయ్యె - నేరడు = లేనివాడు; అయ్యెన్ = అయ్యెను; మిక్కలిజడుఁడై - మిక్కిలి = అధికముగ; జడుడు = తెలివితక్కువవాడు; ఐ = అయ్యి;

6-66-| తెలియకీరీతినతఁడు - తెలియకన్ = తెలియకపోవుటచేత; ఈ = ఈ; రీతిన్ = విధముగ; అతడు = అతడు; వర్తించుచుండ = తిరుగుతుండగా; భయదమగు - భయదము = భయంకరము; అగు = అయిన; మృత్యుకాలంబు - మృత్యు = మరణ; కాలంబున్ = సమయము; ప్రాప్తమైన - ప్రాప్తము = వచ్చినది; ఐన = అయిన; భూరివాత్సల్యవృత్తినప్పుత్రుఁదలఁచి - భూరి = అత్యధికమైన; వాత్సల్య = ఆపేక్ష; వృత్తిన్ = విధానములో; ఆ = ఆ; పుత్రున్ = కొడుకు; తలచి = తలచుకొని; యాత్మఁబ్రలపించె - ఆత్మన్ = మనసులో; ప్రలపించెన్ = పలవరించెను; నారాయణా = నారాయణా; యటంచు - అటంచున్ = అనుచూ;

6-67-| అప్పుడు = అప్పుడు;

6-68-| కింకరుల = యమదూతలను; **ధర్మరాజవశంకరుల** - ధర్మరాజ = ధర్మరాజునకు; వశంకరుల = వశములోనుండెడివారను; **దురంతదురితసమధికజననాశంకరుల** - దురంత = అంతులేని; దురిత = పాపము; సమధిక = మిక్కిలి అధికమైన; జన = జనులను; నాశంకరులన్ = నాశనముచేసెడివారను; **సకలలోకభయంకరులం గనియె నింద్రియాకులుఁడగుచున్** - సకల = సమస్త; లోక = లోకులకు; భయంకరులన్ = భయగొలిపెడివారని; కనియెన్ = చూసెను; ఇంద్రియ = ఇంద్రియములు; ఆకులుడు = చీకాకుచెందినవాడు; అగుచున్ = అగుచూ;

6-69-| **ఘాతుకుల** - ఘాతకులన్ = చంపెడివారను; **దండదండిత** - దండ = కర్రలతో; దండిత = దండించుతూ; **పాతకుల** - పాతకులన్ = దెబ్బలువేయువారిని; **మహోగ్రకర్మభరనిష్కరుణా** - మహా = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; కర్మ = పనులతో; భర = నిండిన; నిష్కరుణా = దయమాలిన; **జాతకులఁబ్రేతనాయక** - జాతకులన్ = లక్షణములుగలవారిని; ప్రేతనాయక = యముని {ప్రేతనాయకుడు - శవములకు నాయకుడు, యముడు}; **దూతకసంతతులనతఁడు** - దూతక = దూతల; సంతతులన్ = సమూహమును; అతడు = అతడు; దూరమునందున్ = దూరముగా;

6-70-| కనియెన్ = చూసెను; **బ్రాహ్మణుఁడంత్యకాలమున** - బ్రాహ్మణుడు = బ్రాహ్మణుడు; అంత్యకాలమునన్ = మరణసమయమున; **వీఁకన్** - వీకన్ = పట్టుదలతో; **రోషనిష్ఠ్యూతులన్** - రోష = రోషము; నిష్ఠ్యూతులన్ = వెళ్ళగక్కుతున్నవారిని; **ఘనపీనోష్ఠవికారవక్త్రవిలసద్గర్వేక్షణోపేతులన్** - ఘన = అతిపెద్దవైన; పీన = లావైన; ఓష్ఠ = పెదవులతో; వికార = వికారమైన; వక్త్ర = దేహము; విలసత్ = అతిశయించెడి; గర్వ = గర్వముతోకూడిన; ఈక్షణ = చూపులు; ఉపేతులన్ = కలిగినవారను; **జనసంత్రాసకరోద్యతాయతసుపాశశ్రేణికాహేతులన్** - జన = జనులను; సంత్రాస = భయమును; కర = కొలిపెడి; ఉద్యత = పైకెత్తిన; ఆయత = పెద్దపెద్ద; సుపాశ = గట్టిపాశముల; శ్రేణికా = సమూహములను; ఆహేతులన్ = కలిగినవారిని; **హననవ్యాప్తివిభీతులన్** - హనన = మరణ; వ్యాప్తి = కలిగించెడి; విభీతులన్ = భయముకలిగించెడివారను; **ముపురనాత్మానేతలన్** - ముపురన్ = ముగ్గురను; ఆత్మ = ఆత్మను; ఆనేతలన్ = తీసుకుపోవువారిని; దూతలన్ = యమదూతలను;

6-71-| **ఇట్లతి** - ఇట్లు = ఈ విధముగా; అతి = మిక్కిలి; **వికృతతుండగండాభోగవిభాగవిషమ వివృత్తనేత్రులు నతిపుష్ట నిష్ఠురతను** - వికృత = వికారమైన; తుండ = ముఖము; గండ = చెక్కిళ్ళు; భోగ = శరీర; విభాగ = అవయవములు; విషమ = వంకరగా; వివృత్త = తిరిగెడి; నేత్రులు = కన్నులుగలవారు; అతి = మిక్కలి; పుష్ట = బలమైన; నిష్ఠుర = కఠినమైన; తను = తనువు; **యష్టిసంవేష్టితమహోర్ధ్వరోములునభ్యస్త** - యష్టి = చేతికర్రలతో; సంవేష్టిత = గట్టిగాపట్టుకొన్నట్టి; మహా = మిక్కలి; ఊర్ధ్వ = నిక్కిన; రోములున్ = వెంట్రుకలుగలవారిని; అభ్యస్త = అలవాటుపడ్డ; **సమస్తజీవాపహరణకరణ ప్రశస్తహస్త విన్యస్త పాశధారులునగు** - సమస్త = సర్వ; జీవ = జీవులను; అపహరణ = కొనిపోవు; కరణ = కార్యములో; ప్రశస్త = ప్రసిద్ధిచెందిన; హస్త = చేతులందు; విన్యస్త = కదులుతున్న; పాశ = పాశములను; ధారులున్ = ధరించినవారు; అగు = అయిన; **యమభటుల** - యమభటులన్ = యమభటులను; **ముప్పురంగనుంగొని** - ముప్పురన్ = ముగ్గురను (3); కనుంగొని =

చూసి; యజామిళుండు - అజామిళుండు = అజామిళుడు; వికలేంద్రియుండును - వికల = వికలమైన; ఇంద్రియుండును = ఇంద్రియములుకలవాడు; వికంపితప్రాణుండును - వికంపిత = మిక్కిలికంపిస్తున్న; ప్రాణుండును = ప్రాణములుగలవాడును; వికృతలోచనుండును - వికృత = వికృతమైన; లోచనుండును = కన్నులుగలవాడును; విహ్వలాత్మకుండునై - విహ్వల = విలవిలలాడుతున్న; ఆత్మకుండును = ఆత్మగలవాడును; ఐ = అయ్యి;

6-72-| దూరముననాడుబాలుఁడు - దూరమునన్ = దూరమునందు; ఆడు = ఆడుకొనుచున్న; బాలుడు = పిల్లవాడు; బోరనఁదనచిత్తసీమఁబొడగట్టిననో - బోరనన్ = శీఘ్రమే; తన = తనయొక్క; చిత్తసీమ = మనసుపొరలలో; పొడగట్టినన్ = కనపడగా; ఓ = ఓ; నారాయణ = నారాయణ; నారాయణ = నారాయణ; నారాయణ = నారాయణ; యనుచు నాత్మనందనునొడివెన్ - అనుచున్ = అంటూ; ఆత్మ = తనయొక్క; నందనున్ = కొడుకును; నొడివెన్ = పలికెను;

6-73-| మరణపువేళనద్దనుజమర్దనుసంస్మరణంబుజేయఁదత్పరిసరవర్తులాత్మపరిపాలకు - మరణపు = మరణించెడి; వేళ = సమయములో; ఆ = ఆ; దనుజమర్దను = విష్ణుమూర్తిని {దనుజమర్దనుడు - దనుజులు (రాక్షసులను) మర్దనుడు (సంహరించువాడు), హరి}; సంస్మరణంబున్ = తలచుకొనుట; చేయన్ = చేయగా; తత్ = ఆ; పరిసర = చుట్టుపక్కల; వర్తులు = తిరుగుతున్నవారు; ఆత్మ = తమస్వంత; పరిపాలకు = నాథుని; నామమునాలకించి - నామమున్ = పేరును; ఆలకించి = విని; నిష్ఠురగతినేగుదెంచి - నిష్ఠుర = పరుషమైన; గతిన్ = వేగముతో; ఏగుదెంచి = వచ్చి; పొడచూపి = కనబడి; యదల్చిరి - అదల్చిరి = గద్దించిరి; కాలుదాసులన్ - కాలు = యముని; దాసులన్ = భటులను; ఖరతరభాషులన్ - ఖరతర = మిక్కిలివాడిగా {ఖరము - ఖరతరము - ఖరతమము}; భాషులన్ = మాట్లాడువారిని; వికటకల్పితవేషుల - వికట = మిక్కలి వంకరగా; కల్పిత = ఏర్పరుపబడిన; వేషులన్ = వేషములు ధరించినవారిని; దీర్ఘరోషులన్ - దీర్ఘ = అధికమైన; రోషులన్ = రోషముగలవారిని;

6-74-| దాసీభర్తనజామిళ - దాసీ = దాసీదానియొక్క; భర్త = భర్తయైనట్టి; అజామిళ = అజామిళుడు యనెడి; భూసురుఁదత్తనువువలన - భూసురున్ = బ్రాహ్మణుని {భూసురుడు - భూమికి సురుడు (దేవుడు), బ్రాహ్మణుడు}; తత్ = ఆ; తనువు = శరీరము; వలన = నుండి; బోరన - బోరనన్ = శీఘ్రమే; వెలికిందీసిన - వెలికిన్ = బయటకు; తీసిన = తీసినట్టి; యమభటులఁదొలఁగఁద్రోసిరి - యమభటులన్ = యమభటులను; తొలగన్ = తొలగిపోవునట్లు; త్రోసిరి = తోసివేసిరి; శ్రీవరునికూర్మిదూతలు - శ్రీవరుని = విష్ణుమూర్తి యొక్క {శ్రీవరుడు - శ్రీ (లక్ష్మీదేవి) యొక్క వరుడు (భర్త) , హరి}; కూర్మి = ఇష్ట; దూతలు = సేవకులు; కడిమిన్ = పరాక్రమముతో;

6-75-| ఇట్లు = ఈ విధముగా; విష్ణుదూతలవలన - విష్ణుదూతల = విష్ణుమూర్తిసేవకుల; వలన = వలన; నిర్ఘాతప్రయత్నులై - నిర్ఘాత = విడువబడినట్టి; ప్రయత్నులు = ప్రయత్నములుగలవారు; ఐ = అయ్యి; యమదూతలిట్లనిరి - యమదూతలు = యమదూతలు; ఇట్లు = ఈ విధముగా; అనిరి = పలికిరి;

6-76-| **ఎవ్వనివారలు** - ఎవ్వని = ఎవని యొక్క; వారలు = వారు; **మాతోఁజివ్వకుఁగతమేమియిట్లు** - మా = మా; తోన్ = తోటి; చివ్వ = గొడవ; కున్ = కి; గతము = కారణము; ఏమి = ఏమిటి; ఇట్లు = ఈ విధముగ; **చిక్కినవానిఁగ్రొవ్వున** - చిక్కిన = దొరికిన; వానిన్ = వానిని; క్రొవ్వున = బలముతో; **విడిపించితిరిఁక** - విడిపించితిరి = విడిపించినారు; ఇక = ఇంక; నవ్వులకో = వేళాకోళమునకా ఏమి; **జమునిశాసనంబులు** - జముని = యముని యొక్క ; శాసనంబులు = దండనములు; జగతిన్ = ప్రపంచములో;

6-77-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ;

6-78-| ఎవ్వరు = ఎవరు; **మీరయ్య** - మీరు = మీరు; అయ్య = తండ్రులారా; **యీ** - ఈ = ఈ; **భవ్యరూపముల్ గన్నులకద్భుతక్రమమొనర్చె** - భవ్య = దివ్యమైన; రూపముల్ = స్వరూపములు; కన్నుల్ = కన్నుల; కున్ = కు; అద్భుతము = ఆశ్చర్యకర; క్రమమున్ = విధమును; ఒనర్చెన్ = కలిగించెను; దివిజులో = స్వర్గమున పుట్టినవారో; భువిజులో = భూమిపైన పుట్టినవారో; **దేవతాప్రవరులో** - దేవతా = దేవతలలో; ప్రవరులో = శ్రేష్ఠులో; సిద్ధులో = సిద్ధులో; సాధ్యులో = సాధ్యులో; **చెప్పరయ్య** - చెప్పరు = చెప్పండి; అయ్య = తండ్రులారా; **దళితపాండురపద్మదళదీర్ఘనేత్రులు** - దళిత = విచ్చుకొన్న; పాండుర = తెల్లని; పద్మ = పద్మముల; దళ = దళములవంటి; నేత్రులు = కన్నులుగలవారు; **వరపీతకౌశేయవాసులరయ** - వర = శ్రేష్టమైన; పీత = పచ్చని; కౌశేయ = పట్టుబట్టలు; వాసులు = ధరించినవారు; అరయ = తరచి చూసిన; **గండమండలనటత్కుండలద్వయులునుబటు** - గండ = చెక్కిలి; మండల = ప్రాంతమున; నటత్ = కదులుచున్న; కుండల = కర్ణకుండలముల; ద్వయంబులును = జంటలును; పటు = బలమైన; **కిరీటప్రభాభాసితులును** - కిరీట = కిరీటముల; ప్రభా = ప్రకాశముతో; భాసితులును = వెలుగుతున్నవారును;

6-78.1-| **భూరిపుష్కరమాలికాచారువక్షులమితకోమలనవయౌవనాధికులును** - భూరి = అత్యధికమైన; పుష్కర = తెల్లతామర; మాలిక = పూలమాలలుగల; చారు = అందమైన; వక్షులు = వక్షస్థలముగలవారు; అమిత = మిక్కిలి; కోమల = మృదువైన; నవ = కొత్త; యౌవన = యౌవనము; అధికులును = అధికముగగలవారును; **బాహుకేయూరమణిగణభ్రాజమాన** - బాహు = భుజ; కేయుర = కీర్తుల యొక్క; మణి = మణుల; గణ = సమూహములచే; భ్రాజమాన = ప్రకాశవంతమైన; **ఘనచతుర్భుజులభ్రసంకాశరుచులు** - ఘన = గొప్ప; చతుర్ = నాలుగు (4); భుజులు = చేతులుగలవారు; అభ్ర = మేఘముల; సంకాశ = వంటి; రుచులు = వర్ణములవారు;

6-79-| ధనువులు = విల్లులు; **నిషంగచయములుఁగనదంబుజ** - నిషంగచయములున్ = అమ్ములపొదులు; కనత్ = తళుక్కుమంటున్న; అంబుజ = పద్మము; శంఖ = శంఖము; చక్ర = చక్రాయుధము; ఖడ్గ = కత్తి; గదా = గద మొదలగు; సాధనములు = ఆయుధములు; ధరియించిన = దరించినట్టి; మీ = మీ యొక్క; తనువులు = శరీరములు; **లోకములకద్భుతంబొనరించెన్** - లోకముల్ = జగములు; కున్ = అందు; అద్భుతంబు = అద్భుతమును; ఒనరించెన్ = చేసెను;

6-80-| **శాంతంబులయినమీ** - శాంతంబులు = శాంతమైనట్టివి; అయిన = ఐనట్టి; మీ = మీ యొక్క; **తనుకాంతులు** - తను = శరీర; కాంతులు = ప్రకాశములు; జగములను = లోకములను; **దిశలఁగలిగిన** - దిశలన్ = దిక్కులను; కలిగిన = ఉన్నట్టి; బహుళ = అనేకమైన; **ధ్వాంతములఁబాఱఁదోలుచు** - ధ్వాంతములన్ = అంధకారములను; పాఱదోలుచు = పోగొట్టుచు; **సంతసమొనరించెనిపుడు** - సంతసమున్ = సంతోషమును; ఒనరించెన్ = కలిగించెను; ఇపుడు = ఇప్పుడు; **సర్వంకషమై** - సర్వ = సమస్తమును; కషము = సానపెట్టుచున్నవి; ఐ = అయ్యి;

6-81-| **ఇట్లఖిలలోకానందకరకమ్రాకారులునఖిలవిభ్రాజమానతేజోదుర్నిరీక్ష్యమాణులును** - ఇట్లు = ఈ విధముగ; అఖిల = సమస్తమైన; లోక = లోకములకు; ఆనంద = సంతోషమును; కర = కలిగించెడి; కమ్ర = చక్కటి; ఆకారులు = స్వరూపములుగలవారు; అఖిల = సమస్తమును; విభ్రాజమాన = విశేషముగ ప్రకాశిస్తున్న; తేజస్ = తేజస్సుతో; దుర్నిరీక్ష్యమాణులును = తేరిపారచూడరానివారు; **నిఖిలధర్మపాలురునునగు** - నిఖిల = సమస్తమైన; ధర్మ = దర్మమును; పాలురున్ = నడిపించువారు; అగు = అయిన; మీరు = మీరు; ధర్మ = ధర్మమును; **పరిపాలుర** - పరిపాలురన్ = పరిపాలించెడివారము; **మమ్ముఁనడ్డపెట్టంగతంబేమి** - మమ్మున్ = మమ్ములను; అడ్డపెట్టన్ = అడ్డుకొనుటకు; గతంబు = కారణము; ఏమి = ఏమిటి; **యనిన** - అనినన్ = అనగా; **ధర్మరాజానుచరులుగారను** - ధర్మరాజు = యమధర్మరాజు యొక్క; అనుచరులు = భటులు; కారను = అయియుండవచ్చుననెడి; తలంపున = భావముతో; **మందస్మితకందళితముఖారవిందులయి** - మందస్మిత = చిరునవ్వుతో; కందళిత = బాగుగా వికసించిన; ముఖ = మోము అనెడి; అరవింద = పద్మదళములుగలవారు; అయి = అయ్యి; గోవిందుని = విష్ణుమూర్తియొక్క; **కందువమందిరంబుకావలివారలు** - కందువ = అంతఃపుర, నివాస; మందిరంబు = మందిరమున; కావలి = కాపాలాకాసెడి; వారలు = వారు; **వారివాహగంభీరనిర్ఘోషపరిపోషణంబులైన** - వారివహ = మేఘు; గంభీర = గంభీరమైన; నిర్ఘోష = గర్జనలకు; పరిపోషణంబులు = చక్కగాపాలించగలిగెడివి; ఐన = అయిన; **విశేషభాషణంబులనిట్లనిరి** - విశేష = విశేషమైన; భాషణంబులన్ = మాటలతో; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి;

6-82-| మీరు = మీరు; పరేతనాయకుని = యముని {పరేతనాయకుడు - పరేత (మరణించినవారి, భూతముల)కి నాయకుడు, యముడు}; **మేలిమిదూతలఁటేనిఁబల్కుఁడా** - మేలిమి = ఉత్తమ; దూతలు = దూతలు; అటేని = అయినచో; పల్కుఁడా = చెప్పండి; **తోరపుఁబుణ్యలక్షణము** - తోరపు = స్థూలమైన; పుణ్య = పుణ్యముచేసినవారి; లక్షణము = లక్షణమును; **దుష్కృతభావము** - దుష్కృత = పాపపు; భావమున్ = భావము; **దండకృత్యమున్** - దండ = దండించెడి; కృత్యమున్ = పనిని; **బీరముతోడనీతనికభీష్టనివాసమునోలి** - బీరము = పరాక్రమము; తోడన్ = తోటి; ఈతని = ఇతనియొక్క; అభీష్ట = తగిన; నివాసము = గమ్యము; ఓలిన్ = వరుసగా; **దండ్యులెవ్వారలో** - దండ్యులు = దండింపదగినవారు; ఎవ్వారలో = ఎవరో; **సర్వభూతములో** - సర్వ = సమస్తమైన; భూతములో = భూతములో; **వారొకకొందఱు** - వారొక = వాటిలో ఒక; కొందఱు = కొంతమంది; **పాపకర్ములో** - పాప = పాపపు; కర్ములో = కర్మలుచేయువారో;

6-83-| **అనిన** - అనినన్ = అనగా; **యమభటులిట్లనిరి** - యమభటులు = యమభటులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి;

6-84-| **వేదప్రణిహితమే** - వేద = వేదములచే; ప్రణిహితమే = ఒప్పుకొన్నదిమాత్రమే; **యనుమోదంబుగ** - అనుమోదంబుగ = ఆమోదింపబడినదిగ; **ధర్మమయ్యె** - ధర్మము = ధర్మము; అయ్యెన్ = అయ్యెను; మున్ను = పూర్వమే; **తదన్యంబేది** - తత్ = దానికి; అన్యంబు = ఇతరము; ఏది = ఏదైతే; **యగునది** - అగున్ = అగునో; అది = అది; **యధర్మంబాదియు** - అధర్మంబు = అధర్మమునకు; ఆదియున్ = మొదలుది; **హరిరూపు** - హరి = విష్ణుమూర్తియొక్క; రూపు = స్వరూపము; **వేదమని** - వేదము = వేదము; అని = అని; **వినుకతనన్** - విను = వినెడి; కతనన్ = కారణముచేత;

6-85-| **ఎవ్వనిచేఁదన** - ఎవ్వని = ఎవని; చేన్ = చేతనైతే; తన = తన యొక్క; **యిరవొందుత్రిగుణస్వభావమైనట్టి** - ఇరవొందున్ = నెలకొనెడి; త్రిగుణ = త్రిగుణములు {త్రిగుణములు - సత్త్వరజస్తమోగుణములు మూడు}; స్వభావము = స్వభావముగాగలవి; ఐనట్టి = అయినట్టి; **యీ** - ఈ = ఈ; **ప్రాణిచయములను** - ప్రాణి = జీవుల; చయములను = సమూహములను; **గుణనామక్రియారూపములచేతనేర్పడుగతిఁదాన** - గుణ = గుణములు; నామ = పేర్లు; క్రియా = పనుల; రూపముల = స్వరూపములు; చేతన్ = వలన; ఏర్పడు = ఏర్పడెడి; గతిన్ = విధముగ; తాన = తనే; **యెఱుఁగఁబడుననర్యముండనలంబునాకాశమునుబ్రభంజనుఁడు** - ఎఱుగబడును = తెలియబడును; అర్యముండు = సూర్యుడు; అనలంబు = అగ్ని; ఆకాశమును = ఆకాశము; ప్రభంజనుడు = వాయువు; **గోచయమును** - గో = ఆవుల; చయమున్ = సమూహము; శశధరుండు = చంద్రుడు {శశధరుండు - శశము (కుందేలు)ను ధరించినవాడు , చంద్రుడు}; సంధ్యలు = సంధ్యలు; దివములు = పగళ్ళు; **శర్వరీచయములుఁగాలంబు** - శర్వరీ = రాత్రుల; చయములు = సమూహములు; కాలంబున్ = కాలమును; **వసుమతీజాలములును** - వసుమతీ = భూముల; జాలములును = సమూహములును;

6-85.1-| **దేహధారికి** - దేహధారి = జీవుని; కిన్ = కి; **సాక్షులై** - సాక్షులు = సాక్షులుగా; ఐ = ఉండి; **తెలుపుచుండు** - తెలుపుచుండున్ = తెలియజేయుచుండును; **దండనస్థానవిధము** - దండన = దండించవలసిన; స్థాన = స్థానము; విధమున్ = విధమును; **సద్ధర్మగతియుఁదగులు** - సద్ధర్మ = పుణ్యకర్మముల; గతియున్ = విధానమును; తగులు = చిక్కును; **మీరీక్రమానురోధనముఁజేసి** - మీరు = మీరు; ఈ = ఈ; క్రమ = పద్ధతికి; అనురోధమున్ = అవరోధముచేయుట; చేసి = వలన; **యఖిలకర్ములు** - అఖిల = సర్వులైన; కర్ములు = జీవులు; **దండార్హులరయనెపుడు** - దండ = దండనమునకు; అర్హులు = తగినవారు; అరయ = తరచి చూసిన; ఎపుడున్ = ఎల్లప్పుడును;

6-86-| **కోరికర్మంబునడపెడు** - కోరి = కావాలని; కర్మంబున్ = కర్మలను; నడపెడు = చేసెడి; **వారికెల్లగలిత** - వారు = వారు; కిన్ = కి; ఎల్లన్ = సమస్తము; కలిత = కలిగిన; **శుభములునశుభముల్గలుగుచుండునరయఁగా** - శుభమున్ = శుభములును; అశుభముల్ = అశుభములును; కలుగుచుండున్ = కలుగుతుండును; అరయగా = తరచి చూసిన; దేహి

= జీవుడు; **గుణసంగి** - గుణ = గుణములతో; సంగి = సాంగత్యముగలవాడు; **యైనయపుడె** - ఐన = అయిన; అపుడె = అప్పుడే; పూని = కోరి; **కర్మంబుజేయక** - కర్మంబున్ = కర్మములను; చేయకన్ = చేయుట; మానరాదు = మానలేడు;

6-87-| **ప్రకృతమునఁదానొర్చిన** - ప్రకృతమునన్ = ప్రస్తుతము; తాన్ = తను; ఒనర్చిన = చేసిన; సుకృతము = మంచిపని; **దుష్కృతమునెంత** - దుష్కృతము = చెడుపని; ఎంత = ఎంతైతే; **చూడఁగనంతే** - చూడగన్ = తరచి చూసిన; అంతే = అంతవరకునే; **వికృతిఁగని** - వికృతిన్ = వికారమును, మార్పును; కని = పొంది; **యనుభవించున్నకృతమతిం దత్ఫలంబునతినిపుణుండై** - అనుభవించున్ = అనుభవించును; అకృత = పక్వముకాని; మతిన్ = మనసుతో; తత్ = దాని; ఫలంబున్ = ఫలితమును; అతి = మిక్కిలి; నిపుణుండు = నేర్పరి; ఐ = అయ్యి;

6-88-| **మఱియు** - మఱియున్ = ఇంకను; వినుండు = వినండి; **జన్మంబు** - జన్మంబున్ = ఈ జన్మలో ; శాంత = శాంతమైన, సత్వ; ఘోర = ఘోరమైన, రజో; **మూఢగుణంబులచేతనైనను** - మూఢ = మూఢమైన, తమో; గుణంబుల = గుణముల; చేతన్ = వలన; ఐనను = ఐనట్టి; **సుఖదుఃఖగుణంబులచేతనైనను** - సుఖ = సుఖ; దుఃఖ = దుఃఖ; గుణంబుల = గుణముల; చేతన్ = వలన; ఐనను = ఐనట్టి; **ధార్మికాదిగుణంబులచేతనైనను** - ధార్మిక = ధర్మబద్ధమైనట్టివి; ఆది = మొదలైన; గుణంబుల = గుణముల; చేతన్ = వలన; ఐనను = ఐనట్టి; **సకలభూతంబులుఁద్రైవిధ్యంబు నేప్రకారంబునం బొందునా** - సకల = సమస్తమైన; భూతంబులు = జీవులు; త్రైవిధ్యంబున్ = మూడురకములఫలితములు {త్రైవిధ్యము - 1సుఖమయ 2సుఖదుఃఖ మిళితమయ 3దుఃఖమయములైన మూడు విధముల ఫలితములు , ఇంకొకవిధమున 1హర్ష 2శోక 3భయములు}; పొందున్ = పొందునో; ఆ = ఆ; **ప్రకారంబున** - ప్రకారంబునన్ = విధముగనే; **జన్మాంతరంబునంబొందుచుండు** - జన్మాంతరంబునన్ = ఇతరజన్మములలోను; పొందుచుండున్ = పొందుతుండును; **దేవుండైన** - దేవుండు = భగవంతుడు; ఐన = అయిన; యముండు = యమధర్మరాజు; **సర్వజీవాంతర్యామియై** - సర్వ = సమస్తమైన; జీవ = జీవుల; అంతర్యామి = లోపల వ్యాపించి యుండెడివాడు; ఐ = అయ్యి; **ధర్మాధర్మయుక్తంబయిన** - ధర్మ = ధర్మము; అధర్మ = అధర్మము; యుక్తంబున్ = కూడినవి; అయిన = ఐనట్టి; **పూర్వరూపంబుల** - పూర్వరూపంబులన్ = అసలుస్వరూపములను; **మనస్సుచేవిశేషంబుగఁజూచుచుండి** - మనస్సు = మనసు; చేతన్ = వలన; విశేషంబుగఁ = ప్రత్యేకముగ; చూచుచుండి = దర్శించుచు; **వానికనురూపంబులఁజింతించుచుండు** - వాని = వాటి; కిన్ = కి; అనురూపంబులు = తగినట్టివానిని; చింతించుచుండును = ఆలోచించుచుండును; **అవిద్యోపాధిజీవుండు** - అవిద్య = అవిద్యపై; ఉపాధి = ఆధారపడిన; జీవుండు = జీవుడు; **తమోగుణయుక్తుండై** - తమోగుణ = తమోగుణముతో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **ప్రాచీనకర్మంబులచేతనేర్పడిన** - ప్రాచీన = పూర్వజన్మలలోని; కర్మంబుల = కర్మల; చేతన్ = వలన; ఏర్పడిన = కలిగిన; **వర్తమానదేహంబు** - వర్తమాన = ప్రస్తుత; దేహంబు = శరీరమే; **నేనని** - నేను = తను; అని = అని; తలంచుచుండి = అనుకొనుచు; **నష్టజన్మస్మృతిగలవాడై** - నష్ట = పోయిన; జన్మ = పూర్వజన్మ; స్మృతి = జ్ఞాపకములు; కలవాడు = కలవాడు; ఐ = అయ్యి; **పూర్వాపరంబులెఱుంగంజాలకుండు** - పూర్వా = భూత; పరంబుల్ = భవిష్యత్తులు; ఎఱుంగంజాలకుండు = తెలిసికొనలేకుండును; **మఱియుఁగర్మేంద్రియంబులచేతఁగర్మంబులంజేయుచుండి** -

మఱియున్ = ఇంకా; కర్మేంద్రియంబుల్ = పంచకర్మేంద్రియముల (5) {కర్మేంద్రియములు - 1వాక్, 2పాణి, 3పాద, 4పాయు, 5ఉపస్థులు}; చేతన్ = తోటి; కర్మంబులన్ = కర్మములను; చేయుచుండి = చేయుచూ; జ్ఞానేంద్రియములచేతఁదమోవిషయంబులయిన - జ్ఞానేంద్రియముల్ = పంచజ్ఞానేంద్రియముల ( 5) {జ్ఞానేంద్రియములు - 1త్వక్ 2చక్షుస్ 3శ్రోత్ర 4జిహ్వ 5ఘ్రాణములు}; చేతన్ = వలన; తమస్ = తమోగుణముతో కూడిన; విషయంబులు = పంచేంద్రియార్థములు (5); అయిన = ఐనట్టి; శబ్ద = ధ్వని; స్పర్శ = స్పర్శము; రూప = స్వరూపము; రస = రుచి; గంధంబులనెఱుంగుచుండి - గంధంబులన్ = వాసనలను; ఎఱుంగుచుండి = తెలిసికొనుచూ; పదియాఱవది = పదహారోది (16); యైన - ఐన = అయిన; మనంబుతోఁగూడి - మనంబు = మనసు; తోన్ = తోటి; కూడి = కలిసి; పదియేడవవాఁడగుచుండి - పదియేడవవాడు = పదిహేడవవాడు (17) (జీవుడు); అగుచుండి = అగుచు; షోడశోపాధ్యంతర్గతుండై - షోడశ = పదహారు ( 16); ఉపాధి = ఆధారభూతమైనవాని; అంతర్గతుండు = లోను లోంగియుండువాడు; ఐ = అయ్యి; యొక్కరుండైన - ఒక్కరుండు = అద్వితీయుండు; ఐన = అయిన; జీవుండు = జీవుడు; సర్వేంద్రియవిషయప్రతిసంధానంబుకొఱకు - సర్వ = సమస్తమైన; ఇంద్రియ = ఇంద్రియముల; విషయ = అర్థంబుల; ప్రతిసంధానంబు = కలియుట; కొఱకున్ = కోసము; జ్ఞానేంద్రియ = పంచజ్ఞానేంద్రియముల (5); కర్మంద్రియ = పంచకర్మేంద్రియముల (5); మనోవిషయంబులఁబొందుచుండి - మనస్ = మనస్సు ( 1); విషయంబులన్ = పంచేంద్రియార్థంబులను (5); పొందుచుండి = పొందుతూ; షోడశ = పదహారు (16); కళలుగలిగి - కళలు = కళలు; కలిగి = కలిగి; లింగశరీరంబనంబరఁగి - లింగశరీరంబున్ = లింగశరీరము; అనన్ = అనగా; పరగి = ప్రసిద్ధమైన; గుణత్రయకార్యంబను - గుణత్రయ = త్రిగుణాత్మక {త్రిగుణములు - 1సత్త్వ 2రజస్ 3తమో గుణములు}; కార్యంబు = కర్యములు; అను = అనెడి; నిమిత్తంబున - నిమిత్తంబునన్ = కారణములతో; హర్ష = సంతోషము; శోక = దుఃఖము; భయంబులనిచ్చుచున్న - భయంబులన్ = భయములను; ఇచ్చుచున్న = ఇచ్చెడి; సంసారంబు - సంసారంబున్ = సంసారమును; ధరియించుచుండు = మోయుచుండును; విజితషడ్వర్గండైన - విజితషడ్వర్గుండు = అరిషడ్వర్గములను జయించినవాడు {అరిషడ్వర్గములు - 1 కామ 2క్రోధ 3లోభ 4మోహ5మద 6మాత్సర్యములు}; ఐనన్ = అయినను; దేహి = జీవుడు; కర్మంబులొల్లని - కర్మంబున్ = కర్మలను; ఒల్లని = ఒప్పుకొనని; బుద్ధినెఱింగియు - బుద్ధి = జ్ఞానమును; ఎఱింగియున్ = తెలిసినను; వినియుఁగర్మంబులుజేయుచుండి - వినియున్ = విన్నవాడైనను; కర్మంబులున్ = కర్మలను; చేయుచుండి = చేయుచూ; తనసంచారకర్మంబునంజుట్టుకొన్న - తన = తన యొక్క; సంచారకర్మంబు = తనచుట్టూతానుతిరిగుపనిలో; చుట్టుకొన్న = చుట్టుకుపోతున్న; పసిడికాయపురువునుంబోలె - పసిడికాయపురుగునున్ = పట్టుపురుగును; పోలె = వలె; నిర్గమోపాయంబెఱుంగక - నిర్గమ = బయటపడు, ముక్తిచెందెడి; ఉపాయంబున్ = ఉపాయమును; ఎఱుంగక = తెలియక; నాశంబునొందుచుండు - నాశంబున్ = నాశనమును; ఒందుచుండున్ = పొందుచుండును; వర్తమాన = ప్రస్తుతపు; వసంతాదికాలంబు - వసంత = వసంతము {వసంతాది - షడృతువులు - 1వసంత 2గ్రీష్మ 3వర్ష 4శరత్ 5హేమంత 6శిశిర ఋతువులు}; ఆది = మొదలైన; కాలంబున్ = కాలములు; భూత = భూతకాలపు; భావి = భావికాలపు; వసంతాది - వసంత = వసంతము; ఆది = మొదలైన; కాలయోగ్యంబైన - కాల = కాలములకు; యోగ్యంబున్ = తగినవి; ఐన = అయిన; పుష్ప = పూలు; ఫలాదులు - ఫల =

పండ్లు; ఆదులు = మొదలైనవి; **తత్కాలజ్ఞాపకంబునెట్లుజేయునట్లు** - తత్ = ఆయా; కాల = కాలముల; జ్ఞాపకంబున్ = జ్ఞాపకములను; ఎట్లు = ఏ విధముగా; చేయున్ = చేయునో; అట్లు = ఆ విధముగ; **భూతభావిజన్మంబులకు** - భూత = పూర్వపు; భావి = రాబోవు; జన్మంబుల్ = జన్మమముల; కున్ = కు; **ధర్మాధర్మంబులు** - ధర్మ = ధర్మము; అధర్మంబులు = అధర్మములు; **నిదర్శనంబులుజేయుచుండు** - నిదర్శనంబులు = ఋజువులు; చేయుచుండు = కలుగజేయును; ఒక్క = ఏ ఒక్క; **నరుండునొక** - నరుండున్ = మానవుడును; ఒక = ఏ ఒక్క; **క్షణంబునుగర్మంబుజేయకుండువాఁడు** - క్షణంబును = క్షణముకూడ; కర్మంబున్ = కర్మలను; చేయకుండువాడు = చేయకుండా ఉండెడివాడుగ; **లేఁడు** - లేడు = ఉండలేడు; **పూర్వసంస్కారంబులంగల** - పూర్వ = పూర్వజన్మలలోని; సంస్కారంబులన్ = కర్మములను; కల = ఉన్నట్టి; **గుణంబులచేతఁబురుషుండవశుండుగావున** - గుణంబుల = గుణముల; చేతన్ = వలన; పురుషుండు = మానవుడు; వశుండు = లొంగియుండువాడు; కావున = కనుక; **బలిమిఁగర్మంబులు** - బలిమిన్ = బలవంతముగ; కర్మంబులున్ = కర్మలను; **చేయింపంబడుచుండు** - చేయింపంబడుచుండున్ = చేయింపబడుచుండును; **అవ్యక్తనిమిత్తంబునొంది** - అవ్యక్త = తెలియబడకుండెడి; నిమిత్తంబునన్ = కారణభూతమును; ఒంది = పొంది; **తదనురూపంబులయిన** - తత్ = వాటికి; అనురూపంబులు = తగినట్టివి; అయిన = అయినట్టి; **స్థూలసూక్ష్మశరీరంబులు** - స్థూల = భౌతిక; సూక్ష్మ = సూక్ష్మ; శరీరంబులు = దేహములు; **మాతాపితృసదృశంబులగుచుండు** - మాతా = తల్లి; పితృ = తండ్రుల; సదృశంబులు = పోలెడివి; అగుచుండున్ = కలిగి యుండును; ఇట్టి = ఇటువంటి; విపర్యయంబు = వ్యత్యాసము; **పురుషునికిఁబ్రకృతి** - పురుషుని = మానవుని; కిన్ = కి; ప్రకృతి = ప్రకృతితో; **సంగమంబునంగలుచుండు** - సంగమంబునన్ = కలయిక వలన ; కలుగుచుండున్ = పొందుతుండును; ఆ = ఆ యొక్క; ప్రకృతి = సహజపరిమాణము; పురాణ = సృష్ట్యాదినుండి యుండెడి; **పురుషుండయిన** - పురుషుండు = పురుషుడు; అయిన = అయిన; **యప్పరమేశ్వరుని** - ఆ = ఆ; పరమేశ్వరుని = భగవంతుని; **సేవించినందలంగుచుండు** - సేవించినన్ = కొలిచినతో; తలగుచుండు = తొలగిపోవుచుండును;

6-89-| **కావుననితఁడు** - కావునన్ = అందుచేత; ఇపుడు = ఇప్పుడు; **సత్కర్మవర్తనమున** - సత్కర్మ = మంచిపనులుచేసెడి; వర్తనమున = నడవడికవలన; **భూదేవకులమునఁబుట్టినాఁడు** - భూదేవ = బ్రాహ్మణ; కులమునన్ = కులములో; పుట్టినాడు = జన్మించినాడు; **దాంతుఁడై** - దాంతుడు = తపఃక్లేశమునోర్చుకొనువాడు; ఐ = అయ్యి; **శాంతుఁడై** - శాంతుడు = శాంతమైనస్వభావి; ఐ = అయ్యి; **ధర్మసంశీలుఁడై** - దర్మ = ధర్మబద్ధమైన; సంశీలుండు = చక్కటి శీలముగలవవాడు; ఐ = అయ్యి; **సకలవేదంబులఁజదివినాఁడు** - సకల = సమస్తమైన; వేదంబులన్ = వేదములను; చదివినాడు = చదువుకొన్నాడు; **అనయంబు** - అనయంబున్ = ఎల్లప్పుడును; **గురువులనతిథులఁబెద్దలఁజేరి** - గురువులన్ = గురువులను; అతిథులన్ = అతిథులను; పెద్దలన్ = పెద్దవారిని; చేరి = వద్దకు చేరి; **శుశ్రూషలఁజేసినాఁడు** - శుశ్రూషలన్ = సేవలను; చేసినాడు = చేసెను; **సర్వభూతములకు** - సర్వ = సమస్తమైన; భూతముల = జీవులను; కున్ = ఎడల; సమబుద్ధి = సమబుద్ధిగలవాడు; **యై** - ఐ = అయ్యి; **చాల** - చాలన్ = మిక్కిలి; **బహుమంత్రసిద్ధులఁబడసినాఁడు** - బహు = అధికమైన; మంత్ర = మంత్రములను; సిద్ధులన్ = సిద్ధులను; పడసినాడు = పొందినాడు;

6-89.1-| **సత్యభాషణనియమంబుఁజరపినాఁడు** - సత్య = సత్యమునే; భాషణ = మాట్లాడెడి; నియమంబున్ = నియమమును; జరపినాడు = నడిపించెను; **నిత్యనైమిత్తికాదులనెఱపినాఁడు** - నిత్య = నిత్యముచేయునవి; నైమిత్తిక = ప్రయోజనమునకుద్దేశించిన కర్మలు; ఆదులన్ = మొదలైనవి; నెఱపినాడు = చేసెను; **దండిలోభాది** - దండిన్ = మిక్కిలిగా; లోభ = లోభము; ఆది = మొదలైన; **గుణములఁదరపినాఁడు** - గుణములన్ = గుణములను; తరపినాడు = తొలగించుకొనెను; **మంచిగుణములుదన** - మంచి = మంచి; గుణములు = గుణములు; తన = తన; **యందు** - అందున్ = లో; **మరపినాఁడు** - మరపినాడు = అలవాటుచేసెను;

6-90-| **సతతాచారసమంచితమతి** - సతత = ఎల్లప్పుడును; సదాచార = మంచి యాచారములతో; సమంచిత = కూడిన; మతిన్ = బుద్ధిగలవాడు; **యై** - ఐ = అయ్యి; **సుజ్ఞానమునకు** - సుజ్ఞానమున = మంచిజ్ఞానమున; కున్ = కు; **మరగెడుతఱినాయత** - మరగెడు = అలవాటుపడెడు; తఱిన్ = సమయములో; ఆయత = విస్తారమైన; **గతినాతనికంగజమతమై** - గతిన్ = వేగముతో; ఆతను = అతని; కిన్ = కి; అంగజ = మన్మథుని; మతము = విధానము; ఐ = అయ్యి; **నవయౌవనాగమంబెడఁజొచ్చెన్** - నవయౌవన = నవయౌవనము; ఆగమంబు = ప్రవేశము; ఎడజొచ్చెన్ = తోసుకొచ్చినది;

6-91-| **కడకంట** - కడకంటన్ = కంటిచివర్లనుండి; **యౌవనగర్వంబు** - యౌవన = యౌవనము యొక్క; గర్వంబున్ = గర్వము; **పొడగట్టె** - పొడగట్టెన్ = కనపడజొచ్చినది; **మదిలోననుద్రేకమదముదొట్టెఁగడుమేనఁగామవికారంబుదలచూపె** - మది = మనసు; లోనను = లోపల; ఉద్రేక = ఉద్రేకము; మదము = గర్వము; తొట్టెన్ = వ్యాపించెను; కడున్ = మిక్కిలిగా; మేనన్ = శరీరములో; కామవికారంబున్ = కామవికారములు; తలచూపెన్ = కలగజొచ్చెను; **ముఖమునఁజిరునవ్వు** - ముఖమునన్ = మోమునందు; చిరునవ్వు = చిరునవ్వు; **మొలకలెత్తెనతిపుష్టి** - మొలకెత్తెన్ = మొలచినది; అతి = మిక్కిలి; పుష్టి = బలము; **నిష్ఠురంబయ్యె** - నిష్ఠురంబు = అధికము; అయ్యెన్ = అయ్యెను; **దేహంబెల్లఁగచభారమున** - దేహంబున్ = శరీరము; ఎల్లన్ = అంతటను; కచ = వెంట్రుకల; భారమున = విస్తారమువలన; నెఱికప్పు = జుట్టుముడి; **మెఱసెఁగటిభారముననూరు** - మెఱసెన్ = ప్రకాశించెను; కటి = మొలప్రదేశపు; భారమునన్ = భారమువలన; ఊరు = తొడలు యనెడి; కాండముల్ = స్తంభములు; **జిగిమీఱె** - జిగిమీఱెన్ = మెరియజొచ్చెను; **బాహుశాఖలు** - బాహు = బాహువులు యనెడి ; శాఖలు = కొమ్మలు; దీర్ఘ = పెద్దవైన; **భంగిఁదోఁచెనురము** - భంగిన్ = వలె; దోచెను = కనిపించుచున్నవి; ఉరము = రొమ్ము;

6-91.1-| **విపులమయ్యెనుల్లసద్వరకాంతిపూర** - విపులము = విశాలము; అయ్యెను = అయినది; ఉల్లసత్ = ఉల్లాసముతో; వర = శ్రేష్ఠమైన; కాంతి = ప్రకాశముతో; పూర = నిండిన; **మంగళమునఁబొందుపడియె** - మంగళమునన్ = శుభములను; పొందుపడియెన్ = కలిగెను; **భూరితేజుఁడయిన** - భూరి = అత్యధికమైన; తేజుడు = తేజస్సుగలవాడు;

అయిన = అయినట్టి; భూసురాన్వయునకునభినవైక - భూసుర = బ్రాహ్మణ; ఆన్వయున్ = వంశపువాని; కున్ = కి; అభినవైక = సరికొత్త; యౌవనాగమమున - యౌవన = యౌవనము; ఆగమమునన్ = రాకవలన;

6-92-| హృదయమునఁబొడము - హృదయమునన్ = మనసులో; పొడమెన్ = పుట్టెను; యౌవన = యౌవనమువలన; మదము = గర్వము; వెలిందోచు - వెలిన్ = బయటకు; తోచు = కనబడు; భంగి - భంగిన్ = విధముగ; మానితరుచిఁదద్వదనమున - మానిత = మన్నింపదగిన; రుచిన్ = విధముగ; తత్ = అతని; వదనమునన్ = మోమునందు; నూగుమీసలు = నూనూగుమీసములు; పొదలుచుఁగప్పడరి - పొదలుచున్ = పెరుగుచు; కప్పు = నల్లదనము; అడరి = వ్యాపించి; చూడఁబొంకంబయ్యెన్ - చూడన్ = చూచుటకు; పొంకంబు = పొందికగలవి; అయ్యెన్ = అయ్యెను;

6-93-| మఱియును = ఇంకా;

6-94-| తమ్మివిరిమీఁద - తమ్మి = పద్మము; విరి = పూవుల; మీద = పైన; వ్రాలిన = వాలినట్టి; తుమ్మెదపంక్తియునుబోలెఁ దొరపులీలంగ్రమ్ముకొని - తుమ్మెద = తుమ్మెదల; పంక్తియును = వరుసల; పోలెన్ = వలె; తొరపు = వత్తైన; లీలన్ = విధముగ; క్రమ్ముకొని = గుమిగూడి; విప్రతనయుని - విప్ర = బ్రాహ్మణ; తనయుని = పుత్రుని; నెమ్మొగమునఁగానబడియె - నెఱి = నిండైన; మొగమునన్ = మోమునందు; నెఱిమీసంబుల్ - నెఱి = అందమైన; మీసంబుల్ = మీసములు;

6-95-| అంతననంగబ్రహ్మతంత్రమునకు - అంతన్ = అంతటను; అనంగబ్రహ్మ = మన్మథుని {అనంగబ్రహ్మ - అనంగ (దేహములేని) బ్రహ్మ (దేవుడు) , మన్మథుడు}; తంత్రమున్ = తంతున, యజ్ఞమున; కున్ = కు; వసంతుడొనర్చు నంకురార్పణారంభంబునుంబోలె - వసంతుడు = వసంతుడు; ఒనర్చు = చేసెడి; అంకురార్పణ = ప్రారంభించెడి {అంకురార్పణ - నవధాన్యములను మొలకెత్తించి సమర్పించుట ద్వారా చేసెడి వేదోక్త ప్రారంభ కర్మ ప్రారంభము}; ఆరంభంబునున్ = ప్రయత్నము; పోలెన్ = వలె; లలితకిసలయవిసర - లలిత = మనోజ్ఞమైన; కిసలయ = చిగురుటాకుల; విసర = గుత్తులు; ప్రసారభాసురబహుపాదపాది - ప్రసార = ప్రసరించెడి; భాసుర = ప్రకాశవంతమైన; బహు = అనేక; పాదప = చెట్లు; ఆది = మొదలగునవి; పురోపవనపవనజననప్రభావపరికంపిత - పురః = నగరము యొక్క ; ఉపవన = ఉద్యానవనముల యొక్క; పవన = గాలి; జనన = కలిగిన; ప్రభావ = ప్రభావమువలన; పరికంపిత = మిక్కలి చలిస్తున్న; విటవిటపీజన - విట = కాముకులు; విటపీ = కాముఱాళ్ళు అయిన; జన = వారి; హృదయప్రఫుల్లపల్లవభల్లంబును - హృదయ = మనసులు యనెడి; ప్రఫుల్ల = చిగురించిన; పల్లవ = చిగురుటాకులనెడి; భల్లంబును = బాణములుగలదియును; అనూనప్రసూననిర్భరగర్భావిర్భూత - అనూన = వెలితిలేని; ప్రసూన = పూల; నిర్భర = నిండు; గర్భ = గర్భములనుండి; ఆవిర్భూత = వెలువడిన; సురభిపరాగపటలపటఘటిత - సురభి = మనోజ్ఞమైన; పరాగ = పుప్పొడి; పటల = రేణువులసమూహమనెడి; పట = తెరచే; ఘటిత = కప్పబడిన; నభోమండలంబునునమందనిష్యంద -

నభోమండలంబునున్ = ఆకాశమును; అమంద = మిక్కిలి; నిష్యంద = చిందుతున్న; **మరందబిందుసందోహ కందళిత చిత్తమత్తమధుపసంకుల** - మరంద = మకరందపు; బిందు = చుక్కల; సందోహ = జడిచే; కందళిత = తడసిన; చిత్త = మనసులు; మత్త = మత్తెక్కిన; మధుప = తుమ్మెదలచే; సంకుల = వ్యాపింపచేయబడిన; **ఝుంకారముఖరిత** - ఝుంకార = ఝుంమను శబ్దముచే ; ముఖరిత = మారుమోగుచున్న; **సకలదిశావలయంబును** - సకల = సమస్తమైన; దిశావలయంబును = దిక్చక్రమును; **నిరంతరధారాళరసభరిత** - నిరంతర = దట్టమైన; ధారాళ = ఎడతెగని; రస = పలరసముచే; భరిత = నిండిన; **పరిపక్వఫలానుభవప్రభావ** - పరిపక్వ = బాగుగాపండిన; ఫల = పండ్లను; అనుభవ = ఆరగించిన; ప్రభావ = ప్రభావమువలన; **సమ్మోదవాదశుక** - సమ్మోదిత = మిక్కలి సంతోషమునిండిన; వాద = శబ్దములు పలుకుచున్న; శుక = చిలుక; ప్రముఖ = మొదలైన; **పతంగకోలాహలంబునునై** - పతంగ = పక్షుల; కోలాహలంబును = కలకలారావముగలదియును; ఐ = అయ్యి; మధుమాసంబు = చైత్రమాసము; **సర్వజన** - సర్వ = సమస్తమైన; జన = వారి; **మనోహరంబునునై** - మనోహరంబును = మనసులను రంజిల్లజేసెడిది; ఐ = అయ్యి; నిఖిల = సమస్తమైన; **వనపాదపంబులనలంకరించె** - వన = ఉద్యానవనముల యొక్క; పాదపంబులన్ = చెట్లను; అలంకరించెన్ = అలంకరించెను; **అయ్యవసరంబుననజామిళుండు** - ఆ = ఆ; అవసరంబున = సమయమునందు; అజామిళుండు = అజామిళుడు; **పితృనిర్దేశంబునంగుశసమిత్పుష్పఫలార్థంబు** - పితృ = తండ్రి; నిర్దేశంబునన్ = ఆజ్ఞ ప్రకారము; కుశ = దర్భలు; సమిత్ = వంటచెరకు; పుష్ప = పూలు; ఫల = పండ్లు; అర్థంబున్ = కొరకై; **వనంబునకరిగి** - వనంబున్ = అడవి; కున్ = కు; అరిగి = వెళ్ళి; తిరిగి = వెనుకకు; వచ్చు = వచ్చెడి; **సమయంబుననొక్క** - సమయంబునన్ = సమయమునందు; ఒక్క = ఒక; **లతాభవనంబున** - లతాభవనంబునన్ = పొదరిల్లునందు;

6-96-| **బద్ధానురాగయై** - బద్ధ = మిక్కిలి; అనురాగ = అనురాగముగలది; ఐ = అయ్యి; స్మర = మన్మథ; **యుద్ధంబునకలరుబుద్ధినురుకామకళాసిద్ధి** - యుద్ధంబున్ = క్రీడ; కున్ = కి; అలరు = అలరారే; బుద్ధిన్ = మనసుతో; ఉరు = అధికముగ; కామకళ = కామకళ యందు; సిద్ధి = నేర్పు కలిగినవాడు; **యగు** - అగు = అయిన; **వృషలితోఁబ్రియవృద్ధిం దగఁగూడియున్న** - వృషలి = శూద్రజాతిస్త్రీ; తోన్ = తోటి; ప్రియ = ప్రేమ; వృద్ధిన్ = పెరిగిపోగా; తగన్ = తగినట్లు; కూడియున్న = కలసి యున్న; **విటునొరుఁగాంచెన్** - విటుని = విటుడిని; ఒరు = ఒకనిని; కాంచెన్ = చూసెను;

6-97-| భటునిన్ = పనివాడిని; **రతిశాస్త్రకళార్భటునిన్** - రతిశాస్త్ర = కామశాస్త్రము యనెడి; కళ = కళ యందు; ఆర్భటునిన్ = ఆర్భాటము చేయువానిని; **వరయౌవనానుభవమదవిభవోద్భటునిన్** - వర = ఉత్తమమైన; యౌవనానుభవ = సురత; అనుభవ = అనుభవముచే; మద = గర్వము యొక్క; విభవ = వైభవముచే; ఉద్భటునిన్ = పొంగిపొర్లుచున్నవానిని; **సురతేచ్ఛాసంఘటునిన్** - సురత = స్త్రీసంగమమందు; ఇచ్ఛా = యథేచ్ఛగా; సంఘటునిన్ = కలియుచున్నవానిని; **విగతాంబరోరుకటునిన్** - విగత = విడిచిన; అంబర = బట్టగల; ఊరు = తొడలు; కటునిన్ = కటిప్రదేశముగలవానిని; విటునిన్ = విటుడిని;

6-98-| **హేలాఘూర్ణితనేత్రతో** - హేల = కల్లు, సారాయి వలన; ఘూర్ణిత = తిరుగుచున్న; నేత్ర = కన్నులు; తో = తోటి; **మదనతంత్రారంభసంరంభతో** - మదన = కామ; తంత్ర = తంతు; ఆరంభ = ఆరంభించెడి; సంరంభ = ఆతృత; తో = తోటి; **ఖేలాపాలనయోగ్యభ్రూవిభవతోఁగీర్ణాలకాజాలతో** - ఖేలా = క్రీడ; పాలన = నడుపుటకు; యోగ్య = తగిన; భ్రూ = కనుబొమల; విభవ = వైభవము; తోన్ = తోటి; కీర్ణ = చెదరిన; అలక = ముంగురుల; జాల = సమూహము; తో = తోటి; **హేలాలింగన** - హేల = విలాసముగా; ఆలింగన = కౌగలింతల; భంగి = భంగిమలను; **వేషవతితోఁనిచ్ఛావతీమూర్తితోఁ గేళిందేలుచునున్నవానిఁగనెఁబుంఖీభూతరోమాంచుఁడై** - వేషవతి = ధరించినయామె; తో = తోటి; ఇచ్ఛావతీ = కాముకత్వము; మూర్తి = రూపుదాల్చిన యామె; తో = తోటి; కేళిన్ = (కామ) క్రీడయందు; తేలుచున్న = మునిగితేలుచున్న; వానిన్ = ఆమెను; కనెన్ = చూసెను; పుంఖీభూత = నిక్కబొడిచిన; రోమ = రోమముల; అంచుడు = వరుసలుగలవాడు; ఐ = అయ్యి;

6-99-| కలికి = (ఆ) స్త్రీ యొక్క; **వరుమదనకదనపుఁబలుకులకలకలముబెడఁగుపడు** - వరు = ప్రియుని; మదనకదనపు = రతిక్రీడయొక్క; పలుకుల = మాటల; కలకలము = కలకలారావము; బెడగుపడు = మనోజ్ఞమగు; మేఖల = మొలనూలు యందలి; **మువ్వలరవళిఁదగిలి** - మువ్వల = మువ్వల; రవళిన్ = చిరుశబ్దములకు; తగిలి = తగుల్కొని; **గతిగొనఁగలకంఠి** - గతిగొనన్ = తాళముచేయగా; కలకంఠి = స్త్రీ; **రతంబుసలుపు** - రతంబున్ = కామకేళి; సలుపు = చేసెడి; **గమకముఁగనియెన్** - గమకము = యత్నములను; కనియెన్ = చూసెను;

6-100-| **కవకవనై** - కవకవను = కవకవమనెడి ధ్వనించునవి; ఐ = అయ్యి; పదనూపుర = కాలిగజ్జలు; **రవరవలాగుబ్బుకొన్న** - రవరవలు = ధ్వనులు; ఆగుబ్బుకొన్న = అతిశయించుతున్న; **రతిపతిగతులంజివచివనై** - రతిపతి = మన్మథ; గతులన్ = క్రీడలో; చివచివన్ = చివచివలాడెడిది; ఐ = అయ్యి; **విటుచెవులకు** - విటు = విటుని; చెవులు = చెవుల; కున్ = కు; రవళిన్ = చిరుశబ్దముతో; **రతిసల్పురతుల** - రతిన్ = సంగమించుటను; సల్పు = సలుపెడి; రతుల = అనురాగపు; **రవరవగనియెన్** - రవరవన్ = స్పర్థను; కనియెన్ = కాంచెను;

6-101-| **కురులళికంబుపైనెగయఁగ్రొమ్ముడి** - కురులు = వెంట్రుకలు; అళికంబు = నుదుటి; పైన్ = మీద; ఎగయన్ = ఎగిరిపడుతుండగ; క్రొమ్ముడి = జుట్టుముడి; **వీడఁగ** - వీడగన్ = విడిపోగా; **గుబ్బదోయిపై** - గుబ్బదోయి = స్తనద్వయము; పైన్ = మీద; సరములు = హారములు; **చౌకళింపఁగటిసంగతి** - చౌకళింపన్ = గంతులువేయుచుండగ; కటి = కటిప్రదేశమును; సంగతి = కూడిన; మేఖల = మొలనూలు; తాళగింప = తాళమువేయుచుండగ; **సత్కరవర కంకణావళులు** - సత్ = మంచి; కర = చేతి; వర = శ్రేష్టమైన; కంకణ = గాజుల; ఆవళులు = సమూహములు; **గర్జిలఁగౌనసియాడ** - గర్జిలన్ = గలగలలాడుచుండగ; కౌను = నడుము; అసియాడ = ఊగిసలాడుచుండగ; **మీఁదుగా** - మీదుగాన్ = పైనుండి; మరునివినోదముల్ = సరతక్రియలు; **సలిపె** - సలిపెన్ = జరిపెను; మానిని = స్త్రీ; **యౌవ్వనగర్వరేఖతోన్** - యౌవన = యౌవనముయొక్క; గర్వరేఖ = గర్వపుగుర్తుల; తోన్ = తోటి;

6-102-। మవ్వపుసుకుమారాంగిని - మవ్వపు = కోమలపు; సుకుమార = సుకుమారమైన {సుకుమారాంగని - సుకుమారమైన దేహముగలామె, స్త్రీ}; అంగిని = దేహముగలామె; జవ్వనినుపగూహనాది - జవ్వనిన్ = స్త్రీని; ఉపగూహన = కౌగలింత; ఆది = మొదలగు; సముచిత = తగినట్టి; రతులన్ = రతిక్రీడలందు; నివ్వటిలుదానిఁగని - నివ్వటిలు = అతిశయించుతున్న; దానిన్ = ఆమెను; కని = చూసి; మదినువ్విళ్ళూరంగ - మదిన్ = మనసు; ఉవ్విళ్ళూరంగ = ఉవ్విళ్లూరుతుండగ; మన్మథోద్దీపనుఁడై - మన్మథ = కామము; ఉద్దీపనుడు = ఉద్రేకించినవాడు; ఐ = అయ్యి;

6-103-। బహుళదృక్పరిపాకమోహనిబద్ధుఁడౌచు - బహుళ = అనేకమైనవిధముల; దృక్ = చూపులనెడి; పరిపాక = పండిన; మోహ = మోహముచే; నిబద్ధుడు = బంధింపబడినవాడు; ఔచున్ = అగుచు; మనంబులో - మనంబు = మనసు; లోన్ = లో; సహజకర్మము = స్వధర్మము; వేదశాస్త్రము = వేదశాస్త్రము; సాత్త్వికంబుఁదలంచి - సాత్త్వికంబున్ = సాత్త్వికస్వభావములు; తలచి = తలచుకొని; తన్నిహితచిత్తము - తత్ = ఆమె యందు; నిహిత = లగ్నమైన; చిత్తమున్ = మనసును; పట్టిపట్టఁగనేరఁడయ్యె - పట్టిపట్టగనేరడయ్యెన్ = పట్టియుంచుకొనలేకపోయెను; సదామనోగహనమందు - సదా = అస్తమానూ; మనస్ = మనసు యనెడి; గహనము = అడవి; అందున్ = అందు; మరుండు = మన్మథుడు; పావకుకైవడింజరియింపగాన్ - పావకున్ = అగ్ని; కైవడిన్ = వలె; చరియింపగన్ = తిరుగుచుండగ;

6-104-| ఆ = ఆ; లీలావతిగండపాళికలపై - లీలావతి = విలాసవతి యొక్క; గండపాళికల = నిండుచెక్కిళ్ళ; పైన్ = మీద; హాసప్రసాదంబుపైనాలోలాలకపంక్తిపైనళికపైనాకర్ణదృగ్భూతిపై - హాసప్రసాదంబు = చిరునవ్వుచిలకరింపు; పైన్ = మీద; ఆలోల = ఊగుతున్న; అలక = ముంగురులు; పంక్తి = వరుసల; పైన్ = మీద; అళిక = నుదురు; పైన్ = మీద; ఆకర్ణ = చెవులవరకు సాగిన; దృక్ = కన్నుల; భూతి = వైభవము; పై = మీద; హేలాపాది - హేల = విలాసమును; ఆపాది = కూడుతున్; కుచద్వయోరుకటిపై - కుచ = స్తనముల; ద్వయ = జంట; ఊరు = తొడలు; కటి = కటిప్రదేశముల; పై = మీద; నిచ్చల్ = నిత్యము; పిసాళింపఁగా - పిసాళింపగా = కోరికలు చెలరేగుతుండగా; జాలింబొందుచునాత్మఁగుందుచు - జాలిన్ = జాలిని; పొందుచు = చెందుతూ; ఆత్మన్ = మనసున; కుందుచున్ = కుంగిపోతూ; మనోజాతానలోపేతుఁడై - మనస్ = మనసున; జాత = పుట్టిన; అనల = అగ్ని; ఉపేతుడు = కలవాడు; ఐ = అయ్యి;

6-105-| మఱి = ఇంకను; కులాచారవర్తన - కుల = వంశ; ఆచార = ఆచారములప్రకారము; వర్తన = నడచుట; మాటుచేసి = వెనకపెట్టి; పరఁగుపిత్రర్థములు - పరగు = ప్రసిద్ధములైన; పిత్ర = తండ్రి యొక్క; అర్థములు = సంపదలు; దానిపాలుచేసి - దాని = ఆమె; పాలుచేసి = పరముజేసి; సాధులక్షణగుణవృత్తిఁజాలుచేసి - సాధు = సాధుత్వ; లక్షణ = లక్షణముల; గుణ = సుగుణమల; వృత్తి = వర్తనను; చాలుచేసి = చాలించి; లోలలోచనపసఁజెంది - లోల = చంచలమైన; లోచన = కన్నులగలామె; పసజెంది = రుచిమరగి; లోలుఁడయ్యె - లోలుడు = చలించిపోయినవాడు; అయ్యె = అయ్యెను;

6-106-| శ్యామను = యౌవనవతిని; సుమాస్త్రఖేలన - సుమాస్త్ర = మరుని {సుమాస్త్ర - పూలబాణములవాడు, మన్మథుడు}; ఖేలన = క్రీడ యందు; కామను = కోరికకలామెను; సుగుణాభిరామఁగమనీయగుణస్తోమ - సుగుణ = మంచిగుణములతో;

అభిరామను = మనోజ్ఞమైనామెను; కమనీయ = చక్కటి; గుణ = గుణములు; స్తోమను = కలిగినామెను; **నిజభామనొల్లక** - నిజ = తన యొక్క ; భామను = భార్యను; ఒల్లక = అంగీకరింపక; ధామమున = ఇంటిలో; **నటించెఁగ్రించుఁదనమున** - నటించె = తిరిగెను; క్రించుదనమునన్ = నీచత్వముతో; **జడుఁడై** - జడుడు = తెలివితక్కువవాడు; ఐ = అయ్యి;

6-107-| **బంధులఁదిట్టి** - బంధులన్ = బంధువులను; తిట్టి = దూషించి; **సజ్జనులఁబాధలఁబెట్టి** - సజ్జనులన్ = మంచివారిని; బాధలబెట్టి = బాధించి; **యనాథకోటిఁబెంపందెలుచుట్టి** - అనాథ = దిక్కులేనివారి; కోటిన్ = సమూహములను; పెంపున్ = నాశనముచేసెడి; పందెలు = జూదరులతో; చుట్టి = స్నేహము చేసి; **యీరములుపట్టి** - ఈరములు = పొదలలో; పట్టి = దూరి యుండి; పథంబులుగొట్టి = దారిదోపిడీలుచేసి; దిట్ట = ఆరితేరినవాడు; **యై** - ఐ = అయ్యి; **నిందలకోర్చి** - నిందలు = తిట్లు; కున్ = కు; ఓర్చి = ఓర్చుకొనుచు; **సాధులకు** - సాధుల = సాధుజనుల; కున్ = చేత; **నిందితుఁడై** - నిందితుండు = నిందింపబడువాడు; ఐ = అయ్యి; **గడియించువిత్తమా** - గడియించు = సంపాదించెడి; విత్తము = ధనమును; ఆ = ఆ; **సుందరికిచ్చి** - సుందరి = స్త్రీ; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చివేసి; **మచ్చికలునొంపెదఁగూర్చి** - మచ్చికలు = చనువుల; నొంపు = అందమును; ఎదన్ = మనసున; కూర్చి = కూర్చుకొని; **వసించెఁదత్కృపన్** - వసించె = జీవించెను; తత్ = ఆమె; కృపన్ = దయతో;

6-108-| **సముచితశ్రుతిచర్చఁజర్చింపనొల్లక** - సముచిత = (తనకు) తగిన; శ్రుతి = వేదశాస్త్ర; చర్చన్ = చర్చలను; చర్చింపన్ = చర్చించుటకు; ఒల్లక = ఒప్పుకొనక; **సతికుచద్వయచర్చఁజర్చజేయుదర్కకర్కశపాఠతర్కంబుగాదని** - సతి = భార్య; కుచ = స్తనముల; ద్వయ = జంట యొక్క; చర్చన్ = గంధపుపూతను; చర్చజేయు = చర్చించును; తర్క = తర్కశాస్త్రపు; కర్కశ = కఠినమైన; పాఠ = పాఠముల; తర్కంబు = ఆలోచనలను; కాదని = ఒప్పుకొనక; **కలికితోఁబ్రణయతర్కంబుజేయు** - కలికి = స్త్రీ; తోన్ = తోటి; ప్రణయ = ప్రణయవిషయములను; తర్కంబుజేయు = చర్చించును; **స్మృతిపదవాక్యసంగతిగాక** - స్మృతి = ధర్మశాస్త్రములందలి; వాక్య = సూక్తుల; సంగతిన్ = విషయములను; కాక = కాకుండగ; **తత్సతిపదవాక్యసంగతి** - తత్ = ఆ; సతి = స్త్రీ; వాక్య = మాటల; సంగతిన్ = విషయమై; **పరఁగజేయు** - పరగజేయు = తెలుపుతుండును; **నాటకాలంకార** - నాటక = నాటకములు; అలంకార = అలంకారశాస్త్రములను; **నైపుణంబుడిగి** - నైపుణంబు = నేర్పును; ఉడిగి = వదలివేసి; **తన్నాటకాలంకారపాటిఁదిరుగుఁబరఁగఁజిరకాల మీరీతిఁ బాపనియతి** - తత్ = ఆ; నాటకాలంకారపాటిన్ = నాటకాలాడినిగూడి; తిరుగున్ = తిరుగును; పరగ = ప్రసిద్ధముగ; చిరకాలము = అదికమైన కాలము; ఈ = ఈ; రీతిన్ = విధముగ; పాప = పాపపు; నియతిన్ = విధానములతోటి;

6-108.1-|=రమణ = ప్రీతిగా; **దాసీకుటుంబభారము** - దాసీ = దాసీ యొక్క ; కుటుంబ = కుటుంబము యొక్క; భారమును = బరువును; వహించి = మోసి; **యది** - అది = ఆమె; **కుటుంబినిగాఁగఁబాపాత్ముఁడగుచునశుచియును** - కుటుంబిని = సంతానవతి; కాగన్ = అవ్వగా; పాపాత్ముడు = పాపాత్ముడు; అగుచున్ = అగుచు; అశుచియును = అశుభ్రమైనవాడును; **దుష్టవర్తనుఁడై** - దుష్టవర్తనుడు = చెడుప్రవర్తనగలవాడు; ఐ = అయ్యి; మెలంగె = వర్తిల్లెను;

6-109-| అటుగాన = అందుచేత; పాపకర్మునిఁగుటిలుని - పాపకర్మునిన్ = పాపపుపనులుచేయువానిని; కుటిలుని = వంకరబుద్ధివానిని; సుజనార్తు - సుజన = మంచివారికి; ఆర్తున్ = బాధించువానిని; ధూర్తుఁగ్రూరుని - ధూర్తునిన్ = తిట్టదగినవానిని; క్రూరునిన్ = క్రూరపుబుద్ధిగలవానిని; నేమారటమునఁగొని - నేము = మేము; ఆరాటమునన్ = ఆర్భాటముతో; కొని = తీసుకొని; యేగెదమంతట - ఏగెదము = పోయెదము; అంతటన్ = దానితో; దండమువలననితఁడు - దండము = శిక్ష; వలన = మూలమున; ధన్యతనొందున్ - ధన్యతన్ = పవిత్రతను; ఒందున్ = పొందును;

6-110-| ఇట్లు = ఈ విధముగ; పలుకుచున్న = మాట్లాడుతున్నట్టి; యమదూతల - యమదూతలన్ = యమదూతలను; వారించి = ఆపి; నయకోవిదులైన - నయకోవిదులు = మిక్కిలిజ్ఞానముగలవారు; ఐన = అయిన; భగవద్దూతలిట్లనిరి - భగవత్ = భగవంతుని; దూతలు = దూతలు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి;

6-111-| అవురా = ఔరా; ధర్మవివేక - ధర్మ = ధర్మాధర్మ; వివేక = విచక్షణ; ప్రవరుల = శ్రేష్ఠుల; పసగానఁబడియెఁబాపము - పస = సామర్థ్యము; కానబడియె = తెలిసిపోయినది; పాపము = పాపము; పుణ్యోద్భవుల - పుణ్య = పుణ్యము; ఉద్భవులన్ = కలిగినవారిని; యదండ్యులదండన - అందున్ = వారిలో; అదండ్యులన్ = దండనార్హులాకానివారిని; దండన = దండించెడి; వివరంబొనరింపఁబడియె - వివరంబున్ = వివరములు; ఒనరింపబడియె = చేయబడెను; విధి = చేయవలసినవిధి; యెఱుఁగమిచేన్ - ఎఱుగమి = తెలికపోవుట; చేన్ = చేత;

6-112-| సములునుసాధులున్ - సములు = సమబుద్ధిగలవారు; సాధులున్ = సాధుస్వభావులును; విహితశాసనులునున్సుదయాళురున్ - విహిత = విధింపబడిన; శాసనులున్ = నియమములుగలవారు; సుదయాళురున్ = మంచిదయగలవారు; శుభోత్తమగుణులైన - శుభ = శుభకరమైన; ఉత్తమ = ఉత్తమమైన; గుణులు = గుణములుగలవారు; ఐన = అయిన; యట్టి - అట్టి = అటువంటి; తలిదండ్రులు - తల్లిదండ్రులు = తల్లిదండ్రులు; బిడ్డలకెగ్గుజేయుచోఁగ్రమమున - బిడ్డలు = సంతానమున; కున్ = కు; ఎగ్గు = అపకారము; చేయుచో = చేయుచున్నట్లయిన; క్రమమునన్ = పద్ధతిగా; వారలెవ్వరికిఁగైకొని - వారలు = వారు; ఎవ్వారి = ఎవరి; కిన్ = కి; కైకొని = చేపట్టి; కుయ్యిడఁజాలువారు - కుయ్యిడజాలువారు = మొరపెట్టుకొనగలరు; సంభ్రమమున - సంభ్రమమునన్ = తొట్రుపాటుతో; మీమనంబులఁదిరంబుగఁజర్చ - మీ = మీ యొక్క; మనంబులన్ = మనసులలో; తిరంబుగన్ = స్థిరముగ; చర్చన్ = తరచిఆలోచించుట; యొనర్చి - ఒనర్చి = చేసి; చూడుఁడా - చూడుడా = చూడండి;

6-113-| ఎఱుకగలుగునాతఁడేది - ఎఱుకగలుగునాతడు = తెలిసినవాడు, జ్ఞాని; ఏది = ఏదైతే; యొనర్చిననది - ఒనర్చినన్ = చేసినచో; అది = దానిని; యొనర్తురితరులైన - ఒనర్తురు = చేసెదరు; ఇతరులైన = మిగిలిన; వారలతఁడు - వారలు = వారు; అతడు = అతడు; సత్యమిట్టిదనెనేని - సత్యము = సత్యము; ఇట్టిది = ఇది; అనెను = అనిన; ఏని = చో; లోకంబుదత్ప్రవర్తనమునఁదగిలి - లోకంబు = లోకము; తత్ = ఆ; ప్రవర్తనమునన్ = నడవడికను; తగిలి = లగ్నమై; యుండు - ఉండు = ఉండును;

6-114-| **నెమ్మిఁదొడలమీఁద** - నెమ్మిన్ = ప్రేమగా; తొడల = తొడల; మీద = పైన; నిద్రించు = నిద్రపోవుచున్న; చెలికాని = స్నేహితుని; **నమ్మఁదగినవాఁడు** - నమ్మదగినవాడు = నమ్మకస్తుడు; నయము = న్యాయమును; విడిచి = వదలేసి; **ద్రోహబుద్ధిఁజంపదొడరునే** - ద్రోహ = మోసపు; బుద్ధిన్ = బుద్ధితో; చంపన్ = చంపుటకు; తొడరునె = యత్నించునా; **యెందైనఁబ్రీతి** - ఎందైనన్ = ఎక్కడైనను; ప్రీతి = ప్రేమ; లేక = లేకుండగ; ధర్మదూతలార = యమదూతలారా;

6-115-| **చిత్తమెల్లనిచ్చి** - చిత్తము = మనసు; ఎల్లన్ = అంతయును; ఇచ్చి = సమర్పించి; **చెలితనంబున** - చెలితనంబునన్ = స్నేహముతో; వచ్చి = చేరి; నచ్చి = ఇష్టముగా; కలయమెచ్చి = మిక్కిలిగా కీర్తించి; **నమ్మువానిఁగరుణగలుగువాఁడు** - నమ్మువానిన్ = నమ్మెడివానిని; కరుణగలుగువాడు = దయామయుడు; **కడుసౌమ్యుఁడగువాఁడు** - కడు = మిక్కలి; సౌమ్యుడగువాడు = సౌమ్యుడు; **చింతజెయకెట్లు** - చింతజేయక = ఆలోచించక; ఎట్లు = ఏవిధముగ; **చెఱుపనేర్చు** - చెఱుపన్ = పాడుచేయ; నేర్చు = యత్నించును;

6-116-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

6-117-| **ఈతఁడు** - ఈతడు = ఇతడు; **కోటిసంఖ్యలకునెక్కుడుపుట్టువులందుంజెంది** - కోటిసంఖ్యల = కోటి; కున్ = కంటె; ఎక్కుడు = ఎక్కువైన; పుట్టువులు = జన్మములు; అందున్ = లో; చెంది = జన్మించి; **యాయాతములైన** - ఆయతములు = వచ్చిపడినవి; ఐన = అయినట్టి; **పాపనివహంబులనన్నిటిఁబాఱఁదోలెఁబ్రఖ్యాతమతిన్** - పాప = పాపపు; నివహంబులన్ = సమూహములను; అన్నిటిన్ = సమస్తమును; పాఱదోలెన్ = పోగొట్టుకొనెను; ప్రఖ్యాత = ఖ్యాతికెక్కిన; మతిన్ = బుద్ధితో; **మహామరణకాలమునన్** - మహా = గొప్పగ; మరణ = మరణించెడి; కాలమునన్ = సమయములో; **హరిపుణ్యనామసంభూతసుధామయాద్భుతవిభూతికరాక్షరసంగ్రహంబునన్** - హరి = నారాయణుని; పుణ్య = పుణ్యవంతమైన; నామ = నామము వలన; సంభూత = పుట్టిన; సుధామయ = అమృతమయ; అద్భుత = అద్భుతమైన; విభూతిన్ = వైభవమును; కర = కలిగించెడి; అక్షర = అక్షరముల; సంగ్రహంబునన్ = కూర్పుతోటి;

6-118-| **బ్రహ్మహత్యానేక** - బ్రహ్మహత్య = బ్రహ్మహత్య మొదలైన; అనేక = అనేకమైన; **పాపాటవులకగ్నికీలలు** - పాప = పాపములు యనెడి; అటవులు = అడవుల; కున్ = కి; అగ్నికీలలు = నిప్పులమంటలు వంటివి; **హరినామకీర్తనములు** - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు; **గురుతల్పకల్మషక్రూరసర్పములకుఁగేకులు** - గురు = గురువు; తల్ప = భార్యాసంగమ; కల్మష = పాపము యనెడి; క్రూర = క్రూరమైన; సర్పములు = పాములకు; కేకులు = నెమళ్ళు వంటివి; **హరినామకీర్తనములు** - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు; **తపనీయచౌర్యసంతమసంబునకు** - తపనీయ = బంగారమును; చౌర్య = దొంగతనము యనెడి; సంతమసంబున్ = చిక్కటి చీకట్ల; కున్ = కు; **సూర్యకిరణముల్** - సూర్య = సూర్యుని; కిరణముల్ = కిరణములవంటివి; **హరినామకీర్తనములు** - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు;

మధుపానకిల్బిషమదనాగసమితికిఁగేసరుల్ - మధుపాన = మధ్యముత్రాగిన; కిల్బిష = పాపము యనెడి; మద = మదించిన; నాగ = ఏనుగుల; సమితి = సమూహమున; కిన్ = కి; కేసరుల్ = సింహముల వంటివి; హరినామకీర్తనములు - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు;

6-118.1-| మహితయోగోగ్రనిత్యసమాధివిధులనలరు - మహిత = గొప్ప; యోగ = యోగములలో; ఉగ్ర = తీవ్రమైనవాని; నిత్య = శాశ్వతమైన; సమాధి = సమాధి; విధులన్ = కర్మములందు; అలరు = అలరారెడి; బ్రహ్మాది - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగు; సురలకునందరాని - సురలు = దేవతల; కున్ = కు; అందరాని = అందకోలేని; భూరినిర్వాణసామ్రాజ్యభోగభాగ్యఖేలనంబులు - భూరి = అత్యంతగొప్పదైన; నిర్వాణ = మోక్ష; సామ్రాజ్య = సామ్రాజ్యము యొక్క; భోగ = భోగములు; భాగ్య = భాగ్యములతోకూడిన; ఖేలనంబులు = విలాసములు; హరినామకీర్తనములు - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు;

6-119-| ముక్తికాంతైకాంత - ముక్తి = మోక్షమనెడి; కాంత = స్త్రీతోటి; ఏకాంత = ఏకాంతమైన; మోహనకృత్యముల్ - మోహన = మనోహరమైన; కృత్యముల్ = పనులు యనెడి; కేలిమై = క్రీడలవంటివి; హరినామకీర్తనములు - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు; సత్యలోకానందసౌభాగ్యయుక్తముల్ - సత్యలోక = సత్యలోకపు; ఆనంద = ఆనందములు; సౌభాగ్య = సౌభాగ్యములతో; యుక్తములు = కూడినవియైన; కేలిమై = క్రీడలవంటివి; హరినామకీర్తనములు - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు; మహితనిర్వాణసామ్రాజ్యాభిషిక్తముల్ - మహిత = గొప్ప; నిర్వాణ = మోక్ష; సామ్రాజ్య = సామ్రాజ్యపు; అభిషిక్తములు = పట్టాభిషేకముల; కేలిమై = క్రీడలవంటివి; హరినామకీర్తనములు - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు; బహుకాలజనితతపఃఫలసారముల్ - బహు = అదికమైన; కాల = కాలము; జనిత = కలిగిన; తపః = తపస్సుయొక్క; ఫలసారముల్ = ఫలితముల; కేలిమై = క్రీడలవంటివి; హరినామకీర్తనములు - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు;

6-119.1-| పుణ్యమూలంబులనపాయ - పుణ్య = పుణ్యములకు; మూలంబులు = కారణభూతములు; అనపాయ = ఎడబాటులేని; పోషకంబులభిమతార్థంబులజ్ఞానహరణ - పోషకంబులు = పోషించునవి; అభిమత = కోరిన; అర్థంబులు = కోరికలు; అజ్ఞాన = అజ్ఞానమును; హరణ = హరించుట; కరములాగమాంతోపలబ్ధంబులమృతసేవలార్తశుభములు - కరములు = చేయునవి; ఆగమాంత = వేదాంతమున; ఉపలబ్దంబులు = లభించెడివి; అమృత = అమృతమును; సేవలు = సేవించుటలు; ఆర్త = బాధలలోనుండువారికి; శుభములు = శుభకరమైనవి; హరినామకీర్తనములు - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; కీర్తనములు = కీర్తించుటలు;

6-120-| కామంబు = కోరదగినది; పుణ్యమార్గస్థేమంబు - పుణ్య = పుణ్యవంతమైన; మార్గ = విధానమునకు; స్థేమంబు = స్థిరమైన స్థానములు; మునీంద్రసాంద్రచేతస్సరసీధామంబు - ముని = మునులలో; ఇంద్ర = ఇంద్రునివంటివారి; సాంద్ర =

చిక్కటి; చేతస్ = మనసు యనెడి; సరసీ = సరస్సుల; ధామంబులు = నివాసములు; విష్ణునిర్మలనామంబుఁదలచువాఁడు - విష్ణు = విష్ణుమూర్తియొక్క; నిర్మల = స్వచ్ఛమైన; నామంబున్ = నామములను; తలచువాడు = స్మరించెడివాడు; నాథుఁడుగాడే - నాథుడు = తననుమించినవాడులేనివాడు; కాడే = కాడాఏమి;

6-121-| డెందంబు = మనసు; పుత్రువలనంజెందినదని - పుత్రు = కుమారుని; వలనన్ = వలన; చెందినది = సంబంధించినది; అని = అని; తలఁప - తలపన్ = అనుకొన; వలదు = వద్దు; శ్రీపతిపేరే - శ్రీపతి = నారాయణుని {శ్రీపతి - శ్రీ (లక్ష్మీదేవి) పతి (భర్త), విష్ణువు}; పేరు = నామమును; ఏ = ఎట్టి; చందమునసైనఁబలికిన - చందమునన్ = విధముగ; ఐనన్ = అయినప్పటికిని; పలికిన = పలికినట్లయిన యెడల; నందకధరుఁడందుఁగలఁడు - నంధకధరుడు = నారాయణుడు {నంధకధరుడు - నంధకము యనెడి ఖడ్గమును ధరించెడివాడు , విష్ణువు}; అందున్ = దానిలో; కలడు = ఉన్నాడు; నాథుండగుచున్ - నాథుండు = పాలించెడివాడు; అగుచున్ = అగుచూ;

6-122-| బిడ్డపేరు - బిడ్డ = పుత్రుని; పేరు = పేరు; పెట్టి = తో; పిలుచుట = పిలుచుట; విశ్రామ = కాలక్షేపపు; కేళిసైన - కేళిన్ = ఆటలకి; ఐనన్ = అయినప్పటికిని; మిగులఁగేలినయినఁబద్యగద్య - మిగులన్ = మిక్కిలి; గేలిన్ = పరిహాసమునకు; అయినన్ = అయినప్పటికిని; పద్యగద్య = కావ్యరూపములు; గీతభావార్థములనైనఁగమలనయనుఁ దలఁపఁగలుషహరము - గీత = కీర్తనలలోని; భావ = భావములు; అర్థములన్ = అర్థములతో; ఐనన్ = అయినప్పటికిని; కమలనయను = నారాయణుని {కమలనయనుడు - కమలముల వంటి నయనములుగలవాడు , విష్ణువు}; తలపన్ = స్మరించిన; కలుష = (అవి) పాపములు; హరము = నశింపజేయును;

6-123-| కూలినచోటఁగొట్టుపడికుందినచోట - కూలిన = కూలబడిపోయిన; చోటన్ = సమయములోను; కొట్టుబడి = దెబ్బతిని; కుందిన = కుంగిపోయిన; చోటన్ = సమయములోను; మహాజ్వరాదులంబ్రేలినచోట - మహా = పెద్దపెద్ద; జ్వర = జ్వరము; ఆదులన్ = మొదలగువాని యందు; ప్రేలిన = పేగుతున్న; చోటన్ = సమయములోను; సర్పముఖ - సర్ప = పాము; ముఖ = మొదలైన; పీడలనందినచోటనార్తులై - పీడలన్ = బాధలను, పీడించువానిని; అందిన = చెందిన; చోటన్ = సమయములోను; ఆర్తులు = దుఃఖపడువారు; ఐ = అయ్యి; తూలినచోట - తూలిన = చలించిపోయిన; చోటన్ = సమయములోను; విష్ణు - విష్ణున్ = నారాయణుని {విష్ణువు - వెన్నుడు , ఇతని సారథి దారకుడు తేరు శతానందము గుఱ్ఱములు సైన్య సుగ్రీవ మేఘ పుష్ప వలాహకములు }; భవదూరునిఁబేర్కొనిరేని - భవదూరునిన్ = నారాయణుని {భవదూరుడు - భవబంధములను దూరముచేయువాడు, విష్ణువు}; పేర్కొనిరి = స్మరించిరి; ఏని = అయినచో; మీఁదనక్కాలుని - మీదన్ = ఆపైన; కాలుని = యముని; యాతానావితతిఁగానరు - యాతన = తీవ్రవేదనల, కారియపెట్టుటల; వితతిన్ = సమూహమును; కానరు = చూడరు; పూనరు = పొందరు; దుఃఖభావముల్ - దుఃఖ = దుఃఖపూరిత; భావముల్ = భావనలను;

6-124-| **అతిపాపములకుఁబ్రయత్నపూర్వకముగఁదనుపాపములకమితంబుగాఁగ** - అతి = మిక్కిలి; పాపముల = పాపముల; కున్ = కు; ప్రయత్నపూర్వకముగన్ = కావాలనిచేసిన; తనుపాపముల = పెద్దపాపముల; కున్ = కు; అమితముగా = మిక్కిలిగా; కాగ = అగునట్లు; **సన్మునివరులచే** - సత్ = మంచి; ముని = మునులలో; వరుల = ఉత్తముల; చేన్ = చేత; **సంప్రోక్తమై** - సంప్రోక్తము = ఉపదేశింపబడినవి; ఐ = అయ్యి; **యుండు** - ఉండు = ఉండెడి; **నిర్మలంబగు** - నిర్మలంబు = స్వచ్ఛమైనవి; అగు = అయిన; **పాపనిష్కృతములుగ్రమరూపముననుపశమనంబులగుఁగాని** - పాప = పాపములను; నిష్కృతములు = ప్రాయశ్చిత్తములు; క్రమరూపమునను = క్రమక్రమముగా; ఉపశమనంబులు = ఉపశమనమునిచ్చునవి; అగున్ = అగును; కాని = కాని; **తత్పాపచయములుదరువ** - తత్ = ఆ; పాప = పాపముల; చయములున్ = సమూహములను; తరువ = తరింప, దాటించ; లేవు = లేవు; **సర్వకర్మంబుల** - సర్వ = సమస్తమైన; కర్మంబులన్ = కర్మలను; **సంహారమొనరించి** - సంహారము = నాశనము; ఒనరించి = చేసి; **చిత్తంబునకుఁదత్త్వసిద్ధినొసఁగునొనరనీశుసేవ** - చిత్తంబున్ = మనసు; కున్ = కు; తత్త్వ = పరతత్త్వ; సిద్ధి = సిద్ధిని; ఒసగు = కలుగజేయును; ఒనరన్ = చక్కగా; ఈశు = భగవంతుని; సేవ = భక్తి;

6-124.1-| **యోగిమానససరోవాసుసేవ** - యోగిమానససరోవాసు = నారాయణుని {యోగిమానససరోవాసుడు - యోగి (యోగులయొక్క) మానస (మనసులనెడి) సరః (సరస్సులందు) వాసుడు (నివసించెడివాడు), విష్ణువు}; సేవ = భక్తి; **హేమవాసుసేవ** - హేమవాసు = నారాయణుని {హేమవాసుడు - కనకాంబరములనుధరించువాడు, విష్ణువు}; సేవ = భక్తి; **వేదవేద్యుసేవ** - వేదవేద్యు = నారాయణుని {వేదవేద్యుడు - వేదములచే వేద్యుడు (తెలియబడువాడు), విష్ణువు}; సేవ = భక్తి; **వేదాంతవిభుసేవ** - వేదాంతవిభు = నారాయణుని {వేదాంతవిభుడు - వేదాంతములు (ఉపనిషత్తాదులు) యందలి విభుడు (ప్రభువు), విష్ణువు}; సేవ = భక్తి; **పరమపురుషపాదపద్మసేవ** - పరమపురుష = నారాయణుని {పరమపురుషుడు - సర్వమునకు పరమైన పురుషుడు, విష్ణువు}; పాద = పాదములనెడి; పద్మ = పద్మముల; సేవ = భక్తి;

6-125-| **హరినెఱుఁగని** - హరిన్ = నారాయణుని; ఎఱుగని = తెలియని; **యా** - ఆ = ఆ; **బాలుఁడు** - బాలుడు = పిల్లవాడు; **హరిభక్తులతోడఁగూడి** - హరి = నారాయణుని; భక్తుల్ = భక్తుల; తోడన్ = తోటి; కూడి = కలిసి; హరి = నారాయణ; **యను** - అను = అనెడి; **వాఁడున్** - వాడున్ = వాడుకూడ; **సరియై** - సరి = సమానము; ఐ = అయ్యి; **దోషములడఁచును గరువలితో నగ్నిదృణముఁగాల్చిన** - దోషములన్ = పాపములను; అడచును = అణచివేయును; కరువలి = గాలి; తోన్ = తోకూడిన; అగ్ని = నిప్పు; తృణమున్ = గడ్డిపరకలను; కాల్చిన = కాల్చివేయు; భంగిన్ = విధముగ;

6-126-| **ఆరయ** - ఆరయన్ = తరచిచూసిన; **వీర్యవంతమగునౌషధమెట్లు** - వీర్యవంతము = బలమైనది; అగు = అయిన; ఔషధము = మందు; ఎట్లు = ఏవిధముగనైతే; **యదృచ్ఛఁగొన్నదచ్చారుగుణంబు** - అదృచ్ఛన్ = చూడకుండగ; కొన్నన్ = తీసుకొన్నప్పటికిని; తత్ = దాని; చారు = మంచి; గుణంబు = గుణములు; **రోగములఁజయ్యనఁబాపెడు** - రోగములన్ = జబ్బులను; చయ్యన = శీఘ్రమే; పాపెడు = పోగొట్టెడు; **మాడ్కిఁబుణ్యవిస్ఫారునినంబుఁజోదరునిఁ**

బామరుఁడజ్ఞుఁడవజ్ఞఁబల్కినన్ - మాడ్కిన్ = విధముగనే; పుణ్యవిస్పారునిన్ = నారాయణుని {పుణ్యవిస్ఫారుడు - పుణ్యములకు విస్ఫారుడు (స్పందించెడివాడు), విష్ణువు}; అంబుజోదరునిన్ = నారాయణుని {అంబుజోదరుడు - అంబుజము (పద్మము) ఉదరుడు (ఉదరమునగలవాడు) , విష్ణువు}; పామరుడు = నీచుడైనను; అజ్ఞుడు = తెలివిలేనివాడు; అవజ్ఞ = తిరస్కారముతో; పలికినను = పలికినప్పటికిని; వారక = తప్పక; తత్ప్రభావము - తత్ = దాని (భగవన్నామ); ప్రభావము = ప్రభావము; ధ్రువంబుగనాత్మగుణంబుఁజూపదే - ధ్రువంబుగన్ = తప్పనిసరిగ; ఆత్మ = తన; గుణంబున్ = స్వభావమును; చూపదే = చూపించదాఏమి;

6-127-| ధ్రుతిదప్పినతఱినిఁబురాకృతమునఁగాకెట్లుదోఁచుఁగేశవుఁడు - ధృతి = వంటిమీదితెలివి; తప్పిన = తప్పిపోయిన; తఱిన్ = సమయమునందు; పురాకృతమునన్ = పూర్వజన్మసుకృతమువలన; కాక = కాకుండగ; ఎట్లు = ఏ విధముగ; తోచున్ = స్మరణకు వచ్చును; కేశవుడు = నారాయణుడు; మదిన్ = మనసునందు; మితి = పరిమితి; లేని = లేనట్టి; జగముఁదాల్చిన - జగమున్ = లోకములను; తాల్చిన = ధరించిన; యతఁడొక్కని - అతడు = అతడు; ఒక్కని = ఒక్కమానవుని; మనములోననడఁగెడువాఁడే - మనము = మనసు; లోననే = లోపల; అడగెడువాడే = అణిగియుండువాడాఏమి;

6-128-| నిరతంబై - నిరతంబు = ఎడతెగనిది; ఐ = అయ్యి; నిరవద్యమై - నిరవద్యము = లోపములేనిది; ఐ = అయ్యి; నిఖిలచిన్నిర్మాణమై - నిఖిల = సమస్తమైన; చిత్ = చైతన్యమును; నిర్మాణము = నిర్మించునది; ఐ = అయ్యి; నిత్యమై - నిత్యము = శాశ్వతమైనది; ఐ = అయ్యి; నిరహంకారగుణాఢ్యమై - నిరహంకార = అహంకారములేని; గుణ = సద్గుణములుకలిగుండుటలో; ఆఢ్యము = శ్రేష్ఠమైనది; ఐ = అయ్యి; నియమమై - నియమము = సర్వనియామకమైనది; ఐ = అయ్యి; నిర్దోషమైనట్టి - నిర్దోషము = దోషములులేనిది; ఐనట్టి = అయినట్టి; శ్రీ = శుభకరమైన; హరినామస్మరణామృతంబితఁడు - హరి = నారాయణుని; నామ = నామమును; స్మరణ = స్మరించుట యనెడి; అమృతంబున్ = అమృతమును; ఇతడు = ఇతడు; ప్రత్యక్షంబు - ప్రత్యక్షంబున్ = ఇంద్రియలపూర్వకముగా; సేవించెఁదా - సేవించెన్ = కొలిచెను; మరణాంతంబుననిట్టి - మరణాంతంబునన్ = చనిపోవుసమయమునందు; ఇట్టి = ఇటువంటి; సజ్జనుని = మంచివాని యొక్క; ధర్మంబేల - ధర్మంబు = ధర్మము; ఏలన్ = ఎందులకు; వ్యర్థంబగున్ - వ్యర్థంబు = ఉపయోగపడనిది; అగున్ = అగును;

6-129-| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; భగవద్దూతలు - భగవత్ = భగవంతుని; దూతలు = సేవకులు; భాగవతధర్మంబు - భాగవత = భగవంతుని యొక్క; ధర్మంబు = ధర్మమును; నిర్ణయించి = నిశ్చయించి పలికి; ఈ = ఈ; యర్థంబున - అర్థంబునన్ = విషయములో; మీకు = మీకు; సంశయంబుగలదేని - సంశయంబున్ = అనుమానము; కలదు = ఉన్నట్లు; ఏని = అయినచో; మీ = మీ యొక్క; రాజునడుఁగుడు - రాజు = ప్రభువును; అడుగుడు = అడగండి; పొండని - పొండు = వెళ్ళండి; అని = అని; పలికి = చెప్పి; బ్రాహ్మణునినతిఘోరంబైన - బ్రాహ్మణుని = విప్రుని; అతి =

మిక్కిలి; ఘోరంబు = భయంకరము; ఐన = అయిన; **యామ్యపాశబంధనిర్ముక్తునింగావించి** - యామ్య = యముని యొక్క; పాశ = పాశముల; బంధ = బంధములనుండి; నిర్ముక్తినిన్ = విడిపిపబడినవానినిగా; కావించి = చేసి; **యమభటులవలని** - యమభటులు = యమభటుల; వలని = వలని; **యుదుటు** - ఉదుటు = అదురు, భయము; **వాపిరంతనా** - వాపిరి = పోగొట్టిరి; అంతన్ = అంతట; ఆ = ఆ; **యమదూతలా** - యమదూతలు = యమదూతలు; ఆ = ఆ; **భగవద్దూతలసంభాషణప్రభావంబునఁదమ** - భగవత్ = నారాయణుని; దూతల = సేవకుల; సంభాషణ = మాటల యొక్క; ప్రభావంబునన్ = ప్రభావమువలన; తమ = తమ యొక్క; **మనంబుల** - మనంబులన్ = మనసులందు; **శాంతినొంది** - శాంతిన్ = శాంతిని; ఒంది = పొంది; **భగవత్తత్త్వజిజ్ఞాసులై** - భగవత్ = భగవంతుని; తత్త్వ = తత్త్వమునందు; జిజ్ఞాసులు = ఆసక్తిగలవారు; ఐ = అయ్యి; చేయునది = చేసెడిది; లేక = లేక; **నిరాకృతులై** - నిరాకృతులు = యత్నభంగమైనవారు; ఐ = అయ్యి; **యమలోకంబునకుంజని** - యమలోకంబున్ = యమలోకమున; కున్ = కు; చని = వెళ్ళి; **పితృపతికి** - పితృపతి = యముని; కిన్ = కి; **సర్వంబునునెఱింగించిరి** - సర్వంబునున్ = సమస్తమును; ఎఱింగించిరి = తెలిపిరి; **అంత** - అంతన్ = అంతట;

6-130-| **అతఁడునుబాశచ్యుతుఁడై** - అతడునున్ = అతడుకూడ; పాశ = పాశము; చ్యుతుడు = పడిపోయినవాడు; ఐ = అయ్యి; **గతభయుఁడై** - గత = పోయిన; భయుడు = భయముగలవాడు; ఐ = అయ్యి; **ప్రకృతినొంది** - ప్రకృతిన్ = స్వస్థ్యమును; ఒంది = పొంది; **కడునుత్సవసంగతిఁజూచి** - కడున్ = మిక్కిలి; ఉత్సవ = ఉత్సాహము; సంగతిన్ = కూడి; చూచి = చూసి; మ్రొక్కి = నమస్కరించి; **మదిలోనతులిత** - మదిన్ = మనసు; లోన్ = లో; అతులిత = సాటిలేని; **ముదమొదవి** - ముదము = సంతోషము; ఒదవి = పొంది; పొదలి = అతిశయించి; **హరిదాసులకున్** - హరి = నారాయణుని; దాసులు = సేవకుల; కున్ = కు;

6-131-| నిలిచి = నిలబడి; కేలు = చేయి; **మొగచి** - మొగిచి = మోడ్చి; **పలుకనుద్యోగించి** - పలుకన్ = చెప్పుటకు; ఉద్యోగించి = ప్రయత్నించి; **చెలఁగుచున్న** - చెలగుచున్న = చెలరేగుతున్న; లోని = లోపలి; **తలఁపుదెలిసి** - తలపు = ఆలోచనలు; తెలిసి = తెలిసికొని; **చక్రధరునికూర్మి** - చక్రధరుని = నారాయణుని {చక్రధరుడు - చక్ర (చక్రాయుధమును) ధరుడు (ధరించువాడు), విష్ణువు}; కూర్మి = ఇష్ట; **సహచరులరిగిరదృశ్యులగుచు** - సహచరులు = సేవకులు; అరిగిరి = వేళ్ళిరి; అదృశ్యులు = అదృశ్యమైనవారు; అగుచున్ = అగుచు; **దేవదేవుకడకు** - దేవదేవు = నారాయణుని {దేవదేవుడు - దేవతలకే దేవుడు, విష్ణువు}; కడకు = వద్దకు;

6-132-| **వేదత్రయసంపాద్యము** - వేద = వేదములు; త్రయ = మూటివలన; సంపాద్యము = ఆర్జింపబడినది; మోదంబు = సంతోషదాయకము; **గుణాశ్రయంబు** - గుణ = కల్యాణగుణములకు; ఆశ్రయంబు = ఆశ్రయమైనది; **మొగి** - మొగిన్ = సంపూర్ణముగ; **భగవద్ధర్మాదేశంబగు** - భగవత్ = భగవంతుని; ధర్మ = ధర్మము యొక్క; ఆదేశంబు = ఉపదేశము కలది;

అగు = అయిన; **తద్భట** - తత్ = ఆ; భట = సేవకుల; **వాదంబునజామిళుండు** - వాదంబున్ = సంభాషణమును; అజామిళుండు = అజామిళుడు; వదలక = విడువక; వినుచున్ = వినుచూ;

6-133-| **శ్రీమన్నారాయణపదతామరసధ్యానసలిలధౌతమహాఘస్తోముండై** - శ్రీమత్ = శుభకరమైన; నారాయణ = విష్ణుమూర్తి యొక్క; పద = పాదములనెడి; తామరస = పద్మముల యెడలి; ధ్యాన = ధ్యానము యనెడి; సలిల = మంచినీటిచే; ధౌత = ప్రక్షాళన చేయబడిన; మహా = గొప్ప; అఘ = పాపముల; స్తోముండు = సమూహముగలవాడు; ఐ = అయ్యి; **సద్భక్తికి** - సత్ = మంచి; భక్తి = భక్తి; కిన్ = కి; **ధామంబగుచుండెఁదెలిసి** - ధామంబు = నివాసము; అగుచుండెన్ = అగుతుండెను; తెలిసి = ఉద్దేశపూర్వకముగా; తత్క్షణమాత్రన్ = ఆ క్షణమునందే;

6-134-| **బరవసముననరికట్టిన** - బరవసమునన్ = ధైర్యముగ; అరికట్టిన = నాశనముచేయబడిన; **దురితంబులఁదలఁచిదలఁచి** - దురితంబులన్ = పాపములను; తలచిదలచి = మరల మరల తలచుకొనుచు; **తుదిఁదాపమునన్** - తుదిన్ = చివరకు; తాపమునన్ = వేదనతో; **హరినీశునాశ్రయించుచుఁబరితాపమునొంది** - హరిన్ = నారాయణుని; ఈశున్ = నారాయణుని; ఆశ్రయించుచున్ = ఆశ్రయించుతూ; పరితాపమున్ = మిక్కిలి బాధతో; **పలికె** - పలికెన్ = పలికెను; **బ్రాహ్మణుఁడంతన్** - బ్రాహ్మణుడు = బ్రాహ్మణుడు; అంతన్ = అంతట;

6-135-| **వృషలియందనురాగవృద్ధిఁబిడ్డలఁగని** - వృషలి = శూద్రస్త్రీ; అందు = అందలి; అనురాగ = ప్రేమ; వృద్ధిన్ = అతిశయముతో; బిడ్డలను = పిల్లలను; కని = పొంది; **కులము** - కులమున్ = వంశము; **గోదావరిఁగూలఁద్రోచి** - గోదావరిన్ = గోదావరిలో; కూలద్రోచి = కలిపేసి; **రచ్చలకెక్కి** - రచ్చల్ = కలహముల; కున్ = కు; ఎక్కి = పూనుకొని; పెన్ = పెద్ద పెద్ద; **రజ్జుచేఁతల** - రజ్జు = పనికిమాలిన; చేతలన్ = పనుల వలన; **సరివారిలోపలఁదలవంపు** - సరివారి = తోటివారి; లోపలన్ = అందు; తలవంపు = సిగ్గుపడెడి పనులు; చేసి = చేసి; **కట్టఁడి** - కట్టడి = క్రూరపు; **ముదుకనై** - ముదుకను = ముసలివాడను; ఐ = అయ్యి; **కర్మబంధంబుల** - కర్మబంధంబులన్ = కర్మబంధనముల; **పుట్టనై** - పుట్టను = నిండుగాకలవాడను; ఐ = అయ్యి; నిందల = నిందల; **ప్రోవనగుచుఁదరుణులరోఁతలఁదవిలి** - ప్రోవన్ = సమూహముగలవాడను; అగుచున్ = అగుచూ; తరుణుల = స్త్రీలనెడి; రోతలన్ = అసహ్యములను; తవిలి = తగుల్కొని; భోగించిన = అనుభవించిన; **కడిఁది** - కడిది = దుర్లభమైన; **నాజన్మంబుగాలిపోయె** - నా = నా యొక్క; జన్మంబు = జన్మ; కాలిపోయె = నశించిపోయినది;

6-135.1-| చదువు = చదువు; చట్టుబడియె = చట్టుబండలయినది; శాస్త్రంబు = శాస్త్రజ్ఞానము; మన్నయ్యె = మట్టిపాలాయెను; **బుద్ధి** - బుద్ధి = బుద్ధి; **పురువుమేసెఁబుణ్యమడఁగె** - పురువుమేసె = పురుగులుపట్టెను; నీతి = నీతి; మట్టుబడియె = మట్టిలోకలిసిపోయినది; **నిర్మలజ్ఞానంబు** - నిర్మల = స్వచ్ఛమైన; జ్ఞానంబు = జ్ఞానము; **మొదలికుడిగె** - మొదలి = మొత్తమున; కిన్ = కు; ఉడిగెన్ = పోయినది; బోధ = బోధ; మూరిఁబోయె = నశించిపోయినది;

6-136-| **చిక్కనిచక్కనిచన్నుల** - చిక్కని = గట్టివి; చక్కటి = చక్కనైనవి యైన; చన్నులన్ = స్తనములతో; మక్కువ = ప్రేమ ఉన్న; **యిల్లాలి** - ఇల్లాలిన్ = భార్యను {ఇల్లాలు - ఇల్లు నందు యుండెడి ఆలు , భార్య}; విడిచి = వదలుకొని; **మాయలుగల** - మాయలు = మాయామర్మము; కల = కలిగిన; **యీ** - ఈ = ఈ; వెక్కసపు = దుస్సహమైన; మద్యపానపు = మద్యము తాగెడి; **డొక్కపసందగిలి** - డొక్క = డొక్క; పసన్ = చాతుర్యమునకు; తగిలి = తగుల్కొని; **దుర్విటుఁడనై** - దుర్విటుడను = మహచెడ్డవిటుడను; ఐ = అయ్యి; చెడితిన్ = చెడిపోతిని;

6-137-| **అక్కట** - అక్కటన్ = అయ్యో; **ఘోరదుష్కృతమహానలకీలలు** - ఘోర = ఘోరమైన; దుష్కృత = పాపములు యనెడి; మహా = గొప్ప; అనల = అగ్ని; కీలలు = మంటలు; **నన్ను** - నన్నున్ = నన్ను; ముట్టి = చుట్టుముట్టి; **పేరుక్కడఁగింపకిట్లు** - పేరు = మిక్కిలి; ఉక్కడింపక = చచ్చిచెడకుండగ; ఇట్లు = ఈ విధముగ; **ధృతినుండఁగనిచ్చెనహో** - ధ్రుతిన్ = ధైర్యముతో; ఉండగనిచ్చె = ఉండనిచ్చెను; అహో = ఓహో; **దురాత్మునింగ్రక్కునఁదల్లిదండ్రుల నకల్మషచిత్తులఁ బెద్దలన్** - దురాత్మునిన్ = చెడ్డవానిని; క్రక్కునన్ = వికారముగా; తల్లిదండ్రులన్ = తల్లిదండ్రులను; అకల్మష = కల్మషములేని; చిత్తులన్ = మనసులుగలవారిని; పెద్దలన్ = పెద్దవారిని; **మఱే** - మఱి = ఇంకొకటి; ఏ = ఎట్టి; దిక్కును = దిక్కును; **లేనివారిఁబలు** - లేని = లేనట్టి; వారిన్ = వారిని; పలు = అనేకములైన; **త్రిక్కులఁబెట్టుచుఁబాఱఁదోలితిన్** - త్రిక్కులన్ = తిప్పలను; పెట్టుచున్ = పెడుతూ; పాఱదోలితిన్ = పారతోలితిని;

6-138-| **అకృతజ్ఞుఁడనై** - అకృతజ్ఞుడను = కృతఘ్నుడను; ఐ = అయ్యి; **విడిచితిఁబ్రకృతింగల** - విడిచితిన్ = విడిచిపెట్టితిని; ప్రకృతిన్ = సహజసిద్ధముగ; కల = కలిగిన; బంధువులను = బంధువులను; బాల్యమున = చిన్నతనములో; ననున్ = నన్ను; **వికృతిఁగనకుండఁబెంచిన** - వికృతిన్ = వికారములను; కనకుండన్ = పొందకుండగ; పెంచిన = పెంచినట్టి; **సుకృతుల** - సుకృతులన్ = మంచిపనులుచేయువారిని; **మజ్జనకవరుల** - మత్ = నా యొక్క; జనకవరులన్ = ఉత్తమ తల్లిదండ్రులను; శోభనకరులన్ = శుభములను కలిగించువారిని;

6-139-| అప్పుడు = ఆ సమయమున;

6-140-| **పెక్కుపాతకముల** - పెక్కు = అనేకములైన; పాతకములన్ = పంచమహాపాపములను {పాతకములు - 1స్వర్ణస్థేయము 2సురాపానము 3బ్రహ్మహత్య 4గురుపత్నీగమనము 5ఇవిచేయువారితోడి స్నేహము, పంచమహాపాతకములు}; **భృశదారుణంబైన** - భృశ = మిక్కిలి; దారుణంబు = భయంకరము; ఐన = అయిన; **దొడ్డనరకమందుఁబడ్డనున్న నాపాదలకుఁబాపి** - దొడ్డ = గొప్ప; నరకము = నరకము; అందున్ = లో; పడ్డనున్నన్ = పడిపోవుచున్న; ఆపదలు = ఆపదల; కున్ = నుండి; పాపి = పోగొట్టి; **యరికట్టి** - అరికట్టి = ఆపివేసి; **రక్షించిరిట్టి** - రక్షించిరి = కాపాడిరి; ఇట్టి = ఇటువంటి; **ధర్మపురుషులెందువారొ** - ధర్మ = ధర్మబద్ధమైన; పురుషులు = వీరు; ఎందువారో = ఎక్కడివారో;

6-141-| చోద్యంబై - చోద్యంబు = ఆశ్చర్యకరము; ఐ = అయ్యి; కలవోలెనీక్షణమునంజూడంగఁబ్రత్యక్షమై - కల = స్వప్నము; పోలెన్ = వలె; ఈ = ఈ; క్షణమునన్ = క్షణములోనే; చూడంగన్ = చూచుచుండగ; ప్రత్యక్షము = ప్రత్యక్షము; ఐ = అయ్యి; వేద్యంబయ్యెను - వేద్యంబు = తెలియబడువారు; అయ్యెను = అయ్యెను; నన్నునీడ్చిన - నన్నున్ = నన్ను; ఈడ్చిన = బయటకీడ్చిన; మహావీరుల్ - మహా = గొప్ప; వీరుల్ = వీరులు; భృశోదగ్రులాయుద్యోగంబులవారు - భృశ = మిక్కలి; ఉదగ్రులు = విజృంభించినవారు; ఆ = ఆ; ఉద్యోగంబులవారు = ప్రయత్నశీలురు; పాశధరులీ - పాశ = యమపాశములను; ధరులు = ధరించినవారు; ఈ = ఈ; యుత్సాహముల్ - ఉత్సాహముల్ = విజృంభణములు; మాని = వదలివేసి; సంపాద్యానేక - సంపాద్య = సాధించదగిన; అనేక = అనేకమైన; వికారరూపకుటిలప్రఖ్యాతులెందేగిరో - వికార = వికారపు; రూప = రూపములుగల; కుటిల = వంకర మార్గములు; ప్రఖ్యాతులు = బాగుగాతెలిసినవారు; ఎందున్ = ఎక్కడకు; ఏగిరో = వెళ్ళినారో;

6-142-| దారుణపాశబంధనవిధానములన్ - దారుణ = భయంకరమైన; పాశ = యమపాశములచే; బంధన = బంధించబడిన; విధానములన్ = విధముగ; నరకార్ణవంబులోఁగూరిన - నరక = నరకము యనెడి; అర్ణవము = కూపము; లోన్ = లో; కూరిన = కూరుకుపోయిన; నన్ను = నన్ను; నేఁడు - నేడు = ఈ దినమున; చెడకుండనొనర్చిన - చెడకుండ = చెడిపోకుండగ; ఒనర్చిన = చేసిన; పుణ్యమూర్తులంభోరుహనేత్రులుజ్జ్వలనభోమణితేజులు - పుణ్య = పుణ్యమే; మూర్తులు = స్వరూపముగాగలవారు; అంభోరుహ = పద్మమువంటి {అంభోరుహము - అంబు (నీరు) యందు ఈరుహము (పుట్టినది) , పద్మము}; నేత్రులు = కన్నులుగలవారు; ఉజ్జ్వల = మిక్కిలి కాంతివంతమైన; నభోమణి = సూర్యుని వంటి {నభోమణి - నభస్ (ఆకాశమునకు) మణి (మణివంటివాడు) , సూర్యుడు}; తేజులు = తేజస్సుగలవారు; లోచనోత్సవుల్ - లోచన = కన్నులకు; ఉత్సవుల్ = ఉత్సాహముకలిగించువారు; చారుదయాసమంచితవిచారులు - చారు = చక్కటి; దయా = దయతో; సమంచిత = కూడిన; విచారులు = విచారించుటలుగలవారు; నల్వురునెందునేఁగిరో - నల్వురు = నలుగురు (4); ఎందున్ = ఎక్కడకు; ఏగిరో = వెళ్ళినారో;

6-143-| నను - ననున్ = నన్ను; రక్షించిన = కాపాడినట్టి; పుణ్యవంతులు = పుణ్యాత్ములు; కనన్నాళీకపత్రాక్షులంజనకసంకాశులు - కనత్ = తళుక్కుమంటున్న; నాళీకపత్ర = పద్మపత్రములవంటి; అక్షులు = కన్నులున్నవారు; అంజనక = కాటుకు; సంకాశులు = సమానమైన వర్ణముగలవారు; శంఖచక్రధరులాజానూరుబాహుల్ - శంఖ = శంఖము; చక్ర = చక్రమును; ధరులు = ధరిండెడివారు; ఆజాను = మోకాళ్ళవరకు తాకుతున్న; ఉరు = పెద్ద; బాహులు = చేతులుగలవారు; స్మితాననులాలంబితకర్ణవేష్టనసువర్ణచ్ఛాయదివ్యాంబరుల్ - స్మిత = చిరునవ్వుగల; ఆననులు = ముఖముగలవారు; ఆలంబిత = వేళ్ళాడుతున్న; కర్ణవేష్టన = చెవిపోగులు; సువర్ణ = బంగారు; ఛాయ = రంగు; దివ్య = దివ్యమైన; అంబరుల్ = వస్త్రములుగలవారు; ఘనకారుణ్యరసైకపూర్ణులు - ఘన = అతిగొప్ప; కారుణ్య = దయా; రస = రసము; ఏక = అంతయు;

పూర్ణులు = నిండినవారు; సమగ్రస్ఫూర్తినెందేఁగిరో - సమగ్ర = సంపూర్ణమైన; స్ఫూర్తిన్ = శోభతో; ఎందున్ = ఎక్కడకు; ఏగిరో = వెళ్ళినారో;

6-144-| పాతకుండనగు - పాతకుండను = పాతకములు యొనర్చువాడను; అగు = అయిన; నాకునవ్విబుధోత్తమదర్శనంబు - నా = నా; కున్ = కు; ఆ = ఆ; విబుధ = దేవతా; ఉత్తమ = శ్రేష్ఠుల యొక్క; దర్శనంబు = దర్శనము; పురాకృతంబగు - పురాకృతంబు = పూర్వజన్మములలో చేసినట్టివి; అగు = అయిన; మదీయ = నా యొక్క; పుణ్యవిశేషంబునంగాని - పుణ్య = పుణ్యముల; విశేషంబునన్ = ప్రత్యేకతవలన; కాని = కాని; పొందశక్యంబుగాదు - పొందన్ = పొందుటకు; శక్యంబు = సాధ్యము; కాదు = కాదు; తత్సందర్శనంబాత్మకునతిసుప్రసన్నంబయి - తత్ = వారి; సందర్శనంబు = చక్కటి దర్శనము; ఆత్మ = మనసున; కున్ = కు; అతి = మిక్కిలి; ప్రసన్నంబు = ప్రసన్నతకలది; అయి = అయ్యి; యొప్పెనట్లుగాకుండెనేనిఁగలుషవర్తనంబున - ఒప్పెన్ = చక్కగానున్నది; అట్లు = ఆ విధముగ; కాకుండెనేని = కాకపోయినచో; కలుష = పాపపు; వర్తనంబున = ప్రవర్తనములతో; వృషలీభర్తనై - వృషలీ = శూద్ర స్త్రీ యొక్క; భర్తను = మొగుడను; ఐ = అయ్యి; యుండి - ఉండి = ఉండినను; మృతిఁబొందుచున్న - మృతి = మరణము; పొందుచున్న = పొందుచున్నట్టి; నాదు = నా యొక్క; జిహ్వకు - జిహ్వ = నాలుక; కున్ = కు; శ్రీమన్నారాయణనామగ్రహణంబు - శ్రీమన్నారాయణ = శ్రీహరి; నామ = నామమును; గ్రహణంబు = స్వీకరించుట; సంభవింపనేరదు - సంభవింపన్ = కలుగుట; నేరదు = సాధ్యముగాదు; మఱియును = ఇంకను;

6-145-| పాతకుండ - పాతకుండన్ = మహాపాపిని; జడుఁడ - జడుడన్ = తెలివితక్కువవాడిని; బ్రహ్మఘాతుకుఁడను - బ్రహ్మఘాతకుడను = బ్రహ్మహత్య చేసినవాడను; మానలోభమోహమత్సరుండ - మాన = అభిమానము; లోభ = లోభము; మోహ = మోహ; మత్సరుండన్ = మత్సరములుగలవాడను; నాకునెట్లు - నా = నా; కున్ = కు; ఎట్లు = ఏ విధముగ; దొరకు = దొరకును; నారాయణుని = విష్ణుమూర్తి యొక్క; దివ్యనామవిమలకీర్తనంబు - దివ్య = దివ్యమైన; నామ = నామమును; విమల = స్వచ్ఛమైన; కీర్తనంబు = కీర్తించుటలు; మదికి - మది = మనసున; కి = కి;

6-146-| దారుణమోహాంధకారపూరితుఁడను - దారుణ = భయంకరమైన; మోహ = మోహము యనెడి; అంధకార = చీకటితో; పూరితుండను = నిండినవాడను; హరివిస్మయస్మరణార్థమతినె - హరి = నారాయణుని; విస్మయ = ఆశ్చర్యకర వైభవములను; స్మరణ = స్మరించుటకు; అర్థ = అర్హతగల; మతినె = మనసుగలవాడనా ఏమి; పంచమహాతీవ్ర పాతకోపేతుఁడ - పంచ = ఐదు; మహా = మిక్కిలి; తీవ్ర = తీవ్రమైన; పాతక = మహాపాపములతో {పంచమహాపాతకములు - 1స్వర్ణస్థేయము 2సురాపానము 3బ్రహ్మహత్య 4గురుపత్నీగమనము 5ఇవిచేయువారితోడి స్నేహము}; ఉపేతుడన్ = కూడినవాడను; హరివిస్మయస్మరణార్థమతినె - హరి = నారాయణుని; విస్మయ = ఆశ్చర్యకర వైభవములను; స్మరణ = స్మరించుటకు; అర్థ = అర్హతగల; మతినె = మనసుగలవాడనా ఏమి; కౌటిల్యకితవవికారపారీణుండ - కౌటిల్య = కుటిలత్వము; కితవ = జూదరుల; వికార = వికృతలక్షణములలో; పారీణుండన్ = ఆరితేరినవాడను;

**హరివిస్మయస్మరణార్థమతినె** - హరి = నారాయణుని; విస్మయ = ఆశ్చర్యకర వైభవములను; స్మరణ = స్మరించుటకు; అర్థ = అర్థతగల; మతినె = మనసుగలవాడనా ఏమి; **యఖిలదుఃఖైకఘోరార్ణవమగ్నుండ** - అఖిల = సమస్తమైన; దుఃఖ = దుఃఖముల; ఏక = నిండిన; ఘోర = భయంకరమైన; ఆర్ణవ = సముద్రమున; మగ్నుండ = మునిగినవాడను; **హరివిస్మయస్మరణార్థమతినె** - హరి = నారాయణుని; విస్మయ = ఆశ్చర్యకర వైభవములను; స్మరణ = స్మరించుటకు; అర్థ = అర్థతగల; మతినె = మనసుగలవాడనా ఏమి;

6-146.1-| **నిందలకునెల్ల** - నిందల్ = నిందింపబడుటలు; కున్ = కు; ఎల్ల = సమస్తమునకు; **నెలవైన** - నెలవు = స్థానము; ఐన = అయినట్టి; నిర్గుణుండ = గుణహీనుండను; **మందభాగ్యుండ** - మంద = అతితక్కువ; భాగ్యుండ = సౌభాగ్యములు గలవాడను; **నేనేఁడ** - నేను = నేను; ఏడ = ఎక్కడ; మధువిదారి = నారాయణుని {మధువిదారి - మధు యనెడి రాక్షసుని విదారి (సంహరించినవాడు), విష్ణువు}; **దివ్యగుణనామకీర్తన** - దివ్య = దివ్యమైన; గుణ = గుణములుగలిగిన; నామ = నామమును; కీర్తన = కీర్తించెడి; **తెఱఁగదేడఁబూర్వసుకృతంబులేకెట్లు** - తెఱగు = దారి, విధానము; అది = అది; ఏడ = ఎక్కడ; పూర్వ = పూర్వజన్మల; సుకృతము = పుణ్యము; లేక = లేకుండగ; ఎట్లు = ఏ విధముగ; **పొందఁగలుగు** - పొందగలుగు = పొందగలుగును;

6-147-| అని = అని; వితర్కించి = విచారించుకొని;

6-148-| **యతచిత్తేంద్రియమారుతుండనగుచున్** - యత = నియమింపబడిన; చిత్త = మనసు; ఇంద్రియ = ఇంద్రియములు; మారుతుండన్ = ప్రాణవాయువులుగలవాడను; అగుచున్ = అగుచూ; **యత్నంబొనర్తున్** - యత్నంబు = ప్రయత్నము; ఒనర్తున్ = చేసెదను; హరి = నారాయణుని; **వ్రతసంపత్తికిఁబుణ్యవృత్తికిఁజిదావాసోన్ముఖాసక్తికిన్** - వ్రత = వ్రతము యనెడి; సంపత్తి = సంపద; కిన్ = కోసము; పుణ్య = పుణ్యవంతమైన; వృత్తి = వర్తనమున; కిన్ = కోసము; చిత్ = చైతన్యమున; ఆవాస = వసించెడి స్థానమునకు; ఉన్ముఖ = వెళ్లెడి; ఆసక్తి = ఆసక్తి కలిగి యుండుట; కిన్ = కోసము; **యుతనిర్వాణపదానురక్తికి** - యుత = కూడిన; నిర్వాణపద = మోక్షపదమునందు; అనురక్తి = ప్రీతి; కిన్ = కోసము; **సుఖోద్యోగక్రియాశక్తికిన్** - సుఖ = మోక్షసుఖమునకైన; ఉద్యోగ = సంకల్పమును; క్రియాశక్తి = నడిపించెడిశక్తి; కిన్ = కోసము; **ధృతిలబ్ధోత్తమముక్తికిన్** - ధృతి = తప్పక; లబ్ధ = లభించెడి; ఉత్తమ = శ్రేష్ఠమైన; ముక్తి = మోక్షపదమున; కిన్ = కి; **సకలధాత్రీధుర్యసద్భక్తిన్** - సకల = సమస్తమైన; ధాత్రీ = భూమండలమును; ధుర్య = భరించగల; సత్ = గొప్ప; భక్తి = భక్తి; కిన్ = కి;

6-149-| విడిచితి = వదలివేసితిని; **భవబంధంబులనడఁచితి** - భవ = సాంసారిక; బంధంబులన్ = బంధములను; అడచితి = అణచివేసుకొంటిని; **మాయావిమోహమైన** - మాయ = మాయ వలని; విమోహము = మిక్కిలి మోహపూరితము; ఐన = అయిన; **తమంబున్నొడిచితినరివర్గంబులఁగడచితినాజన్మదుఃఖకర్మార్ణవమున్** - తమంబున్ = తమోగుణమును;

ఒడిచితిన్ = విడిచితిని; అరివర్గంబులన్ = అరిష్వర్గంబులను {అరిష్వర్గంబులు - 1 కామ 2క్రోధ 3మోహ 4లోభ 5మద 6మాత్సర్యములు}; గడచితిన్ = దాటిసాను; ఆజన్మ = పుట్టుకతో వచ్చిన; దుఃఖ = దుఃఖములు యనెడి; ఆర్ణవమున్ = సముద్రమును;

6-150-| యోషిద్రూపంబున - యోషిత్ = స్త్రీ; రూపంబునన్ = రూపములో; ననునేషణ - నను = నన్ను; ఈషణ = కోరికలలెడి; ముఖగహ్వరముననెగమ్రింగి - ముఖ = ముఖముయొక్క; గహ్వరమునన్ = గుహ, నోటితో; ఎగన్ = అవశ్యము; మ్రింగి = మింగేసి; కడున్ = మిక్కలి; ద్వేషమున - ద్వేషమునన్ = ద్వేషముతో; గోతిసేసిన - గోతిన్ = గోతిలోనికి; ఏసిన = తోసేసిన; దోషద = దోషములనుకలిగించెడిది; యగునాత్మమాయఁదొలఁగంగంటిన్ - అగు = అయిన; ఆత్మ = మనసు యొక్క; మాయన్ = మాయను; తొలగన్ = తొలగించుకొన; కంటిన్ = కలిగితిని;

6-151-| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; వైష్ణవజ్ఞానదీపంబాత్మస్నేహంబునందోఁచిననా - వైష్ణవ = విష్ణుమూర్తి గురించిన; జ్ఞాన = జ్ఞానము యనెడి; దీపంబున్ = దీపమును; ఆత్మ = పరమాత్మతో; స్నేహమును = ప్రేమను; తోచిన = పొందినట్టి; ఆ = ఆ; బ్రాహ్మణుండు = బ్రాహ్మణుడు;

6-152-| భగవద్ధర్మపరాయణోత్తముల - భగవత్ = భగవంతుని; ధర్మ = ధర్మమునందు; పరాయణ = లగ్నమైనవారిలో; ఉత్తముల = శ్రేష్ఠుల యొక్క; సంభాషైకమంత్రంబులన్ - సంభాష = మాటలనెడి; ఏక = ముఖ్య; మంత్రంబులన్ = మంత్రములను; మిగులన్ = మిక్కలి; జ్ఞానము = జ్ఞానము; పుట్ట - పుట్టన్ = కలుగగ; మోహభవసమ్మిశ్రాత్మబంధంబులన్ - మోహ = మోహము; భవ = సంసారముల; సమ్మిశ్ర = కూడిన; ఆత్మ = ఆత్మ; బంధంబులన్ = బంధములను; తెగఖండించి - తెగ = తెగ; ఖండించి = గొట్టి; సబంధుమిత్రసుతపత్నీమోహవిశ్రాంతుఁడై - స = కలిగిన; బంధు = బంధువులు; మిత్ర = మిత్రులు; సుత = పుత్రులు; పత్నీ = భార్యలందలి; మోహ = మోహమునండి; విశ్రాంతుడు = వదలివేసినవాడు; ఐ = అయ్యి; జగతీనాథు - జగతీనాథున్ = నారాయణుని {జగతీనాథుడు - జగతిన్ (లోకములకు) నాథుడు (ప్రభువు), విష్ణువు}; రమేశు - రమేశున్ = నారాయణుని {రమేశుడు - రమ (లక్ష్మీదేవి) కి ఈశుడు (భర్త), విష్ణువు}; కృష్ణుని = నారాయణుని; దయైశ్వర్యంబులంగోరుచున్ - దయ = కృప; ఐశ్వర్యంబులన్ = ఐశ్వర్యములను; కోరుచున్ = కోరుకొనుచు;

6-153-| హరిభక్తులతో - హరి = నారాయణుని; భక్తుల = భక్తుల; తో = తోటి; మాటలు = సంభాషణములు; ధరనెన్నఁడుఁజెడని - ధరన్ = భూమిపైన; ఎన్నడున్ = ఎప్పటికి; చెడని = చెడిపోని; పుణ్యధనములమూటల్ - పుణ్య = పుణ్యము యనెడి ; ధనముల = సంపదల; మూటల్ = మూటలు; వరముక్తికాంతతేటలునరిషడ్వర్గంబు - వర = ఉత్తమమైన; ముక్తి = ముక్తి యనెడి; కాంత = స్త్రీ యొక్క; తేటలు = స్వచ్ఛమైన ప్రసంగములు; అరిషడ్వర్గంబు = అరిషడ్వర్గములు; చొరని = ప్రవేశించలేని; యరుదగుకోటల్ - అరుదగు = అద్భుతమైన; కోటల్ = కోటలు;

6-154-| **అనుచునా** - అనుచున్ = అనుచూ; ఆ = ఆ; **బ్రాహ్మణుండతితత్త్వవేదియై** - బ్రాహ్మణుండు = బ్రాహ్మణుడు; అతి = మిక్కలి; తత్త్వవేది = తత్త్వముతెలిసినవాడు; ఐ = అయ్యి; **భవబంధములనెల్లఁబాఱఁదోలి** - భవబంధములన్ = సంసారబంధములను; ఎల్లన్ = సర్వమును; పాఱదోలి = వదలివేసి; మొనసి = పూని; **గంగాద్వారమునకేగి** - గంగా = గంగానదియొక్క; ద్వారమున్ = ద్వారమున; కున్ = కు; ఏగి = వెళ్ళి; **యచ్చటఁబ్రబ్బిన** - అచ్చటన్ = అక్కడ; ప్రబ్బిన = వర్తిల్లుచున్న; **దేవతాభవనమందునాసీనుఁడై** - దేవతాభవనము = దేవాలయము; అందున్ = లో; ఆసీనుడు = కూర్చొన్నవాడు; ఐ = అయ్యి; **యోగమాశ్రయించి** - యోగమున్ = యోగాభ్యాసమును; ఆశ్రయించి = అభ్యసించుటద్వారా; చెలంగు = చెలరేగెడు; **దేహేంద్రియాదుల** - దేహ = శరీరము; ఇంద్రియ = ఇంద్రియములు; ఆదులన్ = మొదలైనవాని; **తెరువువలనదన్నుఁబాపుకొని** - తెరువు = వర్తనల; వలన = వలన; తన్ను = తనను; పాపుకొని = దూరముచేసికొని; **పరతత్త్వంబుతోఁగూర్చి** - పరతత్త్వంబు = పరబ్రహ్మతత్త్వము; తోన్ = తోటి; కూర్చి = కలిపి; **మానుగానాత్మసమాధిచేత** - మానుగాన్ = మనోజ్ఞముగా; ఆత్మసమాధి = యోగసమాధి; చేత = ద్వారా;

6-154.1-| **గుణగణంబుఁబాసి** - గుణగణంబున్ = త్రిగుణసమూహమును; పాసి = వదలివేసి; కొమరొప్పిన = పరిపక్వమైన; **భగవదనుభవాత్మ** - భగవత్ = భగవంతుని యొక్క; అనుభవాత్మ = అనుభవమునిచ్చెడి యాత్మ; **యందునాత్మఁగలిపి** - అందున్ = లో; ఆత్మన్ = తన యాత్మను; కలిపి = కలిపేసి; **రమణఁదన్ను** - రమణన్ = మనోజ్ఞముగా; **మొదల** - మొదలన్ = ఇంతకుముందు; **రక్షించినట్టి** - రక్షించిన = తనను కాపాడిన; అట్టి = అటువంటి; **యా** - ఆ = ఆ; **పురుష వరులఁగాంచి** - పురుషవరులన్ = ఉత్తములను; కాంచి = దర్శించి; **పొసఁగ** - పొసగన్ = తగ్గట్టు; మ్రొక్కె = కొలిచెను;

6-155-| **అట్లజామిళుండు** - అట్లు = ఆ విధముగ ; **యోగమార్గంబున** - యోగమార్గంబునన్ = యోగమార్గములో; దేహంబు = శరీరమును; విడిచి = వదలి; **పుణ్యశరీరుండై** - పుణ్యశరీరుండు = పుణ్యవంతమైన దేహముగలవాడు; ఐ = అయ్యి; **యగ్రభాగంబునంబ్రాగుపలబ్ధులైన** - అగ్ర = ముందు; భాగంబునన్ = భాగములో; ప్రాక్ = ఇంతకుముందు; లబ్ధులు = దర్శనమిచ్చినవారు; ఐన = అయిన; **మహాపురుషకింకరులంగాంచి** - మహాపురుష = నారాయణుని; కింకరులన్ = సేవకులను; కాంచి = చూసి; **సముంచితరోమాంచిత** - సమంచిత = చక్కగా నొప్పుచున్న; రోమాంచిత = గగుర్పాటు వలన; **చలచ్చటాపింజరిత** - చలత్ = చలిస్తున్న; చటాపింజరిత = చివళ్ళయందు రంగులుగలిగిన; **స్వేదబిందుసందోహ మిషనిష్యంద** - స్వేదబిందు = చెమటబిందువుల; సందోహ = సమూహము; మిష = అనుపేర; నిష్యంద = కారుతున్న; **మహానందవల్లీకామతల్లికాంకుర** - మహా = గొప్ప; ఆనంద = సంతోషమనెడి; వల్లికామతల్లికా = తీగ యొక్క; అంకుర = చివుళ్ళ; **సంకులపరిశోభితతనుండును** - సంకుల = సమూహముచేత; పరిశోభిత = మిక్కిలి శోభగలిగిన; తనుండును = శరీరముగలవాడును; **హర్షనికర్షమాణమానసోద్యోగయోగప్రభావోత్సాహ** - హర్ష = ఆనందము; నికర్షమాణ = పొంగిపొర్లుతున్న; మానస = మానసిక; ఉద్యోగ = ప్రయత్నపు; యోగ = యోగపు; ప్రభావ = ప్రభావము యొక్క; ఉత్సాహ = ఉత్సాహము; **విస్మయమందస్మితకందళిత** - విస్మయ = ఆశ్చర్యకరమైన; మందస్మిత = చిరునవ్వుతో; కందళిత =

తడసిన; **ముఖారవిందుండును** - ముఖ = ముఖమనెడి; అరవిందుండును = పద్మముగలవాడును; **నిఖిలజగజ్జేగీయమానాఖండశుభప్రదశుభాకారసందర్శనసమాసాదిత** - నిఖిల = సమస్త; జగత్ = లోకములందు; జేగీయమాన = కీర్తింపబడుతున్న; అఖండ = అఖండమైన; శుభప్రద = శుభప్రదమైన; శుభాకార = శుభాకారులను; సందర్శన = దర్శించుటవలన; సమాసాదిత = పొందినట్టి; **కుతూహలమానసుండునునై** - కుతూహల = కుతూహలముగల; మానసుండును = మనసుగలవాడు; ఐ = అయ్యి; **ప్రణామంబులాచరించుచు** - ప్రణామంబులు = నమస్కారములు; ఆచరించుచు = చేయుచు; **భాగీరథీతీరంబునఁగళేబరంబు** - భాగీరథి = గంగానదియొక్క; తీరంబునన్ = తీరములో; కళేబరంబున్ = దేహమును; విడిచి = వదలి; తత్క్షణంబ = ఆ క్షణములోనే; **హరిపార్శ్వవర్తులైన** - హరి = నారాయణుని; పార్శ్వవర్తులు = అనుచరులు; ఐన = అయిన; **దాసవరుల** - దాస = సేవకులలో; వరుల = ఉత్తముల; **స్వరూపంబుఁదాల్చి** - స్వరూపంబున్ = స్వరూపమును; తాల్చి = ధరించి; **యా** - ఆ = ఆ; **విష్ణుసేవకులతోడంగూడి** - విష్ణు = నారాయణుని; సేవకుల = దాసుల; తోడన్ = తోటి; కూడి = కలిసి; **దివ్యమణిగణఖచితంబై** - దివ్య = దివ్యమైన; మణి = మణులు; ఖచితంబు = పొదిగినట్టిది; ఐ = అయ్యి; **సువర్ణమయంబైన** - సువర్ణ = బంగారముతో; మయంబున్ = చేయబడినది; ఐన = అయిన; **యసమానవిమానంబెక్కి** - అసమాన = సాటిలేని; విమానంబున్ = విమానమును; ఎక్కి = అధిరోహించి; **నిఖిలానందభోగభాగ్యానుభవాకుంఠితంబైన** - నిఖిల = సర్వమైన; ఆనంద = సంతోషములు; భోగ = భోగములు; భాగ్య = భాగ్యముల; అనుభవ = అనుభవముల; అకుఠితంబు = కుంటుపడనిది; ఐన = అయిన; **వైకుంఠనగరంబునకు** - వైకుంఠనగరంబున్ = వైకుంఠపురమున; కున్ = కు; **శ్రీమన్నారాయణపదారవింద సేవాచరణ పరిమాణస్థితికిం జనియెను** - శ్రీమన్నారాయణ = విష్ణుమూర్తియొక్క; పద = పాదములనెడి; అరవింద = పద్మములను; సేవా = కొలిచుటవలని; పరిమాణ = అనుభవపు; స్థితి = స్థితి; కిన్ = కి; చనియెన్ = వెళ్ళెను; ఇట్లు = ఈ విధముగ; **విప్లావిత సర్వధర్ముండైన** - విప్లావిత = చక్కగా వికసించిన; సర్వ = అఖిల; ధర్ముండు = ధర్మములుగలవాడు; ఐన = అయిన; దాసీపతి = శూద్రస్త్రీ యొక్క భర్త; **గర్హితకర్మంబులచేతఁబతితుండును** - గర్హిత = నింద్యార్హమైన; కర్మంబుల = పనులు; చేతన్ = వలన; పతితుండును = పతనమైనవాడును; **హతప్రభుండునునై** - హత = నష్టమైన; ప్రభుండు = ప్రకాశముగలవాడును; ఐ = అయ్యి; **నరకంబునంగూలుచుండి** - నరకంబునన్ = నరకములో; కూలుచుండి = కూలిపోవుతూ; **భగవన్నామగ్రహణంబున** - భగవత్ = భగవంతుని; నామ = నామమును; గ్రహణంబునన్ = గ్రహించుటచేత; **సద్యోముక్తుండయ్యె** - సద్యోముక్తుండు = వెంటనే మోక్షము పొందినవాడు; అయ్యె = అయ్యెను; కావున = అందుచేత;

6-156-| **కర్మంబులెల్లఁబాయను** - కర్మంబులు = కర్మలు; ఎల్లన్ = సర్వమును; పాయను = వదలివేసెడి; **మర్మముదెలియంగ** - మర్మము = సుళువు; తెలియంగ = తెలియ; లేదు = లేదు; **మధురిపుపేరే** - మధురిపు = నారాయణుని {మధురిపుడు - మధు యనెడి రాక్షసుని శత్రువు, విష్ణువు}; పేరే = నామమే; **పేర్మినినొడువుటకంటెను** - పేర్మినిన్ = కూర్మితో; నుడువుట = పలుకుట; కంటెను = కంటె; **దుర్మదమునఁజిత్తమెన్నిత్రోవలఁజన్నన్** - దుర్మదమున = మహాచెడ్డ గర్వముతో; చిత్తము = మనసు; ఎన్ని = ఎన్నిరకముల; త్రోవలు = దార్లలో; చన్నన్ = తిరిగినను;

6-157-| **పాండవవంశపావన** - పాండవవంశ = పాండవవంశమును; పావన = పవిత్రము చేసినవాడ; నృపాలక = రాజా {నృపాలకుడు - నృ (నరులను) పాలకుడు , రాజు}; **యీ** - ఈ = ఈ; **యితిహాసమెవ్వఁడేనొండొక** - ఇతిహాసమున్ = ఇతిహాసమును; ఎవ్వడేని = ఏవరైనాసరే; ఒండొక = వేరొక దాని పైన; భక్తి = శ్రద్ధ; లేక = లేకుండగ; **వినునోర్పు** - వినున్ = వినునో; ఒర్పు = ఓర్పు; **మెయింబఠియించునాతఁడుద్దండత** - మెయిన్ = కొద్దీ; పఠియించున్ = చదువునో; ఆతడు = అతడు; ఉద్దండత = గట్టిగా; **ముక్తికామినికిఁదానకమై** - ముక్తి = ముక్తి యనెడి ; కామిని = స్త్రీ; కిన్ = కి; తానకము = స్థానము; ఐ = అయ్యి; **దనుజారిలోకమందుండు** - దనుజారి = నారాయణుని {దనుజారి - దనుజుల (రాక్షసుల)కి అరి (శత్రువు), విష్ణువు}; లోకము = లోకము; అందున్ = లో; ఉండు = ఉండును; **మహావిభూతి** - మహా = గొప్ప; విభూతిన్ = వైభవముతో; యమదూతల = యమదూతల; **చూడ్కికగోచరాకృతిన్** - చూడ్కి = చూపుల; కిన్ = కి; అగోచర = కనపడని; ఆకృతిన్ = రూపుతో;

6-158-| **అరయఁబుత్రోపచారితమైన** - అరయన్ = తరచిచూసిన; పుత్ర = కుమారుని యందు; ఉపచారితము = వాడబడినది; ఐన = అయిన; విష్ణు = నారాయణుని; **నామమవసానకాలంబుననుభవించి** - నామము = నామమును; అవసానకాలమునన్ = మరణసమయమున; అనుభవించి = అనుభవించి; **శార్ఙ్గినిలయంబుఁజేరెనజామిళుండునిట్లు** - శార్ఙ్గి = నారాయణుని; నిలయంబున్ = నివాసమును; చేరెన్ = చేరగలిగెను; అజామిళుండు = అజామిళుడు; ఇట్లు = ఈ విధముగ; **సద్భక్తిఁదలఁచిననేమిఁజెప్ప** - సద్భక్తిన్ = మంచిభక్తితో; తలచినన్ = స్మరించినచో; ఏమిచెప్ప = ఏమి చెప్పవలెను;

6-159-| **కోరినవారలకెల్లనుజేరువ** - కోరిన = కోరెడి; వారల = వారి; కిన్ = కి; ఎల్లన్ = అందరకు; చేరువ = దగ్గరగానుండును; కైవల్యపదము = ముక్తిమార్గము; శ్రీవరుని = నారాయణుని; **మదింగోరనివారలకెల్లను** - మదిన్ = మనసున; కోరని = వాంఛించని; వారల = వారి; కిన్ = కి; ఎల్లన్ = అందరకు; దూరము = అందనిది; మోక్షాప్తి = మోక్షప్రాప్తి; **యెన్నిత్రోవలనైనన్** - ఎన్ని = ఎన్నిరకముల; త్రోవలన్ = మార్గములను; ఐనన్ = అయినప్పటికిని;

6-160-| **అనినంబరీక్షిన్నరేంద్రుండిట్లనియె** - అనినన్ = అనగా; పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రుండు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **మునీంద్రా** - ముని = మునులలో; ఇంద్రా = ఇంద్రుని వంటివాడ; **యాజ్ఞాభ్రష్టుండై** - ఆజ్ఞాభ్రష్టుండు = తన యాజ్ఞ వమ్ముయైనవాడు; ఐ = అయ్యి; యమధర్మరాజు = యమధర్మరాజు; **శ్రీవిష్ణునిర్దేశకులచే** - శ్రీవిష్ణు = నారాయణుని; నిర్దేశకుల = అనుయాయుల; చేన్ = చేత; **విహతులైన** - విహతులు = ఒడింపబడినవారు; ఐన = అయిన; **భటులచేత** - భటుల = యమభటుల; చేత = చేత; **వర్ణింపంబడిన** - వర్ణింపబడిన = వర్ణింపబడిన; నారాయణుని = నారాయణుని; **నామప్రభావంబాకర్ణించి** - నామ = నామము యొక్క ; ప్రభావంబు = ప్రభావమును; ఆకర్ణించి = విని; **వారలకేమనియె** - వారల = వారి; కిన్ = కి; ఏమి = ఏమి; అనియె = చెప్పెను; **మఱియునెన్నఁడేని** - మఱియు = ఇంకను; ఎన్నడేని = ఎప్పుడైనా; యమదండంబు = యమునిదండనము; **విఫలంబైపోయిన** - విఫలంబు = వ్యర్థము; ఐపోయిన =

అయిపోయిన; **తెఱంగుగలదేని** - తెఱంగు = విధము; కలదేని = ఉన్నచో; **వినవలయునీ** - వినవలయున్ = వినవలెను; ఈ = ఈ; **సందేహంబుఁబాప** - సందేహంబున్ = అనుమానమును; పాప = పోగొట్టుటకు; **మహాత్మా** - మహాత్మ = గొప్పవాడ; **నీవుదక్కఁదక్కినవారలు** - నీవు = నీవు; తక్క = తప్పించి; తక్కినవారలు = ఇతరులు; **సమర్థులుగారని** - సమర్థులు = తగినవారు; కారు = కారు; అని = అని; **తలంచుచున్నవాఁడ** - తలంచుచున్నవాడ = అనుకొనుచున్నాను; **చిత్తంబునుబ్రసాదాయత్తంబుగా** - చిత్తంబును = మనసున; ప్రసాద = దయచేయుటకు; ఆయత్తంబుగా = సిద్ధపరచి; **భవదీయవచనసుధాధారలంబ్రసాదింపవలయు** - భవదీయ = నీ యొక్క; వచన = మాటలు యనెడి; సుధా = అమృతపు; ధారలన్ = ధారలచే; ప్రసాదింపవలయు = అనుగ్రహింపవలసినది; అనిన = అనగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-161-| **శ్రీకృష్ణభటులచేత** - శ్రీకృష్ణ = నారాయణుని; భటుల = సేవకుల; చేత = చేత; **నిరాకృతులై** - నిరాకృతులు = యత్నభంగమైనవారు; ఐ = అయ్యి; యామ్యభటులు = యమునిభటులు; **యమునకునాత్మ** - యమున్ = యమధర్మరాజున; కున్ = కి; ఆత్మ = తమచే; **స్వీకృతవిప్రకథాక్రమమీక్రియ** - స్వీకృత = ధరింపబడిన; విప్ర = బ్రాహణముని; కథ = కథా; క్రమము = విధమును; ఈ = ఈ; క్రియన్ = విధముగ; **మున్దెలిపిరదియునెఱింగింతుఁదగన్** - మున్ = ముందు; తెలిపిరి = తెలియజేసిరి; అదియున్ = అదికూడ; ఎఱింగింతున్ = తెలిపెదను; తగన్ = చక్కగా;

6-162-| చేరి = చేరి; **త్రైవిధ్యమున** - త్రైవిధ్యమునన్ = మూడురకములఫలితములతో {త్రైవిధ్యము - 1పూర్వ 2శోక 3భయములు}; మించు = అతిశయించెడి; **జీవతతికిఁగర్మఫలములఁదెలిపెడు** - జీవతతి = సర్వప్రాణుల; కిన్ = కి; కర్మఫలములన్ = చేసిన కర్మలకు ఫలితమునపు; తెలిపెడు = తెలియజేసెడు; **కారణంబులగుచు** - కారణంబులు = కారణభూతులు; అగుచున్ = అగుచూ; **శిక్షించువారలీ** - శిక్షించు = శిక్షించెడి; వారలు = వారు; ఈ = ఈ; **యవనిమీఁద** - అవని = ప్రపంచము; మీద = అందు; దేవ = భగవంతుడా; **యెందఱుగలరయ్య** - ఎందఱు = ఎంతమంది; కలరు = ఉన్నారు; అయ్య = తండ్రి; తెలియవలయు = తెలుపుము;

6-163-| దక్షిణదిశాధినాయక = యమధర్మరాజా {దక్షిణదిశాధినాయకుడు - దక్షిణపు దిక్కునకు అధినాయకుడు (ప్రభువు), యమధర్మరాజు}; **శిక్షదగంజేయువారు** - శిక్ష = శిక్షలను; తగన్ = తగినట్లు; చేయువారు = చేసెడివారు; **క్షితిఁబెక్కండ్రేని** - క్షితిన్ = లోకమున; పెక్కండ్రేని = ఎక్కువమందైతే; ఈ = ఈ; **క్షయమునునక్షయమును** - క్షయమున్ = మరణము; అక్షయమున్ = పుట్టుకలు; **సాక్షాత్తుగానెందు** - సాక్షాత్తుగా = ప్రత్యక్షముగ; ఎందున్ = దేనిలో; **రెండు** - రెండున్ = రెండును (2); **సంపన్నమగున్** - సంపన్నము = సంభవించుట; అగున్ = కలుగుచున్నది;

6-164-| **దట్టమైనట్టి** - దట్టము = గట్టిది; ఐనట్టి = అయినట్టి; **కర్మబంధములనెల్లనాజ్ఞపెట్టెడువారు** - కర్మబంధమునన్ = కర్మబంధములను; ఎల్లన్ = సమస్తమును; ఆజ్ఞపెట్టెడి = శిక్షించెడి; వారు = వారు; పెక్కైన = చాలామంది; **పెక్కైన** - ఐన = అయిన; **చోటనకట** - చోటన్ = చో; అకట = అయ్యో; **శాస్తృత్వముపచారమయ్యెఁగాదె** - శాస్తృత్వము = శిక్షించెడివాని పని;

ఉపచారము = నామమాత్రపుది; అయ్యెగాదె = అయిపోదా ఏమి; శూరులైనట్టి - శూరులు = వీరులు; ఐనట్టి = అయినట్టి; మండలేశులకుఁబోలె - మండలేశులు = మండలాధికారుల; కున్ = కు; పోలెన్ = వలె;

6-165-| కావున = అందుచేత; నీవ = నీవు మాత్రమే; యొక్కఁడవ - ఒక్కడవ = ఒక్కడివే; కర్తవు = శాసకుడవు; మూఁడుజగంబులందు - మూడు = మూడు (3); జగంబులు = లోకములు; అందున్ = లోను; సంభావిత = జన్మించిన; భూతకోటిఁబరిపాకవశంబున - భూత = జీవ; కోటి = తతికి; పరిపాక = పరిపక్వతను; వశంబునన్ = అనుసరించి; శిక్షజేయఁగా - శిక్షజేయగాన్ = శిక్షించుటకు; నీవరశాసనంబఖిలనిర్ణయమై - నీ = నీ యొక్క ; వర = ఉత్తమమైన; శాసనంబు = శాసనము; అఖిల = సమస్తమును; నిర్ణయము = నిర్ణయించెడిది; ఐ = అయ్యి; తనరారుచుండ - తనరారుచుండన్ = విలసిల్లుతుండగా; నేఁడీవలఁగ్రమ్మఱింప - నేడు = ఈ దినమున; ఈవల = ఈవిధముగ; క్రమ్మఱింపన్ = మరలించుటకు; మఱి = మఱి; యెవ్వఁడు - ఎవ్వడు = ఎవరు; శక్తుఁడు - శక్తుడు = సమర్థుడు; ధర్మపాలన = యమధర్మరాజ {ధర్మపాలన - ధర్మమును పాలించెడివాడు, యమధర్మరాజు};

6-166-| చండకరతనయ = యమధర్మరాజ {చండకరతనయుడు - చండకర (తీవ్రమైన కిరణములుగల సూర్యుని) తనయుడు, మయుడు}; యొరులకు - ఒరుల్ = ఇతరులు; కున్ = కు; దండధరత్వంబుగలదె - దండధరత్వంబు = శిక్షించెడి అదికారము; కలదె = ఉన్నదా; తగ = తగ; జగముననుద్దండధరవృత్తినొత్తిలి - జగముననన్ = లోకమున; ఉద్దండధర = మిక్కిలి శాసకత్వపు; వృత్తిన్ = విధానముతో; ఒత్తిలి = గట్టిగా; దండింతువు = శిక్షించెదవు; నిన్ను = నిన్ను; దండధరుఁడని - ధండధరుడు = దండధరుడు; అని = అని; పొగడన్ = కీర్తించుచుండగా;

6-167-| ఇట్టి = ఇటువంటి; నీదండంబ - నీ = నీ యొక్క; దండంబ = శిక్ష; యీ - ఈ = ఈ; మూఁడుజగములఁదెగువమై - మూడుజగములన్ = ముల్లోకములందు {ముల్లోకములు - 1స్వర్గలోకము 2మర్త్యలోకము 3పాతాళలోకము}; తెగువము = తిరుగులేనిది; ఐ = అయ్యి; నేఁడు - నేడు = ఈ దినమున ; వర్తిల్లుచుండ - వర్తిల్లుంచుండ = నడచుచుండగా; మనుజలోకంబున - మనుజలోకమున = మానవలోకమున; మహితాద్భుతాకార - మహిత = గొప్ప; అద్భుత = అద్భుతమైన; ఆకార = ఆకరము; సిద్ధుల - సిద్ధుల = సిద్ధులతోను; మిగులఁబ్రసిద్ధులైన - మిగులన్ = మిక్కిలి; ప్రసిద్ధులు = ప్రసిద్ధులు; ఐన = అయిన; వారు = వారు; నల్వురు = నలుగురు (4); వేగవచ్చి - వేగ = వేగముగా; వచ్చి = వచ్చి; నిర్దేశంబు = ఆదేశమును; భంగించి = మరలించి; మమ్మంత - మమ్ము = మమ్ములను; అంత = అంతట; చెంగఁదోలి - చెంగదోలి = ఓడించి; నీశాసనంబున - నీ = నీ యొక్క; శాసనంబునన్ = ఆజ్ఞ ప్రకారము; నేమీడ్చికొనువచ్చు - నేము = మేము; ఈడ్చుకొనువచ్చు = తీసుకొచ్చెడి; క్రూరచిత్తునిఁబుచ్చికొని - క్రూర = క్రూరమైన; చిత్తుని = మనసుగలవానిని; పుచ్చుకొని = తీసుకొని; యదల్చి - అదల్చి = అదరగొట్టి;

6-167.1-| **పాశబంధంబులీసునఁబట్టిత్రెంచి** - పాశ = యమపాశపు; బంధంబులు = కట్లు; ఈసున = పట్టుదలగా; త్రెంచి = తెంపేసి; **బలిమి** - బలిమిన్ = బలము; మిగులంగ = అతిశయించి; **మమ్మునుబాఱఁదోలి** - మమ్మును = మమ్ములను; పాఱదోలి = పారదోలి; **యిచ్ఛఁజనినారువారుదామెచటివారలాదరమ్మున** - ఇచ్ఛన్ = ఇష్టానుసారముగా; చనినారు = వెళ్ళిరి; వారు = వారు; ఎచటి = ఎక్కడి; వారలు = వారు; ఆదరమున = దయచేసి; మాకు = మాకు; **నేఁడానతిమ్ము** - నేడు = ఈ దినమున; ఆనతిమ్ము = తెలుపుము;

6-168-| **అనిరని** - అనిరి = అనిరి; అని = అని; మఱియు = ఇంకను; **శుకుండిట్లనియెనట్లు** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; అట్లు = ఆ విధముగ; దూతలు = యమదూతలు; **పరితాపసమేతులై** - పరితాప = మిక్కిలి బాధతో ; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; పలికిన = మాట్లాడగా; **దండధరుఁడు** - దండధరుడు = యమధర్మరాజు {దండధరుడు - శిక్షించెడి బాధ్యత ధరించినవాడు, యముడు}; పుండరీకాక్షుని = నారాయణుని {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మపత్రములు) వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; **చరణకమలంబులుదన** - చరణ = పాదములనెడి; కమలంబులు = పద్మములను; తన = తన యొక్క; **మానసంబున** - మానసంబునన్ = మనసునందు; **సన్నిహితంబుగఁజేసికొని** - సన్నిహితంబుగ = దగ్గరగా; చేసికొని = చేసికొని; **వందనంబాచరించి** - వందనంబు = నమస్కారము; ఆచరించి = చేసి; **పరమభక్తిపరుండై** - పరమ = అత్యధికమైన; భక్తి = భక్తి; పరుండు = కలిగివాడు; ఐ = అయ్యి; **వారలకిట్లనియె** - వారలు = వారి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-169-| **కలఁడు** - కలడు = ఉన్నాడు; **మదన్యుండు** - మత్ = నా కంటెను ; అన్యుడు = ఇతరమైనవాడు; **ఘనుఁడొక్కఁడతఁడెందు** - ఘనుడు = గొప్పవాడు; ఒక్కడు = ఒకడు; అతడు = అతడు; ఎందున్ = ఎక్కడను; **వెలికిఁగానఁగరాక** - వెలికి = బయటకు; కానగరాగ = కనబడకుండగ; **విశ్వమెల్లఁనతిలీనమై** - విశ్వము = జగత్తు; ఎల్లన్ = అంతటి యందు; అతి = మిక్కిలిగా; లీనమై = కలసిపోయి; **మహాద్భుతసమగ్రస్ఫూర్తినుండునుగోకఁనూలున్నభంగి** - మహా = గొప్ప; అద్భుత = అద్భుతమైన; సమగ్ర = సంపూర్ణమైన; స్ఫూర్తిన్ = స్ఫూర్తితో; ఉండును = ఉండును; కోకన్ = చీరలలో; నూలు = దారములు; ఉన్న = ఉండెడి; భంగిన్ = విధముగ; **దామెనఁబశువులుదగిలి** - దామెనన్ = పలుపుతాడునకు {దామెన - పశువులను కట్టెడితాడు, పలుపుతాడు}; పశువులు = పశువులు; తగిలి = తగుల్కొని; **యుండెడు** - ఉండెడు = ఉండెడి; **మాడ్కి** - మాడ్కిన్ = విధముగ; **నామసంకీర్తనస్థేమగతుల** - నామ = నామమును; సంకీర్తన = కీర్తించుటల; స్థేమ = స్థిరమైన; గతులన్ = వర్తనలలో; **విహరించునెవ్వఁడు** - విహరించున్ = విహరించుచుండునో; ఎవ్వడు = ఎవరో; **విలసితమత్పూజలెవ్వనిపదముల** - విలసిత = విలసిల్లెడి; మత్ = నా యొక్క; పూజలు = కొలచుటలు; ఎవ్వని = ఎవని యొక్క; పదములన్ = పాదములందు; **నివ్వటిల్లుఁగనుట** - నివ్వటిల్లున్ = కలుగునో; కనుట = పుట్టుట;

6-169.1-| మనుట = బ్రతుకుట; చనుటగల్గునెవ్వని - చనుట = ట్టుట; కల్గున్ = సంభవించును; ఎవ్వని = ఎవని యొక్క; లీలలందు - లీలలు = లీలలు; అందున్ = లోను; లోకమెవని - లోకము = జగత్తు; ఎవని = ఎవని; యందుఁబొందునెన్నఁబడుచుఁబుడమినెవ్వని - అందున్ = అందు; పొందున్ = చెందునో; ఎన్నబడుచున్ = అతిశయించి; పుడమి = భూమండలము; ఎవ్వని = ఎవని యొక్క; నామముల్ = నామములు; కర్మబంధనముల = కర్మబంధములను; పేర్మినడఁచు - పేర్మి = పూని; అడచు = అణచివేయునో;

6-170-| వినుఁడు - వినుడు = వినండి; నేను = నేను; మహేంద్రుఁడప్పతి - మహేంద్రుడు = మహేంద్రుడు; అప్పతి = వరుణుడు {అప్పతి - అప్పు (నీరు) నకు పతి (ప్రభువు) , వరుణుడు}; వీతిహోత్రుఁడు - వీతిహోత్రుడు = అగ్నిదేవుడు; రాక్షసుండనిలుఁడర్కుఁడు - రాక్షసుండు = రాక్షసుడు; అనిలుడు = వాయుదేవుడు; అర్కుడు = సూర్యుడు; చంద్రుఁడుంగమలాసనుండు - చంద్రుడున్ = చంద్రుడు; కమలాసనుండు = బ్రహ్మదేవుడు {కమలాసనుడు - కమలము ఆసనముగాగలవాడు, బ్రహ్మ}; మరుద్గణంబును - మరుద్గణంబులు = మరుత్తు గణములు; మహేశుఁడు - మహేశుడు = శివుడు; రుద్రవర్గము = రుద్రగణములు; భూరిసంయమిసిద్ధులున్ - భూరి = అత్యధికమైన; సంయమి = సంయమనము సాధించిన; సిద్ధులున్ = సిద్ధులు; మొనసి = పూని; కన్గొనజాలరెవ్వనిమూర్తి - కన్గొనజాలరు = కనుగొనలేరు; ఎవని = ఎవని యొక్క; మూర్తి = స్వరూపమును; విశ్రుతకీర్తిమై - విశ్రుత = మిక్కిలిగ వినబడెడి; కీర్తిమై = కీర్తిగలది;

6-171-| సత్త్వేతరగుణపాశవశత్వంబుననఁబొంద - సత్త్వ = సత్త్వగుణమునకు; ఇతర = ఇతరమైన; గుణ = గుణములనెడి; పాశ = పాశముల; వశత్వంబునన్ = ప్రభావమునబడినచో; పొంద = పొందుటకు; వీరు = ఇటువంటి వారు; జలజాక్షు = నారాయణుని {జలజాతాక్షు - పద్మనయనుడు, విష్ణువు}; సదైకత్వంబుగాననోపరు - సత్ = సత్యమైన; ఏకత్వంబున్ = సర్వవ్యాపకత్వమును; కానన్ = గుర్తించ; ఓపరు = సమర్థులుగారు; సత్త్వప్రాధాన్యులితరజనములతరమే - సత్త్వ = సత్త్వగుణము; ప్రాధాన్యులున్ = ప్రధానముగాకలవారైనను; ఇతర = మిగతా; జనముల = వారికి; తరమే = సాధ్యమా;

6-172-| అభవునమేయునవ్యయుననంతుననారతుఁబూని - అభవున్ = నారాయణుని {అభవుడు - పుట్టుక లేనివాడు, విష్ణువు}; అమేయున్ = నారాయణుని {అమేయుడు - పరిమితులు లేనివాడు , విష్ణువు}; అవ్యయున్ = నారాయణుని {అవ్యయుడు - వ్యయము లేనివాడు, విష్ణువు}; అనంతున్ = నారాయణుని {అనంతుడు - అంతము లేనివాడు, విష్ణువు}; అనారతున్ = నారాయణుని {అనారతడు - అనవరతము యుండెడివాడు, విష్ణువు}; పూని = పూని; మేనిలోనుభయమునై - మేనిలోను = దేహములోపల {పరమాత్మ త్రైవిధ్యము - దేహము (మొదటివాడు) దేహి (జీవుడు , రెండవవాడు), దేహములో (సర్వాంతర్యామి, మూడవవాడు) తానై యుండుట}; ఉభయమును = దృశ్యము ద్రష్ట రెండును; ఐ = అయ్యి; వెలుంగు = ప్రకాశించెడి; పురుషోత్తముఁగానరు - పురుషోత్తమున్ = నారాయణుని; కానరు = గుర్తించలేరు; చిత్తకర్మవాగ్విభవగరిష్ఠులై - చిత్త = జ్ఞానమునందు; కర్మ = వైదికకర్మలందు; వాక్ = ప్రవచనములు చేయుటయందు; విభవ = వైభవముగలిగుండుటలో; గరిష్ఠులు = గొప్పవారు; ఐ = అయ్యి; వెదకి = వెదకి; వెఱ్ఱిఁడి - వెఱ్ఱిడి = వెర్రివారు; ప్రాణులు =

జీవులు; సర్వవస్తువుల్ - సర్వ = సమస్తమైన; వస్తువుల్ = వస్తువులు; శుభగతిఁజూడనేర్చి - శుభగతిన్ = చక్కగా; చూడన్ = చూడ; నేర్చి = గలిగినను; తనుఁజూడఁగనేరని - తనున్ = తననుతాను; చూడగన్ = చూచుటను; నేరని = సమర్థతలేని; కంటిపోలికన్ - కంటి = కన్ను; పోలికన్ = వలె;

6-173-| పరముని = నారాయణుని {పరముడు - సర్వమునకు పరమైనవాడు , విష్ణువు}; భక్తలోకపరిపాలనశీలుని = నారాయణుని {భక్తలోకపరిపాలనశీలుడు - భక్తులు లోక (సర్వులను) పరిపాలన (పాలించెడి) శీలుడు (వర్తనగలవాడు) , విష్ణువు}; దుష్టలోకసంహరుని = నారాయణుని {దుష్టలోకసంహరుడు - దుష్టులు లోక (సర్వులను) సంహరుడు (సంహరించెడివాడు) , విష్ణువు}; పతంగపుంగవవిహారుని = నారాయణుని {పతంగపుంగవవిహారుడు - పతంగపుంగవ (పక్షులలో ఉత్తముడు గరుత్మంతుడు) పై విహారుడు (విహరించెడివాడు) , విష్ణువు}; కూరిమిదూతలామనోహరులు - కూరిమి = ఇష్ట; దూతలు = సఖులు; ఆ = ఆ; మనోహరులు = అందమైనవారు; సురేంద్రవందితులునా - సురేంద్ర = దేవేంద్రునిచే; వందితులున్ = నమస్కరింపబడువారు; ఆ = ఆ; హరిరూపగుణస్వభావులై - హరి = నారాయణుని; రూప = రూపము; గుణ = గుణములు; స్వభావులు = స్వభావములుగలవారు; ఐ = అయ్యి; తిరుగుచునుందురెల్లడలఁదిక్కులఁదేజము - తిరుగుచున్ = విహరించుచును; ఉందురు = ఉండెదరు; ఎల్ల = అన్ని; ఎడల = చోట్లను; దిక్కులన్ = దిక్కులందు; తేజము = ప్రకాశము; పిక్కటిల్లఁగన్ - పిక్కటిల్లగన్ = అతిశయించగ;

6-174-| లెక్కకునెక్కువై - లెక్కకునెక్కువ = అత్యధికమైనవి; ఐ = అయ్యి; కసటులేని - కసటు = మాలిన్యములు; లేని = లేనట్టి; మహాద్భుతతేజమెల్లెడంబిక్కటిలంజరింతురతిభీమబలాఢ్యులు - మహా = గొప్ప; అద్భుత = అద్భుతమైన; తేజంబు = తేజస్సు; ఎల్ల = అన్ని; ఎడలన్ = చోట్లను; పిక్కటిలన్ = అతిశయించగ; చరింతురు = తిరిగెదరు; అతి = మిక్కలి; భీమ = అధికమైన; బల = బలముగలవారిలో; ఆఢ్యులు = శ్రేష్ఠులు; విష్ణుదూతలా - విష్ణుదూతలు = విష్ణుదూతలు; ఆ = ఆ; చక్కని = చక్కటి; ధర్మశాంతులతిసాహసవంతులు - ధర్మ = ధర్మమునందు; శాంతులు = శాంతించువారు; అతి = మిక్కలి; సాహసవంతులు = ధైర్యశాలురు; దేవపూజితుల్ - దేవ = దేవతలచే; పూజితుల్ = కొలువబడెడివారు; గ్రిక్కిఱియన్ - క్రిక్కిఱియన్ = సర్వవ్యాపకులుగా; జగంబుననుగేశవసేవకరక్షణార్థమై - జగంబునను = లోకమునందు; కేశవ = నారాయణుని {కేశవ - కేవలము శుభకరమైనవాడు, విష్ణువు}; సేవక = భక్తులను; రక్షణార్థమై = కాపాడుటకై;

6-175-| నావలనను - నా = నా; వలనను = మూలమున; మీవలనను - మీ = మీ; వలనను = మూలమున; దేవాసురగణమువలనఁద్రిజగంబులలోనేవగలఁబొందఁకుండఁగఁగావంగలవారు - దేవ = దేవతలు; అసుర = రాక్షసులు; గణము = సమూహముల; వలనన్ = మూలమున; త్రిజగంబుల = ముల్లోకముల; లో = లోను; ఏ = ఎలాంటి; వగలన్ = బాధలను; పొందకుండగన్ = పొందకుండగా; కావంగలవారు = కాపాడగలవారు; పుడమిఁగల - పుడమిన్ = భూమిపై; కల = ఉన్నట్టి; వైష్ణవులన్ = విష్ణుమూర్తి భక్తులను;

6-176-| **భగవత్ప్రణిహితధర్మంబగపడదెవ్వరిమతికినినిమిష** - భగవత్ = భగవంతునిచే; ప్రణిహిత = ఒప్పుకొనబడిన; ధర్మంబు = ధర్మము; అగపడదు = కనబడదు; ఎవ్వరి = ఎవరి; మతి = బుద్ధి; కిన్ = కిని; అనిమిష = దేవతల {అనిమిషులు - నిమిష (కనురెప్పపాటులు) లేనివారు, దేవతలు}; **గరుడోరగ** - గరుడ = గరుడుల; ఉరగ = సర్పముల; సిద్ధ = సిద్ధుల; సాధ్య = సాధ్యుల; నర = మానవుల; సుర = దేవతల; ఖగ = పక్షుల; తాపస = మునుల; యక్ష = యక్షుల; దివిజ = దేవతల {దివిజులు - దివి (స్వర్గమున) జులు (జనించినవారు) , దేవతలు}; **ఖచరులకైనన్** - ఖచరుల = దేవతల {ఖచరులు - ఖ (ఆకాశమున) చరులు (తిరుగువారు) దేవతలు}; కైనన్ = అయినప్పటికిని;

6-177-| **ఎన్నఁడుఁదెలియఁగనేరరు** - ఎన్నడు = ఎప్పుడును; తెలియగనేరరు = తెలిసికొనలేరు; **పన్నగపతిశాయి తత్త్వభావము** - పన్నగపతిశాయి = నారాయణుని {పన్నగపతిశాయి - పన్నగపతి (ఆదిశేషుని) పై శాయి (శయినించువాడు), విష్ణువు}; తత్త్వ = తత్త్వము యొక్క; భావమున్ = లక్షణమును; మేనంగన్నులవేల్పును = ఇంద్రుడైన {మేనంగన్నులవేల్పు - మేనన్ (దేహమున) కన్నుల (కళ్ళుగల) వేల్పు (దేవుడు), ఇంద్రుడు}; **డాపలఁజన్నమరినవేల్పు** - డాపలజన్నమరినవేల్పు = శివుడైన {డాపలజన్నమరినవేల్పు - డాపల (ఎడమప్రక్కన) చన్ను (స్తనము) అమరిన (చక్కగానున్న) వేల్పు (దేవుడు), శివుడు}; **ముదుకచదువులవేల్పున్** - ముదుకచదువులవేల్పును = బ్రహ్మదేవుడైన {ముదుకచదువులవేల్పు - ముదుక (పరిపక్వమైన) చదువుల(జ్ఞానముల)కి వేల్పు (దేవుడు) బ్రహ్మదేవుడు};

6-178-| **వరమహాద్భుతమైన** - వర = ఉత్తమమైన; మహా = గొప్ప; అద్భుతము = ఆశ్చర్యకరము; ఐన = అయిన; **వైష్ణవజ్ఞానంబుఁదిరముగానెవ్వరుదెలియఁగలరు** - వైష్ణవ = విష్ణువు గురించిన; జ్ఞానంబు = జ్ఞానము; తిరముగా = సంపూర్తిగ; ఎవ్వరు = ఎవరు; తెలియగలరు = తెలిసికొనగలరు; దేవాదిదేవుండు = దేవతలకే ముఖ్య దేవుడు; **త్రిపురసంహరుఁడొండెఁగమలసంభవుఁడొండెఁగార్తికేయ** - త్రిపురసంహరుడు = పరమశివుడు {త్రిపురసంహరుడు - త్రిపురములను నాశనముచేసినవాడు , శివుడు}; ఒండె = వేరే; కమలసంభవుడు = బ్రహ్మదేవుడు {కమలసంభవుడు - కమలములందు సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మ}; ఒండె = వేరే; కార్తికేయ = కార్తికేయుడు; **కపిలనారదులొండె** - కపిల = కపిలుడు; నారదులు = నారదుడులు; ఒండె = వేరే; **గంగాత్మజుండొండె** - గంగాత్మజుండు = భీష్ముడు; ఒండె = వేరే; **మనువొండె** - మనువు = మనువు; ఒండె = వేరే; **బలియొండె** - బలియున్ = బలిచక్రవర్తి; ఒండె = వేరే; **జనకుఁడొండెఁబ్రహ్లాదుఁడొండెనేర్పాటుగా** - జనకుడు = జనకమహారాజు; ఒండె = వేరే; ప్రహ్లాదుడు = ప్రహ్లాదుడు; ఒండె = వేరే; ఏర్పాటుగా = ప్రత్యేకముగా; **శుకుఁడొండె** - శుకుడు = శుకమహాముని; ఒండె = వేరే; **భాసురమతి** - భాసుర = మిక్కలి ప్రకాశిస్తున్న; మతి = మనసుగలవాడు; **వ్యాసుఁడొండెఁగాక** - వ్యాసుడు = వ్యాసభగవానుడు; ఒండె = వేరే; కాక = కాకుండగ;

6-178.1-| **యన్యుల** - అన్యుల = ఇతరుల; తరమె = సాధ్యమే; **యీ** - ఈ = ఈ; **లోకమందునీ** - లోకము = లోకము; అందు = లో; ఈ = ఈ; సుబోధంబు = ఉత్తమ జ్ఞనము; **సద్బోధమీ** - సద్బోధము = విశేష జ్ఞానము; ఈ = ఈ; **పదార్థమీ** - పదార్థము = ప్రయోజనము; ఈ = ఈ; **సదానందచిన్మయమీయగమ్యమీ** - సదానంద = శాశ్వతమైన ఆనందపు; చిత్ =

మనసు; మయము = పూరము; ఈ = ఈ; విశుద్ధంబు = పరిశుద్ధము; **గుహ్యంబునీ** - గుహ్యంబు = రహస్యమైనది; ఈ = ఈ; శుభంబు = శుభములు;

6-179-| ఈ = ఈ; **పన్నిద్దఱుదక్కఁగనోపరు** - పన్నిద్దఱున్ = పన్నిండుమంది (12); తక్కగ = తప్పించి; ఓపరు = సమర్థులుగారు; **తక్కొరులుదెలియనుపనిషదుచిత** - తక్కొరులు = ఇతరులు; తెలియను = తెలిసికొనుటకు; ఉపనిషత్ = ఉపనిషత్తులలో; ఉచిత = చెప్పబడిన, ఉచ్చరింపబడిన; **శ్రీపతినామమహాద్భుత** - శ్రీపతి = నారాయణుని {శ్రీపతి - శ్రీ (లక్ష్మీదేవి, సంపదలు) కి పతి (ప్రభువు) , విష్ణువు}; నామ = నామము యొక్క; మహా = గొప్ప; అద్భుత = అద్భుతమైన; **దీపితభాగవతధర్మదివ్యక్రమమున్** - దీపిత = ప్రకాశవంతమైన; భాగవత = భాగవత; ధర్మ = ధర్మము యొక్క; దివ్య = దివ్యమైన; క్రమమున్ = విధమును;

6-180-| ఏది = ఏదైతే; **జపియింపనమృతమై** - జపియింపన్ = నామజపము చేయుచుండగ; అమృతము = అమృతము; ఐ = అయ్యి; **యెసఁగుచుండునేది** - ఎసగుచుండున్ = ప్రసిద్ధిచెందుతుండును; ఏది = ఏదైతే; **సద్ధర్మపథమని** - సద్ధర్మ = ఉత్తమ ధర్మముయొక్క; పథము = మార్గము; అని = అని; **యెఱుఁగదగినదదియె** - ఎఱుగ = తెలిసికొన; తగినది = తగినట్టిది; అదియె = అదే; **సద్భక్తియోగంబునావహించు** - సద్భక్తి = శ్రేష్టమైన భక్తి; యోగంబున = యోగమువలన; ఆవహించు = కలుగుట; **మూర్తిమంతంబుదా** - మూర్తిమంతంబు = మూర్తీభవించినది; తాన్ = అది; **హరికీర్తనంబు** - హరి = నారాయణుని; కీర్తనంబు = కీర్తించుటలు;

6-181-| కంటిరే = చూసితిరా; మీరు = మీరు; **సుతులార** - సుతులారా = పిల్లలూ; కమలనేత్రు = నారాయణుని {కమలనేత్రుడు - కమలనయనుడు, విష్ణువు}; **భవ్యమగు** - భవ్యము = దివ్యము; అగు = అయిన; **నామకీర్తనఫలము** - నామ = నామము యొక్క; కీర్తన = సంకీర్తనకు; ఫలము = ఫలితము; **నేఁడుదవిలి** - నేడు = ఈ దినమున; తవిలి = పూని; మృత్యువు = యముని; **పాశబంధములవలన** - పాశ = పాశముల; బంధముల = బంధనముల; వలన = వలన; **జాణతనముననూడెనజామిళుండు** - జాణతనమునన్ = మిక్కిల నేర్పుతో; ఊడెన్ = విడివడెను; అజామిళుండు = అజామిళుడు;

6-182-| ఏటికి = ఎందులకు; **జాలిఁబొంద** - జాలిన్ = దిగులు; పొందన్ = చెందగా; **నరులే** - నరులు = మానవులు; ఏ = ఏ; **క్రియఁగృష్ణుని** - క్రియన్ = విధముగ; కృష్ణుని = శ్రీకృష్ణుని; కీర్తనంబు = సంకీర్తనములు; **పాపాటవులన్** - పాప = పాపములయొక్క; అటవులన్ = అడవులను; **దహింపఁగలదౌటకు** - దహింపగలది = కాల్చొయగలిగినది; ఔట = అగుట; కు = కు; **సందియమేల** - సందియము = సందేహము; ఏల = ఎందులకు; **యిప్పుడీ** - ఇప్పుడు = ఇప్పుడు; ఈ = ఈ; **తూఁటరి** - తూటరి = తుంటరి; దోషకారి = పాపములు చేయువాడు; **పెనుదోషి** - పెను = మిక్కిలి; దోషి = పాపాత్ముడు; **యజామిళుఁడంతమొందుచుంబాటిగ** - అజామిళుడు = అజామిళుడు; అంతమొందుచు = మరణించుచు; పాటిగ =

నేర్పుగ; **విష్ణునామసుతుఁబల్కుచుఁగేవలముక్తికేగఁడే** - విష్ణు = నారాయణుని; నామ = నామముగల; సుతున్ = పుత్రుని; పల్కుచున్ = పిలుచుచు; కేవలముక్తి = కైవల్యమున; కిన్ = కి; ఏగడే = వెళ్ళలేదా;

6-183-| **ఇంతయునుదథ్యమని** - ఇంతయును = ఇదంత; తథ్యము = నిజము; అని = అని; **మదినింతయుఁదెలియంగలేరు** - మదిన్ = మనసులో; ఇంతయును = కొంచముకూడ; తెలియంగ = తెలిసికొన; లేరు = లేరు; హీనాత్ములు = అల్పులు; **దుర్దాంతతరఘటిత** - దుర్దాంతతర = మిక్కిలి అణపరానిదై {దుర్దాంతము - దుర్దాంతతరము - దుర్దాంతతమము}; ఘటిత = కూడిన; మాయా = మాయచే; **క్రాంతాత్యంతప్రకాశగౌరవజడులై** - ఆక్రాంత = ఆక్రమింపబడిన; అత్యంత = అత్యధికమైన; ప్రకాశ = జ్ఞానప్రకాశముయొక్క; గౌరవ = అధిక్యమును; జడులు = తెలిసికొనలేనివారు; ఐ = అయ్యి;

6-184-| ఈ = ఈ; విధమునన్ = విధముగ; **విబుధులేకతమచిత్తములనేకతము** - విబుధులు = జ్ఞానులు; ఏకతమ = మిక్కిలి ఏకాగ్రమైన {ఏకము - ఏకతరము - ఏకతమము }; తమ = తమ యొక్క; చిత్తములన్ = మనసులలో; ఏ = ఏ; కతము = కారణము; లేక = లేకుండగ; **హరినీశున్** - హరిన్ = నారాయణుని; ఈశున్ = నారాయణుని; **భావమున** - భావమునన్ = మనసున; **నిల్పితగు** - నిల్పి = నిలుపుకొని; తగు = తగినట్టి; భాగవతయోగ = భాగవతయోగము యొక్క; **పరిపాకమునసొందుదురు** - పరిపాకమునన్ = పరిపక్వమును; ఒందుదురు = పొందెదరు; **వారిందేవలదు** - వారిన్ = వారిని; తేవలదు = తీసుకురావద్దు; **దండనగతింజనదు** - దండనగతి = శిక్షించుట; చనదు = శక్యముకాదు; మాకు = మాకు; **గుఱుతింపనఘుముల్దలఁగు** - గుఱుతింపన్ = గుర్తించినచో; అఘముల్ = పాపములు; తలగున్ = తొలగిపోవును; **మీఁదన్** - మీదన్ = అంతేకాక, ఆపైన; **శ్రీవరునిచక్రము** - శ్రీవరుని = నారాయణుని; చక్రము = చక్రాయుధము; **విశేషగతిఁగాచు** - విశేష = విశేషమైన; గతిన్ = విధముగ; కాచు = కాపాడును; సుర = దేవతలచే; సేవితులు = సేవింపబడువారు; **ముక్తిఁగడుఁబెద్దల్** - ముక్తిన్ = మోక్షమార్గము; కడు = మిక్కిలి; పెద్దల్ = శ్రేష్ఠులు;

6-185-| ఎవ్వరు = ఎవరు; సిద్ధ = సిద్ధుల; సాధ్య = సాధ్యుల; **ఖచరేశ** - ఖచర = ఆకాశగమనుల; ఈశ = దేవతలచే; **లసత్పరిగీతగాథలందెవ్వరు** - లసత్ = తళుక్కుమనెడిని; పరి = చక్కటి; గీత = గేయములు; గాథలు = కథలు; అందు = లో; ఎవ్వరు = ఎవరు; **ముక్తిభోగతల** - ముక్తి = మోక్షము యనెడి ; భోగ = భోగించెడి; తల = తలము యొక్క; **హేమమనోహర** - హేమ = బంగారపు; మనోహర = మనోహరమైన; **చంద్రశాలలందెవ్వరు** - చంద్రశాలలు = చంద్రకాంతశాలలు; అందు = లో; **శంఖచక్రగురుహేతి** - శంఖ = శంఖము; చక్ర = చక్రము; గురు = పెద్ద; హేతి = ఆయుధములు; **గదారుచిరోగ్రపాణులా** - గదా = గదలు; రుచిర = కాంతివంతమైన; ఉగ్ర = భయంకరమైన; పాణులు = చేతులందు ధరించినవారు; ఆ = ఆ; మవ్వపు = సుకుమారమైన; **రూపవంతులసమానులుపో** - రూపవంతులు = అందమైనవారు; అసమానులు = సాటిలేనివారు; పో = తిరుగులేదు; **ధరలోని** - ధర = లోకము; లోని = లోని; వైష్ణవుల్ = విష్ణుభక్తులు;

6-186-| **శ్రుత్యంతవిశ్రాంతమత్యనుక్రమణీయ** - శ్రుత్యంత = వేదాంతములందు; విశ్రాంత = విశ్రమించిన; మతి = బుద్ధిని; అనుక్రమణీయ = అనుసరించిపోవునట్టి; **భగవత్ప్రసంగతుల్** - భగవత్ = నారాయణుని; ప్రసంగతుల్ = ప్రసంగములు చేయువారు; భాగవతులు = భాగవత తత్త్వజ్ఞులు; **సనకాది** - సనక = సనకుడు; ఆది = మొదలైన; ముని = మునులు; **యోగిజన** - యోగి = యోగులు; జన = ఐన వారి; **సదానంద్రైక** - సదానంద = శాశ్వతమైన ఆనందము; ఏక = మొదలైన; **పరమభాగ్యోదయుల్** - పరమ = అత్యుత్తమమైన; భాగ్య = భాగ్యములను; ఉదయుల్ = కలిగించెడివారు; భాగవతులు = బాగవతులు; **కృష్ణపదధ్యానకేవలామృతపాన** - కృష్ణ = కృష్ణుని; పద = పాదములను; ధ్యాన = సంస్మరించెడి; కేవల = కేవలమైన; అమృత = అమృతమును; పాన = అస్వాదించెడి; **పరిణామయుతులు** - పరిణామ = క్రమము; యుతులు = కూడినవారు; **శ్రీభాగవతులు** - శ్రీ = శుభకరమైన; భాగవతులు = భాగవతులు; **బహుపాతకానీకపరిభవప్రక్రియా** - బహు = మిక్కిలి; పాతక = పెద్దపాపముల; అనీక = సమూహములను; పరిభవ = పరాభవము చేసెడి; ప్రక్రియా = విధానములతో; **పరుషోగ్రమూర్తులు** - పరుష = కఠినమైన; ఉగ్ర = ఉగ్రమైన; మూర్తులు = స్వరూపములు గలవారు; భాగవతులు = భాగవతులు;

6-186.1-| **భావతత్త్వార్థవేదులు** - భావ = భవమునకు చెందిన ; తత్త్వార్థ = తత్త్వలక్షణములను; వేదులు = బాగుగా తెలిసికొన్నవారు; భాగవతులు = భాగవతులు; **బ్రహ్మవాదానువాదులు** - బ్రహ్మవాద = పరబ్రహ్మతత్వమును; అనువాద = వివరించుటలో నేర్పరులు; భాగవతులు = భాగవతులు; **సిరులుదనరంగనెన్నఁడుఁజేటులేని** - సిరులు = సంపదలు; తనరంగ = అతిశయించగ; ఎన్నడును = ఎల్లప్పుడును; చేటులేని = చెడిపోవుటలేని; **పదవినొప్పారువారుపో** - పదవిన్ = మహోన్నతస్థానమున; ఒప్పారువారు = చక్కగనుండువారు; పో = తప్పక; భాగవతులు = భాగవతులు;

6-187-| అదిగాన = అందుచేత; **విష్ణుభక్తులఁగదియఁగఁజనవలదు** - విష్ణుభక్తులన్ = విష్ణుభక్తులను; కదియగన్ = దగ్గరకు; చనవలదు = వెళ్ళవద్దు; మీరు = మీరు; కరివరదు = నారాయణుని {కరివరదు - కరి (గజేంద్రుని) కి వరదుడు (వరములనిచ్చినవాడు), విష్ణువు}; **లసత్పదపద్మవినతి** - లసత్ = మెరిసెడి; పద = పాదములనెడి; పద్మ = పద్మములకు; వినతి = కొలచుట యందు; **విముఖులఁదుదినంటఁగఁగట్టి** - విముఖులన్ = అయిష్టులను; తుదినంటగన్ = మొదలంటా; కట్టి = కట్టివేసి; తెండు = తీసుకురండి; **ధూర్తులువారల్** - ధూర్తులు = చెడ్డవారు; వారల్ = వారు;

6-188-| **ఏకసక్కెమునకైననిందిరారమణునిఁబలుకంగలేని** - ఏకసెక్కెమున = ఎగతాళిచేయుట; కైనన్ = కోసమైన; ఇందిరారమణునిన్ = నారాయణుని {ఇందిరారమణుడు - ఇందిర (లక్ష్మీదేవి)కి రమణుడు (మనోహరుడు), విష్ణువు}; పలుకంగ = కీర్తించ; లేని = లేని; **దుర్భాషితులనుగలలోననైన** - దుర్భాషితులను = చెడుమాటలాడువారు; కల = స్వప్నము; లోనన్ = లోపల; ఐనన్ = అయినను; శ్రీకాంతుని = నారాయణుని {శ్రీకాంతుడు - శ్రీ (లక్ష్మీదేవి) కాంతుడు (భర్త), విష్ణువు}; **సత్పాద** - సత్ = మంచి; పాద = పాదములు యనెడి; కమలముల్ = పద్మములను; చూడని = చూడనట్టి; **కర్మరతుల** - కర్మ = కర్మలందు; రతులన్ = ఆసక్తిగలవారు; **నవ్వుచునైనఁగృష్ణప్రశంసకుఁజెవిఁదార్పనేరని** - నవ్వుచున్ = నవ్వులాటలకు;

ఐనన్ = అయినప్పటికి; కృష్ణ = కృష్ణుని; ప్రశంస = కీర్తించుట; కున్ = కు; చెవిదార్ప = వినిపించుకొన; నేరని = లేని; **దుష్కథాప్రవణుల** - దుష్కథా = చెడ్డకథలందు; ప్రవణులన్ = ఆసక్తులు; **యాత్రోత్సవంబులనైననీశుని** - యాత్ర = తీర్థయాత్ర; ఉత్సవంబులన్ = ఉత్సవములలో; ఐనన్ = అయినప్పటికి; ఈశుని = నారాయణుని; గుడి = ఆలయపు; **త్రోవఁద్రొక్కఁగలేని** - త్రోవ = దారి; త్రొక్కగలేని = తొక్కలేనట్టి; **దుష్పదులనుబరమభాగవతుల** - దుష్పదులను = చెడునడతవారిని; పరమ = మిక్కిలి పవిత్రమైన; భాగవతుల = భాగవతుల యొక్క;

6-188.1-| **పాదధూళి** - పాద = పాదముల; ధూళి = దుమ్ము; సమస్త = నిఖిల; **తీర్థసారమనుచుఁదెలియలేని** - తీర్థ = తీర్థముల యొక్క; సారము = సారము; అని = అని; తెలియ = తెలుసుకొన; లేని = లేని; **వారి** - వారిన్ = వారిని; **వారివారి** - వారివారిన్ = వారియొక్క వారిని; **వారిఁజేరినవారిఁదొలుతఁగట్టి** - వారిన్ = వారిని; చేరినవారి = అనుసరించువారిని; తొలుతన్ = ముందుగ; కట్టి = కట్టివేసి; తెండు = తీసుకురండి; దూతలార = సేవకులూ;

6-189-| **ఎల్లపాపములకునిల్లైన** - ఎల్ల = సమస్తమైన; పాపముల = పాపముల; కున్ = కు; ఇల్లు = నివాసము; ఐన = అయిన; **యింటిలో** - ఇంటిలో = నివాసములలో; **బద్ధతృష్ణులగుచు** - బద్దతృష్ణులు = ఆశలకు లోనైనవారు; అగుచు = అగుచూ; **బుద్ధిదలఁగి** - బుద్దిన్ = తెలివి; తలగి = తప్పి; **పరమహంసకులము** - పరమహంస = పరంహంసల; కులము = సమూహములను; **గుఱిదప్పి** - గుఱితప్పి = దారితప్పి; వర్తించు = ప్రవర్తించెడి; **ధూర్తజనులఁదెండు** - ధూర్తజనులన్ = చెడ్డవారిని; తెండు = తీసుకురండి; దూతలార = సేవకులు;

6-190-| **అరయఁదనదు** - అరయన్ = తరచిచూసిన; తనదు = తనయొక్క; జిహ్వ = నాలుక; **హరిపేరునుడువదు** - హరి = నారాయణుని; పేరు = నామమును; నుడువదు = పలుకదు; **చిత్తమతనిపాదచింతఁజనదు** - చిత్తము = మనసు; అతని = అతని యొక్క; పాద = పాదముల; చింతన్ = ఆలోచనలందు; చనదు = వెళ్ళదు; **తలఁపుఁదమకు** - తలప = తరచిచూసిన; తమ = తమ; కున్ = కు; ముక్తి = మోక్షప్రాప్తి; తంగేటిజున్నుకో = అంతసులువుపైనదా ఏమి {**తంగేటిజున్ను - తంగేడు చెట్టు యందున్న తేనెపట్టు యొక్క జున్ను (తేనె)**}; **సకలవిష్ణుభక్తులకునుబోలె** - సకల = అందరు; విష్ణుభక్తులు = విష్ణుభక్తుల; కును = కు; పోలెన్ = వలె;

6-191-| **పద్మనయనుమీఁది** - పద్మనయను = నారాయణుని; మీది = పైగల; **భక్తియోగంబెల్ల** - భక్తియోగంబు = భక్తియోగము; ఎల్లన్ = సమస్తమును; **ముక్తియోగమనుచు** - ముక్తియోగము = ముక్తిప్రదమైనయోగము; అనుచు = అనుచు; **మొదలెఱుంగు** - మొదలు = ముందుగనే; ఎఱుంగు = తెలిసిన; **వారి** - వారిన్ = వారిని; **వారివారి** - వారివారిన్ = వారియొక్క వారిని; **వారిఁజేరినవారి** - వారిన్ = వారిని; చేరినవారిన్ = అనుసరించెడివారిని; **త్రోవఁబోవవలదు** - త్రోవన్ = దారిలో; పోవవలదు = పోవద్దు; దూతలార = సేవకులు;

6-192-| అని = అని; పలికెనని - పలికెను = చెప్పెను; అని = అని; చెప్పి = చెప్పి; మఱియు = ఇంకను; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; శ్రీకృష్ణనామ - శ్రీకృష్ణ = శ్రీకృష్ణుని; నామ = నామమును; కీర్తనంబు = సంకీర్తనములు; జగన్మంగళంబనియును - జగత్ = భువనమునకే; మంగళంబు = శుభకరములు; అనియును = అని; జగన్మోహనంబనియును - జగత్ = భువనమునకే; మోహనంబు = మోహింపజేయునది; అనియును = అని; జగజ్జేగీయమానంబనియును - జగత్ = భువనమునకే; జేగీయమానంబు = కీర్తింపదగినది; అనియును = అని; నిఖిలపాపైకనిష్కృతియనియును - నిఖిల = సమస్తమైన; పాప = పాపములు; ఏక = సమస్తమునకు; నిష్కృతి = నివారించునది; అనియును = అని; నిఖిల = సర్వ; దుఃఖనివారణంబనియును - దుఃఖ = దుఃఖములను; నివారణంబు = పోగొట్టునది; అనియును = అని; నిఖిలదారిద్ర్యనిర్మూలనంబనియును - నిఖిల = సమస్త; దారిద్ర్య = దారిద్రములను; నిర్మూలంబు = నిర్మూలించెడిది; అనియును = అని; నిఖిలమాయాగుణవిచ్ఛేదకంబనియునునుద్దామంబులగు - నిఖిల = సమస్తమైన; మాయా = మాయా; గుణ = గుణములను; విచ్ఛేదకంబు = నాశనముచేయునది; అనియును = అని; ఉద్దామంబులు = తిరుగులేనివి; అగు = అయిన; హరి = నారాయణుని; వీర్యంబులనాకర్ణించువారల - వీర్యంబులన్ = పరాక్రమములు; ఆకర్ణించువారల = వినెడివారి; చిత్తంబులతినిర్మలంబులగు - చిత్తంబులన్ = మనసులు; అతి = మిక్కలి; నిర్మలంబులు = స్వచ్ఛమైనవి; అగు = అయ్యెడి; భంగిందక్కిన - భంగిన్ = విధముగ; తక్కిన = ఇతరమైన; వ్రతాచరణంబులంగావనియును - వ్రత = వ్రతములను; ఆచరణంబులు = చేయుటలు; కావు = కావు; అనియును = అని; శ్రీకృష్ణపదపద్మంబులు - శ్రీకృష్ణ = శ్రీకృష్ణుని; పద = పాదములనెడి; పద్మంబులు = పద్మములను; హృత్పద్మంబుల - హృత్ = హృదయము యనెడి; పద్మంబులన్ = పద్మములలో; నిలుపువారలన్య - నిలుపు = నిలుపుకొనెడి; వారలు = వారు; అన్య = ఇతరమైన; పాపకర్మంబులగునవిద్యావ్యసనంబులంబొరయనేరరనియును - పాపకర్మంబులు = పాపిష్టిపనులు; అగు = అయిన; అవిద్యా = అవిద్య; వ్యసనంబులన్ = వ్యసనములను విషయవాంఛలు {సప్తవ్యసనములు - కామక్రోధాదులవలన కలిగెడు దోషములు ఇవి ఏడు ( 1పానము 2స్త్రీ 3మృగయ 4ద్యూతము (ఇవి కామమువలన పుట్టినవి) 5వాక్పారుష్యము 6దండపారుష్యము 7అర్థపారుష్యము (ఇవి కోపమువలన పుట్టునవి) }; పొరయ = పొందుటను; నేరరు = నేర్వలేరు; అనియును = అని; నిజస్వామియైన - నిజ = తనయొక్క; స్వామి = ప్రభువు; ఐన = అయిన; యమధర్మరాజుచేతఁగీర్తింపంబడిన - యమధర్మరాజు = యముని; చేతన్ = వలన; కీర్తింపబడిన = స్తుతింపబడిన; భగవన్మహత్త్వంబునాకర్ణించి - భగవత్ = నారాయణుని; మహత్త్వంబున్ = మహత్యమును; ఆకర్ణించి = విని; విస్మితులై - విస్మితులు = ఆశ్చర్యచకితులు; ఐ = అయ్యి; కాలకింకరులు = యమభటులు; నాఁటనుండియు - నాట = ఆనాటి; నుండియు = నుండి; వైష్ణవజనంబులందేఱిచూడ - వైష్ణవ = విష్ణుమూర్తియొక్క; జనంబులన్ = జనులను; తేఱిచూడ = తేరిపారచూచుటకు; వెఱతురు = భయపడుదురు; నరేంద్రా = రాజా {నరేంద్రా - నరులకు ఇంద్రుని వంటివాడు , రాజు}; పరమగుహ్యంబగునీ - పరమ = అతిపవిత్రమైన; గుహ్యంబు = రహస్యమైనది; అగున్ = అయిన; ఈ = ఈ; యితిహాసంబునుబూర్వ - ఇతిహాసంబును = ఇతిహాసమును; పూర్వ = పూర్వపు; కాలంబున - కాలంబునన్ = కాలములో; సకల = సమస్తమైన; విజ్ఞానగోచరుండైన - విజ్ఞాన = విజ్ఞానములను; గోచరుండు = దర్శించగలవాడు; ఐన =

అయిన; కుంభసంభవుండు = అగస్త్యమహర్షి {కుంభసంభవుడు - కుంభమున పుట్టినవాడు, అగస్త్యుడు}; సకలదుఃఖ - సకల = సమస్త; దుఃఖ = దుఃఖములకు; విలయంబును = నాశనముచేయునది; సకలపుణ్యనిలయంబునునైన - సకల = సమస్త; పుణ్య = పుణ్యములకు; నిలయంబును = నివాసమును; ఐన = అయిన; మలయంబునఁబురాణపురుషుండైన - మలయంబునన్ = మలయపర్వతమువద్ద; పురాణపురుషుండు = ఆదినారాయణుడు {పురాణపురుషుడు - సృష్టిపూర్వమునుండి ఉన్న పురుషుడు , విష్ణువు}; ఐన = అయిన; పురుషోత్తమునారాధనంబు - పురుషోత్తమున్ = నారాయణుని {పురుషోత్తముడు - పురుషులందరిలోను ఉత్తముడు, విష్ణువు}; ఆరాధనంబు = పూజించుట; చేయుచుండి = చేస్తూ; నాకెఱింగించెను - నాకున్ = నాకు; ఎఱింగించెను = తెలియజేసెను; అని = అని; చెప్పిన = చెప్పగా; విని = విని; విస్మయానందహృదయుండై - విస్మయ = ఆశ్చర్యము; ఆనంద = ఆనందములుగల; హృదయుండు = హృదయముగలవాడు; ఐ = అయ్యి; పరీక్షిజ్జనపాలుండిట్లనియె - పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; జనపాలుండు = రాజు {జనపాలుడు - జన (ప్రజలను) పాలుడు (పాలించెడివాడు) రాజు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-193-| స్వాయంభువమనువేళలనో - స్వాయంభువ = స్వాయంభువ యనెడి; మనువువేళలన్ = మన్వంతరములోని; ఓ = ఓ; యయ్య - అయ్య = తండ్రి; సురాసురాండజోరగనర - సుర = దేవతలు; అసుర = రాక్షసులు; అండజ = గ్రుడ్డునుండి పుట్టునవి; ఉరగ = పాములు {ఉరగము - ఉర (రొమ్ము)చే గము (గమనముగలవి), పాము}; నర = మానవుల; వర్గాయత - వర్గ = జాతుల; ఆయత = విస్తారమైన; సర్గముదెలిపితి - సర్గమున్ = సృష్టిని; తెలిపితి = తెలియజేసితివి; పాయక = తప్పక; యది - అది = దానిని; విస్తరించి = మరింకా వివరముగ; పలుకంగదవే = చెప్పుము;

6-194-| ఉత్తరకొడుకిట్లడిగిననుత్తరమునునమ్మునీంద్రుఁడుత్తమచేతోవృత్తి - ఉత్తరకొడుకు = పరీక్షిత్తు {ఉత్తరకొడుకు - ఉత్తర యొక్క పుత్రుడు, పరీక్షిత్తు}; ఇట్లు = ఈ విధముగ; అడిగినన్ = అడుగగా; ఉత్తరమున = సమాధానముగ; ఆ = ఆ; ముని = మునులలో; ఇంద్రుడు = ఇంద్రునివంటివాడు; ఉత్తమ = శ్రేష్ఠమైన; చేతస్ = చైతన్యముగల; వృత్తిన్ = విధముగ; ముదమంది = సంతోషించి; పలికెనుదత్తఱపాటుడిగి - పలికెను = చెప్పెను; తత్తఱపాటు = తొట్రుపాటు; ఉడిగి = మానేసి; వినుఁడు - వినుడు = వినండి; తాపసవర్యుల్ - తాపస = తాపసపలలో; వర్యులు = ఉత్తములు;

6-195-| పూని = సంకల్పించి; ప్రచేతసుపుత్రులు - ప్రచేతపుత్రులు = ప్రచేతసుల కొడుకులు; పదుగురు = పదిమంది (10); ప్రాచీనబర్హిషప్రాఖ్యగలుగు - ప్రాచీనబర్హిష = ప్రాచీనబర్హిషులు; ప్రాఖ్యన్ = అని పేరొందుట; కలుగు = కలిగిన; వారు = వారు; మహాంబోధివలన - మహా = గొప్ప; అంబోధి = సముద్రము {అంబేధి - అప్పు (నీటి)కి నిధివంటిది , సముద్రము}; వలన = నుండి; వెల్వడి = బయటకు; వచ్చి = వచ్చి; తగ - తగన్ = పూర్తిగ; వృక్షవృతమైన - వృక్ష = చెట్లతో; ఆవృతమైన = నిండిన; ధరణిఁజూచి - ధరణిన్ = భూమిని; చూచి = చూసి; మేదినీజములపై - మేదినీజముల = చెట్ల {మేదినీజములు - మేదిని (భూమి) నుండి జములు (జనించునవి), వృక్షములు}; పై = మీద; మిక్కిలి = అదికముగ; కోపించి = కోపించి; మదిలోన - మది = మనసు; లోనన్ = లోపల; దీపితమన్యులగుచు - దీపిత = రగులుతున్న; మన్యులు = కోపముగలవారు; అగుచు =

అగుచు; వక్త్రంబులను = నోటినుండి; **మహావాయుసంయుతమైన** - మహా = గొప్ప; వాయు = గాలితో; సంయుతము = కూడినది; ఐన = అయిన; **యనలంబుఁగల్పించి** - అనలంబున్ = అగ్నిని; కల్పించి = పుట్టించి; **యవనిజములఁబెల్లువడఁగాల్పఁదొడఁగినఁదల్లడిల్లి** - అవనిజములన్ = చెట్లను {అవనిజములు - అవని (భూమి) నుండి జములు (పుట్టినవి), వృక్షములు}; పెల్లువడ = ఫెళఫెళమని శబ్దముచేయుచుండగ; కాల్పన్ = కాల్చివేయ; తొడగిన = మొదలిడిన; తల్లడిల్లి = చలించిపోయి;

6-195.1-|=వారి = వారి యొక్క; కోపంబు = కోపమును; **వారించువాఁడ** - వారించు = ఆపెడు; వాఁడ = వాడి; **పోలెఁబలికెఁజంద్రుండో** - పోలెన్ = వలె; పలికెన్ = పలికెను; చంద్రుండు = చంద్రుడు; ఓ = ఓ; **మహాభాగులార** - మహాభాగులారా = మహానుభావులూ; **దీనమగు** - దీనము = దీనములు; అగు = అయిన; **వృక్షములమీఁదఁదెగుటదగునె** - వృక్షముల = చెట్ల; మీద = పైన; తెగుట = ఇలా సాహసించుట; తగునె = సరియైనదా ఏమి;

6-196-| మొదల = ముందుగ; **వర్ధిష్ణులగుమిమ్ము** - వర్ధిష్ణులు = వృద్ధిచెందెడువారు; అగు = అయిన; మిమ్ము = మిమ్ములను; **సదయహృదయులగు** - సదయ = దయగల; హృదయులు = హృదయములుగలవారు; అగు = అయిన; **ప్రజాపతులనుచు** - ప్రజాపతులు = మూలపురుషులు {ప్రజాపతులు - ప్రజ (సంతానమును పొందెడి) పతులు (ప్రభువులు)}; అనుచు = అని; **సర్వాత్ముఁడనియెనట్టి** - సర్వాత్ముడు = భగవంతుడు; అనియె = పలికెను; అట్టి = అటువంటి; మీరు = మీరు; **ప్రజాసృష్టికైన** - ప్రజా = సంతానమును; సృష్టి = సృజియించుట; కైన = కోసమైన; **వారలీ** - వారలు = వారు; ఈ = ఈ; **వనస్పతితతుల** - వనస్పతి = చెట్ల {వనస్పతులు - పూలు పువ్వకుండగ కాచెడు చెట్లు (వానస్పత్యములు - పూలుపూచి కాయలు కాచెడివి)}; తతులన్ = సమూహములను; **దహింపఁదగునె** - దహింపన్ = కాల్చివేయుట; తగునె = తగునా ఏమి;

6-197-| **ఆదికాలంబుననా** - ఆదికాలంబునన్ = పూర్వకాలమున; ఆ = ఆ; ప్రజాపతిపతి = మూలపురుషుడు {ప్రజాపతిపతి - ప్రజాపతులందరికిని పతి (ప్రభువు), విష్ణువు}; **యైన** - ఐన = అయిన; **లోకేశ్వరుండచ్యుతుండు** - లోకేశ్వరుండు = నారాయణుడు; అచ్యుతుండు = నారాయణుడు; **పద్మనేత్రుఁడు** - పద్మనేత్రుడు = నారాయణుడు; **వనస్పతులనోషధిముఖ్య** - వనస్పతులన్ = వనస్పతులను; ఓషధి = ఓషధులు {ఓషధులు - ఫలించెడుతోడనే నశించెడు చెట్లు వరి వంటివి}; ముఖ్య = మొదలగు; **జాతంబునిషమునూర్జంబుఁగోరి** - జాతంబున్ = సమూహమును; ఇషమున్ = ఇష్టము; ఊర్జము = బలములను; కోరి = కోరి; **కల్పించెనందు** - కల్పించెన్ = సృష్టించెను; అందు = వానిలో; **ముఖ్యంబైన** - ముఖ్యంబు = ముఖ్యమైనట్టిది; ఐన = అయిన; **యన్నంబునచరంబులైనట్టి** - అన్నంబు = ఆహారము; అచరంబులు = చరించలేనివి; ఐనట్టి = అయినట్టి; **యపదమెల్లఁబాదచారులకునుబాల్పెట్టి** - అపదము = పాదములులేనివి, అచరములు; ఎల్లన్ = సర్వము; పాదచారుల్ = పాదములతో చరించెడివాని; కును = కి; పాల్పెట్టి = పంచిపెట్టి; **యిరుగాళ్ళు** - ఇరుగాళ్ళు = రెండు (2) కాళ్ళు; **చేతులుగలిగిన** - చేతులు = చేతులు; కలిగిన = ఉన్నట్టి; **జీవతతికి** - జీవ = ప్రాణుల; తతి = జాతి; కి = కి;

6-197.1-| **పాణులొగి** - పాణులు = చేతులు; ఒగి = అసలు; లేని = లేనట్టి; **యా** - ఆ = ఆ; **చతుష్పాత్తులెల్లనన్నముగఁబూనిగావించెనదియుఁగాకనా** - చతుష్పాత్తుల = నాలుగుకాళ్ళ జంతువులు; ఎల్లన్ = అన్నిటిని; అన్నముగన్ = ఆహారముగ; పూని = నిశ్చయించి; కావించె = చేసెను; అదియునున్ = అంతే; కాక = కాకుండగ; ఆ = ఆ; **మహాభాగుఁడచ్యుతుఁడాదరమున** - మహాభాగుడు = మహానుభావుడు; అచ్యుతుడు = నారాయణుడు {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేనివాడు, విష్ణువు}; ఆదరమున = మన్ననతో; **మీకుననఘాఖ్యవిఖ్యాతి** - మీకున్ = మీకు; అనఘ = పుణ్యులు; ఆఖ్య = పేరును; విఖ్యాతి = ప్రసిద్ధిని; జోకపఱిచె = జతపరిచెను;

6-198-| నిజముగ = నిజముగ; **దేవాధీశ్వరుఁడజుఁడు** - దేవాధీశ్వరుడు = నారాయణుడు {దేవాధీశ్వరుడు - దేవ (దేవతలందరికి) అధీశ్వరుడు (అధిపతి) , విష్ణువు}; అజుడు = నారాయణుడు {అజుడు - జన్మము లేనివాడు , విష్ణువు}; **ప్రజాసర్గమునకునునఘుల** - ప్రజ = ప్రజలను; సర్గమున్ = సృష్టి; కు = కి; అనఘుల = పుణ్యులను; మిమ్మున్ = మిమ్ములను; **సృజియించెనిట్టివారికిఁగుజదహనంబు** - సృజియించెన్ = సృష్టించెను; ఇట్టి = ఇటువంటి; వారి = వారల; కిన్ = కి; కుజ = చెట్లను {కుజము - కు (భూమి) నుండి జము (జనించునది), వృక్షము}; దహనంబు = బూడిద; **చేయనెట్లుగోరిక** - చేయ = చేయవలెనని; ఎట్లు = ఏవిధముగ; కోరిక = కోరిక; వొడమెన్ = కలిగెను;

6-199-| **సతతమహత్త్వసత్త్వగుణసత్పురుషస్మృతిఁబొందరయ్య** - సతతము = ఎల్లప్పుడును; మహత్త్వ = గొప్ప; సత్త్వగుణ = సత్త్వగుణములను; సత్పురుష = సత్పురుషులమనెడు; స్మృతి = స్పృహను; పొందరు = పొందండి; అయ్య = తండ్రులు; మీ = మీ యొక్క; **పితరులునుంబితామహులుఁబెద్దలునెన్నఁడుఁబొందనట్టి** - పితరులునున్ = తల్లిదండ్రులు; పితామహులున్ = తాతలు; పెద్దలు = పెద్దలు; ఎన్నడును = ఎప్పుడుకూడ; పొందని = పొందనిది; అట్టి = అయినట్టి; **దుష్కృతమతమైన** - దుష్కృతము = చెడ్డపని; ఐన = అయినట్టి; **కోపమునఁగిల్బిషభావము** - కోపమునన్ = కోపమునందలి; కిల్బిష = పాపపు; భావము = బుద్ధి; **మానరయ్య** - మానరు = మానండి; అయ్య = తండ్రులు; **సంభృతకరుణావలోకమున** - సంభృత = చక్కగా ధరింపబడినట్టి; కరుణ = దయగల; అవలోకనమున = చూపులతో; **భీతతరుప్రకరంబుజూచుచున్** - భీత = భయపడుతున్న; తరు = చెట్ల; ప్రకరంబును = సమూహమును; చూచుచున్ = చూచుచు;

6-200-| తప్పక = తప్పకుండ; **యర్భకావళికిఁదల్లియుఁదండ్రియు** - అర్భక = పిల్లల; ఆవళిన్ = సమూహమును; తల్లియున్ = తల్లి; తండ్రియున్ = దండ్రి; **నేత్రపంక్తికిన్** - నేత్ర = కన్నుల; పంక్తి = వరుస; కిన్ = కి; ఱెప్పలు = కనురెప్పలు; **నాతికింబతియు** - నాతి = స్త్రీ; కిన్ = కి; పతియు = భర్త; **ఱేఁడు** - ఱేడు = రాజు; **ప్రజావళికెల్లనర్థికింబొప్ప** - ప్రజా = పౌరుల; ఆవళి = సమూహము; ఎల్లన్ = సమస్తమునకు; అర్థి = యాచించెడివాని; కిన్ = కి; ఇంపొప్ప = చక్కగా; గృహస్థు = గృహస్థుడు; **మూఢులకునుత్తములెన్న** - మూఢుల్ = తెలివితక్కువవారల; కును = కి; ఉత్తములు = ఉత్తములు; ఎన్నన్ = ఎంచిచూసిన; **సమస్తబాంధవుల్** - సమస్త = సమస్తమైన; బాంధవుల్ = బంధువులు; **ముప్పునఁగావలేని** -

ముప్పునన్ = ప్రమాదపరిస్థితులలో; కావలేని = కాపాడలేని; కడు = మిక్కిలి; మూర్ఖులుగారు - మూర్ఖులు = మూర్ఖులు; కారు = కారు; నిజాల = నిజమైన; చుట్టముల్ = బంధువులు;

6-201-ఉ అఖిల = సమస్తమైన; భూతముల = జీవుల; దేహాంతస్థమగునాత్మ - దేహ = శరీరమునకు; అంతస్థము = లోనుండెడిది; అగు = అయినట్టి; ఆత్మ = ఆత్మ; యీశుడచ్యుతుడని - ఈశుడు = నారాయణుడు; అచ్యుతుడు = నారాయణుడు; అని = అని; యెఱుగవలయునెఱిగి - ఎఱుగవలయు = తెలిసికొనవలెను; ఎఱిగి = తెలిసి; సర్వంబైన - సర్వంబు = సర్వము తానే ; ఐన = అయినట్టి; యిందిరారమణులోఁజూపులఁదనివిగాఁజూడవలయుజూచిన - ఇందిరారమణు = నారాయణుని; లోచూపుల = అంతర్దృష్టితో; తనివిగా = సంతృప్తిగా; చూడవలయు = చూడవలెను; చూచిన = అట్లు చూచున్నచో; చిద్రూప = చిద్రూపులు; శుద్ధాత్ములగు - శుద్ధాత్ములు = పరిశుద్ధాత్ములు; అగు = అయిన; మిమ్ముసెలసిన - మిమ్ము = మిమ్ములను; నెలసిన = నిండైన; వేడ్కతోనిచ్చమెచ్చు - వేడ్కన్ = ఆపేక్ష; తోన్ = తోటి; ఇచ్చన్ = ఇష్టపూర్తిగ; మెచ్చు = మెచ్చుకొనును; మెచ్చిన = (అలా) మెచ్చుకొన్నందున; సర్వాత్ము = నారాయణుని; మీరెఱింగినచోటఁగోపగుణంబులఁబాపవలయుబాపి - మీరు = మీరు; ఎఱింగినచోట = తెలిసికొన్నచో; కోప = కోపముగల; గుణంబులన్ = గుణములను; పాపవలయు = విడువవలెను; పాప = విడిచిపెట్టి;

6-201.1-ఉ దగ్గశేషపాదపజాలంబుదియ్యమెసఁగ - దగ్గ = కాలగా; శేష = మిగిలిన; పాదప = చెట్ల; జాలంబు = సమూహములను; తియ్యము = ఇంపు; ఎసగ = మీరగా; బ్రతుకనియ్యవలయుననఘులార - బ్రతుకనియ్యవలయున్ = జీవించనియ్యవలెను; అనఘులార = పుణ్యులారా; మీరలస్మదీయ - మీరలు = మీరు; అస్మదీయ = మా యొక్క; ప్రార్థనంబు = కోరిక; పరఁగఁజేకొనంగవలయు - పరగన్ = ప్రయోక్తముగా; చేకొనంగవలయు = అంగీకరింపవలయును;

6-202-ఉ ఇదె = ఇదిగో; వృక్షసముద్భవ - వృక్ష = వృక్షములందు; సముద్భవ = జనించినది; యగు - అగు = అయిన; మదిరేక్షణనాప్సరసిఁగుమారికనిత్తున్ - మదిరేక్షణ = స్త్రీ; ఆప్సరసిన్ = అప్సరస పుత్రిక; కుమారికన్ = చిన్నపిల్లను; ఇత్తును = ఇచ్చెదను; వదలక = తప్పక; పత్నిఁగఁజేకొని - పత్నిగ = భార్యగా; చేకొని = చేపట్టి; ముదమందుఁడు - ముదము = సంతోషమును; అందుడు = పొందండి; పాదపముల - పాదపములన్ = చెట్లను; మోసము = ఆపద; వాయన్ = పోవునట్లు;

6-203-ఉ అని = అని; యిట్లామంత్రణంబుజేసి - ఇట్లు = ఈ విధముగ; ఆమంత్రణము = నచ్చచెప్పుట, ఉపదేశము; చేసి = చేసి; మారిష = మారిష {మారిష - మరులు (కామమును) కలిగించునది }; యను - అను = అనెడి; కన్యకను = స్త్రీని; వారలకిచ్చి - వారల = వారి; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; చంద్రుండు = సోముడు; చనియె = వెళ్ళెను; అప్పుడు - అప్పుడ = అప్పుడు;

6-204-| వారలు = వారు; పర్యాయంబున = ఒకరి తరువాతనొకరు; నీరేజముఖిన్ - నీరేజముఖిని = స్త్రీని {నీరేజముఖి - నీరేజము (పద్మము) వంటి ముఖి (ముఖముగలామె),స్త్రీ}; వరించి = వరించి; నెఱి - నెఱిన్ = చక్కగ; రమియింపన్ = భోగించగా; ధీరుఁడు - ధీరుడు = మహాజ్ఞాని; ప్రాచేతసుఁడై - ప్రాచేతసుడు = ప్రచెతసుల పుత్రుడు; ఐ = అయ్యి; వారక = అవశ్యము; దక్షుండు = దక్షుడు; పుట్టె = జనించెను; వనజజసముఁడై - వనజజ = బ్రహ్మదేవునికి {వనజజుడు - వనజము (పద్మము)న జుడు (జనించినవాడు), బ్రహ్మ}; సముడు = సమానమైనవాడు; ఐ = అయ్యి;

6-205-| ఎవ్వని = ఎవని యొక్క; సంతానంబులు = సంతానములు; నివ్వటిలెన్ = వ్యాపించెను; వసుధనెల్ల - వసుధన్ = భూమండలము; ఎల్లన్ = అంతటను; నెఱినా - నెఱిన్ = అతిశయముతో; ఆ = ఆ; దక్షుండెవ్వలన - దక్షుండు = దక్షుడు; ఎవ్వలన = ఏ విధముగా; జగములన్నిటఁబ్రవ్వ - జగములన్ = భువనములను; అన్నిటన్ = అన్నింటిలోను; ప్రవ్వన్ = కుండయందు; జలము = నీరు; నిలిపినట్లు = నింపినట్లు; ప్రజఁబుట్టించెన్ - ప్రజన్ = సంతానములను; పుట్టించెను = పుట్టించెను;

6-206-| వారనివేడ్కతో - వారని = ఆపలేని; వేడ్క = కుతూహలము; తో = తోటి; దుహితృవత్సలదక్షుఁడు - దుహితృ = పుత్రికల ఎడల; వత్సల = వాత్సల్యముగలవారిలో; దక్షుడు = సమర్థుడు; దక్షుఁడాత్మచేఁగోరి - దక్షుడు = దక్షుడు; ఆత్మ = మనస్సు; చే = తోటి; కోరి = కోరి; సృజించెఁగొన్నిటినకుంఠితవీర్యముచేతఁగొన్నిటిన్ - సృజించె = పుట్టించెను; కొన్నిటిని = కొన్నింటిని; అకుంఠిత = కుంటుపడని; వీర్యము = శుక్రము; చేతన్ = చేత; కొన్నిటిని = కొన్నింటిని; బోరన = మిక్కిలిగ; ఖేచరంబులను = ఆకాశమునతిరుగెడిజీవులను; భూచరముఖ్యవనేచరంబులన్ - భూచర = భూమిపైతిరిగెడువానిని; ముఖ్య = మొదలగువానిని; వనేచరములన్ = అడవిలోతిరిగెడువానిని; నీరచరప్రజంబు - నీరచర = నీటిలోతిరిగెడువాని; ప్రజంబు = సమూహమును; రజనీచరజాలదివాచరంబులన్ - రజనీచర = రాత్రించరుల; జాల = సమూహమును; దివాచరంబులన్ = పగలుతిరిగెడువానిని;

6-207-| నర = మానవులు; సుర = దేవతలు; గరుడోరగ - గరుడ = గరుడులు; ఉరగ = పాములు; కిన్నర = కిన్నరలు; దానవ = రాక్షసులు; యక్ష = యక్షులు; పక్షినగ - పక్షి = పక్షులు; నగ = చెట్లు; వృక్షములందరమిడి - వృక్షములన్ = వృక్షములను; తరిమిడి = వరుసపెట్టి; సృష్టి = పుట్టించుట; యొనర్చెనుదిరముగ - ఒనర్చెను = చేసెను; తిరముగ = స్థిరముగ; దక్షప్రజాపతి - దక్ష = దక్షుడు యనెడి ; ప్రజాపతి = ప్రజాపతి; వితతకీర్తిన్ - వితత = విస్తారమైన; కీర్తిన్ = యశస్సుతో;

6-208-| బహువిధముల - బహు = అనేక; విధముల = రకముల; బహుముఖముల - బహు = అనేకమైన; ముఖముల = ఉపాయములతో; బహురూపములైన - బహు = అనేకమైన; రూపములు = స్వరూపములుగలిగినవి; ఐన = అయిన; ప్రజల = జీవులను; బహులోకములన్ - బహు = అనేకమైన; లోకములన్ = లోకములలో; బహుళముగఁజేసి -

బహుళముగన్ = అధికముగ; చేసి = సృష్టించి; **మదిలో** - మది = మనసు; లో = అందు; **బహుమానమునొందఁడయ్యెఁ బ్రఖ్యాతముగన్** - బహుమానము = తనివి; ఒందడయ్యెన్ = పొందకుండెను; ప్రఖ్యాతముగన్ = ప్రసిద్ధముగ;

6-209-| ఆ = ఆ; **ప్రజాసర్గబృంహితంబయిన** - ప్రజాసర్గ = సంతానముచే; బృంహితంబు = నిండినది; అయిన = ఐన; జగము = భువనము; **దక్షుఁడీక్షించి** - దక్షుడు = దక్షుడు; ఈక్షించి = చూసి; **మదిలోనఁదాపమొంది** - మది = మనసు; లోనన్ = అందు; తాపము = బాధ; ఒంది = పొంది; మఱియు = ఇంకను; జననంబునొందించు = సృష్టించు; మతము = అభిప్రాయము; రోసి = అసహ్యించుకొని; **పరమపురుషునినాశ్రయింపంగఁదలఁచె** - పరమపురుషుని = నారాయణుని; ఆశ్రయింపగన్ = ఆశ్రయింపవలెనని; తలచె = భావించెను;

6-210-| ఇట్లు = ఈ విధముగ; **దక్షప్రజాపతి** - దక్ష = దక్షుడు యనెడి; ప్రజాపతి = ప్రజాపతి; **ప్రజాసర్గంబు** - ప్రజా = ప్రజలను; సర్గంబు = సృష్టించుటతో; చాలక = తృప్తిచెందక; చింతించి = ఆలోచించి; మంతనంబున = ఏకాంతమున; లక్ష్మీకాంతుని = నారాయణుని {లక్ష్మీకాంతుడు - లక్ష్మీదేవి యొక్క కాంతుడు (భర్త), విష్ణువు}; **సంతుష్టస్వాంతుంజేయువాఁడై** - సంతుష్ట = సంతోషిచిన; స్వాంతున్ = మనసుగలవానిని; చేయువాడు = చేసెడివాడు; ఐ = అయ్యి;

6-211-| **మోదంబై** - మోదంబు = సంతోషకరమైనది; ఐ = అయ్యి; పరిదూషిత = మిక్కలితిరస్కరింపబడిన; **ఖేదంబై** - ఖేదంబు = దుఃఖముగలది; ఐ = అయ్యి; **శబరీద్ధకిలికించితదృగ్భేదంబై** - శబరి = శబరీస్త్రీల యొక్క; ఇద్ధ = ప్రసిద్ధమైన; కిలకించిత = కిలకిలారావముతోకూడిన; దృక్ = చూపుల; భేదంబు = విశేషములుగలది; ఐ = అయ్యి; **బహుసౌఖ్యాపాదంబై** - బహు = అనేకమైన; సౌఖ్య = సౌఖ్యములను; అపాదంబు = కలిగిండెడిది; ఐ = అయ్యి; **యొప్పు** - ఒప్పు = చక్కనైన; **వింధ్యపాదంబునకున్** - వింధ్య = వింధ్యపర్వత; పాదంబున్ = పాదమున; కున్ = కు;

6-212-| అరిగి = వెళ్ళి; **యందఘమర్షణంబను** - అందు = దానిలో; అఘమర్షణంబు = అఘమర్షణము {అఘమర్షణము - అఘము (పాపము)లను మర్షణము (క్షాళనముచేసెడిది)}; అను = అనెడి; తీర్థంబు = పుణ్యతీర్థము; **సర్వదురితహారంబయి** - సర్వ = అఖిలమైన; దురిత = పాపములను; హారంబు = హరించునది; అయి = అయ్యి; **యొప్పుదానినసుసవనంబు** - ఒప్పు = చక్కగనుండెడి; దాని = దాని యొక్క; అనుసవనంబున్ = సవనముచేయునప్పుడెల్ల, అన్ని నిష్టలయందు; సేవించి = కొలచి; **యతిఘోరంబయిన** - అతి = మిక్కిలి; ఘోరంబు = భయంకరము; అయిన = అయిన; తపంబు = తపస్సు; చేయుచు = చేస్తూ; **హరింబ్రసన్నుంజేసి** - హరిన్ = నారాయణుని; ప్రసన్నున్ = ప్రసన్నమైనవానిగ; చేసి = చేసి; **హంసగుహ్యంబను** - హంసగుహ్యంబు = హంసగుహ్యము యనెడి; **స్తవరాజంబుననిట్లని** - స్తవ = స్తోత్రములలో; రాజంబునన్ = శ్రేష్ఠమైనదానితో; ఇట్లు = ఈ విధముగ; అని = అని; స్తుతియించె = స్తోత్రముచేసెను;

6-213-| **పరమునికి** - పరముని = నారాయణుని {పరముడు - సర్వమునకు అతీతమైనవాడు , విష్ణువు}; కి = కి; **వందనమొనర్తుఁబరిఢవించి** - వందనము = నమస్కారము; ఒనర్తు = చేసెదను; పరిఢవించి = విశేషించి;

మున్నవితథానుభూతికి - మున్న = ముందుగా; అవితథానుభూతి = పరమాత్మ {అవితథానుభూతి - అవితథ (అసత్యముకాని, యథార్థమైన, వ్యర్థముకాని) అనుభూతియైనవాడు / ఆత్మానుభూతియైనవాడు}; కి = కి; మ్రొక్కికొందు = కొలిచెదను; మెఱయు = ప్రకాశించెడి; గుణములఁదేలు - గుణములన్ = గుణములలో; తేలు = తేలుచుండెడి; నిమిత్తమాత్ర = నామమాత్రపు; బంధువైనట్టివానికిఁబ్రణతులిడుదు - బంధువు = బంధువు; ఐనట్టి = అయినట్టి; వాని = వాని; కిన్ = కి; ప్రణతులు = నమస్కారములు; ఇడుదు = చేసెదను;

6-214-| తవిలి = పూని; గుణులచేతఁదత్త్వబుద్ధులచేత - గుణుల = సుగుణములుగలవారి; చేతన్ = చేతను; తత్త్వబుద్ధులు = తత్త్వజ్ఞానుల; చేతన్ = చేతను; నిగిడి = నిక్కి; కానరాని = కనుగొనబడని; నెలవువాని = స్థానముగలవాని; మొదలఁదాన - మొదలన్ = సృష్ట్యాదిని; తాన = తనుమాత్రమే; కలిగి = ఉండి; ముక్తిమానావధి - ముక్తి = మోక్షము యనెడి; మాన = కొలతకి; అవధి = హద్దునకు; రూపమైనవాని - రూపము = మూర్తిత్వము; ఐనవాని = అయినవాని; ప్రాపుఁగందు - ప్రాపుగన్ = రక్ష; అందు = చెందెదను;

6-215-| ఎల్ల = అఖిలమైన; తనువులందునిరవొంది - తనువులు = దేహములు; అందు = లోను; ఇరవొంది = నివాసముండి; తనతోడఁబొందు - తన = తన (ఆత్మ) ; తోడన్ = తోటి; పొందు = కూడియుండుట; చేసినట్టి = చేసిన; పొందుకాని = సహచరుని; పొందుపొందలేఁడు - పొందు = స్నేహము; పొందలేడు = పొందలేడు; పురుషుండు = మానవుడు; గుణమునా - గుణమున్ = గుణములవలన; ఆ = అటువంటి; గుణినిఁబోలునట్టి - గుణిని = గుణములగలవాని; పోలునట్టి = వలెనుండునట్టి; గుణిభజింతు - గుణిన్ = గుణముగలవానిని; భజింతు = పూజించెదను;

6-216-| పూని = తగిలి; మనంబునుందనువు - మనంబునున్ = మనసు; తనువు = దేహము; భూతములున్ = పంచభూతములు; మఱి = ఇంకా; యింద్రియంబులుంబ్రాణములున్ - ఇంద్రియంబులున్ = పంచేంద్రియములు; ప్రాణములున్ = పంచప్రాణములును; వివేకగతిఁబాయక - వివేకగతిన్ = మిజ్ఞానమార్గము; పాయక = విడువక; యన్యముఁదమ్మునెమ్మెయింగానఁగనేరవా - అన్యమున్ = అతీతమైన పరమాత్మను; తమ్మున్ = తాముగా; ఎమ్మెయిన్ = ఏ విధముగను; కానగనేరవు = కనుగొనలేవు; ఆ = ఆ; గుణనికాయములంబరికించునట్టి - గుణ = గుణముల; నికాయములన్ = సమూహములను; పరికించు = చూసెడి; అట్టి = అటువంటి; సర్వానుగతున్ = నారాయణుని {సర్వానుగతు - అఖిలమును అనుసరించువాడు, విష్ణువు}; సమస్తహితునాదిమపూరుషునాశ్రయించెదన్ - సమస్తహితున్ = నారాయణుని {సమస్తహితుడు - సమస్తమైనవారికి హితుడు , విష్ణువు}; ఆదిమపూరుషున్ = నారాయణుని {ఆదిమపూరుషుడు - ఆదిమ (సృష్టికి మూలము యైన) పూరుషుడు (పురుషోత్తముడు) , విష్ణువు}; ఆశ్రయించెదన్ = ఆశ్రయించెదను;

6-217-| **మఱియుననేకవిధనామరూపనిరూప్యంబగు** - మఱియున్ = ఇంకను; అనేక = అనేక; విధ = రకముల; నామ = నామములు; రూప = రూపములను; నిరూప్యంబు = నిరూపించెడిది; అగు = అయిన; **మనంబునకు** - మనంబున్ = మనసున; కు = కు; దృష్ట = చూసినది; **స్మృతులనాశంబువలనఁగలిగెడునుపరామంబగు** - స్మృతుల = స్మరించునది; నాశంబు = నాశనమగుట; వలన = వలన; కలిగెడు = కలుగు; ఉపరామంబు = విరామము; అగు = అయిన; సమాధి = సమాధి; **యందుఁగేవల** - అందున్ = లోను; కేవల = కేవలము; **జ్ఞానస్వరూపంబునఁదోచు** - జ్ఞాన = జ్ఞానముయొక్క; రూపంబునన్ = రూపములో; తోచు = గోచరించెడి; **నిర్మలప్రతీతస్థానంబైన** - నిర్మల = స్వచ్ఛమైన; ప్రతీత = తత్త్వము వెలువడు; స్థానంబు = స్థానము; ఐన = అయినట్టి; **హంసస్వరూపికి** - హంస = హంస; స్వరూపి = స్వరూపముగలవాని; కి = కి; నమస్కరింతు = నమస్కరించెదను; **దారువందునతిగూఢంబైన** - దారువు = కర్ర; అందు = లో; అతి = మిక్కిలి; గూఢంబు = రహస్యముగనుండునది; ఐన = అయిన; వీతిహోత్రుని = అగ్నిహోత్రుని; **బుద్ధిచేతంబ్రకాశంబునొందించు** - బుద్ధి = జ్ఞానము; చేతన్ = వలన; ప్రకాశంబున్ = కనబడునట్లు; ఒందించు = చేసెడి; **భంగి** - భంగిన్ = విధముగ; **బుద్ధిమంతులు** - బుద్ధిమంతులు = జ్ఞానులు; **హృదంతరంబున** - హృదంతరంబునన్ = హృదయములోపల; **సన్నివేశుండయిన** - సన్నివేశుండు = కూడియుండెడివాడు; అయిన = అయినట్టి; **పరమపురుషునినాత్మ శక్తిత్రయంబుచేతందేజరిల్లఁజేయుదురో** - పరమపురుషుని = సర్వోత్తమమైన పురుషుని; ఆత్మశక్తిత్రయంబు = ఆత్మయొక్క మూడుశక్తులు {ఆత్మశక్తిత్రయంబు - ఆత్మయొక్క మూడుశక్తులు 1ఆజ్ఞాశక్తి 2 సంకల్పశక్తి 3మంత్రశక్తి}; చేతన్ = చేతను; తేజరిల్లన్ = ప్రకాశముగ; చేసెదరో = చేస్తారో; అట్టి = అటువంటి; దేవుండు = దేవుడు; సకల = సమస్తమైన; **మాయావిచ్ఛేదకంబయిన** - మాయా = మాయలను; విచ్ఛేదకంబు = తెగనరికివేయునది; అయిన = అయినట్టి; **నిర్వాణసుఖానుభవంబునంగూడి** - నిర్వాణ = మోక్షపద; సుఖ = సుఖముయొక్క; అనుభవంబునన్ = అనుభవముతో; కూడి = కలసి; **యుచ్చరింపంగొలందిగాని** - ఉచ్చరింపన్ = చెప్పుటకు; కొలదికాని = శక్యముకాని; **శక్తిగల** - శక్తి = శక్తి; కల = కలిగిన; విశ్వరూపుండు = విశ్వమేతనరూపమైనవాడు; **నాకుంబ్రసన్నుండగుంగాక** - నాకున్ = నాకు; ప్రసన్నుండు = ప్రసన్నమైనవాడు; అగుంగాక = అగుగాక; **వాగ్బుద్ధీంద్రియ** - వాక్ = మాటలు; బుద్ధి = జ్ఞానము; ఇంద్రియ = ఇంద్రియములు; **మానసంబులచేతంజెప్పనునిట్టిదని** - మానసంబు = మనసు; చేతన్ = చేతను; చెప్పను = చెప్పుటకు; ఇట్టిది = ఇటువంటిది; అని = అని; **నిరూపింపనునలవిగాక** - నిరూపింపను = నిరూపించుటకు; అలవిగాక = శక్యముగాకుండగ; **యెవ్వని** - ఎవ్వని = ఎవని; **గుణరూపంబులు** - గుణ = గుణములు; రూపంబులు = స్వరూపములు; **వర్తించునెవ్వండు** - వర్తించున్ = నడుస్తుండునో; ఎవ్వండు = ఎవడైతే; నిర్గుణుండు = త్రిగుణరహితుడో; **సర్వంబునెవ్వనివలనసనుత్పన్నంబగునెవ్వనివలన** - సర్వంబు = సమస్తము; ఎవ్వని = ఎవని; వలనన్ = వలన; ఉత్పన్నంబు = సృష్టింపబడుట; అగున్ = జరుగునో; ఎవ్వని = ఎవని; వలన = వలనైతే; **స్థితింబొందునెవ్వనివలన** - స్థితిన్ = స్థితిని; పొందున్ = పొందునో; ఎవ్వని = ఎవని; వలన = వలనైతే; **లయంబగునట్టి** - లయంబు = లయమగుట; అగున్ = అగునో; అట్టి = అటువంటి; **పరాపరంబులకుంబరమంబై** - పర = ఇతరమైనది; అపరంబులు = అనితరమైనవాని (రెంటి); కున్ = కి; పరమంబు = అతీతమైనది; ఐ = అయ్యి; **యనన్యంబై** - అనన్యంబు = అద్వితీయము; ఐ = అయ్యి; **ప్రాక్ప్రసిద్ధంబై**

- ప్రాక్ = మొదటినుండి; ప్రసిద్ధంబు = మిక్కిలి సిద్ధించి యుండునది; ఐ = అయ్యి; సర్వవ్యాపకంబై - సర్వవ్యాపకంబు = సమస్తమునందు వ్యాపించి యుండునది; ఐ = అయ్యి; యాదికారణంబై - ఆదికారణంబు = మూలకారణము; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; తత్త్వంబునాశ్రయింతు - తత్త్వంబున్ = తత్త్వమును; ఆశ్రయింతు = ఆశ్రయించెదను; ఎవ్వని = ఎవని; ప్రభావంబు = ప్రభావము; మాటలాడెడువారలకు - మాటలాడెడు = మాట్లాడే; వారల = వారల; కున్ = కు; వాదంబు = వాదనలు; చేయువారలకు - చేయు = చేసెడి; వారల = వారల; కున్ = కు; వివాదసంవాదస్థలంబులగుచునప్పటప్పటికి - వివాద = తగవు; సంవాద = తర్క; స్థలంబులు = స్థానములు; అగుచున్ = అగుచు; అప్పటప్పటికి = ఎప్పటికప్పుడే; మోహంబునొందించుచుండునట్టి - మోహంబు = మోహము; ఒందించున్ = పొందించు; అట్టి = అటువంటి; యనంతగుణంబులుగల - అనంత = అంతులేని; గుణంబులు = లక్షణములు; కల = కలిగిన; మహాత్మునకుంబ్రణామంబు - మహాత్మున్ = గొప్పవాని; కున్ = కి; ప్రణామంబు = నమస్కారములు; చేయుదు = చేయుదును; అస్థినాస్థి - అస్థి = ఉన్నది; నాస్థి = లేనిది; యను - అను = అనెడి; వస్తుద్వయనిష్ఠలంగలిగి - వస్తు = పదార్థముల; ద్వయ = రెంటి; నిష్ఠలన్ = ఉనికి; కలిగి = ఉండి; యొక్కటన - ఒక్కటన = ఏకమై; యుండి - ఉండి = ఉండి; విరుద్ధధర్మంబులుగఁగనంబడునుపాసనాశాస్త్ర - విరుద్ధ = విరుద్ధమైన; ధర్మంబులుగన్ = లక్షణములువలె; కనంబడు = కనబడెడు; ఉపాసనాశాస్త్ర = ఉపాసించెడి శాస్త్రము; సాంఖ్యశాస్త్రంబులకు - సాంఖ్యశాస్త్రంబుల = సాంఖ్యాశాస్త్రముల; కున్ = కు; సమంబై - సమంబు = సమానమైనది; ఐ = అయ్యి; వీక్షింపఁదగిన - వీక్షింపదగిన = దర్శించదగిన; పరమంబు = పరమాత్మ; నాకుననుకూలంబగుగాక - నా = నా; కున్ = కు; అనుకూలంబు = ప్రసన్నము; అగుగాక = అగుగాక; ఎవ్వఁడు - ఎవ్వడు = ఎవడైతే; జగదనుగ్రహంబుకొఱకు - జగత్ = భువనమును; అనుగ్రహంబు = అనుగ్రహించుట; కొఱకు = కోసము; జన్మ = పుట్టుక; కర్మంబులచేత - కర్మంబుల = కర్మల; చేతన్ = వలన; నామరూపంబులెఱుంగంబడకుండియు - నామ = నామములు; రూపంబులు = స్వరూపములు; ఎఱుంగంబడక = తెలియకుండగ; ఉండియు = ఉండియు; నామరూపంబులుగలిగి - నామ = నామములు; రూపంబులు = రూపములు; కలిగి = కలిగి; తేజరిల్లునట్టి - తేజరిల్లున్ = విరాజిల్లును; అట్టి = అటువంటి; యనంతుడయిన - అనంతుడు = అంతములేనివాడు; అయిన = అయినట్టి; భగవంతుండు = భగవంతుడు; ప్రసన్నుండగుంగాక - ప్రసన్నుండు = అనుకూలుడు; అగుంగాక = అగుగాక; ఎవ్వండు = ఎవడైతే; జనులకుఁబురాకృతజ్ఞానపదంబులచే - జనులు = మానవులు; కున్ = కు; పురాకృత = పూర్వముచేసిన సుకృతముల; జ్ఞాన = కలిగిన జ్ఞాన; పదంబుల = స్థితి; చే = వలన; తనంతర్గతుండై - తను = తను; అంతర్గంతుండు = లోన వ్యాపించియుండువాడు; ఐ = అయ్యి; మేదినింగలుగు - మేదినిన్ = భూమిపైన; కలుగు = ఉండెడి; గంధాదిగుణంబులనాశ్రయించిన - గంధ = వాసన; ఆది = మొదలైన; గుణంబులన్ = గుణములను; ఆశ్రయించిన = ఆశ్రయించినట్టి; వాయువు = వాయువు; భంగి - భంగిన్ = వలె; మెలంగుచుండునా - మెలంగుచుండున్ = తిరుగుచుండు; ఆ = ఆ; పరమేశ్వరుండు = నారాయణుడు {పరమేశ్వరుడు - పరమ (అందరికంటెపైనుండెడి) ఈశ్వరుడు, విష్ణువు}; మదీయ = నా యొక్క; మనోరథంబు = కోరికను; సఫలంబుజేయుగాక - సఫలంబు = తీరునట్లు; చేయుగాక = చేయుగాక; యనుచు - అనుచున్ = అనుచూ; భక్తిపరవశుండయి - భక్తి = భక్తితో; పరవశుండు = పరవశముపొందినవాడు; అయి = అయ్యి;

యుక్తివిశేషంబున - యుక్తివిశేషంబునన్ = యోగవిద్యారహస్యముతో; స్తుతియించుచున్న = స్తోత్రము చేయుచున్న; దక్షునికి - దక్షున్ = దక్షుని; కి = కి; భక్తవత్సలుండైన - భక్త = భక్తుల యెడ; వత్సలుండు = వాత్సల్యముగలవాడు; ఐన = అయిన; శ్రీవత్సలాంఛనుండు = నారాయణుడు {శ్రీవత్సలాంఛనుడు - శ్రీవత్సము అనెడి పుట్టుమచ్చగలవాడు , విష్ణువు}; ప్రాదుర్భావంబునొందె - ప్రాదుర్భవంబున్ = ప్రత్యక్షమగుటను; ఒందె = పొందెను; అప్పుడు = అప్పుడు;

6-218-| భర్మాచలేంద్ర - భర్మచలేంద్ర = మేరుపర్వతము యొక్క {భర్మచలేంద్రము - భర్మ (బంగారు) చల (కొండ)లలో ఇంద్రము (శ్రేష్ఠమైనది) , మేరుపర్వతము}; ప్రపాతద్వయంబునఁగలిగిన - ప్రపాత = కొండ చరియల ; ద్వయంబునన్ = జంటయందు; కలిగిన = ఉన్నట్టి; నీలంపుగనులనంగ - నీలంపు = ఇంద్రనీలముల; గనులు = గనులు; అనగ = అన్నట్లు; మొనసి = కలిగి; తార్క్ష్యుని = గరుత్మంతుని; యిరుమోపులపైనిడినట్టి - ఇరు = రెండు (2); మోపులు = భుజములు; పైన్ = మీదను; ఇడినట్టి = పెట్టినట్టి; పదములకాంతులు - పదముల = పాదముల; కాంతులు = ప్రకాశములు; పరిఢవిల్లఁజండ - పరిఢవిల్లన్ = అతిశయించగా; చండ = భయంకరమైన; దిఙ్మండలశుండాలకరములకైవడినెనిమిది - దిఙ్మండలశుండాల = దిగ్గజముల యొక్క {దిఙ్మండలశుండాలు - దిక్ (దిక్కుల) చివర మండల (స్థలములందలి) శుండాలములు (ఏనుగులు) , దిగ్గజములు}; కరముల = తొండముల; కైవడి = వలె; ఎనిమిది = ఎనిమిది (8); కరములమరఁజక్ర - కరములన్ = చేతులలోను; అమరన్ = అమరిన; చక్ర = చక్రము; కోదండాసి - కోదండ = విల్లు; అసి = ఖడ్గము; శంఖ = శంఖము; నందక = నందకము యనెడి కత్తి; పాశ = త్రాడు; చర్మ = శతచంద్రము; గదాదుల - గద = గద; అదుల = మొదలైనవానిని; సరవిఁబూని - సరవిన్ = వరుసగా; పూని = ధరించి;

6-218.1-| నల్లమేను - నల్ల = నల్లని; మేను = దేహము; మెఱయ - మెఱయన్ = మెరుస్తుండగా; నగుమొగంబలరంగఁజల్లచూపు - నగు = నవ్వు; మొగంబు = ముఖము; అలరంగ = ప్రకాశించగా; చల్ల = చల్లని; చూపు = చూపు; విబుధసమితిఁబ్రోవఁబసిఁడికాసెఁబూని - విబుధ = దేవతల, జ్ఞానుల; సమితిన్ = సమూహమును; ప్రోవన్ = కాపాడుతుండగా; పసిడి = బంగారు; కాసెన్ = కాసెకోక, దట్టి; పూని = ధరించి; బహుభూషణ - బహు = అనేక; భూషణ = అలంకారములు; కిరీట = కిరీటములు; కుండలముల = చెవికుండలముల; కాంతి = వెలుగులు; మెండుకొనఁగ - మెండుకొనగ = అతిశయించగా;

6-219-| కుండలమణిదీప్తి - కుండల = చెవికుండలముల; మణి = మణులయొక్క; దీప్తి = కాంతులు; గండస్థలంబులఁ బూర్ణేందురాగంబుఁబొందుపఱుప - గండస్థలంబులన్ = చెంపలందు, చెక్కిళ్ళందు; పూర్ణేందు = నిండుచంద్రుని; రాగంబు = వెలుగులు; పొందుపఱుప = చక్కగకలుగజేయగా; దివ్యకిరీటప్రదీప్తులంబరరమాసతికి గౌసుంభవస్త్రంబుగాఁగ - దివ్య = దివ్యమైన; కిరీట = కిరీటము యొక్క; ప్రదీప్తులు = మిక్కిలిప్రకాశవంతమైన కాంతులు; అంబర = ఆకాశము యనెడి; రమాసతి = లక్ష్మీదేవి; కిన్ = కి; కౌసుంభ = కుంకుమపువ్వు రంగుగల; వస్త్రంబు = బట్ట; కాగ = అవ్వగా; వక్షస్థలంబుపై - వక్షస్థలంబు = రొమ్ము; పై = మీద; వనమాలికాశ్రీలు - వనమాలికా = వనమాలికల {వనమాలిక - ఆకులు పువ్వులు

చేర్చికట్టిన మాల }; శ్రీలు = శోభలు; శ్రీవత్సకౌస్తుభశ్రీలనొఱయ - శ్రీవత్స = శ్రీవత్సము {శ్రీవత్సము - విష్ణుమూర్తి రొమ్ముపైనుండెడి శ్రీవత్సము అనెడి పేరుగల పుట్టుమచ్చ }; కౌస్తుభ = కౌస్తుభముల యొక్క {కౌస్తుభము - విష్ణుమూర్తి వక్షస్థలమున ధరించెడి కౌస్తుభము అను పేరుగల ఒక మణి }; శ్రీలన్ = శోభలతో; ఒఱయన్ = పోటీపడుతుండగా; నీలాద్రిఁబెనఁగొని - నీలాద్రిన్ = నీలగిరిని; పెనగొని = చుట్టుకొని; నిలిచిన = నిలబడినట్టి; విద్యుల్లతల = మెరపుతీగల; భాతిఁగనకాంగదంబు - భాతిన్ = వలె; కనక = బంగారు; అంగదంబు = భుజకీర్తులు; మెఱయనఖిలలోక - మెఱయ = తళతళలాడుచుండ; అఖిల = సమస్త; లోక = లోకములకు;

6-219.1-| మోహనాకారయుక్తుఁడై - మోహన = మనోహరమైన; ఆకార = స్వరూపము; యుక్తుడు = కలవాడు; ఐ = అయ్యి; నారదాది - నారద = నారదుడు; ఆది = మొదలగు; మునులుజేరికొలువఁగదిసి - మునులు = మునులు; చేరి = చేరి; కొలువన్ = కొలుస్తుండగా; కదిసి = సమీపించి; మునులు = మునులు; పొగడ = స్తుతించుచుండగ; గంధర్వ = గంధర్వుల; కిన్నర = కిన్నరల; సిద్ధగానరవము - సిద్ధ = సిద్ధుల; గాన = కీర్తనల; రవము = శబ్దము; చెవులనలర - చెవులన్ = చెవులను; అలర = అలరించుతుండగ;

6-220-| సర్వేశుఁడు - సర్వేశుడు = నారాయణుడు {సర్వేశుడు - సర్వ (సమస్తమునకు) ఈశుడు (ప్రభువు) , విష్ణువు}; సర్వాత్ముఁడు - సర్వాత్ముడు = నారాయణుడు {సర్వాత్ముడు - సర్వ (అఖిలజీవులకు) ఆత్ముడు (అంతరాత్మయైనవాడు) , విష్ణువు}; సర్వగతుండచ్యుతుండు - సర్వగతుండు = నారాయణుడు {సర్వగతుడు - సర్వ (సమస్తమందు) గతుడు (ఉండెడివాడు), విష్ణువు}; అచ్యుతుండు = నారాయణుడు {అచ్యుతుడు - చ్యుతము (పతనము) లేని వాడు , విష్ణువు}; సర్వమయుండై - సర్వమయుండు = సర్వమునందు నిండినవాడు {సర్వమయుడు - సర్వమునందు నిండినవాడు , విష్ణువు}; ఐ = అయ్యి; సర్వంబుఁజేరి - సర్వంబు = అందరు; చేరి = పూని; కొలువఁగ - కొలువగన్ = సేవిస్తుండగా; సర్వగుఁడై - సర్వగుడు = సర్వమునందు వ్యాపించినవాడు {సర్వగుడు - సర్వమునందు వ్యాపించినవాడు, విష్ణువు}; ఐ = అయ్యి; దక్షునకుఁబ్రసన్నుండయ్యెన్ - దక్షున్ = దక్షుని; కున్ = కి; ప్రసన్నుడు = ప్రత్యక్షము; అయ్యెన్ = అయ్యెను;

6-221-| ఇట్లు = ఈ విధముగ; ప్రసన్నుండయిన - ప్రసన్నుండు = ప్రత్యక్షమైనవాడు; అయిన = అయిన; సర్వేశ్వరుని = నారాయణుని {సర్వేశ్వరుడు - సర్వులకును ఈశ్వరుడు (భగవంతుడు) , విష్ణువు}; సర్వంకషంబును = సమస్తమునందు వ్యాపించినది; మహాశ్చర్యధుర్యంబునునయి - మహా = మిక్కలి; ఆశ్చర్య = అద్భుతములకు; ధుర్యంబున్ = మూలమైనది; అయి = అయ్యి; తేజరిల్లు = ప్రకాశించెడి; దివ్యరూపంబుఁగాంచి - దివ్య = దివ్యమైన; రూపంబున్ = స్వరూపమును; కాంచి = దర్శించి; భయంబును = భయమును; హర్షంబును = సంతోషమును; విస్మయంబును జిత్తంబున - విస్మయంబును = ఆశ్చర్యమును; చిత్తంబున = మనసునందు; ముప్పిరిగొని = ముప్పేటలపెనగొని; చొప్పు = జాడ; దప్పింపందెప్పటి - తప్పింపన్ = తప్పిపోవునట్లుచేయగా; తెప్పటి = తెప్పరిల్లి; కప్పరపాటునంబుడమిపైఁ జాగిలంబడి - కప్పరపాటునన్ = తొట్రుపాటుతో; పుడమి = భూమి; పైన్ = మీద; చాగిలంబడి = సాగిలబడి;

**దండప్రణామంబులాచరించి** - దండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు; ఆచరించి = చేసి; **కరకమలంబులు** - కర = చేతులు యనెడి; కమలంబులు = పద్మములు; మొగిడ్చి = ముకుళించి; సెలయేఱుల = సెలయేళ్ళు; **తోట్టునఁగొట్టుపడి** - తోట్టునన్ = చెరువు కింది పొలములను; కొట్టుపడి = కొట్టుకుపోతూ; **యిట్టట్టుఁబట్టుచాలక** - ఇట్టట్టు = ఇటునటుపక్కల; పట్టు = గట్టు; చాలక = సరిపడక; నిట్టవొడిచి = పొంగిపొర్లి; **మున్నీరుదన్ని** - మున్నీరు = సముద్రమునకు; తన్ని = ఎగదన్ని; **నిలచిన** - నిలిచిన = నిలబడిపోయిన; **పెన్నీరునుంబోలె** - పెన్నీరునున్ = వరదనీరును; పోలె = వలె; **సర్వాగంబులుందొంగిలింపఁజిత్తంబునాత్మాయత్తంబుజేసి** - సర్వాంగంబులు = సర్వావయవములు; దొంగిలింప = వశముతప్పగా; చిత్తంబున్ = మనసును; ఆత్మాయత్తంబు = తనవశములోకి తెచ్చుకొనుట; చేసి = చేసికొని; పిక్కటిల్లిన = అతిశయించిన; **సంతోషంబుచేత** - సంతోషంబు = సంతోషము; చేత = వలన; **భగవంతుంబలుకనునత్యంత** - భగవంతున్ = నారాయణుని; పలుకను = స్తుతించుటకు; అత్యంత = అత్యధికమైన; **మంగళసందోహోపాదకంబులైన** - మంగళ = శుభముల; సందోహ = సమీకరములను; ఉపాదకంబులు = కలిగించునవి; ఐన = అయిన; **తన్నామంబులుగ్గడింపను నతినిర్మలంబులైన** - తత్ = అతని; నామంబులు = నామములను; ఉగ్గడింపన్ = పలుకుటకు; అతి = మిక్కిలి; నిర్మలంబు = స్వచ్ఛము; ఐన = అయిన; **తదీయకర్మంబులుదడవను** - తదీయ = అతని; కర్మంబులు = లీలలను; తడవను = అభివర్ణించను; **విబుధహర్షకరంబులైన** - విబుధ = దేవతలకు; హర్షకరంబులు = సంతోషకరములు; ఐన = అయిన; **తత్పౌరుషంబులు** - తత్ = అతని; పౌరుషంబులు = పరాక్రమములు; **పొగడనునాత్మీయ** - పొగడను = కీర్తించను; ఆత్మీయ = తనయొక్క; మనోరథంబు = మనసులోనికోరికను; **వాక్రువ్వనునోపక** - వాక్రువ్వను = పలుకుటకు; ఓపక = సమర్థుడుకాకుండగ; **ప్రజాకాముండై** - ప్రజా = సంతానములను; కాముండు = కోరెడివాడు; ఐ = అయ్యి; **యూరకున్న** - ఊరకున్న = ఉరకుండిపోయిన; **ప్రజాపతింజూచి** - ప్రజాపతిన్ = ప్రజాపతిని; చూచి = చూసి; **సర్వజీవదయాపరుండును** - సర్వ = అఖిల; జీవ = ప్రాణులకు; దయాపరుండును = కృపావరుండును; **సర్వసత్త్వహృదంతరస్థుండును** - సర్వ = అఖిలమైన; సత్త్వ = ప్రాణుల యొక్క; హృద = హృదయముల; అంతరస్థుండును = లోనుండువాడును; **సర్వజ్ఞుండునుం గావున నతనిభావంబుదెలిసి** - సర్వజ్ఞుండును = సమస్తముతెలిసినవాడు; కావునన్ = కనుక; అతని = అతని యొక్క; భావంబు = ఉద్దేశ్యము; తెలిసి = తెలిసికొని; **జగన్నాథుండార్తపోషణంబులైన** - జగన్నాథుండు = నారాయణుడు {జగన్నాథుడు - జగత్ (భువనములకు) నాథుడు (ప్రభువు), విష్ణువు}; ఆర్త = ఆర్తులను; పోషణంబులు = పాలించెడివి; ఐన = అయిన; **భాషణంబులనిట్లనియె** - భాషణంబులన్ = మాటలతో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-222-| **మెచ్చితిఁబ్రాచేతస** - మెచ్చితి = మెచ్చుకొంటిని; ప్రాచేతస = ప్రచేతసుల పుత్రుడా; **తపమిచ్చట** - తపము = తపస్సు; ఇచ్చటన్ = ఇక్కడితో; **ఫలసిద్ధియయ్యెనిట్లతిభక్తిన్** - ఫలసిద్ధి = సఫలము; అయ్యెన్ = అయినది; ఇట్లు = ఈ విధముగ; అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; **హెచ్చగు** - హెచ్చు = అధికము; అగు = అయిన; **మద్వరవిభవమునచ్చుపడం బొందనెవ్వఁడర్హుఁడు** - మత్ = నా యొక్క; వర = వరముల; విభవమున్ = వైభవమును; అచ్చుపడన్ = స్పష్టపడునట్లు; పొందన్ = పొందుటకు; ఎవ్వండు = ఎవరు; అర్హుండు = అర్హతగలవారు; జగతిన్ = లోకమున;

6-223-| తపము = తపస్సు; చాలునింకఁదగ - చాలును = చాలు; ఇంకన్ = ఇంక; తగన్ = బాగుగా; భూతతికి - భూత = ప్రాణుల; తతి = సమూహమునకు; కి = కి; విభూతులొనరుఁగాక - విభూతులు = వైభవములు; ఒనరుగాక = కలుగుగాక; పొందుపడఁగనిదియసుమ్ము - పొందుపడగన్ = చక్కగా; ఇదియె = ఇదే; సుమ్ము = సుమా; మాకునిచ్చలోఁగల - మాకున్ = మాకుకూడ; ఇచ్చ = సంకల్పము; లోన్ = లోపల; కల = ఉన్నట్టి; కోర్కి = కోరిక; పొసఁగ - పొసగ = చక్కగా; నీదువలనఁబొందుపడియె - నీదు = నీ; వలన = వలన; పొందుపడియె = నెరవేరినది;

6-224-| వినుము = వినుము; బ్రహ్మయు = బ్రహ్మదేవుడు; భర్గుండునుబ్రజాపతులును - భర్గుండును = పరమశివుడును; ప్రజాపతులును = ప్రజాపతులు; మనువులునునింద్రులును - మనువులును = మనువులు {చతుర్దశమనువులు - 1స్వాయంభువుడు 2స్వారోచిషుడు 3ఉత్తముడు 4తామసుడు 5రైవతుడు 6చాక్షుసుడు 7వైవస్వతుడు 8సూర్యసావర్ణి 9దక్షసావర్ణి 10బ్రహ్మసావర్ణి 11ధర్మసావర్ణి 12రుద్రసావర్ణి 13రౌచ్యుడు 14భౌచ్యుడు}; ఇంద్రులును = ఇంద్రులు; నిఖిలభూతంబులకు - నిఖిల = సమస్తమైన; భూతంబుల్ = ప్రాణుల; కున్ = కు; భూతిహేతువులయిన - భూతి = వైభవములకు; హేతువులు = కారణములు; అయిన = ఐన; మద్భూతివిభవంబులు - మత్ = నానుండి; భూతి = పుట్టిన; విభవంబులు = వైభవములు; మఱియు = ఇంకను; నాకు = నాకు; యమనియమాది - యమ = యమము {యమనియమాది - అష్టాంగయోగముమార్గములు, 1 యమము 2 నియమము 3 ఆసనము 4 ప్రాణాయామము 5 ప్రత్యాహారము 6 ధారణ 7 ధ్యానము 8 సమాధి}; నియమ = నియమము; ఆది = మొదలైనవానితో; సహిత = కూడిన; సంధ్యావందనాది - సంధ్యావందన = సంధ్యావందనము; ఆది = మొదలగు; రూపంబగు - రూపంబు = స్వరూపములుగలది; అగు = అయిన; తపంబు = తపస్సు; హృదయంబు = హృదయము; సాంగజపవద్ధ్యానరూపంబగు - సాంగజప = అంగవిన్యాసపూర్వకజపము; ధ్యాన = ధ్యానముల; రూపంబు = స్వరూపమైనది; అగు = అయిన; విద్య = విద్య; శరీరంబు = దేహము; ధ్యానాది - ధ్యాన = ధ్యానము; ఆది = మొదలైనవాని; విషయంపువ్యాపారంబుగానుండు - విషయంపు = విషయములలోని; వ్యాపారంబుగా = వర్తనగా; ఉండు = ఉండెడి; భావనాది - భావన = భావనము; ఆది = మొదలగు; శబ్దవాచ్యంబగు - శబ్ద = శబ్దములచే; వాచ్యంబు = చెప్పబడునది; అగు = అయిన; క్రియ = క్రియలే; యాకృతి - ఆకృతి = స్వరూపము; క్రతుజాతంబులంగంబులు - క్రతు = యజ్ఞముల; జాతంబులు = వరుసలు; అంగంబులు = అవయవములు; ధర్మంబాత్మ - ధర్మంబు = ధర్మము; ఆత్మ = ఆత్మ; దేవతలు = దేవతలు; ప్రాణంబులు = ప్రాణములు; నిగమంబు = వేదములు; మత్స్వరూపంబు - మత్ = నా యొక్క ; స్వరూపంబు = స్వరూపము; జగదుత్పత్తికినాది - జగత్ = భువనము యొక్క; ఉత్పత్తి = సృష్టి; కిన్ = కి; ఆది = మూల కారణము; యందు - అందు = లో; నేనొక్కండన - నేను = నేను; ఒక్కండన = ఒక్కడినే; తేజరిల్లుచుంటి = విలసిల్లుతుంటిని; బహిరంతరంబుల - బహిర్ = బయట; అంతరంబులన్ = లోపలయందు; వేఱొక్కటి = మరియొకటి; లేక = లేకుండగ; సుషుప్తవ్యవస్థ - సుషుప్త = నిద్రాణ {త్ర్యవస్థలు - 1జాగ్రత్త 2స్వప్నము 3సుషుప్తి}; అవస్థ = స్థితి; యందు - అందు = లో; సర్వంబు = సమస్తము; లీనంబగుటంజేసి - లీనంబు = లీనము; అగుటన్ = అగుట; చేసి = వలన; సంజ్ఞామాత్రుండునునవ్యక్తుండునుగానుండు - సంజ్ఞామాత్రుండును =

నామమాత్రుడును; అవ్యక్తుండును = వ్యక్తముకానివాడు; కాన్ = అయ్యి; ఉండు = ఉండెడి; జీవుని = జీవుడి; భంగినొక్కండన - భంగిన్ = వలె; ఒక్కండన = ఒక్కడినే; యుండుదుననంతుండనై - ఉండుదు = ఉండెదను; అనంతుండను = అంతములేనివాడను; ఐ = అయ్యి; యనంతగుణంబులుగల - అనంత = అంతులేని; గుణంబులు = గుణములు; కల = ఉన్నట్టి; మాయాగుణంబువలన - మాయాగుణంబు = మాయాగుణము; వలన = వలన; గుణవిగ్రహంబగుబ్రహ్మాండంబుననయోనిజుండు - గుణ = గుణములు; విగ్రహంబు = విభాగములుగాకలది; అగు = అయిన; బ్రహ్మాండంబునన్ = బ్రహ్మాండము; అయోనిజుండు = గర్భమున పుట్టనవాడు {అయోనిజుడు - గర్భమున పుట్టనవాడు, బ్రహ్మదేవుడు}; స్వయంభువునగు - స్వయంభువును = తనకుతానే పుట్టినవాడు {స్వయంభువు - తనకుతానే పుట్టినవాడు, బ్రహ్మదేవుడు}; అగు = అయిన; బ్రహ్మయునునుదయించిరి - బ్రహ్మయును = బ్రహ్మదేవుడు; ఉదయించిరి = పుట్టిరి; మదీయ = నా యొక్క; వీర్యోపబృంహితుండయి - వీర్య = తేజస్సుచే; ఉపబృంహితుండు = సంవృద్ధమైనవాడు; అయి = అయ్యి; మహాదేవుండగునా - మహా = గొప్ప; అగు = అయిన; ఆ = ఆ; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; యసమర్థుండనుంబోలెనకృతార్థమ్మన్యమాన - అసమర్థుండును = చేతకానివాని; పోలె = వలె; అకృతార్థమ్మన్యమాన = తాను కృతార్థుడను కానని తలచెడు ; మనస్కుండయి - మనస్కుండు = మనసుగలవాడు; అయి = అయ్యి; సృజింపనుద్యమించు - సృజింపను = సృష్టించుటకు; ఉద్యమించు = సిద్ధపడు; తఱి = సమయమునందు; తపంబాచరింపుమని - తపంబు = తపస్సు; ఆచరింపుము = చేయుము; అని = అని; నాచేత - నా = నా; చేత = చేత; బోధితుండై - బోధితుండు = తెలియజెప్పబడినవాడు; ఐ = అయ్యి; ఘోరంబైన - ఘోరంబు = తీవ్రము; ఐన = అయిన; తపంబాచరించి - తపంబులు = తపస్సులు; ఆచరించి = చేసి; తొలుత = ముందుగా; సృష్టికర్తృత్వంబు - సృష్టి = సృష్టించుటకు; కర్తృత్వంబు = బాధ్యత; వహించిన = స్వీకరించిన; మిమ్ముసృజియించెనంతఃబంచజనప్రజాపతి - మిమ్ము = మిమ్ములను; సృజియించెను = పుట్టించెను; అంతన్ = అంతట; పంచజన = పంచజనుడు యనెడి {పంచజనుడు - మనుష్యుడు, మానిసి}; ప్రజాపతి = ప్రజాపతి యొక్క; తనూజయగు - తనూజ = పుత్రిక {తనూజ - తనువు (శరీరము) నుండి జ (పుట్టినది), కుమార్తె}; అగు = అయిన; యసిక్ని - అసిక్ని = అసిక్ని {అసిక్ని - అంతఃపురమున పనిచేసెడి పడుచుస్త్రీ}; యనుపేరిట - అను = అనెడి; పేరిటన్ = పేరుతో; వినుతినొంది - వినుతి = ప్రసిద్ధి; ఒంది = పొంది; యున్న - ఉన్న = ఉన్నట్టి; యిక్కన్యకను - ఈ = ఈ; కన్యకను = కన్యను; నీకిచ్చితి - నీ = నీ; కున్ = కు; ఇచ్చితి = ఇచ్చితిని; దీనింబత్నిఁగాఁగైకొని - దీనిన్ = దీనిని; పత్ని = భార్యగా; కైకొని = చేపట్టి; మిథునవ్యవాయధర్మంబుగలవాఁడవై - మిథునవ్యవాయ = జతకట్టెడి, దంపతుల యొక్క ; ధర్మంబు = లక్షణము; కలవాడవు = ఉన్నవాడవు; ఐ = అయ్యి; మిథునవ్యవాయధర్మంబుగల - మిథునవ్యవాయ = జతకట్టెడి; ధర్మంబు = లక్షణము; కల = ఉన్నట్టి; యీ - ఈ = ఈ; నాతి = స్త్రీ; యందుఁబ్రజాసర్గంబునతి - అందు = అందు; ప్రజా = సంతానములు; సర్గంబు = పుట్టించుట; అతి = మిక్కిలి; విపులంబుగగావింపఁగలవాఁడవు - విపులంబుగా = విస్తారముగా; కావింపగలవాడవు = చేయగలవు; మఱియు = ఇంకను; నీకుఁబిదపనీ - నీ = నీ; కున్ = కు; పిదప = తరువాత; ఈ = ఈ; క్రమంబున - క్రమంబునన్ = విధముగనే; నిఖిలప్రజలును - నిఖిల = సమస్తమైన; ప్రజలును = జనులును; మన్మాయామోహితులై - మత్ = నా యొక్క; మాయా

= మాయయందు; మోహితులు = మోహింపబడినవారు; ఐ = అయ్యి; మిథునవ్యవాయధర్మంబునఁబ్రజావృద్ధినొందించి - మిథునవ్యవాయధర్మంబునన్ = జతకట్టెడిలక్షణముతో; ప్రజా = జనులను; వృద్ధిన్ = పెంచుట; ఒందించి = చేసి; మదారాధనపరులై - మత్ = నా యొక్క; ఆరాధనాపరులు = సేవలలో లగ్నమైనవారు; ఐ = అయ్యి; యుండగలవారని - ఉండగలవారు = ఉండెదరు; అని = అని; పలికి = చెప్పి; విశ్వభావనుండైన - విశ్వభావనుండు = సకలలోకములచే భావింపబడువాడు {విశ్వభావనుడు - సకలలోకములచే భావింపబడువాడు, విష్ణువు}; ఐన = అయిన; హరి = నారాయణుడు; స్వప్నోపలబ్ధార్థంబునుంబోలెనంతర్ధానంబునొందెనప్పుడు - స్వప్న = కలలో; ఉపలబ్ధ = లభించినట్టి; అర్థంబునున్ = పదార్థంబును; పోలె = వలె; అంతర్థానంబున్ = అదృశ్యమగుటను; ఒందెన్ = పొందెను; అపుడు = అప్పుడు; దక్షుండు = దక్షుడు; విష్ణుమాయోపబృంహితుండై - విష్ణు = నారయణుని; మాయా = మాయచే; ఉపబృంహితుండు = సంవృద్ధమైనవాడు; ఐ = అయ్యి; పాంచజని = పంచజనుని పుత్రిక యైనది; యగునసక్నియందు - అగు = అయిన; అసక్ని = అసక్ని; అందు = అందు; హర్యశ్వసంజ్ఞల - హర్యశ్వ = హర్యశ్వ యనెడి; సంజ్ఞలన్ = పేరుతో; వినుతిఁజెంది - వినుతి = ప్రసిద్ధి; చెంది = చెంది; యున్న - ఉన్న = ఉన్నట్టి; యయుతసంఖ్యాపరిగణితులైన - అయుత = పదివేల; సంఖ్యా = సంఖ్యలలో; పరిగణితులు = లెక్కింపబడెడివారు; ఐన = అయిన; పుత్రులంగాంచె - పుత్రులన్ = కుమారులను; కాంచె = కనెను; అప్పుడా - అప్పుడ = అప్పుడు; ఆ = ఆ; ధర్మశీలురైన - ధర్మశీలురు = ధర్మబద్ధమైనవర్తనగలవారు; ఐన = అయిన; దాక్షాయణులు = దక్షునికిపుట్టినవారు; పితృనిర్దేశంబునంబ్రజాసర్గంబుకొఱకుఁదపంబు - పితృ = తండ్రి యొక్క; నిర్దేశంబునన్ = చెప్పినప్రకారము; ప్రజాసర్గంబు = జనులను సృష్టించుట; కొఱకు = కోసము; తపంబు = తపస్సు; చేయువారై - చేయువారు = చేసెడివారు; ఐ = అయ్యి; పశ్చిమదిశకుంజని - పశ్చిమ = పడమర; దిశ = దిక్కున; కున్ = కు; చని = వెళ్ళి; యచ్చట - అచ్చట = అక్కడ; సింధుసముద్రసంగమంబున - సింధు = సింధునది; సముద్ర = సముద్రమునందు; సంగమంబునన్ = కలిసెడిచోట; సమస్త = అఖిల; దేవ = దేవతలు; ముని = మునులు; సిద్ధగణ - సిద్ధ = సిద్ధుల; గణ = సమూహములచే; సేవితంబై - సేవితంబు = కొలువబడునది; ఐ = అయ్యి; దర్శనమాత్రంబున - దర్శన = చూసినంత; మాత్రంబునన్ = మాత్రముచేత; నిర్ధూతకల్మషులను - నిర్ధూత = పోగొట్టబడిన; కల్మషులను = పాపములుగలవారిని; నిర్మలచిత్తులనుంజేయుచున్న - నిర్మల = స్వచ్ఛమైన; చిత్తులనున్ = మనసుగలవారిని; చేయుచున్న = చేస్తున్న; నారాయణసరస్సనంబరగు - నారాయణసరస్సు = నారాయణసరస్సు; అనన్ = అనగా; పరగు = ప్రసిద్ధమైన; తీర్థరాజంబుననవగాహనంబుచేసి - తీర్థ = పుణ్యతీర్థములలో; రాజంబునన్ = శ్రేష్ఠమైనదానిలో; అవగాహనంబు = స్నానముచేయుట; చేసి = చేసి; నిర్మలాంతరంగులైన - నిర్మల = స్వచ్ఛమైన; అంతరంగులు = మనసులుగలవారు; ఐన = కాగా; పరమహంసధర్మంబునందునుత్పన్నమతులై - పరమహంస = పరమహంసలయొక్క; ధర్మంబున్ = ధర్మము; అందున్ = లో; ఉత్పన్న = పుట్టిన; మతులు = మనసులుగలవారు; ఐ = అయ్యి; ప్రజాసర్గంబుకొఱకుఁదండ్రియనుమతంబుననుగ్రతపంబు - ప్రజాసర్గంబు = జనులను పుట్టించు; కొఱకు = కోసము; తండ్రి = తండ్రి యొక్క; అనుమతంబునన్ = అనుజ్ఞతో; ఉగ్ర = తీవ్రమైన; తపంబు = తపస్సు; చేయుచుండ = చేస్తుండగా;

**వారికడకు** - వారి = వారి; కడ = వద్ద; కున్ = కు; నారదుండు = నారదుడు; వచ్చి = వచ్చి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-225-| **మీరతిమూఢులు** - మీరు = మీరు; అతి = మిక్కిలి; మూఢులు = తెలివితక్కువవారు; **మీదఁటిగతిగానరెన్నంగఁ బసిబిడ్డలన్నలార** - మీదటి = రాబోవు; గతిన్ = గతిని; కానరు = చూడలేరు; ఎన్నంగ = తరచిచూసిన; పసి = బాగాచిన్న; బిడ్డలు = పిల్లలు; అన్నలార = అన్నల్లారా; **పుడమిఁదానింతని** - పుడమిన్ = భూమిపై; తాన్ = తను; ఇంత = ఇంత; అని = అని; **కడఁబరికింపరు** - కడన్ = చివరను; పరికింపరు = చూడరు; **ప్రజలఁబుట్టింపనే** - ప్రజలన్ = జనులను; పుట్టింపన్ = పుట్టించుటలో; ఏ = ఏమి; **ప్రతిభగలదు** - ప్రతిభ = గొప్పదనము; కలదు = ఉన్నది; **అట్లైననొక్క** - అట్లు = అలా; ఐన = అయినచో; ఒక్క = ఒక్క; **మహాత్ముఁడు** - మహాత్ముడు = మహాత్ముడు; పురుషుండు = పురుషుడు; **బహురూపములుగల** - బహు = అనేక; రూపములు = స్వరూపములు; కల = కలిగిన; **భామయొకతె** - భామ = స్త్రీ; ఒకతె = ఒకామె; పుంశ్చలి = రంకుటాలు {పుంశ్చలి - పురుషుని చూచి చలించునట్టి ఆడుది , రంకుటాలు}; **గర్తంబుబురణింప నుభయప్రవాహంబుగలనది** - గర్తంబు = గొయ్యి; పురణింపన్ = విజృభించుటకు; ఉభయప్రవాహంబు = రెండుపక్కలకు ప్రవహించుట; కల = ఉన్నట్టి; నది = నది; **వఱలఁగదలనంచ** - వఱలన్ = ప్రవర్తించును; కదలని = కదలని; అంచ = హంస, ఆత్మ;

6-225.1-| **యొకటి** - ఒకటి = ఒకటి; **యిరువదైదింటి** - ఇరువదైదింటి = పంచవింశతితత్వములు {పంచవింశతితత్వములు - 1 అవ్యక్తము 2మహత్తు 3అహంకారము 4మనసు 5నుండి14జ్ఞానేంద్రియకర్మేంద్రియములు పది 15నుండి19 తన్మాత్రలు ఐదు 20నుండి24మహాభూతములు ఐదు 25పురుషుడు}; **మహిమలఁగలిగియుండు** - మహిమలన్ = మహిమలను; కలిగియుండు = కలిగుండెడి; **తెరువుగానరాక** - తెరువు = దారి; కానగరాక = చూడలేక; **వజ్రనిబిడమగుచు** - వజ్ర = వజ్రమువంటి; నిబిడము = సాంద్రతగలది; అగుచు = అగుచు; **వరుసఁదనంతన** - వరుసన్ = వరుసలందు; తనంతన = తనంతతాను; **తిరుగుఁగాష్ఠబిలముదేటపడఁగ** - తిరుగున్ = తిరుగును; కాష్ఠబిలము = కాష్ఠబిలము; తేటపడగ = తెలియునట్లు;

6-226-| **వినుఁడందులననురూపమునను** - వినుడు = వినండి; అందుల = దానిలో; అనురూపమునను = అనుకూలముగా; **పొందఁగనెఱుఁగకాత్మనాత్మగురూక్తింగొనసాగించెదమను** - పొందగన్ = పొందుట; ఎఱుగక = తెలియక; ఆత్మన్ = మనసున; ఆత్మన్ = తమయొక్క; గురు = తండ్రి; ఉక్తిన్ = చెప్పినట్లు; కొనసాగించెదము = చేసెదము; అను = అనెడి; **మిమ్మననేమియు** - మిమ్ము = మిమ్ములను; అనన్ = అనుటకు; ఏమియు = ఏమి; లేదు = లేదు; **మూఢులని** - మూఢులు = తెలివితక్కువవారు; అని = అని; **తెలిసితగన్** - తెలిసి = తెలిసికొని; తగన్ = తగినట్లు;

6-227-| అని = అని; నారదుండు = నారదుడు; బోధించిన = తెలియజెప్పగా; హర్యశ్వులు = హర్యశ్వులు; **సహజబుద్ధిచేత** - సహజ = సహజసిద్ధమైన; బుద్ధి = జ్ఞానము; చేత = చేత; నారద = నారదుని; **వాక్యంబులఁదమలోననిట్లని** - వాక్యంబులన్ = మాటలను; తమలోన్ = తమలోతాము; ఇట్లు = ఈ విధముగ; అని = అని; వితర్కించిరి = మిక్కిలిగ తర్కించుకొనిరి;

6-228-| సొరిది = వరుసగా; **క్షేత్రజ్ఞుఁడననతిసూక్ష్మబుద్ధినరయనజ్ఞానబంధనంబగుచు** - క్షేత్రజ్ఞడు = క్షేత్రజ్ఞడు; అనన్ = అనగాను; అతి = మిక్కిలి; సూక్ష్మ = సూక్ష్మమైన; బుద్ధిన్ = బుద్ధితో; అరయన్ = తెలిసికొని; అజ్ఞానబంధనంబు = అజ్ఞానబంధము; అగుచు = అగుచు; **లింగదేహమననెద్దిగలదదిదెలియకున్నఁగలదె** - లింగదేహము = లింగదేహము {లింగదేహము - పూర్వసంస్కారములచే చేయబడిన దేహము, లింగము (సంజ్ఞ నామ రూపాది)లచే తెలియబడునది }; అనన్ = అనగా; ఎద్ది = ఏదైతే; కలదు = ఉన్నదో; అది = దానిని; తెలియకున్న = తెలిసికొనకపోయినచో; కలదే = దొరకునా ఏమి; మోక్షంబు = ముక్తి; **దుష్కర్మగతులచేత** - దుష్కర్మ = దుష్టకర్మ; గతుల = విధానముల; చేత = చేత;

6-229-| **కలఁడు** - కలడు = ఉన్నాడు; **జగదేకసన్నుతకారణుండు** - జగత్ = లోకములు; ఏక = అన్నిటను; సన్నుత = స్తుతింపబడు; కారణుండు = కారణమైనవాడు; స్వామి = నారాయణుడు {స్వామి - వస్తు స్వాతంత్ర్యముగలవాడు, విష్ణువు}; **భగవంతుఁడభవుండు** - భగవంతుడు = నారాయణుడు {భగవంతుడు - ఐశ్వర్యవంతుడు , విష్ణువు}; అభవుండు = నారాయణుడు {అభవుండు - పుట్టుక లేనివాడు, విష్ణువు}; స్వాశ్రయుండు = నారాయణుడు {స్వాశ్రయుండు - స్వయం (తనకుతనే) ఆశ్రయమైనవాడు, విష్ణువు}; **పరముఁడాతనిఁజూడక** - పరముడు = నారాయణుడు {పరముడు - సమస్తమునకు పైనుండువాడు, విష్ణువు}; ఆతనిన్ = అతనిని; చూడక = దర్శించకుండగ, తెలియక; **బ్రహ్మకైనఁగలుగునే** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కైనన్ = కి అయినప్పటికి; కలుగునే = లభించునా ఏమి; ముక్తిపదము = మోక్షమార్గము; **దుష్కర్మగతుల** - దుష్కర్మ = దుష్టకర్మ; గతుల = విధానముల వలన;

6-230-| **పురుషుఁడెట్టులేనిఁబూని** - పురుషుడు = జీవుడు; ఎట్టులేని = ఎలా ఐనా; పూని = ప్రయత్నించి; **బిలస్వర్గగతుఁడుఁబోలె** - బిలస్వర్గ = పాతాళమునకు; గతుడు = పోవువాని; పోలె = వంటి; వర్తకంబు = ప్రవర్తన; మానునట్టి = మానివేసినట్టి; **బ్రహ్మమెఱుఁగునయ్యకు** - బ్రహ్మ = పరబ్రహ్మస్వరూపము; ఎఱుగు = తెలిసిన; అయ్య = వాని; కు = కి; స్వర్భోగ = స్వర్గసుఖములనిచ్చెడి; **కర్మగతులనేమిగానఁబడును** - కర్మ = కర్మములు; గతులన్ = విధానములలో; ఏమి = ఏమి; కానబడును = ప్రయోజనము;

6-231-| **తన్నిష్ఠాగతిలేనివానికినసత్కర్మప్రచారంబుచే** - తత్ = భగవంతుని యెడల; నిష్ఠాగతి = లగ్నమైనవిధానము; లేని = లేనట్టి; వాని = వాని; కిన్ = కి; అసత్ = అసత్యమైన; కర్మ = కర్మల; ప్రచారంబు = వ్యాప్తుల; చేన్ = చేత; **మున్నేమయ్యెడినాత్మబుద్ధిగుణసమ్మోహంబునందోఁచుచున్** - మున్ను = ముందు; ఏమి = ఏమి; అయ్యెడున్ = ప్రయోజనము; ఆత్మ = ఆత్మ; బుద్ధి = బుద్ధియొక్క; గుణ = గుణములచే; సమ్మోహనంబునన్ = మోహింపబడుటవలన;

తోచుచున్న = అనిపించుచుతూ; వన్నెల్ = రంగులు; పెట్టుక = వేసుకొని; వింతబాగుల - వింత = అబద్దపు; బాగుల = అందాల; తఱిన్ = వెంట; వర్తించు = తిరిగెడు; దౌర్గుణ్యసంపన్నస్త్రీయునుబోలెనెల్లగతులంబ్రఖ్యాతమై - దౌర్గుణ్య = దుర్గుణములనెడి; సంపన్న = సంపదలుగల; స్త్రీయును = స్త్రీని; పోలె = వలె; ఎల్ల = అన్ని; గతులన్ = విధములుగను; ప్రఖ్యాతము = ప్రసిద్ధము; ఐ = అయ్యి; యుండగన్ - ఉండగన్ = ఉండగా;

6-232-| అనువొంద = అనుకూలముగ; సృష్టినవ్యయముగఁజేయుచుఁబ్రచుర - సృష్టిన్ = జనులను పుట్టించుట; అవ్యయముగ = ఎడతెగక; చేయుచు = చేస్తూ; ప్రచుర = విస్తారమైన; ప్రవాహసంపతితమైన - ప్రవాహ = ప్రవాహమునందు; సంపతితము = మిక్కిలి పడిపోయినది; ఐన = అయిన; నెఱయఁగూలంబను - నెఱయన్ = చక్కటి; కూలంబు = తీరము; అను = అనెడి; నిర్గమస్థానంబునందు - నిర్గమస్థానంబు = బయటపడుదారి; అందు = లో; వేగముగల - వేగము = మిక్కిలి వేగముతో; కల = ఉన్నట్టి; క్రందుమాయగదిలి - క్రందు = కమ్ముకొనెడి; మాయన్ = మాయకు; కదిలి = చలించిపోతూ; యహంకార - అహంకార = అహంకారపు; గతివశంబునఁజాల - గతిన్ = వేగమునకు; వశంబునన్ = లొంగిపోవుటచే; చాల = మిక్కిలి; వివశుఁడై - వివశుడు = స్వవశముగాని బుద్ధిగలవాడు; ఐ = అయ్యి; బోధకువిపరియైన - బోధకువిపరి = అవివేకి; ఐన = అయిన; వానికినీరీతి - వాని = వాడి; కిన్ = కి; ఈ = ఈ; రీతి = విధముగ; వలవంత = నిర్బంధమైన; కర్మప్రచారంబులను - కర్మ = కర్మల; ప్రచారంబులను = వ్యాప్తులచే; మీఁదఁజక్కనైన - మీద = ఇకపైన; చక్కనైన = చక్కటి;

6-232.1-| జన్మమరణముఖ్య - జన్మ = పుట్టుక; మరణ = మరణము; ముఖ్య = అనెడి; జాడ్యంబుతోఁబాసి - జాడ్యంబు = జబ్బు; తోన్ = నుండి; పాసి = దూరమై; నిఖిలసౌఖ్యపదవి - నిఖిల = సర్వ; సౌఖ్య = సుఖప్రదమైన; పదవి = స్థానమున; నెఱసి = అతిశయించి; కమ్రమార్గమైనయట్టి - కమ్ర = చక్కటి; మార్గము = మార్గము; ఐనయట్టి = అయినట్టి; మహనీయధామంబుజిత్తమారనెట్లు - మహనీయ = గొప్ప; ధామంబు = మోక్షధామమును; చిత్తమారన్ = మనస్పూర్తిగా; ఎట్లు = ఎలా; చేరఁగలడు - చేరగలడు = అందుకోగలడు;

6-233-| దాని - దానిన్ = అందుచేత; సంసర్గగుణములుదప్పి - సంసర్గ = సంసారపు; గుణములు = గుణములను; తప్పి = తప్పి; నడచు = వర్తించు; కుచ్చితపు - కుత్సితపు = నికృష్టపు; భార్యఁజేకొన్నకుమతిబోలెదివిరి - భార్యన్ = భార్యను; చేకొన్న = చేపట్టిన; కుమతి = చెడుబుద్ధిగలవాని; పోలె = వలె; తివిరి = పూని; సుఖదుఃఖములఁగూడి - సుఖదుఃఖములన్ = సుఖదుఃఖములను; కూడి = అనుభవించి; తిరిగి = వర్తించి; జీవరూపమెఱుఁగనివారికిఁబ్రాపుగలదె - జీవరూపము = ఆత్మస్వరూపము; ఎఱుగని = తెలియని; వారు = వారు; కిన్ = కి; ప్రాపు = ఆశ్రయము, రక్షణ; కలదే = ఉన్నదాఏమి;

6-234-| పంచవింశతి = ఇరవై ఐదు {పంచవింశతి తత్త్వములు - పంచభూతములు (1-5), పంచజ్ఞానేంద్రియములు (6-10) పంచకర్మేంద్రియములు(11-15) పంచతన్మాత్రలు(16-20) మనసు(21) బుద్ధి(22) చిత్తము(23) అహంకారము(24) పురుషుడు(25)}; తత్త్వరాశికపారదర్పణమయ్యుఁదాఁగొంచమై - తత్త్వ = తత్త్వముల; రాశి = సమూహమున; కి = కు; అపార = అంతులేని; దర్పణము = అద్దము; అయ్యున్ = అయినప్పటికిని; తాన్ = తను; కొంచము = చిన్నది; ఐ = ఐనట్లు; పురుషుండు =

పురుషుడు; తత్త్వముఁగోరి - తత్త్వమున్ = తత్త్వజ్ఞానమును; కోరి = కోరి; పట్టఁగనేరకేమంచుఁగించుఁదలంచువాఁడు - పట్టగనేరక = తెలియలేక; ఏమి = ఏమి; అంచున్ = అనుచు; కించు = తక్కువగా; తలంచు = భావించు; వాడు = వాడు; కదధ్వకర్మముజేయఁగా - కదధ్వకర్మము = చెడుమార్గముననడచు కర్మములు; చేయగా = చేయుచుండగ; మంచిలోకము = ముక్తిమార్గము; వానికేటికి - వాని = వాడి; కి = కి; ఏటికి = ఎందుకు; మానుగా - మానుగ = తథ్యముగ; సమకూరెడిన్ = లభింపగలదు;

6-235-| బంధానుమోక్షణక్రమసంధానైశ్వర్యధుర్యశాస్త్రసమగ్ర - బంధ = బంధములనుండి; అనుమోక్షణ = విమోచన; క్రమ = మార్గ; సంధాన = సంభవించెడి; ఐశ్వర్య = సంపదలయొక్క; ధుర్య = అగ్రస్థితి; శాస్త్ర = శాస్త్రముయొక్క; సమగ్ర = సమగ్రమైన; గ్రంథంబు = గ్రంథమును అభ్యసించుట; మాను = వదలివేసిన; చిద్రూపాంధునకునుగర్మగతులనగునే - చిత్ = జ్ఞాన; రూప = రూపము యెడల; అంధున్ = గుడ్డివాని; కును = కి; కర్మ = కర్మల; గతులన్ = ఆచరించెడిదారిలో; అగునే = కలుగునా; శుభముల్ = శుభములు;

6-236-| చూడనీ - చూడన్ = చూడగా; ఈ = ఈ; జగమంతయున్ - జగము = భువనము; అంతయున్ = అంతా; వెసఁజుట్టి - వెసన్ = శీఘ్రమే; చుట్టి = చుట్టుముట్టి; పట్టుక = పట్టుకొని; లీలనే - లీలన్ = లీలవలె; ఏ = ఎలాంటి; జోడు = సహాయము; లేక = లేకుండగ; రయంబునంగుడిసుట్టుపట్టి - రయంబునన్ = శీఘ్రమే; గుడిసుట్టుపట్టి = సున్నాచుట్టివేసి; స్వతంత్రముంగూడి - స్వతంత్రమున్ = స్వతంత్రమును; కూడి = కలిసి; యుండిన - ఉండిన = ఉన్నట్టి; కాలచక్రముఁగోరి - కాలచక్రమున్ = కాలచక్రమును; కోరి = పూని; చూడనివారికే - చూడని = తెలిసికొనని; వారు = వారి; కి = కి; ఏ = ఏ; జాడఁగల్గునుగర్మసంగతిఁజారుమోక్షపదంబిలన్ - జాడన్ = విధముగను; కల్గును = లభించును; కర్మసంగతి = కర్మబంధములనుండి; జారు = విడువడు; మోక్షపదంబు = ముక్తిమార్గము; ఇలన్ = లోకమున;

6-237-| జన్మహేతువైన - జన్మహేతువు = తన పుట్టుకకు కారణము; ఐన = అయిన; జనకునిర్దేశంబు - జనకు = తండ్రి యొక్క; నిర్దేశంబు = ఆజ్ఞ; తనకుఁజేయరానిదనుచుఁదెలిసి - తన = తన; కున్ = కు; చేయరానిది = చేయరానిది; అనుచున్ = అని; తెలిసి = తెలిసికొని; గుణమయప్రవృత్తి - గుణమయ = గుణమయమైన; ప్రవృత్తిన్ = ప్రవర్తనగల; ఘోరాధ్వనిశ్వాస - ఘోర = ఘోరమైన; అధ్వ = మార్గమునందు; నిశ్వాస = మిక్కిలి; నిరతుఁడగుచుఁజేయనేరఁడతఁడు - నిరతుడు = ఆసక్తిలేనివాడు; అగుచున్ = అగుచు; చేయనేరడు = చేయలేడు; అతడు = అతడు;

6-238-| అని = అనుచు; తమలో = తమలోతాము; వితర్కించి = మిక్కలి తర్కించుకొని; యా - ఆ = ఆ; కుమారులప్పుడు - కుమారులు = బిడ్డలు; అప్పుడు = అప్పుడు;

6-239-| వినవయ్య - వినవు = వినుము; అయ్య = తండ్రి; భూపాల = రాజా; మునివరేణ్యునిమాటలనువొందఁదలపోసి - మునివరేణ్యుని = నారదుని {మునివరేణ్యుడు - మునులలో శ్రేష్ఠుడు , (ఇక్కడ) నారదుడు }; మాటలను = మాటలను;

అనువొంద = అనుకూలముగా; తలపోసి = ఆలోచించుకొని; వినయమలర - వినయము = వినయము; అలర = విలసిల్లగా; వలగొని = ప్రదక్షణములు ఆచరించి; యతనికి - అతని = అతని; కి = కి; వందనంబులొనర్చి - వందనంబులు = నమస్కారములు; ఒనర్చి = చేసి; తిరిగి = వెనుకకు; యెన్నఁడు - ఎన్నడు = ఎప్పుడు; రాని = రానట్టి; తెరువుపట్టి = దారిపట్టి; చయ్యననేగిరి - చయ్యన = వేగముగ; ఏగిరి = వెళ్ళిరి; సహజసత్త్వబ్రహ్మమయమైన - సహజ = సహజముగ; సత్త్వ = సత్త్వగుణము; బ్రహ్మ = బ్రహ్మముతో; మయము = నిండినది; ఐన = అయిన; పంకజనయను = నారాయణుని {పంకజనయనుడు - పంకజము (పద్మ ము)వంటి నయనుడు (కన్ను లుగలవాడు), విష్ణువు}; పాదపద్మమరందంబు - పాద = పాదములు యనెడి ; పద్మ = పద్మముల యొక్క; మరందంబు = మకరందమును; పానంబుజేయుచు - పానంబు = తాగుట; చేయుచు = చేస్తూ; మత్తిల్లి = మత్తెక్కి; నిలిచిన = ఉన్నట్టి; మానసాళిబరిణమింప - మానస = మనసుల; ఆళిన్ = సమూహములందు; పరిణమింప = సంతోషించగా;

6-239.1-| విష్ణుఁబాడుచుఁదత్కీర్తిసరణి - విష్ణున్ = నారాయణుని; పాడుచున్ = కీర్తించుతూ; తత్ = అతని; కీర్తి = యశస్సు; సరణిన్ = క్రమమును; మ్రోయు = పలికెడి; మహతి = మహతి యనెడి వీణ {మహతి - నారదుని వీణ యొక్క పేరు}; సంఘటించి = కూర్చి; నారదుండు = నారదుడు; గుణవిశారదుండెందేనిఁజనియెఁదన్ను - గుణ = సుగుణముల; విశారదుండు = మిక్కిలిజ్ఞానముగలవాడు; ఎందేని = ఎక్కడకో; చనియె = వెళ్ళిపోయెను; తన్ను = తనను; జగము = లోకములు; సన్నుతింప = స్తుతించగా;

6-240-| అప్పుడు = అప్పుడు; దక్షుఁడుదనయులుదప్పి - దక్షుడు = దక్షుడు; తనయులు = పుత్రులు; తప్పి = తనమాటతప్పి; మహాపథముగనుటఁదగ - మహాపథము = ముక్తిమార్గము; కనుట = పట్టిపోవుట; తగ = పూని; నారదుఁడే - నారదుడే = నారదుడే; చెప్పినఁగప్పిన - చెప్పినన్ = చెప్పగా; కప్పిన = కమ్మిన; శోకము = దుఃఖము; ముప్పిరిగొని = ముప్పేటలపట్టి; చిత్తవృత్తి = మానసవర్తన; మూరింబోవన్ = నశింపగా;

6-241-| అడలుచున్నన్న - అడలుచున్న = శోకించుతున్న; వచ్చికమలాసనుఁడూఱడిలంగఁబల్కె - వచ్చి = వచ్చి; కమలాసనుడు = బ్రహ్మదేవుడు {కమలాసనుడు - కమలము ఆసనముగాగలవాడు, బ్రహ్మ}; ఊరడిలంగన్ = ఊరడించుటకు; పల్కె = పలికెను; మున్ = ఇంతకు ముందు; పడసిన = పొందిన; లీలఁబుత్రులనపారగుణాఢ్యులఁగాంచుమన్ననా - లీలన్ = విధముగ; పుత్రులన్ = కుమారులను; అపార = అంతులేని; గుణ = సుగుణముల; ఆఢ్యులన్ = శ్రేష్ఠులను; కాంచుము = పొందుము; అన్నన్ = అనగా; ఆ = ఆ; పడఁతుకయందుఁబల్వురనుబన్నుగఁదా - పడతుక = స్త్రీ; అందున్ = అందు; పల్వురను = అనేకమందిని; పన్నుగ = యుక్తిగ; తాన్ = తాను; శబళాశ్వసంజ్ఞలంబెడఁగగు - శబళాశ్వ = శబళాశ్వ యనెడి; సంజ్ఞలన్ = పేర్లతో; బెడగు = చక్కనైనవారు; అగు = అయిన; వారిఁబుణ్యములచేర్చినవారి - వారిన్ = వారిని; పుణ్యములన్ = పుణ్యములను; చేర్చిన = కూడబెట్టిన; వారిన్ = వారిని; సహస్రసంఖ్యులన్ - సహస్ర = వేల (1000); సంఖ్యులన్ = సంఖ్యలలో యున్నవారిని;

6-242-| పుట్టించిన = జన్మనిచ్చిన; జనకుని = తండ్రి యొక్క; **మదిఁబుట్టిన** - మదిన్ = మనసున; పుట్టిన = కలిగిన; **తలఁపెఱిగి** - తలపు = భావము; ఎఱిగి = తెలిసి; వారు = వారు; **పూనికఁబ్రజలంబుట్టించు** - పూనికన్ = నిష్ఠతో; ప్రజన్ = జనులను; పుట్టించు = పుట్టించెదు; **వ్రతముఁగైకొనిఁగట్టిగఁదపమాచరింపఁగాఁజనిరి** - వ్రతము = దీక్ష; కైకొని = చేపట్టి; గట్టిగన్ = గట్టిగా; తపము = తపస్సు; ఆచరింపగా = చేయుటకు; చనిరి = వెళ్ళిరి; వెసన్ = శీఘ్రమే;

6-243-| ఇట్లు = ఈ విధముగ; శబళాశ్వులు = శబళాశ్వులు; **ప్రజాసర్గంబుకొఱకుఁదండ్రిపంపునందపంబుజేయువారై** - ప్రజాసర్గంబు = జనులను పుట్టించుట; కొఱకు = కోసము; తండ్రి = తండ్రి; పంపున = నియమించినప్రకారము; తపంబు = తపస్సు; చేయువారు = చేసెడివారు; ఐ = అయ్యి; **యే** - ఏ = ఏ; తీర్థంబు = పుణ్యతీర్థము; **తీర్థరాజంబై** - తీర్థరాజంబు = తీర్థములలో శ్రేష్ఠమైనది; ఐ = అయ్యి; **సకలతీర్థఫలంబునాలోకనమాత్రంబుననునుగ్రహించుచు** - సకల = సర్వ; తీర్థ = తీర్థముల; ఫలంబున్ = ఫలితములను; ఆలోకన = దర్శన; మాత్రంబునన్ = మాత్రముచేత; అనుగ్రహించుచు = ప్రసాదిస్తూ; **సకలపాపంబుల** - సకల = సర్వ; పాపంబులన్ = పాపములను; **నిగ్రహించునే** - నిగ్రహించున్ = నాశనముచేయును; ఏ = ఏ; **తీర్థప్రభావంబునగ్రజన్ములు** - తీర్థ = తీర్థము యొక్క ; ప్రభావంబునన్ = ప్రభావమువలన; అగ్రజన్ములు = శ్రేష్ఠమైనజన్మముగలవారు; **ఫలసిద్ధింబొందుదురట్టి** - ఫల = ఫలితముల; సిద్ధిన్ = సిద్ధించుటను; పొందుదురు = పొందుదురు; అట్టి = అటువంటి; **నారాయణసరస్సను** - నారాయణసరస్సు = నారాయణసరస్సు; అను = అనెడి; **పుణ్యతీర్థంబునకుంజని** - పుణ్యతీర్థంబున్ = పుణ్యతీర్థమున; కున్ = కు; చని = వెళ్ళి; **తదుపస్పర్శమాత్రంబున** - తత్ = దానిని; ఉపస్పర్శ = తాకిన; మాత్రంబునన్ = మాత్రముచేత; నిర్ధూత = పోగొట్టబడిన; **మలాశయులై** - మలాశయులు = దోషములుగలవారు; ఐ = అయ్యి;

6-244-| **బ్రహ్మేంద్రాదులునందనేరని** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఇంద్ర = ఇంద్రుడు; ఆదులు = మొదలగువారు; అందనేరని = అందుకొనలేని; **పరబ్రహ్మంబుఁజింతించుచున్** - పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మమును; చింతించుచున్ = ధ్యానించుతూ; **బ్రహ్మానందముఁబొంది** - బ్రహ్మానందమున్ = బ్రహ్మానందమును; పొంది = పొంది; **జిహ్వాకలపై** - జిహ్వాకల = నాలుకల; పై = మీద; **బ్రహ్మణ్యమంత్రంబులన్** - బ్రహ్మణ్య = పరమాత్మకు చెందిన; మంత్రంబులన్ = మంత్రములను; **బ్రహ్మలోకనవాంఛతో** - బ్రహ్మ = పరబ్రహ్మమును, పరమాత్మను; ఆలోకన = దర్శించెడి; వాంఛ = కోరిక; తో = తోటి; నిలుపుచున్ = ధారణచేయుచు; **బ్రహ్మంబితండంచు** - బ్రహ్మంబు = పరమాత్మ; ఇతడు = ఇతడు; అంచున్ = అని; మున్ = ముందుగా; **బ్రహ్మజ్ఞానగురున్** - బ్రహ్మజ్ఞాన = బ్రహ్మజ్ఞానమునకు; గురున్ = తండ్రిని; **హరిందపమునంబాటించిరబ్బాలకుల్** - హరిన్ = నారాయణుని; తపమునన్ = తపస్సునందు; పాటించిరి = ధ్యానించిరి; ఆ = ఆ; బాలకుల్ = చిన్నవారు;

6-245-| **ఏకపాదాంగుష్ఠమిలమీఁద** - ఏక = ఒంటి; పాద = కాలుయొక్క; అంగుష్ఠము = బొటకనవేలు; ఇల = భూమి; మీద = పైన; సవరించి = ఆనించి; **నిశ్చలకాయులై** - నిశ్చల = చలనములేని; కాయులు = దేహములుగలవారు; ఐ = అయ్యి; నిక్కి = నిగిడి; నిలిచి = నిలబడి; **కరములుగీలించి** - కరములు = చేతులు; కీలించి = జోడించి; **సరవి** - సరవిన్ = వరుసగా;

**మీఁదికినెత్తి** - మీది = పై; కిన్ = కి; ఎత్తి = ఎత్తి; **గుఱుతుగాఁబెనుబయల్** - గుఱుతుగా = గుర్తుగా, లక్ష్యముగా; పెనుబయలు = మహాకాశమును; గుట్టిపట్టి = గురిపెట్టి; **నిడివిగాఁగ్రూరమై** - నిడివిగా = పొడుగ్గా; క్రూరమైన = క్రూరమై; నిగిడిన = నిక్కిన; **చూడ్కులఁగడుదీవ్రభానునిఁబొడిచిపట్టి** - చూడ్కుల = చూపులచే; కడు = మిక్కలి; తీవ్ర = తీవ్రమైన; భానుని = సూర్యుని; పొడిచిపట్టి = గట్టిగాపట్టుకొని; **వడిఁగొంతకాలంబు** - వడిన్ = నిష్ఠగా; కొంతకాలంబు = కొన్నాళ్ళు; వాయువు = గాలిని; భక్షించి = ఆహారముగా తీసుకొని; **యంతనుండియు** - అంత = తరువాత; నుండియు = నుండి; **నిరాహారులగుచు** - నిరాహారులు = ఆహారమేమియు తీసుకొననివారు; అగుచు = అగుచూ;

6-245.1-| **సకలలోకములకు** - సకల = సమస్తమైన; లోకముల = లోకముల; కు = కు; **సంహారకరమునుబేర్చి** - సంహారకరమును = నాశనముచేసెడిది; పేర్చి = పూనుకొని; **దేవతలకు** - దేవతల = దేవతల; కున్ = కు; **భీతికరముగాఁగ** - భీతికరమున్ = భయమును కలిగించెడిది; కాగ = అగునట్లు; **ఘోరతపముఁగావింపఁదొడఁగిరి** - ఘోర = భయంకరమైన; తపమున్ = తపస్సును; కావింపన్ = చేయుట; తొడగిరి = ఆరంభించిరి; **మహితచిత్తులక్కుమారవరులు** - మహిత = గొప్ప; చిత్తులు = మనసులుగలవారు; ఆ = ఆ; కుమార = పిల్లలలో; వరులు = శ్రేష్ఠులు;

6-246-| **ఇట్లతిభయంకరంబైన** - ఇట్లు = ఈ విధముగ; అతి = మిక్కిలి; భయంకరము = భీకరము; ఐన = అయిన; తపంబు = తపస్సు; **చేయుచునెడతెగక** - చేయుచున్ = చేస్తూ; ఎడతెగక = నిరంతరాయముగా; **భగవన్మంత్రంబులు నుడువుచుఁబ్రజాసర్గకాములై** - భగవత్ = భగవంతుని యొక్క; మంత్రంబులు = మంత్రములను; నుడువుచు = పలుకుతూ; ప్రజాసర్గ = సంతానసృష్ఠియందు; కాములు = కోరికగలవారు; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **యచ్చిన్నబాలురకడకు** - ఆ = ఆ; చిన్న = చిన్న; బాలుర = పిల్లల; కడ = వద్ద; కు = కు; నారదుండు = నారదుడు; చనుదెంచి = వచ్చి; **పూర్వవిధంబునంబలుకుచునిట్లనియె** - పూర్వ = ఇంతకుముందు; విధంబునన్ = వలెనే; **భ్రాతృవత్సలులై** - భాతృ = సోదరులయెడ; వత్సలులు = అనురాగముగలవారు; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; మీరలు = మీరు; **వేదాంతసారంబొలుకుచున్న** - వేదాంత = వేదాంతముల; సారంబు = సారాంశము; ఒలుకుచున్న = పొంగిపొర్లుతున్న; **నావచనంబులాదరించి** - నా = నా యొక్క; వచనంబులు = మాటలు; ఆదరించి = అంగీకరించి; **తోఁబుట్టువులు** - తోబుట్టువులు = సోదరులు; చనిన = వెళ్ళిన; **మార్గంబునఁజనుండు** - మార్గంబునన్ = దారిలోనే; చనుండు = వెళ్ళండి; **ఎవ్వరేనిందమ** - ఎవ్వరేనిన్ = ఎవరైనాసరే; తమ = తమ యొక్క; **యగ్రజులు** - అగ్రజులు = అన్నలు; చనిన = వెళ్ళిన; **మార్గంబునందామునుందప్పక** - మార్గంబునన్ = దారిలో; తామునున్ = తముకూడ; తప్పక = విడువక; **వర్తింతురేనినట్టివారిని** - వర్తింతురేని = నడతురేని; అట్టివారిని = అటువంటివారిని; **విశేషధర్మంబెఱింగినవారండ్రు** - విశేష = విశిష్టమైన; ధర్మంబు = ధర్మములు; ఎఱిగినవారు = తెలిసినవారు; అండ్రు = అంటారు; **సతతంబునుబుణ్యబంధువులైన** - సతతంబును = ఎల్లప్పుడును; పుణ్య = పుణ్యవంతులకు; బంధువులు = బంధువులు; ఐన = అయినట్టి; **దేవతలంగూడి** - దేవతలన్ = దేవతలను; కూడి = కలిసి; **సుఖంబుండుండనిబల్కి** - సుఖంబున్ = సుఖముగా; ఉండుండు = ఉండండి; అని = అని; పల్కి = పలికి; నారదుండు = నారదుడు; చనియె = వెళ్ళెను; వారలును = వారుకూడ; **సర్వకర్మంబులయందు** -

సర్వ = అఖిల; కర్మంబుల = కర్మముల; అందున్ = ఎడను; నిర్మోహితులై - నిర్మోహితులు = మోహములేనివారు; ఐ = అయ్యి; పరమపదంబునకునాస్పంబులైన - పరమపదంబున్ = మోక్షపదమున; కున్ = కు; ఆస్పదంబులు = మూలస్థానములు; ఐన = అయినట్టి; దేవర్షి = దేవఋషి; వాక్యంబులనాశ్రయించి - వాక్యంబులన్ = మాటలను; ఆశ్రయించి = అండగొని;

6-247-| అప్పుడు = అప్పుడు; లజ్జతోడ - లజ్జ = సిగ్గు; తోడ = తోటి; శబళాశ్వులు = శబళాశ్వులు; పూర్వజులేగినట్టి - పూర్వజులు = ముందుపుట్టినవారు; ఏగిన = వెళ్ళిన; అట్టి = అటువంటి; యా - ఆ = ఆ; చొప్పుననెన్నఁడుందిరిగిచూడని - చొప్పున = విధముగనే; ఎన్నడున్ = ఎప్పటికిని; తిరిగి = వెనుకకుతిరిగి; చూడని = చూడనట్టి; త్రోవ = దారిని; విశేషపద్ధతిందప్పక - విశేష = విశిష్టమైన; పద్ధతిన్ = పద్ధతిని; తప్పక = విడువక; పోయిరయ్య - పోయిరి = వెళ్ళిరి; అయ్య = తండ్రి; గుణధాములు = సుగుణములనెడి వెలుగులుగలవారు; నేఁడును - నేడును = ఈనాటికిని; మళ్ళరేమి - మళ్ళరు = వెనుకకుతిరిగిరారు; ఏమి = ఏమి; నేఁజెప్పెదఁగాక - నేన్ = నేను; చెప్పెదగాక = చెప్పగలను; రాకకడ = పౌర్ణమిని; చేరిన = చేరినట్టి; రాత్రులఁబోలి - రాత్రులన్ = రాత్రులను; పోలి = వలె;

6-248-| దక్షునకాకాలంబున - దక్షున్ = దక్షుని; కు = కి; ఆ = ఆ; కాలంబున = సమయములో; లక్షితమై - లక్షితము = ఎదురుపడినవి; ఐ = అయ్యి; యుండెఁబెక్కులాగులనుత్పాతక్షోభంబులు - ఉండెన్ = ఉండెను; పెక్కు = అనేక; లాగుల = రకముల; ఉత్పాత = ఉపద్రవముల; క్షోభంబులు = కల్లోలములు; వానికి - వాని = వాటి; కి = కి; రూక్షవ్యధనొంది - రూక్ష = తీక్షణమైన; వ్యధన్ = బాధను; ఒంది = పొంది; యా - ఆ = ఆ; పురుషనాశంబున్ - పురుష = పురుషప్రయత్నమునకు కలిగిన; నాశంబున్ = నాశనమును;

6-249-| నారదకృతమని - నారద = నారదునిచేత; కృతము = జరిగినది; అని = అని; యెఱిఁగి - ఎఱిగి = తెలిసి; మహారోషముతోడనేగి - మహా = గొప్ప; రోషము = కినుక; తోడన్ = తోటి; ఏగి = వెళ్ళి; యాతనిఁగని - ఆతనిన్ = అతనిని; కని = చూసి; దుఃఖారూఢచిత్తుఁడై - దుఃఖ = దుఃఖముచేత; ఆరూఢ = నిండిన; చిత్తుడు = మనసుగలవాడు; ఐ = అయ్యి; మదినూఱడిలందెరువులేక - మదిన్ = మనసును; ఊరడిలన్ = ఊరడిల్లుటకు; తెరువు = దారి; లేక = లేక; యుగ్రుండగుచున్ - ఉగ్రుండు = కోపముతో మండిపడుతున్నవాడు; అగుచున్ = అగుచూ;

6-250-| మోము = ముఖము; జేవుఱింప - జేవురింపన్ = ఎర్రబడగా; ముడిపడ - ముడిపడన్ = ముడిచివేయగ; బొమదోయి = కనుబొమలజంట యొక్క; చూపువెంట - చూపు = కనుచూపు; వెంట = వెంట; మంట = మంటలు; సుడిగొనంగఁబెదవులడరఁబండ్లు - సుడిగొనంగ = సుడితిరుగ; పెదవులు = పెదవులు; అడర = అదరగ; పండ్లు = పళ్ళు; పెటపెటఁగొఱుకుచు - పెటపెట = పెటపెట మని; కొఱుకుచున్ = కొరుకుతూ; దక్షుఁడాగ్రహించి - దక్షుడు = దక్షుడు; ఆగ్రహించి = కోపించి; తపసిఁబలికె - తపసిన్ = మునిని (నారదుని) తోటి; పలికె = అనెను;

6-251-| **నెఱయఁగ** - నెఱయగ = నేర్పుగా; **సాధురూపమున** - సాధు = సాధువు; రూపమున = వలె; **నీవతిబాలురకాత్మజాళికింగఱుకుగ** - నీవు = నీవు; అతిబాలుర = చిన్నపిల్లల; కు = కు; ఆత్మజ = నాబిడ్డల; ఆళికిన్ = సమూహమున; కిన్ = కి; కఱుకునన్ = కరుకుగా; **భిక్షుమార్గమగు** - బిక్షు = సన్యాసుల; మార్గము = దారి; అగు = అయిన; కందువ = జాడ; **చెప్పితివేల** - చెప్పితివి = చెప్పినావు; **ధూర్తవై** - ధూర్తవు = తిట్టదగినవాడవు; ఐ = అయ్యి; **మఱుఁగక** - మఱుగక = సంతాపముపొందక; **యుండవచ్చునె** - ఉండవచ్చునె = ఉండగలమా; **కుమారులనీ** - కుమారులన్ = పుత్రులను; ఈ = ఇలాంటి; **దురితంబుపొంద** - దురితంబు = కలతను; పొంద = పొందగా; **నిన్నుఁ ఱలగఁద్రోతు** - నిన్ను = నిన్ను; ఒఱలగన్ = విలపించునట్లు; త్రోతు = తోసెదను; **నాదుసమదోగ్రమహాగ్రహశాపవహ్నులన్** - నాదు = నా యొక్క; సమద = మదించిన; ఉగ్ర = భయంకరమైన; మహా = గొప్ప; ఆగ్రహ = కోపముతో కూడిన; శాప = శాపము యనెడి; వహ్నులన్ = మంటలలోకి;

6-252-| **అదియెట్లంటేని** - అది = అది; ఎట్లు = ఏ విధముగ; అంటేని = అంటివేని; **దేవర్షిపితృఋణంబులుదీర్పక** - దేవ = దేవతల {దేవఋణము - వేదోక్త కర్మలనాచరించుట ద్వారా తీర్చుకొనునది }; ఋషి = ఋషుల {ఋషిఋణము - వేద శాస్త్రాధ్యయనముల ద్వారా తీర్చుకొనునది}; పితృ = పితరుల {పితృఋణము - ప్రజాసృష్టి ద్వారా తీర్చుకొనునది}; ఋణంబులు = ఋణములను; తీర్పక = తీర్చకుండగ; **కర్మవిచారంబుచేయని** - కర్మ = వేదోక్త కర్మలందు; విచారంబుచేయని = నేర్పుపొందని; బాలుర = పిల్లల; **మనంబులకునైహికేచ్ఛలయందు** - మనంబుల = మనసుల; కున్ = కి; ఐహిక = ఇహలోకపు; ఇచ్ఛల = కోరికల; అందు = ఎడల; **నైరాశ్యంబుగలుగంజేసి** - నైరాశ్యంబున్ = వైముఖ్యమును; కలుగన్ = ఏర్పడునట్లు; చేసి = చేసి; **నివృత్తిమార్గంబుపదేశించి** - నివృత్తి = ముక్తి; మార్గంబు = మార్గము; ఉపదేశించి = ఉపదేశించి; **వారలకునుభయలోకముల** - వారల = వారి; కున్ = కి; ఉభయలోకములు = ఇహపరలోకములు రెంటి; **యందుఁజెందఁగల** - అందు = లోను; చెందగల = అందుకొనగల; **శ్రేయోహానినొనర్చితివిట్టి** - శ్రేయో = శ్రేయస్సుల; హాని = నాశనమును; ఒనర్చితివి = చేసితివి; ఇట్టి = ఇటువంటి; పాతకంబున = మిక్కిలి పాపము వలన; **భాగవతోత్తములలో** - భాగవత = భాగవతులలో; ఉత్తముల = శ్రేష్ఠుల; లో = లోను; **లజ్జాహీనుండవై** - లజ్జ = సిగ్గు; హీనుండవు = లేనివాడవు; ఐ = అయ్యి; **యశోహానింబొంది** - యశస్ = కీర్తికి; హానిన్ = నాశనమును; పొంది = పొంది; **చరింపుదుగాక** - చరింపుదువుగాక = తిరిగెదవుగాక; **నిరపరాధులై** - నిరపరాధులు = తప్పుచేయనివారు; ఐ = అయ్యి; **వైరంబులేని** - వైరంబు = శతృత్వము; లేని = లేనట్టి; **నాపుత్రుల** - నా = నా యొక్క; పుత్రుల = కుమారుల; పట్ల = ఎడల; **ద్రోహకృత్యంబొనర్చిన** - ద్రోహ = కీడుచేయు; కృత్యంబు = పని; ఒనర్చిన = చేసినట్టి; **నీవుదప్పఁదక్కిన** - నీవు = నీవు; తప్ప = తప్పించి; తక్కిన = మిగిలిన; **భాగవతోత్తములు** - భాగవత = భాగవతులలో; ఉత్తములు = శ్రేష్ఠులు; సకల = సర్వ; **భూతానుగ్రహపరవశులుగావున** - భూత = ప్రాణులను; అనుగ్రహ = అనుగ్రహించెడి; పరవశులు = ఆసక్తిగలవారు; కావున = కనుక; నిరంతరంబును = ఎల్లప్పుడును; **లోకసంచారియైన** - లోక = లోకములందు; సంచారి = తిరిగెడువారు; ఐన = అయిన; **నీకునేలోకంబుననునునికిపట్టు** - నీవు = నీవు; కున్ = కు; ఏ = ఏ; లోకంబునను = లోకములోను; ఉనికిపట్టు = నివాసస్థానము; లేకుండుంగాక = లేకపోవుగాక; **యని** - అని = అని; **నిర్దయుండై** - నిర్దయుండు = దయలేనివాడు; ఐ =

అయ్యె; **శాపంబిచ్చెనంత** - శాపంబు = శాపము; ఇచ్చెను = ఇచ్చెను; అంత = అంతట; నారదుండు = నారదుడు; **తత్క్రోధవాక్యంబులకలుగక** - తత్ = ఆ; క్రోధవాక్యంబుల = శాపమున; కు = కు; అలుగక = కినుక వహింపక; **యట్లకానిమ్మని** - అట్ల = అలాగే; కానిమ్ము = కానియ్యి; అని = అని; సమ్మతించి = అంగీకరించి; **చనియెనిట్టి** - చనియెన్ = వెళ్ళిపోయెను; ఇట్టి = ఇటువంటి; **శాంతభావంబెవ్వనివలనంగలుగునతండు** - శాంతభావంబు = శాంతమైన స్వభావము; ఎవ్వని = ఎవరి; వలనన్ = అందు; కలుగున్ = ఉండునో; అతండు = అతడు; **సర్వాతీతుండయిన** - సర్వాతీతుండు = సమస్తమునకు అతీతమైనవాడు; అయిన = అయినట్టి; **సర్వేశ్వరుండనంబడు** - సర్వేశ్వరుండు = భగవంతుడు; అనంబడు = అనబడును; మఱియు = ఇంకను; **దక్షుండుదన** - దక్షుండు = దక్షుడు; తన = తన యొక్క; మనోరథంబు = కోరికలు; **విఫలంబగుటంజేసి** - విఫలంబు = తీరకపోవుట; అగుటన్ = జరుగుట; చేసి = వలన; **యతిదుఃఖితమనస్కుడై** - అతి = మిక్కలి; దుఃఖిత = శోకముగల; మనస్కుడు = మనసుగలవాడు; ఐ = అయ్యి; **పొగలుచున్నఁబితామహుండు** - పొగలుచున్న = కుములుచుండగ; పితామహుండు = బ్రహ్మదేవుడు {పితామహుడు - తండ్రులకు తండ్రి, బ్రహ్మ}; చనుదెంచి = వచ్చి; **మఱియుఁబ్రజాసర్గోపాయంబుపదేశించినఁనా** - మఱియు = ఇంకను; ప్రజాసర్గ = సంతానముపుట్టించెడి; ఉపాయంబు = ఉపాయమును; ఉపదేశించిన = ఉపదేశించగా; ఆ = ఆ; ప్రజాపతి = ప్రజాపతి; **ప్రియభామయైన** - ప్రియ = ఇష్ట; భామ = భార్య; ఐన = అయిన; **యసిక్ని** - అసిక్ని = అసిక్ని; **యందుఁబితృవత్సలలైన** - అందు = అందు; పితృ = తండ్రి యెడల; వత్సలలు = వాత్సల్యముగలవారు; ఐన = అయిన; **పుత్రికలనఱువదుండ్రంబుట్టించి** - పుత్రికలన్ = కుమార్తెలను; అఱువదుండ్రన్ = అరవైమందిని; పుట్టించి = పుట్టించి; **వారిలో** - వారి = వారి; లో = లో; **ధర్మునకుంబదువురను** - ధర్మున్ = ధర్ముని; కున్ = కి; పదువురను = పదిమందిని; **కశ్యపునకుంబదముగ్గురనుజంద్రునకునిఱువదేడ్వురను** - కశ్యపున్ = కశ్యపుని; కున్ = కి; పదముగ్గురను = పదముగ్గురను; చంద్రున్ = చంద్రుని; కు = కి; ఇఱువదేడ్వురను = ఇరవై ఏడుమందిని; **భూతునకునాంగిరసునకుఁగృశాశ్వునకునిద్దఱేసిచొప్పుననార్వురను** - భూతున్ = భూతున; కున్ = కు; అంగిరసున్ = అంగిరసున; కున్ = కు; కృశాశ్వున్ = కృశాశ్వున; కున్ = కు; ఇద్దఱేసి = ఇద్దరేసి; చొప్పున = వంతున; ఆర్వురను = ఆరుగురిని; **తార్క్ష్యుండను** - తార్క్ష్యుండు = తార్క్ష్యుండు; అను = అనెడి; **నామాంతరంబుఁదాల్చిన** - నామాంతరంబు = ఇంకొక పేరు; దాల్చిన = ధరించిన; **కశ్యపునకు** - కశ్యపున్ = కశ్యపుని; కు = కి; **మరలఁగడమనలువురనునీ** - మరల = మళ్ళీ; కడమ = చివరి; నలువురను = నలుగురను; ఈ = ఈ; **క్రమంబుననిచ్చె** - క్రమంబునన్ = విధముగ; ఇచ్చె = వివాహముననిచ్చెను; వారి = వారి యొక్క; **నామంబులాకర్ణింపుము** - నామంబులు = పేర్లు; ఆకర్ణింపుము = వినుము;

6-253-| ఎట్టి = ఎటువంటి; పుణ్యవతులో = పుణ్యవతులో; **యీ** - ఈ = ఈ; చేడియలు = స్త్రీలు; చెప్ప = చెప్పుటకు; **సవతులేనియట్టి** - సవతు = సాటి; లేనియట్టి = లేనట్టి; **సవతులయ్యుఁగడుపపడసిరెట్టి** - సవతులు = సపత్నులు; అయ్యు = అయినప్పటికిని; కడు = ఎక్కువమందిని; పడసిరి = (సంతానము) పొందిరి; ఎట్టి = ఎటువంటి; **కడుపునఁబుట్టిరో**

- కడుపునన్ = తల్లి కడుపున; పుట్టిరో = జన్మించినారో; కడిఁది - కడిది = దుర్లభమైన; త్రిజగమెల్లఁగడుపుగాఁగ - త్రిజగము = ముల్లోకములు; ఎల్లన్ = సర్వమును; కడుపు = తమ కడుపున మోసినవారు; కాగ = అగునట్లు;

6-254-| వారలెవ్వరనిన - వారలు = వారు; ఎవ్వరు = ఎవరు; అనిన = అనగా; భానువు = భానువు; లంబయుఁగకుప్పు - లంబయు = లంబ; కకుప్పు = కకుప్పు; జామియు = జామి; విశ్వయు = విశ్వ; సాధ్యయు = సాధ్య; మరుత్వతియు = మరుత్వతి; వసువు = వసువు; ముహూర్తయు = ముహూర్త; సంకల్పయుననంబదుగురు - సంకల్పయున్ = సంకల్ప; అనన్ = అనెడి; పదుగురు = పదిమంది; గురుధర్మునకుఁబత్నులై - గురు = గొప్పవాడైన; ధర్మున్ = ధర్ముని; కున్ = కి; పత్నులు = భార్యలు; ఐ = అయ్యి; కొడుకులంబడసిరి - కొడుకులన్ = పుత్రులను; పడసిరి = పొందిరి; వారలెవ్వరంటేని - వారలు = వారు; ఎవ్వరంటేని = ఎవరంటే; భానువునకు - భానువున్ = భానువు; కు = కు; వేదఋషభుండు = వేదఋషభుడు; పుట్టెనతనికిఇంద్రసేనుండుదయించె - పుట్టెన్ = జనించెను; అతని = అతని; కి = కి; ఇంద్రసేనుండు = ఇంద్రసేనుడు; ఉదయించె = పుట్టెను; లంబకు - లంబ = లంబ; కు = కు; విద్యోతుండుగలిగెనతనికి - విద్యోతుండు = విద్యోతుడు; కలిగె = జనించెను; అతని = అతని; కి = కి; స్తనయిత్నువులనువారు - స్తన = స్తనుడు; ఇత్నువులు = ఇత్నువు; అను = అనెడి; వారు = వారు; పుట్టిరి = కలిగిరి; కకుద్దేవికి - కకుద్దేవి = కకుప్ దేవి; కి = కి; సంకుటుండు = సంకుటుడు; పుట్టె = పుట్టెను; సంకుటునకుంగీటకుండు - సంకుటున్ = సంకుటుని; కున్ = కి; కీటకుండు = కీటకుడు; పుట్టె = పుట్టెను; కీటకునకు - కీటకున్ = కీటకుని; కు = కి; దుర్గాభిమానినులయిన - దుర్గ = దుర్గములందు; అభిమానులు = ఆపేక్షకలిగినవారు; అయిన = ఐన; దేవతలు = దేవతలు; జన్మించిరి = పుట్టిరి; జామిదేవికి - జామిదేవి = జామిదేవి; కి = కి; దుర్గభూములకధిష్ఠానదేవతలు - దుర్గ = ప్రవేశింపశక్యముకాని; భూములు = ప్రదేశములు; కు = కు; అధిష్టాన = అధికారముగల; దేవతలు = దేవతలు; జనియించిరి = పుట్టిరి; వారికి - వారి = వారి; కి = కి; స్వర్గుండును = స్వర్గుడు; నందియు = నంది; జన్మించిరి = పుట్టిరి; విశ్వయను - విశ్వ = విశ్వ; అను = అనెడి; దానికి - దాని = ఆమె; కి = కు; విశ్వేదేవగణంబుజనియించె - విశ్వేదేవ = విశ్వేదేవ; గణంబు = సమూహములు; జనించె = పుట్టెను; వారలపుత్రకులనంబరఁగిరి - వారలు = వారు; అపుత్రకులు = పుత్రులులేనివారు; అనన్ = అని; పరిగిరి = ప్రసిద్ధులైరి; సాధ్యయనుదానికి - సాధ్య = సాధ్య; అను = అనెడి; దాని = ఆమె; కి = కు; సాధ్యగణంబులు - సాధ్య = సాధ్యుల; గణంబులు = సమూహములు; పుట్టె = పుట్టెను; వానికినర్థసిద్ధి - వాని = వాని; కిన్ = కి; అర్థసిద్ధి = అర్థసిద్ధి; యనువాఁడు - అను = అనెడి; వాడు = వాడు; పుట్టె = పుట్టెను; మరుత్వతి = మరుత్వతి; యనుదానికి - అను = అనెడి; దాని = ఆమె; కి = కు; మరుత్వంతుఁడు - మరుత్వంతుడు = మరుత్వంతుడు; జయంతుండనువారలుదయించిరందు - జయంతుండు = జయంతుడు; అను = అనెడి; వారలు = వారు; ఉదయించిరి = పుట్టిరి; జయంతుండు = జయంతుడు; వాసుదేవాంశజుండైన - వాసుదేవ = నారాయణుని; అంశజుండు = అంశతోపుట్టినవాడు; ఐన = అయిన; యుపేంద్రుండనంబడి - ఉపేంద్రుండు = ఉపేంద్రుడు; అనంబడి = అని తెలియబడి; వినుతిఁబొందె - వినుతి = ప్రసిద్ధి; ఒందె = పొందెను; ముహూర్త = ముహూర్త; యనుదానికి - అను = అనెడి; దాని = ఆమె; కి = కు; సకలభూతంబులకునాయాకాలంబులంగలిగెడునాయా - సకల = సర్వ; భూతముల = జీవుల; కున్ = కు; ఆయా =

ఆయా; కాలంబులన్ = కాలానుసరమై; కలిగెడున్ = కలిగెడి; ఆయా = ఆయా; **ఫలాఫలంబులనిచ్చు** - ఫలాఫలములను = మంచి చెడు ఫలితములను; ఇచ్చు = ఇచ్చెడి; **మౌహర్తికులనియెడు** - మౌహర్తికులు = మౌహర్తికులు; అనియెడు = అనెడు; **దేవగణంబులు** - దేవ = దేవతల; గణంబులు = సమూహములు; **పుట్టిరి** - పుట్టిరి = పుట్టిరి; సంకల్ప = సంకల్ప; **యనుదానికి** - అను = అనెడి; దాని = ఆమె; కి = కు; **సంకల్పుండుదయించెనా** - సంకల్పుండు = సంకల్పుడు; ఉదయించెన్ = పుట్టెను; ఆ = ఆ; **సంకల్పునకుఁగాముండు** - సంకల్పున్ = సంకల్పుని; కున్ = కి; కాముండు = కాముడు; జనియించె = పుట్టెను; **వసువనుదానికి** - వసువు = వసువు; అను = అనెడి; దాని = ఆమె; కి = కు; **ద్రోణుండుబ్రాణుండును** - ద్రోణుండును = ద్రోణుడు; ప్రాణుండును = ప్రాణుడు; **ధ్రువుండునునర్కుండునునగ్నియు** - ధ్రువుండును = ధ్రువుండు; అర్కుండును = అర్కుండు; అగ్నియు = అగ్ని; దోషుండును = దోషుండు; వస్తువును = వస్తువు; **విభావసువునునననెనమండ్రు** - విభావసువును = విభావసువు; అనన్ = అనగా; ఎనమండ్రు = ఎనిమిదిమంది; **వసువులుదయంబునొందిరందు** - వసువులు = వసువులు {అష్టవసువులు - 1ద్రోణుడు 2ప్రాణుడు 3ధ్రువుండు 4అర్కుండు 5అగ్ని 6దోషుండు 7వస్తువు 8విభావసువు (ఇంకొక క్రమముకూడ కలదు) }; ఉదయంబునొందిరి = పుట్టిరి; అందు = వారిలో; **ద్రోణునకునభిమతియను** - ద్రోణున్ = ద్రోణుని; కున్ = కి; అభిమతి = అభిమతి; అను = అనెడి; భార్య = భార్య; **యందు** - అందు = అందు; **హర్షశోకభయాదులు** - హర్ష = హర్షుడు; శోక = శోకుడు; భయ = భయుడు; ఆదులు = మొదలగువారు; **పుట్టిరి** - పుట్టిరి = పుట్టిరి; **ప్రాణునకు** - ప్రాణున్ = ప్రాణుని; కున్ = కి; భార్య = భార్య; **యైన** - ఐన = అయిన; **యూర్జస్వతియందు** - ఊర్జస్వతి = ఊర్జస్వతి; అందు = అందు; **సహుఁడునునాయువును బురోజవుండును ననువారలుగలిగిరి** - సహుడును = సహుడు; ఆయువును = ఆయువు; పురోజవుండునున్ = పురోజవుడు; అను = అనెడి; వారలు = వారు; కలిగిరి = పుట్టిరి; **ధ్రువునకు** - ధ్రువున్ = ధ్రువుని; కున్ = కి; భార్య = భార్య; **యగు** - అగు = అయిన; **ధరణియందు** - ధరణి = ధరణి; అందు = అందు; **వివిధంబులగు** - వివిధంబులు = అనేకరకములు; అగు = అయిన; పురంబులు = పురములు; **పుట్టెనర్కునకు** - పుట్టెన్ = పుట్టెను; అర్కున్ = అర్కుని; కు = కి; **భార్యయగు** - భార్య = భార్య; అగు = అయిన; వాసన = వాసన; **యందుఁదర్షాదులుదయించిరగ్నికి** - అందు = అందు; తర్ష = తర్షుడు; ఆదులు = మొదలగువారు; ఉదయించిరి = పుట్టిరి; అగ్ని = అగ్ని; కి = కి; **భార్యయైన** - భార్య = భార్య; ఐన = అయిన; **వసుధారయందు** - వసుధార = వసుధార; అందు = అందు; **ద్రవిణకాదులు** - ద్రవిణక = ద్రవిణకుడు; ఆదులు = మొదలగువారు; పుట్టిరి = పుట్టిరి; **మఱియుఁగృత్తికలకు** - మఱియున్ = ఇంకను; కృత్తికల్ = కృత్తికల; కు = కు; **స్కందుండుగలిగెనా** - స్కందుండు = స్కందుడు; కలిగెన్ = పుట్టెను; ఆ = ఆ; **స్కందునకు** - స్కందున్ = స్కందున; కు = కు; **విశాఖాదులుదయించిరి** - విశాఖ = విశాఖుడు; ఆదులు = మొదలగువారు; ఉదయించిరి = పుట్టిరి; **దోషునకు** - దోషున్ = దోషుని; కు = కి; **శర్వరియను** - శర్వరి = శర్వరి; అను = అనెడి; **భార్యయందు** - భార్య = భార్య; అందు = అందు; **హరికళయగు** - హరి = నారాయణుని; కళ = అంశ; అగు = అయిన; **శింశుమారుండుదయించె** - శింశుమారుండు = శింశుమారుడు; ఉదయించె = పుట్టెను; **వస్తువునకునాంగిరసయందు** - వస్తువున్ = వస్తువు; కున్ = కు; ఆంగిరస = ఆంగిరస; అందు = అందు; విశ్వకర్మ = విశ్వకర్మ; **యను** - అను = అనెడి; **శిల్పాచార్యుండుదయంబందెనా** -

శిల్పాచార్యుండు = శిల్పాచార్యుడు; ఉదయంబందెన్ = పుట్టెను; ఆ = ఆ; **విశ్వకర్మకునాకృతి** - విశ్వకర్మ = విశ్వకర్మ; కున్ = కు; ఆకృతి = ఆకృతి; **యను** - అను = అనెడి; **సతియందుఁజాక్షుషుండను** - సతి = భార్య; అందున్ = అందు; చాక్షుషుండు = చాక్షుషుడు; అను = అనెడి; మనువు = మనువు; **జనియించెనా** - జనియించెన్ = పుట్టెను; ఆ = ఆ; **మనువువలన** - మనువు = మనువు; వలన = వలన; విశ్వులు = విశ్వులు; **సాధ్యులనువారలు** - సాధ్యులు = సాధ్యులు; అను = అనెడి; వారు = వారు; పుట్టిరి = పుట్టిరి; **విభావసునకునుషయను** - విభావసున్ = విభావసువున; కున్ = కు; ఉష = ఉష; అను = అనెడి; భార్య = భార్య; **యందు** - అందు = అందు; వ్యుష్టియు = వ్యుష్టి; **రోచియునాతపుండును** - రోచియున్ = రోచి; ఆతపుండును = ఆతపుడు; **జనించిరందు** - జనించిరి = పుట్టిరి; అందున్ = అందు; **నాతపునికిఁబంచయాముండను** - ఆతపుని = నాతపుని; కి = కి; పంచయాముండు = పంచయాముడు; అను = అనెడి; **దివసాభిమానదేవత** - దివస = పగలుని; అభిమాన = అభిమానించెడి; దేవత = దేవత; జనియించె = పుట్టెను; **శంకరాంశజుండయిన** - శంకర = ఆదిశంకరుని; అంశజుండు = అంశతోపుట్టినవాడు; అయిన = అయిన; **భూతునకు** - భూతున్ = భూతుని; కు = కి; సరూప = సరూప; **యను** - అను = అనెడి; భార్య = భార్య; **యందుఁగోట్లసంఖ్యలైన** - అందు = అందు; కోట్ల = కోట్లకొద్దీ; సంఖ్యలు = సంఖ్యలలోనుండువారు; ఐన = అయిన; **రుద్రగణంబులుదయించిరి** - రుద్రగణంబులు = రుద్రగణములు; ఉదయించిరి = పుట్టిరి; మఱియు = ఇంకను; **రైవతుండునజుండు** - రైవతుండు = రైవతుడు; అజుండు = అజుడు; భవుండు = భవుడు; భీముండు = భీముడు; **వాముండునుగ్రుండు** - వాముండు = వాముడు; ఉగ్రుండు = ఉగ్రుడు; **వృషాకపియునజైకపాత్తునహిర్బుధ్న్యుండు** - వృషాకపియున్ = వృషాకపి; అజైకపాత్తున్ = అజైకపాత్తు; అహిర్బుధ్న్యుండు = అహిర్బుధ్న్యుండు; బహురూపుండు = బహురూపుడు; **మహాంతుండునను వారలును** - మహాంతుండున్ = మహాంతుడు; అను = అనెడి; వారలు = వారు; **రుద్రపారిషదులునునతిభయంకరులయిన** - రుద్ర = రుద్రునికి; పారిషదులును = ప్రమథగమములు; అతి = మిక్కలి; భయంకరులు = భీకరులు; అయిన = అయిన; **ప్రేతులునువినాయకులునుబుట్టిరంగిరసుండను** - ప్రేతులను = ప్రేతములు; వినాయకులును = వినాయకులు; పుట్టిరి = పుట్టిరి; అంగిరసుండు = అంగిరసుడు; అను = అనెడి; **ప్రజాపతికి** - ప్రజాపతి = ప్రజాపతి; కి = కి; స్వధ = స్వధ; **యను** - అను = అనెడి; **భార్యయందుఁబిత్రుగణంబులు** - భార్య = భార్య; అందున్ = అందు; పిత్రుగణంబులు = పిత్రుగణములు; పుట్టిరి = పుట్టిరి; సతి = సతి; **యను** - అను = అనెడి; **భార్యకునధ్వరవేదాభిమానదేవతలు** - భార్య = భార్య; కు = కు; అధ్వర = అధర్వణ; వేద = వేదమునందు; అభిమాన = ఆపేక్షకలిగిన; దేవతలు = దేవతలు; **పుట్టరి** - పుట్టిరి = పుట్టిరి; **కృశాశ్వునకునర్చి** - కృశాశ్వున్ = కృశాశ్వున; కున్ = కి; అర్చి = అర్చి; **యను** - అను = అనెడి; **భార్యయందు** - భార్య = భార్య; అందు = అందు; **ధూమ్రకేశుండను** - ధూమ్రకేశుండు = ధూమ్రకేశుడు; అను = అనెడి; **పుత్రుండుదయించె** - పుత్రుండు = కుమారుడు; ఉదయించె = పుట్టెను; **వేదశిరునకు** - వేదశిరున్ = వేదశిరున; కు = కి; ధిషణ = ధిషణ; **యను** - అను = అనెడి; భార్య = భార్య; **యందు** - అందు = అందు; **దేవలుఁడును** - దేవలుడును = దేవలుడు; వయనుండును = వయనుడు; **మనువునుంబుట్టిరి** - మనువునున్ = మనువు; పుట్టిరి = పుట్టిరి; **తార్క్ష్యనకు** - తార్క్ష్యన్ = తార్క్ష్యని; కు = కి; వినత = వినత; కద్రువ = కద్రువ; పతంగి = పతంగి; యామిని = యామిని; **యన** - అన = అని; నలువురు =

నలుగురు; **భార్యలందుఁబతంగికిఁబక్షులు** - భార్యలు = భార్యలు; అందు = వారిలో; పతంగి = పతంగి; కిన్ = కి; పక్షులు = పక్షులు; పుట్టె = పుట్టెను; **యామినికి** - యామిని = యామిని; కి = కి; శలభంబులు = శలభములు; పుట్టె = పుట్టెను; **వినతకు** - వినత = వినత; కు = కు; సాక్షాత్కరించిన = ప్రత్యక్ష; **యజ్ఞాధిపతికి** - యజ్ఞాధిపతి = నారాయణుని {యజ్ఞాధిపతి - యజ్ఞములకు అధిపతి, విష్ణువు}; కి = కి; **వాహనంబయిన** - వాహనంబు = వాహనము; అయిన = అయినట్టి; గరుడుండును = గరుడుడు; **సూర్యునకు** - సూర్యున్ = సూర్యుని; కు = కి; సారథి = సారథి; **యైన** - ఐన = అయినట్టి; **యనూరుండును** - అనూరుండును = అనూరుడు; జనియించిరి = పుట్టిరి; **కద్రువకుఁబెక్కుతెఱంగులగు** - కద్రువ = కద్రువ; కున్ = కు; పెక్కు = అనేకమైన; తెఱగులు = విధములైనవి; అగు = అయినట్టి; భుజంగమంబులు = పాములు; పుట్టె = పుట్టెను; **చంద్రునకుఁగృత్తికాది** - చంద్రున్ = చంద్రున; కున్ = కు; కృత్తిక = కృత్తిక; ఆది = మొదలైన; నక్షత్రంబులు = నక్షత్రములు; **భార్యలయినను** - భార్యలు = భార్యలు; అయినను = అయినప్పటికిని; **వారలయందుఁజంద్రుండు** - వారల = వారి; అందు = లో; చంద్రుండు = చంద్రుడు; **రోహిణియందు** - రోహిణి = రోహిణి; అందు = ఎడల; మాత్రము = మాత్రము; **మోహితుండగుటంజేసి** - మోహితుండు = ప్రేమగలవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **దక్షశాపంబున** - దక్ష = దక్షుని; శాపంబునన్ = శాపమువలన; **క్షయరోగగ్రస్తుండై** - క్షయరోగ = క్షయరోగమున; గ్రస్తుడు = లోనైనవాడు; ఐ = అయ్యి; సంతానంబు = సంతానమును; **పడయనేరఁడయ్యెనంత** - పడయనేరడు = పొందలేనివాడు; అయ్యెన్ = అయ్యెను; అంత = అంతట; **దక్షప్రసాదంబున** - దక్ష = దక్షుని; ప్రసాదంబున = అనుగ్రహమున; **క్షయపీడితంబులగు** - క్షయపీడితంబులు = క్షయచే బాధింపబడునవి; అగు = అయిన; షోడశ = పదహారు; **కళల** - కళలన్ = కళలను; **మరలంబొందె** - మరలన్ = మళ్ళీ; పొందె = పొందెను; మఱియును = ఇంకను;

6-255-| **కామితప్రదుఁడైన** - కామిత = కోరినవి; ప్రదుడు = ఇచ్చెడివాడు; ఐన = అయిన; **కశ్యపుకౌఁగిట** - కశ్యపు = కశ్యపుని; కౌగిట = కౌగిటయందు; **ముచ్చటదీర్తురే** - ముచ్చట = ముచ్చటలు; తీర్తురు = తీర్చెదరు; ఏ = ఏ; ముద్దరాండ్రు = ముగ్దలు; **యఖిలలోకములకునవ్వలై** - అఖిల = సమస్తమైన; లోకముల = లోకముల; కున్ = కు; అవ్వల = ఆవతలుండునది; ఐ = అయ్యి; **జగమెల్లఁబూజింపనుందురే** - జగము = జగత్తు; ఎల్లన్ = అంతయును; పూజింపన్ = సేవించుతుండగా; ఉందురు = ఉండెదరు; ఏ = ఏ; **పువ్వుఁబోండ్లు** - పువ్వుబోండ్లు = స్త్రీలు {పువ్వుబోణి - పువ్వుల వంటి సున్నితమైనామె, స్త్రీ}; **బలియురై** - బలియురు = బలవంతులు; ఐ = అయ్యి; పుత్రులు = కుమారులు; పౌత్రులు = మనుమలు; **త్రిజగంబులేలంగఁజూతురే** - త్రిజగంబులు = ముల్లోకములు; ఏలంగ = పరిపాలించుతుండగ; చూతురు = చూస్తుంటారు; ఏ = ఏ; **యిందుముఖులు** - ఇందుముఖులు = స్త్రీలు {ఇందుముఖి - ఇంద (చంద్రుని) వంటి ముఖి (ముఖముగలామె), స్త్రీ}; **ముంగొంగుపసిడియై** - మున్ = ముందరివైపు; కొంగు = కొంగునగల; పసిడి = బంగారము; ఐ = అయ్యి; **మూల్గుపుణ్యంబుల** - మూల్గు = పోగుపడెడి; పుణ్యంబుల = పుణ్యములతో; **విఱ్ఱవీఁగుదురెట్టి** - విఱ్ఱవీగుదురు = గర్వించెదరు; ఎట్టి = ఎటువంటి; **వింతరాండ్రు** - వింతరాండ్రు = వింతస్త్రీలు;

6-255.1-| వారి = వారి యొక్క; కలగంప = కలగూరగంప (అనేకరకములైన); **కడుపులనేరుపఱుపనరిది** - కడుపులన్ = గర్భముల; ఏరుపఱుపన్ = తరచిచూసిన; అరిది = దుర్లభమైన; **బిడ్డలఁబడసిన** - బిడ్డలన్ = సంతానమును; పడసిన = పొందిన; బిరుదు = ప్రసిద్ధమైన; సతుల = స్త్రీల; **నామములునన్వయంబులు** - నామములున్ = పేర్లు; అన్వయంబులు = వంశములు; నీ = నీ యొక్క; మనంబు = మనసున; **పూనఁజెప్పుదు** - పూనన్ = పట్టునట్లు; చెప్పుదు = చెప్పెదను; **వినవయ్య** - విను = వినుము; అయ్య = తండ్రి; మానవేంద్ర = రాజా;

6-256-| అదితియున్ = అదితి; **దితిగాష్ఠయున్** - దితి = దితి; కాష్టయున్ = కాష్ట; **దనువయ్యరిష్టయుఁ దామ్రయున్నదనఁ గ్రోధవశాఖ్యయున్** - తనువు = తనువు; అరిష్ట = అరిష్ట; తామ్రయున్ = తామ్ర; అదనన్ = మరియు; క్రోధవశాఖ్యయున్ = క్రోధవశ అనుపేరుగలామె; సురసాఖ్యయున్ = సురస అనుపేరుగలామె; సురభిన్ = సురభి; మునిన్ = ముని; **మొదలుగాఁదిమియున్నిళాఖ్య** - మొదలుగాన్ = ముందుగా; తిమియున్ = తిమి; ఇళాఖ్య = ఇళఅనుపేరుగలామె; **సుముఖ్యయాసరమాదిగా** - సుముఖ్య = బహుముఖ్యురాలు; ఆ = ఆ; సరమ = సరమ; ఆదిగా = మొదలైన; **ముదితలెన్నఁగఁగన్నసంతతి** - ముదితలు = స్త్రీలు; ఎన్నగన్ = ప్రసిద్ధముగ; కన్న = పొందిన; సంతతి = సంతానము; **ముజ్జగంబుల** - ముజ్జగంబులన్ = ముల్లోకములను; **భూవరా** - భూవర = రాజా;

6-257-| **చాలంగఁదిమికి** - చాలంగన్ = మిక్కలిగా; తిమి = తిమి; కి = కి; జలచరంబులు = నీటతిరుగుజంతువులు {జలచరంబులు - నీటతిరుగుజంతువులు}; పుట్టె = పుట్టెను; మఱి = మరి; **శ్వాపదులు** - శ్వాపదులు = పులులు మొదలగు ఘాతక జంతువులు; **సరమకునుబ్రజలు** - సరమ = సరమ; కునున్ = కు; ప్రజలు = సంతానము; **సురభికి** - సురభి = సురభి; కి = కి; **మహిషాది** - మహిష = ఎద్దు; ఆది = మొదలైన; సురభులు = చీలినగిట్టలుగల జంతువులు {సురభులు - చీలినగిట్టలుగల జంతువులు}; **జనియించెఁదామ్రకు** - జనియించె = పుట్టెను; తామ్ర = తామ్ర; కు = కు; **శ్యేనగృధములుగలిగె** - శ్యేన = డేగ; గృధములు = గద్దలు; కలిగె = పుట్టెను; **మునికినప్సరసల** - ముని = ముని; కిన్ = కి; అప్సరసల = అప్సరసల; **మూఁకలు** - మూకలు = సమూహములు; **జనియించెనిళగనె** - జనియించె = పుట్టెను; ఇళ = ఇళ; కనె = పడసెను; **భూరుహములనుగ్రోధవశకుద్భవిల్లె** - భూరుహములను = చెట్లను; క్రోధవశ = క్రోధవశ; కు = కు; ఉద్భవిల్లె = జనించెను; **దుర్వారసర్పంబులు** - దుర్వార = వారింపరాని; సర్పంబులు = పాములు; సరి = చక్కగా; యాతుధానులు = ఒకజాతి పిశాచములు; **సురసకరయనుప్పతిల్లిరి** - సురస = సురస; కున్ = కు; అరయ = చూడగా; ఉప్పతిల్లిరి = పుట్టిరి;

6-257.1-| **గంధర్వులొక్కమొగినరిష్టకు** - గంధర్వులు = గంధర్వులు; ఒక్క = ఒక్క; మొగిన్ = వరుసగా; అరిష్ట = అరిష్ట; కు = కు; **సుతుల్దనువునకుఁద్రిదశరిపులు** - సుతుల్ = పుత్రులు; తనువున్ = తనువున; కు = కు; త్రిదశరిపులు = రాక్షసులు (దేవతలశత్రువులు) {త్రిదశరిపులు - రాక్షసులు (దేవతలశత్రువులు) }; **పదియునెనమండ్రునైనట్టి** - పదియునేనమండ్రు = పద్దెనిమిదిమంది (18); ఐనట్టి = అయినట్టి; **విదితబలులు** - విదిత = ప్రసిద్ధమైన; బలులు =

బలముగలవారు; **వారినామాన్వయంబులఁగోరి** - వారి = వారి యొక్క; నామ = పేర్లు; అన్వయంబులు = వంశములు; కోరి = పూని; వినుము = వినుము;

6-258-| ద్వీమూర్ధుండును = ద్వీమూర్ధుడు; **శంబరుండునునరిష్టుండును** - శంబరుండును = శంబరుడు; అరిష్టుండును = అరిష్టుడు; హయగ్రీవుండును = హయగ్రీవుడు; **విభావసుండునునయోముఖుండును** - విభావసుండును = విభావసుడు; అయోముఖుండును = అయోముఖుడు; శంకుశిరుండును = శంకుశిరుడు; **స్వర్భానుండునుగపిలుండునునరుణియుఁబులోముండును** - స్వర్భానుండును = స్వర్భానుడు; కపిలుండునున్ = కపిలుండు; అరుణియున్ = అరుణి; పులోముండును = పులోముండు; **వృషపర్వుండునునేకచక్రుండును ననుతాపకుండును** - వృషపర్వుండునున్ = వృషపర్వుండు; ఏకచక్రుండునున్ = ఏకచక్రుండు; అనుతాపకుండును = అనుతాపకుండు; ధూమ్రకేశుండును = ధూమ్రకేశుండు; విరూపాక్షుండును = విరూపాక్షుండు; **దుర్జయుండఁగు** - దుర్జయుండును = దుర్జయుండు; **విప్రచిత్తియుననువారలు** - విప్రచిత్తియున్ = విప్రచిత్తి; అను = అనెడి; వారలు = వారు; **వీరలలోన** - వీరల = వీరి; లోన = లో; **స్వర్భానునకు** - స్వర్భానున్ = స్వర్భానున; కు = కు; సుభద్ర = సుభద్ర; **యను** - అను = అనెడి; కన్యక = కుమార్తె; పుట్టె = పుట్టెను; **దాని** - దానిన్ = ఆమెను; నముచి = నముచి; వివాహంబయ్యె = వివాహమాడెను; **వృషపర్వునకు** - వృషపర్వున్ = వృషపర్వున; కు = కు; శర్మిష్ఠ = శర్మిష్ఠ; **యను** - అను = అనెడి; **కూఁతురు** - కూతురు = పుత్రిక; పుట్టె = పుట్టెను; **దాని** - దానిన్ = ఆమెను; నహుష = నహుషుని; **పుత్రుండైన** - పుత్రుండు = కుమారుడు; ఐన = అయిన; యయాతి = యయాతి; పెండ్లియయ్యె = వివాహమాడెను; **వైశ్వానరునకునుపదానవి** - వైశ్వానరున్ = వైశ్వానరున; కునున్ = కు; ఉపదానవి = ఉపదానవి; హయశిరస = హయశిరస; పులోమ = పులోమ; కాలక = కాలక; **యను** - అను = అనెడి; నలువురు = నలుగురు (4); **పుత్రికలుదయించిరందునుపదానవి** - పుత్రికలు = కుమార్తెలు; ఉదయించిరి = పుట్టిరి; అందునున్ = వారిలో; ఉపదానవి = ఉపదానవి; **హిరణ్యాక్షునకుంబత్నియయ్యె** - హిరణ్యాక్షున్ = హిరణ్యాక్షిని; కున్ = కి; పత్ని = భార్య; అయ్యె = అయ్యెను; **హయశిరసనుగ్రతువు** - హయశిరసను = హయశిరసను; క్రతువు = క్రతువు; వివాహంబయ్యె = వివాహమాడెను; పులోమ = పులోమ; **కాలకలనునిరువురనుగశ్యపప్రజాపతి** - కాలకలను = కాలకలను; ఇరువురను = ఇద్దరిని (2); కశ్యప = కశ్యపుడు యనెడి; ప్రజాపతి = ప్రజాపతి; చతుర్ముఖుని = బ్రహ్మదేవుని {చతుర్ముఖుడు - చతుర్ (నాలుగు) ముఖుడు (ముఖములుగలవాడు), బ్రహ్మ}; **వాక్యంబునఁగైకొనియెనా** - వాక్యంబునన్ = మాట ప్రకారము; కైకొనియెన్ = చేపట్టెను; ఆ = ఆ; **యిరువురకును** - ఇరువురు = ఇరువుర; కునున్ = కు; **సమరకోవిదులయిన** - సమర = యుద్ధముచేయుటలో; కోవిదులు = మిక్కిలి నేర్పరులు; అయిన = అయిన; దానవులు = రాక్షసులు; పౌలోమ = పౌలోములు; **కాలకేయులనంబుట్టిరి** - కాలకేయులు = కాలకేయులు; అనన్ = అనగా; పుట్టిరి = పుట్టిరి; **మఱియునా** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; **యిరువురకునునఱువదివేల** - ఇరువురు = ఇద్దరి ( 2); కునున్ = కు; అఱువదివేల = అరవైవేల (60,000); రాక్షసులు = రాక్షసులు; జన్మించిరి = పుట్టిరి; వారు = వారు; **యజ్ఞకర్మంబులకు** - యజ్ఞకర్మంబుల్ =

యజ్ఞకర్మముల; కు = కు; విఘాతకులై - విఘాతకులు = చెరుపుచేయువారు; ఐ = అయ్యి; వర్తింప - వర్తింపన్ = నడచుచుండగా; వారినింద్రునకుంబ్రియంబుగా - వారిన్ = వారిని; ఇంద్రున్ = ఇంద్రున; కున్ = కి; ప్రియంబుగా = ప్రియమగునట్లు; నీ = నీ యొక్క; పితామహుండగునర్జునుండు - పితామహుండు = తాత; అగు = అయిన; అర్జునుండు = అర్జునుడు; వధించె = సంహరించెను; మఱియు = ఇంకను; విప్రచిత్తి = విప్రచిత్తి; సింహిక = సింహిక; యనుదాని - అను = అనెడి; దాని = ఆమె; యందు - అందు = అందు; రాహు = రాహువు; ప్రముఖంబుగాఁగల - ప్రముఖంబుగాన్ = మొదలైనవారై; కల = ఉన్నట్టి; కేతుశతంబునుబడసె - కేతు = కేతువు; శతంబును = నూరుమందిని (100); పడసె = పొందెను; వారలు = వారు; గ్రహత్వంబుఁగైకొనిరి - గ్రహత్వంబున్ = గ్రహములుగా యుండుటను; కైకొనిరి = చేపట్టిరి; మఱియుంబురాణపురుషుండైన - మఱియున్ = ఇంకను; పురాణపురుండు = ఆదిపూరుషుడు {పురాణపురుడు - పురాణ (అతిపూర్వకాలపు, ఆదినుండి ఉన్నవాడైన) పురుషుడు , విష్ణువు}; ఐన = అయిన; శ్రీమన్నారాయణుండుదన - శ్రీమన్నారాయణుండు = విష్ణుమూర్తి {శ్రీమన్నారాయణుడు - శ్రీమత్ (శ్రీమంతమైన) నారాయణుడు , విష్ణువు}; తన = తన యొక్క; యంశంబునఁబరమభాగ్యవతి - అంశంబునన్ = అంశతో; పరమ = బహుమిక్కలి; భాగ్యవతి = భాగ్యవంతురాలు; యయిన - అయిన = అయిన; యదితిగర్భంబుననుదయించెనా - అదితి = అదితి; గర్భంబునన్ = గర్భములో; ఉదయించెన్ = పుట్టెను; ఆ = ఆ; యదితివంశంబును - అదితి = ఆదితి యొక్క; వంశంబును = వంశమును; విదితంబుగా = తేటతెల్లముగా; వినిపించెద = చెప్పెదను; సావధానుండవై - సావధానుండవు = సావధానుడవు; ఐ = అయ్యి; వినుము = వినుము; వివస్వంతుడుననర్యముండునుబూషుండునుద్వష్టయు - వివస్వంతుడునున్ = వివస్వతుడు; అర్యముండునున్ = అర్యముడు; పూషుండునున్ = పూషుడు; త్వష్టయు = త్వష్ట; సవితయు = సవిత; భగుండును = భగుడు; ధాతయు = ధాత; విధాతయు = విధాత; వరుణుండును = వరుణుడు; మిత్రుండును = మిత్రుడు; శక్రుండునునురుక్రముండునునను - శక్రుండును = శక్రుడు, ఇంద్రుడు; ఉరుక్రముండునున్ = ఉరుక్రముడు; అను = అనెడి; ద్వాదశాదిత్యులు = పన్నెడుమంది అదితి పుత్రులు {ద్వాదశాదిత్యులు - 1వివస్వతుడు 2అర్యముడు 3పూషుడు 4త్వష్ట 5సవిత 6భగుడు 7ధాత 8విధాత 9వరుణుడు 10మిత్రుడు 11శుక్రుడు 12ఉరుక్రముడు అనెడు పన్నెడుమంది అదితి పుత్రులు }; జన్మించిరందు - జన్మించిరి = పుట్టిరి; అందు = అందు; వివస్వంతునకు - వివస్వంతున్ = వివస్వంతున; కు = కు; శ్రాద్ధదేవుండను - శ్రాద్ధదేవుండు = శ్రాద్ధదేవుడు; అను = అనెడి; మనువు = మనువు; సంజ్ఞాదేవియందునుదయించె - సంజ్ఞాదేవి = సంజ్ఞాదేవి; అందు = అందు; ఉదయించె = పుట్టెను; మఱియు = ఇంకను; యముండు = యముడు; యమియుననునిరువురు - యమి = యమి; అను = అనెడి; ఇరువురు = ఇద్దరు (2); మిథునంబుగానుదయంబునొందిరి - మిథునంబుగాను = మిథునముగా; ఉదయంబున్ = పుట్టుకను; ఒందిరి = పొందిరి; వెండియునా - వెండియున్ = ఇంకను; ఆ = ఆ; సంజ్ఞాదేవి = సంజ్ఞాదేవి; బడబాస్వరూపంబునొంది - బడబ = ఆడుగుర్రము యొక్క; స్వరూపంబున్ = స్వరూపమును; ఒంది = పొంది; యశ్వనీదేవతలంగనియె - అశ్వనీదేవతలన్ = అశ్వనీదేవతలను; కనియె = పొందెను; ఛాయాదేవి = ఛాయాదేవి; యందు - అందు = అందు; శనైశ్చరుండును = శనీశ్వరుడు; సావర్ణి = సావర్ణి; యను - అను = అనెడి; మనువునుదపతి - మనువును = మనువు; తపతి = తపతి; యను - అను = అనెడి; కన్యకయుంబుట్టిరి -

కన్యకయున్ = పుత్రిక; పుట్టిరి = పుట్టిరి; **యా** - ఆ = ఆ; **తపతిని** - తపతిన్ = తపతిని; సంవరణుండు = సంవరణుడు; వరియించె = వివాహమాడెను; **అర్యమునకు** - అర్యమున్ = అర్యమున; కు = కు; మాతృక = మాతృక; **యను** - అను = అనెడి; **పత్నియందుఁజర్షణులుదయించిరి** - పత్ని = పత్ని; అందు = అందు; చర్షణులు = చర్షణులు; ఉదయించిరి = పుట్టిరి; **వారిమూలంబున** - వారి = వారి; మూలంబునన్ = వలన; **మనుష్యజాతి** - మనుష్య = మానవ; జాతి = జాతి; **యాలోకంబున** - ఈ = ఈ; లోకంబునన్ = లోకములో; **స్థిరంబుగానుండునట్లు** - స్థిరంబుగాన్ = స్థిరముగా; ఉండునట్లు = ఉండేట్లు; **బ్రహ్మదేవునిచేఁగల్పింపంబడె** - బ్రహ్మదేవుని = బ్రహ్మదేవుని; చేన్ = చేత; కల్పింపంబడె = సృష్టింపబడెను; పూషుండు = పూషుడు; **భర్గునిఁజూచి** - భర్గునిన్ = పరమశివుని; చూచి = చూసి; దంతంబులు = దంతములు; వివృతంబులుగా = తెరువబడునట్లుగా; **నగిననతండు** - నగినన్ = నవ్వగా; అతండు = అతడు; క్రోధించి = కోపించి; **దంతంబులూడనడచిన** - దంతంబులు = దంతములు; ఊడనడచిన = ఊడగొట్టిన; **నాఁటనుండియు** - నాట = దినము; నుండియు = నుండి; **భగ్నదంతుడయి** - భగ్నదంతుడు = దంతములుఊడినవాడు; అయి = అయ్యి; **యనపత్యుండయి** - అనపత్యుండు = సంతతిలేనివాడు; అయి = అయ్యి; **పిష్టాదులు** - పిష్ట = పిష్టము, పిండి; ఆదులు = మొదలైనవానిని; **భక్షించుచుండెద్వష్టకు** - భక్షించుచుండెన్ = తినుచుండెను; త్వష్ట = త్వష్ట; కు = కు; దైత్యానుజ = దైత్యుల సోదరి; **యైన** - ఐన = అయిన; రచన = రచన; **యను** - అను = అనెడి; **కన్యకకునధిక** - కన్యక = పుత్రిక; కున్ = కు; అధిక = మిక్కిలి; **బలాఢ్యుండగు** - బల = బలముగలవారిలో; ఆఢ్యుండు = శ్రేష్టుడు; అగు = అయిన; విశ్వరూపుండు = విశ్వరూపుడు; **పుట్టెనంతనా** - పుట్టెన్ = పుట్టెను; అంతన్ = అంతట; ఆ = ఆ; **దేవతలు** - దేవతలున్ = దేవతలను; **బృహస్పతిగోపించి** - బృహస్పతి = బృహస్పతి; కోపించి = కోపగించి; **తలంగిపోయినందమకునా** - తలంగిపోయినన్ = వెళ్ళిపోగా; తమ = తమ; కున్ = కు; ఆ = ఆ; **విశ్వరూపునినాచార్యునింగా** - విశ్వరూపునిన్ = విశ్వరూపుని; ఆచార్యునింగా = గురువుగా; **వరియించిరని** - వరియించిరి = ఎన్నుకొనిరి; అని = అని; చెప్పిన = చెప్పగా; విని = విని; **శుకయోగీంద్రునకుంబరీక్షిన్నరేంద్రుండిట్లనియె** - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రున్ = ఇంద్రున; కున్ = కు; పరీక్షిత్ = పరీక్షిత్తు; నరేంద్రుండు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-259-| **అరయంగ** - అరయంగన్ = తరచిచూసినచో; **యోగీంద్ర** - యోగి = యోగులలో; ఇంద్ర = ఇంద్రుని వంటివాడ; **యద్భుతంబయ్యెడు** - అద్భుతంబున్ = ఆశ్చర్యకరము; అయ్యెడున్ = అగుచున్నది; **సురలపైనేటికి** - సురల = దేవతల; పై = మీదకి; ఏటి = ఎందుల; కి = కు; **సురగురుండుగోపించెనీతండు** - సురగురుండు = బృహస్పతి {సురగురుడు - సుర (దేవతల)కి గురుడు (గురువు) , బృహస్పతి}; కోపించెన్ = కోపగించెను; ఈతండు = ఇతను; **గురుభావమున** - గురు = గురువుననెడి; భావమున = భావముతో; **దేవతలకేమి** - దేవతల్ = దేవతల; కున్ = కి; ఏమి = ఏ విధమైన; **యాపదఁదలఁగఁజేసెనెఱిఁగింపుమనవుడునింద్రుండు** - ఆపదలన్ = ఆపదలను; తలగన్ = తొలగిపోవునట్లు; చేసెన్ = చేసెను; ఎఱిగింపుము = తెలుపుము; అనవుడు = అనగా; ఇంద్రుండు = ఇంద్రుడు; **త్రిభువనైశ్వర్యమదంబున** - త్రిభువన = ముల్లోకములపైన; ఐశ్వర్య = అధికారపు; మదంబునన్ = గర్వమువలన; **సత్పథంబుగానక** - సత్ = మంచి; పథంబున్ =

దారిని; కానక = చూడలేక; వసురుద్రగణములునాదిత్య - వసు = వసువుల; రుద్ర = రుద్రుల; గణములున్ = సమూహములును; ఆదిత్య = ఆదిత్యుల; మరుదశ్విదేవాదిమండలములు - మరుత్ = మరుత్తుల; అశ్విదేవా = అశ్వినీదేవతల; ఆది = మొదలగు; మండలములు = సమూహములును;

6-259.1-| సిద్ధ = సిద్ధులు; చారణ = చారణులు; గంధర్వజిహ్మగాది - గంధర్వ = గంధర్వులు; జిహ్మగ = సర్పములు {జిహ్మగము - వంకరగాపోవునది, సర్పములు}; ఆది = మొదలగువారును; సురులు - సురలు = దేవతలు; మునులును = మునులును; రంభాది - రంభ = రంభ; ఆది = మొదలగు; సుందరాంగులాడఁబాడంగ - సుందరాంగులు = స్త్రీలు {సుందరాంగులు - సుందర (అందమైన) అంగులు (దేహముగలవారు) , స్త్రీలు}; ఆడన్ = నాట్యములుచేయగా; పాడంగ = గీతములు పాడగా; వినుతిచేయంగఁగొలువఁ - వినుతి = స్తోత్రము; చేయంగ = చేయుచుండ; కొలువన్ = సేవించగా; మ్రొక్క = మొక్కుతుండగా; భద్రాసనంబుననుక్కుమీఱి - భద్రాసనంబునన్ = సింహాసనమున {భద్రాసనము - రాజు కూర్చొనెడి పీఠము, సింహాసనము}; ఉక్కు = శౌర్యము; మీఱి = అతిశయించి;

6-260-| నిండుపున్నమనాఁడు - నిండు = పూర్తి; పున్నమ = పౌర్ణమి; నాడు = దినమున; గండరించిన = పుట్టిన; చంద్రమండలశ్రీలతో - చంద్రమండలశ్రీ = వెన్నెల {చంద్రమండలశ్రీలు - చంద్రమండలము యొక్క శ్రీలు (కాంతులు), వెన్నెల}; తో = తో; మాఱుమలయ - మాఱు = రెండవ; మలయ = మలయపర్వతము వంటి; భద్రవిద్యోతాతపత్రంబుగ్రాలుచు - భద్ర = శుభకరమైన; విద్యుత్ = తళుక్కుమంటున్న; ఆతపత్రంబున్ = గొడుగునందు; క్రాలుచు = సంచరించుచు; మిన్నేటితరఁగల - మిన్నేటి = ఆకశగంగా; తరగల = అలలు; మేలుకొలుపఁగలిత - మేలుకొలుపన్ = మేలుకొలుపుతుండగ; కలిత = ఉన్నట్టి; దివ్యాంగనాకరతలచాతుర్య - దివ్య = దేవతా; అంగన = స్త్రీల; కరతల = అరచేతుల; చాతుర్య = నేర్పుతో; చామీరికశ్రేణి - చామీరిక = చామరముల; శ్రేణి = వరుసలు; జాడపఱుపఁజింతామణి - జాడ = జాడలు; పఱుపన్ = ప్రకాశించుతుండగ; చింతామణి = చింతామణి {చింతామణి - కోరిన కోరికలను యిచ్చెడి దేవమణి}; స్ఫుటకాంతరత్నానేక - స్ఫుటత్ = మెరసెడి; కాంత = కాంతికలిగిన; రత్న = రత్నముల; అనేక = అనేకముచే; ఘటిత = కూర్చబడిన; సింహాసనాగ్రంబునందునూరు - సింహాసన = సింహాసనము {సింహాసనము - రాజు కూర్చొనెడి పీఠము }; అగ్రంబున్ = పైన; అందున్ = అందు; ఊరు = తొడలనెడి;

6-260.1-| పీఠంబుపై - పీఠంబు = పీఠము; పై = మీద; శచియుండనుండి - శచి = శచీదేవి; ఉండన్ = ఉండగా; ఉండి = ఉండి; వరుస = క్రమముగా; దిక్పాలకాది - దిక్పాలక = దిక్పాలకులు {దిక్పాలకులు - అష్టదిక్కులను పాలించెడి వేల్పులు}; ఆది = మొదలగు; దేవతలుగొలువ - దేవతలు = దేవతలు; కొలువన్ = సేవించుతుండగా; చాటిచెప్పంగరాని = చెప్పరాని; రాజసముతోడనింద్రుఁడొప్పారె - రాజసము = రాజత్వము; తోడన్ = తోటి; ఇంద్రుడు = ఇంద్రుడు; ఒప్పారె = చక్కగానుండెను; వైభవసాంద్రుఁడగుచు - వైభవ = వైభవముల; సాంద్రుడు = అధికముగగలవాడు; అగుచు = అగుచు;

6-261-| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబున = సమయమున;

6-262-| **గురుతరధర్మక్రియ** - గురుతర = అత్యధికమైన {గురు - గురుతరము - గురుతమము}; ధర్మ = ధర్మబద్ధ; క్రియ = కార్యములందు; నయ = నీతిశాస్త్రపు; **గురుఁడున్** - గురుడున్ = గురువు; **గురుమంత్రవిషయగురుఁడు** - గురు = గొప్ప; మంత్రవిషయ = మంత్రాంగము చెప్పుటలో; గురుడున్ = గట్టివాడు; **వచశ్శ్రీ** - వచస్ = వాక్కనెడి; శ్రీ = సంపదగల, లక్ష్మీదేవికి; **గురుఁడు** - గురుడు = గొప్పవాడు, తండ్రి (సముద్రము); **సమస్తామరగణ** - సమస్త = అఖిల; అమర = దేవతా; గణ = సమూహములకు; **గురుఁడు** - గురుడు = గురువు యగు ; **గురుండరుగుదెంచెఁగొల్వునకు** - గురుండు = బృహస్పతి; అరుగుదెంచెన్ = వచ్చెను; కొల్వున = కొలువు సభ; కున్ = కు; నృపా = రాజా;

6-263-| అమిత = అత్యధికమైన; **తపఃప్రభావుఁగరుణాత్ముని** - తపస్ = తపస్సునందు; ప్రభావున్ = ప్రభావముగలవాడు; కరుణాత్ముని = దయగల మనసుగలవాడు; **గీష్పతిఁజూచి** - గీష్పతిన్ = బృహస్పతిని; చూచి = చూసి; **రాజ్యదుర్దమ** - రాజ = అధికారపు; దుర్దమ = దమింపరాని; **మదరేఖనింద్రుఁడు** - మదరేఖన్ = గర్వపులక్షణములతో; ఇంద్రుడు = ఇంద్రుడు; వృథా = అనవసరముగా; **తనగద్దియ** - తన = తనయొక్క; గద్దియ = పీఠమును; లేవకుండె = లేవక యుండెను; **నెయ్యముననెదుర్కొనంజనక** - నెయ్యమునన్ = స్నేహముతో; ఎదుర్కొనన్ = ఎదురు; చనక = వెళ్ళక; **యాసనమీయక** - ఆసనము = పీఠము; ఈయక = ఇయ్యకుండగ; **గౌరవోపచారములఁబ్రసన్నుఁజేయక** - గౌరవ = గౌరవించుటలు; ఉపచారములన్ = సేవలను; ప్రసన్నున్ = ప్రసన్నమైనవానిగా; చేయక = చేయకుండగ; తిరంబుగ = స్థిరముగా; **దివ్యసభాంతరంబునన్** - దివ్య = దేవ; సభ = సభ; అంతరంబునన్ = లోపల;

6-264-| అప్పుడు = అప్పుడు; **సురపతిగన్నులఁగప్పిన** - సురపతి = ఇంద్రుని {సురపతి - సుర (దేవతల) పతి (ప్రభువు), ఇంద్రుడు}; కన్నులన్ = కన్నులను; కప్పిన = కప్పినట్టి; **సురరాజ్యమదవికారంబునకుంజప్పుడుజేయక** - సుర = దేవతల, స్వర్గ; రాజ్య = రాజ్యాధికారపు; మద = గర్వమువలనకలిగిన; వికారంబున్ = వికారము; కున్ = కు; చప్పుడు చేయక = స్పందించకుండగ; **గృహమునకప్పుణ్యుఁడుదిరిగిపోయెనతిఖిన్నుండై** - గృహమున్ = తన యింటి ; కి = కి; ఆ = ఆ; పుణ్యుడు = పుణ్యవంతుడు; తిరిగి = వెనుతిరిగి; పోయెన్ = వెళ్ళెను; అతి = మిక్కిలి; ఖిన్నుడు = శోకించువాడు; ఐ = అయ్యి;

6-265-| **ఎఱుఁగమిఁజేసినట్టి** - ఎఱుగమిన్ = తెలియక; చేసిన = చేసిన; అట్టి = అటువంటి; **గురుహేళనమంతనెఱింగి** - గురు = గురువు; హేళనము = అవమానము; అంతన్ = అంతయును; ఎఱింగి = తెలిసికొని; **యింద్రుఁడచ్చరుపడి** - ఇంద్రుడు = ఇంద్రుడు; అచ్చరుపడి = ఆశ్చర్యపోయి; **భీతినొంది** - భీతిన్ = భయమును; ఒంది = పొంది; **యతిచింతితుఁడై** - అతి = మిక్కిలి; చింతితుడు = బాధపడువాడు; ఐ = అయ్యి; తలపోసి = ఆలోచించుకొని; **పల్కెనప్పరమపవిత్రు** - పల్కెన్ = పలికెను; ఆ = ఆ; పరమ = మిక్కిలి; పవిత్రున్ = పుణ్యుని; **లోకనుతభవ్యచరిత్రవిశేషు** - లోక = లోకములచే; నుత = స్తుతింపబడెడి; భవ్య = దివ్యమైన; చరిత్ర = వర్తన; విశేషు = విశేషముగాగలవాని; **పాదపంకరుహముఁబూజచేయక** - పాద

= పాదములు యనెడి; పంకరుహమున్ = పద్మములను; పూజన్ = సేవించుట; చేయక = చేయకుండగ; **యకర్మముఁ జేసితినల్పబుద్ధినై** - అకర్మము = తప్పుపని; చేసితిన్ = చేసితిని; అల్పబుద్ధిని = తెలివితక్కువవాడిని; ఐ = అయ్యి;

6-266-| **త్రిభువనవిభవమదంబున** - త్రిభువన = ముల్లోకములందు గొప్ప; విభవ = వైభవముల; మదంబునన్ = గర్వముతో; **సభలో** - సభ = సభ; లోన్ = అందు; **మద్గురువునకుఁబ్రసన్ననకు** - మత్ = నాయొక్క; గురువున్ = గురువున; కున్ = కు; ప్రసన్నన = ప్రసన్నమైన స్వభావముగలవాని; కున్ = కి; **లసత్ప్రభువునకునెగ్గుజేసితి** - లసత్ = ప్రకాశించుతున్న; ప్రభువున్ = ప్రభావముగలవాని; కున్ = కి; ఎగ్గు = అవమానము; చేసితి = చేసితిని; **శుభములుదొలఁగంగనేనసురభావముననన్** - శుభములు = శుభములు; తొలగంగన్ = తొలగిపోవునట్లు; నేన్ = నేను; అసురభావముననన్ = రాక్షసత్వముతో;

6-267-| **పారమేష్ఠ్యమయిన** - పారమేష్ఠ్యము = బ్రహ్మచే అనుగ్రహింపబడినది, బ్రహ్మాండము {పారమేష్ఠ్యము - పరమేష్ఠి (బ్రహ్మ) యొక్క స్థానము, బ్రహ్మాండము}; అయిన = అయినట్టి; **పదవినొందిన** - పదవిన్ = అధికారమును; ఒందిన = పొందిన; **భూపులెట్టివారికైన** - భూపులు = రాజులు {భూపుడు - భూమికి పతి, రాజు}; ఎట్టి = ఎటువంటి; వారి = వారి; కిన్ = కి; ఐన = అయినను; లేవవలదు = లేవనక్కరలేదు; **విబుధులిట్లు** - విబుధులు = జ్ఞానులు; ఇట్లు = ఈ విధముగ; **చెప్పువిధమెన్న** - చెప్పు = చెప్పెడి; విధము = విధానము; ఎన్నన్ = ఎంచి చూడగా; వారలు = వారు; **ధర్మవేత్తలనుచుఁదలఁపబడరు** - ధర్మవేత్తలు = ధర్మముతెలిసినవారు; అనుచున్ = అని; తలపబడరు = అనబడరు;

6-268-| **కుపథవర్తులగుచుఁ గుత్సితదుర్వచోనిపుణులైనవారు** - కుపథ = చెడుమార్గమున; వర్తులు = తిరుగువారు; అగుచున్ = అగుచు; కుత్సిత = నిందాపూర్వక; దుర్ = చెడ్డ; వచస్ = మాటలాడుటయందు; నిపుణులు = నైపుణ్యముగలవారు; ఐనవారు = అయినట్టివారు; **నిడివిదెలిసి** - నిడివి = నీతిమార్గము; తెలిసి = తెలుసుకొని; **తొలఁగలేక** - తొలగలేక = తొలిగిపోకుండగ; **వారధోగతిఁబడుదురు** - వారు = వారు; అధోగతిబడుదురు = నశించెదరు; తప్పులేక = తప్పనిసరిగా; రాతి = రాయితో చేసిన; తెప్ప = పడవ; భంగి = వలె;

6-269-| కావున = అందుచేత; **లోకవందితుని** - లోక = లోకముచేత; వందితుని = స్తుతింపబడువానిని; కార్యవిచారుని = కార్యసాధనలో ఆలోచనచెప్పువానిని; **యింటికేగి** - ఇంటి = నివాసమున; కున్ = కు; ఏగి = వెళ్ళి; **తత్పావనపాదపద్మములపై** - తత్ = అతని; పావన = పవిత్రమైన; పాద = పాదములు యనెడి; పద్మములు = పద్మములు; పై = మీద; మకుటంబు = కిరీటము; **ఘటిల్ల** - ఘటిల్లన్ = తగులునట్లు; మ్రొక్కి = నమస్కరించి; **సత్సేవ** - సత్సేవన్ = మంచిసేవలను; **యొనర్చి** - ఒనర్చి = చేసి; చిత్తము = మనసు; **వసింపఁబ్రసన్నునొనర్తునంచునద్దేవవిభుండు** - వసింపన్ = స్తిమితపడునట్లు; ప్రసన్నున్ = ప్రసన్నమైనవానిని; ఒనర్తున్ = చేసెదను; అంచున్ = అనుచూ; ఆ = ఆ; దేవవిభుండు = ఇంద్రుడు {దేవవిభుడు - దేవతలకు విభుడు (ప్రభువు), ఇంద్రుడు}; **పోయెనతితీవ్రగతిన్** - పోయెన్ = వెళ్ళెను;

అతి = మిక్కిలి; తీవ్ర = తీవ్రమైన; గతిన్ = వేగముతో; **గురుధామసీమకున్** - గురు = బృహస్పతి; ధామసీమ = నివాసస్థానమున; కున్ = కు;

6-270-| **ఈరీతిఁదనయింటికేతెంచు** - ఈ = ఈ; రీతిన్ = విధముగ; తన = తనయొక్క; ఇల్లు = నివాసమున; కి = కి; ఏతెంచు = వచ్చెడి; దేవతాపతి = ఇంద్రుడు {దేవతాపతి - దేవతల యొక్క పతి(ప్రభువు), ఇంద్రుడు}; రాక = వచ్చుటను; **యా** - ఆ = ఆ; బృహస్పతి = బృహస్పతి; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **యధ్యాత్మమాయచేనడఁగి** - అధ్యాత్మ = ఆధ్యాత్మిక; మాయ = ప్రభావము; చేన్ = వలన; అడగి = అణగిపోయి; **యదృశ్యుఁడైపోయెనప్పుడు** - అదృశ్యుడు = మాయమైనవాడు; ఐపోయెను = అయ్యెను; అప్పుడు = అప్పుడు; దేవపుంగవుండు = ఇంద్రుడు {దేవపుంగవుడు - దేవ (దేవతలలో) పుంగవుడు(శ్రేష్ఠుడు), ఇంద్రుడు}; **సకలంబుఁబరికించి** - సకలంబు = సర్వము; పరికించి = వెతికి చూసి; **గురుఁజింతించి** - గురున్ = బృహస్పతిని; చింతించి = స్మరించి; తలపోసి = ఆలోచించుకొని; **చిన్నపోయెఁబోయిన** - చిన్నపోయెన్ = చిన్నపోయెను; పోయిన = (బృహస్పతి) వెళ్ళిపోవుట; **విధమెల్ల** - విధము = విధానమును; ఎల్లన్ = సర్వమును; దాయలు = దాయాదులు; **రాక్షసవీరులు** - రాక్షస = రాక్షసులైనట్టి; వీరులు = శూరులు; **వేగులవారివలనఁదెలిసి** - వేగులవారి = చారుల; వలన = వలన; తెలిసి = తెలిసికొని; **మిక్కలి** - మిక్కిలి = అధికముగ; **తమలోనఁదెలివినొంది** - తమ = తమలోతాము; తెలివిన్ = తెలివిని; ఒంది = పొంది; **యందఱునుగూడి** - అందఱునున్ = అందరూ; కూడి = కలిసి; **భార్గవునాశ్రయించి** - భార్గవున్ = శుక్రాచార్యుని {భార్గవుడు - భర్గుని యొక్క పుత్రుడు , శుక్రుడు}; ఆశ్రయించి = చేరి; **తత్కృపాదృష్టిఁదమశక్తి** - తత్ = అతని; కృపా = దయగల; దృష్టిన్ = చూపులతో; తమ = తమయొక్క; శక్తి = బలము; **దట్టమైన** - దట్టము = పెరిగినది; ఐన = కాగా; **దేవతలమీఁది** - దేవతల = దేవతల; మీది = పైకి; **దాడికిఁదెరువుపెట్టి** - దాడి = యుద్ధమున; తెరువు = దారి; పెట్టి = పట్టి;

6-271-| ధూర్తులు = నిందార్హులు; **సమస్తకిల్బిష** - సమస్త = సర్వ; కిల్బిష = పాపముల; మూర్తులు = స్వరూపులు; **వరధర్మకర్మమోచితమార్గావర్తులు** - వర = శ్రేష్టమైన; ధర్మ = ధర్మబద్దమైన; కర్మ = కార్యములనుండి; మోచిత = విమోచనమైన; మార్గ = దారి యందు; ఆవర్తులు = వర్తించెడివారు; **దుర్ణయనిర్మిత** - దుర్ణయ = అవినీతిచే; నిర్మిత = నిర్మింపబడిన; కీర్తులు = యశస్సుగలవారు; దానవులు = రాక్షసులు; చనిరి = వెళ్ళిరి; **గీర్వాణులపై** - గీర్వాణుల = దేవతల {గీర్వాణులు - మాటయే బాణముగా గలవారు, దేవతలు}; పై = మీదకి;

6-272-| **దండింగోదండకాండోద్ధత** - దండిన్ = మెండుగా; కోదండ = విల్లులు; కాండ = బాణముల; ఉద్ధత = చెలరేగుట; రథ = రథములు; హయ = గుర్రములు; **వేదండదండంబుతోడన్** - వేదండ = ఏనుగుల; తండంబు = సమూహముల; తోడన్ = తోటి; దండెత్తెన్ = దండెత్తెను; **మెండుగానద్దనుజనికరముల్** - మెండుగా = మిక్కిలిగా; ఆ = ఆ; దనుజ = రాక్షస; నికరముల్ = సమూహములు; **దైవవర్గంబుమీఁదంజండబ్రహ్మాండభేదోచ్ఛ్రయజయరవముల్** - దైవ = దేవతల; వర్గంబున్ = గణముల; మీదన్ = పైని; చండ = భయంకరమైన; బ్రహ్మాండ = బ్రహ్మాండమును; భేద్య = బద్దలుచేయుచున్నట్టి; ఉచ్ఛ్రయ

= చెలరేగిన; జయ = జయదయమనెడి; రవముల్ = శబ్దములు; **సర్వదిక్ క్షోభగానుద్దండప్రఖ్యాతలీలందలపడిరి** - సర్వ = సమస్తమైన; దిక్ = దిక్కులను; క్షోభగాన్ = సంక్షోభముచెందునట్లుగా; ఉద్దండ = అత్యధికమైన; ప్రఖ్యాత = ప్రసిద్ధమైన; లీలన్ = విధముగా; తలపడిరి = ఒండొరులను తాకిరి; సురల్ = దేవతలు; **దర్పులై** - దర్పులు = గర్వించినవారు; ఐ = అయ్యి; **వారితోడన్** - వారి = వారి; తోడన్ = తోటి;

6-273-| మదమున = మదముతో; **దేవదానవులు** - దేవ = దేవతలు; దానవులు = రాక్షసులు; **మచ్చరముల్గడుఁబిచ్చలింప** - మచ్చరముల్ = మాత్సర్యములు; కడు = మిక్కిలి; పిచ్చలింప = చెలరేగగా; **సంపదలనుగోరి** - సంపదలను = సంపదలను; కోరి = ఆశించి; **పోరునెడ** - పోరున్ = యుద్ధముచేయు; ఎడన్ = సమయమునందు; **భార్గవమంత్రకళావిశేషులై** - భార్గవ = శుక్రాచార్యుని; మంత్ర = మంత్రాగపు, ఆలోచన; కళ = నేర్పువలన, విద్యల యొక్క; విశేషులు = విశిష్టతలుగలవారు; ఐ = అయ్యి; **యెదురులువాఱునస్త్రములచేయ** - ఎదురులువాఱు = ఎదురు వచ్చెడి; అస్త్రములన్ = అస్త్రములను; చేయ = వేయగా; **మహాసురులేచియేసి** - మహా = గొప్ప; అసురులు = రాక్షసులు; ఏచి = విజృంభించి; ఏసి = ప్రయోగించి; **పెంగుదులుగఁగ్రువ్వ** - పెన్ = పెద్దపెద్ద; గుదులుగ = గుత్తులుగ; గువ్వ = చుట్టుముట్టగ; దేవతలు = దేవతలు; **కోల్తలకోర్వక** - కోల్తల్ = ఎదుట నిలిచి యుద్ధముచేయుట; కు = కు; ఓర్వక = తట్టుకొనలేక; **వీఁగిరయ్యెడన్** - వీగిరి = ఓడిపోయిరి; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు;

6-274-| **దనుజవీరులేయు** - దనుజ = రాక్షస; వీరులు = వీరులు; ఏయు = వేసెడి; **దారుణదివ్యాస్త్ర** - దారుణ = భయంకరమైన; దివ్య = గొప్ప; అస్త్ర = అస్త్రములవలన; **దళితదేహులగుచుఁదలలువీడనోడి** - దళిత = దెబ్బతిన్నట్టి; దేహులు = శరీరములుగలవారు; అగుచున్ = అగుచు; తలలు = శిరస్సులు; వీడ = తెగుతుండగ; ఓడి = ఓడిపోయి; **పాఱిరద్భుతోపేతబలులైన** - పాఱిరి = పాఱిపోయిరి; అద్భుత = అద్భుతమైన; బలులు = బలముగలవారు; ఐన = అయిన; **త్రిదశవరులు** - త్రిదశ = దేవతలైన; వరులు = శ్రేష్ఠులు; **బిట్టుదిట్టినట్లు** - బిట్టు = మిక్కిలిగా; తిట్టినట్లు = శపింపబడినట్లు;

6-275-| **ఒకమొగముగాక** - ఒకమొగము = ఏకోన్ముఖులు; కాక = కాకుండగ; దివిజులు = దేవతలు {దివిజులు - దివి (స్వర్గమున) జులు (పుట్టినవారు), దేవతలు}; **తికమకగొనివైరులెల్ల** - తికమకగొని = తొట్రుపడి; వైరులు = శత్రువులు; ఎల్లన్ = అందరు; **ఢీకొనఁదమ్ముంబికపికలై** - ఢీకొనన్ = ఎదుర్కొనగా; తమ్మున్ = తమను; పికపికలు = చెల్లాచెదరు; ఐ = అయ్యి; **నకనకలై** - నకనకలు = గడగడలాడువారు; ఐ = అయ్యి; **లుకలుకఁబరువెత్తిరోడి** - లుకలుకన్ = తడబడుతూ; పరువెత్తిరి = పరుగెత్తారు; ఓడి = ఓడిపోయి; **లోగొనుభీతిన్** - లోగొను = లొంగదీసుకొను; భీతిన్ = భయముతోటి;

6-276-| **దనుజులగర్వరేఖయును** - దనుజుల = రాక్షసుల; గర్వరేఖయును = విజయగర్వాతిశయము; **దానవవీరుల** - దానవ = రాక్షస; వీరుల = వీరుల; **యంపజోకయున్** - అంప = బాణముల; జోకయున్ = జతపరచుట; మనుజవిశేషభోజనుల = రాక్షసుల {మనుజవిశేషభోజనులు - మానవులను విశేషముగా తినెడివారు , రాక్షసులు}; మచ్చరికంబు = మాత్సర్యములు; **నిశాటకోటి** - నిశాట = రాక్షసుల {నిశాటులు - నిశ (రాత్రి) ఆటులు (చరించెడివారు),

రాక్షసులు}; కోటి = సమూహములు; యేచిన - ఏచిన = అతిశయించిన; బలశౌర్యముందమకు - బల = బలము; శౌర్యమున్ = పరాక్రమము; తమ = తమ; కు = కు; సిగ్గును = లజ్జను; హాని - హాని = నష్టము; మహాభయంబు - మహా = గొప్ప; భయంబు = భయము; నిర్గుణతనుజేయునుమ్మలికఁగోల్తలకోర్వక - నిర్గుణతను = నిశ్చేష్టతలను; చేయు = కలుగజేయు; ఉమ్మలికన్ = సంతాపముతో; కోల్తల్ = ఎదుట నిలిచి యుద్ధముచేయుట; కు = కి; ఓర్వక = ఓర్చుకొనలేక; పాఱిరార్తులై - పాఱిరి = పారిపోయిరి; ఆర్తులు = భయపడుతున్నవారు; ఐ = అయ్యి;

6-277-| అమరులు = దేవతలు {అమరులు - మరణములేనివారు, దేవతలు}; విస్పష్టదానవ - విస్పష్ట = విడిచినట్టి; దానవ = రాక్షసులతోటి; సమరులు = యుద్ధములుగలవారు; శరభిన్నదేహసంతాపగుణ - శర = బాణములచే; భిన్న = పగిలిన; దేహ = అవయవముల; సంతాప = బాధపడెడి; గుణ = లక్షణముతో; భ్రమరులు = చలించిపోవుతున్నవారు; దైత్యకిరాతక - దైత్య = రాక్షసులనెడి {దైత్యులు - దితి యొక్క సంతానము , రాక్షసులు}; కిరాతక = కిరాతకులకు; చమరులు = చమరీమృగముల వంటివారు; కమలజునికడఁకుఁజనిరి - కమలజుని = బ్రహ్మదేవుని {కమలుజుడు - కమలమునందు జుడు (పుట్టినవాడు), బ్రహ్మ}; కడ = వద్ద; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; భయార్తిన్ - భయ = భయము; ఆర్తిన్ = బాధతోటి;

6-278-| ధాతకు - ధాత = బ్రహ్మదేవుని; కు = కి; దేవతావిభవదాతకుఁబుణ్యజనానురాగసంధాతకు - దేవతావిభవదాత = బ్రహ్మదేవుని {దేవతావిభవదాత - దేవత (దేవతల యొక్క) విభవ (వైభవములను) దాత (సమకూర్చెండివాడు), బ్రహ్మ}; కు = కి; పుణ్యజనానురాగసంధాత = బ్రహ్మదేవుడు {పుణ్యజనానురాగసంధాత - పుణ్యజన (పుణ్యాత్ములైన మానవులకు) అనురాగ (ప్రేమను) సంధాత (కలిగించెడివాడు) , బ్రహ్మ}; కు = కి; సర్వలోకహితదాతకు - సర్వలోకహితదాత = బ్రహ్మదేవుడు {సర్వలోకహితదాత - సర్వ (అఖిల) లోక (లోకముల) హిత (హితమును) దాత (కలిగించెడివాడు) , బ్రహ్మ}; కు = కి; వైదికధర్మమార్గనిర్ణేతకునుల్లసద్విభవనేతకు - వైదికధర్మమార్గనిర్ణేత = బ్రహ్మదేవుడు {వైదికధర్మమార్గనిర్ణేత - వైదిక (వేదశాస్త్రములందలి) ధర్మ (ధర్మబద్దమైన) మార్గ (విధానములను) నిర్ణేత(నిర్దేశించెడివాడు), బ్రహ్మ}; కున్ = కి; ఉల్లసద్విభవనేత = బ్రహ్మదేవుడు {ఉల్లసద్విభవనేత - ఉల్లసత్ (వికాసవంతమైన) విభవ (వైభవములుగల) నేత (ప్రభువు) , బ్రహ్మ}; కు = కు; సర్వజగజ్జయాంగజభ్రాతకుఁబుణ్యయోగిజనభావవిధాతకు - సర్వజగజ్జయాంగజభ్రాత = బ్రహ్మదేవుడు {సర్వజగజ్జయాంగజభ్రాత - సర్వ (అఖిల) జగత్ (లోకములను) జయ(జయించెడి) అంగజ (మన్మథుని) భ్రాత (సోదరుడు) , బ్రహ్మ}; కు = కు; పుణ్యయోగిజనభావవిధాత = బ్రహ్మదేవుడు {పుణ్యయోగిజనభావవిధాత - పుణ్య (పావనమైన) యోగిజనముల భావ (హృదయములను) విధాత (జయించినవాడు), బ్రహ్మ}; కు = కు; మ్రొక్కిరయ్యెడన్ - మ్రొక్కిరి = నమస్కరించిరి; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు;

6-279-| ఆఖండలుండు = ఇంద్రుడు; మొదలుగ = మొదలైన; లేఖానీకముల - లేఖా = దేవతల; అనీకముల = సమూహములను; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; లేనగవున = లేతనవ్వుతో; నిత్యాఖండ - నిత్య = నిత్యమైన; అఖండ =

ఎడతెగని; **సత్కృపారస** - సత్కృప = మంచిదయా; రస = రసములలో; **శేఖరవాక్యముల** - శేఖర = ఉత్తమమైన; వాక్యములన్ = మాటలతో; **వారి** - వారిన్ = వారిని; సేదలుదేర్చెన్ = ఓదార్చెను;

6-280-| ఇట్లు = ఈ విధముగ; బ్రహ్మదేవుండు = చతుర్ముఖబ్రహ్మ; **దేవేంద్రప్రముఖులయిన** - దేవేంద్ర = దేవేంద్రుడు; ప్రముఖులు = మొదలగు గొప్పవారు; అయిన = అయిన; **దేవతలకనుకంపాతిశయవిభవంబుననభయంబొసంగి** - దేవతల్ = దేవతల; కు = కు; అనుకంప = కనికరము; అతిశయ = మిక్కులుట యొక్క; విభవంబునన్ = వైభవముతో; అభయంబున్ = అభయము; ఒసంగి = ఇచ్చి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-281-| నెట్టన = అనివార్యముగ; **పాపకర్మముననేరమిఁజేసితిరేమి** - పాప = పాపపు; కర్మమున = కార్యమును; నేరమిన్ = తప్పుపనిని; చేసితిరి = చేసిరి; ఏమి = ఏమని; చెప్ప = చెప్పను; మీ = మీరు; **పుట్టిననాఁటనుండియును** - పుట్టిన = జన్మించిన; నాట = సమయము; నుండియును = నుండి కూడ; **బుద్ధులుజెప్పి** - బుద్ధులు = మంచిచెడులు; చెప్పి = విడమరచి చెప్పి; **జగంబులేలఁగాఁ** - జగంబుల్ = లోకములను; ఏలగాన్ = పరిపాలించుటకు; **బట్టముఁగట్టి** - పట్టముగట్టి = అధికారమునుకట్టబెట్టి; పెంచిన = పెంచినట్టి; **కృపానిధి** - కృపా = దయకు; నిధి = నిధివంటివానిని; **బ్రహ్మకళావిధిజ్ఞఁజేపట్టక** - బ్రహ్మకళా = బ్రహ్మవిద్య; విధిజ్ఞన్ = విధానములుబాగుగా తెలిసినవానిని; చేపట్టక = కైకొనక, గ్రహించక; గుట్టుజాఱి = గుట్టురట్టుచేసుకొని; **సిరిపట్టునఁదొట్టిన** - సిరి = సంపదల; పట్టునన్ = కారణముగ; తొట్టిన = పెరిగిపోయిన; **పొట్టక్రొవ్వునన్** - పొట్టకొవ్వునన్ = అతిగర్వముతో;

6-282-| **బ్రహ్మిష్ఠుండైన** - బ్రహ్మిష్ఠుండు = బహ్మజ్ఞాన స్వరూపుడు; ఐన = అయిన; **బ్రాహ్మణునాచార్యుంగైకొనక** - బ్రాహ్మణున్ = బ్రాహ్మణుని; ఆచార్యున్ = గురువు; కైకొనక = చేపట్టక; **గురుద్రోహంబుచేసితిరి** - గురుద్రోహంబు = గురువు యెడల చేసిన ద్రోహము; చేసితిరి = చేసిరి; **తద్దోషంబిపుడు** - తత్ = ఆ యొక్క; దోషంబు = దోషము; ఇపుడు = ఇప్పుడు; **మీఁకుఁజేసేఁత** - మీరు = మీరు; కున్ = కు; చేసేత = చేజేతుల చేసినది; **శత్రుకృతంబై** - శత్రు = శత్రువులచే; కృతంబు = చేయబడినది; ఐ = అయ్యి; **యనుభవింపంజేసెనతిబలవంతులయిన** - అనుభవింపన్ = అనుభవించునట్లు; చేసెన్ = చేసెను; అతి = మిక్కలి; బలవంతులు = శక్తిసామర్థ్యములుగలవారు; అయిన = ఐన; **మిమ్మునతిక్షీణులైన** - మిమ్మున్ = మిమ్ములను; అతి = మిక్కిలి; క్షీణులు = దుర్బలులు; ఐన = అయిన; **యారాక్షసులు** - ఆ = ఆ; రాక్షసులు = రాక్షసులు; **జయించుటదమ** - జయించుట = జయించుట; తమ = తమ యొక్క; **యాచార్యుండైన** - ఆచార్యుండు = గురువు, పురోహితుడు; ఐన = అయిన; **శుక్రునారాధించి** - శుక్రున్ = శుక్రుని; ఆరాధించి = సేవించి; **తన్మంత్రప్రభావంబునఁబునర్లబ్దవీర్యులగుటచేతనే** - తత్ = అతని; మంత్ర = మంత్రాగపు; ప్రభావంబునన్ = ప్రభావమువలన; పునర్ = మరల; లబ్ద = లభించిన; వీర్యులు = పరాక్రమముగలవారు; అగుటన్ = అగుట; చేతనే = వలన; ఇప్పుడు = ఇప్పుడు; **మదీయంబైన** - మదీయంబు = నాది; ఐన = అయినట్టి; **నిలయంబునాక్రమింపంగలవారై** - నిలయంబున్ = నివాసమును; ఆక్రమింపగలవారు = ఆక్రమించగలవారు; ఐ = అయ్యి; **మదోద్రేకంబుననెదురులేక** - మద

= మదమువలని; ఉద్రేకంబునన్ = ఉద్రేకముతో; ఎదురు = తిరుగు; లేక = లేకుండగ; **వర్తిల్లుచున్న** - వర్తిల్లుచున్ = తిరుగుచున్న; **రక్షోనాయకులకుంద్రిదివంబుగొనుట** - రక్షస = రాక్షసులయొక్క; నాయకుల్ = నాయకుల; కున్ = కు; త్రిదివంబు = స్వర్గమును; కొనుట = తీసుకొనుట; తృణప్రాయంబు = అతితేలిక {**తృణప్రాయము - తృణము (గడ్డిపరక)తో ప్రాయము (సమానము), అతితేలికైన పని**}; అభేద్య = జయింపరాని; **మంత్రబలంబుగల** - మంత్ర = మంత్రాంగపు; బలంబు = సామర్థ్యము; కల = కలిగినట్టి; **భార్గవునకు** - భార్గవున్ = శుక్రుని; కు = కి; వారు = వారు; **శిష్యులగుటంజేసి** - శిష్యులు = శిష్యులు; అగుటన్ = అగుట; చేసి = వలన; విప్ర = బ్రాహ్మణుని; గోవింద = నారాయణుని; **గణేశ్వరానుగ్రహంబుగలవారలకుఁదక్కందక్కిన** - గణేశ్వర = విఘ్నేశ్వరుని; కల = కలిగినట్టి; వారల్ = వారల; కున్ = కు; తక్క = తప్పించి; తక్కిన = ఇతరమైన; **రాజులకరిష్టంబగుంగావున** - రాజుల్ = రాజుల; కున్ = కు; అరిష్టంబు = నష్టదాయకమగునది; అగున్ = అగును; కావున = కనుక; **మీరిప్పుడు** - మీరు = మీరు; ఇప్పుడు = ఇప్పుడు; త్వష్ట = త్వష్ట; **యను** - అను = అనెడి; **మనుపుత్రుండగు** - మను = మనువు యొక్క; పుత్రుండు = కుమారుడు; అగు = అయిన; **విశ్వరూపుండను** - విశ్వరూపుండు = విశ్వరూపుడు; అను = అనెడి; ముని = ముని; **నిశ్చలతపోమహత్త్వసత్త్వస్వభావుండతనినారాధించిన** - నిశ్చల = చలించని; తపస్ = తపస్సు; మహత్త్వ = మహత్యము; సత్త్వ = సత్త్వగణములుగల; స్వభావుండు = స్వభావముగలవాడు; అతనిన్ = అతనిని; ఆరాధించిన = సేవించిన; **మీకునభీష్టార్థంబులనతండు** - మీ = మీ; కున్ = కు; అభీష్టార్థంబులు = వలసిన వాంఛితములను; అతండు = అతడు; **సంఘటిల్లఁజేయునిట్టి** - సంఘటిల్లన్ = తీరునట్లు; చేయున్ = చేయును; ఇట్టి = ఇటువంటి; **దుర్దశలనతండడంచునని** - దుర్దశలన్ = దురదృష్టములను; అతండు = అతడు; అడంచున్ = అణచివేయును; అని = అని; చెప్పిన = చెప్పగా; **దిక్పాలకాదులు** - దిక్పాలక = దిక్పాలకులు {**అష్టదిక్పాలకులు - 1 ఇంద్రుడు - తూర్పు దిక్కునకు 2 అగ్ని - ఆగ్నేయ మూలకు 3 యముడు - దక్షిణ దిక్కునకు 4 నిర్ఋతి - నైఋతి మూలకు 5 వరుణుడు - పడమటి దిక్కునకు 6 వాయువు -వాయవ్య మూలకు 7 కుబేరుడు - ఉత్తర దిక్కునకు 8 ఈశానుడు - ఈశాన్య మూలకు పరిపాలకులు**}; ఆదులు = మొదలగువారు; డెందంబులు = మనసులు; డిం**దుపడి** = కుదుటపడి; కమలగర్భుని = బ్రహ్మదేవుని {**కమలగర్భుడు - కమలమున గర్భుడు (పుట్టినవాడు), బ్రహ్మ**}; వీడ్కొని = శలవుతీసుకొని; **విశ్వరూపుకడకుంజనియిట్లనిరి** - విశ్వరూపు = విశ్వరూపుని; కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్ళి; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి;

6-283-| అన్న = ఓయన్నా; **మేలగు** - మేలు = శుభములు; అగు = కలుగును; **నీకు** - నీ = నీ; కున్ = కు; **నిన్నడుగఁగోరి** - నిన్ను = నిన్ను; అడుగన్ = అడుగుటను; కోరి = కోరి; వచ్చినారము = వచ్చితిమి; భవదీయ = నీ యొక్క; **వనమునకునుదండ్రులకు** - వనమున = ఆశ్రమమున; కునున్ = కు; తండ్రుల్ = తండ్రుల సోదరవర్గము వారమైన మా; కు = కు; **నేఁడు** - నేడు = ఈదినమున; **సమయోచితంబులైన** - సమయోచితంబులు = కాలానుగుణములు; ఐన = అయిన; **కోర్కులొడఁగూడఁజేసి** - కోర్కులు = కోరికలు; ఒడగూడన్ = తీరునట్లు; చేసి = చేసి; చేకొనుము = కైకొనుము; యశము = కీర్తిని;

6-284-| **సుతులకుఁబితృశుశ్రూషణమతిపుణ్యముజేయుచుండునాత్మజులు** - సుతుల్ = పుత్రుల; కున్ = కు; పితృ = తండ్రులకు; శుశ్రూషణము = సేవజేయుట; అతి = మిక్కిలి; పుణ్యము = పుణ్యకరము; చేయుచుండు = చేసెడి; ఆత్మజులు = పుత్రులు; **గుణోన్నతి** - గుణ = సుగుణముల; ఉన్నతిన్ = అతిశయముతో; **బ్రహ్మచారులైనను** - బ్రహ్మచారులు = బ్రహ్మచారులు; ఐనను = అయినప్పటికిని; **మతిలో** - మతిలోన్ = ఆలోచించిచూసినచో; **గురుసేవకన్న** - గురుసేవ = పితృసేవ; కన్న = కంటెను; **మఱియుంగలదే** - మఱియున్ = ఇంకేమైనను; కలదే = ఉన్నదా ఏమి;

6-285-| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

6-286-| **అరయనాచార్యుండు** - అరయన్ = తరచిచూసిన; ఆచార్యుండు = గురువు; **పరతత్త్వరూపంబుదండ్రిదలంపఁగ** - పరతత్త్వ = పరబ్రహ్మ; రూపంబు = స్వరూపము; తండ్రి = తండ్రి; తలపంగ = తరచిచూసిన; **ధాతరూపు** - ధాత = బ్రహ్మదేవుడు; రూపు = స్వరూపము; రూపింప = తరచిచూసిన; భ్రాత = సోదరుడు; **మరుత్పతిరూపంబుదెలియంగఁదల్లి** - మరుత్పతి = ఇంద్రుడు {మరుత్పతి - మరుత్ (మరుద్గణములకు) పతి (ప్రభువు) , ఇంద్రుడు}; రూపంబు = స్వరూపము; తెలియంగ = తరచిచూసిన; తల్లి = తల్లి; **భూదేవిరూపు** - భూదేవి = భూదేవి; రూపు = స్వరూపము; **భగినికరుణరూపు** - భగిని = సోదరి; కరుణ = దయయొక్క; రూపు = స్వరూపము; భావంబు = భావము; **ధర్మస్వరూపంబుదానర్థిరూపు** - ధర్మ = ధర్మముయొక్క; స్వరూపంబు = స్వరూపము; తాన్ = తను; అర్థి = వేడువాని; రూపు = స్వరూపము; **మొదలనభ్యాగతుఁడు** - మొదల = ముఖ్యముగ; అభ్యాగతుడు = అతిథి; మున్న = ముందే; **యగ్నిదేవునిరూపు** - అగ్నిదేవుని = అగ్నిదేవుని; రూపు = స్వరూపము; **సర్వభూతములుఁగేశవునిరూపుగాన** - సర్వ = అఖిలమైన; భూతములు = జీవులు; కేశవుని = నారాయణుని; రూపు = స్వరూపము; కాన = కావున; తండ్రి = నాయనా; వేగ = శీఘ్రమే; **కడునార్తులగు** - కడున్ = మిక్కిలి; ఆర్తులు = దుఃఖితులు; అగు = అయిన; **పితృజనులమైన** - పితృజనులము = తండ్రి సోదరవర్గము వారము; ఐన = అయిన; **మమ్ముఁజల్లఁజూచి** - మమ్మున్ = మమ్ములను; చల్లన్ = దయతో; చూచి = చూసి; **పరభయంబు** - పర = శత్రు; భయంబు = భయమును; వాపి = పోగొట్టి; **నిరుపమంబగు** - నిరుపమంబు = సాటిలేనిది; అగు = అయిన; **తపోమహిమచేత** - తపస్ = తపస్సు యొక్క; మహిమ = మహత్యము; చేత = వలన; మెఱసి = అతిశయించి; **మనుపవయ్య** - మనుపు = రక్షింపుము; అయ్య = తండ్రి;

6-287-| ఇప్పుడు = ఇప్పుడు; **బ్రహ్మనిష్ఠుండవైన** - బ్రహ్మ = బ్రహ్మవిద్యయందు; నిష్ఠుండు = నిష్ఠగలవారు; **నిన్నాచార్యునిఁగావరియించి** - నిన్ను = నిన్ను; ఆచార్యునిన్ = గురువు, పురోహితుడు; కాన్ = అగునట్లు; వరియించి = కోరి; భవదీయ = నీ యొక్క; **తేజోవిశేషంబుచేత** - తేజస్ = తేజస్సు యొక్క ; విశేషంబు = విశిష్టత; చేత = వలన; **వైరివీరులంబరిమార్చెదమాత్మీయార్థంబైన** - వైరి = శత్రు; వీరులన్ = వీరులను; పరిమార్చెదము = సంహరించెదము; ఆత్మీయ = మా యొక్క; అర్థంబు = ప్రయోజనార్థము; ఐన = అయిన; **యుష్మత్పాదాభివందనంబు** - యుష్మత్ = నీ; పాద = పాదములకు; అభివందనంబు = నమస్కారము; **నిందితంబుగాదని** - నిందితంబు = నిందింపదగినది; కాదు = కాదు;

అని = అని; **వేదవాక్యంబుగలదుగావున** - వేద = వేదములందలి; వాక్యంబు = సూక్తి; కలదు = ఉన్నది; కావున = కనుక; **నీకు** - నీ = నీ; కు = కు; **నమస్కరించుచున్నదేవతలంగైకొని** - నమస్కరించుచున్న = నమస్కారముచేయుచున్న; దేవతలన్ = దేవతలను; కైకొని = స్వీకరించి; **పౌరోహిత్యంబుజేయుమనినఁబ్రహసితవదనుండై** - పౌరోహిత్యంబు = గురువుగానుండుట; చేయుము = చేయుము; అనినన్ = అనగా; ప్రహసిత = చక్కగానవ్వుతున్నవాడు; ఐ = అయ్యి; **యమ్మునీశ్వరుండిట్లనియె** - ఆ = ఆ; ముని = మునులలో; ఈశ్వరుండు = భగవంతునివంటివాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-288-| బ్రహ్మతేజంబు = బ్రహ్మతేజస్సు; పోయెడి = నష్టపోయెడి; ప్రార్థనంబు = కోరికలను; **ధర్మగుణగర్హితంబని** - ధర్మ = ధర్మబద్దమైన; గుణ = గుణములచే; గర్హితంబు = తిరస్కరింపబడునది; అని = అని; **తానెఱింగి** - తాన్ = తను; ఎఱింగి = తెలిసి; **సొరిదిననుబోటి** - సొరిదిన్ = క్రమముగా; నను = నా; బోటి = వంటి; తపసి = తపస్వి; **యీ** - ఈ = ఈ; **సురలచేతఁబ్రకట** - సురల = దేవతల; చేతన్ = చేత; ప్రకట = ప్రసిద్దముగ; **మధురోక్తినేఁటికిఁబలుకఁబడియె** - మధుర = తీయటి; ఉక్తిన్ = మాటలతో; ఏటికి = ఎందులకు; పలుకబడియె = పలుకబడెను;

6-289-| విశేషించి = ప్రత్యేకించి;

6-290-| **గురుధనముఁగూర్పనేటికి** - గురు = గురువులకు; ధనమున్ = సంపదలను; కూర్పన్ = సంపాదించుట; ఏటికి = ఎందులకు; **గురుశిక్షందగిలి** - గురు = గురువు యొక్క; శిక్షన్ = విద్యాభ్యాసమునందు; తగిలి = లగ్నమై; **మంత్రకోవిదులై** - మంత్ర = మంత్రాంగమునందు; కోవిదులు = నిష్ణాతులు; ఐ = అయ్యి; సద్గురు = మంచిగురువుగా; **ధర్మనిరతులేనిన్** - దర్మ = ధర్మబద్ధతయందు; నిరతులు = మిక్కలి నేర్పరులు; ఏనిన్ = అయినను; **గురువులకును** - గురువుల = గురువుల; కును = కు; **శిష్యవరులె** - శిష్య = శిష్యులలో; వరులె = ఉత్తములే; **కూర్చినధనముల్** - కూర్చిన = సంపాదించిన; ధనముల్ = సంపదలు;

6-291-| **అరయనకించనులైనట్టివారికిఁదగు** - అరయ = తరచిచూసినచో; అకించనులు = నిరుపేదలు; ఐనట్టి = అయినటువంటి; వారి = వారి; కిన్ = కి; తగు = తగిన; **శిలోంఛనవృత్తి** - శిల = దంచినచోట రాలిన గింజలేరి తినుట; ఉంఛన = పొలములలో రాలిపడెడి గింజలను ఏరుకొని తిని బ్రతికెడి ; వృత్తి = వృత్తియే, జీవికయే; ధనము = సంపద; సుమ్ము = సుమా; **దానిచే** - దాని = దాని; చే = చేత; **నిర్వర్తితప్రియసాధుసత్క్రియగలవారలై** - నిర్వర్తిత = నిర్వహించెడి; ప్రియ = ఇష్టపూర్తిగా; సాధు = సాధుత్వపు; సత్ = మంచి; క్రియ = కార్యములు; కలవారు = చేసెడివారు; ఐ = అయ్యి; **ప్రీతినొందెదరుగాన** - ప్రీతిన్ = సంతోషమును; ఒందెదరు = పొందెదరు; కాన = కావున; **సద్గర్హితాచారమైన** - సత్ = మంచివారిచేత; గర్హిత = నిందింపబడెడి; ఆచారము = వ్యవహారము; ఐన = అయిన; **యాచార్యత్వమిపుడు** - ఆచారత్వమున్ = గురుత్వమునకు; ఇపుడు = ఇప్పుడు; మీ = మీ యొక్క; **శాసనమునఁగైకొంటి** - శాసనమునన్ = ఆజ్ఞ

ప్రకారము; కైకొంటిన్ = స్వీకరించితిని; గురువులకామంబు - గురువుల = గురువుల నుండి; కామంబు = ఆశింపదగినది; ప్రాణార్థ - ప్రాణ = ప్రాణములకైనను; అర్థ = ధనములకైనను; వంచనములు = మోసములు చేయుట; లేక = లేకుండగ; వడినొనర్తుననుచు - వడిన్ = శీఘ్రమే; ఒనర్తున్ = చేసెదను; అనుచు = అనుచూ; విశ్వరూపుఁడనియెడు - విశ్వరూపుడు = విశ్వరూపుడు; అనియెడు = అనెడు; ముని = ముని; ప్రతిజ్ఞోక్తిఁబలికె - ప్రతిజ్ఞ = ప్రతిన; ఉక్తిన్ = చేసి; పలికె = చెప్పెను; వారినూఱడించి - వారిన్ = వారిని; ఊఱడించి = ఉపశమింపజేసి; మహితమైన - మహితము = గొప్పది; ఐన = అయినట్టి; తత్సమాధిచే - తత్ = అతని; సమాధి = యోగసమాధి; చే = చేత; గురుభావమమరఁజేసె - గురుభావము = గురుత్వమును; అమరన్ = చక్కగా; చేసె = చేసెను; దేవసమితికపుడు - దేవ = దేవతల; సమితి = సమూహమున; కు = కు; అపుడు = అప్పుడు;

6-292-| భార్గవవిద్యాగుప్త - భార్గవ = శుక్రుని {భార్గవుడు - భర్గుని యొక్క పుత్రుడు, శుక్రుడు}; విద్యా = విద్యవలన; గుప్త = కాపాడబడుతున్న; స్వర్గశ్రీద్విగుణదనుజసమధికసంపద్వర్గముల - స్వర్గశ్రీ = స్వర్గసంపదలకు; ద్విగుణ = రెట్టింపుగల; దనుజ = రాక్షసులకంటెను; సమధిక = అత్యధికమైన; సంపద = సంపదలు; వర్గములన్ = సమూహములను; విష్ణుమాయానర్గళగతిఁదెచ్చి - విష్ణు = విష్ణుమూర్తి యొక్క; మాయ = మాయను; అనర్గళ = అడ్డులేని; గతిన్ = విధముగ; తెచ్చి = తీసుకొచ్చి; యింద్రునకునిచ్చెనృపా - ఇంద్రున్ = ఇంద్రుని; కు = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; నృపా = రాజా;

6-293-| ఏ = ఏ; విద్యచేత - విద్య = విద్య; చేతన్ = వలన; రక్షితుఁడై - రక్షితుడు = రక్షింపబడినవాడు; ఐ = అయ్యి; వజ్రిదురంబులోననసురలఁద్రుంచెన్ - వజ్రి = ఇంద్రుడు {వజ్రి - వజ్రము ఆయుధముగాగలవాడు, ఇంద్రుడు}; తురంబులోనన్ = యుద్ధములో; అసురులన్ = రాక్షసులను; త్రుంచెన్ = సంహరించెను; భావింపనట్టివిద్యను - భావింపన్ = తలచుకొనగ; అట్టి = అటువంటి; విద్యన్ = విద్యను; శ్రీవరమాయామతంబుఁజెప్పెను - శ్రీవర = విష్ణుమూర్తి యొక్క ; మాయా = మాయయొక్క; మతంబున్ = విధానమును; చెప్పెను = చెప్పెను; హరికిన్ - హరి = ఇంద్రుని; కిన్ = కి;

6-294-| నావుడు = అనగా; పాండవాన్వయుఁడు - పాండవ = పాండవ; అన్వయుడు = వంశస్థుడు; నమ్మినభక్తి - నమ్మిన = నమ్మకముగల; భక్తిన్ = భక్తితో; జగన్నివాసు - జగన్నివాసున్ = విష్ణుమూర్తిని; రాజీవదళాక్షుఁగృష్ణుఁదన - రాజీవదళాక్షున్ = విష్ణుమూర్తిని; కృష్ణున్ = విష్ణుమూర్తిని; తన = తన యొక్క; చిత్తమునన్ = మనసులో; భజియించి = నమస్కరించుకొని; పల్కెనో - పల్కెన్ = పలికెను; ఓ = ఓ; దేవగణార్చితాంఘ్రియుగ - దేవ = దేవతల; గణ = గణములచే; అర్చిత = పూజింపబడెడి; అంఘ్రి = పాదముల; యుగ = ద్వయముగలవాడ; దివ్యమునీశ్వర - దివ్య = గొప్ప; ముని = మునులలో; ఈశ్వర = భగవంతుడ; విశ్వరూపుఁడప్పావనమైన - విశ్వరూపుడు = విశ్వరూపుడు; ఆ = ఆ; పావనము = పవిత్రము; ఐన = అయిన; విద్య = విద్యను; సురపాలునకేక్రియనిచ్చెఁజెప్పవే - సురపాలున్ = ఇంద్రుని {సురపాలుడు - సుర (దేవతలను) పాలుడు (పరిపాలించెడివాడు) ఇంద్రుడు}; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెనో; చెప్పవే = చెప్పుము;

6-295-| **ఎందును** - ఎందునున్ = దేనివలన; **రక్షితుండగుచునింద్రుఁడు** - రక్షితుడు = రక్షింపబడినవాడు; అగుచు = అగుచు; ఇంద్రుడు = ఇంద్రుడు; **లీలయపోలె** - లీలయ = ఆటను; పోలె = వలె; **వైరిసేనందునుమాడి** - వైరి = శత్రు; సేనన్ = సేనలను; తునుమాడి = సంహరించి; దేవతలు = దేవతలు; నమ్మి = నమ్మకముగా; **సుఖింపఁగనిష్టసంపదంజెంది** - సుఖింపగన్ = సుఖించుతుండగా; ఇష్ట = కోరిన; సంపదన్ = సంపదలను; చెంది = పొంది; **సమస్తలోకములజేకొని** - సమస్త = అఖిలమైన; లోకములన్ = లోకములను; చేకొని = చేపట్టి; **యేలె** - ఏలెన్ = పరిపాలించెనో; **మునీంద్ర** - ముని = మునులలో; ఇంద్ర = ఇంద్రుని వంటివాడ; **దాని** - దానిన్ = దానిని; **నే** - నేన్ = నేను; విందు = వినెదను; **సుఖంబుఁగందునిఁక** - సుఖంబున్ = సుఖములను; కందున్ = చూసెదను; ఇంక = ఇకపైన; వీనులు = చెవులు; **సంతసమందఁబల్కవే** - సంతసమున్ = సంతోషమును; అందన్ = పొందగా; పల్కవే = చెప్పుము;

6-296-| వర = శ్రేష్ఠమైన; **నారాయణ కవచమునరిభీకర** - నారాయణ కవచమున్ = నారాయణ కవచము యనెడి మహామంత్రము; అరి = శత్రువులకు; భీకర = భయంకరమైన; **వజ్రకవచమాశ్రితసంపత్పరిణామకర్మ** - వజ్ర = వజ్రము వలె దుర్భేధ్యమైన; ఆశ్రిత = ఆశ్రయించినవారికి; సంపత్ = సంపత్కరమైన; పరిణామ = పరిణామములను కలిగించెడి; కర్మ = కార్యమైన; కవచము = రక్షాకవచము; **పురుహూతునకెట్లు** - పురూహూతున్ = ఇంద్రుని; కు = కి; ఎట్లు = ఏ విధముగ; మౌని = ముని; **బోధించెదగన్** - బోధించె = తెలియజేసెను; తగన్ = చక్కగా;

6-297-| **అనినంబరీక్షిజ్జనపాలునకు** - అనినన్ = అనగా; పరీక్షిత్ = పరీక్షిత్తు; జనపాలున్ = రాజున; కు = కు; **మునినాథుండిట్లనియె** - ముని = మునులలో; నాథుండు = ప్రభువు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; 6-298-| **వినవయ్య** - విను = వినుము; అయ్య = తండ్రి; నరనాథ = రాజా; **మునినాథుఁడింద్రునకనువొంద** - ముని = మునులలో; నాథుడు = ప్రభువు; ఇంద్రున్ = ఇంద్రుని; కున్ = కు; అనువు = అనుకూలము; ఒందన్ = పొందునట్లుగ; **నారాయణాఖ్యమైన** - నారాయణ = నారాయణ; ఆఖ్యము = పేరుగలది; ఐన = అయిన; కవచంబు = రక్షణతొడుగు వంటి మహామంత్రము; **విజయసంకల్పంబునప్రమేయస్వరూపంబు** - విజయ = విజయమును; సంకల్పంబున్ = చక్కగా కలిగించెడిది; అప్రమేయ = అపరిమితమైన; స్వరూపంబు = స్వరూపముగలది; **మహాఫలంబు** - మహా = గొప్ప; ఫలంబు = ఫలితములనిచ్చునది; **మంత్రగోప్యము** - మంత్ర = మంత్రములలో; గోప్యము = రహస్యముగా దాచదగినది; హరి = నారాయణుని; **మాయావిశేషంబు** - మాయా = మాయతోకూడి; విశేషంబు = విశిష్టమైనది; **సాంగంబుగాఁగనెఱుంగఁజేసె** - సాంగంబుగాన్ = అంగవిన్యాసములతో సహా; ఎఱుంగజేసెద = తెలిపెదను; **దాని** - దానిన్ = దానిని; **నే** - నేన్ = నేను; **వినిపింతుఁబూని** - వినిపింతు = చెప్పెదను; పూని = ధారణకలిగి; **తదేకాగ్ర** - తదేకాగ్ర = దానియొక్కదానియందే లగ్నమైన; **చిత్తంబుతోడుతఁజిత్తగింపుమొనర** - చిత్తంబు = మనసు; తోడుత = తోటి; చిత్తగింపుము = వినుము; ఒనర = సిద్దపరుచుకొన్న;

6-298.1-| ధౌతాంఘ్రిపాణియై - ధౌత = శుభ్రముగా కడుగుకొన్న; అంఘ్రి = పాదములు; పాణి = చేతులుగలవాడవు; ఐ = అయ్యి; యుత్తరంబు - ఉత్తరంబు = ఉత్తరపు; ముఖముగానుత్తమాసనమున - ముఖముగా = వైపునకు చూచువాడవై; ఉత్తమ = మంచి; ఆసనమున = ఆసనముపైన; వసించి = ఉండి; కృతనిజాంగకరన్యాసమతిశయిల్ల - కృత = చేసిన; నిజ = తనయొక్క; అంగ = అవయవములు; కర = కరములను; న్యాస = వాడుటలు; అతిశయిల్ల = అతిశయించునట్లు; మహితనారాయణాఖ్యవర్మమునొనర్చె - మహిత = గొప్ప; నారాయణ = నారాయణ; వర్మము = కవచము; ఒనర్చె = కలిగించెను;

6-299-| ఇట్లు = ఈ విధముగ; నారాయణకవచంబు = నారాయణ కవచమును; ఘటియించి = అనుసంధానముచేసికొని; పాదంబులను = పాదములను; జానువులనునూరువులనునుదరంబునను - జానువులను = మోకాళ్ళయందు; ఊరువులను = తొడల యందు; ఉదరంబునను = కడుపునందు; హృదయంబుననునురంబునను - హృదయంబునను = హృదయమునను; ఉరంబునను = వక్షస్థలమునను; ముఖంబునను = ముఖమునందు; శిరంబుననునట్లష్టాంగంబులం బ్రణవపూర్వకంబైన - శిరంబునను = తలపైన; ఇట్లు = ఈ విధముగ; ఇట్లు = ఈ విధముగ; అష్టాంగంబులన్ = అష్టాంగములు యందు {అష్టాంగములు - 1పాదములు 2మోకాళ్ళు 3తొడలు 4కడుపు 5హృదయము 6వక్షస్థలము 7ముఖము 8తల}; ప్రణవపూర్వకంబు = ఓంకారము ముందుగాకలది; ఐన = అయిన; యష్టాక్షరీమంత్రరాజంబు - అష్టాక్షరీ = అష్టాక్షరి {అష్టాక్షరీమంత్రము - ఓంనమోనారాయణాయ అనెడి 8 అక్షరములుగల ఓంకారముతో ప్రారంభించి శిరస్సుతో మొదలిడి అష్టాంగవిన్యాసముతో చేసెడి మంత్రము}; మంత్ర = మంత్రములలో; రాజంబు = శ్రేష్ఠమైనది; విన్యాసంబుచేసి - విన్యాసంబు = విన్యాసము; చేసి = చేసి; ద్వాదశాక్షరవిద్యచేతంగరన్యాసంబుచేసి - ద్వాదశాక్షరవిద్య = ద్వాదశాక్షరవిద్య {ద్వాదశాక్షరవిద్య - ఓంనమోభగవతేవాసుదేవాయ అనెడి 12 అక్షరములుగల ఓంకారముతో ప్రారంభించి కరన్యాసముతో చేసెడి మంత్రము}; చేతన్ = చేత; కర = చేతులతో; న్యాసంబు = న్యాసము; చేసి = చేసి; మంత్రమూఁర్తియై - మంత్రమూర్తి = మంత్రమూర్తిగ; ఐ = అయ్యి; భగవచ్ఛబ్దవాచ్యంబైన - భగవత్ = భగవంతుడు యనెడి; శబ్ద = పలుకుచే; వాచ్యంబు = పలుకబడునది; ఐన = అయిన; ప్రణవాదియకారాంతమహామంత్రంబుచేతనంగుళ్యంగుష్ఠపర్వ - ప్రణవ = ఓంకారము; ఆది = ముందుకలిగి; అకారాంత = అకారము అంతముగాకలిగిన; మహా = గొప్ప; మంత్రంబు = మంత్రము; చేతన్ = చేత; అంగుళ్య = చేతి వేళ్ళు; అంగుష్ట = బొటకనవేలు; పర్వ = విస్తరించిన; సంధులయందుపన్యసించి - సంధుల = సంధుల; అందు = అందు; ఉపన్యసించి = చక్కగా న్యాసముచేసి; మఱియు = ఇంకను; హృదయంబుననోంకారంబు - హృదయంబునన్ = హృదయమునందు; ఓంకారంబు = ఓంకారము; వికారంబుమూర్ధంబున - వికారంబు = వికారము; మూర్ధంబునన్ = శిరస్సునందు; షకారంబు = షకారము; భ్రూమధ్యంబునందు - భ్రూమధ్యంబున్ = భృకుటి; అందు = అందు; ణకారంబు = ణకారము; శిఖ = పిలకప్రాంతము; యందు - అందు = అందు; వేకారంబు = వేకారము; నేత్రంబుల - నేత్రంబులు = కన్నులు; యందు - అందు = అందు; నకారంబు = నకారము; సర్వ = అన్ని; సంధులయందు - సంధుల = శరీరసంధుల; అందు = అందు; మఱియునస్త్రమునుద్దేశించి - మఱియున్ = ఇంకను; అస్త్రమున్ = అస్త్రమును; ఉద్దేశించి = ఉద్దేశించి; మకారంబునుపన్యసించెనేని - మకారంబును = మకారము; ఉపన్యసించెనేని = పలికినట్లయితే; మంత్రమూర్తి =

మంత్రమూర్తిగ; యగు - అగు = అగును; మఱియును = ఇంకను; అస్త్రాయఫట్ = అస్త్రాయఫట్; అను = అనెడి; మంత్రంబున - మంత్రంబునన్ = మంత్రముచేత; దిగ్బంధనంబుచేసి - దిగ్బంధనంబు = దిగ్బంధనము; చేసి = చేసి; పరమేశ్వరునిందనభావంబున - పరమేశ్వరుని = భగవంతుని; తన = తన యొక్క; భావంబునన్ = భావములో; నిల్పి = నిలుపుకొని; విద్యామూర్తియుఁదపోమూర్తియునగు - విద్యా = విద్య యొక్క; మూర్తియున్ = స్వరూపమును; తపస్ = తపస్సు యొక్క; మూర్తియున్ = స్వరూపమును; అగు = అయిన; షట్ఛక్తిసంయుతంబయిన - షట్ఛక్తి = ఆరుశక్తులతో; సంయుతంబు = కూడినది; అయిన = అయిన; నారాయణకవచాఖ్యమైన - నారాయణకవచ = నారాయణకవచము; ఆఖ్యము = అనెడి పేరుగలది; ఐన = అయిన; మంత్రరాజంబునిట్లని - మంత్ర = మంత్రములలో; రాజంబున్ = శ్రేష్ఠమైనదానిని; ఇట్లు = ఈ విధముగ; అని = అని; పఠియించె = చదివెను;

6-300-| గరుడునిమూఁపుపైఁబదయుగంబు - గరుడుని = గరుత్మంతుని; మూపు = వీపు; పైన్ = మీద; పద = పాదముల; యుగంబున్ = రెంటిని; ఘటిల్లఁగ - ఘటిల్లగ = ఉండగ; శంఖ = శంఖము; చక్ర = చక్రము; చర్మ = చర్మము; రుచిరశార్ఙ్గఖడ్గశరరాజితపాశగదాది - రుచిర = ప్రకాశవంతమైన; శార్ఙ్గ = విల్లు; ఖడ్గ = కత్తి; శర = బాణము; రాజిత = విలసిల్లెడి; పాశ = పాశము; గద = గద; ఆది = మొదలగు; సాధనోత్కరనికరంబులాత్మ - సాధన = ఆయుధ; ఉత్కర = సంపత్తుల; నికరంబులు = సమూహములు; ఆత్మ = తనయొక్క; కరకంజములన్ - కర = చేతులనెడి; కంజములన్ = పద్మములందు; ధరియించి = ధరించి; భూతిసంభరిత - భూతి = అష్టైశ్వర్యములు; సంభరిత = చక్కగా భరించెడి; మహాష్టబాహుఁడు - మహా = గొప్ప; అష్ట = ఎనిమిది (8); బాహుడు = భుజములుగలవాడు; కృపామతితోననుఁగాచుఁగావుతన్ - కృపామతి = దయగలమనసు; తోన్ = తోటి; నను = నన్ను; కాచుగావుత = కాపాడుగాక;

6-301-| ప్రకటమకరవరుణపాశంబులందును - ప్రకట = ప్రసిద్ధమైన; మకర = మొసలి; వరుణ = వర్షపు; పాశంబులు = బంధనములు; అందు = అందు; జలములందునెందుఁబొలియకుండఁగాచుఁగాక - జలములు = నీటి; అందు = అందును; ఎందున్ = దేనిలోను; పొలియకుండన్ = నాశముపొందకుండగ; కాచుగాక = కాపాడుగాక; నన్ను = నన్ను; ఘనుఁడొక్కఁడైనట్టి - ఘనుడు = గొప్పవాడు; ఒక్కడు = ఒకడే; ఐనట్టి = అయినట్టి; మత్స్యమూర్తి = మత్స్యావతారము; విద్యమానకీర్తి - విద్యమాన = ప్రవర్తిస్తున్న; కీర్తి = యశస్సుగలవాడు;

6-302-| వటుఁడు - వటుడు = బ్రహ్మచారి; సమాశ్రితమాయా - సమాశ్రిత = చక్కగా ఆశ్రయించిన; మాయా = మాయా; నటుఁడు - నటుడు = నటనలుచేసెడివాడు; బలిప్రబలశోభన - బలి = బలిచక్రవర్తి; ప్రబల = అత్యధికమైన; శోభన = తేజస్సును; ప్రతిఘటనోద్భటుడు - ప్రతిఘటన = ప్రతిఘటించుట యందు ; ఉద్భటుడు = బహుగట్టివాడు; త్రివిక్రమదేవుఁడు - త్రివిక్రమదేవుడు = వామనుడు {త్రివిక్రమదేవుడు - త్రివిక్రమావతారము ధరించిన దేవుడు, వామనుడు}; చటులస్థలమందు - చటుల = భయంకరమైన; స్థలము = ప్రదేశముల; అందు = లో; నన్ను = నన్ను; సంరక్షించున్ = కాపాడుగాక;

6-303-ı అడవుల = అడవులందు; సంకటస్థలులనాజిముఖంబులనగ్నికీలలందెడరులనెల్ల - సంకట = ఆపదలుకలిగెడి; స్థలులన్ = స్థలములందు; ఆజి = యుద్ధపు; ముఖంబునన్ = ఎదురుగ; అగ్నికీలలన్ = నిప్పుమంటలలో; ఎడరులన్ = ఏడారులందు; ఎల్లన్ = అన్నిచోట్లను; నాకు - నా = నా; కు = కు; నుతికెక్కఁగ - నుతికి = ప్రసిద్ధము; ఎక్కగన్ = అగునట్లు; దిక్కగుఁగాక - దిక్కు = రక్షగ; అగుగాక = ఉండుగాక; శ్రీనృసింహుఁడు = నరసింహస్వామి; సురశత్రుయూధపవధోగ్రుడు - సురశత్రు = రాక్షసులనెడి {సురశత్రులు - సురల(దేవతల)కు శత్రులు , రాక్షసులు}; యూధప = ఏనుగులను; వధ = సంహరించెడి; ఉగ్రుడు = కోపముగలవాడు; విస్ఫురితాట్టహాసవక్త్రుఁడు - విస్ఫురిత = వెలిగ్రక్కుచున్న; అట్టహాస = వికృతహాసముగల; వక్త్రుడు = నోరుగలవాడు; ఘనదంష్ట్రపావకవిధూతదిగంతరుఁడప్రమేయుఁడై - ఘన = పెద్ద; దంష్ట్ర = దంతములనుండి జనించిన; పావక = అగ్నిహోత్రునిచే; విధూత = ఎగురకొట్టబడిన; దిగంతరుండు = దిగంతములుగలవాడు; అప్రమేయుండు = పరిమితులకందనివాడు; ఐ = అయ్యి;

6-304-ı అరయఁగనెల్ల - అరయగన్ = చూడగా; ఎల్ల = సమస్తమైన; లోకములునంకిలినొంద - లోకములున్ = లోకములు; అంకిలి = కలత, ఆపద; ఒందన్ = బారగా, పొందగా; మహార్ణవంబులోనొరిగి - మహార్ణవంబు = మహాసముద్రము; లోన్ = లోపల; ఒరిగి = ఒరిగిపోయి; నిమగ్నమైనధరనుద్ధతిఁగొమ్మునన్తెత్తినట్టి - నిమగ్నము = మునిగ్నది; ఐన = అయిన; ధరన్ = భూమిని; ఉద్ధతిన్ = ఉద్ధరించుటకు; కొమ్మునన్ = కోరలపై; ఎత్తిన = ధరించిన; అట్టి = అటువంటి; యా - ఆ = ఆ; కిరిపతి = యజ్ఞవరాహుడు {కిరిపతి - కిరి (వరాహము) పతి (ప్రభువు) , వరాహావతారుడు}; యగ్నికల్పుఁడురుఖేలుఁడునూర్జిత - అగ్నికల్పుడు = అగ్నికల్పుడు; ఉరు = గొప్పగ; ఖేలుడు = క్రీడించువాడు; ఊర్జిత = రూపుదాల్చిన; మేదినీమనోహరుఁడుగృపావిధేయుఁడు - మేదినీ = భూదేవికి; మనోహరుడు = ప్రియుడు; కృప = దయకు; విధేయుడు = లొంగిపోవువాడు; సదాధ్వములనన్నుఁగాచుఁగావుతన్ - సదా = ఎల్లప్పుడు; అధ్వములన్ = దారుల యందు; నన్ను = నన్ను; కాచుగావుత = కాపాడుగాక;

6-305-| రాముఁడు - రాముడు = పరశురాముడు; రాజకులైకవిరాముఁడు = పరశురాముడు {రాజకులైకవిరాముఁడు - రాజ (రాజుల) కుల (వంశమునకు) ఏక (సమస్తమును) విరాముడు(తొలగించువాడు) , పరశురాముడు}; భృగుసత్కులాభిరాముఁడు = పరశురాముడు {భృగుసత్కులాభిరాముఁడు - భృగు యొక్క సత్కుల (చక్కటి వంశమునకు) అభిరాముడు (ప్రసిద్దమానవాడు), పరశురాముడు}; సుగుణస్తోముఁడు = పరశురాముడు {సుగుణస్తోముడు - సుగుణముల సమూహముగలవాడు, పరశురాముడు}; నను = నన్ను; రక్షించును = కాపాడుగాక; శ్రీమహితోన్నతుఁడు నద్రిశిఖరములందున్ - శ్రీమహితోన్నతుఁడు = పరశురాముడు {శ్రీమహితోన్నతుడు - శ్రీ (శుభకరమైన) మహిత (గొప్ప) ఉన్నతుడు (ఉన్నతమైనవాడు), పరశురాముడు}; అద్రి = కొండ; శిఖరముల = శిఖరముల; అందున్ = అందు;

6-306-| తాటక = తాటకిని; మర్దించి - మర్దించి = సంహరించి; తపసిజన్నముఁగాచి - తపసి = ఋషి యొక్క; జన్నము = యజ్ఞమును; కాచి = కాపాడి; హరువిల్లు - హరు = శివుని; విల్లు = విల్లును; విఱిచి = విరిచి; ధైర్యమున - ధైర్యమునన్ =

ధైర్యముతోఁ; మెఱసి = ప్రకాశించుతూ; ప్రబలులైనట్టి - ప్రబలులు = మిక్కలి బలమైనవారు ; ఐనట్టి = అయినటువంటి; విరాధ = విరధుడు; కబంధోగ్ర - కబంధ = కబంధుడు; ఉగ్ర = భయంకరమైన; ఖర = ఖరుడు; దూషణాది - దూషణ = దూషణుడు; ఆది = మొదలగు; రాక్షసులఁదునిమి - రాక్షసులన్ = రాక్షసుల; దునిమి = సంహరించి; వానరవిభునేలి - వానరవిభున్ = సుగ్రీవుని; ఏలి = పాలించి; వాలిఁగూలఁగనేసి - వాలిన్ = వాలిని; కూలగ = సంహరించుటకు; ఏసి = బాణమువేసి; జలరాశిగర్వంబుఁజక్కఁజేసి - జలరాశి = సముద్రుని యొక్క ; గర్వమున్ = గర్వమును; చక్కజేసి = అణచివేసి; సేతువు = సేతువును; బంధించి = కట్టి; చేరి = పూని; రావణ = రావణుడు; కుంభకర్ణాది - కుంభకర్ణ = కుంభకర్ణుడు; ఆది = మొదలగు; వీరులఁగడిమిఁద్రుంచి - వీరులన్ = వీరులను; కడిమిన్ = పరాక్రమముతోఁ; త్రుంచి = సంహరించి;

6-306.1-| యల - అల = ఆయొక్క; విభీషణు - విభీషణున్ = విభీషణుని; లంకకునధిపుఁజేసి - లంక = లంకారాజ్యమున; కున్ = కు; అధిపున్ = రాజును; చేసి = చేసి; భూమిసుతఁగూడి - భూమిసుతన్ = సీతాదేవితో {భూమిసుత - భూదేవి యొక్క పుత్రిక, సీత}; కూడి = కలిసి; సాకేతపురమునందు - సాకేత = సాకేతము యనెడి; పురము = పట్టణము; అందు = లో; రాజ్యసుఖములుగైకొన్న - రాజ్యసుఖములు = రాజభోగములను; కైకొన్న = స్వీకరించిన; రామవిభుఁడు - రామవిభుడు = శ్రీరామచంద్రుడు; వరుస = క్రమముగా; ననుఁబ్రోచుచుండుఁబ్రవాసగతుల - నను = నన్ను; ప్రోచుచుండు = కాపాడుతుండును; ప్రవాస = దూరప్రాంతములకు; గతులన్ = పోవునపుడు;

6-307-| మఱియునఖిల - మఱియున్ = ఇంకను; అఖిల = సర్వ; ప్రమాదంబులైన - ప్రమాదంబులు = ప్రమాదకరములు; ఐన = అయిన; యభిచారకర్మంబులవలన - అభిచారకర్మంబుల = చేతబడుల {అభిచారము - హింసార్థమైన మంత్ర తంత్ర రూపక కర్మము , పంపు, చేతబడి}; వలన = వలన; నారాయణుండును = నారాయణుడు; గర్వంబువలన - గర్వంబు = గర్వము; వలన = నుండి; నరుండును = నరుడు; యోగభ్రంశంబువలన - యోగ = యోగాభ్యాసమునుండి; భ్రంశంబు = పతనమగుట; వలన = నుండి; యోగనాథుఁడయిన - యోగనాథుడు = సకలయోగములకు ప్రభువు ; అయిన = ఐన; దత్తాత్రేయుండునుగర్మబంధంబులవలన - దత్తాత్రేయుండును = దత్తాత్రేయుడు; కర్మబంధంబుల = కర్మబంధముల; వలన = నుండి; గణేశుండైన - గణేశుండు = గణాధిపతి; ఐన = అయిన; కపిలుండునుగామదేవునివలన - కపిలుండును = కపిలుడు; కామదేవుని = మన్మథుని; వలన = నుండి; సనత్కుమారుండును - సనత్కుమారుండు = సనత్కుమారుడు; మార్గంబుల - మార్గంబులన్ = దారులమ్మట; దేవహేళనంబుచేయుటవలన - దేవ = దేవతలను; హేళనంబు = అవమానించుటలు; వలన = నుండి; శ్రీహయగ్రీవమూర్తియును - శ్రీహయగ్రీవమూర్తి = హయగ్రీవుడు; దేవతానమస్కారతిరస్కార - దేవతా = దేవతలను; నమస్కార = నమస్కరించుటను; తిరస్కార = చేయకపోవుట; దేవపూజాచ్ఛిద్రంబులవలన - దేవ = దేవుని; పూజ = పూజలను; ఛిద్రంబుల = లోపముల; వలన = నుండి; నారదుండునునశేషనిరయంబులవలనఁగూర్మంబునునపథ్యంబు -

నారదుండును = నారదుడు; అశేష = అంతులేని; నిరయంబు = నరకముల; వలన = నుండి; కూర్మంబును = కూర్మావతారుడు; అపథ్యంబు = తినరానిది తినుట; వలన = నుండి; భగవంతుండైన - భగవంతుండు = భగవంతుడు; ఐన = అయిన; ధన్వంతరియును = ధన్వంతరి; ద్వంద్వంబువలన - ద్వంద్వంబు = డోలాయమాన స్థితుల; వలన = నుండి; నిర్జితాత్ముండయిన - నిర్జిత = జయింపబడిన; ఆత్ముండు = ఆత్మగలవాడు; అయిన = ఐన; ఋషభుండును = ఋషభుడు; జనాపవాదంబువలననగ్నిదేవుండును - జన = లోకులచే; అపవాదంబు = నిందల; వలన = నుండి; అగ్నిదేవుండును = అగ్నిదేవుడు; జననమరణాదులంగలుగఁజేయు - జననమరణాదులు = పునర్జన్మనొందుట; కలుగజేయు = కలిగించెడి; కర్మంబులవలన - కర్మంబుల = కార్యముల; వలన = నుండి; బలభద్రుండునుగాలంబువలన - బలభద్రుండును = బలభద్రుడు; కాలంబు = కాలప్రభావముల; వలన = నుండి; యముండును = యముడు; సర్పగణంబులవలన - సర్ప = పాముల; గణంబుల = సమూహముల; వలన = నుండి; శేషుండునునప్రబోధంబువలన - శేషుండును = ఆదిశేషుడు; అప్రబోధంబు = అజ్ఞానజనితముల; వలన = నుండి; ద్వైపాయనుండునుబాషాండ సమూహంబువలన - ద్వైపాయనుండును = కృష్ణద్వైపాయనుడు; పాషాండ = వేదవిద్వేతరుల; సమూహంబు = సమూహముల; వలన = నుండి; బుద్ధదేవుండును = బుద్ధదేవుడు; శనైశ్చరునివలనఁగల్కియునై - శనైశ్చరుని = శనీశ్వరుని; వలన = నుండి; కల్కియున్ = కల్కి; ఐ = అయ్యి; ధర్మరక్షణపరుండయిన - ధర్మ = ధర్మమును; రక్షణ = రక్షించుట యందు; పరుండు = లగ్నమైనవాడు; అయిన = ఐన; మహావతారుండు = గొప్పఅవతారములుదాల్చెడివాడు; నన్ను = నన్ను; రక్షించుంగాత - రక్షించుగాత = రక్షించుగాక; ప్రాతస్సంగమ - ప్రాతః = ఉదయము {ప్రాతస్సంగమము - పొద్దుపొడుచుటకు ముందు మూడుగడియల కాలము , ఉదయసంధ్య}; సంగమ = పగటి సంధ్యల; ప్రాహ్ణమధ్యాహ్నపరాహ్ణసాయంకాలంబులను - ప్రాహ్ణము = లేబగలు {ప్రాహ్ణము - ఉదయము మొదలు పదిగడియలు వరకుగల కాలము, లేబగలు}; మద్యాహ్న = మద్యాహ్నము; అపరాహ్ణ = మిట్టమద్యాహ్నము; సాయంకాలంబులను = సాయంకాలము; ప్రదోషార్ధరాత్రాపరాత్రప్రత్యూషానుసంధ్యలను - ప్రదోష = మునిమాపువేళ; అర్ధరాత్రి = అర్ధరాత్రి; అపరాత్రి = అపరాత్రి; ప్రత్యూష = ప్రభాతము; అనుసంధ్యలను = ఉదయసాయంసంధ్యలందు {అనుసంధ్యలు - 1.పొద్దుపొడుచుటకు ముందు మూడుగడియలకాలము (ఉదయసంధ్య) 2.పొద్దుకుంగిన తరువాత మూడుగడియల కాలము (సాయంసంధ్య) }; గదాద్యాయుధంబుల - గద = గద; ఆది = మొదలగు; ఆయుధంబులు = ఆయుధములను; ధరియించి = ధరించి; కేశవ = కేశవుడు; నారాయణ = నారాయణుడు; గోవింద = గోవిందుడు; విష్ణు = విష్ణువు; మధుసంహార = మధుసంహారుడు; త్రివిక్రమ = త్రివిక్రముడు; వామన = వామనుడు; హృషికేశ = హృషికేశుడు; పద్మనాభ = పద్మనాభుడు; శ్రీవత్సధామ = శ్రీవత్సధాముడు; సర్వేశ్వరేశ = సర్వేశ్వరేశుడు; జనార్దన = జనార్దనుడు; విశ్వేశ్వర = విశ్వేశ్వరుడు; కాలమూర్తులను - కాలమూర్తులు = కాలమూర్తులు; అను = అనెడి; నామరూపంబులుగల - నామ = పేర్లు; రూపంబులు = రూపములు; కల = కలిగిన; దేవుండు = భగవంతుడు; నన్ను = నన్ను; రక్షించుంగాక - రక్షించుగాక = కాపాడుగాక; ప్రళయకాలానలాతితీక్ష్ణసంభ్రమభ్రమణనిర్వక్రవిక్రమవక్రీకృతదనుజచక్రంబైన - ప్రళయకాల = ప్రళయకాలమునందలి; అనల = అగ్నివలె; అతి = మిక్కిల; తీక్ష్ణ = తీక్షణమైన; సంభ్రమ = అతివేగముగ; భ్రమణ = గిరగిరతిరుగుచున్న; నిర్వక్రమ =

ఎదురులేని; విక్రమ = పరాక్రమముగల; వక్రీకృత = వంచబడిన; దనుజ = రాక్షసుల; చక్రంబు = గుంపులుగలది; ఐన = అయిన; **సుదర్శననామచక్రంబ** - సుదర్శన = సుదర్శనము అనెడి {విష్ణుమూర్తి సాధనములు - 1చక్రము సుదర్శనము 2గద కౌముదకి 3శంఖము పాంచజన్యము 4ఖడ్గము నందకము 5చర్మము (డాలు) శతచంద్రము 6విల్లు శార్ఙ్గము}; నామ = పేరుగల; చక్రంబ = (విష్ణు) చక్రమా ; **మహావాయుప్రేరితుండై** - మహా = గొప్ప; వాయు = వాయువులచే; ప్రేరితుండు = ప్రేరేపింపబడినవాడు; ఐ = అయ్యి; హుతాశనుండు = అగ్నిదేవుడు; **నీరసతృణాటవుల** - నీరస = బలహీనమైన; తృణ = గడ్డిపరకల; అడవులన్ = అడవులను; **భస్మీభూతంబు** - భస్మీభూతంబున్ = కాలిపోయినవిగా; చేయు = చేసెడి; **భంగి** - భంగిన్ = వలె; **భగవత్ప్రయుక్తంబవై** - భగవత్ = విష్ణుమూర్తిచే; ప్రయుక్తంబవు = ప్రయోగింపబడినదానవు; ఐ = అయ్యి; **మద్వైరి** - మత్ = నా యొక్క; వైరి = శత్రువుల; **సైన్యంబుల** - సైన్యంబులన్ = సైన్యములను; **దగ్ధంబుగావింపుము** - దగ్ధంబు = కాల్చివేయుట; కావింపుము = చేయుము; **జగత్సంహారకాలపటుఘటిత** - జగత్ = భువనముల; సంహార = విలయ; కాల = సమయమందలి; పటు = తీవ్రముగ; ఘటిత = కలుగజేయబడెడి; **చటులమహోత్పాతగర్జారవతర్జన దశదిశాభివర్జిత** - చటుల = భయంకరమైన; మహా = గొప్ప; ఉత్పాత = ఆపదల; గర్జ = గర్జించెడి; రవ = శబ్దములతో; తర్జనన్ = బెదిరింపులతో; దశదిశ = పదిదిక్కులను {దశదిశలు - 1తూర్పు 2ఆగ్నేయము 3దక్షిణము 4నైరుతి 5పడమర 6వాయవ్యము 7ఉత్తరము 8ఈశాన్యము 9పైన 10కింద అనెడి 10 దిక్కులు}; అభివర్జిజత = పరచబడెడి; **ఘనఘనాంతరనిష్ఠ్యూతనిష్ఠురకోటి** - ఘన = గొప్పగొప్ప; ఘన = మేఘముల; అంతర = లోని; నిష్ఠ్యూత = ఉరుములవలె; నిష్ఠుర = కఠినమైన; కోటి = అనేకమైన; **శతకోటిసంస్పర్శ** - శతకోటి = వజ్రాయుధములు; సంస్పర్శ = తగిలినట్లు; **స్ఫురద్విస్ఫులింగనిర్గమనానర్గళభుగభుగాయమానమూర్తి** - స్ఫురత్ = అనిపించెడి; విస్ఫులింగ = అగ్నికణములు; నిర్గమ = వెలువడుటచే; అనర్గళ = ఎడతెగని; భుగభుగాయమాన = భుగభుగమనెడి; మూర్తి = స్వరూపముయొక్క; విస్ఫూర్తి = ప్రకాశము; **నారాయణకరకమలవర్తి** - నారాయణ = విష్ణుమూర్తియొక్క; కర = చేతులు యనెడి; కమల = పద్మములందు; వర్తి = ప్రవర్తించెడి; **గదాయుధోత్తమ** - గదాయుధ = గదాయుధములలో; ఉత్తమ = ఉత్తమమైన; **మదీయవైరిదండోపదండంబుల** - మదీయ = నాయొక్క; వైరి = శత్రువుల; తండ = గుంపులు; ఉపదండంబులన్ = ఉపగుంపులను; **భండనంబునంజండగతింబిండిపిండిగాఁగూశ్మాండవైనాయక** - భండనంబునన్ = యుద్ధములో; చండ = భయంకరమైన; గతిన్ = విదముగ; పిండిపిండిగాన్ = పిండిపిండిగానగునట్లు; కూశ్మాండ = కూష్మాండములు {కూశ్మాండములు - పిశాచబేధము, కూష్మాండములు}; వైనాయక = వైనాయక; **రక్షోభూతగ్రహంబులు** - రక్షః = రాక్షసులు; భూత = భూతములు {భూతములు - పిశాచబేధము}; గ్రహంబులు = గ్రహములు {గ్రహములు - పట్టెడివి, పిశాచబేధము}; **చూర్ణంబులుగాఁగొండొక** - చూర్ణంబులు = పిండి; కాన్ = అగునట్లు; కొండొక = ఒకవిధమైన; **వినోదంబు** - వినోదంబున్ = వినోదమును; సలుపుము = చేయుము; **దరేంద్రంబవైన** - దర = శంఖములలో; ఇంద్రంబవు = శ్రేష్టమైనవానివి; ఐన = అయిన; పాంచజన్యంబ = పాంచజన్యమ; **సర్వలోకజిష్ణుండైన** - సర్వలోకజిష్ణుండు = నారాయణుడు {సర్వలోకజిష్ణుడు - సర్వ (అఖిలమైన) లోక (భువనములను) జిష్ణుండు (వెలిగించెడివాడు) , విష్ణువు}; ఐన = అయిన; **శ్రీకృష్ణునినిఖిలపుణ్యైకసదనవదన** - శ్రీకృష్ణుని = శ్రీకృష్ణుని; నిఖిల = సమస్తమైన; పుణ్య = పుణ్యములకు; ఏక = ఏకైక;

సదన = నివాసమైన; వదన = ముఖమునుండి; **నిష్ఠ్యూతనిశ్వాసాధరవేణుపూరితంబపై** - నిష్ఠ్యూత = వెలువడెడి; నిశ్వాస = నిశ్వాసముతో; అధర = పెదవులనెడి; వేణు = వేణువులచే; పూరితంబవు = ఊదబడెడిదానివి; ఐ = అయ్యి; **యున్మత్త** - ఉన్మత్త = వెఱ్ఱెత్తినట్టి; భూత = భూతములు {భూతములు - పిశాచబేధము}; ప్రేత = ప్రేతములు {ప్రేతములు - పిశాచబేధము}; పిశాచ = పిశాచములు {పిశాచములు - పిశాచబేధము}; **విప్రగ్రహాది** - విప్రగ్రహ = విప్రగ్రహములు {విప్రగ్రహములు - పిశాచబేధము }; ఆది = మొదలగు; క్రూర = క్రూరమైన; **దుర్గ్రహంబులు** - దుర్ = చెడ్డ; గ్రహంబులు = పిశాచములు {గ్రహములు - పట్టెడివి, పిశాచబేధము}; **విద్రావణంబులుగానస్మత్పరవీరమండలంబుల** - విద్రావణంబుల = పారిపోవునవి; కాన్ = అగునట్లు; అస్మత్ = నా యొక్క; పర = శత్రు; వీర = వీరుల; మండలంబులన్ = సమూహముల; **గుండియలతోఁదదీయమానినీదుర్భరగర్భంబులు** - గుండిల = గుండెల; తోన్ = తోపాటు; తదీయ = వారియొక్క; మానినీ = స్త్రీల; దుర్భర = భరింపరాని; గర్భంబులు = కడుపులు; **గర్భస్థార్భకవివర్జితంబులుగానవియ** - గర్భస్థ = కడుపులోనుండెడి; అర్భక = పిండములు; వివర్జితంబు = పోవునట్లు; కాన్ = అగునట్లు; అవియన్ = పగులునట్లు; **బ్రహ్మాండభాండభీకరంబయిన** - బ్రహ్మాండభాండ = బ్రహ్మాండభాండమునకే {బ్రహ్మాండభాండము - సకల లోకములను తనలోగల అతి పెద్దదైన అండ స్వరూప భాండము}; భీకరంబు = భయంకరమైనది; అయిన = ఐన; **భూరినాదంబున** - భూరి = అతిపెద్ద; నాదంబునన్ = శబ్దమును; **మోదింపుమతితీవ్రధారాదళిత** - మోదింపుము = గట్టిగా చేయుము; అతి = మిక్కిలి; తీవ్ర = తీవ్రమైన; దారా = పదునుచే; దళిత = చీల్చబడిన; **నిశాతకోటికఠోర** - నిశాత = రాక్షస; కోటి = సమూహముల; **కంఠకరాళరక్తధారాధౌతమలీమసవిసరంబవయిన** - కంఠ = కంఠములనుండి; కరాళ = వెరపుపుట్టించెడి; రక్త = రక్తపు; ధారా = ధారలచే; ధౌత = తడిసి; మలీమస = మాసి; విసరంబవు = వేయబడినదానివి; అయిన = ఐన; **నందకమహాసి** - నందక = నందకము యనెడి; మహా = గొప్ప; అసి = కత్తులలో; శేఖరంబ = శ్రేష్ఠమైనదానా; **జగదీశప్రేరితంబపై** - జగదీశ = విష్ణుమూర్తిచే; ప్రేరితంబవు = ప్రేరేపింపబడినదానివి; ఐ = అయ్యి; **మద్విద్వేషివిషమ** - మత్ = నా యొక్క; విద్వేష = శత్రువుల; విషమ = కఠినమైన; **వ్యూహంబుల** - వ్యూహంబులన్ = సైనికవ్యూహములను; **మెండుఖండములుగ** - మెండు = అనేకమైన; ఖండములుగ = ముక్కలుగ; **ఖడించి** - ఖండించి = చీల్చి; చెండాడుము = చెండాడుము; **నిష్కళంకనిరాంతక** - నిష్కళంక = మచ్చలేని; నిరాంతక = నాశములేని; **సాంద్రచంద్రమండలపరిమండితసర్వాంగ లక్షణ విచక్షణధర్మనిరతంబవయిన** - సాంద్ర = చిక్కటి; చంద్రమండల = చంద్రబింబములచే; పరిమండిత = చక్కగ యలంకరింపబడిన; సర్వ = అఖిల; అంగ = విభాగముల; లక్షణ = లక్షణములతో; విచక్షణ = విశిష్టతలుగల; ధర్మ = ధర్మబద్ధమైన; నిరతంబవు = శాశ్వతమైనది; అయిన = అయినట్టి; చర్మంబ = కవచమా; **దుర్మదమద్వైరిలోకంబులకు** - దుర్ = చెడ్డ; మద = గర్వముగల; మత్ = నా యొక్క; వైరి = శత్రువుల; లోకంబులు = సమూహముల; కు = కు; **భీకరాలోకంబులను** - భీకర = భయంకరమైన; ఆలోకంబులను = చూపులతో; **సమాకులనిబిడనిరంధ్రనిష్ఠుర తమఃపటలపటుఘటనంబులంగుటిల** - సమ = మిక్కలి; ఆకుల = చీకాకుపెట్టెడి; నిబిడ = దట్టమైన; నీరంధ్ర = చిక్కని; నిష్ఠుర = కఠినమైన; తమస్ = చీకటి; పటల = తెరల; పటు = గట్టి; ఘటనంబులన్ = కార్యములచే; కుటిల = వంచి; పఱుపుము = వేయుము; **నిఖిలపాపగ్రహంబులవలనను** - నిఖిల = సమస్తమైన; పాప = చెడ్డ; గ్రహంబులు =

పిశాచములు; వలనను = మూలమున; సకల = సమస్తమైన; నర = మానవులు; మృగ = జంతువులు; సర్ప = పాములు; క్రోడ = అడవి పందులు; **భూతాదులవలననునగు** - భూత = భూతములు; ఆదుల = మొదలైనవాని; వలనను = మూలమున; అగు = అయిన; భయంబులు = భయములను; పొందకుండ = పొందకుండగ; **భగవన్నామరూపయానదివ్యాస్త్రంబుల** - భగవత్ = భగవంతుని; నామ = నామముల; రూప = రూపములు; యాన = వాహనములు; దివ్య = దివ్యమైన; అస్త్రంబులన్ = అస్త్రములచే; **రక్షించుంగాక** - రక్షించుగాక = కాపాడుగాక; **బృహద్రథంతరాది** - బృహత్ = బృహత్తులు; రథాంతర = రథాంతరములు; ఆది = మొదలైన; **సామంబులచేత** - సామంబుల = సామవేదస్తోత్రముల; చేత = చేత; **స్తోత్రంబుచేయంబడుచున్న** - స్తోత్రంబు = స్తోత్రములు; చేయంబడుచున్న = చేయబడుతున్నట్టి; ఖగేంద్రుండు = గరుత్మంతుడు {ఖగేంద్రుడు - ఖగము (పక్షులలో) ఇంద్రుడు (ఇంద్రునివంటివాడు) , గరుత్మంతుడు}; **రక్షణదక్షుండై** - రక్షణ = కాపాడెడి; దక్షుండు = సమర్థుడు; ఐ = అయ్యి; నన్ను = నన్ను; **రక్షించుఁగాక** - రక్షించుగాక = కాపాడుగాక; **శ్రీహరినామరూప** - శ్రీహరి = విష్ణుమూర్తి యొక్క; నామ = నామములు; రూప = రూపములు; వాహన = వాహనములు; **దివ్యాయుధ** - దివ్య = దివ్యమైన; ఆయుధ = ఆయుధములు; **పారిషదోత్తమ** - పారిషత్ = సేవకులలో; ఉత్తమ = శ్రేష్ఠులు; **ప్రముఖంబులస్మదీయబుద్ధీంద్రియ** - ప్రముఖంబులు = మొదలగుముఖ్యులు; అస్మదీయ = నా యొక్క; బుద్ధీంద్రియ = మతిసమర్థతగలఇంద్రియము {బుద్ధి - మతి (దీని లక్షణములు 1శుశ్రూష 2శ్రవణము 3గ్రహణము 4ధారణము 5ఊహము 6అపోహము 7అర్థవిజ్ఞానము 8తత్త్వజ్ఞానము)}; **మనఃప్రాణంబుల** - మనస్ = మనస్సు; ప్రాణంబులన్ = ప్రాణములను; సంరక్షించు = కాపాడెడి; **భగవంతుండయిన** - భగవంతుండు = భగవంతుడు; అయిన = అయిన; శేషుండు = ఆదిశేషుడు; **సర్వోపద్రవంబుల** - సర్వ = అఖిలమైన; ఉపద్రవంబులన్ = హానులను; నాశంబు = నాశనము; చేయు = చేసెడి; **జగదైక్యభావంబయిన** - జగత్ = జగత్తంతటి; ఐక్యభావము = సంలీనబుద్ధితో; **ధ్యానంబుగలవానికి** - ధ్యానంబుగల = ధ్యానముకలిగిన; వాని = వాని; కి = కి; **వికల్పరహితుండై** - వికల్పరహితుండు = భ్రాంతులులేనివాడు; ఐ = అయ్యి; **భూషణాయుధ** - భూషణ = ఆభరణములు; ఆయుధ = ఆయుధములు; **లింగాఖ్యలగు** - లింగ = సంకేతములు; ఆఖ్యలు = అనబడెడివి; అగు = అయిన; **శక్తులందనమాయచేత** - శక్తులన్ = శక్తులను; తన = తనయొక్క; మాయ = మాయ; చేత = వలన; ధరియించి = ధరించి; తేజరిల్లుచుండు = విలసిల్లెడి; లక్ష్మీకాంతుండు = విష్ణుమూర్తి {లక్ష్మీకాంతుడు - లక్ష్మీదేవి యొక్క కాంతుడు (భర్త), విష్ణువు}; **వికల్పవిగ్రహంబులవలన** - వికల్ప = భ్రాంతుల; విగ్రహంబుల = కలహముల; వలన = నుండి; నన్ను = నన్ను; **రక్షించుఁగాక** - రక్షించుగాక = కాపాడుగాక; **లోకభయంకరాట్టహాసభాసురవదనగహ్వరుండగుచు** - లోక = లోకములకు; భయంకర = భయంకరములైన; అట్టహాస = వికట హాసములచే; భాసుర = ప్రకాశించుతున్న; వదన = ముఖము యనెడి; గహ్వరుండు = గుహగలవాడు; అగుచు = అగుచు; **సమస్తతేజోహరణ** - సమస్త = సమస్తమైన; తేజస్ = తేజస్సులను; హరణ = నాశనముచేయగల; ధురీణ = మిక్కిలి నేర్పుగల; **తేజఃపుంజసంజాతదివ్యనృసింహావతారుండగునప్పరమేశ్వరుండు** - తేజస్ = తేజస్సుల; పుంజ = సమూహములను; సంజాత = పుట్టిన; దివ్య = దివ్యమైన; నృసింహ = నరసింహ; అవతారుండు = అవతారముదాల్చినవాడు; అగు = అయిన; ఆ = ఆ; పరమేశ్వరుండు = విష్ణుమూర్తి; **సర్వదిగ్భాగంబువలన** - సర్వ = అఖిలమైన; దిగ్భాగంబు = దిక్కుల; వలన = వలన; సమస్త = సమస్తమైన;

**బహిరంతరంబులవలన** - బహిర్ = బయటి; అంతరంగంబుల = లోనివాని; వలన = వలన; నన్ను = నన్ను; **రక్షించుచుండుఁగాతమని** - రక్షించుచుండుగాతము = కాపాడుగాక; అని = అని; **నారాయణాత్మకకవచప్రభావంబితిహాస** - నారాయణ = విష్ణుని; ఆత్మక = స్వరూపమైన; కవచ = కవచము యొక్క; ప్రభావంబు = ప్రభావమును; ఇతిహాస = కథా; **రూపంబుననింద్రుండుదెలిసికొని** - రూపంబునన్ = రూపములో; ఇంద్రుండు = ఇంద్రుడు; తెలిసికొని = తెలిసికొని; **ధ్యానంబుచేసి** - ధ్యానంబు = ధ్యానము; చేసి = చేసి; **తద్విద్యాధారణ** - తత్ = ఆ; విద్యా = విద్యను; ధారణ = ధరించుటయొక్క; **మహిమవలననరాతుల** - మహిమ = మహాత్యము; వలనన్ = మూలమున; అరాతులన్ = శత్రువులను; **నిర్జించెంగావుననెవ్వరేని** - నిర్జించె = జయించెను; కావున = అందుచేత; ఎవ్వరేని = ఎవరైనను; **నిర్మలాత్ములగు** - నిర్మల = స్వచ్ఛమైన; ఆత్ములు = మనసుగలవారు; అగు = అయిన; **వారలేతద్విద్యాధారణులై** - వారలు = వారు; ఏతత్ = ఆ యొక్క; విద్య = విద్యను; ధారణులు = ధరించినవారు; ఐ = అయ్యి; **యనుదినంబునుబఠియించిననతి** - అనుదినంబును = ప్రతిదినము; పఠియించినన్ = చదివినచో; అతి = మిక్కిలి; **ఘోరరణంబులనత్యుత్కటసంకటంబులను** - ఘోర = భయంకరమైన; రణంబులన్ = యుద్ధములను; అతి = మిక్కిలి; ఉత్కట = తట్టుకొనలేని; సంకటంబులను = బాధలను; **సర్వగ్రహనిగ్రహకర్మ** - సర్వ = అఖిలమైన; గ్రహ = పట్టిపీడించెడివి; నిగ్రహకర్మ = అడ్డుకొనెడివి యైన హోమములు; **మారణకర్మాది** - మారణకర్మ = మరణకారకమగు హోమములు; ఆది = మొదలగు; **దుష్కర్మజన్యక్లేశంబులను** - దుష్కర్మ = చెడుప్రయోగముల; జన్య = కలిగెడి; క్లేశంబులు = చీకాకులు; వదలి = వదిలిపోయి; **యవ్యాకులమనస్కులై** - అవ్యాకుల = చీకాకులులేని; మనస్కులు = మనసులుగలవారు; ఐ = అయ్యి; **విజయంబునొందుదురు** - విజయంబు = విజయములను; ఒందుదురు = పొందుదురు; మఱియును = ఇంకను; **సర్వరోగంబులకునగమ్యశరీరులై** - సర్వ = సమస్తమైన; రోగంబుల = జబ్బుల; కున్ = కును; అగమ్య = చేరని; శరీరులు = దేహములుగలవారు; ఐ = అయ్యి; **సుఖంబునొందుదురు** - సుఖంబున్ = సౌఖ్యములను; ఒందుదురు = పొందెదరు; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

6-308-| **అతిభక్తిఁగౌశికుండను** - అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; కౌశికుండు = కౌశికుడు; అను = అనెడి; **బ్రాహ్మణుఁడుదొల్లి** - బ్రాహ్మణుడు = బ్రహ్మణుడు; తొల్లి = పూర్వము; **యీ** - ఈ = ఈ; విద్య = విద్యను; ధరియించి = ధరించి; **యెలమి** - ఎలమిన్ = వికాసముతో; మించి = అతిశయించి; **మరుభూమియందు** - మరుభూమి = శ్మశానము; అందు = లో; **నిర్మలచిత్తుఁడై** - నిర్మల = స్వచ్ఛమైన; చిత్తుడు = మనసుగలవాడు; ఐ = అయ్యి; **యోగధారణంబున** - యోగధారణంబునన్ = యోగధారణద్వారా; బిట్టు = శీఘ్రమే; **తనువు** - తనువున్ = దేహమును; విడిచె = వదలెను; **దానిపైనొకఁడు** - దాని = దాని; పైన్ = మీద; ఒకడు = ఒకడు; **గంధర్వవరేణ్యుండు** - గంధర్వ = గంధర్వులలో; వరేణ్యుండు = శ్రేష్ఠుడు; **చిత్రరథాఖ్యుఁడజేయుఁడొంటి** - చిత్రరథ = చిత్రరథుడు; ఆఖ్యుడు = అనబడెడివాడు; అజేయుడు = జయింపరానివాడు; ఒంటిన్ = ఒంటరిగా; **చదలఁజనంగఁదచ్ఛాయ** - చదలన్ = ఆకాశమున; చనంగ = వెళుతుండగ; తత్ = ఆ; ఛాయ = నీడ; **తదస్థిపైఁగదసిననాతఁడుగళవళించి** - తత్ = ఆ; అస్థి = ఎముక; పైన్ = మీద; కదిసిన = చేరగా; ఆతడు = అతడు; కళవళించి = తొట్రుపడి;

6-308.1-| యువిదపిండుతోడ - ఉవిద = స్త్రీల; పిండు = గుంపు; తోడన్ = తోటి; నవవిమానముతోడఁదనదు - నవ = కొత్త; విమానము = విమానము; తోడన్ = తోటి; తనదు = తనయొక్క; విద్యతోడ - విద్య = జ్ఞానము; తోడన్ = తోటి; ధరణిఁద్రెళ్ళి - ధరణిన్ = భూమిపైన; త్రెళ్ళి = తూలిపడిపోయి; తిరిగి = మరల; లేవలేక = లేవలేక; తికమకగుడువంగ - తికమక = తొట్రుపాటు; కుడువంగ = పడుతుండగ; వాలఖిల్యమౌని - వాలఖిల్య = వాలఖిల్యుడు యనెడి; మౌని = ముని; వానిఁజూచి - వానిన్ = వానిని; చూచి = చూసి;

6-309-| నారాయణకవచసమాధారణపుణ్యాస్థి - నారాయణకవచ = నారాయణకవచమును; సమ = మిక్కిలిగ; ధారణ = ధరించిన; పుణ్య = పుణ్యుని; అస్థి = ఎముక; దీని = దీని; దగ్గఱ = వద్ద; నీకుంగూరెడినె - నీ = నీ; కున్ = కు; కూరెడినే = ఘటించసాధ్యమా; విష్ణుభక్తుల - విష్ణు = విష్ణుమూర్తి యొక్క ; భక్తులన్ = భక్తులను; వారక = విడువక; చేరంగనెట్టివారికిఁదరమే - చేరంగ = దగ్గరకువెళ్ళుటకు; ఎట్టి = ఎటువంటి; వారికిన్ = వారికైనను; తరమె = సాధ్యమా;

6-310-| సంధించి = కూర్చి; నీయంగకసంధులెల్లన్ - నీ = నీ యొక్క; అంగక = దేహముయొక్క; సంధులు = సంధులు; ఎల్లను = అన్నిటిని; బంధించి = బంధించి; తన్మంత్రబలంబు - తత్ = ఆ; మంత్ర = మంత్రము యొక్క; బలంబు = బలము; పేర్మిన్నందంబు - పేర్మిన్ = అతిశయము; అందంబున్ = కూడిక; మాన్పింపఁదదన్యమేదీ - మాన్పింపన్ = ఆపుటకు; తత్ = దానికి; అన్యము = ఇతరము; ఏది = ఏదికలదు; సింధుప్రవాహోన్నతిచేతఁదీరున్ - సింధు = సిందునది; ప్రవాహ = ప్రవాహజలము యొక్క; ఉన్నతి = గొప్పదనముచేత; తీరున్ = తీరును;

6-311-| కావుననీ - కావునన్ = అందుచేత; ఈ = ఈ; పుణ్యశల్యంబులు - పుణ్య = పుణ్యవంతమైన; శల్యంబులు = ఎముకలు; భక్తియుక్తుండవై - భక్తి = భక్తితో; యుక్తుండవు = కూడినవాడవు; ఐ = అయ్యి; కొనిపోయి = తీసుకెళ్ళి; ప్రాఙ్ముఖంబునఁబ్రవహించెడు - ప్రాక్ = తూర్పు; ముఖంబున్ = వైపునకు; ప్రవహించెడు = ప్రవహించేటటువంటి; సరస్వతీజలంబుల - సరస్వతి = సరస్వతినది యొక్క ; జలంబులన్ = నీటిలో; నిక్షేపణంబుజేసి - నిక్షేపణంబు = నిమజ్జనము; చేసి = చేసి; కృతస్నానుండవై - కృత = చేసిన; స్నానుండవు = స్నానముచేసినవాడవు; ఐ = అయ్యి; యాచనంబుచేసిన - ఆచమనంబు = ఆచమనము {ఆచమనము - మంత్రపూర్వకముగ అరచేత జలము తీసుకొనెడి వైదిక ధర్మము}; చేసిన = చేసినచో; నీసర్వాంగబంధనంబులుడుగుననిననతండట్ల - నీ = నీ యొక్క; సర్వ = అఖిలమైన; అంగ = అవయవముల; బంధనంబులు = బంధములు; ఉడుగును = విడుచును; అనినన్ = అనగా; అతండు = అతడు; అట్ల = ఆ విధముగ; చేసి = చేసి; తనవిమానంబెక్కి - తన = తన యొక్క ; విమానంబు = విమానమును; ఎక్కి = అధిరోహించి; నిజస్థానంబునకరిగెఁగావున - నిజ = తన; స్థానంబున్ = నివాసస్థానమున; కు = కు; అరిగెన్ = వెళ్ళెను; కావున = అందుచేత;

6-312-| అనుదినము = ప్రతిదినము; **దీనినెవ్వరు** - దీనిన్ = దీనిన్; ఎవ్వరు = ఎవరైనా; **వినిరేనిఁబఠించిరేని** - వినిరేని = విన్నట్లయితే; పఠించిరేని = చదివిరేని; **విస్మయమొదవన్** - విస్మయము = ఆశ్చర్యము; ఒదవన్ = కలుగునట్లు; **ఘనభూతజాలమెల్లను** - ఘన = గొప్ప; భూత = జీవ; జాలము = సమూహములు; ఎల్లను = అన్నియును; మునుకొని = పూని; **వారలనుగాంచి** - వారలను = వారిని; కాంచి = చూసి; మ్రొక్కుచునుండున్ = పూజించుచుండును;

6-313-| **విశ్వరూపువలననైశ్వర్యకరమైన** - విశ్వరూపు = విశ్వరూపుని; వలన = వలన; ఐశ్వర్య = ఐశ్వర్యమును; కరము = కలిగించెడిది; ఐన = అయిన; **యిట్టి** - ఇట్టి = ఇటువంటి; **విద్యఁదాల్చి** - విద్య = విద్యను; తాల్చి = ధరించి; **యింద్రుఁడపుడు** - ఇంద్రుడు = ఇంద్రుడు; అపుడు = అప్పుడు; **మూఁడులోకములకు** - మూడులోకముల్ = ముల్లోకముల; కున్ = కు; **ముఖ్యమైనట్టి** - ముఖ్యము = కామింపదగినది; ఐనట్టి = అయినట్టి; **శ్రీననుభవించి** - శ్రీ = ఐశ్వర్యములను; అనుభవించి = అనుభవించి; **మించెనధికమహిమ** - మించెన్ = అతిశయించెను; అధిక = అధికమైన; మహిమ = గొప్పదనముతో;

6-314-| భూపాల = రాజా; **యా** - ఆ = ఆ; **విశ్వరూపునకరుదైన** - విశ్వరూపున్ = విశ్వరూపుని; కు = కి; అరుదు = అద్భుతము; ఐన = అయిన; తలలు = శిరస్సులు; **మూఁడనువొందఁగలిగి** - మూడున్ = మూడు (3); అనువొంద = అనుకూలముగ; కలిగి = ఉండి; **యుండు** - ఉండున్ = ఉండును; **నొరిది** - నొరిదిన్ = వరుసగా; **సురాపానసోమపానంబులునన్నాదమనఁగనునమరవరులతోఁగూడి** - సుర = సుర; పాన = తాగుటకు; సోమ = సోమరసము; పానంబులున్ = తాగుటలు; అన్న = అన్నమును; ఆదమనన్ = తినుటకు; కను = కోసము; అమర = దేవతలలోని; వరుల = శ్రేష్ఠుల; తోన్ = తోటి; కూడి = కలిసి; భుజియించి = తినుచు; తూకొని = పూని; **వారితో** - వారి = వారి; తోన్ = తోటి; **యజ్ఞభాగంబు** - యజ్ఞ = యజ్ఞములలోని హవిస్ యందలి ; భాగంబు = భాగమును; **ప్రత్యక్షమొంది** - ప్రత్యక్షమున్ = ప్రత్యక్షముగ; ఒంది = పొంది; కైకొనుచుండి = స్వీకరించుచూ; **దుష్కర్ముఁడై** - దుష్ = చెడ్డ; కర్ముడు = పనులు చేయువాడు; ఐ = అయ్యి; **యా** - ఆ = ఆ; యజ్ఞ = యజ్ఞములలోని హవిస్ యందలి; భాగంబు = భాగములను; **రాక్షసప్రవరులకునుదల్లిమీఁదగలుగు** - రాక్షస = రాక్షసులలో; ప్రవరుల్ = శ్రేష్టుల; కును = కు; తల్లి = తల్లి; మీద = పైన; కలుగు = ఉండెడి;

6-314.1-| **తాత్పర్యవశమున** - తాత్పర్య = వాత్సల్యము; వశమున = మూలమున; **దివిజవరుల** - దివిజ = దేవతా; వరులన్ = శ్రేష్టుల; **మొఱఁగి** - మొఱగి = కనుగప్పి; తెచ్చి = తీసుకొనివచ్చి; **యిచ్చునది** - ఇచ్చున్ = ఇచ్చును; అది = దానిని; **యెఱింగి** - ఎఱింగి = తెలిసి; **యింద్రుఁడతిభీతచిత్తుఁడై** - ఇంద్రుడు = ఇంద్రుడు; అతి = మిక్కిలి; భీత = భయపడుతున్న; చిత్తుడు = మనసుగలవాడు; ఐ = అయ్యి; **తనకుఁగానియతని** - తన = తన; కున్ = కు; కాని = అంగీకారముకాని; అతని = అతని; **తలలుద్రుంచె** - తలలు = శిరస్సులను; త్రుంచె = ఖండించెను;

6-315-| **భాసురుఁడనక** - భాసురుడు = తేజస్సుగలవాడు; అనక = అనిచూడక; **మహాత్మాగ్రేసరుఁడనకతఁడు** - మహాత్మా = మహాత్ములలో; అగ్రేసరుడు = బహుగొప్పవాడు; అనక = అనిచూడక; అతడు = అతడు; **పూర్వకృతకర్మగతిన్** - పూర్వ = పూర్వము; కృత = చేసిన; కర్మ = కర్మముల; గతిన్ = వేగముచేత; **వేసరుఁడనక** - వేసరుడు = బాధింపబడినవాడు; అనక = అనిచూడక; **మహేంద్రుఁడు** - మహేంద్రుడు = ఇంద్రుడు; భూసురు = బ్రాహ్మణుని; **తలలపుడు** - తలలు = తలలు; అపుడు = అప్పుడు; **రోషమునఁదెగనడిచెన్** - రోషమున = కోపముతో; తెగన్ = తెగునట్లు; అడిచెన్ = కొట్టెను;

6-316-| **ఇట్లయ్యింద్రుఁడు** - ఇట్లు = ఈ విధముగా; ఆ = ఆ; ఇంద్రుడు = ఇంద్రుడు; క్రోధంబు = కోపమును; **సహింపంజాలక** - సహింపజాలక = పట్టుకొనలేక; **విశ్వరూపుతలలు** - విశ్వరూపు = విశ్వరూపుని; తలలు = తలకాయలను; **ఖడ్గంబునందెగనడచిన** - ఖడ్గంబునన్ = కత్తితో; తెగనడచిన = ఖండించివేయగా; **సోమపానంబు** - సోమ = సోమమును; పానంబు = తాగుట; **చేయుశిరంబు** - చేయు = చేసెడి; శిరంబు = తల; **కపింజలంబయ్యె** - కపింజలంబు = వానకోయిల, కముజుపిట్ట; అయ్యె = అయ్యెను; **సురాపానంబు** - సుర = సుర; పానంబు = తాగుట; **చేయుశిరంబు** - చేయు = చేసెడి; శిరంబు = తల; **కలవింకంబయ్యె** - కలవింకంబు = ఊరపిచ్చుక; అయ్యె = అయ్యెను; అన్నంబు = ఆహారమును; **భక్షించుశిరంబు** - భక్షించు = తినెడి; శిరంబు = తల; తిత్తిరి = తీతువు పిట్ట; **యయ్యెనిట్లు** - అయ్యె = అయ్యెను; ఇట్లు = ఈ విధముగా; **త్రివిధపక్షిస్వరూపంబుదాల్చి** - త్రి = మూడు; విధ = రకముల; పక్షి = పక్షుల; రూపంబు = రూపములను; తాల్చి = ధరించి; బ్రహ్మహత్య = బ్రహ్మహత్యాదోషము {బ్రహ్మహత్య - బ్రాహ్మణుని చంపిన పాతకము}; **యేతెంచి** - ఏతెంచి = వచ్చి; **యింద్రునిఁజుట్టుకొని** - ఇంద్రుని = ఇంద్రుని; చుట్టుకొని = చట్టుముట్టి; **తమ్ముఁబరిగ్రహింపుమని** - తమ్ము = తమను; పరిగ్రహింపుము = స్వీకరింపుము; అని = అని; **నిర్బంధింపనపుడింద్రుడతిభీతచిత్తుండై** - నిర్బంధింపన్ = బలవంతపెట్టగా; అపుడు = అప్పుడు; ఇంద్రుడు = ఇంద్రుడు; అతి = మిక్కిలి; భీత = భయపడినవాడు; ఐ = అయ్యి; **త్రిలోకనాయకుండైనన్** - త్రిలోక = ముల్లోకములకు; నాయకుండు = ప్రభువు; ఐనన్ = అయినప్పటికిని; **దానిందప్పించుకొనంజాలక** - దానిన్ = దానిని; తప్పించుకొనంజాలక = తప్పించుకోలేక; **యంజలియొగ్గి** - అంజలి = నమస్కారము; ఒగ్గి = చేసి; **యమ్మహాదోషంబుఁగైకొని** - ఆ = ఆ; మహా = గొప్ప; దోషంబున్ = పాతకమును; కైకొని = చేపట్టి; **తద్దోషంబొక్క** - తత్ = ఆ; దోషంబున్ = దోషమును; ఒక్క = ఒక; **సంవత్సరంబనుభవించి** - సంవత్సరంబు = సంవత్సరము; అనుభవించి = అనుభవించి; **యంతంబాపుకొనువాఁడై** - అంతం = తరువాత; పాపుకొనువాడు = పోగొట్టుకోగోరినవాడు; ఐ = అయ్యి; **భూజలవృక్షస్త్రీలంబ్రార్థించి** - భూ = భూమిని; జల = నీటిని; స్త్రీలన్ = స్త్రీలను; ప్రార్థించి = వేడుకొని; **మద్దురితంబు** - మత్ = నా యొక్క ; దురితంబు = పాతకమును; **చతుర్విధంబులంబుచ్చికొనుండనిన** - చతుర్విధంబులన్ = నాలుగు భాగములుగా ; పుచ్చుకొనుండు = తీసుకొనుడు; అనిన = అనగా; భూమి = భూమి; **తనయందుఁజేయంబడినఖాతంబు** - తన = తన; అందు = పైన; చేయంబడిన = చేసిన; ఖాతంబు = గొయ్యి; తనంతన = దానంతటదే; **పూడునట్టి** - పూడున్ = పూడ్చుకుపోయే; అట్టి = అటువంటి; వరంబును = వరమును; జలంబు = నీరు; **సర్వంబుదనయందుబ్రక్షాళితంబైనంబావనంబగునట్టి** - సర్వంబు = అఖిలమైనవియును; తన = తన; అందు = లో;

ప్రక్షాళితంబు = కడిగబడినది; ఐనన్ = అయినచో; పావనంబు = పరిశుద్దమైనది; అగునట్టి = అయ్యేడి; వరంబును = వరమును; వృక్షంబులు = చెట్లు; భేదింపంబడి = కొట్టివేయబడినను; **పునఃప్రరోహంబుగలుగు** - పునః = మరల; ప్రరోహంబు = చిగురించ; కలుగు = కలగెడి; వరంబును = వరమును; **స్త్రీలెల్లపుడుందమకుగామసుఖంబుగలుగునట్టి** - స్త్రీలు = స్త్రీలు; ఎల్లప్పుడు = అనవరతము; తమ = తమ; కు = కు; కామసుఖంబు = కామసుఖము; కలుగు = కలిగే; అట్టి = అటువంటి; **వరంబునుగోరిననతండట్లకానొసంగిననతని** - వరంబును = వరమును; కోరిన = కోరుకొనగా; అతండు = అతడు; అట్ల = అలానే; కాన్ = అగునట్లు; ఒసంగినన్ = వరమియ్యగ; అతని = అతని యొక్క; దుష్కృతంబు = పాపము; **ధరణినెఱియలూషరక్షేత్రంబుల** - ధరణిన్ = భూమిపై; నెఱియలు = బీటలు; ఊషర = చవిటి; క్షేత్రంబులు = పర్రలు; **విధంబునననుదకంబు** - విధంబునను = రూపములోను; ఉదకంబు = నీరు; **బుద్బుదఫేనరూపంబునను** - బుద్బుధ = బుడగలు; ఫేన = నురుగ; రూపంబునను = రూపములోను; మహీరుహంబులు = చెట్లు; నిర్యాస = మానిబంక, జిగురు; **భావంబునననునింతులు** - భావంబునను = రూపములోను; ఇంతులు = స్త్రీలు; **రజోవికారంబుననునిట్లు** - రజోవికారంబునను = నెలసరిస్రావములవలెను; ఇట్లు = ఈ విధముగా; **చతుర్భాగంబులంబంచికొనిరి** - చతుర్భాగంబులన్ = నాలుగు భాగములుగా; పంచికొనిరి = పంచుకొన్నారు; అంత = అంతట;

6-317-| **హతపుత్రుండగు** - హత = చంపబడ్డ; పుత్రుండు = కుమారుడు కలవాడు; అగు = అయిన; **విశ్వరూపజనకుండా** - విశ్వరూప = విశ్వరూపుని; జనకుండు = తండ్రి; ఆ = ఆ; త్వష్ట = త్వష్ట; **దుఃఖాయతోద్ధతరోషానలదహ్యమానుఁ డగుచుం దానింద్రుపై** - దుఃఖ = దుఃఖముచే; ఆయత = కలిగిన; ఉద్ధతర = మిక్కిలి అతిశయించిన {ఉద్ధము - ఉద్ధతరము - ఉద్ధతమము}; రోష = క్రోధము యనెడి; అనల = అగ్నిచే; దహ్యమానుడు = కాలిపోవువాడు; అగుచున్ = అగుచూ; తాన్ = తను; ఇంద్రు = ఇంద్రుని; పైన్ = మీద; మారణ = హింసించుటకై; **క్రతుహోమంబొనరింపనందుఁబొడమెంగల్పాంతకాకార విశ్రుత** - క్రతు = చేసెడి; హోమంబు = హోమము; ఒనరింప = చేయగా; అందున్ = దానిలో; పొడమెన్ = జనించెను; కల్పాంత = విలయము యొక్క; ఆకార = ఆకారముగల; విశ్రుత = ప్రసిద్ధమైన; **కీలానలనిష్ఠురేక్షణగుణక్షుభ్యత్రిలోకోగ్రుఁడై** - కీల = మంటలతోకూడిన; అనల = నిప్పు వంటి; నిష్ఠుర = కఠినమైన; ఈక్షణ = చూచెడి; గుణ = గుణముచే; క్షుభ్యత్ = క్షోభింపజేసిన; త్రిలోక = ముల్లోకములకు; ఉగ్రుడు = క్రోధముగలవాడు; ఐ = అయ్యి;

6-318-| **యుగముద్రుంగెడునాఁడు** - యుగము = యుగములు; త్రుంగెడు = అంతమగు; నాడు = సమయమునందు; **జగములు పొలియించునంతకుమూర్తిపైనింత** - జగములు = లోకములు; పొలియించు = సంహరించెడి; అంతకుమూర్తి = హరుని, యముని {అంతకుమూర్తి - అంతకు (అంతముచేసెడి) మూర్తి (స్వరూపము), యముడు, హరుడు}; పైన్ = మీద; ఇంత = ఇంతపెద్ద; **యగుచుఁబఱపునుబొడువునుబ్రతిదినంబునునొక్క** - అగుచున్ = అగుచు; పఱపును = లావు; పొడువును = పొడుగు; ప్రతిదినము = దినదినమునకు; ఒక్క = ఒక; **శరపాతమంగంబు** - శరపాతము = బాణముపడుదూరమంత; అంగంబు = దేహము; **విరివిగొనుచుఁగడు** - విరివిగొనుచున్ = పెద్దదగుచు; కడు = మిక్కలి; **దగ్ధశైలసంకాశదేహము నందుఁగరము** - దగ్ధ = కాలిబొగ్గయిన; శైల = కొండశిఖరము; సంకాశ = వంటి; దేహము = శరీరము; అందున్ = మీద;

సంధ్యారాగకాంతిబెరయ - సంధ్యారాగ = సంధ్యారాగపు; కాంతి = ప్రకాశము; పెరయ = అతిశయించగా; మునుగాఁకరాగిచేఁగనుమించు - మునున్ = ముందే; కాక = ఎర్రగాకాల్చిన; రాగి = రాగి; చే = చేత; కనుమించు = చూడమిక్కిలి; మించులఁగఱకుమీసలు - మించులన్ = మెఱుపుతీగలవంటి; కఱకు = బిరుసైన; మీసలు = మీసములు; కచాగ్రములు - కచ = వెంట్రుకల; అగ్రములు = చివర్లు; మెఱయఁజండ - మెఱయన్ = మెరుస్తుండగా; చండ = భయంకరమైన;

6-318.1-| మధ్యాహ్నమార్తాండమండలోగ్ర - మధ్యాహ్న = మధ్యాహ్నపు; మార్తాండ = సూర్యుని; మండల = మండలమువలె; ఉగ్ర = తీవ్రమైన; చటులనిష్ఠురలోచనాంచలవిధూత - చటుల = భయంకరమైన; నిష్ఠుర = కఠినమైన; లోచన = కన్నుల; అంచల = అంచులనుండి; విధూత = ఎగరగొట్టబడిన; దశదిశాభాగుఁడుజ్జ్వలతర - దశదిశాభాగుండు = పదిదిగ్భాగములుకలవాడు; ఉజ్జ్వలతర = మిక్కలి ఉజ్జ్వలమైన {ఉజ్జ్వలము - ఉజ్జ్వలతరము - ఉజ్జ్వలతమము }; కరాళ = వంపులుతిరిగిన; భిదురసునిశితదంష్ట్రోరువదనగుహుఁడు - భిదుర = వజ్రాయుధము వంటి ; దంష్ట్ర = దంతములుగల; ఉరు = పెద్ద; వదన = నోరు యనెడి; గుహుండు = గుహగలవాడు;

6-319-| నింగికి - నింగి = ఆకాశమున; కి = కు; నేలకుంబొడవు - నేల = భూమి; కున్ = కి; పొడవు = పొడుగు; నిచ్చలమై - నిచ్చలము = నిశ్చయముగ సరిపడెడివాడు ; ఐ = అయ్యి; శిఖలందుఁబర్వునుత్తుంగతరాగ్నిజాలములఁదొట్రిలుచున్ - శిఖలు = శిరసునందలి జటలు ; అందున్ = లో; పర్వున్ = పరచుకొనెడి; ఉత్తుంగతర = మిక్కలి ఎత్తైన; అగ్ని = అగ్ని; జాలములు = మంటలు; తొట్రిలుచున్ = తుళ్ళుతుండగా; గ్రహపంక్తి - గ్రహ = గ్రహముల; పంక్తి = సమూహము; జాఱ - జాఱన్ = జారిపోగా; నిస్సంగకరాళ - నిస్సంగ = చిందరవందరైన; కరాళ = వంపులుతిరిగిన; శాతఘనసద్ఘృణిమండలచండశూలముప్పొంగుచుఁగేల - శాత = పదునైన; ఘనసత్ = అతిగొప్ప; ఘృణి = కాంతుల; మండల = సమూహములుగల; చండ = భయంకరమైన; శూలమున్ = శూలమును; ఉప్పొంగుచు = ఉత్సాహముతో; కేలన్ = చేతిలో; లీలఁగొని - లీలన్ = క్రీడవలె; కొని = తీసుకొని; భూమి = భూమి; చలింపఁగ - చలింపగన్ = అదురిపోవునట్లు; సోలియాడుచున్ - సోలియాడన్ = ఊగిపోతూ;

6-320-| వదలక = ఎడతెగకుండ; విరివిగా = పెద్దగా; వదనంబుఁదెఱచుచునాకాశమంతయునప్పళించుఁగడనాల్క - వదనంబు = నోరు; తెఱచుచు = తెరుస్తూ; ఆకాశము = ఆకాశము; అంతయున్ = అంతటిని; అప్పళించున్ = చప్పరించును; కడన్ = చివరకు; నాల్కన్ = నాలుకను; నిగిడించి = చాపి; గ్రహతారకంబుల - గ్రహ = గ్రహముల; తారకంబుల = తారకలయొక్క; నయమెల్ల - నయము = చక్కదనము; ఎల్ల = అంతయును; దిగజాఱ = తరగిపోవునట్లు; నాకి = నాకి; విడుచునలవోకయునుబోలెనట్టహాసము - విడుచున్ = విడిచిపెట్టును; అలవోకయును = అలవోకగా; పోలెన్ = చేసినట్లు; అట్టహాసము = భయంకరముగనవ్వుట; చేసి = చేసి; మెఱసి = అతిశయించి; లోకములెల్ల - లోకములు = లోకములు; ఎల్లన్ = అఖిలమును; మ్రింగఁజూచుఁదనరు - మ్రింగన్ = మింగేయాలని; చూచున్ = చూచును; దిగ్దంతి =

దిగ్గజముల; దంతములు = దంతములు; **చెక్కలువాఱనుగ్రదంష్ట్రలుద్రిప్పునుక్కుమిగిలి** - చెక్కులువాఱ = పగిలిపోవునట్లుగ; ఉగ్ర = భయంకరమైన; దంష్ట్రలు = దంతములు; త్రిప్పున్ = కదిలించును; ఉక్కుమిగిలి = అతిశయించి;

6-320.1-| **త్వష్టబలితంపుఁదపమునఁబుష్టినొంది** - త్వష్ట = త్వష్టమనువు యొక్క; బలితంపు = బలమైన; తపమునన్ = తపస్సువలన; పుష్టిన్ = బలమును; ఒంది = పొంది; **యఖిలలోకంబులెల్లఁదానాక్రమించె** - అఖిల = సమస్తమైన; లోకంబుల = లోకములను; ఎల్లన్ = అన్నిటిని; తాన్ = అతను; ఆక్రమించె = జయించెను; **వృత్రనాముండు** - వృత్ర = వృత్రుడు; నాముండు = అనెడి పేరుగలవాడు; **దేవతాశత్రుఁడగుచు** - దేవతా = దేవతలకు; శత్రుడు = శత్రువు; అగుచున్ = అగుచు; **దారుణాకారుఁడఖిలదుర్దముఁడు** - దారుణ = భయంకరమైన; ఆకారుడు = ఆకారముగలవాడు; అఖిల = సర్వులకు; దుర్దముడు = జయింపరానివాడు; మెఱసె = అతిశయించెను;

6-321-| అట్టి = అటువంటి; **వృత్రునిమీఁద** - వృత్రుని = వృత్రుడి; మీద = పైని; **దేవతలల్కతోఁబెనుమూఁకలై** - దేవతలు = దేవతలు; అల్క = కోపము; తోన్ = తోటి; పెను = పెద్దపెద్ద; మూకలు = గుంపులుకట్టినవారు; ఐ = అయ్యి; చుట్టిముట్టి = చుట్టిముట్టి; **మహాస్త్రవిద్యలు** - మహా = గొప్ప; అస్త్ర = అస్త్రముల; విద్యలు = విద్యలను; చూపి = ప్రదర్శించి; **యేపుననేయనా** - ఏపునన్ = విస్తారముగా; ఏయన్ = వేయగా; ఆ = ఆ; **గొట్టువీరుఁడు** - గొట్టు = దుష్ట; వీరుడు = వీరుడు; **వారలేసిన** - వారలు = వారు; ఏసిన = వేసిన; **క్రూరశస్త్రములన్నియుంజుట్టిపట్టుక** - క్రూర = భయంకరమైన; శస్త్రములు = శస్త్రములు; అన్నియున్ = సర్వమును; చుట్టిపట్టుక = కలిపిచుట్టి; మ్రింగి = మింగేసి; **శూరత** - శూరతన్ = శౌర్యముతో; **జోకనార్చె** - జోకనార్చెన్ = గర్జించెను {జోకనార్చు - జోకను (ఉత్సాహముతో) అర్చు (అరచుట) గర్జించు}; **మహోగ్రుఁడై** - మహా = గొప్ప; ఉగ్రుడు = భయంకరుడు; ఐ = అయ్యి;

6-322-| **భక్షితదివ్యాస్త్రుండగు** - భక్షిత = మింగిన; దివ్య = దివ్యమైన; అస్త్రుండు = అస్త్రములుగలవాడు; అగు = అయిన; **రక్షోనాయకునినమరరాజప్రముఖుల్** - రక్షస్ = రాక్షస; నాయకుని = ప్రభువును; అమరరాజ = ఇంద్రుడు; ప్రముఖుల్ = మొదలగుముఖ్యులు; వీక్షింప = చూడ; వెఱచి = భయపడి; పఱచిరి = పారిపోయిరి; **రక్షకుఁజింతించుకొనుచు** - రక్షకున్ = కాపాడేవానికై; చింతించుకొనుచు = ఆలోచించుకొనుచు; **రయమొప్పారన్** - రయము = వేగమును; ఒప్పారన్ = ఒప్పుచుండగా;

6-323-| ఇట్లు = ఈ విధముగ; **సర్వసాధనంబులతోడ** - సర్వ = సమస్తమైన; సాధనంబుల = ఆయుధముల; తోడ = తోటి; **సాధుజనంబుల** - సాధు = దేవతా; జనంబులన్ = జనులను; **వృత్రాసురుండు** - వృత్ర = వృత్రుడు యనెడి; అసురుండు = రాక్షసుడు; **మ్రింగిననచ్చరుపడి** - మ్రింగినన్ = మింగివేయగా; అచ్చరుపడి = ఆశ్చర్యపోయి; చేయునది = చేయగలది; లేక = లేక; **తత్తేజోవిశేషవిభవంబునకు** - తత్ = అతని; తేజః = తేజస్సు యొక్క; విశేష = విశిష్టమైన; విభవంబున్ = వైభవమున; కున్ = కు; **భయంబునొంది** - భయంబున్ = భయమును; ఒంది = పొంది; కందిన = తపించిన; **డెందంబునంగుందుచుంబురందర** - డెందంబునన్ = హృదయమునందు; కుందుచు = బాధపడుతు; పురంధర =

ఇంద్రుడు; ప్రముఖులార్తరక్షకుండగు - ప్రముఖుల్ = మొదలగుముఖ్యులు; ఆర్త = దుఃఖము చెందినవారిని; రక్షకుడు = కాపాడెడివాడు; అగు = అయిన; పుండరీకాక్షునకుంగుయ్యిడువారలై - పుండరీకాక్షున్ = నారాయణుని; కున్ = కి; కుయ్యిడు = మొరపెట్టుకొను; వారలు = వారు; ఐ = అయ్యి;

6-324-| వీఁడు - వీడు = ఇతడు; కడు = మిక్కిలి; దుర్దముఁడు - దుర్దముడు = ఓడింపరానివాడు; వాఁడిమనకైదువులు - వాడి = పదునైన; మన = మనయొక్క; కైదువులు = ఆయుధములు; వాఁడిచెడఁగా - వాడి = గొప్పదనము; చెడగ = పాడైపోవునట్లు; మెసవి = తినేసి; యీడుగనకున్నాఁడేడబ్రతుకింకఁబెనుఁగీడు - ఈడు = సరిసాటివారు; కనక = కనబడక; ఉన్నాడు = ఉన్నాడు; ఏడ = ఎక్కడ; బ్రతుకు = బతుకుటకుగలదు; ఇంక = ఇంక; పెను = పెద్ద; కీడు = ఆపద; పొడమెన్ = కలిగెను; మనకుఁదోడుపడనొక్కరుఁడు - మన = మన; కున్ = కు; తోడుపడ = సహాయముచేయ; ఒక్కరుడున్ = ఇంకెవ్వరును; లేఁడు - లేడు = లేరు; హరిదక్కన్ - హరి = నారాయణుడు; తక్కన్ = తప్పించి; వేఁడుదము - వేడుదము = వేడుకొనెదము; శ్రీధరునిఁగూడుదుము - శ్రీధరునిన్ = విష్ణుమూర్తిని {శ్రీధరుడు - శ్రీ (లక్ష్మీదేవిని) (వక్షమున) ధరుడు (ధరించినవాడు), విష్ణువు}; కూడుదము = కలసెదము; సద్భటులఁబాడుదము - సద్భటులన్ = సుసేవకులను; పాడుదము = ఆలపించెదము; గీతములజాడపడునంతన్ - గీతములన్ = కీర్తనలను; జాడపడునంతన్ = కనబడువరకు; వీఁడు - వీడు = ఇతడు; చెడుత్రోవ - చెడు = నాశనమగు; త్రోవ = దారి; దయతోడనెఱిగించు - దయ = కృప; తోడన్ = తోటి; ఎఱిగించు = తెలుపును; ఘనుఁడోడక - ఘనుడు = గొప్పవాడు (నారాయణుడు); ఓడక = అవశ్యము; సురాలయము = స్వర్గము {సురాలయము - సురల (దేవతల) ఆలయము (నివాసము) , స్వర్గము}; పాడుపడదింకన్ - పాడుపడదు = పాడైపోదు; ఇంకన్ = ఇక;

6-325-| అని = అని; తలపోయుచుఁదమలో - తలపోయుచున్ = అనుకొనుచు; తమలోన్ = తమలోతాము; మునుకుచుఁదికమకలుగొనుచు - మునుకుచున్ = సంతాపించుచు; తికమకలుగొనుచు = తిరమకపడుతు; మురరిపుకడకున్ - మురరిపు = విష్ణుమూర్తి; కడ = వద్ద; కున్ = కి; గునుకుచుఁదినుకుచుఁనేగిరి - కునుకుచున్ = తూగుతూ; తినుకుచున్ = ముక్కుతూ; ఏగిరి = వెళ్లిరి; ఘనరాక్షసుఁగన్న - ఘన = గొప్ప; రాక్షసు = రాక్షసుని; కన్న = చూసిన; కన్నుఁగవబెగ్గిలఁగన్ - కన్ను = కళ్ళు; గవ = రెండు; బెగ్గిలన్ = భీతిచెందగా;

6-326-| ఇట్లు = ఈ విధముగ; భయార్తులై - భయ = భయముచే; ఆర్తులు = బాధపడువారు; ఐ = అయ్యి; యమర్త్యవ్రాతంబు - అమర్త్య = దేవతా {అమర్త్యులు - మరణములేనివారు, దేవతలు}; వ్రాతంబు = సమూహము; చనిచని = వెళ్లి; ముందటనభంగ - ముందటన్ = ఎదురుగ; అభంగ = భంగపాటునొందని; భంగరంగదుత్తుంగడిండీరమండలసముద్దండాడంబరవిడంబిత - భంగ = అలలతో; రంగత్ = ఒప్పుతున్న; ఉత్తుంగ = ఎత్తైన; డిండీర = నురగల; మండల = ముద్దలతో; సమ = మిక్కలి; ఉద్దండ = అధికమైన; ఆడంబర = ఆడంబరముతో; విడంబిత = కలగలసిన; నారాయణనిరంతరకీర్తిలతాకుసుమగుచ్ఛస్వచ్ఛంబును - నారాయణ = విష్ణుమూర్తియొక్క; నిరంతర = ఎడతెగని; కీర్తి =

యశస్సు యనెడి; లతా = లతలయొక్క; కుసుమ = పూల; గుచ్ఛ = గుత్తుల; స్వచ్ఛంబును = స్వచ్ఛతయును; అనవరత = ఎల్లప్పుడు; **గోవిందచరణారవిందసేవాసమాకులకలకలఫలిత** - గోవింద = విష్ణుమూర్తియొక్క; చరణ = పాదములనెడి; అరవింద = పద్మములను; సేవా = సేవించుటల; సమాకుల = చక్కగాకలిగిన; కలకల = కలకలములచే; ఫలిత = ఫలించినట్టి; **మహాపుణ్య** - మహా = గొప్ప; పుణ్య = పుణ్యము; ఫలాయమాన = పరిపక్వతగల; **సముద్దీపితావర్తవర్తిత** - సమ = మిక్కలి; ఉద్దీపిత = ప్రకాశించుతున్న; ఆవర్త = సుడులుతిరుగుతూ; వర్తిత = ప్రవర్తిల్లుతున్న; దక్షిణావర్త = కుడివైపునకు సుడితిరిగి; రుచిర = వెలుగొందుతున్న; **శంఖమండల** - శంఖ = శంఖముల; మండల = మండలములచే; **మండితంబుననతినిష్ఠుర** - మండితంబునన్ = ప్రకాశించుతున్నదియు; అతి = మిక్కిలి; నిష్ఠుర = పరుషమైన; **కఠినపాఠీనపృథురోమరాజిసంకుల** - కఠిన = గట్టి; పాఠీన = వేయికోరలచేపల; పృథు = బిరుసైన; రోమ = రోమముల; రాజి = సమూహముతో; సంకుల = వ్యాపించిన; తిమి = పెద్దచేప {తిమి - నూరుయోజనముల పొడవుగల చేప, పెద్దచేప}; **తిమింగిల** - తిమింగల = తిమింగలము {తిమింగలము - తిమిని మింగెడుచేప }; కర్కట = తేలు; కమఠ = తాబేలు; **కచ్ఛప** - కచ్ఛప = మెట్టతాబేలు; మకర = మొసలి; నక్ర = ఎండ్రకాయలు, పీతలు; వక్రగ్రహ = సెలయేటి మొసళ్ళు; గ్రహణ = పట్టుటలతో; **ఘుమఘుమారావ** - ఘుమఘుమ = ఘుమఘుమయనెడి; ఆరావ = శబ్దములతో; **దారుణగమనవిషమిత** - దారుణ = భయంకరమైన; గమన = గమనములతో; విషమిత = మిక్కలి చలిస్తున్న; **విషమతరంగ** - విషమ = ఎత్తైన; తరంగ = అలల; ఘట్టన = తాకిడులచే; ఘట్టిత = కొట్టబడిన; **సముద్ధూతశీకరనికరనీరంధ్ర** - సమ = మిక్కలి; ఉద్ధూత = చిందుతున్న; శీకర = తుంపరల; నికర = గుంపులచే; నీరంధ్ర = దట్టమైన; తారకిత = తారకలదిగజేయబడినట్టి; తారాపథంబును = తారాపథమును; **మహోచ్ఛ్రయశిలోచ్చయ** - మహా = గొప్ప; ఉచ్ఛ్రయ = ఉన్నతమైన; శిలోచ్చయ = బండరాళ్లమయమైన; **శిఖరాగ్ర** - శిఖర = కొండశిఖరముల; అగ్ర = పైన; **ప్రవహితదుగ్ధనిర్ఝరసమ్మార్జిత** - ప్రవహిత = ప్రవహించెడి; దుగ్ధ = పాల; నిర్ఝర = సెలయేర్లచే; సమ = చక్కగా; ఆర్జిత = సేవింపబడుతున్న; **పురాణపురుషవిశుద్ధశుద్ధాంత** - పురాణపురుష = నారాయణుని; విశుద్ధ = పరిశుద్ధమైన; శుద్ధాంత = అంతఃపుర; **విహరణధురీణ** - విహరణ = విహరించుటలో; ధురీణ = నేర్పరి; **నవవసుధాధౌత** - నవ = కొత్తగా; వసుధాధౌత = సున్నముకొట్టబడిన; **ధావళ్యధగద్ధగాయమాన** - ధావళ్య = తెల్లగనముతో; ధగధగాయమాన = తళతళలాడిపోతున్న; **రమ్యహర్మ్యనిర్మాణకర్మంబుననతిపవిత్రగుణవిచిత్ర** - రమ్య = మనోహరమైన; హర్మ్య = భవనముల; నిర్మాణకర్మంబున = నిర్మించుటవలన; అతి = మిక్కిలి; పవిత్ర = పావన; గుణ = గుణములతో; విచిత్ర = విశిష్టముగ చిత్రింపబడినది; **నిజకళత్రప్రేమానందసందర్శిత** - నిజ = తన; కళత్ర = భార్య; ప్రేమానంద = ప్రేమ ఆనందములను; సందర్శిత = చూసిన; ముకుంద = నారాయముని; **పరిస్రవదంతరంగ** - పరిస్రవత్ = కరగుతున్న; అంతరంగ = మనసునందలి; **కరుణారసపరిమిళితభావబంధుర** - కరుణా = దయా; రస = రసముచే; పరిమళిత = పరిమళిస్తున్న; భావబంధుర = భావములతో నిండిన; **విద్రుమవల్లీమతల్లికాంకుర** - విద్రుమ = పగడాల; వల్లీమతల్లిక = లతలయొక్క; అంకుర = మొలకలచే; శోభితంబును = శోభించుతున్నది; **ప్రసిద్ధసిద్ధరసాంబువాహసంగమసముత్థిత** - ప్రసిద్ధ = ప్రసిద్ధమైన; సిద్ధరస = మంచినీటి; అంబువాహా = నదుల; సంగమ = సముద్రసంగమచే; సమ = మిక్కలి; ఉత్థిత = అతిశయించుతున్న;

గంభీరఘోష - గంభీర = గంభీరమైన; ఘోష = సముద్రపుఘోషచే; పరిదూషిత = తిరస్కరింపబడిన; సకలరోదోంతరాళంబును - సకల = సమస్తమైన; రోదస్ = అంతరిక్షము; అంతరాళంబును = లోపలంతయుగలది; సముద్రమేఖలాఖిల - సముద్ర = సముద్రము యనెడి; మేఖల = మొలనూలుగాగల; అఖిల = సమస్తమైన; ప్రదేశవిలసిత - ప్రదేశ = భూప్రదేశముతో; విలసిత = సుందరమైన; నవీనదుకూలాయమానంబును - నవీన = కొత్త; దుకూలాయమానంబును = పట్టుబట్టలవంటిది; హరిహర - హరి = విష్ణుమూర్తి; హర = పరమశివుడు; ప్రముఖ = మొదలగు; దేవతానిచయపరిలబ్దామృత - దేవతా = దేవతల; నిచయ = సమూహమునకు; పరిలబ్ద = చక్కగా లభించిన; అమృత = అమృతము యనెడి; మహైశ్వర్యదాన - మహా = గొప్ప; ఐశ్వర్య = ఐశ్వర్యమును; దాన = దక్కునట్లు చేసిన; ధౌరేయ = సామర్థ్యము యొక్క; మహానిధానంబును - మహా = గొప్ప; నిధానంబును = నిధియును; వైకుంఠపురపౌరవరకామ్యఫలఫలిత - వైకుంఠపుర = వైకుంఠములోనుండెడి; పౌర = జనుల; వర = ఉత్తమమైన; కామ్య = కోరిన కోరికలు; ఫల = తీర్చెడి; ఫలిత = ఫలవంతమైన; మందార = మందారము; పారిజాత = పారిజాతము; సంతాన = సంతానము; కల్పవృక్ష = కల్పవృక్షము {కల్పవృక్షములలోరకములు - 1మందారము 2పారిజాతము 3సంతానము 4కల్పవృక్షము 5హరిచందనము}; హరిచందన = మంచిగంధముల; ఘనవనానుకూలంబునునై - ఘన = గొప్ప; వన = తోటలతో; అనుకూలంబును = అనుకూలముగానున్నది; ఐ = అయ్యి; యొప్పుచుఁగుబేరుభాండాగారంబునుబోలెఁబద్మ - ఒప్పుచున్ = ఒప్పుతూ; కుబేరు = కుబేరుని; భాండాగారంబును = ధనాగారము; పోలె = వలె; పద్మ = పద్మము {నవనిధులు - 1పద్మము 2మహాపద్మము 3శంఖము 4మకరము 5కచ్ఛపము 6ముకుందము 7కుందము 8నీలము 9వరము}; పద్మ = పద్మరాగరత్నములు; మహాపద్మ = మహాపద్మము; మహాపద్మ = పెద్దపద్మరాగరత్నములు; శంఖ = శంఖము; శంఖ = శఖములు; మకర = మకరము; మకర = మొసళ్ళు; కచ్ఛప = కచ్ఛపము; కచ్ఛప = తాబేళ్ళు; ముకుంద = ముకుందము; ముకుంద = ముకుందరత్నము; కుంద = కుందము; కుంద = కుందరత్నము; నీల = నీలము; నీల = నీలముమణులతో; వర = వరములతో; వర = శ్రేష్టమై; సమగ్రంబై - సమగ్రంబు = సంపూర్ణమైనది; ఐ = అయ్యి; విష్ణుకరకమలంబునుంబోలె - విష్ణు = నారాయణుని; కర = చేతులు యనెడి; కమలంబునున్ = పద్మములను; పోలెన్ = వలె; సుదర్శనావర్త - సుదర్శనా = సుదర్శనచక్రముయొక్క; సుదర్శనా = చక్కగా కనబడెడి; ఆవర్త = సుడిగలిగి వర్తంచెడి; ఆవర్త = సుడిగుండములు కలిగుండెడి; ప్రగల్భంబై - ప్రగల్భంబు = ప్రతిభగలది; ఐ = అయ్యి; కైలాసమహీధరంబునుంబోలెనమృతకళాస్థానశేఖరపదార్పణంబై - కైలాస = కైలాసము యనెడి ; మహీధరంబునున్ = పర్వతము {మహీధరము - మహి (భూమి)ని ధరము (ధరించెడిది) , పర్వతము}; పోలెన్ = వలె; అమృతకళాస్థానశేఖర = పరమశివుని {అమృతకళాస్థానశేఖరుడు - అమత (అందమైన) కళా (కళలకు) ఆస్థాన (నివాసమైన చంద్రుని) శేఖరుడు (శిఖయందు ధరించినవాడు), పరమశివుడు}; పద = పాదములకు; అర్పణంబు = అర్పింపబడినది; ఐ = అయ్యి; యింద్రవైభవంబునుంబోలెఁగల్పవృక్ష - ఇంద్ర = ఇంద్రుని; వైభవంబు = వైభవము; పోలెన్ = వలె; కల్పవృక్ష = కల్పవృక్షము {కల్పవృక్షము - కల్ప (భావించినవానిని యిచ్చెడి) వృక్షము (చెట్టు)}; కామధేను = కామదేనువు {కామధేనువు - కామ (కోరినవి యిచ్చెడి) ధేనువు (ఆవు) }; చింతామణి = చింతామణి {చింతామణి - చింత (చింతించినవానిని యిచ్చెడి) మణి

(రత్నములు)}; జనితంబై - జనితంబు = కలిగినది; ఐ = అయ్యి; సుగ్రీవసైన్యంబునుంబోలెనపరిమితనిబిడహరిసంచారంబై - సుగ్రీవ = సుగ్రీవుని; సైన్యంబును = సైన్యము; పోలెన్ = వలె; అపరిమిత = లెక్కలేనన్ని; నిబిడ = దట్టమైన; హరి = కోతుల, నారాయణుని; సంచారంబు = సంచరించుటలుగలది; ఐ = అయ్యి; నారాయణోదరంబునుంబోలెనఖిలభువన భారభరణసమర్థంబై - నారాయణ = విష్ణుమూర్తి యొక్క ; ఉదరంబునున్ = కడుపును; పోలెన్ = వలె; అఖిల = సమస్తమైన; భువన = లోకములను; భువన = భూమి యొక్క; భార = బరువును; భరణ = భరించగల; సమర్థంబు = ప్రతిభగలది; ఐ = అయ్యి; శంకరుజటాజూటంబునుబోలె - శంకరు = పరమశివుని; జటా = జటల; జూటంబునున్ = చుట్టలను; పోలెన్ = వలె; గంగాతరంగిణీ - గంగా = గంగానది యొక్క; గంగా = నీటి; తరంగణీ = అలలతో; సమాశ్రయంబై - సమాశ్రయంబు = మిక్కిలిచేరినది; ఐ = అయ్యి; బ్రహ్మలోకంబునుంబోలెబరమహంసకుల - బ్రహ్మ = బ్రహ్మదేవుని; లోకంబునున్ = లోకమును; పోలెన్ = వలె; పరమహంస = పరమహంసల; పరమహంస = శ్రేష్ఠమైన హంసల; కుల = సమూహములచే; కుల = గుంపులచే; సేవ్యంబై - సేవ్యంబు = కొలువబడునది; సేవ్యంబు = తాగబడుతున్నది; ఐ = అయ్యి; పాతాళలోకంబునుంబోలెననంతభోగిభోగ - పాతాళ = పాతాళము యనెడి; లోకంబునున్ = లోకమును; పోలెన్ = వలె; అనంత = ఆదిశేషుడు యనెడి; అనంత = అంతులేని; భోగి = సర్పముయొక్క; భోగి = భోగములను; భోగ = పడగలచే; భోగ = అనుభవించుటకు; యోగ్యంబై - యోగ్యంబు = యోగ్యతగలది; యోగ్యంబు = అనుకూలమైనది; ఐ = అయ్యి; నందనవనంబునుంబోలెనైరావత - నందన = నందనము యనెడి; వనంబునున్ = వనము; పోలెన్ = వలె; ఐరావత = నిమ్మచెట్లు; ఐరావత = ఇంద్రుని ఐరావతము; మాధవీ = మాధవీలతలు; మాధవీ = లక్ష్మీదేవి; రంభాది - రంభ = అరటిచెట్లు; రంభ = అప్సరస రంభ; ఆది = మొదలగువాని; ఆది = మొదలైనవారి; సంజననకారణంబై - సంజనన = పుట్టుటకు; కారణంబు = కారణము; ఐ = అయ్యి; సౌదామినీనికరంబునుంబోలెనభ్రంకషంబై - సౌదామినీ = మెరుపుతీగల; నికరంబు = సమూహముల; పోలెన్ = వలె; అభ్రంకషము = ఆకాశమును అంటునది; అభ్రంకషము = ఆకాశమునంటెడి అలలుగలది; ఐ = అయ్యి; విష్ణునామకీర్తనంబునుంబోలె - విష్ణు = నారాయణుని; నామ = నామములను; కీర్తనంబునున్ = స్తుతించుటను; పోలెన్ = వలె; నిర్మలస్వభావంబై - నిర్మల = స్వచ్ఛమైన; స్వభావంబున్ = లక్షణముగలది; ఐ = అయ్యి; క్రతు = యజ్ఞములు; శతగతుండునుంబోలె - శత = నూరింటిని; గతుండునున్ = చేసినవాని; పోలెన్ = వలె; హరిపదభాజనంబై - హరి = ఇంద్రుని; హరి = నారాయణుని; పద = పదవికి; పద = పాదములను; భాజనంబు = యోగ్యతగలవాడు; భాజనంబు = నివాసమైనది; ఐ = అయ్యి; యొప్పుచున్న - ఒప్పుచున్న = చక్కనైన; దుగ్ధవారాశిడాసి - దుగ్ధవారాశిన్ = పాలసముద్రమును; డాసి = చేరి; శ్వేతద్వీపంబున - శ్వేతద్వీపంబునన్ = శ్వేతద్వీపమునందు; వసియించి = చేరి; యందు - అందు = దానిలో; సకలదిక్పాలకాది - సకల = సమస్తమైన; దిక్పాలక = దిక్పాలకులు; ఆది = మొదలగు; దేవతలు = దేవతలు; దేవదేవునాశ్రయించి - దేవదేవున్ = విష్ణుమూర్తిని; ఆశ్రయించి = శరణుకోరి; యిట్లని - ఇట్లు = ఈ విధముగ; అని = అని; స్తుతియించిరంత - స్తుతియించిరి = కీర్తించిరి; అంత = అంతట;

6-327-| పంచమహాభూతపరినిర్మితంబైన - పంచమహాభూత = పంచమహాభూతములచే {పంచమహాభూతములు - 1పృథివి 2అప్పు 3తేజస్సు 4వాయువు 5ఆకాశము}; పరినిర్మితంబు = నిర్మాణముచేయబడినది; ఐన = అయిన;

ముజ్జగంబులకెల్లనొజ్జయైన - ముజ్జగంబుల్ = ముల్లోకముల {ముల్లోకములు - 1స్వర్గము 2మర్త్యము 3పాతాళము}; కున్ = కు; ఎల్ల = అన్నిటికిని; ఒజ్జ = గురువు; ఐన = అయిన; బ్రహ్మయు - బ్రహ్మయున్ = బ్రహ్మదేవుడు; నేమునుబరఁగనందఱుఁగూడి - నేమునున్ = నేను; పరగన్ = ప్రసిద్ధముగ; అందఱున్ = అందరము; కూడి = కలిసి; యెవ్వనికై - ఎవ్వని = ఎవని; కై = కోసమై; పూజలిత్తుమెపుడునట్టి - పూజలు = సేవించుటలు; ఇత్తుము = సమర్పించెదము; ఎపుడున్ = ఎల్లప్పుడును; అట్టి = అటువంటి; సర్వేశ్వరుండాగమవినుతుండు - సర్వేశ్వరుండు = విష్ణుమూర్తి {సర్వేశ్వరుడు - సర్వులకు (అందరకును) ఈశ్వరుడు (ప్రభువు) , విష్ణువు}; ఆగమవినుతుండు = విష్ణుమూర్తి {ఆగమవినుతుడు - ఆగమ (వేదముల)చే వినుతుడు (కీర్తింపబడువాడు) , విష్ణువు}; సర్వాత్మకుఁడు - సర్వాత్మకుడు = విష్ణుమూర్తి {సర్వాత్మకుడు - సర్వ (సమస్త ప్రాణుల) ఆత్మకుడు (ఆత్మలలో యుండెడివాడు) , విష్ణువు}; మాకు - మా = మా; కున్ = కు; శరణమగును - శరణము = రక్ష; అగును = అగుగాక; అతిపూర్ణకామునహంకారదూరుని - అతిపూర్ణకామున్ = నారాయణుని {అతిపూర్ణకాముడు - పూర్తిగా తీరిన కోరికలుగలవాడు , విష్ణువు}; అహంకారదూరుని = నారాయణుని {అహంకారదూరుడు - అహంకారము లేనివాడు, విష్ణువు}; సముని = నారాయణుని {సముడు - సర్వముయెడల సమమైన భావముగలవాడు, విష్ణువు}; శాంతునిఁగృపాస్పదుని - శాంతుని = నారాయణుని {శాంతుడు - శాంతమైన స్వభావముగలవాడు, విష్ణువు}; కృపాస్పదుని = నారాయణుని {కృపాస్పదుడు - దయకు నివాసమైనవాడు, విష్ణువు}; గురుని = నారాయణుని {గురుడు - పెద్దవాడు, విష్ణువు};

6-327.1-| మాని = వదలి; యన్యుని - అన్యుని = ఇతరుని; సేవింపఁబూనునట్టి - సేవింపన్ = పూజింప; పూను = పూనుకొను; అట్టి = అటువంటి; కపటశీలునినతిపాపకర్మబుద్ధి - కపట = కపటమైన; శీలుని = ప్రవర్తనముగలవాని; అతి = మిక్కిలి; పాప = పాపపు; కర్మ = కార్యములు చేసెడి; బుద్ధిన్ = బుద్ధిగలవాని; శునకవాలంబు - శునక = కుక్క; వాలంబు = తోక; పట్టుక = పట్టుకొని; ఘనతరాబ్ధి - ఘనతర = అతిపెద్దదైన {ఘన - ఘనతర - ఘనతమ }; అబ్ధి = సముద్రమును; దరియఁజూచుటగాదె - తరియన్ = దాటవలెనని; చూచుట = అనుకొనుట; కాదె = కాదా ఏమి; తాఁదామసమున - తాన్ = తను; తామసమునన్ = తామసగుణముతో;

6-328-| ఉదకమయంబునన్ - ఉదక = నీటితో; మయంబునన్ = నిండినదాని యందు; వసుధనోడగఁజేసి - వసుధన్ = భూమండలమును; ఓడగన్ = పడవగా; చేసి = చేసి; తనర్చుకొమ్మునన్ - తనర్చు = విజృంభించిన; కొమ్మునన్ = కొమ్మునందు; వదలక = విడువక; యంటఁగట్టి - అంటగట్టి = తగిల్చుకొని; మనువల్లభుఁగాచిన - మను = మనువైన (సత్యవ్రతుడు); వల్లభున్ = శ్రేష్ఠుని; కాచిన = కాపాడిన; మత్స్యమూర్తి - మత్యమూర్తి = మత్యావతారుడు; సమ్మదమున - సమ్మదమునన్ = సంతోషముతో; మమ్ముబ్రోచుననుమానముమానఁగవృత్రుచేతియాపదదొలగించి - మమ్మున్ = మమ్ములను; ప్రోచున్ = కాపడును; అనుమానము = సందేహము; మానగన్ = పోవునట్లుగ; వృత్రు = వృత్రాసురుని; చేతి =

చేతిలో; ఆపద = విపత్తులను; తొలగించి = పోగొట్టి; నేఁడు - నేడు = ఈ దినమున; సురపాలుర - సుర = దేవతల; పాలురన్ = ప్రభువుల; పాలిటి = ఎడల; భాగ్యదైవమై - భాగ్య = భాగ్యములనిచ్చెడి; దైవము = దేవుడు; ఐ = అయ్యి;

6-329-| రంతుచేయుచు - రంతు = క్రీడించుట; చేయుచున్ = చేయుచూ; వాతధూతకరాళభంగురభంగదుర్గాంత - వాత = గాలిచే; ధూత = ఎగురగొట్టబడిన; కరాళ = భయము; భంగుర = కలిగించెడి; భంగ = అలలతో; దుర్గాంత = దాటరాని, దుస్తరమైన; సంతతసాగరోదకతల్పమొంది - సంతత = శాశ్వతముగ; సాగర = సముద్రపు; ఉదక = నీటి; తల్పము = పాన్పు, మంచము; ఒంది = పొంది; వసించు = నివసించెడి; బమ్మంతవానిని - బమ్మ = బ్రహ్మ; అంతవానిని = అంతవాడిని; బొడ్డుఁదమ్మినినాఁచికాచిన - బొడ్డు = నాభి; తమ్మి = కమలమున; ఆచి = ఉంచుకొని; కాచిన = కాపాడిన; ప్రోడ = నేర్పరి; యింతంతవాఁడనరాని - ఇంతవాడు = ఇంతటివాడు; అనరాని = అనుటకుశక్యముకానివాడు; యొంటరి - ఒంటరి = ఏకాత్మ; యాదరించు - ఆదరించున్ = మన్నించును; మముంగృపన్ - మమున్ = మమ్ములను; కృపన్ = దయతో;

6-330-| దేవతలమైన - దేవతలము = దేవతలము; ఐన = అయినట్టి; మేమిట్టి - మేము = మేము; ఇట్టి = ఇటువంటి; దేవదేవు - దేవదేవున్ = నారాయణుని {దేవదేవుడు - దేవ (దేవుళ్ళ)కు దేవుడు, విష్ణువు}; సర్వలోకశరణ్యుని = నారాయణుని {సర్వలోకశరణ్యుడు - సర్వ (సమస్తమైన) లోక (లోకములకు) శరణ్యుడు (అభయమునిచ్చువాడు) , విష్ణువు}; శరణుచొచ్చి = రక్షణకోరి; బలితమైనట్టి - బలితము = బలిష్ఠము; ఐనట్టి = అయినట్టి; వీనియాపదలఁబాసి - వీని = ఇతనివలన; ఆపదలను = కీడులను; పాసి = తొలగించుకొని; మీఱి = అతిశయించి; శుభములఁజేకొనువారమిపుడు - శుభములన్ = శుభములను; చేకొనువారము = పొందితిమి; ఇపుడు = ఇప్పుడు;

6-331-| ఇట్లు = ఈ విధముగ; స్తుతియించుచున్న - స్తుతియించుచున్న = కీర్తించుతున్న; దేవతలకు - దేవతల్ = దేవతల; కున్ = కు; భక్తవత్సలుండైన - భక్త = భక్తులయెడ; వత్సలుండు = వాత్సల్యముగలవాడు; ఐన = అయిన; వైకుంఠుండు = విష్ణుమూర్తి {వైకుంఠుడు - వైకుంఠమున యుండువాడు, విష్ణువు}; ప్రసన్నుండయ్యెనప్పుడు - ప్రసన్నుండు = సంతుష్టుండు; అయ్యెన్ = అయ్యెను; అప్పుడు = అప్పుడు;

6-332-| తగుశంఖచక్రగదాధరుండగువానిఁ - తగు = యుక్తమగు; శంఖ = శంఖము; చక్ర = చక్రము; గద = గదలను; ధరుండు = ధరించినవాడు; అగున్ = అయిన; వానిన్ = వాడిని (హరిని); శ్రీవత్సకౌస్తుభశ్రీలవానిఁగమనీయ - శ్రీవత్స = శ్రీవత్సము; కౌస్తుభ = కౌస్తుభమణి; శ్రీల = శోభలుగల; వానిన్ = వాడిని (హరిని); కమనీయ = అందమైన; మాణిక్యఘనకిరీటమువాని - మాణిక్య = మాణిక్యములు పొదిగిన; ఘన = గొప్ప; కిరీటము = కిరీటము; వానిన్ = వాడిని (హరిని); దివ్యవిభూషణదీప్తివాని - దివ్య = దివ్యమైన; విభూషణ = విశిష్టాలంకారముల; దీప్తి = ప్రకాశముగల; వానిన్ = వాడిని (హరిని); మండిత = అలంకరింపబడిన; కేయూరకుండలంబులవాని - కేయూర = భుజకీర్తులు; కుండలంబుల = చెవికుండలములుగల; వానిన్ = వాడిని (హరిని); సిరి = లక్ష్మీదేవి; యురస్థలమునఁజెలఁగువానిఁదనుఁబోలు - ఉరస్థలమునన్ = వక్షస్థలమునందు; చెలగు = వర్తించెడి; వానిన్ = వాడిని (హరిని); తనున్ = తనను; పోలు = పోలిన;

సేవకదండంబుగలవానిఁ - సేవక = సేవకుల; తండంబు = సమూహము; కల = కలిగిన; వానిన్ = వాడిని (హరిని); జిలుగైనపచ్చని - జిలుగైన = మెరుపుగల; పచ్చని = పచ్చని; వలువవానిదెల్లదమ్మివిరులఁదెగడు - వలువ = వస్త్రములుగల; వానిన్ = వాడిని (హరిని); తెల్ల = తెల్లని; తమ్మి = పద్మము; విరులన్ = పువ్వులను; తెగడు = నిరసించెడి;

6-332.1-| కన్నులవాని - కన్నుల = కన్నులుగల; వానిన్ = వాడిని (హరిని); నవసుధాద్రవంపు - నవ = సరికొత్త; సుధాద్రవంపు = అమృతపు; నవ్వువానిఁగనియె - నవ్వు = దరహాసముగల; వానిన్ = వాడిని (హరిని); కనియె = దర్శించెను; వేల్పుపిండు - వేల్పు = దేవతల; పిండు = సమూహము; కప్పురపాటుతోఁగన్నులందునున్న - కప్పురపాటు = తొట్రుపాటు; తోన్ = తోటి; కన్నుల = కన్నుల; అందు = లో; ఉన్న = ఉన్నట్టి; కఱవుదీఱ - కఱవు = కరువు; తీఱ = తీరిపోగా;

6-333-| తన = తన యొక్క; సేవకులలోనఁదడఁబడురూపంబు - సేవకుల = భక్తుల; లోనన్ = మనములలో; తడబడు = చలించెడి; రూపంబు = స్వరూపము; శ్రీవత్స = శ్రీవత్సము; కౌస్తుభ = కౌస్తుభమణి; శ్రీలఁదెలుప - శ్రీలన్ = శోభలను; తెలుపన్ = తెలియజేయ; వికచాబ్జములతోడ - వికచ = వికసించిన; అబ్జముల = పద్మముల; తోడన్ = తోటి; వీడ్వడు = మారుపడగల; కన్నుల = కన్నులయొక్క; కడలు = చివరలు; దైవాఱెడు = పొంగిపొరలెడి; కరుణఁదెలుపనెల్ల లోకములకునిల్లైన - కరుణన్ = కృపను; తెలుపన్ = తెలియజేయ; ఎల్ల = సమస్తమైన; లోకముల్ = లోకముల; కున్ = కు; ఇల్లు = నివాసము; ఐన = అయినట్టి; భాగ్యంబుఁగాపురంబుండెడు - భాగ్యంబున్ = భాగ్యమును; కాపురంబుండెడు = కాపురముచేస్తున్న; కమలదెలుప - కమల = లక్ష్మీదేవి; తెలుపన్ = తెలియజేయ; మూఁడుమూర్తులకును - మూడుమూర్తుల్ = త్రిమూర్తుల {త్రిమూర్తులు - 1బ్రహ్మ 2విష్ణు 3మహేశ్వరులు}; కును = కి; మొదలైన - మొదలు = మూలము; ఐన = అయిన; తేజంబు - తేజంబున్ = శక్తిని; ధాతఁబుట్టించిన - ధాతన్ = బ్రహ్మదేవుని; పుట్టించిన = జనింపజేసిన; తమ్మిదెలుప - తమ్మి = పద్మము; తెలుపన్ = తెలియజేయ;

6-333.1-| బుద్ధిఁబోల్పరాని - బుద్దిన్ = మనసుతో; పోల్పరాని = పోల్చుకొనశక్యముగాని; పుణ్యంబుఁదత్పాద - పుణ్యంబున్ = పుణ్యస్వరూపమును; తత్ = అతని; పాద = పాదములు యనెడి; కమలజనిత - కమల = పద్మములందు; జనిత = పుట్టినట్టిది; యైన - ఐన = అయిన; గంగదెలుపనప్రమేయుఁడభవుడవ్యక్తుఁడవ్యయుడాదిపురుషుఁడఖిలమోది - గంగ = గంగానది; తెలుపన్ = తెలియజేయ; అప్రమేయుడు = హరి {అప్రమేయుడు - ప్రమేయములు (పరిమితులు)లేనివాడు, విష్ణువు}; అభవుడు = హరి {అభవుడు - భవము (పుట్టుక)లేనివాడు, విష్ణువు}; అవ్యక్తుడు = హరి {అవ్యక్తుడు - వ్యక్తము (తెలియ) శక్యము కానివాడు , విష్ణువు}; అవ్యయుడు = హరి {అవ్యయుడు - వ్యయము (నాశము) లేనివాడు , విష్ణువు}; ఆదిపురుషుడు = హరి {ఆదిపురుషుడు - సృష్టిమొదటి పరమాత్మ (కారకుడు), విష్ణువు}; అఖిలమోది = హరి {అఖిలమోది - అఖిల (అందరను) మోది (సంతోషింపజేయువాడు) విష్ణువు}; యొప్పె - ఒప్పె = చక్కకానుండెను;

6-334-| ఇట్లు = ఈ విధముగ; **జగన్మోహనాకారుండయిన** - జగన్ = జగత్తు యంతటికిని; మోహన = మోహింపజేసెడి; ఆకారుండు = స్వరూపముగలవాడు; అయిన = ఐన; నారాయణుని = నారాయణుని; **కృపావలోకనాహ్లాద** - కృపా = దయామయమైన; అవలోకన = చూపులుచే; ఆహ్లాద = సంతోషపడిన; చకిత = సంభ్రమమైన; **స్వభావచరితులై** - స్వభావ = తమమనసులు; చరితులు = వర్తనలుగలవారు; ఐ = అయ్యి; **సాష్టాంగదండప్రణామంబులాచరించి** - సాష్టాంగదండప్రణామంబులు = సాషాంగనమస్కారములు; ఆచరించి = చేసి; **ఫాలభాగపరికీలితకరకమలులై** - ఫాలభాగ = నుదిట; పరికీలిత = తగల్చబడిన; కర = చేతులు యనెడి; కమలులు = పద్మములు; ఐ = అయ్యి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి;

6-335-| **దుర్గమంబులయిన** - దుర్గమంబులు = దాటరానివి; అయిన = అయినట్టి; **స్వర్గాదిఫలములఁబుట్టఁజేయఁ జాలునట్టి** - స్వర్గ = స్వర్గప్రాప్తి; ఆది = మొదలగు; ఫలములన్ = ఫలితములను; పుట్టన్ = జనించునట్లు; చేయ = చేయుటకు; చాలు = సామర్థ్యముగలిగిన; అట్టి = అటువంటి; **గుణముగలిగి** - గుణము = లక్షణములు; కలిగి = ఉండి; **మెలఁగుచున్న** - మెలుగుచున్న = ప్రవర్తిస్తున్న; **ఘనుఁడవైనట్టి** - ఘనుడవు = గొప్పవాడవు; ఐనట్టి = అయినట్టి; **నీకరయ** - నీ = నీ; కున్ = కు; అరయ = మాటిమాటికిని; **మ్రొక్కువారమాదిపురుష** - మ్రొక్కువారము = నమస్కరించెడివారము; ఆదిపురుష = విష్ణుమూర్తి;

6-336-| దండంబు = నమస్కారము; **యోగీంద్రమండలనుతునకు** - యోగి = యోగులలో; ఇంద్ర = శ్రేష్ఠుల; మండల = సమూహములచే; నుతున్ = స్తుతింపబడెడివాని; కున్ = కి; దండంబు = నమస్కారము; శార్ఙ = శార్ఙము అనెడి; **కోదండునకును** - కోదండున్ = విల్లుగలవాని; కును = కి; దండంబు = నమస్కారము; **మండితకుండలద్వయునకు** - మండిత = అలంకరింపబడిన; కుండల = చెవికుండలముల; ద్వయున్ = జంటగలవాని; కు = కి; దండంబు = నమస్కారము; **నిష్ఠురభండనునకు** - నిష్ఠుర = అతికఠినమైన; భండనున్ = యుద్ధముచేయువాని; కు = కి; దండంబు = నమస్కారము; **మత్తవేదండరక్షకునకు** - మత్తవేదండ = గజేంద్రమును; రక్షకున్ = కాపాడినవాని; కున్ = కి; దండంబు = నమస్కారము; **రాక్షసఖండనునకు** - రాక్షస = రాక్షసులను; ఖండనున్ = సంహరించినవాని; కు = కి; దండంబు = నమస్కారము; **పూర్ణేందుమండలముఖునకు** - పూర్ణ = నిండు; ఇందు = చంద్ర; మండల = మండలమువంటి; ముఖున్ = ముఖముగలవాని; కు = కి; దండంబు = నమస్కారము; **తేజఃప్రచండునకును** - తేజస్ = తేజస్సు; ప్రచండున్ = అతితీవ్రమైనదిగలవాని; కున్ = కి;

6-336.1-| **దండమద్భుత** - దండము = నమస్కారము; అద్భుత = అద్భుతమైన; **పుణ్యప్రధానునకును** - పుణ్య = పుణ్యములను; ప్రధానున్ = ఇచ్చెడివాని; కును = కి; **దండముత్తమ** - దండము = నమస్కారము; ఉత్తమ = శ్రేష్ఠమైన; **వైకుంఠధామునకును** - వైకుంఠ = వైకంఠము; ధామున్ = నివాసముగాగలవాని; కును = కి; **దండమాశ్రితరక్షణ** - దండము = నమస్కారము; ఆశ్రిత = ఆశ్రయించినవారిని; రక్షణ = కాపాడుటయందు; **తత్పరునకు** - తత్పరున్ =

లగ్నమగువాని; కు = కి; **దండమురుభోగినాయక** - దండము = నమస్కారము; భోగినాయక = ఆదిశేషుని {**భోగినాయకుడు - భోగి (సర్పము)లకు నాయకుడు, శేషుడు**}; **తల్పునకును** - తల్పున్ = పాన్పుగాగలవాని; కును = కి;

6-337-| చిక్కిరి = తగ్గిపోయినారు; **దేవతావరులు** - దేవతా = దేవతలు యనెడి; వరులు = ఉత్తములు; **చిందఱవందఱలైరి** - చిందఱవందఱలు = చెల్లాచెదురులు; ఐరి = అయినారు; ఖేచరుల్ = ఆకాశవిహారులు; స్రుక్కిరి = కుంగిపోయినారు; **సాధ్యసంఘములు** - సాధ్య = సాధ్యుల; సంఘములు = సమూహములు; సోలిరి = మూర్ఛిల్లినారు; **పన్నగులాజిభూమిలో** - పన్నగులు = సర్పములు; ఆజి = యుద్ధ; భూమి = భూమి; లోన్ = అందు; మ్రుక్కిరి = అవిసిపోయిరి; **దివ్యకోటిగడు** - దివ్య = దేవతల; కోటి = పెద్దసమూహము; కడు = మిక్కిలి; వ్రగ్గిరి = విహ్వాలులైనారు; యక్షులు = యక్షులు; **వృత్రుచేతనీ** - వృత్రు = వృత్రుని; చేతన్ = చేతిలో; ఈ = ఈ; చిక్కిన = మిగిలిన; **వారినైన** - వారిన్ = వారిని; ఐనన్ = అయినా; **దయచేయుమునొవ్వకయుండనో** - దయచేయుము = కృపచూడుము; నొవ్వక = బాధలుపొందక; ఉండన్ = ఉండునట్లు; ఓ = ఓ; హరీ = విష్ణుమూర్తి;

6-338-| **మొదలాఱిన** - మొదలు = మూలము; ఆఱిన = నశించిన; **రక్కసులకు** - రక్కసుల్ = రాక్షసుల; కున్ = కు; **మొదలై** - మొదలు = మూలాధారము; ఐ = అయ్యి; **మాకాపదలకు** - మా = మా; కున్ = కు; ఆపదల్ = విపత్తుల; కున్ = కు; **మూలంబగుచుందుద** - మూలంబు = మూలకారణము; అగుచున్ = అగుచూ; తుద = అంతము; మొదలు = ఆది; లేని = లేనట్టి; **రక్కసు** - రక్కసున్ = రాక్షసుని; తుది = మరణము; **చూపఁగదయ్య** - చూపగద = తెలుపుము; అయ్య = తండ్రి; తుదకుఁదుది = అనంతుడవు {**తుదకుతుది - అంతమునకు అంతమైనవాడు, అనంతుడు**}; **యైన** - ఐన = అయిన; హరీ = విష్ణుమూర్తి;

6-339-| అకట = అయ్యో; **దిక్కులకెల్ల** - దిక్కుల్ = దిక్కుల; ఎల్లన్ = అన్నిటికిని; దిక్కైన = అధినాయకులమైన; **మాకు నొక్క దిక్కును** - మా = మా; కున్ = కు; ఒక్క = ఏయొక్క; దిక్కు = మూలనుకూడ; లేదు = లేదు; **కాలూనఁనైన** - కాలూనన్ = నిలబడెడి యాధారము; ఐనన్ = అయినప్పటికిని; **దిక్కుగావయ్య** - దిక్కు = శరణిచ్చువాడవు; కావు = అగుము; అయ్య = తండ్రి; **నేఁడు** - నేడు = ఇప్పుడు; **మాదిక్కుఁజూచి** - మా = మా; దిక్కు = వైపునకు; చూచి = చూసి; **దిక్కులేకున్నవారల** - దిక్కు = ఆధారము; లేకున్న = లేనట్టి; వారల = వారికి; **దిక్కునీవ** - దిక్కు = రక్షకుడవు; నీవ = నీవే;

6-340-| నీ = నీ; **దిక్కుగానివారికినేదిక్కును** - దిక్కు = వైపు; కాని = కానట్టి; వారి = వారి; కిన్ = కి; ఏ = ఏ విధమైన; దిక్కును = రక్షణయు; లేదు = లేదు; **వెదక** - వెదకన్ = ఎంతవెదికిననూ; **యిహపరములకున్** - ఇహపరముల్ = ఈలోకపైలోకప్రయోజనముల; కున్ = కు; **మోదింపఁదలఁచువారికి** - మోదింపన్ = సంతోషింప; తలచు = కోరెడి; వారి =

వారల; కిన్ = కి; నీదిక్కే - నీ = నీ యొక్క; దిక్కే = రక్షణమాత్రమే; దిక్కు = శరణ్యము; సుమ్ము = సుమా; నీరజనాభా = విష్ణుమూర్తి {నీరజనాభుడు - నీరజము (పద్మము) నాభుడు (బొడ్డునగలవాడు) విష్ణువు};

6-341-| అరయ = చూడగా; మాతేజములతోడనాయుధములు - మా = మా యొక్క; తేజముల్ = శక్తిసామర్థ్యముల; తోడన్ = తోటి; ఆయుధములున్ = ఆయుధములనుకూడ; మ్రింగి = మింగేసి, భక్షించి; భువనత్రయంబును - భువనత్రయంబునున్ = ముల్లోకములను; మ్రింగుచున్న = భక్షిస్తున్న; భీకరాకారు - భీకర = భయంకరమైన; ఆకారున్ = ఆకారముగలవాడైన; వృత్రునిఁబీచమడఁచి - వృత్రునిన్ = వృత్రుని; పీచము = గర్వము; అడచి = అణచివేసి; యెల్లభంగుల - ఎల్ల = అన్ని; భంగుల = విధముల; మాభంగమీఁగుమభవ - మా = మా యొక్క; భంగము = భంగపాటును; ఈగుము = పోగొట్టుము; అభవ = హరి {అభవుడు - భవము (పుట్టుక) లేనివాడు, విష్ణువు};

6-342-| పరమపురుష = హరి {పరమపురుషుడు - సర్వాతీతమైన పురుషుడు , విష్ణువు}; దుఃఖభంజన = హరి {దుఃఖభంజనుడు - దుఃఖములను భంజన (నాశముచేయువాడు) , విష్ణువు}; పరమేశ = హరి {పరమేశుడు - పరమ (అత్యున్నతమైన) ఈశుడు (ఈశ్వరుడు) , విష్ణువు}; భక్తవరద = హరి {భక్తవరదుడు - భక్త (భక్తులకు) వరదుడు (వరములను యిచ్చువాడు), విష్ణువు}; కృష్ణ = హరి {కృష్ణుడు - నల్లనివాడు}; భవవిదూర = హరి {భవవిదూరుడు - భవ (సంసారబంధనములను) విదూరుడు (తొలగించెడివాడు) విష్ణువు}; జలరుహాక్ష = హరి {జలరుహాక్షుడు - జలరుహము (పద్మము) వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; నిన్ను = నిన్ను; శరణంబువేఁడెదమభయమిచ్చి - శరణంబున్ = శరణమునకై; వేడెదము = ప్రార్థించెదము; అభయము = రక్షణ; ఇచ్చి = ఇచ్చి; కావవయ్య - కావు = కాపాడుము; అయ్య = తండ్రి; మమ్ము = మమ్ములను;

6-343-| నమస్తే = నమస్కారము; భగవన్నారాయణ = హరి {భగవన్నారాయణుడు - భగవంతుడు అయిన నారాయణుడు, విష్ణువు}; వాసుదేవ = హరి {వాసుదేవుడు - సర్వాత్మలందు వసించెడి దేవుడు, విష్ణువు}; యాదిపురుష - ఆదిపురుష = హరి {ఆదిపురుషుడు - సృష్టి ఆది (మూలము)యైన పురుషుడు}; మహానుభావ = హరి {మహానుభావుడు - గొప్పవాడు, విష్ణువు}; పరమమంగళ = హరి {పరమమంగళుడు - పరమ (అత్యుత్తమమైన) మంగళుడు (శుభకరుడు), విష్ణువు}; పరమకళ్యాణ = హరి {పరమకళ్యాణుడు - పరమ (అత్యున్నతమైన) కళ్యాణుడు (శ్రేయస్సుకలిగించువాడు) , విష్ణువు}; దేవ = హరి; పరమకారుణికులయిన - పరమ = అత్యధికమైన; కారుణికులు = కరుణగలవారు; అయిన = అయిన; పరమహంసలగు - పరమహంసలు = పరమోత్తమసాధులు; అగు = అయిన; పరివ్రాజకులచేతనాచరితంబులగు - పరివ్రాజకుల్ = సన్యాసులు; చేతన్ = చేత; ఆచరితంబులు = చేయబడినవి; అగు = అయిన; పరమసమాధిభేదంబులఁబరిస్ఫుటంబయిన - పరమ = అత్యుత్కృష్టమైన; సమాధి = సమాధుల యందలి; భేదంబులన్ = రకములను; పరిస్ఫుటంబు = మిక్కిలి ప్రసిద్ధమైనది; అయిన = అయిన; పరమహంసధర్మంబుచేతనుద్ఘాటితంబగు - పరమహంస = పరమహంసల యొక్క ; ధర్మంబు = ధర్మముల; చేతను = వలను; ఉద్ఘాటితంబు = గట్టిగా చెప్పబడెడిది; అగు = అయిన;

తమఃకవాటద్వారంబుననపావృతంబయిన - తమస్ = తమోరూపమైన; కవాట = గుమ్మము; ద్వారంబునన్ = వలన; అపావృతంబు = ముసుగు తొలగింపబడినది; అయిన = ఐన; యాత్మలోకంబుననుపలబ్ధమాత్రుండవై - ఆత్మ = తన; లోకంబునన్ = సంపూర్ణరూపమును; ఉపలబ్ధమాత్రుండవు = పొందినవాడవు; ఐ = అయ్యి; నిజసుఖానుభవుండవై - నిజ = సత్యమైన; సుఖ = సుఖము; అనుభవుండవు = అనుభవముపొందినవాడవు; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; నీవాత్మసమవేతంబులై - నీవు = నీవు; ఆత్మ = ఆత్మతో; సమవేతంబులు = కూడియున్నవి; ఐ = అయ్యి; యపేక్షింపఁబడని - అపేక్షింపబడని = కోరకపోయినను; శరీరంబులకునుత్పత్తిస్థితి - శరీరంబుల్ = దేహధారుల; కున్ = కు; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; లయకారణుండవై - లయ = లయములకు; కారణుండవు = కారణమైనవాడవు; ఐ = అయ్యి; యుండుదువు - ఉండుదువు = ఉండెదవు; గుణసర్గభావితుండవై - గుణ = గుణముల; సర్గ = జననముతో; భావితుండవు = భావింపబడెడివాడవు; ఐ = అయ్యి; యపరిమిత - అపరిమిత = అంతులేని; గుణగణంబులుగల - గుణ = గుణముల; గణంబులు = సమూహములు; కల = కలిగిన; నీవు = నీవు; దేవదత్తుని = దేవతలకు దత్తమైనవాని; మాడ్కిఁబారతంత్ర్యంబుననబ్బిన - మాడ్కి = వలె; పారతంత్ర్యంబునన్ = ఇతరులపైనారాధించుటవలన; అబ్బిన = కలిగిన; కుశలఫలంబులననుభవించి - కుశల = శ్రేయో; ఫలంబులన్ = ప్రయోజనములను; అనుభవించి = అనుభవించి; చింతింతువు = బాధపడెదవు; షడ్గుణైశ్వర్యసంపన్నుండవైన - షడ్గుణ = ఆరుగుణములు {షడ్గుణములు - 1ఐశ్వర్యము 2వీర్యము 3యశము 4శ్రీ 5జ్ఞానము 6వైరాగ్యము}; ఐశ్వర్య = అష్టైశ్వర్యముల {అష్టైశ్వర్యములు - 1అణిమ 2మహిమ 3గరిమ 4లఘిమ 5ప్రాప్తి 6ప్రాకామ్యము 7ఈశత్వము 8వశత్వము}; సంపన్నుండవు = సంపదలుగలవాడవు; ఐన = అయిన; నీవాత్మారాముండవయి - నీవు = నీవు; ఆత్మ = ఆత్మయందు; ఆరాముండవు = ఆనందించెడివావు; అయి = అయ్యి; యుండుదువు - ఉండుదువు = ఉండెదవు; గుణసర్గభావితుండవయి - గుణ = గుణముల; సర్గ = స్వభావములచే; భావితుండవు = భావింపబడెడివాడవు; అయి = అయ్యి; యపరిమిత - అపరిమిత = అంతులేని; గుణగణంబులర్వాచీనవితర్కవిచార - గుణ = గుణముల; గణంబులన్ = సమూహములచే; అర్వాచీన = తరువాతపుట్టినవైన; వితర్క = విపరీతమైన తర్కముతో; విచార = చర్చించెడి; ప్రమాణభావంబులగు - ప్రమాణ = ప్రమాణములచే; అభావంబులు = సరికాని ఆలోచనలు; అగు = అయిన; తర్కశాస్త్రంబులఁగర్కశంబులయిన - తర్కశాస్త్రంబులన్ = తర్కశాస్త్రనియమములచే; కర్కశంబులు = కరుకైనవి; అయిన = అయినట్టి; ప్రజ్ఞలుగలిగి - ప్రజ్ఞలు = సామర్థ్యములు; కలిగి = కలిగి; దురవగ్రహవాదులయిన - దురవగ్రహవాదులు = తప్పుడు అవగాహనతో వాదించువారు; అయిన = అయిన; విద్వాంసుల - విద్వాంసులు = పండితులు; వివాదానుసరణంబుల - వివాద = సందిగ్ధతలు; అనుసరణంబుల = అనుసరించునవాని; యందునుపరతంబులగునస్తినాస్తిత్యాది - అందు = అందు; ఉపరతంబులు = ఉడిగినవి; అగు = అయిన; అస్తి = ఉన్నది; నాస్తి = లేనిది; ఇత్యాది = మొదలగు; వాక్యంబుల - వాక్యంబులన్ = వాదనలతో; సమస్తమాయామయుండవై - సమస్త = అఖిలమైన; మాయా = మాయతో; మయుండవు = కూడినవాడవు; ఐ = అయ్యి; నిజమాయచేతఁగానంబడక - నిజ = తన; మాయ = మాయ; చేతన్ = వలన; కానంబడక = కనిపించకుండగ; యుక్తిగోచరుండవై - యుక్తి = యోగప్రయుక్తమునందలినేర్పునకు; గోచరుండవు = తెలియబడువాడవు; ఐ = అయ్యి;

**సమస్తవిషమరూపంబుల(బ్రవర్తింతువు** - సమస్త = సమ; విషమ = విషమ; రూపంబులన్ = రూపములలో; ప్రవర్తింతువు = వర్తిల్లుచుందువు; దేవా = భగవంతుడా; **రజ్జువునందు** - రజ్జువు = తాడు; అందు = అందు; **సర్పభ్రాంతిగలుగునట్లు** - సర్ప = పాముయనెడి; భ్రాంతి = భ్రాంతి; కలుగున్ = కలిగెడి; అట్లు = విధముగ; **ద్రవ్యాంతరంబులచేత** - ద్రవ్యాంతరంబుల = ఇతరవస్తువుల; చేత = వలన; **బ్రహ్మంబయిన** - బ్రహ్మంబు = పరబ్రహ్మము; అయిన = అయినట్టి; **నీయందు(బ్రపంచ** - నీ = నీ; అందు = అందు; ప్రపంచ = ప్రపంచము యనెడి; **భ్రాంతిగలుగుచుండు** - భ్రాంతి = భ్రాంతి; కలుగుచుండు = కులుగుతుండును; సర్వేశ్వరా = హరి; **సర్వజగత్కారణరూపంబైన** - సర్వ = అఖిల; జగత్ = లోకములకు; కారణరూపంబు = కారణభూతుడవు; ఐన = అయిన; నీవు = నీవు; **సర్వభూత** - సర్వ = సమస్తమైన; భూత = ప్రాణులకు; **ప్రత్యగాత్మవగుటంజేసి** - ప్రత్యగాత్మవు = ప్రత్యగాత్మవు {ప్రత్యగాత్మ - ప్రత్యక్ (ప్రత్యక్షముగ) ఆత్మవు (ఆత్మ) }; అగుటన్ = అగుట; చేసి = వలన; **సర్వగుణాభావభాసోపలక్షితుడవై** - సర్వ = సమస్తమైన; గుణ = గుణముల; అభావ = లేకపోవుట; అభాస = లేనిదిఉన్నట్లు కనబడుట; ఉపలక్షితుడవు = ఆరోపింపబడినవాడవు; ఐ = అయ్యి; కానంబడుదువు = తెలియబడెదవు; లోకేశ్వరా = హరి; **భవన్మహిమ** - భవత్ = నీ యొక్క ; మహిమ = మహత్యము యనెడి; **మహామృతసముద్ర** - మహా = గొప్ప; అమృత = అమృతపు; సముద్ర = సముద్రము యొక్క; **విప్రుట్సకృత్పాన** - విప్రుట్ = తుంపరలను; సకృత్ = ఏదోనొకమారు; పాన = తాగిన; **మాత్రంబున** - మాత్రంబునన్ = మాత్రముచేతనే; **సంతుష్టచిత్తులై** - సంతుష్ట = సంతృప్తిచెందిన; చిత్తులు = మనసులుగలవారు; ఐ = అయ్యి; నిరంతర = ఎడతెగని; **సుఖంబున** - సుఖంబునన్ = సుఖముతో; విస్మారిత = మరచిన; దృష్ట = చూసినవి; శ్రుత = విన్నవి; **విషయసుఖలేశాభాసులైన** - విషయ = ఇంద్రియార్థముల వలని; సుఖ = సౌఖ్యపు; లేశ = పిసర్లు; అభాసులు = అభాసములుగలవారు; ఐన = అయిన; **పరమభాగవతులు** - పరమ = అత్యుత్తమ; భాగవతులు = భగవద్భక్తులు; **భవచ్చరణకమల** - భవత్ = నీ యొక్క; చరణ = పాదములు యనెడి; కమల = పద్మములను; **సేవాధర్మంబు** - సేవా = పూజించెడి; ధర్మంబున్ = విధానమును; విడువరు = వదలరు; త్రిభువనాత్మభవ = హరి {త్రిభువనాత్మభవుడు - త్రిభువన (ముల్లోకములును) ఆత్మన్ (తానే అయ్యి) భవ (దివ్యమైనవాడు), విష్ణువు}; త్రివిక్రమ = హరి {త్రివిక్రముడు - త్రివిక్రమరూపముదరించిన వామనావతారుడు, విష్ణువు}; త్రినయన = హరి {త్రినయనుడు - శివస్వరూపుడు, విష్ణువు}; త్రిలోకమనోహరానుభావ = హరి {త్రిలోకమనోహరానుభావుడు - తిలోక (ముల్లోకములకు) మనోహరమైన అనుభవముల యిచ్చువాడు, విష్ణువు}; **భవదీయవైభవ** - భవదీయ = నీ యొక్క; వైభవ = వైభవముల; **విభూతిభేదంబులైన** - విభూతి = ఐశ్వర్యముల; భేదంబులు = రూపములు; ఐన = అయిన; **దనుజాదులకుననుపమక్రమ** - దనుజ = రాక్షసులు; ఆదుల్ = మొదలగువారి; కున్ = కి; అనుపమక్రమ = విరామముచెందెడి; **సమయంబెఱింగి** - సమయంబు = కాలమును; ఎఱింగి = తెలిసి; **నిజమాయాబలంబున** - నిజ = తన; మాయా = మాయ యొక్క; బలంబునన్ = సామర్థ్యముతో; **సురనరమృగజలచరాది** - సుర = దేవతలు; నర = మానవులు; మృగ = జంతువులు; జలచర = జలచరములు; ఆది = మొదలైన; **రూపంబులు** - రూపంబులున్ = స్వరూపములను; ధరియించి = ధరించి; **తదీయావతారంబులననురూపంబైన** - తదీయ = అతని యొక్క ; అవతారంబులన్ = అవతారములలో; అనురూపంబు = అనుకూలము; ఐన = అయిన; **విధంబున** - విధంబునన్ = విధముగ; శిక్షింతువు =

శిక్షించెదవు; భక్తవత్సలా = హరి {భక్తవత్సలుడు - భక్తుల యెడ వాత్సల్యముగలవాడు , విష్ణువు}; భవన్ముఖకమలనిర్గతమధురవచనామృత - భవత్ = నీ యొక్క ; ముఖ = ముఖము యనెడి; కమల = పద్మములనుండి; నిర్గత = వెలువడు; మధుర = తీయని; వచన = మాటలు యనెడి; అమృత = అమృతము యొక్క; కళావిశేషంబుల - కళా = కళల; విశేషంబులన్ = విశిష్ఠతలచే; నిజ = సత్యమైన; దాసులమైన - దాసులము = భక్తులము; ఐన = అయిన; మాహృదయతాపంబడంగింపుము - మా = మా యొక్క; హృదయ = హదయములలోని; తాపంబున్ = తాపములను; అడంగింపుము = అణచివేయుము; జగదుత్పత్తి - జగత్ = జగత్తునకు; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; లయకారణ - లయ = లయములకు; కారణ = కారణమును; ప్రధానదివ్యమాయావినోదవర్తివై - ప్రధాన = ప్రధానము యనెడి; దివ్య = దివ్యమైన; మాయా = మాయలందు; వినోదవర్తి = క్రీడించెడివాడవు; ఐ = అయ్యి; సర్వజీవనికాయంబులకు - సర్వ = అఖిలమైన; జీవ = ప్రాణుల; నికాయంబుల్ = సమూహముల; కున్ = కు; బాహ్యాభ్యంతరంబులయందు - బాహ్య = వెలుపలను; అభ్యంతరంబుల = లోపలలను; అందున్ = అందును; బ్రహ్మ = పరబ్రహ్మము; ప్రత్యగాత్మ = ప్రత్యగాత్మ; స్వరూప = స్వరూపముల; ప్రధానరూపంబుల - ప్రధాన = ముఖ్య; రూపంబులన్ = రూపములలో; దేశకాల - దేశ = ప్రదేశము; కాల = కాలము; దేహావస్థాన - దేహ = శరీరము; అవస్థాన = అవస్థల; విశేషంబులఁదదుపాదానుభవంబులుగలిగి - విశేషంబులన్ = విశిష్ఠతలచే; తత్ = వానికి; ఉపాదాన = కారణభూతములు; అనుభవంబులు = అనుభవములు; కలిగి = కలిగినట్టి; సర్వప్రత్యయసాక్షివై - సర్వ = సమస్తమైన; ప్రత్యయ = ప్రత్యయములకు {ప్రత్యయములు - అనుభవమునకు వచ్చునవి }; సాక్షివి = సాక్షీభూతుడవు; ఐ = అయ్యి; సాక్షాత్పరబ్రహ్మస్వరూపుండవై - సాక్షాత్ = స్వయముగ; పరబ్రహ్మ = పరబ్రహ్మము యొక్క; స్వరూపుండవు = తన యొక్క రూపముగాగలవాడవు; ఐ = అయ్యి; యుండెడి - ఉండెడి = ఉండునట్టి; నీకునేమని - నీ = నీ; కున్ = కు; ఏమి = ఏమి; అని = అని; విన్నవించువారము = మనవిచేసుకొనగలవారము; జగదాశ్రయంబై - జగత్ = జగత్తునకు; ఆశ్రయంబున్ = ఆశ్రయము యిచ్చునది; ఐ = అయ్యి; వివిధ = అనేక రకముల; వృజిన = క్లేశములుగల; సంసార = సంసారము యనెడి; పరిశ్రమోపశమనంబైన - పరిశ్రమ = బాధలనుండి; ఉపశమనంబున్ = శాంతికలిగించెడిది; ఐన = అయిన; భవదీయదివ్య - భవదీయ = నీ యొక్క ; దివ్య = దివ్యమైన; చరణ = పాదములు యనెడి; శతపలాశచ్ఛాయనాశ్రయించెదము - శతపలాశ = కమలముల; ఛాయన్ = నీడను; ఆశ్రయించెదము = అండచేకొనెదము; అని = అని; పెక్కువిధంబుల - పెక్కు = అనేక; విధంబులన్ = రకములుగా; వినుతించి = స్తుతించి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి;

6-344-| తేజంబు - తేజంబున్ = తేజస్సులను; వాయువును = ప్రాణములను; విభ్రాజిత = విశిష్టముగాప్రకాశించెడి; దివ్యాయుధములుఁబరువడి - దివ్య = దివ్యమైన; ఆయుధములున్ = ఆయుధములను; పరువడి = క్రమముగా; వృత్రుండాజి - వృత్రుండు = వృత్రుడు; ఆజి = యుద్ధ; ముఖంబున - ముఖంబునన్ = భూమిలో; మ్రింగెను = మింగివేసెను;

మా = మా యొక్క; **జయమింకెందుఁజెప్పుమా** - జయము = విజయము; ఇంకెందు = ఇంకెక్కడిది; చెప్పుమా = చెప్పుము; జగదీశా = హరి {జగదీశుడు - జగత్ (జగత్తునకు) ఈశుడు, విష్ణువు};

6-345-| అని = అని; **యిట్లతిమనోహరచతుర** - ఇట్లు = ఈ విధముగ; అతి = మిక్కిలి; మనోహర = రమణీయమైన; చతుర = చమత్కారమైన; **వచనంబుల** - వచనంబులన్ = మాటలతో; **భక్తిపరవశులయి** - భక్తి = భక్తితో; పరవశులు = పరవశించిపోయినవారు; అయి = అయ్యి; వినుతి = స్తుతులు; చేయుచున్న = చేస్తున్న; **దేవతలంజూచి** - దేవతలన్ = దేవతలను; చూచి = చూసి; **యప్పరమేశ్వరుండమృతప్రాయంబులగు** - ఆ = ఆ; పరమేశ్వరుండు = హరి; అమృత = అమృతమునకు; ప్రాయంబులు = సమానములు; అగు = అయిన; **గంభీరభాషణంబులనిట్లనియె** - గంభీర = గంభీరమైన; భాషణంబులన్ = మాటలతో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-346-| **మదుపస్థానంబగు** - మత్ = నా యొక్క; ఉపస్థానంబు = సాన్నిధ్యముకల్పించుకొన్నది; అగు = అయిన; మీ = మీ; **సదమల** - సత్ = నిజమైన; అమల = స్వచ్ఛమైన; **సుజ్ఞానమునకు** - సు = మంచి; జ్ఞానమున్ = జ్ఞానమున; కున్ = కు; **సంతోషమునంబొదలె** - సంతోషమునన్ = సంతోషమును; పొదలెన్ = అతిశయించితిని; **మదిఁబ్రీతినొందితి** - మదిన్ = మనసులో; ప్రీతి = స్నేహభావము; ఒందితి = పొందితిని; వదలక = తప్పక; **నాభక్తిపొడమి** - నా = నా యొక్క; భక్తి = భక్తి; పొడమి = పుట్టి; **వ్యర్థంబగునే** - వ్యర్థంబు = వృథా; అగునే = అగునా ఏమి;

6-347-| **మఱియునుబ్రీతుండనైన** - మఱియునున్ = ఇంకను; ప్రీతుండను = సంతుష్టుండను; ఐన = అయిన; **నాయందు** - నా = నా; అందు = ఎడల; **భక్తులకుంబొందరాని** - భక్తుల్ = భక్తుల; కున్ = కు; పొందరాని = పొందలేని; **యర్థంబు** - అర్థంబున్ = ప్రయోజనము; లేదు = లేదు; విశేషించి = ప్రత్యేకించి; **నాయందునేకాంతమతియైన** - నా = నా; అందు = ఎడల; ఏకాంత = ఏకాగ్రమైన, అనన్యమైన; మతి = బుద్ధిగలవాడు; ఐన = అయిన; **తత్త్వవిదుండన్యంబులంగోరకుండు** - తత్త్వవిదుండు = తత్త్వముతెలిసినవాడు; అన్యంబులన్ = ఇతరములను; కోరకుండు = కోరుకొనడు; **గుణంబులయందుఁదత్త్వజ్ఞానగోచరుండైనవాఁడు** - గుణంబుల్ = గుణములు; అందున్ = అందు; తత్త్వజ్ఞాన = తత్త్వముయొక్క జ్ఞానము; గోచరుండు = దర్శనమైనవాడు; ఐనవాడు = అయినట్టివాడు; **విషయనివృత్తచిత్తుండై** - విషయ = ఇంద్రియార్థముల వలని ; నివృత్త = మరలిన; చిత్తుండు = మనసుగలవాడు; ఐ = అయ్యి; **సంసారమార్గంబునిచ్ఛింపడు** - సంసార = సంసారము యొక్క; మార్గంబున్ = మార్గమును; ఇచ్ఛింపడు = ఇష్టపడడు; కావున = కనుక; **మీకు** - మీ = మీ; కున్ = కు; **శుభంబయ్యెడు** - శుభంబు = శుభములు; అయ్యెడున్ = కలిగెడును; **దధీచియను** - దధీచి = దధీచి; అను = అనెడి; **ఋషిసత్తముండుగలండతని** - ఋషి = ఋషులలో; సత్తముండు = సమర్థుడు; కలండు = ఉన్నాడు; అతని = అతని యొక్క; శరీరంబు = దేహము; **మద్విద్యాతిశయమహత్త్వంబునను దేజోవిశేషంబునను** - మత్ = నా గురించిన ; విద్యా = విద్యయందు; అతిశయ = అధిక్యతలు; మహత్త్వంబునను = మహత్యమువలనను; తేజస్ = తేజస్సుయొక్క; విశేషంబునను = విశిష్టతచేతను; **సారవంతంబై** - సారవంతంబు =

చేవదేరినది; ఐ = అయ్యి; **యున్నయది**- ఉన్నయది = ఉన్నది; **అతనినడిగి** - అతనిన్ = అతనిని; అడిగి = అడిగి; **తచ్ఛరీరంబుఃబుచ్చికొనుండు** - తత్ = ఆ; శరీరంబున్ = దేహమును; పుచ్చికొనుడు = తీసుకొనుడు; అతండు = అతడు; **పూర్వకాలంబున** - పూర్వ = ఇంతకుపూర్వ; కాలంబునన్ = కాలములో; **యశ్వినీదేవతలకునశ్వశిరోనామంబని** - అశ్వినీదేవతల్ = అశ్వినీదేవతల; కున్ = కు; అశ్వశిరోనామంబు = అశ్వశిరోనామము; అని = అనెడి; **బ్రహ్మస్వరూపంబగు** - బ్రహ్మ = పరబ్రహ్మ; స్వరూపంబు = స్వరూపమైనది; అగు = అయిన; **నిష్కళంకంబయిన** - నిష్కళంకంబు = స్వచ్ఛమైనది; అయిన = ఐన; **విద్య** - విద్యన్ = విద్యను; **యుపదేశించినవారలు** - ఉపదేశించిన = ఉపదేశించగా; వారలు = వారు; **జీవన్ముక్తిత్వంబునొందిరి** - జీవన్ముక్తిత్వంబున్ = జీవన్ముక్తిని {జీవన్ముక్తి - జీవించియుండగనే కలిగెడు ముక్తి}; ఒందిరి = పొందిరి; **మఱియు** - మఱియున్ = ఇంకను; త్వష్టు = త్వష్ట యొక్క; **పుత్రుండయిన** - పుత్రుండు = కుమారుడు; అయిన = అయిన; **విశ్వరూపునకు** - విశ్వరూపున్ = విశ్వరూపున; కున్ = కు; **మదాత్మకంబయిన** - మత్ = నేనే; ఆత్మకంబు = ఆత్మగాగలది; అయిన = అయిన; **యభేద్యకవచంబునిచ్చెఁగావుననతండతివదాన్యుండు** - అభేద్య = భేదింపశక్యముగాని; కవచంబున్ = కవచమును; ఇచ్చెన్ = ఇచ్చెను; కావునన్ = అందుచేత; అతండు = అతడు; అతి = గొప్ప; వదాన్యుండు = దాత; **దేహంబు** - దేహంబున్ = శరీరమును; వంచింపక = తిరస్కరించక; **మీకిచ్చునతని** - మీ = మీ; కున్ = కు; ఇచ్చున్ = ఇచ్చును; అతని = అతని యొక్క; శల్యంబులు = ఎముకలు; **విశ్వకర్మనిర్మితంబులై** - విశ్వకర్మ = విశ్వకర్మచేత; నిర్మితంబులు = తయారుచేయబడినవి; ఐ = అయ్యి; **శతధారలుగల** - శత = నూరు (100); ధారలు = పదునులు; కల = కలిగిన; **యాయుధశ్రేష్ఠంబయి** - ఆయుధ = ఆయుధములలో; శ్రేష్ఠంబు = ఉత్తమమైనది; అయి = అయ్యి; **మత్తేజోపబృంహితంబయి** - మత్ = నా యొక్క; తేజస్ = తేజస్సుచేత; ఉపబృహితంబు = సంవృద్ధమైనది; అయి = అయ్యి; **వృత్రాసురశిరోహరణకారణంబయి** - వృత్రాసుర = వృత్రుడు అనెడి రాక్షసుని; శిరస్ = తలను; హరణ = నాశనముచేసెడి; కారణంబు = కారణభూతము; అయి = అయ్యి; **యుండు** - ఉండున్ = అగును; **దానంజేసి** - దానన్ = దాని; చేసి = వలన; మీరు = మీరు; **పునర్లబ్దతేజోస్త్రాయుధసంపదలుగలిగి** - పునః = మరల; లబ్ద = లబించిన; తేజస్ = తేజస్సులు; అస్త్ర = అస్త్రములు; ఆయుధ = ఆయుధములు; సంపదలు = సంపదలు; కలిగి = పొంది; వెలింగెదరు = ప్రకాశించెదరు; విశేషించియు = విశేషముగా; **మద్భక్తవరులైన** - మత్ = నా యొక్క ; భక్త = భక్తులలో; వరులు = ఉత్తములు; ఐన = అయిన; **వారలేలోకంబులనెవ్వరికినజయ్యులు** - వారలు = వారు; ఏ = ఏ; లోకంబులన్ = లోకములందును; ఎవ్వరికిన్ = ఎవరికికూడ; అజయ్యులు = జయింపరానివారు; కావున = కనుక; **మీకు** - మీ = మీ; కున్ = కు; **భద్రంబయ్యెడుమని** - భద్రంబు = శ్రేయము; అయ్యెడుము = అగునుగాక; అని = అని; **భూతభావనుండైన** - భూత = సర్వప్రాణులచే; భావనుండు = స్మరింపబడువాడు; ఐన = అయిన; **భగవంతుండదృశ్యుండయ్యెనప్పుడు** - భగవంతుండు = హరి; అదృశ్యుండు = మాయమైనవాడు; అయ్యెన్ = అయ్యెను; అప్పుడు = అప్పుడు; దేవతలు = దేవతలు; **దధీచిముని కడకుంజనిరి** - దధీచి = దధీచి యనెడి; ముని = ముని; కడ = వద్ద; కున్ = కు; జనిరి = వెళ్ళిరి; **అత్తఱినింద్రుండిట్లనియె** - ఆ = ఆ; తఱిన్ = సమయమునందు; ఇంద్రుండు = ఇంద్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-348-| దేహి = జీవుడు; **సుఖముగోరి** - సుఖమున్ = సుఖమును; కోరి = కోరుకొని; **దేహంబు** - దేహంబున్ = శరీరమును; ఘటియించి = ఏర్పరచుకొని; **దేహివిడువ** - దేహి = జీవుడు; విడువ = వదల; **లేఁడు** - లేడు = లేడు; **దేహమెపుడు** - దేహమున్ = శరీరమును; ఎపుడున్ = ఎప్పుడును; దేహి = ఇమ్ము; **యస్మదీయ** - అస్మదీయ = మా యొక్క; **దేహంబుకొఱకునై** - దేహంబున్ = శరీరముల; కొఱకున్ = కోసము; ఐ = అయ్యి; **దేహమీఁగదయ్య** - దేహమున్ = శరీరమును; ఈగదు = ఇమ్ము; అయ్య = తండ్రి; **దేవతలకు** - దేవతల్ = దేవతల; కున్ = కు;

6-349-| **ఎక్కడనెల్లలోకములనెవ్వరుగోరని** - ఎక్కడన్ = ఎక్కడా; ఎల్ల = అఖిలమైన; లోకములన్ = లోకములను; ఎవ్వరున్ = ఎవరును; కోరని = కోరనట్టి; కోర్కి = కోరికను; **నేఁడు** - నేడు = ఈ దినమున ; మా = మా యొక్క; తెక్కలిపాటునన్ = ఆపదవలన; **దివిరి** - తివిరి = పూని; **దేహము** - దేహమున్ = శరీరమును; **వేఁడగ** - వేడగన్ = కోరగా; **వచ్చినారమేమెక్కడ** - వచ్చినారము = వచ్చితిమి; మేము = మేము; ఎక్కడ = ఎక్కడ; **తీవ్రకర్మగతి** - తీవ్ర = తీవ్రమైన; కర్మగతి = కర్మములఆచరణములు; **యెక్కడ** - ఎక్కడ = ఎక్కడ; **దైవకృతంబుగాక** - దైవ = భగవంతునిచే; కృతంబు = చేసినది; కాక = కాకుండగ; **యీ** - ఈ = ఇలాంటి; **రొక్కపుదానమీ** - రొక్కపు = ఒత్తిడిచేసెడి; దానమున్ = దానమును; ఈ = ఈ; **వరుస** - వరుసన్ = విధముగ; రోయక = అసహ్యపడక; **వేఁడుదురే** - వేడుదురే = కోరుతారా ఏమి ; జగంబులన్ = లోకములలో;

6-350-| **నీచగతి** - నీచ = నీచమైన; గతిన్ = విధము; **యెల్లభంగుల** - ఎల్ల = అన్ని; భంగులన్ = రకములుగా; యాచన = యాచించుట; **యని** - అని = అని; తెలిసి = తెలిసి; **తగనిదడుగుదురేనిన్** - తగనిది = యుక్తముకానిది; అడుగుదురేని = అడిగినను; **యాచకవర్గములోపల** - యాచక = యాచకుల; వర్గము = సమూహముల; లోపల = అందును; **నీచకులనఁబడరె** - నీచకులు = అతినీచులు; అనబడరె = అనబడరా ఏమి; **యెంతనేర్పరులైనన్** - ఎంత = ఎంతటి; నేర్పరులు = నేర్పులుగలవారు; ఐనన్ = అయినను;

6-351-| అడుగంగరాని = కోరకూడని; **వస్తువులడుగరు** - వస్తువులున్ = వస్తువులను; అడుగరు = కోరరు; బతిమాలి = బతిమాలి; **యెట్టియర్థులు** - ఎట్టి = ఎటువంటి; అర్థులున్ = వేడువారైనను; నిను = నిన్ను; **నేమడిగితిమి** - నేము = మేము; అడిగితిమి = కోరితిమి; **దేహమెల్లనుగడునడిగెడువారికేడ** - దేహమున్ = శరీరము; ఎల్లన్ = అంతయును; కడున్ = మిక్కిలి; అడిగెడువారి = కోరెడివాని; కిన్ = కి; ఏడన్ = ఎక్కడ యుండును; కరుణ = దయ; మహాత్మా = గొప్పవాడా;

6-352-| **నావుడునా** - నావుడున్ = అనగా; ఆ = ఆ; దధీచియు = దధీచి; **మనంబున** - మనంబునన్ = మనసులో; **సంతసమంది** - సంతసము = సంతోషమును; అంది = పొంది; నవ్వి = నవ్వి; సంభావిత = ఆదరింపబడెడి; **వాక్యపద్ధతులఁబల్కుచునిట్లనెఁబేర్మితోడనో** - వాక్య = సంభాషణల; పద్ధతులన్ = రీతులలో; పల్కుచున్ = పలుకుచు; ఇట్లు = ఈ విధముగ; అనెన్ = పలికెను; పేర్మి = కూరిమి; తోడన్ = తోటి; ఓ = ఓ; **దేవతలార** - దేవతలారా = దేవతలూ; **ప్రాణులకుఁదెక్కలి** - ప్రాణుల్ = ప్రాణులు; కున్ = కు; తెక్కలి = వంచకపు; **మృత్యుభయంబు** - మృత్యు = మరణ;

భయంబున్ = భయమును; పూనుటే - పూనుట = కలుగుట; ఏ = ఎట్టి; భావములందలంపరు - భావములన్ = ఆలోచనలలోను; తలంపరు = ఊహించరు; కృపామతిన్నెన్నఁడు - కృపా = దయగల; మతిన్ = బుద్ధితో; ఎన్నడున్ = ఎప్పుడును; మీమనంబులన్ - మీ = మీ యొక్క; మనంబులన్ = మనసులలో;

6-353-| ఎలమి - ఎలమిన్ = సంతోషముతో; బ్రదుకనిచ్చనెనసినవారికి - బ్రతుకన్ = జీవించవలెనని; ఇచ్చన్ = కోరిక; ఎనసిన = అతిశయించిన; వారి = వారల; కిన్ = కి; దేహమెల్లభంగిఁదీపుగాదె - దేహమున్ = శరీరము; ఎల్ల = అన్ని; భంగిన్ = విధములగను; తీపు = తీపి; కదే = కాదా ఏమి; యచ్యుతుండు - అచ్యుతుండు = హరి; వచ్చి = వచ్చి; యర్థించెనేనినిదన్నునిచ్చునట్టి - అర్థించెనేనినిన్ = అడిగినప్పటికిని; తన్నున్ = తనను, తనదేహమును; ఇచ్చునట్టి = ఇచ్చునట్టి; దాతగలఁడె - దాత = దానముచేయువాడు; కలడె = ఉన్నాడా ఏమి;

6-354-| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ;

6-355-| అర్థంబు - అర్థంబున్ = ధనమును; వేఁడెడునర్థులుగలరుగాకంగంబు - వేడెడు = కోరెడు; అర్థులున్ = వేడెడివారు; కలరు = ఉన్నారు; కాక = అలాకాకుండ; అంగంబున్ = శరీరమును; వేఁడెడి - వేడెడి = అర్థించెడి; యర్థిగలఁడె - అర్థి = కోరెడివాడు; కలడె = ఉన్నాడా ఏమి; తగు = యుక్తమైన; కోరికలనిచ్చు - కోరికలన్ = అడిగినవాటిని; ఇచ్చు = ఇచ్చెడి; దానశీలుఁడుగల్గుఁదన - దానశీలుడు = దానమిచ్చెడివర్తనగలవాడు, దాత; కల్గున్ = ఉండును; తన = తన యొక్క; దేహమీనేర్చుదాతగలఁడె - దేహమున్ = శరీరమును; ఈన్ = ఇచ్చెడి; నేర్చు = నేర్పుగల; దాత = దానమునిచ్చువాడు; కలడే = ఉండునా ఏమి; యీనేర్చువాఁడుదన్నిచ్చిన - ఈన్ = ఇచ్చెడి; నేర్చు = నేర్పుగల; వాడు = వాడు; తన్నున్ = తనదేహమును; ఇచ్చినన్ = ఇచ్చినప్పటికిని; రోయక = ఏహ్యపడక; చంపెడునట్టి = చంపివేసెడి; యాచకుఁడుగలఁడె - యాచకుడు = అర్థి; కలడె = ఉన్నాడా ఏమి; చంపియుఁబోవక - చంపియు = చంపేసి; పోవక = వెళ్ళిపోక; శల్యంబులన్నియునేఱి - శల్యంబులు = ఎముకలు; అన్నియున్ = అన్నిటిని; ఏఱి = ఏరుకొని; పంచుకపోవువారుగలరె - పంచుకపోవు = పట్టుకుపోయెడి; వారు = వారు; కలరె = ఉన్నారా ఏమి;

6-355.1-| రమణ - రమణన్ = మనోజ్ఞముగ; లోకమెల్ల - లోకము = లోకములు; ఎల్లన్ = అన్నిటిని; రక్షించువారికి - రక్షించు = పాలించెడి; వారు = వారల; కిన్ = కి; హింసచేయుబుద్ధి - హింస = సంహారము; చేయు = చేసెడి; బుద్ధి = భావము; యెట్లుపొడమె - ఎట్టు = ఏ విధముగ; పొడమె = పుట్టెను; భ్రాంతియైనయట్టి - భ్రాంతి = భ్రాంతి; ఐనన్ = అయిన; అట్టి = అటువంటి; ప్రాణంబుపైఁదీపు - ప్రాణంబు = ప్రాణముల; పై = మీద; తీపు = తీపి; తమకుఁబోలెనెదిరిఁదలఁపవలదె - తమ = తమ; కున్ = కు; పోలెన్ = వలె; ఎదిరి = ఎదుటివారిని; తలప = భావించ; వలదె = వద్దా;

6-356-| అనిననింద్రుండిట్లనియె - అనినన్ = అనగా; ఇంద్రుండు = ఇంద్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-357-| **సర్వభూతదయాపరస్వాంతులకునుబుణ్యవర్తనులగు** - సర్వ = సమస్తమైన; భూత = ప్రాణుల యెడ; దయ = కృప; అపర = అత్యంత; స్వాంతుల్ = సాధుస్వభావుల; కునున్ = కు; పుణ్య = పావన; వర్తనులు = నడవడికగలవారు; అగు = అయిన; **మిమ్ముబోఁటివారికమిత** - మిమ్ము = మీ; పోటి = వంటి; వారి = వారల; కిన్ = కు; అమిత = మిక్కలి; **సత్కీర్తికాములకలఘుమతులకియ్యరాని** - సత్కీర్తి = మంచియశస్సు; కాములు = కోరెడివారల; కున్ = కు; అలఘుమతుల్ = బుద్ధిమంతుల; కున్ = కు; ఇయ్యరాని = ఇవ్వలేనట్టి; **పదార్థంబులెవ్విగలవు** - పదార్థంబులు = వస్తువులు; ఎవ్వి = ఏమి; కలవు = ఉన్నవి;

6-358-| అడుగరాని = కోరకూడని; **నొమ్మునడుగరాదని** - నొమ్మున్ = వస్తువును; అడుగ = కోర; రాదు = రాదు; అని = అని; **మానఁడడుగువాని** - మానడు = మానివేయడు; అడుగువాని = వేడెడివాని; **మాటలడుగనేల** - మాటలు = వివరములను; అడుగన్ = విచారించుట; ఏల = ఎందుకు; **భ్రాంతినడుగుచోటఁబ్రాణంబులేనియునిచ్చువాఁడు** - భ్రాంతిన్ = భ్రాంతితో; అడుగుచోటన్ = కోరినప్పుడు; ప్రాణంబులు = ప్రాణములు; ఏనియున్ = అయినప్పటికిని; ఇచ్చువాడు = దాత; **దాఁపఁడిచ్చుఁగాని** - దాపడు = దాచుకొనడు; ఇచ్చున్ = ఇచ్చును; కాని = తప్పక;

6-359-| అని = అని; **పరసంకటంబుదలంపక** - పర = ఇతరుల; సంకటంబున్ = కష్టమును; తలంపక = లెక్కించక; **నిలింపులుగార్యపరతన్** - నిలింపులున్ = దేవతలు; కార్యపరతన్ = పనిసాధించుకొనుటకు; సవినయ = వినయపూర్వకమైన; **వాక్యపరంపరలఁబ్రార్థించిననతండు** - వాక్య = మాటల; పరంపరల = వరుసలతో; ప్రార్థించిన = వేడుకొనగా; అతండు = అతడు; **దరహసితవదనుండై** - దరహసిత = చిరునవ్వుగల; వదనుండు = మోముగలవాడు; ఐ = అయ్యి; **యఖిల** - అఖిల = సర్వ; **లోకధర్మంబెఱింగియునొక్కింతకాలంబు** - లోక = లోకముల; ధర్మంబు = ధర్మములు; ఎఱింగియు = తెలిసినప్పటికిని; ఒక్కింత = కొద్ది; కాలంబు = సమయము; ప్రతివాక్యంబిచ్చితి = ఎదురుమాటాడితి; **దీని** - దానిన్ = దీనిని; సహింపదగుదురు = సహింపగలరు; **మీయట్టివారలకుంబ్రియంబగునేనినెప్పుడైన** - మీ = మీ; అట్టి = లాంటి; వారు = వారల; కున్ = కు; ప్రియంబు = ఇష్టుడను; అగునేని = అయినచో; ఎప్పుడైన = ఎప్పుడైన; **విడువందగిన** - విడువన్ = వదల; తగిన = వలసిన; **శరీరంబు** - శరీరంబున్ = దేహమును; విడుచుట = వదలుట; **యేమి** - ఏమి = ఏపాటి; **దుర్లభంబునధ్రువంబైన** - దుర్లభంబు = అసాధ్యము; అధ్రువంబు = స్థిరముకానిది; ఐనన్ = అయినట్టి; **యీ** - ఈ = ఈ; **దేహంబుచేతంగీర్తి** - దేహంబున్ = శరీరము; చేతన్ = వలన; కీర్తి = యశస్సు; **సుకృతంబులనెవ్వండార్జింపకుండునతండు** - సుకృతంబులన్ = పుణ్యములను; ఎవ్వండు = ఎవడైతే; ఆర్జింపకుండున్ = సంపాదించడో; అతండు = అతడు; **పాషాణాదులకంటెనతికఠినుండు** - పాషాణ = బండరాయి; ఆదులు = మొదలగువాని; కంటెను = కంటెను; అతి = మిక్కలి; కఠినుడు = కఠినస్వభావముగలవాడు; **మీయట్టి** - మీ = మీ; అట్టి = లాంటి; **పుణ్యశ్లోకులచేతఁగాంక్షింపబడిన** - పుణ్యశ్లోకులు = స్తుతింపదగినపుణ్యులు; చేతన్ = చేత; కాంక్షింపబడిన = కోరబడిన; **శరీరంబప్రమేయధర్మార్జితంబు** - శరీరంబున్ = దేహము; అప్రమేయ = అపరిమితమైన; ధర్మ = ధర్మమున; ఆర్జితంబు = సంపాదించినది; ఏ = ఏ; **దేహంబుచేత** - దేహంబున్ = శరీరము; చేతన్ = చేత; **సకలభూతంబులు** - సకల = సర్వ; భూతంబులు = ప్రాణములు;

**శోకానుభవంబున** - శోక = దుఃఖపు; అనుభవంబునన్ = అనుభవముతో; **శోకించు** - శోకించున్ = దుఃఖించును; **హర్షానుభవంబున** - హర్ష = సంతోషపు; అనుభవంబునన్ = అనుభవముతో; **హర్షించునట్టి** - హర్షించున్ = సంతోషించును; అట్టి = అలాంటి; **మహాకష్ట** - మహా = గొప్ప; కష్ట = కష్టములను; **దైన్యాకరంబైన** - దైన్య = దీనత్వములను; ఆకరంబు = కలిగించెడిది; ఐన = అయిన; **శరీరంబు** - శరీరంబున్ = దేహమును; కాక = కాకులు; శునక = కుక్కలు; **సృగాలాదుల** - సృగాల = నక్కలు; ఆదుల = మొదలగువాని; **పాలుగాకుండ** - పాలుగాక = గురికాకుండగ; **మేలయ్యెనని** - మేలు = మంచిది; అయ్యెన్ = అయినది; అని = అని; **నిశ్చితాత్ముండయి** - నిశ్చిత = నిశ్చయించుకొన్న; ఆత్ముండు = మనసుగలవాడు; అయి = అయ్యి; **దధీచిదత్త్వాలోకనంబుచేత** - దధీచి = దధీచి; తత్త్వ = యోగ; ఆలోకనంబు = దృష్టి; చేతన్ = వలన; **నిరసితబంధనుండై** - నిరసిత = తిరస్కరించిన; బంధనుండు = బంధనములుగలవాడు; ఐ = అయ్యి; **బుద్ధీంద్రియమానసంబులతోఁగూడిన** - బుద్ధి = బుద్ధి; ఇంద్రియ = ఇంద్రియములు; మానసంబులు = మనసులు; తోన్ = తోటి; కూడిన = కలిసిన; **క్షేత్రజ్ఞనిఁబరబ్రహ్మస్వరూపంబైన** - క్షేత్రజ్ఞని = జీవుని; పరబ్రహ్మ = పరబ్రహ్మయే; స్వరూపంబు = తనరూపము; ఐన = అయినట్టి; **భగవంతునందునేకీభూతంబుచేసి** - భగవంతున్ = భగవంతుని; అందు = అందు; ఏకీభూతంబు = ఏకీకృతము; చేసి = చేసి; **యోగజ్ఞానంబున** - యోగజ్ఞానంబునన్ = యోగవిద్యతో; **శరీరంబు** - శరీరంబున్ = దేహమును; **విడిచె** - విడిచెన్ = వదలిపేసెను; **అప్పుడింద్రుండతని** - అప్పుడు = అప్పుడు; ఇంద్రుండు = ఇంద్రుడు; అతని = అతని; **శల్యంబుల** - శల్యంబులన్ = ఎముకలవలన; **విశ్వకర్మనిర్మితంబైన** - విశ్వకర్మ = విశ్వకర్మచేత; నిర్మితంబు = తయారుచేయబడినది; ఐన = అయిన; **నిశితశతధారాసమావృతంబై** - నిశిత = మిక్కలివాడియైన; శత = నూరు (100); ధార = పదునైనయంచులతో; సమావృతంబు = చక్కగాకూడియున్నది; ఐ = అయ్యి; వెలుంగు = ప్రకాశించెడి; **వజ్రాయుధంబుఁగైకొని** - వజ్ర = వజ్రము అనెడి ; ఆయుధంబున్ = ఆయుధమును; కైకొని = చేపట్టి; **భగవత్తేజోపబృంహితుండై** - భగవత్ = భగవంతుని; తేజస్ = తేజస్సుచేత; ఉపబృంహితుడు = సంవర్ధితుండు; ఐ = అయ్యి; **యైరావతారూఢుండై** - ఐరావత = ఐరావతమును {ఐరావతము - ఇంద్రుని వాహనమైన తెల్లఏనుగు}; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **సకలదేవోత్తమ** - సకల = సర్వ; దేవోత్తమ = ఉత్తములైనదేవతలు; గరుడ = గరుడులు; గంధర్వ = గంధర్వులు; ఖచర = ఖేచరులు; కిన్నర = కిన్నరులు; కింపురుష = కింపురుషులు; **సిద్ధ** - సిద్ధ = సిద్ధులు; విద్యాధర = విద్యాధరులుచేత; **పరిసేవితుడై** - పరిసేవితుండు = చుట్టూచేరిసేవింపబడువాడు; ఐ = అయ్యి; **సకలమునిజనంబులు** - సకల = సర్వ; ముని = మునుల; జనంబులు = సమూహములు; **వినుతింపఁత్రిలోకహర్షకారియై** - వినుతింపన్ = స్తుతించుచుండగ; త్రిలోక = ముల్లోకములకు; హర్ష = సంతోషమును; కారి = కలిగించెడిది; ఐ = అయ్యి; **భగవదనుగ్రహసంప్రాప్తమహోత్సాహవికసితవదనారవిందుండై** - భగవత్ = భగవంతుని; అనుగ్రహ = అనుగ్రహమువలన; సంప్రాప్త = చక్కగాలభించిన; మహా = గొప్ప; ఉత్సాహ = ఉత్సాహముతో; వికసిత = వికసించిన; వదన = మోముయనెడి; అరవిందుడు = పద్మముగలవాడు; ఐ = అయ్యి; **వృత్రాసురుపై** - వృత్రాసురు = వృత్రుడు అనెడి రాక్షసుని; పైన్ = మీదకు; **నడచె** - నడచెన్ = దాడికిపెళ్ళెను; అప్పుడు = అప్పుడు;

6-360-| **వృత్రుఁడు** - వృత్రుడు = వృత్రుడు; **దానవాన్వయపవిత్రుఁడు** - దానవ = దానవుల; అన్వయ = వంశమును; పవిత్రుండు = పావనముచేయువాడు; **లోకజిఘాంసకక్రియాసూత్రుఁడు** - లోక = లోకములను; జింఘాంసక = సంహరించకోరెడి; క్రియా = కార్యములందు; సూత్రుడు = కంకణముకట్టుకొన్నవాడు; **నిగ్రహాగ్రహణసుస్థిరవాక్య వివేకమానచారిత్రుఁడు** - నిగ్రహాగ్రహణ = నిగ్రహానుగ్రహములకైన; సుస్థిర = గట్టి; వాక్య = మాటలను; వివేకమాన = ప్రయోగించుటలోనేర్పుగల; చారిత్రుడు = ప్రవర్తనగలవాడు; **దేవతోరగదరీకృతవక్త్రుఁడు** - దేవత = దేవతలు; ఉరగ = సర్పములను; దరీకృత = కాల్చివేయగల; వక్త్రుడు = నోరుగలవాడు; **రోషదూషితామిత్రుఁడు** - రోష = కోపముతో; దూషిత = నిందింపబడిన; అమిత్రుడు = శత్రువులుగలవాడు; **శత్రురాకఁగని** - శత్రు = శత్రువుల; రాకన్ = వచ్చుటను; కని = చూసి; **మిక్కలియైన** - మిక్కలి = పెద్దది; ఐన = అయిన; **యుగాంతకాకృతిన్** - యుగాంత = ప్రళయము వంటి ; ఆకృతిన్ = ఆకారముతో;

6-361-| **మెండుగల** - మెండు = అధికముగా; కల = ఉన్నట్టి; **దనుజనాయక** - దనుజ = రాక్షస; నాయక = ప్రభువుల; **మండలములుగొల్వ** - మండలములు = సమూహములు; కొల్వ = సేవించుచుండగా; **నడచె** - నడచెన్ = వెళ్ళెను; **మహితోద్ధతి** - మహిత = గొప్ప; ఉద్ధతిన్ = అతిశయముతో; **వేదండములనడుమజనునడగొండయునుంబోలె** - వేదండముల = ఏనుగుల; నడుమ = మధ్యన; చనున్ = వెళ్ళెడి; నడగొండయునున్ = నడచివచ్చెడి కొండను; పోలెన్ = వలె; **నిబిడగోపోద్ధతుఁడై** - నిబిడ = దట్టమైన; కోప = కోపముచే; ఉద్ధతుడు = అతిశయించినవాడు; ఐ = అయ్యి;

6-362-| **కాలగళుఁడడిరి** - కాలగళుడు = నీలకంఠుడు {కాలగళుడు - కాల (నల్లని) గళుడు (కంఠముగలవాడు) , శివుడు}; అడరి = కోపించి; **కడువడిఁగాలునిపైఁగవయుమాడ్కి** - కడు = మిక్కిలి; వడిన్ = వేగముగా; కాలుని = యముని; పైన్ = మీద; కవయు = కలియబడెడి; మాడ్కి = వలె; **ఖరతరరవసంచాలిత** - ఖరతర = అతికఠినమైన; రవ = శబ్దములచే; సంచాలిత = మిక్కలి చలించిన; **పూర్వదిగంతరుఁడై** - పూర్వ = తూర్పు; దిగంతరుండు = దిగంతముగలవాడు; ఐ = అయ్యి; **లీల** - లీలన్ = క్రీడవలె; **మహేంద్రుమీఁదనతఁడరిగె** - మహేంద్రు = ఇంద్రుని; మీదన్ = పైకి; అతడు = అతడు; అరిగె = దాడికి వెళ్ళెను; నృపా = రాజా;

6-363-| ఇట్లు = ఈ విధముగ; రుద్రగణంబులు = రుద్రగణములు; **మరుద్గణంబులునాదిత్యగణంబులు నశ్వినీదేవతలుఁ బితృదేవతలు** - మరుద్గణంబులు = మరుత్తులగణములు; ఆదిత్యగణంబులు = ఆదిత్యగణములు; అశ్వనీదేవతలు = అశ్వనీదేవతలు; పితృదేవతలు = పితృదేవతలు; విశ్వేదేవులు = విశ్వేదేవులు; వహ్ని = అగ్ని; యమ = యముడు; **నైరృతి** - నైరుతి = నైరుతి; వరుణ = వరుణుడు; వాయు = వాయువు; **కుబేరేశానాదులు** - కుబేర = కుబేరుడు; ఈశాన = ఈశానుడు; ఆదులు = మొదలగువారు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; కిన్నర = కిన్నరులు; కింపురుష = కింపురుషులు; గరుడ = గరుడులు; గంధర్వ = గంధర్వులు; ఖేచర = ఖేచరులు; **ప్రముఖంబులగునింద్రసైన్యంబులతోడ** - ప్రముఖంబులగు = మొదలగు; ఇంద్ర = ఇంద్రుని; సైన్యంబు = సైన్యము; తోడన్ = తోటి; **నముచి** - నముచియు = నముచి;

**శంబరుండునుననుర్వుండును** - శంబరుండును = శంబరుడు; అనుర్వుండును = అనుర్వుడు; **ద్విమూర్ధండును** - ద్విమూర్ధుండును = ద్విమూర్ధుడు; **వృషభుండుననంబరుండును** - వృషభుండును = వృషభుడు; అంబరుండును = అంబరుడు; హయగ్రీవుండును = హయగ్రీవుడు; శంకుశిరుండును = శంకుశిరుడు; **విప్రచిత్తియునయోముఖుండును బులోముండును** - విప్రచిత్తియున్ = విప్రచిత్తి; అయోముఖుండును = అయోముఖుడు; పులోముండును = పులోముడు; వృషపర్వుండును = వృషపర్వుడు; **హేతియుఁబ్రహేతియునుత్కటుండును** - హేతియున్ = హేతి; ప్రహేతియును = ప్రహేతి; ఉత్కటుండును = ఉత్కటుడు; ధూమ్రకేశుండును = ధూమ్రకేశుడు; **విరూపాక్షుండునుగపిలుండును** - విరూపాక్షుండును = విరూపాక్షుడు; కపిలుండును = కపిలుడు; **విభావసుండునునిల్వలుండునుబల్వలుండును** - విభావసుండును = విభావసువు; ఇల్వలుండు = ఇల్వలుడు; బల్వలుండును = బల్వలుడు; దందశూకుండును = దందశూకుడు; **వృషధ్వజుండునుగాలనాభుండును** - వృషధ్వజుండును = వృషధ్వజుడు; కాలనాభుండును = కాలనాభుడు; మహానాభుండును = మహానాభుడు; భూతసంతాపనుండును = భూతసంతాపనుడు; వృకుండును = వృకుడు; **సుమాలియు** - సుమాలియున్ = సుమాలి; **మాలియు** - మాలియున్ = మాలి; మున్నగు = మొదలగు; దైతేయ = దైత్యులు; దానవ = దానవులు; యక్ష = యక్షులు; **రాక్షసాద్యసంఖ్యంబులగు** - రాక్షస = రాక్షసులు; ఆది = మొదలగు; అసంఖ్యంబులు = సంఖ్యాతీతములు; అగు = అయిన; **వృత్రాసురుబలంబులంతందలపడి** - వృత్రాసురు = వృత్రాసురుని; బలంబులన్ = సైన్యములను; తలపడి = ఎదుర్కొని; సమరంబు = యుద్ధము; చేసిరి = చేసిరి; అప్పుడు = అప్పుడు;

6-364-| **అసురులకున్** - అసురుల్ = రాక్షసులు; కున్ = కి; **సురావళికినయ్యె** - సుర = దేవతా; ఆవళి = సమూహమున; కిన్ = కు; అయ్యెన్ = జరిగెను; **మహారణమప్పుడొండొరుల్** - మహా = గొప్ప; రణము = యుద్ధము; అప్పుడు = అప్పుడు; ఒండొరుల్ = ఒకరినొకరు; ముసల = రోకలివంటి ఆయుధము; **గదాసి** - గద = గద; అసి = కత్తి; కుంత = కుంతలము, ఈటెలు; శర = బాణములు; ముద్గర = తవ్వుగోల; తోమర = చిల్లగోల; **భిందిపాల** - భిండిపాల = గుదియలు; పట్టిస = అడ్డకత్తులు; **పటుశూల** - పటు = పటిష్టమైన; శూల = శూలములు; **చక్రముల** - చక్రములన్ = చక్రములు; **రేవలుచూపి** - రేవలు = ప్రయోగవిశిష్టతలు; చూపి = ప్రదర్శించి; **యదల్చియార్చుచున్** - అదల్చి = బెదిరించి; ఆర్చుచున్ = అరచుచు; మసలక = వెనుదిరగక; **కప్పిరస్త్రముల** - కప్పిరి = కప్పివేసిరి; అస్త్రములన్ = ఆయుధములతో; మార్కొని = ఎదుర్కొని; మంటలు = మంటలు; **మింటనంటగన్** - మింటన్ = ఆకాశమును; అంటగన్ = తగులునట్లుగ;

6-365-| **ఒండొరులఁగడవనేసిన** - ఒండొరులన్ = ఒకరినొకరు; కడవన్ = సంహరించుటకు; ఏసిన = వేసినట్టి; **కాండములాకాశపథముఁగప్పి** - కాండముల్ = బాణములు; ఆకాశపథమున్ = ఆకాశమార్గమును; కప్పి = కప్పివేసి; **మహోల్కాదండంబులొలసి** - మహా = గొప్ప; ఉల్కాదండంబున్ = తోకచుక్కలతో; ఒలసి = కలసిపోయి; నిష్ఠుర = అతికఠినమైన; **భండనముఖమొప్పెఁజూడఁబ్రళయోచితమై** - భండనముఖము = యుద్ధభూమి; ఒప్పెన్ = ఒప్పియున్నది; చూడన్ = చూచుటకు; ప్రళయ = ప్రళయము; ఉచితము = అనదగినది; ఐ = అయ్యి;

6-366-| **సురవరులేయు** - సురవరులు = ఉత్తములైనదేవతలు; ఏయు = వేసెడి; బాణములు = బాణములు; **చూడ్కికగోచరమై** - చూడ్కి = చూపుల; కున్ = కు; అగోచరము = కనబడనివి; ఐ = అయ్యి; **నభస్థలంబటిముటిగప్పిరేసి** - నభస్థలంబు = ఆకాశమండలము; అటిముటిన్ = కలతబడునట్లు; కప్పిరి = కప్పివేసిరి; ఏసి = విజృంభించి; **దివసాంతముఃజేసిన** - దివసాంతమున్ = సాయంసంధ్యగా; చేసినన్ = చేయగా; **లీలనాసురేశ్వరబలయూథవీరులను** - లీలన్ = క్రీడవలె; అసురేశ్వర = రాక్షసుల; బల = సైనిక; యూథ = సమూహముల; వీరులను = వీరులను; **సాయకపంక్తులచేత** - సాయక = బాణముల; పంక్తుల్ = సమూహముల; చేతన్ = వలన; వాని = వారి; **రూపఱ** - రూపఱన్ = రూపుమాయునట్లుగ; **శతధూళిఃజేసి** - శత = అనేక; ధూళిన్ = చిన్నముక్కలు; చేసి = చేసి; **పఱపైన** - పఱపు = చిక్కని; ఐన = అయిన; **తమంబొనరించిరార్చుచున్** - తమంబున్ = చీకట్లను; ఒనరించి = ఏర్పరచి; ఆర్చుచున్ = కేకలుపెట్టుచు;

6-367-| **సమరమదాంధులై** - సమర = రణ; మద = ఆవేశముతో; అంధులు = కన్నులుకనబడనివారు; ఐ = అయ్యి; **సురనిశాచరవీరులు** - సుర = దేవతా; నిశాచర = రాక్షస; వీరులు = బలములు; **సైనికాంఘ్రి** - సైనిక = సైనికుల; అంఘ్రి = పాదములచే; సంక్రమిత = కలిగిన; **మహీపరాగములుగ్రమ్మిననుమ్మలికంపుఃజీకటుల్** - మహీపరాగములు = ధూళిధూసరితములు; క్రమ్మినన్ = కమ్ముకొనగా; ఉమ్మలికంపు = చిమ్మ; చీకటుల్ = చీకట్లు; **తమకనుదోయికడ్డముగఃదార్కొనినంజలమేది** - తమ = తమ యొక్క; కను = కళ్ళు; దోయిన్ = రెంటి; కిన్ = కి; అడ్డముగన్ = అడ్డముగ; తార్కొనినన్ = ముసురుకొనచుండ; చలము = పట్టుదలల; ఏది = పెంచుకొని; **పోరిరాక్రమిత** - పోరిరి = పోరాటముచేసిరి; ఆక్రమిత = ఆక్రమింపబడిన; **నిజాంతరంగపరిఘట్టితరోషమహాగ్ని** - నిజ = స్వంత; అంతరంగ = మనసులలో; పరిఘట్టిత = ఉద్రేకపరచబడిన; రోష = రోషము యనెడి; మహా = గొప్ప; అగ్ని = అగ్ని యొక్క; పెంపునన్ = అతిశయమువలన;

6-368-| **అతిగళితరక్తధారాక్షతములతోఁగానఁబడిరి** - అతి = మిక్కిలిగ; గళిత = కారుతున్న; రక్త = రక్తపు; ధార = ధారల; క్షతముల్ = గాయముల; తోన్ = తోటి; కానబడిరి = కనిపించుతున్నారు; సైనికులు = సైనికులు; **మహోద్ధత** - మహా = గొప్ప; ఉద్ధతన్ = అతిశయించిన; **రోషవహ్నికీలలు** - రోష = రోషము యనెడి; వహ్ని = అగ్ని; కీలలు = మంటలు; **వితతంబై** - వితతంబు = విస్తారించినవి; ఐ = అయ్యి; పెల్లగిల్లి = ఉవ్వెత్తుగ; వెడలెడి = లేస్తున్న; భంగిన్ = విధముగ;

6-369-| ఠవణించు = ఠమ్మనుచున్న; **శింజినీ** - శింజనీ = అల్లెతాటి, వింటినారి; **టంకారరవములు** - టంకార = టం యనెడి; రవములు = శబ్దములు; **భటసింహనాదంబుఃబరిఢవింప** - భట = భటులయొక్క; సింహనాదంబున్ = అరుపులను; పరిఢవింపన్ = అతిక్రమించుతుండగా; **భీషణోత్తమహయహేషావిఘోషంబు** - భీషణ = భయంకరమైన; ఉత్తమ = ఉత్తమమైన; హయ = గుర్రముల; హేషా = సకిలింపుల; విఘోషంబున్ = అధికమైనశబ్దములు; **కరిబృంహితస్ఫూర్తిఁగ్రందుకొలుప** - కరి = ఏనుగుల; బృంహిత = శక్తియొక్క; స్ఫూర్తిన్ = స్ఫూర్తిని; క్రందుకొలుపన్ = అతిశయించుతుండగ; సమర = రణమున; **నిశ్శంకాంశశంఖనినాదంబు** - నిశ్శంకాంశ = అనుమానమేమి లేని; శంఖ =

శంఖములయొక్క; నినాదంబున్ = శబ్దములను; నేమిస్వనంబుల - నేమి = రథచక్రముల ఇరుసుల; స్వనంబులన్ = శబ్దములను; నిహ్నా వింపఁ - నిహ్నా వింపన్ = మరుగుపరచుచుండగ; దుములమై - తుములము = దొమ్మియుద్ధము; ఐ = జరుగ; చెలఁగెడు - చెలగెడు = చెలరేగెడు; దుందుభి = యుద్ధభేరీల; ధ్వానంబులట్టహాసంబులనాక్రమింప - ధ్వానంబులు = శబ్దములు; అట్టహాసంబులన్ = సైనికుల భీకరనవ్వులను; ఆక్రమింప = అతిక్రమించుతుండగా;

6-369.1-| ఘటితశస్త్రాస్త్రనిష్ఠురఘట్టనోత్థ - ఘటిత = పుట్టిన; శస్త్ర = శస్త్రములు; అస్త్ర = అస్త్రములు; నిష్ఠుర = మిక్కలి గట్టిగ; ఘట్టన = గద్దుకొనుటచే; ఉత్థ = పుట్టిన; ఖరకఠోరోరువిస్ఫులింగంబులడరి - ఖర = వేడివేడి; కఠోర = కఠినమైన; ఉరు = విస్తారమైన; విస్ఫులింగంబుల్ = నిప్పురవ్వలు; దివ్యకోటీరమణిఘృణిదిక్కరింప - దివ్య = దేవతల; కోటీర = కిరీటములందలి; మణి = మణుల; ఘృణి = కాంతులను; దిక్కరింపన్ = తిరస్కరించుచుండగ; సమరమొనరించిరసురులునమరవరులు - సమరము = యుద్ధమ; ఒనరించిరి = చేసిరి; అసురులున్ = రాక్షసులు; అమరవరులు = శ్రేష్ఠులైన దేవతలు;

6-370-| ఇట్లు = ఈ విధముగ; ప్రళయసంరంభవిజృంభితసముత్తుంగరంగత్తరంగితభైరవారావ - ప్రళయ = ప్రళయకాలపు; సంరంభ = ఆటోపముతో; విజృంభిత = విజృంభిస్తున్న; సముత్తుంగ = ఉవ్వెత్తు; తరంగ = అలలచే; తరంగిత = అల్లకల్లోలపు; భైరవ = భయంకరమైన; ఆరావ = శబ్దములు; నిష్ఠ్యూతనిష్ఠురమహార్ణవంబునుంబోలె - నిష్ఠ్యూత = వెలువడుతున్నట్టి; నిష్ఠుర = భీకరమైన; మహార్ణవంబునున్ = సముద్రమును; పోలెన్ = వలె; యుగాంతసంక్రాంత - యుగ = యుగము; అంత = అంత్యకాలమున; సంక్రాంత = సంక్రమణపు, సంధ్యాకాల; ఝుంఝూపవనపరికంపిత - ఝుంఝూపవన = ఝుంమ్మనిఅతివేగముగా వీచెడి; పవన = గాలులచే; పరికంపిత = చలించిపోవు; దీర్ఘనిర్ఘాతనిబిడనిష్ఠురనీరదంబుంబోలెనుభయ - దీర్ఘ = పెద్దపెద్ద; నిర్ఘాత = పిడుగులచే; నిబిడ = దట్టమైన; నిష్ఠుర = కఠినమైన; నీరదంబులున్ = మేఘములను; పోలెనున్ = వలె; ఉభయ = రెండుపక్కల; సైన్యంబులుగలసి - సైన్యంబులున్ = సైన్యములును; కలసి = కలిసి; సంకుల = దొమ్మి; సమరంబు = యుద్ధము; సలుపు = చేసెడి; సమయంబున = సమయములో; యుగాంతకృతాంతసకలప్రాణిసంహారకారణలీలయుంబోలెఁబదాతి - యుగాంత = యగములంతంగునప్పటి; కృతాంత = యముని {కృతాంతుడు - అంతముచేసెడివాడు, యముడు}; సకల = సమస్తమైన; ప్రాణి = ప్రాణుల; సంహార = సంహరించుట; కారణ = కోసమైన; లీలయున్ = కార్యముల; పోలెన్ = వలె; పదాతి = కాల్బలము; రాతి = గుర్రపురౌతులు; మావంత = ఏనుగు మావటీలు; రథిక = రథులు {రథి - రథముపైనుండి యుద్ధముజేయు వాడు }; మహారథికవీరులొండురులు - మహారథిక = మహారథులు {మహారథి - రథముపైనుండి పదకొండువేలమందితో యుద్ధముజేయగలవాడు}; వీరులు = వీరులు; ఒండొరులన్ = ఒకరినొకరు; చండగతింగాండంబులు - చండ = భయంకరముగా; కాండంబులు = బాణములు; పఱపుచు = వేయుచు; గదలంజదుపుచుఁగత్తులఁగత్తళంబులఁ జినుఁగం బొడుచుచునడిదంబుల - గదలన్ = గదలతో; చదుపుచున్ = కొట్టుతు; కత్తులన్ = కత్తులతో; కత్తళంబులన్ =

కవచములను; చినుగన్ = చిరిగిపోవునట్లు; పొడుచుచున్ = పొడుచుచు; అడిదంబులన్ = ఖడ్గములతో; **నఱకుచుఁగుంతలంబులం** - నఱకుచున్ = నరకుచు; కుంతలంబులన్ = ఈటెలతో; **గ్రుచ్చుచుగుఠారంబులవ్రచ్చుచు** - గ్రుచ్చుచు = పొడుచుచు; కుఠారంబులన్ = గొడ్డళ్ళతో; వ్రచ్చుచున్ = బద్దలుకొట్టుచు; **ముసలంబుల** - ముసలంబులన్ = రోకళ్ళతో; **మోఁదుచు** - మోదుచున్ = మొత్తుచు; **ముద్గరంబులంబాఁదుచుఁజక్రంబులంద్రుంచుచు** - ముద్గరంబులన్ = గుదియలతో, సమ్మెటలతో; బాదుచున్ = బాదుచు; చక్రంబులన్ = చక్రములతో; త్రుంచుచున్ = తుంచివేయుచు; **సబళంబులనొంచుచు** - సబళంబులన్ = పెడల్పైన ఈటెలతో, సబడి ఆయుధము; ఒంచుచున్ = వంచుచు; **చురియల** - చురియలన్ = సురకత్తులతో; **మెఱముచు** - మెఱముచు = పొడిచి తిప్పుచు; **శూలంబులఁదుఱుముచు** - శూలంబులన్ = శూలములతో; తుఱుముచున్ = తురుముచు; **వాజులకుఱికియు** - వాజుల్ = గుర్రముల; కున్ = కు; ఉఱికియున్ = ఉరుకుచు; **వాలంబుల** - వాలంబులన్ = కత్తులతో; **నఱికియుఁదొడలు** - నఱకియున్ = నరకుచు; తొడలున్ = తొడలను; **తుండించియుఁదొండంబులు** - తుండించియున్ = ఖండించి; తొండంబులున్ = తొండములను; **ఖండించియు** - ఖండించియున్ = ఖండించి; **మెడలెడయించియు** - మెడలున్ = కంఠములను; ఎడయించియిన్ = విరిచేసి; మెదళ్ళు = మెదళ్ళను; **గెడయించియు** - గెడయించియున్ = కెలికుచు; **నడుములుద్రుంచియు** - నడుములున్ = నడుములను; త్రుంచియున్ = విరగొట్టి; **నాసికలుద్రెంచియుఁబదంబుల** - నాసికలు = ముక్కులను; త్రెంచియున్ = కోసి; పదంబులన్ = కాళ్ళను; **విఱిచియుఁబార్శ్వంబులంజఱచియు** - విఱిచియున్ = విరిచేసి; పార్శ్వంబులన్ = పక్కలను; చఱచియున్ = చరచి; **గజంబులఁబఱపియు** - గజంబులన్ = ఏనుగులను; పఱపియున్ = పారదోలి; **గాత్రంబుల** - గాత్రంబులన్ = ఏనుగు కాలి ముందరిపిక్కలను; **మఱపియుఁగుంభంబులఁబగిలించియుఁగొమ్ములఁబెకలించియు** - మఱపియున్ = మడిచేసి, మాటుపరచి; కుంభంబులన్ = ఏనుగు కుంభస్థలములను; పగిలించియున్ = పగులగొట్టి; కొమ్ములన్ = ఏనుగు దంతములను; పెకలించియున్ = పీకివేసి; **హస్తంబులఁదుండించియునంగంబులఁజించియు** - హస్తంబులన్ = తొండములను; తుండించియున్ = తునకలుచేసి; అంగంబులన్ = అవయవములను; చించియున్ = చించివేసి; **రథంబులచలియించియు** - రథంబులన్ = రథములను; చలియించియున్ = కుదిపేసి; **రథికులబొలియించియ** - రథికులన్ = రథములోని వీరులను ; పొలియించియున్ = చంపి; **సారథులజంపియు** - సారథులన్ = రథములనడపెడివారిని; చంపియున్ = చంపి; **సైంధవంబులఁచంపియు** - సైంధవంబులన్ = గుర్రములను; చంపియున్ = చంపి; **శిరంబునొగిలించియు** - శిరంబున్ = తలలు; ఒగిలించియు = పగులగొట్టి; **సీసకంబులగిలించియు** - సీసకంబులున్ = కిరీటములను; అగిలించియున్ = ఊడగొట్టి; **ఛత్రంబులనుఱుమాడియుఁజామరంబులందునుమాడియు** - ఛత్రంబులన్ = గొడుగులను; ఉఱుమాడియున్ = విరగొట్టి; చామరంబులన్ = చామరములను; తునుమాడియున్ = ముక్కలుచేసి; **సైన్యంబులఁజిదిపియు** - సైన్యంబులున్ = సైనికులసమూహములను; చిదిపియున్ = చిదిమేసి; **సాహసుల** - సాహసులన్ = వీరులను; **మెదిపియు** - మెదపియున్ = చంపి; **నడుములుద్రుంచియు** - నడుములున్ = నడుములను; త్రుంచియున్ = విరిచేసి; **మఱియునుబరస్పరగుణవిచ్ఛేదనంబుననన్యోన్యకోదండఖండన** - మఱియున్ = ఇంకను; పరస్పర = ఒకరికొకరి; గుణ = విల్లుతాడు, అల్లెతాడు; విచ్ఛేదనంబునన్ = తెంపుటలు; అన్యోన్య = ఒకరిదొకరి; కోదండ =

విల్లులను; ఖండన = విరగొట్టెడి; **పటుత్వంబునుభయ** - పటుత్వంబునున్ = గట్టిదనములు; ఉభయ = రెండు; సైంధవ = గుర్రములను; ధ్వజ = జండాకొయ్యలను; సారథి = రథసారథులను; రథిక = రథులను; **రథవికలనంబునునొండొరుల** - రథ = రథములను; వికలనంబునున్ = వికలనముచేయుట; ఒండొరులన్ = ఒకరినొకరు; పాద = కాళ్ళు; జాను = మోకాళ్ళు; **జంఘాహస్త** - జంఘ = పిక్కలు; హస్త = చేతులు; **మస్తకనిర్దళనంబును** - మస్తక = తలలు; నిర్దళనంబునున్ = తెగొట్టుట; రక్త = రక్తము; **మాంసమేదఃపంకసంకలితసమరాంగణంబునునై** - మాంస = మాంసపుముద్దల; మేదస్ = మెదళ్ళముద్దల; పంక = బురదలతో; సంకలిత = కూడిన; సమరాంగణంబును = యుద్ధభూమి; ఐ = అయ్యి; **యతిఘోర** - అతి = మిక్కిలి; ఘోర = ఘోరమైన; **భంగింబెనంగిరి** - భంగిన్ = విధముగ; పెనగిరి = దొమ్మియుద్ధముచేసిరి; అప్పుడు = అప్పుడు;

6-371-| **సమజయమున్** - సమ = సరిసమానమైన; జయమున్ = గెలుపులు; **సమాపజయసామ్యపరిశ్రమమున్** - సమ = సరిసమానమైన; అపజయ = ఓటములు; సామ్య = సమత్వముగల; పరిశ్రమమున్ = కష్టపడుటలు; **సమోరువిక్రమము** - సమ = సరిసమానమైన; ఉరు = అధికమైన; విక్రమము = పరాక్రమము; **సమాస్త్రశస్త్రబలగర్వమునై** - సమ = సరిసమానమైన; అస్త్ర = బాణముల; శస్త్ర = ఆయుధముల; బల = సైనికబలముయొక్క; గర్వమున్ = అతిశయమును; ఐ = అయ్యి; **కడుఘోర** - కడు = మిక్కిలి; ఘోర = భయంకరమైన; **భంగినా** - భంగిన్ = విధముగ; ఆ = ఆ; **నముచివిరోధిసైన్యగణనాథులతోడ** - నముచివిరోధి = ఇంద్రుని; సైన్య = సైన్యపు; గణ = సమూహముల; నాథుల్ = నాయకుల; తోడన్ = తోటి; **నిశాచరేశ్వరోత్తములుదురంబుజేసిరొగిఁదార్కొని** - నిశాచర = రాక్షస; ఈశ్వర = ప్రభువులలో; ఉత్తములున్ = శ్రేష్ఠులు; తురంబు = శీఘ్రమే; చేసిరి = చేసిరి; ఒగిన్ = పూని; తార్కొని = తాకి; **వృత్రుబలంబు** - వృత్రు = వృత్రుని; బలంబున్ = శక్తి; ప్రాపునన్ = చేరుటవలన;

6-372-| అప్పుడు = అప్పుడు;

6-373-| **మొత్తముగఁబాఱు** - మొత్తముగన్ = అధికముగ; పాఱు = పారెడి; **పెనునెత్తురుమహానదులఁదత్తరముతోనుఱికి** - పెను = పెద్ద; నెత్తురు = రక్తపు; మహా = గొప్ప; నదులన్ = నదులందు; తత్తరము = సంభ్రమము; తోన్ = తో; ఉఱికి = దూకి; **కుత్తుకలుమోవంజిత్తములనుబ్బి** - కుత్తుకలుమోవన్ = పీకలదాకా; చిత్తములన్ = మనసులలో; ఉబ్బి = సంతోషించి; **వెసనెత్తుకొనుభూతములనత్తుకొని** - వెసనెత్తుకొను = వేగిరించెడి; భూతములన్ = భూతములను; అత్తుకొని = అంటుకొని; **శాకినులుజొత్తిలుచు** - శాకినులున్ = ఒకరకము భూతములు ; జొత్తిలుచున్ = రంజిల్లుతూ; **మాంసంబుత్తలముతో** - మాంసంబున్ = మాంసమును; ఉత్తలము = ఆత్రము; తోన్ = తో; **మెసఁగి** - మెసగి = మెక్కి; **నృత్తములుజేయు** - నృత్తములు = నృత్యములు; చేయు = చేసెడి; మద = మదించిన; **మత్తఘనఢాకినులు** - మత్త = మత్తెక్కిన; ఢాకినులున్ = ఒకరకపు భూతములు; **వృత్తగతిఁబ్రేవుల్** - వృత్తగతిన్ = గుండ్రముగతిరుగుటలు; ప్రేవుల్ = పేగులను; **బిత్తరములందిగిచి** - బిత్తరములన్ = తొట్రుపాటులతో; తిగిచి = లాగుతూ; **మెత్తమెదడుల్** - మెత్త = మెత్తటి;

మెదడుల్ = మెదళ్ళను; మొనసి = పూని; **గుత్తగొనుచుండ** - గుత్తన్ = మొత్తముగ; కొనుచుండన్ = తినుచుండగ; **భయవృత్తిఁగలనొప్పెన్** - భయవృత్తన్ = భీకరముగ; కలను = యుద్ధము; ఒప్పెన్ = ఒప్పియుండెను;

6-374-| ఇట్లు = ఈ విధముగ; **దేవదానవులు** - దేవ = దేవతలు; దానవులున్ = రాక్షసులు; **నర్మదాతీరంబునఁగృతయుగంబునందలపడి** - నర్మదా = నర్మదయొక్క; తీరంబునన్ = ఒడ్డున; కృతయుగంబునన్ = కృతయుగములో; తలపడి = మొదలెట్టి; **త్రేతాయుగంబు** - త్రేతాయుగంబున్ = త్రేతాయుగము; **చొచ్చునంతకాలంబుఁబోరు** - చొచ్చు = ప్రవేశించెడి; అంత = అంత; కాలంబున్ = కాలమును; పోరు = యుద్ధము; **దారుణంబుగాఁజేయుచుండనంత** - దారుణంబుగా = భయంకరముగా; చేయుచుండన్ = చేయుచుండగా; అంత = అంతట; **వృత్రాసురుభుజబలంబు** - వృత్ర = వృత్రుడు యనెడి ; అసురు = రాక్షసుని; భుజబలంబు = బాహుబలము యొక్క; **పెంపునఁదెంపుచేసి** - పెంపునన్ = అతిశయమువలన; తెంపుచేసి = తెగించి; కంపింపక = భయపడక; **నిలింపులపై** - నిలింపుల్ = దేవతల; పై = మీద; రక్కసులు = రాక్షసులు; గుంపులై = గుంపులుకట్టి; **పెంపు** - పెంపున్ = అతిశయమును; చూపి = చూపి; మహా = పెద్దపెద్ద; వృక్ష = చెట్లు; పాషాణ = బండరాళ్ళు; **గిరిశిఖరంబులు** - గిరిశిఖరంబులున్ = కొండశిఖరములు; **వర్షించిన** - వర్షించినన్ = వర్షమువలె వేయగా;

6-375-| గిరి = కొండశిఖరములు; పాషాణ = బండరాళ్ళు; **మహీజముల్గుఱియఁగా** - మహీజముల్ = చెట్లు; కుఱియగా = వానజల్లులా పడగా; **గీర్వాణులన్నిఁటి** - గీర్వాణులు = దేవతలు; అన్నిటిన్ = అన్నిటిని; **నిష్ఠురనారాచపరంపరల్పఱపుచుఁజూర్ణంబుగావింప** - నిష్ఠుర = కఠినమైన; ఆరాచ = బాణముల; పరంపరలన్ = వరుసలను; పఱపుచు = వేయుచూ; చూర్ణంబున్ = నుజ్జునుజ్జుగా; కావింపన్ = చేయగ; నిర్భర = భరింపలేని; **లీలందమచేయు** - లీలన్ = విధముగ; తమ = తాము; చేయు = చేసెడి; **సత్త్వములు** - సత్త్వముల్ = ప్రయత్నములు; **దోర్భంగంబులైపోవఁగాఁదెరలన్** - దోర్భంగంబులు = భుజబలములువిఫలమగుట; ఐపోవగాన్ = అయిపోగా; తెరలన్ = తొలగిపోయెను; **రాక్షసయోధవీరుల** - రాక్షస = రాక్షసుల; యోధవీరుల = యుద్ధవీరుల; **మదోద్రేకంబు** - మద = మదముయొక్క; ఉద్రేకంబు = ఉద్రేకము; **సంఛిన్నమై** - సంఛిన్నము = ముక్కలైపోయినది; ఐ = అయ్యి;

6-376-| **ప్రచురముగ** - ప్రచురముగన్ = బాహాటముగా; **రాక్షసావళి** - రాక్షస = రాక్షసుల; ఆవళి = సమూహములు; **ఖచరులపైనేయు** - ఖచరుల్ = దేవతల; పైన్ = మీద; ఏయు = వేసెడి; **నిబిడకాండావళి** - నిబిడ = దట్టమైన; కాండ = బాణముల; ఆవళి = సమూహములు; **దుర్వచనుఁడెడనాడు** - దుర్వచనుడు = చెడుమాట్లాడెడివాడు; ఎడన్ = వ్యతిరేకముగ; ఆడు = పలికెడి; మాటలు = మాటలు; **సుచరిత్రునియందుఁబోలెఁజొరవయ్యె** - సుచరిత్రుని = మంచివర్తనగలవాని; అందున్ = ఎడల; పోలెన్ = వలె; చొరవు = ప్రవేశింపనివి; అయ్యెన్ = అయినవి; నృపా = రాజా {నృపుడు - నృ (నరులకు) అధిపుడు, రాజు};

6-377-| అప్పుడు = అప్పుడు;

6-378-| **అంతసురలేయు** - అంతన్ = అంతట; సురలు = దేవతలు; ఏయు = వేసెడి; **నిబిడాస్త్రములపాలై** - నిబిడ = దట్టమైన; అస్త్రముల = బాణములకు; పాలు = తగిలినవారు; ఐ = అయ్యి; **పంతములుదక్కి** - పంతములు = పట్టుదలలు; తక్కి = తగ్గి; **హతపౌరుషముతో** - హత = పోయిన; పౌరుషము = పౌరుషము; తోన్ = తో; **నిశ్చింతగతి** - నిశ్చింత = నిశ్చేష్టుల; గతిన్ = వలె; రక్కసులు = రాక్షసులు; **సిగ్గుడిగి** - శిగ్గు = శిగ్గు; ఉడిగి = విడిచి; **భూమింగంతుగొని** - భూమిన్ = యుద్ధభూమిని; గంతుగొని = దాటివేసి; **పాఱిరపకారపరులార్వన్** - పాఱిరి = పారిపోయిరి; అపకారులు = శత్రువులు; అర్వన్ = అరచుచుండగ;

6-379-| **కొండలఁబోలెడు** - కొండలన్ = పర్వతాలను; పోలెడు = వంటి; **రక్కసులొండొరులంగడవఁబాఱిరుక్కఱి** - రక్కసులు = రాక్షసులు; ఒండొరులన్ = ఒకరినొకరు; కడవన్ = దాటుకొంటు; పాఱిరి = పారిపోయిరి; ఉక్కు = స్థైర్యము, బలము; అఱి = నశించి; **పటుకోదండముఖ** - పటు = బలిష్టమైన; కోదండ = విల్లులు; ముఖ = మొదలగు; సాధనంబులు = ఆయుధములు; **భండనమున** - భండనమునన్ = యుద్ధభూమిలో; పైచి = పారవేసి; **దివిజపతులార్వంగన్** - దివిజ = దేవతా; పతులు = నాయకులు; ఆర్వంగన్ = అరచుచుండగ;

6-380-| ఇట్లు = ఈ విధముగ; **సమరతలంబు** - సమరతలంబున్ = యుద్ధభూమిని; వాసి = విడిచిపెట్టి; **తనప్రాపుమాసి** - తన = తన యొక్క ; ప్రాపున్ = ప్రాపకము, పొందును; మాసి = వదలి; తీసి = వేసి; పఱచుచుండు = పారిపోవు; **దండనాయకులంజూచి** - దండనాయకులన్ = సేనానాయకులను; చూచి = చూసి; **యకుటిలమతింబకపక** - అకుటిల = స్వచ్ఛమైన; మతిన్ = మనసుతో; పకపక = పకపకమని; నగి = నవ్వి; **వృత్రాసురుండు** - వృత్ర = వృత్రుడు యనెడి ; అసురుండు = రాక్షసుడు; **ఇట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-381-| **క్షుల్లతవృత్తి** - క్షుల్లత = నీచపు; వృత్తి = ప్రవర్తన; **మీకగునె** - మీ = మీ; కున్ = కు; అగునె = తగునా ఏమి; **శూరులకిమ్మెయిఁగీర్తిభోగముల్** - శూరుల్ = వీరుల; కిన్ = కి; ఈ = ఈ; మెయిన్ = విధమైన; కీర్తి = యశస్సులు; భోగముల్ = భోగములు; **గొల్లగఁజేయు** - కొల్లగజేయు = పోవునట్లుచేసెడి; చావు = మరణము; **మదిఁగోరినవారలకైనఁ గల్లునే** - మదిన్ = మనసున; కోరిన = కోరెడి; వారల్ = వారి; కైనన్ = కైనప్పటికిని; కల్లునే = లభించునే; **తల్లడమంది** - తల్లడము = తల్లడిల్లి; అంది = చెంది; **యీ** - ఈ = ఈ; **సమరధర్మము** - సమర = యుద్ధ; ధర్మమున్ = ధర్మమును; మాని = వదలి; **తలంగఁబాడియే** - తలంగన్ = తొలగిపోవుట; పాడియె = యుక్తమైనదా ఏమి; **మల్లుఁడు** - మల్లుడు = మల్లయోధుడు; **దుర్దమప్రధనమత్తుఁడు** - దుర్దమ = దమింపరానివాడు యనెడి ; ప్రధన = యశస్సుచే; మత్తుడు = మత్తెక్కినవాడు; వృత్రుని = వృత్రుని యొక్క; **పాటెఱుంగరే** - పాటు = సామర్థ్యము; ఎఱుంగరే = తెలియరా ఏమి;

6-382-| చావు = మరణము; **ధ్రువమైన** - ధ్రువము = తప్పనిది; ఐన = అయినట్టి; **ప్రాణికిఁజావులు** - ప్రాణి = జీవి; కిన్ = కి; చావులు = మరణములు; **రెండరసికొనుఁడు** - రెండు = రెండు (2); అరసికొనుడు = తెలిసికొనుడు; **సమరమునందున్** -

సమరమునన్ = యుద్ధము; అందున్ = లోను; భావింప - భావింపన్ = తరచిచూసిన; యోగమందునుజావంగాలేని - యోగము = యోగము; అందునున్ = లోను; చావంగన్ = మరణించ; లేని = లేనట్టి; చెడుగుచావుంజావే - చెడుగు = చెడ్డ; చావున్ = చావుకూడ; చావే = ఒకచావా ఏమి;

6-383-| అని = అని; వాసుదేవతేజోవిశేషవిశేషితులై - వాసుదేవ = విష్ణుమూర్తి యొక్క; తేజస్ = తేజస్సుయొక్క; విశేష = విశిష్టతవలన; విశేషితులు = అతిశయించినవారు; ఐ = అయ్యి; దవానలకీలలంబోలె - దవానల = అగ్ని; కీలలన్ = మంటల; పోలెన్ = వలె; వెలుంగుచు - వెలుంగుచున్ = ప్రకాశించుతు; వెఱచి = భయపడి; వెన్నిచ్చి = వెనుతిరిగి; పాఱెడునసురుల - పాఱెడున్ = పారిపోవుచున్న; అసురులన్ = రాక్షసులను; వెనుకొని = వెన్నంటి; తఱుము = తరుముతున్న; సురవీరులంజూచి - సుర = దేవతా; వీరులన్ = వీరులను; చూచి = చూసి; హుంకరించి = అట్టహాసముచేసి; స్వర్గానుభవంబుననిచ్చలేకుండెనేని - స్వర్గ = స్వర్గసుఖములను; అనుభవంబునన్ = అనుభవించుటయందు; ఇచ్చ = కోరిక; లేకుండెనేని = లేకపోయినచో; మదవలోకనస్పర్శనమాత్రంబు - మత్ = నా యొక్క; అవలోకన = చూచుట; స్పర్శన = తాకుట; మాత్రంబు = మాత్రపుసమయము; ముందర - ముందరన్ = ఎదుట; నిలుతురుగాక = నిలబడండి; యని - అని = అని; యేచి - ఏచి = విజృంభించి; కల్పాంతానల్పఘనఘనాటోపంబునుం బోలెఁ గఠోరకంఠ - కల్పాంత = ప్రళయకాలపు; అనల్ప = పెద్దవైనట్టి; ఘన = మేఘముల; ఘనాటోపంబునున్ = ఉరుముల; పోలెన్ = వంటి; కఠోర = కఠినమైన; కంఠ = గొంతు; హుంకారతర్జనంబులన్ - హుంకార = హుంకారములు; తర్జనంబులన్ = బెదిరించుటలతో {తర్జనము - తర్జని (చూపుడువేలు) చూపి బెదిరించుట }; గర్జిల్లుచుఁబ్రళయకాలపవన పరిభావితమహా - గర్జిల్లుచున్ = గర్జించుచు; ప్రళయకాల = ప్రళయకాలపు; పవన = వాయువులచే; పరిభావిత = రగులుతున్న; మహా = గొప్ప; శిఖిశిఖావళులఁదృణీకరించు - శిఖి = అగ్ని; శిఖా = మంటల; ఆవళులన్ = సమూహములను; తృణీకరించి = తిరస్కరించెడి; కుటిలావలోకనంబులనాలోకించుచుంగాలపరిపక్వలీలాలోలుండయిన - కుటిల = వంకర; అవలోకనంబులన్ = చూపులతో; ఆలోకించుచున్ = చూచుచు; కాల = కాలము; పరిపక్వ = పరిపక్వము యగుట యనెడి ; లీలన్ = క్రీడయందు; ఆలోలుండు = ఆసక్తిగలవాడు; అయిన = ఐనట్టి; శూలి = శంకరుని; పోలికనాభీలమూర్తి - పోలికన్ = వంటి; ఆభీల = భయంకరమైన; మూర్తిన్ = స్వరూపముగలవాడు; యై - ఐ = అయ్యి; సకలజీవభారభరణదుర్భర - సకల = సర్వ; జీవ = ప్రాణుల; భార = బరువు; భరణ = భరించుటను; దుర్భర = భరింపలేక; భగ్నబ్రహ్మాండమహాధ్వానంబు - భగ్న = పగిలిన; బ్రహ్మాండ = బ్రహ్మాండముయొక్క; మహా = గొప్ప; ధ్వానంబు = శబ్దము; భంగినాస్ఫోటించిన - భంగిన్ = వలె; ఆస్ఫోటించినన్ = భుజముచరచగ;

6-384-| కూడె - కూడెన్ = కలసిపోయినవి; జగంబులన్నియునుగ్రుంకిరి - జగంబులు = లోకములు; అన్నియున్ = సర్వము; క్రుంకిరి = కూలిరి; సూర్యసుధాంశులద్రులూటాడె - సూర్య = సూర్యుడు; సుధాంశులు = చంద్రుడులు {సుధాంశుడు - సుధ (అమృతము) అంశుడు (అంశగాగలవాడు) , చంద్రుడు}; అద్రులు = పర్వతములు; ఊటాడెన్ = ఊగిపోయెను; నభస్థ్సలంబగిలెనంబుధులింకెనుడుగ్రహాళి - నభస్థలంబు = ఆకాశము; పగిలెన్ = పగిలిపోయెను;

అంబుధులు = సముద్రములు {అంబుధి - అంబు (నీటికి) నిధి, సముద్రము}; ఇంకెన్ = ఇంకిపోయెను; గ్రహ = గ్రహముల; ఆళి = సమూహముల; పట్టూడె - పట్టు = పట్టు; ఊడెన్ = జారెను; వడిందిశల్ - వడిన్ = వేగముగ; దిశల్ = దిక్కులు; పగిలెనుర్వరక్రుంగెనజాండభాండమల్లాడె - పగిలెన్ = పగిలిపోయెను; ఉర్వర = భూమి; క్రుంగెన్ = కుంగిపోయినది; అంజాండభాండము = బ్రహ్మాండభాండము {అజాండభాండము - అజ (పుట్టుకలేనివాడైన బ్రహ్మ) అండ భాండము , బ్రహ్మాండభాండము}; అల్లాడె = ఊగిసలాడెను; విధాతబెగ్గడిలెనార్చుచు - విధాత = బ్రహ్మదేవుడు; బెగ్గడిలెన్ = భయపడెను; ఆర్చుచున్ = అరచుచు; వృత్రుఁడు - వృత్రుడు = వృత్రుడు; బొబ్బపెట్టినన్ - బొబ్బ = కేక; పెట్టినన్ = పెట్టగా;

6-385-| కూలిరి = పడిపోయిరి; వియచ్చరులు - వియచ్చరులు = ఆకాశగమనులు; సోలిరి = నీరసించిరి; దిశాధిపులు = దిక్పాలకులు {దిక్పాలకులు - అష్టదిక్కులను పాలించువారు}; వ్రాలిరమరవ్రజముదూలిరురగేంద్రుల్ - వ్రాలిరి = పడిపోయిరి; అమర = దేవతల {అమరులు - మరణములేనివారు, దేవతలు}; వ్రజమున్ = సమూహములు; తూలిరి = తూలిపోయారు; ఉరగ = సర్ప {ఉరగము - ఉర (వక్షముతో) గము (కదులునది), పాము}; ఇంద్రుల్ = శ్రేష్ఠులు; ప్రేలిరి = అరచిరి; మరుత్తులెద - మరుత్తులున్ = మరుద్దేవతలు; ఎదన్ = హృదయములో; జాలిగొనిరాశ్వినులు - జాలిగొనిరి = భయపడిరి; అశ్వినులు = అశ్వనీదేవతలు; కాలుడిగి = నడవలేక; రుద్రులవలీలబడిరార్తిన్ - రుద్రులు = రుద్రగణములు; అవలీలల్ = అవలీలగా; పడిరి = పడిపోయారు; ఆర్తిన్ = బాధలలో; వ్రేలిరి = వేళ్ళాడిపోయారు; దినేశ్వరులు = ఆదిత్యులు; కీలెడలినట్లు - కీలు = శీల; ఎడలిన్ = ఊడిపోయిన; అట్లు = విధముగ; సుర = దేవతల; జాలములు = సమూహములు; పెన్నిదురపాలగుచు - పెన్నిదుర = మరణము; పాలగుచు = పొందుచు; ధారాభీలగతితోడఁదమ - ధారా = ఎడతెగని; ఆభీల = భయపడిన; గతిన్ = విధము; తోడన్ = తోటి; తమ = తమ యొక్క; కేలిధనువుల్ - కేలి = చేతులలోని; ధనువుల్ = విల్లులను; విడిచి = వదలి; నేలఁబడి - నేలన్ = నేలమీద; పడి = పడిపోయి; మూర్ఛలనుదేలిరి - మూర్చలనున్ = మూర్చలలో; తేలిరి = తేలిపోయిరి; మహాత్మా = గొప్పవాడా;

6-386-| ఇట్లు = ఈ విధముగ; కఠోరకంఠనాదంబొనర్చిననశనిపాతంబునంగూలు - కఠోర = కఠినమైన; కంఠ = గొంతుతో; నాదంబు = అరుపు; ఒనర్చిన = అరవగా; అశని = పిడుగు; పాతంబునన్ = పడుటవలన; కూలు = చనిపోయెడి; ప్రాణిచయంబు - ప్రాణి = జీవి; చయంబున్ = కోటి; భంగినంగంబులెఱుంగక - భంగిన్ = వలె; అంగంబులు = అవయవములుపై; ఎఱుంగక = తెలివిలేకుండగ; రణరంగంబునంబడి - రణరంగంబునన్ = యుద్ధభూమియందు; పడి = పడిపోయి; బిట్టుమూర్ఛిల్లిన - బిట్టు = మిక్కిలిగ; మూర్ఛిల్లిన = మూర్ఛపోయిన; దివిజరాజసైన్యంబుల - దివిజరాజ = దేవేంద్రుని {దివిజరాజు - దివి (స్వర్గమున) జులు (చెందినవారు) దేవతలు రాజు , ఇంద్రుడు}; సైన్యంబులన్ = సైన్యములను; వృత్రాసురుండు - వృత్ర = వృత్రుడు యనెడి; అసురుండు = రాక్షసుడు; సంగరరంగ = యుద్ధభూమియందు; దుర్దముండై - దుర్దముండు = జయింపరానివాడు; ఐ = అయ్యి; మహీవలయంబు - మహీవలయంబున్ = భూమండలమును; పదాహతంబుల - పద = పాదముల; హతంబులన్ = తాకిడులచే; గడగడ = గడగడ అని; వడంక = వణకిపోగా; నిశిత =

వాడియైన; **శూలంబుగేలనంకించుచు** - శూలంబున్ = శూలమును; కేలన్ = చేత; అంకించుకొని = పట్టుకొని; మదించిన = మదించిన; భద్రమాతంగంబు = భద్రగజము, జాతి ఏనుగు {గజజాతులు - త్రివిధగజములు, 1భద్రము 2మందము 3మృగము}; కమలవనంబు = పద్మముల చెరువు; చొచ్చి = ప్రవేశించి; **మట్టిమల్లాడు** - మట్టి = తొక్కి; మల్లాడు = తొక్కి చిందరవందర చేసెడి; **విధంబున** - విధంబునన్ = విధముగ; **నిమీలితాక్షుండయి** - నిమీలిత = సగముమూసిన; అక్షుండు = కన్నులుగలవాడు; అయి = అయ్యి; తన = తన యొక్క; **పదతలంబుల** - పదతలంబులన్ = అరికాళ్ళతో; **రూపంబులు** - రూపంబులున్ = స్వరూపములు; **మాయంజమురుచు** - మాయన్ = మాసిపోవునట్లు; చమురుచున్ = చరుచుచు; **వెక్కసంబుగఁగ్రీడించువానింగని** - వెక్కసంబుగ = సహింపరానివిధముగ; క్రీడించు = లీలగాతిరుగు; వానిన్ = వాడిని; కని = చూసి; వజ్రి = ఇంద్రుడు {వజ్రి - వజ్రాయుధము ధరించువాడు, ఇంద్రుడు}; **వజ్రశతోపమనిష్ఠురగదాదండంబాభీల** - వజ్ర = వజ్రముల; శత = నూరిటితో; ఉపమ = పోల్చదగిన; నిష్ఠుర = కఠినమైన; గదాదండంబున్ = గదాయుధముతో; ఆభీల = భయంకరమైన; **భంగిఁబ్రళయకాలమార్తాండచండపరివేషప్రేరితంబుగాఁద్రిప్పి** - భంగిన్ = విధముగ; ప్రళయకాల = ప్రళయకాలపు; మార్తాండ = సూర్యుని; చండ = తీవ్రమైన; పరివేష = సూర్యునిచుట్టుకట్టెడి గుడిచే; ప్రేరితంబుగ = ప్రేరేపింపబడినట్లుగ; త్రిప్పి = గుండ్రముగతిప్పి; **వైచిన** - వైచినన్ = విసరగా;

6-387-| అది = అది; **మింటంబెనుమంటలంటఁబఱపై** - మింటన్ = ఆకశమునందు; పెను = పెద్దపెద్ద; మంటలు = మంటలు; అంటన్ = అంటుకొగా; పఱపు = మిక్కిలి విస్తారముగలది; ఐ = అయ్యి; **యాభీలవేగంబునంగదియన్** - ఆభీల = భయంకరమైన; వేగంబునన్ = వడితో; కదియన్ = చేరుటకు; వచ్చిన = రాగా; **లీల** - లీలన్ = క్రీడవలె; **వామకరసంక్రాంతంబుగావించి** - వామ = ఎడమ; కర = చేతి; సంక్రాంతంబున్ = ప్రవేశించినదిగ; కావించి = చేసి; **బెట్టిదుఁడై** - బెట్టిదుడు = ఉద్దతుడు; ఐ = అయ్యి; చేరి = చేరి; సురారి = రాక్షసుడు {సురారి - సుర (దేవతలకి) అరి (శత్రువు), రాక్షసుడు}; **దానిఁగొని** - దానిన్ = దానిని; కొని = తీసుకొని; **కాఠిన్యోరుపాతంబులంజదియన్** - కాఠిన్య = కఠినమైన; ఉరు = పెద్ద; పాతంబులన్ = దెబ్బలతో; చదియన్ = చరచి; **మోఁదె** - మోదెన్ = గట్టిగ కొట్టెను ; **గజేంద్రమస్తకమునుత్సాహైక సాహాయ్యుఁడై** - గజేంద్ర = ఐరావతము {గజేంద్రము - గజము (ఏనుగు)లలో ఇంద్రము (శ్రేష్టమైనది) , ఐరావతము}; మస్తకమునన్ = తలను; ఉత్సాహ = ఉత్సాహము; ఏక = మాత్రమే; సాహాయ్యుడు = సహాయముగగలవాడు; ఐ = అయ్యి;

6-388-| **అగ్గజంబుగులిశహతిఁగూలు** - ఆ = ఆ; గజంబున్ = ఏనుగు; కులిశ = వజ్రాయుధము యొక్క; హతిన్ = దెబ్బకు; కూలు = కూలిపోయెడి; **కులమహీధ్రంబుఁబోలె** - కులమహీంధ్రంబు = కులపర్వతముల; పోలెన్ = వలె; **రక్తధారలురల** - రక్త = రక్తపు; ధారలు = ధారలు; ఉరల = కారుతుండగ; మస్తకంబు = తలకాయ; పగిలి = పగిలిపోయి; **మదమఱి** - మదము = మదము; అఱి = పోయి; **జిరజిరఁదిరిగి** - జిరజిరన్ = జిరజిర అని; తిరిగి = గుండ్రముగ తిరిగి; **భీతితోడఁదెరలి** - భీతి = భయము; తోడన్ = తోటి; తెరలి = కళవళపడి; పఱచె = విరోచనముచేసెను;

6-389-| **గజముదెరలి** - గజము = ఏనుగు; తెరలి = కళవళపడి; **దానికొఱలి** - దానిన్ = కపాలమదమున; కి = కి; ఒఱలి = దెబ్బతిని; **కంపమొంది** - కంపము = ఒణుకు; ఒంది = పొంది; **పాఱగా** - పాఱగా = విరోచనముచేయగా; **భజననింద్రుఁడంకుశమునఁబట్టి** - భజనన్ = ఓదార్పుగ; ఇంద్రుడు = ఇంద్రుడు; అంకుశమునన్ = అంకుశమును {అంకుశము - ఏనుగులను నడపుటకైన చిన్నగునపము వంటి సాధనము}; పట్టి = పట్టుకొని; **బిట్టునిల్పుచున్** - బిట్టు = గట్టిగ; నిల్పుచున్ = నిలబెట్టుచు; **నిజసుధారసైకపాన** - నిజ = స్వంత; సుధారస = అమృతమును; ఏక = ముఖ్యముగ; పాన = తాగుటకు; **నిర్ణయార్ద్రకరమునన్** - నిర్ణయార్ధ = నిర్ణయింపబడిన; కరమునన్ = చేతితో; **ఋజత** - ఋజతన్ = చక్కదనము; **మీఱ** - మీఱన్ = అతిశయించగ; **నిమిఱెనదియు** - నిమిఱెన్ = నిమిరెను; అదియున్ = అదికూడ; **రీతిమెఱసి** - రీతి = ఒడుపు; మెఱసి = సాధించి; క్రమ్మఱన్ = మరల;

6-390-| **ఇవ్విధంబుననైరావతంబును** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; ఐరావతంబునున్ = ఐరావతమును; **సేదదేర్చుచునెదురనిలుచున్న** - సేదదేర్చుచున్ = ఓదార్చుచు; ఎదురు = ఎదురుగ; నిలుచున్న = నిలబడిన; **భిదురపాణింగని** - భిదురపాణిన్ = ఇంద్రుని {భిదురపాణి - భిదురము (వజ్రాయుధము) పాణి (చేతపట్టినవాడు), ఇంద్రుడు}; కని = చూసి; **తోఁబుట్టువుఁజంపిన** - తోబుట్టువున్ = సోదరుని (విశ్వరూపుని) ; చంపిన = సంహరించిన; **తెంపుఁదలంచి** - తెంపున్ = తెంపరిదనమును; తలంచి = తలచకొని; **మోహాశోకంబున** - మోహ = మోహము; శోకంబునన్ = దుఃఖములతో; విపర్యాసంబుగా = వికృతముగా; **నవ్వుచునాహవకార్యార్థియై** - నవ్వుచున్ = నవ్వుచు; ఆహవ = యుద్ధమును; కామ్య = కార్యమును; అర్థి = కోరెడివాడు; ఐ = అయ్యి; **వృత్రుండిట్లనియె** - వృత్రుండు = వృత్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-391-| **నాకుంబెద్దయు** - నా = నా; కున్ = కంటెను; పెద్దయున్ = పెద్దవాడు; **నీకు** - నీ = నీ; కున్ = కు; **సద్గురువు** - సత్ = మంచి; గురువు = గురువు; **దీనవ్రాతరక్షున్** - దీన = దీనుల; వ్రాత = సమూహములను; రక్షున్ = కాపాడువానిని; **శుభాలోకుంజంపితివిట్లు** - శుభ = శుభకరమైన; ఆలోకున్ = చూపుగలవానిని; చంపితివి = చంపివేసితివి; ఇట్లు = ఈ విధముగ; **పాపమతివై** - పాప = పాపపు; మతిన్ = ఆలోచనగలవాడవు; ఐ = అయ్యి; **లోభంబుతోనియ్యెడన్** - లోభంబున్ = లోభము; తోన్ = తోటి; ఈ = ఈ; ఎడన్ = సమయమున; లోకుల్ = లోకులు; **నవ్వఁగ** - నవ్వగ = నవ్వగా; **మద్భుజాపటిమకున్** - మత్ = నా యొక్క; భుజా = బాహు; పటిమ = బలమున; కున్ = కు; **లోనైతివీ** - లోనైతివి = ప్రభావమునపడినవాడివి; ఈ = ఈ; **శూలమందాకంపింపఁగ** - శూలము = శూలము; అందు = పైని; ఆకంపింపగ = కంపించిపోగా; నిన్ను = నిన్ను; గ్రుచ్చి = గుచ్చి; **ఋణముక్తాత్ముండనై** - ఋణ = (భ్రాతృ) ఋణమునుండి; ముక్త = విముక్తమైన; ఆత్ముండను = ఆత్మగలవాడను; ఐ = అయ్యి; పేర్చెదన్ = అతిశయించెదను;

6-392-| ఎట్టి = ఎటువంటి; **తులువయినఁగానినెట్టన** - తులువ = తుచ్ఛుడు; అయినగానిన్ = ఐనప్పటికిని; ఎట్టనన్ = ఏవిదముగ; **తనబ్రదుకుకొఱకు** - తన = తను; బ్రతుకు = జీవించుట; కొఱకు = కోసము; **నీవలె** - నీ = నీ; వలె = వలె;

**గురువుంజుట్టమునుబుణ్యు** - గురువున్ = గురువును; చుట్టమునున్ = బంధువును; పుణ్యున్ = పుణ్యాత్ముని; **బ్రాహ్మణుఁబట్టి** - బ్రాహ్మణున్ = బ్రాహ్మణుని; పట్టి = పట్టుకొని; **వధింపంగఁగలఁడె** - వధింపంగన్ = సంహరించగ; కలడె = సమర్థుడా ఏమి; **పశువుంబోలెన్** - పశువున్ = పశువు; పోలెన్ = వలె;

6-393-| **దయయునుసత్యమున్** - దయయును = దయ; సత్యమున్ = సత్యము; విడిచి = వదలివేసి; **ధర్మమువూని** - ధర్మమున్ = ధర్మవర్తన; మాని = వదలి; **యశంబుఁబాసి** - యశంబున్ = ప్రతిష్టని; పాసి = దూరమై; శ్రీ = శోభ; **జయములఁబాఱఁదోలి** - జయములన్ = జయకరములను; పాఱదోలి = గెంటేసి; **పురుషత్వముగానక** - పురుషత్వమున్ = పౌరుషమును; కానక = చూడక; **లోకనిందితాహ్వాయుఁడగువాని** - లోకనిందిత = లోకనిందలకు; ఆహ్వాయుండు = అర్థమైనపనులుజేయువాడు; అగు = అయిన; వానిన్ = వాని యొక్క; **చావునకునార్యులుగుందుదురే** - చావున్ = మరణమున; కున్ = కు; ఆర్యులు = పూజ్యులు; కుందుదురే = బాధపడతారా ఏమి; సృగాలముల్ = నక్కలు; **ప్రియముననంటునే** - ప్రియముననన్ = ఇష్టపడి; అంటునే = ముట్టుకొనునా ఏమి; **శవముఁద్రేలక** - శవమున్ = పీనుగను; ప్రేలకన్ = వదరకుండగ; చేరునే = దగ్గరకు వచ్చునా ఏమి; కంక = రాబందులు; **గృధ్రముల్** - గృధముల్ = గద్దలు;

6-394-| **నిక్కమగు** - నిక్కము = సత్యము; అగు = అయిన; **పాపములచేఁజిక్కితివి** - పాపముల్ = పాపముల; చేతన్ = వలన; చిక్కితివి = దొరకినావు; **నిశాతశూలశిఖరాగ్రమునన్** - నిశాత = వాడియైన; శూల = శూలము; అగ్రమునన్ = మొనతో; మక్కించి = చంపి; **నీదుమాంసము** - నీదు = నీ యొక్క ; మాంసమున్ = మాంసమును; **నక్కలుఁగుక్కలునుజేరి** - నక్కలున్ = నక్కలు; కుక్కలునున్ = కుక్కలు; చేరి = కూడి; **నమలనొనర్తున్** - నమలన్ = తినునట్లు; ఒనర్తున్ = చేసెదను;

6-395-| దీకొని = ఎదిరించి; **నీకు** - నీ = నీ; కున్ = కు; **నేఁడిచట** - నేడు = ఈదినమున; ఇచటన్ = ఇక్కడ; **దిక్కని** - దిక్కు = రక్షకుడను; అని = అని; **వచ్చినవారుగల్గిరేనేకమతింబిశాచములకెల్లనుదృప్తిగ** - వచ్చిన = వచ్చెడి; వారు = వారు; కల్గిరే = ఉన్నారా; ఏన్ = నేను; ఏకమతిన్ = ఏకాగ్రబుద్ధితో; పిశాచముల్ = భూతములలో ఒకరకము; కున్ = కు; ఎల్లనున్ = అన్నిటికి; తృప్తిగన్ = తృప్తికలుగునట్లు; **మన్నిశాతశూలైక** - మత్ = నా యొక్క ; నిశాత = వాడియైన; శూల = శూలమునుండి; ఏక = వెలువడిన; **మహాగ్నికీలలననేకవిధంబుల** - మహా = గొప్ప; అగ్ని = నిప్పు; కాలలన్ = మంటలందు; అనేక = అనేకమైన; విధంబులన్ = విధములుగ; **సోమయాజినై** - సోమయాజిని = యజ్ఞముచేయువానిని; ఐ = అయ్యి; **మేఁకలజేసి** - మేకలన్ = యజ్ఞపశువులనుగా; చేసి = చేసి; **ప్రేల్చెదనమేయ** - ప్రేల్చెదన్ = హోమముచనప్రేల్చెదను; అమేయ = తిరుగులేని; **మదోద్ధతి** - మద = గర్వము యొక్క; ఉద్ధతిన్ = అతిశయముతో; వ్రాలి = ఒరిగి; **యియ్యనిన్** - ఈ = ఈ; అనిన్ = యుద్ధభూమియందు;

6-396-| కాక = అలాకాకుండగ; **ననుఁగులిశధారల** - ననున్ = నన్ను; కులిశ = వజ్రముయొక్క; ధారలన్ = పదునులతో; దీకొని = ఎదిర్చి; **నిర్జింపఁగలిగితేనిఁబ్రభూతోద్రేకంబుచేసి** - నిర్జింపన్ = సంహరింప; కలిగితేని = సమర్థుడవైనచో; ప్రభూత =

చక్కగా పుట్టిన; ఉద్రేకంబు = ఉద్రేకము; చేసి = వలన; శూరుల = వీరుల; **ప్రాకట** - ప్రాకటన్ = ప్రసిద్ధముగ; **పదపద్మధూళి** - పద = పాదములు యనెడి ; పద్మ = పద్మమముల; ధూళిన్ = ధూళిలోని; **భాగంగగుదున్** - భాగంగన్ = భాగముగ; అగుదున్ = అవుతాను;

6-397-| **సందేహమేటికి** - సందేహము = అనుమానము; ఏటికిన్ = ఎందులకు; జంభారి = ఇంద్రుడా {జంభారి - జంభాసురుని సంహరించినవాడు , ఇంద్రుడు}; వేవేగ = వెంటనే; **భిదురంబు** - భిదురంబున్ = వజ్రాయుధమును; **ప్రేయుమాభీల** - ప్రేయుము = ప్రయోగింపుము; ఆభీల = భయంకరమైన; **భంగినతిలోభినడిగిన** - భంగిన్ = విధముగ; అతి = మిక్కిలి; లోభిన్ = పిసినారిని; అడిగిన = కోరిన; **యర్థరాశియుఁబోలె** - అర్థ = సంపదల; రాశియున్ = సమూహములను; పోలెన్ = వలె; **గడపకుమిది** - గడపకుము = దాటించివేయకుము; ఇది = ఇది; **వృథగాదుసుమ్ము** - వృథా = వ్యర్థమైనది; కాదు = కాదు; సుమ్ము = సుమా; **మురమర్దనుని** - మురమర్ధనుని = విష్ణుమూర్తి యొక్క {మురమర్ధనుడు - ముర యనెడి రాక్షసుని సంహరించినవాడు, విష్ణువు}; **తేజముననా** - తేజమునన్ = తేజస్సుచేతను; ఆ = ఆ; **దధీచివీర్యాతిశయంబుననధికమయినయదిగాన** - దధీచి = దధీచి యొక్క ; వీర్య = సామర్థ్యపు; అతిశయంబునన్ = గొప్పదనముతోను; అధికము = గొప్పది; అయినయది = ఐనది; కాన = కనుక; **హరిచే** - హరి = విష్ణుమూర్తి; చేన్ = చేత; **నియంత్రితోన్నతుఁడవై** - నియంత్రిత = నియమింపబడిన; ఉన్నతుడవు = గొప్పదనముగలవాడవు; ఐ = అయ్యి; గెలువుము = జయింపుము; **శత్రులగీటడంచి** - శత్రుల = శత్రువల; కీటు = గర్వమును; అడంచి = అణచివేసి;

6-397.1-| **యెందుఁగలఁడు** - ఎందున్ = ఎక్కడ; కలడు = ఉన్నాడో; **విష్ణుడందు** - విష్ణుడు = విష్ణుమూర్తి; అందున్ = అక్కడ; **జయశ్రీలు** - జయ = విజయము; శ్రీలు = శుభములు; **పొందుగాఁగ** - పొందుగాగ = చక్కగా; వచ్చి = వచ్చి; **పొందుచుండుగాన** - పొందుచుండున్ = చేరుచుండును; కాన = కావున; **భక్తవరదుఁగమలాక్షు** - భక్తవరదున్ = విష్ణుమూర్తి {భక్తవరదుడు - భక్త (భక్తులకు) వరదుడు (వరములను యిచ్చువాడు) , విష్ణువు}; కమలాక్షున్ = విష్ణుమూర్తి {కమలాక్షుడు - కమలముల వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; **సర్వేశు** - సర్వేశున్ = విష్ణుమూర్తి {సర్వేశుడు - సర్వులకు ఈశుడు, విష్ణువు}; **పదములందు** - పదముల్ = పాదముల; అందున్ = ఎడల; **మనముఁబదిలపఱతు** - మనమున్ = మనసును; పదిల = స్థిరముగ; పఱతున్ = ఉంచెదను;

6-398-| ఇప్పుడు = ఇప్పుడు; **వజ్రధారలంద్రెంపబడిన** - వజ్ర = వజ్రాయుధము యొక్క ; ధారలన్ = పదునులచేత; త్రెంపబడిన = త్రుంచబడిన; **విషయభోగంబులుగలవాఁడనయి** - విషయ = ఇంద్రియార్థములను; భోగంబులు = అనుభవించుటలు; కల = కలిగిన; వాడను = వాడను; అయి = అయ్యి; శరీరంబు = దేహము; విడిచి = వదలి; **భగవద్ధామంబునొందెద** - భగవత్ = భగవంతుని; ధామంబున్ = పథమును; ఒందెదన్ = పొందెదను; నారాయణుని = విష్ణుమూర్తి యొక్క; **దాసుండనైన** - దాసుండను = సేవకుడను; ఐన = అయిన; **నాకు** - నా = నా; కున్ = కు; **స్వర్గమర్త్యపాతాళంబులంగల** - స్వర్గ = సర్గలోకము; మర్త్య = మానవలోకము; పాతాళంబులన్ = పాతాళలోకములలోను;

కల = ఉన్నట్టి; **సంపద్భోగంబులునిచ్చగింపంబడవు** - సంపద = సంపదలు; భోగంబులున్ = భోగములను; ఇచ్చగింపబడవు = రుచించవు; **త్రైవర్గికాయాసరహితంబైన** - త్రైవర్గిక = ధర్మార్థకామముల వలని; ఆయాస = ఆయాసము; రహితంబు = లేనట్టిది; ఐన = అయిన; **మహైశ్వర్యంబు** - మహా = గొప్ప; ఐశ్వర్యంబున్ = ఐశ్వర్యమును; **ప్రసాదించుంగావుననుపమేయంబైన** - ప్రసాదించున్ = దయచేయును; కావునన్ = అందుచేత; అనుపమేయంబు = సాటిలేనిది; ఐన = అయిన; **భగవత్ప్రసాదంబన్యులకగోచరంబద్దేవుని** - భగవత్ = భగవంతుని; ప్రసాదంబు = ప్రసాదము; అన్యుల్ = ఇతరుల; కున్ = కు; అగోచరంబు = కనిపించనిది; ఆ = ఆ; దేవుని = భగవంతుని; **పాదైకమూలంబుగానుండు** - పాద = పాదములు; ఏక = మాత్రమే; మూలంబున్ = ఆధారముగ; ఉండు = ఉండెడి; **దాసులకు** - దాసుల్ = భక్తుల; కున్ = కు; **దాసానుదాసుండనగుచున్నవాఁడనని** - దాస = సేవకుల; అనుదాసుండను = కిందిసేవకుడను; అగుచున్నవాడను = అవుతున్నవాడను; అని = అని; **యప్పరమేశ్వరునుద్దేశించి** - ఆ = ఆ; పరమేశ్వరున్ = నారాయణుని; ఉద్దేశించి = గురించి;

6-399-| **అరయఁగ** - అరయగన్ = తరచిచూసినచో; **భక్తపాలనములైన** - భక్త = భక్తులను; పాలనములు = పాలించెడివి; ఐన = అయిన; **భవద్గుణజాలమాత్మ** - భవత్ = నీ యొక్క; గుణ = సుగుణముల; జాలమున్ = సమూహమును; ఆత్మన్ = మనసు; **సంస్మరణముచేయ** - సంస్మరణము = చక్కగా స్మరించుటను; చేయన్ = చేయగా; వాక్కు = మాట; **నిను** - నినున్ = నిన్ను; **సన్నుతిచేయ** - సన్నుతిన్ = స్తుతించుటను; చేయన్ = చేయగా; **శరీరమెల్లఁగింకరపరివృత్తిచేయ** - శరీరము = దేహము; ఎల్ల = సర్వ; భంగిన్ = విధములగను; కింకర = సేవకుల యొక్క; పరివృత్తిన్ = చక్కగటిపనులను; చేయన్ = చేయగా; **మదిఁగాంక్షయొనర్చెదఁగాని** - మదిన్ = మనసున; కాంక్ష = గట్టికోరుటను; ఒనర్చెదన్ = చేసెదను; కాని = అంతేకాని; **యొల్ల** - ఒల్లన్ = ఒప్పుకొనను; **నేనరిది** - నేన్ = నేను; అరిది = దుర్లభమైన; **ధ్రువోన్నతస్థలమునబ్జజుపట్టణమింద్రభోగమున్** - ధ్రువ = ధ్రువుని వంటి; ఉన్నత = ఉన్నతమైన; స్థలమున్ = పథమును; అబ్జజు = బ్రహ్మదేవుని; పట్టణము = నగరిని; ఇంద్ర = ఇంద్రుని; భోగమున్ = భోగములను;

6-400-| **ఆఁకలిగొన్న** - ఆకలి = ఆకలి; కొన్న = వేస్తున్నట్టి; క్రేపులు = దూడలు; **రయంబుననీకలురాని** - రయంబునన్ = శీఘ్రముగను; ఈకలు = రెక్కలు; రాని = రానట్టి; పక్షులున్ = పక్షిపిల్లలు; దీకొని = ఎదురుచూసెడి; **తల్లికిన్** - తల్లి = తల్లి; కిన్ = కి; మఱి = మఱి; **విదేశగతుండగు** - విదేశ = పరాయిదేశములకు; గతుండు = వెళ్ళినవాడు; అగు = అయిన; **భర్తకంగజ** - భర్తన్ = భర్త; కున్ = కోసము; అంగజ = మన్మథుని వలన; **వ్యాకులచిత్తయైన** - వ్యాకుల = వ్యాకులమైన; చిత్త = మనసుగలది; ఐన = అయిన; **జవరాలునుదత్తఱమందు** - జవరాలునున్ = స్త్రీ; తత్తఱము = తొందర; అందు = పడెడి; **భంగినో** - భంగిన్ = వలెనే; ఓ = ఓ; శ్రీకర = హరి {శ్రీకర - శ్రీ (శుభములను) కర (కలిగించెడివాడ), విష్ణువు}; పంకజాక్ష = హరి {పంకజాక్షుడు - పంకజము (పద్మము) వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; **నినుఁజేరఁగ** - నినున్ = నిన్ను; చేరగన్ = చేరవలెనని; **నామదిగోరెడుంగదే** - నా = నా యొక్క; మదిన్ = మనసులో; కోరెడుంగదే = కోరెదనుగాక;

6-401-। నాకును - నా = నా; కునున్ = కు; సఖ్యము = స్నేహము; పుణ్యశ్లోకులతోఁగాని - పుణ్యశ్లోకులు = ఎవరిని కీర్తించినచో పుణ్యముకలుగునో వారి; తోన్ = తోటి; కాని = తప్పించి; తత్త్వశూన్యులు - తత్త్వ = తత్త్వజ్ఞానము; శూన్యులు = లేనివారు; సంసారైక - సంసార = సంసారమునందు; ఏక = మాత్రమే; విమోహులతోడంగాకుండనొనర్పుమయ్య - విమోహుల్ = మిక్కిలి మోహమునపడినవారి ; తోడన్ = తోటి; కాకుండన్ = జరుగకుండగ; ఒనర్పుము = చేయుము; అయ్య = తండ్రి; కంజదళాక్షా - కంజదళాక్ష = హరి {కంజదళాక్షుడు - కంజ (నీటపుట్టెడి పద్మ) దళలముల వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు};

6-402-। అని = అని; పలుకుచు - పలుకుచున్ = అనుచు;

6-403-। హరిపై - హరి = నారాయణుని; పైన్ = మీద; సర్వాత్ముపైనత్యగణితగుణుపైనంతరంగంబు - సర్వాత్మున్ = నారాయణుని; పైన్ = మీద; అత్యగణితగుణు = నారాయణుని; పైన్ = మీద; అంతరంగంబు = మనసు; పర్వన్ = లగ్నముకాగ; సరిమేనువొప్పొంగఁజావుంజయమును - సరి = చక్కగ; మేను = దేహము; ఉప్పొంగన్ = ఉప్పొంగుతుండగ; చావున్ = మరణము; జయమునున్ = విజయములయందును; సరిగా = సరిసమానముగా; సంతసంబందుచుం - సంతసంబు = సంతోషమును; అందుచున్ = పొందుతూ; భీకరుఁడై - భీకరుడు = భయంకరుడవు; ఐ = అయ్యి; కాలాగ్నిపోలెంగనలుచుఁగవిసెన్ - కాలాగ్నిన్ = కాలాగ్నిని; పోలెన్ = వలె; కనలుచున్ = కోపగించుతూ; కవిసెన్ = తాకెను; గర్వదుర్వారుఁడై - గర్వ = మదమువలన; దుర్వారుడు = వారింపరానివాడు; ఐ = అయ్యి; దుర్భరలీలన్ - దుర్భర = భరింపరాని; లీలన్ = విధముగ; భూమిగంపింపఁగదిశలద్రువన్ - భూమి = భూమి; కంపింప = కంపించిపోగా; దిశల్ = దిక్కులు; అద్రువన్ = చలించిపోగా; భండనోద్దండవృత్తిన్ - భండన = యుద్ధముయొక్క; ఉద్దండ = దిట్టదనముగల; వృత్తిన్ = విధముగ;

6-404-। దొరఁకొని - దొరకొని = పూనుకొని; ప్రళయోదకమున - ప్రళయ = ప్రళయకాలపు; ఉదకమున = నీటిలో; హరిపైఁగైటభుఁడుగవియు - హరి = నారాయణుని; పైన్ = మీద; కైటభుడు = కైటభుడు; కవియు = కలియబడెడి; హంకారమునన్ = అహంకారమువలె; సురసాధుమీఁద - సురసాధు = ఇంద్రుని {సురసాధువు - సుర (దేవతలలో) సాధువు, ఇంద్రుడు}; మీదన్ = పైన; వృత్రాసురుఁడు - వృత్రాసురుడు = వృత్రాసురుడు; మదోద్వృత్తినడచె - మద = గర్వముయొక్క; ఉద్వృత్ = పెరిగిన; వృత్తిన్ = విధముగ; నడచె = వెళ్ళెను; శూలాయుధుఁడై - శూల = శూలము; ఆయుధుడు = ఆయుధముగాగలవాడు; ఐ = అయ్యి;

6-405-। కల్పాంతాగ్నియుబోలెనుల్కలెగయంగాఁద్రిప్పుచున్ - కల్పాంత = ప్రళయకాలపు; అగ్నిన్ = అగ్ని; పోలెన్ = వంటి; ఉల్కలు = ఉల్కలు, అగ్నికణములు {ఉల్కలు - ఆకాశమునుండి పడెడి రేఖాకార తేజములు }; ఎగయంగా = ఎగురునట్లుగా; త్రిప్పుచున్ = తిప్పుచు; దీననో - దీనన్ = దీనితో; ఓ = ఓ; యల్పా - అల్పా = అల్పుడా; చావుమటంచు -

చావుము = మరణించుము; అంచున్ = అనుచు; **శూలము** - శూలమున్ = శూలమును; **రయంబారఁగఁబై** - రయంబారంగన్ = వేగవంతముగా; పైన్ = మీద; **పైచినంబోల్పంగోటి** - పైచినన్ = వేయగా; వోల్పన్ = పోల్చిచూడగా; కోటి = కోటి (1,00,00,000); **రవిప్రకాశత** - రవి = సూర్యుల; ప్రకాశతన్ = వెలుగులతో; **దివింబోవంగ** - దివిన్ = ఆకాశమున; పోవంగ = వెళుతుండగ; వీక్షించి = చూసి; **యా** - ఆ = ఆ; వేల్పుల్ = దేవతలు; **పొంగఁగ** - పొంగగన్ = ఉప్పొంగుతుండగ; **వజ్రధారఁదునిమెన్** - వజ్ర = వజ్రాయుధము యొక్క ; ధారన్ = అంచులతో; తునిమెన్ = తుంచివేసెను; **విన్నాణమొప్పారఁగన్** - విన్నాణము = నేర్పరితనము; ఒప్పారగన్ = ఒప్పునట్లుగా;

6-406-| **శూలమప్పుడతఁడు** - శూలమున్ = శూలమును; అప్పుడు = అప్పుడు; అతడు = అతడు; స్రుక్కక = వెనుదీయక; ఖండించి = ముక్కలుచేసి; **పూనితోన** - పూనిన్ = పూనిక; తోన = తోటి; కదిసి = సమీపించి; **భుజముద్రుంచెనసురగనలి** - భుజమున్ = భుజమును; త్రుంచెన్ = ఖండించెను; అసుర = రాక్షసుడు; కనలి = కోపగించి; **యేకహస్తుఁడై** - ఏక = ఒకటే; హస్తుడు = చేయిగలవాడు; ఐ = అయ్యి; **పరిఘుంబుగొని** - పరిఘుంబున్ = పరిఘాయుధమును {పరిఘ - ఇనుపకట్లగుదియ}; కొని = తీసుకొని; **మహేంద్రుఁగిట్టి** - మహేంద్రున్ = ఇంద్రుని; కిట్టి = సమీపించి; **హనువులడిచె** - హనువుల్ = చెక్కిలిపైభాగమును; అడిచె = చరిచెను;

6-407-| ఇట్లు = ఈ విధముగ; **ప్రళయకాలభీషణపరివేషపోషంబుగా** - ప్రళయకాల = ప్రళయకాలపు; భీషణ = భయంకరమైన; పరివేష = సూర్యునిచుట్టు కట్టెడి గుడిని; పోషకంబుగా = విస్తరింపజేయునదిగా; **రోషంబునం బరిఘుంబుఁద్రిప్పి** - రోషంబునన్ = కోపముతో; పరిఘుంబున్ = గొలుసుల గుదియను; త్రిప్పి = తిప్పి; కుప్పించి = గెంతి; **గజకుంభస్థలంబు** - గజ = ఐరావతము యొక్క ; కుంభస్థలంబు = కుంభస్థలమును; భగ్నంబుచేసి = బద్దలుకొట్టి; **యింద్రుహనుప్రదేశంబును** - ఇంద్రు = ఇంద్రుని; హనుప్రదేశంబునున్ = చెక్కిలిపైభాగమును; **నిష్ఠురాహతినొప్పించిన** - నిష్ఠుర = గట్టి; ఆహతిన్ = దెబ్బతో; నొప్పించినన్ = కొట్టగా;

6-408-| గజము = ఏనుగు; **మదముడిగి** - మదము = మదము; ఉడిగి = జారి; **తిరుగుచు** - తిరుగుచున్ = గుండ్రముగ తిరుగుతూ; **గుజగుజనై** - గుజగుజన్ = పీడితము; ఐ = అయ్యి; **గీఁకపెట్టఁగులిశము** - గీకపెట్టన్ = బాధతో కేక పెట్టగ {గీక - ఏనుగు యొక్క అరుపు , ఘీంకారము}; కులిశము = వజ్రాయుధము; నేలన్ = భూమిపైన; భజనచెడి = వశముతప్పి, పట్టుతప్పి; **విడిచెనింద్రుఁడు** - విడిచెన్ = పడవేసెను; ఇంద్రుడు = ఇంద్రుడు; **గజిబిజితో** - గజిబిజి = కలత; తోన్ = తోటి; **బెగడెనసుర** - బెగడెన్ = అల్లాడెను; అసుర = రాక్షసులు; కడిమి = తప్పించి ఇతరమైన; జగంబుల్ = లోకములు;

6-409-| **గరుడుఁడు** - గరుడుడు = గరుత్మంతుడు; **పొదవిననాగము** - పొదవిన = పొదవిపట్టుకొన్న; నాగము = పాము; కరణిన్ = వలె; **వృత్రాసురేంద్రుకడిమికిలోనై** - వృత్రా = వృత్రుడు యనెడి; అసుర = రాక్షసులలో; ఇంద్రు = శ్రేష్టుని; కడిమి = సామర్థ్యమున; కిన్ = కి; లోనై = లొంగిపోయి; తిరుగుడుపడ్డ = తిరగబడిపోయిన; **హరింగని** - హరిన్ = ఇంద్రుని; కని =

చూసి; పురపురనాహాయటంచుఁబొగిలెజగంబుల్ - పురపురన్ = పురపుర అని ఆపేక్షపడి ; ఆహా = ఆహా; అటంచున్ = అనుచు; పొగిలెన్ = కుమిలిపోయినవి; జగంబుల్ = లోకములు;

6-410-| అప్పుడు = అప్పుడు;

6-411-| గజముపాటు - గజము = ఐరావతము యొక్క ; పాటు = పడిపోవుట; చూచి = చూసి; కడు = మిక్కిలి; దీనగతిఁజూచి - దీన = దీనమైన; గతిన్ = స్థితిని; చూచి = చూసి; పరికరంబుజాఱిపడుటఁజూచి - పరికరంబు = ఆయుధము; జాఱిపడుట = జారిపడిపోవుటను; చూచి = చూసి; యుద్ధధర్మమెఱిఁగి - యుద్ధధర్మమున్ = యుద్ధనీతిని {యుద్ధధర్మము - ఆయుధము జారిన లేదా దీనుడైన శత్రువుపైకి వెళ్ళరాదు అనెడిది ఒక యుద్ధనీతి}; ఎఱిగి = తెలిసి; యున్న - ఉన్న = ఆగినట్టి; శత్రునిఁజూచి - శత్రుని = శత్రువును; చూచి = చూసి; సిగ్గుతోడ - సిగ్గు = సిగ్గు; తోడన్ = తోటి; వజ్రి = ఇంద్రుడు {వజ్రి - వజ్రము ఆయుధముగాగలవాడు, ఇంద్రుడు}; శిరమువాంచె - శిరము = తల; వాంచె = వంచెను;

6-412-| ఇట్లు = ఈ విధముగ; యుద్ధంబున - యుద్ధంబునన్ = యుద్ధమునందు; శత్రుసన్నిధింగరంబు - శత్రు = శత్రువు; సన్నిధిన్ = సమీపములో; కరంబున్ = మిక్కిలి; జాఱిపడిన = జారిపడిపోయిన; వజ్రంబుఁబుచ్చికొనక - వజ్రంబున్ = వజ్రాయుధమును; పుచ్చికొనక = తీసుకొనకుండ; నివ్వెఱపడి - నివ్వెఱబడి = నిశ్చేష్టుడై; లజ్జించి = సిగ్గుపడి; యున్నపాకశాసనుంజూచి - ఉన్న = ఉన్నట్టి; పాకశాసనున్ = ఇంద్రుని; చూచి = చూసి; వృత్రుండిట్లనియె - వృత్రుండు = వృత్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-413-| దురమునఁగైదువు - దురమునన్ = యుద్ధమునందు; కైదువ = ఆయుధము; వదలిన = పడవేసిన; శరణన్నను - శరణు = కాపాడు; అన్నను = అనినను; వైరిజనులఁజంపరు - వైరి = శత్రువులైన; జనులను = వారిని; చంపరు = సంహరింపరు; వీరుల్ = వీరులైనవారు; వెఱఁగందనేల - వెఱగు = భయము; అందన్ = పడుట; ఏలన్ = ఎందులకు; కులిశము - కులిశమున్ = వజ్రాయుధమును; కరమరుదుగఁబుచ్చికొనుము - కరమున్ = మిక్కిలి; అరుదుగ = అద్భుతముగ; పుచ్చికొనుము = తీసుకొనుము; కాచితినింద్రా - కాచితిన్ = ఆగితిని; ఇంద్రా = ఇంద్రుడా;

6-414-| వజ్రంబుఁగైకొని - వజ్రంబున్ = వజ్రాయుధమును; కైకొని = చేపట్టి; వైరినిర్జింపుమిట్లడలంగ - వైరిన్ = శత్రువును; నిర్జింపుము = సంహరించుము; ఇట్లు = ఈ విధముగ; అడలంగన్ = భీతిచెందుటకు; వేళగాదమరనాథ - వేళ = సరియగు సమయము; కాదు = కాదు; అమరనాథ = ఇంద్రుడా {అమరనాథుడు - అమర (దేవతలకు) నాథుడు (ప్రభువు) , ఇంద్రుడు}; యమరు - అమరన్ = అమరిన, సిద్ధించిన; దేహాధీనులైన - దేహ = శరీరములపై; అధీనులు = ఆధారపడెడివారు; ఐన = అయిన; మూర్తులకెల్లనీశు - మూర్తుల్ = వ్యక్తుల; కున్ = కి; ఎల్లన్ = అందరకును; ఈశున్ = హరిని {ఈశుడు - ప్రభువు, విష్ణువు}; లక్ష్మీశు - లక్ష్మీశున్ = హరిని {లక్ష్మీశుడు - లక్ష్మీదేవి యొక్క ఈశుడు (ప్రభువు) , విష్ణువు}; సర్వేశుఁబాసి - సర్వేశున్ = హరిని {సర్వేశుడు - సర్వుల(అందరి)కి ఈశుడు (ప్రభువు), విష్ణువు}; పాసి = దూరమై; కడతేఱ - కడతేఱన్ =

చనిపోయినచో; **జయములుగల్గునె** - జయముల్ = విజయములు; కల్గునే = లభించునా ఏమి; **యెంద్దైనఁదలపోసి** - ఎంద్దైనన్ = ఎక్కడైనను; తలపోసి = ఆలోచించి; చూడుమా = చూడుము; **తత్త్వబుద్ధినీ** - తత్త్వ = సత్యమైనట్టి; బుద్ధిన్ = బుద్ధితో; ఈ = ఈ; **లోకపాలకులెవ్వనివశగతి** - లోక = లోకములను; పాలకుల్ = పరిపాలకులు; ఎవ్వని = ఎవని యొక్క; వశగతి = వశవర్తులై; **వలఁబడ్డ** - వలన్ = వలలో; పడ్డ = పడిన; **పక్షులవర్తనమునఁజిక్కి** - పక్షుల = పక్షుల యొక్క; వర్తనమున = విధముగ; చిక్కి = తగుల్కొని;

6-414.1-| చేష్టలు = చేష్టలు; **చేయుచుఁజింతగాంతురట్టి** - చేయుచున్ = చేయుచు; చింతన్ = బాధలను; కాంతురు = పొందెదరు; అట్టి = అటువంటి; **మృత్యుబలంబులనాత్మజయము** - మృత్యు = మృత్యువు యొక్క; బలంబులన్ = శక్తిని; ఆత్మ = తమ యొక్క; జయమున్ = విజయములను; **తమదిగాఁగోరి** - తమదిగాన్ = తమసమర్థతగా; కోరి = అనుకొని; **యజ్ఞానతంత్రులగుచుఁగమలలోచను** - అజ్ఞాన = అజ్ఞానమునకి; తంత్రులు = లోబడినవారు; అగుచున్ = అగుచు; కమలలోచను = నారాయణుని; **లీలావికారములను** - లీలా = క్రీడల యొక్క; వికారములను = ప్రభావముల వలన;

6-415-| మెఱయ = ప్రకాశముగ; **యంత్రమయంబైన** - యంత్రమయంబు = యంత్రములతో చేయబడిన; ఐన = అయిన; మృగము = జంతువు; **భంగి** - భంగిన్ = వలె; **దారునిర్మితమైనట్టి** - దారు = చెక్కతో; నిర్మితము = తయారైనట్టిది; ఐనట్టి = అయిన; తరణి = పడవ; **పోల్కి** - పోల్కిన్ = వలె; శక్ర = ఇంద్రుడా; **యెఱుఁగుము** - ఎఱుగుము = తెలియుము; **యీ** - ఈ = ఈ; **భూతజాలమెల్ల** - భూత = జీవుల; జాలము = సమూహము; ఎల్లన్ = సర్వము; **దళితపంకేరుహాక్షు** - దళితపంకేరుహాక్షున్ = నారాయణుని {దళితపంకేరుహాక్షుడు - దళిత (వికసించిన) పంకేరుహ (పద్మముల) వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; **తంత్రంబుగాఁగ** - తంత్రంబున్ = తంత్రము; కాగన్ = అయినట్లు;

6-416-| **మఱియు** - మఱియున్ = ఇంకను; **భూతంబులచేతనునింద్రియంబులచేతనునవశుండైన** - భూతంబుల్ = భూతముల; చేతనున్ = వలన; ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; చేతనున్ = వలన; అవశుండున్ = వశముతప్పినవాడు; ఐన = అయిన; పురుషుండు = జీవుడు; **ప్రకృతిచేత** - ప్రకృతి = ప్రకృతి; చేత = వలన; వేఱుచేయంబడిన = వేరుపరుపబడిన; **యాత్మంబరమేశ్వరానుగ్రహంబు** - ఆత్మన్ = ఆత్మతో; పరమేశ్వర = నారాయణుని; అనుగ్రహంబున్ = అనుగ్రహమును; వాసి = దూరమై; **సుఖియించుచుండునవిద్వాంసుండైనవాఁడనవరతంబుఁదన్ను** - సుఖియించుచుండున్ = సుఖిస్తుండును; అవిద్వాంసుండు = అజ్ఞానుడు; ఐనవాడు = అయినవాడు; అనవరతంబున్ = ఎల్లప్పుడు; తన్ను = తనను తాను; **స్వతంత్రుంగాఁదలంచుచుండు** - స్వతంత్రున్ = స్వతంత్రుడు; కాన్ = అగునట్లు; తలంచుచుండున్ = అనుకొనుచుండును; **భూతంబులవలన** - భూతంబుల్ = జీవుల; వలనన్ = వలన; **భూతంబులు** - భూతంబులున్ = జీవులు; **పుట్టుచుండునునా** - పుట్టుచుండున్ = జనించుచుండును; ఆ = ఆ; **భూతంబులు** - భూతంబులున్ = జీవులు; **భూతంబులచేత** - భూతంబుల్ = జీవుల; చేత = వలన; **భక్షింపబడుచుండు** - భక్షింపబడుచుండున్ = తినివేయబడును; **పురుషునకాయువు** - పురుషున్ = జీవుని; కిన్ = కి; ఆయువు =

జీవితకాలము; **శ్రీయునుగీర్తియునైశ్వర్యంబును** - శ్రీయును = శుభములు; కీర్తియున్ = యశస్సు; ఐశ్వర్యంబునున్ = సంపదలు; మొదలైనవి = మొదలగునవి; **యనుభవింపనెంతగాలంబు** - అనుభవింపన్ = అనుభవించుటకు; ఎంత = ఎంత; కాలంబున్ = కాలము; **ప్రాప్తంబంతగాలంబు** - ప్రాప్తంబు = కూడుకొన్నవో; అంత = అంత; కాలంబున్ = కాలము; **నివసించు** - నివసించున్ = ఉండును; **ప్రాప్తంబు** - ప్రాప్తంబున్ = కూడుకొనుట; **దీఱినఁబురుషుండు** - తీఱినన్ = తీరిపోయినచో; పురుషుండు = జీవుడు; **జాలింబొందిననవి** - జాలిన్ = దుఃఖమును; పొందినన్ = పొందినచో; అవి = అవి; **యుండకపోవుచుండును** - ఉండకన్ = లేకుండగ; పోవుచుండును = పోవును; **కావున** - కావునన్ = అందుచేత; **గుణంబుననవగుణంబునుగీర్త్యపగీర్తులును** - గుణంబునున్ = సుగుణములు; అవగుణంబునున్ = దుర్గుణములు; కీర్తి = కీర్తి; అపకీర్తులును = అపకీర్తి; **జయాపజయంబులును** - జయ = విజయములు; అపజయంబులునున్ = ఓటములు; **సుఖదుఃఖంబులునుజావుబ్రతుకులును** - సుఖ = సుఖములు; దుఃఖంబులును = దుఃఖములు; చావు = మరణములు; బ్రతుకులును = జీవించుటలు; **సమంబులై** - సమంబులు = సరిసమానములు; ఐ = అయ్యి; **కలుగుచుండునజ్ఞాని** - కలుగుచుండున్ = లభించుచుండును; అజ్ఞాని = అవిద్యాంసుడు; **యైనవానికి** - ఐన = అయిన; వాని = వాని; కిన్ = కి; **సత్త్వరజస్తమోగుణంబులుగలిగి** - సత్త్వ = సత్త్వగుణము; రజస్ = రజోగుణము; తమోగుణంబులు = తమోగుణములు; కలిగి = ఉండి; **యుండునట్టివానికి** - ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; వాని = వాడి; కిన్ = కి; **గుణమయంబులైన** - గుణ = గుణముల; మయంబులు = తోకూడినవి; ఐన = అయిన; **యింద్రియాదులే** - ఇంద్రియ = ఇంద్రియములు {ఇంద్రియాదులు - ఇంద్రియములు మనసు దేహము}; ఆదులే = మొదలగునవే; **యాత్మ** - ఆత్మ = తాని; **యని** - అని = అని; **తోఁచుచుండును** - తోచుచుండును = అనిపించుతుండును; **కావున** - కావునన్ = అందుచేత; **వాఁడా** - వాడు = వాడు; ఆ = ఆ; **గుణంబులచేత** - గుణంబుల్ = గుణముల; చేతన్ = వలన; **బద్ధుండగునా** - బద్ధుండు = బంధింపబడినవాడు; అగున్ = అగును; ఆ = ఆ; **గుణంబులకు** - గుణంబుల్ = గుణముల; కున్ = కు; సాక్షి = సాక్షి; **మాత్రంబగు** - మాత్రంబున్ = మాత్రమే; అగు = అయిన; శరీరంబు = దేహము; **వేఱని** - వేఱు = ఇతరమైనది; అని = అని; **యెవ్వఁడెఱుంగనోపు** - ఎవ్వండు = ఎవడైతే; ఎఱుగన్ = తెలియ; ఓపున్ = సమర్థుడో; **వాఁడా** - వాడు = వాడు; ఆ = ఆ; **గుణంబులచేత** - గుణంబుల్ = గుణముల; చేతన్ = వలన; **బద్ధుండుగాఁడు** - బద్ధుండు = బంధింపబడినవాడు; కాడు = కాడు; **కావున** - కావునన్ = అందుచేత; **గుణంబులును** - గుణంబులునున్ = గుణములు; **గుణియు** - గుణియున్ = గుణములుగలవాడును; భోక్తయును = అనుభవించువాడు; భోగ్యంబును = అనుభవింపబడువాడు; **జయంబుననపజయంబును** - జయంబును = విజయములు; అపజయంబును = అపజయములు; హర్తయును = సంహరించువాడు; **హంన్యంబునునుత్పత్తిస్థితిలయకర్తయై** - హన్యంబునున్ = సంహరింపబడువాడు; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; లయ = లయములకు; కర్త = కారమముయైనవాడు; ఐ = అయ్యి; **సర్వోత్కృష్టుండైన** - సర్వ = సమస్తమునకంటెను; ఉత్కృష్టుండు = శ్రేష్ఠమైనవాడు; ఐన = అయిన; **యప్పరమేశ్వరుండె** - ఆ = ఆ; పరమేశ్వరుండె = నారాయణుడే; కాని = తప్పించి; **యన్యంబు** - అన్యంబున్ = ఇతరమైనది; లేదు = లేదు; **ఇప్పుడొక్క** - ఇప్పుడు = ఇప్పుడు; ఒక్క = ఒక; **హస్తంబునాయుధంబునుంబోయినను** - హస్తంబున్ = చేయి; ఆయుధంబునున్ = ఆయుధము;

పోయిననున్ = పోయినప్పటికిని; **భవత్ప్రాణాహరణంబునకు** - భవత్ = నీ యొక్క; ప్రాణ = ప్రాణములను; హరణంబున్ = తీయుట; కున్ = కు; **సమర్థుండనగుచున్న** - సమర్థుండను = శక్తిగలవాడను; అగుచున్న = అయివున్నట్టి; **నన్నుంజూడుమని** - నన్నున్ = నన్ను; చూడుము = చూడుము; అని = అని; వృత్రాసురుండు = వృత్రాసురుడు; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-417-| **వాహనంబులు** - వాహనంబులున్ = వాహనములు; సారెలు = పాచికలు; **వాఁడిశరములూర్జితాక్షములసువులె** - వాడి = పదునైన; శరములు = బాణములు; ఊర్జిత = దృఢమైన; అక్షములు = వ్యవహారములు; అసువులె = ప్రాణములే; **యొడ్డణములుగాఁగఁబోరెఁడునీ** - ఒడ్డణములు = ఒడ్డెడి పందెములు; కాగన్ = అగునట్లు; పోరెడు = యుద్ధముచేసెడి; ఈ = ఈ; **ద్యూతకర్మమందునెసఁగ** - ద్యూతకర్మము = జూదము; అందున్ = లో; ఎసగన్ = అతిశయించి; **జయమునునపజయమెవ్వఁడెఱుఁగు** - జయమునున్ = విజయము; అపజయమున్ = అపజయములు; ఎవ్వడు = ఎవడుమాత్రము; ఎఱుగు = తెలియగలడు;

6-418-| అనవుడు = అనగా; **వృత్రుమాటలకునద్భుతమంది** - వృత్రు = వృత్రుని; మాటల్ = పలుకుల; కున్ = కు; అద్భుతము = ఆశ్చర్యమును; అంది = పొంది; **సురేంద్రుఁడెంతయుందన** - సురేంద్రుడు = దేవేంద్రుడు; ఎంతయున్ = ఎంతగానో; తన = తన యొక్క; **మదిఁగుత్సితంబుడిగి** - మదిన్ = మనసునందు; కుత్సితంబు = తిట్టుటను; ఉడిగి = వదలి; **దైవముగానతనిన్** - దైవముగా = దేమునిగా; అతనిన్ = అతనిని; భజించి = పూజించి; **కైకొనియెఁగరంబునన్** - కైకొనియెన్ = తీసుకొనెను; కరంబునన్ = చేతిలోనికి; **దిగువఁగూలిన** - దిగువన్ = కింద; కూలిన = పడిపోయిన; **వజ్రమునప్పుడాత్మలోఁదనరె** - వజ్రమున్ = వజ్రాయుధమును; అప్పుడు = అప్పుడు; ఆత్మ = మనసు; లోన్ = అందు; తనరెన్ = అతిశయించినవి; **జగంబులన్నియు** - జగంబులు = లోకములు; అన్నియున్ = సర్వము; **ముదంబునఁబొందిరి** - ముదంబునన్ = సంతోషమును; పొందిరి = పొందిరి; **ఖేచరావళుల్** - ఖేచర = దేవతల {ఖేచరులు - ఖః (ఆకాశమున) చరులు (సంచరించెడివారు), దేవతలు}; ఆవళుల్ = సమూహములు;

6-419-| **రాహుగ్రహవక్త్రగుహా** - రాహు = రాహువు యనెడి ; గ్రహ = గ్రహము యొక్క; వక్త్రగుహా = నోటి యందలి; **గేహాంతము** - గేహాంతమున్ = నివాసమును; వాసి = వదలి; వచ్చి = బయటకువచ్చి; **కిరణావళిసద్బాహుళ్యమొప్ప** - కిరణ = కిరణముల; ఆవళిన్ = సమూహములు; సత్ = చక్కటి; బాహుళ్యమున్ = విస్తారముతో; ఒప్పన్ = ఒప్పుతుండగా; **వెలిఁగెడునా** - వెలిగెడున్ = ప్రకాశించెడు; ఆ = ఆ; **హరిదశ్వుండుఁబోలె** - హరిదశ్వుండున్ = సూర్యుని {హరిదశ్వుడు - హరిత (పచ్చని) అశ్వుడు (అశ్వములుగలవాడు) , సూర్యుడు}; పోలెన్ = వలె; **హరియొప్పె** - హరి = ఇంద్రుడు; ఒప్పెన్ = చక్కగానుండెను; నృపా = రాజా {నృప - నృ (నరులను) ప (పరిపాలించువాడు) రాజు};

6-420-| ఇట్లు = ఈ విధముగ; **కరకలిత** - కర = చేతిలో; కలిత = కలిగిన; **వజ్రాయుధరుఙ్మండలమండిత** - వజ్రాయుధ = వజ్రాయుధము యొక్క; రుక్ = ప్రకాశపు; మండల = వలయములచే; మండిత = అలంకరింపబడిన; **దిఙ్మండలుండైన** -

దిఙ్మండలుండు = పరిసరములుగలవాడు; ఐన = అయిన; జంభారి = ఇంద్రుడు {జంభారి - జంభాసురుని అరి (శత్రువు), ఇంద్రుడు}; **గంభీరవాక్యంబుల** - గంభీర = గంభీరమైన; వాక్యంబులన్ = పలుకులతో; **విస్మయమందస్మిత ముఖారవిందుండయి** - విస్మయ = ఆశ్చర్యకరమైన; మందస్మిత = చిరునవ్వుతో కూడిన; ముఖ = ముఖము యనెడి; అరవిందుండు = పద్మముగలవాడు; అయి = అయ్యి; **వృత్రునకిట్లనియె** - వృత్రున్ = వృత్రున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-421-| ఓ = ఓ; **దానవేంద్ర** - దానవ = రాక్షసులలో; ఇంద్ర = శ్రేష్ఠమైనవాడ; **నీమతి** - నీ = నీ యొక్క; మతి = బుద్ధి; **వేదాంతముఁబోలెఁదత్త్వవిజ్ఞానకళామోదము** - వేదాంతమున్ = ఉపనిషత్తుల; పోలెన్ = వలె; తత్త్వ = తత్త్వము యొక్క; విజ్ఞాన = శాస్త్రపు; కళ = నేర్పుచే; ఆమోదము = పరిమళభరితము; **నీవతిభక్తుఁడవాదిమపురుషునకు** - నీవున్ = నీవు; అతి = మిక్కలి; భక్తుడవు = భక్తిగలవాడవు; ఆదిమపురుషున్ = నారాయణుని {ఆదిమపురుషుడు - సృష్టాదినుండిగల పురుషుడు, విష్ణువు}; కున్ = కి; **హరికినబ్జాక్షునకున్** - హరి = నారాయణుని; కిన్ = కి; అబ్జాక్షున్ = నారాయణుని {అబ్జాక్షుడు - అబ్జము (పద్మము) వంటి అక్షుడు (కన్నులుగలవాడు) విష్ణువు}; కున్ = కి;

6-422-| **లోకములెల్ల** - లోకముల్ = భువనములు; ఎల్లన్ = సమస్తమును; నిండి = నిండి; **తనలోనుగ** - తన = తన; లోనుగన్ = లోబడియే, లోపలనే; **సర్వముఁజేసి** - సర్వమున్ = సమస్తమును; చేసి = సృష్టించి; ప్రాణులన్ = జీవులను; **దీకులఁబెట్టి** - తీకులన్ = తీపులను, బంధనములలో; పెట్టి = బంధించి; **యెల్లడలఁదీప్తులు** - ఎల్లన్ = అన్ని; ఎడలన్ = సమయసందర్భములలోను; దీప్తులు = ప్రకాశములు; చూపెడి = ప్రదర్శించెడి; **విష్ణుమాయ** - విష్ణు = విష్ణుమూర్తి యొక్క; మాయన్ = మాయను; **నేఁడేకమతిందలంచితిదియేల** - నేడు = ఈనాడు; ఏక = ఏకాగ్ర; మతిన్ = బుద్ధితో; తలంచితి = స్మరించితివి; ఇది = ఇది; ఏల = ఎందులకు; **మహాసురురూపు** - మహా = పెద్ద; అసుర = రాక్షసుల; రూపు = స్వరూపము; మాని = వదలివేసి; **సుశ్లోకుఁబురాణపూరుషుని** - సుశ్లోకున్ = నారాయణుని {సుశ్లోకుడు - సు (మంచివారిచే) శ్లోకుడు (కీర్తింపబడువాడు), విష్ణువు}; పురాణపూరుషుని = నారాయణుని {పురాణపూరుషుడు - పుర్వకాలమునుండియు ఉన్న పూరుషుడు (కారణభూతుడు) , విష్ణువు}; **శోభనమూర్తి** - శోభన = శుభకరమైన; మూర్తిన్ = స్వరూపమును; **ధరింపుమింపునన్** - ధరింపుము = స్వీకరింపుము; ఇంపునన్ = చక్కగా;

6-423-| ఏ = ఏ విధమైన; **నియమంబు** - నియమంబున్ = నియమములను; సల్పితివో = ఆచరించితివో; **యెట్టిమహాతపమాచరించితో** - ఎట్టి = ఏ విధమైన; మహా = గొప్ప; తపంబున్ = తపస్సును; ఆచరించితివో = చేసితివో; పూని = పూనికతో; **రజోగుణాభిరతిఁబొందిన** - రజోగుణ = రజోగుణమునందు; అభిరతిన్ = ఆసక్తిని; పొందినన్ = పొందినట్టి; **నీమతి** - నీ = నీ యొక్క; మతి = బుద్ధి; **శాంతిదాంతిసమ్మానస** - శాంతి = శాంతి; దాంతి = ఓర్పులుకలిగిన; సమ్మానస = మంచిమనసులు యనెడి; **మానసానుభవ** - మానస = మానససరోవరము యొక్క ; అనుభవ = అనుభవముచే; **మత్తమరాళుఁడరోషభావసమ్మానుఁడమేయుఁడా** - మత్త = మత్తెక్కిన; మరాళుడు = హంసయైనవాడు; అరోష =

కోపములేని; భావ = స్వభావముగలవారిని; సమ్మానుడు = సమాదరించెడివాడు; అమేయుడు = నారాయణుడు {అమేయుడు - మితియిడరానివాడు, విష్ణువు}; ఆ = ఆ; దనుజమర్దనుభక్తి - దనుజమర్దను = నారాయణుని {దనుజమర్దనుడు - దనుజ (రాక్షసులను) మర్దనుడు (సంహరించెడివాడు) , విష్ణువు}; భక్తి = భక్తి; పొసంగెనెంతయున్ - పొసంగెన్ = కుదిరెను; ఎంతయున్ = ఎంతో ఎక్కువగా;

6-424-| నారాయణరూపామృత - నారాయణ = విష్ణుమూర్తి యొక్క; రూప = రూపము యనెడి; అమృత = అమృతపు; పారావారమునఁదేలు - పారావారమునన్ = సముద్రమునందు {పారావారము - పార (దాటుటకు) అవారము (రానిది) , సముద్రము}; తేలు = ఈదెడి; భక్తుఁడుదా - భక్తుడు = భక్తుడు; తాన్ = తను; భూ = రాజ్యము; దారకరఖాతకోదక - దార = భార్య యనెడి; కర = చేతితో; ఖాతక = తవ్విన; ఉదక = జల; పూరంబులునేల - పూరంబులున్ = ఊటలతో; ఏలన్ = ఏ విధముగ; తృప్తిఁబొందు - తృప్తిన్ = సంతృప్తిని; పొందున్ = పొందగలదు; మహాత్మా = గొప్పవాడా;

6-425-| ఇట్లు = ఈ విధముగ; పలుకుచున్న = అనుచున్న; యింద్రునుపలక్షించి - ఇంద్రున్ = ఇంద్రుని; ఉపలక్షించి = ఉద్దేశించి; వృత్రాసురుండా - వృత్రాసురుండు = వృత్రాసురుడు; ఆ = ఆ; యోధనదుర్మర్షణసంఘర్షమానసుండై - యోధన = యుద్ధముయెడల; దుర్మర్షణ = వ్యసనము వలని; సంఘర్ష = తొందరపాటుతోకూడిన; మానసుండు = మనసుగలవాడు; ఐ = అయ్యి; వైరింబురికొల్పుకొని - వైరిన్ = శత్రువును; పురికొల్పుకొని = రెచ్చగొట్టుకొని; వామహస్తంబునంబరిఘంబుఁద్రిప్పుచునుప్పరంబునంగుప్పించుచు - వామ = ఎడమ; హస్తంబునన్ = చేతితో; పరిఘంబున్ = పరిఘాయుధమును; త్రిప్పుచున్ = తిప్పుతూ; ఉప్పరంబునన్ = ఆకాశమునకు; కుప్పించుచున్ = గెంతుతూ; బ్రహ్మాండకర్పరంబు - బ్రహ్మాండ = బ్రహ్మాండము యొక్క; కర్పరంబున్ = కప్పును; నిష్ఠురభైరవారావంబునంబగిలించుచు - నిష్ఠుర = కఠినమైన; భైరవ = భైరవుని వంటి; ఆరావంబునన్ = అరుపులతో; పగిలించుచున్ = బద్దలుకొడుతూ; సముత్తుంగ - సమ = మిక్కిలి; ఉత్తుంగ = ఉన్నతమైన; మత్తమాతంగ - మత్త = మదించిన; మాతంగ = ఏనుగు; పుంగవంబు = శ్రేష్ఠము; వృషభంబుపైఁగవియు - వృషభంబున్ = ఎద్దు; పైన్ = మీదికి; కవియు = కలియబడుట; భంగి - భంగిన్ = వలె; సురవృషభుపేరురంబుపలక్షించి - సురవృషభున్ = ఇంద్రుని {సురవృషభుడు - సుర (దేవతలలో) వృషభుడు (శక్తిగలవాడు) , ఇంద్రుడు}; పేరు = విశాలమైన; ఉరంబున్ = వక్షమును; ఉపలక్షించి = గురుచూసి; భీషణాశనినిపాతవేగంబునంగొట్టిననింద్రుండు - భీషణ = భయంకరమైన; అశనిపాత = పిడుగుపాటు; వేగంబునన్ = వేగముతో; కొట్టిన = కొట్టగా; ఇంద్రుండు = ఇంద్రుడు; కులిశధారనప్పరిఘంబుఁదునిమితోడన - కులిశ = వజ్రాయుధపు; ధారన్ = అంచులతో; ఆ = ఆ; పరిఘంబున్ = పరిఘను; తునిమి = తుంచేసి; తోడన = వెంటనే; శేషఫణావిశేషభాసురంబయిన - శేష = మిగిలిన, ఆదిశేషుని; ఫణా = పడగవలె; విశేష = విశిష్టముగ; భాసురంబు = ప్రకాశించుతున్నది; అయిన = ఐనట్టి; బాహుదండంబు - బాహుదండంబున్ = భుజస్తంభమును; ఖండించెనప్పుడు - ఖండించెన్ = నరికివేసెను; అప్పుడు = అప్పుడు; వృత్రుండు = వృత్రుండు; భిన్న = విరిగిపోయిన; బాహుద్వయమూలుండై - బాహు = భుజముల; ద్వయ = జంటయొక్క; మూలుండు = మొదళ్ళుగలవాడు; ఐ = అయ్యి; రక్తధారలందోఁగుచు - రక్త = రక్తపు; దారలన్ = ధారలందు; తోగుచున్ = తడిసిపోతూ;

వజ్రిచేతఁబక్షహతంబై - వజ్రి = ఇంద్రుని; చేతన్ = వలన; పక్ష = రెక్కలు; హతంబు = విరగ్గొట్టబడినది; ఐ = అయ్యి; దివంబుననుండి - దివంబున్ = ఆకాశమున; నుండి = నుండి; జాఱుచున్న = జారిపడుతున్న; కులపర్వతంబునుంబోలెఁజూపట్టి - కులపర్వతంబునున్ = కులపర్వతము; పోలెన్ = వలె; చూపట్టి = కనబడి; ప్రళయకాలసంహారనిటలచ్చటచ్చటార్భట - ప్రళయకాల = ప్రళయకాలమందలి; సంహార = సంహారముచేయునట్టి; నిటల = నుదిటి; చటత్ = చలింపులతోను; చటత్ = చటిల్లుమనెడి; ఆర్భాట = మోతలతో; కఠోరకీలాభీలాగ్ని - కఠోర = భరింపరాని; కీల = మంటలుగల; ఆభీల = భయంకరమైన; అగ్ని = అగ్నితో; సమానక్రూరకుటిలనిరీక్షదుర్నిరీక్షుండయి - సమాన = సరిసమానమైన; క్రూర = క్రూరమైన; కుటిల = వంకర; నిరీక్ష = చూపులతో; దుర్నిరీక్షుండు = చూడరానివాడు; అయి = అయ్యి; భూనభోమండలంబులఁగ్రింది - భూ = భూమి; నభస్ = ఆకాశముల; మండలంబులన్ = మండలములను; క్రింది = కింది; మీఁదిదౌడల - మీది = పై; దౌడలన్ = దౌడలచే; హత్తించి = నొక్కిపట్టి; నభోమండలంబునుంబోలెఁదుది - నభస్ = ఆకాశ; మండలంబునున్ = మండలము; పోలెన్ = వలె; తుది = అంతము; మొదలెఱుంగరాక - మొదలు = ఆది; ఎఱుంగరాక = తెలియరాని; వికృతంబుగావక్త్రంబుదెఱచి - వికృతంబుగా = వికృతముగా; వక్త్రంబున్ = నోటిని; తెఱచి = తెరిచి; మందరమథనమధ్యమాన - మందరమథన = మందరగిరి యనెడి కవ్వము ; మధ్యమాన = నడమన ఉన్నట్టి; విషధర = సర్పము (ఆదిశేషుని); విషమజిహ్వాభీలంబగునాలుకనభంబు - విషమ = విషపు; జిహ్వ = నాలుకవలె; ఆభీలంబు = భయంకరము; అగు = అయిన; నాలుకన్ = నాలుకతో; నభంబున్ = ఆకాశమును; నాకుచుఁగాలసంహారకారణుండయిన - నాకుచున్ = నాకుతూ; కాల = కాలానుసారము; సంహార = మరణమునకు; కారణుండు = కారణము యైనవాడు; అయిన = అయిన; కాలుని = యమధర్మరాజు యొక్క; భుజదండమండితంబగు - భుజదండ = చేతులలో; మండితంబు = అలంకరింపబడినది; అగు = అయిన; దండంబునుంబోలిన - దండంబునున్ = దండమును; పోలిన = సరిపోలెడి; దంష్ట్రలచేత - దంష్ట్రల్ = కోరలు; చేతన్ = తోటి; జగత్త్రయంబును - జగత్త్రయంబున్ = ముల్లోకములను {జగత్త్రయము - ముల్లోకములు, 1స్వర్గలోకము 2మర్త్యలోకము 3పాతాళలోకము}; మ్రింగెడువాఁడునుంబోలెనతిమాత్ర - మ్రింగెడు = మింగేసే; వాడునున్ = వాని; పోలెన్ = వలె; అతిమాత్ర = పెద్దదైనట్టి; మహాకాయుండయి - మహా = గొప్ప; కాయుండు = దేహముగలవాడు; అయి = అయ్యి; పర్వతంబులందలంగ - పర్వతంబులన్ = పర్వతములను; తలంగ = తొలగ; మీటుచునడగొండయుంబోలె - మీటుచున్ = తోయుచు; నడ = నడుస్తున్న; కొండయున్ = కొండ; పోలెన్ = వలె; నభోభాగభూభాగంబులనాక్రమించి - నభోభాగ = ఆకాశప్రదేశము; భూభాగంబులన్ = నేలప్రదేశములను; ఆక్రమించి = వ్యాపించి; యప్పుడు - అప్పుడు = అప్పుడు;

6-426-| కాలమునాటి - కాలము = అంత్యకాలపు; నాటి = సమయమునందలి; మృత్యువుముఖంబునఁబోలెను - మృత్యువు = మృత్యువు యొక్క; ముఖంబునున్ = ముఖమును; పోలెను = వలె; విస్ఫులింగముల్ - విస్ఫులింగముల్ = నిప్పురవ్వలు; గ్రాలఁగ - క్రాలగన్ = చెలరేగుతుండగ; దేవసంఘములుగంపమునొంద - దేవ = దేవతల; సంఘములున్ = సమూహములు; కంపము = వణుకు; ఒందన్ = పొందగా; జగంబులెల్లనాహా - జగంబుల్ = లోకములు; ఎల్లన్ =

అన్నియును; ఆహా = ఆహా యని; **ఉరితారవంబెసఁగనభ్రగజంబునునాయుధంబుతో** - ఉరిత = పొర్లెడి; రావంబున్ = శబ్దములు; ఎసగన్ = అతిశయింపగా; అభ్రగజంబునున్ = ఐరావతమును {అభ్రగజము - అభ్ర (తెల్లని) గజము (ఏనుగు) , ఐరావతము}; ఆయుధంబున్ = వజ్రాయుధము; తోన్ = తోటి; **నాలుకఁజుట్టిపట్టి** - నాలుకన్ = నాలుకతో; చుట్టిపట్టి = చుట్టబెట్టి; **సురనాథుని** - సురనాథునిన్ = ఇంద్రుని; **మ్రింగె** - మ్రింగెన్ = మింగెను; **మహాద్భుతాకృతిన్** - మహా = గొప్ప; అద్భుత = ఆశ్చర్యకరమైన; ఆకృతిన్ = స్వరూపముతోటి;

6-427-| **లోకమెల్లనపుడు** - లోకముల్ = లోకములు; ఎల్లన్ = అన్నియును; అపుడు = అప్పుడు; **చీఁకాకుపడెఁదమంబడరెనుడుగణంబులవనిఁబడియె** - చీకాకుపడెన్ = చీకాకుపడెను; తమంబు = చిమ్మచీకట్లు; అడరెన్ = అతిశయించెను; ఉడు = నక్షత్రముల; గణంబుల్ = సమూహములు; అవనిన్ = భూమిపై; బడియె = పడెను; **నోనవానగురిసె** - నోన = రక్తపు; వాన = వర్షము; కురిసెన్ = కురిసెను; **సూర్యచంద్రాగ్నుల** - సూర్య = సూర్యుడు; చంద్ర = చంద్రుడు; అగ్నుల = అగ్నులయొక్క; **రశ్ములడఁగె** - రశ్ములన్ = కాంతులు; అడగెన్ = అణగిపోయెను; దిశలు = దిక్కులందు; **రభసమయ్యె** - రభసము = చీకాకు; అయ్యెన్ = కలిగెను;

6-428-| అప్పుడు = అప్పుడు;

6-429-| **కందఁడు** - కందడు = కదిపోడు; **భీతిగుందఁడు** - భీతిన్ = భయముతో; కుందడు = కుంగిపోడు; **ప్రకంపనమొందఁడు** - ప్రకంపనము = వణుకు; అందడు = పొందడు; **పెద్దనిద్దురంజెందఁడు** - పెద్దనిద్దురన్ = మరణమును; చెందడు = పొందడు; **తత్తఱింపఁడు** - తత్తఱింపడు = కళవిళపడడు; **విశేషముఁజొప్పఁడు** - విశేషమున్ = విశిష్టితలను; చొప్పడు = కలిగించెడి; **వైష్ణవీజయానందపరైకవిద్యను** - వైష్ణవీ = విష్ణుమూర్తియొక్క; జయ = జయమును; ఆనంద = ఆనందమును; పర = లక్షించెడి; ఏక = ముఖ్యమైన; విద్యను = విద్యను; **మనంబునఁదాల్చుచునుండెఁగాని** - మనంబునన్ = మనసునందు; తాల్చుచున్ = ధరించుచు; ఉండెన్ = ఉండెను; కాని = అంతే తప్ప; **సంక్రందనుఁడా** - సంక్రందనుడు = ఇంద్రుడు; ఆ = ఆ; నిశాచరుని = రాక్షసుని {నిశాచరుడు - నిశ (రాత్రులు) యందు చరుడు (చరించెడివాడు) , రాక్షసుడు}; **గర్భములో** - గర్భము = కడుపు; లో = అందు; **హరిరక్షితాంగుఁడై** - హరి = నారాయణునిచే; రక్షిత = కాపాడబడిన; అంగుడు = దేహముగలవాడు; ఐ = అయ్యి;

6-430-| ఇట్లు = ఈ విధముగ; **కవచరూపశ్రీనారాయణకృపాపాలితుండై** - కవచ = కవచము యొక్క ; రూప = రూపములో యున్న; శ్రీ = శుభకరమైన; నారాయణ = విష్ణుమూర్తియొక్క; కృపా = దయచే; పాలితుండు = పరిపాలింపబడువాడు; ఐ = అయ్యి; **యోగబలంబున** - యోగ = యోగించిన; బలంబునన్ = శక్తితో; బలభేది = ఇంద్రుడు {బలభేది - బల (బలాసురుని) భేదించిన (సంహరించిన)వాడు , ఇంద్రుడు}; **యతని** - అతని = అతని యొక్క; **యుదరంబు** - ఉదరంబున్ = కడుపును; **వజ్రాయుధంబున** - వజ్ర = వజ్రము యనెడి; ఆయుధంబునన్ = శస్త్రముతో; భేదించి = చీల్చి; **యైరావణ** - ఐరావణ = ఐరావతము; **సహితుండై** - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; వెడలి = బయటపడి;

యతని - అతని = అతని యొక్క ; కంధరంబు = కంఠమును; తెగనడువ = ఖండించుటకు; వజ్రంబుఁబ్రయోగించిననతినిష్ఠురవేగంబున - వజ్రంబున్ = వజ్రాయుధమును; ప్రయోగించిన = ప్రయోగించగా; అతి = మిక్కిలి; నిష్ఠుర = భయంకరమైన; వేగంబునన్ = వేగముతో; వృత్రుహరణార్థంబుగందిరుగుచు - వృత్రు = వృత్రాసురుని; హరణ = సంహరించుట; అర్థంబుగన్ = కోసము; తిరుగుచున్ = తిరుగుచు; సూర్యాదిగ్రహనక్షత్రంబులకు - సూర్య = సూర్యుడు; ఆది = మొదలగు; గ్రహ = గ్రహములు; నక్షత్రంబుల్ = నక్షత్రముల; కున్ = కు; దక్షిణోత్తరగతి - దక్షిణ = దక్షిణాయనము; ఉత్తర = ఉత్తరాయనము; గతిన్ = విధములైన; రూపంబయిన - రూపంబున్ = స్వరూపములు; అయిన = కలిగిన; సంవత్సర = సంవత్సరపు; సంధియందునహోరాత్రమధ్యంబున - సంధి = సంధ్యా; అందున్ = సమయమందు; అహ = పగలు; రాత్ర = రాత్రుల; మధ్యంబునన్ = సాయం సంధ్యాసమయములో; వృత్రుశిరంబు - వృత్రు = వృత్రాసురుని; శిరంబున్ = తలను; పర్వతశిఖరంబునుంబోలెఁద్రుంచి - పర్వత = కొండ; శిఖరంబునున్ = శిఖరము; పోలెన్ = వలె; త్రుంచి = ఖండించి; కూలంద్రోచెనప్పుడు - కూలన్ = కూలిపోవునట్లు; త్రోచెన్ = తోసివేసెను; అప్పుడు = అప్పుడు;

6-431-| మొరసెన్ = మోగినవి; దుందుభులంబరంబునఁగడున్ - దుందుభులు = భేరీలు; అంబరంబునన్ = ఆకాశమున; కడున్ = మిక్కిలి; మోదించి = సంతోషముకలిగించి; గంధర్వులున్ = గంధర్వులు; సురలున్ = దేవతలు; సాధ్యులు - సాధ్యులున్ = సాధ్యులు; సిద్ధులున్ = సిద్ధులు; మునివరుల్ - ముని = మునులలో; వరుల్ = ఉత్తములు; సొంపారవృత్రఘ్ను - సొంపార = చక్కగా; వృత్రఘ్నున్ = ఇంద్రుని; భీకర = భయంకరమైన; తేజోవిభవప్రకాశకరవిఖ్యాతైక - తేజస్ = తేజస్సు యొక్క ; విభవ = వైభవమును; ప్రకాశకర = వెల్లడిచేసెడి; విఖ్యాత = ప్రసిద్ధమైన; ఏక = మిక్కిలి ఆపేక్షకలిగిన; మంత్రంబులందిరమొప్పంబఠియించుచుంగురిసిరెంతేఁగ్రొత్త - మంత్రంబులన్ = మంత్రములతో; తిరము = కుదురుగా; ఒప్పన్ = చక్కగా; పఠియించుచున్ = చదువుతూ; కురిసిరి = కురిపించిరి; ఎంతేన్ = అధికముగా; క్రొత్త = సరికొత్త; పూసోనలన్ - పూ = పూవుల; సోనలన్ = రేకులను;

6-432-| ఏమిచెప్పనప్పుడింద్రారితనువుననొక్క - ఏమిచెప్పన్ = విచిత్రముగ; అప్పుడు = అప్పుడు; ఇంద్రారి = వృత్రుని {ఇంద్రారి - ఇంద్రుని అరి (శత్రువు) , వృత్రుడు}; తనువునన్ = దేహమునుండి; ఒక్క = ఒక; దివ్యతేజముబ్బి - దివ్య = దివ్యమైన; తేజము = తేజస్సు; ఉబ్బి = వెలువడి; వెడలి = వెళ్ళి; లోకమెల్లఁజూడ - లోకము = లోకము; ఎల్లన్ = అంతయు; చూడన్ = చూచుచుండగా; లోకులు = ప్రజలు; చూడనీ - చూడన్ = చూచుచుండగా; ఈ = ఈ; లోకమరసి - లోకమున్ = లోకమును; అరసి = విడిచి; విష్ణులోను - విష్ణు = విష్ణుమూర్తి; లోనున్ = అందు; చొచ్చె = లయమయినది;

6-433-| ఇట్లు = ఈ విధముగ; లోకభీకరుండై - లోక = లోకములకు; భీకరుండు = భయంకరుడు; ఐన్ = అయిన; వృత్రాసురుండుగూలిననఖిలలోకంబులుబరితాపంబులుడిగి - వృత్రాసురుండు = వృత్రాసురుడు; కూలినన్ = చనిపోగా; అఖిల = సమస్తమైన; లోకంబులున్ = లోకములు; పరితాపంబులు = బాధలు; ఉడిగి = తగ్గి; సుస్థితింబొంది - సుస్థితిన్ = మంచిదశను; పొంది = పొందెను; దేవర్షి = దేవఋషులు; పితృగణంబులు = పితృదేవతలు; దానవుల = రాక్షసుల;

**తోడంగూడి** - తోడన్ = తోటి; కూడి = కలిసి; **యింద్రునకుజెప్పక** - ఇంద్రున్ = ఇంద్రున; కున్ = కు; చెప్పక = చెప్పకుండగ; **తమతమస్థానంబులకుంజనిరి** - తమతమస్థానంబులకున్ = ఎవరి స్థానమునకు వారు; చనిరి = వెళ్ళిరి; **అనిన** - అనినన్ = అని చెప్పగా ; విని = విని; **పరీక్షిన్నరేంద్రుండు** - పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి ; నరేంద్రుండు = రాజు; **శుకయోగీంద్రునకిట్లనియె** - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రున్ = శ్రేష్ఠున; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-434-| ఏమి = ఏ; **కారణమునన్నింద్రుతోఁబలుకక** - కారణమునన్ = కారణముచేత; ఇంద్రుని = ఇంద్రుని; తోన్ = తోటి; పలుకక = చెప్పకుండగ; సురలు = దేవతలు; **పోయిరట్టి** - పోయిరి = వెళ్ళిరి; అట్టి = అటువంటి; **సురగణంబులెందుచేత** - సుర = దేవతల; గణంబులు = సమూహములు; ఎందుచేత = ఎందువలన; **సుఖముఁజెందిరి** - సుఖమున్ = సౌఖ్యములను; చెందిరి = పొందిరి; **వజ్రికిఁజేటుగలుగుటెట్లు** - వజ్రి = ఇంద్రుని; కిన్ = కి; చేటు = దుర్దశ; కలుగుట = కలుగుట; ఎట్లు = ఎందువలన; **చెప్పవయ్య** - చెప్పవా = చెప్పుము; అయ్య = తండ్రి;

6-435-| **అనిన** - అనినన్ = అనగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **వృత్రపరాక్రమచకితులయిన** - వృత్ర = వృత్రాసురుని; పరాక్రమ = పరాక్రమముచేత; చకితులు = నిశ్చేష్టులు; అయిన = ఐన; **నిఖిలదేవతలును** - నిఖిల = సర్వ; దేవతలును = దేవతలు; **మహర్షిగణంబులును** - మహా = గొప్ప; ఋషి = ఋషుల; గణంబులునున్ = సమూహములు; మున్ను = ఇంతకు పూర్వము; **వృత్రవధార్థంబింద్రునింబ్రార్థించిననతండు** - వృత్ర = వృత్రాసురుని; వధ = సంహరించెడి; అర్థంబున్ = కోసము; ఇంద్రునిన్ = ఇంద్రుని; ప్రార్థించినన్ = కోరగా; అతండు = అతడు; **బ్రహ్మహత్యకుంజాలక** - బ్రహ్మహత్య = బ్రాహ్మణ హత్యాదోషమున; కున్ = కు; చాలక = సమర్థుడుకాక; తొల్లి = ఇంతకు పూర్వము; **విశ్వరూపునింజంపిన** - విశ్వరూపునిన్ = విశ్వరూపుని; చంపిన = చంపిన; **పాపంబు** - పాపంబున్ = పాపమును; **స్త్రీలయందును** - స్త్రీల = స్త్రీల; అందునున్ = లోను; **భూమియందును** - భూమి = భూమి; అందునున్ = లోను; **జలంబులందును** - జలంబులన్ = నీటి; అందునున్ = లోను; **ద్రుమంబులందును** - ద్రుమంబులన్ = చెట్ల; అందునున్ = లోను; విభజించి = భాగములు పంచి; పెట్టితిని = పెట్టితిని; **ఇప్పుడీ** - ఇప్పుడు = ఇప్పుడు; ఈ = ఈ; **హత్య** - హత్యన్ = బ్రాహ్మణహత్యాపాతకమును; **యేరీతింబాపుకొనువాఁడ** - ఏ = ఏ; రీతిన్ = విధముగా; పాపుకొనువాడన్ = పోగొట్టుకొనగలవాడను; **నాకశక్యంబనిన** - నా = నా; కున్ = కు; అశక్యంబు = సాధ్యముకాదు; అనినన్ = అనగా; **మహర్షులశ్వమేధయజ్ఞంబు** - మహర్షులు = మహర్షులు; అశ్వమేధ = అశ్వమేధ యనెడి; యజ్ఞంబున్ = యజ్ఞమును; చేయించి = చేయించి; **యజ్ఞపురుషుండైన** - యజ్ఞపురుషుండున్ = యజ్ఞములకు పతి , హరి; ఐన = అయిన; శ్రీనారాయణదేవుని = హరిని; **సంతుష్టునింజేసి** - సంతుష్టునిన్ = సంతృప్తిచెందినవానిగ; చేసి = చేసి; **యీ** - ఈ = ఈ; **హత్యంబాపంగలవారము** - హత్యన్ = బ్రాహ్మణహత్యాపాతకమును; పాపన్ = పోగొట్టుట; కలవారము = చేసెదము; **స్వభావంబున** - స్వభావంబునన్ = ప్రకృతి సిద్దముగ; బ్రాహ్మణ = బ్రాహ్మణులను; పితృ = తండ్రిని; గో = ఆవులను; మాతృ = తల్లిని; **సజ్జనహంతలైన** - సజ్జన = మంచివారిని; హంతలు = చంపినవారు; ఐన = అయిన; **వారలేదేవునింగీర్తించి** -

వారలు = వారు; ఏ = ఏ; దేవునిన్ = దేవుని యైతే; కీర్తించి = స్తుతించి; **శుద్ధాత్ములగుదురద్దేవుని నశ్వమేధమహామఖంబున** - శుద్ధ = పరిశుద్ధమైన; ఆత్ములు = ఆత్మలుగలవారు; అగుదురు = అగుదురో; ఆ = అట్టి; దేవునిన్ = భగవంతుని; అశ్వమేధ = అశ్వమేధ యనెడి; మహా = గొప్ప; మఖంబున్ = యజ్ఞమును; **శ్రద్ధాన్వితుండవై** - శ్రద్ధ = శ్రద్ధతో; ఆన్వితుండవు = కూడినవాడవు; ఐ = అయ్యి; సేవించిన = పూజించిన; **నీకు** - నీ = నీ; కున్ = కు; **ఖలుండైన** - ఖలుండు = నీచుడు; ఐన = అయిన; **యిద్దురాత్ముని** - ఈ = ఈ; దురాత్ముని = దుర్మార్గపుబద్ధిగలవానిని; **హింసించిన** - హింసించినన్ = చంపిన; **హత్య** - హత్యన్ = బ్రాహ్మణహత్యాపాతకము; **యేమి** - ఏమి = ఏమి; **చేయంగలదని** - చేయంగలదు = చేయగలదు; అని = అని; **యొడంబఱచిననింద్రుండు** - ఒడంబఱచినన్ = ఒప్పించగా; ఇంద్రుండు = ఇంద్రుడు; వల్లె = సరే; **యని** - అని = అని; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; **మార్తునింబరిమార్చి** - మార్తునిన్ = శత్రువును; పరిమార్చి = సంహరించి; **బ్రహ్మహత్యంబొంది** - బ్రహ్మహత్యన్ = బ్రాహ్మణహత్యాపాతకమును; పొంది = పొంది; **యత్తాపంబు** - ఆ = ఆ; తాపంబున్ = బాధలను; **భరియింపనోపక** - భరియింపన్ = భరింప; ఓపక = లేక; **దుర్దశంబొందె** - దుర్దశన్ = దుర్దశను; పొందెన్ = పొందెను; అప్పుడు = అప్పుడు;

6-436-| **పాపంబుఁజండాలరూపంబుగలదాని** - పాపంబున్ = పాపమును; చండాల = మిక్కిలి చెడ్డది యైన; రూపంబున్ = స్వరూపము; కల = ఉన్న; దానిన్ = దానిని; **ముదిమిచేనొడలెల్లగదలుదాని** - ముదిమి = ముసలితనముచేత; ఒడలు = ఒళ్ళు; ఎల్లన్ = అంతయు; కదలు = కదిలిపోతున్న; దానిన్ = దానిని; **క్షయకుష్ఠరోగసంచయకృతంబగుదానినురు** - క్షయ = క్షయ; కుష్ఠు = కుష్ఠు; రోగ = రోగముల; సంచయ = సమూహములచే; కృతంబు = చేయబడినది; అగు = అయిన; దానిన్ = దానిని; ఉరు = అధికమైన; **రక్తపూరంబుదొరఁగుదానినరసిన** - రక్త = రక్తపు; పూరంబున్ = ప్రవాహములు; తొరగు = స్రవించు; దానిన్ = దానిని; నరసిన = చూడగా; వెండ్రుకల్ = వెంట్రుకలు; **నెరసినతలదానినటఁబోకుపోకుండుమనెడు దానిఁగదరు** - నెరసిన = నెరిసిపోయిన; తల = తలగల; దానిన్ = దానిని; అటన్ = అక్కడకు; పోకుపోకుండుము = వెళ్ళనేవెళ్ళవద్దు; అనెడు = చెప్పెడు; దానిన్ = దానిని; కదురు = విజృంభించిన; **కంపునఁబ్రేవులదరఁజేసెడుదానిఁ దానెందుఁబాఱినదఱుముదాని** - కంపునన్ = చెడువాసన వలన; ప్రేవులన్ = పేగులను; అదరజేసెడు = అదరగొట్టెడు; దానిన్ = దానిని; తాన్ = తను; ఎందున్ = ఎక్కడకు; పాఱినన్ = పారిపోయినను; తఱుము = వెంటపడు; దానిన్ = దానిని;

6-436.1-| నా = నా యొక్క; **గుణంబులెల్ల** - గుణంబులు = లక్షణములు; ఎల్లన్ = అన్నిటిని; **భోగింపకేరీతినరుగ నెంతవాఁడవనెడుదాని** - భోగింపక = అనుభవింపకుండగా; ఏ = ఏ; రీతిన్ = విధముగ; అరుగన్ = పోవుటకు; ఎంతవాడవు = సమర్థుడవు కావు; అనెడు = అనెడి; దానిన్ = దానిని; **బిట్టుదిరిగి** - బిట్టు = మిక్కిలి; తిరిగి = వెనుదిరిగి; చూచి = చూసి; భీతిల్లి = భయపడిపోయి; **సిగ్గుతో** - సిగ్గు = బిడియము; తోన్ = తోటి; **దేవనాయకుండుదెరలి** - దేవనాయకుండు = ఇంద్రుండు {దేవనాయకుడు - దేవతలకు నాయకుడు, ఇంద్రుడు}; తెరలి = కళవెళపడి; పఱచె = పరిగెట్టెను;

6-437-| **ఇట్లతివికృతత్వంబుతో** - ఇట్లు = ఈ విధముగ; అతి = మిక్కిలి; వికృతత్వంబు = వికారపుస్వరూపము; తోన్ = తోటి; బ్రహ్మహత్య = బ్రాహ్మణహత్యాదోషము; **వెనుతగులనింద్రుండు** - వెనుతగులన్ = తరుముచుండగా; ఇంద్రుండు = ఇంద్రుడు; **నభోభాగభూభాగదిగ్భాగంబులెల్లందిరిగి** - నభో = ఆకాశ; భాగ = మండలము; భూ = భూమి; భాగ = మండలములు; దిక్ = దిక్కుల; భాగంబుల్ = ప్రదేశములు; ఎల్లన్ = అన్నియు; తిరిగి = తిరిగి; **చొరందెరువులేక** - చొరన్ = దూరుటకు; తెరువు = దారి; లేక = లేకపోవుటచే; **దీర్ఘనిర్ఘాతాటోప** - దీర్ఘ = పెద్ద; నిర్ఘాత = పిడుగుల; ఆటోప = మోతవంటి; **నిశ్వాసదూషితుండై** - నిశ్వాస = ఊపిరితీసెడి ధ్వనితో ; దూషితుండు = దోషము అంటినవాడు; ఐ = అయ్యి; **యీశాన్యభాగంబునకుంబఱచె** - ఈశాన్య = ఈశాన్యపు; భాగంబున్ = మూల; కున్ = కి; పఱచె = పారిపోయెను; **యద్దెసనమేయపుణ్యగణ్యంబైన** - ఆ = ఆ; దెసన్ = వైపుగల; అమేయ = సాటిలేని; పుణ్య = పవిత్రతలు; అగణ్యంబు = లెక్కలేనన్నిగలది; ఐన = అయిన; **మానససరస్సునంబ్రవేశించి** - మానస = మానసము యనెడి ; సరస్సునన్ = సరోవరములో; ప్రవేశించి = ప్రవేశించి; **యందొక్క** - అందు = దానిలోని; ఒక్క = ఒక; **కమలనాళంబు** - కమల = తామర; నాళంబున్ = తూడు, గొట్టము; చొచ్చి = దూరి; **తంతువులంగలసి** - తంతువులన్ = దారములలో; కలిసి = కలిసిపోయి; రూపంబు = స్వరూపము; లేక = లేకుండగ; **యలబ్దభోగుండై** - ఆలబ్ద = పోయిన; భోగుండు = భోగములుగలవాడు; ఐ = అయ్యి; **బ్రహ్మహత్యావిమోచనంబుఁజింతించికొనుచు** - బ్రహ్మహత్య = బ్రహ్మహత్యపాపమునుండి; విమోచనంబున్ = విడుదలను; చింతించికొనుచున్ = ఆలోచించుకొనుచు; **సహస్రవర్షంబులుండెనా** - సహస్ర = వేయి; వర్షంబులు = సంవత్సరములు; ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; **చండాలియునది** - చండాలియున్ = బహుచెడ్డదికూడ; అది = అది; **పరమేశ్వరదిగ్భాగంబగుటంజేసి** - పరమేశ్వర = పరమశివుని; దిక్భాగంబున్ = దిక్కు; అగుటన్ = అగుట; చేసి = వలన; **యందుఁజొరరాక** - అందున్ = దానిలో; చొరరాక = దూరలేక; **కాచియుండెనంతకాలంబుఁద్రిదివంబుననహుషుండు** - కాచి = కాచుకొని; ఉండెన్ = ఉండెను; అంతకాలంబు = అంతకాలము; త్రిదివంబునన్ = స్వర్గమునందు; నహుషుండు = నహుషుడు; **విద్యాబలతపోబలయోగబలంబులంబాలించుచుండి** - విద్యా = వేదవిద్య యొక్క; బలంబునన్ = శక్తిచేతను; తపస్ = తపస్సు యొక్క; బల = శక్తిచేతను; యోగ = యోగము యొక్క; బలంబులన్ = శక్తులచేతను; పాలించుచుండి = పరిపాలించుతూ; **సంపదైశ్వర్యమదాంధుండై** - సంపద = సంపదలు; ఐశ్వర్య = ఐశ్వర్యములచే; మద = గర్వము వలన; అంధుడు = కనులుకనిపించనివాడు; ఐ = అయ్యి; **యింద్రపత్నింగోరి** - ఇంద్రపత్నిన్ = శచీదేవిని; కోరి = కోరి; **యింద్రుండు** - ఇంద్రుండు = ఇంద్రుడు; వచ్చునందాక = వచ్చేవరకు; **నాకుంబత్నివిగమ్మనినా** - నా = నా; కున్ = కు; పత్నివి = భార్యవి; కమ్ము = అగుము; అనిన = అనగా; శచీదేవి = శచీదేవి; **బృహస్పతిప్రేరితయై** - బృహస్పతి = బృహస్పతిచే; ప్రేరిత = ప్రేరేపింపబడినది; ఐ = అయ్యి; **బ్రహ్మర్షివాహ్యశిబికనెక్కి** - బ్రహ్మర్షి = బ్రహ్మఋషులు; వ్యాహ = మోసెడి; శిబికన్ = పల్లకిని; ఎక్కి = ఎక్కి; వచ్చి = వచ్చి; నన్ను = నన్ను; **భోగింపుమనిననతండట్ల** - భోగింపుము = అనుభవింపుము; అనినన్ = అనగా; అతండు = అతడు; అట్ల = ఆ విధముగ; చేసి = చేసి; **కుంభసంభవశాపహతుండై** - కుభసంభవ = అగస్త్య మహర్షి యొక్క; శాప = శాపముచే; హతుండు = మరణించినవాడు; ఐ = అయ్యి; **యజగరయోనియందుఁబుట్టె** - అజగర = కొండచిలువ; యోని = గర్భము; అందున్ = అందు; పుట్టెన్ = పుట్టెను; **అంతనింద్రుండు** - అంత = అంతట; ఇంద్రుండు =

ఇంద్రుడు; బ్రహ్మర్షిగణోపహూతుండై - బ్రహ్మర్షి = బ్రహ్మ ఋషులచే ; గణ = సమూహములచే; ఉపహూతుండు = పిలువబడినవాడు; ఐ = అయ్యి; త్రిదివంబునకువచ్చెనంతకాలంబు - త్రిదివంబున్ = స్వర్గమున; కున్ = కు; వచ్చెన్ = వచ్చెను; అంతకాలంబున్ = అంతకాలము; నారాయణచరణారవిందధ్యానపరుండై - నారాయణ = హరి; చరణ = పాదములు యనెడి; అరవింద = పద్మములపాన; ధ్యాన = ధ్యానించుటందు; పరుండు = లగ్నమైన; ఐ = అయ్యి; యుండుటంజేసియు - ఉండుటన్ = ఉండుట; చేసియున్ = వలన; దిశాధినాథుండైన - దిశాధినాథుండు = దిక్పాలకుండు; ఐన = అయిన; శంకరుచేత - శంకరున్ = పరమశివుని; చేత = వలన; రక్షింపఁబడ్డవాఁడై - రక్షింపబడ్డవాడు = కాపాడబడినవాడు; ఐ = అయ్యి; యుండుటంజేసియుదద్దోషబలంబుదఱఁగి - ఉండుటన్ = ఉండుట; చేసియున్ = వలన; తత్ = ఆ; దోషంబున్ = దోషము; తఱఁగి = తగ్గి; సహస్రాక్షుంబీడింప - సహస్రాక్షున్ = ఇంద్రుని {సహస్రాక్షుడు - సహస్ర (వేయి 1,000) అక్షుడు (కన్నులుగలవాడు), ఇంద్రుడు}; పీడింపన్ = బాధింప; లేదయ్యె - లేదు = లేనిది; అయ్యెన్ = అయ్యెను; అప్పుడింద్రుండు - అప్పుడు = అప్పుడు; ఇంద్రుండు = ఇంద్రుడు; నిజైశ్వర్యంబునుంబొంది - నిజ = తన; ఐశ్వర్యంబున్ = ఐశ్వర్యమును; పొంది = పొంది; బ్రహ్మర్షిపరివృతుండై - బ్రహ్మర్షి = బ్రహ్మ ఋషులచే; పరివృతుండు = చుట్టునుచేరినవాడు; ఐ = అయ్యి; మహాపురుషారాధనంబు - మహాపురుష = నారాయణుని; ఆరాధనంబున్ = పూజించుట; చేసి = చేసి; హయమేధాధ్వరంబునకు - హయమేధా = అశ్వమేధ యనెడి ; అధ్వరంబున్ = యాగమున; కున్ = కు; దీక్షఁగైకొని - దీక్షన్ = దీక్షను; కైకొని = చేపట్టి; బ్రహ్మవాదులచేతనాదరింపఁబడుచున్నవాఁడై - బ్రహ్మవాదుల్ = బ్రహ్మజ్ఞానముగలవారి; చేతన్ = చేత; ఆదరింపబడుతున్నవాడు = ఆదరిపబడెడివాడు; ఐ = అయ్యి; సర్వదేవతామయుండైన - సర్వ = అఖిల; దేవతా = దేవత; మయుండున్ = స్వరూపమైనవాడు; ఐన = అయిన; నారాయణుంబరితృప్తుంజేసి - నారాయణున్ = హరిని; పరితృప్తున్ = తృప్తిచెందినవానిగా; చేసి = చేసి; మంచు = మంచుతెరలను; విరయించు = విరిచేసే; మార్తాండుని = సూర్యుని; చందంబునఁద్వాష్ట్రవధరూపపాపంబు - చందంబునన్ = వలె; త్వాష్ట = త్వష్ట యొక్క పుత్రుని ; వధ = సంహారము యొక్క; రూప = రూపములోని; పాపంబు = పాపమును; నాశంబునొందించి - నాశంబున్ = నాశనము; ఒందించి = చేసి; సకల = సమస్తమైన; దివిజ = దేవతలు; యక్ష = యక్షులు; గంధర్వ = గంధర్వులు; సిద్ధ = సిద్ధులు; మునిజన = మునులుచే; సంస్తూయమానుండయి - సంస్తూయమానుండు = స్తుతింపబడువాడు; ఐ = అయ్యి; త్రిభువనైశ్వర్యభోగభాగ్యంబులంగైకొనియె - త్రిభువన = ముల్లోకముల; ఐశ్వర్య = ఐశ్వర్యములు; భోగ = భోగములు; భాగ్యంబులన్ = భాగ్యములను; కైకొనియె = చేపట్టెను; అప్పుడు = అప్పుడు;

6-438-| సతతమరీచిముఖ్యమునిసంఘముచేత - సతత = ఎల్లప్పుడు; మరీచి = మరీచి; ముఖ్య = మొదలగు; ముని = మునుల; సంఘము = సమూహముల; చేత = చేత; యథోచితంబుగాఁగృత - యథోచితంబుగాన్ = తగినవిధముగా; కృత = చేయబడిన; ఘనవాజిమేధమునఁగేశవునీశుఁబురాణపూరుషున్ - ఘన = గొప్ప; వాజిమేధమునన్ = అశ్వమేధము వలన; కేశవున్ = నారాయణుని; ఈశున్ = నారాయణుని; పురాణపూరుషున్ = నారాయణుని {పురాణపూరుషుడు - పురాణ (పురాతనకాలమునుండి) ఉన్న పూరుషుడు (ఉత్తమమైన పురుషుడు) , విష్ణువు}; హితు - హితున్ = నారాయణుని

{హితుడు - హితముకోరెడివాడు , విష్ణువు}; **జగదీశు** - జగదీశున్ = నారాయణుని {జగదీశుడు - జగత్తునకు ఈశుడు (ప్రభువు), విష్ణువు}; **యజ్ఞపతినిష్టఫలప్రదునంతరంగసంగతు** - యజ్ఞపతిన్ = నారాయణుని {యజ్ఞపతి - యజ్ఞములకు పతి (ప్రభువు), విష్ణువు}; ఇష్టఫలప్రదున్ = నారాయణుని {ఇష్టఫలప్రదుడు - ఇష్ట (కోరినకోరికలు) ఫల (తీరుటను) ప్రదుడు (కలిగించువాడు), విష్ణువు}; అంతరంగసంగతున్ = నారాయణుని {అంతరంగసంగతుడు - అంతరంగ (ఆత్మలలో) సంగతుడు (కూడియుండువాడు), విష్ణువు}; భజియించి = సేవించి; వజ్రి = ఇంద్రుడు; **గతకల్మషుఁడైనెగడెన్** - గత = పోయిన; కల్మషుడు = కల్మషములుగలవాడు; ఐ = అయ్యి; నెగడెన్ = అతిశయించెను; మహీశ్వరా = రాజా {మహీశ్వరుడు - మహి (భూమి)కి ఈశ్వరుడు (ప్రభువు), రాజు};

6-439-| **మఱియుఁబుట్టింపంగ** - మఱియున్ = ఇంకను; పుట్టింపంగన్ = పునర్జన్మముకలుగునట్లు; మనసుపెట్టిన = తలపెట్టిన; **యట్టి** - అట్టి = అటువంటి; **క్రూరకర్మాంబోధి** - క్రూర = క్రూరమైన; కర్మ = కర్మములు యనెడి; అంబోధి = సముద్రమునకు {అంబోధి - అంబు (నీటికి) నిధి, సముద్రము}; కుంభజుండు = అగస్త్య మహర్షి {కుంభజుండు - కుంభమునందు జుడు (పుట్టినవాడు), అగస్త్యుడు}; అంగారములు = బొగ్గులు; **చేయనాహుతిఁగననోపు** - చేయన్ = చేయుటకు; ఆహుతి = కాల్చుట; కననోపుడు = చేయ సమర్థుడు; **బహుపాపకానన** - బహు = అనేకమైన; పాప = పాపములు యనెడి; కానన = అడవులకు; పావకుండు = అగ్నిహోత్రుడు; కందక = కందిపోకుండగ; దిగమ్రింగి = మింగేసి; **గట్టునఁద్రేపంగఁగల్మషగరళ** - గట్టున = గర్రుమని; త్రేపంగన్ = తేన్పగలుగుటలో; కల్మష = పాపములు యనెడి; గరళ = విషమునకు; గంగాధరుండు = పరమశివుడు; **ఘనగుహాంతరములఁగాలూననియ్యని** - ఘన = గొప్ప; గుహా = గుహల; అంతరములన్ = లోపల; కాలూననియ్యని = కాలుపెట్టనివ్వని; **కలుషదుస్తరతమోగ్రహవిధుండు** - కలుష = పాపములు యనెడి ; దుస్తర = దాటరాని; తమః = చీకటిని; గ్రహ = తాగివేయుటలో; విధుండు = చంద్రుడు;

6-439.1-| **సకలముక్తిలోకసామ్రాజ్యసమధిక** - సకల = సమస్తమైన; ముక్తి = మోక్షముల; లోక = సర్వముయైన; సామ్రాజ్య = సామ్రాజ్యముయొక్క; సమధిక = మిక్కిల అధికమైన; **సహజభోగభాగ్యసంగ్రహైక** - సహజ = సహజమైన; భోగ = భోగములు; భాగ్య = భాగ్యముల; సంగ్రహ = స్వీకరించుట; ఏక = ముఖ్యమైన; **కారణాప్రమేయ** - కారణ = కారణమైన; అప్రమేయ = విష్ణుమూర్తి; కంజాక్ష = విష్ణుమూర్తి; సర్వేశ = విష్ణుమూర్తి; **కేశవాదినామకీర్తనంబు** - కేశవ = విష్ణుమూర్తి; ఆది = మొదలగు; నామ = పేర్లుతో; కీర్తనంబు = స్తుతించుట;

6-440-| **అఖిలదుఃఖైక** - అఖిల = సమసమైన; దుఃఖ = దుఃఖములు; ఏక = అన్నిటిని; **సంహారాది** - సంహార = నాశనము చేయుట; ఆది = మొదలగు; **కారణంబఖిలార్థ** - కారణంబు = కారణమైనది; అఖిల = సర్వమైన; అర్థ = ప్రయోజనముల; **సంచయాహ్లాదకరము** - సంచయ = సమూహమునకు; ఆహ్లాద = సంతోషమును; కరము = కలిగించునది; **విమలభక్త్యుద్రేకవిభవ** - విమల = స్వచ్ఛమైన; భక్త = భక్తుల; ఉద్రేక = అతిశయించిన; విభవ = వైభవమును; **సందర్శనంబనుపమ** - సందర్శనంబు = దర్శింపజేయునది; అనుపమ = సాటిలేనిది; **భక్తవర్ణన** - భక్త = భక్తుల; వర్ణన =

కీర్తించుటను; రతంబు = ఆసక్తిగలది; విబుధహర్షానేకవిజయ - విబుధ = దేవతలకు; హర్ష = సంతోషమును కలిగించి; అనేక = అనేకమైన; విజయ = విజయములతో; సంయుక్తంబు = కూడినది; గ్రస్తామరేంద్ర - గ్రస్తా = మింగబడినను; అమరేంద్ర = ఇంద్రుని; మోక్షక్రమంబు - మోక్ష = విముక్తికి; క్రమంబు = కారణము; బ్రహ్మహత్యానేకపాప - బ్రహ్మహత్యా = బ్రహ్మహత్యాదోషము; అనేక = మొదలగు; పాప = పాపములను; నిస్తరణంబుగమనీయ - నిస్తరణంబు = తరింపజేయునది; కమనీయ = కోరదగినట్టి; సజ్జన = మంచివారిచేత; కాంక్షితంబునైన - కాంక్షితంబున్ = కోరబడునది; ఐన = అయిన;

6-440.1-| యీయితిహాసంబునధికభక్తి - ఈ = ఈ; ఇతిహాసంబున్ = ఇతిహాసమును; అధిక = అధికమైన; భక్తిన్ = భక్తితో; వినినఁజదివిన - వినినన్ = వినినప్పటికిని; చదివినన్ = చదివినప్పటికిని; వ్రాసిననునుదినంబునాయురారోగ్య - వ్రాసినన్ = వ్రాసినప్పటికిని; అనుదినందు = ప్రతిదినము; ఆయుష్ = జీవితకాలము; ఆరోగ్య = ఆరోగ్యము; విజయభాగ్యాభివృద్ధి - విజయ = విజయములు; భాగ్య = భాగ్యముల; అభివృద్ధి = అభివృద్ధి; కర్మనాశము - కర్మ = పూర్వకర్మపలముల; నాశమున్ = నాశనము; సుగతియుఁగల్గుననఘ - సుగతి = ముక్తిపథము; కల్గును = కలుగును; అనఘ = పుణ్యుడా;

6-441-| నావుడు = అనగా; యోగీంద్ర - యోగి = యొగులలో; ఇంద్ర = శ్రేష్ఠుడ; నామనంబీ - నా = నా యొక్క; మనంబు = మనస్సు; ఈ = ఈ; వృత్రు = వృత్రుని; వివరంబు - వివరంబున్ = వివరమును; నీచేత - నీ = నీ; చేత = వలన; విన్న = వినినది; మొదలు = మొదలు; కడునద్భుతంబునఁగళవళంబందెడుఁగోరి - కడున్ = మిక్కలి; అద్భుతంబునన్ = ఆశ్చర్యముతో; కళవళన్ = కలత; అందెడున్ = చెందుతున్నది; కోరి = పూని; రజస్తమోగుణములందు - రజః = రజోగుణము; తమోగుణములు = తమోగుణములు; అందున్ = అందు; వర్తించునీ - వర్తించున్ = ప్రవర్తించెడి; ఈ = ఈ; పాపవర్తికినేరీతి - పాప = పాపపు మార్గమున; వర్తి = తిరిగెడువాని; కిన్ = కి; ఏ = ఏ; రీతిన్ = విధముగ; మాధవపదభక్తి - మాధవ = నారాయణుని; పద = పాదములందలి; భక్తి = భక్తి; మది - మదిన్ = మనసులో; వసించె = స్థిరపడెను; సత్త్వస్వభావులై - సత్త్వ = సత్త్వగుణ; స్వభావులు = స్వభావములుగలవారు; ఐ = అయ్యి; సమబుద్ధులై - సమ = సమత్వభావనగల; బుద్ధులు = భావములుగలవారు; ఐ = అయ్యి; తపోనియమప్రయత్నులై - తపస్ = తపస్సు; నియమ = నియమములతో; ప్రయత్నులు = ప్రవర్తించెడివారు; ఐ = అయ్యి; నిష్ఠచేత - నిష్ఠ = పూనిక; చేత = వలన;

6-441.1-| నిర్మలాత్మకులైనట్టి - నిర్మల = స్వచ్ఛమైన; ఆత్మకులు = ఆత్మలుగలవారు; ఐనట్టి = అయినటువంటి; ధర్మపరులకమరులకుఁబుణ్యమునులకునంబుజాక్షు - ధర్మపరుల్ = ధర్మనిష్ఠుల; కున్ = కు; అమరుల్ = దేవతల; కున్ = కు; పుణ్య = పుణ్యులు యైన; మునుల్ = మునుల; కున్ = కు; అంబుజాక్షు = నారాయణుని {అంబుజాక్షుడు - అంబుజము (పద్మము) వంటి అక్షుడు (కన్నులుగలవాడు)}; భూరికైవల్యసంప్రాప్తి - భూరి = అతిగొప్ప; కైవల్య = మోక్షపథము; సంప్రాప్తి = లభ్యమగుటకు; మూలమైన - మూలము = మూలకారణము; ఐన = అయిన; భక్తి = భక్తి; వీనికిఁబోలెనేర్పాటుగాదు - వీని = ఇతని; కిన్ = కి; పోలెన్ = వలె; ఏర్పాటు = సంభవింప; లేదు = లేదు;

6-442-| **భూస్థలిఁగల** - భూస్థలిన్ = భూమండలమున; కల = ఉన్నట్టి; **రేణువులకన్న** - రేణువులు = ఇసుక రేణువులు; కన్నన్ = కంటెను; **దట్టమై** - దట్టము = సాంద్రతగలది; ఐ = అయ్యి; **కడునొప్పు** - కడున్ = మిక్కలి; ఒప్పు = ఒప్పెడి; **జీవసంఘములుగలవు** - జీవ = ప్రాణుల; సంఘములు = జాతులు; కలవు = ఉన్నవి; ఆ = ఆ; **జీవములలోననరయ** - జీవముల్ = ప్రాణుల; లోనన్ = అందు; అరయన్ = చూడగా; **ధర్మాయతమతి** - ధర్మ = ధర్మముతో; ఆయత = కూడిన; మతి = బుద్ధి; **వసించినవారు** - వహించిన = ధరించిన; వారు = వారు; **మనుజజాతి** - మనుజ = మానవ; జాతి = జాతి; ఆ = ఆ; **మనుష్యులలోనఁగామంబుఁబెడఁబాసి** - మనుష్యుల్ = మానవుల; లోనన్ = అందును; కామంబున్ = కామమును; ఎడబాసి = విడిచిపెట్టి; **మోక్షార్థులగువారు** - మోక్షార్థులు = ముక్తినికోరెడివారు; అగు = అయిన; వారు = వారు; **మొదలనరిది** - మొదలన్ = ముందే; అరిది = దుర్లభము; **మోక్షమార్గంబాత్మమూలంబుగానుండు** - మోక్ష = ముక్తి; మార్గంబున్ = పథమును; ఆత్మ = తమకు; మూలంబుగాన్ = ముఖ్యమైనదిగా; ఉండు = ఉండెడి; **వారిలో** - వారి = వారి; లోన్ = అందు; **ముక్తులులేరు** - ముక్తులు = మోక్షము సాధించినవారు; లేరు = లేరు; **తఱచు** - తఱచున్ = ఎక్కువగా;

6-442.1-| **ముక్తులైనట్టివారిలో** - ముక్తులు = మోక్షము సాధించినవారు; ఐనట్టి = అయినట్టి; వారి = వారి; లోన్ = అందు; **యుక్తిఁదలఁపఁజాల** - యుక్తిదలపన్ = తరచిచూసినచో; చాలన్ = మిక్కలి; **దుర్లభుఁడమిత** - దుర్లభుడు = దొరకనివాడు; అమిత = మిక్కలి; **ప్రశాంతిపరుఁడు** - ప్రశాంతి = అత్యంతశాంతగుణుడు; **పరమసుజ్ఞాననిరతుండు** - పరమ = అత్యుత్తమమైన; సు = మంచి; జ్ఞాన = జ్ఞానమున; నిరతుండు = మిక్కిలి యాసక్తిగలవాడు; **భద్రగుణుఁడు** - భద్ర = శుభముల్లైన; గుణుడు = గుణములుగలవాడు; **రమణ** - రమణన్ = మనోజ్ఞముగా; **శ్రీవాసుదేవపరాయణుండు** - శ్రీ = శోభనకరమైన; వాసుదేవ = నారాయణుని యెడల {వాసుదేవ - ఆత్మలందు వసించెడి దేవుడు, విష్ణువు}; పరాయణుండు = లగ్నమైనవాడు;

6-443-| **సకలలోకాపకారి** - సకల = సర్వ; లోక = లోకములకు; అపకారి = అపకారములు చేయువాడు; దుస్సంగతుండు = చెడ్డ సహవాసములుగలవాడు; **వృత్రుఁడేక్రియ** - వృత్రుడు = వృత్రుడు; ఏ = ఏ; క్రియన్ = విధముగ; **సుజ్ఞానవేది** - సుజ్ఞాన = దివ్యజ్ఞానము; వేది = తెలిసినవాడు; **యయ్యె** - అయ్యెన్ = అయ్యెను; **సమరమునఁబౌరుషంబుచే నమరవిభుని నెట్లు** - సమరమునన్ = యుద్ధభూమినందు; పౌరుషంబునన్ = పౌరుషముచూపుటలో; అమరవిభుని = ఇంద్రుని {అమరవిభుడు - అమరుల (దేవతల) విభుడు (ప్రభువు) , ఇంద్రుడు}; ఎట్లు = ఏ విధముగ; **మెప్పించె** - మెప్పించెన్ = మెప్పించెను; **దీని** - దీనిన్ = దీనిని; **నాకెఱుఁగఁజెపుము** - నా = నా; కున్ = కు; ఎఱుగన్ = తెలియునట్లు; చెపుము = చెప్పుము;

6-444-| అని = అని; **పరీక్షన్నరేంద్రుండు** - పరీక్షత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రుండు = రాజు; **శుకయోగీంద్రునడిగెనని** - శుక = శుకుడు యనెడి ; యోగి = యోగులలో; ఇంద్రున్ = శ్రేష్ఠుని; అడిగెన్ = అడిగెను; అని = అని; సూతుండు = సూతుడు; **శౌనకాది** - శౌనక = శౌనకుడు; ఆది = మొదలగు; **మునులకుంజెప్పి** - మునుల్ = మునుల; కున్ = కు; చెప్పి =

చెప్పి; **మఱియునిట్లనియెనట్టు** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; అట్లు = ఆ విధముగ; గజపురవల్లభుండు = పరీక్షిత్తు {గజపురవల్లభుడు - గజపురము (హస్తినాపురము)నకు వల్లభుడు (రాజు), పరీక్షిత్}; సంప్రశ్నంబు = చక్కగా యడుగుట; **చేసిన** - చేసినన్ = చేయగా; బాదరాయణి = శుకుడు {బాదరాయణి - బాదరాయణుని కొడుకు, శుకుడు}; **హరిస్మరణ** - హరి = నారాయణుని; స్మరణ = స్మరించుకొనుట యందు; **శ్రద్ధాపరుండయి** - శ్రద్ధాపరుండు = శ్రద్ధగలవాడు; అయి = అయ్యి; తొల్లి = పూర్వము; కృష్ణద్వైపాయన = వ్యాసుడు; నారద = నారదుడు; **దేవలమహర్షులు** - దేవల = దేవలుడు యనెడి; మహర్షులు = మహా ఋషులు; **నాకెఱింగించిన** - నా = నా; కున్ = కు; ఎఱింగించిన = తెలిపిన; **యితిహాసంబుగలదు** - ఇతిహాసంబు = జరిగిన కథ; కలదు = ఉన్నది; **దానినెఱింగించెద** - దానిన్ = దానిని; ఎఱింగించెద = తెలిపెదను; **సావధానుండవై** - సావధానుండవు = శ్రద్ధగలవాడవు; ఐ = అయ్యి; **యాకర్ణింపుమని** - ఆకర్ణింపుము = వినుము; అని = అని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-445-| అమిత = మిక్కలి; **విభూతిఁజాలనమరాధిపుఁబోలుచు** - విభూతిన్ = వైభవముతో; చాలన్ = అనేకరకములుగ; అమరాధిపున్ = ఇంద్రుని {అమరాధిపుడు - అమర (దేవతల)కు అధిపుడు (రాజు), ఇంద్రుడు}; పోలుచు = సరితూగుతు; శూరసేన = శూరసేన యనెడి; **దేశములకు** - దేశముల్ = దేశముల; కున్ = కు; **భర్తయై** - భర్త = రాజు; ఐ = అయ్యి; ప్రజలు = పౌరులు; **సంతసమందఁగ** - సంతసమున్ = సంతోషమును; అందగన్ = పొందగా; **సార్వభౌముఁడై** - సార్వభౌముడు = చక్రవర్తి; ఐ = అయ్యి; **క్షమదమకెల్లకాలమునుగామదుహంబుగఁజిత్రకేతునామమునఁబ్రసిద్ధికెక్కె** - క్షమన్ = భూమి; తమ = తమ; కున్ = కు; ఎల్లకాలమును = ఎల్లప్పుడును; కామదుహంబుగన్ = కామధానువుకాగ; చిత్రకేతు = చిత్రకేతుడు యనెడి; నామమునన్ = పేరుతో; ప్రసిద్ధుడు = ప్రసిద్ధుడు; అయ్యెన్ = అయ్యెను; **గుణమండనుఁడంచిత** - గుణ = సుగుణములు; మండనుడు = అలంకారముగాగలవాడు; అంచిత = పూజనీయమైన; **కీర్తికాముఁడై** - కీర్తి = యశస్సు; కాముడు= కోరినవాడు; ఐ = అయ్యి;

6-446-| **మానితతారుణ్యమదనతురంగులు** - మానిత = గౌరవింపబడిన; తారుణ్య = తరుణవయసుగల; మదన = మన్మథుని; తురంగులు = గుర్రములు; **కందర్పవిజయైక** - కందర్ప = మన్మథుని; విజయ = విజయమునకు; ఏక = ముఖ్యమైన; **ఖడ్గలతలు** - ఖడ్గ = కత్తుల; లతలు = వరుసలు; **మదనసమ్మోహనమంత్రాధిదేవతల్** - మదన = మన్మథుని; సంమోహన = మిక్కిలి మోహపరచెడి; మంత్ర = మంత్రములకు; అధిదేవతలు = అధిదేవతలు; **పంచశిలీముఖుబందెకత్తెలసమాస్త్రుఁడఖిలంబునడకించు** - పంచశిలీముఖు = మన్మథుని {పంచశిలీముఖుడు - పంచ (ఐదు, 5) శిలీముఖములు (బాణములు) గలవాడు, మన్మథుడు}; బందెకత్తెలు = చెరసాలలోని స్త్రీలు; అసమాస్త్రుడు = మన్మథుడు; అఖిలంబు = సమస్తమును; అడకించు = అణచివేయుటకైన; **బొమ్మలునాత్మసంభవుని** - బొమ్మలు = బొమ్మలు; ఆత్మసంభవుని = మన్మథుని {ఆత్మసంభవుడు - ఆత్మలలో సంభవుడు (పుట్టువాడు), మన్మథుడు}; కట్టాయితములు = గట్టి సాధనములు; పుండ్రేక్షుకోదండు = మన్మథుడు {పుండ్రేక్షుకోదండుడు - పుండ్ర (తెల్ల) ఇక్షు

(చరకుగడ)ను కోదండుడు (విల్లుగా ధరించినవాడు, మన్మథుడు}; భూరితేజంబులు - భూరి = అత్యధికమైన; తేజంబులున్ = తేజస్సులు; శంబరవిద్వేషి = మన్మథుని {శంబరవిద్వేషి - శంబరాసురుని విద్వేషి (శత్రువు), మన్మథుడు}; సాయకములు = బాణములు;

6-446.1-| నాగఁబొలుపారునొకకోటినలినముఖులుదనకుఁబత్నులుగాఁగనత్యంత - నాగ = మిక్కిలి; పొలుపారున్ = చక్కనైన; ఒకకోటి = కోటిమంది (1,00,00,000); నలినముఖులు = అందగత్తెలు {నలినముఖులు - నలిన (పద్మములవంటి) ముఖులు (ముఖములుగలవారు), స్త్రీలు}; తన = తన; కున్ = కు; పత్నులు = భార్యలు; కాగన్ = అగునట్లు; అత్యంత = బహుమిక్కిల; విమల = స్వచ్ఛమైన; కీర్తి = యశస్సు; వైభవ = వైభవములతో; సన్మార్గవర్తి - సత్ = మంచి; మార్గ = విధమైన; వర్తి = నడవడికగలవాడు; యగుచు - అగుచున్ = అగుచు; జగతిఁబాలించుచుండెనా - జగతిన్ = లోకమును; పాలించుచుండెన్ = పరిపాలించుచుండెను; ఆ = ఆ; జనవిభుండు - జనవిభుడు = రాజు {జనవిభుడు - జన (ప్రజలకు) విభుడు(ప్రభువు), రాజు};

6-447-| కలిమి = సంపదలు; వేవేలు = వేలకొలది; భార్యలుగలిగి - భార్యలున్ = భార్యలు; కలిగి = ఉండి; యుండఁబరఁగ - ఉండన్ = ఉండగా; పరగన్ = వర్తిల్లెడి; సంతతి = సంతానము; యొక్కండుఁబడయ - ఒక్కండున్ = ఒకడుకూడ; పడయన్ = పొందగా; లేక = లేకపోవుటచే; చిత్తమునఁజాలబాయని - చిత్తమునన్ = మనసులో; చాలన్ = అధికమైన; పాయని = వదలని; చింత = బాధ; పొడమిబడలఁజొచ్చెను - పొడమి = పొంది; బడలజొచ్చెన్ = చిక్కిపోచుండెను; వేసవి = వేసవికాలపు; మడువుఁబోలె - మడువున్ = చెరువు; పోలెన్ = వలె;

6-448-| రూపము = మంచి రూపము; సత్ప్రతాపము - సత్ = సత్యమైన; ప్రతాపము = పరాక్రమము; మరుత్పత్తిభోగము - మరుత్పత్తి = ఇంద్రుని యొక్క {మరుత్పతి - మరుత్తుల(మరుద్గణముల) పతి(ప్రభువు), ఇంద్రుడు}; భోగము = భోగము; యౌవనంబు = యౌవనము; సందీపితచారువర్తనము - సందీపిత = ప్రకాశమానమైన; చారు = అందమైన; వర్తనము = ప్రవర్తన; దిగ్విజయంబును - దిగ్విజయంబునున్ = దిగ్విజయము; సత్యమున్ = నిజాయితీ; జగద్వ్యాపిత - జగత్ = లోకమంతటను; వ్యాపిత = వ్యాపించిన; కీర్తియున్ = యశస్సు; సతులు = భార్యలు; వైభవముఖ్యములెల్ల - వైభవ = వైభవములు; ముఖ్యములు = మొదలైనవి; ఎల్లన్ = అన్నియును; మాన్పగానోపక - మాన్పగన్ = తగ్గించుటకు; ఓపక = సమర్థతలేక; యుండెనా - ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; నృపతినొందిన - నృపతి = రాజు; ఒందిన = పొందిన; సంతతిలేనిదుఃఖమున్ - సంతతి = సంతానము; లేని = లేనట్టి; దుఃఖమున్ = దుఃఖమును;

6-449-| ఇట్లు = ఈ విధముగ; సంతతి = సంతానము; లేక = లేకపోవుటచే; అతి = మిక్కలి; దుఃఖమానసుండయిన - దుఃఖ = దుఃఖమును చెందిన; మానసుండు = మనసుగలవాడు; అయిన = ఐనట్టి; యా - ఆ = ఆ; నరేంద్రుని = రాజుని {నరేంద్రుడు - నరులకు ఇంద్రుడు (ప్రభువు), రాడు}; మందిరంబునకంగిరసమహాముని - మందిరంబున్ = నివాసమున; కున్ = కు; అంగిరస = అంగిరసుడు యనెడి; మహా = గొప్ప; ముని = ముని; వచ్చి = వచ్చి; యతనిచేతనతిథిసత్కారంబులు

బడసి - అతని = అతని; చేతన్ = వలన; అతిధి = అతిధికిచేసెడి; సత్కారములు = గౌరవ మర్యాదలు; పడసి = పొంది; కుశలంబడిగి - కుశలంబున్ = క్షేమసమాచారములు; అడిగి = అడిగి; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యాధికారము; భవదధీనంబ - భవత్ = నీ యొక్క; అధీనంబు = ఆధీనములోనున్నది; కదా = కదా; పృథివ్యప్తేజోవాయ్వాకాశమహదహంకారంబులనియెడి - పృథ్వి = భూమి; అప్ = నీరు; తేజస్ = కాంతి; వాయుః = గాలి; ఆకాశ = ఆకాశము; మహత్ = మహతత్త్వము; అహంకారంబులు = అహంకారములు; అనియెడి = అనెడి; యేడింటిచేత - ఏడింటి = ఏడింటి (7) {సప్తప్రకృతులు - 1పృథివి 2అప్పు 3తేజస్ 4వాయుః 5ఆకాశః 6మహత్ 7అహంకారములు}; చేతన్ = వలన; రక్షింపంబడ్డ = పాలింపబడెడి; జీవుండునుంబోలెనమాత్య - జీవుండునున్ = మానవుని; పోలెన్ = వలె; అమాత్య = అమాత్యులు; జనపద = ఊళ్ళు; దుర్గ = కోటలు; ద్రవిణ = ధనము; సంచయ = వస్తు సంపదలు; దండ = దండనము; మిత్రంబులనెడి - మిత్రంబులు = స్నేహములు; అనెడి = అనెడి; సప్తప్రకృతులచేత - సప్త = ఏడు (7) {సప్తప్రకృతులు - 1అమాత్యులు 2జనపద 3దుర్గ 4ద్రవిణ 5సంచయ 6దండ 7మిత్రములు}; ప్రకృతుల్ = ప్రకృతుల; చేతన్ = వలన; రక్షితుండవై - రక్షితుండవు = కాపడబడెడివాడవు; ఐ = అయ్యి; ప్రకృతి = ప్రకృతి; పురుషుల = పురుషుల; యందు - అందున్ = అందు; భారంబు - భారంబున్ = బాధ్యతలను; పెట్టి = అప్పగించి; రాజ్యసుఖంబులనుభవింతువుగదా - రాజ్య = రాజ్యాధికారమువలన కలిగెడి; సుఖంబులన్ = సౌఖ్యములను; అనుభవింతువు = అనుభవించుతుంటివి; కదా = కదా; మఱియు - మఱియున్ = ఇంకను; దార = భార్యలు; ప్రజామాత్య - ప్రజ = ప్రజలు; అమాత్య = పురోహితులు; భృత్య = సేవకులు; మంత్రి = మంత్రులు; పౌర = పౌరులు; జానపద = ఊళ్ళు; భూపాలురు = సామంతులు; నీకు - నీ = నీ; కున్ = కు; వశవర్తులుగదా - వశవర్తులు = వశములో తిరిగెడివారు ; కదా = కదా; సర్వంబునుంగలిఁగి - సర్వంబు = సమస్తమును; కలిగి = ఉన్నను; సార్వభౌముండవైన - సార్వభౌముండవు = చక్రవర్తివి; ఐన = అయినట్టి; నీ = నీ యొక్క; వదనంబున - వదనంబునన్ = ముఖమున; విన్నఁదనంబుగలిగి - విన్నదనంబు = చిన్నబోవుట; కలిగి = కలిగి; యున్నయది - ఉన్నయది = ఉన్నది; కతంబేమి - కతంబు = కారణము; ఏమి = ఎందులకు; యనినవా - అనినన్ = అనగా; మునిప్రవరునకునతండిట్లనియె - ముని = మునులలో; ప్రవరున్ = ఉత్తమున; కున్ = కు; అతండు = అతడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; మీ = మీ యొక్క; తపోబలంబున - తపస్ = తపస్సు యొక్క; బలంబునన్ = బలమున; మీకునెఱుంగరాని - మీ = మీ; కున్ = మీకు; ఎఱుంగరాని = తెలియని; యదియుంగలదే - అదియున్ = అట్టిది; కలదే = ఉన్నదా ఏమి; యని - అని = అని; తలవంచి = తలవంచుకొని; యూరకున్ననతని - ఊరకున్న = ఊరకుండగా; అతని = అతని; యభిప్రాయంబెఱింగి - అభిప్రాయంబున్ = ఉద్దేశ్యము; ఎఱింగి = తెలిసి; యా - ఆ = ఆ; భగవంతుండైన - భగవంతుండు = మహిమాన్వితుండు; ఐన = అయినట్టి; యంగిరసుండు - అంగిరసుండు = అంగిరసుడు; దయాళుండై - దయాళుండు = కృపామయుడు; ఐ = అయ్యి; పుత్రకామేష్టిప్రేల్చి - పుత్రకామేష్టి = పుత్రకామేష్టి అనెడి యాగము; ప్రేల్చి = నిర్వహించి; యజ్ఞశేషంబతని - యజ్ఞశేషంబు = యజ్ఞప్రసాదము; అతని = అతని యొక్క; యగ్ర - అగ్ర = పెద్ద; మహిషి = భార్య; యయిన - అయిన = ఐనట్టి; కృతద్యుతికిచ్చి - కృతద్యుతి = కృతద్యుతి; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; నీకుంబుత్రుండుగలిగెడినతనివలన - నీ = నీ; కున్ = కు; పుత్రుండు = కుమారుడు; కలిగెడిన్ = కలుగును; అతని = అతని; వలన = మూలమున;

**సుఖదుఃఖంబులనుభవింపగలవని** - సుఖ = సుఖములు; దుఃఖంబులన్ = దుఃఖములను; అనుభవింపగలవు = అనుభవించెదవు; అని = అని; చెప్పి = చెప్పి; **యమ్మహాత్ముండు** - ఆ = ఆ; మహాత్ముండు = గొప్పవాడు; చనియె = వెళ్ళను; ఆ = ఆ; కృతద్యుతి = కృతద్యుతి; **యను** - అను = అనెడి; దేవి = స్త్రీ; **గర్భంబు** - గర్భంబున్ = గర్భమును; ధరియించి = ధరించి; **నవమాసంబులు** - నవ = తొమ్మిది (9); మాసంబులున్ = నెలలు; **నిండినంగుమారునింగనియెనా** - నిండినన్ = నిండగా; కుమారునిన్ = పుత్రునికి; కనియెన్ = జన్మనిచ్చెను; ఆ = ఆ; **కాలంబున** - కాలంబుననన్ = సమయములో; **రాజును** - రాజునున్ = రాజు; సమస్త = సమస్తమైన; **భృత్యామాత్య** - భృత్య = సేవకులు; అమాత్య = పురోహితులు; **జనంబులుఁబరమానందంబుఁబొందిరి** - జనంబులున్ = ప్రజలు; పరమానందంబున్ = మిక్కలి ఆనందమును; పొందిరి = పొందిరి; అపుడు = అప్పుడు; చిత్రకేతుండు = చిత్రకేతుడు; **కృతస్నానుండై** - కృతస్నానుండు = స్నానముచేసినవాడు; ఐ = అయ్యి; **సకలభూషణభూషితుండై** - సకల = సర్వ; భూషణ = అలంకారములతోను; భూషితుండు = అలంకరింపబడినవాడు; ఐ = అయ్యి; **సుతునకు** - సుతున్ = పుత్రున; కున్ = కు; జాతకర్మంబు = పుట్టినప్పుడు చేసెడి క్రియ {షోడశకర్మలు - 1గర్భాదానము 2పుంసవనము 3సీమంతము 4జాతకర్మము 5నామకరణము 6అన్నప్రాసనము 7చౌలము 8ఉపనయనము 9ప్రాజాపత్యము 10సౌమ్యము 11ఆగ్నేయము 12వైశ్వదేవము 13గోదానము 14సమావర్తనము 15వివాహము 16అంత్యకర్మము}; నిర్వర్తించి = చేయించి; **బ్రాహ్మణులకునపరిమితహిరణ్య** - బ్రాహ్మణుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; అపరిమిత = లెక్కలేనంత; హిరణ్య = బంగారము; రజత = వెండి; **దానంబులును** - దానంబులునున్ = దానములు; **వస్త్రాభరణంబులును** - వస్త్ర = బట్టలు; ఆభరణంబులును = భూషణములు; **గ్రామంబులును** - గ్రామంబులునున్ = ఊళ్ళు; **గజంబులును** - గజంబులునున్ = ఏనుగులు; **వాహనంబులును** - వాహనంబులునున్ = వాహనములు; **ధేనువులునునాఱేసియర్బుదంబుల** - ధేనువులునున్ = గోవులు; ఆఱేసి = ఆరేసి (6) చొప్పున; అర్బుదంబులు = వేయికోట్ల (1 తరువాత 10 సున్నాలు); ద్రవ్యంబును = ధనమును; దానంబుచేసి = దానముగా ఇచ్చి; **ప్రాణిసముదాయంబునకుంబర్జన్యుండునుంబోలెఁదక్కిన** - ప్రాణి = జీవ; సముదాయంబున్ = జాలమున; కున్ = కు; పర్జన్యుండును = వర్షాధిదేవత, మేఘుడు; పోలెన్ = వలె; తక్కిన = మిగిలిన; **వారలకునిష్టకామంబులు** - వారల్ = వారి; కున్ = కిని; ఇష్ట = కోరిన; కామంబులున్ = కోరికలను; వర్షించి = ఎక్కువగా యిచ్చి; **పరమానందహృదయుండై** - పరమానందంబున్ = మిక్కలి ఆనందమును చెందిన ; హృదయుండు = హృదయముగలవాడు; ఐ = అయ్యి; **యుండెఁగుమారుండును** - ఉండెన్ = ఉండెను; కుమారుండును = పుత్రుడుకూడ; **మాతృపితృజనంబులకు** - మాతృ = తల్లి; పితృ = తండ్రి; జనంబుల్ = ప్రజల; కున్ = కు; సంతోషము = సంతోషమును; **చేయుచు** - చేయుచున్ = కలుగజేయుచు; **దినదినప్రవర్ధమానుండై** - దినదిన = దినమువారి; ప్రవర్ధమానుండు = వృద్ధిపొందుతున్నవాడు; ఐ = అయ్యి; **పెరుగుచుండెనంతంబుత్రమోహంబునంగృతద్యుతి** - పెరుగుచుండెన్ = పెరుగుచుండెను; అంతన్ = అంతట; పుత్ర = కొడుకునందలి; మోహంబుననన్ = మోహమువలన; కృతద్యుతి = కృతద్యుతి; **యందు** - అందున్ = ఎడల; **బద్ధానురాగుండై** - బద్ధానురాగుండు = మిక్కిలిప్రేమగలవాడు; ఐ = అయ్యి; మహీధవుండు = రాజు {మహీధవుడు - మహి (భూమికి) ధవుడు (ప్రభువు) , రాజు}; **వర్తించుచుండందక్కిన** - వర్తించుచుండన్ =

తిరుగుతుండగా; తక్కిన = మిగిలిన; **భార్యలు** - భార్యలున్ = భార్యలు; **సంతానసంతోషవికలలై** - సంతాన = సంతానముండుట వలని ; సంతోష = సంతోషము; వికలలు = విచ్ఛేదముచెందినవారు; ఐ = అయ్యి; **యీ** - ఈ = ఈ; **మోహంబునకుంగారణంబు** - మోహంబున్ = మోహము; కున్ = కు; కారణంబున్ = మూలము; పుత్రుండ = కుమారుడే; **యని** - అని = అని; **యీర్ష్యంజేసి** - ఈర్ష్యన్ = ఈర్ష్య; చేసి = వలన; **దారుణచిత్తలై** - దారుణ = భయంకరమైన; చిత్తలు = మనసులుగలవారు; ఐ = అయ్యి; **కుమారునకు** - కుమారున్ = పుత్రుని; కున్ = కి; **విషంబిడిన** - విషంబున్ = విషమునపు; ఇడినన్ = ఇవ్వగా; **సుఖనిద్రితుండునుంబోలె** - సుఖ = సుఖముగ; నిద్రితుండునున్ = నిద్రించెడివాని; పోలెన్ = వలె; బాలుండు = పిల్లవాడు; **మృతిబొందె** - మృతిన్ = మరణమును; పొందెన్ = పొందెను; అప్పుడు = అప్పుడు; **వేగుటయు** - వేగుటయున్ = తెల్లవారుతుండగా; దాది = సేవకురాలు; **బోధింపంజని** - బోధింపన్ = నిద్రలేపుటకు; చని = వెళ్ళి; **యా** - ఆ = ఆ; **కుమారుని** - కుమారునిన్ = పుత్రుని; **వికృతాకారంబుఁజూచి** - వికృత = వికృతమైన; ఆకారంబున్ = స్వరూపమును; చూచి = చూసి; **విస్మయశోకభయార్త** - విస్మయ = ఆశ్చర్యము; శోక = దుఃఖము; భయ = భయము; ఆర్త = బాధలుకలది; **యై** - ఐ = అయ్యి; **పుడమింబడి** - పుడమిన్ = నేలపై; పడి = పడిపోయి; **యాక్రందించె** - ఆక్రందించెన్ = ఏడ్చెను; అప్పుడు = అప్పుడు;

6-450-| **పుడమి** - పుడమిన్ = నేలపై; **నిట్టకనిల్వునంబడి** - నిట్టకనిల్వునన్ = నిట్టనిలువుగా; పడి = పడిపోయి; **పొక్కుచుంగడు** - పొక్కుచున్ = దుఃఖించుచు; కడు = మిక్కలి; దీన = దీనమైనది; **యై** - ఐ = అయ్యి; **యడఁకువేమియు** - అడకువ = అణకువ; ఏమియున్ = ఏమియును; లేని = లేనట్టి; **వాక్కులనావురంచు** - వాక్కులన్ = పలుకులతో; ఆవురంచున్ = ఆవురుమని బొబ్బలపెడుతూ; **విలాపమందెడరుదోఁప** - విలాపము = ఏడ్పుట; అందున్ = లో; ఎడరు = ఆపద; తోపన్ = తోచగా; **భృశాతురోన్నతినేడ్చినన్** - భృశ = మిక్కలి; ఆతుర = ఆతృత యొక్క; ఉన్నతిన్ = అధిక్యముతో; ఏడ్చినన్ = ఏడువగా; విని = విని; **భీతితోఁగడుపు** - భీతి = భయము; తోన్ = తోటి; కడుపు = కడుపు; **బిట్టవియంగ** - బిట్టు = మిక్కలి; అవియంగన్ = అవిసిపోవునట్లు; **భూపతికాంతగ్రక్కుననేగుచున్** - భూపతికాంత = రాణి {భూపతికాంత - భూ (భూమికి) పతి (ప్రభువుయొక్క) కాంత (భార్య), రాణి}; క్రక్కునన్ = శీఘ్రముగా; ఏగుచున్ = వెళుతూ;

6-451-| **బాలుఁడొక్కరుండు** - బాలుడు = పిల్లవాడు; ఒక్కరుండు = ఒకడు; పరిణామశీలుండు = పెరుగుతున్నవాడు; వంశకర్త = వంశమును నిలబెట్టువాడు; **తపసివరమువలనఁబుట్టి** - తపసి = ముని యొక్క; వరము = వరము; వలనన్ = వలన; పుట్టి = పుట్టి; **మిన్నకట్లు** - మిన్నకన్ = మాట్లాడక; అట్లు = ఆ విధముగ; పొలిసి = చనిపోయి; **యున్నట్టి** - ఉన్నట్టి = ఉన్నట్టి; **యా** - ఆ = ఆ; **కొడుకుఁజూచి** - కొడుకున్ = పుత్రుని; చూచి = చూసి; తల్లి = తల్లి; **యడలఁజొచ్చె** - అడలన్ = భయపడ; చొచ్చెన్ = తొడగెను;

6-452-| **కుంకుమరాగరమ్యకుచకుంభములంగడుఁగజ్జలంబుతోఁబంకిలమైన** - కుంకుమ = కుంకుమ యొక్క; రాగ = రంగుచే; రమ్య = అందముచెందినట్టి; కుచ = స్తనములు యనెడి; కుంభములన్ = కుంభములు; కడు = మిక్కలి;

కజ్జలంబు = కాటుక; తోన్ = తోటి; పంకిలము = బురద; ఐన = అయినట్టి; **బాష్పములపాల్పడ** - బాష్పములన్ = కన్నీటికి; పాల్పడన్ = పాల్పడినట్లు; **మజ్జనమాచరించుచుంగంకణపాణిపల్లవయుగంబున** - మజ్జనము = స్నానము; ఆచరించుచున్ = చేయుచుండగ; కంకణ = కంకణములు ధరించిన; పాణి = చేతులు యనెడి; పల్లవ = లతల; యుగంబునన్ = జంటతో; **వక్షము** - వక్షమున్ = వక్షస్థలమును; **మోఁదికొంచునా** - మోదికొంచున్ = బాదుకొనుచూ; ఆ = ఆ; పంకరుహాక్షి = స్త్రీ {పంకరుహాక్షి - పంకరుహము(పద్మము) వంటి అక్షి(కన్ను)లుగలామె), స్త్రీ}; **యేడ్చెఁబరిభావితపంచమసుస్వరంబునన్** - ఏడ్చెన్ = ఆక్రందిచెను; పరిభావిత = స్పష్టమగుచున్నట్టి; సు = చక్కటి; స్వరంబునన్ = గొంతుతో;

6-453-| ఆ = ఆ; **యార్తారవమునకు** - ఆర్తా = బాధాపూరిత; రావమున్ = శబ్దమున; కున్ = కు; **భూనాయకుఁడు** - భూనాయకుడు = రాజు {భూనాయకుడు - భూమి (రాజ్యమువ)కు నాయకుడు, రాజు}; **భయంబునొంది** - భయంబునున్ = భయమును; ఒంది = పొంది; **నయముడిగి** - నయము = వశము; ఉడిగి = తప్పి; సుతున్ = పుత్రుని; **డాయఁగ** - డాయగన్ = చేర; **వేగంబునఁజని** - వేగంబునన్ = తొందరగా; చని = వెళ్లి; **పాయనిమోహంబుతోడ** - పాయని = విడువని; మోహంబు = మోహము; తోడన్ = తోటి; **బాలునిమీఁదన్** - బాలుని = పిల్లవాని; మీదన్ = పైన;

6-454-| వ్రాలి = పడిపోయి; **యో** - ఓ = ఓ; పుత్రా = కొడుకా; **నీవార్తదంభోళి** - నీ = నీ యొక్క; వార్త = సమాచారము; దంభోళి = పిడుగుపాటు; **యై** - ఐ = అయ్యి; **కూలఁగాప్రేయకికొల్ది** - కూలగాప్రేయకన్ = కూలదోయకుండగ; ఈ = ఇంత; కొల్ది = మాత్రమునకు; **నన్నేటికిన్** - నన్నున్ = నన్ను; ఏటికిన్ = ఎందులకు; **జాలినొందించె** - జాలిన్ = విచారమును; ఒందించెన్ = చెందించెను; **నాజాడ** - నా = నా యొక్క; జాడ = దారి; **యింకెట్టిదో** - ఇంక = ఇంకను; ఎట్టిదో = ఎలాగ యున్నదో; తూలు = చలించిపోవుచున్న; **మీతల్లికిన్** - మీ = మీ యొక్క; తల్లి = తల్లి; కిన్ = కి; **దుఃఖమెట్లాఱునో** - దుఃఖమున్ = శోకము; ఎట్లు = ఏ విధముగ; ఆఱునో = తగ్గునో;

6-455-| అని = అని; **తలమొలయెఱుంగక** - తలమొల = ఆద్యంతములు; ఎఱుంగక = తెలియక; పలవించుచు = పలవరించుచు; **భృత్యామాత్యబంధుజనంబులంగూడి** - భృత్య = సేవకులు; అమాత్య = ఆమాత్యులు; బంధు = బంధువులు; జనంబులన్ = ప్రజలను; కూడి = కలిసి; **యడలుచునున్న** - అడలుచున్న = దుఃఖించుతున్న; **యా** - ఆ = ఆ; **రాజుదుఃఖంబెఱింగి** - రాజు = రాజు యొక్క ; దుఃఖంబున్ = దుఃఖమును; ఎఱింగి = తెలిసి; **యంగిరసుండు** - అంగిరసుండు = అంగిరసుడు; **నారదునితోడంగూడి** - నారదుని = నారదుని; తోడన్ = తోటి; కూడి = కలిసి; చనుదెంచి = వచ్చి; **మృతుండైన** - మృతుండు = చనిపోయినవాడు; ఐన = అయినట్టి; పుత్రుని = కుమారుని; **పదతలంబున** - పదతలంబులన్ = అరికాళ్ళవద్ద; **మృతుండునుంబోలెఁబడియున్న** - మృతుండునున్ = మరణించివాని; పోలెన్ = వలె; పడి = పడిపోయి; ఉన్న = ఉన్నట్టి; **యా** - ఆ = ఆ; **రాజుంగనుంగొని** - రాజున్ = రాజును; కనుంగొని = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-456-| **నీకు** - నీ = నీ; కున్ = కు; **వీఁడెవ్వఁడు** - వీడు = ఇతడు; ఎవ్వడు = ఎవడు; **నీవెవ్వనికి** - నీవున్ = నీవు; ఎవ్వని = ఎవని; కిన్ = కై; **శోకసంతాపమందెదు** - శోక = దుఃఖము; సంతాపమున్ = మిక్కిలి బాధను; అందెదు = చెందెదవు; సార్వభౌమ = చక్రవర్తి {సార్వభౌముడు - సర్వ భూములకు ప్రభువు, చక్రవర్తి}; **పుత్రమిత్రాదులు** - పుత్ర = కొడుకులు; మిత్ర = స్నేహితులు; ఆదులు = మొదలగువారు; **పూర్వజన్మంబుననెవ్వనివారలో** - పూర్వ = ఇంతకు ముందటి; జన్మంబునన్ = జన్మలలో; ఎవ్వని = ఎవనికి; వారలో = చెందినవారో; **యెఱుంగఁగలవె** - ఎఱుంగన్ = తెలియ; కలవె = సమర్థుడవా ఏమి; **మొదల** - మొదలన్ = ముందర; **నదీవేగముననాడకాడకు** - నదీ = నది యొక్క; వేగమునన్ = వడివలన; ఆడకాడకు = అక్కడికక్కడ; **సికతంబుగూడుచుఁజెదరుచుండునారీతిఁబ్రాణులకతి** - సికతంబున్ = ఇసుక; కూడుచుండున్ = మేటవేయును; చెదురుచుండున్ = చెదిరిపోవుచుండును; ఆ = ఆ; రీతిన్ = విధముగ; ప్రాణుల్ = జీవుల; కున్ = కి; అతి = తీవ్రమైన; **కాలగతిచేతఁబుట్టుట** - కాల = కాలము యొక్క; గతి = వేగమువలన; పుట్టుట = జన్మించుట; చచ్చుట = మరణించుట; **పొసగుచుండుఁగాన** - పొసగుచున్ = సంభవించుచు; ఉండున్ = ఉండును; కాన = కావున;

6-456.1-| **భూతములకుఁగలుగు** - భూతముల్ = జీవుల; కున్ = కు; కలుగు = పుట్టును; **భూతంబులు** - భూతంబులున్ = జీవులు; **మమతతోడ** - మమత = ఆపేక్ష; తోడన్ = తోటి; **విష్ణుమాయఁజేసి** - విష్ణు = నారాయణుని; మాయన్ = మాయ; చేసి = వలన; **దీనికడలనేల** - దీని = ఇంతోటిదాని; కిన్ = కోసము; అడలన్ = దుఃఖించుట; ఏల = ఎందులకు; **ధృతిఁదూలఁగానేల** - ధృతిన్ = ధైర్యమును; తూలగాన్ = తొలగించుకొనుట; ఏలన్ = ఎందులకు; **బుద్ధిఁదలఁప** - బుద్ధిన్ = బుద్ధితో; తలపన్ = ఆలోచించుకొన; **వలదె** - వలదే = వద్దా ఏమి; **భూతసృష్టి** - భూత = జీవ; సృష్టిన్ = సృష్టిని;

6-457-| **మఱియునేము** - మఱియున్ = ఇంకను; ఏము = మేము; **నీవునుదక్కినవారలునుబ్రవర్తమాన** - నీవునున్ = నీవు; తక్కిన = మిగిలిన; వారలును = వారుకూడ; ప్రవర్తమాన = వర్తమానపు; **కాలంబునంగలిగిన** - కాలంబునన్ = కాలములో; కలిగినన్ = సంభవించిన; **జన్మంబునొంది** - జన్మంబునన్ = పుట్టుకలను; ఒంది = పొంది; **మృత్యువువలన** - మృత్యువు = మరణము; వలనన్ = వలన; **విరామంబునొందంగలవారమై** - విరామంబు = ఎడబాటును; ఒందంగల = పొందబోవు; వారము = వారిమే; ఐ = అయ్యి; **యిపుడ** - ఇపుడ = ఇప్పుడే; **లేకపోవుదము** - లేక = లేకుండగా; పోవుదము = పోయెదము; **చావుపుట్టువులకు** - చావు = మరణము; పుట్టువుల్ = జన్మముల; కున్ = కు; **నిక్కువంబులేదు** - నిక్కువంబు = సత్యము; లేదు = లేదు; **ఈశ్వరుండుదనమాయచేత** - ఈశ్వరుండు = భగవంతుడు; తన = తన యొక్క; మాయ = మాయ; చేతన్ = వలన; **భూతజాలంబులవలన** - భూత = జీవ; జాలంబుల = సమూహముల; వలనన్ = వలన; **భూతంబులంబుట్టించు** - భూతంబులన్ = జీవులను; పుట్టించున్ = పుట్టించును; **వానినా** - వానిన్ = వాటిని; ఆ = ఆ; **భూతంబులచేతన** - భూతంబుల్ = జీవుల; చేతన = వలననే; **రక్షించు** - రక్షించున్ = కాపాడును; **వానినా** - వానిన్ = వాటిని; ఆ = ఆ; **భూతంబులచేతన** - భూతంబుల = జీవుల; చేతన = వలననే; **హరించు** - హరించున్ = సంహరించును; **స్వతంత్రంబులేని** - స్వతంత్రంబు = స్వాతంత్ర్యము; లేని = లేనట్టి; తన = తన యొక్క;

**సృష్టిచేత** - సృష్టి = సృష్టి; చేత = వలన; **బాలుండునుంబోలెనపేక్షలేక** - బాలుండున్ = పిల్లవాని; పోలెన్ = వలె; అపేక్ష = ఆసక్తి; లేక = లేకుండగా; **యుండు** - ఉండున్ = ఉండును; దేహి = దేహధారి; **యైన** - ఐన = అయినట్టి; **పితృదేహంబుచేత** - పితృ = తండ్రి యొక్క ; దేహంబు = శరీరము; చేత = వలన; దేహి = శరీరముగలవాడు; **యైన** - ఐన = అయినట్టి; **పుత్రదేహంబు** - పుత్ర = కొడుకు; దేహంబున్ = శరీరమును; **మాతృదేహంబువలనంగలుగుచుండునా** - మాతృ = తల్లి యొక్క; దేహంబు = శరీరము; వలనన్ = వలన; కలుగుచుండు = పుట్టుచుండును; ఆ = ఆ; **ప్రకారంబున** - ప్రకారంబునన్ = విధముగ; **బీజంబువలన** - బీజంబు = విత్తు; వలనన్ = వలన; బీజంబు = విత్తు; పుట్టుచుండు = పుట్టుచుండును; **దేహికినివి** - దేహి = దేహము ధరించువాని; కిన్ = కి; ఇవి = ఇట్టివి; **శాశ్వతంబై** - శాశ్వతంబు = ఎల్లప్పుడును నుండునవి; ఐ = అయ్యి; **జరుగుచునుండు** - జరుగుచున్ = జరుగుచు; ఉండున్ = ఉండును; **పూర్వకాలంబున** - పూర్వ = ఇంతకు ముందటి; కాలంబునన్ = కాలములో; సామాన్య = సామాన్యమైన; విశేషంబులు = విశిష్టతలు; **సన్మాత్రంబైన** - సత్ = అస్థిత్వ; మాత్రంబు = మాత్రమే; ఐన = అయినట్టి; **వస్తువులందేవిధంబునంగల్పింపంబడియెనా** - వస్తువులన్ = వస్తువుల; అందున్ = అందు; ఏ = ఏ; విధంబునన్ = విధముగానైతే; కల్పింపబడియెన్ = ఏర్పరుపబడెనో; ఆ = ఆ; **ప్రకారాంబున** - ప్రాకారంబునన్ = విధముగ; **దేహంబునకు** - దేహంబున్ = శరీరమున; కున్ = కు; **జీవునకునన్యోన్య** - జీవున్ = జీవుని; కున్ = కి; అన్యోన్య = ఒకదానికొకటి; **విభాగంబు** - విభాగంబున్ = పంపకమును; **పూర్వకాలంబుననజ్ఞానకల్పితంబయ్యె** - పూర్వ = పూర్వపు; కాలంబునన్ = కాలమునందే; అజ్ఞాన = అజ్ఞానముచేత; కల్పితంబు = ఏర్పరుపబడినవి; అయ్యెన్ = అయ్యెను; **జన్మఫలంబులనుజూచుచున్నవారికి** - జన్మ = పుట్టుకలలోని; ఫలంబులన్ = ఫలితములను; చూచుచున్న = చూచుచున్నట్టి; వారి = వారి; కిన్ = కి; **దహనక్రియలనగ్ని** - దహన = మండెడి; క్రియలన్ = విధానములనుబట్టి; అగ్ని = అగ్ని; **పెక్కురూపంబులంగానంబడు** - పెక్కు = అనేకమైన; రూపంబులన్ = రూపములలో; కానంబడు = కనబడెడి; **భంగినొక్కండైన** - భంగిన్ = విధముగ; ఒక్కండు = ఒకడే; ఐన = అయినట్టి; జీవుండు = ప్రాణి; పెక్కు = అనేకమైన; **భంగుల** - భంగులన్ = విధములుగా; **వెలుంగుచుండునివి** - వెలుంగుచుండున్ = ప్రకాశించుచుండును; ఇవి = ఇది; **యన్నియునాత్మజ్ఞానంబు** - అన్నియున్ = అంతయు; ఆత్మ = ఆత్మ యొక్క; జ్ఞానంబు = విజ్ఞానము; చాలక = తెలియక; దేహి = జీవుని; దేహ = దేహపు; **సంయోగంబున** - సంయోగంబునన్ = కలిసిపోవుటవలన; **స్వప్నంబునందు** - స్వప్నంబున్ = కల; అందున్ = లో; **భయావహంబైన** - భయ = భయము; ఆవహంబు = కలిగించెడిది; ఐన = అయినట్టి; **ప్రయోజనంబునడుపుచుండి** - ప్రయోజనంబున్ = వ్యవహారమును; నడపుచుండి = నిర్వహించుచు; మేల్కాంచి = మెలుకువలోకి వచ్చి; **యా** - ఆ = ఆ; **స్వప్నార్థంబైన** - స్వప్న = కలలోని; అర్థంబు = విషయము; ఐన = అయినట్టి; **ప్రయోజనంబు** - ప్రయోజనంబున్ = వ్యవహారమును; **తనదిగాదని** - తనది = తనకు చెందినది; కాదు = కాదు; అని = అని; **యెఱుంగు** - ఎఱుంగు = తెలియు; **భంగి** - భంగిన్ = విధముగ; జీవుండే = జీవుడు మాత్రమే; **తానని** - తాను = తాను; అని = అని; **జ్ఞానగోచరుండైనవాఁడెఱుంగుంగావుననన్నియును** - జ్ఞాన = విజ్ఞానమువలన; గోచరుండు = తెలిసుకొన్నవాడు; ఎఱుగున్ = తెలియును; కావునన్ = అందుచేత; అన్నియున్ = సర్వము; **మనోమాత్రంబని** - మనస్ = మనసుచే కల్పితంబులు; మాత్రంబు = మాత్రమే; అని = అని; తెలిసి = తెలిసికొని; **మోహతమంబు** - మోహ = మోహము

యనెడి; తమంబు = చీకటిని; వాసి = విడిచిపెట్టి; **భగవంతుండైన** - భగవంతుండు = భగవంతుడు; ఐన = అయినట్టి; వాసుదేవుని = నారాయణుని; **యందుఁజిత్తంబుపెట్టి** - అందున్ = అందు; చిత్తంబున్ = మనసును; పెట్టి = పెట్టి; **నిర్మలాత్మకుండవగుమని** - నిర్మల = స్వచ్ఛమైన; ఆత్మకుండవు = మనసుగలవాడవు; అగుము = అగుము; అని = అని; **బోధించినఁజిత్రకేతుండు** - బోధించునన్ = తెలియజెప్పగా; చిత్రకేతుండు = చిత్రకేతుడు; లేచి = లేచి; **వారలకిట్లనియె** - వారల్ = వారి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-458-| **యతివేషములుపూని** - యతి = యతుల యొక్క ; వేషములున్ = వేషములను; పూని = ధరించి; **యతిగూఢగతినిందునేతెంచినట్టి** - అతి = మిక్కలి; గూఢ = రహస్యమైన; గతిన్ = విధముగ; ఏతెంచిన = వచ్చిన; అట్టి = అటువంటి; **మీరెవ్వరయ్య** - మీరు = మీరు; ఎవ్వరు = ఎవరు; అయ్య = తండ్రి; **కడఁగి** - కడగి = పూని; నన్ = నా; **బోలిన** - పోలిన = వంటి; **గ్రామ్యబుద్ధులనెల్ల** - గ్రామ్య = మూర్ఖపు; బుద్ధులన్ = బుద్ధులుగలవారను; ఎల్లన్ = అందరకును; **బోధింపవచ్చిన** - బోధింపన్ = తెలియపరచుటకొరకు; వచ్చిన = వచ్చినట్టి; **పుణ్యమతులో** - పుణ్యమతులో = పుణ్యాత్ములో; **రమణఁగుమార** - రమణన్ = చక్కటి; కుమార = కుమార చతుష్కయము {కుమార చతుష్కయము - సనకాదులు, 1సనకుడు 2సనందనుడు 3సనత్కుమారుడు 4సనత్సుజాతుడు}; నారద = నారదుడు; **ఋషభాదులో** - ఋషభ = ఋషభుడు; ఆదులో = మొదలగవారో; **దేవలాసితులను** - దేవల = దేవలుడు; అసితులు = అసితుడు; అను = అనెడి; **ధీరమతులో** - ధీరమతులో = విజ్ఞానులో; వ్యాస = వ్యాసుడు; వసిష్ఠ = వసిష్ఠుడు; **దుర్వాస** - దూర్వాస = దూర్వాసుడు; మార్కండేయ = మార్కండేయుడు; గౌతమ = గౌతముడు; శుక = శుకుడు; రామ = పరశురాముడు; కపిల = కపిలుడు; **మునులో** - మునులో = మునులో;

6-458.1-| **యాజ్ఞవల్క్యుండుఁదరణియునారుణియునుజ్యవన** - యాజ్ఞవల్క్యుండు = యాజ్ఞవల్క్యుడు; తరణియున్ = తరణి; ఆరుణియును = ఆరుణి; చ్యవన = చ్యవనుడు; **రోమశులాసురి** - రోమశులు = రోమశుడు; ఆసురి = ఆసురి; **జాతుకర్ణ** - జాతకర్ణ = జాతకర్ణుడు; దత్త = దత్తుడు; మైత్రేయ = మైత్రేయుడు; **వరభరద్వాజబోధ్య** - వర = శ్రేష్ఠులైన; భరద్వాజ = భరద్వాజుడు; బోధ్య = బోధింపబడిన; **పంచశిఖులో** - పంచశిఖులో = పంచశిఖులో; పరాశర = పరాశరుడు; ప్రభృతి = మొదలైన; **మునులో** - మునులో = మునులో;

6-459-| **వీరలలోనెవ్వరు** - వీరలలోనన్ = వీరిలో; ఎవ్వరు = ఎవరు; సుర = దేవతలు; చారణ = చారణులు; గంధర్వ = గంధర్వులు; సిద్ధ = సిద్ధుల; **సంఘంబులలో** - సంఘంబుల = సమూహముల; లో = లోని; వారలో = వారో; **యీ** - ఈ = ఇట్టి; సుజ్ఞానము = మంచి విజ్ఞానపు; **కారణమై** - కారణము = విధానము; ఐ = అయ్యి; **యెవరి** - ఎవరి = ఎవరి; **యందుగలదు** - అందున్ = అందు; కలదు = ఉండగలుగును; తలంపన్ = ఆలోచించినచో;

6-460-| **పొందుగ** - పొందుగన్ = చక్కగా; **గ్రామ్యపశుత్వముఁబొంది** - గ్రామ్య = మూర్ఖపు; పశుత్వమున్ = జంతులక్షణములను; పొంది = పొంది; **మహాశోకతమముఁబొందిన** - మహా = గొప్ప; శోక = దుఃఖము యనెడి; తమమున్ = చీకటిని; పొందిన = పొందినట్టి; **నాకున్** - నా = నా; కున్ = కు; ముందఱ = ఎదుట; **దివ్యజ్ఞానముఁజెందించినవారి** - దివ్య = దివ్యమైన; జ్ఞానమున్ = జ్ఞానమును; చెందించిన = కలిగించిన; వారిన్ = వారైనట్టి; **మిమ్ముఁజెప్పుడు** - మిమ్మున్ = మీరెవరో; చెప్పుడు = చెప్పండి; తెలియన్ = తెలియునట్లు;

6-461-| **అనిననంగిరసుండిట్లనియె** - అనినన్ = అనగా; అంగిరసుండు = అంగిరసుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **నేనుబుత్రకాంక్షివైన** - నేను = నేను; పుత్ర = కొడుకులు; కాంక్షివి = కావలెనని కోరినవాడవు; ఐన = అయిన; **నీకుఁబుత్రుంబ్రసాదించిన** - నీ = నీ; కున్ = కు; పుత్రున్ = కొడుకును; ప్రసాదించిన = దయచేసిన; **యంగిరసుండనితండు** - అంగిరసుండన్ = అంగిరసుడను; ఇతండు = ఇతడు; **బ్రహ్మపుత్రుండైన** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; పుత్రుండు = కుమారుడు; ఐన = అయిన; **నారదభగవంతుండు** - నారద = నారదుడు యనెడి; భగవంతుండు = మహిమాన్వితుడు; **దుస్తరంబైన** - దుస్తరంబు = దాటరానిది; ఐన = అయిన; **పుత్రశోకంబున** - పుత్రశోకంబునన్ = పుత్రశోకమునందు; **మగ్నుండవైన** - మగ్నుండవు = మునిగినవాడవు; ఐన = అయిన; **నిననునుగ్రహించి** - నినున్ = నిన్ను; అనుగ్రహించి = అనుగ్రహించి; **పరమజ్ఞానంబుపదేశింప** - పరమ = అతిపవిత్రమైన; జ్ఞానంబున్ = జ్ఞానమును; ఉపదేశింపన్ = ఉపదేశించుటకై; వచ్చితిమి = వచ్చితిమి; **నీదుఃఖంబెఱింగి** - నీ = నీ యొక్క ; దుఃఖంబున్ = దుఃఖమును; ఎఱింగి = తెలిసికొని; **పుత్రునిచ్చితిమేనిఁబుత్రవంతులైనవారి** - పుత్రున్ = కుమారుని; ఇచ్చితిమేని = ఇచ్చినచో; పుత్రవంతులు = పుత్రులుగలవారు; ఐన = అయిన; వారి = వారి యొక్క; **తాపంబు** - తాపంబున్ = బాధలను; **నీచేతననుభవింపంబడునీ** - నీ = నీ; చేతన్ = వలన; అనుభవింపంబడున్ = అనుభవింపవలసియుండును; ఈ = ఈ; **ప్రకారంబున** - ప్రకారంబునన్ = విధముగ; **లోకంబున** - లోకంబునన్ = లోకములో; సతులును = భార్యలు; **గృహంబులును** - గృహంబులునున్ = ఇళ్ళు వాకిళ్లు; సంపదలును = సంపదలు; **శబ్దాదులైన** - శబ్దాదులు = శబ్దాదులు {శబ్దాదులు - పంచతన్మాత్రలు, 1శబ్దము 2స్పర్శ 3రూప 4రుచి 5వాసనలు}; ఐన = అయినట్టి; విషయంబులును = ఇంద్రియార్థములును; **రాజ్యవైభవంబునుజంచలంబులు** - రాజ్య = రాజ్యమువలని; వైభవంబును = వైభవములును; చంచలంబులు = అశాశ్వతములు; **మఱియు** - మఱియున్ = ఇంకను; రాజ్యంబును = రాజ్యము; భూమియును = పొలములు; బలంబును = సైన్యములు; ధనంబును = ధనము; **భృత్యామాత్య** - భృత్య = సేవకులు; అమాత్య = పురోహితాదులు; **సుహృజ్జనంబులును** - సుహృత్ = స్నేహితులు; జనంబులును = ప్రజలు; మొదలైనవి = మొదలైనవి; శోక = దుఃఖము; మోహ = మోహము; భయ = భయము; **పీడలంజేయుచుండుఁగాని** - పీడలన్ = పీడలను; చేయుచుండున్ = కలిగించుచుండును; కాని = అంతేకాని; **సుఖంబులనీనేరవు** - సుఖంబులన్ = సుఖములను; ఈనేరవు = ఇవ్వలేవు; **గంధర్వనగరంబునుంబోలె** - గంధర్వనగరంబునున్ = ఆకాశములోనిమేడలు (మేఘములు); పోలెన్ = వలె; **స్వప్నలబ్ధమనోరథంబునుంబోని** - స్వప్న = కలలో; లబ్ద = ఈడేరిన; మనోరథంబునున్ = కోరికలను; పోని = పోలిన; **యర్థంబుఁబాసి** - అర్థంబున్ = ప్రయోజనములను; పాసి = విడిచిపెట్టి; కానంబడుచు = కనపడుతూ; **మనోభవంబులయిన** - మనః = మనసున;

భవంబులు = పుట్టినవి; అయిన = ఐనట్టి; **యర్థంబులంగూడి** - అర్థంబులన్ = ప్రయోజనములతో; కూడి = కలిసి; **స్వార్థంబులై** - స్వార్థంబులు = తనకు మేలుచేసెడివి ; ఐ = అయ్యి; కానంబడనేరవు = కనబడలేవు; **కర్మంబులచేత** - కర్మంబుల్ = వేదకర్మములచేత; ధ్యానంబులు = ధ్యానములు; చేయుచుండు = చేసెడి; మనంబులు = మనసులు; **నానాకర్మంబులగుచునుండునీ** - నానా = వివిధములైన; కర్మంబుల్ = కర్మలు; కర్మంబులన్ = కర్మలలోను; అగుచుండున్ = కలుగుచుండును; ఈ = ఇట్టి; **దేహిదేహంబు** - దేహి = జీవుని; దేహంబు = శరీరము; **ద్రవ్యజ్ఞానక్రియాత్మకంబై** - ద్రవ్య = వస్తువులు; జ్ఞాన = జ్ఞానము; క్రియ = క్రియలుతో; ఆత్మకంబు = కూడినది; ఐ = అయ్యి; **దేహికి** - దేహి = జీవుని; కిన్ = కి; **వివిధక్లేశసంతాపంబులంజేయుచుండుగావున** - వివిధ = అనేకరకములైన; క్లేశ = చిక్కులు, సంతాపములు; సంతాపంబులన్ = మనస్తాపములను; చేయుచుండున్ = కలిగించును; కావునన్ = అందుచేత; నీవు = నీవు; **నిర్మలంబైన** - నిర్మలంబు = స్వచ్ఛము; ఐన = అయిన; **మనంబుచేతనాత్మగతి** - మనంబు = మనసు; చేతన్ = తోటి; ఆత్మగతిన్ = ఆత్మ జ్ఞాన మార్గమును; **వెదకి** - వెదికి = సోధించి; **ధ్రువంబయిన** - ధ్రువంబు = స్థిరమైనది; అయిన = ఐనట్టి; **పదవినొందుమనియె** - పదవిన్ = స్థితిని; ఒందుము = పొందుము; అనియె = అనెను; అప్పుడు = అప్పుడు; **నారదుండిట్లనియె** - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **ఉపనిషద్గోప్యంబగు** - ఉపనిషత్ = ఉపనిషత్తులందు; గోప్యంబున్ = దాచబడినది; అగు = అయిన; **నేనిచ్చుమంత్రంబెవ్వడేని** - నేను = నేను; ఇచ్చు = ఇచ్చెడి; మంత్రంబున్ = మంత్రమును; ఎవ్వడేని = ఎవడు అయినను; **సప్తరాత్రంబులు** - సప్త = ఏడు ( 7); రాత్రంబులున్ = రాత్రులు, దినములు; **పఠియించునతండు** - పఠియించున్ = చదువునో; అతండు = అతడు; **సంకర్షణుండైన** - సంకర్షణుండు = సంకర్షణుడు; ఐన = అయిన; **భగవంతునింజూచును** - భగవంతునిన్ = భగవంతుని; చూచును = దర్శించును; ఎవ్వని = ఎవని యొక్క; పాదమూలంబు = పాదములు; **సర్వాశ్రయంబై** - సర్వ = సర్వ విధముల; ఆశ్రయంబున్ = ఆశ్రయింపదగినవి; ఐ = అయ్యి; **యుండునట్టి** - ఉండున్ = ఉండునో; అట్టి = అటువంటి; శ్రీమన్నారాయణుని = విష్ణుమూర్తి యొక్క; **పాదంబులు** - పాదంబులున్ = పాదములను; సేవించి = కొలిచి; **యీమోహంబు** - ఈ = ఈ; మోహంబున్ = మోహమును; వదలి = విడిచిపెట్టి; **యతిశీఘ్రంబుననుత్తమపదంబునొందుమిప్పుడిక్కుమారునకు** - అతి = మిక్కలి; శీఘ్రంబునన్ = వేగముగా; ఉత్తమ = ఉత్తమమైన; పదంబున్ = స్థితిని; ఒందుము = పొందుము; ఇప్పుడు = ఇప్పుడు; ఈ = ఈ; కుమారున్ = బాలుని; కున్ = కి; **నీకునుబ్రయోజనంబుగలదేనింజూడుమని** - నీ = నీ; కునున్ = కు; కలదేనిన్ = ఉన్నదేమో; చూడుము = పరిశీలింపుము; అని = అని; నారదుండు = నారదుడు; **మృతబాలకుని** - మృత = మరణించిన; బాలకుని = పిల్లవాని; **కళేబరంబుఁజూచి** - కళేబరంబున్ = కళేబరమును; చూచి = చూసి; **యోజీవుండ** - ఓ = ఓ; జీవుండ = జీవుడా; **నీకు** - నీ = నీ; కున్ = కు; **శుభంబయ్యెడునిందుఁబ్రవేశించి** - శుభంబున్ = శుభములు; అయ్యెడున్ = అగును; ఇందున్ = దీనిలో; ప్రవేశించి = చేరి; మీ = మీ యొక్క; **తల్లిదండ్రుల** - తల్లిదండ్రులన్ = తల్లిదండ్రులను; **బంధుజనులంజూచి** - బంధు = బంధువులైన; జనులన్ = వారిని; చూచి = చూసి; వీరల = వీరి యొక్క; **దుఃఖంబులార్చి** - దుఃఖంబున్ = శోకమును; ఆర్చి = తీర్చి; **యీ** - ఈ = ఈ యొక్క; **కళేబరంబునందుఁబ్రవేశించి** - కళేబరంబున్ = కళేబరము; అందున్ = లో; ప్రవేశించి = చేరి;

**యాయుశ్శేషంబుననుభవించి** - అయుశ్ = జీవితకాలములో; శేషంబునున్ = మిగిలినదానిని; అనుభవించి = అనుభవించి; **పిత్రధీనంబైన** - పిత్ర = తండ్రి యొక్క ; అధీనంబు = ఆధీనములో యున్నది; ఐన = అయిన; **రాజ్యాసనంబునఁగూర్చుండుమనిననబ్బాలుండిట్లనియె** - రాజ్యాసనంబునన్ = రాజ్యాధికారమున; కూర్చుండుము = వసింపుము; అనినన్ = అనగా; ఆ = ఆ; బాలుండున్ = పిల్లవాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-462-| **కర్మవశముననెందు** - కర్మ = భౌతిక కర్మలకు; వశమునన్ = వశమగుటలో; ఎందున్ = ఎక్కడను; **సుఖంబు** - సుఖంబున్ = సుఖము; లేక = లేకుండగ; **దేవతిర్యఙ్నృ** - దేవ = దేవతల; తిర్యక్ = జంతువుల; నృ = మానవ; **యోనులఁదిరుగు** - యోనులన్ = గర్భములలో; తిరుగు = తిరుగుచుండెడి; **నాకు** - నా = నా; కున్ = కు; **వెలయనే** - వెలయన్ = ప్రసిద్ధముగా; ఏ = ఏ యొక్క; **జన్మమందునో** - జన్మము = పుట్టువు; అందునో = లోనో; వీరు = వీరు; **తల్లిదండ్రులయినారు** - తల్లిదండ్రులున్ = తల్లిదండ్రులు; అయినారు = అయితిరి; చెప్పవే = చెప్పుము; **తాపసేంద్ర** - తాపస = ఋషి; ఇంద్రా = శ్రేష్ఠుడా;

6-463-| బాంధవ = బంధువులు; జ్ఞాతి = జ్ఞాతులు; **సుతులునుబగతురాత్మవరులుదాసీన** - సుతులున్ = పుత్రులును; పగతురు = తనకు చెడుచేసెడివారు; ఆత్మవరులు = తనకు మేలుచేసెడివారు; ఉదాసీన = మేలుకాని కీడకాని చేయక; మధ్యస్థ = మధ్యస్థముగా నుండెడి; వర్గములును = సమూహములును; **సరవిఁగనుచుందురొక్కక్కజన్మమునను** - సరవిన్ = వరుసగా; కనుచుందురు = పొందెదరు; ఒక్కొక్క = వేరువేరు; జన్మమునను = జన్మలయందును; **నెఱయఁబ్రాణికినొకవావి** - నెఱయన్ = విశేషించి; ప్రాణి = జీవుని; కిన్ = కి; ఒక = ఒక; వావి = బంధుత్వము; **నిజముగలదె** - నిజముగన్ = నిజమునకు; కలదె = ఉన్నదా ఏమి;

6-464-| **రత్నములు** - రత్నములున్ = మణులు; **హేమములుననురాగలీలనమ్మకంబులనీవలనావలనగు** - హేమములున్ = బంగాభరణములు; అనురాగ = ఆసక్తుల; లీలన్ = ప్రకారమును; అమ్మకంబులన్ = అమ్మకములతో; ఈవలన = ఇటుపక్క; ఆవలనన్ = అటుపక్క; అగు = అయ్యెడి; **భంగి** - భంగిన్ = విధముగనే; **నరులందు** - నరులు = మానవుల; అందు = అందు; జీవుండు = జీవుడు; **ప్రాప్తుఁడగుచునెలమిఁదిరుగుచునుండుఁదానెందుఁజెడఁడు** - ప్రాప్తుండు = పొందినవాడు; అగుచున్ = అగుచు; ఎలమిన్ = పొందుతూ; తిరుగుచున్ = తిరుగుతూ; ఉండున్ = ఉండును; తాన్ = తను; ఎందున్ = ఏవిధముగను; చెడడు = పాడైపోడు;

6-465-| **ఒక్కఁడై** - ఒక్కడు = అనితరుడు; ఐ = అయ్యి; **నిత్యుఁడై** - నిత్యుడు = శాశ్వతుడు; ఐ = అయ్యి; **యెక్కడఁగడలేక** - ఎక్కడన్ = ఎక్కడను; కడ = అంతము; లేక = లేకుండగ; **సొరిది** - సొరిదిన్ = వరుసగా; **జన్మాదుల** - జన్మాదులన్ = జన్మించుటాది; **శూన్యుఁడగుచు** - శూన్యుడు = లేనివాడు; అగుచున్ = అగుచు; **సర్వంబునందుండి** - సర్వంబున్ = సమస్తము; అందున్ = అందును; ఉండి = ఉండి; **సర్వంబుఁదనయందునుండఁగ** - సర్వంబున్ = సమస్తము; తన = తన; అందున్ = అందును; ఉండగన్ = ఉండగా; **సర్వాశ్రయుండనంగ** - సర్వాశ్రయుండు = సర్వమునకు ఆశ్రయమైనవాడు;

అనంగ = అనగా; **సూక్ష్మమై** - సూక్ష్మము = అతి సూక్ష్మము; ఐ = అయ్యి; **స్థూలమై** - స్థూలము = స్థూలము; అయ్యి = ఐ; **సూక్ష్మాధికములకు** - సూక్ష్మ = సక్ష్మము; అధికములు = మొదలగువాని; కున్ = కి; **సామ్యమై** - సామ్యము = సమత్వముకలది; ఐ = అయ్యి; **స్వప్రకాశమున** - స్వ = తన యొక్క ; ప్రకాశమునన్ = ప్రకాశముచేతనే; వెలిగి = ప్రకాశించుచు; **యఖిలంబుఁజూచుచునఖిలప్రభావుఁడై** - అఖిలంబున్ = సమస్తమును; చూచుచున్ = చూచుచు; అఖిల = సర్వ; ప్రభావుడు = ప్రభావములుగలవాడు; ఐ = అయ్యి; **యఖిలంబుఁదనయందునడఁచికొనుచునాత్మ** - అఖిలంబున్ = సమస్తమును; తన = తన; అందున్ = అందే; అడచికొనుచున్ = అణచికొనుచు; ఆత్మ = తన;

6-465.1-| **మాయాగుణంబులనాత్మమయముగాఁగ** - మాయా = మాయ యొక్క; గుణంబులన్ = గుణములను; ఆత్మ = ఆత్మలచే; మయము = నిండినది; కాగన్ = అగునట్లు; **విశ్వంబుఁదనసృష్టి** - విశ్వంబున్ = జగత్తును; తన = తన; సృష్టి = సృష్టి యొక్క; **ఘనతఁజెందఁజేయుచుండును** - ఘనతన్ = గొప్పదనముతో; చెందజేయుచుండును = కలుగజేయుచుండును; **సర్వసంజీవనుండు** - సర్వ = సమస్తమునకు; సంజీవనుండు = జీవింపజేయువాడు; **రమణ** - రమణన్ = చక్కగా; **విశ్వాత్ముఁడయిన** - విశ్వాత్ముడు = విశ్వమేతానైనవాడు; అయిన = అయినట్టి; నారాయణుండు = విష్ణుమూర్తి;

6-466-| **సతులెవ్వరు** - సతులు = భార్యలు; ఎవ్వరు = ఎవరు; **సుతులెవ్వరు** - సుతులు = పుత్రులు; ఎవ్వరు = ఎవరు; **పతులెవ్వరు** - పతులు = భర్తలు; ఎవ్వరు = ఎవరు; మిత్ర = మిత్రులు; శత్రు = శత్రువులు; బంధు = బంధువులు; **ప్రియసంగతులెవ్వరు** - ప్రియసంగతులు = స్నేహితులు; ఎవ్వరు = ఎవరు; **సర్వాత్మకగతుఁడై** - సర్వ = అఖిలమైన; ఆత్మక = ఆత్మలయందు; గతుడు = తిరిగెడివాడు; ఐ = అయ్యి; **గుణసాక్షి** - గుణ = సర్వగుణములు; సాక్షి = సాక్షీభూతుండు; **యైన** - ఐన = అయినట్టి; **ఘనుఁడొక్కనికిన్** - ఘనుడు = గొప్పవాడు; ఒక్కని = ఒకని; కిన్ = కి;

6-467-| **మఱియు** - మఱియున్ = ఇంకను; **సుఖదుఃఖంబులంబొందక** - సుఖ = సుఖములను; దుఃఖంబులన్ = దుఃఖములను; పొందక = పొంకుండగ; **సర్వోదాసీనుండై** - సర్వ = అఖిలమందును; ఉదాసీనుండు = నిర్లిప్తత చెందినవాడు; ఐ = అయ్యి; పరమాత్మ = పరమాత్మ; **యై** - ఐ = అయ్యి; **యుండునప్పరమేశ్వరరూపుండునయిన** - ఉండున్ = ఉండెడి; ఆ = ఆ; పరమేశ్వర = పరమేశ్వరుని; రూపుండు = స్వరూపమైనవాడు; అయిన = అయినట్టి; **నాకును** - నా = నా; కునున్ = కు; **మీకునెక్కడిసంబంధంబు** - మీ = మీ; కున్ = కు; ఎక్కడి = ఎక్కడగలదు; సంబంధంబు = సంబంధము; **మీకు** - మీ = మీ; కున్ = కు; **దుఃఖంబునకుంబనిలేదని** - దుఃఖంబున్ = దుఃఖమున; కున్ = కు; పనిలేదు = అవుసరములేదు; అని = అని; పలికి = పలికి; **యా** - ఆ = ఆ; జీవుండు = జీవుడు; **పోయినంజిత్రకేతుండును** - పోయినన్ = వెళ్ళిపోగా; చిత్రకేతుండును = చిత్రకేతుడు; **బంధువులునతివిస్మితచిత్తులై** - బంధువులును = బంధువులు; అతి = మిక్కిల; విస్మిత = ఆశ్చర్యముచెందిన; చిత్తులు = మనసులుగలవారు; ఐ = అయ్యి; శోకంబులు = దుఃఖములను; విడిచి = వదలివేసి; **మోహంబులంబాసి** - మోహంబులన్ = మోహములను; పాసి = విడిచిపెట్టి; **యమునానది** - యమునా = యమున

యనెడి; నదిన్ = నది; **యందునక్కుమారునకునుత్తరకర్మంబులు** - అందున్ = లో; ఆ = ఆ; కుమారున్ = పుత్రున; కున్ = కు; ఉత్తరకర్మంబులు = ఉత్తరక్రియలు {ఉత్తరకర్మలు - మరణము తరువాత చేసెడి క్రియలు }; నిర్వర్తించిరి = కావించిరి; చిత్రకేతుండు = చిత్రకేతుడు; గాఢ = తీవ్రమైన; **పంకంబునంబడిన** - పంకంబునన్ = బురదలో; పడిన = పడినట్టి; **యేనుంగునుంబోలె** - ఏనుగునున్ = ఏనుగు; పోలెన్ = వలె; **గృహాంధకూపంబునందుండి** - గృహ = ఇల్లు యనెడి; అంధ = చిమ్మచీకటి; కూపంబున్ = గుయ్యారము; అందుండి = నుండి; వెడలి = బయలుదేరి; **కాళిందీనదికింబోయి** - కాళిందీ = యమునా; నది = నది; కిన్ = కి; పోయి = వెళ్ళి; **యందు** - అందున్ = దానిలో; **విధిపూర్వకంబుగఁగృతస్నానుండై** - విధిపూర్వకంబుగన్ = పద్ధతి ప్రకారముగ ; కృతస్నానుండు = స్నానముచేసినవాడు; ఐ = అయ్యి; **మౌనంబుతోడ** - మౌనంబున్ = మౌనము; తోడన్ = తోటి; **నారదునకు** - నారదున్ = నారదుని; కున్ = కి; **నమస్కరించిననతండు** - నమస్కరించినన్ = నమస్కరించగా; అతండు = అతడు; **ప్రసన్నుండై** - ప్రసన్నుండు = ప్రసన్నమైనవాడు; ఐ = అయ్యి; **భగవన్మంత్రంబు** - భగవత్ = భగవంతుని; మంత్రంబున్ = మంత్రమును; **విధిపూర్వకంబుగానతనికింనుపదేశించి** - విధిపూర్వకంబుగాన్ = విధివిధానములతోకలిపి; అతని = అతని; కిన్ = కి; ఉపదేశించి = ఉపదేశించి; **యంగిరసుతోడంగూడి** - అంగిరసు = అంగిరసుని; తోడన్ = తో; కూడి = కలిసి; **బ్రహ్మలోకంబునకుంజనియె** - బ్రహ్మలోకంబున్ = బ్రహ్మలోకమున; కున్ = కు; చనియె = వెళ్ళెను; చిత్రకేతుండును = చిత్రకేతుడు; **నారదోపదేశమార్గంబున** - నారద = నారదుడు; ఉపదేశ = ఉపదేశించినట్టి; మార్గంబునన్ = దారిలో; **నిరాహారుండై** - నిరాహారుండు = ఆహారములను విసర్జించినవాడు; ఐ = అయ్యి; **సమాధినియతుండై** - సమాధి = సమాధిస్థితి యందు; నియతుండు = నిష్ఠగలవాడు; ఐ = అయ్యి; **నారాయణరూపంబయిన** - నారాయణ = విష్ణుమూర్తి యొక్క; రూపంబున్ = రూపము; అయిన = అయిన; **యా** - ఆ = ఆ; **విద్యనారాధించి** - విద్యన్ = మంత్రమును; ఆరాధించి = సేవించి; **సప్తరాత్రంబుననప్రతిహతంబయిన** - సప్త = ఏడు (7); రాత్రంబునన్ = రాత్రులలో; అప్రతిహతంబు = ఎదురులేనిది; అయిన = ఐన; **విద్యాధరాధిపత్యంబును** - విద్యాధర = విద్యనుధరించిన; అధిపత్యంబును = అతిశయమును; **భాస్వద్రత్నదివ్యవిమానంబునుంబడసి** - భాస్వత్ = మెరుస్తున్న; రత్న = రత్నములు పొదిగిన; దివ్య = దివ్యమైన; విమానంబునున్ = విమానమును; పడసి = పొంది; **నారాయణానుగ్రహంబునుంబొంది** - నారాయణ = విష్ణుని; అనుగ్రహంబునున్ = అనుగ్రహమును; పొంది = పొంది; **మనోగమనంబునంద్రిజగంబులంజరియించుచుండఁగొన్ని** - మనః = సంకల్పమాత్ర; గమనంబున్ = చరించుటలను; త్రిజగంబులన్ = ముల్లోకములు {త్రిజగంబు - 1స్వర్గ 2మానవ 3పాతాళలోకములు}; చరియించుచుండన్ = తిరుగుతుండగ; కొన్ని = కొన్ని; **దినంబులకునొక్కచోట** - దినంబుల్ = దినముల; కున్ = కు; ఒక్క = ఒక; చోటన్ = స్థలమున;

6-468-| తార = తారకల; హార = ముత్యాలహారపు; పటీర = మంచిగంధములవలె; **ధవళదేహమువాని** - ధవళ = తెల్లని; దేహమువాని = శరీరముగలవాని; రమణీయ = మనోజ్ఞమైన; నీలాంబరంబువాని = నీలపురంగు వస్త్రముగలవాని; **మణికిరీటస్ఫురన్మస్తకంబులవానిఁగంకణ** - మణి = మణులు పొదిగిన ; కిరీట = కిరీటములతో; స్ఫురత్ = తళుక్కుమంటున్న; మస్తకంబుల = శిరస్సులుకలవాని; కంకణ = చేతికంకణములు; **కేయూరకరమువానిఁ**

**గర్బురమయదీప్త** - కేయూర = భుజకీర్తులుకల; కరమువాని = చేతులవాని; కర్బుర = బంగారముతో; మయ = చేయబడిన; దీప్త = ప్రకాశవంతమైన; **కటిసూత్రములవానిఁదరళ** - కటిసూత్రముల = మొలనూలులుగలవాని; తరళ = ప్రకాశవంతమైన; **యజ్ఞోపవీతములవానినతి** - యజ్ఞోపవీతములవాని = జంధ్యములుగలవాని; అతి = మిక్కిలి; ప్రసన్న = ప్రసన్నమైన; **వక్త్రాంబుజంబులవానిఁదరుణ** - వక్త్ర = ముఖము యనెడి; అంబుజంబులవాని = పద్మములవాని; తరుణ = కుబ్జపుష్పములు; వివృత్త = వికసించినట్లుగల; నేత్రములవాని = కన్నులుగలవాని;

6-468.1-| **సిద్ధమండలంబు** - సిద్ధ = సిద్ధుల; మండలంబు = సమూహములు; **సేవింపఁబుణ్యప్రసిద్ధి** - సేవింప = కొలచుతుండగ; పుణ్య = పవిత్రమైన; ప్రసిద్ధిన్ = ప్రసిద్ధితో; వెలసినట్టి = విలసిల్లినట్టి; **యిద్ధచరితుఁబద్మలోచనునకుఁబాదపీఠంబైన** - ఇద్ధ = ప్రశస్తమైన; చరితున్ = వర్తనలుగలవాని; పద్మలోచనున్ = నారాయణుని; కున్ = కి; పాదపీఠంబు = కాలూనుపీట; ఐన = అయిన; **ఘనునిఁబన్నగేంద్రుఁగాంచెనతఁడు** - ఘనునిన్ = గొప్పవానిని; పన్నగేంద్రున్ = ఆదిశేషుని; కాంచెన్ = దర్శించెను; అతడు = అతడు;

6-469-| **కన్నమాత్రనతఁడు** - కన్న = దర్శించిన; మాత్రనన్ = మాత్రముచేతనే; అతడు = అతడు; **కల్మషంబులఁబాసి** - కల్మషంబులన్ = పాపములను; పాసి = విడిచి; **విమలచిత్తుఁడగుచు** - విమల = నిర్మలమైన; చిత్తుడు = మనసుగలవాడు; అగుచు = అగుచు; **విశదభక్తి** - విశద = స్వచ్ఛమైన; భక్తిన్ = భక్తితో; **నిట్టరోమములకుఁబట్టగుచానంద** - నిట్ట = గగుర్పాటు చెందిన; రోమముల్ = వెంట్రుకల; కున్ = కు; పట్టు = నివాసము; అగుచున్ = అగుచు; ఆనంద = ఆనందముతో; **బాష్పనేత్రుఁడగుచుఁబ్రణుతి** - బాష్ప = కన్నీటి; నేత్రుడు = కన్నులుగలవాడు; అగుచున్ = అగుచు; ప్రణుతి = నమస్కారములు; చేసె = చేసెను;

6-470-| **సంతోషాశ్రులచేతననంతునిఁబరిషిక్తుఁజేసి** - సంతోష = సంతోషము వలన కలిగెడి ; అశ్రుల = కన్నీటి; చేతన్ = వలన; అనంతుని = అదిశేషుని; పరిషిక్తున్ = తడసినవాని, అభిషిక్తుని; చేసి = చేసి; **యతఁడు** - అతడు = అతడు; **ప్రమోదంబెంతయునరికట్టినొకకొంతయుఁబలుకంగలేక** - ప్రమోదంబున్ = సంతోషమును; ఎంతయున్ = మిక్కిలి; అరికట్టినన్ = ఆపుకొనినను; ఒకకొంతయున్ = కొంచముకూడ; పలుకంగలేక = పలుకలేకుండి; **కొండొకవడికిన్** - కొండొక = మరికొంత; వడి = సమయమున; కిన్ = కు;

6-471-| **మదినొకయింత** - మదిన్ = మనసున; ఒకయింత = కొంత; మాత్రన = వరకు; **సమంబుగఁజేయుచు** - సమంబుగన్ = స్థిరపడినదిగ; చేయుచున్ = చేయుచు; **బాహ్యావర్తనంగదిసిన** - బాహ్య = బయటకు; వర్తనన్ = తిరుగుటకు; కదిసిన = పూనుకొన్న; **యింద్రియంబులనొకంతకుఁదెచ్చి** - ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; ఒకంత = కూడుకొనుట; కున్ = కు; తెచ్చి = తెచ్చుకొని; **మనంబు** - మనంబున్ = మనసును; **వాక్కునుంగుదురుగఁద్రోచి** - వాక్కునున్ = వాక్కును; కుదురుగద్రోచి = కుదుటపడునట్లు చేసి; **తత్వమునఁగూర్చుచు** - తత్వమునన్ =

ఆత్మజ్ఞానమున; కూర్చుచున్ = చేర్చుచు; **శాశ్వతవిగ్రహంబునా** - శాశ్వతవిగ్రహంబున్ = శాశ్వత స్వరూపుని, శేషుని; ఆ = ఆ; **సదయుఁబ్రశాంతు** - సదయున్ = దయామయుని; ప్రశాంతున్ = ప్రశాంతమైనవాని; లోకగురు = జగద్గురుని; సన్నుతి = స్తుతించుట; **చేయఁదొడంగెనిమ్ములన్** - చేయన్ = చేయ; తొడంగెన్ = సాగెను; ఇమ్ములన్ = కుతూహలముతో;

6-472-| **అజితుఁడవై** - అజితుడవు = జయింపరానివాడవు; ఐ = అయ్యి; **భక్తులచే** - భక్తుల్ = భక్తుల; చేన్ = చేత; **విజితుఁడైనాఁడవిపుడు** - విజితుడు = జయింపబడినవాడు; ఐనవాడవు = అయితివి; ఇపుడు = ఇప్పుడు; **వేడుక** - వేడుకన్ = వేడుకగా; వారున్ = వారుకూడ; విజితులు = జయింపబడిరి; **నీచేఁగోర్కులు** - నీ = నీ; చేన్ = వలన; కోర్కులు = కోరి; **భజియింపనివారు** - భజియింపని = కొలువని; వారున్ = వారు; **నిన్నుఁబడయుదురె** - నిన్నున్ = నిన్ను; పడయుదురే = పొందగలరా ఏమి; హరీ = ఆదిశేషుడా;

6-473-| నీ = నీ యొక్క; **విభవంబులీ** - విభవంబులు = వైభవములే; ఈ = ఈ; జగము = జగత్తు; నిండుట = సృష్టిచేతనిండుట; యుండుట = స్థితి; **నాశమొందుటల్** - నాశమున్ = లయము; ఒందిటల్ = పొందుటలు; నీ = నీ యొక్క; **విమలాంశజాతములునెమ్మి** - విమల = నిర్మలమైన; అంశ = అంశచేత; జాతములు = పుట్టినవి; నెమ్మి = కుతూహలముతో; జగంబు = జగత్తు; **సృజించువారలో** - సృజించు = సృష్టించెడి; వారలు = వారు; ఓ = ఓ; దేవ = భగవంతుడ; **భవద్గుణాంబుధులతీరముఁగానక** - భవత్ = నీ యొక్క; గుణ = సుగుణముల; అంబుధుల = సముద్రముల; తీరమున్ = హద్దును; కానక = చూడలేక; **యీశ** - ఈశ = భగవంతుడ; **బుద్ధితో** - బుద్ధి = బుద్ధి; తోన్ = తోటి; **వావిరిఁజర్చ** - వావిరిన్ = అత్యధికముగ; చర్చన్ = చర్చించుట; చేయుదురు = చేసెదరు; **వారికి** - వారి = వారి; కిన్ = కి; వారలు = వారు; **దొడ్డవారలై** - దొడ్డవారలు = గొప్పవారు; ఐ = అయ్యి;

6-474-| పరమాణువు = పరమాణువు (అతిచిన్నది); **మొదలుగఁగొని** - మొదలుగగొని = మొదలెట్టి; **పరమముదుదిగాఁగ** - పరమమున్ = పరము (అతిపెద్దది); తుది = వరకు; కాగన్ = కలిగిన; **మధ్యపరికీర్తనచే** - మధ్య = అంతర్భాగమునందు; పరికీర్తన = మిక్కిలి విస్తరించుట; చేన్ = వలన; **స్థిరుఁడవు** - స్థిరుడవు = శాశ్వతుడవు; **త్రయీవిదుఁడవై** - త్రయీ = వేదములు; విదుడవు = తెలిసినవాడు; ఐ = అయ్యి; **సరిసత్త్వాద్యంతమధ్యసదృశగతుఁడవై** - సరి = సమానముగ; సత్వ = జీవజాలమునకు; ఆది = పుట్టుక; అంత = మరణము; మధ్య = మనుగడలయందు; సదృశ = అంతర్యామిగ; గతుడవు = చరించెడివాడవు; ఐ = అయ్యి;

6-475-| **ఉర్వి** - ఉర్విన్ = భూలోకము; మొదలైన = మొదలగు; **యేడునొండొకటికంటె** - ఏడున్ = ఏడు (7); ఒండొంటికంటె = ఒకటికంటెనొకటి; **దశగుణాధికమై** - దశ = పది; గుణ = ల్లు; అధికము = ఎక్కువది; ఐ = అయ్యి; **యుండు** - ఉండు = ఉండును; **దానినండకోశమందురునాయండకోటి** - దానిన్ = దానిని; అండకోశము = అండకోశము; అందురు = అనెదరు; ఆ = ఆ; అండ = అండకోశములు; కోటిన్ = అనేకమును; **యెవ్వఁడందునణుమాత్రమగుననంతాఖ్యుఁడతఁడు** - ఎవ్వడి =

ఎవని; అందున్ = అందు; అణు = అణువు; మాత్రము = అంత; అగున్ = అగునో; అనంత = అనంతుడు; ఆఖ్యుడు = పేర ప్రసిద్ధుడు; అతడు = అతడు;

6-476-| **మఱియునొక్కచోట** - మఱియున్ = ఇంకను; ఒక్కచోటన్ = ఒక్కొక్కచోట; **విషయతృష్ణాపరులైన** - విషయ = విషయములందలి; తృష్ణ = లాలసయందు; పరులు = లగ్నమైనవారు; ఐన = అయిన; నరపశువులు = నరరూపజంతువులు; **పరతత్త్వంబవైన** - పరతత్త్వంబవు = పరతత్త్వమైనవాడవు; ఐన = అయిన; నిన్ను = నిన్ను; మాని = వదలి; **యైశ్వర్యకాములై** - ఐశ్వర్య = ఐశ్వర్యములను; కాములు = కోరువారు; ఐ = అయ్యి; తక్కిన = ఇతర; **దేవతల** - దేవతలన్ = దేవతలను; భజియింపుదురు = పూజించెదరు; **వారిచ్చు** - వారు = వారు; ఇచ్చు = ఇచ్చెడి; సంపదలు = సంపదలు; **రాజకులంబునుంబోలె** - రాజకులంబునున్ = రాజవంశముల; పోలెన్ = వలె; **వారలంగూడి** - వారలన్ = వారితో; కూడి = కూడి; **నాశంబునంబొందుచుండు** - నాశంబునన్ = నాశనమును; పొందుచుండు = పొందుచుండును; **విషయకామము** - విషయ = విషయములందు; కామము = ఆపేక్ష; లేని = లేనట్టి; **నిన్నుసేవించినవారు** - నిన్ను = నిన్ను; సేవించినవారు = కొలిచెడివారు; **వేఁచిన** - వేచిన = వేయించిన; **విత్తనంబునుంబోలె** - విత్తనంబునున్ = విత్తనము; పోలెన్ = వలె; **దేహాంతరోత్పత్తినొందకుండుదురు** - దేహాంతరోత్పత్తిన్ = పునర్జన్మను {దేహాంతరోత్పత్తి - దేహము (శరీరము) అంతర (మరియొకదానిలో) ఉత్పత్తి(పుట్టుట) , పునర్జన్మ}; ఒందకుండుదురు = పొందరు; **నిర్గుణుండవై** - నిర్గుణుండవు = త్రిగుణరహితుడవు; ఐ = అయ్యి; **జ్ఞానవిజ్ఞానరూపంబునొందియున్న** - జ్ఞాన = ఆత్మజ్ఞానము యొక్క; విజ్ఞాన = విజ్ఞానమే; రూపంబున్ = స్వరూపము; ఒందియున్న = పొందియున్నట్టి; నిన్ను = నిన్ను; **గుణసమేతునింగా** - గుణ = సుగుణములతో; సమేతునింగా = కూడినవానిగా; **జ్ఞానులు** - జ్ఞానులు = బుధులు; భావింపుదురు = భావించెదరు; నీ = నీ యొక్క; **భజనంబేరూపుననయిన** - భజనంబున్ = సేవ; ఏ = ఏ; రూపునన్ = రూపములోను; అయినన్ = ఐనప్పటికి; **మోక్షంబు** - మోక్షంబున్ = ముక్తిని; ప్రసాదించు = ఇచ్చును; **జితమతివైన** - జితమతివి = మనసును జయించినవాడవు; ఐన = అయిన; నీవు = నీవు; **భాగవతధర్మంబేప్రకారంబున** - భాగవత = భాగవతుల యొక్క ; ధర్మంబున్ = సిద్ధాంతములను; ఏ = ఏ; ప్రకారంబునన్ = విధముగ; **నిర్ణయించితివా** - నిర్ణయించితివి = నిర్ణయించినావో; ఆ = ఆ; **ప్రకారంబున** - ప్రకారంబునన్ = విధముగ; **సర్వోత్కృష్టుండవైన** - సర్వ = అందరికంటెను; ఉత్కృష్టుండవు = మేలుచేసెడివాడవు; ఐన = అయిన; నిన్ను = నిన్ను; సనత్కుమారాదులు = కుమారచతుష్కయము {సనత్కుమారాదులు - కుమార చతుష్కయము , 1సనకుడు 2సనందనుడు 3సనత్కుమారుడు 4సనత్సుజాతుడు}; **మోక్షంబుకొఱకు** - మోక్షంబున్ = ముక్తినొందుట; కొఱకున్ = కోసము; సేవించుచున్నారు = కొలచుచున్నారు; ఈ = ఈ; **భాగవతధర్మంబునందు** - భాగవత = భాగవతుల యొక్క ; ధర్మంబున్ = మార్గము; అందున్ = అందు; **జ్ఞానహీనుండొక్కండును** - జ్ఞాన = ఆత్మజ్ఞానము; హీనుండు = లేనివాడు; ఒక్కండును = ఒకడుకూడ; **లేఁడన్యకామ్యధర్మంబులందు** - లేడు = లేడు; అన్య = ఇతరమైన; కామ్యధర్మంబుల్ = కోరికలకైనధర్మముల; అందున్ = లో; **విషమబుద్ధిచేత** - విషమ = సమముగా ప్రసరించని; బుద్ధి = బుద్ధి; చేత = వలన; నేను = నేను; నీవు = నీవు; **నాకు** -

నా = నా; కున్ = కు; **నీకునని** - నీ = నీ; కున్ = కు; అని = అని; **వచియించుచున్నవాఁడధర్మనిరతుండై** - వచియించుచున్న = పలికెడి; వాడు = వాడు; అధర్మ = అధర్మమునందు; నిరతుండు = నిష్ఠగలవాడు; ఐ = అయ్యి; **క్షయించుచుండు** - క్షయించుచుండున్ = నశించుచుండును; **స్థావరజంగమప్రాణిసమూహంబునందు** - స్థావర = చరించలేని; జంగమ = చరించగలిగిన; ప్రాణి = జీవుల; సమూహంబున్ = సమూహముల; అందున్ = ఎడలను; **సమంబైన** - సమంబున్ = సమత్వముగలది; ఐన = అయిన; **భాగవతధర్మంబుల** - భాగవత = భాగవతుల యొక్క; ధర్మంబులన్ = మార్గములో; వర్తించుచున్న = నడచెడి; **మనుజునికి** - మనుజున్ = మానవున; కిన్ = కి; **భవద్దర్శనంబువలనఁబాపంబు** - భవత్ = నీ యొక్క; దర్శనంబు = దర్శించుట; వలనన్ = వలన; పాపంబు = పాపములు; క్షయించుట = నశించుట; **యేమి** - ఏమి = ఏమి; **చిత్రంబిపుడు** - చిత్రంబు = విచిత్రము; ఇపుడు = ఇప్పుడు; **భవత్పాదావలోకనంబున** - భవత్ = నీ యొక్క; పాద = పాదములను; అవలోకనంబునన్ = దర్శనమువలన; **నిరస్తాశుండనైతి** - నిరస్త = తిరస్కరింపబడిన; ఆశుండను = ఆపేక్షలుగలవాడను; ఐతి = అయితిని; **మూఢుండనయిన** - మూఢుండను = మూర్ఖుడను; అయిన = ఐన; **నాకుఁబూర్వకాలంబున** - నా = నా; కున్ = కు; పూర్వకాలంబున = ఇంతకుపూర్వము; **నారదుండనుగ్రహించి** - నారదుండు = నారదుడు; అనుగ్రహించి = కరుణించి; **భగవద్ధర్మంబు** - భగవత్ = భాగవత; ధర్మంబున్ = ధర్మమును; **దయచేసెనది** - దయచేసెన్ = దయతో ఇచ్చెను; అది = దానిని; **నేఁడు** - నేడు = ఇప్పుడు; **నాకు** - నా = నా; కున్ = కు; **వరదుండవయిన** - వరదుండవు = వరములనిచ్చెడివాడవు; అయిన = అయిన; **నీకతంబున** - నీ = నీ; కతంబునన్ = వలన; **దృష్టంబయ్యె** - దృష్టంబు = నిరూపింపబడినది; అయ్యె = అయినది; **ఖద్యోతంబులచేత** - ఖద్యోతంబులు = మిణుగురుల; చేతన్ = చేత; సూర్యుండు = సూర్యుడు; **గోచరుండుగానిమాడ్కి** - గోచరుండు = తెలియబడనివాడు; కాని = కానట్టి; మాడ్కిన్ = విధముగనే; **జగదాత్మకుండవయిన** - జగత్ = భువనమే; ఆత్మకుండవు = తానైనవాడవు; అయిన = ఐన; **నీమహత్త్వంబు** - నీ = నీ యొక్క ; మహత్వంబు = గొప్పదనము; **మనుజులచేతనాచరింపబడి** - మనుజుల = మానవులచేత; ఆచరింపబడి = అనుసరింపబడి; **ప్రసిద్ధంబైనదిగాదు** - ప్రసిద్ధంబు = ప్రసిద్ధమైనది; కాదు = కాదు; **అందుత్పత్తి** - అందున్ = అట్టి; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; లయ = లయములకు; **కారణుండవై** - కారణుండవు = కారణమైనవాడవు; ఐ = అయ్యి; **భగవంతుండవైన** - భగవంతుండవు = భగవంతుడవు; ఐన = అయిన; **నీకు** - నీ = నీ; కున్ = కు; **నమస్కరించెద** - నమస్కరించెదన్ = నమస్కరించెదను; అని = అని పలికి; మఱియును = ఇంకను;

6-477-| అరయ = కోరి; **బ్రహ్మాదులెవ్వనిననునయించి** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులు = మొదలగువారు; ఎవ్వని = ఎవనిని; అనునయించి = స్తుతించి; **భక్తియుక్తుల** - భక్తి = భక్తి యనెడి ; యుక్తులన్ = ఉపాయములచేత; **మనమునఁబ్రస్తుతింతురవని** - మనమునన్ = మనసులో; ప్రస్తుతింతురు = కీర్తించెదరు; అవనిన్ = భూమిపైన; **యెవ్వనితలమీఁదనావగింజఁ** - ఎవ్వని = ఎవని యొక్క; తల = శిరస్సు; మీద = పైన; ఆవగింజన్ = ఆవగింజ; **బోలునా** - పోలున్ = వలెనుండునో; ఆ = ఆ; **వేయుశిరములభోగిఁగొల్తు** - వేయుశిరములభోగిన్ = ఆదిశేషుని {వేయుశిరములభోగి - వేయు (వెయ్యి (1,000)) శిరముల (తలల) భోగి (పడగలవాడు, భోగించువాడు), ఆదిశేషుడు}; కొల్తు = కొలచెదను;

6-478-| ఈ = ఈ; విధమున = విధముగ; **వినుతింపఁగనా** - వినుతింపగన్ = స్తుతించగా; ఆ = ఆ; **విద్యాధరులభర్తకనియెననంతుండో** - విద్యాధరుల = విద్యాధరుల; భర్త = నాయకుని; కిన్ = కి; అనియెన్ = పలికెను; అనంతుండు = ఆదిశేషుడు; ఓ = ఓ; **విమలబుద్ధి** - విమల = నిర్మలమైన; బుద్ధి = బుద్ధిగలవాడ; **నీదగు** - నీది = నీది; అగున్ = అయిన; **ధీవిభవంబునకు** - ధీ = బుద్ధి; విభవంబున్ = గొప్పదనమున; కున్ = కు; **మెచ్చితింబ్రియమారన్** - మెచ్చితిన్ = మెచ్చుకొనుచున్నాను; ప్రియము = ఇష్ట; ఆరన్ = పూర్వకముగా;

6-479-| అరయ = కోరి; **నారదుండునంగిరసుండునుదత్త్వమొసఁగినారు** - నారదుండున్ = నారదుడు; అంగిరసుండునున్ = అంగిరసుడు; తత్త్వమున్ = తత్త్వజ్ఞానమును; ఒసగినారు = ప్రసాదించిరి; **దానికతన** - దాని = దాని; కతన = కారణముచేత; **నన్నుఁజూడఁగల్గె** - నన్నున్ = నన్ను; చూడన్ = దర్శించ; కల్గె = సాధ్యమైనది; **నాభక్తి** - నా = నా యెడల; భక్తి = భక్తి; **మదిఁగల్గె** - మదిన్ = మనసులో; కల్గె = పుట్టెను; **నాపథంబు** - నా = నా యొక్క; పథంబున్ = మార్గము; **నీకు** - నీ = నీ; కున్ = కు; **నమ్మఁగలిగె** - నమ్మన్ = నమ్మిక; కలిగి = కలిగినది;

6-480-| పూని = ధరించి; **నారూపంబు** - నా = నా యొక్క; రూపంబున్ = స్వరూపము; **భూతజాలంబులు** - భూత = జీవుల; జాలంబులున్ = సమూహములు; **భూతభావనుఁడనేఁబొందుపడఁగ** - భూత = జీవులను; భావనుడన్ = నిర్దేశించెడివాడను; ఏన్ = నేను; పొందుపడగ = అనుకూలముగ; **బ్రహ్మంబు** - బ్రహ్మంబున్ = పరబ్రహ్మమును; **మఱియు** - మఱియున్ = ఇంకను; **శబ్దబ్రహ్మమును** - శబ్దబ్రహ్మమునున్ = శబ్దబ్రహ్మమును; **శాశ్వతంబైన** - శాశ్వతంబు = శాశ్వతము; ఐన = అయిన; **తనువులుదగిలె** - తనువులున్ = దేహములు; తగిలెను = కలిగినవి; **నాకునఖిలలోకంబులు నునుగతంబై** - నా = నా; కున్ = కు; అఖిల = సర్వ; లోకంబులున్ = లోకములు; అనుగతంబు = అనుసరించునవి; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; లోకంబు = లోకములు; **నాయందు** - నా = నా; అందున్ = లోన; **జోకఁజెందు నుభయంబు** - జోకజెందు = అందగించును; ఉభయంబున్ = రెండును (2) (బ్రహ్మశబ్దబ్రహ్మలు); **నాయందునభిగతంబై** - నా = నా; అందున్ = లో; అభిగతంబున్ = పొందబడినవి; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **యభిలీనమయ్యె నయ్యుభయమందు** - అభిలీనంబు = మిక్కిలి లీనమైపోయినవి; ఆ = ఆ; ఉభయము = రెంటి (2); అందున్ = లోను;

6-480.1-| **వెలయనిద్రించువాఁడాత్మ** - వెలయన్ = ప్రసిద్ధముగా; నిద్రించువాడు = నిద్రించెడివాడు; ఆత్మన్ = తనలో; **విశ్వమెల్లజూచి** - విశ్వము = జగత్తు; ఎల్లన్ = అంతటియందు; చూచి = చూసి; మేల్కాంచి = నిద్రనుండిలేచి; **తానొక్కచోటివానిఁగా** - తాను = తను; ఒక్క = ప్రస్తుత; చోటిన్ = ప్రదేశములో యున్న; వానిగా = వాడినిగా; **వివేకించు** - వివేకించున్ = తెలిసుకొను; **మాడ్కినీ** - మాడ్కిన్ = విధముగ; జీవితేశ = భగవంతుని {జీవితేశుడు - జీవితమునకు ఈశుడు(ప్రభువు), భగవంతుడు}; **మాయ** - మాయన్ = మాయను; దిగనాడి = విడిచిపెట్టి; **పరమధర్మంబుఁదెలియు** - పరమధర్మంబున్ = పరమధర్మమును; తెలియు = తెలియును;

6-481-| నిద్రవోవు = నిద్రించెడి; **వేళ** - వేళన్ = సమయములో; **నిరతుఁడై** - నిరతుడు = మిక్కిలిఆపేక్షగలవాడు; ఐ = అయ్యి; **దేహిదానెట్టి** - దేహి = జీవుడు; తాన్ = తను; ఎట్టి = ఎటువంటి; **గుణముచేతనింద్రియములఁగడచినట్టి** - గుణము = గుణముల; చేత = వలన; ఇంద్రియములన్ = ఇంద్రియములను; కడచిన = దాటిన; అట్టి = అటువంటి; **సుఖముఁగనునట్టి** - సుఖమున్ = సుఖమును; కనున్ = చూచునో; అట్టి = అటువంటి; **బ్రహ్మంబుఁగడిమి** - బ్రహ్మంబున్ = బ్రహ్మమును; కడిమిన్ = చివరకు; **మెఱయ** - మెఱయన్ = ప్రకాశముగా; **నన్నుఁగానెఱుంగు** - నన్నున్ = నన్ను; కాన్ = అగునట్లు; ఎఱుంగున్ = తెలియుము;

6-482-| **స్వప్నమందునెట్లు** - స్వప్నము = కల; అందున్ = లో; ఎట్లు = ఏ విధముగ; **సంచారమొనరించు** - సంచారము = సంచరించుటను; ఒనరించున్ = చేయునో; మేలుకాంచి = నిద్రలోలేచి; **దృష్టమోలిసెఱఁగునుభయమెఱుఁగునట్టి** - దృష్టమున్ = చూడబడినదానిని; ఓలిన్ = క్రమముగ; ఎఱుగున్ = తెలియును; ఉభయమున్ = రెండును (2) (కలలోది మెలుకవలోది); ఎఱుగున్ = తెలియు; అట్టి = అట్టి; **యుత్తమజ్ఞానంబు** - ఉత్తమ = ఉత్తమమైన; జ్ఞానంబున్ = తత్త్వజ్ఞానము; **తత్త్వమట్టిదైన** - తత్త్వమున్ = తత్త్వజ్ఞానము; అట్టిది = అటువంటిది; ఐన = అయినట్టి; **తలఁపు** - తలపు = భావము; నేను = నేను;

6-483-| **అరయంగనెవ్వనికలవిగానట్టి** - అరయగన్ = తరచిచూసిన; ఎవ్వని = ఎవని; కిన్ = కిని; అలవి = సాధ్యము; కానట్టి = కానిది; **యీా** - ఈ = ఈ; సలలిత = చక్కదనముగలది; **మానుషజాతిఁబుట్టి** - మానుష = మానవ; జాతిన్ = జాతిలో; పుట్టి = జన్మించి; **యాత్మతత్త్వజ్ఞాన** - ఆత్మ = పరమాత్మ యొక్క ; తత్త్వజ్ఞాన = తత్త్వజ్ఞానము; **హతుఁడైనవానికిఁగలుగునె** - హతుడు = నశించినవాడు; ఐన = అయినట్టి; వాని = వాని; కిన్ = కి; కలుగునె = పొందునా ఏమి; **యెందు** - ఎందున్ = ఎక్కడైనా; **సుఖంబొకింత** - సుఖంబున్ = సుఖము; ఒకింత = కొంచమైనను; **వెలయఁబ్రవృత్తి** - వెలయన్ = ప్రసిద్ధముగ; ప్రవృత్తి = కర్మమార్గము; నివృత్తి = ముక్తి; **మార్గంబుల** - మార్గంబులన్ = మార్గములలో; **సుఖదుఃఖచయముల** - సుఖ = సుఖములు; దుఃఖ = దుఃఖముల; చయములన్ = సమూహములను; **సొరిదిఁదెలిసి** - సొరిదిని = క్రమముగ; తెలిసి = తెలిసికొని; పనిచెడి = నియోగించిన; **సంకల్పఫలమూలమునఁబాఱు** - సంకల్ప = సంకల్పముల; ఫల = ఫలితముల; మూలమునన్ = కొరకు; పాఱు = పరుగులుతీయును; కడు = మిక్కలి; **సుఖదుఃఖ మోక్షములకొఱకు** - సుఖ = సుఖములు; దుఃఖ = దుఃఖములు; మోక్షముల = మోక్షముల; కొఱకున్ = కోసము;

6-483.1-| **దంపతిక్రియామతంబు** - దంపతిక్రియ = దాంపత్యజీవన; మతంబున్ = విధానమును; వర్తింతురు = ప్రవర్తించెదరు; **దాన** - దానన్ = దానివలన; **మోక్షమేల** - మోక్షము = ముక్తిపథము; ఏల = ఎందులకు; దక్కి = లభించి; **యుండునఖిల** - ఉండున్ = ఉండును; అఖిల = సర్వ; **దుఃఖహేతువయిన** - దుఃఖ = దుఃఖములకు; హేతువు = కారణభూతము; అయిన = అయిన; **యీా** - ఈ = ఈ; **కర్మంబునెఱిఁగి** - కర్మంబున్ = కర్మమార్గము; ఎఱిగి = తెలిసి; **నన్నుఁదలఁపరిచ్చలోన** - నన్నున్ = నన్ను; తలపరు = స్మరించరు; ఇచ్చ = కోరికల; లోనన్ = అందు;

6-484-| **మఱియు** - మఱియున్ = ఇంకను; **విజ్ఞానాభిమానులైన** - విజ్ఞాన = విజ్ఞానమునందు; అభిమానులు = ఆపేక్షగలవారు; ఐన = అయిన; **మనుష్యులకునతిసూక్ష్మంబైన** - మనుష్యుల్ = మానవులు; కున్ = కు; అతి = మిక్కిలి; సూక్ష్మంబు = సూక్ష్మమైనది; ఐన = అయిన; **యాత్మగతి** - ఆత్మగతి = తత్త్వమార్గము; **నిజస్థానత్రయలక్షణంబునం జతుర్థాంశంబునెఱింగి** - నిజ = తనయొక్క; స్థానత్రయ = అవస్థాత్రయము యొక్క {అవస్థాత్రయము - 1జాగ్రత్ 2స్వప్న 3సుషుప్తి}; లక్షణంబునన్ = తత్త్వములను; చతుర్థాంశంబు = పరమపదము, తురీయమును; ఎఱింగి = తెలిసికొని; **యైహికాముష్మిక** - ఐహిక = ఇహలోకపు; ఆముష్మిక = పరలోకపు; **విషయంబులచేతను** - విషయంబుల = విషయముల; చేతను = వలన; **వివేకబలంబులచేతను** - వివేక = యుక్తాయుక్తజ్ఞానము యొక్క; బలంబుల = శక్తుల; చేతను = వలన; **నియుక్తుండై** - నియుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **జ్ఞానవిజ్ఞానసంతృప్తుండైన** - జ్ఞాన = పరతత్త్వము; విజ్ఞాన = విజ్ఞానములచే; సంతృప్తుండు = సంతుష్టుండు; ఐన = అయిన; పురుషుండు = పురుషుడు; **నాకు** - నా = నా; కున్ = కు; **భక్తుండగునీ** - భక్తుండు = భక్తుడు; అగున్ = అగును; ఈ = ఈ; **విధంబులుగలవారలు** - విధంబులు = విధములు; కల = ఉన్నట్టి; వారు = వారు; **యోగనైపుణ్యబుద్ధిగలవారలునై** - యోగ = యోగము యొక్క; నైపుణ్య = నిపుణతగల; బుద్ధి = బుద్ధి; కల = కలిగిన; వారలున్ = వారు; ఐ = అయ్యి; **స్వార్థంబయిన** - స్వార్థంబు = ఆత్మజ్ఞానమే ప్రయోజనముగాగలది; అయిన = అయిన; **యాత్మచేతంబరమాత్మనుదెలియుచుందురు** - ఆత్మ = ఆత్మ; చేతన్ = వలన; పరమాత్మను = పరమాత్మను; తెలియుచుందురు = తెలిసికొనుచుందురు; **నీవునీ** - నీవున్ = నీవుకూడ; ఈ = ఈ; **క్రమంబునమద్భక్తిశ్రద్ధాపరుండవై** - క్రమంబునన్ = విధముగనే; మత్ = నా యొక్క; భక్తి = భక్తి యందు; శ్రద్ధా = శ్రద్ధతో; పరుండవు = నిష్టగలవాడవు; ఐ = అయ్యి; **విజ్ఞానసంపన్నంబులైన** - విజ్ఞాన = విజ్ఞానముచే; సంపన్నంబులు = అతిశయించినవి; ఐన = అయిన; **వాక్కులచేత** - వాక్కుల = పలుకుల; చేత = వలన; **నన్ను** - నన్నున్ = నన్ను; **స్తోత్రంబుచేసి** - స్తోత్రంబున్ = స్తుతించుట; చేసి = చేసి; **ముక్తుండవైతివని** - ముక్తుండవు = ముక్తిచెందినవాడవు; ఐతివి = అయినావు; అని = అని; **యా** - ఆ = ఆ; **శేషభగవంతుండు** - శేష = ఆదిశేషుడు యైన; భగవంతుడు = భగవంతుడు; **విద్యాధరపతి** - విద్యాధర = విద్యాధర; పతి = నాయకుడు; **యైన** - ఐన = అయిన; **చిత్రకేతుంబలికి** - చిత్రకేతున్ = చిత్రకేతునికి; పలికి = చెప్పి; **యతనికదృశ్యుండైపోయె** - అతని = అతని; కిన్ = కి; అదృశ్యుండు = అంతర్ధానుండు; ఐపోయె = ఐపోయెను; **ఏదిక్కున** - ఏ = ఏ; దిక్కునన్ = దిక్కునందైతే; **సర్వాత్మకుండైన** - సర్వాత్మకుండు = సర్వ ఆత్మలలోను యుండెడివాడు; ఐన = అయిన; **యనంతుండంతర్ధానంబునొందెనాదిక్కునకు** - అనంతుండు = శేషుడు; అంతర్ధానంబు = అదృశ్యము; ఒందెన్ = ఆయెనో; ఆ = ఆ; దిక్కున్ = వైపున; కున్ = కు; **విద్యాధరభర్త** - విద్యాధర = విద్యాధరుల; భర్త = నాయకుడు; నమస్కరించి = నమస్కరించి; **గగనచరుండై** - గగనచరుండు = ఆకాశమార్గమున వెళ్ళువాడు; ఐ = అయ్యి; చని = వెళ్ళి; **లక్షలసంఖ్యలైన** - లక్షల = లక్షలకొలది; సంఖ్యలు = సంఖ్యలు; ఐన = అయిన; **దివ్యవర్షంబులవ్యాహతబలేంద్రియుండై** - దివ్యవర్షంబులు = దివ్యసంవత్సరములు {దివ్య సంవత్సరములు - 360 మానవ సంవత్సరములు}; అవ్యాహత = అడ్డులేని; బల = బలము; ఇంద్రియుండు = ఇంద్రియపటుత్వములుగలవాడు; ఐ = అయ్యి; **పరమయోగిపురుషులును** - పరమ = అత్యుత్తమమైన; యోగి = యోగి; పురుషులును = పుంగవులు;

**దివ్యమునీంద్రులును** - దివ్య = దేవతా; ముని = మునులలో; ఇంద్రులును = శ్రేష్ఠులును; సిద్ధ = సిద్ధులు; చారణ = చారణులు; గంధర్వులును = గంధర్వులు; వినుతి = స్తోత్రము; **చేయంగులద్రోణాదిశైలంబులను** - చేయన్ = చేయుచుండగా; కుల = కులపర్వతము; ద్రోణ = ద్రోణాచలము; ఆది = మొదలైన; శైలంబులను = పర్వతములను; **రమ్యప్రదేశంబులను** - రమ్య = మనోహరమైన; ప్రదేశంబులను = ప్రదేశములను; **సంకల్పసిద్ధప్రదేశంబులను** - సంకల్ప = సంకల్పములు; సిద్ధ = సిద్ధించెడి; ప్రదేశంబులను = ప్రదేశములను; వినోదించుచు = విహరించెను; **శ్రీనారాయణదత్తంబగు** - శ్రీ = శుభకరుడైన; నారాయణ = విష్ణుమూర్తిచే; దత్తంబున్ = ఇవ్వబడినది; అగు = అయిన; **దివ్యవిమానంబునందుఁజరియించుచునుండి** - దివ్య = దివ్యమైన; విమానంబున్ = విమానము; అందున్ = అందు; చరియించుచునుండి = తిరుగుతుండి;

6-485-| ఆడించున్ = ఆడించును; హరి = నారాయణుని; **దివ్యనాటకగుణవ్యాపారనృత్యంబులంబాడించున్** - దివ్య = దివ్యమైన; నాటక = నాటకములు; గుణ = గుణములు; వ్యాపార = వర్తనల గురించిన; నృత్యంబులన్ = నృత్యములను; పాడించున్ = పాడించును; **జలజాతనేత్రబిరుదప్రఖ్యాతగీతంబులంగూడించున్** - జలజాతనేత్ర = నారాయణుని {జలజాతనేత్రుడు - జలజాతము (పద్మముల)వంటి నేత్రములుగలవాడు, విష్ణువు}; బిరుద = వైభవములను తెలిపెడి; ప్రఖ్యాత = ప్రసిద్ధమైన; గీతంబులన్ = పాటలను; కూడించున్ = కలిగించును; **సతతంబు** - సతతంబున్ = ఎల్లప్పుడు; **జిహ్వాలతుదిన్** - జిహ్వల = నాలుకల; తుదిన్ = చివరలయందు; **గోవిందనామావళుల్** - గోవింద = గోవిందుని; నామ = నామముల; ఆవళున్ = సమూహములను; **క్రీడంగిన్నర** - క్రీడన్ = లీలలుగా; కిన్నర = కిన్నరలు; యక్ష = యక్షులు; **కామినులచేఁగృష్ణార్పితస్వాంతుఁడై** - కామినుల్ = స్త్రీల; చేన్ = చేత; కృష్ణ = కృష్ణునికి; అర్పిత = సమర్పింపబడిన; స్వాంతుడు = మనసుగలవాడు; ఐ = అయ్యి;

6-486-| **వాసించునాత్మఁబో** - వాసించున్ = వసించును; ఆత్మన్ = తనలో; పో = అవశ్యము; **వైష్ణవజ్ఞానంబునాశించు** - వైష్ణవ = వైష్ణవధర్మమునకుచెందిన; జ్ఞానంబున్ = జ్ఞానమును; ఆశించున్ = కోరుకొనును; **భాగవతార్చనంబు** - భాగవత = భగవంతుని యొక్క ; అర్చనంబున్ = పూజలను; **భూషించునే** - భూషించున్ = కొనియాడుచుండును; ఏ = ఏ; **ప్రొద్దుఁబుండరీకాక్షుని** - ప్రొద్దున్ = వేళనైనను; పుండరీకాక్షుని = నారాయణుని {పుండరీకాక్షుడు - పుండరీకములు (తెల్లకలువలు) వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; **భాషించు** - భాషించున్ = చెప్పుచుండును; **హరికథాప్రౌఢి** - హరి = నారాయణుని; కథా = కథలను; ప్రౌఢి = నేర్పరితనము; మెఱసి = అతిశయించి; **ఘోషించు** - ఘోషించున్ = చాటించుచుండును; **హరినామగుణనికాయంబులు** - హరి = నారాయణుని; నామ = నామములు; గుణ = సుగుణముల; నికాయంబులున్ = సమూహములను; **పోషించుఁబరతత్త్వబోధమరసి** - పోషించున్ = పెంచుకొనుచుండును; పరతత్త్వ = పరమాత్మనుగూర్చిన; బోధము = జ్ఞానమును; అరసి = తెలిసికొనుచు; **సేవించు** - సేవించున్ = కొలుచును; **శ్రీకృష్ణసేవకనికరంబు** - శ్రీకృష్ణ = శ్రీకృష్ణుని; సేవక = భక్తుల; నికరంబున్ = సమూహములను; **సుఖమునఁజేయునీశునకు** - సుఖమునన్ = చక్కగా; చేయున్ = చేయును; ఈశున్ = భగవంతుని; కున్ = కి; బలులు = ప్రసాదములు;

6-486.1-| **పాడుఁబాడించు** - పాడున్ = పాడును; పాడించున్ = పాడించును; వైకుంఠభర్త = నారాయణుని {వైకుంఠభర్త - వైకుంఠమునకు భర్త (ప్రభువు) , విష్ణువు}; నటన = లీలలు; రూప = స్వరూపములు; వర్తన = నడవడికలు; గుణ = సుగుణముల; **నామదీపితోరు** - నామ = నామములుతో; దీపిత = ప్రకాశించెడి; ఉరు = గొప్ప; **గీతజాతప్రబంధ సంగీతవిధుల** - గీత = గీతముల; జాత = సమూహములను; ప్రబంధ = ప్రబంధములను; సంగీత = పాటల; విధులన్ = విధానములందు; **కేశవప్రీతిగాఁజిత్రకేతుఁడపుడు** - కేశవ = నారాయణుని; ప్రీతిగా = ఇష్టమగునట్లుగా; అపుడు = అప్పుడు;

6-487-| **హరిఁగీర్తించుచునల్లనల్ల** - హరిన్ = నారాయణుని; కీర్తించుచున్ = శ్లాఘించుచు; అల్లనల్లన్ = మెల్లిమెల్లిగా; **మదిలోనబ్జాక్షు** - మదిలోన్ = మనసులో; అబ్జాక్షున్ = నారాయణుని; **సేవించుచుంబరమానందమునొందుచున్** - సేవించున్ = కొలుచుచు; పరమానందమున్ = పరమానందమును; ఒందుచున్ = పొందుచు; **జగములంబ్రఖ్యాతి** - జగములన్ = లోకములలో; ప్రఖ్యాతిన్ = ప్రసిద్ధిని; వర్తించుచున్ = తిరుగుతుండి; **సురరాజోపమమూర్తి** - సురరాజ = దేవేంద్రునితో; ఉపమ = పోల్చదగిన; మూర్తిన్ = స్వరూపముతో; **యక్షగణముల్** - యక్ష = యక్షుల; గణముల్ = సమూహములు; సొంపార = చక్కగా; **విద్యాధరాప్సరసల్** - విద్యాధర = విద్యాధరులు; అప్సరసల్ = అప్సరసలు; **గొల్వఁగఁబాడఁగా** - కొల్వగాన్ = సేవించుచుండగా; పాడగా = కీర్తించుచుండగా; సితగిరి = కైలాసపర్వతపు {సితగిరి - సిత (తెల్లని) గిరి (పర్వతము), కైలాసపర్వతము}; **ప్రాంతంబునన్నేగుచున్** - ప్రాంతంబునన్ = ప్రదేశమునందు; ఏగుచున్ = వెళ్ళుచు;

6-488-| ఆ = ఆ; **విద్యాధరభర్తగాంచె** - విద్యాధర = విద్యాధరుల; భర్త = నాయకుడు; కాంచెన్ = చూచెను; **హరనీహారామృతాహాసమున్** - హర = పరమశివుని; నీహార = మంచువంటి; అమృత = అమృతమువంటి; ఆహాసమున్ = చిరునవ్వులుగలది; **శ్రీవిభ్రాజితమున్** - శ్రీ = శుభకరమైన; విభ్రాజితమున్ = మిక్కిలి ప్రకాశించుతున్నది; **నిరస్తగిరిజాసేవాగతాయాసమున్** - నిరస్త = పోగొట్టబడిన; గిరిజా = పార్వతీదేవి; సేవా = సేవ చేయుట వలన; ఆగత = వచ్చిన; ఆయాసమున్ = ప్రయాసలుగలది; **దేవానీకవికాసమున్** - దేవ = దేవతలు; అనీక = సర్వులకు; వికాసమున్ = వికాసమునిచ్చునది; **శుభమహాదేవాంఘ్రిసంవాసమున్** - శుభ = శుభమైన; మహాదేవ = పరమశివుని; అంఘ్రి = పాదముల; సంవాసమున్ = చక్కటి నివాసము; **భూవిఖ్యాతవిలాసముంద్రిభువనీ** - భూ = భూలోకమంతను వ్యాపించిన; విఖ్యాత = యశస్సు యొక్క; విలాసమున్ = శోభగలది; త్రిభువనీ = ముల్లోకములను; **పూతంబుఁగైలాసమున్** - పూతంబున్ = పవిత్రముచేసెడిది అగు; కైలాసమున్ = కైలాసపర్వతమును;

6-489-| ఆ = ఆ; **రజతభూధరంబున** - రజతభూధరంబునన్ = కైలాసపర్వతమునందు {రజతభూధరము - రజత (వెండి, తెల్లని) భూధరము (కొండ) , కైలాసపర్వతము}; **నీరేజభవామరాది** - నీరేజభవ = బ్రహ్మదేవుడు {నీరేజభవుడు - నీరేజము(పద్మము)నందు భవ(పుట్టినవాడు), బ్రహ్మ}; అమర = దేవతలు; ఆది = మొదలగువారి; **నికరముగొల్వంబేరోలగముననుండిన** - నికరము = సమూహములు; కొల్వన్ = సేవించుచుండగా; పేరు = పెద్ద, గొప్ప;

ఓలగమునన్ = సభలో; ఉండిన = కొలువుతీరిన; **గౌరీయుతుఁడయిన** - గౌరీ = పార్వతీదేవితో; యుతుడు = కలిసి యున్నవాడు; అయిన = ఐన; **హరునిఁగనియె** - హరునిన్ = శంకరుని; కనియెన్ = దర్శించెను; నరేంద్రా = రాజా;

6-490-| **తనదగురూపమింతయునేనిదెలియక** - తనది = తనది; అగు = అయిన; రూపము = స్వరూపము; ఇంతయునేని = కొంచముకూడ; తెలియక = తెలియకుండగనే; **వాదంబుచేసెడు** - వాదంబున్ = వాదములను; చేసెడున్ = చేయుచున్నవి; **వేదరవముఁగరుణావలోకనాకాంక్షితులై** - వేద = వేదముల; రవమున్ = శబ్దము; కరుణ = దయతో కూడిన; అవలోకన = చూపుల; ఆకాంక్షితులు = అపేక్షించెడివారు; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **బ్రహ్మాదిసనకసంప్రణుతిరవము** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలు; సనక = సనకాదుల యొక్క; సంప్రణుతి = చక్కటి స్తోత్రముల; రవమున్ = శబ్దములు; **సారశివానందసల్లాపములనొప్పు** - సార = సారవంతములైన; శివ = పరమశివుని గూర్చిన, శుభమైన; ఆనంద = ఆనందపు; సల్లాపములన్ = సంభాషణములతో; ఒప్పు = ఒప్పుచుండెడి; **ప్రమథగణాళి** - ప్రమథగణ = ప్రమథగణముల; ఆళి = సమూహములయొక్క; **యార్భటరవము** - ఆర్భట = ఆర్భాటముల; రవమున్ = శబ్దములు; **డమరుమృదంగాది** - డమరు = డమరుకలు; మృదంగ = మృదంగములు; ఆది = మొదలగువాని; **ఢమఢమధ్వనితోడి** - ఢమఢమ = ఢమఢమమనియెడి; ధ్వని = శబ్దము; తోడి = తోటి; **పటుభృంగినాట్య** - పటు = బహుచక్కని; భృంగి = భృంగి యొక్క {భృంగి - శివుని ప్రమథగణములలో ఒకడు }; నాట్య = నాట్యముల; **విస్ఫారరవము** - విస్ఫార = మిక్కిలి అధికమైన; రవమున్ = శబ్దములు;

6-490.1-| **మానుగాఁజామరులు** - మానుగా = మనోజ్ఞముగా; చామరులు = చామరములను; వీచు = వీచెడి; **మాతృకాది** - మాతృక = మాతృకలు; ఆది = మొదలగు; **కామినీజనమహితకంకణరవంబు** - కామినీజన = స్త్రీల; మహిత = గొప్ప; కంకణ = చేతి కంకణముల; రవంబున్ = శబ్దములు; **మెండుఁజెలఁగంగఁగన్నుల** - మెండున్ = మిక్కిలిగా; చెలగంగన్ = చెలరేగుచుండగ; కన్నుల = కన్నులకు; **పండువయ్యెఁగొండరాచూలిపెనిమిటి** - పండువ = పండుగ; అయ్యెన్ = అయ్యెను; కొండరాచూలిపెనిమిటి = పరమశివుని {కొండరాచూలిపెనిమిటి - కొండ (పర్వత) రా(రాజు) చూలి(పుత్రిక యైన పార్వతి) యొక్క పెనిమిటి(భర్త)}; నిండుకొల్వు = నిండైనకొలువు;

6-491-| ఇట్లు = ఈ విధముగ; **బ్రహ్మాదిసురనికరసేవితుండై** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగు; సుర = దేవతల; నికర = సమూహములచే; సేవితుండు = కొలిచెడివాడు; ఐ = అయ్యి; **యూరుపీఠంబుననున్న** - ఊరు = తొడలు యనెడి; పీఠంబునన్ = పీఠముపైన; ఉన్న = ఉన్నట్టి; **భవానింగౌగిటంజేర్చుకొని** - భవానిన్ = పార్వతీదేవితో; కౌగిటన్ = కౌగిట్లో; చేర్చుకొని = చేర్చుకొని; **యొడ్డోలగంబుననున్న** - ఒడ్డోలగంబునన్ = నిండుసభలో {ఒడ్డోలగము - ఒడ్డు (నిండైన) ఓలగము (సభ)}; ఉన్న = ఉన్నట్టి; **పరమేశ్వరుంజూచి** - పరమేశ్వరున్ = శంకరుని; చూచి = చూసి; చిత్రకేతుండు = చిత్రకేతుడు; పకపక = పకపక యని; నగి = పరిహసించి; **యద్దేవి** - ఆ = ఆ; దేవి = పార్వతీదేవి; **వినుచుండనిట్లనియె** - వినుచుండన్ = వినుచుండగ; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-492-| కొమరొప్పఁగా - కొమరు = మనోజ్ఞము; ఒప్పగా = ఒప్పుతుండగ; లోకగురుఁడునుగడలేని - లోక = లోకములకు; గురుడునున్ = పెద్దవాడు; కడలేని = అనంతమైన; ధర్మస్వరూపంబుఁదాన - ధర్మ = ధర్మము యొక్క; స్వరూపంబున్ = స్వరూపమును; తాన = తను; యగుచు - అగుచున్ = అగుచు; జడలు = జటలు; ధరించియు - ధరించియున్ = ధరించి; సరిలేనితపమునఁబొడవైన - సరిలేని = సాటిలేని; తపమునన్ = తపస్సుచేత; పొడవు = గొప్పవారు; ఐన = అయిన; యీ - ఈ = ఈ; యోగిపుంగవులును - యోగి = యోగులలో; పుంగవులును = శ్రేష్ఠులు; బ్రహ్మవాదులుఁగొల్వ - బ్రహ్మవాదులున్ = వేదవిజ్ఞానులు; కొల్వ = సేవించుతుండగ; భాసిల్లు = ప్రకాశించెడి; కొల్వులో - కొల్వు = సభ; లోన్ = అందు; మిథునరూపంబున - మిథున = దంపతుల; రూపంబునన్ = వలె; మెలఁతతోడఁబ్రాకృతుండునుబోలె - మెలత = భార్య; తోడన్ = తోటి; ప్రాకృతుండునున్ = సామాన్యుని; పోలెన్ = వలె; బద్ధానురాగుఁడై - బద్ధానురాగుండు = ప్రేమతోవివశుండు; ఐ = అయ్యి; లాలితుండయ్యె - లాలితుండు = లాలించుచున్నవాడు; ఐ = అయ్యి; నిర్లజ్జతనిటనకట - నిర్లజ్జతన్ = సిగ్గులేకుండగా; ఇటన్ = ఇక్కడ;

6-492.1-| ప్రకృతిపురుషుఁడైనఁదానేకాంతమందు - ప్రకృతి = ప్రకృతి; పురుషుడున్ = పురుషుడును; ఐనన్ = అయినను; తాను = తను; ఏకాంతము = ఏకాంతము; అందున్ = లో; సతులతోడనలరుఁగాని - సతుల = భార్యల; తోడన్ = తోటి; అలరు = సంతోషించును; కాని = కాని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; ధర్మసభలనింతులతోఁగూడి - ధర్మసభలన్ = ధర్మసభలందు; ఇంతుల = స్త్రీల; తోన్ = తోటి; కూడి = కలిసియుండి; పరిఢవింపలేఁడు - పరిఢవింపన్ = అతిశయించ; లేడు = లేడు; భ్రాంతినొంది - భ్రాంతిన్ = భ్రమలో; ఒంది = పడిపోతూ;

6-493-| అనవిని - అనన్ = అనగా; విని = విని; సర్వేశ్వరుఁడాతనినేమియుననక - సర్వేశ్వరుడు = పరమేశ్వరుడు; ఆతనిన్ = అతనిని; ఏమియున్ = ఏమి; అనక = అనకుండగ; నవ్వెఁదత్సభవారుంగనుగొని - నవ్వెన్ = నవ్వెను; తత్ = ఆ; సభ = సభలోని; వారున్ = వారు; కనుంగొని = చూసి; యూరకయుండిరి = ఊరుకొంటిరి; మనుజేశ్వర = రాజా; యీశుధైర్యమది - ఈశున్ = శంకరుని; ధైర్యము = ధైర్యము; అది = అది; యెట్టిదియో - ఎట్టిదియో = ఎంతగట్టిదో కదా;

6-494-| ఇట్లుదన - ఇట్లు = ఈ విధముగ ; తన = తన; పూర్వకర్మశేషంబుననింద్రియజయుండనని - పూర్వ = ఇంతకుపూర్వముచేసిన; కర్మశేషంబునన్ = మిగిలిన కర్మఫలితము వలన; ఇంద్రియ = ఇంద్రియములను; జయుండను = జయించినవాడను; అని = అనుకొనుటవలన; పుట్టిన = పుట్టిన; యహంకారంబున - అహంకారంబునన్ = అహంకారమువలన; జగద్గురువుంబెక్కు - జగద్గురువున్ = శంకరుని {జగద్గురువు - జగత్తునకే గురువు యైనవాడు , శివుడు}; పెక్కు = అనేకమైన; ప్రల్లదంబులాడుచున్న - ప్రల్లదంబులు = పౌరుషపుమాటలు; ఆడుతున్ = పలుకుతున్న; చిత్రకేతుంజూచి - చిత్రకేతున్ = చిత్రకేతుని; చూచి = చూసి; భవాని = పార్వతీదేవి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-495-| **మమ్ముబోఁటి** - మమున్ = మమ్ములను; పోటి = వంటి; **లజ్జలుడిగిన** - లజ్జలు = సిగ్గులు; ఉడిగిన = వదలిన; **కుమతులకుంగర్త** - కుమతుల్ = దుర్బుద్ధుల; కున్ = కు; కర్త = కల్పించుకొన్నవాడు; **యగుచుఁగోపింపంగానమితాజ్ఞా** - అగుచున్ = అగుచు; కోపింపగాన్ = దండించుటకు; అమిత = మిక్కలి; ఆజ్ఞా = ఆజ్ఞాపించుటలో; **నిపుణుండగు** - నిపుణుండు = నేర్పరి; అగు = అయిన; శమనుండా = యమధర్మరాజా ఏమి; **నేఁడు** - నేడు = ఇప్పుడు; **వీఁడు** - వీడు = ఇతడు; **జగములకెల్లన్** - జగముల్ = లోకముల; కున్ = కు; ఎల్లన్ = అన్నిటికిని;

6-496-| భృగు = భృగువు; నారద = నారదుడు; **కపిలాదులు** - కపిల = కపిలుడు; ఆదులు = మొదలగువారు; **నిగమాంతజ్ఞులును** - నిగమాంత = వేదాంతమునందు; అజ్ఞలు = మిక్కలి జ్ఞానులు; **యోగనిర్ణయనిపుణుల్** - యోగ = యోగవిద్యాలక్షణములను; నిర్ణయ = నియమించెడి; నిపుణుల్ = నిపుణులు; **త్రిగుణాతీతు** - త్రిగుణ = గుణత్రయమునకు; అతీతున్ = అతీతమైనవాడైన; **మహేశ్వరు** - మహేశ్వరున్ = శంకరుని; **నగరెన్నఁడు** - నగరు = పరిహాసింపరు; ఎన్నడున్ = ఎప్పుడును; **వారు** - వారున్ = వారు; **ధర్మనయమెఱుఁగరొకో** - ధర్మ = ధర్మము యొక్క; నయమున్ = పద్ధతి; ఎఱుగరొకో = తెలియరేమో;

6-497-| ఎవ్వని = ఎవని; **పదపద్మమింద్రాది** - పద = పాదములు యనెడి; పద్మమున్ = పద్మమును; ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మొదలగు; విబుధుల = దేవతల యొక్క; **చూడాగ్రపంక్తులనీడఁజూచునెవ్వని** - చూడాగ్ర = కిరీటముల; పంక్తుల = వరుసల; నీడన్ = నీడలను; చూచున్ = చూచునో; ఎవ్వని = ఎవని యొక్క; **తత్త్వంబదెనయంగ** - తత్త్వంబున్ = తత్త్వమంటే; అది = అది; ఎనయంగన్ = అతిశయించగ; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగువారు; **యోగిమానసపంక్తినోలలాడునెవ్వని** - యోగి = యోగుల; మానస = మనసుల; పంక్తిన్ = సమూహములందు; ఓలలాడన్ = తేలియాడుతుండగా; ఎవ్వని = ఎవని యొక్క; **రూపంబునేర్పాటుగానక** - రూపంబున్ = స్వరూపమును; ఏర్పాటున్ = సమగ్రముగా; కానక = అంతుపట్టలేక; **వేదంబులందందఁ** - వేదంబుల్ = వేదములు; అందందన్ = ఆయా; **వాదమడంచునెవ్వని** - వాదమున్ = వాదములను; అడంచున్ = తమలోనే అణచుకొనును; ఎవ్వని = ఎవని యొక్క; **కారుణ్యమీ** - కారుణ్యము = దయ; ఈ = ఈ; **లోకములనెల్లఁదనిపి** - లోకములన్ = లోకములను; ఎల్లన్ = సమస్తమును; తనిపి = సంతృప్తిపరచి; **యెంతయు** - ఎంతయున్ = మిక్కిలి అధికమైన; **ధన్యతములఁజేయునట్టి** - ధన్యతములన్ = అత్యంతధన్యమైనవారిగా {ధన్యులు - ధన్యతరులు - ధన్యతములు}; చేయున్ = చేయునో; అట్టి = అటువంటి;

6-497.1-| **సర్వేశుఁబాపసంహారు** - సర్వేశున్ = సర్వులకును ఈశ్వరుని {సర్వేశుడు - సర్వులకును ఈశుడు (ప్రభువు), శంకరుడు}; పాపసంహారున్ = పాపములను నశింపజేయువాని; **ధీరు** - ధీరున్ = విజ్ఞానిని; **శాశ్వతైశ్వర్యునాత్మసంసారు నీశునెగ్గుపల్కిన** - శాశ్వతైశ్వర్యున్ = శాశ్వతమైన ఐశ్వర్యములుగలవాని; ఆత్మసంసారున్ = ఆత్మయందే నివసించువానిని; ఈశున్ = శంకరుని; ఎగ్గుపల్కిన = పరిహసించినట్టి; **పాపాత్ముఁడెల్ల** - పాపాత్ముడు = పాపి; ఎల్లన్ =

అన్ని; భంగి - భంగిన్ = విధములుగ; దండనార్హుండుగాకెట్లుదలఁగఁగలడు - దండన = దండించుటకు; అర్హుడు = తగినవాడు; కాక = కాకుండగ; ఎట్లు = ఏ విధముగ; తలగగలడు = తప్పించుకొనగలడు;

6-498-| నిఖిలలోకాశ్రయంబు - నిఖిల = సమస్తమైన; లోక = లోకములకు; ఆశ్రయంబున్ = ఆశ్రయించదగినది; సన్నిహితసుఖము - సన్నిహిత = దగ్గరైన; సుఖము = సుఖముగలది; సకలభద్రైకమూలంబు - సకల = సర్వ; భద్ర = క్షేమములకును; ఏక = ముఖ్యమైన; మూలంబున్ = మూలాధారమైనది; సాధుసేవ్యమైన - సాధు = సాధుజనులచే; సేవ్యము = కొలువబడునది; ఐన = అయిన; కంజాక్షుపాదపద్మార్చనంబుననుసరింపంగ - కంజాక్షున్ = నారాయణుని {కంజాక్షుడు - కంజము (పద్మము) వంటి అక్షుడు(కన్నులుగలవాడు) , విష్ణువు}; పాద = పాదములను; అర్చనంబున్ = అర్చించుటను; అనుసరింపంగ = పాటించుటకు; ఖలుఁడు - ఖలుడు = దుష్టుడు; వీఁడర్హుఁడగునె - వీడు = ఇతడు; అర్హుడు = తగినవాడు; అగునె = అగునా ఏమి;

6-499-| కావుననోరి - కావునన్ = అందుచేత; ఓరి = ఓరి; దురాత్మక = దుష్ట ఆత్మగలవాడ; యీ - ఈ = ఈ; పాపంబుననంబాపస్వరూపంబైన - పాపంబునన్ = పాపమువలన; పాప = పాపముయొక్క; స్వరూపంబున్ = స్వరూపము; ఐన = అయిన; రాక్షసయోనింబుట్టుమని - రాక్షస = రాక్షసుల; యోనిన్ = గర్భమున; పుట్టుము = జన్మించుము; అని = అని; శపియించి = శపించి; యింతనుండి - ఇంతనుండి = ఇటుపైన; మహాత్ములకునవజ్ఞ - మహాత్ముల్ = గొప్పవారి; కున్ = కి; అవజ్ఞ = అవమానము; చేయకుండుమని - చేయకుండుము = చేయవలదు; అని = అని; పలికినఁజిత్రకేతుండు - పలికినన్ = పలుకగా; చిత్రకేతుండు = చిత్రకేతుడు; విమానంబు - విమానంబున్ = విమానమును; డిగ్గివచ్చి = దిగివచ్చి; యద్దేవికి - ఆ = ఆ; దేవి = దేవి; కిన్ = కి; దండప్రణామంబులాచరించి - దండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు {దండప్రణామము - దండము (కర్రవలె పడి) చేసెడి ప్రణామము , సాష్టాంగనమస్కారము}; ఆచరించి = చేసి; కరకమలంబులు - కర = చేతులు యనెడి ; కమలంబులు = పద్మములను; దోయిలించి = జోడించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ ; అనియె = పలికెను; ఓ = ఓ; జగన్మాతా = పార్వతీదేవి {జగన్మాత - జగత్తు (లోకముల)కు మాత (తల్లి) , పార్వతి}; భవచ్ఛాపవాక్యంబులట్ల - భవత్ = నీ యొక్క ; శాప = శాపమిచ్చెడి; వాక్యంబులన్ = పలుకులను; అట్ల = అటులనే; కైకొంటి = స్వీకరించితిని; ప్రాచీనకర్మంబులంబ్రాప్తంబైన - ప్రాచీన = పూర్వకాలమున; కర్మబులన్ = చేసినకర్మలవలన; ప్రాప్తంబున్ = లభించెడివి; ఐన = అయిన; సంసారచక్రంబుచేతనజ్ఞానమోహితులై - సంసార = సంసారము యనెడి ; చక్రంబున్ = చక్రము; చేతన్ = వలన; అజ్ఞాన = అజ్ఞానముచే; మోహితులు = మోహింపబడినవారు; ఐ = అయ్యి; తిరుగుచున్న = ప్రవర్తిస్తున్న; జంతువులకు - జంతువుల్ = జీవుల; కున్ = కు; సుఖదుఃఖంబులు - సుఖ = సుఖములు; దుఃఖంబులున్ = దుఃఖములు; నైజంబులై - నైజంబులు = సహజమైనవి; ఐ = అయ్యి; ప్రవర్తిల్లుచుండునిందులకుఁ బరతంత్రులైనట్టివారాత్మ - ప్రవర్తిల్లుచుండున్ = జరుగుచుండును; ఇందుల = దాని; కున్ = కి; పరతంత్రులు = స్వతంత్రతలేనివారు; ఐన = అయిన; అట్టివారి = అటువంటివారి యొక్క; ఆత్మ = ఆత్మల; సుఖదుఃఖంబులకునెవ్వరు -

సుఖ = సుఖములు; దుఃఖంబుల్ = దుఃఖములు; కున్ = కు; ఎవ్వరు = ఎవరు; కర్తలు = బాధ్యులు; ఈ = ఈ; **గుణంబులనిమిత్తమై** - గుణముల = గుణముల; నిమిత్తము = వలన; ఐన్ = ఐన; **శాపానుగ్రహంబులును** - శాప = శాపములు; అనుగ్రహంబులు = అనుగ్రహములు; **స్వర్గనరకంబులును** - స్వర్గ = సర్గలోకప్రాప్తి; నరకంబులు = నరకలోకప్రాప్తి; **సుఖదుఃఖంబులును** - సుఖ = సుఖములు; దుఃఖంబులును = దుఃఖములు; సమంబులు = సమానమైనవి; **భగవంతుండొక్కండ** - భగవంతుడు = భగవంతుడు; ఒక్కండ = ఒక్కడే; తన = తన యొక్క; **మాయచేత** - మాయ = మాయ; చేతన్ = వలన; **జగంబులు** - జగంబులున్ = లోకములను; **సృజియించుచు** - సృజియించుచున్ = సృష్టించుచు; **వారివారికి** - వారివారి = వారిలో వారి ; కిన్ = కి; **బద్ధానురాగంబులుగలుగంజేయుచుఁదాను** - బద్ధానురాగంబులు = గట్టి అనురాగములను; కలుగన్ = కలుగునట్లు; చేయుచున్ = చేయుచు; తాను = తను; **వానికి** - వాని = వాని; కిన్ = కి; **లోనుగాక** - లోను = వశము; కాక = కాకుండగ; **నిష్కళుండై** - నిష్కళుండు = కళలులేనివాడు, వికారరహితుడు; ఐ = అయ్యి; **యుండుని** - ఉండున్ = ఉండును; ఈ = ఈ; **విధంబునంబుట్టుచున్న** - విధంబునన్ = విధముగ; పుట్టుచున్న = జన్మిచుచున్న; **నరునకుంబత్ని** - నరున్ = మానవున; కున్ = కు; పత్ని = భార్య; బంధు = బంధువులు; శత్రు = శత్రువులు; **మిత్రోదాసీనత్వంబులెక్కడివి** - మిత్ర = మిత్రులు; ఉదాసీనత్వంబులు = సంబంధములు; ఎక్కడివి = ఎక్కడయున్నవి; వారివారి = వారివారి; **కర్మవశంబునంబరమేశ్వరుండు** - కర్మ = చేసుకొన్నకర్మల; వశంబునన్ = అనుసరించి; పరమేశ్వరుండు = భగవంతుడు; కల్పించుచు = ఏర్పరచుచు; **సర్వసముండై** - సర్వసముండు = అందరియెడల సమత్వభావముగలవాడు; ఐ = అయ్యి; **యుండునప్పరమేశ్వరునకు** - ఉండున్ = ఉండెడి; ఆ = ఆ; పరమేశ్వరున్ = భగవంతుని; కున్ = కి; **సుఖదుఃఖంబులచేత** - సుఖ = సుఖములు; దుఃఖంబుల = దుఃఖముల; చేతన్ = వలన; **రాగంబు** - రాగంబున్ = అనురక్తి; లేదు = లేదు; **రాగానుబంధంబైన** - రాగ = అనురక్తికి; అనుబంధంబు = అనువర్తించెడిది; ఐన = అయిన; రోషంబును = రోషముకూడ; **లేదతని** - లేదు = లేదు; అతని = అతని; **మాయాగుణవిసర్గంబు** - మాయా = మాయ యొక్క ; గుణ = గుణముల; విసర్గంబు = విశిష్టసృష్టి; **జంతువులకు** - జంతువుల్ = జీవుల; కున్ = కు; **సుఖదుఃఖంబులను** - సుఖ = సుఖములను; దుఃఖంబులను = దుఃఖములను; **బంధమోక్షంబులనుగల్పించుచుండును** - బంధ = బంధములను; మోక్షంబులను = మోక్షములను; కల్పించుచుండును = కలిగించుచుండును; **కావున** - కావునన్ = అందుచేత; **నీకు** - నీ = నీ; కున్ = కు; నమస్కరించుచున్న = నమస్కారము చేయుచున్న; **నన్ననుగ్రహింపుము** - నన్నున్ = నన్ను; అనుగ్రహింపుము = అనుగ్రహింపుము; **శాపభయశంకితుండంగాను** - శాప = శాపమునకు; భయ = భయముచెంది; శంకితుండన్ = చిన్నబోయినవాడను; కాను = కాను; **జగన్మాతవైన** - జగన్మాతవు = లోకములకు తల్లివి; ఐన = అయిన; **నిన్నుఁబలికిన** - నిన్నున్ = నిన్ను; పలికిన = పరిహాసించినట్టి; **దోషంబునకు** - దోషంబున్ = పాపమున; కున్ = కు; **శంకించుచున్నవాఁడనని** - శంకించుచున్నవాడన్ = భయపడుతున్నాను; అని = అని; **దండప్రణామంబులాచరించి** - దండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు; ఆచరించి = చేసి; **పార్వతీపరమేశ్వరులంబ్రసన్నులంజేసి** - పార్వతీ = పార్వతీదేవి; పరమేశ్వరులన్ = శంకరులను; ప్రసన్నులన్ = ప్రసన్నమైనవారిగా; చేసి = చేసి; తన = తన యొక్క; **విమానంబెక్కి** - విమానంబున్ = విమానమును;

ఎక్కి = ఎక్కి; **చనియెనప్పుడు** - చనియెన్ = వెళ్ళిపోయెను; అప్పుడు = అప్పుడు; పరమేశ్వరుండు = శంకరుడు; బ్రహ్మాది = బ్రహ్మదేవుడు మొదలగువారు; దేవర్షి = దేవ ఋషులు; దైత్య = రాక్షసులు; దానవ = దానవులు; ప్రమథగణంబులు = ప్రమథగణములు; **వినుచుండఁబార్వతికినిట్లనియె** - వినుచుండన్ = వినుచుండగా; పార్వతి = పార్వతీదేవి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **నీకునిప్పుడు** - నీ = నీ; కున్ = కు; ఇప్పుడు = ఇప్పుడు; **దృష్టంబయ్యెఁగదా** - దృష్టంబు = నిరపింపబడినది; అయ్యన్ = అయినది; కదా = కదా; **నారాయణదాసానుచరుల** - నారాయణ = విష్ణు; దాస = సేవకులు; అనుచరులు = భక్తుల యొక్క; **నిస్పృహభావంబు** - నిస్పృహ = నిర్లిప్త; భావంబున్ = స్వభావము; **హరితుల్యార్థదర్శనులై** - హరి = నారయణుని; తుల్య = సమానమైన; అర్థ = భావముననే; దర్శనులు = చూచెడివారు; **నిస్పృహులైన** - నిస్పృహులు = నిస్సంగులు; ఐన = అయినట్టి; **భాగవతులకు** - భాగవతుల్ = భాగవతుల; కున్ = కు; **స్వర్గాపవర్గనరక** - స్వర్గ = స్వర్గము; అపవర్గ = మోక్షము; నరక = నరకము; భేదభావంబులు = వేరు యనెడి భావములు; లేవు = లేవు; **ప్రాణులకు** - ప్రాణుల్ = జీవుల; కున్ = కు; **దేహసంయోగంబువలన** - దేహ = శరీరముతో; సంయోగంబునన్ = సంబంధము; వలన = వలన; **నారాయణలీలంజేసి** - నారాయణ = విష్ణు; లీలన్ = లీల; చేసి = వలన; **యుండి** - ఉండి = కలిగి; ద్వంద్వాది = ధ్వంద్వభావము మొదలగు; **సుఖదుఃఖంబులాత్మ** - సుఖ = సుఖములు; దుఃఖంబులు = దుఃఖములు; ఆత్మ = మనసు; **యందునజ్ఞానంబున** - అందున్ = లో; అజ్ఞానంబునన్ = అజ్ఞానమువలన; **భేదంబు** - భేదంబున్ = వ్యత్యాసములుగ; **చేయంబడియెనట్టి** - చేయంబడియెన్ = చేయబడినవి; ఇట్టి = ఇటువంటి; విపర్యయంబులు = వ్యత్యాసములు; **భగవంతుండైన** - భగవంతుండు = భగవంతుడు; ఐన = అయిన; వాసుదేవుని = నారయణుని; **భక్తిగలవారింజెందవు** - భక్తి = భక్తి; కల = ఉన్న; వారిన్ = వారిని; చెందవు = చెందవు; మఱియును = ఇంకను;

6-500-| **నేనుఁగుమారనారదాదులు** - నేనున్ = నేను; కుమార = కుమారవర్గము {కుమారవర్గము - సనకాదులు, 1సనకుడు 2సనందనుడు 3సనత్కుమారుడు 4సనత్సుజాతుడు}; నారద = నారదుడు; ఆదులు = మొదలైనవారు; **నీరజగర్భుఁడు** - నీరజగర్భుడు = బ్రహ్మదేవుడు; **దేవసంఘమున్** - దేవ = దేవతల యొక్క; సంఘమున్ = సమూహము; మానిత = గౌరవనీయమైన; **యోగివర్య** - యోగి = యోగులలో; వర్య = శ్రేష్ఠులు; **మునిమండలమిట్లగువారమందఱున్** - ముని = మునుల; మండలము = సమూహము; ఇట్లగు = ఇలాంటి; వారము = వారులము; అందఱున్ = అందరు; **దానవవిద్విడంశ** - దానవవిద్విట్ = దైవ {దానవవిద్విట్ - దానవు(రాక్షసు)లను విద్విట్ (ద్వేషించువారు) దేవతలు}; అంశ = అంశ; **జనితంబులమయ్యుఁదదీయతత్త్వముంగానఁగనేరమీశు** - జనితంబులము = సంభూతులము; అయ్యున్ = అయినప్పటికిని; తదీయ = నీ యొక్క; తత్త్వమున్ = తత్త్వమును; కననేరము = తెలియలేము; ఈశు = భగవంతుని; **ఘనగర్వమునందలపోసి** - ఘన = అత్యధికమైన; గర్వమునన్ = గర్వముతో; తలపోసి = భావించి; చూచుచున్ = చూచుచును;

6-501-‌I **అతనికింబ్రియుఁడప్రియుఁడే** - అతని = అతని; కిన్ = కి; ప్రియుండు = ఇష్టుడు; అప్రియుడు = అయిష్టుడు; ఏ = ఏ; **తెఱఁగున** - తెఱగునన్ = విధముగను; లేడు = లేడు; **నిఖిలమెల్లనుదానై** - నిఖిలము = సమస్తమైనది; ఎల్లను = అంతయు; తాను = తానే; ఐ = అయ్యి; **భూతములకాత్మయగుటయు** - భూతముల్ = జీవుల; కున్ = కు; ఆత్మ = ఆత్మ; అగుటయున్ = అగుటవలన; **భూతప్రియుఁడొక్కఁడాదిపురుషుఁడు** - భూత = జీవులకు; ప్రియుడు = కోరదగినవాడు; ఒక్కడు = ఒకడే; ఆదిపురుషుడు = మూలపురుషుడు, విష్ణువు; తన్వీ = స్త్రీ {తన్వి - మంచి తనువుగలామె, స్త్రీ};

6-502-‌I **అరయఁజిత్రకేతుఁడతిశాంతుఁడతిలోకసముఁడు** - అరయ = తరచిచూసినచో; చిత్రకేతుడు = చిత్రకేతుడు; అతి = మిక్కిలి; శాంతుడు = శాంతస్వభావుడు; అతిలోకా = లోకాతీతులకు; సముడు = సమానమైనవాడు; **విష్ణుభక్తి** - విష్ణు = నారాయణుని; భక్తి = భక్తి యందు; **సంగతుండునితనినేమిచెప్పనీశుండనగు** - సంగతుండు = కూడినవాడు; ఇతనిన్ = ఇతనినిగూర్చి; ఏమిచెప్ప = చెప్పుట యెందుకు; ఈశుండను = ఈశ్వరుడను; అగు = అయిన; **నేనునువిద** - నేనున్ = నేనుకూడ; ఉవిద = స్త్రీ; **యచ్యుతప్రియుండఁజుమ్మి** - అచ్యుత = నారాయణుని; ప్రియుండన్ = భక్తుడను; చుమ్మీ = సుమా;

6-503-‌I **కావున** - కావునన్ = అందుచేత; **భగవద్భక్తుల** - భగవత్ = నారాయణుని; భక్తుల = భక్తుల యొక్క; **భావమునకు** - భావమున్ = వైభవమున; కున్ = కు; విస్మయంబు = ఆశ్చర్యపోవలసిన; పనిలేదు = పనిలేదు; మహా = గొప్ప; **ధీవిభవశాంతచిత్తులు** - ధీ = బుద్ధి; విభవ = వైభవము; శాంత = శాంతమైన; చిత్తులు = మనసుగలవారు; **పావనపరతత్త్వనిపుణభవ్యులు** - పావన = పవిత్రమైన; పరతత్త్వ = ఆత్మజ్ఞానమున; నిపుణ = నైపుణ్యముగల; భవ్యులు = యోగ్యులు; వారల్ = వారు;

6-504-‌I **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **యద్రితనయ** - అద్రితనయ = పార్వతీదేవి {అద్రితనయ - అద్రి (పర్వతరాజు యొక్క) తనయ (పుత్రిక) , పార్వతి}; **విస్మయంబుమాని** - విస్మయంబున్ = ఆశ్చర్యపోవుటను; మాని = వదలి; **శాంతచిత్తయయ్యెనట్లు** - శాంత = శాంతించిన; చిత్త = మనసుగలామె; అయ్యెన్ = అయినది; అట్లు = ఆ విధముగ; **పరమభాగవతుండయిన** - పరమ = అత్యుత్తమమైన; భాగవతుండు = భాగవతుడు; అయిన = ఐన; **చిత్రకేతుండద్దేవికింబ్రతిశాపంబియ్య** - చిత్రకేతుండు = చిత్రకేతుడు; ఆ = ఆ; దేవి = దేవి; కిన్ = కి; ప్రతి = తిరిగి; శాపంబున్ = శాపమును; ఇయ్యన్ = ఇచ్చుటకు; **సమర్థుండయ్యును** - సమర్థుండు = శక్తిగలవాడు; అయ్యున్ = అయినప్పటికిని; మరల = తిరిగి; **శపింపక** - శపింపకన్ = శపించకుండగ; **యతిశాంతరూపంబున** - అతి = మిక్కలి; శాంత = శాంతమైన; రూపంబునన్ = విధముగ; **శాపంబు** - శాపంబున్ = శాపమును; **శిరంబున** - శిరంబునన్ = తలపై; **ధరియించెనిట్టి** - ధరియించెన్ = తాల్చెను; ఇట్టి = ఇటువంటి; **సాధులక్షణంబులు** - సాధు = సాధు; లక్షణంబులు = స్వభావములు; నారాయణ = విష్ణుమూర్తి యందు; **పరాయణులైనవారలకుంగాక** - పరాయణులు = భక్తినిష్టగలవారు; ఐన = అయిన; వారల్ = వారి; కిన్ = కి; కాక = కాకుండగ; **యొరులకుంగలుగనేర్చునే** - ఒరుల్ = ఇతరుల; కున్ = కు; కలుగ = కలుగుట; నేర్చునే = సాధ్యమా ఏమి; **యట్లు** - అట్లు = ఆ విధముగ; **శాపహతుండైన** - శాపహతుండు = శపింపబడినవాడు; ఐన = అయిన; చిత్రకేతుండు = చిత్రకేతుడు; త్వష్ట = త్వష్ట; చేయు = చేసెడి; **యజ్ఞంబున** - యజ్ఞంబునన్ = యజ్ఞములో;

దక్షిణాగ్ని = దక్షిణాగ్ని; **యందు** - అందున్ = అందు; **దానవయోనింబుట్టి** - దానవ = రాక్షస; యోనిన్ = గర్భమున, జన్మమున; పుట్టి = జనించి; **వృత్రాసురుండనవిఖ్యాతుండయి** - వృత్రాసురుండు = వృత్రాసురుడు; అనన్ = అనగా; విఖ్యాతుండు = ప్రసిద్ధుడు; అయి = అయ్యి; **భగవద్జ్ఞానపరిణతుండయ్యెంగావున** - భగవత్ = భగవంతునికి చెందిన; జ్ఞాన = జ్ఞానమునందు; పరిణితుండు = పరిపక్వముచెందినవాడు; అయ్యెన్ = అయ్యెను; కావునన్ = అందుచేత;

6-505-| నరనాథ = రాజా; **యీ** - ఈ = ఈ; **వృత్రునకు** - వృత్రున్ = వృత్రాసురుని; కున్ = కి; **రాక్షసాకృతిగలిగిన** - రాక్షస = రాక్షస; ఆకృతి = స్వరూపము; కలిగిన = పొందిన; **యీ** - ఈ = ఈ; **పూర్వకారణంబు** - పూర్వ = మూల; కారణంబు = కారణమైనట్టి; **చిరపుణ్యుఁడయినట్టి** - చిర = మిక్కలి; పుణ్యుడు = పుణ్యాత్ముడు; అయినట్టి = అయిన; **చిత్రకేతుమహానుభావంబు** - చిత్రకేతు = చిత్రకేతుడు యనెడి ; మహానుభావంబున్ = మహానుభావుని చరితంబు; **భక్తితోఁబరఁగ** - భక్తి = శ్రద్ధ; తోన్ = తో; పరగన్ = ప్రవర్తిల్లగా; విన్న = వినిన; **చదివినవారికి** - చదివిన = చదివిన; వారి = వారల; కిన్ = కు; సకల = సర్వ; దుష్కర్మముల్ = పాపములు; **శిథిలంబులై** - శిథిలంబులు = నాశనమైనవి; ఐ = అయ్యి; **కడుఁజెదరిపోవు** - కడున్ = మిక్కిలి; చెదరిపోవు = చెదిరిపోవును; **సకలవైభవములు** - సకల = సమస్తమైన; వైభవములున్ = వైభవములు; **సమకూరుఁదనయంతఁదొల్కాడు** - సమకూరున్ = సిద్ధించును; తనయంత = వాటంతట అవే; తొల్కాడు = నెరవేరిన; **కోర్కులతోడఁగూడి** - కోర్కుల = కోరికల; తోడన్ = తోటి; కూడి = కలిగి;

6-505.1-| **నిర్మలాత్మలగుచు** - నిర్మల = స్వచ్ఛమైన; ఆత్మలు = మనసులుగలవారు; అగుచున్ = అగుచు; **నిత్యసత్యజ్ఞాన** - నిత్య = శాశ్వతమైన; సత్య = సత్యమైన; జ్ఞాన = జ్ఞానమునందు; **నిరతులగుచు** - నిరతులు = నిష్టగలవారు; అగుచున్ = అగుచు; **విగతదురితులగుచు** - విగత = పోయిన; దురితులు = పాపములు; అగుచున్ = అగుచు; బంధు = బంధువులు; మిత్ర = మిత్రులు; పుత్ర = కుమారులు; **పౌత్రాదులనుగూడి** - పౌత్ర = మనుమలు; ఆదులన్ = మొదలగువారిని; కూడి = కలిసి; **యనుభవించుచుండురధికసుఖము** - అనుభవించుచుండురు = అనుభవించుచుందురు; అధిక = ఎక్కువ; సుఖమున్ = సుఖమును;

6-506-| **వినవయ్య** - వినవు = వినుము; అయ్య = తండ్రి; నరనాథ = రాజా; **విశదంబుగాఁద్వష్టు** - విశదంబుగాన్ = వివరముగా; త్వష్టు = త్వష్ట యొక్క {**త్వష్ట - అదితి సంతానము పన్నెండుగురులో ఒకడు** }; **వంశంబు** - వంశంబున్ = వంశమును; చెప్పితి = చెప్పితిని; **వానివెనుక** - వాని = అతని; వెనుక = తరువాత; సవిత్రుండు = సవిత్రుడు {**సవిత్రుడు - అదితి సంతానము పన్నెండుగురులో ఒకడు**}; **పృశ్నియు** - పృశ్నియున్ = పృశ్ని; సావిత్రి = సావిత్రి; వ్యాహృతి = వ్యాహృతి; **యను** - అను = అనెడి; **భార్యలందునింపారు** - భార్యలు = భార్యలు; అందున్ = అందు; ఇంపారు = చక్కటి; **వేడ్కనగ్నిహోత్రంబులనరయంగఁబశుసోమ** - వేడ్కన్ = ఉత్సాహముతో; అగ్నిహోత్రంబులన్ = అగ్నిహోత్రములవలన; అరయంగన్ = చూడగా; పశు = పశుయజ్ఞము; సోమ = సోమయాగము; **పంచయజ్ఞంబులఁబరఁగఁగనియె** - పంచయజ్ఞంబులన్ = పంచమహాయజ్ఞములను; పరగన్ = ప్రసిద్ధముగా; కనియెన్ = పుట్టించెను; **భగుఁడు** - భగుడు = భగుడు {**భగుడు - అదితి**

సంతానము పన్నెండుగురులో ఒకడు}; సిద్ధిక - సిద్ధిక = సిద్ధిక; యను - అను = అనెడి; భార్యకు - భార్య = భార్య; కు = కు; మహిమానుభవుల - మహిమానుభవులన్ = గొప్పవారిని; విభవులఁదాఁబడసె - విభవులన్ = వైభవములుగలవారిని; పడసె = పుట్టించెను; మువురఁదనయనొకతెఁగాంచెఁదదనంతరముననా - మువురన్ = ముగ్గురను (3); తనయన్ = పుత్రికను; ఒకతెన్ = ఒకామెను; కాంచెన్ = పుట్టించెను; తదనంతరంబునన్ = తరువాత; ఆ = ఆ;

6-506.1-|-తరళనేత్ర = స్త్రీ {తరళనేత్ర - తళుక్కుమనెడి నేత్రములుగలామె, స్త్రీ}; సద్వ్రతస్వధామ - సత్ = మంచి; వ్రత = నిష్ఠ; స్వధామ = స్థిరత్వము; పుణ్యశీల - పుణ్య = పుణ్యవంతమైన; శీల = వర్తనగలామె; సుగుణపూరితచారిత్ర - సుగుణ = సుగుణములు; పూరిత = నిండిన; చారిత్ర = నడవడికగలామె; యఖిలలోకపూజ్య - అఖిల = సర్వ; లోక = లోకములకు; పూజ్య = పూజ్యనీయురాలు; యాశిషాఖ్య - ఆశిష = ఆశిష యనెడి; ఆఖ్య = పేరుగలామె;

6-507-| మఱియు - మఱియున్ = ఇంకను; ధాతకుఁగల - ధాత = ధాత {ధాత - అదితి సంతానము పన్నెండుగురులో ఒకడు}; కున్ = కు; కల = కలిగిన; కుహూ = కుహూ {కుహూ - చంద్రకళ కానరాని అమావాస్య }; సినీవాలీ = సినీవాలి {సినివాలి - చంద్రకళ కానవచ్చెడి అమావాస్య}; రాకానుమతులనియెడు - రాక = రాక {రాక - నిండుపున్నమినాటి పౌర్ణమి }; అనుమతులు = అనుమతులు {అనుమతి - ఒక కళ తక్కువైన చంద్రుడుగల పౌర్ణమి }; అనియెడు = అనెడి; నలువురు = నలుగురు; భార్యలలోఁగుహూదేవి - భార్యల = భార్యల; లోన్ = అందలి; కుహూదేవి = కుహూదేవి; సాయమను - సాయము = సాయము {సాయము - సాయంకాలము}; అను = అనెడి; సుతునింగాంచె - సుతునిన్ = పుత్రుని; కాంచెన్ = పుట్టించెను; సినీవాలి - సినీవాలి = సినీవాలి; దర్శాఖ్యునింబడసె - దర్శ = దర్శ {దర్శము - అమావాస్య }; ఆఖ్యునిన్ = పేరుగలవానిని; పడసెన్ = పొందెను; రాక = రాక; ప్రాతరాఖ్యునిఁగాంచెననుమతి - ప్రాతః = ప్రాతః {ప్రాతః - ఉదయము }; ఆఖ్యునిన్ = పేరుగలవానిని; కాంచెన్ = పుట్టించెను; అనుమతి = అనుమతి; పూర్ణిమాఖ్యునిఁబడసె - పూర్ణిమ = పూర్ణిమ {పూర్ణిమ - పున్నమి }; ఆఖ్యునిన్ = పేరుగలవానిని; పడసెన్ = పొందెను; విధాత = విధాత {విధాత - అదితి సంతానము పన్నెండుగురులో ఒకడు}; క్రియ = క్రియ; యను - అను = అనెడి; భార్యయందునగ్నిపురీష్యాదులంగనియె - భార్య = భార్య; అందున్ = అందు; అగ్ని = అగ్ని; పురీష్ = పురీష; ఆదులన్ = మొదలగువానిని; కనియె = పుట్టించెను; వరుణునకుఁజర్షణి - వరుణున్ = వరుణుడు {వరుణుడు - అదితి సంతానము పన్నెండుగురులో ఒకడు}; కున్ = కు; చర్షణి = చర్షణి; యను - అను = అనెడి; భార్యయందుఁబూర్వకాలంబున - భార్య = భార్య; అందున్ = అందు; పూర్వకాలంబునన్ = పూర్వకాలమునందు; బ్రహ్మపుత్రుండయిన - బ్రహ్మ = బ్రహ్మదేవుని; పుత్రుండు = కుమారుడు; అయిన = ఐన; భృగువును = భృగువు; వల్మీకంబునంజనియించిన - వల్మీకంబునన్ = పుట్ట; జనియించిన = పుట్టినట్టి; వాల్మీకియునుదయించిరి - వాల్మీకియున్ = వాల్మీకి; ఉదయించిరి = పుట్టిరి; మిత్రావరుణులకునూర్వశి - మిత్ర = మిత్రుడు {మిత్రుడు - అదితి సంతానము పన్నెండుగురులో ఒకడు}; వరణుల్ = వరుణుల {వరుణుడు - అదితి సంతానము పన్నెండుగురులో ఒకడు}; కున్ = కు; ఊర్వశి = ఊర్వశి; యందు - అందున్ = అందు; రేతోద్గమంబైన - రేతస్ = రేతస్సు; ఉద్గమంబున్ = వెలువడినది; ఐన = అయిన; దానిఁగుంభంబునంబ్రవేశింపజేయనందునగస్త్యుండును - దానిన్ = దానిని;

కుంభంబునన్ = కుండలో; ప్రవేశింపజేయన్ = చేరునట్లుచేయగా; అందున్ = దానిలో; అగస్త్యుండును = అగస్త్యుడు; వసిష్ఠుండును = వసిష్ఠుడును; జనియించిరి = పుట్టిరి; ప్రత్యేకంబ = విడిగా; **మిత్రునకు** - మిత్రున్ = మిత్రున; కున్ = కు; **రేవతియందునుత్సర్గసంభవులైన** - రేవతి = రేవతి; అందున్ = అందు; ఉత్సర్గ = శుక్రస్ఖలనము వలన; సంభవులు = పుట్టినవారు; ఐన = అయిన; **యరిష్టయుఁబిప్పలుండునునువారలు** - అరిష్టయున్ = అరిష్ట; పిప్పలుండును = పిప్పలుడు; అను = అనెడి; వారలు = వారు; జనియించిరి = పుట్టిరి; **శక్రునకుఁబౌలోమియందు** - శక్రున్ = ఇంద్రుని {ఇంద్రుడు - అదితి సంతానము పన్నెండుగురులో ఒకడు }; కున్ = కి; పౌలోమి = శచీదేవి {పౌలోమి - పులోముని పుత్రిక, శచీదేవి}; అందున్ = అందు; జయంత = జయంతుడు; ఋషభ = ఋషభుడు; **విదుషులన** - విదుషుల్ = విదుషుడులు; అను = అనెడి; ముగ్గురు = ముగ్గురు (3); పుట్టిరి = పుట్టిరి; **వామనుండయిన** - వామనుండు = వామనావతారుండు; అయిన = అయిన; **యురుక్రమదేవునకుఁగీర్తి** - ఉరుక్రమదేవున్ = ఉరుక్రమదేవుని {ఉరుక్రముడు - అదితి సంతానము పన్నెండుగురులో ఒకడు}; కున్ = కి; కీర్తి = కీర్తి; **యను** - అను = అనెడి; **భార్యయందు** - భార్య = భార్య; అందున్ = అందు; బృహశ్లోకుండు = బృహశ్లోకుడు; **పుట్టెనా** - పుట్టెన్ = పుట్టెను; ఆ = ఆ; **బృహశ్లోకునకు** - బృహశ్లోకున్ = బృహశ్లోకుని; కున్ = కి; **సౌభగాదులు** - సౌభగ = సౌభగ; ఆదులు = మొదలగువారు; పుట్టిరి = పుట్టిరి; **మఱియు** - మఱియున్ = ఇంకను; **మహానుభావుండయిన** - మహానుభావుండు = గొప్పవాడు; అయిన = అయిన; **కశ్యపప్రజాపతికినదితియందు** - కశ్యప = కశ్యపుడు యనెడి; ప్రజాపతి = ప్రజాపతి; కిన్ = కి; అదితి = అదితి; అందున్ = అందు; **శ్రీమన్నారాయణుండవతరించిన** - శ్రీమన్నారాయణుండు = విష్ణుమూర్తి {శ్రీమన్నారాయణుడు - శ్రీమత్ (శుభవంతము అయిన) నారాయణుడు , విష్ణుమూర్తి}; అవతరించిన = పుట్టిన; **ప్రకారంబు** - ప్రకారంబున్ = విధానము; వెనుక = తరువాత; **వివరించెద** - వివరించెదన్ = వివరముగా చెప్పెదను; **దితిసుతులైన** - దితి = దితి యొక్క; సుతులు = పుత్రులు; ఐన = అయిన; దైతేయుల = దైత్యుల; **వంశంబు** - వంశంబున్ = వంశమును; చెప్పెదను = చెప్పెదను; ఏ = ఏ; **దైతేయవంశంబునందుబ్రహ్లాదబలులు** - దైతేయ = దైత్య; వంశంబునన్ = వంశములో; అందున్ = అందు; ప్రహ్లాద = ప్రహ్లాదుడు; బలులు = బలియును; **పరమభాగవతులై** - పరమ = అత్యుత్తమ; భాగవతులు = భాగవతులు; ఐ = అయ్యి; **దైత్యదానవవందితులై** - దైత్య = దైత్యుల; దానవ = దానవులచేతను; వందితులు = కీర్తింపబడువారు; ఐ = అయ్యి; వెలసిరి = పుట్టిరి; దితి = దితి యొక్క; కొడుకులు = పుత్రులు; హిరణ్యకశిపు = హిరణ్యకశిపుడు; **హిరణ్యాక్షులనఁబ్రసిద్ధినొందిరందు** - హిరణ్యాక్షులు = హిరణ్యాక్షులు; అనన్ = అనగా; ప్రసిద్ధిన్ = ప్రసిద్ధిని; ఒందిరి = పొందిరి; అందున్ = వారిలో; **హిరణ్యకశిపునకుఁజంభాసురతనయ** - హిరణ్యకశిపున్ = హిరణ్యకశిపుని; కున్ = కు; జంభాసుర = జంభాసురుని; తనయ = పుత్రిక; **యైన** - ఐన = అయిన; **దత్తకుఁబ్రహ్లాదానుహ్లాద** - దత్త = దత్త; కున్ = కు; ప్రహ్లాద = ప్రహ్లాదుడు; అనుహ్లాద = అనుహ్లాదుడు; సంహ్లాద = సంహ్లాదుడు; **హ్లాదులను** - హ్లాదులు = హ్లాదులు; అను = అనెడి; **నలుగురుకొడుకులును** - నలుగురు = నలుగురు (4); కొడుకులును = కుమారులు; సింహిక = సింహిక; **యను** - అను = అనెడి; **కన్యకయు** - కన్యకయున్ = కుమార్తె; **జన్మించిరా** - జన్మించిరి = పుట్టిరి; ఆ = ఆ; **సింహికకు** - సింహిక = సింహిక; కున్ = కు; రాహువు = రాహువు; **జనియించెనా** - జనియించెన్ = పుట్టెను; ఆ = ఆ; **రాహువుశిరంబమృతపానంబు** - రాహువు = రాహువు; శిరంబున్ = తల; అమృత = అమృతమును;

పానంబున్ = తాగుట; **చేయ** - చేయన్ = చేయగా; **హరిదన** - హరి = నారయణుడు; తన = తన యొక్క; **చక్రంబునందుంచె** - చక్రంబునన్ = చక్రముతో; త్రుంచెన్ = తెంచివేసెను; **సంహ్లాదునకు** - సంహ్లాదున్ = సంహ్లాదున; కున్ = కు; గతి = గతి; **యను** - అను = అనెడి; భార్య = భార్య; **యందుఁబంచజనుండు** - అందున్ = అందు; పంచజనుండు = పంచజనుడు; **పుట్టె** - పుట్టెన్ = పుట్టెను; **హ్లాదునకు** - హ్లాదున్ = హ్లాదుని; కున్ = కి; దమని = దమని; **యను** - అను = అనెడి; భార్య = భార్య; **యందు** - అందున్ = అందు; **వాతాపీల్వలులు** - వాతాపి = వాతాపి; ఇల్వలులు = ఇల్వలుడు; పుట్టిరి = పుట్టిరి; **వారలనగస్త్యుండు** - వారలన్ = వారిని; అగస్త్యుండు = అగస్త్యుడు; **భక్షించెననుహ్లాదునకు** - భక్షించెన్ = తినవేసెను; అనుహ్లాదున్ = అనుహ్లాదుని; కున్ = కి; సూర్మి = సూర్మి; **యను** - అను = అనెడి; **భార్యయందుబాష్కల** - భార్య = భార్య; అందున్ = అందు; బాష్కల = బాష్కలుడు; **మహిషులుగలిగిరి** - మహిషులు = మహిషులు; కలిగిరి = పుట్టిరి; **ప్రహ్లాదునకు** - ప్రహ్లాదున్ = ప్రహ్లాదుని; కున్ = కి; దేవి = దేవి; **యను** - అను = అనెడి; **భార్యయందు** - భార్య = భార్య; అందున్ = అందు; విరోచనుండు = విరోచనుడు; **పుట్టెనతనికి** - పుట్టెన్ = పట్టెను; అతని = అతని; కిన్ = కి; బలి = బలి; **జన్మించెనా** - జన్మించెన్ = పుట్టెను; ఆ = ఆ; **బలికినశన** - బలి = బలి; కిన్ = కి; అశన = అశన; **యను** - అను = అనెడి; **భార్యయందు** - భార్య = భార్య; అందున్ = అందు; బాణుండు = బాణుడు; **జ్యేష్ఠుండుగానూర్వురుగొడుకులు** - జ్యేష్ఠుండుగా = పెద్దవాడుగా; నూర్వురు = వందమంది (100); కొడుకులు = పుత్రులు; **పుట్టిరా** - పుట్టిరి = పుట్టిరి; ఆ = ఆ; బలి = బలి; **ప్రభావంబు** - ప్రభావంబున్ = ప్రభావమును; వెనుక = తరువాత; **వివరించెద** - వివరించెదన్ = వివరముగా చెప్పెదను; బాణాసురుండు = బాణాసురుడు; **పరమేశ్వరునారాధించి** - పరమేశ్వరున్ = పరమశివుని; ఆరాధించి = కొలిచి; **ప్రమథగణంబులకు** - ప్రమథగణంబుల్ = ప్రమథగణముల; కున్ = కు; **ముఖ్యుండయ్యెను** - ముఖ్యుండు = నాయకుడు; అయ్యెను = అయ్యెను; **మఱియునా** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; దితి = దితి యొక్క; **సంతానంబులగు** - సంతానంబులు = సంతానములు; అగు = అయిన; **మరుత్తులేకోనపంచదశకంబులుగల** - మరుత్తులు = మరుత్తులు; ఏకోనపంచదశకంబులు = నలభైతొమ్మిదిమంది; కల = ఉన్న; **వారలందఱుననపత్యులై** - వారలు = వారు; అందఱున్ = అందరు; అనపత్యులు = సంతతిలేనివారు; ఐ = అయ్యి; **యింద్రుతోఁగూడి** - ఇంద్రు = ఇంద్రుని; తోన్ = తోటి; కూడి = కలిసి; **దేవత్వంబునొందిరనిన** - దేవత్వంబున్ = దేవతలుగానుండుటను; ఒందిరి = పొందిరి; అనినన్ = అనగా; విని = విని; **పరీక్షిన్నరేంద్రుండు** - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రుండు = రాజు; **శుకయోగీంద్రునకిట్లనియె** - శుక = శుకుడు అనెడి; యోగి = యోగులలో; ఇంద్రున్ = శ్రేష్ఠున; కు = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-508-| ఏమి = ఏమి; **కారణముననింద్రునికిని** - కారణమునన్ = కారణముచేత; ఇంద్రున్ = ఇంద్రుని; కిని = కి; **మరుచ్చయములాప్తులగుచు** - మరుత్ = మరుత్తులు; చయములు = గణములు; అగుచున్ = అగుచు; **శాంతినొందిరరయఁదత్సమానులగుచు** - శాంతిన్ = శాంతిని; ఒందిరి = పొందిరి; తత్ = అతనికి; సమానులు = సమానమైనవారు; అగుచున్ = అగుచు; వర్తించిరి = ప్రవర్తించిరి; దీని = దీనిని; **వినఁగవలయుఁదెలుపవయ్య** - వినగవలయున్ = వినవలెను; తెలుపు = చెప్పుము; అయ్య = తండ్రి;

6-509-| **అనిన** - అనినన్ = అనగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-510-| నరనాథ = రాజా; విను = వినుము; **తననందనులందఱునమరేంద్రుచే** - తన = తన యొక్క; నందనులు = పుత్రులు; అందఱున్ = అందరు; అమరేంద్రున్ = దేవేంద్రుని; చేన్ = చేత; **హతులగుచునుండఁగోపశోకంబులఁ గ్రుళ్ళుచుఁ దనలోన** - హతులు = మరణించినవారు; అగుచునుండ = అగుచుండగ; కోప = కోపము; శోకంబులన్ = శోకములతో; క్రుళ్ళుచున్ = దుఃఖించుచు; తన = తనమనసు; లోనన్ = అందు; **మండుచు** - మండుచున్ = తపించుచు; దితి = దితి; **చాల** - చాలన్ = మిక్కిలి; **మఱుఁగఁదొడఁగె** - మఱుగన్ = దుఃఖించుచుండెను; **భాత్రుహంతకుఁడతి** - భాత్రు = సోదరులను; హంతకుండు = సంహరించెడివాడు; అతి = మహా; **పాతకుండీ** - పాతకుండు = పాపి; ఈ = ఈ; **యింద్రుఁజంపక** - ఇంద్రున్ = ఇంద్రుని; చంపక = సంహరించక; **నాకేల** - నా = నా; కున్ = కు; ఏల = ఎందులకు; **సౌంపుగలుగు** - సొంపు = సుఖము; కలుగు = కలుగును; **వీని** - వీనిన్ = వీనిని; **భస్మముచేయువానిఁగానొక** - భస్మము = నాశనము; చేయు = చేసెడి; వానిగా = వాడిని; ఒక = ఒక; **సుతుఁబడసెదనని** - సుతున్ = పుత్రుని; పడసెదను = పొందెదను; అని = అని; **చాల** - చాలన్ = మిక్కిలి; **భర్తఁగోరి** - భర్తన్ = భర్తను; కోరి = కోరి;

6-510.1-| **ప్రియముచేయఁదొడఁగెఁబెక్కు** - ప్రియము = ప్రీతి; చేయ = చేయ; తొడగెన్ = సాగెను; పెక్కు = అనేక; **భావముల** - భావములన్ = విధమలుగ; **భాషణములనధిక** - భాషణములన్ = మాటలతోను; అధిక = మిక్కలిగా; **పోషణముల** - పోషణములన్ = పోషించుటచేత; **భక్తియుక్తిచేతఁబరిచర్యగతిచేత** - భక్తి = భక్తిచేత; యుక్తి = నేర్పుల; చేతన్ = చేత; పరిచర్య = సేవించెడి; గతి = విధముల; చేతన్ = వలన; **నుతులచేతనతుల** - నుతుల = స్తుతుల; చేతన్ = వలన; అతుల = సాటిలేని; **రతులచేత** - రతుల = సంభోగసుఖముల; చేతన్ = వలన;

6-511-| కలికి = అందగత్తె; **కటాక్షవీక్షణ** - కటాక్ష = కడగంటి; వీక్షణ = చూపులలోని; వికారములన్ = కదలికలచేత; **హృదయానురాగసంకలిత** - హృదయ = హృదయమందలి; అనురాగ = ప్రేమతో; సంకలిత = కూడిన; **విశేషవాఙ్మధుర గర్జనలన్** - విశేష = విశిష్టమైన; వాక్ = పలుకులు; మధుర = తీయని; గర్జనలన్ = ధ్వనులతో; **లలితాననేందుమండల** - లలిత = మనోజ్ఞమైన; ఆనన = ముఖము యనెడి; ఇందు = చంద్ర; మండల = మండలముచే; **పరిశోభితామృతవిడంబిత** - పరి = మిక్కిలి; శోభిత = శోభించుచున్న; అమృత = అమృతమును; విడంబిత = అనుకరించునట్టి; సస్మిత = చిరునవ్వుతోకూడిన; సుప్రసన్నతా = మంచి ప్రసన్నతతో; ఫల = ఫలములను; రుచిర = మనోహరముగా; **ప్రదానముల** - ప్రదానములన్ = అందించుటతోను; భామిని = స్త్రీ; **భర్తమనంబులోఁగొనెన్** - భర్తన్ = భర్త యొక్క; మనంబున్ = మనసును; కొనెన్ = వశముచేసికొనెను;

6-512-| **అఖిలమెఱిఁగిన** - అఖిలము = సమస్తమును; ఎఱిగిన = తెలిసిన; **కశ్యపునంతవాని** - కశ్యపున్ = కశ్యపుని; అంతవానిన్ = అంతవాడిని; హితవు = నచ్చచెప్పుటలు; తలకెక్కు = తలకెక్కెడి; రతుల = సంభాగ సౌఖ్య;

సంగతులచేతనవశుఁగావించె - సంగతుల = విషయముల; చేతన్ = చేత; అవశున్ = వివశుని; కావించె = చేసెను; ప్రేల్మిడినబ్జవదన - ప్రేల్మిడిన్ = త్రుటిలో {ప్రేల్మిడి - చిటికవేసినంత తొందరగా, త్రుటి}; అబ్జవదన = అందగత్తె {అబ్జవదన - అబ్జము (పద్మము)వంటి వదన (మోముగలామె) , అందమైన స్త్రీ }; పతుల - పతులన్ = భర్తలను; భ్రమియింపనేరని - భ్రమియింపన్ = భ్రమించుట; నేరని = చేతగాని; సతులుగలరె - సతులు = భార్యలు; కలరె = ఉన్నారా ఏమి;

6-513-| ఏ = ఏ విధమైన; తలఁపెఱుఁగక - తలపు = ఆలోచనలు; ఎఱుగక = తెలియక; నిలిచెడు = ఉండెడు; భూతంబులఁజూచి - భూతంబులన్ = జీవులను; చూచి = చూసి; ధాత = బ్రహ్మదేవుడు; పురుషుల = పురుషుల యొక్క; మనముల్ - మనములన్ = మనసులలో; భీతిగొలుపంగ - భీతిన్ = భయమును; కొలుపన్ = కలుగునట్లు; యువతి = స్త్రీల; వ్రాతంబు - వ్రాతంబున్ = సమూహమును; సృజించెఁబతులు - సృజించెన్ = సృష్టించెను; పతులు = భర్తలు; వారలకరుదే - వారల = వారి; కిన్ = కి; అరుదే = అరుదా ఏమి;

6-514-| ఇట్లు = ఈ విధముగ; నిజసతిచేతనుపలాలితుండై - నిజ = తన; సతి = భార్య; చేతన్ = వలన; ఉపలాలితుండు = బుజ్జగింపబడినవాడు; ఐ = అయ్యి; కశ్యపప్రజాపతి - కశ్యప = కశ్యపుడు యనెడి; ప్రజాపతి = ప్రజాపతి; యా - ఆ = ఆ; సతికింబరమప్రీతుండై - సతి = భార్య; కిన్ = కి; పరమ = అత్యధికముగ; ప్రీతుండు = సంతోషముచెందినవాడు; యిట్లనియెనో - ఇట్లు = ఈ విధముగ ; అనియెన్ = పలికెను; ఓ = ఓ; తన్వీ = అందమైనదేహముగలదానా; నీకుఁబ్రసన్నుండనైతి - నీ = నీ; కున్ = కు; ప్రసన్నుడను = ప్రసన్నమైనవాడను; ఐతి = అయితిని; వరంబుగోరుమిచ్చెద - వరంబున్ = వరమును; కోరుము = కోరుకొనుము; ఇచ్చెద = ఇచ్చెదను; నాథుండు = భర్త; ప్రసన్నుండైన - ప్రసన్నుండు = ప్రసన్నమైనవాడు; ఐన = అయిన; స్త్రీలకుంగోరిక - స్త్రీల్ = స్త్రీల; కున్ = కు; కోరిక = కోరికలు; సంభవించుటకేమిగొఱంత - సంభవించుట = కలుగుట; కున్ = కు; ఏమి = ఏమి; కొఱంత = కొరతలుండును; సతికింబతియె - సతి = భార్య; కిన్ = కి; పతియె = భర్తే; దైవంబు = దైవము; సర్వభూతంబుల - సర్వ = అఖిలమైన; భూతంబులన్ = జీవుల; మానసంబులకు - మానసంబుల్ = మనసుల; కున్ = కు; వాసుదేవుండె = శ్రీకృష్ణుడే {వాసుదేవుడు - వసుదేవుని కుమారుడు, కృష్ణుడు}; భర్త - భర్తన్ = భర్త; నామరూపకల్పితులైన - నామ = పేర్లు; రూప = స్వరూపములచేత; కల్పితంబులు = ఏర్పడెడివి; ఐన = అయిన; సకల = సమస్తమైన; దేవతామూర్తులచేతను - దేవతా = దేవతల; మూర్తుల = స్వరూపముల; చేతను = చేతను; ఋషులచేతను - ఋషుల = ఋషుల; చేతను = చేతను; భర్తృరూపధరుండయిన - భర్తృ = భర్త యొక్క ; రూప = రూపము; ధరుండు = ధరించినవాడు; అయిన = ఐన; భగవంతుండు = భగవంతుడు; సేవింపబడుచుండు - సేవింపబడుచుండున్ = కొలువబడుచుండును; స్త్రీలచేతఁబతిరూపంబున - స్త్రీల్ = స్త్రీల; చేతన్ = చేత; పతి = భర్త; రూపంబునన్ = స్వరూపముతో; భజియింపంబడుఁగావునంబతివ్రతలైన - భజియింపబడున్ = పూజింపబడును; కావునన్ = అందుచేత; పతివ్రతలు = పతివ్రతలు; ఐన = అయిన; సుందరులు = అందగత్తెలు; శ్రేయస్కామలై - శ్రేయస్ = శ్రేయస్సును; కాములు = కోరెడివారు; ఐ = అయ్యి; యేకచిత్తంబుననాత్మేశ్వరుండయిన - ఏక = ఏకాగ్రమైన; చిత్తంబునన్ = మనసుతో; ఆత్మ = తమ; ఈశ్వరుండు = భర్త; అయిన = ఐన; యప్పరమేశ్వరుని - ఆ = ఆ; పరమేశ్వరుని =

భగవంతుని; **భర్తృభావంబున** - భర్తృ = భర్త యనెడి; భావంబునన్ = భావముతో; సేవించుచుండుదురు = కొలిచెదరు; **నేనును** - నేనునున్ = నేనుకూడ; నీదు = నీ యొక్క; **భావంబున** - భావంబునన్ = ఎడల; **వరదుండనైతి** - వరదుండన్ = వరములనిచ్చెడివాడను, హరిని; ఐతి = అయితిని; **దుశ్శీలలయిన** - దుశ్శీలలు = చెడువర్తనగలవారు; అయిన = ఐన; **వనితలకుంబొందరాని** - వనితలు = స్త్రీల; కున్ = కి; పొందరాని = పొందటకు శక్యముగాని; **వరంబు** - వరంబున్ = వరములు; **నీకిచ్చెద** - నీ = నీ; కున్ = కు; ఇచ్చెదన్ = ఇచ్చెదను; **వేఁడుమనిననా** - వేడుము = కోరుకొనుము; అనిన = అనగా; ఆ = ఆ; **కశ్యపునకు** - కశ్యపున్ = కశ్యపుని; కున్ = కి; దితి = దితి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

6-515-| **వరముగోర** - వరమున్ = వరము; కోరన్ = కోరుకొనుటకు; నాకు = నాకు; **వరదుండవేనినినింద్రుఁద్రుంచునట్టి** - వరదుండవు = నారాయణుడవు {వరదుడు - వరములను ఇచ్చువాడు, విష్ణువు}; ఏనినే = ఐతే; ఇంద్రున్ = ఇంద్రుని; త్రుంచునట్టి = సంహరించెడి; **యిద్ధబలునినమితతేజుఁదనయునమరత్వసంప్రాప్తునెందుఁజెడనివానినిమ్ము** - ఇద్ధ = ప్రసిద్ధ; బలునిన్ = బలముగలవానిని; అమిత = అపరిమితమైన; తేజున్ = తేజస్సుగలవానిని; అమరత్వ = మరణములేకపోవుట, దైవత్వము; సంప్రాప్తున్ = పొందువానిని; ఎందున్ = ఏ విధముగను; చెడని = మరణించని, పాడైపోని; వానిన్ = వానిని; ఇమ్ము = ఇమ్ము; నాథ = భర్త;

6-516-| అనవుడు = అనగా;

6-517-| ఉట్టిపడునట్టి = ఉలిక్కిపడునట్టి, ఉన్నట్టుండికలిగెడినట్టి; **వరమీ** - వరమున్ = వరమును; ఈ = ఈ; **కట్టఁడి** - కట్టడి = కఠినురాలు; **నన్నెట్టు** - నన్ను = నన్ను; అట్టు = అలా; **వేఁడెఁగటకట** - వేడెన్ = కోరెను; కటకట = అయ్యో; **యనుచున్** - అనుచున్ = అనుకొనుచు; మిట్టిపడి = తుళ్ళిపడి; **యతఁడుమదిలోఁబుట్టిన** - అతడు = అతడు; మది = మనసు; లోన్ = అందు; పుట్టిన = పుట్టిన; **తల్లడముతోడఁబొక్కుచునుండెన్** - తల్లడమున్ = క్షోభ; తోడన్ = తోటి; పొక్కుచునుండెన్ = దుఃఖింతుచుండెను;

6-518-| **ప్రకృతినిగర్మపాశముల** - ప్రకృతిన్ = స్వభావమువలన; కర్మ = కర్మముల యొక్క; పాశములన్ = బంధనములవలన; **బద్ధుఁడనైతిఁగదయ్య** - బద్ధుడను = బంధింపబడినవాడను; ఐతి = అయిపోతిని; కద = కదా; అయ్య = తండ్రి; **నేఁడునే** - నేడు = ఇప్పుడు; నేన్ = నేను; **వికటసతీ** - వికట = పెడబుద్ధిగల; సతి = భార్య; స్వరూపమున = స్వరూపమున; **వేఁదుఱుగొల్పినమాయనింద్రియాధికమతి** - వేదుఱు = వెర్రితనము; కొల్పిన = పట్టించిన; మాయన్ = మాయవలన; ఇంద్రియ = ఇంద్రియములకు; అధికమతి = మిక్కిలి లొంగినవాడు; **యైనవాఁడుదన** - ఐనవాడు = అయినట్టివాడు; తన = తన యొక్క; **తెంపునఁజిత్తము** - తెంపునన్ = తెగువవలన; చిత్తము = మనసును; **వెచ్చపెట్టి** - వెచ్చ = వెచ్చించి; **పాతకములఁగూలకున్నె** - పాతకములన్ = మిక్కిలి పాపములందు; కూలకున్నె = కూలిపోదా ఏమి;

నను = నన్ను; దైవము = దైవము; **నవ్వదె** - నవ్వదే = పరిహసించదా ఏమి; **లోలితాత్మునిన్** - లోలిత = చంచలమైన; ఆత్మునిన్ = మనసుగలవానిని;

6-519-| **ఖండశర్కరతోడఁగలహించు** - ఖండశర్కర = కలకండ; తోడన్ = తోటి; కలహించు = పోటీపడగల; **పలుకులుఁబద్మ** - పలుకులున్ = మాటలు; పద్మ = పద్మమువంటి; **విలాసమేర్పఱచుమోముఁదుహినాంశు** - విలాసము = శోభని; ఏర్పరచు = ప్రకటించెడు; మోమున్ = ముఖము; తుహినాంశు = చంద్రుని; **కళలతోఁదులఁదూఁగు** - కళల = కళల; తోన్ = తోటి; తులదూగు = సాటివచ్చు; **చెయ్యులుఁజెమటఁగ్రొన్నెత్తురు** - చెయ్యులున్ = చేష్టలు; చెమటన్ = చెమటలను; క్రొన్నెత్తురు = ఉడుకునెత్తురు; చేయు = కలిగించు; మేను = శరీరము; **నిలువెల్లఁగరఁగించు** - నిలువెల్ల = నిలువెల్లను; కరగించు = కరిగించెడి; నేర్పుల = నేర్పులుగల; **యింపులుఁబువ్వులకరుదైన** - ఇంపులు = చక్కదనములు; పువ్వుల్ = పువ్వుల; కున్ = కంటె; అరుదు = అపూర్వము; ఐన = అయిన; **ప్రోదిచేత** - ప్రోదిచేత = ఉపచారములు; **తమకంబు** - తమకంబున్ = వ్యామోహమును; రెట్టించు = రెట్టిపుచేసెడి; తరితీపు = మదనమాధుర్యము కలిగించు; **తలఁపులునెనసిన** - తలపులు = భావములు; ఎనసిన = అతిశయించిన; **మదిలోని** - మది = మనసు; లోని = అందలి; **యిచ్చగింతగలిగి** - ఇచ్చగింత = ప్రీతి; కలిగి = ఉన్నట్టి;

6-519.1-| కఱవనున్న = కరవబోతున్న; **కాలాహిపోలికిఁజెలఁగుచున్న** - కాలాహి = కాలసర్పము; పోలికిన్ = వలె; చెలగుచున్న = చెలరేగుచున్న; సతుల = స్త్రీల; **చిత్తవృత్తిఁదెలియ** - చిత్తవృత్తి = తలపులు; తెలియ = తెలిసికొనుట; వశమె = సాధ్యమై; **యెంత** - ఎంత = ఎంత; **ధృతిగలవారికి** - ధృతి = ధైర్యము; కలవారి = కలిగినవారి; కిన్ = కైనను; నాక = నాకే; కాదు = కాదు; **నిఖిలలోకములకు** - నిఖిల = సమస్తమైన; లోకముల = లోకముల; కున్ = కును;

6-520-| కోరి = పూని; **సతులకెల్లఁగూర్చువారెవ్వరు** - సతుల్ = భార్యల; ఎల్లన్ = సర్వమును; కూర్చువారు = కావలసినవారు; ఎవ్వరు = ఎవరు; **పతులనైన** - పతులన్ = భర్తలను; ఐనన్ = అయినను; **సుతుల** - సుతుల్ = పుత్రులను; **హితులనైన** - హితులన్ = స్నేహితులను; ఐనన్ = అయినను; **బలిమిఁజెలిమినైనఁబరహస్తముననైన** - బలిమిన్ = బలముతోను; చెలిమిన్ = స్నేహముతోను; ఐనన్ = అయినను; పర = శత్రువు; హస్తమునన్ = చేతితోను; ఐనన్ = అయినను; **హింసబఱతురాత్మ** - హింసపఱతురు = బాధించెదరు; ఆత్మ = తమ; **హితముకొఱకు** - హితము = ఇష్టపూర్తి; కొఱకు = కోసము;

6-521-| అని = అని; చింతించి = విచారించి; **దీనికినేమని** - దీని = ఈమె; కిన్ = కును; ఏమని = ఏమని; **ప్రతివాక్యంబిచ్చువాఁడ** - ప్రతివాక్యంబిచ్చువాడన్ = బదులివ్వగలను; **మద్వచనంబెందునమోఘంబు** - మత్ = నా యొక్క; వచనంబు = పలుకులు; ఎందున్ = ఏ విధముగను; అమోఘంబు = తిరుగులేనివి; **త్రిలోకపరిపాలనశీలుండయిన** - త్రిలోక = ముల్లోకములను; పరిపాలన = పరిపాలించెడి; శీలుండు = నడవడికగలవాడు; అయిన = ఐన; భిదురపాణి = ఇంద్రుడు {భిదురపాణి - భిదుము (వజ్రాయుధము) పాణి (చేపట్టినవాడు), ఇంద్రుడు}; **వధార్హుండె**

- వధ = సంహరించుటకు; అర్హుడె = తగినవాడా ఏమి; యేను - ఏను = నేను; దీనికినైనది - దీని = దీని; కిన్ = కోసము; ఐనది = అవసరమైనది; యొకటిగల్పించెదనని - ఒకటి = ఏదో ఒకటి; కల్పించెదను = చేసెదను; అని = అని; దితింజూచి - దితిన్ = దితిని; చూచి = చూసి; యో - ఓ = ఓ; తనుమధ్య = అందగత్తె {తనుమధ్య - సన్నని నడుముగలామె, స్త్రీ}; నీకునట్ల - నీ = నీ; కున్ = కు; అట్ల = ఆ విధముగ; దేవబాంధవుండయిన - దేవ = దేవతలకు; బాంధవుడు = బంధువు; అయిన = అయినట్టివాడు; యింద్రహంతయగు - ఇంద్ర = ఇంద్రుని; హంత = అంతముచేయగలవాడు; అగు = అయిన; పుత్రుండుగలిగెడునొక్క - పుత్రుండు = కుమారుడు; కలిగెడున్ = కలుగును; ఒక్క = ఒక; సంవత్సరంబు = సంవత్సరము; వ్రతంబునంజరియింపుము - వ్రతంబునన్ = నిష్టతో; చరియింపుము = నడువుము; దాని = దాని యొక్క; ప్రకారంబెల్ల - ప్రకారంబు = విధానము; ఎల్లన్ = అంతయు; నేనుజెప్పెద - నేను = నేను; చెప్పెదన్ = తెలియజెప్పెదను; వినుమెల్ల - వినుము = వినుము; ఎల్లన్ = సమస్తమైన; జీవులవలన - జీవుల = ప్రాణుల; వలన = ఎడల; హింసాభావంబు - హింసా = బాధించెడి; భావంబు = బుద్ధి; లేక = లేకుండగ; యతిధ్వని - అతిధ్వని = పెద్దగా; వాక్యంబులుడిగి - వాక్యంబులు = మాట్లాడుటలు; ఉడిగి = విడిచిపెట్టి; కోపంబు = కోపమును; మాని = మానివేసి; యన్నృతంబులు - అన్నృతంబులు = అబద్ధములు; పలుకక = చెప్పక; నఖరోమచ్ఛేదనంబు - నఖ = గోర్లు; రోమ = శిరోజముల; ఛేదనంబు = కత్తిరించుట; చేయక = చేయకుండ; యస్థికపాలాదులయిన - అస్థి = అస్థికలు; కపాల = కపాలములు; ఆదులు = మొదలైనవి; అయిన = ఐన; యమంగళంబులనంటక - అమంగళంబులన్ = అశుభకరములను; అంటక = ముట్టకుండ; నదీతటాకాదులన - నదీ = నదులు; తటాక = చెరువులు; ఆదులన = మొదలగువానిలో మాత్రమే; కాని = తప్ప; ఘటోదక - ఘట = కుండలలోని; ఉదక = నీరు; కూపోదకంబుల - కూప = నూతులలోని; ఉదకంబులన్ = నీటిలోను; స్నానంబు = స్నానములు; చేయక = చేయకుండ; దుర్జన = చెడ్డవారితో; సంభాషణంబు - సంభాషణంబున్ = మాటలను; వర్జించి = విడిచిపెట్టి; కట్టిన = ఒకమారు కట్టుకొనిన; కోకను = బట్టను; ముడిచిన = ఒకసారి ధరించిన; పువ్వులనుగ్రమ్మఱ - పువ్వులను = పువ్వులను; క్రమ్మఱ = మరల; ధరియింపక = ధరించకుండ; భోజనంబులయందునుచ్ఛిష్టాన్నంబును జండికానివేదితాన్నంబును - భోజనంబుల = ఆహారము తినుట ; అందు = అందు; ఉచ్ఛిష్ట = భుజింపగా మిగిలిన; అన్నంబును = ఆహారములను; చండికా = కాళికాదేవికి; నివేదిత = నైవేద్యముపెట్టిన; అన్నంబును = ఆహారము; కేశ = వెంట్రుకలు; శునక = కుక్క; మార్జాల = పిల్లి; కంక = పక్షి; క్రిమి = పురుగు; పిపీలికాది - పిపీలిక = చీమలు; ఆది = మొదలగు వానిచే; విదూషితాన్నంబునునామిషాన్నంబును - విదూషిత = అపరిశుభ్రమైన; అన్నంబును = అన్నమును; ఆమిషాన్నంబును = మాంసాహారమును; వృషలాహితాన్నంబునుననునీ - వృషల = శూద్రులు {వృషలుడు - శూద్రునికి బ్రాహ్మణస్త్రీ యందు పుట్టినవాడు }; ఆహిత = తెచ్చిన; అన్నంబును = అన్నమును; అను = అనెడి; ఈ = ఈ; పంచవిధనిషిద్ధాన్నంబును - పంచ = ఐదు; విధ = విధముల; నిషిద్ధ = నిషిద్ధమైన; అన్నంబును = అన్నమును; వర్జించి = విడిచిపెట్టి; దోయిట = దోసిళ్ళతో; నీళ్ళుద్రావక - నీళ్ళు = నీళ్ళు; త్రావక = తాగకుండగ; సంధ్యాకాలంబుల - సంధ్యాకాలంబులన్ = సంధ్యాసమయములలో; ముక్తకేశిగాక - ముక్త = విరబోసుకొన్న; కేశ = శిరోజములుగలామెగా; కాక = కాకుండగ; మితభాషిణియై - మిత = పరిమితముగ; భాషిణి = మాట్లాడెడియామె; ఐ = అయ్యి;

**యలంకారవిహీనగాక** - అలంకార = అలంకారములు; విహీన = లేనియామె; కాక = కాకుండగ; **వెలుపలందిరుగక** - వెలుపలన్ = బయట; తిరుగక = చరించకుండగ; **పాదప్రక్షాళనంబు** - పాద = పాదములను; ప్రక్షాళనంబు = కడుకొనుట; **చేసికొనికాని** - చేసికొని = చేసుకొని; కాని = తప్ప; శయనింపక = పండుకొనక; **యార్ద్రపాదయై** - ఆర్ద్ర = తడి; పాద = పాదములుగలామె; ఐ = అయ్యి; పవ్వళింపక = పండుకొనక; **పశ్చిమశిరస్క** - పశ్చిమ = పడమర దిక్కునకు; శిరస్క = తలకలామె; **యయ్యునునగ్నయయ్యును** - అయ్యున్ = అయ్యి; నగ్న = వివస్త్ర; అయ్యున్ = అయ్యి; **సంధ్యాకాలంబుల** - సంధ్యాకాలంబులన్ = సంధ్యాసమయములలలోను; నిద్రింపక = నిద్రపోవకుండ; నిత్యంబును = ఎల్లప్పుడు; **ధౌతవస్త్రంబులుగట్టి** - ధౌత = ఉతికిన; వస్త్రంబులన్ = బట్టలనే; కట్టి = కట్టుకొని; **శుచియై** - శుచి = శుభ్రముగానున్నామె; ఐ = అయ్యి; **సర్వమంగళ** - సర్వ = అన్ని; మంగళ = తిలకాదుల **{మంగళాభరణములు - నుదుట తిలకము చేతికి గాజులు కాలికి మట్టెలు మంగళసూత్రములు మొదలగు శుభకరమైన స్త్రీలు ధరించెడి ఆభరణములు}**; **సంయుక్తయై** - సంయుక్తము = చక్కగాగలామె; ఐ = అయ్యి; **ప్రాతఃకాలంబున** - ప్రాతఃకాలమున = తెల్లవారగట్ల; **లక్ష్మీనారాయణలనారాధించి** - లక్ష్మీ = లక్ష్మీదేవి; నారాయణులన్ = నారాయణులను; ఆరాధించి = పూజించి; **యావాహనార్ఘ్యపాద్యోపస్పర్శన** - ఆవాహన = ఆవాహన చేయుట; అర్ఘ్య = అర్ఘ్యము సమర్పించుట; పాద్య = పాద్యము సమర్పించుట; ఉపస్పర్శన = ఉపస్పర్శనము చేయుట; సుస్నాన = సుస్నానము సమర్పించుట; **వాసోపవీత** - వాసః = వస్త్రము సమర్పించుట; ఉపవీత = ఉపవీతము సమర్పించుట; భూషణ = అలంకారములు సమర్పించుట; పుష్ప = పువ్వులను సమర్పించుట; ధూప = ధూపము చూపుట; **దీపోపహారాద్యుపచారంబులనర్చించి** - దీప = దీపము చూపుట ; ఉపహార = నైవేద్యము పెట్టుట; ఆది = మొదలగు; ఉపచారంబులన్ = ఉపచారములతో; అర్చించి = పూజించి; **హవిశ్శేషంబు** - హవిస్ = హవిస్సు; శేషంబున్ = మిగిలినదానిని; **ద్వాదశాహుతుల** - ద్వాదశాహుతులన్ = ద్వాదశాగ్నులలో ( 12); వేల్చి = వేల్చి; **దండప్రణామంబులాచరించి** - దండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు; ఆచరించి = చేసి; **భగవన్మంత్రంబును** - భగవత్ = భగవంతుని; మంత్రంబును = మంత్రమును; **దశవారంబులనుసంధించి** - దశ = పది; వారంబులు = సార్లు, పర్యాయములు; అనుసంధించి = నిష్టగాచేసి; **స్తోత్రంబు** - స్తోత్రంబున్ = స్తోత్రములను; చేసి = చేసి; గంధ = మంచిగంధము; **పుష్పాక్షతంబుల** - పుష్ప = పువ్వులు; అక్షతంబులన్ = అక్షింతలతో; **ముత్తైదువలంబూజించి** - ముత్తైదువులన్ = పునిస్త్రీలను; పూజించి = సేవించి; పతిని = భర్తను; సేవించి = కొలిచి; **పుత్రుంగుక్షిగతుంగా** - పుత్రున్ = కుమారుని; కుక్షి = కడుపు; గతున్ = లో ఉన్నవాని; కాన్ = అగునట్లు; భావించి = అనుకొని; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; **మార్గశీర్షశుద్ధ** - మార్గశీర్ష = మార్గశిరమాసము; **ప్రతిపదారంభంబుగానొక్క** - ప్రతిపత్ = పాడ్యమి తిథినాటితో; ఆరంభంబు = ప్రారంభించినది; కాన్ = అగునట్లు; ఒక్క = ఒక; సంవత్సరంబు = సంవత్సరము; సలిపి = ఆచరించి; **యా** - ఆ = ఆ యొక్క; ద్వాదశ = పన్నెండవ; **మాసాంత్యదివసంబున** - మాస = నెల; అంత్య = ఆఖరి; దివసమున = దినమున; **విధ్యుక్తంబుగానుద్యాపనంబు** - విధ్యుక్తంబుగా = పద్ధతిప్రకారము; ఉద్యాపనంబు = ఉద్యాపనము; **చేయవలయును** - చేయవలెయును = చేయవలెను; **నీవీ** - నీవు = నీవు; ఈ = ఈ; **పుంసవనంబనియెడి** - పుంసవనంబు = పుంసవనము **{పుంసవనము - పుత్రసంతానముగావలెనని చేసెడి యజ్ఞము (శుభకార్యము)}**; అనియెడి = అనెడి; **వ్రతంబు** - వ్రతంబున్ =

వ్రతమును {వ్రతము - నిష్ట ధరించి చేసెడిది}; ద్వాదశమాస - ద్వాదశ = పన్నెడు; మాస = నెలల; పర్యంతంబేమఱక - పర్యతంబు = వరకు; ఏమఱక = మరచికూడ పొరపాటు చేయక; సల్పిన = ఆచరించినచో; నీవుగోరిన - నీవు = నీవు; కోరిన = కోరినట్టి; కుమారుండుగలిగెడుననిన - కుమారుండు = పుత్రుడు; కలిగెడున్ = పుట్టును; అనినన్ = అనగా; దితి = దితి; యా - ఆ = ఆ; వ్రతంబుతోడనె - వ్రతంబు = వ్రతము; తోడనె = మొదలిడగనె; గర్భంబు - గర్భంబున్ = గర్భమును; ధరియించి = తాల్చి; వ్రతంబు = వ్రతమును; సలుపుచునుండనింద్రుండు - సలుపుచునుండన్ = ఆచరించుచుండగా; ఇంద్రుండు = ఇంద్రుడు; మాత్రభిప్రాయంబెఱింగి - మాతః = తల్లి యొక్క; అభిప్రాయము = ఉద్దేశ్యము; ఎఱింగి = తెలిసికొని; యా - ఆ = ఆ; యమ్మనహరహంబును - అమ్మనున్ = తల్లిని; అహరహంబును = ప్రతి దినమునను; రహస్యంబున - రహస్యంబునన్ = రహస్యముగ; సేవించుచు - సేవించుచున్ = కొలుచుచు; వ్రతంబునకుందగిన - వ్రతంబున్ = వ్రతమున; కున్ = కు; తగిన = తగినట్టి; పుష్ప = పువ్వులు; ఫల = పండ్లు; సమిత్కుశ - సమిత్ = సమిధలు; కుశ = దర్భలు; పత్రాంకురంబులు - పత్ర = ఆకులు; అంకురంబులున్ = చిగురుటాకులు; మొదలయిన = మొదలగు; వస్తువితతింద్రికాలంబులందెచ్చియిచ్చుచుఁబుండరీకంబు - వస్తు = వస్తువుల; వితతిన్ = సమూహములను; త్రికాలంబున్ = ముప్పొద్దులను; తెచ్చి = తీసుకువచ్చి; ఇచ్చుచున్ = ఇచ్చుచు; పుండరీకంబున్ = పులి; హరిణికింబొంచియున్న - హరిణి = ఆడు లేడి; కిన్ = కోసము; పొంచి = దాగి; ఉన్న = ఉన్న; భంగినా - భంగిన్ = విధముగ; ఆ = ఆ; యమ్మ - అమ్మ = తల్లి; వ్రతభంగంబునకై - వ్రత = వ్రతము యొక్క; భంగంబున్ = భంగపాటు; కై = కోసము; కాచి = కాచుకొని; శుశ్రూష = సేవ; చేయుచునా - చేయుచున్ = చేయుచు; ఆ = ఆ; యమ్మ - అమ్మ = తల్లి; ధరియించిన = ధరించిన; తేజోవిశేషంబునకు - తేజస్ = తేజస్సు యొక్క; విశేషంబున్ = విశిష్టత; కున్ = కు; బెగ్గలించుచుఁగృశించుచు - బెగ్గలించుచున్ = కృశించుచు; కృశించుచునుండె = చిక్కిపోవుచుండె; అంతనొక్కనాడు - అంతన్ = అంతట; ఒక్క = ఒక; నాడు = దినమున;

6-522-| వామాక్షి = స్త్రీ {వామాక్షి - చక్కటి కన్నులు గలామె, స్త్రీ}; యనుదినవ్రతధారణోన్నత - అనుదిన = ప్రతిదినము; వ్రత = వ్రతము; ధారణ = ధరించుట; ఉన్నత = అధికమైన; పరిచర్యవిధులచే - పరిచర్య = సేవించెడి; విధుల్ = కార్యక్రమముల; చేన్ = వలన; బడలి = శ్రమపడి; యలసి - అలసి = అలసిపోయి; యొంటి - ఒంటిన్ = ఒంటరిగా; సంధ్యావేళనుచ్ఛిష్ట - సంధ్యవేళన్ = సంధ్యాసమయమున; ఉచ్ఛిష్ట = ఉచ్ఛిష్టమును భుజించినామె; యై - ఐ = అయ్యి; పద = కాళ్లు; ప్రక్షాళనాదులఁబాసి - ప్రక్షాళనంబున్ = కడుకొనుట; పాసి = విడిచిపెట్టి; మఱచి = ప్రమాదవశాత్తు; తనకర్మ - తన = తన యొక్క; కర్మ = ప్రారబ్దకర్మ వలన కలిగిన; మోహంబుదవిలి - మోహంబున్ = మోహమునందు; తవిలి = పడిపోయి; నిద్రింపంగనింద్రుండు - నిద్రింపంగన్ = నిద్రపోగా; ఇంద్రుడు = ఇంద్రుడు; సయ్యననెడరుగాంచి - సయ్యన్ = చటుక్కున; ఎడరు = అవకాశము; కాంచి = చూసి; యోగమాయాబలోద్యుక్తుఁడై - యోగమాయ = యోగమాయ యొక్క; బల = బలముతో; ఉద్యుక్తుడు = సంకల్పించుకొన్నవాడు; ఐ = అయ్యి; యా - ఆ = ఆ; యింతి - ఇంతి = స్త్రీ;

**యుదరంబుఁజొరఁబడి** - ఉదరంబున్ = కడుపులో; చొరబడి = ప్రవేశించి; **యుగ్రుఁడగుచుఁదివిరి** - ఉగ్రుడు = భయంకరుడు; అగుచున్ = అగుచు; తివిరి = కోరి;

6-522.1-| **దేదీప్యమానమై** - దేదీప్యమానము = మిక్కలి ప్రకాశించుచున్నది; ఐ = అయ్యి; **తేజరిల్లునర్భకుని** - తేజరిల్లున్ = విలసిల్లెడి; అర్భకుని = పిల్లవానిని; **వజ్రధారలనడిచెనేడుదునుకలుగ** - వజ్ర = వజ్రాయుధపు; ధారలన్ = పదునులతో; అడిచెన్ = నరికెను; ఏడు = ఏడు (7); తునుకలుగ = ముక్కలుగా; **వాఁడుదునిసియుఁదునుకదునుక** - వాడున్ = వాడు; తునిసియున్ = ముక్కలయ్యికూడ; తునుకదునుకన్ = ముక్కముక్కకి; చెడక = మరణించగ; **యొక్కక్క** - ఒక్కొక్క = ఒక్కొక్క; **బాలుఁడై** - బాలుడు = పిల్లవాడు; ఐ = అయ్యి; **చెలఁగుచున్న** - చెలగుచున్న = చెలరేగుచుండగ;

6-523-| **వాడేర్వురగుచుఁగుయ్యిడనోరి** - వాడున్ = వాడు; ఏడ్వురు = ఏడుగురు (7); అగుచున్ = అగుచు; కుయ్యిడన్ = ఏడ్చుచుండగా; ఓరి = ఓరి; **యఱవకనుచుఁద్రుంచెనొక్కక్కనినా** - అఱవక = అరవకండి; అనుచున్ = అని పలుకుచు; త్రుంచెన్ = నరికెను; ఒక్కక్కనిన్ = ఒక్కొక్కడిని; ఆ = ఆ; **శూరుండేడ్గురఁదునుకలుగా** - శూరుండు = వీరుడు; ఏడ్గురన్ = ఏడుగురు (7) చొప్పున; తునుకలుగా = ముక్కలుగా; **రయమున** - రయమునన్ = శీఘ్రమే; **వారు** - వారున్ = వారు; చెడక = మరణించకుండగ; **ఖండితులయ్యున్** - ఖండితులు = నరకబడినవారు; అయ్యున్ = అయినప్పటికిని;

6-524-| **ఖండములన్నియునందఱుఁజండాంశు** - ఖండములు = ముక్కలు; అన్నియున్ = అన్ని; అందఱున్ = అంతమంది కూడ; చండాంశున్ = సూర్యునితో {చండాంశుడు - చండ (భయంకరమైన) అంశుడు (కిరణములుగలవాడు) , సూర్యుడు}; **సమప్రకాశశాశ్వతులగుచున్** - సమ = సమానమైన; ప్రకాశ = ప్రకాశముగలవారు; శాశ్వతులు = శాశ్వతమైన స్వరూపముగలవారు; అగుచున్ = అగుచు; మెండుకొని = గుంపుగూడి; నిల్చి = ఉండి; **యనిరాఖండలునకుఁగరుణ** - అనిరి = పలికిరి; ఆఖండలున్ = ఇంద్రుని; కున్ = కి; కరుణ = దయ; **పుట్టుగతి** - పుట్టు = కలుగు; గతిన్ = విధముగ; **మతిదోపఁన్** - మతిన్ = మనసున; తోపన్ = హత్తుకొనునట్లు;

6-525-| **అందఱు** - అందఱున్ = అందరును; **ముకుళితకరకమలులై** - ముకుళిత = ముడిచిన; కర = చేతులు యనెడి; కమలులు = పద్మములుగలవారు; ఐ = అయ్యి; **నీకుందోడుబుట్టువులము** - నీ = నీ; కున్ = కు; తోడుబుట్టువులము = సోదరులము; **మమ్ము** - మమ్మున్ = మమ్ములను; **హింసింపంబనిలేదు** - హింసింపన్ = సంహరించవలసిన; పనిలేదు = అవసరములేదు; **నీకుంబారిషదులమై** - నీ = నీ; కున్ = కు; పారిషదులము = పరిచరులము; ఐ = అయ్యి; **మరుద్గణములమై** - మరుత్ = మరుత్తుల; గణములము = సమూహములవారము; ఐ = అయ్యి; నిన్ను = నిన్ను; సేవించెదము = కొలిచెదము; **మమ్ము** - మమ్మున్ = మమ్ములను; **రక్షింపుమనిన** - రక్షింపుము = కాపాడుము; అనిన్ = అనగా; నారాయణ = హరి; **ప్రసాదంబునంజెడని** - ప్రసాదంబునన్ = అనుగ్రహమువలన; చెడని = మరణించని; **మరుద్గణంబుల** - మరుద్గణంబులన్ = మరుద్గణముల యొక్క ; **పలుకులంగృపాళుండై** - పలుకులన్ = మాటలను;

కృపాళుండు = దయగలవాడు; ఐ = అయ్యి; **యింద్రుండు** - ఇంద్రుడు = ఇంద్రుడు; **వారల** - వారలన్ = వారిని; **సహోదరులంగాఁగైకొని** - సహోదరులున్ = సోదరులుగా; కైకొని = చేపట్టి; మఱి = ఇంక; హింసింపక = చంపక; **మానె** - మానెన్ = మానివేసెను; **అశ్వత్థామశరాగ్నివలన** - అశ్వత్థామ = అశ్వత్థామ; శర = బాణముల; అగ్నిన్ = అగ్ని; వలన = వలన; **నారాయణరక్షితుండవయిన** - నారాయణున్ = హరిని; రక్షితుడవు = కాపాడబడినవాడవు; అయిన = అయినట్టి; **నీవునుంబోలెఁగులిశధారలశకలంబులయిన** - నీవునున్ = నీ; పోలెన్ = వలె; కులిశ = వజ్రాయుధపు; ధారలన్ = పదునులతో; శకలంబులు = ముక్కలు; అయిన = అయినట్టి; **కుమారుండన్నిరూపంబులై** - కుమారుండు = పుత్రుడు; అన్ని = అన్ని; రూపంబులు = స్వరూపములుగలవారు; ఐ = అయ్యి; **సంవత్సరంబునకునొక్కింత** - సంవత్సరంబున్ = సంవత్సరము; కున్ = కు; ఒక్కింత = కొంచము; కడమగా = తక్కువగా; **హరిబూజించినవారుగావున నింద్రుతోడంగూడ బంచాశద్దేవతలయిన** - హరిన్ = నారాయణుని; పూజించినన్ = పూజించిన; వారున్ = వారు; కావునన్ = అగుటచే; ఇంద్రు = ఇంద్రుని; తోడన్ = తోటి; కూడన్ = కలిసి; పంచాశత్ = ఏభైమంది (50); దేవతలు = దేవతలు; అయిన = కాగా; మరుద్గణంబులు = మరుద్గణములు; **దితిగర్భంబు** - దితి = దితి యొక్క; గర్భంబున్ = కడుపునుండి; **వెలువడిరంత** - వెలువడిరి = బయటపడిరి; అంతన్ = అంతట; దితి = దితి; మేల్కాంచి = మేలుకొని; **యనలప్రకాశులై** - అనల = అగ్ని వలె; ప్రకాశులు = ప్రకాశించెడివారు; ఐ = అయ్యి; **యింద్రుతోడంగూడి** - ఇంద్రు = ఇంద్రుని; తోడన్ = తోటి; కూడి = కలిసి; వెలుంగుచున్న = ప్రకాశించుతున్న; **కుమారులంజూచి** - కుమారులన్ = పుత్రులను; చూచి = చూసి; సంతోషింపక = సంతోషించకుండగ; **యింద్రుంజూచి** - ఇంద్రున్ = ఇంద్రుని; చూచి = చూసి; **నీకు** - నీ = నీ; కున్ = కు; **మృత్యురూపంబయిన** - మృత్యు = మరణము యొక్క; రూపంబు = రూపము; అయిన = కలిగిన; **పుత్రుంగోరి** - పుత్రున్ = కుమారుని; కోరి = కోరి; **దుస్తరంబయిన** - దుస్తరంబు = తరించరానిది; అయిన = అయినట్టి; **వ్రతంబు** - వ్రతంబున్ = వ్రతమును; **సలిపితి** - సలిపితిన్ = ఆచరించితిని; సంకల్పించిన = కోరిన; **పుత్రుండొక్కరుండీ** - పుత్రుండు = కుమారుడు; ఒక్కరుండ = ఒకడు మాత్రమే; ఈ = ఈ; **సప్తసంఖ్యగల** - సప్తసంఖ్య = ఏడుగురేసి; కల = కలిగిన; **కుమారులగుటకేమికతంబు** - కుమారుల్ = పుత్రులు; అగుట = పుట్టుట; కున్ = కు; ఏమి = ఏమిటి; కతంబు = కారణము; **నీవెఱింగిన** - నీవున్ = నీవు; ఎఱింగిన = తెలిసికొన్న; **భంగిన** - భంగినన్ = విధముగా; **తథ్యంబు** - తథ్యంబున = తప్పక; **పలుకుమనినవింద్రుండిట్లనియె** - పలుకుము = చెప్పుము; అనినన్ = అనగా; ఇంద్రుండు = ఇంద్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; తల్లీ = అమ్మా; **భవద్వ్రతంబుఁజింతించి** - భవత్ = నీ యొక్క; వ్రతంబున్ = వ్రతమును; చింతించి = తలచుకొని; **సమయవిచ్ఛేదనంబున** - సమయ = ఆచార, వ్రత నియము; విచ్ఛేదనంబునన్ = భంగమునందు; **గర్భంబుఁజొచ్చి** - గర్భంబున్ = కడుపులో; చొచ్చి = ప్రవేశించి; **పాపచిత్తుండనై** - పాప = పాపపు; చిత్తుండను = బుద్ధిగలవాడను; ఐ = అయ్యి; **వజ్రధారల** - వజ్ర = వజ్రాయుధపు; ధారలన్ = అంచులతో; **గర్భంబు** - గర్భంబున్ = గర్భస్త పిండమును; విదళనంబు = నరకివేయుట; **చేసినినా** - చేసినన్ = చేయగా; ఆ = ఆ; శకలంబులు = ముక్కలు; చెడక = మరణించకుండగ; **మహాశ్చర్యంబుగానివ్విధంబునంగుమారులైరి** - మహా = మిక్కలి; ఆశ్చర్యంబుగాన్ = అద్భుతముగా; ఈ = ఈ; విధంబునన్ = విధమైన; కుమారులు = పుత్రులు; ఐరి = పుట్టిరి; **మహాపురుషపూజాసంసిద్ధికార్యానుషంగి** -

మహాపురుష = నారాయణుని; పూజా = పూజవలన కలిగెడి; సంసిద్ధి = చక్కటి ఫలితము; కార్య = కార్యమునకు; అనుషంగి = అనుకూలమైనది; కాకుండునే = కాకపోవునా ఏమి; **భగవదారాధనంబుగోరికలఁబాపి** - భగవత్ = భగవంతుని; ఆరాధనంబున్ = పూజలను; కోరికలన్ = కోరికలను; పాపి = విడిచిపెట్టి; **యెవ్వరుగావింతురు** - ఎవ్వరున్ = ఎవరైతే; కావింతురు = చేసెదరో; **వారిహపరంబుల** - వారున్ = వారు; ఇహ = ఈలోకము; పరంబులన్ = పరలోకములందు; **సర్వార్థకుశలులగుదురమ్మహాపురుష** - సర్వ = సమస్తమైన; అర్థ = ప్రయోజనములు; కుశలులు = క్షేమములుపొందినవారు; అగుదురు = అగుదురు; ఆ = ఆ; మహాపురుష = నారాయణుని; **వ్రతసముత్పన్న** - వ్రత = వ్రతమువలన; సముత్పన్న = చక్కగాకలిగిన; **తేజంబునడంపనెవ్వండోపుఁగావున** - తేజంబున్ = తేజస్సును; అడంపన్ = అణచివేయుటకు; ఎవ్వండు = ఎవరు; ఓపున్ = సమర్థుడగును; కావునన్ = అందుచేత; **దుర్మదంబున** - దుర్మదంబునన్ = అధికమైనగర్వమువలన; **బాలిశస్వభావుండనై** - బాలిశ = మూర్ఖపు; స్వభావుండను = స్వభావముగలవాడను; ఐ = అయ్యి; **దోషంబు** - దోషంబున్ = తప్పు; **చేసిన** - చేసినన్ = చేసినట్టి; నా = నా యొక్క; **దౌర్జన్యకర్మంబు** - దౌర్జన్య = దుర్మార్గపు; కర్మంబున్ = పనిని; **సహింపఁదల్లికన్ననెవ్వరు** - సహింపన్ = ఓర్చుకొనుటకు; తల్లి = తల్లి; కన్నన్ = కంటెను; ఎవ్వరున్ = ఎవరు; సమర్థులు = శక్తిగలవారు; **పాపాత్ముండనగు** - పాప = పాపపు; ఆత్ముండు = మనసుగలవాడు; అగు = అయిన; **నన్నుఁగావుము** - నన్నున్ = నన్ను; కావుము = కాపాడుము; నేను = నేను; **వీరలతోడివాఁడనని** - వీరల = వీరి; తోటివాడన్ = సోదరుడను; అని = అని; **నిష్కపటంబుగాఁబ్రార్థించిననద్దేవి** - నిష్కపటంబుగాన్ = మాయలేకుండగ; ప్రార్థించినన్ = వేడుకొనగా; ఆ = ఆ; దేవి = స్త్రీ; **యట్లకాక** - అట్ల = ఆ విధముగనే; కాక = అగుగాక; **యని** - అని = అని; **శాంతచిత్త** - శాంత = శాంతించిన; చిత్త = మనసుగలామె; **యయ్యెనింద్రుండును** - అయ్యెన్ = అయినది; ఇంద్రుండునప = ఇంద్రుడుకూడ; **వారలంగూడి** - వారలన్ = వారితో; కూడి = కలిసి; **త్రిదివంబునకుంబోయి** - త్రిదివంబున్ = స్వర్గమున; కున్ = కు; పోయి = వెళ్ళి; సోమపాన = సోమపానము; **హవిర్భాగంబులు** - హవిస్ = హవిస్సునందలి; భాగంబులు = భాగములు; **వారలకుంబంచిపెట్టి** - వారల = వారి; కున్ = కు; పంచిపెట్టి = పంచిపెడుతూ; **సుఖంబుండెనని** - సుఖంబున్ = సుఖముగా; ఉండెన్ = ఉండెను; అని = అని; చెప్పి = చెప్పి; **పరీక్షిన్నరేంద్రునకు** - పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రున్ = రాజున; కున్ = కు; **శుకయోగీంద్రుండు** - శుక = శుకుడు యనెడి ; యోగి = యోగులలో; ఇంద్రుండు = ఇంద్రుడు; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

6-527-| హరి = విష్ణుమూర్తి; **వరదుఁడయిన** - వరదుడు = వరములనిచ్చువాడు; అయిన = ఐన; **వ్రతమట** - వ్రతము = వ్రతము; అట = అట; **హరియంశజులగుచు** - హరి = నారాయణుని; అంశజులు = అంశతో పుట్టినవారు; అగుచున్ = అగుచు; **నెగడునమరుల** - నెగడు = వర్ధిల్లెడి; అమరుల = దేవతల; జన్మ = పుట్టుక; **స్ఫురణంబట** - స్ఫురణంబు = తోచెడిది; అట = అట; **పఠియించిననరయఁగనురుదీర్ఘ** - పఠియించినన్ = చదివిన; అరయగను = చూడగా; ఉరు = అధికమైన; దీర్ఘ = పెద్దవైన, జన్మజన్మల; **పాపహరమగుటరుదే** - పాప = పాపమును; హరము = నాశనము; అగుట = అగుట; అరుదే = అరుదా ఏమి;

6-528-| అని = అని; విష్ణుకథాశ్రవణ - విష్ణు = నారాయణుని; కథా = కథను; శ్రవణ = వినుటయందు; కుతూహలాయమానమానసులైన - కుతూహలాయమాన = ఆసక్తిగల; మానసులు = మనసులుగలవారు; ఐన = అయిన; శౌనకాది - శౌనక = శౌనకుడు; ఆది = మొదలగు; మహామునులకు - మహా = గొప్ప; మునుల్ = మునుల; కున్ = కు; సూతుండు = సూతుడు; చెప్పెనని - చెప్పెన్ = చెప్పెను; అని = అని; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రుండు = ఇంద్రుడు; పరీక్షిన్నరేంద్రునకుఁజెప్పెననుటయు - పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి ; నరేంద్రున్ = నరేంద్రుని; కున్ = కి; చెప్పెన్ = చెప్పెను; అనుటయు = అనుట;

6-529-| రాజీవరాజపూజ్యశ్రీజితగోపీకటాక్షసేవాంతరవిభ్రాజితమూర్తి = నారాయణ {రాజీవరాజపూజ్యశ్రీ జితగోపీకటాక్ష సేవాంతర విభ్రాజితమూర్తి - రాజీవ (తామరపూలలో) రాజ (శ్రేష్ఠమైనవానిచే) పూజ్య (అర్చిందగిన)శ్రీ (వైభవమును) జిత (నెగ్గెడి) గోపీ (గోపికల) కటాక్ష (కడగంటిచూపులనెడి) సేవ (సేవించుటయందలి) అంతరము (గొప్పదనముచే) విభ్రాజిత (ప్రకాశించెడి) మూర్తి (స్వరూపము), విష్ణువు}; మదోద్ధతరాజకులోత్సాద = నారాయణ {మదోద్ధతరాజకులోత్సాద - మద (గర్వముతో) ఉద్ధత (అతిశయించిన) రాజ (రాజుల) కుల (వంశములను) ఉత్సాద (పెల్లగించివేయువాడ), విష్ణువు}; రామరాజాఖ్యనిధీ = నారాయణ {రామరాజాఖ్యనిధీ - రామరాజు (రామరాజు) ఆఖ్య (పేరును) నిధి (ఆశ్రితులకు నిధిగా ఇచ్చినవాడ) విష్ణువు};

6-530-| మురవిదారణ = నారాయణ {మురవిదారణుడు - ముర యనెడి అసురుని విదారణ (సంహరించినవాడ) , విష్ణువు}; ముఖ్యకారణ = నారాయణ {ముఖ్యకారణుడు - సమస్త విశ్వమునకు ప్రధానమైన కారణమైనవాడు , విష్ణువు}; మూలతత్త్వవిచారణా = నారాయణ {మూలతత్త్వవిచారణుడు - ఆదిమూల తత్త్వవిచారణకి స్వరూపమైనవాడు , విష్ణువు}; దురితతారణ = నారాయణ {దురితతారణుడు - పాపములనుండి తరింపజేయువాడు, విష్ణువు}; దుఃఖవారణ = నారాయణ {దుఃఖవారణుడు - దుఃఖములను నివారించెడివాడు, విష్ణువు}; దుర్మదాసురమారణా = నారాయణ {దుర్మదాసురమారణుడు - దుర్మద (అదికమైన గర్వముగల) అసురులను మారణ (సంహరించెడివాడు) విష్ణువు}; గిరివిహారణ = నారాయణ {గిరివిహారణుడు - గిరి (పర్వతమును) విహారణుడు (ఎత్తి రక్షించినవాడు) , కృష్ణుడు}; కీర్తిపూరణ = నారాయణ {కీర్తిపూరణుడు - తన కీర్తిచే విశ్వమంతను పూరణుడు (నింపినవాడు) , విష్ణువు}; కీర్తనీయమహారణా = నారాయణ {కీర్తనీయమహారణుడు - కీర్తనీయ (ప్రశంసనీయమైన) మహా (గొప్ప) రణుడు (యుద్ధముచేయువాడు) , విష్ణువు}; ధరణిధారణ = నారాయణ {ధరణిధారణుడు - ధరణిన్ (భూమిని) ధారణుడు (ధరించినవాడు) , విష్ణువు}; ధర్మతారణ = నారాయణ {ధర్మతారణుడు - ధర్మమును తారణుడు (కాపాడెడివాడు), విష్ణువు}; తాపసస్తుతిపారణా = నారాయణ {తాపసస్తుతిపారణుడు - తాపసుల యొక్క స్తుతులకు పారణుడు (పాత్రమైనవాడు), విష్ణువు};

6-531-| కరుణాకర = నారాయణ {కరుణాకరుడు - దయామయుడు, విష్ణువు}; శ్రీకర = నారాయణ {శ్రీకరుడు -శుభములను కలిగించెడివాడు, విష్ణువు}; కంబుకరా = నారాయణ {కంబుకరుడు - కంబు (పాంచజన్యము యనెడి శంఖమును) కరుడు (చేత ధరించెడివాడు), విష్ణువు}; శరణాగతసంగతజాడ్యహరా = నారాయణ {శరణాగతసంగతజాడ్యహరుడు - శరణ (శరణని) ఆగత

(వచ్చినవారికి) సంగత (కలిగిన) జాడ్య (కష్టములను) హరుడు (నశింపజేసెడివాడు), విష్ణువు}; పరిరక్షితశిక్షితభక్తమురా = నారాయణ {పరిరక్షితశిక్షితభక్తమురా - పరిరక్షిత(చక్కగాకాపాడబడెడి) శిక్షిత (చక్కటి) భక్త (భక్తులకు) మురు (మంచిగంధమైనవాడు), విష్ణువు}; కరిరాజశుభప్రద = నారాయణ {కరిరాజశుభప్రదుడు - కరిరాజు (గజేంద్రుని)కి శుభ (శుభములు) ప్రదుడు (ఇచ్చెడివాడు) , విష్ణువు}; కాంతిధరా = నారాయణ {కాంతిధరుడు - కాంతి (ప్రకాశమును) ధరుడు (ధరించువాడు), విష్ణువు};

6-532-| ఇది = ఇది; **శ్రీసకలసుకవిజనమిత్ర** - శ్రీ = శుభకరమైన; సకల = సర్వ; సుకవిజన = మంచికవుల; మిత్ర = స్నేహితుడైన; **శ్రీవత్సగోత్ర** - శ్రీవత్స = శ్రీవత్స; గోత్ర = గోత్రమువాడు; పవిత్ర = పావనమైన; కసువయామాత్య = కసువయ అమాత్యుని; పుత్ర = కుమారుడు; బుధజన = పండితులతో; **ప్రసంగానుషంగ** - ప్రసంగ = సంభాషించుట యందు ; అనుషంగ = ఆసక్తిగల; **సింగయనామధేయ** - సింగయ = సింగయ యనెడి; నామధేయ = పేరుగలవానిచే; **ప్రణీతంబైన** - ప్రణీతంబు = సంస్కరింపబడినది; ఐన = అయిన; **శ్రీమహాభాగవతపురాణంబునందు నజామిళోపాఖ్యానంబును బ్రచేతసులచంద్రుడామంత్రణంబు** - శ్రీ = శుభకరమైన; మహాభాగవత = మహాభాగవతము యనెడి; పురాణంబున్ = పురాణము; అందున్ = అందలి; అజామిళోపాఖ్యానంబున్ = అజామిళోపాఖ్యానము; ప్రచేతసులన్ = ప్రచేతసులను; చంద్రుడు = చంద్రుడు; ఆమంత్రణంబు = సంభాషించుట; **చేయుటయు** - చేయుటయున్ = చేయుట; **దక్షోత్పత్తియు** - దక్ష = దక్షుని; ఉత్పత్తియున్ = సృష్టి; **ప్రజాసర్గంబును** - ప్రజా = సంతానము; సర్గంబును = పుట్టించుట; దక్షుండు = దక్షుడు; **శ్రీహరింగూర్చి** - శ్రీహరిన్ = నారయణుని; గూర్చి = గురించి; **తపంబు** - తపంబున్ = తపస్సును; **చేయుటయునతనికినప్పరమేశ్వరుండు** - చేయుటయున్ = చేయుట; అతని = అతని; కిన్ = కి; ఆ = ఆ; పరమేశ్వరుండు = భగవంతుడు; **ప్రత్యక్షంబగుటయు** - ప్రత్యక్షంబగుటయున్ = సాక్షాత్కరించుట; హర్యశ్వశబళాశ్వుల = హర్యశ్వశబళాశ్వుల; జన్మంబును = పుట్టుక; **వారలకు** - వారల = వారి; కున్ = కి; నారదుండు = నారదుడు; **బోధించుటయు** - బోధించుటయున్ = ఉపదేశించుట; **నారదువచన** - నారదు = నారదుని; వచన = ఉపదేశించిన; **ప్రకారంబునవారు** - ప్రకారంబునన్ = విధముగ; **మోక్షంబునొందుటయుఁదద్వృత్తాంతంబు** - మోక్షంబున్ = ముక్తిని; ఒందుటయున్ = పొందుట; తత్ = అతని; వృత్తాంతంబున్ = వృత్తాంతమును; **నారదువలన** - నారదు = నారదుని; వలన = ద్వారా; విని = విని; దక్షుండు = దక్షుడు; **దుఃఖాక్రాంతుండగుటయుఁదదనంతరంబ** - దుఃఖ = దుఃఖముచే; ఆక్రాంతుండు = ఆక్రమింపబడినవాడు; అగుటయున్ = అగుట; తదనంతరంబ = తరువాత; బ్రహ్మ = బ్రహ్మదేవుని; **వరంబున** - వరంబునన్ = వరమువలన; దక్షుండు = దక్షుడు; **శబళాశ్వసంజ్ఞల** - శబళాశ్వ = శబళాశ్వులను; సంజ్ఞలన్ = పేర; సహస్రసంఖ్యాకులగు = వేయమందిని; **పుత్రులంగాంచుటయును** - పుత్రులన్ = కుమారులను; కాంచుటయున్ = పుట్టించుట; **సృష్టినిర్మాణేచ్ఛానిమిత్తంబున** - సృష్టి = సృష్టి; నిర్మాణ = చేయవలెననెడి; ఇచ్ఛన్ = కోరిక; నిమిత్తంబున = కొరకు; **దక్షుపంపున** - దక్షు = దక్షుని; పంపునన్ = ఆజ్ఞమేరకు; **వారలగ్రజన్ములు** - వారలు = వారు; అగ్రజన్ములు = అన్నలు; **సిద్ధింబొందిన** - సిద్ధిన్ = సిద్ధిని; పొందిన = పొందినట్టి; **తీర్థరాజంబైన** - తీర్థ = తీర్థములలో; రాజంబు = శ్రేష్టమైనది; ఐన = అయిన; **నారాయణసరస్సునకుంజనుటయు** - నారాయణ = నారాయణ యనెడి; సరస్సున్ = సరస్సున; కున్ =

కు; చనుటయున్ = వెళ్లుట; **వారికి** - వారి = వారి; కిన్ = కి; **నారదభగవంతుండు** - నారద = నారదుడు యనెడి ; భగవంతుండు = భగవంతుడు; **బ్రహ్మజ్ఞానంబునుపదేశించుటయు** - బ్రహ్మజ్ఞానంబున్ = బ్రహ్మజ్ఞానమును; ఉపదేశించుటయున్ = ఉపదేశించుట; వారు = వారు; **పూర్వజులేగిన** - పూర్వజులు = అగ్రజులు; ఏగిన = నడచి; **ప్రకారంబున** - ప్రకారంబునన్ = విధముగ; **మోక్షంబునొందుటయుఁదద్వృత్తాంతంబును** - మోక్షంబున్ = ముక్తిని; ఒందుటయున్ = పొందుట; తత్ = ఆ; వృత్తాంతంబును = వృత్తాంతమును; దక్షుండు = దక్షుడు; **దివ్యజ్ఞానంబుననెఱింగి** - దివ్యజ్ఞానంబునన్ = దివ్యదృష్టిచేత; ఎఱింగి = తెలిసికొని; **నారదోపదిష్టంబని** - నారద = నారదునిచే; ఉపదిష్టంబు = ఉపదేశింపబడినది; అని = అని; తెలిసి = తెలిసికొని; నారదుని = నారదుని; **శపించుటయు** - శపించుటయున్ = శపించుట; నారదుండు = నారదుడు; **దక్షుశాపంబు** - దక్షు = దక్షుని; శాపంబున్ = శాపమును; **ప్రతిగ్రహించుటయు** - ప్రతిగ్రహించుటయున్ = స్వీకరించుట; **దక్షునకు** - దక్షున్ = దక్షుని; కున్ = కి; **బ్రహ్మవరంబున** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; వరంబునన్ = వరమువలన; **సృష్టివిస్తారంబుకొఱకుఁగూతులఱువండ్రు** - సృష్టి = సృష్టిని; విస్తారంబున్ = విస్తరింపజేయుటకు; కూతులు = పుత్రికలు; అఱువండ్రు = అరవైమంది; **జనియించుటయునందుగశ్యపునకునిచ్చిన** - జనియించుటయున్ = పుట్టుట; అందున్ = వారిలో; కశ్యపున్ = కశ్యపుని; కున్ = కి; ఇచ్చిన = ఇచ్చినట్టి; **పదుమువ్వురువలన** - పదుమువ్వురు = పదుముగ్గురు; వలన = వలన; **సకలలోకంబులు** - సకల = సమస్తమైన; లోకంబులు = లోకములు; **నిండుటయు** - నిండుటయున్ = నిండిపోవుట; **దేవాసుర** - దేవ = దేవతలు; అసుర = రాక్షసులు; నర = మానవులు; **తిర్యఙ్మృగ** - తిర్యక్ = చరించగలవి; మృగ = జంతువులు; **ఖగాదుల** - ఖగ = పక్షులు; ఆదులన్ = మొదలగువాని; జన్మంబులును = పుట్టుకలు; దేవేంద్ర = దేవేంద్రుని; **తిరస్కారంబున** - తిరస్కారంబునన్ = తిరస్కారమువలన; బృహస్పతి = బృహస్పతి; **యధ్యాత్మమాయచేతంగానరాకుండుటయుఁదద్వృత్తాంతంబు** - అధ్యాత్మ = యోగ; మాయ = మాయ; చేతన్ = వలన; కానరాకుండుటయున్ = అదృశ్యుడగుట; తత్ = ఆ; వృత్తాంతంబున్ = వృత్తాంతమును; రాక్షసులు = రాక్షసులు; విని = విని; **శుక్రోపదిష్టులై** - శుక్ర = శుక్రునిచే; ఉపదిష్టులు = ఉపేశింపబడినవారు; ఐ = అయ్యి; **దేవతలపైనెత్తివచ్చుటయు** - దేవతల్ = దేవతల; పైన్ = పైకి; ఎత్తివచ్చుట = దండెత్తివచ్చుట; **దేవాసుర** - దేవ = దేవతల; అసుర = రాక్షసుల; **యుద్ధంబునునాచార్య** - యుద్ధంబును = యుద్ధము; ఆచార్య = గురువు యొక్క; **తిరస్కారంబున** - తిరస్కారంబునన్ = తిరస్కారమువలన; **దివిజరాజపలాయనంబును బలాయమానులైన** - దివిజరాజ = ఇంద్రుని {దివిజరాజు - దివిజుల (దేవతల) రాజు , ఇంద్రుడు}; పలాయనంబును = పారిపోవుట; పలాయమానులు = పారిపోవువారు; ఐన = అయిన; దేవతలు = దేవతలు; **బ్రహ్మసన్నిధికింజనుటయును** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; సన్నిధికిన్ = వద్దకు; చనుటయున్ = వెళ్ళుట; **బ్రహ్మవాక్యంబునఁద్వష్టకుమారుండయిన** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; వాక్యంబున్ = మాట ప్రకారము; త్వష్ట = త్వష్టుని; కుమారుండు = పుత్రుడు; అయిన = అయినట్టి; **విశ్వరూపునాచార్యునింగా** - విశ్వరూపున్ = విశ్వరూపుని; ఆచార్యునిన్ = గురువు; కాన్ = అగునట్లు; దేవతలు = దేవతలు; వరించుటయును = వరించుట; **విశ్వరూపుప్రసాదంబుననింద్రుండు** - విశ్వరూపు = విశ్వరూపునిచే; ప్రసాదంబునన్ = ప్రసాదించబడుటవలన; ఇంద్రుండు = ఇంద్రుడు; **నారాయణవర్మంబను** - నారాయణవర్మంబు =

నారాయణ కవచము; అను = అనెడి; **మంత్రకవచంబు** - మంత్ర = మంత్రరూపక; కవచంబున్ = కవచమును; ధరియించి = ధరించి; **రాక్షసుల** - రాక్షసులన్ = రాక్షసులను; **జయించుటయుఃబరోక్షంబున** - జయించుటయున్ = జయించుట; పరోక్షంబునన్ = పరోక్షముగా; **రాక్షసులకుననుకూలుండయిన** - రాక్షసుల్ = రాక్షసుల; కున్ = కు; అనుకూలుండు = అనుకూలముగా వర్తించెడివాడు; అయిన = అయిన; **విశ్వరూపునింద్రుండు** - విశ్వరూపున్ = విశ్వరూపుని; ఇంద్రుండు = ఇంద్రుడు; **వధియించుటయు** - వధియించుటయున్ = సంహరించుట; విశ్వరూపు = విశ్వరూపుని; **వధానంతరంబున నింద్రునకు** - వధ = సంహారము; అనంతరంబునన్ = తరువాత; ఇంద్రుని = ఇంద్రుని; కున్ = కి; బ్రహ్మహత్య = బ్రహ్మహత్యాపాపము; **సంప్రాప్తంబయిననింద్రుండు** - సంప్రాప్తంబు = కలుగట; అయిన = సంభవించిన; ఇంద్రుండు = ఇంద్రుడు; స్త్రీ = స్త్రీ; భూ = భూమి; జల = నీరు; ద్రుమంబుల = చెట్లు; **యందుఃబంచిపెట్టుటయు** - అందున్ = అందు; పంచిపెట్టుటయున్ = పంచిపెట్టుట; విశ్వరూపుండు = విశ్వరూపుడు; **హతుండగుటకుఁద్వష్టగోపించి** - హతుండు = చంపబడినవాడు; అగుట = అగుట; కు = కు; త్వష్ట = త్వష్ట; కోపించి = కోపించి; **యింద్రవధార్థంబు** - ఇంద్ర = ఇంద్రుని; వధ = సంహరించుట; అర్థంబున్ = కోసము; **మారణహోమంబు** - మారణహోమంబున్ = మారణహోమమును; **చేయ** - చేయన్ = చేయగా; వృత్రాసురుండు = వృత్రాసురుడు; **జనించుటయు** - జనియించుటయున్ = పుట్టుట; **వృత్రాసురయుద్ధంబునఁ బరాజితులై** - వృత్రాసుర = వృత్రాసురుని; యుద్ధంబును = యుద్ధములో; పరాజితులు = ఒడిపోయినవారు; ఐ = అయ్యి; **యింద్రసహితులయిన** - ఇంద్ర = ఇంద్రునితో; సహితులు = కూడినవారు; అయిన = ఐన; దేవతలు = దేవతలు; **శ్వేతద్వీపంబునకుం జనుటయు నందు** - శ్వేతద్వీపంబున్ = శ్వేతద్వీపమున; కున్ = కు; చనుటయున్ = వెళ్ళుట; అందున్ = అక్కడ; **శ్రీహరి** - శ్రీహరిన్ = విష్ణుమూర్తి; **ప్రసన్నుండయి** - ప్రసన్నుండు = ప్రసన్నమైనవాడు; అయి = అయ్యి; **దధీచివలన** - దధీచి = దధీచి; వలన = వలన; **భిదురంబుగైకొననుపదేశించుటయునింద్రుండు** - భిదురంబున్ = వజ్రాయుధమును; కైకొనన్ = తీసుకొనమని; ఉపదేశించుటయున్ = ఉపదేశించుట; ఇంద్రుండు = ఇంద్రుడు; **వజ్రాయుధంబున** - వజ్రాయుధమున = వజ్రాయుధముతో; **వృత్రుని** - వృత్రునిన్ = వృత్రుని; **సంహరించుటయు నింద్రుండు** - సంహరించుటయున్ = సంహరించుట; ఇంద్రుండు = ఇంద్రుడు; **బ్రహ్మహత్యాపీడితుండయి** - బ్రహ్మహత్యా = బ్రహ్మహత్యాపాతకముచే; పీడితుండు = పీడింపబడినవాడు; అయి = అయ్యి; మానససరస్సు = మానససరోవరమునందు; ప్రవేశించుటయును = ప్రవేశించుట; నహుషుండు = నహుషుడు; **శతాశ్వమేధంబులంజేసి** - శత = నూరు; అశ్వమేధంబులన్ = అశ్వమేధయాగములను; చేసి = చేసి; **యింద్రాధిపత్యంబుబడయుటయు** - ఇంద్రాధిపత్యంబున్ = ఇంద్రపదవిని; పడయుటయును = పొందుట; **నహుషుండుడగస్త్యశాపంబున** - నహుషుండు = నహుషుడు; అగస్త్య = అగస్త్యుని; శాపంబునన్ = శాపమువలన; **సురరాజ్యచ్యుతుండై** - సురరాజ్య = స్వర్గరాజ్యాధికారమునుండి; చ్యుతుండు = పతనము యైనవాడు; ఐ = అయ్యి; **యజగరయోనింబుట్టుటయు** - అజగర = కొండచిలువ; యోనిన్ = గర్భమున; పుట్టుటయున్ = పుట్టుట; **యింద్రాగమనంబును** - ఇంద్ర = ఇంద్రుని; ఆగమనంబును = వచ్చుట; **యశ్వమేధంబును** - అశ్వమేధంబునున్ = అశ్వమేధయాగము వలన ; **యింద్రుండు** - ఇంద్రుండు = ఇంద్రుడు; **మరలఁద్రిలోకాధిపత్యంబు బడయుటయును జిత్రకేతూపాఖ్యానంబును** - మరల = మరల; త్రిలోక = ముల్లోకముల; అధిపత్యంబున్ =

అధికారమును; పడయుటయును = పొందుట; చిత్రకేతోపాఖ్యానంబును = చిత్రకేతోపాఖ్యానము; మరుద్గణంబుల = మరుద్గణముల; **జన్మప్రకారంబుననను** - జన్మ = పుట్టుక; ప్రకారంబునన్ = విధము; అను = అనెడి; **కథలుగల** - కథలు = కథలు; కల = కలిగిన; **షష్ఠస్కంధము** - షష్ఠ = ఆరవ (6); స్కంధము = స్కంధము; సమాప్తము = సమాప్తము;

# పోతన తెలుగు భాగవతము

# సప్తమ స్కంధము

# టీక - టిప్పణులు

7-1-క.। **శ్రీమద్విఖ్యాతిలతాక్రామితరోదోంతరాళ** - శ్రీమత్ = సంపద్యుక్తమైన; విఖ్యాతి = కీర్తియనెడి; లతా = తీగచే; ఆక్రామిత = అల్లుకొనబడిన; రోదస్ = భూమ్యాకాశములు; అంతరాళ = అందలి ప్రదేశములుగలవాడ; **కమనీయమహాజీమూత తులితదేహ శ్యామలరుచిరజాల** - కమనీయ = చూడచక్కని; మహా = గొప్ప; జీమూత = మేఘములతో; తులిత = సరిపోలెడి; దేహ = శరీరపు; శ్యామల = నల్లని; రుచిర = కాంతుల; జాల = సమూహములుగలవాడ; **రామచంద్రనృపాలా** - రామచంద్ర = శ్రీరామచంద్ర; నృపాల = మహారాజ.

7-2-వ.। మహనీయ = గొప్ప; **గుణగరిష్ఠులగునమ్మునిశ్రేష్ఠులకు** - గుణ = సుగుణములచే; గరిష్ఠులు = మిన్నలు; అగు = ఐన; ఆ = ఆ; ముని = మునులలో; శ్రేష్ఠుల్ = ఉత్తముల; కున్ = కు; **నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండయిన** - నిఖిల = సమస్తమైన; పురాణ = పురాణములను; వ్యాఖ్యాన = వివరించెడి; వైఖరీ = వాక్శక్తి; సమేతుండు = కలిగియున్నవాడు; అయిన = ఐన; **సూతుండిట్లనియెనట్లు** - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; అట్లు = ఆ విధముగ; **ప్రాయోపవిష్టుండయిన** - ప్రాయోపవిష్టుండు = ప్రాయోపవేశముననున్నవాడు {ప్రాయోపవేశము - అన్నపానాదులు విడిచి మరణమునకెదురు చూచుచుండు నిష్ఠ , ఆమరణనిరాహారదీక్ష}; అయిన = ఐనట్టి; **పరీక్షిన్నరేంద్రుడు** - పరీక్షిత్ = పరీక్షిత్తుయనెడి; నరేంద్రుడు = మహారాజు; **శుకయోగీంద్రునవలోకించి** - శుక = శుకుడుయనెడి; యోగి = యోగులలో; ఇంద్రున్ = ఇంద్రునివంటివానిని; అవలోకించి = దర్శించి.

7-3-సీ.। **సర్వభూతములకు** - సర్వ = అఖిల; భూతముల్ = జీవుల; కున్ = కు; **సముఁడు** - సముడు = అంగీకారమైనవాడు; **నెచ్చెలి** - నెఱ = ముఖ్య; చెలి = స్నేహితుడు; **ప్రియుండైన** - ప్రియుండు = ఇష్టుడు; ఐన = అయిన; **వైకుంఠుఁడనంతుఁడాద్యుఁడింద్రునికొఱకు** - వైకుంఠుడు = నారాయణుడు {వైకుంఠుడు - వైకుంఠముననుండు వాడు , విష్ణువు}; అనంతుడు = నారాయణుడు {అనంతుడు - అంతము లేని వాడు, విష్ణువు}; ఆద్యుడు = నారాయణుడు {ఆద్యుడు - సృష్టి యాదినుండి యున్నవాడు, విష్ణువు}; ఇంద్రుని = దేవేంద్రుని; కొఱకున్ = కోసము; **దైత్యేంద్రులనేటికి** - దైత్య = రాక్షసుల {దైత్యులు - దితి యొక్క పుత్రులు}; ఇంద్రులన్ = నాయకులను; ఏటికి = ఎందులకు; **విషమునికైవడి** - విషముని = శత్రుని {విషముని - రాగద్వేషాదిగుణములచే విషమమైన బుద్ధి కలవాడు }; కైవడి = వలె; వెదకి = వెతికి; **చంపెనసురులఁ**

జంపంగనమరులచేఁదనకయ్యెడి - చంపెన్ = సంహారించెను; అసురులన్ = రాక్షసులను {అసురులు - సురులు (దేవతలు) కానివారు, రాక్షసులు}; చంపగన్ = చంపుటవలన; అమరుల్ = దేవతలు {అమరులు - మరణములేనివారు, దేవతలు}; చేన్ = వలన; తన = తన; కున్ = కు; అయ్యెడి = కలిగెడి; లాభమింతైనఁగలదె - లాభము = ప్రయోజనము; ఇంత = కొంచెము; ఐన = అయినను; కలదె = ఉన్నదా ఏమి, లేదు; నిర్వాణనాథుండు - నిర్వాణ = మొక్షమునకు; నాథుండు = ప్రభువు; నిర్గుణుండగు - నిర్గుణుండు = గుణరహితుడు; అగు = అయినట్టి; తనకసురులవలని - తన = తన; కిన్ = కి; అసురుల = రాక్షసుల; వలని = మూలమున; భయంబుఁబగయుఁగలుగనేర వట్టి - భయంబున్ = భయముకాని; పగయున్ = పగకాని; కలుగన్ = కలుగుటలు; నేరవు = సమర్థములుగావు; అట్టి = అటువంటి.

7-3.1-ఆ.| ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; దైత్యులఁజంపి - దైత్యులన్ = రాక్షసులను; చంపి = సంహారించి; సురులఁగాచుచునికి - సురులన్ = దేవతలను; కాచుచుని = కాపాడుట; కిన్ = కు; చోద్యమనుచు - చోద్యము = ఆశ్చర్యకరము; అనుచున్ = అని; సంశయంబు = అనుమానము; నాకు - నా = నా; కున్ = కు; జనియించె - జనియించెన్ = కలిగెను; మునినాథ - ముని = మునియైనట్టి; నాథ = ప్రభువ; ప్రజ్ఞమెఱసి - ప్రజ్ఞ = బుద్ధి; మెఱసి = అతిశయించగ; తెలియఁబలుకవయ్య - తెలియన్ = తెలియునట్లు; పలుకవు = చెప్పుము; అయ్య = తండ్రి.

7-4-వ.| అనిన - అనినన్ = అనిపలుకగా; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-5-శా.| నీ = నీ యొక్క; సంప్రశ్నము = చక్కటి యడుగుట; వర్ణనీయముగదా - వర్ణనీయము = మెచ్చుకోదగినది; కదా = కదా; నిక్కంబు = నిజమే; రాజేంద్ర - రాజ = రాజులలో; ఇంద్ర = ఉత్తముడ; లక్ష్మీసంభావ్యుని = నారాయణుని {లక్ష్మీసంభావ్యుడు - లక్ష్మీ దేవి చేత సంభావ్యుడు (సేవింపదగినవాడు) , విష్ణువు}; సచ్చరిత్రము - సత్ = చక్కటి; చరిత్రము = వర్తనము; మహాచిత్రంబు - మహా = మిక్కలి; చిత్రంబు = అద్భుతమైనది; చింతింపఁదద్దాసాఖ్యానములొప్పు - చింతింపన్ = తరచిచూసిన; తత్ = అతని; దాస = భక్తుల; ఆఖ్యానములు = కథలు; ఒప్పున్ = చక్కగకలిగి యుండును; విష్ణుచరణధ్యానప్రధానంబులై - విష్ణు = నారాయణుని; చరణ = పాదముల; ధ్యాన = చింతనములే; ప్రధానంబులు = ముఖ్యాంశములుగగలవి; ఐ = అయ్యి; శ్రీసంధానములై - శ్రీ = శుభములను; సంధానములు = కూర్చునవి; ఐ = అయ్యి; మునీశ్వరవచోజేగీయమానంబులై - ముని = మునులలో; ఈశ్వర = అత్యుత్తముల; వచస్ = పలుకులచే; జేగీయమానంబులు = స్తుతింపబడెడివి; ఐ = అయ్యి.

7-6-క.| చిత్రంబులు = మనోజ్ఞమైనవి {చిత్రము - చిత్తమును రమింపజేయునవి, మనోజ్ఞములు}; త్రైలోక్యపవిత్రంబులు - త్రైలోక్య = ముల్లోకములను {త్రిలోకములు - మూడులోకములు, 1భూలోకము 2ఊర్ధ్వలోకములు 3అధోలోకములు}; పవిత్రంబులు = పవిత్రముజేయునవి; భవలతాలవిత్రంబులు - భవ = సాంసారపు; లతా = తీగలనెడిబంధనములను;

లవిత్రంబులు = కొడవళ్ళవలెఖండించునవి; **సన్మిత్రంబులు** - సత్ = మంచి; మిత్రంబులు = మిత్రులవంటివి; **మునిజనవనచైత్రంబులు** - ముని = మునుల; జన = సమూహముయనెడి; వన = అడవికి; చైత్రంబులు = చైత్రమాసమువలె అలరించునవి; **విష్ణుదేవుచారిత్రంబుల్** - విష్ణు = విష్ణుమూర్తియనెడి; దేవు = దేవునియొక్క; చారిత్రంబులు = కథలు.

7-7-వ.| నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నరుల (మానవుల)కు ఇంద్రుడు (ప్రభువు) , రాజు}; **కృష్ణద్వైపాయనునకు** - కృష్ణద్వైపాయనున్ = వేదవ్యాసున; కున్ = కు; నమస్కరించి = నమస్కరించి; **హరికథనంబులుజెప్పెద** - హరి = విష్ణు; కథనంబులు = చరిత్రలు; చెప్పెదన్ = చెప్పెదను; వినుము = వినుము; **వ్యక్తుండుగాక** - వ్యక్తుండు = కనబడువాడు; కాక = కాకుండగ; గుణంబులు = గుణత్రయములు {గుణత్రయములు - 1సత్త్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; లేక = లేకుండగ; **ప్రకృతింజెందక** - ప్రకృతిన్ = మాయకు; చెందక = లోనుగాక; **భవంబులనొందక** - భవంబులన్ = పునర్జన్మంబులు; ఒందక = పొందకుండగ; **పరమేశ్వరుండుదన** - పరమేశ్వరుండు = భగవంతుడు; తన = తన యొక్క; **మాయవలననయిన** - మాయ = మాయ; వలనన్ = కారణముచేత; అయిన = ఐనట్టి; **గుణంబులనావేశించి** - గుణంబులన్ = గుణత్రయమునందు; ఆవేశించి = చొచ్చి; **బాధ్యబాధకత్వంబులనొందునతండు** - బాధ్య = బాధింపచేయువాడు; బాధకత్వంబులన్ = బాధింపబడువాడులగుటను; ఒందున్ = పొందును; అతండు = అతడు; **గుణరహితుండు** - గుణ = గుణములు; రహితుండు = లేనివాడు; సత్త్వరజస్తమంబులు = త్రిగుణములు; **ప్రకృతిగుణంబులాగుణంబులకునొక్కొక్కకాలంబున** - ప్రకృతి = స్వభావసిద్ధమైన; గుణంబులు = గుణములు; ఆ = ఆ; గుణంబుల్ = గుణముల; కున్ = కు; ఒక్కొక్క = వేరువేరు; కాలంబునన్ = సమయములలో; **హానివృద్ధులుగలవా** - హాని = తగ్గుటలు, శాంతించుటలు; వృద్ధులు = పెరుగుటలు, ప్రకోపించుటలు; కలవు = జరుగుచుండును; ఆ = ఆ; **యీశ్వరుండు** - ఈశ్వరుండు = భగవంతుడు; **సత్త్వంబున** - సత్త్వంబునన్ = సత్త్వగుణముతో; **దేవఋషులను** - దేవ = దేవుళ్ళను; ఋషులను = ఋషులను; **రజోగుణంబుననసురులనుదమోగుణంబున** - రజోగుణంబునన్ = రజోగుణముతో; అసురులను = అసురులను; తమోగుణంబునన్ = తమోగుణముతో; **యక్షరక్షోగణంబులను** - యక్ష = యక్షుల; రక్షస్ = రాక్షసుల; గణంబులను = గుణములను; **విభజించె** - విభజించెన్ = వేరుగగలిగించెను; సూర్యుండు = సూర్యుడు; **పెక్కెడలంగానంబడియునొక్కరుండైన** - పెక్కు = అనేక; ఎడలన్ = ప్రదేశములలో; కానంబడియున్ = కనబడినప్పటికి; ఒక్కరుండు = ఒకడే; ఐన = అయిన; **తెఱంగునఁదద్విభుండును** - తెఱంగునన్ = విధముగ; తత్ = ఆ; విభుండును = భగవంతుడుకూడ; **సర్వగతుండయ్యును** - సర్వ = అన్నిటియందును; గతుండు = ఉండువాడు; అయ్యును = అయినప్పటికిని; **భిన్నుండుగాఁడు** - భిన్నుండు = వేరైనవాడు; కాడు = కాడు; **తత్త్వవిదులైన** - తత్త్వవిదులు = తత్త్వవిద్యతెలిసినవారు; ఐన = అయిన; **పెద్దలుదమలోనంబరమాత్మ** - పెద్దలు = గొప్పవారు; తమ = వారి; లోనన్ = అందు; పరమాత్మ = పరమాత్మ; **స్వరూపంబుననున్న** - స్వరూపంబునన్ = స్వరూపములో; ఉన్న = ఉన్నట్టి; **యీశ్వరునివ్విధంబుననెఱుంగుదురు** - ఈశ్వరున్ = భగవంతుని; ఈ = ఈ; విధంబునన్ = విధముగ;

ఎఱుంగుదురు = తెలిసికొందురు; జీవాత్మకుఁబరుండైన - జీవాత్మ = జీవుడైనతని; కున్ = కి; పరుండు = ఇతరమైనవాడు; ఐన = అయిన; సర్వమయుండు - సర్వ = అన్నిటియందును; మయుండు = నిండి యుండువాడు; తనమాయచేత - తన = తన యొక్క ; మాయ = మాయ; చేతన్ = వలన; రజంబును = రజోగుణమును; విశ్వంబు - విశ్వంబున్ = ప్రపంచమును; సృజింపంగోరి - సృజింపన్ = సృష్టింపవలెనని; కోరి = భావించియు; సత్త్వంబునుగ్రీడింపంగోరి - సత్త్వంబును = సత్త్వగుణమును; క్రీడింపన్ = క్రీడింపవలెనని; కోరి = భావించియు; తమంబును = తమోగుణమును; నిద్రింపంగోరి - నిద్రింపన్ = నిద్రింపవలెనని; కోరి = భావించియు; యుత్పాదించి - ఉత్పాదించి = సృష్టించి; చరమైన - చరము = కదలెడిలక్షణముగలది; ఐన = అయిన; కాలంబును = కాలమును; సృజియించునా - సృజియించున్ = సృష్టించును; ఆ = ఆ; కాలంబున - కాలంబునన్ = కాలముయందు; సర్వదర్శనుండైన - సర్వ = అన్నిటిని; దర్శనుండు = కాంచెడివాడు; ఐన = అయిన; యీశ్వరుండునుగాలాహ్వయుండునునై - ఈశ్వరుండును = భగవంతుడును; కాల = కాలుడు యనెడి; ఆహ్వయుండును = పేరుగలవాడు; ఐ = అయ్యి; హరి = విష్ణుమూర్తి; సత్త్వగుణంబయిన - సత్త్వగుణంబున్ = సత్త్వగుణముగలవారు; ఐన = అయిన; దేవానీకంబునకు - దేవ = దేవతలు; అనీకంబున్ = సర్వుల; కున్ = కు; వృద్ధియు - వృద్ధియున్ = పెంపును; రజస్తమోగుణులయిన - రజస్ = రజస్సుయైన; తమస్ = తమస్సుయైన; గుణులు = గుణములుగలవారు; అయిన = ఐనట్టి; రాక్షసులకు - రాక్షసుల్ = రాక్షసుల; కున్ = కు; హానియుంజేయుచుండు - హానియున్ = నాశమును; చేయుచుండు = కలిగించుచుండును.

7-8-క.| జననాయక = రాజా {జననాయక - జనులకు నాయకుడు, రాజు}; యీ - ఈ = ఇట్టి; యర్థము - అర్థము = సందర్భమునందు; ఘనయశుఁడగు - ఘన = గొప్ప; యశుడు = కీర్తిగలవాడు; అగు = అయిన; ధర్మజునకుఁగ్రతుకాలమునన్ - ధర్మరాజున్ = ధర్మరాజున; కున్ = కు; క్రతు = యజ్ఞ; కాలమునన్ = సమయమునందు; మును = పూర్వము; నారదుండు = నారదుడు; చెప్పెను = తెలియజెప్పెను; వినిపించెద - వినిపించెదన్ = చెప్పెదను; వినుము = వినుము; చెవులువిమలతనొందన్ - చెవులు = చెవులు; విమలతన్ = నిర్మలత్వమును; ఒందన్ = పొందునట్లుగా.

7-9-వ.| మున్ను = పూర్వము; ధర్మరాజు = ధర్మరాజు; చేయు = చేసెడి; రాజసూయయాగంబున - రాజసూయ = రాజసూయము యనెడి {రాజసూయము - ఒకరాజు తక్కిన రాజులను జయించి చేసెడి యజ్ఞము }; యాగంబునన్ = యజ్ఞమునందు; బాలుండైన - బాలుండు = అజ్ఞాని; ఐన = అయిన; శిశుపాలుండు = శిశుపాలుడు {శిశుపాలుడు - శ్రీకృష్ణుని మేనత్త కొడుకు, చేదిదేశపు రాజు}; హరిని = శ్రీకృష్ణుని; నిందించి = తిట్టి; నిశితనిర్వక్రచక్రధారాదళితమస్తకుండయి - నిశిత = వాడియైన; నిర్వక్ర = మరల్పరాని; చక్ర = చక్రముయొక్క; ధారా = అంచులచే; దళిత = ఖండింపబడిన; మస్తకుండు = శిరస్సుగలవాడు; అయి = అయ్యి; తేజోరూపంబున - తేజస్ = వెలుగు; రూపంబునన్ = రూపముతో; వచ్చి = చేరి; హరిదేహంబుజొచ్చినంజూచి - హరి = శ్రీకృష్ణుని; దేహంబున్ = శరీరమును; చొచ్చినన్ = ప్రవేశించగా, ఐక్యముకాగా;

చూచి = చూసి; వెఱఁగుపడి - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; ధర్మజుండు = ధర్మరాజు; సభలోనున్న - సభ = సభావాటిక; లోనన్ = అందు; ఉన్న = ఉన్నట్టి; నారదునింజూచి - నారదునిన్ = నారదుని; చూచి = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-10-ఆ.| ఎట్టివారికైననేకాంతులకునైన - ఎట్టి = ఎటువంటి; వారి = వారల; కిన్ = కు; ఐనన్ = అయినప్పటికిని; ఏకాంతుల్ = అనన్యభక్తులు; కున్ = కు; ఐనన్ = అయినను; వచ్చిచొరఁగరాని - వచ్చిచొరగన్ = ఐక్యమగుటకు; రాని = సాధ్యముకాని; వాసుదేవు = విష్ణువు యనెడి; తత్త్వమందుఁజేదిధరణీశుఁడహితుఁడై - తత్త్వము = పరమాత్మ; అందున్ = లో; చేది = చేదిదేశపు; ధరణీశుడు = రాజు {ధరణీశుడు - ధరణి (రాజ్యమున)కు ఈశుడు (ప్రభువు), రాజు}; యెట్లుఁజొచ్చె - ఎట్లు = ఏ విధముగ; చొచ్చెన్ = ప్రవేశించెను; మునివరేణ్య - ముని = మునులలో; వరేణ్య = శ్రేష్ఠుడా; నేఁడు = ఇప్పుడు.

7-11-ఉ.| వేనుఁడు - వేనుడు = వేనుడనెడి మహారాజు {వేనుడు - పృథుచక్రవర్తి తండ్రి , అంగుని కుమారుడు }; మాధవుందెగడి - మాధవున్ = విష్ణుమూర్తిని; తెగడి = నిందించి; విప్రులుదిట్టిన - విప్రులు = బ్రాహ్మణులు; తిట్టినన్ = శపించగా; భగ్నుఁడై - భగ్నుడు = నశించినవాడు; ఐ = అయ్యి; తమోలీనుఁడుగాఁడె - తమస్ = చీకటిలోకమున, నరకమున; లీనుండు = కలిసినవాడు; కాడె = కాలేదా ఏమి, అయ్యెనుకదా; తొల్లి = పూర్వకాలమందు; మదలిప్తుఁడు - మద = పొగరు; లిప్తుడు = పట్టినవాడు; చైద్యుఁడు - చైద్యుడు = శిశుపాలుడు {చైద్యుడు -చేదిదేశపురాజు,శిశుపాలుడు}; పిన్ననాటనుండేనియు - పిన్ననాట = చిన్నతనము; నుండేనియున్ = నుండియును; మాధవున్ = శ్రీకృష్ణుని; విన - వినన్ = వినుటనుకూడ; సహింపఁడు - సహింపడు = ఓర్వడు; భక్తివహింపఁడట్టివాఁడే - భక్తిన్ = భక్తిని; వహింపడు = కలిగి యుండడు; అట్టి = అటువంటి; వాడు = అతడు; ఏ = ఎట్టి; నిబిడప్రభావమునన్ - నిబిడ = దట్టమైన; ప్రభావమునన్ = మహిమవలన; ఈ = ఈ; పరమేశ్వరునందుఁజొచ్చెనో - పరమేశ్వరున్ = భగవంతుని; అందున్ = లో; చొచ్చెనో = లీనమయ్యెనో.

7-12-మ.| హరిసాధింతు - హరిన్ = శ్రీకృష్ణుని; సాధింతున్ = ఓడించెదను; హరిన్ = శ్రీకృష్ణుని; గ్రసింతు - గ్రసింతున్ = మింగెదను; హరిఁబ్రాణాంతంబునొందింతుఁదా - హరిన్ = శ్రీకృష్ణుని; ప్రాణాంతంబున్ = మరణమునకు; ఒందింతున్ = చెందించెదను; తాన్ = తను; హరికిన్ - హరి = శ్రీకృష్ణుని; కిన్ = కి; వైరినటంచు - వైరిన్ = శత్రువును; అట = అని; అంచున్ = అనుచు; వీఁడు - వీడు = ఇతడు; పటురోషాయత్తుఁడై - పటు = దట్టమైన; రోష = కోపము; ఆయత్తుడు = కలవాడు; ఐ = అయ్యి; యెప్పుడుందిరుగుంబ్రువ్వదు - ఎప్పుడున్ = ఎల్లప్పుడును; తిరుగున్ = మళ్ళీ; ప్రువ్వదు = పుచ్చిపోదు; నోరు = నోరు; వ్రీలిపడదా - వ్రీలి = విరిగి; పడదు = కూలిపోదు; ఆ = ఆ; దేహంబు - దేహంబున్ = శరీరము; దాహంబుతో - దాహంబు = యాతనల; తోన్ = తోటి; నరక = నరకమును; ప్రాప్తియునొందఁడేక్రియ - ప్రాప్తియున్ = చెందుటను; ఒందడు = పొందడు; ఏ = ఏ; క్రియన్ = విధముగ; జగన్నాథుంబ్రవేశించెనో - జగన్నాథున్ = విష్ణువునందు {జగన్నాథుడు - జగత్తునకు నాథుడు, విష్ణువు}; ప్రవేశించెనో = చేరెనో.

7-13-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; దంతవక్త్రుండును = దంతవక్త్రుడు {దంతవక్త్రుడు - శిశుపాలుని తమ్ముడు}; **వీఁడును** - వీడునున్ = ఇతడు; నిరంతరంబు = ఎల్లప్పుడును; **గోవిందు** - గోవిందున్ = శ్రీకృష్ణుని; **నిందజేయుదురు** - నిందన్ = తెగడుట; చేయుదురు = చేయుచుందురు; **నిఖిలజనులు** - నిఖిల = ఎల్ల; జనులున్ = లోకులు; **సందర్శింప** - సందర్శింపన్ = చక్కగ చూచుచుండగా ; నేఁడు = ఇప్పుడు; **వీనికి** - వీని = ఇతని; కిన్ = కి; **విష్ణుసాయుజ్యంబుగలుగుటకేమి** - విష్ణు = విష్ణుమూర్తియందు; సాయుజ్యంబున్ = ఐక్యమగుట; కలుగుట = సంభవించుట; కున్ = కు; ఏమి = ఏమిటి; హేతువు = కారణము; **వినిపింపుము** - వినిపిపంపుము = తెలుపుము; **పవనచలితదీపశిఖయునుంబోలె** - పవన = గాలికి; చలిత = కొట్టుకొనెడి; దీప = దీపము యొక్క; శిఖయున్ = మంట; పోలెన్ = వలె; నా = నా యొక్క; హృదయంబు = హృదయము; **సంచలించుచున్నదనిన** - సంచలించుచున్నది = కలతనొందుచున్నది; అనినన్ = అనగా; **ధర్మనందనునకు** - ధర్మనందనున్ = ధర్మరాజున {ధర్మనందనుడు - యమధర్మరాజు యొక్క పుత్రుడు , ధర్మరాజు}; కున్ = కు; **నారదుండిట్లనియె** - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **దూషణభూషణతిరస్కారంబులు** - దూషణ = తెగడుట; భూషణ = పొగడుట; తిరస్కారంబులు = అవమానించుటలు; **శరీరంబునకుంగాని** - శరీరంబున్ = దేహమున; కున్ = కు; కాని = కాని; **పరమాత్మకు** - పరమాత్మ = పరమాత్మ; కున్ = కు; లేవు = లేవు; **శరీరాభిమానంబునంజేసి** - శరీర = దేహమందలి; అభిమానంబునన్ = అహంకారము; చేసి = వలన; **దండవాక్పారుష్యంబులు** - దండ = కొట్టుట; వాక్పారుష్యంబులున్ = కఠినముగామాట్లాడుట; **హింసయై** - హింస = వధించుట; ఐ = జరుగునట్లు; **తోఁచు** - తోచు = తెలియు; **తెఱంగున** - తెఱంగునన్ = విధముగ; నేను = నేను; నాయది = నాది; **యనియెడు** - అనియెడు = అనెడి; వైషమ్యంబును = భేదభావము; **భూతంబులకు** - భూతంబుల్ = జీవుల; కున్ = కు; **శరీరంబునందు** - శరీరంబున్ = దేహమున; అందున్ = అందు; సంభవించు = కలుగును; అభిమానంబు = అహంకారము; బంధంబు = బంధములు; **నిరభిమానుండై** - నిరభిమానుండు = అభిమానములేనివాడు; ఐ = అయ్యి; వధించినను = చంపినను; **వధంబుగాదు** - వధంబు = హత్య; కాదు = కాదు; **కర్తృత్వమొల్లనివానికి** - కర్తృత్వము = కర్త యైన భావము; ఒల్లని = అంగీకరించనట్టి; వాని = అతని; కిన్ = కి; **హింసయు** - హింసయున్ = హత్యాపాపము; సిద్ధింపదు = కలుగదు; **సర్వభూతాత్మకుండైన** - సర్వ = సమస్తమైన; భూత = జీవులు; ఆత్మకుండు = లోనుండువాడు, తానైనవాడు; ఐనన్ = అయినట్టి; **యీశ్వరునికి** - ఈశ్వరున్ = భగవంతుని; కిన్ = కి; **వైషమ్యంబులేదు** - వైషమ్యంబున్ = భేదభావము,శత్రుత్వభావము; లేదు = లేదు; కావున = అందుచేత.

7-14-ఆ.| **అలుకనైనఁజెలిమినైనఁగామంబుననైన** - అలుకన్ = కోపముతో; ఐనన్ = అయినను; చెలిమిన్ = స్నేహముతో; ఐనన్ = అయినను; కామంబునన్ = కోరికతో; ఐనన్ = అయినను; **బాంధవముననైన** - బాంధవమునన్ = చుట్టరికముతో; ఐనన్ = అయినను; **భీతినైనఁదగిలి** - భీతిన్ = భయముతో; ఐనన్ = అయినను; తగిలి = పూని; **తలఁపనఖిలాత్ముఁడగు** - తలపన్ = తరచిచూసినచో; అఖిలాత్ముడు = సర్వభూతస్వరూపుడు; అగు = అయిన;

**హరిఁజేరవచ్చు** - హరిన్ = నారాయణుని; చేరవచ్చును = చేరుట సాధ్యము; **వేఱుజేయఁడతఁడు** - వేఱుచేయడు = భేదముగచూడడు; అతడు = అతడు.

7-15-క.| **వైరానుబంధనంబునఁజేరిన** - వైర = శత్రుత్వపు; అనుబంధనంబునన్ = సంబంధముతో; చేరిన = పొందిన; **చందమున** - చందమునన్ = విధముగ; **విష్ణుఁజిరతరభక్తిం జేరఁగరాదని** - విష్ణున్ = నారాయణుని; చిరతర = చాలా ఎక్కువ కాలము చేసిన {చిరము - చిరతరము - చిరతమము}; భక్తిన్ = భక్తితో; చేరగన్ = చేరుటకు; రాదు = సాధ్యముకాదు; అని = అని; **తోఁచును** - తోచును = అనిపించును; **నారాయణభక్తియుక్తినా** - నారాయణ = విష్ణువు యెడలి ; భక్తి = భక్తియనెడి; యుక్తిన్ = ఉపాయముతో; నా = నా యొక్క; చిత్తమునన్ = ఉద్దేశ్యములో.

7-16-క.| **కీటకముఁదెచ్చి** - కీటకమున్ = పురుగును; తెచ్చి = తీసుకొచ్చి; భ్రమరము = తుమ్మెద; **పాటవమున** - పాటవమునన్ = నేర్పుతో; **బంభ్రమింప** - బంభ్రమింపన్ = చుట్టుతిరుగగా; **భ్రాంతంబై** - భ్రాంతంబు = భ్రాంతిలోపడినది; ఐ = అయ్యి; **తత్కీటకము** - తత్ = ఆ; కీటకము = పురుగు; **భ్రమరరూపముఁబాటించి** - భ్రమర = తుమ్మెదయొక్క; రూపమున్ = స్వరూపమును; పాటించి = విడువక; **వహించుఁగాదె** - వహించున్ = ధరించును; కాదె = కాదా; **భయయోగమునన్** - భయ = భయముయొక్క; యోగమునన్ = సంబంధముతో.

7-17-వ.| **ఇవ్విధంబున** - ఇవ్విధంబునన్ = ఈ విధముగ.

7-18-శా.| **కామోత్కంఠత** - కామ = మన్మథవికారముయందలి; ఉత్కంఠతన్ = ఆసక్తితో; గోపికల్ = గోపికలు; **భయమునంగంసుండు** - భయమునన్ = భయముతో; కంసుండు = కంసుడు; **వైరక్రియా** - వైర = విరోధపు; క్రియన్ = పనుల; **సామగ్రిన్** - సామగ్రిన్ = బలమున; **శిశుపాలముఖ్య** - శిశుపాల = శిశుపాలుడు; ముఖ్య = మున్నగు; నృపతుల్ = రాజులు; **సంబంధులై** - సంబంధులు = చుట్టరికముగలవారు; ఐ = అయ్యి; **వృష్ణులుంబ్రేమన్** - వృష్ణులున్ = యాదవులు {వృష్ణులు - వృష్ణవంశపు యాదవులు}; ప్రేమన్ = ప్రేమతో; మీరలు = మీరు; **భక్తినేమునిదె** - భక్తిన్ = భక్తితో; ఏమున్ = మేము; ఇదె = ఇదిగో; **చక్రింగంటిమెట్లైనను ద్దామధ్యానగరిష్ఠుఁడైన** - చక్రిన్ = శ్రీకృష్ణుని; కంటిమి = దర్శించితిమి; ఎట్లు = ఏ విధముగ; ఐనన్ = అయినప్పటికిని; ఉద్దామ = ఉన్నతమైన; ధ్యాన = ధ్యానముచే; గరిష్ఠుడు = శ్రేష్ఠుడు; ఐన = అయిన; **హరిఁజెందన్** - హరిన్ = నారాయణుని; చెందన్ = పొంద; వచ్చు = సాధ్యము; ధాత్రీశ్వరా = రాజా {ధాత్రీశ్వరుడు - ధాత్రి (భూమి)కి ఈశ్వరుడు (ప్రభువు), రాజు}.

7-19-వ.| **మఱియుంబెక్కండ్రు** - మఱియున్ = ఇంకను; పెక్కండ్రు = అనేకమంది; కామ = కోరిక; ద్వేష = విరోధము; భయ = భయము; స్నేహ = ప్రేమ; **సేవాతిరేకంబులఁజిత్తంబు** - సేవా = భక్తుల; అతిరేకంబులన్ = అతిశయముతో; చిత్తంబున్ = మనసును; **హరిపరాయత్తంబుగాఁజేసి** - హరి = విష్ణువు; పర = అందు; ఆయత్తంబు = లగ్నమైనది; కాన్ =

అగునట్లు; చేసి = చేసికొని; తద్గతింజెందిరి - తత్ = అతని; గతిన్ = పదమును; చెందిరి = పొందిరి; హరినుద్దేశించి - హరిన్ = హరిని; ఉద్దేశించి = గురించి; క్రోధాదులైన - క్రోధ = కోపము {క్రోధాదులు - 1కామ 2క్రోధ 3మోహ 4మద 5మాత్సర్యములు}; ఆదులు = మొదలైనవి; ఐన = అయిన; యేనింటిలోపలనొక్కటియైన - ఏనింటి = ఐదింటి (5); లోపల = అందలి; ఒక్కటి = ఒకటి; ఐనన్ = అయినను; పెన్నునికిలేని - పెన్నుని = పేనున; కిన్ = కు; లేని = లేకపోయినట్టి; నిమిత్తంబుననతండు - నిమిత్తంబునన్ = కారణముతో; అతండు = అతడు; వ్యర్థుండయ్యె - వ్యర్థుండు = నిష్ప్రయోజకుడు; అయ్యె = ఆయెను; మీ = మీ; తల్లి = తల్లి యొక్క; చెలియలి = చెల్లెలి; కొడుకులయిన - కొడుకులు = పుత్రులు; అయిన = ఐన; శిశుపాల = శిశుపాలుడు; దంతవక్త్రులుదొల్లి - దంతవక్త్రులు = దంతవక్త్రుడులు; తొల్లి = పూర్వము; విష్ణుమందిరద్వారపాలకులు - విష్ణు = విష్ణుమూర్తి; మందిర = నివాసమునకు; ద్వారపాలకులు = వాకిలి కావలివారు; విప్రశాపంబునఁబడభ్రష్టులై - విప్ర = బ్రాహ్మణుల; శాపంబునన్ = శాపమువలన; పద = పదవినుండి; భ్రష్టులు = తొలగినవారు; ఐ = అయ్యి; భూతలంబున - భూతలంబునన్ = భూలోకమునందు; జన్మించిరి = పుట్టిరి; అనిన - అనినన్ = అనగా; విని = ఆలకించి; యుధిష్ఠిరుండు = ధర్మరాజు; నారదునకిట్లనియె - నారదున్ = నారదున; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-20-మ.| అలుగంగారణమేమి - అలుగన్ = కోపించుటకు; కారణము = కారణము; ఏమి = ఏమిటి; విప్రులకు - విప్రుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; మున్నా - మున్ను = పూర్వము; ఆ = ఆ; విప్రులెవ్వారు - విప్రులు = బ్రాహ్మణులు; ఎవ్వారు = ఎవరు; నిశ్చలులేకాంతులు - నిశ్చలులు = చపలతలేనివారు; ఏకాంతులు = అంతరంగభక్తులు; నిర్జితేంద్రియులు = ఇంద్రియములనణచినవారు; నిస్సంసారులీశానువర్తులు - నిస్సంసారులు = సంసారబంధములులేనివారు; ఈశానువర్తులు = భగవంతునననుసరించువారు; వైకుంఠపురీనివాసులనవిందున్ - వైకుంఠ = వైకుంఠము యనెడి; పురీ = పురమునందు; నివాసులు = నివసించెడివారు; అనన్ = అని; విందున్ = విన్నాను; వారికెబ్భంగినీ - వారి = వారల; కిన్ = కి; ఏ = ఏ; భంగిన్ = లాగున; ఈ = ఇట్టి; ఖలజన్మంబులు - ఖల = నీచ; జన్మంబులు = పుట్టుకలు; వచ్చె - వచ్చెన్ = కలిగినవి; నారద = నారదుడా; వినంగౌతూహలంబయ్యెడిన్ - వినన్ = వినవలెనని; కౌతూహలంబు = ఉత్సుకత; అయ్యెడిన్ = కలుగుచున్నది.

7-21-వ.| అనిన - అనినన్ = అనగా; నారదుండిట్లనియెనొక్కనాఁడు - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; ఒక్కనాడు = ఒకరోజు; బ్రహ్మమానసపుత్రులైన - బ్రహ్మ = బ్రహ్మదేవుని; మానస = మానస; పుత్రులు = కొడుకులు; ఐన = అయిన; సనకసనందనాదులు = కుమారవర్గమునలుగురు {సనకసనందనాదులు - 1సనక 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాత అను నలుగురు, కుమారవర్గము}; దైవయోగంబున - దైవ = దేవుని యొక్క; యోగంబునన్ = సంకల్పమువలన; భువనత్రయంబునందును - భువనత్రయంబున్ = ముల్లోకములు; అందునున్ = లోను; సంచరించుచునైదాఱేండ్లప్రాయంపు - సంచరించుచు = తిరుగుతూ; ఐదు = ఐదు ( 5); ఆఱు = ఆరు ( 6); ఏండ్ల = సంవత్సరముల; ప్రాయంపు = వయసుగల; బాలకులభావంబున - బాలకుల = పిల్లవారి; భావంబునన్ = రూపమున;

దిగంబరులయి - దిగంబరులు = నగ్నముగానున్నవారు {దిగంబరులు - దిక్ (దిక్కులే) అంబరులు (బట్టలుగాగలవారు)}; అయి = అయ్యి; హరిమందిరంబునకు - హరి = విష్ణుమూర్తి; మందిరమున్ = నిలయమున; కున్ = కు; వచ్చి = చేరి; చొచ్చునెడ - చొచ్చున్ = ప్రవేశించెడి; ఎడన్ = సమయములో; మొగసాలనున్న - మొగసాలన్ = వాకిటముందర; ఉన్న = ఉన్నట్టి; పురుషులిరువురు - పురుషులు = వ్యక్తులు; ఇరువురు = ఇద్దరు (2); వారలంజూచి - వారలన్ = వారిని; చూచి = చూసి.

7-22-క.| డింభకులననర్గళవిస్రంభకుల - డింభకులన్ = బాలురను; అనర్గళ = అడ్డులేని; విస్రంభకులన్ = చొరవగలవారిని; రమాధినాథసల్లాపసుఖారంభకుల - రమాధినాథ = విష్ణునిగురించిన {రమాధినాథుడు - రమ (లక్ష్మీదేవి)కి అధినాథుడు (భర్త), విష్ణువు}; సత్ = మంచి; ఆలాప = మాటలువలని; సుఖ = సుఖమున; ఆరంభకులన్ = పూనినవారిని; ముక్తమానసదంభకులంజొరంగనీక - ముక్త = విడువబడిన; మానస = మనసునందలి; దంభకులన్ = గంధర్వములుగలవారిని; చొరంగనీక = ప్రవేశింపనీయక; తఱిమిరధీశా - తఱిమిరి = తరిమిరి; అధీశా = మహారాజా.

7-23-క.| వారించిన = అడ్డుకొన్న; తమకంబున - తమకంబునన్ = తొందరలో; వారించుక - వారు = వారు; ఇంచుకన్ = కొంచముకూడ; నిలువలేక = సహింపలేక; వడిఁదిట్టిరి - వడిన్ = వేగముగా; తిట్టిరి = శపించిరి; దౌవారికులనసురయోనినవారితులై - దౌవారికులన్ = ద్వారాపాలకులను; అసుర = రాక్షస {అసురులు - సురులు కాని వారు, రాక్షసులు}; యోనిన్ = గర్భమునందు; అవారితులు = అడ్డగింపబడనివారు; ఐ = అయ్యి; పుట్టుఁడనుచు - పుట్టుడు = జన్మించుడు; అనుచున్ = అని; వసుధాధీశా = రాజా {వసుధాధీశుడు - వసుధ (భూమి)కి ఈశుడు (ప్రభువు), రాజు}.

7-24-వ.| మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; పిన్నపెద్దలు = బాలరూపమహాజ్ఞానులు; వారలంజూచి - వారలన్ = వారిని; చూచి = చూసి; మీరలియ్యెడనుండనర్హులుగారు - మీరలు = మీరు; ఈయెడ = ఇక్కడ; ఉండన్ = ఉండుటకు; అర్హులు = అర్హతగలవారు; కారు = ఐనవారుకాదు; నారాయణచరణకమలంబు - నారాయణ = విష్ణుని; చరణ = పాదములు యనెడి; కమలంబున్ = పద్మములను; విడిచి = వదలి; రజస్తమోగుణులై - రజస్తమోగుణులు = రజోగుణము తమోగుణముగలవారు; ఐ = అయ్యి; రాక్షసయోనింబుట్టుండని - రాక్షస = రాక్షస; యోనిన్ = గర్భమున, వంశములో; పుట్టుండు = జన్మించుడు; అని = అని; శపియించిన - శపియించినన్ = శపింపగా; వారునా - వారున్ = వారు; ఆ = ఆ; శాపవశంబునఁబదభ్రష్టులై - శాప = శాపమునకు; వశంబునన్ = లోనగుటవలన; పదభ్రష్టులు = అధికారచ్యుతులు; ఐ = అయ్యి; కూలుచు - కూలుచున్ = పడిపోతూ; మొఱలిడిననమ్మహాత్ములు - మొఱలిడినన్ = విన్నవించుకొనగా; ఆ = ఆ; మహాత్ములు = గొప్పవారు; దయాళులై - దయాళులు = దయగలవారు; ఐ = అయ్యి; క్రమ్మఱంగరుణించి - క్రమ్మఱన్ = మరల; కరుణించి = కృపచూపి; మూఁడు - మూడు = మూడు (3); జన్మంబులకు - జన్మంబుల్ = జన్మల; కున్ = కు; వైరంబున - వైరంబునన్ = విరోధభావముతో; భగవత్సన్నిధానంబుగలిగెడుమని - భగవత్ = భగవంతుని; సన్నిధానంబున్ = ఆశ్రయము, వద్దనుండుట; కలిగెడుము = కలుగుగాక; అని = అని; నిర్దేశించి =

నిర్ణయించి; **చనిరివ్విధంబున** - చనిరి = వెళ్ళిరి; ఇవ్విధంబునన్ = ఈ విధముగా; **శాపహతులై** - శాప = శాపముచే; హతులు = దెబ్బతిన్నవారు; ఐ = అయ్యి; **హరిపార్శ్వచరులైన** - హరి = విష్ణుని; పార్శ్వచరులు = అనుచరులు; ఐన = అయిన; **పురుషులిరువురు** - పురుషులు = వారు; ఇరువురు = ఇద్దరు (2); హిరణ్యకశిపు = హిరణ్యకశిపుడు; **హిరణ్యాక్షులన** - హిరణ్యాక్షులు = హిరణ్యాక్షులు; అనన్ = అనగా; **దితికి** - దితి = దితి; కిన్ = కి; **జన్మించిరందుఁగనిష్ఠుఁడైన** - జన్మించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; కనిష్ఠుడు = చిన్నవాడు; ఐన = అయినట్టి; హిరణ్యాక్షుని = హిరణ్యాక్షుని; హరి = నారాయణుడు; **వరాహరూపంబున** - వరాహ = వరాహము, పంది; రూపంబునన్ = రూపముతో; **సంహరించెనగ్రజుండయిన** - సంహరించెన్ = చంపెను; అగ్రజుండు = పెద్దవాడు; అయిన = ఐన; హిరణ్యకశిపుండు = హిరణ్యకశిపుడు; **నరసింహమూర్తి** - నరసింహ = నరసింహుని; మూర్తి = రూపమునగలవాడు; **యయిన** - అయిన = ఐన; **శ్రీహరిచేత** - శ్రీ = శోభాకరమైన; హరి = నారాయణుని; చేతన్ = వలన; **విదళితుండయ్యెనతని** - విదళితుండు = సంహరింపబడినవాడు; అయ్యెన్ = అయ్యెను; అతని = అతని యొక్క; కొడుకు = కుమారుడు; **ప్రహ్లాదుండుదండ్రిచేత** - ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; తండ్రి = నాన్న; చేతన్ = వలన; **హింసితుఁడయ్యును** - హింసితుండు = బాధింపబడినవాడు; అయ్యును = అయినప్పటికిని; **నారాయణపరాయణుండై** - నారాయణ = విష్ణుని యందు ; పరాయణుండు = లగ్నమైనవాడు; ఐ = అయ్యి; **శాశ్వతుండయ్యె** - శాశ్వతుండు = ఎల్లప్పుడునుండువాడు; అయ్యెన్ = అయ్యెను; రెండవ = రెండవ (2); **భవంబునఁగైకశి** - భవంబునన్ = జన్మములో; కైకశి = కైకశి; **యను** - అను = అనెడి; **రాక్షసికి** - రాక్షసి = రాక్షసస్త్రీ; కిన్ = కి; రావణ = రావణుడు; **కుంభకర్ణులయి** - కుంభకర్ణులు = కుంభకర్ణులు; అయి = ఐ; సంభవించిన = పుట్టగా; విశ్వంభరుడు = విష్ణుమూర్తి {విశ్వంభరుడు - విశ్వము (జగత్తును) భరుడు (ప్రోచువాడు) , విష్ణువు}; **రఘుకులంబున** - రఘుకులంబునన్ = రఘువంశములో; **రాఘవుండయి** - రాఘవుండు = రాఘవుడు; అయి = ఐ; **యవతరించి** - అవతరించి = జన్మించి; **వారల** - వారలన్ = వారిని; **వధియించెనమ్మహాత్ముని** - వధియించెన్ = సంహరించెను; ఆ = ఆ; మహాత్ముని = గొప్పవాని; పరాక్రమంబులు = విక్రమములు; **మార్కండేయఋషివలననెఱింగెదవు** - మార్కండేయ = మార్కండేయుడు యనెడి ; ఋషి = ఋషి; వలనన్ = ద్వారా; ఎఱింగెదవు = తెలుసుకొనెదవు; **తృతీయజన్మంబున** - తృతీయ = మూడవ ( 3); జన్మంబునన్ = పుట్టుకలో; మీ = మీ; **తల్లిచెలియలికి** - తల్లి = తల్లి యొక్క; చెలియలి = చెల్లెలు; కిన్ = కు; **శిశుపాలదంతవక్త్రులననుద్భవించి** - శిశుపాల = శిశుపాలుడు; దంతవక్త్రులు = దంతవక్త్రులు; అనన్ = అని; ఉద్భవించి = పుట్టి.

7-25-శా.| **వక్రంబింతయు** - వక్రంబు = కొరత; ఇంతయు = కొంచముకూడ; లేక = లేకుండగ; పాయని = విడువని; **మహావైరంబునన్** - మహా = గొప్ప; వైరంబునన్ = పగతో, శత్రుత్వముతో; **నిత్యజాతక్రోధస్మరణంబులన్** - నిత్య = ఎప్పుడును; జాత = పుట్టెడు; క్రోధ = కోపమువలని; స్మరణంబులన్ = తలంపులతో; **విదళితోద్యత్పాపసంఘాతులై** - విదళిత = పోగొట్టబడిన; ఉద్యత్ = ఎగసిపడెడి; పాప = పాపముల; సంఘాతులు = రాసులుగలవారు; ఐ = అయ్యి; **చక్రచ్ఛిన్నశిరస్కులై** - చక్ర = విష్ణుచక్రముచేత; ఛిన్న = నరకబడిన; శిరస్కులు = శిరస్సులుగలవారు; ఐ = అయ్యి;

మునివచశ్శాపావధిప్రాప్తులై - ముని = మునులచే; వచః = పలుకబడిన; శాప = శాపము; అవధిన్ = చివరలు; ప్రాప్తులు = పొందినవారు; ఐ = అయ్యి; చక్రింజెందిరి - చక్రిన్ = నారాయణుని {చక్రి - చక్రాయుధముగలవాడు,విష్ణువు}; చెందిరి = పొందిరి; వారు - వారున్ = వారు; పార్శ్వచరులై - పార్శ్వచరులు = అనుచరులు; ఐ = అయ్యి; సారూప్యభావంబునన్ - సారూప్య = ఒకేరూపుకలిగెడి; భావంబునన్ = ధర్మమునందు.

7-26-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; ధర్మనందనుండిట్లనియె - ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుడు - యమధర్మరాజు యొక్క నందనుడు (పుత్రుడు) ధర్మరాజు}; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

7-27-క.| బాలున్ = పిల్లవానిని; హరిపదచింతాశీలున్ - హరి = నారాయణుని; పద = పాదములను; చింతా = స్మరించెడి; శీలున్ = స్వభావముగలవానిని; సుగుణాలవాలు - సు = మంచి; గుణాల = గుణములకు; వాలున్ = పాదైనవానిని; శ్రీమన్మేధాజాలున్ - శ్రీమత్ = శోభాయుక్తమైన; మేధా = బుద్ధి; జాలున్ = విశేషములుకలవానిని; సంతోషింపక = సంతృప్తుడుగాక; యేలా - ఏలా = ఎందులకు; శిక్షించె - శిక్షించెన్ = దండించెను; రాక్షసేంద్రుడనఘా - రాక్షస = రాక్షసులలో; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; అనఘా = పుణ్యుడా.

7-28-క.| పరిభూతవ్యధనంబులు - పరిభూత = పూర్తిగా పోగొట్టబడిన ; వ్యధనంబులు = బాధలుగలవి; నిరుపమసంసారజలధినిర్మథనంబుల్ - నిరుపమ = సాటిలేని; సంసార = సంసారము యనెడి; జలధిన్ = సాగరమును; నిర్మథనంబులు = మిక్కిలిమథించెడివి; నరకేసరికథనంబులు - నరకేసరి = నరసింహుని; కథనంబులు = చారిత్రములు; పరిరక్షిత = చక్కగారక్షింపబడిన; దేవయక్షఫణిమిథునంబుల్ - దేవ = దేవతల; యక్ష = యక్షుల; ఫణి = నాగుల; మిథునంబుల్ = దంపతులుగలవి.

7-29-వ.| మునీంద్రా - ముని = మునులలో; ఇంద్రా = ఉత్తముడా; వినిపింపుమనిన - వినిపింపుము = చెప్పుము; అనినన్ = అనగా; నారదుండిట్లనియె - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను; కమలోదరుచేతందన - కమలోదరు = నారాయణుని; చేతన్ = వలన; సహోదరుండు = సోదరుడు, తమ్ముడు; హతమయ్యెనని - హతము = చంపబడినవాడు; అయ్యెన్ = అయ్యెను; అని = అని; విని = విన్నవాడై; హిరణ్యకశిపుండు = హిరణ్యకశిపుడు; రోషశోకదందహ్యమానమానసుండయి - రోష = కోపము; శోక = దుఃఖములచే; దందహ్యమాన = కాల్చబడిన; మానసుండు = చిత్తముగలవాడు; అయి = అయ్యి; ఘూర్ణిల్లుచునాభీలదావదహనజ్వాలాకరాళంబులయిన - ఘూర్ణిల్లుచున్ = కలవరపడుతూ; ఆభీల = క్రూరమైన; దావదహన = కారచిచ్చు; జ్వాలా = మంటలచే; కరాళంబులు = భయముగొల్పునవి; అయిన = ఐన; విలోకనంబుల - విలోకనంబులన్ = చూపులతో; గగనంబునంబొగలెగయ - గగనంబునన్ = ఆకాశమునందు; పొగలు = పొగలు; ఎగయన్ = లేచుచుండగ; నిరీక్షించుచుఁదటిల్లతాంకుర సంకాశ ధగద్ధగిత - నిరీక్షించుచున్ = చూచుచు; తటిల్లతా = మెరుపుతీగల; అంకుర = చివరలచే; సంకాశ = పోల్చదగిన; ధగధగిత

= ధగధగమెరయుచున్న; **దంతసందష్టదశనచ్ఛదుండునునదభ్రభయంకరభ్రుకుటిత** - దంత = పళ్ళచే; సందష్ట = గట్టిగా కొరకబడుతున్న; దశనచ్ఛదుండును = పెదవులుగలవాడును; అదభ్ర = మిక్కిలి; భయంకర = భయంకరమైన; భ్రుకుటిత = ముడిపడిన; ఫాలభాగుండును = నొసలుగలవాడును; **నిరంతరాక్రాంతదురంతవైరవేగుండునునై** - నిరంతర = ఎడతగని; ఆక్రాంత = క్రమ్మిన; దురంత = దాటరాని; వైర = విరోధముచేత; వేగుండును = తొందరగలవాడు; ఐ = అయ్యి; **మహాప్రభాజాలజటాలంబగు** - మహా = గొప్ప; ప్రభా = ప్రకాశముల; జాల = సమూహములనెడి; జటాలంబు = జటలుగలది; అగు = అయిన; **శూలంబుఁగేలనందుకొని** - శూలంబున్ = శూలమును; కేలన్ = చేత; అందుకొని = పట్టుకొని; **సభామండపంబున** - సభామండపంబునన్ = సభాస్థలిని; నిలువంబడి = నిలబడి; త్రిమస్తక = త్రిమస్తకుడు {త్రిమస్తకుడు - త్రి (మూడు) మస్తక (శిరములుగలవాడు) }; త్రిలోచన = త్రిలోచనుడు {త్రిలోచనుడు - త్రి (మూడు) లోచనుడు (కన్నులుగలవాడు)}; శకుని = శకుని; శంబర = శంబరుడు; శతబాహు = శతబాహుడు {శతబాహుడు - శత (నూరు) బాహుడు (చేతులుగలవాడు)}; నముచి = నముచి; హయగ్రీవ = హయగ్రీవుడు {హయగ్రీవుడు - హయ (గుఱ్ఱపు) గ్రీవుడు (శిరస్సుగలవాడు)}; పులోమ = పులోముడు; విప్రచిత్తి = విప్రచిత్తి; **ప్రముఖులైన** - ప్రముఖులు = మొదలగు ముఖ్యుల; ఐన = అయిన; **దైత్యదానవులనాలోకించి** - దైత్య = రాక్షసులు {దైత్యుడు - దితి పుత్రులు , రాక్షసులు}; దానవులన్ = రాక్షసులను {దానవులు - దనువు పుత్రులు, రాక్షసులు}; ఆలోకించి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

7-30-శా.| **నాకుందమ్ముఁడు** - నా = నా; కున్ = కు; తమ్ముడు = సోదరుడు; **మీకు** - మీ = మీరల; కున్ = కు; నెచ్చెలి = ప్రియమిత్రుడు; **రణన్యాయైకదక్షుండు** - రణ = యుద్ధ; న్యాయ = నీతి; ఏక = సమస్తమునందు; దక్షుండు = సమర్థుడు; **బాహాకుంఠీకృతదేవయక్షుఁడు** - బాహా = చేతులచేత; కుంఠీకృత = లోబరుచుకొనబడిన; దేవ = దేవతలు; యక్షుడు = యక్షులుగలవాడు; హిరణ్యాక్షుండు = హిరణ్యాక్షుడు; వానిన్ = అతనిని; **మహాసౌకర్యాంగముదాల్చి** - మహా = గొప్ప; సౌకర్య = (సూకర)వరాహపు; అంగమున్ = దేహమును; తాల్చి = ధరించి; **దానవవధూసౌకర్యముల్** - దానవ = రాక్షస; వధూ = వనితల; సౌకర్యముల్ = సౌభాగ్యములు; **నీఱుగా** - నీఱుగాన్ = నీరుగారి నశించునట్లు ; వైకుంఠుండు = విష్ణుమూర్తి {వైకుంఠుడు - వైకుంఠముననుండు వాడు, విష్ణువు}; **వధించిపోయెనఁట** - వధించిపోయెన్ = చంపివేసినాడు; అటన్ = అట; **యీ** - ఈ = ఇట్టి; **వార్తాస్థితిన్** - వార్తా = వృత్తాంతము; స్థితిన్ = సంభవించుటను; వింటిరే = విన్నారా.

7-31-చ.| **వనములనుండుఁజొచ్చు** - వనములన్ = అడవులందు, నీటియందు; ఉండున్ = ఉండును; చొచ్చున్ = ప్రవేశించును; **మునివర్గములోపల** - ముని = మునుల; వర్గము = సమూహముల; లోపల = మనసులలోపల; **ఘోణిగాఁడు** - ఘోణిగాడు = వరాహస్వరూపుడు; **సంజననమెఱుంగరెవ్వరును** - సంజననము = అసలు పుట్టుక ; ఎఱుంగరు = తెలిసికొనలేరు; ఎవ్వరును = ఎవరూకూడ; జాడ = గుర్తించుటకు; **యొకింతయు** - ఒకింతయున్ = కొంచముకూడ; లేదు = అవకాశములేదు; తన్ను = తనను; **డాసిన** - డాసినన్ = సమీపించెదమంటే; మఱి = మరి;

**డాయు** - డాయున్ = దగ్గరగును, దాగికొనును; **వెంటఁబడి** - వెంటబడి = వెనుకనంటినను; చిక్కక = ఆశ్రయించక, దొరకనే; **చిక్కఁడు** - చిక్కడు = దొరకడు; **వీనినొక్క** - వీనిన్ = ఇతనిని; ఒక్క = ఒక; **కీలున** - కీలునన్ = ఉపాయముచే, యుక్తిచే; **మనమెల్ల** - మనము = మనము; ఎల్లన్ = అందరము; **లోఁబడక** - లోబడక = అతనికివశముగాక, వెనుదీయక; **లోఁబడఁబట్టుకొనంగవచ్చునే** - లోబడన్ = చిక్కునట్లు; పట్టుకొనంగ = పట్టుకొనుట; వచ్చునే = సాధ్యమా ఏమి.

7-32-సీ.| **భుజశక్తి** - భుజ = బాహువుల; శక్తిన్ = బలముతో; **నాతోడఁబోరాడ** - నా = నా; తోడన్ = తోటి; పోరాడన్ = యుద్ధముచేయుటకు; శంకించి = జంకి; **మున్నీట** - మున్నీటన్ = సముద్రములో; **మునిఁగిన** - మునిగినన్ = మునిగినచో; **మునుఁగుఁగాక** - మునుగుగాక = మునుగుగాక (మత్స్యావతార సూచన); అలయించి = శ్రమించి; **పెనఁగునా** - పెనగు = పోరెడి; నా = నా యొక్క; **యచలసంభ్రమమునకెఱఁగి** - అచల = గట్టి; సంభ్రమమున్ = పూనిక; కున్ = కి; ఎఱగి = వంగి; **వెన్నిచ్చిననిచ్చుఁగాక** - వెన్నిచ్చినన్ = వీపుచూపిన (కూర్మావతార సూచన); ఇచ్చుగాక = చూపుగాక; **జగడంబు** - జగడంబున్ = పోరాటముచేయుటను; **సైపక** - సైపక = సహింపలేక; **సౌకర్యకాంక్షియై** - సౌకర్య = సౌఖ్యము, సూకరాకారము; కాంక్షి = కోరువాడు; ఐ = అయ్యి; **యిలక్రిందనీఁగిన** - ఇల = భూమి; క్రిందన్ = కింద; ఈగినన్ = దూరినచో; **నీఁగుఁగాక** - నీగుగాక = దూరుగాక (వరాహవతార సూచన) ; క్రోధించి = పౌరుషపడి; **యటుగాక** - అటుగాక = అలా కాకుండగ; కొంత = కొంచము; పౌరుషమున = పౌరుషముతో; హరి = సింహము; **భంగినడరిననడరుగాక** - భంగిన్ = వలె; అడరినన్ = అతిశయించిన; అడరుగాక = అతిశయించుగాక.

7-32.1-ఆ.| **కఠినశూలధారఁగంఠంబు** - కఠిన = కరకు; శూల = శూలముయొక్క; ధారన్ = వాడిదనముచే; కంఠంబున్ = కంఠమును; విదళించి = ఖండించి; వాని = అతని; **శోణితమున** - శోణితమునన్ = రక్తముతో; **వాఁడి** - వాడి = మగటిమ; మెఱసి = చెలరేగి; **మత్సహోదరునకు** - మత్ = నా యొక్క; సహోదరున్ = సోదరున; కున్ = కు; **మహిఁదర్పణముజేసి** - మహిన్ = భూమిపై; తర్పణముజేసి = తర్పణలువదలి; **మెఱసివత్తు** - మెఱసి = అతిశయించి; వత్తున్ = వచ్చెదను; **మీకు** - మీ = మీరల; కున్ = కు; **మేలుదెత్తు** - మేలున్ = శుభములను; తెత్తున్ = తీసుకొచ్చెదను.

7-33-క.| **ఖండితమూలద్రుమమునఁనెండిన** - ఖండిత = నరకబడిన; మూల = వేళ్ళుగల; ద్రుమమున = చెట్టునందలి; ఎండిన = ఎండిపోయిన; **విటపములభంగినితఁడు** - విటపముల = కొమ్మల; భంగిన్ = వలె; ఇతండు = ఇతడు; **పడిననాఖండలముఖ్యులు** - పడినన్ = మరణించిన; ఆఖండల = ఇంద్రుడు {ఆఖండలుడు - ఆఖండలులు (నాశనములేనివారైన దేవతల)కి ప్రభువు , ఇంద్రుడు}; ముఖ్యులు = మొదలగు ముఖ్యమైనవారు; పడుదురు = పడిపోవుదురు; **భండనముననితఁడుదమకుఁబ్రాణములగుటన్** - భండనమునన్ = యుద్ధమునందు; ఇతడు = ఇతను; తమ = వారల; కున్ = కు; ప్రాణములు = మూలాధారుడు; అగుటన్ = అగుటచేత.

7-34-సీ.| పొండు = వెళ్ళండి; దానవులార = రాక్షసుల్లారా; **భూసురక్షేత్రసంగతయైన** - భూసుర = బ్రాహ్మణులుండెడి {భూసురులు - భూమికి సురులు (దేవతలు) , బ్రాహ్మణులు}; క్షేత్ర = ప్రదేశములతో; సంగత = కూడినది; ఐన = అయిన; **భూమికి** - భూమి = భూమండలమున; కిన్ = కు; **గములుగట్టి** - గములు = గుంపులు; కట్టి = కొని; **మఖతపస్స్వాధ్యాయమౌనవ్రతస్థుల** - మఖ = యాగములు; తపః = తపస్సులు; సాధ్యాయ = వేదపఠనములు; మౌన = మునిత్వములు; వ్రతస్థుల = నిష్ఠగాజేయువారలను; వెదకి = వెతికి; **ఖండింపుఁడు** - ఖండింపుడు = నరకండి; **విష్ణుఁడనఁగనన్యుఁడొక్కఁడు** - విష్ణుడు = హరి; అనగన్ = అనగా; అన్యుడు = వేరే ఇతరుడు; ఒక్కడు = ఏ ఒక్కడును; **లేఁడు** - లేడు = లేడు; **యజ్ఞంబు** - యజ్ఞంబున్ = యాగములు; **వేదంబునతఁడె** - వేదంబున్ = వేదములును; అతడె = అతడే; **భూదేవక్రియాదిమూలమతఁడు** - భూదేవ = బ్రాహ్మణులుచేసెడి; క్రియా = కార్యములకు; ఆది = ముఖ్య; మూలము = మూలాధారము; అతడు = అతడు; దేవర్షి = దేవఋషులు; **పిత్రాదిలోకములకు** - పిత్ర = పిత్రుదేవతలు; ఆది = మొదలగువారి; లోకముల్ = సర్వుల; కున్ = కు; **ధర్మాదులకు** - ధర్మాదులు = ధర్మార్థకామముల; కున్ = కు; **మహాధారమతఁడె** - మహా = గొప్ప; ఆధారము = మూలాధారము; అతడె = అతడె.

7-34.1-తే.| **యే** - ఏ = ఏ; **స్థలంబుల** - స్థలంబులన్ = ప్రదేశములలో; **గోభూసురేంద్రవేదవర్ణధర్మాశ్రమంబులు** - గో = గోవులు; భూసురేంద్ర = బ్రాహ్మణులు; వేద = వేదములు; వర్ణధర్మములు = కులాచారములు; ఆచారములు = వేదాచారములు; **వరుసనుండునా** - వరుసన్ = చక్కగా; ఉండున్ = ఉండునో; ఆ = ఆ; **స్థలంబులకెల్ల** - స్థలంబులన్ = ప్రదేశముల; కున్ = కు; ఎల్లన్ = అన్నిటికిని; **మీఁరరిగి** - మీరు = మీరు; అరగి = వెళ్ళి; చెఱచి = పాడుచేసి; **దగ్ధములుజేసిరండు** - దగ్ధములు = కాల్చబడినవిగా; చేసి = చేసి; రండు = రండి; మీ = మీ యొక్క; **దర్పమొప్ప** - దర్పము = పౌరుషము; ఒప్పన్ = ఒప్పునట్లు.

7-35-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగా ; నిర్దేశించిన = నియమించగా; దివిజమర్దను = దేవాంతకుడగు హిరణ్యాక్షుని; నిర్దేశంబులు = ఆజ్ఞలను; **శిరంబుల** - శిరంబులన్ = తలలపై; ధరియించి = పూని; రక్కసులు = రాక్షసులు; **పెక్కండ్రు** - పెక్కండ్రు = అనేకమంది; **భూతలంబునకుంజని** - భూతలంబున్ = భోలోకమున; కున్ = కు; చని = వెళ్ళి.

7-36-సీ.| గ్రామ = ఊళ్ళు; పుర = పట్టణములు; క్షేత్ర = పుణ్యక్షేత్రములు; ఖర్వట = పేటలు {ఖర్వట - ఒకప్రక్కగ్రామము ఒకప్రక్క పట్టణము కలిగినది, కొండను ఆనుకొనిన గ్రామము, పేట}; ఖేట = పాలెములు {ఖేట - పంటకాపులుండుపల్లె, పాలెము}; **ఘోషారామ** - ఘోష = గొల్లపల్లెలు; **నగరాశ్రమాదికములు** - నగర = నగరములు; ఆశ్రమ = ఆశ్రమములు; ఆదికములు = మొదలగునవి; గాలిచి = వెదకి; **కొలఁకులుగలఁచి** - కొలకులున్ = మడుగులను; కలచి = కలియబారజేసి; ప్రాకార = ప్రహరీగోడలు; గోపుర = బురుజులు; సేతువులు = ఆనకట్టలు, వంతెనలు; త్రవ్వి = తవ్వేసి; **పుణ్యభూజచయములు** - పుణ్య = పుణ్యవంతమైన; భూజ = చెట్ల {భూజము - భూమినుండి జము (పుట్టునది) , వృక్షము}; చయములున్ = సమూహములను; ఖండించి = నరకి; సౌధ = మేడలు; **ప్రపా** - ప్రపా = చలివేంద్రములు; గేహ = ఇండ్లు; **పర్ణశాలాదులు** -

పర్ణశాల = పాకలు; ఆదులున్ = మొదలగునవానిని; పాడుచేసి = పాడుచేసి; సాధు = సజ్జనుల; గో = గోవుల; బ్రాహ్మణ = బ్రాహ్మణుల; **సంఘంబులకు** - సంఘంబుల్ = సమూహముల; కున్ = కు; **హింసగావించి** - హింస = బాధించుట; కావించి = చేసి; **వేదమార్గములుజెఱచి** - వేద = వేదములందు విధింపబడిన ; మార్గములున్ = విధానములను; చెఱచి = పాడుచేసి.

7-36.1-ఆ.| **కుతలమెల్లనిట్లు** - కుతలము = భూలోకము; ఎల్లన్ = అంతటిని; ఇట్లు = ఈ విధముగా; **కోలాహలంబుగా** - కోలాహలంబు = సంకులము; కాన్ = అగునట్లు; **దైత్యులాచరింపఁదల్లడిల్లి** - దైత్యులు = రాక్షసులు; ఆచరింపన్ = చేయగా; తల్లడిల్లి = బెగ్గడిల్లి; **నష్టమూర్తులగుచు** - నష్ట = నాశనమైన; మూర్తులు = రూపములుగలవారు; అగుచున్ = అగుచు; నాకలోకము = స్వర్గలోకము; మాని = వదలి; **యడవులందుఁజొచ్చిరమరవరులు** - అడవుల్ = అడవుల; అందున్ = లోనికి; చొచ్చిరి = దూరిరి; అమర = దేవతలలో; వరులు = శ్రేష్ఠులు.

7-37-వ.| **అంత** - అంతన్ = తర్వాత; హిరణ్యకశిపుండు = హిరణ్యకశిపుడు; **దుఃఖితుండై** - దుఃఖితుండు = దుఃఖించెడివాడు; ఐ = అయ్యి; **మృతుండయిన** - మృతుండు = మరణించినవాడు; అయిన = అయిన; **సోదరునకునుదకప్రదానాదికార్యంబులాచరించి** - సోదరున = సహోదరున; కును = కు; ఉదకప్రదాన = తిలోదకప్రదానములు; ఆది = మొదలగు; కార్యంబులు = క్రియలు; ఆచరించి = చేసి; **యతని** అతని = అతని; **బిడ్డల** - బిడ్డలన్ = పిల్లలను; శకుని = శకుని; శంబర = శంబరుడు; కాలనాభ = కాలనాభుడు; **మదోత్కచప్రముఖులనూఱడించి** - మదోత్కచ = మదోత్కచుడు; ప్రముఖులన్ = మొదలగుముఖ్యులను; ఊఱడించి = ఊరడించి; వారల = వారియొక్క; **తల్లితోఁగూడ** - తల్లి = తల్లి; తోన్ = తో; కూడ = పాటు; హిరణ్యాక్షుని = హిరణ్యాక్షుని; **భార్యలనందఱ** - భార్యలన్ = భార్యలను; అందఱన్ = అందరిని; రావించి = పిలిపించి; తమ = తమయొక్క; **తల్లియైన** - తల్లి = తల్లి; ఐన = అయిన; **దితినవలోకించి** - దితిన్ = దితిని; అవలోకించి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

7-38-శా.| **నీరాగారనివిష్టపాంథులక్రియన్** - నీరాగార = చలివేంద్రములందు; నివిష్ట = ప్రవేశించిన; పాంథుల్ = బాటసారులు; క్రియన్ = వలె; **నిక్కంబు** - నిక్కంబున్ = నిజముగ; **సంసారసంచారుల్** - సంసార = సంసారమునందు; సంచారుల్ = తిరిగెడివారు; **వత్తురుగూడి** - వత్తురు = వచ్చెదరు; కూడి = కలయుచు; విత్తురు = విడిపోదురు; సదా = శాశ్వతమైన; **సంగంబు** - సంగంబున్ = కలయిక; **లేదొక్కచో** - లేదు = లేదు; ఒక్కచోన్ = ఒక్కసారి; శూరుల్ = శూరులు; పోయెడి = వెళ్ళెడి; **త్రోవఁబోయెను** - త్రోవన్ = దారిలో; పోయెన్ = వెళ్ళెను; **భవత్సూనుండుదల్లీ** - భవత్ = నీ యొక్క; సూనుండు = పుత్రుడు; తల్లీ = తల్లీ; **మహాశూరుండాతఁడు** - మహా = గొప్ప; శూరుండు = మగటిమగలవాడు; అతడు = అతడు; **తద్వియోగమునకున్** - తత్ = అతని; వియోగమున్ = ఎడబాటున; కున్ = కు; **శోకింప** - శోకింపన్ = దుఃఖించగా; **నీకేటికిన్** - నీకు = నీకు; ఏటికిన్ = ఎందుకు.

7-39-సీ.| **సర్వజ్ఞుఁడీశుండు** - సర్వజ్ఞుండు = అన్నియుతెలిసినవాడు; ఈశుండు = ప్రభువు; **సర్వాత్ముఁడవ్యయుండమలుండు** - సర్వాత్ముడు = అందరిలోనునుండువాడు; అవ్యయుండు = నాశములేనివాడు; అమలుండు = స్వచ్ఛమైనవాడు; **సత్యుఁడనంతుఁడాఢ్యుఁడాత్మరూపంబుననశ్రాంతమునుదన** - సత్యుడు = సత్యమేతానైనవాడు; అనంతుడు = అవధులులేనివాడు; ఆఢ్యుడు = శ్రేష్ఠుడు; ఆత్మ = ఆత్మ యొక్క; రూపంబునన్ = స్వరూపముతో; అశ్రాంతమున్ = ఎల్లప్పుడును; తన = తన యొక్క; **మాయాప్రవర్తనమహిమవలన** - మాయా = మాయను; ప్రవర్తన్ = నడిపెడి; మహిమ = సామర్థ్యము; వలన = వలన; **గుణములఁగల్పించి** - గుణములన్ = త్రిగుణములను; కల్పించి = సృష్టించి; **గుణసంగమంబున** - గుణ = గుణముల యొక్క ; సంగమంబునన్ = చేరికలవలన; **లింగశరీరంబు** - లింగశరీరంబున్ = సూక్ష్మశరీరము {లింగశరీరము - నామరూపాదులుగల దేహము}; **లీలఁదాల్చి** - లీలన్ = క్రీడగా; తాల్చి = ధరించి; **కంపితజలములోఁగదలెడి** - కంపిత = కదలెడి; జలము = నీటి; లోన్ = అందు; కదలెడి = కదులుతున్న; **క్రియఁదోచు** - క్రియన్ = వలె; తోచు = కనబడెడి; **పాదపంబుల** - పాదపంబులన్ = చెట్లను; **భంగి** - భంగిన్ = వలె; భ్రామ్యమాణ = తిరుగుతున్న.

7-39.1-ఆ.| **చక్షువుల** - చక్షువులన్ = కళ్ళకు; ధరిత్రి = భూమి; చలిత = కదులునది; **యై** - ఐ = అయ్యి; **కానంగఁబడిన** - కానంగబడిన = కనబడిన; **భంగి** - భంగిన్ = వలెను; **వికలభావరహితుఁడాత్మమయుఁడుగంపితాంతరంగంబునఁగదలినట్లు** - వికల = వికారములనెడి; భావము = స్వభావము; రహితుడు = లేనివాడు; ఆత్మమయుడు = ఆత్మయందుండువాడు; కంపిత = చలించెడి; అంతరంగంబునన్ = మనసులలో; కదలిన = కదులుచున్న; అట్లు = విధముగ; **తోఁచుఁగదలకుండు** - తోచున్ = అనిపించును కాని; కదలకుండు = చలనములేక యుండును.

7-40-వ.| అవ్వా = అమ్మా; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; **లక్షణవంతుండుగాని** - లక్షణవంతుండు = గుఱుతుగలవాడు; కాని = కానట్టి; **యీశ్వరుండు** - ఈశ్వరుండు = భగవంతుడు; **లక్షితుండై** - లక్షితుండు = లక్షణములుగలవాడు; ఐ = అయ్యి; **కర్మసంసరణంబున** - కర్మ = కర్మముల; సంసరణంబులన్ = ప్రవాహమువలన; **యోగవియోగంబులనొందించు** - యోగ = కలియుట; వియోగంబులన్ = దూరమగుటలను; ఒందించున్ = పొందించును; సంభవ = పుట్టుట; వినాశ = చచ్చుట; శోక = దుఃఖము; **వివేకావివేక** - వివేక = తెలివి; అవివేక = తెలివిలేమి; **చింతాస్మరణంబులు** - చింతా = యోచన; స్మరణంబులు = తలచుటలు; **వివిధంబులీ** - వివిధంబులు = పలువిధంబులు; ఈ = ఈ; **యర్థంబునకుఁబెద్దలు** - అర్థంబున్ = విషయము; కున్ = అందు; పెద్దలు = జ్ఞానులు; **ప్రేతబంధుయమసంవాదంబననితిహాసంబునుదాహరింతురు** - ప్రేత = శవము యొక్క ; బంధు = బంధువులకు; యమ = యమునకునైన; సంవాదంబు = సంభాషణము; అను = అనెడి; ఇతిహాసమున్ = చరిత్రమును; ఉదహరింతురు = ఉదాహరణగా చెప్పెదరు; వినుండు = వినండి; **చెప్పెదనుశీనరదేశంబునందు** - చెప్పెదను = చెప్పెదను; ఉశీనర = ఉశీనరము యనెడి {ఉశీనరులు - ఉశీ(అశుభ) నర (నరులు)}; దేశంబున్ = దేశము; అందు = లో; **సుయజ్ఞుండను** -

సుయజ్ఞుండు = సుయజ్ఞుడు; అను = అనెడి; **రాజుగలండతండు** - రాజు = రాజు; కలండు = ఉన్నాడు; అతండు = అతడు; **శత్రువులచేత** - శత్రువుల్ = శత్రువుల; చేత = చేత; **యుద్ధంబున** - యుద్ధంబునన్ = యుద్ధమునందు; **నిహతుండయి** - నిహతుండు = మరణించినవాడు; అయి = అయ్యి; **యున్నయెడ** - ఉన్న = ఉన్న; ఎడ = సమయములో.

7-41-సీ.| **చిఱిఁగిన** - చిఱిగిన = చినిగిన; **బహురత్నచిత్రవర్మముతోడ** - బహు = అనేక; రత్న = రత్నములుగూర్చబడిన; చిత్ర = సొగసైన; వర్మము = కవచము; తోడ = తోటి; **రాలినభూషణరాజితోడ** - రాలిన = రాలిపడిపోయిన; భూషణ = అలంకారముల; రాజి = సమూహము; తోడ = తోటి; **భీకరబాణ** - భీకర = భయముకలిగించెడి; బాణ = బాణములచే; నిర్భిన్న = చీల్చబడిన; **వక్షముతోడఁదఱచుఁగాఱెడు** - వక్షము = రొమ్ము; తోడన్ = తోటి; తఱచుగాన్ = అధికముగా; కాఱెడు = కారుతున్న; **శోణితంబుతోడఁగీర్ణమై** - శోణితంబు = నెత్తురు; తోడన్ = తోటి; కీర్ణము = చెదరినది; ఐ = అగుటచే; జాఱిన = జారిపోయిన; **కేశబంధముతోడ** - కేశ = జుట్టు; బంధము = ముడి; తోడన్ = తోటి; **రయరోషదష్ట్రాధరంబుతోడ** - రయ = వడిగల; రోష = కసివలన; దష్ట్రా = కొరకబడిన; అధరంబున్ = పెదవి; తోడన్ = తోటి; **నిమిషహీనంబైన** - నిమిష = రెప్పపాటులు; హీనంబు = లేకపోయినవి; ఐన = అయిన; **నేత్రయుగ్మముతోడ** - నేత్ర = కన్నుల; యుగ్మము = జంట; తోడన్ = తోటి; **భూరజోయుతముఖాంబుజముతోడఁదునిసిపడిన** - భూరజస్ = మట్టిదుమ్ముతో; యుత = కూడిన; ముఖ = ముఖము యనెడి; అంబుజము = తామరపువ్వు; తోడన్ = తోటి; తునిసి = తెగి; పడిన = పడిపోయిన.

7-41.1-ఆ.| **దీర్ఘదోర్దండములతోడ** - దీర్ఘ = పొడవైన; దోః = చేతులు యనెడి; దండముల = దండములు; తోడ = తోటి; **జీవరహితుఁడగునుశీనరేంద్రుఁజుట్టి** - జీవ = ప్రాణము; రహితుండు = లేనివాడు; అగు = అయిన; ఉశీనరేంద్రున్ = ఉశీనరమహారాజును; చుట్టి = చుట్టునుచేరి; **బంధుజనులు** - బంధు = బంధువులు ఐన; జనులు = వారు; **నొరిదినుండఁగ** - నొరిదిన్ = వరుసలుదీరి; ఉండగా = ఉండగా; **భయాక్రాంతలగుచునతని** - భయ = భయముచేత; ఆక్రాంతలు = ఆవరింపబడినవారు; అగుచున్ = అగుచు; అతని = అతని యొక్క; **కాంతలెల్ల** - కాంతలు = భార్యలు; ఎల్ల = అందరును.

7-42-శా.| **స్రస్తాకంపితకేశబంధములతో** - స్రస్తా = జారిపోయి; ఆకంపిత = వొరలుచున్న; కేశబంధముల్ = కొప్పులు; తోన్ = తోటి; **సంఛిన్నహారావళితో** - సంఛిన్న = తెగిపోయిన; హార = హారముల; ఆవళి = సమూహము; తోన్ = తోటి; **హస్తాబ్జంబులు** - హస్తా = చేతులు యనెడి ; అబ్జంబులు = పద్మములు; **సాఁచి** - సాచి = చాచి; **మోఁదికొనుచున్** - మోదికొనుచున్ = రొమ్ముపైకొట్టుకొనుచు; హా = అయ్యో; నాథ = మగడా; **యంచున్** - అంచున్ = అనుచు; బహు = అనేకమైన; **ప్రస్తావోక్తులతోడనేడ్చిరి** - ప్రస్తావ = ప్రస్తావించెడి; ఉక్తుల = పలుకులు; తోడన్ = తోటి; ఏడ్చిరి = దుఃఖించిరి; **వగంబ్రాణేశుపాదాలపైనస్తోక** - వగన్ = శోకముతో; ప్రాణేశు = మగని {ప్రాణేశుడు - ప్రాణములకు ఈశుడు (ప్రభువు), భర్త}; పాదాల = పాదముల; పైన్ = మీద; అస్తోక = విస్తారమైన; **స్తనకుంకమారుణవికీర్ణాస్రంబు** - స్తన = చనులయందలి; కుంకుమ = కుంకుమచే; అరుణ = ఎఱ్ఱబారి; వికీర్ణ = జారుతున్న; అస్రంబున్ = కన్నీళ్ళను; వర్షించుచున్ = కురియుచు.

7-43-మ.| అనఘా = పుణ్యుడా; నిన్నునుశీనరప్రజలకర్థానందసంధాయిగా - నిన్నున్ = నిన్ను; ఉశీనర = ఉశీనర; ప్రజల = పౌరుల; అర్థ = సంపదలు; ఆనంద = సంతోషములను; సంధాయి = కలిగించెడివాడు; కాన్ = అగునట్లు; ముని = పూర్వము; నిర్మించిన = సృష్టించిన; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; నిర్దయతనున్మూలించెనే - నిర్దయతన్ = కరుణలేకుండగా; ఉన్మూలించెనే = నశింపజేసెనే; వీరికిందనయశ్రేణికి - వీరి = వీరి; కిన్ = కిని; తనయ = పుత్రుల; శ్రేణి = సమూహమున; కిన్ = కిని; మాకు - మాకున్ = మాకు; దిక్కుగలదే - దిక్కు = ప్రాపు; కలదే = (ఎక్కడైనా) ఉన్నదాఏమి; ధాత్రీశ = రాజా {ధాత్రీశుడు - ధాత్రి (భూమి)కి ఈశుడు (ప్రభులు), రాజు}; నీబోఁటికింజనునే - నీ = నీ; పోటి = వంటివాని; కిన్ = కి; చనునే = తగునా ఏమి; పాసి = విడిచి; చనంగ - చనంగా = పోవుట; భ్రాతృజనులన్ - భ్రాతృ = సోదర; జనులన్ = వంటివారిని; సన్మిత్రులంబుత్రులన్ - సత్ = మంచి; మిత్రులన్ = స్నేహితులన్; పుత్రులన్ = కొడుకులను.

7-44-మ.| జనలోకేశ్వర = రాజా {జనలోకేశ్వరుడు - జన(ప్రజలు) లోక (అందర)కు ఈశ్వరుడు(ప్రభువు), రాజు}; నిన్నుఁబాసిన - నిన్నున్ = నిన్ను; పాసిన = ఎడబాసిన; నిమేషంబుల్ = నిమిషములు; మహాబ్దంబులై - మహాబ్దంబుల్ = దివ్యసంవత్సరములు; ఐ = అయ్యి; చను - చనున్ = జరుగును; లోకాంతరగామివై - లోక = లోకము; అంతర = ఇతరమైనదానికి; గామివి = పోయినవాడవు; ఐ = అయ్యి; మరలకీ - మరలకన్ = వెనుదిరగక; ఈ = ఈ; చందంబునన్ = విధముగా; నీవు = నీవు; పోయిన = చనిపోయిన; మేమెట్లు - మేము = మేము; ఎట్లు = ఏ విధముగ; చరింతుమొల్లముగదా - చరింతుము = తిరిగెదము; ఒల్లము = అంగీకరించలేము; కదా = కదా; యీ - ఈ = ఈ; లోకవృత్తంబు - లోక = లోకమందలి; వృత్తంబున్ = నడవడికను; నేఁడనలజ్వాలలఁజొచ్చి - నేడు = ఇప్పుడు; అనల = అగ్ని; జ్వాలలన్ = మంటలలే; చొచ్చి = ప్రవేశించి; వచ్చెదము = వచ్చెదము; నీ = నీ; యంఘ్రిద్వయింజూడగన్ - అంఘ్రి = పాదముల; ద్వయిన్ = జంటని; చూడగన్ = చూచుటకు.

7-45-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; రాజభార్యలా - రాజ = రాజు యొక్క; భార్యలు = సతులు; ఆ = ఆ; రాజశవంబు - రాజ = రాజు యొక్క; శవంబు = మృతశరీరము, పీనుగు; డగ్గఱి = దగ్గరకు చేరి; విలపింపంబ్రొద్దుగ్రుంకెడు - విలపింపన్ = ఏడ్చుచుండగా; ప్రొద్దు = సూర్యుడు; క్రుంకెడు = అస్తమయపు; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; వారల = వారి యొక్క; విలాపంబులు = ఏడుపులు; విని = విని; బ్రాహ్మణబాలకుండై - బ్రాహ్మణ = బ్రహ్మణ వంశపు ; బాలకుండు = చిన్నపిల్లవాడు; ఐ = వలె; యముండు = యముడు; చనుదెంచి = వచ్చి; ప్రేతబంధువులంజూచి - ప్రేత = పీనుగు యొక్క; బంధువులన్ = చుట్టములను; చూచి = చూచి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-46-ఉ.| మచ్చిక - మచ్చికన్ = చనువుతో; వీరికెల్ల - వీరి = వీరి; కిన్ = కి; ఎల్లన్ = అందరకును; బహుమాత్రముఁజోద్యము - బహు = అధికముగా; మాత్రము = యైన; చోద్యము = చిత్రము; దేహి = జీవుడు {దేహి - దేహము (శరీరమును) ధరించినవాడు , జీవుడు}; పుట్టుచుంజచ్చుచునుంటఁజూచెదరు - పుట్టుచున్ = జన్మించుచు;

చచ్చుచున్ = మరణించుచు; ఉంటన్ = ఉండుటను; చూచెదరు = చూచుచునేయుందురు కాని; చావక = మరణించకుండగ; **మానెడువారిభంగినీ** - మానెడు = మానివేసెడివారి; భంగిన్ = విధముగా; ఈ = ఈ; **చచ్చినవారికేడ్చెదరు** - చచ్చిన = చచ్చిపోయిన; వారి = వారల; కిన్ = కు; ఏడ్చెదరు = దుఃఖించెదరు; **చావునకొల్లక** - చావున్ = మరణమునకు; ఒల్లక = అంగీకరించక; **డాఁగవచ్చునే** - డాగన్ = దాగికొనుటకు; వచ్చునే = సాధ్యమగునా ఏమి; **యెచ్చటఁబుట్టెనచ్చటికినేఁగుట** - ఎచ్చటన్ = ఎక్కడనుండి; పుట్టెన్ = వచ్చి పుట్టెనో; అచ్చట = అక్కడ; కిన్ = కి; ఏగుట = వెళ్ళుట; నైజము = స్వాభావికము; **ప్రాణికోటికిన్** - ప్రాణి = జీవుల; కోటికిన్ = అందరు; కిన్ = కు.

7-47-క.| **జననీజనకులఁబాసియు** - జననీజనకుల్ = తల్లిదండ్రుల; కున్ = కు; పాసియు = దూరమై; **ఘనవృకముల** - ఘన = పెద్దపెద్ద; వృకముల = తోడేళ్ళవలన; బాధపడక = బాధలుపొందకుండగ; **కడుఁబిన్నలమై** - కడున్ = మిక్కిలి; పిన్నలము = చిన్నవారము; ఐ = అయ్యి; **మనియెదమెవ్వఁడు** - మనియెదము = బతికెదము; ఎవ్వడు = ఎవడైతే; **గర్భంబున** - గర్భంబునన్ = తల్లికడుపులో; **మును** - మున్ను = పూర్వము; **పోషించె** - పోషించెన్ = పోషించెనో; **వాఁడె** - వాడె = అతడే; **పోషకుఁడడవిన్** - పోషకుడు = పోషించువాడు; అడవిన్ = అడవిలోనైనను.

7-48-క.| **ఎవ్వఁడు** - ఎవ్వడు = ఎవడైతే; **సృజించుఁబ్రాణులనెవ్వఁడు** - సృజించున్ = సృష్టించునో; ప్రాణులన్ = జీవులను; ఎవ్వడు = ఎవడైతే; **రక్షించుఁద్రుంచునెవ్వఁడనంతుండెవ్వఁడు** - రక్షించున్ = కాపాడునో; త్రుంచున్ = చంపువాడు; ఎవ్వడు = ఎవడో; అనంతుండు = నాశములేనివాడు; ఎవ్వడు = ఎవడో; **విభుఁడెవ్వఁడు** - విభుడు = ప్రభువు; ఎవ్వడు = ఎవడో; **వాఁడివ్విధమున** - వాడు = అతడు; ఈ = ఈ; విధమునన్ = విధముగా; **మనుచుఁబెనుచు** - మనుచున్ = బ్రతికించును; పెనుచున్ = వృద్ధికలిగించును; **హేలారతుఁడై** - హేలా = క్రీడించుటందు; రతుడు = ఆసక్తిగలవాడు; ఐ = అయ్యి.

7-49-ఆ.| ధనము = డబ్బులు; **వీథిఁబడిన** - వీథిన్ = త్రోవలో; పడినన్ = పడిపోయినను; **దైవవశంబుననుండు** - దైవవశంబునన్ = దేవుని ఆజ్ఞానుసారము ; ఉండున్ = ఉండును; **పోవు** - పోవున్ = మాయమైపోవును; **మూలనున్ననైననడవి** - మూలన్ = ఎంతమూలల్లోదాచబడి; ఉన్నన్ = ఉన్నది; ఐనన్ = అయినను; అడవిన్ = అడవిలోనైనను; **రక్షలేని** - రక్ష = దిక్కు; లేని = లేనట్టి; **యబలుండు** - అబలుండు = బలహీనుడు; వర్ధిల్లు = అభివృద్ధిచెందును; రక్షితుండు = కాపాడబడుతున్నవాడు; **మందిరమునఁజచ్చు** - మందిరమునన్ = ఇంటిలోనైనను; చచ్చున్ = మరణించును.

7-50-క.| కలుగును = పుట్టును; మఱి = మరల; **లేకుండునుగలభూతములెల్లఁగాలకర్మవశములై** - లేకుండును = నశించును; కల = ఉన్నట్టి; భూతములు = జీవులు; ఎల్లన్ = అన్నియును; కాల = కాలమునకు; కర్మ = కర్మమునకు; వశములు = లోబడినవి; ఐ = అయ్యి; **నిలువఁడు ప్రకృతిందద్గుణ** - నిలువడు = ప్రతిష్ఠింపడును; ప్రకృతిన్ = ప్రకృతిలో; తత్ = ఆ దేహము యొక్క ; గుణ = గుణములతో; **కలితుఁడుగాఁడాత్మమయుఁడగమ్యుఁడుదలపన్** - కలితుఁడు =

కూడినవాడు; కాడు = అవ్వడు; ఆత్మ = ఆత్మ; మయుడు = స్వరూపుడు; అగమ్యుడు = పొందరానివాడు; తలపన్ = విచారించగా.

7-51-సీ.| **పాంచభౌతికమైన** - పాంచభౌతికము = పంచభూతకల్పితము {పంచభూతములు - 1నిప్పు 2నీళ్ళు 3మన్ను 4గాలి 5ఆకాశము}; ఐన = అయిన; భవనంబు = నివాసము, పురము; దేహంబు = శరీరము; **పురుషుఁడు** - పురుషుడు = పురుషుడు; **దీనిలోఁబూర్వకర్మవశముననొకవేళ** - దీని = ఇందు; లోన్ = లోపల; పూర్వ = పాతకాలపు; కర్మ = కర్మములకు; వశమునన్ = లోబడి; ఒకవేళ = ఒక్కొక్కసమయములో; **వర్తించు** - వర్తించున్ = తిరుగును; **దీపించుఁదఱియైననొకవేళఁదలఁగిపోవుఁజెడెనేని** - దీపించున్ = వృద్ధిపొందును; తఱి = సమయము; ఐనన్ = వచ్చినచో; ఒకవేళ = ఒకసారి; తలగిపోవున్ = తప్పుకొనును; చెడెన్ = చెడిపోయినట్లు; ఏని = ఐతే; **దేహంబుజెడుఁగాని** - దేహంబున్ = శరీరము; చెడున్ = చెడిపోవును; కాని = కాని; పురుషుండు = జీవుడు; **చెడడాతనికినింత** - చెడడు = చెడిపోడు; ఆతని = అతని; కిన్ = కి; ఇంత = కొంచముకూడ; **చేటులేదు** - చేటు = చెడిపోవుటన్నది; లేదు = లేదు; **పురుషునకిని** - పురుషున్ = పురుషుని; కిని = కిని; **దేహపుంజంబునకు** - దేహ = శరీరముల; పుంజమున్ = రాశి; కున్ = కిని; **వేఱుగాని** - వేఱు = భేధమే; కాని = కాని; **యేకత్వంబుగానరాదు** - ఏకత్వంబున్ = ఒకటేయగుట; కానరాదు = కనబడదు.

7-51.1-ఆ.| **దారువులఁవెలుంగు** - దారువులన్ = కట్టెలందు; వెలుంగు = విలసిల్లెడి; **దహనునికైవడిఁగాయములఁజరించు** - దహనుని = నిప్పు; కైవడి = వలె; కాయములన్ = దేహములలో; చరించున్ = వర్తించుచుండును; గాలి = వాయువు; **భంగి** - భంగిన్ = వలె; **నాళలీనమైన** - నాళ = కాడ, గొట్టము; లీనము = లోపలనున్నది; ఐన = అయిన; నభము = ఆకాశము; **చాడ్పున** - చాడ్పునన్ = వలె; **వేఱుదెలియవలయు** - వేఱు = భిన్నమైనట్లు తోచెనని; తెలియ వలయున్ = తెలిసికొనవలెను; దేహి = జీవుడు, పురుషుడు; **దేహములకు** - దేహముల్ = శరీరముల; కున్ = కు.

7-52-వ.| అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-53-సీ.| **భూపాలకుఁడు** - భూపాలకుడు = రాజు {భూపాలకుడు - భూ (రాజ్యమును) పాలకుడు (ఏలెడివాడు), రాజు}; **నిద్రపోయెడినొండెమి** - నిద్రపోయెడిన్ = నిద్రపోవుచున్నాడు; ఒండు = మరింకా; ఏమి = ఏమి యున్నది; **విలపింపనేటికి** - విలపింపన్ = శోకించుట; ఏటికిన్ = ఎందుకు; వెఱ్ఱులార = తెలివితక్కువవారా; **యెవ్వఁడు** - ఎవ్వడు = ఎవడైతే; **భాషించునెవ్వఁడాకర్ణించునట్టివాఁడెన్నడో** - భాషించున్ = పలుకునో; ఎవ్వడు = ఎవడైతే; ఆకర్ణించున్ = వినునో; అట్టి = అటువంటి; వాడు = అతడు; ఎన్నడో = ఎప్పుడో; **యరిగినాఁడు** - అరిగినాడు = వెళ్ళిపోయినాడు; **ప్రాణభూతుండైన** - ప్రాణభూతుండు = ప్రాణమైనవాడు; ఐన = అయిన; **పవనుఁడాకర్ణింప** - పవనుడు = వాయువు; ఆకర్ణింపన్ = వినుటను; **భాషింపనేరఁడు** - భాషింపన్ = పలుకుటను; నేరడు = చేయలేడు; ప్రాణి = జీవుడు; **దేహములకు** - దేహముల్ = దేహముల; కున్ = కంటెను; **వేఱై** - వేఱు = భిన్నమైనవాడు; ఐ = అయ్యి; తాన = తనే; **ముఖ్యుఁడై** - ముఖ్యుడు =

ప్రధానమైనవాడు; ఐ = అయ్యి; యింద్రియవంతుఁడై - ఇంద్రియవంతుడు = ఇంద్రియములుకలవాడు; ఐ = అయ్యి; జీవుండు = జీవుడు; వలనుమెఱయ - వలను = నేర్పులు; మెఱయన్ = మీరగా, అతిశయించగా.

7-53.1-ఆ.| ప్రాభవమున - ప్రాభవమునన్ = ఐశ్వర్యముతో; భూతపంచకేంద్రియమనోలింగదేహములను - భూతపంచక = పంచమహాభూతములు; ఇంద్రియ = పంచేంద్రియములు; మనస్ = మనస్సు; లింగదేహములన్ = సూక్ష్మశరీరములను; లీలఁగూడు - లీలన్ = వేడుకగా; కూడును = కలయును; విడుచునన్యుఁడొకఁడు - విడుచున్ = వదలివేయును; అన్యుడొకడు = ఇంకొకడు; విభుఁడు - విభుడు = ప్రభువు; దీనికి - దీని = ఇట్టివిషయమున; కిన్ = కు; మీరు = మీరు; పొగలనేల - పొగలన్ = శోకింపగా; ఏల = ఎందులకు; వగలఁబొరలనేల - వగలన్ = దుఃఖములందు; పొరలన్ = పొర్లుట; ఏల = ఎందులకు.

7-54-క.| ఎందాఁకనాత్మ - ఎందాకన్ = ఎప్పటివరకు; ఆత్మ = ఆత్మ; దేహమునొందెడునందాఁకఁగర్మయోగములటపైఁజెందవు - దేహమున్ = దేహమును; ఒందెడున్ = చెందియుండునో; అందాక = అప్పటివరకు; కర్మ = కర్మముల; యోగములు = సంబంధములు; అటపైన్ = ఆతరువాత; చెందవు = సంబంధములుండవు; మాయాయోగస్పందితులై - మాయా = మాయతో; యోగ = కలియుటవలన; స్పందితులు = చలించినవారు; ఐ = అయ్యి; రిత్త - రిత్తన్ = ఊరకనే; జాలిఁబడనేమిటికిన్ - జాలిన్ = దైన్యమునందు; పడన్ = పడిపోవుట; ఏమిటికిన్ = ఎందుకు.

7-55-మ.| చెలులుందల్లులుదండ్రులాత్మజులు - చెలులున్ = మిత్రులు; తల్లులున్ = తల్లులు; తండ్రులున్ = తండ్రులు; ఆత్మజులు = సంతానము {ఆత్మజులు - ఆత్మన్ (తనకు) పుట్టినవారు, సంతానము}; సంసేవ్యుల్ = ప్రభువులు {సంసేవ్యులు - సం (చక్కగా) సేవ్యులు (సేవింబడినవారు) , ప్రభువులు}; సతుల్ - సతులున్ = భార్యలు; చారునిర్మలగేహంబులటంచుఁగూర్తురు - చారు = అందమైన; నిర్మల = అమలమైన; గేహంబులున్ = ఇండ్లు; అటంచున్ = అనుచు; కూర్తురు = కూడబెట్టెదరు; మహామాయాగుణభ్రాంతులై - మహా = గొప్ప; మాయా = మాయయొక్క; గుణ = గుణములందు; భ్రాంతులు = భ్రాంతిలోపడినవారు; ఐ = అయ్యి; కలలోఁదోచిన - కల = స్వప్నము; లోన్ = అందు; తోచిన = అగపడెడి; యోగముల్ = సంభవించినవి; నిజములే = సత్యములే; కర్మానుబంధంబులంగలుగున్ - కర్మ = కర్మములకు; అనుబంధంబులన్ = సంబంధములతో; కలుగున్ = సంభవించును; సంగములేక - సంగము = తగులములు; లేక = లేనిచో; మానుఁబిదపంగర్మాంతకాలంబునన్ - మానున్ = లేకపోవును; పిదపన్ = చివరకు; కర్మ = కర్మములు; అంత = తీఱిపోయెడి; కాలంబునన్ = సమయమునందు.

7-56-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; మాయాగుణప్రపంచంబునెఱింగెడు - మాయా = మాయ యొక్క; గుణ = గుణములైన; ప్రపంచంబున్ = సమస్తమును; ఎఱింగెడు = తెలిసెడి; తత్త్వజ్ఞులు = నిజశాస్త్రములు తెలిసినవారు; నిత్యానిత్యంబులంగూర్చి - నిత్య = శాశ్వతములు; అనిత్యంబులన్ = అశాశ్వతములను; కూర్చి = గురించి;

**సుఖదుఃఖంబులంజెందరజ్ఞులుగొందఱు** - సుఖ = సుఖములను; దుఃఖంబులను = దుఃఖములను; చెందరు = లోనుకారు; అజ్ఞులు = జ్ఞానములేనివారు; కొందఱు = కొంతమంది; **యోగవియోగంబులకు** - యోగ = సంయోగ; వియోగంబుల్ = వియోగముల; కున్ = కు; **సుఖదుఃఖంబులనొందుదురు** - సుఖ = సుఖములను; దుఃఖంబులన్ = దుఃఖములను; ఒందుదురు = పొందెదరు; తొల్లి = పూర్వము; **యొక్క** - ఒక్క = ఒక; **మహాగహనంబున** - మహా = దట్టమైన; గహనంబునన్ = అడవియందు; **విహగంబులకునంతకభూతుండైన** - విహంగముల్ = పక్షుల; కున్ = కు; అంతకభూతుండు = యముడైనవాడు; ఐన = అయిన; **యెఱుకగలడతండొక్కనాఁడు** - ఎఱుక = బోయవాడు; కలడు = ఉండెను; అతండు = అతడు; ఒక్కనాడు = ఒకరోజు; ప్రభాతంబున = వేకువసమయమున; లేచి = నిద్రలేచి; **వాటంబైన** - వాటంబు = నేర్పుగలది; ఐన = అయినట్టి; **వేఁటతమకంబున** - వేట = వేటాడుటయందు; తమకంబునన్ = గాఢమైన కోరికతో.

7-57-క.| **వలలురులు** - వలల్ = వలలు; ఉరులు = ఉరితాళ్ళు; **జిగురుఁగండెలుఁజలిదియుజిక్కంబు** - జిగురుగండెలున్ = బంకపూసినదారపుకండెలు; చలిదియున్ = చద్ది అన్నము మూట ; చిక్కంబున్ = సంచి; ధనువు = విల్లు; **శరములుఁగొనుచుంబులుఁగులఁబట్టెడు** - శరములున్ = బాణములు; కొనుచున్ = తీసుకొని; పులుగులన్ = పక్షులను; పట్టెడు = పట్టుకొనెడి; **వేడుక** - వేడుకన్ = ఆసక్తి; **యలుఁగులు** - అలుగులు = పొంగిపొరలగా {అలుగు - చెరువు ఆదులకు పొంగిపొర లెడి నీరుపోవుటకు ఏర్పరచిన దారి }; **వెడలంగఁగదలి** - వెడలంగ = బయటపడుతుండగ; కదలి = బయలుదేరి; **యడవికిఁజనియెన్** - అడవి = అడవి; కిన్ = కి; చనియెన్ = వెళ్లెను.

7-58-వ.| **ఇట్లడవికింజని** - ఇట్లు = ఈ విధముగ; అడవి = అడవి; కిన్ = కి; చని = వెళ్ళి; **తత్ప్రదేశంబునందు** - తత్ = ఆ; ప్రదేశంబున్ = స్థలము; అందు = లో.

7-59-క.| **కట్టలుకఁదడుకుచాటునఁబిట్టలనురిగోలఁదిగిచి** - కట్టలుకన్ = ఎక్కువ చలముతో; తడుకు = కంచెల; చాటునన్ = మాటునందు; పిట్టలన్ = పక్షులను; ఉరిగోలన్ = ఉచ్చుకఱ్ఱతో; తిగిచి = లాగి; బిఱుసున = కఱుకుదనముతో; ఱెక్కల్ = రెక్కలను; పట్టి = పట్టుకొని; విఱిచి = వెనుకకివంచికట్టి; **చిక్కములోఁబెట్టుచు** - చిక్కము = తాళ్లతో చేసినసంచీ; లోన్ = అందు; పెట్టుచున్ = పెడుతూ; **విహరించె** - విహరించెన్ = తిరిగెను; **లోకభీకరలీలన్** - లోక = (పక్షి)లోకమునకు; భీకర = భయంకరమైన; లీలన్ = విధముగ.

7-60-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **నానావిధంబులగు** - నానావిధంబులు = పలురకములవి; అగు = అయిన; **శకుంతలంబులనంతంబునొందించుచు** - శకుంతలంబులన్ = పక్షులను; అంతంబున్ = నాశనము; ఒందించుచున్ = పొందింపజేయుచు; **సకలపక్షిసంహారసంరబ్ధకుండైన** - సకల = సమస్తమైన; పక్షి = పిట్టలకు; సంహార = చంపెడి; సంరబ్ధకుండు = పూనికగలవాడు; ఐన = అయిన; **లుబ్ధకుండుదన** - లుబ్దకుండు = వేటగాడు; తన = తనకు;

**ముందటఁగాలచోదితంబై** - ముందటన్ = ఎదురుగ; కాల = కాలముచే; చోదితంబు = నడపబడినది; ఐ = అయ్యి; సంచరించుచున్న = తిరుగుచున్న; కుళింగ = పిచ్చుక; పక్షి = పిట్టల; **మిథునంబుగనుంగొని** - మిథునంబున్ = జంటను; కనుంగొని = చూసి; **యందుఁగుళింగినురిందగిచి** - అందున్ = వానిలో; కుళింగిన్ = ఆడుపిచ్చుక; ఉరిన్ = ఉచ్చుతో; తిగిచి = లాగి; **యొక్క** - ఒక్క = ఒక; **చిక్కంబులో** - చిక్కంబు = సంచి; లో = అందు; **వైచినంజూచి** - వైచినన్ = వేయగా; చూచి = చూసి; దుఃఖించి = దుఃఖించి; **కుళింగపక్షి** - కుళింగ = మగపిచ్చుక; పక్షి = పిట్ట; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

7-61-చ.| **అడవులమేఁత** - అడవులన్ = అడవులలో; మేత = ఆహారమును; మేసి = తిని; **మనమన్యులకెన్నఁడునెగ్గుజేయకిక్కడ** - మనము = మనము; అన్యుల్ = ఇతరుల; కిన్ = కి; ఎన్నడున్ = ఎప్పుడును; ఎగ్గు = కీడు; చేయక = చేయకుండగ; ఇక్కడ = ఇక్కడ; **విహరింప** - విహరింపన్ = తిరుగుచుండగ; **నేఁడకట** - నేడు = ఈరోజు; అకట = అయ్యో; **కట్టిఁడిబ్రహ్మ** - కట్టిడి = కఠినుడైన; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; కిరాతు = బోయవాని; **చేతిలోఁబడుమని** - చేతి = చేతి; లోన్ = అందు; పడుము = చావుము; అని = అని; వ్రాసెనే = రాసెనుకదా; **నుదుటఁబాపపు** - నుదుటన్ = నొసటియందు; పాపపు = పాపిష్టి; దైవము = దేవుని; **కంటికింత** - కంటి = కన్నుల; కి = కు; ఇంత = ఇంత; **యెక్కుడు** - ఎక్కుడు = అధికముగా; **బరువయ్యెనే** - బరువు = భారము; అయ్యెనే = అయిపోయిందికదా; **బ్రదుకుగోమలి** - బ్రతుకు = జీవితము; కోమలి = ఓ స్త్రీ; **యేమననేర్తుఁజెల్లరే** - ఏమననేర్తు = ఏమనగలను; చెల్లరే = ఔరా.

7-62-క.| ఒకమాటు = ఒకేసారి; **మనలనందఱఁబ్రకటించి** - మనలన్ = మనలను; అందఱన్ = అందరిని; ప్రకటించి = నియమించి; **కిరాతువలలఁబడఁజేయక** - కిరాతు = బోయవాని; వలలన్ = వలలలో; పడన్ = పడునట్లు; చేయక = చేయకుండగ; **నిన్నొకటిన్** - నిన్నున్ = నిన్ను; ఒకటిన్ = ఒక్కదానిని; **వలఁబడఁజేసిన** - వలన్ = వలయందు; పడన్ = పడునట్లు; చేసిన = చేసినట్టి; **వికటీకృతదక్షమైన** - వికటీ = వంకరపనులు; కృత = చేయుటందు; దక్షము = నేర్పరి; ఐన = అయిన; **విధినేమందున్** - విధిన్ = దైవమును; ఏమి = ఏమి; అందున్ = అనగలను.

7-63-ఉ.| ఱెక్కలు = రెక్కలు; రావు = ఇంకారాలేదు; **పిల్లలకు** - పిల్లల్ = పిల్లల (పక్షి); కున్ = కు; **ఱేపటినుండియు** - ఱేపటి = రేపటి; నుండియున్ = నుంచి; **మేఁతగానమింబొక్కెడు** - మేతన్ = ఆహారమును; కానమిం = కనబడకపోవుటచేత; పొక్కెడున్ = ఏడ్చును; **గూటిలోనెగసిపోవఁగ** - గూడు = నివాసము; లోన్ = నుండి; ఎగసిపోవగ = ఎగురుటకు; నేరవు = సమర్థములుగాదు; మున్ను = ఇంతకు పూర్వము; తల్లి = తల్లి పక్షి; **యీ** - ఈ = ఈ; **దిక్కుననుండి** - దిక్కున = వైపు; నుండి = నుండి; **వచ్చుననని** - వచ్చును = వస్తూ ఉంటుంది; అని = అని; త్రిప్పని = ఇటునటు తిరగని; **చూడ్కుల** - చూడ్కులన్ = చూపులతో; నిక్కినిక్కి = తలలునిక్కబొడిచి; **నల్దిక్కులుఁజూచుచున్నవతిదీనతనెట్లు** - నలు = నాలుగు ( 4); దిక్కులన్ = వైపులకును; చూచుచున్నవి =

ఎదురుచూచుచున్నవి; అతి = మిక్కలి; దీనతన్ = జాలితో; ఎట్లు = ఏ విధముగ; **భరింతునకటా** - భరింతున్ = ఓర్చుకొనగలను; అకటా = అయ్యో.

7-64-వ.| అని = అని; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

7-65-క.| **కుంఠితనాదముతోడనుగంఠము** - కుంఠిత = గద్గద; నాదము = స్వరము; తోడను = తోటి; కంఠము = గొంతు; **శోషింప** - శోషింపన్ = ఎండిపోతుండగ; వగచు = విచారించుచున్న; ఖగమును = పక్షిని; **హననోత్కంఠుండైన** - హనన = చంపుటకు; ఉత్కంఠుండు = పూనినవాడు; ఐన = అయిన; **కిరాతుఁడకుంఠితగతినేసెనొక్క** - కిరాతుడు = బోయవాడు; అకుంఠిత = అడ్డులేని; గతిన్ = విధముగ; ఏసెన్ = కొట్టెను; ఒక్క = ఒక; **కోలంగూలన్** - కోలన్ = బాణమును; కూలన్ = పడిపోవునట్లుగ.

7-66-క.| కాలము = అదను, సమయము; వచ్చిన = రాగా; శబరుని = కోయవాని; కోలను = బాణమువలన; **ధరఁగూలె** - ధరన్ = నేలపైన; కూలెన్ = పడిపోయెను; ఖగము = పక్షి; **ఘోషముతోడంగాలము** - ఘోషము = గోలపెట్టుట; తోడన్ = తోటి; కాలము = కాలము, అదను; డాసిన = కలిసివచ్చిన; **నేలంగూలకపోవశమె** - నేలంగూలక = మరణించకుండుట; వశమె = సాధ్యమేనా ఏమి; **యెట్టి** - ఎట్టి = ఎటువంటి; **గుణవంతులకున్** - గుణవంతుల = తెలివిగలవారి; కున్ = కైనను.

7-67-ఉ.| కావున = అందుచేత; మీఱు = మీరు; **చచ్చుతఱిఁగానరు** - చచ్చు = మరణించెడి; తఱిన్ = సమయమును; కానరు = చూసుకొనలేరు; చచ్చి = మరణించి; ధరిత్రిఁబడ్డ = చచ్చిపోయిన; **ధాత్రీవిభుదేహముంగదిసి** - ధాత్రీవిభున్ = రాజు; దేహమున్ = శవమును; కదిసి = దగ్గర చేరి; **దీనతనేడువనేల** - దీనతన్ = జాలిలోపడిపోయి; ఏడువన్ = దుఃఖించుట; ఏల = ఎందుకు; పొండు = వెళ్ళిపోండి; **చింతావతులార** - చింతావతులారా = దుఃఖితులారా; **వత్సరశతంబులకైన** - వత్సర = సంవత్సరములు; శతంబుల = వందల (100); కైనన్ = గడపినను; **నిజేశు** - నిజ = స్వంత; ఈశున్ = భర్త యొక్క; **చక్కికింబోవుట** - చక్కికిన్ = పక్కకు, దగ్గరకు; పోవుట = వెళ్ళగలుగుట; దుర్లభంబు = కుదరనిది; **మృతిఁబొందినవారలు** - మృతిబొందిన = చచ్చిన; వారలు = వారు; **చేరవత్తురే** - చేరన్ = మరలదగ్గరకు; వత్తురే = వచ్చెదరా ఏమి, రారు.

7-68-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **కపటబాలకుండై** - కపట = మాయ; బాలకుండు = పిల్లవాడు; ఐ = అయ్యి; క్రీడించుచున్న = విహరించుచున్న; యముని = యముడు యొక్క; **యుపలాలనాలాపంబులు** - ఉపలాలన = ఓదార్పు; ఆలాపంబులు = మాటలను; విని = విని; సుయజ్ఞుని = సుయజ్ఞుని యొక్క; **బంధువులెల్ల** - బంధువులు = చుట్టములు; ఎల్లన్ = అందరును; **వెఱఁగుపడి** - వెఱగుపడి = తెల్లబోయి; **సర్వప్రపంచంబు** - సర్వ = సమస్తమైన; ప్రపంచంబున్ = సృష్టియంతయును; **నిత్యంబుగాదని** - నిత్యంబున్ = శాశ్వతమైనది; కాదు = కాదు; అని = అని; తలంచి =

భావించి; శోకింపక = దుఃఖింపక; **సుయజ్ఞునికి** - సుయజ్ఞుని = సుయజ్ఞుని; కిన్ = కి; **సంపరాయికకృత్యంబులుజేసి** - సంపరాయికకృత్యంబులున్ = అంత్యక్రియలు; చేసి = ఆచరించి; **చనిరంతనంతకుండంతర్హితుండయ్యెనని** - చనిరి = వెళ్ళిరి; అంతన్ = అంతట; అంతకుడు = యముడు; అంతర్హితుండు = కానరానివాడు; అయ్యెన్ = అయిపోయెను; అని = అని; చెప్పి = చెప్పి; **హిరణ్యకశిపుండుదన** - హిరణ్యకశిపుండు = హిరణ్యకశిపుడు; తన = తన యొక్క; **తల్లినిదమ్మునిభార్యలంజూచిట్లనియె** - తల్లిని = అమ్మను; తమ్ముని = సోదరుని యొక్క; భార్యలన్ = భార్యలను; చూచి = చూసి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

7-69-క.| **పరులెవ్వరుదామెవ్వరు** - పరులు = ఇతరులు; ఎవ్వరు = ఎవరు; తాము = తాము; ఎవ్వరు = ఎవరు; **పరికింపఁగనేకమగుట** - పరికింపన్ = తరచిచూసిన; ఏకము = ఒకటే; అగుట = అయియుండుట; భావింపరు = గమనింపరు; **తత్పరమజ్ఞానము** - తత్ = ఆ; పరమ = ఉత్తమమైన; జ్ఞానము = జ్ఞానము; **లేమినిబరులును** - లేమిని = లేనందువలన; పరులును = ఇతరులు; **నేమనుచుఁదోఁచుఁబ్రాణులకెల్లన్** - నేము = మేము; అనుచున్ = అనుచు; తోచున్ = అనిపించును; ప్రాణుల్ = జీవుల; కున్ = కు; ఎల్లన్ = అన్నిటికిని.

7-70-వ.| అని = అని; **తెలియంబలికిన** - తెలియన్ = బోధపడునట్లు; పలికినన్ = చెప్పగా; హిరణ్యకశిపుని = హిరణ్యకశిపుని; వచనంబులు = మాటలు; విని = విని; **దితిగోడండ్రునుందానును** - దితి = దితి; కోడండ్రును = కోడళ్ళు; తానునున్ = తను; శోకంబు = దుఃఖము; మాని = విడిచిపెట్టి; **తత్త్వవిలోకనంబుగలిగి** - తత్త్వ = తత్త్వము యొక్క ; విలోకనంబు = దృష్టి; కలిగి = పొంది; **లోకాంతరగతుండైన** - లోక = లోకము; అంతర = ఇతరమైనదానికి; గతుండు = వెళ్ళినవాడు; ఐన = అయిన; **కొడుకునకు** - కొడుకున్ = పుత్రున; కున్ = కు; వగవక = విచారించక; **చనియెనని** - చనియెన్ = వెళ్ళిపోయిరి; అని = అని; చెప్పి = చెప్పి; నారదుండు = నారదుడు; **ధర్మనందనునకిట్లనియె** - ధర్మనందనున్ = ధర్మరాజున {ధర్మనందనుడు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

7-71-క.| **అజరామరభావంబును** - అజర = ముసలితనములేని; అమర = చావులేని; భావంబును = స్థితిని; **త్రిజగద్రాజ్యంబునప్రతిద్వంద్వము** - త్రిజగత్ = ముల్లోకములందువిస్తరించిన; రాజ్యంబున్ = రాజ్యాధికారము; అప్రతిద్వంద్వమున్ = ఎదురులేనిది, నిష్కంటకము; **దోర్విజితాఖిలశాత్రవమును** - దోర్ = బాహుబలముచో; విజిత = జయించబడిన; అఖిల = సమస్తమైన; శాత్రవమున్ = శత్రువులు కలుగుట; **గజరిపుబలమును** - గజరిపు = సింహమువంటి {గజరిపు - గజము (ఏనుగు)నకు రిపు (శత్రువు), సింహము}; బలమును = శక్తి; **హిరణ్యకశిపుఁడుగోరెన్** - హిరణ్యకశిపుడు = హిరణ్యకశిపుడు; కోరెన్ = ఆశించెను.

7-72-వ.| ఇట్లుగోరి - ఇట్లు = ఈ విధముగ; కోరి = ఆశించి; మందరాచలద్రోణికింజని - మందరా = మందర యనెడి; అచల = పర్వతముల; ద్రోణి = కనుమ,కొండలమధ్యపల్లము; కిన్ = కి; చని = వెళ్ళి; యందుఁగాలిపెనువ్రేల - అందున్ = అక్కడ; కాలి = కాలు యొక్క; పెనువ్రేలన్ = బొటకనవేలుపై; నేలనిలువంబడి - నేలన్ = నేలమీద; నిలువంబడి = నిలబడి; యూర్ధ్వబాహుండయి - ఊర్ధ్వబాహుండు = పైకెత్తినచేతులుగలవాడు; అయి = ఐ; మిన్ను = ఆకాశమును; చూచుచు - చూచుచున్ = చూచుచు; వాఁడి - వాడి = చురుకైన; మయూఖంబులతోడి - మయూఖంబుల్ = కిరణముల; తోడి = తోటి; ప్రళయకాలభానుండునుంబోలె - ప్రళయ = ప్రళయమువచ్చెడి; కాల = సమయపు; భానుండునున్ = సూర్యుని; పోలె = వలె; దీర్ఘజటారుణప్రభాజాలంబులతోడనెవ్వరికిందేఱిచూడరాక - దీర్ఘ = పొడుగైన; జటా = జటలుకట్టిన జుట్టు యొక్క; అరుణ = ఎర్రని; ప్రభా = కాంతుల; జాలంబుల = సమూహముల; తోడన్ = తోటి; ఎవ్వరి = ఎవరి; కిన్ = కిని; తేఱి = తేరిపార; చూడరాక = చూడలేనివిధముగ; పరమదారుణంబైన - పరమ = అత్యధికమైన; దారుణంబు = భయంకరము; ఐన = అయిన; తపంబుజేయుచుండె - తపంబున్ = తపస్సును; చేయుచుండెన్ = చేయసాగెను; నిర్జరులు = దేవతలు; నిజస్థానంబులనుండిరి - నిజ = తమ; స్థానంబులన్ = నెలవులందు; ఉండిరి = ఉన్నారు; అంత = అంతట.

7-73-మ.| అదిరెంగుంభిని - అదిరెన్ = అదిరిపోయినది; కుంభిని = భూమి; సాద్రియై - సాద్రి = పర్వతములతోకూడినది; ఐ = అయ్యి; కలఁగెనేడంభోనిధుల్ - కలగెన్ = కలతబారెను; ఏడంభోనిధుల్ = సప్తసముద్రములు {సప్తసముద్రములు - 1లవణసముద్రము 2ఇక్షుసముద్రము 3సురాసముద్రము 4ఘృతసముద్రము 5దధిసముద్రము 6క్షీరసముద్రము 7జలసముద్రము}; తారకల్ = చుక్కలు; చెదరెన్ - చెదరన్ = చెల్లాచెదురుయగునట్లు; సగ్రహసంఘలై = గ్రహకూటములతోకూడినవి; సగ్రహసంఘులై - ఐ = అయ్యి; దిశలు = దిక్కులు; విచ్ఛిన్నాంతలై - విచ్ఛిన్నాంతలు = చీలిన అంచులుగలవి; ఐ = అయ్యి; మండెఁబెల్లదరెన్ - మండెన్ = మండిపోయినవి; పెల్లు = మిక్కిలి; అదరెనే = అదిరిపోయినవి; గుండెలు = గుండెలు; జంతుసంహతికినుగ్రాచారదైత్యేంద్రమూర్ధదిశోద్ధూతసధూమహేతిపటలోదంచత్తపోవహ్నిచేన్ - జంతు = జంతువుల; సంహతి = సమూహముల; కిన్ = కి; ఉగ్ర = దారుణమైన; ఆచార = ప్రవర్తనలుగల; దైత్య = రాక్షసుల; ఇంద్ర = రాజు యొక్క; మూర్ధ = తలలోనుండి; ఉద్ధూత = లేచిన; సద్ధూమహేతి = పగతోకూడిన మంటల; పటల = సమూహములతో; ఉదంచత్ = పొంగుతున్న; తపః = తపస్సు అనెడి; వహ్ని = అగ్ని; చేన్ = చేత;

7-74-వ.| ఇట్లు = ఈ విధముగ; త్రైలోక్యసంతాపకరంబైన - త్రైలోక్య = ముల్లోకములకు {ముల్లోకములు - 1భూలోకము 2స్వర్గలోకము 3నరకలోకము}; సంతాప = మిక్కలి తాపము; కరంబు = కలిగించెడిది; ఐన = అయిన; దైత్యరాజతపోవిజృంభణంబు - దైత్య = రాక్షసులకు; రాజ = రాజు యొక్క; తపస్ = తపస్సు; విజృంభణంబున్ = పెంపును; సైరింపజాలక - సైరింపన్ = ఓర్చుకొన; చాలక = లేక; నిలింపులు = దేవతలు; నాకంబు - నాకంబున్ = స్వర్గమును; విడిచి = వదలివేసి; బ్రహ్మలోకంబునకుంజని - బ్రహ్మలోకంబున్ = బ్రహ్మలోకమున; కున్ = కు; చని = వెళ్ళి; లోకేశ్వరుండయిన - లోక = ఎల్లలోకములకు; ఈశ్వరుండు = ప్రభువు; అయిన = ఐనట్టి; బ్రహ్మకు - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కున్ = కి;

**వినతులయి** - వినతులు = మ్రొక్కినవారు; అయి = అయ్యి; **యిట్లని** - ఇట్లు = ఈ విధముగ; అని = అని; విన్నవించిరి = మనవిచేసుకొనిరి.

7-75-క.| **దితికొడుకుతపము** - దితి = దితి యొక్క ; కొడుకు = పుత్రుని; తపము = తపస్సు యొక్క; **వేఁడిమినతితప్తులమైతిమింకనలజడినమరావతినుండ** - వేడిమిన్ = వేడివలన; అతి = మిక్కలి; తప్తులము = కాగిపోయినవారము; ఐతిమి = అయితిమి; ఇంక = ఇంక; అలజడిన్ = క్లేశములతో; అమరావతిన్ = అమరావతియందు; ఉండ = ఉండుటకు; **వెఱతుమెయ్యది** - వెఱతుము = భయపడుతున్నాము; ఎయ్యది = ఏది; గతి = దారి, దిక్కు; **మాకును** - మా = మా; కును = కును; దేవదేవ = బ్రహ్మదేవుడా {దేవదేవుడు - దేవతలకే దేవుడు }; కారుణ్యనిధీ = బ్రహ్మదేవుడా {కారుణ్యనిధి - కారుణ్యము (దయ)కు నిధి వంటివాడు బ్రహ్మదేవుడు}.

7-76-శా.| **శంకాలేశము** - శంకా = అనుమానము; లేశము = ఏమాత్రము; లేదు = లేసేలేదు; దేవ = భగవంతుడ; **త్రిజగత్సంహారమున్** - త్రిజగత్ = ముల్లోకములను; సంహారమున్ = నాశనముచేయుట; **దేవతాసంకోచంబును** - దేవతా = దేవతలను; సంకోచంబును = అణచుట; **వేదశాస్త్రపదవీసంక్షేపమున్** - వేద = వేదముల; శాస్త్ర = శాస్త్రముల; పదవీ = ఉన్నతిని; సంక్షేపమున్ = పాడుచేయుట; లేక = లేకపోతే; **యేవంకన్** - ఏ = ఎట్టి; వంకన్ = కారణముచేతను; **లేవనటంచు** - లేవను = లేవనేలేవను; అంచున్ = అనుచు; **దుస్సహతపోవ్యావృత్తి** - దుస్సహ = సహింపరాని; తపస్ = తపస్సును; వ్యావృత్తిన్ = చుట్టబెట్టుటను; **చిత్తంబులో** - చిత్తంబు = మనసు; లోన్ = అందు; **సంకల్పించె** - సంకల్పించెన్ = తలపెట్టెను; నిశాచరుండు = రాక్షసుడు {నిశాచరుడు - నిశ (రాత్రి) యందు చరుడు (తిరుగువాడు) , రాక్షసుడు}; **ప్రతిసంస్కారంబు** - ప్రతి = మారుచేసెడి, శమింపచేసెడి; సంస్కారంబు = ఉపాయమును; చింతింపవే = యోచింపుము.

7-77-శా.| **నీవేరీతిఁదపోబలంబున** - నీవు = నీవు; ఏ = ఎట్టి; రీతిన్ = విధానముగ; తపస్ = తపస్సుయొక్క; బలంబునన్ = శక్తివలన; **జగన్నిర్మాణముంజేసి** - జగత్ = లోకముల; నిర్మాణమున్ = సృష్టిన్; చేసి = చేసి; **యీ** - ఈ = ఈ; **దేవాధీశులకంటెనెక్కుడు** - దేవాధీశుల = దేవతా ప్రభుల ; కంటెను = కంటెను; ఎక్కుడు = అధికమైన; **సిరిందీపించితిట్భంగిఁదానీ** - సిరిన్ = ఐశ్వర్యముతో; దీపించితి = ప్రకాశించితివి; ఈ = ఇట్టి; భంగిన్ = విధముగనే; తాన్ = తను; ఈ = ఈ; **విశ్వంబుఁదపస్సమాధిమహిమన్** - విశ్వంబున్ = భువనములను; తపస్సు = తపస్సు; సమాధి = సమాధుల; మహిమన్ = శక్తివలన; హింసించి = నాశనముచేసి; వేఱొక్క = మరియొక; **విశ్వావిర్భావకరత్వశక్తిమదిలో నర్థించినాఁడీశ్వరా** - విశ్వ = జగత్తును; ఆవిర్భావ = తయారు; కరత్వ = చేసెడి; శక్తిన్ = శక్తిని; మది = మనసు; లోన్ = అందు; అర్థించినాడు = ఆశించినాడు; ఈశ్వరా = భగవంతుడా, బ్రహ్మదేవుడా;

7-78-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **కాలాత్మకులగు** - కాలా = కాలమునకు; ఆత్మకులు = అధీనులు; అగు = అయినట్టి; **జీవాత్మలకనిత్యత్వంబుగలుగుటంజేసి** - జీవ = జీవుల యొక్క ; ఆత్మల్ =

అస్థిత్వమున; కున్ = కు; అనిత్యత్వంబు = అశాశ్వతత్వము; కలుగుటన్ = ఉండుట; చేసి = వలన; **తపోయోగసమాధిబలంబుననందనకు** - తపస్ = తపస్సు; యోగ = యోగములు; సమాధి = సమాధులయొక్క; బలంబునన్ = శక్తివలన; తన = తన; కున్ = కు; **నిత్యత్వంబు** - నిత్యత్వంబున్ = శాశ్వతత్వమును; **సంపాదింతునని** - సంపాదింతున్ = సాధించెదను; అని = అని; **తలంచినాడని** - తలంచినాడు = భావించినాడు; అని = అని; **మఱియునిట్లనిరి** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-79-మ.| **భవదీయంబగునున్నతోన్నత** - భవదీయంబు = నీది; అగు = అయినట్టి; ఉన్నతోన్నత = మిక్కిలగొప్పదైన; **మహాబ్రహ్మైకపీఠంబు** - మహా = గొప్ప; బ్రహ్మ = బ్రహ్మదేవునిదైన; ఏక = ప్రత్యేకమైన; పీఠంబున్ = పదవిని; **సంస్తవనీయంబగుభూతియున్విజయమున్** - సంస్తవనీయంబు = కొనియాడదగినది; అగు = అయిన; భూతియున్ = సంపద; విజయమున్ = విజయము; **సౌఖ్యంబుసంతోషమున్** - సౌఖ్యంబున్ = సుఖము; సంతోషమున్ = సంతోషమును; **భువనశ్రేణికినిచ్చి** - భువన = లోకముల; శ్రేణి = వరుసల; కిన్ = కొరకు; ఇచ్చి = ఇచ్చి, ప్రసాదించి; దైత్యుని = రాక్షసుని; **తపస్స్ఫూర్తిన్** - తపస్ = తపస్సుయొక్క; స్ఫూర్తిన్ = ఉద్రేకమును; నివారించి = మాన్పి; **యో** - ఓ = ఓ; భువనాధీశ్వర = బ్రహ్మదేవుడా {భువనాధీశ్వరుడు - భువనములకు అధీశ్వరుడు (ప్రభువు), బ్రహ్మ}; కావవే = కాపాడుము; భువనముల్ = లోకములను; **పూర్ణప్రసాదంబునన్** - పూర్ణ = నిండు; ప్రసాదంబునన్ = కరుణచూపుటచేత.

7-80-వ.| అని = అని; దేవతలు = దేవతలు; విన్నవించిన = మనవి చేయగా; స్వయంభూతుండును = తనంతతనేపుట్టినవాడు; **భగవంతుండునునైన** - భగవంతుండు = షడ్గుణైశ్వర్యములుగలవాడు; ఐన = అయిన; **నలుమొగంబులప్రోడ** - నలుమొగములప్రోడ = బ్రహ్మదేవుడు {నలుమొగములప్రోడ - నలు (నాలుగు 4) మొగముల (ముఖములుగల) ప్రోడ (పెద్ద), బ్రహ్మ}; **భృగుదక్షాదులతోడ** - భృగు = భృగువు; దక్ష = దక్షుడు; ఆదుల = మొదలగువారి; తోడ = తోటి; **మందరపర్వతంబునకు** - మందర = మందరము యనెడి; పర్వతంబున్ = పర్వతమున; కున్ = కు; వచ్చి = వచ్చి; **యందు** - అందున్ = అక్కడ; **నియమయుక్తుండునుపిపీలకావృతమేదోమాంసచర్మరక్తుండును** - నియమ = తపోనియములతో; యుక్తుండును = కూడినవాడు; పిపీలకా = చీమలు; ఆవృత = పట్టిన; మేద = కొవ్వు; మాంస = మాంసము; చర్మ = చర్మము; రక్తుండును = రక్తములుగలవాడును; **వల్మీకతృణవేణుపరిచ్ఛన్నుండును** - వల్మీక = పుట్టలు; తృణ = గడ్డిదుబ్బులు; వేణు = వెదురుపొదలతో; పరిచ్ఛన్నుండును = కప్పబడినవాడు; **మహాతపఃప్రభావసంపన్నుండునునై** - మహా = గొప్ప; తపస్ = తపస్సు యొక్క; ప్రభావ = మహిమ అనెడి; సంపన్నుండును = సంపదలుగలవాడు; ఐ = అయ్యి; **నీరంధ్రనిబిడనీరదనికరనివిష్ట** - నీరంధ్ర = తెఱపిలేక; నిబిడ = మూగిన; నీరద = మబ్బుల; నికర = సమూహములందు; నివిష్ట = చుట్టబడినట్టి; **నీరజబంధుండునుంబోలె** - నీరజబంధుండున్ = సూర్యుని; పోలెన్ = వలె; **నివసించియున్న** - నివసించి = నిలబడి; ఉన్న = ఉన్నట్టి; **నిర్జరారాతింజూచి** - నిర్జరారాతి = హిరణ్యకశిపుని {నిర్జరారాతి - నిర్జర (దేవతల) ఆరాతి (శత్రువు) , రాక్షసుడు}; చూచి =

గమనించి; **వెఱఁగుపడి** - వెఱగుపడి = నివ్వెరపోయి; **నగుచునిట్లనియె** - నగుచున్ = నవ్వుతు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-81-మత్త.| ఓ = ఓ; **సురారికులేంద్ర** - సురారికులేంద్రా = హిరణ్యకశిపుడా {సురారికులేంద్రుడు - సుర (దేవతల) అరి (శత్రువుల) కుల (వంశములన్నిటికి) ఇంద్ర (ప్రభువు), హిరణ్యకశిపుడు}; నీ = నీ; **క్రియనుగ్రమైన** - క్రియన్ = వలె; ఉగ్రము = తీవ్రమైనది; ఐన = అయిన; **తపంబు** - తపంబున్ = తపస్సును; మున్ = ఇంతకు పూర్వము; చేసి = చేసి; **చూపినవారు** - చూపిన = చూపించిన; వారు = వారు; **లేరిఁకఁజేయువారును** - లేరు = లేరు; ఇక = ఇకపైన; చేయు = చేయబోవు; వారును = వారు; లేరు = లేరు; **నేనీ** - నేన్ = నేను; నీ = నీ యొక్క; **సమాధికి** - సమాధి = తపోసమాధి; కిన్ = కి; మెచ్చితిన్ = మెచ్చుకొంటిని; విను = వినుము; నీ = నీ; **యభీష్టములిత్తునాయాసమేటికి** - అభీష్టములు = కోరికలు; ఇత్తును = ఇచ్చెదను; ఆయాసము = శ్రమపడుట; ఏటికిన్ = ఎందులకు; లెమ్ము = లేచిరమ్ము; లెమ్ము = లేచిరమ్ము; **మహాత్మా** - మహాత్మ = గొప్పవాడ; కోరుము = కోరుకొనుము; కోరికల్ = కోరికలు.

7-82-శా.| **దంశవ్రాతములుంబిపీలికలు** - దంశ = అడవియీగల; వ్రాతములున్ = గుంపులు; పిపీలికలు = చీమలు; **మేదఃక్రవ్యరక్తంబులన్** - మేదస్ = కొవ్వు; క్రవ్య = కండలు; రక్తంబులన్ = రక్తములను; **సంకీర్ణంబులుజేసి** - సంకీర్ణంబులు = మిక్కిలి వ్యాపించుట ; చేసి = చేసి; **పట్టితినఁగా** - పట్టి = కొరికి; తినగా = తినివేయగా; **శల్యావశిష్టుండవై** - శల్య = ఎముకలు; అవశిష్టుండవు = మాత్రము మిగిలినవాడవు; ఐ = అయ్యి; **వంశచ్ఛన్నతృణావళీయుత** - వంశ = వెదురుపొదలుతో; చ్ఛన్న = కప్పబడిన; తృణ = గడ్డి; ఆవళీ = దుబ్బులుతో; యుత = కూడిన; **మహావల్మీకమందింద్రియ** - మహా = పెద్ద; వల్మీకము = పుట్ట; అందున్ = లో; ఇంద్రియ = ఇంద్రియములు; **భ్రంశంబింతయు** - భ్రంశంబు = చలించిపోవుట, చెదరుట; లేక = లేకుండగ; నీకు = నీకు; **నిలువంబ్రాణంబులెట్లుండెనో** - నిలువన్ = నిలబడుటకు; ప్రాణంబుల్ = ప్రాణములు; ఎట్లు = ఏ విధముగ; ఉండెనో = ఉన్నవోకదా.

7-83-ఉ.| ఉత్సుకతన్ = పూనికతో; **జలాన్నములనొల్లక** - జల = నీరు; అన్నమున్ = ఆహారము; ఒల్లక = తీసుకొనకుండగ; **యీ** - ఈ = ఈ; **క్రియ** - క్రియన్ = విధముగ; **నూఱుదివ్యసంవత్సరముల్** - నూఱు = వంద (100); దివ్యసంవత్సరముల్ = దివ్యసంవత్సరములు; శరీరమున = దేహమునందు; వాయువులన్ = ప్రాణవాయువులను; **నిలుపంగవచ్చునే** - నిలుపంగన్ = నిలబెట్టుకొనుట; వచ్చునే = సాధ్యమా; **యుత్సవమయ్యెఁజూచి** - ఉత్సవము = సంతోషము; అయ్యెన్ = ఆయెను; చూచి = గమనించి; **మమ్మునుగ్రతపంబున** - మమున్ = మమ్ములను; ఉగ్ర = తీవ్రమైన; తపంబునన్ = తపస్సుతో; **గెల్చితీవునే** - గెల్చితివి = జయించితివి; నేన్ = నేను; వత్సలతన్ = ప్రేమతో; **నినుంగదియ** - నినున్ = నిన్ను; కదియన్ = దగ్గరకు చేర; **వచ్చితిఁగోరికలెల్లనిచ్చెదన్** - వచ్చితి = వచ్చితిని; కోరికల్ = కోరికలు; ఎల్లన్ = అన్నియును; ఇచ్చెదన్ = ప్రసాదించెదను.

7-84-వ.| అని = అని; పలికి = చెప్పి; వనమక్షికాపిపీలికాభక్షితంబైన - వన = అడవి; మక్షికా = ఈగలు; పిపీలికా = చీమలచేతను; భక్షితంబు = పీకబడినది; ఐన = అయిన; రక్షోవిభుని = హిరణ్యకశిపుని {రక్షోవిభుడు - రక్షః (రాక్షసులకు) విభుడు (ప్రభువు) , హిరణ్యకశిపుడు}; దేహంబుమీఁదంగమండలుజలంబులు - దేహంబు = శరీరము; మీఁదన్ = పైన; కమండలు = కమండలములోని; జలంబులు = నీరు; ప్రోక్షించిననద్దానవేంద్రుండుగమలాసనకరకమల - ప్రోక్షించినన్ = జల్లగా; ఆ = ఆ; దానవేంద్రుండు = హిరణ్యకశిపుడు {దానవేంద్రుడు - దానవ (రాక్షసుల)కు ఇంద్రుడు (ప్రభువు) , హిరణ్యకశిపుడు}; కమలాసన = బ్రహ్మదేవుని {కమలాసనుడు - కమలమును ఆసనముగా కలవాడు, బ్రహ్మదేవుడు}; కర = చేతులు యనెడి; కమల = పద్మముల; కమనీయకనకమయదివ్యామోఘకమండలునిర్గత - కమనీయ = అందమైన; కనకమయ = బంగారపు; దివ్య = దివ్యమైన; అమోఘ = వ్యర్థముకాని, తిరుగులేని; కమండలు = కమండలమునుండి; నిర్గత = వెలువడిన; నిర్మలనీరధారాబిందుసందోహసంసిక్తసకలాంగుండయి - నిర్మల = స్వచ్ఛమైన; నీర = నీటి; ధారా = ధారలయొక్క; బిందు = చుక్కల; సందోహ = సమూహములచే; సంసిక్త = తడసిన; సకల = సర్వ; అంగుండు = అవయవములుగలవాడు; అయి = ఐ; తపంబు - తపంబున్ = తపస్సును; చాలించి = ఆపివేసి; సాంద్రకీచకసంఘాతసంఛాదితవామలూరుమధ్యంబు - సాంద్ర = దట్టమైన; కీచక = వెదురుపొదల; సంఘాత = సమూహములచే; సంఛాదిత = కప్పబడిన; వామలూరు = పుట్ట; మధ్యంబు = నడుమనుండి; వెలువడి = బయటకొచ్చి; మహాప్రభావబలసౌందర్యతారుణ్యసహితుండును - మహా = గొప్ప; ప్రభావ = మహిమ; బల = శక్తి; సౌందర్య = అందము; తారుణ్య = ప్రాయములతో; సహితుండును = కూడినవాడు; వజ్రసంకాశదేహుండునుదప్తసువర్ణుండునునై - వజ్ర = వజ్రముతో; సంకాశ = పోల్చదగిన; దేహుండును = శరీరముగలవాడు; తప్త = పుటముపెట్టిన; సువర్ణుండును = బంగారురంగుమేనుగలవాడు; ఐ = అయ్యి; నీరసేంధననికరనిర్గతవహ్నియునుంబోలె - నీరస = ఎండిన, తడిలేని; ఇంధన = కట్టెలనుండి; నిర్గత = వెలువడిన; వహ్నియున్ = అగ్ని; పోలెన్ = వలె; వెలుంగుచుంజనుదెంచి - వెలుంగుచున్ = ప్రకాశించుచు; చనుదెంచి = వచ్చి.

7-85-మ.| దివిజానీకవిరోధి = హిరణ్యకశిపుడు {దివిజానీకవిరోధి - దివిజ (దేవతా) అనీక (సేనల) కు విరోధి (శత్రువు) , హిరణ్యకశిపుడు}; మ్రొక్కెఁగని - మ్రొక్కెన్ = నమస్కరించెను; వాగ్దేవీమనోనేతకున్ - వాగ్దేవీమనోనేత = బ్రహ్మదేవుని {వాగ్దేవీమనోనేత - వాగ్దేవి (సరస్వతీ దేవి)యొక్క మనస్ (మనస్సున) కు నేత (ప్రభువు) , బ్రహ్మ}; కున్ = కి; సవిశేషోత్సవసంవిధాతకు - సవిశేషోత్సవసంవిధాత = బ్రహ్మదేవుని {సవిశేషోత్సవసంవిధాత - సవిశేష (విశిష్టలతోకూడిన) ఉత్సవ (సంతోషమును) సంవిధాత (చక్కగాకలిగించెడివాడు) , బ్రహ్మ}; కున్ = కి; నమత్సంత్రాతకున్ - నమత్సంత్రాత = బ్రహ్మదేవుడు {నమత్సంత్రాత - నమత్ (మ్రొక్కువారిని) సంత్రాత (చక్కగాకాపాడువాడు) , బ్రహ్మ}; కున్ = కి; సత్తపోనివహాభీష్టవరప్రదాతకు - సత్తపోనివహాభీష్టవరప్రదాత = బ్రహ్మదేవుని {సత్తపోనివహాభీష్టవరప్రదాత - సత్ (మంచి, సత్యమైన) తపః (తపస్సుల) నివహ (సమూహముల) అభీష్ట (కోరిన) వర (వరములను) ప్రధాత (ప్రసాదించువాడు), బ్రహ్మ}; కున్ = కి; జగన్నిర్మాతకున్ - జగన్నిర్మాత = బ్రహ్మదేవుని {జగన్నిర్మాత - జగత్తును నిర్మాత (సృష్టించినవాడు), బ్రహ్మ}; కున్ = కి;

**ధాతకున్** - ధాత = బ్రహ్మదేవుని; కున్ = కి; **వివిధప్రాణిలలాటలేఖనమహావిద్యానుసంధాతకున్** - వివిధప్రాణిలలాటలేఖనమహా విద్యానుసంధాతకున్ = బ్రహ్మదేవుని {వివిధప్రాణిలలాటలేఖనమహావిద్యాను సంధాత - వివిధ(అఖిలమైన) ప్రాణి (జీవుల) లలాట(నొసటి) లేఖన (వ్రాయుటయందు)మహా(గొప్ప) విద్యా (విద్యను) అనుసంధాత(కలిగినవాడు), బ్రహ్మ}; కున్ = కి.

7-86-వ.| ఇట్లు = ఈ విధముగ; దైత్యేశ్వరుండు = హిరణ్యకశిపుడు {దైత్యేశ్వరుడు - దైత్య (రాక్షసుల)కు ఈశ్వరుండు(ప్రభువు),హిరణ్యకశిపుడు}; **దివినున్న** - దివిన్ = ఆకాశమున; ఉన్న = ఉన్నట్టి; **హంసవాహనునకు** - హంసవాహనున్ = బ్రహ్మదేవుని {హంసవాహనుడు - హంస వాహనముగా కలవాడు, బ్రహ్మ}; కున్ = కి; **ధరణీతలంబున** - ధరణీతలంబునన్ = నేలపైన; **దండప్రణామంబులాచరించి** - దండప్రణామంబులు = దండవన్నమస్కారములు {దండప్రణామము - కర్రవలె సాగి మ్రొక్కుట}; ఆచరించి = చేసి; **సంతోషబాష్పసలిలసంవర్ధితపులకాంకురుండై** - సంతోష = ఆనందపు; బాష్పసలిల = కన్నీటిచే; సంవర్ధిత = అతిశయించిన; పులకాంకురుండు = గగుర్పాటుగలవాడు; ఐ = అయ్యి; **యంజలిజేసి** - అంజలి = నమస్కారము; చేసి = పెట్టి; **కంజాతగర్భునిమీఁద** - కంజాతగర్భుని = బ్రహ్మదేవుని {కంజాకగర్భుడు - కంజాత (నీటపుట్టినది పద్మము)న గర్భుడు(పుట్టినవాడు), బ్రహ్మ}; మీదన్ = పైన; దృష్టి = చూపు; **యిడి** - ఇడి = పెట్టి; **గద్గదస్వరంబుననిట్లని** - గద్గదస్వరంబునన్ = డగ్గుతికతో; ఇట్లు = ఈ విధముగ; అని = పలికి; వినుతించె = స్తోత్రము చేసెను.

7-87-సీ.| **కల్పాంతముననంధకారసంవృతమైన** - కల్పాంతమునన్ = ప్రళయమునందు; అంధకార = చీకటి; సంవృతము = క్రమ్మినది; ఐన = అయిన; **జగమునెవ్వఁడుదన** - జగమున్ = జగత్తును; ఎవ్వడు = ఎవడైతే; తన = తన యొక్క; **సంప్రకాశమున** - సంప్రకాశమునన్ = మిక్కిలి తేజస్సుచే; వెలిగించుచు = ప్రకాశింపజేయుచు; **మూఁడుభంగుల** - మూడు = మూడు (3); భంగులన్ = విధములుగ; **రజస్సత్త్వతమోగుణసహితుఁడగుచుఁగల్పించు** - రజస్ = రజస్సు; సత్త్వ = సత్త్వము; తమస్ = తమస్సు; గుణ = గుణములతో; సహితుండు = కూడినవాడు; అగుచున్ = అగుచు; కల్పించున్ = సృష్టించును; **రక్షించుఁగడపటఁబ్రహరించునెవ్వఁడాద్యుఁడు** - రక్షించున్ = పాలించును; కడపటన్ = చివరకు; ప్రహరించున్ = సంహరించును; ఎవ్వండు = ఎవడైతే; ఆద్యుండు = మూలకారణము; **సర్వహేతువగుచు** - సర్వ = సమస్తమునకు; హేతువు = కారణభూతము; అగుచున్ = అగుచు; **శోభితుండై** - శోభితుండు = ప్రకాశించువాడు; ఐ = అయ్యి; **స్వయంజ్యోతియై** - స్వయం = తనకుతానే; జ్యోతి = వెలుగునది; ఐ = అయ్యి; **యొక్కట** - ఒక్కటన్ = ఏకమాత్రుడై; **విలసిల్లునెవ్వఁడు** - విలసిల్లున్ = ప్రకాశించును; ఎవ్వడు = ఎవడైతే; **విభుత** - విభుతన్ = ఠీవితో; మెఱసి = విలసిల్లి.

7-87.1-ఆ.| **సమయమయిన** - సమయము = సమయము; అయిన = వచ్చినప్పుడు; **మానసప్రాణబుద్ధీంద్రియముల తోడనెవ్వఁడలఘు** - మానస = మనస్సు; ప్రాణ = ప్రాణములు; బుద్ధి = బుద్ధి; ఇంద్రియముల = ఇంద్రియములు; తోడన్ = తోటి; అలఘు = గొప్ప; **మహిమనడరునట్టి** - మహిమన్ = సామర్థ్యముతో; అడరున్ = అతిశయించును; అట్టి =

అటువంటి; సచ్చిదానందమయునకు - సచ్చిదానందమయున్ = బ్రహ్మదేవున {సచ్చిదానందమయుడు - సత్ (సత్యమైనది శాశ్వతమైనది) చిత్ (శుద్ధ చైతన్యమైనది) ఆనంద (ఆనందము) లతో మయుండు(నిండినవాడు), బ్రహ్మ}; కున్ = కు; మహితభక్తి - మహిత = గొప్ప; భక్తిన్ = భక్తితో; నే - నేన్ = నేను; నమస్కరింతు = నమస్కరించెదను.

7-88-వ.| దేవా = బ్రహ్మదేవుడా; నీవు = నీవు; ముఖ్యప్రాణంబగుటంజేసి - ముఖ్యప్రాణంబు = సూత్రాత్మ; అగుటన్ = అగుట; చేసి = వలన; ప్రజాపతివి = ప్రజలకు జపన హేతువవు; మనోబుద్ధిచిత్తేంద్రియంబులకునధీశ్వరుండవు - మనః = మనసు; బుద్ధి = బుద్ధి; చిత్ = చిత్తు; ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; కున్ = కు; అధీశ్వరుండవు = ప్రభువవు; మహాభూతగణంబులకునాధారభూతుండవు - మహా = గొప్ప; భూత = జీవ; గణంబుల్ = రాశుల; కున్ = కు; ఆధారభూతుండవు = ఆధారమైనవాడవు; త్రయీతనువునంగ్రతువులు - త్రయీ = వేదత్రయమయమైన; తనువునన్ = శరీరముతో; క్రతువులు = యజ్ఞములు; విస్తరింతువు = వ్యాప్తిచేసెదవు; సకలవిద్యలు - సకల = సమస్తమైన; విద్యలు = విద్యలు; నీ = నీ యొక్క; తనువులు - తనువులున్ = శరీరములు; సర్వార్థసాధకులకు - సర్వార్థసాధకుల్ = సర్వార్థసాధకులు {సర్వార్థసాధకులు - సర్వోత్తమైన ప్రయోజనమునకై (పరమహంస పదవికై) సాధన చేయువారు }; కున్ = కు; సాధనీయుండవాత్మనిష్ఠాగరిష్ఠులకు - సాధనీయుండవు = సాధనచేయబడదగినవాడవు; ఆత్మ = బ్రహ్మవిద్యా; నిష్ఠా = నిష్ఠగలవారియందు; గరిష్టుల్ = శ్రేష్ఠుల; కున్ = కు; ధ్యేయంబగునాత్మవు - ధ్యేయంబు = ధ్యానింపదగినది; అగు = అయిన; ఆత్మవు = పరమాత్మవు; కాలమయుండవై - కాలమయుండవు = కాలస్వరూపివి; ఐ = అయ్యి; జనులకునాయుర్నాశంబుజేయుదువు - జనుల్ = ప్రజల; కున్ = కు; ఆయుః = జీవితకాలమును; నాశంబు = హరించుట; చేయుదువు = చేసెదవు; జ్ఞానవిజ్ఞానమూర్తివాద్యంతరహితుండవంతరాత్మవు - జ్ఞాన = పరావిద్య; విజ్ఞాన = అపరవిద్యల; మూర్తివి = స్వరూపివి; ఆద్యంతరహితుండవు = మొదలు తుది లేనివాడవు; అంతరాత్మవు = జీవులలోపలి చైతన్యమవు; మూఁడుమూర్తులకు - మూడుమూర్తుల = త్రిమూర్తులతత్వమున {త్రిమూర్తులు - బ్రహ్మవిష్ణుమహేశ్వరులు}; కున్ = కు; మూలంబగు - మూలంబు = మూలాధారము; అగు = అయిన; పరమాత్మవు = పరమాత్మవు; జీవలోకంబునకు - జీవ = ప్రాణులు; లోకంబున్ = సర్వుల; కున్ = కు; జీవాత్మవు - జీవ = ప్రాణస్వరూపమై; ఆత్మవు = లోపలనుండెడివాడవు; సర్వంబును = సమస్తమును; నీవ = నీవే; నీవుగానిది - నీవు = నీవు; కానిది = కానట్టిది; లేశంబును = కొంచముకూడ; లేదు = లేదు; వ్యక్తుండవుగాక - వ్యక్తుండవు = తెలియగలవాడవు; కాక = కాకుండగ; పరమాత్మవై - పరమాత్మవు = పరమాత్మవు; ఐ = అయ్యి; పురాణపురుషుండవై - పురాణపురుషుండవు = ఆదిమూర్తివి; ఐ = అయ్యి; యనంతుడవైన - అనంతుడవు = అంతములేనివాడవు; ఐన = అయిన; నీవు = నీవు; ప్రాణేంద్రియ - ప్రాణ = ప్రాణములు; ఇంద్రియ = ఇంద్రియములు; మనోబుద్ధి - మనః = మనస్సు; బుద్ధి = బుద్ధి; గుణంబులనంగీకరించి - గుణంబులన్ = త్రిగుణములను; అంగీకరించి = స్వీకరించి; పరమేష్ఠిపదవిశేషంబున - పరమేష్ఠి = బ్రహ్మదేవ {పరమేష్ఠి - పరమ (అత్యుత్తమమైన) ఇష్ఠి (యత్నముగలవాడు), బ్రహ్మ}; పదవిన్ = అధికారమైన; విశేషంబునన్ = విశిష్ఠతయందు; నిలిచి = స్థిరుడవై; స్థూలశరీరంబునంజేసి - స్థూలశరీరంబునన్ = బాహ్యశరీరము; చేసి = వలన; యింతయుంబ్రపంచింతువు -

ఇంతయున్ = ఈ సృష్టినంతను ; ప్రపంచింతువు = విస్తరింపజేయుదువు; **భగవంతుఁడవైన** - భగవంతుడవు = పూజ్యుడవు; ఐన = అయిన; **నీకు** - నీకున్ = నీకు; **మ్రొక్కెదనని** - మ్రొక్కె దన్ = నమస్కరించెదను; అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-89-క.| **కోరినవారలకోర్కులు** - కోరినవారల = కోరినవారి యొక్క; కోర్కులు = కోరికలు; **నేరుపుతోనిచ్చి** - నేరుపు = నేర్పు; తోన్ = తోటి; ఇచ్చి = ఇచ్చి; మనుప = సంరక్షించుటకు; **నీక్రియనన్యుల్** - నీ = నీ; క్రియన్ = వలె; అన్యుల్ = ఇతరులు; నేరరు = సమర్థులుగారు; కరుణాకర = దయాసముద్రుడ; **నేఁగోరెద** - నేన్ = నేను; కోరెదన్ = కోరుకొనెదను; **నీవిచ్చెదేనిఁగోరికలభవా** - నీవు = నీవు; ఇచ్చెద = ఇచ్చెదవు; ఏనిన్ = అయినచో; కోరికల్ = కోరికలను; అభవా = బ్రహ్మదేవుడా {అభవుడు - భవము (పుట్టుక) లేనివాడు, బ్రహ్మ}.

7-90-శా.| **గాలింగుంభినినగ్నినంబువులనాకాశస్థలిన్** - గాలిన్ = వాయువునందు; కుంభినిన్ = నేలయందు; అంబువులన్ = నీటిలోను; ఆకాశస్థలిన్ = ఆకాశప్రదేశములోను; దిక్కులన్ = దిక్కులందు; రేలన్ = రాత్రికాలమునందు; **ఘస్రములందమఃప్రభల** - ఘస్రములన = పగటికాలమునందు; తమః = చీకటియందును; ప్రభలన్ = వెలుగునందు; **భూరిగ్రాహరక్షోమృగ** - భూరి = గొప్పగొప్ప; గ్రాహ = మోసళ్ళు; రక్షః = రాక్షసులు; మృగ = క్రూరమృగములు; **వ్యాళాదిత్యనరాదిజంతుకలహవ్యాప్తిన్** - వ్యాళ = పాములు; ఆదిత్య = దేవతలు {ఆదిత్యులు - అదితి పుత్రులు, దేవతలు}; నర = మానవులు; ఆది = మొదలగు; జంతు = జంతువులతో; కలహ = పోరాటము; వ్యాప్తిన్ = సంభవించినప్పుడు; **సమస్తాస్త్రశస్త్రాళిన్** - సమస్త = అన్నిరకముల; అస్త్ర = అస్త్రముల; శస్త్ర = శస్త్రముల; ఆవళిన్ = సమూహముచేతను; **మృత్యువులేని** - మృత్యువు = చావు; లేని = లేనట్టి; **జీవనము** - జీవనమున్ = బ్రతుకును; లోకాధీశ = బ్రహ్మదేవుడా {లోకాధీశుడు - లోకా (లోకములన్నిటికి) అధీశ (ప్రభువు), బ్రహ్మ}; **యిప్పింపవే** - ఇప్పించవే = అనుగ్రహించుము.

7-91-వ.| అని = అని; **మఱియు** - మఱియున్ = ఇంకను; **రణంబులందుఁదనకెదురులేని** - రణంబుల్ = యుద్ధముల; అందున్ = లోను; తన = తన; కున్ = కు; ఎదురు = తిరుగు; లేని = లేని; శౌర్యంబును = శూరత్వమును; **లోకపాలురనతిక్రమించు** - లోకపాలురన్ = సర్వలోకముల ప్రభువులను; అతిక్రమించు = ఓడించెడి; **మహిమయును** - మహిమయునున్ = సమర్థతను; **భువనత్రయజయంబును** - భువనత్రయ = ముల్లోకములందు {భువనత్రయము - 1భూలోకము 2స్వర్గలోకము 3పాతాళలోకములు}; జయంబునున్ = విజయములు; **హిరణ్యకశిపుండుగోరిననతని** - హిరణ్యకశిపుండు = హిరణ్యకశిపుడు; కోరినన్ = కోరుకొనగ; అతని = అతని; **తపంబునకు** - తపంబున్ = తపస్సున; కున్ = కు; సంతోషించి = ఆనందించి; **దుర్లభంబయిన** - దుర్లభంబు = పొందశక్యముగానివి; అయిన = ఐన; **వరంబులన్నియునిచ్చి** - వరంబులు = వరములు; అన్నియున్ = అన్నిటిని; ఇచ్చి = ఇచ్చి; కరుణించి = దయచేసి; విరించి = బ్రహ్మ; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-92-శా.| అన్నా = అయ్యా; కశ్యపపుత్రా = హిరణ్యకశిపుడ {కశ్యపపుత్రుడు - కశ్యపుని పుత్రుడు }; దుర్లభములీ - దుర్లభములు = పొందరానివి; ఈ = ఈ; యర్థంబులెవ్వారికిన్ - అర్థంబులు = కోరబడినవి; ఎవ్వరికిన్ = ఎవరికైనను; మున్నెవ్వారలుఁగోరరీ - మున్ను = ఇంతకు పూర్వము; ఎవ్వారలున్ = ఎవరునుకూడ; కోరరు = కోరలేదు; ఈ = ఇట్టి; వరములన్ = వరములను; మోదించితిన్ = సంతోషించితిని; నీ = నీ; యెడన్ = అందు; నన్నుంగోరినవెల్లనిచ్చితిఁబ్రవీణత్వంబుతో - నన్నున్ = నన్ను; కోరినవి = కోరినట్టివి; ఎల్లన్ = అన్నియును; ఇచ్చితిన్ = ప్రసాదించితిని; ప్రవీణత్వంబు = నేరుపు; తోన్ = తోటి; బుద్ధిసంపన్నత్వంబుననుండుమీ - బుద్ధి = జ్ఞానము యనెడి; సంపన్నత్వంబునన్ = సంపదతో; ఉండుమీ = ఉండుము; సుమతివై - సుమతివి = మంచి బుద్ధిగలవాడవు; ఐ = అయ్యి; భద్రైకశీలుండవై - భద్ర = మంగళ; ఏక = ప్రధానమైన; శీలుండవు = స్వభావములుగలవాడవు; ఐ = అయ్యి.

7-93-వ.| అని = అని; యిట్లమోఘంబులయిన - ఇట్లు = ఈ విధముగ; అమోఘంబులు = సఫలములైనవి; అయిన = ఐన; వరంబులిచ్చి - వరంబుల్ = వరములను; ఇచ్చి = ప్రసాదించి; దితినందనుచేతంబూజితుండై - దితినందనున్ = హిరణ్యకశిపుని {దితినందనుడు - దితియొక్కనంద నుడు (పుత్రుడు) , హిరణ్యకశిపుడు}; చేతన్ = వలన; పూజితుండు = పూజింపబడినవాడు; ఐ = అయ్యి; యరవిందసంభవుండు - అరవిందసంభవుండు = బ్రహ్మదేవుడు {అరవిందసంభవుడు - అరవిందము (పద్మము)నందు సంభవుండు (పుట్టినవాడు) , బ్రహ్మ}; బృందారకసందోహవంద్యమానుండగుచు - బృందారక = దేవతల; సందోహ = సమూహములచేత; వంద్యమానుండు = మ్రొక్కబడినవాడు; అగుచున్ = అగుచు; నిజ మందిరంబునకుంజనియె - నిజ = తన; మందిరంబున్ = నివాసమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; ఇవ్విధమ్మున - ఈ = ఈ; విధమ్మునన్ = విధముగ; నిలింపారాతి = హిరణ్యకశిపుడు {నిలింపారాతి - నిలింప (దేవతల) ఆరాతి (శత్రువు) , హిరణ్యకశిపుడు}; వరపరంపరలు - వర = వరముల; పరంపరలు = సమూహములను; సంపాదించుకొని = పొంది.

7-94-క.| సోదరుఁజంపిన - సోదరు = తమ్ముని; చంపిన = సంహరించిన; పగకై - పగ = కక్ష; కై = కై; యాదరమించుకయు - ఆదరము = మన్నన; ఇంచుకయున్ = కొంచముకూడ; లేక = లేకుండగ; యసురేంద్రుఁడు - అసురేంద్రుడు = హిరణ్యకశిపుడు {అసురేంద్రుడు - అసురుల (రాక్షసుల)కు ఇంద్రుడు (ప్రభువు) , హిరణ్యకశిపుడు}; కంజోదరుపై - కంజోదరు = నారాయణుని {కంజోదరుడు - కంజము (పద్మము) ఉదరమునగలవాడు, విష్ణువు}; పైన్ = మీద; వైరము = శత్రుత్వము; దుర్మదరతుండగుచుఁజేసె - దుర్మద = చెడ్డ మదమునందు; రతుండు = మిక్కిలి ఆపేక్షగలవాడు; అగుచున్ = అగుచు; చేసెన్ = చేసెను; మనుజాధీశ = రాజా {మనుజాధీశుడ - మనుజ (మానవు)లకు అధీశుడు, రాజు}.

7-95-సీ.| ఒకనాఁడు - ఒకనాడు = ఒకరోజు; గంధర్వయూథంబుఁబరిమార్చు - గంధర్వ = గంధర్వుల; యూథంబున్ = సమూహములను; పరిమార్చున్ = సంహరించును; దివిజులనొకనాఁడుదెరలఁదోలు - దివిజులన్ = దేవతలను {దివిజులు - దివి (స్వర్గమున) ఉండువారు , దేవతలు}; ఒకనాడు = ఒకరోజు; తెరలన్ = చెదిరిపోవునట్లు; తోలున్ = తరుమును; భుజగులనొకనాఁడు - భుజగులన్ = నాగలోకవాసులను; ఒకనాడు = ఒకరోజు; భోగంబులకుఁబాపు - భోగంబుల్ =

భోగములను; పాపు = దూరము చేయును; గ్రహములనొకనాఁడుగట్టిపైచునొకనాఁడు - గ్రహములన్ = గ్రహములను; ఒకనాడు = ఒకరోజు; కట్టిపైచున్ = కట్టవేయును; ఒకనాడు = ఒకరోజు; యక్షులనుగ్రత - యక్షులన్ = యక్షులను; ఉగ్రతన్ = తీవ్రతన్; దండించునొకనాఁడు - దండించున్ = శిక్షించును; ఒకనాడు = ఒకరోజు; విహగులనొడిసిపట్టునొకనాఁడు - విహగులన్ = పక్షులను; ఒడిసిపట్టున్ = ఒడిసి పట్టుకొనును; ఒకనాడు = ఒకరోజు; సిద్ధులనోడించి - సిద్ధులన్ = సిద్ధులను; ఓడించి = ఓడించి; బంధించు - బంధించున్ = బంధించును; మనుజులనొకనాఁడు - మనుజులన్ = మానవులను; ఒకనాడు = ఒకరోజు; మదమడంచుగడిమినొకనాఁడు - మదమున్ = పొగరు; అడంచున్ = అణచును; కడిమిన్ = పరాక్రమముతో; ఒకనాడు = ఒకరోజు.

7-95.1-తే.| కిన్నర = కిన్నరులు; ఖచర = ఖేచరులు; సాధ్య = సాధ్యులు; చారణ = చారణులు; ప్రేత = ప్రేతములు; భూత = భూతములు; పిశాచ = పిశాచములు; వన్యసత్త్వ = అడవి జంతువులు; విధ్యాధరాదుల - విద్యాధర = విద్యాధరులు; ఆదుల = మొదలగువారిని; సంహరించు - సంహరించున్ = చంపును; దితితనూజుండు = హిరణ్యకశిపుడు {దితితనూజుడు - దితి యొక్కతనూ జుడు (పుత్రుడు) , హిరణ్యకశిపుడు}; దుస్సహతేజుఁడగుచు - దుస్సహ = భరింపశక్యముగాని; తేజుడు = తేజస్సుగలవాడు; అగుచున్ = అగుచు.

7-96-క.| అట్టళ్ళతోడఁగోటలఁగట్టలుకఁగూలఁద్రోచి - అట్టళ్ళ = బురుజులు; తోడన్ = తోటి; కోటలన్ = కోటలను; కట్ట = నిండు; అలుకన్ = కోపముతో; కూలద్రోచి = కూలగొట్టి; క్రవ్యాదులతోఁజుట్టువిడిసి - క్రవ్యాదుల = రాక్షసుల {క్రవ్యాదులు - క్రవ్యము (మాంసము) ఆదులు (భుజించువారు) , రాక్షసులు}; తోన్ = తోటి; చుట్టువిడిసి = చుట్టుముట్టి; దిక్పాలురపట్టణములుగొనియెనతఁడు - దిక్పాలుర = దిక్పాలకులు; పట్టణములున్ = పట్టణములను; కొనియెన్ = తీసుకొనెను; అతడు = అతడు; బలముననధిపా - బలమునన్ = శక్తిసామర్థ్యములతో; అధిపా = రాజా.

7-97-క.| కృశలై - కృశలు = కృశించినవి; ఐ = అయ్యి; సంప్రాపితదుర్దశలై - సంప్రాపిత = పొందింపబడిన; దుర్దశలు = హీనమైన స్థితులనుగలవి; ఐ = అయ్యి; సర్వంకషోగ్రదైతేయాజ్ఞావశలై - సర్వ = అందరిని; అంకష = వత్తడిచేయుచున్న; ఉగ్ర = భయంకరమైన; దైతేయ = రాక్షసుని; ఆజ్ఞా = ఉత్తరములకు; వశలు = లోనైనవి; ఐ = అయ్యి; నిశలును - నిశలున్ = రాత్రులు; దివములు - దివముల్ = పగళ్ళు; దిశలెల్లనుగట్టుబడియె - దిశలు = దిక్కులు; ఎల్లను = సమస్తమును; కట్టుబడియెన్ = కట్టుబడిపోయెను; దీనతననఘా - దీనతన్ = జాలికిలోనై; అనఘా = పుణ్యుడా.

7-98-వ.| మఱియునద్దానవేంద్రుండు - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; దానవేంద్రుండు = హిరణ్యకశిపుడు {దానవేంద్రుడు - దానవ (రాక్షసుల)కు ఇంద్రుడు (ప్రభువు) , హిరణ్యకశిపుడు}; విద్రుమసోపానంబులును - విద్రుమ = పగడపు; సోపానంబులును = మెట్లును; మరకతమణిమయప్రదేశంబులును - మరకత = మరకతములు; మణి = మణులు; మయ = తాపడము చేసిన; ప్రదేశంబులును = చోటులు; వైడూర్యరత్నస్తంభసముదయంబులును - వైడూర్య = వైడూర్యములు;

రత్న = రత్నముల; స్తంభ = స్తంభముల; సముదాయంబునున్ = బారులు; **జంద్రికాసన్నిభస్ఫటికసంఘటితకుడ్యంబులును** - జంద్రిక = వెన్నెలతో; సన్నిభ = సాటిరాగల; స్ఫటికి = స్ఫటికములతో; సంఘటిత = కట్టిన; కుడ్యంబులును = గోడలు; **పద్మరాగపీఠకనకకవాటగేహాళీవిటంకవాతాయనంబులును** - పద్మరాగ = పద్మరాగమణుల; పీఠ = పీఠములుగల; కనక = బంగారపు; కవాట = తలుపులు; గేహాళీ = గుమ్మములు; విటంక = చూరుపట్టీలు; వాతాయనంబులును = కిటికీలు; **విలంబమానముక్తాఫలదామవితానశోభితధవళపర్యంకంబులును** - విలంబమాన = వేలాడుతున్న; ముక్తాఫల = ముత్యపు; దామ = దండలు; వితాన = చాందినీలచే; శోభత = ఒప్పుచున్న; ధవళ = తెల్లని; పర్యంకములును = మంచములును; **వివిధవిచిత్రవిమానంబులును** - వివిధ = పలురకముల; విచిత్ర = చిత్రములైన; విమానంబులును = విమానములును; **నిరంతరసురభికుసుమఫలభరితపాదపమహోద్యానంబులును** - నిరంతర = ఎల్లప్పుడును; సురభి = గుమగుమలాడెడి; కుసుమ = పూలు; ఫల = పండ్లుతో; భరిత = నిండిన; పాదప = చెట్లుగల; మహా = పెద్దపెద్ద; ఉద్యానంబులును = తోటలు; **హేమారవిందసౌగంధికబంధురసరోవరంబులును** - హేమా = బంగారు; అరవింద = పద్మముల; సౌగంధిక = చెంగల్వలుతో; బంధుర = నిండినట్టి; సరోవరంబులును = చెరువులు; **రమణీయరత్నప్రసాదవిశేషంబులును** - రమణీయ = అందమైన; రత్న = రత్నాల; ప్రసాద = మేడల; విశేషంబులును = విశిష్టతలు; **మనోహరపరిమళశీతలమందమారుతంబులును** - మనోహర = ఇంపైన; పరిమళ = సువాసనలుగలిగినట్టి; శీతల = చల్లని; మంద = మెల్లని; మారుతంబులును = గాలులు; **మృదుమధురనినదకీరకోకిలకులకోలాహలంబునుగలిగి** - మృదు = మెత్తగ; మధుర = తీయగ; నినద = పలికెడి; కీర = చిలుకల; కోకిల = కోకిలల; కుల = సమూహముల యొక్క; కోలాహలంబును = కలకలలు; కలిగి = ఉండి; **విశ్వకర్మనిర్మితంబై** - విశ్వకర్మ = విశ్వకర్మచే; నిర్మితంబు = నిర్మింపబడినది; ఐ = అయ్యి; **త్రైలోక్యరాజ్యలక్ష్మీశోభితంబైన** - త్రైలోక్య = ముల్లోకములయొక్క; రాజ్యలక్ష్మీ = రాజ్యాధికారసంపదలతో; శోభితంబు = శోభిల్లుతున్నది; ఐన = అయిన; **మహేంద్రభవనంబు** - మహేంద్ర = దేవేంద్రుని; భవనంబున్ = భవనమును; చొచ్చి = ప్రవేశించి.

7-99-మ.| దితిపుత్రుండు = హిరణ్యకశిపుడు {దితిపుత్రుడు - దితి యొక్క పుత్రుడు, హిరణ్యకశిపుడు}; **జగత్త్రయైకవిభుఁడై** - జగత్రయ = ముల్లోకములకు; ఏక = ఒక్కడే; విభుడు = ప్రభువు; ఐ = అయ్యి; **దేవేంద్రసింహాసనోద్ధతుఁడైయుండ** - దేవేంద్ర = దేవేంద్రుని; సింహాసన = పీఠమును; ఉద్ధతుడు = అధిష్టించినవాడు; ఐ = అయ్యి; ఉండన్ = ఉండగా; **హరాచ్యుతాంబుజభవుల్** - హర = శివుడు; అచ్యుత = విష్ణుమూర్తి; అంబుజభవుల్ = బ్రహ్మదేవుళ్ళు; **దప్పించి** - తప్పించి = కాకుండగ; భీతిన్ = భయముతో; **సమాగతులై** - సమాగతులు = పొందికగలవారు; ఐ = అయ్యి; తక్కిన = మిగిలినవారు; **యక్షకిన్నరమరుద్గంధర్వసిద్ధాదులానతులై** - యక్ష = యక్షులు; కిన్నర = కిన్నరలు; మరుత్ = మరుత్తులు; గంధర్వ = గంధర్వులు; సిద్ధుల్ = సిద్ధులు; ఆనతులు = నమ్రతగలవారు; ఐ = అయ్యి; **కానుకలిచ్చి** - కానుకలు = బహుమతులు; ఇచ్చి = సమర్పించి; **కొల్తురతనిన్** - కొల్తురు = సేవింతురు; అతనిన్ = అతనిని; **నానాప్రకారంబులన్** - నానప్రకారంబులన్ = పలువిధములుగ.

7-100-శా.| ఏ = ఏ; **దిక్పాలకురఁజూచి** - దిక్పాలురన్ = దిక్పాలకులని; చూచి = చూసి; **నేఁడలుగునో** - నేడు = ఈ దినమున; అలుగునో = కోపించునో; **యే** - ఏ = ఏ; **దేవుబంధించునో** - దేవున్ = దేవుని; బంధించునో = బంధించివేయునో; **యే** - ఏ = ఏ; **దిగ్భాగముమీఁద** - దిగ్భాగము = దిక్కునగల ప్రదేశముల; మీద = పైన; దాడి = యుద్ధమునకు; చనునో = వెళ్ళునో; **యే** - ఏ = ఏ; **ప్రాణులంజంపునో** - ప్రాణులన్ = జీవులను; చంపునో = సంహరించునో; **యీ** - ఈ = ఈ; **దైత్యేశ్వరుఁడంచునొండొరులుదారింద్రాదులాస్థానభూవేదిన్** - దైత్యేశ్వరుడు = రాక్షసరాజు; అంచున్ = అనుచు; ఒండొరుల = ఒక్కొక్కరు; తారు = వారు; ఇంద్రా = ఇంద్రుడు; ఆదులు = మొదలగువారు; అస్థాన = రాజాస్థానపు సభా; భూవేదిన్ = మండపము మీద; మెల్లన = మెల్లగా; నిక్కి = సాగి; చూతురు = చూచెదరు; **భయావిర్భూతరోమాంచులై** - భయా = భయముచేత; ఆవిర్భూత = కలిగిన; రోమాంచులు = గగుర్పాటుగలవారు; ఐ = అయ్యి.

7-101-సీ.। కోలాహలము = అల్లరి, గొడవచేయుట; మాని = మానేసి; కొలువుఁడీ = సేవించండి; సురలార = దేవతలారా; **తలఁగి** - తలగి = దూరముగాపోయి, తొలగి; **దీవింపుఁడీ** - దీపింపుడీ = ఆశీర్వదించండి; **తపసులార** - తపసులారా = తాపసులారా; **ఫణులెత్తకుఁడు** - ఫణులు = పడగలు; ఎత్తకుడు = ఎత్తకండి; నిక్కి = సాగదీసుకొని; **పన్నగేంద్రములార** - పన్నగ = నాగులల; ఇంద్రములారా = ఉత్తములారా; **ప్రణతులై** - ప్రణతులు = వంగినవారు; ఐ = అయ్యి; **చనుఁడి** - చనుడి = వెళ్ళండి; **దిక్పాలకులార** - దిక్పాలకులారా = దిక్పాలురులారా; గానంబు = పాటలు పాడుట; **చేయుఁడీ** - చేయుడీ = చేయండి; **గంధర్వవరులార** - గంధర్వ = గంధర్వులలో; వరులార = శ్రేష్ఠులారా; **సందడిఁబడకుఁడీ** - సందడి = చప్పుడు చేస్తూ గుంపులు ; పడకుడీ = కట్టకండి; సాధ్యులార = సాధ్యులార; **యాడుఁడీ** - ఆడుడీ = ఆడండి; **నృత్యంబులప్సరోజనులార** - నృత్యంబుల్ = నాట్యములను; అప్సరసః = అప్సరసలైన; జనులారా = ప్రజలారా; **చేరిక** - చేరి = దగ్గరకు వచ్చి; ఇక = ఇప్పుడు; **మ్రొక్కుఁడీ** - మ్రొక్కుడీ = నమస్కరించండి; **సిద్ధులార** - సిద్ధులారా = సిద్ధులూ.

7-101.1-తే.। **శుద్ధకర్పూరవాసితసురభిమధుర** - శుద్ధ = స్వచ్ఛమైన; కర్పూర = పచ్చ కర్పూరపు; వాసిత = వాసనకలిగిన; సురభి = మనోజ్ఞమైన; మధుర = తీయనైన; **భవ్యనూతన** - భవ్య = మంచి; నూతన = కొత్త; **మైరేయపానజనిత** - మైరేయ = మధ్యము; పాన = తాగుటచే; జనిత = కలిగిన; **సుఖవిలీనతనమరారి** - సుఖవిలీనతన్ = కైపుచేత; అమరారి = రాక్షసుడు; **సొక్కినాఁడు** - సొక్కినాడు = మైమరచినాడు; శాంతి = నెమ్మది; **లేదండ్రు** - లేదు = లేదు; అండ్రు = అంటున్నారు; **నిచ్చలుఁజారులధిప** - నిచ్చలున్ = నిత్యము; చారులు = సేవకులు; అధిప = రాజా.

7-102-శా.। **లీలోద్యానలతానివాసములలో** - లీలోద్యాన = శృంగారపు పూతోటలోని; లతా = తీగ; నివాసముల = పొదరిళ్ళ; లోన్ = అందు; **లీలావతీయుక్తుఁడై** - లీలావతీ = లీలావతితో {లీలావతి - హిరణ్యకశిపుని భార్య}; యుక్తుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **హాలాపానవివర్ధమానమదలోలావృత్తతామ్రాక్షుఁడై** - హాలా = కల్లు, మధ్యము; పాన = తాగుటచే; వివర్ధమాన = పెద్దవియైన; మద = మత్తెక్కి; లోలావృత = గుండ్రముగాతిరుగుచున్న; తామ్ర = ఎర్రని; అక్షుడు = కన్నులుగలవాడు; ఐ = అయ్యి; **కేళిందేలఁగ** - కేళిన్ = విలాసములలో; తేలగా = తేలుతుండగా; **నేనుఁదుంబురుఁడు** - నేనున్ = నేను;

తుంబురుడు = తుంబురుడు; **సంగీతప్రసంగంబులన్** - సంగీత = సంగీతపు; ప్రసంగంబులన్ = ఆలాపనలతో; **వాలాయంబుఁగరంగఁజేయుదుము** - వాలాయంబున్ = ఎల్లప్పుడును; కరగన్ = శాంతించి కరిగిపోవునట్లు; చేయుదుము = చేసెదము; **దేవద్వేషినుర్వీశ్వరా** - దేవద్వేషిన్ = హిరణ్యాక్షుని {దేవద్వేషి - దేవతల యెడ ద్వేషముగల వాడు , హిరణ్యాక్షుడు}; ఉర్వీశ్వరా = రాజా {ఉర్వీశ్వరుడు - ఉర్వి (భూమి)కి ఈశ్వరుడు (ప్రభువు), రాజు}.

7-103-క.| యాగములు = యజ్ఞములకై; బుధులు = జ్ఞానులు; **ధరణీభాగములంజేరుచుండఁబఱతెంచి** - ధరణీభాగములన్ = భూప్రదేశముల; చేరుచుండ = దగ్గరకువచ్చుచుండగ; పఱతెంచి = పరుగునవచ్చి; **హవిర్భాగములుదాన** - హవిర్భాగములను = యజ్ఞహవిస్సులను; తాన = తనే; **కైకొనుఁజాగింపఁడు** - కైకొను = తీసుకొనును; చాగింపడు = పోనీయడు, సాగనీయడు; **దైత్యుఁడమరసంఘంబునకున్** - దైత్యుడు = రాక్షసుడు; అమర = దేవతల {అమరులు - మరణము లేనివారు, దేవతలు}; సంఘంబున్ = సమూహమున; కున్ = కు.

7-104-సీ.| **సకలమహాద్వీపసహిత** - సకల = అఖిలమైన; మహాద్వీప = సప్తమహాద్వీపములతో *{సప్తద్వీపములు - 1జంబూద్వీపము 2ప్లక్షద్వీపము 3శాల్మలీద్వీపము 4కుశద్వీపము 5క్రౌంచద్వీపము 6శాకద్వీపము 7పుష్కరద్వీపములు}*; సహిత = సహా; విశ్వంభరాస్థలిని = భూమండలమునందు; **దున్నక** - దున్నకన్ = పొలములదున్నకుండగనే; **పండు** - పండున్ = పండును; **సస్యచయము** - సస్య = ధాన్యములు; చయము = అన్నియును; **కామధేన్వాదుల** - కామధేనువు = కామధేనువు; ఆదుల = మొదలగువాని; **కరణినర్థులుగోరు** - కరణిన్ = విధముగ; అర్థులు = కోరికలుకోరువారు; కోరు = కోరెడి; కోర్కులు = కోరికలు; **గగనంబుగురియుచుండు** - గగనంబున్ = ఆకాశము; కురియుచుండున్ = వర్షించును; **వననిధులేడును** - వననిధులు = సముద్రములు; ఏడును = ఏడు (7); **వాహినీసందోహములును** - వాహనీ = నదుల; సందోహములును = సమూహములు; **వీచుల** - వీచులన్ = తరంగములందు; రత్నములు = రత్నములు; **వహించునుర్వీరుహంబులునొక్కకాలంబుననఖిలర్తుగుణములనతిశయిల్లు** - వహించు = కలిగియుండును; ఉర్వీరుహంబులు = చెట్లు; ఒక్కకాలంబునన్ = అన్నికాలములలోను; అఖిలర్తు = అన్నిరుతువుల; గుణములన్ = లక్షణములతోను; అతిశయిల్లున్ = సమృద్ధిగానుండును;

7-104.1-తే.| **నంబుసంపూరితద్రోణులగుచునొప్పుఁబర్వతంబులు** - అంబు = నీళ్లు; సంపూరిత = నిండిన; ద్రోణులు = గుంటలు,; అగుచున్ = కలిగినవయ్యి; ఒప్పున్ = చక్కగానుండును; పర్వతంబులు = పర్వతములు; **సర్వదిక్పాలవివిధగుణములెల్లను** - సర్వ = అఖిలమైన; దిక్పాల = దిక్పాలకుల; వివధ = అన్నిరకముల; గుణములు = గుణములు; ఎల్లను = అన్నిటిని; తానె = తనే; కైకొనుచు = తీసేసుకొనుచు; **దైత్యవిభుఁడు** - దైత్యవిభుడు = హిరణ్యకశిపుడు; **త్రైలోక్యరాజ్యసంవృద్ధినుండ** - త్రైలోక్య = ముల్లోకములను; రాజ్య = ఏలెడి; సంవృద్ధిన్ = అభివృద్ధితో; ఉండన్ = ఉండగా.

7-105-వ.| ఇట్లు = ఈ విధముగ; సకల = అన్ని; దిక్కులు = దిక్కులు; నిర్జించి = జయించి; లోకైకనాయకుండై - లోక = అఖిలలోకములకు; ఏక = ఒకడే; నాయకుండు = నాయకుడు; ఐ = అయ్యి; తన = తన యొక్క; యిచ్ఛాప్రకారంబుననింద్రియసుఖంబులనుభవించుచుఁదనియక - ఇచ్ఛా = ఇష్టము; ప్రకారంబునన్ = వచ్చినట్లు; ఇంద్రియసుఖంబుల్ = ఇంద్రియసుఖములను; అనుభవించుచు = అనుభవించుచు; తనియక = తృప్తిచెందక; శాస్త్రమార్గంబునతిక్రమించి - శాస్త్ర = శాస్త్రము; మార్గంబు = నిర్దేశించినవిధమును; అతిక్రమించి = దాటి; విరించివరజనితదుర్వారగర్వాతిరేకంబున - విరించి = బ్రహ్మదేవుడిచ్చిన; వర = వరములవలన; జనిత = కలిగిన; దుర్వార = దాటశక్యముగాని; గర్వ = గర్వము; అతిశయంబునన్ = పెరుగుటవలన; సుపర్వారాతి - సుపర్వారాతి = హిరణ్యకశిపుడు {సుపర్వారాతి - సపర్వులు (దేవతలు)కు ఆరాతి (శత్రువు) , హిరణ్యకశిపుడు}; యైశ్వర్యవంతుండై - ఐశ్వర్యవంతుండు = ఐశ్వర్యములుగలవాడు; ఐ = అయ్యి; పెద్దకాలంబు - పెద్ద = ఎక్కువ; కాలంబు = కాలము; రాజ్యంబుజేయునెడ - రాజ్యంబున్ = రాజ్యము; చేయున్ = చేసెడి; ఎడన్ = సమయమునందు.

7-106-ఉ.| ఎన్నఁడు - ఎన్నడు = ఎప్పుడు; మాకు - మా = మా; కున్ = కు; దిక్కుగలదెన్నఁడు - దిక్కు = శరణ్యము; కలదు = కలుగును; ఎన్నడు = ఎప్పుడు; దైత్యునిబాధ - దైత్యుని = రాక్షసుని; బాధ = బాధ; మాను = పోవును; మేమెన్నఁడు - మేము = మేము; ఎన్నడు = ఎప్పుడు; వృద్ధిఁబొందఁగలమెవ్వరు - వృద్ధిన్ = అభివృద్ధిని; పొందగలము = పొందగలము; ఎవ్వరు = ఎవరు; రక్షకులంచు - రక్షకులు = కాపాడెడివారు; అంచున్ = అనుచు; దేవతాకిన్నర - దేవతా = దేవతలు; కిన్నర = కిన్నరలు; సిద్ధ = సిద్దులు; సాధ్య = సాధ్యులు; ముని = మునులు; ఖేచరనాయకులాశ్రయించిరా - ఖేచర = ఖేచరులు యొక్క ; నాయకులు = ప్రభువులు; ఆశ్రయించిరి = ఆశ్రయించిరి; ఆ = ఆ; పన్నగతల్పు - పన్నగతల్పున్ = విష్ణుమూర్తిని {పన్నగతల్పుడు - పన్నగము (ఆదిశేష సర్పము) తల్పము (పాన్పుగాగల వాడు) , విష్ణువు}; భూరిభవబంధవిమోచనుఁబద్మలోచనున్ - భూరిభవబంధవిమోచనున్ = విష్ణుమూర్తిని {భూరిభవబంధవిమోచనుడు - భూరి (అత్యధికమైన) భవ(సంసారమనెడి) బంధ (బంధనములను) విమోచనుడు (విడిపించువాడు) , విష్ణువు}; పద్మలోచనున్ = విష్ణుమూర్తిని {పద్మలోచనుడు - పద్మములవంటిలోచ నుడు(కన్నులుగలవాడు) విష్ణువు}.

7-107-వ.| ఇట్లు = ఈ విధముగ; దానవేంద్రుని = హిరణ్యకశిపుని; యుగ్రదండంబునకు - ఉగ్ర = కఠినమైన; దండంబున్ = శిక్షల; కున్ = కు; వెఱచి = భయపడి; యనన్యశరణ్యులై - అనన్యశరణ్యులు = వేరెదిక్కులేనివారు; ఐ = అయ్యి; రహస్యంబుననందఱుంగూడికొని - రహస్యంబునన్ = ఏకాంతమునందు; అందఱున్ = అందరును; కూడికొని = కలుసుకొని.

7-108-ఉ.| ఎక్కడనున్నవాఁడు - ఎక్కడన్ = ఎక్కడ; ఉన్నవాడు = ఉన్నాడు; జగదీశ్వరుఁడాత్మమయుండు - జగదీశ్వరుడు = నారాయణుడు {జగదీశ్వరుడు - జగత్తునకు ఈశ్వరుడు (ప్రభువు) , విష్ణువు}; ఆత్మమయుండు = నారాయణుడు {ఆత్మమయుడు - ఆత్మరూపమున నుండువాడు , విష్ణువు}; మాధవుండెక్కడికేఁగె - మాధవుండు =

నారాయణుడు {మాధవుడు - మాధవి (లక్ష్మీదేవి) భర్త, విష్ణువు}; ఎక్కడ = ఎక్కడ; కిన్ = కి; ఏగెన్ = వెళ్ళెను; శాంతులు = శమప్రధానచిత్తముగలవారు; మునీశులు - ముని = మునులలో; ఈశులు = నాయకులు; బిక్షులు = విరాగులు; రారు = రారు; క్రమ్మఱన్ = మరల; దిక్కులనెల్లనెక్కుడు - దిక్కులన్ = రక్షించెడువారిలో; ఎల్లన్ = అందరికన్నను; ఎక్కుడు = అధికుడు; తుదింజొరదిక్కగునట్టి - తుదిన్ = అంతమున; చొరన్ = చేరుటకు; దిక్కు = స్థానము; అగునట్టి = అయినట్టివాని; దిక్కుకై - దిక్కు = ప్రాపున; కై = కోసము; మ్రొక్కెదమేము - మ్రొక్కెదము = నమస్కరించెదము; మేము = మేము; హస్తయుగముల్ - హస్త = చేతులు; యుగముల్ = రెంటిని (2); ముకుళించి = మోడ్చి; మదీయరక్షకున్ - మదీయ = మమ్ముల; రక్షకున్ = రక్షించువానిని.

7-109-వ.| అని = అని; మఱియునాహారాదులు - మఱియున్ = ఇంకను; ఆహారాదులు = ఆహారమునిద్రమొదలైనవి; మాని = విడిచిపెట్టి; చిత్తంబులు = మనసులు; పరాయత్తంబులుగానీక - పరా = ఇతరములపై; ఆయత్తంబులు = లగ్నమైనవి; కానీక = కానీయకుండగ; సమాహితబుద్ధులై - సమాహిత = కూడగొట్టుకొన్న; బుద్ధులు = చిత్తములు; ఐ = అయ్యి; భగవంతుఁడును - భగవంతుడును = నారాయణుడు {భగవంతుడు - షడ్గుణైశ్వర్యయుక్తుడు, విష్ణువు}; మహాపురుషుండును - మహాపురుషుడును = నారాయణుడు {మహాపురుషుడు - గొప్ప పురుషుడు , విష్ణువు}; మహాత్ముండును = నారాయణుడు {మహాత్ముడు - గొప్ప ఆత్మగలవాడు, విష్ణువు}; విశుద్ధజ్ఞానానందమయుండునునైన - విశుద్ధజ్ఞానానందమయుం డును = నారాయణుడు {విశుద్ధజ్ఞానానందమయుడు - విశుద్ధ (స్వచ్ఛమైన) జ్ఞానముయొక్క రూపుడు (స్వరూపమైనవాడు),విష్ణువు}; ఐన = అయిన; హృషీకేశునకు - హృషీకేశున్ = నారాయణుని {హృషీకేశుడు - హృషీకముల (ఇంద్రియముల)ను ఈశుడు (శాసించువాడు) విష్ణువు}; కున్ = కు; నమస్కరించుచున్న = మొక్కుతున్న; యెడ - ఎడన్ = సమయమునందు; మేఘరవసమానగంభీరనినదంబున - మేఘ = మేఘముల; రవ = ధ్వనికి; సమాన = సమానమైన; గంభీర = గంభీరమైన; నినదంబునన్ = స్వరముతో; దిశలు = దిక్కులు; మ్రోయించుచు - మ్రోయించుచున్ = మారుమోగించుచు; సాధులకునభయంబుగావించుచు - సాధుల్ = దేవతల; కున్ = కు; అభయంబు = నిర్భయమును; కావించుచున్ = కలిగించుచు; దృశ్యమానుండుగాక - దృశ్యమానుండు = కనబడెడివాడు; కాక = కాకుండగ; పరమేశ్వరుండైన - పరమేశ్వరుండు = నారాయణుడు {పరమేశ్వరుడు - పరమ (అత్యున్నత మైన) ఈశ్వరుడు, విష్ణువు}; హరి = విష్ణువు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-110-మ.| భయముంజెందకుఁడయ్య - భయమున్ = భయమునందు; చెందకుడు = పడిపోకుడు; అయ్య = తండ్రి; నిర్జరవరుల్ - నిర్జర = దేవతల; వరుల్ = ఉత్తములారా; భద్రంబు = మేలు; మీకయ్యెడున్ - మీ = మీ; కున్ = కు; అయ్యెడున్ = జరుగును; జయమున్ = విజయములు; లాభము = లాభము; భూతసంతతికి - భూత = జంతు; సంతతి = జాలమున; కిన్ = కు; మత్సందర్శనప్రాప్తినవ్యయమై - మత్ = నా యొక్క ; సందర్శన = దర్శనము; ప్రాప్తిన్ = లభించుటవలన; అవ్యయము = నాశనములేనిది; ఐ = అయ్యి; చేరునెఱుంగుదున్ - చేరున్ = కలుగును; ఎఱుంగుదున్ =

తెలియుదును; **దితిసుతవ్యాపారభాషావిపర్యయముల్** - దితిసుత = హిరణ్యకశిపుని {దితిసుత - దితి యొక్క సుత (పుత్రుడు), హిరణ్యాక్షుడు}; వ్యాపార = చేతలు; భాషా = మాటలయందుగల; విపర్యయముల్ = దుడుకుదనములు; **కాలముగూడఁజంపెదఁజనుండందాఁక** - కాలము = సమయము; కూడన్ = కలిసివచ్చినప్పుడు; చంపెదన్ = సంహరించెదను; చనుండు = వెళ్లండి; అందాక = అప్పటివరకు; మీ = మీ; త్రోవలన్ = దార్లువెంట.

7-111-ఆ.| **శుద్ధసాధులందు** - శుద్ధ = స్వచ్ఛమైన; సాధులు = సజ్జనుల; అందున్ = లోను; **సురలందు** - సురలు = దేవతలు; అందున్ = లోను; **శ్రుతులందు** - శ్రుతుల = వేదముల; అందున్ = లోను; **గోవులందు** - గోవుల = గోవుల; అందున్ = లోను; **విప్రకోటి** - విప్ర = బ్రాహ్మణుల; కోటి = సమూహము; **యందు** - అందున్ = లోను; **ధర్మపదవి** - ధర్మ = ధర్మయొక్క; పదవి = మార్గము; **యందుఁదగిలి** - అందున్ = లోను; తగిలి = పూని; నా = నా; **యందు** - అందున్ = ఎడల; **వాఁడెన్నఁడలుగు** - వాడు = వాడు; ఎన్నడు = ఏప్పుడైతే; అలుగు = కోపగించునో; **నాఁడె** - నాడె = ఆ దినముననే; **హింసనొందు** - హింసన్ = మరణమును; ఒందున్ = పొందును.

7-112-క.| **కన్నకొడుకు** - కన్న = స్వంత, తనకు జన్మించిన; కొడుకు = పుత్రుడు; **శమదమసంపన్నుఁడు** - శమ = శాంతి; దమ = దాంతి యనెడి; సంపన్నుడు = సంపదలుగలవాడు; **నిర్వైరుఁడనక** - నిర్వైరుడు = విరోధములేనివాడు; అనక = అనిచూడక; ప్రహ్లాదుని = ప్రహ్లాదుని; **వాఁడెన్నఁడు** - వాడు = అతడు; ఎన్నడు = ఎప్పుడు; **రోషంబుననాపన్నతనొందించు** - రోషంబునన్ = కక్షతో; ఆపన్నతన్ = కీడు; ఒందించున్ = కలిగించును; **నాఁడె** - నాడె = అప్పుడె; పట్టి = పట్టుకొని; వధింతున్ = చంపెదను.

7-113-శా.| **వేధోదత్తవరప్రసాదగరిమన్** - వేధ = బ్రహ్మదేవునిచే; దత్త = ఇవ్వబడిన; వర = వరముల యొక్క; గరిమనే = బలముతో; **వీఁడింతవాఁడై** - వీడు = ఇతడు; ఇంతవాడు = ఇంతటివాడు; ఐ = అయ్యి; మిమున్ = మిమ్ములను; **బాధంబెట్టుచునున్నవాఁడని** - బాధన్ = బాధలను; పెట్టుచున్నాడు = పెడుతున్నాడు; అని = అని; మదిన్ = మనసున; **భావింతు** - భావింతున్ = అనుకొనెదను; భావించి = తలచి; **నే** - నేన్ = నేను; **సాధింపందఱిగాదు** - సాధింపన్ = నిగ్రహించుటకు; తఱి = సమయము; కాదు = కాదు; **కావునఁగడున్** - కావునన్ = అందుచేత; కడున్ = మిక్కలి; సైరించితిన్ = సహించితిని; **మీఁదటన్** - మీదటన్ = ఇకపైన; సాధింతున్ = నిగ్రహింతును; **సురలార** - సురలారా = దేవతలారా; **నేఁడు** - నేడు = ఇప్పుడు; **చనుఁడా** - చనుడా = వెళ్ళండి; **శంకింప** - శంకింపన్ = అనుమానించుట; **మీకేటికిన్** - మీ = మీ; కున్ = కు; ఏటికిన్ = ఎందులకు.

7-114-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; దనుజమర్దనుండు = నారాయణుడు {దనుజమర్దనుడు - దనుజ (రాక్షసులను) మర్దనుడు (శిక్షించువాడు), విష్ణువు}; **నిర్దేశించిన** - నిర్దేశించినన్ = నిర్ణయించిచెప్పగా; నిలింపులు = దేవతలు; **గుంపులుగొని** - గుంపులు = సమూహములుగా; కొని = కూడుకొని; మ్రొక్కి = నమస్కరించి; రక్కసుండు = రాక్షసుడు;

మ్రగ్గుట = నాశనమగుట; నిక్కంబని - నిక్కంబు = తథ్యము; అని = అని; తమతమ = వారివారి; దిక్కులకుంజనిరి - దిక్కుల = గమ్యముల; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; హిరణ్యకశిపునకు - హిరణ్యకశిపున్ = హిరణ్యకశిపుని; కున్ = కి; విచిత్రచరిత్రులు - విచిత్ర = అబ్బురమైన; చరిత్రులు = నడవడికలుగలవారు; నలువురు = నలుగురు (4); పుత్రులుద్భవించిరి - పుత్రులు = కొడుకులు; ఉద్భవించిరి = పుట్టిరి; అందు = వారిలో.

7-115-సీ.| తనయందునఖిలభూతములందునొకభంగి - తన = తన; అందున్ = ఎడల; అఖిల = ఎల్ల; భూతముల్ = ప్రాణుల; అందున్ = ఎడల; ఒక = ఒకే; భంగిన్ = విధముగ; సమహితత్వంబున - సమహిత = సమత్వ; తత్వంబునన్ = భావముతో; జరుగువాఁడు - జరుగు = మెలగు; వాడు = వాడు; పెద్దలఁబొడగన్న - పెద్దలన్ = పెద్దలను; పొడగన్న = గమనించినచో; భృత్యునికైవడిఁజేరి - భృత్యుని = సేవకుని; కైవడి = వలె; చేరి = దగ్గరకు వెళ్ళి; నమస్కృతుల్ = నమస్కారములు; చేయువాఁడు - చేయు = చేసెడి; వాడు = వాడు; కన్నుదోయికినన్యకాంతలడ్డంబైన - కన్నుదోయి = రెండుకళ్ళ; కిన్ = కి; అన్య = ఇతర; కాంతలు = స్త్రీలు; అడ్డంబు = ఎదురుపడుట; ఐన = జరిగిన; మాతృభావముజేసి - మాతృ = తల్లి యనెడి ; భావము = భావము; చేసి = వలన; మరలువాఁడు - మరలు = మెలిగెడి; వాడు = వాడు; తల్లిదండ్రుల = తల్లిదండ్రుల; భంగి - భంగిన్ = వలె; ధర్మవత్సలతను - ధర్మవత్సలతన్ = న్యాయబుద్ధితో; దీనులఁగావఁజింతించువాఁడు - దీనులన్ = బీగలను; కావన్ = కాపాడుటకు; చింతించు = భావించు; వాడు = వాడు.

7-115.1-తే.| సఖుల = స్నేహితుల; యెడ = అందు; సోదరస్థితి - సోదర = తోడబుట్టినవాడి; స్థితిన్ = వలె; జరుపువాఁడు - జరుపు = నడపు; వాడు = వాడు; దైవతములంచు - దైవతములు = దేవుళ్ళు; అంచున్ = అనుచు; గురువులఁదలఁచువాఁడు - గురువులన్ = గురువులను; తలచు = భావించెడి; వాడు = వాడు; లీలలందును - లీలలు = ఆటలు; అందును = లోనయినను; బొంకులులేనివాఁడు - బొంకులు = అబద్ధములు; లేని = చెప్పనేచెప్పని; వాడు = వాడు; లలితమర్యాదుఁడైన - లలిత = చక్కటి; మర్యాదుడు = మర్యాదగలవాడు; ఐన = అయిన; ప్రహ్లాదుఁడధిప - ప్రహ్లాదుడు = ప్రహ్లాదుడు; అధిప = రాజా.

7-116-వ.| మఱియును = ఇంకను.

7-117-సీ.| ఆకార = అందమునందు; జన్మ = వంశమునందు; విద్యార్థ - విద్య = చదువునందు; అర్థ = సంపదలందు; వరిష్ఠుఁడై - వరిష్ఠుడు = గొప్పవాడు; ఐ = అయ్యి; గర్వసంస్తంభసంగతుఁడుగాఁడు - గర్వ = గర్వముయొక్క; సంస్తంభ = ఘనీభవించుటను; సంగతుడు = కలవాడు; కాడు = కాదు; వివిధమహానేకవిషయసంపన్నుఁడై - వివిధ = పలురకముల; మహా = గొప్ప; అనేక = అనేకమైన; విషయ = విషయపరిజ్ఞానములనెడి; సంపన్నుడు = సంపదలుగలవాడు; ఐ = అయ్యి; పంచేంద్రియములచేఁబట్టుబడఁడు - పంచేంద్రియముల్ = పంచేంద్రియములు {పంచేంద్రియములు – త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వా ఘ్రాణము లనెడి యైదింద్రియములు}; చేన్ = వలన; పట్టుబడడు = లొంగిపోడు; భవ్యవయోబలప్రాభవోపేతుఁడై - భవ్య =

మంచి; వయోస్ = ప్రాయము; బల = బలము; ప్రాభవము = ప్రభుత్వాధికారము; ఉపేతుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **కామరోషాదులఁగ్రందుకొనఁడు** - కామరోషాదులన్ = కామక్రోధాదులందు {కామక్రోధాదులు - 1కామ 2లోభ 3క్రోధ 4మోహ 5మద 6మాత్సర్యములనెడి అరిషడ్వర్గములు }; క్రందుకొనడు = చొరడు; కామినీ = కాంత; ప్రముఖ = ఆదులైన; **భోగములెన్నిగలిగిన** - భోగములు = భోగములు; ఎన్ని = ఎన్ని; కలిగినన్ = ఉన్నప్పటికిని; **వ్యసనసంసక్తినావంకఁబోఁడు** - వ్యసన = వ్యసనములందు; సంసక్తిన్ = తగులముతో; ఆ = అటు; వంకన్ = వైపు; పోడు = వెళ్ళడు.

7-117.1-ఆ.| **విశ్వమందుఁగన్న** - విశ్వము = జగత్తు; అందున్ = లోన; కన్న = చూసినట్టి; విన్న = వినినట్టి; **యర్థములందు** - అర్థములు = వస్తువుల; అందున్ = ఎడల; **వస్తుదృష్టిఁజేసి** - వస్తుదృష్టిన్ = బ్రహ్మేతరమేలేదన్నదృష్టితో; చేసి = చూసి; వాంఛ = కోరిక; **యిడఁడు** - ఇడడు = పెట్టుకొనడు; **ధరణీనాథ** - ధరణీనాథ = రాజా {ధరణీనాథ - ధరణి (భూమికి) నాథుడు (ప్రభువు), రాజు}; దైత్యతనయుండు = ప్రహ్లాదుడు {దైత్యతనయుడు - దైత్య (రాక్షసుడైన హిరణ్యకశిపుని) పుత్రుడు, ప్రహ్లాదుడు}; **హరిపరతంత్రుఁడై** - హరి = నారాయణునియందు; పరతంత్రుడు = పరాధీనుడు; ఐ = అయ్యి; **హతాన్యతంత్రుఁడగుచు** - హత = అణచివేయబడిన; అన్య = ఇతరమైన; తంత్రుడు = ప్రవృత్తులుగలవాడు; అగుచు = అగుచు.

7-118-ఆ.| **సద్గుణంబులెల్ల** - సద్గుణంబులు = సుగుణములు; ఎల్లన్ = సర్వమును; **సంఘంబులై** - సంఘంబులు = గుంపులు కట్టినవి ; ఐ = అయ్యి; వచ్చి = వచ్చి; **యసురరాజతనయనందు** - అసురరాజతనయన్ = ప్రహ్లాదుని {అసురరాజతనయడు - అసుర (రాక్షస) రాజ (రాజు యైన హిరణ్యకశిపుని) తనయుడు (పుత్రుడు) , ప్రహ్లాదుడు}; అందున్ = అందు; నిలిచి = స్థిరపడి; పాసి = వదలి; చనవు = పోవు; **విష్ణుఁబాయని** - విష్ణున్ = విష్ణుమూర్తిని; పాయని = వదలిపోని; **విధమున** - విధమునన్ = విధముగ; **నేఁడుఁదగిలియుండు** - నేడు = ఇప్పుడు; తగిలి = లగ్నమై; ఉండున్ = ఉండును; **నిర్మలాత్మ** - నిర్మలాత్మా = శుద్ధచిత్తముగలవాడా.

7-119-మ.| **పగవారైన** - పగవారు = శత్రువులు; ఐనన్ = అయినను; **సురేంద్రులున్** - సుర = దేవతా; ఇంద్రులున్ = ప్రభువులుకూడ; **సభలలోఁబ్రహ్లాదసంకాశులన్** - సభల్ = సభలు; లోన్ = అందు; ప్రహ్లాద = ప్రహ్లాదునికి; సంకాశులన్ = సమానమైనవారిని; **సుగుణోపేతులనెందు** - సుగుణ = మంచిగుణములు; ఉపేతులన్ = కలవారిని; ఎందున్ = ఎక్కడను; **నేమెఱుఁగమంచున్** - నేము = మేము; ఎఱుంగము = తెలియము; అంచున్ = అనుచు; **వృత్తబంధంబులంబొగడంజొత్తురు** - వృత్త = పద్యవృత్తములందు; బంధంబులన్ = కూర్చబడినవానిలో; పొగడన్ = స్తుతించ; చొత్తురు = ప్రారంభించిరి; **సత్కవీంద్రుల** - సత్ = మంచి; కవీంద్రులన్ = కవులవలె; క్రియన్ = వలె; భూనాథ = రాజా {భూనాథుడు - భూ (రాజ్యమునకు) నాథుడు (ప్రభువు), రాజు}; **మీపోఁటి** - మీ = మీ; పోటి = వంటి; **సద్భగవద్భక్తులు** - సత్ = నిజమైన; భగవత్ = భగవంతుని; భక్తులు = భక్తులు; **దైత్యరాజతనయుంబాటించి** - దైత్యరాజతనయున్ = ప్రహ్లాదుని; పాటించి = లక్షించి; కీర్తింపరే = స్తుతింపరా ఏమి.

7-120-క.| **గుణనిధి** - గుణ = సుగుణములకు; నిధి = నిక్షేపము వంటివాడు; **యగు** - అగు = అయిన; **ప్రహ్లాదుని** - ప్రహ్లాదునిన్ = ప్రహ్లాదుని; **గుణములనేకములుగలవు** - గుణముల్ = సుగుణములు; అనేకములు = చాలా ఎక్కువ; కలవు = ఉన్నవి; **గురుకాలమునన్** - గురు = పెద్ద; కాలమునన్ = కాలములోనైనను; **గణుతింపనశక్యంబులు** - గణుతింపన్ = వర్ణించుటకు; అశక్యంబులు = సాధ్యములుకావు; **ఫణిపతికి** - ఫణిపతి = ఆదిశేషుని {ఫణిపతి - ఫణి (సర్పములకు) పతి (రాజు), ఆదిశేషుడు}; కిన్ = కి; **బృహస్పతికిని** - బృహస్పతి = బృహస్పతి; కిని = కిని; **భాషాపతికిన్** - భాషాపతి = బ్రహ్మదేవుని {భాషాపతి - భాషా (భాషకి దేవత సరస్వతి) యొక్క పతి (భర్త), బ్రహ్మ}; కిన్ = కి.

7-121-వ.| ఇట్లు = ఈ విధముగ; **సద్గుణగరిష్ఠుండయిన** - సద్గణ = సుగుణములచే; గరిష్ఠుండు = గొప్పవాడు; అయిన = ఐన; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; **భగవంతుండయిన** - భగవంతుండు = మహిమాన్వితుండు; అయిన = ఐన; వాసుదేవుని = నారాయణుని {వాసుదేవుని - వసుదేవుని యొక్క పుత్రుడు, శ్రీకృష్ణుడు}; **యందు** - అందున్ = ఎడల; **సహజసంవర్ధమాన** - సహజ = తనంతతనే; సంవర్ధమాన = పుట్టిపెరిగిన; నిరంతర = ఎడతెగని; **ధ్యానరతుండై** - ధ్యాన = ధ్యానమునందు; రతుండు = తగిలినవాడు; ఐ = అయ్యి.

7-122-సీ.| **శ్రీవల్లభుఁడుదన్నుఁజేరిన** - శ్రీవల్లభుడు = హరి {శ్రీవల్లభుడు - శ్రీ (లక్ష్మీదేవి) యొక్క వల్లభుడు (భర్త), విష్ణువు}; తన్నున్ = తనను; చేరిన = వద్దకు వచ్చిన; **యట్లైనజెలికాండ్రనెవ్వరిఁజేర** - అట్లు = అట్లు; ఐనన్ = అయినచో; చెలికాండ్రన్ = స్నేహితులను; ఎవ్వరిన్ = ఎవరినికూడ; చేరన్ = కలియుటను; **మఱచునసురారిదనమ్రోలనాడిన** - మఱచున్ = మరచిపోవును; అసురారి = హరి {అసురారి - అసుర (రాక్షసుల) అరి (శత్రువు) , విష్ణువు}; తన = తన యొక్క; మ్రోలన్ = ఎదుట; ఆడిన = మెలగిన; **యట్లైననసురబాలురతోడనాడ** - అట్లు = అట్లు; ఐనన్ = అయినచో; అసుర = రాక్షస; బాలుర = పిల్లలు; తోడన్ = తోటి; ఆడన్ = క్రీడించుట; **మఱచు** - మఱచున్ = మరచిపోవును; **భక్తవత్సలుఁడు** - భక్తవత్సలుడు = హరి {భక్తవత్సలుడు - భక్తుల యెడల వాత్సల్యముగలవాడు, విష్ణువు}; **సంభాషించినట్లైనబరభాషలకు** - సంభాషించిన = మాట్లాడిన; అట్లు = అట్లు; ఐనన్ = అయినచే; పర = ఇతరమైన; భాషల్ = మాటల; కున్ = కు; **మాఱుపలుక** - మాఱు = బదులు; పలుకన్ = చెప్పుట; **మఱచు** - మఱచున్ = మరచిపోవును; **సురవంద్యుఁదనలోనఁజూచిన** - సురవంద్యున్ = హరిని {సురవంద్యుడు - సుర (దేవతలచే) వంద్యుడు (మొక్కబడినవాడు) , విష్ణువు}; తన = తన; లోనన్ = అందు; **యట్లైనఁజొక్కి** - అట్లు = అట్లు; ఐనన్ = అయినచో; చొక్కి = సోలిపోయి; **సమస్తంబుఁజూడ** - సమస్తంబున్ = అఖిలమును; చూడన్ = చూచుట; **మఱచు** - మఱచున్ = మరచిపోవును.

7-122.1-తే.| **హరిపదాంభోజయుగచింతనామృతముననంతరంగంబు** - హరి = హరి; పద = పాదములు యనెడి; అంభోజ = పద్మముల; యుగ = జంటను; చింతన = స్మరించుట యనెడి; అమృతమున్ = అమృతముతో; అంతరంగంబు = హృదయము; **నిండినట్లైననతఁడు** - నిండిన = నిండిపోయిన; అట్లు = అట్లు; ఐనన్ = అయినచో; అతడు = అతడు; **నిత్యపరిపూర్ణుఁడగుచునన్నియును** - నిత్య = నిత్య; పరిపూర్ణుడు = సంతృప్తిచెందినవాడు; అగుచన్ = అగుచు;

అన్నియున్ = సర్వమును; మఱచి = మరచిపోయి; జడత = చేష్టలుడుగుట; **లేకయునుండును** - లేకయున్ = లేకుండగ; ఉండును = ఉండును; జడుని = వెఱ్ఱివాని; **భంగి** - భంగిన్ = వలె.

7-123-శా.| **పానీయంబులుద్రావుచుంగుడుచుచున్** - పానీయంబులున్ = పానీయములను {పానీయము - పానము (తాగుట)కు అనుకూలమైన ద్రవపదార్థములు }; త్రావుచున్ = తాగుతూ; కుడుచుచున్ = తినుచు (ఆహారాదులు); **భాషించుచున్** - భాషించుచు = మాటలాడుచు; **హాసలీలానిద్రాదులు** - హాస = సంతోషించుట; లీల = ఆటలాడుట; నిద్ర = నిద్రించుట; ఆదులు = మొదలగువానిని; **చేయుచుందిరుగుచున్** - చేయుచున్ = చేస్తూ; తిరుగుచున్ = తిరుగుతూ; **లక్షించుచున్** - లక్షించున్ = గురిపెట్టి; సంతత = ఎడతెగని; **శ్రీనారాయణపాదపద్మయుగళీచింతామృతాస్వాదసంధానుండై** - శ్రీనారాయణు = శ్రీహరి యొక్క; పాద = పాదములు యనెడి; పద్మ = పద్మముల; యుగళీ = జంటను; చింతన = ధ్యానము యనెడి; అమృత = అమృతమును; ఆస్వాదన్ = ఆస్వాదించుటయందు; సంధానుండు = లగ్నమైనవాడు; ఐ = అయ్యి; మఱచెన్ = మరచిపోయెను; **సురారిసుతుఁడేతద్విశ్వమున్** - సురారితనయుడు = ప్రహ్లాదుడు {సురారితనయుడు - సురారి (రాక్షసు, హిరణ్యకశిపు)ని తనయుడు (పుత్రుడు), ప్రహ్లాదుడు}; ఏతద్విశ్వమున్ = బాహ్యప్రపంచమును; భూవరా = రాజా {భూవరుడు - భూమికి వరుడు (భర్త), రాజు}.

7-124-సీ.| **వైకుంఠచింతావివర్జితచేష్టుఁడై** - వైకుంఠ = నారాయణుని; చింతా = ధ్యానముచేత; వివర్జిత = వదలివేసిన; చేష్టుడు = వ్యాపారములుగలవాడు; **యొక్కఁడునేడుచునొక్కచోటనశ్రాంతహరిభావనారూఢచిత్తుఁడై** - ఒక్కడున్ = ఒంటరిగా; ఏడుచున్ = విలపించును; ఒక్కచోట = ఒకమాటు; అశ్రాంత = ఎడతెగని; హరి = నారాయణుని; భావనా = ధ్యానమునందు; ఆరూఢ = నిలుపబడిన; చిత్తుడు = మనసుగలవాడు; ఐ = అయ్యి; **యుద్ధతుఁడై** - ఉద్ధతుడు = లగ్నమైనవాడు; ఐ = అయ్యి; **పాడునొక్కచోట** - పాడున్ = పాడును; ఒక్కచోట = ఒకమాటు; **విష్ణుఁడింతియ** - విష్ణుడు = విష్ణుమూర్తే; ఇంతయున్ = ఇదంతా; కాని = అంతేకాని; వేఱొండు = మరితరమైనది; **లేదని** - లేదు = ఏమియు లేదు; అని = అని; **యొత్తిలి** - ఒత్తిలి = గట్టిగా; **నగుచుండునొక్కచోట** - నగుచున్ = నవ్వుతూ; ఉండున్ = ఉండును; ఒక్కచోట = ఒకమాటు; **నళినాక్షుఁడను** - నళినాక్షుడు = హరి {నళినాక్షుడు - నళినము (పద్మము) వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; అను = అనెడి; **నిధానముఁగంటి** - నిధానమున్ = నిధిని; కంటిన్ = కనుగొంటిని; **నేనని** - నేను = నేను; అని = అని; **యుబ్బి** - ఉబ్బి = పొంగిపోయి; **గంతులువైచునొక్కచోటఁబలుకునొక్కచోటఁబరమేశుఁగేశవుఁ బ్రణయహర్షజనిత సలిలమిళితపులకుఁడై** - గంతులు = ఉత్సాహముతో ఉరకలు; వైచున్ = వేయును; ఒక్కచోట = ఒకమాటు; పలుకున్ = మాట్లాడుచుండును; ఒక్కచోట = ఒకమాటు; పరమేశున్ = నారాయణుని; కేశవున్ = నారాయణుని; ప్రణయ = మిక్కలి భక్తిచేగలిగిన; హర్ష = సంతోషమువలన; జనిత = పుట్టిన; సలిల = కన్నీటితో; మిళిత = కలగలిసిన; పులకుడు = గగుర్పాటుగలవాడు; ఐ = అయ్యి.

7-124.1-ఆ.| **నిమీలితనేత్రుఁడై** - నిమీలిత = అరమూసిన; నేత్రుడు = కన్నులుగలవాడు; ఐ = అయ్యి; **యొక్కచోట** - ఒక్కచోట = ఒకప్రదేశములో; నిలిచి = ఆగిపోయి; **యూరకుండు** - ఊరకన్ = ఉత్తినే; ఉండున్ = ఉండును.

7-125-వ.| ఇట్లు = ఈ విధముగ; **పూర్వజన్మపరమభాగవతసంసర్గసమాగతంబైన** - పూర్వజన్మ = పూర్వపు పుట్టువులందలి; పరమ = ఉత్తమ; భాగవత = భాగవతులతోటి; సంసర్గ = చేరికవలన; సమాగతంబు = లభించినది; ఐన = అయిన; ముకుంద = నారాయణుని; **చరణారవిందసేవాతిరేకంబుననఖర్వనిర్వాణభావంబున** - చరణ = పాదములనెడి; అరవింద = పద్మములను; సేవా = సేవించుటయొక్క; అతిరేకంబునన్ = అతిశయమువలన; అఖర్వ = కొఱతలేని; నిర్వాణ = ఆనంద; భావంబు = అనుభూతి; **విస్తరించుచునప్పటప్పటికి** - విస్తరించున్ = పెరుగుతు; ఉన్నప్పటికిని = ఉన్నప్పటికిని; **దుర్జనసంసర్గనిమిత్తంబునందన** - దుర్జన = చెడ్డవారితోటి; సంసర్గ = కలియకల; నిమిత్తంబునన్ = వలన; తన = తన యొక్క; **చిత్తంబన్యాయత్తంబుగానీక** - చిత్తంబు = మనసు; అన్యా = ఇతరుల (పర); ఆయత్తంబు = అధీనమైనది; కానీక = అవ్వనియ్యకుండగ; **నిజాయత్తంబు** - నిజ = తన యొక్క; ఆయత్తంబు = అధీనములోనున్నదిగా; **చేయుచునప్రమత్తుండును** - చేయుచున్ = చేయుచు; అప్రమత్తుండును = ఏమరికలేనివాడు; **సంసారనివృత్తుండును** - సంసార = సంసారమును; నివృత్తుండును = విడిచినవాడు; **బుధజనవిధేయుండును** - బుధ = జ్ఞానులైన; జన = వారికి; విధేయుండును = స్వాధీనుడు; **మహాభాగధేయుండును** - మహా = గొప్ప; భాగదేయుండును = (విష్ణుభక్తి)సంపన్నుడు; **సుగుణమణిగణగరిష్ఠుండును** - సుగుణ = మంచి గుణములు యనెడి ; మణి = రత్నముల; గణ = సమూహములచే; గరిష్ఠుండును = గొప్పవాడు; **పరమభాగవతశ్రేష్ఠుండును** - పరమ = అత్యుత్తమ; భాగవత = భాగవతులలో; శ్రేష్ఠుండును = ఉత్తముడు; **కర్మబంధలతాలవిత్రుండును** - కర్మబంధ = కర్మబంధములనెడి; లతా = తీగలకు; లవిత్రుండును = కొడవలివంటివాడు; **పవిత్రుండునునైన** - పవిత్రుండు = పావనుడు; ఐన = అయినట్టి; పుత్రుని = కుమారుని; **యందు** - అందున్ = ఎడల; విరోధించి = శత్రుత్వము వహించి; సురవిరోధి = హిరణ్యకశిపుడు {సురవిరోధి - సుర (దేవత)లకు విరోధి (శత్రువు), హిరణ్యకశిపుడు}; **యనుకంపలేక** - అనుకంప = దయ; లేక = లేకుండగ; **చంపంబంపెనని** - చంపన్ = చంపుటకు; పంపెను = పంపించెను; అని = అని; పలికిన = చెప్పిన; **నారదునకు** - నారదున్ = నారదుని; కున్ = కి; **ధర్మజుండిట్లనియె** - ధర్మజుండు = ధర్మరాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-126-శా.| పుత్రుల్ = కొడుకులు; **నేర్చిన** - నేర్చినన్ = నేర్చుకొన్నను; **నేరకున్న** - నేరకున్నన్ = నేర్చుకొనకపోయినను; జనకుల్ = తండ్రులు; **పోషింతురెల్లప్పుడున్** - పోషింతురు = పోషించెదరు; ఎల్లప్పుడున్ = ఎప్పుడైనను; **మిత్రత్వంబున** - మిత్రత్వంబునన్ = చనువుతో; **బుద్ధిచెప్పి** - బుద్ధి = మంచిబుద్ధులు; చెప్పి = చెప్పి; **దురితోన్మేషంబు** - దురిత = పాప; ఉన్మేషంబునన్ = చింతనముతో; వారింతురే = అడ్డుకొనెదరా ఏమి; **శత్రుత్వంబుఁదలంపరెట్టి** - శతృత్వంబున్ = విరోధమును; తలపరున్ = తలపెట్టరు; ఎట్టి = ఎటువంటి; **యెడనా** - ఎడన్ = పరిస్థితులలోను; **సౌజన్యరత్నాకరుంబుత్రున్** - సౌజన్య = మంచివారిలక్షణములకు; రత్నాకరున్ =

సముద్రమువంటివానిని; పుత్రున్ = కుమారుని; లోకపవిత్రుఁదండ్రి - లోక = సర్వలోకములను; పవిత్రున్ = పావనముచేసెడివానిని; తండ్రి = తండ్రి; నెగులుంబొందింపనెట్లోర్చెనో - నెగులున్ = కష్టములను; పొందింపన్ = పెట్టించుటకు; ఎట్లు = ఏవిధముగ; ఓర్చెనో = ఓర్చుకొనగలిగెనో కదా.

7-127-ఉ.| బాలుఁబ్రభావిశాలు - బాలున్ = చిన్నపిల్లవానిని; ప్రభా = తేజస్సు; విశాలున్ = అధికముగగలవానిని; హరిపాదపయోరుహచింతనక్రియాలోలుఁగృపాళు - హరి = నారాయణుని; పాద = పాదములనెడి; పయోరుహ = పద్మములందు; చింతన = ధ్యానించెడి; క్రియా = పనిలో; లోలున్ = తగిలి యుండెడివానిని; కృపాళున్ = భూతదయగలవానిని; సాధుగురులోకపదానతఫాలు - సాధు = సజ్జనులు; గురు = పెద్దలు; లోక = అందరి; పద = పాదముల యందు; ఆనత = మోపిన; ఫాలున్ = నొసలుగలవానిని; నిర్మలశీలు - నిర్మల = స్వచ్ఛమైన; శీలున్ = శోభగలవానిని; సమస్తసభ్యనుతశీలు - సమస్త = అఖిలమైన; సభ్య = సంస్కారవంతులచేత; నుత = స్తుతింపడెడి; శీలున్ = నడవడికగలవానిని; విఖండితమోహవల్లికాజాలునదేల - విఖండిత = మిక్కిలి తెంపబడిన ; మోహ = అజ్ఞానము యనెడి; వల్లికా = తీగల; చాలునన్ = సమూహమునందు; అది = అలా; ఏల = ఎందుకు; తండ్రి = (కన్న)తండ్రి; వడిఁజంపఁగఁబంపె - వడిన్ = శీఘ్రముగ; చంపగన్ = చంపుబడుటకు; పంపెన్ = పంపించెను; మునీంద్ర - ముని = మునులలో; ఇంద్ర = ఉత్తముడా; చెప్పవే = చెప్పుము.

7-128-వ.| అనిన - అనినన్ = అనగా; నారదుండిట్లనియె - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-129-శా.| లభ్యంబైన - లభ్యంబున్ = పొందదగినది; ఐన = అయిన; సురాధిరాజపదమున్ - సురాధిరాజ = దేవేంద్రుని; రాజ = రాజ్య; పదమున్ = అధికారమునుకూడ; లక్షింపఁడశ్రాంతమున్ - లక్షింపడు = లెక్కచేయడు; అశ్రాంతమున్ = ఎల్లప్పుడును; సభ్యత్వంబుననున్నవాఁడబలుఁడై - సభ్యత్వంబునన్ = సాధుస్వభావముతో; ఉన్న = ఉన్నట్టి; వాడు = వాడు; అబలుడు = మనోబలములేనివాడు; ఐ = అయ్యి; జాడ్యంబుతో - జాడ్యంబు = మందత్వము; తోన్ = తోటి; వీఁడు - వీడు = ఇతడు; విద్యాభ్యాసంబునఁగాని - విద్య = చదువు; అభ్యాసంబునన్ = చెప్పబడుటచే; కాని = కాని; తీవ్రమతిగాఁడంచున్ - తీవ్ర = చురుకైన; మతి = బుద్ధిగలవాడు; కాడు = అవ్వడు; అంచున్ = అనుచు; విచారించి = భావించి; దైత్యేభ్యుండొక్క - దైత్యేభ్యుండు = హిరణ్యకశిపుడు {దైత్యేభ్యుడు - దైత్యు (రాక్షసు)లను ఇభ్యుడు (పాలించువాడు), హిరణ్యకశిపుడు}; ఒక్క = ఒక; దినంబునంబ్రియసుతున్ - దినంబునన్ = రోజు; ప్రియసుతున్ = ముద్దులకొడుకును; వీక్షించి = చూసి; సోత్కంఠుఁడై - సోత్కంఠుడు = ఉత్కంఠగలవాడు; ఐ = అయ్యి.

7-130-క.| చదువనివాఁడజ్ఞుండగుజదివిన - చదవని = విద్యనేర్వని; వాడు = వాడు; అజ్ఞుండు = జ్ఞానములేనివాడు; అగున్ = అగును; చదివినన్ = విద్యనేర్చినచో; సదసద్వివేకచతురతగలుగుంజదువఁగవలయును - సత్ = మంచి; అసత్

= చెడుల; వివేక = విచక్షణయందు; చతురత = నేర్పు; కలుగున్ = కలుగును; చదువవలయునున్ = విద్యనేర్చితీరవలెను; జనులకుఁజదివించెదనార్యులొద్దఁజదువుము - జనుల్ = ప్రజల; కున్ = కు; చదివించెదన్ = విద్యనేర్పించెదను; ఆర్యులు = జ్ఞానుల; ఒద్దన్ = వద్ద; చదువుము = విద్యలు చదువుకొనుము; తండ్రీ = అయ్యా.

7-131-వ.| అని = అని; పలికి = చెప్పి; యసురలోకపురోహితుండును - అసుర = రాక్షసులు; లోక = అందరకును; పురోహితుండును = పురోహితుడు, గురువు; భగవంతుండునునయిన - భగవంతుడునున్ = మహిమాన్వితుడు; అయిన = ఐనట్టి; శుక్రాచార్యకొడుకులఁబ్రచండవితర్కులఁజండామార్కుల - శుక్ర = శుక్రుడు యనెడి; ఆచార్య = గురువు యొక్క; కొడుకులన్ = పుత్రులను; ప్రచండ = తీవ్రమైన; వితర్కులన్ = వాదశాస్త్రమెరిగినవారలను; చండామార్కులన్ = చండామార్కులను; రావించి = పిలిపించి; సత్కరించి = గౌరవించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-132-శా.| అంధప్రక్రియనున్నవాఁడు - అంధ = గుడ్డివాని; క్రియన్ = వలె; ఉన్నవాడు = ఉన్నాడు; పలుకండస్మత్ప్రతాపక్రియా - పలుకండు = స్తుతింపడు; అస్మత్ = నా యొక్క; ప్రతాప = పరాక్రమపు; క్రియా = కార్యముల యొక్క; గంధంబించుక - గంధంబున్ = అగరు, వాసన; ఇంచుకన్ = కొంచముకూడ; లేదు = లేదు; మీరు = మీరు; గురువుల్ = గురువులు; కారుణ్యచిత్తుల్ - కారుణ్య = దయగల; చిత్తుల్ = మనసుగలవారు; మనోబంధుల్ - మనస్ = మానసికముగా; బంధుల్ = బంధువులు; మాన్యులు = మన్నింపదగినవారు; మాకుఁబెద్దలు - మా = మా; కున్ = కు; పెద్దలు = గౌరవించదగినవారు; మముంబాటించియీబాలకున్ - మమున్ = మమ్ములను; పాటించి = అనుగ్రహించి; ఈ = ఈ; బాలకున్ = పిల్లవానిని; గ్రంథంబుల్ = మంచి పుస్తకములను; చదివించి = చదివించి; నీతికుశలుంగావించి - నీతి = నీతిశాస్త్రమునందు; కుశలున్ = నేర్పుగలవానినిగా; కావించి = చేసి; రక్షింపరే = కాపాడండి.

7-133-వ.| అని = అని; పలికి = చెప్పి; వారలకుఁబ్రహ్లాదునప్పగించి - వారల్ = వారి; కున్ = కి; ప్రహ్లాదున్ = ప్రహ్లాదుని; అప్పగించి = అప్పచెప్పి; తోడ్కొని = కూడతీసుకొని; పొండనిన - పొండు = వెళ్ళండి; అనినన్ = అనగా; వారును = వారు; దనుజరాజకుమారునింగొనిపోయి - దనుజరాజకుమారునినన్ = ప్రహ్లాదుని {దనుజరాజకుమారుడు - దనుజ (రాక్షసు)ల రాజ (రాజుయొక్క) కుమారుడు (పుత్రుడు), ప్రహ్లాదుడు}; కొని = తీసుకొని; పోయి = వెళ్ళి; యతనికి - అతని = అతని; కిన్ = కి; సవయస్కులగు - స = సమానమైన; వయస్కులు = వయస్సుగలవారు; అగున్ = అయిన; సహశ్రోతలనసుర కుమారులం గొందఱంగూర్చి - సహ = కూడ, కలిసి; శ్రోతలన్ = పఠించువారు {శ్రోతలు - (చదువులను) వినెడివారు, చదువుకొనువారు}; అసుర = రాక్షస వంశపు; కుమారులన్ = పిల్లలను; కొందఱన్ = కొంతమందిని; కూర్చి = జతచేసి.

7-134-ఉ.| అంచితభక్తితోడ - అంచిత = చక్కటి; భక్తి = భక్తి; తోడన్ = తోటి; దనుజాధిపు = హిరణ్యకశిపుని {దనుజాధిపుడు - దనుజ (రాక్షసు)లకు అధిపుడు (రాజు), హిరణ్యకశిపుడు}; గేహసమీపముంబ్రవేశించి - గేహ = ఇంటి; సమీపమున్ = వద్దకు; ప్రవేశించి = చేరి; సురారిరాజసుతుఁజేకొని - సురారిరాజసుతున్ = ప్రహ్లాదుని {సురారిరాజసుతుడు - సురారి (రాక్షసరాజు

యొక్క) సుతుడు (పుత్రుడు), ప్రహ్లాదుడు}; చేకొని = చేరదీసుకొని; శుక్రకుమారకుల్ = చండామార్కులు {శుక్రకుమారకులు - శుక్రాచార్యుని కుమారులు , చండామార్కులు}; పఠింపించిరి = చదివింపించిరి; పాఠయోగ్యములు - పాఠ్య = చదువ; యోగ్యములున్ = తగినట్టి; పెక్కులు = అనేకమైన; శాస్త్రములా - శాస్త్రములు = శాస్త్రములను; ఆ = ఆ; కుమారుఁడాలించి - కుమారుడున్ = బాలుడు; ఆలించి = విని; పఠించెనన్నియుఁజలింపని - పఠించెన్ = చదివెను; అన్నియున్ = అన్నిటిని; చలింపని = చెదరని; వైష్ణవభక్తిపూర్ణుఁడై - వైష్ణవ = విష్ణుని యెడలి; భక్తి = భక్తితో; పూర్ణుడు = నిండినవాడు; ఐ = అయ్యి.

7-135-క.| ఏ = ఏ; పగిది - పగిదిన్ = విధముగ; వారు - వారున్ = వారు; చెప్పిననా - చెప్పినన్ = చెప్పిరో; ఆ = ఆ; పగిదిం జదువుఁగాని - పగిదిన్ = విధముగనే; చదువున్ = పఠించున్; కాని = కాని; యట్టిట్టని - అట్టిట్టు = అలాకాదు ఇలాకాదు; అని = అని; యాక్షేపింపఁడు - ఆక్షేపింపడు = అడ్డుచెప్పడు, వెక్కిరించడు; తానన్నియు - తాను = తను; అన్నియున్ = సర్వమును; రూపించిన = నిరూపించినట్టి; మిథ్యలని - మిథ్యలు = అసత్యములు; నిరూఢమనీషన్ - నిరూఢ = దృఢమైన; మనీషన్ = ప్రజ్ఞతో.

7-136-శా.| అంతంగొన్ని దినంబులేగిన - అంతన్ = అంతట; కొన్ని = కొన్ని; దినంబులున్ = రోజులు; ఏగినన్ = గడవగా; సురేంద్రారాతి = హిరణ్యకశిపుడు {సురేంద్రారాతి - సురేంద్ర (దేవేంద్రుని) ఆరాతి (శత్రువు) , హిరణ్యకశిపుడు}; శంకాన్వితస్వాంతుండై - శంక = అనుమానము; అన్విత = కలిగిన; స్వాంతుండు = మనసుగలవాడు; ఐ = అయ్యి; నిజనందనున్ - నిజ = తన; నందనున్ = పుత్రుని; గురువులే - గురువులు = గురువులు; ఏ = ఏ; జాడంబఠింపించిరో - జాడన్ = విధముగ; పఠింపించిరో = చదివించిరో; భ్రాంతుండేమి - భ్రాంతుండు = వెర్రివాడు; ఏమి = ఏమి; పఠించెనో = చదివినాడో; పిలిచి = పిలిచి; సంభాషించి = మాట్లాడి; విద్యాపరిశ్రాంతింజూచెదఁగాక - విద్యా = విద్యలందు; పరిశ్రాంతిన్ = పరిచయమును; చూచెదగాక = పరిశీలించెదనుగాక; నేఁడని - నేడు = ఈ దినమున ; అని = అని; మహాసౌధాంతరాసీనుఁడై - మహా = పెద్ద; సౌధ = మేడ; అంతర = లో; ఆసీనుడు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి.

7-137-ఉ.| మోదముతోడ - మోదము = సంతోషము; తోడన్ = తోటి; దైత్యకులముఖ్యుడు = హిరణ్యకశిపుడు {దైత్యకులముఖ్యుడు - దైత్య (రాక్షస) కుల (వంశమునకు) ముఖ్యుడు, హిరణ్యకశిపుడు}; రమ్మని - రమ్ము = రావలసినది; అని = అని; చీరఁబంచెబ్రహ్లాదకుమారకున్ - చీరన్ = పిలువ; పంచెన్ = పంపించెను; ప్రహ్లాద = ప్రహ్లాదుడు యనెడి; కుమారకున్ = పిల్లవానిని; భవమహార్ణవతారకుఁగామ - భవ = సంసార; మహార్ణవ = సాగరమును; తారకున్ = తరించినవానిని; కామ = కామము; రోష = కోపము; లోభాది - లోభ = లోభము; ఆది = మొదలగు; విరోధివర్గ = శత్రుసమూహమును; పరిహారకుఁగేశవచింతనామృతాస్వాద - పరిహారకున్ = అణచినవానిని; కేశవ = నారాయణుని; చింతనా = ధ్యానించుట యనెడి; అమృత = అమృతమును; ఆస్వాద = తాగుటచే; కఠోరకుంగలుషజాల - కఠోరకున్ = గట్టిపడినవానిని; కలుష = పాపపు; జాల = పుంజములనెడి; మహోగ్రవనీకుఠారకున్ - మహా = గొప్ప; ఉగ్ర = భయంకరమైన; అవనీ = నేలలకు; కుఠారకున్ = గునపమువంటివానిని.

7-138-వ.| ఇట్లు = ఈ విధముగ; **చారులచేతనాహూయమానుండై** - చారులు = సేవకుల; చేతన్ = ద్వారా; ఆహూయమానుండు = పిలువబడినవాడు; ఐ = అయ్యి; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; చనుదెంచిన = రాగా.

7-139-శా.| **ఉత్సాహప్రభుమంత్రశక్తియుతమే** - ఉత్సాహ = పూనిక; ప్రభుమంత్ర = రాజకీయ జ్ఞాన; శక్తి = బలములతో; యుతమే = కూడినదియేకదా; **యుద్యోగమారూఢసంవిత్సంపన్నుఁడవైతివే** - ఉద్యోగము = పూనిక; ఆరూఢ = పొందిన; సంవిత్ = తెలివి యనెడి; సంపన్నుండవు = సంపదగలవాడవు; ఐతివే = అయితివా; చదివితే = చదువుకొంటివా; **వేదంబులున్** - వేదంబుల్ = వేదములను; శాస్త్రముల్ = శాస్త్రములను; వత్సా = పుత్రుడా; **రమ్మని** - రమ్ము = రా; అని = అని; **చేరఁజీరి** - చేరన్ = వద్దకు; చీరి = పిలిచి; కొడుకున్ = పుత్రుని; **వాత్సల్యసంపూర్ణుఁడై** - వాత్సల్య = ప్రేమతో; సంపూర్ణుడు = నిండినవాడు; ఐ = అయ్యి; **యుత్సంగాగ్రముఁజేర్చి** - ఉత్సంగాగ్రమున్ = ఒడిలోకి, తొడమీదకు; చేర్చి = తీసుకొని; **దానవవిభుండుత్కంఠ** - దానవవిభుండు = హిరణ్యకశిపుడు {దానవవిభుడు - దానవ (రాక్షస) విభుడు (రాజు), హిరణ్యకశిపుడు}; ఉత్కంఠ = ఆసక్తి; దీపింపగన్ = విలసిల్లగా.

7-140-క.| అనుదిన = ప్రతిదిన; సంతోషణములు = సంతోషముగలిగించెడివి; **జనితశ్రమతాపదుఃఖశోషణముల్** - జనిత = కలిగిన; శ్రమ = శ్రమను; తాప = బాధను; దుఃఖ = శోకమును; శోషణముల్ = ఆవిరిచేయునవి; తనయుల = పుత్రుల; **సంభాషణములు** - సంభాషణములున్ = మాటలు; **జనకులకుంగర్ణయుగళసద్భూషణముల్** - జనకుల్ = తండ్రుల; కున్ = కు; కర్ణ = చెవుల; యుగళ = జంటకు; సత్ = మంచి; భూషణముల్ = అలంకారములు.

7-141-వ.| అని = అని; **మఱియుఁబుత్రా** - మఱియున్ = ఇంకను; **నీకెయ్యది** - నీ = నీ; కున్ = కు; ఎయ్యది = ఏది; **భద్రంబై** - భద్రంబు = చక్కగావచ్చి, శుభమై; **యున్నది** - ఉన్నది = ఉన్నది; **చెప్పుమనినఁగన్న తండ్రికిఁ బ్రియనందనుం డిట్లనియె** - చెప్పుము = చెప్పుము; అనినన్ = అనగా; కన్న = జన్మనిచ్చిన; తండ్రి = తండ్రి; కిన్ = కి; ప్రియనందనుడు = ఇష్టసుతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

7-142-ఉ.| ఎల్ల = సర్వ; **శరీరధారులకునిల్లను** - శరీరధారుల్ = మానవుల {శరీరధారులు - దేహము ధరించినవారు, మానవులు}; కున్ = కు; ఇల్లు = నివాసము; అను = అనెడి; **చీఁకటినూతిలోపలంద్రెళ్ళక** - చీకటి = చీకటి; నూతి = నుయ్యికి; లోపలన్ = లోపలందు; త్రెళ్ళక = పడకుండగ; **మీరునేమను** - మీరున్ = మీరు; ఏమున్ = మేము; అను = అనెడి; **మతిభ్రమణంబున** - మతిన్ = చిత్త; భ్రమణంబునన్ = వైకల్యముతో; **భిన్నులై** - భిన్నులు = భేదభావముగలవారు; ఐ = అయ్యి; ప్రవర్తిల్లక = తిరుగకుండగ; **సర్వమున్నతని** - సర్వమున్ = అఖిలము; అతని = అతని యొక్క; **దివ్యకళామయమంచు** - దివ్య = అతిగొప్ప; కళా = అంశతో, మాయావిలాసముతో; మయము = నిండినది; అంచున్ = అనుచు; **విష్ణునందుల్లముఁజేర్చి** - విష్ణున్ = నారాయణుని; అందున్ = అందు; ఉల్లమున్ = హృదయము;

చేర్చి = చేర్చి; తారడవినుండుట - తారు = తాము; అడవిన్ = అడవిలో; ఉండుట = ఉండుట; మేలు = ఉత్తమము; నిశాచరాగ్రణీ - నిశాచర = రాక్షసులలో; అగ్రణీ = గొప్పవాడ.

7-143-వ.| అని = అని; కుమారకుండాడిన - కుమారకుండు = పుత్రుడు; ఆడిన = పలికిన; ప్రతిపక్షానురూపంబులయిన - ప్రతిపక్ష = విరోధులకు; అనురూపంబులు = అనుకూలమైనవి; అయిన = ఐన; సల్లాపంబులు - సల్లాపంబులున్ = మాటలను; విని = విని; దానవేంద్రుండు - దానవేంద్రుడు = హిరణ్యకశిపుడు; నగుచునిట్లనియె - నగుచున్ = నవ్వుతూ; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-144-క.| ఎట్టాడిననట్టాడుదురిట్టిట్టని - ఎట్టు = ఏ విధముగ; ఆడిన = చెప్పినచో; అట్టు = ఆ విధముగనే; ఆడుదురు = పలికెదరు; అట్టిట్టు = అలా ఇలా; అని = అని; పలుకనెఱుఁగరితరుల - పలుకన్ = చెప్ప; ఎఱుగరు = లేరు; ఇతరుల = ఇతరుల యొక్క; శిశువుల్ = పిల్లలు; దట్టించి = ఎక్కించి; యెవ్వరేమని - ఎవ్వరు = ఎవరు; ఏమి = ఏమి; అని = అని; పట్టించిరొ - పట్టించిరో = నేర్పిరో; బాలకునకుఁబరపక్షంబుల్ - బాలకున్ = పిల్లవాని; కున్ = కి; పర = శత్రువు; పక్షంబుల్ = పక్కవైనట్టివానిని.

7-145-శా.| నాకుంజూడఁగఁజోద్యమయ్యెడిఁగదా - నా = నా; కున్ = కు; చూడగన్ = చూచుటకు; చోద్యము = చిత్రము; అయ్యెడిగదా = కలుగుతున్నది; నా = నా యొక్క; తండ్రి = నాయనా; యీ - ఈ = ఇట్టి; బుద్ధిదా - బుద్ధి = భావము; తాన్ = దానంతటదే; నీకున్ - నీ = నీ; కున్ = కు; లోపలఁదోఁచెనో - లోపలన్ = మనసునందు; తోచెనో = కలిగినదా లేక; పరులు = ఇతరులు; దుర్నీతుల్ = చెడ్డవారు; పఠింపించిరో = చదివించిరా లేక; యేకాంతంబున - ఏకాంతమునన్ = రహస్యమున; భార్గవుల్ = చండామార్కులు {భార్గవులు - భర్గుని (శుక్రుని) కొడుకులు, చండామార్కులు}; పలికిరో = చెప్పిరా ఏమి; యీ - ఈ = ఈ; దానవశ్రేణికిన్ - దానవ = రాక్షసుల; శ్రేణి = కులమున; కిన్ = కు; వైకుంఠుఁడుగృతాపరాధుఁడతనిన్ - వైకుంఠుడు = నారాయణుడు {వైకుంఠుడు - వైకుంఠమున ఉండువాడు, విష్ణువు}; కృత = ఒనర్చిన; అపరాధుడు = ద్రోహముగలవాడు; అతనిన్ = అతనిని; వర్ణింప - వర్ణింపన్ = స్తుతించుట; నీకేటికిన్ - నీ = నీ; కున్ = కు; ఏటికిన్ = ఎందులకు.

7-146-మ.| సురలందోలుటయో - సురలన్ = దేవతలను; తోలుటయో = తరుముటసరికాని; సురాధిపతులన్ - సురా = దేవతలయొక్క; అధిపతులన్ = ప్రభువులను; స్రుక్కించుటో = భయపెట్టుటసరికాని; సిద్ధులంబరిపేధించుటయో - సిద్ధులన్ = సిద్ధులను; పరిపేధించుటయో = పీడించుటసరికాని; మునిప్రవరులన్ - ముని = మునులలో; ప్రవరులన్ = శ్రేష్ఠులను; బాధించుటో = బాధపెట్టుటసరికాని; యక్ష = యక్షులు; కిన్నర = కిన్నరలు; గంధర్వ = గంధర్వులు; విహంగ = పక్షులు; నాగపతులన్ - నాగ = నాగవాసుల; పతులన్ = ప్రభువులను; నాశంబునొందించుటో - నాశంబున్ = నాశనము; ఒందించుటో = చేయుటసరికాని; హరి - హరిన్ = హరి; యంచున్ - అంచున్ = అనుచు; గిరియంచునేల - గిరి = గిరి;

అంచున్ = అనుచు; ఏల = ఎందులకు; చెడ - చెడన్ = చెడిపోవుట; మోహాంధుండవై - మోహ = మోహముచే; అంధుడవు = గుడ్డివాడవు; ఐ = అయ్యి; పుత్రకా = కుమారుడా.

7-147-వ.| అనినఁదండ్రిమాటలకుఁబురోహితు - అనినన్ = అనగా; తండ్రి = తండ్రియొక్క; మాటలు = పలుకుల; కున్ = కు; పురోహితుని = గురువును; నిరీక్షించి - నిరీక్షించి = ఉద్దేశించి; ప్రహ్లాదుండిట్లనియె - ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; మోహనిర్మూలనంబుజేసి - మోహ = మోహమును; నిర్మూలనంబున్ = పూర్తిగాపోగొట్టబడినదిగా; చేసి = చేసి; యెవ్వనియందుఁదత్పరులయిన - ఎవ్వని = ఎవని; అందున్ = ఎడల; తత్పరులు = తగిలియుండువారు; అయిన = ఐన; యెఱుకగల - ఎఱుక = తెలివి; కల = కలిగినదా లేక; పురుషులకుంబరులు దామనియెడు - పురుషుల్ = మానవుల; కున్ = కు; పరులు = ఇతరులు; తాము = తాము; అనియెడు = అనెడి; మాయాకృతంబయిన - మాయా = మాయచేత; కృతంబు = కలిగించబడినది; అయిన = ఐన; యసద్గ్రాహ్యంబగు - అసత్ = అసత్తుచేత, మిథ్యాగా; గ్రాహ్యంబు = తెలియునది; అగు = అయిన; భేదంబుగానంబడదట్టి - భేదంబు = భేదభావము; కానంబడదు = కనబడదు; అట్టి = అటువంటి; పరమేశ్వరునకు - పరమేశ్వరున్ = నారయణుని {పరమేశ్వరుడు - పరమ (అత్యున్నత మైన) ఈశ్వరుడు, విష్ణువు}; కున్ = కి; నమస్కరించెద = నమస్కారముచేసెదను.

7-148-శా.| అజ్ఞల్ = జ్ఞానములేనివారు; కొందఱు = కొంతమంది; నేముదామనుచు - నేము = మేము; తాము = వారు; అనుచున్ = అనుచు; మాయంజెంది - మాయన్ = మోహమును; చెంది = పొంది; సర్వాత్మకుంబ్రజ్ఞాలభ్యు - సర్వాత్మకున్ = నారాయణుని {సర్వాత్మకుడు - సర్వముతానైనవాడు, విష్ణువు}; ప్రజ్ఞాలభ్యున్ = నారాయణుని {ప్రజ్ఞాలభ్యుడు - బుద్ధిబలముచేత అందని వాడు, విష్ణువు}; దురన్వయక్రమణునిన్ = నారాయణుని {దురన్వయక్రమణుడు - అన్వయ (ఘటింప) రాని (శక్యముగాని) క్రమణుడు (ప్రవర్తనగలవాడు) , విష్ణువు}; భాషింపఁగా - భాషింపగాన్ = పలుకుటను; నేరరా - నేరరు = చేయలేరు; ఆ = ఆ; జిజ్ఞాసాపథమందు - జిజ్ఞాసా = తెలిసికొనెడి; పథము = విధానము; అందున్ = లో; మూఢులుగదా - మూఢులు = మూర్ఖులు; కదా = కదా; చింతింప - చింతింపన్ = భావించుట; బ్రహ్మాది - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగువారు; వేదజ్ఞుల్ - వేదజ్ఞులు = వేదముతెలిసినవారు; తత్పరమాత్ము - తత్ = అట్టి; పరమాత్మున్ = నారాయణుని; విష్ణునితరుల్ - విష్ణున్ = నారాయణుని; ఇతరుల్ = ఇతరులు; దర్శింపఁగానేర్తురే - దర్శింపగాన్ = దర్శించుటను; నేర్తురే = చేయగలరా ఏమి.

7-149-తే.| ఇనుమయస్కాంతసన్నిధినెట్లు - ఇనుము = ఇనుము; అయస్కాంత = అయస్కాంతమునకు; సన్నిధిని = వద్ద; ఎట్లు = ఏ విధముగ; భ్రాంతమగు - భ్రాంతము = లోలము, లోనైనది; అగు = అగునో; హృషీకేశు = నారాయణుని {హృషీకేశుడు - హృషీకము (ఇంద్రియము) లకు ఈశుడు (ప్రభువు), విష్ణువు}; సన్నిధినా - సన్నిధిన్ = సన్నిధానమునందు; ఆ = అట్టి; విధమునఁగరఁగుచున్నది - విధమునన్ = విధముగనే; కరగుచున్నది = కరిగిపోవుచున్నది;

**దైవయోగమునఁజేసి** - దైవయోగమునన్ = దైవగతి; చేసి = వలన; **బ్రాహ్మణోత్తమ** - బ్రాహ్మణ = బ్రాహ్మణులలో; ఉత్తమ = ఉత్తముడా; చిత్తంబు = మనసు; **భ్రాంతమగుచు** - భ్రాంతము = చలించునది; అగుచున్ = అగుచు.

7-150-సీ.| **మందారమకరందమాధుర్యమునఁదేలు** - మందార = మందారము యొక్క ; మకరంద = పూతేనెయొక్క; మాధుర్యమునన్ = తీయదనమునందు; తేలు = ఓలలాడెడి; **మధుపంబుబోవునే** - మధుపంబు = తుమ్మెద; పోవునే = వెళుతుందా; **మదనములకు** - మదనముల = ఉమ్మెత్తపూల; కున్ = కు; నిర్మల = స్వచ్ఛమైన; **మందాకినీవీచికలఁదూఁగు** - మందాకినీ = గంగానదియొక్క; వీచికలన్ = తరంగములందు; తూగు = ఊగెడి; **రాయంచజనునె** - రాయంచ = రాజ హంస; చనునె = పోవునా; **తరంగిణులకు** - తరంగిణుల్ = (సాధారణ) ఏరుల; కున్ = కు; **లలితరసాలపల్లవఖాదియై** - లలిత = చక్కటి; రసాల = మామిడి; పల్లవ = చిగుర్లను; ఖాది = తిరుగునది; ఐ = అయ్యుండి; చొక్కు = మైమరచెడి; కోయిల = కోయిల; చేరునే = దగ్గరకు వచ్చునా ఏమి; **కుటజములకుఁబూర్ణేందుచంద్రికా** - కుటజముల = కొండమల్లె, కొడిసెచెట్ల; కున్ = కు; పూర్ణేందు = నిండుజాబిల్లి; చంద్రికా = వెన్నల; **స్ఫురితచకోరకమరుగునే** - స్ఫురిత = స్పందించెడి; చకోరకము = వెన్నెలపులుగు; అరుగునే = వెళ్ళునా ఏమి; **సాంద్రనీహారములకునంబుజోదర** - సాంద్ర = దట్టమైన; నీహారముల్ = మంచుతెరల; కున్ = కు; అంబుజోదర = నారాయణుని {అంబుజోదరుడు - అంబుజము (పద్మము) ఉదరుడు (పొట్టనగలవాడు) విష్ణువు}.

7-150.1-తే.| **దివ్యపాదారవింద** - దివ్య = దివ్యమైన; పాద = పాదములనెడి; అరవింద = పద్మముల; **చింతనామృతపానవిశేషమత్త** - చింతనా = ధ్యానము యనెడి ; అమృత = అమృతమును; పాన = తాగుటచే; విశేష = మిక్కలిగా; మత్త = మత్తెక్కిన; **చిత్తమేరీతినితరంబుఁజేరనేర్చు** - చిత్తము = మనసు; ఏ = ఏ; రీతిన్ = విధముగ; ఇతరము = వేరొంటిని; చేరన్ = చేరుటను; నేర్చున్ = చేయగలదా ఏమి; **వినుతగుణశీల** - వినుత = స్తుతింపదగిన; గుణ = సుగుణములుగల; శీల = వర్తనగలవాడ; **మాటలువేయునేల** - మాటలు = మాటలు చెప్పుట ; వేయున్ = అనేకము; ఏలన్ = ఎందులకు.

7-151-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; రోషించి = కోపించి; **రాజసేవకుండైన** - రాజ = హిరణ్యాక్షుని యొక్క; సేవకుండు = సేవకుడు; ఐన = అయిన; పురోహితుండు = చండామార్కులు; **ప్రహ్లాదుంజూచి** - ప్రహ్లాదున్ = ప్రహ్లాదుని; చూచి = చూసి; తిరస్కరించి = తెగడి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-152-ఉ.| **పంచశరద్వయస్కుఁడవు** - పంచ = ఐదు ( 5); శరత్ = సంవత్సరముల; వయస్కుడవు = వయస్సుగలవాడవు; **బాలుఁడవించుకగాని** - బాలుడవు = పిల్లవాడవు; ఇంచుక = కొంచము; కాని = అయినను; లేవు = లేవు; భాషించెదు = చెప్పుతుంటివి; **తర్కవాక్యములు** - తర్క = వాదనపూర్వక; వాక్యములున్ = మాటలను; చెప్పిన = నేర్పినట్టి; **శాస్త్రములోని** - శాస్త్రము = శాస్త్రము; లోని = అందలి; **యర్థమొక్కించుక** - అర్థమున్ = విషయములను;

ఒక్కించుకన్ = బాగాకొంచము; **యైనఁజెప్పవసురేంద్రుని** - ఐనన్ = అయినను; చెప్పవు = పలుకవు; అసురేంద్రుని = హిరణ్యకశిపుని; **ముందట** - ముందటన్ = ఎదురుగ; **మాకునౌఁదలల్** - మా = మా; కున్ = కు; తలల్ = శిరస్సులు; **వంచుకొనంగఁజేసితివి** - వంచుకొనంగ = వంచుకొనునట్లు; చేసితివి = చేసితివి; **వైరివిభూషణ** - వైరిభూషణ = శత్రువులను; భూషణ = అలంకారమైవాడ; **వంశదూషణా** - వంశ = స్వంత వంశమును; దూషణ = తెగడువాడ.

7-153-చ.| **తనయుఁడుగాఁడు** - తనయుడు = పుత్రుడు; కాడు = కాడు; **శాత్రవుఁడు** - శాత్రవుడు = విరోధి; **దానవభర్తకు** - దానవభర్త = హిరణ్యకశిపుని; కున్ = కి; **వీఁడు** - వీడు = ఇతడు; **దైత్యచందనవనమందుఁగంటకయుత** - దైత్య = రాక్షస (వంశము) యనెడి ; చందన = గంధపుచెట్ల; వనము = అడవి; అందున్ = లో; కంటక = ముళ్ళుతో; యుత = కూడిన; క్షితిజాతము = చెట్టు {క్షితిజాతము - క్షితి (నేల)లో జాతము (పుట్టినది), చెట్టు}; **భంగిఁబుట్టినాఁడనవరతంబు** - భంగిన్ = వలె; పుట్టినాడు = జన్మించెను; అనవరతంబున్ = ఎల్లప్పుడు; **రాక్షసకులాంతకుఁబ్రస్తుతి** - రాక్షసకులాంతకున్ = నారాయణుని {రాక్షసకులాంతకుడు - రాక్షస కుల (వంశమును) అంతకుడు (నాశనముచేయువాడు) , విష్ణువు}; ప్రస్తుతిన్ = మిక్కిలి కీర్తించుటను; **చేయుచుండు** - చేయుచుండున్ = చేయుచుండును; **దండనమునఁగాని** - దండనమునన్ = కొట్టుటవలన; కాని = తప్పించి; **శిక్షలకు** - శిక్షల్ = చదువుచెప్పు పద్ధతుల ; కున్ = కు; **డాయఁడు** - డాయడు = చేరడు; **పట్టుఁడు** - పట్టుడు = పట్టుకొనండి; **కొట్టుఁడుద్ధతిన్** - కొట్టుడు = కొట్టండి; ఉద్ధతిన్ = మిక్కిలిగా.

7-154-క.| ఈ = ఈ; **పాపనిఁజదివింతుము** - పాపని = పిల్లవానిని; చదివింతము = చదివించెదము; నీ = నీ యొక్క; **పాదములాన** - పాదములు = పాదములు; ఆన = వట్టు; **యింక** - ఇంకన్ = ఇంకను; **నిపుణతతోడంగోపింతుము** - నిపుణత = నేర్పు; తోడన్ = తోటి; కోపింతుము = దెబ్బలాడెదము; దండింతుము = కొట్టెదము; **కోపింపకుమయ్య** - కోపింపకము = కోపించకుము; అయ్య = తండ్రి; దనుజకుంజర = హిరణ్యకశిపుడు {దనుజకుంజరుడు - దనుజ (రాక్షసులలో) కుంజరుడ (ఏనుగువలె గొప్పవాడు) హిరణ్యకశిపుడు}; వింటే = వింటివే.

7-155-వ.| అని = అని; **మఱియునా** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; **రాచపాపనికి** - రాచ = రాజవంశపు; పాపని = పిల్లవాని; కిన్ = కి; **వివిధోపాయంబులంబురోహితుండు** - వివిధ = రకరకముల; ఉపాయంబులన్ = ఉపయములతో; పురోహితుండు = గురువు; **వెఱపుఁజూపుచు** - వెఱపు = భయము; చూపుచున్ = పెట్టుచూ; **రాజసన్నిధింబాపి** - రాజ = రాజుయొక్క; సన్నిధిన్ = సాన్నిధ్యమునుండి; పాపి = దూరముచేసి; తోడికొనిపోయి = కూడాతీసుకెళ్లి; **యేకాంతంబున** - ఏకాంతంబునన్ = రహస్యమందు;

7-156-క.| **భార్గవనందనుండతనికి** - భార్గవనంనుండు = శుక్రుని కొడుకు; అతని = అతని; కిన్ = కి; మార్గము = దారి; **చెడకుండఁబెక్కుమాఱులు** - చెడకుండగ = తప్పిపోకుండగ; పెక్కు = అనేక; మాఱులు = పర్యాయములు; నిచ్చల్ = ఎల్లప్పుడు; **వర్గత్రితయము** - వర్గత్రితయమున్ = ధర్మార్థకామములను; **చెప్పెననర్గళమగు** - చెప్పన్ = చెప్పెను;

అనర్గళము = అడ్డులేనిది; అగు = అయిన; **మతివిశేషమమర** - మతి = బుద్ధి; విశేష = విశిష్టత; అమరన్ = ఒప్పునట్లు; నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నర( మానవులకు) ఇంద్రుడు (ప్రభువు) రాజు}.

7-157-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; గురుండు = గురువు; **శిష్యునకు** - శిష్యున్ = శిష్యుని; కున్ = కి; **సామదానభేదదండోపాయంబులన్నియునెఱింగించి** - సామ = సామము; దాన = దానము; భేద = భేదము; దండ = దండము యనెడి; ఉపాయంబులన్ = ఉపాయములను; అన్నియున్ = సమస్తమును; ఎఱింగించి = తెలిపి; **నీతికోవిదుండయ్యెనని** - నీతి = రాజనీతిశాస్త్రమునందు; కోవిదుండు = ప్రవీణుడు; అయ్యెన్ = అయ్యెను; అని = అని; నమ్మి = నమ్మి; నిశ్చయించి = నిర్ణయించి; **తల్లికినెఱింగించి** - తల్లి = తల్లి; కిన్ = కి; ఎఱింగించి = తెలిపి; **తల్లిచేతనలంకృతుండయిన** - తల్లి = తల్లి; చేతన్ = వలన; అలంకృతుండు = అలంకరింపబడినవాడు; అయిన = ఐన; **కులదీపకునవలోకించి** - కులదీపకున్ = ప్రహ్లాదుని {కులదీపకుడు - కుల (వంశమును) దీపకుండు (ప్రకాశింపజేయువాడు), ప్రహ్లాదుడు}; అవలోకించి = చూసి.

7-158-ఉ.| **త్రిప్పకుమన్న** - త్రిప్పకుము = మార్చేయకుము; అన్న = నాయనా; మా = మా యొక్క; **మతము** - మతమున్ = విధానమును; **దీర్ఘములైన** - దీర్ఘములు = పెద్దవి; ఐన = అయినట్టి; **త్రివర్గపాఠముల్** - త్రివర్గ = ధర్మార్థకామములగురించిన; పాఠముల్ = చదువులను; **దప్పకుమన్న** - తప్పకుము = వదలివేయకుము; అన్న = నాయనా; **నేడు** - నేడు = ఈ దినమున; మన = మన యొక్క; దైత్యవరేణ్యుని = హిరణ్యకశిపుని {దైత్యవరేణ్యుడు - దైత్య (రాక్షసులలో) వరేణ్యుడు (శ్రేష్ఠుడు) , హిరణ్యకశిపుడు}; **మ్రోల** - మ్రోలన్ = ముందట; నేము = మేము; మున్ = ఇంతకుముందు; **చెప్పినరీతిగాని** - చెప్పిన = నేర్పిన; రీతిన్ = విధముగ; కాని = తప్పించి; మఱి = మరి యితరమైనవి; **చెప్పకుమన్న** - చెప్పకుము = చెప్పకుము; అన్న = నాయనా; **విరోధిశాస్త్రముల్** - విరోధి = శత్రువుల యొక్క; శాస్త్రముల్ = శాస్త్రములను; **విప్పకుమన్న** - విప్పకుము = చెప్పకుము; **దుష్టమగు** - దుష్టము = చెడ్డది; అగు = అయిన; **విష్ణుచరిత్రకథార్థజాలముల్** - విష్ణు = నారాయణుని; చరిత్ర = వర్తనలు; కథ = గాథలు; అర్థ = విషయముల; జాలమున్ = సమూహములను.

7-159-వ.| అని = అని; బుజ్జగించి = నచ్చచెప్పి; దానవేశ్వరుని = హిరణ్యకశిపుని; **సన్నిధికిందోడితెచ్చి** - సన్నిధి = దగ్గర; కున్ = కు; తోడి = కూడా; తెచ్చి = తీసుకొచ్చి.

7-160-సీ.| **అడుగడ్గునకు** - అడగడ్గున్ = ప్రతిక్షణము; కున్ = నందును; **మాధవానుచింతనసుధా** - మాధవ = నారాయణుని; అనుచింతనా = ధ్యానించుట యనెడి; సుధా = అమృతము యొక్క; **మాధుర్యమున** - మాధుర్యమున్ = తీయదనముచే; మేను = శరీరమును; **మఱచువానినంభోజగర్భాదులభ్యసింపఁగలేని** - మఱచు = మరిచిపోవు; వానిన్ = వానిని; అంభోజగర్భ = బ్రహ్మదేవుడు {అంభోజగర్భుడు - అంభోజము (పద్మము)నందు గర్భుడు (పుట్టినవాడు) బ్రహ్మ}; ఆదుల్

= మొదలగువారుకూడ; అభ్యసింపగలేని = నేర్చుకొనలేని; **హరిభక్తిపుంభావమైనవాని** - హరి = నారాయణుని; భక్తి = భక్తి; పుంభావము = పురుషరూపుదాల్చిన; వానిన్ = వానిని; **మాతృగర్భముజొచ్చియున్నది** - మాతృ = తల్లి యొక్క ; గర్భమున్ = గర్భములో; చొచ్చి = ప్రవేశించి; ఉన్నది = అన్నట్టిసమయము; **మొదలుగాఁజిత్తమచ్యుతుమీఁదఁ జేర్చువానినంకించి** - మొదలుగాన్ = నుండి మొదలెట్టి; చిత్తమున్ = మనసును; అచ్యుతు = నారాయణుని {అచ్యుతుడు - చ్యుతము (జారిపోవుట) లేనివాడు , విష్ణువు}; మీదన్ = పైన; చేర్చు = లగ్నముచేయు; వానిన్ = వానిని; అంకించి = భావించి; **తనలోననఖిలప్రపంచంబు** - తన = తన; లోనన్ = అందే; అఖిల = సమస్తమైన; ప్రపంచంబున్ = విశ్వమును; **శ్రీవిష్ణుమయమని** - శ్రీ = సంపత్కరమైన; విష్ణు = నారాయణునితో; మయము = నిండినది; అని = అని; **చెలఁగువాని** - చెలగు = చెలరేగెడి; వానిన్ = వానిని.

7-160.1-తే.| **వినయకారుణ్యబుద్ధివివేకలక్షణాదిగుణములకాటపట్టయినవాని** - వినయ = అణకువ; కారుణ్య = భూతదయ; బుద్ధి = మంచిబుద్ధులు; వివేకలక్షణ = వివేచనాశక్తి; ఆది = మొదలగు; గుణముల్ = సుగుణముల; కున్ = కు; ఆటపట్టు = విహారస్థానము; అయిన = ఐన; వానిన్ = వానిని; **శిష్యు** - శిష్యున్ = శిష్యుని (ప్రహ్లాదుని) ; **బుధలోకసంభావ్యుఁజీరి** - బుధ = జ్ఞానులు; లోక = అందరిచేతను; సంభావ్యున్ = గౌరవింపదగినవానిని; చీరి = పిలిచి; **గురుఁడు** - గురుడు = గురువు; **ముందటికిద్రొబ్బి** - ముందటి = ముందరి; కిన్ = కి; ద్రొబ్బి = తోసి, గెంటి; **తండ్రికి** - తండ్రి = తండ్రి; కిన్ = కి; **మ్రొక్కుమనుచు** - మ్రొక్కుము = నమస్కరించుము; అనుచున్ = అనుచు.

7-161-క.| **శిక్షించితిమన్యములగు** - శిక్షింతిమి = చక్కగాబోధించిమి; అన్యములు = శత్రువులవి; అగు = అయిన; పక్షంబులు = త్రోవలు; మాని = విడిచి; **నీతిపారగుఁడయ్యెన్** - నీతి = నీతిశాస్త్రమును; పారగుడు = తుదిముట్టినవాడు; అయ్యెన్ = అయ్యెను; రక్షోవంశాధీశ్వర = హిరణ్యకశిపుడ {రక్షోవంశాధీశ్వరుడు - రక్షః (రాక్షస) వంశా (కులమునకు) అధీశ్వరుడు (ప్రభువు), హిరణ్యకశిపుడు}; వీక్షింపుము = పరిశీలించుము; నీ = నీ యొక్క; కుమారు = పుత్రుని; **విద్యాబలమున్** - విద్యా = చదువులందలి; బలమున్ = శక్తిని.

7-162-వ.| అని = అని; పలికిన = పలుకగా; శుక్రకుమారకు = శుక్రుని పుత్రుని; **వచనంబులాకర్ణించి** - వచనంబులు = మాటలు; ఆకర్ణించి = విని; **దానవేంద్రుండుదనకు** - దానవేంద్రుండు = హిరణ్యకశిపుడ; తన = తన; కున్ = కు; దండప్రణామంబు = సాష్టాంగనమస్కారములు {దండప్రణామము - కర్రవలె సాగి నమస్కరించుట, సాష్టాంగనమస్కారము}; చేసి = చేసి; నిలుచున్న = నిలబడినట్టి; **కొడుకును** - కొడుకునున్ = పుత్రుని; దీవించి = దీవించి; **బాహుదండంబులు** - బాహుదండంబులున్ = చేతులను; చాచి = చాపి; దిగ్గనన్ = శీఘ్రమే; **డగ్గఱందిగిచి** - డగ్గఱన్ = దగ్గరకు; దిగిచి = తీసుకొని; **గాఢాలింగనంబు** - గాఢ = బిగి; ఆలింగనంబు = కౌగలింత; చేసి = చేసి; తన = తన యొక్క; **తొడలమీఁదనిడుకొని** - తొడలమీదన్ = ఒడిలో; ఇడుకొని = ఉంచుకొని; **చుంచుదువ్వి** - చుంచున్ = ముంగురులు; దువ్వి = దువ్వి; **చిబుకంబుఁబుడికి** - చిబుకంబున్ = గడ్డమును; పుడికి = పుణికిపుచ్చుకొని; **చెక్కిలి** - చెక్కిలిన్ = చెంపను; ముద్దుగొని =

ముద్దుపెట్టి; **శిరంబుమూర్కొని** - శిరంబున్ = తలను; మూర్కొని = వాసనచూసి; **ప్రేమాతిరేకసంజనిత** - ప్రేమ = ప్రేమ యొక్క; అతిరేక = అతిశయముచే; సంజనిత = పుట్టిన; **బాష్పసలిలబిందుసందోహంబులనతని** - బాష్పసలిల = కన్నీటి; బిందు = బొట్ల; సందోహంబులన్ = ధారలచే; అతని = అతని; **వదనారవిందంబుఁదడుపుచు** - వదన = మోము యనెడి; అరవిందంబున్ = పద్మమును; తడుపుచున్ = తడుపుతూ; **మందమధురాలాపంబులనిట్లనియె** - మంద = మెల్లని; మధుర = తీయని; ఆలాపంబులన్ = పలుకులతో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-163-శా.| **చోద్యంబయ్యెడినింతకాలమరిగెన్** - చోద్యము = ఆశ్చర్యము; అయ్యెడిన్ = అగుతున్నది; ఇంతకాలము = ఇన్నిదినములు; అరిగెన్ = గడచిపోయినవి; శోధించి = పరిశీలించి; **యేమేమి** - ఏమేమి = ఎటువంటి; **సంవేద్యాంశంబులు** - సంవేద్య = తెలిసికొనదగిన; అంశంబులు = సంగతులు; చెప్పిరో = నేర్పినారో; **గురువులేవెంటంబఠింపించిరో** - గురువులు = గురువులు; ఏ = ఏ; వెంటన్ = విధముగ; పఠింపించిరో = చదివించినారో; **విద్యాసారమెఱుంగఁగోరెద** - విద్యా = విద్యల యొక్క; సారమున్ = సారాంశమును; ఎఱుంగన్ = తెలిసికొన; కోరెదన్ = కోరుచున్నాను; **భవద్విజ్ఞాతశాస్త్రంబులోఁబద్యంబొక్కటి** - భవత్ = నీకు; విజ్ఞాత = తెలుసుకొన్న; శాస్త్రంబు = చదువుల; లోన్ = లోని; పద్యంబున్ = పద్యమును; ఒక్కటి = ఒకదానిని; చెప్పి = చెప్పి; **సార్థముగఁదాత్పర్యంబు** - సార్థముగాన్ = అర్థముతోకూడ; తాత్పర్యంబున్ = తాత్పర్యమును; భాషింపుమా = చదువుము.

7-164-శా.| నిన్నున్ = నిన్ను; మెచ్చరు = మెచ్చుకొనరు; **నీతిపాఠమహిమన్** - నీతి = నీతిశాస్త్రమును; పాఠ = చదివిన; మహిమన్ = గొప్పదనమును; **నీతోటి** - నీ = నీ; తోటి = సహపాఠకులైన; **దైత్యార్భకుల్** - దైత్య = రాక్షస; అర్భకుల్ = బాలకులు; **కన్నారన్నియుఁజెప్పనేర్తురుగదా** - కన్నారు = నేర్చుకొన్నారు; అన్నియున్ = అన్నిటిని; చెప్పన్ = చెప్పుట; నేర్తురు = నేర్చుకొంటిరి; కదా = కదా; **గ్రంథార్థముల్** - గ్రంథ = గ్రంథముల; అర్థముల్ = అర్థములను; **దక్షులై** - దక్షులు = నేర్పరులు; ఐ = అయ్యి; **యన్నా** - అన్నా = నాయనా; **యెన్నఁడు** - ఎన్నడున్ = ఎప్పుడు; నీవు = నీవు; **నీతివిదుఁడౌదంచున్** - నీతి = నీతిశాస్త్రమున; కోవిదుడవు = విద్వాంసుడవు; ఔదు = అయ్యెదవు; అంచున్ = అనుచు; **మహావాంఛతోనున్నాడన్** - మహా = మిక్కలి; వాంఛ = కోరిక; తోన్ = తో; ఉన్నాడను = ఉన్నాను; **ననుఁగన్నతండ్రి** - నను = నను; కన్నతండ్రి = కన్నతండ్రి; **భవదీయోత్కర్షముంజూపవే** - భవదీయ = నీ యొక్క; ఉత్కర్షమున్ = గొప్పదనమును; చూపవే = చూపించుము.

7-165-వ.| **అనినంగన్నతండ్రికిఁబ్రియనందనుండయిన** - అనినన్ = అనగా; కన్న = తనకు జన్మనిచ్చిన; తండ్రి = తండ్రి; కిన్ = కి; ప్రియ = ఇష్ట; నందనుండు = సుతుడు; అయిన = ఐన; **ప్రహ్లాదుండిట్లనియె** - ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; అనియె = పలికెను.

7-166-క.| చదివించిరి = చదివించిరి; నను - ననున్ = నన్ను; గురువులు = గురువులు; చదివితి = చదివితిని; ధర్మార్థముఖ్య = ధర్మార్థకామ; శాస్త్రంబులు - శాస్త్రంబులున్ = శాస్త్రములను; నేఁజదివినవిగలవు - నేన్ = నేను; చదివినవి = చదివినట్టివి; కలవు = ఉన్నవి; పెక్కులు = అనేకమైనవి; చదువులలో - చదువుల = చదువుల; లోన్ = అందలి; మర్మమెల్లఁజదివితిఁదండ్రీ - మర్మములు = రహస్యములు; ఎల్లన్ = అన్నిటిని; చదివితిన్ = చదివితిని; తండ్రీ = తండ్రి.

7-167-మ.| తనుహృద్భాషలసఖ్యమున్ - తనుహృద్భాషల = మనోవాక్కాయముల; సఖ్యమున్ = శుద్ధితో; శ్రవణమున్ = వినుటలు; దాసత్వమున్ = సేవించుటలు; వందనార్చనముల్ - వందన = నమస్కరించుటలు; అర్చనముల్ = పూజించుటలు; సేవయునాత్మలోనెఱుకయున్ - సేవయున్ = పరిచర్యలుచేయుట; ఆత్మ = మనసు; లోన్ = అందు; ఎఱుకయున్ = సదసద్వివేకము; సంకీర్తనల్ = కీర్తనలు పాడుట; చింతనంబనునీ - చింతనంబున్ = ధ్యానము; అను = అనెడి; ఈ = ఈ; తొమ్మిది = తొమ్మిది(9) {నవవిధభక్తి - 1సఖ్యము 2శ్రవణము 3దాసత్వము 4వందనము 5అర్చనము 6సేవ 7ఆత్మలోనెఱుక 8సంకీర్తనము 9చింతనము}; భక్తిమార్గముల - భక్తి = భక్తియొక్క; మార్గములన్ = విధానములతో; సర్వాత్మున్ = నారాయణుని {సర్వాత్ముడు - సర్వస్వరూపి, విష్ణువు}; హరిన్ = నారాయణుని; నమ్మి = నమ్మి; సజ్జనుఁడై - సజ్జనుడు = సాధుస్వభావి; ఐ = అయ్యి; యుండుట - ఉండుట = ఉండుట; భద్రమంచుఁదలతున్ - భద్రము = శ్రేయము; అంచున్ = అనుచు; తలతున్ = తలచెదను; సత్యంబు = నిజముగ; దైత్యోత్తమా = రాక్షసులలో ఉత్తముడా.

7-168-శా.| అంధేందూదయముల్ - అంధ = గుడ్డివాని పాలిటి; ఇందు = చంద్రుని; ఉదయముల్ = ఉదయించుటలు; మహాబధిరశంఖారావముల్ - మహా = మిక్కిలి; బధిర = చెవిటివానిచెంత; శంఖ = శంఖముయొక్క; ఆరావముల్ = శబ్దములు; మూకసద్గ్రంథాఖ్యాపనముల్ - మూక = మూగవానిచేత; సత్ = మంచి; గ్రంథ = గ్రంథములను; ఆఖ్యాపనముల్ = చెప్పించుటలు; నపుంసకవధూకాంక్షల్ - నపుంసక = మగతనములేనివాని; వధూకాంక్షల్ = మగువలపొందుకోరుటలు; కృతఘ్నావళీబంధుత్వంబులు - కృతఘ్న = మేలుమరచెడి; ఆవళీ = సమూహముతోటి; బంధుత్వంబులు = చుట్టరికములు; భస్మహవ్యములు - భస్మ = బూడిదలోపోసిన; హవ్యములు = హోమములు; లుబ్ధద్రవ్యముల్ - లుబ్ధ = లోభియొక్క; ద్రవ్యముల్ = సంపదలు; క్రోడసద్గంధంబుల్ - క్రోడ = పందికైన; సద్గంధంబుల్ = సువాసనలు; హరిభక్తివర్జితులరిక్తవ్యర్థసంసారముల్ - హరి = నారాయణుని; భక్తి = భక్తిని; వర్జితుల = వదలినవారి; రిక్త = శూన్యములైన; వ్యర్థ = ప్రయోజనహీనములైన; సంసారముల్ = సంసారములు.

7-169-సీ.| కమలాక్షునర్చించు - కమలాక్షున్ = నారాయణుని {కమలాక్షుడు - కమలముల వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; అర్చించు = పూజించెడి; కరములు = చేతులే; కరములు = చేతులు; శ్రీనాథు - శ్రీనాథున్ = నారాయణుని {శ్రీనాథుడు - శ్రీ (లక్ష్మీదేవికి) నాథుడు (భర్త) , విష్ణువు}; వర్ణించు = స్తోత్రముచేసెడి; జిహ్వ = నాలుకే; జిహ్వ = నాలుక; సురరక్షకునిఁజూచు - సురరక్షకునిన్ = నారాయణుని {సురరక్షకుడు - సుర (దేవతలకు) రక్షకుడు, విష్ణువు}; చూచు = చూచెడి; చూడ్కులు = చూపులే; చూడ్కులు = చూపులు; శేషశాయికి - శేషశాయి = నారాయణుని {శేషశాయి - శేష

(ఆదిశేషుని)పై శాయి (శయనించువాడు), విష్ణువు}; కిన్ = కి; మ్రొక్కు = నమస్కరించెడి; శిరము = తలయే; శిరము = తల; విష్ణునాకర్ణించు - విష్ణున్ = నారాయణుని {విష్ణువు - సర్వమునందు వ్యాపించువాడు, హరి}; ఆకర్ణించు = వినెడి; వీనులు = చెవులే; వీనులు = చెవులు; మధువైరిఁదవిలిన - మధువైరిన్ = నారాయణుని {మధువైరి - మధు యనెడి రాక్షసుని వైరి (శత్రువు), విష్ణువు}; తవిలిన = లగ్నమైన; మనము = చిత్తమే; మనము = చిత్తము; భగవంతు - భగవంతున్ = నారాయణుని; వలగొను = ప్రదక్షిణలుచేసెడి; పదములు = అడుగులే; పదములు = అడుగులు; పురుషోత్తమునిమీఁది - పురుషోత్తముని = నారాయణుని {పురుషోత్తముడు - పురుషులందరిలోను ఉత్తముడు, విష్ణువు}; మీది = మీదగల; బుద్ధి = తలపే; బుద్ధి = తలపు.

7-169.1-తే.| దేవదేవుని = నారాయణుని {దేవదేవుడు - దేవుళ్ళకే దేవుడు, విష్ణువు}; చింతించు = ధ్యానించు; దినము = రోజే; దినము = రోజు; చక్రహస్తునిఁబ్రకటించు - చక్రహస్తుని = నారాయణుని {చక్రహస్తుడు - చక్రాయుధము హస్తుడు (చేతిలోగలవాడు), విష్ణువు}; చదువు = చదువే; చదువు = చదువు; కుంభినీధవుఁజెప్పెడి - కుంభినీధవున్ = నారాయణుని {కుంభునీధనువు - కుంభినీ (భూదేవి కి) (వరాహావతారమున) ధవుడు (భర్త), విష్ణువు}; చెప్పెడి = చెప్పెడి; గురుఁడు - గురుడు = గురువే; గురుడు = గురువు; తండ్రి = తండ్రి; హరిఁజేరుమనియెడి - హరిన్ = నారాయణుని; చేరుము = చేరుము; అనియెడి = అనెడి; తండ్రి = తండ్రియే; తండ్రి = తండ్రి.

7-170-సీ.| కంజాక్షునకుఁగాని - కంజాక్షున్ = నారాయణుని {కంజాక్షుడు - కంజము (కమలము)లబోలు అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; కున్ = కి; కాని = ఉపయోగించని; కాయంబు = దేహము; కాయమే = దేహమా ఏమి; పవనకుంభితచర్మభస్త్రిగాక - పవన = గాలిచే; కుంభిత = పూరితమగు; చర్మభస్త్రి = తోలుతిత్తి; కాక = కాకుండగ; వైకుంఠుఁబొగడని - వైకుంఠున్ = నారాయణుని {వైకుంఠుడు - వైకుంఠముననుండు వాడు, విష్ణువు}; పొగడని = కీర్తించని; వక్త్రంబు - వక్త్రంబున్ = నోరు; వక్త్రమే = నోరా ఏమి; ఢమఢమధ్వనితోడి - ఢమఢమ = ఢమఢమ యనెడి ; ధ్వని = శబ్దములు; తోడి = తోకూడిన; ఢక్కగాక - ఢక్క = ఢంకా; కాక = కాకుండగ; హరిపూజనము - హరి = నారాయణుని; పూజనమున్ = పూజలను చేయుట; లేని = లేని; హస్తంబు = చేయి; హస్తమే = చేయేనా ఏమి; తరుశాఖనిర్మితదర్విగాక - తరు = చెట్టు; శాఖ = కొమ్మచే; నిర్మిత = చేయబడిన; దర్వి = తెడ్డు, గరిటె; కాక = కాకుండగ; కమలేశుఁజూడని - కమలేశున్ = నారాయణుని {కమలేశుడు - కమల (లక్ష్మీదేవి) యొక్క ఈశుడు (భర్త) , విష్ణువు}; చూడని = చూడనట్టి; కన్నులు = కళ్ళు; కన్నులే = కళ్ళేనా ఏమి; తనుకుడ్యజాలరంధ్రములుగాక - తను = దేహము యనెడి ; కుడ్య = గోడయందలి; జాలరంధ్రములు = కిటికీలు; కాక = కాకుండగ.

7-170.1-ఆ.| చక్రిచింత - చక్రి = నారాయణుని {చక్రి - చక్రాయుధముగలవాడు, విష్ణువు}; చింత = తలపు, ధ్యానము; లేని = లేనట్టి; జన్మంబు = పుట్టుకకూడ; జన్మమే = పుట్టుకయేనా ఏమి; తరళసలిలబుద్బుదంబుగాక - తరళ = కదలుచున్న; సలిల = నీటి; బుద్బుదంబు = బుడగ; కాక = కాకుండగ; విష్ణుభక్తి = విష్ణుభక్తి; లేని = లేనట్టి; విబుధుండు = విద్వాంసుడు;

**విబుధుఁడే** - విబుధుండే = విద్వాంసుడా ఏమి; **పాదయుగముతోడి** - పాద = కాళ్ళు; యుగము = రెంటి; తోడి = తోటి; **పశువుగాక** - పశువు = పశువు; కాక = కాకుండగ.

7-171-సీ.| **సంసారజీమూతసంఘంబు** - సంసార = సంసారము యనెడి ; జీమూత = మబ్బుల; సంఘంబు = సమూహము; విచ్చునే = విడిపోవునా ఏమి; **చక్రిదాస్యప్రభంజనము** - చక్రి = నారాయణుని; దాస్య = కైంకర్యము యనెడి; ప్రభంజనము = పెనుగాలి; లేక = లేకుండగ; **తాపత్రయాభీలదావాగ్నులాఱునే** - తాపత్రయ = తాపత్రయములు యనెడి {తాపత్రయము - 1ఆధ్యాత్మికము 2ఆదిభౌతికము 3అధిదైవికము అనెడి బాధలు }; ఆభీల = భయంకరమైన; దావాగ్నులు = కారుచిచ్చులు; ఆఱునే = ఆరిపోవునా ఏమి; **విష్ణుసేవామృతవృష్టి** - విష్ణు = నారాయణుని; సేవా = సేవ యనెడి; అమృత = అమృతపు; వృష్టి = వర్షము; లేక = లేకుండగ; **సర్వంకషాఘౌఘజలరాసులింకునే** - సర్వంకష = ఎల్లెడలను నిండిన; అఘ = పాపముల; ఓఘ = సముదాయములనెడి; జలరాసులు = సముద్రములు; ఇంకునే = ఇంకిపోవునా ఏమి; **హరిమనీషాబడబాగ్ని** - హరి = నారాయణుని; మనీషా = ప్రజ్ఞ యనెడి; బడబాగ్ని = బడబాగ్ని; లేక = లేకుండగ; **ఘనవిపద్గాఢాంధకారంబులడఁగునే** - ఘన = గొప్ప; విపత్ = ఆపదలనెడి; గాఢ = చిమ్మ; అంధకారంబుల్ = చీకటులు; అడఁగునే = నశించునా ఏమి; **పద్మాక్షు** - పద్మాక్షున్ = నారాయణుని {పద్మాక్షుడు - పద్మములను పోలెడి అక్షుడు (కన్నులు గలవాడు), విష్ణువు}; **నుతిరవిప్రభలు** - నుతి = స్తోత్రము యనెడి; రవి = సూర్యుని; ప్రభలు = కాంతులు; లేక = లేకుండగ.

7-171.1-తే.| **నిరుపమాపునరావృత్తినిష్కళంక** - నిరుపమా = సాటిలేని; అపునరావృత్తిన్ = తిరిగిరానివిధమైన; నిష్కళంక = నిర్మలమైన; **ముక్తినిధిఁగానవచ్చునే** - ముక్తినిధిన్ = మోక్షపదవిని; కానన్ = చూచుటకు; వచ్చునే = అలవియా ఏమి; **ముఖ్యమైన** - ముఖ్యము = ముఖ్యము; ఐన = అయిన; **శార్ఙ్గకోదండచింతనాంజనము** - సార్ఙ్గకోదండ = నారాయణుని {సార్ఙ్గకోదండడు - సార్ఙ్యము యనెడి ఖడ్గము కోదండము యనెడి విల్లు మొదలగు ఆయుధములు గలవాడు , విష్ణువు}; చింతన = ధ్యానము యనెడి; అంజనము = కాటుక; లేక = లేకుండగ; **తామరసగర్భునకునైన** - తామరసగర్భున = బ్రహ్మదేవుని {తామరసగర్భుడు - పద్మమునందు పుట్టినవాడు, బ్రహ్మ}; కున్ = కు; ఐనన్ = అయినను; దానవేంద్ర = రాక్షసరాజా.

7-172-వ.| అని = అని; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; వెఱపు = భయము; **మఱపునెఱుంగక** - మఱపు = మరచిపోవుటలు; ఎఱుంగక = తెలియక; **యులుకుచెడి** - ఉలుకుచెడి = లెక్కచేయక; పలికెడు = మాట్లాడెడి; **కొడుకునుడువులు** - కొడుకు = పుత్రుని; నుడువులు = మాటలు; **చెవులకు** - చెవుల్ = చెవుల; కున్ = కు; ములుకుల = ముళ్లు; **క్రియనొదవినఁగటములదరఁబెదవులంగఱచుచునదిరిపడి** - క్రియన్ = వంటివి; ఒదవినన్ = కాగా; కటములు = కణతలు; అదరన్ = అదురుతుండగ; పెదవులన్ = పెదవులను; కఱచుచున్ = కొరుకుచు; అదిరిపడి = ఉలికిపడి; **గురుసుతునింగనుంగొని** - గురుసుతునిన్ = శుక్రుని పుత్రుని; కనుంగొని = చూసి; **విమతకథనంబులుగఱపినాఁడవని** -

విమత = పగవారి; కథనంబులున్ = కథలను; కఱపినాడవు = నేర్చినావు; అని = అని; **దానవేంద్రుండిట్లనియె** - దానవేంద్రుండు = హిరణ్యకశిపుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-173-చ.| **పటుతరనీతిశాస్త్రచయ** - పటుతర = మిక్కిలి దృఢమైన {పటు - పటుతరము - పటుతమము}; నీతి = నీతి; శాస్త్ర = శాస్త్రముల; చయ = అన్నిటిని; **పారగుఁజేసెదనంచు** - పారగున్ = చివరదాకచదివినవానినిగా; చేసెదన్ = చేసెదను; అంచున్ = అనుచు; **బాలు** - బాలున్ = పిల్లవానిని; **నీవటుగొనిపోయి** - నీవు = నీవు; అటు = అలా; కొనిపోయి = తీసికెళ్ళి; **వానికినసర్థములైన** - వాని = వాని; కిన్ = కి; అనర్థములు = తగనట్టివి; ఐన = అయిన; **విరోధిశాస్త్రముల్** - విరోధి = పగవాని; శాస్త్రముల్ = చదువులు; **కుటిలతఁజెప్పినాఁడవు** - కుటిలతన్ = కపటత్వముతో; చెప్పినాడవు = చెప్పితివి; **భృగుప్రవరుండవటంచు** - భృగు = భృగువు వంశపు ; ప్రవరుండవు = శ్రేష్ఠుడవు; అటంచున్ = అనుచు; **నమ్మితిన్** - నమ్మితిని = నమ్మితిని; కటకట = అయ్యో; **బ్రాహ్మణాకృతివిగాక** - బ్రాహ్మణ = బ్రాహ్మణుని; ఆకృతివి = రూపుధరించినవాడవు; కాక = అంతేకాని; యథార్థపు = నిజమైన; బ్రాహ్మణుండవే = బ్రాహ్మణుడవేనా.

7-174-క.| **ధర్మేతరవర్తనులును** - ధర్మ = ధర్మమార్గమును; ఇతర = తప్పించి; వర్తనులును = నడచువారు; **దుర్మంత్రులునైన** - దుర్మంత్రులును = చెడుతలపులుగలవారును; ఐన = అయిన; **జనుల** - జనులన్ = ప్రజలను; **దురితములొందున్** - దురితములు = పాపములు; ఒందున్ = పొందును; **మర్మములుగలఁచి** - మర్మములు = ఆయువుపట్టులను; కలచి = పీడించి; కల్మష = చెడు; **కర్ములు** - కర్ములన్ = పనులుచేయువానిని; రోగములు = రోగములు; **పొందుకైవడి** - పొందు = పొందెడి; కైవడిన్ = వలె; విప్రా = బ్రాహ్మణుడా.

7-175-వ.| **అనిన** - అనినన్ = అనగా; **రాజునకుఁబురోహితుండిట్లనియె** - రాజున్ = రాజున; కున్ = కు; పురోహితుండు = గురువు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-176-ఉ.| తప్పులు = తప్పులు; లేవు = చేయబడలేదు; **మావలన** - మా = మా; వలన = చేత; దానవనాథ = రాక్షసరాజా; **విరోధిశాస్త్రముల్** - విరోధి = శత్రువుల; శాస్త్రముల్ = చదువులు; చెప్పము = చెప్పలేదు; **క్రూరులై** - క్రూరులు = క్రూరమైనవారు; ఐ = అయ్యి; పరులు = ఇతరులు ఎవరును; చెప్పరు = చెప్పలేదు; మీ = మీ యొక్క; **చరణంబులాన** - చరణంబులు = పాదముల; ఆన = మీద వట్టు; **సుమ్మెప్పుడు** - సుమ్ము = సుమా; ఎప్పుడున్ = ఎప్పుడును; మీ = మీ; **కుమారునకునింతయు** - కుమారున్ = పుత్రుని; కున్ = కి; **నైజమనీష** - నైజ = సహజసిద్ధమైన; మనీష = ప్రజ్ఞ, బుద్ధి; **యెవ్వరుం** - ఎవ్వరున్ = ఎవరుకూడ; **జెప్పెడిపాటిగాదు** - చెప్పెడిపాటి = చెప్పగలంతవారు; కాదు = కాదు; **ప్రతిచింతఁదలంపుము** - ప్రతి = విరుగుడు; చింతన్ = ఆలోచన; తలంపుము = విచారింపుము; **నేర్పుకై** - నేర్పు = మంచి నేర్పైన; కై = కోసము; వడిన్ = శీఘ్రమే.

7-177-క.| మిత్రులము = స్నేహితులము; పురోహితులము = ఆచార్యులము; **పాత్రులమేమదియుఁగాక** - పాత్రులము = తగినవారము; అదియుగాక = అంతేకాకుండగ; భార్గవులము = భృగువు వంశపు వారము ; నీ = నీ యొక్క; **పుత్రునినిటువలెఁజేయఁగ** - పుత్రుని = కుమారుని; ఇటు = ఈ; వలెన్ = విధముగ; చేయగన్ = చేయుటకు; **శత్రులమే** - శత్రువులమే = విరోధులమా ఏమి; **దైత్యజలధిచంద్రమ** - దైత్యజలనిధిచంద్రమ = హిరణ్యకశిపుడ {దైత్యజలనిధిచంద్రమ - దైత్య (దానవ) కులమనెడి జలనిధి (సముద్రమునకు) చంద్రమ (చంద్రునివంటివాడు) హిరణ్యకశిపుడు}; వింటే = వింటివా.

7-178-వ.| **అనిన** - అనినన్ = అనగా; **గురునందనుంగోపింపక** - గురునందనున్ = ఆచార్యుని పుత్రులను; కోపింపకన్ = కోపపడక; **దైత్యవల్లభుండుగొడుకునవలోకించి** - దైత్యవల్లభుండు = హిరణ్యకశిపుడు {దైత్యవల్లభుడు - దైత్యులకు వల్లభుడు (భర్త), హిరణ్యకశిపుడు}; కొడుకున్ = పుత్రుని; అవలోకించి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-179-క.| ఒజ్జలు = గురువులు; చెప్పని = చెప్పనట్టి; **యీ** - ఈ = ఇట్టి; మతి = బుద్ధి; **మజ్జాతుఁడవైన** - మత్ = నాకు; జాతుడవు = పుట్టినవాడవు; ఐన = అయిన; **నీకు** - నీ = నీ; కున్ = కు; మఱి = ఇంక; **యెవ్వరిచేనుజ్జాతమయ్యె** - ఎవ్వరి = ఎవరి; చేన్ = వలన; ఉజ్జాతము = పుట్టుట; అయ్యెన్ = జరిగెను; బాలక = పిల్లవాడ; **తజ్జనులంబేరుకొనుము** - తత్ = అట్టి; జనులన్ = వారిని; పేరుకొనుము = చెప్పుము; **తగ** - తగన్ = శీఘ్రమే; నా = నా; మ్రోలన్ = ఎదుట.

7-180-వ.| **అనినఁదండ్రికిఁబ్రహ్లాదుండిట్లనియె** - అనినన్ = అనగా; తండ్రి = తండ్రి; కిన్ = కి; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-181-ఉ.| **అచ్చపుఁజీకటింబడి** - అచ్చపుజీకటిన్ = గాఢాంధకారమునందు; పడి = పడిపోయి; **గృహవ్రతులైన** - గృహవ్రతులు = గృహస్థులు; ఐన = అయినట్టి; **విషయప్రవిష్టులై** - విషయ = ఇంద్రియార్థములలో; ప్రవిష్టులు = లోలురు; ఐ = అయ్యి; **చచ్చుచుఁబుట్టుచున్** - చచ్చుచున్ = చనిపోతూ; పుట్టుచున్ = పుడుతూ; **మరలఁజర్వితచర్వణులైనవారికింజెచ్చరఁబుట్టునే** - మరల = మరల; చర్వితచర్వణులు = తిరిగిచేయువారు {చర్వితచర్వణము - తిన్నదే మరల తినుట }; ఐన = అయిన; వారి = వారి; కిన్ = కి; చెచ్చెఱన్ = శీఘ్రమే; పుట్టునే = కలుగునా ఏమి, కలుగదు; పరులు = ఇతరులు; **చెప్పిననైన** - చెప్పినన్ = చెప్పిన; ఐనన్ = ఐనప్పటికి; **నిజేచ్ఛనైననేమిచ్చిననైనఁగానలకునేఁగిననైన** - నిజేచ్ఛన్ = తనంతటతను; ఐనన్ = అయినను; ఏమి = ఏది; ఇచ్చినన్ = ఇచ్చిన; ఐనన్ = అయినను; కానల = అడవుల; కున్ = కి; ఏగినన్ = వెళ్ళిన; ఐనన్ = అప్పటికిని; **హరిప్రబోధముల్** - హరి = నారాయణుని; ప్రబోధముల్ = జ్ఞానములు.

7-182-ఉ.| **కాననివానినూఁతగొని** - కానని = చూడలేని; వానిన్ = వానిని; ఊతన్ = ఊతముగ; కొని = తీసుకొని; **కాననివాఁడు** - కానని = గుడ్డి; వాడు = వాడు; **విశిష్టవస్తువుల్** - విశిష్ట = శ్రేష్ఠమైన; వస్తువుల్ = వస్తువులను; **గానని** -

కానని = చూడలేని; భంగిఁగర్మములుగైకొని - భంగిన్ = వలె; కర్మములున్ = కర్మలను; కైకొని = చేపట్టి; కొందఱు = కొంతమంది; కర్మబద్ధులై - కర్మ = కర్మలకు; బద్దులు = బధనమైనవారు; ఐ = అయ్యి; కానరు = చూడజాలరు; విష్ణుఁగొందఱటఁగందుఁరకించన - విష్ణున్ = నారాయణుని; కొందఱు = కొంతమంది; అటన్ = అక్కడ; కందురు = పొందెదరు; అకించన = కేవలమైన; వైష్ణవాంఘ్రిసంస్థానరజోభిషిక్తులగు - వైష్ణవ = నారాయణుని; అంఘ్రి = పాదములందు; సంస్థాన = తగిలిన; రజః = ధూళిచేత; అభిషిక్తులు = అభిషేకింపబడినవారు; అగు = అయిన; సంహృతకర్ములు - సంహృత = విడిచిపెట్టిన; కర్ములు = కర్మములుగలవారు; దానవేశ్వరా = హిరణ్యకశిపుడ.

7-183-శా.| శోధింపంబడె = పరిశోధింపబడినవి; సర్వశాస్త్రములు - సర్వ = సమస్తమైన; శాస్త్రములున్ = చదువులును; రక్షోనాథ = రాక్షసరాజా; వేయేటికిన్ - వేయి = అనేకమాటలు; ఏటికిన్ = ఎందులకు; గాథల్ = కథలు; మాధవశేముషీతరణిసాంగత్యంబునంగాక - మాధవ = నారాయణుని; శేముషి = చింత యనెడి; తరణి = నావ; సాంగత్యంబునన్ = సంబంధమువలన; కాక = కాకుండగ; దుర్మేధన్ = దుష్టబుద్ధితో; దాఁటఁగ - దాటగన్ = తరించుటకు; వచ్చునే = అలవియగునా యేమి; సుతవధూమీనోగ్రవాంఛామదక్రోధోల్లోలవిశాలసంసృతిమహాఘోరామితాంభోనిధిన్ - సుత = పిల్లలు; వధూ = పెండ్లాము యనెడి; మీన = జలజంతువులు; ఉగ్ర = తీవ్రమైన; వాంఛ = కోరికలు; మద = గర్వము; క్రోధ = కోపము యనెడి; ఉల్లోల = పెద్ద తరంగములుగల; సంసృతి = సంసారము యనెడి; మహా = గొప్ప; ఘోర = ఘోరమైన; అమిత = కడలేని; అంభోనిధిన్ = సముద్రమును;

7-184-వ.| అని = అని; పలికిన = అనుచున్న; కొడుకును = పుత్రుని; ధిక్కరించి = తిరస్కరించి; మక్కువచేయక - మక్కువ = గారాబము; చేయక = చేయకుండగ; రక్కసులఱేఁడుదన - రక్కసులఱేడు = రాక్షసరాజు; తన = తనయొక్క; తొడలపైనుండనీక - తొడల = తొడల; పైన్ = మీద; ఉండనీక = ఉండనీయక; గొబ్బున - గొబ్బునన్ = వేగముగా; దిగద్రొబ్బి - దిగన్ = దిగిపోవునట్లు; ద్రొబ్బి = పడదోసి; నిబ్బరంబగు - నిబ్బరంబు = మిక్కుటము; అగు = అయిన; కోపంబు = కోపము; దీపింప - దీపింపన్ = జ్వలించుచుండగ; వేఁడిచూపుల - వేడి = వేడి; చూపులన్ = చూపులమ్మట; మింట - మింటన్ = ఆకాశమున; మంటలెగయ - మంటలు = మంటలు; ఎగయన్ = చెలరేగ; మంత్రులంజూచి - మంత్రులన్ = మంత్రులను; చూచి = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-185-శా.| క్రోడంబై - క్రోడంబు = వరహావతారుడు; ఐ = అయ్యి; పినతండ్రిఁజంపెనని - పినతండ్రిన్ = చిన్నాన్నను; చంపెను = చంపేసెను; అని = అని; తాఁగ్రోధించి - తాన్ = తను; క్రోధించి = కోపముపెంచుకొని; చిత్తంబులో - చిత్తంబు = మనసు; లోన్ = లోనుండి; వీడంజేయఁడు - వీడన్ = దూరము; చేయడు = చేయడు; బంటుభంగి - బంటు = సేవకుని; భంగిన్ = వలె; హరికిన్ - హరి = నారాయణుని; కిన్ = కి; విద్వేషికిన్ - విద్వేషి = విరోధి; కిన్ = కి; భక్తుఁడై - భక్తుడు = భక్తుడు; ఐ = అయ్యి; యోడండక్కట - ఓడండు = సిగ్గుపడడు; అక్కట = అయ్యో; ప్రాణవాయువులు = ప్రాణవాయువులకు; వీఁడొప్పించుచున్నాఁడు - వీడు = ఇతడు; ఒప్పించుచున్నాడు = నొప్పికలుగజేయుచున్నాడు;

నాతోడన్ - నా = నా; తోడన్ = తోటి; వైరముపట్టెనిట్టి - వైరము = పగ; పట్టెన్ = పట్టెను; ఇట్టి = ఇలాంటి; జనకద్రోహిన్ - జనక = తండ్రికి; ద్రోహిన్ = ద్రోహముచేయువానిని; మహింగంటిరే - మహిన్ = నేలపైన; కంటిరే = ఎక్కడైనా చూసేరా.

7-186-వ.| అని = అని; రాక్షసులనీక్షించి - రాక్షసులన్ = రాక్షసులను; ఈక్షించి = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-187-శా.| పంచాబ్దంబులవాఁడు - పంచ = ఐదు (5); అబ్దంబుల = సంవత్సరములవయసు; వాడు = వాడు; తండ్రినగు - తండ్రి = తండ్రి; అగు = అయిన; నా = నా; పక్షంబు - పక్షంబున్ = మతమును; నిందించి = నిందించి; యత్కించిద్భీతియు - యత్ = ఏ; కించిత్ = కొంచముయైన; భీతిన్ = భయము; లేక = లేకుండగ; విష్ణునహితుంగీర్తించుచున్నాఁడు - విష్ణున్ = నారాయణుని; అహితున్ = విరోధిని; కీర్తించుచున్నాడు = స్తుతించుచున్నాడు; వల్దంచుంజెప్పిన - వల్దు = వద్దు; అంచున్ = అనుచు; చెప్పినన్ = చెప్పినపప్పటికి; మానఁడంగమునఁబుత్రాకారతన్ - మానండు = మానివేయడు; అంగమునన్ = దేహములో; పుత్ర = కుమారుని; వ్యాధి - ఆకారతన = రూపుతో; జన్మించెన్ = పుట్టెను; వీని = ఇతని; వధించి = చంపి; రండు = రండి; దనుజుల్ = రాక్షసులారా; మీమీ = మీయొక్క; పటుత్వంబులన్ = బలముకొలది.

7-188-శా.| అంగవ్రాతములోఁజికిత్సకుఁడు - అంగ = అవయవముల; వ్రాతము = సముదాయము; లోన్ = అందు; చికిత్సకుడు = వైద్యుడు; దుష్టాంగంబు - దుష్ట = పాడైన; అంగంబున్ = అవయమును; ఖండించి = కత్తిరించివేసి; శేషాంగశ్రేణికి - శేష = మిగిలిన; అంగ = అవయవముల; శ్రేణి = సముదాయమున; కిన్ = కు; రక్షచేయు - రక్ష = శుభమును; చేయు = చేసెడి; క్రియనీ - క్రియన్ = విధముగ; ఈ = ఈ; యజ్ఞంగులద్రోహి - అజ్ఞన్ = తెలివితక్కువానిని; కుల = వంశమునకు; ద్రోహిన్ = ద్రోహముచేయువానిని; దుస్సంగుంగేశవపక్షపాతినధముంజంపించి - దుస్సంగున్ = చెడుసావాసముచేయువానిని; కేశవ = నారాయణుని {కేశవుడు - కేశి యను రాక్షసుని సంహరించినవాడు , విష్ణువు}; పక్షపాతిన్ = ఒకపక్షమువహించువాని; అధమున్ = నీచుని; చంపించి = సంహరింపజేసి; వీరవ్రతోత్తుంగఖ్యాతిఁజరించెదంగులము - వీర = శౌర్యవంతమైన; వ్రత = కార్యములనుచేసెడినిష్ఠచే; ఉత్తుంగ = అత్యధికమైన; ఖ్యాతిన్ = కీర్తితో; చరించెదన్ = తిరిగెదను; కులము = వంశము; నిర్దోషంబుగావించెదన్ - నిర్దోషము = కళంకములేనిదిగా; కావించెదన్ = చేసెదను.

7-189-క.| హంతవ్యుఁడు - హంతవ్యుడు = చంపదగినవాడు; రక్షింపను = కాపాడుటకు; మంతవ్యుఁడుగాడు - మంతవ్యుడు = యోచింపదగినవాడు; కాడు = కాడు; యముని = యముడి యొక్క; మందిరమునకున్ - మందిరమున్ = ఇంటి; కున్ = కి; గంతవ్యుఁడు - గంతవ్యుడు = పోదగినవాడు; వధమునకుపరంతవ్యుండనక - వధమున్ = చంపుట; కున్ = కు; ఉపరంతవ్యుడు = మానదగినవాడు; అనక = అనకుండగ; చంపిరండీ - చంపి = సంహరించి; రండి = రండి; ఈ = ఈ; పడుచున్ - పడచున్ = పిల్లవానిని.

7-190-వ.| అని = అని; **దానవేంద్రుండానతిచ్చిన** - దానవేంద్రుండు = రాక్షసరాజు; ఆనతిచ్చినన్ = ఆజ్ఞాపించగా; **వాఁడికోఱలుగల** - వాడి = పదునైన; కోఱలు = కోరలు; కల = కలిగిన; రక్కసులు = రాక్షసులు; పెక్కండ్రు = అనేకులు; **శూలహస్తులై** - శూల = శూలమును; హస్తులు = చేతులోధరించినవారు; ఐ = అయ్యి; **వక్త్రంబులుదెఱచికొని** - వక్త్రంబులు = నోళ్ళు; తెఱచికొని = తెరుచుకొని; **యుబ్బి** - ఉబ్బి = పొంగిపోతూ; **బొబ్బలిడుచు** - బొబ్బలు = అరుపులు; ఇడుచున్ = పెడుతూ; **ధూమసహితదావదహనంబునుంబోలెదామ్రసంకాశంబులయిన** - ధూమ = పొగతో; సహిత = కూడిన; దావదహనంబునన్ = కారుచిచ్చును; పోలెన్ = వలె; తామ్ర = రాగితో; సంకాశంబులు = పోల్చదగినట్టి; **కేశంబులు** - కేశంబులున్ = శిరోజములు; **మెఱయ** - మెఱయన్ = మెరుస్తుండగా; **ఖేదనచ్ఛేదనవాదంబులుజేయుచు** - ఖేదన = కొట్టండి అనెడి; ఛేదన = నరకండి అనెడి; వాదంబులున్ = అరుపులు; చేయుచున్ = పెడుతూ.

7-191-ఉ.| **బాలుఁడు** - బాలుడు = చిన్నపిల్లవాడు; **రాచబిడ్డఁడు** - రాచబిడ్డడు = రాకుమారుడు; **కృపాళుఁడు** - కృపాళుడు = దయగలవాడు; **సాధుఁడు** - సాధుడు = మెత్తనిస్వభావముగలవాడు; **లోకమాన్యసంశీలుఁడు** - లోక = లోకులచే; మాన్య = మన్నింపదగిన; శీలుడు = వర్తనగలవాడు; **వీఁడవధ్యుఁడని** - వీడు = ఇతడు; అవధ్యుడు = చంపదగినవాడుకాడు; అని = అని; చిక్కక = వెరవక; స్రుక్కక = భయపడక; **క్రూరచిత్తులై** - క్రూర = భయంకరమైన; చిత్తులు = మనసుగలవారు; ఐ = అయ్యి; **శూలములందదంగముల** - శూలములన్ = శూలములతో; తత్ = అతని; అంగములన్ = అవయవములను; **సుస్థిరులై** - సుస్థిరులు = బాగానిలకడగలవారు; ఐ = అయ్యి; **ప్రహరించిరుగ్రవాచాలతనందఱున్** - ప్రహరించిరి = కొట్టిరి; ఉగ్ర = భీకరమైన; వాచాలతన్ = వాగుడుతో; అందఱున్ = అందరును; **దివిజశత్రుఁడు** - దివిజశత్రుడు = రాక్షసుడు; **వల్దనఁడయ్యె** - వల్దు = వద్దు; అనడు = అనకుండెడివాడు; అయ్యెన్ = అయ్యెను; భూవరా = రాజా.

7-192-చ.| పలువురు = అనేకులు; దానవుల్ = రాక్షసులు; **పొడువ** - పొడువన్ = పొడవగా; బాలుని = పిల్లవాని; దేహము = శరీరము; **లేశమాత్రమున్** - లేశ = కొంచపు; మాత్రమున్ = మాత్రమైనను; ఒలియదు = ఒరసికొనిపోదు, చిట్లదు; లోపలన్ = లోపలనుంచి; **రుధిరముబ్బదు** - రుధిరము = రక్తము; ఉబ్బదు = పొంగదు; కందదు = కందిపోదు; **శల్యసంఘమున్** - శల్య = ఎముకల; సంఘమున్ = గూడు; నలియదు = నలిగిపోదు; **దృష్టివైభవము** - దృష్టి = చూపులలోని; వైభవము = మెరుపు; నష్టముగాదు = తగ్గిపోదు; **ముఖేందుకాంతియుంబొలియదు** - ముఖ = మోము యనెడి; ఇందు = చంద్రుని; కాంతియున్ = ప్రకాశము; పొలియదు = నశింపదు; **నూతనశ్రమము** - నూతన = కొత్తగ; శ్రమము = అలసట; పుట్టదు = కలగదు; పట్టదు = చెందదు; దీనభావమున్ = భీరుత్వమును.

7-193-ఉ.| **తన్ను** - తన్నున్ = తనను; నిశాచరుల్ = రాక్షసులు {నిశాచరులు - నిశ (రాత్రి) యందు చరులు (తిరుగువారు), రాక్షసులు}; **పొడువ** - పొడువన్ = పొడవగా; **దైత్యకుమారుఁడు** - దైత్య = రాక్షస; కుమారుడు = బాలుడు; **మాటిమాటికో** - మాటిమాటికిన్ = అస్తమాను {మాటిమాటికి - ప్రతిమాటకు, అస్తమాను}; ఓ = ఓ; పన్నగశాయి = హరి {పన్నగశాయి - పన్నగ (శేషసర్పము) పైనశాయి(శయనించువాడు), విష్ణువు}; **యో** - ఓ = ఓ ; దనుజభంజన = హరి {దనుజభంజనుడు - దనుజ

(రాక్షసులను) భంజనుండు (సంహరించువాడు), విష్ణువు}; యో - ఓ = ఓ ; జగదీశ = హరి {జగదీశుడు - జగత్ (విశ్వమంతటకు) ఈశుడు (ప్రభువు), విష్ణువు}; యో - ఓ = ఓ ; మహాపన్నశరణ్య = హరి {మహాపన్నశరణ్యుడు - మహా (గొప్ప) ఆపన్న (ఆపదలను పొందినవారికి) శరణ్యుడు (శరణమునిచ్చువాడు) విష్ణువు}; యో - ఓ = ఓ ; నిఖిలపావన = హరి {నిఖిలపావనుడు - నిఖిల (సమస్తమును) పావనుడు (పవిత్రముజేయువాడు) , విష్ణువు}; యంచు - అంచున్ = అనుచు; నుతించుఁగాని - నుతించున్ = కీర్తించును; కాని = అంతే కాని; తాఁగన్నుల - తాన్ = తను; కన్నులన్ = కళ్ళమ్మట; నీరుదేఁడు - నీరు = కన్నీరు; తేడు = తీసుకురాడు; భయకంపసమేతుఁడుగాఁడు - భయ = భయముచే; కంప = వణుకు; సమేతుడు = తోకూడినవాడు; కాడు = కాడు; భూవరా = రాజా {భూవర - భూమికి వరుడు(భర్త), రాజు}.

7-194-ఉ.| పాఱఁడు - పాఱడు = పారిపోడు; లేచి = లేచిపోయి; దిక్కులకు - దిక్కుల్ = దూరప్రదేశములు; కున్ = కు; బాహువులొడ్డఁడు - బాహువులు = చేతులు; ఒడ్డడు = అడ్డము పెట్టడు; బంధురాజిలోఁదూఱఁడు - బంధు = చుట్టముల; రాజి = సంఘము; లోన్ = లోకి; దూఱడు = ప్రవేశింపడు; ఘోరకృత్యమని - ఘోర = ఘోరమైన; కృత్యము = కార్యము, పని; అని = అనుచు; దూఱఁడు - దూఱడు = తిట్టడు; తండ్రిని = తండ్రిని; మిత్రవర్గముంజీరఁడు - మిత్ర = స్నేహితుల; వర్గమున్ = సమూహమును; చీరడు = పిలువడు; మాతృసంఘము - మాతృ = తల్లుల; సంఘము = సమూహము; వసించు = ఉండెడి; సువర్ణగృహంబులోనికిందాఱఁడు - సువర్ణ = బంగారు; గృహంబు = ఇంటి; లోని = లోపలి; కిన్ = కి; తాఱడు = దాగికొనడు; కావరే = కాపాడండి; యనఁడు - అనడు = అనడు; తాపమునొందఁడు - తాపమున్ = సంతాపమును; ఒందడు = పొందడు; కంటగింపఁడున్ - కంటగింపడున్ = ద్వేషముచూపడు.

7-195-వ.| ఇట్లు = ఈ విధముగ; సర్వాత్మకంబై - సర్వాత్మకంబు = అఖిలముతానేయైనది; ఐ = అయ్యి; యిట్టిదట్టిదని - ఇట్టిదట్టిది = ఇలాంటిది అలాంటిది ; అని = అని; నిర్దేశింపరాని = చెప్పలేనట్టి; పరబ్రహ్మంబుదానయై - పరబ్రహ్మంబు = పరబ్రహ్మము; తాన = తానే; ఐ = అయ్యి; యమ్మహావిష్ణుని - ఆ = ఆ; మహా = గొప్ప; విష్ణుని = నారాయణుని {విష్ణువు - (విశ్వమంతట) వ్యాపించినవాడు , హరి}; యందుఁజిత్తంబుజేర్చి - అందున్ = అందు; చిత్తంబు = మనస్సును; చేర్చి = లగ్నముచేసి; తన్మయుండయి - తన్మయుండు = మయమరచినవాడు; అయి = అయ్యి; పరమానందంబునంబొంది - పరమ = అత్యధికమైన, సర్వాతీతమైన; ఆనందంబునన్ = ఆనందమును; పొంది = పొంది; యున్న - ఉన్న = ఉన్నట్టి; ప్రహ్లాదుని = ప్రహ్లాదుని; యందు - అందున్ = ఎడల; రాక్షసేంద్రుండుదన - రాక్షసేంద్రుండు = రాక్షసరాజు; తన = తన; కింకరులచేతంజేయించుచున్న - కింకరుల = సేవకుల; చేతన్ = చేత; చేయించుచున్న = చేయిస్తున్నట్టి; మారణకర్మంబులు - మారణ = చంపెడి; కర్మంబులు = కార్యములు, పనులు; పాపకర్ముని - పాప = పాపపు; కర్ముని = పనులుచేయువారి; యందుఁబ్రయుక్తంబులైన - అందున్ = ఎడల; ప్రయుక్తంబులు = ప్రయోగింపబడినవి; ఐన = అయిన; సత్కారంబులుంబోలె - సత్కారంబులున్ = ఉపకారములను; పోలెన్ = వలె; విఫలంబులగుటంజూచి - విఫలంబులు = వ్యర్థములు; అగుటన్ = అగుట; చూచి = చూసి.

7-196-ఉ.| శూలములన్ = శూలములతో; నిశాచరులు = రాక్షసులు; స్రుక్కక = వెనుదీయక; **దేహము** - దేహమున్ = శరీరమును; **నిగ్రహింపఁగా** - నిగ్రహింపగాన్ = దండింపగా, పొడవగా; **బాలుఁడు** - బాలుడు = పిల్లవాడు; **నేలపైఁబడఁడు** - నేల = భూమి; పైన్ = మీద; పడడు = పడిపోడు; **పాఱఁడు** - పాఱడు = పరిగెట్టడు; **చావఁడు** - చావడు = మరణించడు; **తండ్రినైన** - తండ్రిన్ = తండ్రిని; ఐన = అయిన; నా = నా; **పాలికి** - పాలి = వద్ద; కిన్ = కు; వచ్చి = వచ్చి; చక్రధరు = నారాయణుని; **పక్షము** - పక్షమున్ = పక్షమును; **మానితినంచుఁబాదముల్** - మానితిన్ = విడిచితిని; అంచున్ = అనుచు; పాదముల్ = కాళ్ళను; ఫాలము = నుదురు; **నోఁక** - నోకన్ = తగులునట్లు; **మ్రొక్కఁడనపాయతనొందుటకేమి** - మ్రొక్కడు = నమస్కరింపడు; అనపాయతన్ = ఆపదలులేకపోవుట; కున్ = కు; ఏమి = ఏమిటి; హేతువో = కారణమో.

7-197-వ.| అని = అని; శంకించుచు = అనుమానపడుతూ.

7-198-సీ.| ఒకమాటు = ఒకమారు; **దిక్కుంభియూథంబుఁదెప్పించి** - దిక్కుంభి = దిగ్గజముల {అష్టదిగ్గజములు - 1ఐరావతము 2పుండరీకము 3వామనము 4కుముదము 5అంజనము 6పుష్పదంతము 7సార్వభౌమము 8సుప్రతీకము అనెడి అష్టదిక్కులందలి దివ్యమైన ఏనుగులు }; యూథంబున్ = గుంపును; తెప్పించి = తెప్పించి; కెరలి = చెలరేగి; **డింభకునిఁద్రొక్కింపఁబంపునొకమాటు** - డింభకుని = బాలుని; త్రొక్కింపన్ = తొక్కించుటకు; పంపున్ = పంపించును; ఒకమాటు = ఒకమారు; **విషభీకరోరగశ్రేణులగడువడినర్భకుఁగఱవఁబంపునొకమాటు** - విష = విషముగలిగిన; భీకర = భయప్రదమైన; ఉరగ = పాముల; శ్రేణులన్ = వరుసలను; కడు = మిక్కిలి; వడిన్ = తీవ్రముగా; అర్భకున్ = బాలుని; కఱవన్ = కాటువేయుటకు; పంపున్ = పంపించును; ఒకమాటు = ఒకమారు; **హేతిసంఘోగ్రానలములోన** - హేతి = మంటల; సంఘ = సమూహముతో; ఉగ్ర = భయంకరమైన; అనలము = అగ్ని; లోనన్ = లోనికి; **విసరి** - విసిరి = విసిరేసి; **కుమారుని** - కుమారునిన్ = పుత్రుని; **ప్రేయఁబంపునొకమాటు** - ప్రేయన్ = కాల్చివేయుటకు; పంపున్ = పంపించును; ఒకమాటు = ఒకమారు; **కూలంకషోల్లోలజలధిలో** - కూలన్ = గట్టులను, చెలియలికట్టలను; కష = ఒరుసుకొనెడి; ఉల్లోల = పెద్ద అలలుగల; జలధి = సముద్రము; లోన్ = అందు; మొత్తించి = కొట్టించి; **శాబకు** - శాబకున్ = బాలుని; **ముంపఁబంపు** - ముంపన్ = ముంచివేయుటకు; పంపున్ = పంపించును.

7-198.1-ఆ.| **విషముఁబెట్టఁబంపు** - విషమున్ = విషమును; పెట్టన్ = పెట్టుటకు; పంపున్ = పంపించును; **విదళింపఁగాఁబంపు** - విదళింపగాన్ = చీల్చివేయుటకు; పంపున్ = పంపించును; **దొడ్డకొండచఱులఁద్రోయఁబంపుఁబట్టి** - దొడ్డ = పెద్ద; కొండచఱులన్ = కొండకొనలనుండి; త్రోయన్ = తోసివేయుటకు; పంపున్ = పంపించును; పట్టి = పట్టుకొని; **కట్టఁబంపు** - కట్టన్ = కట్టివేయుటకు; పంపున్ = పంపించును; **బాధింపఁగాఁబంపు** - బాధింపగాన్ = పీడించుటకు; పంపున్ = పంపించును; **బాలుఁగినిసి** - బాలున్ = పిల్లవానిని; కినిసి = కినికి వహించి; **దనుజపాలుఁడధిప** - దనుజపాలున్ = రాక్షసరాజు; అధిప = రాజా.

7-199-సీ.| **ఒకవేళనభిచారహోమంబు** - ఒకవేళ = ఒకసమయమున; అభిచార = మారణ, శ్యేనయాగాది; హోమంబు = హోమములను; **చేయించునొకవేళనెండలనుండఁబంచునొకవేళ** - చేయించున్ = చేయించును; ఒకవేళ = ఒకసమయమున; ఎండలన్ = ఎండలలో; ఉండన్ = ఉండుటకు; పంచున్ = పంపించును; ఒకవేళ = ఒకసమయమున; **వానలనుపహతినొందించునొకవేళ** - వానలన్ = వానలలో; ఉపహతిన్ = ఉంచబడుటను; ఒందించున్ = పొందించును; ఒకవేళ = ఒకసమయమున; **రంధ్రంబులుక్కఁబట్టునొకవేళఁదనమాయనొదవించి** - రంధ్రంబుల్ = నవరంధ్రములు; ఉక్కన్ = ఊపిరిసలపకుండగ; పట్టున్ = పట్టుకొనును; ఒకవేళ = ఒకసమయమున; తన = తన యొక్క; మాయన్ = మాయను; ఒదవించి = కలిగించి; **బెగడించునొకవేళ** - బెగడించున్ = భయపెట్టును; ఒకవేళ = ఒకసమయమున; **మంచుననొంటి** - మంచునన్ = మంచునందు; ఒంటిన్ = ఒంటరిగా; **నిలుపునొకవేళఁబెనుగాలికున్ముఖుఁగావించునొకవేళఁబాఁతించునుర్విఁ** - నిలుపున్ = నిలబెట్టును; ఒకవేళ = ఒకసమయమున; పెనుగాలి = పెనుగాలి; కిన్ = కి; ఉన్ముఖున్ = ఎదురుగానుండువాని; కావించున్ = చేయును; ఒకవేళ = ఒకసమయమున; పాతించున్ = పాతిపెట్టించును; ఉర్విన్ = మట్టి; **యందు** - అందున్ = లో.

7-199.1-తే.| **నీరునన్నంబునిడనీక** - నీరున్ = నీళ్ళు; అన్నంబున్ = ఆహారము; ఇడనీక = ఇవ్వనీయకుండగ; **నిగ్రహించుగశలనడిపించు** - నిగ్రహించున్ = ఆపించును; కశలన్ = కొరడాలతో; అడిపించున్ = కొట్టించును; **ఉవ్వించు** - ఉవ్వించున్ = మీదకు విసిరించును; **గండశిలల** - గండశిలలన్ = గండరాళ్ళతో; **గదల** - గదలన్ = గదలతో; **ప్రేయించు** - ప్రేయించున్ = బాదించును; **వేయించు** - వేయించున్ = వేయించును; **ఘనశరములఁగొడుకునొకవేళనమరారి** - ఘన = పెద్ద; శరములన్ = బాణములతో; కొడుకున్ = కొడుకును; ఒకవేళ = ఒకసమయమున; అమరారి = రాక్షసుడు {అమరారి - అమరుల (దేవతలయొక్క) అరి (శత్రువు), రాక్షసుడు}; క్రోధి = కోపముగలవాడు; **యగుచు** - అగుచు = అగుచు.

7-200-వ.| **మఱియుననేక** - మఱియున్ = ఇంకను; అనేక = అనేకమైన; **మారణోపాయంబులఁబాపరహితుండైన** - మారణ = చంపెడి; ఉపాయంబులన్ = ఉపాయములతో; పాప = పాపము; రహితుండు = లేనివాడు; ఐన = అయిన; పాపని = బాలుని; **రూపుమాపలేక** - రూపుమాపన్ = చంపివేయ; లేకన్ = అలవికాక; **యేకాంతంబున** - ఏకాంతంబునన్ = ఒంటరిగా; **దురంతచింతాపరిశ్రాంతుండయి** - దురంత = దాటరాని; చింతా = వగపుచేత; పరిశ్రాంతుండు = అలసినవాడు; అయి = అయ్యి; **రాక్షసేంద్రుండుదన** - రాక్షసేంద్రుండు = రాక్షసరాజు; తన = తన యొక్క; **మనంబున** - మనంబునన్ = మనసులో.

7-201-ఉ.| **ముంచితి** - ముంచితిని = ముంచవేసితిని; వార్ధులన్ = సముద్రములలో; **గదల** - గదలన్ = గదలతో; **మొత్తితి** - మొత్తితిన్ = మొత్తాను; **శైలతటంబులందు** - శైల = పర్వత; తటంబుల్ = చరియల; అందున్ = అందునుండి; **ద్రొబ్బించితి** - ద్రొబ్బించితిన్ = తోయింపించేను; **శస్త్రరాజిఁబొడిపించితి** - శస్త్ర = కత్తుల; రాజిన్ = అనేకముచే; పొడిపించితిన్ = పొడిపించేను; **మీఁదనిభేంద్రపంక్తి** - మీఁదన్ = శరీరము పైకి; ఇభ = ఏనుగులలో; ఇంద్ర = గొప్పవాని;

పంక్తిన్ = గుంపుచేత; **ఱొప్పించితి** - ఱొప్పించితిన్ = తొక్కించితిని; **ధిక్కరించితి** - ధిక్కరించితిన్ = బెదిరించితిని; **శపించితి** - శపించితిని = తిట్టితిని; **ఘోరదవాగ్నులందుఁద్రోయించితిఁబెక్కుపాట్లనలయించితిఁజావఁడిదేమి** - ఘోర = భయంకరమైన; దవాగ్నులు = కార్చిచ్చులు; అందున్ = లో; త్రోయించితిన్ = తోయించితిని; పెక్కు = అనేకమైన; పాట్లన్ = బాధలచే; అలయించితిన్ = కష్టపెట్టితిని; చావడు = చనిపోడు; ఇది = ఇది; ఏమి = ఏమి; చిత్రమో = వింతయోకదా.

7-202-చ.| **ఎఱుఁగఁడు** - ఎఱుగడు = తెలిసినవాడుకాడు; **జీవనౌషదములెవ్వరు** - జీవన = మరణించకుండెడి; ఔషదములు = మందులను; ఎవ్వరున్ = ఎవరుకూడ; భర్తలు = రక్షించువారు; లేరు = లేరు; **బాధలందఱలఁడు** - బాధలన్ = కష్టములకు; తఱలడు = చలించడు; **నైజతేజమునఁదథ్యము** - నైజ = స్వాభావిక; తేజమునన్ = తేజస్సుతో; తథ్యము = నిశ్చయముగా; జాడ్యము = జడ్డుదనము; లేదు = లేదు; మిక్కిలిన్ = పెద్దగ; **మెఱయుచునున్నవాఁడొకనిమేషము** - మెఱయుచున్ = ప్రకాశించుచు; ఉన్నవాడు = ఉన్నాడు; ఒక = ఒక; నిమేషమున్ = కొద్దిసమయమైనా; **దైన్యమునొందఁడింకనే** - దైన్యమున్ = దీనతను; ఒందడు = పొందడు; ఇంకన్ = ఇంకా; ఏ = ఎలాంటి; **తెఱఁగునఁద్రుంతు** - తెఱగునన్ = విధానములను; త్రుంతున్ = చంపగలను; **వేసరితి** - వేసరితిన్ = విసిగిపోతిని; దివ్యము = చాలాగొప్పది; వీని = ఇతని; **ప్రభావమెట్టిదో** - ప్రభావము = మహిమ; ఎట్టిదో = ఎలాంటిదో కదా.

7-203-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; తొల్లి = పూర్వము; **శునశ్శేఫుండను** - శునశ్శేఫుండు = శునశ్శేపుడు; అను = అనెడి; **మునికుమారుండుదండ్రిచేత** - ముని = మునుల; కుమారుండు = పుత్రుడు; తండ్రి = తండ్రి; చేతన్ = వలన; **యాగపశుత్వంబునకు** - యాగ = యజ్ఞమునకైన; పశుత్వంబున్ = బలిపశువు అగుట; కున్ = కు; **దత్తుండయి** - దత్తుండు = ఇయ్యబడినవాడు; అయి = అయ్యి; **తండ్రి** - తండ్రిన్ = తండ్రిని; **తనకునపకారియని** - తన = తన; కున్ = కు; అపకారి = హాని చేసినవాడు; అని = అని; **తలంపకబ్రదికినచందంబున** - తలపకన్ = భావించకుండగ; బ్రదికిన = ఆపదనుండి బయటపడిన; చందంబునన్ = విధముగ.

7-204-క.| **ఆగ్రహమునఁనేఁజేసిన** - ఆగ్రహమునన్ = కోపముతో; నేన్ = నేను; చేసిన = చేసినట్టి; నిగ్రహములు = దండనములు; **పరులతోడ** - పరుల = ఇతరుల; తోడన్ = తోటి; **సెఱినొకనాఁడున్** - సెఱిన్ = వక్రతతో; ఒక = ఒక; నాడున్ = రోజునకూడ; **విగ్రహములనుచుఁబలుకఁడనుగ్రహములుగా** - విగ్రహములు = విరోధములుగా; పలుకడు = చెప్పడు; అనుగ్రహములు = సత్కారములు; కాన్ = అయినట్లు; **స్మరించునొవ్వఁడు** - స్మరించున్ = తలచును; నొవ్వడు = బాధపడడు; **మదిలోన** - మది = మనసు; లోన = లోపల.

7-205-వ.| కావున = అందుచేత; **వీఁడు** - వీడు = ఇతడు; **మహాప్రభావసంపన్నుండు** - మహా = గొప్ప; ప్రభావ = మహిమయనెడి; సంపన్నుడు = సంపదగలవాడు; **వీనికెందును** - వీని = ఇతని; కిన్ = కి; ఎందున్ = ఎక్కను; భయంబు = భయము; లేదు = లేదు; **వీనితోడి** - వీని = ఇతని; తోడి = తోటి; **విరోధంబునందనకు** - విరోధంబునన్ = శత్రుత్వముతో; తన = తన; కున్ = కు; **మృత్యువు** - మృత్యువు = మరణము; **సిద్ధించునని** - సిద్ధించును = కలుగును; అని = అని; నిర్ణయించి = నిశ్చయించుకొని; **చిన్నఁబోయి** - చిన్నబోయి = చిన్నతనముపడి; **ఖిన్నుండై** - ఖిన్నుండు = దుఃఖించువాడు; ఐ = అయ్యి; **ప్రసన్నుండుగాక** - ప్రసన్నుండు = సంతోషముగలవాడు; కాక = కాకుండగ; **క్రిందుజూచుచు** - క్రిందు = కిందకు, నేలచూపులు; చూచుచున్ = చూచుచు; **విషణ్ణుండై** - విషణ్ణుండు = విచారపడువాడు; ఐ = అయ్యి; చింతనంబుజేయుచున్న = ఆలోచించుతున్న; **రాజునకు** - రాజున్ = రాజున; కున్ = కు; **మంతనంబునఁజండామార్కులిట్లనిరి** - మంతనంబునన్ = సంప్రదింపులలో; చండామార్కులు = చండామార్కులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి;

7-206-శా.| **శుభ్రఖ్యాతివి** - శుభ్ర = పరిశుద్ధమైన; ఖ్యాతివి = కీర్తిగలవాడవు; నీ = నీ యొక్క; ప్రతాపము = పరాక్రమము; **మహాచోద్యంబు** - మహా = గొప్ప; చోద్యము = చిత్రము; దైత్యేంద్ర = రాక్షసరాజ; **రోషభ్రూయుగ్మవిజృంభణంబున** - రోష = క్రోధముతోకూడిన; భ్రూ = కనుబొమలు; యుగ్మ = జంట యొక్క; విజృంభణంబునన్ = విప్పారుటవలన; **దిగీశవ్రాతముంబోరులన్** - దిగీశ = దిక్పాలకుల {దిక్పాలురు - 1ఇంద్రుడు 2అగ్ని 3యముడు 4నిరృతి 5వరుణుడు 6వాయువు 7కుబేరుడు 8ఈశానుడు}; వ్రాతము = సమూహమునుకూడ; **విభ్రాంతంబుగఁజేసి** - విభ్రాజితంబుగన్ = కలతపడినదిగ; చేసి = చేసి; **యేలితిగదా** - ఏలితి = పాలించితివి; కదా = కదా; **విశ్వంబు** - విశ్వంబున్ = జగత్తును; **వీఁడెంత** - వీడు = ఇతడు; ఎంత = ఏపాటివాడు; **యీ** - ఈ = ఇట్టి; **దభ్రోక్తుల్** - దభ్ర = అల్పపు; ఉక్తులు = పలుకులు; **గుణదోషహేతువులు** - గుణ = సుగుణములకు; దోష = దోషమునుకలుగుటకు; హేతువులు = కారణములు; **చింతంబొంద** - చింతన్ = విచారమున; పొందన్ = పడుట; **నీకేటికిన్** - నీ = నీ; కున్ = కు; ఏటికిన్ = ఎందుకు.

7-207-శా.| **వక్రుండైన** - వక్రుండు = వంకరబుద్ధిగలవాడు; ఐన = అయిన; జనుండు = వాడు; **వృద్ధగురుసేవంజేసి** - వృద్ధ = పెద్దలను; గురు = గురువులను; సేవన్ = సేవించుట; చేసి = చేసి; **మేధానయోపక్రాంతిన్** - మేధస్ = బుద్ధి; నయః = నీతి; ఉపక్రాంతిన్ = ప్రారంభమగుటచేత; విలసిల్లు = ప్రకాశించును; **మీఁదట** - మీదటన్ = ఆ పైన; **వయఃపాకంబుతో** - వయః = వయస్సు; పాకంబు = పరిపక్వమగుట; తోన్ = తో; బాలకున్ = పిల్లవానిని; **శక్రద్వేషణబుద్ధుఁజేయుము** - శక్ర = ఇంద్రుని; ద్వేషణ = ద్వేషించెడి; బుద్ధున్ = బుద్ధిగలవానిని; చేయుము = చేయుము; **మదింజాలింపుమీ** - మదిన్ = మనసున; చాలింపుము = ఆపుము; ఈ = ఈ; రోషమున్ = క్రోధమును; శుక్రాచార్యులు = శుక్రాచార్యులు; **వచ్చునంతకితఁడున్** - వచ్చున్ = వచ్చెడి; అంత = సమయమున; కున్ = కు; ఇతడున్ = ఇతడుకూడ; **సుశ్రీయుతుండయ్యెడున్** - సు = మంచితనము యనెడి; శ్రీ = సంపద; యుతుండు = కలవాడు; అయ్యెడున్ = కాగలడు.

7-208-వ.| అని = అని; గురుపుత్రులు = చండామార్కులు {గురుపుత్రులు - శుక్రాచార్యుని కుమారులు, చండామార్కులు}; పలికిన - పలికినన్ = చెప్పగా; రాక్షసేశ్వరుండు = రాక్షసరాజు; గృహస్థులైన - గృహస్థులు = వివాహమైనవారు; ఐన = అయినట్టి; రాజులకునుపదేశింపఁదగిన - రాజుల్ = రాజుల; కున్ = కు; ఉపదేశింపన్ = తెలుపుటకు; తగిన = అర్హమైన; ధర్మార్థకామంబులు = ధర్మార్థకామములను; ప్రహ్లాదునకునుపదేశింపుఁడని - ప్రహ్లాదున్ = ప్రహ్లాదున; కున్ = కు; ఉపదేశింపుడు = తెలియజెప్పండి; అని = అని; యనుజ్ఞజేసిన - అనుజ్ఞ = ఆనుమతి; చేసినన్ = ఇవ్వగా; వారునతనికిఁద్రివర్గంబునుపదేశించిననతండు - వారున్ = వారుకూడ; అతని = అతని; కిన్ = కి; త్రివర్గంబున్ = ధర్మార్థకామములను; ఉపదేశించిన = చెప్పగా; అతండు = అతడు; రాగద్వేషంబులచేత - రాగ = అనురాగము; ద్వేషంబుల = విరోధముల; చేతన్ = వలన; విషయాసక్తులైనవారలకు - విషయ = ఇంద్రియార్థములందు; ఆసక్తులు = ఆసక్తిగలవారు; ఐన = అయిన; వారల = వారి; కిన్ = కి; గ్రాహ్యంబులైన - గ్రాహ్యంబులు = గ్రహింపదగినవి; ఐన = అయిన; ధర్మార్థకామంబులుఁదనకునగ్రాహ్యంబులనియును - ధర్మార్థకామంబులు = ధర్మార్థకామములు; తన = తన; కున్ = కు; అగ్రాహ్యంబులు = గ్రహింపదగినవి కాదు; అనియున్ = అని; వ్యవహార = వ్యవహారముల; ప్రసిద్ధికొఱకైన - ప్రసిద్ధి = మిక్కిలి సిద్ధించుట; కొఱకు = కోసము; ఐన = అయిన; భేదంబుగాని - భేదంబు = భేదములే; కాని = తప్పించి; యాత్మభేదంబు - ఆత్మన్ = వానిలో; భేదంబు = భేదము; లేదనియునునర్థంబుల - లేదు = లేదు; అనియున్ = అని; అనర్థంబులన్ = ప్రయోజనములుకానివాని; యందర్థకల్పన - అందున్ = లో; అర్థ = ప్రయోజనములను; కల్పన = ఊహించుకొనుట; చేయుట = చేయుట; దిగ్భ్రమంబనియు - దిగ్భ్రమంబు = భ్రాంతి; అనియున్ = అని; నిశ్చయించి = నిశ్చయించుకొని; గురూపదిష్టశాస్త్రంబులు - గురు = గురువులచే; ఉపదిష్ట = ఉపదేశింపబడిన; శాస్త్రంబులు = చదువులు; మంచివని - మంచివి = మంచివి; అని = అని; తలంపక = భావింపక; గురువులుదమ - గురువులు = గురువులు; తమ = తమ యొక్క; గృహస్థకర్మానుష్ఠానంబులకుంబోయిన - గృహస్థ = ఇంటియందున్న; కర్మ = కార్యములను; అనుష్ఠానంబుల్ = చేయుట; కున్ = కు; పోయిన = వెళ్ళిన; సమయంబున = సమయమునందు.

7-209-క.| ఆటలకుఁదన్ను - ఆటల = క్రీడల; కున్ = కు; తన్ను = తనను; రమ్మని - రమ్ము = రావలసినది; అని = అని; పాటించి = బతిమాలి; నిశాటసుతులు - నిశాట = రాక్షస; సుతులు = బాలురు; భాషించిన - భాషించినన్ = అడుగగా; దోషాటకులేంద్రకుమారుఁడు - దోషాట = (దోషవర్తనగల) రాక్షస; కుల = వంశ; ఇంద్ర = రాజు యొక్క; కుమారుడు = పుత్రుడు; పాటవమున = నేర్పుతో; వారిఁజీరి - వారిన్ = వారిని; చీరి = పిలిచి; ప్రజ్ఞాన్వితుఁడై - ప్రజ్ఞ = తెలివి; అన్వితుడు = కలవాడు; ఐ = అయ్యి.

7-210-క.| చెప్పఁడొక - చెప్పడు = తెలుపడు; ఒక = ఒక; చదువు = శాస్త్రము; మంచిది = మంచిది; చెప్పెడిఁదగులములు - చెప్పెడిన్ = చెప్పును; తగులములు = సాంసారిక బంధనములను; చెవులు = చెవులు; చిందఱగొనఁగాఁజెప్పెడు - చిందఱగొనగాన్ = చెదిరిపోవునట్లు; చెప్పెడు = చెప్పును; మన = మన; యెడనొజ్జలు - ఎడన్ = అందు; ఒజ్జలు =

గురువులు; **చెప్పెదనొక** - చెప్పెదన్ = తెలిపెదను; ఒక = ఒకటి; చదువు = విద్యని; **వినుఁడు** - వినుడు = వినండి; **చిత్తములలరన్** - చిత్తముల్ = మనసులు; అలరన్ = సంతోషించునట్లుగ.

7-211-వ.| అని = అని; **రాజకుమారుండుగావునఁగరుణించి** - రాజ = రాజు యొక్క; కుమారుండు = పుత్రుడు; కావునన్ = కనుక; కరుణించి = దయచూపి; **సంగడికాండ్రతోడ** - సంగటికాండ్ర = తోటివారి; తోడన్ = తోటి; నగియెడి = పరిహాసముల; **చందంబునఁగ్రీడలాడుచు** - చందంబునన్ = వలె; క్రీడలు = ఆటలు; ఆడుచున్ = ఆడుతూ; **సమానవయస్కులైన** - సమానవయస్కులు = ఒకేవయసువారు; ఐన = అయిన; **దైత్యకుమారులకెల్లనేకాంతంబుననిట్లనియె** - దైత్య = రాక్షస; కుమారుల్ = బాలకుల; కున్ = కు; ఎల్లన్ = అందరకు; ఏకాంతమున = రహస్యముగా; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

7-212-ఉ.| **బాలకులార** - బాలకులారా = పిల్లలూ; రండు = రండి; **మనప్రాయపు** - మన = మన; ప్రాయపు = వయసు కలిగిన, ఈడు; బాలురు = పిల్లలు; **కొందఱుర్విపైఁగూలుటగంటిరే** - కొందఱు = కొంతమంది; ఉర్వి = భూమి; పైన్ = మీద; కూలుటన్ = మరణించుటను; కంటిరే = చూసితిరా; **గురుఁడు** - గురుడు = గురువు; **క్రూరుఁడనర్థచయంబునందు** - క్రూరుడు = క్రూరమైనవాడు; అనర్థ = నివృత్తిశూన్యముల; చయంబున్ = సముదాయము; అందు = లో; **దుశ్శీలతనర్థకల్పనముఁజేసెడి** - దుశ్శీలతన్ = దుర్బుద్ధితో; అర్థ = ప్రయోజనముల; కల్పనమున్ = భ్రాంతిని; చేసెడిన్ = కలిగించుచున్నాడు; **గ్రాహ్యముగాదు** - గ్రాహ్యములు = గ్రహింపదగినవి; కాదు = కాదు; శాస్త్రమున్ = విద్యను; **మేలెఱింగించెదన్** - మేలు = క్షేమమైనదానిని; ఎఱింగించెదన్ = తెలిపెదను; వినిన = విన్నచో; **మీకు** - మీ = మీ; కున్ = కు; నిరంతర = ఎడతెగని; **భద్రమయ్యెడిన్** - భద్రము = శ్రేయము; అయ్యెడిన్ = కలుగును.

7-213-వ.| వినుండు = వినండి; సకల = సమస్తమైన; **జన్మంబులందును** - జన్మంబులు = పుట్టువులు; అందును = లోను; **ధర్మార్థాచరణకారణంబయిన** - ధర్మ = ధర్మము; అర్థ = సంపదలకైనవానిని; ఆచరణ = చేయుటకు; కారణంబు = వీలగునది; **మానుషజన్మంబు** - మానుష = మానవ; జన్మంబు = పుట్టుక; **దుర్లభంబందుఁబురుషత్వంబు** - దుర్లభంబు = పొందరానిది; అందున్ = వానిలో; పురుషత్వంబు = మగవాడౌట; **దుర్గమంబదియు** - దుర్గమంబు = అందుకొనరానిది; అదియున్ = అదికూడ; **శతవర్షపరిమితంబైన** - శత = వంద (100); వర్ష = సంవత్సరములకు; పరిమితంబు = మించనిది; ఐన = అయిన; **జీవితకాలంబున** - జీవిత = జీవించెడి; కాలంబునన్ = సమయములో; **నియతంబై** - నియతంబు = కేటాయింపబడినది; ఐ = అయ్యి; **యుండునందు** - ఉండున్ = ఉండును; అందున్ = దానిలో; **సగమంధకారబంధురంబయి** - సగము = సగము (1/2 వంతు); అంధకార = చీకటిచే; బంధురంబు = నిండినది; అయి = అయ్యి; రాత్రి = రాత్రి; **రూపంబున** - రూపంబునన్ = రూపములో; **నిద్రాది** - నిద్ర = నిద్ర; ఆది = మొదలగు; **వ్యవహారంబుల** - వ్యవహారంబులన్ = పనులలో; **నిరర్థకంబయి** - నిరర్థకంబు = పనికిమాలినది; అయి = అయ్యి; **చను** - చనున్ = జరిగిపోవును; చిక్కిన = మిగిలిన; **పంచాశద్వత్సరంబులందును** - పంచాశత్ = ఏబై ( 50); వత్సరంబులు = ఏళ్ళ;

అందును = లోను; బాల = బాల్యము; కైశోర = కైశోరము; **కౌమారాది** - కౌమార = కౌమారము; ఆది = మొదలగు; **వయోవిశేషంబుల** - వయః = వయస్సు యొక్క {అవస్థాష్టకము - 1కౌమారము (5సం.) 2పొగండము(10సం.) 3కైశోరము(15సం.) 4బాల్యము (16సం), 5కారుణ్యము (25సం.) 6యౌవనము (50) 7వృద్ధము (70) 8వర్షీయస్త్వము (90)}; విశేషంబుల = భేదములచేత; వింశతి = ఇరవై (20); **హాయనంబులుగడచు** - హాయనంబులు = సంవత్సరములు; గడచున్ = జరిగిపోవును; **కడమ** - కడమన్ = చివరగా; ముప్పది = ముప్పై; **యబ్దంబులునింద్రియంబులచేతఁబట్టుపడి** - అబ్దంబులు = సంవత్సరములు; ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; చేతన్ = చేత; పట్టుబడు = నష్టపోవును; **దురవగాహంబులయిన** - దురవగాహంబులు = తెలియరానిది; అయిన = ఐన; కామ = కామము; క్రోధ = క్రోధము; లోభ = లోభము; మోహ = మోహము; మద = మదము; **మాత్సర్యంబులను** - మాత్సర్యంబులు = మాత్సర్యములు; అను = అనెడి; **పాశంబులంగట్టుపడి** - పాశంబులన్ = బంధనములచే; కట్టుపడి = కట్టుపడి; **విడివడ** - విడివడన్ = బయటబడుటకు; సమర్థుండుగాక = చేతనైనవాడు; **సమర్థుండుగాక** - కాక = కాకుండి; **ప్రాణంబులకంటె** - ప్రాణంబుల్ = ప్రాణముల; కంటెన్ = కంటెను; మధురాయమాన = తీయనిదానివలెనుండునది; **యైన** - ఐన = అయిన; **తృష్ణకు** - తృష్ణ = అలవికాని ఆశ; కున్ = కు; **లోనై** - లోను = వశము; ఐ = అయ్యి; భృత్య = సేవించుట; తస్కర = దొంగతనము చేయుట; **వణిక్కర్మంబుల(బ్రాణహాని** - వణిక్ = వర్తకపు; కర్మంబులన్ = పనులందు; ప్రాణహానిన్ = చావుని {ప్రాణహాని - ప్రాణములు హాని (నష్టమగుట), చావు}; **యైననంగీకరించి** - ఐనన్ = అయినను; అంగీకరించి = ఒప్పుకొని; **పరార్థంబులనర్థించుచు** - పర = ఇతరుల; అర్థంబులన్ = సొమ్మును, ధనములను; అర్థించుచు = కోరుతూ; **రహస్యసంభోగచాతుర్యసౌందర్యవిశేషంబుల** - రహస్య = రహస్యముగా చేసెడి ; సంభోగ = సురత; చాతుర్య = నేరుపు; సౌందర్య = అందము యొక్క; విశేషంబుల = అతిశయములతో; ధైర్య = ధైర్యము యనెడి; వల్లికా = తీగలకు; **లవిత్రంబులయిన** - లవిత్రంబులు = కొడవళ్ళ; అయిన = ఐన; కళత్రంబులను = భార్యలను; **మహనీయమంజులమధురాలాపంబులుగలిగి** - మహనీయ = గొప్పగా; మంజుల = సొగసైన; మధుర = తీయనైన; ఆలాపంబులున్ = పలుకులు; కలగి = ఉండి; **వశులయిన** - వశులు = స్వాధీనముననుండువారు; అయిన = ఐన; శిశువులను = పిల్లలను; **శీలవయోరూపధన్యలగు** - శీల = మంచి నడవడిక; వయస్ = ప్రాయము; రూప = అందమైన రూపములచే; ధన్యలు = కృతార్థులు; అగు = అయిన; కన్యలను = కూతుర్లను; **వినయవివేకవిద్యాలంకారులయిన** - వినయ = అణకువ; వివేక = తెలివి; విద్యా = చదువులతో; అలంకారులు = అలంకరింపబడినవారు; అయిన = ఐన; **కుమారులనుగామిత** - కుమారులనున్ = పుత్రులను; కామిత = కోరబడిన; **ఫలప్రదాతలగు** - ఫల = ప్రయోజనములను; ప్రదాతలు = ఒనగూర్చెడివారు; అగు = ఐన; భ్రాతలను = సోదరులను; **మమత్వప్రేమదైన్యజనకులయిన** - మమత్వ = మమకారము; ప్రేమ = ప్రీతి; దైన్య = దీనత్వములను; జనకులు = కలిగించువారు; అయిన = ఐన; జననీజనకులను = తల్లిదండ్రులను; **సకలసౌజన్యసింధువులయిన** - సకల = అఖిలమైన; సౌజన్య = మంచితనములకు; సింధువు = సముద్రమువంటివారు; అయిన = ఐన; బంధువులను = చుట్టములను; **ధనకనకవస్తువాహనసుందరంబులయిన** - ధన = సంపదలు; కనక = బంగారము; వస్తు = వస్తువులు; సుందరంబులు = అందమైనవి; అయిన = ఐన; మందిరంబులను = ఇండ్లను; **సుకరంబులైన** - సుకరంబులు = సుఖములను కలిగించెడివి; ఐన = అయిన; **పశుభృత్యనికరంబులను** - పశు

= పశువులు; భృత్య = సేవక; నికరంబులను = సమూహములను; **వంశపరంపరాయత్తంబులయిన** - వంశపరంపరాయత్త = వంశానుక్రమముగ; ఆయత్తంబులు = సంక్రమించినవి; అయిన = ఐన; విత్తంబులను = ధనములను; వర్జింపలేక = విడువజాలక; సంసారంబు = సంసారమును; **నిర్జించునుపాయంబుఁగానక** - నిర్జించు = జయించెడి, దాటు; ఉపాయంబున్ = ఉపాయమును; కానక = కనుగొనలేక; **తంతువర్గంబున** - తంతు = దారముల; వర్గంబునన్ = గుంపులో; **నిర్గమద్వారశూన్యంబయిన** - నిర్గమ = బయటపడెడి; ద్వార = ద్వారము; శూన్యంబు = లేనిది; అయిన = ఐన; **మందిరంబుఁజేరి** - మందిరంబున్ = నివాసమును; చేరి = ప్రవేశించి; చుట్టుపడి = చుట్టబెట్టుకొని; వెడలెడి = బయల్పడెడి; పాటవంబు = నేర్పు; చాలక = లేక; తగులుపడు = చిక్కుకొనిన; కీటకంబు = పురుగు; **చందంబున** - చందంబునన్ = వలె; గృహస్థుండు = గృహస్థుడు; **స్వయంకృతకర్మబద్ధుండై** - స్వయం = తాను; కృత = చేసిన; కర్మ = కర్మములచే; బద్ధుండు = బంధనములజిక్కినవాడు; ఐ = అయ్యి; **శిశ్నోదరాది** - శిశ్న = మైథున; ఉదర = భోజన; **సుఖంబులబ్రమత్తుండయి** - సుఖంబులన్ = సుఖములందు; ప్రమత్తుండు = మిక్కలి మత్తుగొన్నవాడు; అయి = అయ్యి; **నిజకుటుంబపోషణపారవశ్యంబున** - నిజ = తన; కుటుంబ = కుటుంబమును; పోషణ = పోషించుటయందు; పారవశ్యంబునన్ = ఒడలుమరచిపోవుటచే; **విరక్తిమార్గంబుదెలియనేరక** - విరక్తి = వైరాగ్య; మార్గంబున్ = మార్గమును; తెలియనేరక = తెలిసికొనలేక; **స్వకీయపరకీయభిన్నభావంబుననంధకారంబునంబ్రవేశించుంగావునఁగౌమార** - స్వకీయ = తనది; పరకీయ = ఇతరులది యను; భిన్న = భేద; భావంబునన్ = బుద్ధితో; అంధకారంబునన్ = చీకటిలో; ప్రవేశించున్ = చేరును; కావున = కనుక; కౌమార = చిన్నతనపు; **సమయంబున** - సమయంబునన్ = వయసులోనే; మనీషా = బుద్ధిబలమున; **గరిష్ఠుండై** - గరిష్ఠుండు = శ్రేష్ఠుండు; ఐ = అయ్యి; **పరమభాగవతధర్మంబులనుష్ఠింపవలయు** - పరమ = అత్యుత్తమమైన; భాగవత = బాగవత; ధర్మంబులన్ = ధర్మములను; అనుష్ఠింపవలయును = ఆచరించవలెను; **దుఃఖంబులు** - దుఖంబులు = దుఃఖములు; **వాంఛితంబులుగాక** - వాంఛితంబులు = కోరినవి; కాక = కాకుండగనే; **చేకుఱు** - చేకుఱు = కలిగెడి; **భంగి** - భంగిన్ = విధముగనే; **సుఖంబులునుగాలానుసారంబులై** - సుఖంబులును = సుఖములుకూడ; కాల = కాలమునకు; అనుసారంబులు = అనుసరించునవి; ఐ = అయ్యి; **లబ్ధంబులగుంగావున** - లబ్ధంబులు = దొరకునవి; అగున్ = అగును; కావున = కనుక; **వృథాప్రయాసంబుననాయుర్వ్యయంబుజేయంజనదు** - వృథా = వ్యర్థమైన; ప్రయాసంబునన్ = శ్రమతో; ఆయుః = జీవితకాలమును; వ్యయంబున్ = ఖర్చుపెట్టుట; చేయన్ = చేయుట; జనదు = తగదు; **హరిభజనంబున** - హరి = నారాయణుని; భజనంబునన్ = భక్తివలన; మోక్షంబు = ముక్తిపదము; **సిద్ధించు** - సిద్ధించున్ = లభించును; విష్ణుండు = నారాయణుడు; **సర్వభూతంబులకునాత్మేశ్వరుండు** - సర్వ = సమస్తమైన; భూతంబుల్ = జీవుల; కున్ = కు; ఆత్మ = తమలోనుండెడి; ఈశ్వరుండు = భగవంతుండు; ప్రియుండు = ఇష్టుడు; **ముముక్షువైన** - ముముక్షువు = మోక్షమును కోరెడివాడు; ఐన = అయిన; దేహికి = శరీరధారికి; **దేహావసానపర్యంతంబు** - దేహ = దేహము; అవసాన = తీరెడికాలము, మరణకాల; పర్యంతంబున్ = వరకు; **నారాయణచరణారవిందసేవనంబు** - నారాయణ = విష్ణుమూర్తి; చరణ = పాదములనెడి; అరవింద = పద్మముల; సేవనంబు = కైంకర్యము, సేవించుట; కర్తవ్యంబు = చేయవలసినది.

7-214-సీ.| కంటిరే = చూసారా; మనవారు - మన = మన; వారు = వాళ్ళు; ఘనులు = గొప్పవారు; గృహస్థులై - గృహస్థులు = కాపురస్థులు; ఐ = అయ్యి; విఫలులై - విఫలులు = నిరర్థకులు; ఐ = అయ్యి; కైకొన్న = చేపట్టిన; వెఱ్ఱితనము = పూనిన మూఢత్వము; భద్రార్థులై - భద్రార్థులు = క్షేమము(ముక్తి) గోరినవారు; ఐ = అయ్యి; యుండి - ఉండి = ఉన్నప్పటికిని; పాయరు = విడువరు; సంసార = సాంసారిక; పద్ధతినూరక - పద్ధతిన్ = మార్గమును; ఊరక = అనవసరముగ; పట్టుబడిరి = చిక్కుకొనిరి; కలయోనులందెల్ల - కలయోనులు = లోకమున ఉన్న గర్భములు; అందున్ = లోని; ఎల్ల = అన్నిటను; గర్భాద్యవస్థలఁ - గర్భా = గర్భవాసము {గర్భాది - 1పుట్టుట 2ఉండుట 3పెరుగుట 4మారుట 5క్షీణించుట 6నశించుట}; ఆది = మొదలగు; అవస్థలన్ = అవస్థలను; బురుషుండు - పురుషుండు = మానవుడు; దేహి = శరీరధారి; యై - ఐ = అయ్యి; పుట్టుచుండుఁదన్నెఱుంగఁడు - పుట్టుచుండున్ = జన్మించుచుండును; తన్ను = తననుతాను, ఆత్మను; ఎఱుంగడు = తెలిసికొనలేడు; కర్మతంత్రుఁడై - కర్మ = కర్మములకు; తంత్రుడు = వశమైనవాడు; ఐ = అయ్యి; కడపట - కడపటన్ = అంతు; ముట్టఁడు - ముట్టడు = చేరలేడు; భవశతములకునయిన - భవ = జన్మములు; శతముల = వందలకొలది; కున్ = గా; అయిన = జరిగినను.

7-214.1-ఆ.| దీన - దీనన్ = దీనివలన; శుభము = శ్రేయస్సు; లేదు = లేదు; దివ్యకీర్తియు - దివ్య = దివ్యమైన; కీర్తియున్ = కీర్తికూడ; లేదు = లేదు; జగతిఁబుట్టిపుట్టి - జగతిన్ = ప్రంపంచమునందు; పుట్టిపుట్టి = మరలమరల పుట్టి; చచ్చిచచ్చి = మరలమరల మరణించి; పొరలనేల - పొరలన్ = పొర్లుట; ఏల = ఎందులకు; చావని = నశించని; త్రోవ - త్రోవన్ = మార్గమును; వెదకికొనుట = వెతుకుకొనుట; దొడ్డబుద్ధి = ఉత్తమమైన ఆలోచన.

7-215-శా.| హాలాపానవిజృంభమాణమదగర్వాతీత - హాలా = కల్లు; పాన = తాగుటచే; విజృంభమాణ = చెలరేగిన; మద = మదము; గర్వ = గర్వము; అతీత = మితిమీరిన; దేహోల్లసద్బాలాలోకనశృంఖలానిచయసంబద్ధాత్ముఁడై - దేహ = శరీరమందు; ఉల్లసత్ = ఎగసిన; బాలా = జవ్వనుల; ఆలోకన = చూపులనెడి; శృంఖలా = సంకెలల; నిచయ = సమూహములచే; సంబద్ధాత్ముడు = బాగా బంధింపబడినవాడు; ఐ = అయ్యి; లేశమున్ = కొంచముకూడ; వేలానిస్సరణంబుగానక - వేలా = గట్టునకు; నిస్సరణంబు = తరించుటను; కానక = కనుగొనలేక; మహావిద్వాంసుఁడుంగామినీహేలాకృష్టకురంగశాబకమగున్ - మహా = గొప్ప; విద్వాంసుండున్ = పండితుడుకూడ; కామినీ = స్త్రీ యొక్క; హేలా = విలాసముచే; ఆకృష్ట = ఆకర్షించబడిన; కురంగ = లేడి; శాబకము = పిల్ల; అగున్ = అయిపోవును; హీనస్థితిన్ - హీన = నీచమైన; స్థితిన్ = గతిని; వింటిరే = విన్నారా.

7-216-ఆ.| విషయసక్తులైన - విషయ = ఇంద్రియార్థములందు; సక్తులు = తగులములుగలవారు; ఐన = అయిన; విబుధాహితులతోడి - విబుధాహితుల = రాక్షసుల {విబుధాహితులు - విబుధ (దేవతలకు) అహితులు (శత్రువులు) , రాక్షసులు}; తోడి = తోటి; మనికి = జీవితము; వలదు = వద్దు; ముక్తిమార్గవాంఛనాదిదేవు - ముక్తి = మోక్షమునుచేరెడి; మార్గ = పద్ధతి; వాంఛన్ = కోరికతో; ఆదిదేవున్ = మూలకారణమైనదేవుని; విష్ణునాశ్రయింపుఁడు - విష్ణున్ =

నారాయణుని; ఆశ్రయింపుడు = ఆశ్రయించండి; ముక్తసంగజనులఁగూడి - ముక్త = వదలబడిన; సంగ = తగులములుకలిగిన; జనులన్ = వారని; కూడి = చేరి; శైశవమున - శైశవమునన్ = చిన్నతనముననే.

7-217-వ.| కావున - కావునన్ = కనుక; విషయంబులఁజిక్కుపడిన - విషయంబులన్ = ఇంద్రియార్థములందు; చిక్కుపడిన = తగులకొన్న; రక్కసులకు - రక్కసుల = రాక్షసుల; కున్ = కు; హరిభజనంబు - హరి = నారాయణుని; భజనంబున్ = సేవించుట; శక్యంబుగాదు - శక్యంబు = అలవియైనది; కాదు = కాదు; రమ్యమయ్యును - రమ్యము = చక్కటిది; అయ్యును = అయినప్పటికిని; బహుతరప్రయాసగమ్యమని - బహుతర = చాలా ఎక్కువ {బహు - బహుతరము - బహుతమము}; ప్రయాస = కష్టముపడుటచే; గమ్యము = చేరగలది; అని = అని; తలంచితిరేనిఁజెప్పెద - తలంచితిరి = భావించితిరి; ఏనిన్ = అయినచో; చెప్పెదన్ = తెలిపెదను; సర్వభూతాత్మకుండై - సర్వ = సమస్తమైన; భూత = జీవులు; ఆత్మకుండు = తానే; ఐ = అయ్యి; సర్వదిక్కాలసిద్ధుండై - సర్వ = ఎల్ల; దిక్ = ప్రదేశములదు; కాల = కాలములందు; సిద్ధుండు = ఉండువాడు; ఐ = అయ్యి; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; కడపలగాఁగల - కడపలన్ = వరకు; కల = ఉన్నట్టి; చరాచరస్థూల - చర = చరములు; అచర = స్థిరములు; స్థూల = పెద్దవి; సూక్ష్మజీవసంఘంబులందును - సూక్ష్మ = చిన్నవి యైన; జీవ = ప్రాణుల; సంఘంబుల్ = సమూహముల; అందును = లోను; నభోవాయుకుంభినీసలిలతేజంబులనియెడు - నభః = ఆకాశము; వాయుః = గాలి; కుంభినీ = పృథివి; సలిల = నీరు; తేజంబులు = అగ్నులు; అనియెడు = అనెడి; మహాభూతంబుల - మహాభూతంబులన్ = పంచమహాభూతముల {పంచమహాభూతములు - 1నభస్ (ఆకాశము) 2వాయు (గాలి) 3కుంభిని (భూమి) 4సలిల (నీరు) 5తేజస్ (అగ్ని)}; యందును - అందును = లోను; భూతవికారంబులయిన - భూత = పంచభూతముల; వికారంబులు = వికారములచే నేర్పడినవి; అయిన = ఐనట్టి; ఘటపటాదుల - ఘటపటాదులు = కుండ గుడ్డ మొదలైనవాని ; యందును - అందును = లోను; గుణసామ్యంబయిన - గుణ = గుణములకు; సామ్యంబు = తుల్యమైనది; అయిన = ఐన; ప్రధానమందును - ప్రధానము = ప్రకృతి; అందును = లోను; గుణవ్యతికరంబైన - గుణ = గుణముల; వ్యతికరంబు = మేళనములుగలవి; ఐన = అయిన; మహత్తత్త్వాది - మహతత్త్వాది = మహతత్త్వము మున్నగు వాని ; యందును - అందును = లోను; రజస్సత్త్వతమోగుణంబుల - రజస్ = రజోగుణము; సత్త్వ = సత్త్వగుణము; తమోగుణంబుల = తమోగుణముల; యందును - అందును = లోను; భగవంతుండవ్యయుండీశ్వరుండు - భగవంతుండు = నారాయణుడు {భగవంతుడు - 1ఐశ్వర్యము 2వీర్యము 3యశము 4శ్రీ 5జ్ఞానము 6వైరాగ్యము అనెడి గుణషట్కములచే పూజ్యుడు, విష్ణువు}; అవ్యయుండు = నారాయణుడు {అవ్యయుడు - నాశములేనివాడు, విష్ణువు}; ఈశ్వరుండు = నారాయణుడు {ఈశ్వరుడు - స్వభావముచేతనే ఐశ్వర్యముగలవాడు, విష్ణువు}; పరమాత్మ = పరమాత్మ; పరబ్రహ్మమనియెడు - పరబ్రహ్మము = పరబ్రహ్మము; అనియెడు = అని; వాచకశబ్దంబులుగల్గి - వాచక = పలకబడెడి; శబ్దంబులు = పేర్లు; కల్గి = ఉండి; కేవలానుభవానందస్వరూపకుండునవికల్పితుండునదిర్దేశ్యుండునయిన - కేవల = కేవలమైన; అనుభవ = అనుభవగోచరమైన; ఆనంద = ఆనందమే; స్వరూపకుండున్ = రూపముగాగలవాడు; అవికల్పితుండు = హరి {అవికల్పితుడు - వికల్పము (భ్రాంతి, మారుదల) లేనివాడు, విష్ణువు}; అనిర్దేశ్యుండున్ = హరి

{అనిర్దేశ్యుడు - ఇట్టివాడు యని నిశ్చయించ చెప్పనలవిగానివాడు , విష్ణువు}; అయిన = అయిన; పరమేశ్వరుండు = హరి {పరమేశ్వరుడు - పరమ (అత్యధికమైన) ఈశ్వరుడు , విష్ణువు}; త్రిగుణాత్మకంబైన - త్రిగుణ = త్రిగుణములే {త్రిగుణములు - 1సత్త్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; ఆత్మకంబు = స్వరూపము; ఐన = అయిన; తన = తన యొక్క; దివ్య = దివ్యమైన; మాయచేతనంతర్హితైశ్వర్యుండై - మాయ = మాయ; చేతన్ = వలన; అంతర్హిత = మరుగుపడిన; ఐశ్వర్యుండు = వైభవముగలవాడు; ఐ = అయ్యి; వ్యాప్యవ్యాపకరూపంబులంజేసి - వ్యాప్య = వ్యాపించదగినది; వ్యాపక = వ్యాపంచెడిది; రూపంబులన్ = స్వరూపములు; చేసి = వలన; దృశ్యుండును - దృశ్యుండు = చూడదగినవాడు; ద్రష్టయు - ద్రష్ట = చూచువాడు; భోగ్యుండును - భోగ్యుండు = అనుభవింపదగినవాడు; భోక్తయునయి - భోక్త = అనుభవించువాడు; అయి = అయి; నిర్దేశింపందగి - నిర్దేశింపన్ = నిర్ణయించుటకు; తగి = యుక్తమై; వికల్పితుండై - వికల్పితుండు = రూపకల్పనచేయబడినవాడు; ఐ = అయ్యి; యుండు - ఉండు = ఉండును; తత్కారణంబుననాసురభావంబు - తత్ = ఆ; కారణంబునన్ = కారణముచేత; అసుర = రాక్షస; భావంబున్ = స్వభావమును; విడిచి = వదలిపేసి; సర్వభూతంబులందును - సర్వ = ఎల్ల; భూతంబుల = జీవుల; అందును = ఎడల; దయాసుహృద్భావంబులుగర్తవ్యంబులు - దయా = కరుణ; సుహృత్ = స్నేహ; భావంబులు = దృష్టి; కర్తవ్యంబులు = చేయదగినవి; దయాసుహృద్భావంబులుగల్గిననధోక్షజుండు - దయా = కరుణ; సుహృత్ = స్నేహ; భావంబులు = దృష్టి; కల్గినన్ = కలిగినట్లైన; అధోక్షజుండు = నారాయణుడు {అధోక్షజుడు - ఇంద్రియజన్య జ్ఞానమును క్రిందుపరచువాడు , ఇంద్రియాగోచరుడు, విష్ణువు}; సంతసించు - సంతసించున్ = సంతోషించును; అనంతుండాద్యుండు - అనంతుండు = నారాయణుడు {అనంతుడు - అంతము (తుది) లేనివాడు , విష్ణువు}; ఆద్యుండు = నారాయణుడు {ఆద్యుడు - (సృష్టికి) ఆది (మొదటినుండి) ఉన్నవాడు , విష్ణువు}; హరి = నారాయణుడు {హరి - భక్తుల హృదయములను ఆకర్షించువాడు , విష్ణువు}; సంతసించిననలభ్యంబెయ్యదియు - సంతసించినన్ = సంతోషించినచో; అలభ్యంబు = పొందరానిది; ఎయ్యదియున్ = ఏదికూడ; లేదు = లేదు; జనార్దనచరణసరసీరుహయుగళస్మరణసుధారసపానపరవశులమైతిమేని - జనార్దన = నారాయణుని {జనార్దనుడు - జనులను రక్షించువాడు, విష్ణువు}; చరణ = పాదములనెడి; సరసీరుహ = పద్మముల; యుగళ = జంటను; స్మరణ = ధ్యానము యనెడి; సుధారస = అమృతపు; పాన = తాగుటచే; పరవశులము = మైమరచినవారము; ఐతిమేని = అయినచో; మనకు - మన = మన; కున్ = కు; దైవవశంబుననకాంక్షితంబులై - దైవ = దైవ; వశంబునన్ = నిర్ణయము ప్రకారము; అకాంక్షితంబులు = కోరబడనివి, అయాచితములు; ఐ = అయ్యి; సిద్ధించు - సిద్ధించున్ = లభించును; ధర్మార్థకామంబులుఁగాంక్షితంబై - ధర్మార్థకామంబులున్ = ధర్మార్థకామములు; కాంక్షితంబు = కోరబడినది; ఐ = అయ్యి; సిద్ధించు - సిద్ధించున్ = లభించును; మోక్షంబననేల - మోక్షంబున్ = ముక్తిపదము; అనన్ = అనగా; ఏల = ఎందులకు; త్రివర్గంబునునాత్మవిద్యయుందర్క - త్రివర్గంబును = ధర్మార్థకామములు; ఆత్మవిద్యయున్ = బ్రహ్మజ్ఞానము; తర్క = తర్కశాస్త్రము; దండనీతి = శిక్షాస్మృతి; జీవికాదులన్నియుఁద్రైగుణ్యవిషయంబులైన - జీవిక = బ్రతుకుతెరువులు; ఆదులు = మొదలైనవి; అన్నియున్ = సర్వమును; త్రైగుణ్య = త్రిగుణముల యొక్క {త్రిగుణములు - 1సత్త్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; విషయంబులు = స్వరూపములను చెప్పెడివి; ఐన = అయిన;

వేదంబువలనంబ్రతిపాద్యంబులు - వేదంబు = వేదములు; వలనన్ = వలన; ప్రతిపాద్యంబులు = చెప్పబడినవి; నిస్త్రైగుణ్యలక్షణంబునంబరమపురుషుండైన - నిస్త్రైగుణ్య = త్రిగుణాతీతమైన; లక్షణంబునన్ = నైజములచే; పరమపురుషుండు = నారాయణుడు {పరమపురుషుడు - పరమ (అత్యుత్తమమైన) పురుషుడు, విష్ణువు}; ఐన = అయిన; హరికినాత్మసమర్పణంబుజేయుటమేలు - హరి = నారాయణుని; కిన్ = కి; ఆత్మ = తననుతాను; సమర్పణంబు = పూర్తిగా అర్పించుకొనుట; చేయుట = చేయుట; మేలు = ఉత్తమము; పరమాత్మతత్త్వజ్ఞానోదయంబునంజేసి - పరమాత్మ = పరమాత్మ యొక్క; తత్త్వజ్ఞానము = తత్త్వజ్ఞానము; ఉదయంబునన్ = కలుగుట; చేసి = వలన; స్వపరభ్రాంతిజేయక - స్వ = నేను; పర = ఇతరుడు; భ్రాంతి = అను పొరపాటుభావము; చేయక = పడక; పురుషుండ - పురుషుండు = మానవుడు; యోగావధూతత్త్వంబుననాత్మవికల్పభేదంబునంగలలోఁగన్న - యోగవధూ = యోగముతోకూడిన; అవధూత = అవధూత యొక్క {అవధూత - కదిలింపబడినవాడు , కేవల బ్రహ్మజ్ఞానపరుడై వర్ణాశ్ర మాదులను పరిహరించిన సన్యాసి }; తత్త్వంబునన్ = జ్ఞానముచేత; ఆత్మ = ఆత్మ యందలి; వికల్ప = ఉపాధికముల; భేదంబునన్ = భేదముచేత; కల = స్వప్నము; లోన్ = లోను; కన్న = చూసిన; విశేషంబులభంగిందథ్యంబనక - విశేషంబుల్ = సంగతుల; భంగిన్ = వలె; తథ్యంబు = నిజమైనవి; అనక = అనకుండ; మిథ్య = బూటకము; యని - అని = అని; తలంచునని - తలంచున్ = భావించును; అని = అని; మఱియు - మఱియున్ = ఇంకను; ప్రహ్లాదుండిట్లనియె - ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-218-మ.| నరుఁడుందానునుమైత్రితోమెలఁగుచున్ - నరుడు = నరుడుయనెడి ఋషి ; తానునున్ = తను; మైత్రి = స్నేహము; తోన్ = తోటి; మెలగుచున్ = తిరుగుచు; నారాయణుండింతయున్ - నారాయణుండు = నారాయణుడనెడి ఋషి; ఇంతయున్ = ఇదంతయును; వరుసన్ = క్రమముగా; నారదసంయమీశ్వరునకున్ - నారద = నారదుడు యనెడి; సంయమి = మునులలో; ఈశ్వరున్ = గొప్పవాని; కున్ = కి; వ్యాఖ్యానముంజేసె - వ్యాఖ్యానమున్ = వివరించి చెప్పుట; చేసెన్ = చేసెను; మున్ = ఇంతకు పూర్వము; హరిభక్తాంఘ్రిపరాగశుద్ధతనులేకాంతుల్ - హరి = నారాయణ; భక్త = భక్తులయొక్క; అంఘ్రి = పాదముల; పరాగ = ధూళిచేత; శుద్ధ = పరిశుద్ధమైన; తనులు = దేహములుగలవారు; ఏకాంతుల్ = గహనమైన భక్తిగలవారు; మహాకించనుల్ = సర్వసంగవర్జితులు; పరతత్త్వజ్ఞులుగాని - పరతత్త్వజ్ఞులు = పరతత్త్వము తెలిసినవారు ; కాని = తప్పించి ఇతరులు; నేరరు = సమర్థులు కారు; మదిన్ = మనసున; భావింపన్ - భావింపన్ = ఊహించుటకైనను; ఈ = ఈ; జ్ఞానమున్ = జ్ఞానమును.

7-219-వ.| తొల్లి = పూర్వము; నేను = నేను; దివ్యదృష్టిగల - దివ్యదృష్టి = దివ్యదృష్టి {దివ్యదృష్టి - భూతభవిష్యద్వర్తమానములు చూడగల దృష్టి , అతీంద్రియ విషయములను తెలుసుకొనగల జ్ఞానము}; కల = కలిగిన; నారదమహామునివలన - నారద = నారదుడు యనెడి; మహా = గొప్ప; ముని = ముని; వలనన్ = వలన; సవిశేషంబయిన - సవిశేషంబు = ఎల్లరహస్యములతోకూడినట్టిది; అయిన = ఐన; యీ - ఈ = ఈ; జ్ఞానంబునుబరమభాగవతధర్మబును -

జ్ఞానంబున్ = విద్యను; పరమ = అత్యుత్తమమైన; భాగవత = భాగవత; ధర్మంబును = ధర్మమును; వింటిననిన - వింటిని = విన్నాను; అనిన = అనగా; వెఱఁగుపడి - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; దైత్యబాలకులద్దనుజరాజకుమారునకిట్లనిరి - దైత్య = రాక్షసుల; బాలకుల్ = పిల్లలు; ఆ = ఆ; దనుజరాజకుమారుని = ప్రహ్లాదుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-220-ఉ.| మంటిమి = బ్రతికితిమి; కూడి = కలిసి; భార్గవకుమారకులొద్దననేకశాస్త్రముల్ - భార్గవకుమారకుల = చండామార్కుల {భార్గవకుమారకులు - భార్గవ (శుక్రుని) కుమారకులు (పుత్రులు), చండామార్కులు}; ఒద్దన్ = దగ్గర; అనేక = అనేకమైన; శాస్త్రముల్ = శాస్త్రములను; వింటిమి = తెలుసుకొంటిమి; లేఁడు - లేడు = లేడు; సద్గురుఁడు - సత్ = మంచి; గురుడు = గురువు; వేఱొకఁడెన్నఁడు - వేఱొకడున్ = ఇంకొకడు; ఎన్నడున్ = ఎప్పుడును కూడ; రాజశాల = అంతఃపురము; ముక్కంటికైన - ముక్కంటి = మూడుకన్నులుగల శివుని ; కిన్ = కి; ఐనన్ = అయినను; రాదు = సాధ్యముకాదు; చొరఁగా - చొరగాన్ = ప్రవేశించుటకు; వెలికింజనరాదు - వెలి = వెలుపలి; కిన్ = కి; చనన్ = వెళ్ళుటకు; రాదు = వీలులేదు; నీకు - నీ = నీ; కున్ = కును; నిష్కంటకవృత్తినెవ్వఁడు - నిష్కంటక = అడ్డులేని {నిష్కంటకము - కంటకము (ముల్లు)లు లేనిది , అడ్డులేనిదారి}; వృత్తిన్ = విధముగ; ఎవ్వడు = ఎవడు; ప్రగల్భుఁడు - ప్రగల్భుడు = ప్రతిభగలవాడు, ధీరుడు; చెప్పె - చెప్పెన్ = చెప్పెను; గుణాఢ్య - గుణాఢ్యా = సుగుణములుచే శ్రేష్ఠుడా ; చెప్పుమా = చెప్పుము.

7-221-క.| సేవింతుము = సేవించెదము; నిన్నెప్పుడు - నిన్నున్ = నిన్నే; ఎప్పుడున్ = ఎల్లప్పుడును; భావింతుము = అనుకొనెదము; రాజవనుచు - రాజవు = (నీవే) రాజువు; అనుచున్ = అనుచు; బహుమానములంగావింతుము - బహు = అనేకమైన; మానములన్ = గౌరవములను; కావింతుము = చేసెదము; తెలియుము - తెలియుము = తెలియచెప్పుము; నీకీ - నీ = నీ; కున్ = కును; ఈ = ఈ; వింతమతిప్రకాశమే - వింత = అద్భుతమైన; మతిన్ = జ్ఞానము; ప్రకాశము = తెలియుట; ఏ = ఏ; క్రియఁగలిగెన్ - క్రియన్ = విధముగ; కలిగెన్ = కలిగెను.

7-222-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; దైత్యనందనులుదన్నడిగినఁబరమభాగవతకులాలంకారుండైన - దైత్య = రాక్షస; నందనులు = బాలురు; తన్నున్ = తనను; అడిగిన = అడుగుగా; పరమ = అత్యుత్తమమైన; భాగవత = భాగవతుల; కుల = సమూహమునకు; అలంకారుండు = అలంకారప్రాయుడు; ఐన = అయిన; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; నగి = నవ్వి; తనకుఁబూర్వంబునందు - తన = తన; కున్ = కును; పూర్వమున్ = ఇంతకు పూర్వము; అందు = అందు; వినంబడిన = చెప్పబడిన; నారదు = నారదుని యొక్క; మాటలుదలంచి - మాటలు = ఉపదేశములను; తలంచి = గుర్తుచేసుకొని; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-223-శా.| **అక్షీణోగ్రతపంబు** - అక్షీణ = గొప్ప; ఉగ్ర = భయంకరమైన; తపంబున్ = తపస్సును; **మందరముపైనర్థించి** - మందరము = మందర పర్వతము ; పై = మీద; అర్థించి = కోరి; **మాతండ్రి** - మా = మా యొక్క ; తండ్రి = తండ్రి; **శుద్ధక్షాంతింజని** - శుద్ధ = పరమ; క్షాంతిని = శాంతితో; చని = వెళ్ళి; **యుండఁజీమగమిచేతన్** - ఉండన్ = ఉండగా; చీమ = చీమలు; గమి = బారు; చేతన్ = వలన; భోగి = పాము; చందంబునన్ = వలె; **భక్షింపంబడెఁబూర్వపాపములచేఁబాపాత్మకుండంచు** - భక్షింపన్ = తినబడెను, నశించెను; పూర్వ = పూర్వజన్మలసంపాదించుకొన్న ; పాపముల = పాపములు; చేన్ = వలన; పాపాత్మకుండు = పాపస్వరూపి; అంచున్ = అనుచు; మున్ = ఇంతకు పూర్వము; **రక్షస్సంఘముమీఁద** - రక్షస్ = రాక్షసుల; సంఘమున్ = సమూహము; మీదన్ = పైన; **నిర్జరుల్** - నిర్జరుల్ = దేవతలు; సంరంభించి = ఉత్సాహించి; **యుద్ధార్థులై** - యుద్ధ = యుద్ధమును; అర్థులు = చేయగోరువారు; ఐ = అయ్యి.

7-224-శా.| **ప్రస్థానోచితభేరిభాంకృతులతోఁబాకారియుందారు** - ప్రస్థాన = ప్రయాణ; ఉచిత = యోగ్యమైన; భేరీ = భేరీల; భాంకృతుల = భాంయనెడిశబ్దములుచేసెడివి; తోన్ = తోటి; పాకారి = ఇంద్రుడు {పాకారి - పాకాసురుని అరి (శత్రువు) , ఇంద్రుడు}; తారున్ = తాము (దేవతలు); **శౌర్యస్థైర్యంబులనేగుదెంచినఁదదీయాటోపవిభ్రాంతులై** - శౌర్య = పరాక్రమముతోను; స్థైర్యంబులన్ = ధైర్యములతోను; ఏగుదెంచినన్ = రాగా; తదీయ = వారి; ఆటోప = సంరంభమునకు; విభ్రాంతులు = వెరచినవారు; ఐ = అయ్యి; **స్వస్థేమల్** - స్వ = తమ; స్థేమల్ = స్థితులను; దిగనాడి = వదలి; **పుత్రధనయోషామిత్రసంపత్కళా** - పుత్ర = కుమారులు; ధన = ధనము; యోషా = స్త్రీలు; మిత్ర = స్నేహితులు; సంపత్ = సంపదలు; కళా = తేజస్సులు; ప్రస్థానంబులు = కదలికలు; డించి = దిగవిడిచి; **పాఱిరసురుల్** - పాఱిరి = పారిపోయిరి; అసురుల్ = రాక్షసులు; **ప్రాణావనోద్యుక్తులై** - ప్రాణ = ప్రాణములను; అవన = కాపాడుకొనుటకు; ఉద్యుక్తులు = సిద్ధపడినవారు; ఐ = అయ్యి.

7-225-మత్త.| **ప్రల్లదంబున** - ప్రల్లదంబునన్ = పౌరుషముతో; **వేల్పులుద్ధతిఁబాఱి** - వేల్పులు = దేవతలు; ఉద్ధతిన్ = అతిశయించి; పాఱి = పరుగెట్టుకెళ్ళి; **రాజనివాసముంగొల్లబెట్టి** - రాజనివాసమున్ = రాచనగరిని; కొల్లబెట్టి = కొల్లగొట్టి; **సమస్తవిత్తముఁగ్రూరతంగొనిపోవఁగానిల్లు** - సమస్త = అఖిలమైన; విత్తమున్ = ధనమును; క్రూరతన్ = క్రూరముగా; కొనిపోవగాన్ = తీసుకొనిపోవుచుండగా; ఇల్లున్ = ఇంటియందు; చొచ్చి = దూరి; **విశంకుఁడై** - విశంకుడు = జంకులేనివాడు; ఐ = అయ్యి; **యమరేశ్వరుండదలించి** - అమరేశ్వరుండు = ఇంద్రుడు; అదలించి = భయపెట్టి; మా = మా యొక్క; **తల్లిఁదాఁజెఱఁబట్టె** - తల్లిన్ = తల్లిని; తాన్ = తను; చెఱబట్టె = బంధించెను; **సిగ్గునఁదప్తయై** - సిగ్గున = సిగ్గుతో; తప్త = కాగిపోయినది; ఐ = అయ్యి; **విలపింపఁగాన్** - విలపింపగాన్ = ఏడుస్తుండగా.

7-226-వ.| ఇట్లు = ఈ విధముగ; సురేంద్రుండు = దేవేంద్రుడు; మా = మా యొక్క; **తల్లింజెఱగొనిపోవుచుండనమ్ముగుద** - తల్లిన్ = తల్లిని; చెఱన్ = బంధీగా; కొనిపోవుచుండన్ = తీసుకొనిపోవుచుండగా; ఆ = ఆ; ముగుద = ముగ్ధ; కురరి =

ఆడులకుముకి; **యను** - అను = అనెడి; **పులుఁగు** - పులుగు = పిట్ట; **క్రియ** - క్రియన్ = వలె; **మొఱలిడినఁదెరువున** - మొఱలిడినన్ = ఆర్తధ్వానములు చేయుచుండ; తెరువునన్ = దారిలో; **దైవయోగంబున** - దైవ = దేవుని; యోగంబున = వశముచేత; నారదుండు = నారదుడు; **పొడఁగని** - పొడగని = కనుగొని, చూచి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-227-ఉ.| స్వర్భువనాధినాథ = ఇంద్ర {స్వర్భువనాధినాథుడు - స్వర్భువన (స్వర్గలోకపు) అధినాథుడు (ప్రభువు), ఇంద్రుడు}; సురసత్తమ = ఇంద్ర {సురసత్తముడు - సుర (దేవలలో) సత్తముడు (సామర్థ్యముగలవాడు) ఇంద్రుడు}; **వేల్పులలోన** - వేల్పులు = దేవతల; లోనన్ = అందు; **మిక్కలిన్** - మిక్కిలి = అధికమైన; **నిర్భరపుణ్యమూర్తివి** - నిర్భర = భరింపరాని; పుణ్య = పుణ్యముగల; మూర్తివి = స్వరూపముగలవాడవు; సునీతివి = మంచినీతిమంతుడవు; **మానినిఁబట్టనేల** - మానినిన్ = స్త్రీని; పట్టన్ = బంధిచుట; ఏల = ఎందుకు; **యీ** - ఈ = ఈ; **గర్భిణినాతురన్** - గర్భిణిన్ = గర్భవతిని; ఆతురన్ = శోకముచెందినామెను; విడువు = వదలిపెట్టు; **కల్మషమానసురాలుగాదు** - కల్మష = చెడు; మానసురాలు = మనసుగలామె; కాదు = కాదు; నీ = నీ యొక్క; **దుర్భరరోషమున్** - దుర్భర = భరింరరాని; రోషమున్ = క్రోధమును; నిలుపు = ఆపుకొనుము; **దుర్జయుఁడైన** - దుర్జయుడు = జయింపరానివాడు; ఐన = అయిన; **నిలింపవైరిపై** - నిలింపవైరి = రాక్షసుని {నిలింపవైరి - నిలింప (దేవతా) వైరి (శత్రువు), రాక్షసుడు}; పై = మీద.

7-228-వ.| **అనిన** - అనినన్ = అనగా; **వేల్పుఁదపసికి** - వేల్పుదపసి = దేవఋషి; కిన్ = కి; వేయిగన్నులుగలగఱువ = ఇంద్రుడు {వేయిగన్నులుగలగఱువ - వేయి (వెయ్యి, 1000) కన్నులుగల గఱువ (ఘనుడు), ఇంద్రుడు}; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-229-ఉ.| **అంతనిధానమైన** - అంత = నాశనమునకు; నిధానము = కారణమైవవాడు; ఐన = అయిన; **దితిజాధిపువీర్యము** - దితిజాధిపు = రాక్షసరాజు యొక్క ; వీర్యము = రేతస్సు; దీని = ఈమె యొక్క; **కుక్షినత్యంతసమృద్ధినొందెడి** - కుక్షిన్ = కడుపులో; సమృద్ధిన్ = మిగులవృద్ధిని; ఒందెడిన్ = పొందుచున్నది; మహాత్మక = గొప్పఆత్మకలవాడ; **కావునఁదత్ప్రసూతిపర్యంతము** - కావునన్ = అందుచేత; తత్ = ఆ; ప్రసూతి = పురుటి; పర్యంతమున్ = వరకు; **బద్ధఁజేసి** - బద్ధన్ = బంధీని; చేసి = చేసి; **జనితార్భకు** - జనిత = పుట్టిన; అర్భకున్ = పిల్లవానిని; **వజ్రముధారఁద్రుంచి** - వజ్రము = వజ్రాయుధము; ధారన్ = పదునుతో; త్రుంచి = నరికి; **నిశ్చింతుఁడనై** - నిశ్చింతుడను = దిగులులేనివాడను; ఐ = అయ్యి; తుదిన్ = చివరకు; **విడుతు** - విడుతున్ = విడిచిపెట్టెదను; సిద్ధము = నిశ్చయముగ; **దానవరాజవల్లభన్** - దానవ = రాక్షస; రాజ = రాజు యొక్క; వల్లభన్ = భార్యను.

7-230-వ.| అని = అని; పలికిన = పలుకగా; **వేల్పులఱేనికిందపసి** - వేల్పులఱేని = ఇంద్రున {వేల్పులఱేడు – వేల్పుల (దేవతల) ఱేడు (ప్రభువు), ఇంద్రుడు}; కిన్ = కు; తపసి = ముని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-231-శా.| నిర్భీతుండు = భయములేనివాడు; ప్రశస్తభాగవతుఁడున్ - ప్రశస్త = శ్రేష్ఠుడైన; భాగవతుడున్ = భాగవతుడు; నిర్వైరి = శత్రుత్వములేనివాడు; జన్మాంతరావిర్భూతాచ్యుతపాదభక్తిమహిమావిష్టుండు - జన్మాంతర = పూర్వజన్మలనుండి; ఆవిర్భూత = పుట్టిన; అచ్యుత = నారయణుని; పాద = పాదములందలి; భక్తి = భక్తి యొక్క; ప్రభావ = ప్రభావముతో; ఆవిష్టుండు = కూడినవాడు; దైత్యాంగనా - దైత్య = రాక్షసుని; అంగన = భార్య యొక్క; గర్భస్థుడగు - గర్భస్థుడు = కడుపునగలవాడు; అగు = అయిన; బాలకుండు = పిల్లవాడు; బహుసంగ్రామాద్యుపాయంబులన్ - బహు = అనేక విధములైన ; సంగ్రామ = యుద్ధము; ఆది = మొదలగు; ఉపాయంబులన్ = ఉపాయములచేత; దుర్భావంబునఁబొంది - దుర్భావంబున్ = నికృష్టత్వమును; పొంది = పొంది; చావఁడు - చావడు = మరణించడు; భవద్దోర్దండవిభ్రాంతుఁడై - భవత్ = నీ యొక్క; దోర్దండ = బాహుబలమునకు; విభ్రాంతుడు = తికమకనొందినవాడు; ఐ = అయ్యి.

7-232-వ.| అని = అని; దేవముని = దేవర్షి; నిర్దేశించిననతని - నిర్దేశించినన్ = చెప్పగా; అతని = అతని; వచనంబు - వచనంబులు = మాటలు; మన్నించి = గౌరవించి; తానును = తను కూడ; హరిభక్తుండుగావున - హరి = నారాయణుని; భక్తుండు = భక్తుడు; కావునన్ = కనుక; దేవేంద్రుండు = ఇంద్రుడు; భక్తి = భక్తిమూలకమైన; బాంధవంబున - బాంధవంబునన్ = బంధుత్వముతో; మా = మా యొక్క; యవ్వను - అవ్వను = తల్లిని; విడిచి = వదలి; వలగొని = ప్రదక్షిణముచేసి; సురలోకంబునకుంజనియె - సురలోకంబున్ = స్వర్గలోకమున; కున్ = కు; చనియె = వెళ్ళెను; మునీంద్రుండును - ముని = మునులలో; ఇంద్రుండును = శ్రేష్ఠుడు; మజ్జనని - మత్ = నా యొక్క ; జనని = తల్లి; యందుఁబుత్రికాభావంబుజేసి - అందు = ఎడల; పుత్రికా = కుమార్తె యనెడి; భావంబున్ = తలంపు; చేసి = చేసి; యూఱడించి - ఊఱడించి = ఊరుకోబెట్టి; నిజాశ్రమంబునకుంగొనిపోయి - నిజ = తన; ఆశ్రమంబున్ = ఆశ్రమమున; కున్ = కు; కొనిపోయి = తీసుకెళ్ళి; నీవు = నీవు; పతివ్రతవు = పతిభక్తిగల యిల్లాలువి; నీ = నీ యొక్క; యుదరంబునఁబరమభాగవతుండయిన - ఉదరంబునన్ = కడుపులో; పరమ = అతిపవిత్రమైన; భాగవతుండు = భాగవతుడు; అయిన = ఐనట్టి; ప్రాణి = జీవుడు; యున్నవాఁడు - ఉన్నవాడు = ఉన్నాడు; తపోమహత్త్వంబునంగృతార్థుండై - తపస్ = తపస్సుయొక్క; మహత్వంబునన్ = గొప్పదనముచేత; కృతార్థుండు = నెరవేరినపనిగలవాడు; ఐ = అయ్యి; నీ = నీ యొక్క; పెనిమిటి = భర్త; రాఁగలండందాక - రాగలండు = వచ్చును; అందాక = అప్పటివరకు; నీవిక్కడనుండుమనిన - నీవు = నీవు; ఇక్కడ = ఇక్కడ; ఉండుము = ఉండుము; అనినన్ = అనగా; సమ్మతించి = అంగీకరించి.

7-233-శా.| యోషారత్నము - యొషా = స్త్రీలలో; రత్నము = రత్నమువంటియామె; నాథదైవత = పతివ్రత {నాథదైవత - నాథ (భర్తయే) దైవత (భగవంతునిగగలది), పతివ్రత}; విశాలోద్యోగ - విశాల = విశాలమైన; ఉద్యోగ = హృదయముగలామె; మా = మా యొక్క; తల్లి = తల్లి; నిర్వైషమ్యంబున - నిర్వైషమ్యంబునన్ = విషమభావములులేకుండగ; నాథురాక - నాథు =

భర్త యొక్క ; రాకన్ = ఆగమనమును; మదిలో - మది = మనసు; లోన్ = అందు; వాంఛించి = కోరి; నిర్దోష = ఏపాపములులేనిది; యై - ఐ = అయ్యి; యీషద్భీతియు - ఈషత్ = కొంచముకూడ; భీతియున్ = భయమేమి; లేక = లేకుండ; గర్భపరిరక్షేచ్ఛన్ - గర్భ = గర్భమును; పరిరక్ష = కాపాడుకొనెడి; ఇచ్ఛన్ = తలపుతో; విచారించి = ఆలోచించుకొని; శుశ్రూషల్ = సేవలను; చేయుచునుండె - చేయుచునుండెన్ = చేయుచుండెను; నారదునకున్ - నారదున్ = నారదుని; కున్ = కి; సువ్యక్తశీలంబుననన్ - సువ్యక్త = చక్కగావ్యక్తమగు; శీలంబునన్ = మంచినడవడికతో.

7-234-వ.| ఇట్లుదనకుఁబరిచర్యజేయుచున్న - ఇట్లు = ఇలా; తన = తన; కున్ = కు; పరిచర్య = సేవ; చేయుచున్న = చేస్తున్న; దైత్యరాజకుటుంబినికినాశ్రితరక్షావిశారదుండైన - దైత్య = రాక్షస; రాజ = రాజు యొక్క; కుటుంబిని = భార్య; కిన్ = కి; ఆశ్రిత = ఆశ్రయించినవారిని; రక్షా = కాపాడుటయందు; విశారదుండు = మిక్కిలినేర్పుగలవాడు; ఐన = అయిన; నారదుండు = నారదుడు; నిజసామర్థ్యంబుననభయంబిచ్చి - నిజ = స్వంత; సామర్థ్యంబునన్ = శక్తిచేత; అభయంబున్ = అభయమును; ఇచ్చి = ఇచ్చి; గర్భస్థుండనైన - గర్భస్థుండన్ = కడుపులోనున్నవాడను; ఐన = అయిన; నన్నునుద్దేశించి - నన్నున్ = నన్ను; ఉద్దేశించి = గురించి; ధర్మతత్త్వంబును - ధర్మ = ధర్మముయొక్క; తత్త్వంబును = స్వరూపమును; నిర్మలజ్ఞానంబునునుపదేశించిననమ్ముద్దియ - నిర్మల = రాగాదికలుషితముగాని; జ్ఞానంబును = జ్ఞానమును; ఉపదేశించినన్ = బోధింపగా; ఆ = ఆ; ముద్దియ = స్త్రీ; దద్దయుంబెద్ద - దద్దయున్ = మిక్కలి; పెద్ద = ఎక్కువ; కాలంబునాఁటి - కాలంబున్ = కాలము; నాటి = పూర్వపు; వినికిగావుననాడుది - వినికి = విన్నసంగతి; కావునన్ = కనుక; ఆడుది = ఆడమనిషి; యగుటంజేసి - అగుటన్ = అగుట; చేసి = వలన; పరిపాటిదప్పి - పరిపాటిన్ = అభ్యాసము; తప్పి = తప్పి; సూటి = గుర్తు; లేక = లేకుండ; మఱచె - మఱచెన్ = మరచిపోయెను; నారదుఁడు - నారదుడు = నారదుడు; నా = నా; యెడఁగృపగల - ఎడన్ = అందు; కృప = దయ; కల = ఉండుట; నిమిత్తంబున - నిమిత్తంబునన్ = వలన.

7-235-క.| వెల్లిగొని = బయటకొచ్చిన; నాఁటనుండియునుల్లసితంబైన - నాటి = దినము; నుండియున్ = నుండి; ఉల్లసితంబు = వికసించినది; ఐన = అయిన; దైవయోగంబున - దైవ = అదృష్ట; యోగంబునన్ = సంయోగమువలన; శోభిల్లెడు - శోభిల్లెడున్ = ప్రకాశించుచున్నది; మునిమతమంతయునుల్లంబున - ముని = ఋషి యొక్క; మతము = తత్త్వార్థము; అంతయున్ = సమస్తమును; ఉల్లంబునన్ = మనసులో; మఱపు = మరచిపోవుట; పుట్టదొకనాఁడైనన్ - పుట్టదు = కలుగదు; ఒకనాడు = ఒకమాటు; ఐనన్ = అయినను.

7-236-ఆ.| వినుఁడు - వినుడు = వినండి; నాదు = నా యొక్క; పలుకు = మాట; విశ్వసించితిరేని = నమ్మినచో; సతులకయిన - సతుల్ = స్త్రీల; కున్ = కు; అయిన = ఐన; బాల = పిల్ల; జనులకయినఁదెలియ - జనుల్ = వారి; కిన్ = కి; అయిన = ఐన; తెలియన్ = తెలియను; వచ్చు - వచ్చున్ = అగును; మేలు = మంచిది, శ్రేయము; దేహాద్యహంకార - దేహ

= దేహము; ఆది = మొదలగు; అహంకార = మమత్వమును; **దళననిపుణమైన** - దళన = పోగొట్టునది; ఐన = అయిన; **తపసిమతము** - తపసి = ఋషిచే; మతము = తెలుపబడినది.

7-237-వ.| అని = అని; **నారదోక్త** - నారద = నారదునిచే; ఉక్త = చెప్పబడిన; **ప్రకారంబున** - ప్రకారంబునన్ = విధముగ; **బాలకులకుఁబ్రహ్లాదుండిట్లనియె** - బాలకుల్ = పిల్లవాండ్ర; కున్ = కు; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **ఈశ్వర** - ఈశ్వరుని = భగవంతుని యొక్క ; మూర్తి = స్వరూపము; **యైన** - ఐన = అయిన; **కాలంబునంజేసి** - కాలంబునన్ = కాలము; చేసి = వలన; **వృక్షంబుగలుగుచుండ** - వృక్షంబులు = చెట్లు; కలుగుచుండన్ = ఉండగా; **ఫలంబునకు** - ఫలంబున్ = పండున; కున్ = కు; **జన్మసంస్థానవర్ధనాపచయక్షీణత్వపరిపాకనాశంబులు** - జన్మ = పుట్టుట, పిందెకాయుట; సంస్థాన = కాయగుట; వర్ధన = పెరుగుట; అపచయ = ముదురుట; క్షీణత = ఎండిపోవుట; పరిపాక = పండుట; నాశంబులు = నశించిపోవుటలు; **ప్రాప్తంబులయిన** - ప్రాప్తంబులు = కలిగినవి; అయిన = ఐన; **తెఱంగున** - తెఱంగునన్ = విధముగ; **దేహంబులకుంగాని** - దేహంబుల్ = శరీరములకే; కాని = కాని; **షడ్భావవికారంబులాత్మకు** - షడ్వికారంబులు = పరివర్తనలారును {షడ్వికారములు - 1జన్మ(పుట్టుట) 2సంస్థాన (నిలబడుట) 3వర్ధన (పెరుగుట) 4అపక్షయ (బలియుట) 5పరిపాక (పరిక్వమగుట) 6నాశము (నశించుట) అనెడి ఆరు మార్పులు }; ఆత్మ = ఆత్మ; కున్ = కు; లేవు = లేవు; ఆత్మ = ఆత్మ; నిత్యుండు = శాశ్వతమైనవాడు; **క్షయరహితుండు** - క్షయ = నాశము; రహితుండు = లేనివాడు; శుద్ధుండు = నిర్మలుడు; క్షేత్రజ్ఞుండు = మాయనెరిగినవాడు, జీవుడు; **గగనాదులకునాశ్రయుండుఁగ్రియాశూన్యుండు** - గగనాదుల్ = పంచభూతముల {పంచభూతములు - 1ఆకాశము 2భూమి 3నీరు 4వాయువు 5తేజము}; కున్ = కు; ఆశ్రయుండు = ఆధారమైనవాడు; క్రియా = కర్మములు; శూన్యుండు = లేనివాడు; స్వప్రకాశుండు = స్వయముగాప్రకాశించువాడు; **సృష్టిహేతువు** - సృష్టి = సృష్టికి; హేతువు = కారణమైనవాడు; వ్యాపకుండు = అంతటవ్యాపించువాడు; **నిస్సంగుండుఁబరిపూర్ణుండునొక్కండునని** - నిస్సంగుడున్ = తగులములులేనివాడు; పరిపూర్ణుండున్ = అంతటను నిండినవాడు; ఒక్కరుండును = కేవలుడు; అని = అని; **వివేకసమర్థంబులగునాత్మలక్షణంబులు** - వివేక = జ్ఞానమును; సమర్థంబులు = ఈయగలిగినవి; అగు = అయిన; ఆత్మ = ఆత్మ యొక్క; లక్షణంబులు = లక్షణములు; **పండ్రెండునెఱుంగుచు** - పండ్రెండును = పన్నిండింటిని; ఎఱుంగుచున్ = తెలిసుండి; **దేహాదులందు** - దేహాదులు = దేహగేహపుత్రకళత్రాదులు; అందున్ = ఎడల; **మోహజనకంబులగు నహంకారమమకారంబులు** - మోహ = తగులములను; జనకంబులు = పుట్టించునవి; అగు = అయిన; అహంకార = నేను యనెడి భావము; మమకారంబులు = నాది యనెడి భావములను; విడిచి = వదలిపెట్టి; **పసిండిగనులుగల** - పసిడి = బంగారు; గనులు = గనులు, పుట్టుచోటులు; కల = కలిగిన; **నెలవున** - నెలవునన్ = స్థానములను; **విభ్రాజమానకనక** - విభ్రాజమాన = మెరుస్తున్న; కనక = బంగారము; **లేశంబులైన** - లేశంబులు = కొద్దిపాటిది; ఐన = కలిగిన; **పాషాణాదులందుఁబుటంబుపెట్టి** - పాషాణ = రాళ్ళు; ఆదులు = మొదలగువాని; అందున్ = అందు; పుటంబున్ = పుటములో; పెట్టి = పెట్టి; **వహ్నియోగంబునగరంగనూది** - వహ్ని = అగ్నితో; యోగంబునన్ = కూడించుటద్వారా; కరంగన్

= కరిగిపోవునట్లు; ఊది = ఊది; హేమకారకుండు = స్వర్ణకారుడు; **పాటవంబున** - పాటవంబునన్ = నేరుపుతో; **హాటకంబుఁబడయు** - హాటకంబున్ = బంగారమును; పడయు = పొందెడి; **భంగినాత్మకృతకార్యకారణంబులనెఱింగెడి** - భంగిన్ = వలె; ఆత్మ = ఆత్మ; కృత = కలిగిన; కార్య = కార్యములు; కారణంబులన్ = హేతువులు; ఎఱింగెడి = తెలియగల; నేర్పరి = ఉపాయశాలి; **దేహంబునందాత్మసిద్ధికొఱకునయిన** - దేహంబున్ = శరీరము; అందున్ = లోని; ఆత్మ = ఆత్మయొక్క; సిద్ధి = తాదాత్మ్యముపొందుట; కొఱకున్ = కోసము; అయిన = ఐన; **యుపాయంబునంజేసి** - ఉపాయంబునన్ = ఉపాయములచేత; చేసి = వలన; **బ్రహ్మభావంబుఁబడయు** - బ్రహ్మభావంబున్ = బ్రహ్మత్వమును; పడయున్ = పొందును; **మూలప్రకృతియు** - మూలప్రకృతియున్ = మాయ; **మహదహంకారంబులును బంచతన్మాత్రంబులునివి** - మహత్ = బుద్ధి; అహంకారంబులు = అహంకారములు; తన్మాత్రంబులున్ = పంచతన్మాత్రలు {పంచతన్మాత్రలు - 1శబ్ద 2స్పర్శ 3రూప 4రస 5గంధములు}; ఇవి = ఇవి; **యెనిమిదియుంబ్రకృతులనియును** - ఎనిమిదియున్ = ఎనిమిది ( 8); ప్రకృతులు = ప్రకృతులు {ప్రకృతులు - 1మాయ 2మహత్తు 3అహంకారము మరియు పంచతన్మాత్రలు ఐదు (5)}; అనియునున్ = అని; **రజస్సత్త్వతమంబులు** - రజస్ = రజోగుణము; సత్త్వ = సత్త్వగుణము; తమంబులు = తమోగుణము లు; **మూఁడునుబ్రకృతిగుణంబులనియుఁగర్మేంద్రియంబులయిన** - మూడును = మూడింటిని ( 3); ప్రకృతిగుణంబులు = ప్రకృతిగుణములు; అనియున్ = అని; కర్మేంద్రియంబులు = పనిచేయుటకైనసాధనములు {కర్మేంద్రియములు - 1నోరు 2చేతులు 3కాళ్ళు 4గుదము 5ఉపస్థు}; అయిన = ఐన; **వాక్పాణిపాదపాయూపస్థంబులును** - వాక్ = నోరు; పాణి = చేతులు; పాద = కాళ్ళు; పాయుః = గుదము; ఉపస్థంబులు = జననేంద్రియములు; **జ్ఞానేంద్రియంబులైన** - జ్ఞానేంద్రియంబులు = తెలిసికొనెడి సాధనములు {జ్ఞానేంద్రియములు - 1చెవులు 2కళ్ళు 3నాలుక 4చర్మము 5ముక్కు}; ఐన = అయిన; శ్రవణ = చేవులు; **నయనరసనాత్వగ్ఘ్రాణంబులును** - నయన = కళ్ళు; రసన = నాలుక; త్వక్ = చర్మము; ఘ్రాణంబులును = ముక్కు లు; మనంబును = మనస్సు; **మహీసలిలతేజోవాయుగగనంబులునునివి** - మహి = భూమి {భూతపంచకము - 1భూమి 2నీరు 3నిప్పు 4గాలి 5ఆకాశము}; సలిల = నీరు; తేజస్ = నిప్పు; వాయు = గాలి; గగనంబులు = ఆకాశములు; ఇవి = ఇవి; పదాఱును = పదహారు (16); **వికారంబులనియునుగపిలాది** - వికారంబులు = వికారములు {వికారములు - కర్మేద్రియములు (5) జ్ఞానేంద్రియములు (5) మనస్సు భూతపంచకము ( 5) మొత్తము 16 వికారములు}; అనియునున్ = అని; కపిల = కపిలుడు; ఆది = మొదలగు; **పూర్వాచార్యులచేతఁజెప్పబడియె** - పూర్వ = పూర్వకాలపు; ఆచార్యుల్ = సిద్ధాంతకర్తల, గురువుల; చేత = చేత; చెప్పబడియెన్ = చెప్పబడినది; **సాక్షిత్వంబుననీ** - సాక్షిత్వంబునన్ = తటస్థలక్షణముచేత; ఈ = ఈ; **యిరువదేడింటినినాత్మగూడి** - యిరువదేడింటిని = యిరవైయేడింటిని (27); ఆత్మ = ఆత్మ; కూడి = కలిసి; **యుండు** - ఉండున్ = ఉండును; పెక్కింటి = అనేకమైనవాని; కూటువ = కూడినదియైన; **దేహమదియు** - దేహము = శరీరము; అదియున్ = అదికూడ; **జంగమస్థావరరూపంబుల** - జంగమ = చలనముకలవి, చరములు; స్థావరములు = స్థిరముగనుండునవి; రూపంబులన్ = అనెడ రూపములతో; **రెండువిధంబులయ్యె** - రెండు = రెండు (2); విధంబులు = రకములు; అయ్యె = అయ్యెను; **మూలప్రకృతి** - మూలప్రకృతి = అవిద్య, మాయ; మొదలయిన = మొదలైనవాని;

వర్గంబునకు - వర్గంబున్ = సమూహమున; కున్ = కు; వేఱై = విలక్షణమై, భిన్నమై; మణిగణంబులఁజొచ్చియున్న - మణి = మణుల; గణంబులన్ = వరుసలలో; చొచ్చి = దూరి; ఉన్న = ఉన్నట్టి; సూత్రంబు = దారము; చందంబుననాత్మ - చందంబునన్ = వలె; ఆత్మ = ఆత్మ; యన్నింటి - అన్నిటన్ = అన్నిటి; యందునుంజొచ్చి - అందున్ = లోను; చొచ్చి = అంతర్లీనమై యుండి; దీపించు = ప్రకాశించును; ఆత్మకు - ఆత్మ = ఆత్మ; కున్ = కు; జన్మస్థితిలయంబులుగలవంచు - జన్మ = పుట్టుక; స్థితి = ఉండుట; లయంబులు = నాశనములు; కలవు = ఉన్నవి; అంచున్ = అనుచు; మిథ్యాతత్పరులుగాక - మిథ్యా = అసత్యమున; తత్పరులు = కూడినవారు; కాక = కాకుండ; వివేకశుద్ధమైన - వివేక = జ్ఞానముచేత; శుద్ధులు = నిర్మలమైనవారు; ఐన = అయిన; మనంబునంజేసి - మనంబునన్ = మనసు; చేసి = వలన; దేహంబునందాత్మ - దేహంబున్ = దేహము; అందున్ = లో; ఆత్మన్ = ఆత్మను; వెదకవలయు - వెదుకవలయున్ = వెతకవలెను; ఆత్మకునవస్థలుగలయట్లుండుఁగాని - ఆత్మ = ఆత్మ; కున్ = కు; అవస్థలు = అవస్థాత్రయము {అవస్థాత్రయము - స్థితి అభాసములు మూడు , 1జాగరణ(మెలకువ) 2స్వప్న(కల) 3సుషుప్తి (నిద్ర)}; కల = కలిగిన; అట్లు = విధముగ; ఉండున్ = ఉండును; కాని = కాని; యవస్థలు - అవస్థలు = అవస్థలు; లేవు = లేవు; జాగరణస్వప్నసుషుప్తులను - జాగరణ = మెలకువ; స్వప్న = కల; సుషుప్తులు = నిద్రలు; అను = అనెడి; వృత్తులెవ్వనిచేతనెఱుంగంబడునతండాత్మ - వృత్తులు = అవస్థలు, వ్యాపారములు; ఎవ్వని = ఎవని; చేతన్ = చేతను; ఎఱుంబడున్ = తెలిసికొనబడునో; అతండు = అతడు; ఆత్మ = ఆత్మ; యండ్రు - అండ్రు = అంటారు; కుసుమధర్మంబులయిన - కుసుమ = పూవుల యొక్క; ధర్మంబులు = లక్షణములు; అయిన = ఐన; గంధంబులచేత - గంధంబుల్ = వాసనల; చేతన్ = వలన; గంధాశ్రయుడయిన - గంధా = వాసనను; ఆశ్రయుండు = వహించువాడు; అయిన = ఐన; వాయువునెఱింగెడు - వాయువున్ = గాలిని; ఎఱింగెడు = తెలిసికొను; భంగింద్రిగుణాత్మకంబులయి - భంగిన్ = విధముగనే; గుణా = గుణత్రయము {గుణత్రయము - 1సత్త్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; ఆత్మకంబులు = స్వరూపములగాగలవి; అయి = అయ్యి; కర్మజన్యంబులయిన - కర్మ = కర్మములచేత; జన్యంబులు = పుట్టునవి; అయిన = ఐన; బుద్ధిభేదంబులనాత్మనెఱుంగందగునని - బుద్ధిబేధంబులన్ = చిత్తవృత్తులచేత; ఆత్మన్ = ఆత్మను; ఎఱుంగన్ = తెలిసికొన; తగును = వచ్చును; అని = అని; చెప్పి = చెప్పి.

7-238-సీ.| సంసారమిది - సంసారము = సంసారము; ఇది = ఇది; బుద్ధిసాధ్యము - బుద్ధి = బుద్ధిచేత; సాధ్యము = సాధింపదగినది; గుణకర్మగణబద్ధమజ్ఞానకారణంబుఁగలవంటిదింతియకాని - గుణ = త్రిగుణమూలములైన; కర్మ = కర్మములచేత; బద్ధము = కల్పింపబడినది; అజ్ఞాన = అవిద్యకి; కారణంబున్ = హేతువైనది; కల = స్వప్నము; వంటిది = వంటిది; అంతియె = అంతే; కాని = కాని; నిక్కముగాదు - నిక్కము = నిజమైనది; కాదు = కాదు; సర్వార్థములు - సర్వ = సమస్తమైన; అర్థములున్ = విషయములు; మనస్సంభవములు - మనస్ = మనస్సులో; సంభవములు = పుట్టినవి; స్వప్నజాగరములు - స్వప్న = కల; జాగరములు = మెలకువలు; సమములు = సమానమైనవి; గుణశూన్యుఁడగు - గుణ = గుణములు; శూన్యుడు = లేనివాడు; అగు = అయిన; పరమునికి - పరమున్ = సర్వాతీతుని; కిన్ = కి;

**గుణాశ్రయమున** - గుణాశ్రయమునన్ = సత్త్వాదులసంగముచేత; **భవనాశంబులు** - భవ = పుట్టుట; నాశంబులు = మరణములు; **వాటిల్లినట్లుండుఁబట్టి** - వాటిల్లిన = కలిగిన; అట్లు = విధముగ; ఉండున్ = అనిపించును; పట్టి = విచారించి; **చూచిన** - చూచినన్ = చూసిన; లేవు = లేవు; బాలులార = బాలలూ, అజ్ఞానులారా.

7-238.1-తే.| **కడఁగి** - కడగి = ప్రయత్నించి, పూనికతో; **త్రిగుణాత్మకములైన** - త్రిగుణ = సత్వరజస్తమోగుణముల; అత్మకములు = స్వరూపములు; ఐన = అయిన; **కర్మములకు** - కర్మముల్ = కర్మల; కున్ = కు; **జనకమై** - జనకము = జన్మకారణము; ఐ = అయ్యి; **వచ్చునజ్ఞానసముదయమును** - వచ్చున్ = కలిగెడి; అజ్ఞాన = అవిద్య యొక్క; సముదయమునున్ = సమూహమును; **ఘనతరజ్ఞానవహ్నిచేఁగాల్చిపుచ్చి** - ఘనతర = అతిగొప్ప {ఘనము - ఘనతరము - ఘనతమము}; జ్ఞాన = జ్ఞానము యనెడి; వహ్ని = అగ్ని; చేన్ = చేత; కాల్చిపుచ్చి = కాల్చేసి; **కర్మవిరహితులై** - కర్మవిరహితులు = కర్మబంధములులేనివారు; ఐ = అయ్యి; **హరిఁగనుటమేలు** - హరిన్ = నారాయణుని; కనుట = తెలియుట, చూచుట; మేలు = ఉత్తమము.

7-239-వ.| అదిగావున = అందుచేత; **గురుశుశ్రూషయు** - గురు = గురువును; శుశ్రూషయున్ = సేవించుట; **సర్వలాభసమర్పణంబును** - సర్వ = సమస్తమైన; లాభ = ప్రయోజనములను; సమర్పణంబును = ఈశ్వరార్పణచేయుట; **సాధుజన** - సాధు = సాదువులైన; జన = వారి; **సంగమంబునునీశ్వరప్రతిమాసమారాధనంబును** - సంగమంబునున్ = చేరిక, చెలిమి; ఈశ్వర = భగవంతుని; ప్రతిమ = విగ్రహమును; సమారాధనంబును = పూజించుట; **హరికథా** - హరి = విష్ణు; కథా = కథల యందు; తత్పరత్వంబును = తదేకనిష్ఠగలిగియుండుట; వాసుదేవుని = విష్ణుని {వాసుదేవుడు - వసుదేవుని పుత్రుడు , శ్రీకృష్ణుడు}; **యందలి** - అందలి = ఎడల; **ప్రేమయు** - ప్రేమయున్ = ప్రేమ; **నారాయణగుణకర్మకథానామకీర్తనంబును** - నారాయణ = విష్ణుని {నారాయణుడు - నరసమూహమున నివాసముగలవాడు, హరి}; గుణ = గుణసులను; కర్మ = వర్తనములను; కథా = కథలను; నామ = నాములను; సంకీర్తనంబును = స్తోత్రము, పాడుట; **వైకుంఠచరణకమలధ్యానంబును** - వైకుంఠ = విష్ణుని {వైకుంఠుడు - వికుంఠ యనునామె పుత్రుడు, హరి}; చరణ = పాదములనెడి; కమల = పద్మముల; ధ్యానంబును = ధ్యానించుట; **విశ్వంభరమూర్తివిలోకనపూజనంబును** - విశ్వంభర = విష్ణుని {విశ్వంభరుడు - విశ్వమును భరించువాడు , విష్ణువు}; మూర్తి = స్వరూపమును; విలోకన = చక్కగాగాంచుట; పూజనంబును = భజించుట; మొదలయిన = మున్నగునవి; **విజ్ఞానవైరాగ్యలాభసాధనంబులైన** - విజ్ఞాన = ఉత్తమజ్ఞానము; వైరాగ్య = విషయవైముఖ్యము; లాభ = లభింపజేసెడి; సాధనంబులు = సాధనములు; **భాగవతధర్మంబులపై** - భాగవత = భాగవతత్త్వముయొక్క; ధర్మంబుల్ = ధర్మముల; పైన్ = మీద; **రతిగలిగి** - రతి = మిక్కిలి మక్కువ; కలిగి = ఉండి; **సర్వభూతంబుల** - సర్వ = సమస్తమైన; భూతంబుల = జీవుల; **యందునీశ్వరుండు** - అందున్ = లోను; ఈశ్వరుండు = హరి {ఈశ్వరుడు - సర్వలోకనియామకుడు, విష్ణువు}; **భగవంతుండాత్మగలండని** - భగవంతుండు = హరి {భగవంతుడు - గుణషట్కములైన 1ఐశ్వర్యము 2వీర్యము 3యశము 4శ్రీ 5జ్ఞానము 6వైరాగ్యములు కలిగి

పూజనీయమైనవాడు, విష్ణువు}; ఆత్మ = హరి {ఆత్మ - పరమాత్మ, నిర్వికార అసంగత్వ నిత్య స్వప్రకాశ అద్వితీయ పరిపూర్ణుడు, విష్ణువు}; కలండు = ఉన్నాడు; అని = అని; సమ్మానంబుజేయుచుఁగామ - సమ్మానంబు = గౌరవించుట; చేయుచున్ = చేయుచు; కామ = కోరిక; క్రోధలోభమోహమదమత్సరంబులంగెలిచి - క్రోధ = కోపము; లోభ = పిసినారితనము; మోహ = అజ్ఞానము; మద = గర్వము; మత్సరంబులన్ = మాత్సర్యములను; గెలిచి = జయించి, స్వాధీనముచేసికొని; ఇంద్రియవర్గంబును = అంతరింద్రియ బాహ్యేంద్రియములను; బంధించి = వాని యిచ్చవొప్పున పోనీయక; భక్తి = భక్తి; చేయుచుండనీశ్వరుండయిన - చేయుచుండన్ = చేయుచుండగా; ఈశ్వరుండు = నారాయణుని; విష్ణుదేవుని = నారాయణుని; యందలి - అందలి = అందు; గతి = చేరిక; సిద్ధించు = కలుగును.

7-240-సీ.| దనుజారిలీలావతారంబులందలి - దనుజారి = నారాయణుని; లీలా = వేడకకొఱకైన; అవతారంబులు = అవతారముల; అందలి = లోని; శౌర్యకర్మంబులు - శౌర్య = పరాక్రమపు; కర్మంబులు = చేతలు; సద్గుణములు = మంచిగుణములు; విని = విని; భక్తుఁడగువాఁడు - భక్తుడు = ప్రపన్నుడు; అగువాడు = అయ్యెడివాడు; వేడ్కతోఁబులకించి - వేడ్కన్ = కౌతుకము; తోన్ = తోటి; పులకించి = గగుర్పాటుచెంది; కన్నుల - కన్నులన్ = కళ్ళనుండి; హర్షాశ్రుకణములొలుక - హర్ష = ఆనందపు; అశ్రు = కన్నీటి; కణములు = బిందువులు; ఒలుకన్ = జాలువారగా; గద్గదస్వరముతోఁగమలాక్ష - గద్గద = డగ్గుతిక; స్వరము = గొంతు; తోన్ = తోటి; కమలాక్ష = హరి {కమలాక్షుడు - కమలములవంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; వైకుంఠ = హరి {వైకుంఠుడు - కుంఠము(ఓటమి) లేనివాడు, హరి}; వరద = హరి {వరద - వరములను యిచ్చువాడు, విష్ణువు}; నారాయణ = హరి {నారాయణ - శబ్దములకు ఆధారభూతుడైన వాడు, విష్ణువు}; వాసుదేవ = హరి {వాసుదేవ - వసుదేవునికొడుకు, విష్ణువు}; యనుచునొత్తిలిపాడునాడునాక్రోశించు - అనుచున్ = అనుచు; ఒత్తిలి = గట్టిగా; పాడున్ = పాడును; ఆడున్ = నాట్యముచేయును; ఆక్రోశించున్ = వాపోవును; నగుఁజింతనముజేయునతి - నగున్ = నవ్వును; చింతనము = ధ్యానము; చేయును = చేయును; నతిన్ = మ్రొక్కుట; యొనర్చు - ఒనర్చున్ = చేయును.

7-240.1-తే.| మరులుకొని = మోహము చెంది ; యుండుఁదనలోన - ఉండున్ = ఉండును; తనలోన = తనలోతనే; మాటలాడు - మాటలాడున్ = మాట్లాడుకొనును; వేల్పు = దయ్యము, పూనకము; సోఁకిన - సోకిన = పట్టిన, వచ్చిన; పురుషుని = మానవుని; వృత్తిదిరుగు - వృత్తిన్ = విధముగ; తిరుగున్ = వర్తించును; బంధములఁబాసి - బంధములన్ = సాంసారిక బంధనములను ; పాసి = తొలగించుకొని; యజ్ఞాన - అజ్ఞాన = అవిద్యా; పటలిఁగాల్చి - పటలిన్ = సమూహమును; కాల్చి = మసిచేసి; విష్ణుఁబ్రాపించుఁదుది - విష్ణున్ = విష్ణుమూర్తిని; ప్రాపించున్ = చెందును, లీనమగును; తుదిన్ = చివరకు; భక్తి = భక్తివలన; వివశుఁడగుచు - వివశుడు = మైమరచినవాడు; అగుచు = అయిపోతూ.

7-241-వ.| **కావున** - కావునన్ = కనుక; **రాగాదియుక్తమనస్కుండయిన** - రాగాది = రాగద్వేషాదులతో {రాగద్వేషాదులు - 1రాగము 2ద్వేషము 3కామము 4క్రోధము 5లోభము 6మోహము 7మదము 8మాత్సర్యము 9ఈర్ష్య 10అసూయ 11దంభము 12దర్పము 13అహంకారము}; యుక్త = కూడిన; మనస్కుండు = మనసుగలవాడు; అయిన = ఐన; **శరీరికి** - శరీరి = జీవుని, దేహి; కిన్ = కి; **సంసారచక్రనివర్తకంబయిన** - సంసార = సంసారమనెడి; చక్ర = చక్రమునుండి; నివర్తకంబు = మరలజేయునది; అయిన = ఐన; **హరిచింతనంబు** - హరి = నారాయణుని; చింతనంబు = ధ్యానము; **బ్రహ్మమందలి** - బ్రహ్మము = పరబ్రహ్మము; అందలి = లోని; **నిర్వాణసుఖంబెట్టిదట్టిదని** - నిర్వాణ = మోక్షము యొక్క; సుఖంబున్ = సుఖము; ఎట్టిద = ఎలాంటిదో; అట్టిది = అలాంటిది; అని = అని; **బుధులుదెలియుదురు** - బుధులు = జ్ఞానులు; తెలియుదురు = తెలిసి యుందురు; **హరిభజనంబు** - హరి = నారాయణుని {హరి - భక్తుల హృదయములను ఆకర్షించువాడు, విష్ణువు}; భజనంబు = సేవ; **దుర్గమంబుగాదు** - దుర్గమంబు = పొందరానిది; కాదు = కాదు; హరి = విష్ణువు; సకల = అఖిలమైన; **ప్రాణిహృదయంబులయందునంతర్యామియై** - ప్రాణి = జీవుల; హృదయంబుల్ = హృదయముల; అందున్ = లోను; అంతర్యామి = లోన వ్యాపించినవాడు; ఐ = అయ్యి; **యాకాశంబు** - ఆకాశంబు = ఆకాశము; **భంగినుండు** - భంగిన్ = వలె; ఉండున్ = ఉండును; **విషయార్జనంబులనయ్యెడిది** - విషయ = ఇంద్రియార్థముల, భోగముల; ఆర్జనంబులన్ = సంపాదించుటవలన; అయ్యెడిది = కలిగెడి లాభము; లేదు = లేదు; **నిమిషభంగురప్రాణులయిన** - నిమిష = రెప్పపాటులో; భంగుర = చెడిపోవు; ప్రాణులు = ప్రాణములుగలవారు; అయిన = ఐన; **మర్త్యులకు** - మర్త్యుల్ = మానవుల {మర్త్యులు - మరణించెడి నైజముగలవారు, మనుషులు}; కున్ = కు; **మమతాస్పదంబులునుజంచలంబులునునైన** - మమతా = నాదియనెడి మోహమునకు; ఆస్పదంబులు = స్థానములైనవి; చంచలంబులు = అస్థిరములు {చంచలములు - మిక్కిలి చలించెడివి, అస్థిరములు}; ఐన = అయిన; పుత్ర = సంతానము; మిత్ర = స్నేహితులు; కళత్ర = భార్యలు; పశు = గొడ్లు; భృత్య = సేవకులు; బల = సైన్యము; బంధు = చుట్టములు; రాజ్య = రాజ్యాధికారము; కోశ = కోశాగారము; మణి = రత్నాదులు; మందిర = భవనములు; మంత్రి = సచివులు; **మాతంగ** - మాతంగ = ఏనుగులు {మాతంగము - మతంగజము, మతంగుడను ఋషివలన పుట్టినది, ఏనుగు}; మహీ = రాజ్యము, భూములు; **ప్రముఖవిభవంబులు** - ప్రముఖ = మొదలగు ముఖ్యమైన ; విభవంబులు = వైభవములు; నిరర్థకంబులు = ప్రయోజనములేనివి; **యాగప్రముఖపుణ్యలబ్ధంబులైన** - యాగ = యజ్ఞములు; ప్రముఖ = మొదలగు ముఖ్యమైన; పుణ్య = పుణ్యములవలన; లబ్ధంబులు = దొరకునవి; ఐన = అయిన; **స్వర్గాదిలోకభోగంబులు** - స్వర్గ = స్వర్గవాసము; ఆది = మొదలగు; భోగంబులు = భోగములు; **పుణ్యానుభవక్షీణంబులుగాని** - పుణ్య = పుణ్యములకు; అనుభవ = అనుభవించుటచే; క్షీణంబులు = తగ్గించెడివి; కాని = తప్పించి; **నిత్యంబులుగావు** - నిత్యంబులు = శాశ్వతములు; కావు = కావు; నరుండు = మానవుడు; **విద్వాంసుండనని** - విద్వాంసుడను = తెలిసినవాడను; అని = అని; **యభిమానించి** - అభిమానించి = అహంకరించి; **కర్మంబులాచరించి** - కర్మంబుల్ = కర్మములను; ఆచరించి = చేసి; **యమోఘంబులయిన** - అమోఘంబులు = వ్యర్థముగానివి; అయిన = ఐన; **విపరీతఫలంబులనొందు** - విపరీత = ప్రతికూలమైన; ఫలంబులన్ = ఫలితములను; ఒందు = పొందును; **కర్మంబులుగోరక** - కర్మంబులున్ = కర్మలను; కోరక = ఫలాపేక్షలేక; **చేయవలయు** - చేయవలయున్

= చేయవలయును; **కోరిచేసిన** - కోరి = ఫలమపేక్షించి; చేసినన్ = చేసినట్లయినచో; దుఃఖంబులు = దుఃఖములు; **ప్రాపించు** - ప్రాపించున్ = పొందును; పురుషుండు = మానవుడు; **దేహంబుకొఱకు** - దేహంబున్ = శరీరము; కొఱకున్ = కోసము; **భోగంబులనపేక్షించు** - భోగంబులన్ = స్రక్చందనాదులు {భోగాష్టకములు - 1పుష్పమాలిక 2గంధము 3వస్త్రము 4అన్నము 5శయ్య 6తాంబూలము 7స్త్రీ 8గానములు, స్రక్చందనాదులు}; అపేక్షించి = కోరి; అపేక్షించును = కావాలని కోరును; **దేహంబు** - దేహంబున్ = శరీరము; నిత్యంబు = శాశ్వతమైనది; కాదు = కాదు; **తోడ** - తోడన్ = మరణించిన జీవుని వెంబడి; రాదు = రాదు; **మృతంబైన** - మృతంబు = ప్రాణములుబాసినది; ఐన = అయిన; దేహంబును = దేహమును; **శునకాదులు** - శునక = కుక్కలు; ఆదులు = మొదలగునవి; **భక్షించు** - భక్షించున్ = తినును; దేహి = జీవుడు; **కర్మంబులాచరించి** - కర్మంబులు = కర్మలను; ఆచరించి = చేసి, కూడిచరించి; **కర్మబద్ధుండయి** - కర్మ = కర్మములకు; బద్ధుండు = కట్టబడినవాడు; అయి = అయ్యి; **క్రమ్మఱంగర్మానుకూలంబయిన** - క్రమ్మఱన్ = మరల; కర్మా = కర్మములు చేయుటకు; అనుకూలంబు = తగినవి; అయిన = ఐన; **దేహంబుఁదాల్చు** - దేహంబున్ = శరీరమును; తాల్చున్ = ధరించును; **అజ్ఞానంబునంజేసి** - అజ్ఞానంబునన్ = తెలియకపోవుట; చేసి = వలన; పురుషుండు = మానవుడు; **కర్మదేహంబుల** - కర్మ = కర్మములను; దేహంబులన్ = శరీరములను; **విస్తరించు** - విస్తరించున్ = పెంచుకొనును; అజ్ఞాన = అజ్ఞానముచేత; తంత్రంబులు = నడపబడునవి; ధర్మార్థకామంబులు = ధర్మార్థకామములు; **జ్ఞానలభ్యంబు** - జ్ఞాన = జ్ఞానముచేత; లభ్యంబు = దొరకునది; మోక్షంబు = ముక్తిపదము; **మోక్షప్రదాత** - మోక్ష = పరమపదమును; ప్రదాత = ఇచ్చువాడు; **యగు** - అగు = అయిన; హరి = విష్ణువు; సకల = సమస్తమైన; **భూతంబులకునాత్మేశ్వరుండు** - భూతంబుల్ = జీవుల; కున్ = కు; ఆత్మేశ్వరుండు = ఆత్మరూపుడైన ప్రభువు; ప్రియుండు = మిక్కిలి ఇష్టమైనవాడు; **తనచేతనయిన** - తన = తన; చేతన్ = వలన; అయిన = కల్పితములైన; **మహాభూతంబులతోడ** - మహాభూతంబుల్ = భూతపంచకంబు {మహాభూతములు - 1భూమి 2నీరు 3వాయువు 4అగ్ని 5 ఆకాశము అనెడి ఐదు భూతములు}; తోడన్ = తోటి; జీవ = జీవుడు యనెడి; **సంజ్ఞితుండై** - సంజ్ఞితుండు = పేరుగలవాడు; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **నిష్కాములై** - నిష్కాములు = కోరికలులేనివారు; ఐ = అయ్యి; **హృదయగతుండయిన** - హృదయ = హృదయమునందు; గతుండు = ఉన్నవాడు; అయిన = ఐన; హరిని = విష్ణుని; **నిజభక్తిని** - నిజ = అచ్చపు; భక్తిని = భక్తితో; **భజింపవలయు** - భజింపవలయున్ = సేవింపవలయును.

7-242-క.| **దానవదైత్యభుజంగమ** - దానవ = దానవులు; దైత్య = దితిజులు; భుజంగమ = నాగులు; **మానవగంధర్వసుర** - మానవ = మానవులు; గంధర్వ = గంధర్వులు; సుర = దేవతలయొక్క; **సమాజములో** - సమాజము = సమూహముల; లోన్ = అందు; లక్ష్మీనాథు = నారాయణుని {లక్ష్మీనాథడు - లక్ష్మీదేవికి భర్త, విష్ణువు}; **చరణకమల** - చరణ = పాదములనెడి; కమల = పద్మముల; **ధ్యానంబుననెవ్వఁడయిన** - ధ్యానంబునన్ = చింతనముచేత; ఎవ్వడు = ఎవడు; అయినన్ = అయినను; **ధన్యతనొందున్** - ధన్యతన్ = కృతార్థత్వంబును; ఒందున్ = పొందును.

7-243-క.| **చిక్కఁడు** - చిక్కడు = దొరకడు; **వ్రతములఁగ్రతువులఁజిక్కఁడు** - వ్రతములన్ = వ్రతములచేత; క్రతువులన్ = యజ్ఞములుచేత; చిక్కడు = దొరకడు; **దానముల** - దానములన్ = దానములుచేయుటచేత; **శౌచశీలతపములంజిక్కఁడు** - శౌచ = శుచి శుభ్రములు ; శీల = మంచినడవడికలు; తపములన్ = తపస్సులచేత; చిక్కడు = దొరకడు; యుక్తిని = తెలివిచేత; **భక్తినిజిక్కినక్రియనచ్యుతుండు** - భక్తిని = భక్తివలన; చిక్కిన = దొరకిన; క్రియన్ = వలె; అచ్యుతుండు = హరి {అచ్యుతుడు - చ్యుతము (జారిపోవుట) లేనివాడు, విష్ణువు}; **సిద్ధముసుండీ** - సిద్ధము = సత్యము; సుండీ = సుమా.

7-244-క.| చాలదు = సరిపడదు; **భూదేవత్వము** - భూదేవత్వమున్ = బ్రాహ్మణత్వము; చాలదు = సరిపడదు; **దేవత్వమధిక** - దేవత్వము = దేవత్వము; అధిక = మిక్కిలి; **శాంతత్వంబుంజాలదు** - శాంతత్వంబున్ = సాధుస్వభావము; చాలదు = సరిపోదు; **హరి** - హరిన్ = నారాయణుని; **మెప్పింప** - మెప్పింపన్ = మెచ్చునట్లు చేయుటకు; **విశాలోద్యములార** - విశాల = గొప్ప; ఉద్యములారా = యత్నముకలవారలారా; భక్తి = భక్తి; చాలిన = సరిపడిన; **భంగిన్** - భంగిని = విధముగ.

7-245-ఆ.| దనుజ = రాక్షసులు; భుజగ = సర్పములు; యక్ష = యక్షులు; దైత్య రాక్షసులు; **మృగాభీర** - మృగ జంతువులు; ఆభీర ఆభీరదేశపు; **సుందరీవిహంగ** - సుందరీ స్త్రీలు; విహంగ పక్షులు; శూద్ర = శూద్రులు; **శబరులైనఁబాపజీవులైన** - శబర = శబరులు, ఎఱుకలు; ఐన = అయిన; పాప = పాపములుచేసినవారైను; జీవులు ప్రాణులు; ఐన అయినను; **ముక్తికిఁబోదురఖిలజగము** - ముక్తి = పరమపదమున; కిన్ = కి; పోదురు = వెళ్ళెదరు; అఖిల = సమస్తమైన; జగమున్ = విశ్వము; **విష్ణుఁడనుచుఁదలఁచి** - విష్ణుడు = విష్ణుమూర్తి; అనుచున్ = అనుచు; తలచి = భావించి.

7-246-క.| **గురువులుదమకును** - గురువులు = గురువులు; తమ = తమ; కును = కు; **లోఁబడు** - లోబడు = తెలిసిన; తెరువులు = జాడలను; చెప్పెదరు = చెప్పెదరు; **విష్ణుదివ్యపదవికిందెరువులు** - విష్ణు = విష్ణుమూర్తి యొక్క {విష్ణువు - (విశ్వమున) వ్యాపించి యుండువాడు, హరి}; దివ్య = దివ్యమైన; పదవికిన్ = స్థానమున; కిన్ = కు; తెరువున్ = దారి; చెప్పరు = తెలుపరు; **చీఁకటిఁబరువులుపెట్టంగనేల** - చీకటిన్ = చీకటిలో; పరువులు = పరుగులు; పెట్టంగన్ = దీయుట; ఏలన్ = దేనికి; బాలకులారా = బాలలూ.

7-247-క.| **తెండెల్ల** - తెండు = తీసుకురండి; ఎల్ల = అన్ని; **పుస్తకంబులునిండాచార్యునకు** - పుస్తకంబులున్ = పుస్తకములను; ఇండు = ఇవ్వండి; ఆచార్యున్ = గురువు; కున్ = కు; **మరలనేకతమునకున్** - మరల = మళ్ళీ; ఏకతమున్ = ఏకాంతముల, కూడుటకు; కున్ = కు; రండు = రండి; **విశేషము** - విశేషమున్ = ప్రత్యేకతగలదానిని; **చెప్పెదఁబొండొల్లనివారు** - చెప్పెదన్ = తెలిపెదను; పొండు = వెళ్ళిపోండి; ఒల్లని = అంగీకరించని; వారు = వారు; **కర్మపుంజముపాలై** - కర్మ = కర్మముల; పుంజము = సమూహమునకు; పాలు = లోబడి; ఐ = పోయి.

7-248-క.| ఆడుదము = ఆడుకొనెదము; మనము = మనము; **హరిరతిఁబాడుదమే** - హరి = విష్ణుని యందలి {హరి - భక్తుల హృదయమును ఆకర్షించువాడు, విష్ణువు}; రతిన్ = ప్రీతిచేత; పాడుదము = పాడుదము; ఏ = అన్ని; **ప్రొద్దు** - ప్రొద్దున్ = వేళనైనను; **విష్ణుభద్రయశంబుల్** - విష్ణు = హరి; భద్ర = మంగళకరములైన; యశంబుల్ = కీర్తులు; వీడుదము = వదలివేసెదము; **దనుజసంగతిఁగూడుదము** - దనుజ = రాక్షసులతోడి; సంగతిన్ = చెలిమిని, సాంగత్యమును; **ముకుందభక్తికోటిన్** - ముకుంద = విష్ణుని {ముకుందుడు - ముక్తిని యిచ్చువాడు, విష్ణువు}; భక్తి = భక్తుల; కోటిన్ = సమూహమును; సూటిన్ = సూటిగా.

7-249-క.| విత్తము = విడగొట్టెదము; **సంసృతిపటలము** - సంసృతి = సంసార; పటలమున్ = కూటమిని; వ్రత్తము = చీల్చెదము; **కామాదివైరివర్గంబులనేఁడిత్తము** - కామాదివైరివర్గంబులన్ = అరిషడ్వర్గములను {అరిషడ్వర్గములు - 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములు యనెడి ఆరుశత్రువులకూటములు }; నేడు = ఇప్పుడు; ఇత్తము = అప్పజెప్పెదము; చిత్తము = మనస్సును; **హరికినిజొత్తము** - హరి = విష్ణుని; కిని = కి; చొత్తము = చేరుదము; **నిర్వాణపదము** - నిర్వాణపదమును = పరమపదమును; **శుభమగు** - శుభము = క్షేమము; అగున్ = కలుగును; **మనకున్** - మన = మన; కున్ = కు.

7-250-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు {ప్రహ్లాదుడు - మిక్కలి హ్లాదము (సంతోషము)గలవాడు, హిరణ్యకశిపుని పుత్రుడు}; **రహస్యంబుననయ్యైవేళల** - రహస్యంబునన్ = ఏకాంతములో; అయ్యై = ఆయా; వేళలన్ = సమయములందు; రాక్షస = రాక్షస; **కుమారులకునపవర్గమార్గంబెఱింగించిన** - కుమారుల్ = పిల్లల; కున్ = కు; అపవర్గ = మోక్షపు; మార్గంబున్ = మార్గమును; ఎఱింగిచినన్ = తెలుపగా; వారును = వారుకూడ; **గురుశిక్షితంబులైన** - గురు = గురువుచే; శిక్షితంబులు = నేర్పబడినవి; ఐన = అయిన; **చదువులు** - చదువులున్ = శాస్త్రాధ్యయనములను; చాలించి = ఆపివేసి; **నారాయణభక్తి** - నారాయణ = విష్ణుని; భక్తిన్ = భక్తిని; **చిత్తంబులంగీలించి** - చిత్తంబులన్ = మనసులలో; కీలించి = నాటుకొనజేసి; **యుండుటంజూచి** - ఉండుటన్ = ఉండుటను; చూచి = తెలిసికొని; వారల = వారియొక్క; **యేకాంతభావంబుదెలిసి** - ఏకాంత = అంతరంగిక; భావంబున్ = ఆలోచనలు; తెలిసి = తెలిసికొని; వెఱచి = బెదిరిపోయి; వచ్చి = దగ్గరకు వచ్చి; శుక్రనందనుండు = శుక్రాచార్యుని కొడుకు; **శక్రవైరికిట్లనియె** - శక్రవైరి = హిరణ్యకశిపున {శక్రవైరి - శక్రుడు (ఇంద్రుడు) యొక్క వైరి (శత్రువు), హిరణ్యకశిపుడు}; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-251-శా.| **రక్షోబాలురనెల్ల** - రక్షస్ = రాక్షస; బాలురన్ = బాలలను; ఎల్లన్ = అందరను; నీ = నీ; కొడుకు = పుత్రుడు; **చేరంజీరి** - చేరన్ = దగ్గరకు; చీరి = పిలిచి; **లోలోన** - లోలోనన్ = రహస్యముగా; నా = నా యొక్క; **శిక్షామార్గములెల్లగల్లలని** - శిక్షా = ఉపదేశ; మార్గములు = విధానములు; ఎల్లన్ = అన్నియు; కల్లలు = అసత్యములు; అని = అని; **యాక్షేపించి** - ఆపేక్షించి = దూరి; **తానందఱన్** - తాన్ = తను; అందఱన్ = అందరిని;

**మోక్షాయత్తులఁజేసినాఁడు** - మోక్ష = ముక్తిమార్గమునకు; ఆయత్తులను = ఆసక్తులుగా; చేసినాడు = చేసెను; **మనకున్** - మన = మన; కున్ = కు; మోసంబు = కీడు; **వాటిల్లె** - వాటిల్లెన్ = కలిగినది; నీ = నీ యొక్క; **దక్షత్వంబునఁజక్కఁజేయవలయున్** - దక్షత్వంబునన్ = సామర్థ్యమున; చక్కజేయవలయును = సరిదిద్దవలెను; దైతేయవంశాగ్రణీ = హిరణ్యకశిపుడా {దైతేయవంశాగ్రణి - దైతేయ (దితిజులైన రాక్షస) వంశమునకు అగ్రణి (గొప్పవాడు) , హిరణ్యకశిపుడు}.

7-252-క.| **ఉల్లసితవిష్ణుకథనములెల్లప్పుడు** - ఉల్లసిత = ఉల్లాసవంతమైన; విష్ణు = విష్ణుని; కథనములు = గాథలు; ఎల్లప్పుడున్ = ఎప్పుడును; **మాఁకుఁజెప్పఁడీ** - మా = మా; కున్ = కు; చెప్పడు = చెప్పడు; ఈ = ఈ; **గురుఁడని** - గురుడు = గురువు; అని = అని; **నన్నుల్లంఘించి** - నన్నున్ = నన్ను; ఉల్లంఘించి = అతిక్రమించి; **కుమారకులొల్లరు** - కుమారకులు = పిల్లలు; ఒల్లరు = ఇష్టపడరు; **చదువంగ** - చదువంగన్ = చదువుటకు; దానవోత్తమ = రాక్షసులలో ఉత్తముడా; వింటే = విన్నావా.

7-253-క.| **ఉడుగఁడు** - ఉడుగడు = మానడు; **మధురిపుకథనము** - మధురిపు = హరి {మధురిపుడు - మధువనెడి రాక్షసునికి రిపుడు (శత్రువు), విష్ణువు}; కథనము = కీర్తనమును; విడివడి = కట్టుబాటునుండు తొలగి; **జడుపగిదిఁదిరుగు** - జడున్ = మందుని; పగిదిన్ = వలె; తిరుగు = తిరుగుచుండును; **వికసనమున** - వికసమున = ఆనందముతో; **నే** - నేన్ = నేను; **నొడివిననొడువులునొడువఁడు** - నొడవిన = చెప్పిన; నొడువులు = చదువులు; నొడువడు = చదవడు; **దుడుకనిఁజదివింప** - దుడుకనిన్ = దుష్టుని; చదివింపన్ = చదివించుట; **మాకు** - మా = మా; కున్ = కు; **దుర్లభమధిపా** - దుర్లభము = శక్యముకానిది; అధిపా = రాజా.

7-254-క.| చొక్కపు = స్వచ్ఛమైన; **రక్కసికులమున** - రక్కసి = రాక్షస; కులమున = వంశమున; వెక్కురు = వెఱ్ఱివాడు; **జన్మించినాఁడు** - జన్మించినాడు = పుట్టినాడు; **విష్ణునియందున్** - విష్ణుని = హరి; అందున్ = ఎడల; నిక్కపు = సత్యమైన; మక్కువ = ప్రీతి; **విడువండెక్కడి** - విడువండు = వదలుడు; ఎక్కడి = ఎలాంటి; **సుతుఁగంటి** - సుతున్ = పుత్రుని; కంటి = పుట్టింటితివి; **రాక్షసేశ్వర** - రాక్షసేశ్వరా = రాక్షసరాజా; వెఱ్ఱిన్ = వెర్రివాడిని.

7-255-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; గురుసుతుండు = గురువగు శుక్రుని కొడుకు ; **చెప్పినఁగొడుకువలని** - చెప్పినన్ = చెప్పగా; కొడుకు = కొడుకు; వలని = మూలమునైన; **విరోధవ్యవహారంబులు గర్ణరంధ్రంబుల** - విరోధ = అయిష్ట; వ్యవహారంబులున్ = వర్తనలు; కర్ణ = చెవుల; రంధ్రంబులన్ = కన్నములను; **ఖడ్గప్రహారంబులయి** - ఖడ్గ = కత్తి; ప్రహారంబుల్ = ప్రేటులు; అయి = అయ్యి; **సోఁకిన** - సోకినన్ = తగులగా; బిట్టు = మిగుల; మిట్టిపడి = అదిరిపడి; **పాదాహతంబైన** - పాదా = కాలిచే; ఆహతంబున్ = తన్నబడినది; ఐన = అయిన; భుజంగంబు = పాము; **భంగిఁబవనప్రేరితంబైన** - భంగిన్ = వలె; పవన = గాలిచే; ప్రేరితంబు = రగుల్కొల్పబడినది; ఐన =

అయిన; దవానలంబు = కార్చిచ్చు; **చందంబున** - చందంబునన్ = వలె; **దండతాడితంబయిన** - దండ = కర్రతో; తాడితంబు = కొట్టబడినది; అయిన = ఐన; **కంఠీరవంబుకైవడి** - కంఠీరవంబు = సింహము; కైవడి = వలె; భీషణ = భయంకరమైన; **రోషరసావేశ** - రోషరస = కోపము; ఆవేశ = ఆవేశించుటచే; **జాజ్వల్య** - జాజ్వల్యమాన = మండుతున్న; **మానచిత్తుండునుబుత్ర** - చిత్తుండును = మనసుగలవాడును; పుత్ర = కొడుకును; **సంహారోద్యోగాయత్తుండునుగంపమాన** - సంహార = చంపెడి; ఉద్యోగ = ప్రయత్నమునందు; ఆయత్తుండును = లగ్నమైనవాడును; కంపమాన = వణకుచున్న; **గాత్రుండునునరుణీకృత** - గాత్రుండును = మేనుగలవాడును; అరుణీకృత = ఎర్రగాచేయబడిన; **నేత్రుండునునై** - నేత్రుండును = కన్నులుగలవాడును; ఐ = అయ్యి; కొడుకును = పుత్రుని; రప్పించి = రప్పించి; **సమ్మానకృత్యంబులుదప్పించి** - సమ్మాన = గౌరవింపు; కృత్యంబులున్ = చేతలు; తప్పించి = తప్పించి; **నిర్దయుండై** - నిర్దయుండు = కరుణమాలినవాడు; ఐ = అయ్యి; **యశనిసంకాశభాషణంబులనదల్చుచు** - అశని = పిడుగుల; సంకాశ = పోలిన; భాషణంబులన్ = మాటలతో; అదల్చుచు = బెదరించుచు.

7-256-శా.| సూనున్ = పుత్రుని; **శాంతగుణప్రధానునతిసంశుద్ధాంచితజ్ఞానునజ్ఞానారణ్యకృశాను నంజలిపుటీసంభ్రాజమానున్** - శాంతగుణ = శాంతగుణములు; ప్రధానున్ = ముఖ్యముగాగలవానిని; అతి = మిక్కిలి; సంశుద్ధ = పరిశుద్ధమైన; అంచిత = పూజనీయమైన; జ్ఞానున్ = జ్ఞానముగలవానిని; అజ్ఞాన = అజ్ఞానము యనెడి; అరణ్య = అరణ్యమునకు; కృశానున్ = చిచ్చువంటివానిని; అంజలిపుటీ = ప్రణామాంజలిచే; సంభ్రాజమానున్ = ప్రకాశించువానిని; సదా = ఎల్లప్పుడును; **శ్రీనారాయణపాదపద్మయుగళీచింతామృతాస్వాదనాధీనున్** - శ్రీనారాయణ = శ్రీహరి యొక్క; పాద = పాదములు యనెడి; పద్మ = పద్మముల; యుగళీ = జంట యెడల; చింతా = ధ్యానము యనెడి; అమృత = అమృతమును; ఆస్వాదన = స్వీకరించుటయందు; అధీనున్ = లోనైనవానిని; **ధిక్కరణంబుజేసి** - ధిక్కరణంబు = తిరస్కారము; చేసి = చేసి; పలికెన్ = పలికెను; **దేవాహితుండుగ్రతన్** - దేవాహితుండు = హిరణ్యకశిపుడు {దేవాహితుడు - దేవతలకు అహితుడు (శత్రువు), హిరణ్యకశిపుడు}; ఉగ్రతన్ = క్రూరత్వముతో.

7-257-సీ.| **అస్మదీయంబగునాదేశమునఁగాని** - అస్మదీయంబు = నాది; అగు = అయిన; ఆదేశమునన్ = ఆజ్ఞచేత; కాని = తప్పించి; మిక్కిలి = అధికముగా; రవి = సూర్యుడు; **మింట** - మింటన్ = ఆకాశమున; **మెఱయ** - మెఱయన్ = ప్రకాశించుటకు; **వెఱచునన్ని** - వెఱచున్ = బెదురును; అన్ని = అన్ని; **కాలములందుననుకూలుఁడై** - కాలములు = ఋతువుల; అందున్ = లోను; అనుకూలుండు = అనుకూలముగానుండువాడు; ఐ = అయ్యి; కాని = తప్పించి; విద్వేషి = అహితుడు; **యై** - ఐ = అయ్యి; గాలి = వాయువు; **వీవ** - వీవన్ = వీచుటకు; **వెఱచు** - వెఱచున్ = బెదురును; **మత్ప్రతాపానలమందీకృతార్చి** - మత్ = నా యొక్క; ప్రతాప = పరాక్రమము యనెడి; అనల = అగ్నిచే; మందీకృత = మందగింపబడినవాడు; **యై** - ఐ = అయ్యి; **విచ్చలవిడినగ్ని** - విచ్చలవిడిన్ = తన యిచ్చానుసారము; అగ్ని = అగ్ని; **వెలుఁగ** - వెలుగన్ = మండుటకు; **వెఱచునతిశాత** - వెఱచున్ = బెదరును; అతి = మిక్కిలి; శాత = తీవ్రమైనది; **యైన** -

ఐన = అయిన; నా = నా యొక్క; యాజ్ఞనుల్లంఘించి - ఆజ్ఞన్ = ఆజ్ఞను; ఉల్లంఘించి = అతిక్రమించి; శమనుండు = యముడు {శమనుండు - పాపములను శమింప చేయువాడు, యముడు}; ప్రాణులఁజంప - ప్రాణులన్ = జీవులను; చంపన్ = సంహరించుటకు; వెఱచునింద్రుఁడౌదల - వెఱచున్ = బెదరును; ఇంద్రుడు = ఇంద్రుడు; ఔదల = తలను.

7-257.1-తే.| నామ్రోలనెత్త - నా = నా యొక్క; మ్రోలన్ = ఎదుట; ఎత్తన్ = ఎత్తుటకు; వెఱచునమర - వెఱచున్ = బెదరును; అమర = దేవతల; కిన్నర = కిన్నరల; గంధర్వ = గంధర్వుల; యక్ష = యక్షుల; విహగ = పక్షుల; నాగ = సర్పముల; విద్యాధరావళి - విద్యాధరా = విద్యాధరుల; ఆవళి = సమూహములు; వెఱచునేల - వెఱచున్ = బెదరును; ఏల = ఎందుకు; వెఱవవు - వేఱవవు = బెదరవు; పలువ = దుర్జనుడా; నీకేది - నీ = నీ; కున్ = కు; ఏది = ఎక్కడ ఉన్నది; దిక్కు = రక్షించెడి ప్రాపు.

7-258-శా.| ప్రజ్ఞావంతులు = శక్తియుక్తులుగలిగిన; లోకపాలకులు = ఇంద్రుడు మొదలగువారు; శుంభద్ద్వేషులయ్యున్ - శుంభత్ = వృద్ధినొందుతున్న; ద్వేషులు = పగగలవారు; అయ్యున్ = అయినప్పటికిని; మదీయాజ్ఞాభంగము - మదీయ = నా యొక్క; ఆజ్ఞన్ = ఆజ్ఞను; భంగము = దాటుట; చేయనోడుదురు - చేయన్ = చేయుటకు; ఓడుదురు = బెదరెదరు; రోషాపాంగదృష్టిన్ - రోష = రోషముతో; అపాంగ = కడకంటి; దృష్టిన్ = చూపువలన; వివేకజ్ఞానచ్యుతమై - వివేక = మంచి చెడ్డలనెరిగెడి; జ్ఞాన = తెలివి; చ్యుతము = జారినది; ఐ = అయ్యి; జగత్త్రితయముంగంపించు - జగత్త్రితయమున్ = ముల్లోకములు {ముల్లోకములు - భూలోకము స్వర్గలోకము పాతాళలోకము }; కంపించున్ = వణకిపోవును; నీవిట్టిచోనాజ్ఞోల్లంఘనమెట్లు - నీవు = నీవు; ఇట్టిచోన్ = ఇలాంటిపరిస్థితిలో; ఆజ్ఞన్ = ఆజ్ఞను; ఉల్లంఘనమున్ = దాటుట; ఎట్లు = ఎలా; చేసితివి = చేసితివి; సాహంకారతన్ = పొగరుబోతుతనముతో; దుర్మతీ = చెడ్డబుద్ధిగలవాడా.

7-259-శా.| కంఠక్షోభముగాఁగనొత్తిలి - కంఠ = గొంతు; క్షోభము = నొప్పిపెట్టినది; కాగన్ = అయ్యేలా; ఒత్తిలి = గట్టిగా; మహాగాఢంబుగా - మహా = మిక్కిలి; గాఢంబుగా = తీవ్రముగా; డింభ = కుర్రవాడా; వైకుంఠుంజెప్పెదు - వైకుంఠున్ = విష్ణుని; చెప్పెదు = చెప్పెదవు; దుర్జయుండనుచు - దుర్జయుండు = జయింపరానివాడు; అనుచున్ = అనుచు; వైకుంఠుండు = విష్ణువు {వైకుంఠుడు - కుంఠము (ఓటమి) లేనివాడు , విష్ణువు}; వీరవ్రతోత్కంఠాబంధురుఁడేని - వీరవ్రత = యుద్ధమునందలి; ఉత్కంఠా = వేడుక; ఆబంధురుడు = దట్టముగాగలవాడు; ఏని = అయినచో; నేనమరులన్ - నేన్ = నేను; అమరులన్ = దేవతలను {అమరులు - మరణములేనివారు, దేవతలు}; ఖండింప - ఖండింపన్ = నరకుచుండగా; దండింపఁగాగుంఠీభూతుఁడుగాక - దండింపగాన్ = శిక్షించుటకు; కుంఠీభూతుడు = వెనకకి తగ్గువాడు; కాక = కాకుండగ; రావలదె - రా = రా; వలదె = వద్దా; మద్ఘోరాహవక్షోణికిన్ - మత్ = నా యొక్క; ఘోర = భయంకరమైన; ఆహవ = యుద్ధ; క్షోణికిన్ = రంగమునకు.

7-260-శా.| **ఆచార్యోక్తముగాక** - ఆచార్య = గురువుచేత; ఉక్తము = చెప్పబడినది; కాక = కాకుండగ; **బాలురకు** - బాలుర = పిల్లల; కున్ = కు; **మోక్షాసక్తిఁబుట్టించి** - మోక్ష = ముక్తిపదమందు; ఆసక్తిన్ = ఆసక్తిని; పుట్టించి = కలిగించి; నీ = నీ యొక్క; **వాచాలత్వముఁజూపి** - వాచాలత్వమున్ = వాగుడును; చూపి = చూపించి; **విష్ణునహితున్** - విష్ణున్ = హరిని; అహితున్ = శత్రువును; వర్ణించి = పొగడి; **మద్దైత్యవంశాచారంబులు** - మత్ = నా; దైత్య = రాక్షస; వంశ = కులపు; ఆచారంబులున్ = ఆచారములను; **నీఱుచేసితివి** - నీఱు = బూడిద; చేసితివి = చేసితివి; **మూఢాత్ముంగులద్రోహి** - మూఢాత్మున్ = మూర్ఖుడను; కుల = వంశమునకు; ద్రోహిన్ = ద్రోహము చేయువాడను; నిన్ = నిన్ను; **నీచుంజంపుట** - నీచున్ = నీచుడను; చంపుట = సంహరించుట; మేలు = మంచిది, ఉత్తమము; చంపి = సంహరించి; కులమున్ = వంశమును; **నిర్దోషముంజేసెదన్** - నిర్దోషమున్ = దోషములేనిదిగా; చేసెదన్ = చేసెదను.

7-261-క.| **దిక్కులుగెలిచితినన్నియు** - దిక్కులు = దిక్కులచివరవరకు; గెలిచితిన్ = జయించితి; అన్నియున్ = సర్వమును; **దిక్కెవ్వఁడురోరి** - దిక్కు = శరణు; ఎవ్వడు = ఎవడు; ఓరి = ఓరి; **నీకు** - నీ = నీ; కున్ = కు; **దేవేంద్రాదుల్** - దేవేంద్ర = ఇంద్రుడు; ఆదుల్ = మొదలగువారు; దిక్కులరాజులు = దిక్పాలకులు {దిక్పాలకులు - 1ఇంద్రుడు (తూర్పు) 2అగ్నిదేవుడు (ఆగ్నేయము) 3యముడు (దక్షిణము) 4నిరృతి (నైరుతి) 5పడమర (వరుణుడు) 6వాయువు (వాయవ్యము) 7ఉత్తరము (కుబేరుడు) 8ఈశాన్యము (ఈశ్వరుడు)}; పేఱొక = మరింకొక; **దిక్కెఱుఁగక** - దిక్కు = ప్రాపు, శరణు; ఎఱుగక = తెలియక; **కొలుతురితఁడె** - కొలుతురు = సేవింతురు; ఇతడె = ఇతడుమాత్రమే; **దిక్కని** - దిక్కు = శరణు; అని = అని; నన్నున్ = నన్ను.

7-262-క.| **బలవంతుఁడ** - బలవంతుడ = శక్తిశాలిని; **నే** - నేన్ = నేను; **జగముల** - జగములన్ = లోకములను; **బలములతోఁజనక** - బలముల = సైన్యముల; తోన్ = తోటి; చనక = వెళ్ళక; **వీరభావమున** - వీరభావమునన్ = శూరత్వముతో; **మహాబలుల** - మహా = మిగుల; బలులన్ = బలవంతులను; **జయించితినెవ్వని** - జయించితిన్ = నెగ్గితిని; ఎవ్వని = ఎవని; **బలముననాడెదవు** - బలమునన్ = దన్నుతో; ఆడెదవు = పలికెదవు; **నాకుఁబ్రతివీరుఁడవై** - నా = నా; కున్ = కు; ప్రతివీరుడవు = ఎదిరించెడి శూరుడవు; ఐ = అయ్యి.

7-263-వ.| **అనినఁదండ్రికి** - అనినన్ = అనగా; తండ్రి = తండ్రి; కిన్ = కి; మెల్లన = మెల్లిగా; **వినయంబునఁగొడుకిట్లనియె** - వినయంబునన్ = అణకువతో; కొడుకు = పుత్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-264-క.| **బలయుతులకు** - బలయుతుల్ = బలముగలవారల; కున్ = కు; **దుర్బలులకు** - దుర్బలుల్ = బలములేనివారల; కున్ = కు; **బలమెవ్వఁడు** - బలము = అండ; ఎవ్వడు = ఎవరో; **నీకు** - నీ = నీ; కున్ = కు; **నాకు** - నా = నా; కున్ = కు; **బ్రహ్మాదులకున్** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదుల్ = మొదలగువారు; కున్ = కు; **బలమెవ్వఁడు** - బలము = ప్రాపు, శరణు; ఎవ్వడు = ఎవరో; **ప్రాణులకును** - ప్రాణుల్ = జీవుల; కున్ = కు; **బలమెవ్వండట్టి** - బలము =

అండ; ఎవ్వండు = ఎవరో; అట్టి = అటువంటి; **విభుఁడు** - విభుడు = ప్రభువు; **బలమసురేంద్రా** - బలము = అండ; అసురేంద్రా = రాక్షసరాజా.

7-265-క.| దిక్కులు = దిక్కులన్నియు; **కాలముతోనే** - కాలము = కాలము; తోన్ = తోపాటు; ఏ = ఎట్టి; **దిక్కున** - దిక్కునన్ = ఎక్కడాకూడ; **లేకుండుఁగలుగుఁదిక్కుల** - లేకుండున్ = లేకుండపోవునో; కలుగు = ఉన్నట్టి; దిక్కుల = గతులన్నిటికిని; **మొదలై** - మొదలు = మూలము; ఐ = అయ్యి; **దిక్కుగల** - దిక్కు = ప్రాపు, అండ; కల = కలిగిన; లేని = లేనట్టి; **వారికి** - వారి = వారి; కిన్ = కి; **దిక్కయ్యెడు** - దిక్కు = అండ; అయ్యెడు = అగునట్టి; **వాఁడు** - వాడు = అతడు; **నాకు** - నా = నా; కున్ = కు; దిక్కు = రక్షకుడు; మహాత్మా = గొప్పవాడ.

7-266-సీ.| **కాలరూపంబులఁ గ్రమవిశేషంబులనలఘు** - కాల = కాలమునందు; రూపంబులన్ = రూపములందు; క్రమ = పద్ధతులందు; విశేషంబులన్ = ప్రత్యేకతలందు; అలఘు = గొప్ప; **గుణాశ్రయుండయిన** - గుణ = గుణములకు; ఆశ్రయుండు = కారణము; అయిన = ఐన; **విభుఁడు** - విభుడు = ప్రభువు; **సత్త్వబలేంద్రియసహజప్రభావాత్ముఁడై** - సత్త్వ = పృధివ్యాదిద్రవ్యము {పృథివ్యాది - సత్త్వములు, 1పృథివి 2అప్పు 3తేజము 4వాయువు 5ఆకాశము 6కాలము 7దిక్కు 8ఆత్మ 9మనస్సు}; బల = శక్తి; ఇంద్రియ = సాధనసంపత్తి; సహజ = నైజమైన; ప్రభావము = మహిమ; ఆత్ముడు = కలిగినవాడు; ఐ = అయ్యి; **వినోదంబుననఖిలజగముఁగల్పించు** - వినోదంబునన్ = క్రీడవలె; అఖిల = సమస్తమైన; జగమున్ = విశ్వమును; కల్పించున్ = సృష్టించును; **రక్షించు** - రక్షించును = కాపాడును; **ఖండించునవ్యయుండన్ని** - ఖండించున్ = నాశనముచేయును; అవ్యయుండు = నాశములేనివాడు; అన్ని = సర్వ; **రూపములందునతఁడుగలఁడు** - రూపముల్ = రూపముల, బింబముల; అందున్ = లోను; అతడు = అతడు; కలడు = ఉన్నాడు; **చిత్తంబు** - చిత్తంబున్ = మనసును; **సమముగాఁజేయుము** - సమము = సమానమునున్నది; కాన్ = అగునట్లు; చేయుము = చేయుము; **మార్గంబుఁదప్పి** - మార్గంబున్ = మంచిత్రోవను; తప్పి = తొలగి; వర్తించు = తిరిగెడు; **చిత్తంబుకంటె** - చిత్తంబున్ = మనసు; కంటెన్ = కంటె.

7-266.1-తే.| **వైరులెవ్వరు** - వైరులు = శత్రువులు; ఎవ్వరు = ఎవరుంటారు; **చిత్తంబు** - చిత్తంబున్ = మనసు; **వైరిగాఁక** - వైరి = శత్రువు; కాక = కాకుండగ; చిత్తమును = మనసును; **నీకు** - నీ = నీ; కున్ = కు; **వశముగాఁజేయవయ్య** - వశము = లొంగియుండునది; కాన్ = అగునట్లు; చేయవు = చేయుము; అయ్య = తండ్రి; **మదయుతాసురభావంబు** - మద = గర్వముతో; యుత = కూడిన; అసుర = రాక్షస; భావంబున్ = తలపులను; **మానవయ్య** - మానవు = మునిపేయుము; అయ్య = తండ్రి; **యయ్య** - అయ్య = తండ్రి; నీ = నీ; **మ్రోల** - మ్రోలన్ = ఎదుట; **మేలాడరయ్య** - మేలు = మంచి; ఆడరు = చెప్పరు; అయ్య = తండ్రి; జనులు = ప్రజలు.

7-267-ఉ.| **లోకములన్నియున్** - లోకముల్ = లోములను; అన్నియున్ = అన్నిటిని; **గడియలోన** - గడియ = కొద్దికాలము; లోనన్ = లోనే; **జయించినవాఁడవింద్రియానీకముఁజిత్తమున్** - జయించినవాడవు = నెగ్గినాడవు; ఇంద్రియ

= ఇంద్రియములు; అనీకము = సమూహము; చిత్తమున్ = మనసు; **గెలువనేరవు** - గెలువన్ = నెగ్గుట; నేరవు = చేయలేవు; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **నిబద్ధుఁజేయు** - నిబద్ధున్ = బంధనములఁజిక్కుకొన్నవానిగ; చేయున్ = చేయును; నీ = నీ యొక్క; **భీకరశత్రులార్వ్రఁబ్రభిన్నులఁజేయుము** - భీకర = భయంకరమైన; శత్రులార్వ్రులన్ = అరిషడ్వర్గములను; ప్రభిన్నులన్ = ఓడినవారినిగా; చేయుము = చేయుము; **ప్రాణికోటిలో** - ప్రాణి = జీవ; కోటి = జాలము; లోన్ = అందు; **నీకు** - నీ = నీ; కున్ = కు; విరోధి = శత్రువు; **లేఁడొకఁడు** - లేడు = లేడు; ఒకడు = మరియొకడు; **నేర్పునఁజూడుము** - నేర్పునన్ = వివేకముతో; చూడుము = ఆలోచించుము; దానవేశ్వరా = రాక్షసరాజా.

7-268-క.| పాలింపుము = నియమించుము; **శేముషినున్మూలింపుము** - శేముషిన్ = బుద్ధిని; ఉన్మూలింపుము = తెంచివేయుము; **కర్మబంధముల** - కర్మ = కర్మములనెడి; బంధములన్ = కట్టుతాళ్ళను; **సమదృష్టింజాలింపుము** - సమదృష్టిన్ = సమత్వభావముతో; చాలింపుము = చాలింపుము; **సంసారముఁగీలింపుము** - సంసారమున్ = సంసారమును; కీలింపుము = నాటుకొనజేయుము; **హృదయమందుఁగేశవభక్తిన్** - హృదయము = హృదయము; అందున్ = లో; కేశవ = విష్ణు {కేశవుడు - బ్రహ్మరుద్రాదులును తన స్వరూపముగాగలవాడు, విష్ణువు}; భక్తిన్ = భక్తిని.

7-269-వ.| **అనినఁబరమభాగవతశేఖరునకు** - అనినన్ = అనగా; పరమ = అత్యుత్తములైన; భాగవత = భాగవతులలో; శేఖరున్ = శిఖరమువలె మేలైనవాని; కున్ = కి; **దోషాచరశేఖరుండిట్లనియె** - దోషాచర = రాక్షసులలో {దోషాచరుడు - దోష (రాత్రులందు) చరుడు (తిరుగువాడు), రాక్షసుడు}; శేఖరుండు = గొప్పవాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను. 7-270-క.| **చంపినఁజచ్చెదననుచునుగంపింపక** - చంపినన్ = చంపితే; చచ్చెదను = చచ్చిపోతాను; అనుచునున్ = అని తలచుకొని; కంపింపకన్ = బెదరక; **యోరి** - ఓరి = ఓరి; పలువ = తులువా; **కఠినోక్తుల** - కఠిన = గడుసు; ఉక్తులన్ = మాటలతో; నన్ = నన్ను; **గుంపించెదు** - కుంపించెదు = మీరెదవు, అతిక్రమించెదవు; **చావునకుందెంపరి** - చావు = మరణమున; కున్ = కు; తెంపరి = తెగించినవాడవు; **యై** - ఐ = అయ్యి; **వదరువాని** - వదరు = ప్రేలెడి; వానిన్ = వాని; **తెఱఁగునఁగుమతీ** - తెఱగునన్ = విధముగ; కుమతి = చెడ్డబుద్ధిగలవాడా.

7-271-శా.| **నాతోడంబ్రతిభాషలాడెదు** - నా = నా; తోడన్ = తోటే; ప్రతిభాషలు = ఎదురుతిరిగివాదనలు; ఆడెదవు = చేసెదవు; **జగన్నాథుండ** - జగత్ = లోకములకే; నాథుండన్ = ప్రభువును; **నాకంటెనీ** - నా = నా; కంటెన్ = కంటె; ఈ = ఈ; **భూతశ్రేణికి** - భూత = జీవముల; శ్రేణి = సమూహముల; కిన్ = కు; రాజు = ప్రభువు; **లేఁడొకఁడు** - లేడు = లేడు; ఒకడు = ఇంకొకడు; **సంపూర్ణప్రభావుండు** - సంపూర్ణ = పూర్తి, మిక్కిలి; ప్రభావుండు = మహిమగలవాడు; **మద్భ్రాతంజంపిన** - మత్ = నా యొక్క ; భ్రాతన్ = సోదరుని; చంపినన్ = చంపగా; మున్ను = ఇంతకు పూర్వము; **నే** - నేన్ = నేను; **వెదకితింబల్మాఱు** - వెదకితిన్ = అన్వేషించితిని; పలు = అనేక; మాఱు = మార్లు, పర్యాయములు; **నారయణుండేతద్విశ్వములోన** - నారాయణుండు = విష్ణువు {నారాయణుడు - నరసంబంధ దేహముతో యవతారములను

పొందువాడు, విష్ణువు}; ఏతత్ = ఈ; విశ్వము = జగత్తు; లోనన్ = అందు; లేఁడు - లేడు = లేడు; మఱి = ఇంక; వాఁడెందుండురా - వాడు = అతడు; ఎందు = ఎక్కడ; ఉండురా = ఉంటాడురా; దుర్మతీ = చెడ్డబుద్ధిగలవాడా.

7-272-క.| ఎక్కడఁగలఁడేక్రియనే - ఎక్కడ = ఎక్కడ; కలడు = ఉన్నాడు; ఏ = ఎట్టి; క్రియన్ = విధముగ; ఏ = ఏ; చక్కటి - చక్కటిన్ = స్థలమునందు; వర్తించునెట్టి - వర్తించున్ = తిరుగుచుండును; ఎట్టి = ఎలాంటి; జాడను - జాడనున్ = దారిలో; వచ్చుంజక్కడఁతు - వచ్చున్ = వచ్చును; చక్కడతున్ = సంహరించెదను; నిన్ను - నిన్నున్ = నిన్నును; విష్ణునిఁబెక్కులు - విష్ణునిన్ = విష్ణువును; పెక్కులున్ = అదికముగా; ప్రేలెదవు = వదరెదవు; వాని = అతని; భృత్యుని = సేవకుని, బంటు; పగిదిన్ = వలె.

7-273-వ.| అనిన - అనినన్ = అనగా; హరికింకరుండు - హరి = విష్ణు; కింకరుండు = దాసుడు; శంకింపక = జంకక; హర్షపులకాకురసంకలితవిగ్రహుండై - హర్ష = సంతోషమువలన; పులకాకుర = గగుర్పాటు; సంకలిత = కలిగిన; విగ్రహుండు = రూపముగలవాడు; ఐ = అయ్యి; యాగ్రహంబు - ఆగ్రహంబు = కోపము; లేక = లేకుండగ; హృదయంబున - హృదయమున = హృదయమందు; హరిందలంచి - హరిన్ = విష్ణుని; తలంచి = స్మరించి; నమస్కరించి = నమస్కారముచేసి; బాలవర్తనంబున - బాల = చిన్నపిల్లవాని; వర్తనంబునన్ = నడవడికతో; నర్తనంబుజేయుచు నిట్లనియె - నర్తనంబు = నాట్యము; చేయుచున్ = చేయుచు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-274-మ.| కలఁడంభోధిఁగలండు - కలడు = ఉన్నాడు; అంభోధిన్ = సముద్రములలోను; కలండు = ఉన్నాడు; గాలిఁగలఁడాకాశంబునంగుంభినింగలఁడగ్నిన్ - గాలిన్ = గాలిలోను; కలడు = ఉన్నాడు; ఆకాశంబునన్ = ఆకాశములోను; కుంభినిన్ = భూమియందును; కలడు = ఉన్నాడు; అగ్నిన్ = నిప్పులోను; దిశలంబగళ్ళ - దిశలన్ = దిక్కులన్నిటియందును; పగళ్ళన్ = దినములందును; నిశలన్ = రాత్రులయందును; ఖద్యోతచంద్రాత్మలంగలఁ డోంకారమునం ద్రిమూర్తులఁ ద్రిలింగవ్యక్తులందంతటంగలఁడీశుండుగలండు - ఖద్యోత = సూర్యుని {ఖద్యోతము - ఖత్ (ఆకాశమున) ద్యోతము (ప్రకాశించునది) , సూర్యుడు}; చంద్ర = చంద్రుని; ఆత్మలన్ = ఆత్మలందు; కలడు = ఉన్నాడు; ఓంకారమునన్ = ఓంకారమునందును; త్రిమూర్తులన్ = త్రిమూర్తులందును {త్రిమూర్తులు - 1బ్రహ్మ 2 విష్ణు 3మహేశ్వరులు}; త్రిలింగ = స్త్రీ పురుష నపుంసక {త్రిలింగములు - 1స్త్రీలింగము 2పుల్లింగము 3నపుంసకలింగము}; వ్యక్తులన్ = జాతులవారి; అందున్ = అందు; అంతటన్ = అంతటను; కలడు = ఉనాడు; ఈశుండు = భగవంతుడు {ఈశుడు - సైజముచేతనే ఐశ్వర్యములుగలవాడు, విష్ణువు}; కలండు = ఉన్నాడు; తండ్రీ = తండ్రీ; వెదకంగానేల - వెదుకంగన్ = అన్వేషించుట; ఏల = ఎందుకు; యీయాయెడన్ - ఈయాయెడన్ = ఇక్కడా అక్కడా.

7-275-క.| ఇందుగలఁడందు - ఇందు = దీనిలో, ఇక్కడ; కలడు = ఉన్నాడు; అందు = దానిలో, అక్కడ; లేఁడని - లేడు = లేడు; అని = అని; సందేహము = అనుమానము; వలదు = వద్దు; చక్రి = విష్ణువు {చక్రి - చక్రము ఆయుధముగాగలవాడు,

విష్ణువు}; సర్వోపగతుండెందెందు - సర్వ = అన్నిటియందు; ఉపగతుండు = ఉండువాడు; ఎందెందు = ఎక్కడెక్కడ; వెదకి = వెదకి; చూచిననందందే - చూచినన్ = చూసినచో; అందందే = అక్కడెల్లను; కలఁడు - కలడు = ఉన్నాడు; దానవాగ్రణీ = రాక్షసరాజా; వింటే = వింటివా.

7-276-వ.| అని = అని; యివ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

7-277-మ.| హరి = నారాయణుడు; సర్వాకృతులంగలండనుచుఁబ్రహ్లాదుండు - సర్వ = ఎల్ల; ఆకృతులన్ = రూపములందును; కలండు = ఉన్నాడు; అనుచున్ = అనుచు; ప్రహ్లాదుడు = ప్రహ్లాదుడు; భాషింప - భాషింపన్ = పలుకగా; సత్వరుఁడై - సత్వరుడు = తొందరగలవాడు; ఐ = అయ్యి; యెందును - ఎందును = ఎక్కడను; లేఁడు - లేడు = లేడు; లేఁడని - లేడు = లేడు; అని = అని; సుతున్ = పుత్రుని; దైత్యుండు = రాక్షసుడు; తర్జింప - తర్జింపన్ = బెదిరించగా; శ్రీనరసింహాకృతినుండెనచ్యుతుఁడు - శ్రీ = శోభనయుక్తమైన; నరసింహ = నరసింహ; ఆకృతిన్ = రూపముతో; ఉండెన్ = ఉండెను; అచ్యుతుడు = నారాయణుడు; నానాజంగమస్థావరోత్కరగర్భంబులనన్ని - నానా = పలురకముల; జంగమస్థావర = చరాచర; ఉత్కర = సమూహముల; గర్భంబులన్ = అంతర్భాగములలో; అన్ని = సమస్తమైన; దేశములనుద్దండప్రభావంబునన్ - దేశములన్ = చోటులందును; ఉద్దండ = గొప్ప; ప్రభావంబునన్ = మహిమతో.

7-278-వ.| అయ్యవసరంబుననద్దానవేంద్రుండు - ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో; ఆ = ఆ; దానవేంద్రుండు = రాక్షసరాజు.

7-279-క.| డింభక = కుర్రవాడా; సర్వస్థలములనంభోరుహనేత్రుఁడుండుననుచు - సర్వ = ఎల్ల; స్థలములన్ = ప్రదేశములందును; అంభోరుహనేత్రుండు = హరి {అంభోరుహనేత్రుడు - అంభోరుహ (పద్మముల) వంటి నేత్రుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; ఉండున్ = ఉంటాడు; అనుచున్ = అనుచు; మిగుల - మిగులన్ = మిక్కలి; సంరంభంబునఁబలికెదవీ - సంరంభంబునన్ = ఆటోపముతో; పలికెదవు = చెప్పెదవు; ఈ = ఈ; స్తంభంబునఁజూపఁగలవె - స్తంభంబునన్ = స్తంభమునందు; చూపగలవె = చూపించగలవా; చక్రిన్ = విష్ణుని; గిక్రిన్ = గిక్రిని (చక్రికి ఎగతాళిరూపము).

7-280-క.| స్తంభమునఁజూపవేనింగుంభిని - స్తంభమునన్ = స్తంభమునందు; చూపవేనిన్ = చూపకున్నచో; కుంభినిన్ = నేలపైన; నీ = నీ యొక్క; శిరముఁద్రుంచి - శిరమున్ = తలను; త్రుంచి = నరకి; కూల్పఁగ - కూల్పగన్ = పడవేయుచుండగ; రక్షారంభమున - రక్షా = కాపాడెడి; ఆరంభమునన్ = ప్రయత్నములో; వచ్చి = వచ్చి; హరి = విష్ణువు; విస్రంభంబుననడ్డపడఁగ - విస్రంభంబునన్ = నమ్మకముగా; అడ్డపడగన్ = అడ్డుపడుటకు; శక్తుండగునే - శక్తుండు = చాలినవాడు; అగునా = కాగలడా.

7-281-వ.| **అనిన** - అనినన్ = అనగా; **భక్తవత్సలునిభటుండిట్లనియె** - భక్తవత్సలుని = విష్ణుని {భక్తవత్సలుడు - భక్తులయెడ వాత్సల్యము గలవాడు, విష్ణువు}; భటుండు = దాసుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-282-శా.| **అంభోజాసనుఁడాదిగాఁగదృణపర్యంతంబు** - అంభోజసనుడు = బ్రహ్మదేవుడు {అంభోజసనుడు - అంభోజ (పద్మము) ఆసనుడు (ఆసనముగగలవాడు), విష్ణువు}; ఆదిగా = మొదలుపెట్టి; తృణ = గడ్డిపరక; పర్యంతంబున్ = వరకు; **విశ్వాత్ముఁడై** - విశ్వాత్ముడు = విశ్వమందంతటనుగలవాడు; ఐ = అయ్యి; **సంభావంబుననుండు** - సంభావంబునన్ = ఆదరముతో; ఉండు = ఉండెడి; ప్రోడ = నేరుపుకాడు; **విపులస్తంభంబునందుండడే** - విపుల = పెద్ద; స్తంభంబున్ = స్తంభము; అందున్ = లో; ఉండడే = ఉండడా ఏమి, తప్పకఉండును; **స్తంభాంతర్గతుఁడయ్యునుండుటకునే** - స్తంభ = స్తంభము; అంతర్గతుండు = లోనుండువాడు; అయ్యున్ = అయ్యి; ఉండుట = ఉండుట; కున్ = కు; ఏ = ఏమాత్రము; **సందేహమున్** - సందేహము = అనుమానము; లేదు = లేదు; **నిర్దంభత్వంబున** - నిర్దంభత్వంబునన్ = నిష్కపటముగ; **నేఁడుగానఁబడుబ్రత్యక్షస్వరూపంబునన్** - నేడున్ = ఇప్పుడు; కానబడున్ = కనబడును; ప్రత్యక్ష = కన్నులకగుపడు; స్వరూపంబునన్ = నిజరూపముతో.

7-283-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; కరాళించి = బొబ్బరిల్లి; **గ్రద్దన** - గ్రద్దనన్ = చటుక్కున; లేచి = లేచి; **గద్దియ** - గద్దియన్ = సింహాసనమును; డిగ్గనుఱికి = దిగదుమికి; **యొఱఁబెట్టిన** - ఒఱన్ = ఒరలో; పెట్టిన = పెట్టిన; **ఖడ్గంబు** - ఖడ్గంబున్ = కత్తిని; పెఱికి = బయటకుతీసి, దూసి; **కేలనమర్చి** - కేలన్ = చేతిలో; అమర్చి = పట్టుకొని; జళిపించుచు = ఆడించుచు; **మహాభాగవతశిఖామణి** - మహా = గొప్ప; భాగవత = భాగవతులలో; శిఖామణి = ఉత్తముడు; **యైన** - ఐన = అయిన; ప్రహ్లాదుని = ప్రహ్లాదుని; ధిక్కరించుచు = తిరస్కరించుచు.

7-284-మ.| వినరా = వినుము; డింభక = పిల్లవాడా; **మూఢచిత్త** - మూఢ = మూర్ఖపు; చిత్త = బుద్ధిగలవాడ; గరిమన్ = గొప్పగ, గట్టిగ; విష్ణుండు = హరి; **విశ్వాత్మకుండని** - విశ్వాత్మకుండు = విశ్వమందంతటనుగలవాడు; అని = అని; **భాషించెదవైననిందుఁగలఁడే** - భాషించెదవు = అనుచున్నావుకదా; ఐనన్ = అయినచో; ఇందున్ = దీనిలో; కలడే = ఉన్నాడా; **యంచున్** - అంచున్ = అనుచు; **మదోద్రేకియై** - మద = మదముచేత; ఉద్రేకి = అతిశయముచెందినవాడు; ఐ = అయ్యి; **దనుజేంద్రుండరచేత** - దనుజ = రాక్షసులలో; ఇంద్రుండు = ఇంద్రునివంటివాడు; అరచేతన్ = అరచేతితో; వ్రేసెను = దెబ్బకొట్టెను; **మహోదగ్రప్రభాశుంభమున్** - మహా = గొప్ప; ఉదగ్ర = పొడవైన, భయంకరమైన; ప్రభా = కాంతులచే; శుంభమున్ = ప్రకాశించుచున్నదానిని; **జనదృగ్భీషణదంభమున్** - జన = ప్రజల; దృక్ = చూపులకు; భీషణ = భయముగలుపు; దంభమున్ = డంబముగలదానిని; **హరిజనుస్సంరంభమున్** - హరి = విష్ణుని (నరసింహుని); జనుస్ = ఆవిర్భావము యొక్క; సంరంభమున్ = ఆటోపముగలదానిని; స్తంభమున్ = స్తంభమును.

7-285-వ.| ఇట్లు = ఈ విధముగ; దానవేంద్రుండు - దానవ = రాక్షసులలో; ఇంద్రుండు = ఇంద్రునివంటివాడు; పరిగృహ్యమాణవైరుండును - పరిగృహ్యమాణ = చేపట్టినట్టి; వైరుండును = విరోధముగలవాడును; వైరానుబంధ జాజ్వాల్యమాన రోషానలుండును - వైర = విరోధము యొక్క ; అనుబంధ = సంబంధముచేత; జాజ్వాల్యమాన = మండుచున్న; రోషా = కోపము యనెడి; అనలుండును = అగ్నిగలవాడు; రోషానలజంఘన్యమానవిజ్ఞానవినయుండును - రోషా = కోపము యనెడి ; అనల = అగ్నిచే; జంఘన్యమాన = నశింపజేయబడుతున్న; విజ్ఞాన = వివేకము; వినయుండును = అణకువగలవాడును; వినయగాంభీర్యధైర్యజేగీయమానహృదయుండును - వినయ = అణకువ; గాంభీర్య = గాంభీర్యము; ధైర్య = ధైర్యములచే; జేగీయమాన = పొగడబడుచున్న; హృదయుండును = హృదయముగలవాడు; హృదయచాంచల్యమానతామసుండును - హృదయ = హృదయము యొక్క; చాంచల్యమాన = రేగుచున్న; తామసుండును = తమోగుణముగలవాడును; తామసగుణచంక్రమ్యమాణస్థైర్యుండునునై - తామసగుణ = తమోగుణములచేత; చంక్రమ్యమాణ = క్రమ్ముకొనబడిన; స్థైర్యుండున్ = దిట్టదనముగలవాడు; ఐ = అయ్యి; విస్రంభంబున - విస్రంభంబునన్ = నమ్మకముతో; హుంకరించి = హుమ్మనియరచి; బాలుని = ప్రహ్లాదుని; ధిక్కరించి = తిరస్కరించి; హరినిందుఁజూపుమని - హరిన్ = విష్ణుని; ఇందున్ = దీనిలో; చూపుము = చూపించుము; అని = అని; కనత్కనకమణిమయకంకణక్రేంకారశబ్దపూర్వకంబుగా - కనత్ = మెరుస్తున్న; కనక = బంగారపు; మణి = మణుల; మయ = ఖచితమైన; కంకణ = కంకణముల; క్రేంకార = క్రేంయనెడి; శబ్ద = శబ్దముతో; పూర్వకంబుగా = నిండినదిగా; దిగ్దంతిదంతభేదనపాటవప్రశస్తంబగు - దిగ్దంతి = దిగ్గజముల; దంత = దంతములను; భేదన = బద్దలుచేయు; పాటవ = సమర్థతగల; ప్రశస్తంబు = ప్రసిద్ధికెక్కినది; అగు = అయిన; హస్తంబున - హస్తంబునన్ = చేతితో; సభామండపస్తంభంబు - సభామండప = కొలువుకూటము యొక్క; స్తంభంబున్ = స్తంభమును; వ్రేసిన - వ్రేసినన్ = కొట్టగా; వ్రేటుతోడన - వ్రేటు = దెబ్బ; తోడనన్ = తోటే; దశదిశలను - దశదిశలనున్ = పదిదిక్కులందును {దశదిశలు - (4) దిక్కులు (4) విదిక్కులు (2) ఊర్ధ్వధోదిక్కులు}; మిడుంగుఱులు - మిడుంగురులు = నిప్పుకణములు; చెదరంజిటిలి - చెదరన్ = చెదురుచు; చిటిలి = చిట్లిపోయి; పెటిలిపడి = పగిలిపోయి; బంభజ్యమానంబగునమ్మహా - బంభజ్యమానంబు = బ్రద్దలుకొట్టబడినది; అగు = అయిన; ఆ = ఆ; మహా = పెద్ద; స్తంభంబువలనఁబ్రళయవేళాసంభూత - స్తంభంబు = స్తంభము; వలన = వలన; ప్రళయ = ప్రళయ; వేళా = కాలమున; సంభూత = సంభవించెడి; సప్తస్కంధబంధుర - సప్త = ఏడు (7) విధములైన {సప్తస్కంధములు - 1ఆవహము 2ప్రవహము 3సంవహము 4ఉద్వహము 5నివహము 6పరివహము 7పరావహము యనెడి సప్తవిధవాయువులు}; స్కంధ = వాయువులు; బంధుర = నిబిడ, దట్టమైన; సమీరణ = వాయువులచే; సంఘటితఘోరజోఘుష్యమాణ - సంఘటిత = కూర్చబడిన; ఘోర = భయంకరమైన; జోఘుష్యమాణ = గర్జిల్లుతున్న; మహావలాహకవర్గనిర్గత - మహా = గొప్ప; వలాహక = మేఘముల; వర్గ = సమూహములనుండి; నిర్గత = వెలువడెడి; నిబిడ - నిబిడ = దట్టమైన; నిష్ఠురదుస్సహనిర్ఘాతసంఘనిర్ఘోషనికాశంబులయిన - నిష్ఠుర = కఠినములై; దుస్సహ = సహింపరాని; నిర్ఘాత = పిడుగుల; సంఘ = సమూహములనుండి; నిర్ఘోష = మోతలతో; నికాశంబులు = సమానమైనవి; అయిన = ఐన; ఛటచ్ఛట - ఛటఛట = ఛటఛటమనియెడి; స్ఫుటస్ఫుటధ్వని - స్ఫుటస్ఫుట = ఫటఫటమనియెడి; ధ్వని = శబ్దములు; ప్రముఖ =

మొదలగు ముఖ్యమైన; **భయంకరారావపుంజంబులు** - భయంకర = భయంకరమైన; ఆరావ = శబ్దముల; పుంజంబులు = సమూహములు; **జంజన్యమానంబులై** - జంజన్యమానంబులు = ఒకటివెంటనొకటిపుట్టెడివి; ఐ = అయ్యి; **యెగసి** - ఎగసి = చెలరేగి; **యాకాశకుహరాంతరాళంబు** - ఆకాశ = ఆకాశముయొక్క; కుహర = గుహ; అంతరాళంబు = లోపలంతయును; **నిరవకాశంబుజేసి** - నిరవకాశంబు = ఖాళీలేకుండగ; చేసి = చేసి; **నిండినంబట్టుచాలక** - నిండినన్ = నిండిపోగా; పట్టు = ఊతము; చాలక = సరిపోక; **దోధూయమానహృదయంబులయి** - దోధూయమాన = మిక్కిలి చెదరగొట్టబడిన; హృదయంబులు = హదయములుకలవారు; అయి = అయ్యి; **పరవశంబులైన** - పరవశంబులు = స్వాధీనము తప్పినవారు ; ఐన = అయిన; పితామహ = బ్రహ్మదేవుడు; మహేంద్ర = ఇంద్రుడు; వరుణ = వరుణుడు; వాయు = వాయువు; **శిఖిముఖర** - శిఖి = అగ్ని; ముఖర = ముఖ్యులతోమొదలైన; చరాచర = జంగమ స్థావరములైన; **జంతుజాలంబులతోడ** - జంతు = జంతువుల; జాలంబుల్ = సమూహముల; తోడన్ = తోటి; **బ్రహ్మాండకటాహంబు** - బ్రహ్మాండ = బ్రహ్మాండము యొక్క ; కటాహంబు = డిప్ప; పగిలి = పగిలి; **పరిస్ఫోటితంబుగాఁబ్రఫుల్లపద్మయుగళ** - పరిస్ఫోటితంబు = బద్దలు; కాన్ = అగునట్లు; ప్రఫుల్ల = వికసించిన; పద్మ = పద్మముల; యుగళ = జంటకు; **సంకాశభాస్వర** - సంకాశ = సమానముగా; భాస్వర = ప్రకాశించుచున్నట్టి; చక్ర = చక్రము; చాప = విల్లు; హల = నాగలి; కులిశ = వజ్రము; జలచర = చేప వంటి; **రేఖాంకిత** - రేఖ = రేఖల; అంకిత = గుర్తులుకలిగిన; చారు = అందమైన; చరణతలుండును = అరిపాదములుగలవాడు; **చరణచంక్రమణ** - చరణ = పాదములను; చంక్రమాణ = కదల్చుటమాత్రముననే; **ఘనవినమిత** - ఘన = మికిలి; వినమిత = వంగెడి; **విశ్వంభరాభార** - విశంభర = విశ్వముయొక్క; భార = బరువు; **ధౌరేయదిక్కుంభికుంభీనస** - ధౌరేయ = మోయుచున్న; దిక్కుంభి = దిగ్గజముల; కుంభీనస = ఆదిశేషుడు {కుంభీనసము - విషజ్వాలలుగ్రక్కెడి పాము , ఆదిశేషుడు}; కుంభినీధర = కులపర్వతములు {కుంభినీధరములు - కుంభిని (భూమిని) ధరములు (మోసెడివి) , కులపర్వతములు}; **కూర్మకులశేఖరుండును** - కూర్మ = ఆదికూర్మము; కుల = సమూహముచే; శేఖరుండును = విలసిల్లెడివాడును; దుగ్ధజలధిజాతశుండాల = ఐరావతము యొక్క {దుగ్ధజలధిజాతశుండాలము - దుగ్ధజలధిన్ (పాలసముద్రమునందు) జాత (పుట్టిన) శుండాలము (ఏనుగు), ఐరావతము}; శుండాదండ = తొండమువలె; మండిత = మెరయుచున్న; ప్రకాండ = మధ్యభాగముల; ప్రచండ = ఉగ్రములైన; **మహోరుస్తంభయుగళుండును** - మహా = గొప్ప; ఊరు = తొడలు యనెడి; స్తంభ = స్తంభముల; యుగళుండును = జంటగలవాడును; ఘణఘణాయమాన = ఘణఘణ యనుచున్న; **మణికింకిణీగణముఖరిత** - మణి = రత్నపు; కింకిణీ = గజ్జెల; గణ = సమూహములు; ముఖరిత = మొదలగువానితోను; **మేఖలావలయవలయిత** - మేఖలా = మొలతాళ్ళ, వడ్డాణముల; వలయ = చుట్టలతో; వలయిత = కట్టబడిన; **పీతాంబరశోభితకటిప్రదేశుండును** - పీతాంబర = పట్టుబట్టలతో; శోభిత = శోభిల్లుతున్న; కటిప్రదేశుండును = మొలభాగముగలవాడు; **నిర్జరనిమ్నగావర్తవర్తుల** - నిర్జర = ఆకాశగంగనదియందలి; నిమ్నక = లోతైన; ఆవర్త = సుడిగుండమువలె; వర్తుల = గుండ్రటి; **కమలాకరగంభీరనాభివివరుండును** - కమలాకర = సరోవరమువలె; గంభీర = గంభీరమైనట్టి; నాభివివరుండును = బొడ్డురంధ్రముగలవాడును; **ముష్టిపరిమేయవినుతతనుతరస్నిగ్ధమధ్యుండును** - ముష్టి = పిడికిట; పరిమేయ =

ఇమడ్చదగినదని; వినుత = పొగడదగిన; తనుతర = మిక్కిలి సన్నని {తను - తనుతర - తనుతమ }; స్నిగ్ధ = నున్నని; మధ్యుండును = నడుముగలవాడును; **కులాచలసానుభాగసదృశకర్కశవిశాలవక్షుండును** - కులాచల = కులగిరుల; సానుభాగ = చరియలప్రదేశములతో; సదృశ = సమానమైన; కర్కశ = కఠినమైన; విశాల = వెడల్పుగల; వక్షుండును = వక్షస్థలముగలవాడు; **దుర్జనదనుజభటధైర్యలతికాలవిత్రాయమాణరక్షోరాజ** - దుర్జన = చెడ్డవారైన; దనుజ = రాక్షస; భట = భటులయొక్క; ధైర్య = ధైర్యములు యనెడి; లవిత్రాయమాణ = కొడవళ్ళవంటివి; రక్షోరాజ = హిరణ్యకశిపుని; **వక్షోభాగవిశంకటక్షేత్రవిలేఖనచంగలాంగలాయమాన** - వక్షోభాగ = వక్షస్థలము యనెడి ; విశంకట = విస్తారమైన; క్షేత్ర = భూమిని; విలేఖన = పగులదున్నుటయందు; చాంగ = మిక్కలిసేర్పుగల; లాంగలాయమాన = నాగళ్ళవంటివి; **ప్రతాపజ్వలజ్వాలాయమాన** - ప్రతాప = శౌర్యము యనెడి ; జ్వల = అగ్ని; జ్వాలాయమాన = మంటలవలెనున్నవి; **శరణాగతనయనచకోరచంద్రరేఖాయమాణ** - శరణు = శరణముకోరి; ఆగత = వచ్చిన; నయన = చూపులనెడి; చకోర = చకోరపక్షులకు; చంద్ర = చంద్రుని; రేఖాయమాణ = వెన్నెలవండివి; వజ్రాయుధ = వజ్రాయుధమునకు; **ప్రతిమానభాసమాననిశాతనఖరతరముఖనఖరుండును** - ప్రతిమాన = ఎదరించగల; భాసమాన = ప్రకాశవంతమైన; నిశాతన = మిక్కిలిపదునైన; ఖరతర = మిక్కిలగట్టివియైన {ఖరము - ఖరతరము - ఖరతమము }; ముఖ = కొనలుగల; నఖరుండును = గోళ్ళుగలవాడును; శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదా = గద; ఖడ్గ = కత్తి; కుంత = కుంతము, ఈటె; తోమర = తోమరము, చర్నాకోల; ప్రముఖ = మొదలైన; **నానాయుధమహిత** - నానా = పలువిధములై; ఆయుధ = ఆయుధములచేత; మహిత = ఒప్పుచున్న; **మహోత్తుంగ** - మహా = గొప్ప; ఉత్తుంగ = ఎత్తైన; **మహీధరశృంగసన్నిభ** - మహీధర = కొండ; శృంగ = శిఖరముల; సన్నిభ = సరిపోలెడివి; **వీరసాగరవేలాయమానమాలికావిరాజమాన** - వీర = వీరరసపు; సాగర = సముద్రము; వేలాయమాన = చెలియలికట్టలవంటివైన; మాలికా = పూదండలతో; విరాజమాన = విలసిల్లుతున్నవి; **నిరర్గళానేకశతభుజార్గళుండును** - నిరర్గళ = అడ్డులేని; అనేకశత = వందలకొలది; భుజార్గళుండును = బాహుదండములుగలవాడును; **మంజుమంజీర** - మంజు = సొగసైన; మంజీర = అందెలు; **మణిపుంజరంజిత** - మణి = మణుల; పుంజ = సమూహముచే; రంజిత = అలంకరింపబడిన; మంజుల = చక్కనైన; హార = హారములు; కేయూర = భుజకీర్తులు; కంకణ = కంకణములు; కిరీట = కిరీటములు; **మకరకుండలాది** - మకరకుండలు = చెవికుండలములు {మకరకుండలములు - మొసలినోరు వలె జేయబడిన చెవియాభరణములు }; ఆది = మొదలగు; **భూషణభూషితుండునుద్రివళీయుత** - భూషణ = ఆభరణములచే; భూషితుండును = అలంకరింపబడినవాడు; త్రివళీ = మూడురేఖలతో; యుత = కూడి; **శిఖరిశిఖరాభ** - శిఖరి = కొండ; శిఖర = శిఖరముల; అభ = వంటి; **పరిణద్ధబంధురకంధరుండునుప్రకంపన** - పరిణద్ధ = కట్టుబడితో; బంధుర = చక్కటి; కంధరుండును = మెడకలవాడు; ప్రకంపన = హోరు గాలికి; **కంపితపారిజాతపాదపపల్లవప్రతీకాశ** - కంపిత = కదలెడి; పారిజాత = పారిజాత; పాదప = వృక్షముయొక్క; పల్లవ = చిగురుటాకుల; ప్రతీకాశ = పోలిన; **కోపావేశసంచలితాధరుండును** - కోప = క్రోధము యొక్క; ఆవేశ = ఆవేశమువలన; సంచలిత = వణకుచున్న; అధరుండును = క్రిందిపెదవిగలవాడును; **శరత్కాలమేఘజాలమధ్య** - శరత్కాల = శరదృతువునందలి; మేఘ = మబ్బుల; జాల = గుంపు; మధ్య = నడుమ; **ధగద్ధగాయమాన** -

ధగధగాయమాన = ధగధగలాడుతున్న; **తటిల్లతాసమానదేదీప్యమాన** - తటిల్లతా = మెరపులతో; సమాన = సమానముగా; దేదీప్యమాన = ప్రకాశించుతున్న; **దంష్ట్రాంకురుండును** - దంష్ట్రా = దంతముల; అంకురుండును = మొలకలుగలవాడును; **కల్పాంతకాలసకలభువన** - కల్పాంతకాల = ప్రళయసమయపు; సకల = సమస్తమైన; భువన = లోకములను; **గ్రసనవిజృంభమాణసప్తజిహ్వాజిహ్వాతులిత** - గ్రసన = మింగెడు; విజృంభమాణ = వేడుకతోరేగుతున్న; సప్తజిహ్వ = ఏడు (7)నాలుకల కాలాగ్ని {అగ్నియొక్క సప్తజిహ్వలు - 1కాళి 2కరాళి 3విస్ఫులింగిని 4ధూమ్రవర్ణ 5విశ్వరుచి 6లోహిత 7మనోజవ}; జిహ్వ = నాలుకలతో; తులిత = తులతూగెడి; **తరళతరాయమాణవిభ్రాజమాన** - తరళతరాయమాణ = మిక్కలితెల్లనైన {తరళము - తరళతరము - తరళతమము }; విభ్రాజమాన = మెరయుచున్న; జిహ్వుండును = నాలుకగలవాడు; **మేరుమందరమహాగుహాంతరాళవిస్తార** - మేరుమందర = మేరుపర్వతముయొక్క; మహా = గొప్ప; గుహా = గుహల; అంతరాళ = లోనుండెడి; విస్తార = విశాలమైన; **విపులవక్త్రనాసికారంధ్రుండును** - విపుల = పెద్ద; వక్త్ర = నోరు; నాసికా = ముక్కు; రంధ్రుండును = రంధ్రములుగలవాడు; **నాసికారంధ్రనిస్సరన్నిబిడనిశ్వాసనికర** - నాసికా = ముక్కు; రంధ్ర = రంధ్రములనుండి; నిస్సరన్ = వెడలుచున్న; నిబిడ = దట్టమైన; నిశ్వాస = ప్రాణవాయువుల; నికర = సమూహముల; **సంఘట్టనసంక్షోభిత** - సంఘట్టన = తాకుడుచే; సంక్షోభిత = కలచబడి; సంతప్యమాన = కాచబడుతున్న; సప్తసాగరుండును = సప్తసాగరములుగలవాడు; **పూర్వపర్వతవిద్యోతమాన** - పూర్వ = తూరపు; పర్వత = కొండమీద; విద్యోతమాన = వెలుగుచున్న; **ఖద్యోతమండలసదృక్షసమంచిత** - ఖద్యోత = సూర్య; మండల = మండల; సదృక్ష = సమానమైన; సమంచిత = అందమైన; లోచనుండును = కన్నులుగలవాడును; **లోచనాంచలసముత్కీర్యమాణ** - లోచనా = కన్నుల; అంచల = కొనలనుండి; సముత్కీర్యమాణ = మిక్కలిరాల్చబడుతున్న; **విలోలకీలాభీల** - విలోల = చలించుచున్న; కీలా = మంటలచే; ఆభీల = భయంకరమైన; **విస్ఫులింగవితానరోరుధ్యమానతారకా** - విస్ఫులింగ = అగ్నికణముల; వితాన = సమూహములచేత; రుధ్యమాన = అడ్డుపెట్టబడిన; తారకా = నక్షత్రములు; గ్రహమండలుండును = గ్రహమండలములుగలవాడును; **శక్రచాపసురుచిరాదభ్రమహాభ్రూలతా** - శక్రచాప = ఇంద్రధనుస్సు వలె; రుచిర = ప్రకాశించుచున్న; అదభ్ర = విస్తారమైన; మహా = పెద్ద; భ్రూ = భ్రుకుటి యనెడి; లతా = తీగలు; **బంధబంధురభయంకరవదనుండును** - బంధబంధుర = ముడిపడిన; భయంకర = భయంకరమైన; వదనుండును = మోముగలవాడును; **ఘనతరగండశైలతుల్యకమనీయ** - ఘనతర = మిక్కలిపెద్ద; గండశైల = కొండరాళ్ళు; తుల్య = సమానమైన; కమనీయ = అందమైన; గండభాగుండును = చెక్కిళ్ళుగలవాడును; **సంధ్యారాగరక్తధారాధరమాలికాప్రతిమ** - సంధ్యా = సంధ్యకాలమందలి; రాగ = రంగుగల; రక్త = రక్తపు; ధారా = ధారలను; ధర = కలిగిన; మాలికా = మాలల; ప్రతిమ = సాటియైన; **మహాభ్రంకషతంతన్యమాన** - మహా = గొప్ప; అభ్రంకష = మేఘములనొరుయుచున్న; తంతన్యమాన = వెల్లివిరుస్తున్న; **పటుతరసటాజాలుండును** - పటుతర = స్ఫుటమైన; సటా = జటల, జూలు; జాలుండును = సమూహములుగలవాడు; సటాజాల = జూలు; **సంచాలసంజాతవాతడోలాయమాన** - సంచాల = జాడించుటచే; సంజాత = పుట్టిన; వాత = గాడ్పులచే; డోలాయమాన = ఊగిపోతున్న; **వైమానికవిమానుండును** - వైమానిక = విమానములలోతిరిగెడివారి; విమానుండును = విమానములుగలవాడు; **నిష్కంపితశంఖవర్ణమహోర్ధ్వకర్ణుండును** -

నిష్కంపిత = చలించని; శంఖ = శంఖముల; వర్ణ = వంటి; మహా = పెద్ద; ఊర్ధ్వ = పొడుగుగానున్న; కర్ణుండును = చెవులుగలవాడును; మంథదండాయమాన = కవ్వపుకర్రగానైన; **మందరవసుంధరాధర** - మందర = మందర యనెడి; వసుంధరాధర = పర్వతము {వసుంధరాదరము - వసుంధర (భూమిని) ధర (ధరించెడిది) ,పర్వతము}; **పరిభ్రమణవేగ** - పరిభ్రమణ = తిరిగెడి; వేగ = వేగమువలన, వడివలన; **సముత్పద్యమానవియన్మండలమండిత** - సముత్పద్యమాన = ఎక్కువగాపుట్టుచున్న; వియన్మండల = ఆకాశమున; మండిత = అలంకరింపబడిన; **సుధారాశికల్లోలశీకారాకారభాసుర** - సుధారాశి = పాలసముద్రపు; కల్లోల = తరంగములయొక్క; శీకార = తుంపురుల; ఆకార = వలె; భాసుర = ప్రకాశించుచున్న; కేసరుండును = వెంట్రుకలుగలవాడు; **పర్వాఖర్వశిశిరకిరణమయూఖగౌర** - పర్వ = పున్నమినాటి; అఖర్వ = విస్తారమైన; శిశిరకిరణ = చంద్రుని {శిశిరకిరణుడు - శిశిర(చల్లని) కిరణుడు (కిరణములుగలవాడు) , చంద్రుడు}; మయూఖ = కిరణములవలె; గౌర = తెల్లని; తనూరుహుండును = జూలుగలవాడును; **నిజగర్జానినదనిర్దళిత** - నిజ = తన; గర్జా = గర్జన; నినద = ధ్వనులచే; నిర్దళిత = చీల్చివేయబడిన; కుముద = కుముద; సుప్రతీక = సుప్రతీక; **వామనైరావణ** - వామన = వామన; ఐరావణ = ఐరావణ; సార్వభౌమ = సార్వభౌమ; **ప్రముఖదిగిభరాజకర్ణకోటరుండును** - ప్రముఖ = మొదలగు ముఖ్యమైన; దిగిభ = దిగ్గజ {దిగ్గజములు - 1ఐరావతము 2పుండరీకము 3వామనము 4కుముదము 5అంజనము 6పుష్పదంతము 7సార్వభౌమము 8సుప్రతీకము}; రాజ = శ్రేష్ఠముల; కర్ణ = చెవి; కోటరుండును = రంధ్రములుగలవాడు; **ధవళధరాధరదీర్ఘదురవలోకనీయ** - ధవళధరాధర = కైలాసపర్వతమంత {ధవళధరాధరము - ధవళ (తెల్లని) ధరాధరము (పర్వతము), కైలాసపర్వతము}; దీర్ఘ = పొడవైన; దురవలోకనీయ = చూడనలవిగాని; దేహుండును = దేహముగలవాడు; **దేహప్రభాపటలనిర్మథ్యమానపరిపంథి** - దేహ = శరీరముయొక్క; ప్రభా = కాంతులచేత; నిర్మథ్యమాన = కలచబడిన; పరిపంథి = శత్రువులైన; **యాతుధాననికురంబ** - యాతుధాన = రాక్షసుల; నికురంబ = సమూహముల; **గర్వాంధకారుండునుప్రహ్లాదహిరణ్యకశిపు** - గర్వ = గర్వమనెడి; అంధకారుండును = చీకటిగలవాడు; ప్రహ్లాద = ప్రహ్లాదుని; హిరణ్యకశిపు = హిరణ్యకశిపుని; **రంజనభంజన** - రంజన = సంతోషింపజేయుట; భంజన = సంహరించుట; **నిమిత్తాంతరంగబహిరంగజేగీయమాన** - నిమిత్త = కొరకైన; అంతరంగ = లోపల; బహిరంగ = వెలుపల; జేగీయమాన = మిక్కిలి స్తుతింపబడు; **కరుణావీరరససంయుతుండును** - కరుణా = కరుణారసము; వీరరస = వీరరసములతో; సంయుతుండును = కూడినవాడును; **మహాప్రభావుండునునయిన** - మహా = గొప్ప; ప్రభావుండును = మహిమాన్వితుండు; అయిన = ఐన; **శ్రీనృసింహదేవుండావిర్భవించినంగనుంగొని** - శ్రీ = శుభకరుడైన; నృసింహ = నరసింహ; దేవుండు = దేవుడు; ఆవిర్భవించినన్ = అవతరించగా, పుట్టగా; కనుంగొని = చూసి;

7-286-క.| **నరమూర్తిగాదు** - నర = మానవ; మూర్తి = స్వరూపము; కాదు = కాదు; కేవల = వట్టి; **హరిమూర్తియుఁగాదు** - హరి = సింహపు; మూర్తియున్ = స్వరూపము; కాదు = కాదు; **మానవాకారముఁగేసరియాకారమునున్నది** - మానవ = మనిషి; ఆకారము = స్వరూపము; కేసరి = సింహపు; ఆకారము = స్వరూపము; ఉన్నది = కలిగినది;

**హరిమాయారచితమగు** - హరి = విష్ణుని; మాయా = మాయచేత; రచితము = నిర్మింపబడినది; అగు = ఐన; యథార్థము = సత్యమైనది; చూడన్ = తరచిచూసినచో.

7-287-ఉ.| తెంపున = సాహసముతో; **బాలుఁడాడిన** - బాలుడు = చిన్నపిల్లవాడు; ఆడిన = పలికిన; **సుధీరత** - సుధీరతన్ = గట్టినమ్మకముతో; **సర్వగతత్వముంబ్రతిష్ఠింపఁదలంచి** - సర్వగత = సమస్తమైనభూతాంతర్యామి; తత్వమున్ = అగుటను; ప్రతిష్టింపన్ = స్థాపింపవలెనని; తలంచి = భావించి; **యిందు** - ఇందు = దీనిలో; **నరసింహశరీరముఁదాల్చి** - నరసింహ = నరసింహుని; శరీరము = దేహమును; తాల్చి = ధరించి; చక్రి = విష్ణువు {చక్రి - చక్రాయుధముగలవాడు,విష్ణువు}; **శిక్షింపఁగ** - శిక్షింపగన్ = దండించుటకు; **వచ్చినాఁడు** - వచ్చినాడు = వచ్చెను; **హరిచే** - హరి = విష్ణువు; చేన్ = వలన; మృతి = చావు; **యంచుఁదలంతునైనను** - అంచున్ = అని; తలంతున్ = భావించెదను; ఐనన్ = అయినప్పటికిని; నా = నా యొక్క; **నొంపునుబెంపునందఱునుజూడఁజరింతు** - నొంపును = అతిశయమును; పెంపును = బలమును; అందఱున్ = అందరును; చూడన్ = చూచునట్లు; చరింతున్ = నడచెదను; **హరింతు** - హరింతున్ = సంహరించెదను; **శత్రువున్** - శత్రువునున్ = శత్రువును.

7-288-వ.| అని = అని; మెత్తంబడని = సడలని; **చిత్తంబున** - చిత్తంబునన్ = మనసుతో; **గదయెత్తికొని** - గద = గదను; ఎత్తికొని = ఎత్తపట్టుకొని; **తత్తఱంబుననార్చుచునకుంఠిత** - తత్తఱంబునన్ = వేగిరపాటుతో; ఆర్చుచున్ = అరుచుచు; అకుంఠిత = మొక్కవోనిపరాక్రమముగల; **కంఠీరవంబుడగ్గఱు** - కంఠీరవంబున్ = సింహమును; డగ్గఱు = చేరెడి; **గంధసింధురంబు** - గంధసింధూరను = మదించినఏనుగు; **చందంబున** - చందంబునన్ = వలె; **నక్తంచరకుంజరుండు** - నక్తంచర = రాక్షస; కుంజరుండు = శ్రేష్ఠుడు; **నరసింహదేవునకెదురునడచి** - నరసింహదేవున్ = నరసింహదేవుని; కున్ = కి; ఎదురు = ఎదురు; నడచి = వెళ్ళి; **తదీయదివ్యతేజోజాల** - తదీయ = ఆమూర్తి యొక్క; దివ్య = దివ్యమైన; తేజస్ = తేజస్సు; జాల = పుంజము; **సన్నికర్షంబునంజేసి** - సత్ = అధికముగ; నికర్షంబునన్ = తగులుట; చేసి = వలన; దవానలంబు = కార్చిచ్చు; డగ్గఱిన = దగ్గరకుచేరిన; **ఖద్యోతంబునుంబోలెఁగర్తవ్యాకర్తవ్యంబులుదెలియక** - ఖద్యోతంబునున్ = మిణుగురుపురుగు; పోలెన్ = వలె; కర్తవ్య = చేయదగ్గవి; అకర్తవ్య = చేయదగనివి; తెలియక = వివేకముపోయి; **నిర్గతప్రభుండయి** - నిర్గత = పోయిన, వెలవెలబోయిన; ప్రభుండు = ప్రభావముగలవాడు; అయి = అయ్యి; **యుండె** - ఉండెన్ = ఉండెను; అప్పుడు = అప్పుడు.

7-289-మ.| **ప్రకటంబై** - ప్రకటంబు = బయల్పడినది; ఐ = అయ్యి; **ప్రళయావసానమున** - ప్రళయావసానమునన్ = ప్రళయాంతమునందు; మున్ = పూర్వము; **బ్రహ్మాండభాండావరోధకమై** - బ్రహ్మాండ = బ్రహ్మాండముల; భాండ = భండాగారమునకు; అవరోధకము = క్రమ్ముకొన్నది; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **తమిస్రమున్** - తమిశ్రమున్ = చీకటిని; **జగమునుత్పాదించుచోఁద్రావి** - జగమున్ = భువనము; ఉత్పాదించు = సృష్టించు; చోన్ = సమయమున; త్రావి = తాగి; సాత్త్విక = సత్త్వగుణసంబంధమైన; **తేజోనిధి** - తేజస్ = తేజస్సునకు; నిధి = నిధివంటివాడు; **యైన** - ఐన =

అయిన; **విష్ణునెడనుద్దీపించునే** - విష్ణున్ = హరి; ఎడన్ = అందు; ఉద్దీపించునే = ప్రకాశించునా ఏమి; **నష్టమై** - నష్టము = నశించినది; ఐ = అయిపోయి; **వికలంబై** - వికలంబు = చెదరిపోయినది; ఐ = అయ్యి; **చెడుఁగాక** - చెడుగాక = చెడిపోవును; **తామసులప్రావీణ్యంబు** - తామసుల = తామసగుణముగలవారి; ప్రావీణ్యంబు = నేర్పులు; **రాజోత్తమా** - రాజ = రాజయైన; ఉత్తమా = ఉత్తముడా.

7-290-వ.| **అంతనద్దానవేంద్రుండు** - అంతన్ = అంతట; ఆ = ఆ; దానవ = దానవుల; ఇంద్రుడు = ప్రభువు; **మహోద్దండంబగు** - మహా = గొప్ప; ఉద్దండంబు = పెద్దదైనది; అగు = అయిన; **గదాదండంబు** - గదాదండంబున్ = గదను; **గిరగిరంద్రిప్పి** - గిరగిరన్ = గిరగిరా; త్రిప్పి = తిప్పి; నరమృగేంద్రుని = నరసింహుని; **వ్రేసిననతండు** - వ్రేసినన్ = కొట్టగా; అతండు = అతడు; **దర్పంబున** - దర్పంబునన్ = గర్వముతో; **సర్పంబునొడిసి** - సర్పంబున్ = పామును; ఒడిసి = ఒడుపుతో; పట్టు = పట్టుకొనెడి; **సర్పపరిపంథినేర్పున** - సర్పపరిపంథి = గరుత్మంతుని {సర్పపరిపంథి - సర్ప (పాములకు) పరిపంథి (శత్రువు) , గరుత్మంతుడు}; నేర్పునన్ = ప్రావీణ్యముతో; **దితిపట్టింబట్టికొనిన** - దితిపట్టిన్ = హిరణ్యకశిపుని; పట్టికొనినన్ = పట్టుకొనగా; మిట్టిపడి = ఎగిసిపడి; దట్టించి = అదలించి; **బిట్టుకట్టలుకనయ్యసురవరుండు** - బిట్టు = మించిన; కట్టలుకన్ = రోషాతిశయముచేత; ఆ = ఆ; అసుర = రాక్షస; వరుండు = శ్రేష్ఠుడు; **దృఢబలంబుననిట్టట్టుజడిసి** - దృఢ = గట్టి; బలంబునన్ = బలముతో; ఇట్టట్టు = ఇటు అటు; జడిసి = విదలించుకొని; **పట్టుదప్పించుకొని** - పట్టు = పట్టునుండి; తప్పించుకొని = తప్పించుకొని; **విడివడిదిటదప్పక** - విడివడి = విడిపించుకొని; దిటన్ = దిటవును, ధైర్యమును; తప్పక = వీడక; కుప్పించి = దుమికి; **యుప్పరంబెగసి** - ఉప్పరంబు = పైకి; ఎగసి = ఎగిరి; **విహంగకులరాజచరణనిర్గళితభుజంగంబు** - విహంగకులరాజ = గరుత్మంతుని {విహంగకులరాజు - విహంగ (పక్షుల) కులమునకు రాజు , గరుత్మంతుడు}; చరణ = కాళ్ళనుండి; నిర్గళిత = తప్పించుకొన్న; భుజంగంబు = పాము; **తెఱంగునందలంగనుఱికి** - తెఱంగునన్ = వలె; తలంగన్ = తొలగి; ఉఱికి = పారి; తన = తన యొక్క; **భుజాటోపంబున** - భుజ = బాహు; ఆటోపంబునన్ = బలముచేత; నరకంఠీరవుండు = నరసింహుడు; **కుంఠితుండయ్యెడినని** - కుంఠితుండు = ఓడిపోయినవాడు; అయ్యెడిని = అగును; అని = అని; తలంచి = భావించి; కలంగక = బెదరక; **చెలంగుచుఁదన్ను** - చెలంగుచున్ = చెలరేగుచు; తన్నున్ = తనను; **నిబిడనీరదనికరంబుల** - నిబిడ = దట్టములైన; నీరద = మేఘముల; నికరంబులు = సముదాయములు; **మాటున** - మాటునన్ = చాటున; నిలింపులు = దేవతలు; **గుంపులుగొని** - గుంపులుకొని = గుంపులుగుంపులుగా; **డాఁగి** - డాగి = దాక్కొనుచు; **మూఁగి** - మూగి = పరచుకొని; **క్రమ్మఱనాత్మీయజీవనశంకాకళంకితులై** - క్రమ్మఱ = మరల; ఆత్మీయ = తమ యొక్క; జీవన = జీవితములమీద; శంక = అనుమానముచేత; కళంకితులు = కళంకితమైనవారు; ఐ = అయ్యి; **మంతనంబులఁజింతనంబులు** - మంతనంబునన్ = రహస్యముగా; చింతనంబులు = సంప్రదింపులు; **చేయుచు** - చేయుచున్ = చేయుచు; **నిరీక్షింపనక్షీణ** - నిరీక్షింపన్ = చూచుచుండగా; అక్షీణ = గొప్ప; **సమరదక్షతావిశేషంబుపలక్షించి** - సమర = యుద్ధ; దక్షతా = ప్రావీణ్యముయొక్క; విశేషంబున్ = అతిశయమును; ఉపలక్షించి = గుర్తుచేసుకొని; **ఖడ్గవర్మంబులు** - ఖడ్గ = కత్తి; వర్మంబులున్ = ఒరలు;

ధరియించి = ధరించి; **భూనభోభాగంబుల** - భూ = నేల; నభో = ఆకాశ; భాగంబులన్ = ప్రదేశములలో; వివిధ = పలురకముల; **విచిత్రలంఘనలాఘవంబులంబరిభ్రమణ** - విచిత్ర = ఆశ్చర్యకరమైన; లంఘన = మల్లయుద్ధదూకుటలందలి; లాఘవంబులన్ = నేర్పులతో; పరిభ్రమణ = తిరుగుటలోని; **భేదంబులంగరాళవదనుండయి** - భేదంబులన్ = విశేషములతో; కరాళ = భయంకరమైన; వదనుండు = ముఖముగలవాడు; అయి = అయ్యి; **యంతరాళంబునఁదిరుగు** - అంతరాళంబునన్ = ఆకాశమున; తిరుగు = తిరిగెడి; **సాళువపుడేగ** - సాళువపు = కణుజు; డేగ = డేగ; **చందంబున** - చందంబునన్ = వలె; **సంచరించిన** - సంచరించినన్ = తిరుగాడుచుండగా; సహింపక = ఓర్వక.

7-291-సీ.| **పంచాననోద్ధూత** - పంచ = విప్పారిన; ఆనన = ముఖమునుండి; ఉద్ధూత = పుట్టిన; **పావకజ్వాలలు** - పావక = అగ్ని; జ్వాలలు = మంటలు; **భూనభోంతరమెల్లఁబూరితముగ** - భూ = భూమి; నభస్ = ఆకాశము; అంతరము = మధ్యభాగము; ఎల్లన్ = అంతటిని; పూరితంబు = నిండినది; కన్ = కాగా; **దంష్ట్రాంకురాభీల** - దంష్ట్రా = కోఱల; అంకుర = మొలకల యొక్క; అభీల = భయంకరమైన; **ధగధగాయితదీప్తినసురేంద్రు** - ధగధగాయిత = ధగధగలాడెడి; దీప్తిన్ = ప్రకాశముచేత; అసుర = రాక్షస; ఇంద్రు = ప్రభువు యొక్క; **నేత్రములంధములుగఁగంటక** - నేత్రములు = కన్నులు; అంధములు = గుడ్డివి; కన్ = కాగా; కంటక = ముండ్ల; **సన్నిభోత్కటకేసరాహతినభ్రసంఘము** - సన్నిభ = వంటి; ఉత్కట = వాడియైన, నిక్కిన; కేసర = రోమముల, జూలు; ఆహతిన్ = తాకిడికి; అభ్ర = మేఘముల; సంఘము = సమూహము; **భిన్నమై** - భిన్నము = విరిసినది; ఐ = అయ్యి; **చలింపఁబ్రళయాభ్రచంచలాప్రతిమ** - చలింపన్ = తిరుగగా; ప్రళయ = ప్రళయకాలపు; అభ్ర = మేఘముల యందలి; చంచలా = మెరపులకు; ప్రతిమ = సాటిరాగల; **భాస్వరములై** - భాస్వరములు = కాంతులుగలవి; ఐ = అయ్యి; **ఖరనఖరోచులుగ్రమ్ముదేర** - ఖర = వాడి; నఖర = గోళ్ళ యొక్క; రోచులు = కాంతులు; కమ్ముదేరన్ = వ్యాపింపగా.

7-291.1-తే.| సటలు = జూలు; జళిపించి = జాడించి; గర్జించి = గర్జించి {గర్జన - సింహపు అరుపు}; సంభ్రమించి = చెలరేగి; దృష్టి = చూపు; సారించి = నిగిడించి; బొమలు = కనుబొమలు; బంధించి = ముడివేసి; కెరలి = విజృంభించి; జిహ్వ = నాలుక; **యాడించి** - ఆడించి = ఆడించి; లంఘించి = పైకురికి, దూకి; **చేతనొడిసిపట్టె** - చేతన్ = చేతితో; ఒడిసిపట్టెన్ = ఒడుపుగాపట్టుకొనెను; **నరసింహుఁడా** - నరసింహుండు = నరసింహుడు; ఆ = ఆ; **దితిపట్టినధిప** - దితిపట్టిన్ = హిరణ్యకశిపుని; అధిపా = రాజా.

7-292-క.| సరకుగొనక = లక్ష్యపెట్టక; **లీలాగతినురగేంద్రుఁడు** - లీలా = క్రీడ; గతిన్ = వలె; ఉరగ = సర్ప; ఇంద్రుడు = రాజు; **మూషికంబునొడసిన** - మూషికంబున్ = ఎలుకను; ఒడసిన = ఒడుపుగాపట్టుకొను; పగిదిన్ = విధముగ; **నరకేసరిదనునొడిసిన** - నరకేసరి = నరసింహుడు; తను = తనను; ఒడిసినన్ = ఒడిసిపట్టగా; **సురవిమతుఁడుప్రాణభీతి** - సుర = దేవతలకు; విమతుడు = శత్రువు; ప్రాణ = ప్రాణములమీది; భీతిన్ = భయముచేత; **సుడివడియె** - సుడివడియెన్ = కలగిపోయెను; నృపా = రాజా.

7-293-క.| సురరాజవైరి - సుర = దేవతల; రాజ = ప్రభువుల; వైరి = శత్రువు; లోఁబడెఁ - లోఁబడెన్ = లొంగిపోయెను; బరిభావితసాధుభక్తపటలాంహునకున్ - పరిభావిత = తిరస్కరింపబడిన; సాధు = సజ్జనులైన; భక్త = భక్తుల; పటల = సంఘముల యొక్క; అంహున = పాపములుగలవాని; కున్ = కి; నరసింహునకునుదంచత్ఖరతర - నరసింహునకున = నరసింహుని; కును = కి; ఉదంచత్ = మెఱయుచున్న; ఖరతర = మిక్కిలిగరుకైన {ఖర - ఖరతర - ఖరతమ }; జిహ్వునకుదగ్రఘనరంహునకున్ - జిహ్వున్ = నాలుకగలవాని; కున్ = కి; ఉదగ్ర = ఘనమైన; ఘన = గొప్ప; రంహున్ = వేగముగలవాని; కున్ = కు.

7-294-వ.| అంత = అంతట.

7-295-మ.| విహగేంద్రుండహి - విహంగేంద్రుండు = గరుత్మంతుడు; అహి = పామును; వ్రచ్చుకైవడి - వ్రచ్చు = చీల్చెడి; కైవడి = లాగున; మహోద్వృత్తిన్ - మహా = మిక్కిలి; ఉద్వృత్తిన్ = అతిశయముతో; నృసింహుండు = నరసింహుడు; సాగ్రహుఁడై - సాగ్రహుడు = క్రోధముతోకూడినవాడు; ఐ = అయ్యి; యూరువులందుఁజేర్చి - ఊరువులు = తొడల; అందున్ = మీద; చేర్చి = చేర్చుకొని; నఖసంఘాతంబులన్ - నఖ = గోళ్ళ; సంఘాతంబులన్ = పోటులచేత; వ్రచ్చె - వ్రచ్చెన్ = చీల్చెను; దుస్సహు - దుస్సహున్ = (పరాక్రమముచే)ఓర్వరానివాని; దంభోళికఠోరదేహునచలోత్సాహున్ - దంభోళి = వజ్రాయుధములాంటి; కఠోర = కఠినమైన; దేహున్ = దేహముగలవానిని; అచల = చలించని; ఉత్సాహున్ = పూనికగలవానిని; మహాబాహునింద్రహుతాశాంతకభీరున్ - మహా = గొప్ప; బాహున్ = భుజబలుని; ఇంద్ర = ఇంద్రుడు; హుతాశ = అగ్ని {హుతాశనుడు - హుత (హోమద్రవ్యము) అశనుడు (తినువాడు), అగ్ని}; అంతక = యములకు {శాంతకుడు - శమింపజేయువాడు, యముడు}; భీరున్ = భయముపుట్టించువానిని; ఘనకరున్ - ఘన = బలిష్టమైన; కరున్ = చేతులుగలవానిని; దైత్యాన్వయశ్రీకరున్ - దైత్య = రాక్షస; అన్వయ = వంశమునకు; శ్రీకరున్ = వన్నెకలిగించువానిని.

7-296-శా.| చించున్ = చీల్చివేయును; హృత్కమలంబు - హృత్ = హృదయమనెడి; కమలంబున్ = పద్మమును; శోణితము - శోణితమున్ = రక్తమును; వర్షించున్ = ధారలుకట్టించును; ధరామండలింద్రెంచుంగర్కశ - ధరామండలిన్ = భూమండలముపైన; త్రెంచున్ = తెంపివేయును; కర్కశ = కఠినమైన; నాడికావళులు - నాడిక = నరముల; ఆవళులు = సమూహమును; భేదించున్ = బద్దలుచేయును; మహావక్షముంద్రుంచున్ - మహా = పెద్ద; వక్షమున్ = వక్షస్థలమును; త్రుంచున్ = తునకలుచేయును; మాంసము - మాంసమున్ = మాంసమును; సూక్ష్మఖండములుగాదుష్టాసురున్ - సూక్ష్మ = చిన్న; ఖండములు = ముక్కలు; కాన్ = అగునట్లు; దుష్ట = దుర్మార్గపు; అసురున్ = రాక్షసుని; వ్రచ్చి = చీల్చివేసి; దర్పించుంబ్రేవులు - దర్పించున్ = గర్వించును; ప్రేవులు = పేగులు; కంఠమాలికలుగల్పించున్ - కంఠ = మెడలోని; మాలికలు = దండలువలె; కల్పించున్ = చేయును; నఖోద్భాసియై - నఖ = గోళ్ళచే; ఉత్ = మిక్కలి; భాసి = మెరయువాడు; ఐ = అయ్యి.

7-297-సీ.| **వక్షకవాటంబు** - వక్ష = రొమ్ము యనెడి; కవాటంబున్ = కవాటమును; వ్రక్కలు = ముక్కలు; **చేయుచో** - చేయు = చేసెడి; చోన్ = అప్పుడు; **ఘనకుఠారంబుల** - ఘన = పెద్ద; కుఠారంబులన్ = గొడ్డళ్ళు; **కరణినొప్పు** - కరణిన్ = వలె; ఒప్పున్ = చక్కగానుండును; **గంభీరహృదయపంకజము** - గంభీర = లోతైన; హృదయ = హృదయమనెడి; పంకజమున్ = పద్మమును {పంకజము - పంకము (బురద) యందు జము (పుట్టునది), పద్మము}; **భేదించుచోఁగుద్దాలముల** - భేదించు = బద్దలుచేసెడి; చోన్ = అప్పుడు; కుద్దాలముల = గునపముల; **భంగిఁగొమరుమిగులు** - భంగిన్ = వలె; కొమరు = చక్కదనము; మిగులు = అతిశయించును; **ధమనీవితానంబుదవిలి** - ధమనీ = నరముల; వితానంబున్ = సమూహమునలను; తవిలి = పూని; **ఖండించుచోఁబటు** - ఖండించు = కోసివేసెడి; చోన్ = అప్పుడు; లవిత్రంబుల = కొడవళ్ళ; **పగిది** - పగిదిన్ = వలె; **మెఱయు** - మెఱయున్ = ప్రకాశించును; **జఠరవిశాలాంత్రజాలంబుఁద్రెంచుచోఁగ్రకచ** - జఠర = కడుపులోని; విశాల = పొడవైన; అంత్ర = పేగుల; జాలంబున్ = సమూహమును; త్రెంచు = తెంచివేసెడి; చోన్ = అప్పుడు; క్రకచ = రంపముల; సంఘంబుల = సమూహముల యొక్క; **గరిమఁజూపునంక** - గరిమన్ = గొప్పదనమును; చూపున్ = ప్రదర్శించును; అంక = ఒడిలో.

7-297.1-తే.| **గతుఁడైన** - గతుడు = ఉన్నవాడు; ఐన = అయిన; **దైత్యునినాగ్రహమున** - దైత్యుని = రాక్షసుని; ఆగ్రహమునన్ = కోపముతో; **శస్త్రచయములనొంపక** - శస్త్ర = ఆయుధముల; చయమున్ = సమూహమును; ఒంపక = ప్రయోగించకుండగ; సంహరించి = చంపి; **యమరు** - అమరు = ఒప్పుచున్న; **నరసింహునఖరంబులతివిచిత్ర** - నరసింహు = నరసింహుని; నఖరంబులు = గోళ్ళు; అతి = మిక్కలి; విచిత్ర = అబ్బురమైన; **సమరముఖరంబులై** - సమర = యుద్ధ; ముఖరంబులు = సాధనములు; ఐ = అయ్యి; **యుండె** - ఉండెన్ = ఉండెను; జనవరేణ్య = రాజా {జనవరేణ్యుడు - జన (మానవులలో) వరేణ్యుడు (శ్రేష్ఠుడు) రాజు}.

7-298-క.| **స్ఫురితవిబుధజనముఖములు** - స్ఫురిత = స్ఫారితమైన, వికసించినవైన; విబుధ = దేవతలైన; జన = వారి; ముఖములున్ = ముఖముగలవి; **పరివిదళితదనుజనివహపతితనుముఖముల్** - పరి = మిక్కలి; విదళిత = చీల్చబడిన; దనుజ = రాక్షస; నివహ = సమూహమునకు; పతి = ప్రభువు యొక్క; తను = దేహము; ముఖముల్ = ముఖములుగలవి; **గురురుచిజితశిఖిశిఖములు** - గురు = గొప్ప; రుచి = కాంతిచే; జిత = జయింపబడిన; శిఖి = అగ్ని; శిఖములున్ = జ్వాలలుగలది; **నరహరిఖరనఖములమరు** - నరహరి = నరసింహుని; ఖర = వాడియైన; నఖముల్ = గోళ్ళు; అమరు = చక్కనుండిన; **నతజనసుఖముల్** - నత = మ్రొక్కెడి; జన = వారియొక్క; సుఖములు = హితములైనవి.

7-299-వ.| ఇట్లు = ఈ విధముగ; **కేవలపురుషరూపంబును** - కేవల = అచ్చమైన; పురుష = మానవ; రూపంబును = స్వరూపము; **మృగరూపంబునుంగాని** - మృగ = సింహపు; రూపంబునున్ = స్వరూపము; కాని = కానట్టి; **నరసింహరూపంబున** - నరసింహ = నరసింహపు; రూపంబునన్ = స్వరూపముతో; **రేయునుంబవలునుంగాని** - రేయునున్ = రాత్రి; పవలునున్ = పగలు; కాని = కానట్టి; **సంధ్యాసమయంబుననంతరంగంబును** - సంధ్యా = సంధ్య;

సమయంబునన్ = సమయములో; అంతర్ = లోపలి; రంగంబునున్ = ప్రదేశము; **బహిరంగంబునుంగాని** - బహిర్ = బయటి; రంగంబునున్ = ప్రదేశమును; కాని = కానట్టి; **సభాద్వారంబున** - సభా = సభాభవనము యొక్క; ద్వారంబునన్ = ద్వారబంధముపైన; **గగనంబును** - గగనంబునున్ = ఆకాశము; **భూమియునుంగాని** - భూమియున్ = నేల; కాని = కానట్టి; **యూరుమధ్యంబునఁబ్రాణ** - ఊరు = తొడల; మధ్యంబునన్ = మధ్యభాగమునందు; ప్రాణ = ప్రాణము; **సహితంబులునుబ్రాణ** - సహితంబులునున్ = కలిగినవి; ప్రాణ = ప్రాణము; **రహితంబులునుంగాని** - రహితంబులును = లేనివి; కాని = కానట్టి; **నఖంబులంద్రైలోక్యజనహృదయభల్లుండయిన** - నఖంబులన్ = గోరులతోటి; త్రైలోక్య = ముల్లోకములందలి; జన = ప్రజల; హృదయ = హృదయములను; భల్లుండు = బల్లెములవంటివాడు; అయిన = ఐన; **దైత్యమల్లుని** - దైత్య = దానవ; మల్లుని = శూరుని; వధియించి = సంహరించి; **మహాదహనకీలాభీల** - మహా = పెద్ద; దహన = మండుచున్న; కీలా = మంటలవలె; ఆభీల = భయంకరమైన; **దర్శనుండునుగరాళవదనుండును** - దర్శనుండును = కనబడెడివాడు; కరాళ = భయంకరమైన; వదనుండును = మోముగలవాడు; **లేలిహానభీషణజిహ్వుండును** - లేలిహాన = పామునాలికవంటి; భీషణ = భీకరమైన; జిహ్వుండును = నాలుకగలవాడు; **శోణితపంకాంకితకేసరుండునునై** - శోణిత = రక్తపు; పంక = బురద; అంకిత = అంటుకొన్న; కేసరుండును = జూలుగలవాడు; ఐ = అయ్యి; ప్రేవులు = పేగులు; **కంఠమాలికలుగ** - కంఠ = మెడలోని; మాలికలు = దండలు; కన్ = అగునట్లు; ధరించి = తాల్చి; **కుంభికుంభవిదళనంబు** - కుంభి = ఏనుగు; కుంభ = కుంభస్థలమును; విదళనంబు = చీల్చుట; చేసి = చేసి; చనుదెంచు = వచ్చెడి; **పంచాననంబునుంబోలె** - పంచాననంబునున్ = సింహమును; పోలెన్ = వలె; **దనుజకుంజరహృదయకమలవిదళనంబు** - దనుజ = రాక్షసులలో; కుంజర = సింహమువంటివాని; హృదయ = హృదయముయనెడి; కమల = పద్మమును; విదళనంబు = చీల్చుట; చేసి = చేసి; **తదీయరక్తసిక్తంబులైన** - తదీయ = అతని; రక్త = రక్తముచే; సిక్తంబులు = తడసినవి; ఐన = అయిన; **నఖంబులు** - నఖంబులున్ = గోళ్ళు; **సంధ్యారాగరక్తచంద్రరేఖల** - సంధ్యా = సంధ్యాకాలపు; రాగ = రంగుగల; రక్త = ఎర్రని; చంద్ర = చంద్ర; రేఖలన్ = కళల; **చెలువు** - చెలువున్ = అందమును; **వహింప** - వహింపన్ = సంతరించుకొనగా; సహింపక = ఓర్వక; లేచి = పూని; తన = తనయొక్క; **కట్టెదురనాయుధంబులెత్తుకొని** - కట్టెదుర = కన్నుల ఎదురుగ ; ఆయుధంబులన్ = ఆయుధములను; ఎత్తుకొని = ధరించి; **తత్తఱంబున** - తత్తఱంబునన్ = త్వరితముతో; **రణంబునకునురవడించు** - రణంబున్ = యుద్ధమున; కున్ = కు; ఉరవడించు = ఉరుకుతున్న; **రక్కసులఁబెక్కుసహస్రంబులంజక్రాధిక** - రక్కసులన్ = రాక్షసులను; పెక్కు = అనెకమైన; సహస్రంబులన్ = వేలకొలది; చక్రాయుధ = చక్రాయుధములు; అధిక = మొదలగు; **నిర్వక్రసాధనంబులనొక్కనిఁజిక్కకుండంజక్కడిచె** - నిర్వక్ర = అకుంఠితములైన; సాధనంబులన్ = ఆయుధములతో; ఒక్కనిన్ = ఒకడినికూడ; చిక్కకుండగ = వదిలిపెట్టకుండా; చక్కడిచెన్ = సంహరించెను; **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

7-300-శా.| **రక్షోవీరులనెల్లఁద్రుంచి** - రక్షస్ = రాక్షస; వీరులన్ = వీరులను; ఎల్లన్ = అందరను; త్రుంచి = సంహరించి; **రణసంరంభంబు** - రణ = యుద్ధమందలి; సంరంభంబున్ = ఆటోపమును; చాలించి = ఆపేసి; **దృష్టిక్షేపంబు** - దృష్టి = చూపుల; క్షేపంబు = నిగుడ్చుట, ప్రసారము; భయంకరంబుగ = బెదురుకలుగునట్లు; **సభాసింహాసనారూఢుఁడై** - సభా = సభయందలి; సింహాసన = సింహాసనమును; ఆరూఢుడు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి; **యక్షీణాగ్రహుఁడై** - అక్షీణ = అధికమైన; ఆగ్రహుడు = కోపముగలవాడు; ఐ = అయ్యి; **నృసింహుఁడు** - నృసింహుడు = నరసింహుడు; **కరాళాస్యంబుతోనొప్పెఁదన్** - కరాళ = భయంకరమైన; ఆస్యంబు = ముఖము; తోన్ = తోటి; ఒప్పెన్ = చక్కగనుండెను; తన్ = తనను; **వీక్షింపంబలికింపనోడి** - వీక్షింపన్ = చూచుటకు; పలికింపన్ = పలకరించుటకు; ఓడి = బెదరి; **యితరుల్** - ఇతరుల్ = ఇతరులు; **విభ్రాంతులై** - విభ్రాంతులు = భీతిచెందినవారు; ఐ = అయ్యి; **డాఁగఁగన్** - డాగగన్ = దగ్గరచేరుటకు.

7-301-క.। సుర = దేవతల; చారణ = చారణుల; విద్యాధర = విద్యాధరుల; **గరుడోరగ** - గరుడ = గరుడుల; ఉరగ = సర్పముల; యక్ష = యక్షుల; **సిద్ధగణములలోనొక్కరుఁడైన** - సిద్ధ = సిద్ధుల; గణముల = సమూహముల; లోన్ = అందు; ఒక్కరుడు = ఒకడు; ఐనన్ = అయినను; **డాయ** - డాయన్ = దగ్గరచేరుటకు; వెఱచును = బెదురును; **నరహరినయ్యవసరమున** - నరహరిన్ = నరసింహుని; ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో; **నరలోకేశా** - నరలోకేశ = రాజా {నరలోకేశుడు - నరలోక (నరలోకుల) కు ఈశుడు (ప్రభువు), రాజు}.

7-302-క.। **తర్షంబుల** - తర్షంబులన్ = ఆదరముతో; నరసింహుని = నరసింహుని; **హర్షంబులఁజూచి** - హర్షంబులన్ = ఆనందములతో; చూచి = చూసి; **నిర్జరాంగనలు** - నిర్జర = దేవ {నిర్జరులు - జర (ముదిమి)లేనివారు, దేవతలు}; అంగనలు = స్త్రీలు; **మహోత్కర్షంబులఁగుసుమంబుల** - మహా = గొప్పగా; ఉత్కర్షంబులన్ = అతిశయములతో; కుసుమంబుల = పూల; **వర్షంబులుగురిసిరుత్సవంబులనధిపా** - వర్షంబులు = వానలను; కురిసిరి = కురిపించిరి; ఉత్సవంబులన్ = పండుగలుచేయుచు; అధిపా = రాజా.

7-303-వ.। **మఱియునయ్యవసరంబున** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో; **మింటననేక** - మింటన్ = ఆకాశమున; అనేక = పలు; **దేవతావిమానంబులును** - దేవతా = దేవతల; విమానంబులును = విమానములు; గంధర్వ = గంధర్వుల; **గానంబులునునప్సరోగణ** - గానంబులును = పాటలును; అప్సరస్ = అప్సరసల; గణ = సమూహముయొక్క; **నర్తనసంవిధానంబులును** - నర్తన = ఆటల; సంవిధానంబులును = తీరులును; దివ్య = దివ్యమైన; కాహళ = బాకాలు; భేరీ = భేరీలు; పటహ = తప్పెటలు; **మురజాది** - మురజ = మద్దెలలు; ఆది = మొదలగు; **ధ్వానంబులునుబ్రకాశమానంబులయ్యె** - ధ్వానంబులునున్ = శబ్దములు; ప్రకాశమానంబులు = ప్రకాశించునవి; అయ్యెన్ = అయ్యెను; సునంద = సునందుడు; **కుముదాదులయిన** - కుముద = కుముదుడు; ఆదులు = మొదలగువారు; అయిన = ఐన; **హరిపార్శ్వచరులును** - హరి = విష్ణుని; పార్శ్వచరులును = పరిచారకులు; విరించి = బ్రహ్మదేవుడు {విరించి - భూతములను పుట్టించువాడు, బ్రహ్మ}; మహేశ్వర = పరమశివుడు; మహేంద్ర = ఇంద్రుడు; **పురస్సరులగు** -

పురస్సరులు = మొదలగుముఖ్యులు; అగు = అయిన; త్రిదశ = దేవతలు; కిన్నర = కిన్నరలు; కింపురుష = కింపురుషులు; పన్నగ = సర్పములు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; గరుడ = గరుడులు; గంధర్వ = గంధర్వులు; చారణ = చారణులు; **విద్యాధరాదులును** - విద్యాధర = విద్యాధరులు; ఆదులును = మొదలగువారు; ప్రజాపతులును = ప్రజాపతులు; **నరకంఠీరవదర్శనోత్కంఠులయి** - నరకంఠీరవ = నరసింహుని; దర్శన = చూడవలెనని; ఉత్కంఠులు = వేడుకగలవారు; అయి = అయ్యి; చనుదెంచి = వచ్చి.

7-304-క.| **కరకమలయుగళకీలిత** - కర = చేతులు యనెడి ; కమల = పద్మముల; యుగళ = జంటలచే; కీలిత = తగల్చబడిన; **శిరులై** - శిరులు = తలలు కలవారు; ఐ = అయ్యి; డగ్గఱక = దగ్గరకుచేరక; **భక్తిఁజేసిరి** - భక్తిన్ = ప్రపత్తిని; చేసిరి = చూపిరి; **బహుసంసరణాబ్ధితరికి** - బహు = విస్తారమైన; సంసరణ = సంసారము యనెడి; అబ్ధి = సముద్రమును; తరి = దాటించువాని; కిన్ = కి; **నఖరికి** - నఖరి = గోళ్ళుగలవాని; కిన్ = కి; **నరభోజనహస్తిహరికి** - నరభోజన = రాక్షసులు యనెడి {నరభోజనులు - నర (మానవులను) భోజనులు (తినెడివారు) , రాక్షసులు}; హస్తి = ఏనుగుకి; హరి = సింహము యైనవాని; కిన్ = కి; **నరకేసరికిన్** - నరకేసరి = నరసింహుని; కిన్ = కి.

7-305-వ.| ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయములో; **దేవతలందఱు** - దేవతలు = దేవతలు; అందఱున్ = అందరును; వేఱువేఱ = వేరవేరుగా; వినుతించిరి = స్తుతించిరి; **అందుఁగమలాసనుండిట్లనియె** - అందున్ = వారిలో; కమలాసనుండు = బ్రహ్మదేవుడు {కమలాసనుడు - కమలము (పద్మము)ను ఆసనుడు (ఆసనముగా గలవాడు) , బ్రహ్మ}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

7-306-మ.| **ఘనలీలాగుణచాతురిన్** - ఘన = గొప్ప; లీలా = వేడుకగా ధరించెడి; గుణ = గుణత్రయమును {గుణత్రయము - 1సత్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; చాతురిన్ = నేర్పుచేత; భువనముల్ = లోకములను; కల్పించి = సృష్టించి; రక్షించి = కాపాడి; **భేదనముంజేయు** - భేదనమున్ = నాశనము; చేయు = చేసెడి; **దురంతశక్తికిననంతజ్యోతికిం జిత్రవీర్యునికిన్** - దురంత = ఆపలేని; శక్తి = శక్తిగలవాని; కిన్ = కి; అనంత = అపరిమిత; జ్యోతి = తేజముగలవాని; కిన్ = కి; చిత్ర = అబ్బురమైన; వీర్యున్ = పరాక్రమముగలవాని; కిన్ = కి; **నిత్యపవిత్రకర్మునికి** - నిత్య = ఎల్లప్పుడును; పవిత్ర = పావనముల్లైన; కర్మున్ = కర్మములుచేయువాని; కిన్ = కి; **నేనుత్కంఠతోనవ్యయాత్మునికిన్** - నేను = నేను; ఉత్కంఠ = వేడుక; తోన్ = తోటి; అవ్యయ = నాశములేని; ఆత్మ = ఆత్మస్వరూపుని; కిన్ = కి; **వందనమాచరించెదఁగృపాముఖ్య** - వందనము = నమస్కారము; ఆచరించెదన్ = చేసెదను; కృపా = దయ; ముఖ్య = మొదలైన; **ప్రసాదార్థినై** - ప్రసాద = అనుగ్రమును; అర్థిన్ = కోరువాడను; ఐ = అయ్యి.

7-307-వ.| **రుద్రుండిట్లనియె** - రుద్రుండు = పరమశివుడు {రుద్రుడు - (మిక్కలి) రౌద్రము (కోపము) గలవాడు, శివుడు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-308-చ.| అమరవరేణ్య - అమర = దేవతలలో; వరేణ్య = ఎన్నదగినవాడ; మీఁదట - మీదట = రాబోవు కాలములో; సహస్రయుగాంతమునాఁడుగాని - సహస్ర = వేలకొలది; యుగాంతము = ప్రళయ; నాడు = సమయమున; కాని = తప్పించి; కోపమునకు - కోపమున్ = కోపమున; కున్ = కు; వేళగాదు - వేళ = ఇది సమయము ; కాదు = కాదు; సురబాధకుఁడైన - సుర = దేవతలను; బాధకుడు = బాధించువాడు; ఐన = అయిన; తమస్వినీచరున్ = రాక్షసుని {తమస్వినీచరుడు - తమస్ (చీకటి , రాత్రి) వేళ చరుడు (తిరుగువాడు) , రాక్షసుడు}; సమరమునన్ = యుద్ధమునందు; వధించితివి = సంహారించితివి; చాలుఁదదాత్మజుఁడైన - చాలున్ = ఇంక చాలును ; తత్ = అతని; ఆత్మజుడు = పుత్రుడు {ఆత్మజుడు - ఆత్మ (తనకు) జుడు (పుట్టినవాడు), కొడుకు}; ఐన = అయిన; వీఁడు - వీడు = ఇతడు; సద్విమలుఁడు - సత్ = చక్కటి; విమలుడు = నిర్మలుడు; నీకు - నీ = నీ; కున్ = కు; భక్తుఁడు - భక్తుడు = భక్తుడు; పవిత్రుఁడుగావుము - పవిత్రుడు = పావనమైనవాడు; కావుము = కాపాడుము; భక్తవత్సలా = నరసింహుడా {భక్తవత్సలా - భక్తుల యెడ వాత్సల్యము గల వాడు. విష్ణువు}.

7-309-వ.| ఇంద్రుండిట్లనియె - ఇంద్రుండు = ఇంద్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-310-సీ.| ప్రాణిసంఘముల - ప్రాణి = జీవ; సంఘముల = కోటి యొక్క; హృత్పద్మమధ్యంబుల - హృత్ = హృదయములనెడి; పద్మ = పద్మముల; మధ్యంబులన్ = నడిమియందు; నివసించి = ఉండి; భాసిల్లు = ప్రకాశించెడి; నీవ = నీవే; యెఱుఁగుదింతకాలము - ఎఱుంగుదు = తెలిసి యుందువు; ఇంత = ఇంత; కాలము = కాలము; దానవేశ్వరుచే - దానవ = రాక్షసుల; ఈశ్వరు = రాజు; చేన్ = వలన; బాధపడి - బాధ = బాధలందు; పడి = పడి; చిక్కి = నీరసించి; యున్న - ఉన్న = ఉన్నట్టి; యాపన్నజనుల - ఆపన్న = అపాయములపడిన; జనులన్ = వారలను; రక్షించితివి = కాపాడితివి; మమ్ము - మమ్మున్ = మమ్ము; రాక్షసుఁజంపితి - రాక్షసున్ = రాక్షసుని; చంపితి = చంపితివి; క్రతుహవ్యములు - క్రతు = యజ్ఞములందలి; హవ్యములున్ = హవిర్భాగములు; మాకుఁగలిగె - మా = మా; కున్ = కు; కలిగె = లభించినవి; మరల - మరలన్ = మరల; మంటిమి = బతికితిమి; నీ = నీ యొక్క; సేవ - సేవన్ = భక్తిని; మరిగినవారలు - మరిగిన = మరలుగొనిన, మోహపడిన; వారలు = వారు; కైవల్యవిభవంబు - కైవల్య = ముక్తిపదము యొక్క ; విభవంబున్ = వైభవమును కూడ; కాంక్షచేయరితర - కాంక్షచేయరు = కోరరు; ఇతర = మిగిలిన.

7-310.1-ఆ.| సుఖములెల్ల - సుఖముల్ = సుఖములను; ఎల్లన్ = అన్నిటిని; నిచ్చగింపఁగనేల - ఇచ్చగింపన్ = కోరుట; ఏల = ఎందులకు; యస్థిరంబులివి - అస్థిరంబులు = చపలములు; ఇవి = ఇవి; యనంతభక్తిఁగొలువనిమ్ము - అనంత = తెంపులేని; భక్తిన్ = భక్తితో; కొలువనిమ్ము = సేవించనిమ్ము; నిన్ను - నిన్నున్ = నిన్ను; ఘోరదైత్యానీకచిత్తభయదరంహ - ఘోర = భయంకరమైన; దైత్య = రాక్షస; అనీక = సేనల; చిత్త = మనసులందు; భయద = భయముపుట్టించెడి; రంహ = సంరంభముగలవాడ; శ్రీనృసింహ - శ్రీ = శుభకరమైన; నృసింహ = నరసింహుడా.

7-311-వ.| **ఋషులిట్లనిరి** - ఋషులు = ఋషులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = అనిరి.

7-312-మ.| **భవదీయాదరలీల** - భవదీయ = నీ యొక్క ; ఆదర = ఆదరము యనెడి; లీలన్ = విలాసముచేత; **లోకములనుత్పాదించి** - లోకములన్ = లోకములను; ఉత్పాదించి = సృష్టించి; **రక్షింప** - రక్షింపన్ = కాపాడగా; **నేఁడవి** - నేడు = ఇప్పుడు; అవి = అవి; **దైత్యేశునిచేత** - దైత్య = రాక్షస; ఈశుని = రాజు; చేత = చేత; **భేదితములై** - భేదితములు = చెరుపబడినవి; ఐ = అయ్యి; **హ్రస్వంబులై** - హ్రస్వంబులు = క్షీణించినవి, చిక్కిపోయినవి; ఐ = అయ్యి; **యుండనీ** - ఉండన్ = ఉండగా; ఈ = ఈ; **యవినీతున్** - అవినీతున్ = నీతిమాలినవాని; **నరసింహరూపమున** - నరసింహ = నరసింహుని; రూపమునన్ = స్వరూపముతో; సంహారంబునొందించి = చంపి; **వేదవిధింగ్రమ్మఱనుద్ధరించితిగదా** - వేద = వేదానుసార; విధిన్ = ధర్మమును; క్రమ్మఱన్ = మరల; ఉద్ధరించితి = నిలబెట్టితివి; కదా = కదా; **ధర్మానుసంధాయివై** - ధర్మ = ధర్మమార్గమును; అనుసంధాయివి = కూర్చెడివాడవు; ఐ = అయ్యి.

7-313-వ.| **పితృదేవతలిట్లనిరి** - పితృదేవతలు = పితృదేవతలు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-314-శా.| **చండక్రోధముతోడ** - చండ = తీవ్రమైన; క్రోధము = కోపము; తోడన్ = తోటి; **దైత్యుఁడు** - దైత్యుడు = రాక్షసుడు; వడిన్ = వేగముగ; శ్రాద్ధంబులన్ = ఆబ్దికములాది పితృకర్మలలో; **మత్సుతుల్** - మత్ = మా యొక్క ; సుతుల్ = సంతతివారు; **పిండంబుల్** - పిండంబులన్ = పిండములను; **సతిలోదకంబులుగనర్పింపంగ** - సతిలోదకంబులుగన్ = నువ్వులు నీళ్ళతో కూడినవిగా; అర్పింపంగన్ = సమర్పించుచుండగా; **మాకీక** - మా = మా; కున్ = కు; ఈక = ఈయకుండ; **యుద్దండత్వంబునఁదాన** - ఉద్ధండత్వంబునన్ = దాష్టికముతో; తాన = తనే; **కైకొను** - కైకొనున్ = స్వీకరించును; **మహోదగ్రుండు** - మహా = మిక్కలి; ఉదగ్రుండు = క్రూరుడు; **వీఁడిక్కడన్** - వీడు = ఇతడు; ఇక్కడన్ = ఇక్కడ; ఖండింపంబడె = చంపబడెను; నీ = నీ; **నఖంబుల** - నఖంబులన్ = గోళ్ళతోటి; నుతుల్ = స్తోత్రములను; **గావింతుమాత్మేశ్వరా** - కావింతుము = చేసెదము; ఆత్మేశ్వరా = నరసింహుడా {ఆత్మేశ్వరుడు - ఆత్మ (తమయొక్క) ఈశ్వరుడు (దేవుడు), విష్ణువు}.

7-315-వ.| **సిద్ధులిట్లనిరి** - సిద్ధులు = సిద్ధులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-316-క.| **క్రుద్ధుండై** - క్రుద్ధుండు = కోపముగలవాడు; ఐ = అయ్యి; **యణిమాదిక** - అణిమాదిక = అణిమ మొదలైన; **సిద్ధులుగైకొనిన** - సిద్ధులున్ = అష్టసిద్ధులను {అష్టసిద్ధులు - 1అణిమ 2మహిమ 3గరిమ 4లఘిమ 5ప్రాప్తి 6ప్రా కామ్యము 7ఈశత్వము 8వశిత్వము}; కైకొనిన = తీసుకొన్న; **దైత్యుఁజీరితివి** - దైత్యున్ = రాక్షసుని; చీరితివి = చంపితివి; మహా = గొప్ప; **యోద్ధవు** - యోద్ధవున్ = యోధుడవు; నీ = నీ యొక్క; **కృప** - కృపన్ = దయవలన; **మాకును** - మా = మా; కును = కు;

సిద్ధులు = అష్టసిద్ధులు; **మరలంగఁగలిగె** - మరలంగన్ = మళ్ళీ; కలిగెన్ = కలగినవి; **శ్రీనరసింహా** - శ్రీ = మహనీయమైన; నరసింహా = నరసింహుడా.

7-317-వ.| **విద్యాధరులిట్లనిరి** - విద్యాధరులు = విద్యాధరులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-318-క.| **దానవునిఁజంపి** - దానవునిన్ = రాక్షసుని; చంపి = సంహరించి; **యంతర్ధానాది** - అంతర్ధాన = మాయమగుట; ఆది = మొదలగు; **విద్యలెల్ల** - విద్యలు = విద్యలు; ఎల్లన్ = అన్నిటిని; **దయతో** - దయ = కరుణ; తోన్ = తోటి; **మరలంగానిచ్చితివి** - మరలంగన్ = మళ్ళీ; ఇచ్చితివి = ఇచ్చతివి; విచిత్రము = అద్భుతము; నీ = నీ యొక్క; నిరుపమ = సాటిలేని; వైభవంబు = ప్రభావము; నిజము = సత్యము; నృసింహా = నరసింహుడా.

7-319-వ.| **భుజంగులిట్లనిరి** - భుజంగులు = సర్పముల; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-320-క.| రత్నములను = రత్నములను; **మత్కాంతారత్నంబులబుచ్చికొన్న** - మత్ = మా యొక్క ; కాంతా = స్త్రీ, భార్యా; రత్నంబులన్ = రత్నములను; పుచ్చికొన్న = తీసుకొన్న; **రక్కసునురమున్** - రక్కసున్ = రాక్షసుని; ఉరమున్ = వక్షస్థలమును; **యత్నమున** - యత్నమునన్ = పూని; **వ్రచ్చిపైచితి** - వ్రచ్చివైచితివి = చీల్చివేసితివి; **పత్నులు** - పత్నులున్ = భార్యలను; **రత్నములుఁగలిగి** - రత్నములున్ = మణులు; కలిగి = పొంది; **బ్రతికితిమీశా** - బ్రతికితిమి = బతికిపోతిమి; ఈశా = నరసింహా.

7-321-వ.| **మనువులిట్లనిరి** - మనువులు = మనువులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-322-క.| దుర్ణయుని = దుర్నీతిగలవానిని; **దైత్యుఁబొరిగొని** - దైత్యున్ = రాక్షసుని; పొరిగొని = చంపి; **వర్ణాశ్రమధర్మసేతువర్గము** - వర్ణ = వర్ణముల యొక్క ధర్మముల ; ఆశ్రమధర్మ = ఆశ్రమధర్మముల; సేతు = కట్టుబాట్ల; వర్గమున్ = సమూహమును; **మరలంబూర్ణము** - మరలన్ = తిరిగి; పూర్ణము = పరిపూర్ణము; **చేసితివేమని** - చేసితివి = చేసితివి; ఏమని = ఏమని; వర్ణింతుము = కీర్తింతుము; కొలిచి = సేవించి; **బ్రతుకువారము** - బ్రతుకు = జీవించెడి; వారము = వారిమి; దేవా = నరసింహా.

7-323-వ.| **ప్రజాపతులిట్లనిరి** - ప్రజాపతులు = ప్రజాపతులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-324-మ.| **ప్రజలంజేయుటకై** - ప్రజలన్ = లోకులను; చేయుట = పుట్టించుట; కై = కోసము; సృజించితి = పుట్టించితి; **మముంబాటించి** - మమున్ = మమ్ములను; పాటించి = పూని; **దైత్యాజ్ఞచేఁబ్రజలంజేయక** - దైత్య = రాక్షసుని; ఆజ్ఞ = ఉత్తరువుల; చేత = వలన; ప్రజలన్ = లోకులను; చేయక = పుట్టించకుండగ; **యింతకాలము** - ఇంత = ఇన్ని; కాలమున్ =

దినములు; మహాభారంబుతోనుంటిమీ - మహా = గొప్ప; భారంబు = దుఃఖభారము; తోన్ = తోటి; ఉంటిమి = ఉన్నాము; ఈ = ఈ; కుజనున్ = దుర్జనుని; వక్షముఁజీరి - వక్షమున్ = రొమ్మును; చీరి = చీల్చివేసి; చంపితివి = సంహరించితివి; సంకోచంబులేకెల్లచోఁబ్రజలంజేయుచునుండువారము - సంకోచంబుల్ = అనుమానములు; లేకన్ = లేకుండగ; ఎల్ల = అన్ని; చోన్ = చోటులందు; ప్రజలన్ = లోకులను; చేయుచున్ = చేయుచు; ఉండువారము = ఉంటాము; జగద్భద్రాయమాణోదయా - జగత్ = లోకములను; భద్రాయమాణ = క్షేమకరమగుటకు; ఉదయా = అవతరించినవాడ.

7-325-వ.| గంధర్వులిట్లనిరి - గంధర్వులు = గంధర్వులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-326-క.| ఆడుదుము = నాట్యముచేసెదము; రేయుఁబగలుంబాడుదుము - రేయున్ = రాత్రులందు; పగలున్ = పగళ్ళయందు; పాడుదుము = పాడెదము; నిశాటునొద్ద - నిశాటున్ = రాక్షసుని {నిశాటుడు - రాత్రించరుడు, రాక్షసుడు}; ఒద్దన్ = దగ్గర; బాధించు - బాధించున్ = బాధపెట్టును; దయంజూడఁడు - దయన్ = కరుణతో; చూడడు = చూడడు; నీచే - నీ = నీ; చేన్ = చేత; జమునిఁగూడె - జమునిగూడెన్ = చనిపోయెను {జమునిగూడు - జముని (యముని) కూడు (కలియు), మరణించు}; మహాపాతకునకుఁగుశలముగలదే - మహా = అతి; పాతకున్ = తీవ్రమైనపాపములుగలవాని; కున్ = కు; కుశలము = క్షేమము; కలదే = ఉండునా ఏమి.

7-327-వ.| చారణులిట్లనిరి - చారణులు = చారణులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-328-క.| భువనజన హృదయభల్లుఁడు - భువన = జగత్తునందలి; జన = జనుల యొక్క; హృదయ = హృదయములకు; భల్లుడు = బల్లెమువంటివాడు; దివిజేంద్రవిరోధి - దివిజేంద్ర = ఇంద్రుని {దివిజేంద్రుడు - దివిజ (దేవత)లకు ఇంద్రుడు, దేవేంద్రుడు}; విరోధి = శత్రువు; నేఁడుదెగె - నేడు = ఈ దినమున; తెగెన్ = మరణించెను; నీచేతన్ - నీ = నీ; చేతన్ = వలన; భవరోగనివర్తకమగు - భవ = సంసారము యనెడి; రోగ = రోగమును; నివర్తకము = పోగొట్టునది; అగు = అయిన; భవదంఘ్రియుగంబుఁజేరి - భవత్ = నీ యొక్క; అంఘ్రి = పాదముల; యుగంబున్ = జంటను; చేరి = చేరి; బ్రదికెదమీశా - బ్రదికెదము = బతికెదము; ఈశా = నరసింహుడా.

7-329-వ.| యక్షులిట్లనిరి - యక్షులు = యక్షులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-330-ఉ.| భ్రంశము = కలత; లేని = లేనట్టి; నీ = నీ యొక్క; భటుల - భటులన్ = కింకరులము; భంగవిముక్తుల - భంగవిముక్తులము = పరాభవములేనివారము; మమ్ముమ్మనెక్కి - మమ్మున్ = మమ్ములను; ఎక్కి = అధిరోహించి; నిస్సంశయవృత్తి - నిస్సంశయ = సంశయమేమిలేని; వృత్తిన్ = విధముగ; దిక్కులఁబ్రచారము - దిక్కులన్ = అన్నివైపులకు; ప్రచారము = అధికముగ చరించుట; చేయుచునుండు = చేయుచుండు; వీఁడు - వీడు = ఇతడు; నిస్త్రింశముతోడ - నిస్త్రింశము = గోర్లు {నిస్త్రింశము - ముప్పది మానములకంటె పెద్దవి , నరహరి గోర్లు }; తోడన్ = తోటి;

వీనిఁగడతేర్చితివాపద - వీనిన్ = ఇతనిని; కడతేర్చితివి = చంపితివి {కడతేర్చు - (జీవితము) కడ (చివరకు) చేర్చు, చంపు}; ఆపద = కష్టము; మానెనో - మానెను = తప్పినది {త్రివిష్టపము - (ముల్లోకములు భూర్భువస్సువర్లోకములలోని) త్రి (మూడవ 3) విష్టపము (లోకము), స్వర్గము}; ఓ = ఓ {చతుర్వింశతితత్త్వములు -దశేంద్రియములు (10) విషయ పంచకము ( 5) భూత పంచకము ( 5) అంతఃకరణ చతుష్టయము }; చతుర్వింశతితత్త్వశాసక = నరసింహుడా {చతుర్వింశతితత్త్వశాసకుడు - 24 తత్త్వములను పాలించెడివాడు, విష్ణువు}; త్రివిష్టపముఖ్యజగన్నివాసకా = నరసింహుడా {త్రివిష్టపముఖ్యజగన్నివాసకుడు - త్రివిష్టప (స్వర్గము) మొదలగు జగత్ (లోకములలో) నివాసకా (వసించెడివాడు) విష్ణువు}.

7-331-వ.| కింపురుషులిట్లనిరి - కింపురుషులు = కిపురుషులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-332-క.| పురుషోత్తమ = నరసింహుడా; నేరము = సమర్థులముకాము; కింపురుషులమల్పులము - కింపురుషులము = కింపురుషజాతి వారము; అల్పులము = చిన్నవారము; నిన్ను - నిన్నున్ = నిన్ను; భూషింపఁగ - భూషింపగన్ = స్తుతించుటకు; దుష్పురుషున్ = చెడ్డవానిని; సకల = అఖిలమైన; సుజనహృత్పరుషుంజంపితివి - సుజన = మంచివారి; హృత్ = హృదయములకు; పరుషున్ = కఠినుని; చంపితివి = సంహరించితివి; జగము = భువనము; బ్రదికెనధీశా - బ్రతికెన్ = కాపాడబడినది; అధీశా = నరసింహుడా {అధీశ - సర్వజగత్తులకు అధి (పై) ఈశ (ప్రభువు), విష్ణువు}.

7-333-వ.| వైతాళికులిట్లనిరి - వైతాళికులు = మేలుకొలుపు పాడు వారు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-334-క.| త్రిభువనశత్రుఁడు - త్రిభువన = ముల్లోకములకు; శత్రుడు = శత్రువు; పడియెను - పడియెన్ = చనిపోయెను; సభలందును - సభలు = సభలు; అందును = లోను; మఖములందు - మఖములు = యజ్ఞములు; అందున్ = లోను; జగదీశ్వర = నరసింహుడా {జగదీశ్వరుడు - జగత్ (భువనములకు) ఈశ్వరుడు, విష్ణువు}; నీ = నీ యొక్క; శుభగీతములు - శుభ = మంగళ; గీతములున్ = స్తోత్రములను; పఠించుచునభయులమై - పఠించుచున్ = పాడుచు; అభయులము = భయములేనివారము; ఐ = అయ్యి; సంచరింతుమార్తశరణ్యా - సంచరింతుము = తిరిగెదము; ఆర్తశరణ్య = నరసింహుడా {ఆర్తశరణ్యుడు - ఆర్తులైనవారికి శరణు యిచ్చువాడు విష్ణువు}.

7-335-వ.| కిన్నరలిట్లనిరి - కిన్నరలు = కిన్నరలు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-336-క.| ధర్మముదలఁపడు - ధర్మమున్ = న్యాయమును; తలపడు = విచారింపడు; లఘుతర = మిక్కలి నీచపు {లఘు - లఘుతర - లఘుతమ}; కర్మము = పనులను; చేయించు - చేయించున్ = చేయించును; మమ్ముఁగలుషాత్మకు - మమ్మున్ = మమ్ములను; కలుషాత్మకున్ = పాపాత్ముని; దుష్కర్మునిఁజంపితివున్నత - దుష్కర్మునిన్ = క్రూరకర్ముని;

చంపితి = సంహారించితివి; ఉన్నత = గొప్ప; **శర్మ్మలమై** - శర్మ్మలము = సుఖముగలవారము; ఐ = అయ్యి; నీదు = నీ యొక్క; **భక్తి** - భక్తిన్ = భక్తిని; సలిపెదము = చేసెదము; హరీ = నరసింహుడా.

7-337-వ.| **విష్ణుసేవకులిట్లనిరి** - విష్ణు = విష్ణుని; సేవకులు = కింకరులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-338-ఉ.| సంచిత = పూర్వజన్మమునార్జింపబడిన; **విప్రశాపమునఁజండనిశాచరుఁడైన** - విప్ర = బ్రాహ్మణ; శాపమునన్ = శాపముచేత; చండ = క్రూరమైన; నిశాచరుడు = రాక్షసుడు; ఐన = అయిన; వీని = ఇతనిని; శిక్షించుట = దండించుట; **కీడుగాదు** - కీడు = అపకారము; కాదు = కాదు; **కృపజేసితివీశ్వర** - కృప = కరుణ; చేసితివి = చూపితివి; ఈశ్వర = నరసింహా; **భక్తితోడ** - భక్తి = భక్తి; తోడన్ = తోటి; **సేవించుటకంటె** - సేవించుట = సేవించుట; కంటెన్ = కంటె; **వైరమున** - వైరమునన్ = విరోధముతోటి; వేగమ = శీఘ్రమే; **చేరఁగ** - చేరగవచ్చున్ = పొందవచ్చును; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; నీ = నీ యొక్క; **యంచితనారసింహతనువద్భుతమాపదఁబాసిరందఱున్** - అంచిత = చక్కనైన; నారసింహ = నరసింహుని; తనువు = దేహము; అద్భుతము = ఆశ్చర్యకరము; ఆపదన్ = అపాయమును; పాసితిరి = తొలగించితిరి; అందఱున్ = అందరును.

7-339-వ.| ఇట్లు = ఈ విధముగ; **బ్రహ్మరుద్రేంద్ర** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్ర = పరమ శివుడు; ఇంద్ర = ఇంద్రుడు; **సిద్ధ** - సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; **పురస్సరులైన** - పురస్సరులు = మొదలగువారు; ఐన = అయిన; **దేవముఖ్యులందఱునెడగలిగి** - దేవ = దేవతలలో; ముఖ్యులు = ప్రముఖులు; అందఱున్ = అందరును; ఎడ = దూరముగా; కలిగి = ఉండి; **యనేక** - అనేక = పలు; **ప్రకారంబుల** - ప్రకారంబులన్ = విధములుగా; **వినుతించిరందు** - వినుతించిరి = స్తుతించిరి; అందున్ = వారిలో; **రోషవిజృంభమాణుండయిన** - రోష = కోపము; విజృంభమాణుండు = అతిశయించినవాడు; అయిన = ఐన; **నరసింహదేవుని** - నరసింహుని = నరసింహుని; **డగ్గఱఁజేర** - డగ్గఱన్ = దగ్గరకు; చేరన్ = చేరుటకు; వెఱచి = భయపడి; **లక్ష్మీదేవింబిలిచి** - లక్ష్మీదేవిన్ = లక్ష్మీదేవిని; పిలిచి = పిలిచి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

7-340-క.| **హరికింబట్టపుదేవివి** - హరి = విష్ణుని; కిన్ = కి; పట్టపుదేవివి = ధర్మపత్నివి; **హరిసేవానిపుణమతివి** - హరి = విష్ణుని; సేవా = సేవించుట యందు; నిపుణమతివి = నేర్పుగలదానవు; **హరిగతివి** - హరి = విష్ణువే; గతివి = దిక్కుగాగలదానవు; సదా = ఎల్లప్పుడును; **హరిరతివి** - హరి = విష్ణుని యెడల; రతివి = ప్రీతిగలదానివి; నీవు = నీవు; చని = వెళ్ళి; **నరహరిరోషము** - నరహరి = నరసింహుని; రోషమున్ = కోపమును; **డింపవమ్మ** - డింపవు = తగ్గింపుము; అమ్మ = తల్లీ; **హరివరమధ్యా** - హరి = సింహమువలె; వర = చక్కటి; మధ్య = నడుముగలామె.

7-341-వ.| **అనిననియ్యకొని** - అనినన్ = అనగా; ఇయ్యకొని = అంగీకరించి; **మహోత్కంఠతోడనా** - మహా = గొప్ప; ఉత్కంఠ = కౌతుకము; తోడన్ = తోటి; ఆ = ఆ; **కలకంఠకంఠి** - కలకంఠ = అవ్యక్తమధురధ్వనిగల; కంఠి = కంఠముగలామె; నరకంఠీరవుని = నరసింహుని; **యుపకంఠంబునకుంజని** - ఉపకంఠంబున్ = సమీపమున; కున్ = కు; చని = వెళ్ళి.

7-342-సీ.| **ప్రళయార్కబింబంబు** - ప్రళయా = ప్రళయకాలమందలి; అర్క = సూర్య; బింబంబు = బింబము; **పగిదినున్నదిగాని** - పగిదిన్ = వలె; ఉన్నది = ఉంది; కాని = తప్ప; **నెమ్మోము** - నెఱ = నిండు; మోము = ముఖము; **పూర్ణేందునిభముగాదు** - పూర్ణ = నిండు; ఇందు = చంద్రుని; నిభము = పోలినది; కాదు = కాదు; **శిఖిశిఖాసంఘంబు** - శిఖి = అగ్ని; శిఖా = మంటల; సంఘంబు = సమూహము; చెలువు = పోలికను; **చూపెడుఁగాని** - చూపెడున్ = చూపించుచున్నది; కాని = తప్పించి; **చూడ్కి** - చూడ్కిన్ = చూపు; **ప్రసాదభాసురముగాదు** - ప్రసాద = అనుగ్రహముచే; భాసురము = ప్రకాశించునది; కాదు = కాదు; **వీరరౌద్రాద్భుతావేశమొప్పెడుఁగాని** - వీర = శౌర్యము; రౌద్రము = రౌద్రము; అద్భుత = ఆశ్చర్యము; ఆవేశమున్ = ఆవేశము; ఒప్పెడున్ = కనబడునది; కాని = కాని; **భూరికృపారసస్ఫూర్తిగాదు** - భూరి = అత్యధికమైన; కృపా = కరుణా; రస = రసమును; స్ఫూర్తిన్ = కనబడునది; కాదు = కాదు; **భయదదంష్ట్రాకురప్రభలుగప్పెడుఁగాని** - భయద = భయంకరమైన; దంష్ట్ర = కోరల; అంకుర = మొలకల యొక్క; ప్రభలున్ = కాంతులను; కప్పెడున్ = ప్రసరించునది; కాని = తప్పించి; **దరహసితాంబుజాతంబుగాదు** - దరహసిత = చిరునవ్వుతోకూడిన; అంబుజాతంబు = పద్మము {అంబుజాతము - అంబువు (నీరు)నందు జాతంబు (పుట్టునది), పద్మము}; కాదు = కాదు.

7-342.1-తే.| **కఠినఖరనారసింహవిగ్రహముగాని** - కఠిన = క్రూరమైన; ఖర = ఘోరమైన; నారసింహ = నరసింహుని; విగ్రహము = రూపము; కాని = తప్పించి; **కామినీజనసులభవిగ్రహముగాదు** - కామినీ = స్త్రీ {కామిని- కామమునందుఆసక్తిగలామెస్త్రీ}; జన = జనములకు; సులభ = సుళువుగా లభించెడి; విగ్రహము = స్వరూపము; కాదు = కాదు; **విన్నదియుఁగాదు** - విన్నదియు = విన్నట్టిది; కాదు = కాదు; తొల్లి = ఇంతకు పూర్వము; **నేవిష్ణువలనగన్నదియుఁగాదు** - నేన్ = నేను; విష్ణున్ = విష్ణుమూర్తి; వలన = వలన; కన్నదియున్ = చూచినది; కాదు = కాదు; **భీషణాకారమనుచు** - భీషణ = భయంకరమైన; ఆకారము = రూపము; అనుచు = అనుచు.

7-343-క.| **పలికెదనని** - పలికెదన్ = పలకరించెదను; అని = అని; **గమకముఁగొనుబలికినఁగడునలుగు** - గమకముగొను = యత్నించును; పలికినన్ = పలకరించినను; కడు = మిక్కిలి; అలుగు = కోపించును; **విభుఁడు** - విభుడు = ప్రభువు; **ప్రతివచనములంబలుకఁడని** - ప్రతి = మారు; వచనములన్ = మాటలు; పలుకడు = పలుకడు; అని = అని; **నిలుచు** - నిలుచున్ = ఆగిపోవును; శశిముఖి = లక్ష్మీదేవి; **బలువిడి** - పలువిడిన్ = ఈ విధముగ ; **హృదయమునఁజనవు** - హృదయమునన్ = హృదయమునందు; చనవు = మచ్చిక; **భయమునుగదురన్** - భయమునున్ = భయమును; కదురన్ = అతిశయించును.

7-344-వ.| ఇట్లు = ఈ విధముగ; **నరహరిరూపంబు** - నరహరి = నరసింహుని; రూపంబు = రూపము; **వారిజనివాసిని** - వారిజనివాసినిన్ = లక్ష్మీదేవిని {వారిజనివాసిని - వారిజ (పద్మమునందు) నివాసిని (నివసించెడియామె) , లక్ష్మి}; వీక్షించి = చూసి; శంకించి = అనుమానపడి; **శాంతుడైన** - శాంతుడు = శాంతించినవాడు; ఐన = అయిన; వెనుక = తరువాత; **డగ్గఱెదనని** - డగ్గఱెదన్ = దగ్గరకు వెళ్ళెదను ; అని = అని; చింతించుచున్న = ఆలోచించుతున్న; **వారిజసంభవుండద్దేవుని** - వారిజసంభవుండు = బ్రహ్మదేవుడు {వారిజసంభవుడు - వారిజ (పద్మమునందు) సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మ}; ఆ = ఆ; దేవుని = నరసింహదేవుని; **రోషంబు** - రోషంబున్ = కోపమును; **నివారింప నితరులకలవిగాదని** - నివారింపన్ = తగ్గించుటకు; ఇతరులు = ఇతరుల; కిన్ = కి; అలవి = వీలు; కాదు = కాదు; అని = అని; **ప్రహ్లాదుంజీరి** - ప్రహ్లాదున్ = ప్రహ్లాదుని; చీరి = పిలిచి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-345-క.| **తీండ్రమగు** - తీండ్రము = ప్రచండమైనది; అగు = అయిన; **రోషమున** - రోషమునన్ = కోపముతో; మీ = మీ; తండ్రి = తండ్రి; **నిమిత్తమునఁజక్రి** - నిమిత్తమునన్ = కారణముచేనైన; చక్రి = విష్ణువు {చక్రి - చక్రాయుధము ధరించువాడు, విష్ణువు}; **దారుణమూర్తిన్** - దారుణ = భయంకరమైన; మూర్తిన్ = రూపమును; పేండ్రము = తాపమును; **విడువఁడు** - విడువడు = వదులుటలేదు; **మెల్లన** - మెల్లన్ = మెల్లిగా; తండ్రీ = నాయనా; **శీతలునిఁజేసి** - శీతలునిన్ = చల్లబడినవానిగా; చేసి = చేసి; **దయచేయఁగదే** - దయచేయగదే = అనుగ్రహింపుము.

7-346-వ.| **అనినఁనౌఁగాక** - అనినన్ = అనగా; ఔగాక = సరే; **యని** - అని = అని; **మహాభాగవతశేఖరుండయిన** - మహా = గొప్ప; భాగవత = విష్ణుభక్తులలో; శేఖరుండు = శ్రేష్ఠుడు; అయిన = ఐన; బాలకుండు = పిల్లవాడు; **కరకమలంబులు** - కర = చేతులు యనెడి; కమలంబులు = పద్మములను; ముకుళించి = జోడించి; **మందగమనంబుననమందవినయవివేకంబుల** - మంద = మెల్లని; గమనంబునన్ = నడకతో; అమంద = మిక్కలి; వినయ = అణకువ; వివేకంబులన్ = వివేకములతో; **నరసింహదేవుని** - నరసింహ = నరసింహరూపమునగల; దేవుని = దేవుని; **సన్నిధికింజని** - సన్నిధి = సమీపమున; కిన్ = కి; చని = వెళ్ళి; **సాష్టాంగదండప్రణామంబుజేసిన** - సాష్టాంగదండప్రణామంబున్ = సాష్టాంగనమస్కారము {సాష్టాంగదండప్రణామము - అష్టాంగములు (కాళ్ళు చేతులు రొమ్ము నొసలు భుజములు) నేలను తాకునట్లు కర్రవలె సాగిలపడి చేసెడి ప్రణామము (నమస్కారము)}; చేసినన్ = చేయగా; **భక్తపరాధీనుండగునయ్యీశ్వరుండాలోకించి** - భక్త = భక్తుల; పర = ఎడ; అధీనుండు = వశమగువాడు; అగు = ఐన; ఆ = ఆ; ఈశ్వరుండు = భగవంతుడు; ఆలోకించి = చూసి; **కరుణాయత్తచిత్తుండై** - కరుణా = దయా; ఆయత్త = కలిగిన; చిత్తుండు = మనసుగలవాడు; ఐ = అయ్యి;

7-347-ఉ.| **ప్రాభవమొప్పనుత్కటకృపామతియై** - ప్రాభవము = ఠీవి; ఒప్పన్ = ఒప్పుచుండగా; ఉత్కట = అతిశయించిన; కృపా = కరుణా; మతి = హృదయుడు; ఐ = అయ్యి; **కదియంగఁజీరిసంశోభిత** - కదియంగన్ = దగ్గరకు; చీరి = పిలిచి; సంశోభిత = మిక్కిలి ప్రకాశించెడి; **దృష్టిసంఘములఁజూచుచు** - దృష్టిన్ = కన్నుల; సంఘములన్ = సమూహములతో; చూచుచున్ = చూచుచు; **బాలునిమౌళి** - బాలుని = పిల్లవాని; మౌళిన్ = తల; **యందు** - అందున్ = పైన;

లోకాభినుతుండు - లోకాభిరతుండు = నరసింహస్వామి {లోకాభిరతుడు - లోకములచే అభిరతుడు (కీర్తింపబడువాడు) , నరసింహుడు}; పెట్టెనసురాంతకుఁడుద్భటకాలసర్పభీతాభయదాన - పెట్టెన్ = పెట్టెను; అసురాంతకుండు = నరసింహస్వామి {అసురాంతకుడు - అసుర (రాక్షసుని) అంతకుడు (చంపినవాడు) , నరహరి}; ఉద్భట = క్రూరమైన; కాల = కాలము యనెడి; సర్పమున్ = పామునకు; భీత = భయపడినవారికి; అభయ = అభయమును; దాన = ఇచ్చెడి; శస్తమునసర్గళమంగళహేతుహస్తమున్ - శస్తమున్ = శ్రేష్ఠమైనదానిని; అనర్గళ = అడ్డులేని; మంగళ = శుభములకు; హేతున్ = కారణమైనదానిని; హస్తమున్ = చేతిని.

7-348-వ.| ఇట్లు = ఈ విధముగ; హరికరస్పర్శనంబున - హరి = నరసింహుని; కర = చేయి; స్పర్శంబునన్ = తగులుటవలన; భయవిరహితుండును - భయ = భయము; విరహితుండును = పూర్తిగాలేనివాడును; బ్రహ్మజ్ఞానసహితుండునుబులకిత - బ్రహ్మజ్ఞాన = బ్రహ్మజ్ఞానముతో; సహితుండును = కూడినవాడును; పులకిత = గగుర్పాటు చెందిన; దేహుండును = శరీరముగలవాడును; సముత్పన్నసంతోషబాష్పసలిలధారా - సముత్పన్న = చక్కగాపుట్టిన; సంతోష = ఆనంద; బాష్పసలిల = కన్నీటి; ధారా = ధారలతో; సమూహుండునుప్రేమాతిశయ - సమూహుండును = కూడినవాడును; ప్రేమా = భక్తి యొక్క; అతిశయ = అతిశయము చేత; గద్గదభాషణుండును - గద్గద = డగ్గుతికపడిన; భాషుండును = మాటలుగలవాడు; వినయవివేక - వినయ = వినయము; వివేక = వివేకములచే; భూషణుండునునేకాగ్రచిత్తుండును - భూషణుండును = అలంకారముగగలవాడు; ఏకాగ్ర = ఏకాగ్రమైన; చిత్తుండును = మనసుగలవాడు; భక్తిపరాయత్తుండునునయి - భక్తి = భక్తి; పర = ఎడల; ఆయత్తుండునున్ = సమైనవాడు; అయి = అయ్యి; యద్దేవునిచరణకమలంబులుదన - ఆ = ఆ; దేవుని = నరసింహదేవుని; చరణ = పాదములు యనెడి; కమలములున్ = పద్మములను; తన = తన యొక్క; హృదయంబున - హృదయంబునన్ = హృదయములో; నిలిపికొని = ఉంచుకొని; కరకమలంబులు - కర = చేతులు యనెడి ; కమలంబులున్ = పద్మములను; ముకుళించి = జోడించి; యిట్లని - ఇట్లు = ఈ విధముగ; అని = అని; వినుతించె = స్తుతించెను.

7-349-మ.| అమరుల్ = దేవతలు; సిద్ధులు - సిద్దులు = సిద్ధులు; సంయమీశ్వరులు - సంయమి = ముని {సంయమీశ్వరులు - సంయమము (హింసాదులవలన విరమించుట) కలవారు , ముని}; ఈశ్వరులు = శ్రేష్ఠులు; బ్రహ్మాదుల్ - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదుల్ = మొదలగువారు; సతాత్పర్యచిత్తములన్ - సతాత్పర్య = ఏకాగ్రతగల; చిత్తములన్ = మనసులతో; నిన్ను - నిన్నున్ = నిన్ను; బహుప్రకారముల - బహు = పలు; ప్రకారములన్ = విధములచే; నిత్యంబున్ = ఎల్లప్పుడు; విచారించి = విచారించినను; పారముముట్టన్ = తుదువరకు; నుతిచేయనోపరఁట - నుతిన్ = స్తుతించుట; చేయన్ = చేయుటకు; ఓపరట = సరిపోరట; నే - నేన్ = నేను; రక్షస్తనూజుండ - రక్షస్ = రాక్షసుని; తనూజుండన్ = పుత్రుడను {తనూజుండు - తనువున పుట్టినవాడు, కొడుకు}; గర్వమదోద్రిక్తుఁడ - గర్వ = గర్వము; మద = మదముల;

ఉద్రిక్తుడన్ = విజృంభణములుగలవాడను; బాలుఁడన్ - బాలుడన్ = చిన్నపిల్లవాడను; జడమతిన్ = మూర్ఖుడను; వర్ణింపశక్తుండనే - వర్ణింపన్ = కీర్తించుటకు; శక్తుండనే = సమర్థుండనా ఏమి (కాను).

7-350-మ.| తపమున్వంశముఁదేజమున్ - తపమున్ = తపస్సుచేయుట; వంశమున్ = కులము; తేజమున్ = తేజస్సు; శ్రుతముసౌందర్యంబునుద్యోగమున్ - శ్రుతము = వేదశాస్త్రాధ్యయనము; సౌందర్యమున్ = అందము; ఉద్యోగమున్ = ప్రయత్నము; నిపుణత్వంబుఁబ్రతాపపౌరుషములున్ - నిపుణత్వంబున్ = నేర్పరితనము; ప్రతాప = పరాక్రమము; పౌరుషములున్ = పౌరుషము; నిష్ఠాబలప్రజ్ఞలున్ - నిష్ఠ = పూనిక; బల = శక్తి; ప్రజ్ఞలున్ = సామర్థ్యములు; జపహోమంబులుఁజాలవీశ్వర - జప = జపముచేయుట; హోమంబులున్ = హోమములుచేయుటలు; చాలవు = సరిపోవు; ఈశ్వర = ప్రభూ; భవత్సంతుష్టికై - భవత్ = నీకు; సంతుష్టి = మెప్పుకలిగించుట; కై = కొఱకు; దంతియూథంపు = గజేంద్రుని {దంతియూథము - దంతి (ఏనుగు) యూథము (వీరుడు) , గజేంద్రుడు}; చందంబున - చందంబునన్ = వలె; భక్తిజేయవలయుందాత్పర్యసంయుక్తుఁడై - భక్తిన్ = భక్తిని; చేయవలయును = చేయవలెను; తాతపర్య = దానియందేలగ్నమగుటతో {తాత్పర్యము - దానియందేలగ్నమగుట, ఏకాగ్రత}; సంయుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి.

7-351-మ.| అమలజ్ఞాన - అమల = స్వచ్ఛమైన; జ్ఞాన = జ్ఞానము; సుదాన - సు = మంచి; దాన = దానములు; ధర్మరతి = నీతి; సత్య = సత్యము; క్షాంతి = ఓర్పు; నిర్మత్సరత్వములన్ = ఈర్ష్యలేకపోవుటలు; యజ్ఞ = యాగములు; తపోనసూయలఁగడున్ - తపస్ = తపస్సుచేయుట; అనసూయ = అసూయలేకపోవుట; కడున్ = మిక్కిలి; దర్పించు = గర్వపడెడి; ధాత్రీసురోత్తముకంటెన్ - ధాత్రీసురోత్తమున్ = బ్రాహ్మణశ్రేష్ఠుని {ధాత్రీసురోత్తముడు - ధాత్రీసుర (భూమిపైనిదేవతల వంటివాడైన బ్రాహ్మణ) ఉత్తముడు (శ్రేష్ఠుడు) }; కంటెన్ = కంటెను; శ్వపచుండు = నీచజాతివాడు {శ్వపచుడు - కుక్కలను తినువాడు, చండాలుడు}; ముఖ్యుఁడు - ముఖ్యుడు = శ్రేష్ఠుడు; మనోర్థప్రాణవాక్కర్మముల్ - మనస్ = మనస్సు; అర్థ = ధనము; ప్రాణ = ప్రాణము, జీవితకాలము; వాక్ = మాట; కర్మముల్ = పనులు ఎడ; సమతన్ = సమత్వముతో; నిన్నునయించెనేని - నిన్నున్ = నిన్ను; నయించెనేని = పొందినచో; నిజవంశశ్రీకరుండౌఁదుదిన్ - నిజ = తన; వంశ = కులమునకు; శ్రీకరుడు = వన్నెతెచ్చినవాడు; ఔ = అగును; తుదిన్ = చివరకు.

7-352-సీ.| అజ్ఞుండు = తెలియనివాడు; చేసిన = చేసినట్టి; యారాధనములఁజేపట్టఁడీశ్వరుఁడు - ఆరాధనములన్ = భక్తిని; చేపట్టడు = స్వీకరింపడు; ఈశ్వరుడు = భగవంతుడు; కృపాళుఁడగుటఁజేపట్టునొకచోట - కృపాళుడు = దయగలవాడు; అగుటన్ = అగుటచేత; చేపట్టున్ = స్వీకరించును; ఒకచోట = ఒక్కోసారి; సిద్ధమీశ్వరునకునర్థంబు - సిద్ధము = సత్యము; ఈశ్వరున్ = భగవంతుని; కున్ = కి; అర్థంబున్ = ప్రయోజనము; లేకుండునతఁడు - లేకుండున్ = ఉండదు; అతడు = అతడు; పూర్ణుడైననర్థములీశ్వరార్పణంబులుగాఁగఁజేయుట - పూర్ణుడు = పరిపూర్ణమైనవాడు; ఐనన్ = అయినను; అర్థములు = ఎల్లవిషయములు; ఈశ్వర = భగవంతునికి; అర్పణంబులున్ = సమర్పితములు; కాగన్ = అగునట్లు; చేయుట = చేయుట; ధర్మంబు = న్యాయము; చేసేనేనినద్దంబుఁజూచిననళికలలామంబు - చేసేనేని = చెసినచో; అద్దంబున్

= అద్దము (దర్పణము)న; చూచిన = చూసినచో; అళికలలామంబు = నొసలిబొట్టు; **ప్రతిబింబితంబగు** - ప్రతిబింబితంబు = ప్రతిబింబించినది; అగు = అయ్యెడి; **పగిది** - పగిదిన్ = వలె; **మరలనర్థములుదోఁచుఁగావుననధిక** - మరల = మరల; అర్థములన్ = ప్రయోజనములు; తోచున్ = కలుగును; కావున = కనుక; అధిక = ఉన్నతమైన.

7-352.1-తే.| **బుద్ధి** - బుద్ధిన్ = బుద్ధితో; **భక్తిజేయంగవలయును** - భక్తిన్ = భక్తిని; చేయవలయును = చేయవలెను; **భక్తిఁగాని** - భక్తిన్ = భక్తిని; కాని = కాని; **మెచ్చఁడర్థంబులొసఁగెడు** - మెచ్చడు = మెచ్చుకొనడు; అర్థంబుల్ = పదార్థములు; ఒసగెడు = సమర్పించెడి; **మేరలందుఁబరమకరుణుండు** - మేరలు = సమయములలో; అందున్ = అందు; పరమ = అతిమిక్కిలి; కరుణుండు = దయగలవాడు; **హరిభక్తిబాంధవుండు** - హరి = విష్ణుమూర్తి; భక్తి = భక్తికి; బాంధవుడు = బంధువైనవాడు.

7-353-క.| **కావుననల్పుఁడ** - కావునన్ = కనుక; అల్పుడ = చిన్నవాడను; **సంస్తుతిగావించెద** - సంస్తుతి = స్తోత్రములు; కావించెద = చేసెదను; వెఱపు = బెదురు; లేక = లేకుండగ; **కలనేరుపునన్** - కల = కలిగినంత; నేరుపునన్ = సామర్థ్యముతో; నీ = నీ యొక్క; **వర్ణనమున** - వర్ణనమునన్ = స్తుతించుటవలన; **ముక్తికిఁబోవునవిద్యను** - ముక్తి = మోక్షపదమున; కిన్ = కు; పోవున్ = వెళ్ళును; అవిద్యన్ = అవిద్యను; జయించి = జయించి; **పురుషుండనంతా** - పురుషుండు = మానవుడు; అనంతా = నారాయణా {అనంతుడు - అంతము లేనివాడు, హరి}.

7-354-సీ.| **సత్త్వాకరుఁడవైన** - సత్త్వాకరుడవు = నారయణుడవు {సత్త్వాకరుడు - సత్త్వగుణమునకు ఆకరుడు (ప్రధానుడు), విష్ణువు}; ఐన = అయిన; సర్వేశ = నరసింహా {సర్వేశుడు - సర్వులకును ఈశుడు, హరి}; నీ = నీ యొక్క; **యాజ్ఞ** - ఆజ్ఞన్ = ఆజ్ఞను; శిరములనిడుకొని = నెత్తినపెట్టుకొని; చేయువారు = చేసెడివారు; **బ్రహ్మాదులమరులు** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; అదుల్ = మొదలైన; అమరుల్ = దేవతలు; **భయమందుచున్నారు** - భయమున్ = భయమును; అందుచున్నారు = పొందుతున్నారు; నీ = నీ యొక్క; **భీషణాకృతి** - భీషణ = భయంకరమైన; ఆకృతి = రూపము; **నేఁడు** - నేడు = ఇప్పుడు; చూచి = చూసి; **రోషంబు** - రోషంబున్ = కోపమును; మాను = విడువుము; నీ = నీ యొక్క; **రుచిరవిగ్రహములు** - రుచిర = అందమైన; విగ్రహములు = రూపములు; **కల్యాణకరములుగాని** - కల్యాణ = శుభములను; కరములు = కలిగించెడివి; కాని = తప్పించి; భీతి = భయమును; **కరములుగావు** - కరములు = కలిగించెడివి; కావు = కావు; **లోకములకు** - లోకముల్ = లోకముల; కున్ = కు; వృశ్చిక = తేళ్ళు; పన్నగంబుల = పాముల; **భంగి** - భంగిన్ = వలె; **భయముఁజేయునసుర** - భయమున్ = భయమును; చేయు = కలిగించెడి; అసురన్ = రాక్షసుని.

7-354.1-తే.| **మర్దించితివి** - మర్దించితివి = చంపితివి; **సాధుహర్షమయ్యెనవతరించిన** - సాధు = సజ్జనులకు; హర్షము = సంతోషము; అయ్యెన్ = అయినది; అవతరించిన = అవతరించినట్టి; **పనిదీఱెనలుక** - పని = ప్రయోజనము; తీఱెన్ = తీరినది; అలుక = కోపము; **యేల** - ఏల = ఎందుకు; **కలుషహారివి** - కలుష = పాపములను; హారివి = హరించెడివాడవు;

**సంతోషకారివనుచు** - సంతోష = సంతోషములను; కారివి = కలిగించెడివాడవు; అనుచున్ = అనుచు; **నిన్నుఁదలఁతురు** - నిన్నున్ = నిన్ను; తలతురు = భావించెదరు; లోకులు = ప్రజలు; నిర్మలాత్మ = నరసింహ {నిర్మలాత్మ - నిర్మల (స్వచ్ఛమైన) ఆత్మ (స్వరూపుడు), విష్ణువు}.

7-355-మ.| **ఖరదంష్ట్రాభ్రుకుటీసటానఖయునుగ్రధ్వానయున్** - ఖర = వాడియైన; దంష్ట్రా = కోరలు; భ్రుకుటి = బొమముడి; సటా = జటలు; నఖయును = గోరులు; ఉగ్ర = భయంకరమైన; ధ్వానయున్ = ధ్వనికలది; **రక్తకేసరయున్** - రక్త = రక్తమంటిన; కేసరయున్ = జూలుగలది; **దీర్ఘతరాంత్రమాలికయు** - దీర్ఘతర = మిక్కలి పోడపైన {దీర్ఘము - దీర్ఘతరము - దీర్ఘతమము}; ఆంత్ర = పేగులు; మాలికయున్ = మాలలుగలది; **భాస్వన్నేత్రయున్నైనదీ** - భాస్వత్ = వెలుగుతున్న; నేత్రయున్ = కన్నులుగలది; ఐనన్ = అయిన; ఈ = ఈ; **నరసింహాకృతిఁజూచి** - నరసింహ = నరసింహుని; ఆకృతిన్ = ఆకారమును; చూచి = చూసి; **నే** - నేన్ = నేను; **వెఱవఁబూర్ణక్రూర** - వెఱవన్ = బెదరను; పూర్ణ = పూర్తిగ; క్రూర = క్రూరమైన; దుర్వార = దాటరాని; దుర్భర = భరింపరాని; **సంసారదవాగ్నికిన్** - సంసార = సంసారము యనెడి; దావాగ్ని = కార్చిచ్చున; కిన్ = కు; వెఱతు = బెదరెదను; నీ = నీ యొక్క; **పాదాశ్రయుంజేయవే** - పాద = పాదములను; ఆశ్రయున్ = ఆశ్రయించినవానినిగా; చేయవే = చేయుము.

7-356-వ.| దేవా = భగవంతుడా; **సకలయోనులందును** - సకల = అఖిలమైన; యోనులు = గర్భములు; అందును = లోను; **సుఖవియోగదుఃఖసంయోగ** - సుఖ = సుఖము; వియోగంబును = తొలగుట; దుఃఖ = దుఃఖము; సంయోగ = కలుగుటలు; **సంజనితంబైన** - సంజనితంబు = పుట్టింపబడినది; ఐన = అయిన; **శోకానలంబున** - శోక = దుఃఖము యనెడి; అనలంబునన్ = అగ్నిలో; **దందహ్యమానుండనై** - దందహ్యమానుండను = మిక్కలి కాల్చబడినవాడను; ఐ = అయ్యి; **దుఃఖనివారకంబుగాని** - దుఃఖ = శోకమును; నివారకంబున్ = పోగొట్టునది; కాని = కాని; **దేహాద్యభిమానంబున** - దేహ = దేహము; ఆది = మొదలగువానియందు; అభిమానంబునన్ = మమకారముచేత; **మోహితుండనై** - మోహితుండను = మాయలోపడినవాడను; ఐ = అయ్యి; పరిభ్రమించుచున్న = తిరుగుతున్న; **యేను** - ఏను = నేను; **నాకుంబ్రియుండవు** - నా = నా; కున్ = కు; ప్రియుండవు = ఇష్టుడవు; **సఖుండవుఁబరదేవతవునైన** - సఖుండవు = స్నేహితుడవు; పరదేవతవు = ఆరాధ్య దేవతవు; ఐన = అయిన; **నీవగు** - నీవి = నీవి; అగు = ఐన; **బ్రహ్మగీతంబులయిన** - బ్రహ్మ = బ్రహ్మచేత; గీతంబులు = కీర్తింపబడినవి; అయిన = ఐన; **లీలావతారకథావిశేషంబులఁబఠియించుచు** - లీలా = విలాసములకైన; అవతార = అవతారముల యొక్క; కథా = గాథలు; విశేషంబులన్ = వృత్తాంతములను; పఠియించుచు = అధ్యయనము చేయుచు; **రాగాదినిర్ముక్తుండనై** - రాగాది = రాగద్వేషాదులనుండి; నిర్ముక్తుండను = విడివడినవాడను; ఐ = అయ్యి; **దుఃఖపుంజంబులఁదరియించి** - దుఃఖ = దుఃఖముల; పుంజములన్ = సమూహములను; తరియించి = దాటి; **భవదీయచరణకమల** - భవదీయ = నీ యొక్క ; చరణ = పాదములు యనెడి; కమల = పద్మముల; **స్మరణసేవానిపుణులైన** - స్మరణ = తలచుట; సేవా = కొలుచుటలయందు; నిపుణులు = నేర్పరులు; ఐన = అయిన;

**భక్తులంజేరియుండెడ** - భక్తులన్ = భక్తులను; చేరి = చేరి; ఉండెడదన్ = ఉండెడదను; **బాలునిఁదల్లిదండ్రులును** - బాలునిన్ = పిల్లలను; తల్లిదండ్రులును = తల్లిదండ్రులు; రోగిని = జబ్బుపడినవానిని; **వైద్యదత్తంబయిన** - వైద్య = వైద్యునిచే; దత్తంబు = ఈయబడినది; అయిన = ఐన; **యౌషధంబును** - ఔషదంబును = ఔషధము; **సముద్రంబున** - సముద్రంబునన్ = సాగరమునందు; మునింగెడు = మునిగిపోతున్న; **వాని** - వానిన్ = వానిని; **నావయునుదక్కొరులు** - నావయును = పడవ; తక్క = తప్పించి; ఒరులు = ఇతరులు; **రక్షింపనేరని** - రక్షింపన్ = కాపాడుటకు; నేరని = చాలని, సమర్థులుకాని; **తెఱంగున** - తెఱంగునన్ = విధముగ; **సంసారతాపసంతప్యమానుండై** - సంసార = సంసారము యొక్క ; తాప = తాపత్రయములచే, బాధలచే {తాపత్రయములు - 1ఆధ్యాత్మికము (తనవలన కలిగెడి బాధలు) 2ఆదిభౌతికములు (ఇతర భూతాదుల వలని బాధలు) 3ఆదిదైవికములు (దైవికములు ప్రకృతి వైపరీత్యాదుల వలని బాధలు) }; తప్యమానుండు = బాధింపబడినవాడు; ఐ = అయ్యి; **నీచేతనుపేక్షితుండయిన** - నీ = నీ; చేతను = వలన; ఉపేక్షితుండు = అశ్రద్ధ చేయబడినవాడు; అయిన = ఐన; **వానినుద్ధరింప** - వానిన్ = వానిని; ఉద్ధరింపన్ = ఉద్ధరించుటకు; **నీవుదక్కనన్యుండు** - నీవు = నీవు; తక్క = తప్పించి; అన్యుండు = ఇతరుడు ఎవడును; **సమర్థుండుగాఁడు** - సమర్థుండు = నేర్పుగలవాడు; కాడు = కాడు; **జగంబులనెవ్వండేమి** - జగంబులన్ = లోకములందు; ఎవ్వండు = ఎవడైనను; ఏమి = ఎట్టి; **కృత్యంబునెవ్వనిచేతంబ్రేరితుండై** - కృత్యంబు = కార్యము; ఎవ్వని = ఎవని; చేతన్ = చేత; ప్రేరితుండు = ప్రేరేపింపబడినవాడు; ఐ = అయ్యి; **యే** - ఏ = ఏ; **యింద్రియంబులంజేసి** - ఇంద్రియంబులన్ = సామర్థ్యములు; చేసి = వలన; **యేమిటికొఱకునెవ్వనికిసంబంధి** - ఏమిటి = ఎందు; కొఱకు = కు; ఎవ్వని = ఎవని; కిన్ = కి; సంబంధి = సంబంధముగలవాడు {నవవిధసంబంధములు - 1పితృపుత్ర సంబంధము 2రక్ష్యరక్షక సంబంధము 3శేషిశేష సంబంధము 4భర్తృభర్త సంబంధము 5జ్ఞాతృజ్ఞేయ సంబంధము 6స్వస్వామి సంబంధము 7శరీరిశరీర సంబంధము 8 ఆధారాధేయ సంబంధము 9భోక్తృభోగ్య సంబంధము }; **యై** - ఐ = అయ్యి; **యే** - ఏ = ఏ; **స్థలంబుననే** - స్థలంబునన్ = చోటునందు; ఏ = ఏ; **సమయంబునందేమి** - సమయంబున్ = సమయము; అందున్ = లో; ఏమి = ఎట్టి; **రూపంబుననే** - రూపంబునన్ = ఆకారముతో; ఏ = ఎట్టి; **గుణంబుననపరంబయిన** - గుణంబునన్ = గుణములతో; అపరంబు = ఇహలోకపువి, శ్రేష్టముకానివి; అయిన = ఐన; **జనకాది** - జనక = తండ్రి; ఆది = మొదలగు; **భావంబుననుత్పాదించి** - భావంబున్ = తలపులను; ఉత్పాదించి = కలిగించి; **పరంబయిన** - పరంబు = పరలోకపువి, శ్రేష్టమైనవి; **బ్రహ్మాదిభావంబున** - బ్రహ్మ = పరబ్రహ్మతత్వము; ఆది = మొదలగు; భావంబునన్ = భావములుగా; **రూపాంతరంబునొందించునట్టి** - రూపాంతరంబున్ = రూపముమారుటను; ఒందించున్ = కలిగించు; అట్టి = అటువంటి; **వివిధప్రకారంబులన్నియు** - వివిధ = రకరకముల; ప్రకారంబులు = విధానములు; అన్నియున్ = సర్వమును; **నిత్యముక్తుండవు** - నిత్యముక్తుండవున్ = శాశ్వతమైనముక్తిగలవాడవు; **రక్షకుండవునైన** - రక్షకుండవున్ = కాపాడెడివాడవు; ఐన = అయిన; నీవ = నీవే; నీ = నీ యొక్క; **యంశంబైన** - అంశంబు = అంశ, భాగము; ఐన = అయిన; **పురుషునికి** - పురుషున్ = మానవుని; కిన్ = కి; నీ = నీ యొక్క; **యనుగ్రహంబునఁగాలంబుచేతంబ్రేరిత** - అనుగ్రహంబునన్ = దయవలన; కాలంబు = కాలము; చేతన్ = చేత; ప్రేరిత = ప్రేరేపింపబడినది; **యై** - ఐ = అయ్యి; కర్మమయంబును = కర్మరూపము; **బలయుతంబును**

బ్రధానలింగంబునునైన - బల = బలముతో; యుతంబునున్ = కూడినది; ప్రధాన = ప్రధానము యనెడి; లింగంబును = గురుతుకలది; ఐన = అయిన; మనంబును = మనసును; నీ = నీ యొక్క; మాయ - మాయన్ = మాయ; సృజియించు - సృజియించున్ = సృష్టించును; అవిద్యార్పితవికారంబును - అవిద్యా = మాయచేత; అర్పిత = కల్పింబడిన; వికారంబును = వికారములుగలది {వికారములు - మార్పువలన కలుగునవి , ఇవి షోడశము ( 16) ఏకాదశేంద్రియములు మరియు పంచభూతములు}; వేదోక్తకర్మప్రధానంబును - వేద = వేదములందు; ఉక్త = చెప్పబడిన; కర్మ = కర్మలే; ప్రధానంబును = ముఖ్యముగాగలది; సంసారచక్రాత్మకంబైన - సంసార = సంసారము యనెడి; చక్ర = చక్రము; ఆత్మకంబు = రూపమైనది; ఐన = అగు; యీ - ఈ = ఈ; మనమున - మనమును = మనసును; నిన్ను - నిన్నున్ = నిన్ను; సేవింపక = కొలువకుండగ; నియమించి = కట్టడిచేసికొని; తరియింపనొక్కరుండును - తరియింపన్ = తరించుటను; ఒక్కరుండును = ఒకడైనను; సమర్థుండులేడు - సమర్థుండు = నేర్చినవాడు; లేడు = లేడు; విజ్ఞాననిర్జిత - విజ్ఞాన = విశిష్ట జ్ఞానముచే; నిర్జిత = జయింపబడిన; బుద్ధిగుణుండవు - బుద్ధిన్ = బుద్ధి; గుణుండవు = గుణములుగలవాడవు; నీ = నీ; వలన - వలనన్ = చేత; వశీకృతకార్యసాధన - వశీకృత = స్వాధీనముచేసికొనబడిన; కార్య = కార్యములను, పనులను; సాధన = చక్కజేయ సామర్థ్యముగలది; యైన - ఐన = అయిన; కాలంబు - కాలంబున్ = కాలమును; మాయతోడంగూడ - మాయ = మాయ; తోడన్ = తోటి; కూడ = కలిపి; షోడశవికారయుక్తంబయిన - షోడశవికార = షోడశవికారములతో; యుక్తంబు = కూడినది; అయిన = ఐన; సంసారచక్రంబుఁజేయుచుండు - సంసార = పునర్జన్మల; చక్రంబున్ = పునరావృతమును; చేయుచుండున్ = కలిగించుచుండును; సంసారదావదహనతంతప్యమానుండనగు - సంసార = సంసారము యనెడి ; దావదహనన్ = కార్చిచ్చుచే; తంతప్యమానుండను = బాధింపబడుచున్నవాడను; అగు = అయిన; నన్ను - నన్నున్ = నన్ను; రక్షింపుము = కాపాడుము.

7-357-సీ.| జనులు = మానవులు; దిక్పాలుర - దిక్పాలురన్ = దిక్పాలకాదులను {దిక్పాలకులు - 1ఇంద్రుడు (తూర్పునకు) 2అగ్ని (ఆగ్నేయము) 3యముడు (దక్షిణము) 4నిర్రృతి (నైరుతి) 5వరుణుడు (పడమర) 6వాయువు (వాయవ్యము) 7కుబేరుడు (ఉత్తరమునకు) 8ఈశానుడు (ఈశాన్యములకు) పాలకులు }; సంపదాయుర్విభవములుగోరుదురు - సంపద = సంపదలు, కలిమి; ఆయుర్ = జీవితకాలము; విభవములున్ = వైభవములను, ఇవి సౌఖ్యములవంటివి; కోరుదురు = కోరుచుందురు; భవ్యంబులనుచు - భవ్యంబులు = గొప్పవి; అనుచున్ = అనుచు; అవి = అవి; యంతయును - అంతయున్ = అన్నియును; రోషహాసవిజృంభితమైన - రోష = రోషపూరిత; హాస = నవ్వుచేత; విజృంభితము = చెలరేగినది; ఐన = అయిన; మాతండ్రి - మా = మా యొక్క; తండ్రి = తండ్రి; బొమముడిమహిమఁజేసి - బొమముడి = ముఖముచిట్లించినమాత్ర; మహిమన్ = ప్రభావము; చేసి = వలన; విహతంబులగునట్టి - విహతంబులు = నష్టములు; అగున్ = అగును; అట్టి = అటువంటి; వీరుండు = శూరుడు; నీ = నీ; చేత - చేతన్ = వలన; నిమిషమాత్రంబున - నిమిష = రెప్పపాటుకాలము; మాత్రంబునన్ = మాత్రములోనే; నేఁడు - నేడు = ఈ దినమున; మడిసె = మరణించెను; కావున - కావునన్ = అందుచేత; ధ్రువములుగావు - ధ్రువములు = నిత్యములు; కావు = కావు; బ్రహ్మాదుల - బ్రహ్మ =

బ్రహ్మదేవుడు; ఆదుల = మొదలగువారి; **శ్రీవిభవంబులు** - శ్రీ = సిరి; విభవంబులు = వైభవములు; **జీవితములుఁ గాలరూపకుఁ డగునురుక్రమునిచేత** - జీవితములున్ = బతుకులు; కాల = కాలము; రూపకుడు = స్వరూపమైనవాడు; అగు = అయిన; ఉరుక్రముని = విష్ణుమూర్తి {ఉరుక్రముడు - ఉరు (గొప్ప) క్రముడు (పరాక్రమముగలవాడు), విష్ణువు}; చేత = వలన.

7-357.1-తే.| **విదళితములగు** - విదళితములు = చీల్చబడినవి; అగున్ = అగును; నిలువవు = నిలబడవు; **వేయునేల** - వేయున్ = అనేకమాటలు; ఏలన్ = ఎందుకు; **యితరమేనొల్ల** - ఇతరమున్ = మిగిలినవి ఏవియును; ఏన్ = నేను; ఒల్లన్ = ఒప్పుకొనను; నీ = నీ; **మీఁది** - మీది = అందలి; **యెఱుకగొంత** - ఎఱుక = వివేకము; కొంత = కొంచము; **గలిగియున్నదిగొలుతుఁగింకరుఁడనగుచు** - కలిగియున్నది = కలదు; కొలతున్ = కొలచెదను; కింకరుండను = సేవకుడను; అగుచు = అగుచు.

7-358-మత్త.| **ఎండమావులవంటి** - ఎండమావుల = మృగతృష్ణలను {ఎండమావులు - మధ్యాహ్న సమయమున ఎడారాదుల యందు నీటిచాలువలె కనబడు నీడలు, భ్రాంతులు}; వంటి = పోలెడి; **భద్రములెల్ల** - భద్రములు = సౌఖ్యములు; ఎల్లన్ = అన్నియును; **సార్థములంచు** - సార్థములు = ప్రయోజనసహితములు; అంచున్ = అనుచు; **మర్త్యుండు** - మర్త్యుడు = మరణించువాడు, మనిషి; **రోగనిధానదేహముతో** - రోగ = జబ్బులకు; నిధానము = స్థానమైన; దేహము = శరీరము; తోన్ = తోటి; **విరక్తుఁడుగాక** - విరక్తుడు = విరాగముచెందినవాడు; కాక = కాకుండగ; **యుద్దండమన్మథవహ్నినెప్పుడుఁదప్తుఁడై** - ఉద్దండ = తీవ్రమైన; మన్మథ = కామమనెడి; వహ్నిన్ = అగ్నిచేత; ఎప్పుడున్ = ఎల్లప్పుడును; తప్తుండు = బాధపడెడివాడు; ఐ = అయ్యి; **యొకనాఁడుఁజేరండు** - ఒకనాడున్ = ఒకనాటికిని; చేరండు = చేరలేడు; పారము = తీరమును; **దుష్టసౌఖ్యపరంపరాక్రమణంబునన్** - దుష్ట = చెడ్డవి యగు; సౌఖ్య = సౌఖ్యముల; పరంపరా = సమూహములందు; ఆక్రమణంబునన్ = గడపుటందు. 7-359-ఉ.| **శ్రీమహిళామహేశసరసీరుహగర్భులకైన** - శ్రీమహిళా = లక్ష్మీదేవి {శ్రీమహిళ - శ్రీ (సంపదలకు) మహిళ (తల్లి), లక్ష్మి}; మహేశ = పరమశివుడు {మహేశుడు - మహా (గొప్ప) ఈశుడు, శివుడు}; సరసీరుహగర్భుల = బ్రహ్మల {సరసీరుహగర్భుడు - సరసీరుహ (పద్మమున) గర్భుడు (కలిగినవాడు) , బ్రహ్మ}; కైనన్ = కి అయినను; నీ = నీ యొక్క; **మహోద్దామకరంబుచేనభయదానముజేయవు** - మహా = గొప్ప; ఉద్దామ = స్వతంత్రమైన; కరంబు = చేయి; చేన్ = చేత; అభయ = అభయమును; దానము = ఇచ్చుట; చేయవు = చేయవు; నేను = నేను; **బాలుఁడందామసవంశసంభవుఁడ** - బాలుడన్ = చిన్నపిల్లవాడను; తామస = తమోగుణసంగతమైన; వంశ = కులమున; సంభవుడన్ = పుట్టినవాడను; **దైత్యుఁడనుగ్రరజోగుణుండ** - దైత్యుడను = రాక్షసుడను; ఉగ్ర = భయంకరమైన; రజోగుణుండన్ = రజోగుణముగలవాడను; **నిస్సీమదయంగరాంబుజము** - నిస్సీమ = హద్దులేని; దయన్ = కరుణతో; కర = చేయి యనెడి;

అంబుజమున్ = పద్మమును; **శీర్షముఁజేర్చుట** - శీర్షమునన్ = తలపైన; చేర్చుట = పెట్టుట; **చోద్యమీశ్వరా** - చోద్యము = అద్భుతము; ఈశ్వరా = నరసింహా {ఈశ్వరుడు - ప్రభువు, విష్ణువు}.

7-360-వ.| మహాత్మా = గొప్పవాడా; **సుజనులయిన** - సుజనుల్ = దేవతలు; అయిన = ఐన; **బ్రహ్మాదులందును** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులు = మొదలైనవారి; అందును = ఎడలను; **దుర్జనులైన** - దుర్జనులు = రాక్షసులు; ఐన = అయిన; మా = మా; **యందును** - అందును = ఎడలను; **సేవానురూపంబుగంబక్షాపక్షంబులు** - సేవా = కొలచినందులకు; అనురూపంబులు = తగినవి; కన్ = అగునట్లు; పక్ష = స్వపక్షమువారు; అపక్షంబులు = పరపక్షమువారను తలపు; లేక = లేకుండగ; కల్పవృక్షంబు = కల్పవృక్షము; **చందంబున** - చందంబునన్ = విధముగ; **ఫలప్రదానంబుజేయుదువు** - ఫల = ఫలితములను; ప్రదానంబు = ఇచ్చుటను; చేయుదువు = చేసెదవు; **కందర్పసమేతంబగు** - కందర్ప = మన్మథునితో, కామముతో; సమేతంబు = కూడినది; అగు = అయిన; **సంసారకూపంబునంగూలుచున్న** - సంసార = సంసారము యనెడి; కూపంబునన్ = నూతిలో; కూలుచున్న = పడిపోతున్నట్టి; **మూఢజనులంగూడి** - మూఢ = తెలివిహీనులైన; జనులన్ = వారిని; కూడి = కలిసి; కూలెడు = కూలిపోవుచున్న; నేను = నేను; **భవదీయభృత్యుండగు** - భవదీయ = నీ యొక్క; భృత్యుండు = దాసుండు; అగు = అయిన; నారదుని = నారదుని; **యనుగ్రహంబునంజేసి** - అనుగ్రహంబునన్ = దయ; చేసి = వలన; నీ = నీ యొక్క; **కృపకుంబాత్రుండనైతి** - కృప = కరుణ; కున్ = కు; పాత్రుండను = తగినవాడను; ఐతి = అయితిని; **నన్ను** - నన్నున్ = నన్ను; రక్షించి = కాపాడి; **మజ్జనకుని** - మత్ = నా యొక్క; జనకుని = తండ్రిని; వధియించుట = చంపుట; నా = నా; **యందులఁబక్షపాతంబుగాదు** - అందున్ = ఎడల; పక్షపాతంబు = మొగ్గుచూపుట; కాదు = కాదు; **దుష్టదనుజసంహారంబును** - దుష్ట = చెడ్డ; దనుజ = రాక్షసులను; సంహారంబును = చంపుట; శిష్ట = మంచివారు; **భృత్యమునిజనరక్షాప్రకారంబును** - భృత్య = దాసులు; ముని = మునుల యైన; జన = వారిని; రక్షా = కాపాడెడి; ప్రకారంబును = విధానము; **నీకు** - నీ = నీ; కున్ = కు; **నైజగుణంబులు** - నైజ = సహజ; గుణంబులు = లక్షణములు; విశ్వంబు = జగత్తు; నీవ = నీవే; **గుణాత్మకంబయిన** - గుణా = త్రిగుణముల {త్రిగుణములు - 1సత్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; ఆత్మకంబు = రూపమైనది; అయిన = ఐన; **విశ్వంబు** - విశ్వంబున్ = జగత్తును; సృజియించి = సృష్టించి; **యందుంబ్రవేశించి** - అందున్ = దానిలో; ప్రవేశించి = చేరి; **హేతుభూతగుణయుక్తుండవై** - హేతుభూత = కారణభూతమైన; గుణ = లక్షణములతో; యుక్తుండవు = కూడినవాడవు; ఐ = అయ్యి; **రక్షకసంహారకారాది** - రక్షక = కాపాడుట; సంహార = చంపుటలను; కార = కలిగించుట; ఆది = మొదలగు; **నానారూపంబులనుండుదువు** - నానా = వివిధరకముల; రూపంబులన్ = రూపములలో; ఉండుదువు = ఉండెదవు; **సదసత్కారణకార్యాత్మకంబయిన** - సత్ = సత్తు, సత్యమైనది; అసత్ = అసత్తు, సత్యదూరమైనది; కారణ = కారణము; కార్య = కార్యముల; ఆత్మకంబు = రూపమైనది; అయిన = ఐన; **విశ్వంబునకు** - విశ్వంబున్ = జగత్తును; కున్ = కు; **పరమకారణంబు** - పరమ = ముఖ్య; కారణంబు = హేతువు; నీవ = నీవే; నీ = నీ యొక్క; **మాయచేత** - మాయ = మహిమ; చేతన్ = వలన; **వీఁడుదాననియెడి** - వీడు = ఇతడు; తాన్ = తను; అనియెడి = అనెడి; బుద్ధి = బుద్ధి; **వికల్పంబుదోఁచుగాని** - వికల్పంబున్ = భ్రాంతిచే;

తోచున్ = అనిపించును; కాని = తప్పించి; **నీకంటెనొండెద్దియు** - నీ = నీ; కంటెన్ = కంటెను; ఒండు = ఇతరము; ఎద్దియున్ = ఏదియు; లేదు = లేదు; **బీజంబునందు** - బీజంబున్ = విత్తు; అందున్ = లో; **వస్తుమాత్రభూత** - వస్తుమాత్ర = అణువంతది; భూత = అయినట్టి; సౌక్ష్మ్యంబును = చిన్నది యగుటను; **వృక్షంబునందు** - వృక్షంబు = చెట్టును; అందున్ = వానిలో; **నీలత్వాది** - నీలత్వ = నీలపురంగు; ఆది = మొదలగు; **వర్ణంబునుంగలుగు** - వర్ణంబునున్ = రంగులు; కలుగు = కలిగెడి; **తెఱంగున** - తెఱంగునన్ = విధముగనే; **విశ్వంబునకు** - విశ్వంబున్ = జగత్తున; కున్ = కు; నీ = నీ; **యంద** - అంద = అందే; **జన్మస్థితి** - జన్మ = పుట్టుట; స్థితి = ఉండుట; ప్రకాశ = వృద్ధినొందుట; **నాశంబులుంగలుగు** - నాశంబులున్ = నాశనములు; కలుగున్ = కలుగును; **నీచేతనయిన** - నీ = నీ; చేతన్ = వలన; అయిన = గలిగినట్టి; **విశ్వంబు** - విశ్వంబున్ = జగత్తు; నీ = నీ; **యంద** - అంద = అందే; నిలుపుకొని = ఉంచుకొని; తొల్లి = పూర్వము; ప్రళయకాల = ప్రళయకాలమునందలి; **పారావారంబునఁబన్నగేంద్ర** - పారావారంబునన్ = (పాల) సముద్రమునందు; పన్నగేంద్ర = ఆదిశేషుడను; **పర్యంకంబునఁగ్రియారహితుండవై** - పర్యంకంబునన్ = పాన్పుపైన; క్రియా = పనులు; రహితుండవు = మానినవాడవు; ఐ = అయ్యి; **నిజసుఖానుభవంబుజేయుచు** - నిజ = సత్యమైన; సుఖ = సుఖమును; అనుభవంబున్ = అనుభవించుటను; చేయుచున్ = చేయుచు; నిద్రితుని = నిద్రించువాని; **భంగి** - భంగిన్ = వలె; **యోగనిమీలితలోచనుండవై** - యోగ = యోగధ్యానమున; నిమీలిత = సగముమూయబడిన; లోచనుండవు = కన్నులుగలవాడవు; ఐ = అయ్యి; **మెలంగుచుఁగొంత** - మెలంగుచున్ = వర్తించుచు; కొంత = కొంత; **కాలంబునకు** - కాలంబున్ = సమయమున; కున్ = కు; నిజ = నీకుసంబంధించిన; **కాలశక్తిచేతంబ్రేరితంబులై** - కాల = కాలముయొక్క; శక్తి = ప్రభావము; చేతన్ = వలన; ప్రేరితంబులు = ప్రేరేపింబడినవి; ఐ = అయ్యి; **ప్రకృతిధర్మంబులయిన** - ప్రకృతి = అవిద్యా; ధర్మబులు = గుణములు; అయిన = ఐన; **సత్త్వాదిగుణంబులనంగీకరించి** - సత్త్వాదిగుణంబులన్ = త్రిగుమములను; అంగీకరించి = స్వీకరించి; **సమాధిచాలించి** - సమాధిన్ = ధ్యానసమాధిని; చాలించి = ఆపి; విలసించుచున్న = విలసిల్లిన; నీ = నీ యొక్క; నాభి = బొడ్డు; **యందు** - అందున్ = అందు; **వటబీజంబువలననుద్భవించు** - వట = మర్రి; బీజంబు = విత్తనము; వలనన్ = వలన; ఉద్భవించు = పుట్టెడి; వటంబు = మర్రిచెట్టు; **తెఱంగుననొక్క** - తెఱంగునన్ = విధముగ; ఒక్క = ఒక; కమలంబు = పద్మము; **సంభవించెనట్టి** - సంభవించెన్ = పుట్టినది; అట్టి = అటువంటి; **కమలంబువలననాల్గుమోముల** - కమలంబు = పద్మము; వలనన్ = నుండి; నాల్గు = నాలుగు (4); మోముల = ముఖములుగల; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; జన్మించి = పుట్టి; దిశలు = అన్నిపక్కలకు; వీక్షించి = చూసి; **కమలంబునకునొండయిన** - కమలంబున్ = పద్మమున; కున్ = కు; ఒండు = ఇతరమైనది; అయిన = ఐన; **రూపంబు** - రూపంబున్ = ఆకారములు; **లేకుండుటఁజింతించి** - లేకుండుటన్ = లేకపోవుటను; చింతించి = యోచించి; **జలాంతరాళంబుఁబ్రవేశించి** - జల = నీటి; అంతరాళంబున్ = లోనికి; ప్రవేశించి = చేరి; **జలంబులందు** - జలంబుల్ = నీటి; అందున్ = లో; **నూఱుదివ్యవత్సరంబులు** - నూఱు = వంద ( 100); దివ్యవత్సరంబులు = దివ్యసంవత్సరములు {దివ్యసంవత్సరము - 360 మానవ సంవత్సరములు (దేవతల దినము - మానవ సంవత్సరము) }; వెదకి = వెతికి, అన్వేషించి; **తనజన్మంబునకునుపాదానకారణంబైన** - తన = తన యొక్క; జన్మంబున్ = పుట్టుక; కునున్ = కు; ఉపాదాన = ప్రధాన

{ఉపాదానకారణము - కుండకు మట్టి బట్టకు దారము ఉపాదానకారణములు}; కారణంబు = హేతువు; ఐన = అయిన; నిన్ను - నిన్నున్ = నిన్ను; దర్శింప - దర్శింపన్ = చూచుటకు; సమర్థుండుగాక - సమర్థుండు = శక్తిగలవాడు; కాక = కాలేక; మగిడి = మరల; కమలంబుకడకుంజని - కమలంబు = పద్మము; కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్ళి; విస్మయంబునొంది - విస్మయంబున్ = ఆశ్చర్యమును; ఒంది = పొంది; చిరకాలంబు - చిర = ఎంతో; కాలంబున్ = కాలము; నిర్భరతపంబుజేసి - నిర్భర = భరింపరాని; తపంబున్ = తపస్సును; చేసి = చేసి; పృథివి = భూమి; యందు - అందున్ = లో; గంధంబుగను - గంధంబు = వాసన; కను = చూచెడి; చందంబునఁదన - చందంబునన్ = విధముగనే; తన = తన; యందు - అందున్ = లోననే; నానాసహస్రవదన - నానా = పలు; సహస్ర = వేలకోలది; వదన = మోములు; శిరోనయననాసాకర్ణవక్త్రభుజకర - శిరస్ = తలలు; నయన = కన్నులు; నాసా = ముక్కులు; కర్ణ = చెవులు; వక్త్ర = నోర్లు; భుజ = భుజములు; కర = చేతులు; చరణుండును = పాదములుగలవాడు; బహువిధాభరణుండును - బహు = అనేకమైన; విధ = రకముల; ఆభరణుండును = అలంకారములుగలవాడు; మాయాకలితుండును - మాయా = మాయతో; కలితుండును = కూడినవాడు; మహాలక్షణలక్షితుండును - మహా = గొప్ప; లక్షణ = గుణములు; లక్షితుండును = ప్రకాశించెడివాడును; నిజ = తన; ప్రకాశదూరీకృత - ప్రకాశ = ప్రకాశముచేత; దూరీకృత = పోగొట్టబడిన; తముండునుబురుషోత్తముండునునయిన - తముండును = అజ్ఞానముగలవాడు; పురుషోత్తముడును = పురుషులలో శ్రేష్ఠుడు; అయిన = ఐన; నిన్ను - నిన్నున్ = నిన్ను; దర్శించె - దర్శించెన్ = చూచెను; అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

7-361-క.| ఘోటకవదనుఁడవై - ఘోటకవదనుడవు = హయగ్రీవావతారుడవు {ఘోటకవదనుడు - గుర్రపుముఖముగలవాడు, హయగ్రీవుడు, విష్ణువు}; ఐ = అయ్యి; మధు = మధుడు; కైటభులంద్రుంచి - కైటభుల్ = కైటభులను; త్రుంచి = చంపి; నిగమగణములనెల్లంబాటించి - నిగమ = వేదములు; గణములన్ = సమూహములను; ఎల్లన్ = అన్నిటిని; పాటించి = ఉద్ధరించి; యజునకిచ్చిన - యజున్ = బ్రహ్మదేవుని; కిన్ = కి; ఇచ్చిన = ఇచ్చినట్టి; కూటస్థుఁడవీశ్వరుఁడవు - కూటస్థుడవు = అక్షరుడవు {కూటస్థుడు - సర్వకాలసర్వావస్థలయందు వికారమునొందక ఒక్కతీరున శాశ్వతుడుగానుండువాడు, విష్ణువు}; ఈశ్వరుడవు = ప్రభువవు; కోవిదవంద్యా = నరసింహ {కోవిదవంద్యుడు - కోవిదుల (పండితుల)చే వంద్య (నమస్కరింపబడువాడు) విష్ణువు}.

7-362-వ.| ఇవ్విధంబునగృతత్రేతాద్వాపరంబులను - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; కృత = కృతయుగము; త్రేత = త్రేతాయుగము; ద్వాపరంబులన్ = ద్వాపరయుగములను; మూఁడుయుగంబులందును - మూడు = మూడు(3); యుగంబులు = యుగములు; అందును = లోను; దిర్యఙ్మానవ - తిర్యక్ = జంతువుల, వరాహాది; మానవ = మనుష్యుల, రామ కృష్ణాది ; ముని = మునుల, నారద వ్యాసాది ; జలచరాకారంబులనవతరించి - జలచర = మత్స్య కూర్మ ; ఆకారంబులన్ = రూపములలో; అవతరించి = అవతరించి; లోకంబులనుద్ధరించుచు - లోకంబులన్ = లోకములను; ఉద్ధరించుచు = కాపాడుచు; ధరించుచు = పాలించుచు; హరించుచు = నశింపజేయుచు; యుగానుకూలధర్మంబులం

బ్రతిష్ఠించుచునుండుదువు - యుగ = ఆయా యుగములకు ; అనుకూల = అనుకూలమైన; ధర్మంబులన్ = ధర్మములను; ప్రతిష్ఠించుచున్ = పాదుకొలుపుచు; ఉందువు = ఉందువు; దేవా = నరసింహా; యవధరింపుము - అవధరింపుము = వినుము.

7-363-సీ.| కామహర్షాదిసంఘటితమై - కామ = కోరిక; హర్ష = సంతోషము; ఆది = మొదలైనవాని; సంఘటితము = కూడినది; ఐ = అయ్యి; చిత్తంబు = మనసు; భవదీయచింతనపదవి - భవదీయ = నీ యొక్క ; చింతన = స్మరించెడి; పదవిన్ = ఉన్నతస్థితి, త్రోవ; చొరదు = ప్రవేశించదు; మధురాదిరసముల - మధుర = తీపి; ఆది = మొదలగు; రసములన్ = రుచులను; మరగి = అలవాటుకుబానిసయై; చొక్కుచు - చొక్కుచున్ = మిథ్యానందమునొందుచు; జిహ్వ = నాలుక; నీ = నీ యొక్క; వర్ణనమునకు - వర్ణనమున్ = కీర్తించుటకు; నిగుడనీదు = సాగనీయదు; సుందరీముఖులఁజూడఁ గోరుచుఁజూడ్కి - సుందరీ = అందమైన ఆడవారు ; ముఖులన్ = మొదలగునవి; చూడన్ = చూచుటను; కోరుచున్ = ఆశించుచు; చూడ్కి = చూపులు; తావకాకృతులపైఁదగులుపడదు - తావకీన = నీ యొక్క; ఆకృతుల = రూపముల; పైన్ = మీద; తగులుపడదు = లగ్నముకాదు; వివిధదుర్భాషలువినఁగోరు - వివిధ = అనేకరకములైన; దుర్భాషలున్ = చెడుమాటలను; వినన్ = వినుటను; కోరు = కోరెడి; వీనులు = చెవులు; వినవు = వినవు; యుష్మత్కథావిరచనములు - యుష్మత్ = నీ యొక్క; కథా = గాథల; విరచనములున్ = చక్కటి రచనలను.

7-363.1-తే.| ఘ్రాణమురవడిఁదిరుగు - ఘ్రాణము = ముక్కు; ఉరవడిన్ = వేగముగా; తిరుగున్ = స్పందించును; దుర్గంధములకుదవులుగొలుపదు - దుర్గంధముల్ = చెడు వాసనలవైపున ; కున్ = కు; తవులుగొలుపదు = లగ్నముకానీయదు; వైష్ణవధర్మములకునడఁగి - వైష్ణవ = విష్ణునకు ప్రీతికరములైన; ధర్మముల = ధర్మముల; కున్ = కు; అణగి = వశములై; యుండవు - ఉండవు = ఉండవు; కర్మేంద్రియములు = పనులుచేసెడి సాధనములు {పంచకర్మేంద్రియములు - 1వాక్ 2పాణి 3పాద 4పాయు 5ఉపస్థులు}; పురుషుఁగలఁచు - పురుషున్ = మానవుని; కలచున్ = కలతనొందిచును; సవతులు = సవతులు; గృహమేధిఁగలఁచునట్లు - గృహమేధిన్ = గృహస్థుని; కలచునట్లు = కలతపెట్టువిధముగ.

7-364-వ.| ఇవ్విధంబుననింద్రియంబులచేతఁజిక్కుపడి - ఈ = ఈ; విధంబునన్ = లాగున; ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; చేతన్ = వలన; చిక్కుపడి = తగుల్కొని; స్వకీయపరకీయశరీరంబులందు - స్వకీయ = తమయొక్క; పరకీయ = ఇతరులయొక్క; శరీరంబుల్ = దేహముల; అందున్ = ఎడల; మిత్రామిత్రభావంబులుజేయుచు - మిత్రా = చెలిమి; అమిత్ర = విరోధ; భావంబులన్ = తలపులను; చేయుచున్ = చేయుచు; జన్మమరణంబులనొందుచు - జన్మ = పుట్టుక; మరణంబులన్ = చావులను; ఒందుచున్ = పొందుచు; సంసారవైతరణీనిమగ్నంబైన - సంసార = సంసారము యనెడి; వైతరణిన్ = వైతరణీనది యందు {వైతరణీనది - నరకము దారిలో నుండెడి నిప్పుల యేరు }; నిమగ్నంబు = మునిగినది; ఐన = అగు; లోకంబునుద్ధరింటుట - లోకంబున్ = లోకములను; ఉద్ధరించుచు = తరింపజేయుట;

**లోకసంభవస్థితిలయకారణుండవైన** - లోక = లోకములను; సంభవ = సృష్టి; స్థితి = స్థితి; లయ = లయములకు; కారణుండవున్ = కారణభూతుడవు; ఐన = అయిన; **నీకుంగర్తవ్యంబు** - నీ = నీ; కున్ = కు; కర్తవ్యంబు = చేయదగినది; **భవదీయసేవకులమైన** - భవదీయ = నీ యొక్క ; సేవకులము = దాసులము; ఐన = అయిన; **మాయందుఃబ్రియభక్తులయిన** - మా = మా; అందున్ = అందలి; ప్రియ = ఇష్టమైన; భక్తులు = భక్తులు; అయిన = ఐన; **వారలనుద్ధరింపుము** - వారలన్ = వారిని; ఉద్ధరింపుము = కాపాడుము.

7-365-మ.| **భగవద్దివ్యగుణానువర్తన** - భగవత్ = భగవంతుని {భగవంతునిగుణషట్కములు - 1ఐశ్వర్యము 2వీర్యము 3యశము 4శ్రీ 5జ్ఞానము 6వైరాగ్యములు}; దివ్య = దివ్యమైన; గుణ = గుణషట్కము (6); అనువర్తన = అనుసరించుటవలని; **సుధాప్రాప్తైకచిత్తుండనై** - సుధా = అమృతము; ప్రాప్త = లభించుటయందలి; ఏక = ఏకాగ్రమైన; చిత్తుండను = చిత్తముగలవాడను; ఐ = అయ్యి; బెగడన్ = బెదరను; **సంసరణోగ్రవైతరణికిన్** - సంసరణ = సంసారము యనెడి; ఉగ్ర = భయంకరమైన; వైతరణి = వైతరణీనది; కిన్ = కి; **భిన్నాత్ముల్లై** - భిన్నాత్మలు = భేదబుద్ధిగలవారు; ఐ = అయ్యి; **తావకీయగుణస్తోత్రపరాఙ్ముఖత్వమున** - తావకీయ = నీ యొక్క ; గుణ = గుణముల; స్తోత్ర = స్తుతించుటయందు; పరాఙ్ముఖత్వమునన్ = వ్యతిరిక్తతచే; **మాయాసౌఖ్యభావంబులన్** - మాయా = మిథ్యా; సౌఖ్య = సుఖములను; భావంబులన్ = భావములలో; **సుగతింగానని** - సుగతిన్ = ఉత్తమగతిని; కానని = చూడని; **మూఢులంగని** - మూఢులన్ = అజ్ఞానులను; కని = చూసి; మదిన్ = మనసునందు; **శోకింతు** - శోకింతున్ = దుఃఖించెదను; సర్వేశ్వరా = నరసింహా {సర్వేశ్వరుడు - సర్వులకును ఈశ్వరుడు, విష్ణువు}.

7-366-వ.| దేవా = భగవంతుడా; **మునీంద్రులు** - ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; **నిజవిముక్తకాములయి** - నిజ = సత్యమైన; విముక్త = విడువబడిన; కాములు = కోరికలుగలవారు; అయి = అయ్యి; **విజనస్థలంబులందపంబు లాచరింతురు** - విజన = నిర్జన; స్థలంబులన్ = ప్రదేశములందు; తపంబున్ = తపస్సును; ఆచరింతురు = చేయుదురు; **కాముకత్వంబునొల్లక** - కాముకత్వంబున్ = కోరికలకులొంగెడిగుణమును; ఒల్లక = అంగీకరింపక; **యుండువారికి** - ఉండు = ఉండెడి; వారి = వారి; కిన్ = కి; నీ = నీ; **కంటెనొండుశరణంబు** - కంటెన్ = కంటెను; ఒండు = ఇతరమైన; శరణంబు = శరణము; **లేదుగావున** - లేదు = లేదు; కావునన్ = కనుక; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; సేవించెదరు = కొలిచెదరు; కొందఱు = కొంతమంది; కాముకులు = కోరికలుగలవారు; **కరద్వయకండూతిచేతందనియని** - కర = చేతులు; ద్వయ = రెంటిచేతను; కండూతి = దురద; చేతన్ = వలన; తనియని = తృప్తిచెందని; **చందంబునఁదుచ్ఛంబయి** - చందంబునన్ = విధముగ; తుచ్ఛంబు = నీచమైనది; అయి = అయ్యి; పశు = పశువులు; పక్షి = పక్షులు; క్రిమి = పురుగులు; **కీటసామాన్యంబయిన** - కీట = కీటకములకు; సామాన్యంబు = సామాన్యధర్మము; అయిన = ఐన; **మైథునాది** - మైథున = సురతము; ఆదిన్ = మొదలగానిచే; గృహమేధి = గృహస్థులు; **సుఖంబులందనియక** - సుఖంబులన్ = సుఖములందు; తనియక = తృప్తిచెందక; **కడపటనతిదుఃఖవంతులగుదురు** - కడపడటన్ = చివరకు; అతి = మిక్కిలి; దుఃఖవంతులు =

దుఃఖముగలవారు; అగుదురు = అగుదురు; నీ = నీ; **ప్రసాదంబుగల** - ప్రసాదంబున్ = అనుగ్రహము; కల = కలిగిన; సుగుణుండు = సజ్జనుడు; **నిష్కాముండయియుండు** - నిష్కాముండు = కోరికలులేనివాడు; అయి = అయ్యి; ఉండున్ = ఉండును; **మౌనవ్రత** - మౌన = మౌనముగానుండెడి; వ్రత = దీక్ష; జప = జపము; **తప** - తపస్ = తపస్సు; **శ్రుతాధ్యయనంబులును** - శ్రుత = వేదశాస్త్రలను చదువుకొనుట; అధ్యయనంబులును = మననముచేసికొనుట; **నిజధర్మవ్యాఖ్యాన** - నిజ = తన; ధర్మ = ధర్మములను; వ్యాఖ్యాన = వివరించుకొనుచు; **విజనస్థల** - విజన = నిర్జన; స్థల = ప్రదేశములందు; నివాస = నివసించుట; **సమాధులును** - సమాధులను = యోగసమాధులు; **మోక్షహేతువులగునయిననివి** - మోక్ష = ముక్తిపద; హేతువులు = సాధనములు; అగున్ = అయినట్టివి; అయిన = అయిన; ఇవి = ఇవి; **పదియునింద్రియజయంబు** - పదియున్ = పది (10); ఇంద్రియ = ఇంద్రియ; జయంబు = నిగ్రహము; **లేనివారికి** - లేని = లేని; వారి = వారి; కిన్ = కి; **భోగార్థంబులయి** - భోగ = అనుభవైక; అర్థంబులు = ప్రయోజనములు; అయి = అయ్యి; **విక్రయించువారికి** - విక్రయించు = అమ్మకొను; వారి = వారి; కిన్ = కి; **జీవనోపాయంబులయి** - జీవనోపాయంబులు = జీవనోపాధులు; అయి = అయ్యి; **డాంభికులకు** - డాంభికుల్ = దంభముబూనువారల; కున్ = కు; **వార్తాకరంబులయి** - వార్తా = వృత్తాంత; కరంబులు = జనకములు; అయి = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **సఫలంబులుగావు** - సఫలంబులు = సార్థకములు {సఫలంబులు - తగిన ప్రయోజనములు గలవి , సార్థకములు}; కావు = కావు; భక్తి = భక్తి; లేక = లేకుండగ; **భవదీయజ్ఞానంబు** - భవదీయ = నీకుసంబంధించిన; జ్ఞానంబు = ఎరుక; లేదు = లేదు; **రూపరహితుండవైన** - రూప = ఆకారము; రహితుండవు = లేనివాడవు; ఐన = అయిన; **నీకు** - నీ = నీ; కున్ = కు; **బీజాంకురంబులకైవడిఁగారణకార్యంబులయిన** - బీజ = విత్తు; అంకురంబుల = మొలకల; కైవడిన్ = వలె; కారణ = కారణము; కార్యంబులు = కార్యములు; అయిన = ఐన; **సదసద్రూపంబులు** - సత్ = శాశ్వతము; అసత్ = భంగురములునైన; రూపంబులు = రూపంబులు; **రెండునుబ్రకాశమానంబులగునా** - రెండును = రెండును ( 2); ప్రకాశమానంబులు = తెలియబడుచున్నవి; అగున్ = అగును; ఆ = ఆ; రెంటి = రెంటి; **యందును** - అందునున్ = లోను; **భక్తియోగంబున** - భక్తియోగంబునన్ = భక్తియోగముచేత; బుద్ధిమంతులు = జ్ఞానులు; **మథనంబున** - మథనంబునన్ = తరచిచూచుటద్వారా; **దారువులందు** - దారువులు = కట్టెల; అందున్ = లో; **వహ్నిఁగనియెడు** - వహ్నిన్ = అగ్ని; కనియెడి = తెలిసికొను; **తెఱంగున** - తెఱంగునన్ = విధముగ; **నిన్నుబొడఁగందురు** - నిన్నున్ = నిన్ను; పొడగందురు = చూచెదరు; **పంచభూతతన్మాత్రంబులును** - పంచభూత = పృథివ్యాదుల; తన్మాత్రంబులును = లేశములు, పంచతన్మాత్రలు {పంచతన్మాత్రలు - 1శబ్దము 2స్పర్శము 3రూపము 4రసము 5గంధము}; **ప్రాణేంద్రియంబులును** - ప్రాణ = పంచప్రాణములు; ఇంద్రియంబులును = దశేంద్రియములు; **మనోబుద్ధ్యహంకారచిత్తంబులును** - మనస్ = మనస్సు; బుద్ధి = బుద్ధి; అహంకార = అహంకారము, మమత్వము; చిత్తంబులును = చిత్తములు; నీవ = నీవే; సగుణంబును = గుణసహితమైనవి; నిర్గుణంబును = గుణరహితమైనవి; నీవ = నీవే; **గుణాభిమానులయిన** - గుణ = గుణములందు; అభిమానులు = తగులముగలవారు; అయిన = ఐనచో; **జననమరణంబులనొందు** - జనన = పుట్టుక; మరణంబులన్ = చావులను; ఒందున్ = పొందును; **విబుధులాద్యంతంబులుగానక** - విబుధులు = విద్వాంసులు; ఆది = పుట్టుక;

అంతంబులున్ = చావులను; కానక = తెలియక; **నిరుపాధికుండవైన** - నిరుపాధింకుడవు = ఉపాధిరహితుండవు; ఐన = అయిన; **నిన్నెఱుంగరు** - నిన్నున్ = నిన్ను; **తత్త్వజ్ఞులయిన** - తత్త్వజ్ఞులు = తత్త్వజ్ఞానముగలవారు; అయిన = ఐన; విద్వాంసులు = పండితులు; **వేదాధ్యయనాదివ్యాపారంబులు** - వేద = వేదములను; అధ్యయన = అధ్యయనముచేయుట; ఆది = మొదలైన; వ్యాపారంబులు = పనులను; మాని = విడిచి; **వేదాంతప్రతిపాద్యుండవగు** - వేదాంత = వేదాంతములచే; ప్రతిపాద్యుండవు = వర్ణింపబడినవాడవు; అగు = అయిన; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **సమాధివిశేషంబులనెఱింగి** - సమాధి = యోగసమాధి యొక్క ; విశేషంబులన్ = భేదములచేత; ఎఱింగి = తెలిసికొని; సేవింతురు = కొలచెదరు; **అదిగావున** - అదిగావునన్ = అందుచేత.

7-367-సీ.| నీ = నీ యొక్క; **గృహాంగణభూమి** - గృహ = గుడి; అంగణ = ముంగిలి; భూమి = ప్రదేశమునందు; నిటలంబు = నొసలు; మోవంగ = తాకునట్లు; మోదించి = ముదమంది; **నిత్యంబు** - నిత్యంబున్ = ప్రతిదినము; **మ్రొక్కఁడేని** - మ్రొక్కడేని = నమస్కరింపనిచో; నీ = నీ యొక్క; **మంగళస్తవనికరవర్ణంబులు** - మంగళ = శుభకరములైన; స్తవ = స్తోత్రముల; నికర = సమూహముయొక్క; వర్ణంబులు = అక్షరసముదాయము; **పలుమాఱు** - పలు = అనేక; మాఱు = సార్లు; **నాలుకఁబలుకఁడేని** - నాలుకన్ = నాలుకతో; పలుకడేని = పలుకనిచో; నీ = నీకు; **యధీనములుగా** - అధీనములు = సమర్పించినవి; కాన్ = అగునట్లు; **నిఖిలకృత్యంబులు** - నిఖిల = సర్వ; కృత్యంబులు = కార్యములు; **ప్రియభావమున** - ప్రియ = ఇష్టపూర్వక; భావమునన్ = తలపులతో; **సమర్పింపఁడేని** - సమర్పింపడేని = సమర్పించనిచో; నీ = నీ; **పదాంబుజముల** - పద = పాదములు యనెడి ; అంబుజములన్ = పద్మములను; **నిర్మలహృదయుఁడై** - నిర్మల = స్వచ్ఛమైన; హృదయుడు = హృదయముగలవాడు; ఐ = అయ్యి; చింతించి = ధ్యానించి; **మక్కువఁజిక్కఁడేని** - మక్కువ = ప్రేమయందు; చిక్కడేని = తగుల్కొననిచో.

7-367.1-తే.| **నిన్నుఁజెవులార** - నిన్నున్ = నిన్ను; చెవులార = చెవులనిండుగా; **వినఁడేని** - వినడేని = విననిచో; **నీకు** - నీ = నీ; కున్ = కు; **సేవ** - సేవన్ = పూజ; **చేయరాఁడేని** - చేయన్ = చేయుటకు; రాడేని = రాకపోయినచో, సిద్దపడనిచో; **బ్రహ్మంబుఁజెందఁగలఁడె** - బ్రహ్మంబున్ = పరబ్రహ్మస్వరూపమైననిన్ను; చెందగలడే = పొందగలడా ఏమి, లేడు; యోగి = యోగసాధనచేయువాడు; **యైనఁదపోవ్రతయోగి** - ఐనన్ = అయినను; తపోవ్రతయోగి = తపస్సు వ్రతముగల యోగి; **యైన** - ఐనన్ = అయినను; వేది = వేదములుచదివినవాడు; **యైన** - ఐనన్ = అయినను; **మహాతత్త్వవేది** - మహా = గొప్ప; తత్త్వవేది = తత్త్వజ్ఞానముగలవాడు; **యైన** - ఐనన్ = అయినను.

7-368-వ.| **కావున** - కావునన్ = కనుక; **భవదీయదాస్యయోగంబుఁగృపజేయుమని** - భవదీయ = నీ యొక్క; దాస్య = సేవచేసికొనుట; యోగంబున్ = లభించుతెరువు; కృపజేయుము = దయతోకలిగింపుము; అని = అని; **ప్రణతుండైన** - ప్రణతుండు = నమస్కరించువాడు; ఐన = అయిన; ప్రహ్లాదుని = ప్రహ్లాదుని; **వర్ణనంబునకు** - వర్ణనంబున్ = స్తోత్రముల; కున్ = కు; మెచ్చి = మెచ్చుకొని; **నిర్గుణుండయిన** - నిర్గుణుండు = రాగద్వేషాదులు లేనివాడు {రాగద్వేషాదులు - 1రాగము

2ద్వేషము 3కామము 4క్రోధము 5లోభము 6మోహము 7మదదము 8మాత్సర్యము 9ఈర్ష్య 10 అసూయ 11దంభము 12దర్పము 13 అహంకారము}; అయిన = ఐన; హరి = విష్ణువు; రోషంబు - రోషంబున్ = కోపమును; విడిచి = వదలివేసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-369-శా.| సంతోషించితి = ముదమునందితిని; నీ = నీ యొక్క; చరిత్రమునకున్ - చరిత్రమున్ = నడవడిక; కున్ = కు; సద్భద్రమౌఁగాక - సత్ = మంచి; భద్రము = శుభములు; ఔగాక = కలుగుగాక; నీ = నీ యొక్క; యంతర్వాంఛితలాభమెల్లఁగరుణాయత్తుండనై - అంతర్ = మనసులోపల; వాంఛిత = కోరుచున్న; లాభము = ప్రయోజనములు; ఎల్లన్ = అన్నిటిని; కరుణా = కృప; ఆయత్తుండను = కలిగినవాడను; ఐ = అయ్యి; యిచ్చెదంజింతంజెందకు - ఇచ్చెదన్ = ఇచ్చెదను; చింతంజెందకు = విచారపడకు; భక్తకామదుఁడ - భక్త = భక్తుల యొక్క; కామదుడన్ = కోర్కెలతీర్చువాడను; నే - నేన్ = నేను; సిద్ధంబు = తప్పకజరుగునది; దుర్లోక్యుఁడన్ - దుర్లోక్యుండన్ = చూడశక్యముగానివాడను; జంతుశ్రేణికి - జంతు = జీవ; శ్రేణి = కోటి; కిన్ = కి; నన్నుఁజూచినఁబునర్జన్మంబు - నన్నున్ = నన్ను; చూచినన్ = దర్శించినమాత్రమున; పునర్జన్మంబు = మరలపుట్టుట; లేదర్భకా - లేదు = ఉండదు; అర్భకా = బాలుడ.

7-370-ఆ.| సకలభావములను - సకల = అఖిలమైన; భావములన్ = విధములచేతను; సాధులు = సజ్జనులు, దేవతలు; విద్వాంసులఖిలభద్రవిభుఁడనైన - విద్వాంసులు = జ్ఞానులు; అఖిల = సమస్తమైన; భద్ర = క్షేమకరమైన; విభుడన్ = ప్రభువును; ఐన = అయిన; నన్నుఁగోర్కులిమ్మటంచుఁగోరుదురిచ్చెదఁగోరుమెద్ది - నన్నున్ = నన్ను; కోర్కులు = కోరికలు; ఇమ్ము = ఇవ్వవలసినది; అని = అని; అటంచున్ = అనుచు; కోరుదురు = అడిగెదరు; ఇచ్చెదన్ = ఇచ్చెదను; కోరుము = కోరుకొనుము; ఎద్ది = ఏది; యైనఁగుఱ్ఱ - ఐనన్ = అయినను; కుఱ్ఱ = పిల్లవాడ; నీవు = నీవు.

7-371-వ.| అని = అని; పరమేశ్వరుండు = నరసింహుడు {పరమేశ్వరుడు - పరమ (సర్వాతీతమైన) ఈశ్వరుడు, విష్ణువు}; ప్రహ్లాదుని - ప్రహ్లాదునిన్ = ప్రహ్లాదుని; యందుఁగల - అందు = ఎడల; కల = ఉన్నట్టి; సకామత్వంబుఁదెలియుకొఱకు - సకామత్వంబున్ = కోరికలిగలిగియుండుట; తెలియు = తెలుసుకొనుట; కొఱకు = కోసము; వంచించి = వక్రీకరించి, డొంకతిరుగుడుగా; యిట్టానతిచ్చిననతండు - ఇట్లు = ఈ విధముగ ; ఆనతిచ్చినన్ = చెప్పగా; అతండు = అతడు; నిష్కాముండైన - నిష్కాముండు = కోరికలులేనివాడు; ఐన = అయినట్టి; యేకాంతిగావునఁగామంబు - ఏకాంతి = ఆత్మనిష్ఠాపరుడు {ఏకాంతి - ఏక (ఒకే) అంతి (అంత్య ఫలము , ముక్తి) మాత్రము కోరెడివాడు, ఆత్మనిష్ఠాపరుడు}; కావునన్ = కనుక; కామంబు = కోరికలు; భక్తియోగంబునకునంతరాయంబని - భక్తి = భక్తియందు; యోగంబున్ = కూడియుండుట; కున్ = కి; అంతరాయంబు = విఘ్నములు; అని = అని; తలంచి - తలచి = భావించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; ఉత్పత్తి = పుట్టినది; మొదలు = మొదలుపెట్టి; కామాద్యనుభవాసక్తి - కామ = కోరికలు {కామాది - అరిషడ్వర్గములు, 1కామము 2క్రోధము 3లోభము 4మోహము 5మదదము 6మాత్సర్యము}; ఆది = మొదలైనవాని; అనుభవ =

అనుభవించుట యందు; ఆసక్తి = ఆసక్తి; లేని = లేనట్టి; **నాకు** - నా = నా; కున్ = కు; **వరంబులిచ్చెదనని** - వరంబుల్ = వరములను; ఇచ్చెదన్ = ఇచ్చెదను; అని = అని; **వంచింపనేల** - వంచింపన్ = మోసపుచ్చుట; ఏల = ఎందులకు; **సంసారబీజంబులును** - సంసార = సంసారమునకు; బీజములునున్ = కారణములైనవి; **హృదయబంధకంబులునయిన గామంబులకు** - హృదయబంధకంబులు = తగులములు {హృదయబంధకములు - హదయమును జ్ఞానము వంక పోనీయక కట్టివేసెడివి, తగులములు}; అయిన = ఐన; కామంబుల్ = కోరికల; కున్ = కు; వెఱచి = బెదరి; **ముముక్షుండనై** - ముముక్షుండను = ముక్తిబొందకోరువాడను; ఐ = అయ్యి; **సేమంబుకొఱకు** - సేమంబు = క్షేమము; కొఱకు = కోసము; **నేమంబున** - నేన్ = నేను; నేమంబునన్ = నియమములతో; **నిన్నుంజేరితి** - నిన్నున్ = నిన్ను; చేరితిన్ = ఆశ్రయించితిని; **కామంబులునునింద్రియంబులును** - కామంబులును = కోరికలు; ఇంద్రియములు = ఇంద్రియములు; **మనశ్శరీరధైర్యంబులు** - మనస్ = మనస్సు; శరీర = దేహము; ధైర్యంబులున్ = బలములు; **మనీషాప్రాణధర్మంబులును** - మనీషా = ప్రజ్ఞలు, బుద్ధి; ప్రాణ = ప్రాణము; ధర్మంబులును = న్యాయములు; **లజ్జాస్మరణలక్ష్మీసత్యతేజోవిశేషంబులును** - లజ్జ = సిగ్గు; స్మరణ = జ్ఞప్తి; లక్ష్మీ = సంపదలు; సత్య = సత్యము; తేజస్ = వర్చస్సు; విశేషంబులు = అతిశయములు; నశించు = క్షయమగు; **లోకంబులందు** - లోకంబులు = లోకముల; అందున్ = లో; **భృత్యులర్థకాములయి** - భృత్యులు = సేవకులు; అర్థ = ధనము; కాములు = కోరువారు; ఐ = అయ్యి; **రాజుల** - రాజులన్ = ప్రభువులను; సేవింతురు = కొలచెదరు; **రాజులుంబ్రయోజనంబులర్థించి** - రాజులున్ = ప్రభువులును; ప్రయోజనంబులు = కావలసిన కార్యములు; అర్థించి = కోరి; **భృత్యులకునర్థంబులొసంగుదురవ్విధంబుగాదు** - భృత్యుల్ = సేవకుల; కున్ = కు; అర్థంబులు = ధనము,ప్రయోజనములను; ఒసంగుదురు = ఇచ్చెదరు; అవ్విధంబు = అలా; కాదు = కాదు; **నాకుంగామంబు** - నా = నా; కున్ = కు; కామంబు = కోరదగినది; లేదు = లేదు; **నీకుంబ్రయోజనంబు** - నీ = నీ; కున్ = కు; ప్రయోజనంబు = కావలసిన కార్యము; **లేదయినను** - లేదు = లేదు; అయినను = ఐనను; దేవా = భగవంతుడ; **వరదుండవయ్యెదవేనిఁగామంబులు** - వరదుండవు = వరములనిచ్చువాడవు; అయ్యెదవేనిని = అగుదునన్నచో; కామంబులు = కోరికలు; **వృద్ధింబొందనివరంబుఁగృపజేయుము** - వృద్ధి = పెరుగుట; పొందని = పొందని; వరంబున్ = వరములను; కృపజేయుము = దయతోనిమ్ము; కామంబులు = కోరికలు; విడిచిన = వదలివేసినచో; పురుషుండు = మానవుడు; **నీతోడ** - నీ = నీ; తోడన్ = తోటి; **సమానవిభవుండగు** - సమాన = సమానమైన; విభవుండు = వైభవముగలవాడు; అగున్ = అగును; నరసింహా = నరసింహా {నరసింహుడు - నరుడు సింహము రూపములుకూడియున్నవాడు, విష్ణువు}; పరమాత్మ = నరసింహా {పరమాత్మ - పర (సర్వాతీతమైన) ఆత్మ , విష్ణువు}; పురుషోత్తమ = నరసింహా {పురుషోత్తముడు - పురుషులలో (కారణభూతులలో) ఉత్తముడు, విష్ణువు}; **యని** - అని = అని; **ప్రణవపూర్వకంబుగా** - ప్రణవ = ఓంకారము; పూర్వకంబు = ముందుండునది; కాన్ = అగునట్లు; **నమస్కరించిన** - నమస్కరించినన్ = నమస్కరించగా; హరి = నరసింహుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-372-సీ.| నీ = నీ; **యట్టి** - అట్టి = వంటి; సుజ్ఞాన = మంచిజ్ఞానమునందు; **నిపుణులేకాంతులుగోర్కులు** - నిపుణులు = నేర్పుగలవారు; ఏకాంతులున్ = అంతరంగభక్తులు; నా = నా; **యందుఁగోరనొల్లరట్లైనఁబ్రహ్లాద** - అందున్ = నుండి; కోరన్ = కోరుకొనుటను; ఒల్లరు = అంగీకరించరు; అట్లైనన్ = అలా అయినప్పటికిని; ప్రహ్లాద = ప్రహ్లాదుడ; **యసురేంద్రభర్తవై** - అసురేంద్ర = రాక్షసులకు; భర్తవు = రాజు యైనవాడవు; ఐ = అయ్యి; సాగి = ప్రవర్తిల్లి; మన్వంతర = మన్వంతర {మన్వంతరంబు - ఒక మనువు పాలించు కాలపరిమితి, డెబ్బైయొక్కదివ్యయుగములు, 25560 యుగములు}; **సమయమెల్ల** - సమయము = కాలము; ఎల్లన్ = అంతయును; **నిఖిలభోగంబులు** - నిఖిల = సమస్తమైన; భోగంబులున్ = అనుభవింపదగినవానిని {అష్టభోగములు - 1నిధి 2నిక్షేపము 3జల 4పాషాణ 5అక్షీణ 6ఆగామి 7సిద్ధ 8సాధ్యములు మరియొకవిధమున 1గృహము 2శయ్య 3వస్త్రము 4ఆభరణము 5స్త్రీ 6పుష్పము 7గంధము 8తాంబూలము}; నీవు = నీవు; భోగింపుము = అనుభవింపుము; **కల్యాణబుద్ధి** - కల్యాణ = మంగళకరమైన; బుద్ధిన్ = బుద్ధితో; నా = నా గురించిన; **కథలు** - కథలున్ = గాథలను; వినుము = వినుము; **సకలభూతములందు** - సకల = సర్వ; భూతములు = జీవుల; అందున్ = లోను; **సంపూర్ణుఁడగు** - సంపూర్ణుడు = నిండినవానిని; అగు = అయిన; **నన్ను** - నన్నున్ = నన్ను; **యజ్ఞేశునీశ్వరునాత్మ** - యజ్ఞేశున్ = నారాయణుని; ఈశ్వరున్ = నారాయణుని; ఆత్మన్ = మనసున; నిలిపి = ధరించి.

7-372.1-ఆ.| **కర్మచయములెల్ల** - కర్మ = కర్మముల; చయమున్ = సమూహములను; ఎల్లన్ = సమస్తమును; ఖండించి = త్రుంచి; **పూజనమాచరింపుమీశ్వరార్పణముగ** - పూజనము = అర్చన, కైంకర్యము; ఆచరింపుము = చేయుము; ఈశ్వర = భగవతునికి; అర్పణము = సమర్పించినది; కాన్ = అగునట్లు; **భోగముల** - భోగములన్ = బోగములవలన; **నశించుఁబుణ్యంబు** - నశించున్ = తొలగిపోవును; పుణ్యంబున్ = పుణ్యములు; **వ్రతములఁబాపసంచయములు** - వ్రతములన్ = దీక్షలతోటి; పాప = పాపములు; సంచయములు = కూడబెట్టినవి; **పాయు** - పాయున్ = తొలగిపోవును; **నిన్ను** - నిన్నున్ = నిన్ను.

7-373-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **మీఁదటఁగాలవేగంబునంగళేబరంబు** - మీదటన్ = ఆ పైన ; కాల = కాలము యొక్క; వేగంబునన్ = గతిచే; కళేబరంబున్ = ప్రాణముమినహాదేహము; విడిచి = వదలిపేసి; **త్రైలోక్యవిరాజమానంబును** - త్రైలోక్య = ముల్లోకములందును; విరాజమానంబును = మిక్కిలి ప్రకాశించునది; **దివిజరాజజేగీయమానంబునుబరిపూరిత** - దివిజరాజ = దేవేంద్రునిచే {దివిజరాజు - దివిజుల (దేవతల)కు రాజు, దేవేంద్రుడు}; జేగీయమానంబునున్ = పొగడబడునది; పరిపూరిత = పూర్తిగానిండిన; **దశదిశంబునునయిన** - దశదిశంబునున్ = పదిదిక్కులుగలది {దశదిశలు - అష్టదిక్కులు (8) మరియు కింద పైన}; అయిన = అయిన; **యశంబుతోడ** - యశంబు = కీర్తి; తోడన్ = తోటి; **ముక్తబంధుండవై** - ముక్త = వీడిన; బంధుండవు = బంధనములుగలవాడవు; ఐ = అయ్యి; **నన్ను** - నన్నున్ = నన్ను; డగ్గఱెదవు = చేరెదవు; వినుము = వినుము.

7-374-ఆ.| నరుఁడు - నరుడు = మానవుడు; ప్రియముతోడ - ప్రియము = ఆదరము; తోడన్ = తోటి; నాయవతారంబు - నా = నా యొక్క ; అవతారంబున్ = అవతారమును; నీయుదారగీత - నీ = నీ యొక్క ; ఉదార = గొప్ప; గీత = కీర్తిగానముల; నికరములను - నికరములనున్ = సమూహములను; మానసించునేని = తలపోసినచో; మఱి = ఇంక; సంభవింపఁడు - సంభవింపడు = పుట్టడు; కర్మబంధచయముఁగడచిపోవు - కర్మ = కర్మముల; బంధ = బంధనముల; చయమున్ = సర్వమును; కడచిపోవు = దాటేయును.

7-375-వ.| అనినఁబ్రహ్లాదుండిట్లనియె - అనినన్ = అనగా; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; ఇట్లు = ఇలా; అనియె = అనెను.

7-376-సీ.| దంష్ట్రివై - దంష్ట్రివి = వరాహావతారుడవు {దంష్ట్రి - దంష్ట్రములు (కోరపళ్ళు) గలది వరాహము యొక్క రూపము ధరించినవాడు, వరహావతారుడు, విష్ణువు}; ఐ = అయ్యి; తొల్లి = పూర్వము; సోదరుని - సోదరునిన్ = సహోదరుని; హిరణ్యాక్షు - హిరణ్యాక్షున్ = హిరణ్యాక్షుని; నీవు = నీవు; చంపుటఁజేసి - చంపుటన్ = సంహరించుట; చేసి = వలన; నిగ్రహమున = తిరస్కారముతో; మా = మా యొక్క; తండ్రి = తండ్రి; రోషనిర్మగ్నుఁడై - రోష = కోపమునందు; నిర్మగ్నుడు = పూర్తిగా మునిగినవాడు; ఐ = అయ్యి; సర్వలోకేశ్వరుఁబరము - సర్వలోకేశ్వరున్ = హరిని {సర్వలోకేశ్వరుడు - సమస్తమైన లోకములకు ప్రభువు, విష్ణువు}; పరమున్ = హరిని {పరము - పరాత్పరుడు, సర్వాతీతుడు, విష్ణువు}; నిన్నెఱుఁగ - నిన్నున్ = నిన్ను; ఎఱుగన్ = తెలియ; లేక = లేకపోవుటచే; పరిపంథి = శత్రువు {పరిపంథి - పరి (ఎదుటి) పంథి (పక్షమువాడు) , శత్రువు}; పగిది - పగిదిన్ = వలె; నీ = నీ; భక్తుండనగు - భక్తుండను = భక్తుడను; అగు = అయిన; నాకునపకారములుజేసెనతఁడు - నా = నా; కున్ = కు; అపకారములు = కీడు; చేసెన్ = చేసెను; అతడు = అతడు; నేఁడు - నేడు = ఈ దినమున ; నీ = నీ యొక్క; శాంతదృష్టిచే - శాంత = శాంతింపజేసెడి; దృష్టి = చూపుల; చేన్ = వలన; నిర్మలత్వమునొందెఁగావునఁబాపసంఘుంబువలనఁబాసి - నిర్మలత్వమున్ = పవిత్రతను; ఒందెన్ = పొందెను; కావున = కనుక; పాప = పాపముల; సంఘుంబు = సమూహముల; వలనన్ = నుండి; పాసి = వీడినవాడై;

7-376.1-తే.| శుద్ధాత్మకుండుగాఁగ - శుద్ధ = స్వచ్ఛమైన; ఆత్మకుండు = ఆత్మకలవాడు; కాగన్ = అగునట్లు; భవ్యగాత్ర = నరసింహా {భవ్యగాత్రుడు - దివ్యమంగళమైన గాత్ర (దేహముగలవాడు), విష్ణువు}; వరము - వరమున్ = వరమును; వేఁడెద - వేడెదన్ = కోరెదను; నాకిమ్ము - నా = నా; కున్ = కు; ఇమ్ము = ఇమ్ము; వనజనేత్ర = నరసింహా {వనజనేత్రుడు - వనజ (పద్మము) వంటి నేత్ర (కన్నులుగలవాడు) , విష్ణువు}; భక్తసంఘాతముఖపద్మపద్మమిత్ర = నరసింహా {భక్తసంఘాతముఖపద్మపద్మమిత్ర - భక్త (భక్తుల) సంఘాత (సమూహముల) యొక్క ముఖములు యనెడి పద్మ (కమలములకు) పద్మమిత్ర (సూర్యుని వంటివాడ), విష్ణువు}; భక్తకల్మషవల్లికాపటులవిత్ర = నరసింహా {భక్తకల్మషవల్లికాపటులవిత్రుడు - భక్త (భక్తుల యొక్క) కల్మష (పాపములు) యనెడి వల్లికా (లతలకు) పటు (గట్టి)లవిత్ర (కొడవలివంటివాడు), విష్ణువు}.

7-377-వ.| **అనిన** - అనినన్ = అనగా; **భక్తునికి** - భక్తుని = భక్తుని; కిన్ = కి; **భక్తవత్సలుండిట్లనియె** - భక్తవత్సలుండు = నరసింహుడు {భక్తవత్సలుడు - భక్తుల యెడ వాత్సల్యముగలవాడు, విష్ణువు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-378-మ.| **నిజభక్తుండవు** - నిజ = నా యొక్క; భక్తుండవు = భక్తుడవు; **నాకు** - నా = నా; కున్ = కు; **నిన్నుఁగనుటన్** - నిన్నున్ = నిన్ను; కనుటన్ = జన్మనిచ్చుటచేత; నీ = నీ యొక్క; తండ్రి = తండ్రి; త్రిస్సప్త = ఇరవైయొక్క (21); **పూర్వజులంగూడి** - పూర్వజులన్ = ముందురతమువారితో; కూడి = కలిసి; **పవిత్రుఁడై** - పవిత్రుడు = పరిశుద్ధుడు; ఐ = అయ్యి; **శుభగతిన్** - శుభ = శ్రేయో; గతిన్ = మార్గమున; **వర్తించు** - వర్తించున్ = నడచును; **విజ్ఞానదీపజితానేకభవాంధకారులగు** - విజ్ఞాన = సుజ్ఞానము యనెడి ; దీప = దీపముచే; జిత = తరించిన; భవ = సంసారము యనెడి; అంధకారులు = చీకటి(అజ్ఞానము)గలవారు; అగు = అయిన; **మద్భక్తుల్** - మత్ = నా యొక్క; భక్తుల్ = భక్తులు; వినోదించు = క్రీడించెడి; **దేశజనుల్** - దేశ = ప్రదేశమునందు; జనుల్ = వసించెడివారు; **దుర్జనులైన** - దుర్జనులు = చెడ్డవారు; ఐనన్ = అయినను; **శుద్ధులుసుమీ** - శుద్ధులు = పవిత్రులే; సుమీ = సుమా; **సత్యంబు** - సత్యంబున్ = నిజముగ; **దైత్యోత్తమా** - దైత్య = రాక్షసులలో; ఉత్తమ = ఉత్తముడ.

7-379-సీ.| **ఘనసూక్ష్మభూతసంఘాతంబులోపలనెల్ల** - ఘన = మిక్కలి పెద్దవానినుండి ; సూక్ష్మ = మిక్కిలి చిన్నవానివరకు; భూత = జీవుల; సంఘాతంబు = సమూహము; లోపల = లోను; ఎల్ల = సమస్తమైన; **వాంఛలు** - వాంఛలున్ = కోరికలను; మాని = వదలివేసి; **యెవ్వరయిన** - ఎవ్వరైనన్ = ఎవరైనసరే; నీ = నీ; **చందమున** - చందమునన్ = విధముగ; **నన్ను** - నన్నున్ = నన్ను; **నెఱయ** - నెఱయన్ = నిండుగా; **సేవించిన** - సేవించినన్ = కొలచినచో; **మద్భక్తులగుదురు** - మత్ = నా యొక్క; భక్తులు = భక్తులు; అగుదురు = అయ్యెదరు; **మత్పరులకు** - మత్ = నాకు; పరుల్ = చెందినవారి; కున్ = కి; **గుఱిజేయ** - గుఱి = దృష్టాంతముగ; చేయన్ = చూపుటకు; నీవ = నీవే; **యోగ్యుఁడవైతివిటమీఁద** - యోగ్యుడవు = తగినవాడవు; ఐతివి = అయినావు; ఇటమీద = ఇప్పటినుండి; **వేదచోదితమైన** - వేద = వేదములచే; చోదితము = నిర్ణయింపబడినవి; ఐన = అయిన; **విధముతోడఁజిత్తంబు** - విధము = పద్ధతి; తోడన్ = తోటి; చిత్తంబున్ = మనసును; నా = నా; **మీఁదఁజేర్చి** - మీదన్ = ఎడల; చేర్చి = లగ్నముచేసి; మీ = మీ యొక్క; **తండ్రికిఁబ్రేతకర్మములు** - తండ్రి = తండ్రి; కిన్ = కి; ప్రేత = అపర, (పరలోకయాత్రకైన); కర్మములు = కర్మలు; **సంప్రీతిఁజేయుమతఁడు** - సంప్రీతిన్ = ఇష్టపూర్తిగా; చేయుము = చేయుము; అతడు = అతడు.

7-379.1-తే.| **రణంబున** - రణంబునన్ = యుద్ధమున; **నేఁడు** - నేడు = ఈ దినమున ; నా = నా యొక్క; **యంగమర్శనమున** - అంగ = శరీర; మర్శనమునన్ = స్పర్శచేత; నిర్మల = పావనమైన; **దేహుఁడై** - దేహుడు = దేహముహలవాడు; ఐ = అయ్యి; **నవ్యమహిమనపగతాఖిలకల్మషుఁడైఁ** - నవ్య = నూతనమైన; మహిమన్ = వైభవముతో; అపగత = పోగొట్టబడిన; అఖిల = సమస్తమైన; కల్మషుడు = పాపములుగలవాడు; ఐ = అయ్యి; తనర్చి =

ఒప్పి; **పుణ్యలోకంబులకునేఁగుఁబుణ్యచరిత** - పుణ్యలోకంబుల్ = పుణ్యలోకముల; కున్ = కు; ఏగున్ = వెళ్ళును; పుణ్యచరిత = పావనమైననడవడికగలవాడ.

7-380-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **నరసింహదేవుడానతిచ్చిన** - నరసింహ = నరసింహుడు ఐన; దేవుడు = భగవంతుడు; ఆనతిచ్చినన్ = చెప్పగా; **హిరణ్యకశిపునకుంబ్రహ్లాదుండు** - హిరణ్యకశిపున్ = హిరణ్యకశిపున; కున్ = కు; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; **పరలోకక్రియలుజేసి** - పరలోక = మరణానంతరయాత్రకైన; క్రియలున్ = కార్యక్రమములను; చేసి = చేసి; **భూసురోత్తములచేతనభిషిక్తుండయ్యెనయ్యెడంబ్రసాద** - భూసుర = బ్రాహ్మణ {భూసురులు - భూ (భూమిపైని) సురులు (దేవతలు), బ్రాహ్మణులు}; ఉత్తముల = శ్రేష్ఠుల; చేతన్ = చేత; అభిషిక్తుండు = పట్టాభిషేక్తుడు; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ; ఎడన్ = సమయములో; ప్రసాద = అనుగ్రహముచేత; **సంపూర్ణముఖుండైన** - సంపూర్ణ = నిండైన, తృప్తిచెందిన; ముఖుండు = ముఖముగలవాడు; ఐన = అయిన; **శ్రీనృసింహదేవునిజూచి** - శ్రీ = శ్రీ; నృసింహ = నరసింహరూపుడైన; దేవునిన్ = భగవంతుని; చూచి = చూసి; **దేవతాప్రముఖసహితుండైన** - దేవతా = దేవతలు; ప్రముఖ = మొదలగు ముఖ్యులతో; సహితుండు = కూడినవాడు; ఐన = అయిన; **బ్రహ్మదేవుండిట్లనియె** - బ్రహ్మదేవుండు = బ్రహ్మదేవుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-381-సీ.| **దేవదేవాఖిలదేవేశ** - దేవదేవా = నరసింహ {దేవదేవుడు - దేవుళ్ళకే దేవుడు, హరి}; అఖిలదేవేశ = నరసింహ {అఖిలదేవేశుడు - ఎల్లదేవతలకు ఈశ్వరుడు , విష్ణువు}; భూతభావన = నరసింహ {భూతభావనుడు - సర్వజీవులను కాపాడువాడు, విష్ణువు}; **వీఁడు** - వీడు = ఇతడు; **నాచేతవరముపడసి** - నా = నా; చేతన్ = నుండి; వరమున్ = వరములను; పడసి = పొంది; **మత్సృష్టిజనులచే** - మత్ = నా యొక్క; సృష్టి = పుట్టింపబడిన; జనుల్ = వారి; చేన్ = వలన; **మరణంబునొందక** - మరణంబున్ = చావును; ఒందకన్ = పొందనని; **మత్తుఁడై** - మత్తుడు = గర్వించినవాడు; ఐ = అయ్యి; **సకలధర్మములుఁజెఱచి** - సకల = సర్వ; ధర్మములు = వేదధర్మములను; చెఱచి = పాడుచేసి; **నేఁడు** - నేడు = ఈ దినమున; **భాగ్యంబున** - భాగ్యంబునన్ = అదృష్టబలమువలన; **నీచేత** - నీ = నీ; చేతన్ = చేతిలో; **హతుఁడయ్యెఁగల్యాణమమరె** - హతుడు = మరణించినవాడు; అయ్యెన్ = కాగలిగెను; కల్యాణము = శుభములు; అమరెన్ = కలిగెను; **లోకములకెల్ల** - లోకముల్ = లోకములు; ఎల్లన్ = అన్నిటికిని; **బాలునీతని** - బాలున్ = కుఱ్ఱవానిని; ఈతని = ఇతనిని; **మహాభాగవతశ్రేష్ఠుఁ** - మహా = గొప్ప; భాగవత = విష్ణుభక్తులలో; శ్రేష్ఠున్ = ఉత్తముని; బ్రతికించితివి = కాపాడితివి; **మృత్యుభయముఁబాపి** - మృత్యు = మరణ; భయము = భయమును; పాసి = దూరముచేసి.

7-381.1-తే.| **వరముఁగృపజేసితివి** - వరమున్ = వరమును; కృపజేసితివి = దయతో యిస్తివి; మేలు = లెస్స, మంచిది; వారిజాక్ష = నరసింహ {వారిజాక్షుడు - వారిజ(పద్మ)మువంటి) అక్షుడు(కన్నులుగలవాడు), విష్ణువు}; నీ = నీ యొక్క; **నృసింహావతారంబు** - నృసింహ = నరసింహ; అవతారంబున్ = అవతారమును; **నిష్ఠతోడఁదగిలి** - నిష్ఠ = స్థిరమైన పూనిక; తోడన్ = తోటి; తగిలి = విడువక; **చింతించువారలు** - చింతించు = మననముచేయు; వారలు = వారు;

దండధరునిబాధనొందరు - దండధరునిబాధన్ = యమయాతనలను {దండధరుడు - దండించుటను ధరించినవాడు , యముడు}; ఒందరు = పొందరు; మృత్యువు = మరణము; బారిఁపడరు - బారిన్ = వాతను; పడరు = పడరు.

7-382-వ.| అనిన - అనినన్ = అనగా; నరసింహదేవుండిట్లనియె - నరసింహ = నరసింహరూపుడైన; దేవుండు = దేవుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-383-క.| మన్నించి = సమ్మానించి; దేవశత్రులకెన్నఁడునిటువంటి - దేవశత్రుల్ = రాక్షసుల; కున్ = కు; ఎన్నడున్ = ఎప్పుడుకూడ; ఇటువంటి = ఇలాంటి; వరములీకుము - వరములు = వరములను; ఈకుము = ఈయకుము; పాపోత్పన్నులకు - పాపన్ = నీచపు; ఉత్పన్నుల్ = జన్మముగలవారి; కున్ = కి; వరములిచ్చుట - వరముల్ = వరములను; ఇచ్చుట = ప్రసాదించుట; పన్నగములకమృతమిడుట - పన్నగముల్ = పాముల; కున్ = కు; అమృతము = అమృతము; ఇడుట = ఇచ్చుట; పంకజగర్భా = బ్రహ్మదేవుడా {పంకజగర్భుడు - పంకజ (పద్మమున) గర్భుడ (పుట్టినవాడు), బ్రహ్మ}.

7-384-వ.| అని = అని; యిట్లానతిచ్చి - ఇట్లు = ఈ విధముగ ; ఆనతిచ్చి = చెప్పి; బ్రహ్మాదిదేవతాసమూహంబుచేఁబూజితుండై - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలైన; దేవ = దేవతల; సమూహంబు = సమూహముల; చేన్ = చేత; పూజితుండు = పూజింపబడినవాడు; ఐ = అయ్యి; భగవంతుండైన - భగవంతుండు = షడ్గుణైశ్వర్యసంపన్నుడు {భగవంతునిగుణషట్కములు - 1ఐశ్వర్యము 2వీర్యము 3యశము 4శ్రీ 5జ్ఞానము 6వైరాగ్యములు}; ఐన = అయిన; శ్రీనృసింహదేవుండు - శ్రీ = శ్రీ; నరసింహ = నరసింహరూప; దేవుండు = దేవుడు; తిరోహితుండయ్యె - తిరోహితుండు = అదృశ్యుడు, అంతర్థానుడు; అయ్యెన్ = అయ్యెను; ప్రహ్లాదుండును = ప్రహ్లాదుడుకూడ; శూలికిఁబ్రణమిల్లి - శూలి = పరమశివుని {శూలి - శూలాయుధము ధరించువాడు , శివుడు}; కిన్ = కి; ప్రణమిల్లి = నమస్కరించి; తమ్మిచూలికి - తమ్మిచూలి = బ్రహ్మదేవున {తమ్మిచూలి - తమ్మి (పద్మమున) చూలి (పుట్టినవాడు), బ్రహ్మ}; కిన్ = కు; వందనంబులుజేసిప్రజాపతులకు - వందనంబులు = నమస్కారములు; చేసి = చేసి; ప్రజాపతుల్ = ప్రజాపతుల; కున్ = కు; మ్రొక్కి = నమస్కరించి; భగవత్కళలైన - భగవత్ = భగవంతుని; కళలు = అంశజులు; ఐన = అయిన; దేవతలకు - దేవతల్ = దేవతల; కున్ = కు; నమస్కరించినంజూచి - నమస్కరించినన్ = నమస్కరించగా; చూచి = చూసి; బ్రహ్మదేవుండు = బ్రహ్మదేవుడు; శుక్రాదిమునీంద్రసహితుండై - శుక్ర = శుక్రుడు; ఆది = మొదలైన; ముని = మునులలో; ఇంద్ర = ఉత్తములతో; సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; దైత్యదానవరాజ్యంబునకుంబ్రహ్లాదుంబట్టంబుగట్టి - దైత్య = దితివంశజుల; దానవ = దనుజుల; రాజ్యంబున్ = రాజ్యమున; కున్ = కు; ప్రహ్లాదున్ = ప్రహ్లాదుని; పట్టంబుగట్టి = పట్టాభిషిక్తునిజేసి; యతనిచేతంబూజితుండై - అతని = అతని; చేతన్ = చేత; పూజితుండు = పూజింపబడినవాడు; ఐ = అయ్యి; దీవించెనంతనీశానాది - దీవించెన్ = ఆశీర్వదించెను; అంతన్ = అంతట; ఈశాన = ఈశానుడు; ఆది = మొదలైన; నిఖిలదేవతలు - నిఖిల = ఎల్ల; దేవతలున్ = దేవతలును; వివిధంబులగునాశీర్వాదంబులచేతనా - వివిధంబులు =

పలువిధములైన; ఆశీర్వాదంబుల = ఆశీర్వచనముల; చేతన్ = చేత; ఆ = ఆ; **ప్రహ్లాదునిఁగృతార్థుంజేసి** - ప్రహ్లాదునిన్ = ప్రహ్లాదుని; కృతార్థున్ = సార్థకున్; చేసి = చేసి; తమ్మిచూలిని = బ్రహ్మదేవుని; **ముందటనిడుకొని** - ముందటన్ = ముందుభాగమున; ఇడుకొని = ఉంచుకొని; **నిజస్థానంబునకుఁజనిరి** - నిజస్థానంబున్ = స్వస్థానముల; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; ఇట్లు = ఈ విధముగ; విష్ణుదేవుండు = విష్ణుమూర్తి; **నిజపార్శ్వచరులిరువురు** - నిజ = తన; పార్శ్వచరులు = పక్కనమెలగువారు; ఇరువురు = ఇద్దరు (2); **బ్రాహ్మణశాపంబునంజేసిప్రథమజన్మంబున** - బ్రాహ్మణ = బ్రాహ్మణులైన సనకాదుల; శాపంబునన్ = శాపము; చేసి = వలని; ప్రథమ = మొదటి; జన్మంబునన్ = జన్మలో; **దితిపుత్రులైన** - దితి = దితియొక్క; పుత్రులు = కుమారులు; ఐన = అయిన; హిరణ్యాక్ష = హిరణ్యాక్షుడు; **హిరణ్యకశిపులను** - హిరణ్యకశిపులన్ = హిరణ్యకశిపులను; వరాహ = వరాహ; నారసింహ = నరసింహ; **రూపంబులనవతరించి** - రూపంబులన్ = స్వరూపములలో; అవతరించి = అవతరించి; **వధియించె** - వధియించెన్ = సంహరించెను; **ద్వితీయభవంబున** - ద్వితీయ = రెండవ (2); భవంబునన్ = జన్మములో; **రాక్షసజన్మంబుదాల్చిన** - రాక్షస = రాక్షసకులమున; జన్మంబున్ = జన్మము; తాల్చిన = ధరించిన; రావణ = రావణుడు; కుంభకర్ణులను = కుంభకర్ణులను; **శ్రీరామరూపంబున** - శ్రీరామ = శ్రీరామ; రూపంబునన్ = స్వరూపముతో; **సంహరించె** - సంహరించెన్ = చంపెను; తృతీయ = మూడవ (3); **జన్మంబున** - జన్మంబునన్ = జన్మలో; శిశుపాల = శిశుపాలుడు; **దంతవక్త్రులను** - దంతవక్త్రులు = దంతవక్త్రులు; అను = అనెడి; **పేరులంబ్రసిద్ధినొందినవారలను** - పేరులన్ = పేరులతో; ప్రసిద్ది = పేరుపొందిన; వారలను = వారిని; **శ్రీకృష్ణరూపంబున** - శ్రీకృష్ణ = శ్రీకృష్ణ; రూపంబునన్ = స్వరూపముతో; **ఖండించెనివ్విధంబున** - ఖండించెన్ = చంపెను; ఈ = ఈ; విధంబునన్ = లాగున; **మూఁడుజన్మంబుల** - మూడు = మూడు (3); జన్మంబులన్ = జన్మలలో; **గాఢవైరానుబంధంబున** - గాఢ = తీవ్రమైన; వైర = విరోధ; అనుబంధంబునన్ = సంబంధమువలన; **నిరంతరసంభావితధ్యానులై** - నిరంతర = ఎడతెగకుండెడి; సంభావిత = అలవడిన; ధ్యానులు = ధ్యానముగలవారు; ఐ = అయ్యి; వారలు = వారు; **నిఖిలకల్మషవిముక్తులై** - నిఖిల = సమస్తమైన; కల్మష = పాపములనుండి; విముక్తులు = విడివడినవారు; ఐ = అయ్యి; **హరింగదిసిరని** - హరిన్ = విష్ణుమూర్తిని; కదిసిరి = చేరిరి; అని = అని; చెప్పి = చెప్పి; **నారదుండిట్లనియె** - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈలాగున; అనియె = పలికెను.

7-385-ఉ.| **శ్రీరమణీయమైన** - శ్రీ = శోభకరము; రమణీయము = మనోజ్ఞము; ఐన = అయిన; **నరసింహవిహారము నింద్రశత్రు** - నరసింహ = నరసింహుని; విహారమున్ = క్రీడ; ఇంద్రశత్రు = హిరణ్యాక్షుని; **సంహారముఁబుణ్యభాగవతుఁడైన** - సంహారమున్ = చంపుట; పుణ్య = పావన; భాగవతుడు = భాగవతుడు; ఐన = అయిన; నిశాచరనాథపుత్ర = ప్రహ్లాదుని {నిశాచరనాథపుత్రుడు - నిశాచర రాజు (రాక్షస రాజు యైన హిరణ్యకశిపుని) పుత్రుడు , ప్రహ్లాదుడు}; **సంచారమునెవ్వఁడైన** - సంచారమున్ = నడవడికను; ఎవ్వడు = ఎవరు; ఐనన్ = అయినను; **సువిచారత** - సు = చక్కటి; విచారతన్ = విమర్శతో; **విన్నఁబఠించినన్** - విన్నన్ = వినినను; పఠించినన్ = చదివినను; **శుభాకారముతోడనేభయముఁగల్గని** - శుభ = మంగళ;

ఆకారము = విగ్రహము; తోడన్ = తోటి; ఏ = ఎట్టి; భయమున్ = భయము; కల్గని = కలగనట్టి; **లోకముఁజెందు** - లోకమున్ = లోకమును; చెందున్ = చేరును; **భూవరా** - భూవర = రాజా.

7-386-మ.| **జలజాతప్రభవాదులున్** - జలజాతప్రభవ = బ్రహ్మదేవుడు {జలజాతప్రభవుడు - జలజాత (పద్మమున) ప్రభవుడు (ఉద్భవించినవాడు), బ్రహ్మ}; ఆదులున్ = మొదలగువారుకూడ; **మనములోఁజర్చించి** - మనము = మనసుల; లోన్ = లోపల; చర్చించి = తరచిచూసుకొని; **భాషావళింబలుకన్** - భాషావళిన్ = వాక్కులచేత; పలుకన్ = పలుకుటకు; లేని = వశముకాని; **జనార్దనాహ్వాయపరబ్రహ్మంబు** - జనార్దన = విష్ణుమూర్తి {జనార్ధనుడు - సముద్రమధ్యముననున జనులను రాక్షసులను పీడించినవాడు, విష్ణువు}; ఆహ్వాయ = పేరుగల; పరబ్రహ్మంబు = పరమాత్మ; నీ = నీ యొక్క; **యింటిలోఁజెలి** - ఇంటి = నివాసము; లోన్ = అందు; చెలి = మిత్రుడు; **యై** - ఐ = అయ్యి; మేనమఱంది = మేనత్తకొడుకు; **యై** - ఐ = అయ్యి; **సచివుఁడై** - సచివుడు = మంత్రాంగముచెప్పువాడు; ఐ = అయ్యి; **చిత్తప్రియుండై** - చిత్త = మనసునకు; ప్రియుండు = ఇష్టుడు; ఐ = అయ్యి; మహా = గొప్ప; **ఫలసంధాయకుఁడై** - ఫల = ఫలితములను; సంధాయకుండు = కూర్చువాడు; ఐ = అయ్యి; **చరించుటది** - చరించుట = మెలగుట; అది = అది; నీ = నీ యొక్క; భాగ్యంబు = అదృష్టము; **రాజోత్తమా** - రాజోత్తమ = రాజులలో ఉత్తముడ.

7-387-క.| **బహుమాయుఁడైన** - బహు = పలు; మాయుడు = మాయలుగలవాడు; ఐన = అయిన; **మయుచే** - మయు = మయుని; చేన్ = చేత; **విహతంబగు** - విహతంబు = భంగపరచబడిన; హరుని = పరమశివుని {హరుడు - ప్రళయకాలమున సర్వమును హరించువాడు, శివుడు}; **హరుని** - యశము = కీర్తిని; **విఖ్యాతజయావహముగనీ** - విఖ్యాత = ప్రసిద్ధమైన; జయ = గెలుపు; ఆవహము = నెలవైనది; కన్ = అగునట్లు; ఈ = ఈ; **భగవంతుఁడు** - భగవంతుడు = హరి; **మహితాత్ముఁడు** - మహితాత్ముడు = హరి {మహితాత్ముడు - మహిత (మహిమ గల) ఆత్ముడు (స్వరూపము గలవాడు), విష్ణువు}; **మున్నొనర్చె** - మున్ను = పూర్వము; ఒనర్చెన్ = చేసెను; మనుజవరేణ్యా = రాజా.

7-388-వ.| **అనిన** - అనినన్ = అనగా; **ధర్మనందనుండిట్లనియె** - ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుడు - యమధర్మరాజు యొక్క కొడుకు, ధర్మరాజు}; ఇట్లు = ఇలా; అనియె = అడిగెను.

7-389-క.| ఏ = ఎట్టి; **కర్మంబున** - కర్మంబునన్ = కార్యమువలన; **విభుఁడగు** - విభుడు = ప్రభువు; అగు = అయిన; శ్రీకంఠుని = పరమశివుని {శ్రీకంఠుడు - (క్షీరసాగరమథనమున పుట్టిన హాలాహలమును మింగుటవలన) శోభ కంఠమునగలవాడు, శివుడు}; యశము = కీర్తి; **మయునిచే** - మయుని = మయుడి వలన; సుడివడియెన్ = చలించినది; **వైకుంఠుఁడెవ్విధంబునఁగైకొని** - వైకుంఠుడు = హరి {వైకుంఠుడు - ఒక యవతారమున వికుంఠ యనెడి యామె పుత్రుడు, కుంఠత్వము (మొక్కపోవుట, మౌఢ్యము) లేనివాడు, విష్ణువు}; ఏ = ఏ; విధంబునన్ = విదముగ; కైకొని = చేపట్టి; **తత్కీర్తి** - తత్

= అతని; కీర్తిన్ = యశస్సును; చక్కఁగానొనరించెన్ - చక్క = ఒప్పు; కాన్ = అగునట్లు; ఒనరించెన్ = చేసెను. 7-390-వ.| అనిన - అనినన్ = అనగా; నారదుండిట్లనియె - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-391-క.| చక్రాయుధబలయుతులగు - చక్రాయుధ = విష్ణుమూర్తి యొక్క ; బల = ప్రాపు, అండ; యుతులు = కలిగినవారు; అగు = అయిన; శక్రాదులకోహటించి - శక్ర = ఇంద్రుడు {శక్రుడు - దుష్టులను శిక్షించుట యందు శక్తిగలవాడు, ఇంద్రుడు}; ఆదులకున్ = మొదలగువారికి; ఓహటించి = ఓడి; శ్రమముననసురుల్ - శ్రమమునన్ = కష్టములో; అసురుల్ = రాక్షసులు; సక్రోధంబుననరిగిర - సక్రోధంబునన్ = కోపముతోటి; అరిగిరి = వెళ్ళిరి; విక్రమములు = ఎదుర్కొనుటలు; మాని = వదలి; మయుని = మయుని; వెనుకకునధిపా - వెనుక = చాటున, ప్రాపున; కున్ = కు; అధిప = రాజా.

7-392-వ.| ఇట్లు = ఈ విధముగ; రక్కసులుదన - రక్కసులు = రాక్షసులు; తన = తన యొక్క; వెనుకఁజొచ్చిన - వెనుకన్ = ఆశ్రయమునకు; చొచ్చిన = చేరగా; మాయానిలయుండును - మాయా = మాయలకు; నిలయుండును = నివాసమైనవాడు; దుర్ణయుండునునైన - దుర్ణయుండునున్ = చెడ్డనీతిగలవాడు; ఐన = అయిన; మయుండుదన - మయుండు = మయుడు; తన = తనయొక్క; విద్యాబలంబుననయోరజత - విద్యా = యోగవిద్య యొక్క; బలంబునన్ = శక్తిచేత; అయస్ = ఇనుము; రజత = వెండి; సువర్ణమయంబులై - సువర్ణ = బంగారములచే; మయంబులు = చేయబడినవి; ఐ = అయ్యి; యెవ్వరికిని - ఎవ్వరి = ఎవరి; కిన్ = కి యైనను; లక్షింపరాని - లక్షింప = ఛేదింప; రాని = శక్యముకాని; గమనాగమనంబులును - గమనాగమనంబులు = రాకపోకలుగలది; వితర్కింపరాని - వితర్కింప = ఊహించుటకు; రాని = శక్యముకాని; కర్కశపరిచ్ఛదంబులునుగలిగిన - కర్కశ = కఠినములైన; పరిచ్ఛదంబులును = రక్షాకవచములు,పరిజనము; కలిగిన = ఉన్నట్టి; త్రిపురంబుల - త్రి = మూడు (3); పురంబులన్ = పురములను; నిర్మించి = తయారుచేసి; యిచ్చిన - ఇచ్చినన్ = ఇవ్వగా; నక్తంచరులందఱునందుంబ్రవేశించి - నక్తంచరులు = రాక్షసులు {నక్తంచరులు - నక్తన్ (రాత్రులందు) చరులు (తిరుగువారు), రాక్షసులు}; అందఱున్ = అందరు; అందున్ = దానిలో; ప్రవేశించి = చేరి; కామసంచారులై - కామసంచారులు = యధేచ్ఛగాతిరుగువారు; ఐ = అయ్యి; పూర్వవైరంబుఁదలంచి - పూర్వ = వెనుకటి; వైరంబు = శత్రుత్వము; తలంచి = తలచుకొని; సనాయకంబులయిన - సనాయకంబులు = లోకపాలురతోకూడినవి; అయిన = ఐన; లోకంబులనస్తోకంబయిన - లోకంబులన్ = లోకములను; అస్తోకంబు = అధికము; అయిన = ఐన; నిజబలాతిరేకంబున - నిజ = తమ; బల = బలము యొక్క; అతిరేకంబునన్ = అతిశయముచేత; శోకంబునొందించిన - శోకంబున్ = దుఃఖము; ఒందించినన్ = చెందించగా.

7-393-క.| లోకాధినాథులెల్లను - లోకాధినాథులు = లోకపాలకులు; ఎల్లను = అందరు; శోకాతురులగుచు - శోక = దుఃఖముచే; ఆతురులు = పీడింపబడినవారు; అగుచున్ = అగుచు; శరణుజొచ్చిరి - శరణు = రక్షణకై; చొచ్చిరి = ఆశ్రయించిరి; దుష్టానీకవిదళనాకుంఠున్ = పరమశివుని {దుష్టానీకవిదళనాకుంఠుడు - దుష్ట (రాక్షసుల) అనీక (సైన్యమును) విదళన (చీల్చివేయుటయందు) అకుంఠున్ (అనర్గళుడు), శివుడు}; శ్రీకంఠున్ = పరమశివుని {శ్రీకంఠుడు - (క్షీరసాగరమథనమున

పుట్టిన హాలాహలమును మింగుటవలన) శోభ కంఠమునగలవాడు , శివుడు}; భువనభరణచిత్తోత్కంఠున్ = పరమశివుని {భువనభరణచిత్తోత్కంఠుడు - భువన (లోకములన) భరణ (కాపాడుటయందు) చిత్త (హృదయమున) ఉత్కంఠుడు (ఉత్కంఠగలవాడు), శివుడు}.

7-394-వ.| ఇట్లు = ఈ విధముగ; సకలలోకేశ్వరుండగు - సకలలోకేశ్వరుడు = పరమశివుడు {సకలలోకేశ్వరుడు - ఎల్లలోకములకు ప్రభువు , శివుడు}; మహేశ్వరుంజేరి - మహేశ్వరున్ = పరమశివుని {మహేశ్వరుడు - గొప్పఈశ్వరుడు, శివుడు}; చేరి = చేరి; లోకపాలకులు = లోకేశులు; ప్రణతులై - ప్రణతులు = నమస్కరించినవారు; ఐ = అయ్యి; పూజించి = పూజలుచేసి; కరకమలంబులు - కర = చేతులు యనెడి; కమలంబులు = పద్మములు; ముకుళించి = జోడించి.

7-395-క.| త్రిపురాలయులగు - త్రిపుర = త్రిపురములు; ఆలయులు = నివాసములుగాగలవారు; అగు = అయిన; దానవులపరాజితులగుచు - దానవులు = రాక్షసులు; అపరాజితులు = ఓడింపశక్యముకానివారు; అగుచున్ = అగుచు; మాకునశ్రాంతంబున్ - మా = మా; కున్ = కు; అశ్రాంతమున్ = ఎల్లప్పుడును; వపురాదిపీడఁజేసెదరపరాధికులను - వపుర = శరీరము; ఆది = మొదలగువానికి; పీడన్ = బాధలను; చేసెదరు = కలిగించెదరు; అపరాధికులను = ద్రోహులను; వధింపుమగజాధీశ - వధింపుము = చంపుము; అగజాధీశ = పరమశివ {అగజాధీశుడు - అగజ (పర్వతునికూతురైన పార్వతి) యొక్క అధీశుడు (భర్త), శివుడు}.

7-396-క.| దీనులముగాక - దీనులము = అల్పులము; కాక = కాకుండగ; యుష్మదధీనులమై - యుష్మత్ = నీకు; అధీనులము = స్వాధీనులము; ఐ = అయ్యి; యుండు - ఉండు = ఉండెడి; మేము = మేము; దేవాహితదోర్లీనుల మైనారము - దేవాహిత = రాక్షసుల {దేవాహితులు - దేవతలకు అహితులు, రాక్షసులు}; దోః = భుజబలమునకు; లీనులము = లొంగువారము; ఐనారము = అయిపోతిమి; బలహీనులమగు - బలహీనులము = శక్తిలేనివారము; అగు = అయిన; మమ్ముఁగావుమీశాన - మమ్మున్ = మమ్ములను; కావుము = కాపాడుము; ఈశాన = ఈశ్వర; శివా = పరమశివ.

7-397-వ.| అనిన - అనినన్ = అనగా; భక్తవత్సలుండగు - భక్తవత్సలుండు = పరమశివుడు {భక్తవత్సలుడు - భక్తులయెడ వాత్సల్యముగలవాడు, శివుడు}; అగు = అయిన; పరమేశ్వరుండు = పరమశివుడు {పరమేశ్వరుడు - పరమ (అత్యుత్తమమైన) ఈశ్వరుడు (ప్రభువు), శివుడు}; శరణాగతులైన - శరణ = శరణుగోరి; ఆగతులు = వచ్చినవారు; ఐన = అయిన; గీర్వాణుల - గీర్వాణులన్ = దేవతలను {గీర్వాణులు - శాపరూపమగు వాక్కు (బాణముగా) గలవారు , దేవతలు}; వెఱవకుండని - వెఱవకుండు = బెదరకండి; అని = అని; దుర్వారబలంబున - దుర్వార = వారింపశక్యముగాని; బలంబునన్ = శక్తితో; బాణాసనంబుఁగేలనందికొని - బాణాసనంబున్ = విల్లును; కేలన్ = చేతిలోకి; అందికొని = తీసుకొని; యొక్క - ఒక్క = ఒక; దివ్యబాణంబు - దివ్య = దివ్యమైన; బాణంబున్ = బాణమును; సంధించి = ఎక్కుపెట్టి; త్రిపురంబులపయినేసిన - త్రిపురంబుల్ = త్రిపురముల; పయిన్ = మీద; ఏసిన = ప్రయోగించగా; మార్తాండమండలంబున - మార్తాండ = సూర్య

{మార్తాండుడు - బ్రహ్మాండము మృతి (రెండు చెక్కలగునప్పుడు) పుట్టినవాడు, సూర్యుడు}; మండలంబునన్ = మండలమునుండి; వెలువడు = వెలువడెడి; **మయూఖజాలంబుల** - మయూఖ = కిరణముల; జాలంబుల = సమూహముల; **చందంబునఁదద్బాణంబువలన** - చందంబునన్ = వలె; తత్ = ఆ; బాణము = బాణము; వలన = నుండి; **దేదీప్యమానంబులై** - దేదీప్యమానంబులు = మిక్కిలివెలుగుచున్నవి; ఐ = అయ్యి; **యనేకబాణసహస్రంబులు** - అనేక = పలు; బాణ = బాణముల; సహస్రంబులు = వేలకొలది; సంభవించి = పుట్టి; **భూనభోంతరాళంబులు** - భూ = భూమి; నభో = ఆకాశము; అంతరాళంబులు = మధ్యప్రదేశములు; నిండి = నిండిపోయి; మండి = కాలిపోయి; **తెప్పలుగాఁగుప్పలుగొని** - తెప్పలు = తుట్టలు; కాన్ = అయినట్లు; కుప్పలుకొని = గుంపులై; **త్రిపురంబులపయిఁగప్పినప్పుడు** - త్రిపురంబుల్ = త్రిపురముల; పయిన్ = మీద; కప్పెన్ = కప్పివేసెను; అప్పుడు = అప్పుడు; **తద్బాణపావకహేతి** - తత్ = ఆ; బాణ = బాణము యొక్క; పావక = అగ్ని; హేతి = మంటల; **సందోహదందహ్యమానులై** - సందోహ = సమూహమునకు; దందహ్యమానులు = మిక్కలికాలిపోయినవారు; ఐ = అయ్యి; **గతాసులయిన** - గతాసులు = పోయిన ఊపిరిగలవారు; అయిన = ఐనట్టి; **త్రిపురపురనివాసులందెచ్చి** - త్రిపుర = త్రిపురములలో; నివాసులన్ = వసించెడివారిని; తెచ్చి = తీసుకొచ్చి; **మహాయోగి** - మహా = గొప్ప; యోగి = యోగబలముగలవాడు; **యైన** - ఐన = అయిన; మయుండు = మయుడు; **సిద్ధరసకూపంబున** - సిద్ధరస = అమృతపు; కూపంబునన్ = బావిలో; **వైచిన** - వైచినన్ = వేయగా.

7-398-క.| **సిద్ధామృతరసమహిమను** - సిద్ధ = యోగసిద్ధమైన; అమృత = అమృతపు; రస = ద్రవము యొక్క; మహిమను = ప్రభావముచేత; **శుద్ధమహావజ్రతుల్యశోభితతనులై** - శుద్ధ = స్వచ్ఛమైన; మహా = గొప్ప; వజ్ర = వజ్రముతో; తుల్య = సమానమైన; శోభిత = ప్రకాశించెడి; తనులు = దేహములుగలవారు; ఐ = అయ్యి; వృద్ధింబొందిరి = పెంపొందిరి; **దానవులుద్ధత** - దానవులు = రాక్షసులు; ఉద్ధతన్ = అతిశయముతో; **నిర్ఘాతపావకోపములగుచున్** - నిర్ఘాత = పిడుగులలోని; పావక = నిప్పులకు; ఉపములు = పోల్చదగినవారు; అగుచున్ = అగుచు.

7-399-క.| **కూపామృతరససిద్ధిని** - కూప = బావిలోని; అమృత = అమృతపు; రస = ద్రవము; సిద్ధిని = ఫలించుటచేత; **దీపితులై** - దీపితులు = ప్రకాశించెడివారు; ఐ = అయ్యి; **నిలిచియున్న** - నిలిచి = బతికి; ఉన్న = ఉన్నట్టి; దేవాహితులన్ = రాక్షసులను; రూపించి = కనిపెట్టి; **చింతనొందెడుగోపధ్వజుఁజూచి** - చింతన్ = విచారమును; ఒందెడు = పొందుచున్న; కోపధ్వజునిన్ = పరమశివుని {కోపధ్వజుడు - వృషభము ధ్వజము (జండా) గా గలవాడు , శివుడు}; చూచి = చూసి; చక్రి = విష్ణుమూర్తి {చక్రి - చక్రాయుధము ధరించువాడు , విష్ణువు}; **కుహనాన్వితుఁడై** - కుహన = మాయావిలాసముతో; అన్వితుండు = కూడినవాడు; ఐ = అయ్యి.

7-400-శా.| **ఉత్సాహంబుననొక్క** - ఉత్సాహంబునన్ = వేడుకతో; ఒక్క = ఒక; **పాఁడిమొదవై** - పాడి = పాలిచ్చెడి; మొదవు = ఆవు; ఐ = అయ్యి; **యూథంబుఘ్రాణించుచున్** - ఊథంబున్ = పొదుగును; ఘ్రాణించుచున్ = మూర్కొనుచు; **వత్సంబై** - వత్సంబు = దూడ; ఐ = అయ్యి; **తనవెంట** - తన = తన; వెంటన్ = కూడ; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; నడవన్ =

నడచిరాగా; వైకుంఠుఁడేతెంచి - వైకుంఠుండు = విష్ణుమూర్తి; ఏతెంచి = వచ్చి; యుద్యత్సత్త్వంబునఁగూపమధ్య - ఉద్యత్సత్త్వంబునన్ = గొప్పగడుసుదనముతో; కూప = బావి; మధ్య = లోనున్న; రసముంద్రావెన్ - రసమున్ = సిద్దరసమును; త్రావెన్ = తాగివేసెను; విలోకించుచుందత్సౌభాగ్యనిమగ్నులై - విలోకించుచన్ = చూచునుండి; తత్ = దాని; సౌభాగ్య = చక్కదనమునందు; నిమగ్నులు = తగుల్కొన్నవారు; ఐ = అయ్యి; మఱచిరా - మఱచిరి = మరచిపోయిరి; ఆ = ఆ; దైత్యుల్ = రాక్షసులు; నివారింపఁగన్ - నివారింపగన్ = అడ్డగించుటను.

7-401-వ.। ఇట్లు = ఈ విధముగ; విష్ణుండు = విష్ణుమూర్తి; మోహనాకారంబున - మోహన = మోహింజేసెడి; ఆకారంబునన్ = ఆకారముతో; ధేనువయి - ధేనువు = ఆవు; అయి = అయ్యి; వచ్చి = వచ్చి; త్రిపురమధ్య - త్రిపుర = త్రిపురముల; మధ్య = నడిమి; కూపామృతరసంబుద్రావిననెఱింగి - కూప = బావియందలి; అమృత = అమృతపు; రసంబు = ద్రవమును; త్రావినన్ = తాగేయగా; ఎఱింగి = తెలిసికొని; శోకాకులచిత్తులయిన - శోక = దుఃఖముచే; ఆకుల = కలతబారిన; చిత్తులు = మనసులుగలవారు; అయిన = ఐన; రసకూపపాలకులంజూచి - రస = అమృతరసపు; కూప = బావి; పాలకులన్ = కాపలాదారులను; చూచి = చూసి; మహాయోగియైన - మహా = గొప్ప; యోగి = యోగబలముగలవాడు; ఐన = అయిన; మయుండు = మయుడు; వెఱఁగుపడి - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; దైవగతింజింతించి - దైవగతిన్ = విధివిలాసమును; చింతించి = విచారించి; శోకింపక = దుఃఖింపక; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-402-ఆ.। అమరులైన - అమరులు = దేవతలు {అమరులు - మరణములేనివారు, దేవతలు}; ఐనన్ = అయినను; దనుజులైనను - దనుజులు = రాక్షసులు {దనుజులు - కశ్యపునకు దనువు యందు కలిగిన సంతానము, రాక్షసులు}; ఐనను = అయినను; నరులైననెంత - నరులు = మానవులు; ఐనన్ = అయినను; ఎంత = ఎంత; నిపుణులైననెవ్వరైన - నిపుణులు = నేర్పరులు; ఐనన్ = అయినను; ఎవ్వరు = ఎవరు; ఐనన్ = అయినను; దైవికార్థచయముఁదప్పింపఁగా - దైవిక = దైవమువలన ప్రాప్తించెడి; అర్థ = విషయముల; చయమున్ = సమూహములను; తప్పింపగా = తొలగించుటకు; లేరు = సమర్థులుకారు; వలదు = వద్దు; దనుజులార - దనుజులారా = రాక్షసులూ; వగవ - వగవన్ = దుఃఖపడుటకు; మనకు - మన = మన; కున్ = కు.

7-403-వ.। అని = అని; పలికె = చెప్పెను; అంత - అంతన్ = అంతట; విష్ణుండు = విష్ణుమూర్తి; నైజంబులైన - నైజంబులు = తనవి; ధర్మవిజ్ఞానవిద్యాతపోవిరక్తి - ధర్మ = న్యాయము; విజ్ఞాన = విజ్ఞానము; విద్య = విద్య; తపస్ = తపస్సు; విరక్తి = వైరాగ్యము; సమృద్ధిక్రియాశక్తివిశేషంబుల - సమృద్ధి = నిండుదనము; క్రియాశక్తి = కర్మసామర్థ్యముల; విశేషంబులన్ = అతిశయములను; శంభునికిఁబ్రాధాన్యంబు - శంభునికి = శివునికి; ప్రాధాన్యంబు = ముఖ్యత్వము; సమర్పించి = ఇచ్చి; రథసూతకేతువర్మబాణాసనప్రముఖ - రథ = రథము; సూత = సారథి; కేతు = జండా; వర్మ = డాలు; బాణాసన = విల్లు;

ప్రముఖ = మొదలైన; సంగ్రామసాధనంబులు - సంగ్రామ = యుద్ధ; సాధనంబులు = పరికరములు; చేసినంగైకొని - చేసినన్ = కలిగించగా; కైకొని = చేపట్టి.

7-404-మ.| శరి = బాణముగలవాడు; యై - ఐ = అయ్యి; కార్ముకి = విల్లుధరించినవాడు; యై - ఐ = అయ్యి; మహాకవచి - మహా = గొప్ప; కవచి = డాలుధరించినవాడు; యై - ఐ = అయ్యి; సన్నాహి = పూనికగలవాడు; యై - ఐ = అయ్యి; వాహి = వాహనమెక్కినవాడు; యై - ఐ = అయ్యి; సరథుండై - సరథుండు = రథముకూడినవాడు; ఐ = అయ్యి; సనియంత = రథసారథికూడినవాడు; యై - ఐ = అయ్యి; సబలుఁడై - సబలుడు = సైన్యముతో కూడినవాడు ; ఐ = అయ్యి; సత్కేతనచ్ఛత్రుఁడై - స = మంచి; కేతన = జండా; ఛత్రుడు = గొడుగులుగలవాడు; ఐ = అయ్యి; పరమేశుండొక - పరమేశుండు = పరమశివుడు; ఒక = ఒక; బాణమున్ = బాణమును; విడిచెఁదద్బాణానలజ్వాలలంబురముల్ - విడిచెన్ = ప్రయోగించెను; తత్ = ఆ; బాణ = బాణము యొక్క; అనల = అగ్ని; జ్వాలలన్ = మంటలలో; పురముల్ = పురములు; కాలె - కాలెన్ = కాలిపోయెను; ఛటచ్ఛటధ్వని - ఛటఛట = ఛటఛట మనియెడి; ధ్వని = శబ్దము; నభోభూమధ్యముల్ - నభః = ఆకాశము; భూ = భూమి; మధ్యముల్ = మధ్యప్రదేశములు; నిండగన్ = నిండిపోగా.

7-405-వ.| ఇట్లు = ఈ విధముగ; హరుండు = పరమ శివుడు; దురవగాహంబులైన - దురవగాహంబులు = చొరశక్యముగానివి; ఐన = అయిన; త్రిపురంబులనభిజిన్ముహూర్తంబున - త్రి = మూడు; పురంబులన్ = పురములను; అభిజిన్ముహూర్తంబునన్ = మిట్టమధ్యాహ్నము {అభిజిన్ముహూర్తము - పగలు (సూర్యోదయమునుండి) పద్నాలుగు గడియల (సుమారు 14x30ని. అనగా ఒంటిగంట) సమయము, మిట్టమధ్యాహ్నము}; భస్మంబుచేసి - భస్మము = బూడిద; చేసి = చేసి; కూల్చిననమర - కూల్చినన్ = నాశనముచేయగా; అమర = దేవతల; గరుడ = గరుడుల; గంధర్వ = గంధర్వుల; సాధ్య = సాధ్యుల; యక్ష = యక్షుల; వల్లభులు = ప్రభువులు; వీక్షించి = చూసి; జయజయశబ్దంబులుజేయుచుఁ గుసుమవర్షంబులు - జయజయ = జయజయ యనెడి; శబ్దంబులు = ధ్వానంబులు; చేయుచున్ = చేయుచు; కుసుమ = పూల; వర్షంబులు = వానలు; వర్షించిరి = కురిసిరి; ప్రజలు = లోకులు; హర్షించిరి = సంతోషించిరి; బ్రహ్మాదులుగీర్తించిరప్సరసలు - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులు = మొదలగువారు; కీర్తించిరి = నుతించిరి; అప్సరసలు = అప్సరసలు; నర్తించిరి = నాట్యములుచేసిరి; దివ్యకాహళదుందుభిరవంబులును - దివ్య = దివ్యమైన; కాహళ = కాహళుల; దుందుభి = దుందుభుల; రవంబులును = శబ్దములు; మునిజనోత్సవంబులునుబ్రచురంబులయ్యెనిట్లు - మునిజనుల = మునులయొక్క; ఉత్సవంబులునున్ = వేడుకలు; ప్రచురంబులు = వెల్లడి; అయ్యెన్ = అయ్యెను; ఇట్లు = ఈ విధముగ; విశ్వజనీనంబగు - విశ్వజనీనంబు = ఎల్లజనులకు మేలుకొరకైనది ; అగు = అయిన; త్రిపురాసురసంహారంబున నఖిలలోకులును - త్రిపుర = త్రిపురములందలి; అసుర = రాక్షసులను; సంహారంబునన్ = నాశనమువలన; అఖిల = సమస్తమైన; లోకులును = ప్రజలు; సంతసిల్లి = సంతోషించి; యుండనయ్యవసరంబున - ఉండన్ = ఉండగా; ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో.

7-406-ఆ.| **తృణకణముల** - తృణ = గడ్డి; కణముల = పోచల; **భంగిద్రిపురంబుల** - భంగిన్ = వలె; పురంబులన్ = పురములను; దహించి = కాల్చేసి; **పరముఁడవ్యయుండు** - పరముడు = శ్రేష్ఠుడు; అవ్యయుండు = నాశములేనివాడు; **భద్రయశుఁడు** - భద్రయశుడు = శుభకీర్తిగలవాడు; **శివుఁడు** - శివుడు = పరమశివుడు; **పద్మజాది** - పద్మజ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగువారిచే; **జేగీయమానుఁడై** - జేగీయమానుడు = స్తుతింపబడినవాడు; ఐ = అయ్యి; **నిజనివాసమునకు** - నిజనివాసమున్ = తనతావు (కైలాసము)న ; కున్ = కు; **నెమ్మిఁజనియె** - నెమ్మిన్ = ప్రీతితో; చనియె = వెళ్ళెను.

7-407-వ.| ఇట్లు = ఈ విధముగ; **నిజమాయావిశేషంబున** - నిజ = తన; మాయ = మాయ; విశేషంబునన్ = అతిశయముచేత; **మర్త్యలోకంబున** - మర్త్య = మానవ; లోకంబునన్ = లోకమున; విడంబించుచున్న = విరాజిల్లుతున్న; **విష్ణునిపరాక్రమవిధానంబులు** - విష్ణుని = విష్ణుమూర్తి యొక్క ; పరాక్రమ = పరాక్రమ; విధానంబులు = గతులు; **మునిజనవంద్యమానంబులై** - ముని = మునులైన; జన = వారిచే; వంద్యమానంబులు = మొక్కబడినవి; ఐ = అయ్యి; **సకలలోకకల్యాణప్రధానంబులై** - సకల = సమస్తమైన; లోక = లోకములకు; కల్యాణ = మంగళ; ప్రధానంబులు = కలిగించెడివి; ఐ = అయ్యి; **యుండుననిన** - ఉండున్ = ఉండును; అనినన్ = అనగా; విని = విని; **నారదునకు** - నారదున్ = నారదుని; కున్ = కి; **ధర్మనందనుండిట్లనియె** - ధర్మనందనుండు = ధర్మరాజు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

7-408-సీ.| అనఘాత్మ = పుణ్యాత్మా; **సకలవర్ణాశ్రమాచారసమ్మతధర్మమెయ్యది** - సకల = అఖిలమైన; వర్ణ = చాతుర్వర్ణముల {చాతుర్వర్ణములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర వర్ణములు }; ఆశ్రమ = చతురాశ్రమముల {చతురాశ్రమములు - 1బ్రహ్మచర్యము 2గార్హస్థ్యము 3వానప్రస్థము 4సన్యాసము}; ఆచార = ఆచారవ్యవహారములు; సమ్మత = అంగీకారయోగ్యమైన; ధర్మము = పద్ధతులు; ఎయ్యది = ఏది; **మానవులకునే** - మానవుల్ = నరుల {మానవులు - మనువువలన పుట్టినవారు, నరులు}; కున్ = కు; ఏ = ఎట్టి; ధర్మమున = ధర్మమునాచరించుటచే; **నరుండిద్ధ** - నరుండు = మానవుడు; ఇద్ధ = మేలైన; **విజ్ఞానము** - విజ్ఞానమున్ = విజ్ఞానమును; **భక్తియుఁబ్రాపించుఁబద్మజునకు** - భక్తియు = భక్తి; ప్రాపించున్ = పొందును; పద్మజున్ = బ్రహ్మదేవుని; కున్ = కి; **సాక్షాత్సుతుండవు** - సాక్షాత్ = స్వయముగ; సుతుండవు = కొడుకువు; **సర్వజ్ఞుఁడవు** - సర్వ = సర్వమును; అజ్ఞడవు = తెలిసినవాడవు; **నీకునెఱుఁగరానిది** - నీ = నీ; కున్ = కు; ఎఱుగ = తెలిసికొనుటకు; రానిది = అలవికానిది; **ధర్మమింత** - ధర్మము = సదాచారము; ఇంతన్ = కొంచముకూడ; లేదు = లేదు; **నారాయణపరాయణస్వాంతులనఘులు** - నారాయణ = విష్ణుని యందు; పరాయణ = తత్పరులైన; స్వాంతులు = మనసుగలవారు; అనఘులు = పుణ్యులు; శాంతులు = నిత్యశమసంపన్నులు; సదయులు = కరుణగలవారు; **సాధువృత్తి** - సాధువృత్తిన్ = సద్వర్తనమున.

7-408.1-ఆ.| మెఱయుచున్న = ప్రకాశించుచున్న; ఘనులు = గొప్పవారు; **మీవంటివారెద్ది** - మీ = మీ; వంటి = లాంటి; వారు = వారు; ఎద్ది = ఏదయితే; **పరమధర్మమనుచు** - పరమ = మేలైన; ధర్మము = స్వభావము; అనుచున్ = అనుచు;

భక్తిఁదలఁతురట్టి - భక్తిన్ = భక్తితో; తలతురు = భావించెదరో; అట్టి = అటువంటి; ధర్మరూపమఖిలంబునెఱిఁగింపు - ధర్మ = ధర్మముయొక్క; రూపము = రీతి; అఖిలంబున్ = అంతయును; ఎఱిగింపుము = తెలుపుము; వినఁగనిచ్ఛగలఁడు - వినగన్ = వినుటకు; ఇచ్ఛ = కోరిక; కలదు = కలిగినది; విమలచరిత - విమల = స్వచ్ఛమైన; చరిత = నడవడికగలవాడ.

7-409-వ.| అనిన - అనినన్ = అనగా; నారదుండు = నారదుడు; ధర్మరాజుంజూచి - ధర్మరాజున్ = ధర్మరాజును; చూచి = చూసి; దాక్షాయణి = మూర్తిదేవి {దాక్షాయణి - దక్షునికూతురు, మూర్తిదేవి}; యందు - అందున్ = అందు (ధర్మునకు); నిజాంశంబుననవతరించి - నిజ = తన; అంశంబునన్ = కళతోటి; అవతరించి = జనించి; భువనశోభనంబుకొఱకు - భువన = జగత్తునకు; శోభనంబు = మంగళము; కొఱకు = కోసము; బదరికాశ్రమంబునఁదపోనిరతుండయి - బదరిక = బదరిక యనెడి; ఆశ్రమంబుననన్ = ఆశ్రమములో; తపస్ = తపస్సునందు; నిరతుండు = లగ్నమైనచిత్తముగలవాడు; అయి = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; నారాయణునివలన - నారాయణుని = నారయణుడు అను ఋషి ; వలన = వలన; సనాతనంబగు - సనాతనంబు = శాశ్వతము, పురాతనము; అగు = అయిన; ధర్మంబు - ధర్మంబున్ = ధర్మము; వింటినది - వింటిని = వినియున్నాను; అది = దానిని; చెప్పెద - చెప్పెదన్ = చెప్పెదను; సకలవర్ణంబుల - సకల = అన్ని; వర్ణంబుల = కులముల; జనులకు - జనుల్ = వారి; కున్ = కి; సత్యంబును = సత్యమునందునిష్ట; దయయును నుపవాసాదితపంబును - దయ = కరుణ; ఉపవాస = నిరాహారవ్రతము; ఆది = మొదలగు; తపంబును = తపస్సులు; శౌచంబును = సదాచారము; సైరణయును = ఓరుపు; సదసద్వివేకంబును = మంచిచెడ్డల యెరుక; మనోనియమంబును - మనః = మనసును; నియమంబును = వశమునునుంచుకొనుట; బహిరింద్రియజయంబును - బహిరింద్రియ = వాక్పాణిపాదపాయూపస్థలను; జయంబును = లోబరచుకొనుట; హింసలేమియును - హింస = చంపుట, బాధించుట; లేమియును = లేకపోవుట; బ్రహ్మచర్యంబును = బ్రహ్మత్వమందలితలపు; దానంబును = దానమునిచ్చుట; యథోచితజపంబును - యథోచిత = దేశకాలములకు తగినట్లు; జపంబును = జపముచేయుట; సంతోషంబును = తృప్తి; మార్దవంబును = మృదుస్వభావము; సమదర్శనంబును = సర్వసమత్వభావనము {సమదర్శనము - సర్వభూతములను సమముగ చూచుట, ఆత్మీయ పరకీయ భ్రాంతిలేకుండుట }; మహాజనసేవయు - మహా = గొప్ప; జన = వారి; సేవయు = సేవించుట; గ్రామ్యంబులయిన - గ్రామ్యంబులు = తుచ్ఛములు; అయిన = ఐన; కోరికలు = కోరికలు; మానుటయు = వదలివేయుట; నిష్ఫలక్రియలు - నిష్ఫల = ప్రయోజనములేని; క్రియలు = పనులు; విడుచుటయు - విడుచుట = విడిచిపెట్టుట; మితభాషిత్వంబును - మిత = మితిమీరక, తక్కువగా; భాషిత్వంబును = మాట్లాడుట; దేహంబుగాని = దేహముకంటెవేరైన; తన్ను = తనస్వరూపమున; వెదకికొనుటయునన్నోదకంబులు - వెదకికొనుట = అన్వేషించుకొనుట; అన్న = ఆహారము; ఉదకంబులు = నీరు (పానీయములు); ప్రాణులకుంబంచియిచ్చుటయుఁబ్రాణులందు - ప్రాణుల్ = జీవుల; కున్ = కు; పంచియిచ్చుట = పంచిపెట్టుట; ప్రాణుల్ = జీవుల; అందున్ = ఎడల; దేవతాబుద్ధియునాత్మబుద్ధింజేయుటయు - దేవతా = దైవత్వముదర్శించెడి; బుద్ధి = భావన; ఆత్మబుద్ధిన్ = ఆత్మభావన, అబేధబుద్ధి; చేయుటయున్ = చేయుట; శ్రీనారాయణచరణస్మరణ - శ్రీ = శ్రీ; నారాయణ = హరి; చరణ = పాదములను;

స్మరణ = స్మరించుకొనుట; కీర్తన = సంకీర్తనము; శ్రవణ = తత్కథాశ్రవణము; **సేవార్చన** - సేవ = కైంకర్యము; అర్చన = పూజ; నమస్కార = నమస్కరించుట; **దాస్యాత్మసమర్పణ** - దాస్య = కొలచుట; ఆత్మసమర్పణ = తననుసమర్పించుకొనుట; **సఖ్యంబులనియెడి** - సఖ్యంబులు = చెలిమిచేయుట; అనియెడి = అనెడి; **త్రింశల్లక్షణంబులుగలుగవలయునందు** - త్రింశత్ = ముప్పది; లక్షణంబులున్ = లక్షణములు; కలుగవలయున్ = ఉండవలెను; అందున్ = వానిలో; **సత్కులాచారుండయి** - సత్ = మంచి; కుల = కులము; ఆచారుండు = ఆచారములుగలవాడు; అయి = అయ్యి; **మంత్రవంతంబులయిన** - మంత్రవంతంబులు = మంత్రపూతములు; అయిన = ఐన; **గర్భాదానాదిసంస్కారంబులవిచ్ఛిన్నంబులుగాఁగలవాఁడు** - గర్భాదానాదిసంస్కారంబుల్ = షోడశకర్మములు (16) {షోడశకర్మములు - 1గర్భాదానము 2పుంసవనము 3సీమంతము 4జాతకర్మము 5నామకరణము 6అన్నప్రాశనము 7చౌలము 8ఉపనయనము 9ప్రాజాపత్యము 10సౌమ్యము 11ఆగ్నేయము 12వైశ్వదేవము 13గోదానము 14సమావర్తము 15వివాహము 16అంత్యకర్మము}; అవిచ్ఛన్నంబు = ఎడతెగనివి; కాన్ = అగునట్లు; కలవాడు = చేయబడి యున్నవాడు; ద్విజుండు = బ్రాహ్మణుడు {ద్విజుడు - ద్వి (రెండు) జుడు (జన్మములు గలవాడు), బ్రాహ్మణుడు}; **ద్విజునకు** - ద్విజున్ = బ్రాహ్మణున; కున్ = కు; యజన = యజ్ఞముచేయుట; **యాజనాధ్యయనాధ్యాపన** - యాజన = యజ్ఞముచేయించుట; అద్యయన = వేదశాస్త్రములు చదువుట; అధ్యాపన = చదివించుట; **దానప్రతిగ్రహంబులను** - దాన = దానమునిచ్చుట; ప్రతిగ్రహంబులు = దానముతీసుకొనుటయనెడి; **షట్కర్మంబులు** - షట్కర్మంబులున్ = ఆరుకర్మలు; విహితంబులు = శాస్త్రముచే విధింపబడినవి; **రాజునకుఁబ్రతిగ్రహవ్యతిరిక్తంబులయిన** - రాజున్ = రాజున; కున్ = కు; ప్రతిగ్రహ = దానముపుచ్చుకొనుట; వ్యతిరిక్తంబులు = తప్పించి మిగిలినవి; అయిన = ఐన; **యజనాదికర్మంబులయిదునుబ్రజాపాలనంబును** - యజన = యజ్ఞముచేయుట; ఆది = మొదలగు; కర్మంబులు = కర్మలు; అయిదును = ఐదు (5); **బ్రాహ్మణులుగానివారివలన** - బ్రాహ్మణులుగాని = బ్రాహ్మణులుకానట్టి; వారి = జనుల; వలన = నుండి; **దండశుల్కాదులుగొనుటయు** - దండ = దండుగలు, శిక్షలు; శుల్క = సుంకములు, పన్నులు; ఆదులు = మొదలైనవి; కొనుట = తీసుకొనుట; **విహితకర్మంబులు** - విహిత = విధింపబడిన; కర్మంబులు = ధర్మములు; **వైశ్యునికిఁగృషివాణిజ్యగోరక్షణాది** - వైశ్యుని = వైశ్యుని; కిన్ = కి; కృషి = వ్యవసాయము; వాణిజ్య = వ్యాపారము; గోరక్షణ = పశుపాలన; ఆది = మొదలగు; కర్మంబులును = పనులు; **బ్రాహ్మణకులానుసరణంబులును** - బ్రాహ్మణకుల = బ్రాహ్మణకులమును; అనుసరణంబులును = అనుసరించుటలు; విహితంబులు = చేయదగినవి; **శూద్రునకు** - శూద్రున్ = శూద్రుని; కున్ = కి; ద్విజ = బ్రాహ్మణులను; **శుశ్రూషచేయవలయు** - శుశ్రూష = సేవించుట; చేయవలయు = చేయదగును.

7-410-సీ.| వినుము = వినుము; **కర్షణాదికవృత్తికంటెను** - కర్షణ = కర్షక {కర్షణవృత్తి - పొలము దున్ని జీవించెడి జీవిక , కర్షకవృత్తి}; ఆదిక = మొదలగు; వృత్తి = జీవికల; కంటెను = కంటె; మేలు = ఉత్తమము; యాచింపనొల్లని = ఒకరిని అడుగని; **యట్టివృత్తి** - అట్టి = అటువంటి; వృత్తి = జీవిక; **ప్రాప్తంబుగైకొని** - ప్రాప్తంబున్ = తనకు లభించినదానిని; కైకొని = తీసుకొని; **బ్రతుకుకంటెను** - బ్రతుకు = జీవించుట; కంటెను = కంటె; లెస్స = మంచిది; **యనుదినంబును** - అనుదినంబును =

ప్రతిదినము; **ధాన్యమడిగికొనుట** - ధాన్యము = ధాన్యమును; అడిగికొనుట = యాచించుట, ముష్టి; **యాయవారముకంటెనునధిక** - యాయవారము = ధాన్యపు ముష్టి; కంటెను = కంటె; అధిక = ఎక్కువ; **కళ్యాణంబు** - కల్యాణంబు = శ్రేయము; పఱిగయెన్నుల = కోసేసినచేలోరాలినయెన్నుల; **ధాన్యభక్షణంబు** - ధాన్య = ధాన్యముగింజలు; భక్షణంబు = తినుట; **శిలవృత్తికంటెను** - శిలవృత్తి = పరిగలేరుకొనెడి; **శ్రేయమాపణములబడ్డ** - శ్రేయము = మేలైనది; మాపణములన్ = అంగడులవద్ద; పడ్డ = పడిపోయిన; **గింజలుదిని** - గింజలు = గింజలు; తిని = తిని; **బ్రదుకుఁగనుట** - బ్రతుకుగనుట = జీవించుట.

7-410.1-ఆ.| **యెడరుచోట** - ఎడరుచోట = ఆపద సంభవించినప్పుడు; **నృపతికీనాల్గు** - నృపతి = రాజున; కిన్ = కు; ఈ = ఈ; నాల్గు = నాలుగు (4); **వృత్తులుఁదగుఁబ్రతిగ్రహంబుదగదు** - వృత్తులు = జీవికలు; తగు = తగినవే; ప్రతిగ్రహము = యాచన, తీసుకొనుట; తగదు = తగినదికాదు; **తలఁపనాపదవసరములనధముఁడెక్కువజాతి** - తలపన్ = తరచిచూసినచో; ఆపద = విపత్కర; అవసరములలో = సమయములో; అధముడు = తక్కువజాతివాడు; ఎక్కువజాతి = తనకంటెనెక్కువజాతివాని; **వృత్తినున్న** - వృత్తిన్ = జీవికలో; ఉన్నన్ = అవలంబించినను; **దోషవిధముగాదు** - దోష = తప్పు; విధము = పద్ధతి; కాదు = కాదు.

7-411-వ.| వినుము = వినుము; **శిలవృత్తియునుంఛవృత్తియు** - శిల = రాలినగంజలేరికొను; వృత్తియున్ = జీవిక; ఉంఛ = పరిగలేరుకొను; వృత్తియున్ = జీవికలు; **ఋతమనియునయాచితవృత్తి** - ఋతము = ఋతము, సత్యము; అనియున్ = అని; అయాచిత = ఒకరినడుగకజీవించు; వృత్తి = జీవిక; **యమృతమనియు** - అమృతము = అమృతము, చావులేనిది; అనియున్ = అని; **యాచ్నావృత్తి** - యాచ్న = ముష్టెత్తుకొను; వృత్తి = జీవిక; **మృతమనియుఁగర్షకవృత్తి** - మృతము = మృతము,చావుతోతుల్యము; అనియున్ = అని; కర్షక = పొలము దున్నుకొను; వృత్తి = జీవిక; **ప్రమృతమనియునెన్నుదురు** - ప్రమృతము = ప్రమృతము,నాతినింద్యము; అనియున్ = అని; ఎన్నుదురు = గణించుదురు; అట్టి = అటువంటి; **వృత్తులెఱింగి** - వృత్తులు = జీవికలు; ఎఱింగి = తెలిసి; జీవించుట = బ్రతుకుట; మేలు = మంచిది; వాణిజ్యంబు = వర్తకము; **సత్యానృతమనియు** - సత్యానృతము = సత్యము యనృతము; అనియున్ = అని; శ్వవృత్తి = సేవ, కొలువు; **నీచసేవయనియుఁబలుకుదురు** - నీచ = నీచమైన; సేవ = కొలచుట; అనియున్ = అని; పలుకుదురు = చెప్పుదురు; **సర్వవేదమయుండు** - సర్వ = ఎల్ల; వేద = వేదముల; మయుండు = స్వరూపము; **బ్రాహ్మణుండు** - బ్రాహ్మణుడు = బ్రాహ్మణుడు; **సర్వదేవ** - సర్వ = ఎల్ల; దేవ = దేవతల; మయుండు = స్వరూపము; **క్షత్రియుండు** - క్షత్రియుడు = రాజు; **బ్రాహ్మణక్షత్రియులకు** - బ్రాహ్మణ = బ్రాహ్మణుల; క్షత్రియుల = రాజుల; కున్ = కు; **నీచసేవనంబు** - నీచ = హీనుని; సేవనంబు = కొలచుట; **కర్తవ్యంబుగాదు** - కర్తవ్యంబు = చేయదగినది; కాదు = కాదు.

7-412-క.| **దమమును** - దమము = బాహ్యేంద్రియనిగ్రహము; **శౌచముఁదపమును** - శౌచము = శుచిత్వము; తపమును = తపస్సు; శమమును = అంతరింద్రియనిగ్రహము; **మార్దవముఁగృపయు** - మార్దవమున్ = సౌమ్యత;

కృపయున్ = దయ; **సత్యజ్ఞాన** - సత్య = నిజము; జ్ఞాన = జ్ఞానము; క్షమలును = ఓర్పులు; **హరిభక్తియు** - హరిభక్తి = విష్ణుభక్తి; హర్షము = సంతోషము; **నిజలక్షణములగ్రజాతికినధిపా** - నిజ = స్వాభావికమైన; లక్షణములు = లక్షణములు; అగ్రజాతి = ఉత్తమకులము,బ్రాహ్మణుల; కిన్ = కు; అధిపా = రాజా.

7-413-ఉ.| శౌర్యము = మగటిమి; **దానశీలముఁబ్రసాదమునాత్మజయంబుఁదేజమున్** - దాన = దానముఇచ్చెడి; శీలమున్ = స్వభావము; ప్రసాదమున్ = ప్రసన్నత {ప్రసాదము - కోపాదులు లేక సౌమ్యతతో యుండుట , ప్రసన్నత}; ఆత్మజయమున్ = మనోనిగ్రహము; తేజమున్ = ప్రకాశము; ధైర్యము = దిట్టదనము; **దేవభక్తియును** - దేవ = దేవతల యెడ; భక్తియును = భక్తి; **ధర్మమునర్థముఁగామమున్** - ధర్మమున్ = మంచినడవడి, ధర్మనిష్ఠ; అర్థమున్ = ప్రయోజనము,అర్థసంపాదన; కామమున్ = ఇచ్ఛ; **బుధాచార్యముకుందసేవలును** - బుధా = జ్ఞానుల; ఆచార్య = గురువుల; ముకుంద = నారాయణుల {ముకుందుడు - మోక్షమునిచ్చువాడు, విష్ణువు}; సేవలును = సేవించుటలు; **సత్కృతియుంబరితోషణంబు** - సత్కృతియున్ = మంచిపనులుచేయుట; పరితోషణంబున్ = సంతోషపరచుట; సద్వీర్యము = న్యాయమైనపరాక్రమము; **రక్షణంబుఁబృథివీవరశేఖర** - రక్షణంబున్ = శిష్టపాలనము; పృథివీవరశేఖర = మహారాజా {పృథివీవరశేఖర - పృథివి (భూమి)కి వరుడు రాజు వారిలో శేఖరుడు (శ్రేష్ఠుడు) , మహారాజు}; **రాజచిహ్నముల్** - రాజ = రాచవానికి; చిహ్నములు = ఉండదగిన లక్షణములు.

7-414-క.| **ధర్మార్థకామవాంఛయు** - ధర్మ = ధర్మము, న్యాయము; అర్థ = అర్థము, సంపాదన; కామ = కామము, ఇచ్ఛ; వాంఛయున్ = కోరుట; **నిర్మలగురుదేవవిప్రనివహార్చనముల్** - నిర్మల = స్వచ్ఛమైన; గురు = గురువులను; దేవ = దేవతలను; విప్ర = బ్రాహ్మణులను; నివహ = సమూహమును; అర్చనములు = పూజించుటలు; **నిర్మదభావముఁబ్రమదము** - నిర్మదభావము = గర్వములేకుండుట; ప్రమదము = సంతోషము; శర్మకరత్వమును = సంతోషపెట్టుట; **వైశ్యజనలక్షణముల్** - వైశ్య = కోమటులైన; జన = వారి; లక్షణముల్ = లక్షణములు.

7-415-ఉ.| **స్తేయములేనివృత్తియు** - స్తేయము = దొంగతనము; లేని = లేని; వృత్తియున్ = జీవిక; **శుచిత్వము** - శుచిత్వమున్ = పరిశుద్ధత; సన్నుతియున్ = స్తుతించుట; **నిజేశులన్** - నిజ = తన; ఈశులన్ = యజమానులను; మాయలు = మోసములు, టక్కులు; లేక = లేకుండగ; **డాయుటయు** - డాయుటయున్ = చేరుట; **మంత్రముచెప్పక** - మంత్రము = మంత్రము; చెప్పక = చెప్పకుండగ; పంచయజ్ఞముల్ = పంచయజ్ఞములు {పంచయజ్ఞములు - 1బ్రహ్మ 2పితృ 3దేవ 4భూత 5మనుష్యయజ్ఞములు}; చేయుటయున్ = చేయుట; **ధరామరుల** - ధరామరులన్ = బ్రాహ్మణులను {ధరామరులు - ధర (భూమి)కి అమరులు (దేవతలు) , బ్రాహ్మణులు}; **సేవయు** - సేవయున్ = కొలచుట; **గోవులరక్షణంబునన్యాయములేమియున్మనుజనాథ** - గోవులన్ = పశువులను; రక్షణంబున్ = కాచుట; అన్యాయము = అధర్మము; లేమియున్ = లేకపోవుట; మనుజనాథ = రాజా; **యెఱుంగుముశూద్రధర్మముల్** - యెఱుంగుము = (అని)తెలియుము; శూద్ర = శూద్రుని యొక్క; ధర్మముల్ = లక్షణములు.

7-416-సీ.| **నిలయము** - నిలయమున్ = ఇంటినందుండుట; పాటించి = ధరించి; **నిర్మలదేహ** - నిర్మల = శుచిత్వముగల; దేహ = దేహముగలామె; **యై** - ఐ = అయ్యి; **శృంగారమేప్రొద్దుఁజేయవలయు** - శృంగారము = అలంకారము; ఏప్రొద్దున్ = ఎల్లప్పుడు; చేయవలయు = చేసికొనవలెను; **సత్యప్రియాలాపచతురయై** - సత్యము = బొంకులేని; ప్రియ = ప్రియకరమైన; ఆలాప = మాటలాడుటయందు; చతుర = నేరుపుగలది; ఐ = అయ్యి; ప్రాణేశు = భర్త యొక్క; చిత్తంబు = మనసు; **ప్రేమ** - ప్రేమన్ = ప్రేమతో; రంజింపవలయు = సంతసిల్లజేయవలెను; దాక్షిణ్య = మర్యాద, ఓపిక; సంతోష = తృప్తి; **ధర్మమేధాదుల** - ధర్మ = న్యాయము; మేధ = తెలివి; ఆదులన్ = మున్నగువానిచే; **దైవతమని** - దైవతము = దేవుడు; అని = అని; **ప్రియుఁదలఁపవలయు** - ప్రియున్ = భర్తను; తలపవలయున్ = భావింపవలెను; **నాథుఁడేపద్ధతి** - నాథుడు = భర్త; ఏ = ఎట్టి; పద్ధతిన్ = విధముగా; **నడచునా** - నడచున్ = మెలగునో; ఆ = అట్టి; **పద్ధతి** - పద్ధతిని = విధముగా; నడచి = చరించి; **తద్బంధుల** - తత్ = అతని; బంధులన్ = బంధువులతో; **నడపవలయు** - నడపవలయున్ = వర్తింపవలెను.

7-416.1-ఆ.| **మార్దవమునఁబతికి** - మార్దవమునన్ = సౌమ్యతతో; పతికి = భర్తకు; మజ్జన = స్నానము; **భోజన** - భోజన = భోజనము; శయన = పడక; పాన = పానీయసేవన; రతులు = సంభోగములను; **జరపవలయు** - జరపవలయున్ = ఆచరించవలెను; **విభుఁడు** - విభుడు = భర్త; **పతితుఁడైన** - పతితుడు = భ్రష్టుడు; ఐన = అయిన; **వెలఁది** - వెలది = స్త్రీ {వెలది - వెలది (నిర్మలము)గలామె , స్త్రీ}; పాతివ్రత్య = పతివ్రతాధర్మమముయొక్క {పతివ్రత -పతియేదైవముగాగల యామె}; **మహిమఁబుణ్యఁజేసి** - మహిమన్ = ప్రభావముతో; పుణ్యన్ = శుద్ధునిగా; చేసి = చేసి; మనుపవలయు = రక్షింపవలెను.

7-417-క.| **తరుణిదన** - తరుణి = స్త్రీ {తరుణి - కన్యావస్థదాటినామె, స్త్రీ}; తన = తనయొక్క; **ప్రాణవల్లభు** - ప్రాణవల్లభున్ = భర్తను {ప్రాణవల్లభుడు - ప్రాణముతో సమానమైన వల్లభుడు(ప్రియుడు ఇష్టముగలవాడు) , భర్త}; **హరిభావముగా** - హరి = విష్ణునిగా; భావముగా = తలపుతో; భజించి = కొలచి; **యతఁడున్** - అతడును = అతడు; తానున్ = తను; **సిరికైవడి** - సిరి = లక్ష్మీదేవి; కైవడి = వలె; వర్తించును = తిరుగును; **హరిలోకమునందు** - హరిలోకమున్ = వైకుంఠము; అందున్ = లో; **సంతతానందమునన్** - సంతత = శాశ్వతమైన; ఆనందమునన్ = ఆనందముతో.

7-418-క.| **ఉపవాసంబులు** - ఉపవాసంబులున్ = నిరాహారదీక్షలు; **వ్రతములుదపములు** - వ్రతములున్ = నోములు; తపములున్ = తపస్సులు; **వేయేల** - వేయు = పెక్కు; ఏల = ఎందుకు; భర్త = భర్త; **దైవతమని** - దైవతము = దేవుడు; అని = అని; **నిష్కపటతఁగొల్చిన** - నిష్కపటతన్ = కపటములేనివిధముగ; కొలిచిన = సేవించినచో; **సాధ్వికి** - సాధ్వి = పతివ్రత; కిన్ = కి; నృపవర = మహారాజా {నృపవర - నృప (రాజు)లలో వర (శ్రేష్ఠుడు), మహారాజు}; దుర్లభము = పొందరానిది; లేదు = లేదు; **నిఖిలజగములన్** - నిఖిల = సమస్తమైన; జగములన్ = లోకములందు.

7-419-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **సంకరజాతులయిన** - సంకరజాతులు = సంకరజాతులు {సంకరజాతులు - అసమాన స్త్రీపురుషులవలన కలిగిన జాతులు }; అయిన = ఐన; రజక = చాకలి, బట్టలుతుకువారు; చర్మకారక =

మాదిగ,చెప్పులుకుట్టువారు; నట = నట్టువ, వేశ్యలకాటనేర్పు వారు; బురడ = మేదర, బుట్టలల్లువారు; కైవర్తక = చేపలుపట్టువారు, జాలరి; మ్లేచ్ఛ = యవన; **భిల్లులనునంత్యజాతులేడ్వురకునుజండాల** - భిల్లులు = కొండజాతివారు; అను = అనెడి; అంత్యజాతులు = నీచజాతులు; ఏడ్వుర = ఏడుగుర; కునున్ = కు; చండాల = మాల; పుల్కస = బోయలలోనొకతెగ; మాతంగ = మాలలోనొకతెగ; **జాతులకునునాయా** - జాతుల్ = జాతుల; కునున్ = కు; ఆయా = వారివారి; **కులాగతంబులైన** - కుల = కులములకు; ఆగతంబులు = వంశానుగతముగవచ్చినవి; ఐన = అయిన; **వృత్తులఁజౌర్య** - వృత్తులన్ = జీవికలను; చౌర్య = దొంగతనము; **హింసాదులు** - హింస = చంపుట; ఆదులు = మున్నగునవి; వర్జించి = వదలివేసి; **సంచరింపవలయు** - సంచరింపవలయున్ = వర్తింపవలెను; **మానవులకుఁబ్రతియుగంబున** - మానవుల్ = నరుల; కున్ = కు; ప్రతి = ప్రతియొక్క; యుగంబునన్ = యుగమునందు; **నైసర్గికంబులైన** - నైసర్గికంబులు = స్వభావమునగలిగెడివి; ఐన = అయిన; ధర్మంబులు = ధర్మములు; రెండు = పర అపర రెండు ; **లోకంబులందును** - లోకంబుల్ = లోకముల; అందును = లోను; **సుఖకరంబులని** - సుఖ = మేలు; కరంబులు = చేకూర్చునవి; అని = అని; **వేదవిదులైన** - వేదవిదులు = వేదములనెరిగినవారు; **పెద్దలు** - పెద్దలు = జ్ఞానులు; చెప్పుదురు = చెప్పుతుంటారు; **కారుకారున** - కారుకారునన్ = ప్రతివర్షాకాలమునందు; దున్నెడు = దున్నుచున్న; క్షేత్రంబు = పొలము; లావు = బలము; **చెడునందుజల్లిన** - చెడున్ = చెడిపోవును; అందున్ = దానిలో; చల్లిన = చల్లినట్టి; బీజంబులు = విత్తనములు; **నిస్తేజంబులై** - నిస్తేజంబులు = తేజస్సులేనివి; ఐ = అయ్యి; **యుండి** - ఉండి = ఉండిపోయి; **లెస్సగనంకురింపవు** - లెస్సగన్ = సరిగా; అంకురింపవు = మొలవవు; **నిరంతంరఘృతధారావర్షంబున** - నిరంతర = ఎడతెగని; ఘృత = నేతి; ధారా = ధారల; వర్షంబునన్ = కుమ్మరించుటవలన; **దహనునకు** - దహనున్ = అగ్ని; కున్ = కి; దాహకత్వంబు = కాల్చెడిశక్తి; లేక = ఉండక; **శాంతింజెందునందు** - శాంతిన్ = చల్లారిపోవుట; చెందున్ = పొందును; అందు = దానిలో; **వేల్చిన** - వ్రేల్చిన = హోమముచేసిన; **హవ్యంబులు** - హవ్యంబులున్ = వస్తువులు; ఫలింపవు = ఫలించవు; **తద్విధంబుననవరతకామానుసంధానంబునఁగామోన్ముఖంబైన** - తత్ = ఆ; విధంబునన్ = లాగుననే; అనవరత = నిరంతర; కామ = కామములను, ఇచ్చలను; అనుసంధానంబునన్ = అనుభవించుటవలన; కామ = కామములందు; ఉన్ముఖంబు = కోరునది; ఐన = అయిన; చిత్తంబు = మనసు; **కామంబులందనిసి** - కామంబులన్ = కామములయెడ; తనిసి = తృప్తిచెంది; **నిష్కామంబై** - నిష్కామంబు = కోరికలేనిది; ఐ = అయ్యి; **విరక్తినొందుంగావున** - విరక్తిన్ = రాగములేకపోవుటను; ఒందున్ = పొందును; కావునన్ = కనుక; **సత్త్వస్వభావంబుతోడనెప్పుడుఁదప్పక** - సత్త్వ = సాత్విక; స్వభావంబు = లక్షణముల; తోడన్ = తోటి; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; తప్పక = తొలగక; **నిజవంశానుగతవిహితధర్మంబున** - నిజ = తన; వంశ = కులమునకు; అనుగత = అనుక్రమముగా; విహిత = విధింపబడిన; ధర్మంబున = ధర్మములందు; వర్తించు = నడచెడి; నరుండు = మానవుడు; మెల్లన = నెమ్మదిగా; **స్వాభావికకర్మపరత్వంబు** - స్వాభావిక = పుట్టుకతోవచ్చిన; కర్మ = కర్మలందు; పరత్వంబు = లగ్నమగుట; విడిచి = వదలివేసి; **ముక్తినొందు** - ముక్తిన్ = మోక్షమును {ముక్తి -సంసారబంధములనుండివిడుదల}; ఒందున్ = పొందును; జాతి = పుట్టుక; **మాత్రంబునఁబురుషునికి** - మాత్రంబునన్ = చేతనే; పురుషుని = మానవున; కిన్ = కు; వర్ణంబు =

చాతుర్వర్ణములలోనిది {చాతుర్వర్ణములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్రవర్ణములు నాలుగు}; నిర్దేశింపంబనిలేదు - నిర్దేశింపన్ = నిర్ణయించవలసిన; పని = అవుసరము; లేదు = లేదు; శమ = అంతరింద్రియనిగ్రహము; దమాది - దమ = బహిరింద్రియనిగ్రహము; ఆది = మొదలగు; వర్ణలక్షణ - వర్ణ = వర్ణముల; లక్షణ = లక్షణములను; వ్యవహారంబులఁగనవలయునని - వ్యవహారంబులన్ = నడవడికలను; కనవలయును = చూడవలెను; అని = అని; మఱియు - మఱియున్ = ఇంకను; నారదుండిట్లనియె - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-420-క.| క్రమమున - క్రమమునన్ = వరుసగా; వర్ణంబుల - వర్ణంబులన్ = బ్రాహ్మణాది జాతుల ; చిహ్నములెల్లనుజెప్పఁబడియెనాశ్రమముల - చిహ్నములు = లక్షణములు; ఎల్లను = సర్వమును; చెప్పబడియెన్ = చెప్పబడినవి; ఆశ్రమముల = ఆశ్రమములయొక్క; ధర్మములెఱిఁగించెదనన్నియు - ధర్మముల్ = ధర్మములను; ఎఱిగించెదన్ = తెలిపెదను; అన్నియున్ = సమస్తమును; సమదాహితహృదయశూల - సమద = పొగరుపట్టిన; అహిత = శత్రువుల; హృదయ = హృదయములకు; శూల = శూలమైనవాడా; సదమలశీలా - సత్ = మంచి; అమల = స్వచ్ఛమైన; శీలా = స్వభావముగలవాడా.

7-421-వ.| వినుము = వినుము; బ్రహ్మచారి = బ్రహ్మచర్యాశ్రమస్థుడు; మౌంజీకౌపీనయజ్ఞోపవీతకృష్ణాజిన - మౌంజి = ముంజి {మౌంజి - మూడుపేటలముంజి దర్భల (గడ్డి) మొలతాడు ముంజి}; కౌపీనము = గోచి; యజ్ఞోపవీత = జందెము; కృష్ణ = జింక; అజిన = తోలు,చర్మము; పాలాశదండ - పాలాశ = మోదుగ; దండ = దండము {దండము - జపతపాదులందు చేతిని ఆనించుకొనెడి పైన చిన్న అడ్డకర్ర యుండెడి కర్ర}; కమండలుధరుండును - కమండలున్ = కమండలములు; ధరుండును = ధరించెడివాడును; సంస్కారహీనశిరోరుహుండును - సంస్కార = చక్కచేయబడుట; లేని = లేనట్టి; శిరోరుహుండును = శిరోజములుగలవాడు {శిరోరుహములు - శిరస్సున ఉరుహములు పుట్టునవి, శిరోజములు, తలవెంట్రుకలు}; దర్భహస్తుండును - దర్భ = దర్భలు; హస్తుండును = చేతిలోగలవాడు; శీలప్రశస్తుండును - శీల = మంచినడవడికచేత; ప్రశస్తుండును = ప్రసిద్ధుడు; మౌనియునై - మౌనియును = మౌనముగానుండువాడును; ఐ = అయ్యి; త్రిసంధ్యంబును - త్రిసంధ్యలు = మూడు ( 3) సంధ్యలందు {త్రిసంధ్యలు - త్రి (మూడు , ఉదయ మద్యాహ్న సాయంకాల) సంధ్యలు }; బ్రహ్మగాయత్రి = బ్రహ్మరూపమైన గాయత్రిని; జపియించుచు - జపియించుచున్ = జపించుచు; సాయంప్రాతరవసరంబులునర్క - సాయం = సాయంత్రము; ప్రాతః = ఉదయపు; అవసరంబులు = సమయములలో; అర్క = సూర్యుని; పావకగురుదేవతోపాసనంబులు - పావక = అగ్నిని; గురు = గురువులను; దేవతల = దైవముల; ఉపాసనంబులు = ఉపాసించుటలు, కొలచుట; చేయుచు = ఆచరించుచు; గురుమందిరంబునకుంజని - గురు = ఉపాధ్యాయుని; మందిరంబునన్ = ఇంటి; కున్ = కు; చని = వెళ్ళి; దాసుని = సేవకుని; చందంబున - చందంబునన్ = విధముగ; భక్తివినయసౌమనస్యంబులుగలిగి - భక్తి = భక్తి; వినయ = అణకువ; సౌమనస్యంబులు = చిత్తనైర్మల్యములు; కలిగి =

ఉండి; **వేదంబు** - వేదంబున్ = వేదములను; **చదువుచునధ్యయనోపక్రమావసానంబుల** - చదువుచున్ = పఠించుచు; అధ్యయన = అధ్యయనముచేయుటకు; ఉపక్రమ = మొదలిడునప్పుడు; అవసానంబులన్ = చాలించునప్పుడు; **గురుచరణంబులకు** - గురు = గురువుయొక్క; చరణంబుల్ = కాళ్ళు; కున్ = కు; **నమస్కరించుచు** - నమస్కరించుచన్ = నమస్కారముచేయుచు; **రేపుమాపును** - రేపుమాపునున్ = ప్రతిదినము; **విహితగృహంబుల** - విహిత = విధాయకమైన; గృహంబులన్ = ఇండ్లలో; **భిక్షించి** - బిక్షించి = యాయవారమెత్తి; **భైక్ష్యంబు** - భైక్ష్యంబు = బిక్షగావచ్చినాహారాదులను; **గురువునకు** - గురువున్ = గురువున; కున్ = కు; నివేదించి = చూపి; **యనుజ్ఞగొని** - అనుజ్ఞన్ = అనుమతి; కొని = తీసుకొని; **మితభోజనంబు** - మితి = పరిమితముగ; భోజనంబు = ఆహారము తినుట; **కావించుచునర్హకాలంబులనుపవసించుచునంగనలందునంగనాసక్తులందుంబ్రయోజనమాత్ర** - కావించుచున్ = చేయుచు; అర్హ = తగిన; కాలంబులన్ = దినములలో; ఉపవసించుచున్ = ఉపవాసముండుచు; అంగనల్ = స్త్రీల; అందున్ = తోలు,చర్మము; అంగనాసక్తులన్ = కామినుల యెడ; ప్రయోజన = అవసరార్థము; మాత్ర = అయినంతవరకే; **భాషణంబులొనర్చుచు** - భాషణంబుల్ = సంభాషణలు; ఒనర్చుచున్ = చేయుచు; గురు = గురువు యొక్క; **పరాంగనలవలననభ్యంగ** - పర = ఇతరుల; అంగనల = స్త్రీల; వలన = చేత; అభ్యంగన = తలస్నానము; **కేశప్రసాధన** - కేశ = తల; ప్రసాధన = దువ్వించుకొనుట; **శరీరమర్దన** - శరీర = ఒడలు; మర్దన = నలుగుపెట్టించుకొనుట; మజ్జన = స్నానముచేయించుకొనుట; రహస్య = ఒంటరిగా; **యోగంబులు** - యోగంబులున్ = కలియుటలు; **వర్జించుచు** - వర్జించుచున్ = విడిచిపెట్టి; **గృహంబుననుండక** - గృహంబునన్ = ఇంటిలో; ఉండక = ఉండకుండగ; **జితేంద్రియత్వంబున** - జితేంద్రియత్వంబునన్ = ఇంద్రియజయముతో; **సత్యభాషణుండయి** - సత్య = సత్యముమాత్రమే; భాషణుండు = మాట్లాడువాడు; అయి = అయ్యి; సంచరింపవలయు = నడుచుకొనవలెను.

7-422-ఆ.| **పొలఁతి** - పొలతి = స్త్రీ; దావవహ్ని = కార్చిచ్చు; **పురుషుఁడాజ్యఘటంబు** - పురుషుడు = మగవాడు; ఆజ్య = నేతి; ఘటము = కుండ; **కరఁగకుండరాదు** - కరగక = కరిగిపోకుండగ; ఉండ = ఉండుట; రాదు = శక్యముకాదు; కదిసెనేని = దగ్గరకుచేరెనచో; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; **యైనఁగూఁతుఁబట్టకమానఁడు** - ఐనన్ = అయినను; కూతున్ = పుత్రికను; పట్టక = పట్టుకొనక; మానడు = వదలడు; **వడుగుకింతిపొత్తు** - వడుగు = బ్రహ్మచారి; కిన్ = కి; ఇంతి = స్త్రీలతో; పొత్తు = సాంగత్యము; వలదు = వద్దే; వలదు = వద్దు.

7-423-వ.| వినుము = వినుము; **స్వరూపసాక్షాత్కారంబున** - స్వరూప = ఆత్మ; సాక్షాత్కారంబునన్ = ఎరుకవలన; దేహి = జీవుడు; **బహిరింద్రియాదికంబయిన** - బహిరింద్రియ = బాహ్యేంద్రియములు; ఆదికంబు = మున్నగునవి; అయిన = ఐన; **యింతయునాభాసమాత్రంబుగా** - ఇంతయున్ = ఇదంతా; ఆభాస = లేనిది యున్నట్లనిపించుట; మాత్రంబు = మాత్రమే; కాన్ = అయినట్లు; నిశ్చయించి = నిశ్చయముగాతెలిసికొని; **యెందాఁక** - ఎందాక = ఎంతవరకు; జీవుండు = జీవుడు; **స్వతంత్రుఁడయిన** - స్వతంత్రుడు = దేనికిలొంగనివాడు; అయిన = ఐన; **యీశ్వరుండుగాకుండునంతదడవు**

**నంగనయిది** - ఈశ్వరుండు = ఈశ్వరుడు; కాకుండున్ = కాడో; అంతతడవు = అందాక; అంగన = స్త్రీ; ఇది = ఈమె; **పురుషుండనేననియెడి** - పురుషుండన్ = పురుషుడను; నేన్ = నేను; అనియెడి = అనెడి; భేదబుద్ధి = భేదముచూసెడిబుద్ధి; మానుట = వీడుట; **కర్తవ్యంబుగాదు** - కర్తవ్యంబు = చేయదగినది; కాదు = కాదు; బ్రహ్మచారి = బ్రహ్మచార్యాశ్రమస్థుడు; యతి = సన్యాసాశ్రమస్థుడు; **గృహస్థులందెవ్వఁడైనఁజిత్తంబు** - గృహస్థుల = గృహస్థాశ్రమస్థుల; అందున్ = లో; ఎవ్వండైనన్ = ఏవరైనాసరే; చిత్తంబు = మనసు; **పరిపక్వంబుగాక** - పరిపక్వంబు = పరిణతచెందినది; కాక = కాకుండగ; **యద్వైతానుసంధానంబుజేసిన** - అద్వైత = స్త్రీపురుషాది యభేదమును; అనుసంధానంబు = భావనము; చేసినన్ = చేసినచో; **మూఢుండగుంగావున** - మూఢుండు = మందబుద్ధిగలవాడు; అగున్ = అగును; కావునన్ = కనుక; **రహస్యంబునఁబుత్రికనైనండాయకుండవలయు** - రహస్యంబునన్ = ఒంటరిగా; పుత్రికన్ = కూతురుని; ఐనన్ = అయినను; డాయక = సమీపించక; ఉండవలయు = ఉండవలెను.

7-424-చ.| శిరమున = తలయందు; **మేన** - మేనన్ = శరీరమునందు; **సంస్కృతులు** - సంస్కృతులున్ = అభ్యంగనాదిసంస్కారములు; చేయక = చేయకుండగ; **చందనభూషణాద్యలంకరణములెల్ల** - చందన = గంధధారణ; భూషణ = సొమ్ములు; ఆది = మొదలగు; అలంకరణములు = అలంకారములు; ఎల్లన్ = అన్నిటిని; మాని = విడిచిపెట్టి; **ఋతుకాలములన్** - ఋతు = ఋతముగల, అనువగు; కాలమునన్ = సమయమునందే; **నిజభార్యఁబొందుచుం దరుణులజూడఁబాఱక** - నిజ = తన; భార్యన్ = భార్యను; పొందుచున్ = కలియుచు; తరుణులన్ = ఇతరయౌవనవతులను; చూడబాఱక = మోహపడక; **ధృతవ్రతుఁడై** - ధృత = గట్టి; వ్రతుడు = నిష్టగలవాడు; ఐ = అయ్యి; **మధుమాంసవర్జియై** - మధు = మద్యము మొదలగునవి ; మాంస = మాంసాహారములను; వర్జి = విడిచిపెట్టినవాడు; ఐ = అయ్యి; **గురుతరవృత్తితో** - గురుతరవృత్తి = పెద్దరికము; తోన్ = తోటి; **మెలఁగు** - మెలగు = ప్రవర్తించెడి; **కోవిదుఁడొక్క** - కోవిదుడు = పండితుడు; ఒక్క = గొప్ప; గృహస్థు = కాపురస్థుడు; **భూవరా** - భూవర = రాజా.

7-425-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; ద్విజుండు = బ్రాహ్మణుడు {ద్విజుడు - ద్వి (రెండు) జుడు (జన్మలుగలవాడు), విప్రుడు}; **గృహస్థుండై** - గృహస్థుండు = గృహస్థుడు; ఐ = అయ్యి; **గురువువలననుపనిషదంగసహితంబైన** - గురువు = గురువు; వలనన్ = ద్వారా; ఉపనిషత్ = ఉపనిషత్తులు; అంగ = షడంగముల {షడంగములు - 1శిక్ష 2వ్యాకరణ 3ఛందము 4నిరుక్తము 5జ్యోతిషము 6కల్పము}; సహితంబు = కూడినది; ఐన = అయిన; **వేదత్రయంబునుబఠియించి** - వేదత్రయంబునున్ = వేదములుమూటిని (3) {వేదత్రయము - 1ఋగ్వేదము 2యజుర్వేదము 3సామవేదము}; పఠియించి = చదివి; **నిజాధికారానుసారంబుగనర్థవిచారంబుజేసి** - నిజ = తన; అధికార = అర్హతకు, యోగ్యతకు; అనుసారంబుగన్ = తగినట్లు; అర్థ = భావమును; విచారంబు = చర్చించుకొనుట; చేసి = చేసి; తన = తన; **బలంబుకొలంది** - బలంబు = సామర్థ్యము; కొలంది = ప్రకారము; **గురువులకునభీష్టంబులొసంగి** - గురువుల్ = గురువుల; కున్ = కు; అభీష్టంబులు = కోరినవి; ఒసంగి = ఇచ్చి; **గృహంబుననొండె** - గృహంబునన్ = ఇంటియందు; ఒండెన్ = కాని; **వనంబుననొండె** -

వనంబునన్ = అడవియందు; ఒండెన్ = కాని; **నైష్ఠికత్వంబునాశ్రయించి** - నైష్ఠికత్వంబున్ = నియమములనుచి ధరించి; ఆశ్రయించి = పూని; **యొండెబ్రాణులతోడ** - ఒండెన్ = కాని; ప్రాణుల = జీవుల; తోడన్ = తోటి; **జీవించుచు** - జీవించుచున్ = బతుకుచుచు; **గురువునందునగ్ని** - గురువున్ = గురువు; అందున్ = ఎడల; అగ్ని = అగ్ని; **యందునాత్మ** - అందున్ = ఎడల; ఆత్మ = తన; **యందు** - అందున్ = ఎడల; **సర్వభూతంబులందునచ్యుతదర్శనంబుజేయుచునింద్రియవ్యసనాది** - సర్వ = సమస్తమైన; భూతంబుల్ = జీవుల; అందున్ = ఎడల; అచ్యుత = విష్ణుమూర్తిని; దర్శనంబు = చూచుట; చేయుచున్ = చేయుచు; ఇంద్రియవ్యసన = విషయాసక్తి; ఆదిన్ = మొదలగువాని యందు; **మగ్నుండుగాక** - మగ్నుండు = మునిగినవాడు; కాక = కాకుండగ; **యెఱుకగలిగి** - ఎఱుక = వివేకము; కలిగి = తోనుండి; **వర్తించుచు** - వర్తించుచున్ = మెలగుచు; **పరబ్రహ్మంబునొందు** - పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మస్వరూపమును; ఒందున్ = పొందును.

7-426-క.| వినుము = వినుము; **వనప్రస్థునకున్** - వనప్రస్థున్ = వానప్రస్థున; కున్ = కు; **మునికథితములైన** - ముని = మునులచే; కథితములు = చెప్పబడినవి; ఐన = అయిన; **నియమములుగలవాచొప్పున** - నియమములు = నియమనిష్టలు; కలవు = ఉన్నవో; ఆచొప్పున = ఆలాగున; **వనగతుఁడై** - వనన్ = అడవియందు; గతుడు = చేరినవాడు; ఐ = అయ్యి; **మెలఁగెడి** - మెలగెడి = వర్తించెడి; **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడు; **మహర్లోకమునకు** - మహర్లోకమున్ = మహర్లోకమున; కున్ = కు; గమనించు = పోవును; నృపా = రాజా {నృపా - నృ (నరులను) పా (పాలించువాడు) రాజు}.

7-427-వ.| **అటమీఁద** - అటమీద = ఆ తరువాత; **గృహస్థాశ్రమంబు** - గృహస్థాశ్రమంబున్ = సాంసారికమార్గమును; విడిచి = వదలిపేసి; **వనంబునకుంజని** - వనంబున్ = అడవి; కున్ = కి; చని = వెళ్ళి; దున్నక = దున్నకుండగనే; **పండెడినీవారాదికంబులగ్నిపక్వంబుజేసి** - పండెడి = పంటనిచ్చెడి; నీవార = తృణధాన్యములు; ఆదికంబుల్ = మున్నగువానిని; అగ్ని = నిప్పులమీద; పక్వంబు = పచనము, వండుట; చేసి = చేసి; **యొండెనామంబులు** - ఒండెన్ = కాని; ఆమంబులు = పచ్చివిగా, అపక్వముగా; చేసి = చేసి; **యొండెనర్కపక్వంబులైన** - ఒండెన్ = కాని; అర్క = సూర్యుని యెండయందు; పక్వంబులు = ఎండబెట్టబడినవి, ఒరుగులు; ఐన = అయిన; **ఫలాదులొండె** - ఫల = పండ్లు; ఆదులు = మున్నగునవి; ఒండెన్ = కాని; **భక్షింపుచు** - భక్షింపుచున్ = తినుచు; **వన్యాహారంబుల** - వన్య = అడవి యందు దొరకెడి; ఆహారంబులన్ = ఆహారములతో; **నిత్యకృత్యంబులయిన** - నిత్య = ప్రతిదినము; కృత్యంబులు = చేయదగినవి; ఐన = అయిన; **చరుపురోడాంశంబులొనర్చుచుఁబ్రతిదినంబునుబూర్వసంచితంబులు** - చరువు = హవ్యము, అత్తెసరన్నము; పురోడాంశంబులు = యజ్ఞార్థమైన పిండములు; ఒనర్చుచున్ = చేయుచు; ప్రతి = ప్రతియొక్క; దినంబున్ = దినమునందు; పూర్వ = ఇంతకుముందు; సంచితంబులు = కూడబెట్టినవానిని; పరిత్యజించి = విడిచిపెట్టేసి; నూతన = కొత్తవియైన; **ద్రవ్యంబులు** - ద్రవ్యంబులున్ = పదార్థములు; **సంగ్రహించుచునగ్నికొఱకుఁబర్ణశాల** - సంగ్రహించుచున్ = సంపాదించుచు; అగ్ని = అగ్నిహోత్రము; కొఱకు = కోసము; పర్ణశాల = పాక, ఆకుటిల్లు; **యైనఁబర్వతకందరంబయిననాశ్రయించుచు** - ఐనన్ = అయినను; పర్వత = కొండ; కందరంబున్ = గుహను; అయినన్ = అయినను; ఆశ్రయించుచున్

= చేరుచు; **హిమవాయు** - హిమ = మంచు; వాయు = గాలి; వహ్ని = నిప్పు; **వర్షాతపంబులకు** - వర్ష = వాన; ఆతపంబుల్ = ఎండల; కున్ = కు; సహించుచు = ఓర్చుకొనుచు; **నఖశ్మశ్రుకేశతనూరుహంబులు** - నఖ = గోర్లు; శ్మశ్రు = మీసములు; కేశ = శిరోజములు; తనూరుహంబులునే = ఒడలివెంట్రుకలు; **ప్రసాధితంబులుజేయక** - ప్రసాధితంబులున్ = చక్కజేయుట; చేయక = చేయకుండగ; **జటిలుండై** - జటిలుండు = జటలుదాల్చినవాడు; ఐ = అయ్యి; **వసియించుచు** - వసియించుచున్ = నివసించుచు; **దండాజిన** - దండ = దండము; అజిన = చర్మము (ఆసనమునకు); **కమండలు** - కమండలున్ = కమండలము; వల్కల = నారచీర; **పరిచ్ఛదంబులు** - పరిచ్ఛదంబులున్ = ఉత్తరీయములు; ధరియించి = తాల్చి; **పండ్రెండైననెనిమిదైన** - పండ్రెండున్ = పన్నెండు ( 12); ఐనన్ = అయిన; ఎనిమిది = ఎనిమిది (8); ఐనన్ = అయిన; **నాలుగైన** - నాలుగు = నాలుగు (4); ఐనన్ = అయిన; **రెండైననొక** - రెండు = రెండు (2); ఐనన్ = అయిన; ఒక = ఒక; **వత్సరంబయిననఁదపఃప్రయాసంబున** - వత్సరంబు = సంవత్సరము; అయినన్ = అయిన; తపః = తపస్సుయొక్క; ప్రయాసంబునన్ = క్లేశముతోటి; బుద్ధి = చిత్తము; **నాశంబుగాకుండ** - నాశంబున్ = భ్రంశము; కాకుండన్ = కాకుండగ; ముని = ముని; **యై** - ఐ = అయ్యి; **చరించుచు** - చరించుచన్ = తిరుగుచు; **దైవవశంబున** - దైవ = దైవ; వశంబునన్ = యోగమువలన; **జరారోగంబులచేతఁజిక్కి** - జర = ముసలితనము; రోగంబుల = రోగముల; చేతన్ = వలన; చిక్కి = నీరసించి; **నిజధర్మానుష్టాన** - నిజ = తన; ధర్మ = ధర్మములను; అనుష్టాన = ఆచారించుటల యందు; **సమర్థుండుగాని** - సమర్థుండు = తగినశక్తిగలవాడు; కాని = కానట్టి; **సమయంబున** - సమయంబునన్ = సమయములలో; **నిరశనవ్రతుండయి** - నిరశనవ్రతుండు = ఉపవాసముననున్నవాడు; అయి = అయ్యి; **యగ్నులనాత్మారోపణంబుజేసి** - అగ్నులన్ = అగ్నులను; ఆత్మా = తనయందు; ఆరోపణంబు = నిలుపుకొనుట; చేసి = చేసి; సన్యసించి = ఎల్లకర్మలనువర్జించి; **యాకాశంబునందు** - ఆకాశంబునన్ = ఆకాశము; అందున్ = అందు; **శరీరరంధ్రంబులును** - శరీర = దేహము యొక్క; రంధ్రంబులును = రంధ్రములను; గాలి = గాలి; **యందు** - అందున్ = అందు; **నిశ్వాసంబునుదేజంబు** - నిశ్వాసంబును = ఊపిరిని; తేజంబున్ = అగ్ని; **లోపలనూష్మంబును** - లోపలన్ = అందు; ఊష్మంబును = దేహమందలి వేడిని; **జలంబుల** - జలంబులన్ = నీటి యందు; రసంబును = దేహమందలి ద్రవములను; ధరణి = భూమి; **యందు** - అందున్ = అందు; శల్య = ఎముకలు; మాంస = మాంసము; ప్రముఖంబులును = మున్నగునవి; వహ్ని = అగ్ని; **యందు** - అందున్ = అందు; **వ్యక్తంబుతోడ** - వ్యక్తంబు = పలుకదగినదాని; తోడన్ = తోటి; **వాక్కునునింద్రుని** - వాక్కునున్ = మాటను; ఇంద్రుని = ఇంద్రుని; **యందు** - అందున్ = అందు; **శిల్పంబుతోడఁగరంబులును** - శిల్పంబు = శిల్పము; తోడన్ = తోటి; కరంబులును = చేతులు; విష్ణుని = విష్ణుమూర్తి; **యందు** - అందున్ = అందు; **గతితోడఁబదంబులునుబ్రజాపతి** - గతి = నడక; తోడన్ = తోటి; పదంబులునున్ = కాళ్ళు; ప్రజాపతి = ప్రజాపతి; **యందు** - అందున్ = అందు; **రతితోడనుపస్థంబును** - రతి = సురతము; తోడన్ = తోటి; ఉపస్థంబునున్ = రహస్యావయవము; **మృత్యువందు** - మృత్యువు = మరణము; అందున్ = అందు; **విసర్గంబుతోడఁబాయువును** - విసర్గంబు = మలవిసర్జన; తోడన్ = తోటి; పాయువును = గుదమును; **దిక్కులందు** - దిక్కులు = దిక్కులు; అందున్ = అందు; శబ్దంబు = ధ్వని; **తోడ** - తోడన్ = తోటి; శ్రోత్రంబును = చెవి; **వాయువందు** - వాయువు = గాలి; అందున్ = అందు; **స్పర్శంబుతోడద్వక్కును** - స్పర్శంబు =

స్పర్శ (తగులుట) ; తోడన్ = తోటి; త్వక్కును = చర్మము; **సూర్యునందు** - సూర్యున్ = సూర్యుని; అందున్ = అందు; **రూపంబుతోడఁజక్షువులును** - రూపంబు = రూపము; తోడన్ = తోటి; చక్షువులును = కన్నులు; **సలిలంబులందుఁబ్రచేతస్సహిత** - సలిలంబు = నీటి; అందున్ = అందు; ప్రచేతస్ = వరుణాంశముతో; సహిత = కూడినది; **యయిన** - అయిన = అయిన; **జిహ్వాయు** - జిహ్వాయున్ = నాలుక; క్షితి = భూమి; **యందు** - అందున్ = అందు; **గంధసహితంబయిన** - గంధ = వాసనతో; సహితంబున్ = కూడినది; అయిన = అయిన; **ఘ్రాణంబునుజంద్రుని** - ఘ్రాణంబునున్ = ముక్కు; చంద్రుని = చంద్రుని; **యందు** - అందున్ = అందు; **మనోరథంబులతోడ** - మనోరథంబుల = కోరికల; తోడన్ = తోటి; **మనంబునుగవి** - మనంబునున్ = మనస్సును; కవి = పాత్రలసృష్టించువాడు; **యైన** - ఐన = అయిన; బ్రహ్మ = బ్రహ్మదేవుని; **యందు** - అందున్ = అందు; **బోధంబుతోడ** - బోధంబు = తెలివి; తోడన్ = తోటి; **బుద్ధియు** - బుద్ధియున్ = బుద్ధి; **రుద్రునియందహంకారంబుతోడ** - రుద్రుని = శివుని; అందున్ = అందు; అహంకారంబు = నేనడిభావము; తోడన్ = తోటి; మమత్వంబును = నాదియనెడిభావమును; **క్షేత్రజ్ఞునియందు** - క్షేత్రజ్ఞుని = జీవుని; అందున్ = అందు; **సత్త్వంబుతోడజిత్తంబునుబరంబునందు** - సత్త్వంబు = సామర్థ్యము; తోడన్ = తోటి; చిత్తంబును = చిత్తమును; పరంబున్ = పరబ్రహ్మ; అందున్ = అందు; **గుణంబులతోడ** - గుణంబుల = గుణముల; తోడన్ = తోటి; వైకారికంబును = వికారమునొందినచిత్తమును; డిందించి = చెందించి; **యటమీఁదఁబృథివి** - అటమీద = ఆపైన; పృథివి = భూమి; **యందుఁబృథివిని** - అందున్ = అందు; పృథివిని = భూమిని; **జలంబునందు** - జలంబుల్ = నీటి; అందున్ = అందు; **జలంబునుదేజంబునందుఁదేజంబును** - జలంబును = నీటిని; తేజంబున్ = అగ్ని; అందున్ = అందు; తేజంబునున్ = అగ్నిని; **వాయువునందు** - వాయువు = గాలి; అందున్ = అందు; వాయువును = గాలిని; **గగనంబునందు** - గగనంబు = ఆకాశము; అందున్ = అందు; **గగనంబుననహంకారతత్త్వంబునందునహంకారంబును** - గగనంబునున్ = ఆకాశమును; అహంకార = అంహకారము; తత్త్వంబున్ = లక్షణము; అందున్ = అందు; అహంకారంబునున్ = అహంకారమును; **మహత్తత్త్వంబునందు** - మహత్తత్వంబున్ = బుద్ధి; అందున్ = అందు; **మహత్తత్త్వంబునుబ్రకృతి** - మహత్తత్వంబునున్ = బుద్ధిని; ప్రకృతి = మూలప్రకృతి; **యందుబ్రకృతినినక్షరుండైన** - అందున్ = అందు; ప్రకృతినిన్ = ప్రకృతిని; అక్షరుండు = నాశములేనివాడు; ఐన = అయిన; పరమాత్మ = పరమాత్మ; **యందు** - అందున్ = అందు; **లయంబునొందించి** - లయంబు = విలీనము; ఒందించి = చేసి; **చిన్మాత్రావశేషితుండయిన** - చిత్ = జ్ఞానము; మాత్ర = మాత్రమే; అవశేషితుండు = మిగిలినవాడు; అయిన = ఐన; **క్షేత్రజ్ఞునినక్షరత్వంబుననెఱింగి** - క్షేత్రజ్ఞుని = జీవుని; అక్షరత్వంబునన్ = అవికారభావమునందు; ఎఱింగి = తెలిసికొని; **ద్వయరహితుండై** - ద్వయ = రెండవది, ఇతరము; రహితుండు = లేనివాడు; ఐ = అయ్యి; **దగ్ధకాష్ఠుండైన** - దగ్ధ = కాల్చబడిన; కాష్ఠుండు = కర్రలుగలవాడు; ఐన = అయిన; వహ్ని = అగ్ని; **చందంబునబరమాత్మ** - చందంబునన్ = వలె; పరమాత్మ = పరమాత్మ; **యైన** - ఐన = అయిన; **నిర్వికారబ్రహ్మంబునందు** - నిర్వికార = శాశ్వత, మార్పులేని; బ్రహ్మంబు = బ్రహ్మము; అందున్ = అందు; **లీనుండగావలయు** - లీనుండున్ = లయమైనవాడు; కావలయున్ = అయిపోవలెను.

7-428-క.| అనఘు = పుణ్యుడ; **వనప్రస్థుండై** - వనప్రస్థుండు = వానప్రస్థాశ్రమస్థుడు; ఐ = అయ్యి; చని = వెళ్ళి; **తద్ధర్మంబులిట్లు** - తత = ఆ; ధర్మంబులు = ధర్మములను; ఇట్లు = ఈ విధముగ; **సలుపుచు** - సలుపుచున్ = చేయుచు; మఱియున్ = ఇంకను; మనెనేని = బ్రతికినచో; **సన్న్యసింపంజనునటమీఁదటను** - సన్యసింపన్ = సన్యాసాశ్రమమునకు; చనున్ = వెళ్ళవలెను; అటమీదటను = ఆపైన; **ముక్తసంగత్వమునన్** - ముక్త = విడివడిన; సంగత్వమునన్ = తగులములతో.

7-429-వ.| ఇట్లు = ఈ విధముగ; **వానప్రస్థాశ్రమంబుజరపి** - వానప్రస్థాశ్రమంబున్ = వానప్రస్థాశ్రమమును; జరిపి = నడపి; **సన్న్యసించి** - సన్యసించి = సన్యసాశ్రమముస్వీకరించి; **దేహమాత్రావశిష్టుండును** - దేహ = శరీరము; మాత్ర = మాత్రమే; అవశిష్టుండును = మిగిలినవాడు; నిరపేక్షుండును = కోరికలులేనివాడు; భిక్షుండును = భిక్షమెత్తువాడు; **నిరాశ్రయుండునునాత్మారాముండును** - నిరాశ్రయుండును = నివాసములేనివాడు; ఆత్మారాముండును = తనలోతానేక్రీడించువాడు; **సర్వభూతసముండును** - సర్వ = ఎల్ల; భూత = జీవులను; సముండును = ఒకేరీతినిచూచువాడు; **శాంతుండునుసమచిత్తుండును** - శాంతుండును = నిత్యనమ్రుడును; సమచిత్తుండును = సుఖదుఃఖములందు సమభావముగలవాడు; **నారాయణపరాయణుండునునై** - నారాయణ = శ్రీహరియందు; పరాయణుండును = లగ్నమైనమనసుగలవాడు; **కౌపీనంబనునాచ్ఛాదకమాత్రంబయిన** - కౌపీనంబు = గోచి; అను = అనెడి; ఆచ్ఛాదక = కప్పువస్త్రము; మాత్రంబు = మాత్రమే; అయిన = అయిన; వస్త్రంబు = వస్త్రమును; ధరియించి = కట్టుకొని; **దండాదివ్యతిరిక్తంబులు** - దండ = దండము; ఆది = మొదలైన; వ్యతిరిక్తంబులు = వేరైనవస్తువులను; విసర్జించి = వీడి; **యాత్మపరంబులుగాని** - ఆత్మ = ఆత్మయందు; పరంబులు = లయించునవి; కాని = కానట్టి; శాస్త్రంబులు = శాస్త్రములను; వర్జించి = విడిచిపెట్టేసి; **గ్రహనక్షత్రాది** - గ్రహనక్షత్ర = జ్యోతిషము; ఆది = మొదలగు; విద్యల = విద్యలచేత; జీవింపక = జీవికగాతీసుగొనక; **భేదవాదంబులయిన** - భేదవాదంబులు = ద్వైతభావముగలవాదములు; అయిన = అయిన; **తర్కంబులుదర్కింపక** - తర్కంబులున్ = వాదించుటలను; తర్కింపక = తరచిచూడక; **యొందునుబక్షీకరింపక** - ఎందును = దేనియందును; పక్షీకరింపక = పక్షమువహింపక; **శిష్యులకు** - శిష్యుల = శిష్యుల; కున్ = కు; గ్రంథంబులు = గ్రంథములను; వంచించి = మోసముచేసి; **యుపన్యసింపక** - ఉపన్యసింపక = బోధించక; **బహువిద్యల** - బహు = పలు; విద్యల = విద్యలతోటి; జీవింపక = పొట్టపోసుకొనక; **మత్తాదివ్యాపారంబులనుల్లసిల్లక** - మత్తు = (కల్లు)మత్తుకలిగించెడివాని; వ్యాపారంబులన్ = వాడుట యందు; ఉల్లసిల్లక = సంతోషింపకుండగ; పెక్కు = ఎక్కువ; **దినంబులొక్కయెడ** - దినంబులు = రోజులు; ఒక్క = ఒకే; ఎడన్ = ప్రదేశములో; వసియింపక = ఉండకుండగ; **యూరూరనొక్కొక్క** - ఊరూరన్ = ప్రతి యూరునందు ; ఒక్కొక్క = ఒకటిచొప్పున; రాత్రి = రాత్రులు; **నిలుచుచుఁగార్యకారణవ్యతిరిక్తంబయిన** - నిలుచుచున్ = వసించుచ; కార్య = కార్యభూతములైన ఘటపటాదులకంటెను; కారణ = కారణభూతములైన మృదాదులకంటెను; వ్యతిరిక్తంబు = వేరైనది, అతీతమైనది; అయిన = ఐన; పరమాత్మ = పరబ్రహ్మము; **యందు** - అందున్ = లో; **విశ్వంబు** - విశ్వంబున్ = జగత్తును; **దర్శించుచు** - దర్శించుచున్ = చూచుచు;

సదసన్మయంబయిన - సత్ = సత్తు, నిత్యమైనది; అసత్ = అసత్యమైనది,అనిత్యమైనది; విశ్వంబునందు బరబ్రహ్మంబయిన - విశ్వంబున్ = జగత్తు; అందున్ = అందు; పరబ్రహ్మంబు = పరమాత్మ; అయిన = ఐన; యాత్మనవలోకించుచు - ఆత్మన్ = ఆత్మను; అవలోకించుచు = దర్శించుచు; జాగరణ = జాగృతి, మేలుకున్న; స్వప్న = స్వప్నము, కల; సంధి = సుషుప్తి, కలతనిద్ర; సమయంబులనాత్మనిరీక్షణంబు - సమయంబుల్ = స్థితియందున్నకాలమందు; ఆత్మన్ = పరమాత్మను; నిరీక్షణంబు = చూచుట; చేయుచునాత్మకు - చేయుచున్ = చేయుచు; ఆత్మ = ఆత్మ; కున్ = కు; బంధమోక్షణంబులు - బంధ = పట్టు; మోక్షంబులు = విడుపులు; మాయామాత్రంబులుగాని - మాయా = మాయచేతకల్పితంబులు; మాత్రంబులు = మాత్రమే; కాని = తప్పించి; వస్తుప్రకారంబున = భౌతికముగ; లేవనియును - లేవు = లేవు; అనియును = అని; దేహంబునకు - దేహంబున్ = దేహమున; కున్ = కు; జీవితంబు = జీవించియుండుట; ధ్రువంబుగాదనియును - ధ్రువంబు = నిత్యము; కాదు = కాదు; అనియును = అని; మృత్యువు = మరణము; ధ్రువంబనియునునెఱుంగుచు - ధ్రువంబు = సత్యము; అనియును = అని; ఎఱుంగుచున్ = అర్థముచేసికొనుచు; భూతదేహంబుల - భూత = పంచభూతములకూడికైన; దేహంబుల = దేహముల యొక్క; సంభవనాశంబులకు - సంభవ = పుట్టుక; నాశంబుల్ = మరణముల; కున్ = కు; మూలంబయిన - మూలంబు = కారణభూతము; అయిన = ఐన; కాలంబుబ్రతీక్షించుచునివ్విధంబున - కాలంబున్ = కాలముకొరకు; ప్రతీక్షించుచున్ = ఎదురుచూచుచు; ఇవ్విధంబునన్ = ఈలాగున; జ్ఞానోత్పత్తి - జ్ఞాన = బ్రహ్మజ్ఞానము; ఉత్పత్తి = కలిగెడి; పర్యంతంబుఁజరియించి - పర్యంతంబున్ = వరకు; చరియించి = మెలగి; యటమీఁద - అటమీద = ఆపైన; విజ్ఞానవిశేషంబు - విజ్ఞాన = బ్రహ్మజ్ఞానము యనెడి ; విశేషంబు = శ్రేష్ఠమైనది; సంభవించినఁబరమహంసుండయి - సంభవించినన్ = కలుగగా; పరమహంసుండు = పరమహంస; అయి = అయ్యి; దండాదిచిహ్నంబులు - దండ = దండము {దండము - జపతపాదులందు చేతిని ఆనించుకొనెడి పైన చిన్న అడ్డకర్ర యుండెడి కర్ర }; ఆది = మొదలగు; చిహ్నంబులు = గుర్తులు; ధరియించి - ధరించి = కలిగి; యొండె - ఒండెన్ = కాని; ధరియింపక = కలియుండక; యొండె - ఒండెన్ = కాని; బహిరంగవ్యక్తచిహ్నుండుగాక - బహిరంగ = బయటకు; వ్యక్త = వెల్లడగు; చిహ్నుండు = గుర్తులుగలవాడు; కాక = కాకుండగ; యంతరంగవ్యక్తంబయిన - అంతరంగ = మనోనేత్రమునకు; వ్యక్తంబు = గోచరమగునది; అయిన = ఐన; యాత్మానుసంధానంబుగలిగి - ఆత్మానుసంధానంబున్ = జీవాత్మపరమాత్మల యైక్యత; కలిగి = కలిగిన; మనీషి = జ్ఞాని; యై - ఐ = అయ్యి; బాహ్యానుసంధానభావంబున - బాహ్య = బాహ్యప్రపంచమునకు; అనుసంధాన = తెలియబడెడి; భావంబునన్ = విధములో; మనుష్యులకుఁదనవలనఉన్మత్తబాలమూకల - మనుష్యుల్ = మానవుల; కున్ = కు; తన = తన; వలన = గురించి; ఉన్మత్త = పిచ్చివాని; బాల = చిన్నపిల్లవాని; మూక = మూగవాని; తెఱంగుఁజూపుచుండవలయు - తెఱంబున్ = వలె; చూపుచుండవలయున్ = కనబడవలెను.

7-430-క.| మునివల్లభుఁడజగరుఁడను - ముని = మునులలో; వల్లభుడు = శ్రేష్ఠుడు; అజగరుడు = అజగరుడు(కొండచిలువుడు); అను = అనెడి; సునయుండు = మంచినీతిగలవాడు; హిరణ్యకశిపుసూనుండును -

హిరణ్యకశిపు = హిరణ్యకశిపుని; సూనుండును = పుత్రుడును; **మున్నొనరించిన** - మున్ను = పూర్వము; ఒనరించిన = చేసిన; సంవాదము = సంభాషణము; **వినుమీ** - వినుము = వినుము; ఈ = ఈ; **యర్థంబునందు** - అర్థంబునన్ = సందర్భము; అందున్ = లో; **వెలయు** - వెలయున్ = ప్రసిద్ధమైనది; నరేంద్రా = రాజా.

7-431-వ.| తొల్లి = పూర్వము; **భగవత్ప్రియుండయిన** - భగవత్ = భగవంతునికి; ప్రియుండు = ఇష్టుడు; అయిన = ఐన; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; **కతిపయామాత్యసమేతుండై** - కతిపయి = అనేకమంది; అమాత్య = మంత్రులతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **లౌకికతత్వంబునెఱింగెడికొఱకు** - లౌకికతత్వంబున్ = లోకధర్మమును; ఎఱింగెడి = తెలిసికొనుట; కొఱకు = కోసము; **లోకంబుల** - లోకంబులన్ = లోకమునందు; **సంచరించుచునొక్క** - సంచరించుచున్ = తిరుగుతు; ఒక్క = ఒక; **నాఁడు** - నాడు = దినమున; **కావేరీతీరంబున** - కావేరీ = కావేరీనది; తీరంబునన్ = గట్టువద్ద; **సహ్యపర్వతతటంబున** - సహ్య = సహ్య యనెడి ; పర్వత = పర్వతము యొక్క ; తటంబునన్ = చరియయందు; **ధూళిధూసరితంబులయిన** - ధూళి = ధూళితో; ధూసరితంబులు = మాసిపోయినవి; అయిన = ఐన; **కరచరణాద్యవయవంబులతోడ** - కర = చేతులు; చరణ = చేతులు; ఆది = మున్నగు; అవయవంబుల్ = అంగముల; తోడన్ = తోటి; **గూఢంబైన** - గూఢంబు = రహస్యమైనది; ఐన = అయిన; నిర్మల = స్వచ్ఛమైన; **తేజంబుతోఁగర్మాకారవచోలింగ** - తేజంబున్ = తేజస్సు; తోన్ = తో; కర్మ = పనులు; ఆకార = రూపము; వచస్ = మాటలు; లింగ = చిహ్నము; **వర్ణాశ్రమాదులనెవ్వరికినెఱుంగఁబడక** - వర్ణ = చాతుర్వర్ణములోనిది; ఆశ్రమ = చతురాశ్రమములలోనిది; ఎవ్వరి = ఎవరి; కిన్ = కి; ఎఱుంగబడక = తెలిసికొనరాక; **నేలనింద్రించుచునజగరవ్రతధరుండైన** - నేలన్ = భూమిపైన; నిద్రించుచున్ = నిద్రపోతూ; అజగర = కొండచిలువవలెకదలుటలేని; వ్రత = దీక్ష; ధరుండు = తీసుకొన్నవాడు; ఐన = అయిన; **మునింగని** - మునిన్ = మునిని; కని = కనుగొని; **డాయంజని** - డాయన్ = దగ్గరకు; చని = వెళ్ళి; **విధివత్ప్రకారంబుననర్చించి** - విధివత్ప్రకారంబునన్ = పద్ధతిప్రకారముగా; అర్చించి = పూజించి; **మునిచరణంబులకు** - ముని = ముని యొక్క; చరణంబుల్ = కాళ్ళ; కున్ = కు; **శిరంబు** - శిరంబున్ = తలను; మోపి = తాకించి; మ్రొక్కి = నమస్కరించి; **యతని** - అతని = అతని యొక్క; **చరిత్రంబుదెలియనిచ్ఛయించి** - చరిత్రంబున్ = చరిత్రను; తెలియన్ = తెలిసికొన; ఇచ్ఛయించి = కోరి; **యిట్లనియె** - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

7-432-సీ.| **భూమినుద్యోగి** - భూమిన్ = ప్రపంచమునందు; ఉద్యోగి = కృషిచేయువాడు; **యై** - ఐ = అయ్యి; భోగి = సుఖించువాడు; **యై** - ఐ = అయ్యి; **యుండెడి** - ఉండెడి = ఉండునట్లు; **నరునికైవడి** - నరుని = మానవుని; కైవడి = వలె; **మునినాథ** - ముని = మునులలో; నాథ = శ్రేష్ఠుడ; నీవు = నీవు; **ఘనశరీరముదాల్చి** - ఘన = గొప్ప; శరీరమున్ = దేహమును; తాల్చి = ధరించి; కదలవు = ఎక్కడికివెళ్ళవు; **చిత్రముద్యమయుక్తునకుఁగాని** - చిత్రము = విచిత్రమైనది; ఉద్యమయుక్తుని = కష్టపడెడివాని; కున్ = కి; కాని = తప్పించి ఇతరులకు ; ధనము = సంపద; లేదు = లేదు; **ధనవంతునకుఁగాని** - ధనవంతున్ = ధనముగలవాని; కున్ = కి; కాని = తప్పించి; తగు = తగిన; భోగములు =

సుఖానుభములు; లేవు = లేవు; **భోగికిఁగాని** - భోగి = సుఖానుభవముగలవాని; కిన్ = కి; కాని = తప్పించి; సంపూర్ణమైన = పూర్తి, పుష్కలమైన; **తనువులేదుద్యోగధనభోగములు** - తనువు = చక్కటిదేహము; లేదు = కలుగదు; ఉద్యోగ = ప్రయత్నములు; ధన = సంపదలు; భోగములు = భోగములు; లేక = లేకుండగనే; **నేలనూరకపడినిద్రవోవు** - నేలన్ = నేలపైన; ఊరకన్ = ఉట్టినే; పడి = పడియుండి; నిద్రవోవు = నిద్రించుచున్న.

7-432.1-ఆ.| **నీకునెట్లుగలిగె** - నీవు = నీవు; కున్ = కు; ఎట్లు = ఏవిధముగ; కలిగెన్ = కలిగినది; నిరుపమ = సాటిలేని; దేహంబు = దేహము; **సముఁడవార్యుఁడవు** - సముడవు = సమత్వభావముగల వాడవు ; ఆర్యుడవు = పూజ్యుడవు; **విశారదుఁడవు** - విశారదుడవు = విద్వాంసుడవు; బుద్ధినిధివి = జ్ఞానమునకునాశ్రయుడవు; **జనులఁబొగడవుదెగడవు** - జనులన్ = ప్రజలను యెవరిని ; పొగడవు = వందింపవు; తెగడవు = నిందింపవు; **నిద్ర** - నిద్రన్ = నిద్రావస్థను; **ప్రతిదినంబు** - ప్రతిదినము = ప్రతిరోజు; **నిలుపనేల** - నిలుపన్ = నిలుపుకొనుట; ఏల = ఎందుకు.

7-433-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **ప్రహ్లాదుండడిగిన** - ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; అడిగినన్ = అడుగగా; **వికసితముఖుండయి** - వికసిత = వికసించిన, వెలుగుతున్న; ముఖుండు = ముఖముగలవాడు; అయి = అయ్యి; **మునీంద్రుండు** - ముని = మునులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; **తదీయమధురాలాపసుధారసప్రవాహంబులు** - తదీయ = అతని యొక్క; మధుర = తీయని; ఆలాప = పలుకుల; సుధారస = అమృతపు; ప్రవాహంబులు = వెల్లువలు; **కర్ణంబులఁబరిపూర్ణంబులైననతనినవలోకించి** - కర్ణంబులన్ = చెవులందు; పరిపూర్ణంబులు = నిండినవి; ఐనన్ = కాగా; అతనిన్ = అతనిని; అవలోకించి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-434-సీ.| **ఆంతరంగికదృష్టినంతయునెఱుఁగుదువార్య** - ఆంతరింగిక = అంతర, దివ్య; దృష్టిన్ = దృష్టితో; అంతయున్ = సర్వమును; ఎఱుగుదువు = తెలిసినవాడవు; ఆర్య = పెద్దలకు; **సమ్మతుఁడవీవసురవర్య** - సమ్మతుడవు = ప్రియమైనవాడవు; ఈవు = నీవు; అసుర = రాక్షసులలో; వర్య = మేటివి; **విశ్వజంతువుల** - విశ్వ = జగత్తునందలి యెల్ల; జంతువుల = జీవుల యొక్క ; **ప్రవృత్తినివృత్తిలక్షణముల** - ప్రవృత్తి = కర్మమార్గము; నివృత్తి = జ్ఞానమార్గముల; లక్షణములన్ = రీతులందు; నీ = నీకు; **యెఱుంగనివి** - ఎఱుంగనివి = తెలియనివి; లేవు = లేవు; **భగవంతుఁడగుహరి** - భగవంతుడు = షడ్గుణైశ్వర్యుడు; అగు = అయిన; హరి = విష్ణుమూర్తి; పాయక = విడువక; నీ = నీ యొక్క; మనోవీథి = చిత్తమునందు; **రాజిల్లుచు** - రాజిల్లుచున్ = ప్రకాశించుచు; **వెలుఁగుఱేని** - వెలుగుఱేని = చంద్రుని {వెలుగుఱేడు - వెలుగు (కాంతులు)గల ఱేడు (రాజు), చంద్రుడు}; క్రమమున = వలె; **బహుళాంధకారంబుబరిమార్చుఁబరమ** - బహుళ = దట్టపు; అంధకారంబున్ = చీకటిని; పరిమార్చున్ = అణచివేయును; పరమ = అతిగొప్ప; **సాత్వికుఁడవు** - సాత్వికుడవు = సత్త్వగుణప్రధానుడవు; **భద్రబుద్ధివైన** - భద్ర = శుభకరమైన; బుద్ధివి = బుద్ధిగలవాడవు; ఐన = అయిన.

7-434.1-ఆ.| నీవు = నీవు; **నన్నునడిగెదుగావున** - నన్నున్ = నన్ను; అడిగెదు = అడిగితివి; కావున = కనుక; విన్న = నే విన్నట్టి; **ధర్మమెల్ల** - ధర్మము = ధర్మము; ఎల్లన్ = అంతయు; **విస్తరింతు** - విస్తరింతున్ = వివరముగ తెలిపెదను; **నిన్నుఁజూడఁగలిగెనీతోడిమాటలునాత్మ** - నిన్నున్ = నిన్ను; చూడన్ = చూచుట; కలిగెన్ = సంభవించినది; నీ = నీ; తోడి = తోటి; మాటలు = సంభాషణలు; ఆత్మన్ = చిత్తమునకు; **శుద్ధిగలిగెననఘచరిత** - శుద్ధి = నైర్మల్యము; కలిగెన్ = కలిగినది; అనఘ = పాపములేని; చరిత = నడవడికగలవాడ.

7-435-వ.| వినుము = వినుము; **ప్రవాహకారిణి** - ప్రవాహ = ప్రవహించు, గమన; కారిణి = లక్షణముగలది; **యై** - ఐ = అయ్యి; **విషయంబులచేతంబూరింపరాని** - విషయంబుల్ = ఇంద్రియార్థముల; పూరింప = తృప్తిపరచ; రాని = శక్యముగాని; **తృష్ణచేతంబడి** - తృష్ణన్ = మిక్కిలియాశయందు; పడి = పడిపోయి; **కర్మంబులఁబరిభ్రామ్యమాణుండనైన** - కర్మంబులన్ = కర్మములందు; పరిభ్రామ్యమాణుండను = తిరుగుచున్నవాడను; ఐన = అయిన; నేను = నేను; **నానావిధ** - నానా = అనేక; విధ = రకముల; **యోనుల** - యోనులన్ = గర్భముల, క్షేత్రముల; **యందుఁబ్రవేశించుచు** - అందున్ = లో; ప్రవేశించుచన్ = చేరుచు; **వెడలుచునెట్టకేలకు** - వెడలుచు = బయటపడుచు; ఎట్టకేలకు = ఏదోవిధముగ; **మనుష్యదేహంబు** - మనుష్య = మానవుని; దేహంబు = దేహమును; ధరియించి = పొంది; **యందు** - అందున్ = దానిలో; **ధర్మంబున** - ధర్మంబునన్ = ధర్మవర్తనలచేత; **స్వర్గద్వారంబునునధర్మంబున** - స్వర్గ = స్వర్గలోకపు; ద్వారంబునున్ = వాకిలిని; **శునకసూకరాది** - శునక = కుక్క; సూకర = పంది; ఆది = మున్నగు; **తిర్యగ్జంతుయోనిద్వారంబులనొంది** - తిర్యక్ = స్థిరత్వములేని; జంతు = జంతువుల; యోనిద్వారంబులన్ = గర్భద్వారములను; ఒంది = పొంది; క్రమ్మఱ = మరల; **మనుష్యుండై** - మనుష్యుండు = మానవుడను; ఐ = అయ్యి; **పుట్టవలయునని** - పుట్టవలయున్ = జన్మించవలెనని; వివేకించి = విచారించుకొని; **సుఖరక్షణదుఃఖమోక్షంబులకొఱకు** - సుఖ = సుఖమును; రక్షణ = కాపాడుకొనుట; దుఃఖ = దుఃఖమునుండి; మోక్షంబుల = విముక్తుల; కొఱకు = కోసము; **ధర్మంబు** - ధర్మంబున్ = సద్వర్తనము; చేయు = చేసెడి; **దంపతులవ్యవహారంబుగని** - దంపతుల = భార్యాభర్తల; వ్యవహారంబున్ = వ్యర్థప్రయత్నములను; కని = చూసి; **సర్వక్రియానివృత్తిగలిగిన** - సర్వ = ఎల్ల; క్రియా = పనులను; నివృత్తి = మానుట; కలిగిన = కలిగినట్టి; జీవుండు = మానవుడు; **స్వతంత్రుండై** - స్వతంత్రుండు = దేనియందు లోబడనివాడు; ఐ = అయ్యి; **ప్రకాశించునని** - ప్రకాశించున్ = విలసిల్లును; అని = అని; నిర్ణయించి = నిశ్చయించుకొని; భోగంబులు = సుఖదుఃఖానుభవములు; **మనోరథజాతమాత్రంబులుగాని** - మనోరథ = తలపులలో; జాత = కలిగినవి; మాత్రంబులు = మాత్రమే; కాని = తప్పించి; **శాశ్వతంబులుగావని** - శాశ్వతంబులు = స్థిరములు; కావు = కావు; అని = అని; పరీక్షించి = తరచిచూసి; **నివృత్తుండనై** - నివృత్తుండను = కర్మబంధములనుండిమరల్చబడినవాడను; ఐ = అయ్యి; **యుద్యోగంబు** - ఉద్యోగంబు = ప్రయత్నము, వృత్తి; లేక = లేకుండగనే; **నిద్రించుచుఁబ్రారబ్ద** - నిద్రించుచున్ = నిద్రపోవుచు; ప్రారబ్ద = పూర్వసంచితకర్మానుసార; **భోగంబులననుభవించుచునుండుదు** - భోగంబులన్ = అనుభవములను; అనుభవించుచున్ = అనుభవించుచు; ఉండుదు = ఉండెదను; **ఇవ్విధంబునఁదనకు** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; తన = తన; కున్ =

కు; **సుఖరూపంబైన** - సుఖ = సుఖము; రూపంబు = అనెడిది; ఐన = అయిన; **పురుషార్థంబుదన** - పురుషార్థంబున్ = వస్తువులు; తన = తన; **యందుఁగలుగుట** - అందున్ = ఎడల; కలుగుట = కలుగుటను; **యెఱుంగక** - ఎఱుంగక = తెలిసికొనక; పురుషుండు = మానవుడు; **శైవాలజాలనిరుద్ధంబులైన** - శైవాల = నాచు తెట్టుల; జాల = సమూహములచే; నిరుద్ధంబులు = కప్పబడినవి; ఐన = అయిన; **శుద్ధజలంబుల** - శుద్ధ = మంచి; జలంబులన్ = నీటిని; విడిచి = వదలివేసి; **యెండమావులుజలంబులని** - ఎండమావులు = మృగతుష్ణలను; జలంబులు = నీరు; అని = అని భ్రమించి; పాఱెడు = పరిగెత్తెడి; మూఢుని = అవివేకి; **వడువున** - వడువునన్ = వలె; **సత్యంబుగాని** - సత్యంబు = నిజము; కాని = కానట్టి; **ద్వైతంబుఁజొచ్చి** - ద్వైతంబున్ = ద్వంద్వభావనలను; చొచ్చి = చేరి; **ఘోరసంసారచక్రపరిభ్రాంతుండై** - ఘోర = భయంకరమైన; సంసార = సంసారము యనెడి; చక్ర = చక్రమునందు; పరిభ్రాంతుండు = భ్రాంతిలో తిరుగువాడు; ఐ = అయ్యి; **దైవతంత్రంబులైన** - దైవ = దేవునిచే; తంత్రంబులు = నియమింపబడుచున్నవి; ఐన = అయిన; **దేహాదులచేతనాత్మకు** - దేహ = దేహము; ఆదులన్ = మొదలగువాని; చేతన్ = వలన; ఆత్మ = ఆత్మ; కున్ = కు; సుఖంబును = సుఖమును; **దుఃఖనాశంబునుంగోరుచు** - దుఃఖనాశంబునున్ = దుఃఖముపోవుటను; కోరుచున్ = కోరుకొనుచు; **నిరీశుండైనవాని** - నిరీశుండు = ఈశ్వరునితెలియనివాడు; ఐన = అయిన; వానిన్ = వాడి; **ప్రారంభంబులు** - ప్రారంభంబులున్ = ప్రయత్నములు; **నిష్ఫలంబులగు** - నిష్ఫలంబులు = నిరర్థకములు; అగు = అగును; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **మర్త్యునకు** - మర్త్యున్ = మానవుని; కున్ = కు; ధనంబు = సంపద; **ప్రాప్తంబయిననది** - ప్రాప్తంబు = లభించినది; అయిన = ఐనట్టిది; అది = మున్నగునవి; **దుఃఖకరంబుగాని** - దుఃఖ = దుఃఖమును; కరంబు = కలిగించునది; కాని = తప్పించి; **సుఖకరంబుగాదు** - సుఖ = సుఖమును; కరంబు = కలిగించునది; కాదు = కాదు; **లోభవంతులయిన** - లోభవంతుండు = ఆశాబద్ధులు; అయిన = ఐన; ధనవంతులు = మిక్కలి ధనముగలవారు; **నిద్రాహారంబులు** - నిద్ర = నిద్రను; ఆహారంబులు = ఆహారములు; లేక = లేకుండగ; రాజ = రాజులవలన; చోర = దొంగలవలన; యాచక = అడికొనివారివలన; శత్రు = శత్రువులవలన; **మిత్రాది** - మిత్ర = స్నేహితులు; ఆది = మున్నగు; **సర్వస్థలంబులందును** - సర్వ = అన్ని; స్థలంబులన్ = చోటులందు; **శంకించుచు** - శంకించుచున్ = సందేహించుచు; **దానభోగంబులు** - దాన = ఒకరికి పెట్టుట; బోగంబులున్ = తాననుభవించుటలు; మఱచి = మైమరచిపోయి; **యుండుదురు** - ఉండుదురు = ఉండెదరు; **ప్రాణార్థవంతులకు** - ప్రాణ = ప్రాణులు; అర్థ = సంపదలు; వంతుల్ = గలవారల; కున్ = కి; భయంబు = భయము; నిత్యంబు = శాశ్వతము; **శోకమోహభయక్రోధరాగ** - శోక = వ్యసనము; మోహ = మోహము; భయ = భీతి; క్రోధ = కోపము; రాగ = అనురాగము; **శ్రమాదులు** - శ్రమ = అలసట; ఆదులు = మున్నగునవి; **వాంఛామూలంబులు** - వాంఛా = తృష్ణ, కోరికల; మూలంబులు = వలనపుట్టునవి; వాంఛ = (కావున) విషయతృష్ణ; **లేకుండవలయును** - లేక = లేకుండగ; ఉండవలయును = ఉండవలెను.

7-436-మ.| సరఘుల్ = తేనెటీగలు; **గూర్చిన** - కూర్చిన = కూడబెట్టిన; **తేనె** - తేనెన్ = తేనెను; **మానవులకున్** - మానవుల్ = నరుల; కున్ = కు; **సంప్రాప్తమైనట్లు** - సంప్రాప్తము = లభించినది; ఐన = అయిన; అట్లు = విధముగా;

లోభరతుల్ = ఆశాబద్ధులు; గూర్చిన - కూర్చిన = కూడబెట్టిన; విత్తముల్ = సంపదలు; పరులకుంబ్రాపించుఁబ్రాప్తాశి - పరుల్ = ఇతరుల; కున్ = కు; ప్రాప్తించున్ = చేరును; ప్రాప్త = లభించినది; అశి = తినునది; యై - ఐ = అయ్యి; తిరుగంబోని = సంచరించనట్టి; మహోరగంబు = కొండచిలువ {మహోరగము - మహా (పెద్ద) ఉరగము (పాము), కొండచిలువ}; బ్రదుకున్ - బ్రతుకున్ = చాలాకాలము జీవించును; దీర్ఘాంగమై - దీర్ఘ = పెద్ద; అంగము = దేహముగలది; ఐ = అయ్యి; యుండియుఁజిరకాలంబగువాని - ఉండియున్ = ఉండినప్పటికిని; చిరకాలంబు = చాలాకాలముజీవించునవి; అగు = అయిన; వాని = వాటి; వర్తనములంజింతించి - వర్తనములన్ = నడవడులను; చింతించి = తలపోసి; యేకాంతినై - ఏకాంతిని = ఒంటరివాడను; ఐ = అయ్యి.

7-437-క.| అజగరమును = కొండచిలువ; జుంటీఁగయు - జుంటీగయున్ = తేనెటీగలు; నిజగురువులుగాఁదలంచి - నిజ = నిజమైన; గురువులు = మార్గదర్శకులుగ; తలంచి = భావించి; నిశ్చింతుఁడనై - నిశ్చింతుడను = విచారములనుబాసిన వాడను; ఐ = అయ్యి; విజనస్థలిఁగర్మంబుల - విజన = నిర్జన, ఎవరులేని; స్థలిన్ = చోటునందు; కర్మంబులన్ = కర్మములవలని; గజిబిజి = కలతలు; లేకున్నవాఁడ - లేక = లేకుండగ; ఉన్నవాడన్ = ఉన్నాడను; గౌరవవృత్తిన్ - గౌరవ = మంచి, మునుల; వృత్తిన్ = నడవడికతో.

7-438-సీ.| అజిన = తోలు; వల్కల - వల్కలన్ = నారబట్టలను; దుకూలాంబరంబులుగట్టి - దుకూల = పట్టు; అంబరంబులున్ = బట్టలను; కట్టి = కట్టుకొని; యైనగట్టక - ఐనన్ = అయినను; కట్టక = కట్టకుండగ; యైననలరుచుందునాందోళికా - ఐనన్ = అయినను; అలరుచుందున్ = చక్కగనుందును; ఆందోళిక = పల్లకి; రథ = రథము; హయ = గుర్రము; నాగములనెక్కి - నాగములన్ = ఏనుగులను; ఎక్కి = ఎక్కి; యైననెక్కక - ఐనన్ = అయినను; ఎక్కక = ఎక్కకుండగ; యైననరుగుచుందుఁగర్పూర - ఐనన్ = అయినను; అరుగుచుందున్ = వెళ్ళుచుందును; కర్పూర = కర్పూరము; చందన = గంధము; కస్తూరికా = కస్తూరి; లేపమైన - లేపము = పూత; ఐనన్ = అయినను; భూరజమైననలదికొందు - భూరజము = నేలమీది దుమ్మును ; ఐనన్ = అయినను; అలదికొందున్ = పూసికొనెదను; భర్మశయ్యలనైనఁబర్ణ - భర్మ = బంగారపు; శయ్యలన్ = పడకలమీద; ఐనన్ = అయినను; పర్ణ = ఆకులు; శిలాతృణ - శిలా = రాళ్ళు; తృణ = గడ్డి; భస్మంబులందైనబండుచుందు - భస్మంబుల = బూడిదల; అందున్ = లోన; ఐనన్ = అయినను; పండుచుందున్ = పడుకొనెదను.

7-438.1-ఆ.| మానయుక్తమైన - మాన = మన్ననతో; యుక్తంబు = కూడినది; ఐనన్ = అయినను; మానహీనంబైనఁదీయనైన - మాన = మన్నన; హీనంబు = లేనిది; ఐనన్ = అయినను; తీయన = తియ్యటిది; ఐనన్ = అయినను; మిగులఁదిక్తమైనగుడుతు - మిగుల = మిక్కలి; తిక్తము = చేదుగాయున్నది; ఐనన్ = అయినను; కుడుతున్ = తినెదను; సగుణమైన - సగుణము = శ్రేష్టమైనది; ఐనన్ = అయినను; గుణవర్జితంబైననల్పమైనఁజాలనధికమైన -

గుణవర్జితంబు = చెడిపోయినది {గుణవర్జితము - గుణము (శ్రేష్టత్వము) వర్జితంబు (పోయినది) , పాడైపోయినది}; ఐనన్ = అయినను; అల్పము = కొంచెము; ఐనన్ = అయినను; అధికము = ఎక్కువ; ఐన = అయినను;

7-439-క.| **లేదని** - లేదు = ఈవస్తువు లేదు; అని = అని; **యెవ్వరినడుగను** - ఎవ్వరిన్ = ఎవరిని; అడుగను = అడగను; **రాదని** - రాదు = దొరకదు; అని = అని; **చింతింపఁబరులు** - చింతింపన్ = బాధపడను; పరులు = ఇతరులు; **రప్పించినచోఁగాదని** - రప్పించినచో = తెప్పించిన యెడల; కాదు = కాదు; అని = అని; **యెద్దియు** - ఎద్దియున్ = దేనిని; మానను = మానివేయను; ఖేదము = దుఃఖము; **మోదమును** - మోదమునున్ = సంతోషములు; లేక = లేకుండగ; **క్రీడింతు** - క్రీడింతున్ = విహరించెదను; మదిన్ = మనసునందు.

7-440-క.| **నిందింపఁబరులనెన్నఁడు** - నిందింపన్ = దూషింపను; పరులన్ = ఇతరులను; ఎన్నడున్ = ఎప్పుడు; **వందింపననేకపీడ** - వందింపన్ = పొగడను; అనేక = ఎన్నో; పీడన్ = ఇక్కట్లు; **వచ్చిన** - వచ్చినన్ = వచ్చినప్పటికిని; **మదినాక్రందింప** - మదిన్ = మనసునందు; ఆక్రందింపన్ = దుఃఖించను; **విభవములకానందింపఁ బ్రకామవర్తనంబున నధిపా** - విభవముల్ = వైభవముల; కున్ = కు; ఆనందింపన్ = ఆనందపడను; ప్రకామ = ఇష్టమువచ్చినట్లు; వర్తనంబునన్ = మెలగుటచేత; అధిపా = రాజా;

7-441-వ.| **ఇట్లుగోరికలు** - ఇట్లు = ఈ విధముగ ; కోరికలు = కోరికలు; లేక = లేకుండగ; **యొక్క** - ఒక్క = ఒక; **సమయంబున** - సమయంబునన్ = సమయములో; **దిగంబరుఁడనై** - దిగంబరుండను = దిసమొలవాడను; ఐ = అయ్యి; పిశాచంబు = దయ్యము; **చందంబుననుండుచుఁబెక్కుదినంబులుంగోలెఁబెనుఁబాఁప** - చందంబునన్ = వలె; ఉండుచున్ = ఉంటూ; పెక్కు = చాలా; దినంబులంగోలెన్ = రోజులనుండి; పెనుపాప = పెద్దపాము, కొండచిలువ; **వర్తనంబుఁగైకొని** - వర్తనంబున్ = నడవడిని; కైకొని = స్వీకరించి; **నిమీలితలోచనత్వంబుననేకాంతభావంబున** - నిమీలిత = అరమోడ్పు; లోచనత్వంబునన్ = చూపులతో; ఏకాంత = ఏకాగ్రమైన; భావంబునన్ = భావముతో; విష్ణుని = విష్ణుమూర్తి; **యందు** - అందున్ = ఎడల; **వికల్పంబు** - వికల్పంబున్ = భ్రాంతిని; **భేదగ్రాహకచిత్తవృత్తులఁజిత్తంబునర్థరూపవిభ్రమంబుగల** - భేద = భేదబుద్ధిని; గ్రాహక = కలిగించెడి; చిత్త = మనో; వృత్తులన్ = ధర్మములను; చిత్తంబునన్ = చిత్తమునందు; అర్థ = వస్తు; రూప = రూపముల; విభ్రమంబు = భ్రాంతులు; కల = కలిగినట్టి; **మనంబునందు** - మనంబున్ = మనసు; అందున్ = లో; **మనంబుననహంకారంబునందునహంకారంబును** - మనంబునున్ = మనస్సును; అహంకారంబున్ = అహంకారము; అందునన్ = లో; అహంకారంబున్ = నేనడిభావము; **మాయయందు** - మాయ = మాయ; అందున్ = లో; **మాయనునాత్మానుభూతి** - మాయను = మాయను, ప్రకృతిని; ఆత్మానుభూతి = ఆత్మ సాక్షాత్కారము ; **యందు** - అందున్ = లో; **లయంబునొందించి** - లయంబున్ = లీనము; ఒందించి = పొందించి; **సత్యంబు** - సత్యంబున్ = సత్యమును; దర్శించుచు = చూచుచు; **విరక్తినొంది** - విరక్తిన్ = విరాగమును; ఒంది = పొంది; **స్వానుభవంబుననాత్మస్థితుండనై** - స్వానుభవంబునన్ = ఆత్మానుభమునందు; ఆత్మస్థితుండను =

ఆత్మస్థితినియెరిగినవాడను; ఐ = అయ్యి; **యుండుదు** - ఉండుదున్ = ఉండెదను; నీవు = నీవు; **భగవత్పరుండవుగావున** - భగవత్పరుండవు = భాగవతుడవు; కావునన్ = కనుక; **రహస్యంబైన** - రహస్యంబు = రహస్యమైనది; ఐన = అయినట్టి; **పరమహంసధర్మంబు** - పరమహంస = పరమహంసత్వపు; ధర్మంబున్ = లక్షణములను; **స్వానుభవగోచరంబైన** - స్వానుభవ = నాఅనుభవమునకు; గోచరంబు = తెలిసినది; ఐన = అయిన; **తెఱంగున** - తెఱంగునన్ = విధముగ; **నీకు** - నీవు = నీవు; కున్ = కు; **హృద్గోచరంబగునట్లు** - హృత్ = హృదయమునకు; గోచరంబు = తెలిసినది; అగున్ = అయ్యేడి; అట్లు = విధముగ; **చెప్పితిననిన** - చెప్పితిన్ = చెప్పితిని; అనినన్ = అనగా; విని = విని.

7-442-క.| **ఘనునజగరమునివల్లభు** - ఘనున్ = గొప్పవానిని; అజగర = అజగరుడు యనెడి; ముని = ముని; వల్లభున్ = ప్రభువును; **దనుజేంద్రుఁడు** - దనుజేంద్రుండు = దానవరాజు; పూజ = అర్చనలు; చేసి = చేసి; **తగ** - తగన్ = శ్రీఘ్రమే; వీడ్కొని = సెలవుతీసుకొని; **నెమ్మనమున** - నెఱి = నిండు; మనమునన్ = మనసుతో; **సంతోషించుచుఁజనియెన్** - సంతోషించుచున్ = సంతోషించుచు; చనియెన్ = వెళ్ళెను; నిజ = తన; **గేహమునకు** - గేహమున్ = ఇంటి; కున్ = కి; శశికులతిలకా = ధర్మరాజా {శశికులతిలకుడు - శశి (చంద్ర) కుల (వంశమునకు) తిలకా (ముఖ్యాభరణమైన వాడు) ధర్మరాజు}.

7-443-వ.| **అనిన** - అనినన్ = అనగా; **యుధిష్ఠిరుండిట్లనియె** - యుధిష్టరుండు = ధర్మరాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

7-444-క.| **ననుఁబోటి** - ననున్ = నా; పోటి = వంటి; **జడగృహస్థుఁడు** - జడ = అజ్ఞానియైన; గృహస్థుడు = గృహస్తాశ్రమస్థుడు; **మునివల్లభ** - ముని = మునులలో; వల్లభ = ప్రభూ; యిట్టి = ఇటువంటి; పదవి = స్థితి; **మోదంబుననే** - మోదంబునన్ = సంతోషముతో; ఏ = ఎట్టి; **యనువుననఁజెందును** - అనువునన్ = రీతిగ; చెందును = పొందగలడో; వేగమ = శీఘ్రమే; వినిపింపుము = చెప్పుము; **నేఁడు** - నేడు = ఇప్పుడు; **నాకు** - నా = నా; కున్ = కు; **విజ్ఞాననిధీ** - విజ్ఞాన = విశిష్ట జ్ఞానమునకు; నిధీ = నెలవైనవాడా.

7-445-వ.| **అనిన** - అనినన్ = అనగా; **నారదుండిట్లనియె** - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **గృహస్థుండయినవాఁడు** - గృహస్థుండు = గృహస్తాశ్రమమందున్నవాడు; అయిన = ఐన; వాడు = వాడు; **వాసుదేవార్పణంబుగా** - వాసుదేవ = శ్రీకృష్ణపరమాత్మకు; అర్పణంబు = అర్పించబడినది; కాన్ = అగునట్లు; **గృహోచితక్రియలనుసంధించుచు** - గృహ = ఇంటికి; ఉచిత = అవసరమైన; క్రియలను = ఎల్లపనులను; సంధించుచున్ = చేయుచు; **మహామునుల** - మహా = గొప్ప; మునులన్ = మునులను; సేవించి = కొలిచి; **వారలవలన** - వారల = వారి; వలన = నుండి; **నారాయణదివ్యావతారకథాకర్ణనంబు** - నారయణ = విష్ణుమూర్తి యొక్క; దివ్య = దివ్యమైన; అవతార = అవతారముల; కథ = గాథలను; ఆకర్ణనంబు = వినుట; **చేయుచునయ్యై** - చేయుచున్ = చేయుచు; అయ్యై = ఆయా;

**విహితకాలంబుల** - విహిత = తగిన; కాలంబులన్ = సమయములలో; **శాంతజనులంగూడి** - శాంత = సాధు; జనులన్ = జనులను; కూడి = కలిసి; **మెలంగుచుబుత్ర** - మెలంగుచున్ = తిరుగుచు; పుత్ర = కుమారులు; మిత్ర = స్నేహితులు; **కళత్రాది** - కళత్ర = భార్యలు; ఆది = మొదలగు; **సంగంబులుగలలవంటివని** - సంగంబులన్ = తగులములను; కలలు = స్వప్నముల; వంటివి = లాంటివి; అని = అని; **యెఱుంగుచు** - ఎఱుంగుచున్ = తెలిసికొనుచు; **లోపలనాసక్తి** - లోపలన్ = మనసునందు; ఆసక్తి = మక్కువ; లేక = లేకుండగ; **సక్తునికైవడి** - సక్తుని = మక్కువగలవాని; కైవడిన్ = వలె; **వెలుపలఁబురుషకారంబులొనర్చుచుఁదగులంబు** - వెలుపల = బయటికి; పురుషకారంబులు = పురుషుడుచేయదగినవి; ఒనర్చుచున్ = చేయుచు; తగులంబు = తగులములు; లేక = లేకుండగ; **విత్తంబులిచ్చి** - విత్తంబులు = ధనములు; ఇచ్చి = ఇచ్చి; **జనకసుతసోదరసఖజ్ఞాతిజనుల** - జనక = తండ్రి; సుత = పుత్రులు; సోదర = అన్నదమ్ములు; సఖ = మిత్రులు; జ్ఞాతి = దాయాదులైన; జనులన్ = వారిని; చిత్తంబులు = మనసులు; **సమ్మదాయత్తంబులుగావించుచు** - సమ్మద = సంతోషముతో; ఆయత్తంబులు = కూడినవి; కావించుచున్ = చేయిచున్; **ధనధాన్యనిధానదైవలబ్ధంబుల** - ధన = ధనములు; ధాన్య = ధాన్యములు; నిధాన = సంపదలు; దైవ = దేవునివశమున; లబ్దంబులు = లభించినవాని; **వలననభిమానంబు** - వలనన్ = ఎడల; అభిమానంబున్ = గర్వమును; మాని = విడిచిపెట్టి; **యనుభవించుచు** - అనుభవించుచున్ = అనుభవించుచు; **గృహక్షేత్రంబులఁజొచ్చి** - గృహ = ఇంటియందు; క్షేత్రంబులన్ = పొలములలో; చొచ్చి = దూరి; **యుదరపూరణమాత్రంబు** - ఉదర = కడుపు; పూరణ = నింపుకొనుట; మాత్రంబున్ = మాత్రమే; **దొంగిలినవాని** - దొంగిలిన = దొంగతనముచేసిన; వానిన్ = వానిని; దండింపక = శిక్షింపక; భుజగ = పాములు; మృగ = క్రూరజంతువులు; మూషిక = ఎలుకలు; మర్కట = కోతులు; మక్షికా = ఈగలు; **ఖరోష్ట్రంబుల** - ఖర = గాడిదలు; ఉష్ట్రంబులన్ = ఒంటెలను; హింసింపక = బాధించకుండగ; పుత్రుల = కొడుకుల; **భంగినీక్షించుచు** - భంగిన్ = వలె; ఈక్షించుచున్ = చూచుచు; **దేశకాలదైవంబులకొలందిని** - దేశ = (ఉన్న) దేశము; కాల = కాలము; దైవంబుల = దేవతల; కొలందిని = తగినట్లు; **ధర్మార్థకామంబులఁబ్రవర్తించుచు** - ధర్మార్థకామంబులన్ = పురుషార్థములయందు {పురుషార్థములు - 1ధర్మము 2అర్థము 3కామము}; ప్రవర్తించుచున్ = మెలగుచు; శునక = కుక్కలు; పతిత = భ్రష్టులు; **చండాలాదులకైన** - చండాల = శూద్రవర్ణస్థులు; ఆదుల = మున్నగువాని; కైనన్ = కి అయినను ; **భోజ్యపదార్థంబులుదగిన** - భోజ్య = తినదగిన; పదార్థంబులున్ = పదార్థములను; తగిన = ఉచితమగు; **భంగినిచ్చుచు** - భంగిన్ = విధముగ; ఇచ్చుచున్ = ఇచ్చుచు; **నిజవృత్తిలబ్దంబులగునశనాదులచేత** - నిజ = తన; వృత్తి = జీవికల వలన; లబ్దంబులు = లభించినవి; అగున్ = అయిన; అశన = ఆహారము; ఆదులన్ = మున్నగువాని; చేతన్ = చేత; దేవ = దేవతలు; ఋషి = ఋషులు; పితృ = పితృదేవతలు; భూత = జంతువులు; మానవుల = మానవులను; **సంతర్పించుచుఁబంచమహాయజ్ఞావశేషంబులనంతర్యామి** - సంతర్పించుచున్ = సంతర్పణ చేయుచు; పంచ = ఐదు (5); మహా = గొప్ప; యజ్ఞ = యజ్ఞములందు; అవశేషంబులన్ = మిగిలినవానిని; అంతర్యామి = పరమాత్మయైన; పురుష = మహాపురుషుని; **యజనంబునునాత్మ** - యజనంబును = తృప్తిపరచుట; ఆత్మ = తన; జీవనోపాయంబును = జీవికను; **సమర్థించుచునుండవలయు** - సమర్థించుచున్ = నిర్వహించుకొనుచు; ఉండవలయు = ఉండవలెను.

7-446-ఆ.| **జనకగురులనైనఁజంపునర్థమునకై** - జనక = తండ్రి; గురువులన్ = గురువులను; ఐనన్ = అయినను; చంపున్ = సంహరించును; అర్థమున్ = ధనములు; కై = కోసము; **ప్రాణమైన** - ప్రాణము = తనప్రాణము; ఐనన్ = అయినప్పటికి; **విడుచు** - విడుచున్ = వదలిపెట్టును; **భార్యకొఱకునట్టి** - భార్య = భార్య; కొఱకున్ = కోసము; అట్టి = అటువంటి; **భార్యఁబురుషుఁడతిథిధిశుశ్రూష** - భార్యన్ = భార్యను; పురుషుడు = మానవుడు; అతిథి = అతిథుల యొక్క; శుశ్రూష = సేవను; **చేయించిగెలుచునజితునీశునైన** - చేయించి = చేయించుటచేత; గెలుచున్ = గెలుచును; అజితున్ = గెలువశక్యముగానివానిని; ఈశున్ = ఈశ్వరుని; ఐనన్ = అయినను;

7-447-ఆ.| **పరముఁడీశ్వరుండు** - పరముడు = హరి {పరముడు - సమస్తమునకు పరమైనవాడు, విష్ణువు}; ఈశ్వరుండు = హరి {ఈశ్వరుడు - సర్వనియామకుడు, విష్ణువు}; **బ్రాహ్మణముఖముననాహరించి** - బ్రాహ్మణ = బ్రాహ్మణుల; ముఖమునన్ = ద్వారా; ఆహరించి = ఆహారముగ్రహించి, ఆరగించి; **తుష్టుఁడయిన** - తుష్టుడు = తృప్తిచెందినవాడు; అయిన = ఐన; **భంగినగ్నిముఖమునందు** - భంగిన్ = వలె; అగ్ని = అగ్ని; ముఖమునందున్ = ద్వారా; **హవ్యరాసులుగొని** - హవ్య = హవిస్సులు; రాసులున్ = సర్వమును; కొని = గ్రహించి; **యైనఁదుష్టినొందఁడనఘచరిత** - ఐనన్ = అయినను; తుష్టి = తృప్తిని; ఒందడు = పొందడు; అనఘ = పాపములేని; చరిత = నడవడికగలవాడ.

7-448-వ.| **కావున** - కావునన్ = అందుచేత; గృహస్థుండు = గృహస్థుడు; **బ్రాహ్మణులందును** - బ్రాహ్మణులు = విప్రుల; అందునున్ = అందు; **దేవతలందును** - దేవతలు = దేవతలు; అందునున్ = అందు; **మర్త్య** - మర్త్య = సామాన్యమానవులు; **పశుప్రముఖ** - పశు = పశువులు; ప్రముఖ = మొదలగు; **జాతులందునునంతర్యామియు** - జాతులు = ప్రాణులు; అందునున్ = అందు; అంతర్యామియున్ = హరి {అంతర్యామి - సర్వమునందును యామి (వ్యాపించి యుండువాడు), విష్ణువు}; **బ్రాహ్మణాననుండునునైన** - బ్రాహ్మణాననుండును = హరి {బ్రాహ్మణాననుండు - బ్రాహ్మణులే అననుండు(నోరుగాగలవాడు), విష్ణువు}; ఐన = అయిన; **క్షేత్రజ్ఞనందునయ్యై** - క్షేత్రజ్ఞన్ = హరి {క్షేత్రజ్ఞుడు - క్షేత్రములు (దేహములు) యందుండెడివాడు, జీవాత్మ, విష్ణువు}; అందున్ = ఎడల; అయ్యై = ఆయా; కోరికలు = కోరికలను; సమర్పించి = చక్కగా యర్పించి ; **సంతర్పణంబుఁజేయవలయు** - సంతర్పణంబు = సంతర్పణలు; చేయవలయున్ = చేయవలెను; **బాద్రపదంబునఁగృష్ణపక్షంబునందును** - బాద్రపదంబునన్ = బాద్రపదమాసమునందు; కృష్ణపక్షంబున్ = కృష్ణపక్షము {కృష్ణపక్షము - పౌర్ణమి తరువాత అమావాస్య వరకు గల పదిహేనుదినముల మాస భాగము }; అందునున్ = అందు; **దక్షిణోత్తరాయణంబులందును** - దక్షిణ = దక్షిణాయనము; ఉత్తరాయణంబులు = ఉత్తరాయణములు; అందునున్ = అందు; **రేయింబగలు** - రేయిన్ = రాత్రులు; పగలు = దినభాగములు; **సమమైనకాలంబులందును** - సమమైన = సమానముగానుండెడి; కాలంబులు = దినములు; అందునున్ = అందు; **వ్యతీపాతంబులందును** - వ్యతీపాతంబులు = వ్యతిపాతయోగముల; అందునున్ = అందు; **దినక్షయంబునందును** - దినక్షయంబున్ = శూన్యతిథిలు *{దినక్షయము - తిథిక్షయము - ఒకేదినమున మూడు తిథులు కలుగుట}*; అందునున్ = అందు; **సూర్యచంద్రగ్రహణంబులందును** - సూర్య =

సూర్యగ్రహణములు; చంద్ర = చంద్రగ్రహణములు; అందునున్ = అందు; శ్రవణ = శ్రవణానక్షత్రముతోకూడిన; ద్వాదశి = ద్వాదశితిథి; యందును - అందునున్ = అందు; వైశాఖ = వైశాఖమాసము; శుక్ల = శుక్లపక్షము {శుక్లపక్షము - అమావాస్య తరువాత పౌర్ణమి వరకు గల పదిహేనుదినముల మాస భాగము }; తృతీయ = తదియ; యందునుగార్తిక - అందునున్ = అందు; కార్తిక = కార్తీకమాసము; శుక్ల = శుక్లపక్షము; నవమి = నవమితిథి; యందును - అందునున్ = అందు; హేమంతశిశిరంబులలోను - హేమంత = హేమంతఋతువు {హేమంతఋతువు - మార్గశిర పుష్యమాసములు}; శిశిరంబుల = శిశిరఋతువుల {శిశిరఋతువు - మాఘ ఫాల్గుణమాసములు}; లోను = అందు; నాలుగష్టకలందును - నాలుగు = నాలుగు (4); అష్టకలు = శ్రాద్ధభేదంబులు {నాలుగష్టలు - మార్గశిర పుష్య మాఘ ఫాల్గుణ మాసములందలి కృష్ణపక్షమునందలి అష్టమితిథులు, శ్రాద్ధభేదంబులు}; అందునున్ = అందు; మాఘ = మాఘమాసపు; శుక్ల = శుక్లపక్షపు; సప్తమి = సప్తమి తిథి; యందును - అందునున్ = అందు; మాస = ప్రతిమాసపునామముగల; నక్షత్రంబులతోడంగూడిన - నక్షత్రంబుల = నక్షత్రముల; తోడన్ = తోటి; కూడిన = కూడినట్టి; పున్నములందును - పున్నములు = పౌర్ణమితిథులు; అందునున్ = అందు; ద్వాదశితోడంగూడిన - ద్వాదశి = ద్వాదశితిథి; తోడన్ = తోటి; కూడిన = కలసివచ్చిన; యుత్తరాత్రయ - ఉత్తరాత్రయ = 1ఉత్తర 2ఉత్తరాషాడ 3ఉత్తరాబాద్ర తిథులు; శ్రవణానురాధలందునునుత్తరాత్రయ - శ్రవణ = శ్రవణ; అనూరాధలు = అనూరాధనక్షత్రములు; అందునున్ = అందు; ఉత్తరాత్రయ = ఉత్తరాత్రయనక్షత్రములతో; సహితంబులయిన - సహితంబులు = కూడినవి; అయిన = ఐన; యేకాదశుల - ఏకాదశుల = ఏకాదశితిథుల; యందును - అందునున్ = అందు; జన్మనక్షత్రయుక్త - జన్మ = పుట్టిన; నక్షత్ర = నక్షత్రముతో; యుక్త = కూడిన; దివసంబులందును - దివసంబులు = దినములు; అందునున్ = అందు; మఱియుఁబ్రశస్తకాలంబులందును - మఱియున్ = ఇంకను; ప్రశస్త = ముఖ్యమైన; కాలంబులు = సమయముల; అందునున్ = అందు; జననీజనక బంధుజనులకు - జననీజనక = తల్లిదండ్రుల; బంధు = బంధువులైన; జనుల = వారి; కున్ = కి; శ్రాద్ధంబులును = శ్రాద్ధములు, తద్దినములు; జపహోమస్నానవ్రతంబులును - జప = జపములు; హోమ = హోమములు; స్నాన = స్నానములు; వ్రతంబులు = వ్రతములు; దేవబ్రాహ్మణ - దేవ = దేవతల; బ్రాహ్మణ = బ్రాహ్మణుల; సమారాధనంబులును నాచరింపవలయు - సమారాధనంబులు = పూజలు; ఆచరింపవలయున్ = చేయవలెను; భార్యకుఁబుంసవనాదికంబును నపత్యంబునకు - భార్య = భార్య; కున్ = కు; పుంసవన = సీమంతము; ఆదికంబును = మొదలగునవి; అపత్యంబున్ = బిడ్డ; కున్ = కు; జాతకకర్మాదికంబునుదనకు - జాతకకర్మ = పురుటిశుద్ధి; ఆదికంబును = మున్నగునవి; తన = తన; కున్ = కు; యజ్ఞదీక్షాదికంబునుబ్రేతజనులకు - యజ్ఞ = యజ్ఞప్రారంభమునకు; దీక్ష = దీక్షబూనుట; ఆదికంబును = మున్నగునవి; ప్రేత = చనిపోయిన; జనుల = బంధువులైనవారి; కున్ = కి; దహనాదికంబును - దహన = దహనము; ఆదికంబును = మున్నగునవి; మృతదివసంబున - మృత = చనిపోయిన; దివసంబునన్ = దినమున; సాంవత్సరికంబును - సాంవత్సరీకంబును = సాంవత్సరీకమును; జరుపవలయు = చేయవలెను.

7-449-మ.| **వినుమే** - వినుము = వినుము; ఏ = ఎట్టి; దేశములన్ = ప్రదేశములందు; **దయాగుణతపోవిద్యాన్వితంబైన** - దయాగుణ = కరుణ; తపః = తపస్సు; విద్యా = పాండిత్యములతో; అన్వితంబున్ = కూడినవారు; ఐన = అయిన; **విప్రనికాయంబు** - విప్ర = బ్రాహ్మణుల; నికాయంబు = సమూహములు; **వసించునేస్థలములన్** - వసించున్ = నివసించునో; ఏ = ఏ; స్థలములన్ = ప్రదేశములందు; **భాగీరథీముఖ్య** - భాగీరథి = గంగానది; ముఖ్య = మొదలగు; **వాహినులుండున్** - వాహినులు = నదులు; ఉండున్ = ఉండునో; **హరిపూజలెయ్యెడల** - హరి = విష్ణుమూర్తి యొక్క; పూజలు = అర్చనలు; ఎయ్యెడలన్ = ఎక్కడనైతే; **భూయిష్ఠప్రకారంబులందనరున్** - భూయిష్ఠ = మిక్కిలిగొప్ప; ప్రకారంబులన్ = పద్ధతులలో; తనరున్ = పెంపొందునో; భూవర = రాజా; **యట్టిచోటులఁదగున్** - అట్టి = అటువంటి; చోటులన్ = ప్రదేశములందు; తగున్ = చేయతగును; **ధర్మంబులంజేయఁగన్** - ధర్మంబులన్ = ధర్మకార్యములను; చేయగన్ = చేయుట.

7-450-క.| హరి = విష్ణుమూర్తి; **యందు** - అందున్ = అందు; **జగములుండును** - జగములు = లోకములు; ఉండును = ఉండును; **హరిరూపము** - హరి = విష్ణుని; రూపము = స్వరూపము; **సాధుపాత్రమందుండు** - సాధు = సాధుస్వభావముగల; పాత్రము = దేహము; అందున్ = లో; ఉండు = ఉండును; **శివంకరమగు** - శివంకరము = శుభముకలిగించునది; అగు = అయిన; **పాత్రముగలిగిననరయఁగనది** - పాత్రమున్ = దేహి; కలిగినన్ = ఉన్నచో; అరయగన్ = తరచిచూడగా; అది = అది; **పుణ్యదేశమనఘచరిత్రా** - పుణ్య = ఉత్తమమైనతీర్థ; దేశము = ప్రదేశము; అనఘ = పావనమైన; చరిత్రా = నడవడికగలవాడ.

7-451-వ.| **మఱియుగురుక్షేత్రంబును** - మఱియున్ = ఇంకను; కురుక్షేత్రంబును = కురుక్షేత్రము {కురుక్షేత్రము - కౌరవ పాండవులు యుద్ధము చేసిన చోటు }; **గయాశీర్షంబునుబ్రయాగంబునుబులహాశ్రమంబును** - గయాశీర్షంబును = గయ {గయాశీర్షము - గయాసురుని శిరస్సుగల పుణ్యప్రదేశము, గయ}; ప్రయాగంబును = ప్రయాగ {ప్రయాగ - త్రివేణీసంగమముగల చోటు}; పులహా = పులహమహామునియొక్క; ఆశ్రమంబును = ఆశ్రమముగల చోటు; నైమిశంబును = నైమిశారణ్యము; ఫాల్గుణంబును = ఫల్గుణీనదీ తీరము ; **సేతువునుబ్రభాసంబునుగుశస్థలియును** - సేతువు = రామసేతువు,రామేశ్వరము; ప్రభాసంబును = ప్రభాసతీర్థమును; కుశస్థలియును = కుశస్థలి; **వారణాసియు** - వారణాసియున్ = కాశీనగరము; **మధురాపురియునుబంపా** - మధురాపురి = మధురాపట్టణము; పంపా = పంపా; **బిందుసరోవరంబులును** - బిందు = బిందు; సరోవరంబులును = సరస్సులు; నారాయణాశ్రమంబును = నారాయణాశ్రమము {నారాయణాశ్రమము - నరనారాయ ఋలు తపముచేసిన ప్రదేశము}; సీతారామాశ్రమంబును = పంచవటి {సీతారామాశ్రమము - సీతరాములు కొన్నాళ్ళు కాపురమున్న పంచవటిలోని ఒక ప్రదేశము }; **మహేంద్రమలయాదులయిన** - మహేంద్ర = మహేంద్రపర్వతము; మలయ = మలయప్రవతము; ఆదులు = మున్నగునవి; అయిన = ఐన; కులాచలంబులును = కులపర్వతములును {కులపర్వతములు - 1మహేంద్రము 2మలయము 3సహ్యాము 4మాల్యవంతము

5ఋక్షము 6వింధ్యము 7 పారియాత్రము}; **హరిప్రతిమార్చనప్రదేశంబులును** - హరి = విష్ణుని; ప్రతిమ = విగ్రహములను; అర్చన = పూజించెడి; ప్రదేశంబులును = ప్రదేశములు; **హరిసేవాపరులయిన** - హరి = విష్ణుని; సేవా = కొలచుటయందు; పరులు = లగ్నమైనవారు; అయిన = ఐన; **పరమభాగవతులు** - పరమ = అత్యుత్తమమైన; భాగవతులు = విష్ణుభక్తులు; వసించెడి = నివసించెడి; **పుణ్యక్షేత్రంబులును** - పుణ్య = పావనమైన; క్షేత్రంబులును = స్థలములు; **శుభకాముండైనవాఁడు** - శుభ = మంగళప్రదమును; కాముండు = కోరెడివాడు; ఐన = అయిన; వాడు = వాడు; సేవింపవలయు = కొలువవలెను.

7-452-ఆ.| భూవరేంద్ర = మహారాజా {భూవరేంద్ర - భూవరుల (రాజుల)లో ఇంద్రుడు (శ్రేష్ఠుడు), మహారాజు}; **యిట్టి** - ఇట్టి = ఇటువంటి; **పుణ్యప్రదేశంబులందు** - పుణ్యప్రదేశంబులు = పుణ్యక్షేత్రముల; అందున్ = లో; నరుడు = మానవుడు; చేయునట్టి = చేసెడి; **ధర్మమల్పమైననది** - ధర్మము = పుణ్యకార్యము; అల్పము = కొంచెము; అయినన్ = అయినను; అది = అది; **సహస్రగుణాధిక** - సహస్ర = వేయి; గుణ = రెట్లుకంటెను; అధిక = ఎక్కువ; **ఫలమునిచ్చు** - ఫలమున్ = ఫలితమును; ఇచ్చున్ = ఇచ్చును; **హరికృపావశమున** - హరి = విష్ణుని; కృపా = దయ; వశమున = వలన.

7-453-వ.| వినుము = వినుము; **చరాచరంబయినవిశ్వమంతయు** - చర = చరింపగలవి; అచరంబు = చరింపలేనివి; అయిన = ఐన; విశ్వము = జగత్తు; అంతయున్ = అఖిలము; **విష్ణుమయంబగుటఁజేసి** - విష్ణు = విష్ణుమూర్తి; మయంబు = నిండినది; అగుటన్ = అగుట; చేసి = వలన; **పాత్రనిర్ణయనిపుణులైన** - పాత్ర = అర్హతను, యోగ్యతను; నిర్ణయ = నిర్ణయించుటయందు; నిపుణులు = నేర్పుగలవారు; ఐన = అయిన; విద్వాంసులు = పండితులు; నారాయణుండు = శ్రీమహావిష్ణువు; ముఖ్య = అత్యుత్తమమైన; **పాత్రంబని** - పాత్రంబు = యోగ్యతగలవాడు; అని = అని; పలుకుదురు = చెప్పెదరు; దేవఋషులును = దేవర్షులు; **బ్రహ్మపుత్రులైన** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; పుత్రులు = కుమారులు; ఐన = అయిన; **సనకాదులునునుండ** - సనకాదులును = కుమారచతుష్కయము {సనకాదులు - 1సనకుడు 2సనందనుడు 3సనత్కుమారుడు 4సనత్సుజాతుడు అనెడి దేవర్షులు, కుమారచతుష్కయము}; ఉండన్ = ఉండగా; భవదీయ = నీ యొక్క; **రాజసూయంబుననగ్రపూజకు** - రాజసూయంబునన్ = రాజసూయ యాగమున ; అగ్ర = అందరికన్నపెద్దవారికిచేసెడి; పూజ = అర్చించుట; కున్ = కు; హరి = శ్రీకృష్ణుడు; **సమ్మతుండయ్యెననేక** - సమ్మతుండు = అంగీకరించినవాడు; అయ్యెన్ = అయ్యెను; అనేక = పెక్కు; **జంతుసంఘాతకీర్ణంబైన** - జంతు = జీవుల; సంఘాత = సమూహములచేత; కీర్ణంబు = కిక్కిరిసినది; ఐన = అయిన; **బ్రహ్మాండపాదపంబునకు** - బ్రహ్మాండ = బ్రహ్మాండము యనెడి; పాదపంబున్ = చెట్టున; కున్ = కు; నారాయణుండు = శ్రీమహావిష్ణువు; మూలంబు = వేరు, మూలము; **తన్నిమిత్తంబు** - తత్ = ఆ; నిమిత్తంబు = కారణముచేత; నారాయణ = విష్ణుమూర్తిని; సంతర్పణంబు = తృప్తిపరచుట; **సకలజంతుసంతర్పణంబని** - సకల = సమస్తమైన; జంతు = జీవుల; సంతర్పణంబు = సంతృప్తిపరచుట; అని = అని; **యెఱుంగుము** - ఎఱుంగుము = తెలిసికొనుము; ఋషి = ఋషుల; నర = నరుల; **తిర్యగమర** - తిర్యక్ = జంతువుల; అమర = దేవతల; శరీరంబులు =

దేహములు; పురంబులు = పురములు; వాని = వాటి; యందుఁదారతమ్యంబులతోడ - అందున్ = లో; తారతమ్యంబుల = తరతమభేదముల, ఎక్కువతక్కువల; తోడన్ = తోటి; జీవరూపంబున - జీవ = జీవుని; రూపంబునన్ = స్వరూపముతో; భగవంతుడయిన - భగవంతుడు = నారాయణుడు {భగవంతుడు - షడ్గుణైశ్వర్యసంపన్నుడు, విష్ణువు}; అయిన = ఐన; హరివర్తించుటంజేసి - హరి = నారాయణుడు; వర్తించుటన్ = ఉండుట; చేసి = వలన; పురుషుండనఁబ్రసిద్ధుండయ్యెనందుఁదిర్యగ్జాతులకంటెనధికత్వంబు - పురుషుండు = పురుషుడు {పురుషుడు - పురములోనుండువాడు}; అనన్ = అనగా; ప్రసిద్ధుడు = పేరుపొందినవాడు; అయ్యెన్ = అయ్యెను; అందున్ = వానిలో; తిర్యక్ = జంతువుల; జాతుల = జాతులన్నిటి; కంటెన్ = కంటెను; అధికత్వంబు = గొప్పదనము; పురుషుని = మానవుని; యందు - అందున్ = అందు; విలసిల్లుటంజేసి - విలసిల్లుటన్ = ప్రకాశించుట; చేసి = వలన; పురుషుండు = మానవుడు; పాత్రంబు = అధికయోగ్యుడు; పురుషులలోన - పురుషుల = మానవుల; లోనన్ = అందు; హరితనువైన - హరి = నారాయణుని; తనువు = దేహము; ఐన = అయిన; వేదంబును = వేదములను; ధరించుచు - ధరించుచున్ = కలిగియుండి; సంతోషవిద్యాతపోగరిష్ఠుండైన - సంతోష = నిత్యతృప్తి; విద్యా = చదువు; తపస్ = తపస్సులందు; గరిష్ఠుండు = అధికుడు; ఐన = అయిన; బ్రాహ్మణుండు = విప్రుడు; పాత్రంబు = అధిక యోగ్యుడు ; బ్రాహ్మణులలోననాత్మజ్ఞాన - బ్రాహ్మణుల = విప్రుల; లోనన్ = అందు; ఆత్మజ్ఞాన = బ్రహ్మవిద్యయందు; పరిపూర్ణుండయిన - పరిపూర్ణుండు = నిండుగాగలవాడు; అయిన = ఐన; యోగి = యోగి {యోగి - చిత్తనిరోధముగలవాడు}; ముఖ్యపాత్రంబని - ముఖ్య = ఉత్తమోత్తమ; పాత్రంబు = యోగ్యతగలవాడు; అని = అని; పలుకుదురు = చెప్పెదరు; పరస్పరపాత్రంబులకు - పరస్పర = అన్యోన్య; పాత్రంబుల్ = యోగ్యతలగౌరవాదులను; సహింపని = ఓర్వలేని; మనుష్యులకుఁబూజనార్థంబుగాఁద్రేతాయుగంబునందు - మనుష్యుల్ = మానవుల; కున్ = కు; పూజనంబు = పూజించుకొనుటకు; కాన్ = కొరకు; త్రేతాయుగంబున్ = త్రేతాయుగము; అందున్ = లో; హరిప్రతిమలుగల్పింపబడియె - హరి = నారాయణుని; ప్రతిమలు = విగ్రహములు, బొమ్మలు; కల్పింపబడియెన్ = ఏర్పరచబడినవి; కొందఱు = కొంతమంది; ప్రతిమార్చనంబు = విగ్రహారాధన; చేయుదురు = చేసెదరు; పాత్రపురుషద్వేషులైనవారలకునట్టి - పాత్రపురుష = పురుషుల యోగ్యతా భేదభావమందు; ద్వేషులు = వ్యతిరేకులు; ఐనట్టి = అయిన; వారల = వారి; కున్ = కి; ప్రతిమార్చనంబు - ప్రతిమ = విగ్రహమును; అర్చనంబు = ఆరాధించుట; ముఖ్యార్థప్రదంబుగాదు - ముఖ్యార్థ = అధికఫల; ప్రదంబున్ = ఇచిమనది; కాదు = కాదు; మందాధికారులకుఁబ్రతిమార్చనంబు - మంద = మందమైన, కొంచమైన; అధికారుల్ = యోగ్యతగలవారి; కున్ = రి; ప్రతిమ = విగ్రహమును; అర్చనంబు = ఆరాధించుట; పురుషార్థప్రదంబగును - పురుషార్థ = ధర్మార్థకామమములను; ప్రదంబున్ = ఇచ్చునది; అగును = అగును.

7-454-ఆ.| అఖిలలోకములకు - అఖిల = సర్వ; లోకముల్ = లొకముల; కున్ = కు; హరి = నారాయణుడు; దైవతము = అత్యుత్తమదేవుడు {దైవము - దైవతర - దైవతము}; చూడ - చూడన్ = విచారించగా; హరికి - హరి = నారాయణుని; కిన్ = కి; దైవతము = ఉత్తమదేవుడు; ధరాధినాథ = రాజా {ధరాధినాథుడు - ధర (భూమికి) అధినాథుడు (పైఅధికారి), రాజు};

పదపరాగలేశ - పద = పాదముల; పరాగ = దుమ్మునందలి; లేశ = కొంచపు; పంక్తిచేఁద్రైలోక్య - పంక్తి = రేణువుల; చేన్ = వలన; త్రైలోక్య = ముల్లోకముల; పావనంబుజేయు - పావనంబు = పవిత్రము; చేయు = చేసెడి; బ్రాహ్మణుండు = విప్రుడు.

7-455-వ.| అట్టి = అటువంటి; బ్రాహ్మణజనులందుఁగర్మనిష్ఠులుఁదపోనిష్ఠులు - బ్రాహ్మణ = విప్రులైన; జనులు = వారి; అందున్ = లో; కర్మనిష్టులు = యాగాదికర్మలుచేయువారు; వేదశాస్త్రనిష్ఠులు = వేదములు శాస్త్రములులో నిపుణులు; జ్ఞానయోగనిష్ఠులునై - జ్ఞానయోగనిష్ఠులు = తత్త్వ జ్ఞానయోగముగలవారు ; ఐ = అయ్యి; కొందఱు = కొంతమంది; వర్తింతురందు - వర్తింతురు = మెలగుదురు; అందున్ = వారిలో; జ్ఞాననిష్ఠునికిననంత - జ్ఞాననిష్ఠుని = జ్ఞాని; కిన్ = కి; అనంత = అనంతమైన; ఫలకామియైన - ఫల = ఫలములను; కామి = కోరెడివాడు; ఐన = అయిన; గృహస్థుండు = కాపురస్థుడు; పితృజనులనుద్దేశించి - పితృ = పితృదేవతలుయైన; జనులను = వారిని; ఉద్దేశించి = గురించి; కవ్యంబులును - కవ్యంబులునున్ = కవ్యములను {కవ్యములు - పితృదేవతలకు యీయదగిన యన్నములు}; దేవతలనుద్దేశించి - దేవతల్ = దేవతలను; ఉద్దేశించి = గురించి; హవ్యంబులునుబెట్టుట - హవ్యంబులును = హవ్యములను {హవ్యములు - దేవతలకీయదగిన యగిర్చిన యన్నము మొదలగునవి}; పెట్టుట = ఇచ్చుట; ముఖ్యంబు = అవశ్యకములు; దైవ = దేవసంబంధ; కార్యంబునకునిరువురనైననొకరినైనబిత్రుకార్యంబునకు - కార్యంబున్ = పూజలకు; ఇరువురన్ = ఇద్దరిని (2); ఐనన్ = అయిన; ఒకరిన్ = ఒకరిని; ఐనన్ = అయిన; పితృ = తండ్రితాతలకు చెందిన ; కార్యంబున్ = కార్యక్రమముల; కున్ = కు; ముువ్వురినైననొకరినైన - ముువ్వురిన్ = ముగ్గురుని; ఐనన్ = అయిన; ఒకరిన్ = ఒకరిని; ఐనన్ = అయిన; భోజనంబు = భోక్తగా భోజనము ; చేయింపవలయు = పెట్టవలెను; ధనవంతునకైనను - ధనవంతున్ = ఎంతసంపదగలవాని; కైననన్ = కి అయినను ; శ్రాద్ధవిస్తారంబు - శ్రాద్ధ = తద్దినము విషయములో ; విస్తారంబు = ఎక్కువ భోక్తలను పెట్టుట ; కర్తవ్యంబుగాదు - కర్తవ్యంబు = చేయదగినపని; కాదు = కాదు; దేశకాలప్రాప్త - దేశ = ఉన్నప్రదేశము; కాల = కాలములందు; ప్రాప్త = లభించెడి; కందమూలఫలాదికంబయిన - కందమూల = కందదుంప; ఫల = పండ్లు; ఆదికంబున్ = మున్నగునవి; అయిన = ఐన; హరినైవేద్యంబున - హరి = నారాయణుని; నైవేద్యంబునన్ = నివేదింపబడినవిగా; విధిచోదితప్రకారంబుగా - విధిచోదితప్రకారంబునన్ = శాస్త్రోక్తంబుగా; శ్రద్ధతోడఁబాత్రంబునందుఁబెట్టిన - శ్రద్ధ = శ్రద్ధ; పాత్రంబున్ = పళ్ళెము; అందున్ = లో; పెట్టిన = పెట్టినట్టి; యన్నంబుగామదుహంబయి - అన్నంబు = అన్నము; కామ = కోరికలు; దుహంబు = ఒసగునది; అయి = అయ్యి; యక్షయఫలకారి - అక్షయ = అనంతమైన; ఫల = ఫలములను; కారి = కలిగించెడిది; యగు - అగున్ = అగును; ధర్మతత్త్వవేది - ధర్మ = ధర్మము; తత్త్వ = తత్త్వజ్ఞానము; వేది = తెలిసినవాడు; యైనవాఁడు - ఐనవాడు = అయినవాడు; శ్రాద్ధంబులందు - శ్రాద్ధంబుల్ = తద్దినముల; అందున్ = లో; మాంసప్రదానంబుజేయక - మాంస = మాంసమును; ప్రదానంబు = పెట్టుట; చేయక = చేయకుండ; భక్షింపక = తినకుండ; చరింపవలయు - చరింపవలయున్ = నడవవలెను; కందమూలాది - కందమూల = కందదుంప; ఆది = మున్నగువాని; దానంబుననయ్యెడి - దానంబునన్ = దానముచేయుటవలన; అయ్యెడి = కలిగెడి; ఫలంబు - ఫలంబున్ = ఫలితము; పశుహింసనంబున - పశు =

పశువులను; హింసనంబునన్ = చంపుటవలన; సంభవింపదు = కలుగదు; ప్రాణహింస = జీవహింస; చేయక = చేయకుండ; **వర్తించుటకంటె** - వర్తించుట = మెలగుట; కంటెన్ = కంటె; **మిక్కిలి** - మిక్కలి = అధికమైన; ధర్మంబు = ధర్మము; లేదు = లేదు; **యజ్ఞవిదులైన** - యజ్ఞ = యాగముల యొక్క; విదులు = విధానములుతెలిసినవారు; ఐన = అయిన; ప్రోడలు = వివేకులు, నేర్పరులు; **నిష్కాములై** - నిష్కాములు = కోరికలులేనివారు; ఐ = అయ్యి; **బాహ్యకర్మంబులు** - బాహ్య = వ్యక్తమగు; కర్మంబులు = కర్మలు; విడిచి = వదలివేసి; **యాత్మజ్ఞాన** - ఆత్మజ్ఞాన = ఆత్మజ్ఞానము యనెడి; **దీపంబులందుఁగర్మమయంబులయిన** - దీపంబుల్ = దీపకాంతుల; అందున్ = అందు; కర్మ = (మానసిక) కర్మలతో; మయంబులు = నిండినవి; అయిన = ఐన; **యజ్ఞంబులనాచరింతురు** - యజ్ఞంబులన్ = దీక్షలను; ఆచరింతురు = చేయుదురు.

7-456-క.| **పశువులఁబొరిగొని** - పశువులన్ = పశువులను; పొరిగొని = వధించి; **మఖములు** - మఖములున్ = యజ్ఞములను; **విశదములుగఁజేయు** - విశదములుగన్ = విస్తారముగ; చేయు = చేసెడి; బుధుని = జ్ఞానిని; వీక్షించి = చూసి; తమున్ = తమను; విశసనము = వధించుట; చేయునో = చేయును ఏమో; **యని** - అని = అని; క్రశిమన్ = కుందుటచేత; **బెగడొందు** - బెగడొందున్ = బెంగపడును; **భూతగణము** - భూత = జంతు; గణము = జాలము; **నరేంద్రా** - నరేంద్ర = రాజా.

7-457-వ.| అదిగావున = అందుచేత; **ధర్మవేది** - ధర్మ = ధర్మమును; వేది = తెలిసినవాడు; **యయినవాఁడు** - అయినవాడు = ఐనవాడు; **దైవప్రాప్తంబులయిన** - దైవ = దేవునివశమున; ప్రాప్తంబులు = దొరికినవి; అయిన = ఐన; **కందమూలాదికంబులచేత** - కందమూల = కందదుంపలు; ఆదికంబుల = మున్నగునవాని; చేత = చేత; **నిత్యనైమిత్తికక్రియలఁజేయవలయు** - నిత్య = ప్రతిదినముచేయవలసిన; నైమిత్తిక = సందర్భానుసారమైన; క్రియలన్ = పూజాదికార్యక్రమములను; చేయవలయున్ = చేయవలెను; **నిజధర్మబాధకంబయిన** - నిజ = తన; ధర్మ = ధర్మమునకు; బాధకంబు = చెరచెడిది; అయిన = ఐన; **ధర్మంబునుబరధర్మప్రేరితంబయిన** - ధర్మంబును = ధర్మమును; పర = ఇతర; ధర్మ = ధర్మములచే, మతములచే; ప్రేరితంబు = ప్రేరేపించబడినది; అయిన = ఐన; **ధర్మంబునునాభాసధర్మంబునుబాషండ** - ధర్మంబు = ధర్మము; ఆభాస = నిజమైనదనిపించెడి అబద్ధ; ధర్మంబును = ధర్మము; పాషాండ = వేదవిరుద్ధ; **ధర్మంబునుగపటధర్మంబును** - ధర్మంబును = ధర్మము; కపట = మోసపూరిత; ధర్మంబును = ధర్మమును; **ధర్మజ్ఞండయినవాఁడు** - ధర్మజ్ఞండు = ధర్మముతెలిసినవాడు; అయినవాడు = ఐనవాడు; **మానవలయు** - మానవలయున్ = విడిచిపెట్టవలెను; **నైసర్గికధర్మంబు** - నైసర్గిక = స్వభావసిద్ధ; ధర్మంబు = ధర్మము; **దురితశాంతి** - దురిత = పాపములను; శాంతి = అణచుటకు; **సమర్థంబగు** - సమర్థంబు = శక్తిగలది; అగున్ = అగును; నిర్ధనుండు = బీదవాడు; **ధర్మార్థంబు** - ధర్మ = ధర్మము; అర్థంబున్ = కోసము; **యాత్రజేయుచునైన** - యాత్ర = పుణ్యక్షేత్రములకుపోవుట; చేయుచున్ = చేయుచును; ఐనన్ = అయినను; **ధనంబుగోరవలదు** - ధనంబున్ =

ధనమును; కోరవలదు = అడుగరాదు; **జీవనోపాయంబునకునిట్టట్టుఁదిరుగక** - జీవనోపాయంబున్ = బ్రతుకుతెరువు; కున్ = కు; ఇట్టట్టు = ఇటునటు; తిరుగక = పోకుండగ; కార్పణ్యంబు = దైన్యము; లేక = లేకుండగ; **జీవించుచు** - జీవించుచున్ = బ్రతుకుతు; మహాసర్పంబు = కొండచిలువ; తెఱంగున = వలె; **సంతోషంబుననాత్మారాముండై** - సంతోషంబునన్ = సంతృప్తితో; ఆత్మారాముండు = తనలోతాను క్రీడించువాడు; ఐ = అయ్యి; **యెద్దియుంగోరకబ్రదికెడి** - ఎద్దియున్ = దేనిని; కోరక = కోరకుండగ; బ్రతికెడి = జీవించెడి; **సుగుణునికింగల** - సుగుణున్ = మంచిగుణములుగలవాని; కిన్ = కి; కల = కలిగిన; **సుఖంబుగామలోభంబుల** - సుఖంబున్ = సుఖము; కామ = కోరికల; లోభంబుల = పేరాశలచేత; **దశదిశలంబరిధావనంబుచేయువానికి** - దశదిశలన్ = పదిదిక్కులను; పరిధావనంబు = పరిగెత్తుట; చేయు = చేసెడి; వాని = వాని; కిన్ = కి; **సిద్ధింపదు** - సిద్ధింపదు = కలుగదు; **పాదరక్షలుగలవానికి** - పాదరక్షలు = చెప్పులు; కల = ఉన్న; వాని = వాని; కిన్ = కి; **శర్కరాకంటకాదులవలన** - శర్కరా = గులకరాళ్ళు; కంటక = ముండ్లు; ఆదుల = మున్నగువాని; వలన = వలన; భయంబు = భయము; లేక = ఉండకుండ; **మెలంగనలవడు** - మెలంగన్ = నడచుట; అలవడున్ = అలవాటగు; **భంగిఁగామంబులవలన** - భంగిన్ = వలె; కామంబుల = కోరికల; వలన = వలన; **నివృత్తిగలవానికిఁనెల్లకాలంబును** - నివృత్తి = మరలుపాటు; కల = కలిగిన; వాని = వాని; కిన్ = కి; ఎల్లకాలంబును = ఎల్లప్పుడు; **భద్రంబగు** - భద్రంబు = కుశలము; అగున్ = కలుగును; **ఉపస్థమునకును** - ఉపస్థమున్ = సురతచాపల్యమున; కును = కు; **జిహ్వాదైన్యంబునకునుబురుషుండు** - జిహ్వాదైన్యంబున్ = నోటివాపిరిగొట్టుతనమున; కును = కు; పురుషుండు = పురుషుడు; **గృహపాలకశునకంబుకైవడి** - గృహ = ఇంటికి; పాలక = కాపలాయుండెడి; శునకంబున్ = కుక్క; కైవడి = వలె; **సంచరించుచు** - సంచరించుచున్ = తిరుగుచు; సంతుష్టి = సంతృప్తి; లేక = లేకుండగ; **చెడు** - చెడును = చెడిపోవును; **సంతోషిగాని** - సంతోషి = సంతోషము; కాని = లేనట్టి; విప్రుని = బ్రాహ్మణుని; **విద్యాతపోవిభవయశంబులు** - విద్యా = చదువులు; తపస్ = తపస్సులు; విభవ = వైభవములు; యశంబులు = కీర్తులు; **నిరర్థకంబులగు** - నిరర్థకంబులు = కొరమాలినవి, వ్యర్థములు; అగున్ = అగును; **ఇంద్రియలోలత్వంబున** - ఇంద్రియ = ఇంద్రియార్థములందలి; లోలత్వంబునన్ = చాపల్యమున; జ్ఞానంబు = జ్ఞానము; **నశించు** - నశించున్ = నశించిపోవును; సకల = సమస్తమైన; భూలోక = భూలోకపు; భోగంబులు = భోగములను; భోగించియు = అనుభవించియు; దిగ్విజయంబు = సర్వదిక్కులుజయించుట; చేసియు = చేసినను; **బుభుక్షాపిపాసలవలనఁగామపారంబును** - బుభుక్ష = ఆకలి; పిపాసల = దప్పికల; వలన = వలన; కామ = కోరికల; పారంబును = తుదను; **హింసవలనఁగ్రోధపారంబునుజేరుట** - హింస = జీవులను సంహరించుట; వలనన్ = వలన; క్రోధ = కోపము; పారంబును = అంతును; చేరుట = చేరుట; దుర్లభంబు = పొందశక్యముగానిది; సంకల్ప = మనోవ్యాపారములను; **వర్జనంబునంగామంబునుగామ** - వర్జనంబునన్ = వీడుటవలన; కామంబునున్ = కోరికలు; కామ = కోరికలను; **వర్జనంబునఁగ్రోధంబునునర్థానర్థ** - వర్జనంబునన్ = వీడుటవలన; క్రోధంబునున్ = కోపము; అర్థానర్థ = నిత్యానిత్య, ప్రయోజనత్వక; **దర్శనంబున** - దర్శనంబునన్ = వస్తువివేకమువలన; **లోభంబును నద్వైతానుసంధానంబున** - లోభంబునున్ = పేరాశను; అద్వైతానుసంధానంబునన్ = ఆత్మపరమాత్మల

యేకత్వభావము వలన ; **భయంబుననాత్మానాత్మ** - భయంబును = భయము; ఆత్మానాత్మ = ఆత్మ అనాత్మల ; **వివేకంబున** - వివేకంబునన్ = విచారించుకొనెడి తెలివివలన; **శోకమోహంబులును** - శోక = దుఃఖము; మోహంబులును = అజ్ఞానములు; **సాత్వికసేవనంబునదంభంబును** - సాత్వికసేవనంబునన్ = సాధుసాంగత్యమువలన; దంభంబునున్ = డాంబికము; **మౌనంబున** - మౌనంబునన్ = మౌనమువలన; **యోగాంతరాయంబును** - యోగ = యోగసాధనయొక్క; అంతరాయంబును = విఘ్నము; **శరీరవాంఛలేమిని** - శరీర = దేహముపై; వాంఛ = మిక్కిలిప్రేమ; లేమిని = లేకపోవుటచేత; **హింసయు** - హింసయున్ = జీవహింస; **హితాచరణంబున** - హిత = మేలు; ఆచరణంబునన్ = చేయుట; **భూతజంబయిన** - భూత = జీవులవలన; జంబు = కలిగెడిది; అయిన = ఐన; దుఃఖంబును = దుఃఖము; **సమాధిబలంబున** - సమాధి = సమాధియొక్క; బలంబునన్ = ప్రభావముచేత; **దైవికవ్యధయుబ్రాణాయామాదికంబున** - దైవిక = యదృచ్ఛాప్రాప్తమగు; వ్యధ = బాధ; ప్రాణాయామ = ప్రాణాయామము; ఆదికంబునన్ = మున్నగువానివలన; మన్మథవ్యధయు = కామవికారము; **సాత్త్వికాహారంబుల** - సాత్త్విక = సత్త్వగుణ; ఆహారంబులన్ = ఆహారపదార్థములవలన; **నిద్రయు** - నిద్రయున్ = నిద్ర; **సత్త్వగుణంబున** - సత్త్వగుణంబునన్ = సత్త్వగుణమువలన; **రజస్తమంబులునునుపశమంబున** - రజస్ = రజోగుణము; తమంబులును = తమోగుణముల; ఉపశమంబును = అణగుటవలన; సత్త్వంబును = బలోద్రేకములను; **గురుభజనకుశలుఁడై** - గురు = పెద్దలను; భజన = సేవించెడి; కుశలుడు = నేర్పుగలవాడు; ఐ = అయ్యి; **శీలంబున** - శీలంబునన్ = మంచినడవడికలతో; జయింపవలయు = నిగ్రహించవలెను.

7-458-క.| **హరిమహిమదనకుఁజెప్పిన** - హరి = విష్ణుని; మహిమన్ = ప్రభావము, గొప్పదనము; తన = తన; కున్ = కు; చెప్పిన = చెప్పినట్టి, ఉపదేశించిన; **గురువున్** - గురువును = దేశికుని; **నరుఁడనుచుఁదలఁచి** - నరుడు = సామాన్యమానవుడు; అనుచున్ = అని; తలచి = భావించి; **కుంఠితభక్తిందిరుగు** - కుంఠిత = కుంటి; భక్తిన్ = భక్తితో; తిరుగు = వర్తించెడి; **పురుషుశ్రమమెల్లను** - పురుషు = మానవుని; శ్రమము = కష్టము; ఎల్లను = అంతా; **కరిశౌచముక్రియ** - కరి = గజ; శౌచము = స్నానము; క్రియన్ = వలె; **నిరర్థకంబగునధిపా** - నిరర్థకంబు = వ్యర్థమైనది; అగున్ = అగును; అధిపా = రాజా.

7-459-ఉ.| ఈ = ఈ; **వనజాతనేత్రుఁబరమేశు** - వనజాతనేత్రున్ = శ్రీకృష్ణుని {వనజాతనేత్రుడు - వనజాతము (పద్మము వంటి) నేత్రుడు (కన్నులు గలవాడు) , విష్ణువు}; పరమేశున్ = శ్రీకృష్ణుని {పరమేశుడు - పరమ (అత్యున్నత మైన) ఈశుడు (ప్రభువు), విష్ణువు}; **మహాత్ముఁబ్రధానపూరుషున్** - మహాత్మున్ = శ్రీకృష్ణుని {మహాత్ముడు - మహా (గొప్ప) ఆత్ముడు (ఆత్మ గలవాడు, విష్ణువు}; ప్రధానపూరుషున్ = శ్రీకృష్ణుని {ప్రధానపూరుషుడు - ప్రధాన (ముఖ్య మైన) పూరుషుడు (పురములను దేహములలో ఉండువాడు), కూటస్థుడు, విష్ణువు}; **దేవశరణ్యు** - దేవశరణ్యున్ = శ్రీకృష్ణుని {దేవశరణ్యుడు - దేవ (దేవతలకు) శరణ్యుడు (కాపుదల యైనవాడు) , విష్ణువు}; **సజ్జనవిధేయుననంతుఁబురాణయోగసంసేవితపాదపద్ముఁదమ** -

సజ్జనవిధేయున్ = శ్రీకృష్ణుని {సజ్జనవిధేయుడు - సత్ (మంచి) జన (వారికి) విధేయుడు (వశమైనవాడు) , విష్ణువు}; పురాణయోగిసంసేవితపాదపద్మున్ = శ్రీకృష్ణుని {పురాణయోగిసంసేవితపాదపద్ముడు - పురాణ (పూర్వపు) యోగి (యోగులచే) సంసేవిత (చక్కగాసేవింపబడిన) పాద (పాదములు యనెడి) పద్ముడు (పద్మములు గలవాడు), విష్ణువు}; తమ = తమ యొక్క; చిత్తమునన్ = మనసునందు; **నరుఁడంచు** - నరుడు = సామాన్య మానవుడు; అంచున్ = అని; **లోకులిచ్ఛావిధిఁజూచుచుండుదురు** - లోకులు = ప్రజలు; ఇచ్ఛావిధిన్ = తమయిష్టంవచ్చినట్లు; చూచుచుందురు = చూచెదరు; సన్మతి = మంచి యెరుక; లేక = లేకపోవుటచేత; నరేంద్రచంద్రమా = మహారాజా {నరేంద్రచంద్రముడు - నరేంద్రు (రాజు)లలో చంద్రునివంటివాడు, మహారాజు}.

7-460-వ.| వినుము = వినుము; **షడింద్రియంబులలోననొకటి** - షడింద్రియంబుల్ = ఇంద్రియములారింటి {షడింద్రియములు - 1కన్ను 2ముక్కు 3చెవి 4నాలుక 5 చర్మము 6మనస్సు}; లోనన్ = అందు; ఒకటి = ముఖ్యమైనది, మనస్సు; **యందుఁదత్పరులై** - అందున్ = ఎడల; తత్పరులు = దానియందే లగ్నమైనవారు ; ఐ = అయ్యి; **యిచ్ఛాపూరణ** - యిచ్ఛా = కోరికలను; పూరణ = తీర్చుకొను; **విధానంబులఁజరితార్థులమైతిమనువారలు** - విధానంబులన్ = పద్ధతులచేత; చరితార్థులము = కృతకృత్యులము; ఐతిమి = అయిపోతిమి; అను = అనెడి; వారలు = వారు; **ధారణాభ్యాస** - ధారణ = ధరించుట; అభ్యాస = అధ్యయనము; **సమాధియోగంబుల** - సమాధి = సమాధి; యోగంబులన్ = యోగములను; **సాధింపలేరు** - సాధింపన్ = పొంద; లేరు = శక్యముగాదు; **కృషిప్రముఖంబులు** - కృషి = వ్యవసాయము; ప్రముఖంబులున్ = మున్నగునని; సంసార = సంసారముసాగించుటకైన; **సాధనంబులుగాని** - సాధనంబులున్ = పరికరములు; కాని = అంతేకాని; మోక్ష = ముక్తిసాధనకైన; **సాధనంబులుగావు** - సాధనంబులున్ = పరికరములు; కావు = కావు; కుటుంబ = కుటుంబముతోని; **సంగంబునఁజిత్తవిక్షేపంబగు** - సంగంబునన్ = తగులమువలన; చిత్త = మనసునందు; విక్షేపంబు = కలత; అగున్ = కలుగును; **చిత్తవిజయప్రయత్నంబున** - చిత్త = మనసును; జయ = జయించు; ప్రయత్నంబునన్ = పూనికతో; **సన్న్యసించి** - సన్యసించి = సన్యాసము స్వీకరించి {సన్యాసము - సర్వసంగపరిత్యాగము కలగిన ఆశ్రమము }; **సంగంబు** - సంగంబున్ = సర్వతగులములను; వర్జించి = విడిచిపెట్టి; **మితంబయిన** - మితంబు = పరిమితికిలోబడినది; అయిన = ఐన; బిక్షాన్నంబు = యాచనచేసిన ఆహారము; **భక్షించుచు** - భక్షించుచున్ = తినుచు; **శుద్ధవివిక్త** - శుద్ధ = నిర్మలమైన; వివిక్త = ఏకాంతమైన; **సమప్రదేశంబుననొక్కరుండునాసీనుండై** - సమ = చదునైన; ప్రదేశంబునన్ = చోటునందు; ఒక్కరుండు = ఒక్కడు; ఆసీనుండు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి; **సుస్థిరత్వంబునప్రణవోచ్చారణంబు** - సుస్థిరత్వంబునన్ = మిక్కలి నిలకడగా; ప్రణవ = ఓంకారము; ఉచ్చారణంబు = పలుకుట; **చేయుచు** - చేయుచున్ = చేయుచు; **రేచకపూరకకుంభకంబులఁబ్రాణాపానంబుల** - రేచక = ఊపిరి వదలుట ; పూరక = ఊపిరి పీల్చుట ; కుంభకంబులన్ = ఊపిరి బంధించుటలవలన ; ప్రాణ = ప్రాణవాయువును; పానంబులన్ = తీసుకొనుటను; నిరోధించి = నియమించి, యామముచేసి; **కామహతంబయిన** - కామ = మనోరథముల; హతంబున్ = అణచబడినవి; అయిన = కాగా;

చిత్తంబునఁబరిభ్రమణంబు - చిత్తంబునన్ = మనసునందు; పరిభ్రమణంబు = ఏకాగ్రతనష్ఠమగుటను; మాని = వదలి; కామవిసర్జనంబు - కామ = కోరికలను; విసర్జనంబు = విడిచిపెట్టుట; చేసి = చేసి; మరలునంతకు - మరలు = వెనుదిరుగు; అంతకున్ = అంతవరకు; నిజనాసాగ్రనిరీక్షణంబు - నిజ = తన; నాస = ముక్కు; అగ్ర = కొనయందు; నిరీక్షణంబు = దృష్టినికేంద్రీకరించుట; చేయుచునివ్విధంబున - చేయుచున్ = చేయుచు; ఈ = ఈ; విధంబునన్ = విధముగా; యోగాభ్యాసంబు - యోగ = యోగమును; అభ్యాసంబున్ = అభ్యసించుట; చేయువాని - చేయు = చేసెడి; వాని = వాని; చిత్తంబు = మనసు; కాష్ఠ - కాష్ట = కర్రలు; రహితంబయిన - రహితంబు = లేనిది; అయిన = ఐన; వహ్ని = అగ్ని; తెఱంగున - తెఱంగునన్ = వలె; శాంతిఁజెందు - శాంతిన్ = శమించుటను; చెందున్ = పొందును; కామాదులచేత - కామాదుల్ = అరిషడ్వర్గము {కామాదులు - 1కామము 2క్రోధము 3లోభము 4మోహము 5మదము 6మాత్సర్యములు, అరిషడ్వర్గము}; చేత = వలన; వేధింపఁబడక - వేధింపబడక = చీకాకుపెట్టబడక; ప్రశాంత = నెమ్మదిగల; సమస్తవృత్తంబయిన - సమస్త = సమనసచెందిన, కూడుకొన్న; వృత్తంబు = వర్తనకలది; అయిన = ఐన; చిత్తంబు = మనసు; బ్రహ్మసుఖ = బ్రహ్మానంద; సమ్మర్శనంబున - సమ్మర్శనంబునన్ = అనుభవమునందు; లీనంబై - లీనంబు = మునిగినది, కలిసినది; ఐ = అయ్యి; మఱియునెగయ - మఱియున్ = ఇంక; ఎగయన్ = చెలరేగుట; నేరదు = చేయలేదు.

7-461-మ.| ధరణీదేవుఁడు - ధరణీదేవుడు = బ్రాహ్మణుడు {ధరణీదేవుడు - ధరణీ (భూమికి) దేవుడు, విప్రుడు}; సన్న్యసించి - సన్యసించి = సర్వసంగపరిత్యాగముజేసి; యతి = యోగి; యై - ఐ = అయ్యి; ధర్మార్థకామంబులంబరివర్జించి - ధర్మార్థకామంబులన్ = పురుషార్థములను {పురుషార్థములు - 1ధర్మ 2అర్థ 3కామములు యైన పురుషప్రయోజనములు }; పరివర్జించి = పూర్తిగావదలివేసి; పునర్విలంబమునఁదత్ప్రారంభియౌనేని - పునర్ = మరల; విలంబమునన్ = కొంతకాలము తరువాత ; తత్ = వాటిని (ధర్మాదులను) ; ప్రారంభి = మరల పూనినవాడు ; ఔనేని = అయినచో; లోభరతింగ్రక్కిన - లోభ = లోభపు; రతిన్ = మిక్కలి యాశచేత ; కక్కిన = వాంతిచేసుకొన్న; కూడు - కూడున్ = అన్నమును; మంచిదనుచున్ - మంచిది = మంచిది; అనుచున్ = అనుచు; భక్షించి = తిని; జీవించు = బ్రతికెడి; దుర్నరు - దుర్ = నీచపు; నరున్ = మానవుని; చందంబున - చందంబునన్ = వలె; హాస్యజీవనుఁడగున్ - హాస్య = పరిహసింపదగిన; జీవనుండు = బ్రతుకుగలవాడు; అగున్ = అగును; నానాప్రకారంబులన్ - నానా = పలు; ప్రకారంబులన్ = తెఱంగుల.

7-462-క.| మలమునఁగ్రిమియునుబడు - మలమునన్ = అశుద్ధమునందు; క్రిమియునున్ = పురుగు; పడు = పుట్టెడి; క్రియనిలబడునొడలాత్మగాదు - క్రియన్ = విధముగనే; ఇలన్ = నేలపైన; పడు = పడెడి; ఒడలు = దేహము; ఆత్మ = తాను; కాదు = కాదు; హేయంబనుచుందలఁతురు - హేయంబున్ = అసహ్యమైనది; అనుచున్ = అని; తలతురు = భావించెదరు; తజ్ఞలు = వస్తుతత్వముతెలిసినవారు; పొగడుదురలసతనొడలాత్మయనుచునజ్ఞలిలీశా - పొగడుదురు =

మెచ్చుకొనెదరు; అలసతన్ = మందబుద్ధిచేత; ఒడలు = దేహమే; ఆత్మ = తాను; అనుచున్ = అని; అజ్ఞులు = తెలియనివారు; ఇలీశా = రాజా {ఇలీశుడు -ఇల(భూమికి) ఈశుడు, రాజు};

7-463-ఆ.| **వ్రతము** - వ్రతమున్ = దీక్షను; **మానఁదగదు** - మానన్ = మానివేయుట; తగదు = తగినదికాదు; **వడుగుగుఱ్ఱనికినిగ్రియలు** - వడుగు = బ్రహ్మచారి; కుఱ్ఱని = బాలుని; కిని = కి; క్రియలు = నిత్యనైమిత్తికాదిక్రియలు; **మానఁదగదు** - మానన్ = మానివేయుట; తగదు = తగినదికాదు; **గృహగతునికిదపసికూరనుండదగదు** - గృహగతుని = గృహస్థుని; కిన్ = కి; తపసి = వానప్రస్థుని; కిన్ = కి; ఊరన్ = గ్రామమందు; ఉండన్ = ఉండుట; తగదు = తగినదికాదు; **సన్న్యాసికిఁదరుణితోడి** - సన్యాసి = సన్యసించిన యతి ; కిన్ = కి; తరుణి = స్త్రీ; తోడి = తోటి; పొత్తు = సాంగత్యము; తగదుతగదు = తగినదికాదేకాదు.

7-464-సీ.| **రథముమేనెల్ల** - రథము = బండి; మేను = దేహము; ఎల్లన్ = అంతయు; సారథి = బండినడిపేవాడు; బుద్ధి = బుద్ధి; **యింద్రియ** - ఇంద్రియ = ఇంద్రియములు; గణము = సమూహము; గుఱ్ఱములు = గుర్రములు; పగ్గములు = నియంత్రించెడితాళ్ళు; మనము = మనస్సు; **ప్రాణాదిదశవిధపవనంబులిరుసు** - ప్రాణాది = ప్రాణము మున్నగు ; దశవిధపవనంబు = పదిప్రాణవాయువులు {దశవిధపవనములు - పంచవాయువులు (1ప్రాణము 2అపానము 3ఉదానము 4వ్యానము 5సమానము) మరియు పంచోపవాయువులు (1నాగము 2కూర్మము 4కృకరము 4దేవదత్తము 5ధనంజయము)}; ఇరుసు = చక్రములకు ఆధారకడ్డీ ; **ధర్మాధర్మగతులు** - ధర్మ = ధర్మము; అధర్మ = అధర్మములయొక్క; గతులు = వర్తనములు; రథాంగకములు = బండిచక్రములు; **బహుళతరంబైన** - బహుళతరంబు = చాలాయెక్కువరకములది {బహుళము - బహుళతరము - బహుళతమము }; ఐన = అయిన; బంధంబు = కట్టుతాళ్ళు; చిత్తంబు = చిత్తము; శబ్దాదికములు = ఇంద్రియ విషయములు {శబ్దాది - 1శబ్దము 2స్పర్శము 3రూపము 4రసము 5గంధములు, ఇంద్రియవిషయములు}; **సంచారభూములభిమాన** - సంచారభూములు = బండితిరిగెడితావులు; అభిమాన = అహంకార మమకారములతో {అభిమానము - నేను నాది యనెడి భావములైన అహంకార మమకారములు }; **సంయుతుండయిన** - సంయుతుండు = కూడినవాడు; అయిన = ఐన; **జీవుఁడు** - జీవుండు = జీవుడు, ఆత్మ; రథి = బండిలోనుండెడి ప్రధానపురుషుడు; **ఘనతరప్రణవంబు** - ఘనతర = బహుగొప్పదైన {ఘన - ఘనతర - ఘనతమము }; ప్రణవంబు = ఓంకారము; కార్ముకంబు = విల్లు.

7-464.1-తే.| శుద్ధజీవుండు = నిర్మలమైన జీవాత్మ ; బాణంబు = బాణము; **శుభదమైన** - శుభదము = శుభము(ముక్తి)నిచ్చునది; ఐన = అయిన; **బ్రహ్మమంచిత** - బ్రహ్మము = బ్రహ్మము; అంచిత = ఒప్పిదమైన; లక్ష్యంబు = గురి; పరులు = శత్రువులు; రాగ = తగులము; భయ = భయము; మద = పొగరు; ద్వేష = పగ; శోక = దుఃఖము; లోభ = లోభము; మోహ = మోహము; మాన = అభిమానము; **మత్సరముఖములు** - మత్సర = మాత్సర్యము; ముఖములు = మున్నగునవి; మానవేంద్ర = రాజా {మానవేంద్రుడు - మానవులకు ఇంద్రునివంటివాడు, రాజు}.

7-465-వ.| ఇట్లు = ఈ విధముగ; మనుష్య = మానవ; **శరీరరూపంబయిన** - శరీర = దేహము యొక్క; రూపంబు = రూపముకలది; అయిన = ఐన; **రథంబుదన** - రథంబున్ = బండిని; తన = తన యొక్క ; **వశంబు** - వశంబున్ = ఆధీనములో; చేసికొని = పెట్టుకొని; **మహాభాగవతచరణకమలసేవానిశితంబయిన** - మహా = గొప్ప; భాగవత = విష్ణుభక్తుల; చరణ = పాదములనెడి; కమల = పద్మముల; సేవా = సేవచేత; నిశితంబు = వాడితేరినది; ఐన = అయిన; **విజ్ఞానఖడ్గంబు** - విజ్ఞాన = విజ్ఞానము యనెడి ; ఖడ్గంబున్ = కత్తిని; ధరియించి = ధరించి; **శ్రీమన్నారాయణకరుణావలోకనబలంబున** - శ్రీమత్ = శ్రీవంతమైన; నారాయణ = విష్ణుమూర్తి యొక్క ; కరుణా = దయతోకూడిన; అవలోకన = చూపులు యనెడి ; బలంబునన్ = శక్తితో; **రాగాదిశత్రునిర్మూలనంబుగావించి** - రాగాది = రాగద్వేషాదులు {రాగద్వేషాదులు - 1రాగము 2ద్వేషము 3కామము 4క్రోధము 5లోభము 6మోహము 7మదము 8మాత్సర్యము 9ఈర్ష్య 10అసూయ 11దంభము 12దర్పము 13అహంకారములు}; శత్రు = శత్రువుల; నిర్మూలనంబు = సర్వనాశనము; కావించి = చేసి; **ప్రణవబాణాసనంబున** - ప్రణవ = ఓకారము యనెడి ; బాణాసనంబున = విల్లునందు; **శుద్ధజీవశరంబును** - శుద్ధజీవ = శుద్ధజీవుడు యనెడి ; శరంబును = బాణమును; సంధించి = ఎక్కుపెట్టి; **బ్రహ్మమనియెడి** - బ్రహ్మము = బ్రహ్మము; అనియెడి = అనెడి; **గుఱి** - గుఱిన్ = లక్ష్యము; **యందుఁబడవేసి** - అందున్ = అందు; పడవేసి = పడునట్లువేసి; **యహంకారరథికుండు** - అహంకార = అహంకారయుక్తుడైన జీవుడు యనెడి; రథికుండు = బండియందుండెడివాడు; **రథికత్వంబు** - రథికత్వంబున్ = రథికుడు యౌట ; మాని = మానివేసి; **నిజానందంబుననుండవలయునట్టి** - నిజ = సత్యమైన; ఆనందంబునన్ = ఆనందములో; ఉండవలయును = ఉండవలెను; అట్టి = అటువంటి; విశేషంబు = విశిష్టత, భాగ్యము; సంభవింపని = కలుగని; **సమయంబున** - సమయంబునన్ = అప్పుడు; **బహిర్ముఖంబులయిన** - బహిర్ముఖంబులు = వెలికి యురుకుచున్నవి; అయిన = ఐన; **యింద్రియఘోటకంబులు** - ఇంద్రియ = ఇంద్రియములు యనెడి; ఘోటకంబులు = గుర్రములు; **బుద్ధిసారథిసహితంబులై** - బుద్ధి = బుద్ధి యనెడి ; సారథి = సారథితో; సహితంబులు = కూడినవి; ఐ = అయ్యి; స్వాభిమాన = తమ యహంకారముగల; రథికుని = జీవుడు యనెడి రథికుని ; **ప్రమత్తత్వంబుందెలిసి** - ప్రమత్తత్వంబున్ = ఏమరపాటును; తెలిసి = తెలిసికొని; **ప్రవృత్తిమార్గంబునొందించి** - ప్రవృత్తి = కర్మముల; మార్గంబున్ = త్రోవను; ఒందించి = పొందించి; విషయ = ఇంద్రియార్థములనెడి; **శత్రుమధ్యంబునంగూల్చిన** - శత్రు = శత్రువుల; మధ్యంబునన్ = నడుమ; కూల్చిన = పడవేయగా.

7-466-ఆ.| విషయ = ఇంద్రియార్థములనెడి; **శత్రులెల్ల** - శత్రులు = శత్రువులు; ఎల్లన్ = అందరును; **విక్రాంతితోడ** - విక్రాంతి = పరాక్రమము; తోడన్ = తోటి; సారథి = (బుద్ధి) సారథితో; **సమేతుఁడయిన** - సమేతుండు = కూడినవాడు; అయిన = ఐన; **రథికుఁబట్టి** - రథికున్ = (జీవుని) రథికుని ; పట్టి = పట్టికొని; **యుగ్రతిమిరమృత్యుయుతమగు** - ఉగ్ర = భయంకరమైన; తిమిర = కారుచీకటి యనెడి; మృత్యు = చావుతో; యుతము = కూడినది; అగు = అయిన; సంసార =

సంసారము యనెడి; **కూపమధ్యమందుఁగూల్తురధిపా** - కూప = బావి; మధ్యము = నడిమి; అందున్ = అందు; కూల్తురు = కూల్చివేయుదురు; అధిపా = రాజా.

7-467-వ.| వినుము = వినుము; **వైదికకర్మంబు** - వైదిక = వేదోక్తమైన; కర్మంబు = కర్మములనుచేయుట; ప్రవృత్తంబును = ప్రవృత్తులు,కర్మావలంబనలు; **నివృత్తంబుననన** - నివృత్తంబునున్ = నివృత్తులు, మోక్షావలంబనలు; అనన్ = అనెడి; **రెండుదెఱంగులయ్యెనందుబ్రవృత్తంబునఁబునరావర్తనంబును** - రెండు = రెండు (2); తెఱంగులు = విధములు; అయ్యెన్ = అయినవి; అందున్ = వానిలో; ప్రవృత్తంబునన్ = ప్రవృత్తులవలన; పునరావర్తనంబును = పునర్జన్మలు,మరలపుట్టుట; **నివృత్తంబున** - నివృత్తంబునన్ = నివృత్తులవలన; మోక్షంబును = ముక్తి, సంసారవిచ్ఛిత్తి; సిద్ధించు = లభించును; **ప్రవృత్తకర్మంబులోననిష్టాపూర్తంబులన** - ప్రవృత్త = ఆరబ్ద; కర్మంబు = కర్మల; లోనన్ = అందు; ఇష్టా = ఇష్టులు, యజ్ఞములు; పూర్తంబులు = పూర్తములు, పుణ్యకార్యములు; అనన్ = అనెడి; **రెండుమార్గంబులుగలవందు** - రెండు = రెండు ( 2); మార్గంబులు = త్రోవలు, సత్కార్యములు; కలవు = ఉన్నవి; అందున్ = వానిలో; **హింసాద్రవ్యమయకామ్యరూపంబులయిన** - హింసా = హింసారూపములు; ద్రవ్యమయ = ద్రవ్యములుగలరూపములు; కామ్యరూపంబులు = కోరదగినవైనరూపములు, అగ్నిహోత్రాది; అయిన = ఐన; **దర్శపూర్ణమాసపశుసోమయాగవైశ్వదేవబలిహరణ** - దర్శ = అమావాస్యనాడు చేయదగ్గవి ; పూర్ణమాస = పౌర్ణమినాడుచేయదగ్గవి; పశు = పశుబలితోచేయదగ్గవి; సోమ = సోమపానముచేయదగ్గవి; వైశ్వదేవ = పాకము(వంట) చేయదగ్గవి; బలిహరణము = బలిహరణముచేయదగ్గవి; **ప్రముఖంబులయిన** - ప్రముఖంబులు = మున్నగునవి; అయిన = ఐన; **యాగాదికంబులిష్టంబులు** - యాగ = యజ్ఞములు; ఆదికంబులు = మొదలగునవి; ఇష్టంబులు = ఇష్టులు, యజ్ఞములు; దేవతాలయ = దేవాలయములుకట్టించుట; వన = తోటలువేయించుట; కూప = బావులుతవ్వించుట; తటాక = చెరువులుతవ్వించుట; ప్రముఖంబులు = మున్నగునవి; పూర్తంబులు = పూర్తములు, పుణ్యకార్యములు; **ప్రవృత్తకర్మంబున** - ప్రవృత్తకర్మంబునన్ = ప్రవృత్తకర్మలనుచేయుటచేత; దేహంబు = దేహము; విడిచి = వదలి; **దేహాంతరారంభంబునొందు** - దేహ = దేహము; అంతర = ఇతరము, ఇంకొకటి; ఆరంభంబున్ = తాల్చుటను; ఒందున్ = పొందును; దేహి = జీవుడు; **హృదయాగ్రంబు** - హృదయ = హృదయముయొక్క; అగ్రంబున్ = ఆకాశమునందు; **వెలుంగు** - వెలుంగ = ప్రకాశించు; **వానితోడనింద్రియంబులంగూడి** - వాని = వాటి; తోడన్ = తోటి; ఇంద్రియంబులన్ = ఇంద్రియములతో; కూడి = కలిసి; **భూతసూక్ష్మయుక్తుండై** - భూత = దేహము {భూత - భూతములతోకూడినది, దేహము}; సూక్ష్మ = సూక్ష్మమైనదానితో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **ధూమదక్షిణాయనకృష్ణపక్షరాత్రిదర్శంబులవలన** - ధూమ = పొగతోడి దారి ; దక్షిణాయన = దక్షిణాయనము; కృష్ణపక్ష = కృష్ణపక్షము; రాత్రి = రాత్రిసమయము; దర్శంబులన్ = అమావాస్యలవలన; **సోమలోకంబుఁజేరి** - సోమలోకంబున్ = చంద్రలోకమును; చేరి = చేరి; **భోగావసానంబున** - భోగ = పుణ్యఫలములనుభవించిన; అవసానంబున = పిదప; **విలీనదేహుండై** - విలీన = (జీవునిలో) కలిసిపోయిన; దేహుండు = దేహముగలవాడు; ఐ = అయ్యి; వృష్టి = వర్షపు; **ద్వారంబునఁగ్రమంబుననోషధి** -

ద్వారంబునన్ = మార్గమున; క్రమంబునన్ = వరుసగా; ఓషధి = ఓషధులు {ఓషధులు - ఫలించినతోడనే నశించునవి (అరటి వరి మున్నగునవి)}; **లతాన్నశుక్లరూపంబులంబ్రాపించి** - లత = తీగలు; అన్న = ఆహారము; శుక్ల = శుక్లశోణితముల; రూపంబులన్ = రూపములను; ప్రాపించి = పొంది; భూమిఅందు = నేలపైన; **జన్మించునిది** - జన్మించున్ = పుట్టును; ఇది = ఇది; **పునర్భవరూపంబయిన** - పునర్భవ = పునర్జన్మ, మరలపుట్టుట; రూపంబు = రూపముకలది; అయిన = ఐన; **పితృమార్గంబు** - పితృ = పితృదేవతల; మార్గంబు = త్రోవ; **నివృత్తకర్మ** - నివృత్త = నివృత్త; కర్మ = కర్మములందు; **నిష్ఠుండయినవాఁడు** - నిష్ఠుండు = నియమించుకొనినవాడు; అయిన = ఐన; వాడు = వాడు; **జ్ఞానదీప్తంబులయిన** - జ్ఞాన = జ్ఞానముచే; దీప్తంబులు = వెలిగెడివి; అయిన = ఐన; **యింద్రియంబులందుఁగ్రియాయజ్ఞంబులు** - ఇంద్రియంబుల = ఇంద్రియముల; అందున్ = అందు; క్రియా = క్రియారూపములైన; యజ్ఞంబులు = యజ్ఞములు,యత్నములు; యజించి = యజ్ఞము(ప్రయత్నము)చేసి; **యింద్రియంబుల** - ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; దర్శనాది = పంచ తన్మాత్రల {పంచతన్మాత్రలు - 1దర్శన 2శ్రవణ 3గ్రహణ 4రసన 5స్పర్శనములు}; **సంకల్పమూలంబయిన** - సంకల్ప = సంకల్పముల; మూలంబు = రూపముకలది; ఐన = అయిన; **మనంబునందు** - మనంబున్ = మనసు; అందున్ = లో; **వికారయుక్తంబయిన** - వికార = నానవిధమార్పులతో; యుక్తంబు = కూడినది; అయిన = ఐన; **మనంబును** - మనంబునున్ = మనస్సును; **వాక్కునందు** - వాక్కు = మాట; అందున్ = అందు; **విద్యావిలక్షణ** - విద్యా = విద్యచేత; విలక్షణ = సంస్కరింపబడినది; **యయిన** - అయిన = ఐన; వాక్కును = మాటను; **వర్ణసముదాయమునందు** - వర్ణ = అక్షరముల; సముదాయంబున్ = సమూహము; అందున్ = అందు; **వర్ణసముదాయంబును** - వర్ణ = అక్షరముల; సముదాయంబున్ = సమూహమును; అకారాది = అకారముతో మొదలై ; **సర్వత్రయాత్మకంబయిన** - సర్వ = సమస్తమైన; త్రయాత్మకంబు = అకార ఉకార బిందువులుకలది ; అయిన = ఐన; **యోంకారంబునందునోంకారంబును** - ఓంకారంబున్ = ఓంకారము; అందున్ = అందు; ఓంకారంబున్ = ఓంకారమును; **బిందువందు** - బిందువు = పూర్ణానుస్వారము {బిందువు - ఓం లోని ఓ తరువాతి ం}; అందున్ = అందు; బిందువును = బిందువును; **నాదంబునందు** - నాదంబున్ = స్వరము {నాదము - ఓంకారము ఉచ్చారణలో బిందువు తరువాత పలికెడి అనునాదరూపము నాదము}; అందున్ = అందు; **నాదంబునుబ్రాణంబునందుబ్రాణంబును** - నాదంబునున్ = స్వరమును; ప్రాణంబున్ = ప్రాణము {ప్రాణము - ఓంకారము ఉచ్చారణ తరువాతి మౌనరూపము}; అందున్ = అందు; ప్రాణంబునున్ = ప్రాణమును; **బ్రహ్మమందు** - బ్రహ్మము = బ్రహ్మము, ఆత్మ; అందున్ = అందు; నిలుపవలయును = నిలుపవలెను; **దేవమార్గంబయిన** - దేవ = వెలుగు; మార్గంబు = త్రోవ; అయిన = ఐన; **యుత్తరాయణ** - ఉత్తరాయణ = ఉత్తరాయణకాలము; **శుక్లపక్షదివాప్రాహ్ణపూర్ణిమా** - శుక్లపక్ష = శుక్లపక్షము; దివస = పగలు; ప్రాహ్ణ = పూర్వభాగము; పూర్ణిమా = పున్నమి; **రాకలవలన** - రాకల = సంపూర్ణచంద్రుడుగలపౌర్ణమి; వలన = వలన; **సూర్యద్వారంబున** - సూర్య = సూర్యమండలము; ద్వారంబునన్ = ద్వారా; **బ్రహ్మలోకంబునందుఁజేరి** - బ్రహ్మలోకంబున్ = బ్రహ్మలోకము; అందున్ = లో; చేరి = చేరి; **భోగావసానంబున** - భోగ = కర్మానుభవము; అవసానంబునన్ = పిదప; స్థూలోపాధి = స్థూలకారణుండు; **యైన** - ఐన = అయిన; **విశ్వుండై** - విశ్వుండు = విరాడ్రూపముగలవాడు; ఐ = అయ్యి; **స్థూలంబును** - స్థూలంబునున్ =

స్థూలత్వమును; **సూక్ష్మంబునందు** - సూక్ష్మంబున్ = సూక్ష్మము; అందున్ = లో; లయించి = లీనముచేసి; సూక్ష్మోపాధి = సూక్ష్మకారణుండు; **యైన** - ఐన = అయిన; **తైజసుండై** - తైజసుండు = తేజోరూపముగలవాడు; ఐ = అయ్యి; **సూక్ష్మంబునుగారణంబునందు** - సూక్ష్మంబున్ = సూక్ష్మరూపమును; కారణంబున్ = కారణము; అందున్ = అందు; లయించి = లీనముచేసి; కారణోపాధి = మూలకారణము; **యైన** - ఐన = అయిన; **ప్రాజ్ఞుండై** - ప్రాజ్ఞుండు = ప్రజ్ఞగలవాడు; ఐ = అయ్యి; కారణంబును = కారణమును; **సాక్షిస్వరూపంబునందు** - సాక్షి = సర్వసాక్షియైన, కూటస్థుని; స్వరూపంబున్ = స్వరూపము; అందున్ = అందు; లయించి = ఇమిడ్చి; **తుర్యుండై** - తుర్యుండు = పరిశుద్ధమైన ఆత్మ ; ఐ = అయ్యి; **సూక్ష్మలయంబునందు** - సూక్ష్మ = సూక్ష్మత్వంబు; లయంబున్ = పోవుట; అందున్ = చెందుటవలన; **శుద్ధాత్ముండై** - శుద్ధ = పరిశుద్ధమైన; ఆత్ముండు = ఆత్మయైనవాడు; ఐ = అయ్యి; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; **ముక్తుండగును** - ముక్తుండు = మోక్షము పొందినవాడు; అగును = అగును.

7-468-ఆ.| **అమరనిర్మితంబులై** - అమర = దేవతలచేత; నిర్మితంబులు = ఏర్పరుపబడినవి; ఐ = అయ్యి; **యొప్పు** - ఒప్పు = వెలయు; **పితృదేవ** - పితృ = పితృయానము, ప్రవృత్తి; దేవ = దేవయానము, నివృత్తి; **సరణులెవ్వఁడెఱుఁగు** - సరణులు = మార్గములు; ఎవ్వడు = ఎవరైతే; ఎఱుగున్ = తెలియునో; **శాస్త్రదృష్టినట్టివాఁడు** - శాస్త్ర = తత్త్వ; దృష్టిన్ = విచారముచేత; అట్టి = అటువంటి; వాడు = వాడు; దేహి = శరీరధారి; **యై** - ఐ = అయినను; **మోహమునఁనొందఁడతిశయించు** - మోహమున్ = మాయను; ఒందడు = చెందడు; అతిశయించున్ = వృద్ధినొందును; **బుద్ధినవనినాథ** - బుద్ధిన్ = తెలివితో; అవనినాథ = రాజా {అవనినాథుడు - అవని (భూమి)కి నాథుడు, రాజు}.

7-469-వ.| వినుము = వినుము; **దేహాదులకుఁగారణత్వంబుననాదియందుననవధిత్వంబుననంతమందునుగలుగుచు** - దేహాదుల = శరీరమున్నగువాని; కున్ = కి; కారణత్వంబునన్ = ఉత్పత్తికారణమగుటచేత; ఆదియందును = మొదటను; అవధిత్వంబునన్ = కాలపరిమాణము నిర్ణయించుటచేత; అంతమందును = చివరను; కలుగుచు = ఉండి; **బహిరంగంబున** - బహిరంగంబునన్ = బాహ్యప్రపంచమునందు; **భోగ్యంబునునంతరంగంబున** - భోగ్యంబును = అనుభవింపదగిన వస్తువును ; అంతరంగంబునన్ = లోపల; **భోక్తయుబరంబునఁనపరంబును** - భోక్తయున్ = అనుభవించెడివాడును; పరంబునన్ = ఇతరమైనవానియందు; అపరంబును = ఇతరముకానిదియు; **జ్ఞానంబున** - జ్ఞానంబునన్ = తెలిసికొనదగినదియందు; జ్ఞేయంబును = తెలిసికొనునది; **వచనంబున** - వచనంబునన్ = మాటయందు; **వాచ్యంబునునప్రకాశంబునప్రకాశంబునునైన** - వాచ్యంబునున్ = పలుకబడినది; అప్రకాశంబునన్ = వెలుగులేనిచోట; ప్రకాశంబునున్ = వెలుగు; ఐన = అయిన; **వస్తువునకు** - వస్తువున్ = పదార్థము, పరమాత్మ; కున్ = కు; **వేఱొండు** - వేఱు = భిన్నమైనది; ఒండు = మరియొకటి; లేదు = లేదు; **ప్రతిబింబాదికంబు** - ప్రతిబింబ = ప్రతిబింబము; ఆదికంబున్ = మున్నగు; **వస్తుత్వంబునంజేసి** - వస్తుత్వంబునన్ = వస్తువుతత్వము; చేసి = వలన; **వికల్పితంబై** - వికల్పితంబు = భేదముగాభావింపబడునది; ఐ = అయ్యి; తలంపంబడు = నమ్మబడుచుండెడి; **భంగినైంద్రియకంబైన** - భంగిన్ =

విధముగా; ఐంద్రియకంబు = ఇంద్రియవికారము; ఐన = అయిన; **సర్వంబునునర్థత్వంబున** - సర్వంబునున్ = సమస్తమును; అర్థత్వంబునన్ = వస్తువులనెడి భావముతో ; **వికల్పితంబయి** - వికల్పితంబు = భేదముగాభావింపబడినది; అయి = అయ్యి; **తోఁచుంగాని** - తోచున్ = తట్టును; కాని = తప్పించి; **పరమార్థంబుగాదు** - పరమార్థంబు = సత్యము; కాదు = కాదు; **దేహాదికంబులు** - దేహ = దేహము; ఆదికంబులున్ = మున్నగునవి; మిథ్యాత్మకంబులు = అబద్దములైనవి; **వానికి** - వానికిన్ = వాటికి; **హేతువులయిన** - హేతువులు = కారణభూతములు; అయిన = ఐన; **క్షితిప్రముఖంబులకును** - క్షితి = భూమి; ప్రముఖంబుల = మున్నగువాని; కును = కి; **మిథ్యాత్వంబగుట** - మిథ్యాత్వంబు = అసత్యరూపములైనవి; అగుట = అయ్యియుండుట; సిద్ధంబు = రూఢియైనది; **పరమాత్మకునవిద్యచేతనెంతదడవు** - పరమాత్మ = పరమాత్మ; కున్ = కు; అవిద్య = అజ్ఞానము; చేతన్ = వలన; ఎంత = ఎంత; తడవు = సమయము; **వికల్పంబుదోఁచునంతదడవును** - వికల్పంబున్ = భేదము; తోచున్ = తోచునో; అంత = అంత; తడవును = సమయము; **భ్రమంబునుందోఁచు** - భ్రమంబునున్ = భ్రాంతికూడ; తోచున్ = తోచును; **అవిద్యానివృత్తి** - అవిద్యా = అజ్ఞానము; నివృత్తి = నాశము; **యైన** - ఐనన్ = కాగానే; **సర్వంబును** - సర్వంబున్ = సమస్తము; మిథ్య = అసత్యమైనది; **యని** - అని = అని; **శాస్త్రవిధినిషేధంబులు** - శాస్త్ర = శాస్త్రమునందు; విధి = పాటింపనిర్ణయించినవి; నిషేధంబులు = మానవలెననినిర్ణయించినవి; **కలలోపల** - కల = స్వప్నము; లోపల = అందు; **మేలుగన్న** - మేలున్ = మంచిని; కన్న = చూచిన; **తెఱంగగు** - తెఱంగు = విధము; అగు = అగును; భావాద్వైత = భావాద్వైతము; **క్రియాద్వైత** - క్రియాద్వాత = క్రియాద్వైతము; ద్రవ్యాద్వైతంబులు = ద్రవ్యాద్వైతములు; **మూఁడుగలవందుఁబటతంతు** - మూడున్ = మూడు ( 3); కలవు = ఉన్నవి; అందున్ = వానిలో; పట = వస్త్రము; తంతు = దారము; **న్యాయంబునఁగార్యకారణంబులందు** - న్యాయంబునన్ = పద్ధతిలో; కార్య = కార్యమైన వస్త్రము ; కారణంబులు = కారణమైన దారములు; అందున్ = ఎడల; **వస్త్వైకత్వాలోచనంబు** - వస్త్వైకత్వ = ఒకటేవస్తువు యనెడి; ఆలోచనంబు = తలంపు; చేసి = చేసి; **వికల్పంబు** - వికల్పంబున్ = భేదము; **లేదని** - లేదు = లేదు; అని = అని; భావించుట = తలచుట; భావాద్వైతంబు = భావాద్వైతము; **మనోవాక్కాయ** - మనః = మనస్సు; వాక్కు = మాట; కాయ = దేహములచే; **కృతంబులైన** - కృతంబులు = చేయబడినవి; ఐన = అయిన; **సర్వకర్మంబులను** - సర్వ = సమస్తమైన; కర్మంబులును = పనులు; **ఫలభేదంబుజేయక** - ఫల = ఫలితముల; భేదంబున్ = తారతమ్యములు; చేయక = చూడక; **పరబ్రహ్మార్పణంబుజేయుట** - పరబ్రహ్మ = పరబ్రహ్మమునకు; అర్పణంబుచేయుట = సమర్పించుట; క్రియాద్వైతంబు = క్రియాద్వైతము; పుత్ర = సంతానము; మిత్ర = స్నేహితులు; **కళత్రాది** - కళత్ర = భార్యలు; ఆది = మున్నగు; సర్వ = సమస్తమైన; **ప్రాణులకుందనకును** - ప్రాణుల్ = జీవుల; కున్ = కు; తన = తన; కును = కు; **దేహంబునకుంబంచభూతాత్మకత్వంబున** - దేహంబున్ = శరీరమున; కున్ = కు; పంచభూతాత్మకత్వంబున = పంచభూతస్వరూపుడగుట {పంచభూతములు - 1పృథివి 2అప్పు 3తేజము 4వాయువు 5ఆకాశములు}; భోక్త = అనుభవించువాడు; **యొక్కండను** - ఒక్కండు = ఒకడే; అను = అనెడి; **పరమార్థత్వంబుననర్థకామంబుల** - పరమార్థత్వంబునన్ = సత్యమైనతత్వముచేత; అర్థ = ద్రవ్యము; కామంబుల = కోరికల; **యెడనైక్య** - ఎడన్ = అందు;

ఐక్య = ఒకటే యనెడి ; **దృష్టిఁజేయుట** - దృష్టిన్ = భావన; చేయుట = చేయుట; ద్రవ్యాద్వైతంబు = ద్రవ్యాద్వైతము; **నేర్పుననాత్మతత్త్వానుభవంబుననద్వైతత్రయంబును** - నేర్పునన్ = చాతుర్యముతో; ఆత్మతత్త్వ = బ్రహ్మతత్త్వముయొక్క; అనుభవంబునన్ = సాక్షాత్కారమువలన; అద్వైతత్రయంబును = అద్వైతములుమూటిని {అద్వైతత్రయము - భావ ద్రవ్య క్రియాద్వైతములు}; విలోకించి = వివేకించి; **వస్తుభేదబుద్ధియుఁగర్మభేదబుద్ధియు** - వస్తు = పదార్థములు; భేదబుద్ధి = అనేకరకములనుభావన; కర్మ = పనులలో; భేదబుద్ధి = పుణ్యపాపకర్మలనెడిభావము; **స్వకీయపరకీయబుద్ధియు** - స్వకీయ = తనది; పరకీయ = ఇతరునిది; బుద్ధియు = అనెడిభావనలను; **స్వప్నంబులుగాఁదలంచి** - స్వప్నంబులు = కలలు, మిథ్యలు; కాన్ = అయినట్లు; తలంచి = భావించి; ముని = ముని; **యైన** - ఐన = అయిన; **వాఁడు** - వాడు = వాడు; మానవలయు = విడువవలెను.

7-470-క.| వాదములు = తర్కవితర్కములు; **వేయునేటికి** - వేయున్ = అనేకము; ఏటికి = ఎందుకు; వేదోక్త = వేదములందుచెప్పినట్లుగా; **విధింజరించు** - విధిన్ = విధానములో; చరించు = నడచుకొను; **విబుధుఁడు** - విబుధుడు = జ్ఞాని; **గృహమందాదరమున** - గృహము = గృహస్థాశ్రమమునందు; ఆదరమునన్ = భక్తితో; **నారాయణపాదంబులుగొలిచి** - నారాయణ = విష్ణుని; పాదంబులున్ = పాదములను; కొలిచి = సేవించి; **ముక్తిపదమునకేగున్** - ముక్తి = మోక్ష; పదమున్ = స్థానమున; కున్ = కు; ఏగున్ = వెళ్ళును.

7-471-శా.| భూపాలోత్తమ = మహారాజా {భూపాలోత్తముడు - భూపాలు (రాజు)లలో ఉత్తముడు, మహారాజు}; మీరు = మీరు (పాండవులు); **భక్తిగరిమస్ఫూర్తిన్** - భక్తి = భక్తి; గరిమ = అధికముగా; స్ఫూర్తిన్ = కలుగుటచేత; సరోజేక్షణ = విష్ణుని; **శ్రీపాదాంబుజయుగ్మమున్** - శ్రీ = శుభకరములైన; పాద = పాదములను; అంబుజ = పద్మముల; యుగ్మమున్ = జంట యందు; **నియతులై** - నియతులు = నియమముగలవారు; ఐ = అయ్యి; సేవించి = కొలిచి; కాదే = కాదాయేమి, కదా; **మహోగ్రాపత్సంఘములోనఁజిక్కక** - మహా = గొప్ప; ఉగ్ర = భయంకరమైన; ఆపత్ = ఇక్కట్ల; సంఘము = సమూహము; లోనన్ = అందు; చిక్కక = చిక్కుకొనక; **సమస్తాశాంతనిర్జేతలై** - సమస్త = ఎల్ల; ఆశాంత = దిగంతములను; నిర్జేతలు = గెలిచినవారు; ఐ = అయ్యి; **యేపారంగ** - ఏపారంగన్ = అతిశయించగా; **మఖంబు** - మఖంబున్ = (అశ్వమేధ)యాగము; చేసితిరి = చేసితిరి; **దేవేంద్రప్రభావంబునన్** - దేవేంద్ర = ఇంద్రుని; ప్రభావంబునన్ = మహిమకుసాటివచ్చునట్లు.

7-472-వ.| వినుము = వినుము; పోయిన = కడచిన, గడిచిపోయిన; **మహాకల్పంబునందు** - మహాకల్పంబు = మహాకల్పము; అందున్ = లో; **గంధర్వులలోననుపబర్హణుండను** - గంధర్వుల = గంధర్వుల, అశ్వముఖుల; లోనన్ = అందు; ఉపబర్హణుండు = ఉపబర్హణుడు; అను = అనెడి; **పేర** - పేరన్ = పేరుతో; **గంధర్వుండనైన** - గంధర్వుండను = గంధర్వుడను; ఐన = అయిన; నేను = నేను; **సౌందర్యమాధుర్యగాంభీర్యాది** - సౌందర్య = అందమైన స్వరూపము ; మాధుర్యము = మధురమైన మాట; గాంభీర్యము = గంభీరమైన వర్తనము; ఆది = మున్నగు; **గుణంబుల** - గుణంబులన్ = గుణములతో; **సుందరులకుబ్రియుండనై** - సుందరుల్ = స్త్రీల; కున్ = కు; ప్రియుండను = ఇష్టమైనవాడను; ఐ =

అయ్యి; **క్రీడించుచునొక్కనాఁడు** - క్రీడించుచున్ = విహరించుచు; ఒక్క = ఒక; నాడు = దినమున; **విశ్వస్రష్టలైన** - విశ్వ = లోకములను; స్రష్టలు = నిర్మించువారు; ఐన = అయిన; బ్రహ్మలు = బ్రహ్మలు, సృష్టికర్తలు; **దేవసత్రమనియెడి** - దేవసత్రము = దేవసత్రము {దేవసత్రము - దేవ (దివ్యమైన) సత్రము (యాగము)}; అనియెడి = అనెడి; **యాగంబులోన** - యాగంబున్ = యజ్ఞము; లోనన్ = అందు; **నారాయణకథలు** - నారాయణ = విష్ణుని; కథలు = గాథలు; **గానంబు** - గానంబున్ = పాడుట; **చేయుకొఱకునప్సరోజనులను** - చేయు = చేసెడి; కొఱకున్ = కోసము; అప్సరస్ = అప్సరసలైన; జనులను = వారిని; **గంధర్వులనుంజీరిన** - గంధర్వులనున్ = గంధర్వులను; చీరిన = పిలువగా;

7-473-ఆ.| **క్రతువులోనికేను** - క్రతువు = యజ్ఞప్రదేశము; లోని = లోపలి; కిన్ = కి; ఏను = నేను; **గంధర్వగణముతోఁగలసిపోయి** - గంధర్వ = గంధర్వుల; గణము = సమూహము; తోన్ = తోటి; కలిసిపోయి = కలిసిపోయి; **విష్ణుగాథలచటఁగొన్ని** - విష్ణు = నారయణుని; గాథలు = గాథలు; అచటన్ = అక్కడ; కొన్ని = కొన్ని; పాడి = పాడి; **సతులఁగూడి** - సతులన్ = స్త్రీలను; కూడి = కలిసి; **మోహితుఁడనై** - మోహితుడను = మోహమునచిక్కినవాడను; ఐ = అయ్యి; **తలఁగి** - తలగి = తొలగిపోయి; **చనితినంత** - చనినన్ = వెళ్ళగా; అంతన్ = అంతట; **ధరణినాథ** - ధరణీనాథ = రాజా.

7-474-క.| వారిజగంధుల = స్త్రీలతోడి {వారిజగంధి - వారిజ (పద్మముల)యొక్క గంధి (సువాసనగలామె) స్త్రీ }; **పొత్తున** - పొత్తునన్ = సాంగత్యముచేత; **వారింగైకొనక** - వారిన్ = వారిని; కైకొనక = లక్ష్యపెట్టక; **తలఁగి** - తలగి = తొలగిపోయి; **వచ్చిన** - వచ్చినన్ = రాగా; బుద్ధిన్ = మనసున; **వారెఱిఁగి** - వారు = వారు; ఎఱిగి = తెలిసి; **శాపమిచ్చిరి** - శాపమున్ = శాపమును; ఇచ్చిరి = ఇచ్చిరి; **వారింపఁగరాని** - వారింపగరాని = ఆపుకోలేని; **రోషవశముననధిపా** - రోష = కోపమునకు; వశమునన్ = లోనగుటచేత; అధిపా = రాజా.

7-475-ఆ.| **పంకజాక్షునిచటఁబాడక** - పంకజాక్షున్ = శ్రీహరిని; ఇచటన్ = ఇక్కడ; పాడక = సంకీర్తనచేయకుండ; కామినీ = స్త్రీల; **గణముగూడి** - గణమున్ = సమూహమును; కూడి = కలిసి; చనిన = పోయినట్టి; **కల్మషమున** - కల్మషమునన్ = పాపమువలన; **దగ్ధకాంతివగుచు** - దగ్ధ = చెడిన; కాంతివి = తేజస్సుగలవాడవు; అగుచున్ = అగుచు; **ధరణీతలంబున** - ధరణీ = భూ; తలంబునన్ = మండలమున; **శూద్రజాతిసతికి** - శూద్రజాతి = శూద్రవర్ణపు; సతి = స్త్రీ; కిన్ = కి; **సుతుఁడవగుము** - సుతుడవు = పుత్రుడవు; అగుము = పుట్టుము.

7-476-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; విశ్వస్రష్టలు = లోకకర్తలు; **శపించిననొక** - శపించినన్ = శపించగా; ఒక = ఒక; **బ్రాహ్మణదాసికిఁబుత్త్రుండనై** - బ్రాహ్మణ = విప్రుల యింటి; దాసి = పనిగత్తె; కిన్ = కు; పుత్త్రుండను = కుమారుడను; ఐ = అయ్యి; జన్మించి = పుట్టి; **యందు** - అందున్ = దాని(ఆజన్మ)లో; **బ్రహ్మవాదులైన** - బ్రహ్మవాదులు = బ్రహ్మజ్ఞానులు; ఐన = అయిన; **పెద్దలకు** - పెద్దల = గొప్పవారి; కున్ = కి; శుశ్రూష = సేవ; చేసిన = చేసినట్టి; **భాగ్యంబుననిమ్మహాకల్పంబునందు** - భాగ్యంబునన్ = అదృష్టమువలన; ఈ = ఈ; మహాకల్పంబున్ = మహాకల్పము;

అందున్ = లో; బ్రహ్మపుత్రుండనై - బ్రహ్మపుత్రుండను = బ్రహ్మదేవుని కుమారుడను {నారదుడు - బ్రహ్మదేవుని మానస పుత్రుడు}; ఐ = అయ్యి; జన్మించితి = పుట్టితిని.

7-477-ఆ.| కౌశలమున - కౌశలమునన్ = నేరుపుతో; మోక్షగతికి - మోక్ష = ముక్తి; గతి = మార్గమున; కిన్ = కు; గృహస్థుఁడే - గృహస్థుడు = గృహస్థాశ్రమందున్నవాడు; ఏ = ఎట్టి; ధర్మమాచరించి - ధర్మమున్ = ధర్మమును; ఆచరించి = చేసి; తగిలి = పూని; పోవునట్టి - పోవున్ = వెళ్ళునో; అట్టి = అటువంటి; ధర్మమెల్లనతి - ధర్మమున్ = ధర్మమును; ఎల్లన్ = అంతటిని; అతి = మిక్కలి; విశదంబుగాఁబలుకఁబడియె - విశదంబుగాన్ = విపులముగా; పలుకబడియె = చెప్పబడినది; నీకు - నీ = నీ; కున్ = కు; భవ్యచరిత - భవ్య = మేలైన; చరిత = నడవడికగలవాడ.

7-478-మ.| అఖిలాధారుఁడజాదిదుర్లభుఁడు - అఖిలాధారుండు = శ్రీహరి {అఖిలాధారుడు - అఖిలమున (సమస్తమున)కు ఆధారమైనవాడు, విష్ణువు}; అజాదిదుర్లభుడు = శ్రీహరి {అజాదిదుర్లభుడు - అజ (బ్రహ్మదేవుడు) ఆది (మున్నగువారికిని) దుర్లభుడు (అందనివాడు), విష్ణువు}; బ్రహ్మంబైన - బ్రహ్మంబు = శ్రీహరి {బ్రహ్మము - పరబ్రహ్మస్వరూపి , విష్ణువు}; ఐన = అయిన; విష్ణుండు = శ్రీహరి; నీ = నీ యొక్క; మఖమందర్చితుఁడై - మఖము = (అశ్వమేధ)యాగము; అందున్ = లో; అర్చితుడు = పూజింపబడినవాడు; ఐ = అయ్యి; నివాసగతుఁడై - నివాసగతుడు = ఇంటనుండువాడు; ఐ = అయ్యి; మర్త్యాకృతిన్ - మర్త్య = మానవ; ఆకృతిన్ = రూపముతో; సేవ్యుఁడై - సేవ్యుడు = కొలువబడినవాడు; ఐ = అయ్యి; సఖి = మిత్రుడు; యై - ఐ = అయ్యి; చారకుఁడై - చారకుడు = సేవకుడు; ఐ = అయ్యి; మనోదయితుఁడై - మనోదయితుడు = మనసునకు ప్రియుడు; ఐ = అయ్యి; సంబంధి = చుట్టము; యై - ఐ = అయ్యి; మంత్రి = మంత్రాంగముచెప్పువాడు; యై - ఐ = అయ్యి; సుఖదుండయ్యె - సుఖదుడు = సౌఖ్యమును యిచ్చువాడు ; అయ్యెన్ = అయ్యెను; భవన్మహిమదాఁ జోద్యంబు - భవత్ = నీ యొక్క ; మహిమన్ = గొప్పదనము; తాన్ = ఆది; చోద్యంబు = అద్భుతమైనది; ధాత్రీశ్వరా = రాజా {ధాత్రీశ్వరు - ధాత్రి (భూమి)కి ఈశ్వరుడు, రాజు}.

7-479-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; నారదుండు = నారదుడు; చెప్పిన = చెప్పిన; వృత్తాంతంబంతయు - వృత్తాంతంబు = గాథ; అంతయున్ = సర్వమును; విని = విని; ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుడు - యమధర్మరాజు యొక్క పుత్రుడు , ధర్మరాజు}; ప్రేమవిహ్వలుండయి - ప్రేమన్ = అనురాగముచే; విహ్వలుండు = మైమరతినవాడు; అయి = అయ్యి; వాసుదేవునింబూజించె - వాసుదేవునిన్ = శ్రీకృష్ణుని {వాసుదేవుడు - వసుదేవుని కుమారుడు, కృష్ణుడు}; పూజించెన్ = అర్చించెను; వాసుదేవ = శ్రీకృష్ణ; ధర్మనందనులచేతఁబూజితుండై - ధర్మనందనుల్ = ధర్మరాజుల; చేతన్ = చేత; పూజితుండు = సత్కరింపబడినవాడు; ఐ = అయ్యి; నారదముని - నారద = నారదుడు యనెడి; ముని = ముని; దేవమార్గంబునంజనియెనని - దేవమార్గంబునన్ = ఆకాశమార్గమున,అదృశ్యమై; చనియెన్ = పోయెను; అని = అని; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు అనెడి; యోగి = యోగులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; పాండవపౌత్రునకుంజెప్పెనని - పాండవపౌత్రున్ = పరీక్షిత్తున {పాండవపౌత్రుడు - పాండవుల యొక్క పౌత్రుడు

(మనుమడు), పరీక్షిత్తు}; సూతుండు = సూతుడు; శౌనకాదులకుంజెప్పిన - శౌనక = శౌనకుడు; ఆదుల్ = మొదలగువారి; కిన్ = కి; చెప్పిన = చెప్పగా.

7-480-క.| రాజీవసదృశలోచన = శ్రీరామా {రాజీవసదృశలోచనుడు - రాజీవ (తామరల) సదృశ(వంటి) లోచనుడు , కన్నులుగలవాడు, రాముడు}; రాజీవభవాదిదేవరాజివినుత = శ్రీరామా {రాజీవభవాదిదేవరాజివినుతుడు - రాజీవభవ (బ్రహ్మదేవుడు) ఆది (మున్నగు) దేవ (దేవతల) రాజి (సమూహములచే) నుత (స్తుతింపబడినవాడు), రాముడు}; విభ్రాజితకీర్తిలతావృతరాజీవభవాండభాండ = శ్రీరామా {విభ్రాజితకీర్తిలతావృతురాజీవభవాండ భాండుడు - విభ్రాజిత(మిక్కలిమెరయుచున్న) కీర్తి (కీర్తి యనెడి) లతా (తీగలచే) ఆవృత (చుట్టబడిన) రాజీవభవాండ(బ్రహ్మాండము అనెడి) భాండుడు(భాండముగలవాడు), రాముడు}; రఘుకులతిలకా = శ్రీరామా {రఘుకులతిలకుడు - రఘుకుల (రఘువంశమునకు) తిలకుడు (వన్నె తెచ్చినవాడు), రాముడు}.

7-481-మా.| ధరణిదుహితృరంతా = శ్రీరామా {ధరణిదుహితృరంతుడు - ధరణీ (భూదేవి) దుహితృ (కుమార్తె) యైన సీతతో రంతుడు (క్రీడించువాడు), రాముడు}; ధర్మమార్గానుగంతా = శ్రీరామా {ధర్మమార్గానుగంతుడు - ధర్మమార్గ (ధర్మమార్గమును) అనుగంతుడు (అనుసరించువాడు), రాముడు}; నిరుపమనయవంతా = శ్రీరామా {నిరుపమనయవంతుడు - నిరుపమ (సాటిలేని) నయవంతుడు (నీతిగలవాడు), రాముడు}; నిర్జరారాతిహంతా = శ్రీరామా {నిర్జరారాతిహంత - నిర్జరారాతి (దేవతలశత్రువులగు రాక్షసులను) హంత(చంపినవాడు), రాముడు}; గురుబుధసుఖకర్తా = శ్రీరామా {గురుబుధసుఖకర్త - గురు (గురువులకు) బుధ (జ్ఞానులకు) సుఖ (సౌఖ్యమును) కర్త (ఏర్పరచినవాడు), రాముడు}; కుంభినీచక్రభర్తా = శ్రీరామా {కుంభినీచక్రభర్త - కుంభినీ (భూ) చక్ర (మండలమునకు) భర్త (నాథుడు) , రాముడు}; సురభయపరిహర్తా = శ్రీరామా {సురభయపరిహర్త - సుర (దేవతల) భయ (భయమును) పరిహర్త (పోగొట్టినవాడు) , రాముడు}; సూరిచేతోవిహర్తా = శ్రీరామా {సూరిచేతోవిహర్త - సూరి (జ్ఞానుల) చేతస్ (చిత్తములలో) విహర్త (క్రీడించువాడు), రాముడు}.

7-482-చ.| హరపటుచాపఖండన = శ్రీరామా {హరపటుచాపఖండనుడు - హర (శివుని) పటు (గట్టి) చాప (విల్లును) ఖండనుడు (విరిచినవాడు), రాముడు}; మహాద్భుతవిక్రమశౌర్యభండనా = శ్రీరామా {మహాద్భుతవిక్రమశౌర్యభండనుడు - మహా(గొప్ప) అద్భుత(అద్భుతమైన) విక్రమ(పరాక్రమము) శౌర్య (వీరత్వము)లతో భండనుడు (యుద్ధముచేయువాడు), రాముడు}; శరనిధిగర్వభంజన = శ్రీరామా {శరనిధిగర్వభంజనుడు - శరనిధి (సముద్రుని) గర్వ (గర్వమును) భంజనుడు (పోగొట్టినవాడు) , రాముడు}; రసాతనయాహృదయాబ్జరంజనా = శ్రీరామా {రసాతనయాహృదయాబ్జరంజనుడు - రసాతనయ (సముద్రునికూతురైన లక్ష్మీదేవి) యొక్క హృదయ (హృదయముయనెడి) అబ్జ (పద్మమును) రంజనుడు (రంజింపజేయువాడు) , రాముడు}; తరుచరసైన్యపాలన = శ్రీరామా {తరుచరసైన్యపాలన - తరుచర (వానర) సైన్య (సేనలను) పాలన (పరిపాలించువాడు), రాముడు}; సుధాంధసమౌనిమనోజ్ఞఖేలనా = శ్రీరామా {సుధాంధసమౌనిమనోజ్ఞఖేలన - సుంధాంధస (దేవతల) మౌని (మునుల)కు మనోజ్ఞ (ప్రియముగ) ఖేలన (క్రీడించువాడు) , రాముడు)}; సరసిజగర్భసన్నుత = శ్రీరామా {సరసిజగర్భసన్నుత -

సరసిజగర్భ (బ్రహ్మదేవునిచే) సన్నుత (కీర్తింపబడు వాడు) రాముడు}; నిశాచరసంహార = శ్రీరామా {నిశాచరసంహారుడు - నిశాచర (రాక్షసులను) సంహారుడు (చంపినవాడు), రాముడు}; త్రైజగన్నుతా = శ్రీరామా {త్రైజగన్నుతుడు - త్రైజగత్ (ముల్లోకములు)చేత సన్నుతుడు (స్తుతింపబడువాడు), రాముడు}.

7-483-గ.| ఇది = ఇది; శ్రీపరమేశ్వరకరుణాకలితకవితావిచిత్రకేసనమంత్రిపుత్ర - శ్రీ = శుభకరమైన; పరమేశ్వర = పరమశివుని; కరుణా = కృపవలన; కలిత = పుట్టిన; కేసనమంత్రి = కేసనమంత్రి యొక్క; పుత్ర = కుమారుడైన; సహజపాండిత్య - సహజ = సహజసిద్ధమైన; పాండిత్య = పండితప్రజ్ఞగల; పోతనామాత్యప్రణీతంబయిన - పోతన = పోతన యనెడి; అమాత్య = శ్రేష్ఠునిచేత; ప్రణీతంబు = సంస్కరింపబడినది; అయిన = ఐన; శ్రీమహాభాగవతంబను - శ్రీ = శ్రీ; మహాబాగవతంబు = మహాభాగవతము; అను = అనెడి; మహాపురాణంబునందు - మహా = గొప్ప; పురాణంబున్ = పురాణము; అందున్ = లో; ధర్మనందనునకు - ధర్మనందనున్ = ధర్మరాజున; కున్ = కు; నారదుండు = నారదుడు; హిరణ్యాక్ష = హిరణ్యాక్షుడు; హిరణ్యకశిపుల = హిరణ్యకశిపుల యొక్క; పూర్వజన్మవృత్తాంతంబు - పూర్వ = కడచిన; జన్మ = పుట్టుక; వృత్తాంతంబు = గాథ; చెప్పుటయు - చెప్పుటయున్ = చెప్పుట; హిరణ్యకశిపుదితిసంవాదంబును - హిరణ్యకశిపు = హిరణ్యకశిపుడు; దితి = దితిల; సంవాదంబును = సంభాషణము; సుయజ్ఞోపాఖ్యానంబును - సుయజ్ఞ = సుయజ్ఞని; ఉపాఖ్యానంబును = ఇతిహాసము; యమసల్లాపంబును - యమ = యముడు; సల్లాపంబును = మంచిమాటులు చెప్పుట; బ్రహ్మవరలాభగర్వితుండైన - బ్రహ్మ = బ్రహ్మదేవునిచే ఇవ్వబడిన; వర = వరములు; లాభ = లభించుటచేత; గర్వితుండు = గర్వముగలవాడు; ఐన = అయిన; హిరణ్యకశిపుచరిత్రంబునుబ్రహ్లాద - హిరణ్యకశిపు = హిరణ్యకశిపుని; చరిత్రంబును = కథ; ప్రహ్లాద = ప్రహ్లాదుని యొక్క; విద్యాభ్యాసకథయునుబ్రహ్లాదహిరణ్యకశిపు - విద్యాభ్యాస = చదువుకొనుట; కథయును = వృత్తాంతము; ప్రహ్లాద = ప్రహ్లాదుడు; హిరణ్యకశిపు = హిరణ్యకశిపుల యొక్క; సంవాదంబునుబ్రహ్లాదవచనంబు - సంవాదంబును = సంభాషణము; ప్రహ్లాద = ప్రహ్లాదుని యొక్క; వచనంబు = మాట; ప్రతిష్ఠింప - ప్రతిష్ఠింపన్ = నిలబెట్టుటకు; హరి = విష్ణుమూర్తి; నరసింహరూపంబుననావిర్భవించి - నరసింహ = నరసింహుని; రూపంబునన్ = రూపముతో; ఆవిర్భవించి = అవతరించి; హిరణ్యకశిపుని = హిరణ్యకశిపుని; సంహరించి = చంపి; ప్రహ్లాదునకునభయంబిచ్చి - ప్రహ్లాదున్ = ప్రహ్లాదున; కున్ = కు; అభయంబు = అభయమును; ఇచ్చి = ఇచ్చి; నిఖిలదేవతా - నిఖిల = సమస్తమైన; దేవతా = దేవతల; నివహప్రహ్లాదాదిస్తూయమానుండై - నివహ = సమూహము; ప్రహ్లాద = ప్రహ్లాదుడు; ఆది = మొదలగువారిచేత; స్తూయమానుండు = స్తుతింపబడినవాడు; ఐ = అయ్యి; తిరోహితుండగుటయుఁద్రిపురాసుర - తిరోహితుండు = అంతార్ధనమైనవాడు; అగుటయున్ = అగుట; త్రిపుర = త్రిపురములందలి; అసుర = రాక్షసుల; వృత్తాంతంబుననీశ్వరుండు - వృత్తాంతంబునున్ = గాథ; ఈశ్వరుండు = పరమశివుడు; త్రిపురంబుల - త్రిపురంబులన్ = త్రిపురములను; దహించుటయు - దహించుటయున్ = కాల్చివేయుట; వర్ణాశ్రమధర్మవివరణంబునుబ్రహ్లాదాజగర - వర్ణ = చాతుర్వర్ణముల; ఆశ్రమ = చతురాశ్రమముల; వివరణంబును = వివరించుట; ప్రహ్లాద = ప్రహ్లాదుడు; అజగర = అజగరుల; సంవాదంబును = సంభాషణము; స్వధర్మప్రవర్తకుఁడగు - స్వ =

తన; ధర్మ = ధర్మమునందు; ప్రవర్తకుండు = నడచెడివాడు; అగు = అయిన; గృహస్థుండు = గృహస్థుడు; **ముక్తుండగు** - ముక్తుండు = మోక్షముపొందినవాడు; అగు = అయ్యెడి; **మార్గంబు** - మార్గంబున్ = త్రోవను, విధానమును; నారదుండు = నారదుడు; **ధర్మరాజునకుఁదెలుపుటయు** - ధర్మరాజున్ = ధర్మరాజున; కున్ = కు; తెలుపుటయున్ = చెప్పుట; నారదుని = నారదుని; **పూర్వజన్మవృత్తాంతంబునునను** - పూర్వ = కడచిన; జన్మ = పుట్టుక యొక్క; వృత్తాంతంబున్ = గాథ; అను = అనెడి; **కథలుగల** - కథలు = వృత్తాంతములు; కల = కలిగిన; **సప్తమస్కంధము** - సప్తమ = ఏడవ (7); స్కంధము = స్కంధము; **సంపూర్ణము.** - సంపూర్ణము = సమాప్తము.

# పోతన తెలుగు భాగవతము

# అష్టమ స్కంధము

# టీక - టిప్పణులు

8-1-క.। శ్రీమన్నామ = శ్రీరామ {శ్రీమన్నాముడు - శ్రీమత్ (మంగళవంతమైన) నామ (పేరుగలవాడు), రాముడు}; పయోదశ్యామ = శ్రీరామ {పయోదశ్యాముడు - పయోద (మేఘము వంటి) శ్యామ (నల్లనివాడు), రాముడు}; ధరాభృల్లలామ = శ్రీరామ {ధరాభృల్లలాముడు - ధరాభృత్ (రాజులలో) లలాముడు (శ్రేష్ఠమైనవాడు), రాముడు}; జగదభిరామ = శ్రీరామ {జగదభిరాముడు - జగత్ (లోకములకు) రాముడు (అందమైనవాడు) , రాముడు}; రామాజనకామ = శ్రీరామ {రామాజనకాముడు - రామా (రమించునట్టివారైన, స్త్రీ) జన (జనులకు) కాముడు (మన్మథునివంటివాడు), రాముడు}; మహోద్ధామ = శ్రీరామ {మహోద్ధాముడు - మహా (గొప్ప) ఉద్ధాముడు (ఉద్ధరించెడివాడు), రాముడు}; గుణస్తోమధామ = శ్రీరామ {గుణస్తోమధాముడు - గుణస్తోమ (సుగుణములకు) ధాముడు (నెలవైనవాడు), రాముడు}; దశరథరామా = శ్రీరామ {దశరథరాముడు - దశరథుని యొక్క కుమారుడైన రాముడు (ఆనందింపజేయువాడు), రాముడు}.

8-2-వ.। మహనీయగుణగరిష్ఠులగునమ్మునిశ్రేష్ఠులకు - మహనీయ = గొప్పవైన; గుణ = సుగుణములచే; గరిష్ఠులు = మిన్నయైనవారు; అగు = అయిన; ఆ = ఆ; ముని = మునులలో; శ్రేష్ఠుల్ = ఉత్తముల; కున్ = కు; నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండైన - నిఖిల = సమస్తమైన; పురాణ = పురాణములను; వ్యాఖ్యాన = వివరించుట యందు; వైఖరీ = మంచి నేర్పు ; సమేతుండు = కలిగినవాడు; ఐన = అయిన; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; అట్లు = ఆ విధముగ; ప్రాయోపవిష్టుండైన - ప్రాయోపవిష్టుండు = ప్రాయోపవేశముచేయువాడు; ఐన = అయిన; పరీక్షిన్నరేంద్రుండు - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రుడు = రాజు {నరేంద్రుడు - నరులకు ఇంద్రుని వంటివాడు , రాజు}; శుకయోగీంద్రుంగనుంగొని - శుక = శుకుడు యనెడి ; యోగి = యోగులలో; ఇంద్రున్ = ఇంద్రుని; కనుంగొని = చూసి.

8-3-క.। వినఁబడియెను - వినబడియెను = తెలిసికొంటిని; స్వాయంభువమనువంశము - స్వాయంభువ = స్వాయంభువుడు యనెడి; మను = మనువు యొక్క ; వంశమున్ = వంశముగురించి; వర్ణధర్మమర్యాదలతో - వర్ణ = చాతుర్వర్ణముల; ధర్మ = ధర్మములు; మర్యాదల్ = కట్టుబాట్లు; తోన్ = తోపాటు; మనుజుల = మానవులయొక్క; దనుజుల = రాక్షసులయొక్క; వేల్పుల = దేవతలయొక్క; జననంబులు - జననంబులున్ = పుట్టుకలగురించి; స్రష్టలెల్ల - స్రష్టలు = బ్రహ్మలు; ఎల్లన్ = అందరి; జనియించుటయున్ = పుట్టుకలగురించి.

8-4-ఉ.। ఏ = ఏ ఏ; మనుకాలమందు - మను = మనువు యొక్క; కాలము = పాలనాకాలము; అందున్ = లో; హరి = నారాయణుడు; యీశ్వరుఁడేటికి - ఈశ్వరుడు = నారాయణుడు; ఏటి = ఎందుల; కిన్ = కు; సంభవించెనేమేమి - సంభవించెన్ = అవతరించెను; ఏమేమి = ఎట్టికార్యములను; యొనర్చెనమ్మనువులేరతఁడే - యొనర్చెన్ = చేసెను; ఆ = ఆ; మనువులు = మనువులు; ఏరి = ఎవరు; అతడు = అతడు; ఏ = ఏ; క్రియఁజేయుచున్నవాఁడేమి - క్రియన్ = విధముగ; చేయుచున్నవాడు = చేస్తున్నాడు; ఏమి = ఏ విధముగ; నటించు - నటించున్ = నడిపించును; మీఁద = ఇకపైన; గతమెయ్యది - గతము = ఇంతకు పూర్వపుది; ఎయ్యది = ఏమిటి; సజ్జనులైన - సత్ = మంచి; జనులు = వారు; ఐన = అయిన; వారు = వారు; మున్నేమని - మున్ను = పూర్వము; ఏమని = ఏ విధముగ; చెప్పుచుందురు = చెప్పుతుంటారు; మునీశ్వర - ముని = మునులలో; ఈశ్వర = శ్రేష్ఠుడ; నాకెఱిఁగింపవే - నా = నా; కున్ = కు; ఎఱిఁగింపవే = తెలుపుము; దయన్ = దయతోటి.

8-5-వ.| అనిన - అనినన్ = అనగా; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-6-క.| ఈ = ప్రస్తుత; కల్పంబున = కల్పమునందు; మనువులు = మనువులు; ప్రాకటముగనార్వురైరి - ప్రాకటముగన్ = ప్రసిద్ధముగ; ఆర్వురు = ఆరుగురు (6); ఐరి = అయినారు; పదునలువురలో - పదునలువుర = పదునాల్గుర (14) {చతుర్దశమనువులు - 1స్వాయంభువుడు 2స్వారోచిషుడు 3ఉత్తముడు 4తామసుడు 5రైవతుడు 6చాక్షుషుడు 7వైవస్వతుడు 8సూర్యసావర్ణి 9దక్షసావర్ణి 10బ్రహ్మసావర్ణి 11ధర్మసావర్ణి 12 రుద్రసావర్ణి 13రౌచ్యుడు 14భౌచ్యుడు}; లోన్ = లోను; లోకముల = లోకముల యొక్క ; జనుల = లోకుల యొక్క ; పుట్టువులాకథితములయ్యె - పుట్టువులున్ = సృష్టిగురించి; ఆకథితములు = పూర్తిగా చెప్పబడినట్టివి; అయ్యెన్ = అయినవి; వరుసనఖిలములు - వరుసన్ = క్రమముగా; అఖిలములున్ = అన్నియును; నృపా = రాజా {నృపుడు - నృ (నరులను) పాలించువాడు}.

8-7-వ.| ప్రథమ = మొదటి (1); మనువుపైన - మనువు = మనువు; ఐన = అయిన; స్వాయంభువునకునాకూతి - స్వాయంభువున్ = స్వాయంభువున; కున్ = కు; ఆకూతి = ఆకూతి {ఆకూతి - అభిప్రాయము , తలపు}; దేవహూతులనునిరువురుఁగూతులుగలరు - దేవహూతులు = దేవహూతి {దేవహూతి - దేవుని హూతి (పిలుపు)}; అను = అనెడి; ఇరువురు = ఇద్దరు (2); కూతులున్ = పుత్రికలు; కలరు = ఉన్నారు; వారిఁకిగ్రమంబునఁగపిల - వారి = వారల; కిన్ = కు; క్రమంబునన్ = వరుసగా; కపిల = కపిలుడు; యజ్ఞ = యజ్ఞుడు; నామంబుల - నామంబులన్ = అనెడి పేర్లతో; లోకంబులకు - లోకముల్ = ప్రపంచమున; కున్ = కు; ధర్మజ్ఞానబోధంబుజేయుకొఱకు - ధర్మ = ధర్మమును; జ్ఞాన = జ్ఞానమును; బోధంబున్ = బోధించుట; చేయు = చేసెడి; కొఱకున్ = కోసము; హరి = నారాయణుడు; పుత్రత్వంబునొందెనందుఁగపిలుని - పుత్రత్వంబున్ = కొడుకగుటను; ఒందెన్ = పొందెను; అందున్ = వారిలో; కపిలుని = కపిలుని; చరిత్రంబు = చరిత్రను; మున్నఁజెప్పంబడియె - మున్న = ఇంచకు ముందు; చెప్పంబడియె = చెప్పబడినది; యజ్ఞని = యజ్ఞని యొక్క; చరిత్రంబు = చరిత్రను; చెప్పెద - చెప్పెదన్ = చెప్పెదను; వినుము = ఆలకించుము.

8-8-మ.| **శతరూపాపతిగామభోగవిరతిన్** - శతరూపపతి = స్వాయంభువమనువు {శతరూపపతి - శతరూప యొక్క భర్త, స్వాయంభువుడు}; కామ = కామములు; భోగ = భోగములు యెడల; విరతిన్ = విరక్తితోను; సంత్యక్త = విడిచిపెట్టేసిన; **భూభారుఁడై** - భూ = రాజ్యముయొక్క; భారుడు = భారముగలవాడు; ఐ = అయ్యి; **సతియుందానునుగానకేఁగి** - సతియున్ = భార్యయును; తానున్ = తను; కానన్ = అడవి; కిన్ = కి; ఏగి = వెళ్ళి; **శతవర్షంబుల్** - శత = నూరు; వర్షంబుల్ = సంవత్సరములు; **సునందానదిన్** - సనంద = సునంద యెనెడి ; నదిన్ = నదివద్ద; **వ్రతియై** - వ్రతి = నిష్టగలవాడు; ఐ = అయ్యి; **యేకపదస్థుఁడై** - ఏకపదస్థుడు = ఒంటికాలిపైనిలిచినవాడు; ఐ = అయ్యి; **నియతుఁడై** - నియతుఁడు = నియమములుగలవాడు; ఐ = అయ్యి; **వాచంయమస్ఫూర్తితో** - వాచంయమ = మౌనులయొక్క {వాచంయముడు - మౌనవ్రతముగలవాడు, మౌని}; స్ఫూర్తి = రీతి; తోన్ = తోటి; **గతదోషుండు** - గత = పోయిన; దోషుండు = దోషములుగలవాడు; **తపంబుజేసె** - తపంబున్ = తపస్సును; చేసెన్ = చేసెను; **భువనఖ్యాతంబుగా** - భువన = విశ్వ; ఖ్యాతంబుగా = విఖ్యాతముగా; భూస్థలిన్ = భూలోకమునందు.

8-9-వ.| ఇట్లు = ఈ విధముగ; **తపంబుజేయుచు** - తపంబున్ = తపస్సు; చేయుచున్ = చేస్తూ; **స్వాయంభువమనువు** - స్వాయంభువ = స్వాయంభువుడు యనెడి; మనువు = మనువు; తన = తన యొక్క; **మనంబులోన** - మనంబు = మనస్సు; లోనన్ = అందు;

8-10-సీ.| **సృష్టిచేనెవ్వఁడు** - సృష్టి = ప్రకృతి; చేన్ = చేత; ఎవ్వఁడు = ఎవడైతే; **చేతనపడకుండు** - చేతనపడక = చైతన్యమునొందక, లోబడక; ఉండున్ = ఉండునో; సృష్టి = సృష్టి; **యెవ్వని** - ఎవ్వని = ఎవని; **చేతచే** - చేత = కృత్యము, పని; చేన్ = చేత; జనించు = సృష్టింపబడునో; జగములు = లోకములు; **నిద్రింప** - నిద్రింపన్ = నిద్రపోతుండగ, నశించగ; **జాగరూకతనొంది** - జాగరూకతన్ = మేలుకొనుటను, చైతన్యమును; ఒంది = కలిగి; **యెవ్వఁడు** - ఎవ్వడు = ఎవడైతే; **బ్రహ్మాండమెఱుఁగుచుండునాత్మకాధారంబునఖిలంబునెవ్వఁడేనెవ్వని** - బ్రహ్మాండమున్ = బ్రహ్మాండమును; ఎఱుగుచున్ = తెలిసి; ఉండున్ = ఉండునో; ఆత్మ = ఆత్మల; కిన్ = కు; ఆధారంబున్ = ఆధారభూత; అఖిలంబు = సర్వస్వము; ఎవ్వడేని = ఎవడైతే; ఎవ్వని = ఎవని యొక్క; **నిజధనంబింతవట్టుఁబొడగాన** - నిజ = స్వంత; ధనంబు = ఐశ్వర్యము; ఇంతపట్టున్ = కొంచముకూడ; పొడగాన = దర్శించ; **రాకుండుఁబొడఁగనునెవ్వేడేనెవ్వని** - రాకుండున్ = సాధ్యపడదో; పొడగనున్ = దర్శించుటకు; ఎవ్వడేని = ఎవనికైనను; ఎవ్వని = ఎవని యొక్క ; **దృష్టికినెదురులేదు** - దృష్టి = కంటిచూపున; కిన్ = కు; ఎదురు = ఎదురు; లేదు = లేదో.

8-10.1-ఆ.| **జననవృద్ధివిలయసంగతిఁజెందక** - జనన = సృష్టి; వృద్ధి = స్థితి; విలయ = లయమగుటలను; సంగతి = చేరుటలు; చెందక = లోనుగాకుండగ; **యెవ్వఁడెడపకుండునెల్ల** - ఎవ్వడు = ఎవడైతే; ఎడపకుండున్ = ఎడతెగక; ఎల్ల = అన్ని; **యెడలఁదన** - యెడల = తావులందు; తన = తనయొక్క; **మహత్త్వతత్త్వసంజ్ఞనెవ్వఁడుదాన** - మహత్ = మహత్తు

యనెడి; తత్త్వసంజ్ఞన్ = తత్త్వముచే; ఎవ్వడు = ఎవడైతే; తాన = తనే; **విశ్వరూపుఁడనఁగ** - విశ్వరూపుడు = విశ్వమేతనరూపమైనవాడు; అనగ = అన్నవిధముగ; విస్తరిల్లు = వృద్ధిపొందునో.

8-11-వ.| అని = అని; **మఱియు** - మఱియున్ = ఇంకను; నిరహంకృతుండును = అహంకారములేనివాడు; నిర్గతబుద్ధుండును = వికసించిన బుద్ధికలవాడు; **నిరాశియుఁబరిపూర్ణుండుననన్యప్రేరితుండును** - నిరాశియున్ = కామములు లేనివాడు; పరిపూర్ణుండును = పరిపూర్ణమైనవాడు; అనన్యప్రేరితుండును = స్వతంత్రుడు {అనన్యప్రేరితుండు - అన్య (ఇతరులు) అన్య (కానివానిచే) ప్రేరితుండు (ప్రేరేపింపబడువాడు) , స్వతంత్రుడు}; **నృశిక్షాపరుండును** - నృ = నరులకు, ఇతరులకు; శిక్షాపరుండును = బోధించువాడును; **నిజమార్గసంస్థితుండును** - నిజ = తన యొక్క ; మార్గ = ధర్మమునందు; సంస్థితుండును = బాగాస్థిరముగనున్నవాడు; నిఖిల = సమస్తమైన; **ధర్మభావనుండునునైన** - ధర్మభావనుండును = ధర్మస్వరూపుడును; ఐన = అయిన; **పరమేశ్వరునకు** - పరమేశ్వరున్ = భగవంతుని {పరమేశ్వరుడు - పరమ (అత్యుత్తమమైన) ఈశ్వరుడు (ప్రభువు) , భగవంతుడు}; కున్ = కి; **నమస్కరించెదనని** - నమస్కరించెదను = నమస్కరింతును; అని = అని; **యుపనిషదర్థంబులు** - ఉపనిషత్ = ఉపనిషత్తులకు చెందిన; అర్థంబులున్ = పరమార్థములను; **పలుకుచున్న** - పలుకుచున్ = చెప్పుచున్న; **మనువుంగనుంగొని** - మనువున్ = మనువును; కనుంగొని = చూసి.

8-12-క.| **రక్కసులుదినఁగఁగడఁగిన** - రక్కసులు = రాక్షసులు; తిననన్ = భక్షించవలెనని; కడగినన్ = యత్నించగా; **వెక్కసముగ** - వెక్కసముగన్ = దుస్సహముగా; **యజ్ఞనామ** - యజ్ఞ = యజ్ఞుడు యనెడి; నామ = పేరుగల; **విష్ణుఁడు** - విష్ణుండు = నారాయణుడు; **వారింజక్కడిచెఁజక్రధారల** - వారిన్ = వారిని; చక్కడిచెన్ = సంహరించెను; చక్ర = చక్రాయుధపు; ధారలన్ = పదునులతో; **మిక్కుటముగ** - మిక్కుటముగన్ = అధికముగా; **వేల్పులెల్ల** - వేల్పులు = దేవతలు; ఎల్లన్ = అందరును; **మేలని** - మేలు = మంచిది; అని = అని; పొగడన్ = స్తుతించగా.

8-13-వ.| అది = అది; **ప్రథమమన్వంతరంబింక** - ప్రథమ = మొదటి (1); మన్వంతరంబు = మన్వంతరము సంగతి; ఇంకన్ = ఇక; **ద్వితీయమన్వంతరంబు** - ద్వితీయ = రెండవ (2); మన్వంతరంబు = మన్వంతరముగురించి; వినుము = వినుము.

8-14-సీ.| **స్వారోచిషుండన** - స్వారోచిషుండు = స్వారోచిషుడు; అనన్ = అని; **సప్తార్చిబిడ్డఁడు** - సప్తార్చి = అగ్నిదేవుని {సప్తార్చి - సప్త (ఏడు , 7) అర్చి (జ్వాలలుగలవాడు) , అగ్ని}; బిడ్డడు = పుత్రుడు; మనువు = మనువు; **వానికినాద్యుమత్సుషేణ** - వాని = వాని; కిన్ = కి; ఆ = ఆ; ద్యుమత్ = ద్యుమంతుడు; సుషేణ = సుషేణుడు; **రోచిష్మదాదులారూఢపుత్రులు** - రోచిష్మత్ = రోచిష్మంతుడు; ఆదులు = మున్నగువారు; ఆరూఢ = ప్రసిద్ధులైన; పుత్రులు = కుమారులు; **ధాత్రినేలిరి** - ధాత్రిన్ = భూమిని; ఏలిరి = పరిపాలించిరి; **రోచనుఁడింద్రుఁడయ్యె** - రోచనుండు = రోచనుడు;

ఇంద్రుడు = ఇంద్రుడు; అయ్యెన్ = అయ్యెను; అధికులు = గొప్పవారు; తుషితాదులమరులూర్జస్తంబ - తుషిత = తుషితుడు; ఆదులు = మున్నగువారు; అమరులు = దేవతలు; ఊర్జస్తంబ = ఊర్జస్తంభుడు; ముఖ్యులాఢ్యులు - ముఖ్యులు = మొదలగు; ఆఢ్యులు = శ్రేష్ఠులు; సప్తమునులు = సప్తర్షులు; నాఁడు - నాడు = ఆ కాలములో ; వేదశిరుండనువిప్రుని - వేదశిరుండు = వేదశిరుడు; అను = అనెడి; విప్రుని = బ్రాహ్మణుని; దయితకుఁదుషితకుఁబుత్రుఁడై - దయిత = భార్య; కున్ = కు; తుషిత = తుషిత; కున్ = కు; పుత్రుడు = కుమారుడు; ఐ = అయ్యి; తోయజాక్షుఁడవతరించెను - తోయజాక్షుడు = విష్ణుమూర్తి {తోయజాక్షుడు - తోయజ (పద్మముల వంటి) అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; అవతరించెను = జన్మించెను.

8-14.1-ఆ.| విభుఁడననశీత్యష్టసహస్ర - విభుడు = విభుడు; అనన్ = అని; అశీత్యష్టసహస్ర = ఎనభైఎనిమిదివేలమంది (88,000); మునులునధికులయినవారు - మునులు = మునులు; అధికులు = శ్రేష్ఠులు; అయిన = ఐన; వారు = వారు; ఘనులనుగ్రహింపఁగౌమారకబ్రహ్మచారి - ఘనులు = గొప్పవారు; అనుగ్రహింపన్ = అనుగ్రహించగా; కౌమారక = కౌమారవయసు; బ్రహ్మచారి = బ్రహ్మచర్యదీక్షగొన్నవాడు; యగుచునతఁడు - అగుచున్ = అగుచు; అతడు = అతడు; సలిపె = ఒనర్చెను; వ్రతము - వ్రతమున్ = బ్రహ్మచర్యవ్రతమును.

8-15-వ.| తదనంతరంబ - తదనంరంబ = అటుపిమ్మట.

8-16-సీ.| మనువు = మనువు; మూఁడవవాఁడుమనుజేంద్ర - మూడవ = మూడవ (3); వాడు = వాడు; మనుజేంద్ర = రాజా {మనుజేంద్రుడు - మనుజులకు ప్రభువు , రాజు}; యుత్తముండనఁబ్రియవ్రతునకునాత్మజుండు - ఉత్తముండు = ఉత్తముడు; అనన్ = అనగా; ప్రియవ్రతున్ = ప్రియవ్రతుని; కున్ = కి; ఆత్మజుండు = పుత్రుడు {ఆత్మజుడు - ఆత్మ (తనకు) జుడు (పుట్టినవాడు) , పుత్రుడు}; పాలించెనిలయెల్లఁబవన - పాలించెన్ = పరిపాలించెను; ఇలన్ = భూమిని; ఎల్లన్ = అంతటను; పవన = పవనుడు; సృంజయ = సృంజయుడు; యజ్ఞహోత్రాదులాతని - యజ్ఞహోత్ర = యజ్ఞహోత్రుడు; ఆదులు = మున్నగువారు; ఆతని = అతని యొక్క; పుత్రులధిక - పుత్రులు = కుమారులు; అధిక = మిక్కిలి; గుణులు = గుణవంతులు; వసిష్ఠుని = వసిష్ఠుని యొక్క; కొడుకులు = పుత్రులు; ప్రమథాదులైరి - ప్రమథ = ప్రమథుడు; ఆదులు = మొదలగువారు; ఐరి = అయ్యిరి; సప్తర్షులునమరవిభుఁడు - సప్తర్షులున్ = సప్తర్షులు; అమరవిభుడు = ఇంద్రుడు {అమరవిభుడు - అమరు (దేవత)లకు విభుడు, ఇంద్రుడు}; సత్యజిత్తనువాఁడు - సత్యజిత్ = సత్యజిత్తు; అను = అనెడి; వాడు = వాడు; సత్యభద్రాద్యులు - సత్య = సత్యులు; భద్ర = భద్రులు; ఆద్యులు = మున్నగువారు; సురలు = దేవతలు; ధర్మునికి - ధర్మున్ = ధర్మున; కిన్ = కు; సూనృతకునుబుట్టి - సూనృత = సూనృత; కునున్ = కు; పుట్టి = జన్మించి.

8-16.1-ఆ.| సత్యనియతిఁబురుషోత్తముఁడు - సత్యనియతిన్ = సత్యనిష్ఠతో; పురుషోత్తముడు = నారాయణుడు; సత్యసేనుఁడనఁగ - సత్యసేనుడు = సత్యసేనుడు; అనగ = అనిపేరుగలవాడు; దుష్టశీలయుతుల - దుష్ట = దుర్మార్గపు;

శీల = వర్తన; యుతులు = కలిగినవారు; **దనుజయక్షపతుల** - దనుజ = రాక్షసుల; యక్ష = యక్షుల; పతులన్ = ప్రభువులను; **దండించె** - దండించెన్ = శిక్షించెను; **సత్యజిన్మిత్రుఁడగుచు** - సత్యజిత్ = సత్యజిత్తునకు; మిత్రుడు = స్నేహితుడు; అగుచున్ = అగుచు; జగము = లోకము; **మేలనంగ** - మేలు = శుభము; అనంగ = అనుచుండగ.

8-17-వ.| **చతుర్థమనువు** - చతుర్థ = నాలుగవ (4); మనువు = మనువు; **కాలప్రసంగంబు** - కాల = కాలము గురించిన; ప్రసంగంబు = సంగతి; వివరించెద = వివరముగ తెలిపెద.

8-18-సీ.| మానవాధీశ్వర = రాజా {మానవాధీశ్వరుడు - మానవులకు అధీశ్వరుడు (ప్రభువు) , రాజు}; మనువు = మనువు; నాలవ = నాలుగవ (4); **వాఁడు** - వాడు = వాడు; **తామసుండనఁగనుత్తముని** - తామసుండు = తామసుడు; అనగన్ = అనెడి; ఉత్తముని = ఉత్తముని; భ్రాత = సోదరుడు; పృథ్వీపతులు = రాజులు {పృథ్వీపతి - పృథ్వి (భూమి)కి పతి (ప్రభువు) , రాజు}; **కేతువృషనరఖ్యాత్యాదులతని** - కేతు = కేతుడు; వృష = వృషుడు; నర = నరుడు; ఖ్యాతి = ఖ్యాతి; ఆదులు = మొదలగువారు; అతని = అతని యొక్క; పుత్రులు = కుమారులు; **పద్గురధికబలులు** - పద్గురు = పదిమంది (10); అధిక = మిక్కిలి; బలులు = బలశాలులు; **సత్యకహరివీర** - సత్యక = సత్యకులు; హరి = హరులు; వీర = వీరులు; **సంజ్ఞలు** - సంజ్ఞలు = అనెడి పేర్లుగలవారు; వేల్పులు = దేవతలు; **త్రిశిఖనామమువాఁడు** - త్రిశిఖ = త్రిశిఖుడు యనెడి; నామమువాడు = పేరుగలవాడు; **దేవవిభుఁడు** - దేవవిభుడు = ఇంద్రుడు; మునులు = సప్తర్షులు; జ్యోతిర్వ్యోమ = జ్యోతిర్వ్యోముడు; ముఖ్యులు = మున్నగువారు; హరి = నారాయణుడు; పుట్టె = అవతరించెను; **హరిమేధునకుఁ బ్రీతిహరిణియందు** - హరిమేధున్ = హరిమేధుని; కున్ = కి; ప్రీతిన్ = కోరి; హరిణి = హరిణి; అందున్ = అందు.

8-18.1-ఆ.| **గ్రాహబద్ధుఁడయిన** - గ్రాహ = మొసలిచేత; బద్ధుడు = చిక్కినవాడు; అయిన = ఐన; గజరాజు = ఏనుగులలో నాయకుడు; విడిపించి = విడిపించి; **ప్రాణభయమువలనఁబాపి** - ప్రాణభయము = ప్రాణాపాయము; వలన = నుండి; పాపి = దూరముచేసి; **కాచె** - కాచెన్ = కాపాడెను; **హరిదయాసముద్రుఁడఖిలలోకేశ్వరుఁడనిన** - హరి = విష్ణుమూర్తి {హరి - హరిణి హరిమేధుల పుత్రుడు , విష్ణువు}; దయాసముద్రుడు = విష్ణుమూర్తి {దయాసముద్రుడు - కృప యనెడి సముద్రుగల వాడు, విష్ణువు}; అఖిలలోకేశ్వరుడు = విష్ణుమూర్తి {అఖిలలోకేశ్వరుడు - అఖిల (సమస్తమైన) లోక (లోకములకు) ఈశ్వరుడు, విష్ణువు}; అనినన్ = అనగా; **శుకునిఁజూచి** - శుకునిన్ = శుకుని; చూచి = చూసి; **యవనివిభుఁడు** - అవనివిభుడు = రాజు {అవనివిభుడు - అవని (భూమి)కి ప్రభువు, రాజు}.

8-19-క.| నీరాట = మొసలి {నీరాటము - నీటిలోచరించునది , మొసలి}; **వనాటములకుఁబోరాటంబెట్లు** - వనాటముల = ఏనుగుల {వనాటము -అడవిలోచరించునది, ఏనుగు}; కున్ = కు; పోరాటంబు = కలహము; ఎట్లు = ఏ విధముగ ; **కలిగెఁబురుషోత్తముచేనారాటమెట్లు** - కలిగెన్ = కలిగినది; పురుషోత్తముని = విష్ణుమూర్తి; చేన్ = చేత; ఆరాటమున్ = సంకటమును; ఎట్లు = ఏ విధముగ; మానెను = తీరినది; **ఘోరాటవిలోని** - ఘోర = భయంకరమైన; అటవి = అడవి; లోని

= అందలి; భద్రకుంజరమునకున్ - భద్రకుంజరమున్ = గజరాజున {గజభేదములు - 1భద్రము 2మందము 3మృగము}; కున్ = కు.

8-20-క.| మునినాథ - ముని = మునులలో; నాథ = ప్రభువా; యీ - ఈ = ఈ; కథాస్థితి - కథా = కథయొక్క; స్థితిన్ = వివరమును; వినిపింపుము = చెప్పుము; వినఁగనాకు - వినగన్ = వినవలెనని; నా = నా; కున్ = కు; వేడుకపుట్టెన్ - వేడుక = కుతూహలము; పుట్టెన్ = కలిగినది; వినియెదఁగర్ణేంద్రియములబెనుఁబండువుచేయ - వినియెదన్ = విందును; కర్ణేంద్రియముల = చెవులకు; పెను = మహా; పండువు = ఉత్సవము; చేయన్ = చేయగా; మనముఁబ్రీతింబొందన్ - మనమున్ = మనసునకు; ప్రీతిన్ = సంతోషము; పొందన్ = కలుగగా.

8-21-క.| ఏ = ఏ; కథలయందుఁబుణ్యశ్లోకుఁడు - కథల = కథల; అందున్ = లో; పుణ్యశ్లోకుడు = నారాయణుడు {పుణ్యశ్లోకుడు - పుణ్యవంతులచే శ్లోకుడు (కీర్తింపబడువాడు), విష్ణువు}; హరి = నారాయణుడు గురించి; చెప్పఁబడును - చెప్పబడును = చెప్పబడునో; సూరిజనముచేనా - సూరి = పండితులైన; జనము = వారి; చేన్ = చేత; ఆ = ఆ; కథలు = కథలు; పుణ్యకథలని - పుణ్యకథలు = పుణ్యవంతమైనకథలు; అని = అని; యాకర్ణింపుదురు - ఆకర్ణింపుదురు = చెప్పెదరు; పెద్దలతిహర్షమునన్ - పెద్దలు = పెద్దవారు; అతి = మిక్కిలి; హర్షమునన్ = సంతోషముతో.

8-22-వ.| ఇవ్విధంబునఁబ్రాయోపవిష్టుండైన - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; ప్రాయోపవిష్టుండు = ప్రాయోపవేశము చేయువాడు {ప్రాయోపవేశము - మరణాంతమువరకు ఉపవాశముండుట (ఆహారాదులను విసర్జించుట) }; ఐన = అయిన; పరీక్షిన్నరేంద్రుండు - పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రుండు = రాజు; బాదరాయణినడిగెనని - బాదరాయణిన్ = శుకుని; అడిగెన్ = అడిగెను; అని = అని; చెప్పి = చెప్పి; సభాసదులైన - సభాసదులు = సభయందున్నవారు; ఐన = అయిన; మునులనవలోకించి - మునులన్ = మునులను; అవలోకించి = చూసి; సూతుండు = సూతుడు; పరమహర్షసమేతుండై - పరమ = మిక్కిలి; హర్ష = సంతోషముతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; చెప్పెనట్లు - చెప్పెన్ = చెప్పెను; అట్లు = ఆ విధముగ; శుకుండు = శుకుడు; రాజునకిట్లనియె - రాజున్ = రాజున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-23-సీ.| రాజేంద్ర - రాజ = రాజులలో; ఇంద్ర = ఉత్తముడ; విను = వినుము; సుధారాశిలోనొక - సుధారాశి = పాలసముద్రము; లోన్ = అందు; ఒక = ఒక; పర్వతము = కొండ; త్రికూటంబనఁదనరుచుండు - త్రికూటంబు = త్రికూటము; అనన్ = అనగా; తనరుచున్ = అతిశయించుతు; ఉండున్ = ఉండును; యోజనాయుతమగునున్నతత్వంబునునంతియ - యోజన = యోజనము; ఆయుతము = పొడవు; అగు = అయిన; ఉన్నతత్వంబును = ఎత్తు; అంతియ = అంతే; వెడలుపునతిశయిల్లుఁగాంచనాయస్సార - వెడలుపున్ = వెడల్పు; అతిశయిల్లు = అతిశయించెడి; కాంచన = బంగారము; అయస్సార = ఉక్కు; కలధౌతమయముల్లై - కలధౌత = వెండి; మయములు = నిండినవి; ఐ = అయ్యి; మూఁడు - మూడు

= మూడు (3); శృంగంబులు = శిఖరములు; మొనసి = కలిగి; **యుండుఁదట** - ఉండున్ = ఉండును; తట = చరియలు; **శృంగబహురత్నధాతుచిత్రితములై** - శృంగ = శిఖరములందలి; బహు = అనేకమైన; రత్న = రత్నములచేతను; ధాతు = ఖనిజములచేతను; చిత్రితములు = రంగులుపేయబడినవి; ఐ = అయ్యి; దిశలు = దిక్కులు; **భూనభములుఁదేజరిల్లు** - భూ = భూమి; నభములున్ = ఆకాశములు; తేజరిల్లున్ = ప్రకాశించును.

8-23.1-తే.| భూరి = మిక్కిలి పెద్దవైన; భూజ = చెట్లు; లతా = లతలు; కుంజ = పొదరిండ్ల; పుంజములును = సమూహములును; మ్రోసి = ధ్వనించుచు; పఱతెంచు = ప్రవహించెడి; సెలయేటి = కొండవాగుల; మొత్తములును = సమూహములును; **మరఁగి** - మరగి = మోహములోపడి; తిరిగెడు = వర్తించెడి; **దివ్యవిమానములునుజఱులఁగ్రీడించు** - దివ్య = దివ్యమైన; విమానములునున్ = విమానములు; చఱులన్ = కొండచరియలందు; క్రీడించు = వినోదించెడి; **కిన్నరచయముఁగలిగి** - కిన్నర = కిన్నరలు; చయమున్ = సమూహములును; కలిగి = ఉండి.

8-24-వ.| అది = అది; **మఱియును** - మఱియునున్ = ఇంకను; **మాతులుంగ** - మాతులుంగ = మాదీఫలము; లవంగ = లవంగము; లుంగ = పుల్లమాదీఫలము; చూత = మామిడి; **కేతకీభల్లాతకామ్రాతక** - కేతకీ = మొగలి; భల్లాతకి = జీడిమామిడి; ఆమ్రాతక = అంబాళము; సరళ = తెల్లతెగడ; పనస = పనస; బదరీ = రేగు; వకుళ = పొగడ; వట = మఱ్ఱి; కుటజ = కొండమల్లె; కుంద = మొల్ల; కురవక = ఎఱ్ఱగోరింట; కురంటక = పచ్చగోరింట; కోవిదార = కాంచనపుచెట్లు; ఖర్జూర = ఖర్జూరము; నారికేళ = కొబ్బరి; **సింధువారచందన** - సింధువార = వావిలి; చందన = చందనము; పిచుమంద = వేప; మందార = మందారము; జంబూ = నేరేడు; జంబీర = నిమ్మ; మాధవీ = గురివింద; మధూక = ఇప్ప; తాల = తాడి; తక్కోల = తక్కోలము; తమాల = చీకటిమానులు; హింతాల = గిరికతాడి; రసాల = తియ్యమామిడి; సాల = మద్ది; **ప్రియాళు** - ప్రియాళు = మోరటి; **బిల్వామలక** - బిల్వ = మారేడు; అమలక = ఉసిరి; క్రముక = పోక; కదంబ = కడిమి; కరవీర = గన్నేరు; కదళీ = అరటి; కపిత్థ = వెలగ; కాంచన = ఉమ్మెత్త; కందరాళ = కలజువ్వి; శిరీష = దిరిసెన; **శింశుపాశోక** - శింశుప = ఇరుగుడు; అశోక = అశోకము; పలాశ = మోదుగ; నాగ = పొన్న; పున్నాగ = నొరపొన్న; చంపక = సంపెంగ; శతపత్ర = తామర; మరువక = మరువము; **మల్లికామతల్లికా** - మల్లికమతల్లిక = మంచిమల్లెలు; ప్రముఖ = మొదలగు; **నిరంతరవసంతసమయసౌభాగ్యసంపదంకురిత** - నిరంతర = సర్వకాలములందు; వసంత = వసంతకాల; సమయ = సమయపు; సౌభాగ్య = సౌభాగ్య; సంపత్ = సంపదలు; అంకురిత = మొలకలెత్తుచున్న; పల్లవిత = చిగుర్లు చిగురించిన; కోరకిత = మొగ్గలు తొడిగిన; కుసుమిత = పూలు పూసిన; ఫలిత = పండ్లు కాసిన; లలిత = చక్కటి; **విటపవిటపి** - విటప = కొమ్మలుగల; విటపి = చెట్లు; **వీరున్నివహాలంకృతంబును** - వీరుత్ = పొదల; నివహ = సమూహములచే; అలంకృతంబును = అలంకరింపబడినది; **మణివాలుకానేకవిమలపులినతరంగిణీసంగత** - మణి = మణిశిల, ఎర్రమన్ను; వాలుకా = ఇసుకలుగల; అనేక = వివిధములైన; విమల = స్వచ్ఛమైన; పులిన = ఇసుకతిన్నెలుగల; తరంగిణీ = సెలయేర్లతో; సంగత = కూడియున్నది; **విచిత్రవిద్రుమలతా** - విచిత్ర = రంగురంగుల; విద్రుమ = పగడాల; లతా =

లతలుగల; **మహోద్యాన** - మహా = పెద్ద; ఉద్యాన = తోటలందలి; **శుకపికనికరనిశితసమంచిత** - శుక = చిలుకలు; పిక = కోయిలలు; నికర = సమూహములు; నిశిత = వాడియైన; సమంచిత = చక్కనైన; **చంచూపుటనిర్దళిత** - చంచూపుట = ముక్కులచే; నిర్దళిత = కొరకబడిన; **శాఖిశాఖాంతరపరిపక్వఫలరంధ్రప్రవర్షితరసప్రవాహ** - శాఖి = చెట్ల; శాఖ = కొమ్మల; అంతర = అందలి; పరిపక్వ = మిగులముగ్గిన; ఫల = పండ్ల; రంధ్ర = కన్నములనుండి; ప్రవర్షిత = మిక్కిలి కారుతున్న; రస = పండ్లరసముల; ప్రవాహ = ప్రవాహముల; **బహుళంబు** - బహుళంబునున్ = అనేకములుగలది; **కనకమయసలిలకాసారకాంచనకుముద** - కనకమయ = బంగారములాంటి; సలిల = నీటి; కాసార = సరోవరముల యొక్క; కాంచన = బంగారుకాంతితోకూడిన; కుముద = తెల్లకలువలు; కల్హార = ఎర్రకలువలు; కమల = పద్మముల; పరిమళ = సువాసనలతో; మిళిత = కూడిన; కబళాహార = మధువులతో {కబళాహారము - తినెడి ఆహారము , పూలతేనె}; **సంతతాంగీంకార** - సంతత = ఎడతెగక; అంగీకార = స్వీకరించుటచే; భార = బరువెక్కి; పరిశ్రాంత = అలసిన; **కాంతాసమాలింగిత** - కాంతా = ప్రియురాళ్లచే; సమాలింగిత = కౌగలించుకొనబడిన; కుమార = యౌవ్వనముచే; **మత్తమధుకరవిటసముదయ** - మత్త = మదించిన; మధుకర = గండుతేనెటీగలనెడి; విట = ప్రియుల; సముదయ = సమూహమునకు; **సమీపసంచార** - సమీప = దగ్గరలో; సంచార = తిరుగుతు; సముదంచిత = చక్కగానున్న; శకుంత = శకుంతలములు; కలహంస = కలహంసలు; కారండవ = కారండవములు; జలకుక్కుట = నీటికోళ్ళు; చక్రవాక = చక్రవాకములు; బక = కొంగలు; బలాక = కొక్కెరలు; కోయష్టిక = చీకుకొక్కెరలు; ముఖర = మొదలగు; **జలవిహంగవిసర** - జలవిహంగ = నీటిపక్షుల; విసర = సమూహముల; **వివిధకోలాహల** - వివిధ = అనేకరకముల; కోలాహల = కలకలారవములతో; బధిరీభూత = చెవుడుపడ్డ; **భూనభోంతరాళంబును** - భూ = నేల; నభో = నింగి; అంతరాళంబు = మధ్యప్రదేశము; తుహినకరకాంత = చంద్రకాంత; మరకత = పచ్చలు; కమలరాగ = కమలరాగమణులు; వజ్ర = వజ్రములు; వైఢూర్య = వైఢూర్యములు; నీల = నీలమణులు; గోమేధిక = గోమేధికములు; పుష్యరాగ = పుష్యరాగములు; మనోహర = కమనీయమైన; కనక = బంగారము; కలధౌత = వెండి; **మణిమయానేక** - మణి = మణులతో; మయ = నిండిన; అనేక = అనేకమైన; **శిఖరతట** - శిఖర = శిఖరములు; తట = కొండ చరియలు ; **దరీవిహారమాణ** - దరీ = గుహలయందు; విహరమాణ = విహరించుచున్న; విద్యాధర = విద్యాధరులు; విబుధ = జ్ఞానుల; సిద్ధ = సిద్ధులు; చారణ = చారణుల; గరుడ = గరుడుల; గంధర్వ = గంధర్వుల; కిన్నర = కిన్నరల; కింపురుష = కింపురుషుల; మిథున = జంటల; **సంతత** - సతత = ఎడతెగని; సరస = రసవంతమైన; **సల్లాపసంగీతప్రసంగమంగళాయతనంబును** - సల్లాప = మంచిమాటలు; సంగీత = పాటల; ప్రసంగ = చర్చలతోను; మంగళ = శుభములకు; ఆయతనంబు = నిలయము; **గంధగజ** - గంధగజ = మదపుటేనుగులు; గవయ = గురుపోతులు; గండభేరుండ = గండభేరుండపక్షులు; **ఖడ్గ** - ఖడ్గ = ఖడ్గమృగములు; కంఠీరవ = సింహములు; శరభ = శరభమృగములు; శార్దూల = పులులు; శశ = కుందేళ్ళు; చమర = చమరీమృగములు; శల్య = ముళ్ళపందులు; భల్ల = ఎలుగుబంట్లు; సారంగ = జింక; సాలావృక = తోడేళ్ళు; వరాహ = అడవి పందులు; మహిష = దున్నపోతులు; మర్కట = కోతులు; మహోరగ = కొండ చిలువలు; **మార్జాలాది** - మార్జాల = పిల్లులు; ఆది = మొదలగు; నిఖిల = సకల; **మృగనాథసమూహ** - మృగ = జంతు; **సమరసన్నాహసంరంభసంచకిత** -

సమర = పోరాటలకు; సన్నాహ = సిద్ధపడుటయందలి; సంరంభ = కోలాహలముచేత; చకిత = సంభ్రమముచెందినవారు; **శరణాగత** - శరణ = రక్షణ; ఆగత = కోరెడి; **శమనకింకరంబునై** - శమనకింకరంబు = యమదూతలుగలది; ఐ = అయ్యి; **యొప్పునప్పర్వత** - యొప్పు = ఒప్పెడి; ఆ = ఆ; పర్వత = పర్వతమునకు; **సమీపమునందు** - సమీపమున్ = దగ్గర; అందున్ = లో.

8-25-క.| భిల్లీ = భిల్లస్త్రీలు, చెంచితలు; భిల్ల = భిల్లులు, చెంచులు; ఉలాయక = అడవిదున్నలు; భల్లుక = ఎలుగుబంట్లు; ఫణి = పాములు; ఖడ్గ = ఖడ్గమృగములు; గవయ = గురుపోతులు; వలిముఖ = కొండముచ్చులు; చమరీ = చమరీమృగములు; ఝిల్లీ = ఈలపురుగు; హరి = సింహములు; శరభక = శరభమృగములు; కిటి = సీమపందులు; మల్లాద్భుత = అద్భుతమైన కోతులు; కాక = కాకులు; **ఘూకమయమగునడవిన్** - ఘూక = గుడ్లగూబలు; మయము = నిండుగాయున్నది; అగు = అయిన; అడవిన్ = అడవినందు.

8-26-శా.| **అన్యాలోకనభీకరంబులు** - అన్య = ఇతరులకు; ఆలోకన = చూచుటకు; భీకరంబులు = భయముగొల్పునవి; **జితాశానేకపానీకముల్** - జిత = జయింపబడిన; ఆశా = దిక్కులుగల; అనేకప = ఏనుగుల; అనీకముల్ = గుంపులందలి; **వన్యేభంబులు** - వన్య = అడవి; ఇభంబులు = ఏనుగులు; కొన్ని = కొన్ని; **మత్తతనులై** - మత్త = మదించిన; తనులు = శరీరములుగలవి; ఐ = అయ్యి; **వ్రజ్యావిహారరాగతోదన్యత్వంబున** - వ్రజ్యా = మందలో; విహార = విహరించుటచే; ఆగత = వచ్చిన; ఉదన్యత్వంబునన్ = దప్పికతో; **భూరిభూధరదరీద్వారంబులందుండి** - భూరి = మహాగొప్ప; భూధర = పర్వతముల; దరీ = గుహ; ద్వారంబుల = ద్వారములలో; ఉండి = ఉండి; **సౌజన్యక్రీడల** - సౌజన్యక్రీడలన్ = సయ్యాటలలో; **నీరుగాలిపడి** - నీరుగాలి = నీటిగాలికి; పడి = వశములై; **కాసారావగాహార్థమై** - కాసార = చెరువులో; అవగాహ = మునుగుటల; అర్థమై = కోసమై.

8-27-ఆ.| **అంధకారమెల్లనద్రిగుహాంతర** - అంధకారము = చీకట్లు; ఎల్లన్ = అన్నియు; అద్రి = కొండ; గుహ = గుహల; అంతర = అందలి; **వీథులందుఁబగలు** - వీథుల్ = వరుసల; అందున్ = లో; పగలు = పగటిపూట; వెఱచి = భయపడి; **డాఁగి** - డాగి = దాక్కొని; **యెదురుచేచి** - ఎదరు = సమయమునకై; చేచి = ఎదురుచూసి; **సంధ్యనినుఁడు** - సంధ్యన్ = సాయంకాల సంధ్యకి; ఇనుడు = సూర్యుడు; **వృద్ధతనున్న** - వృద్ధతన్ = సన్నగిలి; ఉన్నన్ = ఉండగా; **వెడలెననఁగ** - వెడలెన్ = బయటపడినవి; అనగన్ = అన్నట్లుగ; గుహలు = గుహలనుండి; **వెడలెఁగరులు** - వెడలెన్ = బయలుదేరినవి; కరులు = ఏనుగులు.

8-28-క.| **తలఁగవు** - తలగవు = తొలగిపోవు; **కొండలకైనను** - కొండల్ = కొండల; కైనన్ = కి యయినను; **మలఁగవు** - మలగవు = తప్పుకొనవు; **సింగములకైన** - సింగముల్ = సింహముల; కైనన్ = కి యయినను ; **మార్కొను కడిమింగలఁగవు** - మార్కొనున్ = ఎదిరించుచుండును; కడిమిన్ = శౌర్యముతో; కలగవు = కలతచెందవు; **పిడుగుల**

**కైననునిల** - పిడుగుల్ = పిడుగుల; కైనను = కి యయినను; ఇలన్ = భూమిపైన; **బలసంపన్నవృత్తి నేనుఁగు గున్నల్** - బల = శక్తి; సంపన్న = సమృద్ధిగానుండుటచే; వృత్తన్ = వర్తించుటలయందు; ఏనుగుగున్నల్ = గున్న యేనుగులు.

8-29-సీ.| పులుల = పులుల యొక్క; మొత్తంబులు = గుంపులు; **పొదరిండ్లలోఁదూఱు** - పొదరిండ్ల = పొదరిళ్ళ; లోన్ = లోనికి; దూఱున్ = దూరిపోతాయి; **ఘోరభల్లూకముల్** - ఘోర = భయంకరమైన; భల్లూకముల్ = ఎలుగుబంట్లు; **గుహలుజొచ్చు** - గుహలున్ = గుహలలోనికి; చొచ్చున్ = దూరిపోతాయి; భూదారములు = అడవి పందులు ; నేల = నేలమీదనున్న; **బొఱియలలో** - బొఱియల్ = గోతుల; లోన్ = లోపల; **డాఁగు** - డాగున్ = దాక్కొనును; **హరిదంతములకేఁగు** - హరిత్ = దిక్కుల; అంతముల్ = కొనల; కిన్ = కు; ఏగున్ = పారిపోవును; **హరిణచయము** - హరిణ = లేళ్ళ; చయమున్ = సమూహములు; **మడువులఁజొరఁబాఱు** - మడుపులన్ = చెరువులలో; చొరబాఱు = దూరిపోతాయి; **మహిషసంఘంబులు** - మహిష = అడవిదున్నల; సంఘంబులున్ = గుంపులు; **గండశైలంబులఁగపులు** - గండశైలంబులన్ = పెద్దరాళ్లకొండలపైకి; కపులు = కోతులు; **ప్రాఁకు** - ప్రాకున్ = పాకుతూపోతాయి; **వల్మీకములుజొచ్చు** - వల్మీకములున్ = పుట్టలలో; చొచ్చున్ = దూరిపోతాయి; **వనభుజంగంబులు** - వన = అడవి; భుజంగంబులున్ = పాములు; **నీలకంఠంబులు** - నీలకంఠంబులున్ = నెమళ్ళు; **నింగికెగయు** - నింగి = ఆకాశమున; కిన్ = కు; ఎగయు = ఎగురుతాయి.

8-29.1-తే.| వెఱచి = భయపడిపోయి; **చమరీమృగంబులు** - చమరీమృగంబులున్ = చమరీమృగములు; **విసరు** - విసరున్ = విసురుతాయి; వాల = తోకలనెడి; **చామరంబుల** - చామరంబులన్ = విసనకర్రలను; **విహరణశ్రమము** - విహరణశ్రమమున్ = అలసటలు; **వాయ** - వాయన్ = తీరునట్లు; **భయదపరిహేల** - భయద = భయావహముగ; విహరించు = తిరిగెడి; భద్రకరుల = భద్రగజముల యొక్క; **గాలివాఱిన** - గాలి = గాలి; వాఱిన = సోకినంత; **మాత్రాన** - మాత్రనన్ = మాత్రముచేతనే; **జాలిఁబొంది** - జాలిన్ = భీతి; పొంది = చెంది.

8-30-క.| **మదగజదానామోదముఁగదలని** - మద = మదించిన; గజ = ఏనుగుల; దాన = కపోలమదజలము; ఆమోదమున్ = పరిమళమువలన; కదలని = స్థిరమైన; **తమకములఁద్రావి** - తమకములన్ = మోహములతో; త్రావి = తాగి; కడుపులు = కడుపులు; **నిండంబొదలుచుఁదుమ్మెదకొదమల** - నిండన్ = నిండగా; పొదలుచున్ = పొంగిపోతూ; తుమ్మెద = తుమ్మెదల; కొదమల = పడుచుల; కదుపులు = గుంపులు; **జుంజుమ్మటంచు** - జుంజుమ్ము = జుంజుం; అటన్ = అని; అంచున్ = అనుచు; గానము = పాటలు; చేసెన్ = పాడినవి.

8-31-క.| తేటి = గండు తుమ్మెద; **యొకటి** - ఒకటి = ఒకటి; **యొరుప్రియకును** - ఒరు = ఒక; ప్రియ = ప్రియురాలి; కును = కి; మాటికిమాటికిని = అస్తమానూ; **నాగమదజలగంధంబేటికని** - నాగ = ఏనుగుల; మదజల = మదజలస్రావముల; గంధంబు = పరిమళములు; ఏటికి = ఎందుకులే; అని = అని; **తన్నుఁబొందెడి** - తన్నున్ = తనను; పొందెడి =

కూడుతున్న; బోటికినందిచ్చు - బోటి = ఆడుదాని; కిన్ = కి; అందిచ్చున్ = అందించును; నిండుబోఁటుదనమునన్ - నిండు = పరిపూర్ణమైన; బోటుదనమునన్ = మగతనముతో.

8-32-క.| అంగీకృతరంగన్మాతంగీ - అంగీకృత = ఆమోదించబడిన; రంగత్ = ప్రకాశించుచున్న; మాతంగి = ఆడు ఏనుగుల; మదగంధమగుచు - మదగంధము = మదజలముపొందినవి; అగుచున్ = అగుచు; దద్దయు - దద్దయు = మిక్కలి; వేడ్కన్ = ఉత్సాహముతో; సంగీతవిశేషంబుల - సంగీత = పాటల; విశేషంబులన్ = ప్రత్యేకతలతో; భృంగీగణమొప్పె - భృంగీ = ఆడుతుమ్మెదలు; గణము = గుంపులు; ఒప్పెన్ = చక్కగనున్నవి; మ్రానుపెట్టిడిమాడ్కిన్ - మ్రానుపెట్టెడి = కదలనివ్వని; మాడ్కిన్ = విధముగ.

8-33-క.| వల్లభలు = ఆడు తుమ్మెదలు; పాఱి = ఆత్రముగపోయి; మునుపడ - మునుపడన్ = ముందుగా; వల్లభమని - వల్లభము = ప్రియమైనది; అని = అని; ముసరిరేని - ముసరి = మూగినట్లు; ఏనిన్ = అయినను; వారణదానంబొల్లక - వారణ = ఏనుగుల; దానంబున్ = మదజలములను; ఒల్లక = ఆమోదించక; మధుకరవల్లభులుల్లంబులఁబొందిరెల్ల - మధుకరవల్లభుల్ = గండు తుమ్మెదలు ; ఉల్లంబులన్ = మనసులలో; పొందిరి = పొందినవి; ఎల్ల = అధికమైన; యుల్లాసంబుల్ - ఉల్లాసంబుచ్ = ఉత్సాహములను.

8-34-వ.| అప్పుడు = ఆ సమయములో.

8-35-మ.| కలభంబుల్ = ఏనుగు గున్నలు {కలభములలో విశేషములు - 1బాలము 2పోతము 3విక్కము}; చెరలాడుఁబల్వలములాఘ్రాణించి - చెరలాడున్ = విహరించును; పల్వలముల్ = నీళ్ళుగల చిన్నపల్లము; ఆఘ్రాణించి = వాసనచూసి; మట్టాడుచున్ = తొక్కుతూ; ఫలభూజంబులు - ఫలభూజంబులున్ = పండ్లచెట్లను; రాయుచుంజివురుజొంపంబుల్ - రాయుచున్ = ఒరసికొనుచు; చివురు = చిగుళ్ళ; జొంపంబుల్ = గుత్తులను; వడిన్ = వేగముగా; మేయుచుంబులులంగాఱెనుపోతులన్ - మేయుచున్ = తింటూ; పులులన్ = పులులను; కాఱెనుబోతులన్ = అడవిదున్నలను; మృగములంబోనీక - మృగములన్ = లేళ్ళను; పోనీక = తప్పించుకొనిపోనీకుండ; శిక్షించుచుంగొలఁకుల్ - శిక్షించుచున్ = దండించుచు; కొలకుల్ = నీటిమడుగులందు; జొచ్చి - చొచ్చి = దిగి; కలంచుచున్ = కలచువేస్తూ; గిరులపై - గిరుల్ = కొండల; పైన్ = మీద; గొబ్బిళ్ళుగోరాడుచున్ - గొబ్బిళ్ళుగోరాడుచున్ = కుప్పిగంతులువేయుచు {గొబ్బిళ్ళుగోరాడు - గొబ్బిళ్ళు (బాలక్రీడావిశేషము) వలె గోరాడు (ఎగురుకుంటు ఆడు)}.

8-36-క.| తొండంబుల - తొండంబులన్ = తొండలములతో; మదజలవృత - మదజల = మదజలముతో; వృత = నిండిన; గండంబులఁగుంభములను - గండంబులన్ = చెక్కిళ్ళతో; కుంభములను = కుంభస్థలములతో; ఘట్టనచేయంగొండలుదలక్రిందై - ఘట్టనన్ = ఢీకొట్టుట; చేయన్ = చేసినచో; కొండలు = కొండలు; తలక్రింద = కిందుమీద;

ఐ = అయ్యి; **పడు** - పడున్ = పడిపోవును; బెండుపడున్ = బ్రద్దలగును; **దిశలు** - దిశలున్ = దిక్కులు; చూచి = చూసి; బెగడున్ = భయపడును; జగముల్ = లోకములు.

8-37-క.| **ఎక్కడఁజూచిన** - ఎక్కడన్ = ఎక్కడ; చూచినన్ = చూసినను; లెక్కకునెక్కువ = చాలా ఎక్కువ ఉన్నవి; **యై** - ఐ = అయ్యి; **యడవినడచునిభయూథములోనొక్క** - అడవిన్ = అడవిలో; నడచున్ = వర్తించెడి; ఇభ = ఏనుగుల; యూథము = సమూహము; లోన్ = లోని; ఒక్క = ఒక; **కరినాథుఁడెడతెగి** - కరి = గజ; నాథుడు = రాజు; ఎడతెగి = విడిపోయి; **చిక్కెనొక** - చిక్కెన్ = చిక్కిపోయెను; ఒక = ఒక; **కరేణుకోటి** - కరేణు = ఆడ యేనుగుల; కోటి = సమూహము; సేవింపంగన్ = సేవిస్తుండగా.

8-38-వ.| ఇట్లు = ఈ విధముగ; వెనుక = వెనుకపక్క; **ముందటనుభయపార్శ్వంబులఁదృషార్థితంబులై** - ముందటన్ = ముందుపక్క; ఉభయ = రెండు; పార్శ్వంబులన్ = పక్కలను; తృష = దప్పికతీర్చుకొనుటను; అర్థితంబులు = కోరునవి; ఐ = అయ్యి; **యరుగుదెంచునేనుంగుగములంగానక** - అరుగుదెంచు = కూడవచ్చుచున్న; ఏనుగు = ఏనుగుల; గములన్ = గుంపులను; కానక = చూడలేక; **తెఱంగుదప్పి** - తెఱంగు = దారి; తప్పి = తప్పిపోయి; తొలంగుడుపడి = ఎడబాసి; **యీశ్వరాయత్తంబైన** - ఈశ్వరాయత్తంబు = దైవవశము; ఐన = అయిన; **చిత్తంబు** - చిత్తంబున్ = మనసు; **సంవిత్తంబుగాకుండుటంజేసి** - సంవిత్తంబున్ = తెలివిగలదిగా; కాకుండుట = లేకపోవుట; చేసి = వలన; **తానునుదన** - తానున్ = తను; తన = తన యొక్క; **కరేణుసమూహంబునునొక్కతెరువై** - కరేణు = ఆడు యేనుగుల; సమూహంబునున్ = గుంపు; ఒక్క = వేరొక; తెరువు = దారిపట్టినవి; ఐ = అయ్యి; పోవుచు = వెళ్ళుచు.

8-39-సీ.| పల్వలంబుల = నీళ్లుగల చిన్నపల్లములలోని; **లేఁత** - లేత = లేత; **పచ్చికఁజెలులకందిచ్చునచ్చికము** - పచ్చిక = పచ్చిగడ్డిపరకలను; చెలుల్ = ప్రియురాండ్ర; కున్ = కు; అందిచ్చున్ = అందించును; అచ్చికము = కొరత; **లేకనివురుజొంపములఁగ్రొవ్వెలయు** - లేక = లేకుండగ; ఇవురు = చిగుళ్ళ; జొంపములన్ = గుత్తులను; క్రొవ్వెలయు = అధికముగపూసిన; **పూఁగొమ్మలఁబ్రాణవల్లభలకుఁబాలువెట్టు** - పూ = పూవులతోనున్న; కొమ్మలన్ = కొమ్మలను; ప్రాణ = ప్రాణముతో సమానమైన; వల్లభల్ = భార్యల; కున్ = కు; పాలువెట్టు = పంచిపెట్టును; **ఘనదానశీతలకర్ణతాళంబుల** - ఘన = అత్యధికముగ; దాన = మదజలముచే; శీతల = చల్లగానున్న; కర్ణ = చెవులనెడి; తాళంబులన్ = విసనకర్రలతో; దయితల = భార్యల; **చెమటార్చుఁదనువులరసి** - చెమటన్ = చెమటను; ఆర్చున్ = ఆరబెట్టును; తనువుల్ = దేహములను; అరసి = చూసి; **మృదువుగాఁగొమ్ముల** - మృదువుగా = మెల్లగా; కొమ్ములన్ = దంతములతో; మెల్లన = మృదువుగా; **గళములు** - గళములున్ = మెడలను; **నివురుచుఁబ్రేమతో** - నివురుచున్ = రాయుచు; ప్రేమ = ప్రీతి; తోన్ = తోటి; నెఱపు = సాగించును; వలపు = వలపులను.

8-39.1-తే.| పిఱుదు = పిర్రల; చక్కట్ల = భాగముల; డగ్గఱి = దగ్గరకు; ప్రేమతోడ - ప్రేమ = ప్రీతి; తోడన్ = తోటి; డాసి = చేరి; మూర్కొని = వాసనచూసి; దివికిఁదొండంబుజాఁచు - దివి = ఆకాశము; కిన్ = మీదికి; తొండంబున్ = తొండమును; చాచున్ = చాచును; వెద = పశుబుుతుధర్మమును; వివేకించుఁగ్రీడించు - వివేకించున్ = తరచిచూచును; క్రీడించున్ = విహరించును; విశ్రమించు - విశ్వమించున్ = విశ్రాంతి తీసుకొనును; మత్తమాతంగమల్లంబు - మత్త = మదించిన; మాతంగ = ఏనుగు; మల్లంబు = శ్రేష్ఠము; మహిమతోడ - మహిమ = గొప్పదనముతోటి.

8-40-సీ.| తన = తన; కుంభముల = కుంభములయొక్క; పూర్ణతకు - పూర్ణత = నిండుదనమున; కున్ = కు; డిగ్గి = ఓడిపోయి; యువతుల = స్త్రీల; కుచములు = వక్షోజములు; పయ్యెదకొంగులీఁగఁదన - పయ్యెద = పమిట; కొంగులు = కొంగులందు; ఈగన్ = చొరబడగ; తన = తన; యానగంభీరతకుఁజాలకబలల - యాన = నడకల; గంభీరత = గంభీరత; కున్ = కు; చాలక = సాటిరాలేక; అబలల = స్త్రీల; యానంబులందెలనండగొనఁగఁదన - యానంబుల్ = నడకలు; అందెలన్ = కాలి యందెలను ; అండకొనగ = సహాయము పొందగ ; తన = తన; కరశ్రీఁగని - కర = తొండము యొక్క ; శ్రీన్ = సౌందర్యమును; కని = చూసి; తలఁకి - తలకి = చలించిపోయి; బాలల = పిల్లల; చిఱుదొడలు - చిఱు = చిన్ని ; తొడలు = తొడలు; మేఖలదీప్తిఁదోడు - మేఖల = బంగారు మొలతాళ్ళ; దీప్తిన్ = కాంతులను; తోడు = సహాయమును; పిలువఁదన - పిలువన్ = అర్థించగ; తన = తన; దంతరుచికోటి - దంత = దంతముల; రుచి = కాంతుల; కోటిన్ = సమూహమునకు; తరుణుల = స్త్రీల; నగవులు = నవ్వులు; ముఖచంద్రదీప్తుల - ముఖ = మొహము యనెడి; చంద్ర = చంద్రుని; దీప్తులన్ = కాంతులను; ముసుఁగుదిగువఁదనదు - ముసుగుదిగువన్ = ముసుగువేసికొనగ; తనదు = తనయొక్క.

8-40.1-తే.| లావణ్యరూపంబుఁదలఁచి - లావణ్య = సుందరమైన; రూపంబున్ = రూపమును; తలచి = భావించికొని; చూఁడనంజనాభ్రము - చూడన్ = చూచుటకు; అంజన = ఉత్తర దిగ్గజము భార్య {అంజనాది - దిగ్గజముల భార్యలు, 1తూర్పు అభ్రము 2ఆగ్నేయము కపిల 3దక్షిణము పింగళ 4నైఋతి అనుపమ 5పడమర తామ్రపర్ణి 6వాయవ్యము శుభ్రదంతి 7ఉత్తరము అంగన 8ఈశాన్యము అంజనావతి}; అభ్రము = తూర్పు దిగ్గజము భార్య; కపిలాది - కపిల = ఆగ్నేయ దిగ్గజము భార్య; ఆది = మొదలగు; హరిదిభేంద్ర = దిగ్గజముల {హరిదిభేంద్రము - హరిత్ (దిక్కులందలి) ఇభ (గజము) ఇంద్రము (శ్రేష్ఠమైనది) , దిగ్గజము}; దయితలందఱుఁదనవెంటఁదగిలి - దయితలు = భార్యలు; అందఱున్ = ఎల్ల; తన = తన; వెంటదగిలి = వెంటబడి; నడవఁగుంభివిభుఁడొప్పెనొప్పులకుప్పబోలె - నడవన్ = రాగా; కుంభి = గజ; విభుడు = రాజు; ఒప్పెన్ = చక్కగా ఉండెను; ఒప్పులకుప్ప = అందాలరాశి; పోలెన్ = వలె;

8-41-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; నానాగహనవిహరణమహిమతో - నానా = అనేకమైన; గహన = అడవుల యందు; విహరణ = సంచరించుటల; మహిమ = అధిక్యము; తోన్ = తోటి; మదగజేంద్రంబు - మద = మదించిన; గజ = ఏనుగు; ఇంద్రము = శ్రేష్ఠము; మార్గంబుఁదప్పి - మార్గంబున్ = దారి; తప్పి = తప్పిపోయి; పిపాసాపరాయత్తచిత్తంబున - పిపాసా = దప్పికకు; పరాయత్త = లోబడిన; చిత్తంబునన్ = మనసుతో; మత్తకరేణువుల - మత్త = మదించిన; కరేణువుల =

ఆడ యేనుగుల ; **మొత్తంబునుందానునుంజనిచని** - మొత్తంబునున్ = సమూహము; తానున్ = తను; చనిచని = ప్రయాణంబుసాగించి;

8-42-మ.| **అటఁగాంచెంగరిణీవిభుండు** - అటన్ = అక్కడ; కాంచెన్ = చూచెను; కరణీ = గజ; విభుండు = రాజు; **నవఫుల్లాంభోజకల్హారమున్** - నవ = తాజా; ఫుల్ల = విచ్చుకొన్న; అంభోజ = కమలములు; కల్హారమున్ = కలువలు; **నటదిందిందిర** - నటత్ = ఆడుతున్న; ఇందిందిర = తుమ్మెదలు; **వారముంగమఠ** - వారమున్ = సమూహము కలిగినది; కమఠ = తాబేళ్ళు; మీన = చేపలు; గ్రాహ = మొసళ్ళుతోను; దుర్వారమున్ = నివారింపరానిది; వట = మఱ్ఱి; హింతాల = తాడి; రసాల = తియ్యమామిడి; సాల = మద్ది; **సుమనోవల్లీకుటీతీరముంజటులోద్ధూత** - సుమనో = పువ్వుల; వల్లీ = లతా; కుటీ = కుంజములుగల; తీరమున్ = గట్లు కలిగిన; చటుల = మిక్కిలి వేగముగా; ఉద్ధూత = ఎగిరెడి; మరాళ = హంసలు; చక్ర = చక్రవాకములు; **బకసంచారంబుఁగాసారమున్** - బక = కొంగలు; సంచారంబున్ = విహరించుటలు కలిగినది; కాసారమున్ = మడుగును.

8-43-వ.| **ఇట్లనన్యపురుషసంచారంబై** - ఇట్లు = ఈ విధముగ ; అనన్యపురుషసంచారంబు = ఎవరుదరిజేరనిది {అనన్యపురుషసంచారము - అనన్య(అనితరమైన) పురుష (వారి) సంచారము (సంచారముగలది), ఎవరుదరిజేరనిది}; ఐ = అయ్యి; **నిష్కళంకంబైన** - నిష్కళంకంబు = నిర్మలము; ఐన = అయిన; **యప్పంకజాకరంబుఁబొడగని** - ఆ = ఆ; పంకజాకరంబున్ = తామరకొలనును; పొడగని = చూసి;

8-44-సీ.| **తోయజగంధంబుఁదోఁగిన** - తోయజ = పద్మముల; గంధంబున్ = పరిమళములో; తోగిన = మునిగిన; చల్లని = చల్లని; **మెల్లనిగాడ్పుల** - మెల్లని = మెల్లని; గాడ్పులన్ = గాలులవలన; **మేనులలరఁగమల** - మేనుల్ = దేహములు; అలరన్ = హాయిగొనగా; కమల = తామర; **నాళాహార** - నాళ = తూళ్ళను; ఆహార = తినుటచే; **విమలవాక్కలహంస** - విమల = స్వచ్ఛమైన; వాక్ = పలుకులు; కలహంస = కలహంసల; రవములు = శబ్దములు; **చెవులపండువులు** - చెవుల = చెవులకు; పండువులు = పండుగలు; **చేయ** - చేయన్ = చేయుచుండగ; **ఫుల్లదిందీవరాంభోరుహామోదంబు** - ఫుల్లత్ = వికసించుచున్న; ఇందీవర = కలువల; అంభోరుహ = పద్మముల; ఆమోదంబు = సువాసనలు; **ఘ్రాణరంధ్రంబుల** - ఘ్రాణ = ముక్కు; రంధ్రంబులన్ = కన్నములను; **గారవింప** - గారవింపన్ = తృప్తిగలిగించగ; **నిర్మలకల్లోలనిర్గతాసారంబు** - నిర్మల = స్వచ్ఛమైన; కల్లోల = అలలనుండి; నిర్గత = వెలువడిన; ఆసారంబున్ = నీటితుంపరులు; **వదనగహ్వరముల** - వదన = నోరు యనెడి; గహ్వరముల = గుహల; **వాడుదీర్ప** - వాడు = దప్పిక; తీర్పన్ = తీర్చగా.

8-44.1-తే.| **త్రిజగదభినవసౌభాగ్యదీప్తమైన** - త్రిజగత్ = ముల్లోకములకు; అభినవ = సరికొత్త; సౌభాగ్య = సొగసుతో; దీప్తము = కాంతివంతము; ఐన = అయిన; **విభవమీక్షణములకును** - విభవము = వైభవము; ఈక్షణముల్ = కన్నుల; కునున్ = కు; విందు = వేడుక; **చేయనరిగి** - చేయన్ = చేయగ; అరిగి = వెళ్ళి; **పంచేంద్రియవ్యవహారములను** -

పంచేంద్రియ = జ్ఞానేంద్రియముల్లైదింటి {పంచేంద్రియములు - 1త్వక్ 2శ్రోత్ర 3 ఘ్రాణ 4జిహ్వా 5చక్షువులు}; వ్యవహారములను = వర్తనలు; మఱచి = మరిచిపోయి; మత్తేభయూథంబు - మత్త = మద; ఇభ = గజముల; యూథంబు = గుంపు; మడుఁగుఁజొచ్చె - మడుగున్ = సరోవరమునందు; చొచ్చెన్ = ప్రవేశించెను.

8-45-క.| తొండంబులఁబూరించుచు - తొండంబులన్ = తొండములలోనికి; పూరించుచున్ = నీళ్ళుపీల్చినింపుతూ; గండంబులఁజల్లుకొనుచు - గండంబులన్ = గండఫలకములపై; చల్లుకొనుచు = చల్లుకొంటు; గళగళరవముల్ - గళగళ = గడగడమనెడి; రవముల్ = శబ్దములు; మెండుకొన - మెండుకొనన్ = అతిశయించుతుండగ; వలుఁదకడుపులు - వలుద = విశాలమైన; కడుపులు = పొట్టలు; నిండన్ = నిండగ; వేదండకోటి - వేదండ = ఏనుగుల; కోటి = సమూహము; నీటింద్రావెన్ - నీటిన్ = నీటిని; త్రావెన్ = తాగినవి.

8-46-వ.| అప్పుడు = అప్పుడు.

8-47-మ.| ఇభలోకేంద్రుఁడు - ఇభలోకేంద్రుడు = గజేంద్రుడు {ఇభలోకేంద్రుడు - ఇభ (ఏనుగుల) లోక (సమూహమునకు) ఇంద్రుడు (పతి), గజేంద్రుడు}; హస్తరంధ్రముల - హస్త = తొండముల; రంధ్రములన్ = కన్నములలోనికి; నీరెక్కించి - నీరు = నీటిని; ఎక్కించి = పీల్చుకొని; పూరించి = నింపుకొని; చండభమార్గంబునకెత్తి - చండభమార్గంబున్ = ఆకాశముపై {చండభమార్గము - సూర్యుని మార్గము, ఆకాశము, పైపైపు}; కిన్ = కి; ఎత్తి = ఎత్తి; నిక్కి = సాచి; వడినుడ్డాడించి - వడిన్ = వేగముగ; ఉడ్డాడించి = పుక్కిలించి; పింజింపనారభటిన్ - పింజింపన్ = చిమ్మగా; ఆరభటిన్ = పెద్ద శబ్దముతో ; నీరములోనఁబెల్లెగసి - నీరము = నీటి; లోనన్ = లోనుండి; పెల్లు = పెల్లుమని, తీవ్రముగ; ఎగసి = ఎగిరి; నక్రగ్రాహపాఠీనముల్ - నక్ర = పీతలు; గ్రాహ = మొసళ్ళు; పాఠీనముల్ = చేపలు; నభమందాడెడు - నభము = ఆకాశమందు; ఆడెడు = తిరిగెడు; మీనకర్కటములన్పట్టెన్ - మీన = మీనరాశి; కర్కటములన్ = కర్కాటకరాశులను; పట్టెన్ = పట్టుకొన్నవి; సురల్ = దేవతలు; మ్రాన్పడన్ = నిశ్చేష్టులుకాగా.

8-48-వ.| మఱియునగ్గజేంద్రంబు - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; గజేంద్రంబు = గజేంద్రుడు; నిరర్గళవిహారంబున - నిరర్గళ = అడ్డులేని; విహారంబునన్ = విహరించుటలో.

8-49-సీ.| కరిణీకరోజ్ఝితకంకణచ్ఛటఁదోఁగి - కరణీ = ఆడ యేనుగుల; కర = తొండములచేత; ఉత్+జిత = చిమ్మబడిన; కం = నీటి; కణ = బిందువుల; ఛటన్ = ధారలందు; తోగి = తడసిపోయి; సెలయేటి = సెలయేళ్ళతోకూడిన; నీలాద్రి = నీలగిరి; చెలువుఁదెగడు - చెలువున్ = వలె; తెగడున్ = పరిహసించును; హస్తినీ = ఆడు ఏనుగుల ; హస్త = తొండములచేత; విన్యస్త = ఉంచబడిన; పద్మంబుల - పద్మంబులన్ = పద్మములతో; వేయిగన్నులవాని = ఇంద్రుని {వేయికన్నులవాడు - వెయ్యికన్నులుగలవాడు, సహస్రాక్షుడు, ఇంద్రుడు}; వెరవు = అతిశయమును; చూపుఁగలభసముత్కీర్ణ - చూపున్ =

చూపించును; కలభ = గున్న యేనుగులచే; సమ = అధికముగ; ఉత్కీర్ణ = జల్లబడిన; కల్హారరజమునఁగనకాచలేంద్రంబు - కల్హారరజమునన్ = పద్మముల పుపొడితో; కనకాచలేంద్రంబు = మేరుపర్వతము యొక్క {కనకాచలేంద్రము - కనక (బంగారు) ఆచల (కొండలలో) ఇంద్రము (గొప్పది) , మేరుపర్వతము}; ఘనతఁదాల్చుఁగుంజరీ - ఘనతన్ = గొప్పదనమును; తాల్చున్ = ధరించును; కుంజరీ = ఆడ యేనుగులచే; పరిచితకుముదకాండంబుల - పరిచిత = సమర్పించిన; కుముద = కలువల; కాండంబులన్ = తూళ్ళతో; ఫణిరాజమండనప్రభ - ఫణిరాజమండన = పరమశివుని {ఫణిరాజమండనుడు - ఫణి (సర్పములలో) రాజ (శ్రేష్ఠములచే) మండన (అలంకరింపబడిన వాడు), శివుడు}; ప్రభన్ = ప్రకాశమును; వహించు - వహించున్ = ధరించును.

8-49.1-ఆ.| మదకరేణుముక్తమౌక్తికశుక్తుల - మద = మదించిన; కరేణు = ఆడయేనుగులచే; ముక్త = వేయబడిన; మౌక్తిక = ముత్యపు; శుక్తులన్ = చిప్పలతో; మెఱుఁగుమొగిలుతోడ - మెఱుగు = మెరుపుల; మొగిలు = మబ్బుల; తోడన్ = తోటి; మేలమాడునెదురులేని - మేలమాడున్ = సరసములాడును; ఎదురులేని = తిరుగులేని; గరిమనిభరాజమల్లంబు - గరిమన్ = గొప్పదనముతో; ఇభ = ఏనుగుల; రాజ = పతులలో; ఇంద్రము = గొప్పది; వనజగేహకేళి - వనజగేహ = మడుగునందు {వనజగేహము - వనజము (పద్మములకు) గేహము (ఆకరము) , సరోవరము}; కేళిన్ = క్రీడించుటకు; వ్రాలునపుడు - వ్రాలున్ = దిగెడి; అపుడు = సమయములో.

8-50-వ.| మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; సరోవరలక్ష్మి - సరోవర = మడుగు యనెడి ; లక్ష్మి = శోభ; మదగజేంద్ర - మద = మదించిన; గజేంద్ర = గజేంద్రుని; వివిధవిహారవ్యాకులితనూతన - వివిధ = నానా; విహార = సంచారముల; వ్యాకులిత = కలతపెట్టబడిన; నూతన = సరికొత్త; లక్ష్మీవిభవ - లక్ష్మీ = శోభల; విభవ = వైభవములుగలది; యై - ఐ = అయ్యి; యనంగవిద్యానిరూఢపల్లవప్రబంధపరికంపిత - అనంగ = కామకళా; విద్యా = శాస్త్రమునందు; నిరూఢ = ప్రసిద్ధమైన; పల్లవ = విటుని; ప్రబంధ = చౌసీతి(40)బంధాలచే; పరికంపిత = మిక్కిలిచలించిన; శరీరాలంకార = దేహాలంకారములుగలది; యగు - అగు = అయిన; కుసుమకోమలియునుంబోలె - కుసుమకోమలియున్ = పూలవంటిసుకుమారి; పోలె = వలె; వ్యాకీర్ణచికుర - వ్యాకీర్ణ = చెదరిన; చికుర = ముంగురులువంటి; మత్తమధుకర నికరయు - మత్త = మదించిన; మధుకర = తుమ్మెదల; నికరయున్ = సమూహముగలది; విగతరసవదనకమలయు - విగతరస = వడలిన; వదన = మోమువంటి; కమలయున్ = పద్మములుగలది; నిజస్థానచలిత - నిజ = తమ; స్థాన = స్థానమునుండి; చలిత = చెదరిపోయిన; కుచరథాంగయుగళయు - కుచ = వక్షోజములువంటి; రథాంగ = చక్రవాకముల; యుగళయున్ = జంటగలది; లంపటిత = నలిగిన; జఘనపులినతలయునై - జఘున = పిరుదులువంటి; పులినతలయున్ = ఇసుకతిన్నెలుగలది; ఐ = అయ్యి; యుండె - ఉండె = గోచరించుచున్నది; అంత = అంతట.

8-51-సీ.| భుగభుగాయితభూరి - భుగభుగాయిత = భుగభుగమనెడి శబ్దముతో; భూరి = అతిపెద్ద; బుద్బుదచ్ఛటలతోఁ గదలుచు - బుద్బుద = నీటిబుడగల; ఛటల్ = సమూహముల; తోన్ = తోటి; కదలుచు = కదులుతు; దివికి - దివి =

ఆకాశమున; కిన్ = కు; **భంగంబులెగయ** - భంగంబుల్ = కెరటములు; ఎగయన్ = ఎగురగా; **భువనభయంకర ఫూత్కారరవమున** - భువన = లోకములకు; భయంకర = భీతికలిగించెడి; ఫూత్కార = ఫూ యనెడి ; రవమునన్ = శబ్దముతో; **ఘోరనక్రగ్రాహకోటి** - ఘోర = భయంకరమైన; నక్ర = పీతలు, ఎండ్రకాయలు; గ్రాహ = మొసళ్ళు; కోటి = సమూహము; **బెగడ** - బెగడన్ = భయపడగా; **వాలవిక్షేపదుర్వారఝంఝూనిల** - వాల = తోకను; విక్షేప = జాడించుటచేత; దుర్వార = నివారింపరాని; ఝంఝూనిల = ప్రచండమైనగాలి; **వశమున** - వశమునన్ = వలన; **ఘుమఘుమావర్తమడరఁగల్లోలజాల** - ఘుమఘుమ = ఘుమఘుమధ్వనులతో; ఆవర్తము = సుడిగుండాలు; అడరన్ = అతిశయించగా; కల్లోల = అలలు; జాల = సమూహముల; **సంఘట్టనంబులఁదటీ** - సంఘట్టనంబులన్ = తాకిడికి; తటీ = ఒడ్డునగల; **తరులమూలంబులై** - తరులు = చెట్లు; అమూలంబులు = పెల్లగింపబడినవి; ఐ = అయ్యి; **ధరణిఁగూల** - ధరణిన్ = నేలపై; కూలన్ = కూలిపోగా.

8-51.1-తే.| **సరసిలోనుండి** - సరసి = మడుగు; లోన్ = లోపల; నుండి = నుండి; పొడగని = జాడకనిపెట్టి; సంభ్రమించి = వేగిరపడి; **యుదరి** - ఉదరి = కోపముతో చలించి ; కుప్పించి = గెంతి; లంఘించి = దుమికి; హుంకరించి = హుమ్మని అరచి; **భానుఁగబళించి** - భానున్ = సూర్యుని; కబళించి = మింగి; పట్టు = పట్టుకొనెడి; స్వర్భాను = రాహువు {స్వర్భానువు - స్వర్గమున ప్రకాశించువాడు, రాహువు}; **పగిదినొక్క** - పగిదిన్ = వలె; ఒక్క = ఒక; **మకరేంద్రుఁడిభరాజునొడిసిపట్టె** - మకర = మొసలి; ఇంద్రుడు = ప్రభువు; ఇభ = గజ; రాజున్ = రాజును; ఒడిసిపట్టె = ఒడుపుగాపట్టుకొనెను.

8-52-క.| **వడిఁదప్పించి** - వడిన్ = (పట్టుయొక్క) బిగువును; తప్పించి = విడివడి; **కరీంద్రుఁడు** - కరీంద్రుడు = గజేంద్రుడు; **నిడుదకరంబెత్తి** - నిడుద = పొడవైన; కరంబున్ = తొండమును; ఎత్తి = పైకెత్తి; **వ్రేయ** - వ్రేయన్ = కొట్టగా; **నీరాటంబుంబొడవడఁగినట్లు** - నీరాటంబున్ = జలచరము; పొడవు = శక్తి; అడగిన = నశించిన; అట్లు = విధముగా; **జలములబడి** - జలములన్ = నీటిలో; పడి = పడిపోయి; **కడువడిఁబట్టెఁబూర్వపదయుగళంబున్** - కడు = మిక్కిలి; వడిన్ = వేగముగా; పట్టెన్ = పట్టుకొనెను; పూర్వ = ముందు; పద = కాళ్ళ; యుగళంబున్ = ద్వయమును.

8-53-చ.| **పదములఁబట్టినందలకుబాటొకయింతయు** - పదములన్ = కాళ్ళను; పట్టినన్ = పట్టుకొనగా; తలకుబాటు = తత్తరపాటు; ఒకయింతయున్ = కొంచముకూడ; లేక = లేకుండగ; శూరతన్ = శౌర్యముతో; **మదగజవల్లభుండు** - మద = మదించిన; గజవల్లభుండు = గజేంద్రుడు; **ధృతిమంతుఁడు** - ధృతిమంతుడు = ధైర్యశాలి; **దంతయుగాంతఘట్టనం జెదరఁగఁజిమ్మెనమ్మకరిచిప్పలు** - దంత = దంతముల; యుగ = రెంటి; అంత = చివరలతో; ఘట్టనన్ = కొట్టుటచేత; చెదరగన్ = చెదిరిపోవునట్లు; చిమ్మెన్ = విసిరెను; ఆ = ఆ; మకరి = మొసలి యొక్క ; చిప్పలు = పొలుసులు; **పాదులుదప్పనొప్పఱన్** - పాదులు = కుదుళ్లు; తప్పనొప్పఱన్ = వదులైపోవునట్లు; వదలి = విడిచిపెట్టి; జలగ్రహంబు = మొసలి; **కరివాలము** - కరి = ఏనుగుయొక్క; వాలము = తోక; **మూలముఁజీరెఁగోరులన్** - మూలమున్ = మొదలును; చీరెన్ = చీరివేసెను; గోరులన్ = గోరులతో.

8-54-క.| **కరిఁదిగుచు** - కరిన్ = ఏనుగును; తిగుచున్ = లాగును; మకరి = మొసలి; **సరసికిఁగరి** - సరసి = మడుగులోని; కిన్ = కి; కరి = ఏనుగు; **దరికిని** - దరి = ఒడ్డున; కిని = కి; **మకరిఁదిగుచుగరకరిబెరయన్** - మకరిన్ = మొసలిని; తిగుచున్ = లాగును; కరకరిన్ = శౌర్యము; పెరయన్ = అతిశయించగా; **గరికి** - కరి = ఏనుగున; కిన్ = కు; మకరి = మొసలి; **మకరికిఁగరి** - మకరి = మొసలి; కిన్ = కి; కరి = ఏనుగు; **భరమనుచునునతలకుతల** - భరము = భారమైనది; అనుచున్ = అంటూ; అతల = అతలలోకపు; కుతల = కుతలలోక; **భటులరుదు** - భటుల్ = వీరులు; అరుదు = ఆశ్చర్య; పడన్ = పడగా.

8-55-వ.| ఇట్లు = ఈ విధముగ ; **కరిమకరంబులు** - కరి = ఏనుగు; మకరంబులున్ = మొసలీ; **రెండునునొండొండ** - రెండును = రెండును (2); ఒండొండ = ఒకదానినొకటి; **సముద్దండదండంబులై** - సమ = మిక్కలి; ఉద్దండ = అధికమైన; దండంబులు = పీడనములుచేసెడివి; ఐ = అయ్యి; తలపడి = ఢీకొని; **నిఖిలలోకాలోకనభీకరంబులై** - నిఖిల = సమస్త; లోక = లోకములకు; ఆలోకన = చూచుటకు; భీకరంబులు = భీతికలిగించెడి; ఐ = అయ్యి; **యన్యోన్యవిజయశ్రీవశీకరంబులై** - అన్యోన్య = ఒకదానినొకటి; విజయ = గెలుపు; శ్రీ = అధిక్యమునకు; వశీకరంబులు = లోబరుచుకొనినవి; ఐ = అయ్యి; **సంక్షోభితకమలాకరంబులై** - సంక్షోభిత = కల్లోలపరచబడిన; కమలాకరంబులు = సరోవరముగలవి; ఐ = అయ్యి; **హరిహరియును** - హరి = సింహము; హరియును = సింహమును; **గిరిగిరియునుందాఁకి** - గిరి = కొండ; గిరియునున్ = కొండను; తాకి = ఢీకొని; పిఱుతివియక = వెనుదీయక; **పెనంగుతెఱంగన** - పెనంగు = పోరాడెడి; తెఱంగునన్ = విధముగా; **నీరాటంబయిన** - నీరాటంబున్ = నీటిలోజరుగునది; అయిన = ఐన; **పోరాటంబునంబట్టుచు** - పోరాటంబునన్ = పెనగులాటలో; పట్టుచున్ = పట్టుకొని; **వెలికి** - వెలి = బయట; కిన్ = కు; **లోనికిందిగుచుచుఁగొలంకుగలంకంబొందఁ గడువడినిట్టట్టుఁబడి** - లోని = లోపల; కిన్ = కి; తిగుచుచున్ = లాగుతూ; కొలంకున్ = మడుగు; కలకంబు = కల్లోలపడుట; పొందన్ = పొందగా; కడు = మిక్కలి; వడిన్ = తీవ్రముగా; ఇట్టట్టుబడి = ఇటు అటు పడుతు ; **తడఁబడక** - తడబడక = తొట్రుబడక; **బుడబుడానుకారంబులై** - బుడబుడ = బుడబుడ యనెడి ; అనుకారంబులు = అనుకారశబ్దములుకలవి; ఐ = అయ్యి; **బుగులుబుగుల్లను** - బుగులుబుగులు = బుగులుబుగులు; అను = అనెడి; **చప్పుళ్ళతోనురువులుఁగట్టుచు** - చప్పుళ్ళ = శబ్దముల; తోన్ = తోటి; నురువులుకట్టుచు = నురుగులుచేస్తూ; **జలంబులుప్పరంబెగయంజప్పరించుచుఁదప్పక** - జలంబులున్ = నీళ్ళు; ఉప్పరంబున్ = ఆకాశమునకు; ఎగయన్ = ఎగజిమ్ముతుండగ; చప్పరించుచున్ = చప్పరించుతు; తప్పక = విడువక; **వదనగహ్వరంబులనప్పళించుచు** - వదన = నోరు యనెడి ; గహ్వరంబులన్ = గుహలతో; అప్పళించుచున్ = కొరుకుచు; **నిశితనితాంతదురంత** - నిశిత = పదునైన; నితాంత = దట్టంబైన; దురంత = అంతులేని; దంత = కోరలనెడి; **కుంతలంబులనింతింతలు** - కుంతలంబులన్ = ఈటెలతో; ఇంతింతలు = చిన్నచిన్న; **తునియలయినప్పళంబునంబునుక** - తునియలు = ముక్కలు; అయి = అయ్యి; నప్పళంబునన్ = తొందరతో; పునుక = పుర్రె; **చిప్పలుఁగుదుళ్ళుఁదప్పి** - చిప్పలున్ = ఎముకలు; కుదుళ్ళు = మూలాలు; తప్పి = జారి; **రక్తంబులుఁగ్రమ్ముదేర** - రక్తంబులు = రక్తములు; క్రమ్ముదేర = ఉబుకునట్లుగ; హుమ్మని =

హుమ్మనిశబ్దముచేస్తూ; **యొక్కుమ్మడింజిమ్ముచునితరేతర** - ఒక్కుమ్మడిన్ = ఒక్కపెట్టున; జిమ్ముచున్ = విసిరికొట్టుచు; ఇతరేతర = ఒకదానినొకటి; **సమాకర్షణంబులంగదలక** - సమాకర్షణంబులన్ = లాగుకొనుటలయందు; కదలక = కదిలిపోకుండగ; పదంబుల = కాళ్ళ; మొదలిపట్టు = మూలాధారపట్టులను; వదలక = వదలివేయక; **కుదురై** - కుదురు = నిలదొక్కుకున్నవి; ఐ = అయ్యి; **వర్తించుచుబరిభ్రమణ** - వర్తించుచున్ = తిరుగుచు; పరిభ్రమణ = తిరిగెడు; **వేగంబున** - వేగంబునన్ = వేగముతో; **జలంబులందిరుగుచు** - జలంబులన్ = నీళ్ళతో; తిరుగుచున్ = తిరుగుతు; మకర = మొసళ్ళు; కమఠ = తాబేళ్ళు; కర్కట = పీతలు; గండక = చేపలు; **మండూకాది** - మండూక = కప్పలు; ఆది = మొదలైన; **సలిలనిలయంబుల** - సలిలనిలయంబులన్ = జలచరంబుల; ప్రాణంబులు = ప్రాణములు; **క్షీణంబులుగానొండొంటిందాఁకు** - క్షీణంబులు = సన్నగిల్లినవి; కాన్ = అవ్వగా; ఒండొంటిన్ = ఒకదానినొకటి; తాకు = ఢీకొనెడి; **రభసంబుననిక్కలుబడ** - రభసంబునన్ = గడబిడవలన; ఇక్కలుబడ = స్థానభ్రంశముగునట్లు; **మ్రక్కంద్రొక్కుచు** - మ్రక్కన్ = చచ్చేటట్లు; త్రొక్కుచున్ = తొక్కుతు; మెండుచెడి = బలముతగ్గి; బెండుపడి = శుష్కించి; **నాఁచుగుల్లచిప్పతండంబులఁబరస్పర** - నాచు = నాచు; గుల్ల = నత్తగుల్లల; చిప్ప = ఆలచిప్పల; తండంబులన్ = సమూహములను; పరస్పర = ఒకదానినొకటి; **తాడనంబులకు నడ్డంబుగానొడ్డుచునోలమాసగొనక** - తాడనంబులకు = కొట్టుకొనుటల; కున్ = కు; అడ్డంబుగాన్ = అడ్డముగా; ఒడ్డుచున్ = పెట్టుకొనుచు; ఓలమాసగొనక = మరుగుపడక; **గెలుపుదలంపులుబెట్టిదంబులై** - గెలుపు = గెలవాలనే; తలంపులు = భావనలు; బెట్టిదంబులు = అదికమైనవి; ఐ = అయ్యి; **రెట్టింపనహోరాత్రంబులుంబోలెఁగ్రమక్రమ** - రెట్టింపన్ = ద్విగుణీకృతముకాగ; అహోరాత్రంబులున్ = రాత్రింబవళ్ళును; పోలెన్ = వలె; క్రమక్రమ = అంతకంతకు; **విజృంభమాణంబులై** - విజృంభమాణంబులు = చెలరేగునవి; ఐ = అయ్యి; **బహుకాలకలహవిహారంబులయి** - బహు = చాలా; కాల = కాలము; కలహవిహారంబులు = పోరాడుచున్నవి; అయి = ఐ; నిర్గత = విడిచిన; **నిద్రాహారంబులై** – నిద్రాహారంబులు = నిద్ర ఆహారంబులుగలవి; ఐ = అయ్యి; **యవక్రపరాక్రమ** - అవక్ర = మొక్కవోని; పరాక్రమ = శౌర్యముచే; **ఘోరంబులై** - ఘోరంబులు = ఘోరమైనవి; ఐ = అయ్యి; పోరుచున్న = పోరాడుచున్న; సమయంబున = సమయమునందు.

8-56-క.| **జవమునుజలమును** - జవమునున్ = చురుకుదనము; చలమునున్ = పట్టుదల; బలమును = శక్తికలిగి; **వివిధములుగఁబోరు** - వివిధములుగన్ = నానావిధముల; పోరు = పోరాడుచున్న; **కరటివీరతకు** - కరటి = ఏనుగు; వీరత = పరాక్రమమున; కున్ = కు; భువిన్ = నేలమీద; **దివి** - దివిన్ = ఆకాశములోని; మకర = మకర; మీన = మీన; **కర్కట** - కర్కాటక = కర్కాటక; **నివహములొక్కటన** - నివహములు = రాశులు; ఒక్కటన = ఒక్కసారిగ; **మిత్రనిలయముఁబొందెన్** - మిత్ర = రవి; నిలయమున్ = ఇంట; పొందెన్ = ప్రవేశించినవి.

8-57-శా.| **ఆటోపంబునఁజిమ్ము** - ఆటోపంబునన్ = వేగిరిపాటుతో; చిమ్మున్ = ఎగురగొట్టును; **ఱొమ్మగల** - ఱొమ్ము = వక్షస్థలము; అగలన్ = పగిలిపోవునట్లు; **వజ్రాభీలదంతంబులందాటించున్** - వజ్ర = పిడుగువలె; అభీల = భయంకరమైన;

దంతంబులన్ = దంతములతో; తాటించున్ = కొట్టును; మెడఁజుట్టిపట్టి - మెడన్ = కంఠమును; చుట్టిపట్టి = చుట్టూపట్టుకొని; హరి = ఇంద్రుని; దోర్దండాభశుండాహతిన్ - దోర్దండ = భుజదండము; అభ = వంటి; శుండా = తొండముయొక్క; హతిన్ = దెబ్బచేత; నీటన్ = నీటిలోనికి; మాటికిమాటికిందిగువఁగా - మాటికిమాటికిన్ = మరలమరల; తిగువగా = లాగుతుండగ; నీరాటమున్ = మొసలిని {నీరాటము - నీటియందుచరించునది , మొసలి}; నీటిపోరాట న్నొటమిపాటుఁజూపుటకరణ్యాటంబు - నీటి = నీటిలోచేయు; పోరాటన్ = యుద్ధములో; ఓటమిపాటు = ఓడిపోవుటను; చూపుట = చూపించుట; కున్ = కు; అరణ్యాటంబున్ = ఏనుగు {అరణ్యాటము - అరణ్యములోతిరుగునది ఏనుగు}; వాచాటమై - వాచాటము = అరుచుచున్నది; ఐ = అయ్యి.

8-58-వ.| అప్పుడు = అప్పుడు.

8-59-ఆ.| మకరితోడఁబోరు - మకరి = మొసలి; తోడన్ = తోటి; పోరు = పోరాడుచున్న; మాతంగవిభునినొక్కరుని - మాతంగవిభుని = గజేంద్రుని; ఒక్కరునిన్ = ఒక్కడిని; డించి = విడిచిపెట్టి; పోవఁగాళ్ళురాకగోరి - పోవన్ = వెళ్ళిపోవుటకు; కాళ్ళురాక = బుద్ధిపుట్టక; కోరి = కావాలని; చూచుచుండెఁగుంజరీయూథంబు - చూచుచుండెన్ = ఊరకచూచుచున్నవి; కుంజరీ = ఆడ యేనుగుల ; యూథంబు = సమూహము; మగలుదగులుఁగారె - మగలు = భర్తలు; తగులు = బంధనములు; కారె = కారా ఏమి, కదా; మగువలకును = భార్యలకు.

8-60-వ.| అంత = అంతట.

8-61-ఆ.| జీవనంబుదనకు - జీవనంబు = నీరు; తన = తన; కున్ = కు; జీవనంబై - జీవనంబు = జీవనాధారము; ఐ = అయ్యి; యుంటనలవుఁజలమునంతకంతకెక్కి - ఉంటన్ = ఉండుటచేత; అలవున్ = సామర్థ్యము, శక్తి; చలమున్ = పట్టుదల; అంతకంతకు = క్రమముగా; ఎక్కి = పెరిగి; మకరమొప్పెఁడస్సె - మకరము = మొసలి; ఒప్పెన్ = అతిశయించినది; డస్సెన్ = అలసిపోయినది; మత్తేభమల్లంబు - మత్తేభ = ఏనుగు; మల్లంబు = వీరుడు; బహుళపక్షశీతభాను - బహుళపక్ష = కృష్ణపక్షమునందలి; శీతభాను = చంద్రుని {శీతభానుడు - శీత (చల్లగా) భానుడు (ప్రకాశించువాడు), చంద్రుడు}; పగిది - పగిదిన్ = వలె.

8-62-మ.| ఉఱుకుంగుంభయుగంబుపైహరిక్రియన్ - ఉఱుకున్ = దుముకును; కుంభ = కుంభములు; యుగంబున్ = రెంటి; పైన్ = మీదికి; హరి = సింహము; క్రియన్ = వలె; హుమ్మంచుఁబాదంబులం - హుమ్ = హుంకారము; అంచున్ = చేయుచు; పాదంబులన్ = కాళ్ళ; నెఱయంగంఠము - నెఱయన్ = అల్లుకొనుచు; కంఠమున్ = మెడను; వెన్నుదన్నునెగయున్హేలాగతిన్ - వెన్నున్ = వీపును; తన్నున్ = తన్నును; ఎగయున్ = ఎగురును; హేలాగతిన్ = సులువుగా; వాలముంజఱచుంనుగ్గుగఁదాఁకు - వాలమున్ = తోకను; చఱచున్ = కొట్టును; నుగ్గుగన్ = పిండిపిండిగ;

తాకున్ = ఢీకొట్టును; ముంచుమునుగుంశల్యంబులుందంతముల్ - ముంచున్ = నీళ్లలోముంచుతుంది; మునుగున్ = మునుగుతుంది; విఱుఁగన్ - విఱుగన్ = విరిగిపోయేలా; ప్రేయుచుఁబొంచిపొంచి - ప్రేయుచున్ = కొడుతూ; పొంచిపొంచి = దాగుకొని; కదియున్ = కలియబడుతుంది; వేదండయూథోత్తమున్ - వేదండ = ఏనుగుల; యూథ = గుంపులో; ఉత్తమున్ = గొప్పవానిని.

8-63-మ.| పొడగానంబడకుండ - పొడ = జాడ; కానంబడకుండ = తెలియకుండ; డాఁగు - డాగున్ = పొంచియుండును; వెలికింబోవంగదానడ్డమై - వెలికిన్ = బయటకు; పోవంగన్ = వెళ్లబోతే; తాన్ = తను; అడ్డమై = అడ్డముగానున్నదై; పొడచూపుంజరణంబులంబెనగొనున్ - పొడచూపున్ = కనబడును; చరణంబులన్ = కాళ్ళను; పెనగొనున్ = అల్లుకుపోవును; పోరాకరారాక = అటుఇటుకదలలేక; బెగ్గడిలంగూలఁగదాఁచు - బెగ్గడిలన్ = భయపడగా; కూలంగ = కూలిపోయెటట్లు; తాచున్ = తన్నును; లేచుతఱినుద్ఘాటించు - లేచు = మరలలేచెడి; తఱిన్ = సమయమునందు; ఉద్ఘాటించున్ = వ్రచ్చును; లంఘించుఁబల్విడిఁజీరుందలఁగున్ - లంఘించున్ = దుముకును; బల్విడిన్ = బలముగా; చీరున్ = చీరుతుంది; తలగున్ = తప్పుకొనును; మలంగునొడియన్ - మలంగున్ = అదృశ్యమగును; ఒడియన్ = పట్టుకొందామంటె; వేధించుఁగ్రోధించుచున్ - వేధించున్ = వేధించుతుంది; క్రోధించున్ = బాధిస్తుంది.

8-64-వ.| ఇట్లు = ఈ విధముగ ; విస్మితనక్రచక్రంబయి - విస్మిత = ఆశ్చర్యపడుతున్న; నక్ర = మొసళ్ళ; చక్రంబు = గుంపుగలది; అయి = ఐ; నిర్వక్రవిక్రమంబుననల్పహృదయజ్ఞానదీపంబునతిక్రమించు - నిర్వక్ర = మొక్కవోని; విక్రమంబునన్ = పరాక్రమముతో; అల్ప = అల్పుని; హృదయ = హృదయమునందలి; జ్ఞాన = జ్ఞానము యనెడి ; దీపంబున్ = దీపమును; అతిక్రమించు = కప్పివేసెడి; మహామాయాంధకారంబునుంబోలెనంతకంతకునుత్సాహ - మహా = గొప్ప; మాయ = మాయ యనెడి; అంధకారంబునున్ = చీకటి; పోలెన్ = వలె; అంతకంతకున్ = క్రమముగా; ఉత్సాహ = ఉత్సాహము; కలహసన్నాహ = పోరాటయత్నములు; బహువిధజలావగాహంబయిన - బహువిధ = వివిధ; జల = నీటిలో; అవగాహంబు = మునుకలుగలది; అయిన = ఐన; గ్రాహంబు = మొసలి; మహాసాహసంబున - మహా = గొప్ప; సాహసంబునన్ = సాహసముతో.

8-65-శా.| పాదద్వంద్వము - పాద = కాళ్ళు; ద్వంద్వమున్ = రెంటిని; నేలమోపి - నేలన్ = నేలపైన; మోపి = ఆన్చి; పవనున్ = గాలిని; బంధించి = బిగపట్టి; పంచేంద్రియోన్మాదంబుంబరిమార్చి - పంచేంద్రియ = పంచేంద్రియముల {పంచేంద్రియములు - 1కళ్ళు 2ముక్కు 3నాలుక 4చెవులు 5చర్మము}; ఉన్మాదంబున్ = స్వేచ్ఛావిహారమును; పరిమార్చి = అణచివేసి; బుద్ధిలతకున్ - బుద్ధి = బుద్ధి యనెడి; లత = తీవె; కున్ = కు; మాఱాకు = తీగపాకురాట, ఆధారము; హత్తించి = కలిగించి; నిష్ఠద = విచారములేని; బ్రహ్మపదావలంబనరతింగ్రీడించు - బ్రహ్మ = బ్రహ్మయొక్క; పదా = స్థానమార్గమును; అవలంబన = అవలంభించు; రతిన్ = ప్రీతితో; క్రీడించు = విహరించు; యోగీంద్రు - యోగి = యోగి; ఇంద్రున్ = శ్రేష్ఠుని;

మర్యాదన్ = విధముగా; నక్రము = మొసలి; **విక్రమించెఁగరిపాదాక్రాంతినిర్వక్రమై** - విక్రమించెన్ = పరాక్రమించినది; కరి = ఏనుగు యొక్క; పాద = పాదములను; ఆక్రాంతిన్ = ఆక్రమించుకొనుటలో; నిర్వక్రము = అడ్డులేనిది; ఐ = అయ్యి.

8-66-ఆ.| **వనగజంబునెగచు** - వన = అడవి; గజంబున్ = ఏనుగును; ఎగచు = తరుముచున్న; **వనచారిఁబొడగని** - వనచారిన్ = మొసలిని {వనచారి - వనము (నీటి)యందు చారి (చరించునది), మొసలి}; పొడగని = చూసి; **వనగజంబ** - వన = నీటిలోపుట్టిన; గజంబ = ఏనుగే; కాన = కనుక; వజ్రిగజము = ఐరావతము {వజ్రిగజము - వజ్రి (ఇంద్రుని) యొక్క గజము (ఏనుగు), ఐరావతము}; **వెల్లనై** - వెల్లన = తెల్లటిది; ఐ = అయ్యి; **సురేంద్రు** - సురేంద్రున్ = ఇంద్రుని; వేచి = పడవేసి; సుధాంధులు = దేవతలు {సుధాంధువులు - సుధ (అమృతము)ను అంధుస్సు (అన్నము)గా కలవారు, దేవతలు}; **పట్టఁబట్టనీక** - పట్టన్ = పట్టబోతే; పట్టనీక = చిక్కకుండ; **బయలు** - బయలున్ = ఆకాశమునకు; **ప్రాఁకె** - ప్రాకెన్ = పాకిపోయెను.

8-67-ఉ.| **ఊహగలంగి** - ఊహన్ = బుద్ధి; కలంగి = కలతచెంది; **జీవనపుటోలమునంబడి** - జీవనము = నీటిమడుగు, జీవితపు; ఓలమునన్ = మరుగున, క్లేశములందు; పడి = పడిపోయి; పోరుచున్ = పోరాడుతూ; **మహామోహలతానిబద్ధపదమున్** - మహా = గొప్ప; మోహ = అజ్ఞానమనెడి; లతా = తీగలకి; నిబద్ధ = మిక్కిలికట్టుబడిన; పదమున్ = దారిని, స్థానమును; విడిపించుకొనంగ = విడిపించుకొన; లేక = రాక; **సందేహముఁబొందు** - సందేహమున్ = శంకను; పొందు = పొందెడి; **దేహిక్రియ** - దేహి = జీవుని; క్రియన్ = విధముగా; **దీనదశన్** - దీన = దీనమైన; దశన్ = అవస్థలో; **గజముండె** - గజము = ఏనుగు; ఉండెన్ = ఉండెను; భీషణ = ఘోరమైన; **గ్రాహదురంతదంతపరిఘట్టితపాదఖురాగ్రశల్యమై** - గ్రాహ = మొసలి యొక్క; దురంత = దాటరాని; దంత = దంతములచే; పరిఘట్టిత = గట్టిగాకరవబడిన; పాద = కాలి; ఖురాగ్ర = గిట్టలుతుదనున్న; శల్యము = ఎముకలుగలది; ఐ = అయ్యి.

8-68-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

8-69-క.| అలయక = అలసిపోకుండగ; సొలయక = వెనుదీయక; **వేసటనొలయకఁగరి** - వేసటన్ = శ్రమమును; ఒలయకన్ = పొందక; కరి = ఏనుగు; **మకరితోడనుద్దండత** - మకరి = మొసలి; తోడన్ = తోటి; ఉద్దండతన్ = తీవ్రముగా; రాత్రులు = రాత్రులు; సంధ్యలు = సంధ్యలు; దివసంబులు = పగళ్ళు; **సలిపెంబోరొక్క** - సలిపెన్ = సాగించెను; పోరు = పోరాటమును; ఒక్క = ఒక; వేయి = వెయ్యి (1000); సంవత్సరముల్ = ఏండ్లకాలము.

8-70-మ.| **పృథుశక్తిన్** - పృథు = అధికమైన; శక్తిన్ = బలముతో; **గజమాజలగ్రహముతోఁబెక్కేండ్లు** - గజము = ఏనుగు; ఆ = ఆ; జలగ్రహము = మొసలి; తోన్ = తోటి; పెక్కు = అనేక; ఏండ్లు = సంవత్సరములు; పోరాడి = పోరాటముచేసి; **సంశిథిలంబై** - సంశిథిలంబు = పూర్తిగానశించినది; ఐ = అయ్యి; తన = తన యొక్క ; లావు = సామర్థ్యము; **వైరిబలముంజింతించి** - వైరి = శత్రువు యొక్క; బలమున్ = శక్తిని; చింతించి = తరచిచూసికొని; **మిథ్యామనోరథమింకేటికి**

- మిథ్యా = వ్యర్థమైన; మనోరథము = కోరిక; ఇంక = ఇంకను; ఏటికిన్ = ఎందుకని; దీని - దీనిన్ = దీనిని; గెల్వ - గెల్వన్ = జయించుటకు; సరి = సమానంగా; పోరంజాలరాదంచు - పోరన్ = పోరుటకు; చాలరాదు = సాధ్యముకాదు; అంచున్ = అనుచు; సవ్యథమై - సవ్యథము = దుఃఖముతోకూడినవాడు; ఐ = అయ్యి; యిట్లనుఃబూర్వపుణ్యఫల దివ్యజ్ఞానసంపత్తితోన్ - ఇట్లు = ఈ విధముగ; అనున్ = పలికెను; పూర్వ = పూర్వముచేసిన; పుణ్య = పుణ్యముయొక్క; ఫల = ఫలితమైన; దివ్య = దివ్యమైన; జ్ఞాన = జ్ఞానము యనెడి; సంపత్తి = సంపదల; తోన్ = తోటి.

8-71-శా.| ఏ = ఏ; రూపంబున - రూపంబునన్ = రీతిగా; దీని - దీనిన్ = దీనిని; గెల్తునిటమీఁదే - తెల్తున్ = జయించెదను; ఇటమీద = ఇకపైన; ఏ = ఏ; వేల్పుఁజింతింతునెవ్వారింజీరుదునెవ్వరడ్డమికనివ్వారిప్రచారోత్తమున్ - వేల్పున్ = దేవుడిని; చింతింతున్ = ప్రార్థించెదను; ఎవ్వారిన్ = ఎవరిని; చీరుదున్ = పిలిచెదను; ఎవ్వరు = ఎవరు; అడ్డము = శరణము; ఇక = ఇంక; ఈ = ఈ; వారిప్రచారోత్తమున్ = మొసలిని {వారిప్రచారోత్తము - వారి (నీటి)యందు ప్రచార (తిరిగెడి) ఉత్తము, మొసలి}; వారింపందగువారలెవ్వరఖిల - వారింపన్ = అడ్డగించుటకు; తగు = తగినట్టి; వారలు = వారు; ఎవ్వరు = ఎవరు; అఖిల = సమస్తమైన; వ్యాపారపారాయణుల్ - వ్యాపార = కార్యములలోను; పారయణుల్ = నేర్పరులు; లేరే = లేరా; మ్రొక్కె ద - మ్రొక్కె దన్ = కొలిచెదను; దిక్కుమాలిన = నిరాశ్రయుడనై; మొఱాలింపంబ్రపుణ్యాత్మకుల్ - మొఱ = మొరపెట్టగా; ఆలింపన్ = వినుటకు; ప్ర = విశేషమైన; పుణ్యాత్మకుల్ = పుణ్యవంతమైన ఆత్మగలవారు.

8-72-శా.| నానానేకపయూథముల్ - నానా = అనేకమైన; అనేకప = ఏనుగుల; యూథముల్ = సమూహములు; వనములోనంబెద్దకాలంబు - వనము = అడవి; లోనన్ = అందు; పెద్ద = చాలా; కాలంబు = కాలము; సన్మానింపన్ = గౌరవించుండగ; దశలక్షకోటికరిణీనాథుండనై - దశలక్షకోటి = పదిలక్షలకోట్ల; కరిణీ = ఆడ యేనుగులకు; నాథుండను = పతిని; ఐ = అయ్యి; యుండి - ఉండి = ఉండి; మద్దానాంభః - మత్ = నాయొక్క; దానా = మద; అంభస్ = జలముచే; పరిపుష్టచందనలతాంతచ్ఛాయలందుండ - పరిపుష్ట = చక్కగాపెరిగిన; చందన = గంధపు; లతాంత = తీవలందలి; ఛాయలన్ = నీడల; అందున్ = లో; ఉండన్ = ఉండ; లేకీ - లేక = లేకపోయి; ఈ = ఈ; నీరాశనిటేల - నీర = నీటిపైని; ఆశన్ = ఆశతో; ఇటు = ఈవైపునకు; ఏల = ఎందుకు; వచ్చితి - వచ్చితిన్ = వచ్చితిని; భయంబెట్లోకదే - భయంబు = భయమేస్తోంది; ఎట్లో = ఏలాగో; కదే = కదా; యీశ్వరా - ఈశ్వరా = భగవంతుడా.

8-73-ఉ.| ఎవ్వనిచే - ఎవ్వని = ఎవని; చేన్ = వలన; జనించు = పుట్టునో; జగమెవ్వనిలోపలనుండు - జగము = విశ్వము; ఎవ్వని = ఎవని; లోపలన్ = లోపల; ఉండున్ = ఉండునో; లీనమై - లీనము = కలిసిపోయినది; ఐ = అయ్యి; యెవ్వనియందుడిందుఁబరమేశ్వరుఁడెవ్వఁడు - ఎవ్వని = ఎవని; అందున్ = లోనికి; డిందున్ = లయము పొందునో; పరమేశ్వరుడు = అత్యున్నతమైనప్రభువు; ఎవ్వడు = ఎవడో; మూలకారణంబెవ్వఁడనాదిమధ్యలయుఁడెవ్వఁడు - మూల = ప్రధాన; కారణంబు = కారణభూతుడు; ఎవ్వడు = ఎవడో; అనాదిమధ్యలయుడు = ఆదిమధ్యాంతములులేనివాడు; ఎవ్వడు = ఎవడో; సర్వముఁదానయైనవాఁడెవ్వఁడు - సర్వమున్ = అన్నియును; తాన = తనే; ఐన = అయిన; వాడు =

వాడు; ఎవ్వడు = ఎవడో; **వానినాత్మభవునీశ్వరునే** - వానిన్ = వానిని; ఆత్మ = నాయొక్క; భవున్ = ప్రభువును; ఈశ్వరున్ = భగవంతుని; నేన్ = నేను; శరణంబు = శరణము; వేడెదన్ = కోరెదను.

8-74-క.| ఒకపరి = ఒకసారి; జగములు = లోకములను; వెలినిడి = బయటపెట్టి, సృష్టించి; **యొకపరి** - ఒకపరి = ఒకసారి; **లోపలికిఁగొనుచునుభయముఁదానై** - లోపలికిన్ = తనలోపలికి; కొనుచున్ = లయముచేసికొనుచు; ఉభయంబున్ = ఆ రెండు లోకములును; తాను = తనే; ఐ = అయ్యి; **సకలార్థసాక్షి** - సకల = సమస్తమైన; అర్థ = విషయములకు; సాక్షి = అతీతముగచూచువాడు; **యగునయ్యకలంకునినాత్మమూలునర్థిఁదలంతున్** - అగున్ = అయినట్టి; ఆ = ఆ; అకలంకున్ = దోషములులేనివానికి; ఆత్మమూలున్ = పరమాత్మను; అర్థిన్ = కోరి; తలంతున్ = ధ్యానము చేసెదను;

8-75-క.| **లోకంబులు** - లోకంబులున్ = లోకములు; **లోకేశులు** - లోకేశులున్ = లోకాలనుపాలించేవారు; **లోకస్థులుఁదెగినఁదుదినలోకంబగు** - లోకస్థులు = లోకములలోనుండువారు; తెగిన = నశించినతరువాత; తుదిన్ = కడపట; అలోకంబున్ = కనబడనిది, గుడ్డిది; అగు = అయిన; **పెంజీకటికవ్వలనెవ్వండేకాకృతి** - పెంజీకటి = గాఢాంధకారము; కిన్ = నకు; అవ్వలన్ = ఆవతల; ఎవ్వండు = ఎవడు; ఏక = అఖండమైన; ఆకృతిన్ = రూపముతో; **వెలుఁగునతనినే** - వెలుగున్ = ప్రకాశించునో; అతనిన్ = అతనిని; నేన్ = నేను; సేవింతున్ = కొలచెదను.

8-76-క.| నర్తకుని = నటుని; **భంగిఁబెక్కగు** - భంగిన్ = వలె; పెక్కు = అనేకమైనవి; అగు = అయిన; **మూర్తులతోనెవ్వఁడాడు** - మూర్తుల్ = రూపముల; తోన్ = తోటి; ఎవ్వడు = ఎవరైతే; ఆడున్ = నడిపిస్తుంటాడో; మునులు = ఋషులు; **దివిజులుంగీర్తింపనేరరెవ్వని** - దివిజులున్ = దేవతలు; కీర్తింపన్ = స్తుతించుటకు; నేరరు = సరిపోరో; ఎవ్వనిన్ = ఎవని; **వర్తనమొరులెఱుఁగరట్టివాని** - వర్తనమున్ = ప్రవర్తనలను; ఒఱులు = ఇతరులు; ఎఱుగరు = తెలియరో; అట్టి = అటువంటి; వానిన్ = వానిని; నుతింతున్ = సంస్తుతించెదను.

8-77-ఆ.| **ముక్తసంగులైన** - ముక్త = పరిత్యజించిన; సంగులు = తగులములుగలవారు; ఐన = అయిన; మునులు = మునులు; **దిదృక్షులు** - దిదృక్షులున్ = దేవునిదర్శింపగోరువారు; **సర్వభూతహితులు** - సర్వ = సమస్తమైన; భూత = ప్రాణుల; హితులు = మేలుకోరువారు; **సాధుచిత్తులసదృశవ్రతాఢ్యులై** - సాధు = మంచి; చిత్తులు = మనసుగలవారు; అసదృశ = సాటిలేని; వ్రత = దీక్షలుకలవారిలో; ఆఢ్యులు = శ్రేష్ఠులు; ఐ = అయ్యి; **కొల్తురెవ్వని** - కొల్తురు = సేవించెదరు; ఎవ్వని = ఎవని; **దివ్యపదము** - దివ్య = దివ్యమైన; పదమున్ = పాదములను; **వాఁడు** - వాడు = వాడు; దిక్కు = శరణము; నాకు = నాకు.

8-78-సీ.| **భవము** - భవమున్ = పుట్టుక; **దోషంబు** - దోషంబున్ = పాపము; **రూపంబుఁగర్మంబునాహ్వాయమును** - రూపంబున్ = ఆకారము; కర్మంబున్ = కర్మలు; ఆహ్వాయమును = పేరు; **గుణములెవ్వనికి** - గుణములు = గుణములు;

ఎవ్వని = ఎవని; కిన్ = కైతే; లేక = లేకుండగ; **జగములఁగలిగించు** - జగములన్ = భువనములను; కలిగించు = సృష్టించుట; **సమయించుకొఱకునై** - సమయించు = నశింపజేయుటల; కొఱకున్ = కోసము; ఐ = అయ్యి; **నిజమాయనెవ్వఁడిన్నియునుఁదాల్చునా** - నిజ = తన; మాయన్ = మాయచే; ఎవ్వడు = ఎవడైతే; ఇన్నియున్ = వీటన్నిటిని; తాల్చున్ = ధరించునో; ఆ = ఆ; **పరేశునకుననంతశక్తికి** - పరేశున్ = అత్యున్నత ప్రభువు; కున్ = నకు; అనంతశక్తి = అంతులేనిశక్తిమంతుని; కిన్ = కి; **బ్రహ్మకిద్ధరూపికి** - బ్రహ్మ = సృష్టికర్త; కిన్ = కి; ఇద్ధరూపి = సర్వాధిష్ఠానమైనవాని {ఇద్ధరూపి - ప్రసిద్ధమైనరూపములుకలవాడు. సర్వాధిష్ఠానమైనవాడు }; కిన్ = కి; **రూపహీనునకునుఁజిత్రచారునికి** - రూపహీనున్ = రూపమేదిలేనివాని; కునున్ = కు; చిత్రచారుని = విచిత్రమైనవర్తనగలవాని; కిన్ = కి; **సాక్షికినాత్మరుచికినిఁబరమాత్మునకుఁబరబ్రహ్మమునకు** - సాక్షి = సర్వమునుచూచువాని; కిన్ = కి; ఆత్మరుచి = స్వయంప్రకాశుని; కినిన్ = కి; పరమాత్మున = అత్యున్నత ఆత్మయైనవాని; కున్ = కు; పరబ్రహ్మమున్ = అతీతమైనబ్రహ్మ; కున్ = కి;

8-78.1-ఆ.| **మాటలనునెఱుకల** - మాటలను = భాషతో; ఎఱుకలన్ = తెలివిడితో; **మనములఁజేరంగఁగాని** - మనములన్ = ఊహలతో; చేరంగన్ = అందుకొన; కాని = సాధ్యముకాని; **శుచికి** - శుచి = పరిశుద్ధుని; కిన్ = కి; **సత్త్వగమ్యుఁడగుచు** - సత్త్వ = సత్త్వగుణముతో; గమ్యుడు = దరిజేరగలవాడు; అగుచున్ = అగుచు; **నిపుణుఁడైనవాని** - నిపుణుడు = నేర్పరుడు; ఐన = అయినట్టి; వాని = వాని యొక్క; **నిష్కర్మతకు** - నిష్కర్మత = ఫలాపేక్షలేని కర్మల; కున్ = కు; **మెచ్చు** - మెచ్చున్ = మెచ్చుకొను; **వానికేనొనర్తు** - వాని = వాని; కిన్ = కి; నేన్ = నేను; ఒనర్తున్ = చేసెదను; వందనములు = నమస్కారములు.

8-79-సీ.| **శాంతునకపవర్గసౌఖ్యసంవేదికి** - శాంతున్ = శాంతిస్వరూపుని; కిన్ = కి; అపవర్గ = మోక్షమందలి; సౌఖ్య = సౌఖ్యమును; సంవేది = బాగుగాతెలిసినవాని; కిన్ = కి; **నిర్వాణభర్తకు** - నిర్వాణ = మోక్షమునకు; భర్త = అధిపతియైనవాని; కున్ = కి; **నిర్విశేషునకు** - నిర్ విశేషున్ = తనకు మించిన విశిష్టతలు లేనివాని; కున్ = కి; **ఘోరునకు** - ఘోరున్ = దుష్టులకు భయంకరుని; కున్ = కి; **గూఢునకు** - గూఢున్ = సంసారబద్ధులకు అందరానివాని; కున్ = కు; **గుణధర్మికి** - గుణధర్మి = త్రిగుణముల ధర్మముగలవాని ; కిన్ = కి; **సౌమ్యునకధిక** - సౌమ్యున్ = వైషమ్యాదులులేనివాని; కిన్ = కి; అధిక = విశేషమైన; **విజ్ఞానమయునకఖిలేంద్రియద్రష్టకధ్యక్షునకు** - విజ్ఞానమయున్ = విశిష్టజ్ఞానముగలవాని; కిన్ = కి; అఖిల = సర్వ; ఇంద్రియ = ఇంద్రియకార్యములను; ద్రష్ట = సాక్షిగాచూచెడివాని; కున్ = కి; అధ్యక్షున్ = నిర్వికార అధిపతి; కిన్ = కి; **బహుక్షేత్రజ్ఞునకు** - బహు = వివిధములైన; క్షేత్ర = జీవాత్మలకు; జ్ఞున్ = ఏకైక జ్ఞాత; కున్ = కు; **దయాసింధుమతికి** - దయ = దయ యనెడి; సింధు = సముద్రమువంటి; మతి = మనసుకలవాని; కిన్ = కి; **మూలప్రకృతికాత్మమూలునకఖిలేంద్రియజ్ఞాపకునకు** - మూలప్రకృతి = మూలపురుషుని {మూల ప్రకృతి - మూలాధార (ప్రధాన) ప్రకృతి (ఉపాదానభూతము కారణవిశేషము) ఐనవాడు }; కిన్ = కి; అఖిల = సకల; ఇంద్రియ = ఇంద్రియములను;

జ్ఞాపకున్ = నడిపించెడివాని; కున్ = కి; **దుఃఖాంతకృతికి** - దుఃఖ = దుఃఖమును; అంత = నశింపజేయుటలో; కృతి = నేర్పరుని; కిన్ = కి.

8-79.1-ఆ.| **నెఱినసత్యమనెడి** - నెఱిన్ = చక్కగా; అసత్యము = అసత్యము; అనెడి = అనెడి; **నీడతో** - నీడ = నీడ; తో = తో; **వెలుఁగుచునుండునెక్కటికి** - వెలుగుచున్ = ప్రకాశించుతు; ఉండు = ఉండెడి; ఎక్కటి = ఒంటరి; కిన్ = కి; **మహోత్తరునకు** - మహోత్తరున్ = మిక్కలిగొప్పవాని; కున్ = కి; **నిఖిలకారణునకు** - నిఖిల = సమస్తమునకు; కారణున్ = బీజమైనవాని; కున్ = కి; **నిష్కారణునకు** - నిష్కారణున్ = తనకికారణభూతులులేనివాని; కున్ = కి; **నమస్కరింతు** - నమస్కరింతున్ = నమస్కరించెదను; నన్ను = నన్ను; **మనుచుకొఱకు** - మనుచు = కాపాడుట; కొఱకు = కోసము.

8-80-క.| **యోగాగ్ని** - యోగా = యోగమనెడి; అగ్ని = నిప్పులలో; **దగ్ధకర్ములు** - దగ్ధ = కాల్చివేయబడిన; కర్ములు = పూర్వకర్మలుగలవారు; **యోగీశ్వరులేమహాత్మునొండెఱుఁగక** - యోగి = యోగి; ఈశ్వరులు = శ్రేష్ఠులు; ఏ = ఏ; మహాత్మున్ = గొప్పవానిని; ఒండు = ఇతరమేమి; ఎఱుంగక = ఎరుగక; **సద్యోగవిభాసిత** - సత్ = చక్కటి; యోగ = యోగాభ్యాసముచే; విభాసిత = ప్రకాశించెడి; **మనముల** - మనములన్ = మనసులందు; **బాగుగ** - బాగుగన్ = చక్కగా; **వీక్షింతురట్టి** - వీక్షింతురు = దర్శింతురో; అట్టి = అటువంటి; **పరము** - పరమున్ = సర్వాతీతుని; భజింతున్ = సేవించెదను.

8-81-సీ.| **సర్వాగమామ్నాయజలధికినపవర్గమయునికినుత్తమమందిరునకు** - సర్వ = సమస్తమైన; ఆగమ = శాస్త్రములకు; ఆమ్నాయ = వేదములకు; జలధి = సముద్రమువంటివాని; కిన్ = కి; అపవర్గ = మోక్షముయొక్క; మయుని = స్వరూపమైనవాని; కిన్ = కి; ఉత్తమ = ఉత్తమత్వమునకు, పుణ్యులందు; మందిరున్ = నివాసమైనవాని, వసించువాని; కిన్ = కి; **సకలగుణారణిచ్ఛన్నబోధాగ్నికిఁదనయంత** - సకల = సర్వ; గుణా = గుణములు యనెడి ; ఆరణిన్ = రాపిడికొయ్యలలో; ఛన్న = దాగియున్న; బోధ = జ్ఞానము యనెడి ; అగ్ని = అగ్నివంటివాని; కిన్ = కి; తనయంత = తనంతతానే; రాజిల్లు = ప్రకాశించెడి; **ధన్యమతికి** - ధన్యమతి = ధన్యమైనజ్ఞానముగలవాని; కిన్ = కి; **గుణలయోద్దీపిత** - గుణ = గుణములు; లయ = లయమగుటచేత; ఉద్దీపిత = ప్రకాశించెడి; **గురుమానసునకు** - గురు = గొప్ప; మానసున్ = మనసుగలవాని; కున్ = కి; సంవర్తిత = పునర్జన్మలకుకారణమైన; **కర్మనిర్వర్తితునకు** - కర్మ = కర్మను; నిర్వర్తితున్ = మరలించెడివాని; కున్ = కి; **దిశలేని** - దిశ = దిక్కు; లేని = లేనట్టి; **నాబోఁటి** - నా = నా; పోటి = వంటి; **పశువులపాపంబులడఁచువానికి** - పశువుల = జంతువుల; పాపంబుల్ = పాపములను; అడచు = అణచివేయు; వాని = వాని; కిన్ = కి; **సమస్తాంతరాత్ముఁడై** - సమస్త = సమస్తమునందును; అంతరాత్ముడు = లోనుండెడి ఆత్మయైనవాడు; ఐ = అయ్యి.

8-81.1-ఆ.| వెలుంగువానికచ్చిన్నునకు - వెలుంగు = ప్రకాశించెడి; వాని = వాని; కిన్ = కి; అవిచ్చిన్నున్ = నాశనములేనివాని; కిన్ = కి; భగవంతునకుఁదనూజ - భగవంతున = షడ్గుణైశ్వర్యములు కలుగుటచే పూజనీయుడైనవాని {షడ్గుణములు - 1వాత్సల్యము 2భవశోషణము 3ఉదారత్వము 4అభయప్రదానము 5ఆపత్కాల సంరక్షణము 6అక్షయపదము అనెడివి విష్ణుదేవుని షడ్గుణములు (మరియొకవిధముగ) భగవంతుని షడ్గుణైశ్వర్యములు 1మహాత్మ్యము 2ధైర్యము 3యశస్సు 4శ్రీ 5జ్ఞానము 6వైరాగ్యము}; కున్ = కి; తనూజ = సంతానము; పశునివేశ - పశు = పశువులు; నివేశ = ఇండ్లు; దారసక్తులయిన - దార = భార్యలయందు {}; సక్తులు = వ్యామోహముగలవారు; అయిన = ఐన; వారికందఁగరాని - వారి = వారల; కిన్ = కు; అందరాని = తెలియసాధ్యముగాని; వానికాచరింతు - వానిన్ = వాని; కిన్ = కి; ఆచరింతున్ = చేసెదను; వందనములు = నమస్కారములు.

8-82-వ.| మఱియును - మఱియునున్ = ఇంకను.

8-83-సీ.| వరధర్మకామార్థవర్జితకాములై - వర = ఉత్తములైన; ధర్మకామార్థ = పురుషార్థత్రయముయెడ {పురుషార్థములు - 4 అవి ధర్మార్థకామ ములనెడి త్రయము మరియు మోక్షము}; వర్జిత = విడిచిన; కాములు = ఆసక్తిగలవారు; ఐ = అయ్యి; విబుధులెవ్వని - విబుధులు = జ్ఞానులు; ఎవ్వని = ఎవనినైతే; సేవించి = కొలిచి; యిష్ట - ఇష్ట = కోరుకొన్న; గతిఁబొందుదురు - గతిన్ = ఉత్తమగతిని; పొందుదురు = పొందెదరో; చేరికాంక్షించువారికవ్యయదేహమిచ్చునెవ్వాడు - చేరికాంక్షించు = ఆశ్రయించు; వారి = వారల; కిన్ = కి; అవ్యయ = నాశములేని; దేహమున్ = శరీరమును; ఇచ్చున్ = ఇచ్చెడివాడు; ఎవ్వడు = ఎవడో; కరుణ - కరుణన్ = దయతో; ముక్తాత్ములెవ్వని - ముక్త = ముక్తులైన {ముక్తులు - సంసారబంధములనుండి విముక్తి పొందినవారు }; ఆత్ములు = వారు; ఎవ్వని = ఎవనినైతే; మునుకొని = పూని; చింతింతురానందవార్ధి - చింతింతురు = ధ్యానించెదరో; ఆనంద = ఆనందమనెడి; వార్ధి = సముద్రమునందు; మగ్నాంతరంగులేకాంతులెవ్వనినేమియుగోరక - మగ్న = మునిగిన; అంతరంగులు = మనస్సులుగలవారు; ఏకాంతులు = అనన్యభక్తులు; ఎవ్వనిన్ = ఎవరినైతే; ఏమియున్ = ఏదీ; కోరక = కోరకుండగ; భద్రచరిత్రంబుఁబాడుచుందురా - భద్ర = భద్రతనిచ్చెడి; చరిత్రంబు = చరిత్రలను; పాడుచుందురు = కీర్తించెదరో; ఆ = ఆ.

8-83.1-ఆ.| మహేశునాద్యునవ్యక్తునధ్యాత్మ - మహా = గొప్ప; ఈశున్ = ప్రభువును; ఆద్యున్ = ఆదిదేవుని; అవ్యక్తున్ = తెలిసికొనవీలుకానివాని; అధ్యాత్మ = పరబ్రహ్మజ్ఞాన; యోగగమ్యుఁబూర్ణునున్నతాత్ము - యోగ = యోగసాధనచే; గమ్యున్ = చేరదగ్గవాని; పూర్ణున్ = పరిపూర్ణుని; ఉన్నతాత్మున్ = పరమాత్ముని; బ్రహ్మమయినవానిఁబరుని నతీంద్రియు నీశు - బ్రహ్మము = బ్రహ్మము; అయిన = తానేయయిన; వానిన్ = వానిని; పరుని = సర్వమునకితరమైనవాని; అతీంద్రియున్ = ఇంద్రియములకతీతమైనవాని; ఈశున్ = జగన్నియంతను; దూరు - దూరున్ = ప్రకృతికిదూరమైనవాని; సూక్ష్ము - సూక్ష్మున్ = పరమాణురూపుని; నే - నేన్ = నేను; భజింతు - భజింతున్ = స్తుతింతును.

8-84-వ.| అని = అని; **మఱియునిట్లని** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఇలా; అని = అని; వితర్కించె = తరచిపలికెను.

8-85-సీ.| **పావకుండర్చుల** - పావకుండు = అగ్ని; అర్చులన్ = జ్వాలలను; భానుండు = సూర్యుడు; **దీప్తులనెబ్బంగి** - దీప్తులన్ = వెలుగును; ఎబ్బంగిన్ = ఏవిధముగనైతే; **నిగిడింతురెట్లడంతురా** - నిగిడింతురు = ప్రసరింపజేసెదరో; ఎట్లు = ఏ విధముగ; అడంతురు = అణచివేయుదురో; ఆ = ఆ; **క్రియనాత్మకరావళిచేత** - క్రియన్ = విధముగనే; ఆత్మ = తన; కరావళి = కిరణముల; చేతన్ = చేత; **బ్రహ్మాదుల** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులన్ = మున్నగువారిని; **వేల్పులనఖిలజంతు** - వేల్పులన్ = దేవతలను; అఖిల = సమస్తమైన; జంతు = జీవ; **గణముల** - గణములన్ = జాలమును; **జగముల** - జగములన్ = భువనములను; **ఘననామరూపభేదములతో** - ఘన = గొప్ప; నామ = పేర్లు; రూప = స్వరూపముల; భేదముల్ = భేదముల; తోన్ = తోటి; మెఱయించి = పుట్టించి; **తగనడంచునెవ్వఁడు** - తగన్ = తగినట్లు; అడంచున్ = అణచివేయునో; ఎవ్వడు = ఎవడైతే; **మనము** - మనమున్ = మనసు; **బుద్ధీంద్రియంబులుఁదాన** - బుద్ధి = బుద్ధి; ఇంద్రియంబులున్ = ఇంద్రియములును; తాన = తనే; **యై** - ఐ = అయ్యి; **గుణసంప్రవాహంబు** - గుణ = త్రిగుణములను {త్రిగుణములు - 1సత్త్వ 2రజస్సు 3తమస్సు}; సంప్రవాహంబున్ = చిక్కటి వ్యాప్తిని; **నెఱపు** - నెఱపున్ = నిర్వహించునో.

8-85.1-తే.| **స్త్రీనపుంసకపురుషమూర్తియునుఁగాక** - స్త్రీ = స్త్రీలింగ; నపుంసక = నపుంసకలింగ; పురుష = పుల్లింగ; మూర్తియునున్ = రూపము; కాక = కాకుండగ; **తిర్యగమరనరాది** - తిర్యక్ = జంతువుల; అమర = దేవతలను; నర = నరుల; ఆది = మొదలగువారి; **మూర్తియునుఁగాక** - మూర్తియునున్ = రూపును; కాక = కాకుండగ; **కర్మగుణభేద** - కర్మ = కర్మల; గుణ = గుణముల; భేద = భేదములకు; **సదసత్ప్రకాశిఁగాక** - సదసత్ = ఉండుటలేకుండును; ప్రకాశి = బయలుపరచువాడు; కాక = కాకుండగ; **వెనుకనన్నియుఁదానగు** - వెనుకన్ = ఆ పిమ్మట; అన్నియున్ = సర్వమును; తాన్ = తనే; అగు = అయ్యెడి; **విభుఁదలంతు** - విబుధున్ = విజ్ఞానిని; తలంతు = ధ్యానించెదను.

8-86-క.| **కలఁడందురు** - కలడు = ఉన్నాడు; అందురు = అనెదరు; **దీనులయెడఁగలఁడందురు** - దీనుల = ఆర్తుల; యెడన్ = వెంట; కలడు = ఉంటాడు; అందురు = అనెదరు; **పరమయోగి** - పరమ = అత్యుత్తమమైన; యోగి = యోగుల; గణముల = సమూహముల; **పాలంగలఁడందురన్ని** - పాలన్ = అందు; కలడు = ఉన్నాడు; అందురు = అనెదరు; అన్ని = సర్వ; **దిశలనుగలఁడు** - దిశలను = దిక్కులందును; కలడు = ఉన్నాడు; **కలండనెడివాఁడుగలఁడో** - కలండు = ఉన్నాడు; అనెడి = అనెటటువంటి; వాడు = వాడు; కలడో = ఉన్నాడో; **లేఁడో** - లేడో = లేడో.

8-87-సీ.| **కలుగఁడే** - కలుగడే = సహాయముగారాడేమి; నా = నా; **పాలి** - పాలిన్ = విషయములో; కలిమి = ఉండుటను; **సందేహింపఁగలిమిలేములు** - సందేహింపన్ = అనుమానించను; కలిమి = సంపదకలుగుట; లేములు = పేదరికములు; **లేకఁగలుగువాఁడు** - లేకన్ = చూడక; కలుగు = సహాయపడెడి; వాడు = వాడు; **నాకడ్డపడరాఁడె** - నాకున్ =

నాయాపదకు; అడ్డపడన్ = సహాయపడుటకు; రాడె = రాడా యేమి; **నలినసాధువులచేఁబడిన** - నలిన్ = అధికముగ; అసాధువుల్ = దుర్జనుల; చేన్ = చేతిలో; పడిన = చిక్కినట్టి; **సాధులకడ్డపడెడువాఁడు** - సాధుల్ = సజ్జనుల; కున్ = కు; అడ్డపడెడి = సహాయపడెడి; వాడు = వాడు; **చూడఁడే** - చూడడే = చూడడాయేమి; నా = నా యొక్క ; **పాటుఁజూపులఁజూడకఁజూచువారలఁగృపఁజూచువాఁడు** - పాటున్ = దురవస్థను; చూపులన్ = ఇతరచూపులు; చూడక = చూడకనే; చూచువారలన్ = తననేచూచువారిని; కృపన్ = దయతో; చూచువాడు = చూచెడివాడు; **లీలతో** - లీలన్ = లీల; తోన్ = తోటి; నా = నా యొక్క; **మొఱాలింపఁడే** - మొఱన్ = ఆర్తనాదమును; ఆలింపడే = వినడా యేమి; **మొఱఁగుల** - మొఱగుల = దీనుల; **మొఱలెఱుంగుచుఁదన్ను** - మొఱలు = ఆర్తనాదములను; ఎఱుంగుచున్ = తెలియుచు; తన్ను = తననుతానే; **మొఱగువాఁడు** - మొఱగు = మరచు; వాడు = వాడు.

8-87.1-తే.| అఖిల = సర్వ; రూపముల్ = రూపములు; **దనరూపమైనవాఁడు** - తన = తన యొక్క ; రూపము = స్వరూపము; ఐన = అయిన; వాడు = వాడు; **ఆదిమధ్యాంతములు** - ఆది = మొదలు; మధ్య = మధ్య; అంతములున్ = తుదిలు; లేక = లేకుండగ; **యడరువాఁడు** - అడరు = అతిశయించెడి; వాడు = వాడు; **భక్తజనముల** - భక్తజనములన్ = భక్తులైనవానిని; **దీనుల** - దీనులన్ = దీనుల; **పాలివాఁడు** - పాలి = అండగానుండెడి; వాడు = వాడు; **వినఁడె** - వినడె = వినడా యేమి; **చూడఁడె** - చూడడె = చూడడా యేమి; **తలఁపడె** - తలపడె = రక్షింపతలచడా యేమి; **వేగ** - వేగన్ = శీఘ్రమే; **రాఁడె** - రాడె = రాడాయేమి.

8-88-క.| **విశ్వకరు** - విశ్వ = జగత్తుని; కరున్ = సృష్టించెడివానిని; **విశ్వదూరుని** - విశ్వ = జగత్తుకి; దూరునిన్ = అతీతముగనుండువానిని; **విశ్వాత్ముని** - విశ్వ = జగత్తు; ఆత్మునిన్ = తనస్వరూపమైనవానిని; **విశ్వవేద్యు** - విశ్వ = లోకమంతటికి; వేద్యున్ = తెలుసుకొనదగ్గవానిని; **విశ్వునవిశ్వున్** - విశ్వున్ = లోకమేతానైనవానిని; అవిశ్వున్ = లోకముకంటె భిన్నమైనవాని ; **శాశ్వతునజు** - శాశ్వతున్ = శాశ్వతముగనుండువానిని; అజున్ = పుట్టుకలేనివానిని; **బ్రహ్మప్రభునీశ్వరునింబరమపురుషునే** - బ్రహ్మ = బ్రహ్మదేవునికి; ప్రభున్ = ప్రభువైనవానిని; ఈశ్వరునిన్ = లోకమునడిపించువానిని; పరమ = సర్వశ్రేష్టమైన; పురుషున్ = పురుషుని; నేన్ = నేను; భజియింతున్ = స్తుతించెదను.

8-89-వ.| అని = అని; పలికి = అనుచు; తన = తన యొక్క; **మనంబుననగ్గజేంద్రుండీశ్వరసన్నిధానంబు** - మనంబునన్ = మనసులో; ఆ = ఆ; గజేంద్రుండు = గజేంద్రుడు; ఈశ్వర = భగవంతుని; సన్నిధానంబున్ = ఆశ్రయమును; కల్పించుకొని = ఏర్పరుచుకొని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-90-శా.| **లావొక్కింతయు** - లావు = శక్తి; ఒక్కింతయున్ = కొంచముకూడ; లేదు = లేదు; ధైర్యము = ధైర్యము; **విలోలంబయ్యెప్రాణంబులున్** - విలోలంబు = తగ్గి; అయ్యెన్ = పోయింది; ప్రాణంబులున్ = ప్రాణములు; ఠావుల్ = స్థానములనుండి; **దప్పెను** - తప్పెన్ = చలించిపోతున్నాయి; **మూర్ఛవచ్చెఁదనువున్** - మూర్ఛ = మగత; వచ్చెన్ =

వచ్చేస్తోంది; తనువున్ = శరీరము; డస్సెన్ = అలసిపోయింది; శ్రమంబయ్యెడిన్ - శ్రమంబున్ = కష్టముగా; అయ్యెడిన్ = ఉన్నది; నీవే = నీవు మాత్రము; తప్పనితఃపరంబెఱుఁగ - తప్పన్ = తప్పించి; ఇతఃపరంబు = మరింకొకరుని; ఎఱుంగన్ = తెలియను; మన్నింపందగున్ - మన్నింపన్ = ఆదుకొన; తగున్ = తగినవాడను; దీనునిన్ = దీనావస్థనున్నవాడను; రావే = రమ్ము; యీశ్వర - ఈశ్వర = భగవంతుడ; కావవే = కరుణించుము; వరద = వరములనిచ్చెడివాడ; సంరక్షింపు = కాపాడుము; భద్రాత్మకా - భద్రాత్మక = శుభమేతానైనవాడ.

8-91-క.| వినుదఁట - వినుదువు = వింటావు; అట = అట; జీవులమాటలు - జీవుల = ప్రాణుల; మాటలు = పిలుపులు; చనుదఁట - చనుదువు = వెళ్ళెదవు; అట = అట; చనరాని = వెళ్ళసాధ్యముకాని; చోట్ల - చోట్లన్ = ప్రదేశములకైనను; శరణార్థులకోయనుదఁట - శరణార్థుల్ = ఆర్తనాదముచేసెడివారి; కున్ = కి; ఓయనుదువు = మారుపలుకెదవు; అట = అట; పిలిచిన - పిలిచినన్ = పిలిచినట్టి; సర్వముఁగనుదఁట - సర్వమున్ = సర్వులనుసర్వావస్థలను; కనుదువు = చూచెదవు; అట = అట; సందేహమయ్యెఁగరుణావార్థీ - సందేహమున్ = అనుమానము; అయ్యెన్ = కలుచున్నది; కరుణావార్ధీ = దయాసముద్రుడా.

8-92-ఉ.| ఓ = ఓ; కమలాప్త = నారాయణ {కమలాప్తుడు - కమల (లక్ష్మీదేవికి) ఆప్తుడైనవాడ, విష్ణువు}; యో - ఓ = ఓ; వరద = నారాయణ {వరదుడు - వరములను ఇచ్చువాడు , విష్ణువు}; యో - ఓ = ఓ; ప్రతిపక్షవిపక్షదూర = నారాయణ {ప్రతిపక్షవిపక్షదూరుడు - ప్రతిపక్ష (శత్రుపక్షము) యందును విపక్ష (వైరము) విదూర (లేనివాడు) , విష్ణువు}; కుయ్యో = ఓ; కవియోగివంద్య = నారాయణ {కవియోగివంద్యుడు - కవులచేతను యోగులచేతను వంద్యుడు (కీర్తింపబడువాడు), విష్ణువు}; సుగుణోత్తమ = నారాయణ {సుగుణోత్తముడు - సుగుణములుగల ఉత్తముడు , విష్ణువు}; యో - ఓ = ఓ; శరణాగతామరానోకహ = నారాయణ {శరణాగతామరానోకహ - శరణాగత (శరణువేడినవారికి) అమర (దేవ, కల్ప) అనోకహ (వృక్షమువంటివాడు), విష్ణువు}; యో - ఓ = ఓ; మునీశ్వరమనోహర = నారాయణ {మునీశ్వరమనోహరుడు - మునీశ్వరుల మనసులను హర (దొంగిలించినవాడు), విష్ణువు}; యో - ఓ = ఓ; విమలప్రభావ = నారాయణ {విమలప్రభావుడు - విమల (స్వచ్ఛమైన) ప్రభావుడు (మహిమగలవాడు), విష్ణువు}; రావే = రమ్ము; కరుణింపవే = దయచూపుము; తలఁపవే - తలపవే = భావించుము; శరణార్థిని = శరణుకోరెడివాడను; నన్నుఁగావవే - నన్నున్ = నన్ను; కావవే = కాపాడుము.

8-93-వ.| అని = అని; పలికి = మొరపెట్టుకొని; మఱియునరక్షితరక్షకుండైన - మఱియున్ = ఇంకను; అరక్షిత = దిక్కులేనివారిని; రక్షకుండు = కాపాడెడివాడు; ఐన = అయిన; యీశ్వరుండాపన్నుఁడైన - ఈశ్వరుండు = పరమేశ్వరుడు; ఆపన్నుడు = ఆపదలోనున్నవాడు; ఐన = అయిన; నన్నుఁగాచుఁగాక - నన్నున్ = నన్ను; కాచుగాక = కాపాడుగాక; యని - అని = అని; నింగి - నింగిన్ = ఆకాశముపైపు; నిక్కిచూచుచు - నిక్కి = సాగి; చూచుచున్ = చూచుచు; నిట్టూర్పులు - నిట్టూర్పులున్ = నిట్టూర్పులను {నిట్టూర్పు - నిడి (దీర్ఘమైన) ఊర్పు (శ్వాస), మనసులోని శ్రమకు సంకేతము}; నిగడించుచు = విడుచుచు; బయలాలకించుచునగ్గజేంద్రుండు - బయలాలకించుచు = నిశ్చేష్టముగుచు {బయలాలకించు -

బయలు (శూన్యములోనికి) ఆలకించు (విను) , నిశ్చేష్టమగు}; ఆ = ఆ; గజేంద్రుండు = గజేంద్రుడు; మొఱచేయుచున్న = ఆక్రోశించుచున్న; సమయంబున - సమయంబునన్ = సమయములో.

8-94-ఆ.| విశ్వమయత - విశ్వ = జగత్తు యంతయును; మయత = నిండియుండుట; లేమి - లేమిన్ = లేకపోవుటచేత; వినియునూరకయుండిరంబుజాసనాదులడ్డపడక - వినియున్ = విన్నప్పటికిని; ఊరక = స్పందించకుండగ; ఉండిరి = ఉన్నారు; అంబజాసన = బ్రహ్మదేవుడు; ఆదులు = మున్నగువారు; అడ్డపడక = సాయపడకుండ; విశ్వమయుఁడు - విశ్వమయుడు = నారాయణుడు {విశ్వమయుడు - జగత్తంతను నిండియున్నవాడు , హరి}; విభుఁడు - విభుడు = నారాయణుడు {విభుడు - వైభవముగలవాడు, హరి}; విష్ణుండు = నారాయణుడు {విష్ణువు - విశ్వమునవ్యాపించినవాడు, హరి}; జిష్ణుండు = నారాయణుడు {జిష్ణుడు - జయించుశీలముగలవాడు , హరి}; భక్తియుతునకడ్డపడఁదలంచె - భక్తియుతున్ = భక్తిగలవాని; కిన్ = కి; అడ్డపడ = సాయపడవలెనని; తలచె = భావించెను.

8-95-మ.| అల = అక్కడ; వైకుంఠపురంబులో - వైకుంఠ = వైకుంఠమనెడి; పురంబు = పట్టణము; లోన్ = అందు; నగరిలోనా - నగరి = రాజభవనసముదాయము; లోన్ = అందు; ఆ = ఆ; మూల = ప్రధాన; సౌధంబు = మేడ {సౌధము - సుధ (సున్నముతో) చేయబడినది, మేడ}; దాపల = దగ్గర; మందారవనాంతరామృతసరః - మందార = మందారపూల; వన = తోట; అంతర = లోపల; అమృత = అమృతజలపు; సరస్ = సరోవరము; ప్రాంతేందుకాంతోపలోత్పలపర్యంక రమావినోది యగు నాపన్నప్రసన్నుండు - ప్రాంత = సమీపమునగల; ఇందుకాంత = చంద్రకాంత; ఉప = పైన; ఉత్పల = కలువల; పర్యంక = పాన్పుపైనున్న; రమా = లక్ష్మీదేవితో; వినోది = వినోదించుచున్నవాడు; అగున్ = అయిన; ఆపన్న = కష్టాలలోనున్నవారిని; ప్రసన్నుండు = అనుగ్రహించువాడు; విహ్వలనాగేంద్రము - విహ్వల = విహ్వలముచెందినట్టి {విహ్వలము - భయాదులచేత అవయవముల స్వాధీనము తప్పుట }; నాగేంద్రము = గజేంద్రుడు; పాహిపాహి = కాపాడుకాపాడు; యనఁగుయ్యాలించి - అనన్ = అనుచు; కుయ్యాలించి = మొరపెట్టుకొని; సంరంభియై - సంరంభి = వేగిరపడుతున్నవాడు; ఐ = అయ్యి.

8-96-మ.| సిరికింజెప్పఁడు - సిరి = లక్ష్మీదేవి; కిన్ = కైనను; చెప్పడు = చెప్పుటలేదు; శంఖచక్రయుగముంజేదోయి - శంఖ = శంఖము; చక్ర = సుదర్శన చక్రము ; యుగమున్ = జంటను; చేదోయి = చేతులురెంటియందు; సంధింపఁడే - సంధింపడు = ధరించుటలేదు; ఏ = ఏ; పరివారంబునుఁజీరఁడభ్రగపతింబన్నింపఁడాకర్ణికాంతరధమ్మిల్లముఁజక్కనొత్తఁడు - పరివారంబునున్ = సేవకులను; చీరడు = పిలువడు; అభ్రగపతిన్ = గరుత్మంతుని {అభ్రగపతి - అభ్రగము (గగనచరులైన పక్షులకు) పతి (ప్రభువు) , గరుడుడు}; పన్నింపడు = సిద్ధపరుపనియమించడు; ఆకర్ణిక = చెవిదుద్దుల; అంతర = వరకు జారినట్టి; ధమిల్లమున్ = జుట్టుముడిని; చక్కనొత్తడు = చక్కదిద్దుకొనుటలేదు; వివాదప్రోత్థితశ్రీకుచోపరి - వివాద = ప్రణయకలహమునందు; ప్రోత్థిత = పైకిలేచుచున్న; శ్రీ = లక్ష్మీదేవియొక్క; కుచ = వక్షము; ఉపరి = మీది; చేలాంచలమైన

- చేలాంచలము = చీరకొంగు; ఐనన్ = అయినను; **వీడఁడు** - వీడడు = వదలిపెట్టుటలేదు; **గజప్రాణావనోత్సాహి** - గజ = గజేంద్రుని; ప్రాణ = ప్రాణములను; ఆవన = కాపాడెడి; ఉత్సాహి = ఉత్సాహముకలవాడు; **యై** - ఐ = అయ్యి.

8-97-వ.| ఇట్లు = ఈ విధముగ; **భక్తజనపాలనపరాయణుండును** - భక్త = భక్తులైన; జన = వారి; పాలన = రక్షించుట యందు; పరాయణుండును = ఒకటే ఆసక్తిగలవాడు; **నిఖిలజంతుహృదయారవిందసదనసంస్థితుండునునగు** - నిఖిల = సర్వ; జంతు = జీవుల; హృదయ = హృదయములనెడి; అరవింద = పద్మములయందు; సంస్థితుండును = వసించువాడు; అగు = ఐన; నారాయణుండు = విష్ణుమూర్తి {నారాయణుండు - ఉదకము స్థానముగాగల వాడు, హరి}; **కరికులేంద్రవిజ్ఞాపిత** - కరికులేంద = గజేంద్రుని {కరికులేంద్రుడు - కరి (ఏనుగు) కుల (సమూహమునకు) ఇంద్రుడు (ప్రభువు) , గజేంద్రుడు}; విజ్ఞాపిత = మొరపెట్టుకొన్న; **నానావిధ** - నానవిధ = వివిధములైన; **దీనాలాపంబులాకర్ణించి** - దీన = ఆర్తిగల; ఆలాపంబులు = ప్రార్థనలు; ఆకర్ణించి = విని; **లక్ష్మీకాంతావినోదంబులందగులు** - లక్ష్మీకాంత = లక్ష్మీదేవితో; వినోదంబులన్ = సరససల్లాపములందు; తగులు = ఆసక్తి; చాలించి = ఆపివేసి; సంభ్రమించి = త్వరపడి; దిశలు = దిక్కులవైపు; నిరీక్షించి = దీర్ఘముగచూచి; **గజేంద్రరక్షాపరత్వంబునంగీకరించి** - గజేంద్ర = గజేంద్రుని; రక్షా = రక్షించెడి; పరత్వంబున్ = కార్యలగ్నమును; అంగీకరించి = స్వీకరించి; **నిజపరికరంబు** - నిజ = తన; పరికరంబున్ = ఆయుధములను; **మరలనవధరించి** - మరల = మళ్ళీ; అవధరించి = పూని; **గగనంబునకుద్గమించి** - గగనంబునన్ = ఆకాశమున; కున్ = కు; ఉద్గమించి = బయలుదేరి; **వేంచేయునప్పుడు** - వేంచేయున్ = వెళ్ళు; అప్పుడు = సమయమునందు.

8-98-మ.| **తనవెంటన్** - తన = అతని; వెంటన్ = వెనుక; సిరి = లక్ష్మీదేవి; **లచ్చివెంటనవరోధవ్రాతమున్** - లచ్చి = లక్ష్మీదేని; వెంటన్ = వెనుక; అవరోధ = అంతఃపుర స్త్రీ; వ్రాతమున్ = సమూహమును; దాని = వాని; **వెన్కనుఁబక్షీంద్రుఁడు** - వెన్కనున్ = వెనుక; పక్షీంద్రుడు = గరుత్మంతుడు {పక్షీంద్రుడు - పక్షులకు ఇంద్రుడు (ప్రభువు), గరుడుడు}; వాని = అతని; పొంతను = పక్కనే; **ధనుఃకౌమోదకీశంఖచక్రనికాయంబును** - ధనుస్ = విల్లు {విష్ణుమూర్తి - (అ)ఆయుధములు 1ధనుస్సు శార్ఙ్గము 2గద కౌమోదకి 3శంఖము పాంచజన్యము 4చక్రము సుదర్శనము 5కత్తి నందకము (ఆ)సేనానాయకుడు విష్వక్సేనుడు}; కౌమోదకీ = కౌమోదకి యనెడి గద; శంఖ = శంఖము; చక్ర = చక్రముల; నికాయంబునున్ = సమూహము; నారదుండు = నారదుడు; ధ్వజినీకాంతుండు = విష్వక్సేనుడు {ధ్వజినీకాంతుండు - (విష్ణుమూర్తి యొక్క) ధ్వజినీ (సేనా) కాంతుడు (నాయకుడు), విష్వక్సేనుడు}; **రావచ్చిరొయ్యన** - రాన్ = రాగా; వచ్చిరి = వచ్చితిరి; ఒయ్యన = శీఘ్రముగ; **వైకుంఠపురంబునంగలుగువారాబాలగోపాలమున్** - వైకుంఠ = వైకుంఠమనెడి; పురంబునన్ = పట్టణమునందు; కలుగు = ఉండెడి; వారు = వారు; ఆబాలగోపాలమున్ = సర్వులును.

8-99-వ.| తదనంతరంబ = తరువాత; **ముఖారవిందమకరందబిందుసందోహపరిష్యందమానానందేందిందిర** - ముఖ = ముఖము యనెడి; అరవింద = పద్మముయందలి; మకరంద = పూతేనె; బిందు = చుక్కల; సందోహ = సమూహము; పరిష్యందమాన = స్రవించుచుండగ; ఆనంద = ఆనందిస్తున్న; ఇందిందిర = తుమ్మెదలుగలది; **యగునయ్యిందిరాదేవి** -

అగున్ = అయినట్టి; ఆ = ఆ; ఇందిరాదేవి = లక్ష్మీదేవి యొక్క; గోవిందకరారవింద - గోవింద = నారాయణుని {గోవిందుడు - భూమి గోవుల స్వర్గము వేదములను పొందెడివాడు, హరి}; కరా = చేయి యనెడి; అరవింద = పద్మముచే; సమాకృష్యమాణ = లాగబడుతున్న; సంవ్యానచేలాంచల - సంవ్యాన = పైట; చేల = వస్త్రపు; అంచల = కొంగుగలవాడు; యై - ఐ = అయ్యి; పోవుచు - పోవుచున్ = వెళ్తూ.

8-100-మ.| తన = తను; పేంచేయు = వెళ్ళుతున్న; పదంబుఁబేర్కొనఁడనాథస్త్రీజనాలాపముల్ - పదంబున్ = చోటును; పేర్కొనడు = చెప్పుటలేదు; అనాథ = దిక్కులేని; స్త్రీ = మహిళలైన; జన = వారి; ఆలాపముల్ = మొరలను; వినెనో = విన్నాడేమో; మ్రుచ్చులు = దొంగలు; మ్రుచ్చిలించిరో - మ్రుచ్చిలించిరో = దొంగతనముచేసిరేమో; ఖలుల్ = నీచులు; వేదప్రపంచంబులన్ - వేద = వేదములు; ప్రపంచంబులన్ = సమస్తమును; దనుజానీకము - దనుజ = రాక్షస; అనీకము = మూకలు; దేవతానగరిపై - దేవతానగరి = అమరావతి {దేవతానగరి - దేవతల రాజధాని , అమరావతి}; పైన్ = మీదికి; దండెత్తెనో = యుద్ధమునకువెళ్లారేమో; భక్తులంగని - భక్తులన్ = భక్తులను; కని = చూసి; చక్రాయుధుఁడేఁడి - చక్రాయుధుడు = విష్ణుమూర్తి {చక్రాయుధుడు - చక్రము ఆయుధముగాగల వాడు , విష్ణువు}; ఏడీ = ఎక్కడ ఉన్నాడు ; చూపుఁడని - చూపుడు = చూపించండి; అని = అని; ధిక్కరించిరో = దబాయించిరేమో; దుర్జనుల్ - దుర్జనులు = దుష్టులు.

8-101-వ.| అని = అని; వితర్కించుచు = మిక్కిలి విచారించిరి.

8-102-శా.| తాటంకాచలనంబుతో - తాటంకా = కర్ణాభరణముల; ఆచలనంబు = అధికమైన కదలికల ; తోన్ = తోటి; భుజనటద్ధమ్మిల్లబంధంబుతో - భుజ = భుజములపై; నటత్ = నాట్యమాడుతున్న; ధమ్మిల్లబంధంబు = జుట్టుముడి; తోన్ = తోటి; శాటీముక్తకుచంబుతోనదృఢచంచత్కాంచితో - శాటీ = పమిటనుండి; ముక్త = విడివడిన; కుచంబు = స్తనముల; తోన్ = తోటి; అదృఢ = బిగుతుతగ్గి; చంచత్ = చలించుచున్న; కాంచీ = ఒడ్డాణము; తోన్ = తోటి; శీర్ణలాలాటాలేపముతో - శీర్ణ = నుసిరాలుచున్న; లాలాట = నుదిటి యందలి; లేపము = పూత; తోన్ = తోటి; మనోహరకరాలగ్నోత్తరీయంబుతోఁ గోటీందుప్రభతోనురోజభరసంకోచద్విలగ్నంబుతోన్ - మనోహర = భర్త {మనోహరుడు - మనస్ (మనసును) హరుడు (దొంగిలించినవాడు), భర్త}; కరా = చేతియందు; ఆలగ్న = చిక్కుకున్న; ఉత్తరీయంబు = పమిట; తోన్ = తోటి; కోటి = కోటిమంది; ఇందు = చంద్రుల; ప్రభ = కాంతి; తోన్ = తోటి; ఉరోజ = స్తనముల యొక్క; భర = బరువువలన; సంకోచత్ = చిక్కిపోయిన; వలగ్నంబు = నడుము; తోన్ = తోటి;

8-103-క.| అడిగెదనని - అడిగెదన్ = అడిగెదను; అని = అని; కడువడిఁజనునడిగినఁదను - కడు = మిక్కిలి; వడిన్ = వేగముగ; చనున్ = వెళ్ళును; అడిగినన్ = అడిగినప్పటికిని; తను = అతను; మగుడ = మారుపలుకులు; నుడుగఁడని - నుడువుడు = పలుకడు; అని = అని; నడన్ = నడచుట; యుడుగున్ - ఉడుగును = విరమించును; వెడవెడ = తొట్రుపడుతూ; సిడిముడి - సిడిముడిని = చీకాకుతో; తడఁబడనడుగిడునడుగిడదు - తడబడన్ = తడబడుతూ; అడుగు

= అడుగు; ఇడున్ = వేయును; అడుగున్ = అడుగు; ఇడదు = వేయదు; జడిమనడుగిడునెడలన్ - జడిమన్ = జడత్వముతో; అడుగున్ = అడుగులను; ఇడు = వేసెడి; ఎడలన్ = సమయములలో.

8-104-సీ.। నిటలాలకములంట - నిటల = నుదుట; అలకులు = ముంగురులు; అంటన్ = అంటుకొనగ; నివురజుంజుమ్మని - నివురన్ = చక్కదిద్దబోతే; జుంజుమ్మ = జుంజుం; అని = అనెడి ఝుంకారములతో; ముఖసరోజమునిండ - ముఖ = ముఖము యనెడి ; సరోజము = పద్మము; నిండ = అంతటను; ముసురుఁదేంట్లునళులఁజోపఁగఁజిల్కలల్లనల్లన - ముసురున్ = కప్పును; తేంట్లు = తుమ్మెదలు; అళులన్ = తుమ్మెదలను; జోపగన్ = తోలగా; చిల్కలు = చిలుకలు; అల్లనల్లన = మెల్లగా; చేరి = సమీపించి; యోష్ఠబింబద్యుతులొడియనుఱుకు - ఓష్ఠ = పెదవి యనెడి; బింబ = దొండపండు; ద్యుతులు = కాంతులను; ఒడియన్ = ఒడిసిపట్టుకొన; ఉఱుకున్ = దూకును; శుకములఁదోలఁజక్షుర్మీనములకు - శుకములన్ = చిలుకలను; తోలన్ = తోలగా; చక్షుర్ = కన్నులు యనెడి; మీనముల్ = చేపల; కున్ = కు; మందాకినీ = ఆకాశగంగలోని; పాఠీనలోకమెసఁగు - పాఠీన = చేపల; లోకమున్ = సమూహము; ఎసగు = విజృంభించును; మీనపంక్తులదాఁట - మీన = చేపల; పంక్తులన్ = సమూహములను; దాటన్ = దాటగా; మొయిదీఁగతో - మొయి = దేహము యనెడి; తీగ = తీవ; తోన్ = తోటి; రాయ - రాయన్ = రాసుకుపోవుటకు; శంపాలతలు - శంపా = మెఱుపు; లతలున్ = తీగలు; మింట - మింటన్ = ఆకాశములో; సరణిఁగట్టు - సరణి = వరుసలు; కట్టున్ = కట్టును.

8-104.1-ఆ.| శంపలను = మెఱుపులను; జయింపఁజక్రవాకంబులుఁగుచయుగంబుఁదాఁకి - జయింపన్ = జయించుటకు; చక్రవాకంబులున్ = చక్రవాకపక్షులు; కుచ = స్తనముల; యుగంబున్ = జంటను; తాకి = ఎదుర్కొని; క్రొవ్వుజూపు - క్రొవ్వు = బలమును; చూపున్ = చూపుతున్నవి; మెలఁత - మెలత = స్త్రీ; మొగిలుపిఱిఁది - మొగిలు = మేఘము; పిఱిది = వెనుకనుండు; మెఱుఁగుఁదీవయుఁబోలె - మెఱుగు = మెరుపు; తీవయున్ = తీగను; పోలెన్ = వలె; జలదవర్ణు - జలదవర్ణున్ = మేఘమువంటిరంగువాని; వెనుకఁజనెడునపుడు - వెనుకన్ = వెంట; చనెడు = వెళ్ళెడి; అపుడు = సమయమునందు.

8-105-మ.| వినువీథిన్ = ఆకాశమార్గమునందు; జనుదేరఁగాంచిరమరుల్ - చనుదేరన్ = వెళ్ళుతుండగా; కాంచిరి = దర్శించిరి; అమరుల్ = దేవతలు; విష్ణున్ = హరిని {విష్ణువు - విశ్వమున వ్యాపించి యుండువాడు , నారాయణుడు}; సురారాతిజీవనసంపత్తినిరాకరిష్ణుఁగరుణావర్ధిష్ణుఁ - సురారాతిజీవనసంపత్తినిరాకరిష్ణున్ = హరిని {సురారాతిజీవనసంపత్తి నిరాకరిష్ణుడు - సుర (దేవతల) ఆరాతి (శత్రువులయొక్క) జీవనసంపత్తి (బ్రతుకుదెరువు)ను నిరాకరిష్ణుడు (నిరాకరించెడివాడు), విష్ణువు}; కరుణావర్ధిష్ణున్ = హరిని {కరుణావర్ధిష్ణుడు - కారుణ్యము వృద్ధియగు స్వభావముగల వాడు , విష్ణువు}; యోగీంద్రహృద్వనవర్తిష్ణు - యోగీంద్రహృద్వనవర్తిష్ణున్ = హరిని {యోగీంద్రహృద్వనవర్తిష్ణుడు - యోగీంద్రుల హృదయములనెడి వన (తోటలలో) వర్తిష్ణుడు (మెలగెడువాడు), విష్ణువు}; సహిష్ణు - సహిష్ణున్ = హరిని {సహిష్ణుడు - సహన స్వభావముగల వాడు , విష్ణువు}; భక్తజనబృందప్రాభవాలంకరిష్ణు - భక్తజనబృందప్రాభవాలంకరిష్ణున్ = హరిని

{భక్తజనబృందప్రాభవాలంకరిష్ణుడు - భక్తజనుల బృంద (సమూహములను) ప్రాభవ (గొప్పదనము)తో అలంకరిష్ణుడు (అలంకరించెడి వాడు), విష్ణువు}; నవోఢోల్లసదిందిరాపరిచరిష్ణున్ = హరిని {నవోఢోల్లసదిందిరాపరిచరిష్ణుడు - నవోఢ (కొత్తపెళ్ళికూతురు) వలె ఉల్లసత్ (ఉల్లాసముగల) ఇందిరా (లక్ష్మీదేవికి) పరిచరిష్ణుడు (పరిచర్యచేసెడివాడు), విష్ణువు}; **జిష్ణు** - జిష్ణున్ = హరిని {జిష్ణువు - జయించు స్వభావముగల వాడు, విష్ణువు}; రోచిష్ణునిన్ = హరిని {రోచిష్ణుడు - ప్రకాశించెడి స్వభావముగల వాడు, విష్ణువు}.

8-106-వ.| ఇట్లు = ఈ విధముగ; పొడగని = దర్శించి.

8-107-మ.| చనుదెంచెన్ = వచ్చినాడు; **ఘనుఁడల్లవాఁడె** - ఘనుడు = గొప్పవాడు; అల్ల = అక్కడి; వాడె = అతడే; హరి = విష్ణువు; **పజ్జంగంటిరే** - పజ్జన్ = పక్కనే; కంటిరే = చూసితిరా; **లక్ష్మి** - లక్ష్మిన్ = లక్ష్మీదేవిని; **శంఖనినాదంబదె** - శంఖనినాదంబు = పాంచజన్య శంఖధ్వని; అదె = అక్కడనున్నదే; **చక్రమల్లదె** - చక్రము = సుదర్శనచక్రము; అల్లదె = అక్కడున్నదే; భుజంగధ్వంసియున్ = గరుత్మంతుడు; **వాఁడె** - వాడె = అతడే; **క్రన్నన** - క్రన్ననన్ = వరుసగా; **యేతెంచెనటంచు** - ఏతెంచెన్ = వచ్చిరి; అట = అని; అంచున్ = అనుచు; వేల్పులు = దేవతలు; **నమోనారాయణాయేతి** - నమో = నమస్కారము; నారాయణ = నారయణునికి; ఇతి = ఇది యనెడి; **నిస్వనులై** - నిస్వనులు = పలికెడివారు; ఐ = అయ్యి; **మ్రొక్కిరి** - మ్రొక్కిరి = నమస్కరించిరి; **మింట** - మింటన్ = ఆకాశమునందు; **హస్తిదురవస్థావక్రికింజక్రికిన్** - హస్తిదురవస్థావక్రికిన్ = హరికి {హస్తిదురవస్థావక్రి - హస్తి (ఏనుగు యొక్క) దురవస్థ (ఆపదను) వక్రి (మరలించెడివాడు) , విష్ణువు}; చక్రికిన్ = హరికి {చక్రి - చక్రము ఆయుధముగాగల వాడు, విష్ణువు}.

8-108-వ.| **అయ్యవసరంబునఁ గుంజరేంద్ర పాలన పారవశ్యంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; కుంజరేంద్ర = గజేంద్రుని; పాలన = పరిపాలించెడి; పారవశ్యంబునన్ = మైమరపుచేత; **దేవతానమస్కారంబులంగీకరింపక** - దేవతా = దేవతల యొక్క ; నమస్కారంబులన్ = నమస్కారములను; అంగీకరింపక = స్వీకరింపకుండగ; **మనస్సమానసంచారుండై** - మనస్సమాన = మనోవేగముతో సమానముగ; సంచారుండు = వెళ్ళువాడు; ఐ = అయ్యి; పోయిపోయి = వెళ్ళివెళ్ళి; **కొంతదూరంబున** - కొంత = కొంత; దూరంబునన్ = దూరమునందు; **శింశుమారచక్రంబునుంబోలె** - శింశుమారచక్రంబున్ = ఆకాశమందలి రాసులచక్రము, మొసళ్ళనివాసము; పోలెన్ = వలె; **గురుమకరకుళీర** - గురు = గురుగ్రహము, పెద్దపెద్ద; మకర = మకరరాశి, మొసళ్ళు; కుళీర = కర్కాటకరాశి, పీతలు; **మీనమిథునంబై** - మీన = మీనరాశి, చేపల; మిథునంబు = మిథునరాశి, జంటలు; ఐ = కలది యై ; కిన్నరేంద్రుని = కుబేరుని; **భాండాగారంబునుంబోలె** - భాండాగారంబునున్ = ధనాగారము; పోలెన్ = వలె; **స్వచ్ఛ** - స్వచ్ఛ = స్వచ్ఛమైన, తెల్లని; **మకరకచ్ఛపంబై** - మకర = మకరమనెడి నిధిగలది , మోసళ్ళుగలది; కచ్ఛపంబు = కచ్ఛపమనెడి నిధిగలది , తాబేళ్ళుగలది; ఐ = అయ్యి; భాగ్యవంతుని = అదృష్టవంతుని; **భాగధేయంబునుంబోలె** - భాగధేయంబునున్ = సుఖజీవితము; పోలెన్ = వలె; **సరాగజీవనంబై** - సరాగ = అనురాగతోకూడిన, ఎఱ్ఱని; జీవనంబున్ = జీవితముగలది, నీరుగలది; ఐ = అయ్యి; **వైకుంఠపురంబునుంబోలె** - వైకుంఠ = వైకుంఠము యనెడి; పురంబునున్ = పురము; పోలెన్ =

వలె; **శంఖచక్రకమలాలంకృతంబై** - శంఖ = పాంచజన్యము, శంఖములు; చక్ర = సుదర్శనము, చక్రవాకములు; కమలా = లక్ష్మీదేవిలతో, కమలములతో; అలంకృతంబు = అలంకరింపబడినది; ఐ = అయ్యి; **సంసారచక్రంబునుంబోలె** - సంసారచక్రంబునున్ = సంసారసాగరము; పోలెన్ = వలె; **ద్వంద్వసంకులపంకసంకీర్ణంబై** - ద్వంద్వ = జలచర జంటలుతో, సుఖదుఃఖాది ద్వంద్వములు ; సంకుల = కలకబారిన, వ్యాపించిన; సంకీర్ణంబు = చిక్కనిబురదగలది, మిక్కిలి చిక్కులుగలది; ఐ = అయ్యి; **యొప్పునప్పంకజాకరంబుఁబొడగని** - ఒప్పు = ఒప్పెడి; ఆ = ఆ; పంకజాకరంబున్ = మడుగును {పంకజాకరము - పంకజము (పద్మములకు) ఆకరము (నివాసము) సరోవరము}; పొడగని = కనుగొని;

8-109-మ.| **కరుణాసింధుఁడు** - కరుణాసింధుడు = దయాసముద్రుడు; శౌరి = విష్ణువు {శౌరి - శూరుని మనవడు , శ్రీకృష్ణుడు}; వారిచరమున్ = మొసలిని {వారిచరము - వారి (నీటి) చరము (జంతువు) , మొసలి}; **ఖండింపఁగాఁబంపె** - ఖండింపగన్ = సంహరించుటకు; పంపెన్ = పంపించెను; **సత్వరితాకంపితభూమిచక్రము** - సత్వరితా = మిక్కిలి వేగముచేత; ఆకంపిత = చలింపజేయబడెడి; భూమిచక్రమున్ = భూమండలముగలది; **మహోద్యద్విస్ఫులింగచ్ఛటా** - మహా = అధికముగా; ఉద్యత్ = విరజిమ్మబడిన; విస్ఫులింగ = అగ్నికణముల; ఛటా = సమూహములచే; **పరిభూతాంబరశుక్రమున్** - పరిభూత = అవమానపరచబడిన; అంబర = ఆకాశమునందలి; శుక్రమున్ = శుక్రమండలముగలది; **బహువిధబ్రహ్మాండభాండచ్ఛటాంతరనిర్వక్రముఁ** - బహువిధ = నానావిధమైన; బ్రహ్మాండభాండ = బ్రహ్మాండభాండముల; ఛటాన్ = సమూహముల; అంతర = అందంతటను; నిర్వక్రమున్ = అడ్డులేనిది; **బాలితాఖిలసుధాంధశ్చక్రముంజక్రమున్** - పాలిత = కాపాడబడిన; సుధాంధ = దేవతల {సుధాంధువులు - సుధ (అమృతము) అంధువులు (అన్నముగాగలవారు) దేవతలు}; చక్రమున్ = సమూహముగలది; చక్రమున్ = చక్రము.

8-110-వ.| ఇట్లు = ఈ విధముగ; **పంచిన** - పంచినన్ = పంపించగా.

8-111-శా.| **అంభోజాకరమధ్య** - అంభోజాకర = సరస్సు {అంభోజాకరము - అంభోజము (పద్మము)ల ఆకరము (నివాసము), సరోవరము}; మధ్య = మధ్యలోగల; నూతన = సరికొత్త; **నలిన్యాలింగనక్రీడనారంభుండైన** - నళిని = పద్మమును; ఆలింగన = కౌగలించుకొనెడి; క్రీడన్ = ఉత్సాముతో; ఆరంభుండు = సిద్ధపడుతున్నవాడు; ఐన = అయిన; వెలుంగుఱేని = సూర్యుని; చెలువారన్ = అందచందములతో; వచ్చి = వచ్చి; నీటన్ = నీటిలో; గుభుల్ = గుభుల్ యనెడి శబ్దముతో ; **గుంభద్ధ్వానముతోఁగొలంకును** - గుంభత్ = కూర్చబడిన; ధ్వానము = గట్టిశబ్దము; తోన్ = తోటి; కొలంకున్ = మడుగును; **కలంకంబొందఁగాఁజొచ్చి** - కలంకంబున్ = కల్లోలము; పొందగాన్ = అగునట్లుగా; చొచ్చి = చొరబడి; **దుష్టాంభోవర్తివసించు** - దుష్ట = చెడ్డదైన; అంభోవర్తి = జలచరము; వసించు = ఉండెడి; **చక్కటికి** - చక్కటి = చోటు; కిన్ = కు; డాయంబోయి = చేరి; **హృద్వేగమై** - హృత్ = అధికమైన, మనసువంటి; వేగము = వేగముగలది; ఐ = అయ్యి.

8-112-శా.| **భీమంబై** - భీమంబు = భయంకరమైనది; ఐ = అయ్యి; **తలఁద్రుంచి** - తలన్ = శిరస్సును; త్రుంచి = కత్తిరించి; **ప్రాణములఁబాపెంజక్రమాశుక్రియన్** - ప్రాణములన్ = ప్రాణములను; పాపెన్ = తీసెను; చక్రమున్ = విష్ణుచక్రము; ఆశు = వేగవంతమైన; క్రియన్ = విధముగ; **హేమక్ష్మాధరదేహముంజకితవన్యేభేంద్ర** - హేమక్ష్మాధర = మేరుపర్వతము వంటి {హేమక్ష్మాధరము - హేమ (బంగారు) క్ష్మాధరము (కొండ) , మేరుపర్వతము}; దేహమున్ = శరీరముగలదానిని; చకిత = భయపెట్టబడిన; వన్య = అడవి; ఇభ = ఏనుగు; ఇంద్ర = శ్రేష్ఠముల; **సందోహముంగామక్రోధనగేహమున్** - సందోహమున్ = సమూహముగలదానిని; కామ = కామము; క్రోధన = క్రోధములకు; గేహమున్ = నివాసమైనదానిని; **గరటిరక్తస్రావగాహంబు** - కరటి = ఏనుగు యొక్క; రక్త = రక్తపు; స్రావ = ధారలయందు; గాహంబున్ = మునిగినదానిని; **నిస్సీమోత్సాహము** - నిస్సీమ = అంతులేని; ఉత్సాహమున్ = ఉత్సాహముగలదానిని; **వీతదాహము** - వీత = పోయిన; దాహమున్ = ఆయాసముగలదానిని; **జయశ్రీమోహమున్** - జయ = విజయమనెడి; శ్రీ = సంపద యందు; మోహమున్ = మోహముగలదానిని; గ్రాహమున్ = మొసలిని.

8-113-వ.| ఇట్లు = ఈ విధముగ ; **నిమిషస్పర్శనంబున** - నిమిష = కనురెప్పపాటు కాలపు; స్పర్శంబునన్ = తగులుటలోనే; సుదర్శనంబు = సుదర్శనచక్రము; మకరి = మొసలి యొక్క ; **తలఁద్రుంచునవసరంబున** - తలన్ = శిరస్సును; త్రుంచు = ఖండించెడి; అవసరంబునన్ = సమయమునందు;

8-114-క.| **మకరమొకటి** - మకరము = మకరరాశి {ద్వాదశరాశులు - 1మేషము 2వృషభము 3మిథునము 4కర్కాటకము 5సింహము 6కన్య 7తుల 8వృశ్చికము 9ధనుస్సు 10మకరము 11కుంభము 12మీనము}; ఒకటి = ఒకటి; **రవిఁజొచ్చెను** - రవిన్ = సూర్యుని, జాతక చక్రములో రవి స్థానమును; చొచ్చెన్ = చేరెను; మకరము = నవనిధులలోని మకరము {నవనిధులు - 1మహాపద్మము 2పద్మము 3శంఖము 4మకరము 5కచ్ఛపము 6ముకుందము 7కుందము 8నీలము 9వరము}; మఱియొకటి = ఇంకొకటి; **ధనదుమాటున** - ధనదు = కుబేరుని {ధనదుడు - ధనమునిచ్చువాడు, దాత, కుబేరుడు}; మాటున = రక్షణలో; **డాఁగెన్** - డాగెన్ = దాగినది; **మకరాలయమునఁదిరిగెఁడు** - మకరాలయమున్ = సముద్రమునందు {మకరాలయము - మొసళ్ళకు నిలయము, సముద్రము}; తిరిగెడు = సంచరించెడి; మకరంబులు = మొసళ్ళు; కూర్మరాజు = ఆదికూర్మము; **మఱువునకరిగెన్** - మరువున్ = చాటున; కున్ = కు; అరిగెన్ = వెళ్ళెను.

8-115-మ.| **తమముంబాసిన** - తమమున్ = చీకటిని; పాసిన = విడిచిన; **రోహిణీవిభుక్రియన్** - రోహిణీవిభు = చంద్రుని {రోహిణీవిభుడు - రోహిణి (27 నక్షత్రములలోను ఒకటి) యొక్క విభుడు , చంద్రుడు}; క్రియన్ = వలె; దర్పించి = అతిశయించి; **సంసారదుఃఖము** - సంసార = సంసారమునందలి; దుఃఖమున్ = దుఃఖమును; వీడ్కొన్న = విడిచిపెట్టిన; **విరక్తచిత్తుని** - విరక్త = వైరాగ్యముచెందిన; చిత్తుని = మనసుగలవాని; గతిన్ = వలె; **గ్రాహంబు** - గ్రాహంబున్ = మొసలి యొక్క ; **పట్టూడ్చి** - పట్టున్ = పట్టును; ఊడ్చి = విడిపించుకొని; **పాదములల్లార్చి** - పాదములన్ = కాళ్ళను; అల్లార్చి = విదలించి; **కరేణుకావిభుఁడు** - కరేణుకావిభుడు = గజేంద్రుడు {కరేణుకావిభుడు - కరేణుక (ఏనుగుల) విభుడు (ప్రభువు) , గజేంద్రుడు};

**సౌందర్యంబుతోనొప్పె** - సౌందర్యంబు = అందము; తోన్ = తోటి; ఒప్పెన్ = చక్కగానుండెను; **సంభ్రమదాశాకరిణీకరోజ్ఝిత** - సంభ్రమత్ = సంతోషముకలిగిన; ఆశాకరణి = ఆడదిగ్గజముల; కర = తొండములచే; ఉజ్ఝిత = పోసిన; **సుధాంభస్స్నానవిశ్రాంతుఁడై** - సుధా = అమృతపు; అంభస్ = నీటి; స్నాన = స్నానమువలన; విశ్రాంతుడు = అలసటతీరినవాడు; ఐ = అయ్యి.

8-116-శా.| పూరించెన్ = ఊదెను; హరి = విష్ణుమూర్తి {హరి - భక్తుల హృదయములను ఆకర్షించెడి వాడు, విష్ణువు}; **పాంచజన్యముఁగృపాంభోరాశిసౌజన్యమున్** - పాంచజన్యమున్ = శంఖమును {పాంచజన్యము - విష్ణుమూర్తి యొక్క శంఖము}; కృపాంభోరాశి = దయాసముద్రమంత; సౌజన్యమున్ = మంచితనముగలదానిని; **భూరిధ్వానచలాచలీకృత మహాభూతప్రచైతన్యమున్** - భూరి = అత్యధికమైన {భూరి - సంఖ్యలలో మిక్కిలి పెద్దది, 1 తరువాత 35 సున్నాలు గలది భూరి 5 సున్నాలు ఉండెడిది లక్ష}; ధ్వాన = శబ్దముతో; చలాచలీకృత = మిక్కిలి చలింపజేయబడిన; మహాభూత = పృథ్వాదుల; ప్రచైతన్యమున్ = చేష్టలుగలదానిని; **సారోదారసితప్రభాచకితపర్జన్యాదిరాజన్యమున్** - సార = సామర్థ్యముతో; ఉదార = గొప్పదైన; సిత = తెల్లని; ప్రభా = కాంతులతో; చకిత = బెదిరిపోయెడి; పర్జన్య = మేఘముల; ఆది = మున్నగు; రాజన్యము = శ్రేష్ఠములుగలదానిని; **దూరీభూతవిపన్నదైన్యమును** - దూరీభూత = దూరముచేయబడిన; విపన్న = దీనుల; దైన్యమున్ = దీనత్వముదలదానిని; **నిర్ధూతద్విషత్సైన్యమున్** - నిర్ధూత = పారదోలబడిన; విషత్ = శత్రువుల; సైన్యమున్ = సైన్యములుగలదానిని.

8-117-మ.| మొరసెన్ = మోగినవి; **నిర్జరదుందుభుల్** - నిర్జర = దేవతల; దుందుభుల్ = భేరీలు; **జలరుహామోదంబులై** - జలరుహ = పద్మముల; ఆమోదంబులు = పరిమళములుగలవి; ఐ = అయ్యి; వాయువుల్ = గాలులు; **దిరిగెంబువ్వుల వానజల్లుఁగురిసెన్** - తిరిగెన్ = వీచెను; పువ్వుల = పూల; వాన = వానల; జల్లున్ = జల్లులు; కురిసెన్ = కురిసినవి; **దేవాంగనాలాస్యముల్** - దేవ = దేవతా; అంగనల = స్త్రీల; లాస్యముల్ = నాట్యములు; **పరఁగెన్** - పరగెన్ = ఒప్పినవి; **దిక్కులయందు** - దిక్కుల = అన్నివైపుల; అందున్ = అందు; **జీవజయశబ్దధ్వానముల్** - జీవ = సకలప్రాణుల; జయ = జయజయ యనెడి ; శబ్ద = పలుకుల; ధ్వానముల్ = చప్పుళ్ళు; **నిండె** - నిండెన్ = నిండినవి; **సాగరముప్పొంగెఁదరంగచుంబిత** - సాగరమున్ = సముద్రము; ఉప్పొంగెన్ = ఉప్పొంగినది; తరంగ = అలలచేత; చుంబిత = ముద్దాడబడిన; **నభోగంగాముఖాంభోజమై** - నభో = ఆకాశ; గంగా = గంగయొక్క; ముఖ = ముఖము యనెడి ; అంభోజము = పద్మముగలది; ఐ = అయ్యి.

8-118-క.| నిడుద = పొడవైనది; **యగు** - అగు = అయిన; **కేల** - కేలన్ = చేతితో; గజమును = ఏనుగును; **మడువున** - మడువునన్ = మడుగునుండి; **వెడలంగఁదిగిచి** - వెడలంగ = వెలువడునట్లు; తిగిచి = లాగి; **మదజలరేఖల్** - మదజల = మదజలముయొక్క; రేఖల్ = ధారలను; **దుడుచుచు** - తుడుచుచున్ = తుడుస్తూ; మెల్లన = మెల్లిగా; పుడుకుచు =

తుడుచుచు; నుడిపెన్ = పోగొట్టెను; విష్ణుండు = హరి; **దుఃఖముర్వీనాథా** - దుఃఖమున్ = దుఃఖమును; ఉర్వీనాథా = రాజా {ఉర్వీనాథుడు - ఉర్వి (భూమికి) నాథుడు (ప్రభువు) రాజు}.

8-119-క.| శ్రీహరి = నారాయణుడు; **కరసంస్పర్శను** - కర = చేతి యొక్క; సంస్పర్శను = చక్కటి స్పర్శవలన; దేహము = దేహమునందలి; **దాహంబుమాని** - దాహంబున్ = తాపము; మాని = తగ్గిపోయి; **ధృతిఁగరిణీసందోహంబుఁదాను** - ధృతిన్ = సంతోషముతో; కరిణీ = ఆడ యేనుగులు; సందోహంబున్ = సమూహమును; తాను = అతను; గజపతి = గజేంద్రుడు; **మోహనఘీంకారశబ్దములతోనొప్పెన్** - మోహన = సొంపైన; ఘీంకారముల్ = ఘీంకారముల {ఘీంకారము - ఏనుగు అరుపు}; తోన్ = తోటి; ఒప్పెన్ = ఒప్పియున్నది.

8-120-క.| **కరముల** - కరములన్ = తొండములచే; మెల్లన = మెల్లిగా; **నివురుచుఁగరమనురాగమున** - నివురుచు = సున్నితముగా రాస్తూ; కరము = అధికమైన; అనురాగమునన్ = ప్రేమతో; మెఱసి = అతిశయించి; **కలయంబడుచుంగరి** - కలయంబడుచున్ = చెర్లాడుతూ; కరి = ఏనుగు; **హరికతమునబ్రతికినఁగరపీడనమాచరించెఁగరిణుల** - హరి = విష్ణుమూర్తి; కతమునన్ = వలన; బ్రతికినన్ = బతికిబయటపడినవెనుక; కర = తొండములచే; పీడనము = తాకుట; ఆచరించెన్ = చేసినవి; కరిణుల = ఆడ యేనుగులను; మరలన్ = మళ్ళీ.

8-121-సీ.| జననాథ = రాజా {జననాథుడు - జన (మానవులకు) నాథుడు, రాజు}; **దేవలశాపవిముక్తుఁడై** - దేవల = దేవలుని (ముని); శాప = శాపమునుండి; విముక్తుడు = విడివడినవాడు; ఐ = అయ్యి; **పటుతరగ్రాహరూపంబుమాని** - పటుతర = మిక్కలిక్రూరమైన {పటు - పటుతరము - పటుతమము}; గ్రాహ = మొసలి యొక్క; రూపంబున్ = స్వరూపమును; మాని = వదలి; **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడు; **హూహూనామ** - హూహూ = హూహూ యనెడి ; నామ = పేరుగల; **గంధర్వుఁడప్పుడు** - గంధర్వుడు = గంధర్వుడు; అప్పుడు = ఆ సమయములో; తన = తన యొక్క; తొంటి = పూర్వపు; నిర్మల = నిర్మలమైన; **తనువుఁదాల్చి** - తనువున్ = దేహమును; తాల్చి = ధరించి; **హరికినవ్యయునకునతిభక్తితో** - హరి = విష్ణుమూర్తి; కిన్ = కి; అవ్యయున్ = విష్ణుమూర్తి {అవ్యయుడు - నాశములేనివాడు, విష్ణువు}; కున్ = కి; అతి = మిక్కలి; భక్తి = భక్తి; తోన్ = తోటి; మ్రొక్కి = నమస్కరించి; తవిలి = పూని; కీర్తించి = స్తోత్రములచేసి; **గీతములు** - గీతములున్ = పాటలు; పాడి = పాడి; **యా** - ఆ = ఆ; **దేవు** - దేవున్ = భగవంతుని; **కృపనొంది** - కృపన్ = కరుణ; ఒంది = పొంది; **యందంద** - అందంద = మరలమరల; **మఱియును** - మఱియునున్ = ఇంకను; **వినతశిరస్కుఁడై** - వినత = మిక్కిలివంచిన; శిరస్కుడు = తలగలవాడు; ఐ = అయ్యి; **వేడ్కతోడ** - వేడ్క = వేడుక; తోడన్ = తోటి.

8-121.1-ఆ.| **దళితపాపుఁడగుచుదనలోకమునకేగెనపుడు** - దళిత = పోగొట్టబడిన; పాపుడు = పాపముగలవాడు; అగుచున్ = అగుచు; తన = తన యొక్క; లోకమున్ = లోకమున; కున్ = కు; ఏగెన్ = వెళ్ళిపోయెను; అపుడు = అంతట; శౌరి = నారాయణుడు; **కేలనంటి** - కేలన్ = చేతితో; అంటి = ముట్టుకొని; **తడవ** - తడవన్ = నివురుటచే;

హస్తిలోకనాథుఁడజ్ఞానరహితుఁడై - హస్తిలోకనాథుడు = గజేంద్రుడు {హస్తిలోకనాథుడు - ఏనుగుల సమూహమునకు పతి, గజేంద్రుడు}; అజ్ఞాన = అజ్ఞానము; రహితుండు = తొలగినవాడు; ఐ = అయ్యి; విష్ణురూపుఁడగుచు - విష్ణు = విష్ణుమూర్తి యొక్క; రూపుడు = సారూప్యముపొందినవాడు; అగుచున్ = అగుచు; వెలుఁగుచుండె - వెలుగుచుండె = ప్రకాశించుచుండెను.

8-122-మ.| అవనీనాథ = రాజా; గజేంద్రుఁడా - గజేంద్రుడు = గజేంద్రుడు; ఆ = ఆ; మకరితోనాలంబుఁగావించె - మకరి = మొసలి; తోన్ = తోటి; ఆలంబున్ = యుద్ధమును; కావించె = చేసెను; మున్ = పూర్వము; ద్రవిళాధీశుఁడతండు - ద్రవిళ = ద్రవిడదేశపు; అధీశుడు = ప్రభువు; అతండు = అతడు; పుణ్యతముఁడింద్రద్యుమ్ననాముండు - పుణ్యతముడు = అత్యంతధికమైనపుణ్యుడు; ఇంద్రద్యుమ్న = ఇంద్రద్యుమ్నుడు యనెడి; నాముండు = పేరుగలవాడు; వైష్ణవముఖ్యుండు - వైష్ణవ = విష్ణుభక్తులలో; ముఖ్యుండు = ముఖ్యమైనవాడు; గృహీతమౌన - గృహీత = స్వీకరించిన; మౌన = మౌనవ్రత; నియతిన్ = నియమముతో; సర్వాత్ము - సర్వాత్మున్ = హరిని {సర్వాత్ముడు - సర్వము తనరూపమే యైనవాడు, విష్ణువు}; నారాయణున్ = హరిని {నారాయణుడు - సారూప్యముక్తికి స్థానమైనవాడు , విష్ణువు}; సవిశేషంబుగఁబూజచేసెను - సవిశేషంబుగన్ = విశిష్టతలతోకూడినట్లుగ; పూజ = పూజలు; చేసెను = చేసెను; మహాశైలాగ్రభాగంబునన్ - మహా = గొప్ప; శైల = పర్వతము; అగ్ర = పై; భాగంబునన్ = ప్రదేశమునందు.

8-123-మ.| ఒకనాఁడానృపుఁడచ్యుతున్ - ఒక = ఒక; నాడున్ = దినమున; ఆ = ఆ; నృపుడు = రాజు {నృపుడు - నృ (నరులను) పతి, రాజు}; అచ్యుతున్ = నారాయణుని {అచ్యుతుడు - తన పదవినుండి భ్రంశము పొందని వాడు , విష్ణువు}; మనసులోనూహించుచున్ - మనసు = మనస్సు; లోన్ = అందు; ఊహించుచున్ = భావించుకొనుచు; మౌనియై - మౌని = మౌనముధరించినవాడు; ఐ = అయ్యి; యకలంకస్థితినున్నచోఁగలశజుండచ్చోటికిన్ - అకలంక = ఏకాగ్రచిత్తముగల; స్థితిన్ = స్థితిలో; ఉన్నచోన్ = ఉన్నసమయమునందు; కలశజుండు = అగస్త్యముని {కలశజుడు - కలశమునందు జుడు (పుట్టినవాడు), అగస్త్యుడు}; ఆ = ఆ; చోటి = ప్రదేశమున; కిన్ = కు; వచ్చి = వచ్చి; లేవక = లేవకుండగ; పూజింపక - పూజింపకన్ = గౌరవించకుండగ; యున్న - ఉన్న = ఉన్నట్టి; మౌనిఁగని - మౌనిన్ = మౌనముధరించినవానిని; కని = చూసి; నవ్యక్రోధుఁడై - నవ్య = వెంటనే పుట్టిన; క్రోధుడు = కోపముగలవాడు; ఐ = అయ్యి; మూఢ = మూర్ఖుడా; లుబ్ధ - లుబ్ధ = లోభి, అనాగరికుడ; కరీంద్రోత్తమయోనిఁబుట్టుమని - కరీంద్రము = మదగజములలో; ఉత్తమ = ఉత్తమమైన; యోనిన్ = గర్భమున; పుట్టుము = జన్మించుము; అని = అని; శాపంబిచ్చె - శాపంబున్ = శాపమును; ఇచ్చెన్ = ఇచ్చెను; భూవల్లభా = రాజా {భూవల్లభుడు - భూ (భూమికి) వల్లభుడు (పతి) రాజు}.

8-124-క.| మునిపతినవమానించిన - ముని = మునులలో; పతిన్ = ప్రభువుని; అవమానించిన = అవమానించినట్టి; ఘనుఁడింద్రద్యుమ్నవిభుఁడుఁగౌంజరయోనిం - ఘనుడు = గొప్పవాడు; ఇంద్రద్యుమ్న = ఇంద్రద్యుమ్నుడు యనెడి ; విభుడు = రాజు; కౌంజర = ఏనుగుయొక్క; యోనిన్ = గర్భమున; జననంబందెను - జననంబున్ = జన్మమును;

అందెను = పొందెను; విప్రులఁగని - విప్రులన్ = బ్రహ్మణులను; కని = చూసి; యవమానింపఁదగదు - అవమానింపన్ = అవమానించుట; తగదు = తగినపనికాదు; ఘనపుణ్యులకున్ - ఘన = గొప్ప; పుణ్యులకున్ = పుణ్యవంతులకైనను.

8-125-క.| కరినాథుఁడయ్యెనాతఁడు - కరినాథుడు = గజేంద్రుడు; అయ్యెన్ = అయ్యెను; ఆతడు = అతడు; కరులైరి - కరులు = ఏనుగులు; ఐరి = అయ్యారు; భటాదులెల్ల - భట = భటులు; ఆదులు = మున్నగువారు; ఎల్లన్ = అందరును; గజముగనయ్యున్ - గజముగన్ = గజమువలె; అయ్యున్ = అయినప్పటుకిని; హరిచరణసేవకతమునఁగరివరునకునధిక - హరి = నారాయణుని; చరణ = పాదముల; సేవ = సేవించుట; కతమునన్ = కారణముచేత; కరి = ఏనుగు; వరున్ = ఉత్తమున; కున్ = కు; అధిక = గొప్ప; ముక్తిఁగలిగె - ముక్తి = ముక్తి; కలిగెన్ = కలిగినది; మహాత్మా = గొప్పవాడ.

8-126-ఆ.| కర్మతంత్రుఁడగుచుఁగమలాక్షుఁగొల్చుచునుభయ - కర్మ = చేసినకర్మలచే; తంత్రుడు = నడుపబడువాడు; అగుచున్ = అగుచు; కమలాక్షున్ = నారాయణుని; కొల్చుచున్ = సేవించుచు; ఉభయ = ఈ రెండు కార్యములు; నియతవృత్తినుండెనేనిఁజెడునుగర్మమెల్ల - నియత = నియమబద్ధమైన; వృత్తిని = విధముగ; ఉండెను = ఉన్నట్లు; ఏని = అయితే; చెడున్ = నశించును; కర్మము = కర్మఫలము; ఎల్లన్ = సమస్తమును; శిథిలమై - శిథిలము = కరిగిపోయినది; ఐ = అయ్యి; మెల్లన = మెల్లగా; ప్రభలమైన = శక్తివంతమైన; విష్ణుభక్తి - విష్ణు = విష్ణువు యందలి; భక్తి = భక్తి; చెడదు = నశించదు.

8-127-క.| చెడుఁగరులు - చెడున్ = నశించును; కరులు = ఏనుగులు; హరులు = గుర్రములు; ధనములుఁజెడుదురు - ధనములున్ = సంపదలు; చెడుదురు = చెడిపోవుదురు; నిజసతులు - నిజ = తన యొక్క ; సతులు = భార్యలు; సుతులుఁజెడు - సుతులున్ = పుత్రులు; చెడున్ = చెడిపోవును; చెనఁటులకుంజెడక - చెనటుల్ = దుర్జనుల; కున్ = కు; చెడక = చెడిపోవక; మనునట్టిగుణులకుఁజెడని - మను = జీవించెడి; అట్టి = అటువంటి; గుణుల్ = గుణవంతుల; కున్ = కు; చెడని = చెడిపోని; పదార్థములు = వస్తుతతి; విష్ణుసేవానిరతుల్ - విష్ణు = నారాయణుని; సేవా = కొలిచెడి; నిరతుల్ = అభిలాషలు, ఆసక్తి.

8-128-వ.| అప్పుడు = ఆ సమయములో; జగజ్జనకుండగునప్పరమేశ్వరుండు - జగత్ = భువనములకు; జనకుండు = సృష్టించినవాడు; అగు = అయిన; ఆ = ఆ; పరమేశ్వరుండు = విష్ణుమూర్తి; దరహసితముఖకమల - దరహసిత = చిరునవ్వుగల; ముఖ = ముఖము యనెడి; కమల = పద్మముగలది; యగునక్కమలకిట్లనియె - అగు = ఐన; ఆ = ఆ; కమల = లక్ష్మీదేవి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

8-129-క.| బాలా = పిల్లా; నా = నా; వెనువెంటను = కూడా; హేలన్ = విలాసముగా; వినువీథినుండి - వినువీథిన్ = ఆకాశమార్గమున; నుండి = నుండి; యేతెంచుచు - ఏతెంచుచున్ = వచ్చుచు; నీ = నీ యొక్క ;

**చేలాంచలంబుఁబట్టుటకాలోనేమంటి** - చేలాంచలమున్ = పమిటకొంగును; పట్టుట = పట్టుకొనుట; కున్ = కు; ఆలోన్ = దానివిషయమై; ఏమి = ఏమి; అంటి = అనుకొంటివి; **నన్నునంభోజముఖీ** - నన్నున్ = నన్ను; అంభోజముఖీ = లక్ష్మీదేవి.

8-130-క.| **ఎఱుఁగుదు** - ఎఱుగుదున్ = తెలియుదు; తెఱవా = మగువా; **యెప్పుడు** - ఎప్పుడున్ = ఎప్పుడును; మఱవను = మరచిపోను; సకలంబు = సమస్తమును; **నన్ను** - నన్నున్ = నన్ను; మఱచిన = మరచిపోయిన; **యెడలన్** - ఎడలన్ = సమయములలో; **మఱతునని** - మఱతున్ = మరచిపోదును; అని = అని; **యెఱిఁగి** - ఎఱిగి = తెలిసి; **మొఱఁగక** - మొఱగక = ప్రార్థించకుండా; మఱవక = మరచిపోకుండగ; మొఱ = మొరపెట్టుకొనుట; **యిడిరయేని** - ఇడిరి = చేసినట్లు; ఏని = అయితే; మఱి = మరి; **యన్యములన్** - అన్యములన్ = ఇతరములను.

8-131-వ.| అని = అని; **పలికినరవిందమందిర** - పలికిన = అనిన; అరవింద = పద్మములందు; మందిర = నివాసముగలది; **యగునయ్యందిరాదేవి** - అగు = అయిన; ఆ = ఆ; ఇందిరాదేవి = లక్ష్మీదేవి; మందస్మిత = చిరునవ్వు యనెడి; **చంద్రికాసుందరవదనారవింద** - చంద్రికా = వెన్నెలచే; సుందర = అందమైన; వదన = ముఖము యనెడి ; అరవింద = పద్మముగలది; **యగుచు** - అగుచున్ = అగుచు; **ముకుందునకిట్లనియె** - ముకుందున్ = నారాయణుని {ముకుందుడు - మోక్షమును ఇచ్చువాడు, విష్ణువు}; కున్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

8-132-క.| దేవా = ప్రభూ; **దేవరయడుగులు** - దేవర = ప్రభవు యొక్క ; అడుగులు = పాదములను; **భావంబున** - భావంబునన్ = చిత్తమునందు; నిలిపి = ఉంచుకొని; కొలచు = సేవించెడి; పని = పని; నా = నా యొక్క; **పనిగాకో** - పని = బాధ్యత; కాకన్ = అయ్యుండగా; ఓ = ఓ; వల్లభ = స్వామీ; **యేమనియెద** - ఏమి = ఏమి; అనియెద = చెప్పను; నీ = నీ; **వెంట** - వెంటన్ = కూడా; **వచ్చుచుంటి** - వచ్చుచున్ = వస్తూ; ఉంటి = ఉంటిని; నిఖిలాధిపతీ = హరీ {నిఖిలాధిపతి - నిఖిల (సమస్తమునకు) అధిపతి (ప్రభువు), విష్ణువు}.

8-133-క.| దీనుల = దీనుల; **కుయ్యాలింపను** - కుయ్యి = మొర; ఆలింపను = వినుటకు; **దీనుల** - దీనులన్ = దీనులను; **రక్షింప** - రక్షింపన్ = కాపాడుటకు; మేలు = మంచి; **దీవనఁబొందన్** - దీవెనన్ = దీవనలను; పొందన్ = అందుకొనుటకు; **దీనావన** - దీన = దీనులను; అవన = కాపాడువాడ; **నీకొప్పును** - నీ = నీ; కున్ = కు; ఒప్పున్ = తగియున్నవి; **దీనపరాధీన** - దీన = దీనులకు; పరాధీన = వశమైనవాడ; దేవదేవ = హరి; మహేశ = హరి.

8-134-వ.| అని = అని; **మఱియును** - మఱియునున్ = ఇంకను; **సముచితసంభాషణంబులనంకించుచున్న** - సమ = చక్కగా; ఉచిత = తగిన; సంభాషణంబులన్ = పలుకులతో; అంకించుకొన్న = స్తుతించుతున్న; **యప్పరమ వైష్ణవీరత్నంబును** - ఆ = ఆ; పరమ = అత్యుత్తమ; వైష్ణవీ = విష్ణుభక్తులలో; రత్నంబును = రత్నమువంటియామెను; సాదర = ఆదరపూర్వకముగా; సరస = ఇంపైన; సల్లాప = మంచిమాటలతో; **మందహాసపూర్వకంబుగా**

నాలింగనంబుగావించి - మందహాస = చిరునవ్వుతో; పూర్వకంబుగాన్ = కూడినదిగా; ఆలింగనంబు = కౌగలించుకొనుట; కావించి = చేసి; సపరివారుండై - సపరివారుండు = సేవకులతోకూడినవాడు; ఐ = అయ్యి; గరుడ = గరుడులు; గంధర్వ = గంధర్వులు; సిద్ధ = సిద్ధులు; విబుధగణజేగీయమానుండై - విబుధ = దేవతా; గణ = సమూహములచే; జేగీయమానుండు = స్తుతింపబడుతున్నవాడు; ఐ = అయ్యి; గరుడారూఢుండగుచు - గరుడ = గరుత్మంతుని; ఆరూఢుండు = ఎక్కినవాడు; అగుచున్ = అగుచు; హరి = నారాయణుడు; నిజసదనంబునకుంజనియెనని - నిజ = తన యొక్క ; సదనంబు = నివాసమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళను; అని = అని; చెప్పి = చెప్పి; శుకయోగీంద్రుండిట్లనియె - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రుండు = ఇంద్రునివంటివాడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

8-135-సీ.| నరనాథ = రాజా {నరనాథుడు - నరులకు పతి, విష్ణువు}; నీకును - నీ = నీ; కునున్ = కు; నాచేత - నా = నా; చేతన్ = వలన; వివరింపఁబడిన - వివరింపబడిన = వివరముగా తెలుపబడిన; యీ - ఈ = ఈ; కృష్ణానుభావమైన - కృష్ణ = శ్రీకృష్ణుని యొక్క ; అనుభావమున్ = ప్రభావముతెలుపునది; ఐన = అయిన; గజరాజమోక్షణకథ - గజరాజ = గజేంద్రుని; మోక్షణ = మోక్షము యనెడి ; కథ = కథను; వినువారికి - విను = వినెడి; వారి = వారి; కిన్ = కి; యశములిచ్చునుగల్మషపాపహంబు - యశములున్ = కీర్తులను; ఇచ్చునున్ = ఇచ్చును; కల్మష = పాపములను; అపహంబున్ = పరిహరించును; దుస్స్వప్ననాశంబు - దుస్వప్న = చెడ్డకలలను; నాశంబున్ = తొలగించును; దుఃఖసంహారంబుఁబ్రొద్దున - దుఃఖ = దుఃఖమును; సంహారంబున్ = నాశనముచేయును; ప్రొద్దున = ఉదయమే; మేల్కాంచి = నిద్రలేచి; పూతవృత్తి - పూత = పవిత్రమైన; వృత్తిన్ = విధముగ; నిత్యంబుఁబఠియించు - నిత్యంబున్ = ప్రతిదినము; పఠియించు = చదివెడి; నిర్మలాత్ముకులైన - నిర్మల = నిర్మలమైన; ఆత్మకులు = మనసులుగలవారు; ఐన = అయిన; విప్రులకును - విప్రుల్ = బ్రాహ్మణుల; కునున్ = కు; బహువిభవమమరు - బహు = అనేకమైన; విభవము = వైభవములు; అమరున్ = సమకూర్చును.

8-135.1-తే.| సంపదలుగల్గుఁబీడలు - సంపదలున్ = సంపదలుకూడ; కల్గున్ = కలుగును; పీడలు = ఆపదలు; శాంతిఁబొందు - శాంతిన్ = సమసిపోవుట; పొందున్ = కలుగును; సుఖము - సుఖమున్ = సౌఖ్యములును; సిద్ధించు - సిద్ధించున్ = కలుగును; వర్ధిల్లు - వర్ధిల్లున్ = వృద్ధిచెందును; శోభనములు = శుభములు; మోక్షమఱచేతిదై - మోక్షమున్ = ముక్తికూడ; అఱచేతిది = మిక్కిలిసులువైనది; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; ముదము = సంతోషము; చేరుననుచు - చేరున్ = సమకూరును; అనుచున్ = అని; విష్ణుండు = హరి; ప్రీతుఁడై - ప్రీతుండు = సంతుష్టుండు; ఐ = అయ్యి; యానతిచ్చె - ఆనతిచ్చెన్ = సెలవిచ్చెను.

8-136-వ.| అని = అని; మఱియునప్పరమేశ్వరుండిట్లని - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; పరమేశ్వరుండు = విష్ణుమూర్తి; ఇట్లు = ఈ విధముగా; అని = చెప్పి; యానతిచ్చె - ఆనతిచ్చెన్ = సెలవిచ్చెను; ఎవ్వరేనినపరరాత్రాంతంబున - ఎవ్వరు = ఎవరు; ఏనిన్ = అయినను; అపరరాత్రాంతంబున = తెల్లవారురుఝామునసే; మేల్కాంచి = నిద్రలేచి;

**సమాహితమనస్కులయి** - సమాహిత = ప్రశాంతమైన; మనస్కులు = మనసుగలవారు; ఐ = అయ్యి; **నన్నును** - నన్నున్ = నన్ను; **నిన్నునునీ** - నిన్నున్ = నిన్ను; ఈ = ఈ; సరోవరంబును = మడుగును; శ్వేతద్వీపంబును = శ్వేతద్వీపమును; **నాకుంబ్రియంబైన** - నా = నా; కున్ = కు; ప్రియంబున్ = ఇష్టమైనది; ఐన = అయిన; సుధాసాగరంబును = పాలసముద్రమును; **హేమనగంబునునిగ్గిరికందరకాననంబులను** - హేమనగంబును = మేరుపర్వతమును; ఈ = ఈ; గిరి = పర్వతము యొక్క; కందర = గుహలను; కాననంబులును = అడవులను; వేత్ర = ఫేము; కీచక = బొంగువెదురు; వేణు = వెదురు; **లతాగుల్మ** - లతా = లతలు; గుల్మ = పొదలు; సురపాదపంబులను = కల్పవృక్షములను; **నేనును** - నేనునున్ = నేను; **బ్రహ్మయు** - బ్రహ్మయున్ = బ్రహ్మదేవుడు; ఫాలలోచనుండును = పరమశివుడు; **నివసించియుండునక్కొండ** - నివసించి = నివాసము; ఉండు = ఉండెడి; ఆ = ఆ; కొండ = పర్వతము యొక్క ; **శిఖరంబులనుగౌమోదకీ** - శిఖరంబులను = శిఖరములను; కౌమోదకీ = కౌమోదకీ గదను; కౌస్తుభ = కౌస్తుభ మణిని; సుదర్శన = సుదర్శన చక్రమును ; పాంచజన్యంబులను = పాంచజన్య శంఖమును ; శ్రీదేవిని = లక్ష్మీదేవిని; శేష = ఆదిశేషుని; గరుడ = గరుత్మంతుని; **వాసుకి** - వాసుకిన్ = వాసుకిని; ప్రహ్లాద = ప్రహ్లాదుని; నారదులను = నారదుని; మత్స్య = మత్స్య; కూర్మ = కూర్మ; **వరాహాద్యవతారంబులనుదదవతారకృత** - వరాహ = వరాహ; ఆది = మొదలగు; అవతారంబులను = అవతారములను; తత్ = ఆయా; అవతార = అవతారములలో; కృత = చేసినట్టి; కార్యంబులను = పనులను; **సూర్యసోమపావకులనుబ్రణవంబును** - సూర్య = సూర్యుని; సోమ = చంద్రుని; పావకులను = అగ్నిదేవుని; ప్రణవంబును = ఓంకారమును; **ధర్మతపస్సత్యంబులను** - ధర్మ = ధర్మమును; తపస్ = తపస్సును; సత్యంబులను = సత్యములను; వేదంబును = వేదములను; వేదాంగంబులను = వేదాందములను; శాస్త్రంబులను = శాస్త్రములను; గో = గోవులను; భూసుర = బ్రాహ్మణుల; సాధు = సాధువులను; పతివ్రతా = పతివ్రతలైన; **జనంబులనుజంద్రకాశ్యపజాయా** - జనంబులను = వారిని; చంద్ర = చంద్రుని; కాశ్యప = కాశ్యపుని; జాయా = భార్యల; సముదయంబును = సమూహములను; గౌరీ = గౌరీ; గంగా = గంగా; సరస్వతీ = సరస్వతీ; కాళిందీ = కాళిందీ; సునందా = సునందా; **ప్రముఖపుణ్యతరంగిణీ** - ప్రముఖ = మున్నగు; పుణ్య = పుణ్య; తరంగిణీ = నదుల; **నిచయంబునునమరులను నమరతరువులను నైరావతంబును నమృతంబును** - నిచయంబును = సమూహమును; అమరులను = దేవతలను; అమరతరువులను = దేవతావృక్షములను; ఐరావతంబును = ఐరావతమును; అమృతంబును = అమృతమును; ధ్రువుని = ధృవుని; **బ్రహ్మర్షినివహంబునుబుణ్యశ్లోకులైన** - బ్రహ్మర్షి = బ్రహ్మర్షుల; నివహంబును = సమూహమును; పుణ్య = పుణ్యులచే; శ్లోకులు = కీర్తించబడిన; ఐన = అయిన; మానవులను = నరులను; **సమాహితచిత్తులై** - సమాహిత = ప్రశాంతమైన; చిత్తులు = మనసుగలవారు; ఐ = అయ్యి; తలంచు = తలచెడి; **వారలకుఁబ్రాణావసానకాలంబున** - వారల = వారల; కున్ = కు; ప్రాణావసాన = చనిపోవు; కాలంబునన్ = సమయములో; **మదీయంబగు** - మదీయంబు = నాది; అగు = ఐన; **విమలగతినిత్తునని** - విమల = నిర్మలమైన; గతిన్ = పదమును; ఇత్తును = ఇచ్చెదను; అని = అని; హృషీకేశుండు = విష్ణుమూర్తి {హృషీకేశుడు - హృషీకముల (ఇంద్రియముల) కు ఈశుడు (ప్రభువు) , విష్ణువు}; నిర్దేశించి = నిర్ణయించి; **శంఖంబు** - శంఖంబున్ = శంఖమును; పూరించి = ఊది; **సకలామర** - సకల = సర్వ; అమర = దేవతచేత;

వందితచరణారవిందుఁడై - వందిత = నమస్కరింపబడిన; చరణ = పాదములనెడి; అరవిందుడు = పద్మములుగలవాడు; ఐ = అయ్యి; విహగపరివృఢవాహనుండై - విహగపరివృఢ = గరుత్మంతుని {విహగపరివృఢుడు - విహగ (ఆకాశమున విహరించునవానికి అనగా పక్షులకు) పరివృఢుడు (ప్రభువు) గరుత్మంతుడు}; వాహనుండు = అధిరోహించినవాడు; ఐ = అయ్యి; వేంచేసె - వేంచేసెన్ = పయనించెను; విబుధానీకంబు - విబుధ = దేవతల; అనీకంబు = సమూహము; సంతోషించెనని - సంతోషించెను = సంతోషించెను; అని = అని; చెప్పి = చెప్పి; శుకుండు = శుకుడు; రాజునకిట్లనియె - రాజున్ = రాజున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

8-137-క.| గజరాజమోక్షణంబును - గజరాజ = గజేంద్రుని; మోక్షణంబును = మోక్షమును; నిజముగఁబఠియించునట్టి - నిజముగ = సత్యముగ; పఠియించు = చదివెడి; అట్టి = అటువంటి; నియతాత్ములకున్ - నియత = నియమపాలనగల; ఆత్మల్ = వారి; కున్ = కి; గజరాజవరదుఁడిచ్చును - గజరాజ = గజేంద్రునికి; వరదుడు = వరములనిచ్చినవాడు; ఇచ్చును = ఇచ్చును; గజ = ఏనుగులను; తురగ = గుర్రములను; స్యందనములుఁగైవల్యంబున్ - స్యందనములున్ = రథములను; కైవల్యంబున్ = మోక్షమును {కైవల్యము - కేవలము తానే హరియగుట మోక్షము}.

8-138-క.| తామసుతమ్ముఁడు - తామసు = తామసుని {తామసుడు - నాలుగవ మనువు}; తమ్ముడు = చిన్నసోదరుడు; రైవత = రైవతుడు అనెడి; నామకుఁడై - నామకుడు = పేరుగలవాడు; ఐ = అయ్యి; వెలసె - వెలసెన్ = అవతరించెను; మనువు = మునువు; నలువురమీదన్ = ఐదవవానిగ; భూమికిఁబ్రతివింధ్యార్జున - భూమి = భూలోకమున; కిన్ = కు; ప్రతివింధ్య = ప్రతివింధ్యుడు; అర్జున = అర్జునుడు; నామాదులు - నామ = పేరుగలవాడు; ఆదులు = మున్నగువారు; నృపులు = రాజులు; మనువు = మనువు యొక్క; నందనులు = పుత్రులు; నృపా = రాజా.

8-139-సీ.| మునులు = సప్తర్షులు; హిరణ్యరోముఁడునూర్ధ్వబాహుండు - హిరణ్యరోముడున్ = హిరణ్యరోముడు; ఊర్ధ్వబాహుండు = ఊర్ధ్వబాహుడు; వేదశీర్షుండను - వేదశీర్షుండు = వేదశీర్షుడు; అను = అనెడి; వీరు = వారు; మొదలునమరులు - మొదలు = ముఖ్య; అమరులు = దేవతలు; భూతరయాదులు - భూత = భూతుడు; రయ = రయుడు; ఆదులు = మొదలగువారు; శుభ్రుని = శుభ్రుని యొక్క; పత్ని = భార్య; వికుంఠాఖ్య - వికుంఠ = వికుంఠుడు యనెడి; ఆఖ్య = పేరుగలయామె; పరమసాధ్వి - పరమ = అత్యుత్తమ; సాధ్వి = పతివ్రత; యా - ఆ = ఆ; యిద్దఱకుఁబుత్రుఁడై - ఇద్దఱ = ఇద్దరి (2); కున్ = కి; పుత్రుడు = కుమారుడు; ఐ = అయ్యి; తన = తన యొక్క; కళలతో - కళల్ = అంశల; తోన్ = తోటి; వైకుంఠుఁడనఁబుట్టి - వైకుంఠుడు = వైకుంఠుడు; అనన్ = అనబడుతూ; పుట్టి = పుట్టి; వారిజాక్షుడవనిపై - వారిజాక్షుడు = హరి {వారిజాక్షుడు - వారిజము (పద్మమువంటి) అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; అవని = భూమండలము; పైన్ = మీద; వైకుంఠమనియెడి - వైకుంఠము = వైకుంఠము; అనియెడి = అనెడి; లోకంబుఁగల్పించెనెల్ల - లోకంబున్ = లోకమును; కల్పించెన్ = ఏర్పరచెను; ఎల్ల = అన్ని; లోకములు - లోకములున్ = లోకములును; మ్రొక్క - మ్రొక్కన్ = కొలుచుచుండగ.

8-139.1-తే.| రమ = లక్ష్మీదేవి; **యెదుర్కోలు** - ఎదుర్కోలు = వివాహమున; చేకొనె = స్వీకరించెను; రాజముఖ్య = రాజులలో ముఖ్యుడ; **తదనుభావంబు** - తత్ = అతని; అనుభావంబున్ = ప్రభావములను; **గుణములుఁదలఁపఁదరమె** - గుణములున్ = గుణములను; తలపన్ = భావించుట; తరమె = సాధ్యమా, కాదు; **యీా** - ఈ = ఈ; **ధరారేణుపటలంబునెఱుఁగవచ్చుఁగాని** - ధరా = భూమండలమునందలి; రేణు = ఇసుక; పటలంబున్ = సమూహమును; ఎఱుగవచ్చు = తెలిసికొనవచ్చు; కాని = కాని; **రాదయ్య** - రాదు = సాధ్యముకాదు; అయ్య = బాబు; **హరిగుణగణము** - హరి = వైకుంఠుని; గుణ = గుణములు; గణమున్ = అన్నిటి; సంఖ్య = లెక్క.

8-140-వ.| తదనంతరంబ = తరువాత.

8-141-సీ.| **చక్షుస్తనూజుండు** - చక్షుస్ = చక్షుస్సు యొక్క; తనూజుండు = పుత్రుడు; **చాక్షుషుండను** - చాక్షుసుండు = చాక్షుషుడు; అను = అనెడి; **వీరుఁడాఱవ** - వీరుడు = శ్రేష్ఠుడు; ఆఱవ = ఆరో (6); **మనువయ్యెనవనినాథ** - మనువు = మనువు; అయ్యెన్ = అయ్యెను; అవనినాథ = రాజ; భూమీశ్వరులు = రాజులు; పురుః = పురువు; పురుష = పురుషుడు; **సుద్యుమ్నాదులాతని** - సుద్యుమ్న = సుద్యుమ్నుడు; ఆదులు = మొదలగువారు; ఆతని = అతని యొక్క ; **నందనులమరవిభుఁడు** - నందనులు = పుత్రులు; అమరవిభుడు = ఇంద్రుడు; **మంత్రద్యుమాఖ్యుఁడమర్త్యులాప్యాదికులాహవిష్మద్వీరకాది** - మంత్రద్యుమ్న = మంత్రద్యుమ్నుడు అను; ఆఖ్యుడు = పేరుగలవాడు; అమర్త్యులు = దేవతలు; ఆప్య = ఆప్యాయుడు; ఆదికులు = మొదలైనవారు; ఆ = ఆ; హవిష్మత్ = హవిష్మంతుడు; వీరక = వీరకుడు; ఆది = మున్నగు; ఘనులు = గొప్పవారు; **మునులందు** - మునులు = సప్తర్షులు; **విభుఁడు** - విభుడు = విష్ణుమూర్తి; **సంభూతికి** - సంభూతి = సంభూతి; కిన్ = కి; **వైరాజునకుఁబుట్టి** - వైరాజున్ = వైరాజున; కున్ = కు; పుట్టి = పుట్టి; **యజితుండు** - అజితుండు = అజితుడు; **నాఁగనొప్పెనతఁడు** - నాగ = అనగా; ఒప్పెన్ = ఒప్పియుండెను; అతడు = అతడు.

8-141.1-ఆ.| **కాఁడె** - కాడె = కాదా; **కూర్మమై** - కూర్మము = కూర్మావతారుడు; ఐ = అయ్యి; **మందరాద్రినినుదధి** - మందర = మందర యనెడి; అద్రిని = పర్వతమును; ఉదధి = సముద్ర; **జలములోననుండి** - జలము = నీటి; లోనన్ = లోపల; ఉండి = ఉండి; **మోచెనతఁడు** - మోచెన్ = మోసెను; అతడు = అతడు; చువ్వె = సుమా; **దివిజులర్థింపనమృతాబ్ధిఁద్రచ్చి** - దివిజులు = దేవతలు; అర్థింపన్ = కోరగా; అమృతాబ్ధిన్ = పాలసముద్రమును; త్రచ్చి = చిలికి; **యిచ్చెనా** - ఇచ్చెన్ = ఇచ్చెను; ఆ = ఆ; **సుధారసంబు** - సుధారసంబున్ = అమృతమును.

8-142-వ.| అని = అని; **పలికినంబరీక్షిన్నరేంద్రుండు** - పలికినన్ = చెప్పగా; పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రుండు = రాజు; **మునీంద్రునకిట్లనియె** - ముని = మునులలో; ఇంద్రున్ = ఇంద్రుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

8-143-మ.| విను = వినుము; మున్నేటికిఁద్రచ్చె - మున్ను = పూర్వము; ఏటికిన్ = ఎందులకు; త్రచ్చెన్ = చిలికిరి; పాలకడలిన్ = పాలసముద్రమును; విష్ణుండు = నారాయణుడు; కూర్మాకృతిన్ - కూర్మ = కూర్మము; ఆకృతిన్ = రూపముతో; వనధింబొచ్చి - వనధిన్ = సముద్రమునందు; చొచ్చి = దూరి; యదెట్లు - అది = దానిని; ఎట్లు = ఏ విధముగ; మోచెబలుకవ్వంబైన - మోచెన్ = మోసెను; పలు = పెద్ద; కవ్వంబున్ = కవ్వము; ఐన = అయిన; శైలంబు - శైలంబున్ = పర్వతమును; దేవ = దేవతల; నికాయంబమృతంబునెట్లు - నికాయంబు = సమూహము; అమృతంబున్ = అమృతమును; ఎట్లు = ఏ విధముగ; పడసెన్ = పొందెను; వారశిసేమేమి - వారాశిన్ = సముద్రమునందు {వారాశి - వారి (నీటి) రాశి, సముద్రము}; ఏమేమి = ఏ ఏ; సంజనితంబయ్యె - సంజనితంబు = పుట్టినవి; అయ్యెన్ = అయినవి; మునీంద్ర - ముని = మునులలో; ఇంద్రా = ఉత్తముడా; చోద్యముగదా - చోద్యము = ఆశ్చర్యకరము; కదా = కదా; సర్వంబుఁజెప్పంగదే - సర్వంబున్ = సమస్తమును; చెప్పంగదే = చెప్పుము.

8-144-క.| అప్పటినుండి = ఇప్పటివరకు; బుధోత్తమ - బుధ = జ్ఞానులలో; ఉత్తమ = ఉత్తముడా; చెప్పెడు = చెప్పుతున్న; భగవత్కథా - భగవత్ = భగవంతుని; కథా = వృత్తాంతముల; విశేషంబులు - విశేషంబులున్ = విశేషములవలన; నాకెప్పుడుఁదనవి - నా = నా; కున్ = కు; ఎప్పుడు = ఎప్పుడును; తనివి = సంతృప్తి; జనింపదు = కలుగదు; చెప్పఁగదే - చెప్పగదే = చెప్పుము; చెవులు = వీనుల; నిండ - నిండన్ = విందుగా; శ్రీహరికథలున్ - శ్రీహరి = విష్ణుమూర్తి; కథలున్ = కథలను.

8-145-వ.| అని = అని; మఱియునడుగంబడినవాఁడై - మఱియున్ = ఇంకను; అడుగంబడిన = అడుగబడిన; వాడు = వాడు; ఐ = అయ్యి; యతనినభినందించి - అతనిన్ = అతనిని; అభినందించి = పొగిడి; హరిప్రసంగంబుజెప్పనుపక్రమించెనని - హరి = విష్ణుదేవుని; ప్రసంగంబు = కథావిశేషములను; చెప్పన్ = చెప్పుటకు; ఉపక్రమించెన్ = పూనుకొనెను; అని = అని; సూతుండు = సూతుడు; ద్విజులకిట్లనియెనట్లు - ద్విజుల్ = బ్రాహ్మణుల; కున్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను; అట్లు = ఆ విధముగ; శుకుండు = శుకుడు; రాజుంజూచి - రాజున్ = రాజును; చూచి = చూసి.

8-146-క.| కసిమసఁగి - కసిమసగి = విజృంభించి; యసురవిసరములసి - అసుర = రాక్షసుల; విసరములు = సమూహములు; అసి = కత్తుల; లతికల - లతికలన్ = వరుసలతో; సురలనెగవనసువులు - సురలన్ = దేవతలను; ఎగవన్ = మించుతుండ; అసువులు = ప్రాణములు; వెడలంబసఁజెడిరి - వెడలన్ = పోవుచుండగ; పస = బలము; చెడిరి = తగ్గినవారై; పడిరి = పడిపోయిరి; కెడసిరి = మరణించిరి; యసమసమరవిలసనములనసమెడలి - అసమ = సమము కాని; సమర = యుద్ధములు; విలసనములన్ = కలుగుటచేత; అసము = దర్పము; ఎడలి = వికలములై; నృపా = రాజా.

8-147-క.| సురపతి = ఇంద్రుడు {సురపతి - సుర (దేవతల) పతి (ప్రభువు), ఇంద్రుడు}; వరుణాదులతో - వరుణ = వరుణుడు {వరుణుడు - జనులచే వరములు కోరబడువాడు - పడమటి వేలుపు }; ఆదులు = మున్నుదువారి; తోన్ = తోటి;

సురముఖ్యులుగొందఱరిగి - సుర = దేవతలలో; ముఖ్యులు = ముఖ్యమైనవారు; కొందఱున్ = కొంతమంది; సురశైలముపై - సురశైలమున్ = మేరుపర్వతము; పైన్ = మీది; సురనుతుఁడగునజుఁగని - సుర = దేవతలచే; నుతుడు = స్తుతింపబడువాడు; అగు = అయిన; అజున్ = పరమశివుని {అజుడు - జన్మములేనివాడు , శివుడు}; కని = దర్శించి; యాసుర - ఆసుర = రాక్షసుల యొక్క ; దుష్కృతిఁజెప్పిరపుడు - దుష్కృతిన్ = దుండగములను; చెప్పిరి = చెప్పిరి; అపుడు = అప్పుడు; సొలయుచు - సొలయుచున్ = సోలిపోతూ; నతులై - నతులు = స్తుతించువారు; ఐ = అయ్యి.

8-148-క.| దుర్వాసుశాపవశమున - దుర్వాసు = దుర్వాసుని {దుర్వాసుడు - ఒకముని}; శాప = శాపము; వశమున = వలన; నిర్వీర్యత - నిర్వీర్యతన్ = నిర్వీర్యమువలన; జగములెల్ల - జగములు = భువనములు; ఎల్లన్ = సర్వమును; నిశ్శ్రీకములై - నిశ్శ్రీకములు = శుభములులేనివి {నిశ్శ్రీకములు - శ్రీకములు (శుభములు) లేనివి }; ఐ = అయ్యి; పర్వతరిపుతోఁగూడనపర్వములయి - పర్వతరిపు = ఇంద్రుని {పర్వతరిపుడు - పర్వతముల శత్రువు (వాటి రెక్కలు వజ్రాముతో ఖండించుట చేత), ఇంద్రుడు}; తోన్ = తో; కూడన్ = కలిసి; అపర్వములు = వేడుకలులేనివారు; అయి = అయ్యి; యుండె - ఉండె = ఉండెను; హతసుపర్వావళులై - హత = దెబ్బతిన్న; సుపర్వా = దేవతల; ఆవళుల్ = సమూహములు; ఐ = అయ్యి.

8-149-ఆ.| నెలవువెడలివచ్చి - నెలవు = ఇల్లువాకిలి; వెడలి = వదలి; వచ్చి = వచ్చి; నిస్తేజులైనట్టి - నిస్తేజులు = కాంతివిహీనులు; ఐనట్టి = అయినటువంటి; వేల్పుగములఁజూచి - వేల్పు = దేవతల; గములన్ = సమూహములను; చూచి = చూసి; వేల్పుఁబెద్ద - వేల్పు = దేవతల; పెద్ద = నాయకుడు; పరమపురుషుఁదలఁచి - పరమపురుషున్ = హరిని; తలచి = స్మరించి; ప్రణతుఁడై - ప్రణతుడు = నమస్కరించినవాడు; ఐ = అయ్యి; సంపుల్ల - సంపుల్ల = పూర్తిగావికసించిన; పద్మవదనుఁడగుచుఁబలికెఁదెలియ - పద్మ = పద్మమువంటి; వదనుడు = ముఖముగలవాడు; అగుచున్ = అగుచు; పలికెన్ = చెప్పెను; తెలియ = తెలియునట్లు.

8-150-క.| ఏనును = నేను; మీరునుగాలము - మీరును = మీరు; కాలము = కాలము; మానవ = నరులు; తిర్యగ్లతా - తిర్యక్ = జంతువులు; లతా = లతలు; ద్రుమ = చెట్లు; స్వేదజముల్ - స్వేదజములు = సూక్షజీవులు {స్వేదజము - స్వేదమునుండి పుట్టునవి, పురుగులోనగునవి}; మానుగనెవ్వని - మానుగన్ = చక్కగ; ఎవ్వని = ఎవనియొక్క; కళలము - కళలమున్ = అంశలమో; వానికి - వాని = అతని; కిన్ = కి; మ్రొక్కెదముగాక = మొరపెట్టుకొనెదముగాక; వగవఁగనేలా - వగవన్ = శోకించుట; ఏలా = ఎందుకు.

8-151-క.| వధ్యుండు = వధింపదగినవాడు; రక్షణీయుఁడు - రక్షణీయుడు = కాపాడదగినవాడు; సాధ్యుఁడు - సాధ్యుడు = దండింపదగినవాడు; మాన్యుఁడని - మాన్యుడు = మన్నింపదగినవాడు; అని = అని; లేక = లేకుండగ; సర్గత్రాణా - సర్గ = సృష్టించుట; త్రాణ = కాపాడుట; వధ్యాదులొనర్పునతండాధ్యంత - వధ్య = సంహరించుట; ఆదులు = మున్నగునవి;

ఒనర్చు = చేసెడి; అతండు = అతడు; ఆధి = మనోవ్యధలను; అంత = పోగొట్టుటకై; విధానమునకునర్హుఁడు - విధానమున్ = పూజించుటకు; కున్ = కి; అర్హుడు = తగినవాడు; మనకున్ - మన = మన; కున్ = కు.

8-152-క.| వరదునిఁబరము - వరదుని = వరాలిచ్చెడివానిని; పరమున్ = పరమాత్ముని; జగద్గురు - జగద్గురున్ = లోకాలనుకాపాడువాడు {గురువు - 1ఉపాధ్యాయుడు 2బృహస్పతి 3కులముపెద్ద 4తండ్రి 5తండ్రితోడబుట్టినవాడు 6తాత 7అన్న 8మామ 9మేనమామ 10రాజు 11కాపాడువాడు}; కరుణాపరతంత్రు - కరుణాపరతంత్రున్ = కృపావశీకరుని; మనముగనుఁగొన - మనమున్ = మనమందరము; కనుగొనన్ = దర్శించినచో; దుఃఖ = శోకములు; జ్వరములు - జ్వరములున్ = బాధలు; చెడునని - చెడును = నశించును; అని = అని; సురలకు - సురల్ = దేవతల; కున్ = కు; సరసిజజని = బ్రహ్మదేవుడు {సరసిజజని - సరసిజ (పద్మము)నందు జని (పుట్టినవాడు), బ్రహ్మ}; చెప్పి = తెలిపి; యజితుసదనంబునకున్ - అజితుసదనంబున్ = వైకుంఠమున {అజితుసదనము - అజితు (జయింపరాని వాడు, విష్ణువు) యొక్క సదనము (నివాసము), వైకుంఠము}; కున్ = కు.

8-153-వ.| అంతదానును - అంతన్ = అంతట; తానును = అతను; దేవతాసమూహంబుననతిరయంబుననంజని - దేవతా = దేవతల; సమూహంబునున్ = సమూహము; అతి = మిక్కిలి; రయంబునన్ = వేగముగా; చని = వెళ్ళి; వినయంబునఁగానంబడని - వినయంబునన్ = వినమ్రతతో; కానంబడని = కనబడని; యవ్విభునుద్దేశించి - ఆ = ఆ; విభునిన్ = స్వామిని; ఉద్దేశించి = గురించి; దైవికంబులగు - దైవికంబులు = దివ్యములైనవి; అగు = అయిన; వచనంబుల - వచనంబులన్ = పలుకులతో; నియతేంద్రియుండై - నియతేంద్రియుండు = ఏకాగ్రచిత్తముగలవాడు {నియతేంద్రియుడు - నియత (నియమింపబడిన) ఇంద్రియుడు (ఇంద్రియములుగల వాడు), ఏకాగ్రచిత్తుడు}; ఐ = అయ్యి; యిట్లని - ఇట్లు = ఇలా; అని = అనుచు; స్తుతియించె - స్తుతియించెన్ = ప్రార్థించెను.

8-154-సీ.| ఎవ్వని = ఎవని యొక్క ; మాయకునింతయు - మాయ = మాయ; కున్ = కు; ఇంతయున్ = ఈ సృష్టియంతయు; మోహించుఁదఱమి - మోహించున్ = మోహములోపడును; తఱమి = ప్రయత్నించినను; యెవ్వని - ఎవ్వని = ఎవనియొక్క; మాయ - మాయన్ = మాయను; దాఁటరాదు - దాటన్ = దాటుటకు; రాదు = వీలుకాదో; తన = తన యొక్క; మాయనెవ్వఁడింతయు - మాయన్ = మాయచేత; ఎవ్వడు = ఎవరైతే; ఇంతయున్ = ఈ సృష్టియంతటిని; గెల్చినట్టివాఁ - గెల్చిన = జయించిన; అట్టి = అటువంటి; వాడు = వాడో; డెవ్వనిఁబొడగానరెట్టి - ఎవ్వని = ఎవని; పొడగానరు = జాడపట్టుకొనలేరో; ఎట్టి = ఎటువంటి; మునులు = ఋషులైనను; సర్వభూతములకు - సర్వ = అఖిలమైన; భూతముల్ = జీవుల; కున్ = ఎడల; సమవృత్తినెవ్వఁడు - సమవృత్తిన్ = ఒకేవిధముగ; ఎవ్వడు = ఎవరైతే; చరియించుఁ దనచేత - చరియించున్ = మెలగుతాడో; తన = తన; చేతన్ = చేత; జనితమయిన - జనితము = సృష్టింపబడినది; అయిన = ఐన; ధరణి = భూమండలము; పాదములు = పాదములు; చిత్తము = మనసు; సోముఁడగ్ని - సోముడు =

శివుడు; అగ్ని = అగ్నిదేవుడు; **ముఖంబుగన్నులు** - ముఖంబున్ = వదనము; కన్నులు = కళ్ళు; **సోమ కమలహితులు** - సోమ = చంద్రుడు; కమలహితులు = సూర్యుడు {కమలహితుడు - కమలములకు ప్రీతిపాత్రుడు, సూర్యుడు}.

8-154.1-తే.| చెవులు = చెవులు; దిక్కులు = దిక్కులు; **రేతంబు** - రేతంబున్ = వీర్యము; **సిద్ధజలము** - సిద్ధ = సిద్ధముగ; జలము = నీరు; **మూఁడుమూర్తుల** - మూడుమూర్తుల = త్రిమూర్తుల యొక్క {త్రిమూర్తులు - 1బ్రహ్మ 2విష్ణు 3మహేశ్వరులు}; పుట్టిల్లు = జన్మస్థానమునీస్వరూపం; మొదలి = సృష్టికి మూల; నెలవు = ఆధారము; **గర్భమఖిలంబు** - గర్భము = కడుపు; అఖిలంబున్ = సమస్తమునకు; మూర్ధంబు = శిరస్సు; **గగనమగుచు** - గగనము = ఆకాశము; అగుచున్ = అగుచు; **మలయునెవ్వఁడు** - మలయున్ = వ్యాపించి ఉండునో ; వాని = అతనిని; నమస్కరింతు = ప్రార్థింతును.

8-155-వ.| **మఱియునెవ్వని** - మఱియున్ = అంతేకాక; ఎవ్వని = ఎవని; **బలంబున** - బలంబునన్ = బలమువలన; **మహేంద్రుండునుబ్రసాదంబున** - మహేంద్రుండును = దేవేంద్రుడు; ప్రసాదంబునన్ = అనుగ్రహము వలన; **దేవతలును గోపంబున** - దేవతలును = దేవతలును; కోపంబునన్ = రౌద్రము వలన; **రుద్రుండునుబౌరుషంబున** - రుద్రుండును = పరమశివుడును; పౌరుషంబునన్ = పౌరుషమువలన; **విరించియునింద్రియంబులవలన** - విరించియున్ = బ్రహ్మదేవుడు; ఇంద్రియంబుల = ఇంద్రియముల; వలన = వలన; వేదంబులును = వేదములు; మునులును = ఋషులు; **మేఢ్రంబునఁబ్రజాపతియును** - మేఢ్రంబునన్ = పురుషావయవమువలన; ప్రజాపతియును = ప్రజాపతి; **వక్షంబున** - వక్షంబునన్ = వక్షస్థలమున; **లక్ష్మియు** - లక్ష్మియున్ = లక్ష్మీదేవి; **ఛాయవలనఁబిత్రుదేవతలును** - ఛాయ = నీడ; వలనన్ = వలన; పిత్రుదేవతలును = పిత్రుదేవతలు; **స్తనంబులవలన** - స్తనంబుల = రొమ్ముల; వలన = వలన; **ధర్మంబునుబృష్ఠంబువలననధర్మంబును** - ధర్మంబును = ధర్మము; పృష్ఠంబు = వీపు; వలన = వలన; అధర్మంబును = అధర్మము; **శిరంబువలన** - శిరంబున్ = తల; వలన = వలన; నాకంబును = స్వర్గమును; **విహాసంబువలన నప్సరోజనంబులును** - విహాసంబు = నవ్వు; వలన = వలన; అప్సరస్ = అప్సరసల; జనంబులును = సమూహము; **ముఖంబువలన** - ముఖంబు = వదనము; వలన = వలన; విప్రులును = బ్రాహ్మణులు; **గుహ్యంబున** - గుహ్యంబునన్ = యోనివలన; బ్రహ్మంబును = బ్రహ్మదేవుడు; భుజంబుల = భుజముల; వలన = వలన; రాజులును = రాజులు; **బలంబునునూరువులవలన** - బలంబును = సైన్యములు; ఊరువుల = తొడల; వలన = వలన; వైశ్యులును = వ్యాపారులు; **నైపుణ్యంబునుబదంబులవలన** - నైపుణ్యంబును = నేర్పరితనము; పదంబుల = పాదముల; వలన = వలన; **శూద్రులునునవేదంబునునధరంబున** - శూద్రులును = శూద్రులు; అవేదంబును = వేదములుకానిజ్ఞానము; అధరంబునన్ = క్రిందిపెదవివలన; **లోభంబునునుపరిరదచ్ఛదనంబువలనబ్రీతియు** - లోభంబును = లోభము; ఉపరిరదచ్ఛదనంబు = పైపెదవి; వలన = వలన; ప్రీతియున్ = ఇష్టము; **నాసాపుటంబువలన** - నాసా = ముక్కు; పుటంబునన్ = పుటముల; వలన = వలన; **ద్యుతియు** - ద్యుతియున్ = కాంతి; **స్పర్శంబునఁగామంబును** -

స్పర్శంబునన్ = స్పర్శవలన; కామంబును = కామము; భ్రూయుగళంబున - భ్రూయుగళంబునన్ = కనుబొమలవలన; యమంబునుబక్షంబునఁగాలంబును - యమంబును = యముడు; పక్షంబునన్ = పక్కభాగమువలన; కాలంబును = కాలము; సంభవించెనెవ్వని - సంభవించెన్ = కలిగినవో; ఎవ్వని = ఎవని; యోగమాయావిహితంబులు - యోగమాయ = యోగమాయచే; విహితంబులు = విధింపబడినో; ద్రవ్యవయఃకర్మగుణ - ద్రవ్య = ద్రవ్యము; వయస్ = వయస్సు; గుణ = గుణములయొక్క; విశేషంబులు - విశేషంబులున్ = విశేషములు; చతుర్విధసర్గంబెవ్వని - చతుర్విధ = నాలుగువిధములైన {చతుర్విధభూతసర్గము - 1అచరము 2భూచరము 3జలచరము 4గగనచరములు ? చతుర్విధవర్గము - 1ధర్మము 2అర్థము 3కామము 4మోక్షము}; సర్గంబున్ = భూతసర్గము; ఎవ్వని = ఎవని; యాత్మతంత్రంబెవ్వనివలన - ఆత్మ = స్వంత; తంత్రంబున్ = తంత్రమునననుసరించునది; ఎవ్వని = ఎవని; వలనన్ = వలన; సిద్ధించి = ఏర్పడుచు; లోకంబులును = లోకములు; లోకపాలురును - లోకపాలురు = లోకపాలురు; బ్రతుకుచుందురు = జీవించుతుంటారు; పెరుగుచుందురు = వృద్ధిచెందుచుతుంటారు; దివిజులకునాయువునంధంబు - దివిజుల్ = దేవతలక; కున్ = కు; ఆయువున్ = ఆయుస్సు; అంధంబున్ = ఆహారము; బలంబునై - బలంబున్ = బలము; ఐ = అయ్యి; జగంబులకునీశుండై - జగంబుల్ = భువనముల; కున్ = కు; ఈశుండు = ప్రభువు; ఐ = అయ్యి; ప్రజలకుఁబ్రజనుండై - ప్రజల్ = లోకుల; కున్ = కు; ప్రజనుండు = సృష్టించెడివాడు; ఐ = అయ్యి; ప్రజావనక్రియాకాండనిమిత్తసంభవుండగు - ప్రజ = లోకులను; అవన = కాపాడెడి; క్రియాకాండ = కర్మకాండ; నిమిత్త = కోసమై; సంభవుండు = ఏర్పడినవాడు; అగు = అయిన; జాతవేదుండై - జాతవేదుండు = అగ్నివి {జాతవేదుండు - పుట్టిన ప్రతిదేహమునందు యుండువాడు, అగ్నిదేవుడు}; ఐ = అయ్యి; యంతస్సముద్రంబున - అంత = అంతరంగమనెడి; సముద్రంబునన్ = సముద్రమునందు; ధాతుసంఘాతంబులంబ్రపచించుచుబ్రహ్మమయుండై - ధాతువులన్ = సప్తధాతువులను {సప్తధాతువులు - 1రోమ 2త్వక్ 3మాంస 4అస్థి 5స్నాయు 6మజ్జ 7ప్రాణములు}; ప్రపంచించుచున్ = విస్తరింపజేయుచు; బ్రహ్మ = పరబ్రహ్మ; మయుండు = స్వరూపుడు; ఐ = అయ్యి; ముక్తికి - ముక్తి = మోక్షసాధనకు; కిన్ = కు; ద్వారంబై - ద్వారంబు = మార్గము; ఐ = అయ్యి; యమృతమృత్యుస్వరూపుండై - అమృత = బ్రతుకు; మృత్యు = చావుల; స్వరూపుండు = స్వరూపమైనవాడు; ఐ = అయ్యి; చరాచరప్రాణులకుఁబ్రాణంబై - చర = చరించగల; అచర = చరించలేని; ప్రాణుల్ = జీవుల; కున్ = కు; ప్రాణంబున్ = జీవము; ఐ = అయ్యి; యోజస్సహోబలవాయురూపంబులైన - ఓజస్ = తేజము; అహస్ = అహంకారము; బల = సామర్థ్యము; వాయుః = వాయువులు నిండిన ; రూపంబులు = రూపములుగలవి; ఐన = అయినట్టి; ప్రాణేంద్రియాత్మశరీరనికేతనుండై - ప్రాణ = ప్రాణుల; ఇంద్రియ = ఇంద్రియములు; ఆత్మ = ఆత్మలు; శరీర = శరీరములు; నికేతనుండు = నివాసముగాగలవాడు; ఐ = అయ్యి; పరమమహాభూతియగునప్పరమేశ్వరుండు - పరమ = అత్యధికమైన; మహా = గొప్ప; భూతి = శక్తి; అగు = అయిన; ఆ = ఆ; పరమేశ్వరుండు = మహాప్రభువు; మాకుంబ్రసన్నుండగుంగాక - మా = మా; కున్ = కు; ప్రసన్నుండు = దయచూపువాడు; అగుంగాక = అగునుగాక; యని - అని = అని; మఱియును = ఇంకను.

8-156-క.| **మొదల** - మొదలన్ = మూలమునందు; **జలమిడిన** - జలము = నీరు; ఇడిన = పెట్టినచో; **భూజముదుది** - భూజము = చెట్టు; తుదిన్ = చివర; **నడుమనుజల్లదనము** - నడుమనున్ = మధ్యనుకూడ; చల్లదనము = చల్లదనమును; **దొరకొనుమాడ్కిన్** - దొరకొను = సిద్ధిండెడి; మాడ్కిన్ = విధముగ; మొదలను = మొదటగా; **హరికిని** - హరి = విష్ణుమూర్తి; కిని = కి; **మ్రొక్కి న** - మ్రొక్కి నన్ = కొలచిన; **ముదమొందుదుమెల్ల** - ముదమున్ = సంతృప్తిని; ఒందుదుము = పొందెదము; ఎల్ల = సమస్తమైన; **వేల్పుమూకలు** - వేల్పు = దేవతా; మూకలున్ = గణము; నేమున్ = మేమును.

8-157-క.| **ఆపన్నులగు** - ఆపన్నులు = కష్టాలపాలైనవారలు; అగు = అయిన; **దిదృక్షులకో** - దిదృక్షుల = నిన్ను దర్శించగోరువారలు; కున్ = కు; ఓ = ఓ; పుణ్య = పుణ్యుడా; **భవన్ముఖాబ్జమొయ్యన** - భవత్ = నీ యొక్క; ముఖ = ముఖము యనెడి ; అబ్జము = పద్మము; ఒయ్యన = తిన్నగా; **తఱితోఁబ్రాపింపఁజేయు** - తఱి = దాటించుట; తోన్ = తోబాటు; ప్రాపింపజేయున్ = సిద్ధింపజేయును; **సంపదనో** - సంపదన్ = సంపదలను; ఓ = ఓ; **పరమదయానివాస** - పరమ = బహుమిక్కలి; దయా = కృపకు; నివాస = నిలయుడా; **యుజ్జ్వలతేజ** - ఉజ్జ్వల = ఉజ్జ్వలమైన; తేజ = తేజస్సుగలవాడ.

8-158-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగా; **దేవగణసమేతుండై** - దేవ = దేవతల; గణ = సమూహముతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **యనేకవిధంబులంగీర్తించుచున్న** - అనేక = వివిధ; విధంబులన్ = రకములుగా; కీర్తించుచున్ = స్తుతించుచు; ఉన్న = ఉన్నట్టి; పరమేష్ఠి = బ్రహ్మదేవుని {పరమేష్ఠి - శ్రేష్ఠమైన స్థానమగు సత్యలోకమున యుండువాడు, బ్రహ్మ}; **యందుఁగరుణించి** - అందున్ = ఎడల; కరుణించి = దయకలిగి; **దయాగరిష్ఠుండగు** - దయా = కృపజేయుటయందు; గరిష్ఠుండు = గొప్పవాడు; అగు = అయిన; **విశ్వగర్భుండావిర్భవించె** - విశ్వగర్భుండు = నారాయణుడు {విశ్వగర్భుడు - విశ్వములు తన గర్భమునగలవాడు, విష్ణువు}; ఆవిర్భవించె = ప్రత్యక్షమయ్యెను;

8-159-మ.| **ఒకవేయర్కులుగూడిగట్టి** - ఒకవేయు = ఒకవెయ్యి (1000); అర్కులున్ = సూర్యులు; కూడికట్టి = కలిసిపేసి; **కదుపై** - కదుపు = ముద్ద; ఐ = అయ్యి; **యుద్యత్ప్రభాభూతితోనొకరూపై** - ఉద్యత్ = పెంచబడిన; ప్రభా = కాంతులనెడి; భూతి = సంపదల; తోన్ = తోటి; ఒకరూపు = ఒకటిగాపోతటోసినది; ఐ = అయ్యి; **చనుదెంచుమాడ్కి** - చనుదెంచు = వస్తున్న; మాడ్కిన్ = విధముగా; **హరిదానొప్పారెనా** - హరి = నారాయణుడు; తాన్ = తను; ఒప్పారెన్ = ప్రకాశించెను; ఆ = ఆ; వేలుపుల్ = దేవతలు; **వికలాలోకనులై** - వికల = చెదిరిన; ఆలోకనులు = చూపులుగలవారు; ఐ = అయ్యి; **విషణ్ణమతులై** - విషణ్ణ = విషాదముపొందిన; మతులు = మనస్సులుగలవారు; ఐ = అయ్యి; **విభ్రాంతులై** - విభ్రాంతులు = తికమకనొందినవారు; ఐ = అయ్యి; **మ్రోలఁగానక** - మ్రోలన్ = ఎదురుగానున్నది; కానక = చూడలేక; శంకించిరి = అనుమానపడిరి; **కొంతప్రొద్దు** - కొంత = కొంచము; ప్రొద్దు = సమయము; **విభుఁగానంబోలునే** - విభున్ = ప్రభువును; కానన్ = చూచుట; పోలునే = సాధ్యమా కాదు; **వారికిన్** - వారి = వారి; కిన్ = కి.

8-160-వ.| అప్పుడు = అప్పుడు.

8-161-సీ.| హార = హారములు; కిరీట = కిరీటములు; కేయూర = భుజకీర్తులు; కుండల = చెవికుండలములు; పాదకటక = కాలి అందెలు ; **కాంచీలతా** - కాంచీలత = మొలతాడు; **కంకణాది** - కంకణ = కంకణములు; ఆది = మున్నగునవి; **కౌస్తుభోపేతంబుఁగౌమోదకీ** - కౌస్తుభ = కౌస్తుభమణితో; ఉపేతంబున్ = కూడినది; కౌమోదకీ = కౌమోదకీ గద ; శంఖ = శంఖము; చక్ర = చక్రము; శరాసన = విల్లు; **సంయుతంబు** - సంయుతంబున్ = కలిగినది; **మరకతశ్యామంబు** - మరకత = మరకతమణివంటి; శ్యామంబున్ = నల్లనిమేనుగలది; **సరసిజనేత్రంబుఁగర్ణాభరణకాంతి** - సరసిజ = పద్మములవంటి; నేత్రంబున్ = కన్నులుగలది; కర్ణాభరణ = చెవికుండలముల; కాంతిన్ = కాంతులుగల; **గండయుగముఁగలిత** - గండ = చెక్కిళ్ళ; యుగమున్ = జంట; కలిత = మనోహరమైన; **కాంచనవర్ణకౌశేయవస్త్రంబు** - కాంచన = బంగారు; వర్ణ = రంగుగల; కౌశేయ = పట్టు; వస్త్రంబున్ = బట్టలు; **శ్రీవనమాలికాసేవితంబునై** - శ్రీవనమాలికా = వైజయంతిమాలచేత; సేవితంబున్ = కొలువబడుచున్నది; ఐ = అయ్యి.

8-161.1-ఆ.| **మనోహరంబునై** - మనోహరంబున్ = మనోహరమైనది; ఐ = అయ్యి; **దివ్యసౌభాగ్యమైన** - దివ్య = గొప్ప; సౌభాగ్యము = సౌభాగ్యవంతము; ఐన = అయినట్టి; **యతని** - అతని = అతని; రూపు = ఆకృతి; **హర్షమెసఁగజూచి** - హర్షము = సంతోషము; ఎసగన్ = అతిశయించగా; చూచి = చూసి; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; **హరుఁడుసురలునుదానునుబొంగి** - హరుడు = పరమశివుడు; సురలునున్ = దేవతలు; తానునున్ = తను; పొంగి = సంతోషిముతో పొంగిపోయి ; **నమ్రుఁడగుచుఁబొగడఁదొడఁగె** - నమ్రుడు = నమ్రతచూపువాడు; అగుచున్ = అగుచు; పొగడన్ = స్తుతించుట; తొడగెన్ = ప్రారంభించెను.

8-162-క.| **జననస్థితిలయదూరుని** - జనన = సృష్టి; స్థితి = స్థితి; లయ = లయములు; దూరుని = లేనివానిని; **మునినుతు** - ముని = మునులచే; నుతున్ = కీర్తింపబడువానిని; **నిర్వాణసుఖసముద్రుని** - నిర్వాణ = మోక్ష; సుఖ = సౌఖ్యమునకు; సముద్రుని = సముద్రమువంటివానిని; **సుగుణుందనుతనునిఁబృథులపృథులునినఘాత్ము** - సుగుణున్ = సుగుణములుగలవానిని; తను = సూక్ష్మమైనవానికంటె; తనున్ = సూక్ష్ముని; పృథుల = అతిపెద్దవానికంటెను; పృథులుని = పెద్దవానిని; అనఘాత్మున్ = పుణ్యాత్ముని; **మహానుభావునభినందింతున్** - మహానుభావున్ = గొప్పవానిని; అభినందింతున్ = స్తుతించెదను.

8-163-క.| పురుషోత్తమ = నారాయణ {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు, విష్ణువు}; నీ = నీ యొక్క; రూపము = స్వరూపము; **పరమశ్రేయంబు** - పరమ = అత్యుత్తమమైన; శ్రేయంబు = శుభప్రదమైనది; **భువనపంక్తులకెల్లన్** - భువన = లోకముల; పంక్తుల్ = సమూహముల; కున్ = కు; ఎల్లన్ = సమస్తమునకు; **స్థిరవైదిక** - స్థిర = చెదరని; వైదిక = వేదోక్త;

**యోగంబున** - యోగంబునన్ = యోగమువలన; వరుసను = క్రమముగ; మీ = మీ; **యంద** - అంద = లోనే; కానవచ్చెను = కనబడెను; **మాకున్** - మా = మా; కున్ = కు.

8-164-క.| మొదలును = సృష్టికి ఆది ; **నీలోఁదోఁచెనుదుదియునునటఁదోఁచె** - నీ = నీ; లోన్ = అందే; తోచెనున్ = కనబడెను; తుదియునున్ = అంతముకూడ; అటన్ = అక్కడనే; తోచెన్ = కనబడెను; **నడుమదోఁచెను** - నడుమన్ = రెంటిమధ్యదికూడ; తోచెను = కనబడెను; నీవే = నీవుమాత్రమే; మొదలు = ఆది; **నడుమదుది** - నడుమ = మధ్య; తుది = అంతములు; **సృష్టికిఁగదియఁగ** - సృష్టి = సృష్టి; కిన్ = కి; కదియంగ = సరిగచూసినచో; **ఘటమునకు** - ఘటమున్ = కుండ; కున్ = కు; మన్ను = మట్టి; గతి = కారణము; **యగు** - అగు = అయ్యెడి; మాడ్కిన్ = వలె.

8-165-క.| నీ = నీ యొక్క ; **మాయచేత** - మాయ = మాయ; చేత = వలన; విశ్వము = భువనము; పేమాఱు = అనేకసార్లు; **సృజింతువనుచు** - సృజింతువు = సృష్టించెదవు; అనుచున్ = అనుచు; **విష్ణుఁడవనుచున్** - విష్ణుడవు = విశ్వమును వ్యాపించి యుండు వాడవు; అనుచున్ = అనుచు; ధీమంతులు = జ్ఞానులు; **గుణపదవిని** - గుణ = గుణము లందలి; పదవిన్ = సంపదవలన; **నేమంబున** - నేమంబునన్ = నియమములతో; **సగుణుఁడైన** - సగుణుండు = గుణములుగలవాడు; ఐన = అయిన; **నినుఁగాంతురొగిన్** - నిన్నున్ = నిన్ను; కాంతురు = దర్శింతురు; ఒగిన్ = క్రమముగ.

8-166-ఆ.| **అన్నమవని** - అన్నము = ఆహారమును; అవని = భూమి; **యందునమృతంబు** - అందున్ = లోను; అమృతంబు = పాలను; గోవుల = ఆవుల; **యందు** - అందున్ = లోను; వహ్ని = అగ్నిని; **సమిధలందునమర** - సమిధలు = కట్టెలు; అందున్ = లోను; అమరన్ = పొందికైన; **యోగవశతఁబొందునోజను** - యోగవశతన్ = యోగసాధనవలన; పొందు = పొందెడి; ఓజనున్ = ప్రకాశముతోకలిగిన; **బుద్ధిచేనగుణు** - బుద్ధి = తెలివి; చేన్ = చేత; అగుణున్ = గుణరహితుని; **నిన్నుఁగాంతురాత్మవిదులు** - నిన్నున్ = నిన్ను; కాంతురు = దర్శించెదరు; ఆత్మవిదులు = ఆత్మజ్ఞానులు.

8-167-మత్త.| **పట్టులేక** - పట్టు = ఆధారము; లేక = లేకపోవుటచేత; **బహుప్రకారవిపన్నచిత్తులమైతిమేమెట్టకేలకు** - బహు = అనేక; ప్రకార = విధములుగ; విపన్న = బాధచెందుతున్న; చిత్తులము = మనసుగలవారము; ఐతిమి = అయిపోతిమి; మేమున్ = మేము; ఎట్టకేలకున్ = చిట్టచివరకు; **నిన్నుఁగంటిమభీప్సితార్థము** - నిన్నున్ = నిన్ను; కంటిమి = దర్శించితిమి; అభీప్సితార్థము = కోరికలు; **వచ్చుఁబెన్వెట్టయైన** - వచ్చున్ = తీరును; పెన్ = మిక్కిలి; వెట్ట = వేడిమిగలది; ఐన = అయినట్టి; **దవానలంబున** - దవానలంబునన్ = దావానలమునందు; **వేఁగునేనుఁగు** - వేగున్ = తపించిపోతున్న; ఏనుగు = ఏనుగుల; మొత్తముల్ = సమూహములు; నిట్టవేర్చిన = ఉప్పొంగుతున్న; **గంగలోపల** - గంగ = గంగానది; లోపల = అందలి; **నీరుగాంచిన** - నీరున్ = నీటిని; కాంచిన = చూచిన; చాడ్పునన్ = విధముగా.

8-168-మత్త.| నీకుసేమని - నీ = నీ; కున్ = కు; ఏమని = ఏమని; విన్నవింతుము = మనవిచేసుకొనెదము; నీవు = నీవు; సర్వమయుండవై - సర్వ = అన్నిటను; మయుండవు = ఉండెడివాడవు; ఐ = అయ్యి; లోకమెల్లను - లోకము = లోకము; ఎల్లను = అంతటను; నిండి = నిండి; యుండగ - ఉండగన్ = ఉండగా; లోకలోచన - లోక = లోకములను; లోచన = సదావీక్షించువాడ; నీ = నీ యొక్క; పదాలోకనంబు - పద = పాదములను; ఆలోకనంబు = దర్శించుట; శుభంబు = శుభము; మాకును - మా = మా; కును = కు; లోకపాలకులేనునీ - లోకపాలకుల్ = లోకపాలకులు; ఏనున్ = నేను; ఈ = ఈ; నాకవాసులు = దేవతలు {నాకవాసులు - నాకము (స్వర్గలోకము)న వాసులు (నివసించెడివారు), దేవతలు}; నీవ = నీవే; వహ్నిఁదనర్చు - వహ్నిన్ = అగ్నియందు; తనర్చు = అతిశయించెడి; కేతుతతిక్రియన్ - కేతు = అగ్నికణముల, కాంతి; తతి = సమూహము; క్రియన్ = వలె.

8-169-వ.| అని = అని; కమలసంభవప్రముఖులు - కమలసంభవ = బ్రహ్మదేవుడు; ప్రముఖులు = మొదలగువారు; వినుతిచేసిరని - వినుతి = స్తోత్రము; చేసిరి = చేసిరి; అని = అని; చెప్పి = చెప్పి; నరేంద్రునకు - నరేంద్రున్ = నరేంద్రున; కున్ = కు; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-170-శా.| ఈ = ఈ; రీతింజతురాననాది - రీతిన్ = విధముగ; చతురానన = చతుర్ముఖబ్రహ్మ {చతురాననుడు - చతుర్ (నాలుగు, 4) ఆననుడు (ముఖములుగలవాడు) , బ్రహ్మ}; ఆది = మొదలగువారిచే; నుతుఁడై - నుతుడు = స్తుతింపబడినవాడు; ఐ = అయ్యి; యేపార - ఏపారన్ = అతిశయించగా; జీమూతగంభీరంబైన - జీమూత = మేఘమువంటి; గంభీరంబు = గంభీరము; ఐన = అయిన; రవంబునంబలికె - రవంబునన్ = స్వరముతో; పలికెన్ = అనెను; సంప్రీతాత్ముఁడై - సంప్రీత = సంతోషించిన; ఆత్ముడు = మనసుగలవాడు; ఐ = అయ్యి; యీశ్వరుండా - ఈశ్వరుండు = భగవంతుడు; ఆ = ఆ; రోమాంచిత = పులకించిన; కాయులన్ = దేహముగలవారిని; నవవిముక్తాపాయులంబ్రేయులంబ్రారబ్ధోగ్ర - నవ = అప్పుడే; విముక్తా = వదలిన; అపాయులన్ = కష్టములుగలవారిని; ప్రేయులన్ = ప్రేమపాత్రులను; ప్రారబ్ధ = ప్రారబ్ధము యనెడి; ఉగ్ర = భయంకరమైన; మహార్ణవోన్మథనవాంఛానల్పులన్ - మహా = గొప్ప; ఆర్ణవ = సముద్రమును; మథన = చిలుకెడి; వాంఛ = కోరెడి; అనల్పులన్ = గొప్పవారిని; వేల్పులన్ - వేల్పువన్ = దేవతలను.

8-171-క.| ఓ = ఓ; నలువ = బ్రహ్మదేవుడా {నలువ - నలు (నాలుగు) వా (మోములుగలవాడు), బ్రహ్మ}; యో - ఓ = ఓ; సురేశ్వర = ఇంద్ర {సురేశ్వర - సురలకు ఈశ్వరుడు , ఇంద్రుడు}; యో - ఓ = ఓ; నిటలతటాక్ష - నిటలతాక్ష = పరమశివ {నిటలతలాక్షుడు - నిటలతల (నుదట) అక్షుడు (కన్నుగలవాడు) శివుడు }; యో - ఓ = ఓ; సురోత్తములారా - సుర = దేవతలలో; ఉత్తములారా = ఉత్తములు; దానవులతోడనిప్పుడు - దానవుల్ = రాక్షసుల; తోడన్ = తోటి; ఇప్పుడు = ఇప్పుడు; మానుగబోరామిగలిగి - మానుగ = మనోజ్ఞముగ; పోరామి = నిర్యుద్ధసంధి; కలిగి = కలిగి; మనుటే = బతుకుటయే; యొప్పున్ - ఒప్పున్ = సరియైనపని.

8-172-వ.| అది = అలా; యెట్లంటిరేని - ఎట్లు = ఎలా; అంటిరి = అనిన; ఏని = చో.

8-173-క.| ఎప్పుడుదనకును - ఎప్పుడు = ఎప్పుడైతే; తన = తన; కును = కు; సత్త్వము = బలము; చొప్పడునందాఁక - చొప్పడున్ = సమకూరుతుందో; అంత = అప్పటి; దాక = వరకు; రిపులఁజూచియుఁదనమైఁగప్పికొని - రిపులన్ = శత్రువులను; చూచియున్ = చూసినప్పటికిని; తన = తను; మైగప్పికొని = ఒదిగి {మైగప్పికొని - మేను దాచుకొని, ఒదిగి}; యుండవలయుననొప్పుగనహి - ఉండవలయును = ఉండవలెను; ఒప్పుగ = చక్కగా; అహి = పాము; మూషకమునకొదిఁగినభంగిన్ - మూషకమున్ = ఎలుక; కున్ = కోసము; ఒదిగిన = ముడుచుకొనియుండు; భంగిన్ = విధముగ.

8-174-క.| అమృతోత్పాదన - అమృత = అమృతమును; ఉత్పాదన = తయారుచేసెడి; యత్నము - యత్నమున్ = ప్రయత్నమును; విమలమతింజేయుటొప్పు - విమల = నిర్మలమైన; మతిన్ = మనసులతో; చేయుట = చేయుట; ఒప్పు = మేలు; వేల్పులు = దేవతలు; వినుఁడీ - వినుడీ = వినండి; యమృతంబుఁద్రావి - అమృతంబున్ = అమృతమును; త్రావి = తాగినచో; జంతువులమృతగతిన్ - జంతువుల్ = జీవులు; అమృత = మరణములేని; గతిన్ = విధముగ; బ్రతుకుచుండునాయుర్వృద్ధిన్ - బ్రతుకుచున్ = జీవించుచు; ఉండున్ = ఉండును; ఆయుర్ = ఆయుష్షు; వృద్ధిన్ = పెపొందుటచేత.

8-175-సీ.| పాలమున్నీటిలోపల - పాలమున్నీటి = పాలసముద్రము; లోపలన్ = అందు; సర్వతృణల తౌషధములు దెప్పించి - సర్వ = అన్నిరకముల; తృణ = తృణములు {తృణములు - విత్తనమునాటక పండెడి గడ్డి చేమ తాడి కొబ్బరి మున్నగునవి}; లత = తీగలు; ఓషధములున్ = ఓషధులను {ఓషధి - పండుటతోడనే నశించునవి - వరి గోధుమ అరటి మున్నగునవి}; తెప్పించి = తెప్పించి; చాలవైచి - చాలన్ = విరివిగా; వైచి = వేసి; మందరశైలంబు - మందర = మందరము యనెడి; శైలంబున్ = పర్వతమును; మంథానముగాఁజేసి - మంథానము = కవ్వము; కాన్ = అగునట్లుగ; చేసి = చేసి; తనర - తనరన్ = అతిశయించి; వాసుకిఁదరి - వాసుకిన్ = వాసుకియనెడిసర్పమును; త్రాడుజేసి - త్రాడు = తాడుగా; చేసి = చేసి; నా = నాయొక్క; సహాయతచేత - సహాయత = సహాయము; చేతన్ = వలన; నలినందఱును - నలిన్ = తగినట్లుగ; అందఱునున్ = అందరుకలిసి; మీరు = మీరు; తరువుఁడు - తరువుడు = చిలకండి; వేగమతంద్రులగుచు - వేగము = వేగముగ; అతంద్రులు = ఎడబాయనివారు; అగుచున్ = అగుచు; ఫలము = ఫలితము; మీఁదయ్యెడు - మీఁద = మీదే; అయ్యెడున్ = అగును; బహుళదుఃఖంబులఁబడుదురు - బహుళ = అనేకములైన; దుఃఖంబులన్ = కష్టములను; పడుదురు = చెందెదరు; దైత్యులు = రాక్షసులు {దైత్యులు - దితియొక్క సంతానము , రాక్షసులు}; పాపమతులు = పాపాత్ములు.

8-175.1-ఆ.| **అలసటేమి** - అలసట = ఆయాసము; ఏమి = ఏమాత్రము; లేక = లేకుండగ; **యఖిలార్థములుఁగల్గు** - అఖిల = సమస్తమైన; అర్థములన్ = సంపదలు; కల్గున్ = కలుగును; **విషధిలోననొక్క** - విషధి = సముద్రము {విషధి - విషము (నీటి)కి నిధి, సాగరము}; లోనన్ = అందు; ఒక్క = ఒక; విషము = గరళము; **పుట్టుఁగలఁగి** - పుట్టున్ = జనించును; కలగి = కలతచెంది; **వెఱవ** - వెఱవన్ = భయపడ; వలదు = వద్దు; **కామరోషంబులు** - కామ = ఇష్టము; రోషంబులు = కినుకలు; **వస్తుచయమునందు** - వస్తుచయమున్ = సంపదల; అందున్ = ఎడల; వలదు = వద్దు; **చేయ** - చేయన్ = చేయుట.

8-176-వ.| అని = అని; **యాదేశించి** - ఆదేశించి = ఆజ్ఞాపించి.

8-177-క.| **అంతాదిరహితుఁడచ్యుతుఁ డంతర్ధానంబు నొందెనజ** - అంతాదిరహితుడు = విష్ణుమూర్తి {అంతాదిరహితుడు - అంతాది (ఆద్యంతములు) రహితుడు (లేనివాడు) , విష్ణువు}; అచ్యుతుడు = విష్ణుమూర్తి {అచ్యుతడు - భ్రంశమునొందని వాడు , విష్ణువు}; అంతర్ధానంబు = మాయమగుటను; ఒందెన్ = పొందెను; అజ = బ్రహ్మదేవుడు {అజుడు - పుట్టుకలేనివాడు, బ్రహ్మ}; ఫాలాక్షుల్ = శివుడు {ఫాలాక్షుడు - ఫాలమున (నుదుట) అక్షుడు (కన్నుగలవాడు) , శివుడు}; **సంతోషంబునఁదమతమ** - సంతోషంబునన్ = సంతోషముతో; తమతమ = వారివారి; **కాంతాలయములకుఁజనిరి** - కాంతాలయముల్ = నివాసములు {కాంతాలయము - కాంత (భార్య) ఉండెడి ఆలయము (ఇల్లు) , నివాసము}; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; **గౌరవమొప్పన్** - గౌరవము = చక్కదనము; ఒప్పన్ = ఒప్పునట్లు.

8-178-క.| **కయ్యంబుజేయనొల్లక** - కయ్యంబున్ = పోరు; చేయన్ = సలుపను; ఒల్లక = ఒప్పుకొనకుండ; **నెయ్యంబున** - నెయ్యంబునన్ = స్నేహముతో; నతులు = వినమ్రతలు; పెట్టి = చూపుచూ; **నిర్జరనికరంబియ్యప్పనములు** - నిర్జర = దేవతా; నికరంబు = సమూహములు; ఇయ్యన్ = ఇచ్చుటకు; అప్పనములు = కానుకలు; **పెట్టుచుఁదియ్యంబునఁగొల్చె** - పెట్టుచున్ = ఇచ్చుచు; తియ్యంబునన్ = ఇష్టముగా; కొల్చె = కొలిచిరి; బలిని = బలిని; దేవద్వేషిన్ = రాక్షసుని {దేవద్వేషి - దేవతలను ద్వేషించువాడు, రాక్షసుడు}.

8-179-క.| పసచెడి = బలహీనులై; **తనకును** - తన = తన; కునున్ = కు; **వశమై** - వశము = లొంగినవాడు; ఐ = అయ్యి; **సుసరముతోగొల్చుచున్న** - సుసరము = మంచినడత; తోన్ = తోటి; కొల్చుచున్న = సేవించుచున్న; **సురసంఘములన్** - సుర = దేవతా; సంఘములన్ = సమూహములను; **గసిమసిఁగి** - కసిమసిగి = విజృంభించి; **చంపఁబూనిననసురుల** - చంపన్ = సంహరించ; పూనిన = సిద్ధబడిన; అసురులన్ = రాక్షసులను {అసురులు - సుర (అమృతము) లేనివారు , రాక్షసులు}; **వారించె** - వారించెన్ = ఆపెను; **బలియునతి** - బలియున్ = బలి; అతి = మిక్కలి; **నయయుక్తిన్** - నయ = చక్కటి; యుక్తిన్ = నేర్పుతో.

8-180-వ.| అటు = అలా; వారించి = అడ్డుకొని; వైరోచని = బలి {వైరోచని - విరోచనుని పుత్రుడు , బలి}; రాక్షససముదయంబునకిట్లనియె - రాక్షస = రాక్షసుల; సముదయంబున్ = సమూహమున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-181-క.| పగవారు = శత్రువులు; శరణు = శరణు; చొచ్చిన - చొచ్చినన్ = వేడినప్పుడు; మగతనములు = పౌరుషములను; నెఱపఁదగునె - నెఱపన్ = చూపుట; తగునె = తగునా, తగదు; మగవారలకున్ - మగవారల = పరాక్రమశాలులు; కున్ = కు; తగు = తగిన; సమయమెఱుఁగవలదే - సమయమున్ = సమయమును; ఎఱుగన్ = గమనించ; వలదే = వద్దా ఏమి ; మగటిమిఁబాటింప - మగటిమన్ = బాహుబలముచూపుట; పాటింపన్ = చేయ; వలదమర్త్యులతోడన్ - వలదు = వద్దు; అమర్త్యుల = దేవతల {అమర్త్యులు - చావులేనివారు, దేవతలు}; తోడన్ = తోటి.

8-182-వ.| అని = అని; పలికి = చెప్పి; కొలువు = కొలువు; కూటంబున - కూటంబునన్ = కూటమునందు; సురనికరపరివృతుండై - సుర = దేవతా; నికర = సమూహములచే; పరివృతుండు = చుట్టబడినవాడు; ఐ = అయ్యి; నిఖిల = సమస్తమైన; లోకరాజ్యలక్ష్మీసహితుండై - లోక = లోకములతోకూడిన; రాజ్య = రాజ్యము యనెడి ; లక్ష్మీ = సంపద; సహితుండు = కలిగినవాడు; ఐ = అయ్యి; యఖిలవిబుధవీరవిజయాహంకార - అఖిల = సర్వ; విబుధ = దేవతా; వీర = వీరులను; విజయ = జయించిన; అహంకార = అహంకారముచే; నిజాలంకారుండై - నిజాలంకారుండు = గర్వముగలవాడు {నిజాలంకారుడు - నిజ (తననుతనే) అలంకారుడు (అలంకరించుకొన్నవాడు) , గర్వముగలవాడు}; ఐ = అయ్యి; సుఖంబునఁగొలువున్న - సుఖంబునన్ = సుఖముగ; కొలువు = సభతీర్చి; ఉన్న = ఉన్నట్టి; విరోచననందనుంగని - విరోచనందనున్ = బలిని {విరోచననందనుడు - విరోచనుని పుత్రుడు, బలి}; కని = చూసి; శచీవిభుండుత్తమ - శచీవిభుండు = ఇంద్రుడు; ఉత్తమ = మంచి; సచివుండునుంబోలె - సచివుండునున్ = మంత్రి; పోలెన్ = వలె; స్వాంతఁవచనంబుల - స్వాంతన్ = మనసును; వచనంబులన్ = మాటలతో; శాంతింబొందించి - శాంతిన్ = శాంతిని; పొందించి = చెందించి; పురుషోత్తమశిక్షితంబైన - పురుషోత్తమ = విష్ణుమూర్తిచే; శిక్షితంబు = నేర్పబడినది; ఐన = అయిన; నీతిమార్గంబున - నీతిమార్గంబునన్ = నీతిమార్గమునందు; శంబరునికింబ్రియంబు - శంబరుని = శంబరుని; కిన్ = కి; ప్రియంబు = ఇష్టమును; చెప్పి = తెలిపి; యరిష్టనేమిననునయించి - అరిష్టనేమిన్ = అరిష్టనేమిని; అనునయించి = బుజ్జగించి; త్రిపురవాసులగు - త్రిపుర = త్రిపురముల; వాసులు = నివసించెడివారు; అగు = అయిన; దానవులనొడంబఱచి - దానవులన్ = రాక్షసులను {దానవులు - కశ్యపునకు దనువునందు పుట్టిన సంతతి , రాక్షసులు}; ఒడంబరచి = ఒప్పించి; జంభుని = జంభుని; సమ్మతంబు = అంగీకారము; చేకొని = తీసుకొని; హయగ్రీవుని = హయగ్రీవుని; విగ్రహంబుమాన్చి - విగ్రహంబున్ = వైరము; మాన్చి = మానిపించివేసి; నముచితారకబాణాదులతో - నముచి = నముచి; తారక = తారకుడు; బాణ = బాణుడు; ఆదుల్ = మున్నగువారి; తోన్ = తోటి; సఖ్యంబునెఱపి - సఖ్యంబున్ = స్నేహము; నెఱపి = సాగించి; విప్రచిత్తికింబొత్తు - విప్రచిత్తి = విప్రచిత్తి; కిన్ = కి; పొత్తు = స్నేహితము; హత్తించి = కలిగించి;

శకునివిరోచనప్రహేతులకుఁబోరామి - శకుని = శకుని; విరోచన = విరోచనుడు; ప్రహేతుల్ = ప్రహేతుడు; కున్ = లకు; పోరామి = స్నేహము {పోరామి - పోరు లేమి, స్నేహము}; చూపి = చూపించి; మయమాలిసుమాలి - మయ = మయుడు; మాలి = మాలి; సుమాలి = సుమాలి; ప్రముఖులకు - ప్రముఖుల్ = మొదలగువారి; కున్ = కు; మైత్రి = మిత్రత్వము; యెఱింగించి - ఎఱింగించి = తెలిపి; కుంభ = కుంభుడు; నికుంభులకు - నికుంభుల్ = నికుంభుల; కున్ = కు; సౌజన్యంబుఁగైకొలిపి - సౌజన్యంబున్ = మంచితనము; కైకొల్పి = ఏర్పరచి; పౌలోమ = పౌలోములు {పౌలోములు - మారీచునకు పులోమ యందు కలిగిన 60,00 దానవ సంతతి}; కాలకేయ = కాలకేయులు {కాలకేయులు - మారీచునకు కలక యందు కలిగిన 1,400 దానవ సంతతి}; నివాత = నివాతులు {నివాతము - బాణములచే భేదింపరానిది}; కవచాదుల - కవచ = కవచులు; ఆదుల = మున్నగువారి; యెడ - ఎడన్ = అందు; బాంధవంబు = బంధుత్వము; ప్రకటించి = సిద్ధించుకొని; వజ్రదంష్ట్రికి - వజ్రదంష్ట్రి = వజ్రదంష్ట్రి; కిన్ = కి; వశుండై - వశుండు = లొంగినవాడు; ఐ = అయ్యి; యితర - ఇతర = మిగలిన; దానవ = దానవుల; దైత్య = దైత్యుల; సమూహంబువలననతిస్నేహంబు - సమూహంబున్ = నికరముల; వలన = నుండి; అతి = మిక్కిలి; స్నేహంబున్ = మిత్రత్వమును; సంపాదించి = సంపాదించి; మనకునక్కచెలియండ్ర - మన = మన; కున్ = కు; అక్కచెలియండ్ర = సోదరీమణుల; బిడ్డలకునొడ్డారంబులేమిటికినేక - బిడ్డల = పిల్లల; కున్ = కు; ఒడ్డారంబులు = పంతములు; ఏమిటి = ఎందు; కిన్ = కు; ఏక = ఏకోన్ముఖమైన; కార్యపరత్వంబుననడ్డంబు - కార్యపరత్వంబునన్ = పనులుచేసికొనుటద్వారా; అడ్డంబున్ = ఎదురు; లేక = లేకుండగ; బ్రదుకుదమన్యోన్య - బ్రదుకుదము = జీవించెదము; అన్యోన్య = మనలోమనకి; విరోధంబులేల - విరోధంబులు = శత్రుత్వములు; ఏల = ఎందులకు; తొల్లి = ఇంతకు ముందు ; యన్యోన్యవిరోధంబున - అన్యోన్య = మనలోమనకి; విరోధంబునన్ = శత్రుత్వములవలన; నలంగితిమిది - నలింగితిమి = నలిగిపోతిమి; ఇది = ఇప్పటి; మొదలు = నుండి; దనుజదివిజ - దనుజ = దానవుల; దివిజ = దేవతల {దివిజులు - స్వర్గమున పుట్టినవారు , దేవతలు}; సముదయంబులకు - సముదయంబుల్ = సమూహముల; కున్ = కు; రాజు = రాజు; విరోచననందనుండ = బలియే; మనమందఱమతని - మనము = మనము; అందఱము = అందఱము; అతని = అతని యొక్క ; పంపు = ఆజ్ఞప్రకారము; చేయంగలవారముభయకులంబును - చేయంగలవారము = చేసెడివారము; ఉభయ = రెండు ( 2); కులంబునున్ = కుటుంభములును; వర్ధిల్లునట్టి - వర్ధిల్లున్ = అభివృద్ధిచెందును; అట్టి = అటువంటి; యుపాయంబెఱింగింతునని - ఉపాయంబున్ = ఉపాయమును; ఎఱింగింతున్ = తెలిపెదను; అని = అని; యమృతజలధిమథన - అమృతజలధి = పాలసముద్రము; మథన = చిలుకు; ప్రారంభకథనంబుదెలియంజెప్పెనట్లు - ప్రారంభ = ప్రయత్నము; కథనంబు = సంగతి; తెలియన్ = తెలియునట్లు; చెప్పెన్ = చెప్పెను; అట్లు = అలా; సురాసుర - సుర = దేవత; అసుర = రాక్షస; యూథంబులు = సమూహములు; బలారాతిబలిప్రముఖంబులై - బలారాతి = ఇంద్రుడు {బలారాతి - బలి యొక్క అరాతి (శత్రువు), ఇంద్రుడు}; బలి = బలి; ప్రముఖంబులు = నాయకులుగాగలవి; ఐ = అయ్యి; పరమోద్యోగంబున - పరమ = మిక్కిలి; ఉద్యోగంబునన్ = పూనికతో; సుధాసంపాదనాయత్తచిత్తులై - సుధా = అమృతమును; సంపాదనా = సంపాదించవలెననెడి; ఆయత్త = నిశ్చయించుకొన్న; చిత్తులు = మనసులుగలవారు; ఐ = అయ్యి; యైకమత్యంబునొంది - ఐకమత్యంబున్ =

ఐకమత్యమును; ఒంది = పొంది; **యమందగమనంబున** - అమంద = వేగముగల; గమనంబునన్ = నడకలతో; **మందరనగంబునకుంజని** - మందర = మందర యనెడి; నగంబున్ = పర్వతమున; కున్ = కు; చని = వెళ్ళి.

8-183-సీ.| వాసవవర్ధకి = త్వష్ట {వాసవవర్ధకి - విశ్వకర్మ , దేవతాశిల్పి, త్వష్ట}; **వాఁడిగాఁజఱచిన** - వాడిగాజఱచిన = పదునుపెట్టిన; **కుద్దాలముఖములఁగొంతద్రవ్వి** - కుద్దాల = తవ్వుగోలల; ముఖములన్ = మొనలతో; కొంతన్ = కొంచము; త్రవ్వి = తవ్వి; **ముసలాగ్రములజొన్పి** - ముసల = రోకండ్ల; అగ్రములన్ = కొనలను; చొన్పి = దూర్చి; **మొదలిపాఁతగలించి** - మొదలిపాన్ = మొదలంటా; తగిలించి = తగిలించి; **దీర్ఘపాశంబులఁద్రిండు** - దీర్ఘ = పొడవైన; పాశంబులన్ = తాళ్ళను; ద్రిండు = దిండుగా; చుట్టి = చుట్టి; పెకలించి = పెళ్ళగించి; **బాహులబీడించి** - బాహులన్ = చేతులతో; పీడించి = గట్టిగాపట్టి; **కదలించి** - కదిలించి = కదిపి; **పెల్లార్చి** - పెల్లు = గట్టిగా; అర్చి = అరచి; తమతమ = వారివారి; పేరు = పౌరుషములను; వాడి = ప్రకటించుచు; పెఱికి = పీకి; **మీఁదికినెత్తి** - మీది = పై; కిన్ = కి; ఎత్తి = ఎత్తి; **పృథులహస్తంబులఁదలల** - పృథుల = పెద్దపెద్ద; హస్తంబులన్ = చేతులతో; తలలన్ = తలలకి; **భుజంబులఁదరలకుండనాని** - భుజంబులన్ = భుజములకు; తరలకుండన్ = జారకుండగ; ఆని = ఆన్చి.

8-183.1-తే.| **మెల్లన** - మెల్లన్ = మెల్లగా; **కుఱుతప్పుటడుగులిడుచు** - కుఱు = చిన్నచిన్నగా; తప్పుడు = అతిక్రమించెడు; అడుగులు = అడుగులు; ఇడుచున్ = వేయుచు; **భారమధికంబు** - భారము = బరువు; అధికంబు = చాలా ఎక్కువ; మఱవక = మరచిపోకుండ; **పట్టుఁడనుచు** - పట్టుడు = పట్టుకొనుడు; అనుచున్ = అంటూ; **మందరనగంబుఁదెచ్చిరమందగతిని** - మందర = మందర యనెడి; నగంబున్ = పర్వతమును; తెచ్చిరి = తీసుకువచ్చిరి; అమంద = చురుకైన; గతిన్ = విధముగా; **దేవదైత్యులు** - దేవ = దేవతలు; దైత్యులు = రాక్షసులు; జలరాశి = సముద్రము; తెరువుపట్టి = వైపునకు.

8-184-క.| **మందరము** - మందరమున్ = మందరపర్వతమును; **మోవనోపమినందఱపైఁబడియెనదియునతి** - మోవన్ = మోయ; ఓపమిన్ = లేకపోవుటచేత; అందఱ = అందరి; పైన్ = మీదను; పడియెన్ = పడినది; అదియున్ = అది; అతి = మిక్కలి; **చోద్యముగాఁగొందఱు** - చోద్యముగాన్ = విచిత్రముగా; కొందఱున్ = కొంతమంది; **నేలంగలిసిరి** - నేలన్ = మట్టిలో; కలిసిరి = కలిసిపోయిరి; **కొందఱు** - కొందఱున్ = కొంతమంది; నుగ్గయిరి = నలిగిపోయిరి; చనిరి = పారిపోయిరి; **కొందఱు** - కొందఱున్ = కొంతమంది; భీతిన్ = భయమువలన.

8-185-క.| ఏలా = ఎందుకు; **హరికడకేఁగితిమేలా** - హరి = విష్ణుని; కడ = దగ్గర; కున్ = కు; ఏగితిమి = వెళ్ళితిమి; ఏలా = ఎందుకు; **దొరఁకొంటిమధికహేలన** - దొరకొంటిమి = పూనుకొంటిమి; అధిక = మిక్కలి; హేలనన్ = మైకముతో; **శైలోన్మూలనముజేసి** - శైల = కొండను; ఉన్మూలనము = పెకలించుట; చేసి = చేసి; **తెచ్చితిమేలా** - తెచ్చితిమి =

తీసుకొచ్చితిమి; ఏలా = ఎలాగా; పెక్కండ్రు = అనేకమంది; మడిసిరేలా - మడిసిరి = చనిపోయిరి; ఏలా = ఎలాగా; నడుమన్ = మధ్యలో.

8-186-క.| ఏటికి - ఏటి = ఎందుల; కిన్ = కు; మముఁబనిబంచెనునేటికి - మమున్ = మమ్ములను; పనిపంచెను = నియోగించెను; ఏటి = ఎందు; కిన్ = కు; మనఁబోఁటివారికింతలు - మన = తమ; పోటి = వంటి; వారి = వారల; కిన్ = కి; ఇంతలు = ఇంతపెద్ద; పనులింకేటికి - పనులు = కార్యములు; ఇంకన్ = ఇంకను; ఏటి = ఎందు; కిన్ = కు; రాఁడు - రాడు = రావడంలేదు; రమేశ్వరుఁడేటికుపేక్షించె - రమేశ్వరుడు = విష్ణువు {రమేశ్వరుడు - రమ (లక్ష్మీదేవికి) ఈశ్వరుడు (పతి) , విష్ణువు}; ఏటి = ఎందుల; కున్ = కు; ఉపేక్షించెన్ = నిర్లక్ష్యముచేసెను; మఱవనేటికి - మఱవన్ = మరచిపోవుట; ఏటి = ఎందు; కిన్ = కు; మనలన్ = మనలను.

8-187-వ.| అని = అని; కులకుధరపతనజన్యంబగుదైన్యంబు - కులకుధర = కులపర్వతముయొక్క; పతన = పడిపోవుటచేత; జన్యంబు = జనించినది; అగు = అయిన; దైన్యంబున్ = దీనత్వమును; సహింపనోపక - సహింపన్ = ఓర్చుకొన; ఓపక = లేక; పలవించుచున్న = పలవరించుచున్న; దివిజదితిజుల - దివిజ = దేవతల; దితిజుల = రాక్షసుల; భయంబు - భయంబున్ = భయమును; మనంబుననెఱింగి - మనంబునన్ = మనసులో; ఎఱింగి = తెలిసి; సకలవ్యాపకుండగు - సకల = సర్వ; వ్యాపకుండు = వ్యాపించెడివాడు; అగు = అయిన; హరిదత్సమీపంబున - హరి = విష్ణుమూర్తి; తత్ = ఆ; సమీపంబునన్ = దగ్గరలో.

8-188-మ.| గరుడారోహకుఁడై - గరుడ = గరుత్మంతుని; ఆరోహకుడు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; గదాదిధరుఁడై - గద = గద; ఆది = మున్నగునవి; ధరుడు = ధరించినవాడు; ఐ = అయ్యి; కారుణ్యసంయుక్తుఁడై - కారుణ్య = దయతో; సంయుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; హరికోటిప్రభతోనోహో - హరి = సూర్యులు; కోటి = కోటిమందితోసమానమైన; ప్రభ = ప్రకాశము; తోన్ = తోటి; ఓహో = ఓహో; వెఱవకుండంచుంబ్రదీపించి - వెఱవకుండు = భయపడకండి; అంచున్ = అనుచు; ప్రదీపించి = అతిశయించి; తద్గిరిఁగేలన్ - తత్ = ఆ; గిరిన్ = కొండను; కేలన్ = చేతితో; నలువొందగందుకము - నలువొందన్ = నేర్పుతో; కందుకము = బంతి; మాడ్కింబట్టి - మాడ్కిన్ = వలె; పట్టి = పట్టుకొని; క్రీడించుచున్గరుణాలోకసుధన్ - క్రీడించుచు = ఆడుచూ; కరుణా = కృపా; ఆలోక = దృష్టి యనెడి; సుధన్ = అమృతముతో; సురాసురుల - సుర = దేవతలు; అసురులన్ = రాక్షసుల; ప్రాణంబుల్ = ప్రాణములను; సమర్థించుచున్ = కాపాడుతూ.

8-189-క.| వారలుగొలువఁగ - వారలు = వారు; కొలువంగ = సేవించుచుండగ; హరియును = విష్ణువు; వారాన్నిధికరుగుమనఁగ - వారాన్నిధి = సాగరమున; కున్ = కు; అరుగుము = వెళ్లుము; అనగన్ = చెప్పగా; వసుధాధరమున్ = పర్వతమును {వసుధాధరము - వసుధ (భూమిని) ధరము (ధరించునది) , పర్వతము}; వారిజనయనునిఁగొంచునవారితగతిఁజనియె - వారిజనయనునిన్ = హరిని {వారిజనయనుడు - వారిజము (పద్మముల)

వంటి నయనుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; కొంచున్ = తీసుకొని; అవారిత = ఆపలేని; గతిన్ = వేగముతో; జనియెన్ = వెళ్లెను; విహగవల్లభుఁడబుతన్ - విహగవల్లభుడు = గరుత్మంతుడు; అబుతన్ = దగ్గరగా.

8-190-క.| చని = వెళ్లి; జలరాశితటంబున - జలరాశి = సముద్రము; తటంబునన్ = గట్టుమీద; వనజాక్షుని = హరిని; గిరిని = పర్వతమును; డించి = దించి; వందనములు = నమస్కారములు; సద్వినుతులుజేసి - సద్వినుతులు = స్తోత్రములు; చేసి = చేసి; ఖగేంద్రుఁడు - ఖగేంద్రుడు = గరుడుడు {ఖగేంద్రుడు - ఖగము (పక్షుల)కు ఇంద్రుడు (ప్రభువు) , గరుత్మంతుడు}; పనివినియెను - పనివినయెను = సెలవుతీసుకొనెను; భక్తినాత్మ - భక్తిన్ = భక్తితో; ఆత్మ = తన; భవనంబునకున్ - భవనంబున్ = నివాసమున; కున్ = కు.

8-191-వ.| అప్పుడు = అప్పుడు.

8-192-సీ.| భూనాథ = రాజా; వినవయ్య - విను = వినుము; అయ్య = తండ్రి; భోగీంద్రు - భోగి = సర్పములకు; ఇంద్రున్ = ప్రభువుని; వాసుకిఁబిలిపించి - వాసుకిన్ = వాసుకుని; పిలిపించి = పిలిపించి; యతనికిఁబ్రియముజెప్పి - అతని = అతని; కిన్ = కి; ప్రియముజెప్పి = నచ్చచెప్పి; ఫలభాగమీనొడఁబడి - ఫల = ఫలితములో; భాగము = వంతు; ఈన్ = ఇచ్చుటకు; ఒడబడి = ఒప్పుకొని; సమ్మతునిఁజేసి - సమ్మతునిజేసి = ఒప్పించి; మెల్లన = మెల్లగా; చేతుల - చేతులన్ = చేతులతో; మేను = దేహమును; నివిరి = దువ్వి; నీవకాకెవ్వరు - నీవ = నీవుమాత్రము; కాక = తప్పించి; ఎవ్వరు = ఎవరు; నేర్తురీపనికియ్యకొమ్మని - నేర్తురు = సమర్థులు; ఈ = ఈ; పని = కార్యమున; కున్ = కు; ఇయ్యకొమ్ము = అంగీకరింపుము; అని = అని; యతని - అతని = అతని యొక్క; కైకోలు = అంగీకారము; పడసి = పొంది; కవ్వంపుఁగొండ - కవ్వంపు = కవ్వముగానున్న; కొండన్ = పర్వతమును; నిష్కంటకంబుగఁజేసి - నిష్కంటకంబుగన్ = ముళ్ళులేనిదిగ; చేసి = చేసి; ఘర్షించి = రాపిడిచేసి; యతని - అతని = అతని; భోగంబుఁజుట్టి - భోగంబున్ = శరీరమును; చుట్టి = చుట్టి.

8-192.1-ఆ.| కడఁగి - కడగి = పూని; యమృతజలధిఁగలశంబుఁగావించి - అమృతజలధిన్ = పాలసముద్రమును; కలశంబుగాన్ = కుండగా; కావించి = చేసుకొని; త్రచ్చునవసరమునఁదలఁపులమర - త్రచ్చు = చిలికెడి; అవసరమునన్ = సమయములో; తలపులు = బారులు; అమరన్ = తీరి; బద్ధవస్త్రకేశభారులై - బద్ధ = బిగించిన; వస్త్ర = బట్టలు; కేశభారులు = జుట్టుముడులుగలవారు; ఐ = అయ్యి; యా - ఆ = ఆ; రెండు = రెండు (2); గములవారు - గముల = పక్షముల; వారున్ = వారు; తరువఁగదిసిరచట - తరువన్ = చిలుకుటకు; కదిసిరి = తలపడిరి; అచటన్ = అక్కట.

8-193-వ.| తదనంతరంబ = తరువాత.

8-194-క.| హరియును = విష్ణువు; దేవానీకమునురగేంద్రుని - దేవ = దేవతల; అనీకమున్ = సమూహము; ఉరగ = సర్పములకు; ఇంద్రునిన్ = ప్రభువుని; తలలు - తలలున్ = తలవైపున; పట్టనుద్యోగింపన్ - పట్టన్ = పట్టుకొనుటకు;

ఉద్యోగింపన్ = యత్నిస్తుండగా; **హరిమాయాపరవశులై** - హరి = విష్ణుని; మాయా = మాయకు; పరవశులు = లొంగినవారు; ఐ = అయ్యి; సురవిమతులు = రాక్షసులు; కూడి = అందరుకలిసి; **పలుకఁజొచ్చిరి** - పలుకన్ = వాదులాడ; చొచ్చిరి = మొదలిడిరి; కడిమిన్ = పట్టుదలతో.

8-195-మత్త.| **స్వచ్ఛమైన** - స్వచ్ఛమైన = నిర్మలమైన; **ఫణంబు** - ఫణంబున్ = పాముతలలు; మీరలు = మీరు; **చక్కఁబట్టి** - చక్కన్ = చక్కగా; పట్టి = పట్టుకొని; **మథింపఁగాఁబుచ్ఛమేటికి** - మథింపగాన్ = చిలుకుతుండగా; పుచ్ఛము = తోక; ఏటి = ఎందుల; కిన్ = కు; **మాకుఁబట్టఁగఁబూరుషత్వముగల్గి** - మా = మా; కున్ = కు; పట్టగన్ = పట్టుకొనుటకు; పూరుషత్వము = పౌరుషము; కల్గి = ఉండి; **మేమచ్ఛమైన** - మేము = మేము; అచ్ఛము = స్వచ్ఛము; ఐన = అయిన; **తపోబలాధ్యయనాన్వయంబులవారమై** - తపస్ = తపస్సు; బల = బలము; అధ్యయన = చదువు; అన్వయంబుల్ = వంశములు; వారము = కలవారము; ఐ = అయ్యి; **యిచ్ఛయింతుమె** - ఇచ్ఛయింతుమె = ఒప్పుకొనెదమా ఏమి ; **తుచ్ఛవృత్తికినిండు** - తుచ్ఛ = నీచపు; వృత్తి = వర్తనల; కిన్ = కి; ఇండు = ఇవ్వండి; **మాకు** - మా = మా; కున్ = కు; **ఫణాగ్రముల్** - ఫణ = పడగల; అగ్రమున్ = కొసను.

8-196-వ.| అని = అని; పలుకు = పలికెడు; **దనుజులంజూచి** - దనుజులన్ = రాక్షసులను; చూచి = చూసి.

8-197-క.| **విస్మయముఁబొంది** - విస్మయంబున్ = ఆశ్చర్య; పొంది = పోయి; **దానవఘస్మరుఁడహిఫణము** - దానవఘస్మరుడు = విష్ణువు {దానవఘస్మరుడు - దానవ (రాక్షసుల) ఘస్మరుడు (నాశకుడు) , విష్ణువు}; అహి = పాము; ఫణమున్ = పడగను; **విడువఁగైకొని** - విడువన్ = వదిలిపెట్టగ; కైకొని = చేపట్టి; **యసురుల్** - అసురుల్ = రాక్షసులు; **విస్మితముఖులై** - విస్మిత = మక్కిలి నవ్వుతోకూడిన ; ముఖులు = మఖముగలవారు; ఐ = అయ్యి; **యార్చిరవిస్మితముగఁగొనిరి** - ఆర్చిరి = కేకలువేసిరి; అవిస్మితముగన్ = చిరునవ్వులులేకుండగ; కొనిరి = తీసుకొనిరి; సురలు = దేవతలు; **వీఁకందోఁకన్** - వీకన్ = ఉత్సాహముగ; తోకన్ = తోకను.

8-198-వ.| ఇట్లు = ఈ విధముగ ; **సమాకర్షణస్థానభాగనిర్ణయంబులేర్పఱచుకొని** - సమాకర్షణ = లాగబడెడి; స్థాన = స్థానములను; భాగ = పంచుకొనెడి; నిర్ణయంబులు = నిర్ణయములు; ఏర్పఱచుకొని = నియమించుకొని; దేవతలు = దేవతలు; **పుచ్ఛంబునుబూర్వదేవతలు** - పుచ్ఛంబును = తోకను; పూర్వదేవతలు = రాక్షసులు; **ఫణంబులుంబట్టి** - ఫణంబులున్ = పడగలను; పట్టి = పట్టుకొని; పయోరాశి = సముద్రము; **మధ్యంబునంబర్వతంబు** - మధ్యంబునన్ = మధ్యలో; పర్వతంబున్ = పర్వతమును; పెట్టి = పెట్టి; **పరమాయత్తచిత్తులై** - పరమ = మిక్కలి; ఆయత్త = లగ్నమైన; చిత్తులు = మనసుగలవారు; ఐ = అయ్యి; **యమృతార్థంబు** - అమృత = అమృతము; అర్థంబున్ = కోసము; త్రచ్చుచున్న = చిలుకుతున్న; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

8-199-క.| విడు = విడిచిపెట్టండి; విడుఁడని - విడుడు = విడిచిపెట్టండి; అని = అని; ఫణి = సర్పము; పలుకఁగఁగడు - పలుకగన్ = అరుచుచుండగ; కడు = అధికమైన; భరమున - భరమునన్ = బరువువలన; మొదలఁగుదురుగలుగమిగెడఁపై - మొదలన్ = క్రింద; కుదురు = కుదురు {కుదురు - కుదురుగా నిలుచుటకు ఏర్పరచెడి పీఠము}; కలుగమి = లేకపోవుటచేత; కెడవు = ఒరిగినది; ఐ = అయ్యి; బుడబుడరవమునఖిలము - బుడబుడ = బుడబుడ యనెడి; రవమునన్ = శబ్దముతో; అఖిలమున్ = సర్వము; వడవడ = వడవడ యని; వడఁకఁగ - వడకగన్ = వణికిపోగా; మహాద్రి - మహా = గొప్ప; అద్రి = కొండ; వనధి - వనధిన్ = సముద్రమునందు; మునింగెన్ = మునిగినది.

8-200-ఉ.| గౌరవమైన = గొప్పదైన; భారమునఁగవ్వపుఁగొండ - భారమునన్ = బరువువలన; కవ్వపు = కవ్వముగానున్న {కవ్వము - పెరుగు చిలికెడు సాధనము }; కొండన్ = కొండను; ధరింప - ధరింపన్ = భరించ; లేక = లేక; దోస్సారవిహీనులై - దోః = భుజ; సార = బలము; విహీనులు = లేనివారు; ఐ = అయ్యి; యుభయ - ఉభయ = రెండు (2) పక్షముల; సైనికులుంగడు - సైనికులున్ = భటులును; కడు = మిక్కలి; సిగ్గుతోన - సిగ్గు = అవమానము; తోనన్ = తోటి; కూపారతటంబునంబడిరి - కూపార = సముద్రపు; తటంబునన్ = ఒడ్డున; పడిరి = కూలబడిరి; పౌరుషముంజెడి - పౌరుషము = పరాక్రమములు; చెడి = కోల్పోయి; పాండవేయ = పరీక్షితా {పాండవేయుడు - పాండవవంశస్థుడు, పరీక్షిత్తు}; యెవ్వారికినేరఁబోలు - ఎవ్వారి = ఎలాంటివారి; కిన్ = కైనను; నేరన్ = సాధ్యము; పోలు = కానిది; బలవంతపు = ప్రబలమైన; దైవమునాక్రమింపగన్ - దైవమున్ = విధిని; ఆక్రమింపన్ = దాటుటకు.

8-201-క.| వననిధిజలములోపల - వననిధి = సముద్రము {వననిధి - వనము (నీటి)కి నిధి , సముద్రము}; జలము = నీటి; లోపలన్ = అందు; మునిఁగెడి - మునిగెడి = మునిగిపోతున్న; గిరిఁజూచి - గిరిన్ = కొండను; చూచి = చూసి; దుఃఖమునఁజింతాబ్ధిన్ - దుఃఖమునన్ = శోకముతో; చింత = శోకమనెడి; అబ్ధిన్ = సముద్రమువ; మునిఁగెడి - మునిగెడి = మునిగిపోతున్న; వేల్పులఁగనుఁగొని - వేల్పులన్ = దేవతలను; కనుగొని = చూసు; వనజాక్షుఁడు - వనజాక్షుడు = హరి; వార్ధినడుమ - వార్ధిన్ = సముద్రపు; నడుమన్ = మధ్యలో; వారలు = వారు; చూడన్ = చూచుచుండగ.

8-202-సీ.| సవరనై - సవరన్ = చక్కనిది, చదునైనది; ఐ = అయ్యి; లక్ష = లక్ష ( 1,00,000); యోజనముల - యోజనంబుల = యోజనముల; వెడలుపై - వెడలుపు = వెడల్పుగలది; ఐ = అయ్యి; కడుఁగఠోరమునైన - కడు = మిక్కలి; కఠోరమున్ = గట్టిది; ఐన = అయిన; కర్పరమును = తాబేటిడిప్ప; నదనైన - అదనైనన్ = ఆకలివేస్తే; బ్రహ్మాండమైననాహారించు - బ్రహ్మాండమున్ = బ్రహ్మాండమును; ఐనన్ = అయినను; ఆహారించు = తినగలిగెడి; ఘనతరంబగు - ఘనతరంబు = బహుపెద్దది; అగు = అయిన {ఘనము - ఘనతరము - ఘనతమము}; ముఖగహ్వరంబు - ముఖ = నోరు యనెడి; గహ్వరంబు = గుహ; సకల = అఖిలమైన; చరాచర = జగత్తునందలి; జంతురాసులనెల్ల - జంతు = జీవ; రాసులన్ = జాలమును; ఎల్లన్ = సర్వమును; మ్రింగి = మింగేసి; లోఁగొనునట్టి - లోగొనున్ = ఇముడ్చుకొనగలిగిన; అట్టి = అటువంటి; మేటి = పెద్ద; కడుపు = కడుపు; విశ్వంబుపై - విశ్వంబు = విశ్వము; పైన్ =

మీద; వేఱు = మరొక; విశ్వంబు = విశ్వము; పైఁబడ్డనాఁగినఁగదలని - పైన్ = మీద; పడ్డన్ = పడుట; ఆగినన్ = మొదలిడినను; కదలని = చలించని; యట్టి - అట్టి = లాంటి; కాళ్ళు = కాళ్ళు.

8-202.1-తే.| వెలికి - వెలి = బయట; కిన్ = కు; లోనికిఁజనుదెంచు - లోని = లోపలి; కిన్ = కి; చనుదెంచు = కదలాడెడి; విపులతుండమంబుజంబులఁబోలెడునక్షి - విపుల = పెద్ద; తుండమంబు = తొండము, తాబేలుతల; అంబుజంబులన్ = పద్మములను {అంబుజము - అంబువు (నీటియందు) జము (పుట్టునది) , పద్మము}; పోలెడు = వంటి; అక్షి = కన్నుల; యుగము - యుగమున్ = జంటతో; సుందరంబుగ - సుందరంబుగన్ = అందముగా; విష్ణుండు = హరి; సురలతోడి - సురల = దేవతల; తోడి = తోటి ఉన్న ; కూర్మి = ప్రేమ; చెలువొందనొక - చెలువొందన్ = బయల్పడగ; ఒక = ఒక; మహాకూర్మమయ్యె - మహా = పెద్ద; కూర్మమున్ = తాబేలుగా; అయ్యెన్ = అవతరించెను.

8-203-మ.| కమఠంబై - కమఠంబు = తాబేలు {కమఠము - జలమునందు వసించునది , తాబేలు}; ఐ = అయ్యి; జలరాశిఁజొచ్చి - జలరాశిన్ = సముద్రమునందు; చొచ్చి = ప్రవేశించి; లఘుముక్తాశుక్తిచందంబునన్ - లఘు = చిన్న; ముక్తా = ముత్యపు; శుక్తి = చిప్ప; చందంబునన్ = వలె; సమదద్రీంద్రమునెత్తె - సమతన్ = సుళువుగా; అద్రి = పర్వత; ఇంద్రమున్ = శ్రేష్ఠమును; ఎత్తె = పైకెత్తెను; వాసుకి = వాసుకి యనెడి; మహానాగంబుతో - మహా = గొప్ప; నాగంబున్ = సర్పము; తోన్ = తోపాటు; లీలతోనమరేంద్రాదులు - లీల = క్రీడించుట; తోన్ = తోటి; అమరేంద్ర = దేవేంద్రుడు; ఆదులు = మొదలగువారు; మౌళికంపములతోనానాఁగదే - మౌళి = తలల; కంపముల్ = ఊపుటలు; తోన్ = తో; ఔఔ = మేలుమేలు; కదే = కదా; బాపురే = ఔరా; కమలాక్షా - కమలాక్ష = శ్రీహరి {కమలాక్షుడు - కమలములవంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; శరణంచు - శరణు = శరణు; అంచున్ = అని కేకలిడిరి; భూదిశలునాకాశంబునున్ - భూ = భూమండలము; దిశలు = దిక్కులు; ఆకాశంబున్ = ఆకాశము; మ్రోయఁగన్ - మ్రోయగన్ = మారుమోగునట్లు.

8-204-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

8-205-క.| తరిగాండ్రలోననొకఁడట - తరిగాండ్ర = చిలికెడివారి; లోనన్ = లోపల; ఒకడు = ఒకడు; అటన్ = అక్కడ; తరిగడవకుఁగుదురునాఁక - తరిగడవ = మజ్జిగకుండైనసముద్రము; కున్ = అందలి; కుదురున్ = కుదురు; నాక = సర్పపు; త్రాడఁట - త్రాడు = తాడు; అటన్ = అక్కడ; చేరుల్ = చేరినవారు; దరిగవ్వంబునుదానఁట - తరి = చిలికెడి; కవ్వంబున్ = కవ్వము; తాన్ = తనే; అటన్ = అట; హరిహరి = ఆహా; హరిచిత్రలీల - హరి = విష్ణుని; చిత్ర = విచిత్రమైన; లీలన్ = లీలలను; హరియే = విష్ణువునకే; యెఱుఁగున్ - యెఱుగున్ = తెలియును.

8-206-ఆ.| జలధిఁగడవ - జలధి = సముద్రము; కడవన్ = కుండగా; చేయ = చేయుటకు; శైలంబుఁగవ్వంబు - శైలంబున్ = కొండను; కవ్వంబున్ = కవ్వముగా; చేయ - చేయన్ = చేయుటకు; భోగిఁద్రాడు - భోగిన్ = పామును; త్రాడున్ =

తాడుగా; **చేయఁదరువ** - చేయన్ = చేయుటకు; తరువన్ = చిలుకుటకు; **సిరియు** - సిరియున్ = లక్ష్మీదేవి; **సుధయుఁబడయ** - సుధయున్ = అమృతము; పడయన్ = పొందుటకు; **శ్రీవల్లభుఁడుదక్కనొరుఁడు** - శ్రీవల్లభుడున్ = హరి {శ్రీవల్లుడు - శ్రీ (లక్ష్మీదేవికి) వల్లభుడు (పతి) , విష్ణువు}; తక్కన్ = తప్పించి; ఒరుడు = ఇతరుడు; **శక్తిమంతుఁడొకఁడుగలఁడె** - శక్తిమంతుడు = సామర్థ్యముగలవాడు; ఒకడు = ఇంకొకడు; కలడె = ఉండగలడా, లేడు.

8-207-ఆ.| **గొల్లవారిబ్రతుకుగొఱతన** - గొల్లవారి = గోల్లవారి; బ్రతుకు = జీవితము; కొఱత = తక్కువది; అనన్ = అనుట; వచ్చునె = సాధ్యమా, కాదు; **గొల్లరీతిఁబాలకుప్పద్రచ్చి** - గొల్ల = గొల్లవారి; రీతిన్ = వలె; పాలకుప్పన్ = పాలసముద్రమును {పాలకుప్ప - పాలు+కుప్ప , సముద్రము}; త్రచ్చి = చిలికి; **గొల్లలైరి** - గొల్లలు = గొల్లవారు; ఐరి = అయ్యారు; సురలు = దేవతలు; **గొల్లయ్యె** - గొల్ల = గొల్లవాడు; అయ్యెన్ = అయ్యెను; విష్ణుండు = హరి; చేటు = మరణము; లేని = లేకపోవుటను కలిగించెడి; మందు = ఔషధమును; **సిరియుఁగనిరి** - సిరియున్ = లక్ష్మీదేవిని; కనిరి = పొందగలిగిరి.

8-208-వ.| ఇట్లు = ఈ విధముగ; **సురాసురయూథంబులు** - సుర = దేవతలు; అసుర = రాక్షసుల; యూథంబులున్ = సమూహములు; **హరిసనాథంబులయి** - హరిన్ = విష్ణువు; సనాథంబులు = నాయకుడుగాగలవి; అయి = అయ్యి; **కవచంబులు** - కవచంబులున్ = కవచములు; **నెట్టంబులు** - నెట్టంబులున్ = తలపాగాలు; పెట్టికొని = ధరించి; పుట్టంబులు = బట్టలు; పిరిచుట్లు = మెలితిప్పులు; చుట్టుకొని = చుట్టుకొని; **కరంబులుఁగరంబులనప్పళించుచు** - కరంబులున్ = చేతులను; కరంబులన్ = చేతులతో; అప్పళించుచున్ = హత్తుకొనుచు; భుజంబులు = భుజములు; **భుజంబులనొరయుచు** - భుజంబులన్ = భుజములతో; ఒరయుచున్ = రాసుకొనుచు; **లెండులెండుదరువఁదొడంగుఁడు** - లెండులెండు = లేవండిలేవండి; తరువన్ = చిలుకుట; తొడంగుడు = మొదలుపెట్టండి; **రండని** - రండు = రండి; అని = అని; **యమందగతింబెరుగుఁద్రచ్చు** - అమంద = చురుకైన; గతిన్ = విధముగా; పెరుగున్ = పెరుగును; త్రచ్చు = చిలికెడి; **మందగొల్లల** - మంద = గొల్లపల్లె; గొల్లల = గోపాలకుల; **చందంబున** - చందంబునన్ = వలె; **మహార్ణవమధ్యంబున** - మహా = మహా; ఆర్ణవ = సముద్రము; మధ్యంబునన్ = నడుమ; మంథాయమాన = కవ్వముగా ఉండు; **మందరమహీధరవిలగ్న** - మందర = మందరము యనెడి; మహీధర = పర్వతమున; విలగ్న = చుట్టబడిన; **భోగిభోగాద్యంతంబులం గరంబులం దెమల్చుచుఁ బెనుబొబ్బలంబ్రహ్మాండకటాహంబు** - భోగి = పాము; భోగ = దేహము; ఆది = మొదలు, తల; అంతంబులన్ = చివర్లను, తోకలను; కరంబులన్ = చేతులతో; తెమల్చుచు = గుంజుతూ; పెను = పెద్ద పెద్ద ; బొబ్బలన్ = కేకలతో; బ్రహ్మాండ = బ్రహ్మాండముయొక్క; కటాహంబున్ = చిప్ప; **నిర్భరంబయి** - నిర్భరంబు = నిండిపోయినది; అయి = అయినది; **గుబ్బుగుబ్బని** - గుబ్బుగుబ్బు = గుబ్బుగుబ్బు; అని = అని; **యురులు** - ఉరులు = దొర్లుచున్న; **కొండకవ్వంబుగుత్తి** - కొండ = కొండ రూపు; కవ్వంబు = కవ్వముయొక్క; గుత్తి = పీఠము; **జిఱజిఱందిరుఁగు** - జిరజిరన్ = గిరగిర; తిరుగు = తిరిగెడి; **వేగంబున** - వేగంబునన్ = వేగమువలన; **ఘటచ్ఛటాయమానంబులయి** - ఘటఘట = ఘటఘటమనుశబ్దములు; ఆయమానంబులు = కలిగినవి; అయి = అయ్యి; **బుగులుబుగుల్పను** - బుగులుబుగులు =

బుగులుబుగులు; అను = అనెడి; **చప్పుళ్ళుప్పరంబెగసి** - చప్పుళ్ళు = చప్పుళ్ళు; ఉప్పరంబు = ఆకాశమున; ఎగసి = వ్యాపించి; **లెక్కకుమిక్కిలి** - లెక్కకుమిక్కిలి = చాలాఎక్కువైన; చుక్కల = చుక్కలనెడి; కొమ్మల = అందగత్తెల; **చెక్కుల** - చెక్కులన్ = చెక్కిళ్ళను; నిక్కలుపడు = అతిశయించెడి; **మిసిమిగల** - మిసిమి = మార్దవము; కల = కలగిన; **మీఁది** - మీది = పైనున్న; **మీఁగడ** - మీగడ = మీగడ; **పాలతేట** - పాల = పాలయొక్క; తేట = స్వచ్ఛమైన; **నిగ్గుఁదుంపరల** - నిగ్గు = నిగారింపుగల; తుంపరల = నీటిబొట్లు; **పరంపరలవలన** - పరంపరల = జల్లులు; వలన = వలన; **నిజకరక్రమక్రమాకర్షణ పరిభ్రాంతఫణి** - నిజ = తమ; కర = చేతులు; క్రమక్రమ = క్రమముగా; ఆకర్షణ = లాగుటచేత, చిలుకుటచేత; **ఫణాగర్భ సముద్భూత** - ఫణా = పాము యొక్క ; సముద్భూత = ఉద్భవించిన; నిర్భర = భరింపరాని; **విషకీలికీలాజాలంబుల నప్పటప్పటికినుప్పతిల్లిన** - విష = గరళముయొక్క; కీలి = అగ్ని; కీలా = మంటల; జాలంబులన్ = సమూహములు వలన; అప్పటప్పటికిన్ = తక్షణమే; ఉప్పతిల్లన = ఎగయగా; **దప్పిఁగొండొకమందగతిఁజెందక** - దప్పిన్ = దాహముతో; కొండొక = కొంచముకూడ; మంద = మందగించిన; గతిన్ = విధము; చెందక = పొందకుండ; **యక్కూపారవేలా** - ఆ = ఆ; కూపార = సముద్రము; వేలా = సరిహద్దు; **తటకుటజకుసుమగుచ్ఛపిచ్ఛిల** - తట = గట్టునగల; కుటజ = చెట్ల {కుటజము - భూమియందుపుట్టినది, చెట్టు}; కుసుమ = పూల; గుచ్ఛ = గుత్తుల; పిచ్ఛిల = విరజిమ్మబడు; **స్వచ్ఛమకరందసుగంధి** - స్వచ్ఛ = నిర్మలమైన; మకరంద = మకరందము యొక్క ; సుంగంధి = సువాసనలుగల; **గంధవహంబులంగ్రొంజెమట** - గంధవహంబులన్ = గాలులచే; క్రొంజెమట = చిరుచెమటల; నీటి = నీరుచేత; **పెనువఱదగములొడళ్ళనిగుర నొండొరులం బరిహసించుచుఁబేరువాడి** - పెను = పెద్ద; వఱద = వరదల; గములు = గుంపులు; ఒడళ్ళన్ = శరీరముపైననే; ఇగురన్ = ఇగిరిపోగా; ఒండొరులన్ = ఒకరినొకరు; పరిహసించుచు = వేళాకోళములుచేయుచు; పేరు = పౌరుషములను; వాడి = ప్రకటించి; **విలసించుచు** - విలసించుచున్ = విలసిల్లుచు; **మేలుమేలనియుగ్గడించుచుఁగాదుకాదని** - మేలుమేలు = భళీ భళీ; అని = అని; ఉగ్గడించుచన్ = పొగడుకొనుచు; కాదుకాదు = కాదుకాదు; అని = అని; **భంగించుచునిచ్ఛ** - భంగించుచున్ = ఖండించుచు; ఇచ్ఛన్ = ఇష్టముగా; మెచ్చని = మెచ్చుకొనలేని; **మచ్చరంబులవలన** - మచ్చరంబులన్ = అసూయల; వలన = వలన; **వనధివలమాన** - వనధిన్ = సముద్రమును {వనధి - వనము (నీటికి) నిధి, కడలి}; వలమాన = తిరిగెడి {రుగుచున్న}; **వైశాఖవసుంధరాధర** - వైశాఖ = కవ్వపు; వసుంధరాధర = పర్వతముయొక్క {వసుంధరాధరము - వసుంధర (భూమిని) ధరించెడిది, పర్వతము}; పరివర్తన = చలనమువలన; సముజ్జనిత = పుట్టిన; **ఘుమఘుమారావంబును** - ఘుమఘుమ = ఘుమఘుమ యనెడి ; ఆరావంబును = శబ్దములును; **మథనగుణాయమాన** - మథన = చిలికెడి; గుణాయమాన = లక్షణముగలగుటవలన; **మహాహీంద్రప్రముఖ** - మహా = గొప్ప; అహి = సర్ప; ఇంద్ర = ఉత్తముని; ప్రముఖ = విశిష్టమైన నోళ్ళనుండి ; **ముహుర్ముహురుచ్ఛలిత** - ముహుర్ముహుర్ = మాటిమాటికి; ఉచ్ఛలిత = రేగుతున్న; **భూరిఘోరఫూత్కారఘోషంబునుగులకుధర** - భూరి = అతిపెద్ద; ఘోర = ఘోరమైన; ఫూత్కార = ఫూ యనెడి; ఘోషంబునున్ = శబ్దములును; కులధర = కులపర్వతముయొక్క; **పరిక్షేపణక్షోభిత** - పరిక్షేపణ = తిరుగుటవలన; క్షోభిత = కలతపెట్టబడి; సముల్లంఘున = మిక్కిలి అతిక్రమించి; **సమాకులితంబులై** - సమాకులితంబులు = కూడివచ్చినవి; ఐ = అయ్యి; **వెఱచఱచి** - వెఱచి = భయపడి; అఱచి = అరిచి; **గుబురుగుబురులై** - గుబురుగుబురులు =

గుంపులుకట్టినవి; ఐ = అయ్యి; **యొరలు** - ఒరలు = దొర్లుచున్న; కమఠ = తాబేళ్ళు; కర్కట = పీతలు; కాకోదర = పాములు; మకర = మొసళ్ళు; తిమి = పెద్దచేపలు; తిమింగిల = తిమింగిలములు; మరాళ = హంసలు; చక్రవాక = చక్రవాకపక్షులు; **బలాహకభేక** - బలహక = కొక్కెరలు; భేక = కప్పలు; **సారసానీకంబుల** - సారస = బెగ్గురుపక్షులు; అనీకంబుల = సమూహముల; **మొఱలునుంగూడికొని** - మొఱలునున్ = ఆర్తానాదములను; కూడికొని = కలిసిపోయి; ముప్పిరిగొని = పెనగొని; **దనుజదివిజభటాట్టహాస** - దనుజ = రాక్షసుల; దివిజ = దేవతల; భట = భటుల; అట్టహాస = అట్టహాసములు; **తర్జనగర్జనధ్వనులు** - తర్జన = హెచ్చరికల; గర్జన = గర్జన; ధ్వనులు = శబ్దములు; **నలుపురియై** - నలుపురి = పెనవేసుకొనినవి; ఐ = అయ్యి; **మొత్తినట్లైన** - మొత్తినట్లు = మొత్తినట్లు; ఐన = కాగా; **దిశదిగంతభిత్తులును** - దశదిక్ = దశదిశలు; అంత = చివరలు; భిత్తులును = పగులును; **బేఁటెత్తి** - బేటెత్తి = పెళ్ళలూడి; **పెల్లగిలంద్రుళ్ళుచుఁగికురుపొడుచుచునొక్కఁడొకని** - పెల్లగిలన్ = కూలిపోవునట్లుగ; త్రుళ్ళుచు = త్రుళ్లుచు; కికురుపొడుచుచు = వంచిచుచు; ఒక్కడు = ఒకడు; ఒకని = ఇంకొకని; **కంటె** - కంటెన్ = కంటె; **వడియునుంగడపునుంగలుగఁద్రచ్చుచుఁబంతంబులిచ్చుచు** - వడియున్ = అధిక వేగము ; గడపునున్ = అధిక సంయమము; కలుగన్ = కలుగునట్లు; త్రచ్చుచు = చిలుకుతు; పంతంబులు = పంతములు; ఇచ్చుచున్ = పెట్టుకొనుచు; **సుధాజననంబుఁజింతించుచు** - సుధా = అమృతము; జననంబున్ = పుట్టుటకై; చింతించుచు = ఉబలాటపడుతు; **నూతనపదార్థంబులకునెదుళ్ళు** - నూతన = కొత్త; పదార్థంబుల్ = వస్తువుల; కు = కోసము; ఎదుళ్ళు = ఎదురుచూపులు; **చూచుచునెంతదడవుద్రత్తుమని** - చూచుచున్ = చూచుచు; ఎంత = ఇంకా ఎంత ; తడవు = సేపు; త్రత్తుము = చిలుకుదము; అని = అని; **హరినడుగుచునెడపడని** - హరిన్ = విష్ణుని; అడుగుచున్ = అడుగుచు; ఎడపడని = ఎడతెగని; **తమకంబులనంతకంతకు** - తమకంబులన్ = ఆశలతో; అంతకంతకున్ = అంతకంతకు; **మురువుడింపక** - మురువు = పట్టుదలలు; డింపక = తగ్గించకుండ; త్రచ్చు = చిలికెడి; **సమయంబున** - సమయంబునన్ = సమయమునండు.

8-209-క.| **అప్పాలవెల్లిలోపలనప్పటికప్పటికి** - ఆ = ఆ; పాలవెల్లి = పాలసముద్రము; లోపలన్ = లోపల; అప్పటికప్పటికి = అప్పటికప్పుడు; **మందరాగముదిరుగంజప్పుడు** - మందర = మందరము యనెడి ; అగము = కొండ; తిరుగన్ = తిరుగుచున్న; చప్పుడున్ = శబ్దముతో; **నిండెనజాండము** - నిండెన్ = నిండిపోయినది; అజాండము = బ్రహ్మాండము {అజాండము - అజుని (బ్రహ్మ) అండము , బ్రహ్మాండము}; **చెప్పెడిదేమజునిచెవులు** - చెప్పెడిది = చెప్పునది; ఏమి = ఇంక ఏముంది; అజుని = బ్రహ్మదేవుని; చెవులు = చెవులు; చిందఱగొనియెన్ = గింగుర్లెత్తాయి.

8-210-వ.| **అంతనప్పయోరాశిమధ్యంబున** - అంతన్ = అంతట; ఆ = ఆ; పయోరాశి = సముద్రము {పయోరాశి - పయస్ (నీటి)కి రాశి, కడలి}; మధ్యంబునన్ = నడుమ.

8-211-క.| **ఎడమఁగుడి** - ఎడమన్ = ఎడమనుండి; కుడి = కుడిపక్కకు; **మునుపుదిరుగుచుగుడినెడమను** - మునుపు = ముందకు; తిరుగుచున్ = తిరుగుతు; కుడిన్ = కుడినుండి; ఎడమనున్ = ఎడమపక్కకి; **వెనుకఁదిరుగు** - వెనుకన్ = వెనుకకు; తిరుగు = తిరిగును; **కులగిరిగడలింగడలెడల** - కులగిరి = కులపర్వతము; కడలిన్ = సముద్రమును; కడలు = చివర్లవరకు; ఎడలన్ = ఎగసిపోవునట్లుగ; **సురలునసురులుఁదొడితొడి** - సురలున్ = దేవతలు; అసురులున్ = రాక్షసులు; తొడితొడిన్ = తొందరతొందరగా; **ఫణిఫణము** - ఫణి = పాము యొక్క; ఫణము = పడగల; **మొదలుఁదుదియునుదిగువన్** - మొదలున్ = మొదలు; తుదిన్ = తోకను; తిగువన్ = లాగుచుండగా.

8-212-క.| వడిగొని = వేగము అందుకొని ; **కులగిరిఁదరువఁగ** - కులగిరిన్ = కులపర్వతముతో; తరువగన్ = చిలుకుతుండగ; **జడనిధి** - జడనిధిన్ = సముద్రపు; ఖగ = పక్షులు; మకర = మొసళ్ళు; కమఠ = తాబేళ్ళు; ఝష = చేపలు; ఫణి = పాముల; గణముల్ = సమూహములు; **సుడివడుఁదడఁబడుఁగెలఁకులఁబడు** - సుడివడున్ = చీకాకుపడును; తడబడు = తొట్రుపడెడి; కెలకులన్ = పక్కలకు; పడున్ = పడిపోవును; **భయపడినెగసి** - భయపడి = భయపడిపోయి; ఎగసి = గెంతి; **బయలఁబడునురలిపడున్** - బయలన్ = గట్టుమీదకి; పడునున్ = పడిపోవును; ఉరలి = పొరలు పాట్లు; పడున్ = పడిపోవును.

8-213-క.| **అమరాసురకరవిపరిభ్రమణ** - అమర = దేవతలు; అసుర = రాక్షసుల; కర = చేతులచే; విపరిభ్రమణ = చిలికెడి; **ధరాధరవరేంద్రభ్రమణంబునుదాఁగమఠేంద్రు** - ధరాధర = పర్వతములలో; వర = శ్రేష్ఠము; ఇంద్ర = ఉత్తమము యొక్క; భ్రమణంబునున్ = రాపిడికూడ; కమఠ = కూర్మ; ఇంద్రున్ = రాజుయొక్క; వీపు = వీపు; **తీఁటను** - తీటను = దురదను; **శమియింపఁగఁజాలదయ్యె** - శమియింపగన్ = పోగొట్టగలుగుటకు; చాలదు = సరిపోనిది; అయ్యెన్ = అయినది; **జగతీనాథా** - జగతీనాథ = రాజా {జగతీనాథుడు - జగతి (భూమికి) నాథుడు (పతి) రాజు}.

8-214-వ.| తదనంతరంబ = తరువాత.

8-215-క.| **ఆలోలజలధిలోపలనాలోనహి** - ఆలోల = కల్లోలమైన; జలధి = సముద్రము {జలధి - జలమునకు నిధి , సముద్రము}; లోపలన్ = లోపలనుండి; ఆలోన్ = ఆ సమయునందు ; అహిన్ = పామును; విడిచి = విడిచిపెట్టి; **సురలునసురులుఁబఱవంగీలా** - సురలున్ = దేవతలు; అసురులున్ = రాక్షసులు; పఱవన్ = పరుగెత్తుచుండగా; కీలా = మంటలతో; **కోలాహలమై** - కోలాహలము = కోలాహలముతో కూడినది; ఐ = అయ్యి; **హాలాహలవిషము** - హాలాహలము = హాలాహలము అనెడి; విషము = విషము; **పుట్టెనవనీనాథా** - పుట్టెన్ = పుట్టినది; అవనీనాథ = రాజా.

8-216-వ.| **అదియునుంబ్రళయకాలాభీల** - అదియునున్ = అది; ప్రళయ = ప్రళయ; కాల = సమయపు; అభీల = భయంకరమైన; **ఫాలలోచనానలశతంబు** - ఫాలలోచన = రుద్రునికంటి; అనల = అగ్నికి; శతంబు = నూరురెట్లు;

**చందంబుననమందంబై** - చందంబునన్ = వలె; అమందంబున్ = శీఘ్రగమనముగలది; ఐ = అయ్యి; **విలయదహనసహస్రంబుకైవడి** - విలయ = కల్పాంతకాలపు; దహన = అగ్నులు; సహస్రంబు = వెయ్యి (1,000); కైవడిన్ = వలె; వడియై = తీవ్రమైనది; ఐ = అయ్యి; **కడపటిపట్టపగలింటి** - కడపటి = కల్పాంతపు ఆఖరి ; పట్టపగలింటి = నిట్టమధ్యాహ్నపు; **వెలుంగుల** - వెలుంగులన్ = కాంతులు; లక్ష = లక్ష (1,00,000); **తెఱంగున** - తెఱంగునన్ = వలె; **దుర్లక్షితంబై** - దుర్లక్షితంబు = తేరిచూడరానిది; ఐ = అయ్యి; **తుదిరేయి** - తుది = కల్పాంతపు ఆఖరి ; రేయి = రాత్రి; వెలింగిన = ప్రకాశించెడి; **మొగిలుగములవలనంబడుబలు** - మొగిలి = మేఘములు; గముల = సమూహముల; వలనన్ = వలన; పడు = పడెడి; పలు = అనేకమైన; పిడుగుల = పిడుగులు; **వడువున** - వడువునన్ = వలె; **బెడిదంబై** - బెడిదంబు = మహాభయంకరమైనది; ఐ = అయ్యి; **పంచభూతంబులుందేజోరూపంబులైన** - పంచభూతంబులున్ = పంచభూతములు {పంచభూతములు - 1భూమి 2నీరు 3వాయువు 4అగ్ని 5ఆకాశము}; తేజస్ = మంటల; రూపంబులున్ = స్వరూపములుగలవి; ఐన = అయిపోయిన; **చాడ్పున** - చాడ్పునన్ = విధముగా; **దుస్సహంబై** - దుస్సహంబు = భరింపరానిది; ఐ = అయ్యి; **భుగభుగాయమానంబులైన** - భుగభుగాయమానంబులు = భుగభుగమనెడివి; ఐన = అయిన; **పొగలునుజిటచిటాయమానంబులైన** - పొగలును = పొగలును; చిటచిటాయమానంబులు = చిటపటమనియెడివి; ఐన = అయిన; విస్ఫులింగంబులును = నిప్పుకణములు; **ధగధగాయమానంబులైన** - ధగధగాయమానంబులు = ధగధగమనియెడివి; ఐన = అయిన; **నెఱమంటలునుగలిగి** - నెఱ = పెను; మంటలును = మంటల; కలిగి = తో; **మహార్ణవమధ్యంబున** - మహా = గొప్ప; అర్ణవ = సముద్రపు; మధ్యంబునన్ = నడుమ; **మందరనగంబమంథరంబుగందిరుగునెడ** - మందరనగంబు = మందరపర్వతము; అమంథరంబుగన్ = మెల్లనిదిగ; తిరుగు = తిరిగెడి; ఎడన్ = సమయమునందు; జనియించి = పుట్టి; **ఫటఫటాయమానంబై** - ఫటఫటాయమానంబు = ఫటఫటమనెడిది; ఐ = అయ్యి; **నింగికింబొంగి** - నింగికిన్ = ఆకాశమునకు; పొంగి = పొంగి; **దిశలకుంగేలుచాచి** - దిశల్ = దిక్కుల; కున్ = కు; కేలుచాచి = వ్యాపించి; బయళ్ళు = బయటంతా; **ప్రబ్బికొని** - ప్రబ్బికొని = నిండిపోయి; **తరిగవ్వంపుఁగొండనండగొనక** - తరి = చిలికెడి; కవ్వంపు = కవ్వపు; కొండన్ = పర్వతమును; అండగొనక = అతిక్రమించి; నిగిడి = నిక్కి; **కడలి** - కడలిన్ = సముద్రమునకు; **నలుగడలకుంబఱచిదరులకుఱికి** - నలుగడల్ = నాలుగుపక్కల; కున్ = కు; పఱచి = వ్యాపించి; దరుల్ = గట్ల; కున్ = కు; ఉఱికి = వ్యాపించి; **సురాసుర** - సుర = దేవతలు; అసుర = రాక్షసుల; **సముదయంబులందరిగొని** - సముదయంబులన్ = సమూహములను; దరిగొని = మండించి; **గిరివర** - గిరి = కొండలు; వర = ఉత్తములను; **గుహాగహ్వరంబుల** - గుహా = గుహలు; గహ్వరంబులన్ = అడవులందు; సుడిపడక = తొట్రుపకుండగ; **కులశిఖరిశిఖరంబులనెరగలివడి** - కులశిఖరి = కులపర్వతముల; శిఖరంబులన్ = శిఖరములలో; ఎరగలి = కార్చిచ్చుతో; వడిన్ = వేగముగా; **గహనంబులదహించి** - గహనంబులన్ = అడవులను; దహించి = కాల్చేసి; **కుంజమంజరీపుంజంబుల** - కుంజ = పొదరిండ్ల; మంజరీ = పూలగుత్తుల; పుంజంబులన్ = సమూహములను; **భస్మంబుజేసి** - భస్మంబు = బూడిద; చేసి = చేసి; **జనపదంబులేర్చి** - జనపదంబులన్ = గ్రామములను; ఏర్చి = కాల్చివేసి; **నదీనదంబులెరియించి** - నదీ = నదులను; నదంబుల్ = నదములు; ఎరియించి = ఎండించి;

**దిక్కుంభికుభంబులునిక్కలుపడ** - దిక్కుంభి = దిగ్గజముల; కుంభంబులున్ = కుంభములను; ఇక్కలుపడ = ఇక్కట్లుపడగ; నిక్కి = ఎక్కి; తరణి = సూర్యగోళమును; **తారామండలంబులపై** - తారామండలంబుల్ = నక్షత్రమండలముల; పైన్ = మీదకి; మిట్టించి = అణగదొక్కి; **మహర్లోకంబుదరికొని** - మహర్లోకంబున్ = మహర్లోకమును; దరికొని = మసిచేసి; **యుపరిలోకంబునకు** - ఉపరి = పై; లోకంబున్ = లోకముల; కున్ = కు; **మాఱుగొనలిడి** - మాఱుగొనలు = శాఖోపశాఖలుగ విస్తరించి ; ఇడి = చేసి; సుడిపడి = చుట్టుముట్టి; ముసురుకొని = క్రమ్ముకొని; **బ్రహ్మాండగోళంబు** - బ్రహ్మాండ = బ్రహ్మాండ; గోళంబున్ = గోళమును; చిటిలిపడన్ = చిట్లిపోవునట్లు; **దాఁటి** - దాటి = విస్తరించి; **పాతాళాది** - పాతాళ = పాతాళము; ఆది = మున్నగు; **లోకంబులకు** - లోకంబుల్ = లోకముల; కున్ = కు; వేళ్ళుబాఱి = పాకి; **సర్వలోకాధికంబై** - సర్వ = సమస్తమైన; లోక = లోకములకు; అధికంబు = పొంగిపొర్లెడిది; ఐ = అయ్యి; **శక్యంబుగాక** - శక్యంబు = సాధ్యము; కాక = కాకపోయి; **యెక్కడఁజూచినందానయై** - ఎక్కడ = ఎక్కడ; చూచినన్ = చూసినను; తాన = తనే; ఐ = అయ్యి; కురంగంబు = లేళ్ళ; **క్రియంగ్రేళ్ళుఱుకుచు** - క్రియన్ = వలె; క్రేళ్లుఱుకుచున్ = గంతులువేయుచు; భుజంగంబు = పాము; **విధంబుననొడియుచు** - విధంబునన్ = వలె; ఒడియుచున్ = ఒడిసి పట్టుకొనుచు; సింగంబు = సింహము; **భంగి** - భంగిన్ = వలె; **లంఘించుచు** - లంఘించుచున్ = దుముకుచు; విహంగంబు = పక్షి; **పగిదినెగయుచు** - పగిదిన్ = వలె; ఎగయుచున్ = ఎగురుచు; మాతంగంబు = ఏనుగు; **పోలికి** - పోలికిన్ = వలె; **నిలువంబడుచునిట్లు** - నిలువంబడుచున్ = నిలబడిపోతూ; ఇట్లు = ఈ విధముగ; **హాలాహలదహనంబు** - హాలాహల = హాలాహలము యొక్క; దహనంబు = మంటలు; **జగంబులంగోలాహలంబు** - జగంబులన్ = లోకములను; కోలాహలంబు = లబలబలాడ; చేయుచున్న = చేయుచున్నట్టి; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు; మెలకు = జ్వలించెడి; సెగల = వేడికి; మిడుకంజాలక = బతకలేక; **నీఱైన** - నీఱు = బూడిద; ఐన = అయిన; దేవతలును = దేవతలు; నేలంగూలిన = మరణించిన; రక్కసులును = రాక్షసులును; డుల్లిన = రాలిన; **తారకలునుగీటడంగిన** - తారకలును = చుక్కలు; కీటడంగిన = రూపుమాసిన; **కిన్నరమిథునంబులునుగమరిన** - కిన్నర = కిన్నర; మిథునంబులును = దంపతులును; కమరిన = కాలిపోయిన; **గంధర్వవిమానంబులునుజీకాకుపడిన** - గంధర్వ = గంధర్వుల; విమానంబులును = విమానములు; చీకాకుపడిన = చెదిరిపోయిన; **సిద్ధచయంబులునుజిక్కుపడిన** - సిద్ధ = సిద్ధుల; చయంబులును = సమూహములు; చిక్కుపడిన = సంకటపడిన; **గ్రహంబులునుజిందఱవందఱలయిన** - గ్రహంబులును = గ్రహములు; చిందఱవందఱలయిన = చెల్లాచెదరైన; **వర్ణాశ్రమంబులునునిగిరిపోయిన** - వర్ణాశ్రమంబులును = వర్ణాశ్రమములు; ఇగిరిపోయిన = ఎండిపోయిన; **నదులునునింకిన** - నదులునున్ = నదులు; ఇంకిన = ఇంకిపోయిన; **సముద్రంబులునుగాలిన** - సముద్రంబులును = సముద్రములు; కాలిన = కాలిపోయిన; **కాననంబులునుబొగిలిన** - కాననంబులును = అడవులు; పొగిలిన = పరితపించిన; **పురంబులునుబొనుఁగుపడిన** - పురంబులును = పట్టణములు; పొనుగుపడిన = నిస్తేజులైన; **పురుషులునుబొక్కిపడిన** - పురుషులును = మగవారును; పొక్కిపడిన = దుఃఖపడిన; **పుణ్యాంగనాజనంబులునుబగిలిపడిన** - పుణ్యాంగనా = పునిస్త్రీ; జనంబులును = జనములు; పగిలిపడిన = బద్దలైన; పర్వతంబులును = పర్వతములు; భస్మంబులైన = బూడిదైన; ప్రాణి = జీవ; సంఘంబులును =

జాలము; వేఁగిన - వేగిన = తపించిన; లోకంబులును = లోకములు; వివశలైన = కలతబారిన; దిశలునునొడ్డగెడవులైన - దిశలును = దిక్కులు; ఒడ్డగెడవులైన = తలక్రిందులైన; భూజచయంబులునుసఱవఱలైన - భూజ = చెట్ల; చయంబులును = గుంపులు; నఱవఱలైన = బీటలువారిన; భూములునునై - భూములును = పొలములు; ఐ = అయ్యి; యకాలవిలయకాలంబై - అకాల = కాలంకానిసమయంలోని; విలయకాలంబు = ప్రళయకాలము; ఐ = అయ్యి; తోచుచున్న = కనబడుచున్న; సమయంబున - సమయంబునన్ = సమయమున.

8-217-క.| ఒడ్డారించి - ఒడ్డారించి = మారొడ్డి, ఎదుర్కొని; విషంబునకడ్డము - విషంబునన్ = విషమున; కున్ = కు; అడ్డము = ఎదుర; చనుదెంచి = వచ్చి; కావనధికులులేమిన్ - కావన్ = కాపడుటకు; అధికులు = గొప్పవారు; లేమిని = లేకపోవుటచేత; గొడ్డేటి = కట్టకట్టి, గుత్తగొని; మ్రందిరాలన - మ్రందిరి = చచ్చిరి; ఆలన = భార్యలను; బిడ్డనెడలేక - బిడ్డన = పిల్లలను; ఎడలేక = విడువలేక; జనులు = ప్రజలు; పృథ్వీనాథా - పృథ్వీనాథ = రాజా.

8-218-వ.| అప్పుడు = ఆ సమయునందు.

8-219-మ.| చని = వెళ్ళి; కైలాసముఁజొచ్చి - కైలాసమున్ = కైలాసమునందు; చొచ్చి = ప్రవేశించి; శంకరుని = పరమశివుని {శంకరుడు - సుఖమును కలుగజేయు వాడు }; వాసద్వారముంజేరి - వాస = నివాసపు; ద్వారమున్ = ప్రవేశమును; చేరి = సమీపించి; యీశుని - ఈశుని = పరమశివుని; దౌవారికులడ్డపడఁదలమంచుంజొచ్చి - దౌవారికులు = ద్వారపాలకులు; అడ్డపడన్ = అడ్డుపడగా; తలము = తొలగుము; అంచున్ = అనుచు; చొచ్చి = ప్రవేశించి; కుయ్యోమొఱో = అమ్మబాబోయ్; వినుమాలింపుము - వినుము = వినుము; ఆలింపుము = ఆలకించుము; చిత్తగింపుము = తలచుము; దయన్ = దయతో; వీక్షింపుమంచంబుజాసన - వీక్షింపుము = చూడుము; అంచున్ = అనుచు; అంబుజాసన = బ్రహ్మదేవుడు {అంబుజాసనుడు - అంబుజము (పద్మము)న ఆసనుడు (ఆసీనుడగువాడు), బ్రహ్మ}; ముఖ్యుల్ = మొదలగువారు; గనిరార్తరక్షణకళాసంరంభునిన్ - కనిరి = దర్శించిరి; ఆర్త = దుఃఖపడినవారిని; రక్షణ = కాపాడెడి; కళా = కళయందు; సంరంభుని = వేగిరిపాటుగలవానిని; శంభునిన్ = పరమశివుని.

8-220-క.| వారలు = వారు; దీనత - దీనతన్ = ఆర్తితో; వచ్చుటఁగూరిమితోనెఱిఁగి - వచ్చుటన్ = వచ్చుటను; కూరిమి = ప్రేమ; తోన్ = తోటి; ఎఱిగి = తెలిసికొని; దక్షుకూఁతురుఁదానుంటేరోలగముననుండి - దక్షుకూతురున్ = సతీదేవి {దక్షుకూతురు - దక్షుని కూతురు, సతి}; తానున్ = తను; పేరోలగమున = నిండుసభతీరి; ఉండి = ఉండి; దయారతుఁడై - దయా = కనికరించుట యందు; రతుడు = ప్రీతిగలవాడు; ఐ = అయ్యి; చంద్రచూడుఁడవసరమిచ్చెన్ - చంద్రచూడుడు = పరమశివుడు {చంద్రచూడుడు - చంద్రకళ చూడామణిగా కలవాడు, శివుడు}; అవసరమిచ్చెన్ = దర్శనమిచ్చెను.

8-221-వ.| అప్పుడు = అప్పుడు; భోగిభూషణునకు - భోగిభూషణున్ = పరమశివుని {భోగిభూషణుడు - భోగి (పాము)లను భూషణుడు (అలంకారముగాగలవాడు) , శివుడు}; కున్ = కి; సాష్టాంగదండప్రణామంబులుగావించి - సాష్టాంగదండప్రణామంబులు = సాగిలపడినమస్కారములు; కావించి = చేసి; ప్రజాపతి = బ్రహ్మదేవుడు; ముఖ్యులిట్లని - ముఖ్యుల్ = మున్నగువారు; ఇట్లు = ఈ విధముగ; అని = అని; స్తుతించిరి = స్తోత్రముచేసిరి.

8-222-సీ.| భూతాత్మ = పరమశివ {భూతాత్ముడు - పంచభూతములకు ఆత్మయైనవాడు , శివుడు}; భూతేశ = పరమశివ {భూతేశుడు - భూతములకు ఈశుడు (పతి) , శివుడు}; భూతభావనరూప = పరమశివ {భూతభావనరూపుడు - జీవులకు కారణరూపమైనవాడు, శివుడు}; దేవ = పరమశివ; మహాదేవ = పరమశివ {మహాదేవుడు - మహా (గొప్ప) దేవుడు , శివుడు}; దేవవంద్య = పరమశివ {దేవవంద్యుడు - దేవతలచే వంద్యుడు (స్తుతింపబడువాడు) , శివుడు}; యీా - ఈ = ఈ; లోకములకెల్లనీశ్వరుండవు - లోకముల్ = లోకముల; ఎల్లన్ = అన్నిటికి; ఈశ్వరుండవు = భగవంతుడవు; నీవ = నీవే; బంధమోక్షములకుఁబ్రభుఁడవీవ - బంధ = బంధములకు; మోక్షముల్ = ముక్తుల; కున్ = కు; ప్రభుడవు = విభుడవు; నీవ = నీవే; యార్తశరణ్యుండవగు - ఆర్త = దుఃఖించెడివారికి; శరణ్యుండవు = శరణము ఇచ్చువాడవు; అగు = అయిన; గురుండవు = గొప్పవాడవు; నిన్నుఁగోరి - నిన్నున్ = నిన్ను; కోరి = కోరి; భజింతురు = సేవించెదరు; కుశలమతులు = జ్ఞానులు; సకలసృష్టిస్థితిసంహారకర్తవై - సకల = సమస్తమైన; సృష్టి = సృష్టి; స్థితి = స్థితి; సంహార = లయ; కర్తవు = కారణుడవు; ఐ = అయ్యి; బ్రహ్మవిష్ణుశివాఖ్యఁబరఁగుదీవ - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; విష్ణు = విష్ణుమూర్తి; శివ = పరమశివుడు; ఆఖ్యన్ = పేర్లతో; పరగుదు = ప్రకాశించెడివాడవు; ఈవ = నీవే.

8-222.1-ఆ.| పరమగుహ్యమయిన - పరమ = అత్యధికమైన; గుహ్యము = రహస్యము; అయిన = ఐన; బ్రహ్మంబు = బ్రహ్మము; సదసత్తమంబు - సత్ = సత్తు; అసత్ = అసత్తులతో; తమంబు = కూడినవాడవు; నీవ = నీవే; శక్తిమయుఁడ వీవ - శక్తిమయుడవు = శక్తియుక్తుడవు {శక్తి - 1సత్త్వ 2రజస్ 3తమస్సులు}; ఈవ = నీవే; శబ్దయోనివీవ - శబ్దయోనివి = శబ్దమునకు జన్మస్థానమవు; జగదంతరాత్మవు - జగత్ = లోకమంతటికి; ఆత్మవు = అంతరాత్మవు; నీవ = నీవే; ప్రాణమరయ - ప్రాణము = జీవము; అరయ = తరచిచూసినచో; నిఖిలమునకు - నిఖిలమున్ = సమస్తమున; కు = కు.

8-223-క.| నీ = నీ; యంద - అంద = లోనే; సంభవించును = కలుగును; నీ = నీ; యంద - అంద = లోనే; వసించి = నివసించి; యుండు - ఉండున్ = ఉండును; నిఖిలజగములున్ - నిఖిల = సమస్తమైన; జగములున్ = లోకములును; నీ = నీ; యంద - అంద = లోనే; లయముఁబొందును - లయమున్ = కలిసిపోవుట; పొందును = పొందుతాయి; నీ = నీ యొక్క; యుదరము - ఉదరము = కడుపు; సర్వభూతనిలయము - సర్వ = అఖిల; భూత = జీవజాలములకు; నిలయము = నివాసము; రుద్రా = పరమశివా.

8-224-సీ.| **అగ్నిముఖంబు** - అగ్ని = అగ్ని; ముఖంబున్ = ముఖము; **పరాపరాత్మకమాత్మ** - పర = పరమాత్మ; అపర = జీవాత్మ; ఆత్మకము = కలయిక; ఆత్మ = ఆత్మ; **కాలంబుగతి** - కాలంబు = కాలము; గతి = నడక; రత్నగర్భ = సముద్రము {రత్నగర్భ - రత్నములు గర్భమునగలది, సముద్రము}; పదము = పాదము; శ్వసనంబు = వాయువు; నీ = నీ యొక్క; **యూర్పు** - ఊర్పు = శ్వాస; రసన = నాలుక; జలేశుండు = వరుణుడు {జలేశుడు - నీటికి ప్రభువు , వరుణుడు}; **దిశలుఁగర్ణంబులు** - దిశలున్ = దిక్కులు; కర్ణంబులు = చెవులు; దివము = పగలు; నాభి = బొడ్డు; **సూర్యుండుగన్నులు** - సూర్యుండు = సూర్యుడు; కన్నులు = నేత్రములు; **శుక్లంబు** - శుక్రంబు = వీర్యము; సలిలంబు = నీరు; జఠరంబు = గర్భము; జలధులు = సముద్రములు {జలధి - జలమునకు నిధి , సముద్రము}; చదలు = ఆకాశము; శిరము = తల; **సర్వౌషధులు** - సర్వ = సమస్తమైన; ఓషధులు = ఓషధులు; **రోమచయములు** - రోమ = రోమముల; చయములు = సమూహములు; **శల్యంబులద్రులు** - శల్యంబు = ఎముకలు; అద్రులు = పర్వతములు; **మానసమమృతకరుఁడు** - మానసము = మనస్సు; అమృతకరుడు = చంద్రుడు {అమృతకరుడు - అమృతమయములైన కరములు (కిరణములు) కలవాడు, చంద్రుడు}.

8-224.1-తే.| ఛందములు = వేదములు; ధాతువులు = సప్తధాతువులు {సప్తధాతువులు - 1వస 2అస్సృక్కు 3మాంసము 4మేధస్సు 5అస్థి 6మజ్జ 7శుక్లములు పక్షాంతరమున 1రోమ 2త్వక్ 3మాంస 5అస్థి 6స్నాయు 6మజ్జా 7ప్రాణములు}; **ధర్మసమితి** - ధర్మ = శాస్త్రధర్మముల; సమితి = సమూహములు; **హృదయ** - హృదయము = హృదయము; **మాస్యపంచకముపనిషదాహ్వయంబునయిన** - ఆస్య = ముఖములు; పంచకము = ఐదును; ఉపనిషత్ = ఉపనిషత్తుల; ఆహ్వయంబున్ = పేర్లు; అయిన = ఐన; నీ = నీ యొక్క ; రూపు = స్వరూపము; **పరతత్త్వమై** - పరతత్త్వము = ఆత్మజ్ఞానరూపము; ఐ = అయ్యి; **శివాఖ్యమై** - శివ = శివుడు యనెడి; ఆఖ్యము = పేరుగలది; ఐ = అయ్యి; స్వయంజ్యోతి = స్వయంప్రకాశకుడవు; **యై** - ఐ = అయ్యి; **యొప్పునాద్యమగుచు** - ఒప్పున్ = తగును; ఆద్యము = సృష్ట్యాదినుండిగలది; అగుచున్ = అగుచు.

8-225-క.| **కొందఱుగలఁడందురు** - కొందఱు = కొంతమంది; కలడు = ఉన్నాడు; అందురు = అనెదరు; **నినుఁగొందఱు** - నినున్ = నిన్ను; కొందఱు = కొంతమంది; **లేఁడందురతఁడు** - లేడు = లేడు; అందురు = అనెదరు; అతడు = అతడు; **గుణిగాఁడనుచుంగొందఱుగలఁడనిలేఁడని** - గుణిగాడు = సగుణుడవు; అనుచున్ = అనుచుండ; కొందఱు = కొంతమంది; కలడు = ఉన్నాడు; లేడు = లేడు; అని = అని; **కొందలమందుదురు** - కొందలము = కలత; అందుదురు = చెందెదరు; **నిన్నుఁగూర్చి** - నిన్నున్ = నిన్ను; గూర్చి = గురించి; మహేశా = పరమశివా {మహేశుడు - మహా ఈశుడు, శివుడు}.

8-226-సీ.| **తలఁపఁబ్రాణేంద్రియద్రవ్యగుణస్వభావుఁడవు** - తలపన్ = ఆలోచించిచూసినచో; ప్రాణ = జీవము; ఇంద్రియ = ఇంద్రియములు; ద్రవ్య = పదార్థములు; గుణ = గుణములు; స్వ = నిజ; భావుండవు = భావములే యైనవాడవు ; **కాలక్రతువులును** - కాల = కాలము; క్రతువులును = యజ్ఞములును; నీవ = నీవే; **సత్యంబు** - సత్యంబున్ = విహితమైన

అంశము; **ధర్మమక్షరము** - ధర్మము = ధర్మము; అక్షరమున్ = ఓంకారము; ఋతంబును = అనిషిద్దమైన విషయము; నీవ = నీవే; ముఖ్యుండవు = ఆధారభూతుడవు; **నిఖిలమునకు** - నిఖిలమున్ = సమస్తమున; కున్ = కు; ఛందోమయుండవు = వేదరూపుడవు; **సత్త్వరజస్తమశ్చక్షుండవై** - సత్త్వ = సత్త్వగుణము; రజస్ = రజోగుణము; తమస్ = తమోగుణము; చక్షుండవు = నేత్రములుగాగలవాడవు; ఐ = అయ్యి; **యుందు** - ఉందు = ఉంటావు; **సర్వరూప** - సర్వ = సమస్తమైన; రూప = రూపములున్నైనవాడ; **కామపురాధ్వరకాలగరాదిభూత** - కామ = మన్మథుడు; పుర = త్రిపురాసురులు; అధ్వర = దక్ష యజ్ఞము; కాలగర = కాలకూటవిషము; ఆది = మున్నగువాని వలన; భూత = జీవ; **ద్రోహభయము** - ద్రోహ = హాని యనెడి; భయము = సంకోచము; చోద్యంబుగాదు = ఏమాత్రము లేదు.

8-226.1-తే.| **లీల** - లీలన్ = క్రీడగా; **లోచనవహ్నిస్ఫులింగశిఖలనంతకాదులఁగాల్చిన** - లోచన = కంటి; వహ్ని = మంటల; స్ఫులింగ = అగ్నికణముల; శిఖలన్ = సెగలచే; అంతక = యముడు; ఆదులన్ = మొదలగువారిని; కాల్చిన = కాల్చివేసిన; **యట్టి** - అట్టి = అటువంటి; **నీకు** - నీకున్ = నీకు; **రాజఖండావతంస** - రాజ = చంద్ర; ఖండ = కళ; అవతంస = సిగబంతిగాగలవాడ; **పురాణపురుష** - పురాణ = సృష్ట్యాదినుండిగల; పురుష = పురుషుడా; **దీనరక్షక** - దీన = దీనులను; రక్షక = రక్షించువాడా; **కరుణాత్మ** - కరుణ = దయా; ఆత్మ = స్వరూప; దేవదేవ = దేవతలకేదేవుడా.

8-227-ఆ.| **మూఁడుమూర్తులకును** - మూడుమూర్తుల్ = త్రిమూర్తుల {త్రిమూర్తులు - 1బ్రహ్మ 2విష్ణు 3మహేశ్వరులు}; కును = కు; **మూఁడులోకములకు** - మూడులోకముల్ = ముల్లోకముల {ముల్లోకములు - 1భూః 2భువః 3సువః పక్షాంతరమున 1భూలోకము 2మర్త్యలోకము 3పాతాళలోకములు}; కును = కు; **మూఁడుకాలములకు** - మూడుకాలముల్ = కాలత్రయమున {కాలత్రయము - 1భూత 2భవిష్య 3వర్తమానకాలములు}; కున్ = కు; **మూలమగుచు** - మూలము = ఆధారభూతుడవు; అగుచున్ = అగుచు; **భేదమగుచుఁదుదినభేదమై** - భేదము = ద్వైతము; అగుచున్ = అగుచును; తుదిని = చివరకు; అభేదము = అద్వైతము; ఐ = అయ్యి; **యొప్పారు** - ఒప్పారు = ఒప్పుతున్న; **బ్రహ్మమనఁగ** - బ్రహ్మము = పరబ్రహ్మము; అనగన్ = అంటే; నీవ = నీవే; ఫాలనయన = ఆదిశంకర {ఫాలనయనుడు - ఫాల (నుదుట) నయనుడు (కన్నుగలవాడు) , శివుడు}.

8-228-క.| **సదసత్తత్త్వచరాచర** - సదసత్తత్త్వ = సదసద్రూపమైన; చరాచర = చరాచర ప్రపంచమునకు; **సదనంబగు** - సదనంబు = మూలాధారము; అగు = ఐన; **నిన్నుఁబొగడ** - నిన్నున్ = నిన్ను; పొగడన్ = కీర్తించుటకు; **జలజభవాదుల్** - జలజభవ = బ్రహ్మదేవుడు {జలజభవుడు - జలజము (పద్మము)న భవుడు (జనించినవాడు), బ్రహ్మ}; ఆదుల్ = మున్నగువారు; **పెదవులుఁగదలుప** - పెదవులున్ = పెదవులను; కదలుపన్ = కదల్చుటకు; వెఱతురు = భయపడెదరు; **వదలక** - వదలకు = పట్టుదలగా; **నినుఁబొగడనెంతవారము** - నినున్ = నిన్ను; పొగడన్ = స్తుతించుటకు; ఎంతవారము = మేమెంతవారము; రుద్రా = శంకరా.

8-229-మత్త.| **బాహుశక్తి** - బాహు = భుజ; శక్తిన్ = బలముతో; **సురాసురుల్** - సుర = దేవతలు; అసురుల్ = రాక్షసులు; చని = వెళ్ళి; **పాలవెల్లి** - పాలవెల్లిన్ = పాలసముద్రమును; **మథింప** - మథింపన్ = చిలుకగా; **హాలాహలంబు** - హాలాహలంబున్ = హాలాహలవిషము; **జనించెనేరికలంఘ్యమై** - జనించెన్ = పుట్టెను; ఏరికిన్ = ఎవరికిని; అలంఘ్యము = దాటరానిది; ఐ = అయ్యి; **భువనంబుగోలాహలంబుగఁజేసి** - భువనంబున్ = లోకములను; కోలాహలంబుగన్ = లబలబలాడునదిగా; చేసి = చేసి; **చిచ్చును** - చిచ్చును = అగ్నితాపము; **లాగముంగొని** - లాగమున్ = లాఘవముగా; కొని = స్వీకరించి; **ప్రాణిసందోహమున్** - ప్రాణి = జీవ; సందోహమున్ = జాలమును; బ్రతికింపవే = కాపాడుము; **దయదొంగలింపఁగనీశ్వరా** - దయ = దయ; దొంగలింపన్ = ఆక్రమించుకొగా; ఈశ్వరా = శంకరుడా.

8-230-క.| లంపటము = ఆపదను, తగులమును; నివారింపను = తొలగించుట; **సంపదఁగృపజేయ** - సంపదన్ = సంపదలను; కృపజేయ = ప్రసాదించుట; జయము = జమయును; **సంపాదింపంజంపెడివారి** - సంపాదింపన్ = సంపాదించుట; చంపెడివారిన్ = క్రూరులను; వధింపను = సంహరించుట; **సొంపారఁగ** - సొంపారగన్ = చక్కగా చేయుట; నీక = నీకుమాత్రమే; **చెల్లు** - చెల్లున్ = తగినది; సోమార్ధధరా = శంకరుడా {సోమార్ధధరుడు - సోమ (చంద్ర) అర్ధ (ఖండమును) ధర (ధరించినవాడు), శివుడు}.

8-231-క.| **నీకంటెనొండెఱుంగము** - నీకున్ = నీకు; కంటెన్ = కంటె; ఒండు = మరొకరిని; ఎఱుంగము = తెలియము; **నీకంటెంబరులుగావనేరరు** - నీకున్ = నీకు; కంటెన్ = కంటెను; పరులు = ఇతరులు; కావన్ = కాపాడుటకు; నేరరు = సమర్థులుకారు; జగముల్ = లోకములను; **నీకంటెనొడయఁడెవ్వఁడు** - నీకున్ = నీకు; కంటెన్ = కంటె; ఒడయడు = స్వామి; ఎవ్వడు = ఎవరుకలరు; **లోకంబులకెల్ల** - లోకంబుల్ = లోకముల; కున్ = కు; ఎల్లన్ = అన్నిటికి; **నిఖిలలోకస్తుత్యా** - నిఖిల = సమస్తమైన; లోక = లోకములచేత; స్తుత్యా = కీర్తింపబడువాడా.

8-232-వ.| అని = అని; **మఱియునభినందించుచున్న** - మఱియున్ = ఇంకను; అభి = మిక్కిలిగ; నందించుచున్న = స్తోత్రముచేయుచున్న; **ప్రజాపతిముఖ్యులంగని** - ప్రజాపతి = బ్రహ్మదేవుడు; ముఖ్యులన్ = మున్నగువారిని; కని = చూసి; సకల = సర్వ; **భూతసముండగునద్దేవదేవుండుఁదన** - భూత = ప్రాణులను; సముండు = సమానంగా చూచెడివాడు; అగు = అయిన; ఆ = ఆ; దేవుండు = దేవుడు; తన = తన యొక్క; **ప్రియసతికిట్లనియె** - ప్రియ = ఇష్టమైన; సతి = భార్య; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-233-క.| కంటే = చూసితివా; **జగములదుఃఖము** - జగముల = లోకముల యొక్క; దుఃఖమున్ = దుఃఖమును; వింటే = విన్నావా; **జలజనితవిషము** - జల = నీటిలో; జనిత = పుట్టిన; విషము = విషము యొక్క; **వేఁడిమి** - వేడిమిన్ = సెగ; **ప్రభువై** - ప్రభువు = విభుడు; ఐ = అయ్యి; **యుంటకునార్తుల** - ఉంటన్ = ఉన్నందుల; కున్ = కు; ఆర్తుల = దుఃఖితుల;

యాపద - ఆపదన్ = కష్టమును; గెంటింపఁగ - గెంటింపగన్ = తొలగించుటవలన; ఫలముగాదె - ఫలము = ఫలితముగా; కాదె = కలుగదా; కీర్తి = కీర్తి; మృగాక్షీ = సుందరీ {మృగాక్షి - మృగ (లేడి)వంటి అక్షి (కన్నులు కలామె) అందమైన స్త్రీ}.

8-234-క.| ప్రాణేచ్ఛ - ప్రాణేచ్ఛన్ = ప్రాణముకాపాడగోరి; వచ్చి = వచ్చి; చొచ్చిన - చొచ్చిన = ఆశ్రయించిన; ప్రాణుల - ప్రాణులన్ = జీవులను; రక్షింపవలయుఁబ్రభువులకెల్లంబ్రాణులకిత్తురు - రక్షింపవలయున్ = కాపాడవలెను; ప్రభుల్ = ప్రభువుల; కున్ = కు; ఎల్లన్ = అందరకు; ప్రాణుల్ = జీవులను; కున్ = కు; ఇత్తురు = ఇచ్చెదరు; సాధులుబ్రాణంబులు - సాధులు = ఉత్తములు; ప్రాణంబులున్ = ప్రాణములను; నిమిషభంగురములని - నిమిష = నిమిషములో; భంగురములు = నశించునవి; అని = అని; మగువా = ఇంతీ.

8-235-క.| పరహితముజేయనెవ్వఁడు - పర = ఇతరులకు; హితమున్ = సహాయమును; చేయన్ = చేయుటకు; ఎవ్వడు = ఎవరైతే; పరమహితుండగును - పరమ = అత్యంత; హితుండు = సుముఖుడు; అగును = అగునో; భూతవంచకమునకుంబరహితమె - భూత = ప్రాణుల యొక్క ; వంచకమున్ = వంచింపబడినవారికి; పరహితమె = పరోపకారముచేయుటే; పరమధర్మము - పరమ = అత్యుత్తమ; ధర్మము = ధర్మము; పరహితునకునెదురు - పరహితున్ = పరోపకారి; కున్ = కి; ఎదురు = తిరుగు; లేదు = లేదు; పర్వేందుముఖీ = సుందరీ {పర్వేందుముఖి - పర్వము}.

8-236-క.| హరి = విష్ణువు; మదినానందించిన - మదిన్ = మనసును; ఆనందించినన్ = ఆనందపడితే; హరిణాక్షీ - హరిణాక్షీ = సుందరీ {హరిణాక్షి - హరిణము (లేడి)వంటి అక్షి (కన్నులుగలామె), అందమైన స్త్రీ}; జగంబులెల్లనానందించున్ - జగంబుల్ = లోకములు; ఎల్లన్ = సమస్తమును; ఆనందించున్ = సంతోషించును; హరియును = విష్ణువు; జగములు - జగములున్ = లోకములు; మెచ్చఁగ - మెచ్చగన్ = సంతోషించగా; గరళము - గరళమున్ = విషమును; వారించుటొప్పుఁగమలదళాక్షీ - వారించుట = అదుపుచేయుట; ఒప్పున్ = తగును; కమలదళాక్షీ = సుందరీ {కమలదళాక్షి - కమలముల దళ (రేకుల) వంటి అక్షి (కన్నులుగలామె), అందమైనస్త్రీ}.

8-237-క.| శిక్షింతు - శిక్షింతున్ = దండించెదను; హాలాహలమును - హాలాహలమున్ = హాలాహలవిషమును; భక్షింతును = ఆరగించెదను; మధురసూక్ష్మఫలరసము - మధుర = తీయని; సూక్ష్మ = చిన్న; ఫల = పండు; రసము = రసము; క్రియన్ = వలె; రక్షింతుఁబ్రాణికోట్లను - రక్షింతున్ = కాపాడెదను; ప్రాణి = జీవ; కోట్లను = జాలమును; వీక్షింపుము = చూడుము; నీవు = నీవు; నేఁడు - నేడు = ఇప్పుడు; వికచాబ్జముఖీ = సుందరీ {వికచాబ్జముఖి - వికచ (వికసించిన) అబ్జ (పద్మము) వంటి ముఖి (ముఖముగలామె), అందమైన స్త్రీ}.

8-238-వ.| అని = అని; పలికిన = అనిన; ప్రాణవల్లభునకు - ప్రాణవల్లభున్ = భర్త; కున్ = కు; వల్లభ = భార్య; దేవా = దేవా; దేవరచిత్తంబు - దేవర = ప్రభువు యొక్క ; చిత్తంబు = మనసు; కొలందినవధరింతుగాక - కొలందిన్ = ప్రకారము;

అవధరింతుగాక = ధరింతురుగాక; **యని** - అని = అని; **పలికెనని** - పలికెన్ = అనెను; అని = అని; చెప్పిన = పలుకగా; **యమ్మునీంద్రునకు** - ఆ = ఆ; ముని = మునులలో; ఇంద్రున్ = ఉత్తమున; కున్ = కు; **నరేంద్రుండిట్లనియె** - నరేంద్రుడు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-239-మ.| అమరన్ = చక్కగా; **లోకహితార్థమంచునభవుండౌఁగాక** - లోక = లోకములకు; హిత = మేలు; అర్థము = కలిగించుటకొరకు; అంచున్ = అనుచు; భవుండు = శంకరుడు {భవుడు - సమస్తము తానేయైనవాడు , శివుడు}; ఔగాక = అలగే, అగుగాక; **యంచాడెఁబో** - అంచున్ = అనుచు; ఆడెబో = పలికితే పలికుండవచ్చు ; **యమరుల్** - అమరుల్ = దేవతలు; **భీతిని** - భూతిని = భయముతో; మ్రింగవే = మ్రింగేయవే; **యనిరివో** - అనిరివో = అంటే అని ఉండవచ్చు ; **యంభోజగర్భాదులుందముఁగావన్** - అంభోజగర్భ = బ్రహ్మదేవుడు {అంభోజగర్భుడు - అంభోజము (పద్మము) నందు గర్భుడు (పుట్టినవాడు), బ్రహ్మ}; ఆదులున్ = మొదలగువారు; తమున్ = తమను; కావన్ = కాపాడుడకు; హర = శంకరుడు; **లెమ్ములెమ్మనిరివో** - లెమ్ములెమ్ము = ప్రారంభింపుము; అనిరివో = అంటే అని ఉండవచ్చు ; **తాఁజూచి** - తాన్ = అతను; చూచి = చూసి; **కన్గంటనయ్యుమ** - కన్గంటన్ = కన్నులారచూస్తూ; ఆ = ఆ; ఉమ = ఉమాదేవి; **ప్రాణేశ్వరునెట్లు** - ప్రాణేశ్వరున్ = భర్తను; ఎట్లు = ఏ విధముగ ; **మ్రింగుమనెనయ్యుగ్రానలజ్వాలలన్** - మ్రింగుము = తినుము; అనెన్ = అనెను; ఆ = ఆ; ఉగ్ర = భీకరమైన; అనల = అగ్ని; జ్వాలలన్ = మంటలను.

8-240-వ.| అనిన = అనగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-241-క.| **మ్రింగెడివాఁడు** - మ్రింగెడి = మింగుతున్న; వాడు = అతను; **విభుండని** - విభుండు = భర్త; అని = అని; మ్రింగెడిది = మింగేది; **గరళమనియు** - గరళమున్ = విషము; అనియున్ = అనితెలిసియు; **మేలని** - మేలు = మంచికలుగుతుంది; అని = అని; **ప్రజకున్** - ప్రజ = లోకులు; కున్ = కు; **మ్రింగుమనె** - మ్రింగుము = తినుము; అనెన్ = అనెను; సర్వమంగళ = ఉమాదేవి {సర్వమంగళ - సర్వులకు మంగళము కలిగించునది , పార్వతి}; **మంగళసూత్రంబునెంత** - మంగళసూత్రంబున్ = తాళిబొట్టును; ఎంతన్ = ఎంతగా; **మది** - మదిన్ = మనసునందు; నమ్మినదో = నమ్మెనోకదా.

8-242-మ.| **తనచుట్టున్** - తన = తన యొక్క; చుట్టున్ = చుట్టూ; **సురసంఘముల్** - సుర = దేవతల; సంఘముల్ = సమూహములు; **జయజయధ్వానంబులన్** - జయజయ = జయజయ యనెడి ; ధ్వానంబులన్ = శబ్దములతో; **బొబ్బిడన్** - బొబ్బన్ = కేకలు; ఇడన్ = వేయగా; **ఘనగంభీరరవంబుతో** - ఘన = మిక్కలి; గంభీర = గంభీరమైన; రవంబు = శబ్దము; తోన్ = తో; **శివుఁడు** - శివుడు = శంకరుడు {శివుడు - మంగళప్రదుడు , శంకరుడు}; **లోకద్రోహి** - లోక = లోకములకు; ద్రోహి = హానికలిగించెడివాడా; హుం = హుం; పోకు = వెళ్ళిపోకుము; **రమ్మని** - రమ్ము = రా; అని = అని; **కెంగేలఁదెమల్చి** - కెంగేలన్ = ఎఱ్ఱనిచేతితో; తెమల్చి = కదిల్చి; కూర్చి = కలిపి; **కడిగానంకించి** - కడిగాన్ = ముద్దగా; అంకించి = చేసి; **జంబూఫలంబని** - జంబూ = నేరేడు; ఫలంబు = పండు; అని = వలెగ్రహించి; సర్వంకషమున్ = అన్నిటిని

రాపాడుతున్న; **మహావిషమునాహారించె** - మహా = గొప్ప; విషమున్ = విషమును; ఆహారించెన్ = మింగెను; **హేలాగతిన్** - హేలా = క్రీడ; గతిన్ = వలె.

8-243-వ.| **అయ్యవిరళమహాగరళదహనపానసమయంబున** - ఆ = ఆ; అవిరళ = అంతులేని, ప్రచండమైన; మహా = గొప్ప; గరళ = విష; దహన = ని; పాన = తాగెడి; సమయంబునన్ = సమయనునందు.

8-244-మ.| **కదలంబాఱవు** - కదలన్ = కదలి; పాఱవు = పోవు; **పాఁపపేరులొడలన్** - పాప = పాముల; పేరుల్ = దండలు; ఒడలన్ = దేహముపైన; **ఘర్మాంబుజాలంబు** - ఘర్మ = చెమట; అంబు = నీటిబిందువుల; జాలంబున్ = సమూహముకూడ; పుట్టదు = పుట్టుటలేదు; **నేత్రంబులునెఱ్ఱగావు** - నేత్రంబులున్ = కన్నులైనను; ఎఱ్ఱన్ = ఎర్రగా; కావు = కావు; **నిజజూటాచంద్రుఁడుంగందఁడున్** - నిజ = తన యొక్క ; జూటా = జటముడి యందలి ; చంద్రుడున్ = చంద్రుడుకూడ; కందడున్ = ఎర్రబారిపోడు; **వదనాంభోజము** - వదన = మోము యనెడి ; అంభోజము = పద్మము; **వాడదా** - వాడదున్ = వాడిపోదు; ఆ = ఆ; **విషమునాహ్వానించుచో** - విషమున్ = విషమును; ఆహ్వానించుచోన్ = స్వీకరించేటప్పుడు; **డాయుచోఁబదిలుండై** - డాయుచో = దగ్గరకుచేరేటప్పుడు; పదిలుండు = స్థిరుడు; ఐ = అయ్యి; **కడిజేయుచోఁదిగుచుచో** - కడిన్ = ముద్దగా; చేయుచోన్ = చేసేటప్పుడు; తిగుచుచోన్ = తీసుకొనేటప్పుడు; **భక్షించుచో** - భక్షించుచోన్ = తినేటప్పుడు; మ్రింగుచోన్ = మింగేటప్పుడు.

8-245-క.| ఉదరము = కడుపు; **లోకంబులకును** - లోకంబుల్ = లోకముల; కును = కు; **సదనంబగుటెఱిఁగి** - సదనంబు = నివాసము; అగుటన్ = అయ్య ఉండుటను ; ఎఱిగి = తెలిసి; **శివుఁడు** - శివుడు = శంకరుడు; **చటులవిషాగ్నింగుదురుకొనఁగంఠబిలమునబదిలంబుగ** - చటుల = భయంకరమైన; విష = విషము యొక్క; అగ్నిన్ = అగ్నిని; కుదురుకొనగన్ = కుదురుగానుండునట్లు; కంఠ = గొంతు యనెడి; బిలమునన్ = గుహ యందు; పదిలంబుగా = జాగ్రత్తగా; **నిలిపె** - నిలిపెన్ = కదలకుండ ఉంచెను ; **సూక్ష్మఫలరసముక్రియన్** - సూక్ష్మ = చిన్న; ఫలరసము = పండురసము; క్రియన్ = వలె.

8-246-క.| మెచ్చిన = శ్లాఘించినచో; **మచ్చికగలిగిననిచ్చిననీవచ్చుఁగాక** - మచ్చిక = నచ్చుట; కలిగినన్ = కలిగినచో; ఇచ్చినన్ = ఇస్తే; ఈవచ్చు = ఇవ్వచ్చు; కాక = కాని; **యిచ్చనొరులకుంజిచ్చుఁగడిగొనఁగవచ్చునె** - ఇచ్చన్ = ఇష్టపూర్తిగా; ఒరుల్ = ఇతరుల; కున్ = కు; చిచ్చున్ = అగ్నిని; కడిగొనగన్ = తినబోవుటకు; వచ్చునె = సాధ్యమా; **చిచ్చఱరూపచ్చుపడిన** - చిచ్చఱ = అగ్నివంటిరౌద్రము; రూపచ్చుపడిన = మూర్తీభవించిన; **శివునకుఁదక్కన్** - శివున్ = శంకరుని; కున్ = కి; తక్కన్ = తప్పించి.

8-247-ఆ.| హరుఁడు - హరుడు = శంకరుడు {హరుడు - ప్రళయకాలమున సర్వమును హరించువాడు , భక్తులపీడను హరించువాడు, శివుడు}; గళమునందు - గళమున్ = కంఠము; అందున్ = లో; హాలహలముబెట్టఁగప్పుఁగలిగి - హాలాహలమున్ = హాలాహలవిషమును; పెట్టన్ = పెట్టుటచే; కప్పు = నలుపు; కలిగి = కలిగి; తొడవు = అలంకారము; కరణినొప్పె - కరణిన్ = వలె; ఒప్పెన్ = చక్కగనుండెను; సాధురక్షణంబు - సాధు = సాధుజనుల; రక్షణంబున్ = కాపాడుట; సజ్జనులకునెన్న - సజ్జనుల్ = మంచివారి; కున్ = కి; ఎన్నన్ = ఎంచిచూడగా; భూషణంబుగాదె - భూషణంబు = అలంకారము; కాదె = కదా ఏమిటి ; భూవరేంద్ర = మహారాజా {భూవరేంద్రుడు - భూవరుల (రాజుల)లో వరుడు (శ్రేష్ఠుడు), మహారాజు}.

8-248-వ.| తదనంతరంబ = ఆ తరువాత.

8-249-క.| గరళంబుఁగంఠబిలమున - గరళంబున్ = విషమును; కంఠబిలమునన్ = గొంతుకలో; హరుఁడు - హరుడు = శివుడు; ధరించుటకు - ధరించుట = తాల్చుట; కున్ = కు; మెచ్చి = మెచ్చుకొని; ఔనౌననుచున్ - ఔనౌన్ = మేలుమేలు; అనుచున్ = అనుచు; హరియు - హరియున్ = విష్ణుమూర్తి; విరించియునుమయును - విరించియును = బ్రహ్మదేవుడు {విరించి - హంసలచే వహింపబడువాడు, బ్రహ్మ}; ఉమయును = ఉమాదేవి {ఉమ - రక్షించునట్టియామె, పార్వతి}; సురనాథుఁడుఁబొగడిరంత - సురనాథుడు = ఇంద్రుడు {సురనాథుడు - సుర (దేవతలకు) నాథుడు (ప్రభువు) , ఇంద్రుడు}; పొగిడిరి = స్తుతించిరి; అంతన్ = అంతట; సుస్థిరమతితోన్ - సుస్థిర = నిలకడగల; మతి = మనస్సుల; తోన్ = తోటి.

8-250-క.| హాలాహలభక్షణకథ - హాలాహల = హాలాహలమును; భక్షణ = మింగిన; కథన్ = వృత్తాంతమును; హేలాగతి - హేలాగతిన్ = సంతోషముగా; విన్న - విన్నన్ = వినినచో; వ్రాయనెలమిఁబఠింపన్ - వ్రాయన్ = వ్రాసినచో; ఎలమిన్ = పూనికతో; పఠించినన్ = చదివినచో; వ్యాళానలవృశ్చికముల - వ్యాళ = సర్పముల; అనల = అగ్ని; వృశ్చికములన్ = తేళ్లకు; పాలై - పాలు = గురి; ఐ = అయ్యి; చెడరెట్టి - చెడరు = చెడిపోరు; ఎట్టి = ఎటువంటి; జనులు - జనులున్ = వారైనను; భయవిరహితులై - భయ = భయము; విరహితులు = పూర్తిగాపోయినవారు; ఐ = అయ్యి.

8-251-వ.| మఱియునారత్నాకరంబు - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; రత్నాకరంబు = సముద్రమును; సురాసురులుద్రచ్చునెడ - సుర = దేవతలు; అసురులున్ = రాక్షసులు; త్రచ్చు = చిలికెడి; ఎడన్ = సమయమునందు.

8-252-క.| తెల్లని = తెల్లటి రంగుగల ; మేనుననమృతము - మేనునున్ = దేహము; అమృతమున్ = పాలను; జిల్లునజల్లించుపొదుఁగు - జిల్లునన్ = జిల్లుమని; జల్లించు = ధారలుగానిచ్చెడి; పొదుగున్ = పొదుగు; శితశృంగములుంబెల్లుగనర్థుల - శిత = చక్కటి, వాడియైన; శృంగములున్ = కొమ్ములు; పెల్లుగన్ = పుష్కలముగ; అర్థుల

= కోరెడివారి; **కోర్కులు** - కోర్కులున్ = కోరికలను; వెల్లిగోలుపు = కురిపించెడి; మొదవు = పాడియావు; **పాలవెల్లింబుట్టెన్** - పాలవెల్లిన్ = పాలసముద్రమునందు; పుట్టెన్ = జనించెను.

8-253-ఆ.| అగ్నిహోత్రి = అగ్నిహోత్రములకు తగినది; **యనుచునా** - అనుచున్ = అనుచు; ఆ = ఆ; **సురభిని** - సురభిన్ = కామదేనువును; దేవమునులు = దేవర్షులు; పుచ్చికొనిరి = తీసుకొనిరి; **మున్నెఱింగి** - మున్న = ముందుగనే; ఎఱింగి = తెలిసియుండుటచేత; **విబుధసంఘములకు** - విబుధ = దేవతా; సంఘముల్ = సమూహముల; కున్ = కు; **వెరవుతోనధ్వరహవులు** - వెరవు = తగినవిధము; తోన్ = ప్రకారముగ; అధ్వర = యాగ; హవులున్ = హవిస్సులను; **పెట్టుకొఱకునవనినాథ** - పెట్టు = సమర్పించుట; కొఱకున్ = కోసము; అవనినాథ = రాజ.

8-254-వ.| **మఱియునా** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; జలరాశి = సముద్రము; **యందు** - అందున్ = లో.

8-255-క.| **సచ్చంద్రపాండురంబై** - సత్ = స్వచ్ఛమైన; చంద్ర = చంద్రుని వంటి; పాండురంబు = తెల్లదనముగలది; ఐ = అయ్యి; **యుచ్చైశ్రవమనఁగదురగమొగి** - ఉచ్చైశ్శ్రవము = ఉచ్చైశ్శ్రవము; అనగా = అనబడెడి; తురగము = గుర్రము; ఒగిన్ = ఒకటి; **జనియించెంబుచ్చికొనియె** - జనియించెన్ = పుట్టెను; పుచ్చుకొనియెన్ = తీసికొనెను; **బలిదైత్యుండిచ్చగొనం డయ్యెనింద్రుఁడీశ్వరశిక్షన్** - బలి = బలి యనెడి; దైత్యుండు = రాక్షసుడు; ఇచ్చన్ = కోరి; కొనండయ్యన్ = తీసుకొనుట లేదు; ఇంద్రుడు = ఇంద్రుడు; ఈశ్వర = నారాయణుని; శిక్షన్ = ప్రేరణవలన;

8-256-క.| **ఒఱపగునురమునుబిఱుఁదును** - ఒఱపు = దృఢమైన; ఉరమునున్ = రొమ్ము; పిఱుదునున్ = పిరుదులు; **నెఱిదోఁకయు** - నెఱిన్ = నిండైన; తోకయున్ = తోక; ముఖము = ముఖము; సిరియు = శోభ; **నిర్మలఖరముల్** - నిర్మల = స్వచ్ఛమైన; ఖరములున్ = గిట్టలు; **కుఱచచెవులుఁదెలిఁగన్నులుదఱచగు** - కుఱచ = పొట్టి; చెవులున్ = చెవులు; తెలి = తెల్లని; కన్నులున్ = కళ్ళు; తఱచు = దళసరిదైన; అగు = అయినట్టి; **కందంబుఁజూడఁదగునా** - కందంబునున్ = కంఠము; చూడన్ = చూచుటకు; తగున్ = తగిననట్టివి; ఆ = ఆ; **హరికిన్** - హరి = గుర్రమున; కిన్ = కు.

8-257-వ.| **అంతనా** - అంతన్ = అంతట; ఆ = ఆ; పాలకుప్ప = పాలసముద్రము; **యందు** - అందున్ = లో.

8-258-క.| **దంతచతుష్టాహతి** - దంత = దంతములు; చతుష్టా = నాలుగింటి; హతిన్ = దెబ్బకి; **శైలాంతంబులు** - శైలాంతంబులున్ = కొండశిఖరములు; **విఱిగిపడఁగనవదాతకుభృత్కాంతంబగునైరావణ** - విఱిగిపడగన్ = కూల్చివేయగలిగి; అవదాత = వెండి (తెల్లని) ; కుభృత్ = కొండవలె; కాంతంబు = ప్రకాశించునది యగు ; ఐరావణ = ఐరావతము యనెడి; **దంతావళముద్భవించె** - దంతావళము = ఏనుగు; ఉద్భవించెన్ = పుట్టెను; ధరణీనాథా = రాజా.

8-259-క.| తడ = తడబాటు; లేని = లేనట్టి; నడపు = నడక; **వడిగల** - వడి = బిగువు; కల = కలిగిన; **యొడలునుబెనునిడుదకరమునురుకుంభములున్** - ఒడలునున్ = దేహము; పెను = మిక్కలి; నిడుద = పొడవైన; కరము = తొండము; ఉరు = పెద్ద; కుంభములున్ = కుంభములు; **బెడఁగై** - పెడగు = మనోజ్ఞమైనది; ఐ = అయ్యి; యువతుల = ప్రాయపుస్త్రీల; మురిపపు = కులుకుల; **నడకలకున్** - నడకల్ = నడకల; కున్ = కు; **మూలగురువనన్** - మూలగురువు = ఒజ్జబంతి; అనన్ = అనగా; **గజమొప్పెన్** - గజమున్ = ఏనుగు; ఒప్పెన్ = చక్కగానున్నది.

8-260-వ.| **మఱియునత్తరంగిణీవల్లభు** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; తరంగిణీవల్లభున్ = సాగరుని; **మథించునయ్యెడ** - మథించు = చిలికెడు; ఎడన్ = సమయమునందు.

8-261-ఆ.| ఎల్ల = అన్ని; **ఋతువులందునెలరారి** - ఋతువుల్ = కాలముల; అందున్ = లోను; ఎలరారి = అతిశయించి; **పరువమై** - పరువము = పంట కొచ్చినది ; ఐ = అయ్యి; **యింద్రువిరులతోఁటకేపుదెచ్చి** - ఇంద్రున్ = ఇంద్రునియొక్క; విరుల = పూల; తోట = తోట; కిన్ = కి; ఏపు = అధిక్యమును; తెచ్చి = కూర్చి; కోరి = ఆశ్రయించి; వచ్చు = వచ్చెడి; వారి = వారియొక్క; **కోర్కులనీనెడు** - కోర్కులన్ = కోరికలను; ఈనెడు = తీర్చెడిది యగు ; **వేల్పుమ్రాను** - ౘేల్పుమ్రాను = కల్పతరువు; **పాలవెల్లిఁబుట్టె** - పాలవెల్లిన్ = పాలసముద్రమునందు; పుట్టె = పుట్టెను.

8-262-వ.| **మఱియునుంగొండకవ్వంబునంగడలి** - మఱియున్ = ఇంకను; కొండ = పర్వతపు; కవ్వంబునన్ = కవ్వముతో; కడలిన్ = సముద్రమును; **మథింపనప్సరోజనంబు** - మథింపన్ = చిలుకగా; అప్సరస్ = దేవకన్యలు; జనంబున్ = సమూహము; **జనించెనంత** - జనించెన్ = పుట్టనివి; అంతన్ = అంతట.

8-263-క.| **క్రొక్కారుమెఱుఁగు** - క్రొక్కారు = వర్షాకాలపు; మెఱుగు = మెరుపుతీగలవంటి; **మేనులుగ్రిక్కిరిసిన** - మేనులున్ = తనువులు; క్రిక్కిరిసిన = ఎడములేకవ్యాపించిన; **చన్నుఁగవలుఁగ్రిస్సిన** - చన్ను = స్తనముల; కవలు = జంటలు (2); క్రిస్సిన = కృశించిన; నడుముల్ = నడుములు; **పిక్కటిలియున్న** - పిక్కటిలి = నిండారి; ఉన్న = ఉన్నట్టి; **తుఱుములుఁజక్కని** - తుఱుములున్ = కొప్పులు; చక్కని = మనోహరమైన; **చూపులును** - చూపులునున్ = చూపులు; **దివిజసతులకునొప్పెన్** - దివిజసుతల్ = అప్సరసల; కున్ = కు; ఒప్పెన్ = అమరెను.

8-264-వ.| **వెండియునా** - వెండియున్ = ఇంకను; **రత్నాకరంబునందు** - రత్నాకరంబున్ = సముద్రము; అందున్ = లో; **సుధాకరుండుద్భవించి** - సుధాకరుండు = చంద్రుడు; ఉద్భవించి = పుట్టి; విరించి = బ్రహ్మదేవుడు; **యనుమతంబునఁదన** - అనుమతంబునన్ = అనుజ్ఞ ప్రకారము; తన = తన యొక్క; **యథాస్థానంబునంబ్రవర్తించుచుండెనంత** - యథా = స్వ; స్థానంబునన్ = స్థానమునందు; ప్రవర్తించుచుండెన్ = వర్తిల్లుచుండెను; అంతన్ = అంతట.

8-265-క.| తొలుకారు = వర్షాకాలపు; **మెఱుఁగు** - మెఱుగు = మెరుపుతీగల; కైవడి = వలె; **తళతళమని** - తళతళ = తళతళ; అని = అని; మేను = దేహము; **మెఱవ** - మెఱవన్ = మెరియుచుండగా; **ధగధగమనుచున్** - ధగధగ = ధగధగ; అనుచున్ = అనుచు; **గలుములనీనెడుచూపులఁజెలువంబుల** - కలుములన్ = సంపదలను; ఈనెడు = కలిగించెడి; చూపులన్ = చూపుల; చెలువంబులు = సౌందర్యములకు; మొదలిటెంకి = మూలస్థానము; **సిరిపుట్టెన్నృపా** - సిరి = లక్ష్మీదేవి; పుట్టెన్ = పుట్టెను; నృపా = రాజా.

8-266-సీ.| **పాలమున్నీటిలోపలి** - పాలమున్నీటి = సముద్రపు; లోపలి = అందలి; **మీఁది** - మీది = పైనయుండెడి; **మీఁగడ** - మీగడ = మీగడ మస్తువు; **మిసిమిజిడ్డునఁజేసి** - మిసిమి = మిసమిసలాడెడి; జిడ్డునన్ = మెరుగు; చేసి = వలన; **మేను** - మేనున్ = దేహమును; పడసి = పొంది; **క్రొక్కారుమెఱుఁగుల** - క్రొక్కారు = వర్షాకాలపు; మెఱుగుల = మెరుపులయొక్క; **కొనల** - కొనలన్ = కొసలయొక్క; **క్రొత్తళుకుల** - క్రొత్తళుకుల = సరికొత్తతళుకుల; మేనిచేగల = కాంతులుతేగల; నిగ్గు = అతియించెడి; **మెఱుఁగుజేసి** - మెఱుగుచేసి = మెరుగుపెట్టి; **నాఁటినాఁటికిఁబ్రోదినవకంపుఁదీవల** - నాటినాటికి = అంతకంతకు; ప్రోదిన్ = పోగుపడెడి; నవకంపు = సరికొత్త; తీవల = తీగలయొక్క; **నునుఁబోద** - నును = లేత; బోదన్ = కాండములచే; **నెయ్యంబునూలుకొలిపి** - నెయ్యంబున్ = స్నేహమును; నూలుకొలిపి = కుదిర్చి; క్రొవ్వారు = అరవిరసిన; కెందమ్మి = ఎర్రతామరల; **కొలఁకునఁబ్రొద్దునఁబొలసిన** - కొలకునన్ = కొలను యందు; ప్రొద్దున = ఉదయమే; పొలసిన = వ్యాపించిన; **వలపులఁబ్రోదిపెట్టి** - వలపులన్ = సువాసనలను; ప్రోదిపెట్టి = పోగుచేసి.

8-266.1-తే.| **పసిడిచంపకదామంబు** - పసిడి = బంగారు; చంపక = సంపెంగల; దామంబున్ = దండలను; **బాగుఁగూర్చి** - బాగుగా = చక్కగా; కూర్చి = కట్టి; వాలు = క్రిందికి దిగుచున్న ; **క్రొన్నెలచెలువున** - క్రొన్నె ల = వెన్నెల; చెలువనన్ = సొగసుతో; **వాడిఁదీర్చి** - వాడిదీర్చి = పదునుపెట్టి; **జాణతనమునఁజేతుల** - జాణతనమునన్ = నేర్పుతో; చేతుల = చేతులయొక్క; **జడ్డువిడిచి** - జడ్డు = జడత్వమును; విడిచి = విడిచిపెట్టి; నలువ = బ్రహ్మదేవుడు; **యీ** - ఈ = ఈ; **కొమ్మనొగిఁజేసినాఁడు** - కొమ్మన్ = అందగత్తెను; ఒగిన్ = చక్కగా; చేసినాడు = చేసెను; **నేఁడు** - నేడు = ఇప్పుడు.

8-267-క.| **కెంపారెడునధరంబును** - కెంపారెడు = ఎర్రగామెరిసెడి; అధరంబును = పెదవులు; జంపారెడి = సన్నటి; నడుము = నడుము; **సతికి** - సతి = స్త్రీ; కిన్ = కి; **శంపారుచులన్** - శంపా = మెరుపులయొక్క; రుచులన్ = కాంతులతో; సొంపారు = చక్కదనాలుపొంగెడి; **మోముఁగన్నులుఁబెంపారుచునొప్పుగొప్పు** - మోమున్ = ముఖము; కన్నులున్ = కళ్ళు; పెంపారుచును = పెద్దవగుచు; ఒప్పు = చక్కనగు; కొప్పు = సిగ; **పిఱుఁదునుగుచముల్** - పిఱుదునున్ = పిరుదులు; కుచముల్ = స్తనములు.

8-268-వ.| అని = అని; జనులు = లోకులు; **పొగడుచుండ** - పొగుడుచుండన్ = కీర్తించుచుండగ.

8-269-సీ.| **తరుణికి** - తరుణి = స్త్రీ; కిన్ = కి; **మంగళస్నానంబు** - మంగళస్నానంబున్ = మంగళస్నానములను; **చేయింతమని** - చేయింతము = చేయించెదము; అని = అని; **పెట్టెనింద్రుఁడనర్ఘమైన** - పెట్టెన్ = నియమించెను; ఇంద్రుడు = ఇంద్రుడు; అనర్ఘమైన = వెలలేని; **మణిమయపీఠంబు** - మణి = మణులు; మయ = పొదిగిన; పీఠంబున్ = పీటను; **మంగళవతులైన** - మంగళవతులు = పునిస్త్రీలు, ముత్తైదువలు; ఐన = అయిన; **వేలుపుగరితలు** - వేలుపు = దేవతా; గరితలున్ = ఇల్లాండ్రు; **విమలతోయపూర్ణంబులై** - విమల = స్వచ్ఛమైన; తోయ = నీటితో; పూర్ణంబులు = నిండినవి; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **పుణ్యాహకలశంబులిడిరి** - పుణ్యాహ = మంగళాకరమైన; కలశంబుల్ = కడవలను; ఇడిరి = ఇచ్చిరి; **పల్లవములనిచ్చె** - పల్లవములను = చిగుళ్ళను; ఇచ్చెన్ = ఇచ్చెను; **భూమిఁగడిమి** - భూమిన్ = భూదేవి; కడిమిన్ = చివరగా; గోవులు = గోవులు; **పంచగవ్యంబులనునిచ్చె** - పంచగవ్యములన్ = పంచగవ్యములను; ఇచ్చెన్ = ఇచ్చెను; మలసి = పూని; వసంతుండు = వసంతుడు; **మధువొసంగె** - మధువున్ = తేనెను; ఒసగెన్ = ఇచ్చెను.

8-269.1-తే.| **మునులుగల్పంబుఁజెప్పిరి** - మునులు = మునులు; కల్పంబున్ = సంకల్పమును; చెప్పిరి = చెప్పిరి; **మొగిలుగములు** - మొగిలు = మబ్బుల; గములు = గుంపులు; పణవ = ఉడుకలు, తప్పెటలు; గోముఖ = గోముఖములు; కాహళ = బాకాలు; పటహ = తప్పెళ్ళు; మురజ = మద్దెలలు; శంఖ = శంఖములు; వల్లకీ = వీణలు; వేణు = పిల్లనగ్రోవుల యొక్క; **నిస్వనములిచ్చెఁబాడిరాడిరి** - నిస్వనములన్ = ధ్వనులను; ఇచ్చెన్ = చేసెను; పాడిరి = పాడిరి; ఆడిరి = నాట్యములుచేసిరి; **గంధర్వపతులు** - గంధర్వ = గంధర్వ; పతులు = పురుషులు; సతులు = స్త్రీలు.

8-270-క.| **పండితసూక్తులతోడుతఁదుండంబులు** - పండితుల = పండితులయొక్క; సూక్తుల = మంగళాసీస్సుల; తోడుతన్ = తోటి; తుండంబులున్ = తొండములను; **చాఁచి** - చూచి = చాచి; **తీర్థతోయములెల్లందుండముల** - తీర్థ = పుణ్యతీర్థముల; తోయముల్ = నీళ్ళు; ఎల్లన్ = అన్నిటియందు; తుండములన్ = తొండములను; ముంచి = ముంచి; దిగ్వేదండంబులు = దిగ్గజములు; **జలకమార్చెఁదరుణీమణికిన్** - జలకము = స్నానము; ఆర్చెన్ = చేయించెను; తరుణీ = స్త్రీలలో; మణి = రత్నమువంటియామె; కిన్ = కి.

8-271-సీ.| **కట్టంగఁబచ్చని** - కట్టంగన్ = కట్టుకొనుటకు; పచ్చని = పచ్చటి; **పట్టుఁబుట్టపుదోయి** - పట్టుబట్టపు = పట్టుబట్టల; దోయి = జత; **ముదితకుఁదెచ్చి** - ముదిత = స్త్రీ; కున్ = కి; తెచ్చి = తీసుకొచ్చి; **సముద్రుఁడిచ్చె** - సముద్రుడు = సముద్రుడు; ఇచ్చెన్ = ఇచ్చెను; మత్తాళి = తుమ్మెదల; నికరంబు = గుంపులు; **మధ్వాశ** - మధువు = పూతేనెపైని; ఆశన్ = ఆశతో; **మూఁగిన** - మూగిన = గుంపుగాచేరిన; **వైజయంతీమాల** - వైజయంతీమాలన్ = వైజయంతీమాలను; **వరుణుఁడిచ్చెఁగాంచన** - వరుణుడు = వరుణుడు; ఇచ్చెన్ = ఇచ్చెను; కాంచన = బంగారపు; కేయూర = దండకడియములు; కంకణ = కంకణములు; కింకిణీ = గజ్జెల; **కటకాదులను** - కటక = కడిమయులు; ఆదులను = మున్నగువానిని; విశ్వకర్మ = దేవశిల్పియైన విశ్వకర్మ; **యిచ్చె** - ఇచ్చెన్ = ఇచ్చెను; భారతి = సరస్వతీదేవి; **యొక** - ఒక = ఒక; **మంచితారహారము**

**నిచ్చెబాణిపద్మమునిచ్చెఁబద్మభవుఁడు** - మంచి = మేలైన; తారహారమున్ = ముత్యాలహారము; ఇచ్చెన్ = ఇచ్చెను; పాణిపద్మమున్ = చేతిలోకిక్రీడాపద్మము; ఇచ్చెన్ = ఇచ్చెను; పద్మభవుడు = బ్రహ్మదేవుడు;

8-271.1-ఆ.| **కుండలివ్రజంబుగుండలములనిచ్చె** - కుండలి = నాగుల; వ్రజంబు = సమూహము; కుండలములన్ = చెవికుండలములను; ఇచ్చె = ఇచ్చెను; శ్రుతులు = వేదములు; భద్రమైన = మంగళకరమైన; **నుతులుజేసె నెల్లలోకములకునేలికసానిపై** - నుతులు = స్తోత్రములను; చేసె = చేసెను; ఎల్ల = సమస్తమైన; లోకముల్ = భువనముల; కున్ = కు; ఏలిక = పరిపాలించెడి; సానివి = అధిపురాలివి; ఐ = అయ్యి; **బ్రతికెదనుచు** - బ్రతికెదు = జీవించెదవు; అనుచున్ = అనుచు; దిశలు = దిక్కులు; **పలికెనధిప** - పలికెన్ = పలికినవి; అధిప = రాజా.

8-272-వ.| మఱియును = ఇంకను.

8-273-సీ.| **పలుకులనమృతంబుచిలుకనెవ్వానితో** - పలుకులన్ = పలకరింపులలో; అమృతంబున్ = అమృతము; చిలుకన్ = చిలకరించునట్లు; ఎవ్వాని = ఎవని; తోన్ = తోనైతే; **భాషించె** - భాషించెన్ = మాట్లాడునో; **వాఁడెపో** - వాడెపో = అతడుమాత్రమే; **బ్రహ్మయనఁగనెలయించి** - బ్రహ్మ = ఆనంద బ్రహ్మ ; అనగన్ = అనగా; ఎలయించి = మెచ్చుకొనుచు; **కెంగేలనెవ్వని** - కెంగేల = ఎఱ్ఱనిచేతితో; ఎవ్వనిన్ = ఎవనినైతే; **వరియించె** - వరియించెన్ = ఇష్టపడెనో; **వాఁడె** - వాడె = అతడుమాత్రమే; **లోకములకు** - లోకముల్ = భువనముల; కున్ = కు; వల్లభుండు = అధిపతి; **మెయిదీఁగనెవ్వని** - మెయి = దేహము యనెడి ; తీగన్ = తీవతో; ఎవ్వనిన్ = ఎవనియొక్క; **మేనితోఁగదియించె** - మేని = దేహము; తోన్ = తోటి; కదియించు = కౌగలించుకొనునో; **వాఁడెపో** - వాడెపో = అతడుమాత్రమే; పరమ = అత్యుత్తమమైన; సర్వజ్ఞమూర్తి = అఖిలముతెలిసినవాడు; నెలతుక = అందగత్తె; **యెప్పుడు** - ఎప్పుడున్ = ఎల్లప్పుడు; **నివసించెనే** - నివసించెన్ = ఉండునో; ఏ = ఏ; **యింటనా** - ఇంటన్ = గృహమునందు; ఆ = ఆ; **యిల్లు** - ఇల్లు = గృహము; **పరమగునమృతపదము నింతి** - పరము = అత్యుత్తమమైనది; అగు = అయిన; అమృత = శాశ్వతమైన; పదము = వైకుంఠము; ఇంతి = స్త్రీ యొక్క.

8-273.1-ఆ.| **చూపువాఱెనెచ్చోటికచ్చోటు** - చూపు = దృష్టి; వాఱెన్ = ప్రసరించెనో; ఏ = ఏ; చోటి = ప్రదేశమున; కిన్ = కు; ఆ = ఆ; చోటున్ = ప్రదేశము; **జిష్ణుధనదధర్మజీవితంబుగొమ్మ** - జిష్ణు = ఇంద్రుని; ధనదు = కుబేరుని; ధర్మ = యమధర్మరాజులకు; జీవితంబు = ఆయువుపట్టు; కొమ్మ = అందగత్తె యొక్క ; చిన్నినగవు = చిరునవ్వు; గురుతర = మిక్కలి భారమైన; **దుఃఖనివారణంబు** - దుఃఖ = దుఃఖములను; నివారణంబు = పోగొట్టునది; సృష్టి = సృష్టిని; కారణంబు = వెలిగింపజేయునది.

8-274-వ.| **మఱియునక్కొమ్మనెమ్మనంబున** - మఱియును = ఇంకను; ఈ = ఈ; కొమ్మ = అందగత్తె; నెర = నిండైన; మనంబునన్ = మనసులో.

8-275-సీ.| భావించి = తలచి; **యొకమాటు** - ఒకమాటు = ఒకసారి; **బ్రహ్మాండమంతయునాటలబొమ్మరిల్లని** - బ్రహ్మాండము = బ్రహ్మాండము; అంతయున్ = సమస్తము; ఆటల = ఆడుకొనుటకైన; బొమ్మరిల్లు = ఇల్లుబొమ్మ; అని = అని; **తలంచుఁబోలించి** - తలంచున్ = అనుకొనును; పోలించి = పోల్చుకొని; **యొకమాటు** - ఒకమాటు = ఒకసారి; **భువనంబులన్నియుఁదనయింటిలో** - భవనంబులు = లోకములు; అన్నియున్ = సమస్తము; తన = తన యొక్క; ఇంటి = గృహము; లోన్ = అందలి; **దొంతులని** - దొంతులు = కుండలపేర్పు; అని = అని; **తలంచుఁబాటించి** - తలంచున్ = అనుకొనును; పాటించి = పూని; **యొకమాటు** - ఒకమాటు = ఒకసారి; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మున్నగు; **సురులనుదన** - సురులను = దేవతలను; తన = తన యొక్క; **యింటిలో** - ఇంటి = గృహము; లోన్ = లోని; **బొమ్మలని** - బొమ్మలు = బొమ్మలు; అని = అని; **తలంచుగొనకొని** - తలంచున్ = అనుకొనును; కొనకొని = పూని; **యొకమాటు** - ఒకమాటు = ఒకసారి; **కుంభినీచక్రంబునలవడ** - కుంభినీచక్రంబున్ = భూమండలమును; అలవడన్ = అమరిన; **బొమ్మపీఁటని** - బొమ్మపీట = పీటబొమ్మ; అని = అని; **తలంచు** - తలంచున్ = అనుకొనును.

8-275.1-ఆ.| సొలసి = పారవశ్యముతో; **యొక్కమాటు** - ఒకమాటు = ఒకసారి; **సూర్యేందురోచులనచటి** - సుర్య = సుర్యుని; ఇందు = చంద్రుని; రోచులన్ = కాంతులను; అచటి = అక్కడి; **దీపకళికలని** - దీప = దీపముల; కళికలు = కళికలు; అని = అని; **తలంచు** - తలంచున్ = అనుకొనును; భామ = అందగత్తె; **యొక్కమాటు** - ఒక్కమాటు = ఒకసారి; **భారతీదుర్గలనాత్మ** - భారతీ = సరస్వతీదేవి; దుర్గలన్ = పార్వతీదేవిలను; ఆత్మ = తన యొక్క; **సఖులటంచునాదరించు** - సఖులు = చెలికత్తెలు; అటంచున్ = అనుకొనుచు; ఆదరించున్ = ఆదరించును.

8-276-వ.| తదనంతరంబ = తరవాత.

8-277-ఆ.| **చంచరీకనికర** - చంచరీక = తుమ్మెదల; నికర = సమూహముల; **ఝుంకారనినదంబుదనరునుత్పలముల** - ఝుంకార = ఝుమ్మనియెడి; నినదంబు = శబ్దములతో; తనరు = అతిశయించెడి; ఉత్పలముల = పద్మముల; **దండపెట్టి** - దండ = మాలను; పెట్టి = ధరించి; **మేఘకోటినడిమి** - మేఘ = మబ్బుల; కొటి = సమూహముల; నడిమిన్ = మద్యలో; **మెఱుఁగుఁబుత్తడిమాడ్కి** - మెఱుగు = మెరుపుల; పుత్తడి = బంగారము; మాడ్కిన్ = వలె; **సురలనడుమ** - సురల = దేవతల; నడుమన్ = మధ్యలో; **నిల్చె** - నిల్చెన్ = ఉండెను; సుందరాంగి = అందగత్తె.

8-278-క.| ఆ = ఆ; **కన్నులునా** - కన్నులు = కళ్ళు; ఆ = ఆ; **చన్నులునా** - చన్నులున్ = స్తనములు; ఆ = ఆ; **కురులా** - కురులున్ = శిరోజములు; ఆ = ఆ; **పిఱుఁదు** - పిఱుదున్ = పిరుదులు; **నడుమునా** - నడుమున్ = నడుము; ఆ = ఆ; **ముఖమా** - ముఖము = మోము; ఆ = ఆ; **నవ్యాకారముఁగని** - నవ్య = నుతింపదగిన; ఆకారమున్ = రూపమును; కని = చూసి; వేల్పులు = దేవతలు; **చీకాకునఁబడిరి** - చీకాకునన్ = శ్రమము, నలకువ; పడిరి = పొందిరి; **కలఁగి** - కలగి = కలతచెంది; **శ్రీహరిదక్కన్** - శ్రీహరి = విష్ణుమూర్తి; తక్కన్ = తప్పించి.

8-279-వ.| అట్లు = ఆ విధముగ; నిలిచి = ఉండి; **దశదిశలంబరివేష్టించి** - దశదిశలన్ = దశదిక్కులవైపు; పరివేష్టించి = చుట్టుకొని; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; యక్ష = యక్షులు; **రక్షస్సిద్ధ** - రక్ష = రాక్షసులు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; దివిజ = దేవతలు; గరుడ = గరుడులు; గంధర్వ = గంధర్వులు; చారణ = చారణులు; ప్రముఖ = ముఖ్యుల; **నిఖిలయూథంబులంగనుంగొని** - నిఖిల = సమస్తమైన; యూథంబులన్ = సమూహములను; కనుంగొని = చూసి; **యప్పురాణప్రౌఢకన్యకారత్నంబుఁదన** - ఆ = ఆ; పురాణ = నిత్య; ప్రౌఢకన్యక = సౌభాగ్యవతులలో; రత్నంబున్ = శ్రేష్ఠురాలు; తన = తన యొక్క; **మనంబుననిట్లని** - మనంబునన్ = మనసునందు; ఇట్లు = ఈ విధముగ; అని = అని; **వితర్కించె** - వితర్కించెన్ = ఆలోచించెను.

8-280-సీ.| **ఐదువనై** - ఐదువన్ = ముత్తైదువను; ఐ = అయ్యి; **యుండనలవడదొకచోటనొకచోట** - ఉండన్ = ఉండుట; అలవడదు = వీలుండదు; ఒకచోట = ఒకచోట; ఒకచోట = ఒకచోట; **సవితితోనోర్వరాదు** - సవితి = సపత్ని; తోన్ = తోటి; ఓర్వన్ = భరింప; రాదు = వీలుకాదు; **తగనొకచోట** - తగన్ = తగ; ఒకచోట = ఒకచోట; సంతత = శాశ్వతమైన; **వైభవంబుఁగాదొకచోట** - వైభవంబున్ = వైభవములుగలది; కాదు = కాదు; ఒకచోట = ఒకచోట; **వేఁడిమినుండఁబోల దొకచోటఁ గరుణలేదొక్కింత** - వేడిమిన్ = వేడివలన; ఉండన్ = ఉండుటకు; పోలదు = సాధ్యముకాదు; ఒకచోట = ఒకచోట; కరుణ = దయ; లేదు = లేదు; ఒక్కింతన్ = కొంచముకూడ; **వెదకిననొకచోట** - వెదకినన్ = వెతికిచూసిన; ఒకచోట = ఒకచోట; డగ్గఱి = దగ్గరచేరి; **యుండఁబెట్ట** - ఉండన్ = ఉండి; బెట్టన్ = పోవుటకు; **నెఱయంగనొకచోట** - ఎఱయంగ = తెలిసికొన; ఒకచోట = ఒకచోట; నిలుకడ = స్థిరత్వము; చాలదు = సరిపోదు; **చర్చింపనొకచోట** - చర్చింపన్ = తరచిచూసినచో; ఒకచోట = ఒకచోట; **జడతగలదు** - జడత = అధికమైనజడత్వము; కలదు = ఉన్నది.

8-280.1-ఆ.| **కొన్నిచోట్ల** - కొన్ని = కొన్ని; చోట్లన్ = చోటులలో; కామగుణ = కామగుణ; **గరిష్ఠంబులు** - గరిష్టంబులు = ప్రబలముగాగలవి; **క్రోధసంయుతములుఁగొన్ని** - క్రోధ = కోపముతో; సంయుతములున్ = కూడినవి; కొన్ని = కొన్ని; **యెడలుగొన్ని** - ఎడలు = చోట్లు; కొన్ని = కొన్ని; **మోహలోభకుంఠితంబులుఁగొన్ని** - మోహ = మోహము; లోభ = లోభములతో; అకుంఠితంబులున్ = అధికముగాగలవి; కొన్ని = కొన్ని; **ప్రమదమత్సరానుభావకములు** - ప్రమద = అధికగర్వము; మత్సర = మాత్సర్యముల; అనుభావకములు = ప్రభావములుగలవి.

8-281-వ.| అని = అని; సకల = సర్వ; **సత్పురుషజననవర్తనంబులు** - సత్పురుష = మంచివారి; జననవర్తనంబులు = నడవడికలు; మానసించి = ఆలోచించి; పరిహరించి = విడనాడి.

8-282-సీ.| **అమర** - అమరన్ = చక్కగా; **ముత్తైదువనై** - ముత్తైదువన్ = సౌభాగ్యవతిగా; ఐ = ఉండి; **యుండవచ్చును** - ఉండవచ్చున్ = ఉండవీలగును; **వరుసకు** - వరుస = బాంధవ్యవరుస; కున్ = కు; **సవతులెవ్వరును** - సవతులు = సపత్నులు; ఎవ్వరున్ = ఎవరుకూడా; లేరు = లేరు; **వెలయంగనశ్రాంతవిభవమీతని** - వెలయంగన్ = ప్రసిద్ధముగ;

అశ్రాంత = ఎడతెగని; విభవము = వైభవములుగలది; ఈతని = ఇతని యొక్క ; **యిల్లు** - ఇల్లు = నివాసము; **శృంగారచందనశీతలుండుగలఁగఁడెన్నఁడు** - శృంగార = సౌందర్యవంతమైన; చందన = మంచిగంధమువలె; శీతలుండు = చల్లనివాడు; కలగడు = కలతచెందడు; ఎన్నడున్ = ఎప్పుడును; **శుద్ధకారుణ్యమయమూర్తి** - శుద్ధ = నిర్మలమైన; కారుణ్య = దయ; మయ = కలిగిన; మూర్తి = స్వరూపుడు; **విమలుండుగదిసి** - విమలుండు = స్వచ్ఛమైనవాడు; కదిసి = చేరి; **సేవింపవచ్చు** - సేవింప = కొలచుటకు; వచ్చున్ = వీలగును; **నెఱినాడి** - నెఱిన్ = నిండుగా; ఆడి = పలికినమాట; **తిరుగఁడు** - తిరుగడు = తప్పడు; **నిలుకడఁగలవాఁడు** - నిలుకడ = స్థిరత్వము; కల = కలగిన; వాడు = వాడు; **సకలకార్యములందు** - సకల = సమస్తమైన; కార్యములు = కార్యక్రమముల; అందున్ = ఎడల; జడత = అలసత్వము; లేదు = లేదు.

8-282.1-ఆ.| **సాధురక్షకుండు** - సాధు = సజ్జనులను; రక్షకుండు = రక్షించెడివాడు; **షడ్వర్గరహితుండు** - షడ్వర్గ = కామాది; రహితుండు = లేనివాడు; **నాథుఁడయ్యెనేని** - నాథుడు = పతి; అయ్యెనేని = అయినచో; **నడపనోపునితఁడె** - నడపన్ = చక్కగావర్తించ; ఓపున్ = వీలగును; ఇతడె = ఇతడుమాత్రమే; భర్త = (నా) పతి; **యనుచునింతి** - అనుచున్ = అనుచు; ఇంతి = స్త్రీ; **సరోజాక్షుఁబుష్పదామకమునఁబూజ** - సరోజాక్షున్ = విష్ణుమూర్తిని; పుష్ప = పూల; దామకమునన్ = మాలతో; పూజ = సత్కరించుట; **చేసె** - చేసెన్ = చేసెను.

8-283-క.| **ఇందీవరదామమున** - ఇందీవర = కలువల; దామమునన్ = దండతో; **ముకుందునిఁబూజించి** - ముకుందుని = విష్ణుని; పూజించి = సత్కరించి; **తనకుఁగూడి** - తన = తన; కున్ = కు; కూడి = చేరి; వసింపన్ = ఉండుటకు; **మందిరముగఁదద్వక్షమునందంద** - మందిరముగన్ = నివాసముగా; తత్ = అతని; వక్షమున్ = వక్షస్థలమును; అందంద = మరీమరీ; **సలజ్జదృష్టినాలోకించెన్** - సలజ్జన్ = సిగ్గుతోకూడిన; దృష్టిన్ = చూపులతో; ఆలోకించెను = చూసెను.

8-284-ఆ.| **మోహరుచులవలన** - మోహ = మిక్కిలిప్రేమ; రుచుల = ఇచ్ఛల; వలన = వలన; **ముద్దియదలయెత్తు** - ముద్దియ = అందగత్తె; తల = తలను; ఎత్తున్ = ఎత్తును; **సిగ్గువలన** - శిగ్గు = లజ్జ; వలన = వలన; బాల = పిల్ల; శిరము = తలను; **వంచునింతి** - వంచున్ = దించును; ఇంతి = స్త్రీ; **వెఱపువలననెత్తదు** - వెఱపు = బెరకు; వలన = వలన; ఎత్తదు = పైకెత్తదు; వంపదు = కిందకిదింపదు; తనదు = తన యొక్క; **ముఖము** - ముఖమున్ = మోమును; **ప్రాణదయితుఁజూచి** - ప్రాణ = ప్రాణముతో సమానమైన; దయితున్ = ప్రియుని; చూచి = చూసి.

8-285-క.| హరి = విష్ణుమూర్తి; **చూచిన** - చూచినన్ = చూసినచో; సిరి = లక్ష్మీదేవి; చూడదు = చూడదు; సిరి = శ్రీదేవి; **చూచిన** - చూచినన్ = చూసినచో; **హరియుఁజూఁడ** - హరియున్ = విష్ణువు; చూడన్ = చూచుటకు; **సిగ్గునుబొందున్** - సిగ్గునున్ = లజ్జను; పొందును = చెందును; హరియును = విష్ణువు; **సిరియునుఁదమలో** - సిరియునున్ = శ్రీదేవి;

తమలోన్ = వారిలోవారు; **సరిఁజూపులఁజూడ** - సరిచూపులన్ = సమానచూపులతో; చూడన్ = చూచుచుండగ; **మరుఁడు** - మరుడు = మన్మథుడు; **సందడిపెట్టెన్** - సందడి = తొందర; పెట్టెన్ = పెట్టెను.

8-286-చ.| జగముల = లోకములకు; **తండ్రియై** - తండ్రి = తండ్రి; ఐ = అయ్యి; తనరు = అతిశయించెడి; శౌరి = విష్ణువు; జగంబుల = లోకములకు; **తల్లినిందిరందగనురమందుఁదాల్చెనటఁదత్కరుణారసదృష్టిచేఁబ్రజల్** - తల్లిన్ = అమ్మను; ఇందిరన్ = లక్ష్మీదేవిని; తగన్ = పూని; ఉరము = వక్షస్థలము; అందున్ = అందు; తాల్చెన్ = ధరించెను; అటన్ = అక్కడ; తత్ = ఆమె; కరుణా = దయా; రస = రసముగల; దృష్టి = చూపు; చేన్ = వలన; ప్రజల్ = లోకులు; **మగుడఁగఁదొంటి** - మగుడగన్ = మరల; తొంటి = పూర్వము; **భంగినతిమంగళసాధ్వీపతిత్వసంపదన్** - భంగిన్ = వలెనె; అతి = మిక్కిలి; మంగళ = శుభకరమైన; సాధ్వి = పుణ్య స్త్రీ; పతిత్వ = పతివ్రత; సంపదన్ = సంపదయందు; నెగడిన = అతిశయించిన; లోకముల్ = లోకములు; **గనిరనేక** - కనిరి = చూసిరి; అనేక = అనేకమైన; **శుభంబులఁబొందిరత్తఱిన్** - శుభంబులన్ = శుభములను; పొందిరి = పొందిరి; ఆ = ఆ; తఱిన్ = సమయమునందు.

8-287-వ.| **అటమున్న** - అట = అంతకు; మున్న = ముందు; **యబ్ధిరాజుదన** - అబ్ధిరాజు = సముద్రుడు; తన = తన; **యందునున్న** - అందున్ = లో; ఉన్న = ఉన్నట్టి; **యమూల్యంబైన** - అమూల్యంబు = వెలలేనిది; ఐన = అయిన; **కౌస్తుభంబు** - కౌస్తుభంబున్ = కౌస్తుభము; పేరిటి = అనెడి పేరుగల ; **మణిరాజంబునయ్యంబుజాక్షునకు** - మణి = రత్నములలో; రాజంబున్ = శ్రేష్ఠమైనదానిని; ఆ = ఆ; అంబుజాక్షున్ = విష్ణుని; కున్ = కి; **సమర్పించిన** - సమర్పించినన్ = కానుకా ఇవ్వగా ; **దానిందనవక్షస్థలంబున** - దానిన్ = దానిని; తన = తన; వక్షస్థలంబునన్ = గుండెలపైన; **ధరియించెనప్పుడయ్యాదిలక్ష్మియు** - ధరియించెన్ = ధరించెను; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; ఆదిలక్ష్మియున్ = లక్ష్మీదేవి కూడ ; శ్రీవత్స = శ్రీవత్స; కౌస్తుభ = కౌస్తుభ; **వైజయంతీవనమాలికాతారహారాద్యలంకృతంబైన** - వైజయంతీ = వైజయంతి యనెడి ; వనమాలిక = మాల; తారాహార = ముత్యాలహారము; ఆది = మొదలైనవానిచే; అలంకృతంబు = అలంకరింపబడినది; ఐన = అయిన; పుండరీకాక్షు = విష్ణుని; **వక్షంస్థలంబున** - వక్షస్థలంబునన్ = ఎదపైన; **వసియించెనయ్యవసరంబున** - వసియించెన్ = ఉండెను; ఆ = ఆ; అవసరంబునన్ = సమయములో.

8-288-శా.| మ్రోసెన్ = మోగినవి; **శంఖమృదంగవేణురవముల్** - శంఖ = శంఖముల; మృదంగ = మృదంగముల; వేణు = పిల్లనగ్రోవుల; రవముల్ = శబ్దములు; మున్నాడి = ముందుగా; **పెంజీఁకటుల్** - పెంజీకటుల్ = పెను చీకట్లు ; వాసెన్ = తొలగిపోయినవి; **నర్తనగానలీలల** - నర్తన = నాట్యములు; గాన = సంగీత; లీలలన్ = క్రీడలను; సురల్ = దేవతలు; **భాసిల్లిరార్యుల్** - భాసిల్లిరి = విలసిల్లిరి; ఆర్యుల్ = పూజ్యులు; **జగద్వాసుల్** - జగత్ = లోకములలోని; వాసుల్ = జనులు; విష్ణుని = హరిని; **బ్రహ్మరుద్రముఖరుల్** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్ర = శంకరుడు; ముఖరుల్ = మున్నగువారు; **తల్లింగమంత్రంబులంబ్రాసక్తిన్** - తత్ = అతని; లింగ = అవ్యక్తప్రకృతిని; మంత్రంబులన్ = మంత్రములతో; ప్రాసక్తిన్ =

ప్రస్తావించుచు; **వినుతించిరుల్లసిత** - వినుతించిరి = స్తోత్రముచేసిరి; ఉల్లసిత = ప్రకాశితములగు; పుష్ప = పూల; **శ్రేణి** - శ్రేణిన్ = ధారలను; వర్షించుచున్ = కురిపించుచు.

8-289-క.| ఆ = ఆ; **పాలవెల్లికూఁతురుదీపుల** - పాలవెల్లికూతురున్ = లక్ష్మీదేవి; తీపుల = మాధుర్యముల; **చూపులను దోఁగి** - చూపులన్ = చూపులందు; తోగి = తడిపి; **తిలకింపఁబ్రజల్** - తిలకింపన్ = చూడగా; ప్రజల్ = లోకులు; చేపట్టిరి = పొందిరి; **సంపదలనుఁబ్రాపించెను** - సంపదలన్ = సంపదలను; ప్రాపించెను = సమకూరెను; మేలు = శుభములు; **జగము** - జగమున్ = భువనములు; **బ్రతికె** - బ్రతికెన్ = సుస్థితినిపొందినవి; నరేంద్రా = రాజా.

8-290-క.| పాలేటిరాచకన్నియ = లక్ష్మీదేవి; మేలారెడు = మేలుకలిగించెడి; **చూపులేక** - చూపు = దృష్టి; లేక = లేకపోవుటచేత; **మిడుమిడుకంచున్** - మిడుమిడుకు = మిడుకుమిడుకు; అంచున్ = అనుచు; **జాలింబురపురఁబొక్కుచుఁదూలిరి** - జాలిన్ = విచారముతో; పురపురన్ = పురపురమని; పొక్కుచున్ = దుఃఖించుచు; తూలిరి = చిన్నబోయిరి; **రక్కసులు** - రక్కసులున్ = రాక్షసులు; **కీడుదోఁచిననధిపా** - కీడు = అశుభములు; తోచినన్ = ఉదయించగా; అధిపా = రాజా.

8-291-క.| **వారిధిఁదరువఁగనంతట** - వారిధిన్ = సముద్రమును; తరువగన్ = చిలుకగా; అంతటన్ = ఆ తరువాత ; వారుణి = వారుణి; **యననొక్క** - అనన్ = అనెడి పేరుగల; ఒక్క = ఒక; కన్య = అందగత్తె; **వచ్చిననసురుల్** - వచ్చినన్ = పుట్టగా; అసురుల్ = రాక్షసులు; **వారిజలోచనుసమ్మతి** - వారిజలోచను = విష్ణుని; సమ్మతిన్ = అంగీకారముతో; వారై = వారంతవారే; కైకొనిరి = చేపట్టిరి; **దాని** - దానిన్ = ఆమెను; వారిజనేత్రన్ = అందగత్తెను.

8-292-వ.| **మఱియుందరువందరువనప్పయోరాశి** - మఱియున్ = ఇంకను; తరువంతరువన్ = చిలుకగాచిలుకగా; ఆ = ఆ; పయోరాశి = సముద్రము; **యందు** - అందున్ = లో.

8-293-సీ.| తరుణుండు = ప్రాయములోనున్నవాడు; **దీర్ఘదోర్దండుండుగంబుకంధరుఁడు** - దీర్ఘదోర్దండుడున్ = ఆజానుబాహుడు; కంబు = శంఖమువంటి; కంధరుడు = కంఠముగలవాడు; **పీతాంబరధారి** - పీత = పట్టు; అంబర = బట్టను; ధారి = ధరించినవాడు; **స్రగ్విలాసిత** - స్రక్ = పూలదండలుతో; విలాసిత = విలసిల్లుతున్న; **భూషణాలంకృతుండరుణాక్షుఁడున్నతోరస్కుఁడత్యుత్తముండు** - భూషణ = ఆభరణములు; అలంకృతుండున్ = అలంకరింపబడినవాడు; ఉన్నత = ఎత్తైన; ఉరస్కుడు = ఎదగలవాడు; అతి = మిక్కలి; ఉత్తముండు = ఉత్తముడు; **నీలకుంచితకేశనివహుండు** - నీల = నల్లని; కుంచిత = వంకీల; కేశ = శిరోజముల; నివహుండు = సమూహముగలవాడు; **జలధరశ్యాముండు** - జలధర = మేఘమువంటి; శ్యాముండు = నల్లనిదేహముగలవాడు; **మృగరాజసత్త్వశాలి** - మృగరాజ = సింహమువంటి; సత్త్వశాలి = శక్తిగలవాడు; **మణికుండలుఁడు** - మణికుండలుడు = మణులు పొదిగిన

కుండలములుగలవాడు; **రత్నమంజీరుఁడచ్యుతునంశాంశసంభవుండమలమూర్తి** - రత్నమంజీరుడు = రత్నాల అందెలవాడు; అచ్యుతున్ = విష్ణుని; అంశ = అంశతోపుట్టిన; అంశసంభవుండు = అవతారుడు; అమలమూర్తి = స్వచ్ఛమైన స్వరూపుడు;

8-293.1-ఆ.| **భూరియాగభాగ** - భూరి = అతిపెద్ద; యాగ = హవిస్సులందలి; భాగ = భాగమును; భోక్త = పొందువాడు; ధన్వంతరి = ధన్వంతరి; **యనఁగనమృతకలశహస్తుఁడగుచు** - అనన్ = అనెడి పేరుగలవాడు; అమృత = అమృతపు; కలశ = పాత్ర; హస్తుడు = చేత ధరించినవాడు ; అగుచున్ = అగుచు; **నిఖిలవైద్యశాస్త్రనిపుణుఁడాయుర్వేది** - నిఖిల = సర్వ; వైద్యశాస్త్ర = వైద్య శాస్త్రవిషయముల ; నిపుణుడు = నేర్పుగలవాడు; ఆయుర్వేది = ఆయుర్వేదకర్త; **వేల్పువెజ్జుఁగడలి** - వేల్పు = దేవతలకు; వెజ్జు = వైద్యుడు; కడలిన్ = సముద్రమునుండి; **వెడలివచ్చె** - వెడలి = బయటకు; వచ్చె = వచ్చెను.

8-294-వ.| **తదనంతరంబ** - తదనంతరంబు = తరువాత.

8-295-ఆ.| **అతనిచేతనున్న** - అతని = అతని యొక్క; చేతన్ = చేతిలో; ఉన్న = ఉన్నట్టి; **యమృతకుంభము** - అమృత = అమృతపు; కుంభమున్ = పాత్రను; చూచి = చూసి; కెరలుపొడిచి = విజృంభించి; **సురలఁగికురుపెట్టి** - సురలున్ = దేవతలను; కికురుపెట్టి = వంచించి; **పుచ్చికొనిరి** - పుచ్చుకొనిరి = తీసుకొనిరి; **యసురపుంగవులెల్లను** - అసుర = రాక్షసులలో; పుంగవులున్ = శ్రేష్ఠులు; ఎల్లన్ = అందరును; మాఱులేని = తిరుగులేని; **బలిమి** - బలిమిన్ = బలముతో; మానవేంద్ర = రాజ.

8-296-వ.| వెండియు = అటుపిమ్మట.

8-297-ఆ.| **చావులేని** - చావు = మరణము; లేని = లేని; మందు = ఔషధము; **చక్కఁగ** - చక్కగ = చక్కగ; **మనకబ్బెననుచుఁగడవనసురలాఁచికొనిన** - మన = మన; కున్ = కు; అబ్బె = లభించెను; అనుచున్ = అనుచు; కడవన్ = పాత్రను; అసురలు = రాక్షసులు; లాచికొనిన = పరుగెట్టగా; వెఱచి = భయపడి; సురలు = దేవతలు; **హరికి** - హరి = విష్ణుని; కిన్ = కి; మొఱలుపెట్టిరి = ఆర్తధ్వానములుచేసిరి; **సుధాపూర్ణఘటము** - సుధా = అమృతముతో; పూర్ణ = నిండిన; ఘటమున్ = పాత్ర; **పోయెఁబోయెననుచు** - పోయెఁబోయెన్ = పోయింది; అనుచు = అనుచు.

8-298-వ.| ఇట్లు = ఈ విధముగ; **శరణాగతులైన** - శరణాగతులు = శరణవేడినవారు; ఐన = అయిన; **వేల్పులదైన్యంబు** - వేల్పుల = దేవతల యొక్క ; దైన్యంబు = దీనత్వమును; పొడగని = పరికించి; **భృత్యుజనకామదుండగునప్పరమేశ్వరుండు** - భృత్య = భక్తులైన; జన = వారి; కామదుండు = కోరికలనిచ్చువాడు; అగు = అయిన; ఆ = ఆ; పరమేశ్వరుండు = విష్ణుమూర్తి; మీరలు = మీరు; **దుఃఖింపవలవదేనునా** - దుఃఖింపన్ = బాధపడ; వలదు = వద్దు; ఏను = నేను; నా = నా యొక్క; **మాయాబలంబునంజేసి** - మాయా = మాయ యొక్క; బలంబునన్ =

శక్తి; చేసి = వలన; **మీయర్థంబు** - మీ = మీ యొక్క ; అర్థంబున్ = కోరికను; **మరలసాధించెదనని** - మరల = తిరిగి; సాధించెదన్ = సంపాదించెదను; అని = అని; **పలికెదత్సమయంబుననయ్యమృతపూరంబు** - పలికెన్ = చెప్పెను; తత్ = ఆ; సమయంబుననన్ = సమయమునందు; ఆ = ఆ; అమృత = అమృత; పూరంబున్ = రసమును; నేమ = మేమే; **త్రావుదుమని** - త్రావుదుము = తాగెదము; అని = అని; తమకించు = త్వరపడెడి; **దైత్యదానవజనంబులలోపల నమంగళంబగు** - దైత్య = దైత్యుల; దానవ = దానవుల; జనంబు = సమూహముల; లోపల = అందు; అమంగళంబు = అశుభకరము; అగు = అయిన; కలి = కలి; **సంభవించినకతంబునఁబ్రబలులగు** - సంభవించినన్ = కలిగిన; కతంబునన్ = కారణముచేత; ప్రబలులు = మిక్కిలిబలశాలులు; అగు = అయిన; రక్కసులు = రాక్షసులు; విలోకించి = చూసి; **సత్త్రయాగంబునందు** - సత్త్రయాగంబు = పెద్దయజ్ఞము; అందున్ = లో; నడచు = అనుసరించెడి; **చందంబునఁ దుల్యప్రయాస హేతువులగు** - చందంబునన్ = విధముగనే; తుల్య = సమముగా; ప్రయాస = శ్రమపడుటకు; హేతువులు = కారణులు; అగు = అయిన; సురలును = దేవతలుకూడ; సుధా = అమృతపు; **భాగంబునకర్హులగుదురుగావునఁ బంచికుడుచుట** - భాగంబున్ = వాటాకు; అర్హులు = తగినవారు; అగుదురు = అవుతారు; కావునన్ = కనుక; పంచి = పంచుకొని; కుడుచుట = తినుట, తాగుట; **కర్తవ్యంబిది** - కర్తవ్యంబు = తగినపని; ఇది = ఇది; **సనాతనంబగు** - సనాతనంబు = పురాతమైనది; అగు = అగు; **ధర్మంబగుటంజేసి** - ధర్మంబు = ఆచారము; అగుటన్ = అగుట; చేసి = వలన; **యయ్యమృతకుంభంబు** - ఆ = ఆ; అమృత = అమృతపు; కుంభంబున్ = పాత్రను; **విడువుండని** - విడువుడు = విడిచిపెట్టండి; అని = అని; **దుర్బలులగు** - దుర్బలులు = బలహీనులు; అగు = అయిన; నిశాచరులు = రాక్షసులు; **జాతమత్సరులై** - జాత = కలిగిన; మత్సరులు = మాత్సర్యముగలవారు; ఐ = అయ్యి; **ప్రబలులైన** - ప్రబలులు = అతిశయించినవారు; ఐన = అయిన; **తమవారల** - తమ = వారి; వారలన్ = వారిని; వారించుచున్న = అడ్డుకుంటున్న; **సమయంబున** - సమయంబుననన్ = సమయమునందు.

8-299-ఆ.| **ఒకనిచేతనుండనొకఁడు** - ఒకని = ఒకతని; చేతన్ = చేతులో; ఉండన్ = ఉండగా; ఒకడు = మరొకతను; **బలిష్ఠుఁడై** - బలిష్టుడు = బలముకలవాడు; ఐ = అయ్యి; పుచ్చికొనిన = తీసుకొనగా; **వానిఁబొదుగఁబట్టి** - వానిన్ = అతనిని; పొదుగన్ = చుట్టుముట్టి; పట్టి = పట్టుకొని; **యంతకంటెనధికుఁడమృతకుంభమునెత్తికొంచుఁ బాఱెఁ బరులుఁ గుయ్యిడంగ** - అంతకంటెన్ = అంతకంటెను; అధికుండు = ఎక్కువగలవాడు; అమృత = అమృతపు; కుంభమున్ = పాత్రను; ఎత్తికొంచు = లాక్కొని; పాఱెన్ = పరుగిడెను; పరులు = ఇతరులు; కుయ్యిడంగన్ = మొత్తుకొనగా; 8-300-వ.| అంత = ఆ సమయమునందు.

8-301-సీ.| మెత్తని = సున్నితమైన; **యడుగుల** - అడుగులన్ = అడుగులు; **మెఱుఁగారుజానువులరఁటికంబములదోయైన** - మెఱుగారు = నిగనిగలాడెడి; జానువుల్ = మోకాళ్ళు; అరటి = అరటి; కంబములన్ = స్తంభములకు; తోడు = సమానము; అగు = అయ్యెడి; తొడలు = తొడలు; **ఘనమగు** - ఘనము = మిక్కిలి పెద్దవి ; అగు = అయిన;

**జఘనంబుఁగడు** - జఘనంబున్ = పిరుదులు; లేత = సన్నని; **నడుమునుబల్లవారుణకాంతి** - నడుమును = నడుము; పల్లవ = చిగురువంటి; అరుణ = ఎఱ్ఱని; కాంతి = ప్రకాశముగల; **పాణియుగముగడు** - పాణి = అరచేతుల; యుగమున్ = జంట ( 2); కడు = మిక్కిలి; దొడ్డ = పెద్దవైన; **పాలిండ్లుఁగంబుకంఠంబును** - పాలిండ్లున్ = స్తనములు; కంబు = శంఖమువంటి; కంఠంబును = కంఠము; **బింబాధరముఁజంద్రబింబముఖముఁదెలిగన్నుఁగవయునునలికుంతలంబును** - బింబ = దొండపండువంటి; అధరమున్ = కిందిపెదవి; చంద్రబింబ = చంద్రబింబమువంటి; ముఖము = మొగము; తెలి = తెల్లని; కన్ను = కళ్ళ; గవయునున్ = జంట (2); అలి = తుమ్మెదలవంటి; కుంతలంబును = శిరోజములు; బాలేందు = నెలవంక; సన్నిభ = సరిపోలెడి; **ఫాలతలమునమరఁగుండల** - ఫాలతలము = నుదురు; అమరన్ = ఒప్పారియుండగా; కుండల = చెవికుండలములు.

8-301.1-తే.| కేయూర = బాహుపురులు; హార = హారములు; **కంకణాదులేపార** - కంకణ = కంకణములు; ఆదులు = మున్నగునవి; ఏపార = అతిశయించగా; **మంజీరనాదమొప్ప** - మంజీర = కాలి అందెల; నాదము = రవములు; ఒప్పన్ = చక్కగనుండగా; **నల్లనవ్వులఁబద్మదళాక్షుఁడసుర** - నల్ల = చిరు; నవ్వులన్ = నవ్వులతో; పద్మదళాక్షుడు = విష్ణుమూర్తి; అసుర = రాక్షస; **పతులనడగింపనాఁడురూపంబుఁదాల్చి** - పతులన్ = రాజులను; అడగింపన్ = అణచివేయుటకు; ఆడు = స్త్రీ; రూపంబున్ = ఆకృతిని; తాల్చి = ధరించి.

8-302-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; **జగన్మోహనాకారంబున** - జగన్మోహన = జగన్మోహిని; ఆకారంబున = రూపముతో.

8-303-సీ.| **పాలిండ్లపైనున్న** - పాలిండ్ల = స్తనముల; పైన్ = మీదను; ఉన్న = ఉన్నట్టి; **పయ్యెద** - పయ్యెదన్ = పైటను; జాఱించు = తొలగునట్లుచేయును; జాఱించి = జారునట్లుచేసి; మెల్లన = మెల్లిగా; **చక్కనొత్తుదళ్కుదళ్కను** - చక్కనొత్తు = సరిచేయును; తళ్కుదళ్కను = తళతళలాడెడి; **గండఫలకంబులొలయించునొలయించి** - గండఫలకంబును = చెక్కిళ్ళు; ఒలయించున్ = పుణుకును; ఒలయించి = పుణికి; **కెంగేలనుజ్జగించుఁగటు** - కెంగేలన్ = వేలిచివర్లతో; ఉజ్జగించున్ = ఋజ్జగించును; కటు = చిక్కని; మెఱుంగులు = తళుకులు; వాఱు = ప్రసరించెడి; **కడకన్నులల్లార్చునల్లార్చి** - కడకన్నులు = పక్కచూపులకళ్లను; అల్లార్చున్ = చలింపచేయును; అల్లార్చి = చలింపజేసి; **ఱెప్పలనండఁగొలుపు** - ఱెప్పలన్ = కనురెప్పలను; అండ = ఆశ్రయము; కొలుపు = కలిపించును; సవరని = చక్కని; **దరహాసచంద్రికఁజిలికించుఁజిలకించి** - దరహాస = చిరునవ్వుల; చంద్రికలన్ = వెన్నెలలను; చిలికించున్ = జల్లును; చిలికించి = చిలకరించి; **కెమ్మోవిఁజిక్కుపఱచు** - కెంపు = ఎఱ్ఱని; మోవిన్ = పెదవిని; చిక్కుపఱచున్ = మెలిపెట్టును.

8-303.1-తే.| **దళితధమ్మిల్లకుసుమగంధమ్ము** - దళిత = విరసిన; ధమ్మిల్ల = కొప్పునందలి; కుసుమ = పూల; గంధమ్మున్ = పరిమళమును; **నెఱపుఁగంకణాదిఝణంకృతుల్** - నెఱపున = వ్యాపింపజేయును; కంకణ = కంకణములు; ఆది =

మున్నగువాని; ఋణంకృతులు = ఋణఋణరవములను; **గడలుకొలుపునొడలి** - కడలుకొలుపున్ = పెదజల్లును; ఒడలి = దేహముయొక్క; **కాంతులు** - కాంతులున్ = ప్రకాశములను; **పట్టులేకులుకఁబాఱు** - పట్టులేక = పట్టలేక; కులుకుబాఱున్ = వయ్యారాలుపోవును; **సన్నవలిపంపుఁబయ్యెద** - సన్న = పల్చటి; వలిపంపు = తెల్లని; పయ్యెదన్ = పైట; **చౌకళింప** - చౌకళింపన్ = అల్లల్లాడగా.

8-304-వ.| **ఇవ్విధంబుననక్కపట** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; ఆ = ఆ; కపట = మాయా; **యువతీరత్నంబు** - యువతీరత్నము = శ్రేష్ఠమైనస్త్రీ; **జగన్మోహన** - జగన్మోహన = జగన్మోహినీ; **దేవతయునుంబోలె** - దేవతయునున్ = దేవి; పోలెన్ = వలె; **నెమ్మొగంబు** - నెఱ = నిండు; మొగంబున్ = ముఖము; **తావికి** - తావి = సుగంధమున; కిన్ = కు; మత్తిల్లిన = మత్తెక్కినట్టి; **తేఁటి** - తేటి = తుమ్మెదల; మొత్తంబులన్ = గుంపులను; గెలిచి = అదలించి; **చిగురుజొంపంబులనెడగలుగ** - చిగురు = చిగురుటాకుల; జొంపంబులన్ = పొదరిండ్ల; ఎడగలుగన్ = దూరుటకు; **జడియుచు** - జడియుచున్ = బెదురుతూ; **ముఱియుచుండ** - ముఱియుచుండన్ = మురిసిపోతుండగా; **రాక్షసవరులుగనుంగొని** - రాక్షస = రాక్షస; వరులు = ఉత్తములు; కనుంగొని = చూసి.

8-305-సీ.| **అవుఁగదే** - అవుగదే = చాలాబాగుంది; **లావణ్యమవుఁగదే** - లావణ్యము = చక్కటిముఖకాంతి; అవుగదే = చాలాబాగుంది; **మాధుర్యమవుఁగదే** - మాధుర్యము = సౌందర్యము; అవుగదే = చాలాబాగుంది; సతి = స్త్రీ; నవయౌవనాంగి = సుందరీ; **యెటనుండి** - ఎట = ఎక్కడ; నుండి = నుంచి; **వచ్చితివేమి** - వచ్చితివి = విచ్చేసినావు; ఏమి = దేనిని; **యిచ్చించెదు** - ఇచ్చించెదు = ఇష్టపడెదవు; నీ = నీ యొక్క ; **నామమెయ్యది** - నామము = పేరు; ఎయ్యది = ఏది; నీరజాక్షి = అందగత్తె; **యమర** - అమర = దేవతా; గంధర్వ = గంధర్వ; **సిద్ధాసుర** - సిద్ధ = సిద్ధుల; అసుర = రాక్షస; చారణ = చారణుల; **మనుజకన్యలకు** - మనుజ = మానవ; కన్యల్ = స్త్రీల; కున్ = కు; నీ = నీ యొక్క; **మహిమగలదె** - మహిమ = గొప్పదనము; కలదె = ఉన్నదా, లేదు; **ప్రాణచిత్తేంద్రియపరిణామదాయి** - ప్రాణ = ప్రాణములకు; చిత్త = మనసునకు; ఇంద్రియ = ఇంద్రియములకు; పరిణామ = నిండుదనమును; దాయి = ఇచ్చువాడు; **యై** - ఐ = అయ్యి; **నిర్మించెఁబో** - నిర్మించెన్ = సృష్టించెను; పో = కాబోలు; విధి = బ్రహ్మదేవుడు; **నిన్నుగరుణ** - నిన్ను = నిన్ను; కరుణన్ = కృపకలిగి.

8-305.1-తే.| **వనితగశ్యపు** - వనిత = స్త్రీ; కశ్యపు = కశ్యపుని యొక్క; **సంతతివారమేము** - సంతతివారము = పిల్లలము; మేము = మేము; భ్రాతలము = సోదరులము; **సురలకునిద్ధపౌరుషులము** - సురల్ = దేవతల; కున్ = కు; ఇద్ధ = ప్రసిద్ధమైన; పౌరుషులము = పౌరుషముగలవారము; **జ్ఞాతులకు** - జ్ఞాతల్ = సహోదరులపిల్లల; కున్ = కు; **మాకునేకార్థసంగతులకుఁబాలుదీరని** - మా = మా; కున్ = కు; పాలు = పంపకములు; తీరని = కుదరకున్నట్టి; **యర్థంబుబంచి** - అర్థంబున్ = ఈ పదార్థమును; పంచి = పంచి; **యిమ్ము** - ఇమ్ము = పెట్టుము.

8-306-క.| సభ = కొలువుతీరినవారము; **యై** - ఐ = అయ్యి; **యుండెదమిందఱమభయయంబున** - ఉండెదము = ఉంటాము; ఇందఱము = మేమందరము; అభయయంబునన్ = భయములేకుండగ; **వచ్చుకొలఁదినమృతంబును** - వచ్చుకొలది = వంతువచ్చునంత; అమృతంబున్ = అమృతమును; **నీవిభరాజగమన** - నీవు = నీవు; ఇభరాజగమన = సుందరి; తప్పక = తప్పకుండ; విభజింపు = పంచిపెట్టుము; **విపక్షపక్షవిరహితమతివై** - విపక్షవిపక్షరహిత = పక్షపాతరహితమైన; మతివి = బుద్ధిగలవాడవు; ఐ = అయ్యి.

8-307-వ.| అని = అని; **మందలించిన** - మదలించిన = చెప్పినట్టి; **దైత్యులంగని** - దైత్యులన్ = రాక్షసులను; కని = చూసి; **మాయాయువతిరూపుండగు** - మాయా = కపట; యువతి = స్త్రీ; రూపుండు = రూపముననున్నవాడు; అగు = అయిన; హరి = విష్ణుమూర్తి; **తనవాఁడి** - తన = తన యొక్క; వాడి = వాడియైన; **వాలుజూపుటంపఱలవలన** - వాలుచూపుల = వాలుచూపులనెడి; అంపఱల = తూపుల, బాణముల; వలన = చేత; వారల = వారి యొక్క; **తాలుములనగలించి** - తాలుములన్ = ఓర్పులను; అగలించి = పోగొట్టి; **చిఱునగవులెగయ** - చిఱునగవులు = చిరునవ్వులు; ఎగయన్ = చిలుకగా; **మొగమెత్తి** - మొగము = ముఖమును; ఎత్తి = పైకెత్తి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

8-308-క.| **సుందరులగు** - సుందరులు = అందమైనవారు; అగు = అయిన; **పురుషులఁగని** - పురుషులన్ = మగవారిని; కని = కనుగొని; పొందెడు = పొందునట్టి; నా = నా; **యందు** - అందున్ = ఎడల; నిజము = సత్యము; పుట్టునె = కలుగుతుందా; మీకున్ = మీకు; బృందారకరిపులారా = రాక్షసులు; చెందరు = దరిచేరరు; **కామినుల** - కామినులన్ = స్త్రీలను; విశ్వసింపరు = నమ్మరు; పెద్దల్ = పెద్దలు.

8-309-క.| పలుకులు = మాటలు; **మధురసధారలుదలఁపులు** - మధు = తేనెల వంటి ; రస = రుచులు; ధారలు = కారునవి; తలపులు = ఆలోచనలు; **నానాప్రకార** - నానా = అనేక; ప్రకార = విధములైన; దావానలముల్ = కార్చిచ్చులు; చెలుములు = స్నేహములు; సాలావృకములు = నక్కలు; **చెలువలనమ్ముటలు** - చెలువలన్ = అందగత్తెలను; నమ్ముటలు = విశ్వసించుట; వేదసిద్ధాంతములే = ప్రమాణికములా, కాదు.

8-310-క.| నా = నాకు; **నేర్చుకొలది** - నేర్చు = చేతనయిన; కొలది = వరకు; **మీకును** - మీకునున్ = మీకు; **మానుగ** - మానుగన్ = తప్పక; విభజించి = పంచి; **యిత్తు** - ఇత్తు = పెట్టెదను; **మానుఁడు** - మానుడు = విడువుడు; శంకన్ = అనుమానమును; **కానిండనవుడునిచ్చిరి** - కానిండు = అలానేజరగనీయండి; అనవుడు = అనగా; ఇచ్చిరి = ఇచ్చిరి; **దానవులమృతంపుఁగడవఁదరుణీమణికిన్** - దానవులు = రాక్షసులు; అమృతంపు = అమృతముగల; కడవన్ = పాత్రను; తరుణీమణి = సుందరి; కున్ = కి.

8-311-క.| ఆ = ఆ; **శాంతాలోకనములునా** - శాంత = శాంతమైన; ఆలోకనములున్ = చూపులు; **శీతలభాషణములునా** - శీతల = చల్లని; భాషణములున్ = మాటలు; ఆ = ఆ; లాలితముల్ = సౌకుమార్యములు; **రాశిపరంపరలగుచుంబాశములై** - రాశి = బహుళ; పరంపరలు = వరుసలుగా; అగుచున్ = అగుచు; పాశములు = తాళ్ళవలె; ఐ = అయ్యి; **వారినోళ్ళుబంధించె** - వారి = వారి యొక్క; నోళ్ళు = నోళ్ళను; బంధించెన్ = కట్టివేసినవి; నృపా = రాజా.

8-312-వ.| ఇట్లు = ఈ విధముగా; **సుధాకలశంబు** - సుధా = అమృతపు; కలశంబున్ = పాత్రను; **కేలనందికొని** - కేలన్ = చేతితో; అందికొని = తీసుకొని; **మందస్మితభాషణంబుల** - మందస్మిత = చిరునవ్వులతో కూడిన; భాషణంబులన్ = మాటలతో; **సుందరీరూపుఁడగు** - సుందరీ = అందెగత్తె యొక్క; రూపుడు = రూపమునను‌న్నవాడు; అగు = అయిన; ముకుందుండు = విష్ణుమూర్తి; **మేలుఁగీడనక** - మేలు = మంచి; కీడు = చెడు; అనక = అనకుండ; **నేనుఁబంచి** - నేను = నేను; పంచి = పంపంకము; **యిచ్చిన** - ఇచ్చిన = పెట్టిన; **తెఱంగుననంగీకరించుట** - తెఱంగునన్ = విధముగా; అంగీకరించుట = ఒప్పుకొనుట; **కర్తవ్యంబనవుడునగుంగాక** - కర్తవ్యంబున్ = చేయవలెను; అనవుడు = అనగా; అగుంగాక = సరే, అలాగే; **యని** - అని = అని; **సురాసుర** - సుర = దేవతలు; అసుర = రాక్షసులు; **దైత్యదానవసమూహంబుపవసించి** - దైత్య = దైత్యులు; దానవ = దానవుల; సమూహంబున్ = గుంపులుగా; ఉపవసించి = ఉపవాసముండి; **కృతస్నానులై** - కృత = చేసిన; స్నానులు = స్నానములుగలవారు; ఐ = అయ్యి; **హోమంబులాచరించి** - హోమంబుల్ = అగ్నిహోత్రములను; ఆచరించి = చేసి; **విప్రులకు** - విప్రుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; **గోభూహిరణ్యాది** - గో = గోవులు; హిరణ్య = బంగారము; ఆది = మున్నగునవి; **దానంబులుచేసి** - దానంబులున్ = దానములు; చేసి = చేసి; **తదాశీఃప్రవచనంబులుగైకొని** - తత్ = వారి యొక్క; ఆశీఃప్రవచనంబులు = ఆశీర్వాదములు; కైకొని = స్వీకరించి; **ధవళపరిధానులై** - ధవళ = తెల్లని; పరిధానులు = వస్త్రములుకట్టినవారు; ఐ = అయ్యి; **గంధమాల్యధూప దీపాలంకృతంబగు** - గంధ = మంచిగంధము; మాల్య = మాలలు; ధూప = ధూపములు; దీప = దీపాలతోను; అలంకృతంబు = అలంకరింపబడినది; అగు = అయిన; **కనకరత్నశాలామధ్యంబునఁబ్రాగగ్ర** - కనక = బంగార; రత్న = రత్నములు పొదిగిన; శాల = మండపము; మధ్యంబునన్ = మధ్యమందు; ప్రాగగ్ర = తూర్పుకికొసలుంచిన; **కుశపీఠంబులంబూర్వదిశాముఖులై** - కుశ = దర్భల; పీఠంబులన్ = పీటలపైన; పూర్వ = తూర్పు; దిశా = దిక్కువైపునకు; ముఖులు = ముఖంగాకూర్చొన్నవారు; ఐ = అయ్యి; **పంక్తులుఁగొని** - పంక్తులు = బారులు; కొని = తీరి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

8-313-క.| **శ్రోణీభరకుచయుగభర** - శ్రోణీ = కటి; భర = బరువుతోను; కుచ = స్తనముల; యుగ = ద్వయము; భర = బరువుతోను; **వేణీభరములను** - వేణీ = శిరోజముల; భరములను = బరువుతోను; డస్సి = అలసిపోయి; **వివిధాభరణ** - వివిధ = అనేకరకముల; ఆభరణ = నగల యొక్క; క్వాణ = ధ్వనులుగలది; **యయి** - అయి = ఐ; **యువిద** - ఉవిద =

మగువ; **వచ్చెనుబాణి** - వచ్చెను = అరుదెంచెను; పాణి = చేతులు యనెడి ; **సరోజముననమృతభాండముఁగొంచున్** - సరోజమునన్ = పద్మమునందు; అమృత = అమృతపు; భాండమున్ = పాత్రను; కొంచున్ = తీసుకొని.

8-314-క.| **భాసురకుండలభాసిత** - భాసుర = కాంతివంతమైన; కుండల = చెవికుండలములచే; భాసిత = ప్రకాశింపచేయబడిన; **నాసాముఖకర్ణగండనయనాంచల** - నాసా = ముక్కు; ముక్కు = ముక్కు; కర్ణ = చెవులు; గండ = చెక్కిళ్ళు; నయనాంచల = కనుకొనలుగలది; **యై** - ఐ = అయ్యి; శ్రీసతి = లక్ష్మీదేవి; **యగు** - అగు = అయిన; **సతిఁగని** - సతిన్ = సతీదేవిని; కని = చూసి; **దేవాసురయూధంబు** - దేవా = దేవతల; అసుర = రాక్షస; యూధంబున్ = సమూహము; **మోహమందె** - మోహము = మాయలో; అందెన్ = పడెను; నరేంద్రా = రాజా.

8-315-వ.| అప్పుడు = అప్పుడు.

8-316-క.| **అసురులకమృతము** - అసురుల్ = రాక్షసుల; కున్ = కు; అమృతము = అమృతము; పోయుట = పోయుట; పొసగదు = కుదరదు; **పాములకుఁబాలు** - పాముల్ = సర్పముల; కున్ = కు; పాలు = పాలను; పోసిన = పోసినట్టి; మాడ్కిన్ = విధముగా; **దోసఁగగునంచును** - దోసగు = ఆపద; అగున్ = కలుగును; అంచున్ = అనుచు; వేఱొక = మరొక; **దెసఁగూర్చుండంగఁబెట్టె** - దెసన్ = దిక్కునందు, పక్కగా; కూర్చుండంగన్ = కూర్చొన; పెట్టెన్ = పెట్టెను; దేవాహితులన్ = రాక్షసులను.

8-317-వ.| ఇట్లు = ఈ విధముగా ; రెండు = రెండు; **పంక్తులుగానేర్పరచి** - పంక్తులు = వరుసలు; కాన్ = అగునట్లు; ఏర్పరచి = ఏర్పాటుచేసి.

8-318-సీ.| **వేగిరపడకుడీ** - వేగిర = తొందర; పడకుడీ = పడకండి; **వినుఁడు** - వినుడు = వినండి; **దానవులార** - దానవులారా = దానవులు; తడవు = ఆలస్యము; **చేయకవత్తు** - చేయకన్ = చేయకుండగా; వత్తున్ = వచ్చెదను; **దైత్యులార** - దైత్యులారా = దైత్యులు; **యటుప్రక్కఁగూర్చుండుఁడని** - అటు = ఆ; ప్రక్కన్ = పక్కగా; కూర్చుండుడు = కూర్చొనండి; అని = అని; **కన్నులల్లార్చి** - కన్నులు = కళ్ళని; అల్లల్లార్చి = టపటపాకొట్టుచు; **చనుగవ** - చను = స్తనముల; గవన్ = యుగ్మము; **పయ్యెద** - పయ్యెదన్ = పైటను; **జాఱఁదిగిచి** - జాఱన్ = జారిపోవునట్లు; తిగిచి = దిగలాగి; వదినె = వదిన; మఱందలి = మరదలు; **వావులు** - వావులున్ = వరుసలు; కల్పించి = కలిపి; **మర్మంబులెడలించి** - మర్మంబులు = కిటుకులు, మర్మస్థానములు; ఎడలించి = వేసి, బయలుచేసి; **మఱుఁగుజేసి** - మఱుగు = మాయ, దాచివేయుట; చేసి = చేసి; మెల్లని = మెత్తని; **నగవుల** - నగవులన్ = నవ్వులతో; **మేనులు** - మేనులున్ = మై; మఱపించి = మరపించి; **కడుజాణమాటలఁగాకుపఱచి** - కడు = నెఱ; జాణ = జాణతనపు; మాటలన్ = మాటలతో; కాకుపఱచి = వేడెక్కించి.

8-318.1-ఆ.| **యసురవరులనెల్లనడకించి** - అసుర = రాక్షస; వరులన్ = శ్రేష్ఠులను; ఎల్లన్ = అందరను; అడగించి = లొంగదీసి; **సురలనుదడవుజేయ** - సురలను = దేవతలను; తడవు = ఆలస్యము; చేయన్ = చేయుట; **వలదుద్రావుఁడనుచు** - వలదు = వద్దు; త్రావుడు = తాగండి; అనుచున్ = అనుచు; **వచ్చుకొలఁదినమృతవారి** - వచ్చుకొలది = వచ్చినంతవరకు; అమృత = అమృతపు; వారిన్ = రసమును; **విభాగించెఁదరుణి** - విభాగించెన్ = పంచిపెట్టెను; తరుణి = సుందరి; **దివిజులెల్లఁదనిసిపొగడ** - దివిజులు = దేవతలు; ఎల్లన్ = అందరును; తనిసి = తృప్తిపడి; పొగడన్ = పొగుడుతుండగా.

8-319-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

8-320-సీ.| **మనకు** - మన = మన; కున్ = కు; **వేల్పులకును** - వేల్పుల్ = దేవతల; కును = కు; మందట = మేరలు; **లేకుండఁబంచిపెట్టెదనని** - లేకుండన్ = తప్పకుండగ; పంచిపెట్టెదను = పెంచిపెడతాను; అని = అని; **పడఁతి** - పడతి = సుందరి; **పూనెఁదానేల** - పూనెన్ = బాధ్యతతీసుకొనెను; తాన్ = ఆమె; ఏలన్ = ఎందుకు; తప్పును = అతిక్రమించును; తప్పదు = అతిక్రమించదు; **తరళాక్షిగాక** - తరళాక్షి = సుందరి; కాక = కాకుండగ; **రమ్మనుచుగడకఁబిల్వ** - రమ్ము = రా; అనుచున్ = అని; కడకన్ = పూని; పిల్వన్ = పిలిచినచో; **మఱుమాటలాడదో** - మాఱు = బదులు; మాటలాడదో = పలుకదేమో; మఱి = తిరిగి; చూడకుండునో = చూడదేమో; **చనుగవఁగప్పునో** - చను = స్తనముల; కవన్ = ద్వయమును (2); కప్పునో = పైటకప్పివేయునేమో; **చాలుననుచునొండాడఁగలుగుచునొక్కింత** - చాలున్ = ఇంకచాలు; అనుచున్ = అనుచు; ఒండాడన్ = మరోమాటపలుకుటకు; అలుగుచు = కినిసి, కోపగించి; ఒక్కింత = కొంచము; నొలయునో = వెనుదీయునేమో; మన = మన; **యెడఁగందునో** - ఎడన్ = అందు; కందునో = కమలునేమో; మగువ = పడతి; **యనుచు** - అనుచున్ = అనుచు.

8-320.1-ఆ.| **నెలతఁచూడ్కిగముల** - నెలతన్ = సుందరి; చూడ్కి = చూపుల; గములన్ = సమూహములకు; **నీరై** - నీరు = నీళ్ళలా; ఐ = అయ్యి; **కరంగుచుఁబ్రణయభంగభీతి** - కరంగుచున్ = కరగిపోతూ; ప్రణయ = ప్రణయలీల; భంగ = ఆగిపోతుందనెడి; భీతి = బెరుకునకు; **బద్ధులగుచునూరకుండ్రుగాని** - బద్ధులు = లొంగినవారు; అగుచున్ = అగుచు; ఊరకుండ్రి = ఊరకున్నారు; కాని = తప్పించి; **యువిద** - ఉవిదన్ = సుందరిని; **తేతెమ్మని** - తేతెమ్ము = తొందరగాతీసుకురా; అని = అని; **యడుఁగజాలరైరి** - అడుగజాలరైరి = పిలువలేకపోయిరి; **యసురవరులు** - అసుర = రాక్షస; వరులు = ఉత్తములు.

8-321-వ.| అప్పుడు = అప్పుడు.

8-322-మ.| **అమరవ్రాతములోనజొచ్చి** - అమర = దేవతల; వ్రాతము = సమూహాము; లోనన్ = అందు; జొచ్చి = ప్రవేశించి; **దివిజుండై** - దివిజుండు = దేవతారూపుడు; ఐ = అయ్యి; రాహు = రాహువు; పీయూష = అమృత; **పానముజేయంగని** - పానమున్ = తాగుటను; చేయన్ = చేయుచుండగ; కని = చూసి; **చంద్రభాస్కరులు** - చంద్ర = చంద్రుడు; భాస్కరులు = సూర్యులు; సన్నల్ = సైగలు; **చేయ** - చేయన్ = చేయగా; **నారాయణుండమరారాతిశిరంబు** - నారాయణుండు = విష్ణుమూర్తి; అమరరాతి = రాక్షసుని; శిరంబున్ = తలను; **చక్రహతిఁదున్మాడెన్** - చక్ర = చక్రాయుధము యొక్క; ఆహతిన్ = దెబ్బచేచ; తున్మాడెన్ = నరకివేసెను; **సుధాసిక్తమై** - సుధా = అమృతముచేత; సిక్తము = తడసినది; ఐ = అగుటచేత; **యమరత్వంబునుజెందె** - అమరత్వంబున్ = చావులేకపోవుటను; చెందెన్ = పొందినది; **మూర్ధముఁదదన్యాంగంబు** - మూర్ధమున్ = తల; తత్ = అతని; అన్య = మిగిలిన; అంగంబున్ = దేహము; **నేలంబడెన్** - నేలన్ = భూమిపైన; పడెన్ = పడిపోయెను.

8-323-ఆ.| **అజుఁడు** - అజుడు = బ్రహ్మదేవుడు; **వానిశిరమునంబరవీథిని** - వాని = అతని; శిరమున్ = తలను; అంబర = గగన; వీథిన్ = తలమున; **గ్రహముజేసిపెట్టి** - గ్రహమున్ = గ్రహముగా; చేసి = చేసి; పెట్టి = ఉంచి; గారవించె = గౌరవించెను; **వాఁడు** - వాడున్ = అతడు; పర్వములను = అమావాస్యపూర్ణిమలను; **వైరంబుదప్పక** - వైరంబున్ = పగతో; తప్పక = వదలకుండ; **భానుచంద్రములనుబట్టుచుండు** - భాను = సూర్యుడు; చంద్రములన్ = చంద్రుడులను; పట్టుచుండు = పట్టుచుండును.

8-324-క.| **ఒకబొట్టుఁజిక్కకుండఁగ** - ఒక = ఒక్క; బొట్టున్ = చుక్కకూడ; చిక్కకుండగన్ = మిగలకుండ; **సకలసుధారసమునమరసంఘంబులకుంబ్రకటించి** - సకల = అంత; సుధా = అమృతపు; రసమున్ = రసమును; అమర = దేవతా; సంఘంబుల్ = సమూహాముల; కున్ = కు; ప్రకటించి = బాహాటముగా; పోసి = పోసి; **హరిదన** - హరి = విష్ణుమూర్తి; తన = తన యొక్క; **సూకరాకృతిఁదాల్చెనసురశూరులు** - సూకర = వరాహావతారపు, సౌకర్యవంతమైన; ఆకృతిన్ = రూపును; తాల్చెన్ = ధరించెను; అసుర = రాక్షస; శూరులు = వీరులు; బెగడన్ = బెదిరిపోగ.

8-325-మ.| అమరుల్ = దేవతలు; **రక్కసులుంబ్రయాసబలసత్త్వార్థాభిమానంబులన్** - రక్కసులున్ = రాక్షసులు; ప్రయాసన్ = శ్రమపడుట; బల = శక్తి; సత్త్వ = సామర్థ్యము; అర్థాభిమానంబులన్ = పూనికలు కలిగుండుటలో; **సములై** - సములు = సరిసమానులు; ఐ = అయి యున్నను; **లబ్ధవికల్పులైరి** - లబ్ధ = ఫలితములుపొందుటలో; వికల్పులు = అసమత్వముగలవారు; ఐరి = అయినారు; **యమరుల్** - అమరుల్ = దేవతలు; **సంశ్రేయముంబొందిర** - సంశ్రేయమున్ = మిక్కిలి శుభములను; పొందిరి = పొందిరి; **య్యమరారుల్** - ఆ = ఆ; అమరారుల్ = రాక్షసులు; **బహుదుఃఖముల్** - బహు = అనేకరకముల; దుఃఖముల్ = దుఃఖములను; **గనిరి** - కనిరి = పొందిరి; **తామత్యంతదోర్గర్వులై** - తాము = వారు; అత్యంత = బహుమిక్కిలి; దోర్గర్వులు = భుజబలగర్వముగలవారు; ఐ = అయ్యి; కమలాక్షున్ = విష్ణుమూర్తి;

**శరణంబువేఁడని** - శరణంబు = శరణు; వేడని = కోరని; జనుల్ = వారు; **కల్యాణసంయుక్తులే** - కల్యాణ = మంగళములను; సంయుక్తులే = కూడినవారా, కాదు.

8-326-క.| **దానవులమృతముద్రావంబూని** - దానవులు = రాక్షసులు; అమృతమున్ = అమృతమును; త్రావన్ = తాగవలెనని; పూని = ప్రయత్నించి; **పయోరాశిఁద్రచ్చి** - పయోరాశిన్ = సముద్రమును; త్రచ్చి = చిలికి; **పొగిలిన** - పొగిలిని = దుఃఖముచెందిన; మాడ్కిన్ = వలె; **శ్రీనాథపరాఙ్ముఖులగు** - శ్రీనాథ = విష్ణుని; పరాఙ్ముఖులు = వ్యతిరేకులు; అగు = అయిన; హీనులు = వివేకహీనులు; **పొందంగఁజాలరిష్టార్థంబుల్** - పొందంగన్ = పొందుటకు; చాలరు = సమర్థులుకారు; ఇష్ట = కోరిన; అర్థముల్ = ప్రయోజనములను.

8-327-క.| శోధించి = కష్టపడిప్రయత్నించి; **జలధినమృతము** - జలధిన్ = సముద్రమునందు; అమృతమున్ = అమృతమును; సాధించి = సంపాదించి; **నిలింపవైరి** - నిలింపవైరిన్ = రాక్షసులను; **చక్షుర్గతులన్** - చక్షుర్ = చూపుల; గతులన్ = నడకలతోనే; రోధించి = నియమించి; **సురలకిడి** - సురల్ = దేవతల; కున్ = కు; ఇడి = ఇచ్చి; హరి = విష్ణుమూర్తి; బోధించి = హెచ్చరించి; **ఖగేంద్రునెక్కి** - ఖగేంద్రున్ = గరుత్మంతుని; ఎక్కి = ఎక్కి; **పోయె** - పోయెన్ = వెళ్ళిపోయెను; నరేంద్రా = రాజా.

8-328-క.| **శుద్ధముగ** - శుద్ధముగన్ = సంపూర్ణముగా; **సురలకమృతము** - సురల్ = దేవతల; కున్ = కు; అమృతమున్ = అమృతమును; **సిద్ధించిననసురవరులు** - సిద్ధించినన్ = సమకూరినందువల్ల; అసుర = రాక్షస; వరులు = వీరులు; **సిడిముడిపడుచున్** - సిడిముడి = చీకాకు; పడుచున్ = చెందుతూ; క్రుద్ధులు = కోపముగలవారు; **నానాయుధసన్నధులునయి** - నానా = వివిధ; ఆయుధ = ఆయుధములతో; సన్నధులు = సంసిద్ధమైనవారు; అయి = ఐ; **యుద్ధమునకు** - యుద్ధమున్ = పోరుట; కున్ = కు; నడచిరి = బయలుదేరిరి; బలిమిన్ = బలవంతముగా.

8-329-క.| ధన్యులు = పుణ్యులు; వైరోచని = బలిచక్రవర్తి; శతమన్యు = ఇంద్రుడు; ప్రముఖులు = మొదలగువారు; **మదాభిమానులుదమలోనన్యోన్యరణము** - మద = మదము; అభిమానులు = గర్వములుగలవారు; తమ = వారి; లోన్ = లోపల; అన్యోన్య = ఒకరితోఒకరుచేయు; రణము = యుద్ధము; **బాహాసి** - బాహా = చేతి; అసి = కత్తి; **న్యాసంబులనుబేర్చి** - న్యాసంబులన్ = విన్యాసములతో; పేర్చి = అతిశయించి; చేసిరి = చేసితిరి; కడిమిన్ = పరాక్రమముతో.

8-330-మ.| **అరుదై** - అరుదు = అపూర్వమైనది; ఐ = అయ్యి; **కామగమై** - కామగము = కోరినట్లుపయనించెడిది; ఐ = అయ్యి; **మయాసురకృతంబై** - మయ = మయుడు యనెడి; అసుర = రాక్షసునిచే; కృతంబు = చేయబడినది; ఐ = అయ్యి; **లోకితాలోక్యమై** - లోకిత = చూపులకు; అలోక్యము = కనబడనిది; ఐ = అయ్యి; **వరశస్త్రాస్త్రసమేతమై** - వర = శ్రేష్ఠమైన; శస్త్ర = శస్త్రములు; అస్త్ర = అస్త్రములు; సమేతము = కలిగినది; ఐ = అయ్యి; **తరళమై** - తరళము = ప్రకాశించునది; ఐ = అయ్యి;

**వైహాయసంబై** - వైహాయసంబు = ఆకాశలోవెళ్ళునది; ఐ = అయ్యి; **మహాసురయోధాన్వితమైన** - మహా = గొప్ప; అసుర = రాక్షస; యోధ = వీరులతో; ఆన్వితము = కూడినది; ఐన = అయిన; **యానమున** - యానమునన్ = వాహనమునందు; **సంశోభిల్లెఁబూర్ణేందుసుస్థిరకాంతిన్** - సంశోభిల్లెన్ = మిక్కిలి శోభించెను; పూర్ణ = నిండు; ఇందు = చంద్రుని; సుస్థిర = నిలకడైన; కాంతిన్ = ప్రకాశముతో; బలి = బలి; **చామరధ్వజచమూదీప్తస్థితిన్** - చామర = వింజామరలతో; ధ్వజ = జండాలతో; చమూ = సైన్యముల; దీప్తస్థితిన్ = ప్రకాశించుచుతుండగా; ముందటన్ = ముందుపక్కన.

8-331-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; నముచి = నముచి; శంబర = శంబరుడు; బాణ = బాణుడు; ద్విమూర్ధ = ద్విమూర్ధుడు; కాలనాభ = కాలనాభుడు; శకుని = శకుని; **జంభాయోముఖ** - జంభ = జంభుడు; అయోముఖ = అయోముఖుడు; ప్రహేతి = ప్రహేతి; హేతి = హేతి; భూతసంత్రాస = భూతసంత్రాసుడు; హయగ్రీవ = హయగ్రీవుడు; **కపిలేల్వలోత్కళ** - కపిల = కపిలుడు; ఇల్వల = ఇల్వలుడు; ఉత్కళ = ఉత్కళుడు; మేఘ = మేఘుడు; దుందుభి = దుందుభుడు; మయ = మయుడు; త్రిపురాధిప = త్రిపురాధిపుడు; విప్రచిత్తి = విప్రచిత్తి; విరోచన = విరోచనుడు; **వజ్రదంష్ట్ర** - వజ్ర = వజ్రదంష్ట్రుడు; **తారకారిష్టారిష్టనేమి** - తారక = తారకుడు; అరిష్టనేమి = అరిష్టనేమి; శుంభ = శుంభుడు; నిశుంభ = నిశుంభుడు; **శంకుశిరః** - శంకుశిరస్ = శంకుశిరసుడు; **ప్రముఖులునుబౌలోమ** - ప్రముఖులునున్ = మొదలైనవారు; పౌలోమ = పౌలోములు; కాలకేయులును = కాలకేయులు; **నివాతకవచప్రభృతులునుదక్కిన** - నివాత = నివాతుడు; కవచ = కవచుడు; ప్రభృతులును = మున్నగువారు; తక్కిన = మిగిలిన; **దండయోధులునుంగూడికొని** - దండయోధులునున్ = సేనానాయకులను; కూడికొని = కలుపుకొని; **యరదంబులందురగంబుల** - అరదంబులన్ = రథములను; తురగంబులన్ = గుర్రములను; **మాతంగంబుల** - మాతంగంబులన్ = ఏనుగులను; **హరిణంబుల** - హరిణంబులన్ = లేళ్ళను; హరి = సింహములు; కిరి = అడవిపందులు; శరభ = శరభమృగములు; మహిష = దున్నపోతులు; గవయ = గురుపోతులు; ఖడ్గ = ఖడ్గమృగములు; గండభేరుండ = గండభేరుండపక్షులు; చమరీ = ఆడుసవరపు మృగము; జంబుక = నక్కలు; శార్దూల = పెద్దపులులు; గో = ఆవులు; **వృషాది** - వృష = ఎద్దులు; ఆది = మున్నగు; **మృగంబులనుగంక** - మృగంబులను = జంతువులను; **గృధ్ర** - గృధ = గద్దలు; కాక = కాకులు; కుక్కుట = కోళ్ళు; బక = కొంగలు; శ్యేన = డేగలు; **హంసాది** - హంస = హంసలు; ఆది = మొదలైన; **విహంగంబులనుదిమి** - విహంగంబులను = పక్షులను; తిమి = తిములు; **తిమింగలాది** - తిమింగల = తిమింగలములు; ఆది = మున్నగు; జలచరంబులను = నీటిజంతువులను; **నరులనునసుర** - నరులను = నరులు; అసుర = రాక్షసులు; **సురనికరవికృత** - సుర = దేవతల; నికర = గుంపుల; వికృత = వికారమైన; విగ్రహ = ఆకృతములుగల; **రూపంబులగు** - రూపంబులు = స్వరూపములుగలవి; అగు = అయిన; **జంతువులనునారోహించి** - జంతువులను = జంతువులను; ఆరోహించి = ఎక్కి; **తమకునడియాలంబుల** - తమ = వారి; అడియాలంబులు = సంకేతములు; అగు = అయిన; గొడుగులు = గొడుగులు; పడగలు = ధ్వజములు, టెక్కెములు; **జోడుఁగైదువలు** - జోడుకైదువలు = జోడు కైదువలు ; పక్కెరలు = వాహనములమీదిబట్టలు; బొమిడికంబులు = కిరీటములు; మొదలగు = మొదలగు; **పోటుముట్లాయితంబుగఁగైకొని** -

పోటుముట్లు = యుద్ధసాధనములను; ఆయితంబుగన్ = సిద్దముచేయబడినవిగా; కైకొని = తీసుకొని; **వేఱువేఱమొనలై** - వేఱువేఱ = వేరేవేరే; మొనలు = వ్యూహములుగలవారు; ఐ = అయ్యి; **విరోచననందనుండగు** - విరోచన = విరోచనుడను రాక్షసుని; నందనుండు = కొడుకు; అగు = అయిన; **బలిముందట** - బలి = బలి; ముందటన్ = ముందు; నిలువంబడిరి = నిలబడిరి; **దేవేంద్రుండునునైరావతారూఢుండై** - దేవేంద్రుండునున్ = ఇంద్రుడు; ఐరావత = ఐరావతమును; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; వైశ్వానర = అగ్నిదేముడు; వరుణ = వరుణుడు; వాయు = వాయుదేవుడు; **దండధరాద్యనేక** - దండధర = యమధర్మరాజు; ఆది = మున్నగు; అనేక = అనేకమైన; **నిర్జరవాహినీసందోహంబునుందానునెదురుపడి** - నిర్జర = దేవతల; వాహినీ = సేనా; సందోహంబునున్ = సమూహములతో; తాను = అతను; ఎదురుపడి = ఎదుర్కొని; పిఱుతివియక = వెనుదీయక; **మోహరించెనట్లు** - మోహరించెన్ = వ్యూహములుపన్నెను; అట్లు = అలా; **సంరంభసన్నాహసముత్సాహంబుల** - సంరంభ = వేగిరపాటులతో; సన్నాహ = సంసిద్ధత; సముత్సాహంబుల = మిక్కిలిఉత్సాహముతో; **రెండుదెఱంగుల** - రెండు = రెండు (2); తెఱంగులన్ = పక్షముల; **వారునుంబోరాడు** - వారునున్ = వారు; పోరాడు = యుద్ధముచేసెడి; **వేడుకల** - వేడుకలన్ = ఉత్సుకతతో; **మీఁటగు** - మీటు = ఉద్రేకపువి; అగు = అయిన; **మాటల** - మాటలన్ = పలుకులతో; సందడించుచున్న = సందడిచేయుచున్న; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

8-332-సీ.| **వజ్రదంష్ట్రాంచితవ్యజనంబులునుబర్హచామరంబులు** - వజ్ర = వజ్రమువలెకఠినమైన; దంష్ట్ర = కోరలు; అంచిత = అందమైన; వ్యజనంబులును = అలపట్టాలు; బర్హ = నెమలియీకల; చామరములు = వింజామరలు; **సితచ్ఛత్రములును** - సిత = తెల్లని; ఛత్రములును = గొడుగులు; **చిత్రవర్ణధ్వజచేలంబులును** - చిత్ర = రంగురంగుల; వర్ణ = రంగుల; ధ్వజ = జండా; చేలంబులునున్ = గుడ్డలు; వాత = గాలిచేత; **చలితోత్తరోష్ణీషజాలములునుజప్పుళ్ళనునెసఁగు** - చలిత = చలింపబడిన; ఉత్తర = అలంకరాములు; ఉష్ణీష = కిరీటముల; జాలములునున్ = సమూహములు; చప్పుళ్ళను = శబ్దములను; ఎసగు = అతిశయించు; భూషణ = ఆభరణములు; **కంకణంబులుఁజండాంశురోచుల** - కంకణంబులు = కంకణములు; చండాంశు = సూర్యునివంటి; రోచులన్ = మెరిసెడి; శస్త్రములును = ఆయుధములు; **వివిధఖేటకములు** - వివిధ = రకరకముల; ఖేటకములున్ = డాళ్ళు; **వీరమాలికలును** - వీర = వీరుల; మాలికలు = హారములు; **బాణపూర్ణములైన** - బాణ = బాణములతో; పూర్ణములు = నిండినవి; ఐన = అయిన; తూణములును = అమ్ములు.

8-332.1-ఆ.| నిండి = నిండుగా; **పెచ్చురేఁగి** - పెచ్చురేగి = చెలరేగి; **నిర్జరాసురవీర** - నిర్జర = దేవతల; అసుర = రాక్షస; వీర = వీరుల; **సైన్యయుగ్మకంబు** - సైన్య = సైన్యముల; యుగ్మకంబు = ఉభయములుగలిగి; **చాలనొప్పె** - చాలన్ = మిక్కలి; ఒప్పెన్ = చక్కగానుండెను; **గ్రాహతతులతోడఁగలహంబునకు** - గ్రాహ = మొసళ్ళ; తతుల = సమూహముల; తోడన్ = తోటి; కలహంబున్ = పోరాటమున; కున్ = కు; వచ్చు = వచ్చుచున్న; సాగరముల = సముద్రముల; **భంగి** - భంగిన్ = వలె; జనవరేణ్య = మహారాజ.

8-333-క.| **భేరీభాంకారంబులు** - భేరి = భేరీ వాద్యాలనుండి; భాంకారంబులున్ = భం యనెడి శబ్దములు ; **వారణఘీంకారములును** - వారణ = ఏనుగుల; ఘీంకారములును = ఘీంకారములు; **వరహరిహేషల్** - వర = శ్రేష్ఠమైన; హరి = గుర్రముల; హేషల్ = సకిలింపులు; **భూరిరథనేమిరవములు** - భూరి = మిక్కిలిపెద్దవైన; రథ = రథముల; నేమి = చక్రముల ఇరుసుల ; రవములున్ = శబ్దములు; **ఘోరములై** - ఘోరములు = భయంకరమైనవి; ఐ = అయ్యి; **పెల్లగించెఁగులశైలములన్** - పెల్లగించెన్ = తల్లకిందులుచేసెను; కులశైలములన్ = కులపర్వతములను.

8-334-వ.| **ఇవ్విధంబుననుభయబలంబులును** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; ఉభయ = రెండు ( 2); బలంబులును = సైన్యములు; మోహరించి = గుమిగూడి; **బలితోనింద్రుండునుదారకునితో** - బలి = బలి; తోన్ = తోటి; ఇంద్రుండును = ఇంద్రుడు; తారకుని = తారకుడి; తోన్ = తోటి; గుహుండును = గుహుడు; **హేతితో** - హేతి = హేతి; తోన్ = తోటి; **వరుణుండునుబ్రహేతితో** - వరుణుండును = వరుణుడు; ప్రహేతి = ప్రహేతి; తోన్ = తోటి; **మిత్రుండునుగాలనాభునితో** - మిత్రుండును = మిత్రుడు; కాలనాభుని = కాలనాభుడి; తోన్ = తోటి; యముండును = యముడు; **మయునితో** - మయుని = మయుడి; తోన్ = తోటి; విశ్వకర్మయు = విశ్వకర్మ; **శంబరునితోఁద్వష్టయు** - శంబరుని = శంబరుడి; తోన్ = తోటి; త్వష్టయున్ = త్వష్ట; **విరోచనితో** - విరోచని = విరోచనుడి; తోన్ = తోటి; **సవితయు** - సవితయున్ = సవిత; **నముచితోఁబరాజితుండును** - నముచి = నముచి; తోన్ = తోటి; పరాజితుండును = పరాజిత్తు; **వృషపర్వునితోనశ్విదేవతలును** - వృషపర్వుని = వృషపర్వుడి; తోన్ = తోటి; అశ్వనీదేవతలున్ = అశ్వనీదేవతలు; **బలిసుతబాణాది** - బలి = బలి యొక్క; సుత = పుత్రుడు; బాణ = బాణుడు; ఆది = మున్నగు; **పుత్రశతంబుతో** - పుత్ర = కొడుకులు; శతంబున్ = నూరుమంది; తోన్ = తోటి; సూర్యుండును = సూర్యుడు; **రాహువుతో** - రాహువు = రాహువు; తోన్ = తోటి; **సోముండునుబులోమునితోననిలుండును** - సోముండును = చంద్రుండు; పులోముని = పులోముడి; తోన్ = తోటి; అనిలుండును = వాయువు; **శుంభనిశుంభులతో** - శుంభ = శుంభుడు; నిశుంభుల = నిశుంభుడుల; తోన్ = తోటి; **భద్రకాళీదేవియు** - భద్రకాళీదేవియున్ = భద్రకాళి; **జంభునితో** - జంభుని = జంభుడి; తోన్ = తోటి; వృషాకపియును = వృషాకపి; **మహిషునితో** - మహిషుని = మహిషుడి; తోన్ = తోటి; **విభావసుండునునిల్వల** - విభావసుండును = విభావసుడు; ఇల్వల = ఇల్వలుడు; **వాతాపులతో** - వాతాపుల = వాతాపిల; తోన్ = తోటి; **బ్రహ్మపుత్రులును** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; పుత్రులును = పుత్రులును; **దుర్మర్షణునితోఁగామదేవుండునునుత్కలునితో** - దుర్మర్షణుని = దుర్మర్షణుడి; తోన్ = తోటి; కామదేవుండును = మన్మథుడు; ఉత్కలుని = ఉత్కలుడి; తో = తోటి; **మాతృకాగణంబును** - మాతృగణంబును = మాతృగణములు; **శుక్రునితో** - శుక్రుని = శుక్రుడి; తోన్ = తోటి; బృహస్పతియు = బృహస్పతి; **నరకునితో** - నరకుని = నరకుడి; తోన్ = తోటి; శనైశ్చరుండును = శనీశ్వరుడు; నివాత = నివాతులు; **కవచులతో** - కవచుల = కవచుల; తోన్ = తోటి; **మరుత్తులునుగాలేయులతో** - మరుత్తులును = మరుద్దేవతలు; కాలేయుల = కాలకేయుల; తోన్ = తోటి; **వసువులునమరులునుబౌలోములతో** - వసువులున్ = వసువులు; అమరులునున్ = దేవతలు; పౌలోముల = పులోముని పుత్రుల; తోన్ = తోటి; **విశ్వేదేవగణంబునుగ్రోధవశులతో** - విశ్వేదేవ = విశ్వేదేవతా;

గణంబును = సమూహములు; క్రోధవశుల్ = క్రోధవశులు; తోన్ = తోటి; **రుద్రులునునివ్విధంబునంగలిసి** - రుద్రులును = రుద్రులు; ఈ = ఈ; విధంబునన్ = విధముగ; కలిసి = కూడి; పెనంగి = చుట్టుముట్టి; ద్వంద్వయుద్ధంబు = ద్వంద్వయుద్ధములు; **చేయుచు** - చేయుచున్ = చేస్తూ; **మఱియు** - మఱియున్ = ఇంకను; రథికులు = రథికులు; రథికులను = రథికులను; పదాతులు = కాల్బలము, బంటులు; పదాతులను = కాల్బలములను; వాహనారూఢులు = వాహనాలమీదివారు; **వాహనారూఢులనుందాఁకి** - వాహనారూఢులను = వాహనాలమీదివారిని; తాకి = ఎదుర్కొని; సింహనాదంబులు = గర్జనలు; **చేయుచునట్టహాసంబులిచ్చుచునాహ్వానంబులొసంగుచునన్యోన్యతిరస్కారంబులు** - చేయుచున్ = చేస్తూ; అట్టహాసంబులున్ = బిట్టునవ్వులు; ఇచ్చుచున్ = చేయుచు; ఆహ్వానంబులు = పిలుపులు; ఒసంగుచున్ = ఇస్తూ; అన్యోన్య = ఒకరినొకరు; తిరస్కారంబులున్ = ధిక్కారములు; **చేయుచు** - చేయుచున్ = చేస్తూ; **బాహునాదంబుల** - బాహునాదంబులన్ = భుజములచరుపులతో; **విజృంభించుచుఁబెనుబొబ్బలనుబ్బిరేగుచు** - విజృంభించుచున్ = మించుతూ; పెను = పెద్దపెద్ద; బొబ్బలన్ = కేకలతో; ఉబ్బి = ఉప్పొంగి; రేగుచున్ = చెలరేగుతూ; **హుంకరించుచునహంకరించుచు** - హుంకరించుచున్ = హుంకారములుచేయుచు; అహంకరించుచున్ = గర్వములుచూపుతూ; **ధనుర్గుణంబులఁడంకరించుచు** - ధనుస్ = విల్లుల; గుణంబులన్ = తాళ్ళను; టంకరించుచు = టంటమ్మనిమోగించుచు; **శరంబుల** - శరంబులన్ = బాణములను; **నాటించుచుఁబరశువులననఱకుచుం జక్రంబులం జెక్కుచు** - నాటించుచున్ = నాటుతూ; పరశువులన్ = గండ్రగొడ్డళ్ళతో; నఱకుచున్ = నరుకుతూ; చక్రంబులన్ = చక్రములతో; చెక్కుచున్ = చెక్కుతూ; **శక్తులందునుముచుఁగశలంబెట్టుచుఁగుఠారంబులఁబొడుచుచు** - శక్తులన్ = శక్తి ఆయుధములతో; తునుముచున్ = తరుగుతూ; కశలన్ = కొరడాలతో; పెట్టుచున్ = కొడుతూ; కుఠారంబులన్ = గొడ్డళ్లతో; పొడుచుచున్ = పొడుస్తూ; **గదలనడచుచుఁగరంబులఁబొడుచుచుఁగరవాలంబుల** - గదలన్ = గదలతో; అడచుచున్ = అణచివేస్తూ; కరంబులన్ = చేతులతో; పొడుచుచన్ = పొడుస్తూ; కరవాలంబులన్ = కత్తులతో; **వ్రేయుచుఁ బట్టిసంబుల నొంచుచుఁ బ్రాసంబులంద్రెంచుచుఁబాశంబులంగట్టుచుఁబరిఘంబుల** - వ్రేయుచున్ = వేస్తూ; పట్టిసంబులన్ = అడ్డకత్తులతో; ఒంచుచున్ = వంచుతూ; ప్రాసంబులన్ = ఈటెలతో; తెంచుచున్ = తెంపేస్తూ; పాశంబులన్ = తాళ్ళతో; కట్టుచున్ = కట్టుతూ; పరిఘంబులన్ = ఇనపగొలుసుగుండ్లతో; **మొత్తుచు** - మొత్తుచున్ = మొత్తుతు; **ముసలంబుల** - ముసలంబులన్ = రోకళ్ళతో; **మోఁదుచు** - మోదుచున్ = దంచుతూ; **ముద్గరంబులజదుపుచు** - ముద్గరంబులన్ = సమ్మెటలతో; చదుపుచున్ = బాదుతూ; ముష్టివలయంబుల = పిడికిళ్ళతో; **ఘట్టించుచుఁదోమరంబులనుఱుముచు** - ఘట్టించుచున్ = పొడుస్తూ; తోమరంబులన్ = చర్నాకోళ్ళతో; ఉఱుముచున్ = కొడుతూ; **శూలంబులఁజిమ్ముచు** - శూలంబులన్ = శూలములతో; చిమ్ముచున్ = చిమ్ముతూ; **నఖంబులంజీరుచుఁదరుశైలంబుల** - నఖంబులన్ = గోర్లతో; చీరుతున్ = గీరుతూ; తరు = చెట్లు; శైలంబులన్ = కొండరాళ్ళను; **ఱువ్వుచునుల్మకంబులంజూఁడుచునిట్లు** - ఱువ్వుచున్ = విసరుతూ; ఉల్మకంబులన్ = కొరవులతో; చూడుచున్ = కాల్చుతూ; ఇట్లు = ఇలా; **బహువిధంబులంగలహ** - బహు = అనేక; విధంబులన్ = రకములుగా; కలహ = యుద్ధ; **విహారంబులుసలుపునవసరంబున** - విహారంబులున్ = విన్యాసములు; సలుపు = చేయు; అవసరంబునన్ =

సమయమునందు; **భిన్నంబులయిన** - భిన్నంబులు = పగిలిపోయిన; అయిన = ఐన; శిరంబులును = తలలు; **విచ్ఛిన్నంబులైన** - విచ్ఛిన్నంబులు = బద్దలు; ఐన = అయిన; కపాలంబులును = పుర్రెలు; **వికలంబులైన** - వికలంబులు = చిట్లిపోయినవి; ఐన = అయిన; **కపోలంబులునుజిక్కుపడిన** - కపోలంబులును = చెక్కిళ్ళు; చిక్కుపడిన = చిక్కుపడినట్టి; కేశబంధంబులును = జుట్టుముళ్ళు; **భగ్నంబులైన** - భగ్నంబులున్ = రాలిన; ఐన = అయిన; **దంతంబులునుగృత్తంబులైన** - దంతంబులును = పళ్ళు; కృత్తంబులు = తెగినవి; ఐన = అయిన; భుజంబులును = భుజములును; **ఖండితంబులైన** - ఖండితంబులున్ = ముక్కలైనవి; ఐన = అయిన; కరంబులును = చేతులు; **విదళితంబులైన** - విదళితంబులున్ = ఖండింపబడినవి; ఐన = అయిన; మధ్యంబులును = నడుములు; **వికృతంబులైన** - వికృతంబులు = రూపుమాపబడినవి; ఐన = అయిన; **వదనబింబంబులును** - వదన = ముఖ; బింబంబులునున్ = బింబములు; **వికలంబులైన** - వికలంబులు = లొట్టబోయినవి; ఐన = అయిన; **నయనంబులును** - నయనంబులునున్ = కళ్ళు; **వికీర్ణంబులయిన** - వికీర్ణంబులు = చెదరినవి; అయిన = ఐన; కర్ణంబులును = చెవులు; **విశీర్ణంబులైన** - విశీర్ణంబులు = తెగినవి; ఐన = అయిన; **నాసికలును** - నాసికలునున్ = ముక్కులు; **విఱిగిపడిన** - విఱిగి = విరిగిపోయి; పడిన = పడిపోయిన; **యూరుదేశంబులును** - ఊరుదేశంబులును = తొడలు; **విసంధులయిన** - విసంధులు = కీళ్ళువదలినవి; ఐన = అయిన; **పదంబులునుఁజిరిగిన** - పదంబులును = కాళ్ళు; చిరిగిన = చిరిగిపోయిన; కంకటంబులును = కవచములు; రాలిన = రాలిన; భూషణంబులును = ఆభరణములు; వ్రాలిన = వాలిపోయిన; **కేతనంబులునుగూలిన** - కేతనంబులునున్ = జండాలు; కూలిన = కూలినట్టి; ఛత్రంబులును = గొడుగులు; మ్రగ్గిన = క్రుంగిన; **గజంబులునునుగ్గయిన** - గజంబులును = ఏనుగులు; నుగ్గు = నలిగినవి; అయిన = ఐన; **రథంబులునునుఱుమైన** - రథంబులునున్ = రథములు; ఉఱుము = పొడిగాయైనవి; ఐన = అయిన; **హయంబులునుఁజిందఱవందఱలైన** - హయంబులును = గుర్రములు; చిందఱవందఱలు = చెల్లాచెదరు; ఐన = అయిన; **భటసమూహంబులునునొఱలెడు** - భట = సేనా; సమూహంబులున్ = సమూహములు; ఒఱలెడు = కొట్టికుంటున్న; **కొఱప్రాణంబులునుబొఱలెడు** - కొఱప్రాణంబులును = కొనప్రాణములు; పొఱలెడు = దొర్లుతున్న; **మేనులునునుబ్బి** - మేనులు = దేహములు; ఉబ్బి = సంతోషముతోనుబ్బి; **యాడెడు** - ఆడెడు = ఆడుతున్న; **భూతంబులునుబాఱెడు** - భూతంబులును = పిశాచములు; పాఱెడు = పారుతున్న; **రక్తప్రవాహంబులునుగుట్టలుగొన్న** - రక్త = రక్తపు; ప్రవాహంబులునున్ = ఏరులు; గుట్టలుగొన్న = రాశులుపడిన; **మాంసంబులునునెగసితిరిగెడి** - మాంసంబులును = మాంసములు; ఎగసితిరిగెడి = ఎగిరిపడెడి; **కబంధంబులునుఁగలకలంబులుఁజేయు** - కబంధంబులును = పీనుగులు; కలకలంబులున్ = రొదలు; చేయు = చేయెడి; **కంకగృధ్రాది** - కంక = రాబందులు; గృధ్ర = గద్దలు; ఆది = మున్నగు; **విహంగంబులునయి** - విహంగంబులును = పక్షులును; అయి = కలిగినదై; **యొప్పునపోరతి** - ఒప్పు = ఒప్పెడి; ఆ = ఆ; పోరు = యుద్ధము; అతి = మిక్కిలి; **ఘోరంబయ్యెనప్పుడు** - ఘోరంబు = భయంకరమైనది; అయ్యెన్ = అయినది; అప్పుడు = ఆ సమయమునందు.

8-335-శా.| **నాకాధీశుఁబదింట** - నాకాధీశున్ = ఇంద్రుని; పదింటన్ = పదింటితోను ( 10); **మూఁట** - మూటన్ = మూడింటితో (3); గజమున్ = ఐరావతమును; **నాల్గింట** - నాల్గింటన్ = నాలుగింటితోను (4); గుఱ్ఱంబులన్ = గుర్రములను; **ఏకాస్త్రంబున** - ఏక = ఒక (1); అస్త్రంబునన్ = బాణముతోను; **సారథింజొనిపె** - సారథిన్ = సారథిని; చొనిపెన్ = నాటెను; **దైత్యేంద్రుండుదానాకసల్లోకాధీశుఁడుద్రుంచి** - దైత్రేంద్రుండు = బలిచక్రవర్తి; తాన్ = అతను; ఆకసల్లోకాధీశుడు = ఇంద్రుడు; త్రుంచి = విరిచి; **యన్నిటినిదోడ్తోనన్నిభల్లంబులన్** - అన్నిటినిన్ = అన్నింటిని; తోడ్తోన్ = వెంటనే; అన్ని = అన్ని; భల్లంబులన్ = బాణములతోను; రాకుండన్ = చేరకుండ; **రిపువర్గముందునిమె** - రిపు = శత్రువు యొక్క; వర్గమున్ = సమూహమును; తునిమెన్ = ఖండించెను; గీర్వాణారి = బలి; **యగ్గింపఁగన్** - అగ్గింపగన్ = మెచ్చుకొనగా. 8-336-సీ.| తన = తన యొక్క ; **తూపులన్నియుఁదరమిడి** - తూపులు = బాణములు; అన్నియున్ = సమస్తము; తరమిడి = వరసపెట్టి; శక్రుండు = ఇంద్రుడు; **నఱికిన** - నఱికినన్ = నరకివేయగా; జోదు = వీరుడు (బలి); **విన్ననువు** - విన్న = నేర్పుగల; అనువున్ = యుక్తితో; మెఱసి = మించి; బలి = బలి; **మహాశక్తిచేఁబట్టిననదియుననతఁడు** - మహా = గొప్ప; శక్తిన్ = ఆయుధవిశేషమును; చేపట్టినన్ = తీసుకొనగా; అదియునున్ = దానినికూడ; అతడు = అతడు; **ఖండించెనత్యద్భుతముగ** - ఖండించెన్ = ముక్కలుచేసెను; అతి = మిక్కిలి; అద్భుతముగన్ = అపూర్వముగా; మఱి = ఇంకను; ప్రాస = ఈటె; శూల = శూలము; **తోమరములుగైకొన్నదోడ్తోడనవియునుదునిమిపైచెనంతటఁబోక** - తోమరములున్ = ఆయుధవిశేషమును; కైకొన్న = చేపట్టిన; తోడ్తోడన్ = వెంటనే; అవియునున్ = వాటినికూడ; తునిమివైచె = ముక్కలుచేసెను; అంతటన్ = అంతటితో; పోక = విడువక; **యెయ్యది** - ఎయ్యది = దేనిని; **వాఁడు** - వాడు = అతడు; **సాగించెఁదొడరి** - సాగించెన్ = వేసిన; తొడరి = పూని; **తానదియునుదురుముజేసెనసురభర్త** - తాన్ = అతను; అదియునున్ = దానినికూడ; తురుముజేసె = తునాతునకలుచేసెను; అసురభర్త = బలి.

8-336.1-ఆ.| **విరథుఁడై** - విరథుడు = రథములేనివాడు; ఐ = అయ్యి; తన = తన యొక్క; **పగఱకుఁగానఁబడక** - పగఱ = శత్రువున; కున్ = కు; కానబడక = కనిపించకుండ; వివిధ = పలు; **కపటవృత్తి** - కపట = మాయా; వృత్తిన్ = జాలమునందు; **నేర్పుమెఱసి** - నేర్పు = నేర్పరితనము; మెఱసి = చూపుతూ; **మాయ** - మాయన్ = మాయను; **నిర్మించె** - నిర్మించెన్ = సృష్టించెను; మింటను = ఆకాశములో; **వేల్పుగములు** - వేల్పు = దేవతా; గములు = సమూహములు; చూచి = చూసి; **వెఱఁగుపడఁగ** - వెఱగుపడగన్ = ఆశ్చర్యపోవునట్లు.

8-337-వ.| ఇట్లు = ఇలా; దానవేంద్రుని = బలి యొక్క; **మాయావిశేషవిధానంబున** - మాయా = మాయా యందలి; విశేష = ప్రత్యేకమైన; విధానంబునన్ = విధానములవలన; **సురానీకంబులపైఁబర్వతంబులు** - సుర = దేవతా; అనీకంబుల్ = సైన్యములు; పైన్ = మీద; పర్వతంబులు = కొండలు; **పడియె** - పడియెన్ = పడెను; **దావాగ్నిదందహ్యమానతరువర్షంబులుగురిసె** - దావాగ్ని = కార్చిచ్చుతో; దందహ్యమాన = కాలిపోతున్న; తరు = వృక్షముల; వర్షంబులు = వానలు; కురిసెన్ = కురుసినవి; **సటంకశిఖరనికరశిలాసారంబులుగప్పె** - సటంక =

టంకారములతోకూడిన; శిఖర = కొండశిఖరముల; నికర = సమూహముల; శిలా = రాళ్ళ; సారంబులు = వర్షములు; కప్పె = పడెను; మహోరగ = కొండచిలువలు; **దందశూకంబులుగఱచె** - దందశూకంబులున్ = పాములు; కఱచెన్ = కరచినవి; **వృశ్చికంబులు** - వృశ్చికంబులున్ = తేళ్ళు; **మీటె** - మీటెన్ = కుట్టినవి; వరాహ = అడవిపందులు; వ్యాఘ్ర = పులులు; **సింహంబులుగదిసి** - సింహంబులున్ = సింహములు; కదిసి = పైకిదూకి; విదళింపన్ = చీల్చివేయ; **దొరఁకొనియె** - దొరకొనియె = మొదలిడెను; **వనగజంబులు** - వనగజంబులున్ = అడవి ఏనుగులు; **మట్టిమల్లాడంజొచ్చె** - మట్టిమల్లాడ = తొక్కవేయ; చొచ్చెన్ = సాగెను; **శూలహస్తులు** - శూల = శూలములు; హస్తులు = చేతధరించినవారు; **దిగంబరులునై** - దిగంబరులున్ = వివస్త్రులు; ఐ = అయ్యి; **రండురండని** - రండురండు = రారమ్ము; అని = అని; **బలురక్కసులు** - బలు = బలిష్టమైన; రక్కసులు = రాక్షసులు; శత = వందలు; **సహస్రసంఖ్యలు** - సహస్ర = వేలు; సంఖ్యలు = సంఖ్యలుగలవారు; **భేదనచ్ఛేదనభాషణంబు** - భేదన = తిరస్కార; ఛేదన = ఖండించెడి; భాషణంబులన్ = కేకలను; **చేయందొడంగిరి** - చేయన్ = పెట్టుట; తొడగిరి = మొదలిడిరి; వికృత = వికారమైన; వదనులు = ముఖముగలవారు; **గదాదండధారులునాలంబిత కేశభారులునై** - గదాదండ = గదాయధములను; ధారులు = ధరించినవారు; ఆలంబిత = వేళ్ళాడుతున్న; కేశభారులునున్ = శిరోజములుగలవారు; ఐ = అయ్యి; **యనేక** - అనేక = పలు; **రాక్షసవీరులు** - రాక్షస = రాక్షస; వీరులు = శూరులు; పోనీకు = పోనివ్వకండి; **పోనీకుఁడు** - పోనీకుడు = పోనివ్వకండి; తునుము = నరకండి; **తునుముండని** - తునుముండు = నరకండి; అని = అని; **వెనుతగిలిరి** - వెనుతగిలిరి = తరిమిరి; **పరుషగంభీరనిర్ఘాతసమేతంబులయిన** - పరుష = క్రూరమైన; గంభీర = గంభీరమైన; నిర్ఘాత = పిడుగులతో; సమేతంబులు = కూడినవి; అయిన = ఐన; జీమూత = మేఘముల; సంఘాతంబులు = సమూహములు; **వాతాహతంబులై** - వాతా = గాలిచేత; హతంబులు = చెదరగొట్టబడినవి; ఐ = అయ్యి; **యుప్పతిల్లి** - ఉప్పతిల్లి = పుట్టి; **నిప్పులకుప్పలు** - నిప్పుల = నిప్పుల; కుప్పలున్ = కుప్పలను; మంటల = మంటల; **ప్రోవులుంగురిసె** - ప్రోవులున్ = పోగులు; కురిసెన్ = వర్షించెను; **మహాపవనవిజృంభితంబైన** - మహా = గొప్ప; పవన = గాలిచేత; విజృంభితంబు = ప్రేరేపింపబడినది; ఐన = అయిన; **కార్చిచ్చు** - కార్చిచ్చున్ = దావాగ్ని; **ప్రళయానలంబు** - ప్రళయ = ప్రళయకాలపు; అనలంబు = అగ్ని; **చందంబునందరికొనియె** - చందంబునన్ = వలె; తరికొనియెన్ = రగుల్కొనెను; ప్రచండ = తీవ్రమైన; **ఝుంఝూనిలప్రేరిత** - ఝుంఝూ = ఝుంఝుం యనెడి ; అనిల = గాలిచేత; ప్రేరిత = ప్రేరేపింపబడిన; సముత్తంగ = మిక్కలి ఎత్తైన ; **తరంగావర్త** - తరంగ = అలలు; ఆవర్త = సుడిగుండములతో; **భీషణంబయిన** - భీషణంబు = భయంకరమైనది; అయిన = ఐన; **మహార్ణవంబు** - మహార్ణవంబున్ = మహాసముద్రములు; చెలియలికట్ట = సరిహద్దుగట్టు; **దాఁటి** - దాటి = దాటిపోయి; **వెల్లివిరిసినట్లమేయంబయి** - వెల్లివిరిసిన = ఉప్పొంగిన; అట్లు = విధముగ; అమేయంబు = అపరిమేతమైనది; అయి = అయ్యి; **యుండెనాసమయంబునంబ్రళయకాలంబునుంబోలె** - ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; సమయంబునన్ = సమయములో; ప్రళయకాలంబును = ప్రళయకాలము; పోలెన్ = వలె; **మిన్నుమన్నును** - మిన్నున్ = నింగి; మన్నునున్ = నేల; **రేయుంబగలునెఱుంగరాదయ్యె** - రేయి = రాత్రి; పగలున్ = పగలు; ఎఱుంగన్ = తెలియ; రాదయ్యెన్ = రాకుండెను; **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

8-338-క.| ఆ = ఆ; **యసురేంద్రుని** - అసురేంద్రుని = రాక్షసరాజు యొక్క ; బహుతర = చాలా ఎక్కువ యైన ; **మాయాజాలంబులకును** - మాయా = మాయల; జాలంబుల్ = సమూహముల; కునున్ = కు; **మాఱెఱుఁగక** - మాఱు = విరుగుడు; ఎఱుగకన్ = తెలియక; వజ్రాయుధ = ఇంద్రుడు; **ముఖరాదిత్యులపాయంబునుబొంది** - ముఖర = మొదలగు; ఆదిత్యులు = ద్వాదశాదిత్యులు; అపాయంబునున్ = ఆపదలు; పొంది = పొంది; చిక్కుపడిరి = చిక్కులపాలైరి; **నరేంద్రా** - నరేంద్ర = రాజా.

8-339-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

8-340-క.| **ఇయ్యసురులచేఁజిక్కితిమెయ్యదిదెరువెందుఁజొత్తుఁమిటు** - ఈ = ఈ; అసురుల్ = రాక్షసుల; చేన్ = చేతిలో; చిక్కితిమి = చిక్కుకొంటిమి; ఎయ్యది = ఏది; తెరువు = దారి; ఎందున్ = దేనియందు; చొత్తుము = దాగెదము; ఇటు = ఇక్కడకు; **వొలయఁగదే** - వొలయగదే = రమ్ము; **యయ్యా** - అయ్యా = తండ్రీ; దేవ = దేవుడా; జనార్దన = హరి; కుయ్యో = కుయ్యో; మొఱ్ఱో = మొఱ్ఱో; **యటంచుఁగూయిడిరమరుల్** - అటంచున్ = అనుచు; కూయిడిరి = మొరపెట్టిరి; అమరుల్ = దేవతలు.

8-341-వ.| అట్లు = అలా; **మొఱయిడునవసరంబున** - మొఱ = మొర; ఇడు = పెట్టు; అవసరంబునన్ = సమయమునందు.

8-342-మ.| **విహగేంద్రాశ్వనిరూఢుఁడై** - విహగేంద్ర = గరుడ; అశ్వ = వాహన; నిరూఢుడు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **మణిరమావిభ్రాజితోరస్కుఁడై** - మణి = కౌస్తుభమణి; రమా = లక్ష్మీదేవిలచేత; విభ్రాజిత = ప్రకాశించుతున్న; ఉరస్కుడు = వక్షస్థలముగలవాడు; ఐ = అయ్యి; **బహుశస్త్రాస్త్రరథాంగసంకలితుఁడై** - బహు = అనేక; శస్త్ర = శస్త్రములు; అస్త్ర = అస్త్రములు; రథాంగ = చక్రములు; సంకలితుండు = కలిగినవాడు; ఐ = అయ్యి; **భాస్వత్కిరీటాది** - భాస్వత్ = మెరుస్తున్న; కిరీట = కిరీటములు; ఆది = మున్నగువానితో; **దుస్సహుఁడై** - దుస్సహుడు = చూడశక్యముగానివాడు; ఐ = అయ్యి; **నవ్యపిశంగచేలధరుఁడై** - నవ్య = కొత్త; పిశంగ = పసుపుపచ్చని; చేల = బట్టలు; ధరుడు = ధరించినవాడు; ఐ = అయ్యి; **సంఫుల్లపద్మాక్షుఁడై** - సంఫుల్ల = బాగుగా విరిసిన; పద్మ = పద్మములవంటి; అక్షుడు = కన్నులుగలవాడు; ఐ = అయ్యి; **విహితాలంకృతితోడ** - విహిత = తగిన; అలంకృతి = అలంకారముల; తోడన్ = తోటి; **మాధవుఁడుదా** - మాధవుడు = విష్ణువు; తాన్ = అతను; **వేంచేసెనచ్చోటికిన్** - వేంచేసెన్ = వచ్చెను; ఆ = ఆ; చోటున్ = ప్రదేశమున; కిన్ = కు.

8-343-చ.| అసురుల = రాక్షసుల యొక్క ; **మాయలన్నియునునబ్జదళాక్షుఁడు** - మాయలు = మాయలు; అన్నియునున్ = అన్నీ; అబ్జదళాక్షుడు = విష్ణువు; వచ్చినంతటన్ = రాగా; **గసిబిసియై** - కసిబిసి = కకావికలు; ఐ = అయ్యి; **నిరర్థమయిగ్రక్కునఁబోయెను** - నిరర్థము = వ్యర్థము; అయి = అయ్యి; క్రక్కున = వెంటనే; పోయెన్ =

విరిగిపోయినవి; **నిద్రవొంది** - నిద్ర = నిద్ర; వొంది = పోయి; **సంతసమున** - సంతసమునన్ = సంతోషముతో; **మేలుకొన్నగతిఁదాల్చి** - మేలుకొన్న = నిద్రలేచిన; గతిన్ = విధముగ; తాల్చి = పూని; చెలంగిరి = చెలరేగిరి; **వేల్పులందఱుంబసచెడకేల** - వేల్పుల్ = దేవతలు; అందఱున్ = సర్వులు; పసచెడక = పట్టువిడిపోకుండగ; ఏల = ఎలా; **యుండు** - ఉండున్ = ఉండగలుగును; **హరిపాదపరిష్కృతి** - హరి = విష్ణుని; పాద = పాదాశ్రయముచేత; పరిష్కృతిన్ = పరిష్కారము; **చేయనాపదల్** - చేయన్ = చేయబడినట్టి; ఆపదల్ = కష్టములు.

8-344-వ.| **అయ్యెడ** - ఆ = ఆ; ఎడన్ = సమయమునందు.

8-345-ఆ.| కాలనేమి = కాలనేమి యనువాడు; ఘోర = భీకరమైన; **కంఠీరవమునెక్కి** - కంఠీరవమున్ = సింహమును; ఎక్కి = ఎక్కి; **తార్క్ష్యశిరము** - తార్క్ష్య = గరుడుని; శిరమున్ = తలను; **శూలధారఁబొడువనతని** - శూలధారన్ = శూలము; ధారన్ = సూదికొనతో; పొడువన్ = పొడవగా; అతనిన్ = అతని యొక్క; పోటుముట్టు = ఆయుధమును; **హరికేలనంకించి** - హరి = విష్ణువు; కేలన్ = చేతితో; అంకించి = అందుకొని; **దానఁజావఁబొడిచె** - దానన్ = దానితోనే; చావన్ = చచ్చేట్టు; పొడిచెన్ = పొడిచెను; **దైత్యవరుని** - దైత్య = రాక్షస; వరుని = ఉత్తముని.

8-346-క.| పదపడి = అటుపిమ్మట; మాలి = మాలి; సుమాలులు = సుమాలి అనువారు; **బెదరించినఁదలలుఁద్రుంచెఁబృథుచక్రహతిన్** - బెదిరించినన్ = భయపెట్టగా; తలలున్ = శిరస్సులను; త్రుంచెన్ = ఖండించెను; పృథు = గొప్పదైన; చక్ర = చక్రపు; హతిన్ = దెబ్బతో; **గదఁగొని** - గదన్ = గదను; కొని = తీసుకొని; గరుడుని = గరుత్మంతుని; **ఱెక్కలు** - ఱెక్కలున్ = రెక్కలను; చెదరించిన = చెదరగొట్టిన; **మాల్యవంతుశిరమున్** - మాల్యవంతు = మాల్యవంతుని; శిరమున్ = తలను; ప్రేసెన్ = నరికెను.

8-347-వ.| ఇట్లు = ఇలా; **పరమపురుషుండగు** - పరమపురుషుండు = నారాయణుడు; అగు = అయిన; హరి = విష్ణువు యొక్క; **కరుణాపరత్వంబునంబ్రత్యుపలబ్ద** - కరుణా = కృపచూపుటయదు; పరత్వంబునన్ = నిష్ఠకలగియుండుటను; ప్రత్యుపలబ్ద = బాగాతెలిసిన; **మనస్కులయిన** - మనస్కులు = మనసులుగలవారు; అయిన = ఐన; వరుణ = వరుణుడు; వాయు = వాయువు; వాసవ = ఇంద్రుడు; ప్రముఖులు = మున్నగుముఖ్యులు; **పూర్వంబుననెవ్వరెవ్వరితోఁ గయ్యంబు జేయుదురు** - పూర్వంబునన్ = ఇంతకుముందు; ఎవరు = ఎవరైతే; ఎవరి = ఎవరి; తోన్ = తోనైతే; కయ్యంబున్ = పోరు; చేయుదురు = చేయుచున్నారో; **వారువారలందలపడి** - వారు = వారు; వారలన్ = వారిని; తలపడి = ఎదుర్కొని; **నొప్పించిరయ్యవసరంబున** - నొప్పించిరి = బాధించిరి; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

8-348-క.| **బాహుబలంబుననింద్రుఁడు** - బాహుబలంబునన్ = భుజబలముతో; ఇంద్రుడు = ఇంద్రుడు; **సాహసమున** - సాహసమునన్ = సాహసముతో; బలిని = బలిచక్రవర్తిని; **గెలువ** - గెలువన్ = గెలుచుటకు; సమకట్టి = పూనుకొని;

**సముత్సాహమున** - సముత్సాహమునన్ = పట్టుదలతో; **వజ్రమెత్తిన** - వజ్రమున్ = వజ్రాయుధమును; ఎత్తిన = పైకెత్తగా; **హాహానినదంబుజేసిరఖిలజనములున్** - హాహా = హాహాకారముల; నినదంబున్ = కేకలను; చేసిరి = చేసితిరి; అఖిల = సమస్తమైన; జనములున్ = వారును.

8-349-వ.| ఇట్లు = ఇలా; సముద్యత = పైకెత్తిన; **భిదురహస్తుండై** - భిదుర = వజ్రాయుధమును; హస్తుండు = చేతధరించినవాడు; ఐ = అయ్యి; **యింద్రుండుఁదన** - ఇంద్రుండు = ఇంద్రుడు; తన = తన; **పురోభాగంబునం బరాక్రమించుచున్న** - పురోభాగంబునన్ = ఎదుట; ఆక్రమించుచున్న = పరాక్రమిస్తున్న; **విరోచననందనునుపలక్షించి** - విరోచననందనున్ = బలిని; ఉపలక్షించి = ఉద్దేశించి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-350-మ.| జగతిన్ = లోకములో; **వైరి** - వైరిన్ = శత్రువునకు; మొఱంగి = మోసగించి; **గెల్చుటదియున్** - గెల్చుట = నెగ్గుట; అదియున్ = అదికూడ; శౌర్యంబె = శూరత్వమా; ధైర్యంబె = ధైర్యమా; **తా** - తాన్ = అతను; **మగవాఁడయ్యునుదన్నుఁదానెఱిఁగి** - మగవాడు = పురుషుడు; అయ్యున్ = అయ్యి యుండియు ; తన్నుదానెఱిగి = ఒంటిమీదతెలివికలిగి; **సామర్థ్యంబునుంగల్గియున్** - సామర్థ్యంబునున్ = తగినశక్తి; కల్గియున్ = కలిగుండి; **బగవానింగని** - పగవానిన్ = శత్రువును; కని = చూసి; **డాఁగెనేని** - డాగెనేని = దాక్కొనినచో; **మెయిచూపంజాలఁడేనింగటా** - మెయిన్ = ఒళ్ళు; చూపజాలడు = కనిపించలేనివాడు; ఏనిన్ = అయితే; కటా = అయ్యో; నగరే = నవ్వరా; **బంధులుదిట్టరే** - బంధులున్ = బంధువులు; తిట్టరే = దూషించరా; **బుధులుఁగన్యల్** - బుధులున్ = పండితులు; కన్యల్ = ఆడపిల్లలు; **గూర్తురే** - కూర్తురే = ఇష్టపడుతురా; దానవా = రాక్షసుడా.

8-351-శా.| మాయల్ = మాయలు; **చేయఁగరాదు** - చేయగరాదు = చేయకూడదు; పోనగవులే = నవ్వులాటలా, కాదు; **మాతోడి** - మా = మా; తోడి = తోటి; పోరాటముల్ = యుద్ధములు; దాయా = దాయదుడా; చిక్కితి = దొరికిపోతివి; **వ్రక్కలించెదఁగనద్దంభోళిధారాహతిన్** - వ్రక్కలించెదన్ = చీల్చివేసెదను; కనత్ = మెరిస్తున్న; దంభోళి = వజ్రాయుధపు; ధారా = అంచు యొక్క; హతిన్ = దెబ్బతో; నీ = నీ యొక్క; **యిష్టార్థములెల్లఁజూడుము** - ఇష్టార్థముల్ = కోరికలను; ఎల్లన్ = అన్నిటిని; చూడుము = చూసుకొనుము; వెసన్ = శీఘ్రమే; నీ = నీ; **వారలంగూడుకో** - వారలన్ = వారిని; కూడుకో = కలుసుకో; నీ = నీ యొక్క ; **యాటోపము** - ఆటోపమున్ = అహంకారమును; **నిర్జరేంద్రుఁడడఁచున్** - నిర్జరేంద్రుడు = ఇంద్రుడు; అడచున్ = అణచివేయును; **నేఁడాజిలో** - నేడు = ఇప్పుడు; ఆజి = యుద్ధభూమి; లోన్ = అందు; దుర్మతీ = దుర్మార్గుడా.

8-352-వ.| అని = అని; **యుపాలంభించిన** - ఉపాలంభించిన = నిందించుచుండగా; విని = విని; **విరోచననందనుండిట్లనియె** - విరోచననందనుడు = బలిచక్రవర్తి; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-353-శా.| నీవే = నువ్వొక్కవే; పోటరివే = మొనగాడవా కాదు; సురేంద్ర = దేవేంద్రుడా; తెగడన్ = దూషించుట; **నీకేల** - నీకు = నీకు; ఏలన్ = ఎందుకులే; **గెల్పోటముల్** - గెల్పు = జయ; ఓటముల్ = అపజయములు; లేవే = తప్పవుగదా; **యెవ్వరిపాలఁబోయినవి** - ఎవ్వరి = ఎవరి; పాలన్ = ఎడల; పోయినవి = లేకుండినవి; **మేల్కీడుల్** - మేల్ = సుఖములు; కీడుల్ = దుఃఖములు; **విరించాదులుంద్రోవంజాలుదురెవ్విధానమున** - విరించి = బ్రహ్మదేవుడు; ఆదులున్ = మొదలగువారైనను; త్రోవన్ = తప్పించుకొన; చాలుదురా = సమర్థులా; ఏ = ఏ; విధానమునన్ = విధముగానైన; **సంతోషింప** - సంతోషింపన్ = సంతోషించుటకు; **శోకింపనా** - శోకింపన్ = దుఃఖించుటకు; ఆ = ఆ; **దైవంబేమి** - దైవంబున్ = దైవము; ఏమి = ఏమైనా; **కరస్థలామలకమే** - కరస్థల = అరచేతిలోని; అమలకమే = ఉసిరికాయా; **దర్పోక్తులుంబాడియే** - దర్ప = గర్వముతోకూడిన; ఉక్తులున్ = పలుకులు; పాడియే = తగునా కాదు.

8-354-ఆ.| **జయములపజయములు** - జయముల్ = జయములు; అపజయములున్ = అపజయములు; **సంపదలాపదలనిలచలిత** - సంపదలు = సంపదలు; ఆపదలు = ఆపదలు; అనిల = గాలికి; చలిత = చలించెడి; దీపికాంచలములు = దీపములు; **చంద్రకళలు** - చంద్ర = చంద్రుని యొక్క; కళలు = కళలు; **మేఘచయములుదరఁగలు** - మేఘ = మబ్బుల; చయములున్ = గుంపులు; తరగలున్ = నీటిఅలలు; **మెఱుఁగులమరవర్య** - మెఱుగులు = మెరుపుతీగలు; అమరవర్య = ఇంద్రా; మిట్టిపడకు = విర్రవీగవద్దు.

8-355-వ.| అని = అని; **యిట్లాక్షేపించి** - ఇట్లు = ఇలా; ఆక్షేపించి = తూలనాడి.

8-356-క.| **వీరుఁడు** - వీరుడు = శూరుడు; **దానవనాథుఁడు** - దానవనాథుడు = బలిచక్రవర్తి; **నారసములనింద్రు** - నారసములన్ = బాణములను; ఇంద్రు = ఇంద్రుని; **మేన** - మేనన్ = దేహమునందు; నాటించి = వేసి; మహా = గొప్ప; **ఘోరాయుధకల్పములగు** - ఘోర = ఘోరమైన; ఆయుధ = బాణములకు; కల్పములు = సమానములైనవి; అగు = అయిన; శూరాలాపములు = సూటిపోటిమాటలు; **చెవులఁజొనిపెన్** - చెవులజొనిపెన్ = వినిపించెను; మరలన్ = ఇంకను.

8-357-వ.| ఇట్లు = ఇలా; తథ్యవాది = సత్యవాది; **యైన** - ఐన = అయిన; **బలిచే** - బలి = బలి; చేన్ = చేత; **నిరాకృతుండై** - నిరాకృతుండు = తిరస్కరింపబడినవాడు; ఐ = అయ్యి.

8-358-క.| **శత్రువునాక్షేపంబునఁదోత్రాహత** - శత్రువున్ = శత్రువు యొక్క; ఆక్షేపంబునన్ = దూషణములచే; తోత్రాహత = అంకుశముచే; హత = పొడవబడిన; గజము = ఏనుగు; **భంగిఁద్రుళ్ళుచు** - భంగిన్ = వలె; త్రుళ్ళుచున్ = తుళ్ళిపడుతూ; **బలినా** - బలిన్ = బలిని; ఆ = ఆ; వృత్రారి = ఇంద్రుడు; **వీచివైచిన** - వీచి = విసిరి; వైచినన్ = వేయగా; **గోత్రాకృతినతఁడు** - గోత్ర = కొండ; ఆకృతిన్ = వలె; అతడు = అతడు; **నేలఁగూలె** - నేలన్ = నేలమీద; కూలెన్ = కూలిపోయెను; నరేంద్రా = రాజా.

8-359-క.| చెలికాని = స్నేహితుని; **పాటుఁగనుఁగొని** - పాటు = పడిపోవుటను; కనుగొని = చూసి; బలి = బలి యొక్క; **సఖుఁడగు** - సఖుడు = స్నేహితుడు; అగు = అయిన; **జంభుఁడతులబాహాశక్తిం జెలితనము** - జంభుడు = జంభుడు; అతుల = అధికమైన; బాహాశక్తిన్ = భుజబలముతో; చెలితనమున్ = స్నేహమును; **చాల** - చాలన్ = ఎక్కువగా; **నెఱపుచు** - నెఱపుచున్ = చూపించుచూ; **నిలునిలుమని** - నిలునిలుము = ఆగుము; అని = అని; **వీఁకఁదాఁకె** - వీకన్ = విజృంభించి; తాకెన్ = ఎదుర్కొనె; నిర్జరనాథున్ = ఇంద్రుని.

8-360-క.| **పంచాననవాహనుఁడై** - పంచానన = సింహమును; వాహనుడు = వాహనముగాగలవాడు; ఐ = అయ్యి; **చంచద్గద** - చంచత్ = మెరుపులాంటి; గదన్ = గదను; **జంభుఁడెత్తి** - జంభుడు = జంభుడు; ఎత్తి = పైకెత్తి; **శైలారినిదాఁకించి** - శైలారినిన్ = ఇంద్రుని; తాకించి = ఎదిర్చి; సురేభంబును = ఐరావతమును; నొప్పించి = కొట్టి; విజృంభించి = విజృభించి; **యార్చి** - ఆర్చి = కేకపెట్టి; **యేర్చెంగడిమిన్** - యేర్చెన్ = చఱిచెను; కడిమిన్ = పరాక్రమముతో.

8-361-క.| **వీఁకచెడి** - వీకన్ = ఉత్సాహము; చెడి = కోల్పోయి; **ఘనగదాహతిఁదోఁకయుగదలింపలేక** - ఘన = మిక్కిలిపెద్ద; గదా = గద యొక్క; హతిన్ = దెబ్బతి; తోకయును = తోకకూడ; కదలింప = కదిలించుటకు; లేక = రాక; **దుస్సహపీడన్** - దుస్సహ = సహింపరాని; పీడన్ = బాధతో; **మోఁకరిలఁబడియె** - మోకరిలపడియెన్ = మోకాళ్ళమీదకూలెను; నేలను = నేలమీద; **సోఁకోర్వక** - సోకున్ = తాకిడిని; ఓర్వక = తట్టుకొనలేక; దిగ్గజంబు = ఐరావతము; సుడిసుడిగొంచున్ = గిరగిరతిరిగిపోతూ.

8-362-వ.| **అయ్యెడ** - ఆ = ఆ; ఎడన్ = సమయమునందు.

8-363-క.| **సారథి** - సారథిన్ = సారథి; **వేయుహయంబుల** - వేయు = వెయ్యి (1,000); హయంబులన్ = గుర్రములను; **తేరాయితపఱచి** - తేరు = రథమును; ఆయిత = సిద్దము; పఱచి = చేసి; తేర = తీసుకురాగా; **దేవేంద్రుఁడుదానారోహించెను** - దేవేంద్రుడు = ఇంద్రుడు; తాన్ = అతను; ఆరోహించెను = ఎక్కెను; **దైత్యుఁడుదారత** - దైత్యుడు = రాక్షసుడు; ఉదారతన్ = గట్టిగా; మాతలిని = సారథిని; **శూలధారంబొడిచెన్** - శూల = శూలము యొక్క; ధారన్ = వాడిదనముతో; పొడిచెన్ = పొడిచెను.

8-364-ఆ.| **శూలనిహతినొంది** - శూల = బల్లెము; నిహతిన్ = దెబ్బ; ఒంది = పొందినను; స్రుక్కక = తల్లడిల్లకుండగ; **యార్చిన** - ఆర్చిన = కేకలువేయగ; **సూతు** - సుతున్ = పుత్రుని; **వెఱకుమంచు** - వెఱకుము = బెదిరిపోకుము; అంచున్ = అనుచు; సురవిభుండు = ఇంద్రుడు; **వానిశిరముఁదునిమె** - వాని = అతని; శిరమున్ = తలను; తునిమెన్ = తరిగెను; **వజ్రఘాతంబున** - వజ్ర = వజ్రము యొక్క; ఘాతంబునన్ = దెబ్బతో; **దైత్యసేనలెల్లదల్లడిల్ల** - దైత్య = రాక్షస; సేనన్ = సైన్యములు; ఎల్లన్ = అన్ని; తల్లడిల్ల = చెల్లాచెదురుకాగా.

8-365-చ.| చని = వెళ్ళి; సురనాథుచేఁగలన - సురనాథు = ఇంద్రుని; చేన్ = వలన; కలనన్ = యుద్ధభూమిలో; జంభుఁడు - జంభుడు = జంభాసురుడు; చచ్చుట = మరణించుట; నారదుండు = నారదుడు; చెప్పిన - చెప్పినన్ = తెలియజెప్పగా; విని = విని; వాని = అతని; భ్రాతలు = సోదరులు; గభీరబలాధికుఁడా - గభీర = గంభీరమైన; బల = బలముతో; అధికుడు = గొప్పవాడు; ఆ = ఆ; బలుండు = బలుడు; పాక = పాకుడు; నముచులా - నముచులు = నముచిలు; ఆ = ఆ; పురందరునిఁగాంచి - పురందరుడు = ఇంద్రుని; కాంచి = చూసి; ఖరోక్తులఁదూలనాడుచున్ - ఖర = వాడియైన; ఉక్తులన్ = పలుకులు; ఆడుచున్ = పలుకుతూ; ఘనజలధారలన్ - ఘన = మేఘములయొక్క; జల = నీటి; ధారలన్ = ధారలతో; నగముఁగప్పిన - నగమున్ = కొండను; కప్పిన = కప్పివేసిన; చాడ్పునఁగప్పిరమ్ములన్ - చాడ్పునన్ = విధముగ; కప్పిరి = కప్పివేసిరి; అమ్ములన్ = బాణములతో.

8-366-సీ.| విబుధలోకేంద్రుని = ఇంద్రుని; వేయుగుఱ్ఱంబులనన్ని - వేయు = వెయ్యి ( 1,000); గుఱ్ఱంబులన్ = గుర్రములను; అన్ని = అన్ని; కోలల - కోలలన్ = బాణములతో; బలుఁడదరనేసెనిన్నూట - బలుడు = బలుడు; అదరన్ = అదిరిపోవునట్లు; ఏసెన్ = కొట్టెను; ఇన్నూటన్ = రెండునూర్లతో; మాతలినిన్నూట - మాతలిన్ = సారథిని; ఇన్నూటన్ = రెండునూర్లతో; రథమునునారీతినింద్రు - రథమును = రథముతో; ఆరీతిన్ = ఆదేవిధముగ; ఇంద్రున్ = ఇంద్రుని యొక్క; ప్రత్యంగకమును - ప్రతి = ప్రతియొక్క; అంగకమున్ = సేనాభాగమును; వేధించెఁబాకుండు - వేధించెన్ = బాధించెను; పాకుండు = పాకుడు; వింట - వింటన్ = ధనుస్సునందు; వాఁడస్త్రంబులేయుటఁదొడుగుట - వాడు = అతడు; అస్త్రంబున్ = బాణములను; ఏయుటన్ = వేయుట; తొడగుట = సంధించుట; యెఱుఁగరాదు - ఎఱుగన్ = తెలియుట; రాదు = వీలుకాదు; కనక = బంగారు; పుంఖంబుల - పుంఖంబులన్ = బాణముపింజలుగల; కాండంబులొక - కాండంబుల్ = బాణములను; ఒక = ఒక; పదియేనింట - పదియేనింటన్ = పదిహేనింటిని (15); నముచియునేసి - నముచియున్ = నముచ; ఏసి = వేసి; యార్చె - ఆర్చెన్ = కేకలువేసెను.

8-366.1-ఆ.| బలిమినిట్లు - బలిమిన్ = బలవంతముగ; ఇట్లు = ఇలా; ముగురు = ముగ్గురు (3); పగవాని - పగవానిన్ = శత్రువును; రథ = రథమును; సూత = సారథితో; సహితు - సహితున్ = కూడినవానిని; ముంచిరస్త్రజాలములను - ముంచిరి = కప్పివేసిరి; అస్త్ర = బాణముల; జాలములనున్ = సమూహములతో; వనజలోకసఖుని - వనజలోకసఖునిన్ = సూర్యుని; వానకాలంబున - వానాకాలంబునన్ = వానాకాలమునందు; మొగిలుగములు - మొగిలి = మబ్బుల; గములు = గుంపులు; మునుఁగ - మునుగన్ = కనపడకుండగా; మూఁగినట్లు - మూగినట్లు = మూసేసినవిధముగ.

8-367-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

8-368-మ.| అమరారాతులబాణజాలముల - అమరారాతుల = రాక్షసుల; బాణ = బాణముల; జాలములన్ = సమూహముల; పాలైపోయితే = గురియైతివా; చెల్లరే = అయ్యో; యమరాధీశ్వర - అమరాధీశ్వర = ఇంద్రా; యంచు -

అంచున్ = అనుచు; **ఖిన్నతరులై** - ఖిన్నతరులు = మిక్కలి దుఖితులు; ఐ = అయ్యి; **యంభోధిలోఁజంచలత్వమునం గ్రుంకు** - అంభోధి = సముద్రము; లోన్ = మధ్యన; చంచలత్వమునన్ = తడబడబాటువలన; క్రుంకు = మునిగిపోయెడి; **వణిగ్జనంబులక్రియన్** - వణిక్ = వర్తక; జనంబుల = జనముల; క్రియన్ = వలె; **దైత్యాధిపవ్యూహమధ్యమునంజిక్కిరి** - దైత్య = రాక్షస; అధిప = రాజుల; వ్యూహము = సైనిక వ్యూహము; మధ్యమునన్ = నడుమనందు; చిక్కిరి = చిక్కుకొనిరి; **వేల్పులందఱు** - వేల్పులు = దేవతలు; అందఱున్ = అందరును; **విపద్ధ్వానంబులంజేయుచున్** - విపద్ధ్వానంబులన్ = హాహాకారములను; చేయుచున్ = చేస్తూ.

8-369-శా.| ఓహో = ఓ; **దేవతలార** - దేవతలారా = దేవతలు; **కుయ్యిడకుఁడేనున్నాఁడనంచంబుభృద్వాహుండా** - కుయ్యిడకుడు = భయపడకండి; ఏన్ = నేను; ఉన్నాడను = ఉన్నాను; అంచున్ = అనుచు; అంబుభృద్వాహుండు = ఇంద్రుడు; ఆ = ఆ; **శరబద్ధపంజరమునంతంజించి** - శర = బాణములచే; బద్ధ = కట్టబడిన; పంజరమున్ = పంజరమును; అంతన్ = అంతటిని; చించి = చీల్చివేసి; తేజంబునన్ = ప్రకాశముతో; **వాహోపేతరథంబుతోడ** - వాహ = గుర్రముల; ఉపేత = సహితమైన; రథంబున్ = రథము; తోడన్ = తోపాటు; వెలికిన్ = బయటకు; వచ్చెన్ = వచ్చివేసెను; **నిశాంతోల్లసన్మాహాత్మ్యంబునఁదూర్పునంబొడుచునా** - నిశాంత = ఉదయకాలమున; ఉల్లసత్ = ఉల్లాసముతోను; మహాత్మ్యంబునన్ = మహిమతోటి; తూర్పునన్ = తూర్పువైపున; పొడుచు = ఉదయించెడి; ఆ = ఆ; **మార్తాండుచందంబునన్** - మార్తాండు = సూర్యుని; చందంబునన్ = వలె.

8-370-వ.| ఇట్లు = ఇలా; వెలువడి = బయటకొచ్చి.

8-371-చ.| విఱిగిన = కకావికలైన; **సేనఁగాంచి** - సేనన్ = సైన్యమును; కాంచి = కనుగొని; **సురవీరుఁడోహోయని** - సురవీరుడు = ఇంద్రుడు; ఓహో = ఓయ్; అని = అని; బిట్టు = గట్టిగా; చీరి = పిలిచి; **క్రమ్మఱఁబురికొల్పి** - క్రమ్మఱన్ = మరల; పురికొల్పి = ఉత్సాహపరచి; **పాకబలమస్తకముల్** - పాక = పాకుని; బల = బలుని; మస్తకముల్ = తలలను; **నిశితాస్త్రధారలన్** - నిశిత = వాడియైన; అస్త్ర = కత్తి; ధారలన్ = పదునులతో; నెఱసిన = నిండినట్టి; **తీక్ష్ణవజ్రమున** - తీక్ష్ణ = అతితీవ్రమైన; వజ్రమునన్ = వజ్రాయుధముతో; **నేలకు** - నేల = భూమి; కున్ = కి; వ్రాల్చెను = కూల్చెను; వాని = అతని; చుట్టముల్ = బంధువులు; వెఱచిరి = బెదిరిపోయిరి; **తచ్చమూపతులు** - తత్ = అతని; చమూపతులున్ = సేనానాయకులు; **విహ్వలులై** - విహ్వలుల = భయకంపితులు; ఐ = అయి; చెడి = చెదరి; **పాఱిరార్తితోన్** - పాఱిరి = పారిపోయిరి; ఆర్తి = దుఃఖము; తోన్ = తోటి.

8-372-వ.| అప్పుడు = అప్పుడు; నముచి = నముచి; నిలువంబడి = నిలబడి.

8-373-మ.| తన = తన యొక్క ; **చుట్టంబులఁజంపె** - చుట్టంబులన్ = బంధువులను; చంపెన్ = చంపెను; **వీఁడనుచునుద్వృత్క్రోధశోకాత్ముఁడై** - వీడు = ఇతడు; అనుచున్ = అనుచు; ఉద్వృత్ = ఉప్పొంగిన; క్రోధ = కోపము; శోక = దుఃఖము కల; ఆత్ముడు = మనసు కలవాడు; ఐ = అయ్యి; **కనకాంతంబునునశ్మసారమయమున్** - కనక = బంగారము; అంతంబునున్ = చివరగలది; అశ్మసార = ఇనుముతో; మయము = పోతపోసినది; **ఘంటాసమేతంబునై** - ఘంటా = గంటలుతో; సమేతంబునున్ = కూడినది; ఐ = అయ్యి; **జనదృగ్దుస్సహమైన** - జన = జనులకు; దృక్ = చూడ; దుస్సహము = శక్యముగానిది; ఐన = అయిన; **శూలమునొగిన్** - శూలమున్ = బల్లెమును; సారించి = సాచిపెట్టి; పైచెన్ = వేసెను; **సురేంద్రునిపై** - సురేంద్రుని = ఇంద్రుని; పైన్ = మీదకు; **దీన** - దీనన్ = దీనితో; **హతుండవౌదని** - హతుండవు = చచ్చినవాడవు; ఔదు = అయ్యెదవు; అని = అని; **మృగేంద్రుబోలి** - మృగేంద్రు = సింహము; పోలి = వలె; గర్జించుచున్ = గర్జించుచు.

8-374-శా.| **ఆకాశంబున** - ఆకాశంబునన్ = ఆకాశములో; వచ్చు = వచ్చుచున్న; **శూలమును** - శూలమున్ = శూలమును; జంభారాతి = ఇంద్రుడు; ఖండించి = ముక్కలుచేసి; నానా = అనేకమైన; **కాండంబుల** - కాండంబులన్ = బాణములతో; వాని = అతని; **కంఠముదెగన్** - కంఠమున్ = కంఠము; తెగన్ = తెగిపోవునట్లు; దంభోళియున్ = వజ్రాయుధమును; **పైచెనస్తోకేంద్రాయుధమున్** - పైచెన్ = వేసెను; అస్తోక = బలమైన; ఇంద్ర = ఇంద్రుని; ఆయుధమున్ = ఆయుధముకూడ; **సురారిగళముంద్రుంపంగలేదయ్యె** - సురారి = రాక్షసుని; గళమున్ = గొంతును; త్రుంపగన్ = తెంప; లేదయ్యె = లేకపోయినది; **వాఁడాకంపింపక** - వాడు = అతడు; ఆకంపింపకన్ = చలింపకుండగ; **నిల్చె** - నిల్చెన్ = నిలబడెను; **దేవవిభుఁడత్యాశ్చర్యముంబొందఁగన్** - దేవవిభుడు = ఇంద్రుడు; అతి = మిక్కలి; ఆశ్చర్యమున్ = ఆశ్చర్య; పొందగన్ = పడిపోయెను.

8-375-వ.| ఇట్లు = ఈ విధముగ ; నిలిచి = నిలబడి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **నముచింగనుంగొని** - నముచిన్ = నముచిని; కనుంగొని = చూసి; వజ్రంబు = వజ్రము; **ప్రతిహతంబగుటకు** - ప్రతిహతంబు = వమ్ముపోయినది; అగుట = అయిపోవుట; కున్ = కు; శంకించి = సందేహించి; **బలభేదిదనమనంబున** - బలభేది = ఇంద్రుడు; తన = తన యొక్క; మనంబునన్ = మనసునందు.

8-376-సీ.| **కొండలఱెక్కలు** - కొండల = పర్వతముల యొక్క ; ఱెక్కలున్ = రెక్కలను; ఖండించి = తెగగోసి; **పైచుచో** - పైచుచోన్ = వేయునప్పుడు; **వజ్రమెన్నఁడునింత** - వజ్రము = వజ్రము; ఎన్నడున్ = ఎప్పుడుకూడ; ఇంత = ఇంత ఎక్కువగా; **వాఁడిచెడదు** - వాడి = పదును; చెడదు = చెడిపోలేదు; **వృత్రాసురాదుల** - వృత్ర = వృత్రుడు యనెడి; అసుర = రాక్షసులు; ఆదులన్ = మున్నగువారిని; **విదళించుచోనిదిదిరుగదెన్నఁడు** - విదళించుచచోన్ = సంహరించునప్పుడు; ఇది = ఇది; దిరుగదు = వెనుదీయలేదు; ఎన్నడున్ = ఎప్పుడుకూడ; **పనిఁదీర్చికాని** - పని = ప్రయోగించిన పనిని; తీర్చి = సాధించును; కాని = తప్పు; **యింద్రుండఁగానొకో** - ఇంద్రుండన్ = ఇంద్రుడను; కానొకో = కాదేమో; **యేను** - ఏనున్ = నేను;

**దంభోళియుఁగాదొకో** - దంభోళియున్ = వజ్రాయుధము; కాదొకో = కాదేమో; **యిది** - ఇది = ఇది; **ప్రయోగంబుచెడెనో** - ప్రయోగంబున్ = ఉపయోగంచుటయందు; చెడెన్ = పొరపాటు జరిగెనా ఏమి; **దనుజాధముఁడు** - దనుజ = రాక్షసుడైన; అధముడు = నీచుడు; మొన = ఆయుధపు కొన ; **తాఁకుఁదప్పించెనో** - తాకున్ = తాకిడిని; తప్పించెనో = తప్పించుకొనెనేమో; భిదురంబు = వజ్రము; **నేఁడేల** - నేడు = ఇవాళ; ఏల = ఎందుకు; **బెండుపడియెననుచు** - బెండుపడియెన్ = మొక్కపోయెను; అనుచున్ = అనుచు.

8-376.1-ఆ.| వజ్రి = ఇంద్రుడు; **వగవనార్ద్రశుష్కంబులఁజావకుండఁదపము** - వగవన్ = విచారించుచుండగ; ఆర్ద్ర = తడివాటివలన; శుష్కంబులన్ = పొడివాటివలనన్; చావకుండన్ = మరణించకుండగ; తపమున్ = తపస్సు; **సలిపెనీతఁడితరమెద్దియైననింద్ర** - సలిపెన్ = చేసెను; ఈతడు = ఇతను; ఇతరమున్ = మరింకొకటి; ఎద్ది = ఏది; ఐనన్ = అయిన; ఇంద్ర = ఇంద్రుడా; **ప్రయోగింపు** - ప్రయోగింపుము = ఉపయోగింపుము; **పైళమనుచు** - పైళమన్ = శీఘ్రుమే; అనుచున్ = అనుచు; దివ్యవాణి = ఆకాశవాణి; **పలికె** - పలికెన్ = పలికెను.

8-377-వ.| **ఇట్లాదేశించిన** - ఇట్లు = ఈ విధముగ; ఆదేశించినన్ = చెప్పిన; **దివ్యవాణిపలుకులాకర్ణించి** - దివ్యవాణి = ఆకాశవాణి; పలుకులున్ = మాటలను; ఆకర్ణించి = విని; పురందరుండు = ఇంద్రుడు.

8-378-ఆ.| **ఆత్మబుద్ధిఁదలఁచి** - ఆత్మన్ = తన యొక్క ; బుద్ధిన్ = మనసునందు; తలచి = ఆలోచించుకొని; **యార్ద్రంబుశుష్కంబుగాని** - ఆర్ద్రంబున్ = తడిది; శుష్కంబున్ = పొడిది; కాని = కానట్టి; **సాధనంబు** - సాధనంబున్ = సాధనము, వస్తువు; **ఫేనమనుచునది** - ఫేనము = సముద్రపునురుగు; అనుచున్ = అనుచు; అది = అది; **యమర్చి** - అమర్చి = కూర్చి; **దాననమరులు** - దానన్ = దానితో; అమరులు = దేవతలు; **మెచ్చంగ** - మెచ్చంగన్ = శ్లాఘించుచుండగ; **నముచిశిరముఁద్రుంచె** - నముచి = నముచి యొక్క ; శిరమున్ = తలను; త్రుంచెన్ = నరికెను; **నాకవిభుఁడు** - నాకవిభుడు = ఇంద్రుడు.

8-379-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

8-380-సీ.| **పురుహూతునగ్గించి** - పురుహూతున్ = ఇంద్రుని; అగ్గించి = పొగిడి; పుష్పాంజలులు = పూలుగల దోసిళ్ళు; చేసి = సమర్పించి; మునులు = మునులు; దీవించిరి = ఆశీర్వదించిరి; **ముదముతోడ** - ముదము = సంతోషము; తోడన్ = తోటి; **గంధర్వముఖ్యులు** - గంధర్వ = గంధర్వులలో; ముఖ్యులు = ప్రముఖులు; ఘనులు = గొప్పవారు; **విశ్వావసుఁడునుబరావసుఁడునింపెనయఁబాడిరమరాంగనాజనులాడిరి** - విశ్వావసుడునున్ = విశ్వావసుడు; పరావసుడున్ = పరావసుడు; ఇంపు = సొంపు; ఎనయన్ = పొందికగా; పాడిరి = పాటలుపాడిరి; అమర = దేవతా; అంగనా = స్త్రీ; జనులు = జనములు; ఆడిరి = నాట్యములాడిరి; **దేవతాదుందుభులును** - దేవతా = దేవ; దుందుభులును = భేరీలు;

మ్రోసెదురములోన - మ్రోసెన్ = మోగినవి; దురము = యుద్ధము; లోనన్ = లో; వాయు = వాయుదేవుడు; వహ్ని = అగ్నిదేవుడు; కృతాంత = యమధర్మరాజు; వరుణాదులునుబ్రతిద్వంద్వుల - వరుణ = వరుణదేవుడు; ఆదులున్ = మొదలగువారు; ప్రతిద్వంద్వులన్ = తమతోతలపడినవారిని; గెల్చిరుద్దండవృత్తినల్ప - గెల్చిరి = జయించిరి; ఉద్దండ = అతిశయించిన; వృత్తిన్ = విధముగ; అల్ప = చిన్న.

8-380.1-తే.| మృగముల - మృగములన్ = జంతువులను; సింహంబులట్ల - సింహంబులు = సింహములు; అట్ల = వలె; తోలిరమరవర్యులు - తోలిరి = పారదోలిరి; అమర = దేవతా; వర్యులు = శ్రేష్ఠులు; దనుజులనదటువాయనజుఁడు - దనుజులన్ = రాక్షసులను; అదటు = అహంకారమును; వాయన్ = అణచివేయగా; అజుడు = బ్రహ్మదేవుడు; పుత్తేర = పంపించగా; నారదుఁడరుగుఁదెంచె - నారదుడు = నారదుడు; అరుగుదెంచి = వచ్చి; దైత్యహరణంబు - దైత్య = రాక్షసుల; హరణంబున్ = సంహారమును; వారింప - వారింపన్ = ఆపుటకు; ధరణినాథ - ధరణీనాథ = రాజ.

8-381-వ.| వచ్చి = వచ్చి; సురలకునారదుండిట్లనియె - సురల్ = దేవతల; కున్ = కు; నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-382-శా.| సిద్ధించెన్ - సిద్ధించెన్ = సమకూరినది; సురలార = దేవతలు; మీకమృతమున్ - మీ = మీ; కున్ = కు; అమృతమున్ = అమృతము; శ్రీనాథసంప్రాప్తులై - శ్రీనాథ = నారయణుని; సంప్రాప్తులు = ఆశ్రయముదొరికినవారు; ఐ = అయ్యి; వృద్ధింబొందితిరెల్లవారలును - వృద్ధిన్ = అభివృద్ధిని; పొందితిరి = పొందిరి; ఎల్లవారలను = మీరు అందరు ; విద్వేషుల్ = శత్రువులు; మృతింబొందిరీ - మృతిన్ = మరణమును; పొందిరి = పొందిరి; ఈ = ఈ; యుద్ధంబేటికినింకఁజాలుఁబనిలేదోహో - యుద్ధంబున్ = పోరు; ఏటికిన్ = ఎందులకు; ఇంకన్ = ఇంక; చాలును = చాలించండి; పని = అవసరము; లేదు = లేదు; ఓహో = భళీ; పురేయంచు - పురే = బాగు; అంచున్ = అనుచు; సంబద్ధాలాపములాడి - సంబద్ధ = తగిన; ఆలాపములు = మాటలు; ఆడి = పలికి; మాన్చె - మాన్చెన్ = మానిపించెను; సురలంబాండవ్యవంశాగ్రణీ - సురలన్ = దేవతలను; పాండవ్యవంశాగ్రణీ = పరీక్షిన్నరేంద్రుడ.

8-383-వ.| ఇట్లు = ఈ విధముగ ; నారదవచననియుక్తులై - నారద = నారదుని; వచన = మాటలచే; నియుక్తులు = నియమింపబడినవారు; ఐ = అయ్యి; రాక్షసులతోడ - రాక్షసుల = రాక్షసుల; తోడ = తోటి; సంగ్రామంబు - సంగ్రామంబున్ = యుద్ధమును; చాలించి = ఆపివేసి; సకలదేవ - సకల = సమస్తమైన; దేవ = దేవతా; ముఖ్యులును ద్రివిష్టపంబునకుం జనిరి - ముఖ్యులునున్ = ప్రముఖులు; త్రివిష్టపంబున్ = స్వర్గమున; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; హతశేషులైన - హత = మరణించగా; శేషులు = మిగిలినవారు; ఐన = అయిన; దైత్యదానవులు - దైత్య = రాక్షసులు; దానవులు = రాక్షసులు; విషణ్ణుండైన - విషణ్ణుండు = విషాదముపొందినవాడు; ఐన = అయిన; బలిందోడ్కొని - బలిన్ = బలిని; తోడ్కొని = కూడతీసుకెళ్ళి; పశ్చిమశిఖిశిఖరంబుఁజేరిరి - పశ్చిమ = పడమటి; శిఖి = పర్వతపు; శిఖరంబున్ = శిఖరమునకు; చేరిరి

= చేరుకొంటిరి; **విధ్వంసమానకంధరులై** - విధ్వంసమాన = తెగిపోయిన; కంధరులు = కంఠములుగలవారు; ఐ = అయ్యి; **వినష్టదేహులగు** - వినష్టదేహులు = మరణించినవారు; అగు = అయిన; **యామినీచరులనెల్లను** - యామినీచరులన్ = రాక్షసులను; ఎల్లను = అందరును; శుక్రుండు = శుక్రుడు; **మృతసంజీవని** - మృత = మరణించినవారిని; సంజీవని = చక్కగాజీవింపజేయునది; **యైన** - ఐన = అయిన; తన = తన; **విద్యపెంపునంజేసి** - విద్య = విద్య యొక్క; పెంపునన్ = గొప్పదనము; చేసి = చేత; **బ్రతికించె** - బ్రతికించెన్ = జీవింపజేసెను; బలియును = బలి కూడ; **భార్గవానుగ్రహంబున** - భార్గవ = శుక్రుని; అనుగ్రహంబునన్ = దయవలన; **విగతశరీరవేదనుండై** - విగత = పోయినట్టి; శరీర = దేహ; వేదనుండు = బాధలుగలవాడు; ఐ = అయ్యి; **పరాజితుండయ్యును** - పరాజితుండు = ఓటమిపాలైనను; **లోకతత్త్వవిచక్షణుండగుటంజేసి** - లోక = సృష్టి; తత్త్వ = తత్త్వపు; విచక్షణుండు = జ్ఞానముగలవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; దుఃఖింపక = శోకింపకుండ; **యుండెనని** - ఉండెను = ఉండెను; అని = అని; చెప్పి = పలికి; **రాజునకు** - రాజున్ = రాజున; కున్ = కు; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-384-సీ.| **కైలాసగిరిమీఁద** - కైలాసగిరి = కైలాసపర్వతము; మీద = పైన; **ఖండేందుభూషణుం డొకనాఁడు గొలువుననున్న వేళనంగన** - ఖండేందుభూషణుండు = శంకరుడు; ఒక = ఒక (1); నాడు = దినమున; కొలువునన్ = సభతీరి; ఉన్న = ఉన్నట్టి; వేళన్ = సమయమునందు; అంగన = స్త్రీ; **యై** - ఐ = అయ్యి; **విష్ణుఁడసురుల** - విష్ణుడు = విష్ణుమూర్తి; అసురులన్ = రాక్షసులను; వంచించి = మాయజేసి; **సురలకునమృతంబు** - సురల్ = దేవతల; కున్ = కు; అమృతంబున్ = అమృతమును; సూఱలిడుట = పంచిపెట్టుట; విని = విని; **దేవియునుదాను** - దేవియును = భార్య; తాను = తను; **వృషభేంద్రగమనుఁడై** - వృషభేంద్ర = శ్రేష్ఠమైన వృషభముపై; గమనుడు = వెళ్ళువాడు; ఐ = అయ్యి; **కడువేడ్క** - కడు = మిక్కిలి; వేడ్కన్ = ఉత్సుకతో; **భూతసంఘములుగొలువ** - భూత = ప్రమథ; సంగములున్ = గణములు; కొలువన్ = కొలుచుచుండగ; **మధుసూదనుండున్న** - మధుసూదనుండు = నారాయణుడు; ఉన్న = ఉన్నట్టి; **మందిరంబునకేగి** - మందిరమున్ = నివాసమున; కిన్ = కి; ఏగి = వెళ్ళి; **పురుషోత్తమునిచేతఁబూజపడసి** - పురుషోత్తముని = విష్ణుమూర్తి; చేతన్ = వలన; పూజ = అర్చనలు; పడి = పొంది.

8-384.1-తే.| **తానుఁగూర్చుండి** - తానున్ = తనుకూడ; కూర్చుండి = కూర్చొని; **పూజించె** - పూజించెన్ = అర్చించెను; **దనుజవైరిఁగుశలమే** - దనుజవైరిన్ = విష్ణుమూర్తిని; కుశలమే = క్షేమమేకదా; మీకు = మీకు; **మాకునుఁగుశలమనుచు** - మాకునున్ = మాకుకూడ; కుశలము = క్షేమమే; అనుచున్ = అనుచు; **మధురభాషల** - మధుర = తీయని; భాషలన్ = మాటలతో; **హరిమీఁద** - హరి = విష్ణుమూర్తి; మీద = ఎడల; **మైత్రినెఱపి** - మైత్రి = స్నేహము; నెఱపి = చూపి; **హరుఁడు** - హరుడు = శంకరుడు; **పద్మాక్షుఁజూచి** - పద్మాక్షున్ = హరిని; చూచి = చూసి; **యిట్లనియెఁబ్రీతి** - ఇట్లు = ఇలా; అనియెన్ = పలికెను; ప్రీతిన్ = స్నేహముతో.

8-385-సీ.| దేవ = విష్ణుమూర్తి; జగన్మయ = విష్ణుమూర్తి; దేవేశ = విష్ణుమూర్తి; జగదీశ = విష్ణుమూర్తి; కాలజగద్వ్యాపకస్వరూప = విష్ణుమూర్తి; **యఖిలభావములకునాత్మయు** - అఖిల = సమస్తమైన; భావముల్ = భావింగల వస్తువులు; కున్ = కు; ఆత్మయున్ = అంతర్వాపివి; **హేతువునైన** - హేతువున్ = కారణభూతుడవు; ఐన = అయిన; **యాశ్వరుఁడవాద్యంతములకు** - ఈశ్వరుడవు = భగవంతుడవు; ఆది = మొదలు; అంతముల్ = తుదిల; కున్ = కు; **మధ్యంబు** - మధ్యంబున్ = మధ్యభాగమున; బహియును = వెలుపల; మఱి = ఇంకను; **లోపలయు** - లోపలయున్ = లోపల యనునవి ; లేక = లేకుండగ; **పూర్ణమై** - పూర్ణము = అంతయుతానైనవాడవు; ఐ = అయ్యి; **యమృతమై** - అమృతము = నాశములేనివాడవు; ఐ = అయ్యి; **భూరిసత్యమానంద** - భూరి = అత్యధికమైన; సత్యము = సత్యస్వరూపము; ఆనంద = ఆనందస్వరూపము; **చిన్మాత్రమవికారమాద్యమనన్యమశోకంబునగుణమఖిల** - చిన్మాత్రము = చిద్రూపుడవు; అవికారము = మార్పులేనివాడవు; ఆద్యమున్ = మూలవస్తువవు; అనన్యమున్ = సాటిలేనివాడవు; అగుణము = గుణాతీతుడవు; అఖిల = సమస్తమైన;

8-385.1-తే.| **సంభవస్థితిలయములదంభకంబునైన** - సంభవ = సృష్టి; స్థితి = స్థితి; లయముల = లయములనెడి; దంభకంబున్ = మాయకుకారణమవు; ఐన = అయిన; **బ్రహ్మంబు** - బ్రహ్మంబున్ = పరబ్రహ్మమవు; నీవ = నీవే; నీ = నీ యొక్క; **యంఘ్రియుగమునుభయ** - అంఘిరి = పాదముల; యుగమున్ = జంటను; ఉభయ = పర అపరములురెంటి; **సంగవిస్పృష్టులై** - సంగ = తగులములను; విస్పృష్టులు = విడిచినవారు; ఐ = అయ్యి; **యున్నమునులుగోరి** - ఉన్న = ఉన్నట్టి; మునులు = మునులు; కోరి = యత్నించి; **కైవల్యకాములై** - కైవల్య = మోక్షమును; కాములు = కోరువారు; ఐ = అయ్యి; **కొల్తురెపుడు** - కొల్తురు = సేవించెదరు; ఎపుడుని = ఎల్లప్పుడు.

8-386-సీ.| భావించి = అనుకొని; కొందఱు = కొంతమంది; **బ్రహ్మంబు** - బ్రహ్మంబున్ = పరబ్రహ్మమవు; **నీవని** - నీవు = నీవే; అని = అని; తలపోసి = అనుకొని; కొందఱు = కొంతమంది; **ధర్మమనియుఁజర్చించి** - ధర్మము = ధర్మస్వరూపమవు; అనియున్ = అని; చర్చించి = అనుకొని; కొందఱు = కొంతమంది; **సదసదీశ్వరుఁడని** - సత్ = సద్రూప; అసత్ = అసద్రూప; ఈశ్వరుండు = ప్రభువవు; అని = అని; **సరవిఁగొందఱు** - సరవిన్ = క్రమముగా; కొందఱు = కొంతమంది; **శక్తిసహితుఁడనియుఁజింతించి** - శక్తి = శక్తితో; సహితుడు = కూడినవాడవు; అనియున్ = అని; చింతించి = అనుకొని; కొందఱు = కొంతమంది; **చిరతరుండవ్యయుఁడాత్మతంత్రుఁడు** - చిరతరుండు = శాశ్వతుడు; అవ్యయుడు = నాశరహితుడు; ఆత్మతంత్రుడు = సర్వస్వతంత్రుడు; **పరుండధికుఁడనియుదొడరి** - పరుండు = సర్వాతీతమైనవాడు; అధికుడు = గొప్పవాడవు; అనియున్ = అని; తొడరి = అతిశయించి; **యూహింతురు** - ఊహింతురు = అనుకొనెదరు; **తుదినద్వయద్వయ** - తుదిన్ = చివరకు; అద్వయ = అద్వితీయమైన; ద్వయ = సర్వాతీతమైన; **సదసద్విశిష్టసంశ్రయుఁడవీవు** - సత్ = సత్తు; అసత్ = అసత్తుల; విశిష్ట = శ్రేష్ఠమైన; సంశ్రయుడవు = నిలయమైనవాడవు; ఈవు = నీవు.

8-386.1-తే.| **తలఁపనొక్కింత** - తలపన్ = తరచిచూసిన; ఒక్కింత = కొంచమైన; **వస్తుభేదంబుఁగలదె** - వస్తు = వాస్తవమైన; భేదంబున్ = భేదము; కలదె = ఉన్నదా లేదు; **కంకణాదులుబసిఁడి** - కంకణ = కంకణములు; ఆదులు = మొదలగునవి; పసిడిన్ = బంగారము; **యొక్కటియ** - ఒక్కటియన్ = ఒక్కటే; కాదె = కదా; కడలు = అలలు; **పెక్కైన** - పెక్కు = అనేకము; ఐనన్ = అయియున్నను; వార్ధి = సముద్రము; **యొక్కటియ** - ఒక్కటియ = ఒక్కటే; కాదె = కదా; **భేదమందును** - భేదము = భేదము; అందును = లోకూడ; **నిను** - నినున్ = నిన్ను; **వికల్పింప** - వికల్పింపన్ = భ్రాంతి; వలదు = వద్దు.

8-387-సీ.| **యద్విలాసము** - యత్ = నీ యొక్క ; విలాసమున్ = లీలలను; **మరీచ్యాదులెఱుంగరు** - మరీచి = మరీచిమహర్షి; ఆదులు = మున్నగువారు; ఎఱుంగరు = తెలియలేరు; **నిత్యుఁడవై** - నిత్యుడవు = శాశ్వతుడవు; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **నేనునెఱుఁగ** - నేనున్ = నేనుకూడ; ఎఱుగన్ = తెలియలేను; **యన్మాయనంధులై** - యత్ = నీయొక్క; మాయన్ = మాయవలన; అంధులు = గుడ్డివారు; ఐ = అయ్యి; **యమరాసురాదులు** - అమర = దేవతలు; అసుర = రాక్షసులు; ఆదులు = మొదలగువారు; **వనరెదరఁట** - వనరెదరు = కష్టపడెదరు; అటన్ = అట; **యున్న** - ఉన్న = ఇతరమైన; **వారలెంత** - వారలు = వారనగా; ఎంత = ఎంత; **యే** - ఏ = ఎట్టి; **రూపమునఁబొందకేపారుదువు** - రూపమున్ = ఆకృతిని; పొందకన్ = స్వీకరించకనే; ఏపారుదువు = అతిశయించెదవు; **నీవు** - నీవున్ = నీవు; **రూపివై** - రూపివి = ఆకృతిదాల్చినవాడవు; ఐ = అయ్యి; **సకలంబు** - సకలంబున్ = సర్వమును; **రూపుచేయ** - రూపుచేయన్ = సృష్టించ; **రక్షింపఁజెఱుపఁగారణమైన** - రక్షింపన్ = కాపాడుటకు; చెఱపన్ = నశింపజేయుటకు; కారణము = కారణభూతము; ఐన = అయిన; **సచరాచరాఖ్యమై** - సచరాచరాఖ్యము = జగత్తనబడువాడవు; ఐ = అయ్యి; **విలసిల్లుదంబరమునననిలుఁడేరీతి** - విలసిల్లుదు = ప్రకాశించెదవు; అంబరమునన్ = ఆకాశమునందు; అనిలుడు = వాయువు; ఏ = ఎట్టి; రీతిన్ = విధముగ.

8-387.1-తే.| **విహరించునట్ల** - విహరించున్ = విహరించునో; అట్ల = ఆ విధముగ; **నీవుగలసి** - నీవు = నీవు; కలసి = కూడి; వర్తింతు = వర్తించెదవు; **సర్వాత్మకత్వమొప్ప** - సర్వ = సర్వమునందు; ఆత్మకత్వము = తానైయుండుట; ఒప్పన్ = ఒప్పునట్లుగ; **జగములకునెల్ల** - జగముల్ = లోకముల; కున్ = కు; ఎల్లన్ = అన్నిటియందు; **బంధమోక్షములు** - బంధ = ఘటితము; మోక్షంబులన్ = వికలములు; నీవ = నీవే; నీవ = నీవే; **సర్వంబుఁదలపోయ** - సర్వంబున్ = సమస్తమును; తలపోయ = తరచిచూసిన; నీరజాక్ష = హరి.

8-388-మ.| ఘనతన్ = గొప్పతనమును; నీ = నీ యొక్క ; **మగపోఁడుముల్** - మగ = పురుష రూపు; పోడుముల్ = చక్కదనములు; **పలుమఱుంగన్నారఁగన్నారమే** - పలు = అనేక; మఱున్ = సార్లు; కన్నారము = చూసితిమి; కన్నారన్ = కంటినిండుగా; మే = మేము; **నినువిన్నారము** - నినున్ = నీగురించి; విన్నారము = వినియున్నాము; **చూడమెన్నఁడును** - చూడము = చూడలేదు; ఎన్నడునున్ = ఎప్పుడుకూడ; మున్ = ఇంతకుపూర్వము;

నీయాఁడుఁజందంబు - నీ = నీ యొక్క; ఆడు = ఆడురూపపు; చందంబున్ = చక్కదనములను; మోహినివై - మోహినివి = జగన్మోహినీరూపివి; ఐ = అయ్యి; దైత్యులఁగన్నుఁ్రామి - దైత్యుల = రాక్షసుల; కన్నున్ = కళ్ళు; ప్రామి = కప్పి; యమృతంబింద్రాది - అమృతంబున్ = అమృతమును; ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మున్నగు; దేవాళికిచ్చిన - దేవ = దేవతా; అళి = సమూహమున; కున్ = కు; ఇచ్చిన = సమకూర్చినట్టి; నీ = నీ యొక్క; రూపముంజూపుమా - రూపమున్ = స్వరూపమును; చూపుమా = చూపెట్టుము; కుతుకముంజిత్తంబునంబుట్టెడిన్ - కుతుకమున్ = కుతూహలము; చిత్తంబునన్ = మనసునందు; పుట్టెడిన్ = కలుగుచున్నది.

8-389-క.| మగవాఁడవై - మగవాడవు = పురుష రూపుడవు ; ఐ = అయ్యి; జగంబులఁదగిలిచి - జగంబులన్ = లోకమును; తగిలిచి = తగులములుకలిగించి; చిక్కులనుబెట్టుదంటకు - చిక్కులను = ఇబ్బందులను; పెట్టుదు = పెట్టెదవు; అంట = అంతటివాడి; కున్ = కి; నీకున్ - నీ = నీ; కున్ = కు; మగువతనంబున - మగువ = స్త్రీ; తనంబునన్ = ఆకృతితో; జగములఁదగులముబొందింపనెంతదడవు - జగములన్ = లోకములను; తగులమున్ = మోహమునందు; పొందింపన్ = చెందించుటకు; ఎంత = ఏమి; తడవు = తడబాటు; ముకుందా = హరి.

8-390-వ.| అని = అని; పలుకుచున్న = అడుగుతున్న ; శూలపాణిచేనపేక్షితుండై - శూలపాణి = శంకరుని; చేన్ = వలన; అపేక్షితుండు = కోరబడినవాడు; ఐ = అయ్యి; విష్ణుండు = విష్ణుమూర్తి; భావగంభీరంబగు - భావగంభీరంబు = భావగర్భం, రహస్యార్థం; అగు = కాన్; నవ్వునివ్వటిల్లనవ్వామదేవునకిట్లనియె - నవ్వు = నవ్వు; నివ్వటిల్లన్ = అతిశయించగా; ఆ = ఆ; వామదేవున్ = శంకరున; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-391-శా.| శ్రీకంఠా = శంకరా; నిను - నినున్ = నిన్ను; నీవ = నీవే; యేమఱకుమీ - ఏమఱకుమీ = పరాకుచెందనీకుము; చిత్తంబు - చిత్తంబున్ = మనసును; రంజించెదన్ = సంతోషింపజేసెదను; నాకద్వేషుల - నాకద్వేషులన్ = రాక్షసులను; డాఁగురించుటకునై - డాగురించుట = మోహింపజేయుట; కున్ = కోసము; ఐ = అయ్యి; నాఁడేనుగైకొన్న - నాడున్ = ఆ దినమున ; ఏను = నేను; కైకొన్న = స్వీకరించినట్టి; కాంతాకారంబు - కాంత = స్త్రీ; ఆకారంబున్ = ఆకృతిని; జగద్విమోహనము - జగత్ = లోకమునందు; విమోహనంబున్ = మిక్కిలి మోహింపజేయునది; నీకై - నీ = నీ; కై = కోసము; చూచెదేఁజూపెదంగైకోనర్థములండ్రు - చూచెదు = చూస్తానుఅనిన; ఏని = ఎడల; చూపెదన్ = చూపించెదను; కైకోన్ = అంగీకరించుటకు; అర్థములు = తగినవి; అండ్రు = అనెదరు; కాముకులు - కాముకుల్ = కోరికలుగలవారు; సంకల్పప్రభావంబులన్ - సంకల్ప = సంకల్పము యొక్క; ప్రభావంబులన్ = ప్రభావములను.

8-392-వ.| అని = అని; పలికి = చెప్పి; కమలలోచనుండంతర్హితుండయ్యె - కమలలోచనుండు = విష్ణుమూర్తి; అంతర్హితుండు = మాయమైనవాడు; అయ్యెన్ = అయ్యను; అయ్యుమాసహితుండైన - ఆ = ఆ; ఉమా = పార్వతీదేవి; సహితుండున్ = కూడియున్నవాడు; ఐన = అయిన; భవుండు = శంకరుడు; విష్ణుఁడెటుపోయెనో - విష్ణుడు = విష్ణుమూర్తి;

ఎటు = ఎక్కడకు; పోయెనే = వెళ్ళెనో; **యెందుఁజొచ్చెనో** - ఎందున్ = దేనిలో; చొచ్చెనో = ప్రవేశించెనో; **యని** - అని = అని; **దశదిశలంగలయనవలోకించుచుండందన** - దశదిశలన్ = పదివైపులను; కలయ = కలయ; అవలోకించుచుండన్ = చూచుచుండగా; తన = తనకు; **పురోభాగంబున** - పురోభాగంబునన్ = ఎదుట.

8-393-సీ.| ఒక = ఒక; **యెలదోటఁలోనొక** - ఎలదోట = ఉద్యానవనము; లోన్ = అందు; ఒక = ఒక; **వీథినొక** - వీథిన్ = చెట్లవరుస; ఒక = ఒక; **నీడఁగుచకుంభములమీఁదఁ** - నీడన్ = చెట్టునీడయందు; కుచ = స్తనములనెడి; కుంభముల = కుండల; మీదన్ = పైన; **కొంగుఁదలఁగఁగబరికాబంధంబుఁగంపింప** - కొంగున్ = పైట; తలగన్ = తొలగిపోగా; కబరికాబంధంబున్ = జుట్టుముడి; కంపింపన్ = చలించుచుండగ; **నుదుటిపైఁజికుర** - నుదురు = ఫాలభాగము; పైన్ = మీద; చికుర = ముంగురుల; **జాలంబులుజిక్కుపడఁగననుమానమై** - జాలంబులున్ = సమూహములు; చిక్కుపడగన్ = ముసురుకొనుచుండగ; అనుమానము = ఉందాయనిసందేహము; ఐ = కలిగెడిదై; **మధ్యమల్లాడఁజెక్కులఁగర్ణకుండలకాంతి** - మధ్యము = నడుము; అల్లాడన్ = కదులాడుతుండగా; చెక్కులన్ = చెక్కిళ్ళపై; కర్ణకుండల = చెవికుండలముల; కాంతి = ప్రకాశము; **గంతులిడఁగనారోహ** - గంతులు = చిందులు; ఇడగన్ = వేయుచుండగ; ఆరోహ = స్త్రీలపిరుదుల; **భరముననడుగులుఁదడఁబడ** - భరమునన్ = బరువువలన; అడుగులు = పాదాలు; తడబడన్ = తడబడుచుండగ; **దృగ్దీప్తిసంఘంబు** - దృక్ = చూపుల; దీప్తి = కాంతుల; సంఘంబున్ = సమూహములు; **దిశలఁగప్ప** - దిశలన్ = సర్వదిశలను; కప్పన్ = పరచుకొనగా.

8-393.1-తే.| **వామకరమున** - వామ = ఎడమ; కరమునన్ = చేతితో; జాఱిన = జారిపోయిన; **వలువఁబట్టి** - వలువన్ = బట్టను; పట్టి = పట్టుకొని; **కనకనూపురయుగళంబు** - కనక = బంగారు; నూపుర = కాలియందెలు; యుగళంబున్ = రెండును (2); **గల్లనంగఁగంకణంబుల** - గల్లు = గలగలమని; అనగన్ = అనుచుండ; కంకణంబులన్ = బంగారపుగాజుల; **ఝణఝణత్కారమెసఁగ** - ఝణఝణత్ = ఝణ ఝణ ; కారము = అనెడి శబ్దములు ; ఎసగన్ = అతిశయించగా; **బంతిచేనాడు** - బంతి = బంతి; చేన్ = తోటి; ఆడు = ఆడెడి; **ప్రాయంపుటింతిఁగనియె** - ప్రాయంపు = మంచివయసులోనున్న; ఇంతిన్ = స్త్రీని; కనియె = చూచెను.

8-394-వ.| కని = చూసి; మున్ను = ఇంతకుముందే; **మగువ** - మగువన్ = స్త్రీని; మరగి = అలవాటుపడి; **సగమయిన** - సగము = సగము; అయిన = ఐనట్టి; **మగవాఁడమ్మగువ** - మగవాడు = పురుషుడు; ఆ = ఆ; మగువన్ = స్త్రీ యొక్క; **వయోరూపగుణ** - వయస్ = ప్రాయము; రూప = అందము; గుణ = సుగుణములు; **విలాసంబులుదన్నునూరింపంగనుఱెప్ప** - విలాసంబులున్ = వయ్యారములు; తన్ను = తనను; ఊరింపన్ = ఆకర్షించుచుండగ; కనుఱెప్పన్ = కంటిమీదిరెప్ప; **ప్రేయక** - ప్రేయకన్ = ఆర్పకుండగ; తప్పక = విడువకుండ; చూచి = చూసి; **మెత్తనయిన** - మెత్తను = మెత్తబడినది; అయిన = ఐనట్టి; చిత్తంబున = మనసునందు.

8-395-శా.| ఈ = ఈ; **కాంతాజనరత్నమెవ్వరిదొకో** - కాంతా = స్త్రీ; జన = జనములలో; రత్నము = శ్రేష్ఠురాలు; ఎవ్వరిదోకో = ఎవరికిచెందినదోకదా; **యీ** - ఈ = ఇట్టి; **యాడురూపంబు** - ఆడు = స్త్రీ; రూపంబున్ = అందమును; **మున్నేకల్పంబుల** - మున్ను = ఇంతకుముందే; ఏ = ఏ; కల్పంబులన్ = కల్పముల; **యందుఁగానమజుఁడీ** - అందున్ = లోను; కానము = చూడలేదు; అజుడు = బ్రహ్మదేవుడు; ఈ = ఈ; **యింతిన్** - ఇంతిన్ = స్త్రీని; **సృజింపంగఁదా** - సృజింపంగన్ = సృష్టించుటకు; తాన్ = తాను; **లేకుంటెల్ల** - లేకుంటన్ = చేయలేదనుట; ఎల్లన్ = పూర్తిగా; **నిజంబు** - నిజంబున్ = సత్యము; **వల్లభతనీ** - వల్లభతన్ = ప్రీతితో; ఈ = ఈ; **లీలావతింజేరఁగానే** - లీలావతిన్ = శృంగారవతిని; చేరంగాన్ = దరిచేరుటకు; ఏ = ఏ; **కాంతుండుఁగలండొ** - కాంతుండు = చక్కనివాడు; కలండొ = ఉన్నాడోకదా; **క్రీడలకు** - క్రీడల = లీలావిహారముల; కున్ = కోసము; **నాకీ** - నా = నా; కున్ = కు; ఈ = ఈ; **యింతి** - ఇంతిన్ = స్త్రీ; **సిద్ధించునే** - సిద్ధించునే = దొరుకుతుందా.

8-396-వ.| అని = అని; **మఱియుంజెఱకువిలుతుని** - మఱియున్ = ఇంకను; చెఱకువిలుతుని = మన్మథుని; **మెఱవడిఁదరపిన** - మెఱవడిన్ = ఉద్రేకముతో; తరపిన = హరించిన; **నెఱబిరుదువెఱంగుపడందెఱవదుఱిమికొనిన** - నెఱ = నిండు; బిఱుదు = నిబ్బరము; వెఱగుపడన్ = నీరైపోగా; తెఱవ = స్త్రీ; తుఱిమికొనిని = ముడుచుకొన్నట్టి; **తుఱుముబిగిముడి** - తుఱుము = కొప్పుగ; బిగి = బిగించిన; ముడి = ముడి; వదలి = విడిపోయి; కదలి = జారిపోయి; భుజముల = భుజములపైన; **మెడలనొడలనదరి** - మెడలన్ = మెడపైన; ఒడలన్ = దేహముపైన; అదరి = పడి; చెదరిన = చెదిరిపోయిన; కురులు = శిరోజములు; నొసలి = నుదుటి; మృగమద = కస్తూరి; **తిలకంపుటసలు** - తిలకంపు = తిలకము; టసలు = బొట్టు; **మసల** - మసలన్ = కరిగిపోవ; **విసవిస** - విసవిసన్ = ప్రసరించిన; **నగుమొగముమెఱుంగులు** - నగు = నవ్వు; మొగము = మొహము యొక్క ; మెఱుంగులు = మెరుపులు; **దశదిశలంబసలుకొలుపఁజిఱునగవు** - దశదిశలన్ = పదిదిక్కులను; పసలుకొలుపన్ = ముసురుకొనగ; చిఱునగవు = చిరునవ్వు; **మెఱయ** - మెఱయన్ = మెరుస్తుండగ; **నునుఁజెమటందడంబడి** - నునున్ = లేత; చెమటన్ = చెమటతో; తడబడి = తొట్రుపడి; **పులకరములుగులకరములుగొన** - పులకరములు = గగుర్పాటులు; కులరకములుగొన = గుంపుగూడగ; **హృదయానందకందంబగు** - హృదయ = మనసునకు; ఆనంద = సంతోషము; కందంబు = కలిగించునది; అగు = అయిన; **కందుకంబుగరారవిందంబునందమర్చి** - కందుకంబున్ = బంతిని; కర = చేతులు యనెడి ; అరవిందంబునన్ = పద్మము; అందున్ = లో; అమర్చి = అందుకొని; **యక్కునంజేర్చి** - అక్కునన్ = ఎదకు; చేర్చి = హత్తుకొని; చెక్కున = చెక్కిళ్ళపై; హత్తించి = చేర్చుకొని; **చుబుకంబు** - చుబుకంబున్ = గడ్డమును; మోపి = ఆన్చి; **చూచుకంబులంగదియించి** - చూచుకంబులన్ = చనుమొనలపై; కదియించి = ఆనించికొని; **నఖంబుల** - నఖంబులన్ = గోర్లతో; **మీటుచు** - మీటుచున్ = ఆడించుచు; **మెల్లమెల్లనగెల్లాడు** - మెల్లమెల్లన = అతిమెల్లగా; కెల్లాడు = కదలెడు; **కరకమలంబులంగనకమణివలయంబులు** - కర = చేతులు యనెడి ; కమలంబులన్ = పద్మములచేత; కనక = బంగారపు; మణివలయములు = రత్నాలగాజులు; ఝుణఝుణ = ఝుణ ఝుణ ; **యనంగుచకలశంబులొండొంటి నొరయనెడమఁగుడిందడంబడఁగ్రమ్మననెగురఁజిమ్ముచునెగురఁజిమ్మి** - అనన్ = అనుచుండ; కుచ = స్తనములు యనెడి;

కలశంబులు = కుంభములు; ఒండొంటి = ఒకదానినొకటి; ఒరయన్ = ఒరుసుకొనుచుండగ; ఎడమ = ఎడమపక్క; కుడిన్ = కుడుపక్కలకు; తడంబడన్ = తుళ్ళిపడునట్లుగ; క్రమ్మనన్ = క్రమముగా; ఎగురన్ = ఎగుర; చిమ్ముచున్ = వేయుచు; ఇగురన్ = ఎగుర; చిమ్మి = వేసి; **తనకుఁదానె** - తన = తన; కున్ = కు; తానె = తానే; కొన్ని = కొన్ని; చిన్న = చిన్నిచిన్ని; **పన్నిదంబులు** - పన్నిదంబులున్ = పందెములను; చేసికొని = పెట్టుకొని; **బడుగునడుము** - బడుగు = సన్నని; నడుము = నడుము; **బెడఁకి** - బెడకి = విలసించి; వడవడ = వడవడ యని ; **వడంకనఱితిసరులుఁగలయంబడఁదిరుగుచు** - వడంకన్ = వణకునట్లుగ; అఱితి = కంఠ; సరులు = హారములు; కలయన్ = చిక్కు; పడన్ = పడునట్లుగ; తిరుగుచున్ = తిరుగాడుచు; **తిరుఁగునెడఁబెనఁకువలుగొనఁజెవుల** - తిరుగున్ = తిరిగెడి; ఎడన్ = సమయమునందు; పెనకువలుగొనన్ = మెలికలుతిరుగుచుండగ; చెవుల = కర్ణ; తొడవుల = ఆభరణముల; రుచులు = కాంతులు; గటముల = చెక్కిళ్ళపై; నటనములు = చిందులు; **సలుపఁబవిరితిరిగి** - సలుపన్ = ఆడగా; బవిరి = గుండ్రముగా; తిరిగి = తిరుగుచు; **యొడియుచునొడిచి** - ఒడియుచున్ = పట్టుకొనుచు; ఒడిచి = పట్టుకొని; కెలంకులన్ = పక్కలకు; **జడియుచు** - జడియుచున్ = కదులుచు; జడిసి = కదిలి; జడనుపడక = ఆగక; వలువ = పైబట్ట; నెలవు = స్థాన; వదలి = భ్రంశమై; **దిగంబడంగటిస్థలంబునఁగాంచీ** - దిగంబడన్ = జారిపోగా; కటిస్థలంబునన్ = మొలప్రాంతపు; కాంచీ = వడ్డాణపు; **కనకమణికింకిణులు** - కనక = బంగారు; మణి = రత్నాల; కింకిణులు = చిరుగంటలు; **మొరయఁజరణ** - మొరయన్ = మోగగా; చరణ = కాలి; కటకమ్ములు = అందెలు; **గల్లుగల్లుమనంగర** - గల్లుగల్లుమనగా = గల్లుగల్లుమనగా; కర = చేతుల; **కంకణమణిగణములు** - కంకణ = గాజుల; మణి = రత్నాల; గణములు = సమూహములు; **మెఱయ** - మెఱయన్ = మెరుస్తుండగా; మితితప్పిన = మితిమీరిన; **మోహాతిరేకంబుప్పొంగ** - మోహ = మోహముయొక్క; అతిరేకంబునన్ = అతిశయము; ఉప్పొంగన్ = విజృంభించగా; వెనుకొని = వెనువెంట; **యుఱుకి** - ఉఱికి = పరుగెట్టి; **పట్టుచుఁబట్టి** - పట్టుచున్ = పట్టుకొనుచు; పట్టి = పట్టుకొని; **పుడమింబడపైచి** - పుడమిన్ = నేలపై; పడపైచి = పడేసి; పాటు = పడిగెంతుటతో; వెంటన = వెనుకనే; **మింటికెగసి** - మింటి = ఆకాశమున; కున్ = కు; ఎగసి = ఎగిరి; గెంటక = విడువక; **కరంబునంగరంబుదిరంబయి** - కరంబునన్ = చేతిలో; కరంబు = చేయు; తిరంబయి = కలిపుంచి; పలు = అనేక; **మఱునెగయనడుచుచునెగయునెడందిగంబడుతఱిని** - మఱున్ = సార్లు; ఎగయన్ = ఎగుర; నడచుచున్ = వేయుచు; ఎగయున్ = ఎగిరెడి; ఎడన్ = సమయమునందు; దిగంబడు = కిందకుబడెడి; తఱిన్ = సమయమునందు; నీలంపు = నల్లని; **మెఱుంగు** - మెఱుంగు = మెరుస్తున్న; **నిగ్గునోగ** - నిగ్గు = కాంతుల; నోగ = పొడవైన; పగ్గంబుల = తాళ్ళుగల; **వలలువైచి** - వలలు = వలలను; వైచి = వేసి; **రాఁదిగిచిన** - రాదిగిచిన = లాగుతున్న; **పగిది** - పగిదిన్ = విధముగా; వెనుకొనంగ = వెంటాడెడి; **విలోకనజాలంబులు** - విలోకన = చూపుల; జాలంబులు = వలలను; **నిగిడించుచు** - నిగిడించుచున్ = సారించుచు; **మగిడించుచుఁగర** - మగిడించుచు = తిప్పుచు; కర = చేతుల; **లాఘవంబుననొకటి** - లాఘవంబునన్ = నేర్పులతో; ఒకటి = ఒకటి (1); పది = పది (10); నూఱు = వంద (100); **వేయిచేసి** - వేయి = వెయ్యి (1,000); చేసి = లెక్కించుచు; నేర్పులు = నేర్పరితనములు; **వాటించుచునరుణచరణకమల** - వాటించుచున్ = వాటముగజూపుచు; అరుణ = ఎర్రని; చరణ = చేతులు యనెడి; కమల = పద్మముల; **రుచులనుదయశిఖరి** - రుచులను =

కాంతులతో; ఉదయ = తూర్పు; శిఖరి = కొండ; **శిఖరతరణికరణి** - శిఖర = కొనగల; తరణి = సూర్యబింబము; కరణి = వలె; **చేయుచు** - చేయుచున్ = స్ఫురింపజేయుచు; **ముఖచంద్ర** - ముఖ = మోము యనెడి ; చంద్ర = చంద్రుని; **చంద్రికలఁజంద్రమండలంబులుగావించుచునెడనెడనురోజదుర్గ** - చంద్రికలన్ = వెన్నెలలతో; చంద్ర = చంద్ర; మండలంబులున్ = బింబములను; కావించుచున్ = సృజించుచు; ఎడనెడన్ = అప్పుడప్పుడు; ఉరోజ = కుచముల; దుర్గ = మిట్టపల్లములనుండి; నిర్గత = జారిపోయిన; **చేలాంచలంబుజక్కనొత్తుచుంగపోలఫలకాలోల** - చేలాంచలంబు = పైటను; చక్కనొత్తుచున్ = సవరించుకొనుచు; కపోలఫలక = చెక్కిళ్ళపై; ఆలోల = చిందుతున్; **ఘర్మజలబిందు** - ఘర్మ = చెమట; జల = నీటి; బిందు = చుక్కల; **బృందంబుల** - బృందంబులన్ = సమూహములను; **నఖాంకురంబులనోసరించుచు** - నఖ = గోళ్ళ; అంకురంబులన్ = కొనలతో; ఓసరించుచు = తొలగించుచు; **అరుణాధరబింబఫల** - అరుణ = ఎఱ్ఱని; అధర = పెదవులు యనెడి; బింబ = దొండ; ఫల = పండ్లనెడి; **భ్రాంతసమాగత** - భ్రాంత = భ్రమతో; సమాగత = వచ్చిన; **రాజకీరంబులంజోపుచు** - రాజకీరంబులన్ = రామచిలుకలను; చోపుచున్ = తోలుచు; **ముఖసరోజపరిమళాసక్త** - ముఖ = మోము యనెడి; సరోజ = పద్మముల; పరిమళ = సువాసనలచే; ఆసక్త = ఆశగొన్న; **మత్తమధుపంబుల** - మత్త = మత్తెక్కిన; మదుపంబులన్ = తుమ్మెదలను; **నివారించుచు** - నివారించుచున్ = అదలించుచు; **మందగమనాభ్యాస** - మంద = మెల్లగా; గమన = నడచుటను; అభ్యాస = నేర్చుకొనెడి; **కుతూహలాయత్త** - కుతూహల = కుతూహలముతో; ఆయత్త = వచ్చిన; **మరాళయుగ్మంబులకుందలంగుచు** - మరాళ = రాయంచల; యుగ్మంబుల్ = జంటల (2); కున్ = కు; తలంగుచున్ = తప్పించుచు; **విలాసవీక్షణానందిత** - విలాస = సొగసైన; వీక్షణ = చూపులచేత; ఆనందిత = ముచ్చటపడిన; మయూర = నెమళ్ళ; **మిథునంబులకునెడగలుగుచుఁబొదఱింట్ల** - మిథునంబుల్ = జంటల (2); కున్ = కు; ఎడన్ = దూరముగ; కలుగుచున్ = అగుచు; పొదఱింట్లన్ = పొదరిళ్ళలో; **యూఅములకుంబోక** - ఈఅముల్ = జొంపముల; కున్ = కు; పోక = దరిచేరకుండ; **మలంగుచు** - మలంగుచున్ = తప్పుకొనుచు; **కరకిసలయాస్వాదకాముక** - కర = చేతులు యనెడి ; కిసలయ = చిగుళ్ళను; ఆస్వాద = తినుటకు; కాముక = మనసుపడెడి; కలకంఠ = కోయిలల; **దంపతులకు** - దంపతుల్ = జంటల (2); కున్ = కు; **దూరమగుచుదీఁగ** - దూరము = దూరముగ; అగుచున్ = జరుగుచు; తీగ = తీవల; **యుయ్యేలలనూగుఁచు** - ఉయ్యేలలన్ = ఉయ్యాలలపై; ఊగుచున్ = ఊగుతు; మాధవీ = పూలగురువింద; **మండపంబులెక్కుచుఁగుసుమరేణు** - మండపంబులన్ = గుబుర్లను; ఎక్కుచున్ = ఎక్కుతు; కుసుమ = పూల; రేణు = పుప్పొడిరేణువుల; పటలంబుల = సమూహములందు; **గుబ్బళ్ళుప్రాకుచు** - గుబ్బళ్ళు = గుట్టలపై; ప్రాకుచున్ = జరుగుచు; **మకరందస్యందబిందుబృందంబు నుత్తరించుచుఁగృతక** - మకరంద = పూతేనె; స్యందన = కారిన; బిందు = చుక్కల; బృందంబును = సమూహములను; ఉత్తరించుచు = దాటుతు; కృతక = క్రీడా; **శైలంబులనారోహించుచుఁబల్లవ** - శైలంబులన్ = పర్వతములను; ఆరోహించుచు = ఎక్కుతు; పల్లవ = చిగురుటాకుల; **పీఠంబులంబథిశ్రమంబు** - పీఠంబులన్ = ఆసనములపై; పథిశ్రమంబున్ = అలసటలను; **పుచ్చుచు** - పుచ్చుచున్ = తీర్చుకొనుచు; లతాసౌధ = పొదరిండ్ల; **భాగంబులఁబొడచూపుచునున్నత** - భాగంబులన్ = లోపల; పొడచూపుచు = కనబడుతు; ఉన్నత = ఎత్తైన; **కేతకీస్తంభంబులనొరగుచుఁబుష్పదళఖచిత** -

కేతకీ = మొగలి; స్తంభంబులన్ = బోదెలకు; ఒరగుచు = జార్లాపడుతు; పుష్ప = పూల; దళ = రేకల; ఖచిత = కూర్చిన; **వాతాయనంబులందొంగిచూచుచుఁగమల** - వాతాయనంబులన్ = కిటికీలలోకి; తొంగిచూచుచున్ = తొంగిచూస్తూ; కమల = తామర; **కాండపాలికలనాలంబించుచుఁజంపక** - కాండ = తూడులు; పాలికలన్ = చిన్నముక్కలను; ఆలంబించుచున్ = ఊదుతూ; చంపక = సంపెంగ; **గేహాళీమధ్యంబుల** - గేహాళీ = పొదల; మధ్యంబులన్ = లోపల; **నిలువంబడుచుఁగదళికాపత్ర** - నిలువంబడుచున్ = నిలబడుతు; కదళికా = అరటి; పత్ర = ఆకుల; **కవాటంబులనుద్ఘాటించుచుఁబరాగ** - కవాటంబులన్ = తలుపులను; ఉద్ఘాటించుచున్ = చింపుతూ; పరాగ = పుప్పొడిరేణువుల; నిర్మిత = చేసిన; సాలభంజికా = బొమ్మల; **నివహంబులనాదరించుచు** - నివహంబులన్ = సమూహములను; అదరించుచున్ = బుజ్జగించుచు; **మణికుట్టిమంబుల** - మణి = రత్నాల; కుట్టిమంబులన్ = తిన్నెలపై; **మురియుచుఁజంద్రకాంత** - మురియుచున్ = మురిసిపోతూ; చంద్రకాంత = చంద్రకాంతాశిలల; **వేదికలనొలయుచు** - వేదికలన్ = వేదికలపైకి; ఒలయుచున్ = చేరుతూ; **రత్నపంజర** - రత్న = రత్నములుపొదిగిన; పంజర = పంజరములలోని; **శారికానివహంబులకుంజదువులు** - శారికా = గోరువంకల; నివహంబుల్ = సమూహముల; కున్ = కు; చదువులు = మాటలు; **చెప్పుచుఁగోరిన** - చెప్పుచున్ = నేర్పుచు; కోరిన = ఇష్టము వచ్చిన; **క్రియంజూచుచు** - క్రియన్ = విధముగా; చూచుచున్ = చూస్తూ; చూచిన = చూసిన; **క్రియ** - క్రియన్ = విధముగా; **మెచ్చుచు** - మెచ్చుచున్ = మెచ్చుకొనుచు; మెచ్చిన = మెచ్చుకొన్న; **క్రియ** - క్రియన్ = విధముగా; **వెఱఁగుపడుచు** - వెఱగుపడుచు = అచ్చెరువొందుచు; **వెఱఁగుపడిన** - వెఱగుపడిన = అచ్చెరువొందిన; **క్రియ** - క్రియన్ = విధముగా; మఱచుచు = పరవశించిపోతూ; **మఱవక** - మఱవ = ప్రమాదముపడక; **యేకాంతంబగునవ్వనాంతంబుననంతవిభ్రమంబుల** - ఏకాంతంబు = నిర్మానుష్యంబు; అగు = ఐన; ఆ = ఆ; వన = తోట; అంతంబునన్ = లోపల; అనంత = అంతులేని; విభ్రమంబులన్ = విలాసములతో; **జగన్మోహినియై** - జగన్మోహిని = జగన్మోహినీ యాకృతి ; ఐ = అయ్యి; **విహరించుచున్న** - విహరించుచున్న = సంచరించుచున్న; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

8-397-ఆ.| **వాలుఁగంటి** - వాలుగంటి = అందగత్తె; **వాఁడి** - వాడి = నిశితమైన; **వాలారుఁజూపుల** - వాలారు = వగలారెడి; చూపులన్ = చూపులతో; శూలి = శంకరుని; **ధైర్యమెల్లఁగోలుపోయి** - ధైర్యమున్ = నిబ్బరమును; ఎల్ల = అంతను; కోలుపోయి = కోల్పోయి; తఱలి = సంభ్రమించి; **యెఱుక** - ఎఱుక = తెలివి, గురుతు; లేక = లేకుండగ; **మఱచె** - మఱచెన్ = మరచిపోయి; **గుణంబులనాలి** - గుణంబులన్ = స్వగుణములను; ఆలిన్ = భార్యను; **మఱచె** - మఱచెన్ = మరచిపోయెను; **నిజగణాలి** - నిజ = తన; గణ = ప్రమథగణముల; అలిన్ = సమూహమును; **మఱచె** - మఱచెన్ = విస్మరించెను.

8-398-వ.| అప్పుడు = అప్పుడు.

8-399-ఆ.| **ఎగురవైచి** - ఎగుర = ఎగుర; వైచి = వేసి; **పట్టనెడలేమి** - పట్టన్ = పట్టుకొనుటకు; ఎడన్ = వీలు; లేమి = కాకపోవుటచేత; **చేదప్పి** - చేన్ = చేయి; తప్పి = జారి; **వ్రాలుబంతిగొనంగవచ్చునెడనుబడతి** - వ్రాలు = పడిపోతున్న; బంతిన్ = బంతిని; కొనంగన్ = తీసుకొనుటకు; వచ్చు = వస్తున్న; ఎడను = సమయమునందు; పడతి = స్త్రీ యొక్క; వలువ = బట్ట; వీడి = విడిపోయి, జారి; **పడియె** - పడియెన్ = పడిపోయెను; **మారుతహతిఁజంద్రధరుని** - మారుత = గాలి; హతిన్ = తాకిడికి; చంద్రధరుని = పరమశివుని; మనము = మనస్సు; **సంచలింప** - సంచలింపన్ = చలించిపోగా.

8-400-మ.| రుచిరాపాంగిని = అందగత్తె; **వస్త్రబంధనపరన్** - వస్త్ర = బట్టను; బంధన = కట్టుకొనుటయందు; పరన్ = నిమగ్నమైన యామెను; **రోమాంచవిభ్రాజితంగుచభారానమితంగరద్వయపుటీ** - రోమాంచన్ = మైపులకరింపుగలామె; విభ్రాజితన్ = శృంగారరూపిని; కుచ = స్తనముల యొక్క; భార = బరువులచేత; అనమితన్ = వంగినామె; కర = చేతుల; ద్వయ = రెండు (2); పుటీ = దొప్పలతోను; **గూఢీకృతాంగింజలత్కచబంధంగని** - గూఢీకృత = దాచుకొన్న; అంగిన్ = స్తనములుగలామెను; చలత్ = చలించిన; కచబంధన్ = కొప్పుముడిగలామెను; కని = చూసి; **మన్మథాతురతనాకంపించి** - మన్మథ = కామ; ఆతురతన్ = ఆవేశముచేత; ఆకంపించి = చలించిపోయి; శంభుండు = పరమశివుడు; **లజ్జ** - లజ్జన్ = సిగ్గుతో; **చలింపందనకాంత** - చలింపన్ = చలించిపోవునట్లు; తన = తన యొక్క; కాంత = భార్య; **చూడఁగదిసెంజంద్రాస్య** - చూడన్ = చూచుచుండగ; కదిసెన్ = చేరెను; చంద్రాస్య = సుందరిని; **కేల్దమ్మికిన్** - కేలు = చేయి యనెడి; తమ్మి = పద్మమున; కిన్ = కు.

8-401-ఆ.| **పదము** - పదమున్ = దగ్గరకు; **చేరవచ్చు** - చేరన్ = చేరుటకై; వచ్చు = వస్తున్న; **ఫాలకుఁబొడగని** - ఫాలాక్షున్ = శంకరుని; పొడగని = కాంచి; చీర = బట్ట; **వీడిపడిన** - వీడి = జారి; పడిన = పడిపోయిన; **సిగ్గుతోడ** - సిగ్గు = సిగ్గు; తోడన్ = తోటి; మగువ = స్త్రీ; **నగుచుఁదరులమాటున** - నగుచున్ = నవ్వుతూ; తరుల = చెట్ల; మాటునన్ = చాటునకు; **డాఁగెను** - డాగెను = దాగుకొనెను; **వేల్పుఁటేఁడునబల** - వేల్పుటేడున్ = శంకరుడు; **వెంటఁబడియె** - వెంటబడియె = వెనుతగిలెను.

8-402-మ.| **ప్రబలోత్కరిణింగరీంద్రుఁడు** - ప్రబల = మిక్కలి; ఉత్ = ఈడేరిన; కరిణిన్ = ఆడ ఏనుగును; కరి = గజ; ఇంద్రుడు = రాజు; రమింపన్ = క్రీడించుటకు; **వచ్చులీలన్** - వచ్చు = చేరవచ్చెడి; లీలన్ = విధముగా; **శివుండబలా** - శివుండు = శంకరుడు; అబలా = సుందరీ; పోకుము = పోవద్దు; పోకుమీ = పోవద్దు; **యనుచు** - అనుచున్ = అంటూ; **డాయంబాఱి** - డాయం = దగ్గరకు; పాఱి = పరిగెట్టి; **కెంగేలఁదత్కబరీబంధము** - కెంగేలన్ = ఎర్రని అరచేతితో; తత్ = ఆమె; కబరీబంధమున్ = జడను; పట్టి = పట్టుకొని; **సంభ్రమముతోఁగౌగిళ్ళనోలార్చెనంత** - సంభ్రమము = పరవశత్వము; తోన్ = తోటి; కౌగిళ్ళన్ = కౌగిట్లో; ఒలార్చెన్ = ముంచివేసెను; అంతన్ = అంతట; బహిః = బయటపడెడి; **ప్రక్రియనెట్టకేనిఁగదియందద్బాహునిర్ముక్త** - ప్రక్రియన్ = ప్రయత్నముతో; ఎట్టకేని = చిట్టచివరకు; కదియన్ = పట్టుకొన్న; తత్ = అతని; బాహు = చేతులనుండి; నిర్ముక్త = విడిపించుకొన్నామె; **యై** - ఐ = అయ్యి.

8-403-సీ.। వీడి = ఊడిపోయి; **వెన్నునఁనాడు** - వెన్నునన్ = వీపుమీద; ఆడు = కదులుచున్న; **వేణీభరంబుతో** - వేణీభరంబు = జడ; తోన్ = తోటి; **జఘనభారాగతశ్రాంతితోడ** - జఘన = పిరుదుల; భార = బరువులచేత; ఆగత = కలిగిన; శ్రాంతి = అలసటల; తోడన్ = తోటి; **మాయావధూటి** - మాయా = మాయా; వధూటి = సుందరి; **యై** - ఐ = అయ్యి; **మరలిచుచుచుఁబాఱు** - మరలి = వెనుతిరిగి; చూచుచున్ = చూస్తూ; పాఱు = పరుగెడుతున్న; **విష్ణునద్భుతకర్ము** - విష్ణున్ = హరిని; అద్భుతకర్మున్ = హరిని; **వెంటఁదగిలి** - వెంటతగిలి = వెంటబడి; **యీశాను** - ఈశాను = పరమేశ్వరుని; మరల = ఇంకొకసారి; **జయించె** - జయించెన్ = గెలిచెను; **మరుండనఁగరిణి** - మరుండు = మన్మథుడు; అనన్ = అన్నట్లుగ; కరిణి = ఆడ ఏనుగు; వెన్కను = వెనుక; కరి = మగ ఏనుగు; **కరణిఁదాల్చి** - కరణిన్ = విధమును; దాల్చి = పట్టి; **కొండలునేఱులుఁగొలఁకులు** - కొండలున్ = కొండలు; ఏఱులున్ = కాలువలు; కొలకులున్ = కొలనులు; వనములు = తోటలు; **దాఁటి** - దాటి = దాటి; **శంభుఁడు** - శంభుడు = శంకరుడు; **చనందన్మహాత్ము** - చనన్ = వెళ్లుతుండగ; తత్ = ఆ; మహాత్ము = మహాత్ముని.

8-403.1-తే.| **నిర్మలామోఘు** - నిర్మల = స్వచ్ఛమైన; వీర్యంబు = రేతస్సు; **నేలమీఁదఁబడిన** - నేల = భూమి; మీదన్ = పైన; పడిన = పడినట్టి; **చోటెల్ల** - చోటులు = స్థలములు; ఎల్లన్ = అంతయును; **వెండియుఁబైడియయ్యె** - వెండియున్ = వెండి; పైడియున్ = బంగారము; అయ్యెన్ = ఏర్పడినది; **ధరణి** - ధరణిన్ = భూమిమీద; **వీర్యంబుపడఁదన్నుఁదానెఱింగి** - వీర్యంబు = రేతస్సు; పడన్ = పడగా; తన్ను = తనను; తాను = తనే; ఎఱింగి = తెలుసుకొని; **దేవమాయాజడత్వంబుదెలిసె** - దేవ = దివ్యమైన; మాయా = మాయ యొక్క; జడత్వంబున్ = మైమరపును; తెలిసె = తెలుసుకొనెను; **హరుఁడు** - హరుడు = శంకరుడు.

8-404-క.| **జగదాత్మకుఁడగు** - జగత్ = భువనములే; ఆత్మకుడు = తానైనవాడు; అగు = అయిన; **శంభుఁడు** - శంభుడు = శంకరుడు; మగిడెను = వెనుదిరిగెను; **హరినెఱిఁగి** - హరిన్ = విష్ణుమూర్తిని; ఎఱిగి = తెలిసికొని; తనదు = తన యొక్క; **మాహాత్మ్యమునన్** - మహాత్మ్యమునన్ = గొప్పదనమువలన; **విగతత్రపుఁడై** - విగత = పోయిన; త్రపుడు = లజ్జలనువిడిచినవాడు; ఐ = అయ్యి; నిలిచెను = నిలబడెను; **మగువతనంబుడిగి** - మగువతనంబున్ = స్త్రీరూపమును; ఉడిగి = విడిచి; **హరియు** - హరియున్ = విష్ణువుకూడ; **మగవాఁడయ్యెన్** - మగలాడు = పురుషుడు; అయ్యెన్ = అయ్యెను.

8-405-ఆ.| **కాము** - కామున్ = మన్మథుని; **గెలువవచ్చుఁగాలారిగావచ్చు** - గెలువవచ్చున్ = జయించవచ్చును; కాలున్ = యముని; అరిన్ = ధిక్కరించినవాడు; కావచ్చున్ = అవ్వవచ్చును; **మృత్యుజయముఁగలిగి** - మృత్యు = మరణముపై; జయము = గెలుపు; కలిగి = సాధించి; **మెఱయవచ్చునాఁడువారి** - మెఱయవచ్చున్ = ప్రకాశించవచ్చును; ఆడువారి = స్త్రీల; **చూపుటంపఱ** - చూపుల = చూపులనడి; అంపఱన్ = బాణములను; **గెలువంగ** - గెలువంగన్ =

జయించుట; **వశముగాదు** - వశము = సాధ్యము; కాదు = కాదు; **త్రిపురవైరికైన** - త్రిపురవైరి = పరమశివుని; కైనన్ = అయినప్పటికిని.

8-406-వ.| ఇట్లు = ఈ విధముగ; **పురుషాకారంబు** - పురుషాకారంబున్ = పురుషరూపము; వహించిన = ధరించినట్టి; హరి = విష్ణువు; **హరునకిట్లనియె** - హరున్ = శంకరుని; కిన్ = కి; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-407-సీ.| **నిఖిలదేవోత్తమ** - నిఖిల = సమస్తమైన; దేవ = దేవుళ్ళలోను; ఉత్తమ = ఉత్తముడా; **నీవొక్కరుఁడుదక్కనెవ్వఁడు** - నీవు = నీవు; ఒక్కరుండున్ = ఒక్కడివి; తక్కన్ = తప్పించి; ఎవ్వడున్ = ఎవడు; **నామాయనెఱుఁగనేర్చు** - నా = నా యొక్క; మాయన్ = మాయను; ఎఱుగన్ = తెలిసికొన; నేర్చున్ = కలుగును, లేరు; మానిని = స్త్రీరూపిని; **యైన** - ఐన = అయినట్టి; నా = నా యొక్క ; **మాయచే** - మాయ = మాయ; చేన్ = వలన; **మునుఁగక** - మునుగక = మోసపోకుండగ; **ధృతిమోహితుండవై** - ధృతిన్ = ధైర్యముగా; మోహితుండవు = మోహింపబడినవాడవు; ఐ = అయ్యి; **తెలిసితీవు** - తెలిసిచి = తెలిసికొంటివి; ఈవు = నీవు; **కాలరూపంబునఁగాలంబుతోడ** - కాల = కాలము యొక్క; రూపంబునన్ = రూపముతో; కాలంబు = కాలము; తోడన్ = తోటి; నా = నా; **యందును** - అందును = లో; నీ = నీ యొక్క; మాయ = మాయ; **యధివసించు** - అధివసించున్ = చేరియుండును; నీ = నీ యొక్క; మాయ = మాయ; **నన్ను** - నన్నున్ = నన్ను; **జయింపనేరదు** - జయింపన్ = గెలువ; నేరదు = చాలదు; **నిజమకృతాత్ములకునెల్లననుపలభ్యమిపుడు** - నిజము = ఇది సత్యము; అకృతాత్ముల్ = అల్పజ్ఞుల; కున్ = కు; ఎల్లన్ = అందరకు; ఉపలభ్యము = అందనిది; ఇపుడు = ఇప్పుడు;

8-407.1-తే.| నీ = నీ యొక్క ; **నిష్ఠ** - నిష్ఠన్ = నేర్పు యొక్క ; **పెంపుననెఱిఁగితనుచు** - పెంపునన్ = అధిక్యముచేత; ఎఱిగితి = తెలుసుకొంటివి; అనుచున్ = అనుచు; సత్కరించిన = గౌరవింపగా; **సఖ్యంబు** - సఖ్యంబున్ = స్నేహమును; **చాలనెఱపి** - చాలన్ = అధికముగా; నెఱపి = సాగించి; దక్షతనయ = పార్వతీదేవి; **గణంబులుఁదన్నుఁగొలువ** - గణంబులున్ = ప్రమథగణములు; తన్నున్ = తనను; కొలువన్ = సేవించుతుండగ; **భవుఁడు** - భవుడు = పరమేశ్వరుడు; **విచ్చేసెఁదగ** - విచ్చేసెన్ = వెళ్లెను; తగన్ = చక్కగ; **నిజభవనమునకు** - నిజ = తన; భవనమున్ = నివాసమున; కు = కు.

8-408-శా.| **పారావారముద్రచ్చుచో** - పారావారమున్ = సముద్రమును; ద్రచ్చుచోన్ = చిలుకునప్పుడు; **గిరిసముద్యద్భారమై** - గిరి = పర్వతమునకు; సమ = సమానమైన; ఉద్యత్ = ఎత్తిన; భారము = బరువుగలవాడు; ఐ = అయ్యి; **కచ్ఛపాకారుండైన** - కచ్ఛప = కూర్మ; ఆకారుండు = అవతారుండు; ఐన = అయిన; **రమేశువర్తనమునాకర్ణింపఁగీర్తింప** - రమేశున్ = హరి యొక్క; వర్తనమున్ = చరిత్రను; ఆకర్ణింపన్ = వినినను; కీర్తింపన్ = పాడినను; **సంసారాంభోనిధిలో** - సంసార = సంసారము యనెడి ; అంభోనిధి = సముద్రము; లోన్ = అందు; మునుంగు = ములిగిపోయెడి; **కుజనుల్** -

కుడనుల్ = అల్పులైన జనులు; **సంశ్రేయముంబొంది** - సంశ్రేయంబున్ = గొప్పపుణ్యమును; పొంది = పొంది; **విస్తారోదార** - విస్తార = విశేషమైన; ఉదార = అధికమైన; **సుఖంబుంజెందుదురు** - సుఖంబున్ = సుఖములను; చెందుదురు = పొందెదరు; **తథ్యంబెంతయున్** - తథ్యంబు = సందేహములేనిది; ఎంతయున్ = ఎంతైనను; **భూవరా** - భూవర = రాజా.

8-409-మ.| ఎలమిన్ = ఉపాయముగా; **దైత్యులనాఁడురూపమున** - దైత్యులన్ = రాక్షసులను; ఆడు = స్త్రీ; రూపమునన్ = రూపముతో; మోహింపించి = మాయజెందించి; **పీయూషముంజలితాపన్నులకున్** - పీయూషమున్ = అమృతమును; చలిత = అడలుచున్నట్టి; ఆపన్నుల్ = ఆపదలచెందినవారల; కున్ = కు; **సురోత్తములకుంజక్కన్** - సుర = దేవతా; ఉత్తముల్ = శ్రేష్ఠుల; కున్ = కు; చక్కన్ = చక్కగ; విభాగించి = పంచిపెట్టి; నిర్మల = దివ్యమైన; రేఖన్ = తేజస్సుతో; విలసిల్లు = విరాజిల్లెడి; **శ్రీవిభునిఁదన్మాయావధూరూపముందలఁతున్** - శ్రీవిభుని = విష్ణుని; తత్ = అతని; మాయా = మాయ; వధూ = మోహినీ; రూపమున్ = అవతారమును; తలతున్ = స్మరించెదను; **మ్రొక్కుదునాత్మలోన** - మ్రొక్కుదున్ = కొలిచెదను; ఆత్మ = మనసు; లోనన్ = అందు; **దురితధ్వాంతార్క** - దురిత = పాపము యనెడి; ధ్వాంత = అంధకారమునకు; అర్క = సూర్యుని; రూపంబుగన్ = స్వరూపముగా.

8-410-వ.| అని = అని; చెప్పి = చెప్పి; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-411-తే.| నరవరాధీశ = రాజా; **యిప్పుడు** - ఇప్పుడు = ఇప్పుడు; నడచుచున్న = పాలించుచున్న; **వాఁడు** - వాడు = అతడు; **సప్తమమనువు** - సప్తమ = ఏడవ ( 7); మనువు = మనువు; వైవస్వతుండు = వైవశ్వతుడు; **శ్రాద్ధదేవుండనందగు** - శ్రాద్ధదేవుండు = శ్రాద్ధదేవుడు; అనన్ = అనుటకు; తగున్ = తగినవాడు; జనవరేణ్య = రాజా; **పదురునందనులతనికిఁబ్రకటబలులు** - పదురు = పదిమంది (10); నందనులు = పుత్రులు; అతని = అతని; కిన్ = కి; ప్రకట = ప్రసిద్ధమైన; బలులు = బలముగలవారు.

8-412-వ.| **వారలిక్ష్వాకుండును** - వారలు = వారు; ఇక్ష్వాకుండును = ఇక్ష్వాకుడు; నభంగుండును = నభగుడు; ధృష్టుండును = ధృష్టుడు; **శర్యాతియు** - శర్యాతియున్ = శర్యాతి; నరిష్యంతుండును = నరిష్యంతుడు; నాభాగుండును = నాభాగుడు; **దిష్టుండునుగరూశకుండునుబృషద్ధ్రుండును** - దిష్టుండును = దిష్టుడు; కరూశకుండును = కరూశకుండు; పృషద్ధ్రుండును = పృషద్ధ్రుడును; **వసుమంతుండుననువారు** - వసుమంతుడునున్ = వసుమంతుడు; అను = అనెడి; వారు = వారు; **పదుగురు** - పదుగురున్ = పదిమంది (10); రాజులు = రాజులు; **పురందరుండను** - పురందరుండు = పురందరుడు; అను = అనెడి; **వాడింద్రుండాదిత్య** - వాడు = వాడు; ఇంద్రుండు = ఇంద్రుడు; ఆదిత్య = ఆదిత్యుడు; **మరుదశ్వి** - మరుత్ = మరుత్తులు; అశ్వి = అశ్వినులు; వసు = వసువులు; రుద్ర = రుద్రులు; **సంజ్ఞలుఁగలవారు** - సంజ్ఞలున్ = అనెడి పేర్లు; కల = కలిగినవారు; వారు = వారు; దేవతలు = దేవతలు; గౌతమ = గౌతముడు; **కశ్యపాత్రి** - కశ్యప = కశ్యపుడు; అత్రి = అత్రి; విశ్వామిత్ర = విశ్వామిత్రుడు; జమదగ్ని = జమదగ్ని; భరద్వాజ = భరద్వాజుడు;

**వసిష్ఠులనువారు** - వసిష్ఠులు = వశిష్ఠుడు; అను = అనెడి; వారు = వారు; **సప్తర్షులయి** - సప్త = ఏడుగురు ( 7); ఋషులున్ = ఋషులు; అయి = ఐ; **యున్నవారు** - ఉన్నవారు = ఉన్నారు; **అందుఁగశ్యపునకదితి** - అందున్ = వారిలో; కశ్యపున్ = కశ్యపున; కున్ = కు; అదితి = అదితి; **గర్భంబున** - గర్భంబునన్ = కడుపులో; విష్ణుండు = నారాయణుడు; **వామనరూపుండై** - వామన = వామన (పొట్టి); రూపుండు = ఆకృతిగలవాడు; ఐ = అయ్యి; జనియించి = పుట్టి; **యింద్రావరజుండయ్యె** - ఇంద్రావరజుండు = ఇంద్రునితమ్ముడు; అయ్యెన్ = అయ్యెను; **ఇప్పుడేడు** - ఇప్పుడు = ఇప్పటికి; ఏడు = ఏడు ( 7); మన్వంతరంబులు = మనవుపాలనాకాలకథలు; **చెప్పంబడియె** - చెప్పంబడియెన్ = చెప్పబడినవి; **రాఁగల** - రాగల = రాబోవు; మన్వంతరంబులును = మన్వంతరములకథలు; **శ్రీహరిపరాక్రమంబునుంజెప్పెద** - శ్రీహరి = విష్ణుని; పరాక్రమంబును = పరాక్రమమునుగురించి; చెప్పెదన్ = తెలిపెదను; **దత్తావధానుండవై** - దత్త = లగ్నముచేసిన; అవధానుండవు = ధారణగలవాడవు; ఐ = అయ్యి; **వినుమని** - వినుము = వినుము; అని = అని; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-413-సీ.| జననాథ = రాజా; **సంజ్ఞయు** - సంజ్ఞయున్ = సంధ్య; **ఛాయయుననువారుగలరర్కునకు** - ఛాయ = ఛాయ; అను = అనెడి; వారు = వారు; కలరు = ఉన్నారు; అర్కున్ = సూర్యుని; కున్ = కి; **విశ్వకర్మతనయలిరువురు** - విశ్వకర్మ = విశ్వకర్మయొక్క; తనయలు = పుత్రికలు; ఇరువురు = ఇద్దరు; **వల్లభలిటమున్న** - వల్లభలు = భార్యలు; ఇటమున్న = ఇంతకుముందు; **చెప్పితిఁబరఁగుదృతీయము** - చెప్పితిన్ = చెప్పియుంటిని; పరగు = ప్రసిద్ధముగ; తృతీయము = మూడవ యామె; బడబ = బడబ; **యనఁగ** - అనగ = అని; **సంజ్ఞకు** - సంజ్ఞ = సంధ్య; కున్ = కు; **శ్రాద్ధదేవుండును** - శ్రాద్ధదేవుండు = యముడు; **యమునయుఁబుట్టిరి** - యమునయున్ = యమున; పుట్టిరి = జనించిరి; **హర్షమెసఁగ** - హర్షము = సంతోషము; ఎసగన్ = అతిశయించగ; **ఛాయకుఁదపతియు** - ఛాయ = ఛాయ; కున్ = కు; తపతియున్ = తపతి; సావర్ణియును = సావర్ణి; **శనీశ్వరుఁడునుఁగలిగిరి** - శనీశ్వరుడును = శనిదేవుడు; కలిగిరి = పుట్టిరి; **సంవరణుఁడుదపతినాలిఁగఁగైకొనెఁదా** - సంవరణుడు = సంవరణుడు; తపతిన్ = తపతిని; ఆలిగన్ = భార్యగా; కైకొనె = చేపట్టెను; తాన్ = అతనే.

8-413.1-తే.| వరించె = ప్రేమించెను; **యశ్వియుగళంబు** - అశ్వి = ఏనుగుల; యుగళంబు = జంట ( 2); **బడబకునవతరించె** - బడబ = బడబ; కున్ = కు; అవతరించెన్ = పుట్టెను; **వచ్చునష్టమ** - వచ్చు = రాబోయెడి; అష్టమ = ఎనిమిదవ ( 8); వసువు = వసువు; సావర్ణి = సావర్ణి; **వాఁడు** - వాడు = అతడు; **తపము** - తపమున్ = తపస్సు; **చేయుచునున్నాఁడు** - చేయుచున్ = చేస్తూ; ఉన్నాడు = ఉన్నాడు; ధరణీనాథ = రాజా.

8-414-క.| **ఒకపరి** - ఒక = ఒక; పరి = సారి; చూచిన = కనిపించినను; **వెండియునొకపరి** - వెండియున్ = మరల; ఒక = ఇంకొక; పరి = సారి; **చూడంగ** - చూడంగన్ = చూచుటకు; లేక = లేకుండి; **యుండు** - ఉండు = పోయెడి; **సిరులకై** - సిరుల్ = సంపదలు; కై = కోసము; **యొకనొకనిచేటు** - ఒకనొకని = ఒక్కొక్క; చేటు = దిగిపోయెడి; **వేళకునొకఁడొక్కఁడు** -

వేళ = సమయమున; కున్ = కు; ఒకఁడొక్కఁడు = ఒక్కొక్క; **మనువుఁగాచి** - మనువు = మనువు; కాచి = ఎదురుచూచుచు; **యుండు** - ఉండున్ = ఉండును; **నరేంద్రా** - నరేంద్ర = రాజా.

8-415-వ.| సూర్యసావర్ణి = సూర్యసావర్ణి; **మన్వంతరంబుననతని** - మన్వంతరంబునన్ = మన్వంతరమునందు; అతని = అతని; తనయులు = పుత్రులు; **నిర్మోహవిరజస్కాద్యులు** - నిర్మోహ = నిర్మోహుడు; విరజస్క = విరజస్కుడు; ఆద్యులు = మున్నగువారు; రాజులును = రాజులును; **సుతపోవిరజోమృతప్రభులనువారు** - సుతపస్ = సుతపులు; విరజస్ = విరజులు; అమృతప్రభులు = అమృతప్రభులు; అను = అనెడి; వారు = వారు; **దేవతలునుగాఁగలరు** - దేవతలును = దేవతలును; కాగలరు = అవుతారు; గాలవుండును = గాలవుడు; **దీప్తిమంతుండునుబరశురాముండును** - దీప్తిమంతుడును = దీప్తిమంతుడు; పరశురాముండును = పరశురాముడు; **ద్రోణపుత్రుఁడగునశ్వత్థామయుఁగృపుండును** - ద్రోణ = ద్రోణుని; పుత్రుడు = కుమారుడు; అగు = అయిన; అశ్వత్థామయున్ = అశ్వత్థామ; కృపుండును = కృపుడు; **మజ్జనకుండగు** - మత్ = నా యొక్క ; జనకుండు = తండ్రి; అగు = అయిన; బాదరాయణుండును = వ్యాసుడు; ఋష్యశృంగుండును = ఋష్యశృంగుడు; **సప్తర్షులయ్యెదరు** - సప్తర్షులు = సప్తర్షులు; అయ్యెదరు = అవుతారు; **వారలిప్పుడుఁదమతమ** - వారలు = వారు; ఇపుడు = ప్రస్తుతము; తమతమ = వారివారి; **యోగబలంబుల** - యోగ = యోగాభ్యాస; బలంబులన్ = శక్తులచేత; **నిజాశ్రమమండలంబులఁజరియించుచున్నవారు** - నిజ = వారి; ఆశ్రమ = ఆశ్రమముల; మండలంబులన్ = ప్రదేశములందు; చరియించుచున్ = నివసించి; ఉన్నవారు = ఉన్నారు; **విరోచననందనుండగు** - విరోచన = విరోచనుని; నందనుండు = పుత్రుడు; అగు = అయిన; బలి = బలిచక్రవర్తి; **యింద్రుండయ్యెడునని** - ఇంద్రుండు = ఇంద్రుడు; అయ్యెడున్ = అవుతాడు; అని = అని; చెప్పి = చెప్పి; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-416-సీ.| **బలిమున్ను** - బలి = బలి; మున్ను = అంతకుపూర్వము; **నాకంబు** - నాకంబున్ = స్వర్గమును; **బలిమిమైఁజేకొన్న** - బలిమి = బలవంతుడు; ఐ = అయ్యి; చేకొన్న = స్వాధీనముచేసికొనగా; **వామనుండై** - వామనుండు = వామనుని(పొట్టివాని)గా; ఐ = అవతరించి; హరి = విష్ణువు; వచ్చి = చేరవచ్చి; **వేఁడఁబాదత్రయంబిచ్చి** - వేడన్ = కోరగా; పాద = అడుగులు; త్రయంబు = మూడు (3); ఇచ్చి = ఇచ్చి; **భగవన్నిబద్ధుఁడై** - భగవత్ = భగవంతునిచేత; నిబద్ధుడు = బంధింపబడినవాడు; ఐ = అయ్యి; **సురమందిరముకంటె** - సురమందిరము = స్వర్గము; కంటెన్ = కంటె; **సుభగమైన** - సుభగము = సౌభాగ్యవంతమైన; **సుతలలోకంబున** - సుతల = సుతలము అనెడి ; లోకంబునన్ = లోకమునందు; **సుస్థితినున్నాఁడు** - సుస్థితిన్ = సుఖముగా; ఉన్నాడు = ఉన్నాడు; వెత = బాధలు; లేక = లేకుండగ; **యటమీఁద** - అటమీద = ఆతరువాత; **వేదగుహికినా** - వేదగుహి = వేదగుహి; కిన్ = కి; ఆ = ఆ; **సరస్వతికిఁదానట** - సరస్వతి = సరస్వతి; కిన్ = కి; తాను = అతను; అట = అక్కడ; **సార్వభౌముండునాఁబ్రభువయి** - సార్వభౌముండునా =

సార్వభౌముడు అనుపేర; ప్రభువు = అవతరించినవాడు; అయి = అయ్యి; హరి = విష్ణువు; **నాకవిభునిఁబదవిహీనుఁజేసి** - నాకవిభుని = దేవేంద్రుని; పద = పదవినుండి; విహీనున్ = తొలగినవాని; చేసి = చేసి.

8-416.1-ఆ.| **బలిఁదెచ్చి** - బలిన్ = బలిని; తెచ్చి = తీసుకువచ్చి; నిలుపును = అధిష్టింపజేయును; **బలియు** - బలియున్ = బలికూడ; **నిర్జరేంద్రుపదమునొందునింద్రపదము** - నిర్జరేంద్రు = దేవేంద్రుని; పదమున్ = పదవిని; ఒందున్ = పొందును; ఇంద్ర = ఇంద్రుని; పదమున్ = పదవిని; **హరికినిచ్చినకతమున** - హరి = విష్ణున; కిన్ = కి; ఇచ్చిన = ఇచ్చునట్టి; కతమునన్ = కారణముచేత; **దానఫలముచెడదు** - దాన = దాని యొక్క; ఫలమున్ = ఫలితము; చెడదు = చెడిపోదు; **ధరణినాథ** - ధరణీనాథ = రాజా.

8-417-వ.| **అటమీఁదటి** - అటమీదటన్ = ఆ తరువాత ; **కాలంబున** - కాలంబునన్ = కాలమునందు; **వరుణనందనుండగు** - వరుణ = వరుణుని; నందనుండు = పుత్రుడు; అగు = అయిన; దక్షసావర్ణి = దక్షసావర్ణి; తొమ్మిదవ = తొమ్మిదవ (9); **మనువయ్యెడునతని** - మనువు = మనువు; అయ్యెడున్ = అవుతాడు; అతని = అతని యొక్క; కొడుకులు = పుత్రులు; ధృతకేతు = ధృతకేతుడు; **దీప్తకేతు** - దీప్తికేతు = దీప్తికేతుడు; ప్రముఖులు = మున్నగువారు; **రాజులునుబరమరీచి** - రాజులును = రాజులు; పర = పరుడు; మరీచి = మరీచి; **గర్గాదులు** - గర్గ = గర్గుడు; ఆదులు = మున్నగువారు; **నిర్జరులునునద్భుతుండను** - నిర్జరులును = దేవతలును; అద్భుతుండు = అద్భుతుడు; అను = అనెడి; **వాఁడింద్రుండును** - వాడు = వాడు; ఇంద్రుండును = ఇంద్రుడును; **ద్యుతిమత్ప్రభృతులగువారలు** - ద్యుతిమత్ = ద్యుతిమంతుడు; ప్రభ్రుతులు = మున్నగువారు; **ఋషులునునయ్యెదరు** - ఋషులున్ = ఋషులు; అయ్యెదరు = అవుతారు; అందు = ఆ కాలమున.

8-418-ఆ.| **దనుజహరణుఁడంబుధారకాయుష్మంతునకు** - దనుజహరణుడు = హరి; అంబుధార = అంబుధార; కున్ = కు; ఆయుష్మంతున్ = ఆయుష్మంతున; కున్ = కు; జనించి = పుట్టి; రక్షణంబు = కాపాడుట; **చేయ** - చేయన్ = చేయుచుండగా; **మూఁడులోకములను** - మూడు = మూడు ( 3); లోకములను = లోకములను; **మోదంబుతోనేలునద్భుతాఖ్యనొప్పునమరవిభుఁడు** - మోదంబు = సంతోషము; తోన్ = తోటి; ఏలున్ = పరిపాలించును; అద్భుత = అద్భుతుడు; ఆఖ్యన్ = అనుపేరుతో; ఒప్పున్ = ఒప్పియుండెడి; అమరవిభుడు = దేవేంద్రుడు;

8-419-వ.| **మఱియునుపశ్లోకసుతుండగు** - మఱియును = ఇంకను; ఉపశ్లోక = ఉపశ్లోకుని; సుతుండు = కుమారుడు; అగు = అయిన; బ్రహ్మసావర్ణి = బ్రహ్మసావర్ణి; **దశమమనువయ్యెడి** - దశమ = పదవ ( 10); మనువున్ = మనువు; అయ్యెడిన్ = అవుతాడు; **తత్పుత్రులు** - తత్ = అతని; పుత్రులు = పుత్రులు; **భూరిషేణాదులు** - భూరిషేణ = భూరిషేణుడు; ఆదులు = మున్నగువారు; భూపతులును = రాజులు; **హవిష్మత్ప్రముఖులు** - హవిష్మత్ = హవిష్మంతుడు; ప్రముఖులు = మున్నగువారు; మునులును = మునులు; **శంభుండను** - శంభుండు = శంభుడు; అను = అనెడి; **వాఁడింద్రుండును** -

వాడు = వాడు; ఇంద్రుండును = ఇంద్రుడు; **విబుద్ధాద్యులు** - విబుద్ధ = విబుద్ధులు; ఆద్యులు = మున్నగువారు; **నిర్జరులునునయ్యెదరు** - నిర్జరులును = దేవతలు; అయ్యెదరు = అవుతారు; అందు = ఆ కాలమున.

8-420-ఆ.| విశ్వసృజుని = విశ్వసృజుని యొక్క; **యింట** - ఇంటన్ = ఇంటిలో; **విభుఁడు** - విభుడు = విష్ణువు; **విషూచికి** - విషూచి = విషూచి; కిన్ = కి; **సంభవించునంశసహితుఁడగుచుఁజెలిమి** - సంభవించున్ = అవతరించును; అంశ = కళ; సహితుండు = కలవాడు; అగుచున్ = అగుచు; చెలిమి = స్నేహము; **శంభుతోడఁజేయు** - శంభు = శంభుని; తోడన్ = తోటి; చేయున్ = చేయును; **విష్వక్సేనుఁడనఁగ** - విష్వక్సేనుడు = విష్వక్సేనుడు; అనగన్ = అనిపిలవబడి; **జగముఁగాచునవనినాథ** - జగమున్ = భువనములను; కాచున్ = కాపాడును; అవనినాథ = రాజా.

8-421-వ.| **మఱియుందదాగమిష్యత్కాలంబున** - మఱియును = ఇంకను; తత్ = ఆ; ఆగమిష్యత్ = రాబోవు; కాలంబునన్ = సమయమునందు; ధర్మసావర్ణి = ధర్మసావర్ణి; పదునొకండవ = పదకొండో (11); **మనువయ్యెడి** - మనువున్ = మనువు; అయ్యెడిన్ = అవ్వుతాడు; **మనుతనూజులు** - మను = మనువు యొక్క ; తనూజులు = పుత్రులు; **సత్యధర్మాదులు** - సత్య = సత్యుడు; ధర్మ = ధర్ముడు; ఆదులు = మున్నగువారు; **పదుండ్రు** - పదుండ్రున్ = పదిమంది (10); ధరణీపతులును = రాజులు; **విహంగమకామగమననిర్వాణరుచులనువారు** - విహంగ = ఆకాశగమనములు; కామగమన = కామగమనులు; నిర్వాణరుచులును = నిర్వాణరుచులు; అను = అనడి; సురులును = దేవతలును; **వైధృతుఁడను** - వైధృతుడు = వైధృతుడు; అను = అనెడి; **వాఁడింద్రుండునునరుణాదులు** - వాడు = వాడు; ఇంద్రుండును = ఇంద్రుడు; అరుణ = అరుణుడు; ఆదులు = మున్నగువారు; **ఋషులునునయ్యెదరు** - ఋషులునున్ = సప్తర్షులు; అయ్యెదరు = అవ్వుతారు; **అందు** - అందున్ = ఆ కాలమున.

8-422-ఆ.| **అంబుజనేత్రుఁడా** - అంబుజనేత్రుడు = విష్ణువు; ఆ = ఆ; **సూర్యసూనుఁడై** - సూర్య = సూర్యుని యొక్క; సూనుడు = పుత్రుడుగా; ఐ = అయ్యి; **ధర్మసేతువనఁగఁదగ** - ధర్మసేతువు = ధర్మసేతువు; అనగన్ = అనిపిలవబడి; తగన్ = తప్పక; జనించి = అవతరించి; **వైభవాఢ్యుఁడగుచు** - వైభవ = మహిమలతో; ఆఢ్యుడు = సంపన్నుడు; అగుచున్ = అగుచు; **వైధృతుఁడలరంగఁగరుణఁద్రిజగములనుఁగావఁగలఁడు** - వైధృతుడు = వైధృతుడు; అలరంగన్ = సంతోషించేటట్లు; కరుణన్ = కృపతో; త్రిజగములనున్ = ముల్లోకములను; కావగలడు = కాపాడబోవుచున్నాడు;

8-423-వ.| **మఱియుఁదద్భవిష్యత్సమయంబున** - మఱియున్ = ఇంకను; తత్ = ఆతరువాత; భవిష్యత్ = రాబోవు; సమయంబునన్ = కాలమునందు; భద్రసావర్ణి = భద్రసావర్ణి; **పండ్రెండవ** - పండ్రెడవ = పన్నెండవ ( 12); **మనువయ్యెడినతని** - మనువు = మనువు; అయ్యెడిని = అవుతాడు; అతని = అతని యొక్క; నందనులు = పుత్రులు; **దేవవదుపదేవ** - దేవవత్ = దేవవంతుడు; ఉపదేవ = ఉపదేవుడు; **దేవజ్యేష్ఠాదులు** - దేవజ్యేష్ఠ = దేవజ్యేష్ఠుడు; ఆదులున్ = మొదలగువారు; **వసుధాధిపతులును** - వసుధాధిపతులు = రాజులు; **ఋతుధాముండను** - ఋతుధాముండు =

ఋతుధాముడు; అను = అనెడి; వాఁడింద్రుండును - వాడు = వాడు; ఇంద్రుంను = ఇంద్రుడు; హరితాదులు - హరిత = హరితులు; ఆదులున్ = మొదలగువారు; వేల్పులునుఁదపోమూర్తి - వేల్పులునున్ = దేవతలు; తపోమూర్తి = తపోమూర్తి; తపాగ్నీధ్రకాదులు - తపస్ = తపస్వీ; అగ్నీధ్రక = అగ్నీధ్రకుడు; ఆదులున్ = మొదలగువారు; ఋషులుననయ్యెదరు - ఋషులునున్ = ఋషులు; అయ్యెదరు = అవుతారు; అందు = ఆకాలమున.

8-424-ఆ.| జలజలోచనుండు = విష్ణువు; సత్యతపస్సూనృతలకు - సత్యతపస్ = సత్యతపుడు; సూనృతల్ = సృనృతల; కున్ = కు; సంభవించుఁదనయుఁడగుచు - సంభవించున్ = జన్మించును; తనయుడు = పుత్రుడు; అగుచున్ = అగుచు; ధరణిఁగాచునంచిత - ధరణిన్ = భూమండలమును; కాచున్ = రక్షించును; అంచిత = అందమైన; స్వధామాఖ్యుఁడై - స్వధామ = స్వధాముడు; ఆఖ్యుడు = అనెడి పేరుగలవారు; ఐ = అయ్యి; మనువు = మనువు; సంతసింప - సంతసింపన్ = సంతోషించగా; మానవేంద్ర = రాజా.

8-425-వ.| మఱియుందదేష్యత్కాలంబుననాత్మవంతుండగు - మఱియున్ = ఇంకను; తత్ = ఆతరువాత; ఏష్యత్ = రాగల; కాలంబుననన్ = కాలమునందు; ఆత్మవంతుండు = ఆత్మాభిమాని; అగు = అయిన; దేవసావర్ణి = దేవసావర్ణి; పదుమూఁడవ - పదుమూడవ = పదమూడవ (13); మనువయ్యెడి - మనువు = మనువు; అయ్యెడిన్ = అవుతాడు; మనుకుమారులు - మను = మనువు యొక్క; కుమారులు = పుత్రులు; చిత్రసేనవిచిత్రాదులు - చిత్రసేన = చిత్రసేనుడు; విచిత్ర = విచిత్రుడు; ఆదులున్ = మున్నగువారు; జగతీనాయకులును = రాజులు; సుకర్మసుత్రామ - సుకర్మ = సుకర్ముడు; సుత్రామ = సుత్రాముడు; సంజ్ఞలుగలవారు - సంజ్ఞలు = అనెడిపేర్లు; కలవారు = కలవారు; బృందారకులును = దేవతలు; దివస్పతి = దివస్పతి; యను - అను = అనెడి; వాడింద్రుండును - వాడున్ = వాడు; ఇంద్రుండును = ఇంద్రుడు; నిర్మోహతత్త్వదర్శాద్యులు - నిర్మోహ = నిర్మోహుడు; తత్త్వదర్శ = తత్త్వదర్శుడు; ఆద్యులు = మొదలగువారు; ఋషులుననయ్యెదరు - ఋషులునున్ = ఋషులు; అయ్యెదరు = అవుతారు; అందు = ఆ కాలమునందు.

8-426-ఆ.| ధరణి - ధరణిన్ = భూమండలమున; దేవహోత్రదయితకు - దేవహోత్ర = దేవహోత్రుని యొక్క; దయిత = భార్య; కున్ = కు; బృహతికి - బృహతి = బృహతి; కిన్ = కి; యోగవిభుఁడు - యోగవిభుడు = యోగవిభుడు; నాఁగనుద్భవించి - నాగన్ = అనగా; ఉద్భవించి = అవతరించి; వనజనేత్రుఁడా - వనజనేత్రుడు = విష్ణువు; దివస్పతికెంతయు - దివస్పతి = దివస్పతి; కిన్ = కి; ఎంతయో = అధికముగ; సౌఖ్యమాచరించు - సౌఖ్యము = సహాయము; ఆచరించున్ = చేయును; జగతినాథ = రాజా.

8-427-వ.| మఱియునటవచ్చుకాలంబుననింద్రసావర్ణి - మఱియున్ = ఇంకను; అటవచ్చు = ఆతరువాతరాబోవు; కాలంబునన్ = కాలమునందు; ఇంద్రసావర్ణి = ఇంద్రసావర్ణి; పదునాలవ = పద్నాలుగవ (14); మనువయ్యెడి - మనువు = మనువు; అయ్యెడిన్ = అవుతాడు; మను = మనువు యొక్క; నందనులు = పుత్రులు; గభీరవస్వాదులు - గభీర =

గంభీరుడు; వసువు = వసువు; ఆదులున్ = మున్నగువారు; **రాజులునుబవిత్రచాక్షుషులనువారు** - రాజులును = రాజులు; పవిత్ర = పవిత్రులు; చాక్షష = చాక్షషులు; అనువారు = అనెడివారు; **దేవగణంబులును** - దేవ = దేవతా; గణంబులును = గణములును; శుచి = శుచి; **యనువాఁడింద్రుండునునగ్నిబాహు** - అనువాడు = అనెడివాడు; ఇంద్రుండునున్ = ఇంద్రుడు; అగ్నిబాహు = అగ్నిబాహుడు; శుచి = శుచి; శుక్ర = శుక్రుడు; **మాగధాదులు** - మాగధ = మాగధుడు; ఆదులున్ = మున్నగువారు; **ఋషులునునయ్యెదరు** - ఋషులునున్ = ఋషులు; అయ్యెదరు = అవుతారు; **అందు** - అందున్ = ఆ కాలమునందు.

8-428-తే.| **తనర** - తనరన్ = అతిశయించి; **సత్రాయణునకు** - సత్రాయణున్ = సత్రాయణున; కున్ = కు; వితాన = వితాన; **యందు** - అందు = అందు; **భవమునొందెడి** - భవమున్ = జన్మను; ఒందెడిన్ = పొందును; హరి = విష్ణువు; **బృహద్భానుఁడనఁగ** - బృహద్భానుడు = బృహద్భానుడు; అనగన్ = అనెడిపేరుతో; **విస్తరించుంగ్రియాతంతు** - విస్తరించున్ = పెంపొందింపజేయును; క్రియా = వేదవిధకర్మాచరణ; తంతున్ = తంత్రముల; విసరములను = సమూహములను; నాకవాసులు = దేవతలు; **ముదమంద** - ముదమందన్ = సంతోషించగా; నరవరేణ్య = రాజా.

8-429-క.| జగతీశ = రాజా; **త్రికాలములనుఁబొగడొందు** - త్రికాలములనున్ = త్రికాలములందు; పొగడొందు = స్తుతింపబడెడి; **మనుప్రకారములు** - మను = మనువులయొక్క; ప్రకారములు = విధానములు; **చెప్పఁబడెందగఁబదునలువురు** - చెప్పంబడెన్ = చెప్పబడినవి; తగన్ = చక్కగా; పదునలువురున్ = పద్నాలుగుమంది (14); **మనువులుఁదెగ** - మనువులున్ = మునువులు; తెగన్ = అంతరించిపోగ; యుగములు = యుగములు; వేయు = వెయ్యి; **నడవ** - నడవన్ = గడవగా; **దివమజునకగున్** - దివము = దినము; అజున్ = బ్రహ్మదేవున; కున్ = కు; అగున్ = అగును.

8-430-వ.| **అనినఁబరీక్షిన్నరేంద్రుండు** - అనినన్ = అనగా; పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రుండు = రాజు; **శుకయోగీంద్రునకిట్లనియె** - శుక = శుకుడు యనెడి ; యోగ = యోగులలో; ఇంద్రన్ = శ్రేష్ఠున; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-431-ఆ.| ఈ = ఈ; **పదంబులందునీ** - పదంబునన్ = పదవుల; అందున్ = లో; ఈ = ఈ; **మనుప్రముఖుల నెవ్వఁడునుచు** - మను = మనువులైన; ప్రముఖులన్ = గొప్పవారిని; ఎవ్వడున్ = ఎవరు; ఉనుచు = నియమించును; **వారలేమికతననధికవిభవులైరి** - వారలు = వారు; ఏమి = ఏ; కతనన్ = కారణముచే; అధిక = మిక్కిలి; విభవులు = వైభవములుగలవారు; ఐరి = అయితిరి; హరి = విష్ణువు; **యేల** - ఏల = ఎందులకు; **జనియించెనెఱుఁగఁబలుకు** - జనియించెన్ = అవతరించెను; ఎఱుగన్ = తెలియునట్లు; పలుకు = చెప్పుము; **నాకునిద్ధచరిత** - నా = నా; కున్ = కు.

8-432-వ.| **అనినంబారాశర్యకుమారుండిట్లనియె** - అనినన్ = అనగా; పారాశర్య = వ్యాసుని; కుమారుండు = పుత్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

8-433-సీ.| **మనువులు** - మనువులున్ = మనువులు; మునులును = మునులు; **మనుసుతులింద్రులునమరులు** - మను = మునువుల యొక్క ; సుతులున్ = పుత్రులు; ఇంద్రులు = ఇంద్రులు; అమరులు = దేవతలు; హరి = నారాయణుని; **యాజ్ఞనడఁగువారు** - ఆజ్ఞన్ = ఆజ్ఞను; అడగు = లోబడి యుండెడి; వారు = వారు; **యాజ్ఞాదులందఱు** - ఆ = ఆ; యజ్ఞ = యజ్ఞుడు; ఆదులున్ = మున్నగువారు; అందఱున్ = అందరు; **హరిపౌరుషాకృతులా** - హరి = నారాయణుని; పౌరుష = అంశతో; ఆకృతులు = రూపుదాల్చినవారు; ఆ = ఆ; **మనువులుదత్సహాయశక్తి** - మనువులున్ = మనువు; తత్ = అతని యొక్క; సహాయ = సహాయము యనెడి; శక్తి = బలమువలన; **జగముల** - జగములన్ = లోకములను; **నడుపుదురొగి** - నడుపుదురు = పరిపాలించెదరు; ఒగిన్ = క్రమముగా; **నాల్గుయుగముల** - నాల్గు = నాలుగు ( 4); యుగముల = యుగముల; **కడపటఁగాలసంగ్రస్తమైన** - కడపటన్ = చివర; కాల = కాలముచేత; సంగ్రస్తము = మింగబడినవి; ఐన = అయిన; **నిగమచయంబును** - నిగమ = వేదముల; చయంబునున్ = సమూహములను; **నిజతపోబలముల** - నిజ = తమ; తపస్ = తపస్సుల యొక్క; బలములన్ = శక్తిచేత; **మరలఁగాంతురు** - మరలన్ = మళ్ళీ; కాంతురు = దర్శించెదరు; **ఋషివరులుదొంటి** - ఋషి = ఋషులలో; వరులు = శ్రేష్ఠులు; తొంటిన్ = పూర్వము.

8-433.1-తే.| **పగిది** - పగిదిన్ = వలె; **ధర్మంబు** - ధర్మంబున్ = ధర్మమును; నాలుగు = నాలుగు (4); **పాదములనుగలిగి** - పాదములను = పాదములు; కలిగి = పొంది; **వర్తిల్లు** - వర్తిల్లున్ = నడచును; **మనువులుగమలనేత్రునాజ్ఞఁదిరుగుదురేలుదురవనిపతులు** - మనువులున్ = మనువులు; కమలనేత్రున్ = విష్ణునియొక్క; ఆజ్ఞన్ = ఆజ్ఞప్రకారముగ; తిరుగుదురు = వర్తించెదరు; ఏలుదురు = పరిపాలించెదురు; అవనిపతులు = రాజులు; **జగతి** - జగతిన్ = లోకములు; **భాగించి** - భాగించి = పంచుకొని; తమతమ = వారివారి; సమయములను = సమయములందు.

8-434-వ.| **మఱియుంబ్రాప్తులయినవారలనింద్రపదంబులను** - మఱియున్ = ఇంకను; ప్రాప్తులు = ప్రాప్తముగలవారు; అయిన = ఐన; ఇంద్ర = ఇంద్ర; పదంబు = పదవి; లోన్ = అందు; **బహుప్రకారంబుల** - బహు = అనేక; ప్రకారంబులన్ = విధములుగ; **దేవపదంబులను** - దేవ = దివ్యమైన; పదంబులనున్ = పదవులలో; హరి = నారాయణుడు; **ప్రతిష్ఠించుచుండు** - ప్రతిష్ఠించుచుండున్ = నియమించుచుండును; **వారలు** - వారలున్ = వారు; విహిత = నిర్ణయింపబడిన; **కర్మంబుల** - కర్మంబులన్ = కార్యములతో; **జగత్త్రయంబునుంబరిపాలింతురు** - జగత్త్రయంబునున్ = ముల్లోకములను; పరిపాలింతురు = పరిపాలించెదరు; లోకంబులు = లోకములు; **సువృష్టులై** - సువృష్టులు = సుభిక్షములు; ఐ = అయ్యి; **యుండు** - ఉండు = ఉండును.

8-435-సీ.| **యోగీశరూపుఁడై** - యోగి = యోగులలో; ఈశ = ప్రభువు; రూపుడు = స్వరూపముగలవాడు; ఐ = అయ్యి; **యోగంబుఁజూపుచు** - యోగంబున్ = యోగమహత్వమును; చూపుచున్ = ప్రదర్శించుచు; మౌని = ముని; **రూపమునఁగర్మంబుఁదాల్చు** - రూపమునన్ = ఆకృతిలో; కర్మంబున్ = కర్మములను; తాల్చు = ధరించును; **సర్గంబు** - సర్గంబున్ = సృష్టిని; **చేయుఁబ్రజాపతిరూపుఁడై** - చేయున్ = చేయును; ప్రజాపతి = ప్రజాపతి; రూపుడు = స్వరూపముగలవాడు; ఐ = అయ్యి; **యింద్రుఁడై** - ఇంద్రుడు = ఇంద్రుడు; ఐ = అయ్యి; **దైత్యులనేపడంచు** - దైత్యులన్ = రాక్షసులను; ఏపున్ = అతిశయమును; అడంచున్ = అణచివేయును; **జ్ఞానంబునెఱిఁగించుఁజతుర** - జ్ఞానంబున్ = జ్ఞానమును; ఎఱింగించున్ = ఉపదేశించును; చతురన్ = నేర్పుతో; **సిద్ధాకృతిఁగాలరూపమునఁబాకంబు** - సిద్ధ = సిద్ధుని; ఆకృతిన్ = రూపముతో; కాల = కాలముయొక్క; రూపమునన్ = స్వరూపముతో; పాకంబున్ = పరిపక్వమును; **చేయు** - చేయున్ = కలిగించును; **నానావిధములైన** - నానా = అనేక; విధములు = రకములు; ఐన = అయిన; **నామరూపంబులఁగర్మలోచనులకుఁగానఁబడఁడు** - నామ = పేర్లు; రూపంబులన్ = రూపములతో; కర్మలోచనుల = విషయాసక్తుల; కున్ = కు; కానబడడు = కనిపించడు;

8-435.1-ఆ.| చనిన = గడచిన కాలపు ; **రూపములనుఁజనురూపములనింకజనఁగనున్న** - రూపములనున్ = స్వరూపములను; చను = జరుగుతున్నకాలపు; రూపములన్ = స్వరూపములను; ఇంక = ఇంకను; చనగనున్న = జరగబోయెడి; **రూపచయమునతఁడు** - రూప = రూపముల; చయమునన్ = సమూహములను; అతడు = అతడు; **వివిధుఁడై** - వివిధుడు = వేర్వేరురూపములనుండువాడు; ఐ = అయ్యి; **యనేక** - అనేక = పలువిధముల; వృత్తుల = వర్తనలతో; **వెలిఁగించు** - వెలిగించున్ = ప్రకాశించును; **విష్ణుఁడవ్యయుండు** - విష్ణుడు = హరి; అవ్యయుండు = హరి; విమలచరిత = స్వచ్ఛమైనవర్తనగలవాడా.

8-436-వ.| **అనిన** - అనినన్ = అనగా; **భూవరుండిట్లనియె** - భూవరుండు = రాజు; ఇట్లు = ఈవిధముగ; అనియెన్ = పలికెను.

8-437-మ.| **బలినంభోరుహనేత్రుఁడేమిటికినై** - బలిని = బలిని; అంభోరుహనేత్రుడు = విష్ణువు; ఏమిటి = ఎందుల; కిన్ = కు; **పాదత్రయిన్** - పాద = అడుగుల; త్రయిన = మూటిని; **వేఁడె** - వేడెన్ = కోరెను; **నిశ్చలుఁడున్** - నిశ్చలుడున్ = నిర్వికారుడు; **బూర్ణుఁడు** - పూర్ణుడున్ = పూర్ణపురుషుడు; **లబ్దకాముఁడు** - లబ్దకాముడు = పరిపూర్ణ కాముడు ; **రమాసంపన్నుఁడై** - రమాసంపన్నుడున్ = లక్ష్మీదేవియనేడి సంపదగలవాడు ; ఐ = అయిన; **తాఁబరస్థలికిన్** - తాన్ = అతను; పర = ఇతరుల; స్థలి = చోటిన; కిన్ = కు; **దీనునిమాడ్కినేల** - దీనుని = దరిద్రుని; మాడ్కిన్ = వలె; ఏలన్ = ఎందులకు; **చనియెందప్పేమియున్** - చనియెన్ = వెళ్ళెను; తప్పు = తప్పు; ఏమియున్ = ఏమాత్రము; లేక = లేకుండిన; **నిష్కలుషున్** - నిష్కలుషున్ = పాపహీనుని; **బంధనమేల** - బంధనము = బంధించుట; ఏలన్ = ఎందుకని; చేసెను = చేసెను; **వినంగౌతూహలంబయ్యెడిన్** - వినన్ = వినుటకు; కౌతూహలము = కుతూహలము; అయ్యెడిన్ = కలుచున్నది.

8-438-వ.| **అనిన** - అనినన్ = అనగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

8-439-సీ.| **పురుహూతుచేనొచ్చి** - పురూహూతు = ఇంద్రుని; చేన్ = వలన; నొచ్చి = ఓడి; పోయి = పోయి; **భార్గవులచే** - భార్గవుల్ = శుక్రాచార్యుల; చేన్ = వలన; బలి = బలి; **యెట్టకేలకు** - ఎట్టకేల = చిట్టచివర; కున్ = కు; బ్రతికి = కాపాడబడి; వారి = ఆయనకు; **చిత్తంబురాఁగొల్చి** - చిత్తంబురాన్ = కనికరముకలుగునట్లు; కొల్చి = సేవించి; **శిష్యుఁడై** - శిష్యుడు = శిష్యుడు; ఐ = అయ్యి; **వర్తింప** - వర్తింపన్ = నడచుచుండగ; **వారునాతనిభక్తివలన** - వారును = ఆయనకూడ; మెచ్చి = సంతోషించి; **విశ్వజిద్యాగంబు** - విశ్వజిద్యాగంబున్ = విశ్వజిద్యాగమును; **విధితోడఁజేయింప** - విధి = పద్దతిప్రకారము; తోడన్ = తోటి; చేయింపన్ = చేయించగా; **భవ్యకాంచనపట్టబద్ధరథమునర్కువాజులఁబోలు** - భవ్య = దివ్యమైన; కాంచన = బంగారు; పట్టన్ = బట్టలుతో; బద్ధ = కట్టబడిన; రథమున్ = రథమును; అర్కు = సూర్యుని; వాజులన్ = గుర్రములను; పోలు = పోలెడి; **హరులుఁగంఠీరవ** - హరులున్ = గుర్రములు; కంఠీరవ = సింహపు; **ధ్వజము** - ధ్వజమున్ = జండా; **మహాదివ్య** - మహా = గొప్ప; దివ్య = దివ్యమైన; **ధనువుఁబూర్ణ** - ధనువున్ = విల్లు; పూర్ణ = నిండు.

8-439.1-తే.| **తూణయుగళంబుఁగవచంబుఁదొలుత** - తూణ = అమ్ములపొదుల; యుగళంబున్ = జంటను; కవచంబున్ = కవచమును; తొలుత = ముందుగా; హోమ = హోమ; **పావకుండిచ్చెనమ్లానపద్మమాలఁగలుషహరుఁడగు** - పావకుండు = అగ్ని; ఇచ్చెన్ = ఇచ్చెను; అమ్లాన = వాడిపోని; పద్మ = కలువపూల; మాలన్ = మాలను; కలుష = పాపములను; హరుడు = పోగొట్టెడివాడు; అగు = అయిన; తన = అతని; తాత = పితామహుడు; **కరుణనొసఁగె** - కరుణన్ = కృపతో; ఒసగెన్ = ఇచ్చెను; **సోమసంకాశశంఖంబు** - సోమ = చంద్రునితో; సంకాశ = పోలినట్టి; శంఖంబున్ = శంఖము; **శుక్రుఁడిచ్చె** - శుక్రుడు = శుక్రుడు; ఇచ్చెన్ = ఇచ్చెను.

8-440-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

8-441-క.| **పాణియు** - పాణియున్ = బాణములుచేతగలవాడు; **రథియుఁగృపాణియుఁదూణియు** - రథియున్ = రథమెక్కినవాడు; కృపాణియున్ = కత్తిధరించినవాడు; తూణియున్ = అమ్ములపొదిగలవాడు; ధన్వియును = విల్లుధరించినవాడు; స్రగ్వి = పూలదండగలవాడు; **తురగియు** - తురగియున్ = గుర్రముగలవాడు; **దేహత్రాణియు** - దేహత్రాణియున్ = కవచధారి; **ధిక్కృతవిమతప్రాణియు** - ధిక్కృత = తిరస్కరింపబడిన; విమత = శత్రువుల; ప్రాణియున్ = ప్రాణములుగలవాడు; **మణికనకవలయపాణియునగుచున్** - మణి = రత్నాల; కనక = బంగారపు; వలయ = కంకణములుగల; పాణియున్ = చేతధరించినవాడు; అగుచున్ = అగుచు.

8-442-మ.| **పలుదానంబుల** - పలు = అనేకమైన; దానంబులన్ = దానములతో; **విప్రులందనిపి** - విప్రులన్ = బ్రాహ్మణులను; తనిపి = సంతృప్తిపరచి; **తద్భద్రోక్తులంబొంది** - తత్ = వారి; భద్రోక్తులన్ = ఆశీర్వచనములను; పొంది = పొంది; **పెద్దలకున్** - పెద్దల్ = పెద్దల; కున్ = కు; మ్రొక్కి = నమస్కరించి; **విశిష్టదేవతలనంతర్భక్తిఁబూజించి** - విశిష్టదేవతలన్ = ఇలవేల్పును; అంతర్ = ఏకాంత; భక్తిన్ = భక్తితో; పూజించి = పూజలుచేసి; **నిర్మలుఁబ్రహ్లాదునిఁజీరి** - నిర్మలున్ = నిర్మలచరిత్రుని; ప్రహ్లాదునిన్ = ప్రహ్లాదుని; చీరి = పిలిచి; **నమ్రశిరుఁడై** - నమ్ర = వంచిన; శిరుడు = తలగలవాడు; ఐ = అయ్యి; **రాజద్రథారూఢుఁడై** - రాజత్ = మెరిసిపోతున్న; రథ = రథముపై; ఆరూఢుడు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **వెలిఁగెన్** - వెలిగెన్ = ప్రకాశించెను; దానవభర్త = రాక్షసరాజు; **శైలశిఖరోద్వేల్లద్దవాగ్నిప్రభన్** - శైల = కొండ; శిఖర = కొనపై; ఉద్వత్ = మండుచున్న; దవాగ్ని = కార్చిచ్చు; ప్రభన్ = ప్రకాశముతో.

8-443-క.| **దండితమృత్యుకృతాంతులు** - దండిత = దండింపబడిన; మృత్యు = మృత్యుదేవత; కృతాంతులున్ = యమధర్మరాజుగలవారు; **ఖండితసురసిద్ధసాధ్యగంధర్వాదుల్** - ఖండిత = ఓడింపబడిన; సుర = దేవతలు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; గంధర్వ = గంధర్వులు; ఆదుల్ = మున్నగువారు; **పిండితదిశులమరాహిత** - పిండిత = పీడింపబడిన; దిశులు = దిక్కులుగలవారు; అమరాహిత = రాక్షస; **దండాధీశ్వరులు** - దండాధీశ్వరులున్ = సేనానాయకులు; **సములుదన్నుంగొలువన్** - సములున్ = సమబలులు; తన్నున్ = తనను; కొలువన్ = సేవించుచుండగా.

8-444-క.| **చూపుల** - చూపులన్ = చూపులతో; **గగనము** - గగనమున్ = ఆకశమును; **మ్రింగుచునేపున** - మ్రింగుచున్ = కబళించుచు; ఏపునన్ = అతిశయముతో; **దివి** - దివిన్ = నింగిని; **భువియునాతలీతల** - భువియున్ = నేలను; ఆతలలీతలన్ = తలకిందులు; చేయన్ = చేయవలెనని; **రూపించుచు** - రూపించుచున్ = యత్నించుచు; **దనుజేంద్రుఁడు** - దనుజేంద్రుడు = బలిచక్రవర్తి; ప్రాపించెను = పట్టెను; **దివిజనగరపథము** - దివిజనగర = అమరావతి; పథమున్ = దారిని; నరేంద్రా = రాజా.

8-445-వ.| ఇట్లు = ఇలా; **బలవంతుఁడగు** - బలవంతుడు = బలశాలి; అగు = అయిన; బలి = బలి; సురేంద్రుని = దేవేంద్రుని; సాధింప = పగదీర్చుకొనుటకు; సమకట్టి = పూనుకొని; **దండగమనంబులుజేసి** - దండగమనంబులు = దండయాత్రలు; చేసి = చేసి; **నిడుదపయనంబులంజనిచని** - నిడుద = దీర్ఘమైన; పయనంబులన్ = ప్రయాణములు; చనిచని = సాగించి.

8-446-మ.| **కనియెంబుణ్యజనౌకమున్** - కనియెన్ = చూచెను; పుణ్యజనౌకమున్ = స్వర్గమును; **విగతరోగస్వప్న పీడాన్నఖాదన** - విగత = పూర్తిగాపోయిన; రోగ = జబ్బులు; స్వప్న = దుస్స్వప్నములు; పీడ = బాధలు; అన్నఖాదన = ఆకలి; **సంశోకముఁబుష్ప** - సంశోకమున్ = దుఃఖములు; పుష్ప = పూలు; పల్లవ = చిగుళ్ళు; **ఫలోద్దామద్రుమానీకమున్**

- ఫల = పండ్లు; ఉద్దామ = నిండుగాగల; ద్రుమ = వృక్షముల; అనీకమున్ = సమూహములుగలది; **స్వనితోద్ధూత పతాకముంబ్రవిచరద్వైమానికానీకమున్** - = ఉఱుములువలె ఉద్ధూత = ఎగురుతున్న; పతాకమున్ = జండాలుగలది; ప్రవిచరత్ = అధికముగతిరుగుచున్న; వైమానికమున్ = విమానములుగలది; **ఘనగంగాసలిలైకమున్** - ఘన = గొప్ప; గంగా = ఆకాశగంగా; సలిల = జలములు; ఏకమున్ = కలది; **మఘవయుక్తశ్రీకమున్** - మఘవయుక్త = ఇంద్రునివలన; శ్రీకమున్ = సంపత్కరము; నాకమున్ = స్వర్గము.

8-447-వ.| కని = చూసి; **రక్కసులఱేడు** - రక్కసుల = రాక్షసుల; ఱేడు = రాజు; **వెక్కసంబై** - వెక్కసంబు = దుస్సహమైనది; ఐ = అయ్యి; **చాల్పుగల** - చాల్పు = విశాలము; కల = కలిగినది; **వేల్పులనెలవు** - వేల్పులనెలవున్ = స్వర్గమును; **దఱియంజొచ్చి** - దఱియన్ = దరికిచేరి; చొచ్చి = ప్రవేశించి; **చెచ్చెర** - చెచ్చెరన్ = వేగముగ; **ముందటికింజనిచని** - ముందటి = ముందు; కిన్ = కున్; చనిచని = వెళ్ళి; **ముందటనెడపడక** - ముందటన్ = ఎదురుగ; ఎడపడకన్ = ఎడతెగని; మొనమోపి = పొటమరించెడి; **యిగురుచు** - ఇగురుచున్ = లేచిగురు; చిగురు = చిగుర్లు; **తలిరాకుజొంపంబుననమొగుడు** - తలిరాకు = లేతాకులు; జొంపంబునన్ = రెమ్మలు; అనమొగుడు = అరమొగ్గలు; మొగ్గ = మొగ్గలు; **యరవిరి** - అరవిరి = అరవిరిసినపూలు; నెఱవిరి = బాగవిరిసినపూలు; గుత్తి = పూగుత్తులు; పిందె = లేతకాయలు; **పూఁప** - పూప = పచ్చికాయలు; దోరకాయ = అరముగ్గినకాయలు; పండు = ముగ్గినపండ్లు; **గెలకతండంబుల** - గెలక = గెలలు; తండంబులన్ = సమూహములతో; **ప్రేగులాఁగలేక** - ప్రేగులు = బరువులకు; ఆగ = మోయ; లేక = లేక; **మూఁగి** - మూగి = దట్టమైన; **వీఁగిప్రేకలగు** - వీగి = వంగి; ప్రేకలు = బరువెక్కినవి; అగు = అయిన; మ్రాకుల = చెట్ల; **ప్రోకలకుఁబేఁటలగు** - ప్రోకల్ = సమూహముల; కున్ = కు; పేటలు = దట్టములైన; అగు = అయిన; **పెందోఁటలునుదోఁటలగాటంబులై** - పెందోటలును = పెద్దతోటలు; తోటలన్ = తోటలందు; గాటంబులు = అధికములు; ఐ = అయ్యి; నివ్వటిల్లు = నిండైన; **మవ్వంపుఁగ్రొవ్విరులకుఁగవలువివ్వక** - మవ్వంపు = కోమలమైన; క్రొవ్విరుల్ = కొంగ్రొత్తపూల; కున్ = కు; కవలువు = జంటను; ఇవ్వక = వదలక; కసిమసలు = తొట్రుపాటు; కలిగి = కలిగి; ముసిరి = మూగి; కొసరి = కొసరికొసరి; పూనిపోని = పొంగిపోని; **తేనియలాని** - తేనియలన్ = మకరందమును; ఆని = తాగి; **విసరుగలిగి** - విసరు = తూగుట; కలిగి = కలిగి; మసరు = మత్తు; కవిసి = ఎక్కి; క్రొవ్వి = బలిసి; రిమ్మగొని = కైపెక్కి; **జుమ్ముజుమ్మనుచు** - జుమ్ముజుమ్ము = ఝుంఝుం; అనుచు = అనుచు; ఝంఝాటించు = రవములుచేయుచున్న; **తేఁటిదాటులును** - తేటి = తుమ్మెదల; దాటులును = సమూహములు; **దాఁటుపడక** - దాటుపడక = దాటిపోకుండగ; **నాఁటుకొని** - నాటుకొని = తగులుకొని యుండి; పూవిడుచు = విరిపూలను; కూడి = కలిసి; **జోడువీడక** - జోడు = కలియిక; వీడక = వదలక; **క్రొమ్మావులకమ్మని** - క్రొమ్మావుల = గున్నమామిడుల; కమ్మని = రుచికరమైన; **కొమ్మలనిమ్ముల** - కొమ్మలన్ = చిగురుకొమ్మల; ఇమ్ముల = ఉత్సాహముతో; ముసరి = మూగి; **పసిమిగలకిసలయమ్ములు** - పసిమి = లేతదనము; కల = కలిగిన; కిసలయమ్ములున్ = చిగుళ్ళను; పొసగంగ = చక్కగ; మెసంగి = మెక్కి, అధికముగతిని; **కిసరుపడక** - కిసరు = చిరాకు; పడకన్ = పడకుండ; **కసరుచెడి** - కసరు = కోపము; చెడి = పోయి;

**బిట్టురట్టడితనంబులలమిమించి** - బిట్టు = మిక్కలి; రట్టడితనంబులన్ = పెంకితనముతో; అలమించి = చెలరేగి; కరాళించు = కూసెడి; కోయిలల = కోయిలల యొక్క; మొత్తంబులును = సమూహములును; మొత్తంబులయి = గుంపులుకట్టి; **చిత్తంబుల** - చిత్తంబులన్ = మనసులు; **మత్తంబులుగఁదత్తఱంబునదియ్యని** - మత్తంబులుగన్ = ఉత్సాహపు; తత్తఱంబునన్ = తొట్రుపాటుతో; తియ్యని = తియ్యగానున్న; **పండ్లకుఁగయ్యంబులు** - పండ్లు = ఫలములు; కున్ = కు; కయ్యంబులున్ = పోట్లాటలు; చేసి = చేసి; **చయ్యనఁనేసరేఁగి** - చయ్యన = చటుక్కున; ఎసరేగి = విజృంభించి; బేసంబులు = పేసములను; **గాసంబులుగొని** - గాసంబులు = ఆహారముగ; కొని = తీసికొని; వాసికెక్కి = ప్రసిద్ధమగు; **పలుబాసలాడుచు** - పలు = అనేకమైన; బాసలు = పలుకులు; ఆడుచు = పలుకుచు; **బహుప్రకారంబులగు** - బహు = అనేక; ప్రకారంబులు = రకములు; అగు = అయిన; **కీరంబులునుఁగీరంబులకు** - కీరంబులును = చిలుకలు; కీరంబుల్ = చిలుకల; కున్ = కు; **సరిఁగడచి** - సరిగన్ = పోటీ; కడచి = పడి; **మింటనంటనెగసి** - మింటన్ = ఆకాశమును; అంటన్ = అందు; ఎగసి = ఎగిరి; **పెట్టలంబట్టి** - పెట్టలన్ = ఆడపక్షులను; పట్టి = ఉద్దేశించి; చీరి = పిలిచి; **యిట్టట్టు** - ఇట్టట్టు = ఇటునటు; చనక = పోకుండగ; నెట్టుకొని = తోసుకొని; **నెలవుల** - నెలవులన్ = వాసములందు; **వ్రాలుచునింపుగల** - వ్రాలుచున్ = వాలుతూ; నింపుగల = నిండైన; **రవమ్ములుఁగలుఁగు** - రవమ్ములన్ = ధ్వనులు; కలుగు = చేసెడి; **కలరవమ్ములును గలరవమ్ములలరందొలంకుల** - కలరవమ్ములున్ = పావురములు; కలరవమ్ముల్ = కలకలధ్వనులు; అలరన్ = చక్కదనములతో; దొలంకులన్ = పొర్లుచున్న; కొలంకుల = సరస్సుల; **కెలంకులఁగడంకలబ్రియల** - కెలంకులన్ = అలలపై; కండకలన్ = పక్కలందు; ప్రియలన్ = ప్రియురాళ్ళను; **నిడుకొని** - ఇడుకొని = ఉంచుకొని; క్రమ్మి = మూగి; దొమ్మిచేసి = పెనగులాడి; **యెలదమ్మితూఁడులవాఁడులగు** - ఎల = పరువుకొచ్చిన; తమ్మి = కలువల; తూడులన్ = తూండ్లను; వాడులు = వాడిగలవి; అగు = అయిన; **చంచువులంజించి** - చంచువులన్ = ముక్కులతో; చించి = చీల్చికొని; మెక్కి = తిని; చొక్కి = సోలి; మిక్కలి = అధికముగ; **కలఁకలంబడుచునలబలంబులు** - కలకలంబు = కలకలారావములు; పడచు = పెడుతు; అలబలము = గోలలు; చేయు = చేసెడి; కలహంసంబులును = కలహంసలును; **హంసరుచిజనిత** - హంస = హంసల; రుచి = ప్రకాశము; జనిత = కలిగిన; **వికసనముల** - వికసనములన్ = వికాసములతో; వికవిక = పకపక; **నగుచుంబసఁగలిగి** - నగుచున్ = నవ్వుతూ; పసగలిగి = వ్యాపించి; మిసమిస = మిసమిసమని; **మెఱచు** - మెఱచు = మెరుస్తూ; **పసిఁడి** - పసిడి = బంగారు; **కెందమ్మిలిందిరామందిరమ్ముల** - కెందమ్ముల = సరోజములు; ఇందిర = లక్ష్మీదేవియొక్క; మందిరమ్ముల = నివాసముల; **చందమ్ములుగనందమ్ములగు** - చందమ్ములున్ = వలె; కనన్ = అనిపించెడి; తమ్ములు = పద్మములు; అగు = కలిగిన; కొలంకులును = సరస్సులు; కొలంకుల = సరస్సులయొక్క; **కరళ్ళఁదడిసి** - కరళ్ళన్ = అలలలో; తడిసి = తడిసి; వడవడ = వడవడమని; **వడంకుచునల్లిబిల్లులుగొని** - వడంకుచున్ = వణకిపోతూ; అల్లిబిల్లులున్ = అడ్డదిడ్డముగ; కొని = అల్లుకొని; **సాఁగినతీఁగెయిండ్లగండ్ల** - సాగిన = పాకినట్టి; తీగె = తీవెల; ఇండ్లన్ = పొదలలోని; కండ్ల = దగ్గరి; **యీఱములందోరములుచెడి** - ఈఱములన్ = దట్టములైన; తోరములు = బలముతగ్గి; పలువిరుల = రాలినపూల; కమ్మ = కమ్మని; **వలపుల** - వలపులన్ = సువాసనలతో; **ప్రేఁగునందూఱలేక** - ప్రేగునన్ = లోపలకు; దూఱ = చొర; లేక = లేక; **యీడిగలంబడు** - ఈడిగలబడు = చతికిలబడెడి; గాడ్పులును = గాలులు;

**గాడ్పులవలనసెగసి** - గాడ్పుల = గాలుల; వలన = వలన; ఎగసి = ఎగిరి; గగనమున = ఆకాశమునందు; విరిసి = విరిసిన; **పలువన్నెలంజెనగు** - పలు = అనేక; వన్నెలన్ = రంగులతో; చెనగు = చెలరేగెడి; **మేలుకట్టుఁబుట్టంబులతెఱంగున** - మేలుకట్టున్ = మేలుకట్టు; పుట్టంబుల = చాందినీల; తెఱంగున = విధముగ; **దట్టంబులయిన** - దట్టంబులు = చిక్కగానున్నవి; అయిన = అయిన; **కుసుమపరాగంబులునుబరాగంబుల** - కుసుమ = పూల; పరాగంబులును = పుప్పొడిరేణువులును; పరాగంబుల = పుప్పొడిరేణువుల; **సరాంగంబులగు** - సరాగంబులు = రంగులుపొందినవి; అగు = అయిన; **వాఁగువ్రంతల** - వాగు = వాగుల; వ్రంతల = గట్ల; చెంతల = పక్కలందు; **గుంపులుగొని** - గుంపులు = సమూహములు; కొని = కట్టి; **గఱికిజొంపంబుల** - గఱిక = పచ్చిక; జొంపంబులన్ = గుబురులు; **లంపులుదిని** - లంపులు = మేతలు; తిని = తిని; మంపులుగొని = మత్తిలి; **పెల్లునెమర్లు** - పెల్లు = పెద్ద; నెమర్లు = నెమరువేయుటలు; **పెట్టుచునొదుఁగుల** - పెట్టుచున్ = చేయుచు; ఒదుగుల = సమృద్ధములగు; **పొదుగులుగదల** - పొదుగులు = పొదుగులు; కదలన్ = కదులుతుండగ; వాడలవాడల = అన్నివాడలలోను; **జాడలంబరుగులిడు** - జాడలన్ = దారులమ్మట; పరుగులు = పరుగులు; ఇడుచు = పెడుతు; దూడల దూడల; క్రీడల = ఆటలలో; **వేడుకలంగూడుకొని** - వేడుకలన్ = ఇష్ట; కూడుకొని = పూర్తిగా; **యిండ్లవాకిండ్లకుంజేరి** - ఇడ్ల = నివాసముల; వాకిండ్ల = ముందుప్రదేశముల; కున్ = కు; చేరి = చేరి; **పౌరులకోరికలకనుసారికలగుచునమృతంబుఁగురియు** - పౌరుల = పురజనుల; కోరికల్ = కోరికల; అనుసారికలు = ప్రకారముగ; అమృతంబున్ = అమృతమును; కురియు = కురిసెడి; **కామధేనువులునుఁగామధేనువులకు** - కామధేనువులును = కామధేనువులు; కామధేనువుల = కామధేనువుల; కున్ = కు; నిలువ = నిలబడుటకు; **నీడలగుచునడిగిన** - నీడలు = నీడలనిచ్చెడివి; అగుచున్ = అగుచు; అడిగిన = కోరిన; **జనమ్ములకు** - జనమ్ముల = వారి; కిన్ = కి; **ధనమ్ములు** - ధనమ్ములున్ = సంపదలను; **ఘనమ్ముగఁబుడుకు** - ఘనమ్ముగన్ = అధికముగ; పుడుకు = తీర్చెడి; కల్పతరువులును = కల్పవృక్షములును; **కల్పతరువులపల్లవమంజరులఁగుంజరులకు** - కల్పతరువుల = కల్పవృక్షముల; పల్లవ = చిగుళ్ళను; మంజరులన్ = పూలగుత్తులను; కుంజరుల = ఆడ ఏనుగుల; కున్ = కు; విఱిచి = కోసి; **యిచ్చుచు** - ఇచ్చుచు = ఇస్తూ; **మచ్చికలకలిమినిచ్చ** - మచ్చికల = మరుల; కలిమి = సంపదలను; ఇచ్చన్ = సంతోషముతో; **మెచ్చుచుగృతకగిరుల** - మెచ్చుచున్ = మెచ్చుకొనుచు; కృతక = క్రీడా; గిరుల = పర్వతముల; **చఱుల** - చఱులన్ = చరియల; **సిరులనడరు** - సిరుల = సొగసులతో; అడరు = అతిశయించెడి; **పడఁతులనడకలకు** - పడతుల = స్త్రీల; నడకల = నడకల; కున్ = కు; **గురువులగుచు** - గురువులు = నేర్పెడివి; అగుచున్ = అగుచు; మెఱయు = ప్రకాశించెడి; **మురువులనొత్తరించు** - మురువులన్ = మురిపములతో; ఉత్తరించు = దాటెడి; మత్తేభంబులును = ఏనుగులును; నిభంబుల = ఏనుగుల; **సరసనొరసికొని** - సరసన్ = దగ్గర; ఒరసికొని = రాసుకొనుచు; **వరుసఁబరుసఁదనములెడలి** - వరుసన్ = వరుసగా; పరుసదనములు = కరకుదనములు; ఎడలి = తేరి; **సుకరములగు** - సుకరములు = నున్నగానైన; **మకరతోరణస్తంభంబులును** - మకరతోరణ = మకరతోరణముల; స్తంభంబులును = స్తంభములును; తోరణస్తంభంబుల = తోరణస్తంభముల; **చేరువ** - చేరువన్ = దగ్గర; నిలిచి = నిలబడి; **చెఱకువిలుతుండొఱపెఱికిన** - చెఱకువిలుతుండు = మన్మథుడు; ఒఱన్ = ఒరనుండి; పెఱికిన = తీసిన; **బెడిదములగు** -

బెడిదములు = భయంకరములైనవి; అగు = అయిన; నవకంపు = సరికొత్త; **మెఱుఁగుంజిగురుటడిదముల** - మెఱుగున్ = మెరుపులవంటి; చిగురు = వాడియైన; అడిదములన్ = కత్తుల; **తెఱంగున** - తెఱంగునన్ = వలె; **నిలుకడసంపదలుగలుగు** - నిలుకడ = నిలబడిన; సంపదలు = ప్రకాశములు; కలుగు = కలిగుండెడి; శంపల = మెరుపుతీగల; **సొంపునంగరచరణాది** - సొంపునన్ = అందముగల; కర = కాళ్ళు; చరణ = చేతులు; ఆది = మున్నగు; **శాఖలుగల** - శాఖలు = అవయవములు; కల = కలిగిన; **చంద్రరేఖలపోఁడిమిని** - చంద్రరేఖల = నెలవంకల; పోడిమిని = చక్కదనములు; **వాహినిగల** - వాహిని = వాక్చాతుర్యము; కల = కలిగిన; మోహినీ = మోహింపజేసెడి; **విద్యలగ్రద్దనఁజూపులకుందీపులొదవించుచు** - విద్యలన్ = విద్యలతో; గ్రద్దన = శీఘ్రమముగ; చూపుల = చూపుల; కున్ = కు; తీపులు = హాయి; ఒదవించుచున్ = కలిగించుచు; **మర్మకర్మంబు** - మర్మ = శృంగారరహస్య; కర్మంబు = క్రియలను; **వశంబులరయు** - వశంబులు = వశవర్తములు; అరయు = తెలియు; **యశంబులుగలిగి** - యశంబులు = పేరుప్రతిష్టలు; కలిగి = కలిగి; **యనూనంబులగు** - అనూనంబులు = అసమానములు; అగు = అయిన; **విమానంబులెక్కి** - విమానంబులు = విమానములను; ఎక్కి = ఎక్కి; **చచ్చివచ్చిన** - చచ్చి = మరణానంతరము; వచ్చిన = వచ్చినట్టి; **సచ్చరిత్రులకుంజెచ్చెరనెదురుచని** - సచ్చరిత్రుల్ = పుణ్యవర్తనుల; కున్ = కు; చెచ్చెరన్ = శీఘ్రముగ; ఎదురు = ఎదురు; చని = వెళ్ళి; తూకొని = పూని; తోడ్కొని = కూడాతీసుకొని; పోవు = వెళ్ళెడి; **రంభాదికుంభికుంభకుచల** - రంభ = రంభ; ఆది = మున్నగు; కుంభి = ఏనుగు; కుంభ = కుంభములవంటి; కుచల = స్తనములుగలవారి; **కలకలంబులునుగలహంస** - కలకలంబులును = కలకలారావములు; కలహంస = కలహంసలు; కారండవ = కారండవపక్షులు; కోక = జక్కవపక్షులు; సారస = బెగ్గురుపక్షులు; బృంద = సమూహములతో; సుందర = అందమైన; **సుందరియునిందీవరారవిందనంద దిందిందిరయునభంగయు** - సుందరియున్ = స్త్రీలు; ఇందీవర = కలువలు; అరవింద = కమలముల; నంద = సంతోషిచెడి; ఇందిందిరయు = తుమ్మెదలు; అభంగ = శాశ్వతమైనది; **సభంగయునగు** - సభంగయున్ = అలలుగలది; అగు = అయిన; గంగ = గంగానది; **నింగికింబొంగెనో** - నింగి = ఆకాశమున; కిన్ = కి; పొంగెనో = పొంగినదిఏమో; **యని** - అని = అని; మిగుల = మిక్కలి; **దిగులుపడఁబొగడ్తలకెక్కిన** - దిగులపడన్ = వెరపుకలిగించుచు; పొగడ్తల = పెంపుల; కిన్ = కి; ఎక్కిన = ఎక్కినట్టి; **యగడ్తలునునగడ్తల** - అగడ్తలున్ = అగడ్తలు; అగడ్తల = అగడ్తల; మిన్నేటి = ఆకశగంగయందలి; **తేటనీటనీటులీనుపాటి** - తేట = శుభ్రమైన; నీటన్ = నీటిలోని; నీటులు = మురిపముల; ఈనుపాటి = కలిగించెడి; **సూటిచల్లులాటలమేటి** - సూటిచల్లులాటల = జలకాకలాటలలో; మేటి = చక్కగా; **కూటువలుగొనుచునేచిన** - కూటువలుగొనుచు = కూడుకొనుచు; ఏచిన = అతిశయించిన; **ఖేచరకన్యకావారంబులును** - ఖేచరకన్యక = దేవకన్యల; ఆవారంబులును = సమూహములును; **వారవనితాసుపూజిత** - వారవనితా = దేవవేశ్యలచే; సుపూజిత = చక్కగాపూజింపబడెడి; **విరాజితదేహళీ** - విరాజిత = విరాజిల్లెడి; దేహళీ = గడపల; **పాటవంబులగు** - పాటవంబులు = గొప్పదనములుగలవి; అగు = అయిన; **గోపురకనకవాటంబులునుగవాట** - గోపుర = గోపురముల; కనక = బంగారపు; కవాటంబులును = ద్వారములును; కవాట = ద్వారములదగ్గరి; **వేదికాఘటిత** - వేదికా = అరుగులపై; ఘటిత = పొదగబడిన; **మణిగణ** - మణి = రత్నముల; గణ = సమూహముల; **కిరణోదారంబులగునింద్రనీలస్తంభ** - కిరణ =

కాంతులతో; ఉదారంబులు = మిక్కిలునవి; అగు = అయిన; ఇంద్రనీల = ఇంద్రనీలముల; స్తంభ = స్తంభములతో; గంభీరతలును = గంభీరమైనవి; గంభీర = గంభీరము; విమల = స్వచ్ఛమైన; **కమలరాగపాలికావారంబులగు** - కమలరాగ = పద్మరాగ; పాలికా = మాలలు; అవారంబులు = అధికముగగలవి; అగు = అయిన; **చతుర్ద్వారంబులును** - చతుర్ = నాలుగు ( 4); ద్వారంబులును = ద్వారములును; ద్వారదేశంబుల = గుమ్మములముందు; **చావిళ్ళంగావళ్ళుండి** - చావిళ్ళన్ = చావిడిలలో; కావళ్ళు = కాపాలా; ఉండి = ఉండి; ప్రొద్దుపోక = సమయముగడవక; **పెద్దరక్కసులవేల్పులకయ్యంబులు** - పెద్ద = పెద్దపెద్ద; రక్కసులవేల్పుల = దేవదానవుల; కయ్యంబులున్ = యుద్ధములు; **నెయ్యంబులంజెప్పికొనుచున్న** - నెయ్యంబులున్ = ముచ్చట్లను; చెప్పికొనుచున్న = చెప్పుకొంటున్న; **యస్త్రశస్త్రధారులు** - అస్త్రశస్త్ర = శస్త్రాస్త్రములను; ధారులు = ధరించినవారు; **శూరులునయిన** - శూరులు = వీరులు; అయిన = ఐన; **మహాద్వారపాలకవీరులును** - మహా = ముఖ్య; ద్వారపాలక = ద్వారపాలకులైన; వీరులును = వీరులు; **వీరరసజలధివేలోదారంబులయి** - వీరరస = వీరరసము యనెడి ; జలధి = సముద్రపు; వేలా = చెలియలికట్టల; ఉదారంబులు = వంటిపెద్దవి; అయి = అయ్యి; **శుద్ధస్ఫటిక** - శుద్ధ = స్వచ్ఛమైన; స్ఫటిక = స్ఫటికములు; **బద్ధ** - బద్ధ = పొదిగిన; **మహోత్తానంబులగు** - మహా = మిక్కలి; ఉత్తానంబులు = ఎత్తైనవి; అగు = అయిన; **సోపానసుభగాకారంబులును** - సోపాన = మెట్లతో; సుభగాకారంబులును = శోభాకరములు; సుభగాకార = శోభాయమానములను; **ప్రదీపంబులగు** - ప్రదీపంబులు = వెదజల్లెడివి; అగు = అయిన; వజ్ర = వజ్రములు; మహారజిత = బంగారు; వప్రంబులును = కోటలు; **వప్రోపరివజ్రకుడ్య** - వప్ర = కోటల; ఉపరి = పైనగల; వజ్ర = వజ్రముల; కుడ్య = గోడల; **శిరోభాగచంద్రకాంత** - శిరో = పై; భాగ = భాగమునందలి; చంద్రకాంత = పాలరాళ్ళతోకట్టబడిన; **తరుణహిమకరకిరణముఖరంబులగు** - తరుణ = నిండు; హిమకర = చంద్రుని; కిరణ = కిరణములలో; ముఖరంబులు = వెల్లివిరిసెడివి; అగు = అయిన; **సాలశిఖరంబులును** - సాల = ప్రాకార; శిఖరంబులును = బురుజులును; **శిఖరస్తోమధామనికృత్త** - శిఖర = బురుజుల; స్తోమ = సమూహముల; ధామ = మధ్య; నికృత్త = చొరబడుతున్న; **తారకంబులునుదార** - తారకంబులును = తారకలు; ఉదార = మిక్కిలి; తార = మెరిసెడి; **మణిశిలాకఠోరంబులగుచు** - మణి = వజ్రపు; శిల = రాళ్ళువలె; కఠోరంబులు = గట్టివి; అగుచున్ = అగుచు; మిగుల = మిక్కిలి; గరిత = గొప్పదనములుగలవి; **యగు** - అగు = అయిన; **నగరిసిరి** - నగరి = నగరముయొక్క; సిరి = ఐశ్వర్యమును; **మీఱనమరు** - మీఱన్ = అతిశయించునట్లు; అమరు = అమరియన్నట్టి; మొగులు = మబ్బులను; **పొడగనినిలుకడలకు** - పొడగనిన్ = కనబడెడి; ఇలు = రెండు ( 2); కడలు = వైపుల; కున్ = కు; **నలువనడిగికొని** - నలువన్ = బ్రహ్మదేవుని; అడగికొని = అడిగి; **పడసిన** - పడసిన్ = పొందిన; **పసిఁడి** - పసిడి = బంగారు; **తెరలవలువల** - తెరల = మరుగు; వలువల = బట్టలవంటి; **బెడంగునందోరంబులగు** - బెడంగునన్ = కఠినమైనవి; తోరంబులు = బలమైనవి; అగు = ఐన; **ప్రాకారంబులునుబ్రాకారకాంచనాంచిత** - ప్రాకారంబులును = ప్రహారీగోడలు; ప్రాకార = ప్రహారీలకు; కాంచన = బంగారము; అంచిత = తాపడముచేసిన; **యుద్ధసన్నద్ధమహాఖర్వ** - యుద్ధ = యుద్ధమునకు; సన్నద్ధ = సిద్దమైన; మహాఖర్వ = అధికసంఖ్యలోగల; గంధర్వ = గంధర్వుల; **వాహినీపాలకంబులగు** - వాహినీ = సేనలచే; పాలకంబులు = కాపాలాకాయబడెడివి; అగు = అయిన; **మరకతాట్టాలకంబులునునట్టాలకోత్తుంగ** - మరకత =

మరకతపు; అట్టాలకంబులును = కోటగోడలు; అట్టాలక = కోటగోడలంత; ఉత్తుంగ = ఎత్తైన; **వజ్రమయ** - వజ్ర = వజ్రములు; మయ = పొదిగిన; **స్తంభోదంచనంబులును౼బరభటప్రాణవంచనంబులు** - స్తంభ = స్తంభములపైకి; ఉదంచనంబులును = ఎత్తబడినవి; పరభట = శత్రువుల; ప్రాణ = ప్రాణములను; వంచనంబులు = తీసెడివి; **సముదంచనంబులునగు** - సమ = మిక్కలి; ఉదంచనములు = ఎత్తబడినవి; అగు = అయిన; దంచనంబులును = శతఘ్నులు; దంచనంబుల = శతఘ్నుల; తుదలు = చివర్లు; రథంబుల = రథములయొక్క; **యిరుసులునొరసికొనంగోట** - ఇరుసులన్ = ఇరుసులను; ఒరసికొనన్ = రాసుకొనుచున్న; కోట = కోటకు; **యీవలి** - ఈవలి = ఇవతలివైపు; **యావలి** - ఆవలి = ఆవతలివైపు; తివియని = ఆరిపోని; **దివియలకరణి** - దివియల = దీపములు; కరణిన్ = వలె; **రుచిరములగుచు౼బచరించునహిమకర** - రుచిరముల్ = కాంతివంతములు; అగుచున్ = అగుచు; పచరించు = తిరిగెడి; అహిమకర = సూర్య; హిమకర = చంద్ర; మండలంబులును = మండలములు; **హిమకరమండలంబునిద్దంపుటద్దంబని** - హిమకర = చంద్ర; మండలంబున్ = మండలమును; ఇద్దంపుటద్దంబు = నిగ్గుటద్దము; అని = అని; **మూ౼గితొంగిచూచుచు** - మూగి = చేరి; తొంగిచూచుచున్ = తొంగిచూస్తూ; **నలికఫలకంబుల౼గులకములు౼గొను** - నలిఫలకంబులన్ = నుదిటి; గులకములుగొను = గుంపుగూడెడి; **నలకములందరపి** - నలకములన్ = ముంగురలను; తరపి = సరిదిద్దుకొని; **తిలకములందెఱంగుపఱచుకొను** - తిలకములన్ = బొట్టులను; తెఱంగుపఱచుకొను = సరచేసికొనెడి; **సమయముల** - సమయములన్ = సమయములందు; **వెనుకనొ౼దిగి** - వెనుకన్ = వెనకపక్క; ఒదిగి = పక్కకువంగి; కదిసి = చేరి; **ముకురంబులంబ్రతిఫలితులైన** - ముకురంబులన్ = అద్దములలో; ప్రతిఫలితులు = ప్రతిబింబించుచున్నవారు; ఐన = అయిన; **పతులితర** - పతులు = భర్తలు; ఇతర = ఇతర; **సతులరతులకనుమతులని** - సతుల = భార్యలతో (స్త్రీలతో); రతుల్ = వలపుల; కిన్ = కు; అనుమతులు = అంగీకరించువారు; అని = అని; కనుకనిన్ = సంభ్రమించి; మరలి = మళ్ళా; నీడ = ప్రతిబింబములు; **తలంగిన౼గలంగిచని** - తలంగినన్ = మాసిపోగా; కలంగి = కలతచెంది; చని = వెళ్ళి; **కాంతులువొలయనలయు** - కాంతులు = భర్తలు; వొలయన్ = కలియుటకై; అలయు = ఎదురుచూచెడి; **ముగుదలకునేకాంతంబులై** - ముగుదల = ముగ్దల, సుందరీమణుల; కున్ = కు; ఏకాంతంబులు = ఏకాంతమునకు వీలైనవి; ఐ = అయ్యి; **గగనసముత్సేధంబులైన** - గగన = ఆకాశముతో; సమ = సమానమైన; ఉత్సేధంబులు = ఎత్తైనవి; ఐన = అయిన; రాజసౌధంబులును = అంతఃపురమేడలు; **సౌధంబుల** - సౌధంబులన్ = మేడల; సీమల = డాబాలపైన; **ముత్తియంపుసరులతోడి** - ముత్తియంపు = ముత్యాల; సరుల = హారముల; తోడి = తోటి; **నిబ్బరపుగుబ్బచన్నుల** - నిబ్బరపు = పెద్దపెద్ద; గుబ్బ = గుండ్రని; చన్నుల = స్తనముల; **చెన్నులంబ్రక్కలంజుక్కలపదవులుండ** - చెన్నులన్ = అందముల; ప్రక్కలన్ = పక్కనే; చుక్కల = తారకల; పదవులు = మండలములు; ఉండన్ = ఉండునట్లు; **మండితసౌధశిఖరంబులకు** - మండిత = అలంకరింపబడిన; సౌధ = మేడల; శిఖరంబుల్ = శిఖరాల; కున్ = కు; **శృంగారంబులయిన** - శృంగారంబులు = ఆభరణములు; అయిన = ఐన; భృంగారంబులును = బంగారుకలశములు; **భృంగారశయనజాల** - భృంగార = బంగారపు; శయన = పాన్పులు; జాల = కిటికీలు; **డోలికానిశ్రేణికాదివిశేష** - డోలిక = ఊయలలు; ఆనిశ్రేణిక = మెట్లవరుసలు; ఆది = మున్నగు; విశేష = మిక్కిలి; **రమ్యంబులయిన** - రమ్యంబులు =

మనోహరములు; అయిన = ఐనట్టి; హర్మ్యంబులును = మేడలు; హర్మ్య = మేడల; **కనకగవాక్షరంధ్రనిర్గత** - కనక = బంగారు; గవాక్ష = కిటికీల; రంధ్ర = కన్నములనుండి; నిర్గత = వెలువడెడి; **కర్పూరకుంకుమాగరు** - కర్పూర = కర్పూరము; కుంకుమ = కుంకుమపువ్వు; అగరు = అగరులయొక్క; **ధూపధూమంబులును** - ధూప = సువాసనల; ధూమంబులును = పొగలు; ధూమంబులు = పొగలను; **జీమూతస్తోమంబులని** - జీమూత = మేఘముల; స్తోమంబులు = సమూహములు; అని = అని; **ప్రేమంబులుబ్బ** - ప్రేమంబులు = ప్రేమలు; ఉబ్బ = పెరిగిపోగా; **గొబ్బునదబ్బాటుపబ్బంబులబ్బెనని** - గొబ్బున = శీఘ్రముగ; డబ్బాటు = అనుకోకుండగ; పబ్బంబులు = ఉత్సవములు; అబ్బెను = కలిగినవి; అని = అని; **మరులుఁగొని** - మరులుగొని = మురిసిపోయి; పురుల = పింఛముల; వన్నియల = రంగుల; సిరులు = ఐశ్వర్యములు; **సరులుగొనంగుట** - సరులుగొనంగుటన్ = వర్ధిల్లుటవలన; **విటపములఁదటపెట** - విటపములన్ = చెట్లపై; తటపెట = తపతప; **నటించుచుఁబలుకులు** - నటించుచున్ = నాట్యములుచేయుచు; పలుకులు = కేకలు; **విరిసికికురుపొడుచు** - విరిసి = విరిసి; కికురుపొడుచు = వంచించెడి; వలజేని = మన్మథుని; **మఱుపుఁజదువులటీకలనంగేకలిడు** - మఱుపు = శృంగారపు; చదువుల = చదువులయొక్క; టీకలు = అర్థములు; అనన్ = అన్నట్లుగా; కేకలు = కేకలు; ఇడు = పెట్టెడి; నెమిళ్ళును = నెమలులు; **నెమిళ్ళపురులనారలు నారుల గురతనంపు** - నెమిళ్ళ = నెమలులయొక్క; పురులన్ = పింఛములను; నారలున్ = అల్లెతాళ్ళుగను; ఆరులన్ = అరుపులను, కేకలను; కురతనంపు = గట్టి; విండ్ల = ధనుస్సుల యొక్క; నినదములను = టంకారములు; అను = అనెడి; **తలంపులందోఁకలుజడిసి** - తలంపులన్ = భావములతో; తోకలు = తోకలు; జడిసి = చలింపించి; **వీఁకలు** - వీకలు = పరాక్రమములు; మెఱసి = అతిశయించి; **మూఁకలుఁగొని** - మూకలుగొని = గుంపులుగొని; **దివికెగిరి** - దివి = ఆకాశమున; కిన్ = కి; ఎగిరి = ఎగిరి; **రవికింగవిసిన** - రవి = సూర్యుని; కిన్ = కి; గవిసిన = చేరిన; **రాహువుక్రియం** - రాహువు = రాహువు; క్రియన్ = వలె; **దివిఁదడంబడు** - దివిన్ = ఆకాశమున; తడంబడు = చలించెడి; **పడగలునుబడగలును** - పడగలును = జండాలు; పడగలును = జండాలు; **గొడుగులునుదమకునాలంబులకునడియాలంబులుగఁదోరంబులైన** - గొడుగులునున్ = గొడుగులు; తమ = వారల; కున్ = కు; ఆలంబుల్ = యుద్ధముల; కున్ = కు; అడియాలంబులుగన్ = చిహ్నములుగ; తోరంబులు = బలమైనవి; ఐన = అయిన; **సారంబుల** - సారంబులన్ = చేవగల; బీరంబులు = పరాక్రమములతో; మెఱసి = విజృంభించి; **బెబ్బులులగబ్బునంగరులసిరుల** - బెబ్బులుల = పెద్దపులుల; గబ్బునన్ = వలె; కరుల = ఏనుగుల; సిరులన్ = ఐశ్వర్యమువలె; సింగంబుల = సింహముల; **భంగుల** - భంగులన్ = వలె; శరభంబుల = శరభమృగముల; **రభసంబుల** - రభసంబులన్ = గొడవలవలె; ధూమకేతువుల = తోకచుక్కల; **రీతుల** - రీతులన్ = వలె; **పైరింజీరికింగొనక** - పైరిన్ = శత్రువునకు; చీరికింగొనక = లెక్కచేయక; **శంకలుడిగి** - శంకలు = సందేహములు; ఉడిగి = విడిచిపెట్టి; **అంకెలిడుచు** - అంకెలు = గట్టికేకలు; ఇడుచున్ = వేస్తూ; **లంకెలై** - లంకెలు = గుంపుకూడినవారు; ఐ = అయ్యి; లెక్కకుమిక్కలి = అత్యధికముగ; **యగుచు** - అగుచున్ = అగుచు; **రక్కసుల** - రక్కసులన్ = రాక్షసుల; చక్కటి = చక్కనైన; **యెక్కటికయ్యముల** - ఎక్కటికయ్యముల = ద్వంద్వయుద్ధములందు; **డయ్యములెఱుంగందిరుగు** - డయ్యములు = భయములు; ఎఱుగన్ = తెలియకుండ; తిరుగు = విహరించెడి; **వీరభటకదంబులునుగదంబ** - వీర =

వీరులైన; భట = సైనికుల; కదంబులును = సమూహములును; కదంబ = మిళితములైన; **కరవాలశూలాదుల** - కరవాల = కత్తులు; శూల = బల్లెములు; ఆదులన్ = మున్నగువాని; మెఱుంగులు = తళతళలు; మెఱపుల = మెరుపుల; **తెఱంగులం** - తెఱంగులన్ = వలె; **దిశల** - దిశయన్ = దిక్కుల; **చెఱంగులందుఱంగలింప** - చెఱంగుల్ = అంచులవరకు; తుఱంగలింపన్ = వ్యాపించగా; నేమి = రథములఇరుసుల; **నినదంబులుదరములగునుఱుములుగనడ** - నినదంబులు = శబ్దములు; తరములు = తముకుల; ఉఱుములుగన్ = ఉరుములుగా; అడ = దట్టమైన; **మొగిళ్ళ** - మొగిళ్ళు = మేఘములవలె; **పెల్లునంబ్రవర్ధితరథిక** - పెల్లునన్ = పెళ్ళుమని; ప్రవర్ధిత = అధికముగవర్ధించెడి; రథిక = రథములోనిశూరుల; **మనోరథంబులగు** - మనోరథంబులు = కోరికలుగలవి; అగు = అయిన; రథంబుల = రథముల; గములును = సమూహములు; **గములుఁగొని** - గములుగొని = గుంపులువారి; **గమనవేగంబువలన** - గమన = పరిగెత్తెడి; వేగంబు = వేగముల; వలన = వలన; **హరిహరుల** - హరి = సూర్యుని; హరులన్ = గుర్రములను; నగి = వెక్కిరించి; **గాలింజాలింబడంగేలికొని** - గాలిన్ = వాయువును; జాలింబడన్ = దీనుడగునట్లు; గేలికొని = వేళాకోళముచేసి; **ఘనంబులగు** - ఘనంబులు = గొప్పవి; అగు = అయిన; **మనంబులందెగడి** - మనంబులన్ = మనస్సుల(వేగమును); తెగడి = ఓడించి; నెగడు = అతిశయించెడి; **సురంగంబులగు** - సురంగంబులు = మంచివడిగలవి; అగు = అయిన; తురంగంబులును = గుర్రములు; **రంగదుత్తుంగ** - రంగత్ = నొగసైన; ఉత్తుంగ = ఎత్తైన; **విశదమదకల** - విశద = మిక్కలి; మద = మదము; కల = కలిగినట్టి; **కరటికటతట** - కరటి = ఏనుగుల; కటతట = కణతలందు; జనిత = పుట్టిన; మదసలిల = మదజల; **కణగణ** - కణ = బిందువుల; గణ = సముదాయములుగ; విగళిత = జారునవి; **దశశతనయనభుజసరళమిళిత** - దశశతనయన = దేవేంద్రుని; భుజసరళిన్ = భుజబలముతో; మిళిత = కలిసిన; లలిత = మనోజ్ఞమైన; **నిఖిలదిగధిపతి** - నిఖిల = సమస్తమైన; దిగధిపతి = దిక్పాలకుల; **శుభకరకరకనకకటకఘటిత** - శుభకర = శుభకరములైన; కర = చేతుల; కనక = బంగారు; కటక = కంకణములందు; ఘటిత = పొదగిన; **మణిసముదయ** - మణి = మణుల; సముదయ = సమూహముల; సముదిత = రాలిన; **రేణువర్గదుర్గమంబులయిన** - రేణు = ధూళికణముల; వర్గ = సమూహములచే; దుర్గమంబులు = దాటరానివి; అయిన = ఐనట్టి; **నిర్వక్రమార్గంబులును** - నిర్వక్ర = వంకరలులేని; మార్గంబులును = దారులు; **మార్గస్థలోపరిగతాగత** - మార్గస్థల = మార్గములందలిచోటు; ఉపరిగతా = పైన; ఆగత = పడిన; **శతశతాయతానేకగణనాతీత** - శతశతాయత = వందవందలఆయతముల; అనేక = అనేకమైన; గణనాతీత = లెక్కింపరాని; **రోహణాచలతట** - రోహణ = రోహణ యనెడి ; అచల = పర్వత; తట = చరియలందు; **విరాజమానంబులగు** - విరాజమానంబులు = విరాజిల్లెడివి; అగు = అయిన; విమానంబులును = విమానములు; విమాన = విమానములందు; విహరమాణ = విహరించుచున్న; **సుందరసుందరీసందోహ** - సుందర = అందమైన; సుందరీ = స్త్రీల; సందోహ = సమూహములచే; సంవాదిత = చక్కగావాయింపబడెడి; భూరి = అతిపెద్ద; భేరీ = రాండోళ్ళు; వీణా = వీణలు; పణవ = తప్పెట్లు; మృదంగ = మృదంగములు; కాహళ = బాకాలు; **శంఖాది** - శంఖ = శంఖములు; ఆది = మున్నగు; **వాదనానూన** - వాదన = వాయిద్యముల; అనూన = సాటిలేని; గాన = పాటలుపాడుట; సాహిత్య = కవితలుపలుకుట; నృత్య = నాట్యముల; **విశేషంబులును** - విశేషంబులన్ = గొప్పదనములతో; **విశేషరత్నసంఘటిత** - విశేష = అధికమైన; రత్న =

రత్నములు; సంఘటిత = పొదగబడి; **శృంగారశృంగాటక** - శృంగార = అలంకరింపబడిన; శృంగాటక = గద్దెల; వాటికా = సభామండప; **దేహదేహళీప్రదీపంబులును** - దేహ = గృహములందు; దేహళీ = గమ్మములందు; ప్రదీపంబులును = వెలగింపబడిన; **దీపాయమానమానిత** - దీపాయమాన = దీపములుచే; మానిత = అలంకరింపబడిన; సభామండప = సభామండపములందు; ఖచిత = పొదగిన; రుచిర = కాంతివంతములైన; **చింతారత్నంబులునుంగలిగి** - చింతారత్నంబులునున్ = చింతామణులును; కలిగి = కలిగి; **రత్నాకరంబునుంబోలెననిమిష** - రత్నాకరంబునున్ = సముద్రమును; పోలెన్ = వలె; అనిమిష = చేపలతో, దేవతలతో; కౌశిక = ముంగిసలు, ఇంద్రునితో; వాహినీ = ప్రవాహములతో, ఆకాశగంగతో; **విశ్రుతంబయి** - విశ్రుతంబు = ప్రసిద్ధమైనది; అయి = అయ్యి; **శ్రుతివాక్యంబునుంబోలెనకల్మష** - శ్రుతి = వేద; వాక్యంబులనున్ = వాక్కులను; పోలెన్ = వలె; అకల్మష = నిర్మలమైన, పవిత్రమైన; సువర్ణ = బంగారముతో, అక్షరములతో; **ప్రభూతంబయి** - ప్రభూతంబు = పెంపొందినది, నిండినది; అయి = అయ్యి; **భూతపతికంఠంబునుంబోలె** - భూతపతి = పరమశివుని; కంఠంబునున్ = కంఠము; పోలెన్ = వలె; **భోగిరాజకాంతంబయి** - భోగి = సర్ప, సంపన్నులైన; రాజ = రాజులచే, ప్రభువులచే; కాంతంబు = ప్రకాశించుతున్నది, ఒప్పుచున్నది; అయి = అయ్యి; **కాంతాకుచంబునుంబోలె** - కాంత = స్త్రీల; కుచంబునున్ = స్తనముల; పోలెన్ = వలె; **సువృత్తంబయి** - సువృతంబు = గుండ్రనిది, మంచిచరిత్రగలది; అయి = అయ్యి; **వృత్తజాతంబునుంబోలె** - వృత్తజాతంబునున్ = పద్యములసమూహముల, జీవనప్రదము; పోలెన్ = వలె; సదా = ఎల్లప్పుడు; **గురులఘు** - గురు = గురువులతోను, బృహస్పతితోను; లఘు = లఘువులతోను, నీతి; **నియమాభిరామంబయి** - నియమ = యతులతోను, నియమములతోను; అభిరామంబు = ఒప్పుచున్నది, కూడినది; అయి = అయ్యి; రామచంద్రుని = రామచంద్రుని యొక్క; **తేజంబునుంబోలె** - తేజంబునున్ = తేజస్సు; పోలెన్ = వలె; **ఖరదూషణాది** - ఖర = ఖరుడు, కఠినమైన; దూషణ = దూషణుడు, నిందించుటలు; ఆది = మున్నగు; **దోషాచరానుపలబ్ధంబయి** - దోషాచరా = రాక్షసులకు, దోషములు ఆచరించువారికి; అనుపలబ్ధంబు = చేరశక్యముకానిది, పొందశక్యముకానిది; అయి = అయ్యి; **లబ్ధవర్ణుచరిత్రంబునుంబోలె** - లబ్ధవర్ణు = పండితుని, మంచిరాగములుకలదాని; చరిత్రంబునున్ = చరిత్ర; పోలెన్ = వలె; **విమలాంతరంగద్యోతమానంబయి** - విమల = స్వచ్ఛమైన, నిర్మలమైన; అంతరంగ = హృదయములకు, మనస్సులకు; ద్యోతమానంబు = స్ఫురించునది, ప్రకాశించునది; మానధనుని = అభిమానవంతుని; **నడవడియునుంబోలె** - నడవడియున్ = చరితము; పోలెన్ = వలె; **సన్మార్గభాతి** - సన్మార్గ = మంచిమార్గము, ఆకాశమార్గమున; భాతి = వలె, చుక్కలతో; **సుందరంబయి** - సుందరంబు = చక్కనైనది, అందమైనది; అయి = ఐ; **సుందరోద్యానంబునుంబోలె** - సుందర = అందమైన; ఉద్యానంబునున్ = తోట; పోలెన్ = వలె; **రంభాంచితాశోక** - రంభా = అరటిచెట్లతో, రంభతో; అంచిత = కూడిన; అశోక = అశోకవృక్షములు, ఆనందముగానున్న; **పున్నాగంబయి** - పున్నాగంబు = సురపొన్నచెట్లుగలది, పురుషశ్రేష్ఠులుగలది; అయి = ఐ; **పున్నాగంబునుంబోలె** - పున్నాగంబునున్ = సురపొన్నచెట్లు; పోలెన్ = వలె; సురభి = సువాసనలతోకూడిన, కామధేనువు; **సుమనోవిశేషంబయి** - సుమనో = పుష్పములుతో, దేవతలతో; విశేషంబు = అతిశయించినది, నిండినది; అయి = ఐ; **శేషాహిమస్తకంబునుంబోలెనున్నత** - శేష = ఆదిశేష; అహి = సర్పముయొక్క;

మస్తకంబునున్ = శిరస్సు; పోలెన్ = వలె; ఉన్నత = మహోన్నతమైన, విశేషమైన; **క్షమావిశారదంబయి** - క్షమా = భూమండలము, క్షమించెడిగుణముతో; విశారదంబు = కలది, ఒప్పుచున్నది; అయి = ఐ; **శారదసముదయంబునుంబోలె** - శారద = శరత్కాలము; సముదయంబునున్ = విరిసిన; పోలెన్ = విధముగ; **ధవళజీమూత** - ధవళ = తెల్లని; జీమూత = మేఘములతో, కొండలతో; **ప్రకాశితంబయి** - ప్రకాశితంబు = విరాజిల్లెడిది, ప్రకాశించునది; అయి = ఐ; **సితేతరాజినదానంబునుంబోలె** - సితేతరాజిన = కృష్ణాజిన, ముగింపులేని జయము ; దానంబునున్ = దానము, వరములు; పోలెన్ = వలె; **సరసతిలోత్తమంబయి** - సరస = మంచి, సరసురాలైన; తిలోత్తమంబు = నవ్వులతోచక్కనిది, తిలోత్తమతోకూడినది; అయి = ఐ; **యుత్తమపురుష** - ఉత్తమపురుష = ఉత్తముని, ఉత్తమపురుషలోని; **వచనంబునుంబోలెననేక** - వచనంబునున్ = వాక్కులు, మాటలు; పోలెన్ = వలె; అనేక = అనేకమైన, అఖండమైన; **సుధారసప్రవర్షంబై** - సుధారస = తీయదనమును, అమృతమును; ప్రవర్షంబు = మిక్కలిగనిచ్చెడివి, వర్షించెడివి; ఐ = అయ్యి; **వర్షాదియునుంబోలెనుల్లసదింద్రగోపంబయి** - వర్ష = వర్షము, వర్షఋతువు; ఆదియునున్ = ప్రారంభమువలె; ఉల్లసత్ = ఉల్లాసవంతమైన, ప్రకాశించెడి; ఇంద్రగోపంబు = ఆరుద్రపురుగులుగలది, ఇంద్రునిచే పాలింపబడెడిది; అయి = ఐ; **గోపతిమూఃపురంబునుంబోలె** - గోపతి = నందీశ్వరుని; మూపురంబునున్ = మూపురము; పోలెన్ = వలె; **విచక్షురార్యాలంకృతంబై** - విచక్షురార్యా = శివపార్వతులతో, దేవతోత్తములతో; అలంకృతంబు = అలంకరింపబడినది, విరాజిల్లుచున్నది; ఐ = అయ్యి; **కృతార్థంబయిన** - కృతార్థంబు = తగినపేరుగలది, ధన్యమైనది; అయిన = ఐనట్టి; **యమరావతీనామనగరంబు** - అమరావతీ = అమరావతి యనెడి; నామ = పేరుగల; నగరంబున్ = పట్టణమును; **చేరంజని** - చేరన్ = దగ్గరకు; చని = వెళ్ళి; **కోటచుట్టునుంబట్టుగలుగ** - కోట = కోటకు; చుట్టునుంబట్టుగలుగన్ = చుట్టుముట్టుటకు; **బలంబులఃజలంబున** - బలంబులన్ = సైన్యములను; చలంబునన్ = శీఘ్రతతో; **విడియంబంచి** - విడియన్ = విడిదిచేయుటకు; పంచి = అనుజ్ఞయిచ్చి; పొంచి = దాగియుండి; **మార్గంబులెల్లనరికట్టుకొని** - మార్గంబులు = దార్లు; ఎల్లన్ = అన్నిటిని; అరికట్టుకొని = అడ్డగించుచు; **యేమఱక** - ఏమఱక = ఏమరుపాటులేక; **యుండెను** - ఉండెను = ఉండెను; అంత = అంతట.

8-448-క.| మాయరు = చెరగనివ్వరు; **నగవులకునుగనుమూయరు** - నగవుల్ = నవ్వుల; కునున్ = కు; కనుమూయరు = మరణించరు, కన్నులార్పరు; **కాలంబుకతన** - కాలంబు = కాలము యొక్క; కతనన్ = ప్రభావమువలన; ముదియరు = ముసలివారుకారు; ఖలులన్ = దుష్టులను; డాయరు = దరిచేరరు; **పుణ్యజనంబులబాయరు** - పుణ్యజనంబులన్ = పుణ్యవంతులను; పాయరు = విడువరు; **సురరాజవీటి** - సురరాజ = దేవేంద్రుని; వీటి = పట్టణపు; **ప్రమదాజనముల్** - ప్రమదా = స్త్రీ; జనముల్ = జనములు.

8-449-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

8-450-క.| **దుర్భరదానవశంఖావిర్భూతధ్వనులు** - దుర్భర = భరింపశక్యముకాని; దానవ = రాక్షసుని; శంఖ = శంఖమునుండి; ఆవిర్భూత = వెలువడిన; ధ్వనులు = శబ్దములు; నిండి = పూరింపబడి; **విబుధేంద్రవధూ** - విబుధ = దేవతలైన; ఇంద్ర = శ్రేష్ఠుల; వధూ = స్త్రీల; గర్భములు = గర్భములు; పగిలి = బ్రద్దలై; లోపలి = లోపల ఉన్న ; **యర్భకతతులావురనుచునాక్రోశించెన్** - అర్భక = శిశువుల; తతులు = సమూహములు; ఆవురు = ఆ; అనుచున్ = అనుచు; ఆక్రోశించెన్ = దుఃఖించెను.

8-451-వ.| అంత = అంతట.

8-452-సీ.| బలి = బలి; వచ్చి = వచ్చి; **విడియుట** - విడియుటన్ = ఉన్నవిషయము; బలభేది = ఇంద్రుడు; వీక్షించి = చూసి; **గట్టిగాఁగోటకుఁగాపుపెట్టి** - గట్టిగా = బలమైనవిధముగ; కోట = కోట; కున్ = కు; కాపు = కాపలా; పెట్టి = ఏర్పాటుచేసి; **దేవవీరులుఁదాను** - దేవ = దేవతా; వీరులున్ = సేనానాయకులును; తాను = అతను; దేవతామంత్రిని = బృహస్పతిని; రప్పించి = పిలిపించి; సురవైరి = రాక్షసుడు; **రాకఁజెప్పి** - రాకన్ = వచ్చుటను; చెప్పి = తెలియజేసి; **ప్రళయానలుని** - ప్రళయ = ప్రళయకాలపు; అనలుని = అగ్ని; **భంగి** - భంగిన్ = వలె; **భాసిల్లుచున్నాఁడు** - భాసిల్లుచున్నాడు = మండిపడుతున్నాడు; **ఘోరరాక్షసులనుగూడినాఁడు** - ఘోర = భీకరమైన; రాక్షసులను = రాక్షసులను; కూడినాడు = కూడి ఉన్నాడు; **మనకోడి** - మన = మన; కున్ = కు; ఓడి = ఓడిపోయినవాడై; చని = వెళ్ళి; **నేఁడు** - నేడు = ఇవాళ; **మరల** - మరలన్ = మళ్ళీ; **వీఁడేతెంచెనే** - వీడు = ఇతడు; ఏతెంచెన్ = వచ్చెను; ఏ = ఎట్టి; **తపంబున** - తపంబునన్ = తపస్సువలన; **వీనికింత** - వీని = ఇతని; కిన్ = కి; ఇంత = ఇంతధైర్యము; **వచ్చెనీ** - వచ్చెన్ = వచ్చినదో; ఈ = ఈ.

8-452.1-ఆ.| **దురాత్మునకునెవ్వఁడుదోడయ్యెనింక** - దురాత్మున్ = దుష్టుని; కున్ = కి; ఎవ్వడు = ఎవరు; తోడు = సహాయముచేయువాడు; అయ్యెన్ = అయినాడో; ఇంక = ఇక; **వీనిగెల్వనేది** - వీనిన్ = ఇతనిని; గెల్వన్ = జయించుటకు; ఏది = ఏమిటి; త్రోవ = దారి; **యేమి** - ఏమి = ఏమిటి; **చేయువారమెక్కడి** - చేయువారము = చేయగలము; ఎక్కడి = ఎక్కడిదింత; **మగఁటిమినెదురు** - మగటిమి = పరాక్రమము; ఎదురన్ = ఎదురుగా; **మోహరింపనెవ్వఁడోపు** - మోహరింపన్ = సేనలను నిలుపుటను; ఎవ్వడు = ఎవరు; ఓపు = చేయగలరు.

8-453-క.| **మ్రింగెడునాకాశంబునుఁబొంగెడునమరాద్రికంటెఁబొడవై** - మ్రింగెడున్ = కబళించును; ఆకాశంబున్ = ఆకాశమును; పొంగెడున్ = విజ్రుంభిస్తుండెను; అమరాద్రి = మేరుపర్వతము; కంటె = కంటెను; పొడవు = ఎత్తైనవాడు; ఐ = అయ్యి; **వీఁడున్** - వీడున్ = ఇతడు; **మ్రింగెడుఁగాలాంతకు** - మ్రింగెడున్ = మింగివేయుచున్నాడు; కాలాంతకు = కాలాంతకుని; **క్రియ** - క్రియన్ = వలె; భంగించును = భంగపరచును; **మరలఁబడ్డబంకజగర్భున్** - మరలబడ్డన్ = తిరగబడినచో; పంకజగర్భున్ = బ్రహ్మదేవునైనను.

8-454-క.| ఈరాదు = ఇచ్చివేయరాదు; **రాజ్యమెల్లనుఁబోరాదు** - రాజ్యమును = రాజ్యాధికారమును; ఎల్లనున్ = అంతటిని; పోరాదు = వెళ్ళుటకువీలుకాదు; **రణంబుచేయఁబోయితిమేనిన్** - రణంబు = యుద్ధము; చేయన్ = చేయుటకు; పోయితిమేనిన్ = వెళితే; రారాదు = తిరిగిరాలేము; **దనుజుచేతనుజారాదిటమీఁదనేమిజాడ** - దనుజు = రాక్షసుని; చేతను = వలన; చారాదు = చావలేము; ఇట = ఇంక; మీదన = ఈపైన; ఏమి = ఏమిటి; జాడ = తప్పించుకొనెడిదారి; మహాత్మా = గొప్పవాడ.

8-455-వ.| **అనిన** - అనినన్ = అనగా; **సురరాజునకు** - సురరాజు = దేవేంద్రుని; కున్ = కి; **సురాచార్యుండిట్లనియె** - సురాచార్యుండు = బృహస్పతి; ఇట్లు = ఇలా; అనియె = చెప్పెను.

8-456-సీ.| **వినవయ్య** - వినవు = వినుము; అయ్య = తండ్రి; దేవేంద్ర = దేవేంద్రుడా; **వీనికి** - వీని = ఇతని; కిన్ = కి; సంపద = బలసంపదను; బ్రహ్మవాదులు = బ్రాహ్మణులు; **భృగుప్రవరులర్థినిచ్చిరి** - భృగు = భృగువు; ప్రవరులు = వంశమువారు; అర్థిన్ = కోరి; ఇచ్చిరి = కలిగించిరి; **రాక్షసునెదురను** - రాక్షసున్ = రాక్షసుని; ఎదురను = ఎదుర్కొని; నిలువంగ = నిలబడుటకు; హరి = నారాయణుడు; **యీశ్వరుఁడుదక్కనన్యజనులు** - ఈశ్వరుడు = పరమశివుడు; తక్కన్ = తప్పించి; అన్య = ఇతరులైన; జనులు = వారు; నీవును = నీవుకాని; **నీసముల్** - నీ = నీకు; సముల్ = సమానబలులుకాని; **నీకంటెనధికులుఁజాలరు** - నీకు = నీకు; కంటెన్ = కంటెను; అధికులున్ = ఎక్కువబలస్తులుకాని; చాలరు = సరిపోరు; రాజ్యంబు = రాజ్యాధికారము; **చాలు** - చాలును = ఇంకచాలు; **నీకు** - నీకున్ = నీకు; విడిచి = వదిలేసి; పోవుట = పోవుట; నీతి = సరియైనది; **విబుధనివాసంబు** - విబుధనివాసంబున్ = స్వర్గమును; **విమతులునలఁగెడువేళ** - విమతులున్ = శత్రువులు; నలగెడు = ఇబ్బందులలోపడిన; వేళన్ = సమయమును; చూచి = తెలిసికొని.

8-456.1-తే.| మరలి = మళ్ళీ; **మఱునాఁడు** - మఱునాడు = మరొకరోజు; వచ్చుట = వచ్చుట; మా = మేముచెప్పెడి; మతంబు = పద్ధతి; **విప్రబలమున** - విప్ర = బ్రాహ్మణుల; బలమునన్ = శక్తివలన; **వీనికి** - వీని = ఇతని; కిన్ = కి; **వృద్ధివచ్చె** - వృద్ధి = పెంపు; వచ్చెన్ = సమకూరినది; **వారిఁగైకొనకిటమీఁద** - వారిన్ = వారిని; కైకొనక = లెక్కజేయకపోవుటచే; ఇట = ఇక; మీదన్ = పైన; **వాఁడి** - వాడి = శక్తి; **చెడునుదలఁగుమందాక** - చెడును = చెడిపోవును; తలగుము = తప్పుకొనుము; అందాక = అప్పటివరకు; **రిపుఁబేరుదలఁపరాదు** - రిపున్ = శత్రువుయొక్క; పేరు = పేరును; తలపరాదు = ఎత్తకూడదు.

8-457-క.| **పరు** - పరున్ = శత్రువును; **గెలువవలయునొండెను** - గెలువవలయున్ = జయించవలసి; ఉండెను = ఉన్నది (లేదా); సరి = సమానముగా; **పోరగవలయునొండెజావలెనొండెన్** - పోరగవలయున్ = యుద్ధముచేయవలసి; ఉండెన్ = అన్నది (లేదా); చావవలెన్ = చావవలసి; ఉండెన్ = ఉన్నది (లేదా); సరి = సరిగా; గెలుపు = విజయము; **మృతియు** - మృతియున్ = మరణము; దొరకమి = దొరకనప్పుడు; **సరసంబుగ** - సరసంబుగన్ = మర్యాదగా; మున్న = ముందుగనే; **తొలఁగిచనవలెనొండెన్** - తొలగి = తప్పుకొని; చనవలెన్ = పోవలసి; ఉండెన్ = ఉన్నది.

8-458-వ.| **అనినఁగార్యకాలప్రదర్శి** - అనినన్ = అనగా; కార్యకాల = సమయోచిత కర్తవ్యము; ప్రదర్శి = తెలియజేయువాడు; **యగు** - అగు = అయిన; బృహస్పతి = బృహస్పతి; వచనంబులు = మాటలు; విని = ఆలకించి; **కామరూపులై** - కామరూపులు = మారువేషధారులు; ఐ = అయ్యి; దివిజులు = దేవతలు; **త్రివిష్టపంబు** - త్రివిష్టపంబున్ = స్వర్గమును; విడిచి = వదలివేసి; తమతమ = వారివారికి; **పొందుపట్లకుంజనిరి** - పొందుపట్ల = కుదిరినచోట్ల; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; **బలియునుంబ్రతిభటవివర్జిత** - బలియును = బలికూడ; ప్రతిభట = శత్రుసైన్యముచే; వివర్జిత = వదలివేయబడినది; **యగు** - అగు = అయిన; **దేవధానినధిష్ఠించి** - దేవధానిన్ = దేవతలప్రధాననగరాన్ని; అధిష్టించి = ఆక్రమించి; **జగత్రయంబునుందన** - జగత్రయంబున్ = ముల్లోకములను; తన = తనయొక్క; **వశంబుజేసికొని** - వశంబున్ = వశమైనవిగా; చేసికొని = చేసికొని; **విశ్వవిజయుండై** - విశ్వవిజయుండు = విశ్వవిజేత; ఐ = అయ్యి; **పెద్దకాలంబు** - పెద్ద = చాలా; కాలంబున్ = కాలము; **రాజ్యంబుజేయుచుండె** - రాజ్యంబున్ = రాజ్యమునేలుట; చేయుచుండె = చేయుచుండెను; **శిష్యవత్సలులగు** - శిష్య = శిష్యులయెడ; వత్సలులు = వాత్సల్యముగలవారు; అగు = అయిన; **భృగ్వాదులతని** - భృగు = భృగువు; ఆదులు = మున్నగువారు; అతని = వాని; చేత = చేత; **శతాశ్వమేధంబులు** - శత = వంద ( 100); అశ్వమేధంబులున్ = అశ్వమేధయాగములు; చేయించిరి = చేయించినారు; **తత్కాలంబున** - తత్ = ఆ; కాలంబునన్ = కాలమునందు.

8-459-శా.| **అర్థుల్** - అర్థులు = యాచకులు; **వేఁడరు** - వేడరు = అడుగరు; **దాతలుంజెడరు** - దాతలున్ = దానమిచ్చువారికి; చెడరు = లోటులేదు; **సర్వారంభముల్** - సర్వ = సమస్తమైన; ఆరంభముల్ = ప్రయత్నములు; **పండుఁబ్రత్యర్థుల్** - పండున్ = ఫలించును; ప్రత్యర్థుల్ = శత్రువులు; లేరు = లేరు; **మహోత్సవంబులను** - మహా = గొప్ప; ఉత్సవంబులన్ = ఉత్సవములతో; దేవాగారముల్ = దేవాలయములు; **పొల్పుఁబూర్ణార్థుల్** - పొల్చున్ = ఒప్పియుండును; పూర్ణ = తీరిన; అర్థులు = కోరికలుగలవారు; విప్రులు = బ్రాహ్మణులు; వర్షముల్ = వానలు; **గురియుఁగాలార్హంబులై** - కురియున్ = కురియును; కాల = కాలమునకు; అర్హంబులు = తగినవి; ఐ = అయ్యి; **ధాత్రికిన్** - ధాత్రి = భూమి; కిన్ = కి; **సార్థంబయ్యె** - సార్థంబు = సార్థకము; అయ్యెన్ = అయినది; **వసుంధరాత్వమసురేంద్రాధీశు** - వసుంధరాత్వము = వసుంధర యనెడిపేరు; అసుర = రాక్షస; ఇంద్రాధీశు = చక్రవర్తి; రాజ్యంబునన్ = రాజ్యపరిపాలనలో.

8-460-వ.| అంత = అంతట.

8-461-సీ.| **తనతనూజుప్రోలు** - తన = తన యొక్క ; తనుజుల = పుత్రుల; ప్రోలు = పట్టణము (అమరావతి) ; **దనుజులుగొనుటయు** - దనుజులు = రాక్షసులు; కొనుటయున్ = ఆక్రమించుట; **వేల్పులెల్లను** - వేల్పులు = దేవతలు; ఎల్లను = అందరును; **డాఁగ** - డాగన్ = దాగుకొనుటకు; వెడలుటయును = వెళ్ళుట; భావించి = తలచుకొని; సురమాత = అదితి {సురమాత - సుర (దేవత) మాత , అదితి}; **పరితాపమునఁబొంది** - పరితాపమును = దుఃఖమును; పొంది = పొంది; **వగననాథాకృతి** - వగవన్ = వగచుచుండగ; అనాథ = దిక్కులేనామె; ఆకృతిన్ = వలె; **వనరుచుండనా** - వనరుచుండన్ =

దీనాలాపములాడుచుండ; ఆ = ఆ; యమ్మ - అమ్మ = తల్లి; పెనిమిటి = భర్త; యగు - అగు = అయిన; కశ్యపబ్రహ్మ - కశ్యప = కశ్యపుడు యనెడి; బ్రహ్మ = ప్రజాపతి; మఱి = తరువాత; యొకనాఁడు - ఒక = ఒక; నాడు = రోజు; సమాధి = తపోసమాధి; మాని = వదలివేసి; తన = తన యొక్క; కుటుంబిని = భార్య; యున్న - ఉన్న = ఉన్నట్టి; ధామమునకునేగి - ధామమున్ = ఇంటి; కున్ = కి; ఏగి = వెళ్ళి; నాతిచే - నాతి = భార్య; చేన్ = చేత; విహితార్చనములు - విహిత = తగినవిధముగ; అర్చనములు = పూజలు; పడసి = పొంది.

8-461.1-ఆ.| వంది = మెచ్చుకొని; వ్రాలి = వాలిపోయి; కుంది = కుంగిపోయి; వాడిన = వాడిపోయి యున్నట్టి; యిల్లాలి - ఇల్లాలి = భార్య యొక్క {ఇల్లాలు - ఇంటియందలిస్త్రీ , భార్య}; వదనవారిజంబు - వదన = మోముయనెడి; వారిజంబు = పద్మము; వడువుఁజూచి - వడువున్ = వడలుటను; చూచి = చూసి; చేరఁదిగిచి - చేరన్ = దగ్గరకు; తిగిచి = పిలిచి; మగువ = ఇంతి; చిబుకంబు = గడ్డము; పుడుకుచు - పుడుకుచున్ = పుణుకుచు; వారజాక్షి - వారిజాక్షి = సుందరి {వారిజాక్షి - వారిజము (పద్మము) వంటి అక్షి (కన్నులున్నామె) స్త్రీ}; యేల - ఏల = ఎందులకు; వగచెదనుచు - వగచెదు = దుఃఖించెదవు; అనుచున్ = అనుచు.

8-462-వ.| ఆ = ఆ; మహాత్ముండిట్లనియె - మహాత్ముండు = గొప్పవాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-463-మ.| తెఱవా = సుందరీ {తెఱవ - తెఱ (స్వచ్ఛమైన) వ(ఆమె), స్త్రీ}; విప్రులు = బ్రాహ్మణులు; పూర్ణులే = సంతృప్తులేనా; చెలగునే = చక్కగానున్నవా; దేవార్చనాచారముల్ - దేవ = దేవతలు; ఆర్చన = పూజలు; ఆచారముల్ = ఆచారములు; తఱితో - తఱి = సమయపాలన; తోన్ = తోటి; వేలుతురే = హోమములుచేస్తున్నారా; గృహస్థులు = ఇంటిలోనివారు; సుతుల్ = కొడుకులు; ధర్మానుసంధానులే - ధర్మ = ధర్మమును; అనుసంధానులే = పాటిస్తున్నారా; నెఱినభ్యాగతకోటికన్నమిడుదే - నెఱిన్ = పద్దతిప్రకారముగ; అభ్యాగత = అతిథులకు; కోటి = అందరకు; అన్నము = భోజనము; ఇడుదే = పెట్టుచున్నావా; నీరంబునుబోయుదే - నీరంబునున్ = మంచినీరుకూడ; పోయుదే = ఇస్తున్నావా; మఱలేకర్థుల - మఱు = మరపు; లేక = లేకుండగ; అర్థులన్ = యాచకులను; దాసులన్ - దాసులను = సేవకులను; సుజనులన్ = సజ్జనులను; మన్నింపుదే = సమ్మానించుచున్నావా; పైదలీ = చిన్నదానా.

8-464-ఆ.| అన్నమైనఁదక్రమైనఁదోయంబైన - అన్నము = భోజనము; ఐనన్ = అయినను; తక్రము = మజ్జిగ; ఐనన్ = అయినను; తోయంబు = మంచినీరు; ఐనన్ = అయినను; శాకమైనదనకుఁజరగుకొలఁదినతిథిజనులకడ్డమాడక - శాకము = కాయలు; ఐనన్ = అయినను; తన = తన; కున్ = కు; జరుగు = వీలగునంత; కొలది = వరకు; అతిథి = అతిథులైన; జనుల = వారి; కున్ = కి; అడ్డమాడక = లేదనకుండ; యిడరేని - ఇడరు = పెట్టని; ఏని = చో; లేమ = సుందరి {లేమ - లేతయౌవనముగలామె, స్త్రీ}; వారు = అట్టివారు; కలిగి = సంపన్నులైయుండికూడ; లేనివారు = బీదవారే.

8-465-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను.

8-466-ఆ.| **నెలఁత** - నెలత = సుందరి {నెలత - చంద్రునివలెచల్లనియామె, స్త్రీ}; **విష్ణునకును** - విష్ణున్ = నారాయణున; కును = కు; **నిఖిలదేవాత్ముకనకాననంబు** - నిఖిలదేవాత్మున్ = నారాయణున {నిఖిలదేవాత్ముడు - నిఖిల (సమస్తమై) దేవ (దేవతలు) ఆత్ముడు (తానైనవాడు), విష్ణువు}; కున్ = కు; ఆననంబు = ముఖము; **శిఖియునవనిసురులు** - శిఖియున్ = అగ్ని; అవనిసురులు = బ్రాహ్మణులు {అవనిసురులు - అవని (భూమికి) సురులు (దేవతలు), బ్రాహ్మణులు}; **వారుదనియఁదనియు** - వారు = వారు; తనియన్ = తృప్తిచెందగ; తనియున్ = సంతృప్తులౌదురు; **వనజాతలోచనుండతఁడుఁదనియ** - వనజాతలోచనుండు = హరి {వనజాతలోచనుడు - వనజాతము (పద్మము) వంటి లోచనుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; అతడు = అతను; తనియన్ = సంతృప్తుడైనచో; **జగములన్నిఁదనియు** - జగములు = లోకములు; అన్నియు = సమస్తమును; తనియున్ = తృప్తిచెందును.

8-467-క.| బిడ్డలు = పిల్లలు; వెఱతురె = భయభక్తులతోనున్నారా; **నీకఱగొడ్డంబులుజేయకెల్ల** - నీ = నీ; కున్ = కు; అఱగొడ్డంబులు = తిరగబడుట; చేయకన్ = చేయకుండగ; ఎల్ల = అందరు; కోడండ్రును = కోడళ్ళు; మాఱొడ్డారింపక = ప్రతిఘటించకుండగ; నడతురె = వర్తించుతున్నారా; **యొడ్డముగాకున్నదె** - ఎడ్డము = ఇబ్బంది; కాక = లేకుండగ; ఉన్నదె = ఉన్నాదా; మృగేక్షణ = సుందరీ {మృగేక్షణ - మృగ (లేడివంటి) ఈక్షణ (చూపులుగలామె) స్త్రీ}; **యింటన్** - ఇంటన్ = ఇంటిలో.

8-468-వ.| అని = అని; **పలికినంబతికి** - పలికిన = అడిగిన; పతి = భర్త; కిన్ = కి; సతి = భార్య; **యిట్లనియె** - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-469-ఉ.| ప్రేమ = ప్రేమాభిమానములు; **యొకింత** - ఒకింత = కొంచముకూడ; లేక = లేకుండగ; దితి = దితి యొక్క; బిడ్డలు = పిల్లలు; **బిడ్డలబిడ్డలున్** - బిడ్డలబిడ్డలు = మునుమలు; మహా = అధికమైన; **భీమబలాఢ్యులై** - భీమ = భీకరమైన; బలాఢ్యులు = శక్తిమంతులు; ఐ = అయ్యి; తనదు = నా; **బిడ్డలనందఱఁదోలి** - బిడ్డలన్ = పిల్లలను; అందఱన్ = అందరిని; తోలి = పారదోలి; **సాహసాక్రామిత** - సాహస = సాహసముతో; ఆక్రమిత = ఆక్రమించిన; **వైరులయ్యునమరావతినేలుచునున్నవారు** - వైరులు = శత్రువులు; అయ్యున్ = అయ్యి; అమరావతిన్ = దేవతలరాజధానిని; ఏలుచున్నావారు = పరిపాలించుచున్నారు; **నీకేమని** - నీ = నీ; కున్ = కు; ఏమి = ఏమిటి; అని = అని; **విన్నవింతు** - విన్నవింతున్ = చెప్పుకోగలను; హృదయేశ్వర = భర్తా; **మేలుఁదలంచి** - మేలు = ఏది మంచిదో; తలచి = ఆలోచించి; చూడవే = చూడుము.

8-470-క.| **అక్కాచెల్లెండ్రయ్యునుదక్కరు** - అక్కచెల్లెండ్రు = అక్కాచెల్లెళ్ళము; అయ్యున్ = అయినప్పటికిని; తక్కరు = వదలిపెట్టరు; **నాతోడి** - నా = నా; తోడి = తోటి; **పోరుఁదానున్** - పోరున్ = దెబ్బలాటలను; తానున్ = ఆమె; దితియున్ =

దితికూడ; రక్కసులు = రాక్షసులు; సురల - సురలన్ = దేవతలను; మొత్తఁగనక్కట - మొత్తగన్ = కొడుతుండగ; అక్కట = అయ్యో; వలదనదు - వలదు = వద్దు; అనదు = అనిచెప్పదు; చూచునౌనౌననుచున్ - చూచున్ = చూచుచుండును; ఔనౌను = భళీభళీ; అనుచున్ = అనుచు.

8-471-సీ.| ఎండకన్నెఱుగని = అతిసుకుమారియైన {ఎండకన్నెఱుగని - ఎండ (సూర్యకిరణముల) కన్ను (చూపునుకూడ) ఎఱుగని (తెలియని), మిక్కలి సుకుమారమైన}; యింద్రుని - ఇంద్రుని = ఇంద్రుని యొక్క ; యిల్లాలు - ఇల్లాలు = భార్య; పలుపంచలను - పలు = అనేకుల; పంచలను = చూర్లుయందు {పంచలు - పంచత్వములు , చావులు}; జాలిఁబడియె - జాలిబడియె = దీనత్వమునపడెను; నేఁడు - నేడు = ఇవాళ; త్రిభువనసామ్రాజ్యవిభవంబుఁగోల్పోయి - త్రిభువన = ముల్లోకముల; సామ్రాజ్య = మహారాజ్యాధికార; విభవంబున్ = వైభవమును; కోల్పోయి = నష్టపోయి; దేవేంద్రుఁడడవులఁదిరిఁగె - దేవేంద్రుడు = ఇంద్రుడు; అడవులన్ = అడవులమ్మట; తిరిగెన్ = తిరుగుచున్నాడు; నేఁడు - నేడు = ఇవాళ; కలిమి = సంపదలకు; గారాబు = గారాల; బిడ్డలు = పిల్లలు; జయంతాదులు - జయంత = జయంతుడు; ఆదులు = మున్నగువారు; శబరార్భకుల - శబర = బోయల; అర్భకుల = పిల్లల; వెంటఁజనిరి - వెంటన్ = తోకూడ; చనిరి = వెళ్ళుచున్నారు; నేఁడునమరులకాధారమగునమరావతి - నేడున్ = ఇవాళ; అమరుల్ = దేవతల; కున్ = కు; ఆధారము = నెలవైనది; అగు = అయిన; అమరావతి = అమరావతీపట్టణము; యసురులకాటపట్టయ్యె - అసురుల్ = రాక్షసుల; కున్ = కు; ఆటపట్టు = అలవాలము; అయ్యెన్ = అయినది; నేఁడు - నేడు = ఇవాళ.

8-471.1-ఆ.| బలి = బలి; జగములనెల్ల - జగములన్ = లోకములను; ఎల్లన్ = అన్నిటియందు; బలియుచునున్నాఁడు - బలియుచున్ = బలవంతుడు అగుచు ; ఉన్నాడు = ఉన్నాడు; వాని - వానిన్ = అతనిని; గెలువరాదు = జయింపశక్యముకాదు; వాసవునకు - వాసవున్ = ఇంద్రున {వాసవుడు - వసువులు (రత్నములు) కలవాడు , ఇంద్రుడు}; కున్ = కు; యాగభాగమెల్లనతఁడాహరించుచుఁగడఁగి - యాగభాగము = హవిర్భాగములను; ఎల్లన్ = అంతటిని; అతడు = అతడే; ఆహరించుచున్ = దోచేసుకొనుచు; కడగి = పూని; సురలకొక్క - సురల్ = దేవతల; కున్ = కు; ఒక్క = ఒక; కడియుఁనీఁడు - కడియున్ = ముద్దకూడ; ఈడు = ఇవ్వడు.

8-472-క.| ప్రజలకునెల్లను - ప్రజల్ = సంతానమునకు; ఎల్లను = అందరిపట్లను; సముఁడవు - సముడవు = సమానంగచూచువాడవు; ప్రజలనుగడుపారఁగన్న - ప్రజలను = సంతానమును; కడుపారన్ = కడుపునిండుగా; కన్న = పుట్టించినట్టి; బ్రహ్మవునయ్యుంబ్రజలందు - బ్రహ్మవు = ప్రజాపతివి; అయ్యున్ = అగుటచేత; ప్రజల్ = పిల్లల; అందున్ = లో; దుష్టమతులను - దుష్ట = చెడు; మతులను = బుద్ధులుగలవారిని; నిజముగ - నిజముగన్ = తప్పక; శిక్షింపవలదె = శిక్షించవలెనుకదా; నీవు = నీవు; మహాత్మా = గొప్పవాడా.

8-473-మ.| సురలన్ = దేవతలను; **సభ్యులనార్తులన్** - సభ్యులన్ = మర్యాదస్తులను; ఆర్తులన్ = దుఃఖితులను; విరథులన్ = ఓడిపోయినవారిని; **శోకంబువారించి** - శోకంబున్ = దుఃఖమును; వారించి = పోగొట్టి; **నిర్జరధానిన్** - నిర్జరధాని = అమరావతియందు {నిర్జరధాని -దేవతలరాజధాని, అమరావతి}; నిలుపంగ = నిలబెట్టుటకు; రాత్రిచరులన్ = రాక్షసులను; **శాసింప** - శాసింపన్ = శిక్షించుట; **సత్కార్యమే** - సత్కార్యము = మంచిపని; ఈ = ఈ; **వెరవేరీతి** - వెరవు = విధముగచేయుటకు; ఏరీతిన్ = ఏవిధముగ; **ఘటిల్లునట్టి** - ఘటిల్లున్ = నెరవేరుతుందో; అట్టి = అటువంటి; **క్రమమున్** - క్రమమును = పద్ధతిని; వేగంబ = శీఘ్రమే; **చింతింపవే** - చింతింపవే = ఆలోచించుము; **కరుణాలోకసుధాఝరిందనుపవే** - కరుణ = దయకల; ఆలోక = చూపులు యనెడి ; సుధా = అమృతపు; ఝరిన్ = ప్రవాహమునందు; తనుపవే = ముంచెత్తుము; **కళ్యాణసంధాయకా** - కల్యాణ = శుభములను; సంధాయికా = కలిగించెడివాడ.

8-474-వ.| **అనిన** - అనినన్ = అనగా; మనోవల్లభ = భార్య {మనోవల్లభ - మనసునకు వల్లభ (నాయిక) , సతి}; **పలుకులాకర్ణించి** - పలుకుల్ = మాటలు; ఆకర్ణించి = విని; ముహూర్తమాత్రంబు = కొంచముసేపు; చింతించి = ఆలోచించి; **విజ్ఞానదృష్టినవలంబించి** - విజ్ఞానదృష్టిన్ = దివ్యదృష్టిని; అవలంభించి = సారించి; **భావికాలకార్యంబు** - భావి = రాబోవు; కాల = కాలము; కార్యంబున్ = సంగతులు; విచారించి = ఆలోచించి; **కశ్యపబ్రహ్మ** - కశ్యప = కశ్యపుడు యనెడి; బ్రహ్మ = ప్రజాపతి; **యిట్లనియె** - ఇట్లు = ఇలా; అనియెన్ = పలికెను.

8-475-మ.| **జనకుండెవ్వడు** - జనకుండు = తండ్రి; ఎవ్వడు = ఎవరు; **జాతుఁడెవ్వఁడు** - జాతుడు = పుత్రుడు; ఎవ్వడు = ఎవరు; **జనిస్థానంబులెచ్చోటు** - జని = జన్మ; స్థానంబులు = స్థలములు; ఎచ్చోటు = ఏవి; **సంజననంబెయ్యది** - సంజననంబు = పుట్టుక; ఎయ్యది = ఎట్టిది; **మేనులేకొలఁదిఁసంసారంబులేరూపముల్** - మేనులు = జీవములు; ఏకొలది = ఎన్ని ఉన్నవి ; సంసారంబుల్ = సంసారములు; ఏ = ఎట్టి; రూపముల్ = స్వరూపముకలవి; **వినుమాయింతయువిష్ణుమాయదలఁపన్వేఱేమియున్** - వినుమా = వినుము; ఇంతయున్ = ఇదంతా; విష్ణు = విష్ణుమూర్తియొక్క; మాయ = మాయ; తలపన్ = తరచిచూసినచో; వేఱు = ఇంక, ఇతరము; ఏమియున్ = ఏమీ; లేదు = లేదు; **మోహనిబంధంబు** - మోహ = మాయయందు; నిబంధంబు = తగులుకొనుట; **నిదానమింతటికి** - నిదానము = మూలకారణము; ఇంతటి = దీనంతటి; కిన్ = కి; జాయా = ఇల్లాలా; **విన్నఁబోనేటికిన్** - విన్నబోన్ = చిన్నపుచ్చుకొనుట; ఏటికిన్ = ఎందుకు.

8-476-వ.| **అగునయిననుంగాలోచితకార్యంబు** - అగునయిననున్ = అలా అయినప్పటికిని; కాల = కాలముకు; ఉచిత = తగినట్టి; కార్యంబున్ = పనిని; చెప్పెద = తెలిపెదను.

8-477-మ.| **భగవంతుంబరముంజనార్దనుఁగృపాపారీణు** - భగవంతున్ = భగవంతుని; పరమున్ = హరిని {పరముడు - సర్వాతీతమైవాడు, విష్ణువు}; జనార్ధనున్ = హరిని {జనార్దనుడు - జనులను రక్షించువాడు , విష్ణువు}; కృపాపారీణున్ =

దయాసముద్రుని; సర్వాత్మకున్ = హరిని {సర్వాత్మకుడు - సర్వులయందు వ్యాపించి యుండువాడు, విష్ణువు}; జగదీశున్ = హరిని {జగదీశుడు - లోకములకు ప్రభువు, విష్ణువు}; **హరి** - హరిన్ = హరిని {హరి - భక్తులహృదయములను ఆకర్షించువాడు, విష్ణువు}; **సేవజేయుమతఁడున్** - సేవ = ఆరాధన; చేయుము = చేయుము; అతడున్ = అతడు; **సంతుష్టినింబొంది** - సంతుష్టినిన్ = సంతోషమును; పొంది = పొంది; **నీకగునిష్టార్థములెల్లనిచ్చు** - నీవు = నీ; కున్ = కు; అగు = ఉన్న; ఇష్టార్థముల్ = కోరికలు; ఎల్లన్ = అన్నిటిని; ఇచ్చున్ = ప్రసాదించును; **నిఖిలార్థావాప్తి** - నిఖిల = సమస్తమైన; అర్థ = ప్రయోజనముల; అవాప్తి = పొందుట; చేకూరెడిన్ = సమకూరును; **భగవత్సేవలఁబొందరాదె** - భగవవత్ = భగవంతుని; సేవలన్ = కొలచుటవలన; పొందరాదె = పొందవలసినది; **బహుసౌభాగ్యంబులంబ్రేయసీ** - బహు = అనేకమైన; సౌభాగ్యంబులన్ = శుభములను; ప్రేయసీ = ప్రియురాలా.

8-478-వ.| **అనిన** - అనినన్ = అనగా; **గృహస్థునకు** - గృహస్థున్ = భర్త; కున్ = కు; గృహిణి = ఇల్లాలు; **యిట్లనియె** - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-479-క.| **నారాయణుఁబరమేశ్వరునేరీతిఁదలంతు** - నారాయణున్ = శ్రీమహావిష్ణువును {నారాయణుడు - అవతారములందు నరసంబంధమయిన శరీరమును పొందువాడు , విష్ణువు}; పరమేశ్వరున్ = శ్రీమహావిష్ణువును {పరమేశ్వరుడు - పరమ (అత్యున్నతమైన) ఈశ్వరుడు (దేముడు), విష్ణువు}; ఏ = ఏ; రీతిన్ = విధముగ; తలంతున్ = ధ్యానించవలెను; **మంత్రమెయ్యది** - మంత్రమున్ = పఠించవలసిన మంత్రము ; ఎయ్యది = ఏది; **విహితాచారంబులే** - విహిత = విధింపబడిన; ఆచారములు = నియమములు; ఏ = ఎట్టి; **ప్రకారములారాధన** - ప్రకారాములు = విధమైనవి; ఆరాధన = కొలచెడి; **కాలమెద్ది** - కాలము = సమయము; ఎద్ది = ఏది; **యానతి** - ఆనతి = సెలవు; **యీవే** - ఈవే = ఇమ్ము.

8-480-వ.| **అనినఁగశ్యపప్రజాపతి** - అనినన్ = అనగా; కశ్యప = కశ్యపుడు యనెడి; ప్రజాపతి = బ్రహ్మ {ప్రజాపతి - ప్రజలను (సంతానమును) సృష్టించుటకు పతి (అధికారముగలవాడు)}; **సతికిఁబయోభక్షణంబనువ్రతంబుపదేశించి** - సతి = భార్య; కిన్ = కి; పయోబక్షణము = పయోభక్షణము యనెడి {పయోభక్షణము - పయస్ (నీరుమాత్రమే) భక్షణము (ఆహారముగాతీసుకొనెడి వ్రతము)}; వ్రతంబున్ = వ్రతమును; ఉపదేశించి = తెలియజెప్పి; **తాత్కాలంబునుఁదన్మంత్రంబును దద్విధానంబును దదుపవాస** - తత్ = దానియొక్క; కాలంబును = సమయపాలనను; తత్ = దానియొక్క; మంత్రంబునున్ = మంత్రములను; తత్ = దానియొక్క; విధానంబును = పద్ధతులను; తత్ = దానియొక్క; ఉపవాస = చేయవలసిన ఉపాసనలు; దాన = దానములు; భోజన = ఆహారనియమాలు; **ప్రకారంబులునునెఱింగించెను** - ప్రకారములు = విధానములు; ఎఱింగించెను = తెలియజేసెను; అదితియును = అదితి; ఫాల్గుణ = ఫాల్గుణ; **మాసంబున** - మాసంబునన్ = నెలలో; **శుక్లపక్షంబునఁబ్రథమదివసంబునన్** - శుక్ల = శుక్ల; పక్షంబునన్ = పక్షమునందు; ప్రథమదివసంబునన్ = పాడ్యమినాడు; దొరకొని = ప్రారంభించి; పండ్రెండు = పన్నెండు ( 12); దినంబులు = రోజులు; హరి = విష్ణుమూర్తికి; **సమర్పణంబుగా** - సమర్పణంబు = సమర్పించినదిగా; **వ్రతంబుజేసి** - వ్రతంబున్ = వ్రతమును; చేసి = చేసి;

**వ్రతాంతంబున** - వ్రత = వ్రతము; అంతంబునన్ = పూర్తియగునప్పుడు; నియత = నిష్ఠగాయున్నది; **యై** - ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **యెడఁజతుర్బాహుండునుఁబీతవాసుండును** - ఎడన్ = సమయమునందు; చతుర్బాహుండును = నాలుగుచేతులుగలవాడు; పీతవాసుడును = పట్టుబట్టలుకట్టినవాడు; శంఖ = శంఖము; చక్ర = చక్రము; **గదాధరుండునునై** - గదా = గదలను; ధరుండును = ధరించినవాడు; ఐ = అయ్యి; **నేత్రంబులకగోచరుండైన** - నేత్రంబుల = కన్నుల; కున్ = కు; అగోచరుండు = కనబడనివాడు; ఐన = అయినట్టి; నారాయణదేవుండు = విష్ణుమూర్తి; **ప్రత్యక్షంబైనంగనుంగొని** - ప్రత్యక్షంబు = సాక్షాత్కారించినవాడు; ఐననన్ = కాగా; కనుంగొని = చూసి.

8-481-క.| **కన్నుల** - కన్నులన్ = కళ్ళనుండి; **సంతోషాశ్రులు** - సంతోష = సంతోషపు; అశ్రులున్ = కన్నీరు; **చన్నులపైఁబఱవఁబులకజాలములెసగన్** - చన్నుల్ = స్తనముల; పైన్ = మీద; పఱవన్ = ప్రవహించగా; పులకజాలములు = పులకరింతలు; ఎసగన్ = అతిశయించగా; **సన్నతులును** - సత్ = చక్కటి; నతులును = నమస్కారములు; **సన్నుతులునునున్నత** - సన్నుతులును = స్తోత్రములు; ఉన్నత = ఉత్తమమైన; **రుచిఁజేసి** - రుచిన్ = విధముగ; చేసి = చేసి; **నిటలయుక్తాంజలియై** - నిటల = నుదుట; ఉక్త = ఉంచబడిన; అంజలి = జోడించినచేతులుగలది; ఐ = అయ్యి.

8-482-క.| **చూపుల** - చూపులన్ = చూపులతో; **శ్రీపతిరూపమునాపోవక** - శ్రీపతి = విష్ణుని; రూపమున్ = స్వరూపమును; ఆపోవకన్ = తృప్తిచెందక; త్రావిత్రావి = మిక్కలిగ ఆస్వాదించి; **హర్షోద్ధతయై** - హర్ష = సంతోషముతో; ఉద్ధత = అతిశయించినది; ఐ = అయ్యి; వాపుచ్చి = నోరుతెరచి; **మందమధురాలాపంబులఁబొగడెనదితి** - మంద = మృదువైన; మధుర = తీయని; ఆలాపంబులన్ = వాక్కులతో; పొగడెన్ = స్తుతించెను; అదితి = అదితి; లక్ష్మీనాథున్ = విష్ణుమూర్తిని.

8-483-సీ.| యజ్ఞేశ = హరి {యజ్ఞేశుడు - యజ్ఞములపై ఈశ (దేవుడు) , విష్ణువు}; **విశ్వంభరాచ్యుత** - విశ్వంభర = హరి {విశ్వంభరుడు - విశ్వన్ (జగత్తును) భరుడు (భరించెడివాడు) , విష్ణువు}; అచ్యుత = హరి {అచ్యుతుడు - చ్యుతము (నాశము) లేనివాడు, విష్ణువు}; శ్రవణమంగళనామధేయ = హరి {శ్రవణమంగళనామధేయుడు - శ్రవణ (వినినంతనే) మంగళ (శుభములను కలిగించెడి) నామధేయుడు (పేరుగలవాడు), విష్ణువు}; లోకస్వరూప = హరి {లోకస్వరూపుడు - లోక (జగత్తే) స్వరూపుడు (తన రూపమైనవాడు), విష్ణువు}; **యాపన్నభక్తజనార్తివిఖండన** - ఆపన్నభక్తజనార్తివిఖండన = హరి {ఆపన్నభక్తజనార్తివిఖండనుడు - ఆపన్న (శరణుపేడిన) భక్త (భక్తులైన) జన (వారి) ఆర్తిన్ (దుఃఖములను) విఖండనుడు (పూర్తిగా తొలగించెడివాడు), విష్ణువు}; దీనలోకాధార = హరి {దీనలోకాధారుడు - దీనులైనవారికి ఆధారుడు (ఆధారముగానుండువాడు) , విష్ణువు}; తీర్థపాద = హరి {తీర్థపాదుడు - తీర్థ (పవిత్ర స్థానములైన) పాదుడు (పాదములు కలవాడు), విష్ణువు}; విశ్వోద్భవస్థితివిలయకారణభూత = హరి {విశ్వోద్భవస్థితివిలయకారణభూతుడు - విశ్వ (జగత్తునకు) ఉద్భవ (సృష్టికి) స్థితికి విలయ (నాశమునకు) కారణభూతుడైనవాడు , విష్ణువు}; సంతతానంద = హరి {సంతతానందుడు - సంతత (ఎడతెగని) ఆనందుడు (ఆనందముగలవాడు) , విష్ణువు}; శశ్వద్విలాస = హరి {శశ్వద్విలాసుడు - శశ్వత్ (శాశ్వతముగా) విలాసుడు

(విరాజిల్లువాడు), విష్ణువు}; యాయువు - ఆయువు = ఆయుష్షు; దేహంబుననుపమలక్ష్మియు - దేహంబున్ = జన్మము; అనుపమ = సాటిలెని; లక్ష్మియున్ = సంపదలు; వసుధయు = రాజ్యము; దివము = స్వర్గలోకప్రాప్తి.

8-483.1-తే.| వైదికజ్ఞానయుక్తియు - వైదిక = వేదసంబంధమైన; జ్ఞాన = విజ్ఞానమునందు; యుక్తియున్ = ప్రావీణ్యత; వైరిజయము - వైరి = శత్రువులపై; జయమున్ = విజయము; నిన్నుఁగొలువని - నిన్నున్ = నిన్ను; కొలువని = సేవించని; నరులకునెఱయఁగలదె - నరుల్ = మానవుల; కున్ = కు; నెఱయన్ = నిండుగా; కలదె = దొరకునా; వినుతమందార = హరి {వినుతమందారుడు - వినుత (స్తుతించువారికి) మందారుడు (కోరికలువర్షించువాడు), విష్ణువు}; గుణహార = హరి {గుణహారుడు - గుణ (సుగుణములు) హారుడు (అలంకారముగా కలవాడు) , విష్ణువు}; వేదసార = హరి {వేదసారుడు - వేదముల యొక్క సారమైనవాడు , విష్ణువు}; ప్రణతవత్సల = హరి {ప్రణతవత్సలుడు - ప్రణత (కొలిచెడివారికి) వత్సలుడు (వాత్సల్యము చూపువాడు), విష్ణువు}; పద్మాక్ష = హరి {పద్మాక్షుడు - పద్మములవంటి కన్నులు కలవాడు , విష్ణువు}; పరమపురుష = హరి {పరమపురుష - సర్వాతీతమైన పురుషయత్నము కలవాడు విష్ణువు}.

8-484-ఆ.| అసురవరులు - అసుర = రాక్షస; వరులు = ఉత్తములు; సురలనదలించి - సురలన్ = దేవతలను; అదలించి = హడలగొట్టి; బెదరించి = భయపెట్టి; నాకమేలుచున్ననాఁటనుండి - నాకమున్ = స్వర్గమును; ఏలుచున్న = పరిపాలించుచున్న; నాటి = దినము; నుండి = నుండి; కన్నకడుపుఁగాన - కన్న = జన్మనిచ్చిన; కడుపు = తల్లి; కాన = కావున; కంటఁగూరుకురాదు - కంటన = కంటికి; కూరుకు = నిద్ర; రాదు = రావటములేదు; కడుపుఁబొక్కు - కడుపుబొక్కు = గర్భశోకము; మాన్పి = పోగొట్టి; కావవయ్య - కావవు = కావుము; అయ్య = తండ్రి.

8-485-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; దరహసితవదనుండయి - దరహసిత = చిరునవ్వుగల; వదనుండు = ముఖము కలవాడు ; అయి = ఐ; యాశ్రితకామధేనువైన - ఆశ్రిత = ఆశ్రయించినవారికి; కామధేనువు = కోరినవి యిచ్చువాడు; ఐన = అయినట్టి; యప్పరమేశ్వరుండిట్లనియె - ఆ = ఆ; పరమేశ్వరుండు = భగవంతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-486-శా.| నీ = నీ యొక్క; కోడండ్రును - కోడండ్రునున్ = కోడళ్ళు; నీ = నీ యొక్క; కుమారవరులున్ - కుమార = పుత్ర; వరులున్ = రత్నములు; నీ = నీ యొక్క; నాథుఁడున్ - నాథుడున్ = భర్త; నీవు - నీవున్ = నీవు; సంశ్లోకింపన్ = స్తుతించునట్లు; సతులుంబతుల్ - సతులు = స్త్రీలు; పతులున్ = పురుషులు; మిగుల - మిగులన్ = ఎక్కువగా; సమ్మోదింప - సమ్మోదింపన్ = సంతోషించునట్లు; రాత్రించరుల్ = రాక్షసులు; శోకింపన్ = దుఃఖించగా; భవదీయగర్భమునఁదేజోమూర్తి - భవదీయ = నీ యొక్క; గర్భముననన్ = కడుపులో; తేజస్ = నా తేజస్సుకల; మూర్తిన్ = స్వరూపముతో; జన్మించెదన్ - జన్మించెదన్ = పుట్టెదను; నాకున్ - నా = నా; కున్ = కు; వేడుక = కుతూహలము; పుట్టు

- పుట్టున్ = కలుగుచున్నది; నీ = నీ యొక్క; **సుతుఁడనై** - సుతుడను = పుత్రుడను; ఐ = అయ్యి; నర్తించి = ఆడిపాడి; **వర్తింపఁగాన్** - వర్తింపన్ = తిరుగవలెనని.

8-487-మ.| బలిమిన్ = బలముచూపి; **దైత్యులఁజంపరాదు** - దైత్యులన్ = రాక్షసులను; చంపన్ = సంహారించుట; రాదు = వీలుకాదు; **వినయోపాయంబునంగాని** - వినయ = సహనంతోకూడిన; ఉపాయంబునన్ = ఉపాయముతో; కాని = తప్పించి; **సంచలనంబొందకు** - సంచలనంబున్ = కంగారు; పొందకు = పడవద్దు; నేను = నేను; నీ = నీ యొక్క ; **నియతికిన్** - నియతి = నిష్ట; కిన్ = కు; **సద్భక్తికిన్** - సత్ = మంచి; భక్తి = భక్తి; కిన్ = కి; మెచ్చితిన్ = మెచ్చుకొనుచున్నాను; **బలివిద్వేషియునా** - బలివిద్వేషియున్ = ఇంద్రుడు {బలివిద్వేషి - బలికి శత్రువు, ఇంద్రుడు}; ఆ = ఆ; **నిలింపగణముంబౌలోమియున్** - నిలింప = దేవతా; గణమున్ = సమూహము; పౌలోమియున్ = శచీదేవి {పౌలోమి - పులోముని పుత్రిక, శచీదేవి}; మెచ్చ = మెచ్చుకొనునట్లు; **దైత్యులరాజ్యంబు** - దైత్యుల = రాక్షసుల యొక్క; రాజ్యంబున్ = రాజ్యాధికారమును; **హరింతునింద్రునికినిత్తున్** - హరింతున్ = అపహరించెదను; ఇంద్రుని = ఇంద్రుని; కిన్ = కి; ఇత్తున్ = ఇచ్చెదను; **దుఃఖమింకేటికిన్** - దుఃఖము = శోకము; ఇంక = ఇంకా; ఏమిటికిన్ = ఎందుకు.

8-488-క.| నీ = నీ యొక్క; రమణుని = భర్తను; సేవింపుము = కొలువుము; **నారూపము** - నా = నా యొక్క; రూపమున్ = రూపమును; మానసించి = మనసులో నిలుపుకొని ; నళినీ = సుందరి; **గర్భాగారంబు** - గర్భాగారంబున్ = గర్భాశయమును; వచ్చి = వచ్చి; **చొచ్చెద** - చొచ్చెదన్ = ప్రవేశించెదను; **గారమునఁబెంపవమ్మ** - గారమునన్ = గారముగా, ప్రేమతో; పెంపవు = పెంచుము; అమ్మ = తల్లి; కరుణన్ = దయతో; నన్నున్ = నన్ను.

8-489-క.| **ఏలింతు** - ఏలింతున్ = పరిపాలింపజేసెదను; **దివము** - దివమున్ = స్వర్గమును; **సురలనుఁబాలింతు** - సురలనున్ = దేవతలను; పాలింతున్ = కాపాడెదను; **మహేంద్రయువతి** - మహేంద్ర = ఇంద్రుని {మహేంద్రుడు - మహా (గొప్ప) ఇంద్రుడు , దేవేంద్రుడు}; యువతిన్ = భార్యయొక్క; **భాగ్యశ్రీలందూలింతు** - భాగ్య = సౌభాగ్యము; శ్రీలన్ = సంపదలను; తూలింతున్ = చలింపజేసెదను; **దానవుల** - దానవులన్ = రాక్షసులను; **నిర్మూలింతు** - నిర్మూలింతున్ = నాశముచేసెదను; రిపు = శత్రువుల; **ప్రియాంగముల** - ప్రియ = భార్యల; అంగముల = దేహమునందలి; భూషణముల్ = అలంకారములు.

8-490-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; **భక్తజనపరతంత్రుండగు** - భక్త = భక్తులైన; జన = వారికి; పరతంత్రుడు = లొంగిపోవువాడు; అగు = అయినట్టి; **పురాణపురుషుండానతిచ్చి** - పురాణపురుషుండు = హరి; ఆనతిచ్చి = చెప్పి; **తిరోహితుడయ్యె** - తిరోహితుండు = మాయమైనవాడు; అయ్యెన్ = అయ్యెను; **అయ్యదితియుఁగృతకృత్య** - ఆ = ఆ; అదితియున్ = అదితి; కృతకృత్య = కృతార్థురాలు; **యై** - ఐ = అయ్యి; **సంతోషంబునఁదన** - సంతోషంబునన్ = సంతోషముతో; తన = తన యొక్క; **మనోవల్లభుండగు** - మనోవల్లభుండు = భర్త; అగు = అయిన; **కశ్యపునాశ్రయించి** -

కశ్యపున్ = కశ్యపుని; ఆశ్రయించి = చేరి; సేవించుచుండె - సేవించుచుండెన్ = కొలుచుచుండెను; అంతనొక్క - అంతన్ = అంతట; ఒక్క = ఒక; దివసంబున = దినము.

8-491-ఆ.| ఘనసమాధినుండి - ఘన = గొప్ప; సమాధిన్ = యోగసమాధి; నుండి = నుండి; కశ్యపుఁడచ్యుతు నంశమాత్మనొలయనదితి - కశ్యపుడు = కశ్యపుడు; అచ్యుతున్ = హరి యొక్క ; అంశన్ = అంశను; ఆత్మన్ = తనయందు; ఒలయన్ = ప్రవేశించగా; అదితి = అదితి; యందుఁదనదు - అందున్ = లో; తనదు = తన యొక్క ; వీర్యమధికతరమునేర్చెను - వీర్యమున్ = రేతస్సును; అధికతరమున్ = మిక్కలిఅధికమైనదిగా {అధికము - అధికతరము - అధికతమము}; ఏర్చెన్ = చేర్చెను; గాలి = వాయువు; శిఖిని = అగ్నిని; దారువందుఁజేర్చినట్లు - దారువు = కొయ్య; అందున్ = లో; చేర్చిన = చేర్చిన; అట్లు = విధముగ.

8-492-వ.| ఇట్లు = ఈ విధముగ; కశ్యపచిరతరతపస్సంభృతవీర్యప్రతిష్ఠితగర్భ - కశ్యప = కశ్యపుని యొక్క ; చిరతర = చాలాఎక్కువకాలము {చిరము - చిరతరము - చిరతమము}; తపస్ = చేసినతపస్సుచే; సంభృత = చక్కగాధరించిన; వీర్య = రేతస్సు; ప్రతిష్టిత = ఉంచబడిన; గర్భ = గర్భాశయము కలామె; యై - ఐ = అయ్యి; సురలతల్లి = అదితి {సురలతల్లి - దేవతల మాత , అదితి}; యుల్లంబుననుల్లసిల్లుచునుండెనంత - ఉల్లంబునన్ = మనసునందు; ఉల్లసించుచున్ = సంతోషించుచు; ఉండెను = ఉండెను; అంత = అప్పుడు.

8-493-క.| చలచలనై - చలచలను = కదిలెడిద్రవమువలె; ఐ = అయ్యి; పిదపిదనైగలలంబై - పిదపిదన్ = మెత్తమెత్తగా; ఐ = అయ్యి; కలలంబు = గర్భపిండము; ఐ = అయ్యి; కరుడుగట్టి - కరడుగట్టి = గట్టిబడి; గళనాళముతోఁదల - గళనాళము = గొంతు; తోన్ = తోబాటు; తల = శిరస్సు; యేర్పడి - ఏర్పడి = ఏర్పడి; గర్భంబై - గర్భంబు = పిండముగా; ఐ = అయ్యి; నెలమసలంజీరచిక్కె - నెలమసలన్ = నెలతప్పగా; చీరజిక్కె = కడుపు వచ్చినది {చీరజిక్కు - చీర చాలలేదు , కడుపు వచ్చెను}; నెలఁతకునధిపా - నెలత = యువతి; కున్ = కు; అధిపా = రాజా.

8-494-క.| నెలతకుఁజూలై - నెలత = సతి; కున్ = కి; చూలు = కడుపు; ఐ = వచ్చి; నెలరెన్నెలలై - నెల = ఒకటవనెల (1); రెన్నెలలు = రెండునెలలు (2); ఐ = అయ్యి; మఱి = ఇంకా; మూఁడు - మూడు = మూడు (3); నాల్గు = నాలుగు (4); నెలలై - నెలలు = నెలలు; ఐ = నిండి; వరుసన్ = క్రమముగా; నెలలంతకంతకెక్కఁగ - నెలలు = నెలలు; అంతకంతకున్ = అంతకంతకు; ఎక్కగా = నిండుతుండగా; నెలలును - నెలలు = సమయము; డగ్గఱియెనసుర - డగ్గఱియెన్ = దగ్గరపడినది; అసుర = రాక్షస; నిర్మూలతకున్ - నిర్మూలత = సంహారమున; కున్ = కు.

8-495-క.| మహితతర = మిక్కిలిగొప్పదైన; మేఘమాలా - మేఘ = మబ్బుల; మాలా = గుంపులచే; పిహితాయుత - పిహిత = కప్పివేయబడిన; అయుత = పదివేల; చండభాను = సూర్య; బింబప్రభతో - బింబ = బింబముల; ప్రభ =

ప్రకాశము; తోన్ = తో; **విహితాంగంబులఁగశ్యపు** - విహిత = చక్కటి; అంగంబులన్ = అవయవములతో; కశ్యపు = కశ్యపుని; **గృహిణీగర్భమున** - గృహిణీ = ఇల్లాలు యొక్క; గర్భమునన్ = కడుపులో; **శిశువుఁగ్రీడించె** - శిశువు = శిశువు; క్రీడించెన్ = కదలాడసాగెను; నృపా = రాజా {నృపుడు - నరులను పాలించువాడు, రాజు}.

8-496-క.| **తనకడుపుననొక** - తన = తన యొక్క; కడుపునన్ = గర్భమునందు; ఒక = ఒక; **యిరువునఁ** - ఇరువున = పక్కన; వనరుహగర్భాండభాండ = బ్రహ్మాండముల {వనరుహగర్భాండభాండము - వనరుహగర్భ (బ్రహ్మ) అండముల భాండములు (గుంపులు), బ్రహ్మాండభాండములు}; **వనధిచయంబుల్** - వనధి = సముద్రముల {వనధి - వనము (నీటి)కి నిధి, సముద్రము}; చయంబుల్ = సమూహములు; **గొనకొని** - కొనకొని = కూడుకొనిన; **జగములునిడుకొని** - జగములున్ = భువనములను; ఇడుకొని = ఉంచుకొని; **తనుగతిఁగడునడఁగి** - తను = సన్ననిఅర్భకుని; గతిన్ = వలె; అడగి = అణిగి; **మడిఁగి** - మడిగి = మణిగి; తనరెన్ = చక్కగనుండెను; **బెడఁగై** - బెడగు = అందగించినవాడు; ఐ = అయ్యి.

8-497-వ.| **అంతనక్కాంతాతిలకంబు** - అంతన్ = ఆ సమయమున; ఆ = ఆ; కాంతా = స్త్రీలలో; తిలకంబు = శ్రేష్ఠురాలు; **క్రమక్రమంబున** - క్రమక్రమంబున్ = క్రమముగా.

8-498-మ.| నిలిపెన్ = స్థిరపరచెను; **ఱెప్పలబృందిమన్** - ఱెప్పల = కనురెప్పల; బృందిమన్ = మనోజ్ఞతను; విశదిమన్ = పెద్దవిగా ఉండుటయందు ; **నేత్రంబులంజూచుకంబులనాకాళిమ** - నేత్రంబులన్ = కన్నులను; చూచుకంబులన్ = చనుమొనలను; అకాళిమన్ = బిగువైనదానితో; **మేఖలంద్రఢిమనెమ్మోమారఁగాఁబాండిమన్బలిమింజన్నుల** - మేఖలన్ = ఒడ్డాణము; ద్రఢిమన్ = తెల్లదనముతో; నెఱ = నిండు; మోము = ముఖము; ఆరగాన్ = ఒప్పగా; బలిమిన్ = బలిష్ఠము; చన్నులన్ = స్తనములందు; **శ్రోణిపాళిగరిమన్మధ్యంబునన్** - శ్రోణి = పిరుదుల; ఆళి = సమూహము; గరిమన్ = విస్తరించుట; మధ్యంబునన్ = నడుమునందు; **బృంహిమన్లలితాత్మన్** - బృంహిమ = లావగుట; లలిత = మనోజ్ఞమైన; ఆత్మన్ = మనసునందు; లఘిమన్ = తేలికపడుట; **మహామహిమ** - మహా = మిక్కిలి; మహిమ = మహత్వము; మేనన్ = దేహమునందు; **గర్భదుర్వారమై** - గర్భ = గర్భము; దుర్వారము = ఆపలేనిది; ఐ = అయ్యి.

8-499-క.| పెట్టుదురు = పెట్టెదరు; **నుదుట** - నుదుటన్ = నుదుటిమీద; భూతిని = విభూతిని; బొట్టిడుదురు = బొట్టుగాపెట్టెదరు; **మేఁనబట్టుఁబుట్టపుదోయింబెట్టుదురు** - మేనన్ = ఒంటిమీదకి; పట్టు = పట్టు; పుట్టపు = బట్టల; దోయిన్ = జత (2)ని; పెట్టుదురు = పెట్టెదరు; **వేల్పులమ్మకుఁగట్టుదురు** - వేల్పులమ్మ = అదితి; కున్ = కి; కట్టుదురు = కట్టెదరు; సురక్ష = రక్షాతోరమును; **పడఁతుగర్భంబునకున్** - పడుతు = సతియొక్క; గర్భంబున్ = గర్భమున; కున్ = కు.

8-500-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

8-501-తే.। **విశ్వగర్భుఁడుదన** - విశ్వగర్భుడు = నారాయణుడు {విశ్వగర్భుడు - విశ్వము గర్భమున కలవాడు, విష్ణువు}; తన = తన యొక్క; **గర్భవివరమందుబూటపూటకుఁబూర్ణుఁడై** - గర్భవివరము = గర్భాశయము; అందున్ = లో; పూటపూట = రోజురోజు; కున్ = కి; పూర్ణుడు = నిండుతున్నవాడు; ఐ = అయ్యి; **పొటకరింప** - పొటకరింపన్ = వర్థిల్లుచుండగా; **ప్రేకజూలాలితనమున** - ప్రేకన్ = భారమైన; చూలాలితనమునన్ = నిండుచూలాలిగ; **వేల్పుఁబెద్దపొలఁతికంతట** - వేల్పుపెద్దపొలతి = అదితి; కిన్ = కి; అంతట = అప్పుడు; నీళ్ళాడు = ప్రసవించెడి, పురిటి; **ప్రొద్దులయ్యె** - ప్రొద్దులు = సమయము; అయ్యె = అయినది.

8-502-వ.। **తదనంతరంబునంజతురాననుండరుగుదెంచి** - తదనంతరంబునన్ = ఆ తరువాత ; చతురాననుండు = బ్రహ్మదేవుడు {చతురాననుడు - చతుర (నాలుగు) ఆననుడు (ముఖములవాడు), బ్రహ్మ}; అరుగుదెంచి = వచ్చి; **యదితిగర్భపరిభ్రమ** - అదితి = అదితి; గర్భ = గర్భమునందు; పరిభ్రమ = తిరుగుచు; **విభ్రముండగు నప్పరమేశ్వరునుద్దేశించి** - విభ్రముండు = విలాసముగనున్నవాడు; అగు = అయిన; ఆ = ఆ; పరమేశ్వరున్ = భగవంతుని; ఉద్దేశించి = ఉద్దేశించి; **యిట్లని** - ఇట్లు = ఈ విధముగ; అని = అని; స్తుతియించె = కీర్తించెను.

8-503-సీ.। త్రిభువనజయరూఢ = విష్ణువు {త్రిభువనజయరూఢుడు - త్రిభువన (ముల్లోకములను) జయ (జయించుట) రూఢుడు (నిశ్చయముగాగలవాడు), విష్ణువు}; దేవ = విష్ణువు {దేవ - భగవంతుడు , విష్ణువు}; త్రివిక్రమ = విష్ణువు {త్రివిక్రమ - ముల్లోకములను ఆక్రమించినవాడు, విష్ణువు}; పృథులాత్మ = విష్ణువు {పృథులాత్ముడు - పృథుల (మహా) ఆత్ముడు , విష్ణువు}; శిపివిష్ట = విష్ణువు {శిపివిష్టః - కిరణముల స్వరూపమున అంతటను వ్యాపించి యున్నవాడు, యజ్ఞపశువునందు వ్యాపించి యున్నవాడు, విష్ణువు (తెవికె)}; పృశ్నిగర్భ = విష్ణువు {పృశ్నిగర్భ - పృశ్ని (కిరణములకు) గర్భ (జన్మస్థానమైనవాడు) (మిక్కిలిగ ప్రకాశించువాడు), పృశ్ని (అదితి పూర్వజన్మ నామము) గర్భముననున్న వాడు, విష్ణువు}; **ప్రీతత్రినాభ** - ప్రీత = విష్ణువు {ప్రీత - సర్వులకు ప్రీతి యైనవాడు , విష్ణువు}; త్రినాభ = విష్ణువు {త్రినాభ - మూడు (లోకములు) నాభి యందు కలవాడు , విష్ణువు}; త్రిపృష్ఠ = విష్ణువు {త్రిపృష్ట - త్రి (మూడు -అడుగులు) పృష్ట (అడుగబడినవి కలవాడు), వామనుడు, విష్ణువు}; **జగంబులకాద్యంతమధ్యంబులరయ** - జగంబుల = లోకములకు; ఆది = మొదలు; అంత = చివర; మధ్యంబులు = మధ్యభాగములు; అరయన్ = తరచిచూసిన; నీవ = నీవే; **జంగమస్థావరజననాది** - జంగమ = చర; స్థావర = అచరములకు; జనన = పుట్టుకలకు; ఆది = ముఖ్య; హేతువు = కారణభూతుడవు; నీవ = నీవే; **కాలంబవై** - కాలంబవు = కాలస్వరూపుడవు; ఐ = అయ్యి; **నిఖిలమాత్మ** - నిఖిల = సమస్తమైన; ఆత్మన్ = జీవకోటిని; **లోపల** - లోపలన్ = నీ యందే; ధరియింతు = ధరించెదవు; లోని = లోపలయున్న; **జంతులనెల్ల** - జంతులన్ = ప్రాణులను; ఎల్లన్ = అన్నిటిని; **స్రోతంబులోఁగొనుచొప్పుదోఁప** - స్రోతంబు = ప్రవాహము; లోన్ = లోనికి; కొను = తీసుకొనెడి; చొప్పు = విధముగ; తోపన్ = అనిపించునట్లు.

8-503.1-తే.| బ్రహ్మలకునెల్ల - బ్రహ్మల = సృష్టికర్తల; కున్ = కు; ఎల్లన్ = అందరకు; సంభవభవనమీవ - సంభవ = పుట్టుకలకు; భవనము = స్థానము; ఈవ = నీవే; దివమునకుఁబాసి - దివమున్ = స్వర్గమునకు; పాసి = దూరమై; దుర్దశ - దుర్దశన్ = కష్టములలో; దిక్కులేక - దిక్కు = శరణమిచ్చువారు; లేక = లేకపోవుటచేత; శోకవార్ధిమునింగిన - శోక = శోకము యనెడి; వార్ధిన్ = సముద్రమున; మునింగిన = మునిగిపోయిన; సురలకెల్లఁదేలనాధారమగుచున్న - సురల = దేవతల; కున్ = కు; ఎల్లన్ = అందరకు; తేలన్ = బయటపడుటకు; ఆధారము = ఆధారభూతము; అగుచున్న = అగుచున్న; తెప్ప = నావ; నీవ = నీవే.

8-504-క.| విచ్చేయుమదితి - విచ్చేయుము = రమ్ము; అదితి = అదితియొక్క; గర్భము - గర్భమున్ = కడుపులోనుండి; చెచ్చెర - చెచ్చెరన్ = శీఘ్రమే; వెలువడి = బయటకొచ్చి; మహాత్మా = గొప్పవాడ; చిరకాలంబున్ = చాలాకాలమునుండి; విచ్చలవిడి - విచ్చలవిడిన్ = స్వేచ్ఛ; లేకమరులు - లేక = లేకపోవుటచేత; అమరులు = దేవతలు; ముచ్చటపడి = కోరుతు; యున్నవారు - ఉన్నవారు = ఉన్నారు; ముదమందింపన్ - ముదము = సంతోషమును; అందింపన్ = సమకూర్చుటానికై.

8-505-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ ; కమలసంభవుండు = బ్రహ్మదేవుడు {కమలసంభవుడు - కమలమునందు సంభవుడు (పుట్టినవాడు), బ్రహ్మ}; వినుతిచేయునయ్యవసరంబున - వినుతి = స్తోత్రములు; చేయన్ = చేయగా; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

8-506-మ.| రవి = సూర్యుడు; మధ్యాహ్నమందుజరింప - మధ్యాహ్నము = ఆకాశమునట్టనడుమ; అందున్ = లో; చరింపన్ = తిరుగుచుండగ; గ్రహతారాచంద్రభద్రస్థితిన్ - గ్రహ = గ్రహములు; తార = నక్షత్రములు; చంద్ర = చంద్రుడు; భద్ర = ఉచ్ఛ; స్థితిన్ = దశలోనుండగ; శ్రవణద్వాదశినాఁడు - శ్రవణ = శ్రావణమాసము; ద్వాదశి = ద్వాదశతిథి; నాడు = దినమున; శ్రోణనభిజిత్సంజ్ఞాతలగ్నంబునన్ - శ్రోణ = శ్రవణనక్షత్రయుక్తమైన; అభిజిత్ = అభిజిత్తు {అభిజిత్తు - మిట్టమధ్యాహ్నము 24 నిమిషముల ముందునుండి 24 నిమిషములవరకు గల కాలము , దినమునందు 8వ ముహూర్తము, అభిజిత్ లగ్నము లేదా ముహూర్తము}; సంజ్ఞాత = అనెడిపేరుగల; లగ్నంబునన్ = లగ్నమునందు; భువనాధీశుఁడు - భువనాధీశుడు = విష్ణువు {భువనాధీశుడు - భువన (జగత్తునకు) అధీశుడు (ప్రభువు) , విష్ణువు}; పుట్టె - పుట్టెన్ = జన్మించెను; వామనగతింబుణ్యవ్రతోపేతకున్ - వామన = పొట్టివాని; గతిన్ = వలె; పుణ్య = పుణ్యవంతమైన; వ్రత = వ్రతనిష్ఠలు; ఉపేత = కలిగియున్నామె; కున్ = కు; దివిజాధీశ్వరుమాతకుంబరమపాతివ్రత్య - దివిజాధీశ్వరుమాత = అదితి {దివిజాధీశ్వరుమాత - దివిజాధీశ్వరుని (ఇంద్రుని) మాత , అదితి}; పరమ = అత్యుత్తమమైన; పాతివ్రత్య = పతివ్రతగా; విఖ్యాతకున్ - విఖ్యాత = ప్రసిద్ధిపొందినామె; కున్ = కు.

8-507-వ.| మఱియునద్దేవుండు - మఱియున్ = ఇంకను; శంఖచక్రగదాకమలకలిత - శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదా = గద; కమల = పద్మము; కలిత = ధరించిన; చతుర్భుజుండునుఃపిశంగవర్ణవస్త్రుండును - చతుర్ = నాలుగు (4); భుజుండునున్ = చేతులుగలవాడు; పిశంగ = గోరోజన; వర్ణ = రంగుగల; వస్త్రుండును = బట్టలుధరించినవాడు; మకరకుండలమండితగండభాగుండును - మకరకుండల = మకరకుండలములచే {మకరకుండలములు - కర్ణాభరణ విశేషములు}; మండిత = మెరిసెడి; గండభాగుండును = చెక్కిళ్ళుగలవాడు; శ్రీవత్సవక్షుండును - శ్రీవత్స = శ్రీవత్సము యనెడి మచ్చ; వక్షుండును = వక్షస్థలమున కలవాడు; నళినచక్షుండును - నళిన = పద్మముల వంటి; చక్షుండును = కన్నులు కలవాడు ; నిరంతరశ్రీవిరాజితరో - నిరంతర = ఎల్లప్పుడును; శ్రీ = సౌభాగ్యముతో; విరాజిత = విరాజిల్లెడి; రోలంబకదంబాలంబిత - రోలంబ = తుమ్మెదల; కదంబ = సమూహములు; ఆలంబిత = మూగెడి; వనమాలికాపరిష్కృతుండును - వనమాలికా = వనమాలచే {వనమాల - పువ్వులు ఆకులు కలిపికట్టిన దండ }; పరిష్కృతుండును = అలంకరింపబడినవాడు; మణికనకాంచిత - మణి = రత్నములు; కనకా = బంగారములు; అంచిత = పొదగబడిన; కాంచీనిలయాంగద - కాంచీనిలయ = మొలనూలు; అంగద = బాహుపురులు; కిరీటహార - కిరీట = కిరీటము; హార = హారములు; నూపురాలంకృతుండునుఃగమనీయ - నూపురా = కాలిఅందెలుచే; అలంకృతుండును = అలంకరింపబడినవాడు; కమనీయ = అందమైన; కంఠకౌస్తుభాభరణుండును - కంఠ = మెడలో; కౌస్తుభ = కౌస్తుభమణి; ఆభరణుండును = ఆభరణముగాగలవాడు; నిఖిలజనమనోహరణుండునునై - నిఖిల = సమస్తమైన; జన = వారి; మనస్ = మనసులను; హరణుండును = ఆకర్షించువాడు; ఐ = అయ్యి; యవతరించిన - అవతరించిన = పుట్టిన; సమయంబున = సమయమునందు.

8-508-శా.| చింతంబాసిరి - చింతన్ = శోకములను; పాసిరి = విడిచితిరి; యక్షతార్క్ష్యసుమనస్సిద్ధోరగాధీశ్వరుల్ - యక్ష = యక్షులు; తార్క్ష్య = గరుడులు; సుమన = దేవతలు; సిద్ధ = సిద్ధులు; ఉరగ = నాగులు; అధీశ్వరులు = ప్రభువులు; సంతోషించిరి = సంతోషించిరి; సాధ్య = సాధ్యులు; చారణ = చారణులు; మునీశబ్రహ్మవిద్యాధరుల్ - మునీశ = మునీశ్వరులు; బ్రహ్మ = ఋత్విజులు; విద్యాధరుల్ = విద్యాధరులు; గాంతింజెందిరి - కాంతిన్ = వికాశమును; చెందిరి = పొందిరి; భానుచంద్రములు - భాను = సూర్యుడు; చంద్రములు = చంద్రుడు; రంగద్గీతవాద్యంబులన్ - రంగత్ = మోగుచున్న; గీత = గీతములతోను; వాద్యంబులన్ = వాద్యములతోను; గంతుల్ = నాట్యములు; పైచిరి = చేసిరి; మింటఁగింపురుషులున్ - మింటన్ = ఆకాశమునందు; కింపురుషులున్ = కింపురుషులు; గంధర్వులుంగిన్నరుల్ - గంధర్వులున్ = గంధర్వులు; కిన్నరుల్ = కిన్నరలు.

8-509-క.| దిక్కులకావిరివాసెనునెక్కువ - దిక్కుల = దిక్కులందలి; కావిరి = నలుపు, మాపు; పాసెను = పోయెను; ఎక్కువ = చాలా; నిర్మలతనొందె - నిర్మలతన్ = నిర్మలముగనుండుటను; ఒందె = పొందినవి; నేఁడు - నేడు = ఇప్పుడు; పయోధుల్ = సముద్రములు; నిక్కమెయి = విలాసముతో; నిలిచె = అలరారెను; ధరణియుఁజుక్కలత్రోవయును -

ధరణియున్ = భూమండలము; చుక్కలత్రోవయును = ఆకాశము {చుక్కలత్రోవ - చుక్కలు (నక్షత్రములు) త్రోవ (తిరుగు స్థలము), ఆకాశము}; విప్రసురసేవ్యములై - విప్ర = బ్రాహ్మణులు; సుర = దేవతలు చేత; సేవ్యములు = కొలువబడినవి; ఐ = అయ్యి.

8-510-క.| ముంపుఁగొని - ముంపుగొని = గుంపులుగూడి; విరులవానల - విరుల = పూల; వానలన్ = వానల; జొంపంబులుగురియు - జొంపంబులన్ = నిరంతరధారలు; కురియు = వర్షించెను; సురలు = దేవతలు; సుమనోమధువుల్ - సుమనస్ = పూల; మధువుల్ = మకరందము; తుంపరలెగయఁబరాగపు - తుంపరలు = బిందువులు; ఎగయన్ = ఎగురుతుండగ; పరాగపు = పుప్పొటి; రొంపుల - రొంపులన్ = గుట్టలతో, బురదలతో; భూభాగమతినిరూషితమయ్యెన్ - భూభాగము = భూమండలము; అతి = మిక్కలి; నిరూషితము = నిండిపోయినది; అయ్యెన్ = అయినది.

8-511-వ.| తదనంతరంబ - తత్ = ఆ; అనంతరంబ = తరువాత.

8-512-ఆ.| ఈ = ఈ యొక్క ; మహానుభావుఁడెట్లింతకాలంబునుదరమందు - మహానుభావుడు = గొప్పవాడు; ఎట్లు = ఎలా; ఇంత = ఇన్ని; కాలంబు = రోజులు; ఉదరము = గర్భము; అందున్ = లో; నిలిచి = స్థిరముగ; యుండెననుచునదితి - ఉండెన్ = ఉన్నాడు; అనుచున్ = అనుచు; అదితి = అదితి; వెఱఁగుపడియెనానందజయశబ్దములనుగశ్యపుండు - వెఱగు = ఆశ్చర్య; పడియెన్ = పోయెను; ఆనంద = సంతోషపు; ఆనంద = ఆనందపు; జయశబ్దములనున్ = జయజయధ్వానములను; కశ్యపుండు = కశ్యపుడు; మొగినుతించె - మొగిన్ = పూని; నుతించెన్ = స్తుతించెను.

8-513-వ.| అంతనవ్విభుండు - అంతన్ = అంతట; ఆ = ఆ; విభుండు = భగవంతుడు; సాయుధసాలంకారంబగు - సాయుధ = ఆయుధములుగల; సాలంకారంబు = అలంకారములుగలది; అగు = అయిన; తన = తన యొక్క ; దివ్యరూపంబునుజ్జగించి - దివ్య = దివ్యమైన; రూపంబున్ = స్వరూపమును; ఉజ్జగించి = ఉపసంహరించి; రూపాంతరంబంగీకరించి - రూప = స్వరూపమునందు; అంతరంబున్ = మార్పును; అంగీకరించి = స్వీకరించి; కపటవటుచందంబుననుపనయన - కపట = మాయా; వటు = బ్రహ్మచారి; చందంబునన్ = వలె; ఉపనయన = వడుగుచేయదగిన; వయస్కుండైన - వయస్కుండు = వయసుగలవానిగ; ఐన = అయినట్టి; వామనబాలకుండై - వామన = పొట్టి; బాలకుండు = చిన్నబాలుడు; ఐ = అయ్యి; తల్లిముంగటఁగుమార - తల్లి = అమ్మకు; ముంగటన్ = ఎదురుగ; కుమార = పుత్రునికి; సముచితాలాపంబులాడుఁచుగ్రీడించు - సముచిత = తగిన; ఆలాపంబులు = పలుకులు; ఆడుచున్ = పలుకుచు; క్రీడించు = విహరించెడి; సమయంబుననదితియుందనయ - సమయంబునన్ = సమయమునందు; అదితియున్ = అదితి; తనయ = పుత్రుని; విలోకనపరిణామపారవశ్యంబున - విలోకన = చూచుటవలన; పరిణామ = కలిగిన; పారవశ్యంబునన్ = మైమరపుతో.

8-514-క.| **నన్నుఁగన్నతండ్రి** - నన్నున్ = నన్ను; కన్నతండ్రి = కన్నతండ్రి; **నాపాలిదైవము** - నా = నా; పాలి = పాలిటి; దైవమా = దేవుడా; నా = నా యొక్క; **తపఃఫలంబ** - తపః = తపస్సుయొక్క; ఫలంబ = ఫలితముగకలిగినవాడ; నా = నా యొక్క; కుమార = పుత్రుడ; నాదు = నా యొక్క; **చిన్నివడుగ** - చిన్ని = చిన్న; వడుగ = బాలుడ; నా = నా యొక్క; **కులదీపిక** - కుల = వంశమును; దీపిక = ప్రకాశింపజేయువాడ; **రాఁగదయ్య** - రాగదు = రమ్ము; అయ్య = తండ్రి; **భాగ్యరాశివగుచు** - భాగ్యరాశివి = పెన్నిధివి; అగుచున్ = అగుచు.

8-515-క.| అన్నా = అబ్బాయి; **రమ్మని** - రమ్ము = రా; అని = అని; డగ్గఱి = దగ్గరకుతీసుకొని; **చన్నుల** - చన్నులన్ = స్తనములందు; **పాలేఱువాఱ** - పాలు = పాలు; ఏఱువాఱ = జాలువారగా; సంశ్లేషిణి = కౌగలించుకొన్నది; **యై** - ఐ = అయ్యి; చిన్నారి = బుల్లి; **మొగము** - మొగమున్ = ముఖమును; **నివురుచుఁగన్నారంజూచెఁగన్నకడుపై** - నివురుచున్ = దువ్వుచు; కన్నారన్ = కంటినిండుగా; చూచెన్ = చూసెను; కన్నకడుపు = తనకడుపునపుట్టినవాడు; ఐ = అయ్యి; **యుంటన్** - ఉంటన్ = ఉండుటచేత.

8-516-క.| **పురుడీబోటికినిందిర** - పురుడు = సమానురాలు, సాటి; ఈ = ఈ; బోటి = ఇల్లాలు; కిన్ = కి; ఇందిర = లక్ష్మీదేవి; **పురుడంబికగాక** - పురుడు = సమానురాలు, సాటి; అంబిక = పార్వతీదేవి; కాక = అంతే తప్పించి; **యొరులు** - ఒరులు = ఇతరులు; పురుడే = సమానులా, సాటికాగలరా; **యనుచున్** - అనుచున్ = అనుచు; **బురుటాలికిఁబదిదినములు** - పురటాలి = బాలంతరాలి; కిన్ = కి; పది = పది (10); దినములు = రోజులు; పురుడు = పురుటిశుద్ధి; **ప్రవర్తించిరెలమిఁబుణ్యపుగరితల్** - ప్రవర్తించిరి = నడిపించిరి; ఎలమిన్ = అతిశయించి; పుణ్యపుగరితల్ = ముత్తైదువలు.

8-517-వ.| **అంతనబ్బాలునకు** - అంతన్ = అంతట; ఆ = ఆ; బాలున్ = పిల్లవాని; కున్ = కి; **సంతసంబున** - సంతసంబునన్ = సంతోషముతో; మహర్షులు = మునీంద్రులు; **కశ్యపప్రజాపతింబురస్కరించుకొని** - కశ్యప = కశ్యపుడు యనెడి; ప్రజాపతిన్ = బ్రహ్మను; పురస్కరించుకొని = ముందుంచుకొని; **సముచితోపనయనకర్మకలాపంబులు** - సముచిత = తగినవిధముగ; ఉపనయన = వడుగు; కర్మకలాపంబులు = కార్యక్రమములు; చేయించిరి = జరిపించిరి; సవిత = సూర్యుడు; **సావిత్రినుపదేశించె** - సావిత్రిన్ = గాయత్రీమంత్రమును; ఉపదేశించెన్ = ఉపదేశించెను {ఉపదేశము - అధికారదత్తపూర్వకముగ నేర్పుట}; బృహస్పతి = బృహస్పతి; **యజ్ఞోపవీతధారణంబునుఁగశ్యపుండు** - యజ్ఞోపవీత = జంధ్యమును; ధారణంబును = ధరింపజేయుట; కశ్యపుండు = కశ్యపుడు; **ముంజియుఁగౌపీనంబదితియు** - ముంజియున్ = ముంజిదర్భలు; కౌపీనంబున్ = గోచీని; అదితి = అదితి; ధరణి = భూదేవి; కృష్ణాజినంబును = నల్లజింకచర్మమును; దండంబు = దండమును; వనస్పతి = అడవికి అధిష్ఠానదేవత; **యగు** - అగు = అయిన; సోముండును = సోముడు; **గగనాధిష్ఠానదేవత** - గగన = ఆకాశమునకు; అధిష్ఠానదేవత = అధికారి; **ఛత్రంబునుఁగమండలువు** - ఛత్రంబును = గొడుగు; కమండలువున్ = కమండలమును; **బ్రహ్మయు** - బ్రహ్మయున్ = బ్రహ్మదేవుడు; సరస్వతి = సరస్వతీదేవి;

**యక్షమాలిక** - అక్షమాలిక = జపమాల; సప్తర్షులు = సప్తర్షులు; **కుశపవిత్రంబులునిచ్చిరి** - కుశపవిత్రంబులు = పవిత్రమైనదర్భలు; ఇచ్చిరి = ఇచ్చిరి; **మఱియును** - మఱియున్ = ఇంకను.

8-518-క.| **బిక్షాపాత్రికనిచ్చెను** - బిక్షాపాత్రికన్ = చిన్నబిక్షాపాత్రను; ఇచ్చెను = ఇచ్చెను; **యక్షేశుఁడు** - యక్షేశుడు = కుబేరుడు; **వామనునకునక్షయమనుచున్** - వామనున్ = వామనుని; కున్ = కి; అక్షయము = అక్షయము; అనుచున్ = అనుచు; సాక్షాత్కరించి = ప్రత్యక్షమై; పెట్టెను = పెట్టెను; **బిక్షునకు** - బిక్షున్ = బ్రహ్మచారి; కున్ = కి; భవాని = అన్నపూర్ణాదేవి; **పూర్ణబిక్ష** - పూర్ణ = పూర్తి; బిక్షన్ = బిక్షను; నరేంద్రా = రాజా.

8-519-క.| **శుద్ధబ్రహ్మర్షి** - శుద్ధ = పరిశుద్ధమైన; బ్రహ్మర్షి = మునీశ్వరులుచే; **సమారాద్ధుండై** - సమారాద్ధుండు = చక్కగాసిద్ధముచేయబడినవాడు; ఐ = అయ్యి; **విహితమంత్రరాజిఁజదువుచుంబ్రోద్ధంబగుననలంబున** - విహిత = శాస్త్రానుసారము; మంత్రరాజిన్ = వేదమంత్రములను; చదువుచున్ = చదువుతూ; ప్రోద్ధంబు = వెలుగుతున్నది; అగు = అయిన; అనలంబునన్ = అగ్నియందు; **వృద్ధాచారమున** - వృద్ధాచారమునన్ = సంప్రదాయబద్ధముగా; **వటుఁడు** - వటుడు = బ్రహ్మచారి; **వేల్చెన్** - వ్రేల్చెను = హోమముచేసెను; **గడకన్** - కడకన్ = నిష్ఠతో.

8-520-వ.| ఇట్లు = ఈ విధముగ; **కృతకృత్యుండైన** - కృతకృత్యుండు = కార్యక్రమముపూర్తిచేసినవాడు; ఐన = అయిన; **మాయామాణవకుండు** - మాయా = కపట; మాణవకుడు = బ్రహ్మచారి; **దేశాంతరసమాగతులగు** - దేశాంతర = ఇతరప్రాంతములనుండి; సమాగతులు = వచ్చినవారు; అగు = అయిన; **బ్రాహ్మణులంగొందఱనవలోకించి** - బ్రాహ్మణులన్ = విప్రులను; కొందఱన్ = కొంతమందిని; అవలోకించి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఇలా; అనియె = అడిగెను.

8-521-క.| వత్తురె = వస్తుంటారా; విప్రులు = బ్రాహ్మణులు; **వేఁడఁగనిత్తురె** - వేడగన్ = యాచించుటకు; ఇత్తురె = ఇస్తుంటారా; దాతలును = దానములిచ్చువారు; **వేడ్కనిష్టార్థములందెత్తురె** - వేడ్కన్ = సంతోషముతో; ఇష్ట = కోరిన; అర్థములన్ = కోరికలను; తెత్తురె = తెచ్చుకొన్నారా; మీరును = మీరుకూడ; **సంపదలిత్తెఱఁగున** - సంపదలున్ = సంపదలను; ఈ = ఈ; తెఱంగునన్ = విధమైన; **దానవవీరుఁడెవ్వఁడొ** - దానవ = రాక్షస; వీరుడు = శూరుడు; ఎవ్వడొ = ఎవరో; చెపుడా = చెప్పండి.

8-522-వ.| **అనిననఖిల** - అనినన్ = అనగా; అఖిల = అన్ని; **దేశీయులగు** - దేశీయులు = దేశములవారు; అగు = అయిన; **భూసురులిట్లనిరి** - భూసురులు = విప్రులు {భూసురులు - భూమిపైని దేవతలు, బ్రాహ్మణులు}; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

8-523-మ.| కలరున్ = ఉన్నారు; **దాతలునిత్తురున్** - దాతలున్ = దాతలు; ఇత్తురున్ = ఇచ్చెదరు; **ధనములుంగామ్యార్థముల్** - ధనములున్ = సంపదలను; కామ్య = కోరిన; అర్థముల్ = సంపదలను; **గొంచు** - కొంచున్ =

తీసుకొనుచు; **విప్రులునేతెంతురుగాని** - విప్రులు = బ్రాహ్మణులు; ఏతెంతురు = వస్తుంటారు; కాని = కాని; **యీవిని** - ఈవిని = దానమిచ్చుగుణమున; **బలింబోలన్** - బలిన్ = బలిచక్రవర్తితో; పోలన్ = సరిపోలగల; **వదాన్యుండు** - వదాన్యుండు = దాత; **లేఁడలఘుండై** - లేడు = లేడు; అలఘుండు = గొప్పవాడు; ఐ = అయ్యి; **యొనరించెనధ్వరశతంబా** - ఒనరించెన్ = చేసెను; అధ్వర = యాగములు; శతంబున్ = నూరింటిని ( 100); ఆ = ఆ; **భార్గవానుజ్ఞచే** - భార్గవ = శుక్రాచార్యుని {భార్గవుడు - భర్గుని పుత్రుడు , శుక్రుడు}; అనుజ్ఞ = అనుమతి; చేన్ = తో; **బలి** - బలిన్ = బలిని; **వేఁడంబడయంగవచ్చు** - వేడన్ = యాచించినచో; పడయంగవచ్చున్ = పొందవచ్చును; **బహుసంపల్లాభముల్** - బహు = అనేకమైన; సంపత్ = సంపదలు; లాభముల్ = లభించుటను; వామనా = వామనుడా.

8-524-వ.| అని = అని; **తెలియంజెప్పిన** - తెలియన్ = తెలియునట్లు; చెప్పిన = చెప్పగా; బ్రాహ్మణుల = విప్రుల; **వచనంబులాలకించి** - వచనంబులన్ = మాటలను; ఆలకించి = విని; **లోకంబులకుంబ్రీతి** - లోకంబుల్ = లోకముల; కున్ = కు; ప్రీతి = మేలు; **పుట్టింపఁబయనంబై** - పుట్టింపన్ = కలిగించుటకై; పయనంబు = ప్రయాణము; ఐ = అయ్యి; **లాభవచనంబులుఁగైకొని** - లాభవచనంబులు = ఆశీర్వాదములు; కైకొని = తీసుకొని; **తల్లిఁదండ్రుల** - తల్లిదండ్రులన్ = తల్లిదండ్రులనుండి; వీడ్కొని = పోవనునుజ్ఞపొంది; **శుభముహూర్తంబునంగదిలి** - శుభ = శుభకరమైన; ముహూర్తంబునన్ = సమయమునందు; కదిలి = బయలుదేరి.

8-525-క.| ప్రక్షీణ = మిక్కిలిదీనురాలైన; దివిజవల్లభ = దేవేంద్రుని; **రక్షాపరతంత్రుఁడగుచు** - రక్షా = కాపాడుటయందు; పరతంత్రుడు = నిమగ్నమైనవాడు; అగుచున్ = అగుచు; **రాజీవాక్షుండా** - రాజీవాక్షుండు = హరి; ఆ = ఆ; **క్షణమున** - క్షణమునన్ = వెంటనే; బలి = బలి యొక్క ; **యింటికి** - ఇంటికిన్ = నివాసమున; కిన్ = కు; **భిక్షాగమనంబుజేసెఁ బేదఱికముతోన్** - భిక్షా = యాచించుటకు; ఆగమనంబున్ = చేరుటను; చేసెన్ = చేసెను; పేదఱికము = పేదరికము; తోను = తోటి.

8-526-క.| హరిహరి = అయ్యయ్యో; సిరి = లక్ష్మీదేవి; **యురమునఁగల** - ఉరమునన్ = వక్షస్థలమున; కల = కలిగిన; హరి = విష్ణుమూర్తి; **హరిహయుకొఱకు** - హరిహయు = ఇంద్రుని; కొఱకున్ = కోసము; **దనుజునడుగంజనియెన్** - దనుజున్ = రాక్షసుని; అడుగన్ = అడుగుటకు; చనియెన్ = బయలుదేరెను; **బరహితరతమతియుతులగు** - పర = ఇతరులకు; హిత = మేలుచేయుటయందు; రత = ప్రీతికల; మతి = బుద్ధి; యుతుల = కలవారు; అగు = అయిన; **దొరలకునడుగుటయు నొడలితొడవగుఁబుడమిన్** - దొరల్ = దొడ్డబుద్ధిగలవారల; కున్ = కు; అడుగుటయున్ = యాచించుటకూడ; ఒడలి = దేహ; తొడవు = అలంకారము; అగున్ = అయి ఉండును; పుడమిన్ = లోకమునందు.

8-527-క.| **సర్వప్రపంచగురుభర** - సర్వ = అఖిల; ప్రపంచ = లోకముల; గురు = బరువును; భర = భరించుట; **నిర్వాహకుఁడగుటఁజేసి** - నిర్వాహకుడు = చేయువాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **నెఱిఁజనుదేరన్** - నెఱిన్ =

క్రమముగా; చనుదేర = పెళ్ళుచుండగ; ఖర్వునివ్రేఁగు - ఖర్వుని = పొట్టివాని; వ్రేగున్ = భారమును; సహింపకనుర్వీస్థలిగ్రుంగె - సహింపక = తట్టుకొనలేక; ఉర్వీస్థలి = భూమండలము; క్రుంగెన్ = కుంగిపోయినది; మ్రొగ్గెనురగేంద్రుండున్ - మ్రొగ్గెన్ = వంగిపోయెను; ఉరగేంద్రుండున్ = ఆదిశేషుడు.

8-528-వ.| ఇట్లు = ఈ విధముగ; చనిచని = సాగిపోయి.

8-529-క.| శర్మద = శుభములనిచ్చునది; యమదండక్షత - యమ = యముని; దండ = దండనము యొక్క; క్షత = దెబ్బలనుండి; వర్మదనతికఠిన - వర్మదన్ = కవచమువంటిదానిని; అతి = మిక్కిలి; కఠిన = గట్టిదైన, గడుసుదైన; ముక్తివనితాచేతో - ముక్తి = ముక్తి యనెడి ; వనిత = స్త్రీ యొక్క ; చేతస్ = మనసు; మర్మదనంబునివారిత - మర్మదనంబున్ = మర్మమునుతెలిపెడిది; నివారిత = నివారించబడిన; దుర్మద - దుర్మదన్ = దోషములుగలది; నర్మదం దరించెత్రోవన్ - నర్మదన్ = నర్మదానదిని; తరించెన్ = దాటెను; త్రోవన్ = దారిలో; వటుఁడున్ - వటుడున్ = బ్రహ్మచారి.

8-530-వ.| దాటి = దాటి; తత్ప్రవాహంబునకుత్తర - తత్ = ఆ; ప్రవాహంబున్ = నదికి; ఉత్తర = ఉత్తరపు; తటంబునందు - తటంబున్ = గట్టు; అందున్ = అందు.

8-531-శా.| చండస్ఫూర్తి - చండ = తీవ్రమైన; స్ఫూర్తిన్ = తేజస్సుగలవాడు; వటుండుఁగాంచె - వటుండు = బ్రహ్మచారి; బహుధాజల్పన్నిశాటంబునుద్దండాహూత - బహుధా = పెక్కువిధములుగ; జల్పన్ = వాగెడివారలను {జల్పనము - ఉపయుక్తముకాని పెక్కు మాటలాడుట}; నిశాటంబునున్ = రాక్షసులను; ఉద్దండ = ఉద్దండులైన; ఆహూత = పిలువబడిన; మునీభ్యబిభ్యదమృతాంధస్సిద్ధకూటంబు - ముని = మునులలో; ఇభ్య = శ్రేష్ఠులవలన; బిభ్యత్ = బెదురుచున్న; అమృతాంధస్ = దేవతల {అమృతాంధస్ - అమృతము ఆహారముగా కలవారు , దేవతలు}; సిద్ధ = సిద్ధుల; కూటంబున్ = సమూహములు కలది ; వేదండాశ్వధ్వజనీకవాటము - వేదండ = ఏనుగులు; అశ్వ = గుర్రములు; ధ్వజనీ = సేనలు; కవాటమున్ = ద్వారమువద్దనున్నది; మహోద్యద్ధూమసంఛన్న - మహా = మిక్కలి; ఉద్యత్ = చెలరేగుచున్న; ధూమ = పొగలతో; సంఛన్న = కప్పబడిన; మార్తాండ = సూర్యుని; స్యందనఘోటమున్ - స్యందన = రథముయొక్క; ఘోటమున్ = గుర్రములుకలది; బలిమఖాంతర్వేదికావాటమున్ - బలి = బలి యొక్క ; మఖ = యజ్ఞముయొక్క; అంతర = అంతర్భాగపు; వేదికావాటమున్ = సభాస్థలమును.

8-532-వ.| కని = చూసి; దానవేంద్రునిహయమేధవాటి - దానవేంద్రుని = బలిచక్రవర్తి; హయమేధవాటిన్ = అశ్వమేధయాగశాలను; దఱియంజొచ్చునయ్యవసరంబున - దఱియంజొచ్చు = చేరవచ్చెడి; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు;

8-533-శా.| **శంభుఁడో** - శంభుడో = పరమశివుడో; హరియో = విష్ణుమూర్తియో; **పయోజభవుఁడో** - పయోజభవుడో = బ్రహ్మదేవుడో {పయోజభవుడు - పయోజ (పద్మమున) భవుడు (పుట్టినవాడు), బ్రహ్మ}; **చండాంశుఁడో** - చండాంశుడో = సూర్యభగవానుడో {చండాంశుడు - చండ (తీవ్రమైన) అంశుడు (కిరణములు కలవాడు), సూర్యుడు}; వహ్నియో = అగ్నిదేవుడో; **దంభాకారత** - దంభ = కపట; ఆకారతన్ = వేషముతో; **వచ్చెఁగాక** - వచ్చెన్ = వచ్చెను; కాక = కాకపోయినచో; ధరణిన్ = భూమిపైన; **ధాత్రీసురుండెవ్వఁడీ** - ధాత్రీసురుండు = బ్రాహ్మణుడు {ధాత్రీసురుడు - దాత్రీ (భూమిపైని) సురుడు (దేవత) , విప్రుడు}; ఎవ్వడు = ఎవరు; ఈ = ఇంత; **శుంభద్యోతనుఁడీమనోజ్ఞతనుఁడంచున్** - శుంభత్ = ప్రశస్తముగా; ద్యోతనుడు = ప్రకాశించువాడు; ఈ = ఇంత; మనోజ్ఞ = అందముగానున్న; తనుడు = దేహముగలవాడు; అంచున్ = అనుచు; **విస్మయభ్రాంతులై** - విస్మయ = ఆశ్చర్యముతో; భ్రాంతులు = భ్రాంతిలోపడినవారు; ఐ = అయ్యి; సంభాషించిరి = మాట్లాడుకొనిరి; **బ్రహ్మచారిఁగని** - బ్రహ్మచారిన్ = వామనుని; కని = చూసి; **తత్సభ్యుల్** - తత్ = అక్కడి; సభ్యుల్ = సభలోనివారు; రహస్యంబుగన్ = రహస్యముగా.

8-534-క.| గుజగుజలు = గుసగుసలు; పోవువారును = ఆడువారును; **గజిబిజిఁబడువారు** - గజిబిజిన్ = తికమక; పడువారు = పడువారును; **చాలఁగలకల** - చాలన్ = మిక్కలి; కలకల = కలకలము; పడుచున్ = పడుచు; **గజిబిజి** - గజిబిజిన్ = తికమకపడినవారు; **యైరి** - ఐరి = అయిరి; **సభాస్థలిఁబ్రజలెల్లనుబొట్టివడుగుపాపని** - సభాస్థలిన్ = సభాప్రాంగణములోని; ప్రజలు = జనులు; ఎల్లన్ = అందరు; పొట్టి = వామనరూపు; వడుగు = బ్రహ్మచారి; పాపని = పిల్లవాని; రాకన్ = వచ్చుటతో.

8-535-వ.| ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు; **బలిసభామండపంబుఁదఱియంజొచ్చి** - బలి = బలియొక్క; సభామండపంబున్ = సభాస్థలి; దఱియన్ = దగ్గరకు; చొచ్చి = చేరి.

8-536-సీ.| **చవులుగాఁజెవులకు** - చవులుగాన్ = ఇంపుగా; చెవుల = చెవుల; కున్ = కు; సామగానంబులు = సామగానములు {సామగానములు - సామవేద మంత్రములు }; **చదువునుద్గాతల** - చదువు = పఠించెడి; ఉద్గాతల = ఉద్గాతలయొక్క {ఉద్గాత - యజ్ఞములందు సామవేదగానములను నడపువాడు}; చదువు = పఠనములను; **వినుచు** - వినుచున్ = వినుచు; **మంత్రతంత్రార్థ** - మంత్రతంత్ర = మంత్రతంత్రముల; అర్థ = అర్థమునకు; **సంబంధభావములు** - సంబంధ = సంబంధించిన; భావములు = టీకలను; పేర్కొనెడి = వివరించెడి; **హోతలతోడఁగూడికొనుచు** - హోతల = హోతల {హోతలు - ఋగ్వేదము తెలిసిన ఋత్విక్కులు}; తోడన్ = తోటి; కూడికొనుచు = కలియుచు; **హోమకుండంబులందున్న** - హోమకుండంబుల్ = హోమకుండములు; అందు = లో; ఉన్న = ఉన్నట్టి; **త్రేతాగ్నుల** - త్రేతాగ్నులన్ = మూడుఅగ్నులను {త్రేతాగ్నులు - 1ఆవహనీయము 2గార్హపత్యము 3దక్షిణాగ్ని యనెడి మూడగ్నులు }; **వెలిఁగించు** - వెలిగించు = వెలిగించెడి; **యాజకవితతిఁగనుచు** - యాజక = ఋత్విక్కుల; వితతిన్ = సమూహమును; కనుచు = చూచుచు; **దక్షులై** - దక్షులు =

సమర్థులు; ఐ = అయ్యి; **బహువిధాధ్వర** - బహువిధ = పలురకములైన; అధ్వర = యజ్ఞ; విధానంబులు = విధులను; చెప్పెడు = పేర్కొనెడి; **సభ్యులఁజేరఁజనుచుఁ** - సభ్యులన్ = సభాపతులు; చేరన్ = దగ్గరకు; చనుచున్ = వెళుతు.

8-536.1-తే.| **బెట్టుగోరెడు** - పెట్టు = దానమును; కోరెడు = కోరవలెననెడి; **వేడుక** - వేడుకన్ = కుతూహలమును; **పట్టుపఱుచునదితి** - పట్టుపఱుచు = విదితముచేయుచు; అదితి = అదితి; పుట్టువు = కుమారుడు; **లచ్చికినాటపట్టు** - లచ్చి = లక్ష్మీదేవి; కిన్ = కి; ఆటపట్టు = నివాసమైనవాడు; కోరి = కోరి; **చరియించె** - చరియించెన్ = తిరిగెను; **సభలోనం గొంతఁదడవు** - సభ = సభ; లోనన్ = అందు; కొంత = కొంత; తడవు = సేపు; **పుట్టువెన్నఁడునెఱుగని** - పుట్టువు = జన్మించుట; ఎన్నడున్ = ఎప్పుడు; ఎఱుగని = తెలియని; **పొట్టివడుఁగు** - పొట్టి = వామనుడైన; వడుగు = బ్రహ్మచారి.

8-537-వ.| మఱియును = అంతేకాక.

8-538-క.| **వెఱచుచు** - వెఱచుచున్ = బెదురుతూ; **వంగుచు** - వంగుచున్ = ఒరుగుచు; **వ్రాలుచునఱిముఱిఁ గఱురులకుఁజనుచు** - వ్రాలుచున్ = తగ్గుచు; అఱిముఱిన్ = సంభ్రమముతో; కఱురులకు = సంభాషణములకు; చనుచున్ = దిగుచు; హరిహరి = అయ్యయ్యో; **యనుచున్** - అనుచున్ = అనుచు; **మఱుఁగుచునులుకుచు** - మఱుగుచు = చాటుమాటులకు వెళుచు; ఉలుకుచున్ = ఉలికిపడుచు; **గురుమట్టపుఁబడుచు** - గురు = మిక్కలి; మట్టపు = పొట్టి; పడుచు = బాల; **వడుగుఁగొంత** - వడుగు = బ్రహ్మచారి; కొంత = కొంచముసేపు; నటించెన్ = నటించెను.

8-539-క.| **కొందఱతోఁజర్చించునుగొందఱతో** - కొందఱు = కొంతమంది; తోన్ = తోటి; చర్చించును = చర్చలుచేయును; జటలు = వేదపాఠములను {జట - వేదము చెప్పుటలో విశేషము - జట, ఘన}; **చెప్పు** - చెప్పున్ = చదువును; **గోష్ఠింజేయుంగొందఱతోఁదర్కించునుగొందఱతో** - గోష్ఠిన్ = సల్లాపములు; చేయున్ = ఆడును; కొందఱు = కొంతమంది; తోన్ = తోటి; తర్కించును = వాదించును; కొందఱు = కొంతమంది; తోన్ = తోటి; **ముచ్చటలాడుఁగొందఱు** - ముచ్చటలాడును = ముచ్చటించును; కొందఱన్ = కొందరితో; నవ్వున్ = నవ్వుతుండును.

8-540-వ.| **మఱియుననేకవిధంబులనందఱకునన్నిరూపులై** - మఱియున్ = అంతేకాక; అనేక = పలు; విధంబులన్ = విధములుగా; అందఱు = అందరి; కున్ = కి; అన్ని = అన్ని; రూపులు = రకములుగా; ఐ = కనబడుచు; **వినోదించుచు** - వినోదించెను = క్రీడించెను.

8-541-క.| **వెడవెడ** - వెడవెడన్ = మెల్లిమెల్లి; నడకలు = అడుగులుతో; **నడచుచునెడనెడనడుగిడకనడరి** - నడచుచున్ = తిరుగుతు; ఎడనెడ = మధ్యమధ్యలో; అడుగు = అడుగులు; ఇడక = వేయకుండ; అడరి = బెదరి; **యిల** - ఇల = భూమి; **దిగఁబడగా** - దిగబడగా = కుంగిపోతుండగ; **బుడిబుడినొడువులునొడువుచుఁజిడిముడి** - బుడిబుడి = చిన్నచిన్న;

నొడువులున్ = మాటలు; నొడువుచున్ = పలుకుచు; చిడిముడిన్ = కలవరపాటుతో; **తడఁబడగ** - తడబడగ = తడబడుతుండగ; వడుగు = బ్రహ్మచారి; చేరెన్ = సమీపించెను; రాజున్ = చక్రవర్తిని.

8-542-వ.| ఇట్లు = ఇలా; డగ్గఱి = దగ్గరకుచేరి; **మాయాబిక్షుకుండు** - మాయా = కపట; బిక్షకుండు = యాచకుడు; **రక్షోవల్లభుంజూచి** - రక్షస్ = రాక్షసుల; వల్లభున్ = ప్రభువును; చూచి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-543-మ.| **ఇతఁడే** - ఇతడే = ఇతనేనా; **దానవచక్రవర్తి** - దానవ = రాక్షస; చక్రవర్తి = చక్రవర్తి; **సురలోకేంద్రాగ్నికాలాది** - సురలోకేంద్ర = దేవేంద్రుడు; అగ్ని = అగ్నిదేవుడు; కాల = యముడు; ఆది = మున్నగు; **దిక్పతిగర్వాపనయనప్రవర్తి** - దిక్పతి = దికపాలకుల; గర్వ = గర్వమును; అపనయ = తొలగించిన; ప్రవర్తి = మొనగాడు; **గతలోభస్ఫూర్తి** - గత = నశించిన; లోభ = లోభము; స్ఫూర్తిన్ = ప్రకాశించగా; నానా = పలు; మఖ = యాగములు; **వ్రతదానప్రవణానువర్తి** - వ్రత = వ్రతములు; దాన = దానముచేసెడి; ప్రవణ = సమర్థతతో; అనువర్తి = నడచెడివాడు; **సుమనోరామామనోఖేదనోద్ధత** - సుమనస్ = దేవతా; రామా = స్త్రీల; మనస్ = మనస్సులను; ఖేదన = కలవరపాటును; ఉద్ధత = పెంచెడి; **చంద్రాతపకీర్తి** - చంద్ర = చంద్రుని; ఆతప = వెన్నెలవంటి; కీర్తిన్ = కీర్తి కలవాడు; **సత్యకరుణాధర్మోల్లసన్మూర్తిదాన్** - సత్య = సత్యసంధత; కరుణా = దయాహృదయము; ధర్మ = ధర్మబుద్ధులతో; ఉల్లసత్ = ఉల్లాసవంతమైన; మూర్తి = వ్యక్తి; తాన్ = అతను.

8-544-వ.| అని = అని పలికి; కుశ = దర్భలు; **పవిత్రాక్షతసంయుతంబయిన** - పవిత్ర = పవిత్రమైన; అక్షత = అక్షతలు; సంయుతంబు = కలిగినది; అయిన = ఐన; **దక్షిణహస్తంబు** - దక్షిణ = కుడి; హస్తంబున్ = చేతిని; **సాఁచి** - సాచి = చాచి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-545-ఉ.| స్వస్తి = శుభమగుగాక; **జగత్త్రయీభువనశాసనకర్తకు** - జగత్త్రయీ = ముల్లోకములలోని; భువన = ప్రపంచములను; శాసన = పరిపాలించెడి; కర్త = అధికారి; కున్ = కి; హాసమాత్ర = అవలీలగా {హాసమాత్రము - నవ్వుఒక్కదానితో, అవలీలగా}; విధ్వస్త = వెలవెలపోగొట్టబడిన; **నిలింపభర్తకునుదారపద** - నిలింపభర్త = దేవేంద్రుడుకలవాని; కున్ = కి; ఉదార = ఉన్నతమైన; పద = పదవులలో; **వ్యవహర్తకున్** - వ్యవహర్త = మెలగెడువాని; కున్ = కి; **మునీంద్రస్తుత** - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠులచే; స్తుత = కీర్తింపబడిన; **మంగళాధ్వర** - మంగళ = శుభకరమైన; అధ్వర = యజ్ఞముల; **విధానవిహర్తకు** - విధాన = కార్యక్రమములలో; విహర్త = మెలగునాని; కున్ = కి; **నిర్జరీగళ** - నిర్జర = దేవతల; గళ = మెడలో; **న్యస్తసువర్ణసూత్రపరిహర్తకు** - న్యస్త = ఉన్నట్టి; సువర్ణ = బంగారు; సూత్ర = మంగళసూత్రముల; పరిహర్త = తొలగించెడివాని; కున్ = కి; **దానవలోకభర్తకున్** - దానవ = రాక్షసులు; లోక = అందరికి; భర్త = రాజు; కున్ = కి.

8-546-వ.| అని = అని; దీవించి = దీవించి; కరచరణాద్యవయవంబులు - కర = చేతులు; చరణ = కాళ్ళు; ఆది = మున్నగు; అవయవంబులున్ = అవయవములను; ధరించిన = స్వీకరించిన; వేదరాశియుంబోలె - వేద = వేదముల; రాశియున్ = సమూహము; పోలెన్ = సరిపోలి; ముందటనకుటిలుండును - ముందటన్ = ఎదురుగ; అకుటిలుండును = అమాయకుడు; జటిలుండును = జటలుకట్టినజుట్టుకలవాడు; సదండఛత్రుండునుఁగక్ష - సదండఛత్రుండునున్ = దండముగొడుగుగలవాడు; కక్షన్ = చంకలో; లంబితబిక్షాపాత్రుండునుఁగరకలిత - లంబిత = వేల్లాడుచున్న; బిక్షాపాత్రుండును = బిక్షాపాత్ర కలవాడు ; కర = చేతిలో; కలిత = ఉన్నట్టి; జలకమండలుండును - జల = నీరుగల; కమండులుడును = కమండలము కలవాడు ; మనోహరవదనచంద్రమండలుండును - మనోహర = అందమైన; వదన = మోము యనెడి ; చంద్రమండలుండును = చంద్రమండలమువాడు; మాయావాదననటుండునునగు - మాయావాదన = చతురోక్తులతో; నటుండును = వర్తించువాడు; అగు = అయిన; వటునింగని - వటునిన్ = బ్రహ్మచారిని; కని = చూసి; దినకరకిరణపిహితంబులైన - దినకర = సూర్య {దినకరుడు - దినము (పగలును) కరుడు (కలిగించెడివాడు), సూర్యుడు}; కిరణ = కిరణములచే; పిహితంబులు = కప్పబడినవి; ఐన = అయిన; గ్రహంబుల = గ్రహముల; చందంబునఁదిరోహితులై - చందంబునన్ = వలె; తిరోహితులు = మరుగుపడినవారు; ఐ = అయ్యి; భృగువులుఁగూర్చున్న - భృగువులున్ = భృగునిప్రజనులు; కూర్చున్న = కూర్చొనియున్న; యెడల - ఎడలన్ = చోటులందు; లేచి = లేచినిలబడి; క్షేమంబడిగి - క్షేమంబున్ = కుశలప్రశ్నలు; అడిగి = అడిగి; తియ్యని = మృదువైన; మాటలనాదరించిరి - మాటలన్ = మాటలతో; ఆదరించిరి = ఆదరముగపలకరించిరి; బలియును = బలికూడ; నమస్కరించి = నమస్కారముచేసి; తగిన = యుక్తమైన; గద్దియనునిచి - గద్దియను = ఆసనమున; ఉనిచి = కూర్చొనబెట్టి; పాదంబులుఁదుడిచి - పాదంబులున్ = పాదములను; తుడుచి = తుడిచి; తన = తనయొక్క; ప్రాణవల్లభ = ఇల్లాలు {ప్రాణవల్లభ - ప్రాణములతోసమానమైన వల్లభ (ప్రియురాలు) , భార్య}; పసిండిగిండియలనుదకంబు - పసిండి = బంగారు; గిండియలన్ = చెంబులతో; ఉదకంబు = నీరు; పోయ = పోయగా; వడుగుకొమరునిచరణంబులఁగడిగి - వడుగు = బ్రహ్మచారి; కొమరుని = పిల్లవాని; చరణంబులు = కాళ్ళు, పాదములు; కడిగి = కడిగి; తడి = తడిని; యొత్తి - ఒత్తి = పొడిబట్టతోతుడిచి; తత్సమయంబున - తత్ = ఆ; సమయంబునన్ = సమయమునందు.

8-547-ఆ.| వటుని = బ్రహ్మచారి; పాదశౌచవారి - పాద = పాదములు; శౌచ = కడిగిన; వారిన్ = నీటిని; శిరంబునఁబరమ భద్రమనుచు - శిరంబునన్ = తలపైన; పరమ = మిక్కలి; భద్రము = శుభకరము; అనుచు = అనుచు; బలి = బలి; వహించెనే - వహించెన్ = ధరించెను; ఏ = ఎట్టి; జలము - జలమున్ = నీటిని; గిరీశుఁడిందుజూటుఁడు - గిరీశుండు = పరమశివుడు {గిరీశుడు - గిరి (కైలాసగిరిపైనున్న) ఈశుడు (ప్రభువు) , శంకరుడు}; ఇందుజూటుండు = పరమశివుడు {ఇందుజూటుండు - ఇందు (చంద్రుని) జూటుండు (జటాజూటమున కలవాడు), శంకరుడు}; దేవదేవుఁడుద్వహించె - దేవదేవుడు = పరమశివుడు {దేవదేవుడు - మహాదేవుడు, శంకరుడు}; ఉద్వహించెన్ = చక్కగాధరించెను; ధృతి - ధృతిన్ = పూని; శిరమున - శిరమునన్ = తలపైన.

8-548-వ.| **మఱియునయ్యజమానుండభ్యాగతునకిట్లనియె** - మఱియున్ = అటుపిమ్మట; ఆ = ఆ; యజమానుండు = యజ్ఞముచేయువాడు; అభ్యాగతున్ = అతిథి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-549-మ.| వడుగా = బ్రహ్మచారి; **యెవ్వరివాఁడవెవ్వఁడవు** - ఎవ్వరివాడవు = ఎవరిపిల్లవాడవు; ఎవరవు = ఎవరివినీవు; **సంవాసస్థలంబెయ్యదియ్యెడన్** - సంవాస = ఉండెడి; స్థలంబు = చోటు; ఎయ్యెడన్ = ఎక్కడ; **నీవరుదెంచుటన్** - నీవు = నీవు; అరుదెంచుటన్ = వచ్చుటచేత; **సఫలమయ్యెన్** - సఫలము = సార్థకము; అయ్యెన్ = అయినది; వంశమున్ = (నా) వంశము; **జన్మముంగడు** - జన్మమున్ = పుట్టుక; కడు = మిక్కలి; **ధన్యాత్ముఁడనైతినీ** - ధన్యాత్ముడను = పుణ్యాత్ముడను; ఐతిన్ = అయ్యాను; ఈ = ఈయొక్క; **మఖము** - మఖమున్ = యాగము; **యోగ్యంబయ్యె** - యోగ్యంబు = పవిత్రమైనది; అయ్యెన్ = అయినది; నా = నా యొక్క; కోరికల్ = మనోవాంఛితములు; **గడతేఱెన్** - కడతేరెన్ = తీరిపోయినవి; **సుహుతంబులయ్యెశిఖులుంగల్యాణమిక్కాలమున్** - సుహుతంబులు = చక్కగాకాలుతున్నవి; అయ్యెన్ = అయినవి; శిఖులున్ = అగ్నులు; కల్యాణము = మిక్కలి శుభదాయకము; ఈ = ఈ; కాలమున్ = సమయము.

8-550-మ.| **వరచేలంబులో** - వర = మంచి; చేలంబులో = బట్టలుకాని; మాడలో = సువర్ణ నాణెములుకాని {మాడ - అరవరహా, ఒక సువర్ణనాణెము}; ఫలములో = పళ్ళుకాని; వన్యంబులో = వనములుకాని; గోవులో = పశువులుకాని; హరులో = గుర్రములుకాని; రత్నములో = మణులుకాని; రథంబులో = రథములుకాని; విమృష్టాన్నంబులో = మంచిఆహారములుకాని; కన్యలో = స్త్రీలుకాని; **కరులో** - కరులు = ఏనుగులుకాని; కాంచనమో = బంగారముకాని; నికేతనములో = ఇళ్ళుకాని; గ్రామంబులో = ఊళ్ళుకాని; భూములో = పొలములుకాని; **ధరణీఖండమొ** - ధరణీఖండమో = భూభాగముకాని; కాక = కాకపోతే; **యేమడిగెదో** - ఏమి = ఏది; అడిగెదో = అడిగెదవు; **ధాత్రీసురేంద్రోత్తమా** - ధాత్రీసుర = బ్రాహ్మణ; ఇంద్ర = శ్రేష్ఠులలో; ఉత్తమా = ఉత్తముడా.

8-551-వ.| అని = అని; **ధర్మయుక్తంబుగాఁబలికిన** - ధర్మయుక్తంబుగాన్ = ధర్మబద్దముగా; పలికిన = అడిగిన; వైరోచని = బలిచక్రవర్తి {వైరోచని - విరోచనుని పుత్రుడు , బలి}; వచనంబులు = మాటలు; విని = విని; సంతోషించి = ఆనందించి; **యీశ్వరుండిట్లనియె** - ఈశ్వరుండు = భగవంతుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-552-సీ.| ఇది = దీనిని; **నాకు** - నా = నా; కున్ = కు; **నెలవని** - నెలవు = నివాసము; అని = అని; **యేరీతిఁబలుకుదు నొక** - ఏ = ఏ; రీతిన్ = విధముగా; పలుకుదు = చెప్పగలను; ఒక = ప్రత్యేకముగ ఒక; **చోటనక** - చోటు = ప్రదేశము; అనకన్ = అనకుండ; **యెందునుండనేర్తునెవ్వని** - ఎందున్ = ఎక్కడైనను; ఉండనేర్తున్ = ఉండగలను; ఎవ్వని = ఎవరికిచెందిన; **వాఁడనంచేమని** - వాడన్ = వాడిని; అంచున్ = అనుచు; ఏమి = ఏమి; అని = అని; **నుడువుదు** - నుడువుదున్ = చెప్పగలను; నా = నా; **యంతవాఁడనై** - అంతవాడను = అంతవాడినినేనే; ఐ = అయ్యి; **నడవనేర్తునీ** -

నడవనేర్తు = స్వేచ్ఛగావర్తించెదను; ఈ = ఇలాంటి; నడవడి = వర్తనకలవాడను; యని - అని = అని; యెట్లు - ఎట్లు = ఎలా; వక్కాణింతుఁబూని - వక్కాణింతున్ = చెప్పగలను; పూని = ధృతితో; ముప్పోకలబోవనేర్తునదినేర్తునిదినేర్తునని - ముప్పోకలన్ = మూడు పోకడలు {ముప్పోకలు - మూడుపోకడలు, 1సత్త్వగుణము 2రజగుణము 3తమోగుణములుకల మూడువిధములు, 1శ్రవణ 2అధ్యయన 3ఉపన్యాస అనెడి మూడు విద్యలు , 1ముందుకు 2వెనుకుక 3పక్కలకు అనెడి మూడు గమనములు}; పోవనేర్తు = వెళ్ళగలను; అది = అది; నేర్తున్ = తెలుసును; ఇది = ఇది; నేర్తున్ = తెలుసును; అని = అని; యేలఁజెప్పంగ - ఏల = ఎందుకు; చెప్పంగన్ = చెప్పడము; నేరుపులన్నియు - నేరుపులు = విద్యలు; అన్నియున్ = అన్ని; నేన = నాకే; నేర్తునొరులుగారు - నేర్తున్ = తెలుసును; ఒరులు = ఇతరులు; కారు = ఏమీకారు.

8-552.1-తే.| నాకునొరులకు - నా = నా; కున్ = కు; ఒరుల = ఇతరుల; కున్ = కు; నేనొదునొంటివాఁడఁజుట్టమొకఁడు - నేన్ = నేను; ఒదు = ఉపయోగపడెదను; ఒంటి = ఒంటరి, అనితరమైన; వాడన్ = వాడిని; చుట్టము = బంధువు; ఒకడు = ఒక్కడుకూడ; లేఁడు - లేడు = లేడు; సిరియుఁదొల్లిగలదు - సిరియున్ = లక్ష్మీదేవి, సంపద; తొల్లి = ఇంతకుముందు; కలదు = ఉన్నది; చెప్పెద - చెప్పెదన్ = తెలియచెప్పెదను; నాటెంకి - నా = నా యొక్క ; టెంకి = నివాసము; సుజనులందుఁదఱచు - సుజనులు = మంచివారి, పుణ్యాత్ముల; అందున్ = లో, ఎడల; తఱచు = ఎక్కువగా, ఎక్కువమార్లు; చొచ్చి = కూడి, చొరవకలిగి; యుందు - ఉందున్ = ఉంటాను.

8-553-వ.| అది = దాని; యట్లుండనిమ్ము - అట్లు = అలా; ఉండనిమ్ము = ఉండనియ్యి.

8-554-సీ.| జననాథ = రాజా; నీ = నీ యొక్క; మాట = మాటలు; సత్యంబు = యథార్థములు; సత్కీర్తిదంబుగులార్హంబు - సత్ = మంచి; కీర్తిదంబు = కీర్తినిచ్చెడివి; కులా = కులస్తులకు; అర్హంబు = తగినవి; ధర్మయుతముఁగరుణానువర్తులు - ధర్మయుతమున్ = ధర్మబద్దమైనవి; కరుణా = కనికరముకలిగి; అనువర్తులు = నడచువారు; ఘనసత్త్వమూర్తులు - ఘన = మిక్కలి; సత్త్వ = సత్త్వగుణ; మూర్తులు = స్వరూపులు; కాని = తప్పించి; మీ = మీ యొక్క; కులమందుఁగలుగరొరులు - కులము = వంశము; అందున్ = లో; కలుగరు = పుట్టరు; ఒరులు = ఇతరులు; రణభీరువులు - రణ = యుద్దమునందు; భీరువులున్ = పిరికివారు; వితరణభీరువులు - వితరణ = దానముచేయుటయందు; భీరువులున్ = వెనుదీయువారు; లేరు = లేరు; ప్రత్యర్థులర్థులు - ప్రత్యర్థులున్ = శత్రులు; అర్థులున్ = యాచకులు; ప్రబ్బికొనిన = కమ్ముకొనగా; దానశౌండిమమునఁదనుపుదురధికులై - దాన = దానములతోను; శౌండిమమునన్ = పరాక్రమముతోను; తనుపుదురు = తృప్తికలిగించెదరు; అధికులు = అతిశయించినవారు; ఐ = అయ్యి; మీ = మీ యొక్క ; తాతలందఱు - తాతలు = పితామహులు; అందఱున్ = అందరు; మేటిమగలు - మేటి = గొప్ప; మగలు = శూరులు.

8-554.1-ఆ.| మీ = మీ యొక్క ; కులంబునందు - కులంబున్ = వంశము; అందున్ = లో; మెఱయుఁబ్రహ్లాదుండు - మెఱయు = ప్రకాశించెడి; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; మింటి = ఆకామందున్న; చంద్రుమాడ్కి - చంద్రు = చంద్రుని;

మాడ్కిన్ = వలె; **మేలిరుచులఁబృథిత** - మేలి = శ్రేష్ఠమైన; రుచులన్ = కాంతులతో; పృథిత = పెద్దదైన; **కీర్తితోఁడ** - కీర్తి = కీర్తి; తోడన్ = తోటి; **భవదీయవంశంబు** - భవదీయ = నీ యొక్క; వంశంబు = వంశము; నీరరాశి = సముద్రము {నీరరాశి - నీరు రాశిగాగలది, కడలి}; **భంగినెగడుచుండు** - భంగిన్ = వలె; నెగడుచుండున్ = ప్రకాశించును.

8-555-వ.| తొల్లి = పూర్వము; మీ = మీ యొక్క ; **మూఁడవతాత** - మూడవతాత = ముత్తాత; హిరణ్యాక్షుండు = హిరణ్యాక్షుడు; **విశ్వజయంబుజేసి** - విశ్వ = జగత్తంతటిని; జయంబుచేసి = జయించి; **గదాయుధుండై** - గదాయుధుండు = గదాయుధమువాడు; **భూతలంబునఁబ్రతివీరులంగానక** - భూతలంబునన్ = భూమండలముమీద; ప్రతివీరులన్ = ఎదిరించగలశూరులను; కానక = కనపడనివిధముగ; **సంచరింప** - సంచరింపన్ = తిరుగుతుండగ; విష్ణుండు = నారాయణుడు; **వరాహరూపంబుననతని** - వరాహ = వరాహ; రూపంబునన్ = అవతారముతో; అతనిన్ = అతడిని; సమయించె = సంహరించెను; **తద్భ్రాత** - తత్ = అతని; భ్రాత = సహోదరుడు; **యగు** - అగు = అయిన; **హిరణ్యకశిపుఁడదివిని** - హిరణ్యకశిపుడు = హిరణ్యకశిపుడు; అది = ఆ విషయమును ; విని = విని; **హరిపరాక్రమంబునకునాశ్చర్యంబునొంది** - హరి = నారాయణుని; పరాక్రమంబున్ = పరాక్రమమునకు; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యమును; ఒంది = పొంది; తన = అతని; జయంబును = జయశీలమును; **బలంబునుంబరిహసించి** - బలంబునున్ = శక్తిని; పరిహరించి = తూలనాడి; **గ్రద్దననుద్దవిడినద్దనుజమర్దను** - గ్రద్దనన్ = వెంటనే; ఉద్దవిడిన్ = దండెత్తి; ఆ = ఆ; దనుజమర్దను = వైకుంఠుని; **మందిరంబునకుంజనియె** - మందిరమున్ = వైకుంఠమున; కున్ = కు; చనియె = వెళ్ళెను; అప్పుడు = ఆ సమయమునందు.

8-556-క.| **శూలాయుధహస్తుండై** - శూలా = శూలము యనెడి; ఆయుధ = ఆయుధము; హస్తుండు = చేతగలవాడు; ఐ = అయ్యి; **కాలాకృతివచ్చు** - కాలా = యముని; ఆకృతిన్ = వలె; వచ్చు = వచ్చెడి; **దనుజుఁగని** - దనుజున్ = రాక్షసుని; కని = చూసి; **విష్ణుండుంగాలజ్ఞత** - విష్ణుండున్ = నారాయణుడు; కాలజ్ఞతన్ = సమయజ్ఞతతో; **మాయాగుణశీలతనిట్లని** - మాయా = మాయగల; గుణశీలతన్ = లక్షణములతో; ఇట్లు = ఇలా; అ = అని; **తలంచెఁజిత్తములోనన్** - తలచెన్ = భావించెను; చిత్తము = మనసు; లోనన్ = అందు.

8-557-మ.| ఎదురై = ఎదిరించి; పోర = యుద్ధముచేయుటకు; **జయింపరాదితనిఁగాకెందేనియుంబోవ** - జయింపన్ = జయించుటకు; రాదు = వీలుకాదు; ఇతనిన్ = ఇతనిని; కాక = అలాకాకుండగ; ఎందేనియున్ = ఎక్కడకైనను; పోవన్ = పోయినచో; **భీప్రదుఁడై** - భీప్రదుడు = భయముకలిగించెడివాడు; ఐ = అయ్యి; **ప్రాణులఁదోలు** - ప్రాణులన్ = జీవులను; తోలున్ = తరుమును; మృత్యువు = మరణము; **క్రియంబైవచ్చునంచుంగ్రియా** - క్రియన్ = వలె; పైవచ్చు = మీదికివచ్చును; అంచున్ = అనుచు; క్రియా = ఉపాయము; **విదుఁడబ్జాక్షుఁడు** - విదుడు = తెలిసినవాడు; అబ్జాక్షుడు = నారాయణుడు; **సూక్ష్మరూపముననావేశించె** - సూక్ష్మ = చాలాచిన్న; రూపమునన్ = రూపముతో; ఆవేశించె = ప్రవేశించెను; **నిశ్వాసరంధ్రదిశన్** - నిశ్వాసరంధ్ర = ముక్కు; దిశన్ = ద్వారా; దైత్యు = రాక్షసుని;

హృదంతరాళమునఁబ్రత్యక్షక్రియా - హృదయ = హృదయము; అంతరాళమునన్ = లోనికి; ప్రత్యక్షక్రియా = ఎదుర్కొనుటకు; భీరుఁడై - భీరుడు = బెదరినవాడు; ఐ = అయ్యి.

8-558-వ.| అంతనద్దైత్యవల్లభుండు - అంతన్ = అంతట; ఆ = ఆ; దైత్య = రాక్షస; వల్లభుండు = రాజు; వైష్ణవాలయంబు జొచ్చి - వైష్ణవాలయంబున్ = వైకుంఠమును {వైష్ణవాలయము -విష్ణువు యొక్క నివాసము, వైకుంఠము}; చొచ్చి = ప్రవేశించి; వెదకి = అన్వేషించి; హరింగానక - హరిన్ = విష్ణుని; కానక = కనుగొనలేక; కోపంబు = కోపము; మానక = వదలకుండ; మిన్నుమన్నునన్వేషించి - మిన్ను = ఆకాశము; మన్ను = నేల; అన్వేషించి = వెతికి; త్రిదివంబునరసి - త్రిదివంబున్ = స్వర్గమును {త్రిదివము - భూర్భువస్సువః త్రిలోకములలోని మూడవది , స్వర్గము}; అరసి = గాలించి; దిశలంబరికించి - దిశలన్ = దిక్కులను; పరికించి = పరిశీలించిచూసి; భూవివరంబులు - భూవివరంబులున్ = బొరియ గుహాదులందు ; వీక్షించి = చూసి; సముద్రంబులు = సముద్రములలో; వెదకి = అన్వేషించి; పురంబులు = పట్టణములు; శోధించి = వెతికి; వనంబులు - వనంబులున్ = అడవులను; విమర్శించి = గాలించి; పాతాళంబు - పాతాళంబున్ = పాతాళమును; పరీక్షించి = వెతికి; జగంబుననదృష్టశత్రుండై - జగంబునన్ = జగత్తునందు; అదృష్ట = కనబడని; శత్రుండు = శత్రువు కలవాడు; ఐ = అయ్యి; మార్గణంబు = వెతకుట; చాలించి = ఆపివేసి; తనలోనిట్లనియె - తన = తన; లోనన్ = మనసులో; ఇట్లు = ఇలా; అనియె = అనుకొనెను.

8-559-క.| పగవాఁడు - పగవాడు = శత్రువు; మడియనోపునుదెగడేనియునెదురుపడఁడె - మడియన్ = మరణించియుండి; ఓపున్ = ఉండవచ్చును; తెగడు = మరణించక ఉన్నవాడు; ఏనియున్ = అయినచో; ఎదురుపడడె = ఎదుర్కొనెడివాడేకదా; దేహధరులకుందెగిన - దేహధరుల్ = జీవుల; కున్ = కు; తెగిన = మరణించిన; యెడఁబగఱమీఁదనుఁబగఁగొనఁదగదనుచునుడిగెఁబ్రాభవశక్తిన్ - ఎడన్ = తరువాత; పగఱ = శత్రువుల; మీదనున్ = పైన; పగగొన = పగబూనుట; తగదు = యుక్తముకాదు; అనుచునున్ = అనుచు; ఉడిగెన్ = విడిచెను; ప్రాభవశక్తిన్ = దండయాత్రను;

8-560-వ.| అతండు = అటువంటివాడు; మీ = మీ యొక్క; ప్రపితామహుండతని - ప్రపితామహుండు = ముత్తాత; అతని = అతని యొక్క ; గుణంబులనేకంబులుగలవు - గుణంబుల్ = గొప్పగుణములు; అనేకంబులు = చాలా; కలవు = ఉన్నాయి; అవి = వానిని; యట్లుండనిమ్ము - అట్లు = అలా; ఉండనిమ్ము = ఉండనియ్యి.

8-561-క.| ఆతుర = ఆపదలోనున్న; భూసురగతిఁబురుహూతాదులుఁదన్ను - భూసుర = బ్రాహ్మణుల; గతిన్ = వలె; పురుహూత = ఇంద్రుడు {పురుహూతుడు - యజ్ఞములందు ప్రచురమైన పిలుపు కలవాడు , ఇంద్రుడు}; ఆదులున్ = మొదలగువారు; తన్ను = తనను; వేఁడనొగిఁగొండనుచున్ - వేడన్ = అర్థించగా; ఒగిన్ = ఒప్పుకొని; కొండు = తీసుకొనండి; అనుచున్ = అనుచు; మీ = మీ యొక్క ; తండ్రి = నాన్న; యిచ్చెనాయువునేతన్మాత్రుఁడవె - ఇచ్చెన్ =

ఇచ్చివేసెను; ఆయువున్ = ఆయుష్షును; ఏతన్మాత్రుడవె = వారికితీసిపోనివాడవేకదా; నీవునీ - నీవున్ = నీవుకూడ; ఈ = ఈ; లోకమునన్ = లోకములో.

8-562-క.| ఏలితివి = పరిపాలించితివి; మూఁడుజగములుఁదోలితివింద్రాది - మూడుజగములున్ = ముల్లోకములను; తోలితివి = పారదోలితివి; ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మున్నగు; సురలఁదొల్లిటివారింబోలితివి - సురలన్ = దేవతలను; తొల్లిటివారిన్ = పూర్వులను; పోలితివి = సరిపోలితివి; దానగుణముల - దాన = దానముచేసెడి; గుణములన్ = లక్షణములతో; సోలితివి = సమర్థుడవైతివి; పిశాచరాక్షసుల - పిశాచ = భీకరులైన; రాక్షసులన్ = రాక్షసులను; రక్షింపన్ = కాపాడుటయందు.

8-563-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

8-564-క.| రాజ్యంబుగలిగెనేనింబూజ్యలకును - రాజ్యంబున్ = రాజ్యాధికారము; కలిగెన్ = లభించిన; ఏనిన్ = ఎడల; పూజ్యుల = గౌరవింపదగినవారి; కునున్ = కి; యాచకులకు - యాచకుల = బిక్షుల; కున్ = కు; భూమిసురులకున్ - భూమిసురుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; భాజ్యముగబ్రతుకడేనింద్యాజ్యంబులు - భాజ్యముగన్ = పంచిపెట్టెడి విధముగ; బ్రతుకడేనిన్ = జీవించకపోయినచో; త్యాజ్యంబులున్ = త్యజింపదగినవి; వానిజన్మధనగేహంబుల్ - వాని = అతని; జన్మ = పుట్టుక; ధన = సంపద; గేహంబుల్ = మేడలు.

8-565-క.| మున్నెన్నుదురువదాన్యులనెన్నెడుచో - మున్ను = ముందుగ; ఎన్నుదురు = లెక్కించెదరు; వదాన్యులన్ = దాతలను; ఎన్నెడుచో = లెక్కించునప్పుడు; నిన్నుఁద్రిభవనేశుండనుచున్ - నిన్నున్ = నిన్ను; త్రిభువన = ముల్లోకములకు; ఈశుండు = ప్రభువు; అనుచున్ = అనుచు; ఇన్నిదినంబులనుండియునెన్నఁడు - ఇన్ని = ఇన్ని; దినంబుల = రోజుల; నుండియున్ = నుంచి; ఎన్నడున్ = ఎప్పుడుకూడ; నినుఁబెట్టుమనుచునీంద్రముజేయన్ - నినున్ = నిన్ను; పెట్టుము = ఇమ్ము; అనుచున్ = అనుచు; ఈంద్రము = పీడించుట; చేయన్ = చేయలేదు.

8-566-ఆ.| ఒంటివాఁడ - ఒంటివాడన్ = ఒక్కడను; నాకుఁనొకటిరెండడుగుల - నా = నా; కున్ = కు; ఒకటిరెండు = మూడు (3); అడుగుల = అడుగుల; మేర = కొలత కల భూమి; యిమ్ము - ఇమ్ము = ఇమ్ము; సొమ్ముమేర - సొమ్ము = సంపదలు; మేర = ఎల్లను; యొల్లగోర్కిఁదీర - ఒల్ల = అంగీకరించను; కోర్కిన్ = కోరిక; తీరన్ = తీరినచో; బ్రహ్మకూకటిముట్టెద - బ్రహ్మకూకటిముట్టెదన్ = మిక్కిలి సంతోషించెదను {బ్రహ్మకూకటిముట్టెదను - బ్రహ్మయొక్క జుట్టును అందుకొనెదను , మహానందపడెదను}; దానకుతుకసాంద్ర - దాన = దానముచేసెడి; కుతుక = కుతూహలము; సాంద్ర = అధికముగా కలవాడ; దానవేంద్ర = రాక్షసరాజా.

8-567-వ.| **అనినఁబరమయాచకునకుఁబ్రదాత** - అనినన్ = అనగా; పరమ = మహా; యాచకున్ = బిక్షుని; కున్ = కి; ప్రదాత = గొప్పదాత; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-568-ఆ.| **ఉన్నమాటలెల్లనొప్పును** - ఉన్నమాటలు = చెప్పినవి; ఎల్లన్ = అన్ని; ఒప్పును = తగును; విప్రుండ = బ్రాహ్మణుడా; **సత్యగతులు** - సత్య = యదార్థముమైన; గతులు = విధములు; **వృద్ధసమ్మతంబులడుగఁదలఁచి** - వృద్ధ = పెద్దలచే; సమ్మతంబులు = అంగీకరింపబడునవి; అడుగన్ = అడగవలెనని; తలచి = అనుకొని; **కొంచెమడిగితివో** - కొంచము = కొద్దిగానే; అడిగితివో = అడిగితివేమి; చెల్ల = అరె; దాత = దాతయొక్క; పెంపు = గొప్పదనమును; **నొంపుఁదలఁపవలదె** - నొంపున్ = మంచితనమును; తలపన్ = భావించ; వలదె = వద్దా.

8-569-వ.| అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకా; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-570-మ.| వసుధాఖండము = భూభాగమును; **వేఁడితే** - వేడితే = అడుగుటకాని; గజములన్ = ఏనుగులను; వాంఛించితే = కోరుటకాని; వాజులన్ = గుర్రములను; **వెసనూహించితే** - వెసన్ = మిక్కిలి; ఊహించితే = అనుకొనుటకాని; కోరితే = కావాలనుటకాని; యువతులన్ = జవరాండ్రను; వీక్షించి = చూసి; కాంక్షించితే = కోరుటకాని; **పసిబాలుండవునేరవీవడుగ** - పసి = బాగాచిన్న; బాలుండవు = పిల్లవాడవు; నేరవు = తెలియనివాడవు; అడుగ = అడుగుట; నీ = నీయొక్క; **భాగ్యంబులీపాటిగాకసురేంద్రుండు** - భాగ్యంబుల్ = అదృష్టములు; ఈపాటి = ఈమాత్రమే; కాక = అయినప్పటికిని; అసురేంద్రుండు = రాక్షసచక్రవర్తి; **పదత్రయంబడుగనీ** - పదత్రయంబు = మూడడుగులే; అడుగన్ = అడిగినని; ఈ = ఇంత; **యల్పంబునీ** - అల్పంబున్ = కొంచమును; ఈన్ = ఇచ్చుట; నేర్చునే = చేయకలడా.

8-571-వ.| **అనిన** - అనినన్ = అనగా; **మొగంబునంజిఱునగవు** - మొగంబునన్ = ముఖమునందు; చిఱునగవు = చిరునవ్వు; మొలకలెత్త = ఉదయించగా; **గృహమేధికి** - గృహమేధి = గృహస్థున; కిన్ = కు; మేధావి = విజ్ఞాని; **యిట్లనియె** - ఇట్లు = ఇలా; అనియె = చెప్పెను.

8-572-మ.| **గొడుగో** - గొడుగొ = గొడుగుకాని; జన్నిదమో = జంధ్యముకాని; **కమండలువో** - కమండులువో = కమండలముకాని; **నాకున్** - నా = నా; కున్ = కు; ముంజియో = మొలత్రాడుకాని; దండమో = యోగదండముకాని; **వడుఁగేనెక్కడ** - వడుగున్ = బ్రహ్మచారిని; ఏన్ = నేను; ఎక్కడ = ఎక్కడ; **భూములెక్కడ** - భూములు = భూభాగములు; ఎక్కడ = ఎక్కడ; కరుల్ = ఏనుగులు; **వామాక్షులశ్వంబులెక్కడ** - వామాక్షులు = జవరాండ్రు; అశ్వంబులున్ = గుర్రములు; ఎక్కడ = ఎక్కడ; **నిత్యోచితకర్మమెక్కడ** - నిత్యోచితకర్మము = నిత్యకృత్యములు; ఎక్కడ = ఎక్కడ; **మదాకాంక్షామితంబైన** - మత్ = నాచేత; కాంక్షితంబు = కోరబడినది; ఐన = అయిన; **మూఁడడుగుల్** - మూడు = మూడు

(3); అడుగుల్ = అడుగుల; మేరయ = పాటిది; త్రోవకిచ్చుటది - త్రోవకన్ = కాదనక; ఇచ్చుట = దానముచేయుట; అది = అదే; బ్రహ్మాండంబు = బ్రహ్మాండము; నా = నా; పాలికిన్ = పాలిటికి, మట్టుకు.

8-573-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

8-574-క.| వ్యాప్తింబొందక - వ్యాప్తిన్ = ఉబ్బిపోవుట; పొందక = పొందకుండగ; వగవక = విచారించకుండ; ప్రాప్తంబగు - ప్రాప్తంబు = దొరికినది; అగు = అయిన; లేశమైనఁబదివేలనుచుందృప్తింజెందని - లేశము = కొంచము; ఐనన్ = అయినప్పటికిని; పదివేలు = అధికమైనది; అనుచున్ = అనుకొని; తృప్తిన్ = తృప్తి; చెందని = పడని; మనుజుఁడు - మనుజుడు = మానవుడు; సప్తద్వీపములనయినఁజక్కంబడునే - సప్తద్వీపములన్ = సప్తద్వీపములసంపదతో {సప్తద్వీపములు - 1జంబూ 2ప్లక్ష 3శాల్మల 4కుశ 5క్రౌంచ 6శాక 7పుష్కర యనెడి 7 ద్వీపములు}; అయినన్ = అయినప్పటికిని; చక్కంబడునే = సరిగా అగునా కాడు.

8-575-శా.| ఆశాపాశంబుదాఁగడున్ - ఆశా = ఆశ యనెడి; పాశంబు = తాడు; తాన్ = అది; కడున్ = మిక్కిలి; నిడుపు = పొడవైనది; లేదంతంబు - లేదు = లేదు; అంతంబు = అంతు; రాజేంద్ర - రాజేంద్రా = చక్రవర్తి; వారాశిప్రావృత - వారాశి = సముద్రముచే {వారాశి - నీటికికుప్ప, కడలి}; ప్రావృత = చుట్టబడిన; మేదినీవలయసామ్రాజ్యంబు - మేదినీ = భూ; వలయ = మండల; సామ్రాజ్యంబున్ = సామ్రాజ్యములు; చేకూడియుంగాశింబొందిరిఁగాక - చేకుడియున్ = సమకూరినప్పటికి; కాశిన్ = శ్రమను; పొందిరి = పడిరి; కాక = కావచ్చుకాని; వైన్యగయ - వైన్య = పృథుడు; గయ = గయుడు యనెడి ; భూకాంతాదులున్నర్థకామాశంబాయఁగ - భూకాంతులున్ = చక్రవర్తులుకూడ; అర్థ = సంపదలపైన; కామ = కామములపైన; ఆశన్ = ఆశను; పాయగన్ = వదలుట; నేర్చిరే = చేయగలిగిరా, లేదు; మును = ఇంతకుముందు; నిజాశాంతంబులంజూచిరే - నిజ = తమ; ఆశ = ఆశలకు; అంతంబున్ = అంతును; చూచిరే = కనుగొనగలిగిరా, లేదు.

8-576-సీ.| సంతుష్టుఁడీ - సంతుష్టుడు = తృప్తిపడువాడు; ఈ = ఈ; మూఁడుజగములఁబూజ్యుండు - మూడుజగములన్ = ముజ్జగములందును; పూజ్యుండు = గౌరవింపదగినవాడు; సంతోషికెప్పుడుఁజరఁగు - సంతోషి = తృప్తిపడువాని; కిన్ = కి; ఎప్పుడున్ = ఎప్పటికిని; జరుగు = కలుగుతుండును; సుఖము = సౌఖ్యము; సంతోషిఁగాకుంట - సంతోషి = సంతృప్తి; కాకుంటన్ = చెందకపోవుట; సంసారహేతువు - సంసార = సంసారబంధనములకు; హేతువు = కారణము; సంతసంబున - సంతసంబునన్ = సంతృప్తివలన; ముక్తిసతియు - ముక్తి = మోక్షము యనెడి ; సతియున్ = కాంతకూడ; దొరకుఁబూఁటపూఁటకు - దొరకున్ = లభించును; పూటపూట = ప్రతి దినమున ; కు = కు; జగంబుల - జగంబులన్ = లోకములందు; యదృచ్ఛాలాభ - అదృచ్ఛా = తనకితానుగా; లాభ = దొరకినదానితో; తుష్టినిదేజంబుతోన - తుష్టినిన్ = తృప్తివలన; తేజంబున్ = తేజస్సు; తోనన్ = తోపాటు; పెరుఁగుఁబరితోష - పెరుగున్ = అభివృద్ధికలుగును; పరితోష =

సంతృప్తి; **హీనతఁబ్రభ** - హీనతన్ = లేకపోవుటచేత; ప్రభ = తేజస్సు; చెడిపోవును = పాడైపోవును; **జలధారననలంబు** - జల = నీటి; దారన్ = దారలవలన; అనలంబు = అగ్ని; **సమయునట్లు** - సమయున్ = ఆరిపోవు; అట్లు = విధముగా.

8-576.1-ఆ.| **నీవు** - నీవున్ = నీవు; **రాజవనుచు** - రాజవు = రాజువుకదా; అనుచున్ = అని; **నిఖిలంబునడుగుటదగవుగాదు** - నిఖిలంబున్ = సమస్తమును; అడుగుట = కోరుట; తగవు = తగినది; కాదు = కాదు; **నాకుఁదగినకొలఁది** - నా = నా; కున్ = కు; తగిన = సరిపడిన; కొలది = అంత; **యేను** - ఏనున్ = నేను; **వేఁడికొనిన** - వేడికొనిన = కోరుకొన్న; **యీ** - ఈ = ఈ; **పదత్రయమునుఁజాలదనక** - పద = అడుగులు; త్రయమును = మూడింటిని (3); చాలదు = వీలుకాదు; అనక = అనకుండగ; **యిమ్ము** - ఇమ్ము = ఇమ్ము; **చాలుఁజాలు** - చాలుజాలు = ఇంకచాలు.

8-577-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; పలుకుచున్న = అనుచున్న; **ఖర్వునకునుర్వీదానంబు** - ఖర్వున్ = పొట్టవాని; కును = కి; ఉర్వీదానంబు = భూదానము; **చేయందలంచి** - చేయన్ = చేయవలెనని; తలచి = అనుకొని; **కరకలితసలిలకలశుండైన** - కర = చేతిలో; కలిత = ఉన్న; సలిల = నీటి; కలశుండు = కలశముకలవాడు; ఐన = అయినట్టి; **యవ్వితరణగుణముఖరునిఁగని** - ఆ = ఆ; వితరణ = దానముచేసెడి; గుణ = లక్షణములతో; ముఖరునిన్ = ముఖ్యమైనవానిని; కని = చూసి; నిజ = సరియగు; **విచారయుక్తదనుజరాజ్యచక్రుండగు** - విచార = ఆలోచనలో; యుక్త = కూడిన; దనుజ = రాక్షస; రాజ్య = రాజ్యమును; చక్రుండు = నడపువాడు; అగు = అయిన; **శుక్రుండిట్లనియె** - శుక్రుండు = శుక్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-578-సీ.| దనుజేంద్ర = రాక్షసచక్రవర్తి; **యీతఁడు** - ఈతడు = ఇతగాడు; **ధరణీసురుఁడుఁగాడు** - ధరణీసురుడు = బ్రాహ్మణుడు; కాడు = కాడు; **దేవకార్యంబు** - దేవ = దేవతల; కార్యంబు = పని; **సాధించుకొఱకు** - సాధించు = సాధించుట; కొఱకు = కోసము; హరి = నారాయణుడు; **విష్ణుఁడవ్యయుండదితి** - విష్ణుడు = నారాయణుడు; అవ్యయుండు = నారాయణుడు; అదితి = అదితి యొక్క ; **గర్భంబునఁగశ్యపసూనుఁడై** - గర్భంబునన్ = కడుపులో; కశ్యప = కశ్యపునియొక్క; సూనుడు = పుత్రుడు; ఐ = అయ్యి; **కలిఁగెనకట** - కలిగెన్ = పుట్టెను; అకట = అయ్యో; **యెఱుగకీతని** - ఎఱుగక = తెలియక; ఈతని = ఇతని యొక్క; **కోర్కినిచ్చెదనంటివి** - కోర్కిన్ = కోరికను; ఇచ్చెదన్ = ఇస్తాను; అంటివి = అన్నావు; **దైత్యసంతతికుపద్రవము** - దైత్య = రాక్షస; సంతతి = కులమున; కున్ = కు; ఉపద్రవము = పెనుముప్పు; **వచ్చు** - వచ్చున్ = వచ్చును; నీ = నీ యొక్క ; **లక్ష్మిఁదేజంబు** - లక్ష్మిన్ = సంపదలను; తేజంబున్ = తేజస్సును; **నెలవునైశ్వర్యంబు** - నెలవున్ = స్థానమును; ఐశ్వర్యంబున్ = ఐశ్వర్యమును; వంచించి = దొంగిలించి; **యిచ్చుఁదా** - ఇచ్చున్ = ఇచ్చును; తాన్ = అతడు; **వాసవునకు** - వాసవున్ = ఇంద్రుని; కు = కి.

8-578.1-ఆ.| మొనసి = వ్యూహముపన్ని; **జగములెల్ల** - జగములు = లోకములు; ఎల్లన్ = అన్నిటిని; **మూఁడు పాదంబులనఖిలకాయుఁడగుచునాక్రమించు** - మూడు = మూడు (3); పాదంబులన్ = అడుగులతోటి; అఖిలకాయుండు =

విశ్వరూపుడు; అగుచున్ = అగుచు; ఆక్రమించున్ = అలముకొనును; **సర్వధనము** - సర్వ = సమస్తమైన; ధనమున్ = సంపదలను; **విష్ణుసంసర్జనము** - విష్ణు = నారాయణునికి; సంసర్జనంబు = అప్పజెప్పుట; చేసి = చేసి; బడుగు = బీదవాని; **పగిదినెట్లు** - పగిదిన్ = వలె; ఎట్లు = ఎలా; **బ్రతికెదీవు** - బ్రతికెదవు = జీవించగలవు; ఈవు = నీవు.

8-579-క.| **ఒక్కపదంబున** - ఒక్క = ఒక; పదంబునన్ = అడుగుతో; **భూమియునొక్కటఁద్రిదివంబుదొక్కి** - భూమియున్ = భూలోకమును; ఒక్కటన్ = ఒకదానితో; త్రిదివంబున్ = స్వర్గలోకమును; త్రొక్కి = ఆక్రమించేసి; **యున్నతమూర్తిన్** - ఉన్నత = పెద్ద; మూర్తిన్ = స్వరూపముతో; **దిక్కులు** - దిక్కులున్ = దిక్కులు; **గగనముందానై** - గగనమున్ = ఆకాశము; తాను = తనే; ఐ = అయ్యి; **వెక్కసమై** - వెక్కసము = నిండిపోయినవాడు; ఐ = అయ్యి; **యున్ననెందు** - ఉన్నన్ = అయిపోయినచో; ఎందున్ = ఎక్కడకు; వెడలెదు = పోయెదవు; చెపుమా = చెప్పు.

8-580-సీ.| **ఇచ్చెదనని** - ఇచ్చెదన్ = ఇస్తాను; అని = అని; పల్కి = పలికి; **యీకున్న** - ఈకున్న = ఇవ్వకపోతే; **నరకంబుద్రోవ** - నరకంబు = నరకమునకుపోవుటను; త్రోవన్ = తోసిపుచ్చుటకు; నీవును = నీవుకూడ; **సమర్థుఁడవుఁగావ** - సమర్థుండవు = శక్తిమంతుడవు; కావ = కావా, అవును; **యేదానమున** - ఏ = ఎట్టి; దానమునన్ = దానమువలన; **నాశమేతెంచునదియును** - నాశమున్ = నాశనము; ఏతెంచు = కలుగునో; అదియునున్ = అది; **దానంబుఁగాదండ్రు** - దానంబున్ = దానము; కాదు = కాదు; అండ్రున్ = అనెదరు; తత్త్వవిదులు = విజ్ఞానులు; **దానంబు** - దానంబున్ = దానము; **యజ్ఞంబుఁదపముఁగర్మంబునుదా** - యజ్ఞంబున్ = యాగము; తపమున్ = తపస్సు; కర్మంబున్ = కార్యక్రమములను; తాన్ = తను; **విత్తవంతుఁడై** - విత్తవంతుడు = ధనముకలవాడు; ఐ = అయ్యి; **తలఁపవలయుఁదన** - తలపవలయున్ = సంకల్పించవలెను; తన = తన యొక్క ; **యింటఁగల** - ఇంటన్ = ఇంటిలో; కల = ఉన్నట్టి; **సర్వధనముననైదు** - సర్వ = సమస్తమైన; ధనమున్ = సంపదలను; ఐదు = అయిదు; **భాగములుగా** - భాగములు = విభాగములుగా; విభజించి = విడదీసి; **కామమునకునర్థమునకు** - కామమున్ = కామమున; కున్ = కు; అర్థమున్ = అర్థమున; కున్ = కు.

8-580.1-ఆ.| **ధర్మయశములకాశ్రిత** - ధర్మ = ధర్మమునకు; యశముల్ = కీర్తి; కిన్ = కి; ఆశ్రిత = ఆశ్రయించినవారి; **బృందములకు** - బృందముల్ = సమూహముల; కున్ = కు; **సమతఁబెట్టునట్టి** - సమతన్ = సరిగా; పెట్టున్ = ఉపయోగించు; అట్టి = అటువంటి; **పురుషుండిందునందుబూర్ణుఁడై** - పురుషుండు = మానవుడు; ఇందున్ = ఇహమున; అందున్ = పరమున; పూర్ణుడు = సార్థకుడు; ఐ = అయ్యి; **మోదించుఁదన్ను** - మోదించున్ = ఆనందించును; తన్ను = తనకు; మాని = మించిన; **చేఁతదగవుఁగాదు** - చేతన్ = చేయుట; తగవు = తగినది; కాదు = కాదు.

8-581-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; **యీ** - ఈ = ఈ; **యర్థంబునందు** - అర్థంబు = విషయము; అందున్ = లో; **బహుభంగి** - బహు = అనేక; భంగిన్ = విధములుగ; **బహ్వృచగీతార్థంబుఁగలదొక్కటి** -

బహ్వృచ = ఋగ్వేద; గీతార్థంబు = సూక్తి; కలదు = ఉన్నది; ఒకటి = ఒకటి; **సావధానుండవై** - సావధానుండవు = శ్రద్ధగలవాడవు; ఐ = అయ్యి; **యాకర్ణింపుము** - ఆకర్ణింపుము = వినుము.

8-582-సీ.| **అంగీకరించిననఖిలంబుఁబోవుచోనన్నృతంబుఁగాదు** - అంగీకరించినన్ = ఒప్పుకొనినచో; అఖిలంబున్ = సమస్తము; పోవుచోన్ = పోవునప్పుడు; అన్నృతంబు = అబద్ధము; కాదు = కాదు; **లేదనిననధిప** - లేదు = లేదు; అనినన్ = అన్నప్పటికిని; అధిప = రాజా; **యాత్మ** - ఆత్మ = దేహము యనెడి ; **వృక్షము** - వృక్షమున్ = చెట్టునకు; **మూలమన్నృతంబు** - మూలము = మూలము, వేళ్ళు; అన్నృతంబు = అబద్ధము; **నిశ్చయమన్నృత** - నిశ్చయము = తథ్యముగా; అన్నృత = అబద్ధము; **మూలముఁగల్గనాత్మ** - మూలమునన్ = కాండము; కల్గన్ = బాగున్నచో; ఆత్మ = దేహము; చెడదు = పాడైపోదు; **పుష్పఫలములాత్మ** - పుష్ప = పూలు; ఫలముల్ = పండ్లు; ఆత్మన్ = దేహము యనెడి; **భూజంబునకు** - భూజంబున్ = చెట్టున; కున్ = కు; **సత్యమా** - సత్యము = సత్యము; ఆ = ఆ; ప్రాను = కాండము; **బ్రతుకమినదియుఁజెడును** - బ్రతుకమి = జీవములేకపోయినచో; అదియున్ = అదికూడ; చెడును = నశించును; **ఫలపుష్పములు** - ఫల = పండ్లు; పుష్పములున్ = పూలు; లేక = లేకుండ; **పసచెడి** - పస = అందము; చెడి = పాడైపోయినను; వృక్షంబు = చెట్టు; **మూలంబుతో** - మూలంబు = కాండము, మొదలు; తోన్ = ద్వారా; **వృద్ధిఁబొందుఁగాదె** - వృద్ధిన్ = అభివృద్ధిని; పొందున్ = పొందును; కాదె = కదా.

8-582.1-తే.| **చేటుఁగొఱతయు** - చేటు = నాశనము; కొఱత = లోటు; **లఘిమయుఁజెందకుండనిచ్చు** - లఘిమ = తక్కువగుట; చెందకుండ = పొందకుండగ; ఇచ్చు = దానముచేసెడి; పురుషుండు = మానవుడు; **చెడకుండునిద్ధచరిత** - చెడక = నాశనముకాకుండ; ఉండున్ = ఉండును; ఇద్ధచరిత = ప్రసిద్ధమైననడవడికకలవాడ; కాక = అలాకాకండ; **యంచిత** - అంచిత = అచ్చమైన; **సత్యసంగతినటంచు** - సత్య = సత్యము; సంగతిన్ = కోసము; అటంచున్ = అనుచు; **నిజధనంబర్థికిచ్చిన** - నిజ = తన; ధనంబున్ = సంపదలను; అర్థి = అడిగినవాని; కిన్ = కి; ఇచ్చిన = ఇచ్చివేసినచో; నీకు = నీకు; లేదు = ఏమీఉండదు.

8-583-ఆ.| **సర్వమయినచోట** - సర్వము = సమస్తము; అయిన = అదే అయిన ; చోట = అప్పుడు; **సర్వధనంబులు నడుగలేదటంచునన్నృతమాడు** - సర్వ = సమస్తమైన; ధనంబులు = సంపదలు; అడుగ = కోర; లేదు = లేదు; అట = అని; అంచున్ = అనుచు; అన్నృతము = అబద్ధము; ఆడు = ఆడెడి; **చెనటిపందనేమి** - చెనటిపంద = మోసగానిని; ఏమి = ఏమని; **చెప్పఁబ్రాణముతోడి** - చెప్ప = చెప్పవలెను; ప్రాణము = జీవము; తోడి = తో ఉన్న ; **శవమువాఁడు** - శవము = శవము; వాడు = అతడు; వాని = అతడి; **జన్మమేల** - జన్మము = పుట్టుక; ఏల = ఎందుకు.

8-584-వ.| **మఱియునిందొక్క** - మఱియున్ = ఇంతేకాక; ఇందున్ = దీనిలో; ఒక్క = మరొక; **విశేషంబుగలదు** - విశేషంబు = ముఖ్యమైనవిషయము; కలదు = ఉన్నది; వివరించెద = వివరముగా తెలిపెదను.

8-585-ఆ.| **వారిజాక్షులందు** - వారిజాక్షుల = ఆడవారివిషయము {వారిజాక్షులు - వారిజ (పద్మముల)వంటి అక్షులు (కన్నులు కలవారు), స్త్రీలు}; అందున్ = లోను; **వైవాహికములందుఁబ్రాణ** - వైవాహికములు = పెండ్లికిసంబంధించినవాని; అందున్ = లోను; ప్రాణ = ప్రాణములు; **విత్తమానభంగమందుఁజకిత** - విత్త = ధనములు; మాన = గౌరవము; భంగము = పోయెడిసందర్భముల; అందున్ = లోను; చకిత = భీతిల్లిన; **గోకులాగ్రజన్మరక్షణమందు** - గో = గోవుల; కుల = సమూహములను; అగ్రజన్మ = బ్రాహ్మణులను; రక్షణము = కాపాడుట; అందున్ = లోను; **బొంకవచ్చునఘము** - బొంకవచ్చు = అబద్ధమాడవచ్చును; అఘము = పాపము; **పొందఁదధిప** - పొందదు = అంటదు; అధిప = రాజా.

8-586-మ.| **కులమున్** - కులమునున్ = వంశమును; **రాజ్యముఁదేజమున్** - రాజ్యమున్ = రాజ్యమును; తేజమున్ = తేజస్సును; **నిలుపుమీకుబ్జుండు** - నిలుపుము = నిలబెట్టుము; ఈ = ఈ; కుబ్జుండు = వామనుడు; **విశ్వంభరుండలతింబోఁడు** - విశ్వంభరుండు = విష్ణుమూర్తి {విశ్వంభరుడు - జగత్తును భరించువాడు, హరి}; అలతిన్ = అంతతేలికగా; పోడు = వదలిపెట్టడు; **త్రివిక్రమస్ఫురణవాఁడై** - త్రివిక్రమ = ముల్లోకములను ఆక్రమించెడి; స్ఫురణన్ = స్ఫూర్తికల; వాడు = వాడు; ఐ = అయ్యి; **నిండు** - నిండున్ = నిండిపోవును; **బ్రహ్మాండముంగలఁడే** - బ్రహ్మాండమున్ = బ్రహ్మాండమును; కలడే = సమర్థుడు ఉన్నాడా; **మాన్పనొకండు** - మాన్పన్ = ఆపుటకు; ఒకండు = ఒకడైన; నా = నా యొక్క; **పలుకులాకర్ణింపు** - పలుకులున్ = మాటలను; ఆకర్ణింపుము = వినుము; కర్ణంబులన్ = చెవులారా; **వలదీ** - వలదు = వద్దు; ఈ = ఈ; **దానము** - దానమున్ = దానము; **గీనముంబనుపుమావర్ణిన్** - గీనమున్ = గీనము; పనుపుమా = పంపివేయుము; వర్ణిన్ = బ్రహ్మచారిని; **వదానోత్తమా** - వదాన = దాతలలో; ఉత్తమా = శ్రేష్ఠుడా.

8-587-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఇలా; హితంబు = మేలుకోరి; పలుకుచున్న = చెప్పుతున్న; **కులాచార్యునకు** - కుల = వంశ; ఆచార్యున్ = గురువున; కున్ = కు; క్షణమాత్ర = కొంచముసేపు; **నిమీలితలోచనుండయి** - నిమీలిత = అరమూసిన; లోచనుండు = కన్నులుకలవాడు; అయి = అయ్యి; యశస్వి = కీర్తిగలవాడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-588-సీ.| **నిజమానతిచ్చితివీవు** - నిజమున్ = సత్యమును; ఆనతిచ్చితివి = చెప్పితివి; ఈవు = నీవు; మహాత్మక = గొప్ప ఆత్మ కలవాడ ; మహిని = భూమిపైన; **గృహస్థధర్మబునిదియ** - గృహస్థ = గృహస్థులయొక్క; ధర్మంబున్ = ధర్మము; ఇదియ = ఇదె; **యర్థంబుఁగామంబు** - అర్థంబున్ = అర్థము; కామంబు = కామము; **యశమును** - యశము = కీర్తి; **వృత్తియునెయ్యది** - వృత్తియున్ = జీవనోపాయము; ఎయ్యదిన్ = దేనికోసము; **ప్రాపింపనిత్తుననియు నర్థలోభంబుననర్థిఁబొమ్మనుటెట్లు** - ప్రాపింపన్ = ఆశ్రయించిన; ఇత్తును = ఇచ్చెదను; అనియు = అని; అర్థ = సంపదలపై; లోభంబునన్ = లోభముతో; అర్థిన్ = అడిగినవానిని; పొమ్ము = వెళ్ళిపొమ్ము; అనుట = అనుట; ఎట్లు = ఎలాకుదురుతుంది; పలికి = మాట యిచ్చి; **లేదనుకంటెఁబాపమెద్ది** - లేదు = లేదు; అనుట = అనుట; కంటెన్ = కంటె; పాపము = పాపము; ఏద్ది = ఏముంది; **యెట్టి** - ఎట్టి = ఎలాంటి; దుష్కర్ముని = చెడ్డపనిచేసినవానినైన; **నే** - నేన్ = నేను;

**భరించెదఁగాని** - భరించెదన్ = మోయగలను; కాని = కాని; **సత్యహీనుని** - సత్యహీనును = ఆడితప్పువానిని; **మోవఁజాలననుచుఁ** - మోవజాలన్ = మోయలేను; అనుచున్ = అని.

8-588.1-తే.| పలుకదె = అన్నదికదా; తొల్లి = పూర్వము; భూదేవి = భూదేవి; **బ్రహ్మతోడ** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; తోడన్ = తోటి; **సమరముననుండి** - సమరమున = యుద్ధము; నుండి = నుండి; తిరుగక = వెనుతిరగక; **చచ్చుకంటెబలికి** - చచ్చు = మరణించుట; కంటెన్ = కంటె; పలికి = మాట యిచ్చి ; బొంకక = పలుకలేదనకుండ; **నిజమునఁబరఁగుకంటె** - నిజమునన్ = సత్యమునందు; పరగు = వర్తిల్లెడి; కంటెన్ = కంటె; **మానధనులకు** - మాన = అభిమానము యనెడి ; ధనుల = సంపదలుగలవార; కున్ = కి; భద్రంబు = శుభమైనది; **మఱియుఁగలదె** - మఱియున్ = మరింకొకటి; కలదె = ఉన్నదా, లేదు.

8-589-క.| **ధాత్రిని** - ధాత్రిన్ = భూమిపైన; **హాలికునకును** - హాలికున్ = రైతున; **సు** - కునున్ = కు; క్షేత్రము = మంచిపొలము; **బీజములునొకటఁజేకుఱు** - బీజములు = మంచివిత్తనములు; ఒకటన్ = ఒకేచోట; చేకూరు = సమకూరెడి; **భంగింజిత్రముగ** - భంగిన్ = వలె; చిత్రముగ = అపురూపముగ; **దాతకీవియుఁబాత్రము** - దాత = దానముచేయువాని; కి = కి; ఈవియున్ = దానమునకు తగినది; పాత్రము = తగినగ్రహీత; **సమకూరునట్టి** - సమకూరున్ = కలిసివచ్చు; అట్టి = అటువంటి; **భాగ్యముగలదే** - భాగ్యము = అదృష్టము; కలదే = ఉందా, లేదు.

8-590-శా.| కారే = కలుగరా; రాజులు = రాజులు; రాజ్యముల్ = రాజ్యములు; **గలుగవే** - కలుగవే = పొందలేదా ఏమి; **గర్వోన్నతింబొందరే** - గర్వ = అహంకారముతో; ఉన్నతిన్ = విర్రవీగుటను; పొందరే = చెందలేదా ఏమి; **వారేరీ** - వారు = వాళ్ళందరు; ఏరి = ఎక్కడ ఉన్నారు; **సిరి** - సిరిని = సంపదలను; **మూటఁగట్టుకొని** - మూటగట్టుకొని = కూడగొట్టుకొని; పోవంజాలిరే = తీసుకెళ్ళగలిగిరా, లేదు; **భూమిపైఁబేరైనంగలదే** - భూమి = నేలపైన; పేరైనన్ = కనీసము పేరైన; కలదే = ఉన్నదా, లేదు; **శిబిప్రముఖులుంబ్రీతిన్** - శిబి = శిబిచక్రవర్తి; ప్రముఖులున్ = మొదలగువారు; ప్రీతిన్ = కోరి; **యశఃకాములై** - యశః = కీర్తి; కాములు = కోరువారు; ఐ = అయ్యి; **యీరే** - ఈరే = ఇవ్వలేదా; కోర్కులు = దానములను; వారలన్ = వారిని; మఱచిరే = మరచిపోయారా, లేదు; **యిక్కాలమున్** - ఈ = ఇప్పటి; కాలమున్ = కాలమునందును; భార్గవా = శుక్రాచార్యుడా {భార్గవుడు - భృగువు పుత్రుడు, శుక్రుడు}.

8-591-క.| ఉడుగని = ఎడతెగని; **క్రతువులఁవ్రతములఁబొడగనఁజననట్టి** - క్రతువులన్ = యాగములతో; వ్రతములన్ = వ్రతములతో; పొడగనన్ = దర్శించుటకు; చననట్టి = వీలుకానట్టి; పొడవు = గొప్పవాడు; **పొడవునఁగుఱచై** - పొడవున = ఔన్నత్యముతో, కొలతలో; కుఱచ = తక్కువ, పొట్టి; ఐ = అయ్యి; **యడిగెడినట** - అడిగెడిన్ = అడుగుతున్నాడు; అట = అట; **ననుబోఁటికి** - నను = నా; పోటి = వంటివాని; కిన్ = కి; **నిడరాదె** - ఇడన్ = దానమిచ్చుట; రాదె = చేయకూడదా ఏమి; మహానుభావ = గొప్పవాడా; **యిష్టార్థంబుల్** - ఇష్ట = కోరిన; అర్థంబుల్ = సంపదలను.

8-592-శా.| ఆదిన్ = ముందుగా; శ్రీసతి = లక్ష్మీదేవి; **కొప్పుపైఁదనవుపైనంసోత్తరీయంబుపైబాదాబ్జంబుల** - కొప్పు = జుట్టుముడి; పైనన్ = మీద; అంసోత్తరీయంబు = పైట; పైన్ = మీద; పాద = పాదములుయనెడి; అబ్జంబుల = పద్మముల; **పైఁగపోలతటిపైబాలిండ్లపై** - పైన్ = మీద; కపోలతటి = చెక్కిళ్ళ; పైన్ = మీద; పాలిండ్ల = స్తనముల; పైన్ = మీద; **నూత్నమర్యాదంజెందు** - నూత్న = సరకొత్త; మర్యాదన్ = గౌరవమును; చెందు = పొందెడి; **కరంబుగ్రిందగుట** - కరంబు = చేయి; క్రింద = కింద ఉన్నది; అగుట = అగుట; **మీఁదై** - మీద = పైన ఉన్నది; ఐ = అయ్యి; **నాకరంబుంట** - నా = నా యొక్క; కరంబున్ = చేయి; ఉంటన్ = ఉండుట; మేల్ = గొప్ప; **గాదే** - కాదే = కాదా ఏమిటి; **రాజ్యము** - రాజ్యమున్ = రాజ్యము; గేజ్యమున్ = గేజ్యము; సతతమే = శాశ్వతమా కాదు ; **కాయంబునాపాయమే** - కాయంబు = దేహము; నాపాయమే = చెడిపోనిదా కాదు.

8-593-మ.| **నిరయంబైన** - నిరయంబు = నరకము దాపురించినది; ఐనన్ = అయినసరే; **నిబంధమైన** - నిబంధము = కట్టివేయబడుట; ఐనన్ = జరిగినసరే; **ధరణీనిర్మూలనంబైన** - ధరణీ = రాజ్యము; నిర్మూలనంబు = నాశనము; ఐనన్ = అయినాసరే; **దుర్మరణంబైనఁగులాంతమైన** - దుర్మరణంబు = దుర్మరణము; ఐనన్ = సంబవించినసరే; కుల = వంశము; అంతము = నాశనము; ఐనన్ = జరిగినసరే; నిజమున్ = సత్యమునే; రానిమ్ము = ఒప్పుకొనెదను; **కానిమ్ముపో** - కానిమ్ము = జరిగెడిదిజరగనమ్ము; పో = భయంలేదు; **హరుఁడైనన్** - హరుడు = శివుడు; ఐనన్ = అయినా; **హరియైన** - హరి = విష్ణువు; ఐనన్ = అయినా; **నీరజభవుండభ్యాగతుండైననౌఁదిరుగన్** - నీరజభవుండు = బ్రహ్మదేవుడయినా; అభ్యాగతుండు = అతిథిగావచ్చినవాడు; ఐనన్ = అయిన; ఔ = సరే; తిరుగన్ = వెనుతిరుగుట; నేరదు = చేయలేదు; నాదు = నా యొక్క; జిహ్వ = నాలుక; వినుమా = వినుము; ధీవర్య = విజ్ఞాని; పేయేటికిన్ = పలుమాటలుదేనికి.

8-594-ఆ.| **నొడివినంతపట్టునుసలక** - నొడివినంతపట్టున్ = అన్నమాటప్రకారము; నుసలక = ఆలస్యములేక; **యిచ్చుచోనేలకట్టు** - ఇచ్చుచోన్ = ఇచ్చిన ఎడల; ఏల = ఎందుకు; కట్టు = బంధించును; **విష్ణుఁడేటిమాటగట్టెనేనిఁదాన** - విష్ణుడు = విష్ణుమూర్తి; ఏటిమాట = అదేమిమాట; కట్టెనేని = బంధిచినను; తాన = అతను; కరుణించి = దయచేసి; విడుచును = వదలిపెట్టును; **విడువకుండనిమ్ము** - విడువక = వదలిపెట్టక; ఉండనిమ్ము = పోతేపోనియ్యి; **విమలచరిత** - విమల = నిర్మలమైన; చరిత = వర్తన కలవాడ.

8-595-క.| **మేరువుదలక్రిందైననుబారావారంబులింకఁబాఱిన** - మేరువు = మేరుపర్వతము; తలక్రింద = తలకిందులు; ఐనన్ = అయిపోయినసరే; పారావారంబులు = సముద్రములు; ఇంకబాఱినన్ = ఇంకిపోయినసరే; **లోలో** - లోలోన్ = లోపలలోపలే; ధారుణి = భూమండలము; **రజమైపోయినఁదారాధ్వము** - రజము = పొడి; ఐపోయినన్ = అయిపోయినసరే; తారాధ్వము = ఆకాశము {తారాధ్వము - తార (నక్షత్రపు) అధ్వము (దారి), ఆకాశము}; **బద్ధమైనఁదప్పక** - బద్ధమైనన్ = బద్ధలైపోయినసరే; తప్పక = తప్పకుండ; **యిత్తున్** - ఇత్తున్ = ఇచ్చెదను.

8-596-మత్త.| **ఎన్నడుంబరుపేడఁబోఁడట** - ఎన్నడున్ = ఎప్పుడు; పరున్ = ఇతరులను; పేడన్ = అడుగుటకు; పోడు = వెళ్ళడు; అటన్ = అట; **యేకలుండఁట** - ఏకలుండు = ఒంటరి, అసహాయుడు; అట = అట; **కన్నవారన్నదమ్ములునైన** - కన్నవారు = తల్లిదండ్రులు; అన్నదమ్ములు = సోదరులు; ఐనన్ = అయినను; **లేరఁట** - లేరు = లేరు; అటన్ = అట; **యన్నివిద్యల** - అన్ని = సర్వ; విద్యలన్ = విద్యలయొక్క; **మూలగోష్ఠినెఱింగిన** - మూలగోష్ఠి = ముఖ్యసారాంశమును; ఎఱింగిన = తెలిసిన; **ప్రోడగుజ్జఁట** - ప్రోడగుజ్జు = బహునేర్పరి; అటన్ = అట; **చేతులొగ్గి** - చేతులు = చేతులు; ఒగ్గి = చాచి; **వసింపనీ** - వసింపన్ = ఉండగా; ఈ = ఈ; **చిన్నిపాపనిఁద్రోసిపుచ్చఁగజిత్తమొల్లదు** - చిన్నిపాపనిన్ = పసివానిని; త్రోసిపుచ్చగన్ = గెంటివేయుటకు; చిత్తము = మనసు; ఒల్లదు = ఒప్పుటలేదు; సత్తమా = సమర్థుడా.

8-597-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **సత్యపదవీప్రమాణ** - సత్యపదవీ = సత్యమార్గమునుండి; ప్రమాణ = చలించని; **తత్పరుండును** - తత్పరుండు = నిష్ఠ కలవాడు ; **వితరణకుతూహలసత్వరుండును** - వితరణ = దానముచేయవలెనని; కుతూహల = కౌతుకము; సత్వరుండును = తహతహలాడువాడు; విమల = నిర్మలమైన; యశస్కుండును = కీర్తి కలవాడు ; **దృఢమనస్కుండును** - దృఢ = గట్టి; మనస్కుండును = మనసు కలవాడు ; **నియతసత్యసంధుండునునర్థిజనకమలబంధుండునునైన** - నియత = నియమబద్దమైన; సత్యసంధుడును = సత్యసంధుడు; ఐనన్ = అయినట్టి; **బలింజూచి** - బలిన్ = బలిని; చూచి = చూసి; **శుక్రుండుగోపించి** - శుక్రుండు = శుక్రుడు; కోపించి = కోపగించుకొని; **మదీయశాసనంబతిక్రమించితివిగావున** - మదీయ = నా యొక్క ; శాసనంబున్ = ఆజ్ఞను; అతిక్రమించితివి = మీరితివి; కావునన్ = కనుక; శీఘ్ర = కొద్ది; **కాలంబునఁబదభ్రష్టుండవుఁగమ్మని** - కాలంబునన్ = కాలములోనే; పద = పదవినుండి; భ్రష్టుండవు = జారిపోయినవాడవు; కమ్ము = అయిపో; అని = అని; **శాపంబిచ్చె** - శాపంబున్ = శాపమును; ఇచ్చెన్ = ఇచ్చెను; **బలియును** - బలియునున్ = బలి; **గురుశాపతప్తుండయ్యు నన్నృతమార్గంబునకభిముఖుండుఁగాకుండె** - గురు = గురువు యొక్క ; శాప = శాపమునకు; తప్తుండు = గురైనవాడు; అయ్యున్ = అయినప్పటికి; అనృత = అసత్యము; మార్గంబున్ = వైపునకు; అభిముఖుండు = వెళ్ళువాడు; కాకుండెన్ = కాలేదు; అప్పుడు = ఆ సమయమునందు.

8-598-ఆ.| **బ్రతుక** - బ్రతుకన్ = బాగాబతుక; **వచ్చుఁగాఁక** - వచ్చుగాక = కలిగినసరే; **బహుబంధనములైన** - బహు = పలువిధముల; బంధనములు = కష్టములు; ఐనన్ = కలిగిన; **వచ్చుఁగాక** - వచ్చుగాక = కలిగినసరే; లేమి = పేదరికము; **వచ్చుఁగాక** - వచ్చుగాక = కలిగినసరే; **జీవధనములైనఁజెడుఁగాక** - జీవ = ప్రాణ; ధనములు = సంపదలు; ఐనన్ = అయినను; చెడుగాక = హానికలగనిమ్ము; **పడుఁగాక** - పడుగాక = నష్టపోనిమ్ము; **మాటఁదిరుఁగలేరు** - మాట = ఇచ్చినమాట; తిరుగలేరు = తప్పలేరు; మానధనులు = అబిమానవంతులు.

8-599-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

8-600-ఆ.| **దనుజలోకనాథుదయిత** - దనుజలోక = రాక్షసులందరికి; నాథు = రాజుయొక్క; దయిత = భార్య; వింధ్యావళి = వింధ్యావళి; రాజవదన = చంద్రముఖి; **మదమరాళగమన** - మదమరాళ = రాయంచలవంటి; గమన = నడకలు కలామె; **వటునికాళ్ళుఁగడుగ** - వటుని = బ్రహ్మచారి; కాళ్ళు = పాదములు; కడుగ = కడుగుటకు; **వరహేమఘటమున** - వర = శ్రేష్ఠమైన; హేమ = బంగారు; ఘటమునన్ = కలశముతో; **జలముఁదెచ్చె** - జలమున్ = నీటిని; తెచ్చెన్ = తీసుకువచ్చెను; భర్త = మొగుని; సన్న = సంజ్ఞను; **యెఱిఁగి** - ఎఱిగి = అర్థముచేసికొని.

8-601-వ.। **అయ్యవసరంబునఁగపట** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; కపట = మాయా; **వటునకు నద్దానవేంద్రుండిట్లనియె** - వటున్ = బ్రహ్మచారి; కున్ = కి; ఆ = ఆ; దానవేంద్రుడు = రాక్షసరాజు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-602-క.। రమ్మా = రమ్ము; **మాణవకోత్తమ** - మాణవక = బ్రహ్మచారి; ఉత్తమ = శ్రేష్ఠుడ; లెమ్మా = లెమ్ము; నీ = నీ యొక్క; **వాంఛితంబు** - వాంఛితంబున్ = కోరికను; **లేదనకిత్తుందెమ్మా** - లేదు = లేదు; అనకన్ = అనకుండగా; ఇత్తున్ = ఇచ్చెదను; తెమ్మా = తెమ్ము; **యడుగులనిటు** - అడుగులన్ = పాదములను; ఇటు = ఇటుపక్కకి; రానిమ్మా = రానిమ్ము; **కడుగంగవలయునేటికిఁదడయన్** - కడుగంగ = కడుగుట; వలయున్ = చేయవలెను; ఏటికి = దేనికి; తడయన్ = ఆలస్యముచేయుట.

8-603-వ.। అనిన = అనగా; విని = విని.

8-604-మ.। **బలిదైత్యేంద్రకరద్వయాకృత** - బలిదైత్యేంద్ర = బలిచక్రవర్తి; కర = చేతుల; ద్వయా = రెంటి (2) చేతను; కృత = చేయబడెడి; **జలప్రక్షాళనవ్యాప్తికిన్** - జల = నీటితో; ప్రక్షాళన = కడుగుట; వ్యాప్తికిన్ = నడచుటకు; **జలజాతాక్షుఁడు** - జలజాతాక్షుడు = విష్ణువు {జలజాతాక్షుడు - జలజాత (పద్మములవంటి) అక్షుడు (కన్నులు కలవాడు) , విష్ణువు}; **చాఁచె** - చాచెన్ = చాచెను; **యోగిసుమనస్సంప్రార్థిత** - యోగి = యోగులయొక్క; సుమనస్ = మంచి మనసులచే; సంప్రార్థిత = చక్కగా సేవింపబడెడి ; **శ్రీదముంగలితానమ్ర** - శ్రీ = శుభములను; దమున్ = కలిగించెడిది; కలిత = కలిగిన; ఆనమ్ర = వంగినట్టి; **రమాలలాటపదవీకస్తూరికాశాదమున్** - రమా = లక్ష్మీదేవి; లలాట = నుదుట; పదవీ = ఉన్న; కస్తూరికా = కస్తూరితిలకము; శాదము = పంకముకలది; **నలినామోదము** - నలినా = పద్మముల; ఆమోదమున్ = పరిమళము కలది; **రత్ననూపురిత** - రత్న = మణులుపొదిగిన; నూపురిత = అందెలు కలగిన; **నానావేదముంబాదమున్** - నానా = సమస్త; వేదమున్ = వేదములనున్నైనది; పాదమున్ = పాదమును.

8-605-క.। **సురలోకసముద్ధరణము** - సురలోక = దేవతలు అందరను ; సముద్ధరణమున్ = చక్కగా కాపాడెడిది ; **నిరతశ్రీకరణమఖిలనిగమాంతాలంకరణము** - నిరత = కలకాలము; శ్రీకరణ = మేలుకలిగించెడిది; అఖిల = సర్వ; నిగమాంత = వేదాంతములకు; అలంకరణమున్ = అలంకారమైనది; **భవసంహరణము** - భవ = పునర్జన్మప్రాప్తి;

హరణమున్ = పోగొట్టునది; **హరిచరణము** - హరి = విష్ణునియొక్క; చరణమున్ = పాదమును; **నీటఁగడిగె నసురోత్తముడున్** - నీటన్ = నీటితో; కడిగెన్ = శుభ్రపరచెను; అసుర = రాక్షసులలో; ఉత్తముడున్ = శ్రేష్ఠుడు.

8-606-వ.| ఇట్లు = ఈ విధముగ ; **ధరణీసురదక్షిణచరణప్రక్షాళనంబు** - ధరణీసుర = బ్రాహ్మణుని {ధరణీసురుడు - భూమిపైదేవత, విప్రుడు}; దక్షిణ = కుడి; చరణ = పాదమును; ప్రక్షాళనము = కడుగుట; చేసి = చేసి; **వామపాదంబుగడిగి** - వామ = ఎడమ; పాదంబున్ = పాదమును; కడిగి = కడిగి; **తత్పావనజలంబు** - తత్ = ఆ; పావన = పవిత్రమైన; జలంబున్ = నీటిని; **శిరంబునంజల్లుకొని** - శిరంబునన్ = తలపైన; చల్లుకొని = ప్రోక్షించుకొని; వార్చి = ఆచమనముచేసి; **దేశకాలాది పరిగణనంబు** - దేశ = ప్రదేశము; కాల = కాలము; ఆది = మున్నగువాని; పరిగణన = ఎంచిపలికుట; చేసి = చేసి.

8-607-శా.| విప్రాయ = బ్రాహ్మణుడవు; **ప్రకటవ్రతాయ** - ప్రకట = ప్రసిద్ధమైన; వ్రతాయ = నిష్ఠ కలవాడవు; భవతే = నీకు; **విష్ణుస్వరూపాయ** - విష్ణు = విష్ణుమూర్తి యొక్క; స్వరూపాయ = స్వరూపము ఐనవాడవు; **వేదప్రామాణ్యవిదే** - వేద = వేదములందలి; ప్రామాణ్య = ప్రమాణములను; విదే = తెలిసివాడవు; **త్రిపాదధరణిందాస్యామి** - త్రి = మూడు (3); పాద = అడుగుల; ధరణిన్ = భూమిని; దాస్యామి = దానముచేయుచుంటిని; **యంచుంగ్రియాక్షిప్తుండై** - అంచున్ = అనుచు; క్రియాక్షిప్తుండు = పనియందు త్వరకలవాడు; ఐ = అయ్యి; దనుజేశ్వరుండు = రాక్షసరాజు; **వడుగుంజేసాఁచి** - వడుగున్ = బ్రహ్మచారిని; చేన్ = చేయి; చాచి = చాచి; **పూజించి** - పూజించి = పూజచేసి; **బ్రహ్మప్రీతమ్మని** - బ్రహ్మ = పరబ్రహ్మకి; ప్రీతమ్ము = ప్రీతికలుగగాక; అని = అని; ధారపోసె = ధారపోసెను {ధారపోయు - దానముచేసెడి క్రియలో నీటిధారను దాత చేతినుండు గ్రహీత చేతిలో పడునట్లు పోసెడి విధి}; **భువనంబాశ్చర్యముంబొందగన్** - భువనంబు = జగత్తంతా; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యము; పొందగన్ = పడునట్లుగా.

8-608-వ.| **తత్కాలంబున** - తత్ = ఆ; కాలంబునన్ = సమయమునందు.

8-609-ఆ.| **నీరధారఁబడఁగనీక** - నీరన్ = నీటిని; ధారన్ = ధారగా; పడనీక = పడనీయకుండ; **యడ్డంబుగాఁగలశరంధ్ర మాఁపగానుదెలిసి** - అడ్డంబుగాన్ = అడ్డముగా; కలశ = కలశముయొక్క; రంధ్రమున్ = కన్నమును; ఆపగాను = ఆపివేయగా; తెలిసి = తెలిసికొని; **హరియుఁగావ్యునేత్రమటఁగుశాగ్రంబున** - హరియున్ = విష్ణువు; కావ్యు = శుక్రాచార్యుని {కావ్యుడు - కవియొక్కపుత్రుడు, శుక్రుడు}; నేత్రమున్ = కంటిని; అటన్ = అక్కడ; కుశ = దర్భ; అగ్రమునన్ = కొనతో; **నడువ నేకనేత్రుఁడయ్యెనతఁడు** - నడువన్ = పొడువగా; ఏకనేత్రుడు = ఒంటికన్నువాడు; అయ్యెన్ = అయ్యెను; అతడు = అతను.

8-610-వ.| అంత = అంతట.

8-611-మ.| **అమరారాతికరాక్షతోజ్ఝిత** - అమరారాతి = బలిచక్రవర్తి {అమరారాతి - దేవతల శత్రువు (బలి)}; కరా = చేతిలోని; అక్షత = అక్షతలతో; ఉజ్జిత = విడువబడిన; **పవిత్రాంభఃకణశ్రేణికింగమలాధీశ్వరుఁడొడ్డె** - పవిత్ర = పవిత్రమైన; అంభస్ = నీటి;

కణ = బిందువుల; శ్రేణి = వరుస; కిన్ = కు; కమలాధీశుడు = విష్ణువు {కమలాధీశుడు - కమలా (లక్ష్మీదేవి) అధీశుడు (భర్త), విష్ణువు}; ఒడ్డె = పట్టెను; ఖండితదివౌకస్స్వామి - ఖండిత = తెగగొట్టబడిన; దివౌకస్స్వామి = ఇంద్రుని {దివౌకస్స్వామి - దివౌకస్ (స్వర్గవాసుల) స్వామి (ప్రభువు), ఇంద్రుడు}; జిన్మస్తముగమలాకర్షణ - జిత్ = జయించువాని; మస్తమున్ = తల కలదానిని; కమల = లక్ష్మీదేవిని; ఆకర్షణ = పిలుచుటలో; సుప్రశస్తము - సుప్రశస్తమున్ = మిక్కిలి ప్రసిద్ధమైనదానిని; రమాకాంతాకుచోపాస్తమున్ - రమాకాంత = లక్ష్మీదేవి; కుచ = స్తనములమీద; అపాస్తమున్ = మర్యాదలుపొందుదానిని; విమలశ్రీకుచశాతచూచుకతటీ - విమల = నిర్మలమైన; శ్రీ = లక్ష్మీదేవి; కుచ = స్తనముల; చూచుక = అగ్రముల; తటీ = ప్రదేశమున; విన్యస్తమున్ = కదలెడిదానిని; హస్తమున్ = చేతిని.

8-612-క.| మునిజననియమాధారను - ముని = మునుల; జన = సమూహముయొక్క; నియమ = నిష్ఠలకు; ఆధారను = ఆధారభూతమైనదానిని; జనితాసురయువతినేత్రజలకణధారన్ - జనిత = కలిగించబడిన; అసుర = రాక్షస; యువతి = స్త్రీల; నేత్రజల = కన్నీటి; కణ = బిందువుల; ధారన్ = ధారకలదానిని; దనుజేంద్రనిరాధారను - దనుజేంద్ర = బలిచక్రవర్తిని; నిరాధారను = నిరాధారుని చేసెడిదానిని ; వనజాక్షుఁడుగొనియె - వనజాక్షుడు = విష్ణువు; కొనియె = గ్రహించెను; బలివివర్జిత - బలి = బలిచేత; వివర్జిత = విడువబడిన; ధారన్ = దానజలధారను.

8-613-ఆ.| కమలనాభునెఱిఁగి - కమలనాభున్ = విష్ణుడని; ఎఱిగి = తెలిసి; కాలంబు = కాలప్రభావము; దేశంబునెఱిఁగి - దేశంబు = ప్రదేశప్రభావములను; ఎఱిగి = తెలిసి; శుక్రుమాటలెఱిఁగి - శుక్రు = శుక్రుని; మాటలు = మాటలను; ఎఱిగి = తెలిసి; నాశమెఱిఁగి - నాశమున్ = కలిగెడిచేటు; ఎఱిగి = తెలిసి; పాత్రమనుచునిచ్చె - పాత్రము = యోగ్యమైనది; అనుచున్ = అనుచు; ఇచ్చెన్ = ఇచ్చెను; దానము - దానమున్ = దానమును; బలి = బలి; మహి - మహిన్ = భూమిమీద; వదాన్యుఁడొరుఁడు - వదాన్యుడు = దాత; ఒరుడు = ఇంకొకడు; మఱియుఁగలఁడె - మఱియున్ = మఱి; కలడె = ఉండగలడా, లేడు.

8-614-క.| బలి = బలి; చేసిన = చేసినట్టి; దానమునకు - దానమున్ = దానమున; కున్ = కు; నళినాక్షుఁడు - నళినాక్షుండు = విష్ణువు; నిఖిల = సమస్తమైన; భూతనాయకుఁడగుటంగలకలమని - భూత = జీవుల; నాయకుడు = ప్రభువు; అగుటన్ = అగుటవలన; కలకలము = కలకల; అని = అని; దశదిక్కులు - దశ = పది; దిక్కులు = దిశలందు {దశదిక్కులు - 4దిక్కులు 4మూలలు పైన కింద మొత్తం 10వైపులు}; భళిభళి = ఓహో ఓహో; యని - అని = అని; పొగడె = శ్లాఘించెను; భూతపంచకమనఘా - భూతపంచకము = పంచభూతములును {పంచభూతములు - 1పృథివి 2అప్పు 3తేజస్సు 4వాయువు 5ఆకాశము}; అనఘా = పుణ్యుడా.

8-615-క.| క్షితిదానమిచ్చునతఁడునునతికాంక్షఁబరిగ్రహించునతఁడును - క్షితిదానము = భూదానమును; ఇచ్చు = ఇచ్చెడి; అతడున్ = వాడు; అతి = మిక్కిలి; కాంక్షన్ = కోరికతో; పరిగ్రహించు = తీసుకొనెడి; అతడున్ = వాడు;

**దురితచ్యుతులై** - దురిత = పాపములు; చ్యుతులు = నశించినవి; ఐ = అయ్యి; **శతవత్సరములు** - శత = నూరు (100); వత్సరములు = సంవత్సరములు; **శతమఖలోకమునగ్రీడ** - శతమఖ = ఇంద్రుని; లోకమునన్ = లోకమునందు; క్రీడన్ = విహరించుట; **సలుపుదురెలమిన్** - సలుపుదురు = చేసెదరు; ఎలమిన్ = సంతోషముతో.

8-616-వ.| **అట్లుగావుననేదానంబును** - అట్లుగావున = అందుచేత; ఏ = ఎట్టి; దానంబును = దానముకూడ; **భూదానంబునకు** - భూదానంబున్ = భూదానమున; కున్ = కు; **సదృశంబుగానేరదుగావున** - సదృశంబున్ = సమానమైనది; కానేరదు = కాలేదు; కావున = అందుచేత; **వసుంధరాదానంబిచ్చితివుభయలోకంబులంగీర్తి** - వసుంధరాదానంబు = భూదానము; ఇచ్చితివి = ఇచ్చినావు; ఉభయ = ఇహపరరెండు; లోకంబులన్ = లోకములలోను; కీర్తి = యశము; సుకృతంబులు = పుణ్యములు; **పడయుమని** - పడయుము = పొందుదువుగాక; అని = అని; పలికి = చెప్పి; **యమ్మాయావటుండిట్లనియె** - ఆ = ఆ; మాయా = కపట; వటుండు = బ్రహ్మచారి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-617-క.| **ఇదియేమి** - ఇది = దీనిని; ఏమి = దేనికి; **వేఁడితని** - వేడితి = అడిగితిని; అని = అని; నీ = నీ యొక్క; **మది** - మదిన్ = మనసున; వగవక = చింతించకుండ; ధారపోయుమా = దానమిమ్ము; **సత్యము** - సత్యమున్ = సత్యము; **పెంపొదవఁగగోరిన** - పెంపొదవన్ = పెంపొందేవిధముగ; కోరిన = అడిగిన; **యర్థంబిది** - అర్థంబు = కోరిక; ఇది = ఇది; **యిచ్చుట** - ఇచ్చుట = ఇచ్చుట; **ముజ్జగంబులిచ్చుట** - ముజ్జగంబులున్ = ముల్లోకములను; ఇచ్చుట = ఇచ్చుట; మాకున్ = మాకు.

8-618-వ.| అని = అని; పలికిన = అనిన; వటుని = బ్రహ్మచారి; **పలుకులకు** - పలుకుల = మాటల; కున్ = కు; **హర్షనిర్భరచేతస్కుండై** - హర్ష = సంతోషముతో; నిర్భర = మిక్కిలి నిండిన; చేతస్కుండు = మనసు కలవాడు; ఐ = అయ్యి; వైరోచనుండు = బలిచక్రవర్తి {**వైరోచనుడు - విరోచనునిపుత్రుడు, బలి**};

8-619-ఆ.| **పుట్టినేర్చుకొనెనొ** - పుట్టి = పుట్టినతరవాత; నేర్చుకొనెనొ = నేర్చుకొన్నాడో లేక; **పుట్టకనేర్చెనో** - పుట్టక = పుట్టుటకుముందే; నేర్చెనో = నేర్చుకొన్నాడో; చిట్టి = లీలా, ముద్దుల {**చిట్టి - చిట్టకము కలవి, లీలమాత్రపు**}; **బుద్ధులిట్టి** - బుద్ధులు = బుద్ధులు; ఇట్టి = ఇటువంటి; **పొట్టివడుగు** - పొట్టి = పొట్టివాడైన; వడుగు = బ్రహ్మచారి; **పొట్టనున్నవెల్ల** - పొట్టన్ = కడుపునిండా; ఉన్నవి = ఉన్నట్టివి; ఎల్ల = అన్ని; **బూమెలునని** - బూమెలున్ = మాయలు; అని = అని; నవ్వి = నవ్వి; **యెలమి** - ఎలమిన్ = సంతోషముతో; **ధరణిదానమిచ్చెనపుడు** - ధరణిదానమున్ = భూదానమును; ఇచ్చెన్ = ఇచ్చెను; అపుడు = అప్పుడు.

8-620-ఆ.| గ్రహ = గ్రహములు; **మునీంద్ర** - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠులు; **సిద్ధ** - సిద్ధ = సిద్ధులు; గంధర్వ = గంధర్వులు; కిన్నర = కిన్నరలు; యక్ష = యక్షులు; పక్షి = గరుడులు; **దేవతాహిపతులు** - దేవత = దేవతలు; అహిపతులు = సర్పరాజులు; **పొగడిరతని** - పొగడిరి = శ్లాఘించిరి; అతని = అతని యొక్క; **పెంపుఁబుష్పవర్షంబులుగురిసె** - పెంపున్ = ఔదార్యమును; పుష్ప = పూల; వర్షంబులున్ = వానలు; కురిసె = కురిసెను; **దేవతూర్యకోటి** - దేవ = దివ్య; తూర్య = వాద్య; కోటి = సమూహములు; **మొరసె** - మొరసెన్ = మోగినవి.

8-621-వ.| ఇట్లు = ఈ విదముగ; ధారా = దానజలధారను; పరిగ్రహంబు = తీసుకొనుట; చేసి = చేసి.

8-622-శా.| **ఇంతింతై** - ఇంతింత = కొంచముమరికొంచము; ఐ = అయ్యి; **వటుఁడింత** - వటుడు = బ్రహ్మచారి; ఇంత = మరికొంచము; **యై** - ఐ = అయ్యి; **మఱియుఁదానింతై** - మఱియున్ = ఇంకను; తాను = అతను; ఇంత = ఇంకొచము; ఐ = అయ్యి; **నభోవీథిపైనంతై** - నభోవీథి = ఆకాశము; పైన్ = మీద; అంత = అంత; ఐ = అయ్యి; **తోయదమండలాగ్రమునకల్లంతై** - తోయద = మేఘ; మండల = మండలమునకు; అగ్రమున్ = పైకొస; కున్ = కు; అల్లంత = ఆవతలంత; ఐ = అయ్యి; **ప్రభారాశిపైనంతై** - ప్రభారాశి = వెలుగులరాశి, పాలపుంత; పైన్ = కంటెఎక్కువ ఎత్తు ; అంత = అంత; ఐ = అయ్యి; **చంద్రునికంత** - చంద్రుని = చంద్రుని; కిన్ = కి; అంత = అంత; **యై** - ఐ = అయ్యి; **ధ్రువునిపైనంతై** - ధ్రువుని = ధ్రువుడికంటె; పైన్ = ఎక్కువ ఎత్తు; అంత = అంత; ఐ = అయ్యి; **మహర్వాటిపైనంతై** - మహర్వాటిన్ = మహర్లోకముకంటె; పైన్ = ఎక్కువ ఎత్తు ; అంత = అంత; ఐ = అయ్యి; **సత్యపదోన్నతుండగుచు** - సత్యపద = బ్రహ్మలోకముకంటె; ఉన్నతుండు = ఎక్కువ ఎత్తు కలవాడు ; అగుచున్ = అగుచు; **బ్రహ్మాండాంత** - బ్రహ్మాండ = బ్రహ్మాండము; అంత = చివరవరకు; సంవర్ధి = నిండాపెరిగినవాడు; **యై** - ఐ = అయ్యి.

8-623-మ.| **రవిబింబంబుపమింపఁబాత్రమగు** - రవిబింబంబున్ = సూర్యబింబము; ఉపమింపన్ = సరిపోల్చుటకు; పాత్రము = తగినది; అగు = అయిన; **ఛత్రంబై** - ఛత్రంబు = గొడుగు; ఐ = వలెనయ్యి; **శిరోరత్నమై** - శిరోరత్నము = శిరసుపైని ఆభరణము ; ఐ = వలెనయ్యి; **శ్రవణాలంకృతి** - శ్రవణ = చెవుల; అలంకృతి = అలంకారము; **యై** - ఐ = వలెనయ్యి; **గళాభరణమై** - గళ = కంఠమునందలి; ఆభరణము = ఆభరణము; ఐ = వలెనయ్యి; **సౌవర్ణకేయూరమై** - సౌవర్ణ = బంగారపు; కేయూరము = భుజకీర్తి; ఐ = వలెనయ్యి; **ఛవిమత్కంకణమై** - ఛవిమత్ = మెరిసెడి; కంకణము = చేతికంకణము; ఐ = వలెనయ్యి; **కటిస్థలినుదంచద్ఘంటయై** - కటిస్థలిన్ = నడుమున; ఉదంచత్ = వేయబడిన; గంట = గంట; ఐ = వలెనయ్యి; నూపుర = కాలిఅందెల; **ప్రవరంబై** - ప్రవరంబు = పేరు; ఐ = వలెనయ్యి; **పదపీఠమై** - పదపీఠంబు = పాదపీఠము; ఐ = అయ్యి; **వటుఁడుదా** - వటుడు = బ్రహ్మచారి; తాన్ = అతను; బ్రహ్మాండమున్ = బ్రహ్మాండమును; నిండుచోన్ = అంతవ్యాపించునప్పుడు.

8-624-వ.| ఇట్లు = ఈ విధముగ; విష్ణుండు = నారాయణుండు; **గుణత్రయాత్మకంబగు** - గుణత్రయ = త్రిగుణములతో {గుణత్రయము - 1సత్త్వ 2రజస్ 3తమస్ అనెడి 3 గుణములు}; ఆత్మకంబు = కూడినది; అగు = అయిన; **విశ్వరూపంబు** - విశ్వరూపంబున్ = విశ్వరూపమును; ధరియించి = ధరించి; భువియును = భూమండలము; నభంబును = ఆకాశమును; దివంబును = స్వర్గమును; దిశలును = నలుదిక్కులును; దిశాఛిద్రంబులును = నలుమూలలును; **సముద్రంబులునుఁ జలదచల** - సముద్రంబులును = సముద్రములును; చలదచల = చరాచర; **భూతనివహంబులుందానయై** - భూత = జీవ; నివహంబులున్ = జాలములును; తాన = తనే; ఐ = అయ్యి; **యేకీభవించి** - ఏకీభవించి = ఒకటిచేసి; **క్రమక్రమంబున** - క్రమక్రమంబునన్ = క్రమక్రమముగా; **భూలోకంబునకుంబొడవై** - భూలోకంబున్ = భూలోకమున; కున్ = కంటె; పొడవు = పెద్ద; ఐ = అయ్యి; **భువర్లోకంబునతిక్రమించి** - భువర్లోకంబున్ = భువర్లోకమును; అతిక్రమించి = దాటి; **సువర్లోకంబునుదలకడచి** - సువర్లోకంబునున్ = సువర్లోకమును; తలకడచి = దాటేసి; **మహర్లోకంబు** - మహర్లోకంబున్ = మహర్లోకమును; **దాఁటి** - దాటి = దాటి; **జనలోకంబునకు** - జనలోకంబున్ = జనలోకమున; కున్ = కంటెను; **మీఁదై** - మీద = ఎక్కువ ఎత్తు; ఐ = అయ్యి; **తపంబునకునుచ్ఛ్రితుండై** - తపంబున్ = తపోలోకమున; కున్ = కు; ఉచ్ఛ్రితుండు = దాటినవాడు; ఐ = అయ్యి; **సత్యలోకంబు** - సత్యలోకంబున్ = సత్యలోకము; **కంటెనౌన్నత్యంబు** - కంటెన్ = కంటె; ఔన్నత్యంబు = ఎత్తగుటను; వహించి = చెంది; **యెడలిఱుములు** - ఎడలు = చోటులు; ఇఱుములు = మరుగుస్థానములు; సందులు = సందులు; **రంధ్రములు** - రంధ్రములున్ = కన్నములు; లేకుండ = లేకుండునట్లు; నిండి = నిండిపోయి; **మహాదేహమహితుండై** - మహా = బాగాపెద్ద; దేహ = శరీరము కల ; మహితుండు = గొప్పవాడు; ఐ = అయ్యి; **చరణతలంబున** - చరణతలంబునన్ = అరికాళ్ళవద్ద; **రసాతలంబునుఁబాదంబుల** - రసాతలంబును = రసాతలము; పాదంబులన్ = పాదములవద్ద; మహియును = భూతలము; **జంఘల** - జంఘలన్ = పిక్కలవద్ద; మహీధ్రంబులును = పర్వతములును; **జానువులఁబతత్త్రి** - జానువులన్ = మోకాళ్ళవద్ద; పతత్త్రి = పక్షుల; **సముదయంబులును నూరువులనింద్రసేన** - సముదయంబులును = సమూహములు; ఊరువులన్ = తొడలవద్ద; ఇంద్రసేన = దేవతలను; **మరుద్గణంబులును** - మరుత్ = మరుత్తుల; గణంబులును = సమూహములు; **వాసస్థ్సలంబున** - వాసస్థ్సలంబునన్ = వస్త్రములవద్ద; **సంధ్యయు** - సంధ్యయున్ = సంధ్యలు; **గుహ్యంబునఁబ్రజాపతులును** - గుహ్యంబునన్ = రహస్యాంగమువద్ద; ప్రజాపతులును = ప్రజాపతులు; జఘనంబున = పిరుదులవద్ద; దనుజులును = రాక్షసులు; **నాభిని** - నాభిన్ = బొడ్డువద్ద; **నభంబునునుదరంబుననుదధిసప్తకంబునునురంబునదారకా** - నభంబును = ఆకాశము; ఉదరంబునన్ = పొట్టవద్ద; ఉదధిసప్తకంబును = సప్తసముద్రములు; ఉరంబున = వక్షమువద్ద; తారకా = నక్షత్రముల; నికరంబును = సమూహములు; **హృదయంబున** - హృదయంబునన్ = హృదయమువద్ద; **ధర్మంబునునురోజంబుల** - ధర్మంబునున్ = ధర్మము; ఉరోజంబులన్ = స్తనములవద్ద; **ఋతసత్యంబులును** - ఋత = నిజము; అసత్యంబులును = అబద్దములు; **మనంబునఁజంద్రుండును** - మనంబునన్ = మనసునందు; చంద్రుండును = చంద్రుడు; **వక్షంబునగమలహస్త** - వక్షంబునన్ = వక్షస్థలమున; కమల = పద్మము; హస్త = చేత కలామె; **యగు** - అగు = అయిన; **లక్ష్మియుఁగంఠంబున** - లక్ష్మియున్ = లక్ష్మీదేవి; కంఠంబునన్ = కంఠమునందు; **సామాది** - సామ = సామవేదము; ఆది =

మున్నగు; **సమస్తవేదంబులును** - సమస్త = సమస్తమైన; వేదంబులును = వేదములు; **భుజంబులఁబురందరాది** - భుజంబులన్ = భుజములందు; పురందర = ఇంద్రుడు; ఆది = మున్నగు; **దేవతలునుఁగర్ణంబుల** - దేవతలును = దేవతలు; కర్ణంబులన్ = చెవులందు; దిశలును = దిక్కులు; **శిరంబున** - శిరంబునన్ = తలయందు; నాకంబును = ఆకాశము; **శిరోజంబుల** - శిరోజంబులన్ = తలవెంట్రుకలందు; మేఘంబులును = మేఘములును; **నాసాపుటంబున** - నాసాపుటంబునన్ = ముక్కుపుటములందు; వాయువును = వాయువు; **నయనంబుల** - నయనంబులన్ = కళ్ళయందు; సూర్యుండును = సూర్యుడు; **వదనంబున** - వదనంబునన్ = ముఖమునందు; **వహ్నియు** - వహ్నియున్ = అగ్ని; **వాణినఖిలచ్ఛందస్సముదయంబును** - వాణిన్ = మాటయందు; అఖిల = సమస్తమైన; ఛందస్ = ఛందస్సుల; సముదయంబును = సమూహములు; రసనంబున = నాలికయందు; జలేశుండును = వరుణుడు; **భ్రూయుగళంబున** - భ్రూయుగళంబునన్ = కనుబొమలయందు; **విధినిషేధంబులును** - విధి = తప్పక చేయవలసినవి; నిషేదంబులును = తప్పక చేయకూడనివి; **ఱెప్పలనహోరాత్రంబులును** - ఱెప్పలన్ = కనురెప్పలందు; అహోరాత్రంబులు = రాత్రింబగళ్ళు; **లలాటంబునఁగోపంబునునధరంబున** - లలాటంబునన్ = నుదుట; కోపంబును = కోపము; అదరంబున = కిందిపెదవియందు; లోభంబును = లోభము; **స్పర్శంబునఁగామంబును** - స్పర్శంబునన్ = స్పర్శయందు; కామంబును = కామము; **రేతంబున** - రేతంబునన్ = వీర్యమున; **జలంబునుబృష్ఠంబుననధర్మంబునుగ్రమణంబుల** - జలంబును = నీరు; పృష్ఠంబునన్ = వీపునందు; అధర్మంబును = అధర్మము; క్రమణంబులన్ = అడుగులలో; యజ్ఞంబులును = యాగములు; **ఛాయల** - ఛాయలన్ = నీడలందు; **మృత్యువును** - మృత్యువు = మరణము; **నగవులవలననేక** - నగవుల = నవ్వుల; వలనన్ = వలన; అనేక = అనేకమైన; **మాయావిశేషంబులును** - మాయా = మాయల; విశేషంబులును = విశేషములు; **రోమంబులనోషధులును** - రోమంబులన్ = శరీరరోమములందు; ఓషధులును = ఓషధులు; **నాడీప్రదేశంబుల** - నాడీ = నాడుల; ప్రదేశంబులన్ = భాగములందు; నదులును = నదులు; **నఖంబుల** - నఖంబులన్ = గోర్లుయందు; శిలలును = బండరాళ్ళు; **బుద్ధినజుండునుబ్రాణంబుల** - బుద్ధిన్ = బుద్ధియందు; అజుండును = బ్రహ్మదేవుడు; ప్రాణంబులన్ = ప్రాణములయందు; **దేవర్షిగణంబులును** - దేవర్షి = దేవఋషుల; గణంబులును = సమూహములు; గాత్రంబున = దేహమునందు; **జంగమస్థావరజంతుసంఘంబులునుగలవాఁడయి** - జంగమస్థావర = చరాచర; జంతు = జీవ; సంఘంబులునున్ = జాలమును; కలవాడు = కలిగినవాడు; అయి = అయ్యి; **జలధరనినదశంఖశార్ఙసుదర్శన** - జలధరనినద = ఉరుములవలెమోగెడి; శంఖ = శంఖము; శార్ఙ = శార్ఙమనెడివిల్లు; సుదర్శన = సుదర్శనచక్రము; గదాదండ = గదాయుధము; **ఖడ్గాక్షయబాణతూణీర** - ఖడ్గ = ఖడ్గము; అక్షయతూణీర = అక్షయములైన అంబులపొదితోను; **విభ్రాజితుండును** - విభాజితుండును = ప్రకాశించెడివాడును; మకరకుండల = చెవిమకరకుండలములు; కిరీట = కిరీటములు; కేయూర = భుజకీర్తులు; హార = హారములు; కటక = కాలిఅందెలు; కంకణ = చేతికంకణములు; కౌస్తుభమణి = కౌస్తుభమణి; **మేఖలాంబర** - మేఖలా = రత్నాలమొలనూళ్ళు; అంబర = పీతాంబరములు; వనమాలికా = వనమాలికలుతోను; విరాజితుండును = విరాజిల్లెడివాడును; సునంద = సునందుడు; నంద = నందుడు; జయ = జయుడు; విజయ = విజయుడు; ప్రముఖ = మొదలగు; పరిచర = పరిచారకుల; వాహినీ =

సమూహములు; సందోహ = గుమిగూడి; **పరివృతుండుననమేయతేజో** - పరివృతుండును = చుట్టునుచేరినవాడు; అమేయ = అంతులేని; తేజో = తేజస్సుతో; **విరాజితుండునునై** - విరాజితుండును = విరాజిల్లెడివాడును; ఐ = అయ్యి; **బ్రహ్మాండంబుదన** - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమును; తన = తన యొక్క; **మేనికప్పు** - మేని = దేహమునకు; కప్పు = మేలిముసుగు; **తెఱంగుననుండ** - తెఱంగునన్ = వలె; ఉండన్ = ఉండగా; విజృంభించి = విజృంభించి.

8-625-మ.| ఒక = ఒక; **పాదంబున** - పాదంబులన్ = పాదముతో; **భూమిగప్పి** - భూమిన్ = భూమిని; కప్పి = కప్పివేసి; **దివి** - దివిన్ = స్వర్గమును; వేఱొంటన్ = ఇంకొకదానితో; నిరోధించి = ఆపి; **యొండొకటన్** - ఒండొకటన్ = ఇంకొకదానితో; **మీఁదిజగంబులెల్లఁదొడినొండొంటిన్** - మీది = పైనున్న; జగంబులన్ = లోకములను; ఎల్లన్ = అన్నిటిని; తొడిన్ = క్రమముగా; ఒండొంటిన్ = ఒక్కొదానిని; విలంఘించి = దాటిపోయి; పట్టక = పట్టకపోవుటచేత; **బ్రహ్మాండకటాహముంబెటిలి** - బ్రహ్మాండ = బ్రహ్మాండము యొక్క; కటాహంబు = పైపెంకు; పెటిలి = బద్దలై; **వేండ్రంబై** - వేండ్రంబు = మిక్కిలి తీక్షణమైనదై; పరుల్ = ఇతరులు; **గానరాకొకఁడై** - కానరాక = కనబడకుండగ; ఒకడు = ఏకలుడు; ఐ = అయ్యి; **వాగ్దృగలభ్యుఁడై** - వాక్ = మాటలకు; దృక్ = చూపులకు; అలభ్యుడు = అందనివాడు; ఐ = అయ్యి; హరి = విష్ణుడు; **విభుండొప్పారె** - విభుండు = విష్ణుడు; ఒప్పారెన్ = ప్రసిద్ధముగనుండెను; విశ్వాకృతిన్ = విశ్వరూపమునందు.

8-626-ఆ.| ఒక = ఒక; **పదంబుక్రిందనుర్వి** - పదంబు = పాదము; క్రిందన్ = కింద; ఉర్వి = భూమండలము; **పద్మమునంటికొన్న** - పద్మమున్ = పద్మమునకు; అంటికొన్న = అంటుకొన్నట్టి; **పంకలవము** - పంక = బురద; లవము = రేణువువలె; **కొమరుఁదాల్చెనొకటిమీఁదఁదమ్మికొదిఁగిన** - కొమరు = మనోజ్ఞతను; తాల్చెన్ = ధరించెను; ఒకటి = ఇంకొకదాని; మీదన్ = మీద; తమ్మి = పద్మమున; ఒదిగిన = వంగియున్న; **తేటినా** - తేటిన్ = తుమ్మెద; నా = వలె; వెలసె = ప్రకాశించెను; మిన్ను = ఆకాశము; నృపా = రాజా; త్రివిక్రమమున = విశ్వాకారమునందు.

8-627-వ.| **తత్సమయంబున** - తత్ = ఆ; సమయంబునన్ = సమయములో.

8-628-ఆ.| **జగములెల్ల** - జగములున్ = లోకములు; ఎల్లన్ = అన్నిటిని; **దాఁటి** - దాటి = మించి; చనిన = పోయిన; **త్రివిక్రము** - త్రివిక్రమున్ = త్రివిక్రముని; **చరణనఖరచంద్ర** - చరణ = కాలి; నఖర = గోరులనెడి; చంద్ర = చంద్రుని; **చంద్రికలనుబొనుఁగుపడియె** - చంద్రికలను = వెన్నెలలను; పొనుగుపడియెన్ = వెలవెలబోయెను; **సత్యమున** - సత్యమునన్ = సత్యలోకములోని; **బ్రహ్మతేజంబు** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; తేజంబున్ = తేజస్సు; దివసకరుని = సూర్యుని; **రుచుల** - రుచులన్ = కాంతులందు; **దివియబొలె** - దివియన్ = దివిటీ, దీపము; పోలెన్ = వలె.

8-629-సీ.| **భవబంధములఁబాసి** - భవ = సంసార; బంధములన్ = బంధములను; పాసి = వదలి; **బ్రహ్మలోకంబునఁగాపురంబులుచేయు** - బ్రహ్మలోకమునన్ = సత్యలోకమునందు; కాపురంబులుచేయు = నివాసము

ఉండెడి; ఘనులు = గొప్పవారు; **రాజులా** - రాజులు = రాజులు; ఆ = ఆ; **మరీచ్యాదులునా** - మరీచి = మరీచి; ఆదులున్ = మున్నగువారు; ఆ = ఆ; **సనందాదులునా** - సనంద = సనందుడు; ఆదులున్ = మున్నగువారు; ఆ = ఆ; **దివ్యయోగీంద్రులచటనెపుడు** - దివ్యయోగీంద్రుల్ = దేవర్షులు; అచటన్ = అక్కడ; ఎపుడున్ = ఎప్పుడు; **మూర్తిమంతంబులై** - మూర్తిమంతంబులు = రూపుదాల్చినవి; ఐ = అయ్యి; ప్రొయు = మారుమోగెడి; పురాణ = పురాణములు {పురాణము - పురాతన చరిత్రము , 1సర్గ (సృష్టి) 2ప్రతిసర్గ (ప్రతిసృష్టి) 3(మను)వంశము 4మన్వంతరము 5వంశానుచరితము అను పంచలక్షణములు కలవి ఇవి 18}; **తర్కామ్నాయ** - తర్క = తర్కశాస్త్రములు {తర్కము - శాస్త్రములు (నియమనగ్రంధములు) ఆరింటిలోనిది, 1తర్కము 2వ్యాకరణము 3ధర్మము 4మీమాంస 5వైద్యము 6జ్యోతిషము}; ఆమ్నాయ = వేదములు; **నియమేతిహాస** - నియమ = నియమము {నియమము - అష్టాంగయోగములలోని శరీరముకంటె భిన్నమైన మృజ్జలాదులు సాధనములుగా కలిగి నిత్యముగా ఆచరింపదగిన ఒక యోగాంగము (ఇది దశవిధము - 1తపము 2సంతోషము 3ఆస్తికత్వము 4దానము 5భగవదర్చన 6వేదాంతశ్రవణము 7లజ్జ 8మతి 9జపము 10వ్రతము}; ఇతిహాస = ఇతిహాసములు {ఇతిహాసము - పూర్వము జరిగిన కథ }; ధర్మ = ఉపనిషత్తులు; **సంహితాదులు** - సంహిత = వేదాంగములు; ఆదులున్ = మొదలగునవాని; **గురుజ్ఞానాగ్నినిర్దగ్ధ** - గురు = గొప్ప; జ్ఞాన = జ్ఞానము యనెడి; అగ్నిన్ = అగ్నిలో; నిర్దగ్ధ = పూర్తిగా కాలిపోయిన; **కర్ములై** - కర్ములు = కర్మవాసనలుకలవారు; ఐ = అయ్యి; **మఱియునుగలుగునట్టి** - మఱియును = అతిశయించి; కలుగునట్టి = ఉండెడి.

8-629.1-తే.| **వారలెల్లఁజొచ్చి** - వారలు = వారు; ఎల్లన్ = అందరును; చొచ్చి = తోసుకు; వచ్చి = వచ్చి; **సర్వాధిపునంఘ్రిఁజూచి** - సర్వాధిపున్ = విష్ణుని; అంఘ్రిన్ = పాదములను; చూచి = దర్శించుకొని; **మ్రొక్కిరధిక** - మ్రొక్కిరి = నమస్కరించిరి; అధిక = మిక్కలి; **భక్తిఁదమ** - భక్తిన్ = భక్తితోటి; తమ = వారియొక్క; **మనంబులందుఁదలచు** - మనంబులన్ = మనసుల; అందున్ = లో; తలచు = భావించెడి; **నిధానంబుఁగంటిమనుచు** - నిధానంబున్ = పెన్నిధిని; కంటిమి = దర్శించితిమి; అనుచున్ = అనుకొనుచు; **నేఁడు** - నేడున్ = ఇవాళ; **మంటిమనుచు** - మంటిమి = ధన్యులమైతిమి; అనుచున్ = అనుకొనుచు.

8-630-మ.| తన = తన యొక్క; **పుట్టిల్లిదె** - పుట్టిల్లు = జన్మస్థానము; ఇదె = ఇదె; **పొమ్మటంచునజుఁడుం దన్నాభి పంకేరుహంబు** - పొమ్మ = సుమా; అంచున్ = అనుచు; అజుడు = బ్రహ్మదేవుడు; తత్ = అతని; నాభి = బొడ్డు; పంకేరుహంబున్ = తమ్మిని; నిరీక్షించి = చూసి; నటించి = మిక్కలి సంతోషించి; **యున్నత** - ఉన్నత = ఉన్నతమైన; **పదంబుంజూచి** - పదంబున్ = పాదములను; చూచి = చూసి; **తత్పాదసేచనముంజేసెఁగమండలూదకములంజల్లించి** - తత్ = అతని; పాద = పాదములను; సేచనమున్ = తడపుట; చేసెన్ = చేసెను; కమండలు = కమండలములోని; ఉదకములన్ = నీటిని; చల్లించి = చల్లి; **తత్తోయముల్** - తత్ = ఆ; తోయముల్ = నీరు; **వినువీథింబ్రవహించె** - వినువీథిన్

= ఆకాశమునందు; ప్రవహించెన్ = పారినవి; **దేవనదినా** - దేవనదిన్ = ఆకాశగంగ; నా = అనబడుతు; **విశ్వాత్ముకీర్తిప్రభన్** - విశ్వాత్మున్ = విష్ణుమూర్తి; కీర్తి = యశస్సు యనెడి; ప్రభన్ = కాంతులై.

8-631-వ.| **తత్సమయంబున** - తత్ = ఆ; సమయంబునన్ = సమయమునందు.

8-632-సీ.| **యోగమార్గంబుననూహించి** - యోగమార్గంబునన్ = దివ్యదృష్టితో; ఊహించి = ఊహించి; **బహువిధ** - బహు = అనేకమైన; విధ = రకములైన; **పుష్పదామంబులఁబూజచేసి** - పుష్పదామంబులన్ = పూలమాలలతో; పూజచేసి = పూజించి; **దివ్యగంధంబులుఁదెచ్చి** - దివ్య = మేలైన; గంధంబులున్ = సుగంధద్రవ్యములను; తెచ్చి = తీసుకొచ్చి; సమర్పించి = సమర్పించి; **ధూపదీపములఁదోడ్తోడనిచ్చి** - ధూపదీపములన్ = ధూపదీపములను; తోడ్తోడన్ = వెంటవెంటనే; ఇచ్చి = ఇచ్చి; **భూరిలాజాక్షతంబులుజల్లి** - భూరి = అధికముగా; లాజ = పేలాలు; అక్షతలున్ = అక్షింతలు; చల్లి = వేసి; **ఫలములుఁగానికలిచ్చి** - ఫలములన్ = పండ్లు; కానికలు = కానుకలు; ఇచ్చి = సమర్పించి; **రాగములఁబొగడి** - రాగములన్ = రాగయుక్తముగా; పొగడి = కీర్తించి; **శంఖాదిరవములు** - శంఖ = శంఖములు; ఆది = మున్నగు; రవములు = శబ్దములు; **జయఘోషములుఁజేసి** - జయ = జయజయయనెడి; ఘోషములున్ = నాదములు; చేసి = చేసి; కరుణాంబునిధి = దయాసాగరుడా; త్రివిక్రమ = త్రివిక్రముడా; **యటంచు** - అట = అని; అంచున్ = అనుచు.

8-632.1-ఆ.| బ్రహ్మ = బ్రహ్మదేవుడు; మొదలు = మొదలగు; **లోకపాలురుఁగొనియాడిరెల్లదిశల** - లోకపాలురు = లోకపాలకులు; కొనియాడిరి = కీర్తించిరి; ఎల్లన్ = అన్ని; దిశలన్ = వైపులను; **వనచరేశ్వరుండు** - వనచర = భల్లూకము; ఈశ్వరుండు = రాజు; **జాంబవంతుఁడరిగి** - జాంబవంతుడు = జాంబవంతుడు; అరిగి = వెళ్ళి; చాటె = చాటింపువేసెను; **భేరిధ్వని** - భేరి = బాజాల; ధ్వని = చప్పుడు; **వెలయఁజేసి** - వెలయన్ = ప్రసిద్ధముగ; చేసి = చేసి; విష్ణు = విష్ణుమూర్తి; **విజయమనుచు** - విజయము = జయము జయము; అనుచు = అనుచు.

8-633-క.| **అన్నిజగంబులఁదానై** - అన్ని = సర్వ; జగంబులున్ = లోకములు; తాను = తానే; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **జగన్నాథుఁజూడనొగి** - జగన్నాథున్ = విష్ణుని; చూడన్ = చూచుటకు; ఒగిన్ = సరిగా; **భావింపంగన్నందక** - భావింపన్ = భావించుటకు; కన్నందక = కంటికందక; మనమందక = మనసునకందక; **సన్నుతులంజేసిరపుడు** - సన్నుతులన్ = స్తోత్రములను; చేసిరి = చేసితిరి; అపుడు = అప్పుడు; సభ్యులు = సభలోనివారు; బలియున్ = బలిచక్రవర్తి.

8-634-వ.| **అంతనొయ్యన** - అంతన్ = అంతట; ఒయ్యన్ = మెల్లగ; **పూర్వప్రకారంబున** - పూర్వ = ఇంతకుముందు; ప్రకారంబునన్ = వలెనె; **వామనాకారంబు** - వామన = వామనుని; ఆకారంబున్ = రూపును; వహించి = ధరించి; **యున్న** - ఉన్నన్ = ఉండగా; **వామనునింగని** - వామనునిన్ = వామనుని; కని = చూసి; **పదత్రయవ్యాజంబుననితండు** -

పదత్రయంబు = మూడడుగులు; వ్యాజంబునన్ = నెపంతో; ఇతండు = ఇతడు; సకల = సమస్తమైన; మహీ = భూ; **మండలంబునాక్రమించె** - మండలంబున్ = మండలమును; ఆక్రమించెన్ = ఆక్రమించెను; **కపటవటురూపతిరోహితుండగు** - కపట = మాయా; వటు = బ్రహ్మచారి; రూప = రూపమున; తిరోహితుండు = మారువేషమునున్నవాడు; అగు = అయిన; **విష్ణుండని** - విష్ణుండు = విష్ణువు; అని = అని; **యెఱుంగక** - ఎఱుంగక = తెలియక; మన = మనయొక్క; **దానవేంద్రుఁడు** - దానవేంద్రుడు = రాక్షసరాజు; **సత్యసంధుండుగావున** - సత్యసంధుండు = సత్యవాది; కావున = కనుక; **మాటఁదిరుగక** - మాట = ఇచ్చినమాట; తిరుగక = వెనుతిరుగక; **యిచ్చెనతనివలన** - ఇచ్చెన్ = దానమిచ్చెను; అతని = అతని; వలన = వలన; నేరంబు = తప్పు; లేదు = లేదు; ఈ = ఈ; **కుబ్జుండప్రతిహత** - కుబ్జుండు = వామనుడు; అప్రతిహత = తిరుగులేని; **తేజఃప్రభావంబున** - తేజస్ = మహిమయొక్క; ప్రభావంబునన్ = ప్రభావమువలన; **సజ్జకట్టుగానిజ్జగంబులంబరిగ్రహించి** - సజ్జకట్టుగాన్ = సిద్ధముగ; ఈ = ఈ; జగంబులన్ = లోకములను; పరిగ్రహించి = తీసుకొని; **పర్జన్యాదులకు** - పర్జన్య = ఇంద్రుడు {పర్జన్య}; ఆదుల్ = మున్నగువారల; కిన్ = కు; విసర్జనంబు = ఇచ్చివేయుట; **చేయందలంచి** - చేయన్ = చేయవలెనని; తలంచి = అనుకొనుచు; **యున్నవాఁడీ** - ఉన్నవాడు = ఉన్నాడు; ఈ = ఈ; **పాఱునిందూఱిపాఱనీక** - పాఱునిన్ = బ్రాహ్మణుని; తూఱి = తప్పించుకొని; పాఱనీక = పారిపోనీయక; **నిర్జించుటఁగర్జంబని** - నిర్జించుట = సంహరించుట; కర్జంబు = చేయవలసినపని; అని = అని; **తర్జనంబులును** - తర్జనంబులునున్ = వేలెత్తిబెదిరించుటలు; **గర్జనంబులునుఁజేయుచు** - గర్జనంబులును = కేకలేయుటలు; చేయుచున్ = చేయుచు; **వజ్రాయుధాధి** - వజ్రాయుధ = ఇంద్రుడు; ఆది = మున్నగు; **మరుజ్జేతలగు** - మరుత్ = దేవతలను {మరుత్తులు - సప్తసప్తసంఖ్యులగు వేల్పులు}; జేతలు = జయించినవారు; అగు = అయిన; హేతి = హేతి; ప్రహేతి = ప్రహేతి; విప్రచిత్తి = విప్రచిత్తి; **ముఖ్యులయిన** - ముఖ్యులు = మున్నగువారు; అయిన = ఐన; **రక్కసులు** - రక్కసులున్ = రాక్షసులు; **పెక్కండ్రుక్కుమిగిలి** - పెక్కండ్రు = అనేకమంది; ఉక్కుమిగిలి = పరాక్రమించి; **యుద్ధంబునకు** - యుద్ధంబున్ = యుద్ధముచేయుట; కున్ = కు; **సన్నద్ధులై** - సన్నద్ధులు = సిద్ధపడినవారు; ఐ = అయ్యి; పరశు = గండ్రగొడ్డలి; పట్టిస = అడ్డకత్తులు; **భల్లాది** - భల్ల = బల్లెములు; ఆది = మున్నగు; **సాధనంబులు** - సాధనంబులున్ = ఆయుధములు; ధరియించి = ధరించి; కసిమెసంగి = చెలరేగి; ముసురికొని = మూగి; **దశదిశలఁబ్రసరించినఁజూచి** - దశదిశలన్ = అన్నివైపులనుండి; ప్రసరించినన్ = వ్యాపించుచుండగ; చూచి = చూచి; **హరిపరిచరులు** - హరి = విష్ణుని; పరిచరులు = దూతలు; సునంద = సునందుడు; నంద = నందుడు; జయ = జయుడు; జయంత = జయంతుడు; విజయ = విజయుడు; **ప్రబలోద్బల** - ప్రబల = ప్రబలుడు; ఉద్బల = ఉద్బలుడు; కుముద = కుముదుడు; కుముదాక్ష = కుముదాక్షుడు; **తార్క్ష్య** - తార్క్ష్య = తార్క్ష్యుడు; పుష్పదంత = పుష్పదంతుడు; **విష్వక్సేన** - విష్వక్సేన = విష్వక్సేనుడు; శ్రుతదేవ = శ్రుతదేవుడు; సాత్వత = సాత్వతుడు; **ప్రముఖులగు** - ప్రముఖులు = మొదలైనవారు; అగు = అయిన; **దండనాథులయుత** - దండనాథులు = సేనానాయకులు; అయుత = పదివేల; **వేదండసముద్దండబలులుఁదమతమ** - వేదండ = ఏనుగులతో; సమ = సమానమైన; ఉద్దండ = అధికమైన; బలులు = బలములుకలవారు; తమతమ = వారివారి; **యూథంబులనాయుధంబులతోడంగూర్చుకొని** - యూథంబులన్ = సేనలను; ఆయుధంబుల్ = ఆయుధములు; తోడన్ = తోపాటు; కూర్చుకొని = కూడగొట్టుకొని; **దానవానీకంబులంబర** -

దానవ = దానవుల; అనీకంబుల్ = సైన్యములను; అంబర = పై; లోకంబునకనుచువారలై - లోకంబుల్ = లోకముల; కున్ = కు; అనుచు = పంపెడి; వారలు = వారు; ఐ = అయ్యి; వారలనెదుర్కొని - వారల్ = వారిని; ఎదుర్కొని = ఎదుర్కొని; కదనంబునకున్ - కదనంబున్ = యుద్ధమున; కున్ = కు; బరవసంబు - పరవసంబున్ = ఉత్సహించుట; చేయుచున్నంగనుంగొని - చేయుచున్న = చేయుచుండగా; కనుంగొని = చూసి; శుక్రుశాపంబుఁదలంచి - శుక్రు = శుక్రుని; శాపంబున్ = శాపమును; తలంచి = గుర్తుచేసుకొని; దనుజ = రాక్షస; వల్లభుండిట్లనియె - వల్లభుండు = చక్రవర్తి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-635-సీ.| రాక్షసోత్తములార - రాక్షస = రాక్షసులలో; ఉత్తములారా = ఉత్తములు; రండు = వెనుకకివచ్చేయండి; పోరాడక = యుద్ధముచేయకుండ; కాలంబుగాదిది - కాలంబు = తగుసమయము; కాదు = కాదు; ఇది = ఇది; కలహమునకు - కలహమున్ = యుద్ధమున; కున్ = కు; సర్వభూతములకు - సర్వ = సమస్తమైన; భూతముల్ = జీవుల; కున్ = కు; సంపదాపదలకుబ్రభువైన - సంపద = కలిసివచ్చుటకు; ఆపదలకు = దుఃఖముల; కున్ = కు; ప్రభువు = అధిదేవత; ఐన = అయిన; దైవంబుఁబరిభవింప - దైవంబున్ = దేవుని; పరిభవింపన్ = ఓడించుటకు; మనమోపుదుమె - మనము = మనము; ఓపుదుమె = సరిపోగలమా, సరిపోము; తొల్లి = ఇంతకుముందు; మనకు - మన = మన; కున్ = కు; రాజ్యంబును - రాజ్యంబునున్ = రాజ్యమును; సురలకు - సురల్ = దేవతల; కున్ = కు; నాశంబు - నాశంబున్ = చేటును; సొరిదినిచ్చి - సొరిదిన్ = క్రమముగా; ఇచ్చి = ఇచ్చి; విపరీతముగఁజేయు - విపరీతముగన్ = దానికి వ్యతిరేకముగా; చేయు = చేసెడి; వేల్పునేమందము - వేల్పున్ = దేవుని; ఏమందము = ఏమనగలము; మనపాలి - మన = మన; పాలి = పాలిటి; భాగ్యంబు = యొక్క; మహిమగాక - మహిమ = ఫలమును; కాక = తప్పించి.

8-635.1-తే.| వెఱచి = భయపడి; పలుమాఱుఁబాఱెడి - పలుమాఱు = అనేకసార్లు; పాఱెడి = పారిపోయెడి; విష్ణుభటులు - విష్ణు = నారాయణుని; భటులు = సైనికులు; మిమ్మునెగచుట - మిమ్ముల్ = మిమ్ములను; ఎగచుట = ఎదిరించుట; దైవంబు = దేవునియొక్క; మేరగాదె - మేర = ఏర్పాటు ప్రకారము; కాదె = కాదా అవును; మనకునెప్పుడు - మన = మన; కున్ = కు; ఎప్పుడు = ఎప్పుడు; దైవంబు = అదృష్టము; మంచిదగును - మంచిది = అనుకూలము; అగును = అగునో; నాఁడు - నాడు = అప్పుడు; గెలుతుము = నెగ్గెదము; పగవారి = శత్రువును; నేఁడు - నేడున్ = ఈరోజు; వలదు = వద్దు.

8-636-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

8-637-క.| పలు = అనేక; దుర్గంబులు = కోటలు; సచివులు = మంత్రులు; బలములు = సేనలు; మంత్రౌషధములు - మంత్ర = మంత్రాంగములు; ఔషధములు = ఔషధములు; బహు = మిక్కిలి; శేముషియుంగలిగియు - శేముషియున్ = యశస్సు; కలిగియున్ = ఉండికూడ; సామోపాయంబులఁగాలమెఱింగి - సామోపాయంబులన్ = అనుకూలవర్తనలద్వారా

{సామోపాయము - అనుకూలప్రవర్తన, పంచతంత్రములలోనిది, ఇది పదివిధములు 1పరస్పరోపాకారము కనిపింపజేయుట 2మంచితనము 3గుణములను కొనియాడుట 4సంబంధములునెరపుట 5నేను నీవాడనని మంచిమాటలాడుట}; కాలమున్ = సమయము; ఎఱింగి = తెలిసికొని; **నృపుడు** - నృపుండు = రాజు; పోరుట = యుద్ధముచేయుట; **యొప్పున్** - ఒప్పున్ = సరియైనపని.

8-638-వ.| అట్లుగావున = అందుచేత; **రణంబున** - రణంబునన్ = యుద్ధమునందు; **శత్రులకిప్పుడెదురు** - శత్రుల్ = శత్రువుల; కున్ = కు; ఇప్పుడు = ఇప్పుడు; ఎదురు = ఎదురునిల్చి; మోహరించుట = వ్యూహములుపన్నుట; **కార్యంబుగాదు** - కార్యంబు = తగినపని; కాదు = కాదు; **మనకుందగు** - మన = మన; కున్ = కు; తగు = తగినట్టి; **కాలంబున** - కాలంబునన్ = కాలంకలిసివచ్చినప్పుడు; **జయింతమునలంగక** - జయింతము = గెలిచెదము; నలంగక = అనవసరశ్రమపడక; **తొలంగుండనినదలంగి** - తొలంగుడు = తప్పుకొనుడు; అనినన్ = అనగా; తలంగి = తప్పుకొని; **భాగవతభటభీతులై** - భాగవత = భగవంతుని, విష్ణు; భట = భటుల యెడ; భీతులు = భయపడువారు; ఐ = అయ్యి; చిక్కి = తగ్గి; **రక్కసులు** - రక్కసులున్ = రాక్షసులు; **రసాతలంబునకుంజనిరంత** - రసాతలంబున్ = రసాతలమున; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; అంతన్ = అప్పుడు; **హరిహృదయంబెఱింగి** - హరి = విష్ణుని; హృదయంబున్ = మనసు; ఎఱింగి = తెలిసికొని; తార్క్ష్యనందనుండు = గరుడకుమారుడు; **యాగసుత్యాహంబున** - యాగసుత్య = యాగముచివర సుత్య చేసెడి {సుత్య - స్నానము , సోమలతను కొట్టిపిడుచుట, సోమపానము}; అహంబునన్ = దినమున; **వారుణపాశంబులనసురవల్లభుని** - వారుణపాశంబులన్ = వరుణపాశములతో; అసురవల్లభుని = బలిచక్రవర్తిని; బంధించెను = బంధించెను; అంత = అంతట.

8-639-క.| **బాహులుఁబదములుఁగట్టిన** - బాహులున్ = చేతులు; పదములున్ = కాళ్ళు; కట్టినన్ = కట్టివేసినను; శ్రీహరి = విష్ణునియొక్క; **కృపగాక** - కృప = దయ; కాక = కాకుండగ; **యేమిజేయుదునని** - యేమి = ఏమి; చేయుదును = చేయగలను; అని = అని; **సందేహింపక** - సందేహింపకన్ = సంకోచములేకుండ; బలి = బలి; నిలిచెను = మౌనమువహించెను; **హాహారవమెసఁగె** - హాహారవములు = హాహాకారములు; ఎసగెన్ = చెలరేగెను; **దశదిగంతములందున్** - దశదిగంతముల్ = అన్నివైపుల; అందున్ = లోను.

8-640-క.| సంపద = ఐశ్వర్యము; చెడియును = నశించినను; **దైన్యముగంపంబును** - దైన్యము = దీనత్వము; కంపంబునున్ = బెదురులు; లేక = లేకుండ; **తొంటికంటెనుబెంపుందెంపునునెఱుకయు** - తొంటి = ఇంతకుముందు; కంటెను = కంటె; పెంపున్ = అతిశయము; తెంపు = తెగువ; ఎఱుకయున్ = జ్ఞానము; ధైర్యము = ధైర్యము; వంపని = తగ్గని; **సురవైరిఁజూచి** - సురవైరిన్ = బలిచక్రవర్తిని; చూచి = చూసి; **వటుఁడిట్లనియె** - వటుడు = బ్రహ్మచారి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-641-సీ.| దానవ = రాక్షసుడా; **త్రిపదభూతలమిత్తునంటివి** - త్రిపద = మూడడుగుల; భూతలమున్ = భూభాగమును; ఇత్తున్ = ఇచ్చెదను; అంటివి = అన్నావు; **ధరణిఁజంద్రార్కులెందాఁకనుందురంత** - ధరణిన్ = భూమిని; చంద్ర = చంద్రుడు; అర్కులు = సూర్యుడు; ఎందాక = ఎక్కడిదాక; ఉందురు = కనబడెదరో; అంత = అక్కడివరకు; **భూమియునొక్క** - భూమియున్ = భూమిని; ఒక్క = ఒకేఒక; **యడుగయ్యె** - అడుగు = అడుగు; అయ్యెన్ = అయినది; **నాకును** - నా = నా; కునున్ = కు; **స్వర్లోకమునునొక్క** - స్వర్లోకమును = స్వర్గలోకము; ఒక్క = ఒకేఒక; **చరణమయ్యె** - చరణము = అడుగు; అయ్యెన్ = అయినది; నీ = నీ యొక్క; సొమ్ము = సంపద; సకలంబు = అంతా; **రెండడుగులుగడమ** - రెండు = రెండు (2); అడుగులు = అడుగులు; కడమ = మిగిలిన; **పాదమునకుఁగలదె** - పాదమున్ = అడుగున; కున్ = కు; కలదె = ఉన్నదా; భూమి = నేల; **యిచ్చెదనన్నర్థమీని** - ఇచ్చెదన్ = దానమిచ్చెదను; అన్న = అనిన; అర్థమున్ = సొమ్ము; ఈని = ఇయ్యనట్టి; దురాత్ముండు = దుష్టుడు; **నిరయంబుఁబొందుట** - నిరయంబున్ = నరకమును; పొందుట = పొందుట; **నిజముగాదె** - నిజము = సత్యము; కాదె = కాదా ఏమి.

8-641.1-తే.| కాన = కనుక; **దుర్గతికినిఁగొంత** - దుర్గతి = నరకమునకుపోవుట; కినిన్ = కి; కొంత = కొంత; **కాలమరుగు** - కాలము = సమయము; అరుగున్ = పట్టును; కాక = అలాకాకుండగ; **యిచ్చెదవేని** - ఇచ్చెదవు = ఇచ్చెడివాడవు; ఏని = ఐతే; వేగంబ = శీఘ్రమే; **నాకునిపుడ** - నా = నా; కున్ = కు; ఇపుడ = ఇప్పుడే; **మూఁడవ** - మూడవ = మూడవ (3); **పదమునకిమ్ముఁజూపు** - పదమున్ = అడుగున; కున్ = కు; ఇమ్ము = చోటు; చూపు = చూపుము; **బ్రాహ్మణాధీనములుద్రోవ** - బ్రాహ్మణ = బ్రాహ్మణుల; అధీనములున్ = ఆధీనముకావలసినవానిని; త్రోవన్ = కాదనుటకు; **బ్రహ్మవశమె** - బ్రహ్మ = బ్రహ్మదేవునకైన; వశమె = సాధ్యమా, కాదు.

8-642-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; వామనుండు = వామనుడు; **పలుక** - పలుకన్ = అనగా; **సత్యభంగసందేహవిషదిగ్ధశల్య** - సత్యభంగ = ఆడినమాటబోటగుననెడి; సందేహ = అనుమానము యనెడి ; విషత్ = విషము; తిగ్ధ = పూయబడిన; శల్య = బాణము; **నికృత్తహృదయుండయ్యును** - నికృత్త = గుచ్చుకొన్న; హృదయుండు = హృదయముకలవాడు; అయ్యును = అయినప్పటికిని; **విషణ్ణుండుఁగాక** - విషణ్ణుండు = దిగులుపడ్డవాడు; కాక = కాకుండ; వైరోచని = బలిచక్రవర్తి; **ప్రసన్నవదనంబుతోడఁజిన్ని** - ప్రసన్న = నిర్మలమైన; వదనంబు = ముఖము; తోడన్ = తోటి; చిన్ని = వామనుడు; **ప్రోడవడుగునకిట్లనియె** - ప్రోడ = బుద్ధిశాలియైన; వడుగున్ = బ్రహ్మచారి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-643-ఆ.| **సూనృతంబుఁగాని** - సూనృతంబు = సత్యమైనదానిని; కాని = తప్పించి; నుడియదు = పలుకదు; నా = నా యొక్క; జిహ్వ = నాలుక; **బొంకఁజాల** - బొంకజాల = అబద్ధముచెప్పలేను; **నాకు** - నా = నా; కున్ = అందు; **బొంకులేదు** - బొంకు = అసత్యము; లేదు = లేదు; నీ = నీ యొక్క; **తృతీయపదము** - తృతీయ = మూడవ (3); పదమున్ = అడుగును;

నిజము - నిజమున్ = తథ్యముగా; నా = నా యొక్క; శిరమున - శిరమునన్ = తలపైన; నెలవుజేసి - నెలవు = వసించునట్లు; చేసి = చేసి; పెట్టు = పెట్టుము; నిర్మలాత్మ - నిర్మల = స్వచ్ఛమైన; ఆత్మ = మనసు కలవాడా.

8-644-ఆ.| నిరయమునకునుబ్రాప్త - నిరయమున్ = నరకమున; కునున్ = కు; ప్రాప్త = కలిగిన; నిగ్రహంబునకునుబదవిహీనతకును - నిగ్రహంబున్ = చెరపట్టబడుటకు; కునున్ = కు; పద = పదవి; విహీనత = పోవుట; కునున్ = కు; బంధనమునకర్థ - బంధనమున్ = బంధింపబడుట; కున్ = కు; అర్థ = సంపదల; భంగమునకు నఖిలదుఃఖమునకు - భంగమున్ = నశించినందుల; కునున్ = కు; అఖిల = సమస్తమైన; దుఃఖమున్ = దుఃఖముల; కున్ = కు; వెఱవ - వెఱవన్ = బెదరను; దేవ = భగవంతుడా; బొంక = అబద్ధమాడుటకు; వెఱచినట్లు - వెఱచిన్ = బెదరెడి; అట్లు = విధముగా.

8-645-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

8-646-సీ.| తల్లిదండ్రులునన్నదమ్ములుజెలికాండ్రు - తల్లిదండ్రులున్ = అమ్మనాన్నలు; అన్నదమ్ములున్ = సోదరులు; చెలికాండ్రు = స్నేహితులు; గురువులు = గురువులు; శిక్షింపఁగొఱతపడునె - శిక్షింపన్ = దండించినచో; కొఱతపడునె = నష్టంకలుగునా, కలుగదు; పిదప - పిదపన్ = ఆ తరువాత; మేలగుఁగాక - మేలు = మంచి; అగుగాక = అయితీరును; పృథుమదాంధులకును - పృథు = అతిమిక్కిలి; మద = గర్వముచేత; అంధులు = గుడ్డియైనవారల; కునున్ = కు; దానవులకు - దానవుల్ = రాక్షసుల; కున్ = కు; మాకుఁదఱి - మా = మా; కున్ = కు; తఱి = తగినసమయము; యెఱింగి - ఎఱింగి = తెలిసికొని; విభ్రంశచక్షువు - విభ్రంశచక్షువున్ = కనిపించనికళ్ళకు; వెలయనిచ్చుటఁజేసి - వెలయన్ = వెలుగెడిచూపును; ఇచ్చుటన్ = ఇచ్చుట; చేసి = వలన; గురువులలోనాదిగురువవీవ - గురువుల = గురువుల; లోన్ = అందు; ఆదిగురువవు = ఆదిగురువైనవాడవు; ఈవ = నీవే; నీవు = నీవు; బంధించిన - బంధించినన్ = బంధించినచో; నిగ్రహమో = శిక్ష యనికాని; లజ్జయో = సిగ్గు యనికాని; నష్టియో = నష్టము యనికాని; బాధయో = బాధ యనికాని; తలంప - తలంపన్ = అనుకొనను.

8-646.1-తే.| నిన్నునెదిరించి - నిన్నున్ = నిన్ను; ఎదిరించి = ఎదిరించి; పోరాడి = యుద్ధములుచేసి; నిర్జరాదులాది - నిర్జరులు = దేవతలు {నిర్జరులు - జర (ముసలితనము) లేనివారు, వేల్పులు}; ఆదులు = మున్నగువారు; యోగీంద్రులందెడు నట్టి - యోగీంద్రులున్ = యోగీశ్వరులు; అందెడు = చెందెడిది; అట్టి = అటువంటి; టెంకినందరే - టెంకిన్ = స్థానమును; అందరే = అందుకోలేదా; తొల్లి = ఇంతకుముందు; పెక్కండ్రు = అనేకులు; హర్షమూర్తి = ఆనందస్వరూపి; యీశ - ఈశ = భగవంతుడ; నీ = నీ; యెడ - ఎడన్ = అందు; దుర్లభమేమికలదు - దుర్లభము = సాధ్యముకానిది; ఏమికలదు = ఏముంది, ఏమీలేదు.

8-647-మ.| **చెలియే** - చెలియె = స్నేహితుడా ఏమి; మృత్యువు = మరణము; చుట్టమే = బంధువా ఏమిటి; **యముఁడు** - యముడు = యమధర్మరాజు; సంసేవార్థులే = చక్కగాసేవించెడివారా ఏమి; **కింకరుల్** - కింకరులు = యమకింకరులు; శిలలంజేసెనె = బండరాళ్ళతోచేసెనా ఏమి; **బ్రహ్మదన్ను** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; తన్ను = తనను; దృఢమే = నాశము లేనిదా ఏమి; **జీవనంబునో** - జీవనంబున్ = బ్రతుకు; ఓ = ఓహో; చెల్లరే = అయ్యో; **చలితంబౌట** - చలితంబు = చలించిపోవునది; ఔటన్ = అగుట; **యెఱుంగకీ** - ఎఱుంగక = తెలియక; ఈ = ఈ; కపట = మాయా; **సంసారంబు** - సంసారంబున్ = సంసారమును; **నిక్కంబుగాఁదలఁచున్** - నిక్కంబు = సత్యమైనది; కాన్ = అయినట్లు; తలచున్ = బావించును; **మూఢుఁడు** - మూఢుడు = మూర్ఖుడు; **సత్యదానకరుణాధర్మాదినిర్ముక్తుఁడై** - సత్య = సత్యము; దాన = దానము; కరుణ = దయా; ధర్మ = ధర్మము; ఆది = మున్నగువానినుండి; నిర్ముక్తుండు = వదలినవాడు; ఐ = అయ్యి.

8-648-సీ.| చుట్టాలు = బంధువులు; దొంగలు = చోరులు; సుతులు = పుత్రులు; ఋణస్థులు = అప్పులవాళ్ళు; కాంతలు = భార్యలు; **సంసారకారణములు** - సంసార = భవబంధములకు; కారణములు = హేతువులు; **ధనములస్థిరములుదనువతి** - ధనములు = సంపదలు; అస్థిరములు = నిలకడలేనివి; తనువు = దేహము; అతి = మిక్కిలి; **చంచలగార్యార్థులన్యులు** - చంచల = చంచలమైనది; కార్యార్థులు = ప్రయోజనముకోరువారు; అన్యులు = శత్రువులు; **గడచుఁగాలమాయువు** - గడచు = గడిచిపోవునది; కాలము = కాలము; ఆయువు = ఆయుష్షు; **సత్వరమైశ్వర్యమతిశీఘ్రమని** - సత్వరము = త్వరగ తరగిపోవునది; ఐశ్వర్యమున్ = ఆశ్వర్యము; అతి = మిక్కిలి; శీఘ్రము = తొందరగాపోవునది; అని = అని; కాదె = కాదా కనుకనే; తమ = అతని యొక్క; **తండ్రినతకరించి** - తండ్రిన్ = తండ్రిని; అతకరించి = అతిక్రమించి; మా = మా యొక్క; తాత = పితామహుడు; **సాధుసమ్మతుఁడు** - సాధు = మంచివారిచే; సమ్మతుండు = అంగీకరింపబడినవాడు; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; నీ = నీ యొక్క; **పాదకమలంబు** - పాద = పాదములు యనెడి; కమలంబున్ = పద్మములను; **నియతిఁజేరె** - నియతిన్ = నిష్టగా; చేరెన్ = చేరెను.

8-648.1-తే.| **భద్రుఁడతనికి** - భద్రుడు = అదృష్టవంతుడు; అతని = అతని; కిన్ = కి; మృతి = మరణము; లేని = లేనట్టి; **బ్రతుకుఁగలిగె** - బ్రతుకున్ = జీవితము; కలిగెన్ = లభించెను; **వైరులై** - వైరులు = శత్రువులు; ఐ = అయ్యి; కాని = తప్పించి; తొల్లి = ఇంతకుముందు; మా = మాకుచెందిన; **వారుఁగానరర్థివై** - వారు = వారు; కానరు = దర్శించలేకపోయిరి; అర్థివి = యాచకునివి; ఐ = అయ్యి; వచ్చి = వచ్చి; **నీవు** - నీవున్ = నీవు; **నన్నడుగుటెల్లబద్మలోచన** - నన్నున్ = నన్ను; అడుగుట = దానమడుగుట; ఎల్లన్ = అంతయు; పద్మలోచన = నారాయణ; నా = నా యొక్క; పుణ్య = పుణ్యమునకు; **ఫలముగాదె** - ఫలము = ప్రతిఫలము; కాదె = కాదా ఏమి.

8-649-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; పలుకుచున్న = అనుచున్నట్టి; **యవసరంబున** - అవసరంబునన్ = సమయమునందు.

8-650-శా.| ఆ = ఆ; **దైత్యేంద్రుఁడు** - దైత్యేంద్రుడు = బలిచక్రవర్తి; **పీనవక్షు** - పీనవక్షున్ = విశాలమైన; వక్షున్ = వక్షము కలవానిని; **నవపద్మాక్షుంబిశంగాంబరాచ్ఛాదున్** - నవ = విరిసిన; పద్మా = పద్మములవంటి; అక్షున్ = కన్నులు కలవానిని; పిశంగ = పచ్చని; అంబర = పట్టుబట్టలు; ఆచ్ఛాదున్ = కట్టుకొన్నవానిని; **నిర్మలసాధువాదు** - నిర్మల = స్వచ్ఛముగా; సాధు = మంచిగా; వాదును = మాట్లాడువానిని; **ఘనసంసారాదివిచ్ఛేదు** - ఘన = గట్టిదైన; సంసార = భవబంధములను; విచ్ఛేదున్ = తెంచుకొనినివానిని; సంశ్రీదున్ = సుగుణసంపన్నుని; **భక్తిలతాతిరోహితహరిశ్రీపాదు** - భక్తి = భక్తి యనెడి; లతా = లతలతో; తిరోహిత = లొంగదీసుకొన్న; హరి = విష్ణుమూర్తి యొక్క; శ్రీ = మంగళకరములైన; పాదున్ = పాదములు కలవానిని ; **నిఃఖేదుఁబ్రహ్లాదున్** - నిఃఖేదున్ = దుఃఖములేనివానిని; ప్రహ్లాదున్ = ప్రహ్లాదుని; **బోధకళావినోదుఁగనియెన్** - బోధకళా = జ్ఞానవిద్యాలతో; వినోదున్ = ఆనందించెడివానిని; కనియెన్ = సందర్శించెను; **హర్షంబుతో** - హర్షంబు = సంతోషము; తోన్ = తోటి; ముందటన్ = ఎదురుగా.

8-651-వ.| ఇట్లు = ఈ విధముగ ; **సమాగతుండైన** - సమాగతుండు = వచ్చినట్టివాడు; ఐన = అయిన; తమ = వారి యొక్క; **తాతంగనుఁగొని** - తాతన్ = తాతను; కనుగొని = చూసి; విరోచననందనుండు = బలిచక్రవర్తి; **వారుణపాశబద్ధుండుఁగావునఁదనకుందగిన** - వారుణపాశ = వరుణపాశములతో; బద్ధుండు = కట్టబడినవాడు; కావునన్ = కనుక; తన = అతని; కున్ = కి; తగిన = తగినట్టి; **నమస్కారంబుజేయరామింజేసి** - నమస్కారంబు = నమస్కారములు; చేయరామిన్ = చేయలేకపోవుట; చేసి = వలన; **సంకులాశ్రువిలోలలోచనుండై** - సంకుల = పొర్లిపోవుతున్న; అశ్రు = కన్నీళ్లతో; విలోల = చలించిన; లోచనుండు = కన్నులు కలవాడు ; ఐ = అయ్యి; సిగ్గుపడి = లజ్జితుడై; నత = వంచిన; **శిరస్కుండై** - శిరస్కుండు = తల కలవాడు; ఐ = అయ్యి; **నమ్రభావంబున** - నమ్ర = నమ్రతగల; భావంబునన్ = విధముగా; **మ్రొక్కుచెల్లించెనంతఁబ్రహ్లాదుఁడు** - మ్రొక్కుచెల్లించెన్ = నమస్కరించెను; అంతన్ = అంతట; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; ముఖమండపంబున = మొగసాల; **సునందాదిపరిచరసమేతుండై** - సునంద = సునందుడు; ఆది = మున్నగు; పరిచర = పరిచరులతో; సమేతుండు = కలిసియున్నవాడు; ఐ = అయ్యి; కూర్చున్న = కూర్చొని యున్న ; **వామనదేవునింగని** - వామనదేవునిన్ = వామనావతారుని; కని = చూసి; **యానంద** - ఆనంద = సంతోషపు; **బాష్పజలంబులుఁ బులకాకుంరంబులున్** - బాష్పజలంబులు = కన్నీళ్ళు; పులకరంబులున్ = పలకింతలు; **నెరయ** - నెరయన్ = వ్యాపించగా; **దండప్రణామంబాచరించి** - దండప్రణామంబు = సాష్టాంగనమస్కారములు; ఆచరించి = చేసి; **యిట్లని** - ఇట్లు = ఇలా; అని = అని; విన్నవించె = మనవిచేసెను.

8-652-సీ.| **ఇతనికి** - ఇతను = ఇతను; కిన్ = కి; మున్ను = ఇంతకుముందు; **నీవింద్రపదంబిచ్చి** - నీవు = నీవు; ఇంద్ర = ఇంద్రుని; పదంబు = పదవిని; ఇచ్చి = ఇచ్చి; **నేఁడు** - నేడు = ఇవాళ; త్రిప్పుటయును = తొలగించుట; నెఱయ = చాలా; మేలు = మంచిది; **మోహనాహంకృతి** - మోహన = అజ్ఞానమునకు; అహంకృతి = అహంకారమునకు; మూలంబు = కారణమైనది; **గర్వాంధతమస** - గర్వ = గర్వము యనెడి; అంధతమస = కారుచీకటి; వికారంబు = కలిగించెడిది; **దాని** -

దానిన్ = అట్టిదానిని; మాన్పి = పోగొట్టి; **కరుణ** - కరుణన్ = దయతో; **రక్షించుటఁగాక** - రక్షించుట = కాపాడుట; కాక = తప్పించి; బంధించుటే = శిక్షించుటా కాదు; **తత్త్వజ్ఞునకు** - తత్త్వజ్ఞున్ = బ్రహ్మజ్ఞానికి; **మహేంద్రత్వమేల** - మహేంద్రత్వము = ఇంద్రపదవి; ఏల = ఎందుకు; నీ = నీ యొక్క ; **పాదకమలంబు** - పాద = పాదములు యనెడి ; కమలంబున్ = పద్మములను; **నియతిఁగొల్చిన** - నియతిన్ = నిష్ఠగా; కొల్చినన్ = సేవించినచో; **దానిబోలునే** - దానిన్ = దానికి; పోలునే = సాటివచ్చునా రాదు; **సురరాజ్యభోగపరత** - సురరాజ్య = ఇంద్రత్వమును; భోగపరత = అనుభవించుట.

8-652.1-తే.| **గర్వమేపారఁగన్నులుగానరావు** - గర్వమున్ = గర్వము; ఏపారన్ = పెరుగుటవలన; కన్నులు = కళ్ళు; కానరావు = కనిపించవు; చెవులు = చెవులు; వినరావు = వినపించవు; చిత్తంబు = మనసు; చిక్కుపడును = సంకటపడును; **మఱచు** - మఱచున్ = మరచిపోవును; నీ = నిన్ను; **సేవలన్నియు** - సేవలు = సేవించుటలు; అన్నియున్ = అన్నిటిని; **మహిమ** - మహిమన్ = నీ మహిమతో ; మాన్పి = పోగొట్టి; మేలు = మంచిపని; చేసితి = చేసితివి; నీ = నీ యొక్క; మేటి = అధిక్యము యొక్క; మేర = ఎల్ల; చూపి = చూపించి.

8-653-వ.| అని = అని; పలికి = పలికి; **జగదీశ్వరుండును** - జగత్ = లోకములకు; అధీశ్వరుండును = ప్రభువు; **నిఖిలలోకసాక్షియునగు** - నిఖిల = సమస్తమైన; లోక = లోకములకు; సాక్షియున్ = దర్శనుండు; అగు = అయిన; **నారాయణదేవునకు** - నారాయణ = విష్ణువు యనెడి; దేవున్ = దేవుని; కున్ = కి; నమస్కరించి = నమస్కారముచేసి; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; పలుకుచున్న = పలుకుతున్నట్టి; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు;

8-654-మ.| **తతమత్తద్విపయాన** - తత్ = ఆ; మత్త = మదించిన; ద్విప = గజమువంటి; యాన = గమనముయామె; **యై** - ఐ = అయ్యి; **కుచనిరుంధచ్చోళసంవ్యాన** - కుచ = వక్షస్థలమును; నిరుంధత్ = గట్టిగా; చోళ = పైటచెరగు; సంవ్యాన = చుట్టకొన్నామె; **యై** - ఐ = అయ్యి; **ధృతభాష్పాంబువితాన** - ధృత = కారిన; బాష్పాంబు = కన్నీటి; వితాన = సమూహములుకలామె; **యై** - ఐ = అయ్యి; **కరయుగాధీనాలికస్థాన** - కర = చేతులు; యుగా = రెండును; అధీ = జోడించబడిన; అలికస్థాన = నుదుటిప్రదేశము కలామె; **యై** - ఐ = అయ్యి; **పతిభిక్షాం** - పతి = భర్త అను; భిక్షాన్ = బిక్షను; మమ = నాకు; దేహి = పెట్టుము; కోమలమతే = మృదువైనమనసుకలవాఁడ; పద్మాపతే = లక్ష్మీపతీ; **యంచుఁదత్సతి** - అంచున్ = అనుచు; తత్ = ఆ; సతి = ఇల్లాలు; **వింధ్యావళి** - వింధ్యావళి = వింధ్యావళి; **చేరవచ్చెఁద్రిజగద్రక్షామనున్** - చేరన్ = దగ్గరకు; వచ్చెన్ = వచ్చెను; త్రిజగత్ = ముల్లోకములను; రక్ష = కాపాడుట; ఆమనున్ = సమృద్ధిగా కలవానిని ; వామనున్ = వామనుని.

8-655-వ.| వచ్చి = వచ్చి; **యచ్చేడియ** - ఆ = ఆ; చేడియ = వనిత; **తచ్చరణసమీపంబునంబ్రణత** - తత్ = అతని; చరణ = పాదముల; సమీపంబునన్ = వద్ద; ప్రణత = నమస్కరించినది; **యై** - ఐ = అయ్యి; నిలువంబడి = నిలబడి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-656-క.| **నీకుంగ్రీడార్థములగు** - నీ = నీ; కున్ = కు; క్రీడార్థము = సంచరించు విహారస్థలాలు ; అగు = అయిన; **లోకంబులఁజూచి** - లోకంబులన్ = లోకములను; చూచి = చూసి; పరులు = ఇతరులు; లోకులు = ప్రజలు; కుమతుల్ = మూర్ఖులు; **లోకాధీశులమందురు** - లోక = లోకములకు; అధీశులము = పాలకులము; అందురు = అనుకొనెదరు; **లోకములకు** - లోకముల్ = సర్వలోకములకు; **రాజవీవ** - రాజవు = రాజువు; ఈవ = నీవుమాత్రమే; లోకస్తుత్యా = నారాయణ {లోకస్తుత్య - సర్వలోకముల స్తుతింపబడువాడు విష్ణువు}.

8-657-క.| **కాదనఁడు** - కాదు = కాదు; అనడు = అన్నవాడుకాదు; పొమ్ము = వెళ్ళిపో; **లేదీరాదనఁడు** - లేదు = లేదు; ఈరాదు = ఇవ్వలేను; అనడు = అన్నవాడుకాదు; **జగత్త్రయైక** - జగత్రయ = ముల్లోకములయొక్క; ఏక = మొత్తము; **రాజ్యమునిచ్చెన్** - రాజ్యమున్ = రాజ్యాధికారమును; ఇచ్చెన్ = ఇచ్చివేసెను; **నాదయితుఁగట్టనేటికి** - నా = నా యొక్క; దయితున్ = భర్తను; కట్టన్ = బంధించుట; ఏటికి = ఎందుకు; శ్రీదయితాచిత్తచోర = నారాయణ {శ్రీదయితాచిత్తచోరుడు - లక్ష్మీదేవియొక్క చిత్తచోర (మనసు దొంగిలించిన వాడు), విష్ణువు}; **శ్రితమందారా** - శ్రితమందార = నారాయణ {శ్రితమందార - ఆశ్రయించినవారికి కల్పవృక్షము వంటి వాడు విష్ణువు}.

8-658-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; **వింధ్యావళియుంబ్రహ్లాదుండును** - వింధ్యావళియున్ = వింధ్యావళీదేవి; ప్రహ్లాదుండును = ప్రహ్లాదుడు; **విన్నవించునవసరంబున** - విన్నవించు = మనవిచేసెడి; అవసరంబునన్ = సమయమునందు; హిరణ్యగర్భుండు = బ్రహ్మదేవుడు {హిరణ్యగర్భుడు - గర్భమున హిరణ్యము (బంగారము) కలవాడు, బ్రహ్మ}; చనుదెంచి = వచ్చి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-659-సీ.| **భూతలోకేశ్వర** - భూతలోకేశ్వరా = నారాయణ {భూతలోకేశ్వరుడు - భూతలోక (సమస్తమైన ప్రాణులకు) ఈశ్వరుడు, విష్ణువు}; భూతభావన = నారాయణ {భూతభావన - సమస్తప్రాణులచేత ధ్యానించబడువాడు, విష్ణువు}; దేవదేవ = నారాయణ {దేవదేవ - మహాగొప్పదేవుడు , విష్ణువు}; జగన్నాథ = నారాయణ {జగన్నాథ - సర్వ లోకాధిపతి , విష్ణువు}; దేవవంద్య = నారాయణ {దేవవంద్యుడు - దేవతలచే వంద్యుడు (స్తుతింపబడువాడు), విష్ణువు}; తన = తన యొక్క; **సొమ్ము** - సొమ్మున్ = సందలను; **సకలంబుఁదప్పక** - సకలంబున్ = సమస్తము; తప్పక = వదలక; **నీకిచ్చె** - నీకున్ = నీకు; ఇచ్చెన్ = ఇచ్చివేసెను; **దండయోగ్యుఁడుగాడు** - దండ = శిక్షించుటకు; యోగ్యుడు = తగినవాడు; కాడు = కాడు; **దానపరుఁడుఁగరుణింపనర్హుండుగమలలోచన** - దానపరుడున్ = దాత; కరుణింపన్ = దయచూచుటకు; అర్హుండు = తగినవాడు; కమలలోచన = పద్మాక్ష; **నీకు** - నీ = నీ; కున్ = కు; **విడిపింపుమీతని** - విడిపింపుము = బంధవిముక్తునిచేయుము; ఈతని = ఇతని యొక్క; **వెరపుదీర** - వెరపు = బెదురు; తీరన్ = పోవునట్లు; తోయపూరము = జలములను; చల్లి = చల్లి; **దూర్వాంకురంబులఁజేరి** - దూర్వాంకురములన్ = గరికపోచలతో; చేరి = దగ్గరకొచ్చి; నీ = నీ యొక్క; **పదములర్చించునట్టి** - పదములన్ = పాదములను; అర్చించునట్టి = పూజించెడి.

8-659.1-తే.| **భక్తియుక్తుఁడు** - భక్తి = భక్తి; యుక్తుడు = కలవాడు; లోకేశుపదమునందు = సర్వలోకాధిపతిపైన; నీవు = నీవు; ప్రత్యక్షముగ = ఎదురుగ; వచ్చి = వచ్చి; **నేఁడు** - నేడు = ఇవాళ; **వేఁడనెఱిఁగి** - వేడన్ = అడుగుగ; ఎఱిగి = తెలిసికూడ; తన = తన యొక్క; **రాజ్యమంతయునిచ్చినట్టి** - రాజ్యమున్ = రాజ్యము; అంతయున్ = సమస్తమును; ఇచ్చిన = ఇచ్చివేసిన; అట్టి = అటువంటి; **బలికిఁదగునయ్య** - బలి = బలి; కిన = కి; తగున = న్యాయమా; అయ్య = తండ్రి; **దృఢపాశబంధనంబు** - దృఢ = గట్టిగా; పాశ = తాళ్ళతో; బంధనంబు = కట్టవేయుట.

8-660-వ.| అని = అని; పలికిన = చెప్పిన; **బ్రహ్మవచనంబులు** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; వచనంబులు = మాటలు; విని = విని; **భగవంతుండిట్లనియె** - భగవంతుండు = విష్ణుమూర్తి {భగవంతుడు - ఐశ్వర్యాదికములు కలుగుటచే పూజ్యుడైనవాడు, విష్ణువు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-661-సీ.| **ఎవ్వనిఁగరుణింప** - ఎవ్వనిన్ = ఎవరినైతే; కరుణింపన్ = దయచూపవలెనని; **నిచ్చయించితిని** - నిచ్చయించితిని = అనుకొనెదనో; **వాని** - వానిని = వానిని; **యఖిల** - అఖిల = సమస్తమైన; **విత్తంబు** - విత్తంబున్ = సంపదలను; **నేనపహరింతు** - నేన్ = నేను; అపహరింతున్ = లాగుకొనెదను; **సంసారగురుమదస్తబ్ధుఁడై** - సంసార = సంసారసంబంధమైన; గురు = పెద్ద; మద = మదము చేత {మదము - 1కొవ్వు 2గర్వము, అష్టవిధమదములు 1విత్త 2వయో 3రూప 4విద్యా 5బల 6ఐశ్వర్య 7కర్మ 8జన్మల సంబంధించిన మదములు}; స్తబ్ధుడు = నిస్తేజుడు; ఐ = అయ్యి; **యెవ్వఁడుదెగడి** - ఎవ్వడు = ఎవడైతే; **లోకము** - లోకమున్ = లోకమును; నన్ను = నన్ను; **ధిక్కరించునతఁడెల్ల** - ధిక్కరించున్ = తిరస్కరించునో; అతడున్ = అతను; ఎల్ల = ఎంత; **కాలంబునఖిల** - కాలంబున్ = కాలమైనను; అఖిల = అనేకరకములైన; **యోనుల** - యోనులన్ = గర్భముల; **యందుఁబుట్టుచు** - అందున్ = లో; పుట్టుచున్ = పుడుతూ; **దుర్గతిఁబొందుఁబిదప** - దుర్గతిన్ = నరకమును; పొందున్ = పొందును; పిదపన్ = తరవాత; విత్త = ధనము; వయో = యౌవనము; రూప = అందము; విద్యా = విద్యలు; **బలైశ్వర్య** - బల = బలము; ఐశ్వర్య = సంపదలు; కర్మ = వృత్తి; **జన్మంబుల** - జన్మంబులన్ = వంశముల; **గర్వముడిగి** - గర్వమున్ = గర్వములను; ఉడిగి = విడిచిపెట్టి.

8-661.1-తే.| **యేకవిధమున** - ఏకవిధమున = ఏకాగ్రముగా; **విమలుఁడై** - విమలుడు = నిర్మలుడు; ఐ = అయ్యి; **యెవ్వఁడుండు** - ఎవ్వడు = ఎవరైతే; ఉండున్ = ఉండునో; **వాఁడు** - వాడు = అతడు; **నాకూర్చి** - నా = నాచేత; కూర్చి = ఇష్టపడి; **రక్షింపవలయు** - రక్షింపన్ = కాపాడబడ; వలయున్ = వలసిన; **వాఁడు** - వాడు = వాడు; స్తంభ = అజ్ఞానము; **లోభాభిమాన** - లోభ = అత్యాశ; అభిమాన = గర్వములతో; సంసార = లౌకిక; విభవ = ప్రాభవములతే; **మత్తుఁడై** - మత్తుడు = మదించినవాడు; ఐ = అయ్యి; **చెడనొల్లఁడు** - చెడన్ = నశించుటకు; ఒల్లడు = అంగీకరించడు; **మత్పరుండు** - మత్ = నాకు; పరుండు = చెందినవాడు.

8-662-శా.| **బద్ధుండై** - బద్ధుండు = బంధింపబడినవాడు; ఐ = అయ్యి; **గురుశాపతప్తుఁడయి** - గురు = గురువు యొక్క; శాప = శాపమువలన; తప్తుడు = తపించువాడు; అయి = ఐ; **తా** - తాన్ = అతను; **బంధువ్రజత్యక్తుఁడై** - బంధు = బంధువుల; వ్రజ = సమూహములచే; త్యక్తుడు = విడువబడినవాడు; ఐ = అయ్యి; **సిద్ధైశ్వర్యముఁగోలుపోయి** - సిద్ధ = ప్రాప్తించిన; ఐశ్వర్యమున్ = సంపదలు; కోలుపోయి = నశించి; **విభవక్షీణుండునై** - విభవ = ప్రాభవములు; క్షీణుండున్ = నశించినవాడు; ఐ = అయ్యి; పేద = పేదవాడు; **యై** - ఐ = అయ్యి; **శుద్ధత్వంబును** - శుద్ధత్వంబునన్ = స్వచ్ఛతను; **సత్యముంగరుణయున్** - సత్యమున్ = సత్యమును; కరుణయున్ = దయను; **నొంపేమియుందప్పఁడుద్బుద్ధుండై** - నొంపున్ = ప్రసన్నతలను; ఏమియున్ = ఏమాత్రము; తప్పడు = విడువలేదు; ఉద్బుద్ధుండు = జ్ఞాని; ఐ = అయ్యి; **యజయాఖ్యమాయ** - యజయాఖ్య = గెలువసాధ్యముకాని; మాయన్ = మాయను; **గెలిచెంబుణ్యుండితండల్పుఁడే** - గెలిచెన్ = జయించెను; పుణ్యుడు = పుణ్యాత్ముడు; ఇతడు = ఇతగాడు; అల్పుడే = తక్కువవాడా కాదు.

8-663-ఆ.| **అసురనాథుఁడనుచుననఘుని** - అసుర = రాక్షసులకు; నాథుడు = రాజు; అనుచున్ = అనుచు; అనఘుని = పుణ్యుని; మర్యాద = మంచినడవడిని; **యేనుజూతమనుచునింతపలుక** - ఏను = నేను; చూతము = పరీక్షించెదము; అనుచున్ = అనుకోనగా; ఇంతవలుక = ఇంతవరకు; **నిజము** - నిజమున్ = సత్యమునే; **పలికెనితఁడు** - పలికెన్ = పలికెను; ఇతడు = ఇతను; **నిర్మలాచారుండు** - నిర్మల = నిర్మలమైన; ఆచారుండు = నడవడికగలవాడు; మేలుమేలు = చాలామంచిది; **నాకు** - నా = నా; కున్ = కు; **మెచ్చువచ్చు** - మెచ్చు = మెప్పుగొలుపుతున్నది;

8-664-క.| సావర్ణి = సావర్ణి; మనువు = మనువు; వేళను = కాలమునందు; **దేవేంద్రుండగునితండు** - దేవేంద్రుండు = దేవేంద్రుడు; అగున్ = అగును; ఇతండు = ఇతను; **దేవతలకు** - దేవతల్ = దేవతల; కున్ = కుకూడ; **దుర్భావితమగునా** - దుర్భావితము = ఊహించసాధ్యంకానిది; అగున్ = అయినట్టి; ఆ = ఆ; **చోటికి** - చోటి = పదవి; కిన్ = కి; **రావించెదనంతమీఁద** - రావించెదన్ = తీసుకొచ్చెదను; అంతమీద = ఆ తరువాత; **రక్షింతు** - రక్షింతున్ = కాపాడెదను; దయన్ = దయతో.

8-665-క.| **వ్యాధులుఁదప్పులు** - వ్యాధులు = రోగములు; దప్పులు = కష్టములు; నొప్పులు = నొప్పులు; **బాధలుఁజెడి** - బాధలు = బాధలు; చెడి = లేకుండపోయి; **విశ్వకర్మభావితదనుజారాధిత** - విశ్వకర్మ = విశ్వకర్మచేత; భావిత = సృష్టింపబడినట్టి; దనుజ = రాక్షసులచే; ఆరాధిత = సేవింపబడెడి; **సుతలాలయముననేధిత** - సుతలాలయమునన్ = సుతలలోకమున; ఏధిత = వృద్ధిపొందినట్టి; **విభవముననుండునితఁడందాకన్** - విభవమునన్ = వైభవముతో; ఉండున్ = ఉండును; ఇతండు = ఇతను; అంత = అప్పటి; దాకన్ = వరకు.

8-666-వ.| అని = అని; పలికి = పలికి; **బలింజూచి** - బలిన్ = బలిని; చూచి = చూసి; **భగవంతుండిట్లనియె** - భగవంతుండు = విష్ణుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను.

8-667-సీ.| సేమంబు = మేలుకలుగును; **నీకింద్రసేనమహారాజ** - నీ = నీ; కున్ = కు; ఇంద్రసేనమహారాజ = ఇంద్రసేనమహారాజ; వెఱవకు = బెదరిపోకు; మేలు = శ్రేష్ఠమైనది; నీ = నీ యొక్క ; వితరణంబు = దాతృత్వము; **వేలుపులందుండ** - వేలుపులు = దేవతలు; అందున్ = అక్కడ; ఉండన్ = ఉండుటకు; వేడుక = ఉత్సుకత; పడుదురు = పొందెదరు; **దుఃఖంబులిడుములు** - దుఃఖంబులు = దుఃఖములు; ఇడుములు = కష్టములు; **దుర్మరణములాతురతలు** - దుర్మరణము = దుర్మరణములు; ఆతురతలు = ఆతృతలు; **నొప్పులందుండు** - నొప్పులు = బాధలు; అందున్ = అక్కడ; ఉండు = ఉండెడి; **వారికినొందవు** - వారి = వారల; కిన్ = కు; ఒందవు = పొందవు; **సుతలమందుండు** - సుతలము = సుతలము; అందున్ = లో; ఉండు = ఉండుము; నీవు = నీవు; నీ = నీ యొక్క; వంపుజేయని = ఆజ్ఞనులెక్కచేయని; **నిర్జరారాతులు** - నిర్జరారాతులన్ = రాక్షసులను {నిర్జరారాతులు - నిర్జరుల (దేవతల) ఆరాతులు (శత్రువులు), రాక్షసులు}; నా = నా యొక్క; **చక్రమేతెంచి** - చక్రము = చక్రము; ఏతెంచి = వచ్చి; **నఱకుచుండు** - నఱుకుచుండున్ = సంహరించును.

8-667.1-ఆ.| **లోకపాలకులకు** - లోకపాలకుల = ఏలోకపాలకుల; కున్ = కి; **లోనుగావక్కడనన్యులెంతవారలచట** - లోనుకావు = లొంగియుండవు; అక్కడ = అక్కడ; అన్యులు = ఇంక ఇతరులు; ఎంతవారలు = ఎంతటివారు; అచటన్ = అక్కడ; **నిన్నునెల్ల** - నిన్నున్ = నిన్ను; ఎల్ల = అన్ని; **ప్రొద్దు** - ప్రొద్దున్ = వేళలందు; వచ్చి = వచ్చి; **యేను** - ఏను = నేను; **రక్షించెదఁగరుణతోడ** - రక్షించెదన్ = కాపాడెదను; కరుణ = దయ; తోడన్ = తోటి; **నీకుఁగానవత్తు** - నీ = నీ; కున్ = కు; కానవత్తున్ = కనిపించుతుంటాను.

8-668-క.| దానవ = దానవుల {దానవులు - కశ్యపునకు దనువు వలన కలిగిన పుత్రులు , రాక్షసులు}; దైత్యుల = దైత్యుల {దైత్యులు - కశ్యపునకు దితి వలన కలిగిన పుత్రులు , రాక్షసులు}; **సంగతిఁబూనిన** - సంగతిన్ = తోకూడుటవలన; పూనిన = కలిగిన; నీ = నీ యొక్క ; **యసురభావమునుదోడ్తో** - అసురభావమున్ = రాక్షసత్వమును; తోడ్తోన్ = వెంటనే; **మద్ధ్యానమునఁదలఁగిపోవును** - మత్ = నా యొక్క; ధ్యానమునన్ = ధ్యానమువలన; తలగిపోవును = తొలగిపోవును; మానుగ = మనోజ్ఞంగా, సంతోషంగా; **సుతలముననుండుమా** - సుతలమునన్ = సుతలమునందు; ఉండుమా = ఉండుము; మా = మేము; **యాజ్ఞన్** - ఆజ్ఞన్ = చెప్పినట్లుగా.

8-669-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; పలుకుచున్న = పలుకుచున్నట్టి; **ముమ్మూర్తులముదుకవేల్పు** - ముమ్మూర్తుల = త్రిమూర్తులందు; ముదుకవేల్పు = వృద్ధదేవుని; తియ్యని = తియ్యటి; **నెయ్యంపుఁపలుకుఁజెఱకురసంపు** - నెయ్యంపు = స్నేహపూరిత; పలుకున్ = మాటలు యనెడి; చెఱకురసంపు = చెరకురసముయొక్క; సోనలు = జల్లులు; వీనుల = చెవుల; **తెరువులంజొచ్చి** - తెరువులన్ = ద్వారా; చొచ్చి = ప్రవేశించి; లోను = లోపల; **బయలు** - బయలున్ = బయట; నిండి = నిండిపోయి; **ఱెప్పలకప్పుదప్పంద్రోచికొని** - ఱెప్పలన్ = కనురెప్పలను; తప్పందోచుకొని = తొలగదోసుకొని; **కనుఁగవ** - కన్ను = కళ్ళు; గవ = రెంటి (2); **కొలంకులనలుగులు** - కొలంకులన్ = కొలకులు యనెడి; అలుగులున్ = కుళాయిలనుండి; వెడలిన = వెలువడిన; **చందంబున** - చందంబునన్ = విధముగ;

**సంతసంబునంగన్నీరుమున్నీరై** - సంతసంబునన్ = సంతోషమువలన; కన్నీరు = కన్నీరు; మున్నీరు = ప్రవాహములు; ఐ = అయ్యి; **పఱవనురఃఫలకంబునంబులకంబులు** - పఱవన్ = ప్రవంహించగా; ఉరఃఫలకంబునన్ = వక్షస్థలమునందు; పులకంబులున్ = పులకరింతలు; **కులకంబులయి** - కులకంబులు = అంకురించినవి; అయి = అయ్యి; **తిలకంబులొత్తఁగేలు** - తిలకంబులొత్తన్ = అతిశయించినవికాగా; కేలు = చేతులు; **మొగిడ్చెనెక్కొన్న** - మొగిడ్చ = జోడించి; ఎక్కొన్న = అధికమైన; **వేడుకంద్రొక్కుడుపడుచుఁజిక్కని** - వేడుకన్ = కుతుకముతో; త్రొక్కుడుపడుచు = తడబడుతు; చిక్కని = దృఢమైన; **చిత్తంబునఁజక్కని** - చిత్తంబునన్ = మనసుతో; చక్కని = చక్కటి; **మాటల** - మాటలన్ = మాటలతో; **రక్కసులఱేఁడిట్లనియె** - రక్కసుల = రాక్షసుల; ఱేడు = రాజు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-670-ఉ.| **ఎన్నఁడు** - ఎన్నడున్ = ఎప్పుడు; **లోకపాలకులనీ** - లోక = లోకములను; పాలకులన్ = పరిపాలించెడివారినికూడ; ఈ = ఇంత; **కృపఁజూడని** - కృపన్ = దయతో; చూడని = చూడనట్టి; నీవు = నీవు; **నేఁడు** - నేడు = ఇవాళ; **నన్నున్నతుఁజేసి** - నన్నున్ = నన్ను; ఉన్నతున్ = గొప్పవానినిగ; చేసి = చేసి; నా = నా యొక్క ; **బ్రతుకునోజయునానతియిచ్చి** - బ్రతుకున్ = జీవితమును; ఓజయున్ = తేజస్సును; ఆనతియిచ్చు = కలుగజేసి; **కాచితీ** - కాచితి = కాపాడితివి; ఈ = ఇట్టి; **మన్ననలీ** - మన్ననలు = గౌరవించుటలు; ఈ = ఇట్టి; **దయారసము** - దయారసమున్ = కరుణ; మాటలు = మాటలు; **పెద్దఱికంబుఁజాలవే** - పెద్దఱికంబున్ = మర్యాద; చాలవే = సరిపోవా, సరిపోవును; పన్నగతల్ప = శేషసాయి; **నిన్నెఱిఁగి** - నిన్నున్ = నిన్ను; ఎఱిగి = తెలిసి; **పట్టిననాపదఁగల్గనేర్చునే** - పట్టినన్ = ఆశ్రయించినచో; ఆపద = కష్టము; కల్గనేర్చునే = కలుగగలవా, కలుగవు.

8-671-వ.| అని = అని; పలికి = పలికి; **హరికి** - హరి = విష్ణుని; కిన్ = కి; నమస్కరించి = నమస్కారముచేసి; **బ్రహ్మకుం బ్రణామంబుజేసి** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కున్ = కి; ప్రణామంబు = నమస్కారము; చేసి = చేసి; **యిందుధరునకు** - ఇందుధరున్ = పరమశివుని; కిన్ = కి; **వందనంబాచరించి** - వందనంబు = నమస్కారము; ఆచరించి = చేసి; **బంధవిముక్తుండై** - బంధ = బంధములనుండి; విముక్తుడు = విడుదలైనవాడు; ఐ = అయ్యి; **తనవారలతోఁజేరికొని** - తనవారల = తనవారి; తోన్ = తోటి; చేరికొని = కలిసి; బలి = బలి; **సుతలంబునకుంజనియెనంత** - సుతలంబున్ = సుతలమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అంత = అప్పుడు; హరి = విష్ణుని; **కృపావశంబునంగృతార్థుండై** - కృపావశంబునన్ = దయవలన; కృతార్థుండు = ధన్యుడు; ఐ = అయ్యి; **కులోద్ధారకుండయిన** - కుల = వంశమును; ఉద్ధారకుండు = ఉద్ధరించెడివాడు; అయిన = ఐన; **మనుమనింగని** - మనుమని = మనుమడిని; కని = చూసి; సంతోషించి = సంతోషించి; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; **భగవంతునకిట్లనియె** - భగవంతున్ = విష్ణుని; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-672-సీ.| **చతురాననుఁడు** - చతురాననుడు = బ్రహదేవుడు {చతురాననడు - నాలుగుమోములవాడు, బ్రహ్మ}; నీ = నీ యొక్క; **ప్రసాదంబుగానఁడు** - ప్రసాదంబున్ = అనుగ్రహమును; కానడు = ఇంతగాపొందలేడు; **శర్వుఁడీ** - శర్వుడున్ =

ఈశ్వరుడు {శర్వుడు - ప్రళయమున భూతలములను హింసించువాడు , శంకరుడు}; ఈ = ఇంతటి; **లక్ష్ములజాడఁబొందఁడన్యులకెక్కడిదసురులకును** - లక్ష్ములన్ = ఐశ్వర్యములను; పొందడు = పొందలేడు; అన్యుల్ = ఇతరుల; కున్ = కు; ఎక్కడిది = ఏక్కడదొరుకుతుంది; అసురుల = రాక్షసుల; కును = కు; **మాకు** - మా = మా; కున్ = కు; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మున్నగువారిచేత; **పూజితపదుఁడవయిన** - పూజితుడవు = పూజింపబడువాడవు; అయిన = ఐన; దుర్లభుండవు = దరిచేరసాధ్యంకానివాడవు; నీవు = నీవు; **దుర్గపాలుఁడవైతి** - దుర్గ = కోటను; పాలుడవు = కాపాడువాడవు; ఐతి = అయితివి; **పద్మజాదులు** - పద్మజ = బ్రహ్మదేవుడు; ఆదులు = మున్నగువారు; **భవత్పాదపద్మ** - భవత్ = నీ యొక్క; పాద = పాదములు యనెడి; పద్మ = పద్మముల; **మకరందసేవన** - మకరంద = మకరందమును; సేవన = సేవించిన; **మహిమనైశ్వర్యంబులందిరికాక** - మహిమన్ = మహిమవలన; ఐశ్వర్యంబులున్ = ఐశ్వర్యములను; అందిరి = అందుకొనిరి; కాక = అలా అయ్యుండగ; **యేమల్పమతులమధిక** - ఏము = మేము; అల్పమతులము = అల్పులము; అధిక = మిక్కిలి.

8-672.1-తే.| దుర్యోనులము = నీచజన్ములు కలవారము; **కుత్సితాత్మకులము** - కుత్సిత = కుత్సితమైన; ఆత్మకులము = బుద్ధికలవారము; నీ = నీ యొక్క; **కృపాదృష్టిమార్గంబునెలవు** - కృపాదృష్టి = కరుణాకటాక్షపు; మార్గంబున్ = దారిలో; నెలవు = ఉండుటను; **చేరనేమి** - చేరన్ = చేరుటకు; ఏమి = ఎట్టి; **తపమాచరించితిమెన్నఁగలమె** - తపమున్ = తపస్సును; ఆచరించితిమి = చేసితిమో; ఎన్నగలమె = తెలియగలమా లేము ; **మమ్ముఁగాచుట** - మమ్మున్ = మమ్మలను; కాచుట = కాపాడుట; చిత్రంబు = ఆశ్చర్యకరవిషయము; **మంగళాత్మ** - మంగళాత్మా = మంగళస్వరూపా.

8-673-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

8-674-ఆ.| **సర్వగతుఁడవయ్యు** - సర్వగతుడవు = అన్నిటియందునుండువాడవు; **సమదర్శనుఁడవయ్యునొకట** - సమదర్శనుడవు = సర్వులఎడల సమదృష్టి కలవాడవు; అయ్యున్ = అయినప్పటికిని; ఒకటన్ = ఒక్కొక్కసారి; **విషమవృత్తినుండుదరయనిచ్చ** - విషమవృత్తిన్ = పక్షపాతబుద్ధితో; ఉండుదు = ఉండెదవు; అరయ = తరచిచూసినచో; ఇచ్చ = భక్తి; లేని = లేనట్టి; **వారికీవు** - వారి = వారి; కిన్ = కి; ఈవు = వరములీయవు; **భక్తులుగోరు** - భక్తులు = భక్తులు; కోరు = కోరెడి; **తలఁపులిత్తు** - తలపుల్ = కోరికలను; ఇత్తు = ప్రసాదించెదవు; **కల్పతరువుమాడ్కి** - కల్పతరువు = కల్పతరువు; మాడ్కిన్ = వలె.

8-675-వ.| అని = అని; విన్నవించుచున్న = మనవిచేసెడి; **ప్రహ్లాదుంజూచి** - ప్రహ్లాదున్ = ప్రహ్లాదుని; చూచి = చూసి; **పరమపురుషుండిట్లనియె** - పరమపురుషుండు = నారాయణుడు {పరమపురుషుడు - అత్యున్నతమైనవ్యక్తి, విష్ణువు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-676-తే.| వత్స = కుమారా; **ప్రహ్లాద** - ప్రహ్లాదా = ప్రహ్లాదుడా; మేలు = సంతోషము; నీవారు = నీవారు; **నీవు** - నీవున్ = నీవు; **సొరిది** - సొరిదిన్ = క్రమముగా; **మనుమనిఁదోడ్కొని** - మనుమనిన్ = మనుమడిని; తోడ్కొని = వెంటబెట్టుకొని; **సుతలమునకుఁబయనమై** - సుతలమున్ = సుతలమున; కున్ = కు; పయనము = బయలుదేరినవాడవు; ఐ = అయ్యి; పొమ్ము = వెళ్ళుము; **నే** - నేన్ = నేను; **గదాపాణినగుచుఁజేరి** - గదా = గదాయుధము; పాణిని = చేతధరించినవానిని; అగుచున్ = అగుచు; చేరి = వచ్చి; **రక్షింప** - రక్షింపన్ = కాపాడుతుండగా; దురితంబు = ఏకష్టము; **చెందదచట** - చెందదు = కలుగదు; అచటన్ = అక్కడ.

8-677-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; **నియమించినంబరమేశ్వరునకు** - నియమించినన్ = ఆజ్ఞాపించగా; పరమేశ్వరున్ = విష్ణుని; కున్ = కి; నమస్కరించి = నమస్కారముచేసి; వలగొని = ప్రదక్షిణచేసి {వలగొను - వలను(దక్షిణమువైపు) కొను, ప్రదక్షిణముచేయు}; **కరకమలపుటఘటితనిటలతటుండయి** - కర = చేతులు యనెడి; కమల = పద్మములను; పుటఘటిత = జోడించిపెట్టబడిన; నిటలతటుండు = నుదుటిభాగము కలవాడు ; అయి = ఐ; వీడ్కొని = సెలవుతీసుకొని; **బలిందోడ్కొని** - బలిన్ = బలిని; తోడ్కొని = వెంటబెట్టుకొని; **సకలాసురయూథంబునుందానునొక్క** - సకల = సర్వ; అసుర = రాక్షస; యూథంబునున్ = సమూహమును; ఒక్క = ఒక; **మహాబిలద్వారంబు** - మహా = గొప్ప; బిల = గుహ; ద్వారంబు = ద్వారము; చొచ్చి = ప్రవేశించి; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; **సుతలలోకంబునకుంజనియెనంత** - సుతలలోకంబున్ = సుతలమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అంత = అప్పుడు; **బ్రహ్మవాదులయిన** - బ్రహ్మవాదులు = బ్రహ్మవేత్తలు; అయిన = ఐన; **యాజకులసభామధ్యంబునంగూర్చున్న** - యాజకుల = ఋత్విజుల యొక్క; సభా = సమూహము; మధ్యంబునన్ = నడుమ; కూర్చున్న = కూర్చొని ఉన్న ; **శుక్రునింజూచి** - శుక్రునిన్ = శుక్రుని; చూచి = చూసి; **నారాయణుండిట్లనియె** - నారాయణుండు = విష్ణువు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-678-ఆ.| **ఏమిఁగొఱతపడియెనీతని** - ఏమిన్ = ఏదైతే; కొఱతపడియెన్ = ఇంకామిగిలి ఉన్నదో ; ఈతని = ఇతని యొక్క; జన్నంబు = యజ్ఞము; విస్తరింపు = నెరవేర్చుము; కడమ = మిగిలినదంతా; **విప్రవర్య** - విప్ర = బ్రహ్మణులలో; వర్య = శ్రేష్ఠుడా; **విషమమయిన** - విషమము = సరిగాపూర్తికానిది; అయిన = ఐన; **కర్మవిసరంబు** - కర్మ = కార్యక్రమముల; విసరంబున్ = సమూహమును; బ్రాహ్మణ = బ్రాహ్మణులైన; జనులు = వారు; **చూచినంత** - చూచిన = చూసిన; అంతన్ = అంతమాత్రముచేత; **సమతఁబొందు** - సమతన్ = సఫలతను; పొందున్ = పొందును.

8-679-వ.| అనిన = అనగా; **శుక్రుండిట్లనియె** - శుక్రుండు = శుక్రుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-680-సీ.| **అఖిలకర్మంబులకధినాథుఁడవు** - అఖిల = సమస్తమైన; కర్మంబుల్ = కర్మలకు; అధినాథుడవు = పైఅధికారివి; నీవ = నీవే; **యజ్ఞేశుఁడవు** - యజ్ఞేశుడవు = యజ్ఞపతివి; నీవ = నీవే; యజ్ఞపురుష = యజ్ఞస్వరూప; **ప్రత్యక్షమున** - ప్రత్యక్షముననన్ = ఎదురుగా; **నీవు** - నీవున్ = నీవే; **పరితుష్టినొందినఁగడమేలఁకల్గునేకర్మములకు** -

పరితుష్టిన్ = సంతృప్తిని; ఒందినన్ = పొందగా; కడమ = కొరతలు; ఏలకల్గున్ = ఎలాకలుగును, కలుగదు; ఏ = ఏ; కర్మముల = కర్మకాండల; కున్ = కైనను; ధన = ధనము; దేశ = ప్రదేశము; **కాలార్హ** - కాల = సమయములకు; అర్హ = తగిన; తంత్ర = తంతులు; **మంత్రంబులఁగొఱఁతలు** - మంత్రంబులన్ = మంత్రములచేత; కొఱతలు = ప్రాప్తించినదోషములు; **నిన్నుఁదేర్కొనిన** - నిన్నున్ = నిన్ను; పేర్కొనినన్ = తలచినచో; **మానునయినఁగావింతు** - మానున్ = తొలగిపోవును; అయినన్ = అయినప్పటికిని; కావింతున్ = నిర్వహించెదను; నీ = నీ యొక్క; **యానతి** - ఆనతిన్ = ఆజ్ఞమేరకు; **భవదాజ్ఞ** - భవత్ = నీ యొక్క; అజ్ఞన్ = ఆనతిప్రకారము; **మెలఁగుట** - మెలగుట = నడచుట; **జనులకు** - జనుల్ = మానవుల; కున్ = కు; **మేలుఁగాదె** - మేలు = ఉత్తమము; కాదే = కదా.

8-680.1-తే.| **యింతకంటెను** - ఇంత = దీని; కంటెను = కంటెను; శుభము = భాగ్యము; **నాకెచటఁగలుగుననుచు** - నా = నా; కున్ = కు; ఎచటన్ = ఎక్కడ; కలుగున్ = దొరకును; అనుచున్ = అనుచు; **హరిపంపు** - హరి = నారాయణుని; పంపు = ఆజ్ఞను; శిరముననావహించి = తలదాల్చి; **కావ్యుఁడసురేంద్రుజన్నంబు** - కావ్యుడు = శుక్రుడు {కావ్యుడు - కవియొక్కపుత్రుడు, శుక్రుడు}; అసురేంద్రు = బలియొక్క; జన్నంబున్ = యాగమును; **కడమఁదీర్చె** - కడమదీర్చె = పూర్తిచేసెను; మునులు = ఋషులు; విప్రులు = బ్రాహ్మణులు; **సాహాయ్యమునఁజరింప** - సాహాయ్యమునన్ = తోడ్పడుతూ; చరింప = మెలగగా.

8-681-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; **వామనుండయి** - వామనుండు = పొట్టివాడుగ; అయి = అవతరించి; హరి = విష్ణువు; **బలినడిగి** - బలిన్ = బలిని; అడిగి = కోరి; **మహింబరిగ్రహించి** - మహిన్ = భూమిని; పరిగ్రహించి = తీసుకొని; **తనకునగ్రజుండగునమరేంద్రునకుంద్రిదివంబు** - తన = తన; కున్ = కు; అగ్రజుడు = అన్న {అగ్రజుడు - అగ్ర (ముందుగా) జుడు (పుట్టినవాడు), అన్న}; అగు = అయిన; అమరేంద్రున్ = దేవేంద్రుని; కున్ = కి; త్రిదివంబున్ = స్వర్గమును {త్రిదివము - ముల్లోకములు భూఃభువస్సువః లో మూడవది, స్వర్గము}; **సదయుండయి** - సదయుండు = దయ కలవాడు; అయి = ఐ; **యొసంగెనత్తరి** - ఒసంగెన్ = ఇచ్చెను; ఆ = ఆ; తరిన్ = సమయమునందు; దక్ష = దక్షుడు; భృగు = భృగువు; ప్రముఖ = మున్నగు; ప్రజాపతులును = ప్రజాపతులు {ప్రజాపతి - ప్రజ (సంతానసృష్టికి) పతి, బ్రహ్మ, వీరు 9మంది, నవబ్రహ్మలు}; **భవుండునుగుమారుండును** - భవుండును = పరమశివుడు {భవుడు - భవముతానైన వాడు, శివుడు}; కుమారుండును = కుమారస్వామి; దేవర్షి = దేవఋషులు; పితృగణంబులును = పితృగణములు; **రాజులునుదానును గూడికొని** - రాజులును = రాజులు; తానును = తను; కూడికొని = కలిసి; **చతురాననుండుగశ్యపునకునదితికి** - చతురాననుండు = బ్రహ్మదేవుడు; కశ్యపున్ = కశ్యపున; కును = కు; అదితి = అదితి; కిన్ = కి; **సంతోషంబుగా** - సంతోషంబు = సంతోషము; కాన్ = అగునట్లు; **లోకంబులకు** - లోకంబుల్ = సర్వలోకముల; కున్ = కు; **లోకపాలురకు** - లోకపాలుర = సమస్తలోకపాలకుల; కున్ = కు; వామనుండు = వామనుడు; **వల్లభుండని** - వల్లభుండు = ప్రభువు; అని = అని; నియమించి = నిర్ణయించెను; **యంత** - అంత = అంతట; **ధర్మంబునకు** - ధర్మంబున్ = ధర్మమున; కున్ = కు;

యశంబునకు - యశంబున్ = యశస్సున; కున్ = కు; లక్ష్మికి - లక్ష్మి = సంపదల; కిన్ = కు; శుభంబులకు - శుభంబుల్ = శుభముల; కున్ = కు; దేవతలకు - దేవతల్ = దేవతల; కున్ = కు; వేదంబులకు - వేదంబుల్ = వేదముల; కున్ = కు; వ్రతంబులకు - వ్రతంబుల్ = వ్రతముల; కున్ = కు; స్వర్గాపవర్గంబులకునుపేంద్రుండు - స్వర్గ = స్వర్గము; అపవర్గంబుల్ = మోక్షముల; కును = కు; ఉపేంద్రుండు = వామనుడే {ఉపేంద్రుడు - ఇంద్రుని తమ్ముడు , వామనుడు}; ప్రధానుండని - ప్రధానుండు = అధికారి; అని = అని; సంకల్పించెనా - సంకల్పించెను = నిర్ణయించెను; ఆ = ఆ; సమయంబున = సమయమునందు.

8-682-క.| కమలజుఁడు - కమలజుడు = బ్రహ్మదేవుడు {కమలజుడు - కమలమున పుట్టినవాడు , బ్రహ్మ}; లోకపాలురునమరేంద్రునిఁగూడి - లోకపాలురున్ = లోకపాలకులును; అమరేంద్రుని = దేవేంద్రునితో; కూడి = కలిసి; దేవయానంబుననయ్యమరావతికిని - దేవయానంబునన్ = ఆకాశగమనమున; ఆ = ఆ; అమరావతి = అమరావతి; కిని = కి; వామనునమరంగొనిపోయిరంతనటమీఁద - వామనున్ = వామనుని; అమరన్ = ఆదరముతో; కొనిపోయిరి = తీసుకెళ్ళిరి; అంతనటమీద = అటుతరువాత; నృపా = రాజా {నృపుడు - నరులను పాలించువాడు, రాజు}.

8-683-ఆ.| బల్లిదంపుదోడు - బల్లిదంపు = బలవంతుడైన; తోడు = తోడబుట్టువు; ప్రాపుననింద్రునికింద్రపదము - ప్రాపునన్ = దన్నువలన; ఇంద్రుని = ఇంద్రుని; కిన్ = కి; ఇంద్రపదవి = ఇంద్రత్వము; చేరుటిట్లుగలిగెఁదనకునాఢ్యుఁడైన - చేరుట = సమకూరుట; ఇట్లు = ఈ విధముగ; కలిగెన్ = కలిగినది; తన = తన; కున్ = కు; ఆఢ్యుడు = శ్రేష్ఠుడు; ఐన = అయినట్టి; తమ్ముఁడుఁగలిగినఁగోర్కులన్నకేల - తమ్ముడు = తమ్ముడు; కలిగినన్ = ఉన్నట్లయితే; కోర్కులు = కోరికలు; అన్న = అన్నయ్య; కిన్ = కి; ఏల = ఎందుకు; కొఱఁతనొందు - కొఱతన్ = నెరవేరకపోవుట; ఒందున్ = పొందును.

8-684-క.| పాలడుగఁడు - పాలు = వంతు, భాగము; అడుగడు = కావాలనడు; మేలడుగండేలఁడు - మేలు = లాభమును; అడుగండు = కావాలనడు; ఏలడు = పెత్తనముచెలాయించడు; బిక్షించి = యాచనచేసి; యన్నకిచ్చెఁద్రిజగమున్ - అన్న = అన్న; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; త్రిజగమున్ = ముల్లోకములను; వేలుపులతల్లి = అదితి {వేలుపులతల్లి - దేవతల అమ్మ, అదితి}; కడపటి = ఆఖరి, కడగొట్టు; చూలుంటోలంగఁగలరె - చూలున్ = సంతానమును; పోలంగగలరె = సాటిరాగలరా లేరు; నొలయని = వెనుదీయని; తమ్ముల్ = తమ్ముళ్ళు.

8-685-ఆ.| కడుపు = కడుపు; బదరగాఁగగొడుకులఁగనుకంటెదల్లికొకఁడె - బదరగాగ = బద్దలయ్యేలా; కొడుకులన్ = కొడుకులను; కను = కనుట; కంటెన్ = కంటె; తల్లి = ఏతల్లి; కిన్ = కైనను; ఒకడె = ఒక్కడైనను; చాలు = సరిపోవును; బల్లిదుండు = సమర్థుడు; త్రిదశగణముఁగన్న - త్రిదశ = దేవతల {త్రిదశులు - ఎప్పుడును 30 ఏండ్లవయసువారివలె (యౌవనమున) ఉండువారు, దేవతలు}; గణమున్ = సమూహమును; కన్న = కనినట్టి; యదితిగానుపుదీఱఁజిన్ని - అదితి =

అదితి; కానుపుతీఱన్ = కడుపుపండినట్లు; జిన్ని = వామనుడు; **మేటివడుగుఁగన్నయట్లు** - మేటి = ఉత్తముడుయైన; వడుగున్ = బ్రహ్మచారిని; కన్నట్లు = కనినట్లుగ.

8-686-వ.| ఇట్లు = ఈ విధముగ ; దేవేంద్రుండు = దేవేంద్రుడు; **వామనభుజపాలితంబగు** - వామన = వామనునిచే; భుజపాలితంబు = సంపాదించబడినది; అగు = అయిన; **త్రిభువనసామ్రాజ్య** - త్రిభువన = ముల్లోకముల; సామ్రాజ్య = సామ్రాజ్యముయొక్క; **విభవంబు** - విభవంబున్ = వైభవమును; **మరలనంగీకరించెనప్పుడు** - మరలన్ = మళ్ళీ; అంగీకరించెన్ = స్వీకరించెను; అప్పుడు = అప్పుడు; **బ్రహ్మయు** - బ్రహ్మయున్ = బ్రహ్మదేవుడు; **శర్వుండునుఁగుమారుండును** - శర్వుండును = శంకరుడు; కుమారుండును = కుమారస్వామి; భృగు = భృగువు; **ప్రముఖులయిన** - ప్రముఖులు = ముఖ్యమైనవారు; అయిన = ఐన; **మునులునుఁబితృదేవతలును** - మునులు = ఋషులు; పితృదేవతలును = పితృదేవతలు; **దక్షాది** - దక్ష = దక్షుడు; ఆది = మున్నగు; ప్రజాపతులును = ప్రజాపతులు; సిద్ధులును = సిద్ధులు; వైమానికులును = దేవతలు {వైమానికులు - విమానమునచరించువారు , దేవతలు}; **మఱియుందక్కిన** - మఱియున్ = ఇంకను; తక్కిన = మిగిలిన; **వారలునుబరమాద్భుతబైన** - వారలునున్ = వారు; పరమ = అత్యంత; అద్భుతంబు = అచ్చెరువుగొల్పెడిది; ఐన = అయిన; విష్ణుని = నారాయణుని; **సుమహాకర్మంబులకు నాశ్చర్యంబునొందుచుఁబ్రశంసించుచునాడుచుంబాడుచు** - సు = మంచి; మహా = గొప్ప; కర్మంబుల్ = పనుల; కున్ = కి; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యమును; ఒందుచున్ = పొందుతు; ప్రశంసించుచు = కీర్తించుచు; ఆడుచున్ = ఆడుతూ; పాడుచున్ = పాడుతూ; తమతమ = వారివారి; **నివాసంబులకుంజనిరనిచెప్పి** - నివాసంబుల్ = స్వస్థానముల; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; అని = అని; చెప్పి = చెప్పి; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-687-తే.| మనుజనాథ = రాజ {మనుజనాథుడు - మనుజులకు నాథుడు (ప్రభువు) , రాజు}; **త్రివిక్రము** - త్రివిక్రమున్ = త్రివిక్రముని; **మహిమ** - మహిమన్ = గొప్పదనముయొక్క; **కొలఁది** - కొలది = మేర; **యెఱుఁగఁదర్కింప** - ఎఱుగన్ = తెలియుటకు; తర్కింపన్ = ఊహించుటకు; **లెక్కింపనెవ్వఁడోపుఁగుంభినీరేణు** - లెక్కింపన్ = ఎంచిచూచుటకు; ఎవ్వడు = ఎవరైతే; ఓపున్ = సరిపోవును; కుంభినీ = భూమిలోని; రేణు = ధూళి; **కణములు** - కణములున్ = కణములను; గుఱుతుపెట్టు = లెక్కపెట్టగల; **వాఁడునేరఁడు** - వాడున్ = వాడుకూడ; నేరడు = సమర్థుడుకాడు; తక్కిన = ఇంకమిగిలిన; వారి = వారికి; వశమె = వీలగునా కాదు.

8-688-క.| **అద్భుతవర్తనుఁడగు** - అద్భుత = అద్భుతమైన; వర్తనుడు = నడవడిక కలవాడు ; అగు = అయిన; హరి = విష్ణుని; **సద్భావితమైన** - సద్భావితము = చక్కగాతెలిపెడిది; అయిన = ఐన; **విమలచరితము** - విమల = నిర్మలమైన; చరితము = చరిత్ర; **వినువాఁడుద్భట** - విను = వినెడి; వాడు = వాడు; ఉద్భట = అధికమైన; **విక్రముఁడై** - విక్రముడు = పరాక్రమముకలవాడు; ఐ = అయ్యి; **తుదినుద్భాసిత** - తుదిన్ = చివరికి; ఉద్భాసిత = మిక్కిలిప్రకాశించెడి; **లీలఁబొందునుత్తమగతులన్** - లీలన్ = విధముగా; పొందున్ = పొందును; ఉత్తమ = దివ్య; గతులన్ = పదములను.

8-689-తే.| తగిలి = పూని; మానుష = మానవసంబంధమైన; పైతృక = పితృసంబంధమైన; దైవ = దైవసంబంధమైన; కర్మ = కార్యములనుచేసెడి; **వేళలందుద్రివిక్రమ** - వేళలు = సమయములందు; త్రివిక్రమ = త్రివిక్రముని; **విక్రమంబులెక్కడెక్కడఁగీర్తింతురెవ్వరేనిఁబొందుదురు** - విక్రమంబుల్ = వర్తనలను; ఎక్కడెక్కడన్ = ఎక్కడైనను; కీర్తింతురు = కీర్తించెదరో; ఎవ్వరేనిన్ = ఎవరైతేవారు; పొందుదురు = పొందెదరు; **నిత్యసౌఖ్యంబు** - నిత్య = ఎల్లప్పుడును; సౌఖ్యంబు = సుఖములను; భూవరేంద్ర = మహారాజ {భూవరేంద్ర - భూవరు (రాజుల)లో ఇంద్రుడు మహారాజు}.

8-690-మ.| **జడులై** - జడులు = తెలివిలేనివారు; ఐ = అయ్యి; **నాకముఁగోలుపోవు** - నాకమున్ = స్వర్గమును; కోలుపోవు = నష్టపోయిన; **సురలంజంభారినింబ్రోవఁగా** - సురలన్ = దేవతలను; జంభారినిన్ = ఇంద్రుని {జంభారి - జంభాసురును సమహరించినవాడు, ఇంద్రుడు}; ప్రోవగా = కాపాడుటకై; **వడుగై** - వడుగు = బ్రహ్మచారి; ఐ = అవతారమెత్తి; **భూమిబదత్రయంబిడుటకై** - భూమిన్ = స్థలమును; పదత్రయమున్ = మూడడుగులను; ఇడుట = దానమిచ్చుట; కై = కోసమై; వైరోచనిన్ = బలిని; **వేఁడి** - వేడి = అడిగి; **రెండడుగుల్** - రెండు = రెండు (2); అడుగుల్ = అడుగులు; **సాఁచి** - సాచి = చాచి; **త్రివిక్రమస్ఫురణ** - త్రివిక్రమ = త్రివిక్రమ; స్ఫురణన్ = అవతారముతో; **బ్రహ్మాండంబుఁదానిండుచుంగడు** - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమంత; తాన్ = తానే యై; నిండుచున్ = నిండిపోతూ; కడు = మిక్కిలి; **మోదంబుననుండు** - మోదంబునన్ = సంతోషముతో; ఉండు = ఉండెడి; **వామనునకెక్కాలంబునన్** - వామనున్ = వామనుని; ఏకాలంబునన్ = అన్నికాలములందు; మ్రొక్కె దన్ = నమస్కరించెదను.

8-691-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; శుకుండు = శుకుడు; **రాజునకు** - రాజున్ = రాజున; కున్ = కు; **వామనావతారచరితంబు** - వామనావతార = వామనావతారముయొక్క; చరితంబున్ = చరిత్రను; **చెప్పెనని** - చెప్పెను = చెప్పెను; అని = అని; సూతుండు = సూతుడ; **మునులకుంజెప్పిన** - మునుల్ = మునుల; కున్ = కు; చెప్పిన = చెప్పగా; విని = విని; **వారలతనికిట్లనిరి** - వారల్ = వారు; అతని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

8-692-సీ.| **విమలాత్మ** - విమల = నిర్మలమైన; ఆత్మ = ఆత్మకలవాడా; **వినమాకు** - వినన్ = వినుటకు; మా = మా; కున్ = కు; **వేడ్క** - వేడ్కన్ = కుతూహలము; **యయ్యెడి** - అయ్యెడిన్ = కలుగుచున్నది; మున్ను = పూర్వము; హరి = విష్ణుడు; **మత్స్యమైన** - మత్స్యము = మత్స్యావతారము; ఐన = ఎత్తిన; **వృత్తాంతమెల్లఁ** - వృత్తాంతము = కథ; ఎల్లన్ = సమస్తమును; **గర్మబద్ధుని** - కర్మబద్ధుని = భవబంధములుకలవాని; **భంగి** - భంగిన్ = వలె; **ఘనుఁడీశ్వరుఁడు** - ఘనుడు = గొప్పవాడు; ఈశ్వరుడు = భగవంతుడు; లోక = లోకమున; **నిందితంబై** - నిందితంబున్ = అగౌరవమైనది; ఐ = అయ్యి; **తమోనిలయమైన** - తమస్ = తమోగుణముతో; నిలయము = నిండినది; ఐన = అయిన; **మీనరూపమునేల** - మీనరూపమున్ = మీనావతారమును; ఏలన్ = ఎందులకు; **మేలని** - మేలు = మంచిది; అని = అని; **ధరియించెనెక్కడ** - ధరియించెన్ = స్వీకరించెను; ఎక్కడన్ = ఎక్కడ; **వర్తించెనేమి** - వర్తించెన్ = ఉండెను; ఏమి = ఏమిటి; **చేసెనాద్యమై** - చేసెన్ = చేసెను; ఆద్యము = పురాతనమైనది; ఐ = అయ్యి; **వెలయునయ్యవతారమునకునెయ్యది** - వెలయున్ = ప్రకాశించెడి;

ఆ = ఆ; అవతారమున్ = అవతారమున; కున్ = కు; ఎయ్యది = ఏమిటి; కారణంబుగార్యాంశమెట్లు - కారణంబున్ = కారణము; కార్యాంశము = కార్యక్రమములు; ఎట్లు = ఏమిటి.

8-692.1-ఆ.| నీవుదగుదు - నీవు = నీవు; తగుదు = తగినవాడవు; మాకు - మా = మా; కున్ = కు; నిఖిలంబునెఱిఁగింపఁదెలియఁజెప్పవలయు - నిఖిలంబున్ = సమస్తమును; ఎఱిఁగింపన్ = తెలుపుటకు; తెలియజెప్పవలయు = విశదముగాచెప్పుము; దేవదేవు = విష్ణుని; చరితమఖిలలోకసౌభాగ్యకరణంబుగాదె - చరితము = కథ; అఖిల = సర్వ; లోక = లోకములకు; సౌభాగ్య = శుభములను; కరణంబు = కలిగించెడిది; కాదె = కాదా అవును; విస్తరింపు = వివరించుము; క్రమముతోడ - క్రమము = క్రమము; తోడన్ = ప్రకారముగ.

8-693-వ.| అని = అని; మునిజనంబులు - ముని = మునులైన; జనంబులు = వారు; సూతునడిగిననతండిట్లనియె - సూతున్ = సూతుని; అడిగినన్ = అడుగగా; అతండు = అతడు; ఇటిలు = ఇలా; అనియె = పలికెను; మీరలడిగిన - మీరలు = మీరు; అడిగిన = అడిగినట్టి; యీ - ఈ = ఈ; యర్థంబుఁబరీక్షిన్నరేంద్రుండడిగిన - అర్థంబున్ = విషయమును; పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి ; నరేంద్రుండు = మహారాజు; అడిగినన్ = అడుగగా; భగవంతుండగు - భగవంతుండు = మహామహిమాన్వితుడు; అగు = అయిన; బాదరాయణి = శుకుడు {బాదరాయణి - బదరాయణుని (వ్యాసుని) పుత్రుడు , శుకుడు}; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-694-సీ.| విభుఁడీశ్వరుఁడు - విభుడు = విష్ణువు; ఈశ్వరుడు = విష్ణువు; వేద = వేదములను; విప్ర = బ్రాహ్మణులను; గో = గోవులను; సుర = దేవతలను; సాధు = మంచివారిని; ధర్మార్థములఁగావఁదనువుఁదాల్చి - ధర్మార్థములన్ = ధర్మవంతమైనఅర్థమును; కావన్ = కాపాడుటకై; తనువు = అవతారము; తాల్చెన్ = ధరించెను; గాలి = వాయువు; చందంబున - చందంబునన్ = వలె; ఘనరూపముల - ఘన = గొప్పవైన; రూపముల = జీవుల; యందుఁదను - అందున్ = లోను; తను = చిన్ని; రూపముల = జీవుల; యందుఁదగిలి - అందున్ = లోను; తగిలి = పూని; యుండునెక్కువఁదక్కువలెన్నఁడునొందక - ఉండున్ = ఉండును; ఎక్కువ = గొప్పదనము; తక్కువ = నీచత్వభావములను; ఎల్లడున్ = ఎప్పుడు; ఒందక = చెందక; నిర్గుణత్వంబున - నిర్గుణత్వంబునన్ = గుణరహితమున; నెఱియు = అతిశయించెడి; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; గురుతయుఁగొఱతయు - గురుతయున్ = గొప్పవైన; కొఱతయున్ = నీచమైన; గుణసంగతి - గుణ = గుణములతో; సంగతిన్ = కలిగుండుటను; వహించు - వహించున్ = పొందుతుండును; మనుజేశ = రాజా; చోద్యమే = విచిత్రమా కాదు; మత్స్యమగుట - మత్స్యము = చేప; అగుట = అగుట.

8-694.1-తే.| వినుము = వినుము; పోయిన = జరిగిపోయిన; కల్పాంత - కల్ప = కల్పము; అంత = అంతమయ్యెడి; వేళఁదొల్లి - వేళన్ = సమయమునందు; తొల్లి = పూర్వము; ద్రవిళదేశపురాజు - ద్రవిళ = ద్రవిడ; దేశపు = దేశముయొక్క; రాజు = రాజు; సత్యవ్రతుండు = సత్యవ్రతుడు; నీరుద్రావుచు - నీరున్ = నీరుమాత్రమే; త్రావుచున్ = తాగుతూ; హరిఁగూర్చి

- హరిన్ = విష్ణుని; గూర్చి = గురించి; **నిష్ఠతోడఁదపముఁగావించెనొక** - నిష్ఠ = నియమబద్ధత; తోడన్ = తోటి; తపమున్ = తపస్సు; కావించెన్ = చేసెను; ఒక = ఒక; **యేటి** - ఏటి = కాలువ; **తటమునందు** - తటమున్ = గట్టు; అందున్ = మీద.

8-695-వ.| **మఱియునొక్కనాఁడమ్మేదినీకాంతుండుగృతమాలిక** - మఱియున్ = మరి; ఒక్క = ఒక; నాడు = దినమున; ఆ = ఆ; మేదినీకాంతుడు = రాజు; కృతమాలిక = కృతమాలిక; **యనునేటి** - అను = అనెడి; ఏటి = కాలువ; **పొంత** - పొంతన్ = దగ్గర; **హరిసమర్పణంబుగా** - హరి = విష్ణునికి; సమర్పణంబు = సమర్పించినిది; కాన్ = అగునట్లు; **జలతర్పణంబుజేయుచున్న** - జలతర్పణంబున్ = సంధ్యవార్చుట; చేయుచున్న = చేసెడి; **సమయంబుననా** - సమయంబునన్ = సమయమునందు; ఆ = ఆ; రాజు = రాజుయొక్క; **దోసిటనొక్కమీనుపిల్లదవిలి** - దోసిటన్ = దోసిలి లోనికి {దోసిలి - పాత్రవలె వంపబడిచేర్చినచేతులజంట, దోయిలి}; ఒక్క = ఒక; మీను = చేప; పిల్ల = పిల్ల; తవిలి = తగుల్కొని; **వచ్చిననులికిపడి** - వచ్చినన్ = రాగా; ఉలికిపడి = ఉలిక్కిపడి; **మరలందరంగిణీజలంబునందు** - మరలన్ = తిరిగి; తరంగిణీ = ఏటి {తరంగిణి - నీట అలలుగలది, నది}; జలంబునన్ = నీటి; అందున్ = లో; **శకులశాబకంబు** - శకుల = బేడిస చేప; శాబకంబు = పిల్ల; **విడిచెనట్లు** - విడిచెన్ = వదలెను; అట్లు = అలా; విడివడి = విడువబడి; **నీటిలోనుండి** - నీటి = నీటి; లోన్ = లోపల; ఉండి = ఉండి; **జలచరపోతంబు** - జలచర = చేప {జలచరము - నీటతిరుగునది, చేప}; పోతంబు = పిల్ల; **భూతలేశ్వరునకిట్లనియె** - భూతలేశ్వరున్ = రాజున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-696-మత్త.| పాటువచ్చిన = తోడబుట్టిన; జ్ఞాతి = దాయదులను; ఘాతులు = మింగేసెడి; **పాపజాతి** - పాప = పాపపు; జాతి = జాతివి; **ఝషంబులీ** - ఝషంబులు = చేపలు; ఈ = ఈ; **యేటఁగొండొక** - ఏటన్ = నదిలో; కొండొక = తనయొక్క; **మీనుపిల్లలనేఱిపట్టి** - మీనుపిల్లలన్ = చేపపిల్లలనే; ఏఱి = వేటాడి; పట్టి = పట్టుకొని; **వధింపనచ్చోటునుండక** - వధింపన్ = సంహరిస్తుండగా; ఆ = ఆ; చోటున్ = ప్రదేశమునందు; ఉండక = ఉండకుండ; నీదు = నీ యొక్క; **దోసిలి** - దోసిలిన్ = దోసిట్లోకి; **చొచ్చివచ్చిన** - చొచ్చి = దూరి; వచ్చిన = వచ్చినట్టి; **నన్ను** - నన్నున్ = నన్ను; **నట్టేటఁద్రోవఁగఁబాడియే** - నట్టేటన్ = ఏటిమధ్యలో; త్రోవగన్ = తోసివేయుట; పాడియే = న్యాయమా; కృప = దయ; **యింత** - ఇంత = కొంచముకూడ; లేక = లేకుండ; దయానిధీ = కృపకిసాగరమైనవాడా.

8-697-ఆ.| **వలలుదారునింక** - వలలున్ = వలలు; తారున్ = వారు; ఇంక = మరి; వచ్చి = వచ్చి; జాలరి = చేపలుపట్టుజాతి; **వేటకాఱునేఱుగలఁచి** - వేటకాఱు = వేటగాళ్ళు; ఏఱున్ = నదిని; కలచి = అల్లకల్లోలముచేసి; కారపెట్టి = చెరబట్టి; మిడిసిపోవనీక = విదిలించుకొనిపోనీకుండ; **మెడఁబట్టుకొనియెదరప్పుడెందుఁజొత్తుననఘచరిత** - మెడన్ = మెడను; పట్టుకొనియెదరు = పట్టుకొనెదరు; అప్పుడు = అప్పుడు; ఎందు = ఎక్కడ; చొత్తున్ = దాక్కొనగలను; అనఘచరిత = పుణ్యుడా;

8-698-క.| **భక్షించునొండె** - భక్షించున్ = తినివేసెయును; ఒండెన్ = ఇతర; **ఝషములు** - ఝషముల్ = చేపలు; శిక్షింతురు = పట్టుకొనెదరు; **ధూర్తులొండెఁజెడకుండ** - ధూర్తులు = దుష్టులు; ఒండెన్ = లేకపోతే; చెడకుండన్ = చచ్చిపోకుండ; ననున్ = నన్ను; రక్షింపు = కాపాడుము; దీనవత్సల = ఆపన్నులనుకాపాడువాడ; **ప్రక్షీణులఁగాచుకంటె** - ప్రక్షీణులన్ = ఆపన్నులను {ప్రక్షీణులు - మిక్కలి క్షీణించినవారు (ఆపదలవలన), ఆపన్నులు}; కాచు = కాపాడుట; కంటెన్ = కంటె; **భాగ్యముగలదే** - భాగ్యము = మంచిపని; కలదె = ఉన్నదా లేదు.

8-699-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **కరుణాకరుండగునవ్విభుండు** - కరుణాకరుడు = దయామయుడు; అగున్ = అయిన; ఆ = ఆ; విభుండు = రాజు; మెల్లన = మెల్లిగా; **యయ్యంభశ్చర** - ఆ = ఆ; అంభశ్చర = చేప {అంభశ్చరము - అంభస్ (నీటిలో) చరించెడిది , చేప}; **డింభకంబునుఁగమండలు** - డింభకంబున్ = పిల్లను; కమండలు = కమండలపు; **జలంబునంబెట్టి** - జలంబునన్ = నీటిలో; పెట్టి = పెట్టి; తన = తన యొక్క ; **నెలవునకుంగొనిపోయెనదియునొక్క** - నెలవున్ = నివాసమున; కున్ = కు; కొనిపోయెన్ = తీసుకెళ్ళను; అదియున్ = అది; ఒక్క = ఒక; **రాత్రంబునంగుండికనిండి** - రాత్రంబునన్ = రాత్రిలో; గుండికన్ = దాక {గుండిగ - వెడల్పుగా ఉండెడి లోహపాత్ర, దాక}; నిండి = నిండిపోయి; **తనకునుండనిమ్ము** - తన = తన; కున్ = కు; ఉండన్ = ఉండుటకు; ఇమ్ము = చోటు; చాలక = సరిపోక; **రాజన్యునకిట్లనియె** - రాజన్యున్ = రాజున; కున్ = కు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

8-700-క.| **ఉండనిదిఁగొంచెమెంతయునొండొకటిండెమ్ము** - ఉండన్ = ఉండుటకు; కొంచము = చిన్నది; ఎంతయున్ = ఎంతో; ఒండొకటిన్ = ఇంకొకదానిని; తెమ్ము = తీసురావలసినది; **భూవరోత్తమ** - భూవర = రాజు; ఉత్తమ = శ్రేష్ఠుడా; **యనుడున్** - అనుడును = అనగా; **గండకముఁదెచ్చి** - గండకమున్ = పెద్దదానిని; తెచ్చి = తీసుకొచ్చి; విడిచెను = వదలెను; మండలపతి = రాజు; సలిల = నీళ్ళ; **కలశమధ్యమున** - కలశ = బాన; మధ్యమునన్ = లోపల; నృపా = రాజా.

8-701-వ.| **అదియును** - అదియునున్ = అదికూడ; **ముహూర్తమాత్రంబునకు** - ముహూర్తమాత్రంబున్ = కొద్దిసమయమున; కున్ = కే; **మూఁడు** - మూడు = మూడు (3); చేతుల = చేతులంత, జానల; **నిడుపై** - నిడుపు = పొడువు; ఐ = అయ్యి; **యుదంచంబునిండి** - ఉదంచంబున్ = బాన; నిండి = నిండిపోయి; పట్టుచాలక = పట్టకపోవుటచేత; **వేఱొండుఁదెమ్మనవుడునా** - వేఱొండు = ఇంకొకటి; తెమ్ము = తీసుకురమ్ము; అనవుడున్ = అనగా; ఆ = ఆ; రాచపట్టి = రాకుమారుడు; **కరుణాగుణంబునకునాటపట్టుఁగావున** - కరుణాగుణంబున్ = దయకు; ఆటపట్టు = నిలయమైనవాడు; కావునన్ = కనుక; **గండకంబునొండొక్క** - గండకంబున్ = పెద్దచేపను; ఒండొక్క = ఒకానొక; **చిఱుతమడుఁగున నునిచెనదియునా** - చిఱుత = చిన్న; మడుగునన్ = సరస్సునందు; ఉనిచెన్ = ఉంచెను; అదియునున్ = అది; ఆ = ఆ; **సరోవరజలంబునకునగ్గలంబై** - సరోవర = సరస్సుయొక్క; జలంబున్ = నీళ్ళ; కున్ = కి; అగ్గలంబు = పెద్దది; ఐ = అయ్యి; **తనకు** - తన = తన; కున్ = కు; **సంచరింపనదిగొంచెంబని** - సంచరింపన్ = మెలగుటకు; అది = అది; కొంచంబు = చిన్నది; అని = అని; **పలికినంబుడమిఱేడు** - పలికినన్ = అనగా; పుడమిఱేడు = రాజు; **మంచివాఁడగుటంజేసి** - మంచివాడు =

మంచివాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; యా - ఆ = ఆ; కంచరంబునుదంచిత - కంచరంబున్ = జలచరమును; ఉదంచిత = ఎక్కువ; జలాస్పదంబైన - జల = నీరు; ఆస్పదంబు = ఉండెడిది; ఐన = అయిన; ప్రాదంబునందునిడియెనదియునా - ప్రాదంబున్ = పెద్దచెరువు; అందున్ = లో; ఇడియెన్ = ఉంచెను; అదియున్ = అది; ఆ = ఆ; సలిలాశయంబునకునునధికంబై - సలిలలాశయంబున్ = జలాశయమున; కును = కుకూడ; అధికంబు = పెద్దది; ఐ = అయ్యి; పెరుఁగనిమ్ము - పెరుగన్ = పెరిగిపోగా; ఇమ్ము = చోటు; చాలదని - చాలదు = సరిపోలేదు; అని = అని; చెప్పికొనినపుణ్యుండొప్పెడి - చెప్పికొనిన = చెప్పగా; ఆ = ఆ; పుణ్యుండు = పుణ్యాత్ముడు; ఒప్పెడి = చక్కటి; నడవడిందప్పనివాఁడైన - నడవడిన్ = ప్రవర్తన; తప్పని = వదలని; వాడు = వాడు; ఐన = అయినట్టి; కతంబుననమ్మహామీనంబును - కతంబునన్ = కారణముచేత; ఆ = ఆ; మహా = గొప్ప; మీనంబును = చేపను; మహార్ణవంబున - మహార్ణవంబునన్ = మహాసముద్రమునందు {మహార్ణవము - మహా (గొప్ప) అర్ణవము (ఉదకమునకు స్థానము, సముద్రము), మహాసముద్రము}; విడిచెనదియును - విడిచెన్ = వదలెను; అదియునున్ = దానితో; మకరాకరంబునంబడి - మకరాకరంబునన్ = సముద్రములో {సకరాకరము - మకరముల (మొసళ్ళ)కి ఆకరము (నివాసము), సముద్రము}; పడి = పడి; రాజునకిట్లను - రాజున్ = రాజున; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అను = అనెను; పెనుమొసళ్ళు - పెను = పెద్ద; మొసళ్ళు = మొసళ్ళు; ముసరికొని - ముసురుకొని = చట్టుముట్టి; కసిమసంగి - కసిమెసంగి = చెలరేగి; మ్రింగెడినింతకాలంబు - మ్రింగెడిన్ = మింగేస్తాయి; ఇంతకాలంబు = ఇన్నాళ్ళు; నడపి = నడిపించి, కాపాడి; కడపట = చివరకు; దిగవిడువకు - దిగవిడువకున్ = వదలిపెట్టకు; వెడలఁదిగువుమని - వెడలన్ = బయటకు; తిగువుము = పడవేయుము; అని = అని; యెలింగింపదెలిసి - ఎలింగింపన్ = మొరపెట్టుకొనగా; తెలిసి = అర్థముచేసికొని; కడపట - కడపటన్ = చివరకు; యన్నీటితిరుగుడు - ఆ = ఆ; నీటితిరుగుడు = జలచరములలో; ప్రోడకుంబుడమిఱేఁడిట్లనియె - ప్రోడ = వివేకి; కున్ = తో; పుడమిఱేడు = రాజు; ఇట్లు = ఇలా; అనియె = అనెను.

8-702-సీ.| ఒకదినంబున - ఒక = ఒక్క; దినంబునన్ = రోజులోనే; శతయోజనమాత్రము - శత = నూరు; యోజన = యోజనముల; మాత్రము = మేర; విస్తరించెదు = పెరుగెదవు; నీవు = నీవు; వినము = వినలేదు; చూడమిటువంటి - చూడము = చూడలేదు; ఇటువంటి = ఇలాంటి; ఝషములనెన్నఁడునెఱుఁగము - ఝషములన్ = చేపలను; ఎన్నడున్ = ఎప్పుడుకూడ; మీనజాతులకిట్టి - మీనజాతుల్ = చేపలజాతుల; కున్ = కు; ఇట్టి = ఇంతటి; మేనుగలదె - మేను = దేహము; కలదె = ఉంటుందా, ఉండదు; యేమిటికెవ్వఁడవీ - ఏమిటి = దేని; కిన్ = కోసము; ఎవ్వడవు = ఎవరవు; ఈ = ఈ; లీలఁద్రిప్పెదు - లీలన్ = విధముగ; త్రిప్పెడున్ = తిప్పలుపెడుతుంటివి; కరుణనాపన్నులఁగావ - కరుణన్ = దయతో; ఆపన్నులన్ = దీనులను; కావన్ = కాపాడుటకు; వేఁడి - వేడి = కోరి; యంభశ్చరంబైన - అంభశ్చరంబు = జలచరము; ఐన = అయిన; హరివి = నారాయణుడవు; నేనెఱిఁగితినవ్యయ - నేన్ = నేను; ఎఱిగితిన్ = తెలిసికొంటిని; అవ్యయ = నాశములేనివాడ; నారాయణాభిధాన - నారాయణ = నారాయణుడు; అభిదాన = అనెడిపేరు కలవాడ.

8-702.1-తే.| జననసంస్థితిసంహారచతురచిత్త = నారాయణ {జననసంస్థితిసంహారచతురచిత్త - జనన (సృష్టి) సంస్థితి (స్థితి) సంహార (లయ) చతుర (నైపుణ్యము కల) చిత్త (చిత్తముకలవాడ), విష్ణువు}; దీనులకు - దీనుల్ = ఆపన్నుల; కున్ = కు; భక్తులకు - భక్తుల్ = భక్తుల; కున్ = కు; మాకు - మా = మా; కున్ = కు; దిక్కు = శరణము; నీవ = నీవే; నీదు = నీ యొక్క; లీలావతారముల్ = క్రీడావతారములు; నిఖిలభూత - నిఖిల = సర్వ; భూత = జీవుల; భూతిహేతువుల్ - భూతి = మేలు; హేతువుల్ = కలిగించెడివి; మ్రొక్కెదఁబురుషవర్య - మ్రొక్కెదన్ = నమస్కరించెదను; పురుషవర్య = పురుషోత్తమ.

8-703-క.| ఇతరులముఁగాము - ఇతరులము = పరాయివారము; కాము = కాము; చిత్సంగతులము - చిత్ = సద్బుద్ధి; సంగతులము = కలవారము; మా = మా; పాలి - పాలిన్ = ఎడల, అండగా; నీవుఁగలిగితి - నీవున్ = నీవు; కలిగితి = ఉన్నావు; భక్తస్థితుఁడవగు - భక్త = భక్తుల యెడ ; స్థితుడవు = అనుకూలుడవు; అగు = అయిన; నిన్నునెప్పుడు - నిన్నున్ = నిన్ను; ఎప్పుడున్ = ఎప్పుడు; నతి = స్తోత్రము; చేసినవానికేల - చేసిన = చెసెడి; వాని = వాడి; కిన్ = కి; ఏలన్ = ఎలా; నాశముఁగలుగన్ - నాశము = చేటు; కలుగున్ = కలుగుతుంది.

8-704-క.| శ్రీలలనాకుచవేదికఁగేళీపరతంత్ర - శ్రీలలనా = లక్ష్మీదేవియొక్క; కుచ = స్తనములనెడి; వేదికన్ = వేదికలపైన; కేళీ = క్రీడించుటయందు; పరతంత్ర = మునుగెడి; బుద్ధిఁగ్రీడించు - బుద్ధిన్ = ఉద్దేశ్యముతో; క్రీడించు = విహరించెడి; సుఖాలోలుఁడవుదామసాకృతినేలా - సుఖ = సౌఖ్యములందు; ఆలోలుడవు = ఆనందస్వరూపుడవు; తామస = జ్ఞానరహితమైన; ఆకృతిన్ = రూపముకలదానిని; ఏలా = ఎందుకు; మత్స్యంబవైతివెఱిఁగింపు - మత్స్యంబవు = చేపవు; ఐతివి = అయినావు; ఎఱిఁగింపు = తెలుపుము; హరీ = నారాయణా.

8-705-వ.| అని = అని; పలుకు = అనెడి; సత్యవ్రతమహారాజునకునయ్యుగంబు - సత్యవ్రత = సత్యవ్రతుడు యనెడి; మహారాజున్ = మహారాజున; కున్ = కు; ఆ = ఆ; యుగంబు = యుగ; కడపటఁబ్రళయ - కడపటన్ = అంతమునందు; ప్రళయ = ప్రళయమువచ్చెడి; వేళ - వేళన్ = సమయమునందు; సముద్రంబుననేకాంతజనప్రీతుండయి - సముద్రంబున్ = సముద్రమునందు; ఏకాంతన్ = ఒంటరిగా; చనన్ = గడపవలెనని; ప్రీతుండను = కోరెడివాడను; ఐ = అయ్యి; విహరింపనిచ్చెంచి - విహరింపన్ = సంచరించుటను; ఇచ్చెంచి = కోరి; మీనరూపధరుండైన - మీన = చేప; రూప = స్వరూపము; ధరుండు = ధరించినవాడు; ఐన = అయిన; హరి = విష్ణువు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

8-706-సీ.| ఇటమీఁదనీ - ఇటమీద = ఇకపైన; రాత్రికేఁడవదినమునఁబద్మగర్భునకొక్క - రాత్రి = రాత్రి; కిన్ = గడచినతరువాతి; దినమున = రోజు; పద్మగర్భున్ = బ్రహ్మదేవున; కున్ = కు; ఒక్క = ఒక; పగలునిండు - పగలు = దినభాగము; నిండున్ = పూర్తగును; భూర్భువాదికజగంబులు = ముల్లోకములు; మూఁడు - మూడున్ = మూడు; విలయాబ్ధిలోన - విలయ = ప్రళయము యనెడి; అబ్ధిన్ = సముద్రము; లోనన్ = అందు; మునుంగునాలోనఁబెద్దనావ - మునుంగును = మునిగిపోవును; ఆలోనన్ = అప్పుడు; పెద్ద = పెద్దదైన; నావ = నావ; చేరఁగ - చేరగ = దగ్గరగా; వచ్చు -

వచ్చున్ = వచ్చును; నా = నా యొక్క; పంపుపెంపున - పంపుపెంపునన్ = ఆజ్ఞానుసారమున; దానిపైనోషధితతులు - దాని = దాని; పైన్ = మీద; ఓషధి = మొక్కల {ఓషధి - ఫలించగనేనశించు వృక్షజాతులు}; తతులున్ = సమూహములు; బీజ = విత్తనముల; రాసులునిడి - రాసులున్ = సమూహములు; ఇడి = ఉంచి; పయోరాశిలో - పయోరాశిన్ = సముద్రము {పయోరాశి - పయస్ (నీటి) రాశి , కడలి}; లోన్ = అందు; విహరింపఁగలవు - విహరింపగలవు = సంచరింపుము; సప్తర్షులుఁగలసి - సప్తర్షులున్ = సప్తఋషుల; కలసి = తోకూడ; తిరుఁగ - తిరుగన్ = చరించుచుండగా.

8-706.1-ఆ.| ప్రోలఁగానరాక - ప్రోలన్ = ఎదురుగా ఉన్నదికూడ; కానరాక = కనబడకుండనంతగా; ముంచు = ముంచుకొచ్చిన; పెంజీఁకటి - పెంజీకటి = పెద్దచీకటి, కటికచీకటి; మిడుకుచుండు - మిడుకుచున్ = ఆవరించి; ఉండున్ = ఉండును; మునులమేని - మునుల = ఋషుల; మేని = దేహ; వెలుఁగుఁదొలకుచుండు - వెలుగున్ = కాంతి; తొలకుచున్ = మిణుకుమిణుకుమనుచు; ఉండున్ = ఉండును; జలధిదోధూయమానమై - జలధిన్ = సముద్రమునందు {జలధి - జలమునకునిధి, కడలి}; దోధూయమానము = ఊగుతూతూగుతూఉన్నది; ఐ = అయ్యి; నావదేలుచుండు - నావ = పెద్దపడవ; తేలుచున్ = తేలుతూ; ఉండున్ = ఉండును; నరవరేణ్య = రాజా {నరవరేణ్యుడు - నరులలోవరేణ్యుడు, రాజు}.

8-707-వ.| మఱియునన్నావ - మఱియున్ = మరి; ఆ = ఆ; నావన్ = నావను; మున్నీటికరళ్ళకు - మున్నీటన్ = సముద్రపు; కరళ్ళ = తీక్షణమైన అలల; కున్ = కి; లోనుఁగాకుండనిరుఁగెలంకుల - లోనుకాకుండ = దెబ్బతినకుండగా; ఇరు = రెండు (2); కెలంకులన్ = పక్కలను; వెనుక = వెనుకపక్క; ముందటనేమఱకుండఁబెన్నెఱుఁలగు - ముందటన్ = ముందుపక్క; ఏమఱకన్ = ఏమరుపాటులేకుండ; పెన్ = పెద్దగా; నెఱులు = వ్యాపించినవి; అగు = అయిన; నా = నా యొక్క; గఱులన్ = రెక్కలతో; జడియుచుఁబొడువ - జడియుచున్ = భయపెడుతు; పొడువన్ = పొడుచుటకు; వచ్చినబలుగ్రాహంబులనొడియుచు - వచ్చిన = వచ్చెడి; పలు = అనేకమైన; గ్రాహంబులన్ = జలచరములను; ఒడియుచున్ = తరిమేస్తూ; సంచరించెద - సంచరించెదన్ = తిరిగెదను; ఒక్క = ఒక; పెనుఁబాము - పెను = పెద్ద; పాము = సర్పము; చేరువ - చేరువన్ = దగ్గరలో; నా = నా; యనుమతింబొడచూపెడు - అనుమతిన్ = అంగీకారముతో; పొడచూపెడున్ = కనబడును; దానంజేసి - దానన్ = దాని; చేసి = తో; సుడిగాడ్పులకతంబున - సుడిగాడ్పుల = సుడిగాలుల; కతంబునన్ = వలన; నావ = నావ; వడిందిరుగంబడకుండ - వడిన్ = గఱుక్కున; తిరుగబడకుండన్ = తిరగబడిపోకుండ; నాకొమ్ము - నా = నా యొక్క ; కొమ్ము = కొమ్ము; తుదిం - తుదిన్ = చివర; పదిలముచేసి - పదిలమున్ = జాగ్రత్తగాకట్టబడిదిగా; చేసి = చేసి; నీకునుఁదపసులకునునలజడి - నీ = నీ; కున్ = కు; తపసుల్ = ఋషుల; కున్ = కు; అలజడి = ఆపదలు; చెందకుండ = కలుగకుండగ; మున్నీటనిప్పాటందమ్మిచూలిరేయి - మున్నీటన్ = సముద్రమునందు; ఈ = ఈ; పాటన్ = విధముగ; తమ్మిచూలిరేయి = ప్రళయపురాత్రి {తమ్మిచూలిరేయి - తమ్మిచూలి (పద్మమున పుట్టినవాడైన బ్రహ్మ)కి రేయి (రాత్రి) , ప్రళయపురాత్రి}; వేగునంతకు - వేగున్ = వెళ్లే; అంతకున్ = అంతవరకు; మెలంగెదనది - మెలంగెదన్ = గడిపెదను; అది = అదే; కారణంబుగా - కారణంబు = కారణము; కాన్ =

వలన; **జలచరరూపంబుఁగయికొంటి** - జలచర = చేప; రూపంబునన్ = స్వరూపమును; కయికొంటిన్ = స్వీకరించితిని; **మఱియునొక** - మఱియున్ = ఇంతేకాకుండగ; ఒక = ఇంకొక; **ప్రయోజనంబుఁగలదు** - ప్రయోజనంబున్ = ప్రయోజనము; కలదు = ఉన్నది; నా = నా యొక్క ; **మహిమ** - మహిమన్ = మహిమ; **పరబ్రహ్మంబని** - పరబ్రహ్మంబు = పరబ్రహ్మస్వరూపము; అని = అని; తెలియుము = తెలిసికొనుము; **నిన్ననుగ్రహించితినని** - నిన్నున్ = నిన్ను; అనుగ్రహించితిని = అనుగ్రహించితిని; అని = అని; సత్యవ్రతుండు = సత్యవ్రతుడు; **చూడ** - చూడన్ = చూచుచుండగా; హరి = విష్ణుమూర్తి; **తిరోహితుండయ్యె** - తిరోహితుండు = అదృశ్యమైనవాడు; అయ్యెన్ = అయ్యెను; **అయ్యవసరంబున** - అయ్యవసరబునన్ = అప్పుడు.

8-708-ఆ.| మత్స్యరూపి = చేపస్వరూపము కలవాడు ; **యైన** - ఐన = అయిన; **మాధవునుడుగులుఁదలఁచికొనుచు** - మాధవున్ = విష్ణుని; నుడుగులు = మాటలు; తలచికొనుచున్ = తలచుకొంటూ; రాచతపసి = రాజర్షి; **యొక్క** - ఒక్క = ఒక; **దర్భశయ్యఁదూర్పుఁదలగడగాఁబండి** - దర్భశయ్యన్ = దర్భలశయ్యపైన; తూర్పున్ = తూర్పువైపునకు; తలగడ = దిండు; కాన్ = ఉండునట్లు; పండి = పడుకొని; కాచి = వేచి, ఎదురుచూచుచు; **యుండె** - ఉండెన్ = ఉండెను; **నాఁటి** - నాటి = అప్పటి; **కాలమునకు** - కాలమున్ = సమయము; కున్ = కోసము.

8-709-వ.| **అంతఁగల్పాంతంబు** - అంతన్ = అంతట; కల్పాంతము = ప్రళయము; డాసిన = దగ్గరపడగా.

8-710-క.| ఉల్లసిత = మెరుపులతోకూడిన; మేఘ = మేఘములు; పంక్తులు = సమూహములు; జల్లించి = జల్లుజల్లులుగా; **మహోగ్రవృష్టి** - మహా = మిక్కిలి; ఉగ్ర = భీకరమైన; వృష్టిన్ = వర్షము; జడిగొని = ఎడతెగకుండ; కురియన్ = కురియగా; వెల్లివిరిసి = పొంగిపోయి; జలరాసులు = సముద్రములు; చెల్లెలికట్టలను = చెలియలికట్టలను; **దాఁటి** - దాటి = దాటిపోయి; **సీమల** - సీమలన్ = అన్నిప్రదేశములను; ముంచెన్ = ముంచివేసెను.

8-711-వ.| తదనంతరంబ = ఆతరువాత.

8-712-తే.| మున్ను = ఇంతకుముందు; పోయిన = గడచిపోయినట్టి; **కల్పాంతమున** - కల్ప = కల్పము; అంతమునన్ = చివర; నరేంద్ర = రాజా; **బ్రహ్మమనఁగ** - బ్రహ్మము = బ్రహ్మప్రళయము; అనగన్ = అనబడెడి; నైమిత్తికప్రళయ = నైమిత్తికప్రళయపు; **వేళ** - వేళన్ = సమయమునందు; **నింగిపై** - నింగి = ఆకాశము; పైన్ = మీదకు; **నిట్టతొలఁకు** - నిట్టన్ = నిక్కెడి, ఎగసెడి; తొలకు = అలలుకలిగిన; **మున్నీటిలోనఁగూలె** - మున్నీటి = సముద్రము; లోనన్ = లో; కూలెన్ = కూలిపోయినవి; **భూతాళి** - భూత = జీవ; అళి = రాశులన్ని; జగముల = లోకముల; **కొలఁదులెడలి** - కొలదులు = సరిహద్దులు; ఎడలి = చెరిగిపోయి.

8-713-వ.| **అంతనమ్మహారాత్రి** - అంతన్ = అప్పుడు; ఆ = ఆ; మహారాత్రి = బ్రహ్మప్రళయపు; **యందు** - అందున్ = సమయమున.

8-714-మ.| **నెఱినెల్లప్పుడు** - నెఱిన్ = పూర్తిగా; ఎల్లప్పుడు = ఎడతెగకుండ; నిల్చి = పూని; **ప్రాణిచయమున్** - ప్రాణి = జీవ; చయమున్ = జాలమును; నిర్మించినిర్మించి = సృష్టిచేసిచేసి; **వీపిఱయన్** - వీపు = వీపు; ఇఱయన్ = నలిగిపోగా; **నీల్గుచునావులించుచునజుండే** - నీల్గుచున్ = ఒళ్ళువిరుచుకొంటు; ఆవులించుచున్ = ఆవలిస్తూ; ఉండెన్ = ఉండెను; అజుండు = బ్రహ్మదేవుడు {అజుడు - జన్మములేనివాడు , బ్రహ్మ}; ఏ = ఎలాంటి; సృష్టియున్ = సృష్టికూడ; మాని = చేయకుండ; **మేనొఱగన్** - మేను = దేహము; ఒఱగన్ = వాలిపోగా; **ఱెప్పలుమూసి** - ఱెప్పలు = కనురెప్పలు; మూసి = మూసికొని; కేల్ = చెయ్యి; **దలగడై** - తలగడ = తలదిండు; ఐ = అయ్యి; **యుండంగ** - ఉండంగన్ = ఉండగా; నిద్రించుచున్ = నిద్రపోతూ; **గుఱుపెట్టందొడఁగెంగలల్** - గుఱు = గురకలు; పెట్టన్ = పెట్టుట; తొడగెన్ = మొదలిడెను; కెంకలల్ = రంగులకలలు; **గనుచు** - కనుచున్ = కంటూ; నిర్ఘోషించుచున్ = గట్టిగాచప్పుడుచేస్తూ; భూవరా = రాజా.

8-715-ఆ.| అలసి = అలసిపోయి; సొలసి = సోలిపోయి; **నిదురనందిన** - నిదురన్ = నిద్రలో; అందిన = పడిన; **పరమేష్ఠి** - పరమేష్టి = బ్రహ్మదేవుని; **ముఖమునందు** - ముఖమున్ = ముఖము; అందున్ = నుండి; **వెడలె** - వెడలెన్ = వెలువడినవి; **మొదలిశ్రుతులునపహరించెనొక** - మొదలిశ్రుతులున్ = వేదములు; అపహరించెన్ = దొంగిలించెను; ఒక = ఒకానొక; **హయగ్రీవుఁడను** - హయగ్రీవుడు = హయగ్రీవుడు; అను = అనెడి; **దైత్యభటుఁడు** - దైత్య = రాక్షస; భటుడున్ = వీరుడు; **దొంగఁదొడరబరుల** - దొంగన్ = దొంగతనము; తొడరన్ = యత్నించుటకు; పరుల = ఇతరులకు; వశమె = సాధ్యమా కాదు.

8-716-క.| **చదువులుఁదన** - చదువులున్ = వేదములు; తన = తన యొక్క; **చేఁబడినంజదువుచుఁబెన్** - చేన్ = చేతిలో; పడినన్ = పడగా; చదువుచున్ = అధ్యయనముచేస్తూ; పెన్ = పూర్తిగా; **బయలనుండ** - బయలన్ = బహిఃప్రదేశమునందు; ఉండన్ = ఉండుటకు; శంకించి = బెదిరి; **వడింజదువులముదుకఁడుగూరుకఁజదువులతస్కరుఁడు** - వడిన్ = శీఘ్రముగా; చదువులముదుకడు = బ్రహ్మదేవుడు {చదువులముదుకడు - చదువుల (వేదజ్ఞానమునందు) ముదుకడు (వృద్ధుడు), బ్రహ్మ}; కూరుకన్ = నిద్రించగా; చదువుల = వేదముల; తస్కరుడు = దొంగతనముచేసినవాడు; **చొచ్చె** - చొచ్చెన్ = దూరెను; **జలనిధికడుపున్** - జలనిధి = సముద్రపు; కడుపునన్ = గర్భములోనికి.

8-717-వ.| ఇట్లు = ఇలా; **వేదంబులు** - వేదంబులున్ = వేదములను; దొంగిలి = దొంగతనముచేసి; **దొంగరక్కసుండు** - దొంగ = దొంగయైన; రక్కసుండు = రాక్షసుండు; **మున్నీట** - మున్నీటన్ = సముద్రమునందు; **మునింగిన** - మునింగినన్ = మునుగగా; వాని = అతనిని; **జయింపవలసియు** - జయింపవలసియున్ = జయించవలసి ఉండి ; **మ్రానుదీఁగెల** - మ్రాను = వృక్షముల; తీగెల = తీవెల; విత్తనంబుల = విత్తనముల; **పొత్తరలు** - పొత్తరంబులు = కట్టలు; **పెన్నీట** - పెన్నీటన్

= సముద్రమునందు; నాని = నానిపోయి; **చెడకుండ** - చెడకుండన్ = చెడిపోకుండ; **మనుపవలసియు నెల్లకార్యంబులకుంగావలి** - మనుపవలసియున్ = కాపాడవలసి ఉండి; ఎల్ల = సమస్తమైన; కార్యంబుల్ = పనులు; కావలి = కాపాడెడివాడు; **యగునా** - అగున్ = అయిన; ఆ = ఆ; **పురుషోత్తముండప్పెనురేయి** - పురుషోత్తముండు = విష్ణుమూర్తి; ఆ = ఆ; పెనురేయి = ప్రళయకాలపురాత్రి; చొరుదల = ప్రవేశము; **యందు** - అందు = లో.

8-718-క.| **కుఱుగఱులు** - కుఱు = కురుచైన, పెద్ద; గఱులున్ = రెక్కలు; **వలుఁదమీసలు** - వలుద = పెద్దపెద్ద; మీసలు = మీసములు; **చిఱుదోకయుఁబసిఁడి** - చిఱు = చిన్న; తోకయున్ = తోక; పసిడి = బంగారు; **యొడలు** - ఒడలు = దేహము; సిరిగల = అందమైన; పొడలున్ = మచ్చలు; నెఱి = నిండైన; **మొగమునొక్క** - మొగమున్ = ముఖము; ఒక్క = ఒక; **కొమ్మును** - కొమ్మునున్ = కొమ్ము; **మిఱుచూపులుఁగలిగి** - మిఱు = మిరిమిట్లుగొలిపెడి; చూపులున్ = చూపులు; కలిగి = కలిగిన; **యొక్క** - ఒక్క = ఒక; **మీనంబయ్యెన్** - మీనంబు = చేప; అయ్యెన్ = రూపుదాల్చెను.

8-719-వ.| ఇట్లు = ఈ విధముగ ; లక్ష = లక్ష ( 1,00,000); **యోజనాయతంబయిన** - యోజన = యోజనముల; ఆయతంబు = పొడవుకలది; అయిన = ఐన; **పాఠీనంబై** - పాఠీనంబు = కొరమీను, చేప; ఐ = రూపుడై; విశ్వంభరుండు = విష్ణుమూర్తి {విశ్వంభరుడు - విశ్వమునుభరించువాడు, విష్ణువు}; **జలధి** - జలధిన్ = సముద్రమునందు {జలధి - జలమునకునిధి, కడలి}; చొచ్చి = ప్రవేశించి.

8-720-సీ.| ఒకమాటు = ఒకసారి; **జలజంతుయూథంబులోఁగూడునొకమాటుదరులకునుఱికి** - జలజంతు = జలచరముల; యూథంబు = సమూహము; లోన్ = అందు; కూడు = కలియును; ఒకమాటు = ఒకసారి; తరుల్ = గట్లపైపునకు; ఉఱికి = దుమికి; **వచ్చునొకమాటు** - వచ్చున్ = వచ్చును; ఒకమాటు = ఒకసారి; **మింటికినుదరి** - మింటి = ఆకాశమున; కిన్ = కు; ఉదరి = ఎగిరి; **యుల్లంఘించునొకమాటు** - ఉల్లంఘించున్ = దూకును; ఒకమాటు = ఒకమారు; **లోపలనొదిఁగి** - లోపలన్ = సముద్రమునందు; ఒదిగి = దాగి; **యుండునొకమాటు** - ఉండున్ = ఉండును; ఒకమాటు = ఒకసారి; **వారాశినొడలు** - వారాశిన్ = సముద్రమున {వారాశి - వార (నీటి) రాశి , కడలి}; ఒడలు = దేహము; **ముంపమిఁజూచునొకమాటు** - ముంపమిన్ = తేలి ఉండునట్లు ; చూచున్ = ప్రయత్నించును; ఒకమాటు = ఒకసారి; **బ్రహ్మాండమొరయఁదలఁచునొకమాటు** - బ్రహ్మాండమున్ = బ్రహ్మాండమును; ఒరయన్ = ఒరుసుకోవలెనని; తలచున్ = ప్రయత్నించును; ఒకమాటు = ఒకసారి; **ఝుషకోటినొడిసి** - ఝుష = చేపల; కోటిన్ = సమూహమును; ఒడిసి = పీల్చి; **యాహారించునొకమాటు** - ఆహారించున్ = మింగివేయును; ఒకమాటు = ఒకసారి; **జలములనుమిసి** - జలములు = నీటిని; ఉమిసి = ఉమ్మి; **పైచు** - పైచున్ = వేయును.

8-720.1-తే.| **గఱులు** - గఱులున్ = రెక్కలను; **సారించు** - సారించున్ = చాచును; **మీసాలుఁగడలుకొలుపుఁబొడలు** - మీసలున్ = మీసాలను; కడలుకొలుపున్ = కదలించును; పొడలున్ = మేనిమచ్చలను; **మెఱయించుఁగన్నులఁ** -

మెఱయించున్ = మెరిపించును; కన్నులన్ = కళ్ళ; **పొలపమార్చునొడలు** - పొలపమార్చు = కాంతులుమార్చును; ఒడలున్ = దేహమును; **జళిపించుఁదళతళలొలయ** - జళిపించున్ = జలధరింపజేయుచు; తళతళలు = తళతళలు; ఒలయన్ = ఒలుకుతుండగ; **మీనవేషి** - మీన = చేప; వేషి = రూపుధరించినవాడు; **పెన్నీట** - పెన్నీటన్ = సముద్రమునందు; **నిగమగవేషి** - నిగమ = వేదములను; గవేషి = వెదకువాడు; **యగుచు** - అగుచున్ = అగుచు.

8-721-వ.| **అంతకు** - అంత = దాని; కున్ = కి; మున్న = ముందు; సత్యవ్రతుండు = సత్యవ్రతుడు; మహార్ణవంబులు = మహాసముద్రములు; **మహీవలయంబు** - మహీవలయంబున్ = భూమండలమును; **ముంచునవసరంబున** - ముంచు = ముంచేసెడి; అవసరంబునన్ = సమయమునందు; **భక్తపరాధీనుండగు** - భక్త = భక్తులకు; పరాధీనుండు = లొంగువాడు; అగు = అయిన; **హరిఁదలంచుచునుండ** - హరిన్ = విష్ణుమూర్తిని; తలంచుచున్ = స్మరించుచు; ఉండన్ = ఉండగా; **నారాయణప్రేరితయై** - నారాయణ = విష్ణునిచే; ప్రేరిత = ప్రేరేపింబడినది; ఐ = అయ్యి; **యొక్క** - ఒక్క = ఒక; నావ = ఓడ; **వచ్చినంగనుంగొని** - వచ్చినన్ = రాగా; కనుంగొని = చూసి.

8-722-మ.| చని = వెళ్ళి; **సత్యవ్రతమేదినీదయితుఁడోజంబూని** - సత్యవ్రత = సత్యవ్రతుడు యనెడి; మేదినీదయితుడు = రాజు {మేదినీదయితుడు - మేదిని (భూమికి) దయితుడు (భర్త), రాజు}; ఓజన్ = ఉత్సాహముతో; పూని = యత్నించి; **మ్రాన్దీఁగె** - మ్రాన్ = చెట్ల; తీగె = తీవల; విత్తనముల్ = బీజములను; పెక్కులు = అనేకము; **నావపైనిడి** - నావ = ఓడ; పైన్ = మీద; ఇడి = పెట్టి; **హరిధ్యానంబుతో** - హరిన్ = విష్ణుమూర్తిమీది; ధ్యానంబు = ధ్యానము; తో = తో; **దానిపై** - దాని = దాని; పైన్ = మీదకి; ముని = ఋషుల; **సంఘంబులుఁదానునెక్కి** - సంఘంబులున్ = సమూహములు; తానున్ = అతను; ఎక్కి = ఎక్కి; **వెఱతో** - వెఱ = వెఱపు; తోన్ = తోటి; **మున్నీటిపైఁదేలుచుంగనియెన్** - మున్నీటి = సముద్రము; పైన్ = పైన; తేలుచున్ = తేలుతూ; కనియెన్ = కనుగొనెను; **ముందట** - ముందటన్ = ఎదురుగా; **భక్తలోకహృదలంకర్మీణమున్** - భక్త = భక్తులు; లోక = అందరిని; హృత్ = ఆకర్షించెడి; అలంకర్మీణమున్ = పనియందుసేర్పరియైనవానిని; మీనమున్ = మీనావతారమును.

8-723-వ.| కని = దర్శించి; జలచరేంద్రుని = మీనావతారుని; **కొమ్ముననొక్క** - కొమ్మునన్ = కొమ్మునకు; ఒక్క = ఒక; **పెనుఁబాపత్రాటన** - పెను = పెద్ద; పాప = పాము యనెడి; త్రాటను = తాడుతో; **నావఁగట్టి** - నావన్ = ఓడను; కట్టి = కట్టేసి; సంతసించి = సంతోషించి; **డెందంబు** - డెందంబున్ = గుండెలుమీద; నివురుకొని = మెల్లగారాసుకొని; **తపస్వులుందానునా** - తపస్వులున్ = ఋషులు; తానున్ = అతను; ఆ = ఆ; రాచపెద్ద = మహారాజ, మిక్కిలిగొప్ప; **మీనాకారుండగు** - మీనాకారుండు = మీనరూపుడు; అగు = అయిన; **వేల్పుఱేనినిట్లని** - వేల్పుఱేనిన్ = మహాదేవుని; ఇట్లు = ఈ విధముగ; అని = అనుచు; **పొగడందొడంగె** - పొగడన్ = స్తుతించ; తొడగెన్ = సాగెను.

8-724-మ.| **తమలోఁబుట్టునవిద్యగప్పికొనుడుందన్మూల** - తమ = వారి; లోన్ = అందు; పుట్టున్ = పుట్టెడి; అవిద్యన్ = అజ్ఞానము; కప్పికొనుడున్ = ఆవరించుకొనును; తత్ = దాని; మూలన్ = వలన; సంసార = భవబంధములందు; **విభ్రములై** - విభ్రములు = మిక్కిలిభ్రమలోపడినవారు; ఐ = అయ్యి; **కొందఱుదేలుచుంగలఁగుచున్** - కొందఱు = కొంతమంది; తేలుచున్ = కొట్టుకుపోతూ; కలగుచున్ = కలతచెందుతూ; **బల్వెంటలన్** - పలు = అనేక; వెంటలన్ = విధములుగా; దైవ = అదృష్టము; **యోగమునందే** - యోగమున్ = కలసివచ్చుట; అందున్ = పొందును; ఏ = ఏ; **పరమేశుఁగొల్చి** - పరమేశున్ = భగవంతుని; కొల్చి = సేవించి; **ఘనులై** - ఘనులు = గొప్పవారు; ఐ = అయ్యి; **కైవల్యసంప్రాప్తులై** - కైవల్య = మోక్షము; సంప్రాప్తులై = చక్కగాపొందినవారు; ఐ = అయ్యి; **ప్రమదంబందుదురట్టి** - ప్రమదంబున్ = అనందమును; అందుదురు = అందుకొనెదరు; అట్టి = అటువంటి; నీవు = నీవు; **కరుణంబాలింపు మమ్మీశ్వరా** - కరుణన్ = దయతో; పాలింపుము = కాపాడుము; మమ్మున్ = మమ్ములను; ఈశ్వరా = భగవంతుడా.

8-725-ఉ.| **కన్నులుగల్గువాఁడు** - కన్నులున్ = కళ్ళు; కల్గు = ఉన్న; వాడు = వాడు; మఱి = అసలు; **కాననివారికిఁద్రోవఁజూపఁగాఁజన్న** - కానని = కనబడని; వారి = వారల; కిన్ = కు; త్రోవన్ = దారి; చూపగాన్ = చూపుటకు; చన్న = వెళ్ళెడి; **తెఱంగు** - తెఱంగున్ = విధముగ; **మూఢునకు** - మూఢున్ = మూర్ఖుని; కున్ = కి; **సన్మతిఁదాగురుఁడౌట** - సత్ = మంచి; మతిన్ = మనసుతో; తాన్ = అతను; గురుడు = గొప్పవాడు; ఔటన్ = అగుటచేత; **సూర్యుఁడే** - సూర్యుడే = సూర్యుడే; **కన్నులుగాఁగ** - కన్నులున్ = కళ్ళు; కాగన్ = అయ్యుండ; **భూతములఁగాంచుచునుండు** - భూతములన్ = జీవులను; కాచుచున్ = కాపాడుతు; ఉండున్ = ఉండును; రమేశ = విష్ణుదేవా {రమేశుడు - రమ (లక్ష్మీదేవి) ఈశుడు (పతి), విష్ణువు}; **మాకునుద్యన్నయమూర్తివై** - మా = మా; కున్ = కు; ఉద్యన్నయమూర్తివి = ఉద్ధరించెడివాడవు; ఐ = అయ్యి; **గురువవై** - గురువవున్ = మార్గదర్శకుడవు; ఐ = అయ్యి; **యల** - అల = అలానే; **సద్గతిజూడఁజూపవే** - సత్ = మంచి; గతిన్ = దారిని; చూపవే = చూపుము.

8-726-క.| **ఇంగలముతోడి** - ఇంగలము = అగ్ని; తోడి = తోటి; **సంగతి** - సంగతిన్ = చేరికవలన; బంగారము = బంగారము; **వన్నెగలుగు** - వన్నె = మెరుగును; కలుగు = పొందెడి; **భంగినిద్వత్సేవాంగీకృతుల** - భంగిని = విధముగ; ఉద్వత్ = నిన్ను; సేవా = పూజించెడి; అంగీకృతుల = భక్తుల; **యఘంబులు** - అఘంబులున్ = పాపములు; **భంగంబులఁబొందు** - భంగంబులన్ = నాశనమగుటను; పొందున్ = పొందును; ముక్తి = మోక్షము; **ప్రాపించు** - ప్రాపించున్ = లభించును; హరీ = విష్ణుమూర్తీ.

8-727-క.| హృదయేశ = నారాయణ {హృదయేశుడు - హృదయ (ఆత్మలకు) ఈశ (ప్రభువు) , విష్ణువు}; నీ = నీ యొక్క; **ప్రసన్నత** - ప్రసన్నతన్ = అనుగ్రహముయొక్క; పదివేలవపాలి = పదివేలోవంతు 1/10000; **లేశభాగము** - లేశ = చిన్న; భాగము = భాగము; **కతనంద్రిదశేంద్రత్వముగలదఁట** - కతనన్ = వలన; త్రిదశేంద్రత్వమున్ = దేవేంద్రపదవి; కలదు =

కలుగును; అట = అట; తుది - తుదిన్ = చివరకు; నిను - నినున్ = నిన్ను; మెప్పింపనేది - మెప్పింపన్ = మెప్పించినచో; ఏది = ఎట్టిభాగ్యము; దొరకదు = లభించకుండును; శ్రీశా = విష్ణుమూర్తీ {శ్రీశ - శ్రీ (లక్ష్మి) ఈశ (పతి), విష్ణువు}.

8-728-క.| పెఱవాఁడు - పెఱవాడు = పనికిమాలినవాడు; గురుడటంచునుగొఱగాని - గురుడు = గొప్పవాడు; అంచున్ = అనుకొనుచు; కొఱగాని = పనికిరాని; పదంబు - పదంబున్ = దారిని; చూపఁగుజనుండగు - చూపన్ = చూపించగా; కుజనుండు = చెడిపోయినవాడు; అగున్ = అయిపోవును; నీ = నీ యొక్క; సెఱ = మంచి; త్రోవ - త్రోవన్ = దారిలో; నడవ - నడవన్ = వెళ్ళుట; నేర్చిననఱమఱ - నేర్చిన = తెలిసినచో; అఱమఱ = భేదము; లేనట్టి - లేని = లేనిది; అట్టి = అటువంటి; పదమునందు - పదమున్ = ముక్తిని; అందున్ = చెందును; దయాబ్ధీ - దయాబ్ధీ = నారాయణా {దయాబ్ధి - దయకు సముద్రమైనవాడు, విష్ణువు}.

8-729-మ.| చెలివై - చెలివి = స్నేహితుడవు; ఐ = అయ్యి; చుట్టమవై - చుట్టమవు = బంధువవు; ఐ = అయ్యి; మనస్థితుఁడవై - మనస్థితుడవు = మనసునందుమెదలెడివాడవు; ఐ = అయ్యి; చిన్మూర్తివై - చిన్మూర్తివి = జ్ఞానస్వరూపివి; ఐ = అయ్యి; యాత్మవై - ఆత్మవు = ఆత్మవు; ఐ = అయ్యి; వలనై - వలను = అండవు; ఐ = అయ్యి; కోర్కులపంటవై - కోర్కులన్ = కోరికలను; పంటవు = పండించెడివాడవు; ఐ = అయ్యి; విభుఁడవై - విభుడవు = ప్రభువవు; ఐ = అయ్యి; వర్తిల్లు = ప్రవర్తిల్లెడి; నిన్నొల్లకే - నిన్నున్ = నిన్ను; ఒల్లకన్ = అంగీకరించకుండగ; ఏ = ఏవో; పలువెంటంబడి - పలువెంటన్ = పెక్కింటిపైపేరాశతో; లోకమక్కట - లోకము = లోకులు; అక్కట = అయ్యో; వృథాబద్ధాశమైపోయెడిన్ - వృథా = అనవసరముగ; బద్ధాశము = లోభములకులొంగినవారు; ఐపోయెడిన్ = ఐపోయెదరు; నిలువన్ = నిలబెట్టుకొనుటను; నేర్చునే = దక్కించుకొనగలడా, లేడు; హేమరాశిఁగనియున్ - హేమ = బంగారపు; రాశిన్ = ముద్దను; కనియున్ = లభించినను; నిర్భాగ్యుఁడంభశ్శయా - నిర్భాగ్యుడు = అదృష్టహీనుడు; అంభశ్శయా = మత్స్యావతారా {అంభశ్శయుడు - అంభస్ (నీట) శయుడు (వసించు వాడు), మత్స్యావతారుడు, విష్ణువు}.

8-730-ఆ.| నీరరాశిలోన - నీరరాశి = సముద్రము; లోనన్ = అందు; నిజకర్మబద్ధమై - నిజ = తన; కర్మ = కర్మములకు; బద్ధము = లోబడినవాడు; ఐ = అయ్యి; యుచితనిద్రఁబొంది - ఉచితనిద్రన్ = నిద్రలోబడుట; పొంది = పొంది; యున్నలోకమేమహాత్మచేతనెప్పటి - ఉన్న = ఉన్నట్టి; లోకము = జగత్తును; ఏ = ఏ; మహాత్మున్ = మహాత్ముని; చేతన్ = వలన; ఎప్పటి = ఎప్పుడును; మేల్కాంచునట్టి - మేల్కాంచున్ = మేల్కొనునో; అట్టి = అటువంటి; నీవు = నీవు; గురుఁడవగుట - గురుడవు = గురువవు; అగుటన్ = అగుట; మాకు - మా = మా; కున్ = కు.

8-731-క.| ఆలింపుము = వినుము; విన్నపమిదె - విన్నపము = మనవి; ఇది = ఇదిగో; వేలుపుగమిఱేని - వేలుపు = దేవతల; గమి = సమూహమునకు; ఱేని = ప్రభువవు; నిన్ను - నిన్నున్ = నిన్ను; వేఁడికొనియెదన్ - వేడికొనియెదన్ = వేడుకొనెదను; నాలోని - నా = నా; లోని = అందలి; చిక్కు - చిక్కున్ = సంకటములను; మానిచి = పోగొట్టి;

నీలోనికిఁగొంచుఁబొమ్ము - నీ = నీ; లోని = లోపలి; కిన్ = కి; కొంచుబొమ్ము = తీసుకొనిపో; నిఖిలాధీశ - నిఖిలాధీశ = నారాయణా {నిఖిలాధీశుడు - నిఖిల (సమస్తమునకు) అధీశ (పై అధికరి), విష్ణువు}.

8-732-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; సత్యవ్రతుండు = సత్యవ్రతుడు; పలికిన = పలుకగా; సంతసించి = సంతోషించి; మత్స్యరూపంబున - మత్స్యరూపంబునన్ = మత్స్యావతారముతో; మహాసముద్రంబున - మహాసముద్రంబునన్ = మహాసముద్రమునందు; విహరించు = క్రీడించెడి; హరి = విష్ణుమూర్తి; పురాణపురుషుండగుటంజేసి - పురాణపురుషుండు = ఆదివిష్ణుడు; అగుటన్ = అగుట; చేసి = వలన; సాంఖ్యయోగక్రియాసహిత - సాంఖ్యయోగ = సాంఖ్యయోగము; క్రియా = ఆచరణతో; సహిత = కూడినది; యగు - అగు = అయిన; పురాణసంహితనుపదేశించెనమ్మహారాజు - పురాణసంహితన్ = పురాతనవేదభాగమును; ఉపదేశించెన్ = ఉపదేశించెను; ఆ = ఆ; మహారాజు = మహారాజు; ముని = మునులతో; సమేతుండై - సమేతుండు = కూడి ఉన్నవాడు; ఐ = అయ్యి; భగవన్నిగదితంబై - భగవత్ = భగవంతునిచే; నిగదితంబు = చెప్పబడినది; ఐ = అయ్యి; సనాతనంబగు - సనాతనంబు = అతిపురాతనము; అగు = అయిన; బ్రహ్మస్వరూపంబు - బ్రహ్మస్వరూపంబున్ = బ్రహ్మజ్ఞానమును; విని = విని; కృతార్థుండయ్యెనతండిమ్మహాకల్పంబున - కృతార్థుండు = ధన్యుడు; అయ్యెన్ = అయ్యెను; అతండు = అతడు; ఈ = ఈ; మహాకల్పంబునన్ = మహాకల్పమునందు; వివస్వతుండనంబరఁగిన - వివస్వతుండు = వివస్వతుడు; అనంబరగిన్ = అనెడిపేరుకలవాడైన; సూర్యునకు - సూర్యున్ = సూర్యున; కున్ = కు; శ్రాద్ధదేవుండన - శ్రాద్ధదేవుండు = శ్రాద్ధదేవుడు; అనన్ = అనబడువాడై; జన్మించి = పుట్టి; శ్రీహరికృపావశంబుననేడవ - శ్రీహరి = విష్ణుమూర్తి; కృపా = దయ; వశంబునన్ = వలన; ఏడవ = ఏడవ (7); మనువయ్యె - మనువు = మనువు; అయ్యెన్ = అయ్యెను; అంతనవ్విధంబునబెనురేయి - అంతన్ = అంతట; ఆ = ఆ; విధంబునన్ = విధముగ; పెనురేయి = ప్రళయకాలము; నిండునంతకు - నిండున్ = పూర్తి అగు; అంతకున్ = అంతవరకు; సంచరించి = విహరించి; జలచరాకారుండగు - జలచరాకారుండు = మత్స్యావతారుడు; అగు = అయిన; నారాయణుండు = విష్ణువు; తన్నిశాంత - తత్ = ఆ; నిశాంత = కల్పంతెల్లవారురుఝాము {నిశాంతము - నిశ (రాత్రి, ప్రళయము) అంతము (చివర) , కల్పము ఉదయించబోవుసమయము }; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

8-733-మ.| ఉఱకంభోనిధి - ఉఱక = ఊరికే; అంభోనిధిన్ = సముద్రమున; రోసి = వెదకి, రోషపడి; వేదముల = వేదముల; కుయ్యిన్ = మొరను; దైన్యముంజూచి - దైన్యమున్ = దీనత్వమును; చూచి = చూసి; వేఁగఱులల్లార్చి - వేన్ = వేగముగా; గఱులు = రెక్కలు; అల్లార్చి = కొట్టుకొని; ముఖంబుసాఁచిబలువీఁకందోఁక - ముఖంబున్ = నోరు; సాచి = తెరిచి; పలువీకన్ = ఉత్సాహముతో; తోకన్ = తోకను; సారించి = జాడించి; మేన్మెఱయన్ - మేన్ = దేహము; మెఱయన్ = మెరిచెడివిధముగ; దౌడలుదీటి - దౌడలున్ = దౌడలను; దీటి = చక్కజేసికొని; మీసలదరన్ - మీసలన్ = మీసములు; అదరన్ = అదురుతుండగా; మీనాకృతిన్ = మత్స్యరూపమున; విష్ణుఁడక్కుఱిటిందాఁకి - విష్ణుడు = నారాయణుడు; ఆ = ఆ;

కఱటిన్ = వంచకుని; తాకి = ఎదుర్కొని; వధించె - వధించెన్ = సంహరించెను; ముష్టిదళితగ్రావున్ - ముష్టి = పిడికిలి; దళిత = దెబ్బతో; గ్రావున్ = కక్కినవానిని; హయగ్రీవునిన్ = హయగ్రీవుని.

8-734-వ.| అంతంబ్రళయావసాన - అంతన్ = అప్పుడు; ప్రళయ = ప్రళయము; అవసాను = ముగిసిన; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

8-735-సీ.| ఎప్పుడు = ఎప్పుడు; వేగునంచెదురుచూచునుండు - వేగున్ = తెల్లవారును; అంచున్ = అని; ఎదురుచూచున్ = ఎదురుచూచు; ఉండు = ఉన్నట్టి; మునుల - మునులు = ఋషులు; డెందంబులన్ = మనసులు; ముదమునొందఁదెలివితోఁబ్రక్క - ముదమున్ = సంతోషము; ఒందన్ = పొందగా; తెలివి = మెలకువరావడం; తోన్ = తోటి; ప్రక్క = పక్కనే; నిద్రించు = పడుకొన్న; భారతి = సరస్వతీదేవి; లేచి = లేచి; యోరపయ్యెదఁజక్కనొత్తికొనఁగ - ఓరన్ = ఓరగా, కొంచముచాటుగా; పయ్యెదన్ = పమిటను; చక్కనొత్తికొనగ = సరిదిద్దుకోగా; మలినమై - మలినము = మట్టిగొట్టుకుపోయినది; ఐ = అయ్యి; పెనురేయి = ప్రళయపురాత్రి; మ్రక్కిన = మాసిపోయిన; తేజంబుఁదొంటి - తేజంబున్ = తేజస్సును; తొంటి = ఇంతకుపూర్వము; చందంబునఁదొంగలింపఁబ్రాణుల - చందంబునన్ = వలెనె; తొంగలింపన్ = ప్రకాశించుతుండ; ప్రాణులన్ = జీవుల యొక్క ; సంచితభాగధేయంబులుఁగన్నుల - సంచిత = సంపాదించుకొన్న; భాగధేయంబులున్ = భాగ్యములు, కర్మఫలాలు; కన్నుల = కళ్ల; కొలకులఁగానఁబడఁగనవయవంబులుఁగదలించి - కొలకులన్ = కొనలందు; కానబడగ = కనిపించగా; అవయవంబులున్ = అవయవములను; కదలించి = కదుపుకొని.

8-735.1-తే.| యావులించి - ఆవులించి = ఆవులించి; నిదురఁదెప్పఱి - నిదురన్ = నిద్రనుండి; తెప్పఱి = తెప్పరిల్లి; మేల్కాంచి = మేల్కొని; నీల్గి = నీలిగి; మలఁగి - మలగి = కదలి; యొడలు - ఒడలు = వొళ్ళు; విఱుచుచుఁగనుఁగవలుసుముకొనుచు - విఱుచుచున్ = విరుకొనుచు; కను = కళ్ళు; గవన్ = రెంటిని; ఉసుముకొనుచు = నులుముకొనుచు; ధాతగూర్చుండె - ధాత = బ్రహ్మదేవుడు {ధాత - సమస్తమునుధరించువాడు , బ్రహ్మ}; కూర్చుండెన్ = కూర్చుండెను; సృష్టిసంధాత - సృష్టి = సృష్టిని; సంధాత = చేయువాడు; యగుచు - అగుచున్ = అగుచు.

8-736-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

8-737-ఆ.| వాసవారిఁజంపి - వాసవారిన్ = రాక్షసుని {వాసవారి - వాసవుని (ఇంద్రుని) అరి (శత్రువు) , రాక్షసుడు}; చంపి = సంహరించి; వానిచేఁబడియున్న - వాని = అతని; చేబడి = అపహరింపబడి; ఉన్న = ఉన్నట్టి; వేదకోటి - వేద = వేదముల; కోటిన్ = సమూహములు; చిక్కువిచ్చి - చిక్కున్ = చెర; విచ్చి = విడిపించి; తెచ్చి = తీసుకొచ్చి; నిదుర - నిదురన్ = నిద్ర; మానియున్న - మాని = లేచి; ఉన్న = ఉన్నట్టి; నీరజాసనునకునిచ్చెఁగరుణతోడనీశ్వరుండు - నీరజాసనున్ = బ్రహ్మదేవుని; కున్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; కరుణ = దయ; తోడన్ = తో; ఈశ్వరుండు = విష్ణుమూర్తి;

8-738-క.| **జలరుహనాభునికొఱకై** - జలరుహనాభుని = బ్రహ్మదేవుని; కొఱకై = కోసము; జలతర్పణమాచరించి = అర్ఘ్యముసమర్పించి; **సత్యవ్రతుఁడా** - సత్యవ్రతుడు = సత్యవ్రతుడు; ఆ = ఆ; **జలధిబ్రతికి** - జలధిన్ = సముద్రమునుండి; బ్రతికి = బయటపడి; **మనువయ్యెను** - మనువు = మనువు; అయ్యెను = అయ్యెను; **జలజాక్షునిఁగొలువకెందు** - జలజాక్షునిమ్ = విష్ణుని; కొలువక = సేవించకపోతే; ఎందున్ = ఎక్కడైనా; **సంపదఁగలదే** - సంపద = ఐశ్వర్యము; కలదే = ప్రాప్తించునా ప్రాప్తించదు.

8-739-ఆ.| **జనవిభుండుదపసి** - జనవిభుండున్ = రాజు {జనవిభుడు - జనుల ప్రభువు , రాజు}; తపసి = ఋషి; **సత్యవ్రతుండును** - సత్యవ్రతుండునున్ = సత్యవ్రతుడు; మత్స్యరూపి = మత్స్యావతారుడు; **యైన** - ఐన = అయిన; మాధవుండు = విష్ణువు {మాధవుడు - మాధవి (లక్ష్మీదేవి) భర్త , హరి}; **సంచరించినట్టి** - సంచరించిన = మెలగిన; **సదమలాఖ్యానంబు** - సత్ = మంచి; అమల = స్వచ్ఛమైన; ఆఖ్యానంబున్ = కథను; **వినిన** - వినినన్ = విన్న; **వాఁడు** - వాడు = అతడు; బంధవిరహితుండు = భవబంధవిముక్తైనవాడు.

8-740-క.| హరి = విష్ణుమూర్తి; **జలచరావతారముఁబరువడి** - జలచరావతారమున్ = మత్స్యావతారమును; పరువడిన్ = క్రమముగ; **ప్రతిదినముఁజదువఁబరమపదంబున్** - ప్రతిదినమున్ = ప్రతిరోజు; చదువన్ = చదువుతుంటే; పరమ పదంబున్ = ముక్తిని; **నరుఁడొందు** - నరుడున్ = మనిషి; ఒందున్ = పొందును; వాని = అతని; **కోర్కులు** - కోర్కులున్ = కోరికలు; ధరణీశ్వర = రాజ; **సిద్ధిఁబొందుఁదథ్యము** - సిద్ధిబొందు = సిద్ధించును; తథ్యము = తప్పదు; సుమ్మీ = సుమా.

8-741-మ.| **ప్రళయాంభోనిధిలోన** - ప్రళయ = ప్రళయకాలమున; అంభోనిధి = సముద్రము; లోనన్ = అందు; మేన్మఱచి = మైమరచి; నిద్రంజెందు = నిద్రపోయెడి; వాణీశు = బ్రహ్మదేవుని; **మోముల** - మోములన్ = ముఖములనుండి; **వేదంబులుఁగొన్న** - వేదంబులున్ = వేదములను; కొన్న = సంగ్రహించిన; దైత్యుని = రాక్షసుని; మృతింబొందించి = సంహరించి; **సత్యవ్రతుండలరన్** - సత్యవ్రతుండు = సత్యవ్రతుడు; అలరన్ = సంతోషించునట్లు; **బ్రహ్మము** - బ్రహ్మమున్ = పరబ్రహ్మ; **మాటలందెలిపి** - మాటలన్ = జ్ఞానమును; తెలిపి = తెలియజేసి; **సర్వాధారుఁడై** - సర్వ = సమస్తమునకు; ఆధారుడు = ఆధారమైనవాడు; ఐ = అయ్యి; **మీనమై** - మీనము = మత్స్యావతారుడు; ఐ = అయ్యి; **జలధింగ్రుంకుచుఁదేలుచున్** - జలధిన్ = సముద్రమున; క్రుంకుచున్ = మునుగుతూ; తేలుచున్ = తేలుతూ; **మెలఁగు** - మెలగు = తిరిగెడి; **రాజన్మూర్తికిన్** - రాజన్మూర్తి = మహారూపి, విష్ణుమూర్తి; కిన్ = కి; మ్రొక్కె దన్ = నమస్కరించెదను.

8-742-వ.| అని = అని; చెప్పి = పలికి.

8-743-క.| రాజేంద్ర = మహారాజా; దైతేయదానవరాజమహాగహనదహన = శ్రీరామా {దైతేయదానవరాజమహాగహనదహన}; రాజస్తుత్య = శ్రీరామా {రాజస్తుత్యుడు - రాజులచేత స్తుతింపబడువాడు , శ్రీరాముడు}; రాజావతంసమానిత = శ్రీరామా

{రాజావతంసమానితుడు - రాజులందరిలోను తలమానికమైనవాడు, శ్రీరాముడు}; రాజధరార్చిత = శ్రీరామా {రాజధరార్చితుడు - రాజధరుని (చంద్రధరుడైన శివుని)చే అర్చితుడు, శ్రీరాముడు}; గుణాఢ్య = శ్రీరామా {గుణాఢ్యుడు - సుగుణసంపన్నుడు , శ్రీరాముడు}; రాఘువరామ = శ్రీరామా {రాఘువరాముడు - రఘువంశలలాముఢి శ్రీరాముడు}.

8-744-మా.| దివిజరిపువిదారీ = శ్రీరామా {దివిజరిపువిదారుడు - దివిజరిపు (రాక్షసు)లను విదారుడు (సంహరించినవాడు), శ్రీరాముడు}; దేవలోకోపకారీ = శ్రీరామా {దేవలోకోపకారుడు - దేవలోక (దేవతందరికి) ఉపకారుడు (ఉపకారము చేయువాడు), శ్రీరాముడు}; భువనభరనివారీ = శ్రీరామా {భువనభరనివారుడు - భూభారమును నివారించెడివాడు , శ్రీరాముడు}; పుణ్యరక్షానుసారీ = శ్రీరామా {పుణ్యరక్షానుసారుడు - పుణ్యాత్ములను కాపాడెడివాడు , శ్రీరాముడు}; ప్రవిమలశుభమూర్తీ = శ్రీరామా {ప్రవిమలశుభమూర్తి - మిక్కలి నిర్మలమైన శుభకరమైన రూపము కలవాడు, శ్రీరాముడు}; బంధుపోషప్రవర్తీ = శ్రీరామా {బంధుపోషప్రవర్తి - ఆత్మీయులను పోషించెడి వాడు , శ్రీరాముడు}; ధవళబహుళకీర్తీ = శ్రీరామా {ధవళబహుళకీర్తి - స్వచ్ఛమైన గొప్ప కీర్తి కలవాడు , శ్రీరాముడు}; ధర్మనిత్యానువర్తీ = శ్రీరామా {ధర్మనిత్యానువర్తి - దర్మమును ఎల్లప్పుడు ఆచరించు వాడు, శ్రీరాముడు}.

8-745-గ.| ఇది = ఇది; **శ్రీపరమేశ్వర** - శ్రీ = శుభకరుడైన; పరమేశ్వర = పరమశివుని; **కరుణాకలిత** - కరుణా = దయవలన; కలిత = జన్మించిన; **కవితావిచిత్ర** - కవితా = కవిత్వముచెప్పుటలో; విచిత్ర = అద్భుతమైనవాడు; కేసనమంత్రి = కేసనమంత్రియొక్క; పుత్ర = కుమారుడు; **సహజపాండిత్య** - సహజ = సహజసిద్ధముగా; పాండిత్య = పాండిత్యముకలవాడు; **పోతనామాత్య** - పోతన = పోతన యనెడి; అమాత్య = ప్రెగ్గడచేత; **ప్రణీతంబయిన** - ప్రణీతంబు = సంస్కరింపబడినది; అయిన = ఐన; **శ్రీమహాభాగవతపురాణంబను** - శ్రీ = శుకరమైన; మహాభాగవతంబు = మహాభాగవతము; అను = అనెడి; **మహాప్రబంధంబునందు** - మహా = గొప్ప; ప్రబంధంబున్ = గ్రంథము; అందున్ = లోని; స్వాయంభువ = స్వాయంభువుడు; **స్వారోచిషోత్తమ** - స్వారోచిష = స్వారోచిషుడు; ఉత్తమ = ఉత్తముడు; తామస = తామసుడు యనెడి ; మనువుల = మనువులయొక్క; **చరిత్రంబునుగరిమకరంబుల** - చరిత్రంబును = కథలు; కరి = గజేంద్రుడు; మకరంబుల = మొసలి; యుద్ధంబును = పోరు; గజేంద్రరక్షణంబును = గజేంద్రమోక్షము; **రైవతచాక్షుష** - రైవత = రైవతుడు; చాక్షుస = చాక్షుసుడు యనెడి ; మనువుల = మనువులయొక్క; వర్తనంబును = కథలు; సముద్రమథనంబును = సముద్రమథించుట; కూర్మావతారంబును = కూర్మావతారము ఎత్తుట ; గరళ = కాలకూటవిషమును; భక్షణంబును = భక్షించుట; **అమృతాదిసంభవంబును** - అమృత = అమృతము; ఆది = మున్నగనవి; సంభవంబును = పుట్టుట; **దేవాసురకలహంబును** - దేవ = దేవతల; అసుర = రాక్షసుల; కలహంబును = యుద్ధము; హరి = విష్ణువు; **కపటటకామినీరూపంబుననసురుల** - కపటకామినీ = జగన్మోహినీ; రూపంబునన్ = అవతారముతో; అసురులన్ = రాక్షసులను; వంచించి = మోసగించి; **దేవతలకమృతంబు** - దేవతల్ = దేవతల; కున్ = కు; అమృతంబున్ = అమృతమును; **పోయుటయు** - పోయుటయున్ = తాగించుట; **రాక్షసవధంబును** - రాక్షస =

రాక్షసులను; వధంబునున్ = వధించుట; **హరిహరసల్లాపంబును** - హరి = విష్ణుమూర్తి; హర = పరమశివుల; సల్లాపంబునున్ = ప్రణయము; **హరికపటకామినీ** - హరి = విష్ణుని; కపట = మాయా; కామినీ = మోహిని; **రూపవిభ్రమణంబును** - రూప = రూపముతో; విభ్రమణంబును = మిక్కలిభ్రమింపజేయుట; **వైవశ్వతసూర్యసావర్ణి** - వైవశ్వత = వైవశ్వతుడు; సూర్యసావర్ణి = సూర్యసావర్ణి; దక్షసావర్ణి = దక్షసావర్ణి; బ్రహ్మాసావర్ణి = బ్రహ్మాసావర్ణి; భద్రసావర్ణి = భద్రసావర్ణి; **దేవసావర్ణీంద్రసావర్ణి** - దేవసావర్ణి = దేవసావర్ణి; ఇంద్రసావర్ణి = ఇంద్రసావర్ణి యనెడి ; మనువుల = మనువులయొక్క; వృత్తాంతంబులును = వివరములు; **బలియుద్ధయాత్రయును** - బలి = బలిచక్రవర్తియొక్క; యుద్ధయాత్రయును = దండయాత్ర; స్వర్గవర్ణనంబును = స్వర్గముయొక్కవర్ణన; **దేవపలాయనంబును** - దేవ = దేవతలు; పలాయనంబును = పారిపోవుట; **వామనావతారంబును** - వామన = వామనుని; అవతారంబును = అవతరించుట; **శుక్రబలి** - శుక్ర = శుక్రుని; బలి = బలిచక్రవర్తుల; **సంవాదంబునుఁద్రివిక్రమ** - సంవాదంబునున్ = సంభాషణము; త్రివిక్రమ = త్రివిక్రమరూప; విస్ఫురణంబును = విస్తరిల్లుట; రాక్షసుల = రాక్షసుల; **సుతలగమనంబును** - సుతల = సుతలమునకు; గమనంబును = ప్రయాణము; **సత్యవ్రతోపాఖ్యానంబును** - సత్యవ్రత = సత్యవ్రతుని; ఉపాఖ్యానంబును = కథ; **మీనావతారంబునునను** - మీనావతారంబునున్ = మత్స్యావతారముకథ; అను = అనెడి; **కథలుఁగల** - కథలు = కథలు; కల = కలిగిన; **యష్టమ** - అష్టమ = ఎనిమిదవ; స్కంధము = స్కంధము.

# పోతన తెలుగు భాగవతము

# నవమ స్కంధము

# టీక – టిప్పణులు

9-1-క.। శ్రీరాజిత = రామా {శ్రీరాజితుడు - శ్రీ (లక్ష్మీదేవి)చేత రాజితుడు (ప్రకాశించెడివాడు), రాముడు}; మునిపూజిత = రామా {మునిపూజితుడు - మునులచే పూజింపబడువాడు , రాముడు}; వారిధిగర్వాతిరేకవారణబాణా = రామా {వారిధిగర్వాతిరేకవారణబాణుడు - వారిధి (సముద్రుని) గర్వాతిరేక(గర్వాతిశయమును) వారణ (వారించిన) బాణుడు (బాణముగలవాడు), రాముడు}; సూరిత్రాణ = రామా {సూరిత్రాణుడు - సూరి (పండితులను) త్రాణుడు (కాపాడెడివాడు), రాముడు}; మహోజ్జ్వలసారయశస్సాంద్ర = రామా {మహోజ్జ్వలసారయశస్సాంద్రుడు - మహా (గొప్ప) ఉజ్జ్వల (ప్రకాశవంతమైన) సార (చేవగలిగిన) యశస్ (కీర్తి) సాంద్రుడు (దట్టముగాగలవాడు), రాముడు}; రామచంద్రనరేంద్రా = రామా {రామచంద్రనరేంద్రుడు - రాముడనెడి చంద్రునివంటివాడైన నరేంద్రుడు (రాజు) రాముడు}.

9-2-వ.। మహనీయగుణగరిష్ఠులగునమ్మునిశ్రేష్ఠులకు - మహనీయ = గొప్ప; గుణ = సుగుణములుతో; గరిష్ఠులు = శ్రేష్ఠులు; అగు = అయిన; ఆ = ఆ; ముని = మునులలో; శ్రేష్ఠులు = ఉత్తములు; కున్ = కు; నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండైన - నిఖిల = సమస్తమైన; పురాణ = పురాణములను; వ్యాఖ్యాన = వివరముగా చెప్పెడి; వైఖరీ = విధానము; సమేతుండు = కలిగినవాడు; ఐన = అయిన; సూతుండిట్లనియెనట్లు - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; అట్లు = ఆ విధముగ; ప్రాయోపవిష్టుండయిన - ప్రాయోపవిష్టుండు = ప్రాయోపవేశదీక్షగలవాడు {ప్రాయోపవేశము - ఆహారాదులను విడచి మరణమునకై వేచియుండుట }; అయిన = ఐనట్టి; పరీక్షిన్నరేంద్రుండు - పరీక్షిత్ = పరీక్షిత్తు యనెడి; నరేంద్రుండు = రాజు {నరేంద్రుడు - నరులకు ప్రభువు , రాజు}; శుకయోగీంద్రుంగనుంగొని - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రున్ = గొప్పవానిని; కనుంగొని = చూసి.

9-3-సీ.। మనువులనడవళ్ళు - మనువుల = చతుర్దశమనువుల {చతుర్దశమనువులు - 1స్వాయంభువ 2స్వారోచిష 3ఉత్తమ 4తామస 5రేవత 6చాక్షుస 7వైవస్వత (ప్రస్తుతమనువు) 8సూర్యసావర్ణిక 9దక్షసావర్ణిక 10బ్రహ్మసావర్ణిక 11రుద్రసావర్ణిక 12దర్మసావర్ణిక 13రౌచ్య 14భౌమ్యులు}; నడవళ్ళు = నడవడికలు; మర్యాదలును = యశస్సులు; వింటి = విన్నాను; మన్వంతరంబున = మన్వంతరములలో; మాధవుండుదిరిగిన - మాధవుండు = విష్ణుమూర్తి {మాధవుడు - లక్ష్మీదేవికి భర్త, విష్ణువు}; తిరిగిన = సంచరించిన; జాడలుదెలిసె - జాడలున్ = వివరములు; తెలిసెన్ = తెలిసినవి; సత్యవ్రతుఁడనురాజు -

సత్యవ్రతుఁడు = సత్యవ్రతుడు; అను = అనెడి; రాజు = రాజు; ద్రవిళదేశాధిపుండు - ద్రవిళ = ద్రావిడ; దేశ = రాజ్యమునకు; అధిపుండు = రాజు; పోయిన = గడచిపోయినట్టి; కల్పాంతమున - కల్పాంతమునన్ = కల్పముచివరలో; విష్ణు - విష్ణున్ = విష్ణుమూర్తిని {విష్ణువు - విశ్వమున వ్యాపించి యుండువాడు, హరి}; సేవించి = కొలిచి; విజ్ఞానమునుబొంది - విజ్ఞానమునున్ = తత్త్వమును; పొంది = తెలిసికొని; వెలుఁగుఱేనికతఁడు - వెలుఁగుఱేని = సూర్యునికి; అతఁడు = అతను; వైవస్వతుండై - వైవస్వతుండు = వైవస్వతుడు; ఐ = అనెడి పేరుగలవాడై; పుట్టి = జన్మించి; మనువయ్యెనతనికి నిక్ష్వాకుఁడాదిగాఁగ బదురుగొడుకులుగలరండ్రు - మనువు = మనువు; అయ్యెన్ = అయ్యెను; అతని = వాని; కిన్ = కి; ఇక్ష్వాకుడు = ఇక్ష్వాకుడు; ఆదిగాగ = మున్నగువారు; పదురు = పదిమంది; కొడుకులు = పుత్రులు; కలరు = ఉన్నారు; అండ్రు = అనెదరు;

9-3.1-తే.| పరఁగ - పరగ = ప్రసిద్ధమైన; వారి = వారియొక్క; వంశమేరీతి - వంశము = వంశము; ఏరీతి = ఎలా; వర్తించె = గడచినది; వారిలోనఁజనినవారినిజనువారిఁజనెడువారిఁజెప్పవే - వారి = వారి; లోనన్ = అందు; చనినవారినిన్ = పూర్వులను; చను = ప్రస్తుతపు; వారిన్ = వారిని; చనెడు = పుట్టబోవు; వారిన్ = వారిని; చెప్పవే = చెప్పుము; వ్యాసనందన - వ్యాసనందవ = శుకుడా {వ్యాసనందనుడు - వ్యాసుని కొడుకు, శుకుడు}; చిత్తగించి = దయచేసి.

9-4-క.| చెవులార = మనస్ఫూర్తిగా; నేఁడు = ఇవాళ; వినియెద = వింటాను; రవివంశమునందుఁగలుగు - రవివంశమున్ = సూర్యవంశము; అందున్ = లో; కలుగు = ఉండెడి; రాజులకీర్తుల్ - రాజుల = రాజులయొక్క; కీర్తుల్ = యశస్సులను; వివరింపు = వివరముగాతెలుపుము; వరుసతోడను - వరుస = క్రమ; తోడను = బద్దముగా; భువిఁబుణ్యులకీర్తి - భువిన్ = లోకమునందు; పుణ్యుల = పుణ్యాత్ముల; కీర్తిన్ = గొప్పచరితములు; వినినఁబుణ్యముగాదే - వినినన్ = విన్నచో; పుణ్యము = పుణ్యము; కాదే = కలుగునుకదా.

9-5-వ.| అనినంబరాశరమునిమనుమండిట్లనియె - అనినన్ = అనగా; పరాశరమునిమనుమండు = శుకుడు {పరాశరమునిమనుమడు - పరాశరుని పుత్రుడు వ్యాసుడు అతని పుత్రుడు శుకుడు }; ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను.

9-6-ఆ.| వినుము = వినుము; మనువుకులము - మనువు = మనువుయొక్క; కులము = వంశవృత్తాంతము; వేయినూఱేండ్లనుబరఁగ - వేయినూఱు = నూరువేల; ఏండ్లను = సంవత్సరములైనను; పరగ = నడపినను; విస్తరించి = వివరించి; పలుకరాదు = చెప్పుటసాధ్యముకాదు; నాకుఁదోచినంత - నాకున్ = నాకు; తోచిన = తట్టిన; అంత = వరకు; నరనాథ = రాజా {నరనాథుడు - నరులకు ప్రభువు , రాజు}; వేగంబ = శీఘ్రముగ; యెఱుకపడఁగఁబ్రీతినేర్పరింతు - ఎఱుకపడగన్ = తెలియునట్లు; ప్రీతిన్ = ప్రేమతో; ఏర్పరింతు = తెలిపెదను.

9-7-క.| ఎక్కువదక్కువపొడవులకెక్కటిమొదలయిన - ఎక్కువతక్కువ = పెద్ద చిన్న ; పొడవుల = ప్రాణులకు; ఎక్కటి = కేవలుడు, అద్వితీయుడ; మొదలు = మూలమైనవాడు; అయిన = ఐన; పురుషుఁడింతయుఁజెడదానొక్కఁడుఁ

గల్పాంతంబుననక్కజమై - పురుషుడు = అంతరాత్మ; ఇంతయున్ = ఈ సృష్టి సమస్తమున్; చెడన్ = లయమైనను; తాన్ = తను; ఒక్కడు = ఒక్కడే ఏకాంతముగ; కల్పాంతంబునన్ = ప్రళయకాలమునందును; అక్కజము = అదికుడు; ఐ = అయ్యి; నిల్చె - నిల్చెన్ = మిగిలియుండెను; విశ్వమతఁడై - విశ్వమున్ = సృష్టిసమస్తము; అతడు = తాను; ఐ = అయ్యి; యుంటన్ - ఉంటన్ = ఉండుటచేతను.

9-8-సీ.| భూమీశ = రాజా {భూమీశుడు - భూమికి ఈశుడు (ప్రభువు) , రాజు}; యమ్మహాపురుషుని - ఆ = ఆ; మహాపురుషుని = గొప్పవాని; నాభి = బొడ్డు; మధ్యమున = మధ్యలో; బంగారుఁగెందమ్మి - బంగారు = బంగారపు; కెందమ్మి = ఎర్రటిపద్మము; మొలచెనాదమ్మిపూవులోనటమీఁదఁదనయంత - మొలచెన్ = పుట్టెను; ఆ = ఆయొక్క; తమ్మిపూవు = పద్మము; లోనన్ = అందు; అటమీద = ఆపైన; తనయంత = తనంతటతనే, స్వయంభువుగా; నాలుగుమోములనలువ = చతుర్ముఖబ్రహ్మ {నాలుగుమోములనలువ - నాలుగు వ, చతుర్ముఖ బ్రహ్మ}; పుట్టెనా - పుట్టెన్ = జన్మించెను; ఆ = ఆయొక్క; బ్రహ్మమనముననట - బ్రహ్మ = బ్రహ్మదేవుని; మనమున్ = మనసునందు; అట = అక్కడ; మరీచి = మరీచి; జనించెఁగశ్యపుండతనికిఁగలిగెనంతనా - జనించెన్ = పుట్టెను; కశ్యపుండు = కశ్యపుడు; అతని = వాని; కిన్ = కి; కలిగెన్ = పుట్టను; అంతన్ = అంతట; ఆ = ఆ; కశ్యపునికి - కశ్యపున్ = కశ్యపుడి; కిన్ = కి; దక్షాత్మజ - దక్ష = దక్షునియొక్క; ఆత్మజ = కుమార్తె {ఆత్మజ - తనకు పుట్టినది, కూతురు}; యదితికిఁ - అదితి = అదితి; కిన్ = కి; గొమరుఁడై - కొమరుడు = పుత్రుడు; ఐ = అయ్యి; చీఁకటిగొంగ - చీకటిగొంగ = సూర్యుడు {చీకటిగొంగ - చీకటికి గొంగ (శత్రువు), సూర్యుడు}; వొడమె = పుట్టెను.

9-8.1-తే.| జలజబంధుని = సూర్యుని, వివస్వంతుని {జలజబంధుడు - జలజము (పద్మము)నకు బంధుడు , సూర్యుడు}; పెండ్లాము = భార్య; సంజ్ఞ = సంధ్యాదేవి; యందు - అందు = అందు; శ్రాద్ధదేవుండు - శ్రాద్ధదేవుండు = వైవత్సుడు యనెడి; మనువు = మనువు; సంజాతుఁడయ్యె - సంజాతుండు = పుట్టినవాడు; అయ్యెన్ = అయ్యెను; మనువునకు - మనువున్ = ఆ మనువున ; కున్ = కు; శ్రద్ధ = శ్రద్ధ; యనియెడి - అనియెడి = అనెడి; మగువ = భార్య; యందుఁబదురుగొడుకులుగలిగిరి - అందున్ = అందు; పదురు = పదిమంది; కొడుకులు = పుత్రులు; కలిగిరి = పుట్టిరి; భద్రయశులు - భద్ర = పవిత్రమైన; యశులు = కీర్తిగలవారు.

9-9-వ.| వారలిక్ష్వాకుండును - వారలున్ = వారు; ఇక్ష్వాకుండును = ఇక్ష్వాకుడు; నృగుండును = నృగుడు; శర్యాతియు - శర్యాతియున్ = శర్యాతి; దిష్టుండును = దిష్టుడు; ధృష్టుండునుగరూశకుండును - ధృష్టుండును = ధృష్టుడు; కరూశకుండును = కరూశకుడును; నరిష్యంతుడునుబృషద్ధ్రుండును - నరిష్యంతుడును = నరిష్యంతుడు; పృషద్ధ్రుండు = పృషద్ధ్రుడు; నభగుండునుగవియునన - నభగుండు = నభగుడు; కవియున్ = కవి; అనన్ = అనుపేరుగలిగి; నెగడిరటమున్ను - నెగడిరి = వర్థిల్లిరి; అటమున్న = అంతకుముందు; మనువుగొడుకులు - మనువు = ఆ మనువు; కొడుకులు = పుత్రులు; లేనివాఁడయి - లేని = కలుగని; వాడు = వాడు; అయి = అయ్యి; మిత్రావరుణులనుద్దేశించి -

మిత్రావరుణులన్ = ఆదిత్యులను {ద్వాదశాదిత్యులు - 1ఇంద్రుడు 2ధాత 3పర్జన్యుడు 4త్వష్ట 5 పూషుడు 6అర్యముడు 7భగుడు 8వివస్వంతుడు 9విష్ణువు 10 అంశుమంతుడు 11వరుణుడు 12మిత్రుడు}; ఉద్దేశించి = గురించి.

9-10-సీ.| మనువు = (వైవత్స) మనువు; బిడ్డలు = పుత్రులు; పుట్ట - పుట్టన్ = కలుగుటకు; మఖమాచరించుచోనతనిభార్యయు - మఖమున్ = యజ్ఞమును; ఆచరించుచోన్ = చేయునప్పుడు; అతని = అతని యొక్క; భార్యయున్ = పెండ్లాము; హోతనాశ్రయించి - హోతన్ = హోతను {హోత - హోమము (అగ్నికర్మను) చేయువాడు }; ఆశ్రయించి = చేరి; కూఁతురు - కూతురు = పుత్రిక; పుట్టనాకుంజేయుమని - పుట్టన్ = కలుగునట్లు; నా = నా; కున్ = కు; చేయుము = చేయవలసినది; అని = అని; పల్కి = అడిగి; వరభక్తితోఁబయోవ్రతము - వర = ఉత్తమమైన; భక్తిన్ = భక్తి; తోన్ = తోటి; పయోవ్రతమున్ = పయోవ్రతమును {పయోవ్రతము - నీరుమాత్రము తీసుకొనెడి ఉపోషము, నిరాహార వ్రతము}; సలిపెనా - సలిపె = చేసెను; ఆ = ఆ; సతి = స్త్రీ; చెప్పినట్లధ్వర్యుఁడును - చెప్పిన = అడిగిన; అట్ల = ఆ విధముగ; అధ్వర్యుడును = అధ్వర్యుడు {అధ్వర్యుడు - యాగమునందు అధ్వర్యము చేయు ఋత్వికుడు , యాజి}; హోతనగుఁగాక - హోతన్ = హోతను; అగుగాక = కానిమ్ము; వేలుపుమనుచుఁబలికె - వేలుపుము = హోమముచేయుము; అనుచున్ = అంటూ; పలికెన్ = చెప్పెను; హవిసందుకొని - హవిస్ = హోమద్రవ్యమును {హవిస్సు - 1హోమము చేయుటకైన ఇగురబెట్టిన అన్నము 2నెయ్యి}; అందుకొని = తీసుకొని; కూఁతురయ్యెడుమని - కూతురు = పుత్రిక; అయ్యెడుము = కలుగుగాక; అని = అని; వషట్కారంబు = వషట్కారములు {వషట్కారము - వేల్చునపుడు హవిస్సు త్యాగము చేయుచు వౌషట్ అని పలుకుట }; చెప్పుచుఁగదిసి - చెప్పుచున్ = పలుకుతు; కదిసి = చేరి; వేల్వ - వేల్వన్ = ఆహుతిచేయగా.

9-10.1-తే.| హోత = హోతయొక్క; పెడచేతనిల - పెడచేతన్ = తప్పుపనివలన; ఇల = ఇల; యనునువిద - అనున్ = అనెడి; ఉవిద = ఇంతి, స్త్రీ; పుట్టె - పుట్టెన్ = కలిగినది; దానిఁబొడగని - దానిన్ = దానిని; పొడగని = చూసి; మనువు = ఆ మనువు; సంతాపమంది - సంతాపము = బాధ; అంది = పడి; కొడుకుమేల్ - కొడుకున్ = పుత్రుడుకలిగిన; మేల్ = మంచిది; గాక - కాక = అలాకాకుండగ; యేటికిఁగూతురకట - ఏటికి = ఎందుచేత; కూతురున్ = పుత్రికకలిగినది; అకట = అయ్యో; చెప్పవే = తెలుపుము; యని - అని = అనుకొని; పోయె - పోయెన్ = వెళ్ళెను; వసిష్ఠుకడకు - వసిష్ఠున్ = వసిష్ఠుని; కడ = వద్ద; కున్ = కు.

9-11-వ.| చని = వెళ్ళి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-12-క.| అయ్యా = తండ్రీ; కొడుకులకొఱకై - కొడుకుల్ = పుత్రుల; కొఱకున్ = కోసము; ఐ = అయ్యి; యియ్యాగము - ఈ = ఈ; యాగమున్ = యజ్ఞమును; నీ = నీయొక్క; యనుజ్ఞనేఁజేయంగానియ్యాఁడుదేల - అనుజ్ఞన్ = అనుమతితో; చేయంగా = ఆయరించగా; ఈ = ఈ; ఆడుది = ఇంతి, స్త్రీ; ఏల = ఎందుచేత; పుట్టెను = కలిగినది; మియ్యంతటివారికొండుమేరయుఁగలదే - మీ = తమ; అంతటి = అంతగొప్ప; వారి = వారల; కిన్ = కును; ఒండు = ఇంకొక; మేర = విధముగజరుగుట; కలదే = ఉన్నదా.

9-13-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ; మీరు = తమరు; బ్రహ్మవాదులరు = బ్రహ్మజ్ఞానులు; మంత్రవాదులరుఃబాపంబులందకుండంజేయించువారిది - మంత్రవాదులరు = మంత్రవేత్తలు; పాపంబులు = పాపములు; అందకుండన్ = అంటుకోకుండ; చేయించువారు = కర్మలుచేయించువారు; ఇది = ఇలాజరిగినది; యేమి - ఏమి = ఎందుచేత; యనవుడు - అనవుడు = అనగా; మా = మా; తాత = ముత్తాత; వసిష్ఠుండు = వసిష్ఠుడు; హోతృవ్యభిచారంబెఱింగి - హోతృ = హోతయొక్క; వ్యభిచారంబు = విధిని యతిక్రమించుట; ఎఱింగి = తెలిసికొని; మనువునకిట్లనియె - మనువున్ = మనువున; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-14-తే.| అధిప = రాజా; సంకల్పవైషమ్యమగుటఃజేసి - సంకల్ప = సంకల్పమంత్రపఠనములో; వైషమ్యము = తేడా; అగుటన్ = జరుగుట; చేసి = వలన; హోతకల్లతనంబుననువిదగలిగెనైనఃగలిగింతు - హోత = హోతయొక్క; కల్లతనంబు = వంచనబుద్ధివలన; ఉవిద = ఇంతి; కలిగెన్ = పుట్టినది; ఐనన్ = అయినను; కలిగింతున్ = చేసెదను; నీకుఃబ్రియాత్మజునిగ - నీ = నీ; కున్ = కు; ఆత్మజునిగ = పుత్రునిగా; నీవు - నీవున్ = నీవు; మెచ్చంగఃజూడు - మెచ్చంగన్ = మెచ్చునట్లు; చూడు = చూడుము; నా = నా; నేర్పుబలిమి - నేర్పు = సామర్థ్యముయొక్క; బలిమి = శక్తిని.

9-15-వ.| అని = అని; పలికి = చెప్పి; భగవంతుండగు - భగవంతుండు = పూజనీయుడైన; అగు = అయిన; వసిష్ఠుండుగీర్తితత్పరుండుగావున - వసిష్ఠుండు = వసిష్టుడు; కీర్తి = కీర్తి; తత్పరుండు = కాంక్షగలవాడు; కావున = కనుక; మనువు = మనువు; కూఁతు - కూతు = పుత్రికకు; మగతనంబుకొఱకునేకచిత్తంబుననాదిపురుషుండగు - మగతనంబు = పురుషత్వము; కొఱకున్ = కోసము; ఏకచిత్తంబున = ఏకాగ్రతతో; ఆదిపురుషుండు = నారాయణుని {ఆదిపురుషుడు - పురాణపురుషుడు, విష్ణువు}; అగు = అయిన; హరింబొగడిననప్పరమేశ్వరుండుమెచ్చి - హరిన్ = నారాయణుని {హరి - భక్తుల హృదయములను ఆకర్షించువాడు , విష్ణువు}; పొగడినన్ = కీర్తించగా; ఆ = ఆ; పరమేశ్వరుండు = నారాయణుడు {పరమేశ్వరుడు - పరమ (అత్యుత్తముడైన) ఈశ్వరుడు , విష్ణువు}; మెచ్చి = సంతోషించి; తపసి = ముని; కోరినవరంబిచ్చెనదినిమిత్తంబుగానిలాకన్యక - కోరిన = అడిగిన; వరంబు = వరములను; ఇచ్చెన్ = ఇచ్చెను; అదినిమిత్తంబుగాన్ = ఆకారణముచేత; ఇల = ఇల యనెడి; కన్యక = ఇంతి; సుద్యుమ్నుండను - సుద్యుమ్నుండు = సుద్యుమ్నుడు; అను = అనెడి; కుమారుండయి - కుమారుండు = పుత్రుడు; అయి = ఐ; రాజ్యంబు = రాజ్యపాలన; చేయుచు = చేస్తూ.

9-16-సీ.| ప్రొద్దుపోకకనాఁడు - ప్రొద్దుపోక = కాలముగడవక; ఒక = ఒక; నాడు = దినమున; పోయి = వెళ్ళి; పేరడవుల - పేరడవులన్ = పెద్ద అడవుల; వెంట = వెంబడి, అమ్మట; వేఁటాడుచు - వేటాడుచున్ = వేటాడుతు; వేడ్కతోడఃగొందఱు - వేడ్క = ఉత్సాహము; తోడన్ = తోటి; కొందఱు = కొంతమంది; మంత్రులుగూడరా - మంత్రులు = మంత్రులు; కూడ = కూడా; రాన్ = వస్తుండగా; సైంధవంబయిన - సైంధవంబు = ఉత్తమజాతిది {సైంధవము - సింధుదేశమునపుట్టినది , ఉత్తమజాతిగుర్రము}; అయిన = ఐన; గుఱ్ఱమునెక్కి - గుఱ్ఱమును = గుర్రమును; ఎక్కి = అధిరోహించి; యందమైనబలువిల్లుగ్రొవ్వాడి - అందమైన = సుందరమైన; పలు = పెద్ద; విల్లు = విల్లును; క్రొవ్వు = మిక్కలి; వాడి =

వాడియైన; బాణంబులునుదాల్చి - బాణంబులును = బాణములను; తాల్చి = ధరించి; పెనుమెకంబుల - పెను = పెద్దపెద్ద; మెకంబుల = మృగముల; వెంట = వెంబడి; బిఱుసుతోడనుత్తరదిశను - బిఱుసు = గట్టిదనము; తోడను = తోటి; ఉత్తర = ఉత్తరపు; దిశను = దిక్కునందు; మహోగ్రుఁడై - మహా = మిక్కిలి; ఉగ్రుడు = భయంకరుడు; ఐ = అయ్యి; చనిచని = చాలాదూరమువెళ్ళి; మేరువుపొంతఁగుమారవనముఁజేరెనందు - మేరువు = మేరుపర్వతము; పొంతన్ = దగ్గరలోని; కుమారవనమున్ = కుమారవనమును; చేరెన్ = ప్రవేశించెను; అందు = దానిలో.

9-16.1-తే.| మహేశుండు = పరమశివుడు {మహేశుడు - మహా ఈశ్వరుడు, శివుడు}; శివయునెపుడు - శివయున్ = పార్వతీదేవి {శివ - శివునిభార్య , పార్వతి}; ఎపుడున్ = ఎల్లప్పుడు; రతి = మన్మథక్రీడ; సలుపుచుందురందుఁజొరంగఁబోవనాఁడుదయ్యెను - సలుపుచున్ = జరుపుకొనుచు; ఉందురు = ఉండెదరు; అందున్ = దానిలో; చొరంగ = ప్రవేశించి; పోవన్ = వెళ్ళగా; ఆడుది = స్త్రీ; అయ్యెన్ = అయిపోయెను; రాజు = రాజు; రాజానుచరులుఁబడఁతులైరి - రాజానుచరులున్ = రాజుతోవెళ్ళినవారు; పడతులు = స్త్రీలు; ఐరి = అయిపోయిరి; తదశ్వంబు - తత్ = అతని యొక్క ; అశ్వంబున్ = గుర్రముకూడ; బడబ = ఆడుగుర్రము; యయ్యె - అయ్యె = అయిపోయెను.

9-17-వ.| ఇట్లు = ఈ విధముగ; మగతనంబు = పురుషత్వము; చెడి = కోల్పోయి; మగువలై - మగువలు = స్త్రీలు; ఐ = అయ్యి; యొండొరుల - ఒండొరులన్ = ఒకరికొకరు; మొగంబులు - మొగంబులున్ = ముఖములను; చూచి = చూసుకొని; మఱుఁగుచుండిరనిన - మఱుగుచుండిరి = ఉడికిపోతుండిరి; అనిన = అనగా; విని = విని; శుకునకు - శుకున్ = శుకుని; కున్ = కి; రాజిట్లనియె - రాజు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-18-ఆ.| రాజుఁతోటివారు - రాజు = రాజు; తోటివారు = కూడనున్నవారు; రమణులైరంటివి - రమణులు = స్త్రీలు {రమణి - రమణీయమైనామె, సుందరి}; ఐరి = అయినారు; అంటివి = అన్నావు; కాంతలగుట - కాంతలు = స్త్రీలు; అగుటన్ = అయిపోవుట; యేమికారణముననిట్టి - ఏమి = ఎట్టి; కారణముననన్ = కారణముచేత; ఇట్టి = ఇటువంటి; దేశమెఱుఁగమెన్నఁడునా - దేశమున్ = ప్రదేశమును; ఎఱుగము = తెలియదు; ఎన్నడున్ = ఎప్పుడుకూడ; ఆ = ఆయొక్క; కథల్ = కథలను; వేడ్కదీర - వేడ్కన్ = కుతూహలము; తీరన్ = తీరునట్లుగ; నాకు - నా = నా; కున్ = కు; విస్తరింపు = వివరించుము.

9-19-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

9-20-ఆ.| మగువతనము = స్త్రీత్వము; మాని = వదలివేసి; మగవాఁడుగావచ్చుఁగాక - మగవాడు = పురుషుడు; కావచ్చున్ = అయిపోవచ్చును; కాక = కాని; పేరుఁబెంపు - పేరుపెంపున్ = పేరుప్రతిష్టలు; గాసిగాఁగ - గాసిగాగ = నశించిపోవునట్లుగ; మగతనంబు = పురుషత్వము; మాని = వదలివేసి; మగువగావచ్చునె - మగువ = స్త్రీ; కావచ్చునే =

అయిపోవచ్చునా; మానవంతుఁడైన - మానవంతుడు = ఆత్మాభిమానంగలవాడు; ఐనన్ = అయిన; మానవునకు - మానవున్ = పురుషున; కున్ = కు.

9-21-వ.| అని = అని; యడిగిననర్జునపౌత్రునకు - అడిగిన = అడిగినట్టి; అర్జునపౌత్రున్ = పరీక్షిన్మహారాజున {అర్జునపౌత్రుడు - అర్జునుని పౌత్రుడు (మనుమడు) , పరీక్షిత్తు}; కున్ = కు; వ్యాసపుత్రుండిట్లనియె - వ్యాసపుత్రుండు = శుకమహర్షి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-22-సీ.| పురవైరికొకనాఁడు - పురవైరి = పరమశివుడు {పురవైరి - త్రిపురముల శత్రువు, శివుడు}; ఒక = ఒక; నాడు = దినమున; వొడచూపు = దర్శించెడి; వేడుకఁ - వేడుకన్ = ఉత్సాహముతో; దద్దయు - దద్దయున్ = మిక్కిలిగ; దిక్కుల - దిక్కులన్ = అన్నిదిక్కులలోని; తమములెల్లఁదమతమ - తమములు = చీకట్లు; ఎల్లన్ = అన్నీ; తమతమ = వారియొక్క; వెలుఁగులుదగిలి - వెలుగులున్ = ప్రకాశమునకు; తగిలి = లొంగి; గొందులు = సందులలోనికి; చొరఁగొందఱు - చొరన్ = దూరిపోగా; కొందఱు = కొంతమంది; మౌనులుగోరి - మౌనులు = మునులు; కోరి = ఆశించి; రాఁగఁబ్రాణేశుతొడలపై - రాగన్ = రాగా; ప్రాణేశు = భర్తయొక్క; తొడల = ఒడి; పైన్ = అందు; భాసిల్లునంబిక - భాసిల్లు = విలసిల్లెడి; అంబిక = పార్వతీదేవి; వారలఁజూచి - వారలన్ = వారిని; చూచి = చూసి; మై - మైన్ = ఒంటిమీద; వలువ = బట్టలు; లేమి - లేమిన్ = లేకపోవుటచేత; సిగ్గు = లజ్జ; పుట్టిన = కలుగగా; లేచి = లేచిపోయి; చీరఁగట్టినఁజూచి - చీర = బట్టలు; కట్టినన్ = కట్టుకొనగా; చూచి = చూసి; దేవియు - దేవియన్ = పార్వతీదేవి; దేవుండు = శివుడు; దీర్ఘలీలనొంటిదమలోనఁగ్రీడించుచున్నవారు - దీర్ఘలీలన్ = పూర్తిగాలీనమై; ఒంటిన్ = ఏకాంతముగ; తమలోనన్ = వారులోవారు; క్రీడించుచున్నవారు = రమించుచున్నారు.

9-22.1-తే.| మనకు - మన = మన; కున్ = కు; సమయంబుగాదని - సమయంబు = తగినసమయము; కాదు = కాదు; అని = అని; మరలి = వెనుతిరిగి; మునులు = ఋషులు; నరుఁడునారాయణుండుననారతంబు - నరుడునారాయణుడు = నరనారాయణులు; అనారతంబు = నిత్యము; మెలఁగు - మెలగు = వసించెడి; చోటికి - చోటు = ప్రదేశమున; కిన్ = కు; నడచిరి = వెళ్ళిరి; మేదినీశ = రాజా {మేదినీశ - మేదిని (భూమికి) ఈశ (ప్రభువు), రాజు}.

9-23-వ.| అదికారణంబుగా - అదికారణంబుగాన్ = అందుచేత; భగవంతుడగు - భగవంతుండు = పరమశివుడు {భగవంతుడు - అష్టైశ్వర్యములుగల పూజ్యుడు, శివుడు}; అగు = అయిన; శివుండుదన - శివుండు = పరమశివుడు; ప్రియురాలి = భార్య; వేడుకలకొఱకునిట్లని - వేడుకలు = వినోదము; కొఱకున్ = కోసము; ఇట్లు = ఇలా; అని = అని; వక్కాణించె - వక్కాణించెను = ప్రకటించెను.

9-24-క.| ఈ = ఈ; నెలవెవ్వఁడుఁజొచ్చిన - నెలవు = ప్రదేశమును; ఎవ్వడు = ఎవరైననుసరే; చొచ్చిన = ప్రవేశించినచో; మానిని = స్త్రీ; యగుననిన - అగును = అయిపోవును; అనిన = అనినట్టి; తొంటిమాటకతమునన్ - తొంటి = పూర్వపు; మాట = వచనము; కతమునన్ = ప్రకారము; మానవుఁడు - మానవుడు = పురుషుడు; మగువపోఁడిమి -

మగువపోడిమి = స్త్రీత్వము; మానక = తప్పకపోంది; పేరడవులందు - పేరడవుల్ = కారడవుల; అందున్ = లో; మఱియుందిరిగెన్ - మఱియున్ = ఇంక; తిరిగెను = వసించెను.

9-25-వ.| ఇట్లు = ఈ విధముగ; చెలికత్తియల = సేవకురాళ్ళ; మొత్తంబులుందానునునా - మొత్తంబులున్ = సమూహములును; తానును = తను; ఆ = ఆ; రాచపూఁబోడి - రాచపూబోడి = రాకుమారి {రాచపూఁబోడి - రాచ (రాజ) పూబోడి (స్త్రీ), రాకుమారి}; వాఁడిచూపులనాఁడుపోఁడిమి - వాడిచూపులన్ = కోరచూపులతో; ఆడుపోడిమ = స్త్రీత్వము; నెఱపుచు = కనబరుస్తూ; దైవయోగంబున - దైవయోగంబునన్ = దైవఘటనవలన; సోమసుతుండును - సోమ = చంద్రుని; సుతుండును = కుమారుడును; భగవంతుడుననగు - భగవంతుడును = పూజ్యనీయుడు; అగు = ఐన; బుధుని = బుధునియొక్క; యాశ్రమంబుజేరి - ఆశ్రమంబున్ = ఆశ్రమమునకు; చేరి = ప్రవేశించి; మెలఁగుచున్న - మెలగుచున్న = విహరించుచున్నట్టి; యెడ - ఎడన్ = సమయమునందు.

9-26-ఆ.| రాజుకొడుకుఁజూచె - రాజు = చంద్రుని {రాజుకొడుకు - రాజు (చంద్రుని) కొడుకు, బుధుడు}; కొడుకు = పుత్రుడు; చూచెన్ = చూసెను; రాజీవదళనేత్ర - రాజీవదళనేత్రన్ = సుందరిని {రాజీవదళనేత్ర - రాజీవము (పద్మములవంటి) నేత్ర (కన్నులుగలామె), అందగత్తె}; రాజవదనఁజూచె - రాజవదన = అందగత్తె {రాజవదన - రాజు (చంద్రునివంటి) వదన (మోముగలామె), సుందరి}; చూచెన్ = చూసెను; రాజుపట్టి - రాజు = చంద్రుని; పట్టిన్ = కుమారుని; దొంగకాముఁడంత - దొంగ = కొంటెవాడైన; కాముడు = మన్మథుడు; అంతన్ = అంతట; దొందడిఁజిగురాకు - దొందడి = సందడిచేసెడి; చిగురాకు = చిగురాకు అనెడి; వాలువెఱికి - వాలున్ = కత్తిని; పెఱికి = బయటకులాగి; యుఱికి - ఉఱికి = ఉరికి; వారి - వారిన్ = వారిని; మొత్తె - మొత్తెన్ = దాడిచేసెను.

9-27-వ.| ఇట్లలరువిల్తుని - ఇట్లు = ఇలా; అలరువిల్తుని = మన్మథుని {అలరువిలుతుడు - అలరు (అరవిందాది పుష్పములు) విలుతుడు (బాణములుగలవాడు) , మన్మథుడు}; నెఱబిరుదు - నెఱబిఱుదున్ = గట్టి శౌర్యముతో; చిగురుటడిదంబు - చిగురు = చిగురాకు అనెడి ; అడిదంబు = బాకు; మొనకునోహటించి - మొన = కొన; కున్ = కి; ఓహటించి = ఓడి; వారలిరువురుంబైపడి - వారలు = వారు; ఇరువురన్ = ఇద్దరు; పైబడి = రతిక్రియల; వేడుకలకుంజొచ్చిన - వేడుకల్ = క్రీడించుటల; కున్ = కు; చొచ్చిన = మొదలిడగా; వారలకుంబురూరవుండను - వారల్ = వారి; కున్ = కు; పురూరవుండు = పురూరవుడు; అను = అనెడి; కుమారుండు = పుత్రుడు; పుట్టెనివ్విధంబున - పుట్టెన్ = పుట్టెను; ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

9-28-ఆ.| మనుసుతుండు - మను = మనువుయొక్క; సుతుండు = పుత్రుడు; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; మగనాలితనమునఁగొడుకుఁగాంచి - మగనాలితనమునన్ = స్త్రీత్వముతోనున్న; కొడుకున్ = కుమారుని; కాంచి = చూసి; విసివి = విసిగిపోయి; కుందికుంది = మిక్కిలికుంగిపోయి; చింతఁబొంది - చింతన్ = బాధ; పొంది = పడి; గురు = గురువు; వసిష్ఠుని = వసిష్ఠుని; భావించెనతని - భావించెన్ = తలచుకొనెను; అతని = అతనియొక్క; తలఁపుతోన - తలపు = భావము; తోనన్ = వెంటనే; యతఁడు - అతడు = అతడు; వచ్చె - వచ్చెన్ = వచ్చెను.

9-29-వ.| వచ్చి = అలావచ్చి; సుద్యుమ్నుండు = సుద్యుమ్నుడు; **మగవాఁడగుకొఱకునమ్మునిపుంగవుండు** - మగవాడు = పురుషుడు; అగు = అగుట; కొఱకున్ = కోసము; ఆ = ఆ; ముని = ఋషులలో; పుంగవుండు = శ్రేష్ఠుడు; **శంకరునారాధింపనీశ్వరుండునుదపసి** - శంకరున్ = పరమశివుని; ఆరాధింపన్ = పూజించగా; ఈశ్వరుండును = పరమశివుడు; తపసి = ఋషియొక్క; **ప్రయాసంబునకు** - ప్రయాసంబున్ = పూనిక; కున్ = కు; సంతసిల్లి = సంతోషించి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-30-మ.| **తనుమున్నాడిన** - తను = తనచేత; మున్ను = పూర్వము; ఆడిన = పలకబడిన; మాటయున్ = మాట; **నిజముగాఁదన్మౌనికింబ్రీతిగా** - నిజముగాన్ = పొల్లుపోకుండగ; తత్ = ఆ; మౌని = ఋషి; కిన్ = కి; ప్రీతి = ఇష్టము; కాన్ = అగునట్లు; మనుజుండున్ = మనువంశస్థుడు; **నెలవోనెలంబురుషుఁడై** - నెల = మాసము; పోన్ = తరువాత; నెలన్ = మాసము; పురుషుడు = మగవాడు; ఐ = అయ్యి; **మాసాంతరంబైనఁగామినియై** - మాస = నెల; అంతరంబు = రెండవది; ఐనన్ = రాగా; కామిని = స్త్రీ; ఐ = అయ్యి; **యీగతి** - ఈ = ఈ; గతిన్ = విధముగా; **వీడుపాటమర** - వీడు = ఇతను; పాటు = సమర్థత; అమర = చెల్లునట్లుగా; **భూమిందాన** - భూమిన్ = రాజ్యమును; తాన = తనే; **రక్షించుఁబొమ్మనినన్** - రక్షించున్ = పరిపాలించును; పొమ్ము = ఇక వెళ్ళు; అనినన్ = అనగా; **వచ్చె** - వచ్చెన్ = తిరిగివచ్చెను; **వసిష్ఠుఁడా** - వసిష్ఠుడు = వసిష్ఠుడు; ఆ = ఆ; **మనుసుతుండారీతి** - మను = మనువుయొక్క; సుతుండు = పుత్రుడు; ఆ = ఆ; రీతిన్ = విధముగా; **రాజ్యస్థుఁడై** - రాజ్యస్థుడు = రాజ్యపాలనచేయువాడు; ఐ = అయ్యి.

9-31-ఆ.| మగువ = స్త్రీ; **యగుచు** - అగుచున్ = అవుతూ; మరల = మళ్ళీ; **మగవాఁడునగుచును** - మగవాడు = పురుషుడు; అగుచును = అగుచూ; **భూతధాత్రి** - భూతధాత్రిన్ = నేలను {భూతధాత్రి - భూత (జీవులను) ధాత్రి (ధరించునది), భూమి}; **యంతనాతఁడేలెఁబ్రజలు** - అంతన్ = సమస్తమును; ఆతడున్ = అతను; ఏలెన్ = పరిపాలించెను; ప్రజలున్ = లోకులు; **సంతసింప** - సంతసింపన్ = సంతోషపడునట్లుగా; **బాహాబలముతోడఁ** - బాహాబలము = భుజబలము; తోడన్ = తోటి; గురుని = గురువుయొక్క; **కరుణఁజేసి** - కరుణన్ = దయ; చేసి = వలన; కువలయేశ = రాజా {కువలయేశ - కువలయము (భూమి)కి ఈశుడు (ప్రభువు) రాజు}.

9-32-వ.| **అతనికినుత్కళుండును** - అతని = అతని; ఉత్కళుండును = ఉత్కళుడు; గయుండును = గయుడు; **విమలుండునునను** - విమలుండును = విమలుడు; అను = అనెడి; కొడుకులు = పుత్రులు; **ముప్వురుగలిగి** - ముప్వురు = ముగ్గురు; కలిగి = జన్మించి; **ధర్మపరులై** - ధర్మపరులు = ధర్మవర్తనులు; ఐ = అయ్యి; **యుత్తరాపథంబునకు** - ఉత్తరా = ఉత్తరపు; పథంబున్ = భూములు; కున్ = కు; **రాజులైరి** - రాజులున్ = ప్రభువులుగా; ఐరి = అయితిరి; సుద్యుమ్నుండు = సుద్యుమ్నుడు; **ముదుసలియయి** - ముదుసలి = ముసలివాడు; అయి = ఐ; **ప్రతిష్ఠానపురంబు** - ప్రతిష్ఠానపురంబు = ప్రతిష్ఠానపురమును; విడిచి = వదలిపెట్టి; **పురూరవునకు** - పురూరవున్ = పురూరవుని; కిన్ = కి; **భూమినిచ్చి** - భూమిని = రాజ్యమును; ఇచ్చి = ఇచ్చివేసి; **వనంబునకుంజనియెనివ్విధంబున** - వనంబున్ = అడవి; కున్ = కి; చనియెన్ = వెళ్ళెను; ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

9-33-సీ.| కొడుకు = కుమారుడు; **సుద్యుమ్నుండు** - సుద్యుమ్నుండు = సుద్యుమ్నుడు; **ఘోరాటవులకేఁగ** - ఘోర = భయంకరమైన; అడవుల్ = అడవులకు; ఏగన్ = వెళ్ళగా; **వందుచు** - వందుచున్ = సంతాపపడుతు; మనువు = మనువు; **వైవస్వతుండుదనకు** - వైవస్వతుండు = వైవస్వతుడు; తన = అతని; కున్ = కి; **బిడ్డలుగల్గఁదపమాచరించెను** - బిడ్డలు = పుత్రులు; కల్గన్ = పొందుటకోసము; తపమున్ = తపస్సును; ఆచరించెన్ = చేసెను; **హరిఁగూర్చి** - హరిన్ = నారాయణుని; కూర్చి = గురించి; **నూఱేండ్లు** - నూఱు = వంద; ఏండ్లు = సంవత్సరములు; **యమునలోన** - యమున = యమునాతీరము; లోనన్ = అందు; హరి = నారాయణుడు; **యంత** - అంతన్ = అంతట; **నిక్ష్వాకుఁడాదిగాఁబదుగురు** - ఇక్ష్వాకుడు = ఇక్ష్వాకుడు; ఆదిగా = మున్నగు; పదుగురు = పదిమంది; **పుత్రులనిచ్చెనుబొసఁగ** - పుత్రులన్ = కుమారులను; ఇచ్చెను = ప్రసాదించెను; బొసగన్ = చక్కగా; **వారి** - వారిన్ = వారి; **యందుఁబృషద్ధ్రాఖ్యుఁడనువాఁడు** - అందున్ = లో; పృషద్ధ = పృషద్ధ్రుడు; అనువాడు = అనెడివాడు; **గురునాజ్ఞ** - గురున్ = గురువుయొక్క; ఆజ్ఞన్ = ఆజ్ఞప్రకారము; **విమలధర్మంబులు** - విమల = స్వచ్ఛమైన; ధర్మంబులున్ = ధర్మములను; **వెలయఁబూని** - వెలయన్ = ప్రసిద్ధముగా; పూని = ధరించి.

9-33.1-తే.| **పసులకదుపులఁగాచుచుబలుమొగిళ్ళు** - పసుల = పసువుల; కదుపులన్ = మందలను; కాచుచు = కాచుచు; పలు = దట్టమైన; మొగిళ్ళు = మబ్బులు; వచ్చి = చేరి; నడురేయి = అర్ధరాత్రి; జోరున = భోరుమని; **వానగురియ** - వాన = వర్షము; కురియన్ = కురియగా; **మందవిడియించి** - మందన్ = మందను; విడియించి = ఒకచోటజేర్చి; **చుట్టునేమఱక** - చుట్టున్ = అన్నిపక్కలను; ఏమఱక = కనిపెట్టుకొని; **యుండెనడవిమొకములు** - ఉండెన్ = ఉండెను; అడవి = క్రూర; మొకములు = జంతువులు; **చొరకుండనరసికొనుచు** - చొరబడకుండన్ = దాడిచేయకుండగ; అరసికొనుచు = చూసుకొంటూ.

9-34-వ.| **అంత** - అంతన్ = అంతట.

9-35-క.| **ప్రబ్బికొనిన** - ప్రబ్బికొనిన = కమ్ముకొన్న; **పెంజీఁకటి** - పెంజీకటిన్ = చిమ్మచీకటిలో; **నిబ్బరముగ** - నిబ్బరముగన్ = స్థైర్యముతో; **నడిఁకినడిఁకి** - నడకినడకి = ఒదిగి ఒదిగి; **నింగికి** - నింగి = ఆకాశమున, పై; కిన్ = కి; **వడితో** - వడి = వేగము; తోన్ = తోటి; **గొబ్బుననెగసి** - గొబ్బునన్ = శీఘ్రముగ; ఎగసి = ఎగిరి; తటాలున = చటుక్కున; బెబ్బులి = పెద్దపులి; **మందావుఁబట్టెఁబెలుకుఱి** - మందావున్ = మందలోని ఆవును; పట్టెన్ = పట్టుకొనెను; పెలుకుఱి = విహ్వాలించి; **యఱవన్** - అఱవన్ = అరవగా.

9-36-క.| **ఉల్లములుగలఁగి** - ఉల్లములున్ = హృదయములు; కలగి = కలతచెంది; మొదవుల = పశువుల; **వెల్లువలన్నియును** - వెల్లువలు = మందలు; అన్నియును = సమస్తమును; లేచి = లేచిపోయి; **విచ్చలవిడితోఁజెల్లాచెదురై** - విచ్చలవిడి = స్వతంత్రించుట; తోన్ = తోటి; చెల్లాచెదురు = చెల్లాచెదురు; ఐ = అయ్యి; **పాఱెనుబెల్లుగనంటే** - పాఱెను = పరిగెట్టినవి; పెల్లుగన్ = గట్టిగా; అంటే = అంటా; **యటంచు** - అటంచున్ = అనుచు; **బెబ్బులిగాలిన్** - బెబ్బులి = పెద్దపులి; గాలిన్ = వాసనపసిగట్టుటచే.

9-37-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబున = సమయమునందు.

9-38-శా.| ఆ = ఆ; పెంజీకటి - పెంజీకటిన్ = కారుచీకట్లో; మ్రోలఁగానకడిదంబంకించి - మ్రోలన్ = ముందు, ఎదురుగా; కానక = కనబడక; అడిదంబున్ = కత్తిని; అంకించి = ఆడించి; శార్దూలమంచా - శార్దూలము = పెద్దపులి; అంచున్ = అనుచు; ఆ = ఆ; పుల్లావు = కపిలధేనువు; శిరంబుఁద్రుంచి - శిరంబున్ = తలను; త్రుంచి = ఖండించి; తెగదో = తెగలేదేమోనని; యంచుంబులిన్ - అంచున్ = అనుచు; పులిన్ = పెద్దపులిని; వెండియున్ = మరల; వాపోవందెగవ్రేసి - వాపోవంగన్ = అరచుతుండగ; తెగవ్రెసి = ఖండించి; భూవరుఁడుద్రోవన్ - భూవరుడున్ = రాజు; త్రోవన్ = దారిలో; ఖడ్గరక్తంబుచేఁబైపై - ఖడ్గ = కత్తియొక్క; రక్తంబున్ = రక్తమును; చేన్ = చేతితో; పైపైన్ = మెల్లిగా; గీయుచుఁజేరి - గీయుచున్ = తుడుస్తూ; చేరి = దగ్గరకెళ్ళి; చూచెఁదలద్రెవ్వంబడ్డయద్ధేనువున్ - చూచెన్ = చూసెను; తల = శిరస్సు; త్రెవ్వంబడ్డ = ఖండింపబడిన; ఆ = ఆ; ధేనువున్ = ఆవును.

9-39-వ.| చూచి = అదిచూసి; దుఃఖితుండయి - దుఃఖితుండు = దుఃఖించుచున్నవాడు; అయి = ఐ; యున్న - ఉన్న = ఉన్నట్టి; పృషద్ధ్రునింగని - పృషద్ధ్రునిన్ = పృషద్ధ్రుని; కని = చూసి; కులగురుండగు - కులగురుండు = కులగురువు; అగు = ఐన; వసిష్ఠుండు - వసిష్టుండు = వసిష్టుడు; కోపించి = కోపగించి; నీవు - నీవున్ = నీవు; రాజత్వంబునకుఁబాసి - రాజత్వంబున్ = క్షత్రియత్వమున; కున్ = కు; పాసి = దూరమై; యీ - ఈ = ఈ; యపరాధంబున - అపరాధంబునన్ = తప్పువలన; శూద్రుండవుగమ్మని - శూద్రుండవు = శూద్రుడవు; కమ్ము = అవుదువుగాక; అని = అని; శపియించెనతండునుగృతాంజలి - శపియించెన్ = శపించెను; అతండును = అతడుకూడ; కృతాంజలి = నమస్కరించినవాడు; యయి - అయి = అయ్యి; తన = తన; కులాచార్యునివలన - కులాచార్యుని = కులగురువు; వలన = అందుచేత; మరలంగైకోలుబడసి - మరలన్ = మళ్ళీ; కైకోలు = అనుజ్ఞ; పడసి = పొంది; యతని - అతని = అతనియొక్క; యనుమతంబున - అనుమతంబునన్ = అనుమతితో.

9-40-సీ.| అఖిలాత్ముఁడగుచున్న - అఖిలాత్ముడు = సర్వవ్యాపి; అగుచున్న = అయినట్టి; హరియందుఁబరునందు - హరి = విష్ణుని; అందున్ = ఎడల; పరున్ = పరమాత్మ; అందున్ = ఎడల; భక్తితోఁజాలఁదత్పరత - భక్తి = భక్తి; తోన్ = తోటి; చాలన్ = అధికమైన; తత్పరతన్ = మనసులగ్నముచేసి; మెఱసి = ప్రకాశించి; యూర్ధ్వరేతస్కుఁడై - ఊర్ధ్వరేతస్కుడు = కామవ్యాపారమును జయించినవాడు {ఊర్ధ్వరేతస్కుడు - అధఃపతనము లేకపోవుటచేత స్తంభింపబడిన శుక్లము కలవాడు , సనకాది, ఋషి}; ఐ = అయ్యి; యున్న - ఉన్న = జీవించియున్నసమస్త; ప్రాణులకెల్లనాప్తుఁడై - ప్రాణులు = జీవుల; కిన్ = కి; ఎల్లన్ = అన్నిటికిని; ఆప్తుడు = ఇష్టుడు; ఐ = అయ్యి; సర్వేంద్రియములు - సర్వ = ఎల్ల; ఇంద్రియములు = ఇంద్రియములను; గెల్చి = అదుపుచేసి; సంగంబునకుఁబాసి - సంగంబున్ = తగులములు; కున్ = కు; పాసి = దూరమై; శాంతుండునపరిగ్రహుండునై - శాంతుండున్ = శాంతగుణముగలవాడు; అపరిగ్రహుండు = విషయమువంకబోనివాడు; ఐ = అయ్యి; కోరక - కోరకన్ = కోరికలులేకుండగ; యుండి - ఉండి = ఉండి; తనకు - తన = అతని; కున్ = కి; వచ్చిన = ఏది

లభించిన; యదియ - అదియ = అదే; జీవనముగావించుచుఁదనుఁదాన - జీవనము = జీవనాధారముగ; కావించుచున్ = చేసి; తనుదానన్ = తననుతానే; నిలుపుచు = నిగ్రహించుకొనుచు; ధన్యబుద్ధి - ధన్య = తృప్తిచెందిన; బుద్ధి = బుద్ధితో.

9-40.1-తే.| జడుని = మూగవాని; తెలుంగుననంధుని - తెలుంగునన్ = వలె; అంధుని = గుడ్డివాని; చందముననుజెవిటి - చందమునను = వలె; చెవిటి = చెవిటివాని; భంగిని - భంగినిన్ = వలె; మహిసెల్లఁజెల్లఁదిరిగి - మహిన్ = లోకమునందు; ఎల్లన్ = అన్నిచోట్లను; తిరిగి = సంచరించి; యడవులకునేఁగి - అడవులు = అడవులు; కున్ = కు; ఏగి = వెళ్ళి; కార్చిచ్చునందుఁజొచ్చి - కార్చిచ్చు = దావానలము; అందున్ = లో; చొచ్చి = పడి; చిక్కి = చిక్కుపోయి; నియతుఁడై - నియతుడు = నియమముతప్పనివాడు; ఐ = అయ్యి; బ్రహ్మంబుఁజెందెనతఁడు - బ్రహ్మంబున్ = పరబ్రహ్మను; చెందెన్ = కలిసెను; అతడు = అతడు.

9-41-క.| కవి = కవి; యను - అను = అనెడి; కడపటి = చివరి; కొమరుఁడు - కొమరుడు = పుత్రుడు; భవనము = కోట; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యమును; విడిచి = వదలివేసి; బంధులతోనేఁగి - బంధులు = బంధువుల; తోన్ = తోటి; ఏగి = వెళ్ళి; వనమునఁబరమపురుషునిఁబ్రవిమలమతిఁదలఁచితలఁచి - వనమునన్ = అడవియందు; పరమపురుషునిన్ = నారాయణుని; ప్రవిమల = పరిశుద్ధమైన; మతిన్ = బుద్ధితో; తలచితలచి = మిక్కిలిధ్యానముచేసి; పరముంబొందెన్ - పరమున్ = మోక్షమును; పొందెన్ = పొందెను.

9-42-వ.| మఱియుఁగరూశుండను - మఱియున్ = ఇంకను; కరూశుండు = కరూశుడు; అను = అనెడి; మానవునివలనంగొందఱు - మానవుని = మనువంశజుని; వలనన్ = వలన; కొందఱు = కొంతమంది; కారూశులు = కారూశులు; క్షత్రియులుగలిగి - క్షత్రియులు = రాజులు {క్షత్రియుడు - క్షతము (దెబ్బ) వలన రక్షించువాడు వాని సంతానము, రాజులు}; కలిగి = పుట్టి; ధర్మంబుతోడి - ధర్మంబు = వేద ధర్మములు ; తోడి = అందు; ప్రియంబున - ప్రియంబునన్ = ప్రియమువలన; బ్రహ్మణ్యులై - బ్రహ్మణ్యులు = బ్రాహ్మణప్రియులు; ఐ = అయ్యి; యుత్తరాపథంబునకు - ఉత్తరాపథంబున్ = ఉత్తరదిక్కురాజ్యముల; కున్ = కు; రక్షకులైరి - రక్షకులు = కాపాడువారు; ఐరి = ఐయుంటిరి; దృష్టునివలన - దృష్టుని = దృష్టుని; వలన = వలన; ధార్ష్టంబను - ధార్ష్టంబు = ధార్ష్టము; అను = అనెడి; వంశంబుగలిగి - వంశంబున్ = వంశము; కలిగి = ఏర్పడి; భూతలంబున - భూతలంబునన్ = భూలోకమునందు; బ్రహ్మభూయంబునొంది - బ్రహ్మభూయంబున్ = బ్రహ్మత్వంబును; ఒంది = పొంది; నెగడె - నెగడెన్ = వర్థిల్లినది; నృగుని = నృగుని; వంశంబున - వంశంబునన్ = వంశములో; సుమతి = సుమతి అనెడివాడు; పుట్టెనతనికి - పుట్టెన్ = జన్మించెను; అతని = అతని; కిన్ = కి; భూతజ్యోతి = భూతజ్యోతి; పుట్టెనతనికి - పుట్టెన్ = జన్మించెను; అతని = అతని; కిన్ = కి; వసువు = వసువు; జనించె - జనించెన్ = పుట్టెను; వసువునకుంబ్రతీతుండుగలిగెఁబ్రతీతునికినోఘవంతుండు - వసువున్ = వసువున; కున్ = కు; ప్రతీతుండు = ప్రతీతుడు; కలిగెన్ = పుట్టెను; ప్రతీతున్ = ప్రతీతుని; కిన్ = కి; ఓఘువంతుండు = ఓఘువంతుడు; జనించెనతని - జనించెన్ = పుట్టెను; అతని = అతనియొక్క; కూఁతునోఘవతి - కూతున్ = పుత్రికను; ఓఘవతి = ఓఘువతి; యను - అను = అనెడి; కన్యకను = ఇంతిని; సుదర్శనుండు = సుదర్శనుడు; వివాహంబయ్యెనరిష్యంతుండను - వివాహంబు = పెండ్లి;

అయ్యెన్ = అయ్యెను; అరిష్యంతుండు = అరిష్యంతుడు; అను = అనెడి; మనుపుత్రునికిజిత్రసేనుండా - మను = మనువుయొక్క; పుత్రున్ = పుత్రుని; కిన్ = కి; చిత్రసేనుండు = చిత్రసేనుడు; ఆ = ఆ; విభునకు - విభున్ = ప్రభువున; కున్ = కు; దక్షుండా - దక్షుండు = దక్షుడు; ఆ = ఆ; పుణ్యునకు - పుణ్యున్ = పుణ్యవంతున; కున్ = కు; మీఢ్వాంసుండా - మీఢ్వాంసుండు = మీఢ్వాంసుండు; ఆ = ఆ; సుజనునికి - సుజనున్ = మంచివాని; కిన్ = కి; శర్వుండమ్మహాత్మునికినింద్రసేనుండా - శర్వుండు = శర్వుడు; ఆ = ఆ; మహాత్మున్ = గొప్పవాని; కిన్ = కి; ఇంద్రసేనుండు = ఇంద్రసేనుడు; ఆ = ఆ; రాజునకు - రాజున్ = రాజున; కున్ = కు; వీతిహోత్రుండా - వీతిహోత్రుండు = వీతిహోత్రుడు; ఆ = ఆ; సుమతికి - సుమతి = మంచివాని; కిన్ = కి; సత్యశ్రవుండా - సత్యశ్రవుండు = సత్యశ్రవుడు; ఆ = ఆ; ఘనునికినురుశ్రవుండా - ఘనుని = గొప్పవాని; కిన్ = కి; ఉరుశ్రవుండు = ఉరుశ్రవుడు; ఆ = ఆ; వీరునకు - వీరున్ = శూరుని; కున్ = కి; దేవదత్తుండా - దేవదత్తుండు = దేవదత్తుడు; ఆ = ఆ; పండితునకునగ్నివేశుండు - పండితున్ = పండితుని; కున్ = కి; అగ్నివేశుండు = అగ్నివేశుడు; సుతులయి - సుతులు = పుత్రులు; అయ్యి = ఐ; జనియించిర - జనియించిరి = పుట్టిరి; య్యగ్నివేశుండుగానీనుండననెగడి - అగ్నివేశుండు = అగ్నివేశుడు; కానీనుండు = కన్యకకొడుకు; అనన్ = అనబడి; నెగడి = ప్రసిద్ధుడై; జాతకర్ణుండను - జాతకర్ణుండు = జాతకర్ణుండు {జాతకర్ణుడు - పుట్టుకచే కర్ణునివంటివాడు}; అను = అనెడి; మహర్షి = గొప్పఋషి; యై - ఐ = అయ్యి; వెలసెనతనివలననాగ్నివేశ్యాయనంబను - వెలసెన్ = విలసిల్లెను; అతని = అతని; వలన = మూలమున; అగ్నివేశ్యాయనంబు = అగ్నివేశ్యాయనము; అను = అనెడి; బ్రహ్మకులంబుగలిగెను - బ్రహ్మకులంబున్ = బ్రాహ్మణకులము; కలిగెను = ఏర్పడినది; ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

9-43-క.| తెలుపఁబడెనరిష్యంతుని - తెలుపబడెన్ = చెప్పితిని; అరిష్యంతుని = అరిష్యంతునియొక్క; కులమెల్లను - కులము = వంశము; ఎల్లను = సమస్తమును; నీకు - నీ = నీ; కున్ = కు; దిష్టకులముందెలియందెలిపెద - దిష్ట = దిష్టునియొక్క; కులమున్ = వంశమును; తెలియన్ = తెలియునట్లు; తెలిపెద = చెప్పెదను; రాజేంద్రోత్తమ - రాజేంద్ర = మహారాజులలో; ఉత్తమ = ఉత్తమమైనవాడ; తెలియుము = వినుము; సర్వంబు - సర్వంబున్ = అంతటిని; నీకుఁదేటపడంగన్ - నీ = నీ; కున్ = కు; తేటపడంగన్ = అర్థమగునట్లుగ.

9-44-వ.| దిష్టుని = దిష్టునియొక్క; కొడుకు = పుత్రుడు; నాభాగుండనువాఁడు - నాభాగుండు = నాభాగుడు; అను = అనెడి; వాడు = వాడు; కర్మవశంబున - కర్మవశంబునన్ = తన కర్మవశాత్తు; వైశ్యత్వంబునొందెనా - వైశత్వంబున్ = వైశ్యుడుగానగుటను; ఒందెన్ = పొందెను; ఆ = ఆ; నాభాగునికి - నాభాగున్ = నాభాగుని; కిన్ = కి; హలంధనుండు = హలంధనుడు; కలిగెనతనికి - కలిగెన్ = పుట్టెను; అతని = అతని; కిన్ = కి; వత్సప్రీతియు - వత్సప్రీతియున్ = వత్సప్రీతి; వత్సప్రీతికిఁబ్రాంశువునతనికిఁబ్రమతియుఁబ్రమతికి - వత్సప్రీతి = వత్సప్రీతి; కిన్ = కి; ప్రాంశువు = ప్రాంశువు; అతని = అతని; కిన్ = కి; ప్రమతియున్ = ప్రమతి; ప్రమతి = ప్రమతి; కిన్ = కి; ఖమిత్రుండు - ఖమిత్రుండున్ = ఖమిత్రుడు; ఖమిత్రునికిఁజాక్షుషుండునతనికి - ఖమిత్రుని = ఖమిత్రుని; కిన్ = కి; చాక్షుసుండున్ = చాక్షుసుడు; అతని = అతని; కిన్ = కి; వివింశతియు - వివింశతియున్ = వివింశతి; వివింశతికి - వివింశతి = వివింశతి; కిన్ = కి; రంభుండు = రంభుడు;

రంభునికి - రంభున్ = రంభుని; కిన్ = కి; ధార్మికుండైన - ధార్మికుండును = ధార్మికుండు; ఐన = అయినట్టి; ఖనినేత్రుండునతనికిఁగరంధనుండుగరంధనునకవిక్షిత్తునా - ఖనినేత్రుండున్ = ఖనినేత్రుడు; అతని = అతని; కిన్ = కి; కరంధనుండున్ = కరంధనుడు; కరంధనున్ = కరంధనుని; కున్ = కి; అవిక్షిత్తున్ = అవిక్షిత్తు; ఆ = ఆ; యవిక్షిత్తునకు - అవిక్షిత్తున్ = అవిక్షిత్తుని; కున్ = కి; మరుత్తుండు - మరుత్తుండున్ = మరుత్తుడు; జనియించిరా - జనియించిరి = పుట్టిరి; ఆ = ఆ; మరుత్తుండు - మరుత్తుండున్ = మరుత్తుడు; చక్రవర్తి = చక్రవర్తి; యయ్యెనతని - అయ్యెన్ = అయ్యెను; అతని = అతనియొక్క; చరిత్రంబు = చరిత్రను; వినుము = వినుము.

9-45-సీ.| అంగిరస్సుతుఁడు - అంగిరస్ = అంగిరసుని; సుతుడు = పుత్రుడు; మహాయోగి = గొప్పయోగి; సంవర్తుఁడతని - సంవర్తుడు = సంవర్తుడు; అతని = అతని; యాగమునకు - యాగమున్ = యజ్ఞమున; కున్ = కు; యాజకుండుదిరిగి - యాజకుడు = నిర్వాహకుడు, ఋత్విక్కు; తిరిగి = పరివేష్టించి; యుండెడివారు - ఉండెడివారు = ఉండువారు; మరుదాఖ్యగణములొప్పారు - మరుత్ = మరుత్తులు; ఆఖ్య = అనబడెడి; గణములున్ = సమూహములుకలిగి; ఒప్పారు = అతిశయించును; విశ్వేదేవులచటి - విశ్వేదేవతలు = విశ్వేదేవతలు; అచటి = అక్కడి; సభ్యులధికదక్షిఁల - సభ్యులు = సదస్యులు; అధిక = ఎక్కువ; దక్షిణలన్ = దక్షిణలతో; బ్రాహ్మణకోటిఁదనిపెను - బ్రాహ్మణ = బ్రహ్మణుల; కోటిన్ = సమూహమును; తనిపెను = తృప్తిపరచెను; సోమపానంబున - సోమపానంబునన్ = సోమపానముచేత; సురవరుండు = దేవేంద్రుడు; మదినుబ్బి - మదిని = మనసునందు; ఉబ్బి = పొంగిపోయి; బంగారుమయముగావించెను - బంగారు = బంగారముతో; మయంబున్ = చేసినవిగా; కావించెను = చేసెను; యాగవస్తువులెల్లనధిక - యాగ = యజ్ఞ; వస్తువులు = సామగ్రి; ఎల్లన్ = సమస్తమును; అధిక = మిక్కిలి; నియతినా - నియతిన్ = పద్ధతిప్రకారము; ఆ = ఆ.

9-45.1-తే.| మరుత్తుఁడుజేసిన - మరుత్తుడు = మరుత్తుడు; చేసిన = ఆచరించిన; యట్టి - అట్టి = అటువంటి; భంగి - భంగిన్ = విధముగా; ధీరభావంబుఁజాగంబుఁదెంపుగలిగి - ధీరభావంబున్ = ధీరత్వము; చాగంబున్ = త్యాగము; తెంపు = తెగింపు; కలిగి = తోటి; మఖముజేసినవారిని - మఖమున్ = యజ్ఞము; చేసిన = చేసినట్టి; వారిని = ఇంకొకరిని; మఱియునెఱుఁగమెల్ల - మఱియున్ = ఇంక; ఎఱుగము = చూడబోము; ఎల్ల = సమస్తమైన; లోకములందు - లోకములు = లోకములు; అందున్ = అందుకూడ; నరేంద్రముఖ్య = మహారాజా {నరేంద్రముఖ్యుడు - నరేంద్రుడు (రాజు)లలో ముఖ్యుడు, మహారాజు}.

9-46-వ.| ఆమరుత్తునకు - ఆ = ఆ; మరుత్తున్ = మురుత్తుని; కున్ = కి; దముండునుదమునకు - దముండు = దముడు; దమున్ = దముని; కున్ = కి; రాజవర్ధనుండును = రాజవర్ధనుడు; రాజవర్ధనునకు - రాజవర్ధనున్ = రాజవర్ధనుని; కున్ = కి; సుధృతియు = సుధృతి; సుధృతికి - సుధృతి = సుధృతి; కిన్ = కి; సౌధృతేయుండును = సౌధృతేయుడు; సౌధృతేయునకుగేవలుండును - సౌధృతేయున్ = సౌధృతేయుని; కున్ = కి; కేవలుండును = కేవలుడు; కేవలునకు - కేవలున్ = కేవలుని; కున్ = కి; బంధుమంతుడునునతనికి - బంధుమంతుడునున్ = బంధుమంతుడు; అతని = అతని; కిన్ = కి; వేదవంతుండును = వేదవంతుడు; వేదవంతునికి - వేదవంతున్ = వేదవంతుని; కిన్ = కి;

బంధుండును = బంధుడు; బంధునకుఁదృణబిందుండును - బంధున్ = బంధుని; కున్ = కి; తృణబిందుండును = తృణబిందుడు; సంభవించిరి = పుట్టిరి; అంత = అంతట.

9-47-క.| అచ్చరకన్య - అచ్చర = అప్సరస; కన్య = స్త్రీ; యలంబుసగ్రచ్చఁదృణబిందుఁజూచి - అలంబుస = అలంబుస; క్రచ్చఱన్ = శీఘ్రముగ; తృణబిందున్ = తృణబిందుని; చూచి = చూసి; కామించి = కాంక్షించి; తుదింబచ్చవిలుకాని - తుదిన్ = చివరకు; పచ్చవిలుకాని = మన్మథుని {పచ్చవిలుకాడు - పచ్చని విల్లు కలవాడు , మన్మథుడు}; యమ్ముల - అమ్ములన్ = బాణములు యనెడి; ముచ్చిచ్చున - ముచ్చిచ్చునన్ = త్రేతాగ్నిలో; వెచ్చి = కాగిపోయి; పొందె - పొందెన్ = కలిసెను; మోహాతురయై - మోహ = మోహముచేత; ఆతుర = ఆతృతచెందినామె; ఐ = అయ్యి.

9-48-వ.| ఆ = ఆ; దంపతులకునిలబిల - దంపతుల్ = జంట; కున్ = కి; ఇలబిల = ఇలబిల; యనుగూఁతురుంజన్మించెనా - అను = అనెడి; కూతురున్ = పుత్రిక; జన్మించెన్ = పుట్టెను; ఆ = ఆ; కొమ్మను = స్త్రీని; విశ్రవసుండు = విశ్రవసుడు; పొందిననైలబిలుండనంగుబేరుండు - పొందినన్ = పెండ్లిచేసుకోగా; ఐలబిలుండు = ఇలకొడుకు; అనన్ = అనెడి; కుబేరుండు = కుబేరుడు; పుట్టె - పుట్టెన్ = పుట్టెను; మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; తృణబిందునకు - తృణబిందున్ = తృణబిందుని; కున్ = కి; విశాలుండును = విశాలుడు; శూన్యబంధుండును = శూన్యబంధుడు; ధూమ్రకేతుండునుననువారు - ధూమ్రకేతుండును = ధృమ్రకేతుడు; అనువారు = అనెడివారు; ముువ్వురుగొడుకులుగలిగిరందు - మువ్వురు = ముగ్గురు (3); కొడుకులు = పుత్రులు; కలిగిరి = పుట్టిరి; అందున్ = వారిలో; విశాలుండు = విశాలుడు; వంశవర్ధనుండయి - వంశవర్ధనుండు = వంశస్థాపకుడు; అయి = అయ్యి; వైశాలి = వైశాలి; యను - అను = అనెడి; నగరంబు - నగరంబున్ = పట్టణమును; నిర్మించెనా - నిర్మించెన్ = కట్టెను; ఆ = ఆ; రాజునకు - రాజున్ = రాజున; కున్ = కు; హేమచంద్రుండా - హేమచంద్రుండు = హేమచంద్రుడు; ఆ = ఆ; నరేంద్రునకు - నరేంద్రున్ = రాజు; కున్ = కి; ధూమ్రాక్షుండా - ధూమ్రాక్షుండు = ధూమ్రాక్షుడు; ఆ = ఆ; పుడమిఱేనికి - పుడమిఱేని = రాజు {పుడమిఱేడు - పుడమి (భూమి)కి ఱేడు (ప్రభువు) ,రాజు}; కిన్ = కు; సహదేవుండా - సహదేవుండు = సహదేవుడు; ఆ = ఆ; బలిష్ఠునకుఁగృశాశ్వుండాతనికి - బలిష్ఠున్ = బలవంతుని; కున్ = కి; కృశాశ్వుండు = కృశాశ్వుడు; ఆతని = అతని; కిన్ = కి; సోమదత్తుండు = సోమదత్తుడు; జనించెనతండు - జనించెన్ = పుట్టెను; అతండు = అతడు.

9-49-ఆ.| అమరవిభుఁడు - అమరవిభుడు = దేవేంద్రుడు {అమరవిభుడు అమరుల (దేవతల)కి విభుడు , ఇంద్రుడు}; మెచ్చనశ్వమేధముజేసి - మెచ్చన్ = శ్లాఘుంచునట్లుగ; అశ్వమేధమున్ = అశ్వమేధయాగమును; చేసి = చేసి; భూరిపుణ్యగతికిఁబోయెనెలమి - భూరి = అతిగొప్ప; పుణ్య = ధన్యమైన; గతికిన్ = లోకమునకు; పోయెన్ = వెళ్ళెను; ఎలమిన్ = అతిశయించి; సోమదత్తుకొడుకు - సోమదత్తు = సోమదత్తుని; కొడుకు = పుత్రుడు; సుమతికి - సుమతి = సుమతి; కిన్ = కి; జనమేజయుండనంగఁగొమరుడుప్పతిల్లె - జనమేజయుండు = జనమేజయుడు; అనంగన్ = అనబడెడి; కొమరుడు = పుత్రుడు; ఉప్పతిల్లె = జనించెను;

9-50-వ.| వీరులు - వీరలు = వీరందరు; వైశాలురనంబరఁగి - వైశాలులు = వైశాలురు; అనన్ = అనగా; పరగి = ప్రసిద్ధిచెంది; తృణబిందుని - తృణబిందుని = తృణబిందుని యొక్క; కీర్తివహించి - కీర్తిన్ = యశస్సును; వహించి = నిలబెట్టి; రాజ్యంబుజేసిరి - రాజ్యంబున్ = రాజ్యమును; చేసిరి = ఏలిరి; మఱియును - మఱియునున్ = ఇంకను.

9-51-సీ.| శర్యాతి = శర్యాతి; యను - అను = అనెడి; రాజు = రాజు; జనియించె - జనియించెన్ = పుట్టి; బ్రహ్మపరుండైనమనువుకు - బ్రహ్మపరుండు = బ్రహ్మజ్ఞానియైనవాడు; ఐన = అయిన; మనువు = మనువు; కున్ = కు; రూఢితోడనతఁడంగిరుని - రూఢిన్ = నిశ్చయించి; అతడు = అతడు; అంగిరుని = అంగిరుని; సత్రమందు - సత్రము = యజ్ఞము; అందున్ = లో; రెండవనాఁటి - రెండవ = రెండవ (2); నాటి = దినమున; విహితకర్మములెల్ల - విహిత = చేయవలసిన; కర్మములు = కర్మకాండ; ఎల్లన్ = అంతటిని; వెలయఁజెప్పెనతనికూఁతురు - వెలయన్ = ప్రసిద్ధముగా, వివరించి; చెప్పెన్ = చెప్పెను; అతని = అతనియొక్క; కూతురు = పుత్రిక; సుకన్యక = సుకన్యక; యను - అను = అనెడి; వనజాక్షిదన - వనజాక్షి = స్త్రీ {వనజాక్షి - వనజము (పద్మము)ల వంటి అక్షి (కన్ను)లుగలామె), స్త్రీ}; తన = తనయొక్క; తండ్రితోఁదపోవనికినరిగి - తండ్రి = నాన్న; తోన్ = తోటి; చ్యవనాశ్రమముఁజేరి - చ్యవన్ = చ్యవనుని; ఆశ్రమమున్ = ఆశ్రమమును; చేరి = వెళ్ళి; సఖులునుదానును - సఖులునున్ = చెలికత్తెలు; తానున్ = తను; ఫలపుష్పములుగోయఁబాఱి - ఫల = పండ్లు; పుష్పములున్ = పూలు; కోయన్ = కోసుకొనుటకు; పాఱి = వెళ్ళి; తిరిగి = అక్కడ సంచరించి.

9-51.1-ఆ.| యొక్కపుట్టలోననొప్పారుజ్యోతుల - ఒక్క = ఒక; పుట్ట = వల్మీకము; లోనన్ = అందు; ఒప్పారు = చక్కగానున్న; జ్యోతులన్ = వెలుగుతున్నవానిని; రెంటిఁగాంచి - రెంటిన్ = రెండింటిని (2); కాంచి = చూసి; వాఁడిముంటఁబొడిచెఁగన్య - వాడి = సూదిగానున్న; ముంటన్ = ముల్లుతో; పొడిచెన్ = పొడిచెను; కన్య = చిన్నపిల్ల; ముగుద = ముగ్ధత్వము; మఱచి = మరిచిపోయి; ఖద్యోతయుగమంచు - ఖద్యోత = మిణుగురు పురుగుల; యుగమున్ = జంట; అంచున్ = అనుచు; దైవవశముకతనఁదమకి - దైవవశమున = దైవనిర్ణయము; కతన = వలన; తమకి = తొందరబాటుగలామె; యగుచు - అగుచున్ = అగుచు.

9-52-క.| జ్యోతుల - జ్యోతులన్ = వెలుగుతున్నవాటిని; ముంటంబొడిచిన - ముంటన్ = ముల్లుతో; పొడిచినన్ = పొడవగా; వాతుల - వాతులన్ = నోటినుండి; నెత్తురులుగురిసె - నెత్తురులున్ = రక్తములు; కురిసెన్ = వర్షించెను; వసుధేశభట = రాజభటుల; వ్రాతములకెల్లనచ్చటనా - వ్రాతముల్ = సమూహముల; కున్ = కి; ఎల్లన్ = అందరకు; అచటన్ = అక్కడ; ఆ = ఆ; తఱి - తఱిన్ = సమయమునందు; మలమూత్రబంధమయ్యె - మలమూత్ర = మలమూత్రములు; బంధము = స్తంభించిపోయినవి; అయ్యెన్ = అయినవి; నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నరులకు ప్రభువు, రాజు}.

9-53-వ.| వారలంజూచి - వారలన్ = వారిపరిస్థితిని; చూచి = చూసి; రాజర్షి = రాజఋషి; యగు - అగు = ఐన; శర్యాతి = శర్యాతి; విస్మితుండై - విస్మితుండు = ఆశ్చర్యపడినవాడు; ఐ = అయ్యి; మీరలియ్యాశ్రమదూషణంబు - మీరలు = మీరు;

ఈ = ఈ; ఆశ్రమ = ఆశ్రమమునకు; దూషణంబున్ = అపరాధము; చేయనోపుదురది - చేయనోపుదురు = చేసి ఉంటారు; అది = దాని; కారణంబుగా = వలన; మీకి - మీ = మీ; కున్ = కు; ఈ = ఇట్టి; నిరోధంబు = స్తంబించుట; సిద్ధించెనని - సిద్ధించెను = కలిగినది; అని = అని; పలుకునవసరంబునఁదండ్రికి - పలుకు = చెప్పుతున్న; అవసరంబునన్ = సమయమునందు; తండ్రి = (తన) నాన్న; కిన్ = కి; సుకన్యక = సుకన్యక; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియె = చెప్పెను.

9-54-తే.| అయ్య = తండ్రి; యీ - ఈ = ఈ; పుట్టచేరువనాడియాడి - పుట్ట = వల్మీకము; చేరువన్ = దగ్గర; ఆడియాడి = బాగాఆడి; యిందులో - ఇందు = దీని; లోన్ = లోని; జ్యోతుల - జ్యోతులన్ = వెలుగులను; నేనుగాంచి - నేనున్ = నేను; కాంచి = చూసి; కంటకంబునఁబొడువ - కంటకంబునన్ = ముల్లుతో; పొడవన్ = పొడవగా; రక్తంబుగురిసెనే - రక్తంబున్ = రక్తములు; కురిసెన్ = వర్షించెను; ఏ = ఏ; విధంబునఁగురిసెనో - విధంబునన్ = కారణముచేత; కురిసెనో = వర్షించినవో; యెఱుఁగుమీవు - ఎఱుగము = తెలిసికొనుము; ఈవు = నీవు.

9-55-వ.| అనిన - అనినన్ = అనగా; శర్యాతి = శర్యాతి; భీతుండై - భీతుండు = భయపడినవాడు; ఐ = అయ్యి; కూఁతుందోడ్కొని - కూతున్ = పుత్రికను; తోడ్కొని = కూడాతీసుకొని; వల్మీకంబుకడకుంజని - వల్మీకంబు = పుట్ట; కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్ళి; యందుఁదపంబుజేయుచున్న - అందున్ = దానిలో; తపంబున్ = తపస్సు; చేయుచున్న = చేస్తున్న; చ్యవనునింగని - చ్యవనునిన్ = చ్యవనుని; కని = కనుగొని; తన = తనయొక్క; నేర్పుననతనివలనఁబ్రసన్నత - నేర్పునన్ = నేర్పరితనముచేత; అతని = అతని; వలన = నుండి; ప్రసన్నతన్ = అనుకూల్యతను; పడసి = పొంది; తపసి = మునియొక్క; చిత్తంబునెఱింగి - చిత్తంబున్ = మనసును; ఎఱింగి = తెలిసికొని; తన = తనయొక్క; పుత్రికనిచ్చి - పుత్రికను = కుమార్తెను; ఇచ్చి = పెండ్లిచేసి; యెట్టకేలకున్ - ఎట్టకేలకున్ = చిట్టచివరకి; బ్రదికినవాఁడై - బ్రదికినవాడు = బైటపడినవాడు; ఐ = అయ్యి; మునీశ్వరుని - మునీశ్వరునిన్ = ఋషివద్ద; వీడ్కొని = శలవుతీసుకొని; పురంబునకుంజనియె - పురంబున్ = నగరమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అంత = అంతట.

9-56-ఆ.| పరమకోపుఁడయిన - పరమ = మిక్కిలి; కోపుడు = కోపిష్టి; అయిన = ఐనట్టి; భార్గవుఁబతిఁజేరి - భార్గవున్ = చ్యవనమహర్షిని; పతిన్ = భర్తగాచేసుకొని; చేరి = వద్దకువెళ్ళి; మిగులఁబనుల - మిగులన్ = మిక్కిలిగ; పనులన్ = గృహకృత్యముల; యెడల - ఎడలన్ = అందు; మెచ్చఁదిరిగి - మెచ్చన్ = మెప్పుపొందునట్లుగా; తిరిగి = నడచుకొనుచు; యతని - అతని = అతనియొక్క; పర్ణశాలనా - పర్ణశాలన్ = ఆశ్రమమును, పాకను {పర్ణశాల - పర్ణ (ఆకుల) శాల (ఇల్లు) , ఆశ్రమము}; ఆ = ఆ; సుకన్యక = సుకన్యక; యను - అను = అనెడి; మగువగొన్నియేండ్లు - మగువ = ఇంతి; కొన్ని = కొద్ది; ఏండ్లు = సంవత్సరములు; మనువు = కాపురము; మనియె = చేసెను.

9-57-వ.| అంతనొకనాఁడయ్యాశ్రమంబునకు - అంతన్ = అంతట; ఒక = ఒక; నాడు = దినమున; ఆ = ఆ; ఆశ్రమంబున్ = ఆశ్రమమున; కున్ = కు; వేల్పువెజ్జులైన - వేల్పు = దేవతలయొక్క; వెజ్జులు = వైద్యులు; ఐన = అయిన; నాసత్యులిద్దఱు - నాసత్యులు = అశ్వినీదేవతలు; ఇద్దఱున్ = ఇద్దరు (2); వచ్చిన - వచ్చినన్ = రాగా; వారలంబూజించి - వారలన్ = వారిని; పూజించి = కొలిచి; తన = తనయొక్క; ముదిమిజూపి - ముదిమిన్ = ముసలితనమును; చ్యవనుండిట్లనియె -

చ్యవనుండు = చ్యవనుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; మీకు - మీ = మీ; కున్ = కు; మున్ను = ఇంతకుముందు; యాగభాగంబులలేని - యాగభాగంబులన్ = హవిర్భాగములలో; లేని = లేనట్టి; సోమపానంబు - సోమపానంబున్ = సోమపానమును; నేఁడుగల్పించి - నేడున్ = ఇప్పుడు; కల్పించి = కలుగజేసి; యిచ్చెద - ఇచ్చెదన్ = ఇస్తాను; సోమపానసమయంబునఁబానపాత్రంబు - సోమపాన = సోమపానముచేసెడి; సమయంబునన్ = సమయమునందు; పాన = తాగుటకైన; పాత్రన్ = పాత్రను; మీకునందిచ్చెద - మీ = మీ; కున్ = కును; అందిచ్చెదన్ = చేతికిచ్చెదను; నా = నాయొక్క; ముదిమి - ముదిమిన్ = ముసలితనమును; మానుపుండని - మానుపుడు = పోగొట్టండి; అని = అని; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలకెను.

9-58-క.| నవకంబగు - నవకంబు = లేతది, కోమలము; అగు = ఐన; ప్రాయంబున - ప్రాయంబునన్ = వయసునందు; జవరాండ్రఁగరంచు - జవరాండ్రన్ = స్త్రీలను; కరంచు = వశీకరించుకొనగల; మేని = దేహపు; చక్కఁదనంబున్ - చక్కదనంబున్ = అందముతో; శివతరముగఁగృపజేయుఁడు - శివతరముగ = మంగళకరమగునట్లు; కృపజేయుడు = దయచేయండి; దివిజాధిపవైద్యులార - దివిజాధిప = దేవేంద్రుని; వైద్యులారా = వైద్యులు; దీవింతు - దీవింతున్ = దీవించెదను; మిమున్ = మిమ్ములను.

9-59-వ.| అనిననశ్వినిదేవతలు - అనినన్ = అనగా; అశ్వినిదేవతలు = అశ్వినీదేవతలు; సంతోషించి = ఆనందించి; సిద్ధనిర్మితంబయిన - సిద్ధ = సిద్ధులచే; నిర్మితంబు = తయారుచేయబడినది; అయిన = ఐన; యీ - ఈ = ఈ; మడుఁగున - మడుగునన్ = చెరువునందు; మునుఁగుమని - మునుగుము = స్నానముచేయుము; అని = అని; పలికి = చెప్పి.

9-60-సీ.| ముసలి = ముసలివాడైన; తాపసుఁబట్టి - తాపసున్ = ఋషిని; పట్టి = పట్టుకొని; మొగినెత్తుకొనిపోయి - మొగిన్ = పూనికతో; ఎత్తుకొనిపోయి = తీసుకెళ్ళి; ముగురునా - ముగురున్ = ముగ్గురు (3); ఆ = ఆ; మడుఁగున - మడుగునన్ = సరస్సునందు; మునిఁగి - మునిగి = ములిగి; లేచి = బయటకి వచ్చి; వనితాజనులనెల్ల - వనితాజనులన్ = ఆడవారిని; ఎల్లన్ = అందరను; వలపించువారలై - వలపించు = ఆకర్షించెడి; వారలు = వారువలె; ఐ = అయ్యి; సుందరమూర్తులై - సుందర = అందమైన; మూర్తులు = రూపములుగలవారు; ఐ = అయ్యి; సుభగులగుచుఁగమలమాలికలతోఁగనకకుండలములతోఁబుష్పసాయకుతోడఁదుల్యులై - సుభగులు = మనోహరులు; అగుచున్ = ఔతూ; కమల = పద్మముల; మాలికలు = దండల; తోన్ = తోటి; కనక = బంగారపు; కుండలముల్ = చెవికుండలముల; తోన్ = తోటి; పుష్పసాయకు = మన్మథుని {పుష్పసాయకుడు - పూలబాణములవాడు, మన్మథుడు}; తోడన్ = తోటి; తుల్యులు = సమానమైనవారు; ఐ = అయ్యి; సూర్యతేజస్కులై - సూర్య = సూర్యుని వంటి; తేజస్కులు = తేజస్సుగలవారు; ఐ = అయ్యి; యున్నవారల - ఉన్న = ఉన్నట్టి; వారలన్ = వారిని; మువ్వురఁబొడగాంచి - మువ్వురన్ = ముగ్గురిని; పొడగాంచి = గమనించి; ముగుదబాల - ముగుద = ముగ్ధ, అమాయకురాలైన; బాల = పిన్నవయసామె.

9-60.1-తే.| యందుఁబెనిమిటి - అందున్ = వారిలో; పెనిమిటి = (తన) భర్త ; వీఁడని - వీడు = ఇతడు; అని = అని; యెఱుఁగలేక - ఎఱుగలేక = తెలిసికొనలేక; గరితగావున - గరిత = పతివ్రత; కావున = కనుక; నిజనాథుఁగానఁగోరి - నిజ =

తనయొక్క; నాథున్ = భర్తను; కానన్ = చూడవలెనని; కోరి = ఆశించి; సుభగమతులార - సుభగ = పుణ్యవంతమైన; మతులారా = జ్ఞానులు; నా = నాయొక్క; నాథుఁజూపుఁడనుచునశ్విదేవతలకపుడయ్యబల - నాథున్ = భర్తను; చూపుడు = చూపించండి; అనుచు = అంటూ; అశ్విదేవతల్ = అశ్వినీదేవతల; కు = కు; అపుడు = అప్పుడు; ఆ = ఆ; అబల = స్త్రీ; మ్రొక్కె = ప్రార్థించెను.

9-61-వ.| వారలా - వారలున్ = వారు; ఆ = ఆ; పతివ్రత = పతివ్రతయొక్క; నిజమరితనంబునకు - నిజమరితనంబున్ = సత్యశీలమున; కున్ = కు; మెచ్చి = మెచ్చుకొని; వయోరూపసంపన్నుండయిన - వయస్ = యౌవనము; రూప = అందములనెడి; సంపన్నుండు = అధికముగాగలవాడు; అయిన = ఐన; చ్యవనుంజూపి - చ్యవనున్ = చ్యవనుని; చూపి = చూపించి; దంపతుల - దంపతులన్ = భార్యాభర్తలవద్ద; వీడ్కొని = శలవుతీసుకొని; విమానారూఢులై - విమాన = విమానమును; ఆరూఢులు = ఎక్కినవారు; ఐ = అయ్యి; వేలుపులప్రోలికింజనిరి - వేలుపులప్రోలు = స్వర్గమున {వేలుపులప్రోలు - వేలుపుల (దేవతలయొక్క) ప్రోలు (పట్టణము) స్వర్గము}; కిన్ = కి; చనిరి = వెళ్ళిరి; అంత = అంతట.

9-62-సీ.| యాగంబు - యాగంబున్ = యజ్ఞమును; చేయంగనర్థించి - చేయంగన్ = చేయవలెనని; అర్థించి = అనుకొని; శర్యాతి = శర్యాతి; చ్యవనమునీంద్రునాశ్రమము - చ్యవన = చ్యవనుడు యనెడి; ముని = మునులలో; ఇంద్రున్ = ఇంద్రుని వంటివాని; ఆశ్రమమున్ = ఆశమము; కడకుఁగూఁతునల్లునిఁదోడుకొనిపోవు - కడ = వద్ద; కున్ = కు; కూతున్ = పుత్రికను; అల్లునిన్ = అల్లుడిని; తోడ్కొనిపోవు = తీసుకెళ్ళడి; వేడుక - వేడుకన్ = కుతూహలముతో; వచ్చి = వచ్చి; పుత్రికకుఁబార్శ్వంబునందు - పుత్రిక = కూతురు; పార్శ్వంబున్ = చెంత; అందున్ = లో; సూర్యతేజంబున - సూర్య = సూర్యునితో సమానమైన; తేజంబునన్ = తేజస్సుతో; సొంపారు = సుందరముగానున్న; వరుఁగని - వరున్ = యువకుని; కని = చూసి; వీడెవ్వఁడో - వీడు = ఇతను; ఎవ్వడో = ఎవరో; దీని = ఈమెయొక్క; విభుఁడుగాఁడు - విభుడు = భర్త; కాడు = కాడు; చెల్లరే = అయ్యో; యని - అని = అని; పుత్రి = కూతురు; చేసిన = ఆచరిస్తున్న; ప్రియములు = మర్యాదలు; మొక్కులునొల్లక - మొక్కులు = పూజలు; ఒల్లక = అంగీకరింపక; మోము = ముఖము; వాంచి = వంచుకొని.

9-62.1-తే.| మాఱు = సమాధానము; మాటాడ - మాటాడన్ = చెప్పుటకు; దీవింప - దీవింపన్ = దీవించుటకు; మనసు - మనసున్ = మనసు; రోసి = వ్యతిరేకిస్తుండగా; చ్యవనుఁడధికుండు - చ్యవనుడు = చ్యవనుడు; అధికుండు = గొప్పవాడు; మునిజనసత్తముండు - ముని = మునుల; జన = అందరిలోను; సత్తముండు = శ్రేష్ఠుడు; భువనసన్నుతుఁడతఁడెందుబోయెనాతఁడెట్లు - భువన్ = లోకములచే; సన్నుతుడు = కీర్తింపబడువాడు; ఎందున్ = ఎక్కడకు; పోయెన్ = వెళ్ళెను; ఆతడు = అతని; ఎట్టు = ఎలా; వంచింపఁబడియె - వంచింపబడియెన్ = మోసగింపబడెను; వీఁడెవ్వఁడబల - వీడు = ఇతను; ఎవ్వడు = ఎవరు; అబల = స్త్రీ {అబల - బలము లేనామె, స్త్రీ}.

9-63-మ.| తగవే = న్యాయసమ్మతమా, కాదు; ధర్మమె = ధర్మబద్దమా, కాదు; శీలమే = మంచినడతా, కాదు; కులజవై - కులజవు = ఉత్తమవంశస్థురాలవు; ఐ = అయ్యి; దర్శించి - దర్శించి = చూసి; మోదింపనా - మోదింపన్ = సంతోషించేలాగ; ఆ = ఆ; జగదారాధ్యునిఁబుణ్యశీలుఁదపసిన్ - జగత్ = లోకముచే; ఆరాధ్యునిన్ = పూజింపబడువానిని;

పుణ్య = పవిత్రమైన; శీలున్ = నడవడికగలవానిని; తపసిన్ = ఋషిని; సాధ్వీమనస్సమ్మతున్ - సాధ్వీ = పతివ్రతల; మనస్ = మనసులకు; సమ్మతున్ = అంగీకారమైనవానిని; మగనిన్ = భర్తను; మాని = వదలిపెట్టి; భుజంగుఁబొందఁదగునే - భుజంగున్ = విటుని; పొందగాన్ = చేరుట; తగునే = తగినపనా, కాదు; మానంబు - మానంబున్ = మానమును; వాటింపఁగాదగదే - పాటింపగాన్ = పాటించుట; తగదే = వలదా, వలెను; దుర్గతిఁద్రోచితే - దుర్గతిన్ = నరకమార్గమున; త్రోచితే = పడవేసితివికదే; కఠినవై - కఠినవు = దయమాలినదానవు; ఐ = అయ్యి; తండ్రింబతింగూఁతురా - తండ్రిన్ = నాన్నను; పతిన్ = మొగుడుని; కూతురా = పుత్రీ.

9-64-ఆ.| పద్మనయన = సుందరీ {పద్మనయన - పద్మములవంటి కన్నులున్నామె, స్త్రీ}; మగఁడు - మగడు = భర్త; ప్రాయంపు = వయసులోనున్నట్టి; వాడైనఁగాపుపెట్టి - వాడు = వాడు; ఐనన్ = అయినచో; కాపు = కాపలా; పెట్టి = కాసి; కొంతఁగావనేర్చుఁగడఁగి - కొంతన్ = కొంతవరకు; కావన్ = కాపడుకొనుట; నేర్చున్ = చేయగలడు; కడగి = ప్రయత్నించి; ముసలి = పెద్దవయసువాడైన; తపసిగావంగనేర్చునే - తపసి = ముని; కావంగన్ = కాపాడుట; నేర్చున్ = చేయగలడా, లేడు; యువతి - యువతిన్ = పడచుపిల్లని; ముదుకఁగూర్పనొప్పదెందు - ముదుకన్ = ముసలివానికి; కూర్చన్ = కట్టబెట్టుట; ఒప్పదు = సరిపడదు; ఎందున్ = ఎక్కడా.

9-65-వ.| అని = అని; పలికిననప్పరమప్రతివ్రతాలలామంబు - పలికిన్ = అనగా; ఆ = ఆ; పతివ్రతా = పతివ్రతలలో; లలామంబు = శ్రేష్ఠురాలు; చిఱునగవు = చిరునవ్వు; చెక్కుటద్దంబులఁజిడిముడిపడఁదండ్రికిట్లనియె - చెక్కుటన్ = చెక్కిళ్ళనే; అద్దంబులన్ = అద్దలములపై; చిడిముడిపడన్ = తొణికిసలాడుతుండగా; తండ్రిన్ = కన్నవాని; కిన్ = కి; ఇట్లు = ఇలా; అనియె = చెప్పెను;

9-66-క.| నీ = నీయొక్క; యల్లుడితఁడు - అల్లుడు = జామాత; ఇతడు = ఇతను; భార్గవుఁడయ్యా - భార్గవుడు = చ్యవనుడు; అయ్యా = తండ్రి; జారుండుగాఁడు - జారుండు = రంకులాడు; కాడు = కాడు; హర్షముతోడన్ - హర్షము = సంతోషము; తోడన్ = తోటి; నెయ్యంబు = ఆదరమును; నిల్పుమంచునుదొయ్యలి - నిల్పుము = ఉంచుము; అంచున్ = అనుచు; తొయ్యలి = సుందరి; సర్వంబుఁదండ్రితో - సర్వంబున్ = అంతటిని; తండ్రి = నాన్న; తోన్ = తోటి; వినిపించెన్ = చెప్పెను.

9-67-వ.| అంత = అంతట; శర్యాతియునప్రమత్తుండై - శర్యాతియున్ = శర్యాతి; అప్రమత్తుండు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; కూఁతుంగౌగలించుకొని - కూతున్ = కుమార్తెను; కౌగలించుకొని = ఆలింగనముచేసుకొని; గారవంబున నయిదువవవుగమ్మని - గారవంబునన్ = గారాముతో, ప్రీతితో; అయిదువవు = చిరకాలసౌభాగ్యవతివిగ {అయిదువ - 5 వన్నెలు (1మెడలో మంగళసూత్రము 2కాలికి పసుపు 3నుదుట కుంకుమ 4చేతికి గాజులు 5కాలివేళ్ళకి మట్టెలు) కలామె, పునిస్త్రీ}; కమ్ము = ఐ ఉండుము; అని = అని; దీవించెనంత - దీవించెన్ = ఆశీర్వదించెను; అంత = అప్పుడు; భార్యాసహితుండై - భార్యా = పెండ్లముతో; సహితుండు = కూడియున్నవాడు; ఐ = అయ్యి; చ్యవనుండు = చ్యవనుడు; చని = వెళ్ళి; తన = తనయొక్క; మామకు - మామ = మావగారి; కున్ = కి; యాగంబు - యాగంబున్ = యజ్ఞమును; చేయించి = చేయించి;

యొక్క - ఒక్క = ఒక; పాత్రంబున - పాత్రంబునన్ = గిన్నెలో; సోమభాగంబుఁబట్టి - సోమ = సోమరసము; భాగంబున్ = పాలు; పట్టి = చేర్చి; నిజతపోబలంబుననశ్విదేవతలకర్పించినంజూచి - నిజ = తనయొక్క; తపస్ = తపస్సుయొక్క; బలంబునన్ = శక్తివలన; అశ్విదేవతల్ = అశ్వినీదేవతల; కిన్ = కి; అర్పించినన్ = అందించగా; చూచి = చూసి;

9-68-క.| కోపముతోడను - కోపము = కినుక; తోడను = తోటి; వాసవుఁడేపున - వాసవుడు = ఇంద్రుడు {వాసవుడు - వసువులు (రత్నములు) కలవాడు, ఇంద్రుడు}; ఏపునన్ = అతిశయించి; ముని = ఋషి; పైని = మీద; వజ్రమెత్తిన - వజ్రమున్ = వజ్రాయుధమును; ఎత్తిన = సంధించగా; మరలందాపసుండు - మరలన్ = తిరిగి; తాపసుండు = ఋషి; వజ్రి = ఇంద్రుని {వజ్రి - వజ్రాయుధముగలవాడు, ఇంద్రుడు}; భుజముననా - భుజమునన్ = భుజముమీద; ఆ = ఆ; పవి - పవిన్ = వజ్రాయుధమును {పవి - ఎల్లపుడు చరించునది, కులిశము, వజ్రము}; నిలిపెన్ = స్తంభింపజేసెను; జగంబులాశ్చర్యపడన్ - జగంబుల్ = లోకములు; ఆశ్చర్యపడన్ = చకితులగునట్లు.

9-69-వ.| ఇవ్విధంబుననశ్విదేవతలిద్దఱు - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; ఆ = ఆ; అశ్విదేవతలు = అశ్వినీదేవతలు; ఇద్దఱున్ = ఇద్దరు (2); వైద్యులై - వైద్యులు = చికిత్సకులు; ఐ = అయ్యి; సోమపానంబులేనివారయ్యుఁజ్యవను - సోమ = సోమరసమును; పానంబు = తాగుట; లేని = లేనట్టి; వారు = వారు; అయ్యున్ = అయినప్పటికిని; చ్యవను = చ్యవనుని; సామర్థ్యంబునఁబ్రాప్తభాగులయి - సామర్థ్యంబున = నేర్పరితనమువలన; ప్రాప్త = పొందబడిన; భాగులు = భాగము కలవారు; అయి = అయ్యి; చనిరి = పోయిరి; శర్యాతికినుత్తానబర్హియునానర్తుండును - శర్యాతి = శర్యాతి; కిన్ = కి; ఉత్తానబర్హియున్ = ఉత్తానబర్హి; ఆనర్తుండును = ఆనర్తుండు; భూరిషేణుండునను - భూరిషేణుండున్ = భూరిషేణుండు; అను = అనెడి; ముగ్గురుగొడుకులుగలిగిరి - ముగ్గురు = ముగ్గురు; కొడుకులు = పుత్రులు; కలిగిరి = పుట్టిరి; అందు - అందున్ = వారిలో.

9-70-సీ.| ఆనర్తునకు - ఆనర్తున్ = ఆనర్తుని; కున్ = కి; రైవతాహ్వయుండుదయించెనతఁడు - రైవత = రైవతుడు యనెడి; ఆహ్వయుండు = పేరుగలవాడు; ఉదయించెన్ = పుట్టెను; అతడు = అతను; కుశస్థలి = కుశస్థలి; యను - అను = అనెడి; పురంబు - పురంబున్ = నగరమును; నీరధిలోపల - నీరధి = సముద్రము; లోపల = అందు; నిర్మించెఁబెంపుతోనానర్తముఖ - నిర్మించెన్ = నిర్మాణముచేసెను; పెంపు = అతిశయము; తోన్ = తోటి; ఆనర్త = ఆనర్తము; ముఖ = మున్నగు; విషయంబులేలెగనియెఁగకుద్మి - విషయంబులున్ = దేశములను; ఏలెన్ = పరిపాలించెను; కనియెన్ = పొందెను; కకుద్మి = కకుద్మి; ముఖ్యంబైన - ముఖ్యంబు = మొదలగువారు; ఐన = అయిన; నందన = పుత్రులను; శతము - శతమున్ = నూరుమందిని; రైవతుఁడు - రైవతుడు = రైవతుడు; విశాలయశుఁడుదన - విశాల = గొప్ప; యశుడు = కీర్తిమంతుడు; కూఁతు - కూతున్ = కూతురును; రేవతి - రేవతిన్ = రేవతిని; ధాత = బ్రహ్మదేవుని; ముందటఁబెట్టి - ముందటన్ = ఎదురుగా; పెట్టి = నిలబెట్టి; తగు = తగినట్టి; వరునడిగెడి - వరున్ = పెండ్లికొడుకును; అడిగెడి = అడుగుదామనెడి; తలఁపుతోడఁగన్యఁదోడ్కొని - తలపు = భావము; తోడన్ = తోటి; కన్యన్ = అవివాహితను; తోడ్కొని = కూడాతీసుకెళ్ళి.

9-70.1-తే.| బ్రహ్మలోకమునకేగి - బ్రహ్మలోకమునన్ = బ్రహ్మలోకమున; కున్ = కు; ఏగి = వెళ్ళి; యచట - అచటన్ = అక్కడ; గంధర్వ = గంధర్వులను; కిన్నరులజుని - కిన్నరుల్ = కిన్నరులు; అజుని = బ్రహ్మదేవుని; మ్రోలనాటపాటలు - మ్రోలన్ = ముందు; ఆట = నృత్య; పాటలన్ = సంగీతములను; సలుపఁగనవసరంబుగాక - సలుపగన్ = చేయుచుండెడి; అవసరంబు = చూడ అవకాశము; కాక = కుదరక; నిలుచుండెనతఁడొక్క - నిలుచుండెన్ = ఆగెను; అతడు = అతడు; ఒక్క = ఒక; క్షణము = కొద్ది; తడవు = కాలము.

9-71-వ.| అంతనవసరంబయిననజునికి - అంతన్ = అప్పుడు; అవసరంబు = అవకాశము; అయినన్ = కుదరగా; అజున్ = బ్రహ్మదేవుని; కిన్ = కి; నమస్కరించి = మొక్కి; రైవతుండు = రైవతుడు; రేవతింజూపి - రేవతిన్ = రేవతిని; చూపి = చూపించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-72-ఆ.| చాల = మిక్కిలి; ముద్దరాలు - ముద్దరాలున్ = ముగ్ధ, అమాయకురాలు; జవరాలుఁగొమరాలునీ - జవరాలున్ = యౌవ్వనవతి; కొమరాలున్ = సౌందర్యవతి {కొమరాలు - కొమరు (మనోజ్ఞత) రాలు (కలామె) , సుందరి}; ఈ = ఈ; శుభాత్మురాలికెవ్వఁడొక్కొ - శుభాత్మురాలి = మంచిమనసుగలామె; కిన్ = కు; ఎవ్వడున్ = ఎవరైనా; ఒక్క = ఒక; మగఁడు - మగడు = భర్తను; చెప్పుమనిన - చెప్పుము = తెలుపుము; అనిన్ = అనగా; యది - అది = దానిని; చూచి = చూసి; పకపక = పకపకమని; నవ్వి = నవ్వి; భూమిపతికి - భూమిపతి = రాజున {భూమిపతి - భూమి(రాజ్యాని)కిపతి, రాజు}; కిన్ = కు; నలువ = బ్రహ్మదేవుడు {నలువ - నలు(చతుర్) వ(ముఖుడు), బ్రహ్మ}; పలికె = చెప్పెను.

9-73-సీ.| మనుజేశ = రాజ; దీనికై - దీని = ఈమె; కై = కోసము; మదిలోనఁదలఁచిన - మది = మనసు; లోనన్ = అందు; తలచిన = భావించిన; వారలెల్లనుగాలవశతఁజనిరి - వారలు = వారు; ఎల్లన్ = అందరును; కాలవశతన్ = చచ్చి {కాలవశత - కాలమునకు లొంగుట , చావు}; చనిరి = పోయిరి; వారల = వారియొక్క; బిడ్డల - బిడ్డలన్ = పిల్లలను; వారల = వారియొక్క; మనుమల - మనునలన్ = పిల్లలపిల్లలను; వారల = వారియొక్క; గోత్రంబువారినైన - గోత్రంబు = వంశపు; వారిన్ = వారిని; ఐనన్ = అయినప్పటికిని; వినము = ఎవరుచెప్పలేరు; మేదినిమీఁద - మేదిని = భూమి; మీదన్ = పైన; వినుము = తెలుసుకొనుము; నీవచ్చిన - నీవు = నీవు; వచ్చిన = ఇక్కడకొచ్చిన; యీలోననిరువదియేడుమాఱు లొండొండ - ఈ = ఈకొద్దికాలము; లోనన్ = అందే; ఇఱువదియేడు = ఇరవైయేడు (27); మాఱులు = ఆవృత్తులు; ఒక్కొక్కటి = ఒక్కోటి; నాలుగు = నాలుగు (4); యుగములుఁజనియె - యుగములున్ = యుగములుచొప్పున; చనియెన్ = గడిచిపోయినవి; నీవటుగాన - నీవు = నీవు; అటుగాన = అందుచేత; ధరణికినరుగుమిపుడు - ధరణి = భూలోకమున; కిన్ = కు; అరుగుము = వెళ్ళు; ఇపుడు = ఇప్పుడు.

9-73.1-తే.| దేవదేవుండు = నారాయణుడు {దేవదేవుడు - దేవుళ్ళకే దేవుడు , విష్ణువు}; హరి = నారాయణుడు; బలదేవుఁడనఁగ - బలదేవుడు = బలదేవుడు; అనగన్ = అనిపేరుగలవానిగా; భూమిభారంబు - భూమి = భూమాతకు; భారంబున్ = భారమును; మాన్పంగఁబుట్టినాఁడు - మాన్పంగన్ = పోగొట్టుటకు; పుట్టినాడు = జన్మించెను; సకలభూతాత్మకుఁడు - సకల = సమస్తమైన; భూత = జీవులలోను; ఆత్మకుడు = ఉండెడివాడు; నిజాంశంబుతోడ - నిజ =

తన స్వంత; అంశంబు = అంశ; తోడన్ = తోటి; **యువతిమణినిమ్ము** - యువతి = స్త్రీ; మణిన్ = రత్నమువంటామెను; ఇమ్ము = భార్యగా ఇయ్యి; **జనమణికున్నతాత్మ** - జనమణి = పురుషోత్తమునికి; కిన్ = కి; ఉన్నత = గొప్ప; ఆత్మ = మనసుకలవాడా.

9-74-వ.| అని = అని; **యానతిచ్చిన** - ఆనతిచ్చినన్ = చెప్పిన; **బ్రహ్మకు** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కున్ = కి; నమస్కరించి = మొక్కి; **భూలోమునకుఁజనుదెంచి** - భూలోకమున్ = బూలోకమున; కున్ = కు; చనుదెంచి = వచ్చి; **సోదరస్వజనహీనంబగు** - సోదర = తోటివారు; స్వజన = తనవారు; హీనంబు = లేనట్టిది; అగు = ఐన; తన = తనయొక్క; **నగరంబునకా** - నగరంబున్ = పట్టణమున; కున్ = కు; ఆ = ఆ; రాజు = క్షత్రియుడు; వచ్చి = చేరి; **బలభద్రుంగాంచి** - బలభద్రునిన్ = బలరాముని; కాంచి = చూసి; **రేవతీకన్యనతనికిచ్చి** - రేవతీ = రేవతి యనెడి; కన్యన్ = అవివాహితను; అతను = అతని; కిన్ = కి; ఇచ్చి = భార్యగా ఇచ్చి; **నారాయణాశ్రమంబగు** - నారాయణ = నారాయణునికి; ఆశ్రమంబు = నివాసమైనట్టిది; అగు = ఐన; **బదరికావనంబునకు** - బదరికావనంబున్ = బదరికావనమున; కున్ = కు; **నియమంబునఁదపంబుజేయంజనియె** - నియమంబునన్ = నిష్ఠగా; తపంబున్ = తపస్సు; చేయన్ = చేయుటకు; చనియె = వెళ్ళెను.

9-75-క.| **నభగుఁడను** - నభగుడు = నభగుడు; అను = అనెడి; **మనుజపతికిని** - మనుజపతి = రాజు {మనుజపతి - మనుజుల (మానవుల)కు పతి (ప్రభువు), రాజు}; కిని = కి; శుభమతి = మంచిమనసుగలవాడు; **నాభాగుఁడనఁగ** - నాభాగుడు = నాభాగుడు; అనగన్ = అనిపేరుగల; **సుతుఁడుదయించెంబ్రభులై** - సుతుడు = పుత్రుడు; ఉదయించెన్ = పుట్టెను; ప్రభులు = బలిష్ఠులు; ఐ = అయ్యి; కవి = పర్విన‌వాడు; **యను** - అను = అనెడి; **తలఁపున** - తలపునన్ = భావముతో; విభజించిరి = పంచుకొనిరి; **భ్రాతలతని** - భ్రాతలు = సోదరులు; అతని = అతనివంతు; **విత్తమునధిపా** - విత్తమున్ = ధనమును; అధిపా = గొప్పవాడా.

9-76-వ.| **అంత** - అంతన్ = అంతట; **నాభాగుండును** - నాభాగుండునున్ = నాభాగుడు; **బ్రహ్మచారియై** - బ్రహ్మచారి = బ్రహ్మచారి; ఐ = గావచ్చి; తన = తనయొక్క; **తోడంబుట్టువులను** - తోడంబుట్టువులన్ = సోదరులను; **ధనంబు** - ధనంబున్ = సంపదలో; **పాలడిగిన** - పాలు = భాగము పంచిమ్మని; అడిగినన్ = అడుగగా; **వారలుదండ్రి** - వారలు = వారు; తండ్రి = నాన్నగారు; చెప్పిన = చెప్పితే; **క్రమంబుననిచ్చెదమనిన** - క్రమంబునన్ = ఆవిధముగ; ఇచ్చెదము = ఇస్తాము; అనినన్ = అనగా; నాభాగుండు = నాభాగుడు; తండ్రి = తండ్రి; **యగు** - అగు = ఐన; **నభగుకడకుంజని** - నభగుడు = నభగు; కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్ళి; **విభాగంబు** - విభాగంబున్ = పంపకాలు; **చేయుమని** - చేయుము = చేయుము; అని = అని; **పలికిననతండిందునంగిరసులు** - పలికినన్ = చెప్పగా; అతండు = అతడు; ఇందున్ = ఇప్పుడు; అంగిరసులు = అంగిరసులు {అంగిరసులు - అంగిరసగోత్రపువారు}; **మేధగలవారయ్యును** - మేధ = మిక్కలి జ్ఞానము; కలవారు = ఉన్నవారు; అయ్యున్ = అయినను; **సత్త్రయాగంబు** - సత్త్రయాగంబున్ = సత్త్రయాగమును {సత్త్రయాగము - 13 మొదలు 100 దినముల వరకు చేసెడి యజ్ఞబేధము}; **చేయుచునాఱవదినంబుననర్హకర్మంబులుదోఁపక** -

చేయుచున్ = చేస్తూ; ఆఱవది = ఆరో(6); దినంబునన్ = రోజున; అర్హ = తగినట్టి; కర్మంబులు = కర్మకాండ; తోపక = తట్టక; మూఢులయ్యెదరు - మూఢులు = తెలియనివారు; అయ్యెదరు = అవుతారు; వారలకు - వారల = వారి; కున్ = కి; నీవు = నీవు; వైశ్వదేవసూక్తంబులు - వైశ్వదేవ = విశ్వదేవమునకు చెందిన {విశ్వదేవము - విశ్వదేవతల గురించి చేసెడి హోమాధికము}; సూక్తంబులున్ = మంత్రములను; రెండెఱింగించినఁగవి - రెండు = రెండు (2); ఎఱింగించినన్ = తెలుపగా; కవి = పండితుడు, బ్రహ్మజ్ఞాని; యనంబ్రసిద్ధికెక్కెదవు - అనన్ = అనబడి; ప్రసిద్ధి = ఖ్యాతి; కిన్ = కి; ఎక్కెదవు = చెందెదవు; దానంజేసి = అందువలన; వారు = వారు; కృతకృత్యులై - కృతకృత్యులు = కృతార్థులు; ఐ = అయ్యి; స్వర్గంబునకుబోవుచు - స్వర్గంబున్ = స్వర్గమున; కున్ = కు; పోవుచు = వెళ్తూ; సత్త్రపరిశేషితంబైన - సత్ర = సత్రయాగమున; పరిశేషితంబు = మిగిలినది; ఐనన్ = అయిన; ధనంబు - ధనంబున్ = సంపదలను; నీకిచ్చెదరని - నీవు = నీవు; కున్ = కి; ఇచ్చెదరు = ఇస్తారు; అని = అని; పలికినందండ్రి - పలికినన్ = చెప్పగా; తండ్రిన్ = తండ్రిని; వీడ్కొని = శలవుతీసుకొని; నాభాగుండు = నాభాగుడు; చని = వెళ్ళి; యట్ల - అట్లా = ఆ విధము; చేసిననంగిరసులు - చేసినన్ = చేయగా; అంగిరసులున్ = అంగిరసులు; సత్త్రపరిశేషిత - సత్ర = యజ్ఞమున; పరిశేషిత = మిగిలిన; ధనంబులతనికిచ్చి - ధనంబుల్ = సంపదలను; అతన్ = అతని; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చేసి; నాకంబునకుంజనిరి - నాకంబున్ = స్వర్గమున; కున్ = కు; చనిరి = వెళ్ళిపోయిరి; అంత = అప్పుడు.

9-77-క.| అంగిరసులిచ్చు - అంగిరసులు = అంగిరసులు; ఇచ్చు = ఇచ్చెడి; పసిఁడికి - పసిడి = బంగారమున; కిన్ = కు; మంగళమతిఁజేరు - మంగళమతిన్ = పవిత్రమైనబుద్ధితో; చేరు = దగ్గరకెళ్ళుతున్న; నృపుని - నృపునిన్ = క్షత్రియుని; మానిచి = అడ్డగించి; యొకఁడుత్తుంగుఁడుగృష్ణాంగుఁడుదగ - ఒకడు = ఒకతను; ఉత్తుంగుడు = మంచిపొడగరి; కృష్ణాంగుడు = నల్లనివాడు; తగన్ = తగవుగా; ముంగల = ఎదురుగ; నిలుచుండి = ఆగి; విత్తముంజేకొనియెన్ - విత్తమున్ = ధనమును; చేకొనియెన్ = లాగికొనెను.

9-78-వ.| వానింజూచి - వానిన్ = అతనిని; చూచి = ఉద్దేశించి; నాభాగుండుదనకు - నాభాగుండు = నాభాగుడు; తన = తన; కున్ = కు; మునులిచ్చుటంజేసి - మునులు = ఋషులు; ఇచ్చుటన్ = ఇచ్చుట; చేసి = వలన; తన = తనయొక్క; ధనంబని - ధనంబు = సంపద; అని = అని; పలికిననమ్మహాపురుషుండు - పలికినన్ = చెప్పగా; ఆ = ఆ; మహాపురుషుండు = గొప్పవాడు; మీ = మీయొక్క; తండ్రి = నాన్నగారు; చెప్పిన - చెప్పిని = చెప్పిని; క్రమంబ = విధమే; కర్తవ్యంబనిననాభాగుండు - కర్తవ్యంబున్ = చేయదగినది; అనినన్ = అనగా; నాభాగుండు = నాభాగుడు; నభగునడిగిన నతండు - నభగున్ = నభగుని; అడిగినన్ = అడుగగా; అతండు = అతను; యజ్ఞమందిరగతంబయిన - యజ్ఞమందిర = యాగశాల; గతంబు = పూర్వమున్నది; అయిన = అయ్యి; యుచ్ఛిష్టంబగు - ఉచ్ఛిష్టంబు = మిగిలినది; అగు = అయినట్టి; ధనంబుదొల్లి - ధనంబున్ = సంపద; తొల్లి = ఇంతకుముందు; మహామునులు - మహా = గొప్ప; మునులు = ఋషులు; రుద్రునకిచ్చిరది - రుద్రున్ = పరమశివుని {రుద్రుడు - రౌద్రముగలవాడు, శివుడు}; కిన్ = కి; ఇచ్చిరి = ఇచ్చిరి; అది = ఆ; కారణంబుగానా - కారణంబుగాన్ = కారణముచేత; ఆ = ఆ; దేవుండు = భగవంతుడు; సర్వధనంబునకునర్హుండనిన - సర్వ = సమస్తమైన; ధనంబున్ = సంపద; కున్ = కి; అర్హుండు = అర్హతగలవాడు; అనినన్ = అనగా; విని = విని; వచ్చి =

వెనుకకువచ్చి; నాభాగుండు = నాభాగుడు; మహాదేవునకు - మహాదేవున్ = పరమశివుని; కున్ = కి; నమస్కరించి = మొక్కి; దేవా = ప్రభువా; యీా - ఈ = ఈ; ధనంబు = సంపద; నీయధీనంబని - నీ = నీకు; అధీనంబు = చెందును; అని = అని; మా = మాయొక్క; తండ్రి = నాన్నగారు; చెప్పెనేనపరాధంబు - చెప్పెన్ = తెలిపెను; నేన్ = నేను; అపరాధంబున్ = పొరపాటు; చేసితి - చేసితిన్ = చేసేను; సహింపుమనవుడు - సహింపుము = క్షమింపుము; అనవుడు = అనగా; భక్తవత్సలుండగునమ్మహాపురుషుండు - భక్త = భక్తులఎడ; వత్సలుండు = వాత్సల్యముగలవాడు; అగు = ఐన; ఆ = ఆ; మహాపురుషుండు = గొప్పవాడు; నభగు - నభగున్ = నభగునియొక్క; సత్యవచనంబునకు - సత్యవచనంబు = సరియగు తీర్పున; కున్ = కు; నాభాగుని = నాభాగుని; నిజంబునకు - నిజంబున్ = సత్యసంధత; కున్ = కు; మెచ్చి = మెచ్చుకొని; నీవుదప్పక - నీవున్ = నీవు; తప్పక = అబద్ధమాడక; పలికితివి = చెప్పితివి; కావున - కావునన్ = కనుక; సత్త్రపరిశేషితంబగు - సత్త్ర = సత్త్రయాగపు; పరిశేషితంబు = మిగిలినది; అగు = ఐన; ధనంబు - ధనంబున్ = సంపదలను; నీకునిచ్చితినని - నీ = నీ; కున్ = కు; ఇచ్చితిన్ = ఇచ్చివేసితిని; అని = అని; పలికి = చెప్పి; యంతర్దర్శిత్వంబును - అంతర్దర్శిత్వంబును = ఆత్మదర్శనము; సనాతనంబగు - సనాతనంబు = మిక్కిలి పురాతనము; అగు = అయినట్టి; బ్రహ్మజ్ఞానంబునునుపదేశించి - బ్రహ్మజ్ఞానంబునున్ = బ్రహ్మజ్ఞానమును; ఉపదేశించి = ఉపదేశించి {ఉపదేశించు - సమంత్రముగా సాంగికముగ విధివిధానములతో నేర్పుట}; తిరోహితుండయ్యె - తిరోహితుండు = మాయమైనవాడు; అయ్యె = అయ్యెను; ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

9-79-క.| భువిలో - భువి = భూలోకము; లోన్ = అందు; నాభాగునికథదవిలి - నాభాగుని = నాభాగుని యొక్క; కథన్ = వృత్తాంతమును; తవిలి = పూని, శ్రద్ధపూని; మతిన్ - మదిన్ = మనసునందు; రేపుమాపుఁదలఁచినమాత్రంగవి - రేపుమాపున్ = ప్రతిదినము; తలచిన = మననముచేసిన; మాత్రన్ = అంతమాత్రముచేతనే; కవి = పండితుడు; యగు - అగున్ = ఐపోవును; మంత్రజ్ఞుండగుఁబ్రవిమల - మంత్రజ్ఞుండు = మంత్రసిద్ధిపొందినవాడు; అగున్ = అగును; ప్రవిమల = మిక్కలి స్వచ్ఛమైన; గతిఁబొందు - గతిన్ = ముక్తిని; పొందున్ = పొందును; నరుఁడు - నరుడు = మానవుడు; భద్రాత్మకుఁడై - భద్రాత్మకుండు = శుభములుగలవాడు; అయ్యి = అయ్యి.

9-80-వ.| అంత - అంతన్ = ఆతరువాత; నాభాగునకునంబరీషుండు - నాభాగున్ = నాభాగుని; కున్ = కి; అంబరీషుండు = అంబరీషుడు; జనియించెనతని - జనియించెన్ = పుట్టెను; అతని = అతని; యందు - అందున్ = ఎడల; జగదప్రతిహతంబైన - జగత్ = లోకమున; అప్రతిహతంబు = తిరుగులేనిది; ఐన = అయినట్టి; బ్రాహ్మణశాపంబు - బ్రాహ్మణ = బ్రాహ్మణుని; శాపంబున్ = శాపముకూడ; నిరర్థకంబయ్యెననిన - నిరర్థకంబు = వ్యర్థమైనది; అయ్యెన్ = అయిపేయినది; అనినన్ = అనగా; విని = విని; యేమి - ఏమి = ఎట్టి; కారణంబున - కారణంబునన్ = కారణముచేత; దురంతంబైన - దురంతంబు = దాటరానిది; ఐన = అయినట్టి; బ్రహ్మదండంబువలననతండు - బ్రహ్మదండంబున్ = బ్రహ్మశాపము; వలనన్ = నుండి; అతండు = అతడు; విడువంబడియెనననినప్పుడమిఱేనికి - విడువంబడియెన్ = తప్పించుకొనబడెను; అనినన్ = అనగా; ఆ = ఆ; పుడమిఱేని = రాజున; కిన్ = కు; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-81-శా.| సప్తద్వీప = సప్తద్వీపములకూడిన {సప్తద్వీపములు - 1జంబూ 2ప్లక్ష 3శాల్మలీ 4కుశ 5క్రౌంచ 6శాక 7పుష్కర అనెడి ఏడు ద్వీపములు }; విశాలభూభరము - విశాల = విశాలమైన; భూ = భూమండల; భారమున్ = బాధ్యతను; దోస్తంభంబునంబూని - దోః = భుజములు అనెడి; స్తంభంబునన్ = స్తంభములపైన; పూని = ధరించి; సంప్రాప్తశ్రీయుతుఁడై - సంప్రాప్త = లభించిన; శ్రీయుతుండు = శుభములుగలవాడు; ఐ = అయ్యి; మహావిభవసంపచ్చాతురింగల్గి - మహావిభవ = రాజభోగములు; సంపత్ = సంపదలు; చాతురిన్ = చాతుర్యము; కల్గి = పొంది; దుర్వ్యాప్తింజెందక - దుర్వ్యాప్తిన్ = చెడునడతను; చెందక = లోనుగాక; వైష్ణవార్చనల - వైష్ణవ = హరి; అర్చనలన్ = పూజలందు; మేరంగాలముంబుచ్చుచున్ - మేరన్ = మాత్రమే; కాలమున్ = సమయమంతను; పుచ్చుచున్ = గడుపుతూ; సుప్తింబొందక - సుప్తిన్ = ఏమరుపాటును; పొందక = చెందకుండగ; యొప్పె - ఒప్పెన్ = పేరుపొందెను; సద్గుణగరిష్ఠుండంబరీషుండిలన్ - సద్గుణ = మంచిగుణములతో; గరిష్ఠుండు = గొప్పవాడు; అంబరీషుండు = అంబరీషుడు; ఇలన్ = ఈలోకమునందు.

9-82-సీ.| చిత్తంబు - చిత్తంబున్ = మనసు; మధురిపు = నారాయణుని {మధురిపుడు - మధుయనెడి రాక్షసుని శత్రువు, విష్ణువు}; శ్రీపాదముల - శ్రీ = శుభకరమైన; పాదములన్ = పాదాల; యంద - అందన్ = మీదమాత్రమే; పలుకులు = మాటలు; హరిగుణపఠనమంద - హరి = నారాయణుని {హరి - భక్తుల హృదయములను ఆకర్షించువాడు , విష్ణువు}; గుణ = గుణములను; పఠనము = సంకీర్తనములు; అంద = మీదమాత్రమే; కరములు - కరములున్ = చేతులు; విష్ణుమందిర మార్జనములంద - విష్ణు = నారాయణుని {విష్ణువు - విశ్వమున వ్యాపించువాడు, హరి}; మందిర = గుడి; మార్జనములు = శుభ్రపరచుట; అంద = మీదమాత్రమే; శ్రవములు = చెవులు; హరికథాశ్రవణమంద - హరి = నారాయణుని; కథా = వృత్తాంతములను; శ్రవణము = వినుట; అంద = మీదమాత్రమే; చూపులు = చూపులు; గోవిందరూపవీక్షణమంద - గోవింద = నారాయణుని {గోవిందుడు - గోవుల (ఆవుల, నీళ్ళు, జీవుల)కు ఒడయుడు, విష్ణువు}; రూప = స్వరూపములను; వీక్షణము = చూచుట; అంద = మీదమాత్రమే; శిరము = తల; కేశవనమస్కృతుల - కేశవ = నారాయణుని {కేశవుడు - కేశియనెడి రాక్షసిని చంపినవాడు, విష్ణువు}; నమస్కృతులు = తలవంచినమస్కరించుట; యంద - అంద = మీదమాత్రమే; పదములీశ్వరగేహపరిసర్పణములంద - పదములు = కాళ్లు; ఈశ్వర = నారాయణుని; గేహన్ = గుడిలో; పరిస్పరణములు = చుట్టిరావడము; అంద = మీదమాత్రమే; కామంబు - కామంబున్ = కోరికలు; చక్రికైంకర్యమంద - చక్రి = నారాయణుని {చక్రి - చక్రము ఆయుధముగాగలవాడు, విష్ణువు}; కైంకర్యము = సేవించుటలు; అంద = మీదమాత్రమే.

9-82.1-తే.| సంగమచ్యుతజనతనుసంగమంద - సంగము = తగులము; అచ్యుత = నారాయణుని {అచ్యుతుడు - భ్రంశములేనివాడు, విష్ణువు}; జనత = అనుయాయుల; అనుసంగము = అనుసరించుట; అంద = మీదమాత్రమే; ఘ్రాణమసురారి - ఘ్రాణము = ముక్కు; అసురారి = నారాయణుని {అసురారి - అసురుల (రాక్షసుల) అరి (శత్రువు), విష్ణువు}; భక్తాంఘ్రికమలమంద - భక్త = భక్తుల; అంఘ్రి = పాదముల; అంద = మీదమాత్రమే; రసనఁదులసీదళములంద - రసనన్ = నాలుక; తులసీదళములు = తులసీదళములు; అంద = మీదమాత్రమే; రతులుపుణ్య - రతులు = అనురాగములు;

పుణ్య = పుణ్యుని, నారాయణుని; సంగతుల = విషయములు; యంద - అంద = మీదమాత్రమే; యా - ఆ = ఆ; రాజచంద్రమునకు - రాజ = రాజులనెడి తారకలలో; చంద్రమున్ = చంద్రునివంటివాని; కున్ = కి.

9-83-వ.| మఱియునమ్మహీవిభుండు - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; మహీవిభుండు = రాజు {మహీవిభుడు - మహి (భూమి)కి విభుడు(ప్రభువు), రాజు}.

9-84-సీ.| ఘన = గొప్ప; వైభవంబునఁగల్మషదూరుఁడై - వైభవంబునన్ = వైభవముతో; కల్మష = పాపములకు; దూరుడు = దూరముగనున్నవాడు; ఐ = అయ్యి; యజ్ఞేశునీశునబ్జాక్షుఁగూర్చి - యజ్ఞేశున్ = నారాయణుని {యజ్ఞేశుడు - యజ్ఞములకు అధిపతి , విష్ణువు}; ఈశున్ = నారాయణుని; అబ్జాక్షున్ = నారాయణుని {అబ్జాక్షుడు - పద్మములవంటి కన్నులు గలవాడు, విష్ణువు}; కూర్చి = గురించి; మొనసి = పూని; వసిష్ఠాది - వసిష్ఠ = విసిష్ఠుడు; ఆది = మున్నగు; మునివల్లభులతోడఁదగిలి - ముని = మునులలో; వల్లభులు = శ్రేష్ఠుల; తోడన్ = తోటి; తగిలి = చేరి; సరస్వతీ = సరస్వతీనదియొక్క; తటమునందు - తటమున్ = ఒడ్డు; అందున్ = పైన; మేధతో - మేధ = చుఱుకైనబుద్ధి {మేధ - చురుకుదనముగల బుద్ధి (జ్ఞాపకశక్తి కలదికానిది)}; తోన్ = తోటి; బహువాజిమేధంబులొనరించె - బహు = అనేకమైన; వాజిమేధంబులు = అశ్వమేధయాగములు; ఒనరించె = చేసెను; గణుతింపరాని - గణుతింప = లెక్కపెట్టుటకు; రాని = సాధ్యముకానన్ని; దక్షిణలుబెట్టి - దక్షిణలు = దక్షిణలు; పెట్టి = ఇచ్చి; సమలోష్టహేముఁడై - సమలోష్టహేముఁడు = సమదృష్టికలవాడు {సమలోష్టహేముడు -సమ (సమదృష్టి) లోష్ట (మట్టిపెళ్ళలు) హేమ (బంగారము)లందు గలవాడు , సమదృష్టిగలవాడు}; ఐ = అయ్యి; సర్వకర్మంబులు - సర్వ = సమస్తమైన; కర్మంబులున్ = కర్మలను; హరిపరంబులుగాఁగనవని - హరి = నారాయణుని; పరంబులు = సమర్పించినది; కాగన్ = అయినట్లు; అవనిన్ = భూమండలమును; యేలె - ఏలెన్ = పరిపాలించెను.

9-84.1-ఆ.| విష్ణుభక్తులందు - విష్ణు = హరి; భక్తులు = భక్తులు; అందున్ = ఎడల; విష్ణువునందుఁగలంక - విష్ణువున్ = హరి; అందున్ = ఎడల; కలంక = గురి; యెడల - ఎడల = అతిశయించగ; మనసు = మనసును; లంకె = లగ్నము; పెట్టి = చేసి; విహితరాజ్యవృత్తి - విహిత = నియమించబడిన; రాజ్య = రాజ్యపాలన; వృత్తిన్ = ధర్మమును; విడువని = వదలివేయని; వాఁడునై - వాడున్ = వాడు; ఐ = అయ్యి; యతఁడు - అతడు = అతడు; రాచతపసి = రాజర్షి; యనఁగనొప్పె - అనగన్ = అనుటకు; ఒప్పెన్ = తగియుండెను.

9-85-వ.| వెండియునమ్మహాభాగవతుండు - వెండియు = ఇంకను; ఆ = ఆ; మహా = గొప్ప; భాగవతుండు = భాగవతుడు.

9-86-క.| హరి = నారాయణుడు; యని - అని = అనుచు; సంభావించును = పలకరించును; హరి = మాధవ; యని - అని = అనుచు; దర్శించునంటునాఘ్రాణించున్ - దర్శించునున్ = చూచును; అంటున్ = తాకును; ఆఘ్రాణించును = వాసనచూచును; హరి = గోవింద; యని - అని = అనుచు; రుచిగొనఁదలఁచును - రుచిగొనదలచును = రుచిచూచును;

హరిహరి = ఆహా; ఘనునంబరీషునలవియె - ఘనున్ = గొప్పవాడు; అంబరీషున్ = అంబరీషును; అలవియె = సాధ్యమా, కాదు; పొగడన్ = కొనియాడుట.

9-87-వ.| ఇట్లు = ఈ విధముగ; పుణ్యచిత్తుండునీశ్వరాయత్తుండునై - పుణ్యచిత్తుండు = పుణ్యాత్ముడు; ఈశ్వర = నారాయణుని; ఆయత్తుండున్ = లగ్నమైనచిత్తంగలవాడు; ఐ = అయ్యి; యల్లనల్లన - అల్లనల్లన = అనాయాసముగ; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యపాలన; చేయుచున్న = చేస్తున్న; సమయంబున = సమయమునందు. 9-88-ఆ.| ఆతనికీహ - అతని = అతని; కిన్ = కి; ఈహ = ఆసక్తి; మాసె - మాసెన్ = ఉడిగిపోయినది; హరులందుఁగరులందు - హరులు = గుర్రములు; అందున్ = ఎడల; కరులు = ఏనుగులు; అందున్ = ఎడల; ధనములందుఁగేళివనములందుఁబుత్రులందు - ధనములు = సంపదలు; అందున్ = ఎడల; కేళీవనములు = ఉద్యానవనముల; అందున్ = ఎడల; పుత్రులు = కొడుకుల; అందున్ = ఎడల; బంధుమిత్రుల - బంధు = బంధువులు; మిత్రుల = స్నేహితులు; యందునుబురమునందునంతిపురమునందు - అందునున్ = ఎడల; పురము = రాజధాని; అందున్ = ఎడల; అంతిపురము = స్త్రీసౌఖ్యములు; అందు = ఎడల;

9-89-వ.| అంతఁగొంతకాలంబునకమ్మేదినీకాంతుండు - అంతన్ = అప్పుడు; కొంతకాలంబున్ = కొన్నాళ్ళ; కున్ = కు; ఆ = ఆ; మేదినీకాంతుండు = రాజు {మేదినీకాంతుడు - మేదిని (భూమి)కి కాంతుడు (భర్త) , రాజు}; సంసారంబువలని - సంసారంబున్ = సంసారము; వలని = అందు; తగులంబు = మోహమును; విడిచి = వదలిపెట్టి; నిర్మలుండై - నిర్మలుండు = పరిశుద్ధుడు; ఐ = అయ్యి; యేకాంతంబున - ఏకాంతంబునన్ = అనన్యముగ; భక్తిపరవశుండై - భక్తి = భక్తివలన; పరవశుండు = మేనుమరచినవాడు; ఐ = అయ్యి; యుండనా - ఉండన్ = ఉండగా; ఆ = ఆ; రాచతపసికి - రాచతపస్ = రాజర్షి; కిన్ = కి; భక్తలోకవత్సలుండగు - భక్త = భక్తులు; లోక = అందరకు; వత్సలుండు = వాత్సల్యముగలవాడు; అగు = ఐన; పురుషోత్తముండు = నారాయణుడు; ప్రతిభటశిక్షణంబును - ప్రతి = శత్రు; భట = వీరులను; శిక్షణంబునున్ = శిక్షించెడిది; నిజజనరక్షణంబును - నిజ = తన; జన = వారిని; రక్షణంబును = కాపాడెడిది; నిఖిలజగదవక్రంబునునగు - నిఖిల = సమస్తమైన; జగత్ = లోకములందు; అవక్రంబునున్ = అడ్డులేనిది; అగు = ఐన; చక్రంబునిచ్చి - చక్రంబున్ = (సుదర్శన) చక్రమును; ఇచ్చి = ఇచ్చి; చనియె = వెళ్ళెను; అంత - అంతన్ = అంతట.

9-90-క.| తనతోడి - తన = తన; తోడి = తోపాటు; నీడకైవడిననురూపగుణాఢ్య - నీడ = నీడ; కైవడి = వలె; అనురూప = అనుకూలవిధమైన; గుణ = సుగుణములతో; ఆఢ్య = సంపన్నురాలు; యైన - ఐన = అయినట్టి; యాత్మమహిషితో - ఆత్మ = పట్టపు; మహిషి = రాణి; తోన్ = తోటి; జనవిభుఁడు - జనవిభుడు = రాజు {జనవిభుడు - జనులకు ప్రభువు, రాజు}; ద్వాదశీవ్రతమొనరన్ - ద్వాదశీవ్రతమున్ = ద్వాదశీవ్రతమును {ద్వాదశీవ్రతము -ప్రతి ఏకాదశినాడు ఉపవాసముండి కార్తీక శుక్ల ద్వాదశిగడియలలో పారణము ఉద్వాసన చేసెడి వ్రతము }; ఒనరన్ = చక్కగా; హరిఁగూర్చి - హరిన్ = నారాయణుని; గూర్చి = ఉద్దేశించి; చేసెనొక - చేసెన్ = ఆచరించెను; ఒక = ఒకానొక; యేఁడధిపా - ఏడు = సంవత్సరము; అధిపా = రాజా.

9-91-వ.| ఇట్లు = ఇలా; **వ్రతంబు** - వ్రతంబున్ = వ్రతమును; చేసి = ఆచరించి; **యా** - ఆ = ఆ; **వ్రతాంతంబునంగార్తికమాసంబున** - వ్రత = వ్రతముయొక్క; అంతం = పూర్తిఅయినప్పుడు; కార్తిక = కార్తీక; మాసంబునన్ = నెలలో; మూఁడు = మూడు (3); **రాత్రులుపవసించి** - రాత్రులు = రోజులురాత్రులందు; ఉపవసించి = నిరాహారముగనుండి; **కాళిందీజలంబుల** - కాళిందీ = కాళిందీమడుగు {కాళింది - యమునానదిలోని ఒకమడుగు }; జలంబులన్ = నీటిలో; **స్నాతుండయి** - స్నాతుండు = స్నానముచేసినవాడు; అయి = అయ్యి; **మధువనంబున** - మధు = మధు యనెడి ; వనంబునన్ = తోటలో; **మహాభిషేకవిధానంబున** - మహాభిషేక = మహాభిషేకపు; విధానంబునన్ = పద్ధతితో; **విహితపరికరసుసంపన్నుండయి** - విహిత = అవసరమైన; పరికర = సాధనములు; సుసంపన్నుండు = పుష్కలముగాగలవాడు; అయి = అయ్యి; **హరినభిషేకంబుజేసి** - హరిన్ = హరిప్రతిమకు; అభిషేకంబున్ = అభిషేకము; చేసి = ఆచరించి; **మనోహరంబులయిన** - మనోహరంబులు = చక్కటివి; అయిన = ఐన; **గంధాక్షతంబులు** - గంధ = గంధములు; అక్షతంబులన్ = అక్షింతలు; సమర్పించి = నివేదించి; **యభినవామోదంబులైన** - అభినవ = సరికొత్త; ఆమోదంబులు = సువాసనలుగలవి; ఐన = అయినట్టి; **పుష్పంబులంబూజించి** - పుష్పంబులన్ = పూలతో; పూజించి = పూజచేసి; తదనంతరంబ = ఆతరువాత.

9-92-శా.| **పాలేత్రై** - పాలు = క్షీరములు; ఏత్రై = కాలువలుగట్టి; **ప్రవహింపనంగరుచులంబ్రాయంబులున్** - ప్రవహింపన్ = పారెడివు; అంగ = శరీరములు; రుచులున్ = కాంతులుగలవి; ప్రాయంబులున్ = మంచివయసులోనున్నవి; **రూపముల్మేలై** - రూపములు = స్వరూపములు; మేలు = మంచిగానున్నవి; ఐ = అయ్యి; **ధూర్తులుగాక** - ధూర్తులు = పొగరుమోతువి; కాక = కానివి; **వెండిగొరిజల్హేమోరుశృంగంబులుం** - వెండి = వెండితొడుగులుగల; గొరిజలున్ = కాలిగిట్టలు; హేమ = బంగారుకుప్పెలుగల; ఉరు = పెద్ద; శృంగంబులున్ = కొమ్ములుతో; **గ్రాలంగ్రేపుల** - క్రాలన్ = విలసిల్లుతుండగా; క్రేపులన్ = దూడల; **యబ్జునాఁకుచును** - అబ్జు = మెడవంపును; నాకుచునున్ = నాకుతూ; **రంగచ్చేలలై** - రంగత్ = మెరుస్తున్న; చేలలు = వస్త్రములుగలవి; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; మందాలన్ = పాడి పశువులను; **న్యర్బుదషట్కమిచ్చె** - న్యర్బుదషట్కము = ఆరువందలకోట్లు; ఇచ్చెన్ = దానముచేసెను; **విభుఁడు దృద్వైదిక** - విభుడు = రాజు; ఉదృత్ = మిక్కిలి; వైదిక = వేదజ్ఞానముగలవిప్రుల; **శ్రేణికిన్** - శ్రేణి = సమూహము; కిన్ = కి.

9-93-క.| పెక్కండ్రు = అనేకమంది; **విప్రవరులకు** - విప్ర = బ్రహ్మణ; వరులు = శ్రేష్ఠుల; కున్ = కు; **గ్రక్కుననతిభక్తితోడఁగడుపులు** - గ్రక్కునన్ = శీఘ్రముగా; అతి = మిక్కిలి; భక్తి = శ్రద్ధ; తోడన్ = తోటి; కడుపులు = కడుపులు; **నిండంజొక్కపుటన్నంబిడి** - నిండన్ = నిండేటట్లుగ; చొక్కపు = చక్కటి; అన్నంబున్ = భోజనము; ఇడి = పెట్టి; **విభుఁడొక్కెడఁబారణము** - విభుడు = రాజు; ఒక్క = ఒక; ఎడన్ = సమయమున; పారణమున్ = ఉపవాసానంతరభాజనము; **చేయనుద్యోగింపన్** - చేయన్ = చేయుటకు; ఉద్యోగింపన్ = సిద్ధపడుతుండగ.

9-94-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమున.

9-95-క.| భాసుర = ప్రసిద్ధముగ; **నిగమపదోపన్యాసుఁడు** - నిగమ = వేద; పద = మార్గమునందు; ఉపన్యాసుడు = ఉండువాడు; **సుతపోవిలాసుఁడనుపమ** - సు = మంచి; తపస్ = తపశ్శక్తితో; విలాసుడున్ = విలసిల్లెడివాడు; అనుపమ = సాటిలేని; **యోగాభ్యాసుఁడు** - యోగ = యోగమును; అభ్యాసుడు = అభ్యాసమున నిపుణుడు; **రవిభాసుఁడు** - రవి = సూర్యునివంటి; భాసుడు = ప్రకాశించువాడు; **దుర్వాసుఁడతిథి** - దుర్వాసుడు = దుర్వాసుడు; అతిథి = అతిథిగా; **యయ్యెఁదన్నివాసంబునకున్** - అయ్యెన్ = వచ్చెను; తత్ = అతని; నివాసంబున్ = ఇంటి; కిన్ = కి.

9-96-వ.| **అట్లతిథి** - అట్లు = అలా; అతిథి = అతిథి; **యై** - ఐ = కాగ; **వచ్చిననమ్మునివల్లభునకుఁబ్రత్యుత్థానంబు** - వచ్చినన్ = రాగా; ఆ = ఆ; ముని = మునులలో; వల్లభున్ = ప్రభువు; కున్ = కి; ప్రత్యుత్థానంబన్ = లేచి ఎదురువెళ్ళుట; చేసి = చేసి; **కూర్చుండ** - కూర్చుండన్ = కూర్చొనుటకు; గద్దియ = ఉన్నతాసనము; **యిడి** - ఇడి = ఇచ్చి; **పాదంబులుగడిగి** - పాదంబులన్ = కాళ్లు; కడిగి = నీటితోశుభ్రపరచి; పూజించి = పూజచేసి; **క్షేమంబరసి** - క్షేమంబున్ = కుశలప్రశ్నలు; అరసి = అడిగి; తన = తనయొక్క; **యింటనన్నంబుగుడువుమని** - ఇంటన్ = నివాసమునందు; అన్నంబున్ = భోజనము; కుడువుము = తినుము; అని = అని; **నమస్కరించిననమ్మహాత్ముండు** - నమస్కరించినన్ = ప్రార్థించగా; ఆ = ఆ; మహాత్ముండు = గొప్పవాడు; సంతసించి = సంతోషించి; **భోజనంబునకునంగీకరించి** - భోజనంబున్ = అన్నముతినుట; కున్ = కు; అంగీకరించి = ఒప్పుకొని; **నిర్మలంబులగు** - నిర్మలంబు = స్వచ్ఛమైనవి; అగు = ఐన; **కాళిందీజలంబులంబరమధ్యానంబు** - కాళిందీ = కాళిందిమడుగు; జలంబులన్ = నీటిలో; పరమ = అధికమైన; ధ్యానంబున్ = ధ్యానము; **చేయుచు** - చేయుచున్ = చేస్తూ; మునింగి = స్నానముచేయుచు; లేచిరాక = బయటకురాకుండగ; తడవు = ఆలస్యము; **చేసిన** - చేసినన్ = చేయగా; **ముహూర్తార్థావశిష్ట** - ముహూర్త = ముహూర్తకాలములో; అర్థ = సగముమాత్రమే; అవశిష్ట = మిగిలినది; **యగు** - అగు = అయినట్టి; ద్వాదశి = ద్వాదశితిథి; **యందుఁబారణ** - అందున్ = సమయములోనే; పారణ = పారణ; **చేయవలయుటఁజింతించి** - చేయవలయుటన్ = చేయవలసియుండుటను; చింతించి = ఆలోచించుకొని; **బ్రాహ్మణాతిక్రమదోషంబునకు** - బ్రాహ్మణ = బ్రాహ్మణులు; అతిక్రమ = అలక్ష్యముచేసిన; దోషంబున్ = తప్పున; కున్ = కు; శంకించి = అనుమానపడి; **విద్వజ్జనంబుల** - విద్వత్ = జ్ఞానులైన; జనంబులన్ = వారిని; రావించి = పిలిపించి; **వారలనుద్దేశించి** - వారలన్ = వారి; ఉద్దేశించి = తోటి.

9-97-క.| ముని = ఋషి; **నీరుజొచ్చి** - నీరు = నీటిలోనికి; చొచ్చి = స్నానమునకువెళ్ళి; వెడలడు = బయటకురాడు; **చనియెడు** - చనియెడున్ = వెళ్ళిపోవుచున్నది; **ద్వాదశియునింత** - ద్వాదశియున్ = ద్వాదశితిథి; ఇంతన్ = ఇంతసమయము; **చనియెన్నీలోనన** - చనియెన్ = అయిపోయినది; ఈలోనన్ = ఈలోపల; పారణయున్ = ఆహారముగ్రహించుట; వలయును = చేయవలెను; **వినిపింపుండర్థధర్మవిధమెట్టిదియో** - వినిపింపుండు = చెప్పండి; అర్థ = తగిన; ధర్మ = ధర్మమైన; విధము = చేయవలసినది; ఎట్టిదియో = ఎలానో.

9-98-వ.| అని = అని; **పలికిననా** - పలికినన్ = అడుగగా; ఆ = ఆ; **రాజునకు** - రాజున్ = రాజున; కున్ = కు; **బ్రాహ్మణజనులిట్లనిరి** - బ్రాహ్మణ = విప్రుల; జనులు = సమూహము; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

9-99-ఆ.| అతిథి = భోజనార్థమువచ్చినవాడు; **పోయిరామినధిప** - పోయి = వెళ్ళి; రామిన్ = రాకపోవుటచేత; అధిప = రాజా; **యీ** - ఈ = ఈ; ద్వాదశి = ద్వాదశిగడియలలోనే; పారణంబు = తినుట; **మానఁబాడిగాదుగుడువకుంటగాదు** - మానన్ = మానివేయుట; పాడి = ధర్మము; కాదు = కాదు; కుడువకుంటన్ = తినకుండుట; కాదు = కాదు; **కుడుచుటయునుగాదు** - కుడుచుటయును = తినుట; కాదు = కాదు; **సలిలభక్షణంబు** - సలిల = మంచినీరు; భక్షణంబు = తీసుకొనుట; సమ్మతంబు = అంగీకారయోగ్యమైనది.

9-100-వ.| అని = అని; **ధర్మసందేహంబు** - ధర్మసందేహంబున్ = ఏది ధర్మము అనెడి శంక; **పాపినవా** - పాపినన్ = పోగొట్టగా; ఆ = ఆ; **రాజర్షిశ్రేష్ఠుండును** - రాజర్షి = రాజుగానున్న ఋషులలో; శ్రేష్ఠుండును = ఉత్తముడును; **మనంబున** - మనంబునన్ = మనసునందు; **హరిందలంచి** - హరిన్ = నారాయణుని; తలంచి = ధ్యానించి; **నీరు** - నీరున్ = నీటిని; పారణంబు = పారణము; చేసి = చేసి; **జలంబుల** - జలంబులన్ = నీటిలో; మునింగిన = స్నానమునకెళ్ళిన; తపసి = ఋషి; **రాకకెదురుచూచుచున్న** - రాక = తిరిగి వచ్చుట ; కున్ = కు; ఎదురుచూచుచున్న = ప్రతీక్షించుచున్న; సమయంబున = సమయమునందు.

9-101-సీ.| **యమునలోఁగృతకృత్యుఁడై** - యమునన్ = యమునానది; లోన్ = అందు; కృతకృత్యుండు = పనిపూర్తిచేసుకొన్నవాడు; ఐ = అయ్యి; వచ్చి = తిరిగివచ్చి; **రాజుచే** - రాజు = రాజు; చేన్ = చేత; **సేవితుండై** - సేవితుండు = మర్యాదలుపొందినవాడు; ఐ = అయ్యి; **రాజుచేష్టితంబు** - రాజు = రాజు; చేష్టితంబున్ = చేసినపనిని; **బుద్ధిలోనూహించి** - బుద్ధి = మనసు; అందున్ = లో; ఊహించి = ఊహించి; **బొమముడిమొగముతోనదరెడి** - బొమముడి = కనుబొమలుముడిచిన; మొగము = ముఖము; తోన్ = తో; అదిరెడి = కంపించెడి; **మేనితోనాగ్రహించి** - మేని = దేహము; తోన్ = తోటి; ఆగ్రహించి = కోపించి; రెట్టించి = (స్వరము) పెంచుతూ; **యాఁకలిగొట్టుమిట్టాడంగనీ** - ఆకలిన్ = ఆకలితో; కొట్టుమిట్టాడంగ = కరకరలాడుతుండ; ఈ = ఈ; **సంపదున్మత్తునీ** - సంపత్ = అధికమైనసంపదవలన; ఉన్మత్తునిన్ = పిచ్చిపట్టినవానిని; ఈ = ఈ; **నృశంసునీ** - నృశంసున్ = రాజును; ఈ = ఈ; **దురహంకారునిందఱుఁగంటిరే** - దురహంకారుని = చెడ్డఅహంకారముగలవాని; ఇందఱున్ = అంతమంది; కంటిరే = చూసారా; **విష్ణుభక్తుఁడుగాడు** - విష్ణు = నారాయణునికి; భక్తుడు = భక్తుడు; కాడు = కాడు; **వీఁడు** - వీడు = ఇతను; **నన్నుఁగుడువ** - నన్నున్ = నన్ను; కుడువన్ = భోజనముచేయుటకు.

9-101.1-తే.| రమ్మని = పిలిచి; **మునుముట్టఁగుడిచినాఁడు** - మునుముట్ట = ముందుగానే; కుడిచినాడు = భుజించినాడు; **ధర్మభంగంబు** - ధర్మ = ధర్మమునకు; భంగంబున్ = విరుద్ధముగ; చేసి = చేసి; **దుష్కర్ముఁడయ్యెనయిననిప్పుడు** - దుష్కర్ముడు = పాపి; అయ్యెన్ = అయిపోయినాడు; అయినన్ = అందుచేత; ఇప్పుడు = ఇప్పుడు; **చూపెదనన్నిదిశల** - చూపెదన్ = నిరూపించెదను; అన్ని = సర్వ; దిశలన్ = దిక్కులందు; **నేనుగోపింప** - నేను = నేను; కోపింపన్ = కోపగించినచో; **మాన్పువాఁడెవ్వఁడనుచు** - మాన్పువాడు = ఆపగలవాడు; ఎవ్వడు = ఎవడున్నాడు, లేడు; అనుచున్ = అంటూ.

9-102-చ.। **పెటపెటఁబండ్లుగీఁటుచును** - పెటపెట = పటపటమని; పండ్లు = పళ్ళు; గీటుచున్ = కొరుకుతూ; **భీకరుఁడై** - భీకరుడు = భయముగొల్పువాడు; ఐ = అయ్యి; **కనుఁగ్రేవ** - కను = కళ్ళ; గ్రేవన్ = కొనలనుండి; నిప్పుకల్ = నిప్పుకణములు; **పొటపొటరాల** - పొటపొట = చిటపటమని; రాలన్ = రాలుతుండగ; **గండములుప్పొంగ** - గండములున్ = చెంపలు; ఉప్పొంగ = ఉబ్బునట్లు; **మునీంద్రుఁడుహుంకరించుచున్** - ముని = మునులలో; ఇంద్రుండు = ఇంద్రునివంటివాడు; హుంకరించుచున్ = హుంకారముచేయుచు; జట = సిగలోనిజటను; **మొదలంటఁగాఁబెఱికి** - మొదలంటన్ = సమూలముగ; పెఱికి = పీకి; చక్కన = చక్కగ; దానన = దానితోనే; **కృత్యనాయుధోత్కట** - కృత్యన్ = కృత్యను {కృత్య - సంహారమునకై చేయబడినది}; ఆయుధ = ఆయుధముండుటచే; ఉత్కట = మదించినది; **వరశూలహస్తయుతఁగానొనరించి** - వర = శ్రేష్ఠమైన; శూల = శూలమును; హస్త = చేతిలో; యుతన్ = ధరించినదిగ; ఒనరించి = సృష్టించి; **కవించె** - కవించెన్ = ప్రయోగించె, ప్రేరేపించె; **రాజుపైన్** - రాజు = రాజు; పైన్ = మీదకు.

9-103-వ.| **అంత** - అంతన్ = అంతట.

9-104-క.| **కాలానలసన్నిభ** - కాలానల = ప్రళయాగ్ని; సన్నిభ = సమానమైనది; **యై** - ఐ = అయ్యి; **శూలాయుధహస్త** - శూలాయుధ = శూలాయుధము; హస్త = చేతగలది; **యగుచు** - అగుచున్ = ఔతూ; ఝఱఝఱ = చురచురమని; స్రుక్కన్ = కుంగిపోవునట్లు; **నేలఁబదంబులఁద్రొక్కుచు** - నేలన్ = భూమిని; పదంబులన్ = కాళ్ళతో; త్రొక్కుచున్ = తొక్కుతు; వాలి = దూకి; **మహాకృత్య** - మహా = గొప్ప; కృత్య = కృత్య; **మనుజవల్లభుఁజేరెన్** - మనుజవల్లభున్ = రాజును; చేరెన్ = దగ్గరకువెళ్ళెను.

9-105-ఆ.| ఆ = ఆ; **ప్రకారమెఱిఁగి** - ప్రకారమున్ = సంగతి; ఎఱిగి = తెలిసి; హరి = విష్ణుమూర్తి; **విశ్వరూపుఁడు** - విశ్వరూపుడు = విష్ణుమూర్తి {విశ్వరూపుడు - విశ్వమేతన రూపమైన వాడు, విష్ణువు}; వెఱ్ఱి = తిక్క; తపసి = ముని; చేయు = చేయుచున్న; **వేడబంబుఁజక్కఁబెట్టుమనుచుఁజక్రంబుఁబంచిన** - వేడబంబున్ = వంచనను; చక్కబెట్టుము = సరిచేయుము; అనుచున్ = అంటూ; చక్రంబున్ = సుదర్శనచక్రమును; పంచినన్ = పంపించగా; **వచ్చెనదియుఁబ్రళయవహ్ని** - వచ్చెన్ = వచ్చినది; అదియున్ = ఆదికూడ; ప్రళయవహ్ని = ప్రళయాగ్ని; **పగిది** - పగిదిన్ = వలె.

9-106-వ.| వచ్చి = చేరి; ముని = ముని; పంచిన = పంపించిన; కృత్యను = కృత్యను; దహించి = కాల్చివేసి; తనివి = తృప్తి; చనక = చెందకుండ; ముని = మునిని; **వెంటంబడిన** - వెంటంబడినన్ = వెంటతగులగ; **మునియును** - మునియున్ = ముని; **మేరుగుహఁజొచ్చిననదియునురగంబు** - మేరు = మేరుపర్వతపు; గుహన్ = గుహలోనికి; చొచ్చినన్ = దూరగా; అదియును = అదికూడ; ఉరగంబున్ = పామును; వెనుకొను = వెనుతగిలెడి; **దవానలంబు** - దవానలంబున్ = కార్చిచ్చు; **చందంబుననఁదోన** - చందంబునన్ = వలె; తోనన్ = కూడా; చొచ్చి = దూరి; మఱియును = ఇంకను.

9-107-మ.| **భువిఁదూఱన్** - భువిన్ = భూమిలో; దూఱన్ = దూరితే; **భువిదూఱునబ్ధిఁజొరనబ్ధిన్** - భువిన్ = భూమిలోకి; దూఱున్ = దూరును; అబ్ధిన్ = సముద్రములో; చొరన్ = దూరితే; అబ్ధిన్ = సముద్రమున; **జొచ్చునుద్వేగి** - చొచ్చున్ =

దూఱును; ఉద్వేగి = కలతచెందినవాడు; యై - ఐ = అయ్యి; దివిఁబ్రాకన్ - దివిన్ = ఆకాశమునకు; ప్రాకన్ = ఎగబ్రాకితే; దివిఁబ్రాకు - దివిన్ = ఆకాశమునకు; ప్రాకున్ = ఎగబ్రాకును; దిక్కులకుఁబోదిగ్వీథులంబోవుఁజిక్కి - దిక్కుల్ = దిశలవైపున; కున్ = కు; పోన్ = పోతే; దిక్ = దిక్కుల; వీథులన్ = దార్లన్నిటికి; పోవున్ = వెళ్ళును; చిక్కి = (ప్రయత్నము) మానివేసి; వెసంగ్రుంగినఁగ్రుంగు - వెసన్ = విసిగి; క్రుంగినన్ = కుంగిపోతె; కుంగున్ = కుంగును; నిల్వ - నిల్వన్ = నిలబడితే; నిలుచుంగ్రేడింపఁగ్రేడించునొక్కవడిన్ - నిలుచున్ = ఆగును; క్రేడింపన్ = పక్కకివెళితే; క్రేడించున్ = పక్కకివెళ్ళును; ఒక్కవడిన్ = ఏకాగ్రముగ; దాపసు - తాపసున్ = ముని; వెంటనంటి = వెనుదగిలి; హరిచక్రంబన్యదుర్వక్రమై - హరిచక్రంబు = విష్ణుచక్రము; అన్య = ఇతరులచే; దుర్వక్రము = మరలింపరానిది; ఐ = అయ్యి.

9-108-శా.| ఏ = ఎట్టి; లోకంబునకైన - లోకంబున్ = లోకమున; కి = కి; ఐనన్ = అయినను; వెంటఁబడి - వెంటబడి = వెనుగగిలి; తోసేతెంచు - తోన్ = కూడ; ఏతెంచున్ = వచ్చును; చక్రానలజ్వాలల్ - చక్ర = చక్రము అనెడి; అనల = అగ్ని; జ్వాలల్ = మంటలను; మానుపువారులేమిఁజని - మానుపు = అపగలగిన; వారు = వారు; లేమిన్ = లేకపోవుటచేత; చని = వెళ్ళి; దేవజ్యేష్ఠు - దేవశ్రేష్ఠున్ = బ్రహ్మదేవుని {దేవశ్రేష్ఠుడు - దేవతలలో శ్రేష్ఠుడు , బ్రహ్మ}; లోకేశు - లోకేశున్ = బ్రహ్మదేవుని {లోకేశుడు - లోకములకుప్రభువు, బ్రహ్మ}; వాఁడాలోకించి - వాడు = అతను; ఆలోకించి = దర్శించి; విధాత = బ్రహ్మదేవా {విధాత - సర్వము సృజించువాడు, బ్రహ్మ}; విశ్వజననవ్యాపారపారీణరేఖాలీలేక్షణ - విశ్వ = లోకములను; జనన = సృష్టించెడి; వ్యాపార = పనిలో; పారీణ = నేర్పు; రేఖా = తీర్పులతో; లీల = విలాసమైన; ఈక్షణ = దృష్టిగలవాడ; కావవే = కాపాడుము; కరుఁణజక్రంబున్ - కరుణన్ = దయతో; చక్రంబున్ = చక్రమును; నివారింపవే = ఆపుము.

9-109-వ.| అనిన - అనినన్ = అనగా; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-110-మ.| కరమర్థిన్ - కరము = మిక్కిలి; అర్థిన్ = ప్రీతితో; ద్విపరార్థసంజ్ఞగల - ద్విపరార్థ = ద్విపరార్థ {ద్విపరార్థ - రెండుపదార్థముల ప్రమాణముగలది, భూత భవిష్య లక్షణముగలది }; సంజ్ఞ = అనెడిపేరు; కల = ఉన్నట్టి; యీ - ఈ = ఈ; కాలంబుఁగాలాత్ముఁడై - కాలంబున్ = కాలమును; కాలాత్ముడు = కాలస్వరూపుడు; ఐ = అయ్యి; సొరిదిన్ = క్రమముగ; నిండఁగఁజేసి - నిండగన్ = పూర్తగునట్లు; చేసి = చేసి; లోకములునా - లోకములున్ = లోకములు; ఆ = అవి ఉన్న; చోటున్ = ప్రదేశమును; విభుండెవ్వఁడో - విభుండు = ప్రభువు; ఎవడో = ఎవరైతే అతడు; పరిపూర్తిన్ = కాలమునిండాక; గనుఁగ్రేవఁగెంపుగదురన్ - కను = కళ్ళ; గ్రేవన్ = కొనలందలి; కెంపున్ = ఎర్రదనము; కదురన్ = గద్దించగా; భస్మంబుగాఁజేయునా - భస్మంబున్ = కాలిబూడిదైపోయెడిది; కాన్ = అగునట్లు; చేయున్ = చేసెడి; ఆ = ఆ; హరిచక్రానల కీల కన్యుఁడొకరుండడ్డంబుగా - హరిచక్ర = విష్ణుచక్రము అనెడి; అగ్ని = నిప్పు; కీలల = మంటల; కున్ = కు; అన్యుడు = వేరేవాడు; ఒకరుండు = ఇంకొకడు; అడ్డంబున్ = అపెడివాడు; కాన్ = అగుటకు; నేర్చునే = చేయగలడా, లేడు.

9-111-ఆ.| ఏను = నేను; భవుఁడు - భవుడున్ = పరమశివుడు; దక్షుఁడింద్రాదులునుబ్రజాపతులు - దక్షుడున్ = దక్షుడు; ఇంద్రుడున్ = ఇంద్రుడు; ఆదులునున్ = మున్నగువారు; ప్రజాపతులున్ = ప్రజాపతులు; భృగుఁడు - భృగుడున్ = భృగుడు; భూతపతులు - భూతపతులున్ = భూతపతులు; శిరములందుఁదాల్తుమతని - శిరములు = తలల; అందున్

= మీద; తాల్తుము = ధరించెదము; అతని = అతనియొక్క; యాజ్ఞ - ఆజ్ఞన్ = ఆజ్ఞను; జగద్ధితంబంచు - జగత్ = లోకములకు; హితంబు = మంచిది; అనుచున్ = అని తలచుచు; భూరికార్యమతులమగుచు - భూరి = గొప్ప {భూరి - అతి పెద్ద సంఖ్య 1 తరువాత 33 సున్నాలు ఉండునది, లక్షకోటికోటికోటికోట్లు}; కార్యమతులము = కార్యాచరణబుద్ధులము; అగుచున్ = ఔతూ.

9-112-వ.| కావున - కావునన్ = అందుచేత; సుదర్శనానల - సుదర్శన = విష్ణుచక్రపు; అనల = మంటలను; నివారణంబునకునోపనని - నివారణంబున్ = మాన్పుట; కున్ = కు; ఓపను = సమర్థుడనుకాను; అని = అని; విరించి = బ్రహ్మదేవుడు; పలికిన - పలికినన్ = చెప్పగా; దుర్వాసుండు = దుర్వాసుడు; కైలాసంబునకుంజనుదెంచి - కైలాసంబున్ = వెండికొండ {కైలాసము - శివుని స్థానము, కైలాసపర్వతము}; కున్ = కు; చనుదెంచి = వచ్చి; శర్వునాలోకించి - శర్వున్ = పరమశివుని {శర్వుడు - ప్రళయమున భూతములను హింసించువాడు, శంకరుడు}; ఆలోకించి = దర్శించి; చక్రానలంబు - చక్ర = విష్ణుచక్రపు; అనలంబు = మంటల; తెఱంగెఱింగించిననమ్మహాదేవుండిట్లనియె - తెఱంగు = విధమును; ఎఱింగించినన్ = తెలుపగా; ఆ = ఆ; మహాత్ముడు = గొప్పవాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-113-సీ.| వినవయ్య - వినవు = వినుము; అయ్య = బాబు; తండ్రి = నాయనా; ఈ = ఈ; విశ్వేశ్వరుని = నారాయణుని {విశ్వేశ్వరుడు - విశ్వమునకు ఈశ్వరుడు , విష్ణువు}; యందుఁజతురాస్యజీవకోశములు - అందున్ = లో; చతురాస్యజీవకోశములు = బ్రహ్మాండములు {చతురాస్యజీవకోశము - చతురాస్య (బ్రహ్మ) జీవకోశము (అండము) , బ్రహ్మాండము}; పెక్కు = అనేకమైనవి; వేల = వేలు {వేలు - వేయికి బహువచనము}; సంఖ్యలుగూడి - సంఖ్యలు = కొలది; కూడి = నిర్మింపబడి; వేళతోనిబ్బంగినగుచుండుఁజనుచుండునదియుఁగాక - వేళ = కాలము; తోను = తోపాటు; ఇబ్బంగిన్ = ఈ విధముగ; అగుచుండున్ = ఏర్పడుచుండును; చనుచుండున్ = లయమగుచుండును; అదియునున్ = అంతే; కాక = కాకుండ; యెవ్వానిచే - ఎవ్వాని = ఏ ఒక్కని; చేన్ = చేత; భ్రాంతినేమందుచున్నారమేను - భ్రాంతిన్ = మాయను; నేము = మేము; అందుచున్నారము = చెందుచున్నామో; ఏను = నేను; దేవలుఁడసురేంద్రసుతుఁడు - దేవలుడు = పూజారి; అసురేంద్రసుతుడు = ప్రహ్లాదుడు; నారదుఁడజుఁడు - నారదుడు = నారదుడు; అజుడు = బ్రహ్మదేవుడు; సనత్కుమారుఁడు - సనత్కుమారుడు = సనత్కుమారుడు; ధర్ముఁడాకపిలుఁడు - ధర్ముడు = ధర్ముడు; ఆ = ఆ; కపలుడు = కపిలుడు; మరీచ్యాదులన్యపారవిదులు - మరీచి = మీచి; ఆదుల్ = మున్నగువారు; ఆపార = అంతులేని; విదులు = జ్ఞానము కలవారు.

9-113.1-ఆ.| సిద్ధపతులునెవ్వని - సిద్ధ = సిద్ధులలో; పతులు = శ్రేష్ఠులు; ఎవ్వని = ఏ ఒక్కని; మాయనెఱుఁగలేము - మాయన్ = మాయను; ఎఱుంగలేము = తెలియలేమో; దాననింతపడుదుమట్టి - దానన్ = దానివలన; ఇంతపడుదుము = చిన్నబోదుమో; అట్టి = అటువంటి; నిఖిలనాథునాయుధశ్రేష్ఠంబుఁదొలఁగఁజేయ - నిఖిలనాథు = సర్వేశ్వరుని; ఆయుధ = ఆయుధ; శ్రేష్ఠంబున్ = ఉత్తమును; తొలగజేయ = తప్పించుట; మాకు - మా = మా; కున్ = కు; దుర్లభంబు = శక్యముకానిది.

9-114-వ.| మునీంద్ర - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠుడా; నీవునమ్మహాత్ముని - నీవున్ = నీవు; ఆ = ఆ; మహాత్మునిన్ = మహాత్ముని; శరణంబు = రక్షణ; వేఁడుము - వేడుము = కోరుము; అతండు = అతను; మేలు = మంచి; చేయంగలవాడని - చేయంగలవాడు = చేయును; అని = అని; పలికిననీశ్వరునివలన - పలికినన్ = చెప్పగా; ఈశ్వరుని = పరమశివుని; వలన = వలన; నిరాశుండై - నిరాశుండు = భంగపడినవాడు; ఐ = అయ్యి; దుర్వాసుండు = దుర్వాసుడు; వైకుంఠనగరంబునకుంజని - వైకుంఠనగరంబున్ = వైకుంఠము {వైకుంఠము - విష్ణుమూర్తియొక్క లోకము}; కున్ = కు; చని = వెళ్ళి.

9-115-శా.| ఆ = ఆ; వైకుంఠములోని - వైకుంఠము = వైంకుఠము; లోని = అందలి; భర్మమణిసౌధాగ్రంబుపై - భర్మ = బంగారు; మణి = రత్నాల; సౌధ = భవనము; అగ్రంబున్ = డాబా; పైన్ = మీద; లచ్చితోఁగ్రేవన్ - లచ్చి = లక్ష్మీదేవి; తోన్ = తోటి; క్రేవన్ = పార్శ్వమునందు; మెల్లననర్మభాషణములంగ్రీడించు - మెల్లన = మెల్లిగ; నర్మభాషణములన్ = సరసపుమాటలతో; క్రీడించు = ఆడుతున్న; పుణ్యున్ = నారాయణుని {పుణ్యుడు - పుణ్యమేతానైనవాడు, విష్ణువు}; హరిన్ = నారాయణుని; దేవాధీశ్వరుఁగాంచి - దేవేశ్వరున్ = నారాయణుని {దేవేశ్వరుడు - దేవతలకుదేవుడు,విష్ణువు}; కాంచి = దర్శించి; యో - ఓ = ఓ; వరద = వరములనిచ్చెడివాడ; యో - ఓ = ఓ; దేవేశ = దేవతాప్రభు; యో - ఓ = ఓ; భక్తరక్షావిద్యాపరతంత్ర - భక్త = భక్తులను; రక్షా = రక్షించెడి; విద్యా = నేర్పునందు; పరతంత్ర = లగ్నమగువాడ; మానుపఁగదే - మానుపగదే = పోగొట్టుము; చక్రానలజ్వాలలన్ - చక్ర = చక్రపు; జ్వాలలన్ = మంటలను.

9-116-ఉ.| నీ = నీయొక్క; మహిమార్ణవంబు - మహిమ = మహత్యము అనెడి; అర్ణవము = సముద్రమునకు; తుది - తుదిన్ = చివర; నిక్కముగానెఱుఁగంగ - నిక్కము = తథ్యముగా; ఎఱుగంగ = తెలిసికొన; లేక = లేక; నీ = నీయొక్క; ప్రేమకు - ప్రేమ = ప్రీతి; కున్ = కి; వచ్చు = పొందిన; దాసునకుఁగించుతనంబుననెగ్గు - దాసున్ = భక్తుని; కున్ = కి; కించుదనంబునన్ = నీచత్వముతో; ఎగ్గు = అపరాధము; చేసితిన్ = చేసితిని; నా = నాయొక్క; మఱపున్ = అజ్ఞానమును; సహింపుమట - సహింపుము = క్షమించు; అట = అక్కడ; నారకుఁడైన - నారకుడు = నరకములోనుండువాడు; ఐనన్ = అయినను; మనంబులో - మనంబున్ = మనసు; లోన్ = అందు; భవన్నామము - భవ = నీయొక్క; నామమున్ = పేరును; చింత = ధ్యానము; చేసిననననంతసుఖస్థితినొందకుండనే - చేసినన్ = చేసినచో; అనంత = అంతులేని; సుఖస్థితిన్ = సౌఖ్యములను; అందకన్ = పొందకుండ; ఉండునా = ఉంటాడా, ఉండడు.

9-117-వ.| అని = అని; పలికి = పలికి; పాదకమలంబులకు - పాద = పాదములు అనెడి; కమలంబుల్ = పద్మముల; కున్ = కు; మ్రొక్కి = నమస్కరించి; లేవక = పైకిలేవకుండ; యున్న - ఉన్న = ఉన్నట్టి; దుర్వాసునింగని - దుర్వాసునిన్ = దుర్వాసుడిని; కని = చూసి; హరి = విష్ణుమూర్తి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-118-చ.| చలమున - చలమునన్ = చలాకీగా; బుద్ధిమంతులగు - బుద్ధిమంతులు = జ్ఞానముగలవారు; అగు = అయిన; సాధులు = మంచివారు; నా = నాయొక్క; హృదయంబు - హృదయంబున్ = మనసును; లీల - లీలన్ = సుళువుగా; దొంగిలికొనిపోవుచుండుదురకిల్బిష - దొంగిలికొనిపోవుచన్ = ఎత్తుకుపోతూ; ఉండుదురు = ఉంటారు;

అకిల్బిష = నిర్మలమైన; భక్తిలతాచయంబులన్ - భక్తి = భక్తి యనెడి; లత = తీగల; చయంబులన్ = సమూహములచే; నిలువఁగఁబట్టి - నిలువగన్ = ఆగిపోవునట్లు; పట్టి = పట్టుపట్టి; కట్టుదురునేరుపుతో - కట్టుదురున్ = కట్టివేయుదురు; నేరుపు = నేర్పు; తోన్ = తోటి; మదకుంభికైవడిన్ - మద = మదించిన; కుంభి = ఏనుగు {కుంభి - కుంభములుగలది, ఏనుగు}; కైవడిన్ = వలె; వలలకుఁజిక్కి - వలలన్ = వలలందు; చిక్కి = తగులుకొని; భక్తజనవత్సలతం జనకుందుఁ దాపసా - భక్త = భక్తులఎడ; వత్సలతన్ = వాత్సల్యము; కున్ = వలన; చనక = తప్పించుకుపోకుండ; ఉందున్ = ఉండెదను; అధిపా = గొప్పవాడా.

9-119-ఆ.| నాకు - నా = నా; కున్ = కు; మేలుగోరు - మేలు = మంచి; కోరున్ = కోరుకొనును; నా = నా యొక్క; భక్తుఁడగువాఁడు - భక్తుడు = భక్తుడు; అగువాడు = ఐనవాడు; భక్తజనులకేన - భక్త = భక్తులు; జనులు = అందరకు; ఏన = నేను; పరమ = అత్యుత్తమమైన; గతియు - గతియున్ = దిక్కు; భక్తుఁడెందుజనినఁబఱతెంతు - భక్తుడు = భక్తుడు; ఎందున్ = ఎక్కడకు; చనినన్ = వెళ్ళినను; పఱతెంతు = వెళ్ళెదను; వెనువెంట = కూడకూడ; గోవు = ఆవు; వెంటఁదగులు - వెంటన్ = కూడా; తగులు = పడెడు; కోడె = మగ దూడ; భంగి = వలె.

9-120-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

9-121-ఆ.| తనువు - తనువున్ = దేహమును; మనువు - మనువున్ = జీవితాన్ని; విడిచి = వదలి; తనయులఁజుట్టాలనాలి - తనయులన్ = పిల్లలను; చుట్టాలన్ = బంధువులను; ఆలిన్ = భార్యను; విడిచి = వదలివేసి; సంపదాలి - సంపద = సంపదలు; అలి = అన్నిటిని; విడిచి = వదిలేసి; నన్నుకాని - నన్ను = నన్నుమాత్రము; తప్పించి = తప్పించి; యన్యమెన్నఁడునెఱుఁగని - అన్యము = ఇతరము; ఎన్నడున్ = ఎప్పుడు; ఎఱుగని = తెలియని; వారి - వారిన్ = వారిని; విడువనెట్టివారినైన - విడువన్ = వదలిపెట్టను; ఎట్టి = ఎలాంటి; వారిన్ = వారు; ఐనన్ = అయినప్పటికిని.

9-122-క.| పంచేంద్రియముల - పంచేంద్రియముల = జ్ఞానేంద్రియములయొక్క {పంచేంద్రియములు – త్వక్చక్షుశ్శోత్రజిహ్వ ఘ్రాణులు యనెడి జ్ఞానేంద్రియములు }; తెరువుల - తెరువులు = మార్గాలను; వంచించి = స్వాధీనపరచుకొని; మనంబునందు - మనంబున్ = మనసు; అందున్ = లోపల; వరమతులు - వర = ఉత్తమమైన; మతులు = బుద్ధిమంతులు; ప్రతిష్టించి - ప్రతిష్ఠించి = నిలుపుకొని; వహింతురు = ధరింతురు; నన్నును = నన్ను; మంచివరుంబుణ్యసతులు - మంచి = మంచివాడైన; వరున్ = భర్తను; పుణ్య = పుణ్యాత్ములైన; సతులు = స్త్రీలు; మరగిన - మరిగిన = మోహించెడి; భంగిన్ = విధముగ.

9-123-క.| సాధుల = మంచివారి; హృదయము = హృదయము; నాయది = నాది; సాధుల = మంచివారి; హృదయంబు - హృదయంబున్ = హృదయమే; నేను = నేను; జగములనెల్లన్ - జగములన్ = లోకములు; ఎల్లన్ = అన్నిటిలోను; సాధుల - సాధులన్ = మంచివారిని; నేన = నేనే; యెఱుంగుదు - ఎఱుంగుదున్ = ఎరుగుదును; సాధులెఱుంగుదురు -

సాధులు = మంచివారు; ఎఱుంగుదురు = తెలిసికొందురు; నాదు = నాయొక్క; **చరితము** - చరితమున్ = చరిత్రను; విప్రా = బ్రాహ్మణుడా.

9-124-ఆ.| **ధారుణీసురులకుఁదపము** - ధారుణీసురుల్ = బ్రాహ్మణులు; కున్ = కు; తపము = తపస్సు; **విద్యయు** - విద్యయున్ = వేదజ్ఞానము; **రెండు** - రెండున్ = రెండు (2); ముక్తి = మోక్షమును; **చేయుచుండు** - చేయుచుండున్ = కలిగించును; **ముదముతోడ** - ముదము = సంతోషము; తోడన్ = తోటి; **దుర్వినీతులగుచు** - దుర్వినీతులు = వినయము నీతిలేనివారు; అగుచున్ = ఔతూ; **దుర్జనులగువారికివియుఁగీడుజేయకేల** - దుర్జనులు = చెడ్డవారు; అగు = ఐన; వారిన్ = వారి; కిన్ = కి; ఇవియున్ = ఇవే; కీడు = చెడు; చేయక = చేయకుండ; ఏల = ఎందుకు; **యుండు** - ఉండు = ఉంటాయి.

9-125-క.| నా = నాయొక్క; **తేజము** - తేజమున్ = తేజస్సు; **సాధులలోనాతతమై** - సాధుల = మంచివారి; లోన్ = లో; ఆతతము = విరివియైనది; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **వారినలఁచు** - వారిన్ = వారిని; అలచు = కష్టపెట్టెడి; **జనులకున్** - జనుల = వారి; కున్ = కి; **హేతిక్రియ** - హేతి = అగ్నిశిఖల; క్రియన్ = వలె; **భీతినిచ్చుంజేతోమోదంబుఁజెఱచు** - భీతిన్ = భయమును; ఇచ్చున్ = కలుగజేయును; చిత్ = మానసిక; మోదంబున్ = సంతోషమును; చెఱచున్ = పాడుచేయును; **సిద్ధము** - సిద్దము = తప్పకుండ; సుమ్మీ = సుమా.

9-126-క.| **అదేపో** - అదె = అందుకనే; పో = వెళ్ళుము; బ్రాహ్మణ = విప్రుడా; **నీకును** - నీ = నీ; కునున్ = కుకూడ; **సదయుఁడు** - సదయుడు = దయగలవాడు; **నాభాగసుతుఁడు** - నాభాగసుతుడు = అంబరీషుడు; **జనవినుతగుణాస్పదుఁడిచ్చునభయమాతని** - జన = లోకులచే; వినుత = కీర్తింపబడు; గుణ = సుగుణములు; ఆస్పదుడు = నివాసమైనవాడు; ఇచ్చున్ = ఇచ్చును; అభయము = రక్షణను; ఆతనిన్ = అతనిని; **మది** - మదిన్ = మనసును; సంతసపఱచి = సంతోషపెట్టి; **వేఁడుమా** - వేడుమా = వేడుము; శరణంబున్ = శరణు.

9-127-మ.| అని = అని; **శ్రీవల్లభుఁడానతిచ్చిన** - శ్రీవల్లభుడు = విష్ణుమూర్తి {శ్రీవల్లభుడు - శ్రీ (లక్ష్మీదేవి) వల్లభుడు (భర్త), విష్ణువు}; ఆనతిచ్చినన్ = ఆజ్ఞాపించగా; **మహోద్యచ్చక్రకీలావళీ** - మహా = మిక్కలి; ఉద్యత్ = ఎగసిపడెడి; చక్ర = విష్ణుచక్రముయొక్క; కీలా = మంటల; అవళీ = ఉపద్రవమువలన; **జనితాయాసుఁడు** - జనిత = పొందిన; ఆయాసుడు = ఆయాసముకలవాడు; **నిర్వికాసుఁడుదితశ్వాసుఁడు** - నిర్వికాసుడు = వికాసముతప్పినవాడు; ఉదితశ్వాసుడు = రొప్పుతున్నవాడు; **దుర్వాసుఁడల్లన** - దుర్వాసుడు = దుర్వాసుడు; అల్లన = ప్రసిద్ధముగ; **యేతెంచి** - ఏతెంచి = వచ్చి; **సుభక్తిఁగాంచెఁగరుణాలావణ్యవేషున్** - సు = మంచి; భక్తిన్ = భక్తితోటి; కాంచెన్ = చూసెను; కరుణా = దయయనెడి; లావణ్య = కాంతిని; వేషున్ = ధరించినవానిని; **విదోషు** - విదోషున్ = దోషములులేనివానిని; **నయోదారమనీషు** - నయ = మిక్కలి; ఉదార = త్యాగశీలమైన; మనీషున్ = మనసుగలవానిని; **మంజుమితభాషున్నంబరీషున్** - మంజు = హితవుగ; మిత = పరిమితముగ; భాషున్ = మాట్లాడువానిని; అంబరీషున్ = అంబరీషుని; వెసన్ = శీఘ్రమే.

9-128-వ.| కని = దర్శించి; దుఃఖితుండయి - దుఃఖితుడు = దుఃఖించెడివాడు; అయి = ఐ; యమ్మహీవల్లభు - ఆ = ఆ; మహీవల్లభు = రాజుయొక్క; పాదంబులు - పాదంబులున్ = కాళ్ళను; పట్టి = పట్టుకొని; విడువకున్ననా - విడువకున్నన్ = వదలకపోగా; ఆ = ఆ; నరేంద్రచంద్రుండు = మహారాజు {నరేంద్రచంద్రుడు - నరేంద్రులు (రాజులు) అనెడి తారలలో చంద్రునివంటివాడు, మహారాజు}; చరణస్పర్శనంబునకునోడుచుఁగరుణారసభరిత - చరణస్పర్శంబున్ = కాళ్ళుపట్టుకొనుటచేత; ఓడుచున్ = కరిగిపోతూ; కరుణా = కృపయనెడి; రస = రసముచే; భరిత = నిండిన; హృదయుండయి - హృదయుండు = హృదయముగలవాడు; అయి = అయ్యి; హరిచక్రంబునిట్లని - హరిచక్రంబున్ = విష్ణుచక్రమును; ఇట్లు = ఈ విధముగ; అని = అని; స్తుతియించె = కీర్తించెను.

9-129-సీ.| నీవ = నీవే; పావకుఁడవు - పావకుడవు = అగ్నివి; నీవ = నీవే; సూర్యుండవు - సూర్యుండవున్ = సూర్యుడవు; నీవ = నీవే; చంద్రుండవు = చంద్రుడవు; నీవ = నీవే; జలము = నీరు; నీవ = నీవే; నేలయు - నేలయున్ = భూమి; నింగి = ఆకాశము; నీవ = నీవే; సమీరంబు = గాలివి; నీవ = నీవే; భూతేంద్రియనికరమీవ - భూత = ప్రాణులు; ఇంద్రియ = ఇంద్రియముల; నికరము = సమూహము; ఈవ = నీవే; నీవ = నీవే; బ్రహ్మంబును = సృష్టికర్తవు; నీవ = నీవే; సత్యంబును = సత్యము; నీవ = నీవే; యజ్ఞంబును = యజ్ఞము; నీవ = నీవే; ఫలము = యజ్ఞఫలితము; నీవ = నీవే; లోకేశులు - లోకేశులున్ = సర్వలోకాధిపతులు; నీవ = నీవే; సర్వాత్మయు - సర్వ = అందరిలోను; ఆత్మయున్ = ఉండెడివాడవు; నీవ = నీవే; కాలంబును = కాలము; నీవ = నీవే; జగము - జగమున్ = భువనము.

9-129.1-తే.| నీవ = నీవే; బహుయజ్ఞభోజివి - బహు = అనేకములైనట్టి; యజ్ఞ = యజ్ఞఫలమును; భోజివి = పొందెడివాడవు; నీవ = నీవే; నిత్యమూలతేజంబు - నిత్య = శాశ్వతమైన; మూల = ఆధారభూతమైన; తేజంబున్ = తేజస్సువి; నీకు - నీవు = నీ; కున్ = కు; నే - నేన్ = నేను; మ్రొక్కువాఁడ - మ్రొక్కువాడన్ = నమస్కరించుచున్నాను; నీరజాక్షుండు = విష్ణుమూర్తి {నీరజాక్షుండు - నీరజ (పద్మము)లవంటి అక్షుడు (కన్నులుగలవాడు) , విష్ణువు}; చాల = బాగ; మన్నించునట్టి = గౌరవించెడి; శస్త్రముఖ్యమ - శస్త్ర = ఆయుధ; ముఖ్యమ = శ్రేష్ఠమ; కావవే = కాపాడుము; చాలు = ఇకచాలును; మునిని = ఋషిని.

9-130-మ.| హరిచే - హరి = విష్ణుమూర్తి; చేన్ = చేత; నీవు - నీవున్ = నీవు; విసృష్టమై - విసృష్టము = విసరబడినది; ఐ = అయ్యి; చనఁగ - చనగన్ = వెళ్ళగా; మున్నాలించి - మున్ను = ముందు; ఆలించి = పసిగట్టి; నీ = నీయొక్క; ధారలన్ = పదునులచే; ధరణిన్ = నేలమీద; వ్రాలుట = పడిపోవుట; నిక్కమంచు - నిక్కము = తప్పనిది; అనుచున్ = భావించుకొని; మునుపే = ముందుగానే; దైత్యేశ్వరవ్రాతముల్ - దైత్య = రాక్షస; ఈశ్వర = ప్రభువుల; వ్రాతముల్ = సమూహములు; శిరముల్ = తలలు; పాదములున్ = కాళ్ళు; భుజాయుగళముల్ - భుజా = భుజముల; యుగళముల్ = జంటలు (2); చేతుల్ = చేతులు; నిజాంగంబులందురులన్ - నిజ = తమ; అంగంబులన్ = దేహములనుండి; తురులన్ = తెగిపోగా; ప్రాణసమీరముల్ - ప్రాణసమీరముల్ = ప్రాణవాయువులను; వదలు - వదలున్ = వదలెదరు; నీ = నీవుచేసెడి; యుద్ధంబులంజక్రమా - యుద్ధంబులన్ = యుద్ధములలో; చక్రమా = ఓ చక్రమా. 9-131-ఆ.| కలఁగినిద్రపోవఁగలలోన –

కలగినిద్రవోవన్ = కలతనిద్రపోతుండగ; కల = స్వప్నము; లోనన్ = అందు; వచ్చిన = కనిపించిన; **నిన్నుఁజూచి** - నిన్నున్ = నిన్ను; చూచి = చూసి; **దీర్ఘనిద్రవోదురసురవరులు** - దీర్ఘనిద్రపోదురు = చనిపోతారు; అసుర = రాక్షస; వరులు = శ్రేష్ఠులు; **శయ్యలందున్నసతులు** - శయ్యలు = పక్కల; అందున్ = అందు; ఉన్న = ఉన్నట్టి; సతులు = భార్యలు; **ప్రభాత మందు** - ప్రభాతము = ఉదయపు; అందున్ = సమయమున; లేచి = నిద్రలేచి; **పలవరింప** - పలవరింపన్ = గొల్లుమనగ.

9-132-ఉ.| **చీఁకటిఁబాపుచున్** - చీకటిన్ = చీకటిని; పాపుచున్ = పారద్రోలుచు; **వెలుఁగుజేయుచు** - వెలుగున్ = కాంతిని; చేయుచున్ = పుట్టిస్తూ; **సజ్జనకోటినెల్ల** - సజ్జన = మంచివారి; కోటిన్ = సమూహములు; ఎల్లన్ = అన్నిటిని; **సశ్రీకనుజేయు** - సశ్రీకనున్ = సుసంపన్నము; చేయున్ = చేయును; నీ = నీయొక్క; రుచులు = కాంతులు; చెల్వుగ = చక్కగా; **ధర్మసమేతలై** - ధర్మసమేతలు = ధర్మముగలవారు; ఐ = అయ్యి; నినున్ = నిన్ను; **వాకుననిట్టిదట్టిదని** - వాకున = నోటితో; ఇట్టిదట్టిది = వివరముగ; అని = పలికి; **వర్ణనచేయ** - వర్ణనచేయన్ = కీర్తించుటకు; **విధాతనేరఁడస్తోకము** - విధాత = బ్రహ్మదేవుడు; నేరడు = సరిపోడు; అస్తోకము = మహోన్నతము; నీదు = నీయొక్క; **రూపుగలదుందుది** - రూపున్ = స్వరూపము; కలదు = ఉన్నది; అందున్ = దానిలో; తుది = అంతము; లేదు = లేదు; **పరాత్పరాద్యమై** - పరాత్పర = విష్ణుమూర్తితో; ఆద్యము = మొదలైనది; ఐ = అయ్యి.

9-133-ఆ.| కమలలోచనుండు = నారాయణుడు {కమలలోచనుడు - కమలములవంటి కన్నులుగలవాడు, విష్ణువు}; **ఖలుల** - ఖలులన్ = దుష్టులను; **శిక్షింపంగఁబాలుచేయ** - శిక్షింపంగన్ = శిక్షించుటకై; పాలుచేయ = పంపించగా; **నీవు** - నీవున్ = నీవు; **పాలుపడితివైననింకఁజాలునాపన్నుఁడై** - పాలుపడితివి = పూనుకొంటివి; ఐనన్ = అయినను; ఇంకజాలున్ = ఇకచాలును; ఆపన్నుడు = ఆపదలోచిక్కినవాడు; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **తపసిఁగావుమీవు** - తపసిన్ = మునిని; కావుము = కాపాడుము; ఈవున్ = నీవు; ధర్మవృత్తి = పుణ్యవంతమైనవిధముగ.

9-134-వ.| అని = అని; వినుతించి = కీర్తించి; **కేలుఁదమ్మిదోయి** - కేలు = చేయి అనెడి; దమ్మి = పద్మముల; దోయి = జంటను (2); **నొసలంబొసంగించి** - నొసల్ = నొసటిపైన; పొసగించి = పొందుపరచి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-135-ఆ.| **ఏ** - ఏన్ = నేను; **నమస్కరింతునింద్రశాత్రవధూమకేతువునకు** - నమస్కరింతున్ = నమస్కరించుచున్నాను; ఇంద్ర = ఇంద్రుని; శాత్రవ = శత్రువులను; ధూమకేతువున్ = దహించివేయుదాని {ధూమకేతువు - ధూమము (పొగ)ను కేతువు (గుర్తుగాగలది) , అగ్ని, తోకచుక్క}; కున్ = కి; **ధర్మసేతువునకు** - ధర్మ = ధర్మమును; సేతువున్ = కాపాడునది(సేతువువలె); కున్ = కి; **విమలరూపమునకు** - విమల = స్వచ్ఛమైన; రూపమున్ = స్వరూపమున; కున్ = కి; **విశ్వదీపమునకుఁజక్రమునకు** - విశ్వ = భువనములకు; దీపమున్ = వెలుగునిచ్చెడిదాని; కున్ = కి; చక్రమున్ = విష్ణుచక్రమున; కున్ = కు; **గుప్తశక్రమునకు** - గుప్త = కాపాడబడిన; శక్రమున్ = ఇంద్రుడుకలదాని {శక్రుడు - దుష్టులను శిక్షించుటందు శక్తిగల వాడు, ఇంద్రుడు}; కున్ = కి.

9-136-వ.| అని = అని; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-137-ఆ.| విహిత = విధాయకమైన; ధర్మమందు - ధర్మము = ధర్మమార్గము; అందున్ = లోనే; విహరింతునేనియునిష్టమైన - విహరింతున్ = నడచుచుంటిని; ఏనియున్ = అయినచో; ఇష్టము = కోరబడినది; ఐనన్ = అయినట్టి; ద్రవ్యమిత్తునేని - ద్రవ్యమున్ = ధనమును; ఇత్తును = ఇచ్చుచుంటిని; ఏని = అయినచో; ధరణిసురుఁడు - ధరణిసురుడు = విప్రుడు {ధరణిసురుడు - ధరణి (భూమిమీది) సురుడు (దేవత), బ్రాహ్మణుడు}; మాకు - మా = మా; కున్ = కు; దైవతంబగునేని - దైవతంబున్ = దైవస్వరూపుడు; అగునేని = అయినట్లయితే; విప్రునకు - విప్రున్ = బ్రాహ్మణున; కున్ = కు; శుభంబు = శుభము; వెలయుఁగాక - వెలయుగాక = కలుగునుగాక.

9-138-క.| అఖిలగుణాశ్రయుఁడగు - అఖిల = సర్వ; గుణ = గుణములందును; ఆశ్రయుడు = చేరియుండువాడు; హరి = విష్ణువు; సుఖియై - సుఖి = సంతోషించినవాడు; ఐ = అయ్యి; నా = నాయొక్క; కొలువువలనఁజొక్కెడినేనిన్ - కొలువు = సేవ, ఆరాధన; వలన = వలన; చొక్కెడిని = తృప్తిచెందెను; ఏనిన్ = అయినచో; నిఖిలాత్మమయుండగుటకు - నిఖిల = సర్వా; ఆత్మన్ = ఆత్మలయందున్; మయుండు = నిండియుండువాడు; అగుటకు = ఐనట్లునిదర్శనముగా; సుఖమందుంగాక - సుఖమున్ = సుఖమును; అందుగాక = పొందుగాక; భూమిసురుఁడివ్వేళన్ - భూమిసురుడు = బ్రాహ్మణుడు {భూమిసురుడు - భూమికిదేవత, విప్రుడు}; ఈ = ఈ; వేళన్ = సమయమున.

9-139-వ.| అని = అని; యివ్విధంబునఁబొగడు - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; పొగడు = స్తుతించెడి; పుడమిఱేనివలన - పుడమిఱేని = రాజు; వలన = ఎడల; మన్నించి = క్షమించి; తపసిని = మునిని; దాహంబునొందింపక - దాహంబున్ = తాపమును; ఒందింపకన్ = చెందించకుండ; రక్కసులగొంగచక్రంబు - రక్కసులగొంగ చక్రంబు = విష్ణుచక్రము {రక్కసులగొంగచక్రము - రాక్షసుల శత్రువు (విష్ణువు) యొక్క చక్రము }; తిరిగిచనియె = వెనుదిరిగెను; అంత - అంతన్ = అప్పుడు; దుర్వాసుండు = దుర్వాసుడు; శాంతింబొంది - శాంతిన్ = ప్రశాంతతను; పొంది = పొందిన; మెల్లని = సున్నితమైన; మేలిమాటలనా - మేలి = మంచి; మాటలన్ = మాటలతో; ఆ = ఆ; రాజును = రాజును; దీవించి = ఆశీర్వదించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-140-మ.| నరనాథోత్తమ = మహారాజ {నరనాథోత్తముడు - నరనాథు (రాజు)లలో ఉత్తముడు , మహారాజు}; మేలు = ఉపకారము; చేసితికదా - చేసితి = చేసావు; కదా = సుమా; నా = నాయొక్క; తప్పు - తప్పున్ = పొరపాటును; మన్నించి = క్షమించి; శ్రీహరిపాదాబ్జములింత - శ్రీహరి = విష్ణుని; పాదములున్ = పాదములను; ఇంత = చాలా ఎక్కువగా; ముట్టఁగొలుతే - ముట్టన్ = గాఢముగా; కొలుతే = సేవించితివి; యాశ్చర్యమౌనెన్నుచోనరుదండ్రే - ఆశ్చర్యము = ఆశ్చర్యకరము; ఔన్ = ఐనది; ఎన్నుచో = తరచిచూసినచో; అరుదు = అపూర్వమైనది; అండ్రే = అంటారా, అనరు; నినుబోఁటి - నినున్ = నిన్ను; పోటి = వంటి; సాధునకుఁదానై - సాదున్ = మంచివాని; కున్ = కి; తానై = తనంతతానే; యిచ్చుటల్ - ఇచ్చుటల్ = దానముచేయుటలు; గాచుటల్ - కాచుటల్ = కాపాడుటలు; సౌరిదిన్ - సౌరిదిని =

మామూలుగా; నైజగుణంబులై - నైజ = సహజ; గుణంబులు = గుణములు; ఐ = అయ్యి; సరస - సరసన్ = సుళువుగా; వచ్చుంగాదె - వచ్చున్ = సంప్రాప్తించును; కాదే = కదా; మిత్రాకృతిన్ - మిత్ర = మిత్రుని; ఆకృతిన్ = వలె.

9-141-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

9-142-మ.| ఒకమాటెవ్వని - ఒక = ఒక్క; మాటు = సారి; ఎవ్వని = ఎవనియొక్క; పేరు = నామము; కర్ణములలోనొయ్యారమై - కర్ణముల = చెవుల; లోనన్ = అందు; ఒయ్యారము = విలాసముగా; ఐ = అయ్యి; సోకిఁనన్ - సోకినన్ = స్పర్శించినను; సకలాఘుంబులు - సకల = సమస్తమైన; అఘుంబులున్ = పాపములు; పల్లటిల్లి = పటాపంచలై, చలించి; తొలఁగున్ - తొలగున్ = పోవును; సంభ్రాంతితోనట్టి - సంభ్రాంతి = భయభ్రాంతుల; తోన్ = తోటి; అట్టి = అటువంటి; సత్సుకరున్ = నారాయణుని {సత్సుకరుడు - సత్ (మంచి) సుకరుడు (మేలు) కరుడు (కలిగించువాడు) , విష్ణువు}; మంగళతీర్థపాదు - మంగళతీర్థపాదున్ = నారాయణుని {మంగళతీర్థపాదుడు - శుభకరమైన తీర్థము పాదములవద్ద కలవాడు, విష్ణువు}; హరి - హరిన్ = నారాయణుని; విష్ణున్ = నారాయణుని; దేవదేవేశునిన్నకలంకస్థితిఁగొల్చు - దేవదేవేశునిన్ = నారాయణును; అకలంక = నిష్కళంకమైన; స్థితిన్ = విధముగా; కొల్చు = సేవించెడి; భక్తులకు - భక్తులు = భక్తుల; కున్ = కు; లేదడ్డంబు - లేదు = లేదు; అడ్డంబు = సాధ్యముగానిది; రాజాగ్రణీ - రాజ = రాజులలో; అగ్రణీ = గొప్పవాడ.

9-143-మత్త.| తప్పులోఁగొని - తప్పున్ = తప్పిదమును; లోగొని = మన్నించి; చక్రపావకదాహముంటెడఁబాపితొప్పునొప్పు - చక్ర = సుదర్శనచక్రము; పావక = మంటల; దాహమున్ = మాడిపోవుటను; ఎడబాపితి = తప్పించితివి; ఔన్ = గొప్పది; ఒప్పునొప్పు = చాలాసరియైనదది; భవద్దయారసమో - భవత్ = నీయొక్క; దయారసము = కృపాదృష్టి; ఔన్ = గొప్పది; నరేశ్వర = రాజ; ప్రాణముల్ = ప్రాణవాయువులు; చెప్ప - చెప్పన్ = చెప్పవలెనంటే; మున్నును = ముందు; పోయి = పోయి; క్రమ్మఱఁజేరె - క్రమ్మఱన్ = తిరిగి; చేరెన్ = వచ్చినవి; ధన్యుఁడనైతి - ధన్యుడను = ధన్యుడిని; ఐతిన్ = అయ్యాను; నీకెప్పుడున్ - నీ = నీ; కున్ = కు; ఎప్పుడును = ఎల్లప్పుడు; శుభమేనుగోరెదనింకఁబోయెద - శుభము = శుభముజరగవలెనని; ఏను = నేను; కోరెదన్ = కోరుకుంటాను; ఇంక = ఇక; పోయెదన్ = వెళ్ళెదను; భూవరా = రాజా {భూవరుడు - భూమికిభర్త, రాజు}.

9-144-క.| అనిన - అనినన్ = అనగా; విని = విని; రాజముఖ్యుఁడు - రాజముఖ్యుడు = మహారాజు; మునివల్లభుపాదములకు - ముని = మునులలో; వల్లభు = శ్రేష్ఠుని; పాదముల్ = పాదముల; కున్ = కు; మ్రొక్కి = నమస్కరించి; కడున్ = మిక్కలి; మన్నన = మర్యాద; చేసి = చేసి; యిష్ట - ఇష్ట = ఇష్టపడెడి; భోజనమనువుగఁబెట్టించెఁదృప్తుఁడయ్యెనతండున్ - భోజనమున్ = భోజనమును; అనువుగన్ = చక్కగా; పెట్టించెన్ = పెట్టించెను; తృప్తుడు = తృప్తిచెందినవాడు; అయ్యెన్ = అయ్యెను; అతండున్ = అతడు;

9-145-వ.| మఱియునమ్మునీంద్రుండిట్లనియె - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; ముని = మునులలో; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-146-శా.| కంటిన్ = చూసితిని; నేఁటికి - నేటికిన్ = ఇప్పటికి; నిన్ను - నిన్నున్ = నిన్ను; నీ = నీయొక్క; వచనముల్ = మాటలను; కర్ణద్వయంబ్రీతిగా - కర్ణ = చెవులు; ద్వయంబున్ = రెంటి (2); ప్రీతిగా = ఇష్టపూర్వకముగా; వింటిన్నన్నముఁగొంటి - వింటిన్ = విన్నాను; అన్నమున్ = ఆహారము; కొంటిన్ = తీసుకొన్నాను; నీ = నీయొక్క; గృహమునన్ = ఇంటిలో; వేడ్కన్ = సంతోషముతో; ఫలంబందెనేమంటింబోయెద - ఫలంబు = ఫలితము; అందెన్ = దక్కినది; ఏన్ = నేను; మంటిన్ = బతికితిని; పోయెదన్ = వెళ్లిపోయెదను; నీ = నీయొక్క; చరిత్రమమరుల్ - చరిత్రమున్ = కథను; అమరుల్ = దేవతలు; మర్త్యుల్ = మానవులు; సుఖాసీనులై - సుఖ = సుఖముగా; ఆసీనులు = కుర్చొన్నవారు; ఐ = అయ్యి; మింటన్ = స్వర్గమునందు; మేదిని - మేదినిన్ = భూమ్మీద; సన్నుతింపఁగలరీమీఁదన్ - సన్నుతింపగలరు = కీర్తించెదరు; ఈమీదన్ = ఇకపైన; నరేంద్రాగ్రణీ = మహారాజా {నరేంద్రాగ్రణి - నరేంద్రు (రాజు)లలో అగ్రణి (అధికుడు), మహారాజు}.

9-147-వ.| అని = అని; చెప్పి = చెప్పి; దుర్వాసుండంబరీషుని - దుర్వాసుండు = దుర్వాసుండు; అంబరీషుని = అంబరీషుని; దీవించి = ఆశీర్వదించి; కీర్తించి = పొగిడి; మింటి = ఆకాశ; తెరువున - తెరువునన్ = మార్గములో; బ్రహ్మలోకంబునకుంజనియె - బ్రహ్మలోకంబున్ = బ్రహ్మలోకమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; మునీశ్వరుండు - ముని = మునులలో; ఈశ్వరుండు = ఉత్తముడు; వచ్చి = వచ్చి; మగుడంజను - మగుడన్ = తిరిగి; చను = వెళ్ళెడి; వేళకునొక్కవత్సరంబునిండి - వేళ = సమయమున; కున్ = కు; వత్సరంబున్ = సంవత్సరము; నిండి = పూర్తయిపోయి; వ్రతంబు = వ్రతము; పరిపూర్ణంబైన - పరిపూర్ణంబు = సంపూర్ణము; ఐనన్ = కాగా.

9-148-ఆ.| అవనిసురుండుగుడువనతి - అవనిసురుండు = బ్రాహ్మణుడు {అవనిసురుడు - అవని (బూమికి) సురుడు (దేవత), విప్రుడు}; కుడువన్ = తినుటచేత; అతి = మిక్కలి; పవిత్రంబైన - పవిత్రంబు = పవిత్రమైనది; ఐనన్ = అయినట్టి; వంటకంబు - వంటకంబున్ = భోజనపదార్థమును; భూమివరుఁడుగుడిచెఁదపసినెగులు - భూమివరుడు = రాజు {భూమివరుడు - భూమికి భర్త , రాజు}; కుడిచెన్ = తినెను; తపసి = మునియొక్క; నెగులున్ = కష్టమును; మాన్పఁదానెంతవాఁడను - మాన్పన్ = పోగొట్టుటకు; తాన్ = తను; ఎంతవాఁడను = అంతసమర్థుడను కాను; హరికృపామహత్వమనుచుఁదలఁచి - హరి = విష్ణుని; కృపా = దయయొక్క; మహత్వము = గొప్పదనము, ప్రభావము; అనుచున్ = అంటు; తలచి = భావించి.

9-149-వ.| మఱియును = ఇంకను.

9-150-క.| హరిగొల్చుచుండువారికిఁ - హరిన్ = విష్ణుమూర్తిని; కొల్చుచుండు = సేవించెడి; వారి = వైరల; కిన్ = కు; పరమేష్ఠిపదంబు - పరమేష్ఠి = బ్రహ్మదేవుని; పదంబున్ = పదవి, పీఠము; మొదలు = మొదలైన; పదభోగంబుల్ - పద = పదవీ; భోగంబుల్ = భోగములు; నరకసమములను - నరక = నరకముతో; సమములు = సమానమైనవి; అను = అనెడి; తలఁపున - తలపునన్ = భావముతో; ధరణీరాజ్యంబుతోడి - ధరణీ = భూమండలమంతటి; రాజ్యంబున =

రాజ్యాధికారము; తోడి = తోటి; తగులము = మోహమును; మానెన్ = వదలివేసెను. 9-151-వ.| ఇట్లు = ఈ విధముగ; **విరక్తుండై** - విరక్తుండు = కామాదిజయించినవాడు; ఐ = అయ్యి.

9-152-ఆ.| **తనకు** - తన = తన; కున్ = కు; **సదృశులైన** - సదృశులు = సాటివచ్చెడివారు; ఐనన్ = అయినట్టి; **తనయుల** - తనయుల్ = పుత్రులను; రావించి = పిలిపించి; **ధరణిభరము** - ధరణిభరమున్ = భూభారమును; **వారిఁదాల్పఁబంచి** - వారిన్ = వారికి; తాల్పబంచి = అప్పగించి; కాననంబు = అడవికి; **చొచ్చెఁగామాది** - చొచ్చెన్ = వెళ్లిపోయెను; కామాది = అరిషడ్వర్గములను {కామాది - 1కామ 2క్రోధ 3లోభ 4మద 5మోహ 6మాత్సర్య అనెడి వర్గ శత్రులు, అరిషడ్వర్గములు}; **విజయుఁడై** - విజయుడు = జయించినవాడు; ఐ = అయ్యి; నరవిభుండు = రాజు {నరవిభుడు - మానవులప్రభువు, రాజు}; హరి = విష్ణుమూర్తిని; **సనాథుఁడగుచు** - సనాథుడు = అండగాగలవాడు; అగుచున్ = ఐ ఉండి.

9-153-క.| ఈ = ఈయొక్క; **యంబరీషు** - అంబరీషున్ = అంబరీషుని; **చరితముఁదీయంబున** - చరితమున్ = కథను; తీయంబునన్ = ఆసక్తితో; **విన్నఁజదువ** - విన్నన్ = వినినను; చదువన్ = చదివినను; **ధీసంపన్నుండై** - ధీ = జ్ఞానము; సంపన్నుండు = అదికముగాగలవాడు; ఐ = అయ్యి; **యుండును** - ఉండును = ఉండును; **భోగపరుండై** - భోగపరుండు = వైభోగములుగలవాడు; ఐ = అయ్యి; **యుండును** - ఉండును = ఉండును; **నరుఁడు** - నరుడు = మానవుడు; **పుణ్యుఁడై** - పుణ్యుడు = పుణ్యాత్ముడు; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; నృపా = రాజా {నృపా - నరులను పాలించువాడు, రాజు}.

9-154-వ.| **వినుమయ్యంబరీషునకు** - వినుము = వినుము; ఆ = ఆ; అంబరీషున్ = అంబరీషున; కున్ = కు; **విరూపుండునుగేతుమంతుండును** - విరూపుండును = విరూపుడు; కేతుమంతుడును = కేతుమంతుడు; **శంభుండును ననువారు** - శంభుండును = శంభుడు; అనువారు = అనెడివారు; **ముప్పురుగొడుకులందుఁగేతుమంతుడును** - ముప్పురు = ముగ్గురు (3); కొడుకులు = పుత్రులు; అందు = వారిలో; కేతుమంతుడును = కేతుమంతుడు; శంభుండును = శంభుడు; **హరింగూర్చి** - హరిన్ = విష్ణుని; గూర్చి = గురించి; **తపంబు** - తపంబున్ = తపస్సు; **చేయువారై** - చేయువారు = చేసెడివారు; ఐ = అయ్యి; **వనంబునకుంజనిరి** - వనంబున్ = అడవికి; చనిరి = వెళ్ళిపోయిరి; **విరూపునికిఁబృషదశ్వుండునుబృషదశ్వునకు** - విరూపున్ = విరూపుని; కిన్ = కి; పృషదశ్వుండును = పృషదశ్వుడు; పృషదశ్వున్ = పృషదశ్వుని; కిన్ = కి; **రథీతరుండునుగలిగిరమ్మహాత్మునికి** - రథీతరుండును = రథీతరుడు; కలిగిరి = పుట్టిరి; ఆ = ఆ; మహాత్మున్ = గొప్పవాని; కిన్ = కి; సంతతి = పిల్లలు; **లేకున్ననంగిరసుఁడను** - లేకున్న = లేకపోవుటచేత; అంగిరసుడు = అంగిరసుడు; అను = అనెడి; **మునీంద్రుండతని** - ముని = మునులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; అతని = అతనియొక్క; **భార్యయందు** - భార్య = రాణి; అందున్ = అందు; **బ్రహ్మతేజోనిధులయిన** - బ్రహ్మతేజస్సు = బ్రాహ్మణతేజస్సు; నిధులు = అధికముగ కలవారు; అయిన = ఐన; **కొడుకులంగలిగించె** - కొడుకులన్ = పుత్రులను; కలిగించెన్ = పుట్టించెను; వారలు = వారు; **రథీతరగోత్రులునాంగీరసులను** - రథీతర = రథీతర అనెడి; గోత్రులు = గోత్రమున పుట్టినవారు; అంగిరసులు = అంగిరసులు; అను = అనెడి; **బ్రాహ్మణులునై** - బ్రాహ్మణులున్ = బ్రాహ్మణులు; ఐ = అయ్యి;

యితరులందు - ఇతరులు = మిగతావారి; అందు = లో; ముఖ్యులయి - ముఖ్యులు = ప్రసిద్ధిచెందినవారు; అయి = ఐ; ప్రవర్తిల్లిరని - ప్రవర్తిల్లిరి = వర్తించిరి; అని = అని; చెప్పి = చెప్పి; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-155-క.| ఒకనాఁడుమనువుదుమ్మిన - ఒక = ఒకానొక; నాడు = దినమున; మనువు = మనువు; తుమ్మినన్ = తుమ్మగా; వికలుఁడుగాకతని - వికలుడు = వైకల్యముకలవాడు; కాక = కానట్టివాడు; అతని = అతనియొక్క; ఘ్రాణవివరము = ముక్కురంధ్రము; వెంటంబ్రకటయశుండిక్ష్వాకుండకలంకుఁడు - వెంటన్ = నుండి; ప్రకట = ప్రసిద్ధమైన; యశుండు = కీర్తిగలవాడు; ఇక్ష్వాకుండు = ఇక్ష్వాకుడు; అకలంకుడు = నిష్కళంకుడు; పుట్టె - పుట్టెన్ = జనించెను; రవికులాధీశుండై - రవికుల = సూర్యవంశపు; అధీశుండు = రాజు; ఐ = అయ్యి.

9-156-సీ.| ఇక్ష్వాకునకుఁబుత్రులెలమిఁబుట్టిరినూర్వురమర - ఇక్ష్వాకున్ = ఇక్ష్వాకుని; కున్ = కి; పుత్రులు = కొడుకులు; ఎలమిన్ = వికాసముతోటి; పుట్టిరి = కలిగిరి; నూర్వురు = వందమంది; అమరన్ = క్రమముగావారు; వికుక్షియు - వికుక్షియున్ = వికుక్షి; నిమియు - నిమియున్ = నిమి; దండకుండునాతని - దండకుండు = దండకుడు; ఆతని = అతనియొక్క; పెద్దకొడుకులుముువ్వురార్యావర్తమందు - పెద్ద = పెద్ద; కొడుకులు = పుత్రులు; ముువ్వురు = ముగ్గురు (3); ఆర్యావర్తము = ఆర్యావర్తము {ఆర్యావర్తము - ఆర్యులు తిరిగెడి ప్రదేశము, వింధ్య హిమాచలముల మధ్యప్రదేశము}; అందున్ = లోని; హిమాచలంబు - హిమాచలంబున్ = హిమాచలమునకున్; వింధ్యాద్రిమధ్యముర్వీమండలముగొంత - వింధ్యాద్రి = వింధ్యపర్వతముల; మధ్య = నడుమ; ఉర్వీమండలమున్ = భూభాగమును; కొంత = కొంతవరకు; యేలిరి - ఏలిరి = పాలించిరి; యిరువదియేవురొక్క - ఇరువదియేవురు = ఇరవైఐదుమంది (25); ఒక్క = ఒక; పొందుననా - పొందునన్ = కలిసికట్టుగా; ఆ = ఆ; తూర్పుభూమి - తూర్పు = తూర్పువైపున్న; భూమిన్ = రాజ్యమును; పాలించిరి = పరిపాలించిరి; యందఱు - అందఱున్ = అంతేమంది; పడమటికధిపులైరి - పడమటి = పశ్ఛిమమునకు; కిన్ = కి; అధిపులు = రాజులు; ఐరి = అయితిరి.

9-156.1-తే.| యున్ననలువదియేడ్వురునుత్తరోర్వి - ఉన్న = మిగిలిన; నలువదియేడ్వురును = నలభై ఏడుమంది (47); ఉత్తర = ఉత్తరపువైపు; ఉర్విన్ = భూములను; దక్షిణోర్వియుఁగాచిరి - దక్షిణ = దక్షిణదిశవైపు; ఉర్వియున్ = భూములను; కాచిరి = పాలించిరి; తండ్రి = తండ్రి; యంతన్ - అంతన్ = అప్పుడు; అష్టకా = అష్టకయనెడి {అష్టకాశ్రాద్ధము - వైశ్వదేవ సంబంధమైన సప్తపాక యజ్ఞములలో ఒకటి, మాఘబహుళ షష్ఠి సప్తమి అష్టమి మూడు తిథులందు పితృదేవతల గూర్చి చేయునది}; శ్రాద్ధమొనరింతుననుచునగ్ర - శ్రాద్ధమున్ = తద్దినమును; ఒనరింతున్ = చేసెదను; అనుచున్ = అంటు; అగ్ర = పెద్ద; సుతు - సుతున్ = కొడుకును; వికుక్షి - వికుక్షిన్ = వికుక్షిని; నిరీక్షించి - నిరీక్షించి = ఉద్దేశించి; శుద్ధమైన - శుద్ధము = పరిశుద్ధమ; ఐన = అయినట్టి; మాంసఖండంబుదెమ్మనె - మాంస = మాంసపు; ఖండంబున్ = ముక్కను; తెమ్ము = తీసుకొనిరా; అనె = అనిచెప్పెను; మహితయశుఁడు - మహిత = గొప్ప; యశుడు = కీర్తిమంతుడు.

9-157-మ.| **అగుఁగాకంచు** - అగుగాక = అలాగే; అంచున్ = అంటు; వికుక్షి = వికుక్షి; **వేఁటజని** - వేటన్ = వేటకు; చని = వెళ్ళి; **ఘోరారణ్యభూమిందగన్** - ఘోర = భయంకరమైన; అరణ్య = అటవీ; భూమిన్ = ప్రదేశమునందు; తగన్ = తెగించి; **మృగసంఘంబులఁజంపి** - మృగ = జంతువుల; సంఘంబులన్ = సమూహములను; చంపి = సంహారించి; **బిట్టలసి** - బిట్టు = మిక్కలి; అలసి = అలిసిపోయి; **తామేనొల్లఁబోనాకటన్** - తాన్ = అతను; ఒల్లబోన్ = వాడిపోగా; ఆకటన్ = ఆకలితో; **సగమై** - సగము = పోయినవాడు; ఐ = అయ్యి; **యొక్క** - ఒక్క = ఒక; **శశంబుఁబట్టి** - శశంబున్ = కుందేలును; పట్టి = పట్టుకొని; తిని = భుజించి; **శేషంబైన** - శేషంబున్ = మిగలినది; ఐన = అయినట్టి; **మాంసంబు** - మాంసంబున్ = మాంసమును; **శీఘ్రగతిందండ్రికిఁదెచ్చి** - శీఘ్ర = మిక్కలి వేగవంతముగ; గతిన్ = ప్రయాణించి; తండ్రి = తండ్రి; కిన్ = కి; తెచ్చి = తీసుకెచ్చి; **యిచ్చెనకలంకస్ఫూర్తి** - ఇచ్చెన్ = ఇచ్చెను; అకలంక = నిష్కళంకమైనదిగా; స్ఫూర్తి = తలచబడుట; వర్ధిల్లగాన్ = బాగాకలుగునట్లు.

9-158-త.| కులగురుండు = కులగురువు; **వసిష్ఠుఁడంత** - వసిష్ఠుడు = వసిష్ఠుడు; అంతన్ = అప్పుడు; వికుక్షి = వికుక్షి; **కుందెలుదింటలోపలనెఱింగి** - కుందెలున్ = కుందేలును; తింటన్ = తినుటను; లోపలన్ = మనసులోపల; ఎఱింగి = తెలిసి; **యనర్థమెంగిలి** - అనర్థము = పనికిరానిది; ఎంగిలి = ఎంగిలిపడినది; **పైతృకంబొనరింపఁగా** - పైతృకంబున్ = శ్రాద్ధమును; ఒనరింపగాన్ = చేయుటకు; వలదు = వద్దు; **వీఁడు** - వీడు = ఇతడు; **దురాత్మకుండన** - దురాత్మకుండు = మోసగాడు; అనన్ = అనగా; వాని = అతని; **తండ్రియు** - తండ్రియున్ = తండ్రి; **వానిఁజెంతలనుజేరఁగనీక** - వానిన్ = అతనిని; చెంతలనున్ = దగ్గరకు; చేరగనీక = రానీయకుండ; **దేశము** - దేశమున్ = రాజ్యమును; **దాఁటిపోనడిచెన్** - దాటి = సరిహద్దులుదాటి; పోన్ = పోవునట్టు; అడిచెన్ = వెళ్ళగొట్టెను; వడిన్ = వేగముగ.

9-159-ఆ.| **కొడుకు** - కొడుకున్ = కుమారుని; **వెడలఁగొట్టి** - వెడలగొట్టి = వెళ్లగొట్టి; **గుణవంతుఁడిక్ష్వాకుఁడా** - గుణవంతున్ = సుగుణశీలి; ఇక్ష్వాకుడు = ఇక్ష్వాకుడు; ఆ = ఆ; **వసిష్ఠుఁడేమి** - వసిష్టుడు = వసిష్టుడు; ఏమి = ఏదైతే; **యానతిచ్చెనదియుఁజేసి** - ఆనతిచ్చెన్ = చెప్పెనో; అదియ = అదే; చేసి = ఆచరించి; యోగి = ఋషి; **యై** - ఐ = అయ్యి; **వనంబునఁగళేబరము** - వనంబున్ = అడవియందు; కళేబరంబున్ = దేహము; విడిచి = వదలువేసి; **ముక్తిపదమునొందె** - ముక్తిపదమున్ = మోక్షమును; ఒందె = పొందెను.

9-160-చ.| **జనకుఁడు** - జనకుడు = తండ్రి; **ముక్తికేఁగ** - ముక్తికేగన్ = మరణించగా; నయశాలి = చక్కటివాడు; వికుక్షి = వికుక్షి; **శశాదుఁడంచు** - శశాదుడు = శశాదుడు; అంచున్ = అంటు; **భూజనులు** - భూ = రాజ్యములోని; జనులు = ప్రజలు; **నుతింపనీ** - నుతింపన్ = కీర్తించుచుండగ; ఈ = ఈ; **ధరణీచక్రమశేషమునేలి** - ధరణీచక్రమున్ = భూమండలమును; అశేషమున్ = మొత్తము; ఏలి = పాలించి; యాగముల్ = యజ్ఞములు; **గొనకొని** - కొనకొని = పూనుకొని; **చేసెఁబ్రీతి** - చేసెన్ = ఆచరించెను; ప్రీతిన్ = ఇష్టపూర్తిగా; **హరిఁగూర్చి** - హరిన్ = విష్ణుమూర్తిని; గూర్చి = గురించి; **పురంజయుఁబుత్రుఁగాంచెఁబేర్కొనెనమరేంద్రవాహుఁడుఁగకుత్స్థుఁడునంచును** - పురంజయున్ = పురంజయుడిని; పుత్రున్ = కుమారుని; కాంచెన్ = కలిగించెను; పేర్కొనెను = పిలిచిరి; అమరేంద్రవాహుడు =

అమరేంద్రవాహుడు {అమరేంద్రవాహుడు - ఇంద్రుని వాహనముగా కలవాడు }; కకుత్స్థుడు = కకుత్స్థుడు {కకుత్స్థుడు - ఎద్దుమూపుపై విహరించు వాడు}; అంచును = అనుచు; వాని - వానిన్ = అతనిని; లోకముల్ = ప్రజలు.

9-161-సీ.| కృతయుగాంతంబున - కృతయుగ = కృతయుగము; అంతంబునన్ = తీరుసమయమునందు; దితిసుతామరులకు - దితిసుత = రాక్షసులు {దితిసుతులు - దితియొక్క పుత్రులు , రాక్షసులు}; అమరుల్ = దేవతల {అమరులు - మరణము లేని వారు , దేవతలు}; కున్ = కు; రణమయ్యెనందునా - రణము = యుద్ధము; అయ్యెన్ = అయినది; అందున్ = దానిలో; ఆ = ఆ; రాక్షసులకునమరవల్లభుఁడోడి - రాక్షసుల్ = రాక్షసుల; కున్ = కు; అమరవల్లభుడు = ఇంద్రుడు {అమరవల్లభుడు - దేవతలనాయకుడు, ఇంద్రుడు}; ఓడి = ఓడిపోయి; హరితోడఁజెప్పిన - హరి = నారాయణుడు; తోడన్ = తోటి; చెప్పినన్ = చెప్పుకొనగా; జలజనేత్రుఁడు - జలజనేత్రుడు = నారాయణుడు {జలజనేత్రుడు - పద్మములవంటి కన్నులు కలవాడు, విష్ణువు}; పురంజయునియందు - పురంజయుని = పురంజయుని; అందున్ = లో; వచ్చి = చేరి; నేనుండెద - నేన్ = నేను; ఉండెదన్ = ఉంటాను; వాసవ = ఇంద్రుడా {వాసవుడు - వసువులు కలవాడు, ఇంద్రుడు}; వృషభంబవై - వృషభంబవు = ఆబోతు, ఎద్దు; ఐ = అయ్యి; మోవుమని - మోవుము = వాహనముగా ధరించు; అని = అని; పల్కనమరవిభుఁడు - పల్కన్ = చెప్పగ; అమరవిభుడు = ఇంద్రుడు {అమరవిభుడు - దేవతలనాయకుడు, ఇంద్రుడు}; గోరాజమూర్తిఁగకుత్ప్రదేశంబుననా - గోరాజ = ఆబోతు; మూర్తిన్ = రూపుతో; కకుత్స్థ = మూపురపు; ప్రదేశంబునన్ = ప్రదేశమునందు; ఆ = ఆ; పురంజయు - పురంజయున్ = పురంజయుని; మోచెనంతనతఁడు - మోచెన్ = మోసెను; అంత = అప్పుడు; అతడు = అతడు.

9-161.1-తే.| విష్ణుతేజంబుదనయందు - విష్ణు = నారాయణుని; తేజంబున్ = తేజస్సు; తన = తన; అందున్ = లో; విస్తరిల్ల - విస్తరిల్లన్ = అతిశయించగా; దివ్యచాపంబు - దివ్య = గొప్ప; చాపంబున్ = విల్లును; చేఁబట్టి - చేబట్టి = చేతపట్టుకొని; దీర్ఘనిశిత - దీర్ఘ = పెద్దపైన; నిశిత = వాడియైన; బాణములఁబూని - బాణములన్ = బాణములను; పూని = ధరించి; వేల్పులు = దేవతలు; ప్రస్తుతింపనంతఁగాలాగ్ని - ప్రస్తుతింపన్ = కీర్తించుచుండగ; అంతకాలాగ్ని = ప్రళయకాలాగ్ని; చాడ్పుననునికినడచె - చాడ్పునన్ = వలె; అని = యుద్ధభూమి; కిన్ = కి; నడచె = వెళ్ళెను.

9-162-చ.| నడచి = వెళ్ళి; శరావళిన్ - శరా = బాణముల; ఆవళిన్ = సమూహములతో; దనుజనాథుల - దనుజ = రాక్షస; నాథుల = రాజుల; మేనులు - మేనులున్ = దేహములు; చించి = ఖండించి; కంఠముల్ = మెడలను; దొడిఁదొడిఁ ద్రుంచి - తొడిదొడిన్ = మిక్కలి సంభ్రమముగ; త్రుంచి = ఖండించి; కాలుపురిత్రోవకుఁగొందఱఁబుచ్చి - కాలుపురి = నరకపు {కాలుపురి - కాలు (యముని) పురి (పట్టణము), నరకము}; త్రోవ = దారి; కున్ = కి; కొందఱన్ = కొంతమందిని; పుచ్చి = పంపించి; కొందఱన్ = కొంతమందిని; వడినురగాలయంబున - వడిన్ = వేగముగ; ఉరగాలయంబునన్ = పాతాళ లోకమున {ఉరగాలయము - ఉరగ (పాముల) ఆలయము (నివాసము) , పాతాళము}; నివాసముచేయఁగదోలి – నివాసము చేయన్ = ఉండుటకు; తోలి = తరిమి; యంతనూఱడక - అంతన్ = అంతటితో; ఊఱడక = ఊరుకోకుండ; నిశాచరేంద్రుల -

నిశాచర = రాక్షస {నిశాచరులు - నిశ (రాత్రులందు) చరించువారు, రాక్షసులు}; పురంబులుగూల్చెఁ బురంజ యాఖ్యతన్ - పురంబులున్ = నగరములను; కూల్చెన్ = కొలగొట్టెను; పురంజయ = పురంజయుడు; ఆఖ్యాతన్ = పేరుతోను.

9-163-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = రకముగా; శశాదపుత్రుండు - శశాద = శశాదుని; పుత్రుండు = కుమారుడు; రాక్షసుల = రాక్షసులయొక్క; పురంబులు - పురంబులున్ = పట్టణములను; జయించిన = జయించినట్టి; కతనంబురంజయుండును - కతనన్ = కారణముచేత; పురంజయుండును = పురంజయుడును; వృషభరూపుండైన - వృషభ = ఆబోతు; రూపుడు = రూపముధరించినవాడు; ఐన = ఐనట్టి; యింద్రుండు - ఇంద్రుండు = ఇంద్రుడు; వాహనంబగుటంజేసి - వాహనంబు = వాహనము; అగుటన్ = అగుట; చేసి = వలన; యింద్రవాహనుండును నతని మూఁపురంబెక్కి - ఇంద్రవాహనుండు = ఇంద్రవాహనుడు; అతని = అతనియొక్క; మూపురంబున్ = మూపురమును; ఎక్కి = అధిరోహించి; రణంబుచేసిన - రణంబున్ = యుద్ధము; చేసిన = చేసినట్టి; కారణంబునఁగకుత్థ్సుండుననని - కారణంబునన్ = కారణముచేత; కకుత్థ్సుండును = కకుత్థ్సుడు; అనన్ = అనెడి; ఈ = ఈ; మూఁడు - మూడు = మూడు (3); నామంబులంబ్రసిద్ధికెక్కి - నామంబులన్ = పేర్లతోను; ప్రసిద్దికెక్కి = పేరుపొంది; దైత్యుల = రాక్షసుల; ధనంబులనింద్రునకిచ్చెనప్పురంజయుని - ధనంబులన్ = సంపదలను; ఇంద్రున్ = ఇంద్రుని; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; ఆ = ఆ; పురంజయుని = పురంజయుని; పుత్రుండనేనసుండతని - పుత్రుండు = కొడుకు; అనేనసుండు = అనేనసుడు; అతని = అతని; పుత్రుండు = పుత్రుడు; పృథుండు = పృథువు; పృథుని = పృథునియొక్క; కొడుకు = పుత్రుడు; విశ్వగంధుండు = విశ్వగంధుడు; విశ్వగంధునకు - విశ్వగందున్ = విశ్వగంధున; కున్ = కు; నందనుండు = పుత్రుడు; చంద్రుండు = చంద్రుడు; చంద్రుసుతుండు - చంద్రు = చంద్రుని; సుతుండు = కుమారుడు; యవనాశ్వుండు = యవనాశ్వుండు; యవనాశ్వతనూభవుండు - యవనాశ్వ = యవనాశ్వుని; తనూభవుండు = పుత్రుడు; శవస్తుండతడు - శవస్తుండు = శవస్తుడు; అతడు = అతను; శావస్తినామ - శావస్తి = శావస్తి; నామ = అనెడి పేరుతో; నగరంబు - నగరంబున్ = నగరమును; నిర్మించె - నిర్మించెన్ = కట్టెను; శవస్తతనయుండు - శవస్త = శవస్తుని; తనయుండు = పుత్రుడు; బృహదశ్వుండు = బృహదశ్వుడు; బృహదశ్వతనూజుండుగువలయాశ్వుండా - బృహదశ్వ = బృహదశ్వుని; తనూజుండు = పుత్రుడు; కువలయాశ్వుండు = కువలయాశ్వుడు; ఆ = ఆ; నరేంద్రుండు = రాజు.

9-164-క.| లావు = శక్తి సామర్థ్యములు; మెఱసి = ప్రకటమొగునట్లు; యిరువదియొకవేవురు - ఇరువదియొక = ఇరవైయొక్క; వేవురు = వేయిమంది; నందనులుఁదాను - నందనులున్ = పుత్రులు; తానున్ = అతను; వీరుఁడతఁడు - వీరుడు = శూరుడు; భూదేవుఁడుదంకుడు - భూదేవుడు = బ్రాహ్మణుడు; ఉదంకుడు = ఉదంకుడు; పనుప = పంపించగా; దురావహుఁడై - దురావహుడు = సహింపరానివాడు; ఐ = అయ్యి; చంపె - చంపెన్ = సంహారించెను; ధుంధునమరాబంధున్ - ధుంధున్ = ధుంధుని; అమరాబంధున్ = రాక్షసుని {అమరాబంధుడు - అమర (దేవతల) అబంధుడు (శత్రువు), రాక్షసుడు}.

9-165-వ.| అది - ఆది = ఆ; కారణంబుగా = కారణముచేత; ధుంధుమారుండననెగడెనయ్యసుర - ధుంధుమారుండు = ధుంధుమారుడు; అనన్ = అనగా; నెగడెన్ = ప్రసిద్ధిచెందెను; ఆ = ఆ; అసుర = రాక్షసుడు; ముఖానలంబునఁ గువలయాశ్వకుమారులందఱు - ముఖ = అనెడి; అనలంబునన్ = అగ్నికి; కువలయాశ్వ = కువలయాశ్వుని; కుమారులు = పుత్రులు; అందఱున్ = అందరు; భస్మంబైరందు - భస్మంబున = బూడిద; ఐరి = అయిపోతిరి; అందున్ = వారిలో; దృఢాశ్వుండునుగపిలాశ్వుండును - దృఢాశ్వుండును = దృఢాశ్వుడు; కపిలాశ్వుండును = కపిలాశ్వుడు; భద్రాశ్వుండునుననువారలు - భద్రాశ్వుండును = భద్రాశ్వుడు; అను = అనెడి; వారలు = వారు; ముగ్గురు = ముగ్గురు (3); చిక్కిరందు - చిక్కిరి = తప్పించుకొనిరి; అందున్ = అప్పుడు; దృఢాశ్వునకు - దృఢాశ్వున్ = దృఢాశ్వుని; కున్ = కి; హర్యశ్వుండును - హర్యశ్వవుండును = హర్యశ్వుడు; హర్యశ్వునకు - హర్యశ్వున్ = హర్యశ్వుని; కున్ = కి; నికుంభుండును = నికుంభుడు; నికుంభునకు - నికుంభున్ = నికుంభుని; కున్ = కి; బర్హిణాశ్వుండును = బర్హిణాశ్వుడు; బర్హిణాశ్వునకుఁగృతాశ్వుండునుగృతాశ్వునకు - బర్హిణాశ్వున్ = బర్హిణాశ్వుని; కున్ = కు; కృతాశ్వుండును = కృతాశ్వుడు; కృతాశ్వున్ = కృతాశ్వుని; కున్ = కి; సేనజిత్తును = సేనజిత్తు; సేనజిత్తునకు - సేనజిత్తున్ = సేనజిత్తుని; కున్ = కి; యువనాశ్వుండును = యువనాశ్వుడు; జనించిరయ్యువనాశ్వుండుగొడుకులు - జనించిరి = పుట్టిరి; ఆ = ఆ; యవనాశ్వుండు = యవనాశ్వుడు; కొడుకులు = పుత్రులు; లేక = లేకపోవుటచేత; నూర్వురు = వందమంది (100); భార్యలుండానును - భార్యలున్ = భార్యలు; తానును = అతను; నివ్వెఱపడియుండనా - నివ్వెఱపడి = నిశ్చేష్టులై; ఉండన్ = ఉండగా; రాజునకు - రాజున్ = రాజున; కు = కు; మునులుగృపచేసి - మునులు = ఋషులు; కృపజేసి = కరుణజూపి; యింద్రునిగూర్చి - ఇంద్రుని = ఇంద్రుని; గూర్చి = గురించి; సంతతికొఱకునైంద్రయాగంబు - సంతతి = పిల్లల; కొఱకున్ = కోసము; ఐంద్ర = ఇంద్రునిగూర్చిచేసెడి; యాగంబున్ = యజ్ఞమును; చేయించిరి = ఆచరింపజేసిరి; అందు - అందున్ = దానిలో.

9-166-సీ.| భూమీశుభార్యకుఁబుత్రలాభమునకై - భూమీశు = రాజుయొక్క; భార్య = రాణి; కున్ = కి; పుత్ర = పుత్రులు; లాభమున్ = కలుగుట; కై = కోసము; పోయుతలంపున - పోయు = ప్రసాదించెడి; తలంపునన్ = ఉద్దేశముతో; భూమిసురులు = బ్రాహ్మణులు; జలములు - జలములున్ = నీటిని; మంత్రించి = మంత్రబద్ధముజేసి; జలకలశము - జల = నీటి; కలశమున్ = పాత్రను; డాఁచి - దాచి = భద్రపరచి; నియమంబుతోఁగూడి - నియమంబున్ = పద్ధతిప్రకారము; తోన్ = తో; కూడి = అనుసరించి; నిద్రవోవ - నిద్రవోవన్ = నిద్రించగా; ధరణీశ్వరుఁడు - ధరణీశ్వరుండు = రాజు {ధరణీశ్వరుడు - భూమికి ప్రభువు, రాజు}; పేరుదప్పితోఁనా - పేరు = అత్యధికమైన; దప్పి = దాహము; తోన్ = తోటి; ఆ = ఆనాటి; రాత్రి - రాత్రిన్ = రాత్రిసమయమునందు; ధృతి = వశము; లేక = తప్పుటచే; యజ్ఞమందిరముఁజొచ్చి - యజ్ఞమందిరమున్ = యాగశాలను; చొచ్చి = ప్రవేశించి; యానీరుద్రావిననంత - ఆ = ఆ; నీరు = నీటిని; త్రావినన్ = తాగగా; అంతన్ = అప్పుడు; మేల్కని = నిద్రలేచి; వారలెవ్వఁడుద్రావె - వారలు = వారు; ఎవ్వడు = ఎవరు; త్రావెన్ = తాగిరి; నీరెందుఁబోయెననుచు - నీరు = జలము; ఎందున్ = ఎక్కడకు; పోయెన్ = పోయినది; అనుచున్ = అంటు.

9-166.1-ఆ.| **రాజుద్రావుటంతయు** - రాజు = రాజు; త్రావుటన్ = తాగుట; అంతయున్ = అంతా; భావించి = ఊహించి; **యెఱిఁగి** - ఎఱిగి = తెలిసి; **చోద్యమంది** - చోద్యము = ఆశ్చర్య; అంది = పోయి; **యీశ్వరాజ్ఞ** - ఈశ్వర = భగవంతుని; ఆజ్ఞ = నిర్ణయము; **యెవ్వఁడోపుఁగడవనీశ్వరునకు** - ఎవ్వడు = ఎవరు యైతేమాత్రం; ఓపున్ = చేయగలడు; కడవన్ = దాటివేయుటను; ఈశ్వరున్ = భగవంతుని; కున్ = కి; **నమస్కారమనుచునేది** - నమస్కారము = నమస్కారము; అనుచున్ = అంటు; ఏది = ఏముంది; **కార్యమనుచు** - కార్యము = చేయగలది; అనుచున్ = అంటు.

9-167-వ.| వారలు = వారు; **దుఃఖించుచుండునంతఁగొంత** - దుఃఖించుచున్ = బాధపడుతు; ఉండన్ = ఉండగా; అంతన్ = అప్పుడు; కొంత = కొంచము; **తడవునకు** - తడవున్ = సేపటి; కున్ = కి; యువనాశ్వుని = యువనాశ్వునియొక్క; **కడుపు** - కడుపున్ = గర్భమును; వ్రక్కలించుకొని = పగులగొట్టికొని; చక్రవర్తి = రాజాధిరాజ; **చిహ్నంబులుగల** - చిహ్నంబులు = గుర్తులు; కల = కలిగిన; కుమారుండు = పుత్రుడు; జన్మించి = పుట్టి; **తల్లిలేని** - తల్లి = అమ్మ; లేని = లేకపోయిన; **కతంబునఁగడుపునకు** - కతంబునన్ = కారణముచేత; కడుపున్ = ఆకలితీరుట; కు = కు; లేక = దారిలేక; **యేడ్చుచుండనింద్రుండు** - ఏడ్చుచుండన్ = ఏడుస్తుండగా; ఇంద్రుండు = ఇంద్రుడు; వచ్చి = వచ్చి; **శిశువునకునాకఁలి దీఱుకొఱకు** - శిశువున్ = చంటిపిల్లవాని; కున్ = కి; ఆకలి = ఆకలి; తీఱు = తీరుట; కొఱకున్ = కోసము; వాని = అతని; **నోటందన** - నోటన్ = నోటిలో; తన = తనయొక్క; **వ్రేలిడినంద్రావిన** - వ్రేలున్ = వేలును; ఇడినన్ = పెట్టగా; త్రావినన్ = తాగిన; **కతంబున** - కతంబునన్ = కారణముచేత; వాని = అతని; పేరు = నామము; మాంధాత = మాంధాత; **యని** - అని = అని; నిర్దేశించి = పెట్టి; **చనియె** - చనియెన్ = వెళ్లెను; **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

9-168-ఆ.| **కడుపు** - కడుపున్ = కడుపు; **పగుల** - పగులన్ = చీల్చి; **ముద్దులకొడుకు** - ముద్దుల = గారాల; కొడుకు = పుత్రుడు; **జన్మించినఁదీఱఁడయ్యెఁదండ్రి** - జన్మించినన్ = పుట్టినను; తీఱఁడు = చనిపోవని వాడు; అయ్యెన్ = అయ్యెను; తండ్రి = తండ్రి; దేవ = భగవంతుని; విప్ర = బ్రాహ్మణుల; **కరుణ** - కరుణన్ = కృపవలన; **యట్లకాదె** - అట్ల = అలాంటిది; కాదె = కదా; కడింది = అశక్యమైనట్టి; దైవము = దేవునియొక్క; లావు = బలము; **కలుగువాఁడు** - కలుగువాడు = కలవాడు; **బ్రతుకుఁగాక** - బ్రతుకున్ = ఎలాయైనా జీవించును; కాక = కాకపోతే; చెడునె = చనిపోవునా, చనిపోడు.

9-169-వ.| ఇట్లు = ఇలా; బ్రతికి = జీవించి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **యువనాశ్వుండుగొంతకాలంబునకుఁదపంబుచేసి** - యువనాశ్వుండును = యువనాశ్వుడు; కొంత = కొంచము; కాలంబున్ = సమయమున; కున్ = కు; తపంబున్ = తపస్సును; చేసి = చేసి; **సిద్ధింబొందెనంత** - సిద్ధిన్ = సిద్ధించుటను; పొందెన్ = పొందెను; అంత = అంతట.

9-170-సీ.| **పడమటఁబొడమెడు** - పడమటన్ = పశ్చిమదిక్కునందు; పొడమెడు = కనబడెడి; బాలచంద్రుని = లేతకళలచంద్రుని; **మాడ్కిఁబూటపూటకు** - మాడ్కిన్ = వలె; పూటపూట = ప్రతిదినమున; కున్ = కు; **వృద్ధిఁబొందె** - వృద్ధిన్ = పెరుగుటను; పొందెన్ = పొందెను; **బాలుఁడల్లన** - బాలుడు = పిల్లవాడు; అల్లనన్ = మెల్లగా; **పరిపూర్ణయౌవనారూఢుఁడై** - పరిపూర్ణ = నిండు; యౌవన = యౌవనమును; ఆరూఢుడు = వికసించినవాడు; ఐ = అయ్యి; **రావణాది** - రావణ = రావణుడు; ఆది = మున్నగు; **రిపుల** - రిపులన్ = శత్రువులను; **రాజవరుల** - రాజ = రాజులలో;

వరులన్ = శ్రేష్ఠులను; దండించి = శిక్షించి; తనుఁద్రసదస్యుఁడంచు - తనున్ = అతనిని; త్రసదస్యుడు = త్రసదస్యుడు; అంచున్ = అనుచు; సురేంద్రుఁడంకింప - సురేంద్రుడు = దేవేంద్రుడు; అంకింపన్ = కీర్తించుచుండగ; శూరుఁడై - శూరుడు = గొప్పవీరుడు; ఐ = అయ్యి; యఖిల - అఖిల = సర్వ; దేవ = దేవతలు; మయునతీంద్రియు - మయున్ = తానైనవానిని; అతీంద్రియున్ = ఇంద్రయాతీతుని; విష్ణు - విష్ణున్ = విష్ణుమూర్తిని {విష్ణువు - సర్వ వ్యాపకుడు , హరి}; మాధవు - మాధవున్ = విష్ణుమూర్తిని {మాధవుడు - మాధవి భర్త , విష్ణువు}; ధర్మాత్ము నజుని - ధర్మాత్మున్ = విష్ణుమూర్తిని {ధర్మాత్ముడు - ధర్మస్వరూపుడు, విష్ణువు}; యజ్ఞాధీశునాత్ముఁగూర్చి - యజ్ఞాధీశున్ = విష్ణుమూర్తిని {యజ్ఞాధీశుడు - యజ్ఞాధికారి, విష్ణివి}; ఆత్మున్ = విష్ణుమూర్తిని {ఆత్ముడు - ఆత్మస్వరూపుడు, విష్ణువు}; గూర్చి = గురించి.

9-170.1-తే.| చేసెఁగ్రతువులు - చేసెన్ = ఆతరించెను; క్రతువులు = యజ్ఞములు; భూరిదక్షిణలనిచ్చి - భూరి = అత్యధికమైన; దక్షిణలన్ = దక్షిణలను; ఇచ్చి = ఇచ్చి; ద్రవ్య = యజ్ఞ సంబారాలు; యజమాన = యజ్ఞ కర్త; విధి = యజ్ఞ ఏర్పాటు; మంత్ర = యజ్ఞ మంత్రములు {మంత్రము - గాయత్రి వంటివి}; ధర్మ = ఆచారము; యజ్ఞ = యజ్ఞము; కాల = యజ్ఞ కాలము; ఋత్విక్ప్రదేశ - ఋత్విక్ = ఋత్విక్కులు {ఋత్విక్కు - యజమానినుండి ధనము తీసుకొని యజ్ఞము చేయించువాడు, వీరు 1బ్రహ్మ 2ఉద్గాత 3హోత 4అధ్వర్యుడు 5బ్రహ్మణాచ్ఛంసి 6ప్రస్తోత 7మైత్రావరుణుడు 8ప్రతిప్రస్థాత 9పోత 10ప్రతిహర్త 11అచ్ఛావాకుడు 12నేష్ట 13అగ్నీధ్రుడు 14సుబ్రహ్మణ్యుడు 15గ్రావస్తుతుడు 16ఉన్నేత}; ప్రదేశము = యజ్ఞశాల; ముఖ్యంబులెల్ల - ముఖ్యంబులు = మున్నగునవి; ఎల్లన్ = సర్వము; విష్ణురూపంబులనుచు - విష్ణు = విష్ణుమూర్తి; రూపంబులున్ = స్వరూపములే; అనుచున్ = అనుకొని; భావించి = తలచి; యతఁడు - అతడు = అతడు.

9-171-క.| బలిమినడంచుచు - బలిమిన్ = శక్తి సామర్థ్యములుతో; అడంచుచున్ = అణచివేయుచు; నరులంజలివెలుఁగున్ - నరులన్ = మానవులను; చలివెలుగున్ = చంద్రుడు; వేఁడివెలుగుఁజనుచోట్లల్లన్ - వేడివెలుగున్ = సూర్యుడు; చను = వెళ్ళెడి; చోట్లు = ప్రదేశములు; ఎల్లన్ = సర్వము; జలరుహనయనుని = నారాయణుని; కరుణనుజెలువుగ - కరుణను = కృపవలన; చెలువుగ = చక్కగా; మాంధాత = మాంధాత; యేలె - ఏలెన్ = పరిపాలించెను; సిరి = సిరిసంపదలు; నిండారన్ = పరిపూర్ణమగునట్లు.

9-172-వ.| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; రాజునకు - రాజున్ = రాజున; కున్ = కు; శతబిందుని = శతబిందుని యొక్క; కూఁతురగు - కూతురు = పుత్రిక; అగు = అయిన; బిందుమతి = బిందుమతి; యందుఁబురుకుత్సుండును నంబరీషుండును - అందున్ = తో; పురుకుత్సుండును = పురుకుత్సుడు; అంబరీషుడును = అంబరీషుడు; ముచుకుందుండునననువారు - ముచుకుందుడును = ముచుకుందుడు; అను = అనెడి; వారు = వారు; ముగ్గురు గొడుకులునేబండ్రుగూఁతులును - ముగ్గురు = ముగ్గురు ( 3); కొడుకులున్ = పుత్రులు; ఏబండ్రు = ఏభైమంది (50); కూతులును = పుత్రికలు; జనియించి = పుట్టి; పెరుఁగుచున్న - పెరుగుచున్న = పెరుగుతున్నట్టి; యెడ - ఎడన్ = సమయమునందు.

9-173-సీ.| యమునాజలములోననధికుఁడు - యమునా = యమునానదియొక్క; జలముల = నీటి; లోనన్ = అందు; అధికుడు = గొప్పవాడు; సౌభరి = సౌభరి; తపముచేయుచు - తపము = తపస్సు; చేయుచున్ = చేస్తూ; జలస్థలమునందుఁబిల్లలుఁదన - జలస్థలమున్ = నీటిలోపల; అందున్ = అందు; పిల్లలు = సంతానము; తన = తనయొక్క; ప్రాణవల్లభయునుగూడి - ప్రాణవల్లభయును = భార్య {ప్రాణవల్లభ - ప్రాణముతో సమానమైన ప్రియురాలు, భార్య}; కూడి = కలిసి; మెలఁగనానందించు - మెలగన్ = విహరించుచు; ఆనందించు = సుఖించెడి; మీనరాజుఁగనుఁగొని - మీన = చేపల; రాజున్ = శ్రేష్ఠుని; కనుగొని = చూసి; సంసారకాంక్షియై - సంసార = సంసారసుఖమును; ఆకాంక్షి = కోరెడివాడు; ఐ = అయ్యి; మాంధాతనొక - మాంధాతన్ = మాంధాతని; ఒక = ఒక; కన్యనడుగ - కన్యన్ = పడతిన్; అడుగన్ = పెండ్లికి అడుగగా; నృపోత్తముండుదరుణినిత్తును - నృప = రాజులలో; ఉత్తముండున్ = శ్రేష్ఠుడు; తరుణిన్ = కన్యను; ఇత్తును = ఇచ్చిపెండ్లిచేసెదను; స్వయంవరమునఁజేకొనుమనవుడు - స్వయంవరమునన్ = కన్యాంగీకారపూర్వకముగ; చేకొనుము = చేపట్టుము; అనవుడు = అనగా; ననుఁజూచి - ననున్ = నన్ను; చూచి = చూసి; యౌవనాంగి = యౌవనవతి.

9-173.1-ఆ.| యేల - ఏలన్ = ఎందులకు; ముసలిఁగోరునిట్టట్టువడఁకెడి - ముసలిన్ = ముసలివానిని; కోరున్ = వరించును; ఇట్టట్టు = వడవడ; వడికెడి = వణికెడి; వాఁడఁజాలనరసినాఁడనొడల - వాడన్ = వాడిని; చాలన్ = మిక్కలిగ; నరసినాడ = జుట్టు తెల్లబడినవాడను; ఒడలన్ = దేహమునందు; జిగియు - జిగియున్ = కాంతి; బిగియు - బిగియున్ = గట్టిదనము; లేని = లేనట్టి; శిథిలుండఁగరఁగింప - శిథులుండన్ = శుష్కించినవాడను; కరగింపన్ = లోబరుచుకొనుటకు; బాలఁదిగిచికొనునుపాయమెట్లు - బాలన్ = యువతిని; తిగిచికొను = ఆకర్షించెడి; ఉపాయము = ఉపాయము; ఎట్లు = ఏది.

9-174-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

9-175-ఆ.| బాల = కన్య; పువ్వుఁబోఁడి - పువ్వుబోడి = సుందరి {పువ్వుబోడి - పూల వంటి సుకుమారమైన స్త్రీ, అందగత్తె}; ప్రాయంపువానినిజెన్నువాని - ప్రాయంపు = వయసులో ఉన్న ; వానిని = పురుషుని; చెన్నువాని = అందగాడిని; ధనముజేర్చువాని - ధనమున్ = సంపదలను; చేర్చువాని = కూడబెట్టువానిని; మరిగెనేనిఁగొంత - మరిగెను = మోహపడెను; ఏని = ఐనచో; కొంత = కొంతవరకు; మరుగుఁగాకెదిరిఁదన్నెఱిఁగి - మరుగున్ = మోహపడును; కాక = అలాకాకుండ; ఎదిరి = విరుద్ధముగ; తనున్ = తనని; ఎఱిగి = తెలిసి; ముసలితపసినేల - ముసలి = ముదివగ్గయిన; తపసిన్ = మునిని; ఏల = ఎందుకు; మరుగు - మరుగున్ = ఆశించును.

9-176-వ.| అని = అని; విచారించి = ఆలోచించి; సౌభరిదన - సౌభరి = సౌభరి; తన = తన; తపోబలంబునంజేసి - తపస్ = తపస్సుయొక్క; బలంబునన్ = శక్తి; చేసి = వలన; ముసలితనంబు - ముసలితనంబున్ = ముదిమిని; విడిచి = వదలివేసి; యెలప్రాయంపుఁగొమరుండయి - ఎలప్రాయపు = లేత వయసు; కొమరుండు = పడచువాడు; అయి = ఐ; యలంకరించుకొని - అలంకరించుకొని = శృంగారించుకొని; ముందట - ముందటన్ = ఎదురుగ; నిలువంబడిన - నిలువబడినన్ = నిలబడగా; మాంధాతయుఁగన్నియల - మాంధాతయున్ = మాంధాత; కన్నియల = యువతుల;

నగరుఁగాచికొని - నగరున్ = అంతఃపురమును; కాచికొని = కాపలాకాచుతు; యున్నవారికి - ఉన్న = ఉండెడి; వారి = వారి; కిన్ = కి; సెలవుఁజేసిన - సెలవుజేసినన్ = ఆజ్ఞాపించగా; వారమ్మునీంద్రునినా - వారు = వారు; ఆ = ఆ; ముని = మునులలో; ఇంద్రునిన్ = శ్రేష్టుని; ఆ = ఆ; రాజపుత్రికలున్న - రాజపుత్రికలు = రాకుమార్తెలు; ఉన్న = ఉన్నట్టి; యెడకుఁగొనిపోయి - ఎడ = చోటున; కున్ = కు; కొనిపోయి = తీసుకెళ్ళి; చూపిన - చూపినన్ = చూపించగా.

9-177-ఉ.| కోమలులార = చెలులు; వీఁడు - వీడు = ఇతడు; నలకూబరుఁడో - నలకూబరుడొ = నలకూబరుడొ; మరుఁడో - మరుడొ = మన్మథుడొ; జయంతుఁడో - జయంతుడొ = జయంతుడొ; యేమఱి - ఏమరి = పొరపాటున; వచ్చె - వచ్చెన్ = వచ్చెను; వీనిఁదడవేల - వీనిన్ = ఇతనిని; తడవున్ = ఆలస్యముచేయుట; ఎల = ఎందుకు; వరింతుము - వరింతము = వరించెదము; నేము = మేము; యేము = మేము; యంచా - అంచున్ = అనుచు; ఆ = ఆ; మునినాథుఁజూచి - ముని = మునులలో; నాథున్ = గొప్పవానిని; చూచి = చూసి; చలితాత్మికలై - చలిత = చలించిపోయిన; ఆత్మికలు = మనసులు గలవారు; ఐ = అయ్యి; సొరదిన్ = క్రమముగా; వరించిరా - వరించిరి = కోరుకొనిరి; భామినులందఱుం గుసుమబాణుఁడు - భామినులు = సుందరులు; అందఱున్ = అందరు; కుసుమబాణుడు = మన్మథుడు {కుసుమబాణుడు – పూలబాణముల వాడు, మన్మథుడు}; గీయనిఘంటవ్రేయఁగన్ - గీయని = తీవ్రమగ; ఘంటవ్రేయగన్ = మోహము రెచ్చగొట్టగా.

9-178-వ.| ఇట్లు = ఈ విధముగ; రాజకన్యకలనందఱంజేకొని - రాజకన్యకలన్ = రాకుమారికలను; అందఱన్ = అందరిని; చేకొని = చేపట్టి; సౌభరి = సౌభరి; నిజతపఃప్రభావంబునననేక - నిజ = తన; తపస్ = తపస్సుయొక్క; ప్రభావంబునన్ = ప్రభావమువలన; అనేక = అనేకమైన; లీలావినోదంబులఁగల్పించి - లీలా = క్రీడా; వినోదంబులన్ = వినోదములు; కల్పించి = ఏర్పరచి.

9-179-సీ.| గృహరాజముల - గృహ = నివాసములు; రాజములన్ = పెద్దవాటి; యందుఁగృతకాచలములందుఁగలువలు - అందున్ = లోను; కృతక = కృత్రిమ; అచలములు = పర్వతముల; అందున్ = మీద; కలువలు = పద్మములు; విలసిల్లు = వికసించుచున్న; కొలఁకులందుఁగలకంఠ - కొలకులు = చెరువులు; అందున్ = లోను; కలకంఠ = హంసల; శుక = చిలుకల; మధుకర = తుమ్మెదల; నినాదములచే - నినాదములు = రవములు; చేన్ = చేత; వర్ణనీయములైన - వర్ణనీయములు = పొగడదగినట్టివి; ఐన = అయిన; వనములందు - వనములు = తోటలు; అందున్ = లోను; మణివేదికలయందు - మణి = రత్నాల; వేదికలు = అరుగులు; అందున్ = మీద; మహనీయ = గొప్ప; పర్యంక = శయ్యలు; పీఠలీలాశైలబిలములందు - పీఠ = బల్లలు; లీలా = కృత్రిమ; శైలబిలములు = గుహలు; అందున్ = లోను; శృంగారవతులగు - శృంగారవతులు = సౌందర్యవతులు; అగు = ఐన; చెలువలు = అందగత్తెలు; పలువురు = అనేకమంది; తన = తన; పంపుచేయ - పంపుచేయన్ = చెప్పినట్లు చేస్తుండగ; సుస్థలములందు - సుస్థలములు = మంచిప్రదేశములు; అందున్ = అందు.

9-179.1-తే.| వస్త్ర = మంచిబట్టలు; మాల్యానులేప - మాల్య = దండలు; అనులేప = మైపూతలు; సువర్ణహార - సువర్ణ = బంగారు; హార = నగలు; భూరిసంపదనిష్టాన్నభోజి - భూరి = గొప్ప; సంపదన్ = ఐశ్వర్యములు; ఇష్ట = నచ్చిన; అన్న =

ఆహారములను; భోజి = తినువాడు; యగుచుఁబూఁటపూఁటకునొక - అగుచున్ = ఔతూ; పూటపూటకున్ = ఏరోజుకారోజు; ఒక = ప్రత్యేకమైన; వింత = విచిత్రమైన; పొలుపుఁదాల్చి - పొలుపు = చక్కదనాలు; తాల్చి = ధరించి; రాజకన్యలనందఱ - రాజకన్యలన్ = రాకుమారికలను; అందఱన్ = అందరిని; రతులఁదేల్చె - రతులన్ = కామకేళిలందు; తేల్చెన్ = తృప్తిచెందించెను.

9-180-క.| పెక్కండ్రు = అనేకమంది; రాజముఖులకునొక్కఁడు - రాజముఖులు = అందగత్తెలు {రాజముఖి - రాజ (చంద్రునివంటి) ముఖి (మోములుగలస్త్రీ), సుందరి}; కున్ = కు; ఒక్కడు = ఒకడే; మగఁడయ్యుఁదనియకుండె - మగడు = భర్త; అయ్యున్ = అయినప్పటికి; తనియకుండెన్ = తృప్తిచెందకుండెను; మునీంద్రుండెక్కుడు - ముని = మునులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; ఎక్కుడు = అధికమైన; ఘృతధారలచేనక్కజమై - ఘృత = నేతి; ధారలన్ = ధారగాపోయుటలు; చేన్ = వలన; అక్కజము = అధికమైనది; ఐ = అయ్యి; తృప్తి = సంతృప్తి; లేని = పొందనట్టి; యనలుని - అనలుని = అగ్ని; భంగిన్ = వలె.

9-181-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

9-182-క.| ఆరామంబున - ఆరామంబునన్ = ఉద్యానవనములందు; మునివరుఁడారామలతోడ - ముని = మునులలో; వరుడు = ఉత్తముడు; ఆ = ఆ; రామల = పడతుల {రామ - రమింపజేయునట్టిస్త్రీ, సుందరి}; తోడన్ = తోటి; బహువిహారమయుండై - బహు = అనేకవిధములైన; విహార = మెలగుటలు; మయుండు = కలిగినవాడు; ఐ = అయ్యి; గారాములఁదనకిట్టట్టు - గారాములన్ = మిక్కిలి అనురాగములతో; తనకి = ప్రకటించి; ఇట్టట్టు = ఇటునటు; పోరాములు చేసి - పోరాములున్ = ఆత్మీయతలను; చేసి = కనబరుచుచు; కొన్ని = కొన్ని; ప్రొద్దుల్ = దినములు; పుచ్చెన్ = గడపెను.

9-183-వ.| అంతనొక్కనాఁడు - అంతన్ = అంతట; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; మాంధాతృమేదినీవల్లభుండు - మాంధాతృ = మాంధాతయనెడి; మేదినీవల్లభుండు = రాజు {మేదినీవల్లభుడు - భూమికి భర్త , రాజు}; మునీశ్వరుండెందుఁబోయెఁగూఁతులెక్కడనలజడిపడుచున్నవారలో - ముని = మునులలో; ఈశ్వరుండు = గొప్పవాడు; ఎందున్ = ఎక్కడికి; పోయెన్ = వెళ్లిపోయెనో; కూతులున్ = కుమార్తెలు; ఎక్కడన్ = ఎక్కడ; అలజడిపడుచున్ = ఖంగారుపడుతు; ఉన్నవారలో = ఉన్నారో; యని - అని = అని; తలంచి = విచారించి; వెదకవచ్చి - వెదకన్ = అన్వేషించుటకు; వచ్చి = వచ్చి; యొక్క - ఒక్క = ఒకానొక; మహాగహనంబున - మహాగహనంబునన్ = మహాటవిలో; మణిమయసౌధంబులంజక్రవర్తియుంబోలెఁగ్రీడించుచున్న - మణి = మణులు; మయ = పొదగిన; సౌధంబులన్ = భవనములందు; చక్రవర్తి = సార్వభౌముని {చక్రవర్తి - భూమండలమంతా అధికారము వర్తించువాడు, సార్వభౌముడు}; పోలెన్ = వలె; క్రీడించుచున్న = విహరించుచున్న; తాపసరాజుంగని - తాపస = ముని; రాజున్ = శ్రేష్ఠుని; కని = చూసి; సంతసించి = సంతోషించి; వెఱఁగుపడి - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; మన్ననలంబొంది - మన్ననలన్ = మర్యాదలు; పొంది = పొంది; మెల్లన = మెల్లిగా; కూఁతులంబొడగని - కూతులన్ = కుమార్తెలను; పొడగని = చూసి; సత్కరించి = గౌరవించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

9-184-క.| **నాతోడులారా** - నా = నాయొక్క; తోడులారా = బిడ్డలారా; మీ = మీ; పతి = భర్త; **మీతోడేపనులయెడల** - మీ = మీ; తోడే = అనుకూలుడేనా; పనులు = సంబంధించినవాని; ఎడల = అందు; మేలే = మంచిగా చూసుకొనునా; **యనుడున్** - అనుడున్ = అనగా; **నాతోడిదె** - నా = నా; తోడిదె = తోటే ఉండును; **నాతోడిదె** - నా = నా; తోడిదె = తోటే ఉండును; **తాతా** - తాత = అయ్యా; **మేలనుచుననిరి** - మేలు = బాగాచూసుకొంటున్నాడు; అనుచున్ = అంటు; అనిరి = పలికిరి; **తరుణులు** - తరణులు = పడతులందరు; వరుసన్ = వరసగా.

9-185-వ.| **అంతఁగొంతకాలమునకు** - అంతన్ = అంతట; కొంత = కొన్ని; కాలమున్ = దినముల; కున్ = కు; **బహుభార్యాచర్యుండగు** - బహు = అనేకమంది; భార్యా = భార్యలతో; చర్యుండు = మెలగెడివాడు; అగు = ఐన; సౌభరి = సౌభరి; **యేకాంతంబునఁదన్నుఁదాన** - ఏకాంతంబునన్ = ఏకాంతమునందు; తన్నుదాన = తనలోతానే; చింతించుకొని = విచారించుకొని; **మీనమిథునసంగదోషంబునంగాఁపురంబుదనకునగపడుట** - మీన = చేప; మిథున = దంపతులయొక్క; సంగ = సాంగత్యపు; దోషంబునన్ = దోషమువలన; కాపురంబున్ = సంసారము; తన = తన; కున్ = కు; అగపడుట = ఏర్పడుట; **యెఱింగి** - ఎఱింగి = తెలిసి; **పశ్చాత్తాపంబుననిట్లనియె** - పశ్చాత్తాపంబునన్ = జరిగినదానికివగపుతో; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

9-186-మ.| **ఉపవాసంబులడయ్యుటో** - ఉపవాసంబులన్ = ఉపవాసములతో; డయ్యుటో = కృశించుటకాని; **విషయసంయోగంబు** - విషయ = ఇంద్రియార్థములతో; సంయోగంబు = పొత్తను; వర్జించుటో = విడుచుటకాని; **తపముంబూని** - తపమున్ = తపస్సును; పూని = ధరించి; చరించుటో = ఆచరించుటకాని; **హరిపదధ్యానంబునన్** - హరి = నారాయణుని; పద = పాదములను; ధ్యానంబునన్ = ధారణలో; **నిల్చుటో** - నిల్చుటో = ఉంచుకొనుటకాని; **యుపలాపంబుననేల** - ఉపలాలనంబునన్ = ప్రేమలందుచిక్కుకొనుట; ఏలన్ = ఎందువలన; **పొందితి** - పొందితిన్ = పొందితిని; **హతంబయ్యెందపంబెల్లనీ** - హతంబున్ = నాశనము; అయ్యెన్ = అయినది; తపంబున్ = తపస్సు; ఎల్లన్ = సమస్తము; ఈ = ఇట్టి; **కపటస్త్రీపరిరంభముల్** - కపట = వ్యామోహపూరిత; స్త్రీ = స్త్రీల; పరిరంభముల్ = సాంగత్యములు; **మునులకుంగైవల్యసంసిద్ధులే** - మునుల్ = ఋషుల; కున్ = కు; కైవల్య = మోక్షమును; సంసిద్ధులే = సమకూర్చెడివా, కాదు.

9-187-చ.| **మునినఁట** - మునిని = నేనొక మునిని; అటన్ = అట; **తత్త్వవేదినఁట** - తత్త్వవేదిని = వేదాంతిని; అటన్ = అట; **మోక్షమకాని** - మోక్షమున్ = ముక్తిని; కాని = తప్పించి; **సుఖంబులెవ్వియుంజనవఁట** - సుఖంబులు = ఇతరవాంఛలు; ఎవ్వియున్ = ఏవీకూడ; జనవు = నడవవు; అటన్ = అట; **కాంతలేఁబదట** - కాంతలు = భార్యలు; ఏబది = ఏభైమంది (50); అటన్ = అట; **సౌధచయంబుఁట** - సౌధ = భవనముల; చయంబున్ = అనేకము; అటన్ = అట; **వాసదేశముందనయులునైదువేలఁట** - వాసదేశమున్ = నివసించుటకుదేశము; తనయులు = పుత్రులు; ఐదువేలు = ఐదువేలు (5000); అటన్ = అట; నిదానము = మూల కారణము; **మీనకుటుంబి** - మీన = చేప; కుటుంబి = గృహస్తుని;

సౌఖ్యముంగనుటఁట - సౌఖ్యమున్ = సౌఖ్యమును; కనుట = చూచుట; అటన్ = అట; చెల్లరే = అయ్యయ్యో; నగవుగాక - నగవు = అపహాస్యము; కాక = తప్పించి; మహాత్ముల = గొప్పవారు; చూచి = చూసి; మెత్తురే = మెచ్చుకొంటారా, లేదు.

9-188-ఆ.| తపముజేయువాఁడు - తపమున్ = తపస్సు; చేయువాడు = చేసెడివాడు; తత్త్వజ్ఞుడగువాఁడునెలమి - తత్వజ్ఞుడు = తత్త్వజ్ఞానముగలవాడు; ఎలమిన్ = వికాసముతో; మోక్షమిచ్ఛయించువాఁడునేకతంబు - మోక్షమున్ = ముక్తిని; ఇచ్ఛయించువాడు = కోరువాడు; ఏకతంబున్ = ఏకాంతమును; విడిచి = వదలిపెట్టి; యేర్పడనేరఁడు - ఏర్పడన్ = దూరమగుటను; నేరడు = అభిలషింపడు; కాపురంబుజేయుఁగఱటి - కాపురంబు = సంసారము; చేయు = చేసెడి; కఱటి = (నావంటి) మూర్ఖపు; తపసి = తపసి తప్పించి.

9-189-వ.| అని = అని; దుఃఖించి = బాధపడి; తన్నుందాన - తన్నున్ = తనను; తాన = తనే; నిందించుకొని = తిట్టుకొని; తన = తనయొక్క; పేడబంబు - పేడబంబున్ = మోసపోవుటలు; వివేకించుచునిహ - వివేకించుచున్ = తెలిసికొనుచు; ఇహన్ = ఇంక; పరసాధకుండై - పర = పరబ్రహ్మపదమునకు; సాధకుండు = సాధనచేయువాడు; ఐ = అయ్యి; కాపురంబు = సంసారము; విడిచి = వదలివేసి; సతులుందానును - సతులున్ = భార్యలు; తానునున్ = అతను; వానప్రస్థధర్మంబున నడవికింజని - వానప్రస్థ = వానప్రస్థాశ్రమ; ధర్మంబున్ = ధర్మమునందు; అడవికిన్ = అడవికి; చని = వెళ్లి; ఘోరతపంబుజేసి - ఘోర = భయంకరమైన; తపంబున్ = తపస్సును; చేసి = ఆచరించి; శరీరంబుగుదియించి - శరీరంబున్ = దేహమును; కుదియించి = కృశింపజేసికొని; యగ్నిసహితుండై - అగ్ని = అగ్నులతో; సహితుండు = కలిసినవాడు; ఐ = అయ్యి; పరబ్రహ్మంబుజొచ్చె - పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మపదమును; చొచ్చెన్ = ప్రవేశించెను; అంత - అంతన్ = అప్పుడు.

9-190-క.| మునిపతి - ముని = ఋషియైన; పతి = భర్త; వనమునకరిగిన - వనమున్ = అడవి; కిన్ = కి; అరిగినన్ = వెళ్ళగా; వనితలుఁతోనరిగి - వనితలు = పడతులు; తోన్ = కూడా; అరిగి = వెళ్ళి; ప్రాణవల్లభుగతికింజనిరి - ప్రాణవల్లభున్ = భర్తయొక్క; గతి = దారి; కిన్ = వెంట; చనిరి = వెళ్ళిరి; వెనుతవిలి - వెనుతగిలి = వెనువెంటను; విడువక = వదలకుండగ; యనలము - అనలమున్ = అగ్నులు; చన - చనన్ = ఆరిపోయినతరువాత; శిఖలు = మంటలు; నిలువకరిగిన - నిలువకన్ = ఉండకుండా; అరిగినన్ = ఆరిపోయిన; భంగిన్ = విధముగ.

9-191-వ.| అంత - అంతన్ = అప్పుడు; మాంధాత = మాంధాత; పెద్దకొడుకగునంబరీషునిందత్పితామహుండగుటంజేసి - పెద్ద = పెద్దవాడైన (పుత్రులలో); కొడుకు = పుత్రుడు; అగు = ఐన; అంబరీషునిన్ = అంబరీషుని; తత్ = అతనికి; పితామహుండు = తాత; అగుటన్ = ఐ ఉండుట; చేన్ = వలన; యువనాశ్వుండుదనకుఁబుత్రుండుగావలయునని - యువనాశ్వుండు = యువనాశ్వుడు; తన = తన; కున్ = కు; పుత్రుండు = కొడుకుగా; కావలయున్ = కావలెను; అని = అని; కోరి = అడిగి; పుచ్చుకొనియెనయ్యంబరీషునకు - పుచ్చుకొనియెన్ = తీసుకొనెను; ఆ = ఆ; అంబరీషున్ = అంబరీషుని; కున్ = కి; యౌవనాశ్వుండతనికి - యౌవనాశ్వుండు = యౌవనాశ్వుడు; అతని = అతని; కిన్ = కి; హారితుండు = హారితుడు; జనియించిరది - జనియించిరి = పుట్టిరి; అది = ఆ; కారణంబుగానంబరీషయౌవనాశ్వహారితులు

- కారణంబుగానన్ = కారణముచేత; అంబరీష = అంబరీషుడు; యౌవనాశ్వ = యౌవనాశ్వుడు; హారీతులు = హారితుడు; మాంధాతృ = మాంధాతయొక్క; **గోత్రంబునకు** - గోత్రంబున్ = గోత్రమున; కున్ = కు; **ప్రవరులయిరి** - ప్రవరులు = ముఖ్యపురుషులు; అయిరి = అయ్యారు; మాంధాత = మాధాత; రెండవ = రెండవ (2); కొడుకు = పుత్రుడు; **పురుకుత్సుఁడతనినురగలోకంబునకుఁగొనిపోయి** - పురుకుత్సుడు = పురుకుత్సుడు; అతనిన్ = అతనిని; ఉరగలోకంబున్ = నాగలోకమున; కున్ = కు; కొనిపోయి = తీసుకెళ్ళి; **నాగకుమారులుదమచెల్లెలి** - నాగకుమారులు = నాగులుయువకులు; తమ = తమయొక్క; చెల్లెలిన్ = సహోదరిని; **నర్మదయను** - నర్మద = నర్మద; అను = అనెడి; **కన్యకను** - కన్యకనున్ = పడతిని; **వివాహంబు** - వివాహంబున్ = పెండ్లి; చేసిరి = చేసిరి; **పురుకుత్సుండునక్కడనేనేక** - పురుకుత్సుండున్ = పురుకుత్సుడు; అక్కడ = అక్కడ; అనేక = చాలామందిని; **గంధర్వనాథుల** - గంధర్వ = గంధర్వ; నాథులన్ = ప్రభువులను; వధించి = సంహరించి; **తననాగలోకసంచరణంబుదలంచు** - తన = తనయొక్క; నాగలోక = నాగలోకమున; సంచరణంబున్ = సంచరించుటలను; తలంచు = మననముచేసెడి; **వారికినురగభయము** - వారు = వారల; కున్ = కి; ఉరగ = సర్ప; భయమున్ = భయము; **లేకుండ** - లేకుండగ = లేకుండునట్లు; **వరంబు** - వరంబున్ = వరమును; పడసి = పొంది; తిరిగి = వెనుకకు; **వచ్చె** - వచ్చెన్ = వచ్చెను; ఆ = ఆ; **పురుకుత్సునకుఁద్రసదస్యుండుఁ ద్రసదస్యునకుననరణ్యుండునా** - పురుకుత్సున్ = పురుకుత్సుని; కున్ = కి; త్రసదస్యుండు = త్రసదస్యుడు; త్రసదస్యున్ = త్రసదస్యుని; కున్ = కి; అనరణ్యుండు = అనరణ్యుడు; ఆ = ఆ; **యనరణ్యునకు** - అనరణ్యున్ = అనరణ్యుని; కున్ = కి; హర్యశ్వుండు = హర్యశ్వుడు; **హర్యశ్వునకునరుణుండును** - హర్యశ్వున్ = హర్యశ్వుని; కున్ = కి; అరుణుండును = అరుణుడు; **యరుణునకుఁద్రిబంధనుండుఁద్రిబంధనునకు** - అరుణున్ = అరుణుని; కున్ = కి; త్రిబంధనుండు = త్రిబంధనుడు; త్రిబంధనున్ = త్రిబమధనుని; కున్ = కి; **సత్యవ్రతుండునుజన్మించిరా** - సత్యవ్రతుండునున్ = సత్యవ్రతుడు; జన్మించిరి = పుట్టిరి; ఆ = ఆ; సత్యవ్రతుండ = సత్యవ్రతుడే; **త్రిశంకుండనంబరగె** - త్రిశంకుండు = త్రిశంకుడు; అనన్ = అని; పరగెన్ = ప్రసిద్ధుడయ్యెను; అతండు = అతడు.

9-192-సీ.| **గురుశాపవశమునఁగూలి** - గురు = గురువుయొక్క; శాప = శాపమునకు; వశమునన్ = గురగుటవలన; కూలి = కుంగిపోయి; **చండాలుఁడై** - చండాలుడు = నీచపుట్టుకవాడు, మాలవాడు; ఐ = అయ్యి; **యనఘాత్ముఁగౌశికునాశ్రయించి** - అనఘాత్మున్ = పుణ్యాత్ముని; కౌశికున్ = విశ్వామిత్రుని {కౌశికుడు - కుశికుని మనుమడు, విశ్వామిత్రుడు}; ఆశ్రయించి = చేరి; **యతని** - అతని = అతని; **లావున** - లావునన్ = శక్తివలన; **దివిజాలయంబునకేఁగ** - దివిజాలయమున్ = స్వర్గమున; కున్ = కు; ఏగన్ = వెళ్ళగా; **మన్నింపకమరులు** - మన్నింపకన్ = అంగీకరింపకుండ; అమరులు = దేవతలు; **మరలఁద్రోయఁదలక్రిందుగాఁబడి** - మరలన్ = వెనక్కు; త్రోయన్ = తోసివేయగా; తలక్రిందుగాన్ = తలకిందులుగా; పడి = పడిపోయి; **దైన్యంబుతో** - దైన్యంబు = దీనత్వము; తోన్ = తోటి; **రాఁగఁగౌశికుఁడెప్పటి** - రాగన్ = వస్తుండగా; కౌశికుడు = విశ్వామిత్రుడు; ఎప్పటి = తనకుసామాన్యమైన; **ఘనత** - ఘనతన్ = గొప్పదనముతో; మెఱసి = అతిశయించి; **నిలిపెనాకసమున** - నిలిపెన్ = ఆపెను; ఆకసమునన్ = ఆకాశమునందు; **నేఁడునున్నాడు** - నేడున్ = ఇప్పటికిని; ఉన్నాడు = ఉన్నాడు; **త్రిశంకుఁడాతఁడు** - త్రిశంకుడు = త్రిశంకుడు {త్రిశంకుడు - 1తండ్రికి బాధకలిగెడి కార్యము చేయుటచేతను 2గురుధేనువును వధించుట చేతను 3అప్రోక్షిత

మాంసమును భక్షించుట చేతను త్రివిధ హృదయ శంకువులుగల ఇతనికి ఈ పేరువసిష్ఠునిచే పేరుపెట్టబడెను}; ఆతడు = అతను; హరిశ్చంద్రుఁగనియెనా - హరిశ్చంద్రున్ = హరిశ్చంద్రుని; కనియెన్ = పొందెను; ఆ = ఆ.

9-192.1-తే.| హరిశ్చంద్రుఁగౌశికుఁడర్థిఁజేరి - హరిశ్చంద్రున్ = హరిశ్చంద్రుని; కౌశికుడు = విశ్వామిత్రుడు; అర్థిన్ = దానమునకు; చేరి = దగ్గరకు వెళ్ళి; యాగదక్షిణామిషముననఖిలధనముఁగొల్లగొని - యాగ = యాగమునకైన; దక్షిణ = దక్షిణ యనెడి; మిషన్ = వంకతో; అఖిల = సమస్తమైన; ధనమున్ = సంపదలను; కొల్లగొని = కొల్లగొట్టి; మీఁదఁగులహీనుఁగొలువఁబెట్ట - మీదన్ = ఆపైన; కులహీను = తక్కువకులమువానివద్ద; కొలువు = సేవకవృత్తిని; పెట్టన్ = పెట్టగా; బొంకకలజడిఁబొందెనా - బొంకక = అబద్ధమాడకుండ; అలజడి = ఇబ్బందులను; పొందెన్ = పొందెను; ఆ = ఆ; భూవరుండు = రాజు.

9-193-వ.| ఇట్లు = ఈ విధముగ; విశ్వామిత్రుండు = విశ్వామిత్రుడు; హరిశ్చంద్రునెగులపఱచుట - హరిశ్చంద్రున్ = హరిశ్చంద్రుని; నెగులు = బాధ; పఱచుట = పెట్టుట; విని = విని; వసిష్ఠుండు = వసిష్ఠుడు; విశ్వామిత్రునిఁ - విశ్వామిత్రునిన్ = విశ్వామిత్రుని; గృధ్రమ్మువుగమ్మని - గృధ్రవున్ = గ్రద్దవు; కమ్ము = ఐపోవుము; అని = అని; శపించె - శపించెన్ = శాపమిచ్చెను; విశ్వామిత్రుండును - విశ్వామిత్రుండునున్ = విశ్వామిత్రుడు; వసిష్ఠుని - వసిష్టుని = వసిష్టుని; బకంబవుగమ్మని - బకంబవు = కొంగవు; కమ్ము = ఐపోవుము; అని = అని; శపించె - శపించెన్ = శాపమిచ్చెను; పక్షిరూపులయ్యును - పక్షి = పక్షిగా; రూపులు = స్వరూపముపొందినవారు; అయ్యును = అయినప్పటికిని; వైరంబు - వైరంబున్ = శత్రుత్వమును; మానక = వదలక; యయ్యిరువురును - ఆ = ఆ; ఇరువురును = ఇద్దరు; యుద్ధంబు - యుద్ధంబున్ = యుద్ధము; చేసిరంత - చేసిరి = చేసిరి; అంతన్ = అంతట; హరిశ్చంద్రుండు = హరిశ్చంద్రుడు; పుత్రులు = కొడుకులు; లేక = కలుగపోవుటచేత; నారదునుపదేశంబున - నారదున్ = నారదుని; ఉపదేశంబునన్ = సలహాప్రకారము; వరుణోపాసనంబునతిభక్తితోఁజేయనా - వరుణ = వరుణదేవుని; ఉపాసనంబున్ = పూజను; అతి = మిక్కిలి; భక్తి = భక్తి; తోన్ = తోటి; చేయన్ = ఆచరించగా; ఆ = ఆ; వరుణుండు = వరుణదేవుడు; ప్రత్యక్షంబైననతనిక - ప్రత్యక్షంబు = ప్రత్యక్షము; ఐనన్ = కాగా; అతనికి = అతనికి; మ్రొక్కి = నమస్కరించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-194-ఆ.| వరుణదేవ = ఓ వరుణదేవుడా; నాకు - నా = నా; కున్ = కు; వరవీరగుణముల - వర = గొప్ప; వీర = వీరుని; గుణముల = లక్షణములుకలగిన; కొడుకు - కొడుకున్ = పుత్రుడు; పుట్టినేని - పుట్టెను = జన్మించినట్లు; ఏని = అయితే; కొడుకుఁబట్టి - కొడుకున్ = పుత్రుని; పట్టి = తప్పక; పశువుఁజేసి - పశువున్ = బలిపశువునుగా; చేసి = చేసి; నీవు = నీవు; పరిణమింపఁగ - పరిణమింపగన్ = సంతోషించునట్లుగ; వేల్తుఁగొడుకునీఁగదయ్య - వేల్తున్ = బలిచ్చెదను; కొడుకున్ = పుత్రుని; ఈగద = ఇమ్ము; అయ్య = నాయనా; కొసరు = వెలితి; లేక = లేకుండగ.

9-195-వ.| అని = అని; పలికినంగుమారుండుగలిగెడుమని - పలికినన్ = అడుగగా; కుమారుండు = పుత్రుడు; కలిగెడుము = కలుగుగాక; అని = అని; వరంబిచ్చి - వరంబున్ = వరమును; ఇచ్చి = ఇచ్చి; వరుణుండు = వరుణదేవుడు;

చనియెనంత - చనియెన్ = వెళ్ళిపోయెను; అంతన్ = అప్పుడు; హరిశ్చంద్రునకు - హరిశ్చంద్రున్ = హరిశ్చంద్రుని; కున్ = కి; వరుణప్రసాదంబున - వరుణ = వరుణుని; ప్రసాదంబునన్ = అనుగ్రహమువలన; రోహితుఁడను - రోహితుడు = రోహితుడు; అను = అనెడి; కుమారుండు = పుత్రుడు; జన్మించె = పుట్టెను; వరుణుండును = వరుణుడు; హరిశ్చంద్రకుమారునుద్దేశించి - హరిశ్చంద్ర = హరిశ్చంద్రుని; కుమారున్ = పుత్రుని; ఉద్దేశించి = ఘురించి;

9-196-సీ.| పురిటిలోపల - పురిటి = పురిటిసుద్ధికి; లోపల = ముందు; వచ్చి = వచ్చి; పుత్రు - పుత్రున్ = కుమారుని; వేలుపుమన్నఁబురుడుబోయినగాని - వేలుపుము = బలివ్వుము; అన్నన్ = అనగా; పురుడు = పురుటుమైల; పోయినన్ = పోతే; కాని = తప్పించి; పొసఁగదనియెబలు - పొసగదు = కుదరదు; అనియెన్ = పలికెను; పలు = పళ్ళు; రాకమును - రాక = వచ్చుటకు; మును = ముందు; వచ్చి = వచ్చి; బాలు - బాలున్ = పిల్లవానిని; వేలుపుమన్నబండ్లు - వేలుపుము = బలిమ్ము; అన్నన్ = అనగా; పండ్లు = పళ్ళు, దంతములు; లేకుండనభావ్యుఁడనియెఁబండ్లు - లేకుండన్ = లేకపోవుటచేత; అభావ్యుండు = తగనివాడు; అనియెన్ = పలికెను; పండ్లున్ = పళ్ళు; రాఁజూచి - రాన్ = వచ్చుట; చూచి = చూసి; డింభకుని = పిల్లవానిని; వేలుపుమన్నఁబడిపండ్లు - వేలుపుము = బలిమ్ము; అన్నన్ = అనగా; పడిపండ్లు = పడిపళ్ళు; రామినభావ్యుఁడనియెబడిపండ్లు - రామిని = రాకపోవుటచేత; అభావ్యుడు = తగనివాడు; అనియెన్ = అనెను; పడిపండ్లు = దంతములు; పొడమినఁగొడుకు - పొడమినన్ = వచ్చినతరువాత; కొడుకున్ = పుత్రుని; వేలుపుమన్నఁబోరులకొదవక - వేలుపుము = బలిమ్ము; అన్నన్ = అనగా; పోరులన్ = యుద్ధముల; కున్ = కి; ఒదవక = ఉపయోగపడకుండగ; పోలదనియెఁదొడరి - పోలదనియెన్ = కుదరదు; అనియెన్ = చెప్పెను; తొడరి = పూని.

9-196.1-ఆ.| యిట్టుగొడుకుతోడి - ఇట్టు = ఈ విధముగ ; కొడుకున్ = పుత్రుని; తోడి = తోటి; మోహంబునఁ బ్రొద్దుగడుపుచుండె - మోహంబునన్ = వ్యామోహమువలన; ప్రొద్దుగడుపుచున్ = సాకులతోరోజులుగడుపుచు; ఉండెన్ = ఉండెను; భూవరుండుదండ్రి - భూవరుండు = రాజు; తండ్రి = తండ్రియొక్క; తలఁపు - తలపు = భావనలోని; కొలఁదిదనలోనఁజింతించి - కొలదిన్ = లోటును, మేరను; తన = తన; లోనన్ = మనసునందు; చింతించి = విచారించి; యింటనుండకడవికేఁగెఁగొడుకు - ఇంటన్ = ఇంటిలో; ఉండకన్ = ఉండకుండ; అడవి = అడవి; కిన్ = కి; ఏగెన్ = వెళ్ళిపోయెను; కొడుకు = పుత్రుడు.

9-197-వ.| ఇట్లు = ఈ విధముగ; వనంబునకుఁజని - వనంబున్ = అడవి; కున్ = కి; చని = వెళ్ళి; శరశరాసనధరుండయి - శరశరాసన = విల్లంబులు; ధరుండు = ధరించినవాడు; అయి = ఐ; రోహితుండుదిరుగుచుండి - రోహితుండు = రోహితుడు; తిరుగుచుండి = విహరింస్తూ; వరుణగ్రస్తుండై - వరుణ = వరుణుని ప్రభావమునకు; గ్రస్తుండు = లోనైనవాడు; ఐ = అయ్యి; హరిశ్చంద్రుండు = హరిశ్చంద్రుడు; మహోదరవ్యాధిచేఁబీడితుండుగానుండుట - మహోదరవ్యాది = కడుపుబ్బరింపువ్యాధి; చేన్ = చేత; పీడితుండు = బాధింపబడువాడు; కాన్ = అయ్యి; ఉండుటన్ = ఉండుటను; విని = తెలిసి; పురంబునకుందిరిగిరా - పురంబున్ = నగరమున; కున్ = కు; తిరిగి = మరలి; రాన్ = వచ్చుటకు;

గమకింపనింద్రుండు - గమకింపన్ = బయలుదేరుచుండగా; ఇంద్రుండు = ఇంద్రుడు; ముసలి = ముదుసలి; తపసియై - తపసి = ముని; ఐ = వేషమున; వచ్చినిట్లనియె - వచ్చి = వచ్చి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-198-క.| పుణ్యభూములరుగు - పుణ్యభూములు = పుణ్యక్షేత్రములు; అరుగు = వెళ్ళుము; పుణ్యతీర్థంబులఁగ్రుంకు - పుణ్యతీర్థంబులన్ = పుణ్యతీర్థములందు; క్రుంకు = స్నానములుచేయుము; పుణ్యజనులఁగోరి - పుణ్యజనులన్ = పుణ్యాత్ములను; కోరి = యత్నించి; చూడు = దర్శించుము; పుణ్యకథలు = పవిత్రమైనచరిత్రలు; వినుము = ఆరకింపుము; భూపాలపుత్రక = రాకుమార; మేలుగలుగునట్టి - మేలున్ = మంచి; కలుగున్ = జరుగును; అట్టి = అటువంటి; మేరగలదు - మేర = హద్దు; కలదు = ఉన్నది.

9-199-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఇలా; మగిడించినందిరిగి - మగిడించిన్ = మరలించగా; తిరిగి = మరలి; చని = పోయి; రోహితుండొక్కయేఁడవ్వనంబునందిరిగి - రోహితుండు = రోహితుడు; ఒక్క = ఇంకొక; ఏడు = సంవత్సరము; ఆ = ఆ; వనంబునన్ = అడవిలో; తిరిగి = మసలి; క్రమ్మఱఁజనుదేరనింద్రుండు - క్రమ్మఱన్ = మరల; చనుదేర = బయలుదేరగా; ఇంద్రుండు = ఇంద్రుడు; వచ్చి = వచ్చి; తొంటి = ఇంతకు ముందు; యట్ల - అట్లు = వలెనే; నివారించె - నివారించెన్ = ఆపెను; ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

9-200-సీ.| ఐదేండ్లు - ఐదు = ఐదు (5); ఏండ్లు = సంవత్సరములు; మరలించెనమరేంద్రుఁడాబాలునాఱవ - మరలించెన్ = వెనుకకుపంపెను; అమరేంద్రుండు = దేవేంద్రుడు; ఆ = ఆ; బాలున్ = పిల్లవానిని; ఆఱవ = ఆరవ ( 6); యేఁటఁదానడవినుండి - ఏటన్ = సంవత్సరమున; తాన్ = అతను; అడవి = అడవి; నుండి = నుండి; యింటికి - యింటి = ఇంటి; కిన్ = కి; వచ్చుచుసెలమినజీగర్తు - వచ్చుచున్ = వస్తూ; ఎలమిన్ = తెలవిగా; అజీగర్తు = అజీగర్తుని; మధ్యమపుత్రు - మధ్యమ = నడిమి; పుత్రున్ = కొడుకును; సన్మాన్యచరితు - సత్ = మంచి; మాన్య = గౌరవప్రదమైన; చరితున్ = వర్తనగలవానిని; ఘను - ఘనున్ = గొప్పవానిని; శునశ్శేపునిఁగొని - శునశ్శేపునిన్ = శునశ్శేపుని; కొని = తీసుకొని; యాగపశువుగనా - యాగపశువుగ = బలిపశువుగా; ఆ = ఆ; హరిశ్చంద్రునకాతఁడిచ్చెఁబురుషమేధము - హరిశ్చంద్రున్ = హరిశ్చంద్రున; కున్ = కు; ఆతడు = అతడు; ఇచ్చెన్ = ఇచ్చెను; పురుషమేధము = నరబలి; చేసి = ఇచ్చి; భూపాలవర్యుఁడు - భూపాల = రాజులలో; వర్యుడు = శ్రేష్ఠుడు; వరుణాదినిఖిలదేవతలఁదనిపె - వరుణ = వరుణుడు; ఆది = మున్నగు; నిఖిల = సమస్తమైన; దేవతలన్ = దేవతలను; తనిపె = తృప్తిపరచెను.

9-200.1-తే.| హోత = హోత; కౌశికుఁడధ్వర్యుఁడొనర - కౌశికుడున్ = విశ్వామిత్రుడు; అధ్వర్యుడున్ = అధ్వర్యుడు; ఒనరన్ = చక్కగ; భృగువు = భృగువు; బ్రహ్మ = ఋత్విక్కుడు; జమదగ్ని = జమదగ్ని; సామంబు = సామవేదమును; పాడువాడు - పాడు = గానంచేయు; వాడు = వాడు; ముని = ఋషి; వసిష్ఠుఁడా - వసిష్ఠుడు = వసిష్ఠుడు; ఆ = ఆ; మఖమున - మఖమునన్ = యజ్ఞమునందు; ముదముఁబొంది - ముదము = సంతోషము; పొంది = పొంది; కనకరథమిచ్చెనింద్రుఁడా - కనక = బంగారు; రథమున్ = రథమును; ఇచ్చెన్ = ప్రసాదించెను; ఇంద్రుడు = ఇంద్రుడు; ఆ = ఆ; మనుజపతికి - మనుజపతి = రాజున {మనజపతి - మానవులకుప్రభువు, రాజు}; కిన్ = కు.

9-201-వ.। శునశ్శేపుని = శునశ్శేపుని; **ప్రభావంబు** - ప్రభావంబున్ = మహిమను; **వెనుక** - వెనుకన్ = తరువాత; **వివరించెదనంత** - వివరించెదన్ = తెలిపెదను; అంతన్ = అప్పుడు; **భార్యాసహితుండైన** - భార్యా = భార్యతో; సహితుండు = కూడ ఉన్నవాడు; ఐన = అయిన; **హరిశ్చంద్రువలనంబ్రీతుండై** - హరిశ్చంద్రున్ = హరిశ్చంద్రుని; వలనన్ = వలన; ప్రీతుండు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; విశ్వామిత్రుండు = విశ్వామిత్రుడు; **నిరస్తదోషుండైన** - నిరస్త = విడిచిన; దోషుండు = దోషములుగలవాడు; ఐన = అయినట్టి; **యతనికి** - అతని = అతని; కిన్ = కి; **ముఖ్యజ్ఞానంబుగృపజేసిన** - ముఖ్య = పరమ; జ్ఞానంబున్ = విద్యను; కృపచేసినన్ = దయతోఇవ్వగా; **మనంబన్నమయంబుగావున** - మనంబున్ = మనస్సు; అన్నమయంబున్ = అన్నస్వరూపము; కావునన్ = కనుక; **మనంబునన్నరూపియైన** - మనంబునన్ = మనసునందు; అన్న = ఆహారమును; రూపి = రూపించునది; ఐన = అయిన; **పృథివినెఱింగి** - పృథివిన్ = భూమిని; ఎఱింగి = తెలిసికొని; **పృథివిని** - పృథివినిన్ = భూమిని; **జలంబువలననడంచి** - జలంబున్ = నీటి; వలనన్ = అందు; అడంచి = కలిపి; **జలంబుఁదేజంబువలననింకించి** - జలంబున్ = నీటిని; తేజంబున్ = తేజస్సు; వలనన్ = అందు; ఇంకించి = లీనముచేసి; **తేజంబు** - తేజంబున్ = తేజస్సును; **వాయువువలనంజేరిచి** - వాయువు = వాయువు; వలనన్ = అందు; చేరిచి = చేర్చి; **వాయువునాకాశంబునంగలిపి** - వాయువున్ = వాయువును; ఆకాశంబునన్ = ఆకాశమునందు; కలిపి = లయంజేసి; **యాకాశంబుఁదామసాహంకారంబునందు** - ఆకాశంబున్ = ఆకాశమును; తామసాహంకారంబు = తామసాహంకారము; అందున్ = లో; **లయంబు** - లయంబున్ = కలిసిపోవునట్లు; చేసి = చేసి; **యహంకారత్రయంబు** - అహంకార = అహంకారములు; త్రయంబున్ = మూటిని; **మహత్తత్త్వంబునందుడిందించి** - మహత్తత్త్వంబునన్ = మహత్తత్త్వమునందు; డిందించి = విలీనముచేసి; **పరతత్త్వంబునకు** - పరతత్త్వంబున్ = పరబ్రహ్మమున; కున్ = కు; **లోకంబులు** - లోకంబున్ = లోకములను; **సృజించెదనను** - సృజించెదను = సిష్టించెదను; అను = అనెడి; **తలంపైన** - తలంపు = భావము; ఐన = అయినట్టి; **మహత్తత్త్వంబునందు** - మహత్తత్త్వంబునన్ = మహత్తత్త్వము; అందున్ = అందు; **విషయాకారంబు** - విషయాకారంబున్ = ఇంద్రియార్థములను; నివర్తించి = తొలగించి; **విషయవర్జితంబైన** - విషయ = ఇంద్రియార్థమునందు; వర్జితంబు = విడువబడినది; ఐన = అయినట్టి; **మహత్తత్త్వంబునుబరతత్త్వంబుగా నెఱుంగుచునయ్యెఱుకవలన** - మహత్తత్త్వంబునున్ = మహత్తత్త్వమును; పరతత్త్వంబున్ = పరమాత్మ; కాన్ = అయినట్లు; ఎఱుంగుచున్ = తెలియుచు; ఆ = ఆ; ఎఱుక = తెలివిడి, జ్ఞానము; వలనన్ = వలన; **సంసారహేతువైన** - సంసార = సంసారమునపడుటకు; హేతువు = కారణభూతము; ఐన = అయినట్టి; ప్రకృతిని = ప్రకృతిని; భస్మంబు = బూడిద; చేసి = చేసి; **యయ్యెఱుకను** - ఆ = ఆ; ఎఱుగను = తెలవిడిని, జ్ఞానమును; **నిర్వాణసుఖపారవశ్యంబునం బరిహరించి** - నిర్వాణ = ముక్తి; సుఖ = సౌఖ్యపు; పారవశ్యంబునన్ = పరవశముతో; పరిహరించి = తొలగించి; సకల = సమస్తమైన; **బంధవిముక్తుండై** - బంధ = బంధనములనుండి; విముక్తుండు = విడివడినవాడు; ఐ = అయ్యి; **హరిశ్చంద్రుండవాఙ్మానసగోచరంబయిన** - హరిశ్చంద్రుండు = హరిశ్చంద్రుడు; అవాఙ్మానస = వాక్కు మనసులకతీతమై; గోచరంబు = తెలిసెడిది; అయిన = ఐన; **నిజరూపంబుతో** - నిజ = ఆత్మ; రూపంబున్న = స్వరూపము; తోన్ = తోటి; **వెలుంగుచుండె** - వెలుంగుచున్ = ప్రకాశించుచు; ఉండెన్ = ఉండెను; అతని = అతని; **కుమారునకు** - కుమారున్ = పుత్రుని; కున్ = కి; **లోహితునకు** - లోహితున్ = లోహితుని; కున్ = కి; హరితుండు = హరితుడు; **పుట్టె** - పుట్టెన్ =

జన్మించెను; హారితునకుఁజంపనామధేయుఁడు - హారితున్ = హారితున; కున్ = కు; చంప = చంపుడు అనెడి; నామధేయుండు = పేరుగలవాడు; జనియించె - జనియించెన్ = పుట్టెను; అతండుదనపేరజంపానగరంబు - అతండు = అతడు; తన = తనయొక్క; పేరన్ = పేరుతో; చంపా = చంపా యనెడి; నగరంబున్ = నగరమును; నిర్మించె - నిర్మించెన్ = కట్టించెను; ఆ = ఆ; చంపునికి - చంపుని = చంపుని; కిన్ = కి; సుదేవుండు - సుదేవుండున్ = సుదేవుడు; సుదేవునికి - సుదేవుని = సుదేవుని; కిన్ = కి; విజయుండు = విజయుడు; విజయునకు - విజయున్ = విజయుని; కున్ = కు; రురుకుండు = రురుకుడు; రురుకునకు - రురుకున్ = రురుకుని; కున్ = కి; వృకుండు - వృకుండున్ = వృకుండును; వృకునకు - వృకున్ = వృకున; కున్ = కు; బాహుకుండు = బాహుకుడు; జనియించిరి = పుట్టిరి; అందు - అందున్ = వారిలో; బాహుకుండు = బాహుకుడు.

9-202-సీ.| దండించి = ఓడించి; పగవారుదనభూమిఁజేకొన్ననంగనలునుదానునడవికేఁగి - పగవారు = శత్రువులు; తన = తనయొక్క; భూమిన్ = రాజ్యమును; చేకొన్నన్ = తీసుకొనగా; అంగనలునున్ = స్త్రీజనములు; తానున్ = తను; అడవి = అడవి; కిన్ = కి; ఏగి = వెళ్ళి; యడవిలో - అడవి = అడవి; లోన్ = అందు; ముసలియై - ముసలి = ముదుసలి; ఐ = అయ్యి; యాతఁడు - ఆతడున్ = అతడు; చచ్చిననాతని - చచ్చినన్ = చనిపోగా; ఆతని = అతనియొక్క; భార్యదాననుగమింపఁగదియుచోనా - భార్య = రాణి; తాన్ = తను; అనుగమింపన్ = సహగమనముచేయ; కదియుచోన్ = సిద్దపడుతుండగా; ఆ = ఆ; స్త్రీకి - స్త్రీ = పడతి; కిన్ = కి; గర్భంబుగలుగుట - గర్భముగలుగుట = కడుపుతోనుండుట; యౌర్వమునీశ్వరుఁడాత్మనెఱిఁగి - ఔర్వ = ఔర్వుడు యనెడి; ముని = మునులలో; ఈశ్వరుడు = గొప్పవాడు; ఆత్మన్ = మనసులో; ఎఱిగి = తెలియుటచేత; వారించెనంతనవ్వనజాక్షి - వారించెన్ = ఆపెను; అంతన్ = అంతట; ఆ = ఆ; వనజాక్షి = సుందరి {వనజాక్షి - వనజ (పద్మముల)వంటి అక్షి (కన్నులుగలామె) , అందగత్తె}; సవతులు = సపత్నులు; చూలునిండారినఁజూడఁజాలకర్థినన్నంబుగుడుచుచోనందుఁగలిపి - చూలునిండారినన్ = నవమాసములునిండగా; చూడజాలక = చూడలేక; అర్థిన్ = కావాలని; అన్నంబున్ = భోజనము; కుడుచుచున్ = తినేటప్పుడు; అందున్ = దానిలో; కలిపి = కలిపేసి, చేర్చి.

9-202.1-తే.| విషము - విషమున్ = విషమును; పెట్టిరి = పెట్టిరి; పెట్టిన - పెట్టినన్ = అలా పెట్టినప్పటికి; విరిసి = విచ్ఛిన్నమై; పడక - పడకన్ = జారిపోక; గరముతోఁగూడ - గరము = విషము; తోగూడ = తోపాటు; సగరుండు = సగరుడు {సగరుడు - విషముతోపాటు పుట్టినవాడు}; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; పుట్టి = పుట్టి; వరయశస్ఫూర్తితోఁజక్రవర్తి - వర = గొప్ప; యశస్ = కీర్తి; స్ఫూర్తితో = వహించి; చక్రవర్తి = సార్వభౌముడు; యయ్యె - అయ్యెన్ = అయ్యెను.

9-203-శా.| చండస్ఫూర్తినతండు - చండ = తీవ్రత; స్ఫూర్తిన్ = విజృంబణముతో; తండ్రిపగకై - తండ్రి = తండ్రియొక్క; పగ = పగతీర్చుట; కై = కోసము; సంగ్రామరంగంబులంజెండెన్ - సంగ్రామ = యుద్ధ; రంగంబులన్ = రంగములందు; చెండెన్ = చెండాడెను; హైహయబర్బరాదుల - హైహయ = హైహయులు; బర్బర = బర్బరులు; ఆదులన్ = మున్నగువారిని; వధించెందాళజంఘాదులన్ - వధించెన్ = సంహరించెను; తాళ = తాళుడు; జంఘ = జంఘుడు; ఆదులన్ =

మున్నగువారిని; ముండీభూతులుగా - ముండీభూతులు = గుండుగీయబడినవారు; కాన్ = అగునట్లు; నిరంబరులుగా - నిరంబరులు = వివస్త్రలు; కాన్ = అగునట్లు; మూర్తుల్ = స్వరూపాలు; సబీభత్సలై - సబీభత్సలు = రోతకలిగించెడివి; ఐ = అయ్యి; యుండంజేసె - ఉండన్ = ఉండునట్లు; చేసెన్ = చేసెను; నిజారులన్ - నిజ = తన; అరులన్ = శత్రువులను; సగరనామోర్వీవిభుండల్పుఁడే - సగర = సగరుడు అనెడి; నామ = పేరు కలిగిన; ఉర్వీవిభుండు = రాజు {ఉర్వీవిభుడు - ఉర్వీ (భూమికి) ప్రభువు, రాజు}; అల్పుడే = తక్కువవాడా, కాదు.

9-204-క.| ఖగరాజరుచులుగల - ఖగ = సూర్యుని; రాజ = చంద్రుని; రుచులు = కాంతులు; కల = ప్రసరించెడి; యిల - ఇలన్ = భూమంతటిని; పగరాజులనడఁచి - పగ = శత్రు; రాజులన్ = రాజులను; అడచి = అణచేసి; యేలె - ఏలెన్ = పాలించెను; బాహాశక్తిన్ - బాహా = భుజ; శక్తిన్ = బలముతో; నగరాజధీరు - నగరాజ = మేరుపర్వతమంత; ధీరున్ = ధైర్యముగలవాని; శూరున్ = శూరత్వముగలవాని; సగరున్ = సగరుని; హతవిమతనగరుఁజను - హత = మట్టుపెట్టిన; విమత = శత్రు; నగరున్ = నగరములు కలవానిని; చనున్ = తగినది; వినుతింపన్ = కీర్తించుట.

9-205-సీ.| ఔర్వుండు = ఔర్వుడు; చెప్పంగనమర - చెప్పంగన్ = సలహాప్రకారము; అమరన్ = చక్కగా; వేదాత్మకు - వేదాత్మకున్ = విష్ణుమూర్తిని {వేదాత్మకుడు - వేదస్వరూపుడు, విష్ణువు}; హరినీశునమృతుననంతుఁగూర్చి - హరిన్ = విష్ణుమూర్తిని; ఈశున్ = విష్ణుమూర్తిని; అమృతున్ = విష్ణుమూర్తిని {అమృతుడు - అమృతమువంటివాడు, విష్ణువు}; అనంతున్ = విష్ణుమూర్తిని {అనంతుడు - అంతములేనివాడు, విష్ణువు}; గూర్చి = గురించి; వాజిమేధంబులు - వాజిమేధంబులున్ = అశ్వమేధయాగములు; వసుధేశ్వరుఁడు - వసుధేశ్వరుడు = రాజు {వసుధేశ్వరుడు - వసుధ (భూమి)కి ఈశ్వరుడు (ప్రభువు), రాజు}; చేసెనందొక్క - చేసినన్ = ఆచరింపగా; అందున్ = వానిలో; ఒక్క = ఒకానొక; మఖమున - మఖంబున్ = యజ్ఞమునందు; హయము - హయమున్ = అశ్వమును; విడువ - విడువన్ = వదలగా; నగభేదిగొనిపోయి - నగభేది = ఇంద్రుడు {నగభేది - పర్వతాల గర్వమణచినవాడు , ఇంద్రుడు}; కొనిపోయి = తీసుకెళ్ళి; నాగలోకంబునఁగపిలుని - నాగలోకంబునన్ = పాతాళలోకమునందు; కపిలుని = కపిలుడి; చేరువఁగట్టి - చేరువన్ = దగ్గర; కట్టి = కట్టివేసి; తొలఁగెనంత - తొలగెన్ = వెళ్ళిపోయెను; అంతన్ = అప్పుడు; గుఱ్ఱముఁగానకా - గుఱ్ఱము = అశ్వము; కానక = కనబడక; ఆ = ఆ; రాజుదన - రాజు = రాజు; తన = తనయొక్క; పుత్ర = పుత్రుల; నివహంబు - నివహంబున్ = సమూహమును; దిశలకునెమకఁబంప - దిశల్ = అన్నిదిక్కుల; కున్ = కు; నెమకన్ = వెదకుటకు; పంపన్ = పంపించగా.

9-205.1-తే.| వారునిల - వారు = వారు; ఇలన్ = భూమిపైన; యేడుదీవుల - ఏడుదీవులన్ = సప్తద్వీపములందు {సప్తద్వీపములు - 1జంబూ 2ప్లక్ష 3శాల్మలీ 4కుశ 5క్రౌంచ 6శాక 7పుష్కర అనెడి ఏడు ద్వీపములు }; వరుస - వరుసన్ = వరసగా; వెదకి - వెదికి = అన్వేషించి; మఖతురగంబు - మఖతురగంబున్ = యాగాశ్వము; లేకున్న = లేకపోవుటచేత; మగిడి = వెనుదిరిగి; రాక = రాకుండగ; ప్రాభవంబున - ప్రాభవంబునన్ = గొప్పదనము; దోర్దండబలము - దోర్దండ = భుజ;

బలము = బలము; మెఱసి = అతిశయించునట్లు; గ్రొచ్చి = గునపములతో గ్రొచ్చి; కోరాడి = పారలతో కోరాడి; త్రవ్వి = తవ్వివోసిరి; **కుతలమెల్ల** - కుతలము = భూమండలము; ఎల్లన్ = అంతటిని.

9-206-వ.| ఇట్లు = ఈ విధముగ; **సుమతికొడుకులు** - సుమతి = సుమతియొక్క; కొడుకులు = పుత్రులు; **నేలంద్రవ్వి** - నేలన్ = భూమిని; త్రవ్వి = తవ్వి; **పాతాళంబునందూర్పుముట్టి** - పాతాళంబునన్ = పాతాళలోకమునందు {తూర్పుముట్టియున్ననుత్తరభాగము - ఈశాన్యము}; తూర్పున్ = తూర్పుదిక్కును; ముట్టి = తగిలి; **యున్ననుత్తరభాగంబునంగపిలముని** - ఉన్నన్ = ఉన్నట్టి; ఉత్తర = ఉత్తరపు; భాగంబునన్ = దిశవైపున; కపిల = కపిలుడు అనెడి; ముని = ఋషి; **పొంతనున్న** - పొంతన్ = దగ్గర; ఉన్నన్ = ఉన్నట్టి; **తురగంబుఁగని** - తురగంబున్ = గుర్రమును; కని = చూసి.

9-207-చ.| **ఎఱిఁగితిమద్దిరయ్య** - ఎఱిగితిమి = తెలిసికొన్నాము; అద్దిరయ్య = భళీ; **తడవేటికి** - తడవు = ఆలసించుట; ఏటికి = దేనికి; **గుఱ్ఱపుదొంగ** - గుఱ్ఱపు = గుర్రం; దొంగ = దొంగ; **చిక్కెనీ** - చిక్కెన్ = దొరికెను; ఈ = ఈ; **జఱభుని బట్టి** - జఱభుని = రంకులాడును; పట్టి = పట్టుకొని; **చంపుఁడతి** - చంపుడు = సంహరించండి; అతి = మిక్కలి; **సాధుమునీంద్రుఁడుఁబోలె** - సాధు = సజ్జనుడైన; ముని = మునులలో; ఇంద్రుడున్ = శ్రేష్ఠుని; పోలెన్ = వలె; **నేత్రముల్దెఱవకబాకినోరు** - నేత్రముల్ = కళ్ళు; తెఱవక = తెరవకుండ; బాకి = పెద్ద; నోరు = నోటిని; **మెదలింపకబైసుక** - మెదలింపక = మెదపకుండ; బైసుకన్ = ప్రతిజ్ఞ, పంతము; **పట్టెనంచునయ్యఱువదివేవురున్** - పట్టెను = పట్టెను; అంచున్ = అనుచు; ఆ = ఆ; అఱువదివేవురున్ = అరవైవేలమంది(60000); **నిజకరాయుధముల్** - నిజ = తమ; కరా = చేతులలోని; ఆయుధముల్ = కత్తులను; జళిపించి = ఆడించి; డాయుచోన్ = దగ్గరౌతుండగ.

9-208-చ.| **కపిలుఁడు** - కపిలుడు = కపిలుడు; నేత్రముల్ = కన్నులను; **దెఱవఁగాఁదమ** - తెఱవగాన్ = తెరచుట తోటి; తమ = వారి; **మేనుల** - మేనులన్ = శరీరములందు; **మంటపుట్టి** - మంట = అగ్ని; పుట్టి = జనించి; **తారపగతధైర్యులై** - తారు = వారు; అపగత = కోల్పోయినట్టి; ధైర్యులు = ధైర్యములుగలవారు; ఐ = అయ్యి; పడి = పడిపోయి; **యఘాళికతంబున** - అఘాళి = పాపాల సమూహముల ; కతంబునన్ = వలన; **మూఢచిత్తులై** - మూఢచిత్తులు = మూర్ఖులు; ఐ = అయ్యి; **నృపసుతులందఱున్** - నృపసుతులు = రాకుమారులు; అందఱున్ = అందరు; **ధరణి** - ధరణిన్ = నేలపై; **నీఱయిరా** - నీఱయిరి = బూడిదైపోయిరి; ఆ = ఆ; **క్షణమంద** - క్షణము = క్షణము; మంద = లోనే; **సాధులందపసులఁ** - సాధులన్ = మంచివారిని; తపసులన్ = మునులను; **గాసిఁబెట్టెడి** - గాసిబెట్టెడి = బాధించెడి; **మదస్ఫురితాత్ములు** - మద = గర్వముతో; స్ఫురిత = విర్రవీగెడి; ఆత్ములు = మనసులుగలవారు; నిల్వనేర్తురే = మనగలరా, లేరు.

9-209-సీ.| **కొందఱు** - కొందరు = కొంతమంది; కపిలుని = కపిలునియొక్క; **కోపానలంబున** - కోప = కోపము యనెడి; అనలంబునన్ = అగ్నియందు; మ్రందిరి = చచ్చిరి; **సగరకుమారులనుచునందురా** - సగర = సగరుని; కుమారులు = పుత్రులు; అనుచున్ = అంటు; అందురు = అంటారు; ఆ = ఆ; ముని = ఋషి; **శాంతుఁడానందమూర్తి** - శాంతుడు =

శాంతస్వభావి; ఆనందమూర్తి = ఆనందస్వరూపి; తొడరి = తడబడి; కోపించునే = కోపముతెచ్చుకొనునా; దువ్వ = ధూళి; **నేలఁగాక** - నేలన్ = నేలమీద; కాక = తప్పించి; జన్మించునే = పుట్టునా, పుట్టదు; **గగనస్థలంబుననే** - గగనస్థలంబునన్ = ఆకాశమునందు; ఏ = ఎట్టి; **సాంఖ్యమతముననిద్ధమతులు** - సాంఖ్య = సాంఖ్యయోగ; మతమునన్ = మార్గమునందు; ఇద్ధమతులు = వివేకవంతులు; **భవసముద్రము** - భవ = సముద్రము యనెడి ; సముద్రము = సముద్రమును; **మృత్యుపదమును** - మృత్యుపదమునున్ = మరణించుటను; **లంఘింతురా** - లంఘింతురు = దాటెదరు; ఆ = అట్టి; **బుద్ధిఁజేయు** - బుద్ధిన్ = విజ్ఞానమును; చేయు = స్థాపించిన; **పరాత్మభూతుఁడఖిలబోధకుఁడతనికినరసిచూడ** - పరాత్మభూతుడు = పరమాత్మయైనవాడు; అఖిల = సర్వ; బోధకుడు = జ్ఞాని; అతని = అతని; కిన్ = కి; అరసిచూడ = తరచిచూసినచో.

9-209.1-తే.| **సఖులమిత్రులునెవ్వరు** - సఖులు = మిత్రులు; అమిత్రులు = శత్రులు; ఎవ్వరు = ఎవరు, లేరు; **సగరసుతులుదాము** - సగర = సగరుని; సుతులు = పుత్రులు; తాము = వారు; దయచేయు = చేసుకొన్న; **నేరమిఁదనువులందుననలకీలలు** - నేరమిన్ = తప్పులవల్ల; తనువులన్ = శరీరములు; అందున్ = లో; అనల = అగ్ని; కీలలు = మంటలు; పుట్టి = జనించి; **నీఱైరిగాక** - నీఱైరి = కాలుపోయిరి; కాక = తప్పకుండ.

9-210-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **సగరుండుగేశిని** - సగరుండు = సగరుడు; కేశిని = కేశిని; **యందుగన్న** - అందున్ = అందు; కన్న = పుట్టించిన; **పుత్రుండసమంజసుండనువాఁడు** - పుత్రుండు = కొడుకు; అసమంజసుండు = అసమంజసుడు; అను = అనెడి; వాడు = వాడు; **సమంజసగుణంబులు** - సమంజస = సరియైన; గుణంబులు = గుణములు; లేక = లేకపోవుటచే; **పూర్వజన్మంబున** - పూర్వ = పూర్వపు; జన్మంబునన్ = పుట్టుకలో; **యోగీశ్వరుండై** - యోగి = యోగులలో; ఈశ్వరుండు = శ్రేష్ఠుడు; ఐ = అయ్యి; **యుండి** - ఉండి = ఉండి; **సంగదోషంబువలన** - సంగ = సాంగత్య; దోషంబు = దోషము; వలనన్ = వలన; **యోగభ్రష్టుండయి** - యోగ = యోగము; భ్రష్టుండు = చెడిపోయినవాడు; అయి = ఐ; **సగరునకు** - సగరున్ = సగరుని; కున్ = కి; జన్మించి = పుట్టి; **జాతిస్మరజ్ఞానంబుగలిగి** - జాతిస్మర = పూర్వజన్మస్మృతి; జ్ఞానంబు = తెలివితేటలు; కలిగి = ఉండి; **లోకంబువారలకుఁదమ** - లోకంబువారల్ = లోకుల; కున్ = కు; తమ = వారి; **వారలకునప్రియంబగు** - వారల్ = వారి; కున్ = కి; అప్రియంబు = నచ్చనివి; అగు = ఐన; **వర్తనంబునం దిరుగుచునొక్కనాఁడు** - వర్తనంబునన్ = నడవడికతో; తిరుగుచున్ = నడుస్తూ; ఒక్క = ఒకానొక; దినమున = రోజు.

9-211-చ.| **వరుసనయోధ్యలోనఁగలవారలనాడెడు** - వరుసన్ = వరసగా; అయోధ్య = అయోధ్య; లోనన్ = అందు; కల = ఉన్నట్టి; వారలన్ = వారిని; ఆడెడు = ఆడుకొనుచున్న; **పిన్నవాండ్రనా** - పిన్నవాండ్రన్ = పిల్లవాళ్ళని; ఆ = ఆ; **సరయువులోనఁవైచి** - సరయువు = సరయువునది; లోనన్ = లోనికి; వైచి = పడవేసి; **జనసంఘముఁదండ్రియుఁదిట్టుచుండవాఁడురుమతిఁగొన్ని** - జన = లోకుల; సంఘమున్ = సమూహము; తండ్రియున్ = తండ్రి; తిట్టుచుండన్ = తిడితుండగ; వాడు = వాడు; ఉరు = గొప్ప; బుద్ధిన్ = తెలివితేటలతో; కొన్ని = కొద్ది; **ప్రొద్దులకు** - ప్రొద్దుల్ = దినముల; కున్ = కు; **యోగబలంబునఁజేసి** - యోగబలంబునన్ = యోగశక్తి; చేసి = చేత; **బాలురందరిగి** -

బాలురన్ = పిల్లలను; తిరిగి = వెనక్కి; **పురంబులోపలికిఁదెచ్చిన** - పురంబు = నగరము; లోపలి = లోని; కిన్ = కి; తెచ్చినన్ = తీసుకురాగా; **నివ్వెఱఁగందిరందఱున్** - నివ్వెఱగు = ఆశ్చర్యమును; అందిరి = పొందిరి; అందఱున్ = అందరు.

9-212-వ.| **అయ్యసమంజసుని** - ఆ = ఆ; అసమంజసుని = అసమంజసుని; **కొడుకంశుమంతుండనువాఁడు** - కొడుకు = పుత్రుడు; అంశుమంతుడు = అంశుమంతుడు; అను = అనెడి; వాడు = వాడు; **వినీతుండై** - వినీతుండు = ఒద్దికగలవాడు; ఐ = అయ్యి; తన = తన; **యొద్దఁబనులుజేయుచుండునంత** - ఒద్దన్ = దగ్గర; పనులున్ = పనులను; చేయుచుండున్ = చేస్తుండగ; అంత = అంతట; **సగరుండమ్మనుమనినంశుమంతునశ్వంబు** - సగరుండు = సగరుడు; ఆ = ఆ; మనుమని = మనవడిని; అంశుమంతున్ = అంశుమంతుని; అశ్వంబున్ = గుర్రమును; వెదకి = అన్వేషించి; **తెమ్మని** - తెమ్ము = తీసుకురా; అని = అని; **పంచిననతండుదన** - పంచినన్ = పంపించగా; అతండు = అతడు; తన = తనయొక్క; తండ్రుల = తండ్రుల; **చొప్పునంజని** - చొప్పునన్ = వలనే; చని = వెళ్ళి; **వారలుద్రవ్విన** - వారలు = వారు; త్రవ్విన = తవ్వినట్టి; **మహాఖాతంబు** - మహా = గొప్ప; అఖాతంబున్ = గొయ్యియందు; చొచ్చి = ప్రవేశించి; **యందు** - అందున్ = దానిలో; **భస్మరాసుల** - భస్మ = బూడిద; రాసుల = రాసుల; **పొంతనున్న** - పొంతన్ = దగ్గర; ఉన్న = ఉన్నట్టి; **హయంబుఁగని** - హయంబున్ = గుర్రమును; కని = చూసి; **యా** - ఆ = ఆ; **సమీపంబునందున్న** - సమీపంబున్ = దగ్గర; అందున్ = లో; ఉన్న = ఉన్నట్టి; **కపిలాఖ్యుండయిన** - కపిల = కపిలుడను; ఆఖ్యుండు = పేరుగలవాడు; అయిన = ఐన; **విష్ణుదేవునికి** - విష్ణుదేవున్ = విష్ణుమూర్తి; కిన్ = కి; **దండప్రణామంబు** - దండప్రణామంబున్ = సాష్టాంగనమస్కారములు {దండప్రణామము - దండము (కర్ర)వలె నేలపై పడి చేయు నమస్కారము, సాష్టాంగనమస్కారము}; చేసి = చేసి; **యిట్లని** - ఇట్లు = ఇలా; అని = పలికి; **స్తుతియించె** - స్తుతియించెన్ = కీర్తించెను.

9-213-సీ.| **మతిచిక్కఁబట్టి** - మతిన్ = మనసుని; చిక్కబట్టి = చిక్కబట్టుకొని; **సమాధిగౌరవమున** - సమాధి = యోగసమాధి; గౌరవమునన్ = అవస్థలో; **వాసిగాఁదనకునవ్వల** - వాసిగా = ప్రసిద్ధమైన; తన = తన; కున్ = కు; అవ్వల = అతీతముగ; వెలుంగు = ప్రకాశించెడి; **నినుఁగాననొకనాఁడు** - నినున్ = నిన్ను; కానడు = చూడలేడు; ఒకనాడు = ఎప్పటికిని; **నిన్నెఱుంగునె** - నిన్నున్ = నిన్ను; ఎఱుంగునె = తెలియగలడే; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; **యజునిమనంబుననవయవముల** - యజుని = బ్రహ్మదేవుని; మనంబునన్ = మనసునుండి; అవయవముల = అవయవములనుండి; **బుద్ధి** - బుద్ధిన్ = బుద్ధినుండి; జన్మించిన = పుట్టినట్టి; **భూరిజంతువులందు** - భూరి = అనేకమైన; జంతువులు = జీవుల; అందున్ = లో; **హీనులమైన** - హీనులము = అల్పులము; ఐన = అయినట్టి; **మాకెఱుఁగ** - మా = మా; కున్ = కు; ఎఱుగన్ = తెలిసికొనుట; వశమె = సాధ్యమా, కాదు; **తమలోన** - తమ = వారి; లోనన్ = లోనే; **నీవుండఁదామెఱుంగరు** - నీవు = నీవు; ఉండన్ = ఉండగా; తాము = వారు; ఎఱుంగరు = తెలిసికొనలేరు; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **గుణములఁజూతురు** - గుణములన్ = త్రిగుణాత్మకంగా; చూతురు = చూచెదరు; **గుణములైనఁగానరొకవేళఁజీఁకటిఁగందురాత్మలందుఁదెలియరు** - గుణములు = లక్షణములు; ఐనన = అయినప్పటికి; కానరు = చూడలేరు; ఒకవేళ = ఏకారణంచేతనైన; చీకటి = తమోగుణమును; కందురు = దర్శించెదరు; ఆత్మన్ = తమయాత్మల; అందున్ = లో; తెలియరు = తెలిసికొనలేరు.

9-213.1-తే.| వెలుపలనమరు - వెలుపలన్ = బయట; అమరు = ఉండునట్టి; బొందులరయుదురు - బొందులన్ = రూపములను; అరయుదురు = చూచెదరు; దేహధారులత్యంధులగుచుఁగడిఁది - దేహధారులు = జీవులు {దేహధారులు - శరీరములు గలవారు, జీవులు}; అతి = మిక్కిలి; అంధులు = గుడ్డివారు; అగుచున్ = ఔతూ; కడిది = దాటరాని; నీమాయనెన్నఁడుఁగడువలేక - నీ = నీ యొక్క; మాయన్ = మాయను; ఎన్నడున్ = ఎప్పటికి; గడువలేక = దాటలేక.

9-214-వ.| అని = అని; వినుతి = స్తుతించుట; చేయుచు - చేయుచున్ = చేస్తూ; హయంబు - హయంబున్ = గుర్రమును; విడువుమని - విడువుము = విడిచిపెట్టుము; అని = అని; చెప్పక = చెప్పకుండ; తన = తనయొక్క; తండ్రులు = తండ్రులు; నీఱగుటందడవక - నీఱు = బూడిద; అగుటన్ = ఐపోయినందుకు; తడవక = ప్రస్తావించకుండ; మ్రొక్కి = నమస్కరించి; నిలుచున్న = నిలబడియున్న; యంశుమంతునికిఁగరుణావిపులుండగు - అంశుమంతున్ = అంశుమంతుని; కిన్ = కి; కరుణావిపులుండు = దయామయుడు; అగు = ఐన; కపిలుండిట్లనియె - కపిలుండు = కపిలుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-215-క.| గుఱ్ఱముఁగొనిపో - గుఱ్ఱమున్ = గుర్రమును; కొనిపో = తీసుకుపో; బుద్ధుల - బుద్ధుల = మంచిబుద్ధులగల; కుఱ్ఱఁడ - కుఱ్ఱడ = పిల్లవాడ; మీ = మీయొక్క; తాత = పితామహుని; యొద్దకున్ - ఒద్ద = దగ్గర; కున్ = కి; నీ = నీ యొక్క; తండ్రుల్ - తండ్రులు = తండ్రులు; వెఱ్ఱులు = తెలివితక్కువారు; నీఱైరదె - నీఱు = బూడిద; ఐరి = అయిపోయారు; అదె = అదిగో; యీ - ఈ = ఈ; మిఱ్ఱున - మిఱ్ఱునన్ = దిబ్బమీదకి; గంగాజలంబు - గంగాజలంబున్ = గంగాజలమును; మెలఁగ - మెలగన్ = ప్రవహింపజేసినచో; శుభమగున్ - శుభము = మంచి; అగును = జరుగును.

9-216-వ.| అని = అని; పలికిన = చెప్పగ; నమస్కరించి = నమస్కారముచేసి; తురంగంబుఁగొనివచ్చి - తురగంబున్ = గుర్రమును; కొనివచ్చి = తీసుకొచ్చి; యా - ఆ = ఆ; సగరునికిచ్చిన - సగరున్ = సగరుని; కిన్ = కి; ఇచ్చినన్ = ఇవ్వగా; సగరుడా - సగరుడు = సగరుడు; ఆ = ఆ; పశువువలన - పశువు = బలిపశువు; వలన = తోటి; జన్నంబు - జన్నంబున్ = యజ్ఞము; కడమ = మిగిలినదానిని; నిండించి = పూర్తిచేసి; యంశుమంతునకు - అంశుమంతున్ = అంశుమంతుని; కున్ = కి; రాజ్యంబిచ్చి - రాజ్యంబున్ = రాజ్యమును; ఇచ్చి = ఇచ్చేసి; ముక్తబంధనుండై - ముక్త = తెంచుకొన్న; బంధనుండు = బంధములు కలవాడు; ఐ = అయ్యి; యౌర్వుండు - ఔర్వుండు = ఔర్వుడు; చెప్పిన - చెప్పినన్ = తెలిపినట్టి; మార్గంబుననుత్తమగతికింజనియెను - మార్గంబునన్ = దారిలో; ఉత్తమగతి = మోక్షమున; కున్ = కు; చనియెను = చేరెను; అంత = అంతట.

9-217-క.| జనకులు = తండ్రులు; మ్రగ్గిన = చచ్చిపోయిన; చోటికిననిమిషనదిఁదెత్తుననుచునటవీస్థలికింజని - చోటు = స్థలమున; కిన్ = కు; అనిమిషనదిన్ = దేవనది, గంగను {అనిమిషనది - అనిమిష(దేవతా) నది , గంగ}; తెత్తును = తీసుకొచ్చెదను; అనుచున్ = అంటు; అటవీ = అడవి; స్థలి = ప్రదేశమున; కిన్ = కు; చని = వెళ్ళి; తపము - తపమున్ = తపస్సు; చేయఁజాలక - చేయన్ = ఆచరించ; చాలక = లేక; మనమున - మనమునన్ = మనసునందు;

వగలొలయనంశుమంతుఁడుదీఱెన్ - వగలు = దిగుళ్ళు; ఒలయన్ = కలుగుతుండగా; అంశుమంతుడు = అంశుమంతుడు; తీఱెన్ = మరణించెను.

9-218-క.| అతని = అతనియొక్క; కొడుకు = పుత్రుడు; దిలీపుఁడు - దిలీపుడు = దిలీపుడు; భూతలమున - భూతలమునన్ = భూమండలమునకు; గంగదెచ్చి - గంగన్ = గంగను; తెచ్చి = తీసుకొచ్చుట; పొందించుటకై - పొందించుట = సాధించుట; కై = కోసము; ప్రీతిందపంబు - ప్రీతిన్ = కోరి; తపంబున్ = తపస్సు; చేయుచు - చేయుచున్ = చేసినను; భాతిగఁదేలేక - భాతిగన్ = ప్రకాశముగ; తేలేక = తీసుకురాలేక; కాలపరవశుఁడయ్యెన్ - కాలపరవశుడు = మరణించినవాడు {కాలపరవశుడు - కాలప్రభావమునకు లోనైనవాడు, మరణించినవాడి}; అయ్యెన్ = అయ్యెను.

9-219-క.| అతనిసుతుండు - అతని = అతనియొక్క; సుతుండు = కొడుకు; భగీరథుఁడతితపమొనరించి - భగీరథుడు = భగీరథుడు; అతి = గొప్ప; తపమున్ = తపస్సును; ఒనరించి = చేసి; కనియెనమృతాపాంగన్ - కనియెన్ = దర్శించెను; అమృతా = అమృతమయమైన; అపాంగన్ = కటాక్షములు కలామెను; సుతరంగన్ - సు = మంచి; తరంగన్ = అలలు కలామెను; ముఖవనరుహరతభృంగన్ - ముఖ = మోము యనండి ; వనరుహ = పద్మమునందు; రత = రమించెడి; భృంగన్ = తుమ్మెదలు కలామెను; శివజటాగ్రరంగన్ - శివ = శంకరుని; జట = జటాజూటము; అగ్ర = పైన; రంగన్ = విలసిల్లు యామెను; గంగన్ = గంగను.

9-220-వ.| కని = దర్శించి; నమస్కరించిన - నమస్కరించినన్ = నమస్కరించగా; గంగగృపజేసి - గంగ = గంగ; కృపజేసి = దయచూపి; వరంబు - వరంబున్ = వరమును; వేఁడుమనినవా - వేడుము = కోరుకొనుము; అనినన్ = అనగా; ఆ = ఆ; రాచపట్టి = రాకుమారుడు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-221-క.| మావారి - మా = మాయొక్క; వారి = జనుల; భస్మరాసుల - భస్మ = బూడిద; రాసులన్ = గుట్టలను; నీ = నీయొక్క; వారిఁగలిపికొనుము - వారిన్ = నీటియందు; కలిపికొనుము = కలిపేసుకొనుము; నెఱి - నెఱిన్ = చక్కగా; మావారల్ - మా = మాయొక్క; వారల్ = జనులు; నీ = నీయొక్క; వారిఁగలయ - వారిన్ = నీటిలో; కలయన్ = కలయుటచేత; నాకము - నాకమున్ = స్వర్గము; మావారికిఁగలుగునిది - మా = మాయొక్క; వారి = జనుల; కిన్ = కి; కలుగున్ = దొరుకును; ఇది = ఇది; ప్రమాణము = యథార్థము; తల్లీ = అమ్మా.

9-222-ఇం.| చెల్లన్ = తగినట్లుగ; మదిన్ = మనస్పూర్తిగ; నిన్ను - నిన్నున్ = నిన్ను; భజింతు - భజింతున్ = పూజించెదను; గంగన్ = గంగాదేవిని; ఫుల్లాంతరంగన్ - ఫుల్ల = వికసించిన; అంతరంగన్ = హృదయము కలామెను; బహుపుణ్యసంగంగల్లోలలక్ష్మిజితకాశమల్లిందల్లిన్ - బహు = అనేకమైన; పుణ్య = పవిత్రతలు; సంగన్ = కలిగినామెను; కల్లోల = అలల; లక్ష్మిన్ = శోభచేత; జితకాశ = జయించబడిన; మల్లిన్ = మల్లెలు కలామెను; తల్లిన్ = మాతను; సుధీకల్పలతామతల్లిన్ - సుధీ = ఉత్తములపాలిటి; కల్పలతామతల్లిన్ = శ్రేష్ఠమైన కల్పవల్లిని.

9-223-వ.| అని = అని; వినుతిచేయుచున్న - వినుతి = స్తుతి; చేయుచున్ = చేస్తున్న; రాజకుమారునకు - రాజకుమారున్ = రాకుమారుని; కున్ = కి; లోకపావనిట్లనియె - లోక = లోకులను; పావని = పవిత్రముచేసెడి యామె; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-224-మ.| వినువీథింబఱతెంచి - విను = ఆకాశ; వీథిన్ = మార్గమున; పఱతెంచి = పరుగెట్టుకొచ్చి; నేలఁబడు - నేలన్ = నేలమీద; పడు = పడెడి; నా = నాయొక్క; వేగంబునున్ - వేగంబున్ = వేగమును; నిల్పనోపినవాఁడెవ్వడు - నిల్పన్ = ఆపెడి; ఓపినవాడు = సమర్థుడు; ఎవ్వడు = ఎవరు; మేదినీతలము - మేదినీ = భూ; తలమున్ = మండలమును; నే - నేన్ = నేను; భేదించి = బద్దలుకొట్టి; పాతాళముంజనుదున్ - పాతాళమున్ = పాతాళలోకమునకు; చనుదున్ = పోయెదను; వచ్చితినేని - వచ్చితిని = అవతరించితిని; ఏనిన్ = అయినచో; నా = నాయొక్క; జలములన్ = నీటియందు; సంస్నాతులై - సంస్నాతులు = స్నానములుచేసినవారు; ఐ = అయ్యి; మానవుల్ = మనుషులు; ననుఁబొందించు నఘవ్రజంబెచట - ననున్ = నాకు; పొందించు = కలిగించెడు; అఘ = పాపపు; వ్రజంబున్ = సమూహమును; ఎచటన్ = ఎక్కడ; నేనాశంబుఁబొందించెదన్ - నేన్ = నేను; నాశంబున్ = పోవుటను; పొందించెదన్ = కలిగించుకొనగలను.

9-225-వ.| అది = ఆ; కారణంబుగా - కారణంబుగాన్ = కారణముచేత; విచారించెదనని - విచారించెదన్ = సంశయించుచున్నాను; అని = అని; పలుకుచున్న = చెప్పుతున్నట్టి; లోకమాతకు - లోకమాత = లోకులకుతల్లి; కున్ = కి; రాజన్యవర్యుండగు - రాజన్య = రాజులలో; వర్యుండు = శ్రేష్ఠుడు; అగు = ఐన; భగీరథుండిట్లనియె - భగీరథుండు = భగీరథుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-226-మ.| పరతత్త్వజ్ఞులు = పరబ్రహ్మజ్ఞానలు; శాంతచిత్తులు = శాంతస్వభావులు; తపఃపారీణులార్యుల్ - తపస్ = తపస్సుచేయుటలో; పారీణులు = మిక్కలిసేర్పరులు; ఆర్యుల్ = పూజ్యులు; ఘనుల్ = గొప్పవారు; బురుషశ్రేష్ఠులు - పురుష = మానవులలో; శ్రేష్ఠులు = ఉత్తములు; వచ్చి = చేరి; తల్లి = అమ్మా; భవదంభోగాహముల్ - భవత్ = నీయొక్క; అంభోగావముల్ = నీటిస్నానములు; చేయఁగా - చేయగాన్ = చేయుటవలన; నరసంఘాఘము - నర = మానవ; సంఘ = జాతి; అఘము = పాపము; నిన్నుఁబొందునె - నిన్నున్ = నిన్ను; పొందునె = చెందునా, చెందదు; జగన్నాథుండు = విష్ణుమూర్తి {జగన్నాథుడు - భువనములకు ప్రభువు, విష్ణువు}; నానాఘసంహారుఁడా - నానా = సమస్తమైన; అఘ = పాపములను; సంహారుడు = నాశనముచేయువాడు; ఆ = ఆ; విష్ణుఁడు - విష్ణుడు = విష్ణుమూర్తి; వారిచిత్తములఁదానై - వారి = వారియొక్క; చిత్తములన్ = మనసులందు; తానై = తానుగా; యుంట - ఉంటన్ = ఉండుటచేత; మందాకినీ = గంగా {మందాకిని - మందముగ వక్రగమనముతో ప్రవహించునది ఆకాశగంగ}.

9-227-మ.| తనలోనిన్ని - తన = తన; లోనన్ = అందు; ఇన్ని = సమస్తమైన; జగంబులుంగలుగుటండా నిన్నిటం గల్గుటన్ - జగంబులున్ = భువనములు; కలుగుటన్ = ఉండుటచేత; తాన్ = అతను; అన్నిటన్ = సమస్తమందు; కల్గుటన్ = ఉండుటచేత; జననీ = అమ్మా; తంతువులందుఁజీరగల - తంతువులు = దారములు; అందున్ = లో; చీర = వస్త్రమువలె; కల = ఉన్న; యా - ఆ = ఆ; చందంబునన్ = విధముగ; విశ్వభావనుఁడై - విశ్వ = భువనములను;

భావనుడు = రచించువాడు; ఐ = అయ్యి; యొప్పు - ఒప్పు = ఒప్పెడి; శివుండుగాక - శివుండు = పరమశివుడు; కాక = తప్పించి; మఱి = మరింకొకరు; నీ = నీయొక్క; వారిన్ = వేగమును; నివారింప - నివారింపన్ = ఆపుట; నేర్చినవారెవ్వరు - నేర్చిన = చేయగలిగిన; వారు = వారు; ఎవ్వరు = ఎవరున్నారు; నిన్ = నిన్ను; ధరించుకొఱకై - ధరించు = ధరించుట; కొఱకై = కోసము; శ్రీకంఠునింగొల్చెదన్ - శ్రీకంఠుని = పరమశివుని {శ్రీకంఠుడు - హాలాహల భక్షణమువలన శుభకరమైన కంఠముగలవాడు, శివుడు}; కొల్చెదన్ = సేవించెదను.

9-228-వ.| అని = అని; యెఱింగించి - ఎఱిగించి = తెలిపి; వీడ్కొని = శలవుతీసుకొని; చని = వెళ్ళి; భగీరథుండు = భగీరథుడు; మహేశ్వరునుద్దేశించి - మహేశ్వరున్ = పరమశివుని; ఉద్దేశించి = గురించి; గ్రద్దనఁదపంబు - గ్రద్దన = వెంటనే; తపంబున్ = తపస్సు; చేసిన - చేసినన్ = చేయగా.

9-229-ఆ.| భక్తవత్సలుండు - భక్త = భక్తులకు; వత్సలుండు = వాత్సల్యము కలవాడు; ఫాలాక్షుఁడా - ఫాలాక్షుడు = పరమశివుడు {ఫాలాక్షుడు - ఫాలమున (నుదుట) అక్షుడు (కన్నుగలవాడు) , శంకరుడు}; ఆ = ఆ; భగీరథుని = భగీరథుని; మెచ్చి = మెచ్చుకొని; నిజ = తనయొక్క; శిరంబునందు - శిరంబున్ = తల; అందున్ = పైన; శౌరిపాదపూతసలిలమై - శౌరి = విష్ణుని {శౌరి - శూరుని మనుమడు, కృష్ణుడు}; పాద = పాదములనునోకి; పూత = పవిత్రమైన; సలిలము = జలము; ఐ = అయ్యి; దివినుండి - దివి = ఆకాశము; నుండి = నుండి; ధరకు - ధర = భూమి; కున్ = కి; వచ్చు = వచ్చెడి; గంగఁదాల్చెనపుడు - గంగన్ = దేవ గంగను; తాల్చెన్ = ధరించెను; అపుడు = అప్పుడు.

9-230-వ.| ఇట్లమ్మహానదీప్రవాహంబు - ఇట్లు = ఈ విధముగ; ఆ = ఆ; మహా = గొప్ప; నదీ = నదియొక్క; ప్రవాహంబున్ = ప్రవాహము; పురారాతిజటాజూటరంధ్రంబులవలన - పురారాతి = పరమశివుని {పురారాతి - త్రిపురములకి రాతి (శత్రువు), శంకరుడు}; జటా = జడల; జూట = ముడి; రంధ్రముల = ఖాళీల; వలన = నుండి; వెలువడి = బయటకువచ్చి; నిరర్గళాయమానంబై - నిరర్గళ = అడ్డులేకుండ; ఆయమానంబు = వచ్చెడిది; ఐ = అయ్యి; నేలకుఁజల్లించి - నేల = భూమి; కున్ = మీదకి; జల్లించి = కారి, ఉరికి; నెఱసి = వ్యాపించి; నిండి = నిండి; పెల్లు = మిక్కిలి వడిగా; పెల్లిగొని = ప్రవహించి; పెచ్చుపెరిగి = పొంగిపొరలి; విచ్చలవిడింగ్రేపువెంబడినుఱక - విచ్చలవిడిన్ = ఇష్టంవచ్చినట్లు; క్రేపు = దూడ; వెంబడిన్ = కూడ; ఉఱక = దూకెడి; క్రేళ్ళుఱుకు = గంతులిడెడి; మఱకప్రాయంపుఁగామధేనువు - మఱకప్రాయంపు = నవయౌవనములోనున్న; కామధేనువు = కామధేనువు {కామధేనువు - కోరినవస్తువులిచ్చెడి దేవతా గోవు}; చందంబున - చందంబునన్ = వలె; ముందఱికి - ముందఱికిన్ = ముందుకు; నిగుడుచు = సాగుతూ; ముద్దుఁజందురుతోడి - ముద్దు = ముద్దులొలుకు; చందురు = చంద్రుని; తోడి = తోటి; నెయ్యంబునఁగ్రయ్యనడరి - నెయ్యంబునన్ = స్నేహముతో; క్రయ్యనడరి = ఉప్పొంగి; చొప్పుదప్పక - చొప్పు = దారి; తప్పక = తప్పకుండగ; సాఁగిచనుదెంచు - సాగి = కాలువలుగట్టి; చనుదెంచున్ = వచ్చు; సుధార్ణవంబు = పాలసముద్రము; క్రైవడిఁబెంపుఁగలిగి - క్రైవడిన్ = వలె; పెంపు = అతిశయము; కలిగి = కలిగి; మహేశ్వరు - మహేశ్వరు = పరమశివుని; వదనగహ్వరంబువలననోంకారంబు - వదనగహ్వరంబు = నోటి; వలన = నుండి; ఓంకారంబు = ఓంకారము; పిఱుంద - పిఱుందన్ = అనుసరించి; వెలువడు = బయటకొచ్చెడి;

శబ్దబ్రహ్మంబు = శబ్దబ్రహ్మము; భంగినదభ్రవిభ్రమంబై - భంగిన్ = వలె; అదభ్ర = అతివిస్తారమైన; విభ్రమంబు = విలాసముకలది; ఐ = అయ్యి; యమ్మహీపాలతిలకంబు - ఆ = ఆ; మహీపాల = రాజులలో {మహీపాలుడు - మహి (భూమి)ని పాలించువాడు, రాజు}; తిలకంబు = శ్రేష్ఠుని; తెరువు = దారిని; వెంటనంటి = అనుసరించి; వచ్చు = వస్తున్న; వెలియేనుఁగుతొండంబులననుకరించి - వెలి = తెల్లని; ఏనుగు = ఏనుగు; తొండంబులన్ = తొండములను; అనుకరించి = వలె; పఱచు = పరుగెట్టెడి; వఱదమొగంబులును - వఱద = ప్రవాహపువెల్లువల; మొగంబులునున్ = ముందుభాగములును; వఱదమొగంబుల = వరదపోటుల; పిఱుందనందంద - పిఱుందన్ = వెంట; అందంద = అక్కడక్కడ; క్రందుకొని = కమ్ముకొని; పొడచూపి = కనిపించి; తొలంగు = తొలగిపోయెడి; బాలశారదాకుచకుంభంబులకు నగ్గలంబైన - బాలశారదా = చిన్నపిల్లకి; శారదా = కొత్తగా పుట్టిన; కుచ = స్తనములనెడి; కుంభంబుల్ = కలశముల; కున్ = కి; అగ్గలంబ = మించినవి; ఐన = అయిన; బుగ్గలును = నీటిపొంగులును; బుగ్గలసంగడంబునంబారిజాతకుసుమ - బుగ్గల = నీటిపొంగులతో; సంగడంబునన్ = చేరికవలన; పారిజాత = పారిజాత; కుసుమ = పూల; స్తబకంబుల = గుత్తులయొక్క; చెలువంబులందెగడు - చెలువంబులన్ = చక్కదనములను; తెగడు = పరిహసించెడి; వెలినురువులును - వెలి = తెల్లని; నురువులును = నురగలు; వెలినురువుల - వెలి = తెల్లని; నురువుల = నురగల; చెంగటనర్థోన్మీలితకర్పూరతరు - చెంగటన్ = పక్కన; అర్థ = అర; ఉన్మీలిత = విరిసిన; కర్పూర = కర్పూర; తరు = చెట్ల; కిసలయంబులఁచక్కందనముఁ - కిసలయంబులన్ = చిగుళ్ళ; చక్కందనము = సోయగములను; గేలిగొను = పరిహసించెడి; సుళ్ళును = సుడిగుండములును; సుళ్ళ = సుడుల; కెలంకుల - కెలంకులన్ = పక్కలందలి; ధవళజలధరరేఖాకారంబుల - ధవళ = తెల్లని; జలధర = మేఘముల; రేఖ = అందమైన; ఆకారంబుల = రూపుల; బాగు = చక్కదనమును; మెచ్చని = అంగీకరించని; నిడుద = పొడవైన; యేఱులునునేఱులంగలసి - ఏఱులును = ప్రవాహములు; ఏఱులన్ = ప్రవాహములో; కలసి = కలిసిపోయి; వాయువశంబుననొండొంటిందాఁకి - వాయు = గాలివేగము; వశంబునన్ = వలన; ఒండొంటి = ఒకదానినొకటి; తాకి = తగిలి; బిట్టుమిట్టించి - బిట్టు = మిక్కిలి; మిట్టించి = నిక్కి; మీఁదికెగయు - మీద = పై; కిన్ = కి; ఎగయు = లేచెడి; దురితభంగంబులైన - దురిత = పాపముల; భంగంబులున్ = నాశకరములు; ఐన = అయినట్టి; భంగంబులును = అలలు; భంగంబులకొనల - భంగంబుల = అలల; కొనలన్ = చివర్లయందు; ఛిన్నభిన్నంబులై - ఛిన్నభిన్నంబులు = విరిగిపోయినవి; ఐ = అయ్యి; కుప్పించి = గెంతి; యుప్పరంబెగసి - ఉప్పరంబున్ = పైకి; ఎగసి = ఎగిరిపడి; ముత్తియంపుసరుల - ముత్తియంపు = ముత్యాల; సరుల = దండల; వడుపున = వలె; మల్లికాదామంబుల - మల్లికా = మల్లిపూల; దామంబుల = మాల; తెఱంగునఁగర్పూరఖండకదంబంబుల - తెఱంగున = వలె; కర్పూర = కర్పూపు; ఖండ = బిళ్ళల; కదంబంబుల = పేర్లు; చెలువంబుననిందుశకలంబుల - చెలువంబునన్ = చక్కదనములతో; ఇందు = చంద్రుని; శకలంబుల = కళల; తేజంబునఁదారకానికరంబుల - తేజంబునన్ = ప్రకాశముతో; తారకా = చుక్కల; నికరంబు = గుంపుల; పొలుపున - పొలుపునన్ = వలె; మెఱయుచు = మెరుస్తూ; ముక్తికన్యావశీకరంబులైన - ముక్తి = మోక్షము అనెడి ; కన్యా = కన్యను; వశీకరంబులు = స్వాధీనముచేయగలవి; ఐన = అయిన; శీకరంబులునుంగలిగి - శీకరంబులును = తుంపరలు; కలిగి = ఉండి; మధ్యమలోకశ్రీకరంబై - మధ్యమలోక = భూలోకమున {మధ్యమలోక - పైలోకములు స్వర్గాది కిందివి పాతాళాది మధ్యది భూలోకము}; శ్రీకరంబు = మంగళప్రదముచేసెడిది; ఐ = అయ్యి; శ్రీకరంబు -

శ్రీ = లక్ష్మీదేవి; కరంబు = చేయి; **తెఱంగున** - తెఱంగునన్ = వలె; **విష్ణుపదంబు** - విష్ణుపదంబున్ = విష్ణుమూర్తి పాదములను; ముట్టి = తాకి; **విష్ణుపదంబు** - విష్ణుపదంబున్ = వైకుంఠము; **భాతినుల్లసిత** - భాతిన్ = వలె; ఉల్లసిత = విలసిల్లెడి; **హంసరుచిరంబై** - హంస = పరమహంసలతో, హంసలతో; రుచిరంబు = ప్రకాశించెడిది; ఐ = అయ్యి; **రుచిరపక్షంబురీతినతి** - రుచిరపక్షంబు = శుక్లపక్షము; రీతిన్ = వలె; అతి = మిక్కిలి; **శోభితకువలయంబై** - శోభిత = శోభిల్లుతున్న; కువలయంబు = కలువలుగలది; ఐ = అయ్యి; కువలయంబు = భూమండలము; **చెన్నున** - చెన్నునన్ = వలె; **బహుజీవనంబై** - బహు = అనేకమైన; జీవనంబు = జీవికలుగలది, నీరుకలది; ఐ = అయ్యి; **జీవనంబులాగున** - జీనంబు = జీవితముల; లాగునన్ = వలె; **సుమనోవికాస** - సుమనస్ = మంటిమనసులను, పూల; వికాస = వికసింపజేసెడిది, వికసించుటలు; **ప్రధానంబై** - ప్రధానంబు = కూడినది; ఐ = అయ్యి; **ప్రధానపర్వంబు** - ప్రధాన = ముఖ్య; పర్వంబు = ఘట్టము; **పొలుపుననేకచక్ర** - పొలుపునన్ = వలె; అనేక = అనేకమైన, పెక్కు; చక్ర = సేనలు, చక్రవాకములు; బక = బకుడు, కొంగలు; భీమ = భీముని, భయంకరమైన; **మహాభంగ** - మహా = గొప్ప, పెద్ద; భంగ = ఘాతములు, అలలు; **సుభద్రార్జునచరిత్రారామంబై** - సుభద్రా = సుభద్ర, మంచికాటుకపిట్ట; అర్జున = అర్జునుడు, తెల్లదనము; చరిత్ర = కథలతో, వర్తనలతో; రామంబు = మనోజ్ఞమైనది; ఐ = అయ్యి; రామ = శ్రీరాముని; **చిత్తంబు** - చిత్తంబున్ = మనసు; **మెలఁపువందనవారిలోఁజొచ్చిన** - మెలపువన్ = మెత్తదనముతో; తన = తనను; వారి = ఆశ్రయించినవారి, నీటి; లోన్ = అందు; చొచ్చిన = ప్రవేశించిన, మునిగిన; **దోషాచరులకభయప్రదానచణంబై** - దోషాచరుల్ = రాక్షసుల, పాపుల; కున్ = కు; అభయ = శరణమును; ప్రదాన = ఇచ్చుటలో; చణంబు = సమర్థమైనది; ఐ = అయ్యి; ప్రదానచణ = గొప్పదాతయొక్క; **వర్తనంబు** - వర్తనంబున్ = ప్రవర్తన, నడవడిక; **భాతి** - భాతిన్ = వలె; **సముపాసిత** - సమ = మిక్కిలి; ఉపాసిత = సేవించిన, పూజించిన; **మృత్యుంజయయంబై** - మత్యుంజయంబు = అమరత్వంగలది, శివుడు కలది ; ఐ = అయ్యి; **మృత్యంజయురూపంబు** - మృత్యుంజయ = శివుని; రూపంబున్ = స్వరూపము; పోలిక = వలె; **విభూతిసుకుమారంబై** - విభూతి = భస్మముతో, సంపదతో; సుకుమారంబు = అందమైనది, మృదువైనది; ఐ = అయ్యి; **కుమారచరిత్రంబు** - కుమార = కుమారస్వామి; చరిత్రంబు = కథలు; **తేవనుగ్రౌంచ** - తేవను = వలె; క్రౌంచ = క్రౌంచపర్వతాదుల, కొంగల; **ప్రముఖవిజయంబై** - ప్రముఖ = ముఖ్యులపై, మున్నగువానితో; విజయంబు = జయముగలది, జయకరమైనది; ఐ = అయ్యి; విజయ = అర్జునుని; **రథంబు** - రథంబున్ = రథము; **భాతి** - భాతిన్ = వలె; **హరిహయామంథరంబై** - హరి = సూర్యుని; హయ = గుర్రముల; అమంథరంబు = వేగముగలది; ఐ = అయ్యి; **మంథరవిచారంబుగ్రద్దన** - మంథర = మంథరయొక్క; విచారంబున్ = ఆలోచనవలె; గ్రద్దన = శీఘ్రముగ; **మహారామగిరివనప్రవేశకామంబై** - మహారామ = గొప్పరాముని, గొప్పతోటలు; గిరి = కొండలు; వన = అడవులలో; ప్రవేశ = చేరుటను; కామంబున్ = కోరెడిది; ఐ = అయ్యి; **కామకేతనంబు** - కామ = మన్మథుని; కేతనంబు = జండా; **పెల్లుననుద్దీపిత** - పెల్లున = వలె; ఉద్దీపిత = విలసిల్లెడి; **మకరంబై** - మకరంబు = మొసళ్ళుకలది; ఐ = అయ్యి; **మకరకేతనుబాణంబు** - మకరకేతను = మన్మథుని {మకరకేతనుడు - జండాపై మొసలి కలవాడు, మన్మథుడు}; బాణంబు = బాణము; కైవడి = వలె; **విలీనపరవాహినీకలిత** - విలీన = ప్రవేశించిన, లీనమైన; పరవాహినీ = శత్రు, ఇతర; వాహినీ = సైన్యముతో, ప్రవాహములు; కలిత = కూడిన, కలిగినది; **శంబరంబై** - శంబరంబు = శంబరాసురుడుగలది, ఎర్రని చిన్న జింకలుగలది ; ఐ = అయ్యి; శంబరారాతి = మన్మథుని {శంబరారాతి -

శంబరుని శత్రువు, మన్మథుడు}; చిగురుగొంతంబుసూటినధ్వగవేదనాశమనంబై - చిగురు = చిగురుటాకు; కొంతంబున్ = బాకు; సూటిన్ = వలె; అధ్వగ = బాటసారులు; వేదనా = తాపాన్ని; శమనంబు = తొలగించెడిది; ఐ = అయ్యి; శమనదండంబుజాడ - శమన = యముని; దండంబున్ = దండము; జాడన్ = వలె; నిమ్నోన్నత = అల్పుల అధికులపట్ల, ఎత్తుపల్లాలురేకుండ; సమవృత్తంబై - సమవృత్తంబు = సమానంగా మెలిగెడిది; ఐ = అయ్యి; వృత్తశాస్త్రంబు = ఛందోశాస్త్రము; విధంబున - విధంబునన్ = వలె; వడిగలిగి - వడి = బిగువు, వేగము; కలిగి = ఉండి; సదా = ఎల్లప్పుడు; గురులఘువాక్యచ్ఛటాపరిగణితంబై - గురు = గురువులు, పెద్దవైన; లఘు = లఘువులు, చిన్నవైన; వాక్యత్ = మాటల, పలికెడి; చటన్ = మెరుపులతో, శబ్దములతో; పరిగణితంబు = గణములుగలది, ఎంచదగ్గది; ఐ = అయ్యి; గణితశాస్త్రంబు - గణితశాస్త్రంబున్ = గణితశాస్త్రము; కొలఁదిని - కొలదిని = వలె; ఘన = ఘనములు, గొప్ప {ఘనములు - పోడవు, వెడల్పు, ఎత్తుగలవి}; ఘనమూల = ఘనమూలములు, దట్టమైన వేర్లు {ఘనమూలము - ఏ సంఖ్యనైతే దానిని దానితోనే 2 సార్లు గుణించినప్పుడు వచ్చెడి రెండవ సంఖ్య యొక్క ఘనమూలము ఆ సంఖ్య }; వర్గమూల = వర్గమూలములు, సజాతి వేర్లు {వర్గమూలము - ఏ సంఖ్యనైతే దానిని దానితోనే గుణించగా వచ్చెడి సంఖ్య యొక్క వర్గమూలము ఆ సంఖ్య }; సంకలిత = కలిగినది, కలిసిపోయినవి; భిన్నమిశ్రప్రకీర్ణఖాత - భిన్న = భిన్నములు, వేరుజాతులు; మిశ్ర = కలగలిసి, కలిసిపోయి; ప్రకీర్ణ = చిక్కులుకలిగి, చిక్కుపడిపోయినవిగల; ఖాత = కష్టాలతో, లోయలుతో; భీష్మంబై - భీష్మంబు = భీతికొలిపెడిది; ఐ = అయ్యి; భీష్మపర్వంబు = భీష్మపర్వము; పెంపుననసేక - పెంపునన్ = వలె; అనేక = అనేకమైన; భగవద్గీతంబై - భగవత్ = భగవంతుని, సుఖకరమైన; గీతంబు = స్తుతులుగలది, శబ్దములుకలది; ఐ = అయ్యి; గీతశాస్త్రంబు - గీతాశాస్త్రంబు = భగవద్గీత; నిలుకడను = వలె; మహాసుషిరతను - మహా = గొప్ప, పెద్ద; సుషిరతను = లయతో, గువ్వగుత్తికచెట్లతో; ఘన = అధికమైన; నానాశబ్దంబై - నానా = రకరకముల; శబ్దంబు = శబ్దములుగలది; ఐ = అయ్యి; శబ్దశాస్త్రంబు - శబ్దశాస్త్రము = వ్యాకరణము; మర్యాదనచ్చు - మర్యాదన్ = వలె; అచ్చు = అచ్చులు, అచ్చమైన; వడి = బిగువు, వేగము; హల్లుగలిగి - హల్లు = హల్లులు, తొట్రుపాటు; కలిగి = ఉండి; మహాభాష్యరూపావతారవృత్తి - మహాభాష్య = పాణినిసూత్రములకు వ్యాఖ్యానము; రూపావతార = ఆవిష్కరణ; వృత్తిన్ = వలె; వృద్ధిగుణసమర్థంబై - వృద్ధి = వృద్ధినికలిగించెడి; గుణ = లక్షణములు; సమర్థంబు = శక్తిగలది; ఐ = అయ్యి; యర్థశాస్త్రంబు - అర్థశాస్త్రంబు = అర్థశాస్త్రము; మహిమను = వలె; బహుప్రయోజనప్రమాణదృష్టాంతంబై - బహు = అనేక; ప్రయోజన = యోజనములకొలది; ప్రమాణ = కొలతలు, పొడవులతో; దృష్టాంతంబు = ఉదహరింపబడినది, కనబడునది; ఐ = అయ్యి; దృష్టాంతంబు = ఉదాహరణలు; తెఱంగున - తెఱంగునన్ = వలె; సర్వసామాన్యగుణవిశేషంబై - సర్వసామాన్య = పోలికల, అందరికి అందుబాటులోనుండెడి ; గుణ = గుణములతో; విశేషంబు = ప్రత్యేకతలుగలది, శ్రేష్ఠమైనది; ఐ = అయ్యి; శేషవ్యాపారంబుకరణిని - శేష = ఆదిశేషుని; వ్యాపారంబు = కార్యము; కరణిని = వలె; సుస్థిరోద్ధరణతత్పరంబై - సుస్థిర = స్థిరత్వమును, స్థిరమైన; ఉద్ధరణ = నిలబెట్టుటందు, వృద్ధిని కలిగించుటందు ; తత్పరంబు = లగ్నమైనది; ఐ = అయ్యి; పరబ్రహ్మంబు = పరబ్రహ్మ; గరిమనతిక్రాంతానేకనిగమంబై - గరిమన్ = వలె; అతిక్రాంత = మించిపోబడిన, దాటిన; అనేక = అనేకమైన, పెక్కు; నిగమంబు = వేదజ్ఞానముకలది, దార్లుగలది; ఐ = అయ్యి; నిగమంబు = వేదముల; నడవడిని = వలె; బ్రహ్మవర్ణపదక్రమసంగ్రహంబై - బ్రహ్మ = పరబ్రహ్మ, అధికమైన; వర్ణ = వర్ణమాల, రకముల; పద = పలుకుల, శబ్దముల;

క్రమ = పద్ధతుల, వరుసలతో; సంగ్రహంబు = సమగ్రము, కూడిక; ఐ = అయ్యి; గ్రహశాస్త్రంబు = ఖగోళశాస్త్రము; **పరిపాటినిగర్కట** - పరపాటిన్ = వలె; కర్కాటక = పీతలు; మీన = చేపల; మిథున = జంటలు; **మకరరాశిసుందరంబై** - మకర = మొసళ్ళ; రాశి = నక్షత్రరాశులతో, గుంపులతో; సుందరంబు = అందమైనది; ఐ = అయ్యి; సుందరి = అందగత్తె; **ముఖంబు** - ముఖంబున్ = మోము; **పోడిమిని** - పోడిమిన్ = వలె; నిర్మల = స్వచ్ఛమైన; **చంద్రకాంతంబై** - చంద్రకాంతంబు = చంద్రుని కాంతిగలది; ఐ = అయ్యి; **కాంతాధరంబు** - కాంతా = సుందరియొక్క; అధరంబు = పెదవి; రుచిని = వలె; **శోణచ్ఛాయావిలాసంబై** - శోణ = ఎరుపు, దుండిగపుమొక్కల; ఛాయన్ = రంగుతో, పల్చటివ్యాప్తితో; విలాసంబు = విలసిల్లుతున్నది; ఐ = అయ్యి; **విలాసవతికొప్పునొప్పునఁగృష్ణనాగాధికంబై** - విలాసవతి = శృగారవతి; కొప్పు = జుట్టుముడి; ఒప్పునన్ = వలె; కృష్ణ = నల్లదనము, నల్లటి; నాగ = నాగరము (ఆభరణము), పాములతో; అధికంబు = అతిశయిల్లునది; ఐ = అయ్యి; **యధికమతిశాస్త్రసంవాదంబు** - అధికమతి = బుద్ధిమంతుని; శాస్త్రసంవాదంబు = శాస్త్రీయ చర్చ; **నొంపునసపారసరస్వతీవిజయ** - నొంపునన్ = వలె; అపార = అంతులేని, విస్తారమైన; సరస్వతీ = శారదాదేవి, సరస్వతీనది; విజయ = గెలుపుతో, సంగమముతో; **విభ్రమంబై** - విభ్రమంబు = విల్లసిల్లునది, సుడిగలది; ఐ = అయ్యి; **విభ్రమవతిచనుదోయి** - విభ్రమవతి = సుందరాంగి; చను = స్తనముల; దోయి = జంట; **పగిది** - పగిదిన్ = వలె; **నిరంతరపయోవ్యాప్తాఖిలలోక** - నిరంతర = ఎడతెగని; పయస్ = పాలచే, నీటి; వ్యాప్త = నిండి, ప్రవాహముచే; అఖిల = అందరు, సమస్తమైన; లోక = పిల్లలకు, లోకులకు; జీవనప్రద = జీవనాధారమైన; **తుంగభద్రాతిరేఖాసలలితంబై** - తుంగ = దీర్ఘమైన {తుంగము - పొడవైనది , తురంగ అని పాఠాంతరము ఉంది , తురంగము, త్వరితముగలది}; భద్ర = క్షేమకరమైన; అతిరేఖ = అతిశయముతో; సలలితంబు = మృదువైనది, మంచినీరు కలది; ఐ = అయ్యి; లలితవతి = ముగ్దయొక్క; నగవు = మందహాసము; **మించుననపహసిత** - మించునన్ = వలె; అపహసిత = వెక్కిరించబడిన; **చంద్రభాగధేయంబై** - చంద్ర = చంద్రుని; భాగధేయంబు = తునకవంటిది; ఐ = అయ్యి; భాగధేయవంతుని = భాగ్యవంతుని; వివాహంబు = పెండ్లి; **లీల** - లీలన్ = వలె; **మహామేఖలకన్యకావిస్తారంబై** - మహా = గొప్ప; మేఖలకన్యకా = ఒడ్డాణములుగలస్త్రీలు, నర్మదానదికంటె; విస్తారంబు = అధికముగాగలది, విస్తారమైనది; ఐ = అయ్యి; తార = తార; కెంగేలి = కెంపులచేతి; **యొడికంబుననాక్రాంత** - ఒడికంబునన్ = వలె; **సూర్యతనయంబై** - సూర్యతనయంబు = సుగ్రీవుడుకలది, యమునానదికలది {సూర్యతనయ - 1. సూర్యుని పుత్రిక, యమున, 2. సూర్యుని పుత్రుడు, 1సుగ్రీవుడు 2కర్ణుడు}; ఆక్రాంత = స్పర్శించినది, కలిపేసుకొన్నది; ఐ = అయ్యి; **సూర్యతనయు** - సూర్యతనయ = కర్ణుని; **శరవర్షంబు** - శర = బాణముల; వర్షంబు = వర్షము; **పోలిక** - పోలికన్ = వలె; **భీమరథ్యాటోపవారణంబై** - భీమరథ్య = భీమునిరథపు, భీమరథీనది; ఆటోప = విజృంభణమును; వారణంబు = అడ్డుకొన్నది; ఐ = అయ్యి; వారణంబు = ఏనుగు; **పరుసునంబుష్కరోన్నత** - పరుసున్ = వలె; అంబు = నీరుగల, నీటి; పుష్కర = ఏనుగుతొండముచివర, తామరతో; ఉన్నత = పైకెత్తబడిన, అతిశయించిన; **సంరంభంబై** - సంరంభంబు = విజృంభణము కలది; ఐ = అయ్యి; రంభ = రంభయొక్క; నెమ్మోము = నిండు ముఖము; **డాలున** - డాలునన్ = వలె; **సురసాతిశయదశంబై** - సు = మంచి; రస = సరసము, నీటితో; అతిశయదశంబు = అతిశయించినది; ఐ = అయ్యి; దశరథతనయు = రామచంద్రుని {దశరథతనయుడు - దశరథుని పుత్రుడు, రాముడు}; బొమముడి = కోపపు భ్రుకుటి; **చాడ్పున** - చాడ్పునన్ = వలె; **సింధుగర్వప్రభంజనంబై** - సింధు = సముద్రుని; గర్వ = గర్వమును; ప్రభంజనంబు =

విరగగొట్టినది; ఐ = అయ్యి; ప్రభంజతనయు - ప్రభంజనతనయు = భీముని {ప్రభంజనతనయుడు - వాయుపుత్రుడు, భీముడు}; గదపెట్టు - గద = గదాయుధము; పెట్టు = దెబ్బ; మాడ్కిని = వలె; సమీపగతదుశ్శాసనదుర్మద - సమీపగత = దరిచేరిన, సమీపించినవారి; దుశ్శాసనదుర్మద = దుశ్శాసనునిగర్వమును, మహాపాపములను {దుశ్శాసన - దు (చెడుగ) శాసన (ఆజ్ఞాపించుట)}; నివారకరంబై - నివారకంబు = తొలగించెడిది; ఐ = అయ్యి; వారకన్యక = వేశ్య; ముంజేతి = మణికట్టు; గతిని = వలె; ముహుర్ముహురుచ్చలిత - ముహుర్ముహుర్ = మాటిమాటికి; ఉచ్చలిత = కదలెడి, పారెడి; కంకణాలంకృతంబై - కంకణ = కంకణములతో, నీటిబిందువులతో; అలంకృతంబు = అలంకరింపబడినది; ఐ = అయ్యి; కృతయుగంబునోజనపంకంబై - కృతయుగంబు = కృతయుగము; ఓజన్ = వలె; అపంకంబు = పాపములేనిది, బురదలేనిది; ఐ = అయ్యి; పంకజాసను = బ్రహ్మదేవుని {పంకజాసనుడు - పంకజము (పద్మము) ఆసనముగా కలవాడు , బ్రహ్మ}; ముఖంబునోఅపునఁబ్రభూత - ముఖంబున్ = మోముల; ఒఅపునన్ = వలె; ప్రభూత = అధికమైన, ఉన్నతమైన; ముఖ్యవర్ణంబై - ముఖ్యవర్ణంబు = తెలుపురంగుకలది, బ్రాహ్మణజాతిచే ఆశ్రయింపబడినది; ఐ = అయ్యి; వర్ణగుణితంబు - వర్ణ = అక్షరముల; గుణితంబు = గుణింతముల; తెఅకువను = వలె; బహుదీర్ఘబిందువిసర్గంబై - బహు = అనేకమైన, పెక్కు; దీర్ఘ = దీర్ఘములు, పెద్ద; బిందు = సున్న, బిందువులతో; విసర్గంబు = రెండుసున్నలు కలది, వెదజల్లుతున్నది; ఐ = అయ్యి; సర్గబంధకావ్యంబు - సర్గ = అధ్యయములతో; బంధ = కూర్చబడిన; కావ్యంబు = రచన; విన్ననువున - విన్ననువునన్ = వలె; గంభీరభావమధురంబై - గంభీర = గంభీమైన, లోతైన; భావ = భావములతో, స్వభావముతో; మధురంబు = మధురమైనది, తియ్యనినీరు కలది ; ఐ = అయ్యి; మథురాపురంబు = మథురానగరము; సొబగున - సొబగునన్ = వలె; మహానందనందనంబై - మహానంద = గొప్పనందుని, గొప్పఆనందానికి; నందనంబు = పుత్రుడుగాగలది, నందనవనమైనది; ఐ = అయ్యి; నందనవనంబు = నందనవనము; పొందున - పొందునన్ = వలె; విహరమాణ = విహరిస్తున్న; కౌశికంబై - కౌశికంబు = ఇంద్రుడు కలది , కౌశకీనది కలది ; కౌశికహయంబురీతి - కౌశికహయంబు = ఉచ్చైశ్రవము; రీతిన్ = వలె; సుదశధ్రువంబై - సు = మంచి; దశ = దశ; ధ్రువంబు = గుర్రపుసుడి కలది, ఎడతెగనిది; ఐ = అయ్యి; ధ్రువుతలంపు - ధ్రువు = ధ్రువుని; తలంపు = భావములు; క్రియంగ్రియాబరిశీలిత - క్రియన్ = వలె; క్రియాపరిశీలిత = ఉపాయముగా పరిశీలింపబడిన; విశ్వంభరంబై - విశ్వంభరంబు = విష్ణుమూర్తి కలది, లోకపాలన కలది {విశ్వంభరుడు - జగత్తును భరించువాడు, విష్ణువు}; ఐ = అయ్యి; విశ్వంభరుని - విశ్వంభరున్ = విష్ణుమూర్తి; శంఖంబు = శంఖము; రూపున - రూపునన్ = వలె; దక్షిణావర్తోత్తరంబై - దక్షిణావర్తోత్తరంబు = కుడివైపుకి ఆవృతము కలది , దక్షిణమునకు ఉత్తరమునకు మరలునది ; ఐ = అయ్యి; యుత్తరావివాహంబు - ఉత్తరా = ఉత్తరయొక్క; వివాహంబు = పెండ్లి; చందంబునఁబ్రముదితనరంబై - చందంబునన్ = వలె; ప్రముదిత = మిక్కిలి సంతోషించిన; నరంబు = అర్జునుడు కలది, మానవులు కలది ; ఐ = అయ్యి; నరసింహునఖరంబుల - నరసింహు = నరసింహుని; నఖరంబుల = గోళ్ళ; భాతినాశ్రితప్రహ్లాదగురువిభవ - భాతిన్ = వలె; ఆశ్రిత = ఆశ్రయించిన, ఆశ్రయులకు; ప్రహ్లాద = ప్రహ్లాదుని, మిక్కిలి ఆనందము; గురు = అధికమైన, గొప్ప; విభవ = వైభవములను, సంపదను; ప్రదానంబై - ప్రదానంబు = కలిగించినది, ఇచ్చునది; ఐ = అయ్యి; దానకాండంబు - దాన = దానములను చేయు ; కాండంబు = సమూహముల; సిరింగామధేనుకల్పలతాద్యభివనంబై - సిరిన్ = వలె; కామధేనువు = కామధేనువు; కల్పలతా = కల్పవృక్షము; ఆది =

మున్నగువానితో; అభివనంబు = కూడినది; ఐ = అయ్యి; **నవసూతికాకుచంబు** - నవసూతికా = బాలింతరాలి; కుచంబున్ = స్తనము; పేర్మిని = వలె; **నిరంతరపయోవర్ధనంబై** - నిరంతర = ఎల్లప్పుడు; పయస్ = పాలు, నీటితో; వర్ధనంబు = పొంగెడిది; ఐ = అయ్యి; ధనదు = కుబేరుని; **నిలయంబు** - నిలయంబున్ = నివాసము; తూనికను = వలె; సంభృత = నిండిన; మకర = మకరము, మొసలి; పద్మ = పద్మము, తామరలు; మహాపద్మ = మహాపద్మము, మెట్టతామరలు; **కచ్ఛపంబై** - కచ్ఛపంబు = కచ్ఛపము అనెడి నిధులు కలది, తాబేళ్ళు ఉన్నది; ఐ = అయ్యి; **కచ్ఛపకర్పరంబు** - కచ్ఛప = ఆదివరాము యొక్క ; కర్పరంబు = పై డిప్ప, చిప్ప; **బలిమినిబతితశైలసముద్ధరణంబై** - బలిమిని = వలె; పతిత = పడుతున్న, భర్తవలె అదుపుచేయు; శైల = మంథరపర్వతమును, కొండలవంటిగట్లుతో; సముద్ధరణంబు = ఎత్తబడినది, కాపాడబడునది; ఐ = అయ్యి; ధరణీధరంబు = కొండల; **సాటినుత్తుంగతటముఖ్యంబై** - సాటిన్ = వలె; ఉత్తుంగ = ఎత్తైన; తట = చరియలు, గట్లు; ముఖ్యంబు = కలది; ఐ = అయ్యి; **ముఖ్యవరాహంబుగరిమనున్నత** - ముఖ్యవరాహంబు = ఆదివరాహము; గరిమన్ = వలె; ఉన్నత = గొప్ప; **క్షమంబై** - క్షమంబు = ఓర్పు కలది ; ఐ = అయ్యి; **క్షమాసురహస్తంబుగరగరికను** - క్షమాసుర = బ్రాహ్మణుని {క్షమాసురుడు - క్షమ (భూమికి) సురుడు (దేవత), బ్రాహ్మణుడు}; హస్తంబు = చేతి; కరగరికను = వలె; **సత్పవిత్రమనోరామంబై** - సత్ = మంచి; పవిత్రంబు = పుణ్యకరమైన; మనోరామంబు = ఇంపుకలది; ఐ = అయ్యి; రామచంద్రుని = శ్రీరాముని; **బాణంబుకడిందినభ్యాగతఖరదూషణ** - బాణంబు = బాణము; కడింది = వలె; అభ్యాగత = ఎదిరించివచ్చెడి, చేరవచ్చెడి; ఖర = ఖరుని, కఠినుల; దూషణ = దూషణుని, పాపుల; **మదాపహరణ** - మద = గర్వమును, అహంకారమును; అపహరణ = నాశనము యందు; **ముఖరంబై** - ముఖరంబు = ముఖ్యంబైనది; ఐ = అయ్యి; **ముఖరరామకుఠారంబు** - ముఖరరామ = పరశురాముని; కుఠారంబు = గొడ్డలి; రీతిని = వలె; **భూభృన్మూలచ్ఛేదన** - భూభృత్ = రాజుల, పర్వతరాజముల; మూలత్ = సమూలంగా; ఛేదన = సంహరించుటందు, పెల్లగించుటందు; **ప్రబలంబై** - ప్రబలంబు = మిక్కలి శక్తి కలది; ఐ = అయ్యి; **బలరామహలంబుభాతినిబ్రతికూల** - బలరామ = బలరాముని; హలంబున్ = నాగలి; భాతిన్ = వలె; ప్రతికూల = శత్రువుల, ఇరుపక్కలగట్లను; **సన్నికర్షణప్రబుద్ధంబై** - సన్నికర్షణ = ఉన్మీలించు, ఒరసుకొనెడి; ప్రబుద్ధంబు = లక్షణము కలది; ఐ = అయ్యి; **బుద్ధదేవుని** - బుద్ధదేవుని = బుద్ధుని; మేని = దేహపు; **యెఱుపుననభియాతిరక్షోదార** - ఎఱుపునన్ = ఎర్రదనమువలో; అభియాతిన్ = శత్రువుల, చేరవచ్చిన; రక్షోదార = రాక్షసుల భార్యలకు, రక్షించుఉదారతతో; **మనోహరంబై** - మనోహరంబు = మనోహరమైనది, చక్కటిది; ఆ = అయ్యి; **హరతాండవంబు** - హర = శివుని; తాండవంబు = తాండవము; **మేరనుల్లసితానిమిషంబై** - మేరను = వలె; ఉల్లసిత = సంతోషముగల, ఉత్సాహవంతమైన; అనిమిషంబు = దేవతలుగలది, చేపలు కలది ; ఐ = అయ్యి; **యనిమిషావతారంబు** - అనిమిషావతారంబు = మత్స్యావతారము; కీర్తిని = వలె; **శ్రుతిమంగళప్రదంబై** - శ్రుతి = వేదములకు, చెవులకు; మంగళ = శుభములను, ఇంపును; ప్రదంబు = ఇచ్చునది, కలిగించునది; ఐ = అయ్యి; **ప్రదాతయాగి** - ప్రదాత = గొప్పదాత; ఈగిన్ = దానము; **సూటినర్థపరంపరావామనంబై** - సూటిన్ = వలె; అర్థ = ధన, వస్తువుల; పరంపర = సమూహముతో; ఆవామానంబు = సుముఖమైనది, విస్తారమైనది; **వామనచరణ** - వామన = వామనుని; చరణ = పాదము; రేఖను = వలె; **బలివంశవ్యపనయంబై** - బలి = బలియొక్క, బలమైన; వంశ = కులమును, వెదురుపొదలను; వ్యపనయంబు = నిర్మూలించునది, కదల్చివేయునది; ఐ = అయ్యి; నయశాస్త్రంబు = నీతిశాస్త్రము;

మార్గంబున - మార్గంబునన్ = వలె; సామభేద - సామ = సామ; భేద = భేద; మాయోపాయచతురంబై - మాయ = మాయ; ఉపాయ = ఉపాయములు; చతురంబు = నాలుగుకలది, చాతుర్యముకలది; ఐ = అయ్యి; చతురాననాండంబు = బ్రహ్మాండము {చతురాననాండము - చతురానన (బ్రహ్మ) అండము}; భావంబుననపరిమిత - భావంబునన్ = వలె; అపరిమిత = అపరిమితమైన, లెక్కలేనన్ని; భువనజంతుజాల - భువన = లోకములు, భూజలచర; జంతుజాల = ప్రాణులుచే, జంతువులతో; సేవ్యమానంబై - సేవ్యమానంబు = కొలవబడునది, అనుభవింపబడెడిది; ఐ = అయ్యి; మానిని = మానవతి; యన - అనన్ = లాగ; లోఁతు - లోతు = గుట్టు, లోతు; చూపక = తెలియనీయక; గరిత = ఇల్లాలి; యన - అన = లాగ; చడిచప్పుడుచేయక - చడిచప్పుడు = హడావిడిపడక, ప్రశాంతమై; ముగుద = ముద్దరాలి; యన - అనన్ = లాగ; బయలుపడక = బయటికిపోక, చెలియలిగట్టుదాటక; ప్రమద = జవరాలు; యనగ్రయ్యంబాఱుచుఁబతివ్రత - అనన్ = లాగ; గ్రయ్యంబాఱుచు = శీఘ్రగమనము కలిగి; పతివ్రత = పతివ్రత; యననిట్టట్టుఁజనక - అనన్ = లాగ; ఇట్టట్టున్ = అటునిటు; చనక = పోక; తల్లియననెవ్వియైన - తల్లి = అమ్మ; అనన్ = లాగ; ఎవ్వియైనన్ = అన్నిటిని; లోఁగొనుచు - లోగొనుచు = కడుపులోదాచుకొనుచు; దైవంబన - దైవంబు = దేవత; అనన్ = లాగ; భక్తమనోరథంబులిచ్చుచునంతకంతకు - భక్త = భక్తుల; మనోరథంబులు = కోరికలు; ఇచ్చుచున్ = తీర్చుచు; అంతకంతకు = క్రమక్రమంగా; గుఱిగడచి - గుఱి = లక్ష్యములను; గడచి = దాటుతు; యవాఙ్మనసగోచరంబై - అవాఙ్మనసగోచరంబు = మాటకు మనసుకు అందనిది; అవాఙ్మనసగోచరంబు = అయ్యి; ప్రవహించి = పారి.

9-231-మ.| జగతీనాథు = రాజుయొక్క; రథంబు = రథము; పజ్జ - పజ్జన్ = వెనుక; బహుదేశంబుల్ - బహు = అనేకమైన; దేశంబుల్ = ప్రదేశములను; వడిన్ = వేగముగా; దాఁటి - దాటి = గడచి; తత్సగరక్ష్మాపకుమార - తత్ = ఆ; సగర = సగరుడు అనెడి; క్ష్మాపకుమార = రాకుమారుల {క్ష్మాపకుమారులు - క్ష్మ ప (భూమినేలేడివాని) కుమారులు , రాకుమారులు}; భస్మములమీఁదన్ - భస్మముల = బూడిదల; మీదన్ = పైన; ముంచి = మీంచి; పాఱన్ = ప్రవహించగా; మరున్నగరావాసము - మరున్నగర = స్వర్గమునందు {మరున్నగరము - మరుత్ (దేవతల) నగరము , స్వర్గము}; ఆవాసము = నివసించుటను; వారు = వారు; పొందిరి = పొందిరి; నవీన = సరికొత్త; శ్రీలతో - శ్రీలు = శుభములు; తోన్ = తోటి; గంగనీరు - గంగ = గంగాజలము; గతింగాక - గతిన్ = వలన; కాక = తప్పించి; మహాదురంతసుజన ద్రోహానలం బాఱునే - మహా = గొప్ప; దురంత = దాటరాని; సుజన = పుణ్యాత్ములపట్ల; ద్రోహ = చేసినతప్పు అనెడి; అనలంబు = నిప్పు; ఆఱునే = చల్లారుతుందా, చల్లారదు.

9-232-మ.| హరు = పరమశివుని; మెప్పించి = మెప్పుపొంది; మహాతపోనియతుఁడై - మహా = గొప్ప; తపస్ = తపస్సునందలి; నియతుడు = నిష్ఠకలవాడు; ఐ = అయ్యి; యాకాశగంగానదిన్ - ఆకాశగంగానదిని = ఆకాశగంగను; ధరకుందెచ్చి - ధర = భూమి; కున్ = కి; తెచ్చి = తీసుకొచ్చి; నితాంతకీర్తిలతికాస్తంభంబుగా - నితాంత = అఖండమైన; కీర్తి = యశస్సు అనెడి; లతికా = లతకు; స్తంభంబుగాన్ = ఆధారభూతస్తంభములాగ; నవ్యసుస్థిర - నవ్య = అభినవ; సుస్థిర = మంచినిలకడైన; లీలంబితృకృత్యమంతయునొనర్చెన్ - లీలన్ = విధముగ; పితృకార్యము = తాతలసేవించుటను; అంతయున్ = పూర్తిగా; ఒనర్చెన్ = నెరవేర్చెను; వారితానేక - వారిత = తొలగింపబడిన; అనేక = పలు; దుస్తర = దాటరాని;

వంశవ్యథుఁడా - వంశ = వంశమునకువాటిల్లిన; వ్యథుడు = బాధ కలవాడు; ఆ = గొప్ప; భగీరథుఁడు - భగీరథుడు = భగీరథుడు; నిత్యశ్రీకరుండల్పుఁడే - నిత్య = శాశ్వతమైన; శ్రీకరుండు = మంగళప్రదుడు; అల్పుడే = తక్కువవాడా, కాదు.

9-233-క.| హరిఁదమ - హరిన్ = విష్ణుని; తమ = తమయొక్క; మనములలోనిడి - మనముల = మనసులు; లోన్ = అందు; ఇండి = ధ్యానించి; హరిపాదాంభోజజనితమైన - హరి = విష్ణుమూర్తి; పాద = పాదములనెడి; అంభోజ = పద్మములందు; జనితము = పుట్టినది; ఐన = అయిన; నదిన్ = నదిని; సుస్థిరులై - సుస్థిరులు = నిశ్చలమానసులు; ఐ = అయ్యి; క్రుంకి = స్నానములుచేసి; మునీంద్రులు - ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; హరిఁగలిసిరి - హరిన్ = విష్ణునియందు; కలిసిరి = ఐక్యమయ్యారు; త్రిగుణరహితులై - త్రిగుణరహితులు = త్రిగుణాతీతులు, ముక్తులు; ఐ = అయ్యి; యప్పేళన్ - అప్పేళన్ = అప్పుడు.

9-234-వ.| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; భగీరథునకు - భగీరథున్ = భగీరథుని; కున్ = కి; శ్రుతుండును = శ్రుతుడు; శ్రుతునకు - శ్రుతున్ = శ్రుతుని; కున్ = కి; నాభావరుండును = నాభావరుడు; నాభావరునకు - నాభావరున్ = నాభావరుని; కున్ = కి; సింధుద్వీపుండును = సింధుద్వీపుడు; సింధుద్వీపునికినయుతాయువునునయుతాయువునకు - సింధుద్వీపున్ = సింధుద్వీపుని; కిన్ = కి; అయుతాయువు = అయుతాయువు; అయుతాయువున్ = అయుతాయువుని; కున్ = కి; ఋతుపర్ణుండును = ఋతుపర్ణుడు; జనియించెను = పుట్టెను; అతండు = అతడు.

9-235-ఆ.| నయవిశాలబుద్ధి - నయ = చక్కటి; విశాల = గొప్ప; బుద్ధిన్ = బుద్ధితో; నలచక్రవర్తితో - నల = నలుడు అనెడి; చక్రవర్తి = మహారాజు; తోన్ = తోటి; సంగడీనితనము - సంగడీతనము = స్నేహము; చాలఁజేసి - చాల = బాగా; చేసి = చేసి; యక్షహృదయమతనికవ్యస్తముగనిచ్చి - అక్షహృదయము = అక్షహృదయమనువిద్యని {అక్షహృదయము - 1 అధికసంఖ్యలలో కల వస్తువులనైనను చూచినంతమాత్రముననే లెక్కింపకయే మొత్తము చెప్పగల శక్తి, 2 జూదమునందలి పాచికలనడకలోని రహస్యము తెలియు విద్య }; అతను = అతని; కిన్ = కి; అవ్యస్తముగ = సంపూర్ణముగ; ఇచ్చి = నేర్పి; యశ్వవిద్య - అశ్వవిద్యన్ = అశ్వవిద్యను {అశ్వహృదయము - గుర్రముయొక్క మనోగత భావములు తెలిసికొనగల విద్య }; నేర్చెనతనివలన - నేర్చెను = నేర్చుకొనెను; అతని = అతని; వలనన్ = వలన.

9-236-వ.| ఆ = ఆ; ఋతుపర్ణునకు - ఋతుపర్ణున్ = ఋతుపర్ణుని; కున్ = కి; సర్వకాముండును - సర్వకాముండున = సర్వకాముడు; సర్వకామునకు - సర్వకామున్ = సర్వకాముని; కున్ = కి; మదయంతీ = మదయంతియొక్క; వల్లభుండైన - వల్లభుండు = భర్త; ఐన = అయిన; సుదాసుండునుబుట్టెనా - సుదాసుండును = సుదాసుడు; పుట్టెన్ = జన్మించిరి; ఆ = ఆ; రాజశేఖరుని = రాజశేఖరుని; మిత్రసహుండునుగల్మాషపాదుండునని - మిత్రసహుండును = మిత్రసహుండు; కల్మాషపాదుండును = కల్మాషపాదుడు; అని = అని; చెప్పుదురా - చెప్పుదురు = అంటారు; ఆ = ఆ; భూవరుండు = రాజు; వసిష్ఠుని = వసిష్ఠునియొక్క; శాపంబున - శాపంబునన్ = శాపమువలన; రాక్షసుడయి - రాక్షసుడు = రాక్షసుడు; అయి = ఐ; తన = తనయొక్క; కర్మంబుననపత్యుండయ్యెననిన - కర్మంబునన్ = కర్మానుసారము; అపత్యుండు = అపత్యుడు; అనినన్ = అనగా; విని = విని; పరీక్షిన్నరేంద్రుడేమి - పరీక్షిత్ = పరీక్షిత్తు;

నరేంద్రుండు = మహారాజు; ఏమి = ఎట్టి; **కారణంబున** - కారణంబునన్ = కారణమువలన; **సుదాసునకు** - సుదాసున్ = సుదాసున; కున్ = కు; **గురుశాపంబు** - గురు = గురువుయొక్క; శాపంబు = శాపము; **ప్రాప్తంబయ్యెనని** - ప్రాప్తంబు = కలిగినది; అయ్యెన్ = అయ్యెను; అని = అని; **యడిగిన** - అడిగినన్ = అడుగగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-237-సీ.| ఆ = ఆ; **సుదాసుఁడు** - సుదాసుడు = సుదాసుడు; **వేఁటకై** - వేట = వేటాడుట; కై = కోసము; **వనంబునకేగి** - వనంబున్ = అడవి; కిన్ = కి; ఏగి = వెళ్ళి; గర్వించి = మదించి; **యొక్క** - ఒక్క = ఒకానొక; **రక్కసునిఁజంపి** - రక్కసునిన్ = రాక్షసుని; చంపి = సంహరించి; **వానితోఁబుట్టినవానిఁబోవిడిచిన** - వాని = అతని; తోఁబుట్టినవాని = సోదరుని; పోవిడిచినన్ = పోనివ్వగా; **వాఁడునుదనతోడివాని** - వాడునున్ = అతడు; తన = తనయొక్క; తోడివాని = సోదరుని; చావు = మరణమును; పోనీక = వదలిపెట్టక; **కపటియై** - కపటి = మోసముచేయువాడు; ఐ = అయ్యి; **భూపాలుగృహమున నడబాలతనముననర్థిఁగొలిచి** - భూపాలున్ = రాజుయొక్క; గృహమునన్ = ఇంటిలో; అడబాలతనమునన్ = వంటవానివలె; అర్తిన్ = కోరి; కొలిచి = కొలువులోచేరి; **యుండ** - ఉండన్ = ఉండగ; **వసిష్ఠునకుర్వీశుఁడొక్కనాఁ డన్నంబు జేయంగ నతనిఁబనుప** - వసిష్ఠున్ = వసిష్ఠుని; కున్ = కి; ఉర్వీశుడు = రాజు {ఉర్వీశుడు - ఉర్వి (భూమి)కి ఈశుడు, రాజు}; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; అన్నంబు = భోజనంబు; చేయంగన్ = తినుటకు; అతనిన్ = అతనిని; పనుపన్ = నియమించగా;

9-237.1-తే.| **వాఁడు** - వాడు = అతడు; మానవమాంసంబు = నరమాంసముతో; వండి = వంటచేసి; తెచ్చి = తీసుకొచ్చి; **మునికి** - ముని = ఋషి; కిన్ = కి; **వడ్డింపఁగోపించి** - వడ్డింపన్ = వడ్డించగా; కోపించి = కోపముచేసి; ముని = ఋషి; **నరేంద్రుఁబిలిచి** - నరేంద్రున్ = రాజుని; పిలిచి = పిలిపించి; **మనుజామిషంబునుబెట్టితనుచునలుకతో** - మనుజామిషంబును = నరమాంసమును; పెట్టితి = పెట్టావు; అనుచున్ = అంటు; అలుక = కోపము; తోన్ = తోటి; **రాక్షసుఁడవుగమ్మని** - రాక్షసుడవు = రాక్షసుడవుగా; కమ్ము = అయిపోవుము; అని = అని; **శపించె** - శపించెన్ = శాపమునిచ్చెను.

9-238-వ.| ఇట్లు = ఈ విధముగ; శపియించి = శపించి; పదంపడి = తరువాత; **రాక్షసుండు** - రాక్షుసుండు = రాక్షసుడు; వండి = వంటచేసి; తెచ్చుటయు = తీసుకొచ్చుట; **సుదాసుండెరుంగమియుఁదన** - సుదాసుండు = సుదాసుడు; ఎరుంగమియున్ = తెలియకపోవుట; తన = తనయొక్క; **మనంబుననెఱింగి** - మనంబునన్ = మనసులో; ఎఱింగి = తెలిసి; **వసిష్ఠుఁడు** - వసిష్ఠుడు = విసిష్ఠుడు; **పండ్రెండేండ్లు** - పండ్రెండు = పన్నెండు (12); ఏండ్లు = సంవత్సరములు; **రక్కసుండవయి** - రక్కసుండవు = రాక్షసుడవుగా; అయి = అయ్యి; **యుండుమని** - ఉండుము = ఉండుము; అని = అని; నియమించెను = కట్టుబాటుచేసెను; **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు;

9-239-మ.| గురువున్ = గురువును; **మాఱుశపింతునంచు** - మాఱు = తిరిగి; శంపింతున్ = శంపించెదను; అనుచున్ = అని; **జలముల్గోపంబుతో** - జలముల్ = నీటిని; కోపంబుతోన్ = అలుకతో; దోయిటన్ = దోసిట్లోకి; నరనాథుండు = రాజు

{నరనాథుడు - మానవులకు ప్రభువు, రాజు}; ధరింపఁదత్సతి - ధరింపన్ = తీసుకొనగా; తత్ = అతని; సతి = భార్య; పతిన్వారింప - పతిన్ = భర్తను; వారింపన్ = ఆపగా; మిన్నుందిశల్ - మిన్నున్ = ఆకాశము; దిశల్ = దిక్కులు; ధరయున్ = భూమి; జీవమయంబకా - జీవ = ప్రాణులతో; మయంబ = నిండినది; కాన్ = అయ్యుండగ; నిఖిలముం దాఁజూచి - నిఖిలమున్ = సమస్తమును; తాన్ = అతను; చూచి = చూసి; చల్లెన్ = జల్లించెను; ధరావరుఁడాత్మీయ - ధరావరుడు = రాజు; ఆత్మీయ = తనయొక్క; పదంబులంగరపుటీవాఃపూరముంబొక్కుచున్ - పదంబులన్ = పాదములపైన; కర = చేతి; పుటీ = పిడికిళ్ళలోని; వాఃపూరమున్ = నీటిధారను; బొక్కుచున్ = విచారించుచు.

9-240-వ.| ఇట్లు = ఈ విధముగ; మిత్రసహుండుగావునఁగళత్రానుకూలుండై - మిత్రసహుండు = స్నేహార్ద్ర హృదయుడు; కావున = కనుక; కళత్ర = భార్యకు; అనుకూలుండు = అనుకూలమైనడచువాడు; ఐ = అయ్యి; శపియింపనొల్లక - శపియింపక = శపించుటకు; ఒల్లక = ఇష్టపడకుండ; సుదాసుండు = సుదాసుడు; రాక్షసభావంబునొంది - రాక్షసభావంబున్ = రాక్షసత్వమును; ఒంది = పొంది; కల్మాషవర్ణంబులయిన - కల్మాష = నల్లటి; వర్ణంబులు = రంగుపొందినవి; అయిన = ఐన; పాదంబులతోనడవులందిరుగుచు - పాదంబుల్ = పాదముల; తోన్ = తోటి; అడవులన్ = అడవులందు; తిరుగుచున్ = తిరుగుతూ.

9-241-క.| ఆఁకట - ఆకటన్ = ఆకలితో; మలమల = మలమల; మాఁడుచు - మాడుచున్ = మాడిపోతున్న; వీఁకనతండడవినున్న - వీకన్ = విధముగా; అతండు = అతడు; అడవిన్ = అడవిలో; ఉన్నన్ = ఉండగా; విప్రమిథునముందాఁకి - విప్ర = బ్రాహ్మణ; మిథునమున్ = దంపతులను; తాకి = ఎదుర్కొని; తటాలున - తటాలునన్ = అతిశీఘ్రముగ; విప్రునిఁగూఁకటి - విప్రునిన్ = బ్రాహ్మణుని; కూకటిన్ = జుట్టు; చేఁబట్టి - చేన్ = చేతితో; పట్టి = పట్టుకొని; మ్రింగఁగొనిపోవుతఱిన్ - మ్రింగన్ = తినివేయుటకు; కొనిపోవు = తీసుకెళ్ళెడి; తఱిన్ = సమయమునందు.

9-242-వ.| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; బ్రాహ్మణునిభార్య - బ్రాహ్మణుని = విప్రుని; భార్య = పెండ్లాము; మోఁదికొనుచుంబెగ్గడిల్లి - మోదికొనుచున్ = గుండెలుబాదికొనుచు; బెగ్గడిల్లి = భయపడిపోయి; డగ్గుత్తికతోఁబతికినడ్డంబువచ్చి - డగ్గుతిక = గద్గదస్వరము; తోన్ = తోటి; పతి = భర్త; కున్ = కి; అడ్డంబు = అడ్డము; వచ్చి = వచ్చి; యేడ్చుచు - ఏడ్చుచు = ఏడుస్తూ; రాచరక్కసునకిట్లనియె - రాచరక్కసున్ = రాజరాక్షసుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

9-243-క.| మానుషదేహముగలుగుట - మానుష = మానవ; దేహము = జన్మము; కలుగుట = పొందుట; భూనాయక = రాజ {భూనాయకుడు - భూమికి ప్రభువు, రాజు}; దుర్లభంబు = చాలాకష్టము; పుట్టినమీఁదన్ - పుట్టిన = జన్మించిన; మీదన్ = తరువాత; దానముఁబరోపకారము - దానము = దానధర్మములు; పరోపకారమున్ = పరులకుసాయంచేయుట; భూనుతకీర్తియును - భూనుత = లోకమునందు; నుత = స్తుతింపబడిన; కీర్తియును = కీర్తి; వలదె = వద్దా, కావలయును; పురుషునకెందున్ - పురుషున్ = మానవున; కున్ = కి; ఎందున్ = ఎప్పుడైనసరే.

9-244-మ.| **రవివంశాగ్రణివై** - రవివంశ = సూర్యవంశపు; అగ్రణివి = గొప్పవాడవు; ఐ = అయ్యి; **సమస్తధరణీరాజ్యానుసంధాయివై** - సమస్త = సమస్తమైన; ధరణీ = లోకాన్ని; రాజ్యానుసంధాయివి = పాలించినవాడవు; ఐ = అయ్యి; **భువనస్తుత్యుఁడవై** - భువన = లోకంచేత; స్తుత్యుడవు = కీర్తింపబడువాడవు; ఐ = అయ్యి; **పరార్థరతివై** - పరార్థ = పరలోకసౌఖ్యములను; రతివి = మేలుచేసెడివాడవు; ఐ = అయ్యి; **పుణ్యానుకూలుండవై** - పుణ్య = పుణ్యములను; అనుకూలుండవు = చేయువాడవు; ఐ = అయ్యి; **వివరంబేమియు** - వివరంబు = తప్పు; ఏమియున్ = ఏమాత్రము; లేక = లేకుండ; నా = నాయొక్క; **పెనిమిటిన్** - పెనిమిటిని = భర్తను; **విప్రుందపశ్శీలు** - విప్రున్ = బ్రాహ్మణుని; తపస్ = తపస్సు; శీలున్ = చేయుకొనువానిని; **సత్ప్రవరున్** - సత్ = మంచి; ప్రవరున్ = వంశమునపుట్టినవానిని; బ్రహ్మవిదున్ = బ్రహ్మజ్ఞానిని; **జగన్నుతగుణున్** - జగత్ = లోకముచేత; నుత = స్తుతింపబడు; గుణున్ = సుగుణములుగలవానిని; **భక్షింపఁగాఁబాడియే** - భక్షింపగాన్ = తినుట; పాడియే = ధర్మమేనా, కాదు.

9-245-శా.| తండ్రీ = నాయనా; **మీకు** - మీరు = మీ(వంశస్థులు); కున్ = కి; **దినేశవంశజులకున్** - దినేశవంశజుల్ = సూర్యవంశపువారి; కున్ = కి; **దైవంబగున్** - దైవంబు = దేవుడు; అగున్ = అయి ఉండును; **బ్రాహ్మణుండండ్రా** - బ్రాహ్మణుండు = విప్రుడు; అండ్రు = అనెదరు; ఆ = ఆ; మాటలు = మాటలు; **లేవె** - లేవే = అబద్ధములా; **భూమిసుర గోహత్యాభిలాషంబుగైకొండ్రే** - భూమిసుర = బ్రాహ్మణుల; గో = గోవుల; హత్య = సంహరించవలెనని; అభిలాషంబున్ = కోరికను; కైకొండ్రే = తలచారా, లేదు; మీ = మీ; **యటువంటి** - అటువంటి = లాంటి; సాధువులు = మంచివారు; **రక్షోభావమిట్లేల** - రక్షస్ = రాక్షస; భావమున్ = తత్వమును; ఇట్లు = ఇలా; ఏల = ఎందుకు (ధరించెదవు); మీ = మీయొక్క; **తండ్రిందాతలఁబూర్వులందలఁపవే** - తండ్రిన్ = నాన్నగారిని; తాతలన్ = తాతలను; పూర్వులన్ = అంతకుముందువారిని; తలపవే = తలచుకొనుము; **ధర్మంబునుంబోఁగదే** - ధర్మంబునున్ = ధర్మమార్గమున; పోగదే = నడచుకొనుము.

9-246-శా.| అన్నా = అన్నయ్య; **చెల్లెలనయ్యెదన్** - చెల్లెలను = సోదరిని; అయ్యెదన్ = అవుతాను; **విడువు** - విడువుము = వదలిపెట్టుము; **నీకన్నంబుబెట్టింతు** - నీ = నీ; కున్ = కు; అన్నంబు = అన్నము; పెట్టింతున్ = పెట్టించెదను; నా = నాయొక్క; హృన్నాథున్ = భర్తను {హృన్నాథుడు - హృదయమునకు ప్రభువు, భర్త}; **ద్విజు** - ద్విజున్ = బ్రాహ్మణుని; **గంగికుఱ్ఱినకటా** - గంగికుఱ్ఱిన్ = గంగిగోవులాంటివానిని; అకటా = అయ్యో; **హింసింపనేలయ్య** - హింసింపన్ = సంహరించుట; ఏలన్ = ఎందుకు; అయ్య = తండ్రి; **నీవెన్నండింతులతోఁడఁబుట్టవె** - నీవున్ = నీవు; ఎన్నడున్ = ఎప్పుడును; ఇంతుల = స్త్రీల; తోడబుట్టవె = సోదరుడవుకావా; **నిజంబిట్టైన** - నిజంబున్ = నీనిర్ణయము; ఇట్టు = ఇలాగే; ఐనన్ = అయినచో; **మున్ముట్టనాపన్నన్** - మున్నుట్టన్ = మొట్టమొదట; ఆపన్నన్ = దీనురాలనైన; **నన్ను** - నన్నున్ = నన్ను; **శిరంబుద్రుంచి** - శిరంబున్ = తల; త్రుంచి = నరికేసి; మఱి = తరువాత; **మత్ప్రాణేశు** - మత్ = నాయొక్క; ప్రాణేశున్ = భర్తను {ప్రాణేశుడు - ప్రాణములకు నాథుడు, భర్త}; భక్షింపవే = తినుము.

9-247-క.| అని = అని; కరుణ = జాలి; **పుట్టనాడుచు** - పుట్టన్ = కలుగునట్లు; ఆడుచున్ = పలుకుతు; వనితామణి = స్త్రీరత్నము; **పలవరింప** - పలవరింపన్ = బతిమాలగా; **వసుధాదేవుందినియెనతఁడు** - వసుధాదేవున్ = విప్రుని; తినియెన్ = భక్షించెను; అతడు = అతడు; పులి = పులి; **పశువుందిను** - పశువున్ = పశువును; తిను = తినెడి; **క్రియ** - క్రియన్ = వలె; శాపంబు = శాపము; కతన = వలన; ధీ = వివేకము; **రహితుండై** - రహితుండు = లేనివాడు; ఐ = అయ్యి.

9-248-వ.| **అంతనా** - అంతన్ = అంతట; **బ్రాహ్మణిగోపించి** - బ్రాహ్మణి = బ్రాహ్మణస్త్రీ; కోపించి = కోపగించి; **కామార్తనయిన** - కామ = కోరికలతో; ఆర్తన్ = దుఃఖిస్తున్నదానిని; అయిన = ఐన; నాదు = నాయొక్క; పెనిమిటిని = భర్తను; **భక్షించితివిగావున** - భక్షించితివి = తినివేసితివి; కావున = కనుక; **నీవు** - నీవున్ = నీవు; **నెలఁతలంబొందఁజేరినవేళ** - నెలతలన్ = స్త్రీలను; పొందన్ = కలియుటకు; చేరిన = వెళ్లిన; వేళ = సమయమునందు; **మరణంబుఁబొందుమని** - మరణంబున్ = చావును; పొందుము = పొందుగాక; అని = అని; కల్మాషపాదుని = కల్మాషపాదుని; శపించి = శపించి; **పతిశల్యంబులతోనగ్నిప్రవేశంబుజేసి** - పతి = భర్త; శల్యంబులన్ = ఎముకల; తోన్ = తోటి; అగ్నిప్రవేశము = సహగమనము; చేసి = చేసి; **సుగతికింజనియెనంతఁబండ్రెండేండ్లు** - సుగతి = ముక్తి; కిన్ = కి; చనియెన్ = వెళ్ళెను; అంతన్ = అంతట; పండ్రెండు = పన్నెండు; ఏండ్లు = సంవత్సరములు; **చనినా** - చనినన్ = గడవగా; ఆ = ఆ; రాజు = రాజు; **మునిశాపనిర్ముక్తుండై** - ముని = ముని ఇచ్చిన; శాప = శాపమునుండి; నిర్ముక్తుండు = విడుదలైనవాడు; ఐ = అయ్యి.

9-249-ఆ.| **రతులకొఱకునాలి** - రతుల్ = సంసారసుఖము; కొఱకున్ = కోసము; ఆలిన = భార్యను; **రావింపనదియును** - రావింపన్ = పిలిపించగా; అదియును = ఆమె; **బెదరి** - బెదిరి = భయపడి; **విప్రసతి** - విప్ర = బ్రాహ్మణుని; సతి = భార్య; **శపించుటెఱిఁగి** - శపించుట = శాపమిచ్చుట; ఎఱిగి = గుర్తుండి; **మగనినడ్డపెట్టి** - మగనిన్ = భర్తను; అడ్డపెట్టి = వారించి; మైథునకర్మంబు = కలియుటను; **మాన్చె** - మాన్చెన్ = మానిపించెను; **సతులగోష్ఠి** - సతులగోష్టిన్ = స్త్రీసాంగత్యమును; **మానెనతడు** - మానెను = వదలిపెట్టెను; అతడు = అతను.

9-250-క.| అది = ఆ; **కారణంబుగఁబుత్రాభ్యుదయము** - కారణంబునన్ = కారణముచేత; పుత్రాభ్యుదయము = సంతానకలుగుట; **లేదా** - లేదు = లేదు; ఆ = ఆ; **సుదాసభూపాలునకుందదనుమతినవ్వసిష్ఠుఁడు** - సుదాస = సుదాసుడను; భూపాలున్ = రాజు; కున్ = కి; తత్ = అతని; అనుమతిన్ = అంగీకారముతో; ఆ = ఆ; వసిష్ఠుడు = వసిష్ఠుడు; **మదయంతికిఁగడుపుజేసె** - మదయంతి = మదయంతి; కిన్ = కి; కడుపు = గర్భము; చేసె = చేసెను; మదనక్రీడన్ = రతికార్యముతో.

9-251-వ.| ఇట్లు = ఈ విధముగ; సుదాసుని = సుదాసుని; భార్య = భార్య; **యగు** - అగు = ఐన; మదయంతి = మదయంతి; **వసిష్ఠునివలన** - వసిష్ఠుని = వసిష్ఠుని; వలన = వలన; గర్భిణి = గర్భవతి; **యై** - ఐ = అయ్యి; **యేడేండ్లు** - ఏడు = ఏడు (7); ఏండ్లు = సంవత్సరములు; **గర్భంబు** - గర్భంబున్ = గర్భములో; ధరించి = శిశువునుంచుకొని; నీళ్ళాడ = ప్రసవించుటకు; **సంకటపడుచున్న** - సంకటపడుతున్నన్ = కష్టపడుతుండగ; వసిష్ఠుండు = వసిష్ఠుడు; **వాఁడి** - వాడి =

సూదియైనది; **యగునశ్మంబుననా** - అగు = ఐన; అశ్మంబున్ = రాతిచే; ఆ = ఆ; **గర్భంబుఃజీరిననశ్మకుండను** - గర్భంబున్ = గర్భమును; చీరినన్ = చీల్చగా; అశ్మకుండు = అశ్మకుడు; అను = అనెడి; కుమారుండు = పుత్రుడు; **పుట్టెనతనికి** - పుట్టెను = జన్మించెను; అతని = అతని; కిన్ = కి; మూలకుండు = మూలకుడు; **పుట్టెనతండు** - పుట్టెన్ = జన్మించెను; అతండు = అతడు.

9-252-క.| **వీరుఁడగు** - వీరుడు = శూరుడు; అగు = ఐన; **పరశురాముఁడు** - పరశురాముడు = పరశురాముడు; ఘోర = భయంకరమైన; **కుతారమున** - కుతారమునన్ = గొడ్డలితో; **నృపులఁగూలుచు** - నృపులన్ = రాజులను; కూలుచు = చంపెడి; **వేళన్** - వేళను = సమయమునందు; **నారీజనములు** - నారీజనములున్ = స్త్రీలు; **దాఁచిన** - దాచినన్ = వారిమరుగునఉంచగ; **నారీకవచుండనంగ** - నారీకవచుండు = నారీకవచుడు; అనంగన్ = అని; **నలి** - నలిన్ = మిక్కలి; **నుతికెక్కెన్** - నుతికెక్కెను = ప్రసిద్ధుడయ్యెను.

9-253-వ.| ఆ = ఆ; నారీకవచుండు = నారీకవచుడు; **నిర్మూలంబయిన** - నిర్మూలంబు = పూర్తిగానశించినది; అయిన = ఐన; **రవివంశంబునకు** - రవివంశంబున్ = సూర్యవంశమున; కున్ = కు; **మూలంబగుటంజేసి** - మూలంబున్ = ఆధారము; అగుటన్ = అయి ఉండుట; చేసి = వలన; **మూలకుండనంబరఁగెనా** - మూలకుండు = మూలకుడు; అనన్ = అనగ; పరగెన్ = ప్రసిద్ధుడయ్యెను; ఆ = ఆ; **మూలకునకు** - మూలకున్ = మూలకుని; కున్ = కి; విశ్వసహుండు = విశ్వసహుడు; **పుట్టె** - పుట్టెన్ = జన్మించెను; **విశ్వసహునకు** - విశ్వసహున్ = విశ్వసహుని; కున్ = కి; ఖట్వాంగుడు = ఖట్వాంగుడు; పుట్టి = జన్మించి; చక్రవర్తి = చక్రవర్తి; **యయ్యెను** - అయ్యెను = అయ్యెను; అతండు = అతడు.

9-254-సీ.| అమరులు = దేవతలు; **వేఁడిననసురనాథులఁజంపి** - వేడినన్ = కోరగా; అసుర = రాక్షస; నాథులన్ = రాజులను; చంపి = సంహరించి; **త్రిదశులతోఁదన** - త్రిదశుల = దేవతల; తోన్ = తోటి; తన = తనయొక్క; **బ్రతుకుకాలమెంతని** - బ్రతుకుకాలము = జీవితకాలమును; ఎంత = ఇంకఎంత ఉన్నది; అని = అని; **యడిగిననిదె** - అడిగినన్ = అడుగగా; ఇదె = ఇదిగో; నిండుచున్నది = పూర్తయిపోతున్నది; తడవు = ఆలస్యము; **లేదేమైననడుగుమనిన** - లేదు = లేదు; ఏమైమయినన్ = ఇంకొకటేదైన; అడుగుము = కోరుము; అనినన్ = అనగా; **వరములుగోరక** - వరములు = వరములు; కోరక = అడుగక; **వరవిమానంబెక్కి** - వర = శ్రేష్ఠమైన; విమానంబున్ = విమానమును; ఎక్కి = అధిరోహించి; **తనపురికేతెంచి** - తన = తనయొక్క; పురి = పట్టణమున; కిన్ = కు; ఏతెంచి = వచ్చి; **తత్త్వబుద్ధిఁబరమేశ్వరుని** - తత్త్వబుద్ధిన్ = తత్త్వజ్ఞానముతో; పరమేశ్వరుని = భగవంతుని; **యంద** - అంద = ఎడలనే; **భావంబుఁగీలించి** - భావంబున్ = మనసును; కీలించి = లగ్నముచేసి; **కులదైవతద్విజకులముకంటెనంగనా** - కులదైవత = కులదేవతలైన; ద్విజ = బ్రాహ్మణ; కులము = కులపువారి; కంటెన్ = కంటె; అంగనా = భార్య.

9-254.1-తే.| ప్రాణ = ప్రాణములు; రాజ్య = రాజ్యాధికారము; **పుత్రాదులెల్లగావు** - పుత్ర = కొడుకులు; ఆదులున్ = మున్నగునవి; ఎల్ల = సమస్తమును; కావు = కావు; ప్రియములు = ఇష్టపడవలసినవి; **ధర్మంబుగడచినాదు** - ధర్మంబున్ = ధర్మబద్ధమును; కడచి = దాటి; నాదు = నాయొక్క; మతి = బుద్ధి; **ప్రవర్తింపదెన్నఁడు** - ప్రవర్తింపదు = నడవదు;

ఎన్నఁడున్ = ఎప్పుడుకూడ; మదినెఱుంగనన్యమా - మదిన్ = మనసున; ఎఱుంగ = తెలియను; అన్యమున్ = ఇతరవిషయములు; ఆ = ఆ; యీశ్వరునిఁదక్కననుచు - ఈశ్వరుని = విష్ణుమూర్తిని; తక్కన్ = తప్పించి; అనుచున్ = అనుకొనుచు; మఱియు - మఱియున్ = ఇంకను.

9-255-మ.| ఇలమీఁదన్ - ఇల = భూలోకము; మీఁదన్ = పైన; బ్రదుకేల - బ్రతుకు = జీవించుట; ఏలన్ = ఎందుకు; వేల్పుల = దేవతల; వరంబేలా - వరంబు = వరములు; ఏలన్ = ఎందుకు; ధనంబేల - ధనంబున్ = సంపదలు; ఏలన్ = ఎందుకు; చంచలగంధర్వపురీ - చంచల = చంచలములైన; గంధర్వపురీ = గాలిమేడల, మేఘాలలోనగరాలు పోలిన ; విడంబనములైశ్వర్యంబులేలా - విడంబనములు = మోసములు; ఐశ్వర్యంబులు = సంపదలు; ఏలా = ఎందుకు; జగంబులఁబుట్టించు - జగంబులన్ = భువనములను; పుట్టించు = పుట్టించెడి; తలంపునంబ్రకృతితోఁబొత్తై - తలంపునన్ = భావములతో; ప్రకృతి = ప్రకృతి; తోన్ = తోటి; పొత్తు = కలయికలుకలవాడను; ఐ = అయ్యి; తుదింబాసి - తుదిన్ = చివరకు; పాసి = వదిలిపేసి; నిర్మలమై - నిర్మలము = పరిశుద్ధము; ఐ = అయ్యి; వాఙ్మానసామితంబగు - వాక్ = నోటితోను; మానస = మనస్సుతోను; ఆమితంబు = అందనిది; అగు = ఐన; పరబ్రహ్మంబు - పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మమును; నేఁజెందెదన్ - నేన్ = నేను; చెందెదన్ = పొందెదను.

9-256-వ.| అని = అని; నిశ్చయించి = నిర్ణయించుకొని.

9-257-మ.| కలసెన్ = లీనమైపోయెను; సంగములెల్లఁబాసి - సంగముల్ = తగులములు; ఎల్లన్ = సమస్తమును; పాసి = వదలిపేసి; నియతిన్ = నిష్ఠతో; ఖట్వాంగుడశ్రాంతమై - ఖట్వాంగుడు = ఖట్వాంగుడు; అశ్రాంతము = శాసవతమైనది; ఐ = అయ్యి; కలదయ్యున్ - కలది = ఉన్నది; అయ్యున్ = అయిప్పటికిని; మఱిమీఁదలేదనెడిదై - మఱి = ఇక; మీఁదన్ = మించినది; లేదు = లేదు; అనెడిది = అనెడిది; ఐ = అయ్యి; కల్యాణమై - కల్యాణను = శుభకరము; ఐ = అయ్యి; యాత్మలోఁదలఁపంబల్కగరానిదై - ఆత్మ = మనసుల; లోన్ = అందు; తలపన్ = ఊహించుటకు; పల్కన్ = చెప్పుటకు; రానిది = శక్యముకానిది; ఐ = అయ్యి; పరమమై - పరమము = అత్యున్నతము; ఐ = అయ్యి; తత్త్వజ్ఞలూహించి - తత్త్వజ్ఞలు = పరమజ్ఞానులు; ఊహించి = తరచితరచి; హృజ్జలజాతంబుల - హృత్ = హృదయములు అనెడి ; జలజాతంబులన్ = పద్మములందు; వాసుదేవుఁడని - వాసుదేవుడు = వాసుదేవుడు {వాసుదేవుడు - హృత్పద్మముల వసించువాడు, విష్ణువు}; అని = అని; సంస్థాపించునా - సంస్థాపించున్ = నిలుపుకొనెడిదియైన; ఆ = ఆ; బ్రహ్మమున్ = పరబ్రహ్మను.

9-258-వ.| అట్టి = అటువంటి; ఖట్వాంగునకు - ఖట్వాంగున్ = ఖట్వాంగుని; కున్ = కి; దీర్ఘబాహుండు = దీర్ఘబాహుడు; దీర్ఘబాహునకు - దీర్ఘబాహున్ = దీర్ఘబాహుని; కున్ = కి; రఘువు = రఘువు; రఘువునకుఁబృథుశ్రవుండుఁ బృథుశ్రవునకునజుండునజునకు - రఘువున్ = రఘువున; కున్ = కు; పృథుశ్రవణుండున్ = పృథుశ్రవణుడు; పృథుశ్రవణున్ = పృథుశ్రవణుని; కున్ = కి; అజుండును = అజుడు; అజున్ = అజుని; కున్ = కి; దశరథుండును = దశరథుడు; పుట్టిరా - పుట్టిరి = జన్మించిరి; ఆ = ఆ; దశరథునకు - దశరథున్ = దశరథుని; కున్ = కి; సురప్రార్థితుండై -

సుర = దేవతలచే; ప్రార్థితుండు = వేడబడినవాడు; ఐ = అయ్యి; **పరబ్రహ్మమయుండైన** - పరబ్రహ్మమయుండు = పరబ్రహ్మస్వరూపము; ఐన = అయిన; హరి = నారయణుడు; నాల్గు = నాలుగు (4); **విధంబులై** - విధంబులున్ = రకములుగ; ఐ = అయ్యి; శ్రీరామ = శ్రీరాముడు; లక్ష్మణ = లక్ష్మణుడు; భరత = భరతుడు; శత్రుఘ్న = శత్రుఘ్నుడు; **నామంబుల** - నామంబులన్ = అనెడి పేర్లతో; **నిజాంశసంభూతుండై** - నిజ = తనయొక్క; అంశ = అంశతో; సంభూతుండ = అవతరించినవాడు; ఐ = అయ్యి; జన్మించె = పుట్టెను; **తచ్చరిత్రంబు** - తత్ = వారి; చరిత్రంబున్ = కథను; వాల్మీకి = వాల్మీకుడు; **ప్రముఖులైన** - ప్రముఖులు = మొదలగుముఖ్యులు; ఐన = అయిన; **మునులచేత** - మునుల్ = ఋషుల; చేత = వలన; **వర్ణితంబైనది** - వర్ణితంబు = వివరింపబడినది; **యైననుంజెప్పెద** - ఐనను = అయినప్పటికి; చెప్పెదన్ = చెప్పెదను; **సావధానమనస్కుండవై** - సావధానుండవు = సావధానుండవు; ఐ = అయ్యి; **యాకర్ణింపుము** - ఆకర్ణింపుము = వినుము.

9-259-మ.| **అమరేంద్రాశకుఁబూర్ణచంద్రుఁడుదితుండైనట్లు** - అమరేంద్రాశ = తూర్పుదిక్కున {అమరేంద్రాశ - అమరేంద్రుని (ఇంద్రుని) ఆశ (దిక్కు) , తూర్పు}; కున్ = కు; పూర్ణచంద్రుడు = నిండుచంద్రుడు; ఉదితము = ఉదయించినవాడు; ఐన = అయిన; అట్లు = విధముగ; **నారాయణాంశమునంబుట్టె** - నారాయణ = విష్ణుమూర్తి; అంశమునన్ = అంశతో; పుట్టె = జన్మించెను; **మదాంధరావణశిరస్సంఘాతసంఛేదన** - మద = గర్వము అనెడి ; అంధ = గుడ్డితనము కల; రావణ = రావణుని; శిరస్ = తలలు; సంఘాత = సమూహమునను; ఛేదన = ఖండించెడి; **క్రమణోద్దాముఁడు** - క్రమణ = విధమునందు; ఉద్దాముడు = ఆరితేరినవాడు; **రాముఁడాగరితకుంగౌసల్యకున్** - రాముడు = శ్రీరాముడు; గరిత = పతివ్రత; కున్ = కు; కౌసల్య = కౌసల్యాదేవి; కున్ = కి; **సన్నుతాసమనైర్మల్యకతుల్యకంచిత** - సన్నుత = స్తుతింపబడెడి; అసమత = సాటిలేని; నైర్మల్య = పరిశుద్ధురాలు; కిన్ = కు; అంచిత = పూజనీయమైన; **జనుస్సంసారసాఫల్యకున్** - జనుస్ = సంతానముగల; సంసార = సంసారముయందు; సాఫల్య = సాఫల్యమునవొందినామె; కున్ = కి.

9-260-మ.| **సవరక్షార్థముదండ్రి** - సవర = యజ్ఞమును; రక్ష = కాపాడెడి; అర్థమున్ = కోసను; తండ్రి = తండ్రి; **పంపఁజని** - పంపన్ = పంపించగా; **విశ్వామిత్రుఁడుండోడరానవలీలందునుమాడె** - విశ్వామిత్రుడు = విశ్వామిత్రుడు; తోడన్ = కూడ; రాన్ = వస్తుండగ; అవలీలన్ = అతిసులువుగా; తునుమాడెన్ = సంహరించెను; **రాముఁడదయుండై** - రాముడు = రాముడు; అదయుండు = దయచూపనివాడు; ఐ = అయ్యి; **బాలుఁడై** - బాలుడు = చిన్నపిల్లవానిగా; ఐ = ఉండి; **కుంతలచ్ఛవిసంపజ్జిత** - కుంతల = శిరోజముల; ఛవిన్ = కాంతుల; సంపత్ = సంపదలుతో; జిత = జయింపబడిన; **హాటకంగపటభాషావిస్ఫురన్నాటకన్** - హాటకన్ = బంగారముకలదానిని; కపట = మాయ; భాషా = మాటలుపలుకుటలో; విస్ఫురిత్ = తెలియవచ్చు; నాటకన్ = నాటకములుకలదానిన; **జవభిన్నార్యమఘోటకంగరవిరాజత్ఖేటకందాటకన్** - జవన్ = వేగములో; భిన్న = ఓడింపబడిన; అర్యమ = సూర్యరథముయొక్క; ఘోటకన్ = గుర్రములు కలదానిన; కర = చేతిలో; విరాజత్ = ప్రకాశించెడి; ఖేటకన్ = డాలుకలదానిని; తాటకన్ = తాటకిని.

9-261-క.| గారామునఁగౌశికమఖమా - గారామునన్ = గొప్పగా; కౌశిక = కౌశికుని; మఖమున్ = యాగమును; ఆ = ఆ; రాముఁడుగాచి - రాముడు = శ్రీరాముడు; చూసి = చూసి; దైత్యునధికు - దైత్యున్ = రాక్షసుని; అధికున్ = గొప్పవానిని; సుబాహున్ = సుబాహుని; ఘోరాజిఁద్రుంచి - ఘోర = భయంకరమైన; ఆజిన్ = యుద్ధమునందు; త్రుంచి = చంపి; తోలెన్ = తరిమికొట్టి; మారీచున్ = మారీచుని; నీచుఁగపటమంజులరోచున్ - నీచున్ = దుర్మార్గుని; కపట = మోసపూరిత; మంజుల = మనోజ్ఞమైన (బంగారులేడి); రోచులన్ = రూపముధరించినవానిని.

9-262-మ.| ఒక = ఒక; మున్నూఱుగదల్చి - మున్నూఱున్ = మూడువందలమంది; కదల్చి = కదలించి; తెచ్చిన = తీసుకువచ్చినట్టి; లలాటోగ్రాక్షుచాపంబు - లలాటోగ్రాక్షుచాపంబున్ = శివధనుస్సును {లలాటోగ్రాక్షుచాపము - లలాట (నుదుట) ఉగ్ర (భయంకరమైన) అక్షున్ (కన్నుగలవాని) (శివుని) చాపము (విల్లు) , శివధనుస్సు}; బాలకరీంద్రంబు = గున్న ఏనుగు; సులీలమైఁజెఱకుఁగోలంద్రుంచు - సులీలమై = అవలీలగా; చెఱకు = చెరుకు; కోలన్ = గడను; త్రుంచు = విరిచెడి; చందంబునన్ = విధముగ; సకలోర్వీశులు - సకల = అందరు; ఉర్వీశులున్ = రాజులు {ఉర్వీశుడు - ఉర్వి (భూమి)కి ఈశుడు, రాజు}; చూడఁగా - చూడగాన్ = చూస్తుండగా; విఱిచె - విఱిచెన్ = విరిచేసెను; దోశ్శక్తిన్ - దోః = భుజ; శక్తిన్ = బలముతో; విదేహక్షమాపక - విదేహ = విదేహ అనెడి; క్షమాపక = రాజుయొక్క {క్షమాపక - క్షమ (భూమి)కి అపకుడు (తండ్రి), రాజు}; గేహంబున - గేహంబునన్ = నివాసమునందు; సీతకై - సీత = సీతాదేవి; కై = కోసము; గుణమణి - గుణ = సుగుణములనెడి; మణి = రత్నములు; ప్రస్ఫీతకై - ప్రస్ఫీత = మిక్కిలి అధికముగాగలామె; కై = కోసము; లీలతోన్ = సుళువు; తోన్ = తోటి.

9-263-క.| భూతలనాథుఁడు - భూతలనాథుడు = లోకనాయకుడు; రాముఁడు - రాముడు = రాముడు; ప్రీతుండై - ప్రీతుండు = ఇష్టపడినవాడు; ఐ = అయ్యి; పెండ్లియాడెఁబృథుగుణమణిసంఘాతన్ - పెండ్లియాడెన్ = వివాహముచేసుకొనెను; పృథు = గొప్ప; గుణ = సుగుణములనెడి; మణి = మణుల; సంఘాతన్ = కలిగినామెను; భాగ్యోపేతన్ - భాగ్య = అదృష్టములు; ఉపేతన్ = కూడుకొన్నామెను; సీతన్ = సీతాదేవిని; ముఖకాంతివిజితసితఖద్యోతన్ - ముఖ = మోముయొక్క; కాంతిన్ = ప్రకాశముచేత; విజిత = జయింపబడిన; ఖద్యోతన్ = చంద్రుడుగలామెను {ఖద్యోతుడు - ఆకాశమున వెలుగు కలవాడు, చంద్రుడు}.

9-264-క.| రాముఁడు - రాముడు = రాముడు; నిజబాహుబల - నిజ = తనయొక్క; బహు = భుజ; బల = బలముయొక్క; స్థేమంబున - స్థేమంబునన్ = సామర్థ్యమువలన; భంగపఱిచె - భంగపఱిచెన్ = భంగపరచెను; దీర్ఘకుఠారోద్దామున్ - దీర్ఘ = పెద్ద; కుఠార = గొడ్డలితో; ఉద్దామున్ = గండరగండుని; విదళీకృతనృపభామున్ - విదళీకృత = పటాపంచలుచేసిన; నృప = రాజుల; భామున్ = తేజస్సుకలవానిని; రణరంగభీము - రణరంగ = యుద్ధభూమియందు; భీమున్ = భయంకరమైనవానిని; భార్గవరామున్ = పరశురాముడిని {భార్గవరాముడు - భృగునియొక్క రాముడు , పరశురాముడు}.

9-265-క.| దశరథుఁడు - దశరథుడు = దశరథుడు; మున్నుగైకకు - మున్నున్ = ఇంతకుముందు; కైక = కైక; కున్ = కు; వశుఁడై - వశుడు = అనుకూలుడు; ఐ = అయ్యి; తానిచ్చినట్టి - తాన్ = అతను; ఇచ్చిన = ఇచ్చిన; అట్టి = అటువంటి; వరము - వరమున్ = వరములు; కతన - కతనన్ = వలన; వాగ్దశ - వాగ్దశన్ = వాగ్దత్తమును; చెడక = తప్పక; యడివికనిచెను - అడవి = అరణ్యమున; కిన్ = కు; అనిచెను = పంపించెను; దశముఖముఖకమలతుహినధామున్ - దశముఖ = రావణుని {దశముఖుడు - పదిముఖములు కలవాడు, రావణుడు}; ముఖ = ముఖము అనెడి; కమల = కమలములకు; తుహినధామున్ = చంద్రునివంటివానిని {తుహినధాముడు - తుహిన (మంచువంటి చల్లదనమునకు) ధాముడు (నివాసమైనవాడు), చంద్రుడు}; రామున్ = రాముడిని.

9-266-క.| జనకుఁడు - జనకుడు = తండ్రి; పనిచిన = పంపించగా; మేలని - మేలు = మంచిది; అని = అని; జనకజయును = సీతాదేవి {జనకజ - జనకునికి పుట్టినామె, సీత}; లక్ష్మణుండు = లక్ష్మణుడు; సంసేవింపన్ = చక్కగాసేవిస్తుండగా; జనపతి = రాజైన; రాముఁడు - రాముడు = రాముడు; విడిచెను - విడిచెన్ = వదిలిపెట్టెను; జనపాలారాధ్య - జనపాల = రాజులచే; ఆరాధ్య = పూజింపబడెడిది; ద్విషదసాధ్యనయోధ్యన్ - ద్విషద = శత్రువులకు; అసాధ్యన్ = సాధింపరానిది ఐన; అయోధ్యన్ = అయోధ్యను.

9-267-క.| భరతున్ = భరతుడిని; నిజపదసేవానిరతున్ - నిజపాద = తనపాదములను; సేవా = సేవించుటయందు; నిరతున్ = భక్తిగలవానిని; రాజ్యముననునిచి - రాజ్యమునన్ = రాజ్యమునందు; ఉనిచి = నియమించి; నృపమణి - నృప = రాజులలో; మణి = ఉత్తముడు; యెక్కెన్ - ఎక్కెన్ = అధిరోహించెను; సురుచిరరుచిపరిభావిత - సురుచిర = మంచి సుందమైన; రుచి = కాంతులతో; పరిభావిత = మించిన; గురుగోత్రాచలముఁజిత్రకూటాచలమున్ - గురు = గొప్ప; గోత్రాచలమున్ = కులపర్వతములుగల; చిత్రకూటమున్ = చిత్రకూటపర్వతమును.

9-268-ఉ.| పుణ్యుఁడు - పుణ్యుడు = పుణ్యాత్ముడు; రామచంద్రుఁడట - రామచంద్రుడు = రాముడనెడి చల్లనివాడు; పోయి = వెళ్ళి; ముదంబుననఁగాంచె - ముదంబునన్ = సంతోషముతో; కాంచెన్ = దర్శించెను; దండకారణ్యముఁదాపసోత్తమ - దండకారణ్యమున్ = దండకారణ్యమును; తాపస = ఋషులలో; ఉత్తమ = శ్రేష్ఠులకు; శరణ్యమునుద్ధతబర్హిబర్హలావణ్యము - శరణ్యమున్ = అండనిచ్చెడిది; ఉద్ధతన్ = జతకట్టిన; బర్హి = ఆడనెమలి; బర్హ = మగనెమలుతో; లావణ్యమును = మనోజ్ఞమైనది; గౌతమీవిమలవాఃకణపర్యటన - గౌతమీ = గోదావరీ; విమల = స్వచ్ఛమైన; వాఃకణ = నీటిబిందుల; పర్యటన = వ్యాప్తులచేత; ప్రభూతసాద్గుణ్యమునుల్లసత్తరు - ప్రభూత = అతిశయించి; సాద్గుణ్యమున్ = సద్గుణసంపత్తిగలది; ఉల్లసత్ = గొప్ప; తరు = చెట్లు; నికుంజవరేణ్యమునగ్రగణ్యమున్ - నికుంజ = పొదలచే; వరేణ్యమున్ = ఉత్తమమైనదానిని; అగ్రగణ్యమున్ = గొప్పగ ఎంచదగినదానిని.

9-269-సీ.| ఆ = ఆ; వనంబున - వనంబునన్ = అడవియందు; రాముఁడనుజసమేతుండై - రాముడు = శ్రీరాముడు; అనుజ = తమ్మునితో; సమేతుడు = కలిసి ఉన్నవాడు; ఐ = అయ్యి; సతితోడనొక - సతి = భార్య; తోడన్ = తోటి; ఒక = ఒకానొక; పర్ణశాలనుండ - పర్ణశాలన్ = పర్ణశాలయందు; ఉండన్ = ఉండగా; రావణుచెల్లలు - రావణు = రావణాసురుని;

చెల్లెలు = చెల్లెలు; రతిఁగోరి - రతిన్ = మన్మధక్రీడను; కోరి = కావాలని; వచ్చిన - వచ్చినన్ = రాగా; ముగి = పూని; లక్ష్మణుఁడుదాని - లక్ష్మణుడు = లక్ష్మణుడు; దాని = దానియొక్క; ముక్కుగోయనది - ముక్కున్ = నాసికను; కోయన్ = కోసివేయగా; అది = దానిని; విని = విని; ఖరదూషణాదులు - ఖర = ఖరుడు; దూషణ = దూషణుడు; ఆదులు = మున్నగువారు; పదునాల్గువేలు = పద్నాలుగువేలమంది; వచ్చిన - వచ్చినన్ = రాగా; రామవిభుఁడుగలన - రామవిభుడు = శ్రీరామప్రభువు; కలనన్ = యుద్ధభూమియందు; బాణానలంబున - బాణ = బాణములుఅనెడి; అనలంబునన్ = అగ్నిలో; భస్మంబుగావింప - భస్మంబున్ = బూడిద; కావింపన్ = చేయగా; జనకనందనమేని - జనకనందన = సీత {జనకనందన - జనకుని పుత్రిక, సీత}; మేని = శరీర; చక్కఁదనము - చక్కదనమున్ = లావణ్యమును.

9-269.1-తే.| విని = విని; దశగ్రీవుఁడంగజ - దశగ్రీవుడు = రావణుడు {దశగ్రీవుడు - దశ(పది) గ్రీవుడు (కంఠములుగలవాడు), రావణుడు}; అంగజ = మన్మథునివలన {అంగజుడు - అంగ (దేహము)న పుట్టువాడు , మన్మథుడు}; వివశుఁడగుచునర్థిఁబంచినఁబసిఁడిఱ్ఱి - వివశుడు = వశముతప్పినవాడు; అగుచున్ = ఐపోతూ; అర్థిన్ = కోరి; పంచినన్ = పంపించగా; పసిడి = బంగారు; ఇఱ్ఱి = లేడి; యై - ఐ = అయ్యి; నటించు = నటిస్తున్నట్టి; నీచు - నీచున్ = నీచుని; మారీచు - మారీచున్ = మారీచుని; రాముఁడు - రాముడు = రాముడు; సెఱి - సెఱిన్ = పరాక్రమముతో; వధించెనంతలో - వధించెన్ = సంహరించెను; అంతలోన్ = ఆలోపల; సీతఁగొనిపోయెనసురవిభుఁడు - సీతన్ = సీతను; కొనిపోయెను = తీసుకుపోయెను; అసురవిభుడు = రాక్షసరాజు.

9-270-ఉ.| ఆ = ఆ; యసురేశ్వరుండు - అసురేశ్వరుండు = రాక్షసరాజు; వడినంబరవీథినిలాతనూజనన్యాయముచేసి - వడిన్ = వేగముగా; అంబర = ఆకాశ; వీథిన్ = మార్గమున; ఇలాతనూజన్ = సీతను {ఇలాతనూజ - భూమియందు జనించినామె, సీత}; అన్యాయము = మోసము; చేసి = చేసి; నిష్కరుణుఁడై - నిష్కరుణుడు = దయమాలినవాడు; ఐ = అయ్యి; కొనిపోవఁగనడ్డమైన - కొనిపోవన్ = తీసుకుపోతుండగ; అడ్డమైన = అడ్డమురాగా; ఘోరాయతహేతిఁద్రుంచెనసహాయత - ఘోర = భయంకరమైన; ఆయత = పెద్ద; హేతిన్ = ఆయుధముతో; త్రుంచెన్ = సంహరించెను; అసహాయత = నిస్సహాయురాలిని; రామనరేంద్రకార్యదత్తాయువుఁబక్షవేగ - రామ = రాముడు అనెడి ; నరేంద్ర = రాజుయొక్క; కార్య = పనియందు; దత్త = ఇచ్చివేసిన; ఆయువున్ = ఆయుష్షుకలదానిని; పక్ష = రెక్కల; వేగ = వేగముచేత; పరిహాసితవాయువునజ్జటాయువున్ - పరిహాసిత = మించిన; వాయువున్ = వాయువుకలదానిని; జటాయువున్ = జటాయువును.

9-271-వ.| అంతనా - అంతన్ = అప్పుడు; ఆ = ఆ; రామచంద్రుండు = రామచంద్రుడు; లక్ష్మణసహితుండై - లక్ష్మణ = లక్ష్మణునితో; సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; సీత - సీతన్ = సీతను; వెదకనరుదెంచి - వెదకన్ = అన్వేషించుటకై; అరుదెంచి = వచ్చి; నిజకార్యనిహతుండైన - నిజ = తన; కార్య = పనియందు; నిహతుండు = మరణించినవాడు; ఐన = అయిన; జటాయువునకుఁపరలోకక్రియలుగావించి - జటాయువున్ = జటాయువున; కున్ =

కు; పరలోకక్రియలు = అంత్యక్రియలు; కావించి = చేసి; **ఋశ్యమూకంబునకుంజని** - ఋశ్యమూకంబునన్ = ఋశ్యమూకపర్వతమున; కున్ = కు; చని = వెళ్ళి.

9-272-క.| నిగ్రహము = ఎదురు, చెర; **నీకు** - నీ = నీ; కున్ = కు; **వలదిఁకనగ్రజు** - వలదు = వద్దు; ఇకన్ = ఇకపైన; అగ్రజున్ = అన్నను; వాలిన్ = వాలిని; **వధింతునని** - వధింతును = సంహరించెదను; అని = అని; **నియమముతోనగ్రేసరుఁగానేలేను** - నియమము = ప్రతిజ్ఞ; తోన్ = తోటి; అగ్రేసరుగాన్ = ప్రభువుగా; ఏలెను = పాలించెను; **సుగ్రీవుంజరణఘాతచూర్ణగ్రావున్** - సుగ్రీవున్ = సుగ్రీవుని; చరణ = కాలి; ఘాత = దెబ్బతో; చూర్ణ = పిండిచేయబడిన; గ్రావున్ = బండరాళ్ళు కలవానిని.

9-273-క.| లీలన్ = క్రీడగా; **రామవిభుండొక** - రామవిభుండు = శ్రీరామప్రభువు; ఒక = ఒకే ఒక; **కోలంగూలంగనేసె** - కోలన్ = బాణముతో; కూలంగన్ = పడిపోవునట్లు; ఏసెన్ = కొట్టెను; **గురునయశాలిన్** - గురు = గొప్ప; నయశాలిన్ = నీతిమంతుని; శీలిన్ = మంచిశీలముకలవానిని; **సేవితశూలిన్** - సేవిత = పూజింపడిన; శూలిన్ = పరమశివుడు కలవానిని; మాలిన్ = మాలధరించినవానిని {మాలిన్ - ఇంద్రుడొసగిన మాల కంఠమున ధరించినవాడు , వాలి}; వాలిన్ = వాలిని; **దశాస్యమానోన్మాల్మిన్** - దశాస్య = రావణుని; మాన = గర్వమును; ఉన్మాలిన్ = హరించినవానిని.

9-274-క.| **ఇలమీఁద** - ఇల = భూమి; మీదన్ = మీద; సీత = సీతజాడ; **వెదకఁగనలఘుఁడు** - వెదకగన్ = వెతుకుటకై; అలఘుడు = గొప్పవాడు; **రాఘవుఁడు** - రాఘవుడు = శ్రీరాముడు {రాఘవుడు - రఘువంశమున పుట్టినవాడు, రాముడు}; **పనిచె** - పనిచెన్ = నియోగించెను; **హనుమంతునతిచ్ఛలవంతున్** - హనుమంతున్ = హనుమంతుని; అతి = మిక్కలి; ఛలవంతున్ = చురుకైనవానిని, మహామాయావిని; మతిమంతున్ = బుద్ధిమంతుని; బలవంతున్ = బలముగలవానిని; **శౌర్యవంతుబ్రాభవవంతున్** - శౌర్యవంతున్ = వీరత్వముగలవానిని; ప్రాభవవంతున్ = మహిమాన్వితుని.

9-275-క.| **అలవాటుకలిమి** - అలవాటు = అభ్యాసము {అలవాటుకలిమి - హనుమంతుడు బాలునిగా సూర్యుని వరకు గెంతి మింగబోయినది సూచింప పడుతున్నది}; కలిమిన్ = ఉండుటచేత; మారుతి = హనుమంతుడు {మారుతి - వాయుపుత్రుడు, హనుమంతుడు}; **లలితామితలాఘవమున** - లలిత = సున్నితమైన; అమిత = అత్యధికమైన; లాఘవమునన్ = నేర్పుతో; లంఘించెను = దాటెను; **శైవలినీగణ** - శైవలినీ = నదుల {శైవలిని - నాచుగలది, నది}; గణ = సమూహమునకు; సంబంధిన్ = బంధువైనదానిని; **జలపూరితధరణిగగనసంధింగంధిన్** - జల = నీటితో; పూరిత = నిండియుండి; ధరణి = భూమిని; గగన = ఆకాశమును; సంధిన్ = కలుపుదానిని; కంధిన్ = సముద్రమును {కంధి - కం (నీటికి) నిధి, కడలి}.

9-276-వ.| ఇట్లు = ఈ విధముగ; **సముద్రంబు** - సముద్రంబున్ = సముద్రమును; **దాఁటి** - దాటి = దాటి; **సీతంగని** - సీతన్ = సీతను; కని = కనుగొని; **హనుమంతుండుదిరిగి** - హనుమంతుండు = హనుమంతుడు; తిరిగి = వెనుకకు; **చనుదెంచుచునక్షకుమారాదుల** - చనుదెంచుచున్ = వచ్చుచు; అక్షకమార = అక్షకుమారుడు; ఆదులన్ = మున్నుగువారిని; వధియించి = సంహరించి.

9-277-క.| సముదగ్రతననిలసుతుండమరాహిత - సముద = మిక్కిలి; అగ్రతన్ = గొప్పదనముతోటి; అనిలసుతుండు = హనుమంతుడు {అనిలసుతుడు - వాయుపుత్రుడు, హనుమ}; అమరాహిత = రాక్షసులచే {అమరాహితులు - అమరుల అహితులు, రాక్షసులు}; దత్తవాలహస్తాగ్నుల - దత్త = పెట్టబడిన; వాల = తోక; హస్త = ముందుభాగపు; అగ్నులన్ = మంటలతో; భస్మముచేసె - భస్మముచేసెన్ = కాల్చివేసెను; నిరాంతకన్ = అణచరానిదానిని; సమదాసురసుభటవిగతశంకన్ - సమద = మదించిన; అసుర = రాక్షసులైన; సుభట = గట్టిసైనికులచే; విగత = పోగొట్టబడిన; శంకన్ = బెదురుగలదానిని; లంకన్ = లంకానగరమును.

9-278-వ.| ఇట్లు = ఈ విధముగ; లంకాదహనంబు - లంకాదహనంబున్ = లంకనుకాల్చుట; చేసివచ్చి - చేసి = చేసి; వచ్చి = వెనుకకువచ్చి; వాయుజుండు = హనుమంతుడు {వాయుజుండు - వాయుపుత్రుడు, హనుమంతుడు}; సీతకథనంబు - సీత = సీత; కథనంబున్ = వృత్తాంతమును; చెప్పిన - చెప్పినన్ = చెప్పగా; విని = విని; రామచంద్రుండు - రామచంద్రుడు = రామచంద్రుడు; వనచరనాథయూథంబులుందానును - వనచర = వానరముల {వనచరము - అడవిలోతిరుగునది, కోతి}; నాథ = నాయకుల; యూథంబులున్ = సైన్యములు; తానున్ = అతను; చనిచని = బయలుదేరివెళ్ళి.

9-279-శా.| ఆ = ఆ; రాజేంద్రుఁడుగాంచె - రాజ = రాజులలో; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; కాంచెన్ = చూసెను; భూరివిధ రత్నాగారమున్ - భూరి = చాలాఎక్కువ {భూరి - అతి పెద్ద సంఖ్య 1 తరువాత 34 సున్నాలుంటాయి అదే వెయ్యికైతే 3 మాత్రమే ఉంటాయి}; రత్న = రత్నములు; ఆగారమున్ = ఉన్నదానిని; మీనకుంభీరగ్రాహకఠోరమున్ - మీన = చేపలు; కుంభీర = నక్రము, మొసలి; గ్రాహ = నీటిపాము, మొసళ్ళతో; కఠోరమున్ = దాటరానిదానిని; విపులగంభీరంబునభ్ర - విపుల = మిక్కలి; గంభీరంబున్ = గంభీరమైనది; అభ్ర = ఆకాశమునకు; భ్రమద్ఘోరాన్యోన్యవిభిన్నభంగ - భ్రమత్ = ఎగిసిపడెడి; ఘోరన్ = భయంకరముగ; అన్యోన్య = పరస్పరము; విభిన్న = ఢీకొనెడి; భంగ = అలల; భవన్నిర్ఘోషచ్ఛటాంభఃకణ - భవత్ = వలన కలిగిన ; నిర్ఘోష = పెద్దచ చప్పుడుచేస్తూ; ఛటత్ = చలించెడి; అంభః = నీటి; కణ = తుంపరలతో; ప్రారుద్ధాంబరపారమున్ - ప్రారుద్ధ = లెస్సగా అరికట్టబడిన; అంబర = ఆకాశపు; పారమున్ = అవధులుకలదానిని; లవణపారావారముంజేరువన్ - లవణ = ఉప్పు; పారావారమున్ = సముద్రమును; చేరువన్ = దగ్గరగా.

9-280-వ.| కని = చూసి; తనకుఁద్రోవ - తన = తన; కున్ = కు; త్రోవ = దారి; యిమ్మని - ఇమ్ము = ఇవ్వవలసినది; అని = అని; వేఁడిననదియు - వేడినన్ = కోరగా; అదియు = అది; మార్గంబు - మార్గంబున్ = దారి; చూపక = ఇవ్వకుండ; మిన్నందిననా - మిన్నందిననన్ = అతిశయించగా {మిన్నందు - ఆకాసమునకు ఎగసిపడు, గర్వించు}; ఆ = ఆ; రాచపట్టి = రాకుమారుడు; రెట్టించిన - రెట్టించిని = పెరిగిపోయిన; కోపంబున - కోపంబునన్ = కోపముతో.

9-281-క.| మెల్లనినగవున - మెల్లనినగవునన్ = చిరునవ్వుతో; నయనములల్లార్చి - నయనముల్ = కళ్ళు; అల్లార్చి = చలింపజేసి; శరంబు - శరంబున్ = బాణము; విల్లునందిన - విల్లున్ = ధనువు; అందిన = తీసుకొన్న; మాత్రన్ - మాత్రనన్ = మాత్రముచేతనే; గుల్లలు - గుల్లలున్ = నత్తగుల్లలు; నాచులుఁజిప్పలుఁబెల్లలునై - నాచులున్ = నాచులు; చిప్పలు =

ఆల్చిప్పలు ఆదులు; పెల్లలున్ = మట్టపెళ్ళలు; ఐ = కలదిగానయ్యి; జలధి = సముద్రము; పెద్దబీడై - పెద్ద = పెద్ద; బీడు = బీడుపడినవిధముగ {బీడు - బాగుచేయకుండ ఉన్న పొలము లేదా ప్రదేశము}; యుండెన్ - ఉండెన్ = మారిపోయెను.

9-282-వ.| ఇట్లు = ఇలా; విపన్నుండగు - విపన్నుండు = ఆపదపాలైనవాడు; అగు = ఐన; సముద్రుండు = సముద్రుడు; నదులతోఁగూడి - నదులు = నదులు; తోన్ = తోటి; కూడి = కలిసి; మూర్తిమంతుండయి - మూర్తిమంతుడు = రూపుధరించినవాడు; అయి = అయ్యి; చనుదెంచి = వచ్చి; రామచంద్రుని = శ్రీరాముని; చరణంబులు - చరణంబులున్ = పాదములను; శరణంబుజొచ్చి = శరణువేడి; యిట్లని - ఇట్లు = ఈ విధముగ; అని = అని; స్తుతియించె = స్తోత్రముచేసెను.

9-283-శా.| ఓ = ఓయీ; కాకుత్స్థకులేశ - కాకుత్స = కాకుత్స్థుని; కుల = వంశమునకుచెందిన; ఈశ = ప్రభువ; యోగుణనిధీ - ఓ = ఓయీ; గుణ = సుగుణములకు; నిధీ = నిధియైనవాడ; యో - ఓ = ఓయీ; దీనమందార - దీన = దీనుల ఎడ; మందార = కల్పవృక్షమువంటివాడ; నే - నేన్ = నేను; నీ = నీయొక్క; కోపంబునకెంతవాఁడ - కోపంబున్ = కోపమునకు; ఎంతవాడన్ = తట్టుకోలేనివాడను; జడధిన్ = జడత్వముగలవానిని; నీవేమి - నీవు = నీవు; ఏమి = ఏమైనా; భూరాజవే = సామాన్యపురాజువా, కాదు; లోకాధీశుఁడవాదినాయకుఁడవీ - లోక = భువనములకే; అధీశుడవు = విభుడవు; ఆది = మూల; నాయకుడవు = ఈశ్వరుడవు; లోకంబులెల్లప్పుడున్ - లోకంబులు = భువనములు; ఎల్లప్పుడును = ఎప్పుడు; నీ = నీయొక్క; కుక్షింబ్రభవించునుండునడఁగున్ - కుక్షిన్ = కడుపునందు; ప్రభవించున్ = సృష్టింపబడును; ఉండున్ = మనుచుండును; అడగున్ = లయమగుతుండును; నిక్కంబు = ఇది సత్యము; సర్వాత్మకా = శ్రీరామా {సర్వాత్మకుడు - సర్వులందును ఉండువాడు, రాముడు}.

9-284-క.| ధాతల - ధాతలన్ = సృష్టికర్తలను; రజమున - రజమునన్ = రజోగుణముతోను; దేవ = దేవతల; వ్రాతము - వ్రాతమున్ = సమూహములను; సత్త్వమున - సత్త్వమునన్ = సత్వగుణముతోను; భూతరాశిఁదమమునన్ - భూత = జీవ; రాశిన్ = జాలమును; తమమునన్ = తమోగుణముతోను; జాతులఁగానొనరించు - జాతులన్ = పుట్టినవి; కాన్ = అగునట్లు; ఒనరించు = చేసెడి; గుణాతీతుఁడవీవు - గుణా = త్రిగుణములకు; అతీతుడవు = పైనుండువాడవు; ఈవు = నీవు; గుణగణాలంకారా - గుణ = సుగుణముల; గణ = సమూహములకు; అలంకారా = అలంకారమువంటివాడా. 9-285-క.| కట్టుము = నిర్మించుము; సేతువు - సేతువున్ = వంతెనను; లంకంజుట్టుము - లంకన్ = లంకానగరమును; చుట్టుము = చుట్టుముట్టుము; నీ = నీయొక్క; బాణవహ్ని - బాణ = బాణముల; వహ్నిన్ = అగ్నితో; సురవైరితలల్ - సురవైరి = రావణుని {సురవైరి - దేవతలశత్రువు , రావణుడు}; తలల్ = తలలను; గొట్టుము - కొట్టుము = పడగొట్టుము; నేలంబడఁజేపట్టుము - నేలన్ = నేలమీద; పడన్ = పడిపోవునట్లు; చేపట్టుము = స్వీకరించుము; నీ = నీయొక్క; యబలనధికభాగ్యప్రబలన్ - అబలన్ = స్త్రీని; అధిక = మిక్కిలి; భాగ్య = సౌభాగ్య; ప్రభలన్ = ప్రకాశములతో.

9-286-ఆ.| హరికి - హరి = విష్ణుని; కిన్ = కి; మామనగుదునటమీఁద - మామన్ = పిల్లనిచ్చినవానిని; అగుదున్ = అవుతాను; అటమీద = ఆపైన; శ్రీదేవి = లక్ష్మీదేవి; తండ్రినూరకేల - తండ్రిన్ = తండ్రిని; ఊరక = అనవసరంగా; ఏల = ఎందుకు; తాగడింపగట్టఁగట్టి - తాగడింపన్ = నిర్బంధించుట, పీడించుట; కట్టన్ = వారధిని; కట్టి = నిర్మించి; దాఁటు - దాటు

= దాటుము; కమలాప్తకులనాథ = శ్రీరామ {కమలాప్తకులనాథుడు - కమలాప్త (సూర్య) వంశపు రాజు , రాముడు}; నీ = నీయొక్క; **యశోలతలకు** - యశస్ = కీర్తి అనెడి; లతల = తీగల; కున్ = కు; **నెలవుగాఁగ** - నెలవు = ఉనికిపట్టు; కాగన్ = అగునట్లు.

9-287-వ.| అని = అని; **విన్నవించిన** - విన్నవించినన్ = మనవిచేసుకొనగా; రామచంద్రుండు = శ్రీరాముడు; **సముద్రునింబూర్వప్రకారంబుననుండు** - సముద్రునిన్ = సముద్రుడిని; పూర్వ = ఇదివరకు; ప్రకారంబునన్ = లాగనె; ఉండు = ఉండుము; **పొమ్మని** - పొమ్ము = ఇక వెళ్ళుము; అని = అని; వీడుకొల్పెను = పంపివేసెను; అంత = అప్పుడు.

9-288-క.| ఘన = పెద్ద; **శైలంబులుఁదరువులు** - శైలంబులున్ = కొండరాళ్ళు; తరువులు = వృక్షములు; **ఘనజవమునఁబెఱికి** - ఘన = మిక్కిలి; జవమునన్ = వేగముగా; పెఱికి = పెకిలించి; తెచ్చి = తీసుకొచ్చి; **కపికులనాథుల్** - కపి = వానర; కుల = జాతి; నాథుల్ = నాయకులు; **ఘనజలరాశింగట్టిరి** - ఘనజలరాశిన్ = సముద్రముపైన; కట్టిరి = నిర్మించిరి; **ఘనవాహప్రముఖదివిజగణము** - ఘనవాహ = ఇంద్రుడు {ఘనవాహుడు - ఘన (మేఘము)లపై వాహ (విహరించువాడు), ఇంద్రుడు}; ప్రముఖ = మున్నగు; దివిజ = దేవతా; గణము = సమూహము; నుతింపన్ = స్తుతించగా.

9-289-వ.| ఇట్లు = ఈ విధముగ; **సముద్రంబు** - సముద్రంబున్ = సముద్రమును; **దాఁటి** - దాటి = తరించి; రామచంద్రుండు = శ్రీరాముడు; **రావణుతమ్ముండైన** - రావణు = రావణుని; తమ్ముండు = తమ్ముడు; ఐన = అయినట్టి; విభీషణుండు = విభీషణుడు; శరణంబు = అండ; **వేఁడిననభయంబిచ్చి** - వేడినన్ = కోరగా; అభయంబున్ = అభయమును; ఇచ్చి = ఇచ్చి; కూడుకొని = కలుపుకొని; **లంకకుఁజని** - లంక = లంకానగరమున; కున్ = కు; చని = వెళ్ళి; విడిసి = విడిది ఏర్పరచుకొని; వేడెపెట్టించి = చుట్టుముట్టి; లగ్గలుపట్టించిన = ముట్టడించి కోటలెక్కించిన.

9-290-సీ.| **ప్రాకారములుద్రవ్వి** - ప్రాకారములు = ప్రహారీగోడలు; త్రవ్వి = తవ్వి; పరిఖలు = అగడ్తలను; పూడిచి = పూడ్చివేసి; **కోటకొమ్మలు** - కోటకొమ్మలున్ = బురుజులను; **నేలఁగూలఁద్రోచి** - నేలన్ = నేలమీదకి; కూలద్రోచి = కూలగొట్టి; **వప్రంబులగలించి** - వప్రంబులన్ = కోటలను; అగలించి = పెళ్ళగించి; వాకిళ్ళు = గుమ్మములను; పెకలించి = పీకేసి; **తలుపులు** - తలుపులున్ = తలుపులను; విఱిచి = విరగ్గొట్టి; **యంత్రములునెఱిచి** - యంత్రములున్ = యంత్రములను; ఎఱిచి = చెరిచి; **ఘనవిటంకంబులు** - ఘన = గొప్ప; విటంకంబులున్ = విటంకములను; ఖండించి = ఖండించి; పడవైచి = పడగొట్టి; గోపురంబులు = గోపురములను; **నేలఁగూలఁదన్ని** - నేలన్ = నేలమీదకి; కూలదన్ని = కూలగొట్టి; **మకరతోరణములు** - మకరతోరణములున్ = మకరతోరణములు; **మహిఁగూల్చి** - మహిన్ = నేలపై; కూల్చి = పడవేసి; **కేతనంబులు** - కేతనంబులున్ = జండాలను; చించి = చింపేసి; **సోపానములుగదల్చి** - సోపానములున్ = మెట్లుం; కదల్చి = కదిలించి.

9-290.1-ఆ.| **గృహములెల్ల** - గృహములు = ఇళ్ళు; ఎల్లన్ = అన్నిటిని; వ్రచ్చి = బద్దలుకొట్టి; **గృహరాజములగ్రొచ్చి** - గృహరాజములన్ = భవనములను; గ్రొచ్చి = కూలగొట్టి; **భర్మకుంభచయము** - భర్మ = బంగారు; కుంభచయమున్ =

కలశములన్నిటిని; పాఱవైచి = పారేసి; కరులు = ఏనుగులు; కొలను = మడుగులను; చొచ్చి = ప్రవేశించి; కలఁచిన - కలచిన = కలచివేసిన; క్రైవడిఁ - క్రైవడిన్ = వలె; గపులు - కపులు = కోతులు; లంకఁజొచ్చి - లంకన్ = లంకను; చొచ్చి = ప్రవేశించి; కలఁచిరపుడు - కలచిరి = కలచివేసిరి; అపుడు = అప్పుడు.

9-291-వ.| అంతనయ్యసురేంద్రుండు - అంతన్ = అంతట; ఆ = ఆ; అసురేంద్రుండు = రావణుడు {అసురేంద్రుడు - రాక్షసరాజు, రావణుడు}; పంచినఁగుంభ - పంచినన్ = పంపించగా; నికుంభ = నికుంభుడు; ధూమ్రాక్ష = ధూమ్రాక్షుడు; విరూపాక్ష = విరూపాక్షుడు; సురాంతక = సురాంతకుడు; నరాంతక = నరాంతకుడు; దుర్ముఖ = దుర్ముఖుడు; ప్రహస్త = ప్రహస్తుడు; మహాకాయ = మహాకాయుడు; ప్రముఖులగు - ప్రముఖులు = మున్నగు ముఖ్యులు; అగు = అయినట్టి; దనుజవీరులు - దనుజ = రాక్షస; వీరులు = శూరులు; శరశరాసన = విల్లంబులు; తోమర = కొరడాలు; గదాఖడ్గ - గద = గదలు; ఖడ్గ = ఖడ్గములు; శూల = శూలములు; భిందిపాల = విడిచివాటుగుదియలు; పరశు = గొడ్డళ్ళు; పట్టిస = అడ్డకత్తులు; ప్రాస = ఈటెలు; ముసలాది - ముసల = రోకళ్ళు; ఆది = మున్నగు; సాధనంబులు - సాధనంబులున్ = ఆయుధములను; ధరియించి = చేపట్టి; మాతంగ = ఏనుగులు; తురంగ = గుర్రములు; స్యందన = రథముల; సందోహంబుతోఁబవరంబు - సందోహంబున్ = సమూహముల; తోన్ = తోటి; పవరంబు = యుద్ధము; చేయ = చేయగా; సుగ్రీవ = సుగ్రీవుడు; పవనతనయ = ఆంజనేయుడు {పవనతనయు - వాయుపుత్రుడు, హనుమంతుడు}; పనస = పనసుడు; గజ = గజుడు; గవయ = గవయుడు; గంధమాదన = గంధమాదనుడు; నీలాంగద - నీల = నీలుడు; అంగద = అంగదుడు; కుముద = కుముదుడు; జాంబవదాదులారక్కసులనెక్కటికయ్యంబులందుఁదరుల - జాంబవత = జాంబవంతుడు; ఆదులు = మున్నగువారు; ఆ = ఆ; రక్కసులన్ = రాక్షసులను; ఎక్కటికయ్యంబు = ద్వంద్వయుద్ధముల; అందున్ = లో; తరులన్ = చెట్లను; గిరులఁగరాఘాతంబులనుక్కడించి - గిరులన్ = కొండలను; కరాఘాతంబులన్ = పిడికిటిపోట్లతోను; ఉక్కడించి = చంపి; త్రుంచిరంత - త్రుంచిరి = ముక్కలుచేసిరి; అంతన్ = అంతట.

9-292-క.| ఆ = ఆ; యెడ - ఎడన్ = సమయమునందు; లక్ష్మణుఁడుజ్జ్వల - లక్ష్మణుడు = లక్ష్మణుడు; ఉజ్జ్వల = ప్రకాశవంతమైన; సాయకములఁద్రుంచె - సాయకములన్ = బాణములతో; త్రుంచెన్ = సంహరించెను; శైలసమకాయు - శైల = పర్వతము; సమ = లాంటి; కాయున్ = దేహము కలవానిని; సురాజేయునసర్గళ - సుర = దేవతలకే; అజేయున్ = జయింపరానివానిని; అనర్గళ = అడ్డులేని; మాయోపాయున్ - మాయా = మాయలతోకూడిన; ఉపాయున్ = ఉపాయములు కలవానిని; నయగుణవిధేయునయ్యతికాయున్ - నయగుణ = మృదుగుణుల ఎడ ; విధేయున్ = విధేయత కలవాడు; ఆ = ఆ; అతికాయున్ = అతికాయుని.

9-293-ఆ.| రామచంద్రవిభుఁడు - రామచంద్రవిభుడు = శ్రీరాముడు; రణమున - రణమునన్ = యుద్ధమునందు; ఖండించె - ఖండించెన్ = సంహరించెను; మేటికడిమి - మేటి = గొప్ప; కడిమిన్ = పరాక్రమముతో; నీలమేఘువర్ణు - నీల = నల్లని; మేఘ = మబ్బులవంటి; వర్ణున్ = రంగు కలవానిని; బాహుశక్తిపూర్ణుఁబటు - బాహు = భుజ; శక్తి = బలము;

పూర్ణున్ = నిండుగా ఉన్న వానిని; పటు = గట్టి; సింహానాదసంకుచిత - సింహానాద = బొబ్బతో; సంకుచిత = దిమ్మెరపోయిన; దిగిభకర్ణుఁగుంభకర్ణు - దిగిభ = దిగ్గజముల; కర్ణున్ = చెవులు కలవానిని; కుంభకర్ణు = కుంభకర్ణుని.

9-294-క.| అలవున - అలవునన్ = కష్టపడి; లక్ష్మణుఁడాజిస్థలిఁగూల్చెన్ - లక్ష్మణుడు = లక్ష్మణుడు; ఆజిస్థలిన్ = రణరంగమున; కూల్చెన్ = కూలగొట్టెను; మేఘనాదుఁజటులాహ్లాదున్ - మేఘనాధున్ = మేఘనాధుని; చటుల = భయంకరమైన; ఆహ్లాదున్ = నవ్వుకలవానిని; బలభేదిజయవినోదున్ - బలభేది = ఇంద్రుని; జయ = జయించుట; వినోదున్ = అవలీలగాచేయువానిని; బలజనితసుపర్వసుభటభావవిషాదున్ - బల = బలముండుటవలన; జనిత = కలిగిన; సుపర్వ = దేవతా; సుభట = సైనికుల; భావ = మనసులలో; విషాదున్ = దుఖముకలిగించువానిని.

9-295-వ.| అంత = అప్పుడు.

9-296-క.| తనవారందఱు - తనవారు = తనవైపుముఖ్యులు; అందఱున్ = అంతమంది; మ్రగ్గిననిమిషపతివైరి - మ్రగ్గినన్ = మరణించగా; అనిమిషపతివైరి = రావణుడు {అనిమిషపతివైరి - అనిమిషపతి (ఇంద్రుని) వైరి , రావణుడు}; పుష్పకారూఢుండై - పుష్పకా = పుష్పకవిమానమును; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; యనికి - అని = యుద్ధమున; కిన్ = కి; నడచి = వెళ్ళి; రామునితో - రాముని = శ్రీరాముని; తోన్ = తోటి; ఘనరౌద్రముతోడనంపకయ్యము - ఘన = గొప్ప; రౌద్రము = పౌరుషము; తోడన్ = తోటి; అంప = బాణములతో; కయ్యమున్ = యుద్ధమును; చేసెన్ = చేసెను.

9-297-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

9-298-క.| సురపతిపంపున - సురపతి = ఇంద్రుడు; పంపునన్ = నియోగింపబడిన; మాతలి = మాతలి {మాతలి - ఇంద్రుని సారధి పేరు }; గురుతరమగు - గురుతరము = బహుగొప్పది {గురు - గురుతరము - గురుతమము }; అగు = ఐన; దివ్యరథముఁగొనివచ్చిననా - దివ్య = భవ్యమైన; రథమున్ = రథమును; కొనివచ్చినన్ = తీసుకురాగా; ఆ = ఆ; ధరణీవల్లభుఁడెక్కెను - ధరణీవల్లభుడు = శ్రీరాముడు; ఎక్కెను = అధిరోహించెను; ఖరకరుఁడుదయాద్రినెక్కు - ఖరకరుడు = సూర్యుడు {ఖరకరుడు - తీవ్రమైన కిరణములు కలవాడు , సూర్యుడు}; ఉదయాద్రిన్ = తూర్పుకొండను; ఎక్కు = ఎక్కుచున్న; కైవడిదోఁపన్ - కైవడిన్ = అట్లు; తోపగన్ = అనిపించగా.

9-299-వ.| ఇట్లు = ఈ విధముగ; దివ్యరథారూఢుండయి - దివ్యరథా = దివ్యరథమును; ఆరూఢుండు = ఎక్కినవాడు; అయి = ఐ; రామచంద్రుండు = శ్రీరాముడు; రావణునకిట్లనియె - రావణున్ = రావణుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-300-మ.| చపలత్వంబున - చపలత్వంబునన్ = కోరికవలనతబ్బిబ్బయ్యి; డాఁగి - డాగి = మరుగున ఉండి ; హేమమృగమున్ = బంగారులేడిని; సంప్రీతిఁబుత్తెంచుటో - సంప్రీతిన్ = కావాలని; పుత్తెంచుటో = నియోగించుటకాదు;

కపటబ్రాహ్మణమూర్తివై - కపట = దొంగవేషమువేసుకొన్న; బ్రాహ్మణ = బ్రాహ్మణుని; మూర్తివి = రూపు కలవాడివి; ఐ = అయ్యి; యబలనా - అబలన్ = స్త్రీని; ఆ = ఆ; కాంతారమధ్యంబునందపలాపించుటయో - కాంతార = అడవి; మధ్యంబునన్ = లోపలనుండి; దపలాలించుటయో = దబాయించుటకాదు; మదీయశితదివ్యామోఘబాణాగ్ని - మదీయ = నాయొక్క; శిత = వాడియైన; దివ్య = గొప్ప; బాణ = బాణములయొక్క; అగ్నిన్ = అగ్నియందు; సంతపనంబేగతి నోర్చువాఁడవు - సంతపనంబు = తాపముపొందుటను; ఏగతిన్ = ఎలా; ఓర్చువాడవు = ఓర్చుకొనగలవు; దురంతంబెంతయున్ - దురంతంబు = అంతులేనిది; ఎంతయున్ = ఎంతో ఎక్కువగా; రావణా = రావణుడా.

9-301-క. నీ = నీవు; చేసిన = చేసినట్టి; పాపములకు - పాపముల్ = దోషముల; కున్ = కు; నీచాత్మక = నీచబుద్ధికలవాడ; యముఁడు - యముడు = యమధర్మరాజు; వలదు = అక్కరలేదు; నేఁడిట - నేడు = ఇవాళ; ఇటన్ = ఇక్కడ; నా = నాయొక్క; నా - రాచములద్రుంచివైచెద - రాచములన్ = బాణములతో; త్రుంచివైచెదన్ = ఖండించెదను; ఖేచరభూచరులుగూడి - ఖేచర = దేవతలు {ఖేచరులు - ఆకాశగమనులు, దేవతలు}; భూచరులున్ = మానవులు {భూచరులు - భూమిపై చరించువారు, మానవులు}; కూడి = కలసి; క్రీడంజూడన్ - క్రీడన్ = లీలగా; చూడన్ = చూస్తుండగా.

9-302-వ. అని = అని; పలికి = పలికి.

9-303-మ. బలువింటన్ - బలు = బలమైన; వింటన్ = ధనుస్సునందు; గుణటంకృతంబు - గుణ = నారి; టంకృతమున్ = మీటినశబ్దములు, ధనుష్టంకారములు; నిగుడన్ = చెలరేగగా; బ్రహ్మాండభీమంబుగాబ్రళయోగ్రానల - బ్రహ్మాండ = అతిమిక్కలి; భీమంబుగా = భీకరముగా; ప్రళయ = ప్రళయకాలపు; ఉగ్ర = భయంకరమైన; అనల = అగ్ని; సన్నిభంబగు - సన్నిభంబు = వంటిది; అగు = అయిన; మహాబాణంబు - మహా = గొప్ప; బాణంబున్ = బాణమును; సంధించి = ఎక్కుపెట్టి; రాజలలాముండగు - రాజ = రాజులలో; లలాముండు = శ్రేష్ఠుడు; అగు = ఐన; రాముఁడేసె - రాముడు = శ్రీరాముడు; ఏసెన్ = ప్రయోగించెను; ఖరభాషాశ్రావణున్ - ఖర = పరుషమైన; భాషా = మాటలను; శ్రావణున్ = వినిపించువానిని; దేవతాబలవిద్రావణు - దేవతా = దేవతల; బల = సైన్యమును; విద్రావణున్ = పారదోలువానిని; వైరిదారజనగర్భస్రావణున్ - వైరి = శత్రురాజుల; దారజన = భార్యల; గర్భస్రావణున్ = గర్భస్రావకారణుని; రావణున్ = రావణుని.

9-304-క. దశరథసూనుండేసిన - దశరథసూనుండు = శ్రీరాముడు {దశరథసూనుడు - దశరథుని పుత్రుడు, రాముడు}; ఏసిన = ప్రయోగించిన; విశిఖము = బాణము; హృదయంబుఁదూఱ - హృదయంబున్ = హృదయమునందు; దూఱన్ = గుచ్చుకొనగ; వివశుండగుచున్ - వివశుండు = మరణాసన్నుడు {వివశుడు - మరణకాలము సమీపించుట చేత కలత పొందిన బుద్ధి కలవాడు}; దశకంధరుండుగూలెను - దశకంధరుండు = రావణుడు {దశకంధరుడు - దశకంఠుడు, రావణుడు}; కూలెన్ = పడిపోయెను; దశవదనంబులను - దశ = పది (10); వదనంబులను = నోళ్లనుండి; రక్తధారలుదొరఁగన్ - రక్త = రక్తపు; ధారలు = ధారలు; తొరగన్ = కారుచుండగా.

9-305-వ.| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; రావణుండుదెగుట - రావణుండు = రావణుడు; తెగుట = మరణించుట; విని = విని.

9-306-సీ.| కొప్పులుబిగివీడి - కొప్పులు = జుట్టుముడులు; బిగి = బిగింపు; వీడి = వదులైపోయి; కుసుమమాలికలతో నంసభాగంబుల నావరింప - కుసుమ = పూల; మాలికల = హారముల; తోన్ = తోటి; అంసభాగంబులన్ = మూపులపై; ఆవరింపన్ = పరచుకొనగా; సేసముత్యంబులు - సేస = పాపిట; ముత్యంబులున్ = ముత్యాలు; చెదరఁగర్ణికలూడఁగంఠహారంబులుగ్రందుకొనఁగ - చెదరన్ = చెదిరిపోగా; కర్ణికలు = కర్ణాభరణములు; ఊడన్ = ఊడిపోగా; కంఠ = మెడలోని; హారంబులు = హారములు; క్రందుకొనగన్ = చిక్కుపడిపోగా; వదనపంకజములు - వదన = మోములు అనెడి; పంకజములు = పద్మములు; వాడి = వాడిపోగా; వాతెఱలెండఁగన్నీళ్ళ - వాతెఱలు = పెదవులు; ఎండన్ = ఎండిపోగా; కన్నీళ్ళ = కన్నీళ్ళు; వఱదలంగములుదడుప - వఱదలు = వరదలై; అంగములున్ = అవయవములు; తడుపన్ = తడిపేయగా; సన్నపు = సన్నటి; నడుములు = నడుములు; జవ్వాడఁబాలిండ్ల - జవ్వాడ = జవజవమని ఆడగా; పాలిండ్ల = స్తనముల; బరువులు = బరువులు; నడుములఁబ్రబ్బికొనఁగ - నడుములన్ = నడుములపైన; ప్రబ్బికొనగన్ = కమ్ముకోగా.

9-306.1-ఆ.| నెత్తిమోఁదికొనుచు - నెత్తి = తల; మోదికొనుచు = బాదుకొంటూ; నెఱిఁబయ్యెదలు - నెఱిన్ = కుచ్చలాకట్టిన; పయ్యదలు = పైటలు; జాఱనట్టునిట్టుఁదప్పటడుగులిడుచునసురసతులు - జాఱన్ = జారికోగా; అట్టునిట్టు = చలించెడి; తప్పటడుగులు = తప్పటడుగులు; ఇడుచు = వేస్తూ; అసుర = రాక్షస; సతులు = స్త్రీలు; వచ్చిరట - వచ్చిరి = వచ్చిరి; అటన్ = అక్కడకు; భూతభేతాళ = పిశాచవిశేషములు {భూతభేతాళములు - పిశాచవిశేషములు}; సదనమునకు - సదనమున్ = తిరుగుచున్నచోటి; కున్ = కి; ఘోరకదనమునకు - ఘోర = భయంకరమైన; కదనమున్ = యుద్ధభూమి; కున్ = కి.

9-307-వ.| ఇట్లు = ఇలా; వచ్చి = వచ్చి; తమతమ = వారివారి; నాథులంగని - నాథులన్ = భర్తలను; కని = చూసి; శోకించిరందు - శోకించిరి = ఏడిచిరి; అందున్ = వారిలో; మండోదరి = మండోదరి; రావణుంజూచి - రావణున్ = రావణుని; చూచి = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-308-ఉ.| హా = అయ్యో; దనుజేంద్ర - దనుజేంద్రా = రాక్షసరాజా; హా = అయ్యో; సురగణాంతక - సుర = దేవతా; గణ = సమూహములను; అంతక = సంహరించెడివాడ; హా = అయ్యో; హృదయేశ = మనసునున్నప్రభూ; నిర్జరేంద్రాదుల - నిర్జరేంద్ర = దేవేంద్రుడు; ఆదులన్ = మొదలగువారిని; గెల్చి = జయించి; నీవు = నీవు; కుసుమాస్త్రునికోలలకోర్వలేక - కుసుమాస్త్రుని = మన్మథుని {కుసుమాస్త్రుడు - పూలబాణములవాడు, మన్మథుడు}; కోలలన్ = బాణముల; కున్ = కు; ఓర్వలేక = తాళలేక; సోన్మాదముగన్ - స = కలగిన; ఉన్మాదముగన్ = పిచ్చితోటి; రఘుప్రవరుమానినినేటికిఁదెచ్చితప్పుడేఁగాదని - రఘుప్రవరు = శ్రీరాముని {రఘుప్రవరుడు - రఘువు యొక్క ప్రవర (వంశము)లో పుట్టినవాడు, రాముడు}; మానినిన్ = భార్యను; ఏటికి = ఎందుకు; తెచ్చితి = తీసుకొచ్చితివి; అప్పుడే =

ఆసమయమునందే; కాదు = వలదు; అని = అని; చెప్పినన్ = చెప్పినప్పటికి; వినక = వినకుండ; **కాలవశంబునఁబొందితక్కటా** - కాలవశంబునన్ = మరణమును; పొందితి = పొందావు; అక్కటా = అయ్యో.

9-309-ఆ.| **ఎండఁగాయ** - ఎండ = ఎండ; కాయసే = కాయుటకు; **వెఱచునినుడు** - వెఱచున్ = బెదురును; ఇనుడు = సూర్యుడు; **వెన్నెలఁగాయ** - వెన్నెల = వెన్నెల; కాయన్ = కురిపించుటకు; **వెఱచు** - వెఱచున్ = జంకెడివాడు; **విధుఁడు** - విధుడు = చంద్రుడు; గాలి = వాయువు; **వీవ** - వీవన్ = వీచుటకు; **వెఱచు** - వెఱచున్ = జంకును; **లంకమీఁదనిట్టి** - లంక = లంక; మీదన్ = పైన; ఇట్టి = ఇటువంటి; **లంకాపురికి** - లంకాపురి = లంకానగరమున; కిన్ = కు; **మాకునధిప** - మా = మా; కున్ = కు; అధిప = గొప్పవాడ; **విధవభావమడరె** - విధవభావము = వైధవ్యము; అడరె = కలిగినది; **నేఁడు** - నేడు = ఇప్పుడు.

9-310-క.| **దురితముఁదలపరుగానరు** - దురితము = పాపమని; తలపరు = భావించరు; కానరు = చూడరు; **జరుగుదురెటకైన** - జరుగుదురు = పోయెదరు; ఎటకు = ఎక్కడి; కైనన్ = కైనప్పటికి; **నిమిషసౌఖ్యంబులకై** - నిమిషసుఖంబుల = క్షణికసౌఖ్యముల; కై = కోసము; **పరవనితాసక్తులకునుబర** - పర = ఇతరుల; వనితా = భార్యలను; ఆసక్తులున్ = కోరెడివారు; పర = ఇతరుల; **ధనరక్తులకునిహముఁబరముంగలదే** - ధన = సంపదలందు; రక్తుల = కోరెడివారల; కున్ = కు; ఇహముపరము = సద్గతులు; కలదే = ఉండునా ఉండవు.

9-311-వ.| అని = అని; **విలపింపనంత** - విలపింపన్ = శోకించుచుండగా; అంతన్ = అంతట; విభీషణుండు = విభీషణుడు; రామచంద్రుని = శ్రీరాముని; **పంపు** - పంపున్ = అనుజ్ఞ; పడసి = పొంది; **రావణునకు** - రావణున్ = రావణుని; కున్ = కి; **దహనాదిక్రియలుగావించెనంత** - దహనాదిక్రియలు = అంత్యక్రియలు; కావించెన్ = చేసెను; అంతన్ = అప్పుడు; **రాఘువేంద్రుండునశోకవనంబునకేఁగి** - రాఘువేంద్రుండున్ = శ్రీరాముడు {రాఘువేంద్రుండు - రఘువంశపు ప్రభువు, రాముడు}; అశోకవనంబున్ = అశోకవనమున; కున్ = కి; ఏగి = వెళ్ళి; **శింశుపాతరుసమీపంబునందు** - శింశుపాతరు = ఇరుగుడుచెట్టు (అశోకచెట్టువద్ద అని అంటుంటారు); సమీపంబున్ = దగ్గర; అందున్ = లో.

9-312-శా.| **దైతేయప్రమదాపరీతనతిభీతన్** - దైతేయ = రాక్షస; ప్రమదా = స్త్రీలుచేత; పరీతన్ = చుట్టబడినామెను; అతి = మిక్కలి; భీతన్ = భయపడుతున్నామెను; **గ్రంథిబంధాలకవ్రాతన్** - గ్రంథి = చిక్కుముళ్ళు; బంధ = కట్టిన; అలక = ముంగురుల; వ్రాతన్ = సమూహముకలామెను; **నిశ్వసనానిలాశ్రుకణజీవంజీవదారామ** - నిశ్వాసన్ = నిట్టూర్పులు అనెడి; అనిలన్ = అగ్నికలామెను; అశ్రుకణ = కన్నీటి; జీవన్ = బొట్లచేత; జీవత్ = బతుకుచున్న; ఆరామ = ఉద్యానవనపు; భూజాతన్ = చెట్లుకలామెను; **శుష్కకపోలకీలిత** - శుష్క = చిక్కిపోయిన; కపోల = చెక్కిళ్ళపై; కీలిత = చేర్చబడిన; **కరాబ్జాతంబ్రభూతంగృశీభూతంబ్రాణసమేత** - కర = చేయి యనెడి ; అబ్జాతన్ = పద్మమును; ప్రభూతన్ = ఉంచుకొన్నామెను; కృశీభూతన్ = మిక్కలి కృశించినామెను; ప్రాణసమేతన్ = ప్రాణావశిష్టలానున్నామెను; **సీతఁగనియెన్** - సీతన్ = సీతను; కనియెన్ = చూసెను; **భూమీశుఁడాముందటన్** - భూమీశుడ = మహారాజు; ఆ = ఆ; ముందటన్ = ఎదురుగా.

9-313-వ.| కని = చూసి; **రామచంద్రుండునుదాపంబునొంది** - రామచంద్రుండునున్ = శ్రీరాముడుకూడ; తాపంబున్ = బాధ; ఒంది = పడి; **భార్యవలన** - భార్య = పెండ్లాము; వలన = వలన; దోషంబు = తప్పు; **లేకుంట** - లేకుంటన్ = లేకపోవుటను; **వహ్నిముఖంబునంబ్రకటంబుజేసి** - వహ్ని = అగ్ని; ముఖంబునన్ = ద్వారా; ప్రకటంబు = వెల్లడి యగుటను; చేసి = చేసి; దేవతల = దేవతల; **పంపున** - పంపునన్ = అనుజ్ఞ ప్రకారము; **దేవింజేకొని** - దేవిన్ = భార్యను; చేకొని = చేపట్టి;

9-314-ఉ.| **శోషితదానవుండు** - శోషిత = నాశనముచేయబడిన; దానవుండు = రాక్షసులు కలవాడు; **నృపసోముఁడు** - నృప = రాజులనెడి చుక్కలలో; సోముడు = చంద్రునివంటివాడు; **రాముఁడు** - రాముడు = రాముడు; **రాక్షసేంద్రతాశేష** - రాక్షసేంద్రత్ = రాక్షసరాజ్యాధికారపు; అశేష = అంతులేని; **విభూతిఁగల్పసమజీవివిగమ్ముని** - విభూతిన్ = వైభవమును; ఆకల్ప = కల్పాంతమువరకు; సమజీవివిన్ = చక్కగాజీవించెడివాడవు; కమ్ము = ఐ ఉండుము; అని = అని; **నిల్పెనర్థి** - నిల్పెన్ = నిలబెట్టెను; అర్థి = అడిగినవారిని; **సంతోషణుఁబాపశోషణునదూషణు** - సంతోషణున్ = సంతోషపెట్టువానిని; పాప = పాపములను; శోషణున్ = రహితుని; అదూషణున్ = నిందించుటలేనివానిని; **శశ్వదరోషణున్** - శశ్వత్ = శాశ్వతముగా; అరోషణున్ = కోపములేనివానిని; మితా = మితముగా; **భాషణునార్యపోషణుఁగృపాగుణభూషణునవ్విభీషణున్** - భాషణున్ = మాట్లాడువానిని; ఆర్య = పెద్దలను; పోషణున్ = పోషించెడివానిని; కృపాగుణ = దయాగుణము; భూషణున్ = అలంకారముగాగలవానిని; ఆ = ఆ; విభీషణున్ = విభీషణుని.

9-315-వ.| ఇట్లు = ఈ విధముగ; **విభీషణసంస్థాపనుండయి** - విభీషణ = విభీషణుని; సంస్థాపనుండు = స్థిరపరచినవాడు; అయి = అయ్యి; **రామచంద్రుఁడు** - రామచంద్రుండు = శ్రీరాముడు; **సీతాలక్ష్మణసమేతుండయి** - సీత = సీత; లక్ష్మణ = లక్ష్మణుడు; సమేతుండు = కూడనున్నవాడు; అయి = ఐ; **సుగ్రీవహనుమదాదులంగూడికొని** - సుగ్రీవ = సుగ్రీవుడు; హనుమత్ = హనుమంతుడు; ఆదులన్ = మున్నగువారిని; కూడికొని = కలుపుకొని; **పుష్పకారూఢుండయి** - పుష్పక = పుష్పకవిమానము; ఆరూఢుండు = ఎక్కినవాడు; అయి = ఐ; **వేల్పులుగురియు** - వేల్పులు = దేవతలు; కురియు = కురిపించెడి; **పువ్వుల** - పువ్వులన్ = పూల; **సోనలందడియుచుఁదొల్లి** - సోనలన్ = జల్లులందు; తడియుచున్ = తడుస్తూ; తొల్లి = ఇంతకుపూర్వము; వచ్చిన = వచ్చినట్టి; **తెరువుజాడలు** - తెరువు = దారి; జాడలు = గుర్తులు; **సీతకునెఱిఁగించుచు** - సీత = సీత; కున్ = కి; ఎఱిగించుచున్ = తెలుపుతూ; మరలి = తిరిగి; **నందిగ్రామంబునకు** - నందిగ్రామంబున్ = నందిగ్రామమున; కున్ = కు; వచ్చెను = వచ్చెను; **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

9-316-ఆ.| రామచంద్రవిభుని = శ్రీరామ ప్రభువు; **రాక** - రాకన్ = వచ్చుటను; **వీనులవిని** - వీనులన్ = చెవులారా; విని = విని; **భరతుఁడుత్సహించి** - భరతుడు = భరతుడు; ఉత్సహించి = ఉత్సాహముపొంది; పాదుకలను = రామపాదుకలను; **మోచికొనుచు** - మోచికొనుచున్ = మోసుకొంటూ; వచ్చి = చేరి; **ముదముతోఁబురజనులెల్లగొలువనన్నకెదురువచ్చె** -

ముదము = సంతోషముతో; పుర = పట్టణములోని; జనులు = ప్రజలు; ఎల్లన్ = అందరు; కొలువన్ = సేవించుతుండగ; అన్న = అన్న; కిన్ = కి; ఎదురువచ్చె = ఎదురువెళ్ళెను;

9-317-వ.| వచ్చి = వచ్చి; పాదుకలముందటనిడికొని - పాదుకలన్ = పాదుకలను; ముందటన్ = ఎదురుగా; ఇడికొని = ఉంచుకొని; యెడనెడ - ఎడనెడ = అక్కడక్కడ; సాష్టాంగదండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు {సాష్టాంగదండప్రణామము - 8 అవయవములు (2చేతులు 2పాదములు 2భుజాగ్రములు 1రొమ్ము 1నొసలు) భూమిని అనునట్లు కర్రవలె సాగి చేసెడి నమస్కారము }; చేయుచు - చేయుచున్ = చేస్తూ; మెల్లమెల్లన = మెల్లగా; డాసి = దగ్గరకువచ్చి; రామచంద్రుని = శ్రీరాముని; పాదంబులుదన - పాదంబులున్ = పాదములను; తన = తనయొక్క; నొసలంగదియించి - నొసలన్ = నుదుట; కదియించి = చేర్చుకొనుచు; తచ్చరణరేణువులుదుడిచి - తత్ = అతని; చరణ = పాద; రేణువులున్ = ధూళిని; తుడిచి = తుడిచి; శిరంబునం - శిరంబునన్ = తలపైన; జల్లికొని = జల్లుకొని; తనివి = తృప్తి; చనక = చెందక; మఱియునప్పదకమలంబులక్కున - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; పాద = పాదములు అనెడి; కమలంబులు = పద్మములు; అక్కునన్ = వక్షమునకు; మోపికొనుచు - మోపి = చేర్చుకొని; సంతసంపుఁగన్నీటంగడిగి - సంతసంపు = ఆనంద; కన్నీటన్ = భాష్పంబులతో; కడిగి = కడిగి; క్షేమంబులరయుచుండెనంత - క్షేమంబులు = క్షేమసమాచారములు; అరయుచుండెన్ = తెలుసుకొనుచుండెను; అంత = అంతట; సీతాలక్ష్మణసహితుండయి - సీతా = సీతాదేవి; లక్ష్మణ = లక్ష్మణుల; సహితుండు = కూడనున్నవాడు; అయి = ఐ; విభుండునుదనకెదురువచ్చిన - విభుండును = ప్రభువు; తన = తన; కున్ = కు; ఎదురువచ్చిన = ఆహ్వానించుటకువచ్చిన; బ్రాహ్మణజనంబులకు - బ్రాహ్మణ = విప్రుల; జనంబుల్ = సమూహమున; కున్ = కు; నమస్కరించి = నమస్కారముచేసి; తక్కినవారలచేత - తక్కిన = మిగిలిన; వారల = వారి; చేత = వలన; మన్ననలు = మర్యాదలు; పొంది = తీసుకొని; వారల - వారలన్ = వారిని; మన్నించెను = ఆదరించెను; అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = వేళయందు.

9-318-చ.| నృపవర = మహారాజ; పెక్కునాళ్ళఁగొలె - పెక్కు = అనేక; నాళ్ళ = రోజుల; కొలె = నుండి; నిన్ = నిన్ను; గనకుండిన - కనకుండినన్ = చూడకపోయినాము; యట్టి - అట్టి = అటువంటిది; నేఁడు - నేడు = ఇవాళ; మా = మాయొక్క; తపములు = తపస్సులు; పండెనిందఱము - పండెన్ = ఫలించినవి; ఇందఱమున్ = అందరము; ధన్యులమైతిమటంచుఁబుట్టముల్ - ధన్యులము = భాగ్యవంతులము; ఐతిమి = అయినాము; అట = అని; అంచున్ = అనుచు; పుట్టముల్ = వస్త్రములను; చపలతఁద్రిప్పి - చపలతన్ = నిస్సంకోచముగా; త్రిప్పి = గాలిలోతిప్పుచు; పువ్వుల - పువ్వులన్ = పూలతో; వసంతములాడుచుఁబాడుచున్ - వసంతములు = వసంతములు; ఆడుచున్ = ఆడుతు; పాడుతున్ = పాడుతు; గత = పోయిన; త్రపులయి - త్రపులు = సంకోచములుకలవారు; అయి = ఐ; యాడుచుంబ్రజలు - ఆడుచున్ = ఆడుతూ; ప్రజలు = లోకులు; దద్దయుఁబండుగజేసిరెల్లెడన్ - తద్దయున్ = అధికముగా; పండుగ = పండుగలు; చేసిరి = చేసుకొనిరి; ఎల్లెడలన్ = ప్రతిచోటా.

9-319-సీ.| కవగూడి = జంటగాకలిసి; యిరుదెసఁగపిరాజు - ఇరు = రెండు (2); దెసన్ = పక్కలను; కపిరాజు = సుగ్రీవుడు; రాక్షసరాజునొక్కటఁజామరములు - రాక్షసరాజున్ = విభీషణుడు; ఒక్కటన్ = కూడి; చామరంబులు = చామరములు {చామరము - చమరీమృగముకుచ్చుతో చేయబడి గాలి విసురుటకు ఉపయోగపడెడి సాధనము , తెల్లగా ఉండును కనుక వింజామరము}; వీవ - వీవన్ = వీచుచుండగ; హనుమంతుఁడతి - హనుమంతుడు = హనుమంతుడు; అతి = మిక్కిలి; ధవళాతపత్రముఁబట్టబాదుకల్ - ధవళ = తెల్లని; అతపత్రమున్ = గొడుగు; పట్ట = పట్టుచుండగ; పాదుకల్ = కాలిజోళ్ళు; భరతుండు = భరతుడు; భక్తిఁదేర - భక్తిన్ = భక్తితో; తేర = తీసుకురాగ; శత్రుఘ్నుడమ్ములుఁజాపంబుఁగొనిరాఁగ - శత్రుఘ్నుడు = శత్రుఘ్నుడు; అమ్ములు = బాణములు; చాపంబు = విల్లు; కొనిరాగ = తీసుకురాగా; సౌమిత్రి = లక్ష్మణుడు {సౌమిత్రి - సుమిత్రకొడుకు, లక్ష్మణుడు}; భృత్యుఁడై - భృత్యుడు = సేవకుడు; ఐ = అయ్యి; చనువుచూప - చనువు = దగ్గరతనము; చూపన్ = చూపించుతుండగ; జలపాత్ర - జల = నీటి; పాత్రన్ = కలశమును; చేఁబట్టి - చేబట్టి = చేతిలోపట్టుకోని; జనకజగూడిరాఁగాంచనఖడ్గమంగదుఁడు - జనకజ = జానకీదేవి; కూడిరాన్ = కూడా వస్తుండగ; కాంచన = బంగారపు; ఖడ్గము = కత్తిని; అంగదుడ = అంగదుడు; మోవఁబసిఁడి - మోవన్ = మోయుచుండగా; పసిడి = బంగారపు.

9-319.1-ఆ.| కేడెమర్థి - కేడెమున్ = డాలును; అర్థిన్ = కోరి; భల్లూకపతి = జాంబవంతుడు; మోచి = మోయుచు; కొలువఁబుష్పకంబు - కొలువన్ = సేవించుచుండగ; పుష్పకంబున్ = పుష్పకవిమానమును; వెలయనెక్కి - వెలయన్ = ప్రకాశించుచు; ఎక్కి = అధిరోహించి; గ్రహములెల్లఁగొలువఁగడునొప్పు - గ్రహములు = గ్రహములు; ఎల్లన్ = సమస్తము; కొలువన్ = సేవించుచుండగ; కడున్ = మిక్కిలి; ఒప్పు = చక్కగానుండెడి; సంపూర్ణ - సంపూర్ణ = నిండు; చంద్రు - చంద్రున్ = చంద్రుని; పగిది - పగిదిన్ = వలె; రామచంద్రుఁడొప్పె - రామచంద్రుడు = శ్రీరాముడు; ఒప్పెన్ = చక్కగానుండెను.

9-320-వ.| ఇట్లు = ఈ విధముగ; పుష్పకారూఢుండై - పుష్పక = పుష్పకవిమానమును; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; కపిబలంబులు - కపి = వానర; బలంబులున్ = సేనలు; చేరికొలువ - చేరికొలువన్ = సేవించుచుండగ; శ్రీరాముండయోధ్యకుంజనియెనంతకుమున్న - శ్రీరాముండు = శ్రీరాముడు; అయోధ్య = అయోధ్యానగరమున; కున్ = కు; చనియె = వెళ్ళను; అంత = దాని; కున్ = కి; మున్న = ముందే; యప్పురంబునందు - ఆ = ఆ; పురంబున్ = నగరము; అందున్ = లో.

9-321-సీ.| వీథులు - వీథులున్ = దారులు; చక్కఁగావించి - చక్కన్ = చక్కగా; కావించి = చేసి; తోయంబులు - తోయంబులున్ = నీళ్ళు; చల్లి = కళ్ళాపిజల్లి; రంభాస్తంభచయము - రంభా = అరటి; స్తంభ = స్తంభముల; చయమున్ = సమూహములను; నిలిపి = నిలబెట్టి; పట్టుజీరలు - పట్టుజీరలున్ = పట్టుబట్టలు; చుట్టి = కట్టి; బహుతోరణంబులుఁగలువడంబులు - బహు = అనేకమైన; తోరణంబులు = తోరణములు; కలువడంబులు = కలువపూలదండలు; మేలుకట్లుఁగట్టి - మేలుకట్టులున్ = చాందినీలు; కట్టి = కట్టి; వేదికలలికించి - వేదికల్ = అరుగులు; అలికించి = అలికించి {అలికి - అలకుట చేసి - మట్టిగచ్చు లను మరల మట్టి పేడలతో (గోడలకు సున్నము వేసినట్లు) వెత్తుట}; వివిధరత్నంబుల - వివిధ = రకరకముల; రత్నంబుల = రత్నాల; మ్రుగ్గులు - మ్రుగ్గులున్ = ముగ్గులను;

పలుచందములుగఁబెట్టి - పలు = అనేక; చందంబులుగన్ = విధములైనవి; పెట్టి = వేసి; కలయ = అంతట; గోడల = గోడలపైన; రామకథలెల్ల - రామ = రాముని; కథలు = కథలు; ఎల్లన్ = సర్వము; వ్రాయించి = వ్రాయించి; ప్రాసాదముల - ప్రాసాదములన్ = భవనములయొక్క; దేవభవనములను = దేవాలయములయొక్క.

9-321.1-తే.| గోపురంబుల - గోపురంబులన్ = గోపురములమీద; బంగారు = బంగారపు; కుండలెత్తి - కుండలు = కలశములు; ఎత్తి = పెట్టి; యెల్ల - ఎల్ల = అన్ని; వాకిండ్లగానికలేర్పరించి - వాకిండ్లన్ = వాకిళ్ళలోను; కానికలు = కానుకలు; ఏర్పరచి = అమర్చి; జనులుగైచేసి - జనులు = ప్రజలు; కైచేసి = నమస్కరించి; తూర్యఘోషములతోడనెదురునడతెంచిరా - తూర్యఘోషముల = మంగళవాయిద్యముల; తోడన్ = తోటి; ఎదునడతెంచిరి = ఎదుర్కోలుచేయ వెళ్ళిరి; ఆ = ఆ; రాఘువేంద్రుకడకు - రాఘువేంద్రున్ = శ్రీరాముని {రాఘువేంద్రుడు - రఘువంశపు ప్రభువు, రాముడు}; కడ = వద్ద; కున్ = కు.

9-322-క.| సమదగజదానధారల - సమద = మదించిన; గజ = ఏనుగుల; దాన = మదజల; ధారలన్ = ధారలతో; దుమదుమలైయున్న - దుమదుమలు = తడసినవి; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; పెద్దత్రోవలతోడన్ - పెద్దత్రోవల = రాజమార్గముల; తోడన్ = తోటి; రమణీయమయ్యెనప్పురి - రమణీయము = మనోహరముగా; అయ్యెమన్ = అయినది; ఆ = ఆ; పురి = పట్టణము; రమణుఁడు - రమణుడు = భర్త; వచ్చినఁగరంగు - వచ్చినన్ = రాకతో; కరంగు = కరిగిపోయెడి; రమణియ = భార్య; పోలెన్ = వలె.

9-323-ఆ.| రామచంద్రవిభుని - రామచంద్రవిభున్ = శ్రీరాముని; రాకఁదూర్యములతో - రాకన్ = వచ్చుటతో; తూర్యములు = మంగళవాద్యములు; తోన్ = తోటి; రథ = రథములు; గజాశ్వ - గజ = ఏనుగులు; అశ్వ = గుర్రములు; సుభటరాజితోడనమరెఁబురము - సుభట = సైనికుల; రాజి = సమూహముల; తోడన్ = తోటి; అమరెన్ = విలసిల్లెను; పురము = నగరము; చంద్రుఁడరుదేర - చంద్రుడు = చంద్రుడు; అరుదేర = పొడచూపగా; ఘూర్ణిల్లు = సందడించెను; జంతుభంగమిలితజలధిభంగి - జంతు = జలచరములు; భంగ = అలలుతో; మిలిత = కలిగిన; జలధి = సముద్రము {జలధి - నీటికి నిధి, సముద్రము}; భంగిన్ = వలె.

9-324-వ.| ఇట్లొప్పుచున్న - ఇట్లు = ఇలా; ఒప్పుచున్న = చక్కగా ఉన్నట్టి; యప్పురంబు - ఆ = ఆ; పురంబున్ = పట్టణమును; ప్రవేశించి = ప్రవేశించి; రాజమార్గంబున = ముఖ్యవీథమ్మట; రామచంద్రుడరుగుచున్న - రామచంద్రుడు = శ్రీరాముడు; అరుగుచున్న = వేంచేయుచున్న; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

9-325-మ.| ఇతఁడే - ఇతడే = ఇతనే; రామనరేంద్రుఁడీ - రామ = రాముడు అనెడి ; నరేంద్రుడు = రాజు; ఈ = ఈ; యబలకా - అబల = స్త్రీ; కిన్ = కి; ఆ = ఆ; యింద్రారి - ఇంద్రారిన్ = రావణుని; ఖండించెనల్లతఁడె - ఖండించెన్ = సంహరించెను; అల్ల = అదిగో; అతడె = అతనె; లక్ష్మణుఁడాతఁడే - లక్ష్మణుడు = లక్ష్మణుడు; ఆతడే = అతనే; కపివరుండా - కపివరుండు = సుగ్రీవుడు; ఆ = ఆ; పొంతవాఁడే - పొంతవాడే = పక్కవాడే; మరుత్సుతుఁడా - మరుత్సుతుడు =

ఆంజనేయుడు {మరుత్సుతుడు - వాయుపుత్రుడు, హనుమంతుడు}; ఆ = ఆ; చెంగటనా - చెంగటన్ = పక్కన; ఆ = ఆ; విభీషణుఁడటంచుం - విభీషణుడు = విభీషణుడు; అట = అని; అంచున్ = అనుచు; చేతులంజూపుచున్ - చేతులన్ = చేతులను; చాపి = చాపి; సతులెల్లంబరికించి - సతులు = స్త్రీలు; ఎల్లన్ = అందరు; పరికించి = పరిశీలనగా; చూచిరి = చూసిరి; పురీసౌధాగ్రభాగంబులన్ - పురీ = పట్టణములోని; సౌధ = మేడల; అగ్రభాగంబులన్ = డాబాలపైనుంచి.

9-326-వ.| ఇట్లు = ఈ విధముగ; సమస్తజనంబులు - సమస్త = సమస్తమైన; జనంబులున్ = ప్రజలును; చూచుచుండ - చూచుచుండన్ = చూస్తుండగా; రామచంద్రుండు = శ్రీరాముడు; రాజమార్గంబునంజనిచని - రాజమార్గంబునన్ = రాజవీధిలో; చనిచని = వెళ్ళి;

9-327-సీ.| పటికంపు = స్ఫటికముల; గోడలుబవడంపు - గోడలు = గోడలు; పవడంపు = పగడాల; వాకిండ్లు = వాకిళ్ళు; నీలంపుటరుగులు - నీలంపు = ఇంద్రనీలాల; అరుగులు = వేదికలు; నెఱయఁగలిగి - నెఱయన్ = నిండుగ; కలిగి = ఉండి; కమనీయ = మనోహరమైన; వైడూర్యక = వైడూర్యములుపొదిగిన; స్తంభచయముల - స్తంభ = స్తంభముల; చయములన్ = సమూహములతో; మకరతోరణముల - మకరతోరణములన్ = మకరతోరణములతోను; మహితమగుచుబడగల - మహితము = గొప్పగా ఉన్నది ; అగుచున్ = అగుచు; పడగలన్ = ధ్వజములతో; మాణిక్యబద్ధ - మాణిక్య = మాణిక్యములు; బద్ధ = పొదిగిన; చేలంబులఁజిగురుఁదోరణంబులఁజెలువుమీఱి - చేలంబులన్ = వస్త్రములతో; చిగురు = చిగురటాకుల; తోరణంబులన్ = తోరణములతో; చెలువుమీఱి = అందగించి; పుష్పదామకముల - పుష్ప = పూల; దామకముల = దండల; భూరివాసనలను - భూరి = చాలాఎక్కువ; వాసనలను = సువాసనలుతో; బహుతరధూపదీపముల - బహుతర = చాలాఎక్కువ {బహు - బహుతర -బహుతము}; ధూప = ధూపములు; దీపములన్ = దీపములతోను; మెఱసి = వెలిగిపోతూ.

9-327.1-తే.| మాఱువేల్పుల = దేవతలలాంటి; భంగిని = విధముగ; మలయుచున్న = తిరిగుచున్న; సతులుఁబురుషులునెప్పుడు - సతులున్ = స్త్రీలు; పురుషులున్ = మగవారు; ఎప్పుడున్ = అంతా; సందడింప - సందడింపన్ = సందడిచేయుచుండగా; గుఱుతులిడరాని = లెక్కలేనన్ని; ధనములకుప్పలున్న - ధనముల = ధనముల; కుప్పలు = రాశులు; ఉన్న = ఉన్నట్టి; రాజసదనంబునకు - రాజసదనంబున్ = రాజప్రసాదమున; కున్ = కు; వచ్చె - వచ్చెన్ = వచ్చెను; రామవిభుఁడు - రామవిభుడు = శ్రీరామచంద్రప్రభువు.

9-328-వ.| ఇట్లు = ఇలా; వచ్చి = వచ్చి.

9-329-ఉ.| తల్లులకెల్లమ్రొక్కి - తల్లుల = తల్లులు; కున్ = కు; ఎల్లన్ = అందరకు; మ్రొక్కి = నమస్కరించి; తమ = తమ; తల్లికి - తల్లి = తల్లి(కన్న); కిన్ = కి; వందనమాచరించి - వందనము = నమస్కారము; ఆచరించి = చేసి; యల్లల్ల - అల్లల్ల = అలా అలా ; బుధాళికిన్ - బుధ = పండితుల; ఆళి = సమూహమున; కిన్ = కి; వినతుఁడై - వినతుడు = వినయముచూపినవాడు; ఐ = అయ్యి; చెలికాండ్రనుదమ్ములంబ్రసంపుల్లతఁగౌగలించుకొని - చెలికాండ్రనున్ =

స్నేహితులను; తమ్ములన్ = తమ్ముళ్ళను; ప్రసంపుల్లతన్ = మిక్కలి సంతోషముతో; కౌగలించుకొని = ఆలింగనములుచేసి; **భూవరుఁడోలిఁగృపారసంబురంజిల్లఁగఁజాల** - భూవరుడు = రాజు; ఓలిన్ = వరుసగా; కృపారసంబు = కనికరములు; రంజిల్లగన్ = ఉట్టిపడునట్లు; చాల = అధికముగ; మన్ననలు = ఆదరములుచూపుట; **చేసెనమాత్యులఁబూర్వభృత్యులన్** - చేసెన్ = చేసెను; అమాత్యులన్ = మంత్రులను; పూర్వ = పాత; భృత్యులన్ = సేవకులను.

9-330-వ.| **తత్సమయంబునఁదల్లులు** - తత్ = ఆ; సమయంబునన్ = సమయమునందు; తల్లులు = తల్లులు.

9-331-చ.| **కొడుకులుఁబెద్దకోడలును** - కొడుకులున్ = పుత్రులు; పెద్దకోడలునున్ = పెద్దకోడలు; **మ్రొక్కిననెత్తి** - మ్రొక్కి న = నమస్కరించగా; ఎత్తి = పైకిలేవదీసి; **చేతులంబుడుకుచు** - చేతులన్ = చేతులతో; పుడుకుచున్ = నిమురుచు; **మోములుందలలు** - మోములున్ = ముఖములు; తలలున్ = తలలు; **బోరనముద్దులుగొంచు** - బోరన = వడివడిగా; ముద్దులున్ = ముద్దులు; కొంచున్ = పెడుతూ; **నవ్వుచుండొడలకు** - నవ్వుచున్ = నవ్వుతూ; తొడలు = ఒడి; కున్ = లోనికి; **వారి** - వారిని = వారిని; **రాఁదిగిచి** - రాదిగిచి = చేరదీసి; **తోఁగఁగఁజేసిరి** - తోగగన్ = తడిపి; చేసిరి = వేసిరి; నేత్రధారలన్ = కన్నీటితో; వెడలిన = పోయిన; ప్రాణముల్ = ప్రాణములు; **దగఁబ్రవిష్టములయ్యెనటంచునుబ్బుచున్** - తగన్ = లేచి; ప్రవిష్టములు = తిరిగివచ్చినవి; అటన్ = అని; అంచున్ = అనుచు; ఉబ్బుచున్ = పొంగిపోతూ.

9-332-వ.| **అంత** - అంతన్ = అంతట; **వసిష్ఠుండరుగుదెంచి** - వసిష్టుండు = వసిష్ఠుడు; అరుగుదెంచి = వచ్చి; శ్రీరామచంద్రుని = శ్రీరామచంద్రప్రభువు; **జటాబంధంబువిడిపించి** - జటా = జటలుకట్టిన జుట్టు; బంధంబున్ = చిక్కు; విడిపించి = తీసి; **కులవృద్ధులుందానును** - కులవృద్ధులున్ = కులపెద్దలు; తానునున్ = అతను; **సమంత్రకంబుగ** - సమంత్రంబుగ = మంత్రయుక్తముగ; దేవేంద్రుని = ఇంద్రుని; మంగళస్నానంబు = మంగళస్నానాలు; చేయించు = చేయించెడి; బృహస్పతి = బృహస్పతి; **చందంబున** - చందంబునన్ = వలె; **సముద్రనదీజలంబులనభిషేకంబుచేయించె** - సముద్ర = సముద్రపు; నదీ = నదుల; జలంబులన్ = నీటితో; అభిషేకంబున్ = స్నానము; చేయించెన్ = చేయించెను; రఘువరుండును = శ్రీరాముడును {రఘువరుడు - రఘు వంశపు శ్రేష్ఠుడు, రాముడు}; **సీతాసమేతుండై** - సీతా = సీతాదేవి; సమేతుండు = కూడా ఉన్నవాడు; ఐ = అయ్యి; **జలకంబులాడి** - జలకంబులు = స్నానములు; ఆడి = చేసి; మంచి = చక్కటి; **పుట్టంబులుగట్టికొని** - పుట్టంబులున్ = బట్టలను; కట్టికొని = ధరించి; కమ్మని = సువాసనలుగల; **పువ్వులుదుఱిమి** - పువ్వులున్ = పూలను; తుఱిమి = ముడిచికొని; **సుగంధంబులలందికొని** - సుగంధంబులన్ = సుగంధములను; అలందికొని = రాసుకొని; **తొడవులుదొడిగికొని** - తొడవులున్ = ఆభరణములను; తొడిగికొని = అలంకరించుకొని; **తనకు** - తన = తన; కున్ = కు; **భరతుఁడు** - భరతుడు = భరతుడు; సమర్పించిన = అప్పగించిన; **రాజసింహాసనంబునంగూర్చుండి** - రాజ = పట్టపు; సింహాసనంబునన్ = సింహాసనముపై; కూర్చుండి = కూర్చుండి; **యతని** - అతనిన్ = అతనిని; మన్నించి = ఆదరించి; **కౌసల్యకుఁబ్రియంబు** - కౌసల్య = కౌసల్యాదేవి; కున్ = కి; ప్రియంబు = సంతోషము; చేయుచు = కలిగించుచు; **జగత్పూజ్యంబుగ** - జగత్ = లోకము; పూజ్యంబుగాన్ = పూజించునట్లు;

రాజ్యంబుజేయుచుండెను - రాజ్యంబున్ = రాజ్యమును; చేయుచున్ = ఏలుతూ; ఉండెను = ఉండెను; అప్పుడు = ఆ సమయమునందు.

9-333-సీ.| కలఁగుటెల్లను - కలగుట = సంక్షోభములు; ఎల్లను = సర్వమును; మానెఁజలధులేడింటికిజలనంబు - మానెన్ = లేకుండపోయినవి; జలధులు = సముద్రములు {సప్తసముద్రములు - 1లవణ 2ఇక్షు 3సురా 4ఘృత 5దధి 6క్షీర 7జల సముద్రములు}; ఏడింటికి = ఏడింటికి (7); చలనంబు = కంపించుటలు; మానె - మానెన్ = లేకుండపోయినవి; భూచక్రమునకు - భూచక్రమున్ = భూమండలమున; కున్ = కు; జాగరూకత = జాగ్రత్తపడుట; మానె - మానెన్ = అవసరములేకపోయెను; జలజలోచనునకు - జలజలోచనున్ = విష్ణుమూర్తి; కున్ = కి; దీనభావము = దైన్యము; మానె - మానెన్ = లేకుండపోయినది; దిక్పతులకు - దిక్పతుల్ = దిక్పాలకుల; కున్ = కు; మాసి = వెలవెలపోయి; యుండుట - ఉండుట = ఉండుట; మానె - మానెన్ = పోయినది; మార్తాండవిధులకుఁగావిరి - మార్తాండ = సూర్యునికి; విధులకున్ = చంద్రునికి; కావిరి = నలుపురంగు; మానె - మానెన్ = పోయినది; దిగ్గగనములకునుడిగిపోవుట - దిక్ = దిక్కులు; గగనముల్ = ఆకాశముల; కున్ = కు; ఉడిగిపోవుట = ఎడిపోవుట; మానెనుర్వీరుహంబులకడఁగుట - మానెన్ = పోయినది; ఉర్వీరుహంబుల = చెట్ల {ఉర్వీరుహము - ఉర్వి (భూమి)యందు పుట్టునది , చెట్టు}; కున్ = కు; అడగుట = అణగిపోవుట; మానెద్రేతాగ్నులకునుగడిందివ్రేఁగు - మనెన్ = పోయినది; త్రేతాగ్నుల్ = త్రేతాగ్నుల {త్రేతాగ్నులు - 1గార్హపత్యము 2దక్షిణాగ్ని 3ఆహవనీయము అనెడి మూడగ్నులు}; కునున్ = కు; కడిది = ఎక్కువ; వ్రేగు = భారము.

9-333.1-ఆ.| మానెఁగరిగిరి - మానెన్ = పోయినది; కరి = దిగ్గజములకు; గిరి = కులపర్వతములకు; కిటి = వరాహమూర్తికి; నాగ = ఆదిశేషునకు; కమఠములకుఁబ్రజలకలఁక - కమఠముల = కూర్మమూర్తుల; కున్ = కు; ప్రజల్ = లోకుల; కున్ = కు; అలక = కలత; మానె - మానెన్ = పోయినది; రామచంద్రవిభుఁడు - రామచంద్రవిభుడు = శ్రీరామప్రభువు; రాజేంద్రరత్నంబు - రాజ = రాజులలో; ఇంద్ర = శ్రేష్ఠులలో; రత్నంబు = ఉత్తముడు; ధరణిభరణరేఖలఁదాల్చునపుడ - ధరణిభరణరేఖలన్ = భూభారమును; తాల్చున్ = వహించెడి; అపుడున్ = అప్పుడు.

9-334-వ.| మఱియును = ఇంకను.

9-335-సీ.| పొలతుల = స్త్రీల; వాలుచూపుల = వాడిచూపుల; యంద - అంద = లోనే; చాంచల్యమబలల - చాంచల్యము = అస్థిరత్వము; అబలల = స్త్రీల; నడుముల = నడుముల; యంద - అందన్ = లోనే; లేమి = తక్కువగుటలు; కాంతాలకములంద - కాంత = స్త్రీల; అలకములు = శిరోజములు; అందన్ = లోనే; కౌటిల్యసంచారమతివల - కౌటిల్య = వంకరగ; సంచారము = తిరుగుటు; అతివల = స్త్రీల; నడపుల = నడకల; యంద - అంద = లోనే; జడిమ = మాంద్యము; ముగుదల = స్త్రీల; పరిరంభముల = ఆలింగనములు; యంద - అంద = లోనే; పీడనమంగనాకుచముల - పీడనము = అణచుట; అంగనా = స్త్రీల; కుచముల = స్తనములు; యంద - అంద = అందే; పోరు = సంఘర్షణ; పడతుల = స్త్రీల; రతులంద - రతులు = కలయికలు; అంద = లోనే; బంధసద్భావంబు - బంధసత్ = కట్టివేయు; భావంబు = ఉద్దేశ్యము; సతులఁబాయుటలంద - సతులన్ = స్త్రీలను; పాయుటలు = విరహములు; అంద = లోనే; సంజ్వరంబు = తాపము.

9-335.1-తే.| ప్రియులు = ప్రియులు; ప్రియురాండ్రమనములు - ప్రియురాండ్ర = ప్రియురాళ్ళ; మనములన్ = మనసులందు; బెరసి = వ్యాపించి; తార్పులంద - తార్పులు = తార్చుటల; అందన్ = లోనే; చౌర్యంబు = దొంగపనులు; వల్లభులాత్మసతులనాఁగి - వల్లభులు = భర్తలు; అత్మ = తమ; సతులన్ = భార్యలను; ఆగి = అడ్డగించి; క్రొమ్ముళ్ళు = జడలు; పట్టుటలందక్రమంబు - పట్టుటలు = పట్టుకొనుటలు; అంద = లోనే; అక్రమంబు = అక్రమములు; రామచంద్రుఁడు - రామచంద్రుడు = శ్రీరాముడు; పాలించు = ఏలెడి; రాజ్యమందు - రాజ్యము = రాజ్యము; అందు = లో.

9-336-క.| తండ్రిక్రియ - తండ్రి = కన్నతండ్రి; క్రియన్ = వలె; రామచంద్రుఁడు - రామచంద్రుడు = శ్రీరాముడు; తండ్రుల - తండ్రులన్ = కన్నతండ్రులను; మఱపించి = మరిపించి; ప్రజలఁదా - ప్రజలన్ = లోకులను; తాన్ = తను; రక్షింపన్ = ఏలుతుండగా; తండ్రులనందఱు - తండ్రులన్ = కన్నతండ్రులను; అందఱున్ = అందరు; మఱచిరి = మరచిపోయిరి; తండ్రిగదా - తండ్రి = తండ్రి; కదా = కదా; రామచంద్రధరణిపుఁడనుచున్ - రామచంద్ర = రామయ్యతండ్రి అనెడి; ధరణిపుడు = రాజు {ధరణిపుడు - ధరణిని ఏలెడివాడు, రాజు}; అనుచున్ = భావించుచు.

9-337-వ.| మఱియునా - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; రామచంద్రుండు = శ్రీరాముడు; రాజర్షిచరితుండును - రాజర్షి = రాజఋషులవంటి; చరితుండును = నడవడికలవాడు; నిజధర్మనిరతుండునునేకపత్నీవ్రతుండును - నిజ = స్వ; ధర్మ = ధర్మమునందు; నిరతుండును = నిష్ఠకలవాడు; ఏకపత్నీవ్రతుండును = ఏకపత్నీవ్రతుడు {ఏకపత్నీవ్రతుడు - జీవితములో ఒకే భార్య అనెడి వ్రతదీక్ష కలవాడు }; సర్వలోకసమ్మతుండునునగుచు - సర్వ = సమస్తమైన; లోక = లోకులచేత; సమ్మతుండును = అంగీకరింపబడువాడు; అగుచు = ఔతూ; ధర్మవిరోధంబుగాకుండఁగోరికలనుభవించుచుఁద్రేతాయుగంబైనగృతయుగ - ధర్మ = దర్మమునకు; విరోధంబు = వ్యతిరేకము; కాకుండన్ = కానివిధముననే; కోరికలున్ = కోరికలను; అనుభవించుచున్ = తీర్చుకొంటూ; త్రేతాయుగంబున్ = త్రేతాయుగము; ఐనన్ = అయినను; కృతయుగ = కృతయుగపు; ధర్మంబుఁగావించుచు - ధర్మంబున్ = ధర్మములను; కావించుచు = నడపించుచు; బాలమరణంబు = చిన్నపిల్లలుచనిపోవుట; మొదలగునరిష్టంబులు - మొదలగు = మున్నగు; అరిష్టంబులు = కీడులు; ప్రజలకుఁగలుగకుండ - ప్రజల = లోకుల; కున్ = కు; కలుగకుండ = కలగనివ్వకుండ; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యమును; చేయుచుండెనయ్యెడ - చేయుచుండెన్ = ఏలుచుండెను; అయ్యెడ = అప్పుడు.

9-338-ఆ.| సిగ్గుపడుటగల్గి - సిగ్గుపడుట = సిగ్గుపడుట; కల్గి = ఉండి; సింగారమునుగల్గి - సింగారమును = శృంగారము; కల్గి = ఉండి; భక్తిగల్గి - భక్తి = శ్రద్ధ; కల్గి = ఉండి; చాల = మిక్కలి; భయముఁగలిగి - భయమున్ = భయము; కల్గి = ఉండి; నయముఁబ్రియముఁగల్గి - నయము = మృదుత్వము; ప్రియమున్ = ప్రీతి; కల్గి = ఉండి; నరనాథు - నరనాథున్ = రాజుయొక్క; చిత్తంబు - చిత్తంబున్ = మనసును; సీతదనకు - సీత = సీతాదేవి; తన = తన; కున్ = కు; వశము = అనుకూలముగ; చేసికొనియె = చేసుకొనెను.

9-339-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **పరీక్షిన్నరేంద్రుండిట్లనియె** - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రుండు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియ = పలికెను.

9-340-ఆ.| **భ్రాతృజనుల** - భాత్రు = సోదరుల; జనుల = అందరి; **యందు** - అందున్ = ఎడ; **బంధువులందును** - బంధువులు = బంధువులు; అందును = ఎడ; ప్రజల = లోకుల; **యందు** - అందున్ = ఎడ; **రాజభావమొంది** - రాజభావము = రాజుననెడి తలపు ; యొంది = కలిగుండి; **యెట్లు** - ఎట్లు = ఏ విధముగ ; **మెలఁగె** - మెలగెన్ = మసలుకొనెను; **రాఘవేశ్వరుండెవ్వనిఁగూర్చి** - రాఘవేశ్వరుండు = శ్రీరాముడు; ఎవ్వనిన్ = ఎవరిని; కూర్చి = ఉద్దేశించి; **క్రతువులెట్లుగోరి** - క్రతువులు = యాగములు; ఎట్లు = ఏ విధముగ; కోరి = పూని; **చేసె** - చేసెన్ = ఆచరించెను.

9-341-వ.| **అనిన** - అనినన్ = అనగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-342-సీ.| **భగవంతుఁడగు** - భగవంతుడు = సాక్షాత్ భగవంతుడే; అగు = ఐన; రామభద్రుండు = శ్రీరాముడు; ప్రీతితో = ఇష్టపూర్తిగా; దేవోత్తముని = విష్ణుమూర్తి {దేవోత్తముడు - దేవుళ్ళలో ఉత్తముడు, విష్ణువు}; **సర్వదేవమయునిఁదనుఁదాన** - సర్వదేవమయునిన్ = విష్ణుమూర్తి {సర్వదేవమయుడు - సమస్తమైన దేవతలు తానైన వాడు , విష్ణువు}; తనున్ = తనను; తాన = తనే; కూర్చి = ఉద్దేశించి, గురించి; **యధ్వరములు** - అధ్వరములు = యజ్ఞములు; చేసెను = చేసెను; **హోతకుఁదూరుపునుత్తరంబు** - హోత = హోత; కున్ = కు; తూరపున్ = తూర్పుభాగము {హోత - ఋగ్వేదము తెలిసిన ఋత్విక్కు}; ఉత్తరంబున్ = ఉత్తరపు భాగము; **సామగాయకునికి** - సామగాయకుని = సామవేదముపాడెడివాని; కిన్ = కి; **శమనదిగ్భాగంబు** - శమన = దక్షిణపు; దిక్ = దిక్కు; భాగంబున్ = భాగమును; **బ్రహ్మకుఁగ్రమమునఁబడమరెల్లనధ్వర్యునకు** - బ్రహ్మ = ఋత్వికుని; కున్ = కి; పడమర = పడమరవైపు భాగము; ఎల్లన్ = అంతటిని; అధ్వర్యున్ = యాగాధ్వర్యముచేయువాని; కు = కి; **శేషమాచార్యునకునిచ్చి** - శేషమున్ = మిగిలినది; ఆచార్యున్ = గురువున; కున్ = కు; ఇచ్చి = ఇచ్చివేసి; **సొమ్ములఁబంచి** - సొమ్ములన్ = సంపదలను; పంచి = పంచిపెట్టి; **భూసురులకొసఁగి** - భూసురుల్ = విప్రుల; కున్ = కు; ఒసగి = ఇచ్చివేసి.

9-342.1-తే.| తనదు = తనయొక్క; రెండు = రెండు; **పుట్టంబులుదనకునయిన** - పుట్టంబులున్ = వస్త్రములు; తన = తన; కున్ = కు; అయిన = చెందిన; **మెలఁత** - మెలత = భార్య; **మంగళసూత్రంబుమినుకుఁదక్క** - మంగళసూత్రంబు = మంగళసూత్రపు; మినుకు = బిళ్ళ; తక్క = తప్పించి; **వినతుఁడై** - వినతుడు = వినయముకలవాడు; ఐ = అయ్యి; **యుండెనా** - ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; రాము = శ్రీరాముని; వితరణంబు = దానశీలత; పాండవోత్తమ = పరీక్షిత్తు {పాండవోత్తముడు - పాండువంశము నందు ఉత్తముడు , పరీక్షిత్తు}; **యేమని** - ఏమని = ఎంతని; పలుకవచ్చు = పొగడగలము.

9-343-వ.| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; రామచంద్రుని = శ్రీరామునిని; దానశీలత్వంబునకు - దానశీలత్వంబున్ = వితరణబుద్ధి; కున్ = కి; మెచ్చి = మెచ్చుకొని; విప్రవరులుదమతమ - విప్ర = బ్రాహ్మణ; వరులు = ఉత్తములు; తమతమ = వారందరి; భూములు - భూములున్ = భూములను; మరలనిచ్చి - మరలన్ = వెనుకకు; ఇచ్చి = ఇచ్చివేసి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

9-344-ఆ.| ధరణి = భూమి; వలదు = వద్దు; మాకుఁదపసులకేల - మా = మా; కున్ = కు; తపసుల్ = మునుల; కి = కి; ఏల = ఎందుకు; నీవఖిలలోక - నీవు = నీవు; అఖిల = సమస్తమైన; లోక = లోకములకు; గురుఁడవైన - గురుడవు = పూజింపబడెడివాడవు; హరివి = విష్ణుమూర్తివి; మా = మా; మనంబులందు - మనంబుల్ = మనసులందు; అందున్ = లో; మలయు = కమ్ముకొన్న; చీఁకటిఁబాపు - చీకటిన్ = అజ్ఞానమును; పాపు = పోగొట్టుము; భవదుదార - భవత్ = నీయొక్క; ఉదార = దయ అనెడి; రుచులఁబార్థివేంద్ర - రుచులన్ = కాంతులతో; పార్థివేంద్ర = రాజ {పార్థివేంద్రుడు - పార్థివము (భూమి)కి ప్రభువు, రాజు}.

9-345-వ.| అని = అని; పలికి = చెప్పి; బ్రహ్మణ్యదేవుండైన - బ్రహ్మణ్య = ఉత్తమ; దేవుండు = దేవుడు; ఐనన్ = అయినట్టి; రామచంద్రుని = శ్రీరాముని; వినయోక్తులంబూజించి - వినయ = వినయయుక్తములగు; ఉక్తులన్ = స్తుతులతో; పూజించి = పూజించి; మునులు = ఋషులు; చనిరిట్లు - చనిరి = వెళ్ళిరి; ఇట్లు = ఇలా; పెద్దకాలంబు - పెద్ద = చాలా; కాలంబున్ = కాలము; రాజ్యంబుచేసి - రాజ్యంబున్ = రాజ్యపాలనము; చేసి = చేసి; రాఘువేంద్రుండొక్కదినంబున - రాఘువేంద్రుండు = శ్రీరాముడు; ఒక్క = ఒకానొక; దినంబునన్ = రోజు;

9-346-సీ.| వసుధపైఁబుట్టెడు - వసుధ = లోకము; పైన్ = అంది; పుట్టెడు = కలిగెడు; వార్తలాకర్ణించుకొఱకునై - వార్తలున్ = విశేషములు; ఆకర్ణించు = వినుట; కొఱకున్ = కోసము; ఐ = అయ్యి; రాముండు = రాముడు; గూఢవృత్తి - గూఢ = రహస్య; వృత్తిన్ = సంచారమున; నడురేయిదిరుగుచో - నడురేయి = అర్ధరాత్రి; తిరుగుచోన్ = తిరుగుతుండగ; నాగరజనులలోనొక్కఁడుదన - నాగరజనుల = పౌరుల {నాగరజనులు - నగరములోనుండెడి జనులు , పౌరులు}; లోన్ = అందు; ఒక్కడు = ఒకానొకడు; తన = తనయొక్క; సతి = భార్య; యొప్పకున్ననొరునింటఁగాపురంబున్న - ఒప్పక = సరిగలేక; ఉన్నన్ = ఉండగ; ఒరున్ = ఇతరుని; ఇంటన్ = నివాసములో; కాపురంబున్న = నివాసించిన; చంచలురాలిఁబాయంగ - చంచలురాలిన్ = చంచలస్వభావిని; పాయంగన్ = విడువ; లేక = లేకపోవుటచేత; చేపట్టనేమి - చేపట్టన్ = ఏలుకొనుటకు; ఏమి = ఏమైనా; తా - తాన్ = తను; వెఱ్ఱి = వెఱ్ఱివాడు; యగు - అగు = అయిన; రామధరణీశ్వరుండనే - రామ = రాముడు అనెడి; ధరణీశ్వరుండనే = రాజునా ఏమి, కాదు {ధరణీశ్వరుడు - ధరణి (భూమికి) ప్రభువు, రాజు}; చేల = పడతి; పొమ్మను - పొమ్ము = వెళ్ళిపో; అను = అనెడి; మాట - మాటన్ = మాటలతో; బిట్టుపలుకనాలించి - బిట్టుపలుక = కేకలేస్తుండగ; ఆలించి = విని.

9-346.1-ఆ.| మఱియునా - మఱియున్ = అంతేకాక; ఆ = ఆ; మాట = విషయము; చారులవలన - చారుల = వేగుల; వలన = వలన; జగములోనఁగలుగఁదెలిసి - జగము = లోకము; లోన్ = అందు; కలుగన్ = వ్యాపించి ఉండుట; తెలిసి =

తెలిసికొని; సీత = సీతాదేవి; నిద్రవోవఁజెప్పక - నిద్రవోవన్ = నిద్రించుచుండగ; చెప్పక = చెప్పకుండగ; వాల్మీకి = వాల్మీకియొక్క; పర్ణశాలఁబెట్టఁబనిచె - పర్ణశాలన్ = ఆశ్రమములో; పెట్టన్ = విడిచిపెట్టిరమ్మని; పనిచెన్ = ఆజ్ఞాపించెను; రాత్రి = రాత్రిసమయమునందు.

9-347-వ.| అంత - అంతన్ = అంతట; సీతయు - సీతయున్ = సీతాదేవి; గర్భిణిగావునఁగుశలవులనియెడి - గర్భిణి = కడుపుతో ఉన్నామె; కావునన్ = కనుక; కుశలవులు = కుశలవులు; అనెడి = అను; కొడుకులంగనియె - కొడుకులన్ = పుత్రులను; కనియెన్ = జన్మమిచ్చెను; వారికి - వారి = వారల; కిన్ = కు; వాల్మీకి = వాల్మీకి; జాతకర్మంబులొనరించె - జాతకర్మంబులున్ = జాతకర్మములు {జాతకర్మములు - పుట్టినప్పుడు చేసెడి క్రియలు }; ఒనరించెన్ = చేసెను; లక్ష్మణునకునంగదుండునుజంద్రకేతుండును - లక్ష్మణున్ = లక్ష్మణున; కున్ = కు; అంగదుండును = అంగదుడు; చంద్రకేతుండును = చంద్రకేతుడు; భరతునకుఁ - భరతున్ = భరతున; కున్ = కు; దక్షుండునుబుష్కలుండును - దక్షుండును = దక్షుడు; పుష్కలుండును = పుష్కలుడు; శత్రుఘ్ననకు - శత్రుఘ్నన్ = శత్రుఘ్నని; కున్ = కి; సుబాహుండునుశ్రుతసేనుండును - సుబాహుండును = సుబాహుడు; శ్రుతసేనుండును = శ్రుతసేనుడు; సంభవించిరి = పుట్టిరి; అయ్యెడ - ఆ = ఆ; ఎడన్ = సమయమునందు.

9-348-క.| బంధురబలుఁడగు - బంధుర = చక్కటి; బలుడు = బలశాలి; అగు = ఐన; భరతుఁడు - భరతుడు = భరతుడు; గంధర్వచయంబుఁద్రుంచి - గంధర్వ = గంధర్వుల; చయంబున్ = సమూహమును; త్రుంచి = సంహరించి; కనకాదుల - కనక = బంగారము; ఆదులన్ = మున్నగునవి; సద్బంధుఁడగునన్నకిచ్చెను - సద్బంధుడు = సజ్జనులబంధువైనవాడు; అగు = అయిన; అన్న = సోదరుని; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; బంధువులును = బంధువులు; మాతృజనులుఁబ్రజలున్ - మాతృజనులున్ = తల్లులు {పంచమాతలు - 1రాజు భార్య 2అగ్రజుని భార్య 3గురు భార్య 4భార్య జనని 5స్వజనని}; ప్రజలున్ = లోకులు; మెచ్చన్ = మెచ్చుకొనగా.

9-349-ఆ.| మధువనంబులోన - మధువనంబులోనన్ = మధువనమునందు; మధునందనుండగు - మధు = మధువు అనెడి రాక్షసుని; నందనుండు = పుత్రుడు; అగు = ఐన; లవణుఁజంపి - లవణున్ = లవణుని; చంపి = సంహరించి; భుజబలంబు - భుజబలంబున్ = బాహుబలము; మెఱసి = ప్రకాశింపజేసి; మధుపురంబు - మధుపురంబున్ = మధుపురమును; చేసె = నిర్మించెను; మధుభాషి - మధు = మధురముగ; భాషి = మాట్లాడువాడు; శత్రుఘ్నుఁడన్న - శత్రుఘ్నుడు = శత్రుఘ్నుడు; అన్న = సోదరుడు; రామచంద్రుఁడౌననంగ - రామచంద్రుడు = శ్రీరాముడు; ఔననగన్ = మెచ్చుకొనగా.

9-350-వ.| అంతఁగొంతకాలంబునకు - అంతన్ = అంతట; కొంత = కొన్ని; కాలంబున్ = దినముల; కున్ = కు; రామచంద్రుని = శ్రీరాముని; కొమారులయిన - కొమరులు = పుత్రులు; అయిన = ఐన; కుశలవులిద్దఱును - కుశలవులు = కుశుడు లవుడు అను; ఇద్దఱును = ఇద్దరు; వాల్మీకివలన - వాల్మీకి = వాల్మీకి; వలన = వల్ల; వేదాదివిద్యలయందు - వేద = వేదము; ఆది = మున్నగు; విద్యల = విద్యల; అందున్ = లో; నేర్పరులై - నేర్పరులు = ఆరితేరినవారు; ఐ = అయ్యి;

పెక్కు = అనేక; సభల - సభలన్ = సభలయందు; సతానంబుగా = స్వరసహితముగా {తానము - సంగీతమున స్వరముల ప్రస్తార విశేషము }; రామకథాశ్లోకంబులు - రామ = శ్రీరాముని; కథా = కథా; శ్లోకంబులున్ = శ్లోకములను; పాడుచునొక్కనాఁడు - పాడుచున్ = గానముచేయుచు; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; రాఘవేంద్రుని = శ్రీరాముని; యజ్ఞశాలకుంజని - యజ్ఞశాల = యాగశాల; కున్ = కు; చని = వెళ్ళి.

9-351-మత్త.| వట్టి = ఎండిపోయిన; మ్రాకులు = మోళ్ళు; పల్లవింపనవారియై - పల్లవింపన్ = చిగురించగా; అవారి = అపరిమితమైనది; ఐ = అయ్యి; మధుధారదానుట్టఁబాడిన - మధు = అమృత; ధార = ధారలు; ఉట్టన్ = ఒలికేటట్టులుగా; పాడినన్ = పాడగా; వారిపాటకునుర్వరాధిపుఁడుంబ్రజల్ - వారి = వారియొక్క; పాట = పాట; కున్ = కు; ఉర్వరాధిపుడున్ = మహారాజు {ఉర్వరాధిపుడు - ఉర్వి (భూమికి) వర (శ్రేష్ఠమైన) అధిపుడు (ప్రభువు), రాజు}; ప్రజలున్ = ప్రజలు; బిట్టు = గట్టిగా; సంతసమందిరయ్యెడఁబ్రీతిఁగన్నులబాష్పముల్ - సంతసమున్ = సంతోషమును; అందిరి = పొందిరి; అయ్యెడ = అప్పుడు; ప్రీతిన్ = ప్రేమతో; కన్నులన = కళ్ళంమ్మట; భాష్పముల్ = కన్నీరు; దొట్టనొఁదలలూఁచి - తొట్టన్ = తొణికిసలాడగ; ఔదలల్ = తలలను; ఊఁచి = ఊపి; వారలతోడి - వారల = వారి; తోడి = తోటి; మక్కువ - మక్కువలు = కూరిమి; పుట్టఁగాన్ - పుట్టగాన్ = కలుగగా.

9-352-వ.| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; రామచంద్రుండు = శ్రీరాముడు; కుమారులకిట్లనియె - కుమారుల = పిల్లల; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-353-ఆ.| చిన్నయన్నలారా - చిన్ని = చిన్న; అన్నలారా = పిల్లలు; శీతాంశుముఖులార - శీతాంశు = చంద్రుని వంటి; ముఖులారా = మోములు కలవారు; నళినదళవిశాలనయనులార - నళిన = కలువ; దళ = రేకులవంటి; విశాల = పెద్ద; నయనులారా = కళ్ళున్నవారు; మధురభాషులార - మధుర = తియ్యని; భాషులార = మాట్లాడువారు; మహిమీఁదనెవ్వరుదల్లిదండ్రి - మహి = భూమి; మీదన్ = పైన; ఎవ్వరు = ఎవరు; తల్లిదండ్రి = తల్లదండ్రులు; మీకు - మీ = మీ; కున్ = కు; ధన్యులార = పుణ్యవంతులు.

9-354-వ.| అనిన - అనినన్ = అనగా; వారలేము - వారలు = వారు; ఏము = మేము; వాల్మీకి = వాల్మీకి; పౌత్రులము = మనుమలము; రాఘవేశ్వరుని = శ్రీరాముని; యాగంబు - యాగంబున్ = యజ్ఞమును; చూడవచ్చితిమనవుడు - చూడన్ = చూచుటకు; వచ్చితిమి = వచ్చాము; అనవుడు = అనగా; మెల్లన = మెల్లిగా; నగి = నవ్వి; యెల్లిప్రొద్దున - యెల్లి = రేపు; ప్రొద్దున = ఉదయము; మీ = మీయొక్క; తండ్రినెఱింగెదరుండుండని - తండ్రిన్ = తండ్రిని; ఎఱింగెదరు = తెలిసికొనెదరు; రండు = రండి; అని = అని; యొక్క - ఒక్క = ఒకానొక; నివాసంబునకు - నివాసంబున్ = గృహమున; కున్ = కు; సత్కరించి = గౌరవించి; పనిచె - పనిచెన్ = పంపించెను; మఱునాఁడు - మఱు = తరువాత; నాడు = దినమున; సీతందోడ్కొని - సీతన్ = సీతను; తోడ్కొని = వెంటబెట్టుకొని; కుశలవుల - కుశలవులన్ = కుశలవులను; ముందటనిడుకొని - ముందటన్ = ముందు; ఇడుకొని = ఉంచుకొని; వాల్మీకి = వాల్మీకి; వచ్చి = వచ్చి; రఘుపుంగవునింగని - రఘుపుంగవునిన్ = శ్రీరాముని {రఘుపుంగవుడు - రఘువంశములో శ్రేష్ఠుడు, రాముడు}; కని =

చూసి; యనేక - అనేక = పెక్కు; ప్రకారంబుల - ప్రకారంబులన్ = విధములుగ; వినుతించి = స్తుతించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-355-ఆ.| సీత = సీతాదేవి; సుద్దరాలు = అమాయకురాలు; చిత్తవాక్కర్మంబులందు - చిత్త = మనసు; వాక్ = మాట; కర్మంబులు = చేతలు; అందున్ = లోను; సత్యమూర్తి - సత్య = సత్యనిష్ఠగల; మూర్తి = స్వరూపి; యమల - అమల = పరిశుద్ధమైన; చరిత = వర్తనకలామె; పుణ్యసాధ్వి - పుణ్య = పుణ్యాత్మురాలు; సాధ్వి = పతివ్రత; విడువఁబోలదు - విడువన్ = విడుచుట; పోలదు = తగినపనికాదు; చేకొను = స్వీకరించుము; రవికులాబ్ధిచంద్ర = శ్రీరామ {రవికులాబ్ధిచంద్రుడు - సూర్య వంశము అనెడి సముద్రమునకు చంద్రుని వంటివాడు రాముడు}; రామచంద్ర = శ్రీరామ.

9-356-వ.| అని = అని; వాల్మీకి = వాల్మీకి; పలుక - పలుకన్ = చెప్పగా; రామచంద్రుండు = శ్రీరాముడు; పుత్రార్థి - పుత్ర = కొడుకుల; అర్థి = కోసము; యై - ఐ = అయ్యి; విచారింపఁగుశలవులను - విచారింపన్ = విచారించగా; కుశలవులను = కుశలవులను; వాల్మీకికినొప్పగించి - వాల్మీకి = వాల్మీకి; కిన్ = కి; అప్పగించి = అప్పచెప్పి; రామచంద్రచరణధ్యానంబు - రామచంద్ర = శ్రీరాముని; చరణ = పాదములను; ధ్యానంబు = ధ్యానము; చేయుచున్ = చేస్తూ; నిరాశ = నిరాశచెందినామె; యై - ఐ = అయ్యి; సీత = సీతాదేవి; భూవివరంబుఁజొచ్చెను - భూవివరంబున్ = భూగర్భములోనికి; చొచ్చెన్ = ప్రవేశించెను; అయ్యెడ = అప్పుడు.

9-357-మ.| ముదితా = ఓ కాంతా; యేటికిఁగ్రుంకితీవు - ఏటికిన్ = ఎందుకు; క్రుంకితి = కుంగిపోయితివి; ఈవు = నీవు; మనలో - మన = మనమధ్య; లోన్ = అందు; మోహంబు - మోహంబున్ = ప్రీతి; చింతింపవే = ఆలోచింపుము; వదనాంభోజము - వదన = మోము అనెడి ; అంభోజమున్ = పద్మమును; చూపవే = చూపుము; మృదువు = మృదువైనవి; నీ = నీయొక్క; వాక్యంబు - వాక్యంబున్ = మాటలు; విన్పింపవే = వినిపించుము; తుది - తుదిన్ = విడిపోవుట; చేయందగదంచునీశ్వరుండునై - చేయన్ = చేయుటకు; తగదు = తగినది; అంచున్ = అనుచు; ఈశ్వరుండును = భగవంతుడును; ఐ = అయ్యి; దుఃఖించె = శోకించెను; భూపాలుఁడాపదగాదే - భూపాలుడు = మహారాజు; ఆపద = ఆపదే; కాదే = కాదా, అవును; ప్రియురాలిఁబాసిన - ప్రియురాలిన్ = ప్రియురాలిని; పాసిన = దూరమైన; తఱిన్ = వేళ; భావింపనెవ్వారికిన్ - భావింపన్ = తరచిచూసినచో; ఎవ్వారికిన్ = ఎలాంటివారికైనను.

9-358-వ.| అని = అని; వగచి = బాధపడి; రామచంద్రుండు = శ్రీరాముడు; బ్రహ్మచర్యంబు = బ్రహ్మచర్యమును; ధరియించి = చేపట్టి; పదుమూఁడువేల - పదుమూడువేల = పదమూడువేల(13,000); యేండ్లెడతెగకుండనగ్నిహోత్రంబు - ఏండ్లు = సంవత్సరములు; ఎడతెగకుండన్ = ఎడతెగకుండ; అగ్నిహోత్రంబున్ = హోమమును; చెల్లించి = నడిపించి; తానీశ్వరుండుగావునఁదన - తాన్ = అతను; ఈశ్వరుండు = భగవంతుడు; కావునన్ = కనుక; తన = తనయొక్క; మొదలిసెలవుకుంజనియెనివ్విధంబున - మొదలిసెలవు = మూలస్థానము; కున్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

9-359-ఆ.| ఆదిదేవుఁడైన - ఆదిదేవుడు = మూలాధారదేవుడు; ఐన = అయినట్టి; యా - ఆ = ఆ; రామచంద్రునికబ్ధిగట్టుటెంత - రామచంద్రుని = రామచంద్రుని; కిన్ = కి; అబ్ధి = సముద్రమునకు; కట్టుట = సేతువుకట్టుట; ఎంత = ఎంతపాటిపని; యసురకోటిజంపుటెంత - అసుర = రాక్షస; కోటి = సమూహమును; చంపుట = సంహరించుట; ఎంత = అది ఎంతపని; కపుల = వానరుల; సాహాయ్యమది - సాహాయ్యము = తోడు; అది = అది; యెంత - ఎంత = ఎంతటిది; సురలకొఱకుఁగ్రీడజూపెఁగాక - సురల = దేవతల; కొఱకున్ = కోసము; క్రీడ = లీలలు; చూపెన్ = చూపించెను; కాక = తప్పించి.

9-360-చ.| వశుఁడుగ - వశుడుగన్ = వినమ్రుడనుగా; మ్రొక్కె దన్ = నమస్కరించెదను; లవణవార్ధివిజృంభణతానివర్తికిన్ - లవణవార్ధి = ఉప్పుసముద్రముయొక్క; విజృంభణా = అహంకారమును; నివర్తి = అణచినవాని; కిన్ = కి; దశదిగధీశమౌళిమణిదర్పణమండితదివ్యకీర్తికిన్ - దశ = పది {దశదిశలు - దిక్కులు 4 (తూర్పు దక్షణము పడమర ఉత్తరము) మూలలు 4 (ఆగ్నేయము నైరుతి వాయవ్యము ఈశాన్యము) పైన 1 మరియు కింద 1 మొత్తం 10}; దిక్ = దిక్కుల; అధీశ = ప్రభువుల; మౌళి = కిరీటములందలి; మణి = మణులు అనెడి; దర్పణ = దర్పణములలో; మండిత = ప్రకాశించుతున్న; దివ్య = గొప్ప; కీర్తి = యశస్సుగలవాని; కిన్ = కి; దశశతభానుమూర్తికి - దశశత = వెయ్యి (1000); బాను = సూర్యులతో సమానమైన; మూర్తి = ప్రకాశముగల స్వరూపి; కిన్ = కి; సుధారుచిభాషికి - సుధా = అమృతమువలె; రుచి = తియ్యగా; భాషి = మాట్లాడెడివాని; కిన్ = కి; సాధుపోషికిన్ - సాధు = సాధుపురుషులను; పోషి = పోషించువాని; కిన్ = కి; దశరథరాజుపట్టికిని - దశరథ = దశరథుడు అనెడి ; రాజు = రాజుయొక్క; పట్టి = కుమారుని; కిని = కి; దైత్యపతింబొరిగొన్నజెట్టికిన్ - దైత్యపతిన్ = రావణాసురుని {దైత్యపతి - రాక్షసరాజు, రావణాసురుడు}; పొరిగొన్న = సంహరించిన; జెట్టి = వీరుని; కిన్ = కి.

9-361-ఉ.| నల్లనివాఁడు - నల్లనివాడు = నల్లగా ఉండువాడు; పద్మనయనంబులవాఁడు - పద్మ = పద్మములవంటి; నయనంబులవాడు = కన్నులుగలవాడు; మహాశుగంబులున్ - మహా = గొప్ప; ఆశుగంబులున్ = బాణములు; విల్లునుదాల్చువాఁడుగడు - విల్లునున్ = బాణాసనమును; తాల్చువాడు = ధరించెడివాడు; కడు = మిక్కిలి; విప్పగువక్షమువాఁడు - విప్పు = విశాలమైన; వక్షమువాడు = రొమ్ముగలవాడు; మేలుపైఁజల్లెడువాఁడు - మేలున్ = శుభములు; పైన్ = మీద; జల్లెడువాడు = కురిపించువాడు; నిక్కినభుజంబులవాఁడు - నిక్కిన = ఎగు; భుజంబులవాడు = భుజములుకలవాడు; యశంబు - యశంబున్ = కీర్తిని; దిక్కులంజల్లెడువాఁడునైన - దిక్కులన్ = దిక్కులకడవరకు; జల్లెడువాడు = వ్యాపించినవాడు; ఐన = అయినట్టి; రఘుసత్తముఁడిచ్చుత - రఘుసత్తముడు = రఘువంశపు తిలకుడు; ఇచ్చుత = తీర్చుగాక; మాకభీష్టముల్ - మా = మా; కున్ = కు; అభీష్టముల్ = కోరికలు.

9-362-ఆ.| రామచంద్రుఁగూడి - రామచంద్రున్ = శ్రీరాముని; కూడి = కలిసి; రాకలఁబోకలఁగదిసి - రాకలపోకలన్ = మెలయుటయందు; కదిసి = చేరి; తిరుగువారుఁగన్నవారునంటికొన్నవారునా - తిరుగు = నడచెడి; వారున్ = వారు; కన్న = చూచిన; వారున్ = వారు; అంటికొన్న = తాకిన; వారున్ = వారు; ఆ = ఆ; కోసలప్రజలరిగిరాదియోగులరుగు - కోసల =

కోసలదేశపు; ప్రజలున్ = ప్రజలు; అరిగిరి = వెళ్ళిరి; ఆదియోగులు = ఆదియోగులు; అరుగు = వెళ్ళెడి; **గతికి** - గతి = సద్గతి; కి = కి.

9-363-క.| **మంతనములు** - మంతనములున్ = ఏకాంతమార్గములు; **సద్గతులకుఁబొంతనములు** - సద్గతుల్ = మోక్షముల; కున్ = కు; పొంతనములు = పొందిపజేయునవి {పొంతనము - మైత్రి కలిగించునది, గ్రహమైత్రి}; **ఘనములైన** - ఘనములు = గొప్పవి; ఐన = అయినట్టి; **పుణ్యములకిదానీంతనపూర్వ** - పుణ్యముల్ = పుణ్యఫలములు; కిన్ = కి; తాన్ = తను; ఇంతన = ఇప్పుడు; పూర్వ = పూర్వముచేసిన; **మహాఘు** - మహా = గొప్ప; అఘు = పాపములను; నికృంతనములు = త్రెంచునవి; **రామనామకృతచింతనముల్** - రామ = శ్రీరాముని; నామ = పేరుతో; కృత = చేసెడి; చింతనముల్ = సంస్మరణలు.

9-364-వ.| ఆ = ఆ; **రామచంద్రునకుఁగుశుండునుగుశునకునతిథియునతిథికి** - రామచంద్రున్ = శ్రీరాముని; కున్ = కి; కుశుండున్ = కుశుడు; కుశున్ = కుశుని; కున్ = కి; అతిథియున్ = అతిథి; అతిథ = అతిథి; కిన్ = కి; నిషధుండును = నిషధుడు; **నిషధునకునభుండును** - నిషధున్ = నిషధుని; కున్ = కి; నభుండును = నభుడు; **నభునికిఁబుండరీకుండును** - నభున్ = నభుని; కిన్ = కి; పుండరీకుండును = పుండరీకుడు; **బుండరీకునకు** - పుండరీకున్ = పుండరీకున్; కున్ = కి; క్షేమధన్వుండును = క్షేమధన్వుడును; **క్షేమధన్వునకు** - క్షేమధన్వున్ = క్షేమధన్వుని; కున్ = కి; దేవానీకుండును = దేవనీకుడును; **దేవానీకునకునహీనుండుననహీనునకుఁబారియాత్రుండుననుబారియాత్రునకు** - దేవానీకున్ = దేవానీకుని; కున్ = కి; అహీనుండును = అహీనుడు; అహీనున్ = అహీనుని; కున్ = కి; పారియాత్రుండును = పారియాత్రుడు; పారియాత్రున్ = పారియాత్రుని; కున్ = కి; **బలుండును** - బలుడును = బలుడు; **బలునకుఁజలుండునుజలునకునర్కసంభవుండగు** - బలున్ = బలుని; కున్ = కి; చలుండును = చలుడు; చలున్ = చలుని; కున్ = కి; అర్కసంభవుండు = సూర్యాంశతో పుట్టినవాడు; అగు = ఐన; వజ్రనాభుండును = వజ్రనాభుడు; **వజ్రనాభునకు** - వజ్రనాభున్ = వజ్రనాభుని; కున్ = కి; శంఖణుండును = శంఖణుడు; **శంఖణునకు** - శంఖణున్ = శంఖణుని; కున్ = కి; **విధృతియు** - విధృతియున్ = విధృతి; **విధృతికి** - విధృతి = విధృతి; కిన్ = కి; హిరణ్యనాభుండును = హిరణ్యనాభుడు; **జనియించిరతండు** - జనియించిరి = పుట్టిరి; అతండు = అతడు; జైమిని = జైమినియొక్క; **శిష్యుండైన** - శిష్యుండు = శిష్యుడు; ఐన = అయినట్టి; **యాజ్ఞవల్కమునివలననధ్యాత్మయోగంబు** - యజ్ఞవల్క = యజ్ఞవల్కుడు అనెడి; ముని = ఋషి; వలనన్ = నుండి; అధ్యాత్మయోగంబున్ = అధ్యాత్మయోగమును; నేర్చి = నేర్చుకొని; **హృదయకలుషంబులంబాసి** - హృదయ = చిత్తములోని; కలుషంబులన్ = పాపములను; పాసి = విడిచిపెట్టి; **యోగచర్యుండయ్యెనా** - యోగచర్యుండు = యోగము ఆచరించువాడు; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ; **హిరణ్యనాభునకుఁబుష్యుండునుబుష్యునకు** - హిరణ్యనాభున్ = హిరణ్యనాభుని; కున్ = కి; పుష్యుండును = పుష్యుడు; పుష్యున్ = పుష్యుని; కున్ = కి; **ధ్రువసంధియు** - ధ్రువసంధియున్ = ధ్రువసంధి; **ధ్రువసంధికి** - ధ్రువసంధి = ధ్రువసంధి; కిన్ = కి; సుదర్శనుండును = సుదర్శనుడు; **సుదర్శనునకునగ్నివర్ణుండుననగ్నివర్ణునకు** - సుదర్శనున్ = సుదర్శనుని; కున్ = కి; అగ్నివర్ణుండును = అగ్నివర్ణుడు; అగ్నివర్ణున్ = అగ్నివర్ణుని; కున్ = కి; శీఘ్రుండును =

శీఘ్రుండు; శీఘ్రునకు - శీఘ్రున్ = శీఘ్రుని; కున్ = కి; మరువను - మరువు = మరువు; అను = అనెడి; రాజశ్రేష్ఠుండునుబుట్టిరా - రాజ = రాజులలో; శ్రేష్ఠుండును = శ్రేష్ఠుడు; పుట్టిరి = జన్మించిరి; ఆ = ఆ; రాజయోగి = రాజర్షి; సిద్ధుండయి - సిద్ధుండు = సిద్ధిపొందినవాడు; అయి = ఐ; కలాపగ్రామంబుననున్నవాఁడు - కలాప = కలాప అనెడి ; గ్రామంబునన్ = ఊరిలో; ఉన్నవాడు = ఉన్నాడు; కలియుగాంతంబున - కలియుగ = కలియుగపు; అంతంబునన్ = చివరలో; నష్టంబయ్యెడు = నాశనమైపోయెడి; సూర్యవంశంబుఁగ్రమ్మఱఁబుట్టింపంగలవాఁడా - సూర్యవంశంబున్ = సూర్యవంశము; క్రమ్మఱన్ = మరల; పుట్టింపగలవాడు = ప్రతిష్టించబోవుచున్నాడు; ఆ = ఆ; మరువునకుఁబ్రశుశ్రుకుండునునా - మరువున్ = మరువున; కున్ = కు; ప్రశుశ్రుకుండును = ప్రశుశ్రుకుడు; ఆ = ఆ; ప్రశుశ్రుకునకు - ప్రశుశ్రుకున్ = ప్రశుశ్రుకుని; కున్ = కి; సంధియునతనికినమర్షణుండునునా - సంధియున్ = సంధి; అతని = అతని; కిన్ = కి; అమర్షణుండును = అమర్షణుడు; ఆ = ఆ; యమర్షణునికి - అమర్షణుండును = అమర్షణుని; కిన్ = కి; మహస్వంతుండునునా - మహస్వంతుండును = మహస్వంతుడు; ఆ = ఆ; మహస్వంతునకు - మహస్వంతున్ = మహస్వంతుని; కున్ = కి; విశ్వసాహ్వయ్యండునునా - విశ్వసాహ్వయ్యండును = విశ్వసాహ్వుడు; ఆ = ఆ; విశ్వసాహ్వునకు - విశ్వసాహ్వన్ = విశ్వసాహ్వుని; కున్ = కి; బృహద్బలుండును = బృహద్బలుడు; జనియించిరా - జనియించిరి = పుట్టిరి; ఆ = ఆ; బృహద్బలుఁడు - బృహద్బలుడు = బృహద్బలుడు; భారతయుద్ధంబున - భారతయుద్ధంబునన్ = భారతయుద్ధమునందు; మీ = మీయొక్క; తండ్రి = తండ్రి; యగునభిమన్యుచేత - అగు = ఐన; అభిమన్యు = అభిమన్యుని; చేతన్ = చేతిలో; హతుండయ్యె - హతుండు = మరణించినవాడు; అయ్యెన్ = అయ్యెను; వినుము = వినుము.

9-365-తే.| పరఁగనిక్ష్వాకుఁడును - పరగన్ = ప్రసిద్ధముగ; ఇక్ష్వాకుడును = ఇక్ష్వాకుడు; బృహద్బలుఁడు - బృహద్బలుడు = బృహద్బలుడు; మొదలుదుదయుఁగాఁగల - మొదలున్ = మొదటివానిగ; తుదయున్ = చివరివానిగ; కల = ఉన్నట్టి; రాజులఁదోడుతోడనెఱుఁగఁజెప్పితి - రాజులన్ = రాజులను గురించి; తోడుతోడన్ = వరుసగా; ఎఱుగన్ = తెలియ; చెప్పితిన్ = జేసితిని; నీవారినింకమీఁదఁబుట్టఁగలవారిఁజెప్పెద - నీ = నీకు సంబంధించిన; వారిన్ = వారిని; ఇంకమీదన్ = ఇకపైన; పుట్టగల = పుట్టబోయెడి; వారిన్ = వారిని గురించి; చెప్పెదన్ = తెలిపెదను; భూవరేంద్ర = రాజా {భూవరేంద్రుడు - భూమికి భర్త, రాజు}.

9-366-వ.| ఆ = ఆయొక్క; బృహద్బలునకు - బృహద్బలున్ = బృహద్బలుని; కున్ = కి; బృహద్రణుండును = బృహద్రణుడు; బృహద్రణునకునురుక్షతుండునునాతనికి - బృహద్రణున్ = బృహద్రణుని; కున్ = కు; ఉరుక్షతుండును = ఉరుక్షతుడు; ఆతని = అతని; కిన్ = కి; వత్సప్రీతుండును = వత్సప్రీతుడు; వత్సప్రీతునకుఁబ్రతివ్యోముండునుబ్రతివ్యోమునకు - వత్సప్రీతున్ = వత్సప్రీతుని; కున్ = కి; ప్రతివ్యోముండును = ప్రతివ్యోముడు; ప్రతివ్యోమున్ = ప్రతివ్యోమున; కున్ = కు; భానుండును = భానుడు; భానునకు - భానున్ = భానున; కున్ = కు; సహదేవుండును = సహదేవుడు; సహదేవునకు - సహదేవుని = సహదేవుని; కున్ = కి; బృహదశ్వుండును = బృహదశ్వుడు; బృహదశ్వునకు - బృహదశ్వున్ = బృహదశ్వుని; కున్ = కి; భానుమంతుండును = భానుమంతుడు; భానుమంతునకుఁబ్రతీకాశ్వుండునుబ్రతీకాశ్వునకు - భానుమంతున్ = భానుమంతుని; కున్ = కి; ప్రతీకాశ్వుండును =

ప్రతీకాశ్వుడు; ప్రతీకాశ్వున్ = ప్రతీకాశ్వున; కున్ = కు; సుప్రతీకుండును = సుప్రతీకుడు; **సుప్రతీకునకు** - సుప్రతీకున్ = సప్రతీకున; కున్ = కు; మేరుదేవుండును = మేరుదేవుడు; **మేరుదేవునకు** - మేరుదేవున్ = మేరుదేవున; కున్ = కు; సుతక్షత్రుండును = సుతక్షత్రుడు; **సుతక్షత్రునకు** - సుతక్షత్రున్ = సుతక్షత్రున; కున్ = కు; ఋక్షకుండును = ఋక్షకుడు; **ఋక్షకునకునంతరిక్షుండునునంతరిక్షునకు** - ఋక్షకున్ = ఋక్షకున; కున్ = కు; అంతరిక్షుండును = అంతరిక్షుడు; అంతరిక్షున్ = అంతరిక్షున; కున్ = కు; సుతపుండును = సుతపుడు; **సుతపునకునమిత్రజిత్తునునతనికి** - సుతపున్ = సుతపున; కున్ = కు; అమిత్రజిత్తున్ = అమిత్రజిత్తు; అతను = అతని; కిన్ = కి; **బృహద్వాజియునతనికి** - బృహద్వాజియున్ = బృహద్వాజి; అతనిన్ = అతని; కిన్ = కి; **బర్హియు** - బర్హియున్ = బర్హి; **బర్హికి** - బర్హి = బర్హి; కిన్ = కి; ధనంజయుండును = ధనంజయుడు; **ధనంజయునకు** - ధనంజయున్ = ధనంజయున; కున్ = కు; **రణంజయుండునునతనికి** - రణంజయుండును = రణంజయుడు; అతనిన్ = అతని; కిన్ = కి; సృంజయుండును = సృంజయుడు; **సృంజయునకు** - సృంజయున్ = సృంజయున; కున్ = కు; శాక్యుండును = శాక్యుండు; **శాక్యునకు** - శాక్యున్ = శాక్యున; కున్ = కు; శుద్ధాదుండును = శుద్ధాదుడు; **శుద్ధాదునకు** - శుద్ధాదున్ = శుద్ధాదున; కున్ = కు; లాంగలుండును = లాంగలుడు; **లాంగలునకుఁబ్రసేనజిత్తునునతనికి** - లాంగలున్ = లాంగలుని; ప్రసేనజిత్తున్ = ప్రసేనజిత్తు; అతనిన్ = అతని; కిన్ = కి; క్షుద్రకుండును = క్షుద్రకుడు; **క్షుద్రకునకు** - క్షుద్రకున్ = క్షుద్రకున; కున్ = కు; ఋణకుండును = ఋణకుండును; **ఋణకునకు** - ఋణకున్ = ఋణకున; కున్ = కి; సురథుండును = సురథుడు; **సురథునకు** - సురథున్ = సురథున; కున్ = కు; **సుమిత్రుండునుబుట్టుదురు** - సుమిత్రుండును = సుమిత్రుడు; పుట్టుదురు = పుట్టబోవుచున్నారు; సుమిత్రుని = సుమిత్రుని; **యనంతర** - అనంతర = ఆతరువాత; **కాలంబున** - కాలంబున్ = కాలమునందు; **సూర్యవంశంబు** - సూర్యవంశంబున్ = సూర్యవంశము; **నశింపఁగలదు** - నశింపగలదు = నశించిపోవును; వీరలు = వీరు; **బృహద్బలునినుండి** - బృహద్బలుని = బృహద్బలుని; నుండి = నుండి; **క్రమంబునంబుట్టంగలవారలని** - క్రమంబునన్ = వరుసగా; పుట్టంగల = పుట్టబోయెడి; వారలు = వారు; అని = అని; చెప్పి = తెలియజెప్పి; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-367-సీ.| **ధన్యుఁడా** - ధన్యుడు = ధన్యాత్ముడు; ఆ = ఆ; **యిక్ష్వాకుతనయుఁడౌ** - ఇక్ష్వాకు = ఇక్ష్వాకునియొక్క; తనయుడు = పుత్రుడు; ఔ = అయిన; నిమి = నిమి; **యాగమాచరింపఁగఁగోరి** - యాగము = యజ్ఞము; ఆచరింపన్ = చేయవలెనని; కోరి = తలచి; **యా** - ఆ = ఆయొక్క; **వశిష్ఠునార్త్విజ్యమునకుఁదానర్థింపఁగని** - వశిష్ఠున్ = వశిష్ఠుని; ఆర్త్విజ్యమున్ = చేయించుటను; తాన్ = అతను; అర్థింపన్ = కోరగా; కని = చూసి; **యాతఁడింద్రునిమఖము** - ఆతడు = అతను; ఇంద్రుని = ఇంద్రుడుయొక్క; మఖమున్ = యజ్ఞమును; **చేయింపనియ్యకొనినాఁడ** - చేయింపన్ = చేయించుటకు; ఇయ్యకొనినాడు = ఒప్పుకొంటిని; మఱి = మరలి; **వత్తుఁగొదవ** - వత్తున్ = వచ్చెదను; కొదవ = ఇబ్బందేమి; **లేదన** - లేదు = ఉండదు; అనన్ = అనగా; వచ్చి = వెనుకకొచ్చి; **సంసారమెంతయు** - సంసారము = జీవితము; ఎంతయున్ = మిక్కిలిగ; చంచలంబు = నిలుకడలేనిది; **కాలయాపనమేల** - కాలయాపన = ఆలస్యముచేయుట; ఏలన్ = ఎందుకు; **క్రతువు** - క్రతువున్ = యజ్ఞమును; **చేసెదనని** - చేసెదను = చేసెదను; అని =

అనుకొని; **యన్య** - అన్య = మరొక; **ఋత్విక్కులనతఁడుగూర్చి** - ఋత్విక్కులన్ = ఋత్విక్కులను; అతడున్ = అతడు; కూర్చి = కుదుర్చుకొని.

9-367.1-తే.| **చేయనింద్రుని** - చేయన్ = పూర్తిచేయగా; ఇంద్రుని = ఇంద్రుడుయొక్క; **యాగంబు** - యాగంబున్ = యజ్ఞమును; **చెల్లఁజేసి** - చెల్లజేసి = పూర్తిచేసి; **గురుఁడు** - గురుడు = గురువు; చనుదెంచి = వచ్చి; **శిష్యుపైఁగోపమెత్తి** - శిష్యున్ = శిష్యుని; పైన్ = మీద; కోపమెత్తి = కోపగించి; **యోరి** - ఓరి = ఓయి; నా = నేను; **వచ్చునందాకనుండవనుచునతని** - వచ్చున్ = వచ్చెడి; అందాక = వరకు; ఉండవు = ఆగలేదు; అనుచున్ = అనుచు; అతనిన్ = అతనిని; **దేహంబుపడుఁగాతమని** - దేహంబుపడుగాతము = మరణించుగాక; అని = అని; **శపించె** - శపించెన్ = శాపమిచ్చెను.

9-368-వ.| ఇట్లు = ఈ విధముగ; వశిష్ఠుండు = వశిష్ఠుడు; **శపించిన** - శపించినన్ = శపించగా; నిమియును = నిమి; వశిష్ఠుని = వశిష్ఠుని; **దేహంబుపడుఁగాక** - దేహంబుపడుగాక = మరణించుగాక; **యని** - అని = అని; మరల = తిరిగి; **శపియింపనవ్వశిష్ఠుండు** - శపియింపన్ = శపించగా; ఆ = ఆ; వశిష్ఠుండు = వశిష్టుడు; **మిత్రావరుణులవలనఁగడపటనూర్వశికి** - మిత్రావరణుల = మిత్రావరుణుల; వలనన్ = వలన; కడపట = చివరకి; ఊర్వశి = ఊర్వశి; కిన్ = కి; **జన్మించె** - జన్మించెన్ = పుట్టెను; **గురుశాపంబున** - గురు = గురువుయొక్క; శాపంబునన్ = శాపమువలన; బ్రహ్మజ్ఞాని = బ్రహ్మజ్ఞాని; **యైన** - ఐన = అయినట్టి; నిమి = నిమి; **విగతదేహుండైననతనిదేహంబు** - విగతదేహుండు = శరీరమువదలినవాడు; ఐనన్ = కాగా; అతనిన్ = అతనియొక్క; దేహంబున్ = శరీరమును; **మునీశ్వరులు** - ముని = మునులలో; ఈశ్వరులు = శ్రేష్ఠులు; **గంధవస్తువులంబొదివి** - గంధవస్తువులన్ = సుగంధద్రవ్యములలో; పొదవి = కూర్చి; **దాఁచిదొరకొన్న** - దాచి = భద్రపరచి; తొరకొన్న = ప్రారంభించిన; **సత్త్రయాగంబు** - సత్త్రయాగంబున్ = సత్త్రయాగమున; **చెల్లించిరి** - చెల్లించిరి = పూర్తిచేసిరి; కడపట = చివరలో; **దేవగణంబులు** - దేవ = దేవతల; గణంబులున్ = సమూహములు; మెచ్చి = సంతోషించి; వచ్చిన = వచ్చినట్టి; **వారలకు** - వారలు = వారి; కున్ = కి; **నిమిదేహంబు** - నిమి = నిమియొక్క; దేహంబున్ = పీర్థివశరీరమును; చూపి = చూపించి; **బ్రదుకంజేయుండనవుడు** - బ్రతుంకన్ = జీవించునట్లు; చేయుండు = చేయండి; అనవుడు = అనగా; వారలు = వారు; **నిమిప్రాణంబు** - నిమి = నిమియొక్క; ప్రాణంబు = జీవము; వచ్చుంగాక = తిరిగిపొందవలసినది; **యని** - అని = అని; **పలికిన** - పలికినన్ = చెప్పగా; నిమి = నిమి; **తనదేహంబు** - తన = తనయొక్క; దేహంబున్ = దేహమునందు; **చొరనొల్లక** - చొరన్ = ప్రవేశించుటకు; ఒల్లకన్ = అంగీకరించకుండ; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-369-మ.| అతి = మిక్కిలి; **మోహాకులితంబు** - మోహ = మోహముచేత; ఆకులితంబు = కలతచెందినది; **సాంద్రమమతాహంకారమూలంబు** - సాంద్ర = గాఢమైన; మమత = నాది; అహంకార = నేను లకు; మూలంబు = కారణభూతము; సంతత = ఎడతెగని; **నానాసుఖదుఃఖపీడితమనిత్యంబిట్టి** - నానా = వివిధములైన; సుఖ = సుఖములు; దుఃఖ = దుఃఖములచే; పీడితము = పీడింపబడెడిది; అనిత్యంబు = అశాశ్వతమైనది; ఇట్టి = ఇటువంటి; **దేహంబు** -

దేహంబున్ = శరీరముతోటి; సంసృతి = బంధము; **నాకేటికి** - నా = నా; కున్ = కు; ఏటికిన్ = ఎందులకు; **మీనజీవనము** - మీన = చేప; జీవనము = జీవితము; భంగిన్ = వలె; **భీతిబాహుళ్యమంచితరుల్** - భీతి = భయములు; బాహుళ్యమున్ = అనేకములుకలది; అంచున్ = అనుచు; ఇతరులు = మిగతా; పెద్దలు = వివేకవంతులు; **దీనిఁజేకొనరు** - దీనిని = దీనిని; చేకొనరు = స్వీకరించరు; సర్వేశున్ = నారాయణుని; **హరింగొల్చుచున్** - హరిన్ = నారాయణుని; కొల్చుచున్ = సేవించుచు.

9-370-వ.| అని = అని; **పలికిన** - పలికినన్ = అనినట్టి; **నిమిమాటలు** - నిమి = నిమియొక్క; మాటలు = పలుకులను; క్రమ్మఱింపనేరక = తిరస్కరించలేక; **శరీరులుగన్నులుదెఱచినప్పుడును** - శరీరులు = దేహధారులు; కన్నులున్ = కళ్ళను; తెఱచినన్ = తెరచెడి; అప్పుడున్ = సమయమునందు; **మూసినప్పుడును** - మూసినన్ = మూసెడి; అప్పుడును = సమయమునందును; **నిమిగానవచ్చుంగాక** - నిమి = నిమి; కానవచ్చుంగాక = అస్థిత్వమగుగాక; **యని** - అని = అని; పల్కి = నిర్ణయించి; దేవతలు = దేవతలు; **చనిరంత** - చనిరి = వెళ్ళిపోయిరి; అంతన్ = అప్పుడు.

9-371-ఆ.| **పెద్దలైన** - పెద్దలు = వివేకవంతులు; ఐనన్ = అయినట్టి; మునులు = ఋషులు; **పృథివీస్థలికి** - పృథివీస్థలి = రాజ్యమున; కిన్ = కు; రాజు = పాలకుడు; **లేమిఁజూచి** - లేమిన్ = లేకపోవుటను; చూచి = తెలిసి; **నిమికళేబరంబుదరువనొకఁడు** - నిమి = నిమియొక్క; కళేబరంబున్ = శవమును; తరువన్ = మధించగా; ఒకడు = ఒకానొకడు; **పుట్టెఁదనయుండు** - పుట్టెన్ = కలిగెను; తనయుండు = పుత్రుడు; **వానిని** - వానిన = అతనిని; **జనకుఁడనుచుఁబలికె** - జనకుడు = జనకుడు; అనుచున్ = అని; పలికెన్ = పేర్కొనినవి; **జగములెల్ల** - జగములు = లోకములు; ఎల్లన్ = సమస్తమును.

9-372-వ.| **మఱియునతండు** - మఱియున్ = ఇంకను; అతండు = అతడు; **విదేహజుండుగావున** - విదేహజుండు = నిర్జీవదేహమునందు పుట్టినవాడు; **వైదేహుండనియు** - వైదేహుండు = వైదేహుడు; అనియున్ = అని; **మథనజాతుండుగావున** - మథన = మధించుటచేత; జాతుండు = పుట్టినవాడు; కావున = కనుక; **మిథిలుండనియుననంబరగెనమ్మిథులుని** - మిథిలుండు = మిథిలుడు; అనియున్ = అన; అనన్ = అనబడుచు; పరగెన్ = ప్రసిద్ధిని పొందెను; ఆ = ఆయొక్క; మిథులుని = మిథులునిచేత; **నిర్మితంబయినది** - నిర్మితంబు = కట్టించబడినది; అయినది = అయినట్టి; **మిథిలానగరంబునాఁబరగెనా** - మిథిలానగరంబు = మిథిలానగరము; నా = అని; పరగెన్ = పేరుసిద్ధమైనది; **జనకునకునుదావసుండునునుదావసునకు** - జనకున్ = జనకుని; కున్ = కు; ఉదావసుండునున్ = ఉదావసుడు; ఉదావసున్ = ఉదావసున; కున్ = కు; **నందివర్ధనుండునునందివర్ధనునకు** - నందివర్ధనుండును = నందివర్ధనుడు; నందివర్ధనున్ = నందివర్ధనుని; కున్ = కి; సుకేతుండును = సుకేతుడు; **సుకేతునకు** - సుకేతున్ = సుకేతుని; కున్ = కి; దేవరాతుండును = దేవరాతుడు; **దేవరాతునకు** - దేవరాతున్ = దేవరాతున; కున్ = కు; **బృహద్రథుండునుబుట్టిరి** - బృహద్రథుండును = బృహద్రథుడు; పుట్టిరి = జన్మించిరి; **ఆతనికి** - అతని = అతని; కిన్ = కి; **మహావీర్యుండుననతనికి** - మహావీర్యుండును = మహావీర్యుడు; అతని = అతని; కిన్ = కి;

సుధృతియునతనికిఁధృష్టకేతుండునునతనికి - సుధృతియున్ = సుధృతి; అతని = అతని; కిన్ = కి; ధృష్టకేతుండును = ధృష్టకేతుడు; అతని = అతని; కిన్ = కి; హర్యశ్వుండునునతనికి - హర్యశ్వుండును = హర్యశ్వుడు; అతని = అతని; కిన్ = కి; మరువునునతనికిఁబ్రతింధకుండునునతనికిఁగృతరయుండునునతనికి - మరువునున్ = మరువు; అతని = అతని; కిన్ = కి; ప్రతింధకుండును = ప్రతింధకుడు; అతని = అతని; కిన్ = కి; కృతరయుండును = కృతరయుడు; అతని = అతని; కిన్ = కి; దేవమీఢుఁడునునతనికి - దేవమీఢుడున్ = దేవమీఢుడు; అతని = అతని; కిన్ = కి; విధృతుండునునతనికి - విధృతుండును = విధృతుడు; అతని = అతని; కిన్ = కి; మహాధృతియునతనికిగీర్తిరాతుండునునతనికి - మహాధృతియున్ = మహాధృతి; అతని = అతని; కీర్తిరాతుండును = కీర్తిరాతుడు; అతని = అతని; కిన్ = కి; మహారోముండునునతనికి - మహారోముండును = మహారోముడు; అతని = అతని; కిన్ = కి; స్వర్ణరోముండునునతనికి - స్వర్ణరోముండును = స్వర్ణరోముడు; అతని = అతని; కిన్ = కి; ప్రాస్వరోముండునునతనికి - ప్రాస్వరోముండును = ప్రాస్వరోముడు; అతని = అతని; కిన్ = కి; సీరధ్వజుండును = సీరధ్వజుడు; పుట్టిరి - పుట్టిరి = కలిగిరి.

9-373-ఆ.| అతఁడు - అతడు = అతడు; మఖము - మఖమున్ = యాగము; చేయనవని - చేయన్ = చేయుటకై; అవనిన్ = భూమిని; దున్నింపగన్ = దున్నించుచుండగా; లాగలంబుకొనను - లాంగలంబు = నాగలి; కొనను = చివర; లక్షణాంగి = సౌభాగ్యవతి {లక్షణాంగి - శుభలక్షణములుగల అవయవములు గలామె, సౌభాగ్యవతి}; సీతజాత - సీత = సీతాదేవి {సీత - సీత (నాగేటి చాలు)న పుట్టినామె , సీతాదేవి}; యయ్యె - అయ్యె = కలిగినది; సీరధ్వజుండనఁ - సీరధ్వజుండును = సీరధ్వజుడు {సీరధ్వజుడు - సీరము (నాగలి) ధ్వజుడు (గుర్తుగాగలవాడు) , జనకుడు}; అనన్ = అని; దానఁజెప్పఁబడియె - దానన్ = అందుచేతనే; చెప్పంబడియన్ = పిలవబడెను; ధన్యుఁడతఁడు - ధన్యుడు = ధన్యాత్ముడు; అతడు = అతను.

9-374-వ.| ఆ = ఆ; సీరధ్వజునకుఁగుశధ్వజుండునుగుశధ్వజునకు - సీరధ్వజున్ = సీరధ్వజుని; కున్ = కి; కుశధ్వజుండును = కుశధ్వజుడు; కుశధ్వజున్ = కుశధ్వజుని; కున్ = కి; ధర్మధ్వజుండును - ధర్మధ్వజుండునున్ = ధర్మధ్వజుడు; ధర్మధ్వజునకుఁగృతధ్వజ - ధర్మధ్వజున్ = ధర్మధ్వజుని; కున్ = కి; కృతధ్వజ = కృతధ్వజుడు; మితధ్వజులను - మితధ్వజ = మితధ్వజుడు; అను = అనెడి; వారిద్దఱుఁబుట్టిరందుఁగృతధ్వజునకుఁగేశిధ్వజుండుదయించెనతండు - వారు = వారు; పుట్టిరి = జన్మించిరి; అందున్ = వారిలో; కృతధ్వజున్ = కృతధ్వజుని; కున్ = కి; కేశిధ్వజుండును = కేశిధ్వజుడును; ఉదయించెన్ = జన్మించెను; అతండు = అతను; తన్నుఁదానెఱింగెడివిద్య - తన్నుతానెఱింగెడి విద్య = ఆత్మజ్ఞానము; యందు - అందున్ = అందు; నేర్పరి = బాగుగతెలిసినవాడు; యయ్యె - అయ్యెన్ = అయ్యెను; మితధ్వజునకు - మితధ్వజున్ = మితధ్వజున; కున్ = కు; ఖాండిక్యుండనువాఁడు - ఖాండిక్యుండు = ఖాండిక్యుడు; అను = అనెడి; వాడు = అతను; జన్మించి = పుట్టి; తండ్రివలననెఱుకగలవాఁడయి - తండ్రి = తండ్రి; వలన = నుండి; ఎఱుక = జ్ఞానము; కలవాడు = పొందినవాడు; ఐ = అయ్యి; కర్మతంత్రంబు - కర్మతంత్రంబున్ = కర్మకాండలను; నేర్చి = నేర్చుకొని; కేశిధ్వజునివలన - కేశిధ్వజుని = కేశిధ్వజుని; వలన = ఎడల; భీతుండయి - భీతుండు = భయపడినవాడు; అయి = ఐ; యేఁగె - ఏగెన్ = పారిపోయెను; ఖాండిక్యునకు - ఖాండిక్యున్ = ఖాండిక్యున; కున్ = కు; భానుమంతుండును = భానుమంతుడు; భానుమంతునకు - భానుమంతున్ = భానుమంతున; కున్ = కు;

శతద్యుమ్నుండును = శతద్యుమ్నుడు; **శతద్యుమ్ననికి** - శతధ్యుమ్నున్ = శతధ్యుమ్నుని; కిన్ = కి; **శుచియు** - శుచియున్ = శుచి; **శుచికి** - శుచి = శుచి; కిన్ = కి; **సనద్వాజుండు** - సనద్వాంజుండు = సనద్వాజుడు; **సనద్వాజునకునూర్ధ్వకేతుండునునూర్ధ్వకేతునకునజుండునునజునకుఁగురుజిత్తునుగురుజిత్తునకునరిష్టనేమియునరిష్ట నేమికి** - సనద్వాజున్ = సనద్వాజుని; కున్ = కు; ఊర్ధ్వకేతుండును = ఊర్ధ్వకేతుడు; ఊర్ధ్వకేతున్ = ఊర్ధ్వకేతుని; కున్ = కి; అజుండును = అజుడు; అజున్ = అజుని; కున్ = కు; కురుజిత్తునున్ = కురుజిత్తు; కురుజిత్తున్ = కురుజిత్తున; కున్ = కు; అరిష్టనేమియున్ = అరిష్టనేమి; అరిష్టనేమి = అరిష్టనేమి; కిన్ = కి; **శ్రుతాయువును** - శ్రుతాయువునున్ = శ్రుతాయువు; **శ్రుతాయువునకుఁబార్శ్వకుండునుబార్శ్వకునకుఁజిత్రరథుండును** - శ్రుతాయువున్ = శ్రుతాయువున; కున్ = కు; పార్శ్వకుండును = పార్శ్వకుడు; పార్శ్వకున్ = పార్శ్వకుని; కున్ = కి; చిత్రరథుండునున్ = చిత్రరథుడు; **చిత్రరథునకు** - చిత్రరథున్ = చిత్రరథున; కున్ = కు; **క్షేమాపియు** - క్షేమాపియున్ = క్షేమాపి; **క్షేమాపికి** - క్షేమాపి = క్షేమాపి; కిన్ = కి; హేమరథుండును = హేమరథుడు; **హేమరథునకు** - హేమరథున్ = హేమరథున; కున్ = కు; సత్యరథుండును = సత్యరథుడు; **సత్యరథునకునుపగురుండునునుపగురునకునగ్నిదేవు** - సత్యరథున్ = సత్యరథున; కున్ = కు; ఉపగురుండును = ఉపగురుడు; ఉపగురున్ = ఉపగురున; కున్ = కు; అగ్నిదేవు = అగ్నిదేవునియొక్క; **ప్రసాదంబుననుపగుర్వుండునునుపగుర్వునకు** - ప్రసాదంబున్న = అనుగ్రహమువలన; ఉపగర్వుండును = ఉపగర్వుడు; ఉపగర్వున్ = ఉపగర్వున; కున్ = కు; సావనుండును = సావనుండును; **సావనునకు** - సావనున్ = సావనున; కున్ = కు; **సువర్చసుండునుగల్గిరతండె** - సువర్చసుండును = సువర్చసుడు; కల్గిరి = పుట్టిరి; అతండె = అతడె; **సుభూషణుండని** - సుభూషణుండు = సుభూషణుడు; అని = అని; **వినంబడునా** - వినంబడున్ = పిలువబడును; ఆ = ఆ; **సుభూషణునకు** - సుభాషణున్ = సుభాషణున; కున్ = కు; జయుండును = జయుడు; **జయునకు** - జయున్ = జయున; కున్ = కు; విజయుండును = విజయుడు; **విజయునకు** - విజయున్ = విజయున; కున్ = కు; ధృతుండును = ధృతుడు; **ధృతునకుననఘుండునుననఘునకు** - ధృతున్ = ధృతున; కున్ = కు; అనఘుండును = అనఘుడు; అనఘున్ = అనఘున; కున్ = కు; వీతిహవ్యుండును = వీతిహవ్యుడు; **వీతిహవ్యునకు** - వీతిహవ్యున్ = వీతిహవ్యున; కున్ = కు; **ధృతియు** - ధృతియున్ = ధృతి; **ధృతికి** - ధృతి = ధృతి; కిన్ = కి; బహుళాశ్వుండును = బహుళాశ్వుడు; **బహుళాశ్వునకుఁగృతియుఁగృతికి** - బహుళాశ్వున్ = బహుళాశ్వున; కున్ = కు; కృతియున్ = కృతి; కృతి = కృతి; కిన్ = కి; మహావశియును = మహావశి; జన్మించిరి = పుట్టిరి; వీరలు = వీరు; **మైథిలులగు** - మైథిలులు = మైథిలులు; అగు = ఐన; **రాజులని** - రాజులు = రాజులు; అని = అని; చెప్పంబడుదురు = పిలువబడెదరు; **యోగీశ్వరప్రసాదంబున** - యోగీశ్వర = మహాయోగుల; ప్రసాదంబునన్ = అనుగ్రహమువలన; **గృహస్థులయి** - గృహస్థులు = సంసారులు; అయి = అయ్యి; **యుండియు** - ఉండియున్ = ఉన్నను; **బంధనిర్ముక్తులయి** - బంధ = భంధములను; నిర్ముక్తులు = తెంచుకొన్నవారు; అయి = అయ్యి; **యాత్మజ్ఞానంబుగలిగి** - ఆత్మజ్ఞానంబున్ = బ్రహ్మజ్ఞానము; కలిగి = పొందియుండి; నిరంతర = ఎడతెగని; **బ్రహ్మనుసంధానంబు** - బ్రహ్మ = పరబ్రహ్మముతో; అనుసంధానంబు = అనుసంధానము; **చేయుచునుండుదురని** - చేయుచున్ = చేస్తూ; ఉండుదురు = ఉండెదరు; అని = అని; పలికి = చెప్పి;

**శుకయోగీంద్రుండిట్లనియె** - శుక = శుకుడు యనెడి ; యోగి = యోగులలో; ఇంద్రుండు = ఉత్తముడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-375-ఆ.| **చంద్రగౌరమైన** - చంద్ర = చంద్రునివలె; గౌరము = స్వచ్ఛమైనట్టిది; ఐన = అయినట్టి; **చంద్రవంశమునందుఁజంద్రకీర్తితోడ** - చంద్రవంశమున్ = చంద్రవంశము; అందున్ = లో; చంద్ర = ఆచంద్రార్కమైన; కీర్తి = యశస్సు; తోడన్ = తోటి; **జనితమైన** - జనితము = కలిగునవారు; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **పుణ్యమతులనైళాది** - పుణ్యమతులన్ = పుణ్యాత్ములను; ఐళ = పురూరవుడు {ఐళుడు - ఇళ (బుధుని భార్య) యొక్క పుత్రుడు, పురూరవుడు}; ఆది = మున్నగు; **రాజులనింక** - రాజుల = రాజులను; ఇంకన్ = మరి; వినుము = వినుము; మానవేంద్రచంద్ర = మహారాజ.

9-376-సీ.| ఒక = ఒక; **వేయితలలతోనుండు** - వేయి = వెయ్యి; తలలు = శిరస్సులు; తోనుండు = కలిగుండెడి; **జగన్నాథు** - జగన్నాథున్ = విష్ణుమూర్తియొక్క; **బొడ్డుఁదమ్మిని** - బొడ్డు = నాభి యనెడి; తమ్మిన = కమలమునందు; **బ్రహ్మపుట్టె** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; పుట్టెన్ = జనించెను; **మొదలనతనికి** - మొదలన్ = ముందరగా; అతని = అతని; కిన్ = కి; **గుణములనతనిఁబోలిన** - గుణములన్ = లక్షణములలో; అతనిన్ = అతనిని; పోలిన = పోలియుండెడి; **దక్షుఁడగునత్రి** - దక్షుడు = సమర్థుడు; అగు = ఐన; అత్రి = అత్రి; **సంజాతుఁడయ్యెనత్రి** - సంజాతుండు = పుట్టినవాడు; అయ్యెన్ = అయ్యెను; అత్రి = అత్రియొక్క; కడగంటి = కటాక్షపు; **చూడ్కులఁగలువలసంగడీఁడుదయించి** - చూడ్కులన్ = చూపులందు; కలువలసంగడీడు = చంద్రుడు; ఉదయించి = పుట్టి; **విప్రులకోషధులకునమరఁదారాతతికజుని** - విప్రుల = బ్రాహ్మణులు; ఓషధుల్ = ఓషధుల; కున్ = కు; అమరన్ = చక్కగా; తారా = నక్షత్రముల; తతి = సమూహముల; కిన్ = కు; అజుని = బ్రహ్మదేవునియొక్క; **పంపున** - పంపునన్ = ఆనతిమేర; **నాథుఁడై** - నాథుడు = ప్రభువు; ఐ = అయ్యి; **యుండి** - ఉండి = ఉండి; **రాజసూయంబు** - రాజసూయంబున = రాజసూయయజ్ఞము; చేసి = చేసి.

9-376.1-తే.| **మూఁడులోకములనుగెల్చి** - మూడులోకములనున్ = ముల్లోకములను; గెల్చి = జయించి; **మోఱకమునఁజని** - మోఱకమునన్ = మూర్ఖత్వముతో; చని = వెళ్ళి; బృహస్పతి = బృహస్పతియొక్క; **పెండ్లాముఁజారుమూర్తిఁదారనిలు** - పెండ్లామున్ = భార్యను; చారుమూర్తిన్ = అందగత్తెను; తారన్ = తారను; ఇలు = ఇంటిలో; చొచ్చి = ప్రవేశించి; కొనిపోయి = తీసుకెళ్ళి; **తన్ను** - తన్నున్ = అతనిని; **గురుఁడు** - గురుడు = బృహస్పతి; **వేడినందాకనయ్యింతి** - వేడినన్న = అడిగినను; ఆ = ఆ; ఇంతిన్ = స్త్రీని; **విడువఁడయ్యె** - విడువడు = వదలనివాడు; అయ్యెన్ = అయ్యెను.

9-377-వ.| **అంత** - అంతన్ = అంతట; **వేల్పులతో** - వేల్పులు = దేవతల; తోన్ = తోటి; **రక్కసులకుఁగయ్యంబయ్యె** - రక్కసుల్ = రాక్షసుల; కున్ = కు; కయ్యంబున్ = యుద్ధము; అయ్యెన్ = జరిగినది; **బృహస్పతితోడివైరంబునంజేసి** - బృహస్పతి = బృహస్పత్; తోడి = తోటి; వైరంబునన్ = శత్రుత్వము; **రాక్షసులుందానును** - రాక్షసులున్ = రాక్షసులు; తానునున్ = అతను; **శుక్రుండు** - శక్రుండు = శుక్రుడు; **చంద్రునింజేపట్టి** - చంద్రునిన్ = చంద్రుని; చేపట్టి = పక్షముజేరి;

సురాచార్యునింబోఁదోలిన - సురాచార్యునిన్ = బృహస్పతిని {సురాచార్యుడు - దేవతల గురువు, బృహస్పతి}; పోదోలినన్ = వెళ్ళగొట్టగా; హరుండు = పరమశివుడు; భూతగణసమేతుండై - భూతగణ = భూతగణములతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; తన = తనయొక్క; గురుపుత్రుండైన - గురువు = అంగిరసుని {శివుని గురువు అంగిరసుడు అతని కొడుకు బృహస్పతి}; పుత్రుండు = కుమారుడు; ఐన = అయిన; బృహస్పతింజేపట్టె - బృహస్పతిన్ = బృహస్పతిని; చేపట్టెన్ = పక్షము చేరెను; దేవేంద్రుండు = ఇంద్రుడు; సురగణంబులుందానును - సుర = దేవతల; గణంబులున్ = గణములు; తానునున్ = అతను; బృహస్పతికినడ్డంబు - బృహస్పతి = బృహస్పతి; కిన్ = కి; అడ్డంబున్ = అండగా; వచ్చెనయ్యవసరంబున - వచ్చెన్ = వచ్చను; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; బృహస్పతి = బృహస్పతియొక్క; భార్యానిమిత్తంబున - భార్యా = భార్య; నిమిత్తంబున = విషయమై; రణంబు - రణంబున్ = యుద్ధము; సురాసుర - సురా = దేవతలను; అసుర = రాక్షసులను; వినాశకరంబయ్యెనాలోన - వినాశకరంబు = నాశనముచేయునది; అయ్యెన్ = అయినది; ఆలోనన్ = ఇంతలో; బృహస్పతి = బృహస్పతియొక్క; తండ్రి = తండ్రి; యగునంగిరసుండు - అగు = ఐన; అంగిరసుండు = అంగిరసుడు; చెప్పిన - చెప్పినన్ = చెప్పగా; విని = విని; బ్రహ్మదేవుండు = బ్రహ్మదేవుడు; వచ్చి = వచ్చి; చంద్రునిగోపించి - చంద్రునిన్ = చంద్రుని; కోపించి = కోపపడి; గర్భిణి = కడుపుతోనున్నామె; యైన - ఐన = అయిన; తారను = తారను; మరలనిప్పించినంజూచి - మరల = వెనుకకు; ఇప్పించినన్ = ఇప్పించగా; చూచి = చూసి; బృహస్పతి = బృహస్పతి; దానికిట్లనియె - దాని = ఆమె; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-378-ఉ.| సిగ్గొకయింత - శిగ్గు = లజ్జ; ఒకయింత = కొంచమైనను; లేక = లేకుండ; వెలచేడియకైవడి - వెలచేడియ = వేశ్య {వెలచేడియ - ధరకు స్త్రీ , వేశ్య}; కైవడిన్ = వలె; ధర్మకీర్తులన్ - ధర్మ = ధర్మమును; కీర్తులన్ = ప్రతిష్టలను; బొగ్గులుచేసి = కాల్చివేసి; జారు = వ్యభిచారి; శశిఁబొంది - శశిన్ = చంద్రుని; పొంది = కలిసి; కటా = అయ్యో; కడుపేలదెచ్చుకొంటెగ్గుదలంపఁగా - కడుపు = గర్భము; ఏలన్ = ఎందుకు; తెచ్చుకొంటి = తెచ్చుకొన్నావు; ఎగ్గు = దోష; తలపన్ = చింత; వలదె = ఉండవద్దా; యిప్పుడు - ఇపుడు = ఇప్పుడు; గర్భము - గర్భమున్ = కడుపును; దించుకొమ్ము = తీసేయించుకొనుము; నిన్ = నిన్ను; మ్రుగ్గఁగఁజేసెదంజెనటి - మ్రుగ్గఁగజేయెదన్ = నిలువునాకాల్చెదను; చెనటి = చెడ్డదాన; మానవతుల్ = శీలవతులు; నినుఁజూచి - నినున్ = నిన్ను; చూచి = చూసి; మెత్తురే = మెచుచుకోరు.

9-379-వ.| అని = అని; కోపించుచుండనా - కోపించుచుండన్ = కోపపడుతుండగా; ఆ = ఆ; చెలువకుఁబసిండిచాయ - చెలువ = సుందరి; కున్ = కి; పసిండి = బంగారు; ఛాయ = రంగు; మేనుగల - మేను = దేహము; కల = కలిగిన; కుఱ్ఱండు = పిల్లవాడు; పుట్టె - పుట్టెన్ = జన్మించెను; వానింజూచి - వానిన్ = అతనిని; చూచి = చూసి; మోహంబు - మోహంబున్ = మోహమును; చేసి = పొంది; బృహస్పతిదన - బృహస్పతి = బహస్పతి; తన = తనయొక్క; కొడుకనియునుంజంద్రుండుదన - కొడుకు = పుత్రుడు; అనియునున్ = అని; చంద్రుండు = చంద్రుడు; తన = అతను; కన్నవాఁడనియునుం - కన్నవాడు = పుట్టించినవాడు; అనియునున్ = అని; జగడించిరప్పుడు - జగడించిరి = దెబ్బలాడుకొనిరి; అప్పుడు = అప్పుడు.

9-380-ఆ.| వారివాదు - వారి = వారియొక్క; వాదున్ = వాదించుకొనుట; చూచి = చూసి; వారింపఁగా - వారింపగన్ = తగవు తీర్చుటకు ; వచ్చి = వచ్చి; యేర్పరింపలేక - ఏర్పరింపలేక = తీర్చలేక; యెల్ల - ఎల్ల = అందరు; మునులునమరవరులనడుగనా - మునులు = మునులు; అమర = దేవతా; వరలన్ = శ్రేష్ఠులను; అడుగన్ = విచారించగా; ఆ = ఆ; పేడుకలకత్తె = వగలాడికే; యెఱుఁగుఁగాని - ఎఱుగున్ = తెలియును; కాని = తప్పించి; యితరులెఱుఁగరనిరి - ఇతరులు = ఇంకెవరును; ఎఱుగరు = తెలియలేరు; అనిరి = అనిచెప్పిరి.

9-381-వ.| ఆ = ఆ; పలుకులు = మాటలు; విని = విని; సిగ్గుపడియున్న - సిగ్గుపడి = సిగ్గుచెంది; ఉన్న = ఉన్నట్టి; తారంజూచి - తారన్ = తారను; చూచి = చూసి; చిన్ని - చిన్న = చంటి; కొమరుండిట్లనియె - కొమరుండు = పిల్లవాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

9-382-క.| ఇలువరుస = ఇంటిపరువు; చెడఁగ - చెడగన్ = పోవునట్లుగ; బంధులుదలవంపఁగ - బంధులు = బంధువులు; తలవంపగన్ = అవమానపడునట్లు; మగఁడు - మగడు = భర్త; రోయఁదల్లీ - రోయన్ = అసహ్యించుకొన్నట్లు; తల్లీ = అమ్మా; కట్టా = అయ్యో; వెలిసేల - వెలిన్ = బయటతిరిగి; ఏలన్ = ఎందుకు; నన్నుఁగంటివి - నన్నున్ = నన్ను; కంటివి = కన్నావు; కలిగించినవాఁడు - కలిగించినవాడు = పుట్టించినవాడు; శీతకరుఁడో - శీతకరుడో = చంద్రుడా {శీతకరుడు - చల్లని కిరణములవాడు, చంద్రుడ}; గురుఁడో - గురుడో = బృహస్పతా.

9-383-వ.| అని = అని; పలుకుచున్న - పలుకుచున్ = అనుచున్న; కొడుకునకు - కొడుకున్ = పుత్రున; కున్ = కు; మఱుమాటలాడనేరకూరక - మాఱుమాటలాడన్ = సమాధానంచెప్పుట; నేరక = చేయలేక; ఊరక = మాట్లాడకుండగ; యున్న - ఉన్న = ఉన్నట్టి; తారనేకాంతంబునకుంజీరి - తారన్ = తారను; ఏకాంతంబున్ = నిర్జనప్రదేశమున; కున్ = కు; చీరి = పిలిచి; మంతనంబున - మంతనంబునన్ = రహస్యముగా; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

9-384-మ.| చెలువా = సుందరి; నీ = నీయొక్క; యెలసిగ్గు - ఎలసిగ్గు = చిరుసిగ్గును; వాసి = వదలిపేసి; గురుఁడో - గురుడో = బృహస్పతా; శీతాంశుఁడో - శీతకరుడో = చంద్రుడా; యెవ్వఁడ - ఎవ్వడు = ఎవరు; ఈ = ఈ; లలితాకారుఁగుమారుఁగన్న - లలిత = సుందరమైన; ఆకారున్ = ఆకారముగలిగిన; కుమారున్ = పుత్రుని; కన్న = పుట్టించిన; యతఁడేలా - అతడు = వాడు; ఏలన్ = ఎందుకు; దాఁప - దాపన్ = దాచుకొనుట; నీపాటు - నీ = నీయొక్క; పాటు = దుస్థితి; నీ = నీ; తలనేపుట్టెనె = మొదలైందా, కాదు; పెచ్చునూర్చకుము - పెచ్చనూర్చకుము = నిట్టూర్చకు; కాంతల్ = వనితలు; గాముకల్ - కాముకుల్ = కాముకులు; గారె - కారె = కారా, అవును; మాటలనిందేమియుఁబోదుపో - మాటలన్ = నోటితోచెబితే; ఏమియుబోదుపో = ఏమవదులే; యొరులతోడంజెప్ప - ఒరుల్ = ఇతరుల; తోడన్ = తోటి; చెప్పన్ = చెప్పను; విన్పింపవే = చెప్పుము.

9-385-వ.| అని = అని; పలికిన - పలికిన్ = అనగా; బ్రహ్మకునెదురు - బ్రహ్మ = బ్రహ్మదేవున; కున్ = కి; ఎదురు = కాదని; మాటాడ = చెప్పుటకు; వెఱచి = బెదిరి; మంతనంబుననయ్యింతి - మంతనంబునన్ = రహస్యముగా; ఆ = ఆ; ఇంతి = కాంత; చంద్రునికింగన్నదాననవనవుడునా - చంద్రున్ = చంద్రుని; కిన్ = కి; కన్నదానన్ = కంటిని; అనవుడు = చెప్పగా; ఆ = ఆ; బాలకునకు - బాలకున్ = పిల్లవాని; కున్ = కి; బుధుండని - బుధుండు = బుధుడు; అని = అనెడి; పేరుపెట్టి = పేరును పెట్టి; చంద్రునకిచ్చి - చంద్రున్ = చంద్రుని; కిన్ = కి; ఇచ్చి = అప్పజెప్పి; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; చనియెనంత - చనియెన్ = వెళ్ళిపోయెను; అంత = అప్పుడు.

9-386-ఆ.| బుద్ధిమంతుఁడయిన - బుద్ధిమంతుడు = బుద్ధిమంతుడు; అయిన = ఐనట్టి; బుధుఁడు - బుధుడు = బుధుడు; పుత్రుండైన - పుత్రుండు = కొడుకు; ఐనన్ = కాగా; మేను = శరీరము; పెంచి = పెంచుకొని; రాజు = చంద్రుడు; మిన్నుముట్టె - మిన్నుముట్టెన్ = ఆకాశాన్నందుకొన్నాడు; బుద్ధిగల - బుద్ధి = వివేకము; కల = కలిగిన; సుతుండు = పుత్రుడు; పుట్టినచోఁదండ్రి - పుట్టినచోన్ = కలిగిన యెడల ; తండ్రి = తండ్రి; మిన్నుముట్టకేల - మిన్నుముట్టక = గర్వించకుండ; ఏలన్ = ఎందుకు; మిన్నకుండు = ఊరకుండును.

9-387-వ.| ఆ = ఆ; బుధునకుఁదొల్లి - బుధున్ = బుధున; కున్ = కు; తొల్లి = పూర్వము; చెప్పిన = తెలిపినట్టి; యిళాకన్యకవలనఁబురూరవుండు - ఇళాకన్య = ఇళ యనెడియామె; వలన = అందు; పురూరవుండు = పురూరవుడు; పుట్టెనా - పుట్టెన్ = జన్మించెను; ఆ = ఆ; పురూరవునకుంగల - పురూరవున్ = పురూరవున; కున్ = కు; కల = ఉన్నట్టి; శౌర్యసౌందర్యగాంభీర్యాదిగుణంబులు - శౌర్య = శౌర్యము; సౌందర్యము = అందము; గాంభీర్య = గాంభీర్యము; ఆది = మున్నగు; గుణంబులు = లక్షణములు; నారదునివలననింద్రసభలోననూర్వశి - నారదుని = నారదుని; వలనన్ = నుండి; ఇంద్రసభ = ఇంద్రునిసభ; లోనన్ = అందు; ఊర్వశి = ఊర్వశి; విని = విని; మిత్రావరుణశాపంబున - మిత్రావరుణ = మిత్రావరుణుల; శాపంబునన్ = శాపమువలన; మనుష్య = మానవ; స్త్రీరూపంబుదాల్చి - స్త్రీ = కాంత; రూపంబున్ = ఆకారమును; తాల్చి = ధరించి; భూలోకంబునకు - భూలోకంబున్ = భూలోకమున; కున్ = కు; వచ్చి = వచ్చి; యప్పురూరవు - ఆ = ఆ; పురూరవు = పురూరవుని; ముందట - ముందటన్ = ఎదురుగా; నిలువంబడి = నిలబడి.

9-388-త.| సరసిజాక్షు - సరసిజాక్షున్ = పద్మనయనుని; మృగేంద్రమధ్యు - మృగేంద్రమధ్యున్ = సింహమువంటినడుము కలవాని; విశాలవక్షు - విశాలవక్షున్ = విశాలమైన వక్షము కలవాని ; మహాభుజున్ = గొప్ప భుజబలము కలవాని; సురుచిరాననచంద్రమండలశోభితున్ - సు = మంచి; రుచిర = అందమైన; ఆనన = మోము యనెడి; చంద్రమండల = చంద్రమండలముతో; శోభితున్ = శోభిల్లుతున్నవాని; సుకుమారునా - సుకుమారున్ = కోమలమైన వాని; ఆ = ఆ; పురుషవర్యుఁబురూరవుంగని - పురుష = పురుషులలో; వర్యున్ = ఉత్తముని; పురూరవున్ = పురూరవుని; కని = కనుగొని; పువ్వుటంపజోదుచేఁదొరఁగు - పువ్వుటంపజోదు = మన్మధుని {పువ్వుటంపజోదు - పూల బాణముల వీరుడు, మన్మథుడు}; చేన్ = చేత; తొరగు = వేయబడిన; క్రొవ్విరితూపులన్ - క్రొవ్వు = మదించిన; విరి =

పూల; తూపులన్ = బాణములచే; మదిదూలిపోవఁగ - మది = మనసు; తూలిపోవగన్ = తూలిపోవుటవలన; భ్రాంతయై - భ్రాంత = వివశురాలు; ఐ = అయ్యి.

9-389-వ.| ఊర్వశి = ఊర్వశీ; నిలిచి = నిలబడి; యున్నంత - ఉన్నంతన్ = ఉండగా.

9-390-ఉ.| భావజుదీమమో - భావజున్ = మన్మథుని {భావజుడు - భావము (సంకల్పము)న పుట్టువాడు, మన్మథుడు}; దీమమో = ఎరయేమో; మొగులుఁబాసి - మొగులు = మబ్బులు; బాసి = విడి; వెలుంగు - వెలుగు = ప్రకాశించెడి; మెఱుంగో = మెరుపుతీగ యేమో; మోహినీదేవతయో = మోహినీదేవి యేమో; నభోరమయో = ఆకాశలక్ష్మియేమో; దీనికరగ్రహణంబు - దీనిన్ = ఈమెను; కరగ్రహణంబు = చేపట్ట; లేనిచో - లేనిచోన్ = లేకపోతే; జీవనమేటికంచు - జీవనము = బతుకు; ఏటికి = ఎందుకు; అంచున్ = అనుచు; మరుచేఁజిగురాకడిదమ్ముజిమ్ములందా - మరు = మన్మథుని; చేన్ = చేతిలోని; చిగురాకు = చిగురాకు యనెడి; అడిదమ్ము = కత్తి; చిమ్ములన్ = దెబ్బలకు; వడఁకెంబురూరవుఁడుదామరపాకుజలంబు - వడకెన్ = వణికిపోయెను; పురూరవుడు = పురూరవుడు; తామరాకు = తామరాకుమీది; జలంబున్ = నీటిబొట్టు; కైవడిన్ = వలె.

9-391-వ.| ఇట్లారాచపట్టి - ఇట్లు = ఈ విధముగ ; ఆ = ఆ; రాచపట్టి = రాకుమారుడు; చెఱుకువింటివాని - చెఱకువింటివాని = మన్మథుని {చెఱకువింటివాడు - చెరుకుగడ వింటివాడు (విల్లుగగలవాడు), మన్మథుడు}; దాడికినోడి - దాడి = దండెత్తుట; కిన్ = కి; ఓడి = ఓడిపోయి; యెట్టకేలకు - ఎట్టకేలకున్ = చిట్టచివరకు; సైరణజేసి = తట్టుకొని; నిలుకడఁదెచ్చికొని - నిలుకడన్ = స్థిమితము; తెచ్చికొని = తెచ్చికొని; యచ్చెలువకిట్లనియె - ఆ = ఆ; చెలువ = సుందరి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-392-ఉ.| ఎక్కడనుండి - ఎక్కడ = ఏ ప్రదేశము ; నుండి = నుండి; రాక = వచ్చితివి; మనకిద్దఱకుందగు - మన = మనము; కిన్ = కి; ఇద్దఱ = ఉభయుల; కున్ = కి; తగు = సరిపడును; నీకు - నీ = నీ; కున్ = కు; దక్కితిన్ = చిక్కితిని; మ్రొక్కెడి = ముంచుకొని; వచ్చెనే - వచ్చెన్ = వచ్చినాడు; నేన్ = నేను; యలరుముల్కులవాఁడడిదంబుఁద్రిప్పుచే - అలరుముల్కులవాడు = మన్మథుడు; అడిదంబున్ = కత్తిని; త్రిప్పు = తిప్పుట; చేత = వలన; దిక్కునెఱుంగజాఁడు - దిక్కునెఱుంగక = దిక్కుతోచకనుంటి; చూడు = చూడుము; నను - ననున్ = నన్ను; దేహము = శరీరమునకు; దేహముఁగేలుఁగేలనీ - దేహమున్ = శరీరమును; కేలున్ = చేతిలో; కేలన్ = చేతిని; నీ = నీ యొక్క; చెక్కునఁజెక్కు - చెక్కునన్ = చెంపకు; చెక్కున్ = చెంపను; మోపి = చేర్చి; తగు = తగిన; చెయ్వుల - చెయ్వులన్ = పనులతో; నన్ను - నన్నున్ = నన్ను; విపన్నుఁగావవే - విపన్నున్ = విపత్తులనొందినవాని; కావవే = కాపాడుము.

9-393-వ.| అనినంబ్రోఁడ - అనినన్ = అనగా; ప్రోఁడ = ప్రౌఢురాలైన; చేడియ = యువతి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-394-మ.| ఇవె = ఇవిగో; నాకూర్చు - నా = నా యొక్క ; కూర్చు = ప్రియమైన; తగళ్ళు = పొట్టేళ్ళు {తగరు - తగళ్ళు(బహువచనం)}; రెండుదగ - రెండున్ = రెంటిని; తగన్ = చక్కగ; నీవెల్లప్పుడుంగాచెదేని - నీవున్ = నీవు; ఎల్లప్పుడున్ = ఎప్పుడు; కాచెదు = కాపాడెదవు; ఏని = అయినచో; వివస్త్రుండవుగాక - వివస్త్రుండవు = దిగంబరుడవు; కాక = కాకుండగ; నాకడఁదగన్ - నా = నా; కడన్ = వద్ద; తగన్ = చక్కగ; నీవుండుదేనిన్ - నీవున్ = నీవు; ఉండెదు = ఉండెదవు; ఏనిన్ = అయినచో; విశేషవిలాసాధిక - విశేష = శ్రేష్ఠమైన; విలాస = విలాయములు; అధిక = ఎక్కువగాగలవాడ; నీకు - నీ = నీ; కున్ = కు; నాఘృతము - నా = నాచే; ఘృతమున్ = ప్రకాశముచేయబడినవి; భక్ష్యంబయ్యేనేనిన్ - భక్ష్యంబు = మింగుడుపడినవి; అయ్యెన్ = అయనట్టివి; ఏనిన్ = అయినచో; మనోజవినోదంబుల = మన్మథక్రీడలలో; నిన్నుఁదేల్తునగునే - నిన్నున్ = నిన్ను; తేల్తున్ = ఓలలాడించెదను; అగునే = అంగీకారమేనా; చంద్రాన్వయగ్రామణీ - చంద్రాన్వయ = చంద్రవంశపు; గ్రామణీ = ముఖ్యుడా.

9-395-వ.| అని = అని; పలికిన - పలికిన్ = చెప్పగా; వేల్పులవెలయాలి = దేవవేశ్య; ప్రతినమాటలకియ్యకొని - ప్రతిన = నియమనిబంధనల; మాటలన్ = పలుకులకు; ఇయ్యకొని = అంగీకరించి; తన = తన యొక్క; మనంబున - మనంబున్ = మనసునందు.

9-396-క.| మంచిదఁట - మంచిది = మంచియామె; అట = అట; రూపు = అందము; సంతతినంచిత - సంతతిన్ = పుట్టుక; అంచిత = కలిగినామె; యౌ - ఔ = బాగున్నది; దేవగణిక = దేవవేశ్య; యఁట - అటన్ = అట; మరుచేతన్ - మరు = మన్మథుని; చేతన్ = వలన; సంచలితచిత్త = పరవశురాలు; యై - ఐ = అయ్యి; కామించినదఁట - కామించినది = వలచినది; అటన్ = అట; యింతకంటె - ఇంత = దీని; కంటెన్ = కంటె; మేలుంగలదే - మేలు = వలచదగినది; కలదే = ఉన్నదా, లేదు.

9-397-వ.| అని = అని; నిశ్చయించుకొని = నిర్ణయించుకొని.

9-398-ఆ.| రాజు = రాజు; రాజముఖిని = అందగత్తెను {రాజముఖి - రాజ (చంద్రుని)వంటి ముఖి, వనిత}; రతిఁదేల్చె - రతిన్ = సురతసుఖములలో; తేల్చెన్ = ఓలలాడించెను; బంగారు = బంగారపు; మేడలందుఁదరుల - మేడలు = భవనముల; అందున్ = లోను; తరుల = చెట్ల; నీడలందుఁదోఁటలందు - నీడలు = ఛాయలు; అందున్ = లోను; తోటలు = ఉద్యానవనములు; అందున్ = లోను; రత్నకూటంబులందునుగొలఁకులందు - రత్న = రత్నాల; కూటంబులు = చావళ్ళు; అందునున్ = లోను; కొలంకుల్ = సరోవరములు; అందున్ = లోను; గిరులకెలఁకులందు - గిరుల = కొండ; కెలకులు = పక్కలు; అందు = లోను.

9-399-వ.| అంతనయ్యిద్దఱకుందగులంబు - అంతన్ = అంతట; ఆ = ఆ; ఇద్దఱ = ఇద్దరి; కున్ = కి; తగులంబు = పొత్తు; నెలకొని = కుదిరి.

9-400-క.| **ఒకదిక్క** - ఒక = ఒకే; దిక్క = వైపుకు; కాని = తప్పించి; **చనఁబోరొకచోటన** - చనబోరు = వెళ్ళరు; ఒక = ఒకే; చోటనన్ = ప్రదేశములో; కాని = తప్పించి; **నిలిచియుండరుదమలోనొకటియ** - నిలిచి = ఆగి; ఉండరు = ఉండరు; తమలోన్ = వారిలోవారు; ఒకటియ = ఒకటే; కాని = తప్పించి; **తలంపరునొకనిమిషముఁబాయలేరునువిదయు** - తలంపరు = అనుకొనరు; ఒక = ఒకటైనా; నిమిషమున్ = నిమిషముపాటు; పాయలేరు = విడిచివుండలేరు; ఉవిదయన్ = రమణి; **ఱేఁడున్** - ఱేడున్ = రాజు.

9-401-క.| **దయ్యమెఱుంగున్** - దయ్యము = దేముడికే; ఎఱుంగున్ = తెలియును; వారల = వారియొక్క; **నెయ్యంబులు** - నెయ్యంబులున్ = స్నేహములు; మక్కువలును = ప్రేమలు; నిజమరితనముల్ = అంగీకారములు; **వియ్యములునునెడసందినిబయ్యద** - వియ్యములునున్ = వియ్యములు; ఎడసందినిన్ = నడుమయందు; పయ్యద = పైట; **కొంగడ్డమైనఁబ్రాణము** - కొంగు = కొంగు; అడ్డమైనన్ = అడ్డమువచ్చినను; ప్రాణము = ప్రాణాలు; వెడలున్ = పోవునట్లుగ.

9-402-వ.| **ఇట్లూర్వశియుంబురూరవుండునొండొరులవలన** - ఇట్లు = ఇలా; ఊర్వశియున్ = ఊర్వశి; పురూరవుండున్ = పురూరవుడు; ఒండొరులన్ = వారిలోవారి; వలన = ఎడల; **మక్కువలు** - మక్కువలున్ = అనురాగములు; **చెక్కులొత్తఁబగళ్ళు** - చెక్కులొత్తన్ = అతిశయించుతుండ; పగళ్ళున్ = దివసములందు; **రేలునెల్లడల** - రేలున్ = రాత్రులందు; ఎల్లెడలన్ = అన్నిచోట్లను; **విహరింపనొక్కనాఁడు** - విహరింపన్ = క్రీడించుచుండగా; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; **దేవలోకంబున** - దేవలోకంబునన్ = స్వర్గములో; **దేవేంద్రుండుగొలువుండు** - దేవేంద్రుడున్ = ఇంద్రుడు; కొలువుండు = కొలువుతీరిన; **తఱిఁగొలువుననూర్వశి** - తఱిన్ = సమయమునందు; కొలువునన్ = సభలో; ఊర్వశి = ఊర్వశి; **లేకుండుటంజూచి** - లేకుండుటన్ = లేకపోవుటను; చూచి = కనుగొని;

9-403-క.| **ఇన్నిదినంబులకును** - ఇన్నిదినంబుల్ = ఇన్నాళ్ళ; కును = కు; **మనమున్న** - మనము = మనము; ఉన్న = ఉన్నట్టి; **సభామధ్యవేది** - సభా = సభకు; మధ్యన్ = మధ్యలోని; వేదిన్ = వేదికపైన; **యూర్వశి** - ఊర్వశి = ఊర్వశి; లేమిన్ = లేకపోవుటచేత; **విన్నఁదనంబుననున్నది** - విన్నదనంబునన్ = చిన్నబోయినదై; ఉన్నది = ఉన్నది; **వన్నెదఱిఁగియున్నబసిఁడివడువుననునుచున్** - వన్నె = మెరుపు; తఱగి = తగ్గిపోయి; ఉన్న = ఉన్నట్టి; పసిడి = బంగారము; వడుపునన్ = వలె; అనుచున్ = అంటూ.

9-404-వ.| ఇంద్రుండు = ఇంద్రుడు; **గంధర్వులంబనిచిన** - గంధర్వులన్ = గంధర్వులను; పనిచినన్ = పంపించగా; **వారు** - వారున్ = వారు; **నడురేయింజని** - నడురేయిన్ = అర్ధరాత్రి; చని = వెళ్ళి; **చీఁకటినూర్వశి** - చీకటిన్ = చీకట్లో; ఊర్వశి = ఊర్వశి; పెంచుచున్న = పెంచుకొంటున్న; **యేడకంబులంబట్టిననవి** - ఏడకంబులన్ = పొట్టేళ్ళను; పట్టినన్ = పట్టుకుపోతుండగ; అవి = అవి; రెండును = రెండు; **మొఱపెట్టిన** - మొఱపెట్టినన్ = ఆర్తనాదాలుచేయు; **వాని** - వానిన్ = వాటియొక్క; మొఱ = అరుపులను; విని = విని; **రతిఖిన్నుండై** - రతి = సురతమువలన; ఖిన్నుడు = అలసినవాడు; ఐ = అయ్యి; మేను = ఒళ్ళు; మఱచి = తెలియకుండ; **కూరుకుచున్న** - కూరుకుచున్ = నిద్రపోవుచు; ఉన్న = ఉన్నట్టి;

పురూరవు = పురూరవుని; కౌఁగిటనుండి - కౌగిటన్ = ఆలింగనము; నుండి = నుండి; యూర్వశి - ఊర్వశి = ఊర్వశి; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

9-405-మ.| అదె = అదిగో; నా = నా యొక్క; బిడ్డలఁబట్టి - బిడ్డలన్ = పిల్లలను; పట్టి = దొంగిలించుకొని; దొంగలు = దొంగలు; మహాహంకారులై - మహా = మిక్కిలి; అహంకారులు = కొవ్వెక్కినవారు; ఐ = అయ్యి; కొంచునున్మదులై - కొంచున్ = తీసుకుపోతూ; మదులు = మదించినవారు; ఐ = అయ్యి; పోయెదరడ్డపాటునకు - పోయెదరు = పారిపోతున్నారు; అడ్డపాటున్ = అడ్డుపడుట; కున్ = కు; సామర్థ్యంబునన్ = చేవ; హీనుఁడై - హీనుడు = లేనివాడు; ఐ = అయ్యి; కదలండీమగపంద - కదలండు = కాలుకదపడు; ఈ = ఈ; మగపంద = పిరికిపందమగడు; కూరుకుగతింగన్మూసి - కూరుకున్ = నిద్రపోవుచున్నవాని; గతిన్ = వలె; కన్మూసి = కళ్ళుమూసుకొని; గుర్వెట్టుచున్ = గుర్రెడుతు; వదలంజాలఁడు - వదలన్ = వదలిపెట్ట; చాలడు = లేడు; నాదుకౌఁగిలియుదా - నాదు = నా యొక్క; కౌగిలియున్ = కౌగిలినైన; తాన్ = అతను; వంధ్యాత్ముఁడై - వంధ్యాత్ముడు = పనికిమాలినవాడు; ఐ = అయ్యి; చెల్లరే = అయ్యయ్యో.

9-406-క.| పగతురు = శత్రువులు; దొంగలరేపఁగ - దొంగలన్ = దొంగలను; రేపగన్ = రెచ్చగొట్టగా; మగఁటిమి - మగటిమిన్ = పౌరుషము; పాటింపలేక - పాటింపన్ = చూపెట్ట; లేక = లేక; మగతనమెల్లన్ - మగతనము = తనపౌరుషము; ఎల్లన్ = అంతటిని; మగువల = పడతుల; కౌఁగిటఁజూపెడు - కౌగిటన్ = ఆలింగనములందే; చూపెడు = చూపెట్టెడి; మగవాఁడగుటకంటె - మగవాడు = పురుషుడు; అగుట = ఐ యుండుట; కంటెన్ = కంటె; మగఁడు - మగడు = భర్త; మగువగుటొప్పున్ - మగువ = ఇంతి; అగుట = ఔట; ఒప్పున్ = సరియైనది.

9-407-ఆ.| అధముఁడైనవానికాలగుకంటెనత్యధికునింట - అధముడు = అల్పుడు; ఐన = అయిన; వానిన్ = వాని; కిన్ = కి; ఆలు = భార్య; అగుట = ఐ యుండుట; కంటెన్ = కంటె; అత్యధికున్ = గొప్పవాని; ఇంటన్ = ఇంట్లో; దాసి = పనిమనిషి; యగుట - అగుట = ఐ యుండుట; మేలు = ఉత్తమము; హీనుఁబొంది - హీనున్ = పౌరుషములేనివాని; పొంది = కలిసి; యోని - యోనిన్ = ఉపస్థును; హింసింపఁగానేల - హింసింపగన్ = బాధించుట; ఏలన్ = ఎందుకు; యువతిజనులకూరకుంట - యువతి = మగువలైన; జనుల్ = వారి; కిన్ = కి; ఊరకుంటన్ = ఉత్తినే ఉండుట; లెస్స = సరియైనది.

9-408-క.| ఏటికినీ - ఏటికిన్ = ఎందుకొచ్చినది; నీ = నీ యొక్క; రాచటికంబాఁటది - రాచటికంపు = క్షాత్రము యొక్క; పాటు = గొప్పదనము; అది = అది; మొఱపెట్టఁబశువులాతురపడనోయాఁటదని - మొఱపెట్టన్ = అరచిగీపెడుతున్న; పశువులు = జంతువులు; ఆతురపడన్ = ఆర్తిచెందుతుండగ; ఓయాటది = ఓయ్ ఏమిటది; అని = అని; లేచి = పైకిలేచి; దొంగలగీఁటవు - దొంగలన్ = దొంగలను; గీటవు = గెంటివేయవు; వెడలంగ = వదలిపారిపోవునట్లు; శవము = పీనుగు; క్రియనుండెదిదే - క్రియన్ = లాగ; ఉండెడిది = పడున్నావు; ఇదే = ఇదిగో.

9-409-క.| **వినియు** - వినియున్ = విన్నప్పటికిని; వినవు = వినిపించుకొనవు; **రణభీరువు** - రణ = యుద్ధమంటే; భీరువు = భయపడువాడవు; **మనుజాధము** - మనుజ = మానవులలో; అధమున్ = అధముడవు; నిదురపోతు = నిద్రాలోలుడవు, బద్ధకుడవు; **మందునినకటా** - మందునిన్ = చొరవలేనివాడవు; అకటా = అయ్యో; **నినుఁజక్రవర్తిఁజేసిన** - నినున్ = నిన్ను; చక్రవర్తిన్ = రాజాధిరాజును; చేసిన = చేసినట్టి; **వనజాసనుకంటె** - వనజాసనున్ = బ్రహ్మదేవుడి; కంటెన్ = కంటె; **వెఱ్ఱివాఁడునుగలఁడే** - వెఱ్ఱివాడు = తెలివితక్కువవాడు; కలడె = ఉన్నాడా, లేడు.

9-410-వ.| అని = అని; **పెక్కుభంగులనయ్యింతి** - పెక్కు = అనేకమైన; భంగులన్ = విధములుగా; ఆ = ఆ; ఇంతి = వనిత; **పరుషపుపలుకులను** - పరుషపు = నిష్ఠూరపు; పలుకులను = మాటలనెడి; **కఱకువాలమ్ములు** - కఱకు = కర్కశమైన; వాలమ్ములన్ = కత్తులను; **చెవులఁజొనుపనా** - చెవులన్ = చెవులలోపలకి; చొనుపన్ = దూర్చగా; ఆ = ఆ; **రాజశేఖరుండంకుశంబు** - రాజ = రాజులలో; శేఖరుండు = గొప్పవాడు; అంకుశంబు = అంకుశముచేత; **పోట్లనడరు** - పోట్లన్ = పొడచుటచేత; అడరు = త్వరపడెడి; **మదగజంబు** - మద = మదించిన; గజంబున్ = ఏనుగు; **చందంబునఁజీర** - చందంబునన్ = వలె; చీర = వస్త్రము; మఱచి = మరిచిపోయి; **దిగంబరుండై** - దిగంబరుండు = దిసమొలవాడు; ఐ = అయ్యి; లేచి = పైకిలేచి; **వాలు** - వాలున్ = కత్తిని; **కేలనంకించి** - కేలన్ = చేతిలో; అంకించి = అందుకొని; **యా** - అ = ఆ; **నడురేయి** - నడురేయిన్ = అర్ధరాత్రి; **దొంగల** - దొంగలన్ = దొంగలను; **నఱికిపైచి** - నఱికిపైచి = తెగనరికి; **మేషంబుల** - మేషంబులన్ = పొట్టేళ్ళను; విడిపించుకొని = విడిపించికొని; **తిరిగివచ్చునెడ** - తిరిగి = వెనుకకు; వచ్చున్ = వచ్చెడి; ఎడన్ = సమయమునందు.

9-411-ఆ.| **చీరలేని** - చీర = బట్టలు; లేని = లేనట్టి; **మగనిఁజెలువదానీక్షించి** - మగనిన్ = భర్తను; చెలువ = మగువ; తాన్ = ఆమె; వీక్షించి = కనుగొని; **కన్నుమొఱఁగిపోయెఁగడకనతఁడు** - కన్నుమొఱగిపోయెన్ = మాయమైపోయెను; కడకన్ = వెంటనే; అతడు = అతను; **వెఱ్ఱివానిభంగి** - వెఱ్ఱివాని = తెలివిహీనుని; భంగిన్ = వలె; **వివశుఁడై** - వివశుడు = కలతచెందినవాడు; ఐ = అయ్యి; పడిలేచి = పడుతూలేస్తూ; పొరలి = పొర్లిపొర్లి; తెరలి = తెరలుతెరలుగా; స్రుక్కి = చింతించి; **పొక్కిపడియె** - పొక్కి = దుఃఖపడెను.

9-412-వ.| **మఱియుఁబురూరవుండు** - మఱియున్ = ఇంకను; పురూరవుండు = పురూరవుడు; **మదనాతురుండై** - మదనాతురుడు = మదనవేదనకలవాడు; ఐ = అయ్యి; **వెదకుచు** - వెదకుచున్ = వెతుక్కుంటూ; సరస్వతీ = సరస్వతి యనెడి; **నదీతీరంబునంజెలికత్తెలతోఁగూడియున్న** - నదీ = నదియొక్క; తీరంబునన్ = గట్టుమీద; చెలికత్తెలు = చెలులు; తోన్ = తోటి; కూడి = కలసి; ఉన్న = ఉన్నట్టి; **యూర్వశింగని** - ఊర్వశిన్ = ఊర్వశిని; కని = కనుగొని; వికసిత = వికసించిన; **ముఖకమలుండై** - ముఖ = మోము యనెడి; కమలుండు = పద్మముకలవాడు; ఐ = అయ్యి; **ఇట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-413-మ.| **తనుమధ్యా** - తనుమధ్య = సుందరి {తనుమధ్య - తను (సన్నని) మధ్య (నడుముగలామె), అందగత్తె}; **యిది** - ఇది = ఇలా; **యేల** - ఏలన్ = ఎందుకు; **వచ్చితకటా** - వచ్చితి = వచ్చావు; అకటా = అయ్యో; **ధర్మబె** - ధర్మంబె =

న్యాయమా, కాదు; శర్మంబె = సంతోషకరమైనదేనా; మున్ = ఇంతకుముందు; మనలోనుంకుగనాడికొన్న - మనలోన్ = మనలోమనము; ఉంకుగన్ = సమ్మతింపుగ; ఆడికొన్న = అనుకొన్న; పలుకుల్ = సుద్దులు; మర్యాదలుండప్పెనే - మర్యాదలున్ = హద్దులు; తప్పెనే = మరచితివా; నిను - నినున్ = నిన్ను; నేఁబాసిన - నేన్ = నేను; పాసిన = దూరమైన; యంతనుండి - అంత = అప్పటి; నుండి = నుంచి; తనువున్నేలంబడంబాఱె - తనువున్ = శరీరము; నేలంబడ = కుంగి; పాఱెన్ = పోతున్నది; మేదినిపై - మేదిని = నేల; పై = మీద; వ్రాలకమున్న - వ్రాలక = పడిపోక; మున్న = ముందుగాన్; నన్నుఁగరుణాదృష్టిన్ - నన్నున్ = నన్ను; కరుణా = దయా; దృష్టిన్ = దృష్టితో; విలోకింపవే = చూడుము.

9-414-వ.| అనినసూర్వశి - అనినన్ = అనగా; ఊర్వశి = ఊర్వశి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-415-క.| మగువలకునింత - మగువలు = స్త్రీల; కున్ = కి; ఇంతన్ = ఇంతలాగ; లొంగెదు = లొంగిపోయెదవు; మగవాఁడవె - మగవాడవె = పురుషుడవేనా; నీవు = నీవు; పశువు = జంతువు; మాడ్కిన్ = వలె; వగవందగవే - వగవన్ = శోకించుట; తగవే = పద్ధతేనా, కాదు; మానుషపశువును - మానుష = ఇలాంటి మానవ; పశువున్ = మృగమును; మృగములుఁగని - మృగములున్ = క్రూరజంతువులైన; కని = చూసి; రోయుఁగాక - రోయున్ = అసహ్యించుకొనును; కాక = తప్పించి; మేలని - మేలు = మంచిది; అని = అని; తినునే = తింటాయా, తినవు.

9-416-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

9-417-మ.| తలఁపుల్ - తలపుల్ = ఆలోచనలు; చిచ్చులు = మంటలు; మాటలుజ్వలసుధాధారల్ - మాటలు = పలుకులు; ఉజ్వల = కాంతివంతమైన; సుధా = అమృతపు; ధారల్ = ధారలు; విభుండైన - విభుండు = భర్త; ఐనన్ = అయినచో; పువ్విలితున్ = మన్మథుని {పువ్విలుతుడు - పుష్పములు బాణములుగాఁగల ధనుస్సు కలవాడు, మన్మథుడు}; మెచ్చరు = మెచ్చుకొనరు; యన్యులన్ - అన్యులన్ = ఇతరులను; వలఁతురే - వలతురే = కామించెదరా, లేదు; విశ్వాసముంలేదు - విశ్వాసమున్ = విశ్వాసము; లేదు = ఉండదు; క్రూరలు = క్రూరస్వభావులు; తోడుంబతినైనఁజంపుదురధర్మల్ - తోడున్ = తోడబుట్టినవానిన్; పతిన్ = మగని; ఐనన్ = అయినప్పటికి; చంపుదురు = చంపివేయుదరు; అధర్మల్ = అధర్మవర్తనలు; నిర్దయల్ = దయలేనివారు; చంచలల్ = చంచలమనస్కులు; వెలయాండ్రెక్కడ - వెలయాండ్రు = వేశ్యలు; ఎక్కడ = ఎక్కడ; వారి = వారి యొక్క; వేడబములా = మాయలేమైనా; వేదాంతసూక్తంబులే = నమ్మదగినవా, కాదు.

9-418-ఉ.| ఇంకొక = మరొక; యేఁడు - ఏడు = సంవత్సరము; పోయిన = జరిగిన; నరేశ్వర = రాజ {నరేశ్వరుడు - నరులకు ప్రభువు, రాజు}; యాతలిరేయి - ఆతలి = తరువాతి; రేయి = రాత్రి; నీవు - నీవున్ = నీవు; నా = నా యొక్క; లంకెకు - లంకె = సంగమమునకు; కున్ = కు; వచ్చి = వచ్చి; యాత్మజుల - ఆత్మజుల = పుత్రులను {ఆత్మజులు - తనకుపుట్టినవారు, పుత్రులు}; లక్షణవంతులఁగాంచెదేమియుంగొంకక - లక్షణవంతులన్ = గుణవంతులను; కాంచెదు = చూచెదవు; ఏమియున్ = ఏమాత్రము; కొంకక = సంకోచించకుండా; పొమ్ము = వెళ్లిపో; నీవనుడుఁగొమ్మను - నీవు = నీవు; అనుడున్

= అనగా; కొమ్మనున్ = ఇంతిని; **గర్భిణిఁగాఁదలంచుచున్** - గర్భిణి = గర్భముధరించినామె; కాన్ = అగునట్లు; తలంచుచున్ = ఊహించుకొని; శంక = అనుమానము; **యొకింతలేక** - ఒకింతయున్ = కొంచముకూడ; లేక = లేకుండ; **నృపసత్తముఁడల్లన** - నృప = రాజులలో; సత్తముడు = శ్రేష్ఠుడు; అల్లన్ = మెల్లగ; **వోయె** - వోయెన్ = వెళ్ళిపోయెను; **వీటికిన్** - వీటి = పురమున; కిన్ = కు.

9-419-వ.| ఇట్లు = ఈ విధముగ; మరలి = వెనుదిరిగి; తన = తన యొక్క; **పురంబుననొక్క** - పురంబునన్ = నగరమునందు; ఒక్క = ఒక; **యేఁడుండి** - ఏడు = సంవత్సరముపాటు; ఉండి = ఉండి; **పిదపనూర్వశి** - పిదపన్ = తరువాత; ఊర్వశి = ఊర్వశి; **కడకేఁగి** - కడ = వద్ద; ఏగి = వెళ్ళి; **యొక్క** - ఒక్క = ఒకానొక; రేయి = రాత్రి; **పురూరవుండయ్యింతికడనున్ననా** - పురూరవుండు = పురూరవుడు; ఆ = ఆ; ఇంతి = పడతి; కడన్ = వద్ద; ఉన్నన్ = ఉండగా; ఆ = ఆ; **వెలందియు** - వెలందియున్ = వేశ్య; **గంధర్వవరుల** - గంధర్వ = గంధర్వులలో; వరులన్ = శ్రేష్ఠులను; **వేఁడికొనుమునన్నిచ్చెదరనవుడునతండు** - వేడికొనుము = అడుగుము; నన్నున్ = నన్ను; ఇచ్చెదరు = ఇస్తారు; అనవుడున్ = అనగా; అతండు = అతను; **గంధర్వవరులంబ్రార్థించిన** - గంధర్వులన్ = గంధర్వులను; ప్రార్థించినన్ = కోరగా; **వారలతండు** - వారలు = వారు; అతండు = అతను; పొగడుటకు = స్తుతించుటకు; మెచ్చి = మెచ్చుకొని; **యగ్నిస్థాలినిచ్చిననయ్యగ్నిస్థాలినూర్వశింగాదలంచుచు** - అగ్నిస్థాలిన్ = కుంపటిని; ఇచ్చినన్ = ఇవ్వగా; ఆ = ఆ; అగ్నిస్థాలిన్ = కుంపటినే; ఊర్వశి = ఊర్వశి; కాన్ = ఐనట్లు; తలంచుచున్ = భావించుచు; **దానితోనడవిందిరుగుచుండి** - దాని = దాని; తోనన్ = తోపాటు; అడవిన్ = అడవిలో; తిరుగుచుండి = తిరుగుతూ; **యొక్కనాఁడది** - ఒక్క = ఒకానొక; నాడు = దినమున; అది = అది; **యూర్వశిగాదగ్నిస్థాలి** - ఊర్వశి = ఊర్వశి; కాదు = కాదు; అగ్నిస్థాలి = కుంపటి; **యని** - అని = అని; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **వనంబున** - వనంబునన్ = అడవిలో; దిగవిడిచి = వదిలేసి; **యింటికిఁజనుదెంచి** - ఇల్లు = ఇంటి; కిన్ = కి; చనుదెంచి = వచ్చి; **నిత్యంబు** - నిత్యంబున్ = ప్రతిరోజు; రాత్రి = రాత్రి; **దానిన** - దానినన్ = దానినే; **చింతించుచుండఁద్రేతాయుగంబు** - చింతించుచుండన్ = తలచుకొనుచుండగ; త్రేతాయుగంబున్ = త్రేతాయుగము; **చొచ్చిననా** - చొచ్చినన్ = ప్రవేశించగా; ఆ = ఆ; రాజు = రాజు; **చిత్తంబునఁగర్మబోధంబులయి** - చిత్తంబునన్ = మనసునందు; కర్మ = కర్మకాండ; బోధంబులు = తెలిసినవి; అయి = అయ్యి; **వేదంబులు** - వేదంబులున్ = వేదములు; **మూఁడు** - మూడు = మూడు (3); **మార్గంబులందోఁచిననా** - మార్గంబులన్ = భాగములుగా; తోచినన్ = సాక్షాత్కరించగా; ఆ = ఆ; భూవరుండు = రాజు; **స్థాలికడకుంజని** - స్థాలి = కుంపటి; కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్ళి; **యందు** - అదున్ = దానిలో; **శమీగర్భజాతంబైన** - శమీ = జమ్మిచెట్టు; గర్భ = లోంచి (కాండము); జాతంబు = పుట్టినది; ఐన = అయిన; **యశ్వత్థంబుఁజూచి** - అశ్వత్థంబున్ = రావిచెట్టును; చూచి = చూసి; **యా** - ఆ = ఆ; **యశ్వత్థంబుచేతనరణులు** - అశ్వత్థంబున్ = రావిచెట్టు; చేతన్ = నుండి; అరణులు = అరణి కొయ్యలను {అరణి - ద్రచ్చినిప్పు పుట్టించెడు కొయ్యల జత , అరణి కొయ్యలు}; **రెండుగావించి** - రెండు = రెంటిని (2); కావించి = తయారుచేసి; ముందటి = మొదటి; **యరణిదానును** - అరణి = అరణికొయ్య; తానును = అతనుగను; వెనుకటి = కింది; **యరణి** - అరణి = అరణి కొయ్య; **యూర్వశియును** - ఊర్వశి = ఊర్వశిగాను; **రెంటినడుమనున్న** - రెంటి = రెండింటి; నడుమ = మధ్యన; ఉన్నట్టి = ఉన్నటువంటి; కాష్ఠంబు = పుల్ల; **పుత్రుండునని** - పుత్రుండు = కొడుకు; అని = అని; మంత్రంబు =

మంత్రములను; చెప్పుచుండ్రచ్చుచుండ - చెప్పుచున్ = చదువుతూ; ద్రచ్చుచుండగా = మథించుచుండగ; జాతవేదుండనునగ్ని - జాతవేదుండు = జాతవేదుడు; అను = అనెడి; అగ్ని = నిప్పు; సంభవించి = పుట్టి; విహితారాధన - విహిత = నియమబద్ధమైన; ఆరాధన = కొలుచుట; సంస్కారంబునంజేసి - సంస్కారంబునన్ = క్రియల; చేసి = వలన; యాహవనీయాది - ఆహవనీయాది = త్రేతాగ్నులు {త్రేతాగ్నులు - 1ఆహవనీయము 2దక్షిణాగ్ని 3గార్హపత్యము, మూడగ్నులు, శ్రౌతాగ్నులు}; ఆది = మున్నగు; రూపి = రూపములు కలది; యై - ఐ = అయ్యి; నెగడి = బయటికి ప్రకాశించి; పురూరవుని = పురూరవుని; పుత్రుండని - పుత్రుండు = కొడుకు; అని = అని; కల్పింపంబడియెనా - కల్పింపంబడియె = ఏర్పరచబడినది; ఆ = ఆ; యగ్ని - అగ్ని = అగ్ని; పురూరవునిఁబుణ్యలోకంబునకుఁబనుపంగారణంబగుటంజేసి - పురూరవున్ = పురూరవుని; పుణ్యలోకంబులకు = సుగతులకు; పనుపన్ = పంపుటకు; కారణంబు = కారణము; అగుటన్ = అగుట; చేసి = వలన;

9-420-క.| ఆ = ఆ; యగ్నిచేఁబురూరవుఁడా - అగ్ని = అగ్ని; చేన్ = వలన; పురూరవుడు = పురూరవుడు; ఆ = ఆ; యజ్ఞేశ్వరుననంతు - యజ్ఞేశ్వరున్ = నారాయణుని {యజ్ఞేశ్వరుడు - యజ్ఞములకు ప్రభువు, విష్ణువు}; అనంతున్ = నారాయణుని {అనంతుడు - తుదలేని వాడు, విష్ణువు}; హరి - హరిన్ = నారాయణుని {హరి - భక్తుల హృదయములను ఆకర్షించెడి వాడు, విష్ణువు}; వేదమయున్ = నారాయణుని {వేదమయుడు - వేదములు స్వరూపముగా కలవాడు, విష్ణువు}; శ్రీయుతుఁగూర్చి - శ్రీయుతున్ = నారాయణుని {శ్రీయుతుడు - శ్రీ (లక్ష్మీదేవి, సంపదల)తో యుతుడు (కూడి యుండువాడు), విష్ణువు}; గూర్చి = గురించి; యజించె - యజించెన్ = యాగములు చేసెను; గుణాయుతుఁడూర్వశిఁగనంగనరిగెడుకొఱకై - గుణాయుతుండు = గుణశాలి; ఊర్వశిన్ = ఊర్వశి; కనంగన్ = దర్శనమునకు; అరిగెడు = వెళ్ళుట; కొఱకై = కోసము;

9-421-ఉ.| ఒక్కఁడ - ఒక్కడ = ఒకడే; వహ్నివేల్పు = అగ్నిదేవుడు; పురుషోత్తముఁడొక్కఁడ - పురుషోత్తముడు = భగవంతుడు; ఒక్కడ = ఒకడే; సర్వవాఙ్మయంబొక్కఁడ - సర్వ = సమస్తమైన; వాఙ్మయంబు = సాహిత్యము, జ్ఞానము; ఒక్కడ = ఒకటే; వేదమా - వేదము = వేదము; ఆ = ఆ; ప్రణవమొక్కఁడ - ప్రణవము = ఓంకారము; ఒక్కడ = ఒకటే; వర్ణముదొల్లి - వర్ణము = అక్షరము; త్రేతయందెక్కటి - త్రేత = త్రేతాయుగము; అదున్ = లో; ఎక్కటి = ఏకమైనదానిని; మాన్చి = విడదీసి; మూఁడుగనునేర్పఱిచెందనబుద్ధిపెంపుచేఁజక్కఁగనా - మూడుగన్ = మూడింటిగా; ఏర్పఱిచెన్ = విభాగించెను; తన = తన యొక్క; బుద్ధి = తెలివితేటల; పెంపు = అధిక్యము; చేన్ = చేత; చక్కగన్ = చక్కగా; ఆ = ఆ; పురూరవుఁడశక్తులకున్ - పురూరవుడు = పురూరవుడు; అశక్తుల్ = శక్తిహీనుల; కున్ = కు కూడ; సులభంబులౌగతిన్ - సులభంబులు = సకరములు; ఔ = అయ్యెడి; గతిన్ = విధముగ.

9-422-వ.| ఇట్లు = ఈ విధముగ; వేదవిభాగంబుగల్పించి - వేద = వేదములను; విభాగంబున్ = విడి భాగములుగ; కల్పించి = తయారుచేసి; యాగంబు - యాగంబున్ = యజ్ఞములు; చేసి = చేసి; పురూరవుండూర్వశి - పురూరవుండు = పురూరవుడు; ఊర్వశి = ఊర్వశి; యున్న - ఉన్న = ఉన్నట్టి; గంధర్వలోకంబునకుంజనియెనతనికినూర్వశి - గంధర్వలోకంబున్ = గంధర్వలోకమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అతని = అతని; కిన = కి; ఊర్వశి = ఊర్వశి

యొక్క; గర్భంబుననాయువు - గర్భంబునన్ = కడుపులో; ఆయువు = ఆయువు; శ్రుతాయువు = శ్రుతాయువు; సత్యాయువు = సత్యాయువు; రయుండు = రయుడు; జయుండు = జయుడు; విజయుండనార్గురు - విజయుండు = విజయుడు; అనన్ = అనెడి; ఆర్గురు = ఆరుగురు (6); పుత్రులుగలిగిరందు - పుత్రులు = కొడుకులు; కలిగిరి = పుట్టిరి; అందున్ = వారిలో; శ్రుతాయువునకు - శ్రుతాయువున్ = శ్రుతాయువున; కున్ = కు; వసుమంతుండును = వసుమంతుడు; సత్యాయువునకు - సత్యాయువున్ = సత్యాయువున; కున్ = కు; శ్రుతంజయుండును = శ్రుతంజయుడు; రయునకు - రయున్ = రయున; కున్ = కు; శ్రుతుండునేకుండననిరువును - శ్రుతుండున్ = శ్రుతుడు; అనేకుండు = అనేకుడు; అనన్ = అనెడి; ఇరువురును = ఇద్దరు; జయునకునమితుండును - జయున్ = జయున; కున్ = కు; అమితుండును = అమితుడు; విజయునకు - విజయున్ = విజయున; కున్ = కు; భీముండును = భీముడు; జనించిరా - జనించిరి = పుట్టిరి; ఆ = ఆ; భీమునకుఁగాంచనుండు - భీమున్ = భీముని; కున్ = కు; కాంచనుండున్ = కాంచనుడు; కాంచనునకు - కాంచనున్ = కాంచనున; కున్ = కు; హోత్రకుండు - హోత్రకుండున్ = హోత్రకుడు; హోత్రకునకు - హోత్రకున్ = హోత్రకున; కున్ = కు; గంగాప్రవాహంబు - గంగా = గంగయొక్క; ప్రవాహంబున్ = ప్రవాహమును; పుక్కిటంబెట్టిన - పుక్కిటన్ = పుగ్గలలో; పెట్టిన = ధరించినట్టి; జహ్నుండు = జహ్నుడు; జహ్నునకుఁబూరుండు - జహ్నున్ = జహ్నున; కున్ = కు; పూరుండు = పూరుడు; పూరునకు - పూరున్ = పూరున; కున్ = కు; బాలకుండు = బాలకుడు; బాలకునకునజకుండజకునకుఁగుశుండు - బాలకున్ = బాలకున; కున్ = కు; అజకుండు = అజకుడు; అజకున్ = అజకున; కున్ = కు; కుశుండు = కుశుడు; కుశునకుఁగుశాంబుండు - కుశున్ = కుశున; కున్ = కు; కుశాంబుండు = కుశాంబుడు; ధూర్తయుండు = ధూర్తయుడు; వసువు = వసువు; కుశనాభుండన - కుశనాభుండు = కుశనాభుడు; అనన్ = అనెడి; నలువురును = నలుగురు (4); సంభవించిరందుగుశాంబునకు - సంభవించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; కుశాంబున్ = కుశాంబుని; కున్ = కి; గాధి = గాధి; యను - అను = అనెడి; వాఁడుగలిగెనా - వాడున్ = వాడు; కలిగెన్ = పుట్టెను; ఆ = ఆ; గాధి = గాధి; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యము; చేయుచుండ - చేయుచుండన్ = చేస్తుండగా.

9-423-సీ.| సత్యవతిని = సత్యవతిని; గాధిజాతనుగన్యను - గాధి = గాధికి; జాతనున్ = పుట్టినామెను; కన్యను = అవివాహితను; విప్రుఁడు - విప్రుడు = బ్రాహ్మణుడు; ఋచికుండు = ఋచికుడు; వేఁడికొనిన - వేడికొనినన్ = అర్థించగా; గాధియు - గాధియున్ = గాధి; సుతకీడుగాఁడని - సుత = పుత్రిక; కున్ = కు; ఈడు = ప్రాయము; కాడు = సరిపోలడు; అని = అని; తెల్లని = తెల్లటి; నవకంపుమేనులు - నవకంపు = మృదువైన; మేనులు = శరీరములు; నల్లచెవులుగల - నల్ల = నల్లటి; చెవులు = చెవులు; కల = కలిగిన; గుఱ్ఱములు - గుఱ్ఱములున్ = గుర్రములను; వేయి = వెయ్యి (1000); కన్యకు - కన్య = పెళ్ళికూతురు; కున్ = కు; నీవుంకువిచ్చినఁగూతు - నీవున్ = నీవు; ఉంకువు = కన్యాశుల్కము; ఇచ్చినన్ = ఇచ్చినచో; కూతున్ = పుత్రికను; నేనిత్తుననిన - నేన్ = నేను; ఇత్తున్ = ఇచ్చెదను; అనిన్ = అనగా; వసుధామరుండును = బ్రాహ్మణుడు {వసుధామరుడు - భూమికి దేవత, విప్రుడు}; వరుణునికడకేఁగి - వరుణుని = వరుణుని; కడ = వద్ద; కున్ = కు; ఏగి = వెళ్ళి; హరులఁదెచ్చినఁగూతునాతఁడిచ్చెనా - హరులన్ = గుర్రములను; తెచ్చినన్ = తీసుకురాగా; కూతున్ = కమార్తెను; ఆతడు = అతడు; ఇచ్చెన్ = ఇచ్చెను; ఆ = ఆ.

9-423.1-ఆ.| **మహాత్ము** - మహాత్మున్ = గొప్పవానిని; **సతియునత్తయుఁగొడుకులఁగోరి** - సతియున్ = భార్య; అత్తయున్ = భార్యతల్లి; కొడుకులన్ = పుత్రులు; కోరి = కావాలని; **యడుగనియ్యకొని** - అడుగగా = అర్థించగా; ఇయ్యకొని = అంగీకరించి; **యతండు** - అతండున్ = అతను; **విప్రరాజమంత్రవితతుల** - విప్ర = బ్రాహ్మణపు; రాజ = క్షత్రియపు; మంత్ర = మంత్రముల; వితతులన్ = సమూహములను; వేల్పించి = హోమముచేసి; **చరువు** - చరువున్ = హవిస్సును; చేసి = తయారుచేసి; **క్రుంకనరిగెనదికి** - క్రుంకన్ = స్నానముచేయుటకు; అరిగెన్ = వెళ్ళెను; నది = కాలువ; కిన్ = కు.

9-424-వ.| **అయ్యెడందల్లి** - ఆ = ఆ; ఎడన్ = సమయమునందు; తల్లి = తల్లి; **యడిగిన** - అడిగిన = అడుగుగా; సత్యవతి = సత్యవతి; **బ్రహ్మమంత్రంబులఁదనకు** - బ్రహ్మ = బ్రాహ్మణపు; మంత్రంబులన్ = మంత్రములతో; తన = ఆమె; కున్ = కోసము; వేల్పించిన = వేల్చినట్టి; **చరువుదల్లికిచ్చి** - చరువున్ = హవిస్సును; తల్లి = తల్లి; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; **క్షాత్రమంత్రంబులందల్లికి** - క్షాత్ర = రాజధర్మపు; మంత్రంబులన్ = మంత్రములతో; తల్లి = తల్లి; కిన్ = కోసము; వేల్పించిన = వేల్చినట్టి; **చరువుదానందుకొని** - చరువున్ = హవిస్సును; తాన్ = ఆమె; అందుకొని = తీసుకొని; **యుండనా** - ఉండన్ = ఉండగా; ఆ = ఆ; ముని = ఋషి; చనుదెంచి = వచ్చి; చరువు = హవిస్సు; వీడ్వడుట = తారుమారగుట; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **భార్యకిట్లనియె** - భార్య = భార్య; కిన్ = కి; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

9-425-ఆ.| తల్లి = తల్లి యొక్క; చరువు = హవిస్సు; **నీవుదాల్చి** - నీవున్ = నీవు; దాల్చి = ధరించి; **నీచరువేల** - నీ = నీ యొక్క; చరువున్ = హవిస్సును; ఏలన్ = ఎందుకు; **తల్లిపాలనిడితి** - తల్లి = తల్లి; పాలన్ = వశమున; ఇడితి = పెట్టితివి; తరళనేత్ర = సుందరి {తరళేక్షణ - చలించెడి కన్నులు కలామె, స్త్రీ}; కొమ్మ = వనిత; **యింక** - ఇంక = మరి; **నీకుఁగ్రూరుఁడు** - నీ = నీ; కున్ = కు; క్రూరుడు = క్రూరమైనవాడు; **పుట్టు** - పుట్టున్ = జన్మించును; మీ = మీ యొక్క; **యమ్మ** - అమ్మ = తల్లి; **బ్రహ్మవిదునిననఘుఁగాంచు** - బ్రహ్మవిదునిన్ = బ్రహ్మజ్ఞానిని; అనఘున్ = పుణ్యుని; కాంచున్ = పొందును.

9-426-వ.| **అనిననయ్యింతి** - అనిన్ = అనగా; ఆ = ఆ; ఇంతి = యువతి; వెఱచి = బెదిరిపోయి; మ్రొక్కి = నమస్కరించి; **వినయంబులాడినంబ్రసన్నుండై** - వినయంబులాడిన = ప్రాధేయపడగా; ప్రసన్నుండు = సంతుష్టుడు; ఐ = అయ్యి; నీ = నీ యొక్క; కొడుకు = పుత్రుడు; **సాధువై** - సాధువు = సాధువు; ఐ = అయ్యి; నీ = నీ యొక్క; మనుమండు = మనుమడు; **క్రూరుండగుంగాక** - క్రూరుండు = క్రూరస్వభావి; అగుంగాక = అవుతాడు; **యని** - అని = అని; **ఋచికుండనుగ్రహించిననా** - ఋచికుండు = ఋచికుడు; అనుగ్రహించినన్ = అనుగ్రహించగా; ఆ = ఆ; **సత్యవతికి** - సత్యవతి = సత్యవతి; కిన్ = కి; జమదగ్ని = జమదగ్ని; **సంభవించె** - సంభవించెన్ = పుట్టెను; **సత్యవతియుంగౌశకీనది** - సత్యవతియున్ = సత్యవతి; కౌశకీ = కౌశకీ యనెడి; నది = నది; **యై** - ఐ = అయ్యి; **లోకపావని** - లోక = లోకములను; పావని = పవిత్రము చేయునది; **యై** - ఐ = అయ్యి; **ప్రవహించెనా** - ప్రవహించెన్ = ప్రవహించినది; ఆ = ఆ; **జమదగ్నియు** - జమదగ్నియున్ = జమదగ్ని; రేణువు = రేణువు యొక్క; **కూఁతురయిన** - కూతురు = పుత్రిక; ఐయిన = ఐన; రేణుకను = రేణుకను; వివాహంబై = పెళ్ళిచేసికొని; **వసుమనాది** - వసుమన = వసుమనుడు; ఆది = మున్నగు; **కుమారులంగనియెను** - పుత్రులన్ = కొడుకులను; కనియెన్ = పుట్టించెను; అందు = వారిలో.

9-427-క.| **పురుషోత్తమునంశంబున** - పురుషోత్తమున్ = విష్ణుమూర్తి యొక్క; అంశంబునన్ = అంశతో; **ధర** - ధరన్ = భూలోకమున; **జమదగ్నికి** - జమదగ్ని = జమదగ్ని; కిన్ = కి; జనించి = పుట్టి; **ధన్యుఁడు** - ధన్యుడు = ధన్యాత్ముడు; **రాముండిరువదియొకపరి** - రాముండు = రాముడు; ఇరువదియొక = ఇరవై ఒక్క (21); పరి = సార్లు; **నృపతుల** - నృపతులన్ = రాజుల యొక్క {నృపతి - నరులకు భర్త , రాజు}; **శిరములఁజక్కడిచెఁదనదు** - శిరములన్ = తలలను; చక్కడిచెన్ = నరికివేసెను; తనదు = తన యొక్క; చేగొడ్డంటన్ = గండ్రగొడ్డలితో.

9-428-వ.| **అనిన** - అనినన్ = అని చెప్పగా ; విని = విని; భూవరుండు = రాజు {భూవరుడు - భూమికిభర్త, రాజు}; **శుకునకిట్లనియె** - శుకున్ = శుకుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-429-ఉ.| **ఏటికిజంపె** - ఏటికిన్ = ఎందుకు; చంపెన్ = సంహరించెను; **రాముఁడవనీశులఁబల్వుర** - రాముడు = పరశురాముడు; ఈశులన్ = రాజులను; పల్వురన్ = అనేకమందిని; వారి = వారి; **యందుదప్పేటికిఁగల్గె** - అందున్ = ఎడల; తప్పు = తప్పు; ఏటికిన్ = ఏమిటి; కల్గెన్ = జరిగినది; **విప్రుఁడతఁడేటికి** - విప్రుడు = బ్రాహ్మణుడు; ఏటికిన్ = ఎందుకు; **రాజసతామసంబులన్** - రాజస = రజోగుణములు; తామసంబులన్ = తామసగుణములను; **వాటముఁబొందె** - వాటమున్ = అనుకూలముగా; పొందెన్ = పొందెను; **భూభరము** - భూ = భూమి యొక్క ; భరమున్ = భారము; **వారితమౌటది** - వారితము = తగ్గినది; ఔట = అగుట; అది = అది; **యేవిధంబు** - ఏవిధంబున్ = ఏవిధముగా; నా = నా; **మాటకు** - మాట = ప్రశ్న; కున్ = కు; **మౌనిచంద్ర** - మౌని = మునులలో; చంద్ర = చంద్రుని వంటివాడ; మఱుమాట = సమాధానమును; **ప్రకాశముగాఁగఁజెప్పవే** - ప్రకాశము = విశదము; కాగన్ = అగునట్లు; చెప్పవే = చెప్పుము.

9-430-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-431-సీ.| **హైహయాధీశ్వరుండర్జునుండనువాఁడు** - హైహయ = హైహయవంశపు; అధీశ్వరుండు = రాజు; అర్జునుండు = అర్జునుడు; అను = అనెడి; వాడున్ = వాడు; **ధరణీశ్వరులలోనఁదగినవాఁడు** - ధరణీశ్వరుల = రాజుల; లోనన్ = లో; తగినవాడు = గొప్పవాడు; **పురుషోత్తమాంశాంశుఁబుణ్యు** - పురుషోత్తమ = విష్ణుమూర్తి యొక్క; అంశా = అంశ; అంశున్ = కలిగినవానిని; పుణ్యున్ = పుణ్యాత్ముని; **దత్తాత్రేయునారాధనము** - దత్తాత్రేయునిన్ = దత్తాత్రేయుని; ఆరాధనము = పూజ; చేసి = చేసి; **యతనివలనబరిపంథి** - అతని = అతని; వలన = వలన; పరిపంథి = శత్రు; జయమును = జయమును; **బాహుసహస్రంబునణిమాది** - బాహు = చేతులు; సహస్రంబున్ = వెయ్యి (1000); అణిమాది = అష్టసిద్ధులు {అణిమాది - అష్టసిద్ధులు - 1అణిమ 2మహిమ 3గరిమ 4లఘిమ 5ప్రాప్తి 6ప్రాకామ్యము 7ఈశత్వము 8వశిత్వము}; **గుణములు** - గుణములున్ = సుగుణములు; యశము = కీర్తి; బలము = శక్తి; **యోగీశ్వరత్వంబునోజయుఁదేజంబుఁజెడని** - యోగీశ్వరత్వంబున్ = యోగియగుట; ఓజయున్ = ఓజస్సు; తేజంబున్ = తేజస్సు; చెడని = అఖండమైన; **యింద్రియములు** - ఇంద్రియములు = ఇంద్రియ; **సిరియుఁబడసి** - సిరియున్ = పటుత్వము; పడసి = పొంది.

9-431.1-తే.| గాలికైవడి - గాలి = వాయుదేవుని; కైవడిన్ = వలె; సకలలోకంబులందుఁదనకుఁబోరాని - సకల = సమస్తమైన; లోకంబులు = లోకములు; అందున్ = లోను; తన = అతని; కున్ = కి; పోరాని = పోలేని; రారాని = రాలేని; తావులేక - తావు = చోటు; లేక = లేకుండగ; యెట్టిచోనైనఁదనయాజ్ఞ - ఎట్టి = ఎటువంటి; చోన్ = చోటున; ఐనన్ = అయినను; తన = అతని; ఆజ్ఞ = అధికారము; యేపుమిగుల - ఏపుమిగులన్ = అతిశయించుతుండ; ధరణి - ధరణిన్ = భూలోకమున; వెలుఁగొందె - వెలుగొందెన్ = ప్రకాశించెను; వినువీథిఁదరణి - వినువీథి = ఆకాశమార్గములోని; తరణి = సూర్యుని {తరణి - చీకటిని తరింప (దాట)జేయువాడు, సూర్యుడు}; మాడ్కి - మాడ్కిన్ = వలె.

9-432-మ.| ఒకనాఁడా - ఒక = ఒకానొక; నాడు = దినమున; ఆ = ఆ; మనుజేంద్రుండంగనలతోనుద్దాముఁడై - మనుజేంద్రుండు = రాజు; అంగనలు = స్త్రీలతో; ఉద్దాముడు = అడ్డులేనివాడు; ఐ = అయ్యి; వీటనుండక - వీటన్ = నగరిలో; ఉండకన్ = ఉండకుండ; రేవానదికేఁగి - రేవా = రేవా అనెడి ; నది = నది; కిన్ = కి; ఏగి = వెళ్ళి; యందుఁదెలినీటంజల్లుపోరాడి - అందున్ = దానిలో; తెలి = స్వచ్ఛమైన; నీటన్ = నీటిలో; పొర్లాడి = జలకాలాడి; దీర్ఘకరాబ్జంబులనా - దీర్ఘ = పొడపైన; కర = చేతులు అనెడి; అబ్జంబులన్ = పద్మములతో; ఆ = ఆ; నదీజలములంగట్టెన్ - నదీ = నది యొక్క ; జలములన్ = నీటిప్రవాహమును; కట్టెన్ = ఆపివేసెను; వడిన్ = ఉరవడితో; నీరు = నీరు; మ్రోలకుఁబెల్లుబ్బి - మ్రోల = ముందర; కున్ = కు; పెల్లుబ్బి = పొంగి; రణాగతుండయిన - రణ = కయ్యమునకు; ఆగతుండు = వచ్చినవాడు; అయిన = ఐనట్టి; యా - ఆ = ఆ; లంకేశుపైఁదొట్టఁగన్ - లంకేశు = రావణుని {లంకేశుడు - లంకకు ప్రభువు, రావణుడు}; పైన్ = మీదకు; తొట్టగాన్ = ఎగదన్నునట్లుగ.

9-433-వ.| ఇట్లు = ఇలా; దిగ్విజయార్థంబు - దిగ్విజయ = దిగ్విజయము {దిగ్విజయము - అన్ని దిక్కులందలి భూమండలమును జయించుట}; అర్థంబున్ = కోసము; వచ్చిన = వచ్చినట్టి; రావణుండా - రావణుండు = రావణుడు; ఆ = ఆ; రాజుచేకట్టందొట్టిన - రాజు = రాజు; చేన్ = వలన; తొట్టిన = అరికట్టబడిన; యేటినీటికి - యేటి = నది యొక్క; నీటి = నీటిప్రవాహమున; కిన్ = కి; సహింపక = సహించలేక; రోషంబునంబోటరియుంబోలెనమ్మేటి - రోషంబునన్ = కోపముచేత; పోటరియునున్ = పోటుగాని; పోలెన్ = వలె; ఆ = ఆ; మేటి = గొప్పవాడు; మగనితోడి - మగని = మగవాని; తోడి = తోటి; పోరాటకుందొడరినఁబాటింపకఁదన - పోరాట = పోరాటమున; కున్ = కు; తొడరినన్ = దిగగా; పాటింపక = లెక్కజేయక; తన = తన యొక్క; బాహుపాటవంబున - బాహు = భుజ; పాటవంబునన్ = బలముతో.

9-434-క.| వీఁకమెయినతఁడు - వీకమెయిన్ = పరాక్రమముపూర్తిగా; అతడు = అతను; రావణుఁగూఁకటులగలించి - రావణున్ = రావణుని; కూకటులు = జుట్టు; అగలించి = ఒడిసి; పట్టికొని = పట్టుకొని; మోకాళ్ళందాఁకించి - మోకాళ్ళన్ = మోకాళ్ళతో; తాకించి = పొడిచి; కోఁతికైవడినాఁకంబెట్టించెఁగింకరావళిచేతన్ - కోతి = కోతి; కైవడిన్ = వలె; ఆకన్ = చెరలో; పెట్టించెన్ = పెట్టించెను; కింకర = భటుల; ఆవళి = సమూహముల; చేతన్ = చేత;

9-435-వ.| అంతనర్జునుండు - అంతన్ = అంతట; అర్జునుండు = అర్జునుడు; మహిష్మతీపురంబునకేతెంచి - మహిష్మతీ = మహిష్మతి యనెడి; పురంబున్ = నగరమున; కున్ = కి; ఏతెంచి = వచ్చి.

9-436-క.| ఆ = ఆ; **రాజేంద్రుఁడు** - రాజ = రాజులలో; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; **రావణునోరీ** - రావణున్ = రావణుని; ఓరీ = ఒరేయ్; **యిటమీఁదనూరకుండుము** - ఇట = ఇక; మీదన్ = పైన; ఊరకుండుము = ఊరకపడియుండు; జగతిన్ = లోకములో; **వీరుఁడననకుము** - వీరుడను = శూరుడను; అనకుము = అని చెప్పుకొనకు; **కాచితిఁబోరా** - కాచితిన్ = తప్పుకాసాను; పోరా = వెళ్ళిపోరా; **యని** - అని = అని; సిగ్గు = అవమాన; పఱచి = పరచి; పుచ్చెన్ = పంపించెను; మరలన్ = వెనుకకు.

9-437-వ.| **అంత** - అంతన్ = అంతట.

9-438-సీ.| **ధరణీశుఁడొకనాఁడు** - ధరణీశుడు = రాజు; ఒక = ఒకానొక; నాడు = దినమున; **దైవయోగంబున** - దైవయోగమునన్ = దైవఘటనవలన; **వేఁటకై** - వేట = వేటాడుట; కై = కోసము; **కాంతారవీథికేఁగి** - కాంతార = అటవీ; వీథి = మార్గమున; కిన్ = కు; ఏగి = వెళ్ళి; తిరిగి = సంచరించి; **యాఁకట** - ఆకటన్ = ఆకలితో; **శ్రాంతదేహుఁడై** - శ్రాంత = అలసిన; దేహుడు = శరీరము కలవాడు; ఐ = అయ్యి; జమదగ్ని = జమదగ్ని యనెడి; ముని = ఋషి; **యాశ్రమముఁజేరి** - ఆశ్రమమున్ = ఆశ్రమము; చేరి = దగ్గరకు వెళ్ళి; మ్రొక్కి = నమస్కరించి; **నిలువనా** - నిలువన్ = నిలబడగా; ఆ = ఆ; **మునీంద్రుఁడు** - ముని = మునులలో; ఇంద్రుడు = ఉత్తముడు; **రాజునర్థితోఁబూజించి** - రాజున్ = రాజును; అర్థి = ప్రీతి; తోన్ = తోటి; పూజించి = మర్యాదలుచేసి; **యా** - ఆ = ఆ; **రాజునకు** - రాజున్ = రాజున; కున్ = కు; **రాజుననుచరులకుఁదన** - రాజు = రాజు యొక్క ; అనుచరుల్ = అనుచరుల; కున్ = కు; తన = తన యొక్క; **హోమధేనువుఁదడయక** - హోమధేనువున్ = యాగపు ఆవును ; తడయక = వెనుదీయక; రప్పించి = తీసుకొచ్చి; **యిష్టాన్నములుగురియింపనతఁడుగుడిచి** - ఇష్టాన్నములున్ = చక్కటిభోజనములు; కురియింపన్ = సృష్టికా పెట్టగా; అతడు = అతడు; కుడిచి = తిని.

9-438.1-తే.| కూర్చుండి = కూచుని; **మొదవుపైగోర్కిఁజేసి** - మొదవు = ఆవు; పైన్ = మీద; కోర్కిజేసి = కోరికకలిగి; సంపద = ఉన్న సంపదలు; **యదేల** - అదేల = అవన్నీ ఎందుకు; **యీ** - ఈ = ఈ; **యావు** - ఆవు = గోవు; **చాలుఁగాక** - చాలుగాక = చాలునుగాక; **యిట్టి** - ఇట్టి = ఇలాంటి; **గోవులనెన్నఁడునెఱుఁగమనుచుఁబట్టితెండని** - గోవులన్ = ఆవులను; ఎన్నడున్ = ఎప్పుడు; ఎఱుగము = తెలియము; అనుచున్ = అని; పట్టితెండి = పట్టుకొచ్చేయండి; అని = అని; తమ = వారి; **యొద్ది** - ఒద్ది = దగ్గరున్న; **భటులఁబనిచె** - భటులన్ = సేవకులను; పనిచె = పంపించెను.

9-439-వ.| **పంచిన** - పంచినన్ = పంపించగా; వారలు = వారు; **దర్పంబునంజని** - దర్పంబునన్ = గర్వముతో; చని = వెళ్ళి.

9-440-క.| **క్రేపుంబాపకుఁడంచునునాపదలంబడితిమనుచునంబా** - క్రేపున్ = దూడను; పాపకుడు = దూరముచేయకండి; అంచున్ = అంటు; ఆపదలన్ = ఆపదలలో; పడితిమి = పడిపోయాము; అనుచున్ = అనుచు; అంబా = అంబా; **యనుచుంజూపోరు** - అనుచున్ = అంటు; చూపోరు = చూచి ఓర్వలేరు; **నృపులంచును** - నృపులు =

రాజులు; అంచునున్ = అనుచు; వాపోవన్ = ఏడ్చుచుండగ; **మొదవుఁగొనుచు** - మొదవున్ = గోవును; కొనుచున్ = తీసుకుపోతూ; వచ్చిరి = చేరిరి; పురికిన్ = నగరికి.

9-441-వ.| **అంతనర్జునుండు** - అంతన్ = అంతట; అర్జునుండు = కార్తవీర్యార్జునుడు; **మహిష్మతీపురంబునకు** - మహిష్మతీ = మహిష్మతి యను; పురంబున్ = పురమున; కున్ = కు; **వచ్చునెడ** - వచ్చున్ = వచ్చుచుండెడి; ఎడన్ = సమయమున; **రాముండాశ్రమంబునకేతెంచి** - రాముండు = పరశురాముడు; ఆశ్రమంబున్ = ఆశ్రమమున; కున్ = కు; ఏతెంచి = వచ్చి; **తద్వృత్తాంతంబంతయు** - తత్ = ఆ; వృత్తాంతబున్ = జరిగిన విషయము; అంతయున్ = అంతటిని; విని = విని.

9-442-ఆ.| అద్దిరయ్య = ఔరా; **యింటనన్నంబుగుడిచి** - ఇంటన్ = మా ఇంటిలో; అన్నంబు = భోజనము; కుడిచి = తిని; మా = మా యొక్క; **యయ్య** - అయ్య = తండ్రి; **వలదనంగనాక్రమించి** - వలదు = వద్దు; అనగన్ = అన్నప్పటికి; ఆక్రమించి = దౌర్జన్యముచేసి; క్రొవ్వి = కొవ్వెక్కి; రాజు = రాజు; **మొదవుగొనిపోయినాఁడంట** - మొదవున్ = పశువును; కొనిపోయినాడు = పట్టుకుపోయినాడు; అంట = అట; **యేను** - ఏను = నేను; **రాముఁడౌట** - రాముడన్ = రాముడనుశూరుడు; ఔట = అయ్యుండుట; **యెఱుఁగఁడొక్కొ** - ఎఱుగడొక్క = తెలియడేమో.

9-443-వ.| అని = అని; పలికి = పలికి.

9-444-మ.| **ప్రళయాగ్నిచ్ఛట** - ప్రళయాగ్ని = ప్రళయకాలపు అగ్ని; ఛట = జ్వాలలు; **భంగిఁగుంభి** - భంగిన్ = వలె; కుంభిన్ = ఏనుగును {కుంభి - కుంభములుకలది, కరి}; **విదళింపంబాఱు** - విదళింపన్ = సంహరించుటకు; పాఱు = పలిగెట్టుతున్న; **సింహాకృతింబెలుచన్** - సింహ = సింహపు; ఆకృతిన్ = వంటి; పెలుచన్ = ఆటోపముతో; **రాముఁడిలేశువెంటనడచెంబృథ్వీతలంబెల్లనాకులమై** - రాముడు = పరశురాముడు; ఇలేశున్ = రాజు; వెంటనడచెన్ = వెంటపడెను; పృథ్వీతలంబు = భూమండలము; ఎల్లన్ = అంతా; ఆకులము = వ్యాకులపడినది; ఐ = అయ్యి; **క్రుంగఁగుఠారి** - క్రుంగన్ = కుంగిపోవునట్లు; కుఠారి = గండ్రగొడ్డలి కలవాడు; **యై** - ఐ = అయ్యి; కవచి = కవచము కలవాడు; **యై** - ఐ = అయ్యి; కోదండి = విల్లు కలవాడు; **యై** - ఐ = అయ్యి; కాండి = బాణములు కలవాడు; **యై** - ఐ = అయ్యి; చలి = కదలిపోతున్నవాడు; **యై** - ఐ = అయ్యి; సాహసి = సాహసము కలవాడు; **యై** - ఐ = అయ్యి; **మృగాజినమనోజ్ఞశ్రోణి** - మృగ = జింక; అజిన = చర్మముతో; మనోజ్ఞ = చక్కగానున్న; శ్రోణి = నడుము కలవాడు; **యై** - ఐ = అయ్యి; తూణి = అమ్ములపొది కలవాడు; **యై** - ఐ = అయ్యి.

9-445-వ.| చని = వెళ్ళి; **మహిష్మతీపురద్వారంబుఁజేరి** - మహిష్మతీ = మహిష్మతి; పుర = పురము యొక్క; ద్వారంబున్ = ప్రవేశమార్గమును; చేరి = చేరి; నిలుచున్న = నిలబడినట్టి; సమయంబున = సమయమునందు.

9-446-మ.| కనియెన్ = కనుగొనెను; ముందటఁగార్తవీర్యుఁడు - ముందటన్ = ఎదురుగా; కార్తవీర్యుడు = కార్తవీర్యార్జునుడు; సమిత్కాముంబ్రకామున్ - సమిత్ = యుద్ధమును; కామున్ = కోరుచున్నవాడు; ప్రకామున్ = చెలరేగుతున్నవాని; శరాసన = విల్లు; తూణీరకుఠారభీమునతి - తూణీర = అంబులపొది; కుఠార = గొడ్డలితో; భీమున్ = భీకరమైనవాని; అతి = మిక్కలి; రోషప్రోచ్చలద్భ్రూయుగానన - రోష = రోషముతో; ప్ర = మిక్కిలి; ఉచ్చలత్ = చలించుచున్న; భ్రూయుగ = భృకుటి; ఆనన = మోము; నేత్రాంచలసీమునైణపట - నేత్రాంచల = కడగంటిచూపులు; సీమున్ = కలవానిని; ఏణ = జింక {ఏణ - పెద్ద కన్నులు కల నల్ల ఇఱ్ఱి , జింక}; పట = చర్మముతో; నానామాలికోద్దాము - నానా = రకరకముల; మాలిక = మాలలుతో; ఉద్దామున్ = పరాక్రమవంతుని; నూతన = నవ; సంరంభ = ఉత్సాహముకల; నరేంద్రదారశుభసూత్రక్షామునిన్ - నరేంద్ర = రాజుల; దార = భార్యల యొక్క; శుభసూత్ర = మంగళసూత్రములు; క్షామున్ = తొలగించెడివానిని; రామునిన్ = పరశురాముని.

9-447-వ.| కని = చూసి; కోపించి = కోపగించుకొని.

9-448-ఉ.| బాలుఁడు - బాలుడు = పిల్లాడు; వెఱ్ఱిబ్రాహ్మణుఁడు - వెఱ్ఱి = తెలివితక్కువ; బ్రాహ్మణుడు = విప్రుడు; బ్రాహ్మణుకైవడినుంట - బ్రాహ్మణున్ = బ్రాహ్మణుని; కైవడిన్ = వలె; ఉంటన్ = ఉండుట; మాని = మానివేసి; భూపాలురతోడ - భూపాలుర = రాజుల; తోడన్ = తోటి; భూరిబలభవ్యులతోడ - భూరి = అత్యధికమైన; బల = బలముతో; భవ్యుల = గొప్పవారి; తోడన్ = తోటి; భయంబుదక్కి - భయంబున్ = భీతి; తక్కి = లేకుండగ; కయ్యాలకు - కయ్యాలు = యుద్ధమున; కున్ = కు; వచ్చినాఁడు - వచ్చినాడు = వచ్చాడు; మన = మన; యందిఁకఁబాపము - అందు = వద్ద; ఇంక = ఇక; పాపము = తప్పు; లేదు = లేదు; లెండులెండేలసహింప - లెండులెండు = లేవండి; ఏలసహింప = సహింపనక్కరలేదు; భూసురునినేయుఁడు - భూసురుని = బ్రహ్మణుని; ఏయుడు = కొట్టండి; వ్రేయుఁడుగూల్పుఁడిమ్మహిన్ - వ్రేయండి = నరకండి; గూల్పుడు = కూలగొట్టండి; ఈ = ఈ; మహిని = నేలమీద.

9-449-వ.| అని = అని; కదలించి = బయలుదేరదీసి; దండనాయకులఁబురికొల్పిన - దండనాయకులన్ = సేనానాయకులను; పురికొల్పినన్ = పురికొల్పగా; వారు = వారు; రథ = రథములు; గజ = ఏనుగులు; తురగ = గుర్రములు; పదాతి = కాల్బలముల; సమూహంబులతో - సమూహంబులు = సమూహముల; తోన్ = తోటి; లెక్కకుంబదియేడక్షౌహిణులతోనెదురునడచి - లెక్కకు = లెక్కిచినచో; పదియేడు = పదిహేడు (17); అక్షౌహిణుల్ = అక్షౌహిణుల {అక్షౌహిణి - 21,870 రథములు 21,870 ఏనుగులు 65,610 గుఱ్ఱములు 1,09,350 కాల్బలము కల సేనా సమూహము}; తోన్ = తోటి; ఎదురునడచి = ఎదుర్కొని; శర = బాణములు; చక్ర = చక్రములు; గదాఖడ్గ - గదా = గదలు; ఖడ్గ = కత్తులు; భిండిపాల = విడిచివాటుగుదియ; శూల = శూలములు; ప్రముఖ = మున్నగు; సాధనంబులనొప్పించిననవ్విప్రవరుండుగన్నులకొలకుల - సాధనంబులన్ = ఆయుధములతో; నొప్పించిన్ = కొట్టగా; ఆ = ఆ; విప్ర = బ్రాహ్మణ; వరుండు = ఉత్తముడు; కన్నులకొలంకుల = కడగంటిచూపులలో; నిప్పులుగుప్పలుకొన - నిప్పులు = నిప్పులు; కప్పలుగొన = రాలుస్తూ; రెట్టించిన - రెట్టించిన్ = ద్విగుణీకృతమైన; కట్టల్క - కట్ట = కటువైన; అల్క =

కోపముతో; మిట్టిపడి = విజృంభించి; **యజ్ఞోపవీతంబు -** యజ్ఞోపవీతమున్ = జంధ్యమును; చక్కనిడికొని = చక్కబరచుకొని; కరాళించి = బొబ్బలుపెట్టి; **బిట్టుదట్టించి -** బిట్టు = బాగా; దట్టించి = అదల్చి; **కఠోరంబగు -** కఠోరంబు = కఠోరమైనది; అగు = ఐన; **కుఠారంబు -** కుఠారంబున్ = గండ్రగొడ్డలిని; సారించి = సాచిపెట్టి; **మూఁకలపైకుఱికి -** మూకల = గుంపుల; పై = మీది; కిన్ = కి; ఉఱికి = ఉరికి; **తొలకరిమొగంబునంగ్రొచ్చెలిక -** తొలకరి = తొలకరిజల్లులు; మొగంబునన్ = మొదలుకాగానే; గ్రొచ్చలికన్ = గునపముతో పెళ్ళగించుట; **పట్టునంజెట్టులుగొట్టు -** పట్టునన్ = మొదలెట్టి; చెట్టులు = మొక్కలు,తుప్పలు; కొట్టు = కొట్టివేసెడి; కృషీవలుని = రైతు; **తెఱంగునఁబదంబులుద్రెంచుచుఁననటికంబంబులఁదెగనడచునారామకారుని -** తెఱంగునన్ = వలె; పదంబులున్ = కాళ్ళు; త్రెంచుచున్ = తెగ్గొడుతూ; అనటి = అరటి; కంబంబులన్ = స్తంభములను; తెగనడచు = నరికివేసెడి; ఆరామకారుని = తోటమాలి; **పగిది -** పగిదిన్ = వలె; **మధ్యంబులఁద్రుంచుచుఁదాళఫలంబులు -** మధ్యంబులన్ = నడుములు; త్రుంచుచున్ = విరగ్గొడుతు; తాళఫలంబులు = తాటికాయలు; రాల్చు = రాల్చివేసెడి; **వృక్షారోహకునికైవడి -** వృక్షారోహకుని = చెట్లెక్కువాని; కైవడిన్ = వలె; **శిరంబులుద్రుంచుచు -** శిరంబులున్ = తలలు; త్రుంచుచున్ = ఖండిచుచు; **మృగంబుల -** మృగంబులన్ = జంతువులను; **వండందుండించు -** వండన్ = వండుటకు; తుండించు = తరిగెడి; సూపకారుని = వంటవాని; **భంగినవయవంబులంజెక్కుచునంతటందనివిజనక -** భంగిన్ = వలె; అవయవంబులన్ = అవయవములను; చెక్కుచున్ = తునుమాడుచు; అంతటన్ = దానితో; తనివిజనక = తృప్తి చెందక; **విలయకాలకీలి -** విలయ = ప్రళయ; కాల = సమయపు; కీలి = అగ్ని; కేలిని = వలె; **మంటలుమియుచు -** మంటలు = మంటలను; ఉమియుచున్ = కక్కుచు; **విల్లంది -** విల్లు = కోదండము; అంది = అందిపుచ్చుకొని; **యెల్లడంబిడుగులసోనలుగురియుబలుమొగిళ్ళు -** ఎల్లెడలన్ = అన్నిచోట్లా; బిడుగుల = బిడుగుల; సోనలు = జల్లులు; కురియు = వర్షించెడి; పలుమొగిళ్ళు = కారుమేఘముల; **వడువుననప్రమాణంబులగు -** వడువునన్ = వలె; అప్రాణంబులు = లెక్కలేనన్నివి; అగు = అయిన; **బాణంబులబఱపి -** బాణంబులన్ = బాణములను; పఱపి = వేసి; **సుభటసైన్యంబుల -** సుభట = కాల్బలముల; సైన్యంబులన్ = సైనికులను; **దైన్యంబునొందించుచునడ్డంబులేని -** దైన్యంబు = దురవస్థల; ఒందించుచు = పాలుజేస్తూ; అడ్డంబు = ఎదురు; లేని = లేనట్టి; **యార్భాటంబులుగల -** ఆర్భాటంబులు = ఆటోపములు; కల = కలిగిన; బాణ = బాణముల; **వర్షఘృతంబులతో -** వర్ష = వర్షము అనెడి; ఘృతంబుల్ = నేతుల; తోన్ = తోటి; **రాహుతులంగోపానలంబునకాహుతులుచేయుచు -** రాహుతులన్ = గుర్రపురౌతులను; కోప = కోపము అనెడి; అనలంబున్ = అగ్ని; కిన్ = కి; ఆహుతులు = కాల్చివేయుట; చేయుచున్ = చేస్తూ; **తురంగంబులనిరంగంబులఁగావించుచు -** తురంగంబులన్ = గుర్రములను; నిరంగంబులన్ = అంగములుతెగినవిగ; కావించుచు = చేస్తూ; **రథంబుల -** రథంబులన్ = రథములను; **విశ్లథంబులఁగానొనర్చుచు -** విశ్లదంబులన్ = బాగాశిథిలమైనవిగ; ఒనర్చుచున్ = చేస్తూ; **ద్విరదంబులనరదంబులపైఁబఱవంద్రోలుచునివ్విధంబున -** ద్విరదంబులన్ = ఏనుగులను; అరదంబుల = రథముల; పైన్ = మీదికి; పఱవన్ = పరుగెట్టునట్లు; త్రోలుచున్ = తోలుతూ; ఈ = ఈ; విధంబునన్ = విధముగ; **సేనలనంపవానలముంచి -** సేనలన్ = సేనలను; అంప = బాణ; వానలన్ = వానలతో; ముంచి = ముంచేసి; రూపుమాపిన = నశింపజేయగా.

9-450-క.| మత్తిల్లి = మత్తెక్కి; **భూతజాలము** - భూత = పిశాచ; జాలమున్ = గణములు; **చిత్తంబులఁజొక్కి** - చిత్తంబులన్ = మనసులలో; చొక్కి = సోలి; **పేద్కఁజిందులుబాఱన్** - పేద్కన్ = సంతోషములతో; చిందుల = చిందులు; పాఱన్ = తొక్కగ; జొత్తిల్లి = ఎర్రబారిపోయి; **సమిత్తలమున** - సమిత్ = యుద్ధ; తలమునన్ = రంగమునందు; **నెత్తురు** - నెత్తురున్ = రక్తము; మేదంబు = మెదళ్ళు; పలల = మాంసముల; **నికరంబయ్యెన్** - నికరంబున్ = నిండినది; అయ్యెన్ = అయినది.

9-451-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

9-452-క.| **మేలీ** - మేలు = బాగుబాగు; ఈ = ఈ; **బ్రాహ్మణుఁడొక్కఁడు** - బ్రాహ్మణుడు = విప్రుడు; ఒక్కడున్ = ఒక్కడే; **నేలంబడఁగూల్చె** - నేలబడగూల్చెన్ = నేలకూల్చినాడు; **సైన్యనిచయమునెల్లన్** - సైన్య = సేనానాయకులను; నిచయమున్ = సమూహముల; ఎల్లన్ = అన్నిటిని; **బాలార్పనేల** - పాలార్పన్ = ఉపేక్షచేయుట; ఏల = ఎందుకు; **యీతనిఁదూలించెదఁగాక** - ఈతనిన్ = ఇతనిని; తూలించెదగాక = సంహరించెదను; నాదు = నా యొక్క; దోర్బలము = భుజబలము యొక్క; వడిన్ = శక్తితోటి.

9-453-వ.| అని = అని; పలికి = అనుకొని.

9-454-మ.| ఒక = ఒక; **యేనూఱుకరంబులన్** - ఏనూఱు = ఐదువందల ( 500); కరంబులన్ = చేతులతో; **ధనువులత్యుల్లాసి** - ధనువులు = విల్లులను; అతి = మిక్కిలి; ఉల్లాసి = ఉత్సాహముకలవాడు; **యై** - ఐ = అయ్యి; తాల్చి = ధరించి; వేఱొక = మరొక; **యేనూట** - ఏనూటన్ = ఐదువందలతో(500); **గుణధ్వనుల్** - గుణ = అల్లెతాళ్ల; ధ్వనుల్ = శబ్దములు; **నిగుడ** - నిగుడన్ = వెలువడునట్లుగా; **శాతోగ్రాస్త్రముల్** - శాత = వాడియైన; అస్త్రముల్ = బాణములు; **గూర్చి** - కూర్చి = సంధించి; విప్ర = బ్రాహ్మణ; **కుఠారంబును** - కుఠారంబున్ = గొడ్డలిని; **నిన్నుఁగూల్తుననుచున్** - నిన్నున్ = నిన్ను; కూల్చున్ = నేలకూల్చెదను; అనుచున్ = అంటూ; భర్జించి = బెదిరించి; పుంఖానుపుంఖ = ఎడతెరపిలేనిబాణాల {పుంఖాను పుంఖము - పుంఖము (బాణమువెనుక పంజె) తరువాత పుంఖముగ , ఎడతెరపిలేని బాణప్రయోగము }; **కఠోరంబుగనేసి** - కఠోరంబుగన్ = గట్టిగ; ఏసి = ప్రయోగించి; **యార్చె** - ఆర్చెన్ = గర్జించెను; రయరేఖాధామునిన్ = వడికిమారుపేరైనవాని; రామునిన్ = పరశురాముడిని.

9-455-క.| **వడిఁదూపులెగయగుడుసులుపడి** - వడిన్ = వేగముగా; తూపులు = బాణములు; ఎగయన్ = ఏగురుగ; గుడుసులుపడి = చుట్టుముట్టబడి; **కార్ముకపంచశతము** - కార్ముక = విల్లులు; పంచశతమున్ = ఐదువందలు (500); **పరగ** - పరగన్ = వేయగా; **విభుఁడు** - విభుడు = గొప్పవాడు; **నొంపడరెఁబరివేషమండలి** - నొంపు = చక్కదనము; అడరన్ = అతిశయించగ; పరివేషమండలి = గుడికట్టి; **నడుమఁగరద్యుతుల** - నడుమన్ = మధ్యనున్న; కర = కిరణముల; ద్యుతులన్ = కాంతులతో; వెలయు = ప్రకాశించెడి; నళినాప్తు = సూర్యుని {నళినాప్తుడు - పద్మములకు బంధువు, సూర్యుడు}; క్రియన్ = వలె.

9-456-వ.| **ఇట్లర్జునుండు** - ఇట్లు = ఈ విధముగ ; అర్జునుండు = కార్తవీర్యార్జునుడు; **బాహువిలాసంబు** - బాహు = చెయ్యిల; విలాసంబున్ = నేర్పును; **చూపిన** - చూపినన్ = చూపించగ.

9-457-మ.| **ధరణీదేవుఁడు** - ధరణీధవుడు = విప్రుడు; **రాముఁడాఢ్యుఁడు** - రాముడు = పరశురాముడు; ఆఢ్యుడు = శ్రేష్ఠుడు; **జగద్ధానుష్కరత్నంబు** - జగత్ = లోకములోని; ధానుష్క = విలురాళ్ళలో; రత్నంబు = మేటి; దుష్కర = భీకరమైన; **చాపంబొకటెక్కుపట్టి** - చాపంబున్ = విల్లు; ఒకటిన్ = ఒకదానిని; ఎక్కుపెట్టి = ఎక్కుపెట్టి; శరముల్ = బాణములు; సంధించి = సంధించి; **పెల్లేసి** - పెల్లు = గట్టిగా; ఏసి = ప్రయోగించి; భూవరు = రాజు యొక్క; **కోదండములొక్కచూడ్కిఁదునిమెన్** - కోదండములు = విల్లులను; ఒక్కచూడ్కిన్ = ఒక్కసారిగా; తునిమెన్ = తుత్తునియలుచేసెను; **వాఁడంతటంబోక** - వాడు = అతడు; అంతటన్ = దానితో; పోక = పారిపోక; **వే** - వేన్ = వేగముగా; తరువుల్ = చెట్లను; **ఉవ్వఁగుఠారధార** - ఉవ్వన్ = విసరగా; కుఠార = గొడ్డలి; ధారన్ = అంచుతో; **నఱకెందద్బాహుసందోహమున్** - నఱకెన్ = నరికివేసెను; తత్ = అతని; బాహు = చేతుల; సందోహమున్ = సమస్తమును.

9-458-క.| **కరములుదునిసిననతనికి** - కరములున్ = చేతులు; తునిసినన్ = తెగిపోయిన; అతని = అతని; కిన్ = కి; **శిరమొక్కటి** - శిరము = తల; ఒక్కటి = ఒకటే; **చిక్క** - చిక్కన్ = మిగలగా; **శైలశిఖరము** - శైల = కొండ; శిఖరము = శిఖరము; **భంగింబరశువుననదియుఁద్రుంచెనుబరసూదనుఁడైన** - భంగిన్ = వలె; పరశువన్ = గొడ్డలితో; అదియున్ = దానినికూడ; త్రుంచెను = నరికివేసెను; పర = శత్రువలను; సూదనుడు = నాశనముచేయువాడు; ఐన = అయినట్టి; **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడు; **భార్గవుఁడు** - భార్గవుడు = పరశురాముడు {భార్గవుడు - భృగుమహర్షి కుమారుడు , పరశురాముడు}; వడిన్ = శీఘ్రమే.

9-459-ఆ.| తండ్రి = తండ్రి; **పడిననతని** - పడినన్ = మరణించగా; అతని = అతని యొక్క; తనయులు = పుత్రులు; **పదివేలుదలఁగిపోయిరతనిఁదాకలేక** - పదివేలు = పదివేలమంది (10,000); తలగిపోయిరి = తొలగిపోయిరి; అతని = అతని యొక్క; తాకలేక = ఎదిరించలేక; **పరభయంకరుండు** - పర = శత్రువలకు; భయంకరుండు = భయముకలిగించువాడు; **భార్గవుండంతనా** - భార్గవుండు = పరశురాముడు; అంతన్ = అప్పుడు; ఆ = ఆ; **గోవుఁగ్రేపుతోడఁగొనుచుఁజనియె** - గోవున్ = ఆవును; క్రేపు = దూడ; తోడన్ = తోటాటు; కొనుచున్ = తీసుకొని; చనియెన్ = పోయెను.

9-460-వ.| ఇట్లు = ఈ విధముగ; **హోమధేనువు** - హోమధేనువున్ = యజ్ఞగోవును; **మరలందెచ్చి** - మరలన్ = వెనుకకు; తెచ్చి = తీసుకువచ్చి; **యిచ్చి** - ఇచ్చి = ఇచ్చి; తన = తన యొక్క; **పరాక్రమంబుదండ్రిదోబుట్టువులకుందెలియంజెప్పిన** - పరాక్రమంబున్ = పరాక్రమమును; తండ్రి = తండ్రికి; తోబుట్టువుల్ = సోదరుల; కున్ = కు; తెలియచెప్పినన్ = వివరించగా; జమదగ్ని = జమదగ్ని; **రామునకిట్లనియె** - రామున్ = పరశురాముని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-461-క.| **కలవేల్పులెల్లఁదమతమ** - కలవేల్పులు = అందరుదేవతలు; తమతమ = వారివారి; **చెలువంబులుదెచ్చి** - చెలువంబులున్ = అంశములను; తెచ్చి = తీసుకొచ్చి; **రాజుఁజేయుదురకటబలువేల్పు** - రాజున్ = రాజును; చేయుదురు = పుట్టించెదరు; అకట = అయ్యో; పలు = అనేక; వేల్పు = దేవతలస్వరూపి; రాజు = రాజు; **వానింజలముననిట్లేల** - వానిన్ = అట్టివానిని; చలమునన్ = పంతముపట్టి; ఇట్లు = ఇలా; ఏల = ఎందుకు; పోయి = వెళ్ళి; చంపితి = చంపివేసితివి; పుత్రా = కుమారా.

9-462-క.| తాలిమి = ఓర్పు; **మనకును** - మన = మన; కును = కు; ధర్మము = విధించిన ధర్మము; తాలిమి = ఓర్పు; **మూలంబు** - మూలంబునన్ = వలన; **మనకు** - మన = మన; కున్ = కు; **ధన్యత్వమునందాలిమిగలదని** - ధన్యత్వమున్ = పుణ్యవంతముతో; తాలిమి = ఓర్పు; కలదు = ఉన్నది; అని = అని; **యీశుండేలించును** - ఈశుండున్ = భగవంతుడు; ఏలించున్ = చెందనిచ్చును; **బ్రహ్మపదమునెల్లన్** - బ్రహ్మపదమున్ = బ్రహ్మపదవిని; ఎల్లను = అంతటిని; మనలన్ = మనలను.

9-463-క.| **క్షమగలిగిన** - క్షమ = ఓరిమి; కలిగిన = ఉన్నచో; **సిరిగలుగును** - సిరి = సంపదలు; కలుగును = కలుగుతాయి; **క్షమగలిగిన** - క్షమ = తాలిమి; కలిగిన = ఉన్నచో; **వాణిగలుగు** - వాణి = విద్య; కలుగున్ = అబ్బును; **సౌరప్రభయున్** - సౌర = సూర్యుడంతటి; ప్రభయున్ = ప్రకాశము; **క్షమగలుగఁదోన** - క్షమ = తాలిమి; కలుగన్ = ఉన్నచో; తోనన్ = దానితోపాడు; కలుగును = కలుగును; **క్షమగలిగిన** - క్షమ = తాలిమి; కలిగిన = ఉన్నచో; మెచ్చు = సంతోషించును; శౌరి = విష్ణువు {శౌరి - శూరుని యొక్క మనుమడు , విష్ణువు}; **సదయుఁడుదండ్రీ** - సదయుండు = దయామయుడు; తండ్రి = నాయనా.

9-464-క.| **పట్టపురాజునుజంపుటగట్టలుకన్** - పట్టపు = అభిషిక్తుడైన; రాజును = రాజును; చంపుట = సంహారించుట; కట్ట = అతి; అలుకన్ = కోపముతో; **విప్రుఁజంపుకంటెనుబాపంబట్టిట్టనకుము** - విప్రున్ = బ్రాహ్మణుని; చంపు = సంహారించుట; కంటెను = కంటెకూడ; పాపంబు = పాపము; అట్టిట్టనకుము = మారుచెప్పకుము; **నీవీ** - నీవున్ = నీవు; ఈ = ఈ; **చెట్టజెడందీర్థసేవ** - చెట్టన్ = పాపము; చెడన్ = పోవునట్లుగ; తీర్థ = పుణ్యతీర్థములను; సేవన్ = సేవించుట; **చేయుముదనయా** - చేయుము = చేయుము; తనయా = కుమారా.

9-465-క.| అని = అని; **తన్నుఁదండ్రి** - తన్నున్ = తనను; తండ్రి = తండ్రి; **పనిచినఁబనిపూని** - పనిచినన్ = ఆనతిచ్చిన; పనిపూని = భాద్యతవహించి; **ప్రసాదమనుచు** - ప్రసాదము = అనుగ్రము; అనుచున్ = అనుచు; **భార్గవుఁడు** - భార్గవుడు = పరశురాముడు; **రయంబుననొక** - రయంబునన్ = వేగముగ; ఒక = ఒక (1); **యేఁడు** - ఏడు = సంవత్సరముపాటు; ప్రయాణము = ప్రయాణములు; చని = వెళ్ళి; **తీర్థములెల్లనాడి** - తీర్థములున్ = పుణ్యతీర్థములు; ఎల్లన్ = అన్నిటను; ఆడి = సేవించి; చనుదెంచె = వచ్చెను; నృపా = రాజా.

9-466-ఉ.| ఆ = ఆ; యెడనొక్కనాఁడు - ఎడన్ = సమయమునందు; ఒక్క = ఒకానొక; నాడున్ = దినమున; సలిలార్థము - సలిల = మంచినీటి; అర్థమున్ = కోసము; రేణుక = రేణుక; గంగలోనికింబోయి - గంగ = గంగానది; లోని = లోపలి; కిన్ = కి; పోయి = వెళ్ళి; ప్రవాహమధ్యమునఁబొల్పుగనచ్చరలేమపిండుతోఁదోయవిహారముల్ - ప్రవాహము = నది; మధ్యమునన్ = నడుమ; పొల్పుగన్ = చక్కగ; అచ్చర = అప్సరస; లేమల = స్త్రీల; తోన్ = తోటి; తోయ = జల; విహారముల్ = క్రీడలు; సలుపు = చేయుచున్న; దుర్లభుఁజిత్రరథున్ - దుర్లభున్ = అందరానివాడు; చిత్రరథున్ = చిత్రరథుని; సరోజమాలాయుతుఁజూచుచుండెఁబతి - సరోజ = పద్మముల; మాలా = మాల; ఆయుతున్ = కలవానిని; చూచుచుండె = చూస్తూ ఉండిపోయెను; పతి = భర్త; యాజ్ఞదలంపక - ఆజ్ఞన్ = ఆనతిని; తలంపక = మరచిపోయి; కొంతప్రేమతోన్ - కొంత = కొంచము; ప్రేమ = ప్రేమ; తోన్ = తోటి.

9-467-వ.| ఇట్లు = ఈ విధముగ; గంధర్వవల్లభునింజూచు - గంధర్వ = గంధర్వుల; వల్లభున్ = రాజును; చూచు = చూసెడి; కారణంబునఁదడసి - కారణంబునన్ = కారణముచేత; తడసి = ఆలస్యముఅయ్యి.

9-468-ఉ.| అక్కట = అయ్యో; వచ్చి = ఇక్కడకువచ్చి; పెద్దతడవయ్యెను - పెద్ద = చాలా; తడవు = సమయము; అయ్యెను = గడచిపోయినది; హోమమువేళదప్పె - హోమము = హోమము చేసెడి ; వేళ = సమయము; తప్పెన్ = దాటిపోయినది; నేనిక్కడనేల - నేన్ = నేను; ఇక్కడ = ఇక్కడ; ఏలన్ = ఎందుకు; యుంటి - ఉంటిన్ = ఉండిపోతిని; ముని = ఋషి; యేమనునో - ఏమి = ఏమి; అనునో = దెబ్బలాడునో; యని - అని = అని; భీతచిత్త - భీత = భయముచెందిన; చిత్త = మనసు కలామె; యైగ్రక్కునఁదోయకుంభము - ఐ = అయ్యి; క్రక్కునన్ = గబుక్కున; తోయ = నీటి; కుంభమున్ = కుండను; శిరస్థలమందిడి - శిరస్థలము = తలపై; ఇడి = ఉంచి; తెచ్చియిచ్చి - తెచ్చి = తీసుకొచ్చి; ఇచ్చి = ఇచ్చి; వే = వేగముగ; మ్రొక్కి = నమస్కరించి; కరంబుమోడ్చి - కరంబున్ = చేతులు; మోడ్చి = జోడించి; పతి = భర్త; ముందట - ముందటన్ = ఎదురుగ; నల్లన = మెల్లిగ; నిల్చెనల్కుచున్ - నిల్చెన్ = నిలబడెను; అల్కుచున్ = బెదురుతూ.

9-469-వ.| అప్పుడు = అప్పుడు.

9-470-క.| చిత్తమున - చిత్తమునన్ = మనసునందు; భార్యదడసిన - భార్య = పెండ్లాము; తడసిన్ = జాగుచేసిన; వృత్తాంతంబెఱిఁగి - వృత్తాంతంబున్ = సంగతిని; ఎఱిగి = తెలిసికొని; తపసి = ముని; వేకని - వేన్ = వేద్రముతో తీక్షణముగ; కని = చూసి; సుతులన్ = పుత్రులను; మత్తందీనింజావఁగ - మత్తన్ = మదించిన; దీనిన్ = ఈమెను; చావగన్ = చచ్చేటట్టు; మొత్తుండన - మొత్తుండు = కొట్టండి; అనన్ = అనగా; మొత్తరైరి - మొత్తరు = చంపకుండువారి; ఐరి = అయ్యిరి; మునుకుచు - మునుకుచున్ = బాధపడిపోతూ; వారల్ = వారు.

9-471-క.| కొడుకులు - కొడుకులున్ = కుమారులు; పెండ్లాముఁజంపమిఁగొడుకులఁబెండ్లాముఁజంప - పెండ్లామున్ = భార్యను; చంపమిన్ = చంపకపోవుటచేత; కొడుకులన్ = పుత్రులను; పెండ్లామున్ = భార్యను; చంపన్ = సంహరించమని; గురుడానతి - గురుడు = తండ్రి {గురువు - 1ఉపాధ్యాయుడు 2బృహస్పతి 3కులముపెద్ద 4తండ్రి 5తండ్రితోడబుట్టినవాడు 6తాత

7అన్న 8పిల్లనిచ్చిన మామ 9మేనమామ 10 రాజు 11కాపాడువాడు}; ఆనతి = ఆజ్ఞ; యీనడుగులకునెఱిఁగి - ఈన్ = ఇవ్వగా; అడుగుల్ = కాళ్ళు; కున్ = కు; ఎఱిగి = మొక్కి; రాముండడుగిడకుండఁగఁద్రుంచెనన్నలఁదల్లిన్ - రాముండు = పరశురాముడు; అడుగిడకుండగన్ = వెనుదీయక; త్రుంచెన్ = చంపెను; అన్నలన్ = అన్నలను; తల్లిన్ = తల్లిని;

9-472-శా.| తల్లిన్ = తల్లిని; భ్రాతలనెల్లఁజంపుమనుచోఁదాఁజంపిరాకున్నఁబెం - భ్రాతలన్ = సోదరులను; ఎల్లన్ = అందరను; చంపుము = సంహరించుము; అనుచో = అన్నప్పుడు; పెల్లంబోవ - పెల్లన్ = అతిశయించి; పోవన్ = పోయినచో; శపించుఁదండ్రి - శపించున్ = శాపముపెట్టును; తండ్రి = తండ్రి; తన = అతను; పంపేఁజేయుడున్ - పంపే = చెప్పినట్లే; చేయుడున్ = చేయుటవలన; మెచ్చిదా - మెచ్చి = మెచ్చుకొని; తాన్ = అతనే; తల్లిన్ = తల్లని; భ్రాతలనిచ్చు - భ్రాతలన్ = సోదరులను; ఇచ్చున్ = తిరిగి ఇచ్చును; నిక్కము = ఇది తథ్యము; తపోధన్యాత్మకుండంచు - తపస్ = తపస్సుచేత; ధన్యాత్మకుండు = పుణ్యాత్ముడు; అంచున్ = అనుకొని; వే - వేన్ = వెంటనే; తల్లిన్ = తల్లిని; భ్రాతలఁజంపె - భ్రాతలన్ = సోదరులను; చంపెన్ = సంహరించెను; భార్గవుఁడు - భార్గవుడు = పరశురాముడు; లేదా = అలాకాకపోతే; చంపఁజేయాడునే - చంపన్ = సంహరించుటకు; చేయాడునే = చెయ్యి వస్తుందా.

9-473-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

9-474-క.| అడ్డముజెప్పక - అడ్డము = అడ్డము; చెప్పక = చెప్పకుండగ; కడపటి = ఆఖరి; బిడ్డఁడు - బిడ్డడున్ = పిల్లవాడు; రాముండు = పరశురాముడు; సుతులఁబెండ్లమునచటన్ - సుతులన్ = కుమారులను; పెండ్లామున్ = భార్యను; అచటన్ = అప్పుడు; గొడ్డంటందెగనడచిన - గొడ్డంటన్ = గొడ్డలితో; తెగనడచినన్ = తెగనరకగా; జడ్డనఁదలయూఁచి - జడ్డన్ = గబుక్కున; తల = శిరస్సు; ఊచి = ఊపి; మెచ్చె - మెచ్చెన్ = మెచ్చుకొనెను; జమదగ్ని = జమదగ్ని; మదిన్ = మనసునందు.

9-475-క.| మెచ్చిన = మెచ్చుకొన్న; తండ్రినిగనుఁగొని - తండ్రిని = తండ్రిని; కనుగొని = చూసి; చెచ్చెరనీపడినవారి - చెచ్చెరన్ = వెంటనే; ఈ = ఈ; పడిన = చనిపోయిన; వారి = వారి యొక్క; జీవంబులు - జీవంబులున్ = ప్రాణములు; నీవిచ్చితిననుమని - నీవున్ = నీవు; ఇచ్చితిని = ఇచ్చాను; అనుము = అనవలసినది; అని = అని; మ్రొక్కిననిచ్చెన్ - మ్రొక్కి నన్ = ప్రార్థించగా; ఇచ్చెన్ = తిరిగి ఇచ్చివేసెను; వారలును - వారలునున్ = వారును; లేచిరెప్పటి - లేచిరి = లేచినిలబడిరి; ఎప్పటి = ఎప్పటి; భంగిన్ = లాగనే.

9-476-ఆ.| పడినవారి - పడిన = చచ్చిన; వారిన్ = వారిని; మరల - మరలన్ = తిరిగి; బ్రతికింపనోపును - బ్రతికింపన్ = బతికించుటకు; ఓపును = సమర్థుడు; జనకుఁడనుచుఁజంపె - జనకుడు = తండ్రి; అనుచున్ = అని; చంపెన్ = సంహరించెను; జామదగ్న్యుఁడతఁడు - జామదగ్న్యుడు = పరశురాముడు {జామదగ్న్యుడు - జమదగ్ని పుత్రుడు , పరశురాముడు}; అతడున్ = అతను; చంపెననుచునన్నలఁదల్లిని - చంపెన్ = సంహరిచెను; అనుచున్ = అనుకొని;

అన్నలన్ = సోదరులను; తల్లిన్ = తల్లిని; జనకునాజ్ఞ - జనకున్ = తండ్రి; ఆజ్ఞ = ఆజ్ఞాపించుట; యైనఁజంపఁదగదు - ఐనన్ = జరిగినను; చంపన్ = చంపుట; తగదు = చేయరాదు.

9-477-సీ.| పరశురామునికోడి - పరశురామున్ = పరశురాముని; కిన్ = కి; ఓడి = ఓడిపోయి; పరుగులుపెట్టిన = పారిపోయిన; యర్జునుపుత్రకులాత్మ - అర్జును = కార్తవీర్యార్జునుని; పుత్రకులు = కుమారులు; ఆత్మ = మనసుల; యందుఁదండ్రి - అందున్ = లో; తండ్రి = తండ్రి; మ్రగ్గుటకు - మ్రగ్గుట = మరణమున; కున్ = కు; సంతప్తులై - సంతప్తులు = బాధపడినవారు; ఐ = అయ్యి; పొగలుచునింతటనంతటనెడరు - పొగలుచున్ = దుఃఖించుచు; ఇంతటనంతటన్ = అక్కడనిక్కడ; ఎడరు = అదనుకోసము; వేచి = ఎదురుచూసి; తిరిగి = వర్తిల్లుచు; యాడుచునొక్క - ఆడుచున్ = కనిపెట్టుకొనియుండి; ఒక్క = ఒకానొక; దివసమందారాముఁడడవికన్నలతోడనరుగఁబిదపబగఁదీర్పఁదఱి - దివసము = దినము; అందున్ = అందు; ఆ = ఆ; రాముడు = పరశురాముడు; అడవి = అడవి; కిన్ = కి; అన్నల = సోదరుల; తోడన్ = తోటి; అరుగన్ = వెళ్ళిన; పిదపన్ = తరువాత; పగతీర్పన్ = పగతీర్చుకొనుటకు; తఱి = తగిన సంయమము; యని - అని = అని; పఱతెంచి = వచ్చి; హోమాలయంబున - హోమాలయంబునన్ = యాగశాలలో; సర్వేశునాత్మ - సర్వేశున్ = భగవంతుని; ఆత్మన్ = మనసులో; నిలిపి = ధారణచేసి.

9-477.1-తే.| నిరుపమధ్యానసుఖవృత్తి - నిరుపమ = సాటిలేని; ధ్యాన = ధ్యానమునందలి; సుఖ = ఆనందపు; వృత్తిని = స్థితిలో; నిలిచి = స్థిరముగ; యున్న - ఉన్న = ఉన్నట్టి; పుణ్యు - పుణ్యున్ = పుణ్యుని; జమదగ్నినందఱుబొదివిపట్టి - జమదగ్నిన్ = జమదగ్నిని; అందఱున్ = అందరుకలిసి; పొదివిపట్టి = పొదవిపట్టుకొని; కుదులకుండంగఁదలఁద్రెంచికొనుచుఁజనిరి - కుదులకుండంగ = చలించక, లెక్కచేయక; తలన్ = శిరస్సును; త్రెంచికొనుచు = తెగగొట్టి; చనిరి = వెళ్ళిపోయిరి; యడ్డమేతెంచి - అడ్డము = ఆపుటకు; ఏతెంచి = వచ్చి; రేణుక = రేణుక; యడచికొనఁగ - అడచికొనగన్ = మొత్తుకొనగా.

9-478-వ.| మఱియును = ఇంకా.

9-479-మ.| జనకుంజంపిన - జనకున్ = తండ్రిని; చంపిన = చంపినట్టి; వైరముందలఁచి - వైరమున్ = శత్రుత్వము; తలచి = మనసునపెట్టుకొని; రాజన్యాత్మజుల్ - రాజన్య = రాజు యొక్క; ఆత్మజుల్ = పుత్రులు; నేఁడు - నేడు = ఇవాళ; మీ = మీ యొక్క; జనకుంజంపిరి - జనకున్ = తండ్రిని; చంపిరి = సంహరించిరి; రామ = రామా; రామ = రామా; రిపులన్ = శత్రువులను; శాసింతు = శిక్షించెదవు; రమ్మంచునమ్మునిపై - రమ్ము = రా; అంచున్ = అనుచు; ఆ = ఆ; ముని = ఋషి; పైన్ = మీద; వ్రాలిలతాంగిమోఁదికొనియెన్ - వ్రాలి = పడి; లతాంగి = సుందరి {లతాంగి - లతవంటి దేహము కలామె, స్త్రీ}; మోదికొనియెన్ = మొత్తుకొనెను; ముయ్యేడుమాఱులుద్రయంబున - ముయ్యేడు = ఇరవై ఒక్క (21) {ముయ్యేడు - మూడు ఏడులు, ఇరవై ఒకటి}; మాఱుల్ = సార్లు; రయంబునన్ = వేగముగ; రాముండరుదెంచి - రాముండు = రాముడు; అరుదెంచి = వచ్చి; యెన్నికొననాపూర్ణాపదాక్రాంత - ఎన్నికొనన్ = లెక్కించగా; ఆపూర్ణ = పూర్తిగా; ఆపద = ఆపదకు; ఆక్రాంత = చిక్కినామె; యై - ఐ = అయ్యి.

9-480-వ.| **అప్పుడుఁదల్లి** - అప్పుడు = అప్పుడు; తల్లి = తల్లి; మొఱ = మొత్తుకొనుట; విని = విని; జమదగ్ని = జమదగ్ని; కుమారులు = పుత్రులు; వచ్చి = వచ్చి; **యిట్లని** - ఇట్లు = ఈ విధముగ; అని = అనుచు; విలపించిరి = ఏడ్చిరి.

9-481-క.| **వాకిలి** - వాకిలిన్ = గుమ్మము; వెడలవు = దాటి వెళ్లవు; కొడుకులు = పుత్రులు; **రాకుండఁగనట్టి** - రాకుండన్ = రాకుండగా; అట్టి = అటువంటి; నీవు = నీవు; **రాజసుతులచేఁజీకాకునొంది** - రాజసుతుల = రాకుమారుల; చేన్ = వలన; చీకాకున్ = చీకాకులు; ఒంది = పడి; **పోవఁగ** - పోవగన్ = పోవుటకు; **నీకాళ్లెట్లాడెఁదండ్రి** - నీ = నీకు; కాళ్ళు = కాళ్ళు; ఎట్లు = ఎలా; ఆడెన్ = కదిలినవి; తండ్రి = తండ్రి; **నిర్జరపురికిన్** - నిర్జరపురి = స్వర్గమున; కిన్ = కు.

9-482-వ.| అని = అని; విలపించుచున్న = ఏడుస్తున్న; **యన్నలఁజూచి** - అన్నలన్ = సోదరులను; చూచి = ఉద్దేశించి; **రాముండిట్లనియె** - రాముండు = పరశురాముడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-483-ఉ.| **ఏడువనేల** - ఏడువన్ = ఏడవటం; ఏలన్ = ఎందుకు; **తండ్రితనువేమఱకుండుఁడు** - తండ్రి = తండ్రి యొక్క; తనువున్ = శరీరమును; ఏమఱకకుండుడు = జాగర్తగచూస్తుండండి; **తోడులార** - తోడులారా = సోదరులారా; **నే** - నేన్ = నేను; **సూడిదె** - సూడు = పగ; ఇదె = ఇదిగో ఇప్పుడే; **తీర్తునంచుఁబరశుద్యుతిభీముఁడు** - తీర్తున్ = తీర్చుకొనెదను; అంచున్ = అనుచు; పరశు = గొడ్డలి; ద్యుతి = పదునుగల; భీముడు = భయంకరుడు; **రాముఁడుగ్రుఁడై** - రాముడు = పరశురాముడు; ఉగ్రుడు = కోపముగలవాడు; ఐ = అయ్యి; **యోడక** - ఓడక = వెనుదీయక; **యర్జునాత్మభవులున్నపురంబునకేఁగి** - అర్జును = కార్తవీర్యర్జునుని; ఆత్మభవులు = పుత్రులు {ఆత్మభవులు - తనకు పుట్టినవారి, పుత్రులు}; ఉన్న = ఉన్నట్టి; పురంబున్ = నగరమున; కున్ = కు; ఏగి = వెళ్లి; **చొచ్చిగోడాడఁగఁబట్టి** - చొచ్చి = ప్రవేశించి; గోడాడగన్ = గోలచేయుచుండగ; పట్టి = పట్టుకొని; **చంపె** - చంపెన్ = సంహరించెను; **వడినర్జునజాతుల** - వడిన్ = వేగముగా; అర్జును = కార్తవీర్యర్జునుని; జాతులన్ = పుత్రులను; బ్రహ్మఘాతులన్ = బ్రహ్మహత్యాపాతకులను.

9-484-క.| ఖండించి = చంపి; **రిపులశిరములుగొండలుగాఁబ్రోగులిడియె** - రిపుల = శత్రువుల; శిరములున్ = తలలు; కొండలుగన్ = గుట్టలుగుట్టలుగ; ప్రోగులు = పోగులు; ఇడియెన్ = పెట్టెను; **గురురక్తనదుల్** - గురు = అధికమైన; రక్త = రక్తపు; నదుల్ = నదులు; నిండికొని = నిండిపోయి; **పాఱనుబ్బుచు** - పాఱన్ = ప్రవహించునట్లు; ఉబ్బుచున్ = పొంగిపొర్లిపోతూ; **భండనమున** - భండనమునన్ = యుద్ధమునందు; **విప్రరిపులు** - విప్ర = బ్రాహ్మణుల; రిపులు = శత్రువులు; **భయమంద** - భయము = భయమును; అందన్ = పొందగా; నృపా = రాజా.

9-485-వ.| **మఱియునంతటఁబోక** - మఱియున్ = ఇంకను; అంతటన్ = దానితో; పోక = విడువకుండగ.

9-486-ఆ.| అయ్య = తండ్రి; **పగకు** - పగ = పగ; కున్ = కోసము; **రాముఁడలయక** - రాముడు = పరశురాముడు; అలయక = విసుగులేకుండ; **రాజులనిరువదొక్కమాఱునరసి** - రాజులన్ = రాజులను; ఇరువదొక్క = ఇరవై ఒక్క (21); మాఱున్ = సార్లు; అరసి = వెతికి; **చంపె** - చంపెన్ = సంహరించెను; **జగతిమీఁద** - జగతి = భూమి; మీద = మీద;

**రాజశబ్దంబులేకుండ** - రాజ = రాజు అనెడి ; శబ్దంబున్ = పలుకే; లేకుండన్ = లేకుండపోవునట్లుగ; **సూడుదీర్చలేని** - సూడు = పగ; తీర్చలేని = తీర్చలేనట్టి; **సుతుఁడు** - సుతుడు = పుత్రుడు; **సుతుఁడె** - సుతుడె = పుత్రుడా, కాదు.

9-487-వ.| **మఱియునా** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; రాముండు = పరశురాముడు; **శమంతపంచకంబున** - శమంతపంచకంబునన్ = శమంతపంచకమున; **రాజరక్తంబులందొమ్మిది** - రాజ = క్షత్రియ; రక్తంబులన్ = రక్తములతో; తొమ్మిది = తొమ్మిది (9); **మడుఁగులుగావించి** - మడుగులున్ = చెరువులను; కావించి = చేసి; **తండ్రిశిరంబుదెచ్చి** - తండ్రి = తండ్రి యొక్క; శిరంబున్ = తలను; తెచ్చి = తీసుకొచ్చి; **శరీరంబుతో** - శరీరంబు = మొండెము; తోన్ = తోటి; సంధించి = చేర్చి; **సర్వదేవమయుండగు** - సర్వదేవ = సమస్తదేవతలు; మయుండు = తాసైనవాడు; అగు = ఐన; **దేవుండుదాన** - దేవుండు = దేవుడు; తాన = తనే; **కావునఁదన్నునుద్దేశించి** - కావునన్ = కనుక; తన్నున్ = తనను; ఉద్దేశించి = గురించి; **యాగంబుంజేసి** - యాగంబున్ = యజ్ఞము; చేసి = చేసి; **హోతకుందూర్పును** - హోత = ఋత్విక్కున; కున్ = కు; తూర్పునున్ = తూర్పుభాగము; **బ్రహ్మకు** - బ్రహ్మ = బ్రహ్మ; కున్ = కు; దక్షిణ = దక్షిణపు; **భాగంబునునధ్వరునకుఁబడమటి** - భాగంబునున్ = భాగమును; అధ్వరున్ = అధ్వరున; కున్ = కు; పడమటి = పశ్చిమ; **దిక్కునునుద్గాతృనకునుత్తర** - దిక్కునున్ = వైపు భాగమును; ఉద్గాతృన్ = ఉద్గాత; కున్ = కు; ఉత్తర = ఉత్తర; **దిశ** - దిశన్ = వైపు భాగమును; **యునున్నవారలకవాంతరదిశలునుగశ్యపునకు** - ఉన్న = మిగిలిన; వారలు = వారి; కిన్ = కి; అవాంతరదిశలునున్ = మూలల భాగములు; కశ్యపున్ = కశ్యపున; కున్ = కు; **మధ్యదేశంబునునుపద్రష్టకునార్యావర్తంబును** - మధ్య = నడిమి; ప్రదేశంబున్ = స్థలములను; ఉపద్రష్ట = ఉపద్రష్ట; కున్ = కు; ఆర్యావర్తంబును = ఆర్యావర్తము; **సదస్యులకుందక్కిన** - సదస్యుల్ = సభ్యుల; కున్ = కు; తక్కిన = మిగిలిన; **యెడలునుగలయనిచ్చి** - ఎడలున్ = ప్రదేశములు; కలయన్ = ఉన్నదంతా; ఇచ్చి = ఇచ్చేసి; **బ్రహ్మనది** - బ్రహ్మ = పరమపవిత్రమైనట్టి; నది = నది; **యైన** - ఐన = అయిన; **సరస్వతియందవబృథస్నానంబు** - సరస్వతి = సరస్వతీనది; అందున్ = లో; అవబృథస్నానంబున్ = అవబృథస్నానము {అవబృథము - యజ్ఞము కడపట న్యూనాతిరిక్తదోష పరిహారార్థము చేసెడి కర్మము }; చేసి = చేసి; **కల్మషంబులంబాసి** - కల్మషంబులన్ = పాపములను; పాసి = పోగొట్టుకొని; **మేఘవిముక్తుండయిన** - మేఘ = మబ్బులనుండి; విముక్తుండు = విడివడినవాడు; అయిన = ఐన; **సూర్యుండునుంబోలెనొప్పుచుండెను** - సూర్యుండునున్ = సూర్యుని; పోలెన్ = వలె; ఒప్పుచుండెను = చక్కగనుండెను; అంత = అంతట.

9-488-క.| **అప్పుఁడగు** - అప్పుడు = నిజమైన; **పుత్రువలననుబ్రాప్తతనుండగుచుఁదపము** - పుత్రు = కుమారుని; వలనను = వలన; ప్రాప్త = పొందిన; తనుండు = సంకల్ప శరీరముకలవాడు; అగుచున్ = అయ్యి; తపము = తపస్సు యొక్క; బలిమిని = శక్తివలన; మింటన్ = ఆకాశమునందు; **సప్తర్షిమండలంబున** - సప్తర్షిమండలంబునన్ = సప్తర్షిమండలమున {సప్తర్షి మండలము - సప్తర్షులు నక్షత్రముల రూపముననుండెడి మండలము }; **సప్తముఁడై** - సప్తముడు = ఏడవవాడు {సప్తర్షులు - 1కశ్యపుడు 2అత్రి 3భరద్వాజుడు 4విశ్వామిత్రుడు 5గౌతముడు 6వసిష్టుడు 7జమదగ్ని}; ఐన = అయ్యి; **వెలుఁగుచుండె** - వెలుగుచుండెన్ = ప్రకాశించుచుండెను; జమదగ్ని = జమదగ్ని; నృపా = రాజా.

9-489-క.| ఆ = ఆ; జమదగ్ని = జమదగ్ని; **తనూజుఁడు** - తనూజుడు = కొడుకు; రాజీవాక్షుండు = పద్మనేత్రుడు; **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడు; **రాముఁడధికుఁడై** - రాముడు = పరశురాముడు; అధికుడు = గొప్పవాడు; ఐ = అయ్యి; **యోజను** - ఓజను = ఓజస్సుతో; **సప్తర్షులలో** - సప్తర్షులు = సప్తర్షులలో; **రాజిల్లెడు** - రాజిల్లెడున్ = విలసిల్లును; **మీఁది** - మీది = రాబోవు; మనువు = మనువు; **రానవ్వేళన్** - రాన్ = వచ్చెడి; ఆ = ఆ; వేళన్ = కాలమునందు.

9-490-ఆ.| **శాంతచిత్తుఁడగుచు** - శాంతచిత్తుండు = శాంతిచెందిన; చిత్తుడు = మనసుగలవాడు; అగుచున్ = అగుచు; **సంగవిముక్తుఁడై** - సంగ = ఐహికబంధములనుండి; విముక్తుడు = విడివడినవాడు; ఐ = అయ్యి; **భవ్యుఁడై** - భవ్యుడు = దివ్యమైనవాడు; ఐ = అయ్యి; **మహేంద్రపర్వతముననున్నవాఁడు** - మహేంద్ర = మహేంద్ర; పర్వతమున = పర్వతముపైన; ఉన్నవాడు = ఉన్నాడు; **రాముఁడోజతో** - రాముడు = పరశురాముడు; ఓజస్ = ఓజస్సు; తోన్ = తోటి; గంధర్వ = గంధర్వులు; **సిద్ధవరులు** - సిద్ధ = సిద్ధులలో; వరులు = ఉత్తములు; నుతులు = స్తోత్రములు; చేయుచుండ = చేస్తుండగా.

9-491-క.| **భగవంతుఁడు** - భగవంతుడు = విష్ణువు; హరి = విష్ణువు; **యీ** - ఈ = ఈ; **క్రియ** - క్రియన్ = విధముగ; **భృగుకులమునఁబుట్టి** - భృగుకులమునన్ = భృగువంశమునందు; పుట్టి = అవతరించి; **యెల్ల** - ఎల్ల = అందరు; **పృథివీపతులన్** - పృథవీపతులను = రాజులను {పృథివీపతి - భూమికి భర్త, రాజు}; **జగతీభారము** - జగతీభారమున్ = భూభారమును; **వాయఁగఁబగగొని** - వాయగన్ = తొలగించుటకు; పగగొని = పగబట్టి; **పలుమాఱుఁజంపె** - పలుమాఱున్ = అనేకసార్లు; చంపెన్ = పరిమార్చెను; **బవరమున** - బవరమునన్ = యుద్ధమునందు; నృపా = రాజా.

9-492-వ.| **అంత** - అంతన్ = అంతట; **గాధికినగ్నితేజుండగు** - గాధి = గాధి; కిన్ = కి; అగ్ని = అగ్ని వంటి; తేజుండు = తేజస్సు కలవాడు; అగు = ఐన; విశ్వామిత్రుండు = విశ్వామిత్రుడు; జన్మించి = పుట్టి; **తపోబలంబున** - తపస్ = తపస్సు యొక్క; బలంబునన్ = శక్తివలన; **రాజధర్మంబునుదిగనాడి** - రాజ = క్షత్రియ; ధర్మంబునున్ = ధర్మమును; దిగనాడి = విడిచిపెట్టి; **బ్రహ్మర్షియై** - బ్రహ్మర్షి = బ్రహ్మఋషి; ఐ = అయ్యి; **యేకశతసంఖ్యాగణితులగు** - ఏకశత = నూటొక్కమంది (101); సంఖ్యాగణితులు = లెక్కకువచ్చువారు; అగు = ఐన; **కొడుకులంగనియెనయ్యెడ** - కొడుకులన్ = పుత్రులను; కనియెన్ = పుట్టించెను; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు; **భృగుకులజాతుండైన** - భృగుకుల = భృగువంశమునందు; జాతుండు = పుట్టినవాడు; ఐన = అయిన; **యజీగర్తునికొడుకు** - అజీగర్తుని = అజీగర్తుని; కొడుకు = పుత్రుడు; **శునశ్శేఫుండుదల్లిదండ్రులచేత** - శునశ్శేపుండున్ = శునశ్శేపుడు; తల్లిదండ్రుల్ = తల్లిదండ్రుల; చేతన్ = చే; హరిశ్చంద్రుని = హరిశ్చంద్రుని యొక్క; **యాగపశుత్వంబునకునమ్ముడుపడి** - యాగ = యాగమునకు; పశుత్వంబున్ = బలిపశువగుట; కున్ = కు; అమ్ముడుపడి = అమ్మబడి; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మున్నగు; **దేవతలవినుతి** - దేవతల్ = దేవతలను; వినుతి = స్తుతి; **చేయుచు** - చేయుచున్ = చేసి; మెప్పించి = మెప్పించి; **దేవతలచేత** - దేవతల = దేవతల; చేతన్ = వలన; **బంధవిముక్తుండయినవాని** - బంధవిముక్తుండు = వదలిపెట్టబడినవాడు; అయిన = ఐన; వాని = అతని; **యందుఁగృపగలిగి** - అందున్ = ఎడల; కృప = కరుణ; కలిగి = కలిగి;

విశ్వామిత్రుండు = విశ్వామిత్రుడు; **పుత్రులకిట్లనియె** - పుత్రుల = కొడుకుల; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-493-క.| **కన్నులఁగంటిని** - కన్నులన్ = కళ్లతో; కంటిని = చూసితిని; వీనిని = ఇతనిని; **మన్నన** - మన్ననన్ = ఆదరముతో; **కొమరుండు** - కొమరుండున్ = కొడుకు; **నాకు** - నా = నా; కున్ = కు; **మక్కువ** - మక్కువన్ = ప్రీతితో; **మీరో** - మీరున్ = మీరు; ఓ = ఓయ్; **యన్నన్న** - అన్న = అన్న; అన్న = అన్న; **యనుచునీతని** - అనుచున్ = అనుచు; ఈతనిన్ = ఇతనిని; **మన్నింపుడనినఁజూచి** - మన్నింపుడు = గౌరవింపుడు; అనినన్ = అనగా; చూచి = చూసి; **మదసంయుతులై** - మద = గర్వముతో; సంయుతులు = మిక్కిలి కూడినవారు; ఐ = అయ్యి.

9-494-క.| **ఇతఁడన్నఁటవో** - ఇతడున్ = ఇతగాడు; అన్న = పెద్దసోదరుడు; అట = అట; వో = వోయివోయి; **మాకునుగృతకృత్యులమయితిమనుచు** - మా = మా; కునున్ = కు; కృతకృత్యులమున్ = ధన్యులము; అయితిమి = అయిపోతిమి; అనుచున్ = అనుచు; గేలి = పరిహాసము; **యొనర్పన్** - ఒనర్పన్ = చేయగా; సుతులన్ = పుత్రులను; **మ్లేచ్ఛులుగండని** - మ్లేచ్ఛులు = పాపరతులు; కండు = అయిపోండి; అని = అని; ధృతిలేక = తట్టుకొనలేక; **శపించెఁదపసి** - శపించెన్ = శాపమిచ్చెను; తపసి = ఋషి; **తిరుగుడుపడఁగన్** - తిరుగుడుపడగన్ = పరిభ్రమించేలా.

9-495-వ.| **అయ్యెడనతని** - ఆ = ఆ; ఎడన్ = సమయమునందు; **శాపంబునకు** - శాపంబున్ = శాపమున; కున్ = కు; వెరచి = బెదిరి; **యా** - ఆ = ఆ; నూర్వుర = వందమంది; **యందు** - అందున్ = లోను; **మధ్యముండైన** - మధ్యముండు = నడుమవాడు; ఐన = అయిన; **మధుచ్ఛందుండేఁబండ్రుదమ్ములుందానును** - మధుచ్ఛందుండు = మధుచ్ఛందుడు; ఏబదండ్రున్ = ఏభైమంది (5); తమ్ములున్ = తమ్ములును; తానున్ = అతను; నమస్కరించి = మ్రొక్కి ; తండ్రీ = తండ్రీ; **నీచెప్పిన** - నీ = నీవు; చెప్పిన = చెప్పినట్టి; **క్రమంబున** - క్రమంబునన్ = విధముగ; **శునశ్శేపుండు** - శునశ్శేపుండున్ = శునశ్శేపుడు; **మాకన్న** - మా = మా; కున్ = కు; అన్న = అన్న; **యనిమన్నింపంగలవారమనవుడు** - అని = అనుచు; మన్నింపగలవారము = గౌరవించెదము; అనవుడు = అనగా; సంతసించి = సంతోషించి; **మంత్రదర్శియైన** - మంత్రదర్శి = మంత్రసిద్ధి; ఐన = అయిన; **శునశ్శేపుని** - శునశ్శేపుని = శునశ్శేపుని; వారల = వారి; **యందుఁబెద్దఁజేసి** - అందున్ = లో; పెద్దన్ = పెద్దవానిగా; చేసి = నియమించి; **మధుచ్ఛందునకిట్లనియె** - మధుచ్ఛందున్ = మధుచ్ఛందున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-496-ఆ.| పాడి = పద్ధతి; చెడక = తప్పక; **వీఁడు** - వీడు = ఇతను; **నేఁడు** - నేడున్ = ఇతను; **మీకతమునఁగొడుకుగలిగె** - మీ = మీ; కతమునన్ = వలన; కొడుకున్ = పుత్రుడుగా; కలిగెన్ = కలిగెను; **నాకుఁగొడుకులార** - నా = నా; కున్ = కు; కొడుకులారా = పుత్రులూ; కడుపులారా = జాతులూ; **మీరుగొడుకులఁగనుఁడింకప్రీతితోడ** - మీరున్ = మీరు; కొడుకులన్ = పుత్రులను; కనుడు = పుట్టించండి; ఇంకన్ = ఇకనుండి; ప్రీతి = ప్రేమ; తోడన్ = పూర్వకముగ; **దేవరాతుఁగూడి** - దేవరాతున్ = దేవరాతునితో; కూడి = కలిసి.

9-497-వ.| అని = అని; పలికెనట్లు - పలికెన్ = చెప్పెను; అట్లు = ఆ విధముగ; శునశ్శేపుండు - శునశ్శేపుండు = శునశ్శేపుడు; దేవతలచేత - దేవతలు = దేవతలు; చేతన్ = చేత; విడివడుటంజేసి - విడివడుటన్ = విడిపింపబడుట; చేసి = వలన; దేవరాతుండయ్యె - దేవరాతుండు = దేవరాతుడు; అయ్యెన్ = అయ్యెను; మధుచ్ఛందుండు - మధుచ్ఛదుండు = మధుచ్ఛదుడు; మొదలయిన = మున్నగు; యేఁబండ్రునా - ఏబండ్రున్ = ఏభైమంది ( 5); ఆ = ఆ; దేవరాతునకుఁదమ్ములైరి - దేవరాతున్ = దేవరాతుని; కున్ = కి; తమ్ములున్ = తమ్ముళ్ళు; ఐరి = అయ్యిరి; పెద్దలయిన - పెద్దలు = పెద్దవాళ్ళు; ఐన = అయినట్టి; యష్టక - అష్టక = అష్టకుడు; హారీత - హారిత = హారితుడు; జయంత = జయంతుడు; సుమదాదులేఁబండ్రును - సుమద = సుమదుడు; ఆదులు = మున్నగువారు; ఏబండ్రును = ఏభైమంది (5); పేఱై = విడివోయి; చనిరి = వెళ్ళిపోయిరి; ఈ = ఈ; క్రమంబున - క్రమంబునన్ = విధముగ; విశ్వామిత్రుకొడుకులు - విశ్వామిత్రు = విశ్వామిత్రుని; కొడుకులున్ = పుత్రులు; రెండు = రెండు (2); విధంబులయినంబ్రవరాంతంబుగలిగెనని - విధంబులు = తెగలుగ; అయినన్ = కాగా; ప్రవర = గోత్రమునందు; భేదంబున్ = రకములు; కలిగెను = ఏర్పడినవి; అని = అని; చెప్పి = చెప్పి; శుకుండిట్లనియెనా - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; ఆ = ఆ; పురూరవు = పురూరవుని; కొడుకగునాయువునకు - కొడుకు = పుత్రుడు; అగున్ = అయిన; ఆయువున్ = ఆయువున; కున్ = కు; నహుషుండును - నహుషుండునున్ = నహుషుడు; క్షత్రవృద్ధుండును - క్షత్రవృద్ధుండునున్ = క్షత్రవృద్ధుడు; రజియును - రజియునున్ = రజి; రంభుండుననేనసుండునునువారు - రంభుండునున్ = రంభుడు; అనేనసుండు = అనేనసుడు; అను = అనెడి; వారున్ = వారు; పుట్టిరందు - పుట్టిరి = జన్మించిరి; అందున్ = వారిలో; క్షత్రవృద్ధునకుఁగుమారుండగు - క్షత్రవృద్ధున్ = క్షత్రవృద్ధున; కున్ = కు; కుమారుండు = పుత్రుడు; అగు = ఐన; సుహోత్రునకుఁగాశ్యుండుఁగుశుఁడుగృత్స్నమదుండునన - సుహోత్రున్ = సుహోత్రున; కున్ = కు; కాశ్యుండును = కాశ్యుడు; కుశుడు = కుశుడు; కృత్స్నమదుండున్ = కృత్స్నమదుడు; అనన్ = అనెడి; ముగ్గురుగలిగిరా - ముగ్గురు = ముగ్గురు (3); కలిగిరి = పుట్టిరి; ఆ = ఆ; కృత్స్నమదునకు - కృత్స్నమదున్ = కృత్స్నమదున; కున్ = కు; శునకుండును = శునకుడు; శునకునకు - శునకున్ = శునకున్; కున్ = కు; శౌనకుండునునమ్మహాత్మునికి - శౌనకుండును = శౌనకుడు; ఆ = ఆ; మహాత్ముని = మహాత్ముని; కిన్ = కి; బహ్వృచప్రవరుండును = బహ్వృచప్రవరుడు; జన్మించిరా - జన్మించిరి = పుట్టిరి; ఆ = ఆ; బహ్వృచప్రవరుండుదపోనియతుండై - బహ్వృచప్రవరుండు = బహ్వృచప్రవరుడు; తపస్ = తపస్సు చేయుటందు; నియతుండు = కట్టుబడినవాడు; ఐ = అయ్యి; చనియె = వెళ్ళిపోయెను; కాశ్యునకుఁగాశియుఁగాశికి - కాశ్యున్ = కాశ్యున; కున్ = కు; కాశియున్ = కాశి; కాశి = కాశి; కిన్ = కి; రాష్ట్రుండును = రాష్ట్రుడు; రాష్ట్రునకు - రాష్ట్రున్ = రాష్ట్రున; కున్ = కు; దీర్ఘతపుండును = దీర్ఘతపుడు; జనించిరి = పుట్టిరి.

9-498-క.| ఆ = ఆ; దీర్ఘతపునికధికుఁడు - దీర్ఘతపుని = దీర్ఘతపని; కిన్ = కి; అధికుడు = గొప్పవాడు; శ్రీదయితాంశమునఁబుట్టి - శ్రీదయిత = విష్ణువు {శ్రీదయిత - లక్ష్మీదేవి భర్త, విష్ణువు}; అంశమునన్ = అంశతో; పుట్టెన్ = జన్మించెను; సేవ్యుండాయుర్వేదజ్ఞుఁడు - సేవ్యుండు = సేవింపదగినవాడు; ఆయుర్వేదజ్ఞుడు = వైద్యముతెలిసినవాడు; ధన్వంతరి = ధన్వంతరి; ఖేదంబులు - ఖేదంబులున్ = దుఃఖములు; వాయునతనిఁగీర్తన - వాయున్ = తొలగిపోవును; అతనిన్ = అతనిని; కీర్తన = స్తుతించుట; చేయన్ = చేసినచో.

9-499-వ.| వాసుదేవాంశసంభూతుండగునా - వాసుదేవ = విష్ణుని {వాసుదేవుడు - వసుదేవుని కుమారుడు, కృష్ణుడు}; అంశన్ = అంశతో; సంభూతుండు = చక్కగాపుట్టినవాడు; అగున్ = అయిన; ఆ = ఆ; ధన్వంతరి = ధన్వంతరి; యఙ్ఞభాగంబునకర్హుండతనికిఁగేతుమంతుండుగేతుమంతునకు - యఙ్ఞభాగంబున్ = హవిర్భాగముల; కున్ = కు; అర్హుండు = అర్హత కలవాడు; అతనిన్ = అతని; కిన్ = కి; కేతుమంతుడున్ = కేతుమంతుడు; కేతుమంతున్ = కేతుమంతుని; కున్ = కి; భీమరథుఁడునతనికి - భీమరథుండును = భీమరథుడు; అతనిన్ = అతని; కిన్ = కి; దివోదాసుండనంబరఁగు - దివోదాసుండు = దివోదాసుడు; అనన్ = అని; పరగు = ప్రసిద్ధమైనవాడు; ద్యుమంతుండునుదయించిరా - ద్యుమంతుండును = ద్యుమంతుడును; ఉదయించిరి = పుట్టిరి; ఆ = ఆ; ద్యుమంతునకుఁబ్రతర్ధనుండు - ద్యుమంతున్ = ద్యుమంతుని; కున్ = కి; ప్రతర్ధనుండు = ప్రతర్ధనుడు; జన్మించెనా - జన్మించెన్ = పుట్టెను; ఆ = ఆ; ప్రతర్ధనుండు - ప్రతర్ధునుండు = ప్రతర్ధనుడు; శత్రుజిత్తనియును - శత్రుజిత్తు = శత్రుజిత్తు; అనియునున్ = అని; ఋతధ్వజుండనియుంజెప్పంబడెనాతనికిఁగువలయాశ్వుండు - ఋతుధ్వజుండు = ఋతుధ్వజుడు; అనియున్ = అని; చెప్పంబడియె = పిలువబడెను; ఆతని = ఆతని; కిన్ = కి; కువలయాశ్వుండున్ = కువలయాశ్వుడు; సంభవించె = పుట్టెను.

9-500-ఆ.| వసుమతీశ = రాజా {వసుమతీశుడు - భూమికి ప్రభువు, రాజు}; విను = వినుము; కువలయాశ్వభూభర్త - కువలయాశ్వ = కువలయాశ్వుడను; భూభర్త = రాజు; లలితపుణ్యు - లలిత = మనోఙ్ఞమైన; పుణ్యున్ = పుణ్యాత్ముని; ఘనునలర్కుఁగనియెనాతఁడేలెనేలనఱువదియాఱువేలేండ్లు - ఘనున్ = గొప్పవానిని; అలర్కున్ = అలర్కుని; కనియెన్ = పుట్టించెను; ఆతడు = అతను; ఏలెన్ = పరిపాలించెను; నేలన్ = భూమండలమును; అరువదియాఱువేల = అరవైయారు (66)వేల; ఏండ్లున్ = సంవత్సరములు; వాని = అతని; భంగినేలరెవరు - భంగిన్ = వలె; ఏలరు = పరిపాలించరు; ఎవరున్ = ఎవరూకూడ.

9-501-వ.। అయ్యలర్కునకు - ఆ = ఆ; అలర్కున్ = అలర్కున; కున్ = కు; సన్నతియునునతనికి - సన్నతియును = సన్నతి; అతని = అతని; కిన్ = కి; సునీతుండునునతనికి - సునీతుండును = సునీతుడు; అతని = అతని; కిన్ = కి; సుకేతనుండునునతనికి - సుకేతుండునున్ = సుకేతుడు; అతని = అతని; కిన్ = కి; ధర్మకేతువునతనికి - ధర్మకేతువున్ = ధర్మకేతువు; అతని = అతని; కిన్ = కి; సత్యకేతువునునాతనికి - సత్యకేతువునున్ = సత్యకేతువు; ఆతని = అతని; కిన్ = కి; ధృష్టకేతువునునా - ధృష్టకేతువునున్ = ధృష్టకేతువు; ఆ = ఆ; ధృష్టకేతువునకు - ధృష్టకేతువున్ = ధృష్టకేతువున; కున్ = కు; సుకుమారుండును = సుకుమారుడు; సుకుమారునకు - సుకుమారున్ = సుకుమారున; కున్ = కు; వీతిహోత్రుండు - వీతిహోత్రుండున్ = వీతిహోత్రుడ; వీతిహోత్రునకు - వీతిహోత్రుని = వీతిహోత్రున; కున్ = కు; భర్గుండును = భర్గుడు; భర్గునకు - భర్గున్ = భర్గున; కున్ = కు; భార్గభూమియు - భార్గభూమియున్ = భార్గభూమి; జనియించిరి = పుట్టిరి.

9-502-ఆ.। వాఁడు - వాడు = అతను; తుదయుఁగాశ్య - తుదయున్ = ఆఖరివాడుగను; కాశ్య = కాశ్యుడు అనెడి; వసుమతీశుండాది - వసుమతీశుండు = రాజు; ఆది = మొదటివాడుగను; యైనవారు - ఐనవారు = పుట్టినవారు;

కాశులనఁగ - కాశులు = కాశులు; అనగన్ = అని; నెగడిరవనిమీఁద - నెగడిరి = వర్ధిల్లిరి; అవని = భూమి; మీదన్ = మీద; వారలాక్షత్రవృద్ధుని - వారలు = వారు; ఆ = ఆ; క్షతవృద్ధుని = క్షతవృద్ధుని; వంశజాతులగుచు - వంశ = వంశమున; జాతులు = పుట్టినవారు; అగుచున్ = అగుచు; వంశవర్య - వంశ = కులమును; వర్య = ఉద్ధరించినవాడా.

9-503-వ.। మఱియు - మఱియున్ = ఇంకను; క్షత్రవృద్ధునికి - క్షత్రవృద్ధున్ = క్షతవృద్ధుని; కిన్ = కి; రెండవకొడుకగు - రెండవ = రెండవ ( 2); కొడుకు = పుత్రుడు; అగు = ఐన; కుశునికిఁబ్రీతియును - కుశుని = కుశుని; కిన్ = కి; ప్రీతియునున్ = ప్రీతి; వానికి - వాని = అతని; కిన్ = కి; సంజయుండును = సంజయుడును; సంజయునికి - సంజయున్ = సంజయుని; కిన్ = కి; జయుండును = జయుడు; జయునికిఁగృతుండునుగృతునికి - జయుని = జయుని; కిన్ = కి; కృతుండును = కృతుండును; కృతుని = కృతుని; కిన్ = కి; హర్యధ్వనుండును = హర్యధ్వనుండును; హర్యధ్వనునకు - హర్యధ్వనున = హర్యధ్వనున; కున్ = కు; సహదేవుండును - సహదేవుండునున్ = సహదేవుడు; సహదేవునికి - సహదేవుని = సహదేవుని; కిన్ = కి; భీముండును - భీముండనున్ = భీముడు; భీమునకు - భీమున్ = భీమున; కున్ = కు; జయత్సేనుండును = జయత్సేనుడు; జయత్సేనునకు - జయత్సేనున్ = జయత్సేనున; కున్ = కు; సంకృతియు - సంకృతియున్ = సంకృతి; సంకృతికి - సంకృతి = సంకృతి; కిన్ = కి; జయుండును = జయుడు; జయునికి - జయుని = జయుని; కిన్ = కి; క్షత్రధర్మండునుబుట్టిరి - క్షత్రధర్మండును = క్షత్రధర్ముడు; పుట్టిరి = జనించిరి; వీరలు = వీరు; క్షత్రవృద్ధుని = క్షత్రవృద్ధుని; వంశంబునంగల - వంశంబునన్ = వంశములో; కల = ఉన్నట్టి; రాజులు - రాజులున్ = రాజులు; రంభునికి - రంభున్ = రంభుని; కిన్ = కి; రభసుండును = రభసుడు; రభసునికి - రభసుని = రభసుని; కిన్ = కి; గంభీరుండును - గంభీరుండునున్ = గంభీరుడు; గంభీరునికిఁగృతుండునుగల్గిరాగృతునికి - గంభీరుని = గంభీరుని; కిన్ = కి; కృతుండును = కృతుడు; కల్గిరి = పుట్టిరి; ఆ = ఆ; కృతున్ = కృతుని; కిన్ = కి; బ్రహ్మకులంబు - బ్రహ్మకులంబున్ = బ్రాహ్మణకులము; పుట్టెనయ్యనేసునకు - పుట్టెన్ = పుట్టినది; ఆ = ఆ; అనేసున = అనేసుని; కున్ = కి; శుద్ధుండును = శుద్ధుడు; శుద్ధునకు - శుద్ధున్ = శుద్ధున; కున్ = కు; శుచియు - శుచియున్ = శుచి; శుచికి - శుచి = శుచి; కిన్ = కి; బ్రహ్మసారథి - బ్రహ్మ = బ్రహ్మదేవునికి; సారథి = రథసారథి; యైన - ఐన = అయినట్టి; త్రికకుత్తును - త్రికకుత్తునున్ = త్రికకుత్తు; జనించిరతనికి - జనించిరి = పుట్టరి; అతని = అతని; కిన్ = కి; శాంతరజుండు = శాంతరజుడు; పుట్టెనతండు - పుట్టెన్ = పుట్టెను; అతండు = అతడు; విజ్ఞానవంతుండుఁగృతకృత్యుండు - విజ్ఞానవంతుండు = మంచిజ్ఞాని; కృతకృత్యుండు = ధన్యుడు; విరక్తుండునయ్యె - విరక్తుండున్ = విరక్తుడు; అయ్యెన్ = అయ్యెను.

9-504-సీ.| రజియను - రజి = రజి; అను = అనెడి; వానికి - వాని = అతని; కిన్ = కి; రాజేంద్ర - రాజేంద్రా = మహారాజా; యేనూఱు - ఏనూఱు = ఐదువందలమంది (500); కొడుకులుగలిగిరి - కొడుకులున్ = పుత్రులు; కలిగిరి = పుట్టిరి; ఘోరబలులు - ఘోర = భీకరమైన; బలులు = బలశాలులు; వేల్పులెల్లను - వేల్పులు = దేవతలు; ఎల్లను = అందరు; వచ్చి = చేరి; వేఁడిననా - వేడినన్ = కోరగా; ఆ = ఆ; రజి = రజి; దైత్యులఁబెక్కండ్ర - దైత్యులన్ = రాక్షసులను; పెక్కండ్రన్ = అనేకులను; ధరణిఁగూల్చి - ధరణిగూల్చి = నేలకూల్చి; నాకంబు - నాకంబున్ = స్వర్గమును; దేవేంద్రునకునిచ్చెనిచ్చిన - దేవేంద్రున్ = ఇంద్రున; కున్ = కు; ఇచ్చెన్ = ఇచ్చెను; ఇచ్చిన = ఇచ్చినట్టి; రజికాళ్ళకెఱఁగి - రజి = రజి యొక్క; కాళ్లు =

పాదములు; కున్ = కు; ఎఱిగి = మ్రొక్కి ; సురప్రభుండు = ఇంద్రుడు {సురప్రభువు - దేవతలరాజు, ఇంద్రుడు}; వెండియునతనికి - వెండియున్ = ఇంకను; అతని = అతని; కిన్ = కి; విబుధగేహమునిచ్చి - విబుధగేహమున్ = పాలనాధికారము {విబుధగేహము - దివ్యమైన (అధికారకేంద్రమైన) గృహమును , పాలనాధికారము}; ఇచ్చి = ఇచ్చి; సంతోషబుద్ధినర్చనమొనర్చెనంతనా - సంతోష = సంతోషముగల; బుద్ధిన్ = మనసుతో; అర్చనమున్ = సేవించుట; ఒనర్చెన్ = చేసెను; అంతన్ = అప్పుడు; ఆ = ఆ.

9-504.1-ఆ.| రజి = రజి; మృతుండైననతని - మృతుండు = మరణించినవాడు; ఐనన్ = కాగా; అతని = అతని యొక్క; పుత్రులమరవిభుఁడు - పుత్రులు = కొడుకులు; అమరవిభుడు = ఇంద్రుడు {అమరవిభుడు - దేవతలప్రభువు, ఇంద్రుడు}; తమ్మునడిగికొనిననీక - తమ్మున్ = వారని; అడిగికొనినను = అర్థించినను; ఈక = ఇయ్యకుండగ; యింద్రలోకమేలిరి - ఇంద్రలోకమున్ = స్వర్గమును; ఏలిరి = పాలించిరి; యాగభాగములుపుచ్చికొనిరి - యాగభాగములున్ = హవిర్భాగములను; పుచ్చికొనిరి = తీసుకొనిరి; గర్వమంది - గర్వమున్ = మదము; అంది = పొంది.

9-505-క.| వేలుపులఱేఁడు - వేలుపులఱేడున్ = ఇంద్రుడు; గురుచే - గురు = బృహస్పతి; చేన్ = చేత; వేలిమి - వేలిమిన్ = హోమమును; వేల్పించి = చేయించి; బలిమి - బలిమిన్ = బలము; వెలయఁగ - వెలయగన్ = అతిశయించగ; నిజదంభోళిని - నిజ = తన; దంభోళిన్ = వజ్రాయుధముతో; రజిసుతులను - రజి = రజి యొక్క ; సుతులను = పుత్రులను; నిర్మూలముగావించి - నిర్మూలనము = నాశనము; కావించెన్ = చేసెను; స్వర్గముంగైకొనియెన్ - స్వర్గమున్ = స్వర్గమును; కైకొనియెన్ = చేపట్టెను.

9-506-వ.| అది = ఆ విషయము; యట్లుండె - అట్లు = అలా; ఉండెన్ = ఉన్నది; నహుషునకు - నహుషున్ = నహుషున; కున్ = కు; యతియు - యతియున్ = యతి; యయాతియును - యయాతియునున్ = యయాతి; సంయాతియునాయాతియు - సంయాతియున్ = సంయాతి; ఆయాతియున్ = ఆయాతి; వియతియుఁగృతియుననునార్గురుగొడుకులు - వియతియున్ = వియతి; కృతియున్ = కృతి; అనన్ = అనెడి; ఆర్గురు = ఆరుగురు; కొడుకులున్ = పుత్రులు; దేహికినింద్రియంబుల - దేహి = దేహధారి; కిన్ = కి; ఇంద్రియంబుల = ఇంద్రియముల; చందంబున - చందంబునన్ = వలె; సంభవించిరందుఁబెద్దకొడుకగు - సంభవించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; పెద్దకొడుకు = పెద్దకొడుకు; అగు = ఐన; యతికి - యతి = యతి; కిన్ = కి; రాజ్యంబిచ్చిననతండు - రాజ్యంబున్ = రాజ్యమును; ఇచ్చినన్ = అప్పజెప్పగా; అతండు = అతను; విరక్తుండై - విరక్తుండున్ = విరాగి; ఐ = అయ్యి.

9-507-క.| రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యము; పాపమూలము - పాప = పాపసంభవించుటకు; మూలము = మూలకారణము; రాజ్యముతోనొడలెఱుంగరాదు - రాజ్యము = రాజ్యము; తోన్ = తోటి; ఒడలెఱుంగరాదు = మదముపెరుగును {ఒడలెఱుగరాదు - గర్వము వలన ఒళ్ళు తెలియదు }; సుమతియున్ = మంచిబుద్ధికలవాడైనను; రాజ్యమునఁబూజ్యునెఱుఁగడు - రాజ్యమునన్ = రాజ్యము వలన ; పూజ్యున్ = పూజింపదగినవానిని; ఎఱుగడు =

తెలియలేడు; రాజ్యము - రాజ్యమున్ = రాజ్యము; గీజ్యమ్మ - గీజ్యమున్ = గీజ్యము; ముక్తిరతునకునేలా - ముక్తి = మోక్షము; రతున్ = కోరువాని; కున్ = కి; ఏలా = ఎందుకు.

9-508-వ.| అని = అని; పలికి = అనుకొని; వాఁడు - వాడు = అతడు; రాజ్యంబునకుంబాసి - రాజ్యంబున్ = రాజ్యపాలన; కున్ = కి; పాసి = దూరమై; చనియె - చనియెన్ = పోయెను.

9-509-క.| ఆ = ఆ; నహుషుఁడు - నహుషుడున్ = నహుషుడు; మఖశతమును - మఖ = యజ్ఞములను; శతమున్ = నూటిని; మానుగఁనొనరించి - మానుగన్ = చక్కగా; ఒనరించి = చేసి; యింద్రమానినిగవయంబూని - ఇంద్రమానినిన్ = శచీదేవిని {ఇంద్రమానిని - ఇంద్రుని భార్య, శచీదేవి}; గవయన్ = సురతమునకు; పూని = సిద్దపడి; మునీంద్రులు - ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; మోచిన = మోయుచున్న; యానముపైనుండి - యానమున్ = పల్లకి; పైన్ = మీద; నుండి = నుంచి; కూలెనహి - కూలెన్ = కూలిపోయెను; అహి = సర్పము; యై - ఐ = అయ్యి; నేలన్ = నేలమీదకి.

9-510-ఉ.| అన్నయుఁదండ్రియుంజన - అన్నయున్ = అన్న; తండ్రియున్ = తండ్రి; చనన్ = మరణించగా; యయాతి = యయాతి; మహీపతి = రాజు; యై - ఐ = అయ్యి; చతుర్దిశల్ = నాలుగుదిక్కులు {చతుర్దిశలు - నల్దిక్కులు, 1తూర్పు 2దక్షిణము 3పడమర 4ఉత్తరము}; పన్నుగఁగావఁదమ్ములకుఁబాలిడి - పన్నుగన్ = చక్కగా; కావన్ = పాలించుటకు; తమ్ముల్ = చిన్నసోదరుల; కున్ = కు; పాలిడి = పంచిపెట్టి; శుక్రుని = శుక్రుని యొక్క; కూఁతురున్ - కూతురున్ = కుమార్తెను; సుసంపన్నగుణాభిరామ - సుసంపన్న = మిక్కిలిసమృద్ధిగగల; గుణ = సుగుణములచే; అభిరామన్ = మనోజ్ఞమైనామె; వృషపర్వుని = వృషపర్వుని; కూఁతురునోలినాండ్రుగానన్నయశాలి - కూతురున్ = కుమార్తెను; ఓలినాండ్రు = అరణము దాసి {అరణము - పెండ్లి యందు అల్లునికి ఆడబడచునకు యిచ్చు ధనము }; కాన్ = అగునట్లు; ఆ = ఆ; నయశాలి = నీతిమంతుడు; యీ - ఈ = ఈ; ధరణీచక్రధురంధరుఁడయ్యెఁబేర్మితోన్ - ధరణీచక్ర = భూమండలమును; ధురంధరుడు = పాలించువాడు {ధురంధరుడు - భారము మోయు వాడు, పరిపాలించువాడు}; అయ్యెన్ = అయ్యెను; పేర్మి = గౌరవము; తోన్ = తోటి.

9-511-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; పరీక్షిన్నరేంద్రుండిట్లనియె - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రుండు = రాజు; ఇట్లు = ఇలా; అనియె = అడిగెను.

9-512-ఆ.| పార్థివుఁడు - పార్థివుడు = క్షత్రియుడు; యయాతి = యయాతి; బ్రహ్మర్షి = బ్రహ్మఋషి; భార్గవుఁడల్లుఁడగుట - భార్గవున్ = శుక్రుడు; అల్లుడు = కూతురు భర్త; అగుట = ఔట; మామ = పెండ్లాము తండ్రి; యగుట - అగుట = ఔట; యెట్లు - ఎట్లు = ఎలాగైనది; రాజు = రాజవంశపువాడు; రాచకూఁతు - రాచకూతున్ = రాజవంశపుస్త్రీని; రతిజేయఁదగుగాక - రతిచేయన్ = వివాహముచేసికొన; తగున్ = పద్దతి; కాక = అలాకాకుండగ; విప్రకన్యనొంద - విప్ర = బ్రాహ్మణకులపు; కన్యన్ = కన్యను; ఒందన్ = పొందుట; విహితమగునె - విహితము = పద్దతి; అగునె = అవుతుందా, కాదు.

9-513-వ.| అనిన - అనినన్ = అనగా; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-514-సీ.| దనుజేంద్రు - దనుజ = రాక్షసుల; ఇంద్రున్ = రాజు యొక్క; కూఁతురు - కూతురున్ = కుమార్తె; తరళాక్షి = సుందరి {తరళాక్షి - చలించెడి కన్నులు కలామె, స్త్రీ}; శర్మిష్ఠ = శర్మిష్ఠ; పురములోనొకనాఁడు - పురము = నగరి; లోన్ = లోపల; ఒక = ఒకానొక; నాడు = దినమున; ప్రొద్దుపోక - ప్రొద్దపోక = తోచక; వేవురుబోటులు - వేవురు = వేయిమంది; బోటులు = చెలులు; వెంటరా - వెంటన్ = కూడా; రాన్ = వస్తుండగా; గురుసుత - గురు = గురువు యొక్క; సుత = కూతురు; యగు - అగు = అయినట్టి; దేవయానితోనాట - దేవయాని = దేవయాని; తోన్ = తోటి; ఆటన్ = ఆడుకొనుటను; మరిగి = అలవాటుపడి; పూచిన = పూతపూసియున్న; యెలదోఁట - ఎలదోట = ఉద్యానవనము; పొంత - పొంతన్ = వద్ద; జొంపముగొన్న - జొంపమున్ = గుబురుగ; కొన్న = ఉన్నట్టి; క్రొమ్మావి = మామిడిచెట్టు; చేరువ - చేరువన్ = దగ్గరలో; కొలఁకుఁజేరి - కొలకున్ = కొలను; చేరి = చేరి; యందుఁదమ్ములతేనెలాని - అందున్ = దానిలోని; తమ్ములన్ = పద్మముల యొక్క; తేనెల్ = మకరందమును; ఆని = తాగి; చొక్కుచు - చొక్కుచున్ = పరవశించి; మ్రోయునళుల - మ్రోయు = చప్పుడుచేయుచున్న; అళుల = తుమ్మెదల; ఝుంకృతులకునదిరిపడుచు - ఝుంకృతుల్ = ఝుంకారముల; కున్ = కు; అదిరిపడుచు = ఉలిక్కిపడుతు.

9-514.1-ఆ.| వలువలూడ్చి - వలువలు = బట్టలు; ఊడ్చి = విప్పి; కొలఁకు - కొలకున్ = కొలనులోకి; వడిఁజొచ్చి - వడిన్ = విసురుగా; చొచ్చి = దూకి; తమలోనబెల్లు - తమలోనన్ = వారిలోవారు; పెల్లున్ = మిక్కిలిగా; రేఁగి - రేగి = రెచ్చిపోయి; నీటఁజల్లులాడ - నీటన్ = నీటిలో; చల్లులాడన్ = జలకాలాడుతుండగా; నందినెక్కి - నందిన్ = నందివాహనమును; ఎక్కి = అధిరోహించి; మౌళినిందురోచులుపర్వ - మౌళిన్ = సిగలో; ఇందు = చంద్రుని; రోచులు = కాంతులు; పర్వన్ = పరచుకొనగా; శూలివచ్చెఁగొండచూలితోడ - శూలి = శివుడు {శూలి - త్రిశూలము ఆయుధముగ కలవాడు, శంకరుడు}; వచ్చెన్ = వచ్చెను; కొండచూలి = పార్వతీదేవి; తోడన్ = తోపాటు.

9-515-చ.| మలహరుఁజూచి - మలహరున్ = శివుని {మలహరుడు - మల (దోషములను) హరుడు (తొలగించెడివాడు), శంకరుడు}; చూచి = చూసి; సిగ్గుపడి = లజ్జకలిగి; మానినులందఱు - మానినుల్ = ఇంతులు; అందఱున్ = అందరు; సంభ్రమంబుననన్ = తొట్రుబాటుతో; వలువలుగట్టుచో - వలువలు = వస్త్రములను; కట్టుచో = కట్టుకొనునప్పుడు; దనుజవల్లభుకూఁతురు - దనుజ = రాక్షస; వల్లభు = రాజు; కూతురున్ = పుత్రిక; దేవయాని = దేవయాని యొక్క; దువ్వలువ = దుప్పటము, పైబట్ట; ధరించి = కట్టుకొని; వేగమున - వేగముననన్ = శీఘ్రముగ; వచ్చినఁజూచి - వచ్చినన్ = రాగా; చూచి = కనుగొని; యెఱింగెఱింగినా - ఎఱింగెఱింగిన్ = తెలిసితెలిసి; నా = నా యొక్క; వలువిది - వలువ = బట్ట; ఇది = దీనిని; యెట్లు - ఎట్లు = ఎలా; కట్టికొనివచ్చినదానవు - కట్టికొని = ధరించి; వచ్చినదానవు = వచ్చావు; యంచుఁదిట్టుచున్ - అంచున్ = అనుచు; తిట్టుచున్ = తిడుతూ.

9-516-వ.| దేవయాని = దేవయాని; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-517-శా.| ఆ = ఆ; లోకేశుముఖంబునంగలిగె - లోకేశు = బ్రహ్మదేవుని {లోకేశు - లోకములకు ప్రభువు, బ్రహ్మ}; ముఖంబునన్ = మోమునుండి; కలిగెన్ = పుట్టినది; బ్రాహ్మణ్యంబు - బ్రాహ్మణ్యంబున్ = బ్రాహ్మణకులము; బ్రహ్మంబునా - బ్రహ్మంబున్ = పరబ్రహ్మ; నా = వలె; మేలై - మేలు = ఉత్తమమైనది; ఐ = అయ్యి; వైదికమార్గముల్ - వైదిక = వేదముల యొక్క; మార్గముల్ = విధానములను; దెలుపుచున్ - తెలుపున్ = తెలియజేయును; మిన్నంది = అతిశయించి; యందున్ - అందున్ = వారిలో; మహా = గొప్ప; శీలుర్ = నియమవంతులు; భార్గవులందు - భార్గవుల్ = భృగువంశీయులు; అందున్ = వారిలో; శుక్రుఁడు - శుక్రుడు = శుక్రుడు; సుధీసేవ్యుండు - సుధీ = బుద్ధిమంతులచేత; సేవ్యుండు = పూజింపబడెడివాడు; నే - నేన్ = నేను; వానికింజూలన్ - వాని = అతని; కిన్ = కి; చూలన్ = పుట్టినామెను; నావలువెట్లుగట్టితివి - నా = నా యొక్క ; వలువన్ = వస్త్రమును; కట్టితివి = కట్టుకొంటివి; రక్షోజాతవై - రక్షస్ = రాక్షసవంశమున; జాతవు = పుట్టినామెవు; ఐ = అయ్యి; చేటికా = దాసీ.

9-518-క.| మహిమవతులైన - మహిమవతులు = అధికురాలు; ఐన = అయినట్టి; భూసుర = బ్రాహ్మణ; మహిళల = స్త్రీల; విత్తమ్ములు - విత్తములున్ = సొత్తులు; పెఱ = ఇతర; మగువలకగునే - మగువల = స్త్రీల; కున్ = కు; అగునే = చెందుతాయా; మహిఁబసిఁడిగొలుసులిడినన్ - మహిన్ = లోకములో; పసిడి = బంగారపు; గొలుసులు = హారములు; ఇడినన్ = పెట్టనను; విహితములే = అర్హములా, కాదు; కుక్కలకు - కుక్కల్ = కుక్కల; కున్ = కు; హవిర్భాగంబుల్ = యాగభాగములు.

9-519-క.| మీ = మీ; తండ్రి = తండ్రి; మాకు - మా = మా; కున్ = కు; శిష్యుఁడు - శిష్యుడు = శిష్యుడు; మా = మా; తండ్రి = తండ్రి; గురుండుగొంతమాత్రంబైనంబ్రీతింగావింపక - గురుండు = గురువు; కొంతమాత్రంబు = కొంచముపాటి; ఐనన్ = అయినను; ప్రీతిన్ = ఆదరమును; కావింపక = చూపకుండగ; పరిభూతంజేయుదువె - పరిభూతన్ = అవమానింపబడినామెను; చేయుదువె = చేస్తావా; తులువ = దుష్టురాలా; వోఁడిమిఁజెనఁటీ - వోడిమిన్ = చెడునడతతో; చెనటీ = కుత్సితిరాలా.

9-520-వ.| అని = అని; భర్జించుచున్న = మండిపడుతున్న; దేవయాని = దేవయాని యొక్క; పలుకులు = మాటలు; విని = విని; కరాళించి = నిందించుచు; మ్రోగుచున్న = బుసలుకొడుతున్న; భుజంగి = ఆడ పాము {భుజంగమము - భుజములచే పాకునది, పాము}; చందంబున - చందంబునన్ = వలె; నిట్టూర్పులు = నిట్టూర్పులు; నిగిడించి = వదలి; పెదవులుగొఱుకుచు - పెదవులున్ = పెదవులను; కొరుకుచున్ = కొరుకుతు; శర్మిష్ఠ = శర్మిష్ఠ; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-521-శా.| బిక్షుండై - బిక్షుండు = బిచ్చగాడు; ఐ = అయ్యి; తమ = మీ యొక్క; తండ్రి = తండ్రి; మా = మా యొక్క; జనకునిన్ = తండ్రిని; బిక్షించినందన్ను - బిక్షించినన్ = అడుక్కొనగా; తన్నున్ = అతనిని; సంరక్షింపందుదినింత - సంరక్షింపన్ = కాపాడగా; తుదిన్ = చివరకు; ఇంత = ఇంతపెద్దది; యై - ఐ = అయ్యి; మఱపుతో - మఱపు = మరచిపోవుట; తోన్ = చేత; రాజప్రసూనాకృతిన్రక్షోరాజతనూజతో - రాజ = క్షత్రియపు; ప్రసూన = పుట్టుకకలామె; ఆకృతిన్

= వలె; రక్షస్ = రాక్షస; రాజ = రాజు యొక్క; తనూజ = పుత్రిక {తనూజ - తనువున పుట్టినామె, పుత్రిక}; తోన్ = తోటి; **సుగుణతో** - సుగుణ = బుద్ధిమంతురాలి; తోన్ = తోటి; **నాతో** - నా = నా; తోన్ = తోటి; **సమంబాడెడింగుక్షిన్నోటముగాఁగ** - సమంబున్ = సమానముగా; ఆడెడిన్ = పేలుతున్నది; కుక్షి = కడుపు; స్పోటము = బద్దలు; కాగన్ = అయ్యేలాగున; **దీనిఁజెలులీ** - దీనిన్ = ఈపెను; చెలులు = చెలికత్తెలు; ఈ = ఈ; **కూపంబునంద్రోవరే** - కూపంబునన్ = నూతిలోకి; త్రోవరే = తొయ్యండి.

9-522-వ.| అని = అని; పలికి = చెప్పి.

9-523-ఆ.| **బోటిపిండుచేతఁబొదువంగఁబట్టించి** - బోటి = చెలుల; పిండు = సమూహము; చేతన్ = చేత; పొదువంగ = గట్టిగా; పట్టించి = పట్టింపించి; **రాజసమున** - రాజసమున్ = అధికారగర్వముతో; **దైత్యరాజతనయదొడరి** - దైత్య = రాక్షస; రాజ = రాజు యొక్క; తనయ = కుమార్తె; తొడరి = యత్నించి; **దేవయానిఁద్రోపించె** - దేవయానిన్ = దేవయానిని; త్రోపించెన్ = తోయించెను; **వలువీక** - వలువన్ = బట్టలు; ఈకన్ = ఇవ్వకుండగ; క్రుంకి = మునిగి; **నూతిలోనఁగుతిలఁకొనఁగ** - నూతి = నుయ్యి; లోనన్ = లోపల; కుతిలకొనగన్ = బాధపడునట్లుగా.

9-524-వ.| ఇట్లు = ఈ విధముగ; చేసి = చేసి; శర్మిష్ఠ = శర్మిష్ఠ; **పోయిన** - పోయినన్ = వెళ్ళిపోయిన; **వెనుక** - వెనుకన్ = తరవాత; **యయాతిభూపాలుండు** - యయాతి = యయాతి అనెడి; భూపాలుండు = రాజు; **వేఁట** - వేటన్ = వేటాడెడి; **మార్గంబుననడవిందిరుగుచు** - మార్గంబునన్ = దారిలో; అడవిన్ = అడవి అందు; తిరుగుచున్ = సంచరించుచు; **దైవయోగంబుననా** - దైవయోగంబునన్ = దైవఘటనవలన; ఆ = ఆ; దేవయాని = దేవయాని; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **నూయిజేరంజనుదెంచి** - నూయిన్ = నూతిని; చేరన్ = దగ్గరకు; చనుదెంచి = వచ్చి; **యందు** - అందున్ = దానిలో.

9-525-క.| **బంధువులనెల్లఁజీరుచునందు** - బంధువులన్ = చుట్టాలను; ఎల్లన్ = అందరను; చీరుచున్ = పిలుస్తూ; అందున్ = దానిలో; **జలామగ్ననగ్న** - జల = నీటిలో; ఆమగ్న = మునిగియున్న; నగ్న = వివస్త్ర; **యై** - ఐ = అయ్యి; **వగచుచు** - వగచుచున్ = దుఃఖించుచు; **నిర్బంధమునఁజిక్కి** - నిర్బంధమునన్ = కదలలేనిస్థితిలో; చిక్కి = చిక్కుకొని; **వ్రీడాసింధువున** - వ్రీడా = సిగ్గులు; సింధువునన్ = సముద్రమునందు; మునింగి = మునిగి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **చేడియఁగనియెన్** - చేడియన్ = స్త్రీని; కనియెన్ = చూసెను.

9-526-వ.| కనుంగొని = చూసి.

9-527-శా.| **సప్తాంభోనిధిమేఖలావృతమహాసర్వంసహాకన్యకా** - సప్త = ఏడు; అంభోనిధి = సముద్రములనెడి; మేఖలా = వడ్డాణము; ఆవృత = కట్టుకొన్న; మహా = గొప్ప; సర్వంసహాకన్యకా = భూదేవిని; **ప్రాప్తోద్యద్వరదక్షదక్షిణకరప్రాలంబముంజేసి** - ప్రాప్త = పొంది; ఉద్యత్ = పరిపాలించెడి; వర = శ్రేష్ఠమైన; దక్ష = సమర్థమైన; కర = చెయ్యి అనెడి; ప్రాలంబమున్ = ఆలంబనగనిచ్చుట; చేసి = చేసి; **ప్రోత్క్షిప్తంజేసె** - ప్రోత్క్షిప్తన్ = కాపాడబడినామెను;

చేసెన్ = చేసెను; యయాతిగట్టుకొనఁబైచేలంబు - యయాతి = యయాతి; కట్టుకొనన్ = కట్టుకొనుటకు; పైచేలంబున్ = పైబట్టను; మున్నిచ్చి - మున్ను = ముందుగ; ఇచ్చి = ఇచ్చి; పర్యాప్తస్వేదజలాంగినాళిసముదాయ - పర్యాప్త = మిక్కలిగాతడిసిన; స్వేదజల = చెమటనీరుకల; అంగిన్ = దేహముకలామెను; ఆళి = చెలికత్తెల; సముదాయ = సమూహమునకు; స్వర్గవిన్ = స్వర్గమువంటియామె; భార్గవిన్ = దేవయానిని {భార్గవి - భృగువంశస్థురాలు, దేవయాని}.

9-528-వ.| ఇట్లు = ఈ విధముగ; నూయి - నూయిన్ = నూతిలోంచి; వెడలించిన - వెడలించినన్ = బయటకుతీయగా; రాజునకు - రాజున్ = రాజు; కున్ = కి; రాజవదన = పద్మముఖి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-529-మ.| ననుఁబాణిగ్రహణంబొనర్చితికదా - ననున్ = నన్ను; పాణిగ్రహణంబున్ = చెయ్యిపట్టుకొనుట; ఒనర్చితి = చేసితివి; కదా = కదా; నాభర్తవున్ - నా = నా యొక్క; భర్తవున్ = భర్తవి; నీవ = నీవే; దైవనియోగంబిది - దైవ = దేవుని; నియోగంబున్ = నిర్ణయము; ఇది = ఇది; తప్పదప్పురుషతా - తప్పదు = తప్పదు; ఆ = ఆ; పురుషతా = కచుని యొక్క; వాక్యంబు = పలుకు; సిద్ధంబు = పొల్లుపోదు; సౌఖ్యనివాసున్ - సౌఖ్య = సౌఖ్యములకు; నివాసున్ = నివాసమైన; నిను - నినున్ = నిన్ను; మాని = వదలిపెట్టి; యొండువరునింగాంక్షింప - ఒండు = మరియొక; వరునిన్ = భర్తను; కాంక్షింపన్ = వరించుట; నే - నేన్ = నేన్; నేర్తునే = చేయగలనా, లేను; వనజంబానెడి - వనజంబు = పద్మములపై; ఆనెడి = వాలెడి; తేఁటి - తేటి = మధుపము; యన్యకుసుమావాసంబపేక్షించునే - అన్య = ఇతర; కుసుమ = పూలమీద; ఆవాసంబున్ = ఉండుటను; అపేక్షించునే = కోరునా.

9-530-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

9-531-సీ.| సుగుణాఢ్య - సు = మంచి; గుణ = గుణములను; ఆఢ్య = సంపదకలవాడ; విను = వినుము; నేను = నేను; శుక్రుని = శుక్రుని యొక్క; కూఁతుర - కూతురన్ = పుత్రికను; దేవయానినిదొల్లి - దేవయానినిన్ = దేవయానిని; తొల్లి = ఇంతకుపూర్వము; దేవమంత్రి = బృహస్పతి; తనయుండు = కొడుకు; కచుఁడు - కచుడు = కచుడు; మా = మా; తండ్రిచేత - తండ్రి = తండ్రి; చేతన్ = వలన; మృతసంజీవినిఁదానభ్యసించు - మృతసంజీవనిన్ = మృతసంజీవనీవిద్య {మృతసంజీవని - మృత (మరణించినవారిని) సంజీవని (బతికించెడిది) }; తాన్ = అతను; అభ్యసించు = నేర్చుకొనెడి; వేళనతనిఁగామించిననతడొల్లననవుడునతఁడు - వేళన్ = సమయమునందు; అతనిన్ = అతనిని; కామించినన్ = కోరగా; అతడున్ = అతను; ఒల్లన్ = ఒప్పుకొనను; అనవుడు = అనుటతో; అతడున్ = అతను; నేర్చిన = నేర్చుకొన్నట్టి; విద్య = జ్ఞానము {చతుర్విద్యలు - 1ఆన్వీక్షకి (ఇందు విజ్ఞానము తెలుప బడును) 2త్రయి (ఇందు ధర్మాధర్మములు తెలుపబడును) 3వార్త (ఇందు అర్థానర్థములు తెలుపబడును) 4దండనీతి (ఇందు నయానయములు తెలుపబడును)}; యడఁగిపోవనతని - అడగిపోవన్ = అశక్తముగునట్లు; అతనిన్ = అతనిని; శపించిననతఁడు - శపించినన్ = శపించగా; అతడున్ = అతను; నా = నా యొక్క; భర్త = మొగుడు; బ్రాహ్మణుఁడుగాకుండెడుమని - బ్రాహ్మణుడు = విప్రుడు; కాకుండుము = కాకపోవుగాక; అని = అని; శపించెనది - శపించెన్ = శాపమునిచ్చెను; అది = ఆ.

9-531.1-తే.| **నిమిత్తంబు** - నిమిత్తంబున్ = కారణముచేత; **నాకు** - నా = నా; కున్ = కు; **బ్రాహ్మణుఁడుగాఁడు** - బ్రాహ్మణుడు = బ్రాహ్మణుడు; **ప్రాణనాథుఁడవీవని** - ప్రాణనాధుడవు = భర్తవు; ఈవ = నీవే; అని = అని; **పడఁతి** - పడతి = ఇంతి; **పలుకఁదనదు** - పలుకన్ = చెప్పగా; తనదు = తన యొక్క; **హృదయంబు** - హృదయంబున్ = మనసు; **సెలఁతపైఁదగులుపడినఁదమకమొకయింతయును** - సెలత = యువతి; పైన్ = మీద; తగులుపడిన = తగుల్కొన్నను; తమకము = తొందరపాటు; ఒకయింతయున్ = ఏమాత్రము; లేక = లేకుండగ; **తలఁచి** - తలచి = ఆలోచించి; చూచి = చూసి.

9-532-మత్త.| **దైవయోగముగాక** - దైవయోగమున్ = దైవఘటనవలన; కాక = తప్పించి; **విప్రసుతన్** - విప్ర = బ్రాహ్మణుని; సుతన్ = పుత్రికను; వరించునె = కోరునే, కోరదు; **నామనంబేవిధంబుననీశ్వరాజ్ఞనిట్టిదంచు** - నా = నా యొక్క; మనంబున్ = మనసు; ఏవిధంబునన్ = ఎలాచూసిన; ఈశ్వర = భగవంతుని; ఆజ్ఞ = నిర్ణయము; ఇట్టిది = ఇలా ఉంది; అంచున్ = అనుచు; **వరించె** - వరించెన్ = వరించెను; **ధాత్రీవరుండును** - ధాత్రీవరుండు = రాజు; దేవయానిని = దేవయానిని; **ధీరబుద్ధులకున్** - ధీరబుద్ధుల్ = ధీరుల; కున్ = కు; **మనోభావమొక్కటియే** - మనః = మనసునందలి; భావము = తలపు; ఒక్కటియే = మాత్రమే; **ప్రమాణమభావ్యభావ్యపరీక్షకున్** - ప్రమాణము = సత్యమైనది; భావ్య = సరియైనది; అభావ్య = సరికానిది; పరీక్ష = పరీక్షించుట; కున్ = కు.

9-533-వ.| ఇట్లు = ఈ విధముగ; వరించి = ప్రేమించి; యయాతి = యయాతి; చనిన = వెళ్ళిన; **వెనుక** - వెనుకన్ = తరువాత; దేవయాని = దేవయాని; **శుక్రునికడకుంజని** - శుక్రుని = శుక్రుని; కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్ళి; **శర్మిష్ఠచేసిన** - శర్మిష్ఠ = శర్మిష్ఠ; చేసిన = చేసినట్టి; **వృత్తాంతంబంతయుఁజెప్పి** - వృత్తాంతంబు = సంగతి; అంతయున్ = అంతటిని; చెప్పి = చెప్పి; **కన్నీరుమున్నీరుగా** - కన్నీరు = కన్నీళ్ళు; మున్నీరు = కాలువలుకట్టినట్లు; కాన్ = కాగా; **వగచిన** - వగచినన్ = దుఃఖించగా.

9-534-క.| క్రూరాత్ముల = కఠినుల; **మందిరములఁబౌరోహిత్యంబు** - మందిరములన్ = ఇళ్ళలో; పౌరోహిత్యంబు = పురోహితునిగా చేయుట; **కంటె** - కంటెన్ = కంటెను; **పాపంబీ** - పాపంబు = పాపపుపని; ఈ = ఈ; **సంసారముకంటె** - సంసారము = సంసారము; కంటెన్ = ఇంతకంటె; శిలల్ = రాలినవి ఏరుకుని; **దిని** - తిని = తిని; **యూరక** - ఊరకన్ = ఉరికే; **కాపోతవృత్తినుండుట** - కాపోత = పావురాల; వృత్తిన్ = లాగ; ఉండుటన్ = నివసించుట; **యొప్పున్** - ఒప్పున్ = తగినపని.

9-535-వ.| అని = అని; **వృషపర్వుకడనుండుట** - వృషపర్వుని = వృషపర్వుని; కడన్ = దగ్గర; ఉండుటన్ = ఉండుటను; **నిందించుచు** - నిందించుచున్ = అయిష్టపడుచు; **శుక్రుండా** - శుక్రుండు = శుక్రుడు; ఆ = ఆ; **కూఁతుందోడ్కొని** - కూతున్ = కుమార్తెను; తోడ్కొని = వెంటబెట్టుకొని; **పురంబు** - పురంబున్ = నగరమును; వెడలి = వదలిపెట్టి; **చననయ్యసురవల్లభుండెఱింగి** - చనన్ = వెళ్ళిపోగా; ఆ = ఆ; అసుర = రాక్షస; వల్లభుండు = రాజు; ఎఱింగి = తెలిసి; **శుక్రునివలనం** - శుక్రునిన్ = శుక్రుని; వలనన్ = ద్వారా; **దేవతలగెలువఁదలంచి** - దేవతలన్ = దేవతలను; గెలువన్ =

జయించవలెనని; తలంచి = భావించి; తెరువునకడ్డంబు - తెరువునన్ = దారికి; అడ్డంబు = అడ్డమై; వచ్చి = వచ్చి; పాదంబులపైఁబడి - పాదంబులన్ = పాదాల; పైన్ = మీద; పడి = పడి; ప్రార్థించి = అర్థించి; ప్రసన్నుంజేసినవా - ప్రసన్నున్ = శాంతించినవాని; చేసినన్ = చేయగా; ఆ = అంత; కోపంబు - కోపంబున్ = కోపమును; మాని = వదలిపెట్టి; శుక్రుండు = శుక్రుడు; శిష్యునకిట్లనియె - శిష్యున్ = శిష్యుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను.

9-536-త.| చెలులు = సేవకురాళ్ళు; వేవురుఁదాను - వేవురు = వెయ్యిమంది; తానున్ = ఆమె; నీసుత - నీ = నీ యొక్క; సుత = కూతురు; చేటికైవడి - చేటి = దాసి; కైవడిన్ = వలె; నా = నా యొక్క; సుతంగొలుచుచుండినఁదీఱుఁగోపముగొల్వఁబెట్టెదవేనిని - సుతన్ = పుత్రికను; కొలుచుచుండినన్ = సేవించుతుంటే; తీఱున్ = తగ్గును; గోపము = గోపము; కొల్వన్ = సేవించుటకు; పెట్టెదవు = నియమించెదవు; ఏని = అయినచో; ఈ = ఈ; వెలఁదిఁదోడ్కొనివత్తునావుడు - వెలదిన్ = యువతిని; తోడ్కొని = కూడ తీసుకొని; వత్తును = వచ్చెదను; వేగ - వేగన్ = శీఘ్రమే; రమ్మని - రమ్ము = రా; అని = అని; భార్గవింగొలువఁబెట్టె - భార్గవిన్ = దేవయానిని; కొలువన్ = సేవించుటకు; పెట్టెన్ = పంపించెను; సురారివర్యుఁడుగూఁతు - సురారివర్యుడున్ = రాక్షసరాజు; కూతున్ = పుత్రికను; నెచ్చలిపిండుతోన్ - నెచ్చలి = చెలుల; పిండు = సమూహము; తోన్ = తోటి.

9-537-మ.| చలమింకేలని - చలము = పంతము; ఇంక = ఇంకా; ఏలన్ = ఎందుకు; అని = అని; తన్నుఁదండ్రి - తన్ను = తనను; తండ్రి = తండ్రి; పనుపన్ = పంపించగా; శర్మిష్ఠ = శర్మిష్ఠ; సన్నిష్ఠతో - సత్ = మంచి; నిష్ఠ = నియమము; తోన్ = తోటి; జలజాతాస్యలు = పద్మముఖిలు; సద్వయస్యలు - సత్ = మంచి; వయస్యలున్ = వయసులోనున్నవారు; సహస్రంబున్నజస్రంబుఁదన్నలమన్ - సహస్రంబున్ = వెయ్యిమంది; అజస్రంబున్ = అనవరతము; తన్ను = తనను; అలమన్ = చుట్టుచేరి ఉండన్; దాసి = సేవకురాలు; సుదాసి = అరణము దాసి {అరణము - పెండ్లి యందు అల్లునికి ఆడబడచునకు యిచ్చు ధనము}; యయ్యెఁబగవాయన్ - అయ్యెన్ = అయినది; పగ = పగను; వాయన్ = చల్లార్చుటకు; భూరికోపానలాకలితగ్లానికి - భూరి = అతిమిక్కలి; కోప = కోపము అనెడి; అనల = అగ్ని వలన; కలిత = కలిగిన; గ్లాని = బడలినామె; కిన్ = కి; దేవయానికి - దేవయాని = దేవయాని; కిన్ = కి; మహాగర్వోద్యమస్థానికిన్ - మహా = గొప్ప; గర్వ = గర్వము; ఉద్యమ = ఉద్రేకమునకు; స్థాని = ఆటపట్టుయైనామె; కిన్ = కి.

9-538-వ.| అంత = అంతట.

9-539-ఉ.| ఆతతమైన - ఆతతము = అధికము; ఐన = అయినట్టి; వేడ్క - వేడ్కన్ = ఉత్సాహముచేత; దనుజాధిపమంత్రి = శుక్రుడు {దనుజాధిపమంత్రి - రాక్షసరాజు యొక్క పురోహితుడు, శుక్రుడు}; సురారినందనోపేతఁదనూభవంబిలిచి - సురారి = వృషపర్వుని {సురారి - దేవతల శత్రువు, వృషపర్వుడు}; నందన = పుత్రికచే; ఉపేత = సేవింపబడుచున్న; తనూభవన్ = కూతురును; పిలిచి = పిలిచి; పెండ్లియొనర్చె - పెండ్లి = వివాహము; ఒనర్చెన్ = చేసెను; మహావిభూతికింబ్రీతి - మహా = గొప్ప; విభూతి = సంపదలుకలవాని; కిన్ = కి; ప్రీతిన్ = ఇష్టముగా; మహోగ్రజాతికినభీతికి - మహోగ్రజాతి = క్షత్రియకులమువాని; కిన్ = కి; అభీతి = భయములేనివాని; కిన్ = కి; సాధువినీతికిన్ - సాధు = సాధువులపట్ల; వినీతి =

వినయముకలవాని; కిన్ = కి; సితఖ్యాతికి - సిత = స్వచ్ఛమైన; ఖ్యాతి = కీర్తికలవాని; కిన్ = కి; భిన్నదుఃఖబహుకార్యభియాతికినయ్యయాతికిన్ - భిన్న = అనేకమైన; దుఃఖ = దుఃఖములతో; బహుకార్యా = ఊడ్చిపెట్టబడిన; అభియాతి = శత్రువులుకలవాని; కిన్ = కి; ఆ = ఆ; యయాతి = యయాతి; కిన్ = కి.

9-540-వ.| ఇట్లు = ఈ విధముగ; యయాతికి - యయాతి = యయాతి; కిన్ = కి; దేవయానినిచ్చి - దేవయానినిన్ = దేవయానిని; ఇచ్చి = భార్యగానిచ్చి; శుక్రుండు = శుక్రుడు; శర్మిష్ఠాసంగమంబు - శర్మిష్ఠా = శర్మిష్ఠ యొక్క; సంగమంబున్ = కవయుట; చేయకుమని - చేయకుము = చేయవద్దు; అని = అని; యతని - అతని = అతనిని; నియమించి = హెచ్చరించి; పనిచె - పనిచెన్ = పంపించెను; పిదప - పిదపన్ = తరువాత; దేవయానియునయ్యయాతివలన - దేవయానియున్ = దేవయాని; ఆ = ఆ; యయాతి = యయాతి; వలన = కి; యదుతుర్వసులను - యదు = యదువు; తుర్వసులు = తుర్వసుడులు; అను = అనెడి; కుమారులంగనియెను - కుమారులన్ = పుత్రులను; కనియెను = పుట్టించెను; ఒక్క = ఒకానొక; రేయి = రాత్రి; చెఱంగుమాసి = ఋతుమతియై; దేవయాని = దేవయాని; వెలుపలనున్నయెడ - వెలుపలనున్న = బయటున్న; ఎడన్ = సమయమునందు; శర్మిష్ఠ = శర్మిష్ఠ; యెడరు - ఎడరు = అవకాశమునకై; వేచి = ఎదురుచూసి; యేకాంతంబున - ఏకాంతంబునన్ = ఒంటరిగా; యయాతికడకుంజని - యయాతి = యయాతి; కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్ళి; చెఱకువింటిజోదు = మన్మథుని {చెఱకువింటిజోదు - చెరుకుగడ విల్లుగా కలవాడు, మన్మథుడు}; పువ్వుటంపఱకోహటించి - పువ్వు = పూల; అంపఱన్ = బాణముల; కిన్ = కు; ఓహటించి = జంకి; తన = తన యొక్క; తలంపుజెప్పిన - తలంపు = కోరిక; చెప్పినన్ = చెప్పగా.

9-541-ఉ.| ఆ = ఆ; జవరాలిఁజూచి - జవరాలిన్ = యౌవనవతిని; చూచి = చూసి; మనమాఁపగలేక - మనమున్ = మనసు; ఆపగలేక = పట్టలేక; మనోభవార్తుఁడై - మనోభవ = మన్మథునిచే {మనోభవుడు - మనసున పుట్టువాడు , మన్మథుడు}; ఆర్తుడు = బాధింపబడినవాడు; ఐ = అయ్యి; యా - ఆ = ఆ; జనభర్త = రాజు {జనభర్త - జనులప్రభువు, రాజు}; మున్ను = ఇంతకుముందు; కవి = శుక్రాచార్యుడు; యాడిన - ఆడిన = చెప్పిన; మాటదలంచి - మాటన్ = హెచ్చరికను; తలంచి = గుర్తుంచుకొని; యైనఁజేతోజసుఖంబులందనిపెఁద్రోవఁగవచ్చునె - ఐనన్ = కూడా; చేతోసుఖంబులన్ = రతిసౌఖ్యములతో; తనిపెన్ = తృప్తిపరచెను; త్రోవగన్ = తప్పించుకొనుటకు; వచ్చునే = సాధ్యమా, కాదు; దైవయోగముల్ - దైవయోగంబుల్ = దైవఘటన; రాజఁట - రాజు = అతనురాజు; అటన్ = అట; సద్రహస్యమఁట - సత్ = మిక్కిలి; రహస్యము = గుట్టువ్యవహారము; అటన్ = అట; రాజకుమారిని = రాకుమారిని; మాననేర్చునే - మాననన్ = వదల; నేర్చునే = కలడా.

9-542-వ.| ఇట్లు = ఇట్లు; యయాతివలన - యయాతి = యయాతి; వలన = వలన; శర్మిష్ఠ = శర్మిష్ఠ; గర్భంబై - గర్భంబు = గర్భముధరించినామె; ఐ = అయ్యి; క్రమంబున - క్రమంబున్ = వరుసగా; ద్రుహ్యుండునునువుఁబూరువునన - ద్రుహ్యుండున్ = ద్రుహ్యుడు; అనువున్ = అనువు; పూరువున్ = పూరువు; అనన్ = అనెడి; మువ్వురు = ముగ్గురు (3); తనయులంగాంచెనంత - తనయులన్ = కొడుకులను; కాంచెన్ = కనెను; అంతన్ = అంతట; దేవయాని = దేవయాని;

**తద్వృత్తాంతంబంతయునెఱింగి** - తత్ = ఆ; వృత్తాంతంబు = సంగతి; అంతయున్ = అంతా; ఎఱింగి = తెలిసి; కోపించి = కోపగించి; **శుక్రుకడకుంజని** - శుక్రున్ = శుక్రుని; కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్లి; **క్రోధమూర్ఛిత** - క్రోధ = కోపముతో; మూర్ఛిత = వివశురాలు; **యై** - ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు; యయాతి = యయాతి; **వెంటజని** - వెంటన్ = కూడ; చని = వెళ్లి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-543-ఆ.| **మామకేల** - మామ = మామయ్య; కిన్ = కి; ఏలన్ = ఎందుకు; **చెప్ప** - చెప్పన్ = చెప్పుట; మాను = వదలిపెట్టు; సరోజాక్షి = పద్మనయన; **దనుజతనయఃబొంది** - దనుజతనయన్ = శర్మిష్ఠతో; పొంది = కవయుటజేసి; **తప్పుపడితిఃగామినయిన** - తప్పుపడితిన్ = తప్పుచేసితిని; కామిని = అనురక్తికలవాడను; అయిన = ఐన; **నన్నుఃగరుణింపు** - నన్నున్ = నన్ను; కరుణింపు = కనికరించుము; **పతిమాట** - పతి = భర్త యొక్క; మాటన్ = మాట; **తండ్రిమాటకంటెఃదగును** - తండ్రి = తండ్రి యొక్క; మాటన్ = మాట; కంటెన్ = కంటె; తగున్ = మన్నింపదగినది; **సతికి** - సతి = ఇల్లాలి; కిన్ = కి.

9-544-వ.| అని = అని; పలికి = చెప్పి; **పాదంబులకెఱఁగిననయ్యింతి** - పాదంబుల్ = కాళ్ళ; కున్ = మీద; ఎఱిగినన్ = పడినను; **యొడంబడక** - ఒడంబడక = ఒప్పుకొనక; **యుండెనంతనది** - ఉండెన్ = ఉండెను; అంతన్ = అంతట; అది = ఆ సంగతి; **యెఱింగి** - ఎఱింగి = తెలిసి; **శుక్రుండిట్లనియె** - శుక్రుండు = శుక్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-545-క.| **నామాటఃద్రోచి** - నా = నా యొక్క ; మాటన్ = హెచ్చరికను; త్రోచి = కాదని; **దానవభామనుబొందితివి** - దానవభామనున్ = శర్మిష్ఠను; పొందితివి = కూడితివి; ధరణిపాలక = రాజ; తగవే = సరియైనదా, కాదు; **యేమాట** - ఏమాట = చెప్పినది ఏమిటి; **యేది** - ఏది = ఏమిటి; రూపము = ఫలితము; **కాముకులకు** - కాముకుల్ = కాముకులైనవారి; కున్ = కి; **లోలుపులకుఃగలవే** - లోలుపుల్ = ప్రలోభచిత్తులైనవారి; కున్ = కి; కలవే = ఉండునా, ఉండవు; నిజముల్ = సత్యనిష్ఠ.

9-546-వ.| అని = అని; పలికి = చెప్పి; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **వనితాజనహేయంబయిన** - వనితా = స్త్రీ; జన = సమూహములకు; హేయంబు = అసహ్యించుకొనెడి; **ముదిమిపొందెడుమని** - ముదిమి = ముసలితనము; పొందెడుము = పొందుగాక; అని = అని; శపియించిన = శాపమిచ్చిన; యయాతి = యయాతి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ ; అనియె = పలికెను.

9-547-క.| మామా = మామయ్యా; నా = నా; **పైఁగోపము** - పైన్ = మీద; కోపమున్ = కోపమును; మానూ = మానివేయుము; నీ = నీ యొక్క; **పుత్రియందు** - పుత్రి = కుమార్తె; అందున్ = ఎడల; మానవు = వదలలేదు; **నాకుంగామోపభోగవాంఛలు** - నా = నా; కున్ = కు; కామోపభోగవాంఛలు = పొందెడికోరికలు; ప్రేమన్ = ప్రీతిగా;

**రమియించి** - రమియించి = పొంది; **ముదిమిఁబిదపందాల్తున్** - ముదిమిన్ = ముసలితనమును; పిదపన్ = తరువాత; తాల్తున్ = ధరించెదను.

9-548-వ.| అని = అని; పలికి = అడిగి; **యనుజ్ఞగొని** - అనుజ్ఞ = అంగీకారము; కొని = తీసుకొని; **దేవయానిందోడ్కొని** - దేవయానిన్ = దేవయానిని; తోడ్కొని = తీసుకొని; **పురంబునకుంజని** - పురంబున్ = తన నగరమున; కున్ = కు; చని = వెళ్ళి; **పెద్దకొడుకగు** - పెద్దకొడుకు = ప్రథమపుత్రుడు; అగు = ఐన; **యదువుంబిలిచి** - యదువున్ = యదువును; పిలిచి = పిలిచి; యయాతి = యయాతి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

9-549-శా.| నీ = నీ యొక్క; **తల్లింగనినట్టి** - తల్లిన్ = తల్లిని; కనినట్టి = పుట్టించిన; **శుక్రువలనన్** - శుక్రుని = శుక్రుని; వలనన్ = మూలముగ; **నేఁడీ** - నేడు = ఇవాళ; ఈ = ఈ; **జరంబొందితిన్** - జరన్ = ముసలితనమును; పొందితిని = వచ్చినది; నా = నా యొక్క; తండ్రీ = తండ్రీ; **యదునామధేయ** - యదు = యదువు అనెడి; నామధాయ = పేరు కలవాడ; తనయా = కుమారా; నా = నా యొక్క; **వృద్ధతందాల్పవే** - వృద్ధతన్ = ముసలితనమును; తాల్పవే = ధరించుము; నీ = నీ యొక్క; **తారుణ్యము** - తారుణ్యమున్ = యౌవనమును; **నాకునీవె** - నా = నా; కున్ = కు; ఈవె = ఇమ్ము; **తనివో** - తనివోన్ = తనివితీరునట్లు; **నిండారగొన్నాళ్ళు** - నిండార = పూర్తిగా; కొన్ని = కొద్ది; నాళ్ళు = రోజులు; **నేఁజేతోజాతసుఖంబులందిరిగెదన్** - నేన్ = నేను; చేతోజాత = మన్మథ {చేతోజాతుడు - చిత్ (మనసున) జాత (పుట్టువాడు), మన్మథుడు}; సుఖంబులన్ = సౌఖ్యములందు; తిరిగెదన్ = తిరుగుతాను; **శృంగారినై** - శృంగారిని = రతిలోమునిగితేలువానిని; ఐ = అయ్యి; పుత్రకా = కొడుకా.

9-550-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **తండ్రికి** - తండ్రి = తండ్రి; కిన్ = కి; **యదుండిట్లనియె** - యదుండు = యదుడు; ఇట్లు = ఇలా; అనియె = చెప్పెను.

9-551-శా.| **కాంతాహేయము** - కాంతా = స్త్రీలకు; హేయము = అసహ్యించుకొనేది; **దుర్వికారము** - దుర్ = మిక్కలి; వికారము = వికారమైనది; **దురాకండూతిమిశ్రంబు** - దురా = మిక్కలి; కండూతి = కీర్తికాంక్షతో; మిశ్రంబు = కూడినది; **హృచ్చింతామూలము** - హృత్ = మనసున; చింతా = చికాకుపడుటకు; మూలమున్ = మూలమైనది; **పీనసాన్వితము** - పీనసా = పడిశము, రొంప; ఆన్వితము = పట్టునది; **ప్రస్వేదవ్రణాకంపన** - ప్ర = మిక్కిలి; స్వేదా = చెమట; వ్రణ = కురుపులు; ఆకంపన = వణుకు; **శ్రాంతిస్ఫోటకయుక్తమీ** - శ్రాంతి = అలసట; స్ఫోటక = బొబ్బరోగములతో; యుక్తము = కూడినది; ఈ = ఈ; **ముదిమి** - ముదిమిన్ = ముసలితనము; **వాంఛందాల్చి** - వాంఛన్ = కోరి; తాల్చి = తెచ్చుకొని; నానా = అనేక; **సుఖోపాంతంబైన** - సుఖ = సౌఖ్యములకు; ఉపాతంబున్ = అనుకూలమైనది; ఐన = అయినట్టి; **వయోనిధానమిది** - వయో = వయస్సునకు; నిధానము = ఆటపట్టైనది; ఇది = ఇది; **యయ్యా** - అయ్యా = నాయనా; తేర = తీరికూచుని; **యీవచ్చునే** - ఈవచ్చునే = ఇవ్వచ్చునా,కూడదు.

9-552-వ.| అని = అని; యదుండొడంబడకున్న - యదుండు = యదుడు; ఒడంబడకున్న = ఒప్పుకోకపోవుటచే; యయాతి = యయాతి; దుర్వసు = దుర్వసుడు; ద్రుహ్యాదులనడిగిన - ద్రుహ్య = ద్రుహ్యుడు; ఆదులన్ = మున్నగువారిని; అడిగినన్ = అడుగగా; వారును - వారునున్ = వారుకూడ; యదువు = యదుడు; పలికినట్ల - పలికిన = చెప్పిన; అట్ల = విధముగనే; పలికినఁగడగొట్టు - పలికినన్ = చెప్పగా; కడగొట్టు = అందరిలోకిచిన్న; కుమారుండైన - కుమారుడున్ = పుత్రుడు; ఐన = అయినట్టి; పూరువునకిట్లనియె - పూరువున్ = పూరువున; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

9-553-ఉ.| పిన్నవుగాని - పిన్నవున్ = చిన్నవాడవు; కాని = కాని; నీవు - నీవున్ = నీవు; కడుఁబెద్దవు - కడున్ = మిక్కలి; పెద్దవాడవు = పెద్దవాడవు; బుద్ధుల - బుద్ధులన్ = మంచిబుద్దుల; యందు - అందున్ = విషయములో; రమ్ము = రా; నా = నా; యన్న - అన్న = తండ్రి; మదాజ్ఞ - మత్ = నా యొక్క ; ఆజ్ఞన్ = ఉత్తరువును; దాఁటవుగదన్న - దాటవుగద = తోసిపుచ్చవుకదా; అన్న = నాయనా; వినీతుఁడవన్న - వినీతుడవు = అణకువకలవాడవు; అన్న = నాయనా; నీవు - నీవున్ = నీవు; నీ = నీ యొక్క; యన్నలు - అన్నలున్ = పెద్దసోదరులు; చెప్పినట్లు - చెప్పిన = చెప్పిన; అట్లున్ = విధముగ; పరిహారము = తోసిపుచ్చుచు; చెప్పకుమన్న - చెప్పకుము = చెప్పవద్దు; అన్న = తండ్రి; నా = నా యొక్క; జరన్ = ముసలితనమును; మన్ననదాల్చి - మన్ననన్ = మన్నించి; తాల్చి = గ్రహించి; నీ = నీ యొక్క; తరుణిమంబొనగూర్చుము - తరుణిమన్ = యౌవనమును; ఒనగూర్చుము = కలిగించుము; నాకుఁబుత్రకా - నా = నా; కున్ = కు; పుత్రకా = కుమారా.

9-554-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; గురుభక్తిగుణాధారుండయిన - గురు = పితృ; భక్తిన్ = భక్తి; గుణ = గుణములు; ధారుండు = కలిగినవాడు; అయిన = ఐనట్టి; పూరుండిట్లనియె - పూరుండు = పూరుడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

9-555-శా.| అయ్యా = తండ్రీ; నన్నిటు - నన్నున్ = నన్ను; వేఁడనేల - వేడన్ = ప్రార్థించుట; ఏలన్ = ఎందుకు; భవదీయాజ్ఞాసముల్లంఘనంబయ్యుండంబరిహారమున్నొడువ - భవదీయ = నీ యొక్క ; ఆజ్ఞా = ఉత్తరువును; సముల్లంఘనంబు = దాటుట; అయ్యుండన్ = చేయుటకు; పరిహారమున్ = తోసిపుచ్చుటను; నొడువన్ = చెప్పుటకు; నేనన్యాయినే - నేన్ = నేను; అన్యాయుండనే = అధర్మపరుడనా, కాదు; నీ = నీ యొక్క; జరన్ = వృద్ధత్వమును; నెయ్యంబొప్పఁగఁదాల్చి - నెయ్యంబు = సంతోష; ఒప్పగన్ = పూర్వకముగ; తాల్చి = ధరించి; నా = నా యొక్క; తరుణిమన్ - తరుణిన్ = యౌవనమును; నీకిచ్చెదంబంపినంగయ్యంబాడెడి - నీ = నీ; కున్ = కు; ఇచ్చెదన్ = ఇచ్చెదను; కయ్యంబు = పేచీలు; ఆడెడి = పెట్టెడి; పుత్రకుండు = కుమారుడు; క్రిమిసంకాశుండుగాకుండునే - క్రిమి = పురుగుతో; సంకాశుండు = సమానమైనవాడు; కాకుండునే = కాకపోవునే, అవును.

9-556-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

9-557-క.| **మునివృత్తి** - మునివృత్తిన్ = తపసుస్సుచేయుటచే; **డయ్యనేటికి** - డయ్యన్ = కృశించుట; ఏటికిని = ఎందులకు; జనపాలక = రాజా; **సుగతిఁగోరు** - సుగతిన్ = సద్గతిని; కోరు = కోరెడి; **సత్పురుషులకుందనుఁగన్న** - సత్పురుషుల్ = మంచివారి; కున్ = కి; తన్నున్ = తనను; కన్న = పుట్టించిన; **తండ్రిజెప్పిన** - తండ్రి = తండ్రి; చెప్పిన = చెప్పినట్టి; **పని** - పనిన్ = పనిని; **చేసిన** - చేసినన్ = చేసినచో; **సుగతిగొంగుపసిఁడియ** - సుగతిన్ = సద్గతులు; కొంగుపసిడియ = కొంగుబంగారము; కాదే = కాదా, అవును.

9-558-క.| పనుపక = చెప్పకమునుపే; **చేయుదురధికులు** - చేయుదురు = చేసెదరు; అధికులు = ఉత్తములు; **పనిచిన** - పనిచినన్ = ఆజ్ఞాపించినాక; **మధ్యములు** - మధ్యములున్ = మధ్యములు; **వొందుపఱతురు** - వొందుపఱతురున్ = సమకూర్చెదరు; తండ్రుల్ = తండ్రులు; **పని** - పనిన్ = పనిని; చెప్పి = తెలిపి; కోరి = కావాలని; **పనిచిననవిశము** - పనిచినన్ = ఆజ్ఞాపించినాక; అనిశము = ఎల్లప్పుడు; మాఱాడు = ఎదురుచెప్పెడి; **పుత్రులధములుదండ్రీ** - పుత్రుల్ = కొడుకులు; అధములున్ = నీచులు; తండ్రీ = తండ్రీ.

9-559-వ.| అని = అని; పలికి = చెప్పి; పూరుండు = పూరుడు; **ముదిమి** - ముదిమిన్ = ముసలితనమును; చేకొని = స్వీకరించి; తన = తన యొక్క; **లేబ్రాయంబు** - లేబ్రాయంబున్ = లేతవయసును; **యయాతికిచ్చెను** - యయాతి = యయాతి; కిన్ = కి; ఇచ్చెను = ఇచ్చెను; **అయ్యయాతియుందరుణుండై** - ఆ = ఆ; యయాతియున్ = యయాతి; తరుణుండు = యౌవనవంతుడు; ఐ = అయ్యి.

9-560-శా.| **ఏడౌ** - ఏడు = ఏడు (7); ఔ = ఐనట్టి; **ద్వీపములేడు** - ద్వీపముల్ = ద్వీపములు {సప్తద్వీపములు - 1జంబూ 2ప్లక్ష 3శాల్మలీ 4కుశ 5క్రౌంచ 6శాక 7పుష్కర ద్వీపములు}; ఏడు = ఏడు (7); **వాడలుగ** - వాడలు = పేటలు; కన్ = అయినట్లు; **సర్వేలాతలంబెల్లఁబెన్వీడై** - సర్వ = సమస్తమైన; ఇలాతలంబున్ = భూమండలమును; ఎల్లన్ = అంతటిని; పెన్ = పెద్ద; వీడు = రాజ్యముగా; ఐ = చేసుకొని; **వోఁడిమినేలుచుంబ్రజలనన్వేషించి** - వోడిమిన్ = చక్కటిపద్ధతులతో; ఏలుచున్ = పరిపాలించుతు; ప్రజలన్ = ప్రజలను; అన్వేషించి = పరిశీలించి; **రక్షించుచుందోడన్** - రక్షించుచున్ = కాపాడుతు; తోడన్ = తోడునీడగా; భార్గవి = దేవయాని; **రా** - రాన్ = వస్తుండగా; **మనోజసుఖసంతోషంబులందేలుచుంగ్రీడించెన్** - మనోజ = మన్మథ {మనోజుడు - మనసున పుట్టువాడు , మన్మథుడు}; సుఖ = సౌఖ్యములు; సంతోషంబులన్ = ఆనందములలో; తేలుడున్ = తేలియాడుచు; క్రీడించెను = విహరించెను; **నియతేంద్రియుండగుచునా** - నియతేంద్రియుండు = ఇంద్రియలోలుడు; అగుచున్ = అగుచు; ఆ = ఆ; **క్రీడాతిరేకంబులన్** - క్రీడా = విహారణలలో; అతిరేకంబులన్ = అతిశయములతో.

9-561-క.| **మర్మంబులనతి** - మర్మంబులన్ = గుట్టుమట్టులతో; అతి = మిక్కిలి; **సాధ్వీధర్మంబుల** - సాధ్వీ = పతివ్రతా; ధర్మంబులన్ = లక్షణములతో; **దేవయానిదన** - దేవయానిన్ = దేవయాని; తన = తన యొక్క; ప్రాణేశున్ = భర్తను; **నర్మముల** - నర్మములన్ = మేలములతో; **మనోవాక్తను** - మనస్ = భావముల; వాక్కు = మాటల; తను = శరీరముల;

కర్మంబులనొండులేక - కర్మంబులన్ = పనులలోను; ఒండు = వ్యతికరము; లేక = లేకుండగ; కడు - కడున్ = మిక్కిలి; మెప్పించెన్ = సంతోషింపజేసెను.

9-562-శా.| ఆకాశంబున - ఆకాశంబునన్ = నింగిని; మేఘబృందము - మేఘ = మబ్బుల; బృందమున్ = గుంపు; ఘనంబై - ఘనంబు = పెద్దవి; ఐ = అయ్యి; సన్నమై - సన్నము = చిన్నవిగ; ఐ = అయ్యి; దీర్ఘమై - దీర్ఘము = పొడవైనవి; ఐ = అయ్యి; యేకంబై - యేకంబు = ఒకటే; ఐ = అయిపోయి; బహురూపమై - బహు = అనేక; రూపము = స్వరూపములవి; ఐ = అయ్యి; యడఁగునట్లే - అడగున్ = అణగు; అట్లున్ = ఆవిధముగ; ఏ = ఏ; దేవుగర్భంబులో - దేవు = భగవంతుని; గర్భంబు = కడుపు; లోన్ = లోపల; లోకశ్రేణి - లోక = భువనముల; శ్రేణి = సముదాయములు; జనించుచున్ = పుట్టునో; మెలఁగుచున్ - మెలగుచున్ = ప్రవర్తిల్లునో; లోపించునా - లోపించుచున్ = లయమైపోవునో; ఆ = ఆ; దేవు = భగవంతుని; సుశ్రీకాంతున్ = నారాయణుని {సుశ్రీకాంతుడు - సు (శుభకరమైన) శ్రీ (లక్ష్మీదేవి) కాంతున్ (భర్త) , విష్ణువు}; హరిఁగూర్చి - హరిన్ = నారాయణుని; గూర్చి = గురించి; యాగములు - యాగముల్ = యజ్ఞములు; చేసెన్ = ఆచరించెను; నాహుషుండిమ్ములన్ - నాహుషుండు = యయాతి {నాహుషుడు - నహుషుని పుత్రుడు , యయాతి}; ఇమ్ములన్ = ప్రీతితో.

9-563-వ.| మఱియును = ఇంకను.

9-564-ఉ.| చెలికాండ్రంగరులన్ - చెలికాండ్రన్ = ఆప్తులను; కరులన్ = ఏనుగులబలగమును; రథమ్ముల - రథమ్ములన్ = రథములబలగమును; భటశ్రేణిందురంగంబులంగలలోఁగన్న - భటశ్రేణిన్ = కాల్బలములను; తురంగంబులన్ = అశ్వబలములను; కల = స్వప్నము; లోన్ = అందు; కన్న = చూసిన; ధనావళిన్ - ధనాళిన్ = సంపదలతో; సమములంగాఁజూచుచుచున్ - సమములన్ = సమానమైనవాని; కాన్ = అయినట్లు; చూచుచున్ = చూస్తూ; భార్యతోబలు - భార్య = పెండ్లాము; తోన్ = తోటి; పలు = అనేక; వేలేండ్లు - వేల = వేలకొలది; ఏండ్లున్ = సంవత్సరములు; మనోజభోగలహరీపర్యాప్తుఁడై - మనోజ = మన్మథ; భోగలన్ = సౌఖ్యములనెడి; లహరీ = తరంగములలో; పర్యాప్తుడు = విహరించువాడు; ఐ = అయ్యి; తెలియున్ = ఓలలాడినను; బలుతృష్ణంగడఁగానకెంతయు - పలు = మిక్కలి; తృష్ణన్ = మోహము; కడన్ = తుది; కానక = చూడలేక; ఎంతయున్ = అత్యధికముగ; మహాబంధంబులన్ = లౌకికబంధములలో; స్రుక్కుచున్ = చిక్కిపోతూ.

9-565-వ.| ఒక్క = ఒకానొక; దినంబుననాత్మజ్ఞానంబునంజేసి - దినంబునన్ = రోజు; ఆత్మ = తనలోని; జ్ఞానంబునన్ = జ్ఞానము; చేసి = వలన; కాంతానిమిత్తంబున - కాంతా = స్త్రీలోలత్వము; నిమిత్తంబునన్ = వలన; మోసపోవుట = మోహములో పడుట; యెఱింగి - ఎఱింగి = తెలిసికొని; యయాతి = యయాతి; యతివిషాదంబునొంది - అతి = మిక్కలి; విషాదంబున్ = దుఃఖమును; ఒంది = పొంది; దేవయానికిట్లనియె - దేవయానిన్ = దేవయాని; కిన్ = కి; ఇట్లు = ఇలా; అనియెన్ = చెప్పెను;

9-566-క.| మన = మన యొక్క; చారిత్రమువంటిది - చారిత్రంబున్ = చరిత్ర; వంటిది = లాంటిది; వినుమితిహాసంబుగలదు - వినుము = వినుము; ఇతిహాసంబున్ = జరిగిన కథ; కలదు = ఉంది; వృద్ధజనములున్ - వృద్ధజనములున్ = జ్ఞానులు; మునులును - మునులున్ = ఋషులు; మెత్తురు - మెత్తురున్ = మెచ్చుకొనెదరు; నీవును - నీవునున్ = నీవుకూడ; మనమునసంగీకరింపు - మనమునన్ = మనసునందు; అంగీకరింప = గ్రహించుము; మంజులవాణీ = మధురభాషిణీ.

9-567-వ.| అది = అది; యెట్టిదనిన - ఎట్టిది = ఎలాంటిది; అనినన్ = అనగా. 9-568-సీ.| అజమొకండడవిలోనరుగుచుండాఁగర్మఫలమున - అజము = మేకపోతు {అజ - మేకపోతు, అజము - కొన్ని పనసలుగల వేదభాగము, అనువాకము}; ఒకండు = ఒకటి; అడవి = అడవి; లోనన్ = లోపల; అరుగుచున్ = తిరుగుతు; తాన్ = అది; కర్మ = చేసుకొన్న కర్మల; ఫలంబునన్ = ఫలితముగా; నూతిలోపలికి - నూతి = నుయ్యి; లోపలి = లోపలి; కిన్ = కి; జాఱి = పడిపోయి; లోఁగెడి - లోగెడి = అణగిపోతున్న; ఛాగినాలోకించి - ఛాగిన్ = ఆడుమేకను; ఆలోకించి = చూసి; కామి = కామించినది; యై - ఐ = అయ్యి; కొమ్మున - కొమ్మునన్ = కొమ్ముతో; దరిఁగొంతగూలఁద్రొచి - దరిన్ = గట్టును; కొంతన్ = కొంతవరకు; కూలద్రోచి = కూలగొట్టి; వెడలింపన - వెడలింపన్ = బయటకుతేగా; ఆ = ఆ; చ్ఛాగి - ఛాగి = ఆడుమేక; విభునిగాఁగోరిననగుఁగాక - విభునిన్ = భర్త; కాన్ = కమ్మని; కోరినన్ = అడుగగా; అగుగాక = అలాగే; యని - అని = అని; తానునదియుఁదిరుగనెన్నియేనినిదన్నునెంత - తానున్ = తను; అదియున్ = అది; తిరుగన్ = జతకట్టితిరుగుతుడగ; ఎన్నియేనినిన్ = ఎన్నివిధములైన; తన్నున్ = తనను; ఎంత = ఎంత; కామించినవన్నిటికిని - కామించినన్ = ప్రేమించిన; అన్నిటి = అన్నిటి; కినిన్ = కి; భర్త = భర్త; యై - ఐ = అయ్యి; తనర్చి = తృప్తిపరచి.

9-568.1-తే.| వానిసే - వానిన్ = దానిని; ఏ = ఎల్ల; ప్రొద్దు = వేళలందు; రతులకు - రతుల్ = సురత; వశలఁజేసి - వశలన్ = పరవశలును; చేసి = చేసి; సొరిదిఁగ్రీడించిక్రీడించి - సొరిదిని = క్రమముగ; క్రీడించిక్రీడించి = బాగా విహరించి; చొక్కిచొక్కి = మిక్కిలి అలసిపోయి; కాముఁడనియెడి - కాముడు = మన్మథుడు; అనియెడు = అనెడి; దుస్సహగ్రహము - దుస్సహ = సహింపలేని; గ్రహము = పెనుభూతము; కతనజిత్తమేమఱి - కతనన్ = వలన; చిత్తమున్ = మనసు; ఏమఱి = ఏమరుపాటుచెంది; మత్తిల్లి = మదించి; చెల్లఁజిక్కి - చెల్లన్ = పూర్తిగా; చిక్కి = చిక్కుకుపోయి.

9-569-క.| పెడవిలుతు = మన్మథుని; కేళిఁజిగురాకడిదపు - కేళీ = విలాసపు; చిగురాకు = చిగురాకు; అడిదపు = కత్తియొక్క; ప్రేటునకు - ప్రేటున్ = దెబ్బ; కున్ = కు; లోఁగి - లోగి = లొంగిపోయి; యతి - అతి = మిక్కలి; మోహితుఁడై - మోహితుడు = మోహములోపడినవాడు; ఐ = అయ్యి; విడువక = వదలిపెట్టకుండ; సతులందగిలెడు - సతులన్ = భార్యలను; తగిలెడి = కవసెడి; జడునకునెక్కడివి - జడున్ = తెలివితక్కువవాని; కున్ = కి; ఎక్కడివి = ఎక్కడనుండివచ్చును; బుద్ధిచాతుర్యంబుల్ - బుద్ధి = మంచిబుద్ధిమంతుల; చాతుర్యంబుల్ = నేర్పరితనములు.

9-570-వ.| అంతనచ్ఛాగంబుదన - అంతన్ = అంతట; ఆ = ఆ; ఛాగంబున్ = పెంటి మేక; తన = తన; పిదపందగిలిన - పిదపన్ = వెనుక; తగిలిన = వచ్చిన; ఛాగీనివహంబులోపలంజూడనొప్పెడి - ఛాగీ = ఆడుమేకల; నివహంబున్ =

సమూహము; లోపలన్ = అందు; చూడన్ = చూచుటకు; ఒప్పిడి = చక్కటి; **ఛాగి** - ఛాగిన్ = ఆడుమేక; **యందుఁదగిలి** - అందున్ = తో; తగిలి = కూడి; **క్రీడింపంగని** - క్రీడింపన్ = విహరించగా; కని = కనుగొని; **నూతిలోపలంబడి** - నూతి = నుయ్యి; లోపలన్ = అందు; పడి = జారిపడి; వెలువడిన = బయటపడ్డ; ఛాగి = ఆడుమేక; తన = తన యొక్క; **పతివలని** - పతి = భర్త; వలని = నుండి; **నెయ్యంబు** - నెయ్యంబున్ = ప్రేమ; **లేకుండుటకు** - లేకుండుట = లేకపోవుట; కున్ = కు; **విన్ననై** - విన్నన్ = చిన్నబోయినది; ఐ = అయ్యి; తన = తన యొక్క; **మనంబున** - మనంబునన్ = మనసునందు.

9-571-క.| **పలికినఁబలుకులు** - పలికినన్ = అడిగితే; పలుకులు = సమాధానము; **పలుకఁడు** - పలుకడు = చెప్పడు; **కలఁచున్** - కలచున్ = ఎగబడును; **నవకాంతఁజూచి** - నవ = కొత్త; కాంతన్ = యువతిని; చూచి = చూసి; **కడు** - కడున్ = మిక్కిలి; **సంచలుఁడై** - సంచలుడు = చంచలచిత్తుడు; ఐ = అయ్యి; **నిలిచిన** - నిలిచినన్ = నిలిచిన; చోటన్ = చోట; **నిలువఁడు** - నిలువడు = నిలబడడు; **నిలువెల్లనుగల్ల** - నిలువు = మనిషిపొడుగు; ఎల్లన్ = అంతా; కల్ల = మోసమే; కామి = కాముకులలో; **నిజమరిగలఁడే** - నిజమరి = సత్యవంతుడు; మరి = మరి; కలడే = ఉన్నాడా.

9-572-వ.| అని = అని; పలికి = చెప్పి; విడిచి = వదలిపెట్టి; **చనిననయ్యజవల్లభుండు** - చనినన్ = వెళ్ళిపోగా; ఆ = ఆ; అజవల్లభుండు = మేకపోతు; **సురతపరతంత్రుండై** - సురత = రతిసుఖమునకై; పరతంత్రుడు = వివశుడు; ఐ = అయ్యి; **మిసిమిసియను** - మిసిమిసి = మే మే; అను = అనెడి; **శబ్దంబు** - శబ్దంబున్ = అరుపులు; **చేయుచుఁదచ్ఛాగివెంటంజని** - చేయుచున్ = చేస్తూ; తత్ = ఆ; ఛాగి = పెంటిమేక; వెంటన్ = కూడ; చని = వెళ్ళి; **యొడంబఱుపంజాలకుండెనంత** - ఒడంబఱపన్ = ఒప్పించుటకు; చాలకుండెన్ = సమర్థుడుకాకుండెను; అంతన్ = అంతట; **దానికిఁగర్త** - దాని = ఆపెంటి; కిన్ = కి; కర్త = ఉనికికారణమైనవాడు; **యైన** - ఐన = అయిన; బ్రాహ్మణుండు = బ్రాహ్మణుడు; **రోషంబున** - రోషంబునన్ = కోపముతో; **రతిసమర్థంబుగాకుండనల్లాడుచుండ** - రతి = సురతక్రియకు; సమర్థంబుకాకుండన్ = పనికిరాకుండ; అల్లాడుచుండన్ = అల్లాడిపోవునట్లు; **ఛాగవృషణంబులుద్రెంచివేసిననచ్ఛాగంబుగ్రిందఁబడి** - ఛాగ = పోతుమేక; వృషణంబులున్ = అండకోశమును; త్రెంచివేసినన్ = కోసెయగా; ఆ = ఆ; ఛాగంబున్ = మేకపోతు; క్రిందపడి = నేలపైపడి; **వేడుకొనినఁబ్రయోజనంబు** - వేడుకొనినన్ = ప్రార్థించగా; ప్రయోజనంబు = పర్యవసానములు; పొడగని = ఊహించి; **యోగవిదుండుగావున** - యోగ = యోగము; విదుండు = తెలిసినవాడు; కావునన్ = కనుక; **బ్రాహ్మణోత్తముండుగ్రమ్మఱనయ్యజ** - బ్రాహ్మణ = విప్రులలో; ఉత్తముడు = శ్రేష్ఠుడు; క్రమ్మఱన్ = తిరిగి; ఆ = ఆ; అజ = మేకపోతు; **వృషణంబులు** - వృషణంబులున్ = అండకోశమును; సంధించిన = తగిలించెను.

9-573-క.| వృషణములు = అండకోశము; **మరలఁగలిగిన** - మరల = తిరిగి; కలిగినన్ = పొందగా; **సుషముండై** - సుషముండు = చల్లబడినవాడు; ఐ = అయ్యి; **ఛాగవిభుఁడు** - ఛాగవిభుడు = పోతుమేక; **సుందరితోడన్** - సుందరి = పెంటి; తోడన్ = తోటి; **విషయసుఖంబులఁబొందుచుఁదృష** - విషయసుఖంబులన్ = లౌకికసౌఖ్యములను; పొందుచున్ = అనుభవించుచు; తృష = ఇచ్ఛ యొక్క; **తుదిఁగనఁడయ్యెఁబెక్కు** - తుదిన్ = అంతుదరి; కనడు = కానలేనివాడు; అయ్యెన్ = అయ్యెను; పెక్కు = చాలా; **దివసములయ్యున్** - దివసములు = రోజులు; అయ్యున్ = అయినప్పటికి.

9-574-వ.| అని = అని; యువ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; యయాతి = యయాతి; దేవయానికి - దేవయాని = దేవయాని; కిన్ = కి; నిజవృత్తాంతంబుగథా - నిజ = తమ; వృత్తాంతంబున్ = సంగతిని; కథా = కథ; రూపంబుననెఱింగించి - రూపంబునన్ = రూపమునందు; ఎఱింగించి = తెలిపి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-575-మ.| అబలా = యువతి {అబల - బలము లేనిది, స్త్రీ}; నీ = నీ యొక్క; నిబిడాతిదుర్జయ - నిబిడ = దట్టమైన; అతి = మిక్కలి; దుర్జయ = గెలువరాని; సలజ్జాపాంగభల్లంబులంబ్రబలంబైన - సలజ్జా = సిగ్గుతోకూడిన; అపాంగ = కడకంటిచూపులనెడి; భల్లంబులన్ = శూలములవలన; ప్రబలంబు = మిక్కలిబలమైనది; ఐన = అగు; మనంబు - మనంబున్ = మనస్సు; భగ్నముగనా - భగ్నము = భగ్నము; కన్ = కాగా; నా = న యొక్క; ప్రావీణ్యముంగోలుపోయి - ప్రావీణ్యమున్ = తెలివిని; కోలుపోయి = నష్టపోయి; బలిష్ఠుండగు - బలిష్ఠుండు = శక్తిశాలి; అగు = ఐన; కాముబారిఁబడి - కామున్ = మన్మథుని; బారిబడి = వశుడనై; నేనెట్లోర్తునేబందికత్తెబడింబాపపుఁదృష్ణ - నేన్ = నేను; ఎట్లు = ఎలా; ఓర్తున్ = ఓర్చుకొనగలను; బందికత్తెన్ = బంధించేదానిలో; పడిన్ = పడిపోయి; పాపపు = పాపముచేయాలనే; తృష్ణ = దాహము, వ్యసనము; యిప్పుడకటా - ఇప్పుడు = ఇప్పుడు; అకటా = అయ్యో; దీర్ఘాకృతిన్ = అధికముగా; రొప్పెడిన్ = తఱుముచున్నది.

9-576-క.| అదలదు = బెదరదు; ప్రాణములదలినఁగదలదు - ప్రాణముల్ = ప్రాణములు; అదలినన్ = తొలగుచున్నను; కదలదు = చలించదు; సర్వాంగకములుఁగదలుచునుండన్ - సర్వ = అన్ని; అంగకములున్ = అవయవములు; కదలుచున్ = వణుకుతు; ఉండన్ = ఉన్నను; వదలదు = వీడిపోదు; బిగువులు = పటుత్వములు; వదలినఁదుదిలేదీ - వదలినన్ = సడలినను; తుదిన్ = అంతము; లేదు = లేదు; ఈ = ఈ; తృష్ణ - తృష్ణన్ = దాహమునకు; దీనిఁద్రుంపఁగవలయున్ - దీనిన్ = దీనిని; త్రుంపవలయున్ = తుంచేయవలెను.

9-577-క.| వెయ్యేండ్లయ్యెను - వెయ్యి = వెయ్యి ( 1000); ఏండ్లు = సంవత్సరములు; అయ్యెన్ = గడచిపోయినవి; నీతోఁగ్రయ్యంబడి - నీ = నీ; తోన్ = తోటి; క్రయ్యంబడి = జతకట్టి, కూడి; యున్నవాఁడఁగామసుఖములంగ్రుయ్యదొకయించుకైనన్డయ్యదు - ఉన్నవాడన్ = ఉన్నాను; కామ = గ్రామ్య; సుఖములన్ = సుఖముల; క్రుయ్యదు = ఆసక్తితగ్గటంలేదు; ఒకయించుకైనన్ = ఏమాత్రము; డయ్యదు = బడలదు; కొనలిడియెఁదృష్ణ - కొనలిడియెన్ = కొనసాగుతున్నది; తృష్ణ = ఆశాదాహము; నవపద్మముఖీ = సుందరీ {నవపద్మముఖి - నవ (తాజా) పద్మమువంటి ముఖముగలామె అందగత్తె}.

9-578-క.| ముదిసెను = రాలిపోతున్నవి; దంతావళియును - దంతాళియును = పళ్ళు; ముదిసెనుగేశములుదనువు - ముదిసెను = వెలిశిపోయాయి; కేశములున్ = వెంట్రుకలు; తనువున్ = శరీరము; ముదిసెందనకున్ - ముదిసెన్ = వడలిపోయినది; తన = తన; కున్ = కు; ముదియనివి = వడలనివి; రెండు - రెండున్ = రెండు ( 2); చిక్కెను =

మిగిలిపోయినవి; బ్రదికెడితీపియును - బ్రతికెడి = ప్రాణములపై; తీపియునున్ = తీపి; విషయపక్షస్పృహయున్ - విషయ = గ్రామ్యసుఖములు; పక్ష = పట్ల; స్పృహయున్ = కోరిక.

9-579-క.| కడలేదాశాలతకుంగడఁజూడఁగఁగానగరాదు - కడ = అంతు; లేదు = లేదు; ఆశా = తృష్ణ అనెడి; లత = తీవె; కున్ = కు; కడన్ = అంతు; జూడగన్ = చూద్దామనినను; కానగరాదు = కన్పించదు; కడఁగనిరేనింగడు - కడన్ = తుది; కనిరేనిన్ = చూడగలిగినచో; కడు = మిక్కలి; ముదమున - ముదమునన్ = సంతోషముతో; సంసారముగడఁగందురు - సంసారమున్ = సంసారబంధములను; కడన్ = నశించుట; కందురు = పొందెదరు; తత్త్వవిదులుగమలదళాక్షీ - తత్త్వ = తత్వము; విదులు = తెలిసినవారు; కమలదళాక్షీ = పద్మనయన.

9-580-క.| మండన = నగలు; హాటక = బంగారము; పశు = పశుసంపద; వేదండాశ్వ - వేదండ = ఏనుగులు; అశ్వ = గుర్రములు; వధూ = కన్యలు; దుకూల = మేలైన బట్టలు; ధాన్యాదులు - ధాన్య = పంటసమృద్ధి; ఆదులు = మున్నగునవి; పెక్కుండియునాశాపాశము - పెక్కు = ఎన్నో; ఉండియున్ = ఉన్నప్పటికి; ఆశా = తృష్ణ అనెడి; పాశమున్ = బంధమును; ఖండింపఁగ - ఖండింపగన్ = తుంచివేయ; లేవు = సమర్థములుకావు; మఱియుఁగడమయ - మఱియున్ = ఇంకను; కడమయ = కొరతగానే ఉండును; చుమ్మీ = సుమా.

9-581-క.| కామోపభోగసుఖములు - కామోపభోగ = విషయభోగపు; సుఖములున్ = సుఖములను; వేమాఱునుబురుషుఁడనుభవించుచునున్నంగామంబు - వేమాఱు = అనేకసార్లు; పురుషుడు = మానవుడు; అనుభవించుచున్నన్ = అనుభవించుతున్నా; కామంబు = తృష్ణ, కోరిక; శాంతిఁబొందదు - శాంతిబొందదు = చల్లారదు; ధూమధ్వజుఁడాజ్యవృష్టిద్రుంగుడుపడునే - ధూమధ్వజుడు = అగ్నిదేవుడు; ఆజ్య = నేతి; వృష్టిన్ = ధారలతో; త్రుంగుడు = అణగారుట; పడునే = చెందునే.

9-582-ఆ.| అక్క = పెద్దసోదరి; తల్లి = అమ్మ; చెల్లలాత్మజ - చెల్లెలు = చిన్నసోదరి; ఆత్మజ = కూతరు; యెక్కిన - ఎక్కిన = ఎక్కినట్టి; పానుపెక్కఁజనదు - పానుపున్ = మంచముపైకి; ఎక్కజనదు = ఎక్కరాదు; పద్మనయన = పద్మాక్షీ; పరమయోగికైన - పరమ = మహా; యోగి = ఋషి; కిన్ = కి; ఐనన్ = అయినప్పటికి; బలిమినినింద్రియ - బలిమినిన్ = బలవంతముగా; ఇంద్రియ = ఇంద్రియములు; గ్రామమధికపీడఁగలుగఁజేయు - గ్రామము = సమూహము; అధిక = మిక్కలి; పీడన్ = చీకాకులు; కలుగజేయున్ = కలుగచేస్తాయి.

9-583-క.| వెంగలివిత్తయి - వెంగలివిత్తు = మూఢుడు; అయి = ఐ; తిరుగుచుఁగంగారై - తిరుగుచున్ = సంచరిస్తూ; కంగారు = కలతపడినవాడు; ఐ = అయ్యి; చెడక - చెడకన్ = చెడిపోకుండ; ముక్తిఁగాంక్షించునతండంగనలతోడ - ముక్తిన్ = మోక్షమును; కాంక్షించున్ = కోరుతు; అతండు = మానవుడు; అంగన = స్త్రీల; తోడన్ = తోటి; విడువని = వదలరాని; సంగడములు - సంగడములున్ = సాంగత్యమును; వదలవలయు - వదలవలయున్ = వదలిపేయవలెను; జలజాతముఖీ = పద్మనయన.

9-584-వ.| **అదిగావున** - అదికావునన్ = అందువల్ల; **నేఁడు** - నేడు = ఇవాళ; **మొదలు** - మొదలున్ = నుండి; **తృష్ణాఖండనంబుచేసి** - తృష్ణా = తృష్ణ, కోరిక; ఖండనంబున్ = నిర్మూలించుట; చేసి = చేసి; **నిర్విషయుండనయి** - నిర్విషయుండను = విషయాసక్తిలేనివాడను; ఐ = అయ్యి; **యహంకారంబు** - అహంకారంబున్ = అహంకారము; విడిచి = వదలిపెట్టి; **మృగంబులంగలసి** - మృగంబులన్ = జంతువులతో; కలసి = కలిసిపోయి; **వనంబున** - వనంబునన్ = అడవిలో; **సంచరించెద** - సంచరించెదన్ = తిరిగెదను; **పరబ్రహ్మంబునందుఁజిత్తంబుఁజేర్చెద** - పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మ; అందున్ = అందు; చిత్తంబున్ = చిత్తమును; చేర్చెదన్ = కలిపెదను; బ్రహ్మనిష్ఠ = బ్రహ్మనిష్ఠ; **మనుష్యులకునాశానివారిణి** - మనుష్యుల్ = మానవుల; కున్ = కు; ఆశా = తృష్ణను; నివారిణి = తొలగించెడిది; **యగుటంజేసి** - అగుటన్ = అగుట; చేసి = వలన; **యేనందుఁదత్పరుండనై** - ఏన్ = నేను; అందున్ = దానిలో; తత్పరుండను = లగ్నమైనవాడను; ఐ = అయ్యి; **యాహారనిద్రాది** - ఆహార = ఆహారము; నిద్ర = నిద్ర; ఆది = మున్నగువని; **యోగంబులంబరిహరించెదనాత్మవిదుండై** - యోగంబులన్ = కలుగుటను; పరిహరించెదను = వదలివేసెదను; ఆత్మ = పరబ్రహ్మ; విదుండు = జ్ఞానముకలవాడు; ఐ = అయ్యి; **సంసారనాశంబులఁదలంచినవాఁడె** - సంసార = సంసారబంధములు; నాశంబున్ = తొలగించుటను; తలంచినవాడె = చేయువాడుమాత్రమే; **విద్వాంసుఁడని** - విద్వాంసుడు = జ్ఞాని; అని = అని; పలికి = చెప్పి; పూరుని = పూరునియొక్క; **యౌవనంబతనికిచ్చి** - యౌవనంబున్ = యౌవనమును; అతని = అతని; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చేసి; **ముదిమిదానుగైకొని** - ముదిమిన్ = ముసలితనమును; తాను = అతను; కైకొని = తీసుకొని; **విగతలోభుండై** - విగత = విడిచిన; లోభుండు = లోభము కలవాడు; ఐ = అయ్యి; నిజ = తన; **భుజశక్తిపాలితంబగు** - భుజపాలితంబు = పరిపాలనలోనున్నది; అగు = ఐన; **భూమండలంబు** - భూమండలంబున్ = భూచక్రమును; విభాగించి = విభజించి; **ద్రుహ్యునకుఁబూర్వభాగంబును** - ద్రుహ్యున్ = ద్రుహ్యున; కున్ = కు; తూర్పు = తూర్పువైపు; భాగంబునున్ = భాగమును; **యదువునకు** - యదువున్ = యదువున; కున్ = కు; **దక్షిణభాగంబునుదుర్వసునకుఁబశ్చిమదిగ్భాగంబునునునువునకునుత్తరదిగ్భాగంబును** - దక్షిణ = దక్షిణవైపు; భాగంబునున్ = భాగమును; తుర్వసున్ = తుర్వయున; కున్ = కు; పశ్చిమ = పడమర; దిక్ = వైపు; భాగంబునున్ = భాగమును; అనువున్ = అనువున; కున్ = కు; ఉత్తర = ఉత్తరపు; దిక్ = వైపు; భాగంబునున్ = భాగమును; **సంరక్షింపుండని** - సంరక్షింపుండు = పాలించండి; అని = అని; **యిచ్చి** - ఇచ్చి = ఇచ్చి; వారల = వారి; **సమక్షంబున** - సమక్షంబునన్ = ఎదురుగ.

9-585-క.| **నాలుగుచెఱగులనేలయుఁబాలింపుడనుచునగ్రభవులనుబంచెన్** - నాలుగు = నాలుగు (4); చెరుగుల = పక్కల; నేలయున్ = భూమిని; పాలింపుడు = పాలించండి; అనుచున్ = అని; అగ్రసంభవులన్ = పెద్దవారిని; పంచెన్ = నియమించెను; **భూలోకమేలుమనుచును** - భూలోకమున్ = భూలోకమును; ఏలుము = పరిపాలించుము; అనుచున్ = అనుచు; **బాలార్కోదారుఁబూరుఁబట్టముగట్టెన్** - బాల = ఉదయ; అర్కు = భానుని వంటి; ఉదారున్ = ప్రకాశించువానిని; పూరున్ = పూరునికి; పట్టముగట్టెన్ = పట్టాభిషిక్తునిచేసెను.

9-586-వ.| ఇట్లు = ఈ విధముగ; **పూరునికి** - పూరుని = పూరుని; కిన్ = కి; **రాజ్యంబిచ్చి** - రాజ్యంబున్ = రాజ్యమును; ఇచ్చి = అప్పజెప్పి; **పెక్కువర్షంబులందుననుభూతంబులయిన** - పెక్కు = అనేక; వర్షంబుల్ = సంవత్సరముల; అందున్ =

నుండి; అనుభూతంబులు = అనుభవిస్తున్నవి; అయిన = ఐన; యింద్రియసుఖంబులు - ఇంద్రియ = ఇంద్రియ; సుఖంబులున్ = సుఖములను; వర్జించి = విడిచిపెట్టి.

9-587-క.| మిక్కలి = అధికమైన; సుజ్ఞానంబునఁజక్కఁగఁదెగనడచి - సుజ్ఞానంబునన్ = గొప్పజ్ఞానముతో; చక్కగన్ = ఒప్పుగా; తెగనడచి = అణచివేసి; వైరిషడ్వర్గంబున్ = అరిషడ్వర్గమును {అరిషడ్వర్గము - 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములనెడి ఆరుగురు శత్రు కూటములు}; ఱెక్కలువచ్చిన - ఱెక్కలు = రెక్కలు; వచ్చిన = వచ్చినట్టి; విహగము = పక్షి; గ్రక్కున - గ్రక్కున్ = శీఘ్రముగ; నీడంబు - నీడంబున్ = గూడు; విడుచు = వదలివేయు; కరణినుదితుఁడై - కరణిన్ = విధముగ; ఉదితుడు = జ్ఞానియై; ఐ = అయ్యి.

9-588-క.| కారుణికోత్తముఁడగు - కారుణికోత్తముడు = కరుణామయుడు; అగు = ఐన; హరి = విష్ణువు; కారుణ్యముకతననతఁడు - కారుణ్యము = దయ; కతనన్ = వలన; అతడున్ = అతడు; ఘనుఁడై - ఘనుడు = గొప్పవాడు; ఐ = అయ్యి; గెలిచెంగ్రూరములగు - గెలిచెన్ = జయించెను; క్రూరములు = కఠోరమైనవి; అగు = ఐన; విషయంబులనూరక - విషయంబులన్ = విషయవాంఛలను; ఊరకన్ = ఉత్తినే; గెలువంగ - గెలువంగన్ = జయించుటకు; శక్తుఁడొక్కఁడుగలఁడే - శక్తుండు = సమర్థుడు; ఒక్కడు = ఏ ఒక్కడైనను; కలడే = ఉన్నాడా, లేడు.

9-589-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; నిర్మూలితసకలసంగుండై - నిర్మూలిత = తెంచుకొన్న; సకల = సమస్తమైన; సంగుండు = బంధములుకలవాడు; ఐ = అయ్యి; సత్త్వరజస్తమోగుణంబులదిగనాడి - సత్త్వ = సత్వగుణము; రజస్ = రజోగుణము; తమోగుణంబులన్ = తమోగుణములను; దిగనాడి = అతిక్రమించి; నిర్మలంబయి - నిర్మలంబు = స్వచ్ఛమైనది; అయి = ఐ; పరమంబయిన - పరమంబు = ఉత్తమగతి; అయిన = ఐనట్టి; వాసుదేవాభిధానబ్రహ్మంబునందు - వాసుదేవ = వాసుదేవుడు అనెడి; అభిదాన = పేరుకలిగిన; బ్రహ్మంబున్ = పరబ్రహ్మము; అందున్ = లో; యయాతిభూపాలుండు - యయాతి = యయాతి అనెడి ; భూపాలుండు = రాజు; స్వతస్సిద్ధయయిన - స్వతసిద్ధ = స్వయంభువు; అయిన = ఐనట్టి; భాగవగతతింజెందెను - భాగవత = భాగవతులు పొందెడి; గతిన్ = ఉత్తమగతిని; చెందెను = పొందెను; అంత = అంతట.

9-590-సీ.| ప్రాణేశుఁడాడిన - ప్రాణేశుడు = భర్త {ప్రాణేశుడు - ప్రాణములకు ప్రభువు , భర్త}; ఆడిన = చెప్పిన; పలుకులునగవులుగాఁజూడకంతరంగమున - పలుకులు = మాటలు; నగవులున్ = పరిహాసములు; కాన్ = ఐనట్లు; చూడకన్ = తీసుకొనకుండ; అంతరంగమునన్ = మనసునందు; నిలిపి = ఉంచుకొని; పథికులై - పథికులు = బాటసారులు; ఐ = అయ్యి; పోవుచుఁబానీయశాలలఁజల్లగానుండెడి - పోవుచున్ = వెళ్తు; పానీయశాలలన్ = చలివేంద్రములలో; చల్లగా = స్థిమితముగా; ఉండెడి = గడిపెడి; జనులయట్ల - జనుల = వారి; అట్ల = వలె; సంసారమునఁగర్మసంబంధులై - సంసారమునన్ = ప్రపంచములో; కర్మసంబంధులు = కర్మానుసారులు; ఐ = అయి; వచ్చి = చేరి; యాలు - ఆలు = భార్య; బిడ్డలు = పిల్లలు; మగండనుచుఁగూడి - మగండున్ = భర్త; అనుచున్ = అనుకొనుచు; కూడి = కలసి; యుండుటగాని - ఉండుటన్ = ఉండటమే; కాని = తప్పించి; సంయోగంబు -

సంయోగంబున్ = కలసి ఉండుట ; **నిత్యంబుగాదీశ** - నిత్యంబు = శాశ్వతము; కాదు = కాదు; ఈశ = భగవంతుని; **మాయాప్రకల్పితంబు** - మాయా = మాయచేత; ప్రకల్పితంబు = కల్పితములు.

9-590.1-తే.| **దీని** - దీనిన్ = దీనిని; **విడుచుటదగవని** - విడుచుటన్ = లదిలేయడమే; తగవు = ధర్మము; అని = అని; **తెగువ** - తెగువన్ = జాగరూకతను; మెఱసి = అతిశయించి; **నిద్రచాలించి** - నిద్ర = నిద్రను; చాలించి = ఆపి; మేల్కొన్న = మేల్కొన్నంత; **నేర్పుచాలగలిగి** - నేర్పున్ = తెలివి; చాల = అధికముగ; కలిగి = పొంది; భార్గవి = దేవయాని; **సర్వసంగముల** - సర్వ = సమస్తమైన; సంగములన్ = తగులములను; విడిచి = వదలివేసి; **హరిపరాధీన** - హరి = విష్ణుమూర్తికి; పరాధీన = వశురాలు; **యై** - ఐ = అయ్యి; **ముక్తికరిగెనధిప** - ముక్తి = మోక్షమున; కిన్ = కు; అరిగెన్ = వెళ్ళను; అధిప = రాజా.

9-591-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **యయాతిచరితంబు** - యయాతి = యయాతి యొక్క; చరితంబు = కథను; చెప్పి = చెప్పి; భగవంతుండును = మహిమాన్వితుడు; **సర్వభూతనివాసుండును** - సర్వ = సమస్తమైన; భూత = జీవులయందు; నివాసుండును = వసించువాడు; శాంతుండును = శాంతమేతానైనవాడు; **వేదమయుండునునైన** - వేదమయుండును = వేదస్వరూపుడు; ఐన = అయిన; **వాసుదేవునికి** - వాసుదేవుని = నారాయణుని; కిన్ = కి; **నమస్కరించెదనని** - నమస్కరించెదను = మొక్కెదను; అని = అని; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-592-క.| భారత = పరీక్షిన్మహారాజా {భారత - భరతవంశమున పుట్టినవాడ, పరీక్షిత్తు}; **నీవు** - నీవున్ = నీవు; జనించిన = పుట్టినట్టి; పూరుని = పూరుని యొక్క; **వంశంబునందుఁబుట్టినవారింజారు** - వంశంబున్ = వంశము; అందున్ = లో; పుట్టిన = జన్మించినట్టి; వారిన్ = వారిని; చారు = చక్కటి; **యశోలంకారుల** - యశస్ = కీర్తి అనెడి ; అలంకారులన్ = అలంకారములుకలవారిని; **ధీరుల** - ధీరులన్ = ధీరస్వభావుల; **వినిపింతునధిక** - వినిపింతున్ = చెప్పెదను; అధిక = మిక్కలి; **తేజోధనులన్** - తేజస్ = తేజస్సు అనెడి; ధనులన్ = సంపద కలవారిని.

9-593-వ.| **పూరునకు** - పూరున్ = పూరుని; కున్ = కి; జనమేజయుండు = జనమేజయుడు; **జనమేజయునకుఁబ్రాచీన్వాంసుండునా** - జనమేజయున్ = జనమేజయున; కున్ = కి; ప్రాచీన్వాంసుండున్ = ప్రాచీన్వాంసుడు; ఆ = ఆ; **ప్రాచీన్వాంసునకుఁబ్రవిరోధనమన్యువునతనికిఁజారువుఁబుట్టిరా** - ప్రాచీన్వాంసున్ = ప్రాచీన్వాంసున; కున్ = కు; ప్రవిరోధనమన్యువున్ = ప్రవిరోధనమన్యువు; అతని = అతని; కిన్ = కి; చారువున్ = చారువు; పుట్టిరి = జన్మించిరి; ఆ = ఆ; **చారువునకు** - చారువున్ = చారువున; కున్ = కు; **సుద్యువు** - సుద్యువున్ = సుద్యువు; **సుద్యువునకు** - సుద్యువున = సుద్యువున; కున్ = కు; **బహుగతుండును** - బహుగతుండునున్ = బహుగతుడు; **బహుగతునకు** - బహుగతున్ = బహుదతున; కున్ = కు; **శర్యాతియు** - శర్యాతియున్ = శర్యాతి; **శర్యాతికి** - శర్యాతి = శర్యాతి; కిన్ = కి; **సంయాతియు** - సంయాతియున్ = సంయాతి; **సంయాతికి** - సంయాతి = సంయాతి; కిన్ = కి; రౌద్రాశ్వుండును = రౌద్రాశ్వుడు; **రౌద్రాశ్వునకు** - రౌద్రాశ్వున్ = రౌద్రాశ్వున; కున్ = కు; ఘృతాచి = ఘృతాచి; **యనునచ్చరలేమ** - అను = అనెడి; అచ్చర = అప్సరస; లేమ = స్త్రీ; **యందు** - అందున్ = తో; **ఋతేపువుఁగక్షేపువు** -

ఋతేపువున్ = ఋతేపువు; కక్షేపువున్ = కక్షేపువు; స్థలేపువుఁగృతేపువు - స్థలేపువున్ = స్థలేపువు; కృతేపువున్ = కృతేపువు; జలేపువు - జలేపువున్ = జలేపువు; సన్నతేపువు - సన్నతేపువున్ = సన్నతేపువు; సత్యేపువు - సత్యేపువున్ = సత్యేపువు; ధర్మేపువు - ధర్మేపువున్ = ధర్మేపువు; వ్రతేపువు - వ్రతేపువున్ = వ్రతేపువు; వనేపువుననువారు - వనేపువున్ = వనేపువు; అను = అనెడి; వారు = వారు; జగదాత్మభూతుండైన - జగత్ = విశ్వమే; ఆత్మభూతుండు = తానైనవాడు; ఐన = అయినట్టి; ప్రాణునకునింద్రియంబుల - ప్రాణున్ = జీవుని; కున్ = కి; ఇంద్రియంబులన్ = ఇంద్రియముల; చందంబునఁబదుగురుగొడుకులు - చందంబునన్ = వలె; పదుగురు = పదిమంది (10); కొడుకులు = పుత్రులు; జన్మించిరందు - జన్మించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; ఋతేపువునకునంతిసారుండునునంతిసారునకు - ఋతేపువున్ = ఋతేపువున; కున్ = కు; అంతిసారుండునున్ = అంతిసారుడు; అంతిసారున్ = అంతిసారున; కున్ = కు; సుమతియు - సుమతియున్ = సుమతి; ధ్రువుండునప్రతిరథుండునన - ధ్రువుండున్ = ధ్రువుడు; అప్రతిరథుండున్ = అప్రతిరథుడు; అనన్ = అనగా; ముర్వురు = ముగ్గురు; పుట్టిరందునప్రతిరథునికిఁగణ్వుండునుగణ్వునికి - పుట్టిరి = జన్మించిరి; అందున్ = వారిలో; అప్రతిరథుని = అప్రతిరథుని; కిన్ = కి; కణ్వుడున్ = కణ్వుడు; కణ్వుని = కణ్వుని; కిన్ = కి; మేధాతిథియునతనికిప్రస్కుండుండు - మేధాతిథియున్ = మేధాతిథి; అతని = అతని; కిన్ = కి; ప్రస్కుందుండున్ = ప్రస్కుందుడు; మొదలగు = మున్నగు; బ్రాహ్మణులును = బ్రాహ్మణులు; జన్మించిరా - జన్మించిరి = పుట్టిరి; ఆ = ఆ; సుమతికి - సుమతి = సుమతి; కిన్ = కి; రైభ్యుండు - రైభ్యుండున్ = రైభ్యుడును; పుట్టె - పుట్టెన్ = కలిగెను; రైభ్యునకు - రైభ్యున్ = రైభ్యుని; కున్ = కి; దుష్యంతుడు - దుష్యంతుడున్ = దుష్యంతుడు; పుట్టె = కలిగెను.

9-594-క.| పారావార = సముద్రముచే; పరీతోదార - పరీత = చుట్టబడిన; ఉదార = పెద్ద; ధరాభారదక్ష - ధరా = భూమి; భార = భారమును; దక్ష = వహించడానికి సమర్థమైన; దక్షిణహస్త - దక్షిణ = కుడి; హస్త = చేతి; శ్రీ = సుప్రశస్తము; రాజిల్లఁగనొకనాఁడా - రాజిల్లగన్ = విరాజిల్లుతుండగ; ఒక = ఒకానొక; నాడు = రోజు; ఆ = ఆ; రాజేంద్రుండు = మహారాజు; వేఁట - వేట = వేటాడుట; యందభిరతుఁడై - అందున్ = అందు; అభిరతుడు = ఆసక్తి కలవాడు; ఐ = అయ్యి.

9-595-క.| గండక = ఖడ్గమృగములు; కంఠీరవ = సింహములు {కంఠీరవము - కంఠమున శబ్దము కలది , సింహము}; భేరుండ = గండభేరుండములు {గండభేరుండము - రెండు తలలు మూడు కన్నుల కలిగి ఏనుగును తన్నుకుపోగల పక్షి}; శశ = కుందేలు; వ్యాళ = పాము; కోల = అడవిపందులు; రోహిష = కొండగొఱ్ఱె; రురు = లేళ్ళు; వేదండ = ఏనుగులు; వ్యాఘ్ర = పెద్దపులులు; మృగాదన = సివంగి {మృగాదనము - మృగములను తినునది, సివంగి}; చండ = పులులు; శరభ = మీగండ్ల మెకములు {శరభము - సింహమును చంపునది , 8 కాళ్ళు శిరోనేత్రములును కల జంతువు , మీగండ్ల మెకము }; శల్య = ఏదుపందులు; భల్ల = భల్లూకము; చమరాటవులన్ - చమర = సవరపుమెకములు ఉన్న {చమరము - దీనినుండి చామరములు చేయబడును, సవరపు మెకము}; అటవులన్ = అడవులలో.

9-596-క.| చప్పుడు = పెద్దశబ్దములు; చేయుచు - చేయుచున్ = చేస్తూ; మృగముల - మృగములన్ = జంతువులను; రొప్పుచు - రొప్పుచున్ = తఱుముతు; నీరముల - నీరములన్ = పొదల; యందు - అందున్ = లో; రోయుచు - రోయుచున్ = వెదకుచు; వలలంద్రిప్పుకొని - వలలన్ = వలలను; త్రిప్పుకొని = తిప్పుకొనిపోతు; పడఁగఁబోవుచుఁదప్పక - పడగన్ = పడునట్లు; పోవుచున్ = వెళ్ళుతు; తప్పకన్ = గురితప్పకుండగ; ప్రేయుచును - ప్రేయుచున్ = వేస్తూ; వేఁటతమకంబొప్పన్ - వేట = వేటాడెడి; తమకంబు = మోహము; ఒప్పన్ = అతిశయించగ.

9-597-క.| మృగయూథంబుల - మృగ = జంతువుల; యూథంబుల = సమూహముల; వెంటను - వెంటన్ = వెనుక; మృగలాంఛనసన్నిభుండు - మృగలాంఛన = చంద్రునితో {మృగలాంఛనుడు - లేడి చిహ్నముగా కలవాడు , చంద్రుడు}; సన్నిభుండు = సమానుడు; మృగయాతురుఁడై - మృగయా = వేటయందు; ఆతురుడు = తొందరకలవాడు; ఐ = అయ్యి; మృగయులుగొందఱుగొలువఁగ - మృగయులు = వేటగాళ్ళు; కొందఱున్ = కొంతమంది; కొలువన్ = సేవించుతుండగా; మృగరాజపరాక్రమంబు - మృగరాజ = సింహ; పరాక్రమంబున్ = పరాక్రమము; మెఱయఁగ - మెఱయగన్ = ప్రకాశించుచుండగా; వచ్చెన్ = చరించెను.

9-598-వ.| ఇట్లు = ఈ విధముగ; వచ్చివచ్చి = చాలాదూరమువెళ్ళి; దైవయోగంబునఁగణ్వమహాముని - దైవయోగంబునన్ = దైవఘటనవలన; కణ్వ = కణ్వుడు అనెడి; మహా = గొప్ప; ముని = ఋషి యొక్క; తపోవనంబు - తపస్ = తపస్సు చేసుకొనెడి; వనంబున్ = తోపునకు; చేరంజని - చేరన్ = దగ్గరకు; చని = వెళ్ళి.

9-599-సీ.| ఉరుతర = అతిమిక్కలి {ఉరువు - ఉరుతరము - ఉరుతమము}; శ్రాంతాహియుగళంబులకుఁబింఛముల - శ్రాంత = అలసిన; అహి = పాముల; యుగళంబుల్ = జంటల; కున్ = కు; పింఛములన్ = పింఛములతో; విసరెడి = గాలివిసరెడి; కేకిముఖ్యములనుగరుణతో - కేకి = నెమళ్ళు; ముఖ్యములను = ఉత్తమములను; కరుణ = దయ; తోన్ = తోటి; మదయుక్తకలభంబులకు - మదయుక్త = మదించిన; కలభంబుల్ = ఏనుగుల; కున్ = కు; మేఁతలిడుచు - మేతలు = తినెడి ఆకులు అలములు; ఇడుచు = పెడుతు; ముద్దాడు = ముద్దులుపెట్టెడి; మృగేంద్రములును = సింహమును {మృగేంద్రము - జంతువులలో శ్రేష్ఠమైనది, సింహము}; ఘనమృగాదనములుగాపుగా - ఘన = గొప్ప; మృగాదనములు = సివంగులు; కాపు = కాపలా; కాన్ = ఉండగా; లేళ్ళతో - లేళ్ళ = ఆడు జికల; తోన్ = తోటి; రతులు = సురతములు; సాగించు = చేసెడి; సారంగములను - సారంగములును = మగ జింకలను; నునుపుగా = మృదువుగా; హోమధేనువుల = యాగగోవుల; కంఠంబులు - కంఠంబులున్ = మెడలను; దువ్వుచునాడు - దువ్వుచున్ = రాస్తూ; ఆడు = ఆడుకొనెడి; శార్దూలములనుదార - శార్దూలములను = పులులను; తార = తమలోతామే.

9-599.1-తే.| కలహించునుందురు - కలహించు = పోట్లాడుకొనెడి; ఉందురు = ఉడుత; దంపతులకు - దంపతుల = జంటల; కున్ = కు; మైత్రినంకించు - మైత్రిన్ = పొత్తు; అంకించు = కుదుర్చెడి; మార్జాలమల్లములను - మార్జాల = పిల్లుల; మల్లములను = శ్రేష్ఠములను; మతిని = మనసునందు; జాతివైరంబులుమాని - జాతివైరంబున్ = సహజశత్రుబావములు;

మాని = విడిచి; యిట్లుగలసి - ఇట్లు = ఈ విధముగ ; కలసి = కలసిమెలసి; క్రీడించు - క్రీడించు = విహరించెడి; మృగములఁగాంచెనతఁడు - మృగములన్ = జంతువులను; కాంచెన్ = చూసెను; అతడు = అతను.

9-600-క.| ఇత్తెఱఁగున - ఈ = ఈ; తెఱంగునన్ = విధముగ; మృగజాతుల - మృగ = జంతువుల; జాతుల = జాతుల మధ్య; పొత్తులు = స్నేహము; మేమెఱుఁగమనుచు - మేమున్ = మేము; ఎఱుగము = తెలియము; అనుచున్ = అనుకొనుచు; భూవల్లభుఁడుంజిత్తములోపలనా - భూవల్లభుడు = రాజు; చిత్తము = మనసు; లోపలన్ = లో; ఆ = ఆ; మునిసత్తము - ముని = మునులలో; సత్తమున్ = సమర్థుని; సద్వృత్తమునకు - సత్ = గొప్ప; వృత్తమున్ = వర్తనమున; కున్ = కు; సంతసపడుచున్ = అబ్బురపడుచు.

9-601-క.। హల్లక = చెంగలువల; బిసురుహ - బిసరుహ = తామరపూల; సరసీ = సరస్సు యొక్క; కల్లోలోత్ఫుల్లయూథికా - కల్లోల = అలల; ఉత్ఫుల్ల = మీదుగాపుట్టిన; యూధికా = అడవిమొల్లల; గిరిమల్లీ = కొండమల్లెల; మల్లీ = మల్లిపూల; మరువక = మరువముయొక్క; కురువక = గురివిందల; సల్లలితానిలములవలన - సల్లలిత = చక్కటి; అనిలముల = మారుతముల; వలన = చేత; సంతుష్టుండై - సంతుష్టుండు = సంతోషించినవాడు; ఐ = అయ్యి.

9-602-వ.। దుష్యంతుండు = దుష్యంతుడు; వచ్చునవసరంబున - వచ్చున్ = వచ్చెడి; అవసరంబునన్ = సంయమునందు.

9-603-క.। ఇందిందిరాతిసుందరి - ఇందిందిర = లక్ష్మీదేవి; అతి = కంటెనెక్కువ; సుందరి = అందమైనామె; యిందిందిరచికురు - ఇందిందిర = తుమ్మెదలవంటి; చికుర = ముంగురులుకలామె; యున్నదిందింద - ఉన్నది = ఉంది; ఇందిందన్ = దగ్గరలోనే; శుభంబిందిందువంశ - శుభంబు = మంచిజరుగును; ఇందు = ఇక్కడ; ఇందువంశ = చంద్రవంశస్తుడా; యను - అను = అనుచున్న; క్రియనిందీవరవీథి - క్రియన్ = విధముగ; ఇందీవర = నల్ల కలువల; వీథిన్ = సమూహమునందు; మ్రోసెనిందిందిరముల్ - మ్రోసెన్ = ఝుంకారముచేసినవి; ఇందిందిరముల్ = మధుపములు.

9-604-క.। మాకందర్పుని - మా = మా యొక్క ; కందర్పుని = మన్మథుని; శరములు = బాణములు; మాకందములగుటఁజేసి - మాకందములు = మామిడిపూలు; అగుటన్ = ఐ ఉండుటచేత; మాకందంబుల్ = మామిడిచెట్లు; మాకందములను - మా = మా; కున్ = కు; అందములు = తగినవి; అను = అనుచున్న; కైవడి - కైవడిన్ = విధముగ; మాకందాగ్రములఁబికసమాజములులిసెన్ - మాకంద = మామిడిచెట్ల; అగ్రములన్ = కొనకొమ్మలలో; పిక = కోయిలల; సమాజమున్ = సమూహములు; ఉలుసెన్ = కూజితములు చేసినవి.

9-605-వ.। అంత = అంతట.

9-606-క.। **ఇందున్న** - ఇందు = దీనిలో; ఉన్న = ఉన్నట్టి; **కణ్వమునికిని** - కణ్వ = కణ్వుడు అనెడి; ముని = ఋషి; కిని = కి; **వందనమొనరించి** - వందనము = నమస్కారము; ఒనరించి = చేసి; తిరిగి = మరలి; **వచ్చెదననుచుంబొందుగననుచరులనుదానందఱనందంద** - వచ్చెదన్ = వస్తాను; అనుచున్ = అనుకొనుచు; పొందుగన్ = చక్కగా; అనుచరులన్ = కూడవచ్చినవారిని; తాన్ = అతను; అందఱన్ = అందరిని; అందంద = అక్కడే; నిలిపి = ఆపివేసి; **యటఁజని** - అటన్ = అక్కడకు; చని = వెళ్ళి; మ్రోలన్ = ఎదురుగ.

9-607-శా.| **ఆ** = ఆ; **కణ్వాశ్రమమందు** - కణ్వ = కణ్వుని; ఆశ్రమము = ఆశ్రమము; అందున్ = లో; **నీరజనివాసాంతప్రదేశంబులన్** - నీరజనివాస = కొలను {నీరజనివాసము - పద్మములచోటు , సరస్సు}; అంత = దగ్గర; ప్రదేశంబులన్ = ప్రదేశములలో; **మాకందంబులనీడఁగల్పలతికా** - మాకందంబుల = మామిడిచెట్ల; నీడన్ = నీడలలో; కల్పలతికా = పుష్పలతల; మధ్యంబులన్ = నడుమ; **మంజురంభాకాండాంచిత** - మంజు = మనోజ్ఞమైన; రంభా = అరటి; కాండ = బోదెలు; అంచిత = అలకరించిన; **శాలలోఁగుసుమ** - శాల = శాల; లోన్ = అందు; **సంపన్నస్థలింజూచెనా** - సంపన్న = సంపన్నమైన; స్థలిన్ = స్థలమునందు; చూచెన్ = చూసెను; ఆ = ఆ; భూకాంతుండు = రాజు; శకుంతలన్ = శకుంతలను; **నవనటద్భ్రూపర్యటత్కుంతలన్** - నవ = సరికొత్తగా; నటత్ = చలిస్తున్న; భ్రూ = భ్రుకుటి; పర్యటత్ = అలముకొన్న; కుంతలన్ = ముంగురులు కలామెను.

9-608-క.| **దట్టపుఁదుఱుమును** - దట్టపు = వత్తుగా ఉన్న; తుఱుమును = జుట్టు; **మీఁదికి** - మీదికిన్ = పైకి; మిట్టించిన = నిక్కిన; **చన్నుఁగవయు** - చన్ను = స్తనముల; కవయున్ = జంట; **మిఱుమిఱుచూడ్కుల్** - మిఱుమిఱు = చలించే; చూడ్కుల్ = చూపులు; **నట్టాడునడుముఁదేనియలుట్టాడు** - నట్టాడు = నాట్యమాడెడి; నడుమున్ = నడుము; తేనియల్ = తేనెలు; ఉట్టాడు = ఊరెడి; **మోవియును** - మోవియునున్ = పెదవి; **మనమునూరింపంగన్** - మనమున్ = మనసున్; ఊరింపగన్ = ఆశలురేపుచుండగ.

9-609-వ.| **అంతనా** - అంతన్ = అంతట; **రాజకుమారుండలరుటమ్ములవిలుకాని** - రాజకుమారుండు = రాకుమారుడు; అలరుటమ్ములవిలుకాని = మన్మథుని {అలరుటమ్ములవిలుకాడు - పుష్పములు బాణములుగా గల విల్లుగలవాడు , మన్మథుడు}; **వెడవింట** - వెడవింటన్ = మన్మథవిల్లు యొక్క; **ఘణఘణాయమానలయి** - ఘణఘణ = గణగణ మనెడి శబ్దములు; ఆయమానలు = వచ్చెడివి; అయి = ఐ; మ్రోయు = ధ్వనించెడి; **ఘంటలకుంబంటించి** - ఘంటల్ = గంటల; కున్ = కు; పంటించి = తడబడి; తన = తన; **మనంబున** - మనంబునన్ = మనసునందు;

9-610-శా.| **వన్యాహారములన్** - వన్య = అడవిలోదొరికెడి; ఆహారములన్ = కందమూలాదులను; **జితేంద్రియతనావాసించునా** - జితేంద్రియతన్ = ఇంద్రియములజయముతో; ఆవాసించున్ = తినెడి; ఆ = ఆ; **కణ్వుఁడీ** - కణ్వుడు = కణ్వుడు; ఈ = ఈ; **కన్యారత్నమునేగతింగనియెడింగాదీ** - కన్యా = యువతులలో; రత్నమున్ = శ్రేష్ఠురాలను; ఏ = ఎలాంటి; గతిన్ = విధముగను; కనియెడిన్ = పుట్టించగలిగినివాడు; కాదు = కాదు; ఈ = ఈ; కురంగాక్షి = సుందరి {కురంగాక్షి - లేడివలె బెదురుచూపులు కలామె ,వనిత}; **రాజన్యాపత్యముగాఁగనోపునభిలాషంబయ్యెఁగాదేనిసే** - రాజన్యా =

క్షత్రియోత్తముని; ఆపత్యమున్ = సంతానము; కాగన్ = అయి; ఓపున్ = ఉండవచ్చును; అభిలాషంబు = కోరిక కలుగుట; అయ్యెన్ = జరిగెను; కాదేనిన్ = కాకపోయినచో; ఏ = ఎలాంటి; యన్యాయక్రియలందుఁబౌరవులకెందాశించునే - అన్యాయ = అధర్మపు; క్రియలు = పనుల; అందున్ = ఎడలను; పౌరవుల = పురువంశస్థులు; కున్ = కు; ఎందు = ఎలాచూసినను; ఆశించునే = ఆశపడునా, పడవు; చిత్తముల్ = మనసులు.

9-611-క.| అడిగిన - అడిగిన్ = ఒకవేళ అడిగినచో; నృపసుతుఁగానని - నృపసుత = రాకుమారిని; కాను = కాను; అని = అని; నొడివెడినో = చెప్పుతుందేమో; యిది - ఇది = ఈమె; మనంబునొవ్వనని - మనంబున్ = మనసు; నొవ్వన్ = నొచ్చుకొనునట్లు; అని = అని; విభుండుడురాజవదననడుగక - విభుండు = రాజు; ఉడురాజవదన = చంద్రవదనను; అడుగక = అడుగకుండ; తడుమన - తడుమనన్ = సందేహముతో; యొకకొంత - ఒకకొంత = కొద్ది; ప్రొద్దుదడఁబడఁజొచ్చెన్ - ప్రొద్దున్ = సమయము; తడబడజొచ్చెన్ = తడబడసాగెను.

9-612-వ.| మఱియునెట్టకేలకుఁదన - మఱియున్ = ఇంకను; ఎట్టకేలకున్ = చిట్టచివరకు; తన = తన యొక్క; చిత్తసంచారంబు - చిత్త = మనసులో; సంచారంబున్ = మెదలినది; సత్యంబుగాఁదలంచి - సత్యంబు = సరియగునది; కాన్ = అయినట్లు; తలంచి = భావించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-613-క.| భూపాలకన్యకవని - భూపాలకన్యకవి = రాకుమారివి; అని = అని; నీ = నీ; పయిఁజిత్తంబు - పయిన్ = మీద; చిత్తంబున్ = మనసు; నాఁటె - నాటెన్ = లగ్నమైనది; నీవారేరీ - నీ = నీకు; వారు = చెందినవారు; ఏరీ = ఎక్కడఉన్నారు; నీ = నీ యొక్క; పేరెవ్వరు - పేరు = నామధేయము; ఎవ్వరు = ఏమిటి; నిర్జన = జనసంచారములేని; భూపర్యటనంబుదగవె - భూపర్యటనంబు = చోటతిరుగుట; తగవె = సరియైనపనా, కాదు; పూర్ణేందుముఖీ = సుందరీ {పూర్ణేందుముఖి - నిండు చంద్రునివంటి మోము కలామె, స్త్రీ}.

9-614-వ.| అని = అని; పలుకుచున్న = అడుగుతున్న; రాజకుమారుని = రాకుమారుని; వదనచంద్రికారసంబు - వదన = మోము అనెడి ; చంద్రికా = చంద్రునియొక్క; రసంబున్ = వెన్నెలను; నేత్ర = కన్నులు అనెడి; చకోరంబులవలనంద్రావుచునయ్యువిద - చకోరంబుల = చకోరపక్షుల; వలనన్ = వలన; త్రావుచున్ = తాగుతూ; ఆ = ఆ; యువిద = వనిత; విభ్రాంత = వివశ; యయి - అయి = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

9-615-క.| కంఠేకాలునిచేతంగుంఠితుఁడగుటెట్లు - కంఠేకాలుని = పరమశివుని {కంఠేకాలుడు - కంఠము నల్లగానున్నవాడు, శంకరుడు}; చేతన్ = వలన; కుంఠితుడు = దహింపబడినవాడు; అగుట = ఐ ఉండుట; ఎట్లు = ఎలా అగును, కాదు; మరుఁడు - మరుడున్ = మన్మథుడు; కుసుమాస్త్రంబుల్ - కుసుమ = పూల; అస్త్రంబుల్ = బాణములను; లుంఠించి = సంధించి; గుణనినాదము - గుణ = అల్లెతాడు; నినాదము = ధ్వని; ఠంఠమ్మన - ఠంఠమ్ము = ఠంకారము; అనన్ =

చేయగా; బాలనేసెరవరవగదురన్ - బాలన్ = బాలికపైన; ఏసెన్ = ప్రయోగించెను; రవరవ = టకటకమని; కదురన్ = పడేలాగ.

9-616-వ.| ఇట్లు = ఇలా; వలరాచవాని = మన్మథుని; క్రొవ్విరికోలల - క్రొవ్వు = బలమైన; విరి = పూల; కోలలన్ = బాణముల; వేఁడిమిఁదాలిమి - వేడిమిన్ = తాపమువలన; తాలిమిన్ = ఓర్పు; వోఁడిమి - వోడిమిన్ = నేర్పు; చెడి = వోయి; యా - ఆ = ఆ; వాలుఁగంటి - వాలుగంటి = సుందరి {వాలుగంటి - వాలుచూపులామె, స్త్రీ}; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

9-617-మ.| అనివార్యప్రభ - అనివార్య = అమోఘమైన; ప్రభన్ = తేజసిసుతో; మున్ను = పూర్వము; మేనకయు - మేనకయున్ = మేనక; విశ్వామిత్రభూభర్తయుంగనిరా - విశ్వామిత్ర = విశ్వామిత్రుడనెడి; భూభర్తయున్ = రాజు; కనిరి = కన్నారు; మేనక = మేనక; డించిపోయెనడవింగణ్వుండునన్నింతగా - డించి = వదలి; పోయెన్ = వెళ్ళిపోయినది; అడవిన్ = అడవియందు; కణ్వుండు = కణ్వుడు; నన్నున్ = నన్ను; ఇంత = ఇంతదానిని; కాన్ = అగునట్లు; మనిచెన్ = పెంచెను; సర్వమునామునీంద్రుఁడెఱుఁగున్మద్భాగధేయంబునన్ - సర్వమున్ = సమస్తము; ఆ = ఆ; ముని = ఋషులలో; ఇంద్రుండు = ఉత్తముడు; ఎఱుగున్ = తెలియును; మత్ = నా యొక్క; భాగదేయంబునన్ = అదృష్టము వలన; నినుఁగంటింబిదపంగృతార్థనగుచున్ - నినున్ = నిన్ను; కంటిన్ = చూసితిని; పిదపన్ = తరువాత; కృతార్థన్ = ధన్యురాలను; అగుచున్ = అగుచు; నేఁడీవనాంతంబునన్ - నేడు = ఇవాళ; ఈ = ఈ; వన = అడవి; అంతంబునన్ = లోపల.

9-618-క.| నీ = నీకు చెందిన; వారము = వాళ్ళము; ప్రజలేమునునీ - ప్రజలున్ = ప్రజలు; ఏమునున్ = మేము; ఈ = ఈ; వారము - వారమున్ = రోజు; పూజగొనుము - పూజన్ = మా పూజలన; కొనుము = అందుకొనుము; నిలువుము = ఆగుము; నీవున్ = నీవు; నీవారును - నీ = నీయొక్క; వారునున్ = పరివారము; మా = మా యొక్క; యింటను - ఇంటన్ = ఇంటిలో; నీవారాన్నంబుగొనుఁడు - నీవారి = నివ్వరియైన {నీవారము - విత్తక పండెడు దూసర్లు లోనగు తృణధాన్యము, నివ్వరి}; అన్నంబున్ = అన్నమును; కొనుడు = తీసుకొనండి; నేఁడు - నేడు = ఇవాళ; నరేంద్రా = రాజా.

9-619-వ.| అని = అని; పలికిన - పలికినన్ = చెప్పగా; దుష్యంతుండు - దుష్యంతుడు = దుష్యంతుడు; మెచ్చి = సంతోషించి; మచ్చెకంటి = చేపకళ్ళచిన్నదాని {మచ్చెకంటి - చేపవంటి కన్నులు కలామె, స్త్రీ}; యిచ్చ - ఇచ్చన్ = మనసు; యెఱింగి - ఎఱింగి = అర్థముచేసికొని; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-620-ఆ.| రాజతనయవగుదు - రాజతనయ = క్షత్రియకన్యవే; అగుదు = అయ్యి ఉంటావు; రాజీవదళనేత్ర = పద్మపత్రనయన; మాట = ఆ మాట; నిజము = సత్యము; లోనిమాట = దాపరికమేమి; లేదు = లేదు; తనకు - తన = తన; కున్ = కు; సదృశుఁడయిన - సదృశుడు = తగినవాడు; అయిన = ఐన; తరుణునిఁగైకొంట - తరుణుని = యువకుని;

కైకొంట = స్వీకరించుట; రాజసుతకుఁదగవు - రాజసుత = రాకుమారి; కున్ = కి; తగవు = తగినపనే; రాజవదన = చంద్రవదన.

9-621-వ.| అని = అని; మఱియుఁదియ్యని - మఱియున్ = ఇంకా; తియ్యని = మధురమైన; నెయ్యంపుంబలుకులవలననయ్యువిదనియ్యకొలిపి - నెయ్యంపు = స్నేహపూరిత; పలుకుల = మాటల; వలనన్ = వలన; ఆ = ఆ; యువిదన్ = యువతిని; ఇయ్యకొలిపి = అంగీకరింపజేసి;

9-622-క.| బంధురయశుఁడు - బంధుర = చక్కటి; యశుడు = కీర్తి కలవాడు; జగన్నుతసంధుఁడు - జగత్ = లోకముచే; నుత = స్తుతింపబడుట; సంధుడు = సంధిల్లజేసికొనువాడు; దుష్యంతుఁడుచితసమయజ్ఞుండై - దుష్యంతుడు = దుష్యంతుడు; ఉచిత = తగిన; సమయజ్ఞుడు = కాలజ్ఞత తెలిసినవాడు; ఐ = అయ్యి; గంధగజగమనప్పుడు - గంధగమనన్ = శకుంతలను {గంధగమన - ఏనుగు వంటి నడక కలామె, స్త్రీ}; అప్పుడు = అప్పుడు; గాంధర్వవిధిన్ - గాంధర్వ = గాంధర్వ; విధిన్ = విధానములో; వరించె - వరించెన్ = పెండ్లాడెను; గహనాంతమునన్ - గహన = అడవి; అంతమునన్ = లో.

9-623-వ.| ఇవ్విధంబుననమోఘవీర్యుండగునా - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; అమోఘు = అమోఘుమైన; వీర్యుండు = తేజోవంతుడు; అగు = ఐన; ఆ = ఆ; రాచపట్టిదపసిరాచూలికిఁజూలునెక్కొలిపి - రాచపట్టి = రాకుమారుడు; తపసిరాచూలి = శకుంతల {తపసిరాచూలు - ఋషి యొక్క రాకుమారి, శకుంతల}; కిన్ = కి; చూలు = గర్భము; నెక్కొలిపెను = పాదుకొనజేసెను; మఱునాఁడు - మఱు = తరవాతి; నాడు = దినమున; తనవీటికింజనియెనయ్యింతియుఁగొంతకాలంబునకుఁగొడుకుంగనినఁగణ్వమునీంద్రుండా - తన = తన యొక్క; వీడు = పురమున; కిన్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; ఆ = ఆ; ఇంతియున్ = వనిత; కొంత = కొద్ది; కాలమున్ = కాలమున; కున్ = కు; కొడుకున్ = పుత్రుని; కనినన్ = కనగా; కణ్వ = కణ్వుడు అనెడి; ముని = ఋషి; ఇంద్రుడు = ఉత్తముడు; ఆ = ఆ; రాచపట్టికి - రాచపట్టి = రాకుమారుని; కిన్ = కి; జాతకర్మాది - జాతకర్మ = బాలసార {జాతకర్మ - పుట్టినప్పుడు చేసెడి కర్మములు, బాలసారాది}; ఆది = మున్నగు; మంగళాచారంబులొనర్చెనా - మంగళ = శుభ; ఆచారంబులున్ = కార్యములను; ఒనర్చెన్ = చేసెను; ఆ = ఆ; డింభకుండును = గట్టిపిల్లవాడు; దినదినంబునకు - దినదినంబున్ = రోజురోజు; కున్ = కి; బాలచంద్రుఁడునుంబోలెనెదుగుచు - బాలచంద్రుడునున్ = బాలచంద్రుని; పోలెన్ = వలె; ఎదుగుచున్ = పెరుగుతు.

9-624-క.| కుంఠితుఁడుగాక - కుంఠితుడుగాక = మొక్కవోనిధైర్యముకలవాడై; వాఁడుత్కంఠదన - వాడు = అతను; ఉత్కంఠన్ = ఉత్కంఠముతో {ఉత్కంఠము - నేర్చుకొనుటాది యందలి వేగిరపాటు }; తన = తన యొక్క; పిన్ననాఁడె - పిన్ననాడె = పసితనమునందె; కణ్వవనచరత్కంఠీరవ - కణ్వ = కణ్వుని; వన = ఆశ్రమమునందు; చరత్ = తిరిగెడి; కంఠీరవ = సింహము; ముఖ్యంబుల - ముఖ్యంబులన్ = మున్నగువానిని; కంఠములంబట్టి - కంఠములన్ = మెడలు; పట్టి = పట్టి; యడుచుఁగట్టున్ - అడుచున్ = అణచివేయును; కట్టున్ = కట్టివేయును; విడుచున్ = విడిచిపెట్టును.

9-625-వ.| **అంతనా** - అంతన్ = అంతట; ఆ = ఆ; **కణ్వమునీంద్రుండు** - కణ్వ = కణ్వుడు అనెడి; ముని = ఋషులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; **బాలకుంజూచి** - బాలకున్ = పిల్లవానిని; చూచి = కనుగొని; **శకుంతలకిట్లనియె** - శకుంతల = శకుంతల; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-626-ఉ.| **పట్టపురాజునీ** - పట్టపు = పట్టాభిషిక్తమైన; రాజు = రాజు; నీ = నీ యొక్క; **మగఁడు** - మగడున్ = భర్త; **పాపఁడునన్నిటనెక్కుడంతకుంబట్టపుదేవివై** - పాపడున్ = పిల్లవాడు; అన్నిటన్ = అన్ని విషయములలోను; ఎక్కుడున్ = అందెవేసినచెయ్యి; అంతకున్ = అందుచేత; పట్టపుదేవివి = పట్టపురాణివి; ఐ = అయ్యి; గఱువ = అధికురాల; **బాగుననుండక** - బాగుగన్ = చక్కగ; ఉండక = ఉండకుండ; **పాఱువారితోఁగట్టు** - పాఱువారి = బ్రాహ్మణుల; తోన్ = తోటి; కట్టున్ = పొత్తుతో; **వనంబులోనవయఁగాఁబనిలేదిటఁదర్లిపోఁగదే** - వనంబు = అడవి; లోనన్ = అందు; నవయగాన్ = కష్టపటవలసిన; పనిలేదు = అవసరములేదు; ఇటన్ = ఇక్కడనుండి; తరలిపోగదే = వెళ్ళిపొమ్ము; **పుట్టినయిండ్ల** - పుట్టినయిండ్లన్ = పుట్టిళ్ళలో; మానినులు = మానవతులు; **పోరచిగాననిశంబునుందురే** - పోరచిగాన్ = నిస్సారముగా; అనిశంబున్ = ఎల్లకాలము; ఉందురే = ఉండిపోతారా, ఉండరు.

9-627-వ.| **అనిననియ్యకొని** - అనినన్ = అనగా; ఇయ్యకొని = అంగీకరించి.

9-628-క.| ఆ = ఆ; **పినవానినతుల** - పినవాని = పిల్లవాడిని; అతుల = సాటిలేని; **వ్యాపారునుదారు** - వ్యాపారున్ = సాహసవంతుని; ఉదారున్ = గొప్పవానిని; **వైష్ణవాంశోద్భవునింజూపెదనంచు** - వైష్ణవ = విష్ణుమూర్తి యొక్క; అంశ = అంశతో; ఉద్భవునిన్ = పుట్టినివానిని; చూపెదన్ = చూపించెదను; అంచున్ = అనుచు; శకుంతల = శకుంతల; **భూపాలునికడకు** - భూపాలుని = రాజు; కడ = వద్ద; కున్ = కు; **వచ్చెఁబుత్రునిగొనుచున్** - వచ్చెన్ = వచ్చెను; పుత్రునిన్ = కొడుకును; కొనుచున్ = తీసుకొని.

9-629-వ.| వచ్చి = వచ్చి; **దుష్యంతుండున్న** - దుష్యంతుండు = దుష్యంతుడు; ఉన్న = ఉన్నట్టి; **సభామండపంబునకుంజని** - సభా = సభలోని; మండపంబున్ = మండపమున; కున్ = కు; చని = వెళ్ళి; **నిలిచియున్న** - నిలిచి = నిలబడి; ఉన్న = ఉన్నట్టి; **యెడ** - ఎడన్ = సమయమునందు.

9-630-మ.| వల = కుడి; కేలన్ = చేతిలో; **గురుచక్రరేఖయుఁబద** - గురు = గొప్ప; చక్రరేఖయున్ = చక్రము; పద = పాదముల; **ద్వంద్వంబునంబద్మరేఖలునొప్పారఁగనందు** - ద్వంద్వంబునన్ = రెంటి యందు; పద్మరేఖలు = పద్మములు; ఒప్పారగన్ = చక్కగా ఉండి; అందున్ = అక్కడకు; వచ్చిన = వచ్చినట్టి; **రమాకాంతుండునాఁగాంతినగ్గలమై** - రమాకాంతుండు = విష్ణుమూర్తి; నాన్ = వలె; కాంతిన్ = ప్రకాశముతో; అగ్గలము = అతిశయించినవాడు; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నటువంటి; **కుమారు** - కుమారున్ = పుత్రుని; **మారసదృశాకారున్** - మార = మన్మథునితో; సదృశ = సమానమైన; ఆకారున్ = స్వరూపము కలవానిని; విలోకించి = చూసి; **తాఁబలుకండయ్యె** - తాన్ = అతను; పలుకండు

= మాట్లాడనివాడు; అయ్యెన్ = అయ్యెను; **విభుండెఱింగి** - విభుండు = రాజు; ఎఱింగి = తెలిసినప్పటికి; సతి = భార్య; **విభ్రాంతాత్మ** - విభ్రాంత = తడబడెడి; ఆత్మ = మనసుకలామె; **యై** - ఐ = అయ్యి; **యుండగన్** - ఉండగన్ = ఉండగా.

9-631-వ.| ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

9-632-మ.| అదె = అదిగో; నీ = నీ యొక్క; వల్లభ = భార్య; **వాఁడు** - వాడు = అతడు; నీ = నీ యొక్క; **సుతుఁడు** - సుతుడు = కొడుకు; **భార్యాపుత్రులంబాత్రులన్** - భార్యా = పెళ్ళమును; పుత్రులన్ = కొడుకులను; పాత్రులన్ = యోగ్యులన్; **వదలంగాదలనాఁటి** - వదలన్ = వదలిపెట్టుట; కాదు = తగినదికాదు; నాటి = ఆనాటి; **కణ్వవనికా** - కణ్వ = కణ్వుని; అవనికా = ఆరామమునందలి; **వైవాహికారంభముల్** - వైవాహిక = వివాహమాడిన; ఆరంభముల్ = సంబరములను; **మదినూహింపు** - మదిన్ = మనసునందు; ఊహింపు = తలచుకొనుము; **శకుంతలావచనముల్** - శకుంతల = శకుంతల యొక్క ; ఆ = ఆ; వచనముల్ = మాటలు; **మాన్యంబుగా** - మాన్యంబుగాన్ = గౌరవించునట్లు; భూవరేంద్ర = మహారాజ; **దయంజేకొనుమంచుంబ్రొసెను** - దయన్ = కరుణతో; చేకొనుము = స్వీకరించుము; అంచున్ = అనుచు; ప్రొసెన్ = పలికెను; **వియద్వాణీవధూవాక్యముల్** - వియద్వాణీ = ఆకాశవాణి; వధూ = కల్యాణ; వాక్యముల్ = పలుకులు.

9-633-వ.| **ఇట్లశరీరవాణి** - ఇట్లు = ఈ విధముగ ; అశరీరవాణి = అకాశవాణి; **సర్వభూతంబులకుఁదేటపడ** - సర్వ = సమస్తమైన; భూతంబుల్ = ప్రాణులకు; తేటపడన్ = తెలియునట్లుగ; **భరింపుమని** - భరింపుము = భరించుము; అని = అని; **పలికినన్నా** - పలికినన్ = చెప్పుట చేత; ఆ = ఆ; కుమారుండు = బాలకుడు; **భరతుండయ్యెనంతనా** - భరతుండు = భరతుడు; అయ్యెన్ = అయ్యెను; అంతన్ = అంతట; ఆ = ఆ; రాజు = రాజు; **రాజవదననంగీకరించి** - రాజవదనన్ = పద్మవదనను; అంగీకరించి = ఒప్పుకొని; **తనూభవుంజేకొని** - తనూభవున్ = పుత్రుని {తనూభవుడు - తనువున పుట్టినవాడు, కొడుకు}; చేకొని = స్వీకరించి; **కొంతకాలంబు** - కొంతకాలంబున్ = కొన్నాళ్ళు; **రాజ్యంబుజేసి** - రాజ్యంబున్ = రాజ్యము; చేసి = పాలించి; పరలోకంబునకుంజనియె = పరలోకగతుడయ్యెను; **తదనంతరంబ** - తదనంతరంబునన్ = ఆ తరువాత.

9-634-క.| **రెండవహరి** - రెండవ = రెండవ; హరి = విష్ణువు; **క్రియ** - క్రియన్ = వలె; **ధరణీమండలభారంబు** - ధరణీమండల = భూచక్రము; భారంబున్ = పరిపాలించెడి భారమును; **నిజసమంచిత** - నిజ = తన; సమంచిత = చక్కటి; **బాహాదండమున** - బాహాదండమునన్ = భుడములపై; నిలిపి = ఉంచుకొని; **తనకును** - తన = తన; కును = కు; **భండనముననెదురులేక** - భండనమునన్ = యుద్ధమునందు; ఎదురులేక = తిరుగులేకుండ; **భరతుండొప్పెన్** - భరతుండు = భరతుడు; ఒప్పెన్ = విలసిల్లెను.

9-635-వ.| **మఱియునా** - మఱియున్ = ఇంకను; దౌష్యంతి = భరతుడు {దౌష్యంతి - దుష్యంతుని పుత్రుడు, భరతుడు}; **యమునాతటంబున** - యమునా = యమునానదీ; తటంబునన్ = ఒడ్డునందు; దీర్ఘతపుండు = దీర్ఘతపుడు;

**పురోహితుండుగా** - పురోహితుండు = పురోహితుడు; కాన్ = అయ్యుండగా; డెబ్బదియెనిమిదియును = డెబ్బైయెనిమిది (78); **గంగాతీరంబుననేఁబదియయిదునునిట్లు** - గంగా = గంగానదీ; తీరంబునన్ = ఒడ్డునందు; ఏఁబదియయిదునున్ = ఏభైయైదు (55); ఇట్లు = ఈ విధముగ; **నూటముప్పదిమూఁడశ్వమేధయాగంబులు** - నూటముప్పదిమూడు = నూటముప్పైమూడు (133); అశ్వమేధ = అశ్వమేధము అనెడి; యాగంబులున్ = యాగములను; **సదక్షిణంబులుగానొనర్చి** - సదక్షిణముగా = నేర్పుగాచేయబడినవిగా; ఒనర్చి = చేసి; **దేవేంద్రవిభవంబుననతిశయించి** - దేవేంద్ర = ఇంద్రుని వంటి; విభవంబునన్ = వైభవముతో; అతిశయించి = పెంపుకలిగి; **పదుమూఁడువేలుసెనుబదినాలుగు** - పదుమూడువేలున్ = పదమూడువేల; ఎనుబదినాలుగు = ఎనభైనాలుగు; **కదుపుధేనువులుగలయది** - కదుపు = పాడి; ధేనువులున్ = ఆవులు; కలయది = కలది; **ద్వంద్వంబనంబరఁగునట్టి** - ద్వంద్వంబున్ = ద్వంద్వము; అనన్ = అనగా; పరగున్ = తెలియబడును; అట్టి = అటువంటి; వేయి = వెయ్యి (1000); ద్వంద్వంబుల = ద్వంద్వముల; **పాఁడిమొదవులఁగ్రేపులతోడనలంకారసహితలంజేసి** - పాడి = పాలిచ్చునవైన; మొదవులన్ = ఆవులను; క్రేపుల = దూడలతో; తోడన్ = తోపాటు; అలంకారసహితలన్ = అలంకరింపబడినవిగా; చేసి = చేసి; వేవురు = వెయ్యిమంది (1000); **బ్రాహ్మణులకిచ్చి** - బ్రాహ్మణుల్ = విప్రుల; కున్ = కు; ఇచ్చి = దానముచేసి; **మష్కారతీర్థకూలంబున** - మష్కార = మష్కారనదీ; తీర్థ = పుణ్యతీర్థము; కూలంబునన్ = గట్టుమీద; **విప్రముఖ్యులకుఁబుణ్యదినంబునగనక** - విప్ర = బ్రాహ్మణ; ముఖ్యుల్ = ప్రముఖుల; కున్ = కు; పుణ్యదినంబునన్ = మంచిరోజులలో, శ్రాద్ధదినములలో; కనక = బంగారపు; భూషణ = ఆభరణములతో; **శోభితంబులయి** - శోభితంబులు = విలసిల్లుతున్నవి; అయి = ఐ; **ధవళదంతంబులుగల** - ధవళ = తెల్లని; దంతంబులు = దంతములు; కల = కలిగిన; నల్లని = నల్లటి; **యేనుంగులంబదునాలుగులక్షలనొసంగె** - ఏనుగులన్ = ఏనుగులను; పదునాలుగులక్షలన్ = పద్నాలుగులక్షలు (14,00,000); ఒసంగెన్ = దానముచేసెను; **దిగ్విజయకాలంబున** - దిగ్విజయ = దిగ్విజయయాత్రచేసెడి; కాలంబునన్ = సమయమునందు; శక = శకుల; శబర = శబరుల; బర్బర = బర్బరుల; కష = కషుల; కిరాతక = కిరాతకుల; హూణ = హూణుల; మ్లేచ్ఛ = మ్లేచ్ఛుల; **దేశంబుల** - దేశంబులన్ = దేశములందలి; **రాజులఁబీచంబడంచి** - రాజులన్ = రాజుల యొక్క ; పీచంబు = గర్వము; అడంచి = అణిచివేసి; **రసాతలంబున** - రసాతలంబునన్ = పాతాళములో; రాక్షస = రాక్షసుల యొక్క; **కారాగృహంబులందున్న** - కారాగృహంబుల = చెరసాలల; అందు = లో; ఉన్న = ఉన్నట్టి; వేల్పుల = దేవతల; **గరితలంబెక్కండ్ర** - గరితలన్ = భార్యను; పెక్కండ్రన్ = అనేకమందిని; **విడిపించితెచ్చి** - విడిపించి = విడుదలచేసి; తెచ్చి = తీసుకొచ్చి; వారల = వారి యొక్క; **వల్లభులంగూర్చి** - వల్లభులన్ = భర్తలతో; కూర్చెన్ = కలిపెను; **త్రిపురదానవుల** - త్రిపురదానవులన్ = త్రిపురాసురులను; జయించి = గెల్చి; **నిర్జరుల** - నిర్జరులన్ = దేవతలను; **నిజమందిరంబులనునిచెనతని** - నిజ = వారి యొక్క ; మందిరంబులనున్ = ఇండ్లలో; ఉనిచెన్ = ఉండునట్లుచేసెను; అతని = అతనియొక్క; **రాజ్యంబున** - రాజ్యంబునన్ = రాజ్యమునందు; **గగనధరణీతలంబులు** - గగన = ఆకాశ; ధరణీ = భూ; తలంబులున్ = మండలములు; **ప్రజలుగోరినకోరికలిచ్చుచుండెనివ్విధంబున** - ప్రజలు = ప్రజలు; కోరిన = కోరినట్టి; కోరికలున్ = కోరికలను; ఇచ్చుచున్ = ఇస్తూ; ఉండెన్ = ఉండెను; ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

9-636-ఆ.| **సత్యచరితమందుఁజలమందు** - సత్య = సత్యమైన; చరితము = ప్రవర్తన; అందున్ = లోను; చలము = పట్టుదల; అందున్ = లోను; **బలమందు** - బలము = శక్తి; అందున్ = లోను; **భాగ్యమందు** - భాగ్యము = సంపదల; అందున్ = లోను; **లోకపతులకంటెనెక్కుడైన** - లోకపతులు = దిక్పాలకుల; కంటెన్ = కంటె; ఎక్కుడున్ = అధికమైనది; ఐన = అయిన; **పేర్మినిరువదియేడువేలేండ్లు** - పేర్మిన్ = వైభవముతో; ఇరువదియేడువేల = ఇరవైయేడువేల (27,000); ఏండ్లు = సంవత్సరములు; **ధరణి** - ధరణిన్ = భూమిని; **భరతుఁడేలెనధిప** - భరతుడు = భరతుడు; ఏలెన్ = పరిపాలించెను; అధిప = రాజా.

9-637-క.| **అర్థపతికంటెఁగలిమిఁగృతార్థుండై** - అర్థపతి = కుబేరుని; కంటెన్ = కంటె; కలిమిన్ = సంపదలతో; కృతార్థుండు = అనుకొన్నదిసాధించువాడు; ఐ = అయ్యి; **యతుల** - అతుల = సాటిలేని; **శౌర్యమలవడియునతండర్థములనుబ్రాణములను** - శౌర్యమున్ = శౌర్యము; అలవడియున్ = కలిగిఉండి; అతండు = అతను; అర్థములను = ధనములను; ప్రాణములను = ప్రాణములను; **వ్యర్థములని** - వ్యర్థములు = పనికిరానివి; అని = అని; **తలఁచి** - తలచి = భావించి; **శాంతుఁడయ్యె** - శాంతుఁడు = శాంతముకలవాడు {శాంతము - కామక్రోధాదిరాహిత్యము}; అయ్యెన్ = అయ్యెను; నరేంద్రా = రాజా.

9-638-క.| భరతుని = భరతుని యొక్క; భార్యలు = భార్యలు; **ముప్వురు** - ముప్వురున్ = ముగ్గురు; **వరుసంబుత్రకులఁగాంచి** - వరుసన్ = వరసగా; పుత్రకులన్ = కొడుకులన్; కాంచి = కని; **వల్లభుతోడన్** - వల్లభు = భర్త; తోడన్ = తోటి; **సరిగారని** - సరి = సమానమైనవారు; కారు = కారు; అని = అని; **తోడ్తోడను** - తోడ్తోడన్ = వెంటవెంటనే; **శిరములుదునుమాడిరాత్మ** - శిరములున్ = తలలు; తునుమాడిరి = ఖండించిరి; ఆత్మ = తమ; **శిశువులనధిపా** - శిశువులన్ = పుత్రులను; అధిపా = రాజా.

9-639-వ.| ఇట్లు = ఇలా; **విదర్భరాజపుత్రికలు** - విదర్భరాజ = విదర్భరాజుయొక్క; పుత్రికలు = కుమార్తెలు; **శిశువులంజంపిన** - శిశువులన్ = పసిపిల్లలను; చంపినన్ = చంపివేయగా; **భరతుండపుత్రకుండై** - భరతుండు = భరతుడు; అపుత్రకుండు = కొడుకులులేనివాడు; ఐ = అయ్యి; **మరుత్ స్తోమంబను** - మరుత్ స్తోమంబు = మరుత్ స్తోమంబు; అను = అనెడి; **యాగంబు** - యాగంబున్ = యజ్ఞమును; **పుత్రార్థి** - పుత్ర = కొడుకులను; అర్థి = కోరువాడు; **యై** - ఐ = అయ్యి; చేసి = ఆచరించి; **దేవతల** - దేవతలన్ = దేవతలను; మెప్పించెను = మెప్పించను; **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

9-640-సీ.| అన్న = అన్న యొక్క; **యిల్లాలిఁజూలాలిని** - ఇల్లాలిన్ = భార్యను; చూలాలినిన్ = గర్భవతిని; **మమతాఖ్యఁజూచి** - మమత = మమత అనెడి ; ఆఖ్యన్ = పేరు కలామెను; చూచి = చూసి; బృహస్పతి = బృహస్పతి; **సురతమునకుఁదొరఁకొని** - సురతమున్ = రతిక్రీడ; కున్ = కు; తొరకొని = సిద్ధపడి; **పైబడ్డఁదొల్లి** - పైబడ్డన్ = మీదపడగా; తొల్లి = ముందుగ; **గర్భంబుననున్న** - గర్భంబునన్ = కడుపులో; ఉన్న = ఉన్నట్టి; **బాలుఁడు** - బాలుడు = పిల్లవాడు; **భయంబొదవి** - భయంబున్ = భయ; పొదవి = పడి; వలదు = వద్దు; **తగదని** - తగదు = తగినపనికాదు; అని = అని;

**మొఱజేయఁదమకంబుతో** - మొఱజేయన్ = మొత్తుకొనగా; తమకంబున్ = మోహము; తోన్ = తోటి; **వానినంధుండవగుమన్ననలిగి** - వానిన్ = అతనిని; అంధుండవు = గుడ్డివాడవు; అగుము = అయిపొమ్ము; అన్నన్ = శపించగ; అలిగి = అలిగి; **వాఁడు** - వాడు = అతను; **యోనిలోపలివీర్యమూడఁదన్నిన** - యోని = ఉపస్థు; లోపలి = లోని; వీర్యమున్ = వీర్యమును; ఊడన్ = ఊడిపడిపోయేలా; తన్నినన్ = తన్నగా; **నేలఁబడి** - నేలన్ = నేలమీద; పడి = పడిపోయి; **బిడ్డఁడై** - బిడ్డడు = పిల్లవాడు; ఐ = అయ్యి; **యున్నఁబాయలేకనితని** - ఉన్నన్ = ఉండగా; పాయలేక = వదలలేక; ఇతనిన్ = ఇతనిని కూడ.

9-640.1-ఆ.| పెంపు = పెంచుము; **కొడుకులిరువురు** - కొడుకులు = పుత్రులు; ఇరువురు = ఇద్దరు; **జన్మించిరనుచు** - జన్మించిరి = పుట్టిరి; అనుచున్ = అనచెప్పి; **వెలయఁజేయుమనిన** - వెలయన్ = నమ్మునట్లు; చేయుము = చెయ్యి; అనినన్ = అనగా; **మమతఁబెంపఁజాల** - మమత = మమత; పెంచజాలన్ = పెంచలేను; నీవ = నీవే; పెంపు = పెంచుము; **భరింపుమీ** - భరింపుము = భరించుము; ఈ = ఈ; **ద్వాజుననుచుఁజనియె** - ద్వాజున్ = ద్వాజుని; అనుచున్ = అనుచు; చనియెన్ = వెళ్ళిపోయెను; **దాని** - దానిని = దానిని; విడిచి = వదలివేసి.

9-641-వ.| **ఇట్లుచథ్యుని** - ఇట్లు = ఈ విధముగ ; ఉచథ్యుని = ఉచథ్యుని; భార్య = భార్య; **యగు** - అగు = ఐన; **మమతయు** - మమతయున్ = మమత; **బృహస్పతియు** - బృహస్పతియున్ = బృహస్పతి; **శిశువుంగని** - శిశువున్ = శిశువును; కని = పొంది; **ద్వాజుండైన** - ద్వాజుండు = ద్వాజుడు; ఐన = అయినట్టి; **వీని** - వీనిన్ = ఇతనిని; నీవ = నీవే; నీవ = నీవే; **భరింపుమని** - భరింపుము = భరించుము; అని = అని; వదినె = అన్నభార్య; **మఱఁదులుదమలోనొండొరువులంబలికిన** - మఱదులు = భర్త తమ్ముడు ; తమలోన = వారిలోవారు; ఒండొరులన్ = ఒకరినొకరు; పలికిన = చెప్పిన; **కారణంబున** - కారణంబునన్ = కారణముచేత; **వాఁడు** - వాడు = అతను; **భరద్వాజుండయ్యె** - భరద్వాజుండు = భరద్వాజుడు; అయ్యెన్ = అయ్యెను; **గర్భస్థుండయినవాఁడు** - గర్భస్థుండు = కడుపులోనున్నవాడు; అయిన = అయినట్టి; వాడు = అతను; బృహస్పతి = బృహస్పతి; **శాపంబున** - శాపంబునన్ = శాపమువలన; **దీర్ఘతముండయ్యెనంతనా** - దీర్ఘతముడు = బాగాగుడ్డివాడు; అయ్యెన్ = అయ్యెను; అంతన్ = అంతట; ఆ = ఆ; **బృహస్పతియు** - బృహస్పతియున్ = బృహస్పతి; **మమతయునుదయించినవాని** - మమతయునున్ = మమత; ఉదయించినవానిని = పుట్టినవాడిని; విడిచి = వదిలేసి; **నిజేచ్ఛంజనిన** - నిజేచ్ఛన్ = ఏవరిదారినవారు; చనినన్ = వెళ్ళిపోగా; మరుత్తులు = మరుత్తులు; **వానింబోషించి** - వానిన్ = అతడిని; పోషించి = పెంచి; పుత్రార్థి = కొడుకును కోరువాడు; **యయిన** - అయిన = అయినట్టి; **భరతునకిచ్చిరి** - భరతున్ = భరతుని; కిన్ = కి; ఇచ్చిరి = ఇచ్చిరి; **భరతుండు** - భరతుండున్ = భరతుడు; **వానింజేకొనియె** - వానిన్ = అతనిని; చేకొనియె = స్వీకరించెను; **వితథంబయిన** - వితథంబు = సంతులేనిది; అయిన = ఐన; **భరతవంశంబునకునా** - భరతవంశంబున్ = భరతవంశమున; కున్ = కు; ఆ = ఆ; భరద్వాజుండు = భరద్వాజుడు; **వంశకర్త** - వంశ = వంశమును; కర్త = నిలబెట్టినవాడు; **యగుటంజేసి** - అగుటన్ = అగుట; చేసి = వలన; **వితథుండనంబరఁగెనా** - వితథుండు = వితథుడు; అనన్ = అనగా; పరగెన్ = ప్రసిద్ధుడయ్యెను; ఆ = ఆ; **వితథునికి** - వితథున్ = వితథుని; కిన్ = కి; మన్యువు = మన్యవు; **మన్యువునకు** - మన్యువున్ = మన్యువున; కున్

= కు; బృహత్క్షత్ర - బృహత్క్షత్ర = బృహత్క్షత్రుడు; జయ = జయుడు; మహావీర్య = మహావీర్యుడు; నర = నరుడు; గర్గులను - గర్గులు = గర్గుడులు; అను = అనెడి; వారేవురు - వారు = వారు; ఏవురు = ఐదుమంది (5); సంభవించిరందు - సంభవించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; నరునికి - నరున్ = నరుని; కిన్ = కి; సంకృతి = సంకృతి; సంకృతికి - సంకృతికిన్ = సంకృతికి; గురుండు - గురుండున్ = గురుడు; రంతిదేవుండననిరువురు - రంతిదేవుండున్ = రంతిదేవుడు; అనన్ = అనగా; ఇరువురు = ఇద్దరు; జన్మించిరి = పుట్టిరి; అందు - అందున్ = వారిలో.

9-642-సీ.| రాజవంశోత్తమ - రాజవంశ = క్షత్రియులలో; ఉత్తమ = శ్రేష్ఠుడా; రంతిదేవుని = రంతిదేవుని; కీర్తి = యశస్సు; యేల - ఏల = ఏమి; చెప్పఁగ - చెప్పగన్ = చెప్పగలము; వినుమిందునందునా - వినుము = వినుము; ఇందున్ = ఇహలోకముల; అందున్ = పరలోకమున; ఆ = ఆ; రాజుదన - రాజు = రాజు; తన = తను; సంచితార్థంబులన్నియునెడపక - సంచిత = కూడబెట్టిన; అర్థంబులు = సంపదలు; అన్నియున్ = సమస్తము; ఎడపక = వదలకుండ; దీనులకిచ్చియిచ్చి - దీనుల్ = బీదల; కున్ = కు; యిచ్చి = దానముచేసి; సకుటుంబుఁడై - సకుటుంబుడు = పెళ్ళంపిల్లలతోనున్నవాడు; ఐ = అయ్యి; ధైర్యసంయుతుండై - ధైర్య = ధైర్యము; సంయుతుండు = తోకూడినవాడు; ఐ = అయ్యి; పేద = పేదవావాడు; యై - ఐ = అయ్యి; కూడు = తినుటకు తిండి; నీరు = తాగుటకు నీరు; లేకధమవృత్తినెందేనినలువదియెనిమిది - లేక = లేకపోవుటచేత; అధమవృత్తిన్ = బిక్షాటనచే; ఎందేని = ఎక్కడైనా; నలువదియెనిమిది = నలభై ఎనిమిది (48); దివసముల్ = రోజులు; చరియింపనొకదివసంబు - చరియింపన్ = గడపగా; ఒక = ఒకానొక; దివసంబు = రోజు; రేపు = ఉదయమున.

9-642.1-ఆ.| నెయ్యి = నెయ్యి; పాయసంబు - పాయసంబున్ = పరవాన్నము; నీరునుగలిగిన - నీరునున్ = మంచునీరు; కలిగినన్ = లభించగ; బహుకుటుంబభారభయముతోడనలసి - బహు = పెద్ద; కుటుంబ = సంసారము; భార = భారమువలని; భయమున్ = భయము; తోడన్ = తోటి; అలసి = అలసిపోయి; నీరుపట్టునాకలియును - నీరుపట్టున్ = దాహము; ఆకలియును = ఆకలి; మిక్కిలొదవఁజూచి - మిక్కిలి = అధికముగ; ఒదవన్ = కలుగగా; చూచి = కనుగొని; కుడువనుత్సహించె - కుడువన్ = తినుటకు; ఉత్సహించె = సిద్ధపడెను.

9-643-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

9-644-సీ.| అతిథి = అతిథి; భూసురుఁడొక్కఁడాహారమడిగినఁగడపక - భూసురుడు = విప్రుడు; ఒక్కడు = ఒకానొకడు; ఆహారమున్ = అన్నము; అడిగినన్ = అర్థించగా; కడపక = ఇయ్యను అనకుండ; ప్రియముతో - ప్రియము = ప్రీతి; తోన్ = తోటి; గారవించి = ఆదరించి; హరిసమర్పణమంచునన్నంబులో - హరి = నారాయణునికి; సమర్పణము = సమర్పించుతున్నాను; అంచున్ = అనుచు; అన్నంబు = అన్నములో; సగమిచ్చిన - సగము = అర్థభాగము; ఇచ్చినన్ = పెట్టగా; భుజియించి = తిని; యేఁగెనాతఁడంతలోనొక - ఏగెన్ = వెళ్ళిపోయెను; ఆతడు = అతడు; అంతలో = ఈలోగా; ఒక = ఒకానొక; శూద్రుఁడశనార్థి - శూద్రుడు = నాలవజాతివాడు; అశన = ఆహారమును; అర్థి = అర్థించువాడు; యై - ఐ = అయ్యి; వచ్చి = దగ్గరకువచ్చి; పొడసూప - పొడసూపన్ = కనబడగా; లేదనఁబోక - లేదు = లేదు; అనబోక = అనకుండగ;

తనకునున్న - తన = తన; కున్ = కు; ఉన్న = ఉన్నట్టి; యన్నములోననొక - అన్నము = అన్నము; లోన్ = అందు; ఒక = ఒక; భాగమిచ్చిన - భాగము = పాలు; ఇచ్చినన్ = ఇవ్వగా; సంతుష్టుఁడై - సంతుష్టుడు = తృప్తిచెందినవాడు; ఐ = అయ్యి; వాఁడు - వాడు = అతను; చనిన - చనినన్ - వెళ్ళిపోగా; వెనుక - వెనుకన్ = వెంటనే.

9-644.1-ఆ.| కుక్కగమియుఁదానునొక్కఁడేతేరనా - కుక్క = కుక్కల; గమియున్ = గుంపు; తానున్ = తను; ఒక్కడు = ఒకానొకడు; ఏతేరన్ = రాగా; ఆ = ఆ; యన్న - అన్న = అన్నములోని; శేషమిచ్చి - శేషము = మిగిలినది; ఇచ్చి = ఇచ్చి; సన్నయంబులాడి - సత్ = సత్యమైన; నయంబులున్ = మంచిమాటలు; ఆడి = పలికి; మ్రొక్కి = నమస్కరించి; పంపనోడక - పంపన్ = పంపించగా; ఓడక = వెనుదీయక; చండాలుఁడొక్కడరుగుదెంచి - చండాలుడు = పంచముడు; ఒక్కడు = ఒకానొకడు; అరుగుదెంచి = వచ్చి; చక్కనిలిచి - చక్కన్ = చక్కగ; నిలిచి = నిలబడి.

9-645-క.| హీనుఁడఁజండాలుండను - హీనుడన్ = హీనుడను; చండాలుండను = పంచముడను; మానవకులనాథ = రాజా; దప్పి = దాహము; మానదునవలంబోనేర - మానదు = తీరుటలేదు; అవలన్ = అవతలకు; పోనేరన్ = వెళ్ళలేకున్నాను; నీకుఁజిక్కిన - నీ = నీ; కున్ = కు; చిక్కిని = దొరకిన; పానీయము = నీరు; నాకుఁబోసి - నా = నా; కున్ = కు; పోసి = ఇచ్చి; బ్రతికింపఁగదే - బ్రతికింపగదే = నా ప్రాణములు నిలబెట్టు.

9-646-వ.| అనిన - అనినన్ = అనగా; వాని - వానిన్ = అతని యొక్క; దీనాలాపంబులకుఁగరుణించి - దీనాలాపముల్ = జాలిమాటల; కున్ = కు; కరుణించి = దయతలచి; రాజిట్లనియె - రాజు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-647-ఉ.| అన్నము = అన్నము; లేదు = లేదు; కొన్ని = కొద్దిగా; మధురాంబువులున్నవి - మధురాంబువులున్ = మంచినీళ్ళు; ఉన్నవి = ఉన్నాయి; త్రావుమన్న - త్రావుము = తాగుము; అన్న = నాయనా; రావన్న - రావు = రా; అన్న = నాయనా; శరీరధారులకునాపద - శరీరధారుల్ = జీవుల; కున్ = కు; ఆపద = కష్టము; వచ్చిన - వచ్చినన్ = కలిగినచో; వారి = వారి యొక్క; యాపదల్ - ఆపదల్ = కష్టములను; గ్రన్నన - క్రన్ననన్ = వెంటనే; మాన్చి = పోగొట్టి; వారికి - వారి = వారల; కిన్ = కు; సుఖంబులు = సౌఖ్యములు; చేయుటకన్ననొండు - చేయుట = చేయుట; కన్నన్ = కంటెను; ఒండు = మరియొక; మేలున్నదె - మేలు = ఉత్తమమైనది; ఉన్నదె = ఉన్నదా, లేదు; నాకు - నా = నా; కున్ = కు; దిక్కు = అండ; పురుషోత్తముఁడొక్కఁడ - పురుషోత్తముడు = విష్ణువు; ఒక్కడ = మాత్రమే; చుమ్ము = సుమా; పుల్కసా = చండాలుడా.

9-648-వ.| అని = అని; పలికి = చెప్పి.

9-649-మ.| బలవంతంబగు - బలవంతుంబు = తట్టుకోరానిది; అగు = అయినట్టి; నీరుపట్టున - నీరుపట్టునన్ = దాహమువలన; నిజప్రాణాంతమై - నిజ = తన; ప్రాణ = పాణములు; అంతము = కడముట్టుతున్నవి; ఐ = అయ్యి; యున్నచోనలయండేమియు - ఉన్నచోన్ = ఉండగా; అలయండు = లెక్కజేయడు; ఎమియున్ = ఏమాత్రము; వీని - వీనిన్ = ఇతని; హృజ్జ్వరమునాయాసంబు - హృ = హృదయమునందలి; జ్వరమున్ = బాధ; ఆయాసంబున్ = అలసట;

**ఖేదంబు** - ఖేదంబున్ = చీకాకులు; నా = నా యొక్క; **జలదానంబున** - జలదానంబునన్ = జలదానమువలన; **నేఁడు** - నేడు = ఇవాళ; **మానుననుచున్** - మానున్ = తొలగిపోవును; అనుచున్ = అనుచు; **సర్వేశ్వరాధీనుఁడై** - సర్వేశ్వర = భగవంతునికి; అధీనుండు = అంకితమైనవాడు; ఐ = అయ్యి; **జలముంబోసెను** - జలమున్ = నీటిని; పోసెన్ = పోసెను; **రంతిదేవుఁడు** - రంతిదేవుడు = రంతిదేవుడు; **దయంజండాలపాత్రంబునన్** - దయన్ = కరుణతో; చండాల = చండాలుని; పాత్రంబునన్ = గిన్నెలో.

9-650-వ.| **తదనంతరంబ** - తదనంతరంబ = ఆ తరువాత; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మున్నగు; దేవతలు = దేవతలు; సంతోషించి = సంతోషముచెంది; **రంతిదేవునికి** - రంతిదేవుని = రంతిదేవుని; కిన్ = కి; మేలు = ఉపకారము; **చేయందలఁచి** - చేయన్ = చేయవలెనని; తలచి = భావించి; **నిజాకారంబులతో** - నిజ = తమ; ఆకారంబుల్ = స్వరూపముల; తోన్ = తోటి; **ముందట** - ముందటన్ = ఎదురుగ; నిలువంబడి = నిలబడి; **యా** - ఆ = ఆ; రాజ = రాజు యొక్క; **ధైర్యపరీక్షార్థంబుదమ** - ధైర్య = ధైర్యమును; పరీక్షా = పరీక్షించెడి; అర్థంబునన్ = కోసము; తమ = వారు; చేసిన = చేసినట్టి; **వృషలాది** - వృషల = శూద్రుడు; ఆది = మొదలైన; **రూపంబులగు** - రూపంబులు = వేషములు; అగు = అయినట్టి; **విష్ణుమాయనెఱింగించిననా** - విష్ణు = విష్ణుమూర్తి యొక్క; మాయన్ = మాయను; ఎఱింగించినన్ = తెలుపగా; ఆ = ఆ; **నరేంద్రుండందఱకు** - నరేంద్రుండు = రాజు; అందఱు = అందరి; కున్ = కి; నమస్కరించి = నమస్కారముచేసి.

9-651-క.| **వారలనేమియునడుగక** - వారలన్ = వారిని; ఏమియున్ = ఏమి; అడుగక = అడగకుండ; **నారాయణభక్తిదన** - నారాయణభక్తిన్ = విష్ణుభక్తిని; తన = అతని యొక్క; **మనంబున** - మనంబునన్ = మనసునందు; **వెలుఁగన్** - వెలుగన్ = ప్రకాశించుతుండగ; **ధీరుండాతఁడు** - ధీరుండు = ధీరుడు; ఆతడు = అతను; **మాయాపారజ్ఞుండగుచుబరమపదముంబొందెన్** - మాయా = మాయప్రభావమును; అపారజ్ఞుండు = బాగానెరిగినవాడు; అగుచున్ = అగుచు; పరమపదమును = మోక్షమును; పొందెన్ = పొందెను;

9-652-క.| ఆ = ఆ; **రాజర్షినిగొలిచిన** - రాజర్షినిన్ = రాజులలోఋషియైనవాని; కొలిచిన = సేవించిన; **వారెల్లఁదదీయ** - వారు = వారు; ఎల్ల = అందరు; తదీయ = అతని; యోగ = యోగ; **వైభవమున** - వైభవమునన్ = మహిమవలన; **శ్రీనారాయణచింతనులై** - శ్రీనారాయణ = శ్రీమన్నారాయణ; చింతనులు = చింతనగలవారు; ఐ = అయ్యి; చేరిరి = చేరుకొంటిరి; **యోగీశులగుచు** - యోగి = యోగులలో; ఈశులు = శ్రేష్ఠులు; అగుచున్ = అగుచు; సిద్ధపదంబున్ = సిద్ధలోకమును.

9-653-వ.| ఇట్లు = ఈ విధముగ; రంతిదేవుండు = రంతిదేవుడు; **విజ్ఞానగర్భిణి** - విజ్ఞాన = స్వస్వరూపజ్ఞానకారణము; **యగు** - అగు = ఐన; **భక్తివలనఁబరమపదంబునకుంజనియెనంత** - భక్తి = భక్తి; వలనన్ = వలన; పరమపదంబున్ = మోక్షమును; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అంత = అంతట; **గర్గునకు** - గర్గున్ = గర్గున; కున్ = కు; శిని = శిని; జన్మించె = పుట్టెను; **శినికి** - శిని = శిని; కిన్ = కి; **గార్గ్యుండుగలిగెనాతనినుండి** - గార్గ్యుండున్ = గార్గ్యుడు; కలిగెన్ = పుట్టెను; ఆతని = అతని; నుండి = నుండి; **బ్రాహ్మణకులంబయ్యె** - బ్రాహ్మణ = బ్రాహ్మణ; కులంబున్ = కులము; అయ్యెన్

= కలిగెను; **మహావీర్యునికినురుక్షయుండునునురుక్షయునకుఁద్రయారుణియుఁగవియుఁబుష్కరారుణియునను** - మహావీర్యుని = మహావీర్యుని; కిన్ = కి; ఉరుక్షయుండును = ఉరుక్షయుడు; ఉరుక్షయున్ = ఉరుక్షయున; కున్ = కు; త్రయారుణియున్ = త్రయారుణి; కవియున్ = కవి; పుష్కరారుణియున్ = పుష్కరారుణి; అను = అనెడి; ముువ్వురు = ముగ్గురు; సంభవించిరి = పుట్టిరి; **వారును** - వారునున్ = వారు; **బ్రాహ్మణులయి** - బ్రాహ్మణులు = విప్రులు; అయి = అయ్యి; చనిరి = పోయిరి; **బ్రహ్మక్షత్రునికి** - బ్రహ్మక్షత్రుని = బ్రహ్మక్షత్రుని; కి = కి; **సుహోత్రుండు** - సుహోత్రుండున్ = సుహోత్రుడు; **సుహోత్రునకు** - సుహోత్రున్ = సుహోత్రున; కున్ = కు; **హస్తియు** - హస్తియున్ = హస్తి; **జనించిరా** - జనించిరి = పుట్టిరి; ఆ = ఆ; **హస్తిదన** - హస్తి = హస్తి; తన = తన; **పేర** - పేరన్ = పేరుమీద; **హస్తినాపురంబు** - హస్తినాపురంబున్ = హస్తినాపురమును; **నిర్మించెనా** - నిర్మించెను = కట్టించెను; ఆ = ఆ; **హస్తికినజమీఢుండును** - హస్తి = హస్తి; కిన్ = కి; అజమీఢుండును = అజమీఢుడు; **ద్విమీఢుండునుబురుమీఢుండుననన** - ద్విమీఢుండు = ద్విమీఢుడు; పురుమీఢుడునున్ = పురుమీఢుడు; అనన్ = అనెడి; ముువ్వురు = ముగ్గురు; **జనియించిరందజమీఢుని** - జనియించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; అజమీఢుని = అజమీఢుని; **వంశంబునంబ్రియమేధాదులుగొందరు** - వంశంబునన్ = వంశమునందు; ప్రియమేధ = ప్రియమేధుడు; ఆదులున్ = మొదలగువారు; కొందరు = కొంతమంది; పుట్టి = కలిగి; **బ్రాహ్మణులయి** - బ్రాహ్మణులు = బ్రాహ్మణులు; అయి = అయ్యి; **చనిరయ్యజమీఢునికి** - చనిరి = పోయిరి; ఆ = ఆ; అజమీఢుని = అజమీఢుని; కిన్ = కి; **బృహదిషుడునతని** - బృహదిషుడున్ = బృహదిషుడు; అతని = అతని; పుత్రుండు = కుమారుడు; **బృహద్ధనువునతనికి** - బృహద్ధనువున్ = బృహద్ధనువు; అతని = అతని; కిన్ = కి; **బృహత్కాయుండునతనికి** - బృహత్కాయుండున్ = బృహత్కాయుడు; అతని = అతని; కిన్ = కి; **జయద్రథుండునతనికి** - జయద్రథుండున్ = జయద్రథుడు; అతని = అతని; కిన్ = కి; విశ్వజిత్తు = విశ్వజిత్తు; **విశ్వజిత్తునకు** - విశ్వజిత్తున్ = విశ్వజిత్తున; కున్ = కు; సేనజిత్తు = సేనజిత్తు; **సేనజిత్తునకు** - సేనజిత్తున్ = సేనజిత్తున; కున్ = కు; **రుచిరాశ్వుండు** - రుచిరాశ్వుండున్ = రుచిరాశ్వుడు; **దృఢహనువుఁగాశ్యుండు** - దృఢహనువున్ = దృఢహనువు; కాశ్యుండు = కాశ్యుడు; **వత్సుండునన** - వత్సుండున్ = వత్సుడు; అనన్ = అనగా; నలువురు = నలుగురు; **జనించిరందు** - జనించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; **రుచిరాశ్వునకుఁబ్రాజ్ఞుండునునతనికిఁబృథుసేనుండునుబృథుసేనునికిఁబారుండును** - రుచిరాశ్వున్ = రుచిరాశ్వున; కున్ = కున్; ప్రాజ్ఞుండునున్ = ప్రాజ్ఞుడు; అతని = అతని; కిన్ = కి; పృథుసేనుండనున్ = పృథుసేనుడు; పృథుసేనుని = పృథుసేనుని; కిన్ = కి; పారుండును = పారుడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **నీపుండును** - నీపుండునున్ = నీపుడు; **నీపునికినూర్వురుగొడుకులునుబుట్టిరి** - నీపుని = నీపుని; కిన్ = కి; నూర్వురు = వందమంది (100); కొడుకులున్ = పుత్రులు; పుట్టిరి = జనించిరి; మఱియును = ఇంకను.

9-654-ఆ.| శుకుని = శుకుని యొక్క; **కూఁతురైన** - కూతురు = పుత్రిక; ఐన = అయిన; సుందరి = అందగత్తె; **సత్కృతిఁబొంది** - సత్కృతిన్ = సత్కృతిని; పొంది = పెళ్ళిచేసుకొని; **వేడ్క** - వేడ్కన్ = కోరి; నీప = నీపుడు అనెడి; భూవిభుండు = రాజు; విమల = స్వచ్ఛమైన; **యోగవిత్తు** - యోగ = యోగవిద్య; విత్తు = తెలిసినవాడు; **విజ్ఞానదీపితోదారచిత్తు** - విజ్ఞాన = విజ్ఞానముచేత; దీపిత = ప్రకాశించెడివాడు; ఉదారచిత్తు = గొప్పమనసుకలవాడు; **బ్రహ్మదత్తుఁగనియె** - బ్రహ్మదత్తున్ = బ్రహ్మదత్తుని; కనియె = పొందెను. 9-655-వ.| ఆ = ఆ; **బ్రహ్మదత్తుండు** -

బ్రహ్మదత్తుండున్ = బ్రహ్మదత్తుడు; **జైగిషవ్యోపదేశంబున** - జైగిషవ్య = జైగిషవ్యుని; ఉపదేశంబునన్ = ఉపదేశముపొందుటవలన; **యోగతంత్రంబునంజేసి** - యోగతంత్రంబునన్ = యోగతంత్రము; జేసి = వలన; గోదేవి = గోదేవి; **యను** - అను = అనెడి; **భార్యవలన** - భార్య = భార్య; వలనన్ = అందు; **విష్వక్సేనుండను** - విష్వక్సేనుండు = విష్వక్సేనుడు; అను = అనెడి; **కుమారునింగనియె** - కుమారునిన్ = పుత్రుని; కనియెన్ = పొందెను; **విష్వక్సేనునకునుదక్సేనుండునుదక్సేనునకు** - విష్వక్సేనున్ = విష్వక్సేనున; కున్ = కు; ఉదక్సేనుండును = ఉదక్సేనుడు; ఉదక్సేనున్ = ఉదక్సేనున; కున్ = కు; **భల్లాదుండుగల్గి** - భల్లాదుండున్ = భల్లాదుడు; కల్గి = పుట్టి; వీరలు = వీరు; **బార్హదిషవులను** - బార్హదిషువులు = బార్హదిషువులు; అను = అనెడి; **రాజులైరి** - రాజులు = రాజులు; ఐరి = అయ్యిరి; **ద్విమీఢునకు** - ద్విమీఢున్ = ద్విమీఢున్; కున్ = కు; **యమీనరుండు** - అమీనరుండున్ = అమీనరుండు; **యమీనరునికిఁగృతిమంతుండుగృతిమంతునికి** - అమీనరుని = అమీనరుని; కిన్ = కి; కృతిమంతుడున్ = కృతిమంతుడు; కృతిమంతుని = కృతిమంతుని; కిన్ = కి; సత్యధృతి = సత్యధృతి; **సత్యధృతికి** - సత్యధృతి = సత్యధృతి; కిన్ = కి; దృఢనేమి = దృఢనేమి; **దృఢనేమికి** - దృఢనేమి = దృఢనేమి; కిన్ = కి; సుపార్శ్వకృత్తు = సుపార్శ్వకృత్తు; **సుపార్శ్వకృత్తునకు** - సుపార్శ్వకృత్తున్ = సుపార్శ్వకృత్తున; కున్ = కు; సుపార్శ్వుండును = సుపార్శ్వుడు; **సుపార్శ్వునకు** - సుపార్శ్వున్ = సుపార్శ్వున; కున్ = కు; సుమతి = సుమతి; **సుమతికి** - సుమతి = సుమతి; కిన్ = కి; **సన్నతిమంతుండు** - సన్నతిమంతుండున్ = సన్నతిమంతుడు; సన్నతిమంతుని = సన్నతిమంతుని; కొడుకు = పుత్రుడు; కృతి = కృతి; **యనువాఁడు** - అను = అనెడి; వాడు = వాడు; **హిరణ్యనాభునివలన** - హిరణ్యనాభుని = హిరణ్యనాభుని; వలనన్ = వలన; **యోగమార్గంబెఱింగి** - యోగమార్గంబున్ = యోగమార్గమును; ఎఱింగి = తెలిసికొని; **శోకమోహంబులువిడిచి** - శోకమోహంబులున్ = శోకమోహములను; విడిచి = వదలివేసి; **తూర్పుదేశంబున** - తూర్పు = తూర్పు దిక్కునగల; దేశంబునన్ = దేశములలో; సామసంహిత = సామవేదభాగమును; **పఠియించెనతనికినుగ్రాయుధుండునునుగ్రాయుధునకు** - పఠియించెన్ = చదువుకొనెను; అతని = అతని; కిన్ = కి; ఉగ్రాయుధుండునున్ = ఉగ్రాయుధుడు; ఉగ్రాయుధున్ = ఉగ్రాయుధున; కున్ = కు; **క్షేమ్యుండు** - క్షేముండున్ = క్షేముండు; **క్షేమ్యునకు** - క్షేమున్ = క్షేమున; కున్ = కు; సువీరుండు = సువీరుడు; **సువీరునకుఁబురంజయుండుఁబురంజయునకు** - సువీరున్ = సువీరున; కున్ = కు; పురంజయుండున్ = పురంజయుడు; పురంజయున్ = పురంజయున; కున్ = కు; **బహురథుండు** - బహురథుండున్ = బహురథుడు; జన్మించిరి = పుట్టిరి; హస్తి = హస్తి యొక్క; కొడుకు = పుత్రుడు; **పురుమీఢునికి** - పురుమీఢుని = పురుమీఢుని; కిన్ = కి; సంతతి = సంతతి; **లేదయ్యెనయ్యజమీఢునికి** - లేదు = లేకపోయినది; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ; అజమీఢుని = అజమీఢుని; కిన్ = కి; నళిని = నళిని; **యను** - అను = అనెడి; భార్య = పెండ్లాము; **యందు** - అందున్ = వలన; **నీలుండు** - నీలుండున్ = నీలుడు; **నీలునికి** - నీలుని = నీలుని; కిన్ = కి; **శాంతియు** - శాంతియున్ = శాంతి; **శాంతికి** - శాంతి = శాంతి; కిన్ = కి; **సుశాంతియు** - సుశాంతియున్ = సుశాంతి; **సుశాంతికిఁబురుజుండుబురుజునికినర్కుండునర్కునికి** - సుశాంతి = సుశాంతి; కిన్ = కి; పురుజుండున్ = పురుజుండును; పురుజుని = పురుజుని; కిన్ = కి; అర్కుండున్ = అర్కుడు; అర్కుని = అర్కుని; కిన్ = కి; **భర్మ్యాశ్వుండు** - భర్మ్యాశ్వుండున్ = భర్మ్యాశ్వుడు; **భర్మ్యాశ్వునకు** -

భర్మ్యాశ్వున్ = భర్మ్యాశ్వున; కున్ = కు; ముద్గల = ముద్గల; **యవీనర** - అవీనర = అవీనర; బృహదిషు = బృహదిషుడు; కాంపిల్య = కాంపిల్యుడు; **స్సంజయులను** - స్సంజయులు = స్సంజయుడులు; అను = అనెడి; **వారేరువురుంబుట్టిరి** - వారు = వారు; ఏవురు = ఐదుగురు (5); పుట్టిరి = జనించిరి.

9-656-క.| మించిన = అతిశయించిన; **భర్మ్యాశ్వుఁడు** - భర్మ్యశ్వుడు = భర్మ్యశ్వుడు; సుత = కొడకుకలు; **పంచకమునుజూచి** - పంచకమునున్ = ఐదుగురుని ( 5); చూచి = చూసి; **విషయపంచకమును** - విషయ = రాజ్యములను; పంచకమునున్ = ఐదింటిని (5); **వర్ధించితిఁదలమని** - వర్ధింతిన్ = ఇచ్చితిని; తలము = వర్ధిల్లండి; అని = అని; **పల్కినఁబాంచాలురునాఁగ** - పల్కినన్ = చెప్పగా; పాంచాలురు = పాంచాలురు; నాగన్ = లాగ, అని పిలువబడి; సుతులు = కొడుకులు; **పరఁగిరి** - పరగిరి = ప్రసిద్ధులైరి; ధరణిన్ = భూలోకమునందు.

9-657-వ.| **అంత** - అంతన్ = అంతట; **ముద్గలునినుండి** - ముద్గలుని = ముద్గలుని; నుండి = తో మొదలై; **బ్రాహ్మణకులంబై** - బ్రాహ్మణ = విప్ర; కులంబున్ = వంశము; ఐ = ఏర్పడి; **ముద్గలగోత్రంబునా** - ముద్గలగోత్రంబున్ = ముద్గలగోత్రంబున్; నాన్ = అనబడి; **నెగడె** - నెగడెన్ = అతిశయించెను; **భర్మ్యాశ్వపుత్రుండైన** - భర్మ్యాశ్వ = భర్మ్యాశ్వుని; పుత్రుండు = కొడుకు; ఐన = అయినట్టి; **యా** - ఆ = ఆ; **ముద్గలునికి** - ముద్గలుని = ముద్గలుని; కిన్ = కి; **దివోదాసుండునహల్య** - దివోదాసుండున్ = దివోదాసుడు; అహల్య = అహల్య; **యను** - అను = అనెడి; **కన్యకయునుంబుట్టిరా** - కన్యకయునున్ = ఆడపిల్ల; పుట్టిరి = జనించిరి; ఆ = ఆ; **యహల్య** - అహల్య = అహల్య; **యందు** - అందున్ = వలన; **గౌతమునికి** - గౌతముని = గౌతముని; కిన్ = కి; **శతానందుండు** - శతానందుండున్ = శతానందుడు; **పుట్టె** - పుట్టెన్ = జనించెను; **శతానందునికి** - శతానందుని = శతానందుని; కిన్ = కి; ధనుర్వేద = వైద్యశాస్త్రమునందు; **విశారదుండయిన** - విశారదుండు = పండితుడు; అయిన = ఐన; సత్యధృతి = సత్యధృతి; **పుట్టెనతండొకనాఁడు** - పుట్టెన్ = జన్మించెను; అతండు = అతడు; ఒక = ఒకానొక; నాడు = దినమున; **వనంబుననూర్వశింగనినతనికి** - వనంబున్ = అడవియందు; ఊర్వశిన్ = ఊర్వశిని; కనినన్ = చూడగా; అతని = అతని; కిన్ = కి; **రేతఃపాతంబై** - రేతస్ = ఇంద్రియ; పాతంబు = స్ఖలనము; ఐ = అయ్యి; **తద్వీర్యంబు** - తత్ = ఆ; వీర్యంబు = ఇంద్రియము; **శరస్తంబంబునంబడి** - శరస్తంబంబునన్ = రెల్లుగడ్డిపైన; పడి = పడి; **మిథునంబయ్యెనా** - మిథునంబున్ = కవలులుగా; అయ్యెన్ = అయినది; ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

9-658-క.| చపలరతి = చపలతతోకూడిన {చపలత - రాగద్వేషాదులచే పనుల యందు కలుగు తబ్బిబ్బు }; రతి = కోరికలు కలవాడు; **శంతనుఁడను** - శంతనుడునున్ = శంతనుడు; **నృపవరుఁడడవికిని** - నృప = రాజులలో; వరుడు = ఉత్తముడు; అడవి = అడవి; కిని = కి; **వేఁట** - వేట = వేటాడుట యనెడి ; **నెపమునఁజనుచుంగృపతో** - నెపమునన్ = సాకుతో; చనుచున్ = వెళ్ళుతు; కృప = కరుణ; తోన్ = తోటి; **శిశుయుగముంగని** - శిశు = శిశువులను; యుగమున్ = కవలపిల్లలను; కని = కనిగొని; **కృపియుఁగృపుండనుచుఁదెచ్చి** - కృపియున్ = కృపి; కృపుండు = కృపుడు; అనుచున్ = అని పేర్లుపెట్టి; తెచ్చి = తీసుకొచ్చి; **గృహమునఁబెంచెన్** - గృహమునన్ = ఇంటియందు; పెంచెన్ = పెంచెను.

9-659-వ.| ఆ = ఆ; కృపి = కృపి; **ద్రోణునకు** - ద్రోణున్ = ద్రోణున; కున్ = కు; భార్య = భార్య; **యయ్యె** - అయ్యెన్ = అయినది; **దివోదాసునకు** - దివోదాసున్ = దివోదాసున; కున్ = కు; మిత్రాయువు = మిత్రాయువు; **మిత్రాయువునకుఁజ్యవనుఁడుఁజ్యవనునకు** - మిత్రాయువున్ = మిత్రాయువున; కున్ = కు; చ్యవనుండు = చ్యవనుడు; చ్యవనున్ = చ్యవనున; కున్ = కు; **సుదాసుండు** - సుదాసుండున్ = సుదాసుడు; **సుదాసునకు** - సుదాసున్ = సుదాసున; కున్ = కు; సహదేవుండు = సహదేవుడు; **సహదేవునకు** - సహదేవున్ = సహదేవున; కున్ = కు; సోమకుండు = సోమకుడు; **సోమకునకు** - సోమకున్ = సోమకున; కున్ = కు; సుజన్మకృత్తు = సుజన్మకృత్తు; **సుజన్మకృత్తునకు** - సుజన్మకృత్తున్ = సుజన్మకృత్తున; కున్ = కు; **నూర్వురు** - నూర్వురున్ = వందమంది (100); **కొడుకులుంగలిగిరి** - కొడుకులున్ = పుత్రులు; కలిగిరి = పుట్టిరి; **వారిలో** - వారి = వారి; అందున్ = లో; **జంతువనువాఁడు** - జంతువు = జంతువు; అను = అనెడి; వాడు = వాడు; జ్యేష్ఠుండు = జ్యేష్ఠుడు; కడచూలు = కనిష్ఠుడు; పృషతుండు = పృషతుడు; **పృషతునకు** - పృషతున్ = పృషతున; కున్ = కు; ద్రుపదుండు = ద్రుపదుడు; **ద్రుపదునకు** - ద్రుపదున్ = ద్రుపదున; కున్ = కు; **ధృష్టద్యుమ్నాదులయిన** - దృష్టద్యుమ్న = దృష్టద్యుమ్నుడు; ఆదులు = మున్నగువారు; అయిన = ఐనట్టి; కొడుకులును = పుత్రులును; ద్రౌపది = ద్రౌపది; **యను** - అను = అనెడి; **కూఁతురుంగలిగిరి** - కూతురున్ = పుత్రిక; కలిగిరి = పుట్టిరి; **ధృష్టద్యుమ్ననకు** - దృష్టద్యుమ్నున్ = దృష్టద్యుమ్నున; కు = కు; **ధృష్టకేతువు** - దృష్టకేతువు = దృష్టకేతువు; **పుట్టె** - పుట్టెన్ = జన్మించెను; వీరలు = వీరు; **పాంచాలరాజులని** - పాంచాలరాజులు = పాంచాలరాజులు; అని = అని; **యెఱుంగుము** - ఎఱుంగుము = తెలిసికొనుము; **మఱియునయ్యజమీఢుని** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; అజమీఢుని = అజమీఢుని; కొడుకు = పుత్రుడు; **ఋక్షుండు** - ఋక్షుండున్ = ఋక్షుడు; **ఋక్షునకు** - ఋక్షున్ = ఋక్షున; కున్ = కు; **సంవరణుండా** - సంవరణుండు = సంవరణుండు; ఆ = ఆ; సంవరణుండు = సంవరణుడు; తపతి = తపతి; **యనియెడి** - అనియెడి = అనెడి; **సూర్యకన్య** - సూర్య = సూర్యుని; కన్య = పుత్రిక; **యందుఁగురువుంగనియెనా** - అందున్ = వలన; కురువున్ = కురువును; కనియెన్ = పొందెను; ఆ = ఆ; కురువు = కురువు; **పేరంగురుక్షేత్రంబయ్యెనా** - పేరన్ = పేరుమీద; కురుక్షేత్రంబు = కురుక్షేత్రము; అయ్యెన్ = ఏర్పడినది; ఆ = ఆ; **కురువునకుఁబరీక్షిత్తు** - కురువున్ = కురువున; కున్ = కు; పరీక్షిత్తు = పరీక్షిత్తు; **సుధనువు** - సుధనువున్ = సుధనువు; జహ్నువు = జహ్నువు; **నిషధుండుననువారు** - నిషదుండు = నిషదుడు; అను = అనెడి; వారు = వారు; నలువురు = నలుగురు; **పుట్టిరందుఁబరీక్షిత్తు** - పుట్టిరి = జన్మించిరి; అందున్ = వారిలో; పరీక్షిత్తు = పరీక్షిత్తు; **కొడుకులులేక** - కొడుకులు = పుత్రులు; లేక = లేకుండ; **చనియె** - చనియెన్ = మరణించెను; **సుధనువునకు** - సుధనువున్ = సుధనువున; కున్ = కు; **సుహోత్రుండతనికిఁజ్యవనుండు** - సుహోత్రుండున్ = సుహోత్రుడు; అతని = అతని; కిన్ = కి; చ్యవనుండు = చ్యవనుడు; **చ్యవనునకుఁగృతిగృతికి** - చ్యవనున్ = చ్యవనున; కున్ = కు; వసువు = వసువు; **వసువునకు** - వసువున్ = వసువున; కున్ = కు; బృహద్రథ = బృహద్రథుడు; కుసుంభ = కుసుంభుడు; మత్స్య = మత్స్యుడు; ప్రత్యగ్ర = ప్రత్యగ్రుడు; **చేదిపాదులు** - చేదిష = చేదిషుడు; ఆదులు = మున్నగువారు; **పుట్టిరందు** - పుట్టిరి = జన్మించిరి; అందున్ = వారిలో; **బృహద్రథునకుఁగుశాగ్రుండుగుశాగ్రునికి** - బృహద్రథున్ = బృహద్రథున; కున్ = కు; కుశాగ్రుండు = కుశాగ్రుడు; కుశాగ్రుని = కుశాగ్రుని; కిన్ = కి; ఋషభుండు = ఋషభుడు; **ఋషభునికి** - ఋషభుని = ఋషభుని; కిన్ = కి; సత్యహితుండు =

సత్యహితుడు; **సత్యహితునికిఁపుష్పవంతుండు** - సత్యహితుని = సత్యహితుని; కిన్ = కి; పుష్పవంతుండు = పుష్పవంతుడు; **పుష్పవంతునకు** - పుష్పవంతున్ = పుష్పవంతున; కున్ = కు; **జహ్నువనువాఁడు** - జహ్నువు = జహ్నువు; అను = అనెడి; వాడు = వాడు; **మఱియును** - మఱియునున్ = ఇంకను.

9-660-సీ.| ఆ = ఆ; **బృహద్రథునకునన్య** - బృహద్రథున్ = బృహద్రథున; కున్ = కు; అన్య = ఇతర; **భార్యాగర్భమున** - భార్యా = భార్యయొక్క; గర్భమున = కడుపులో; రెండు = రెండు; **తనుఖండములు** - తను = శరీరపు; ఖండములు = ముక్కలు; **జనించెదునుకలుగని** - జనించెన్ = పుట్టినవి; తునుకలున్ = ముక్కలను; కని = కనుగొని; తల్లి = తల్లి; **తొలఁగంగవైచిన** - తొలగంగవైచినన్ = పారవేయగా; **సంధించెనొకటిగా** - సంధించెన్ = కలిపెను; ఒకటి = ఒకటే; కాన్ = అగునట్లు; **జరయనంగనొక** - జర = జర; అనంగన్ = అనెడి; ఒక = ఒకానొక; **దైత్యకాంత** - దైత్య = దానవ; కాంత = స్త్రీ; **వాఁడొప్పె** - వాడున్ = అతడు; ఒప్పెన్ = చక్కగానుండెను; **జరాసంధుఁడన** - జరాసంధుడు = జరాసంధుడు; అనన్ = అని పిలువబడి; **గిరివ్రజపురమాతఁడేలెనతనికి** - గిరివ్రజపురమున్ = గిరివ్రజపురమును; ఆతడున్ = అతను; ఏలెన్ = పరిపాలించెను; అతని = అతని; కిన్ = కి; **సహదేవుఁడతనికి** - సహదేవుడు = సహదేవుడు; అతని = అతని; కిన్ = కి; సోమాపి = సోమాపి; **తనయుఁడాతనికి** - తనయుడు = పుత్రుడు; ఆతని = అతని; కిన్ = కి; శ్రుతశ్రవుండు = శ్రుతశ్రవుడు.

9-660.1-తే.| జహ్నుపుత్రుండు = జహ్నుపుత్రుడు; **సురథుండు** - సురథుండున్ = సురథుడు; జనవరేణ్య = రాజా; **యతని** - అతని = అతని; కొడుకు = పుత్రుడు; **విదూరథుఁడతని** - విదూరథుడు = విదూరథుడు; అతని = అతని; పట్టి = పుత్రుడు; సార్వభౌముండు = సార్వభౌముడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; సంభవుండు = పుట్టినవాడు; విను = వినుము; **జయత్సేనుఁడనువాఁడు** - జయత్సేనుడు = జయత్సేనుడు; అను = అనెడి; వాడు = వాడు; విమలకీర్తి = స్వచ్ఛమైనకీర్తికలవాడ.

9-661-వ.| ఆ = ఆ; **జయత్సేనునికి** - జయసేనుని = జయత్సేనుని; కిన్ = కి; రథికుండు = రథికుడు; **రథికునకునయుతాయువునయుతాయువునకుఁగ్రోధనుండుగ్రోధనునకు** - రథికున్ = రథికున; కున్ = కు; అయుతాయువున్ = అయుతాయువు; అయుతాయువున్ = అయుతాయువున; కున్ = కు; క్రోధనుండున్ = క్రోధనుడు; క్రోధనున్ = క్రోధనున; కున్ = కు; **దేవాతిథియు** - దేవాతిథియున్ = దేవాతిథి; **దేవాతిథికి** - దేవాతిథి = దేవాతిథి; కిన్ = కి; **ఋక్షుండు** - ఋక్షుండున్ = ఋక్షుడు; **ఋక్షునికి** - ఋక్షుని = ఋక్షుని; కిన్ = కి; **భీమసేనుండు** - భీమసేనుండున్ = భీమసేనుడు; **వానికిఁబ్రతీపుండుఁబ్రతీపునకు** - వాని = అతని; కిన్ = కి; ప్రతీపుండున్ = ప్రతీపుడు; ప్రతీపున్ = ప్రతీపున; కున్ = కు; దేవాపి = దేవాపి; శంతను = శంతనుడు; **బాహ్లికులన** - బాహ్లికులు = బాహ్లికుడు; అనన్ = అనెడి; **ముప్పురుగొడుకులు** - ముప్పురున్ = ముగ్గురు; కొడుకులున్ = పుత్రులు; పుట్టిరి = జన్మించిరి; **అందు** - అందున్ = వారిలో.

9-662-సీ.| దేవాపి = దేవాపి; **రాజ్యంబుదీర్పనొల్లక** - రాజ్యంబున్ = రాజ్యమును; తీర్పన్ = ఏలుటకు; ఒల్లకన్ = అంగీకరింపక; **వనంబునకేఁగెఁదమ్ముండు** - వనంబున్ = అడవి; కిన్ = కి; ఏగెన్ = వెళ్ళెను; తమ్ముండు = తమ్ముడు;

పూర్వజన్మమందు - పూర్వజన్మము = పూర్వజన్మ; అందున్ = లో; మహాభిషుఁడనియెడు - మహాభిషుడు = మహాభిషుడు; అనియెడు = అనెడి; వాఁడు - వాడు = వాడు; శంతనుఁడయ్యె - శంతనుడున్ = శంతనుడు; అయ్యెన్ = అయ్యెను; వాఁడె - వాడె = అతనె; యీ - ఈ = ఈ; ధాత్రినెల్లనేలుచుఁగరములనే - ధాత్రిన్ = భూమండలమును; ఎల్లన్ = అంతటిని; ఏలుచున్ = పరిపాలించుతు; కరములన్ = చేతులతో; ఏ = ఏ; వృద్ధుముట్టిన - వృద్ధున్ = ముసలివానిని; ముట్టినన్ = తాకినను; వాఁడెల్ల - వాడు = అతను; ఎల్లన్ = అందరును; నిండు = పూర్తి; జవ్వనమునొందునతఁడు - జవ్వనమున్ = యౌవ్వనమును; ఒందున్ = పొందును; అతడు = అతను; శాంతిప్రాప్తుఁడై - శాంతిప్రాప్తుడు = స్థిమితపడినవాడు; ఐ = అయ్యి; యున్నదానఁబండ్రెండేండ్లు - ఉన్నన్ = ఉండగా; దానన్ = అప్పుడు; పండ్రెండు = పన్నెండు (12); ఏండ్లు = సంవత్సరములు; వజ్రి = ఇంద్రుడు {వజ్రి - వజ్రాయుధముగలవాడు, ఇంద్రుడు}; వర్షింపకున్న - వర్షింపకన్ = వర్షముకురియకుండ; ఉన్నన్ = పోగా.

9-662.1-ఆ.| వృష్టి = వర్షము; లేని = లేకపోవుటకు; చొప్పు - చొప్పున్ = కారణమును; విప్రులనడిగిననన్నయుండఁదమ్ముఁడగ్నిహోత్ర - విప్రులన్ = బ్రాహ్మణులను; అడిగినన్ = అడుగగా; అన్న = పెద్దసోదరుడు; ఉండన్ = వెనకనుండిపోగా; తమ్ముడు = తమ్ముడు; అగ్నిహోత్రన్ = అగ్నిహోత్రమును; దార = భార్యను; సంగ్రహంబుదాల్చినఁబరివేత్త - సంగ్రహంబున్ = కూర్చుకొని; తాల్చినన్ = స్వీకరించినచో; పరివేత్త = పరివేత్త; యండ్రుగాన - అండ్రు = అంటారు; కాన = కనుక; నీవ = నీవే; యతఁడవైతి - అతడున్ = అతడు; ఐతి = అయితివి.

9-663-వ.| అది = అది; కారణంబుగానన్న - కారణంబు = కారణము; కాన్ = వలన; అన్న = అన్న; యుండఁదమ్ముండుఁరాజ్యార్హుండుగాఁడు - ఉండన్ = ఉండగా; తమ్ముండు = తమ్ముడు; రాజ్య = రాజ్యాధికారమునకు; అర్హుడు = తగినవాడు; కాడు = కాడు; నీవు - నీవున్ = నీవు; పరివేత్తవు - పరివేత్తవున్ = పరివేత్తవు; మీ = మీ యొక్క; యన్నకు - అన్న = అన్న; కున్ = కు; రాజ్యంబిచ్చిననవావృష్టిదోషంబు - రాజ్యంబున్ = రాజ్యమును; ఇచ్చినన్ = ఇచ్చినచో; అనావృష్టి = వర్షములుపడనీయని; దోషము = దోషము; చెడునని - చెడును = తొలగిపోవును; అని = అని; బ్రాహ్మణులు = విప్రులు; పల్కిన - పల్కినన్ = చెప్పగా; శంతనుండు = శంతనుడు; వనంబునకుంజని - వనంబున్ = అడవి; కున్ = కి; చని = వెళ్ళి; దేవాపికిఁబ్రియంబుజెప్పి - దేవాపి = దేవాపి; కిన్ = కి; ప్రియంబున్ = మంచిమాటలు; చెప్పి = చెప్పి; రాజ్యంబు - రాజ్యంబున్ = రాజ్యాధికారమును; చేకొమ్మని - చేకొమ్ము = స్వీకరించుము; అని = అని; పల్కెనంతకు - పల్కెన్ = చెప్పెను; అంత = దాని; కున్ = కి; మున్న = ముందు; వాని = అతని; తండ్రి = తండ్రి; దేవాపిని = దేవాపిని; రాజ్యంబునకర్హుంజేయందలంచి - రాజ్యంబున్ = రాజ్యాధికారమున; కున్ = కు; అర్హున్ = తగినవానిగా; చేయన్ = చేయవలెనని; తలచి = భావించి; విప్రులంబిలిచిననా - విప్రులన్ = బ్రాహ్మణులను; పిలిచినన్ = పిలువగా; ఆ = ఆ; విప్రులు - విప్రులున్ = బ్రాహ్మణులు; పాషాండమతవాక్యంబులు - పాషాండమత = పాషాండమతపు; వాక్యంబులున్ = సిద్ధాంతములను; దేవాపికినుపదేశించిన - దేవాపి = దేవాపి; కిన్ = కి; ఉపదేశించినన్ = చెప్పగా; దేవాపి = దేవాపి; వేదంబులనిందించిన - వేదంబులన్ = వేదములను; నిందించినన్ = ఖండించుటచేత; పాషాండుండును - పాషాండుండునున్ = పాషాండుడు; దేవ = దేవుని; దూషకుండునునయ్యెంగావున - దూషకుండునున్ =

దూషించినవాడు; అయ్యెన్ = అయ్యెను; కావునన్ = కనుక; **దేవాపికి** - దేవాపి = దేవాపి; కిన్ = కి; **రాజ్యంబు** - రాజ్యంబున్ = రాజ్యాధికార అర్హత; **లేదని** - లేదు = లేదు; అని = అని; **బ్రాహ్మణులుచెప్పిన** - బ్రాహ్మణులు = విప్రులు; చెప్పినన్ = నిర్ణయింపగా; శంతనుండు = శంతనుడు; మగిడి = వెనుకకు; వచ్చి = వచ్చి; **రాజ్యంబుఁజేకొనియెనంత** - రాజ్యంబున్ = రాజ్యమును; చేకొనియెన్ = స్వీకరించెను; అంతన్ = అంతట; **వర్షంబునుగురిసెను** - వర్షంబున్ = వర్షములు; కురిసెను = కురిసినవి; **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

9-664-క.| దేవాపి = దేవాపి; **కలాపపురంబావాసముగాఁగ** - కలాప = కలాప అనెడి ; పురంబున్ = నగరమును; ఆవాసంబు = నివాసము; కాగన్ = అయ్యుండగ; యోగి = యోగి; **యై** - ఐ = అయ్యి; **యున్నాఁడుర్వీవర** - ఉన్నాడు = ఉన్నాడు; ఉర్వీవర = రాజ; కలి = కలికాలమున; **నష్టంబగు** - నష్టంబు = నాశనము; అగు = అయ్యెడి; **జైవాతృకకులము** - జైవాతృకకులమున్ = చంద్రవంశమును {జైవాతృకుడు - దీర్ఘాయువు, చంద్రుడు}; **మీఁద** - మీదన్ = ఆ తరువాతకాలమున; సంస్థాపించున్ = నెలకొల్పును.

9-665-వ.| **బాహ్లికుండనువానికి** - బాహ్లికుండు = బాహ్లికుడు; అను = అనెడి; వాని = అతని; కిన్ = కి; సోమదత్తుండు = సోమదత్తుడు; **పుట్టె** - పుట్టెన్ = జనించెను; **సోమదత్తునకు** - సోమదత్తున్ = సోమదత్తున; కున్ = కు; **భూరియు** - భూరియున్ = భూరి; **భూరిశ్రవసుఁడును** - భూరిశ్రవసుడునున్ = భూరిశ్రవసుడు; **శలుండుననువారు** - శలుండున్ = శలుడు; అను = అనెడి; వారు = వారు; ముప్వురు = ముగ్గురు; పుట్టిరి = జన్మించిరి.

9-666-క.| **భాతిగ** - భాతిగన్ = ప్రాకాశవంతముగ; **శంతనునకు** - శంతనున్ = శంతనున; కున్ = కు; **గంగాతటికిని** - గంగాతటి = గంగానది; కినిన్ = కి; **వైష్ణవాగ్రగణ్యుఁడు** - వైష్ణవ = విష్ణుభక్తులలో; అగ్రగణ్యుడు = ముందులెక్కింపబడేవాడు; **ఘోరారాతినయన** - ఘోర = ఘోరమైన; ఆరాతి = శత్రువుల; నయన = కళ్ళు అనెడి; **నీలోత్పల** - నీల = నీలపు; ఉత్పల = కలువలకు; **భీతికరగ్రీష్మఁడైన** - భీకర = భయంకరమైన; గ్రీష్మడు = సూర్యుడు; ఐన = అయినట్టి; **భీష్మఁడు** - భీష్మడు = భీష్మడు; పుట్టెన్ = జన్మించెను.

9-667-ఆ.| **పరశురాముతోడఁబ్రతిఘటించి** - పరశురామున్ = పరశురాముని; తోడన్ = తోటి; ప్రతిఘటించి = ఎదిరించి; **జయింపనన్యునొకనిఁగానమతనిఁదక్క** - జయింపన్ = గెలుచుటకు; అన్యున్ = ఇతరలు; ఒకనిన్ = ఒకడినైనను; కానము = చూడలేము; అతనిన్ = అతనిని; తక్క = తప్పించి; **వీరయూథపతి** - వీర = గొప్ప; యూథపతి = సేనానాయకుడు; **వివేకధర్మజ్ఞుండు** - వివేక = వివేకము కల ; ధర్మజ్ఞుండు = ధర్మముతెలిసినవాడు; దివిజనది = గంగానది; **సుతుండు** - సుతుండున్ = పుత్రుడు; **దేవసముఁడు** - దేవ = దేవతలతో; సముడు = సమానమైనవాడు.

9-668-వ.| ఆ = ఆ; **శంతనునకు** - శంతనున్ = శంతనున; కున్ = కు; **దాశకన్యక** - దాశ = దాశరాజుయొక్క; కన్యక = పుత్రిక; **యైన** - ఐన = అయిన; సత్యవతి = సత్యవతి; **యందుఁజిత్రాంగద** - అందున్ = తో; చిత్రాంగద = చిత్రాంగదుడు; **విచిత్రవీర్యులు** - విచిత్రవీర్యులున్ = విచిత్రవీర్యుడు; **పుట్టిరందుఁజిత్రాంగదుండు** - పుట్టిరి = జన్మించిరి; అందున్ = వారిలో;

చిత్రాంగదుండు = చిత్రాంగదుడు; గంధర్వులచే - గంధర్వుల్ = గంధర్వుల; చేన్ = చేత; నిహతుండయ్యె - నిహతుండు = మరణించినవాడు; అయ్యెన్ = అయ్యెను; మఱియును - మఱియునున్ = ఇంకను.

9-669-ఉ.| సత్యవతీవధూటి - సత్యవతీ = సత్యవతి; వధూటి = ఇల్లాలు; మును = ఇంకుపూర్వము; శంతను - శంతనున్ = శంతనుని; పెండ్లముగానినాఁడు - పెండ్లామున్ = భార్య; కాని = ఔటకు ముందు; నాడు = వేళ; సాంగత్యమునంబరాశరుఁడు - సాంగత్యమునన్ = కలియుటద్వారా; పరాశరుడు = పరాశరముని; గర్భముజేసిన - గర్భమున్ = కడుప; చేసినన్ = చేయగా; బాదరాయణుండత్యధికుండు - బాదరాయణుండు = వ్యాసుడు {బాదరాయణుడు - బదరీ (రేగి పళ్ళ) వనమును నివాసముగా కలవాడు , వ్యాసమహాముని}; అత్యధికుండు = బహుగొప్పవాడు; శ్రీహరికళాంశజుఁడై - శ్రీహరి = విష్ణుమూర్తి యొక్క; అంశజుడు = అంశతో పుట్టినవాడు; ఐ = అయ్యి; ప్రభవించె - ప్రభవించెన్ = జన్మించెను; నిత్యముల్ = శాశ్వతమైనవి; సత్యములైన - సత్యముల్ = సత్యములైనవి; ఐన = అయినట్టి; వేదముల - వేదములన్ = వేదములను; సాంగములన్ - సాంగమునలన్ = వేదాంగములతోపాటు {షడంగములు - 1శిక్ష 2వ్యాకరణము 3ఛందస్సు 4నిరుక్తము 5జ్యోతిషము 6కల్పము}; విభజింపఁదక్షుఁడై - విభజింపన్ = విభజించుటకు; దక్షుడు = సమర్థుడు; ఐ = అయ్యి.

9-670-ఆ.| బాదరాయణుండు = వ్యాసమహర్షి; భగవంతుఁడనఘుండు - భగవంతుడు = మహిమాన్వితుడు; అనఘుడ = పుణ్యుడు; పరమగుహ్యమైన - పరమ = అతి; గుహ్యము = గోప్యము; ఐన = అయిన; భాగవతము - భాగవతమున్ = భాగవతమును; నందనుండనయిన - నందనుండన్ = పుత్రుడను; అయిన = ఐన; నాకుఁజెప్పెను - నా = నా; కున్ = కు; చెప్పెను = తెలిపెను; శిష్యజనుల - శిష్యజనులన్ = ఇతర శిష్యులను ; మొఱఁగి - మొఱగి = అతిక్రమించి; యేనుజదువుకొంటి - ఏను = నేను; చదువుకొంటిన్ = చదువుకొన్నాను.

9-671-వ.| ఆ = ఆ; విచిత్రవీర్యునికిఁగాశిరాజుకూఁతులనంబికాంబాలికల - విచిత్రవీర్యుని = విచిత్రవీర్యుని; కిన్ = కి; కాశిరాజు = కాశిరాజు; కూతులన్ = పుత్రికలను; అంబిక = అంబిక; అంబాలికలన్ = అంబాలికలను; భీష్ముం - భీష్ముండు = భీష్ముడు; బలాత్కారంబునదెచ్చి - బలాత్కారంబునన్ = బలవంతముగా; తెచ్చి = తీసుకొచ్చి; వివాహంబు - వివాహంబున్ = పెండ్లి; చేసిన - చేసినన్ = చేయగా; విచిత్రవీర్యుండు = విచిత్రవీర్యుడు; వారలందగిలి - వారలన్ = వారిని; తగిలి = మరిగి; మనోజరాగమత్తుండై - మనోజ = మదన; రాగ = భావములతో; మత్తుండు = మత్తెక్కినవాడు; ఐ = అయ్యి; చిరకాలంబు - చిరకాలంబున్ = చాలారోజులు; నానావిధక్రీడల - నానావిధ = రకరకముల; క్రీడలన్ = క్రీడలతో; విహరించుచు - విహరించుచున్ = తిరుగుతు; రాజయక్ష్మ = క్షయరోగ; పీడితుండై - పీడితుండు = బాధితుడు; ఐ = అయ్యి; మృతుండయ్యెనంత - మృతుండు = మరణించినవాడు; అయ్యెన్ = అయ్యెను; అంతన = అంతట.

9-672-క.| అతని = అతని; సతులవలన - సతుల = భార్యల; వలనన్ = అందు; సుతుల - సుతులన్ = పుత్రులను; సుత = కొడుకా; కనుమని - కనుము = పుట్టించుము; అని = అని; తల్లి = తల్లి; పనుప - పనుపన్ = ఆజ్ఞాపించగా; సొరిదింగనియెన్ - సొరిదిన్ = వరుసగా; కనియెన్ = పుట్టించెను; ధృతరాష్ట్ర = ధృతరాష్ట్రుడు; పాండు = పాండుడు;

**విదురుల** - విదురులన్ = విదురుడులను; **నుతచరితుఁడు** - నుత = స్తుతింపబడెడి; చరితుడు = వర్తనకలవాడు; బాదరాయణుండు = వ్యాసమహర్షి; నరేంద్రా = రాజా.

9-673-వ.| **అంత** - అంతన్ = అంతట; **ధృతరాష్ట్రునికి** - ధృతరాష్ట్రుని = ధృతరాష్ట్రుని; కిన్ = కి; గాంధారి = గాంధారి; **యందు** - అందున్ = వలన; **దుర్యోధనాదులగు** - దుర్యోధన = దుర్యాధనుడు; ఆదులు = మున్నగువారు; అగు = అయిన; కొడుకులు = పుత్రులను; **నూర్వురును** - నూర్వురునున్ = వందమంది (100); **దుశ్శలయను** - దుశ్శల = దుశ్శల; అను = అనెడి; కన్యకయును = ఆడపిల్ల; జన్మించిరి = పుట్టిరి; **మృగశాప** - మృగ = లేడిరూపమును పెట్టిన; శాప = శాపము యొక్క; **భయంబునంజేసి** - భయంబునన్ = భయము; జేసి = వలన; **భార్యలంబొంద** - భార్యలన్ = భార్యలను; పొందన్ = కవియుటకు; వెఱచిన = బెదరినట్టి; **పాండునకుఁగుంతీదేవియందు** - పాండున్ = పాండురాజున; కున్ = కు; కుంతీదేవి = కుంతీదేవి; అందున్ = ఎడల; **ధర్మానిలేంద్రుల** - ధర్మ = యమధర్మరాజు; అనిల = వాయుదేవుని; ఇంద్రుల = ఇంద్రుడుల యొక్క; **ప్రసాదంబున** - ప్రసాదంబునన్ = అనుగ్రహమువలన; యుధిష్ఠిర = యుధిష్ఠరుడు; **భీమార్జునులను** - భీమ = భీముడు; అర్జునులు = అర్జునుడులు; అను = అనెడి; ముువ్వురును = ముగ్గురు; **మాద్రిదేవివలన** - మాద్రిదేవి = మాద్రిదేవి; వలనన్ = ఎడల; **నాసత్యప్రసాదంబున** - నాసత్య = అశ్వనీదేవతల; ప్రసాదంబునన్ = అనుగ్రహమువలన; నకుల = నకులుడు; **సహదేవులను** - సహదేవులనున్ = సహదేవులను; **వారిద్దఱునుగానేవురు** - వారిన్ = వారని; ఇద్దఱును = ఇద్దరును; కాన్ = అయ్యి; ఏవురు = ఐదుగురు; **పుట్టిరయ్యేవురకును** - పుట్టిరి = జన్మించిరి; ఏవురు = ఐదుగుర; కున్ = కు; **ద్రుపదరాజపుత్రి** - ద్రుపద = ద్రుపద; రాజ = రాజు యొక్క; పుత్రి = కుమార్తె; **యైన** - ఐన = అయిన; ద్రౌపది = ద్రౌపది; **యందుఁగ్రమంబునంబ్రతివింధ్యుండును** - అందున్ = వలన; క్రమంబునన్ = వరుసగా; ప్రతివింధ్యుడును = ప్రతివింధ్యుడును; శ్రుతసేనుండును = శ్రుతసేనుడు; **శ్రుతకీర్తియు** - శ్రుతకీర్తియున్ = శ్రుతకీర్తి; శతానీకుండును = శతానీకుడు; **శ్రుతకర్ముండునుననేవురు** - శ్రుతకర్ముండునున్ = శ్రుతకర్ముండును; అను = అనెడి; ఏవురు = ఐదుగురు; పుట్టిరి = జనించిరి; **మఱియు** - మఱియునున్ = ఇంకను; **యుధిష్ఠిరునకుఁబౌరవతి** - యుధిష్ఠరున్ = యుధిష్ఠరున; కున్ = కు; పౌరవతి = పౌరవతి; **యందు** - అందున్ = వలన; దేవకుండును = దేవకుడు; **భీమసేనునికి** - భీమసేనుని = భీమసేనుని; కిన్ = కి; **హిడింబ** - హిడింబి = హిడింబి; **యందు** - అందున్ = వలన; **ఘటోత్కచుండునుగాళి** - ఘటోత్కచుండును = ఘటోత్కచుడు; కాళి = కాళి; **యందు** - అందున్ = వలన; సర్వగతుండును = సర్వగతుడు; **సహదేవునికి** - సహదేవుని = సహదేవుని; కిన్ = కి; విజయ = విజయ; **యందు** - అందున్ = వలన; **సుహోత్రుండును** - సుహోత్రుండును = సుహోత్రుడును; **నకులునకు** - నకులున్ = నకులున; కు = కు; రేణుమతి = రేణుమతి; **యందు** - అందున్ = వలన; **నిరమిత్రుండునునర్జుననకునులూపి** - నిరమిత్రుండునున్ = నిరమిత్రుడు; అర్జునున్ = అర్జునున; కున్ = కు; ఉలూపి = ఉలూపి; **యను** - అను = అనెడి; నాగకన్యక = నాగవంశపుస్త్రీ; **యందునిలావంతుండును** - అందున్ = వలన; ఇలావంతుడును = ఇలావంతుడు; **మణలూరుపతిపుత్రి** - మణలూరు = మణిపురము; పతి = రాజు యొక్క; పుత్రి = కుమార్తె; **యయిన** - అయిన = ఐన; చిత్రాంగద = చిత్రాంగద; **యందు** - అందున్ = వలన; బభ్రువాహనుండును = బభ్రువాహనుడు; సుభద్ర = సుభద్ర; **యందు** - అందున్ = వలన; **శౌర్యధైర్య** - శౌర్య = పరాక్రమము; ధైర్య = ధైర్యము; **తేజోవిభవంబులనఖిల** - తేజస్ = తేజస్సు; విభవంబులన్ = వైభవములతో; అఖిల = సమస్తమైన;

రాజనికరంబునంబ్రఖ్యాతుండైన - రాజ = రాజుల; నికరంబునన్ = సమూహమునందు; ప్రఖ్యాతుండు = ప్రసిద్ధుడు; ఐన = అయినట్టి; యభిమన్యుండును - అభిమన్యుండును = అభిమన్యుడు; జన్మించిరందు - జన్మించిరి = పుట్టరి; అందున్ = వారిలో; బభ్రువాహనుండర్జును - బభ్రువాహనుండున్ = బభ్రువాహనుడు; అర్జునున్ = అర్జుని యొక్క; నియోగంబున - నియోగంబునన్ = పనుపు ప్రకారము ; మాతామహుని = తాత (తల్లికితండ్రి) యొక్క ; గోత్రంబునకు - గోత్రంబున్ = వంశమున; కున్ = కు; వంశకర్త = వంశమునునిలబెట్టువాడు; యయ్యె - అయ్యె = అయ్యెను.

9-674-ఉ.| అన్యసుపూజ్య = శత్రులచే కీర్తింపబడువాడ; నీ = నీ యొక్క; జనకుఁడై - జనకుడు = తండ్రి; ఐ = అయ్యి; యభిమన్యుఁడు - అభిమన్యుడు = అభిమన్యుడు; భూవరేంద్రమూర్ధన్యుఁడు - భూవరేంద్రా = రాజులచే; మూర్ధన్యుడు = ముఖ్యుడు; ధన్యమార్గణకదంబవిదారితవైరివీరరాజన్యుఁడు - ధన్య = దివ్యమైన; మార్గణ = బాణముల; కదంబ = సమూహములతో; విదారిత = చీల్చిచెండాడబడిన; వైరి = శత్రు; రాజన్యుడున్ = రాజోత్తములు కలవాడు; జన్యభీతగురుసైన్యుఁడు - జన్య = కలిగిన; భీత = భయపడిన; కురు = కౌరవ; సైన్యుడు = సైన్యము కలవాడు; సైన్యసమూహనాథదృఙ్మాన్యుఁడు - సైన్యసమూహనాథ = గొప్పసేనానాయకుల; దృక్ = దృష్టిలో; మాన్యుడు = గౌరవింపదగినవాడు; మాన్యకీర్తి = గొప్పకీర్తికలవాడు; మహిమందనరెంగురువంశకర్త - మహిమన్ = వైభవముతో; తనరెన్ = అతిశయించెను; కురు = కౌరవ; వంశకర్త = వంశమునునిలబెట్టువాడు; యై - ఐ = అయ్యి.

9-675-వ.| ఆ = ఆ; అభిమన్యునకునుత్తర - అభిమన్యున్ = అభిమన్యున; కున్ = కు; ఉత్తర = ఉత్తర; యందు - అందున్ = వలన; నీవు - నీవున్ = నీవు; జన్మించితివి = పుట్టితివి.

9-676-క.| ద్రోణసుతు = అశ్వత్థామ యొక్క; తూపు = బాణపు; వేఁడిమిఁబ్రాణంబులఁబాసి - వేడిమిన్ = అగ్నికి; ప్రాణంబులన్ = జీవములు; పాసి = పోయి; హరికృపాదర్శన - హరి = విష్ణుమూర్తి యొక్క; కృపా = కరుణా; దర్శన = కటాక్షములచే; సంత్రాణంబున - సంత్రాణంబునన్ = చక్కగాకాపాడబడుటచే; బ్రతికితికా = జీవించితివిగదా; క్షోణీశ్వర = రాజ; మున్ను = ఇంతకుముందు; నీ = నీ యొక్క; శిశుత్వమువేళన్ - శిశుత్వము = గర్భస్థశిశువుగానున్న; వేళన్ = సమయమునందు.

9-677-వ.| నీ = నీ; కుమారులు = పుత్రులు; జనమేజయ = జనమేజయుడు; శ్రుతసేన = శ్రుతసేనుడు; భీమసేనోగ్రసేనులను - భీమసేన = భీమసేనుడు; ఉగ్రసేనులు = ఉగ్రసేనుడు; అను = అనెడి; నల్వురు - నల్వురున్ = నలుగురు (4); వీరల = వీరి; యందు - అందు = లో.

9-678-ఆ.| నీవు - నీవున్ = నీవు; తక్షకాహి - తక్షక = తక్షకుడు అనెడి ; అహి = సర్పమువలన; నిహతుండవని - నిహతుండవు = మరణించినవాడవు; అని = అని; విని = విని; సకలసర్పలోకసంహృతముగ - సకల = సమస్తమైన; సర్ప = సర్పముల; లోక = సమూహము; సంహృతముగన్ = భస్మమగునట్లుగ; సర్పయాగమింక - సర్పయాగము =

సర్పయాగమును; ఇంకన్ = ఇకపైన; **జనమేజయుఁడు** - జనమేజయుడు = జనమేయుడు; **చేయఁ** - చేయగలడు = చేయబోవుచున్నాడు; **పూర్వరోషకలితుఁడగుచు** - పూర్వ = పాత; రోష = పగ; కలితుండు = కలవాడు; అగుచున్ = ఔతు.

9-679-వ.| **మఱియునతండు** - మఱియున్ = ఇంకను; అతండు = అతను; **సర్వధరణీమండలంబును** - సర్వ = సమస్తమైన; ధరణీమండలంబును = భూచక్రమును; జయించి = గెలిచి; కావషేయుండు = కావషేయుడు; **పురోహితుండుగానశ్వమేధంబు** - పురోహితుండు = పురోహితునిగా; అశ్వమేధంబున్ = అశ్వమేధయాగమును; **చేయంగలవాఁడు** - చేయంగలవాడు = చేయును; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **శతానీకుండు** - శతానీకుండున్ = శతానీకుడు; జనియించి = పుట్టి; **యాజ్ఞవల్క్యునితోడ** - యాజ్ఞవల్క్యుని = యాజ్ఞవల్కుని; తోడన్ = తోటి; **వేదంబులు** - వేదంబులున్ = వేదములను; పఠించి = చదివి; **కృపాచార్యునివలన** - కృపాచార్యుని = కృపాచార్యుని; వలనన్ = వద్ద; **విలువిద్యనేర్చి** - విలువిద్యన్ = విలువిద్యను; నేర్చి = నేర్చుకొని; **శౌనకునివలననాత్మజ్ఞానంబుబడయఁగలవాఁడా** - శౌనకుని = శౌనకుని; వలనన్ = వద్ద; ఆత్మజ్ఞానంబు = ఆత్మజ్ఞానమును; పడయగలవాడు = పొందును; ఆ = ఆ; **శతానీకునికి** - శతానీకుని = శతానీకుని; కిన్ = కి; సహస్రానీకుండు = సహస్రానీకుడు; **వానికినశ్వమేధజుండశ్వమేధజునికినాసీమకృష్ణుండాసీమకృష్ణునకు** - వాని = అతని; కిన్ = కి; అశ్వమేధజుండున్ = అశ్వమేధజుడు; అశ్వమేధజుని = అశ్వమేధజుని; కిన్ = కి; ఆసీమకృష్ణుండు = ఆసీమకృష్ణుడు; ఆసీమకృష్ణున్ = ఆసీమకృష్ణున; కున్ = కు; **నిచకుండా** - నిచకుండు = నిచకుడు; ఆ = ఆ; నిచకుండు = నిచకుడు; **గజాహ్వయంబు** - గజాహ్వయంబున్ = హస్తినాపురము; **నదిచే** - నది = గంగానది; చేన్ = చేత; **హృతంబుగాఁగౌశంబి** - హృతంబు = కొట్టుకుపోయినది; కాన్ = కాగా; కౌశంబి = కౌశంబి; **యందు** - అందున్ = లో; **వసియించునాతనికినుష్ణుండుష్ణునికిఁజిత్రరథుండు** - వసియించున్ = నివసించును; ఆతని = అతని; కిన్ = కి; ఉష్ణుండున = ఉష్ణుడు; ఉష్ణుని = ఉష్ణుని; కిన్ = కి; చిత్రరథుండు = చిత్రరథుడు; **చిత్రరథునకు** - చిత్రరథున = చిత్రరథున; కున్ = కి; శుచిరథుండు = శుచిరథుడు; **శుచిరథునికి** - శుచిరథుని = శుచిరథుని; కిన్ = కి; **వృష్టిమంతుండు** - వృష్టిమంతుండున్ = వృష్టిమంతుడు; **వృష్టిమంతునికి** - వృష్టిమంతుని = వృష్టిమంతుని; కిన్ = కి; **సుషేణుండు** - సుషేణుండున్ = సుషేణుడు; **సుషేణునికి** - సుషేణుని = సుషేణుని; కిన్ = కి; **సుపీతుండు** - సుపీతుండున్ = సుపీతుడు; **సుపీతునికి** - సుపీతుని = సుపీతుని; కిన్ = కి; నృచక్షువు = నృచక్షువు; **నృచక్షువునకు** - నృచక్షువున్ = నృచక్షున; కున్ = కు; **సుఖానిలుండు** - సుఖానిలుండున్ = సుఖానిలుడు; **సుఖానిలునికిఁబరిప్లవుండుబరిప్లవునకు** - సుఖానిలుని = సుఖానిలుని; కిన్ = కి; పరిప్లవుండున్ = పరిప్లవుడు; పరిప్లవున్ = పరిప్లవున; కున్ = కు; మేధావి = మేధావి; **మేధావికి** - మేధావి = మేధావి; కిన్ = కి; **సునయుండు** - సునయుండున్ = సునయుడు; **సునయునికి** - సునయుని = సునయుని; కిన్ = కి; **నృపంజయుండు** - నృపజయుండున్ = నృపజయుండు; **నృపంజయునికి** - నృపజయుని = నృపజయుని; కిన్ = కి; దూర్వుండు = దూర్వుడు; **దూర్వునికి** - దూర్వుని = దూర్వుని; కిన్ = కి; నిమి = నిమి; **నిమికి** - నిమి = నిమి; కిన్ = కి; **బృహద్రథుండు** - బృహద్రథుండున్ = బృహద్రథుడు; **బృహద్రథునకు** - బృహద్రథున్ = బృహద్రథున; కున్ = కు; **సుదాసుండు** - సుదాసుండున్ = సుదాసుడు; **సుదాసునికి** - సుదాసుని = సుదాసును; కిన్ = కి; శతానీకుండు = శతానీకుడు; **శతానీకునకు** - శతానీకున్ = శతానీకుని; కున్ = కు; దుర్దమనుండు = దుర్దమనుడు; **దుర్దమనునికి** -

దుర్ధమునుని = దుర్ధమునుని; కిన్ = కి; **విహీనరుండు** - విహీనరుండున్ = విహీనరుడు; **విహీనరునికి** - విహీనరుని = విహీనరుని; కిన్ = కి; దండపాణి = దండపాణి; **దండపాణికి** - దండపాణి = దండపాణి; కిన్ = కి; మితుండు = మితుడు; **మితునకు** - మితున్ = మితున; కున్ = కు; క్షేమకుండు = క్షేమకుడు; **క్షేమకునకు** - క్షేమకున్ = క్షేమకున; కున్ = కు; బ్రహ్మక్షత్రుండు = బ్రహ్మక్షత్రుడు; **వాఁడు** - వాడు = అతను; **నిర్వంశుండై** - నిర్వంశుండు = సంతతిలేనివాడు; ఐ = అయ్యి; **దేవర్షిసత్కృతుండై** - దేవ = దేవతలచేత; ఋషి = మునులచేత; సత్కృతుండు = గౌరవింపబడినవాడు; ఐ = అయ్యి; **కలియుగంబునందుజనంగలవాఁడు** - కలియుగంబునన్ = కలియుగము; అందున్ = లో; చనంగలవాడు = విలసిల్లుతాడు.

9-680-క.| **జగతినిటమీఁదఁబుట్టెడు** - జగతిన్ = భూలోకమునన్; ఇట = ఇక; మీదన్ = పై; పుట్టెడు = పుట్టబోయెడి; **మగధాధీశ్వరుల** - మగధా = మగధదేశపు; అధీశ్వరుల = ప్రభువులను; **నిఖిలమనుజేశ్వరులన్** - నిఖిల = అందరు; మనుజేశ్వరులన్ = రాజులను; **నిగమాంతవిదులఁజెప్పెద** - నిగమాంత = వేదాంత; విదులన్ = జ్ఞానులను; చెప్పెదన్ = తెలిపెదను; **సుగుణాలంకార** - సుగుణ = సుగుణములను; అలంకార = అలంకారములుగలవాడ; ధీర = ధీరుడ; సుభగవిచారా = పుణ్యవంతుడా.

9-681-వ.| **జరాసంధపుత్రుండయిన** - జరాసంధ = జరాసంధుని; పుత్రుండు = కుమారుడు; అయిన = ఐన; **సహదేవునికి** - సహదేవుని = సహదేవుని; కిన్ = కి; మార్జాలి = మార్జాలి; **మార్జాలికి** - మార్జాలి = మార్జాలి; కిన్ = కి; శ్రుతశ్రవుండు = శ్రుతశ్రవుడు; **శ్రుతశ్రవునకునయుతాయువునయుతాయువునకు** - శ్రుతశ్రవున్ = శ్రుతశ్రవున; కున్ = కు; అయుతాయువు = అయుతాయువు; అయుతాయున్ = అయుతాయువున; కున్ = కు; **నిరమిత్రుండు** - నిరమిత్రుండున్ = నిరమిత్రుడు; **నిరమిత్రునకు** - నిరమిత్రున్ = నిరమిత్రున; కున్ = కు; సునక్షత్రుండు = సునక్షత్రుడు; **సునక్షత్రునికి** - సునక్షత్రుని = సునక్షత్రుని; కిన్ = కి; **బృహత్సేనుండు** - బృహత్సేనుండున్ = బృహత్సేనుడు; **బృహత్సేనునికిఁగర్మజిత్తుగర్మజిత్తునకు** - బృహత్సేనుని = బృహత్సేనుని; కిన్ = కి; కర్మజిత్తున్ = కర్మజిత్తు; కర్మజిత్తున్ = కర్మజిత్తున; కున్ = కు; **శ్రుతంజయుండు** - శ్రుతంజయుండున్ = శ్రుతంజయుడు; **శ్రుతంజయునకు** - శ్రుతంజయున్ = శ్రుంతంజయున; కున్ = కు; విప్రుండు = విప్రుడు; **విప్రునకు** - విప్రున్ = విప్రున; కున్ = కు; శుచి = శుచి; **శుచికి** - శుచి = శుచి; కిన్ = కి; **క్షేముండు** - క్షేముండున్ = క్షేముడు; **క్షేమునికి** - క్షేముని = క్షేముని; కిన్ = కి; సువ్రతుండు = సువ్రతుడు; **సువ్రతునకు** - సువ్రతున్ = సువ్రతున; కున్ = కు; ధర్మనేత్రుండు = ధర్మనేత్రుడు; **ధర్మనేత్రునకు** - ధర్మనేత్రున్ = ధర్మనేత్రున; కున్ = కు; **శ్రుతుండు** - శ్రుతుండున్ = శ్రుతుడు; **శ్రుతునకు** - శ్రుతున్ = శ్రుతున; కున్ = కు; దృఢసేనుండు = ధృఢసేనుడు; **దృఢసేనునికి** - ధృఢసేనుని = ధృఢసేనుని; కిన్ = కి; సుమతి = సుమతి; **సుమతికి** - సుమతి = సుమతి; కిన్ = కి; సుబలుండు = సుబలుడు; **సుబలునకు** - సుబలున్ = సుబలున; కున్ = కు; **సునీతుండు** - సునీతుండున్ = సునీతుడు; **సునీతునకు** - సునీతున్ = సునీతున; కున్ = కు; సత్యజిత్తు = సత్యజిత్తు; **సత్యజిత్తునకు** - సత్యజిత్తు = సత్యజిత్తున; కున్ = కు; **విశ్వజిత్తు** - విశ్వజిత్తున్ = విశ్వజిత్తు; **విశ్వజిత్తునకుఁబురంజయుండును** - విశ్వజిత్తున్ = విశ్వజిత్తున; కున్ = కు; పురంజయుండును = పురంజయుండు; **జన్మించెదరని** - జన్మించెదరు =

పుట్టెదరు; అని = అని; చెప్పి = చెప్పి; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-682-ఆ.| వినుము = వినుము; **మగధదేశవిభులు** - మగధ = మగధ అనెడి; దేశ = దేశమునకు; విభులు = రాజులు; జరాసంధ = జరాసంధుడు; ప్రముఖ = మున్నగు; **ధరణిపతులు** - ధరణీపతులున్ = రాజులను; ప్రబల = మిక్కిలి; యశులు = కీర్తిమంతులు; **వీరు** - వీరున్ = వీరు; **కలియుగమున** - కలియుగమునన్ = కలియుగమునందు; **వేయేండ్లలోపలఁబుట్టి** - వేయి = వెయ్యి (1000); ఏండ్లు = సంవత్సరముల; లోపలన్ = లోగానే; పుట్టి = జనించి; **గిట్టఁగలరు** - గిట్టగలరు = నశించెదరు; **భూవరేంద్ర** - భూవరేంద్రా = మహారాజా.

9-683-వ.| యయాతి = యయాతి యొక్క; **కొడుకనువునకు** - కొడుకు = పుత్రుడు; అనువున్ = అనువున; కున్ = కు; **సభానరుండుఁజక్షువుఁబరోక్షుండునను** - సభానరుండున్ = సభానరుడు; చక్షువున్ = చక్షువు; పరోక్షుండున్ = పరోక్షుడు; అను = అనెడి; వారు = వారు; ముువ్వురు = ముగ్గురు (3); **పుట్టిరందు** - పుట్టిరి = జనించిరి; అందున్ = వారిలో; **సభానరునికిఁగాలనాథుండుగాలనాథునకు** - సభానరుని = సభానరుని; కాలనాథుండున్ = కాలనాథుడు; కాలనాథున్ = కాలనాథున; కున్ = కు; **సృంజయుండు** - సృంజయుండున్ = సృంజయుడు; **సృంజయునకుఁబురంజయుండు** - సృంజయున్ = సృంజయున; కున్ = కు; పురంజయుండున్ = పురంజయుడు; **పురంజయునకు** - పురంజయున్ = పురంజయున; కున్ = కు; **జనమేజయుండు** - జనమేజయుండున్ = జనమేజయుడు; **జనమేజయునకు** - జనమేజయున్ = జనమేజయున; కున్ = కు; మహాశాలుండు = మహాశాలు; **మహాశాలునికి** - మహాశాలుని = మహాశాలుని; కిన్ = కి; **మహామనసుండు** - మహామనసుండున్ = మహామనసుడు; **మహామనసునకు** - మహామనసున్ = మహామనసున; కున్ = కు; **సుశీనరుండు** - సుశీనరుండున్ = సుశీనరుడు; **తితిక్షువననిరువురు** - తితిక్షువు = తితిక్షువు; అనన్ = అనెడి; ఇరువురు = ఇద్దరు (2); **జన్మించిరందు** - జన్మించిరి = పుట్టరి; అందున్ = వారిలో; **సుశీనరునకు** - సుశీనరున్ = సుశీనరున; కున్ = కు; శిబి = శిబి; వన = వనుడు; క్రిమి = క్రిమి; **దర్వులన** - దర్వులు = దర్వుడు; అననన్ = అనగా; **నలువురు** - నలువురు = నలుగురు (4); **జన్మించిరందు** - జన్మించిరి = పుట్టిరి; **శిబికి** - శిబి = శిబి; కిన్ = కి; వృషదర్ప = వృషదర్పుడు; సువీర = సువీరుడు; మద్ర = మద్రుడు; **కేకయులు** - కేకయులున్ = కేకయుడు; **నలువురు** - నలువురు = నలుగురు (4); పుట్టిరి = జన్మించిరి; **తితిక్షునకు** - తితిక్షువున్ = తితిక్షువున; కున్ = కు; రుశద్రథుండు = రుశద్రథుడు; **రుశద్రథునకు** - రుశద్రథున్ = రుశద్రథున; కున్ = కు; **హేముండు** - హేముండున్ = హేముండును; **హేమునకు** - హేమున్ = హేమున; కున్ = కు; **సుతపుండు** - సుతపుండున్ = సుతపుడు; **సుతపునకు** - సుతపున్ = సుతపున; కున్ = కు; **బలియుఁబుట్టిరా** - బలియుని = బలి; పుట్టిరి = జన్మించిరి; ఆ = ఆ; **బలివలననంగ** - బలి = బలి; వలనన్ = వలన; అనంగ = అనంగుడు; వంగ = వంగుడు; కళింగ = కళింగుడు; సింహ = సింహుడు; **పుండ్రాంధ్రులను** - పుండ్ర = పుండ్రకుడు; ఆంధ్రులు = ఆంధ్రుడు; అను = అనెడి; **పేర్లుగల** - పేర్లు = నామములు; కల = కలిగిన; **వారార్వురు** - వారు = వారు; ఆర్వురున్ = ఆరుగురు (6); కుమారులు = పుత్రులు; పుట్టిరి = జన్మించిరి; **వారలుదూర్పు** - వారలు = వారు; తూర్పు = తూర్పు దిక్కునగల; **దేశంబులకు** -

దేశంబుల్ = రాజ్యములు; కున్ = కు; రాజులయి - రాజులు = రాజులు; అయి = ఐ; దేశంబులకుఁదమతమ - దేశంబుల్ = రాజ్యములు; కున్ = కు; తమతమ = వారివారి; నామధేయంబులిడి - నామధేయంబులు = పేర్లు; ఇడి = పెట్టి; యేలిరి - ఏలిరి = పరిపాలించిరి; సువీరునకు - సువీరున్ = సువీరున; కున్ = కు; సత్యరథుండు - సత్యరథుండున్ = సత్యరథుడు; సత్యరథునికి - సత్యరథుని = సత్యరథున; కిన్ = కు; దివిరథుండు - దివిరథుండున్ = దివిరథుడు; దివిరథునికి - దివిరథుని = దివిరథుని; కిన్ = కి; ధర్మరథుఁడు - ధర్మరథుండున్ = ధర్మరథుడు; ధర్మరథునకుఁజిత్రరథుండుఁబుట్టిరా - ధర్మరథున్ = ధర్మరథున; కున్ = కు; చిత్రరథుండున్ = చిత్రరథుడు; పుట్టిరి = జన్మించిరి; ఆ = ఆ; చిత్రరథుండు = చిత్రరథుడు; రోమపాదుండునాఁబరఁగె - రోమపాదుండున్ = రోమపాదుడు; నాన్ = అని; పరగె = ప్రసిద్ధుడాయెను.

9-684-క.| సంతతి = పిల్లలు; లేనితనంబునఁజింతించుచునుండనతని - లేనితనంబునన్ = లేకపోవుటచేత; చింతించుచుండన్ = విచారించుతుండగ; అతని = అతని; చెలికాఁడగు - చెలికాడు = స్నేహితుడు; అగు = ఐన; ధీమంతుఁడు - ధీమంతుడు = బుద్ధిశాలి; దశరథుఁడతనికి - దశరథుడు = దశరథుడు; అతని = అతని; కిన్ = కి; సంతతిగానిచ్చెనాత్మజను - సంతతికాన్ = పెంపకమునకు; ఇచ్చెన్ = ఇచ్చెను; ఆత్మజను = కుమార్తెను; శాంతాఖ్యన్ - శాంత = శాంత; ఆఖ్యన్ = పేరుగలామెను.

9-685-వ.| అంత - అంతన్ = అంతట; రోమపాదుండుదన - రోమపాదుండున్ = రోమపాదుడు; తన = తన; కూఁతురు - కూతురు = పుత్రిక; శాంత = శాంత; యని - అని = అని; కైకొని = దత్తతచేకొని; మెలంగుచుండనా - మెలంగుచుండన్ = వర్తిస్తుండగా; ఆ = ఆ; రాజు = రాజు; రాజ్యంబునఁగొంతకాలంబువర్షంబు - రాజ్యంబునన్ = రాజ్యములో; కొంత = కొంత; కాలంబున్ = కాలము; వర్షంబున్ = వర్షము; లేమికింజింతించి - లేమి = లేకపోవుట; కిన్ = కి; చింతించి = విచారించి; విభాండక - విభాండక = విభాండకముని యొక్క; సుతుండైన - సుతుండు = కుమారుడు; ఐన = అయినట్టి; ఋశ్యశృంగుండు = ఋశ్యశృంగుడు; వచ్చిన - వచ్చినన్ = వచ్చినచో; వర్షంబుగురియునని - వర్షంబున్ = వర్షములు; కురియున్ = కురియును; అని = అని; పెద్దలవలననెఱింగి - పెద్దల = పెద్దవారి; వలనన్ = వద్ద; విని = విని.

9-686-క.| ఆ = ఆ; రాజు = రాజు; ఋశ్యశృంగుని - ఋశ్యశృంగుని = ఋశ్యశృంగుని; ఘోరతపోనియముఁదెచ్చుకొఱకై - ఘోర = గట్టి; తపస్ = తపస్సు; నియమమును = నియమములు కలవానిని; తెచ్చు = తీసుకొచ్చుట; కొఱకున్ = కోసము; ఐ = అయ్యి; పనిచెన్ = పంపించెను; వారసతులనేర్పరులనుదార - వారసతులన్ = వేశ్యలను; నేర్పరులను = నెఱజాణలైనవారిని; ఉదార = గొప్ప; స్తనభారభీరుతరమధ్యగలన్ - స్తన = కుచ; భార = భారముచే; భీరుతర = మిక్కిలికదలాడెడి {భీరు - భీరుతర - భీరుతమ}; మధ్యగలన్ = నడుములు కలవారిని.

9-687-వ.| వారలుఁజని - వారలున్ = వారు; చని = వెళ్ళి.

9-688-తే.| కాంతలార - కాంతలారా = వనితలు; మెకముగన్నది - మెకము = లేడి; కన్నది = గర్భమునకన్నది; మొదలుగానాఁడువారినెఱుఁగఁడడవిలోన - మొదలుగాన్ = అప్పటినుండి; ఆడువారిని = స్త్రీలను; ఎఱుగడు =

తెలియనివాడు; అడవి = అడవి; లోనన్ = అందు; గోఁచి - గోచి = గోచీగుడ్డ {గోచీ - సన్నని పొడవైన పురుషావయవము కనబడకుండ కట్టుకొను గుడ్డ }; బిగియఁగట్టుకొనిన - బిగియగట్టుకొనిన = గట్టిగాకట్టుకొన్నట్టి {గోచీబిగియగట్టు - స్త్రీ సౌఖ్యమునకు బాగా దూరముగానుండు}; యా - ఆ = ఆ; వడుగని = బ్రహ్మచారిని; మత్తికాని = కాముకుని; రతికి - రతి = మన్మథక్రీడ; కిన్ = కు; మరపవలయు - మరపవలయున్ = మరుగునట్లు చేయవలెను.

9-689-వ.| అని = అని; పలుకుచు - పలుకుచున్ = మాట్లాడుకొనుచు.

9-690-క.| ఆడుచుఁజెవులకునింపుగఁబాడుచునాలోకనిశితబాణౌఘములన్ - ఆడుచున్ = నటనలుచేయుచు; చెవుల్ = చెవుల; కున్ = కు; ఇంపుగ = ఆనందముకలుగునట్లు; పాడుచున్ = పాటలు పాడుతు; ఆలోక = చూపులనెడి; నిశిత = వాడియైన; బాణ = బాణముల; ఓఘములన్ = పరంపరరలను; వీడుచు - వీడుచున్ = వదులుతు; డగ్గఱనోడుచుఁజేడియలా - డగ్గఱన్ = దగ్గరగా; ఓడుచున్ = తిరుగుతు; చేడియలు = కాంతలు; ఆ = ఆ; తపసికడకుఁజేరిరి - తపసి = ఋషి; కడ = దగ్గర; కున్ = కు; చేరిరి = చేరిరి; కలఁపన్ - కలపన్ = కలయుటకోసము.

9-691-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; వారలంజూచి - వారల్ = వారిని; చూచి = చూసి.

9-692-సీ.| మిళితానీల - మిళితా = తుమ్మెదలవంటి; నీల = నల్లని; ధమ్మిల్లభారంబులు - ధమిల్ల = కొప్పుల; భారంబులన్ = దట్టమైనవానిని; చారుజటావిశేషంబులనియు - చారు = మనోహరమైన; జట = జటలలోని; విశేషంబులు = రకములు; అనియున్ = అని; భర్మాంచలోజ్వలప్రభ - భర్మ = బంగారపు; అంచల = జరీతో; ఉజ్వల = ప్రకాశవంతమైన; ప్రభ = మెరుపుకల; దుకూలంబులు - దుకూలంబులున్ = శ్రేష్ఠమైన వలువలు; తతచర్మవస్త్రభేదంబులనియు - తత = మెత్తని; చర్మవస్త్ర = మృగచర్మపుబట్టలలో; భేదంబులు = రకములు; అనియున్ = అని; బహురత్నకీలితభాసురహారంబులధిక - బహు = అనేక; రత్న = రత్నములు; కీలిత = పొదగిన; భాసుర = ప్రకాశవంతమైన; హారంబులు = దండలు; అధిక = గొప్ప; రుద్రాక్షమాలాదులనియు - రుద్రాక్ష = రుద్రాక్షల; మాల = మాలలు; ఆదులు = మున్నగునవి; అనియున్ = అని; మలయజమృగనాభి - మలయజ = చందనము; మృగనాభి = కస్తూరి; మహితలేపంబులు - మహిత = గొప్ప; లేపంబులున్ = మైపూతలు; బహువిధ - బహు = అనేక; విధ = రకముల; భూతిలేపంబులనియు - భూతి = విభూతి; లేపంబులున్ = పూతలు; అనియున్ = అని.

9-692.1-తే.| మధురగానంబు - మధుర = తియ్యని; గానంబు = పాటలు; శ్రుతియుక్తమంత్రజాతులనియు - శ్రుతి = శ్రుతి; యుక్త = బద్ధ; మంత్ర = వేదమంత్రములు; జాతులు = జతులు; అనియున్ = అని; వీణెలు = వీణలు; దండంబులనియు - దండంబులు = యోగదండములు; అనియున్ = అని; సతులు = స్త్రీల; మూర్తులెన్నఁడునెఱుఁగని - మూర్తులన్ = పొడలు; ఎన్నడున్ = ఎప్పుడును; ఎఱుగని = తెలియని; ముగుద - ముగుద = మగ్ధ; తపసి = ఋషి;

వారిఁదాపసులని - వారిన్ = వారిని; తాపసులు = మునులు; అని = అనుకొని; డాయవచ్చి - డాయన్ = దగ్గరకుచేర; వచ్చి = వచ్చి; మ్రొక్కె - మ్రొక్కె న్ = నమస్కరించెను.

9-693-వ.| ఇట్లు = ఈ విధముగ; వచ్చి = వచ్చి; మ్రొక్కి న = నమస్కరించగా; ఋశ్యశృంగుంజూచి - ఋశ్యశృంగున్ = ఋశ్యశృంగుని; చూచి = కనగొని; నగుచు - నగుచున్ = నవ్వుతు; డగ్గఱి = దగ్గరచేరి.

9-694-సీ.| క్షేమమే = కులాసా ఉన్నావా; యని - అని = అని; సతుల్ = కాంతలు; చేతుల - చేతులన్ = చేతులలోచేతులను; గ్రుచ్చి = కలిపినొక్కి; కర్కశకుచంబులు - కర్కశ = గట్టిపైన; కుచంబులున్ = స్తనములు; మోవఁగౌఁగలించి - మోవన్ = ఒత్తునట్లుగా; కౌగలించి = కౌగలించుకొని; చిరతపోనియతి - చిర = అధికమైన; తపస్ = తపస్సునందు; నియతిన్ = లగ్నమగుటచేత; డస్సితిగదా - డస్సితికదా = అలసిపోతివి; యని - అని = అని; మోముఁగంఠంబు - మోమున్ = ముఖమును; కంఠంబున్ = మెడ; నాభియుఁగలయఁబుడికి - నాభిన్ = బొడ్డు; కలయ = తాకుతు; పుడికి = పుణికి; క్రొత్తదీవనలివిగొనుమని - క్రొత్త = కొత్తరకమైన; దీవనలు = ఆశీస్సులు; ఇవి = ఇవి; కొనుము = తీసికొనుము; అని = అని; వీనుల = చెవుల; పొంత - పొంతన్ = దగ్గర; నాలుకలఁజప్పుళ్ళు - నాలుకలన్ = నాలుకలతో; చప్పుళ్ళు = చప్పుడులు; చేసి = చేసి; మా = మా యొక్క; వనంబుల - వనంబులన్ = ఆరామములందలి; పండ్లు = పళ్ళు; మంచివి = మంచివి; తినుమని - తినుము = ఆరగించుము; అని = అని; పెక్కు = అనేక; భక్ష్యంబులు - భక్ష్యంబులున్ = తినిబండారములను; ప్రీతినొసఁగి - ప్రీతిన్ = ప్రేమగా; ఒసగి = పెట్టి.

9-694.1-ఆ.| నూతనాజినంబునునుపిది - నూతన = కొత్తరకమైన; అజినంబున్ = జింకచర్మము; నునుపిది = నున్నటిది; మేలని - మేలు = బాగుంటుది; అని = అని; గోఁచి - గోచిన్ = గోచీని; విడిచి = బదులుగా; మృదు = మెత్తని; దుకూలమిచ్చి - దుకూలమున్ = మేలైనవస్త్రములు; ఇచ్చి = కట్టించి; మౌని - మౌనిన్ = ఋషిని; మరగఁజేసి - మరగన్ = మోహింప; చేసి = చేసి; మా = మా యొక్క; పర్ణశాలకుఁబోదమనుచుఁగొంచుఁబోయిరతని - పర్ణశాల = పాక; కున్ = కు; పోదము = వెళ్లెదము; అనుచున్ = అనుచు; కొంచుబోయిరి = తీసుకెళ్ళిరి; అతని = అతనిని;

9-695-వ.| ఇట్లు = ఈ విధముగ; హరిణీసుతుండు = ఋష్యశృంగుడు {హరిణీసుతుడు - విభాండకమునికి లేడి యందు కలిగినవాడు, ఋశ్యశృంగుడు}; కాంతాకటాక్షపాశబద్ధుండై - కాంతా = వారవనితల; కటాక్ష = కడకంటిచూపులు అనెడి; పాశ = పాశములకు; బద్ధుండు = కట్టుబడినవాడు; ఐ = అయ్యి; వారల - వారలన్ = వారి; వెంటంజని - వెంటన్ = కూడా; చని = వెళ్ళి; రోమపాదుకడకుంబోయిననతండుదన - రోమపాదు = రోమపాదుని; కడ = వద్ద; కున్ = కు; పోయినన్ = వెళ్ళగా; అతండు = అతను; తన = తన యొక్క; ప్రియనందన - ప్రియ = ఇష్ట; నందనన్ = పుత్రిక; యైన - ఐన = అయిన; శాంతనిచ్చి - శాంతన్ = శాంతని; ఇచ్చి = వివాహమునందు ఇచ్చి; పురంబుననునిచికొనియెనమ్మునీశ్వరుండు - పురంబున్ = నగరమున; ఉనిచికొనియెన్ = ఉంచుకొనెను; ఆ = ఆ; ముని = మునులలో; ఈశ్వరుండున్ = శ్రేష్ఠుడు; వచ్చిన - వచ్చినన్ = రాగా; వర్షప్రతిబంధదోషంబు - వర్ష = వానలను; ప్రతిబంధ = అడ్డుకొనెడి; దోషంబున్ = దోషములు; చెడి = తొలగిపోయి; వర్షంబుగురిసెను - వర్షంబున్ = వానలు; కురుసెను = కురిసినవి; అంత = తరవాత.

9-696-ఆ.| ఆ = ఆ; **నృపాలచంద్రుఁడనపత్యుఁడై** - నృపాల = రాజులలో; చంద్రుడు = చంద్రుని వంటివాడు; అనపత్యుడు = కొడుకులులేనివాడు; ఐ = అయ్యి; **యుండఁనెఱిగి** - ఉండన్ = ఉండగా; ఎఱిగి = తెలిసికొని; **మునికులేంద్రుఁడింద్రుఁగూర్చి** - ముని = మునుల; కుల = అందరిలోను; ఇంద్రుడు = ఇంద్రుడు; ఇంద్రున్ = దేవేంద్రుని; గూర్చి = గురించి; **యిష్టి** - ఇష్టి = యజ్ఞము; చేసి = చేసి; **సుతులనిచ్చెనాతని** - సుతులన్ = పుత్రులను; ఇచ్చెన్ = కలుగజేసెను; ఆతని = అతని యొక్క; **కృపఁబంక్తిరథుఁడు** - కృపన్ = కరుణచేతనే; పంక్తిరథుడున్ = దశరథుడుకూడ; **పిదపఁబడసె** - పిదపన్ = ఆ తరువాత; పడసెన్ = పొందెను; **సుతుల** - సుతులన్ = పుత్రులను.

9-697-వ.| ఆ = ఆ; **రోమపాదునకుఁజతురంగుఁడునుజతురంగునకుఁబృథులాక్షుండునుబృథులాక్షునికి** - రోమపాదున్ = రోమపాదుని; కున్ = కి; చతురంగుడున్ = చతురంగుడు; చతురంగున్ = చతురంగుని; కున్ = కి; పృథులాక్షుండును = పృథులాక్షుడు; పృథులాక్షుని = పృథులాక్షుని; కిన్ = కి; **బృహద్రథుండు** - బృహద్రథుండున్ = బృహద్రథుడు; **బృహత్కర్ముండు** - బృహత్కర్ముండున్ = బృహత్కర్ముడు; **బృహద్భానుండుననువారు** - బృహద్భానుండున్ = బృహద్భానుడు; అను = అనెడి; వారున్ = వారు; ముప్వురు = ముగ్గురు (3); **పుట్టిరందు** - పుట్టిరి = జనించిరి; అందున్ = వారిలో; **బృహద్రథునకు** - బృహద్రథున్ = బృహద్రథున; కున్ = కు; **బృహన్మనసుఁడు** - బృహన్మనసుడు = బృహన్మనసుడు; **బృహన్మనసునకు** - బృహన్మనసున్ = బృహన్మనసున; కున్ = కు; **జయద్రథుండు** - జయద్రథుండున్ = జయద్రథుడు; **జయద్రథునకు** - జయద్రథున్ = జయద్రథున; కున్ = కు; **విజయుండు** - విజయుండున్ = విజయుడు; **విజయునకు** - విజయున్ = విజయున; కున్ = కు; సంభూతి = సంభూతి; **యను** - అను = అనెడి; **భార్యయందు** - భార్య = భార్య; అందున్ = ఎడల; **ధృతియునా** - ధృతియున్ = ధృతి; ఆ = ఆ; **ధృతికి** - ధృతి = ధృతి; కిన్ = కి; **ధృతవ్రతుండు** - ధృతవ్రతుండున్ = ధృతవ్రతుడు; **ధృతవ్రతునకు** - ధృతవ్రతున్ = ధృతవ్రతున; కున్ = కు; **సత్యకర్ముండు** - సత్యకర్ముండున్ = సత్యకర్ముడు; **సత్యకర్మునకునతిరథుండును** - సత్యకర్మున్ = సత్యకర్మున; కున్ = కు; అతిరథుండును = అతిరథుడు; జన్మించిరి = పుట్టిరి.

9-698-ఆ.| కుంతి = కుంతి; **పిన్ననాఁడుగోరి** - పిన్ననాడు = చిన్నతనమునందు; కోరి = కోరి; **సూర్యునిఁబొంద** - సూర్యునిన్ = సూర్యుని; పొందన్ = కలియగా; **బిడ్డఁడుదితుఁడైనఁబెట్టెఁబెట్టి** - బిడ్డడున్ = పిల్లవాడు; ఉదితుడు = పుట్టినవాడు; ఐన = కాగా; పెట్టెన్ = పెట్టెలో; పెట్టి = ఉంచి; **గంగనీట** - గంగ = గంగానది; నీటన్ = నీటిప్రవాహమునందు; **విడువఁగని** - విడువన్ = వదలగా; కని = కనుగొని; **యతిరథుఁడంతగర్ణుఁడనుచుఁగొడుకు** - అతిరథుండున్ = అతిరథుడు; అంతన్ = అప్పుడు; కర్ణుడు = కర్ణుడు; అనుచున్ = అనుచు; కొడుకున్ = పుత్రునిగా; **గారవించె** - గారవించెన్ = మన్నించెను.

9-699-వ.| **ఇట్లతిరథునకుఁగానీనుండైన** - ఇట్లు = ఈ విధముగ; అతిరథున్ = అతిరథున; కున్ = కు; కానీనుండు = కన్యకుపుట్టినవాడు; ఐన = అయిన; కర్ణుండు = కర్ణుడు; **కొడుకయ్యె** - కొడుకున్ = పుత్రుడు; అయ్యెన్ = అయ్యెను; **కర్ణునకు** - కర్ణున్ = కర్ణున; కున్ = కు; **వృషసేనుండు** - వృషసేనుండున్ = వృషసేనుడు; **పుట్టెను** - పుట్టెన్ = జన్మించెను;

అయ్యయాతి - ఆ = ఆ; యయాతి = యయాతి; కొడుకైన - కొడుకు = పుత్రుడు; ఐన = అయినట్టి; ద్రుహ్యునకు - ద్రుహ్యున్ = ద్రుహ్యున; కున్ = కు; బభ్రుసేతువు - బభ్రుసేతువున్ = బభ్రుసేతువు; బభ్రుసేతువునకునారబ్ధుండునారబ్ధునకు - బభ్రుసేతువున్ = బభ్రుసేతువున; కున్ = కు; ఆరబ్ధుండున్ = ఆరబ్ధుడు; ఆరబ్ధున్ = ఆరబ్ధున; కున్ = కు; గాంధారుండు - గాంధారుండున్ = గాంధారుడు; గాంధారునకు - గాంధారున్ = గాంధారున; కున్ = కు; ఘర్మ్ముండు - ఘర్మ్ముండున్ = ఘర్మ్ముడు; ఘర్మ్మునకు - ఘర్మ్మున్ = ఘర్మ్మున; కున్ = కు; ఘృతుండు - ఘృతుండున్ = ఘృతుడు; ఘృతునకు - ఘృతున్ = ఘృతున; కున్ = కు; దుర్మ్మదుండు - దుర్మ్మదుండున్ = దుర్మ్మదుడు; దుర్మ్మదునకుఁబ్రచేతసుండుబ్రచేతసునకునూర్గురు - దుర్మ్మదున్ = దుర్మ్మదున; కున్ = కు; ప్రచేతసుండున్ = ప్రచేతసుడు; ప్రచేతసున = ప్రచేతసున; కున్ = కు; నూర్గురు = వందమంది (100); పుట్టి = జనించి; మ్లేచ్ఛాధిపతులయి - మ్లేచ్ఛ = మ్లేచ్ఛదేశములకు; అధిపతులు = రాజులు; అయి = అయ్యి; యుదగ్దిశనాశ్రయించిరి - ఉదగ్దిశ = ఉత్తరదిక్కుప్రాంతమును; ఆశ్రయించిరి = పాలించిరి; తుర్వసునకు - తుర్వసున్ = తుర్వసున; కున్ = కు; వహ్ని = వహ్ని; వహ్నికి - వహ్ని = వహ్ని; కిన్ = కి; భర్గుండు - భర్గుండున్ = భర్గుడు; భర్గునకు - భర్గున్ = భర్గున; కున్ = కు; భానుమంతుండు = భానుమంతుడు; భానుమంతునకుఁద్రిసానువుద్రిసానువునకుఁగరంధముండును - భానుమంతున్ = భానుమంతున; కున్ = కు; త్రిసానువు = త్రిసానువు; త్రిసానువున్ = త్రిసానువున; కున్ = కు; కరంధముండును = కరంధముడు; కరంధమునకు - కరంధమున్ = కరంధమున; కున్ = కు; మరుత్తుండునతనికి - మరుత్తుండున్ = మరుత్తుడు; అతని = అతని; కిన్ = కి; యయాతిశాపంబున - యయాతి = యయాతి యొక్క ; శాపంబునన్ = శాపమువలన; సంతతి = సంతానము; లేదయ్యె - లేదయ్యెన్ = కలుగలేదు; వినుము = వినుము.

9-700-చ.| అనఘ = పుణ్యుడా; యయాతి = యయాతి యొక్క; పెద్దకొడుకైన - పెద్దకొడుకు = పెద్దకొడుకు; ఐన = అయిన; యదుక్షితిపాలు - యదు = యదువు అనెడి ; క్షితిపాలున్ = రాజు యొక్క; వంశమున్ = వంశమును; వినినఁబఠించినన్ - వినినన్ = వినినను; పఠించినన్ = చదివినను; నరుఁడు - నరుడు = మానవుడు; పుట్టియుఁబుట్టఁడు - పుట్టియున్ = పుట్టి; పుట్టడు = మరల పుట్టడు; ముక్తిఁబొందునయ్యనుపమమూర్తి - ముక్తిన్ = మోక్షమును; పొందున్ = పొందును; ఆ = ఆ; అనుపమ = సాటిలేని; మూర్తి = వ్యక్తి; విష్ణుఁడు - విష్ణుడు = విష్ణుమూర్తి; నరాకృతిఁబొంది - నర = మానవుని; ఆకృతిన్ = స్వరూపమును; పొంది = పొంది; జనించెఁగావునన్ - జనించెన్ = పుట్టెను; కావునన్ = కనుక; వినుము = వినుము; నరేంద్రా = రాజా; నా = నా యొక్క; పలుకు = మాట; వీనులపండువుగాఁగఁజెప్పెదన్ - వీనులన్ = చెవులకు; పండువు = ఆనందకరమైనది; కాగన్ = అగునట్లుగ; చెప్పెదన్ = తెలిపెదను.

9-701-వ.। యదువునకు - యదువున్ = యదువున; కున్ = కు; సహస్రజిత్తుఁగ్రోష్టువు - సహస్రజిత్తు = సహస్రజిత్తు; క్రోష్టువున్ = క్రోష్టువు; నలుండు - నలుండున్ = నలుడు; రిపుండునునువారు - రిపుండున్ = రిపుడు; అను = అనెడి; వారున్ = వారు; నలువురు = నలుగుర (4); సంభవించిరందుఁబెద్దకొడుకయిన - సంభవించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; పెద్దకొడుకు = పెద్దకొడుకు; అయిన = ఐన; సహస్రజిత్తునకు - సహస్రజిత్తున్ = సహస్రజిత్తున; కున్ = కు; శతజిత్తుగలిగెనా - శతజిత్తున్ = శతజిత్తు; కలిగెన్ = పుట్టెను; ఆ = ఆ; శతజిత్తునకు - శతజిత్తున్ = శతజిత్తున; కున్ =

కు; మహాహయ = మహాహయుడు; వేణుహయ = వేణుహయుడు; **హేహయులనువారు** - హేహయులు = హేహయుడులు; అను = అనెడి; వారున్ = వారు; ముప్వురు = ముగ్గురు (3); **జనించిరందు** - జనించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; **హేహయునకు** - హేహయున్ = హేహయున; కున్ = కు; **ధర్ముండు** - ధర్ముండున్ = ధర్ముడు; **ధర్మునకు** - ధర్మున్ = ధర్మున; కున్ = కు; **నేత్రుండు** - నేత్రుండున్ = నేత్రుడు; **నేత్రునకుఁగుంతిగుంతికి** - నేత్రున్ = నేత్రున; కున్ = కు; కుంతి = కుంతి; కుంతి = కుంతి; కిన్ = కి; మహిష్మంతుండు = మహిష్మంతుడు; **మహిష్మంతునికి** - మహిష్మంతుని = మహిష్మంతుని; కిన్ = కి; భద్రసేనుండు = భద్రసేనుడు; **భద్రసేనునకు** - భద్రసేనున్ = భద్రసేనున; కున్ = కు; **దుర్మదుండు** - దుర్మదుండున్ = దుర్మదుడు; **దుర్మదునికి** - దుర్మదుని = దుర్మదుని; కిన్ = కి; **ధనికుండు** - ధనికుండున్ = ధనికుడు; **ధనికునికిఁగృతవీర్య** - ధనికుని = ధనికుని; కిన్ = కి; కృతవీర్య = కృతవీర్యుడు; కృతాగ్ని = కృతాగ్ని; కృతవర్మ = కృతవర్మ; **కృతౌజులను** - కృతౌజులు = కృతౌజుడులు; అను = అనెడి; నలువురు = నలుగురు (4); **సంభవించిరందుగృతవీర్యునికినర్జునుండు** - సంభవించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; కృతవీర్యున్ = కృతవీర్యుని; కిన్ = కి; అర్జునుండు = అర్జునుడు; జనియించె = పుట్టెను; అతండు = అతను; **మహాబుద్ధిబలంబున** - మహా = గొప్ప; బుద్ధి = జ్ఞానమువలని; బలంబునన్ = శక్తితో.

9-702-సీ.| **హరికళాసంజాతుఁడైన** - హరి = విష్ణుమూర్తి; కళా = అంశతో; సంజాతుండున్ = చక్కగాపుట్టినవాడు; ఐన = అయిన; **దత్తాత్రేయు** - దత్తాత్రేయున్ = దత్తాత్రేయుని; సేవించి = కొలిచి; **సద్యోగసిద్ధిఁబొంది** - సత్ = మంచి; యోగసిద్ధిన్ = యోగసిద్ధిని; పొంది = పొంది; **బహుయజ్ఞదానతపంబులుగావించి** - బహు = అనేకమైన; యజ్ఞ = యాగములు; దాన = దానములు; తపంబులున్ = తపస్సులు; కావించి = ఆచరించి; **సకలదిక్కులు** - సకల = అన్ని; దిక్కులున్ = దిక్కులను; గెల్చి = జయించి; **జయముతోడ** - జయము = విజయము; తోడన్ = తోటి; **సతతంబు** - సతతంబున్ = ఎల్లప్పుడును; **హరినామసంకీర్తనము** - హరి = విష్ణుమూర్తి; నామ = నామములను; సంకీర్తనము = భజనలు; చేసి = చేసి; **ధనములనొంది** - ధనములన్ = సంపదలను; ఒంది = పొంది; **యుదారవృత్తి** - ఉదారవృత్తిన్ = గొప్పగా; **యెనుబదియైదువేలేండ్లు** - ఎనుబదియైదువేల = ఎనభై ఐదువేల (85,000); ఏండ్లున్ = సంవత్సరములు; **భూచక్రంబు** - భూచక్రంబున్ = భూచక్రమును; **ఘనకీర్తిఁదనపేరుగాఁగనేలె** - ఘన = గొప్ప; కీర్తిన్ = యశస్సుతో; తనపేరు = పేరుప్రసిద్ధము; కాగన్ = అగునట్లుగ; ఏలెన్ = పరిపాలించెను.

9-702.1-ఆ.| **ముదిమిలేక** - ముదిమి = ముసలితనము; లేక = లేకుండ; తరుణమూర్తి = యౌవనరూపముకలవాడు; **యై** - ఐ = అయ్యి; **యురుకీర్తినమరెఁగార్తవీర్యుఁడనఁగ** - ఉరు = గొప్ప; కీర్తిన్ = కీర్తితో; అమరెన్ = జీవించెను; కార్తవీర్యుడు = కార్తవీర్యుడు; అనగన్ = అనబడుచు; **విభుఁడు** - విభుడు = రాజు; **నిజము** - నిజమున్ = నిజముగ; **వానిభంగి** - వాని = అతని; భంగిన్ = వలె; **యేలిన** - ఏలిన = పరిపాలించిన; **యట్టి** - అట్టి = అటువంటి; **రాజునెఱుఁగమెందు** - రాజున్ = పరిపాలకుని; ఎఱుగము = తెలియలేము; ఎందున్ = ఎక్కడకూడ; రాజముఖ్య = మహారాజా.

9-703-వ.| **అయ్యర్జునునకుంగల** - ఆ = ఆ; అర్జునున్ = అర్జున; కున్ = కు; కల = ఉన్నట్టి; **పుత్రసహస్రంబునంబరశురామునిబారికిందప్పి** - పుత్ర = కుమారులు; సహస్రంబునన్ = వేయిమందిలో (1,000); పరశురాముని = పరశురాముని; బారి = దెబ్బకు; కిన్ = కి; తప్పి = తప్పించుకొని; **జయధ్వజుండు** - జయద్వజుండున్ = జయద్వజుడు; **శూరసేనుండు** - శూరసేనుండున్ = శూరసేనుడు; **వృషణుండు** - వృషణుండున్ = వృషణుడు; **మధువునూర్జితుండునను** - మధువున్ = మధువు; ఊర్జితుండున్ = ఊర్జితుడు; అను = అనెడి; **వారేవురు** - వారున్ = వారు; ఏవురు = ఐదుగురు; బ్రతికిరి = బతికిపోయిరి; **జయధ్వజునకుఁదాళజంఘుండునుదాళజంఘునకునౌర్వముని** - జయద్వజున్ = జయద్వజున; కున్ = కు; తాళజంఘుడును = తాళజంఘుడు; తాళజంఘున్ = తాళజంఘున; కున్ = కు; ఔర్వముని = ఔర్వముని; **తేజంబుననూర్వురుగొడుకులునుగలిగిరందుఁబ్రథముండు** - తేజంబునన్ = తేజస్సువలన; నూర్వురు = వందమంది (100); కొడుకులున్ = పుత్రులు; కలిగిరి = పుట్టరి; అందున్ = వారిలో; ప్రథముండు = మొదటివాడు; వీతిహోత్రుండు = వీతిహోత్రుడు; **మధువునకు** - మధువున్ = మధువున; కున్ = కు; **వృష్ణుండు** - వృష్ణుండున్ = వృష్ణుడు; **వృష్ణునకుఁబుత్రశతంబు** - వృష్ణున్ = వృష్ణున; కున్ = కు; పుత్ర = కొడుకులు; శతంబున్ = నూరుమంది (100); **పుట్టెనందుఁబ్రథముఁడు** - పుట్టెన్ = జన్మించెను; అందున్ = వారిలో; ప్రథముడు = మొదటివాడు; **వృష్ణి** - వృష్టి = వృష్టి; **మఱియు** - మఱియున్ = ఇంకను; మధు = మధుడు; వృష్ణి = వృష్ణి; యదువుల = యదువులయొక్క; **యా** - ఆ = ఆయా; **వంశంబులవారు** - వంశంబుల = వంశముల; వారున్ = వారు; మాధవులు = మాధవులు; వృష్ణులు = వృష్ణులు; **యాదవులుననంబరఁగిరి** - యాదవులు = యాదవులు; అనన్ = అనగా; పరగిరి = ప్రసిద్ధులైరి; **యదుపుత్రుండైన** - యద = యదువు యొక్క ; పుత్రుండు = కొడుకు; ఐన = అయిన; **క్రోష్టువునకు** - క్రోష్టువున్ = క్రోష్టువున; కున్ = కు; **వృజినవంతుండు** - వృజినవంతుండున్ = వృజినవంతుడు; **వృజినవంతునకు** - వృజినవంతున = వృజినవంతున; కున్ = కు; శ్వాహితుండు = శ్వాహితుడు; **శ్వాహితునకు** - శ్వాహితున్ = శ్వాహితున; కున్ = కు; **భేరుశేకుండు** - భేరుశేకుండున్ = భేరుశేకుడు; **భేరుశేకునకుఁజిత్రరథుండు** - భేరుశేకున్ = భేరుశేకున్; కున్ = కు; చిత్రరథుండున్ = చిత్రరథుడు; **చిత్రరథునకు** - చిత్రరథున్ = చిత్రరథున; కున్ = కు; **శశిబిందుండుంబుట్టిరి** - శశిబిందుండు = శశిబిందుడు; పుట్టిరి = జన్మించిరి.

9-704-మ.| కృశమధ్యల్ = సన్నినడుములుకలవారు; **పదివేవురంగనలతోఁగ్రీడంబ్రమోదింప** - పదివేవురు = పదివేలమంది (10.000); అంగనల్ = భార్యలు; తోన్ = తోటి; క్రీడన్ = కులాసాగా; ప్రమోదింపన్ = ఆనందిస్తుండగా; **సత్కుశలుండై** - సత్ = మంచి; కుశలుండు = నేర్పరితనములుకలవాడు; ఐ = అయ్యి; పదివేలలక్షలు = వందకోట్లమంది (100 కోట్లు); **సుపుత్రుల్** - సు = చక్కటి; పుత్రుల్ = కొడుకులు; **భక్తిజేయంజతుర్దశరత్నుండును** - భక్తిన్ = సేవ; చేయన్ = చేయుచుండగ; చతుర్దశ = పద్నాలుగు {చతుర్దశరత్నములు (విద్యలు) - 1ఋగ్వేదము 2యజుర్వేదము 3సామవేదము 4అధర్వణవేదము 5శిక్ష 6వ్యాకరణము 7ఛందస్సు 8నిరుక్తము 9జ్యోతిషము 10కల్పము 11మీమాంస 12న్యాయము 13పురాణము 14ధర్మశాస్త్రము}; రత్నుండును = రత్నములు కలవాడు; **యోగినాఁబరఁగి** - యోగిన్ = యోగి; నాన్ = అని; పరిగి = ప్రసిద్ధుడై; **సప్తద్వీపరాజేంద్రుఁడై** - సప్తద్వీప = సప్తద్వీపములకు; రాజేంద్రుడు = మహారాజు; ఐ = అయ్యి; **శశిబిందుండురు** - శశిబిందుండు = శశిబిందుడు; ఉరు = గొప్ప; **నీతిమంతుఁడమరన్** - నీతిమంతుడున్ = నీతిమంతుడు; అమరన్ =

చక్కగానుండెను; సత్కాంతిపూర్ణేందుఁడై - సత్ = మంచి; కాంతిన్ = ప్రకాశముతో; పూర్ణేందుడున్ = నిండుచంద్రునివలె; ఐ = ఉండి.

9-705-వ.| అతని = అతని యొక్క; కొడుకుల - కొడుకల = కొడుకులు; మొత్తంబునకు - మొత్తంబున్ = అందరిలో; కున్ = కి; ముఖరులయిన - ముఖరులు = ముఖ్యుల; అయిన = ఐన; యార్వురలోఁబృథుశ్రవుండను - ఆర్వుర = ఆరుగురు; లోన్ = లోను; పృథుశ్రవుండు = పృథుశ్రవుడు; అను = అనెడి; వానికి - వాని = అతని; కిన్ = కి; ధర్ముండు - ధర్ముండున్ = ధర్ముడు; పుట్టె - పుట్టెన్ = జన్మించెను; ధర్మునకునుశనుండు - ధర్మున్ = ధర్మున; కున్ = కు; ఉశనుండున్ = ఉశనుడు; పుట్టి = జన్మించి; నూఱశ్వమేధంబులుజేసెనయ్యుశనునకు - నూఱు = వంద (100); అశ్వమేధంబులున్ = అశ్వమేధయాగములు; చేసెన్ = చేసెను; ఆ = ఆ; ఉశనున్ = ఉశనున; కున్ = కు; రుచికుండు = రుచికుడు; పుట్టెనా - పుట్టెన్ = జన్మించెను; ఆ = ఆ; రుచికునకుఁబురుజిత్తు - రుచికున్ = రుచికున; కున్ = కు; పురుజిత్తున్ = పురుజిత్తు; రుక్ముండు - రుక్ముండున్ = రుక్ముడు; రుక్మేషువుఁబృథువు - రుక్మేషువున్ = రుక్మేషువు; పృథువున్ = పృథువు; జ్యాముఖుండుననువారేవురు - జ్యాముఖుండున్ = జ్యాముఖుడు; అను = అనెడి; వారున్ = వారు; ఏవురున్ = ఐదుగురు (5); పుట్టిరందు - పుట్టిరి = జన్మించిరి; జ్యాముఖుండు = జ్యాముఖుడు.

9-706-సీ.| తొట్రుకొల్పెడు - తొట్రుగొల్పెడు = సంభ్రమింపజేసెడి; శైబ్యతోడి - శైబ్య = బెస్తస్త్రీ; తోడి = తోటి; ప్రేమంబుననపత్యుఁడయ్యునన్యభార్యఁగైకొనకొక - ప్రేమంబునన్ = ప్రేమవలన; అనపత్యుడు = పిల్లలులేనివాడు; అయ్యున్ = అయినప్పటికిని; అన్య = మరియొక; భార్యన్ = భార్యను; కైకొనక = చేపట్టకుండ; ఒక = ఒకానొక; కొంతకాలంబునకుఁబోయి - కొంత = కొంత; కాలంబున్ = కాలమున; కున్ = కు; పోయి = వెళ్ళి; పగవారి = శత్రువుల; యింటను - ఇంటను = ఇంటినుండి; బలిమిఁబట్టి - బలిమిన్ = బలవంతముగ; యొకకన్యఁదేరిపైనునిచి - ఒక = ఒకానొక; కన్యన్ = అవివాహితను; తేరి = రథము; పైన్ = మీద; ఉంచి = పెట్టి; తోడ్తేరంగ - తోడ్తేన్ = కూడా; ఏరంగ = వస్తుండగా; జననాథుఁగన్యను - జననాథున్ = రాజును; కన్యనున్ = యువతిని; శైబ్య = శైబ్యవనిత; చూచి = కనుగొని; కోపించి = కోపముచేసి; మానవకుహక = మోలగాడా; యీ - ఈ = ఈ; పడుచునుదెచ్చియు - పడుచును = యువతిని; తెచ్చియున్ = తీసుకొచ్చి; నేనుండఁదేరిమీఁదబెట్టినాఁడవనుచు - నేను = నేను; ఉండన్ = బతికుండగానే; తేరి = రథము; మీదన్ = పైన; పెట్టినాడవు = పెట్టాతివి; అనుచున్ = అంటూ.

9-706.1-ఆ.| బిఱుసులు - బిఱుసులున్ = కఠినమైనమాటలు; పలుకంగనతడు - పలుకంగన్ = మాట్లాడగా; అతడు = అతను; పలికెనంతనతివతోడ - పలికెన్ = చెప్పెను; అంతన్ = అప్పుడు; అతివ = వనిత; తోడన్ = తోటి; నాకుఁగోడలింతనమ్ముమీ - నా = నా; కున్ = కు; కోడలింతనమున్ = కోడలవుతుంది; ఈ = ఈ; లలితాంగి = చిన్నది; సవతిగాదు - సవతి = సవతి; కాదు = కాబోదు; నీకు - నీ = నీ; కున్ = కు; సత్యమనుచు - సత్యము = ఇది నిజము; అనుచున్ = అంటూ.

9-707-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; **శైబ్యకొడుకుంగాంచునని** - శైబ్య = శైబ్యవనిత; కొడుకున్ = కొడుకును; కాంచును = కనును; అని = అని; **యెఱింగి** - ఎఱింగి = తెలుసుకొని; **విశ్వేదేవతలునుబిత్రుదేవతలును** - విశ్వేదేవతలునున్ = విశ్వేదేవతలు {విశ్వేదేవతలు - ధర్మునకుగల పదిమంది భార్యలలో విశ్వ యందు జన్మించినవారు}; పిత్రుదేవతలునున్ = పిత్రుదేవతలు; సంతసించిరి = సంతోషించిరి; వారల = వారియొక్క; **ప్రసాదంబున** - ప్రసాదంబునన్ = అనుగ్రహమువలన.

9-708-క.| **తనసవతి** - తన = తన యొక్క; సవతిన్ = సవతిని; **మొఱఁగి** - మొఱగి = తప్పించి; **పెనిమిటి** - పెనిమిటిన్ = భర్తను; **తనుఁబొందిన** - తనున్ = ఆమే; పొందినన్ = కవియగా; శైబ్య = శైబ్యవనిత; మఱి = మరి; **విదర్భునిఁగనియెందనయుఁగని** - విదర్భునిన్ = విదర్భుని; కనియెన్ = కనెను; తనయున్ = పుత్రుని; కని = కనుగొని; **జ్యాముఖుండునుదన** - జ్యాముఖుండును = జ్యాముఖుడు; తన = అతను; **తెచ్చినకన్యఁదెచ్చి** - తెచ్చిన = తీసుకొచ్చిన; కన్యన్ = యువతిని; తెచ్చి = తీసుకొచ్చి; **తనయునకిచ్చెన్** - తనయున్ = పుత్రుని; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చి వివాహముచేసెను.

9-709-వ.| ఆ = ఆ; కన్యక = యువతి; **యందు** - అందున్ = తోటి; **విదర్భునకుఁగుశుండునుగ్రుథుండును** - విదర్భున్ = విదర్భున; కున్ = కు; కుశుండునున్ = కుశుడు; క్రుథుండును = క్రుథుడు; **రోమపాదుండునుంబుట్టిరా** - రోమపాదుండునున్ = రోమపాదుడు; పుట్టిరి = జన్మించిరి; ఆ = ఆ; **రోమపాదునకు** - రోమపాదున్ = రోమపాదున; కున్ = కు; బభ్రువు = బభ్రువు; **బభ్రువునకు** - బభ్రువున్ = బభ్రువున; కున్ = కు; **విభువు** - విభువున్ = విభువు; **విభువునకుఁగృతిగృతికినుశికుండునుశికునకుంజేది** - విభువున్ = విభువున; కున్ = కు; కృతి = కృతి; కృతి = కృతి; కిన్ = కి; ఉశికుండు = ఉశికుడ; ఉశికున్ = ఉశికున; కున్ = కు; చేది = చేది; **చేదికిఁజైద్యాదులు** - చేది = చేది; కిన్ = కి; చైద్య = చైద్యుడు; ఆదులు = మున్నగువారు; పుట్టిరి = జన్మించిరి; **కృథునకుఁగుంతిగుంతికి** - కృథున్ = కృథున; కున్ = కు; కుంతి = కుంతి; కుంతి = కుంతి; కిన్ = కి; ధృష్టి = ధృష్టి; **ధృష్టికి** - ధృష్టి = ధృష్టి; కిన్ = కి; నిర్వృతి = నిర్వృతి; **నిర్వృతికి** - నిర్వృతి = నిర్వృతి; కిన్ = కి; దశార్హుండు = దశార్హుడు; **దశార్హునకు** - దశార్హున్ = దశార్హున; కున్ = కు; వ్యోముండు = వ్యోముడు; **వ్యోమునకు** - వ్యోమున్ = వ్యోమున; కున్ = కు; జీమూతుండు = జీమూతుడు; **జీమూతునకు** - జీమూతున్ = జీమూతున; కున్ = కు; వికృతి = వికృతి; **వికృతికి** - వికృతి = వికృతి; కిన్ = కి; భీమరథుండు = భీమరథుడు; **భీమరథునకు** - భీమరథున్ = భీమరథున; కున్ = కు; **నవరథుండు** - నవరథుండున్ = నవరథుడు; **నవరథునకు** - నవరథున్ = నవరథున; కున్ = కు; దశరథుండు = దశరథుడు; **దశరథునకు** - దశరథున్ = దశరథున; కున్ = కు; శకుని = శకుని; **శకునికిఁగుంతిగుంతికి** - శకుని = శకుని; కిన్ = కి; కుంతి = కుంతి; కుంతి = కుంతి; కిన్ = కి; దేవరాతుండు = దేవరాతుడు; **దేవరాతునకు** - దేవరాతున్ = దేవరాతున; కున్ = కు; **దేవక్షత్రుండు** - దేవక్షత్రుండున్ = దేవక్షత్రుడు; **దేవక్షత్రునకు** - దేవక్షత్రున్ = దేవక్షత్రున; కున్ = కు; మధువు = మధువు; **మధువునకుఁగురువశుండుకురువశునకునునువనువునకుఁబురుహోత్రుండతనికినంశువతనికి** - మధువున్ = మధువున; కున్ = కు; కురువశుండున్ = కురువశుడు; కురువశున్ = కురువశున; కున్ = కు; అనువున్ = అనువు;

అనువున్ = అనువున; కున్ = కు; పురుహోత్రుండు = పురుహోత్రుడు; అతని = అతని; కిన్ = కి; అంశువు = అంశువు; అతని = అతని; కిన్ = కి; సాత్వతుండు = సాత్వతుడు; **సాత్వతునకు** - సాత్వతున్ = సాత్వతున; కున్ = కు; **భజమానుండును** - భజమానుండునున్ = భజమానుడు; **భజియును** - భజియునున్ = భజి; **దివ్యుండును** - దివ్యుండునున్ = దివ్యుడు; **వృష్ణియు** - వృష్ణియున్ = వృష్ణి; **దేవాపృథుండును** - దేవాపృథుండునున్ = దేవాపృథుడు; **నందకుండును** - నందకుండునున్ = నందకుడు; **మహాభోజుండుననేడ్వురు** - మహాభోజుండునున్ = మహాభోజుడు; అనన్ = అనగా; ఏడ్వురుని = ఏడుగురు (7); **పుట్టిరందు** - పుట్టిరి = జన్మించిరి; అందున్ = వారిలో; **భజమానునకుఁబ్రథమభార్య** - భజమానున్ = భజమానున; కున్ = కు; ప్రథమ = మొదటి (1); భార్య = భార్య; **యందు** - అందున్ = తోటి; నిమ్రోచి = నిమ్రోచి; కంకణ = కంకణుడు; వృష్ణులు = వృష్ణుడులు; **ముువ్వురును** - ముువ్వురునున్ = ముగ్గురు (3); **రెండవభార్య** - రెండవ = రెండవ (2); భార్య = భార్య; **యందు** - అందున్ = తోటి; శతజిత్తు = శతజిత్తు; **సహస్రజిత్తునయుతజిత్తునన** - సహస్రజిత్తు = సహస్రజిత్తు; అయుతజిత్తు = అయుతజిత్తు; అనన్ = అనెడి; **ముువ్వురుబుట్టిరందు** - ముువ్వురున్ = ముగ్గురు (3); పుట్టిరి = జన్మించిరి; అందున్ = వారిలో; **దేవాపృథునికి** - దేవాపృథుని = దేవాపృథుని; కిన్ = కి; బభ్రువు = బభ్రువు; **పుట్టె** - పుట్టెన్ = జన్మించెను; **వీరలిరువుర** - వీరల = వీరు; ఇరువుర = ఇద్దరి (2); **ప్రభావంబులఁబెద్దలు** - ప్రభావంబులన్ = ప్రభావములను; **శ్లోకరూపంబునఁబఠియింతురట్టి** - శ్లోక = శ్లోకముల; రూపంబునన్ = రూపమునందు; పఠియింతురు = కీర్తించెదరు; అట్టి = అటువంటి; **శ్లోకార్థంబెట్టిదనిన** - శ్లోకా = శ్లోకములకు; అర్థంబు = అర్థము; ఎట్టిది = ఎలాంటిది; అనినన్ = అనినచో.

9-710-తే.| వినుము = వినుము; **దూరంబునందేమి** - దూరంబున = దూరము; అందున్ = నుండి; ఏమి = ఏదైతే; **వినుచునుందుమదియ** - వినుచున్ = వింటూ; ఉందుము = ఉంటామో; అదియ = అదే; చూతుము = చూసెదము; **డగ్గఱనరుగుదేర** - డగ్గఱన్ = దగ్గరకు; అరుగుదేరన్ = వచ్చినచో; **నరులలో** - నరుల్ = మానవుల; లోన్ = అందు; **బభ్రుకంటెనున్నతుఁడులేడు** - బభ్రు = బభ్రువు; కంటెన్ = కంటె; ఉన్నతుడు = గొప్పవాడు; లేడు = లేడు; **యోజ** - ఓజన్ = ఓజస్సునందు; **దేవాపృథునకెన** - దేవాపృథున్ = దేవాపృథున; కిన్ = కి; ఎన = సాటి; **యొరుఁడుగలఁడె** - ఒరుడు = మరింకొకడు; కలడె = ఉన్నాడా, లేడు.

9-711-క.| **పదునాలుగువేవురునఱువదియేవురు** - పదునాలుగువేవురు = పద్నాలుగువేల; అఱువదియేవురున్ = అరవైఐదుమంది; నరులు = మానవులు; **ముక్తి** - ముక్తిన్ = మోక్షమును; పడసిరి = పొందిరి; **బభ్రుండుదితుఁడు** - బభ్రుండు = బభ్రువు; ఉదితుడు = చెప్పబడినవాడు; **దేవాపృథుఁడునుబదపడి** - దేవాపృథుడున్ = దేవాపృథుడు; పదపడి = పూని; **యోగంబుఁదెలియఁబలికినకతనన్** - యోగంబున్ = యోగమును; తెలియపలికిన = ఉపదేశించిన; కతనన్ = కారణముచేత.

9-712-వ.| **మహాభోజుండతి** - మహాభోజుండు = మహాభోజుడు; అతి = గొప్పగ; ధార్మికుండు = ధర్మముతెలిసినవాడు; వాని = అతని; **వంశంబువారు** - వంశంబున్ = వంశమునకుచెందిన; వారు = వారు; **భోజులని** - భోజులు = భోజులు; అని =

అని; పలుకంబడిరి = పిలువుబడిరి; **వృష్టికి** - వృష్టి = వృష్టి; కిన్ = కి; **సుమిత్రుండు** - సుమిత్రుండున్ = సుమిత్రుడు; **యుధాజిత్తును** - యుధాజిత్తున్ = యుధాజిత్తు; **జన్మించిరందు** - జన్మించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; **యుధాజిత్తునకు** - యుధాజిత్తున్ = యుధాజిత్తున; కున్ = కు; **శినియుననమిత్రుండును** - శినియున్ = శిని; అనమిత్రుండునున్ = అనమిత్రుడు; జనించిరి = పుట్టిరి; **అనమిత్రునికి** - అనమిత్రుని = అనమిత్రుని; కిన్ = కి; నిమ్నుండు = నిమ్నుడు; **నిమ్నునికి** - నిమ్నుని = నిమ్నుని; కిన్ = కి; **సత్రాజితుండుప్రసేనుండుననునిరువురు** - సత్రాజితుండు = సత్రాజిత్తు; ప్రసేనుండున్ = ప్రసేనుడు; అనన్ = అనెడి; ఇరువురు = ఇద్దరు (2); పుట్టిరి = జన్మించిరి; **మఱియుననమిత్రునికి** - మఱియున్ = ఇంకను; అనమిత్రుని = అనమిత్రుని; కిన్ = కి; శిని = శిని; **యనువాఁడు** - అను = అనెడి; వాడు = వాడు; **వేఱొకండుగలండతనికి** - వేఱొకండున్ = ఇంకొకడు; కలండు = ఉన్నాడు; అతని = అతని; కిన్ = కి; పుత్రుండు = కొడుకు; **సత్యకుండునునతనికి** - సత్యకుండునున్ = సత్యకుడు; అతని = అతని; కిన్ = కి; **యుయుధానుండనంబరఁగిన** - యుయుధానుండు = యుయుధానుడు; అనన్ = అనగా; పరగిన = ప్రసిద్ధుడైన; **సాత్యకియునా** - సాత్యకియున్ = సాత్యకి; ఆ = ఆ; **సాత్యకికి** - సాత్యకి = సాత్యకి; కిన్ = కి; జయుండును = జయుడు; **జయునకుఁగుణియునా** - జయున్ = జయున; కుణియున్ = కుణి; ఆ = ఆ; **కుణికి** - కుణి = కుణి; కిన్ = కి; **యుగంధరుండునుంబుట్టరి** - యుగంధరుండునున్ = యుగంధరుడు; పుట్టిరి = జన్మించిరి; **మఱియుననమిత్రునకుఁబృశ్ని** - మఱియున్ = ఇంకను; అనమిత్రున్ = అనమిత్రున; కున్ = కు; పృశ్ని = పృశ్ని; **యను** - అను = అనెడి; వేఱొక = ఇంకొక; **కొడుకుగలఁడు** - కొడుకున్ = పుత్రుడు; కలడు = ఉన్నాడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; శ్వఫల్క = శ్వఫల్క; **చిత్రకులుగలిగిరందు** - చిత్రకులున్ = చిత్రకుడులు; కలిగిరి = పుట్టిరి; అందున్ = వారిలో; **శ్వఫల్కునకు** - శ్వఫల్కున్ = శ్వఫల్కున; కున్ = కు; గాందిని = గాందిని; **యందక్రూరుండుననసంగుండును** - అందున్ = అందు; అక్రూరుండున్ = అక్రూరుడు; అనసంగుండునున్ = అనసంగుడు; **సారమేయుండును** - సారమేయుండునున్ = సారమేయుడు; మృదుకుండును = మృదుకుడు; **మృదుపచ్చివుండును** - మృదుపచ్చివుడును = మృదుపచ్చివుడు; వర్మదృక్కును = వర్మదృక్కు; ధృష్టవర్ముండును = ధృష్టవర్ముడు; **క్షత్రోపేక్షుండుననరిమర్దనుండును** - క్షత్రోపేక్షుండును = క్షత్రోపేక్షుడు; అరిమర్దనుండును = అరిమర్దనుడు; శత్రుఘ్నుండును = శత్రుఘ్నుడు; **గంధమాదనుండునుబ్రతిబాహువునునను** - గంధమాదనుండును = గంధమాదనుడు; ప్రతిబాహువున్ = ప్రతిబాహువు; అను = అనెడి; వారు = వారు; **పన్నిద్దఱుగొడుకులును** - పన్నిద్దఱున్ = పన్నెండుమంది (12); కొడుకులునున్ = కొడుకులు; **సుచారువను** - సుచారువు = సుచారువు; అను = అనెడి; **కన్యకయు** - కన్యకయున్ = ఆడపిల్ల; జనించిరి = పుట్టిరి; వారి = వారి; **యందక్రూరునికి** - అందున్ = లో; అక్రూరున్ = అక్రూరుని; కిన్ = కి; **దేవలుండునునుపదేవుండునుంబుట్టరి** - దేవలుండునున్ = దేవలుడు; ఉపదేవుండునున్ = ఉపజేవుడు; పుట్టిరి = జన్మించిరి; **మఱియుఁజిత్రునకుఁబృథుండును** - మఱియున్ = ఇంకను; చిత్రున్ = చిత్రున; కున్ = కు; పృథుండును = పృథుడు; విడూరథుండును = విడూరథుడు; **మొదలుగాఁగలవారు** - మొదలుగాగల = మొదలైన; వారు = వారు; పెక్కండ్రు = అనేకమంది; **వృష్ణివంశజాతులైరి** - వృష్ణివంశ = వృష్ణివంశమున; జాతులు = పుట్టినవారు; ఐరి = అయినారు; **భజమానుండు** - భజమానుండున్ = భజమానుడు; **కుకురుఁడు** - కుకురుడు = కుకురుడు; శుచి = శుచి;

కంబళబర్హిషుండునన - కంబళబర్హిషుండును = కంబళబర్హిషుడు; అనన్ = అనెడి; నలువురంధకునకుఁబుట్టిరి - నలువురు = నలుగురు (4); అంధకున్ = అంధకున; కున్ = కు; పుట్టిరి = జన్మించిరి; కుకురునికి - కుకురుని = కకురుని; కిన్ = కి; వృష్ణి - వృష్ణి = వృష్ణి; వృష్ణికి - వృష్ణి = వృష్ణి; కిన్ = కి; విలోమతనయుండు = విలోమతనయుడు; విలోమతనయునకిఁగపోతరోముండుగపోతరోమునికిదుంబురు - విలోమతనయున్ = విలోమతనయున; కిన్ = కి; కపోతరోముండున్ = కపోతరోముడు; కపోతరోముని = కపోతరోముని; కిన్ = కి; తుంబురు = తుంబురుని యొక్క; సఖుండైన - సఖుండు = స్నేహితుడు; ఐన = అయిన; యనువుననువునకు - అనువునున్ = అనువు; అనువున్ = అనువున; కున్ = కు; దుందుభి - దుందుభు = దుందుభి; దుందుభికి - దుందుభి = దుందుభి; కిన్ = కి; దవిద్యోతుండు = దవిద్యోతుడు; దవిద్యోతునకుఁబునర్వసువునతనికినాహుకుండను - దవిద్యోతున్ = దవిద్యోతున; కున్ = కు; పునర్వసువున్ = పునర్వసువు; అతని = అతని; కిన్ = కి; ఆహుకుండు = ఆహుకుడు; అను = అనెడి; కుమారుండునాహుకి - కుమారుండున్ = పుత్రుడు; ఆహుకి = ఆహుకి; యనుకన్యయుంగలిగిరా - అను = అనెడి; కన్యయున్ = కుమార్తె; కలిగిరి = పుట్టిరి; ఆ = ఆ; యాహుకునికి - ఆహుకుని = ఆహుకుని; కిన్ = కి; దేవకుండుగ్రసేనుండుననిరువురు - దేవకుండు = దేవకుడు; ఉగ్రసేనుండున్ = ఉగ్రసేనుడు; అనన్ = అనెడి; ఇరువురు = ఇద్దరు (2); జనించిరందు - జనించిరి = పుట్టిరి; అందున్ = వారిలో; దేవకునికి - దేవకుని = దేవకుని; కిన్ = కి; దేవలుండునుపదేవుండును - దేవలుండునున్ = దేవలుడు; ఉపదేవుండునున్ = ఉపదేవుడు; సుదేవుండు = సుదేవుడు; దేవవర్ధనుండన - దేవవర్ధనుండు = దేవవర్ధనుడు; అనన్ = అనెడి; నలుగురుగలిగరి - నలుగురు = నలుగురు (4); కలిగిరి = పుట్టిరి; వారలకు - వారల = వారి; కున్ = కు; ధృతదేవయు - ధృతదేవయున్ = ధృతదేవయు; శాంతిదేవయునుపదేవయు - శాంతిదేవయునున్ = శాంతిదేవ; ఉపదేవయు = ఉపదేవ; శ్రీదేవయు - శ్రీదేవ = శ్రీదేవ; దేవరక్షితయు = దేవరక్షిత; సహదేవయు - సహదేవయున్ = సహదేవ; దేవకియుననఁదోబుట్టవులేడ్వురుగలిగిరి - దేవకియునున్ = దేవకి; అనన్ = అనెడి; తోబుట్టువులు = సోదరీమణులు; ఏడ్వురున్ = ఏడుగురు (7); కలిగిరి = పుట్టిరి; వినుము = వినుము.

9-713-క.| అసదృశలలితాకారలఁగిసలయకరతలల - అసదృశ = సాటిలేని; లలిత = అందమైన; ఆకారలన్ = రూపములుగలవారు; కిసలయ = చిగురాకులవంటి; కరతలలన్ = అరచేతులుకలవారిని; దేవకీముఖ్యలనా - దేవకీ = దేవకీ; ముఖ్యలన్ = మున్నగువారిని; ఆ = ఆ; బిసరుహనయనలనందఱ - బిసరుహ = తామరలవంటి; నయనలన్ = కళ్ళుకలవారిని; అందఱన్ = అందరిని; వసుదేవుఁడు - వసుదేవుడు = వసుదేవుడు; పెండ్లియాడె = వివాహముచేసుకొనెను; వసుధాధీశా = రాజా {వసుధాధీశుడు - వసుధ (భూమి)కి అధీశుడు, రాజు}.

9-714-వ.| ఉగ్రసేనునకుఁగంసుండును - ఉగ్రసేనున్ = ఉగ్రసేనున; కున్ = కు; కంసుండునున్ = కంసుడు; న్యగ్రోధుండును - న్యగ్రోధుండునున్ = న్యగ్రోధుడు; సునామకుండును - సునామకుండునున్ = సునామకుడు; కహ్వుండును - కహ్వుండునున్ = కహ్వుడు; శంకుండును - శంకుండునున్ = శంకుడు; సుభువును - సుభువునున్ = సుభువు; రాష్ట్రపాలుండును - రాష్ట్రపాలుండునున్ = రాష్ట్రపాలుడు;

**విస్పష్టుండునుదుష్టిమంతుండునుననువారుదొమ్మండ్రు** - విస్పష్టుండునున్ = విస్పష్టుడు; తుష్టిమంతుడునున్ = తుష్టిమంతుడు; అను = అనెడి; వారు = వారు; తొమ్మండ్రు = తొమ్మిదిమంది; **కొడుకులును** - కొడుకులునున్ = పుత్రులు; **కంసయుఁగంసవతియు** - కంసయున్ = కంస; కంసవతియున్ = కంసవతి; **సురాభువును** - సురాభువున్ = సురాభువు; **రాష్ట్రపాలికయునను** - రాష్ట్రపాలియున్ = రాష్ట్రపాలి; అను = అనెడి; **కూఁతులుంబుట్టరి** - కూతులున్ = కుమార్తెలు; పుట్టిరి = జన్మించిరి; వారు = వారు; **వసుదేవానుజభార్యలైరి** - వసుదేవా = వసుదేవుని; అనుజ = అన్న; భార్యలు = భార్యలు; ఐరి = అయ్యిరి; **భజమానునికి** - భజమానుని = భజమానుని; కిన్ = కి; విడూరథుండును = విడూరథుడు; **విడూరథునికి** - విడూరథుని = విడూరథుని; కిన్ = కి; **శినియునతనికి** - శినియున్ = శిని; అతని = అతని; కిన్ = కి; భోజుండు = భోజుడు; **భోజునికిహృదికుండునుగలిగిరందు** - భోజున్ = భోజుని; కిన్ = కి; హృదికుండును = హృదికుడు; కలిగిరి = పుట్టిరి; అందున్ = వారిలో; **హృదికునికి** - హృదికుని = హృదికుని; కిన్ = కి; దేవమీఢుండు = దేవమీఢుడు; శతధనువు = శతధనువు; **కృతవర్మయునను** - కృతవర్మయున్ = కృతవర్మ; అను = అనెడి; **కొడుకులుగలిగిరా** - కొడుకులు = పుత్రులు; కలిగిరి = పుట్టిరి; ఆ = ఆ; దేవమీఢుండు = దేవమీఢుడు; **శూరుండుననంబడు** - శూరుండు = శూరుడు; అనంబడు = అనబడెడి; **శూరునికి** - శూరుని = శూరుని; కిన్ = కి; మారిష = మారిష; **యను** - అను = అనెడి; భార్య = భార్యలు; **యందు** - అందున్ = అందు; వసుదేవుండును = వసుదేవుడును; దేవభాగుండును = దేవభాగుడు; దేవశ్రవుండును = దేవశ్రవుడు; **నానకుండును** - నానకుండునున్ = నానకుడు; సృంజయుండును = సృంజయుడు; **శ్యామకుండునుగంకుండుననీకుండును** - శ్యామకుండునున్ = శ్యామకుడు; కంకుండునున్ = కంకుడు; అనీకుండును = అనీకుడు; వత్సకుండును = వత్సకుడు; **వృకుండుననువారు** - వృకుండునున్ = వృకుడు; అను = అనెడి; వారు = వారు; **పదుగురుగొడుకులునుబృథయు** - పదుగురు = పదిమంది (10); కొడుకులునున్ = పుత్రులు; పృథయు = పృథ; **శ్రుతదేవయు** - శ్రుతదేవయున్ = శ్రుతదేవ; **శ్రుతకీర్తియు** - శ్రుతకీర్తియున్ = శ్రుతకీర్తి; **శ్రుతశ్రవసయు** - శ్రుతశ్రవసయున్ = శ్రుతశ్రవస; **రాజాధిదేవియునను** - రాజాధిదేవియున్ = రాజాధిదేవి; అను = అనెడి; **కూఁతులేవురునుబుట్టరి** - కూతులున్ = కుమార్తెలు; ఏవురున్ = ఐదుగురు; పుట్టిరి = జన్మించిరి; **అందు** - అందున్ = వారిలో.

9-715-ఉ.| ధీనయశాలి = గొప్పబుద్ధిమంతుండు; **యైన** - ఐన = అయిన; **వసుదేవుఁడు** - వసుదేవుడు = వసుదేవుడు; **పుట్టినవెంట** - పుట్టిన = జన్మించిన; వెంటన్ = వెంటనే; **మింటిపై** - మింటి = ఆకాశము; పై = మీద; **నానకదుందుభుల్** - నానకదుందుభులు = దేవదుందుభలు; **మొరసెనచ్యుతుఁడీతనికిందనూజుఁడై** - మొరసెన్ = మోగినవి; అచ్యుతుడు = విష్ణువు; ఈతని = ఇతని; కిన్ = కే; **మానుగఁబుట్టునంచు** - మానుగన్ = మనోజ్ఞముగా; పుట్టున్ = జన్మించును; అంచున్ = అనుచు; **గరిమంబున** - గరిమంబునన్ = ఉత్సాహముతో; **దేవతలుబ్బ** - దేవతలు = దేవతలు; ఉబ్బ = పొంగి; రాజపంచానన = రాజసింహుడ; **తన్నిమిత్తమున** - తత్ = ఆ; నిమిత్తంబునన్ = కారణముచేత; నానకదుందుభి = నానకదుందుభి; **యయ్యె** - అయ్యెన్ = అయ్యెను; **వాఁడిలన్** - వాడు = అతను; ఇలన్ = లోకమునందు.

9-716-క.| తన = తన; **చెలికాఁడగు** - చెలికాడు = స్నేహితుడు; అగు = ఐన; **కుంతికిఁదనయులు** - కుంతి = కుంతిభోజుని; కిన్ = కి; తనయులు = పిల్లలు; **లేకున్నఁజూచి** - లేకున్న = లేకపోవుట; చూచి = చూసి; **తనతనయఁబృథందనయఁగనిమ్మన** - తన = తన యొక్క; తనయన్ = పుత్రికను; పృధన్ = పృధను; తనయగన్ = కూతురుగాపెంచుకొన; ఇమ్ము = ఇమ్ము; అనన్ = అనగా; **శూఁరుడుదన** - శూరుడు = జ్ఞాని; తన = అతని; **యందలి** - అందలి = ఎడలి; **మైత్రినిచ్చె** - మైత్రిన్ = స్నేహముకొలది; ఇచ్చెన్ = ఇచ్చెను; **ధరణీనాథా** - ధరణీనాథ = రాజా {ధరణీనాథుడు - భూమికి భర్త రాజు}.

9-717-వ.| **అయ్యింతి** - ఆ = ఆ; ఇంతి = యువతి; **కుంతిభోజునింటంబెరుగుచుండనొకనాఁడు** - కుంతిభోజుని = కుంతిభోజుని; ఇంటన్ = ఇంటిలో; పెరుగుచుండన్ = పెరుగుతుండగా; ఒక = ఒకానొక; నాడు = దినమున; **దుర్వాసుండరుగుదెంచిననమ్మహాత్మునకుఁగొన్ని** - దుర్వాసుండు = దుర్వాసమహర్షి; అరుగుదెంచినన్ = రాగా; ఆ = ఆ; మహాత్మున్ = గొప్పవాని; కున్ = కి; కొన్ని = కొంత; దినంబులు = కాలము; **పరిచర్యలు** - పరిచర్యలున్ = సేవలు; చేసి = చేసి; **వేల్పులంజేరంజీరు** - వేల్పులన్ = దేవతలను; చేరన్ = కవయుటకు; చీరు = పిలిచెడి; **విద్యంబడసి** - విద్యన్ = విద్యను; పడసి = పొంది; **యా** - ఆ = ఆ; **విద్యలావెఱుంగనొక్కనాడేకాంతంబున** - విద్య = విద్య యొక్క; లావున్ = శక్తిని; ఎఱుంగన్ = తెలిసికొనుటకు; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; ఏకాంతమునన్ = ఒంటరిగ; **వెలుంగుఱేనినాకర్షించిననా** - వెలుంగుఱేని = సూర్యుని {వెలుంగుఱేడు - వెలుగులరాజు, సూర్యుడు}; ఆకర్షించినన్ = పిలువగా; ఆ = ఆ; దేవుండు = దేవుడు; **వచ్చినంజూచి** - వచ్చినన్ = రాగా; చూచి = కనుగొని; **వెఱఁగుపడి** - వెఱగుపడి = అబ్బురపడి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

9-718-క.| మంత్ర = మంత్రమును; **పరీక్షార్థంబభిమంత్రించితిఁగాని** - పరీక్షా = పరీక్షించుట; అర్థంబు = కోసముమాత్రమే; అభిమంత్రించితిన్ = పిలిచితిని; కాని = అంతేతప్ప; దేవ = భగవంతుడ; **మదనక్రీడాతంత్రంబుఁగోరి** - మదనక్రీడతంత్రంబు = రతిని; కోరి = కోరుకొని; చీరను = పిలువలేదు; మంత్రించిన = మంత్రముప్రయోగించిన; తప్పు = తప్పును; **సైఁచి** - సైచి = కాచి; మరలు = తిరిగివెళ్ళిపొమ్ము; దినేశా = సూర్యదేవ {దినేశుడు - పగటికి ప్రభువు, సూర్యుడు}.

9-719-వ.| **అనిననయ్యువిదకుఁబద్మినీవల్లభుండిట్లనియె** - అనినన్ = అనగా; ఆ = ఆ; ఉవిద = యువతి; కున్ = కు; పద్మినీవల్లభుండు = సూర్యభగవానుడు {పద్మినీవల్లభుడు - పద్మములకు ప్రియుడు, సూర్యుడు}.

9-720-మ.| తెఱవా = కాంతా; నీ = నీ యొక్క; **పలుకట్ల** - పలుకు = మాటలు; అట్ల = అలా; **యౌనసదులే** - ఔన్ = ఉండనిమ్ము; అసదులే = అల్పములా, కాదు; **దేవోత్తమాహ్వానముల్** - దేవతా = దేవతా; ఉత్తమ = శ్రేష్ఠులను; ఆహ్వానముల్ = ఆహ్వానించుట; **మొఱుఁగంబోలునె** - మొఱుగన్ = కాదనుట; పోలునె = సాధ్యమా, కాదు; **వేల్పులంబడయుటల్** - వేల్పులన్ = దేవతలను; పడయుటల్ = పొందుట; మోఘంబులే = వ్యర్థంబులా, కావు; **నీకునీ** - నీ = నీ; కున్ = కు; ఈ = ఈ; తఱి = సమయమున; **గర్భంబగుఁబుత్త్రుఁడుంగలుగు** - గర్భంబు = గర్భము; అగున్ = కలుగును; పుత్త్రుండున్ = కొడుకు; కలుగున్ = పుట్టును; **నీతారుణ్యముంబూజ్యమౌ** - నీ = నీ యొక్క; తారుణ్యమున్ =

కన్యత్వము; పూజ్యమౌ = దూషితముకాదు; వెఱవంగార్యములేదు - వెఱవన్ = బెదురుటకు; కార్యమున్ = పని; లేదు = లేదు; సిగ్గుదగునే - సిగ్గన్ = సిగ్గుపడుట; తగునే = తగునా, తగదు; వ్రీడావినమ్రాననా - వ్రీడా = సిగ్గుతో; వినమ్ర = వంచిన; అననా = ముఖీ.

9-721-చ.| అని = అని; తగనియ్యకొల్పి - తగన్ = చక్కగ; ఇయ్యకొల్పి = ఒప్పించి; లలితాంగికి - లలితాంగి = అబల; కిన్ = కి; గర్భము - గర్భమున్ = గర్భము; చేసి = చేసి; మింటికింజనియె - మింటికిన్ = ఆకాశమున; కిన్ = కి; చనియెన్ = వెళ్ళిపోయెను; దినేశ్వరుండపుడు - దినేశ్వరుండు = సూర్యభగవానుడు; అపుడున్ = అప్పుడు; చక్కని = అందమైన; రెండవసూర్యుడో - రెండవ = రెండవ; సూర్యుడో = సూర్యుడేమో; యనందనరెడు - అనన్ = అనట్లుగ; తనరెడు = అతిశయించెడి; పుత్రుఁగాంచి - పుత్రున్ = కుమారుని; కాంచి = కని; కృపదప్పి = దయమాలి; జగజ్జనవాదభీతయై - జగత్ = లోకములోని; జన = ప్రజల; వాద = నిందలకు; భీత = భయపడినది; ఐ = అయ్యి; తనయుని = పుత్రుని; నీటఁబోవిడిచి - నీటన్ = నీటిప్రవాహమునందు; పోవిడిచి = వదలి; తానరిగెంబృథదండ్రి - తాన్ = ఆమె; అరిగెన్ = వెళ్ళిపోయెను; పృథ = పృథ; తండ్రి = తండ్రి యొక్క; యింటికిన్ - ఇంటి = నివాసమున; కిన్ = కు.

9-722-వ.| అయ్యువిదను - ఆ = ఆ; ఉవిదనున్ = యువతిని; నీ = నీ యొక్క; ప్రపితామహుండైన - ప్రపితామహుండు = ముత్తాత; ఐన = అగు; పాండురాజు = పాండురాజు; వివాహంబయ్యెనయ్యంగనకుఁబాండురాజువలన - వివాహంబు = పెండ్లి; అయ్యెన్ = ఆడెను; ఆ = ఆ; అంగన = స్త్రీ; కున్ = కి; పాండురాజు = పాండురాజు; వలనన్ = వలన; ధర్మజభీమార్జునులు - ధర్మజ = ధర్మజుడు; భీమ = భీముడు; అర్జునులున్ = అర్జునుడు; పుట్టిరమ్మగువ - పుట్టిరి = జన్మించిరి; ఆ = ఆ; మగువ = స్త్రీ; చెల్లెలగు - చెల్లెలు = చిన్నసోదరి; అగు = ఐన; శ్రుతదేవయను - శ్రుతదేవ = శుతదేవ; అను = అనెడి; దానింగారూషకుండైన - దానిన్ = ఆమెను; కారూషకుండు = కారూశదేశపురాజు; ఐన = అయిన; వృద్ధశర్మ = వృద్ధశర్మ; పెండ్లియాడెనయ్యిద్దఱకు - పెండ్లియాడెన్ = వివాహముచేసుకొనెను; ఆ = ఆ; ఇద్దఱి = ఇద్దరు (2); కున్ = కు; మునిశాపంబున - ముని = ఋషి; శాపంబునన్ = శాపమువలన; దంతవక్త్రుండను - దంతవక్త్రుండు = దంతవక్త్రుడు; అను = అనెడి; దానవుండు = రాక్షసుడు; జన్మించె - జన్మించెన్ = పుట్టెను; దానితోడంబుట్టువగు - దాని = ఆమె యొక్క; తోబుట్టువు = సోదరి; అగు = ఐన; శ్రుతకీర్తినిగేకయరాజైన - శ్రుతకీర్తిని = శ్రుతకీర్తిని; కేకయ = కేకయ దేశమునకు; రాజు = రాజు; ఐన = అయిన; ధృష్టకేతుండు = ధృష్టకేతుడు; పెండ్లియాడెనా - పెండ్లి = వివాహము; ఆడెన్ = చేసికొనెను; ఆ = ఆ; దంపతులకుఁబ్రతర్దనాదులేవురు - దంపతుల్ = దంపతుల; కున్ = కు; ప్రతర్దన = ప్రతర్దనుడు; ఆదులు = మున్నగువారు; ఏవురున్ = ఐదుగురు; పుట్టరి - పుట్టిరి = జన్మించిరి; దాని = ఆమె యొక్క; భగిని = సోదరి; యైన - ఐన = అయినట్టి; రాజాధిదేవిని = రాజాధిదేవిని; జయత్సేనుండు = జయత్సేనుడు; పరిణయంబయ్యెనా - పరిణయంబున్ = పెండ్లి; అయ్యెన్ = ఆడెను; ఆ = ఆ; మిథునంబునకు - మిథునంబున్ = దంపతుల; కున్ = కు; విందానువిందులు - వింద = విందుడు; అనువిందులు = అనువిందుడు; సంభవించిరి = పుట్టిరి; చేదిదేశాధిపతి - చేది = చేది; దేశ = రాజ్యమునకు; అధిపతి = ప్రభువు; యైన - ఐన = అయిన; దమఘోషుండు = దమఘోషుడు; శ్రుతశ్రవసనుబరిగ్రహించె - శ్రుతశ్రవసనున్ = శ్రుతశ్రవసను; పరిగ్రహించెన్ = పెండ్లాడెను; వారలకు - వారల = వారి; కున్ = కి;

**శిశుపాలుండుదయించె** - శిశుపాలుండు = శిశుపాలుడు; ఉదయించెన్ = పుట్టెను; వసుదేవుని = వసుదేవుని; **తమ్ముఁడైన** - తమ్ముఁడు = తమ్ముడు; ఐన = అయిన; **దేవభాగునికిఁగంస** - దేవభాగుని = దేవభాగుని; కిన్ = కి; కంస = కంస; **యందుఁజిత్రకేతు** - అందున్ = తో; చిత్రకేతు = చిత్రకేతుడు; **బృహద్బలులిరువురు** - బృహద్బలులు = బృహద్బలుడు; ఇరువురు = ఇద్దరు (2); జనించిరి = పుట్టిరి; వాని = అతని; భ్రాత = సోదరుడు; **యగు** - అగు = ఐన; **దేవశ్రవుండనువానికిఁగంసవతి** - దేవశ్రవుండు = దేవశ్రవుడు; అను = అనెడి; వాని = అతని; కిన్ = కి; కంసవతి = కంసవతి; **యందు** - అందున్ = తో; వీరుండును = వీరుడును; **నిషుమంతుండునునుప్పతిల్లిరి** - నిషుమంతుండును = నిషుమంతుడు; ఉప్పతిల్లిరి = పుట్టిరి; వాని = అతని; **సోదరుండయిన** - సోదరుండు = సహోదరుడు; అయిన = ఐన; **కంకునికిఁగంక** - కంకుని = కంకుని; కిన్ = కి; కంక = కంక; **యనుదానికి** - అను = అనెడి; దాని = ఆమె; కిన్ = కి; **బకుండు** - బకుండున్ = బకుడు; సత్యజిత్తు = సత్యజిత్తు; **పురుజిత్తునను** - పురుజిత్తున్ = పురుజిత్తు; అను = అనెడి; **వారుద్భవిల్లిరి** - వారు = వారు; ఉద్భవిల్లిరి = పుట్టిరి; **వానిసహజుండయిన** - వాని = ఆతని; సహజుండు = సోదరుడు; అయిన = ఐన; **సృంజయునికి** - సృంజయుని = సృంజయుని; కిన్ = కి; రాష్ట్రపాలి = రాష్ట్రపాలి; **యందు** - అందున్ = తో; **వృషదుర్మర్షణాదులావిర్భవించిరి** - వృష = వృషుడు; దుర్మర్షణ = దుర్మర్షణుడు; ఆదులు = మున్నగువారు; ఆవిర్భవించిరి = పుట్టిరి; వాని = అతని; **యనుజాతుండయిన** - అనుజాతుండు = సోదరుడు; అయిన = ఐన; **శ్యామకునకు** - శ్యామకున్ = శ్యామకున; కున్ = కు; సురభూమి = సురభూమి; **యందు** - అందున్ = లో; హరికేశ = హరికేశుడు; హిరణ్యాక్షులు = హిరణ్యాక్షుడు; ప్రభవించిరి = పుట్టిరి; వాని = అతని; **తమ్ముండైన** - తమ్ముండు = తమ్ముడు; ఐన = అయిన; వత్సుండు = వత్సుడు; మిశ్రకేశి = మిశ్రకేశి; **యనునప్సరస** - అను = అనెడి; అప్సరస = అప్సరస; **యందు** - అందున్ = ఎడల; **వృకాది** - వృక = వృకుడు; ఆది = మున్నగు; **సుతులంగనియె** - సుతులన్ = పుత్రులను; కనియెన్ = పుట్టించెను; వాని = అతని; **యనుజుండైన** - అనుజుండు = సోదరుడు; ఐన = అయిన; వృకుండు = వృకుడు; దూర్వాక్షి = దూర్వాక్షి; **యందుఁ** - అందున్ = ఎడల; దక్ష = దక్షుడు; పుష్కర = పుష్కరుడు; **సాళ్వాదులనుత్పాదించె** - సాళ్వ = సాళ్వుడు; ఆదులన్ = మున్నగువారిని; ఉత్పాదించెన్ = పుట్టించెను; వాని = ఆతని; **జఘన్యజుండయిన** - జఘన్యజుండు = సోదరుడు; అయిన = ఐన; **యనీకుండు** - అనీకుండు = అనీకుడు; సుదామని = సుదామని; **యనుదాని** - అను = అనెడి; దాని = ఆమె; **యందు** - అందున్ = ఎడల; సుమిత్రానీక = సుమిత్రానీకుడు; **బాణాదులయినకొడుకులంబడసె** - బాణ = బాణుడు; ఆదులు = మున్నగువారు; అయిన = ఐన; కొడుకులన్ = పుత్రులను; పడసె = పొందెను; వాని = అతని; **యనుజుండైన** - అనుజుండు = అనుజుడు; ఐన = అయిన; **యానకుండుగర్ణిక** - ఆనకుండున్ = ఆనకుడు; కర్ణిక = కర్ణిక; **యందు** - అందున్ = తో; **ఋతుధామజయులంగాంచె** - ఋతుధామ = ఋతుధాముడు; జయులన్ = జయుడులను; కాంచె = పుట్టించెను; **వసుదేవునివలన** - వసుదేవుని = వసుదేవుని; వలనన్ = వలన; రోహిణి = రోహిణి; **యందు** - అందున్ = తో; **బలుండును** - బలుండునున్ = బలుడు; **గదుండును** - గదుండునున్ = గదుడు; **సారణుండును** - సారణుండునున్ = సారణుడు; దుర్మదుండును = దుర్మదుడు; **విపులుండును** - విపులుండునున్ = విపులుడు; **ధ్రువుండునుగృతాదులునుబౌరవి** - ధ్రువుండును = ధ్రువుడును; కృత = కృతుడు; ఆదులును = మున్నగువారు; పౌరవి = పౌరవి; **యందు** - అందున్ = తో; సుభద్రుండును = సుభద్రుడును;

భద్రబాహుండును = భద్రబాహుడు; **దుర్మదుండును** - దుర్మదుండునున్ = దుర్మదుడు; **భద్రుండును** - భద్రుండునున్ = భద్రుడు; **భూతాదులుంగూడఁబన్నిద్దఱును** - భూత = భూతుడు; ఆదులున్ = మున్నగువారు; కూడన్ = కలిసి; పన్నిద్దఱున్ = పన్నెండుమంది (12); మదిర = మదిర; **యందు** - అందున్ = తో; **నందోపనంద** - నంద = నందుడు; ఉపనంద = ఉపనందుడు; కృతక = కృతకుడు; శ్రుత = శ్రుతుడు; **శూరాదులునుగౌసల్య** - శూర = శూరుడు; ఆదులును = మున్నగువారు; కౌసల్య = కౌసల్య; **యందుఁగేశియు** - అందున్ = అందు; కేశియున్ = కేశి; రోచన = రోచన; **యందు** - అందున్ = తోటి; హస్త = హస్తుడు; **హేమాంగాదులునునిళ** - హేమాంగద = హేమాంగదుడు; ఆదులునున్ = మున్నగువారు; ఇళ = ఇళ; **యందు** - అందున్ = అందు; యదు = యదువంశపు; **ముఖ్యులయిన** - ముఖ్యులు = ముఖ్యమైనవారు; అయిన = ఐన; **యురువల్కాలాదులును** - ఉరువల్కల = ఉరువల్కలుడు; ఆదులునున్ = మున్నగువారు; ధృతదేవ = ధృతదేవ; **యందుఁద్రిపృష్ఠుండును** - అందున్ = అందు; త్రిపృష్ఠుండును = త్రిపృష్ఠుండును; శాంతిదేవ = శాంతిదేవ; **యందుఁబ్రశ్రమ** - అందున్ = అందు; ప్రశ్రమ = ప్రశ్రముడు; **ప్రశ్రితాదులునునుపదేవ** - ప్రశ్రిత = ప్రశ్రితుడు; ఆదులునున్ = మున్నగువారు; ఉపదేవ = ఉపదేవ; **యందుఁగల్పవృష్ట్యాదులు** - అందున్ = అందు; కల్ప = కల్పుడు; వృష్ట = వృష్టుడు; ఆదులున్ = మున్నగువారు; పదుండ్రును = పదిమంది (10); శ్రీదేవ = శ్రీదేవ; **యందు** - అందున్ = అందు; వసుహంస = వసుహంసుడు; **సుధన్వాదులార్గురును** - సుధన్వ = సుధన్వుడు; ఆదులు = ఆదులు; ఆర్గురును = ఆరుగుర (6); దేవరక్షిత = దేవరక్షిత; **యందు** - అందున్ = అందు; **గదాదులుదొమ్మండ్రును** - గద = గదుడు; ఆదులు = మున్నగువారు; తొమ్మండ్రును = తొమ్మిదిమంది; సహదేవ = సహదేవ; **యందుఁబురూఢ** - అందున్ = అందు; పురూఢ = పురూఢుడు; శ్రుత = శ్రుతుడు; **ముఖ్యులెనమండ్రును** - ముఖ్యులు = మున్నగువారు; ఎనమండ్రును = ఎనిమిదిమంది (8); దేవకి = దేవకి; **యందుఁగీర్తిమంతుండును** - అందున్ = తోటి; కీర్తిమంతుండును = కీర్తిమంతుడు; సుషేణుండును = సుషేణుడు; భద్రసేనుండును = భద్రసేనుడు; ఋజువును = ఋజువు; సమదనుండును = సమదనుడు; **భద్రుండును** - భద్రుండునున్ = భద్రుడు; **సంకర్షణుండునననువారేడ్వురునుబుట్టిరి** - సంకర్షణుండునున్ = సంకర్షణుడు; అను = అనెడి; వారు = వారు; ఏడ్వురును = ఏడుగురు; పుట్టిరి = జన్మించిరి; మఱియును = ఇంకను.

9-723-క.| **దుష్టజననిగ్రహంబును** - దుష్ట = పాపులైన; జన = వారిని; నిగ్రహంబునున్ = నిగ్రహించుట; **శిష్టజనానుగ్రహంబు** - శిష్ట = మంచి; జన = వారిని; అనుగ్రహంబున్ = అనుగ్రహించుట; **చేయుటకొఱకై** - చేయుట = చేయుట; కొఱకు = కోసము; ఐ = అయ్యి; **యష్టమగర్భమున** - అష్టమ = ఎనిమిదవ (8); గర్భమునన్ = గర్భమునందు; **గుణోత్కృష్టుఁడు** - గుణ = సుగుణములందు; ఉత్కృష్టుడు = శ్రేష్టమైనవాడు; **దేవకికి** - దేవకి = దేవకీదేవి; కిన్ = కి; **విష్ణుదేవుఁడు** - విష్ణుదేవుడు = శ్రీమహావిష్ణువు; పుట్టెన్ = జన్మించెను.

9-724-ఆ.| **విష్ణుఁడుదితుఁడైన** - విష్ణుడు = విష్ణుమూర్తి; ఉదితుడు = పుట్టినవాడు; ఐన = అయిన; **వెనుకనా** - వెనుకన్ = తరువాత; ఆ = ఆ; దేవకి = దేవకీదేవి; భద్రమూర్తి = శుభకరురాలు; **యగు** - అగ = అయిన; **సుభద్రఁగనియెనా** - సుభద్రన్ = సుభద్రను; కనియెన్ = కనెను; ఆ = ఆ; గుణాఢ్య = సుగుణవతి; **ముత్తవగు** - ముత్తవ = ముత్తవ్వ; అగున్ =

అగున్; నీకునర్జును - నీ = నీ; కున్ = కు; అర్జును = అర్జునుని; దయిత = భారయ; యగుటఁజేసి - అగుటన్ = అగుట; చేసి = వలన; ధరణీనాథ = రాజా {ధరణీనాథుడు - భూమికి భర్త, రాజు}.

9-725-క.| ఎప్పుడు = ఎప్పుడైతే; ధర్మక్షయమగునెప్పుడు - ధర్మ = ధర్మము; క్షయము = క్షీణించినది; అగున్ = అగునో; ఎప్పుడు = ఎప్పుడైతే; పాపంబు - పాపంబున్ = పాపములు; పొడమునీ - పొడమున్ = అతిశయించునో; ఈ = ఈ; లోకములోనప్పుడు - లోకము = లోకము; లోన్ = అందు; అప్పుడున్ = ఆ కాలమునందు; విశ్వేశుఁడు - విశ్వేశుడు = విష్ణుమూర్తి {విశ్వేశుడు - విశ్వమునకు ఈశుడ (ప్రభువు), హరి}; హరిదప్పక - హరి = విష్ణుమూర్తి; తప్పక = తప్పకుండగ; విభుఁడయ్యుఁదన్నుఁదా - విభుడు = భగవంతుడు; అయ్యున్ = అయినప్పటికిని; తన్ను = తనను; తాను = తనే; సృజియించున్ = సృష్టించును.

9-726-క.| తనమాయ - తన = తన యొక్క; మాయ = మాయ; లేక = కాకుండ; పరునకు - పరున్ = పరమాత్మ; కున్ = కి; ఘనునకుఁనీశ్వరునకాత్మకర్తకు - ఘనున్ = గొప్పవాని; కున్ = కి; ఈశ్వరున్ = భగవంతుని; కున్ = కి; ఆత్మకర్త = ఆత్మస్వరూపుని; కున్ = కి; హరికిన్ - హరి = విష్ణుని; కిన్ = కి; జననములకుఁగర్మములకును - జననముల్ = అవతరించుట; కున్ = కు; కర్మముల్ = కర్మల; కునున్ = కు; మనుజేశ్వర = రాజా; కారణంబు = కారణము; మఱియునుగలదే - మఱియునున్ = ఇంకాఏదైనా; కలదే = ఉండునా, ఉండదు.

9-727-క.| తలఁపఁగనెవ్వని - తలపగన్ = భావింపగ; ఎవ్వని = ఎవని యొక్క; మాయా = మాయ; విలసనములు = విలాసములు; జననవృద్ధి - జనన = సృష్టి; వృద్ధి = స్థితి; విలయంబులకుంగలిమికనుగ్రహమోక్షంబులకును - విలయంబుల్ = లయముల; కున్ = కు; కలిమి = సంపదల; కిన్ = కి; అనుగ్రహ = కటాక్ష; మోక్షంబుల్ = మోక్షముల; కునున్ = కు; జీవునికి - జీవుని = జీవుని; కిన్ = కి; మూలములునా - మూలములున్ = మూలాధారములు; నాన్ = వలె అయ్యి; నెగడున్ = అతిశయించును.

9-728-సీ.| అట్టి = అటువంటి; సర్వేశ్వునికరయంగ - సర్వేశ్వరుని = నారాయణుని {సర్వేశ్వరుడు - సమస్తమునకు ఈశ్వరుడు, విష్ణువు}; అరయంగ = తరచిచూసినచో; జన్మాది - జన్మ = పుట్టుక; ఆది = మున్నగువానికి; పరతంత్రభావమెప్పాటఁగలదు - పరతంత్ర = చిక్కుకొనెడి; భావము = స్వభావము; ఎప్పాటన్ = ఏవిధముగ; కలదు = ఉండును; రాజలాంఛనముల - రాజ = రాజరికపు; లాంఛనములన్ = హోదాలతో; రాక్షసవల్లభులక్షౌహిణీశులై - రాక్షస = దానవుల; వల్లభులు = రాజులు; అక్షౌహిణీ = అక్షౌహిణుల సైన్యములకు; ఈశులున్ = అధిపతులు; ఐ = అయ్యి; యవనిఁబుట్టి - అవనిన్ = భూమిపైన; పుట్టి = జన్మించి; జనులను = ప్రజలను; బాధింప - బాధింపన్ = బాధించుచుండగా; శాసించుకొఱకునై - శాసించు = శిక్షించుట; కొఱకున్ = కోసము; ఐ = అయ్యి; సంకర్షణునితోడ - సంకర్షణుని = బలరాముని; తోడన్ = తోపాటు; జననమంది - జననము = పుట్టుకను; అంది = స్వీకరించి; యమరుల - అమరుల = దేవతల; మనములకైన - మనముల = మనసుల; కైన = ఐనప్పటికి; లెక్కింపంగ - లెక్కింపంగన్ = గణింప; రాకుండునట్టి = శక్యముకాని; కర్మములఁజేసి - కర్మములన్ = గొప్పకార్యములను; చేసి = ఆచరించి.

9-728.1-తే.| కలియుగంబున - కలియుగంబునన్ = కలియుగమునందు; జన్మింపఁగలుగు - జన్మింపగలుగు = పుట్టబోవు; నరుల = మానవుల; దుఃఖజాలంబులన్నిటిఁదొలఁగనడచి - దుఃఖ = దుఃఖములు; జాలంబులు = సమూహములు; అన్నిటిన్ = సమస్తమును; తొలగనడచి = పోగొట్టి; నేలప్రేగెల్ల - నేలన్ = భూమిపైన; ప్రేగున్ = భారము; ఎల్లన్ = అంతటిని; వారించి = పోగొట్టి; నిఖిలదిశల - నిఖిల = అన్ని; దిశలన్ = దిక్కులందు; విమలకీర్తులు - విమల = స్వచ్ఛమైన; కీర్తులు = కీర్తులను; వెదచల్లి - వెదజల్లి = వ్యాపింపజేసి; వెలసె - వెలసెన్ = ప్రసిద్ధమయ్యెను; శౌరి = నారాయణుడు {శౌరి - శూరుని వంశమున పుట్టినవాడు, విష్ణువు}.

9-729-క.| మంగళహరికీర్తిమహా - మంగళ = శుభకరమైన; హరి = నారాయణుని; కీర్తి = కీర్తి; మహా = గొప్ప; గంగామృతమించుకైనఁగర్ణాంజలులన్ - గంగా = గంగా; అమృత = అమృతమయజలములు; ఇంచుక = కొంచము; ఐనన్ = అయినప్పటికి; కర్ణ = చెవులు అనెడి; అంజలులన్ = దోసిళ్లతో; సంగతముజేసిద్రావఁదొలంగునుగర్మంబులావిలంబగుచు - సంగతమున్ = చేదుకొనుట; చేసి = చేసికొని; త్రావన్ = తాగినచో; తొలంగును = తొలగిపోవును; కర్మంబులు = కర్మలు; ఆవిలంబులు = నశించినవి; అగుచున్ = అగుచు; నృపా = రాజా.

9-730-క.| వనజాక్షుని = నారాయణుని {వనజాక్షుడు - పద్మాక్షుడు, విష్ణువు}; మందస్మిత = చిరునవ్వుతో; ఘనకుండలదీప్తిగండకలితాననమున్ - ఘన = గొప్ప; కుండల = చెవికుండలముల; దీప్తి = ప్రకాశించెడి; గండ = చెక్కిళ్ళుతో; కలిత = కూడిన; ఆననమున్ = మోము; వనితలుఁబురుషులుఁజూచుచునిమిషభావంబు - వనితలున్ = స్త్రీలు; పురుషులున్ = పురుషులు; చూచుచున్ = దర్శించుకొనుచు; అనిమిష = రెప్పపాటులేకపోయెడి; భావంబున్ = స్వభావము; లేమికలయుదురధిపా - లేమిన్ = లేకపోవుట; కిన్ = కు; అలయుదురు = విచారించెదరు; అధిపా = రాజా.

9-731-సీ.| జనకుని = తండ్రి (వసుదేవుని); గృహమున - గృహమునన్ = ఇంటియందు; జన్మించి = పుట్టి; మందలోఁబెరిఁగి - మంద = వ్రేపల్లె; లోన్ = అందు; పెరిగి = పెరిగి; శత్రులనెల్లఁబీఁచమడఁచి - శత్రులన్ = శత్రువులను; ఎల్లన్ = అందరి; పీచము = గర్వము; అడచి = అణగగొట్టి; పెక్కండ్రు = అనేకమంది; భార్యలఁబెండ్లియై - భార్యలన్ = భార్యలను; పెండ్లి = వివాహము; ఐ = చేసికొని; సుతశతంబులఁగాంచి - సుత = పుత్రులను; శతంబులన్ = వందలమందిని; కాంచి = పుట్టించి; తనునాదిపురుషుఁగూర్చి - తనున్ = తనను; ఆదిపురుషున్ = హరిని; గూర్చి = గురించి; క్రతువులు = యాగములు; పెక్కులుగావించి - పెక్కులు = అనేకములు; కావించి = ఆచరించి; పాండవ = పాండవులు; కౌరవులకునంతఃగలహమయిననందఱ - కౌరవుల = కౌరవులు; కున్ = కు; అంతః = మధ్యన; కలహము = యుద్ధము; అయిన = జరుగగా; అందఱన్ = అందరిని; సమయించి = రూపుమాపి; యర్జును - అర్జునున్ = అర్జునుని; గెలిపించి = విజయముకూర్చి; యుద్ధవునకుఁదత్త్వమొప్పఁజెప్పి - యుద్ధవున్ = యుద్ధవున; కున్ = కు; తత్త్వము = తత్వమును; ఒప్పజెప్పి = తెలియజెప్పి.

9-731.1-ఆ.| మగధ = మాగధులు; పాండవ = పాండవులు; సృంజయ = సృంజయులు; మధు = మధువులు; దశార్హ = దశార్హులు; భోజ = భోజులు; వృష్ణ్యంధకాది - వృష్ణ = వృష్ణులు; అంధక = అంధకులు; ఆది = మున్నగువారిచే;

సంపూజ్యుఁడగుచునుర్విభరము - సంపూజ్యుడు = చక్కగాపూజింపబడువాడు; అగుచున్ = అగుచు; ఉర్వి = భూమి; భరమున్ = భారమును; నివారించి = తొలగించి; యుండనొల్లకా - ఉండన్ = ఇకపైన ఉండుటకు; ఒల్లకన్ = అంగీకరించక; ఆ = ఆ; మహామూర్తి - మహా = గొప్ప; మూర్తి = వ్యక్తి; నిజమూర్తి - నిజ = ఆత్మ; మూర్తిన్ = స్వరూపము; యందుఁబొందె - అందున్ = లో; పొందెన్ = కలిసిపోయెను.

9-732-చ.| నగుమొగమున్ = మగుమోము; సుమధ్యమును - సు = చక్కటి; మధ్యమును = నడుము; నల్లని = నల్లటి; దేహము = శరీరము; లచ్చికాటపట్టగునురమున్ - లచ్చి = లక్ష్మీదేవి; కిన్ = కి; ఆటపట్టు = నివాసము; అగు = ఐన; ఉరమున్ = వక్షస్థలము; మహాభుజములంచిత - మహా = గొప్ప; భుజముల్ = భుజములు; అంచిత = అలంకరింపబడిన; కుండల = చెవికుండలముల; కర్ణముల్ = చెవులు; మదేభగతియు - మత్ = మదించిన; ఇభ = ఏనుగువంటి; గతియున్ = నడకలు; నీలవేణియుఁగృపారసదృష్టియుఁగల్గు - నీల = నల్లని; వేణియున్ = శిరోజములు; కృపారస = దయారసము ఒలికెడి; దృష్టియున్ = చూపులు; కల్గు = ఉన్నట్టి; వెన్నుఁడిమ్ముగఁబొడసూపుఁగాతగను - వెన్నుడు = విష్ణువు; ఇమ్ముగన్ = కనులనిండుగా; పొడసూపుగాత = కనిపించిగాక; కను = కళ్ళు; మూసినయప్పుడువిచ్చునప్పుడున్ - మూసిన = మూసెడి; అప్పుడున్ = సమయమునందు; విచ్చున్ = తెరచు; అప్పుడున్ = సమయమునందు.

9-733-వ.| అనిచెప్పి - అని = అని; చెప్పి = చెప్పి.

9-734-క.| జనకసుతాహృచ్చోరా = శ్రీరామా {జనకసుతాహృచ్చోరుడు - జనకునిపుత్రిక సీత హృదయము దోచుకొన్నవాడు , రాముడు}; జనకవచోలబ్ధవిపినశైలవిహారా = శ్రీరామా {జనకవచోలబ్ధవిపినశైలవిహారుడు - తండ్రి మాట జవదాటక కొండకోనలలో తిరిగినవాడు, రాముడు}; జనకామితమందారా = శ్రీరామా {జనకామితమందారుడు - ప్రజల కోరికలు తీర్చుటలో కల్పవృక్షము వంటివాడు, రాముడు}; జనకాదిమహీశ్వరాతిశయసంచారా = శ్రీరామా {జనకాదిమహీశ్వరాతిశయసంచారుడు - జనకుడు మున్నగు రాజర్షులను మించిన ప్రవర్తన కలవాడు రాముడు}.

9-735-మా.| జగదవనవిహారీ = శ్రీరామా {జగదవనవిహారుడు - లోకముల రక్షణకై సంచరించెడివాడు. రాముడు }; శత్రులోకప్రహారీ = శ్రీరామా {శత్రులోకప్రహారుడు - శత్రువులందరిని దండించెడివాడు, రాముడు}; సుగుణవనవిహారీ = శ్రీరామా {సుగుణవనవిహారుడు - సుగుణములనెడి వనమునందు విహరించువాడు , రాముడు}; సుందరీమానహారీ = శ్రీరామా {సుందరీమానహారుడు - అందగత్తెల అభిమానమును అపహరించువాడు , రాముడు}; విగతకలుషపోషీ = శ్రీరామా {విగతకలుషపోషుడు - విగతకలుష (పుణ్యాత్ములను) పోషించువాడు , రాముడు}; వీరవిద్యాభిలాషీ = శ్రీరామా {వీరవిద్యాభిలాషుడు - వీరత్వము చూపుటందు ఆసక్తికలవాడు , రాముడు}; స్వగురుహృదయతోషీ = శ్రీరామా {స్వగురుహృదయతోషుడు - తన గురువుల మనసులను సంతోషపరచువాడు , రాముడు}; సర్వదాసత్యభాషీ = శ్రీరామా {సర్వదాసత్యభాషి - ఎల్లప్పుడు సత్యమునే పలుకువాడు, రాముడు}.

9-736-గ.| ఇది = ఇది; **శ్రీపరమేశ్వరకరుణాకలిత** - శ్రీ = శ్రీ; పరమేశ్వర = పరమేశ్వరుని యొక్క; కరుణా = కృపవలన; కలిత = లభించిన; **కవితావిచిత్ర** - కవితా = కవిత్వముచెప్పుటలో; విచిత్ర = విచిత్రము కలిగిన; **కేసనమంత్రిపుత్ర** - కేసనమంత్రి = కేసనమంతి యొక్క ; పుత్ర = కుమారుడు; **సహజపాండిత్య** - సహజ = సహజసిద్ధమైన; పాండిత్య = పాండిత్యముకలిగిన; **పోతనామాత్య** - పోతనా = పోతన అనెడి ; అమాత్య = శ్రేష్ఠునిచే; **ప్రణీతంబైన** - ప్రణీతంబున్ = చేయబడినట్టిది; ఐనన్ = అయినట్టి; **శ్రీమహాభాగవతంబను** - శ్రీ = శుభకరమైన; మహా = మహా; భాగవతంబున్ = భాగవతము; అను = అనెడి; **మహాపురాణంబునందు** - మహా = గొప్ప; పురాణంబున్ = పురాణము; అందున్ = లో; **సూర్యవంశారంభంబును** - సూర్యవంశ = సూర్యవంశము యొక్క; ఆరంభంబునున్ = ప్రారంభము; వైవస్వతమనువు = వైవస్వతమనువు; జన్మంబును = పుట్టుక; **హైమచంద్రకథనంబును** - హైమచంద్ర = హైమచంద్రుని; కథనంబునున్ = వృత్తాంతము; **సుద్యుమ్నాది** - సుద్యుమ్న = సుద్యుమ్నుడు; ఆది = మొదలగు; **మనుసూనుల** - మను = మనువు యొక్క; సూనుల = పుత్రుల; చరిత్రంబును = చరితములు; మరుత్త = మరుత్తుడు; తృణబిందు = తృణబిందు; శర్యాతి = శర్యాతి; కకుద్మి = కకుద్మి; సగర = సగరుడు; నాభాగ = నాభాగుడు; ప్రముఖుల = ముఖ్యుల; **చరిత్రంబులునునంబరీషుని** - చరిత్రంబులును = చరిత్రలు; అంబరీషుని = అంబరీషుని; **యందు(బ్రయోగింపబడిన** - అందున్ = ఎడల; ప్రయోగింపబడిన = ప్రయోగించిన; దుర్వాసుని = దుర్వాసుని; **కృత్యనిరర్థకయగుటయునిక్ష్వాకు** - కృత్య = కృత్య; నిరర్థకము = వ్యర్థము; అగుటయున్ = అగుట; ఇక్ష్వాకు = ఇక్ష్వాకుని; వికుక్షి = వికుక్షి; మాంధాతృ = మాంధాత యొక్క; పురుకుత్స = పురుకుత్సుని; హరిశ్చంద్ర = హరిశ్చంద్రుని; సగర = సగరుని; భగీరథ = భగీరథుని; **ప్రముఖుల** - ప్రముఖల = మున్నగు ముఖ్యుల; చరిత్రంబులును = చరిత్రలు; **భాగీరథీప్రవాహవర్ణనంబునుగల్మాషపాద** - భాగీరథీ = గంగా; ప్రవాహ = ప్రవాహము; వర్ణనంబున్ = వర్ణించుట; కల్మాషపాద = కల్మాషపాదుని; ఖట్వాంగ = ఖట్వాంగుని; ప్రముఖుల = మున్నగు ముఖ్యుల; వృత్తాంతంబును = వృత్తాంతములు; శ్రీరామచంద్ర = శ్రీరామచంద్రుని; **కథనంబునుదదీయ** - కథనంబునున్ = కథ; తదీయ = అతని; **వంశపరంపరాగణనంబును** - వంశ = వంశస్థుల; పరంపారా = పరంపర; ఆగణనంబును = ఎంచుట; **నిమికథయునుజంద్రవంశారంభంబును** - నిమి = నిమి యొక్క ; కథయునున్ = కథ; చంద్రవంశ = చంద్రవంశము; ఆరంభంబునున్ = ప్రారంభము; బుధ = బుధుడు; పురూరవుల = పురూరవుల; **కథయును** - కథయునున్ = కథ; జమదగ్ని = జమదగ్ని; పరశురాముల = పరశురాముడుల; వృత్తాంతంబును = వృత్తాంతములు; విశ్వామిత్ర = విశ్వామిత్రుడు; నహుష = నహుషుడు; యయాతి = యయాతి; పూరు = పూరువు; దుష్యంత = దుష్యంతుడు; భరత = భరతుడు; రంతిదేవ = రంతిదేవుడు; పాంచాల = పాంచాలుడు; బృహద్రథ = బృహద్రథుడు; శంతను = శంతనుడు; భీష్మ = భీష్ముడు; పాండవ = పాండవులు; కౌరవ = కౌరవుల; ప్రముఖుల = మున్నగు ముఖ్యుల; వృత్తాంతంబును = వృత్తాంతములు; ఋశ్యశృంగ = ఋశ్యశృంగుని; **వ్రతభంగంబును** - వ్రత = వ్రతము; భంగంబును = భిన్నమగుట; **ద్రుహ్యానుతుర్వసుల** - ద్రుహ్య = ద్రుహ్యుడు; అనుతుర్వసుల = అనుతుర్వసుల; వంశంబును = వంశములు; యదు = యదువు; కార్తవీర్య = కార్తవీర్యుడు; **శశిబిందు** - శశి = శశిబిందుడు; **జామదగ్న్యాదుల** - జామదగ్న = జామదగ్నుడు; ఆదుల = మున్నగు వారి; చరిత్రంబును = చరిత్రలు; **శ్రీకృష్ణావతారకథాసూచనంబునునను** -

శ్రీకృష్ణా = శ్రీకృష్ణుని; అవతార = అవతరించు; కథా = కథ; సూచనంబునున్ = సూచిచంచుట; అను = అనెడి; **కథలుగల** - కథలు = కథలు; కల = కలిగిన; నవమ = తొమ్మిదవ; **స్కంథము** - స్కంధము = స్కంధము; సంపూర్ణము = సంపూర్ణము.

# పోతన తెలుగు భాగవతము

# దశమ స్కంధము – పూర్వ భాగము

# టీక - టిప్పణులు

10.1-1-క.। శ్రీకంఠచాపఖండన = శ్రీరామ {శ్రీకంఠచాపఖండనుడు - శ్రీకంఠుని (కంఠము కంఠుడు యైన శివుని) చాప (విల్లును) ఖండనుడు (విరిచినవాడు) , రాముడు}; పాకారిప్రముఖవినుతభండన = శ్రీరామ {పాకారిప్రముఖవినుతభండనుడు - (పాకాసురుని శత్రువైన ఇంద్రుడు) మున్నగువారిచేత వినుత (పొగడబడిన) భండన (యుద్ధము కలవాడు), రాముడు}; విలసత్కాకుత్స్థవంశమండన = శ్రీరామ {విలసత్కాకుత్స్థవంశమండనుడు - విలసత్ (ప్రసిద్ధికెక్కిన) కాకుత్స్థవంశ (కకుత్స్థ మహారాజు వంశమునకు) మండనుడు (అలంకారమైనవాడు), రాముడు}; రాకేందుయశోవిశాల = శ్రీరామ {రాకేందుయశోవిశాలుడు - రాకేందు (నిండుపున్నమిచంద్రుని) వంటి యశః (కీర్తి) విశాలుడు (విరివిగా కలవాడు) , రాముడు}; **రామనృపాలా** - రామ = రాముడు అనెడి {నిండుపున్నమిచంద్రుని పదహారు కళలు - 1అమృత 2మానద 3పూష 4తుష్టి 5పుష్టి 6రతి 7ధృతి 8శశిని 9చంద్రిక 10కాంతి 11జ్యోత్స్న 12శ్రీ 13ప్రీతి 14అంగద 15పూర్ణ 16పూర్ణామృత}; నృపాల = రాజా.

10.1-2-వ.। **మహనీయగుణగరిష్ఠులగునమ్ముని** - మహనీయ = గొప్ప; గుణ = సుగుణములతో; గరిష్ఠులు = గొప్పవారు; అగు = ఐన; ఆ = ఆ; ముని = మునులలో; **శ్రేష్ఠులకు** - శ్రేష్ఠులు = ఉత్తములు; కున్ = కు; **నిఖిలపురాణ** - నిఖిల = సమస్తమైన అష్టాదశ {అష్టాదశపురాణములు - 1బ్రాహ్మము 2పాద్మము 3వైష్ణము 4శైవము 5భాగవతము 6నారదీయము 7మార్కండేయము 8ఆగ్నేయము 9భవిష్యత్తు 10బ్రహ్మకైవర్తము 11 లైంగము 12వారాహము 13స్కాందము 14వామనము 15కౌర్మము 16మాత్స్యము 17గారుడము 18బ్రహ్మాండము}; పురాణ = పురాణములను; **వ్యాఖ్యానవైఖరీసమేతుండయిన** - వ్యాఖ్యాన = వివరించిచెప్పెడి; వైఖరీ = రీతి; సమేతుండు = కలిగినవాడు; అయిన = ఐనట్టి; **సూతుండిట్లనియె** - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = చెప్పెను; అట్లు = ఆ విధముగ; **పరీక్షిన్నరేంద్రుండు** - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రుడు = మహారాజు; **శుకయోగీంద్రుం గనుంగొని** - శుక = శుకుడు అనెడి; యోగి = యోగులలో; ఇంద్రున్ = శ్రేష్ఠుని; కనుంగొని = ఉద్దేశించి.

10.1-3-క.। తెలిపితివి = వివరించితివి; **సోమసూర్యుల** - సోమ = చంద్ర; సూర్యుల = సూర్య; **కులవిస్తారంబు** - కుల = వంశముల; విస్తారంబున్ = అభివృద్ధిని; వారి = వారి; కులము = వంశపు; ధరిత్రీశుల = రాజుల {ధరిత్రీశుడు - భూమికి ప్రభువు, రాజు}; **నడవళ్ళును** - నడవళ్ళునున్ = చరితములు; వింటిమి = తెలుసుకొంటిమి; **కలరూపములెల్ల** -

కలరూపములు = వాస్తవార్థములు; ఎల్లన్ = సమస్తమును; మాకుఁగడు - మాకున్ = మాకు; కడు = మిక్కలి; వెఱఁగులుగన్ - వెఱగులు = అద్భుతములు; కన్ = అగునట్లు.

10.1-4-క.। శీలముగల - శీలము = మంచినడవడిక; కల = కలిగినట్టి; యదుకులముననేలా - యదు = యాదవ; కులమునన్ = వంశమునందు; ఏలా = ఎందుచేత; పుట్టెను = అవతరించెను; మహాత్ముఁడీశుఁడు - మహాత్ముడు = నారాయణుడు {మహాత్ముడు - ముల్లోకములు ఆత్ముడు (తానైనవాడు) విష్ణువు}; ఈశుడు = నారాయణుడు {ఈశుడు - సృష్టి స్థితి లయ తిరోధానానుగ్రహములు అనెడి పంచకృత్యములు చేయు ప్రభువు, విష్ణుడు}; విష్ణుండే - విష్ణుండు = నారాయణుడు {విష్ణుండు - సృష్టికి లోపల బయట నిండి (వ్యాపించి) ఉన్నవాడు , హరి}; ఏ = ఏ; లీల - లీలన్ = విధముగా; మెలఁగెనెయ్యే - మెలగెన్ = వర్తించెను; ఎయ్యే = ఏయే; వేళలనేమేమి - వేళలన్ = సమయములలో; ఏమేమి = ఏయే పనులు; చేసె - చేసెన్ = ఆచరించెను; వివరింపు = వివరముగ చెప్పు; తగన్ = చక్కగ.

10.1-5-క.| భవములకు = పునర్జన్మల(రోగమున)కు; మందు = ఔషధము; చిత్త = అంతఃకరణమునకు; శ్రవణానందము - శ్రవణ = చెవులకు; ఆనందము = ఆనందముకలిగించెడిది; ముముక్షుజనపదము - ముముక్ష = మోక్షమును అపేక్షించెడి; జన = వారికి; పదము = తగినస్థానము; హరి = విష్ణునియొక్క {హరి - భక్తుల పాపములు హరించు వాడు , విష్ణువు}; స్తవము = స్తోత్రము {స్తవము - సాకార నిరాకారముల మహిమలను తెలిపెడి స్తోత్రము }; పశుఘ్నుఁడుదక్కనుజెవులకుఁదనివయ్యెననెడి - పశుఘ్నుడు = పశుప్రాయుడు {పశుఘ్నుడు - పశువులను చంపి జీవించువాడు, కటికవాడు}; తక్కను = తప్పించి; చెవుల్ = చెవులు; కున్ = కు; తనవి = తృప్తి; అయ్యెన్ = అయినది; అనెడి = అనే; చెనఁటియుఁగలఁడే - చెనటియున్ = వ్యర్థుడుకూడ; కలడే = ఉన్నాడా, లేడు.

10.1-6-క.| మా = మా యొక్క ; పెద్దలు = పూర్వులు; మును = పూర్వము; వేల్పులునోపని - వేల్పులున్ = దేవతలుకూడ; ఓపని = దాటలేని, తట్టుకొనలేని; భీష్మాది - భీష్మ = భీష్ముడు; ఆది = మున్నగు; కురుకులోత్తమసేనాకూపారమునే - కురు = కౌరవ; కుల = వంశ; ఉత్తమ = శ్రేష్ఠులైనవారి; సేనా = సైన్యములు అనెడి; కూపారమున్ = సముద్రమును {కూపారము - దాటరానిది, కడలి}; ఏ = ఎట్టి; కోలము = తెప్ప అనెడి కృష్ణుని ; ప్రాపున - ప్రాపునన్ = ఆధారముతో; లంఘించిరొక్క - లంఘించిరి = దాటిరో; ఒక్క = ఒకేఒక; బాలపదముగాన్ - బాల = చిన్న; పదము = అడుగు వేయుట; కాన్ = అయినట్లు.

10.1-7-క.| మా = మా యొక్క; యమ్మకుక్షి - అమ్మ = తల్లి; కుక్షిన్ = కడుపునందు; గురుసుత = అశ్వత్థామ యొక్క {గురుసుత - గురువు (ద్రోణాచార్యుని), సుత (పుత్రుడు) , అశ్వత్థామ}; సాయకపీడితుఁడనైన - సాయక = బాణముచేత (బ్రహ్మశిరోనామకాస్త్రము); పీడితుడను = బాధింపబడెడివాడను; ఐన = అయినట్టి; జడునన్నుంగౌంతేయకురుకులము - జడున్ = మూఢుని; నన్నున్ = నన్ను; కౌంతేయ = కుంతీపుత్రులైన అర్జునాదుల; కురుకులమున్ = కౌరవవంశమును; నిలుపఁగనే - నిలుపగన్ = నిలబెట్టుటకు; ఏ = ఏ; యుత్తముఁడాత్తచక్రుఁడై - ఉత్తముడు = శ్రేష్ఠుడు; ఆత్తచక్రుడు =

శ్రీకృష్ణుడు {ఆత్తచక్రుడు - ఆత్త (పొందిన) చక్రుడు (చక్రము ఆయుధముగా కలవాడు) , శ్రీకృష్ణుడు}; ఐ = అయ్యి; రక్షించెన్ = కాపాడెనో.

10.1-8-ఆ.| కలసి = కూడియున్న; పురుషమూర్తి - పురుష = పురుష {పురుష - జీవసాక్షి యైన ప్రత్యగాత్మ}; మూర్తి = స్వరూపముచేతను; కాలరూపములను - కాల = కాలము యొక్క {కాలము - నిమేషము మొదలు ప్రళయము తుదిగాఁగల కాలము}; రూపములను = స్వరూపముచేతను; లోకజనుల - లోక = బహిర్దృష్టిగలవారల; జనుల = అంతర్దృష్టిగలవారల; వెలిని = శరీరములకు వెలుపల {వెలి - శరీరములకు వెలుపలది, బాహ్యసంసారము (ఆలుబిడ్డాలాది)}; లోననుండి - లోన = శరీరములకు లోపల {లోన - శరీరపలకు లోపలది, అంతర సంసారము (కామ క్రోధాది) }; ఉండి = నివసించి, తానైయుండి; జన్మమృత్యువులను - జన్మ = పుట్టుకలు, కలిగించుటలు; మృత్యువులను = చావులు, ఉపసంహరించుటలు; సంసారముక్తులనిచ్చునతని - సంసార = చావుపుట్టుకలనిండి; ముక్తులన్ = విముక్తులను, అతీతమైన స్థితులను ; ఇచ్చు = ఒసగునట్టి; అతని = అతని యొక్క {అతను - మాయచేత మానుషదేహము ధరించిన ఆ కృష్ణుడు }; చరితమెల్లఁజెపుమ - చరితము = చరిత్ర; ఎల్లన్ = అంతయు; చెపుమా = తెలుపుము.

10.1-9-సీ.| ఊహించి = యోచించి; రాముఁడు - రాముడు = బలరాముడు; రోహిణికొడుకంచునప్పుడు - రోహిణి = రోహిణీదేవి; కొడుకు = పుత్రుడు; అంచున్ = అనుచు; అప్పుడు = ఆ వేళనందు; యోగీంద్ర - యోగి = ఋషులలో; ఇంద్ర = ఉత్తముడ; చెప్పితీవు - చెప్పితి = చెప్పినావు; ఈవు = నీవు; దేవకికడుపుననే - దేవకి = దేవకీదేవి; కడుపునన్ = గర్భమునందు; ఏ = ఏ; వెరవుననాతఁడుండెను - వెరవునన్ = ఉపాయముచేత; ఆతడున్ = అతను; ఉండెను = ఉన్నాడు; దేహంబునొండు - దేహంబున్ = శరీరము, అవతారము; ఒండు = మరొకటి; లేక = లేకుండగ; తన = తన యొక్క; తండ్రి = కన్నతండ్రి; యిలు - ఇలు = నివాసమును; వాసి = వదలి; వనజాక్షుఁడేరీతి - వనజాక్షుడు = శ్రీకృష్ణుడు; ఏ = ఏ; రీతి = విధముగా; మందకుఁబోయెనే - మంద = వ్రేపల్లె; కున్ = కు; పోయెన్ = వెళ్ళెను; ఏ = ఎవరి; మందిరముననుండి - మందిరమునన్ = నివాసమున; ఉండి = వసించి; యెయ్యది - ఎయ్యది = ఏమి; చేయుచుండెనుదన - చేయుచుండెన్ = చేసెడివాడు; తన = తన యొక్క; మేనమామ = తల్లిసహోదరుని; కంసునినేల - కంసుని = కంసుని; ఏలన్ = ఎందులకు; నామమడఁచెనెన్ని - నామమడచెన్ = చంపెను; ఎన్ని = ఎన్ని.

10.1-9.1-ఆ.| యేండ్లు - ఏండ్లు = సంవత్సరములు; మనియెనిలమీఁద - మనియెన్ = జీవించెను; ఇల = భూమి; మీదన్ = పైన; మనుజుఁడై - మనుజుడు = మానవావతారుడు; ఐ = అవతరించి; యెందఱైరి - ఎందఱు = ఎంతమంది; ఐరి = కలరు; భార్యలెట్లు - భార్యలు = భార్యలు; ఎట్లు = ఏ విధముగ ; మెలఁగె - మెలగెన్ = వర్తించెను; మఱియునేమి - మఱియునున్ = ఇంకను; ఏమి = ఏమి (లీలలు) ; చేసె - చేసెన్ = ఆచరించెను; మాధవు - మాధవున్ = శ్రీకృష్ణుని; చారిత్రమెంతగలదు - చారిత్రము = నడవడిక; ఎంతగలదు = ఎంత ఉంటే అంత; నాకు - నా = నా (మోక్షేచ్ఛగల నా); కున్ = కు; నేర్పరింపు - నేర్పరింపుము = తెలుపుము.

10.1-10-వ.| అని = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.1-11-ఆ.| నీ = నీ యొక్క ; ముఖాంబుజాత - ముఖ = మోము అనెడి; అంబుజాత = పద్మమునుండి; నిర్ముక్తహరికథామృతముఁద్రావఁద్రావ - నిర్ముక్త = వెలువడిన; హరి = నారాయణుని {హరి - భక్తుల దుఃఖములను హరించువాడు, విష్ణువు}; కథ = చరిత్రము యనెడి ; అమృతమున్ = మకరందమును; త్రావద్రావన్ = తాగగా తాగగా ; మేనువొదలె - మేనున్ = దేహము {మేను - అన్నము వలన పుట్టి అన్నమువలననే వృద్ధి పొందునది, శరీరము}; పొదలెన్ = వర్థిల్లెను (అన్నము తిన్నట్లుగా); వంతమానె - వంత = మనోవ్యాకులము; మానెన్ = పోయినది; నీరుపట్టునాకలియును - నీరుపట్టున్ = దప్పిక, పిపాస; ఆకలియున్ = క్షుత్తు, ఆహారపైనాస; దూరమయ్యె - దూరము = తొలగిపోయినవి; అయ్యెన్ = అయినవి; మనము = మనస్సు; తొంగలించె = సంతోషించెను, నెమ్మదించెను.

10.1-12-వ.| అని = అని; పలుకుచున్న = చెప్పుచున్నటి; రాజుమాటలు - రాజు = రాజు యొక్క; మాటలు = పలుకులు; విని = ఆలకించి; వైయాసి = శుకుడు {వయ్యాసి - వ్యాసుని పుత్రుడు, శుకుడు}; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను.

10.1-13-క.| విష్ణుకథారతుఁడగు - విష్ణు = నారాయణుని; కథా = చరిత్రములను; రతుడు = వినుటందాసక్తికలవాడు; ఆగు = ఐన; నరు - నరున్ = మానవుని; విష్ణుకథల్ - విష్ణు = హరి యొక్క; కథల్ = వర్తనలను; చెప్పు = తెలియజెప్పెడి; నరుని = మానవుని; వినుచుండు = ఎప్పుడు వినెడి; నరున్ = మానవుని; విష్ణుకథాసంప్రశ్నము - విష్ణు = మాధముని; కథ = కథలను; సంప్రశ్నము = చెప్పుమని యడుగుట; విష్ణుపదీజలము - విష్ణుపదీ = గంగానదీ {విష్ణుపది - విష్ణుమూర్తి పాదములందు జనించినది , గంగ}; జలము = నీటి; భంగి - భంగిన్ = వలె; విమలులఁజేయున్ - విమలులన్ = నిర్మలులనుగా; చేయున్ = తయారుచేయును.

10.1-14-సీ.| రాజేంద్ర - రాజేంద్రా = మహారాజా; విను = వినుము; తొల్లి = పూర్వము; రాజలాంఛనముల - రాజ = రాజ్యాధికారపు; లాంఛనములన్ = చిహ్నములతో; వేలసంఖ్యల = వెలకొలది; దైత్యవిభులుదన్నునాక్రమించిన - దైత్య = రాక్షస; విభులు = రాజులు; తన్నున్ = తనను (భూమండలము) ; ఆక్రమించినన్ = రాజ్యాధికారముగ్రహించగా; భారమాఁగఁజాలక - భారమున్ = ఆ పాపపుబరువును; ఆగజాలకన్ = తట్టుకొనలేక; భూమి = భూదేవి; గోరూపయై - గో = ఆవు; రూప = స్వరూపముధరించినామె; ఐ = అయ్యి; బ్రహ్మఁజేరఁబోయి - బ్రహ్మన్ = బ్రహ్మదేవుని; చేరన్ = దగ్గరకు; పోయి = వెళ్ళి; కన్నీరుమున్నీరుగా = అధికముగా {కన్నీరుమున్నీరుగా - కన్నీరు (దుఃఖమువలన కలిగెడి కంటినీరు) మున్నీరు (సముద్రమువలె) కాన్ అగునట్లు , అత్యధికముగా కన్నీరుకార్చుచు }; రోదనము - రోదనమున్ = ఏడ్పుట; చేయఁగరుణతో - చేయగన్ = చేస్తుండగా; కరుణ = దయ; తోన్ = తో; భావించి = కనుగొని; కమలభవుఁడు - కమలభవుడు = బ్రహ్మదేవుడు {కమలభవుడు - కమలమున పుట్టినవాడు, బ్రహ్మ}; ధరణినూఱడఁబల్కి - ధరణిన్ = భూదేవిని; ఊఱడబల్కి = ఊరడించి; ధాత్రియు - ధాత్రియున్ = భూదేవి; వేల్పులుఁగదలిరా - వేల్పులున్ = దేవతలు; కదలి = బయలుదేరి; రాన్ =

వస్తుండగా; **విష్ణునిఁగాననేఁగి** - విష్ణునిన్ = నారాయణుని {విష్ణువు - సృష్టికి అంతరమున బాహ్యమున సర్వము వ్యాపించి యుండువాడు, హరి}; కానగన్ = దర్శించుటకు; ఏగి = వెళ్ళి.

10.1-14.1-తే.| **పురుషసూక్తంబుఁజదివి** - పురుషసూక్తంబున్ = పురుషసూక్తమంత్రములు {పురుషసూక్తము - పురుష (పురుషోత్తముని విరాడ్రూపము తెలిపెడి) సూక్తము (సు(మంచి) ఉక్తము (మాటలు) మంత్రములు), మరింకొకవిధముగ షోడశోపచార పూజావిధములలో ఒక విధానము , పంచసూక్తములలో మిగిలినవి 1నారాయణసూక్తము 2శ్రీసూక్తము 3భూసూక్యము 4నీలసూక్తము}; చదివి = పఠించి; **యద్భుతసమాధినుండి** - అద్భుత = అతిగొప్ప; సమాధిన్ = యోగధ్యానమునందు; ఉండిన్ = ఉండగా; **యొకమాట** - ఒక = ఒకానొక; మాట = వాక్యము; విని = విన్నవాడై; **వారిజోద్భవుండు** - వారిజోద్ధవుండు = బ్రహ్మదేవుడు {వారిజోద్భవుడు - వారిజము (పద్మము)న భవుడు (పుట్టినవాడు) , బ్రహ్మ}; **వినుఁడు** - వినుడు = వినండి; **వేల్పులు** - వేల్పులున్ = దేవతలు; **ధరయునే** - ధరయున్ = భూదేవి; నేన్ = నేను; **విన్నయట్టి** - విన్న = వినిన; అట్టి = అటువంటి; **పలుకు** - పలుకున్ = మాటలను; **వివరింతునని** - వివరింతున్ = చెప్పెదను; అని = అని; **ప్రీతిఁబలికెఁదెలియ** - ప్రీతిన్ = ఆపేక్షతో; పలికెన్ = చెప్పెను; తెలియ = అర్థమగునట్లు.

10.1-15-క.| **యాదవకులముననమరులు** - యాదవకులమునన్ = యాదవవంశమునందు; అమరులు = దేవతలు; **మేదినిపైఁబుట్టఁజనుడు** - మేదిని = నేలమీద; పుట్టన్ = జన్మించుటకు; చనుడు = వెళ్ళండి; మీ = మీ యొక్క ; **యంశములన్** - అంశములన్ = అంశలతో; **శ్రీదయితుఁడు** - శ్రీదయితుడు = లక్ష్మీపతి; **వసుదేవుననకాదరమునఁబుట్టి** - వసుదేవున్ = వసుదేవుని; కున్ = కు; ఆదరమున = ప్రీతిగా; పుట్టి = జనించి; **భారమంతయుఁబాపున్** - భారమున్ = ఈ బరువును; అంతయున్ = సమస్తమును; పాపున్ = తొలగించును.

10.1-16-క.| **హరిపూజార్థము** - హరి = నారాయణుని; పూజ = సేవించుట; అర్థము = కోసము; **పుట్టుఁడు** - పుట్టుడు = పుట్టండి; సురకన్యలు = దేవతా స్త్రీలు; **భూమియందు** - భూమి = భూలోకము; అందున్ = లో; **సుందరతనులై** - సుందర = అందమైన; తనులు = దేహములు కలవారలు ; ఐ = అయ్యి; **హరికగ్రజుఁడై** - హరి = నారాయణిని {హరి - జాగ్రత్ చైతన్యములకు ప్రత్యగాత్మ, విష్ణువు}; కిన్ = కి; అగ్రజుడు = అన్న; ఐ = అయ్యి; **శేషుఁడు** - శేషుడున్ = ఆదిశేషుడు {శేషుడు - ప్రకృప్రళయముల సమస్తము లయించిన వెనుక (మిగిలి)యుండెడి నిద్రితచైతన్యమైన పరబ్రహ్మము }; **హరికళతోఁబుట్టుదత్ప్రియారంభుండై** - హర = నారాయణుని; కళ = అంశభాగము; తోన్ = తోటి; పుట్టున్ = జన్మించును; తత్ = అతనికి; ప్రియ = ఇష్టమైనవి; ఆరంభకుడు = చేయువాడు; ఐ = అయ్యి.

10.1-17-ఆ.| ఈ = ఈ; **ప్రపంచమెల్లనే** - ప్రపంచము = లోకమునందలి ప్రజలు ; ఎల్లనున్ = అందరును; ఏ = ఏ విధమైనట్టి; **మాయచే** - మాయ = మాయ యొక్కప్రభావము; చేన్ = చేత; **మోహితాత్మయగుచునుండునట్టి** - మోహిత = మోహింపపడిన; ఆత్మ = మనసుకలవారు; అగుచుండున్ = ఐపోతూ ఉండునో; అట్టి = అటువంటి; **మాయ** - మాయన్ = మాయ; **కమలనాభునాజ్ఞఁగార్యార్థమై** - కమలనాభున్ = విష్ణునియొక్క {కమలనాభుడు - పద్మనాభుడు, విష్ణువు}; ఆజ్ఞన్ =

ఆజ్ఞప్రకారము; కార్యార్థము = ఒకపనికోసము; **నిజాంశంబుతోడఁబుట్టు** - నిజ = తన; అంశంబున్ = కళతో; పుట్టున్ = జన్మించును; **జగతి** - జగతిన్ = భూలోకము; **యందు** - అందున్ = లో.

10.1-18-వ.| అని = అని; ఇట్లు = ఈ విధముగ ; **వేల్పులనియ్యకొలిపి** - వేల్పులన్ = దేవతలను; ఇయ్యకొలిపి = అంగీకరింపజేసి; **పుడమిముద్దియనొడంబఱచి** - పుడమి = భూ; ముద్దియన్ = దేవిని; ఒడంబరచి = అంగీకరింపజేసి; **తమ్మిచూలిదన** - తమ్మిచూలి = బ్రహ్మదేవుడు; తన = తన యొక్క; **మొదలినెలవునకుంజనియెనంత** - మొదలినెలవున్ = స్వస్థానమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; అంతన్ = అంతట; **యదువిభుండయిన** - యదు = యదువంశపు; విభుండును = రాజు; అయిన = ఆనట్టి; **శూరసేనుండనువాఁడు** - శూరసేనుండు = శూరసేనుడు; అనువాడు = అనెడి వాడు; **మథురాపురంబు** - మథురా = మథుర యనెడి; పురంబున్ = పట్టణమును; **తనకు** - తన = తనరాజ్యమున; కున్ = కు; **రాజధానిగా** - రాజధాని = ముఖ్యపట్టణము; కాన్ = అగునట్లు; **మాథురంబులు** - మాథురంబులున్ = మాథురములు; **శూరసేనంబులనియెడు** - శూరసేనంబులున్ = శూరసేనములు; అనియెడి = అనెడి; **దేశంబులేలెంబూర్వకాలంబున** - దేశంబులున్ = రాజ్యములను; ఏలెన్ = పరిపాలించెను; పూర్వకాలంబునన్ = పాతకాలమునందు;

10.1-19-క.| **ఏమథురయందుఁ** - ఏ = ఏ; మథుర = మథురాపట్టణము; అందున్ = లో; **నిత్యము** - నిత్యమున్ = ఎల్లప్పుడు; శ్రీమన్నారాయణుండు = శ్రీకృష్ణుడు {శ్రీమన్నారాయణుడు - శ్రీమత్ (అణిమాది సంపదలతో కూడినవాడు)ఐన నారాయణుడు (విష్ణువు)}; **చెలగు** - చెలగున్ = చక్కనుండును; **బ్రియమ్ముమైనా** - బ్రియమ్మమై = ప్రీతికలిగి; ఆ = ఆ; మథుర = మథురాపట్టణము; సకల = సమస్తమైన; **యాదవభూమీశులకెల్ల** - యాదవ = యాదవవంశపు; భూమీశుల్ = రాజుల; కిన్ = కు; ఎల్లన్ = అందరకు; **మొదలిపురియయ్యె** - మొదలిపురి = ముఖ్యపట్నము; అయ్యె = అయినది; నృపా = రాజా.

10.1-20-సీ.| ఆ = ఆ; **శూరసేనునకాత్మజుండగు** - శూరసేనున్ = శూరసేనమహారాజు; కున్ = కు; ఆత్మజుండు = పుత్రుడు; అగు = ఐన; **వసుదేవుఁడా** - వసుదేవుడు = వసుదేవుడు; ఆ = ఆ; **పురినొక్క** - పురిన్ = నగరమునందు; ఒక్క = ఒకానొక; **దినమునందు** - దినమున్ = శుభదినము; అందున్ = నాడు; **దేవకిఁబెండ్లియై** - దేవకిన్ = దేవకీదేవిని; పెండ్లి = వివాహముచేసుకొన్నవాడు; ఐ = అయ్యి; **దేవకియునుదానుఁగడుపేడ్క** - దేవకియునున్ = దేవకీదేవి; తానున్ = అతను; కడు = మిక్కిలి; వేడ్కన్ = ఉల్లాసముతో; **రథమెక్కి** - రథము = రథమును; ఎక్కి = అధిరోహించి; **కదలువేళనుగ్రసేనుని** - కదలు = బయలుదేరెడి; వేళన్ = సమయమునందు; ఉగ్రసేనుని = ఉగ్రసేనమహారాజు యొక్క; **పుత్రుఁడుల్లాసి** - పుత్రుడు = కుమారుడు; ఉల్లాసి = ఉత్సాహముగలవాడు; కంసుండు = కంసుడు; చెల్లెలు = చెల్లెలు; **మఱఁదియునుల్లసిల్ల** - మఱదియునున్ = చెల్లెలు భర్త; ఉల్లసిల్లన్ = సంతోషించునట్లుగ; **హరుల** - హరులన్ = గుర్రముల; **పగ్గములఁజేనంది** - పగ్గములన్ = పగ్గములను {పగ్గములు - గుర్రముమున్నగువాని కళ్ళెమునకు తగిలించిన తోలుటకైన తాళ్ళు}; చేనంది = చేపట్టి; **రొప్పఁదొడంగె** - రొప్పదొడంగెన్ = తోలసాగెను; **ముందట** - ముందటన్ = ముందుభాగమునందు; **భేరులు** - భేరులున్ = పెద్దనగారాలు; మురజములును = మద్దెలలు.

10.1-20.1-ఆ.| శంఖ = శంఖములు; పటహములును = తప్పెటలు; జడిగొని = ఎడతెగకుండా; మ్రోయంగఁగూఁతుతోఁడి - మ్రోయంగన్ = మోగుచుండగా; కూతు = పుత్రిక; తోడి = ఎడలి; వేడ్క - వేడ్కన్ = వేడుకలు; కొనలుసాఁగ - కొనలుసాగన్ = చిగురించగా; దేవకుండు = దేవకుడు; సుతకు - సుత = పుత్రిక; కున్ = కు; దేవకీదేవికినరణమీఁదలంచి - దేవకీదేవి = దేవకీదేవి; కిన్ = కి; అరణమున్ = వివాహకాలమున ఇచ్చు కానుకలు; ఈన్ = ఇద్దామని; తలంచి = భావించి; యాదరించి - ఆదరించి = ఆదరముచేసి.

10.1-21-వ.| సార్థంబులయిన - సార్థంబులు = పరికరములుకలవి; అయిన = ఐనట్టి; రథంబుల - రథంబులన్ = రథములను; వేయునెనమన్నూటినిగనక - వేయునెనమన్నూటిని = పద్దెనిమిదివందల; కనక = బంగారపు; దామ = హారములుకలిగి; సముత్తంగంబులయిన - సమ = మిక్కలి; ఉత్తంగంబులు = ఎత్తైనవి; అయిన = ఐన; మాతంగంబుల - మాతంగంబులన్ = ఏనుగులను; నన్నూటినిబదివేల - నన్నూటిన్ = నాలుగువందలు; పదివేల = పదివేలు; తురంగంబులను - తురంగంబులును = గుర్రములు; విలాసవతులయిన - విలాసవతులు = ఒయ్యారముగలవారు; అయిన = ఐన; దాసీజనంబులనిన్నూటినినిచ్చి - దాసీ = సేవకురాళ్ళైన; జనంబులన్ = వారిని; ఇన్నూటిని = రెండువందలమందిని; ఇచ్చి = ఇచ్చి; యనిచినంగదలి - అనిచినన్ = పంపించగా; కదలి = బయలుదేరి; వరవధూయుగళంబు - వర = పెండ్లికొడుకు; వధూ = పెండ్లికూతురుల; యుగళంబున్ = జంట; తెరువునంజను - తెరువునన్ = దారివెంట; చను = పోవుచున్న; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-22-క.| పగ్గములు - పగ్గములున్ = పగ్గములను; వదలి = వేగముగాపోవుటకై వదలి; వేగిరమగ్గలముగ - వేగిరన్ = వడి; అగ్గలము = అధికము; కన్ = అగునట్లుగ; రథముఁగడపునా - రథమున్ = రథమును; గడపు = నడపెడి; ఆ = ఆ; కంసుడులో - కంసుడు = కంసుడు; లోన్ = మనసునందు; బెగ్గలి - బెగ్గలి = కలవరపడి; యెగ్గని - ఎగ్గు = కీడు; అని = అని; తలఁపగ - తలపగన్ = భావించుచుండగ; దిగ్గననశరీరవాణి - దిగ్గనన్ = తటాలున; అశరీరవాణి = ఆకాశవాణి; దివినిట్లనియెన్ - దివిన్ = ఆకాశమునుండి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.1-23-క.| తుష్ట = సంతోషించుచున్నయామె; యగు - అగు = అయిన; భగిని = తోడబుట్టినామె; మెచ్చఁగనిష్టుఁడవై - మెచ్చగన్ = బాగు బాగు అనుచుండగ ; ఇష్టుడవు = ప్రీతిగలవాడవు; ఐ = అయ్యి; రథము - రథమున్ = రథమును; గడపెదెఱుగవు - గడపెదు = నడుపుచున్నాడవు; ఎఱుగవు = తెలియనివాడవు; మీఁదన్ - మీదన్ = భవిష్యత్తులో; శిష్ట = యోగ్యురాలైనామె; యగునీతలోదరి - అగు = ఐన; ఈ = ఈ యొక్క; తలోదరి = వనిత {తలోదరి - తలమైన (పల్చని) ఉదరి (ఉదరముకలామె), సుందరి}; యష్టమ - అష్టమ = ఎనిమిదవ (8); గర్భంబు = చూలు, సంతానము; నిన్ను - నిన్నున్ = నిన్ను; హరియించుఁజుమీ - హరియించున్ = సంహరించును; చుమీ = సుమా.

10.1-24-వ.| అని = అని; యిట్లాకాశవాణి - ఇట్లు = ఈ విధముగ; ఆకాశవాణి = ఆకాశవాణి; పలికిననులికిపడి - పలికినన్ = పలుకుటతో; ఉలికిపడి = అదిరిపోయి; భోజకులపాంసనుండైన - భోజకుల = భోజనివంశమునకు;

పాంసనుండు = దూషకుడు, చెరచువాడు; ఐన = అయిన; కంసుండు = కంసుడు; **సంచలదంసుండై** - సంచలత్ = మిక్కలికదిలిపోయిన; అంసుండు = భుజములుకలవాడు; ఐ = అయ్యి; **యడిదంబు** - అడిదంబున్ = కత్తిని; **బెడిదంబుగాఁబెఱికి** - బెడిదంబుగాన్ = భయంకరముగా; పెఱికి = ఒరలోనుండి దూసి; **జళిపించిదెప్పరంబుగననుజ** - జళిపించి = ఆడించి; తెప్పరంబుగన్ = తొట్రుపాటుతో; అనుజన్ = తోబుట్టువును; **కొప్పుఁబట్టి** - కొప్పు = శిరోజములకొప్పును; పట్టి = పట్టికొని; **కప్పరపాటుననొప్పఱందిగిచి** - కప్పరపాటునన్ = తొట్రుపాటుతో; ఒప్పరన్ = నిర్లక్ష్యముగా; తిగిచి = కిందకులాగి; **యొడిసిపట్టి** - ఒడిసిపట్టి = ఒడిసిపట్టుకొని; **తోఁబుట్టువని** - తోబుట్టువు = ఇంటి ఆడబడుచు; అని = అని కూడ; తలంపక = చూడకుండ; **తెంపుఁజేసి** - తెంపుజేసి = తెగించి; **తెగవ్రేయ** - తెగవేయన్ = నరకివేయుటకు; గమకించు = యత్నముచేసెడి; **సమయంబున** - సమయంబునన్ = అప్పుడు; వసుదేవుండు = వసుదేవుడు; డగ్గఱి = దగ్గరకువచ్చి.

10.1-25-క.| ఆ = ఆ; **పాపచిత్తు** - పాప = పాపపు; చిత్తున్ = మనసుగలవానిని; **మత్తుంగోపాగ్ని** - మత్తున్ = మదముచేత ఒళ్లుతెలియని వానిని; కోప = కోపము అనెడి; అగ్ని = నిప్పుల; **శిఖానువృత్తుఁగొనకొని** - శిఖా = మంటల; అనువృత్తున్ = చుట్టముట్టబడినవానిని; కొనగొని = పూని; తన = తన యొక్క ; **సల్లాపామృతధారా** - సల్లాప = మంచిమాటలనెడి; అమృత = అమృతపు; ధారా = దారల; **విక్షేపణమునఁగొంత** - విక్షేపణమునన్ = ప్రయోగించుటద్వారా; కొంత = కొంతవరకు; **శాంతుఁజేయుచుఁబలికెన్** - శాంతున్ = చల్లబడినవానిగా; చేయుచున్ = చేస్తూ; పలికెన్ = మాట్లాడదొడగెను.

10.1-26-ఉ.| అన్నవు = జ్యేష్టభ్రాతవు; **నీవు** - నీవున్ = నీవు; **చెల్లెలికినక్కట** - చెల్లెలి = ఆడబొడుచున; కిన్ = కి; అక్కట = అయ్యో; మాడలు = బంగారు బిళ్ళలు; **చీరలిచ్చుటో** - చీరలు = కోకలు; ఇచ్చుటో = ఇవ్వడముకాని; మన్నన = గౌరవించుట; చేయుటో = చేయటముకాని; మధుర = తియ్యని; మంజుల = చక్కటి; **భాషలనాదరించుటో** - భాషలన్ = మాటలతో; ఆదరించుటో = ఆదరించుటకాని అంతేకాని; మిన్నుల = ఆకాశ; మ్రోతలే = పలుకులే; నిజము = సత్యములు; **మేలని** - మేలు = సరియైనవి; అని = అనుకొని; **చంపకుమన్న** - చంపకు = సంహరింపకము; అన్న = అయ్య; మాని = ప్రయత్నము విరమించి; **రావన్న** - రావు = వెనుకకురమేము; అన్న = అయ్య; **సహింపుమన్న** - సహింపుము = ఓర్పువహించుము; అన్న = తండ్రి; **తగదన్న** - తగదు = తగినపనికాదు; అన్న = నాయనా; **వధింపకుమన్న** - వధింపకుము = చంపకుము; అన్న = అయ్య; **వేడెదన్** - వేడెదన్ = ప్రార్థించుచుంటిని.

10.1-27-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

10.1-28-మ.| చెలియల్ = చెల్లెలు; కన్నియ = కన్య; **ముద్దరాలబల** - ముద్దరాలు = ముగ్ధయైనామె; నీ = నీ యొక్క; సేమంబె = క్షేమమును మాత్రమే; **చింతించు** - చింతించున్ = తలచును; నిర్మల = కపటములేనామె; దీనిన్ = ఈమెను; **బయలాడుమాటలకునై** - బయలాడు = ఆకాశవాణి; మాటల్ = పలుకల; కున్ = కోసము; ఐ = అయ్యి; **మర్యాదఁబోఁదట్టి** -

మర్యాదన్ = కట్టుబాటు; పోదట్టి = తప్పించి; **సత్కులజాతుండవు** - సత్ = మంచి; కుల = వంశమున; జాతుండవు = పుట్టినవాడవు; **పుణ్యమూర్తివకటా** - పుణ్యమూర్తివి = పుణ్యస్వరూపుడవు; అకట = అయ్యో; **కోపంబు** - కోపంబున్ = కోపము; పాపంబు = పాపమునకు; **నెచ్చెలినోహో** - నెచ్చెలి = మిత్రురాలు; ఓహో = ఔరా; **తెగఁబ్రేయఁబాడియగునే** - తెగఁబ్రేయన్ = నరకివేయుట; పాడి = తగినకార్యము; అగునే = ఔతుందా, కాదు; చింతింపు = ఆలోచించుము; భోజేశ్వరా = కంసమహారాజా {భోజేశ్వరుడు - భోజరాజు వంశము వారిలో శ్రేష్ఠుడు, కంసుడు}.

10.1-29-సీ.| **మేనితోడన** - మేనితోడన్ = పాంచభౌతికశరీరముతోటే; **పుట్టు** - పుట్టున్ = సిద్ధమగును; మృత్యువు = మరణము; **జనులకు** - జనుల్ = సకలప్రాణులు; కున్ = కు; **నెల్లి** - నెల్లిన్ = రేపైనా; **నేఁడైన** - నేడైనా = ఈరోజైనా; **నూఱేండ్లకైనఁదెల్లంబు** - నూఱేండ్లు = వందసంవత్సరములు; కున్ = కు; ఐనన్ = అయినను; తెల్లంబు = స్పష్టమైనది, తప్పనిది; మృత్యువు = మరణము; **దేహంబు** - దేహంబున్ = శరీరము; **పంచతనందగర్మానుగుఁడై** - పంచతన్ = పంచభూతాలలోకలయుట; అందన్ = పొందగానే; కర్మా = తనపుణ్యపాపములకు; అనుగుడు = అనుగుణంగ పొందినవాడు; ఐ = అయ్యి; శరీరి = శరీరములోనుండెజీవుడు; **మాఱుదేహముఁనూఁది** - మాఱు = వేరొక {మాఱుదేహము - భోగసాధనమైన దేవ నర పశు పక్షి మృగాది భౌతిక రూపము}; దేహమున్ = శరీరమును; ఊది = చేపట్టి; మఱి = మరి; తొంటి = మునుపటి; **దేహంబుఁబాయునుదన** - దేహంబున్ = శరీరమును; పాయునున్ = విడుచును; తన = తన యొక్క; **పూర్వభాగమెత్తి** - పూర్వ = ముందరి; భాగము = భాగమును; ఎత్తి = పైకెత్తి; **వేఱొంటిపైఁబెట్టి** - వేఱొంటి = ఇంకొకగడ్డిపోచ; పైన్ = మీద; పెట్టి = ఆన్చి; **వెనుకభాగంబెత్త** - వెనుక = వెనుకటి; భాగంబున్ = భాగమును; ఎత్తన్ = ఎత్తుటకు; **గమకించు** - గమకించున్ = యత్నించు; **తృణజలూకయునుబోలె** - తృణజలూకయును = గడ్డిజలగ; పోలన్ = వలెనే.

10.1-29.1-ఆ.| **వెంటవచ్చు** - వెంట = కూడాపడి; వచ్చున్ = వచ్చును; కర్మ = సంచితకర్మముల; విసరంబు = సమూహము; మును = ముందుగా; మేలుకన్న = మెళకువగానున్న; **వేళ** - వేళన్ = సమయమునందు; **నరుడుగన్న** - నరుడు = మానవుడు; కన్న = చూసినవి; విన్న = విన్నవి; **తలఁపఁబడిన** - తలపబడిన = అనుకొన్నవి (ఐన); **కార్యతంత్రంబు** - కార్య = పనులనడకలు; **కలలోనఁబాడి** - కల = స్వప్నము; లోనన్ = అందు; పాడిన్ = ఒకక్రమము; **తోడఁగానఁబడినయట్లు** - తోడన్ = తోటి; కనబడిన = కనబడ్డ; అట్ల = విధముగ.

10.1-30-క.| తన = తన యొక్క; తొంటి = పూర్వపు; **కర్మరాశికిననుచరమై** - కర్మ = పాపపుణ్యకర్మముల; రాశి = సమూహముల; కిన్ = కి; అనుచరము = ప్రకారముకలుగునది; ఐ = అయ్యి; **బహువికారమై** - బహు = అనేకమైన; వికారము = విషయచాంచల్యాలుకలది {వికారములు - శబ్దస్పర్శాది విషయచాంచల్యములు}; ఐ = అయ్యి; మనసు = అంతఃకరణము; **వడింజనునింద్రియముల** - వడిన్ = వేగముగా; చనున్ = పోవును; ఇంద్రియముల = జ్ఞాన కర్మ అంతరింద్రియముల; **తెరువులఁదనువులు** - తెరువులన్ = సరణులమ్మట; తనువులు = పుట్టుకలు; **పెక్కైనఁజెడవు** - పెక్కు = అనేకము; ఐనన్ = గడచిపోయినను; చెడవు = నశించవు; **తనకర్మంబుల్** - తన = తన యొక్క; కర్మంబుల్ = కర్మలవాసనలు.

10.1-31-ఆ.| **జలఘటాదులందుఁజంద్ర** - జలఘట = నీటికుండ; ఆదులు = మున్నగువాని; అందున్ = లో; చంద్ర = చంద్రుడు; **సూర్యాదులుగానబడుచు** - సూర్య = సూర్యుడు; ఆదులున్ = మున్నగునవి; కానబడుచున్ = కనబడుతూ; **గాలిఁగదలు** - గాలిన్ = గాలివలన; కదలు = చలించు; **భంగినాత్మ** - భంగిన్ = వలె; ఆత్మ = తన యొక్క ; **కర్మనిర్మితాంగంబులనుబ్రాణిగదలుచుండు** - కర్మ = కర్మములచేత; నిర్మిత = కలిగింపబడిన; అంగంబులను = అవయవములతో; ప్రాణి = జీవి; కదలుచుండున్ = మెలగుచుండును; **రాగకలితుఁడగుచు** - రాగ = హర్షశోకాదులతో {రాగద్వేషాదులు - రాగము ద్వేషము కామము క్రోధము లోభము మోహము మదము మాత్సర్యము ఈర్ష్య అసూయ దంభము దర్పము అహంకారము}; కలితుడు = కూడుకొన్నవాడు; అగుచున్ = ఔతూ.

10.1-32-క.| కర్మములు = చేసినకర్మములు; **మేలునిచ్చునుగర్మంబులుగీడునిచ్చుగర్తలుదనకుంగర్మములు** - మేలున్ = శుభములను; ఇచ్చును = కలిగించును; కర్మంబులున్ = చేసినకర్మములు; కీడున్ = అశుభములను; ఇచ్చున్ = కలిగించును; కర్తలు = కలిగించెడివి; తన = తన; కున్ = కు; కర్మములు = చేసుకొన్నకర్మములే; **బ్రహ్మకైననుగర్మగుఁడై** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కైననున్ = కైనప్పటికి; కర్మగుడు = కర్మలుచేసుకొన్నవాడు; ఐ = తానైఉండి; **పరులఁదడవఁగానేమిటికిన్** - పరులన్ = ఇతరులపై; తడవగాన్ = విచారించుట; ఏమిటికిన్ = ఎందులకు.

10.1-33-క.| **కావునఁబరులకు** - కావునన్ = అందుచేత; పరుల్ = ఇతరుల; కున్ = కు; **హింసలుగావింపఁగ** - హింసలు = బాధించుటలు; కావింపగన్ = చేయుట; వలదు = వద్దు; **తనకుఁగల్యాణముగా** - తన = తన; కున్ = కు; కల్యాణము = శుభములు; కాన్ = అగునని; భావించి = అనుకొని; **పరులనొంచినఁబోవునె** - పరులన్ = ఇతరులను; ఒంచినన్ = బాధించినచో; పోవునె = తప్పిపోవునా, పోవు; **తత్ఫలము** - తత్ = ఆ కర్మముల; ఫలము = ఫలితములు; **పిదపఁబొందక** - పిదపన్ = తరువాత; పొందకన్ = కలుగకుండా; **యున్నే** - ఉన్నే = ఉండునా, ఉండవు.

10.1-34-మత్త.| **వావిఁజెల్లెలుగాని** - వావిన్ = వరుసకు; చెల్లెలు = చెల్లెలు; కాని = కాని; **పుత్రికవంటిదుత్తమురాలు** - పుత్రిక = కూతురు; వంటిది = లాంటిది; ఉత్తమురాలు = మంచియామె; **సంభావనీయచరిత్ర** - సంభావనీయ = గౌరవింపదగిన; చరిత్ర = నడవడికగలామె; భీరువు = భయస్తురాలు; బాల = చిన్నపిల్ల; **నూత్నవివాహసుశ్రీవిలాసిని** - నూత్నవివాహ = కొత్తపెళ్ళికూతురుగా; సు = మేలైన; శ్రీ = కాంతి యొక్క ; విలాసిని = విలాసవతి; దీన = దీనురాలు; **కంపితచిత్త** - కంపిత = చలించిన; చిత్త = మనస్సుకలామె; **నీకిదె** - నీ = నీ; కున్ = కు; ఇదె = ఇదిగో; మ్రొక్కె దన్ = నమస్కరించెదను; కావవే = కాపాడుము; **కరుణామయాత్మక** - కరుణామయ = దయగల; ఆత్మక = మనసుకలవాడ; కంస = కంసుడా; మానవవల్లభా = రాజా.

10.1-35-వ.| అని = అని; **మఱియు** - మఱియున్ = ఇంకను; సామ = మంచిమాటల; **భేదంబులగు** - భేదంబులు = దిగులు పుట్టించునవి; అగు = ఐన; పలుకులు = మాటలు; పలికిన = చెప్పగా; వినియు = వినినప్పటికి; **వాఁడు** - వాడు = అతడు; **వేఁడిచూపుల** - వేడి = కోపమువలన వేడెక్కిన; చూపులన్ = చూపులందు; రాలు = పడుతున్న; నిప్పులు =

అగ్నికణములు; **కుప్పలుగొననునుకంపలేక** - కుప్పలు = రాసులుగా; కొనన్ = పడుతుండగా; అనుకంప = దయ; లేక = లేకుండగ; **తెంపుఁజేసి** - తెంపుజేసి = తెగించి; **చంపకగంధింజంపఁజూచుట** - చంపకగంధిన్ = సుందరిని; చంపన్ = సంహరించుటకు; చూచుట = యత్నించుట; **యెఱింగి** - ఎఱింగి = తెలిసి; మొఱంగెడి = వంచించెడి; తెఱంగు = విధానము; విచారించి = ఆలోచించుకొని; **తనలోనిట్లనియె** - తన = తన మనసు; లోన్ = అందు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-36-క.| **ఎందునుగాలము** - ఎందునున్ = ఎప్పటికిని; కాలము = మరణము; **నిజమని** - నిజము = తథ్యము; అని = అని; పందతనంబునను = పిరికితనముతో; **బుద్ధిఁబాయక** - బుద్ధిన్ = తెలివిన్; పాయక = కోల్పోకుండగ; **ఘనులై** - ఘనులు = గొప్పవారు; ఐ = అయ్యి; **యెందాఁక** - ఎందాక = ఎంతదూరము; **బుద్ధి** - బుద్ధిన్ = తానబుద్ధి; **నెగడెడినందాఁకఁజరింపవలయునాత్మబలమునన్** - నెగడెడిన్ = వ్యాపించునో; అందాక = అప్పటివరకు; చరింపవలయున్ = ప్రవర్తించుచుండవలెను; ఆత్మబలమునన్ = స్వశక్తిచేత;

10.1-37-వ.| అని = అని; నిశ్చయించి = నిర్ణయించుకొని.

10.1-38-సీ.| **ఆపన్నురాలైన** - ఆపన్నురాలు = ఆపదలోపడినామె; ఐన = అయినట్టి; **యంగన** - అంగన = స్త్రీని; **రక్షింప** - రక్షింపన్ = కాపాడుటకు; **సుతులనిచ్చెదనంట** - సుతులన్ = పుత్రులను; ఇచ్చెదను = చంపనిచ్చెదను; అంట = అనుట; శుభము = మేలు; నేడు = ఇవాళ; **మీదెవ్వడెఱుగును** - మీద = కాబోవునది; ఎవ్వడు = ఎవరిరమాత్రము; ఎఱుగును = తెలియగలడు; **మెలఁత** - మెలతన్ = ఇల్లాలును; **ప్రాణంబుతోడ** - ప్రాణంబు = ఊపిరులు; తోడన్ = తోటి; **నిలిచిన** - నిలిచినన్ = ఆగినచో; మఱునాడు = మరింకొకరోజు; **నేరరాదె** - నేర = సామర్థ్యము; రాదె = కలుగబోతుందా; సుతులు = పుత్రులు; **పుట్టిరయేని** - పుట్టిరి = జన్మించిరి; ఏని = అయినచో; **సుతులకు** - సుతుల్ = పుత్రుల; కున్ = కు; మృత్యువు = మరణము; **వాలాయమై** - వాలాయము = తప్పనిసరైనది; ఐ = అయ్యి; **వెంట** - వెంటన్ = కూడా; **వచ్చెనేని** - వచ్చెన్ = వచ్చినది; ఏని = ఐనను; **బ్రహ్మచేతను** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; చేతను = వలన; **వీఁడు** - వీడు = ఇతను; **పాటేమియును** - పాటు = అపాయము; ఏమియును = ఏమాత్రము; లేక = లేకుండగ; **యుండునే** - ఉండును = ఉండును; ఏ = ఎలాంటి; **సదుపాయమొకటి** - సదుపాయము = అవకాశములు; ఒకటి = ఒక్కటైనను; **లేదె** - లేదే = లేదా ఏమి, తప్పకుండును.

10.1-38.1-తే.| పొంత = దగ్గరగా ఉన్న; **మ్రాఁకులగాల్పక** - మ్రాకులన్ = చెట్లను; కాల్పకన్ = మండిచేయకుండగ; పోయి = వెళ్ళి; వహ్ని = అగ్ని మంటలు; **యెగసి** - ఎగసి = లేచి; **దవ్వుల** - దవ్వులన్ = దూరముగానున్న; **వాని** - వానిన్ = వాటిని; **దహించు** - దహించున్ = కాల్చివేసెడి; **భంగిగర్మవశమున** - భంగిన్ = వలె; కర్మ = చేసినకర్మముల; వశమునన్ = అనుసరించి. **భవమృతి** - భవ = పుట్టుక; మృతి = చావులకు; కారణంబు = హేతువులు; **దూరగతిఁబొందునిఁకనేల** - దూరగతిన్ = దూరపుమార్గమును; పొందును = చెందును; ఇక = ఇంకా; ఏల = ఎందుకు; **తొట్రుపడఁగ** - తొట్రుపడగ = తడబడుట.

10.1-39-క.| **కొడుకులనిచ్చెదనని** - కొడుకులన్ = పుట్టబోవుపుత్రులను; ఇచ్చెదను = ఇస్తాను; అని = అని; **సతి** - సతిన్ = భార్యను; విడిపించుట = కాపాడుట; నీతి = తగినది; **వీఁడు** - వీడు = ఇతడు; విడిచిన = వదలిపెట్టిన; **మీఁదన్** - మీదన్ = తరువాత; కొడుకులు = పుత్రులు; **పుట్టినఁగార్యము** - పుట్టినన్ = జన్మించినను; కార్యము = ఈ పని; **తడఁబడదే** - తడబడదే = తప్పిపోదా; **నాటికొక్క** - నాటి = ఆరోజు; కిన్ = కి; ఒక్క = ఎవరో ఒక; దైవము = దేవతానుగ్రము; లేదే = కలుగదా, కలుగును.

10.1-40-క.| ఎనిమిదవ = ఎనిమిదవ (8); చూలు = పురుటిబిడ్డ; **వీనిందునుమాడెడినంచు** - వానిన్ = ఇతనిని; తునుమాడును = సంహరించును; అంచున్ = అనుచు; **మింటఁదోరపుఁబలుకుల్** - మింటన్ = ఆకాశమున; తోరపు = గంభీరమైన; పలుకుల్ = మాటలు; **వినఁబడియెనేల** - వినబడియెన్ = వినిపించినవి; ఏలన్ = ఎందుకు; తప్పును = జరగకుండును; **వనితను** - వనితనున్ = ఇంతిని; **విడిపించుటొప్పు** - విడిపించుట = తప్పించుట; ఒప్పు = సరియైనపని; **వైళంబనుచున్** - వైళంబు = త్వరితముగా; అనుచున్ = అంటూ.

10.1-41-క.| తిన్నని = మెల్లమెల్లని; పలుకులు = మాటలు; **పలుకుచుఁగ్రన్నన** - పలుకుచు = మాట్లాడుతూ; క్రన్ననన్ = వేగముగ; **తగఁబూజ** - తగన్ = చక్కగా; పూజ = గౌరవించుట; చేసి = చేయుచు; **కంసు** - కంసున్ = కంసుని; నృశంసున్ = రాజుని; మన్నించి = గౌరవించి; **చిత్తమెరియఁబ్రసన్నాననుఁడగుచుఁబలికె** - చిత్తము = మనస్సు; ఎరియన్ = మండుచున్నను; ప్రసన్న = వికాసవంతమైన; ఆననుడు = ముఖము కలవాడు; అగుచున్ = ఔతూ; శౌరి = వసుదేవుడు {శౌరి - శూరుని వంశమువాడు, విజ్ఞానముగలవాడు, వసుదేవుడు}; నయమునన్ = మెత్తదనముతో.

10.1-42-క.| **లలనకుఁబుట్టెడి** - లలన = ఇంతి; కున్ = కి; పుట్టెడు = పుట్టబోయెడి; **కొమరునివలనందెగెదనుచు** - కొమరుని = పుత్రుని; వలనన్ = చేత; తెగెదు = మరణించెదెవు; అనుచున్ = అనుచు; గగనవాణి = ఆకాశవాణి; **పలికెనంచలిగెదవేని** - పలికెన్ = చెప్పెనది; అంచున్ = అనుచు; అలిగెదవు = కోపగించుచున్న; ఏని = పక్షమున; **మృగాక్షికిఁగల** - మృగాక్షి = సౌందర్యవతి {మృగాక్షి - లేడికన్నులామె , అందమైనస్త్రీ}; కిన్ = కి; కల = కలిగెడి; **కొడుకులఁజంపనిత్తుఁగ్రమమున** - కొడుకులన్ = పుత్రులను; చంపన్ = సంహరించుటకు; ఇత్తున్ = ఇచ్చెదను; క్రమముగన్ = వరుసగా; **నీకున్** - నీ = నీ; కున్ = కు.

10.1-43-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; పలికిన = చెప్పగా; విని = విన్నవాడై; కంసుడు = కంసుడు; **కంపితావతంసుండై** - కంపిత = ఉచిన; అవతంసుడు = తల కలవాడు ; ఐ = అయ్యి; సంతసించి = తృప్తిచెంది; **గుణగ్రాహిత్వంబుఁగైకొని** - గుణ = మంచిని; గ్రాహిత్వంబున్ = స్వీకరించుట; కైకొని = అంగీకరించి; **కొందలమందు** - కొందలము = దుఃఖము; అందు = చెందుతున్న; **చెలియలి** - చెలియలిన్ = చెల్లెలను; **మందల** - మందలన్ = ప్రేపల్లెయందు; విడిచి = వదలిపెట్టి; **చనియె** - చనియెన్ = వెళ్ళిపోయెను; వసుదేవుండును = వసుదేవుడు; **బ్రదుకుమందలఁగంటిననుచు** - బ్రతుకున్ = జీవితము; మందలన్ = దారిలోపడుటను; కంటిన్ = చూచితిని; అనుచున్ =

అనుచు; **సుందరియుందానును** - సుందరియున్ = భార్య; తానునున్ = అతను; **మందిరంబునకుంబోయి** - మందిరంబున్ = నివాసమున; కున్ = కు; పోయి = వెళ్ళి; **డెందంబుననానందంబునొందియుండెనంతఁగొంత** - డెందంబునన్ = మనసునందు; ఆనందంబున్ = సంతోషము; ఒంది = కలిగి; ఉండెన్ = ఉండెను; అంతన్ = అంతట; కొంత = కొన్ని; **కాలంబు** - కాలంబున్ = దినములు; చనిన = గడిచిన; **సమయంబున** - సమయంబునన్ = అప్పుడు.

10.1-44-క.| **విడువక** - విడువకన్ = వదలకుండ; కంసుని = కసుని యొక్క ; **యెగ్గులఁబడి** - ఎగ్గులన్ = పెట్టిన బాధలను; పడిన్ = అనుభవించితున్నను; దేవకి = దేవకీదేవి; నిఖిల = సమస్తమైన; **దేవభావము** - దేవ = దైవికమైన; భావమున్ = భావములు; **తనకేర్పడనేఁటనొకని** - తన = ఆమె; కిన్ = కి; ఏర్పడన్ = కలుగుతుండగా; ఏటన్ = ప్రతి సంవత్సరము; ఒకనిన్ = ఒకడు; **లెక్కనుగొడుకులనెనమండ్రనొక్క** - లెక్కను = చొప్పున; కొడుకులన్ = పుత్రులను; ఎనమండ్రన్ = ఎనిమిదిమందిని (8); ఒక్క = ఒక; **కూతుంగనియెన్** - కూతున్ = పుత్రికను; కనియెన్ = ప్రసవించెను.

10.1-45-వ.| **అందు** - అందున్ = వారిలో.

10.1-46-ఆ.| సుదతి = పడతి; **మున్నుగన్న** - మున్ను = మొదట; కన్న = ప్రసవించిన; **సుతుఁగీర్తిమంతుని** - సుతున్ = పుర్తుని; కీర్తిమంతునిన్ = కీర్తిమంతుడనెడివానిని; **పుట్టుఁదడవు** - పుట్టున్ = పపుట్టినదే; తడవు = ఆలస్యము; **కంసభూవరునకుఁదెచ్చి** - కంస = కంసుడు అనెడి; భూవరున్ = రాజున; కున్ = కు; తెచ్చి = తీసుకొచ్చి; **యిచ్చెఁజాల** - ఇచ్చెన్ = ఇచ్చెను; చాలన్ = మిక్కిలి; **ధృతిగల్గి** - ధృతి = ధైర్యము; కల్గి = కలిగి; **వసుదేవుఁడాసపడక** - వసుదేవుడు = వసుదేవుడు; ఆసపడకు = ఆశపడకుండగ; **సత్యమందు** - సత్యము = మాటమీదనిలబడుట; అందున్ = అందే; నిలిచి = స్థిరముగనుండి.

10.1-47-క.| **పలికిన** - పలకిన = ఆడిన; **పలుకులుదిరుగక** - పలుకుల = మాటను; తిరుగక = తప్పకుండ; **నొలయక** - నొలయకన్ = వెనుదీయకుండ; వంచనము = మోసగించుట; లేక = లేకుండ; **సుతుల** - సుతులన్ = కొడుకులను; **రిపునకున్** - రిపున్ = శత్రువున; కున్ = కు; **కలఁగక** - కలగకన్ = మనసునకలతచెందక; **యిచ్చిన** - ఇచ్చిన = ఇచ్చినట్టి; **ధీరుండిల** - ధీరుండు = ధైర్యశాలి; **వసుదేవుండుదక్కనితరుఁడు** - వసుదేవుండు = వసుదేవుడు; తక్క = తప్పించి; ఇతరుడు = మరియొకడు; కలడే = ఉన్నాడా, ఉండడు.

10.1-48-ఆ.| మానవేంద్ర = రాజా {మానవేంద్రుడు - మానవులకు ప్రభువు, రాజు}; **సత్యమతికి** - సత్యమతి = సత్యవంతుని; కిన్ = కి; **దుష్కరమెయ్యదెఱుఁకగలుగు** - దుష్కరము = చేయలేనిది; ఎయ్యది = ఏముంది; ఎఱుక = తెలివిడి; కలుగు = కలిగిన; **వానికిష్టమెయ్యదీశభక్తిరతునికీరానిదెయ్యది** - వాని = మనిషికి; కిన్ = కి; ఇష్టము = ప్రీయమైనది; ఎయ్యది = ఏముంది; ఈశభక్తి = విష్ణుభక్తియెడల; రతున్ = ఆసక్తి కలవాని; కిన్ = కి; ఈరానిది = ఇవ్వలేనిది; ఎయ్యది = ఏముంది; **యెఱుక** - ఎఱుక = జ్ఞానము; **లేనివానికేది** - లేనివాని = హీనున; కిన్ = కి; ఏది = అంతకంటె ఏది; కీడు = హాని.

10.1-49-వ.| ఇట్లు = ఈ విధముగ ; **సత్యంబుదప్పక** - సత్యంబున్ = ఆడినమాటను; తప్పక = తప్పకుండగ; **కొడుకునొప్పించిన** - కొడుకున్ = పుత్రుని; ఒప్పించిన = ఒప్పజెప్పిన; వసుదేవుని = వసుదేవుని; పలుకులు = మాటలు; విని = విన్నవాడై; **నిలుకడకు** - నిలుకడ = ధృతి; కున్ = కి; **మెచ్చి** - మెచ్చి = మెచ్చుకొని; **కంసుండిట్లనియె** - కంసుండు = కంసుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.1-50-ఆ.| **కొడుకు** - కొడుకున్ = పుత్రుని; **నీవు** - నీవున్ = నీవు; **మరలఁగొనిపొమ్ము** - మరలన్ = వెనుకకు; కొనిపొమ్ము = తీసుకువెళ్ళిపో; వసుదేవ = వసుదేవుడా; వెఱపు = భయము; లేదు = లేదు; **నాకు** - నా = నా; కున్ = కు; **వీనివలననల్గ** - వీని = ఇతని; వలనన్ = మూలమున; అల్గన్ = కోపించను; **వీనికి** - వీని = ఇతని; కిన్ = ఎడల; **భవదష్టమ** - భవత్ = నీ యొక్క; అష్టమ = ఎనిమిదవ (8); పుత్రుండు = కుమారుడు; **మృత్యువఁట** - మృత్యువు = చంపువాడు; అటన్ = అట; **వధింతు** - వధింతున్ = సంహరించెదను; **మీఁదనతని** - మీదన్ = తరువాత; అతని = అతనిని.

10.1-51-వ.| **అనినానకదుందుభి** - అనినన్ = అనగా; ఆనకదుందుభి = వసుదేవుడు {ఆనకదుందుభి - పుట్టినప్పుడు దుందుభులు మ్రోగినవాడు , వసుదేవుడు}; **నందనుంగొని** - నందనునన్ = పుత్రుని; కొని = తీసుకొని; **చనియునానందంబునొందక** - చనియున్ = వెళ్ళిపోయినను; ఆనందంబున్ = సంతోషమును; ఒందక = పొందకుండగ; **దుష్టస్వభావుండగు** - దుష్ట = చెడ్డ; స్వభావుండు = స్వభావముగలవాడు; అగు = ఐన; **బావపలుకులు** - బావ = భార్య యొక్క అన్న ; పలుకులున్ = మాటలు; **వినియునులుకుచుండె** - వినియున్ = విన్నప్పటికిని; ఉలుకుచున్ = కంగారుపడుచు; ఉండె = ఉండెను; అంత = ఆ తరువాత.

10.1-52-సీ.| ఒక = ఒకానొక; **నాఁడు** - నాడు = దినమున; **నారదుండొయ్యన** - నారదుండు = నారదుడు; ఒయ్యన = చటుక్కున; కంసుని = కంసుని; **యింటికిఁజనుదెంచి** - ఇంటి = నివాసమున; కిన్ = కు; చనుదెంచి = వచ్చి; **యేకతమున** - ఏకతమునన్ = ఏకాంతముగ; **మందలోపలనున్న** - మంద = వ్రేపల్లె; లోపలన్ = అందు; ఉన్న = నివసించుచున్న; **నందాదులును** - నంద = నందుడు; ఆదులును = మున్నగువారు; వారి = వారి యొక్క; **భార్యలుఁబుత్రులు** - భార్యలున్ = పెండ్లాములు; పుత్రులున్ = పిల్లలు; **బాంధవులును** - బాంధవులునున్ = చుట్టాలు; దేవకి = దేవకీదేవి; మొదలగు = మున్నగు; తెఱవలు = పడతులు; **వసుదేవుఁడాదిగాఁగల** - వసుదేవుడు = వసుదేవుడు; ఆదిగాన్ = మొదలుగా; కల = ఉన్నట్టి; సర్వ = అందరు; **యాదవులును** - యాదవులునున్ = యదువంశస్థులు; **సురలుగాని** - సురులు = దేవతలు; కాని = తప్పించి; **నిజంబు** - నిజంబున్ = నిజానికి; **నరులుగారని** - నరులు = మానవులు; కారు = కారు; అని = అని; చెప్పి = తెలియజెప్పి; కంసుండ = కంసుడా; **నీవు** - నీవున్ = నీవు; **రక్కసుడవనియు** - రక్కసుడవు = రాక్షసుడవు; అనియున్ = అని.

10.1-52.1-ఆ.| దేవమయుడు = హరి {దేవమయుడు - సమస్తదేవతలు తానైనవాడు, విష్ణువు}; చక్రి = హరి {చక్రి - చక్రాయుధముకలవాడు, విష్ణువు}; **దేవకీదేవికిఁబుత్రుడై** - దేవకీ = దేవకి అనెడి; దేవి = ఉత్తమురాలి; కిన్ = కి; పుత్రుడు =

కుమారుడు; ఐ = అయ్యి; జనించి = పుట్టి; **భూతలంబు** - భూతలంబున్ = భూమండలమును; **చెఱుపఁబుట్టినట్టి** - చెఱుపన్ = పాడుచేయుటకు; పుట్టిన = జన్మించిన; అట్టి = అటువంటి; **చెనఁటి** - చెనటి = తులువలైన; **దైత్యులనెల్లఁజంపుననుచుఁజెప్పి** - దైత్యులన్ = రాక్షసులను {దైత్యులు - దితి యొక్క సంతానము , రాక్షసులు}; ఎల్లన్ = అందరను; చంపును = సంహరించును; అనుచున్ = అనుచు; చెప్పి = చెప్పి; **చనియె** - చనియెన్ = వెళ్ళిపోయెను; **దివికి** - దివి = స్వర్గలోకమున; కిన్ = కు.

10.1-53-క.| **నారదుమాటలు** - నారదున్ = నారదుని యొక్క; మాటలు = పలుకులు; విని = విని; **పెల్లారాటముఁబొంది** - పెల్లు = అధికమైన; ఆరాటమున = పరితాపమును; పొంది = చెంది; **యదువులనిమిషులనియున్** - యదువులు = యాదవులు; అనిమిషులు = దేవతలు {అనిమిషులు - నిమిషము (కనురెప్పపాటు)లు లేనివారు , దేవతలు}; అనియున్ = అని; **నారాయణకరఖడ్గవిదారితుఁడగు** - నారాయణుని = విష్ణుని {నారాయణుడు - నారములు (నీటి) యందు ఉండువాడు , విష్ణువు}; కర = చేతియందలి; ఖడ్గ = కత్తి (నందకము) చేత ; విదారితుడు = నరకబడినవాడు; అగు = ఐన; **కాలనేమిదాననియు** - కాలనేమి = కాలనేమి అనెడివాడు; తాను = తనే; అనియున్ = అని; మదిన్ = మనసునందు.

10.1-54-మ.| **కలఁగంబాఱి** - కలగన్ = కలత; పాఱి = పడి; **మఱందిఁజెల్లెలినుదగ్రక్రోధుడై** - మఱందిన్ = చెల్లెలు భర్తను; చెల్లెలిన్ = చెల్లెలిన్; ఉదగ్ర = రెచ్చిపోయిన; క్రోధుడు = కోపము కలవాడు; ఐ = అయ్యి; పట్టి = పట్టుకొని; **బద్ధులఁగావించి** - బద్ధులన్ = బంధింపబడినవారినిగా; కావించి = చేసి; **హరిందలంచి** - హరిన్ = నారాయణుని {హరి - భక్తుల దుఃఖములు హరించువాడు, విష్ణువు}; తలంచి = తలచుకొని; **వెస** - వెసన్ = త్వరగా; **తోడ్తో** - తోడ్తోన్ = వెంటనే; **వారుగన్నట్టి** - వారు = వాళ్ళు; కన్న = జన్మనిచ్చిన; అట్టి = అటువంటి; **పుత్రులజంపెన్** - పుత్రులన్ = కుమారులను; చంపెన్ = వధించెను; **గురునుగ్రసేను** - గురున్ = తండ్రిని; ఉగ్రసేనున్ = ఉగ్రసేనుని; **యదుఁదద్భోజాంధకాధీశు** - యదున్ = యదువంశవానిని; తత్ = ఆ; భోజ = భోజదేశము; అంధక = అంధకదేసములకు; అధీశున్ = ప్రభువును, రాజును; **నిర్మలుబట్టెంగడు** - నిర్మలున్ = పరిశుద్ధమైనవానిని; పట్టెన్ = బంధించెను; కడు = మిక్కిలి; వాలి = మించి, అతిశయించి; **యేలెఁజలమారన్** - ఏలెన్ = పరిపాలించెను; చలము = పట్టుదల; ఆరన్ = అతిశయించగా; శూరసేనంబులన్ = శూరసేనదేశములను.

10.1-55-ఆ.| **తల్లిఁదండ్రినైనఁదమ్ములనన్నల** - తల్లిదండ్రిన్ = తల్లిదండ్రులను; ఐనన్ = అయినను; తమ్ములన్ = చిన్నవారైనసోదరులను; అన్నలన్ = పెద్దవారైనసోదరులను; **సఖులనైన** - సఖులన్ = స్నేహితులను; ఐనన్ = అయినను; **బంధుజనులనైన** - బంధుజనులన్ = చుట్టములను; ఐనన్ = అయినను; **రాజ్యకాంక్షఁజేసి** - రాజ్య = రాజ్యాధికారముపైని; కాంక్షన్ = గాఢమైన ఆశ; చేసి = వలన; రాజులు = రాజులు; **చంపుదురవనిఁదఱచు** - చంపుదురు = వధించెదరు; అవనిన్ = భూమండలముపై; తఱచున్ = మాటిమాటికి; **జీవితార్థులగుచు** - జీవిత = జీవితమును; అర్థులు = కోరువారు; అగుచున్ = ఔతూ.

10.1-56-వ.| మఱియును = ఇంకను; బాణ = బాణుడు; భౌమ = భౌముడు; మాగధ = మాగధుడు; మహాశన = మహాశనుడు; కేశి = కేశి; ధేనుక = ధేనుకుడు; బక = బకుడు; ప్రలంబ = ప్రలంబుడు; తృణావర్త = తృణావర్తుడు; చాణూర = చాణూరుడు; **ముష్టికారిష్ట** - ముష్టిక = ముష్టికుడు; అరిష్ట = అరిష్టుడు; ద్వివిధ = ద్వివిధుడు; **పూతనాది** - పూతన = పూతన; ఆది = మున్నగువారి; సహాయ = సహాయములు; **సమేతుండై** - సమేతుండు = కలిగినవాడు; ఐ = అయ్యి; కంసుండు = కంసుడు; **కదనంబున** - కదనంబునన్ = యుద్ధములలో; **మదంబులడంచిన** - మదంబులడంచినన్ = ఓడించగా; వదనంబులు = మోములు; వంచికొని = వంచుకొని; సదనంబులు = నివాసములు; విడిచి = వదలి; **యదవలై** - అదవలు = వలసపోవువారు; ఐ = అయ్యి; యదువులు = యాదవులు; పదవులు = అధికారములను; వదలి = వదలిపెట్టి; నిషధ = నిషధ; కురు = కురు; కోసల = కోసల; విదేహ = విదేహ; విదర్భ = విదర్భ; కేకయ = కేకయ; పాంచాల = పాంచాల; సాల్వ = సాల్వ; **దేశంబులుఁజొచ్చిరి** - దేశంబులున్ = రాజ్యమలను; చొచ్చిరి = చేరిరి; మచ్చరంబులు = పగలు; విడిచి = మాని; కొందరు = కొంతమంది; **కంసునింగొలిచి** - కంసునిన్ = కంసుని; కొలిచి = సేవించుచు; **నిలిచిరంత** - నిలిచిరి = ఆగిపోయిరి; అంత = అప్పుడు.

10.1-57-క.| **తొడితొడిఁగంసుడు** - తొడితొడిన్ = వెంటవెంటనే; కంసుడు = కంసుడు; దేవకి = దేవకీదేవి యొక్క ; **కొడుకులనార్వుర** - కొడుకులన్ = పుత్రులను; ఆర్వురన్ = ఆరుగురిని ( 6); **వధింప** - వధింపన్ = చంపగా; **గురుశేషాఖ్యంబొడవగు** - గురు = గొప్ప; శేష = శేషుడు అనెడి; ఆఖ్యన్ = పెరుతో; పొడవు = ఉన్నతమైనవాడు; అగు = ఐన; **హరిరుచి** - హరి = విష్ణుని; రుచిన్ = కళ; **యా** - ఆ = ఆ; సతి = ఇల్లాలు; **కడుపుననేడవది** - కడుపునన్ = గర్భమున; ఏడవది = ఏడవది (7); **యైన** - ఐనన్ = అయినట్టి; **గర్భంబయ్యెన్** - గర్భంబున్ = గర్భస్థపిండముగ; అయ్యెన్ = అయ్యెను.

10.1-58-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; **విశ్వరూపుండగు** - విశ్వరూపుండు = విశ్వమేతానైనవాడు; అగు = ఐన; **హరిదన్ను** - హరి = విష్ణుమూర్తి; తన్నున్ = అతనిని; నమ్మిన = విశ్వసించిన; **యదువులకుఁగంసునివలన** - యదువుల్ = యాదవుల; కున్ = కు; కంసుని = కంసుని; వలనన్ = చేత; **భయంబుగలుగునని** - భయంబున్ = అపాయములు; కలుగును = సంభవించును; అని = అని; **యెఱింగి** - ఎఱింగి = తెలిసి; **యోగమాయాదేవికిట్లనియె** - యోగమాయ = యోగమాయ అనెడి ; దేవి = దేవతలు; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.1-59-సీ.| **గోపికాజనములు** - గోపికా = గోపికాస్త్రీలైన; జనములు = వారు; **గోపాలకులునున్న** - గోపాలకులున్ = గోపాలురు {గోపాలకులు - గోవులను పాలించెడివారు, యాదవులు}; ఉన్న = ఉన్నట్టి; **పసులమందకుఁబొమ్ము** - పసుల = పశువుల; మంద = గుంపులున్న ప్రేపల్లె; కున్ = కు; పొమ్ము = వెళ్ళు; భద్ర = నిత్యమంగలస్వరూపి; **నీవు** - నీవున్ = నీవు; వసుదేవు = వసుదేవుని యొక్క {వసుదేవునిభార్యలు - 1ధృతదేవ 2ఉపదేవ 3దేవరక్షిత 4శ్రీదేవి 5శాంతిదేవి 6సహదేవి 7దేవకీదేవి}; **భార్యలు** - భార్యలున్ = భార్యలు; **వరుసఁగంసుని** - వరుసన్ = వరసపెట్టి; కంసుని = కంసుని; **చేత** - చేతన్ =

వలన; **నాఁకలబడియుండనందుఁజొరక** - నాకలన్ = చెరసాలయందు; పడియుండన్ = బంధీలైపడియుండగా; అందున్ = వారిలో; చొరకన్ = చేరకుండగ; **తలఁగి** - తలగి = తప్పుకొని; రోహిణి = రోహిణి; **యను** - అను = అనెడి; తరళాక్షి = సౌందర్యవతి {తరళాక్షి - స్వచ్ఛమైన కన్నులుగలామె, స్త్రీ}; **నందగోకులమందునున్నది** - నంద = నందుని యొక్క ; గోకులము = వ్రేపల్లె {గోకులము - గోపాలుర ఆవాసము , వ్రేపల్లె}; అందున్ = లో; ఉన్నది = ఉంది; **గుణగణాఢ్య** - గుణ = సుగుణములచే; గణా = లెక్కించదగిన; ఆఢ్య = ఉత్తమురాల; దేవకి = దేవకీదేవి; **కడుపున** - కడుపునన్ = గర్భమునందు; దీపించు = ప్రకాశించెడి; **శేషాఖ్యమైన** - శేష = శేషుడు అనెడి; ఆఖ్యము = పేరుగలది; ఐన = అయినట్టి; **నాతేజమీవమరఁబుచ్చి** - నా = నా యొక్క; తేజమున్ = కళను; ఈవ = నీవు; అమరన్ = చక్కగ; పుచ్చి = వెలుదీసి.

10.1-59.1-ఆ.| నేర్పు = సామర్థ్యము; మెఱసి = అతిశయించగా; **రోహిణీదేవి** - రోహిణీ = రోహిణి యనెడి; దేవి = ఉత్తమురాలి; **కడుపునఁజొనుపు** - కడుపునన్ = గర్భమునందు; చొనుపు = ప్రవేశపెట్టుము; **దేవకికిని** - దేవకి = దేవకీదేవి; కిని = కి; **సుతుఁడనగుదునంశభాగయుతుఁడనై** - సుతుడను = పుత్రుడను; అగుదున్ = ఐ పుట్టెదను; అంశ = కళల యందు; భాగము = భాగములతో; యుతుడన్ = కూడినవాడను; ఐ = అయ్యి; **యశోదకు** - యశోద = యశోదాదేవి; కున్ = కి; నందు = వసుదేవుని యొక్క {నందుడు - నందవంశమువాడు, వసుదేవుడు}; **పొలఁతికంతమీఁదఁబుట్టెదవు** - పొలతి = భార్య; అంతమీద = అటుపిమ్మట; పుట్టెదవు = జన్మించెదవు; ఈవు = నీవు.

10.1-60-క.| **నానావిధ** - నానా = అనేక; విధ = రకముల; **సంపదలకుఁదానకమై** - సంపదల్ = ఐశ్వర్యముల; కున్ = కు; తానకము = ఉనికిపట్టు; ఐ = అయ్యి; **సర్వకామదాయినివగు** - సర్వ = సమస్తమైన; కామ = కోరికలను; దాయినవి = ఇచ్చెడిదానివి; అగు = ఐన; నిన్ = నిన్ను; మానవులు = నరులు; **భక్తిఁగొలుతురు** - భక్తిన్ = భక్తితో; కొలుతురు = సేవించెదరు; **కానికలును** - కానికలనున్ = ముడుపులు; **బలులునిచ్చి** - బలులున్ = బలులు, నైవేద్యములు; ఇచ్చి = సమర్పించుకొని; **కల్యాణమయీ** - కల్యాణమయి = మంగళస్వరూపి.

10.1-61-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; నిన్ను = నిన్ను; **మానవులు** - మనవులు = నరులు; దుర్గ = దుర్గాదేవి {దుర్గ - కాశీక్షేత్రమున దుర్గ (వనాది దుర్గమస్థావరములు కలది, ఎరుగుటకు చాలా కష్టమైనామె)}; భద్రకాళి = భద్రకాళి {భద్రకాళి - భద్రేశ్వరక్షేత్రమున భద్రకాళి (నిత్యమంగళ స్వరూపము నీలవర్ణము కలామె) }; విజయ = విజయ {విజయ - వరాహశైలక్షేత్రమున విజయ (చండ ముండ భండాసురులను గెల్చినామె)}; వైష్ణవి = వైష్ణవీదేవి {వైష్ణవి - మాతృకాక్షేత్రమున వైష్ణవి (సర్వ లోకములకు వెలుపల లోపల ఉండెడియామె) }; కుముద = కుముద {కుముద - మానసక్షేత్రమున కుముద (భూమికి సంతోషమును కలుగజేయునామె, భూలోకులకు ఆనందము కలిగించెడియామె , రాక్షసులను నవ్వుచునే (వంచనతో కూడిన) చంపెడియామె)}; చండిక = చండికాదేవి {చండిక - అమరకుండకక్షేత్రమున చండిక (కోపముగలామె, చండాసురుని చంపినామె)}; కృష్ణ = కృష్ణ {కృష్ణ - హస్తినాపురక్షేత్రమున కృష్ణ (సృష్టి స్థితి సంహారము తిరోధానము అనుగ్రహము అనెడి పంచ (5) కృత్యములు చేసెడియామె, మహామునుల మనసులను ఆకర్షించెడి యామె) }; మాధవి = మాధవి {మాధవి - శ్రీశైలక్షేత్రమున మాధవి (మధ్వానీతి మాధవి, శత్రువులైన రాక్షసులను శిక్షించునామె) }; కన్యక = కన్యక {కన్యక - కన్యాకుబ్జక్షేత్రమున కన్యక (సకల

జనులచేత కోరబడెడియామె)}; మాయ = మాయ {మాయ - మాయానగరక్షేత్రమున మాయ (లక్ష్మీదేవిచే కొలువబడెడి యామె, అజ్ఞానులకు కనబడని యామె) }; నారాయణి = నారాయణి {నారాయణి - సుపార్శ్వక్షేత్రమున నారాయణి (సర్వులందు విజ్ఞానరూపము ఉండునామె)}; యీశాన - ఈశాన = ఈశాన {ఈశాన - రుద్రకోటిక్షేత్రమున ఈశాన (ఐశ్వర్యములు కలామె) }; శారద = శారద {శారద - బ్రహ్మక్షేత్రమున శారద (నలుపు (తమోగుణము) తెలుపు (సత్త్వగుణము) ఎరుపు (రజోగుణము) లను శార ను కలిగించునామె)}; యంబిక - అంబిక = అంబిక {అంబిక - సిద్ధవనక్షేత్రమున అంబిక (సర్వ మాతృ రూపిణి)}; యను - అను = అనెడి; పదునాలుగు = పద్నాలుగు ( 14); నామంబులంగొనియాడుదురయ్యై - నామంబులన్ = పేర్లతో; కొనియాడుదరు = కీర్తింతురు; అయ్యై = ఆయా; స్థానంబుల - స్థానంబులన్ = క్షేత్రము; యందని - అందున్ = అందు; అని = అని; యెఱింగించి - ఎఱింగించి = తెలిపి; సర్వేశ్వరుండగు - సర్వేశ్వరుండు = జగదీశ్వరుడు; అగు = ఐన; హరి = విష్ణుమూర్తి; పొమ్మని - పొమ్ము = వెళ్ళు; అని = అని; యానతిచ్చిన - ఆనతిచ్చినన్ = చెప్పగా; మహాప్రసాదంబని - మహాప్రసాదంబు = మహాప్రసాదము; అని = అని; యయ్యోగనిద్ర - ఆ = ఆ; యోగనిద్ర = యోగమాయ; యియ్యకొని - ఇయ్యకొని = అంగీకరించి; మ్రొక్కి = నమస్కరించి; చయ్యననియ్యిలకయ్యెడబాసి - చయ్యన = శీఘ్రముగ; ఈ = ఈ; అలకన్ = భూలోకమునకు; ఆ = ఆ; ఎడన్ = విష్ణులోకమును; పాసి = వదలి; వచ్చి = వచ్చి.

10.1-62-తే.| దేవకీదేవి - దేవకీ = దేవకీ అనెడి; దేవి = ఉత్తమురాలు; కడుపులోఁదేజరిల్లు - కడుపు = గర్భము; లోన్ = అందు; తేజరిల్లు = ప్రకాశించెడి; దీప్త = కాంతివంతమైన; గర్భంబు - గర్భంబున్ = పిండమును; మెల్లనఁదిగిచి - మెల్లనన్ = మృదువుగా; తిగిచి = వెలువరించి; యోగనిద్ర = యోగమాయ; రోహిణి = రోహిణి యొక్క; కడుపున - కడుపునన్ = గర్భమునందు; నిలిపి = స్థిరపరచి; చనియెఁగడుపు - చనియెన్ = వెళ్ళిపోయెను; కడుపు = గర్భము; దిగెనంచుఁబౌరులుగలగఁబడగ - దిగెను = జారిపోయెను; అంచున్ = అనుచు; పౌరులు = పురజనులు; కలగన్ = కలత; పడగ = చెందగా.

10.1-63-వ.| అంత = అంతట.

10.1-64-ఆ.| బలము = జ్ఞానైశ్వర్యధైర్యశారీరకశక్తి; మిగులఁగలుగ - మిగులన్ = అధికముగ; కలుగన్ = కలిగుండుటచేత; బలభద్రుఁడన - బలభద్రుడు = బలభద్రుడు; అనన్ = అని పిలవబడుతు ; లోకరమణుఁడగుటఁజేసి - లోక = సమస్తలోకములకు; రమణుడు = సంతోషింపజేయువాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; రాముఁడనగ - రాముడు = రాముడు; అనగన్ = అని పిలవబడుతు; సతికిఁబుట్టె - సతి = ఇల్లాలు (రోహిణి); కిన్ = కి, అందు; పుట్టెన్ = జన్మించెను, అవతరించె; గర్భసంకర్షణమున - గర్భ = పిండమును; సంకర్షణమునన్ = మార్పిడిచేయబడుటచేత; సంకర్షణుండనంగ - సంకర్షణుండు = సంకర్షణుడు; అనగన్ = అనిపిలవడెడి; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; సుతుఁడు - సుతుడు = పుత్రుడు.

10.1-65-వ.| తదనంతరంబ - తదనంతంబ = ఆ తరువాత.

10.1-66-క.| ఆనకదుందుభి = వసుదేవుడు; **మనమున** - మనమునన్ = మనసునందు; **శ్రీనాథుండంశభాగశిష్టతఁజొరఁగన్** - శ్రీనాథుండు = విష్ణుమూర్తి యొక్క {శ్రీనాథుడు - శ్రీ (చిచ్ఛక్తి యైన లక్ష్మీదేవి)కి నాథుడు (భర్త), విష్ణువు}; అంశ = కళ యందలి; భాగ = భాగముచేత; శిష్టతన్ = శ్రేష్ఠత్వము; చొరగన్ = చేరుటచేత; **భానురుచినతఁడు** - భాసుర = మిక్కిలిప్రకాశవంతమైన; రుచిన్ = కాంతితో; అతడు = అతను; **వెలిఁగెనుగానఁగఁబట్టయ్యె** - వెలిగెనున్ = ప్రకాశించెను; కానగన్ = చూచుటకు; పట్టయ్యెన్ = నివాసభూతుడయ్యెను; **భూతగణములకు** - భూత = జీవుల, పంచభూతము {పంచభూతములు - 1భూమి 2జలము 3అగ్ని 4వాయువు 5ఆకాశము}; గణముల్ = సమూహముల; కున్ = కు; నృపా = రాజా {నృపుడు - నరులను పాలించువాడు, రాజు}.

10.1-67-ఉ.| ఆ = ఆ; **వసుదేవుఁడంతఁదన** - వసుదేవుడు = వసుదేవుడు; అంత = అంతట; తన = అతని; **యందఖిలాత్మకమాత్మభూతముంబావనరేఖయున్** - అందున్ = శరీరములోపల; అఖిల = ఫలంగాని, నాశములేని; ఆత్మకమున్ = రూపముగలది; ఆత్మభూతమున్ = పరమాత్మయైనది; పావనరేఖయున్ = నిత్యపవిత్రమైనది; **భువనభద్రమునై** - భువన = సర్వలోకములకు; భద్రమున్ = పవిత్రముచేయునది; ఐ = అయ్యి; **వెలుఁగొందుచున్న** - వెలుగొందుచున్న = ప్రకాశించుచున్న; లక్ష్మీవిభు = విష్ణుమూర్తియొక్క; **తేజమచ్చుపడఁజేర్చినఁదాల్చి** - తేజమున్ = వీర్యమున్; అచ్చుపడన్ = అచ్చొత్తినట్లేర్పడగా; చేర్చినన్ = ప్రవేశపెట్టగా; తాల్చి = ధరించి; నవీన = సరికొత్త; **కాంతితో** - కాంతి = తేజస్సు; తోన్ = తోటి; దేవకి = దేవకీదేవి; **యొప్పెఁబూర్వయగు** - ఒప్పెన్ = చక్కగానుండెను; పూర్వ = తూర్పుది; అగు = ఐన; **దిక్సతి** - దిక్ = దిక్కు అనెడి; సతి = ఇల్లాలు; **చంద్రునిఁదాల్చు** - చంద్రునినన్ = చంద్రుడిని; తాల్చు = ధరించెడి; కైవడిన్ = విధముగ.

10.1-68-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; తర్వాతి = ఆ తరువాత జరిగిన ; **వృత్తాంతంబెట్లయ్యెనని** - వృత్తాతంబున్ = విషయములు; ఎట్లు = ఏ విధముగ; అయ్యెన్ = జరిగినవి; అని = అన; **రాజడిగిన** - రాజు = రాజు (పరీక్షిత్తు); అడిగినన్ = అడుగగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

10.1-69-క.| **గురుతరముగఁదన** - గురుతరముగన్ = మిక్కిలిగొప్పగ {గురుతనము - గురుతరము - గురుతమము}; తన = తన యొక్క; **కడుపునఁ** - కడుపునన్ = గర్భమునందు; **సరసిజగర్భాండభాండ** - సరసిజగర్భాండ = బ్రహ్మాండముల; భాండ = భాండముల; **చయములుగల** - చయములు = అనేకములు; కల = కలిగియున్న; **యా** - ఆ = ఆ; హరి = విష్ణుమూర్తి; దేవకి = దేవకీదేవి; **కడుపున** - కడుపునన్ = గర్భమునందు; **భూభరణార్థము** - భూ = భూమిని; భరణ = సంరక్షణ; అర్థమున్ = కొరకు; **వృద్ధిఁబొందె** - వృద్ధిన్ = పెరుగుటను; పొందెన్ = పొందెను; **బాలార్కుక్రియన్** - బాల = లేత; అర్కు = సూర్యుని; క్రియన్ = వలె.

10.1-70-వ.| అంత = అప్పుడు.

10.1-71-సీ.| విమతుల = కంస చాణూరాదుల {విమతులు - శత్రువులు, కంసాదులు}; మోములు - మోములున్ = ముఖములు; వెలవెలఁబాఱంగ - వెలవెలబాఱంగ = కాంతివిహీనములుకాగ; విమలాస్య = స్త్రీ {విమలాస్య - తేటయైన అస్య (మోముగలామె), సుందరి}; మోము = ముఖము; వెల్వెలకఁబాఱె - వెల్వెలక = కాంతివిహీనత్వము; పాఱెన్ = పోయినది; మలయు = వ్యాపించుచున్న; వైరుల = శత్రువుల యొక్క; కీర్తి = యశస్సు; మాసి = కాంతిచెడి; నల్లనగాఁగ - నల్లనన్ = నల్లగా, నశించినది; కాగన్ = అయిపోగా; నాతి = స్త్రీ; చూచుకములు = స్తనాగ్రములు; నల్లనయ్యె - నల్లనన్ = నల్లగా; అయ్యెన్ = అయినవి; దుష్టాలయంబుల - దుష్ట = దుష్టుల యొక్క; ఆలయంబులన్ = ఆవాసములందు; ధూమరేఖలు - ధూమ = పొగ; రేఖలు = చుట్టలు; పుట్ట - పుట్టన్ = లేచుచుండగ; లేమ = స్త్రీ; యారున - ఆరునన్ = నూగారునందు; రోమలేఖ - రోమ = వెంట్రుకల; లేఖ = వరుసలు; మెఱసెనరి - మెఱసెన్ = ప్రకాశించినవి; అరి = శత్రువుల యొక్క; మానసములకాహారవాంఛలుదప్ప - మానసముల్ = మనసుల; కున్ = కు; ఆహారవాంఛలున్ = ఆకళ్ళు; తప్పన్ = లేకపోతుండగా; వనజాక్షికాహార - వనజాక్షి = స్త్రీ {వనజాక్షి - తామరలవంటి కన్నులుగలామె, స్త్రీ}; కిన్ = కి; ఆహార = తిన; వాంఛదప్పె - వాంఛ = బుద్ధి; తప్పెన్ = కాకపోతుండెను.

10.1-71.1-తే.| శ్రమము - శ్రమమున్ = బడలికలు; సంధిల్లె - సంధిల్లెన్ = కలిగెను; రిపులకు - రిపుల్ = శత్రువుల; కున్ = కు; శ్రమముగదుర - శ్రమమున్ = బడలిక; కదురన్ = కలుగుతుండగ; జడత = బుద్ధిమాంద్యము; వాటిల్లె - వాటిల్లెన్ = సంభవించినది; శత్రులు = శత్రువులు; జడను = స్తబ్దత్వము; పడఁగ - పడగన్ = కలుగగా; మన్ను = మట్టిపై; రుచియయ్యెఁబగతురు - రుచి = ఇష్టము; అయ్యెన్ = కలిగెను; పగతురు = శత్రువులు; మన్ను = మట్టిలో; చొరఁగ - చొరగన్ = కలసిపోవుటకు; వెలఁది - వెలది = స్త్రీ; యుదరంబులో - ఉదరంబున్ = కడుపు; లోన్ = అందు; హరి = విష్ణుమూర్తి; వృద్ధిఁబొంద - వృద్ధిపొందెన్ = పెరిగెను.

10.1-72-వ.| మఱియును - మఱియునున్ = ఇంకను.

10.1-73-సీ.| సలిలమా - సలిలము = నీరు; ఆ = ఆ; యెలనాఁగ - ఎలనాగ = స్త్రీ {ఎలనాగ - యౌవనమున ఉన్నామె, పడతి}; జఠరార్భకునిఁగానఁజనినకైవడి - జఠర = గర్భస్థుడైన; అర్భకునిన్ = పిల్లవానిని; కానన్ = దర్శించుకొనుటకై; చనిన = వెళ్ళిన; కైవడిన్ = విధముగ; ఘర్మసలిలమొప్పెనొగిఁదేజమా - ఘర్మ = చెమట; సలిలము = నీరు; ఒప్పెను = ఒప్పియున్నది; ఒగిన్ = క్రమముగ; తేజమున్ = తేజస్సు; ఆ = ఆ; యింతి - ఇంతి = స్త్రీ; యుదరడింభకుగొల్వఁగదిసిన - ఉదరడింబకున్ = కడుపులోని పిల్లవానిని; కొల్వ = సేవించకొనుటకు; కదిసిన = చేరిన; క్రియ - క్రియన్ = విధముగ; దేహకాంతి - దేహ = శరీరపు; కాంతి = ప్రకాశము; మెఱసెఁబవనుఁడా - మెఱసెన్ = మెరుపులుపొందెను; పవనుడు = వాయువు; ఆ = ఆ; కొమ్మ - కొమ్మన్ = పడతి యొక్క; గర్భస్థుని = కడుపులోనున్నవాని; సేవింపనొలసెనా - సేవింపన్ = కొలచుటకు; ఒలసెన్ = ప్రసరించేనా; ఆ = అన్నట్లుగ; మిక్కిలి - మిక్కలి = అధికముగ; యూర్పులమరెఁగుంభిని - ఉర్పులు = నిట్టూర్పులు; అమరెన్ = ఒప్పెను; కుంభిని = భూమి; యా - ఆ = ఆ; లేమ = స్త్రీ; కుక్షిగునర్చింపఁజొచ్చు -

కుక్షిగున = కడుపులోనున్నవాని; అర్చింపన్ = సేవించుటకు; చొచ్చు = ప్రవేశించెడి; **భంగిని** - భంగినిన్ = విధముగ; మంటి = మన్నుతినుట యందు; **చొరవదనరె** - చొరవ = ఆసక్తి; తనరె = అతిశయించెను.

10.1-73.1-ఆ.| **గగనమిందువదన** - గగనము = ఆకాశము; ఇందువదన = చంద్రముఖి; **కడుపులో** - కడుపు = గర్భము; లోన్ = లోపల; **బాలు** - బాలున్ = పిల్లవాని; **సేవలకు** - సేవల్ = కొలచుటకి; కున్ = కు; రూపు = ఆకృతి; **మెఱసి** - మెఱసెన్ = అతిశయించి; **వచ్చినట్లు** - వచ్చిన = వచ్చిన; అట్లు = విధముగా; **బయలువంటి** - బయలు = ఆకాశము, అతిసన్నమైన; వంటి = వంటిదైన; నడుము = నడుము; **బహుళమయ్యెనుబంచభూతమయుఁడు** - బహుళ = లావెక్కినది; అయ్యెన్ = అయినది; పంచభూత = పంచమహాభూతములు; మయుడు = తానైనవాడు; **లోనఁబొదల** - లోనన్ = లోపల; పొదలన్ = వృద్ధిచెందగా; **సతికి** - సతి = ఇల్లాలు; కిన్ = కు.

10.1-74-వ.| **తదనంతరంబ** - తతనంతరంబ = ఆ తరువాత.

10.1-75-సీ.| అతివ = స్త్రీ; **కాంచీగుణంబల్లన** - కాంచీ = మొలనూలు; గుణంబున్ = పోగులు; అల్లన = క్రమముగా; **బిగియంగ** - బిగియంగన్ = బిగిసిపోతుండగా; **వైరివధూగుణ** - వైరి = శత్రువుల; వధూ = భార్యల; గుణ = మంగళసూత్రముల; **వ్రజము** - వ్రజమున్ = సమూహము; **వదలె** - వదలెన్ = సడలినవి; **మెల్లన** - మెల్లనన్ = క్రమముగా; తన్వంగి = సుందరి {తన్వంగి - సన్ననిదేహముగలామె, స్త్రీ}; **మెయిదీవ** - మెయి = దేహము అనెడి; తీవ = తీగ; **మెఱుఁగెక్క** - మెఱుగెక్కన్ = మెరుపుపొందగా; **దుష్టాంగనాతనుద్యుతులడంగె** - దుష్ట = దుష్టుల యొక్క; అంగనా = భార్యల; తను = శరీరపు; ద్యుతులు = కాంతులు; అడంగెన్ = అణగిపోయెను; **నాతికల్లన** - నాతి = స్త్రీ; కిన్ = కి; అల్లన = మెల్లగ; **భూషణములు** - భూషణములున్ = ఆభరణములు; **పల్చలనగాఁబరసతీ** - పల్చలన = విరళములు; కాన్ = కాగా; పర = శత్రుల; సతి = భార్యల; భూషణ = ఆభరణముల; **పంక్తులెడలెగలకంఠికొయ్యన** - పంక్తులు = శ్రేణులు, వరుసలు; ఎడలెన్ = వీడిపోయెను; కలకంఠి = స్త్రీ {కలకంఠి - కోయిలవంటి కంఠముగలామె , స్త్రీ}; కిన్ = కి; ఒయ్యనన్ = క్రమముగా; **గర్భంబు** - గర్భంబున్ = కడుపు; **దొడ్డుగాఁబరిపంథిదార** - దొడ్డ = పెద్ది; కాన్ = అగుతుండగ; పరిపంథి = శత్రువుల; దార = భార్యల; **గర్భములు** - గర్భములున్ = గర్భస్థపిండములు; **పగిలెఁబొలఁతికల్లన** - పగిలెన్ = బద్దలైపోయినవి; పొలతి = సుందరి; కిన్ = కి; అల్లనన్ = క్రమముగ.

10.1-75.1-తే.| నీళ్ళాడు = ప్రసవపు; **ప్రొద్దులెదుగనహితవల్లభలైదువలై** - ప్రొద్దులు = దినములు; ఎదుగన్ = దగ్గరౌతుండగా; అహిత = పగవారి; వల్లభల = భార్యలు; ఐదువలు = పునిస్త్రీలు; ఐ = అయ్యి; తనర్చు = అతిశయించెడి; **ప్రొద్దులన్నియుఁగ్రమమునఁబోవఁదొడగెనువిద** - ప్రొద్దులు = దినములు; అన్నియున = అన్ని; క్రమముననన్ = వరుసగా; పోవ = గడచిపోవ; తొడగెన్ = సాగెను; ఉవిద = స్త్రీ; **కడుపుననసురారి** - కడుపుననన్ = గర్భములో; అసురారి = విష్ణుమూర్తి {అసురారి - అసుర (రాక్షసులకు) అరి (శత్రువు), విష్ణువు}; **యుంటఁజేసి** - ఉంటన్ = ఉండుటచేత; చేసి = వలన.

10.1-76-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

10.1-77-ఆ.| **జ్ఞానఖలునిలోని** - జ్ఞానఖలుని = జ్ఞానరహితుని; లోని = అందలి; **శారదయునుబోలె** - శారదయునున్ = చదువు; పోలెన్ = వలె; **ఘటములోని** - ఘటము = కుండ; లోని = లోపలుంచబడిన; **దీపకళికబోలె** - దీప = దీపపు; కళిక = శిఖ; పోలెన్ = వలె; భ్రాత = సోదరుని; **యింట** - ఇంటన్ = నివాసమునందు; **నాఁకఁబడియుండె** - నాకన్ = చెరసాలలో; పడియుండెన్ = పడి ఉండెను; దేవకీకాంత = దేవకీదేవి; **విశ్వగర్భగర్భ** - విశ్వగర్భ = విష్ణువు {విశ్వగర్భుడు - పద్నాలుగు లోకములు ఉదరమున కలవాడు విష్ణువు}; గర్భ = గర్భమునకలామె; **యగుచు** - అగుచున్ = అగుచు.

10.1-78-వ.| **అంతనక్కాంతాతిలకంబు** - అంతన్ = అప్పుడు; ఆ = ఆ; కాంతా = స్త్రీలలో; తిలకంబున్ = శ్రేష్ఠురాలు; **నెఱిమొగంబు** - నెఱ = నిండైన; మొగంబున్ = ముఖమునందు; **తెలివియును** - తెలివియునున్ = తేజస్సు; మేని = దేహపు; మెఱుంగును = కాంతి; మెలంగెడి = నడయాడుటయందలి; **సొబగునుంజూచి** - సొబగున్ = చందమును; చూచి = కనుగొని; **వెఱఁగుపడి** - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; **తఱచు** - తఱచున్ = అధికముగ; **వెఱచుచుఁగంసుండు** - వెఱగుపడుచున్ = బెదురుతూ; కంసుండు = కంసుడు; **తనలోనిట్లనియె** - తన = అతని మనసు; లోన్ = లోపల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-79-క.| **కన్నులకుఁజూడ** - కన్నులన్ = కళ్ళతో; చూడన్ = చూచుటకు; **బరువై** - బరువు = భారముగనున్నది; ఐ = అయ్యి; **యున్నది** - ఉన్నది = ఉన్నది; **యెలనాఁగ** - ఎలనాగ = స్త్రీ యొక్క; **గర్భముల్లముగలగన్** - గర్భమున్ = గర్భము; ఉల్లము = మనసు; కలగన్ = కలతచెందునట్లుగ; **మున్నెన్నఁడునిట్లుండదు** - మున్ను = ఇంతకుపూర్వము; ఎన్నడున్ = ఎప్పుడుకూడ; ఇట్లు = ఈ విధముగ; ఉండదు = లేదు; **వెన్నుఁడు** - వెన్నుడు = విష్ణువు; **చొరఁబోలు** - చొరన్ = ప్రవేశించుటచేత; పోలున్ = కాబోలు; **గర్భవివరములోనన్** - గర్భవివరము = గర్భాశయము; లోనన్ = లోపల.

10.1-80-ఉ.| **ఏమిదలంచువాఁడనిఁకనెయ్యది** - ఏమి = ఎట్టి; తలచువాడను = ఆలోచనచేయను; ఇక = ఇకపైన; ఎయ్యది = ఏది; కార్యము = చేయదగినపని; **నాఁడునాఁటికింగామిని** - నాడునాటికిన్ = నానాటికి; కామిని = పడతి {కామిని - కామముకలామె, స్త్రీ}; చూలు = గర్భము; **పెంపెసఁగె** - పెంపెసగెన్ = మిక్కిలివృద్ధిచెందినది; **గర్భిణిఁజెల్లెలినాఁడుపేద** - గర్భిణిన్ = కడుపుతో ఉన్నామెను; చెల్లెలిన్ = చిన్నసోదరిని; ఆడుపేదన్ = పాపంఆడపిల్లని; **నేనేమని** - నేన్ = నేను; ఏమి = ఎందుకు; అని = అని; **చంపువాడఁదగవేలని** - చంపువాడన్ = సంహరించను; తగవు = గొడవ; ఏలన్ = ఎందుకని; **చంపితినేని** - చంపితిని = వధించితిని; ఏని = ఐనచో; **శ్రీయునుద్దామ** - శ్రీయును = ఐశ్వర్యము; ఉద్దామ = గొప్ప; **యశంబునాయువును** - యశంబున్ = కీర్తి; ఆయువున్ = ఆయుష్షు; **ధర్మమునుంజెడిపోవకుండునే** - ధర్మమునున్ = ధర్మములు; చెడిపోవకన్ = క్షీణించకుండగ; ఉండున్ = ఉండునా, ఉండవు.

10.1-81-క.| వావి = బంధుత్వపువరుసను; యెఱుంగని - ఎఱుంగని = తెలిసికొనలేని; క్రూరుని = కఠినుని; జీవన్మృతుఁడనుచు - జీవన్మృతుడు = ప్రాణమున్న శవము; అనుచున్ = అని; నిందఁజేయుదురతడుంబోవును - నింద = దూషణలు (లోకులు) ; చేయుదురు = చేసెదరు; అతడున్ = అతను కూడ ; పోవును = పోవును; నరకమునకు - నరకమున్ = నరకమున; కున్ = కు; దుర్భావముతో - దుర్భావము = చెడ్డవాడనిపించుకొనుట; తోన్ = తోటి; బ్రదుకుటొక్క - బ్రతుకున్ = జీవించుట; ఒక్క = అదికూడ ఒక ; బ్రదుకే = జీవితమా, కాదు; తలఁపన్ - తలపన్ = తరచిచూసినచో.

10.1-82-వ.| అని = అని; నిశ్చయించి - నిశ్చయించుకొని = నిర్ణయిచుకొని; క్రౌర్యంబు - క్రౌర్యంబున్ = క్రూరత్వమును; విడిచి = విడనాడి; ధైర్యంబునొంది - ధైర్యంబున్ = ధైర్యమును; ఒంది = తెచ్చుకొని; గాంభీర్యంబువాటించి - గాంభీర్యంబున్ = గాంభీర్యమును; పాటించి = వహించి; శౌర్యంబు - శౌర్యంబున్ = పరాక్రమమును; ప్రకటించికొనుచు - ప్రకటించుకొనుచు = చూపుతూ; దిగ్గనంజెలియలింజంపునగ్గలిక - దిగ్గనన్ = చటుక్కున; చెలియలిన్ = చెల్లెలిని; చంపున్ = వధించెడి; అగ్గలిక = పూనిక; యెగ్గని - ఎగ్గు = కీడు; అని = అని; యుగ్గడించి - ఉగ్గడించి = గట్టిగాచెప్పుకొని; మాని = విడిచిపెట్టి; మౌనియుంబోలెనూరకుండియు - మౌనియున్ = మౌనవ్రతధారి; పోలెన్ = వలె; ఊరకుండియు = ఊరుకొన్నప్పటికి;

10.1-83-ఆ.| పాపరాని = అణచుకోలేని; దొడ్డ = పెద్ద; పగపుట్టెనికనెట్టులిందుముఖికిఁజక్రి - పగన్ = పగ; పుట్టెన్ = జనించునది; ఇక = ఇకపైన; ఎట్టుల = ఎలా; ఇందుముఖి = సౌందర్యవతి {ఇందుముఖి - చంద్రుని వంటిమోము గలామె, స్త్రీ}; యెపుడు - ఎపుడున = ఎప్పుడు; పుట్టుఁబుట్టినపుడె - పుట్టున్ = ప్రసవించును; పుట్టినప్పుడె = ప్రసవించానె; పట్టి = పట్టుకొని; పురిటింటిలోఁదెగఁజూతుననుచునెదురుచూచుచుండె - పురిటింటి = ప్రసవముజరిపెడిగది; లోన్ = అందే; తెగజూచుదున్ = వధించెదను; అనుచున్ = అంటూ; ఎదురుచూచుచుండె = ఎదుచూస్తుండెను;

10.1-84-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; వైరానుబంధంబునన్యానుసంధానంబు - వైర = శతృత్వపు; అనుబంధము = బంధుత్వముతో; అనన్య = అనితరమైన; అనుసంధానమున్ = దృష్టిపెట్టుట; మఱచి = చేయలేకుండగ; యతండు - అతండు = అతను.

10.1-85-క.| తిరుగుచుఁగుడుచుచుఁద్రావుచునరుగుచుఁగూర్చుండి - తిరుగుచున్ = ప్రవర్తిల్లుచు; కుడుచుచుచన్ = తింటు; త్రావుచున్ = తాగుతూ; అరుగున్ = నడచుచు; కూర్చుండి = ఆసీనుడు అయ్యి; లేచుచనవరతంబున్ - లేచున్ = పైకిలేస్తూ; అనవరతంబున్ = ఎల్లప్పుడు; హరిఁదలఁచితలఁచి - హరిన్ = విష్ణుమూర్తిని; తలచితలచి = మిక్కిలిమననముచేసి; జగమా - జగము = భువనమంతా; హరిమయమని - హరి = విష్ణు; మయము = నిండినది; అని = అని; చూచెఁగంసుఁడాఅని - చూచెన్ = భావించసాగెను; కంసుడు = కంసుడ; ఆఅని = ఉపశమింపని; యలుకన్ - అలుకన్ = పగతో.

10.1-86-వ.| **వెండియు** - వెండియున్ = ఇంకను.

10.1-87-సీ.| **శ్రవణరంధ్రములనే** - శ్రవణ = చెవుల; రంధ్రములన్ = కన్నములందు; ఏ = ఏ విధమైన ; **శబ్దంబు** - శబ్దంబున్ = చప్పుడు; **వినఁబడునది** - వినబడున్ = వినబడినను; అది = అది; **హరిరవమని** - హరి = విష్ణువు యొక్క; రవము = పలుకు; అని = అని; **యాలకించునక్షిమార్గముననెయ్యది** - ఆలకించున్ = వినును; అక్షి = కంటికి; మార్గమునన్ = ఎదురుగా; ఎయ్యది = ఏదైతే; **చూడఁబడునది** - చూడబడున్ = కనబడుతుందో; అది = దానిని; హరి = విష్ణువు యొక్క ; **మూర్తిగానోపునంచుఁజూచుఁదిరుగుచో** - మూర్తి = స్వరూపము; కానోపున్ = అయ్యుండవచ్చును; అంచున్ = అనుచు; చూచున్ = అనుకొనును; తిరుగుచోన్ = నడయాడెడి యప్పుడు ; **దేహంబు** - దేహంబున్ = శరీరమును; **తృణమైన** - తృణము = గడ్డిపరక; ఐనన్ = అయినను; **సోఁకిన** - సోకినన్ = తగిలినచో; హరి = విష్ణువు యొక్క; **కరాఘాతమో** - కర = చేతి; ఘాతము = దెబ్బేమో; **యనుచుఁనులుకు** - అనుచున్ = అనుచు; ఉలుకున్ = ఉలికిపడును; **గంధంబులేమైన** - గంధంబులు = వాసనలు; ఏమైనన్ = ఏవైనసరే; **ఘ్రాణంబు** - ఘ్రాణంబున్ = ముక్కుకు; **సోఁకిన** - సోకినన్ = తగిలినచో; **హరిమాలికాగంధమనుచునదరుఁబలుకులెవ్వియైనఁబలుకుచో** - హరి = విష్ణువు యొక్క; మాలికా = పూలహారముల; గంధము = వాసనలు; అనుచున్ = అనుచు; అదరున్ = ఉలికిపడును; పలుకులు = మాటలు; ఎవ్వియైనన్ = ఏవైనాసరే; పలుకుచోన్ = మాట్లాడినచో.

10.1-87.1-తే.| **హరిపేరు** - హరి = విష్ణువు యొక్క ; పేరు = నామము; **పలుకఁబడియెననుచు** - పలుకబడియెన్ = ఉచ్చరించిరి; అనుచున్ = అనుచు; భ్రమసి = భ్రమపడి; **పలుకుఁదలఁపులెట్టివైనఁదలఁచి** - పలుకున్ = మాటలనుచుండును; తలపులు = ఆలోచనలు; ఎట్టివి = ఎలాంటివి; ఐనన్ = అయినప్పటికి; తలచి = తలచుకొని; **యా** - ఆ = ఆ; **తలఁపులు** - తలపులు = ఆలోచనులు; హరి = విష్ణువు యొక్క; **తలంపులనుచునలుఁగఁదలఁచు** - తలంపులు = ఆలోచనలు; అనుచున్ = అనుచు; అలగన్ = కోపగించవలెనని; తలచు = అనుకొనును.

10.1-88-వ.| **అయ్యవసరంబుననుచరసమేతులైన** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; అనుచర = పరివారముతో; సమేతులు = కూడినవారు; ఐనన్ = అయినట్టి; **దేవతలును** - దేవతలునున్ = దేవతలు; **నారదాది** - నారద = నారదుడు; ఆది = మున్నగు; **మునులునుంగూడ** - మునులునున్ = ఋషులు; కూడన్ = వెంట; **నడవ** - నడవన్ = వస్తుండగా; **నలువయును** - నలువయునున్ = చతుర్ముఖబ్రహ్మ {నలువ - నలు (నాలుగు , 4) వ (ముఖములవాడు), బ్రహ్మ}; **ముక్కంటియునక్కడకు** - ముక్కంటియున్ = పరమశివుడు {ముక్కంటి - మూడు కన్నులు కలవాడు, శివుడు}; అక్కడ = ఆ స్థలమున; కున్ = కు; వచ్చి = వచ్చి; **దేవకీదేవిగర్భంబుననర్భకుండై** - దేవకీ = దేవకి అనెడి; దేవి = ఉత్తమురాలి; గర్భంబునన్ = కడుపులోనున్న; అర్భకుండు = పిల్లవాడు; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; **పురుషోత్తమునిట్లని** - పురుషోత్తమునిన్ = విష్ణుమూర్తిని; ఇట్లు = ఈ విధముగ; అని = అని; స్తుతియించిరి = కీర్తించిరి.

10.1-89-సీ.| సత్యవ్రతుని - సత్య = సత్యమును; వ్రతుని = నడపుటేదీక్షగాగలవానిని; నిత్యసంప్రాప్తసాధనుఁ గాలత్రయము నందు గలుగు - నిత్య = శాశ్వతమైన మోక్షమును ; సంప్రాప్త = పొందుటకు; సాధనున్ = ఉపకరణమైనవానిని; కాలత్రయమున్ = త్రికాలముల {త్రికాలములు -1భూత 2భవిష్యత్ 3వర్తమానకాలములు}; అందున్ = లోను; కలుగు = ఉండెడి; వాని - వానిన్ = అతనిని; భూతంబులైదునుబుట్టు - భూతంబులైదును = పంచమహాభూతములు {పంచభూతములు - 1భూమి 2నీరు 3నిప్పు 4గాలి 5ఆకాశము}; పుట్టు = ఉత్పత్తి అయ్యెడి; చోటగు - చోటు = స్థానము; అగు = అయిన; వానిసైదుభూతములందమరు - వానిన్ = అతనిని; ఐదుభూతములు = పంచభూతముల; అందున్ = లోను; అమరు = ఉండెడి; వానినైదుభూతంబులునడఁగిన - వానిన్ = అతనిని; ఐదుభూతములున్ = పంచభూతములు; అడగినన్ = అణగిపోయిన; పిమ్మటబరఁగువానిని - పిమ్మటన్ = తరువాతకడ; పరగు = ఉండు; వానినిన్ = అతనిని; సత్యభాషణంబు - సత్య = నిజమునే; భాషణంబు = చెప్పుట; సమదర్శనంబునుజరిపెడు - సమదర్శనంబును = సమదృష్టి; జరిపెడు = నడపెడు; వానిని - వానినిన్ = అతనిని; నిన్నాశ్రయింతుము - నిన్నున్ = నిన్ను; ఆశ్రయింతుము = శరణుజొత్తుము; నీ = నీకు; యధీన - అధీన = లోబడియున్న.

10.1-89.1-ఆ.| మాయచేతనెఱుకమాలిన - మాయ = మాయాశక్తి; చేతన్ = వలన; ఎఱుకమాలిన = నష్టజ్ఞానులైన; వారలు = వారు; పెక్కు = అనెకమైన; గతుల - గతులన్ = విధములుగ; నిన్నుఁబేరుకొందురెఱుగనేర్చు - నిన్నున్ = నిన్ను; పేరుకొందురు = చెప్పుతుంటారు; ఎఱుక = జ్ఞానము; నేర్చు = సంపాదించిన; విబుధులేక - విబుధులు = జ్ఞానులు; ఏక = ఏకాగ్రతగల; చిత్తంబున - చిత్తంబునన్ = మనసునందు; నిఖిల = సమస్తమైన; మూర్తులెల్ల - మూర్తులన్ = రూపములను; ఎల్లన్ = అన్నిటిని; నీవ = నీవే; యండ్రు - అండ్రు = అంటారు.

10.1-90-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

10.1-91-సీ.| ప్రకృతి = ప్రకృతి; యొక్కటి - ఒక్కటి = ఒకానొకటి; పాదు = చెట్టు; ఫలములు = పండ్లు; సుఖదుఃఖములు - సుఖ = సుఖములు; దుఃఖములున్ = దుఃఖములు అనెడివి ; రెండు = రెండు ( 2); గుణములు = త్రిగుణములు {త్రిగుణములు - సత్త్వరజస్తమోగుణములు మూడు}; మూఁడు - మూడున్ = మూడు (3); వేళ్ళు = మూలములు; తగు = తగినవి; రసంబులు = రుచులు; నాల్గు - నాల్గున్ = నాలుగు ( 4); ధర్మార్థ - ధర్మ = ధర్మము; అర్థ = అర్థము; ముఖరంబులెఱిగెడి - ముఖరంబులు = మున్నగునవి; ఎఱింగెడి = విషయములను తెలుసుకొనెడి ; విధములైదింద్రియంబులాఱు - విధములు = రకములు; ఐదింద్రియములు = జ్ఞానేంద్రియములు {పంచజ్ఞానేంద్రియములు - 1కన్ను 2ముక్కు 3నాలుక 4చెవి 5చర్మము}; ఆఱు = ఆరు (6); స్వభావంబులా - స్వభావంబులన్ = స్వభావములు; ఆ = ఆ; శోక = శోకము {షడూర్ములు - 1ఆకస 2పిపాస 3శోక 4మోహ 5జరా 6మరణములు}; మోహాదులూర్ములు - మోహ = మోహము; ఆదులున్ = మున్నగుని; ఊర్ములు = వంకరలు; ధాతువులొక్క - ధాతువులు = సప్తధాతులు {సప్తధాతువులు - 1త్వక్ (చర్మము) 2మాంస (మాంసము) 3రుధిర (రక్తము) 4మేధో (మెదడు) 5మజ్జ (మూలుగ) 6అస్థి (ఎముకలు)

7శుక్లములు (వీర్యము)}; ఒక్క = ఒకానొక; యేడు - ఏడు = ఏడు (7); పైపొరలెనిమిది - పైపొరలు = పైపొరలు; ఎనిమిది = ఎనిమిదైనవి ( 8); ప్రంగలు = కొమ్మలు; భూతంబులైదు - భూతంబులు = పంచభూతముల; ఐదున్ = అయిదు(5); బుద్ధియు - బుద్ధియు = బుద్ధి; మనోహంకృతులును - మనస్ = మనస్సు; అహంకృతులును = అహంకారములు.

10.1-91.1-తే.| రంధ్రములుతొమ్మిదియుఁగోటరములు - రంధ్రములుతొమ్మిదియున్ = నవరంధ్రములు {నవరంధ్రములు - కళ్ళు రెండు (2) ముక్కురంధ్రములు (2) నోరు (1) చెవులు (2) రహస్యావయవము (1) గుదము(1)}; కోటఱములు = చెట్టు తొర్రలు; ప్రాణ = దశప్రాణములు {ప్రాణదశకములు - 1ప్రాణము 2అపానము 3వ్యాన 4ఉదాన 5సమాన 6నాగ 7కూర్మ 8కృకర 9దేవదత్త 10ధనంజయములు}; పత్త్ర - పత్త్ర = ఆకులు; దశకంబు - దశకంబున్ = పది (10); జీవేశ - జీవ = జీవాత్మ; ఈశ = పరమాత్మ అనెడి; పక్షి = పక్షుల; యుగముఁగలుగు - యుగమున్ = జంట; కలుగున్ = కలిగుండును; సంసారవృక్షంబుగలుగఁజేయఁగావనడఁగింప - సంసార = సంసారము అనెడి; వృక్షంబున్ = వృక్షమునకు; కలుగజేయ = సృష్టి; కావ = స్థితి; అడగింప = లయములుకలిగించుటకు; రాజవొక్కరుఁడవీవ - రాజవు = ప్రభువువు; ఒక్కరుండవు = ఒకడివే; ఈవ = నీవే.

10.1-92-క.| నీదెసఁదమ - నీ = నీ; దెసన్ = అందే; తమ = వారియొక్క; చిత్తములిడి - చిత్తములు = మనస్సులను; ఇడి = నిలిపి; యే - ఏ = ఏ ఇతరమైన; దెసలకుఁబోకగడతురెఱుకగలుగు - దెసలు = మార్గముల; కున్ = కు; పోక = వెళ్ళకుండగ; గడతురు = జీవితముగడుపెదరు; ఎఱుక = బ్రహ్మజ్ఞానము; కలుగు = ఉన్న; వారా - వారు = వారు; ఆ = ఆ; దూడయడుగు - దూడ = ఆవుదూడయొక్క; అడుగు = అడుగును; క్రియ - క్రియన్ = వలె; నీ = నీ యొక్క; పాదంబను - పాదంబు = పాదములు; అను = అనెడి; నావకతన - నావ = తెప్ప; కతన = కారణుచేత; భవసాగరమున్ - భవ = సంసారము అనెడి; సాగరమున్ = సముద్రమును.

10.1-93-ఆ.| మంచివారికెల్ల - మంచివారి = సజ్జనుల; కిన్ = కి; ఎల్లన్ = అందరకు; మంగళ = శుభ; ప్రదలయ్యుఁగల్లరులకు - ప్రదలు = కలిగించెడివి; అయ్యున్ = ఐనను; కల్లరులు = దుష్టుల; కున్ = కు; మేలుగాని - మేలు = శుభకరములు; కాని = కాని; యట్టి - అట్టి = అటువంటి; తనువులెన్ని - తనువులు = జన్మములు; ఎన్ని = ఎన్ని; యైనఁదాల్చి - ఐనన్ = ఐనను; తాల్చి = ధరించి; లోకములకు - లోకముల్ = భువనముల; కున్ = కు; సేమమెల్లప్రొద్దు - సేమమున్ = క్షేమములు; ఎల్లన్ = సర్వ; ప్రొద్దున్ = కాలములందును; చేయుదీవు - చేయుదువు = చేసెదవు; ఈవు = నీవు.

10.1-94-క.| ఎఱిఁగిన - ఎఱిగిన = తత్త్వముతెలిసిన; వారలమనుచునుగొఱమాలిన - వారలము = వారము; అనుచున్ = అనుచు; కొఱమాలిన = పనికిమాలిన; యెఱుకలెఱిఁగి - ఎఱుకలు = జ్ఞానములు; ఎఱిగి = తెలిసికొని; కొందఱు = కొంతమంది; నీపేరెఱిఁగియుదలఁపగనొల్లరు - నీ = నీ యొక్క ; పేరు = గొప్పదనము, నామము; ఎఱిగియున్ = తెలిసినప్పటికిని; తలపగన్ = మననముచేయుటకు; ఒల్లరు = అంగీకరింపరు; పఱతురధోగతులజాడఁబద్మదళాక్షా -

పఱితురు = పడిపోయెదరు; అధోగతుల = నీచజన్మముల; జాడన్ = మార్గమునందు; పద్మదళాక్ష = విష్ణుమూర్తి {పద్మదళాక్షుడు - తామర రేకుల వంటి కన్నులు కలవాడు, విష్ణువు}.

10.1-95-క.| నీ = నీకు చెందిన; **వారై** - వారు = వారు; ఐ = అయ్యి; నీ = నీ; **దెసఁదమ** - దెసన్ = అందు; తమ = వారి యొక్క; **భావంబులు** - భావంబులున్ = ధ్యానములు; నిలిపి = చేర్చి; ఘనులు = గొప్పవారు; **భయవిరహితులై** - భయ = భయములు; విరహితుల్ = లేనివారు; ఐ = అయ్యి; **యే** - ఏ = ఎట్టి; **విఘ్నంబులఁజెందక** - విఘ్నంబులన్ = ఆటంకములను; చెందక = లెక్కించక; **నీవఱలెడి** - నీవు = నీవు; వరలెడి = రక్షింపగా; **మేటిచోట** - మేటి = గొప్ప; చోటన్ = స్థానమునందు; **నెగడుదురీశా** - నెగడుదురు = అతిశయించెదరు; ఈశా = నారాయణా {ఈశుడు - సృష్టి స్థితి లయములు చేయగల ప్రభువు, విష్ణుమూర్తి}.

10.1-96-క.| **నిను** - నినున్ = నిన్ను; నాలుగాశ్రమంబుల = చతురాశ్రమముల {చతురాశ్రమములు - 1బ్రహ్మచర్యము 2గార్హపత్యము 3వానప్రస్థము 4సన్యాసము అనెడి నాలుగు ఆశ్రమములు }; **జనములు** - జనములున్ = ప్రజలును; **సేవింపనఖిల** - సేవింపన్ = కొలచుచుండగా; అఖిల = సమస్తమైన; **జనములసత్త్వంబును** - జనముల = ప్రజలకు; సత్త్వంబును = సత్త్వగుణములుకలది; శుద్ధంబును = స్వచ్ఛమైనది; **శ్రేయంబునునగు** - శ్రేయంబున్ = మోక్షమును; అగు = కలిగించెడిది ఐన; **గాత్రంబు** - గాత్రంబున్ = దేహమును; **నీవు** - నీవున్ = నీవే అయ్యి (కైవల్యము); పొందుదువు = పొందెదవు; హరీ = విష్ణుమూర్తి.

10.1-97-సీ.| నళినాక్ష = హరి {నళినాక్షుడు - నళినము (పద్మముల) వంటి అక్షి (కన్నులు కలవాడు) , విష్ణువు}; సత్త్వగుణంబు = సత్త్వగుణము; నీ = నీ యొక్క ; **గాత్రంబుగాదేని** - గాత్రంబున్ = దేహము; కాదేని = అలాకానిచో; **విజ్ఞానకలితమగుచునజ్ఞాన** - విజ్ఞాన = పరబ్రహ్మజ్ఞానము; కలితము = కూడినది; అగుచున్ = అగుచు; అజ్ఞాన = అజ్ఞానమును; **భేదనంబగుటెట్లు** - భేదనంబు = పోగొట్టునది; అగుట = అగుట; ఎట్లు = ఎలావీలగును; గుణముల = త్రిగుణముల; **యందును** - అందునున్ = లోను; **వెలుఁగ** - వెలుగన్ = ప్రకాశించుచుండుటకు; **నీవనుమతింపఁబడుదువు** - నీవు = నీవు; అనుమతింపబడుదువు = అంగీకరించెదవు; **సత్త్వరూపంబు** - సత్త్వరూపంబున్ = సత్వగుణరూపమును; **సేవింపంగ** - సేవింపంగన్ = కొలువగా; సాక్షాత్కరింతువు = దర్శనమిచ్చెదవు; **సాక్షివగుచు** - సాక్షివి = ప్రత్యక్షసాక్షివి; అగుచున్ = అగుచు; **వాఙ్మనసములకునవ్వలయైన** - వాక్ = మాటలకు; మనసముల = మనసుల; కున్ = కు; అవ్వలన్ = అతీతమైనది; ఐన = అయినట్టి; **మార్గంబుగలుగు** - మార్గంబున్ = మార్గము; కలుగున్ = దొరుకును; నీ = నీ యొక్క; గుణ = గుణములు; జన్మ = పునర్జన్మలు; **కర్మరహితమైన** - కర్మ = కర్మవాసనలును; రహితము = లేనట్టిది; ఐన = అయిన.

10.1-97.1-తే.| **రూపునుబేరునత్యనఘుబుద్ధులెఱుగుదురు** - రూపునున్ = స్వరూపమును; పేరును = నామమును; అతి = మిక్కలి; అనఘ = పుణ్యవంతమైన; బుద్ధులు = జ్ఞానులు; ఎఱుగుదురు = తెలిసికొందురు;

నిన్నుఁగొల్వనూహించుకొనుచు - నిన్నున్ = నిన్ను; కొల్వన్ = సేవించుటను; ఊహించుకొనుచున్ = భావించుచు; వినుచుఁదలచుచుఁబొగడుచు - వినుచున్ = ఆలకించుచు; తలచుచున్ = ధ్యానముచేయుచు; పొగడుచున్ = కీర్తించుచు; వెలయువాఁడు - వెలయు = ప్రకాశించెడి; వాడు = అతను; భవమునొందఁడు - భవమున్ = పునర్జన్మమును; ఒందడు = పొందడు; నీ = నీ యొక్క; పాద = పాదములను; భక్తుఁడగును - భక్తుడు = కొలుచువాడు; అగున్ = అగును.

10.1-98-క.| ధరణీభారము = భూభారము; వాసెనుబురుషోత్తమ - వాసెను = తొలగినది; పురుషోత్తమ = నారాయణా; యీశ - ఈశా = నారాయణా; నీదు = నీ యొక్క ; పుట్టువున - పుట్టువునన్ = అవతారించుటచేత; భవచ్చరణాంబుజముల - భవత్ = నీ యొక్క; చరణ = పాదములనెడి; అంబుజముల = పద్మము; ప్రాపున - ప్రాపునన్ = అండతో; ధరణియునాకసముఁగాంచెదము - ధరణియున్ = భూమిని, ఆధారమును; ఆకసమున్ = ఆకాశమును, రక్షణను; కాంచెదము = చూడగలిగెదము; నీ = నీ; కరుణన్ = కృపవలన.

10.1-99-ఉ.| పుట్టువు = జన్మము అన్నది; లేని = లేనట్టి; నీకభవ - నీ = నీ; కున్ = కు; అభవ = నారాయణా {అభవుడు - పుట్టుకలేనివాడు, విష్ణువు}; పుట్టుట = అవతరించుట; క్రీడయె = ఆటలవిహారమే; కాక = తప్పించి; పుట్టుటే = జన్మించుటా, కాదు; యెట్టనుడున్ - ఎట్టు = ఎలావీలగును; అనుడును = అనినచో; భవాదిదశలెల్లను - భవ = పుట్టుక; ఆది = మున్నగు; దశలు = స్థితులు; ఎల్లను = సమస్తము; జీవులయందవిద్యదాఁబుట్టుచునుండుఁగాని - జీవుల = ప్రాణుల; అందున్ = ఎడల; అవిద్య = అజ్ఞానము; తాన్ = తనే; పుట్టుచున్ = కలగుతు; ఉండును = ఉండును; కాని = తప్పించి; నినుఁబుట్టినదింబలెఁబొంతనుండియుంజుట్టఁగ - నినున్ = నిన్ను; పుట్టినదిన్ = కలిగినదాని; బలెన్ = వలె; పొంతన్ = నీ సన్నిధానమున; ఉండియున్ = ఉన్నను; చుట్టగన్ = ఆవరించగా; లేని = లేనట్టి; తత్క్రియలఁజొక్కని - తత్ = ఆ; క్రియలన్ = కర్మములందు; చొక్కని = తగులములేని; యెక్కటివౌదువీశ్వరా - ఎక్కటివి = ఒంటరివి, శేషీభూతుడవు; ఔదు = అయ్యెదవు; ఈశ్వరా = సర్వమునకుప్రభువా.

10.1-100-ఉ.| గురు = దొడ్డ; పాఠీనమవై - పాఠీనమవు = మత్స్యావతారుడవు; ఐ = అయ్యి; జలగ్రహమవై - జలగ్రహమవు = కూర్మావతారుడవు; ఐ = అయ్యి; కోలంబవై - కోలంబవు = వరాహావతారుడవు; ఐ = అయ్యి; శ్రీనృకేసరివై - శ్రీ = సంపత్కరమైన; నృకేసరివి = నరసింహావతారుడవు; ఐ = అయ్యి; భిక్షుఁడవై - బిక్షుడవు = వామనావతారుడువు; ఐ = అయ్యి; హయాననుఁడవై - హయాననుడవు = హయగ్రీవావతారుడవు; ఐ = అయ్యి; క్ష్మాదేవతాభర్తవై - క్ష్మాదేవతాభర్తవు = పరశురామావతారుడవు {క్ష్మాదేవతాభర్త - క్ష్మా (భూమికి) భర్త (శ్రేష్ఠుడు, బ్రాహ్మణుడు), పరశురాముడు}; ఐ = అయ్యి; ధరణీనాథుడవై - ధరణీనాథుడవు = శ్రీరామావతారుడవు; ఐ = అయ్యి; దయాగుణగణోదారుండవై - దయాగుణ = దయాది సుగుణముల; గణ = సముదాయములు; ఉదారుడవు = అధికముగా కలవాడవు; ఐ = అయ్యి; లోకముల్ = చతుర్దశలోకములను; పరిరక్షించిన - పరిరక్షించిన = కాపాడిన; నీకు - నీ = నీ; కున్ = కు; మ్రొక్కెదమిలాభారంబు - మ్రొక్కెదను = నమస్కరించుచున్నాను; ఇలా = భూమి యొక్క; భారమున్ = భారమును; వారింపవే = తొలగించువు.

10.1-101-క.। ముచ్చిరి = దుఃఖముచేచిన్నబోయి; **యున్నది** - ఉన్నది = ఉంది; లోకము = ప్రపంచము; **నిచ్చలుఁగంసాది** - నిచ్చలు = నిత్యము; కంస = కంసుడు; ఆది = మున్నగు; ఖలులు = దుర్మార్గులు; **నిర్దయులేఁపన్** - నిర్దయులు = కరుణలేనివారు; ఏపన్ = వేపుకుతింటుండగా; **మచ్చికఁగావఁగవలయును** - మచ్చికన్ = ప్రీతిగా; కావవలయును = కాపాడవలసిఉన్నది; విచ్చేయుము = రమ్ము; తల్లి = తల్లి యొక్క; **కడుపు** - కడుపున్ = గర్భము; వెడలి = బయటకొచ్చి; ముకుందా = శ్రీహరి {ముకుందుడు - ఇహపర సుఖములనిచ్చువాడు, ముంచకుంచదదాతీతి ముకుందః, తస్య బుద్ధిః ముకుంద సంబోధనేవాదీర్ఘస్వాదితి సూత్రేణ ముకుందా, విష్ణువు}.

10.1-102-వ.। అని = అని; **మఱియు** - మఱియున్ = ఇంకను; **దేవకీదేవింగనుంగొని** - దేవకీ = దేవకి యనెడి; దేవిన్ = ఉత్తమురాలను; కనుంగొని = చూసి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-103-మత్త.। తల్లి = అమ్మ; నీ = నీ యొక్క; **యుదరంబులోనఁబ్రధానపూరుషుఁడున్నవాఁడెల్లి** - ఉదరంబున్ = కడుపు; లోనన్ = అందు; ప్రధానపూరుషుండు = శ్రీహరి {ప్రధానపూరుషుడు - ప్రధాన (ముఖ్యమైన, ఆది) పూరుషుడు (కారణాత్మకమైనవాడు, పురుషము (కారణభూతము) తానైనవాడు) , విష్ణువు}; ఉన్నవాడు = ఉన్నాడు; ఎల్లి = రేపు; **పుట్టెడిఁగంసుచే** - పుట్టెడిన్ = జన్మించును; కంసు = కంసుని; చేన్ = వలన; **భయమింత** - భయము = బెదురుట; ఇంత = ఏమాత్రము; లేదు = అక్కరలేదు; **నిజంబు** - నిజంబును = ఇది తథ్యము; **మాకెల్లవారికి** - మేము = మా; కున్ = కు; ఎల్లవారు = అందర; కిన్ = కు; **భద్రమయ్యెడునింక** - భద్రము = క్షేమము; అయ్యెడిన్ = కలుగును; ఇంకన్ = ఇకపైన; నీ = నీ యొక్క ; **కడుపెప్పుడుంజల్లగావలె** - కడుపు = కడుపు; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; చల్లన్ = చల్లగా; కావలెన్ = ఉండుగాక; **యాదవావళి** - యాదవ = యాదవుల; ఆవళి = సమూహములు; **సంతసంబునఁబొంగఁగన్** - సంతసంబునన్ = సంతోషముతో; పొంగగన్ = ఉప్పొంగగా.

10.1-104-వ.। అని = అని; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; **హరింబొగడి** - హరిన్ = నారాయణుని; పొగిడి = స్తుతించి; **దేవకీదేవిని** - దేవకీ = దేవకి యనెడి; దేవిని = ఉత్తమురాలను; దీవించి = ఆశీర్వదించి; **దేవతలీశాన** - దేవతలు = దేవతలు; ఈశాన = శివుని {ఈశానుడు - ఈశాన్యదిక్కునకు అధిపతి, పరమ శివుడు}; **బ్రహ్మల** - బ్రహ్మలన్ = బ్రహ్మదేవుడులను; **మున్నిడుకొని** - మున్ను = ముందు; ఇడుకొని = ఉంచుకొని; **చనిరంత** - చనిరి = వెళ్ళిపోయిరి; అంత = తరువాత.

10.1-105-క.। పంకజముఖి = సౌందర్యవతి; **నీళ్ళాడఁను** - నీళాడను = ప్రసవించుటకు; **సంకటపడ** - సంకటబడన్ = నెప్పులుపడుతుండగా; ఖలుల = దుష్టుల; **మానసంబులనెల్లన్** - మానసంబులు = మనసులు; ఎల్లన్ = సమస్తమును; **సంకటముదోఁచె** - సంకటము = కీడులు; తోచెన్ = కనబడెను; **మెల్లన** - మెల్లనన్ = శాంతిగా; సంకటములు = బాధలు; లేమి = లేకపోవుటలు; **తోఁచె** - తోచెన్ = కనబడెను; **సత్పురుషులకున్** - సత్పురుషుల్ = సజ్జనుల; కున్ = కు.

10.1-106-సీ.| **స్వచ్ఛంబులై** - స్వచ్ఛంబులు = నిర్మలములు; ఐ = అయ్యి; పొంగె = పోటెత్తినవి; **జలరాసులేడునుగల** - జలరాసులేడును = సప్తసముద్రములు {సప్తసముద్రములు - 1లవణ 2ఇక్షు 3సురా 4సర్పి 5దధి 6క్షీర 7జల సముద్రములు ఏడు}; కల = అవ్యక్తమధురమైన; ఘోషణముల = మేఘధ్వనులతో; **మేఘంబులుఱిమె** - మేఘంబులున్ = మేఘములు; ఉఱిమెన్ = ఉఱిమినవి; **గ్రహతారకలతోడ** - గ్రహ = బుధాది గ్రహములతోటి; తారకల = అశ్వినాది చుక్కల; తోడన్ = తోటి; **గగనంబు** - గగనంబున్ = ఆకాశము; **రాజిల్లె** - రాజిల్లెన్ = ప్రకాశించెను; దిక్కులు = అష్టదిక్కులు; మిక్కిలి = అధికముగా; **తెలివిఁదాల్చెఁగమ్మని** - తెలివిన్ = తేటదనములను; తాల్చెన్ = ధరించెను; కమ్మని = సువాసనలు కల ; చల్లని = చల్లగానున్న; గాలి = వాయువులు; **మెల్లన** - మెల్లనన్ = మెత్తగా; **వీఁచె** - వీచెన్ = వీచినవి; **హోమానలంబు** - హోమానలంబున్ = హోమాగ్ని; చెన్నొంది = కాంతివంతమై; **వెలిఁగెఁగొలఁకులు** - వెలిగెన్ = ప్రకాశించెను; కొలకులు = సరోవరములు; **కమలాళి** - కమల = పద్మముల; అళి = తుమ్మెదల; **కులములై** - కులములు = సమూహములుకలవి; ఐ = అయ్యి; **సిరినొప్పెఁబ్రవిమలతోయలై** - సిరిన్ = కాంతిచేత; ఒప్పెన్ = చక్కగానుండెను; ప్ర = మిక్కలి; విమల = నిర్మలములైన; తోయంబులు = నీరు కలవి; ఐ = అయ్యి; **పాఱె** - పాఱెన్ = ప్రవహించెను; నదులు = ఏరులు.

10.1-106.1-తే.| **వరపురగ్రామఘోష** - వర = శ్రేష్ఠములైన; పుర = పట్టణంలు; గ్రామ = గ్రామములు; ఘోషన్ = గొల్లపల్లెలుగలది; **యై** - ఐ = అయ్యి; వసుధ = భూమండలము; **యొప్పె** - ఒప్పెన్ = అందగించెను; విహగ = పక్షుల; రుత = కూతలతో; పుష్ప = పూలతో; ఫలముల = పండ్లతో; **వెలసె** - వెలసెను = విలసిల్లెను; **వనములలరు** - వనములున్ = తోటలు; అలరు = పూల; **సోనలుగురిసిరయ్యమరవరులు** - సోనలు = జల్లులు; కురిసిరి = వర్షించిరి; ఆ = ఆ; అమర = దేవతా; వరులు = శ్రేష్ఠులు; దేవదేవుని = విష్ణుమూర్తిని; **దేవకీదేవిగనఁగ** - దేవకీ = దేవకి అనెడి {దేవదేవుడు - బ్రహ్మేంద్రాది దేవతలందరకు దేవుడైనవాడు, విష్ణువు}; దేవి = ఉత్తమురాలు; కనగ = ప్రసవించునప్పుడు.

10.1-107-క.| పాడిరి = గానములుచేసిరి; గంధర్వ = గంధర్వులలో {గంధర్వోత్తములు - చిత్రసేనాదులు }; ఉత్తములు = శ్రేష్ఠులు; ఆడిరి = నాట్యములాడిరి; **రంభాదికాంతలానందమునన్** - రంభాదికాంతలు = అప్సరసలు (రంభ ఊర్వశి తిలోత్తమ అలంబుస మున్నగువారు 23మంది) {రంభాదికాంతలు - అప్సరసలు (రంభ ఊర్వశి తిలోత్తమ అలంబుస మున్నగువారు 23మంది)}; ఆనందమునన్ = ఆనందముతో; **గూడిరి** - కూడిరి = చేరిఆనందించిరి; సిద్ధులు = సిద్ధులు {సిద్ధులు - విశ్వావసువు పరావసువు మొదలైనవారు}; **భయముల** - భయములన్ = బెదురుటను; వీడిరి = వదలివేసిరి; చారణులు = దేవయోని విశేషము; **మొరసె** - మొరసెన్ = మోగినవి; వేల్పుల = దేవతల యొక్క; భేరుల్ = నగారాలు, పెద్దడోళ్ళు.

10.1-108-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.1-109-క.| **సుతుఁగనె** - సుతున్ = పుత్రుని; కనెన్ = ప్రసవించెను; దేవకి = దేవకీదేవి; **నడురేయతి** - నడురేయి = అర్ధరాత్రి; అతి = మిక్కిలి; **శుభగతిఁదారలును** - శుభ = శుభ ఫలితములనిచ్చెడి; గతిన్ = విధముగ; తారలును =

నక్షత్రములు; గ్రహంబులునుండన్ - గ్రహంబులున్ = గ్రహములు; ఉండన్ = ఉండగా; దితిసుతనిరాకరిష్ణున్ = శ్రీకృష్ణుని {దితిసుతనిరాకరిష్ణుడు - దితియొక్క పుత్రులైన రాక్షసులను తిరస్కరించువాడు, విష్ణువు}; శ్రితవదనాలంకరిష్ణు = శ్రీకృష్ణుని {శ్రితవదనాలంకరిష్ణుడు - శ్రిత (ఆశ్రయించినవారి) వదన (మోములను) అలంకరిష్ణుడు (వికాసవంతము చేయు శీలముగల వాడు , ఆనందింపజేయు శీలముగల వాడు), విష్ణువు}; జిష్ణున్ = శ్రీకృష్ణుని {జిష్ణుడు - జయశీలుడు, విష్ణువు}; విష్ణున్ = శ్రీకృష్ణుని {విష్ణుడు - విశ్వమునకు వెలుపల లోపల వ్యాపించి యుండువాడు, హరి}.

10.1-110-క.| వెన్నునినతి - వెన్నుని = విష్ణుమూర్తిని; అతి = మిక్కిలి; ప్రసన్నునిఁగ్రన్ననగని - ప్రసన్నునిన్ = అనుగ్రహము కలవానిని ; క్రన్ననన్ = గబుక్కున; కని = చూసి; మెఱుఁగుఁబోఁడిగడునొప్పారెంబున్నమనాఁడు - మెఱుగుబోఁడి = సుందరి {మెఱుగుబోఁడి - మెఱుగు (కాంతివంతమైన) వోఁడి (పడతి), అందగత్తె}; కడున్ = మిక్కలి; ఒప్పారెన్ = అందగించెను; పున్నమ = పౌర్ణమి; నాడు = నాటి; కళానిధిఁగన్న - కళానిధిన్ = పూర్ణ చంద్రుని {కళానిధి - కళలు సమృద్ధిగా కలవాడు, చంద్రుడు}; కన్న = ప్రసవించెడి; మహేంద్రాశ = తూర్పుదిక్కు {మహేంద్రాశ - మహేంద్రుని యొక్క ఆశ (దిక్కు), తూర్పు}; చెలువుగలిగి - చెలువు = అందము; కలిగి = ఉండి; నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నరులకు ప్రభువు , రాజు}.

10.1-111-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

10.1-112-సీ.| జలధరదేహునాజానుచతుర్బాహు - జలధర = మేఘములవంటి {జలధరము - నీటిని ధరించునది , మేఘము}; దేహున్ = శరీరపురంగు కలవానిని; ఆజాను = మోకాళ్ళదాకా ఉండెడి; చతుర్ = నాలుగు (4); బాహున్ = చేతులు కలవానిని; సరసీరుహాక్షు - సరసీరుహ = పద్మములవంటి; అక్షున్ = కన్నుల కలవానిని; విశాలవక్షుఁజారు - విశాల = మిక్కలి వైశాల్యము కల; వక్షున్ = వక్షస్థలముకలవాననిని; చారు = అందమైన; గదా - గద = గద (కౌమోదకి); శంఖ = శంఖం (పాంచజన్యము) ; చక్ర = చక్రము (సుదర్శనము) ; పద్మ = తామర పుష్పములతో ; విలాసుఁగంఠ - విలాసున్ = విలసిల్లువానిని; కంఠ = కంఠమునందు; కౌస్తుభమణి = కౌస్తుభము అనెడి రత్నం ; కాంతి = వెలుగులుతో; భాసుఁగమనీయ - భాసున్ = ప్రకాశించువానిని; కమనీయ = చూడచక్కని; కటిసూత్ర - కటి = మొల; సూత్ర = నూలు; కంకణ = కంకణములు; కేయూరు - కేయూరున్ = దండకడియాలుగలవానిని; శ్రీవత్స = శ్రీవత్సము అనెడి ; లాంఛనాంచిత - లాంఛన = గురుతు, పుట్టుమచ్చ; అంచిత = మనోహరమైన; విహారునురు - విహారున్ = క్రీడించువానిని; ఉరు = అధికమైన; కుండల = చెవికుండలములు; ప్రభాయుత - ప్రభా = కాంతులతో; యుత = కూడిన; కుంతల = ముంగురులుగల; లలాటు - లలాటున్ = నుదురు కలవానిని; వైడూర్య = వైడూర్యము మున్నగు; మణిగణ - మణి = రత్నములు; గణ = అనేకములతో; వర - వర = శ్రేష్ఠమైన; కిరీటు - కిరీటున్ = కిరీటముగలవానిని.

10.1-112.1-తే.| బాలుఁబూర్ణేందు - బాలున్ = చిన్నపిల్లవానిని; పూర్ణ = నిండు; ఇందు = జాబిల్లి; రుచిజాలు - రుచి = మెరుపులు; చాలు = చాలాకలవానిని; భక్తలోకపాలు - భక్త = భక్తులు; లోక = అందరను; పాలున్ = కాపాడువానిని;

**సుగుణాలవాలుఁగృపావిశాలుఁ** - సుగుణ = మంచిగుణములకు {సుగుణములు - శమము దమము శాంతము సర్వజ్ఞత్వము మున్నగు మంచిగుణములు}; అలవాలము = ఉనికిపట్టైనవానిని; **జూచి** - చూచి = కనుగొని; తిలకించి = చూసి; పులకించి = సంతోషించి; చోద్యమంది = అబ్బురపడి; **యుబ్బి** - ఉబ్బి = ఉప్పొంగి; **చెలరేఁగి** - చెలరేగి = విజృంభించి; **వసుదేవుడుత్సహించె** - వసుదేవుడు = వసుదేవుడు; ఉత్సహించెన్ = ఉత్సాహముచెందెను.

10.1-113-క.| స్నానము = స్నానము, నీళ్ళుపోసుకొనుట; **చేయఁగరామిని నానందరసాబ్ధిమగ్నుఁడై** - చేయగరామిని = చేయలేకపోవుటచేత; ఆనంద = ఆనందమనెడి; రస = రసమునందు; మగ్నుడు = మునిగినవాడు; ఐ = అయ్యి; **విప్రులకున్** - విప్రుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; **ధేనువులంబదివేలను** - ధేనువులన్ = గోవులను; పదివేలను = పదివేలింటిని (10,000); **మానసమున** - మానసమునన్ = మనసునందు; **ధారవోసె** - ధారవోసెన్ = ధారాదత్తముచేసెను; మఱి = మరి; **యిచ్చుటకున్** - ఇచ్చుట = దానముచేయుట; కున్ = కు.

10.1-114-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; వసుదేవుండు = వసుదేవుడు.

10.1-115-క.| ఈ = ఇక్కడి; పురిటి = ప్రసవ; **యింటికుద్యద్దీపంబునుబోలి** - ఇంటి = గృహమున; కున్ = కు; ఉద్యత్ = మిక్కిలిప్రకాశించెడి; దీపంబున్ = దీపమును; పోలి = వలె; చాల = అధికముక; **దీపించె** - దీపించెన్ = ప్రకాశించెను; **నిజంబీ** - నిజంబున్ = తథ్యముగా; ఈ = ఈ; **పాపఁడు** - పాపడు = శిశువు; నలు = నాలుగు (4); మొగముల = ముఖములు కలిగిన; **యా** - ఆ = ఆ; **పాపనిగనిన** - పాపనిన్ = పుత్రుడైనబ్రహ్మను; కనిన = పుట్టించిన; మేటి = గొప్పవాడు; **యగునని** - అగును = అయ్యే ఉండును; అని = అని; భక్తిన్ = భక్తితో.

10.1-116-ఆ.| సాగి = సాగిలపడి {సాగిలపడుట - సాష్టాంగ నమస్కారము చేయుట}; **మ్రొక్కి** - మొక్కి = నమస్కరించి; లేచి = పైకి లేచి; **సరగున** - సరగునన్ = త్వరితముగ; **నొసలిపైఁగేలుదమ్మిదోయిఁగీలుకొలిపి** - నొసలి = నుదిటి; పైన్ = మీద; కేలు = చేతులు అనెడి ; తమ్మి = పద్మముల; దోయిన్ = జంటను; కీలుగొలిపి = తగిల్చి; **పాపఁడనక** - పాపడు = చిన్నపిల్లవాడు; అనకన్ = అనుకోకుండ; **వెఱక** - వెఱకన్ = వెనుదీయక; పాపని = శిశువును; మొదలింటి = పూర్వపు; **పోకలెల్లఁదలఁచి** - పోకలు = నడవడికలు; ఎల్లన్ = అన్నిటిని; తలచి = తర్కించుకొని; **పొగడఁదొడఁగె** - పొగడ = కీర్తించుట; తొడగెన్ = మొదలిడెను.

10.1-117-క.| ఏ = ఎటువంటి; **నిన్నునఖిలదర్శను** - నిన్నున్ = నిన్ను; అఖిల = సమస్తమును {అఖిల - సమస్తమైన చుర్దశభువనభాండములను}; దర్శనున్ = పాలించువానిని {దర్శనుడు - సాక్షీభూతముగ చూచువాడు}; **జ్ఞానానందస్వరూపు** - జ్ఞాన = జ్ఞానము; ఆనంద = ఆనందములను; స్వరూపు = తనరూపుగా కలవానిని; **సంతతునపరాధీనుని** - సంతతున్ = శాశ్వతుని; అపరాధీనుని = సర్వస్వతంత్రుని; **మాయాదూరుని** - మాయా = జననాది ఎల్లమాయలకు; దూరునిన్ =

పరమైనవానిని; **సూనునిఁగాఁగంటినిట్టి** - సూనిన్ = పుత్రుని; కంటిన్ = పుట్టించితిని, చూసితిని; ఇట్టి = ఇటువంటి; **చోద్యముగలదే** - చోద్యమున్ = అద్భుతము; కలదే = ఎక్కడైనా ఉన్నదా, లేదు.

10.1-118-క.| **అచ్చుగ** - అచ్చుగన్ = స్ఫుటముగ; నీ = నీ యొక్క; **మాయను** - మాయనున్ = మహిమచేత; మును = పూర్వము; **చెచ్చెరఁద్రిగుణాత్మకముగఁజేసిన** - చెచ్చెరన్ = శీఘ్రముగ; త్రిగుణాత్మకము = త్రిగుణములతోనేర్పడినది {త్రిగుణాత్మకము - త్రిగుణములుకలది , సత్వగుణముచేత ఇంద్రియాధిదేవతలను రజోగుణముచేత ఇంద్రియములను తమోగుణముచేత పంచమహాభూతములను కలిగినది}; కాన్ = అగునట్లు; చేసిన = చేసినట్టి; జగముల్ = భువనములను; చొచ్చిన = ప్రవేశించినవాని; **క్రియఁజొరకుందువు** - క్రియన్ = వలెనుండి; చొరకుందువు = ప్రవేశించకుందువు; చొచ్చుటయును = ప్రవేశించుట; లేదు = లేదు; లేదు = లేనేలేదు; **చొరకుండుటయున్** - చొరకుండుటయును = ప్రవేశించకపోవుటకూడ.

10.1-119-సీ.| **అదియునెట్లన** - అదియున్ = అలా; ఎట్లు = ఎలాకుదురుతుంది; అనన్ = అని అడిగినచో ; **మహదాదులఁబోలెడిదై** - మహత్ = మహతత్త్వము {మహదాదులు - అవ్యక్తము మహత్తు అహంకారము పంచమహాభూతములు}; ఆదులన్ = మున్నగువానిని; పోలెడిది = వంటిది; ఐ = అయ్యి; **వేఱువేఱ** - వేఱువేఱ = విభిన్నములు; **యై** - ఐ = అయ్యి; **యన్ని** - అన్ని = సమస్తమైన; **విధములగు** - విధములు = రకములవి; అగు = ఐన; **సూక్ష్మభూతంబులమర** - సూక్ష్మభూతంబల్ = శబ్ద స్పర్శ రూప రస గంధములు ; అమరన్ = అమరియున్నట్టి; **షోడశవికారములతోఁగూడి** - షోడశవికారముల = షోడశవికారముల {షోడశవికారములు - పంచప్రాణములు (5) అంతఃకరణ (1) జ్ఞానేంద్రియములు (5) కర్మేంద్రియములు (5)}; తోన్ = తోటి; కూడి = కలిసి; **విరాట్టనంగఁబరమాత్మునకు** - విరాట్టు = విశ్వరూపుడు; అనగన్ = అనెడి; పరమాత్మున్ = పరబ్రహ్మమునకు; కున్ = కు; **నీకుబఱపైన** - నీ = నీ; కున్ = కు; పఱపు = విశాలము; ఐన = అయినట్టి; మేను = దేహము; సంపాదించి = కల్పించుకొని; **యందులోఁబడియుఁబడక** - అందు = దాని; లోన్ = అందు; బడియున్ = చిక్కి, భోగసాధన కలిగి; పడక = చిక్కకుండగ, అతీతుడవై; **యుండు** - ఉండు = ఉండెడి; **సృష్టికి** - సృష్టి = మహదాదిసృష్టికి; మున్న = ముందు; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; కారణమున = కారణముచేత; **వానికి** - వాని = వాటి; కిన్ = కి; **లోనిభవంబుగలుగదట్లు** - లోనిభవంబు = లోనైనపుట్టుక; కలుగదు = సంభవించదు; అట్లు = ఆ విధముగ.

10.1-119.1-ఆ.| **బుద్ధినెఱుఁగననువైన** - బుద్ధిన్ = జ్ఞానముచేత; ఎఱుగను = తెలిసికొనుటకు; అనువు = వీలు; ఐన = అయినట్టి; **లాగునఁగలుగుచింద్రియముల** - లాగునన్ = విధముగ; కలుగుచున్ = ఉంటూ; ఇంద్రియముల = ఇంద్రియ {చతుర్దశేంద్రియములు - కర్మేంద్రియములు (5) జ్ఞానేంద్రియములు (5) అంతఃకరణ చతుష్టయము (4)}; **కడలనుండి** - కడలన్ = విషయములందు {అంతఃకరణచతుష్టయము - 1మనస్సునకు సంకల్పము 2బుద్ధికి నిశ్చయము 3చిత్తమునకు చింతనము 4అహంకారమునకు అహంభావము}; ఉండి = వర్తించియు; వాని = వాటికి; పట్టు = తగులము, సంబంధము; లేక = లేకుండగ; **వరుస** - వరుసన్ = క్రమముగా; **జగంబులఁగలసియుండి** - జగంబులన్ = సమస్తభువనములందు; కలసి =

చేరి; ఉండి = ఉన్నవాడవు; యైనఁగలయవెపుడు - ఐనన్ = అయినను; కలయవు = అంటవు; ఎప్పుడున్ = ఏకాలమునందును.

10.1-120-క.| సర్వము - సర్వమున్ = సమస్తలోకములు; నీలోనిదిగా - నీ = నీకు; లోనిదిన్ = లోపలనుండునది; కాన్ = కాగా; సర్వాత్ముఁడవాత్మవస్తుసంపన్నుఁడవై - సర్వాత్ముడవు = లోకమందున్నవాడవు {సర్వాత్ముడు - సకలభువనములంతటి అందునుండువాడు , విశ్వరూపుడు}; ఆత్మవస్తుసంపన్నుఁడవు = లోకాతీతుడవు {ఆత్మవస్తుసంపన్నుఁడు - ఆత్మ అనెడి వస్తువు యొక్క సమృద్ధిగలవాడవు, పరమాత్మ}; ఐ = అయ్యి; సర్వమయుఁడవగు - సర్వమయుడవు = లోకముధరించినవాడవు {సర్వమయుడు - సకలభువనములు కలిగినవాడు , విశ్వంభరుడు}; అగు = ఐన; నీకును - నీ = నీ; కును = కు; సర్వేశ్వర = హరి {సర్వేశ్వరుడు - సమస్తమైన సృష్టి స్థితి లయ తిరోధానానుగ్రహములను పంచకృత్యములకును ప్రభువు, విష్ణువు}; లేవు = కలుగవు; లోను = లోపలయును; సందులు = మధ్యయును; వెలియున్ = బడయటయును.

10.1-121-ఆ.| ఆత్మ = పరమాత్మవైననీ; వలనఁగలిగి - వలనన్ = వలన; కలిగి = జన్మించి; యమరు - అమరు = అమరియుండెడి; దేహాదులనాత్మకంటె - దేహ = శరీరము; ఆదులన్ = మున్నగువానిని; ఆత్మ = పరమాత్మ; కంటెన్ = కంటె; వేఱులవి - వేఱులు = భిన్నములైనవి; అవి = అవి; యటంచుదలఁచు - అట = అట; అంచున్ = అనుచు; తలచు = భావించెడి; వాఁడు - వాడు = అతడు; మూఢతముఁడుగావునఁనీశ - మూఢతముడు = అత్యధికమైనమూఢుడు {మూఢుడు - మూఢతరుడు - మూఢతముడు }; కావునన్ = కనుక; ఈశ = నారాయణ {ఈశుడు - పంచకృత్యములకు నియామకుడు, విష్ణువు}; విశ్వమెల్ల - విశ్వము = సృష్టి; ఎల్లన్ = అంతయును; నీవ = నీవే; వేఱు = నీకు భిన్నమైనది; లేదు = లేనేలేదు.

10.1-122-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

10.1-123-సీ.| గుణము = సత్వరజస్తమోగుణాలు; వికారంబుఁగోరికయును - వికారంబున్ = జన్మనమృత్యాది మార్పులు; కోరికయున్ = కర్మానుష్ఠాన వాంఛలు; లేని = లేనట్టి; నీ = నీ; వలన - వలనన్ = వలన; జగంబు - జగంబున్ = భువనములు; నెఱి - నెఱిన్ = నిండుగా; జనించుఁబ్రబ్బు - జనించున్ = పుట్టును; ప్రబ్బున్ = వర్ధిల్లును; లేదగునంచుఁబలుకుట - లేదగు = నశించును; అంచున్ = అనుచు; పలుకుట = చెప్పుట; తప్పుగాదీశుండవై - తప్పు = అసత్యము; కాదు = కాదు; ఈశుండవు = సర్వనియామకుండవు; ఐ = అయ్యి; బ్రహ్మమీవ - బ్రహ్మము = పరబ్రహ్మము; ఈవ = నీవే; యైన - ఐన = అయినట్టి; నినుఁగొల్చు - నినున్ = నిన్ను; కొల్చు = సేవించెడి; గుణములు = త్రిగుణములు; నీ = నీ యొక్క; యానతులు - ఆనతులు = ఉత్తరువులను; చేయ - చేయన్ = చేయుచుండగా; భటులశౌర్యంబులు - భటుల = సైనికుల యొక్క; శౌర్యంబులున్ = పరాక్రమములు; పతికి - పతి = ప్రభువున; కిన్ = కు; వచ్చు = చెందెడి; పగిది - పగిదిన్ = విధముగనే; నీ = నీ యొక్క; గుణముల - గుణములు = గుణములు; బాగులు = మేళ్ళు; నీవని - నీవి

= నీకు చెందినవే; అని = అని; తోఁచును - తోచును = అనిపించును; నీ = నీ యొక్క; మాయతోడఁగూడి - మాయ = అవ్యక్తమహిమ; తోడన్ = తోటి; కూడి = చేరి.

10.1-123.1-ఆ.| నీవు = నీవు; రక్త = ఎఱ్ఱని, రజస్; ధవళ = తెల్లని, సత్వ; నీల = నల్లని, తమస్; వర్ణంబుల - వర్ణంబులన్ = రంగులచే, గుణములతో; జగము - జగమున్ = ప్రపంచమును; చేయఁగావ - చేయన్ = సృష్టించ; కావన్ = పాలించ; సమయఁజూడఁదనరుదట్లు - సమయన్ = లయములుచేయ; చూడన్ = పూని; తనరుదు = ఒప్పుచుండుదువు; అట్లు = ఆ విధముగ; నేఁడు - నేడు = ఇవాళ; దైత్యుల - దైత్యులన్ = రాక్షసులను {దైత్యులు - దితి యొక్క సంతానము, రాక్షసులు}; దండింపఁబృథివిగావనవతరించితీశ - దండింపన్ = శిక్షించుటకు; పృథివిన్ = భూమండలమును; కావన్ = కాపాడుటకు; అవతరించితివి = పుట్టితివి; ఈశ = నారాయణ {ఈశుడు - సర్వనియామకుడు, విష్ణువు};

10.1-124-శా.| మింటన్ = ఆకాశమున, ఆకాశవాణి; మ్రోసినమ్రోత - మ్రోసిన = పలికిన; మ్రోత = పలుకులు; తాలిమినిలోమేండ్రింప - తాలిమిని = నిబ్బరమును; లోన్ = లోపల; మేండ్రింపన్ = పెల్లగింపగా; మున్ = పూర్వము; నీవు - నీవున్ = నీవు; నా = నా యొక్క ; యింటంబుట్టెదవంచుఁగంసుడుదొడిన్ - ఇంటన్ = కడుపున; పుట్టెదవు = జన్మించెదవు; అంచున్ = అనుచు; కంసుడు = కంసుడు; తొడిన్ = ఒకరితరువాతనొకరిని; హింసించె - హింసించెన్ = చంపెను; నీ = నీ; యన్నలంగంటంగూరుకుఁదేఁడునీ - అన్నలన్ = ముందుపుట్టినవారిని; కంటన్ = కంటిమీదకు; కూరుకున్ = నిద్రను; తేడు = తెచ్చుకోడు; నీ = నీ యొక్క ; యుదయమీ - ఉదయము = అవతరించుట; ఈ = ఈ; కారాజనుల్ - కారాజనులు = చెరసాలకాపలావారు; చెప్పగాఁబంటింపండెదురేఁగుదెంచు - చెప్పగాన్ = చెప్పగానే; పంటింపడు = ఉపేక్షింపడు; ఎదురు = ఎదుర్కొనుటకు; ఏగుదెంచున్ = వచ్చును; వడి - వడిన్ = శీఘ్రముగ; నీపై - నీ = నీ; పై = మీద; నేఁడు - నేడు = ఇవాళ; సన్నద్ధుఁడై - సన్నధుడు = సిద్ధపడినవాడు; ఐ = అయ్యి.

10.1-125-వ.| అనుచుండ - అనుచుండన్ = అనిపలుకుతుండగా; దేవకీదేవి - దేవకీ = దేవకి అనెడి; దేవి = ఉత్తమురాలు; మహాపురుషలక్షణుండును - మహాపురష = మహాపురుషుల యొక్క {మహాపురుషలక్షములు - సాముద్రిక శాస్త్రమున చెప్పబడిన శంఖ చక్ర వజ్ర పద్మ హలాది చిహ్నములు}; లక్షణుండును = లక్షణములు కలవాడు; విచక్షణుండును = జ్ఞాని నేర్పరి యైనవాడు ; సుకుమారుండునునైన - సుకుమారుండును = కోమలదేహముగలవాడు; ఐన = అయిన; కుమారునింగని - కుమారునిన్ = పుత్రుని; కని = కనుగొని, ఉద్దేశించి; కంసునివలని - కంసుని = కంసుని; వలని = మూలమున; వెఱపున - వెఱపునన్ = బెదురుతో; శుచిస్మితయై - శుచి = స్వచ్ఛమైన; స్మిత = చిరునవ్వుకలామె; ఐ = అయ్యి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-126-సీ.| అట్టిట్టిదనరానిదై - అట్టిది = అలాంటిది; ఇట్టిది = ఇలాంటిది; అనన్ = అనుటకు; రాని = వీలుకాని; మొదలై - మొదలు = మూలకారణము; ఐ = అయ్యి; నిండుకొన్నదై - నిండుకొన్నది = అంతటనువ్యాపించినది; ఐ = అయ్యి; వెలుఁగుచు - వెలుగుచున్ = ప్రకాశించుచు; గుణము = త్రిగుణా; లేనిదై - లేనిది = అతీతమైనది; ఐ = అయ్యి;

యొక్కచందంబుదై - ఒక్కచందంబు = నిర్వికారముకలది {ఒక్కచందము - షడ్భావవికారములు లేనిది }; ఐ = అయ్యి {షడ్వికారములు - 1ఆకలి 2దప్పిక 3శోకము 4మోహము 5ముసలితనము 6చావు}; కలదై - కలది = శాశ్వతముగనుండునది; ఐ = అయ్యి; నిర్విశేషమై - నిర్విశేషము = ఇంద్రియవిషయములులేనిది; ఐ = అయ్యి; క్రియ = కర్మవాసనగలపనులు; లేక = లేనిదై; చెప్పరానిదే - చెప్పన్ = నోటితో వివరించుటకు; రానిది = వీలుకానిది; ఏ = ఎట్టి; రూపమని - రూపము = స్వరూపము; అని = అని; శ్రుతులెప్పుడు - శ్రుతులు = వేదములు; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; నొడివెడి = చెప్పెడి; యా - ఆ = అట్టి; రూపమగుచునధ్యాత్మ - రూపము = స్వరూపముగలది; అగుచున్ = ఔతూ; అధ్యాత్మ = ఆత్మవిషయజ్ఞానమును; దీపమై - దీపము = ప్రకాశింపజేయునది; ఐ = అయ్యి; బ్రహ్మ = బ్రహ్మదేవుని; రెండవయర్థంబు = ద్విపరార్థమున, మహాప్రళయమున; తుది - తుదిన్ = చివరకు; జగంబులు - జగంబులున్ = అఖిలలోకములు; నశింపఁగఁబెద్దభూతగణము - నశింపన్ = లయమైపోగా; పెద్దభూతగణము = పంచమహాభూతములు {పంచమహాభూతములు - భూజలాగ్ని వాయువ్యాకాశములు}.

10.1-126.1-ఆ.| సూక్ష్మభూతమందుఁజొరగఁనా - సూక్ష్మభూతము = భూతాదియైన అహంకారము ; అందున్ = లో; చొరగన్ = లయముకాగా; ఆ = ఆ; భూతంబు = అహంకారము; ప్రకృతిలోనఁజొరఁగఁబ్రకృతి - ప్రకృతి = మహతత్త్వము; లోనన్ = అందు; చొరగన్ = లయముకాగా; ప్రకృతి = ప్రకృతి; పోయి = నశించి; వ్యక్తమందుఁజొరఁగ - వ్యక్తము = అయవ్యక్తతత్వము; అందున్ = లో; చొరగన్ = లయముకాగా; వ్యక్తమడంగను - వ్యక్తము = అయవ్యక్తతత్వము; అడంగును = నశించును; శేష = శేషుడు అనెడి ; సంజ్ఞ - సంజ్ఞన్ = పేరుతో; నీవు - నీవున్ = నీవు; చెలువమగుదు - చెలువము = ఒప్పువాడవు; అగుదు = అయ్యెదవు.

10.1-127-ఉ.| విశ్వము = ప్రపంచమును; లీలద్రిప్పుచునవిద్యకుజుట్టమవైన - లీలన్ = క్రీడగా; త్రిప్పుచున్ = నడిపించుచు (సృష్టిస్థితిలయల) ; అవిద్య = మాయ; కున్ = కు; చుట్టమవు = సంబంధించినవాడవు; ఐన = అయినట్టి; నీకుదా - నీ = నీ; కున్ = కు; తాన్ = తను; శాశ్వతమైన - శాశ్వతము = ఎప్పటికి ఉండునది; ఐన = అయినట్టి; కాలమిది - కాలము = కాలము; ఇది = ఇది; సర్వము - సర్వమున్ = సమస్తము; వేడబమందురట్టి - వేడబము = మాయ; అందురు = అంటారు; అట్టి = అటువంటి; విశ్వేశ్వర = ప్రపంచమునకుకర్తా; మేలుకుప్ప - మేలు = శుభములకు; కుప్ప = రాశియైనవాడ; నినునెవ్వఁడుఁగోరి - నినున్ = నిన్ను ; ఎవ్వడున్ = ఎవరైతే; కోరి = నిష్టతో; భజించువాడెపో - భజించున్ = సేవించునో; వాడెపో = అతడుమాత్రమే; శాశ్వతలక్ష్మి - శాశ్వత = ఎన్నడు చెడని; లక్ష్మి = సంపదలు; మృత్యుజయ - మృత్యు = మరణమునుండి; జయ = జయము; సౌఖ్యయుతుండగువాడు - సౌఖ్య = సుఖములతో; యుతుండు = కూడినవాడు; అగు = అగును; వాడు = వాడు; మాధవా = నారాయణా {మాధవుడు - మాధవి యొక్క భర్త విష్ణువు}.

10.1-128-మత్త.| ఒంటి - ఒంటిన్ = నిర్మానుష్యస్థలములందు; నిల్చి = ఉండి; పురాణ = పురాతన {పురాణయోగులు - సనక సనందన సనత్కుమార సనత్సుజాతాది మహర్షులు}; యోగులు = ఋషులు; యోగమార్గనిరూఢులై - యోగమార్గ = యోగవిధానమున; నిరూఢులు = మిక్కలిసేర్పరులు; ఐ = అయ్యి; కంటిమందురుగాని - కంటిమి = దర్శించితిమి;

అందురు = అంటారు; కాని = తప్పించి; నిక్కముగానరీ - నిక్కమున్ = సత్యమునకు; కానరు = చూడలేరు; ఈ = ఈ; భవదాకృతింగంటి - భవత్ = నీ యొక్క; ఆకృతిన్ = స్వరూపమును; కంటిన్ = చూడగలిగితిని; భద్రముఁగంటి - భద్రమున్ = శుభములను; కంటిన్ = పొందితిని; మాంసపుఁగన్నులంగనబోలదీ - మాంసపుకన్నులన్ = చర్మచక్షువులతో; కనన్ = చూచుటకు; పోలదు = సాధ్యముకాదు; ఈ = ఈ; తొంటి = ఆది; రూపుఁదొలంగఁబెట్టుము - రూపున్ = స్వరూపమును; తొలంగబెట్టుము = తొలగింపజేయుము; తోయజేక్షణ = నారాయణా {తోయజేక్షణుడు - తోయజము (తెల్లతామరల)లవంటి కన్నులు కలవాడు, విష్ణువు}; మ్రొక్కె దన్ = నమస్కరించెదను.

10.1-129-తే.| విలయకాలమందు - విలయ = ప్రళయ; కాలము = సమయము; అందున్ = లో; విశ్వంబు - విశ్వంబున్ = భువనములను; నీ = నీ యొక్క; పెద్ద = పెద్ద; కడుపులోన - కడుపు = గర్భము; లోనన్ = అందు; దాఁచు - దాచు = దాచెడి; కడిమి = సమర్థుడవైన; మేటి = శ్రేష్ఠుడవైన; నటుఁడవీవు - నటుడవు = నడిపించెడివాడవు; ఈవు = నీవు; నేఁడు - నేడు = ఇవాళ; నా = నా యొక్క; గర్భజుఁడవౌట - గర్భజుడవు = కడుపునపుట్టినవాడవు; ఔట = అగుట; పరమపురుష = నారాయణా {పరమపురుషుడు - అత్యున్నతమైన కారణభూతుడు, పురుషోత్తముడు, విష్ణువు}; వేడబంబుగాదె - వేడబంబు = మాయే; కాదే = కాదా, అవును.

10.1-130-త.| నళినలోచన = నారాయణా {నళినలోచనుడు - పద్మాక్షుడు, హరి}; నీవు - నీవున్ = నీవు; నిక్కము - నిక్కమున్ = నిజముగా; నాకుఁబుట్టెదవంచునీ - నా = నా; కున్ = కు; పుట్టెదవు = జన్మించెదవు; అంచున్ = అనుచు; ఈ = ఈ; ఖలుఁడు - ఖలుడు = దుష్టుడు; కంసుఁడు - కంసుడు = కంసుడు; పెద్ద = చాలా; కాలము = కాలమునుండి; కారయింటనడంచె - కారయింటన్ = చెరసాలలో; అడంచెన్ = అణచివేసెను; దుర్మలినచిత్తునినాజ్ఞజేయుము - దుర్మలిన = చెడ్డపాపపు; చిత్తున్ = బుద్ధి కలవానిని; ఆజ్ఞజేయుము = శిక్షింపుము; మమ్ముఁగావుము - మమ్మున్ = మమ్మలను; కావుము = కాపాడుము; భీతులన్ = బెదిరిపోయినవారము; నులుసు = ఏ లోపము, న్యూనత; లేక = లేకుండగ; ఫలించె - ఫలించెన్ = ఫలించినవి; నోచిన = నిష్టగా ఆచరించిన; నోములెల్లను - నోములు = వ్రతములు; ఎల్లను = అన్నియును; నీవయై - నీవున్ = నీవు; ఐ = కలుగుట అయ్యి.

10.1-131-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; దేవకీదేవి - దేవకీ = దేవకి అనెడి; దేవి = ఉత్తమురాలు; విన్నవించిననీశ్వరుండిట్లనియెనవ్వా - విన్నవించినన్ = మనవిచేయగా; ఈశ్వరుండు = విష్ణుమూర్తి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; అవ్వా = అమ్మా; నీవు - నీవున్ = నీవు; తొల్లి = పూర్వకాలపు; స్వాయంభువ = స్వాయంభువుడను; మన్వంతరంబున - మన్వంతరంబునన్ = మనువుకాలమునందు; పృశ్ని = పృశ్ని; యను - అను = అను పేరుగల; పరమపతివ్రతవు - పరమ = అత్యుత్తమ; పతివ్రతవు = పతివ్రతవు; వసుదేవుఁడు - వసుదేవుడు = వసుదేవుడు; సుతపుఁడను - సుతపుడు = సుతపుడు; అను = అనెడి; ప్రజాపతి = ప్రజాపతి; మీరిరువురును - మీరు = మీరు; ఇరువురును = ఇద్దరు ( 2); సృష్టికాలంబున - సృష్టికాలంబు = సృష్ట్యారంభకాలమున; బ్రహ్మపంపునంబెంపుననింద్రియంబులంజయించి - బ్రహ్మ = బ్రహ్మదేవుని; పంపునన్ = ఆజ్ఞమీదు; పెంపునన్ =

గౌరవముతో; ఇంద్రియంబులన్ = ఇంద్రియములను; జయించి = లొంగదీసుకొని; **తెంపున** - తెంపునన్ = తెగువతో; వాన = వర్షములు; గాలి = వాయువులు; **యెండ** - ఎండ = ఎండలు; **మంచులకు** - మంచుల = మంచుల; కున్ = కు; సైరించి = ఓర్చుకొని; **యేకలములై** - ఏకలములు = ఏకాంతులు, కూడినవారు; ఐ = అయ్యి; **యాకలములుదిని** - ఆకు = ఆకులు; ఆలములు = అలములు; తిని = ఆహారముగా తీసుకొని; **యే** - ఏ = ఎట్టి; **కలంకంబును** - కలంకంబున్ = సందేహము; లేక = లేకుండగ; **వేండ్రంబుగఁబండ్రెండువేల** - వేండ్రంబుగన్ = తీక్షణముగ; పండ్రెండువేల = పన్నెండువేల ( 12,000); దివ్యవర్షంబులు = దివ్యసంవత్సరములు; **తపంబుల** - తపంబులున్ = తపస్సులు; **నెపంబున** - నెపంబునన్ = అనెడి మిషలతో; మీ = మీ యొక్క ; **రూపంబులు** - రూపంబులున్ = ఆకృతులతేజస్సులు; **మెఱయ** - మెఱయన్ = కాంతివంతముకాగా; **యోజనాజపంబులుజేసి** - ఓజన్ = క్రమముగా; నా = నా యొక్క; జపంబులున్ = జపములను; చేసి = ఆచరించి; **డాసిపేర్చి** - డాసి = చేరి; పేర్చి = అతిశయించి; **యర్చింప** - అర్చింపన్ = సేవించగా; **మీకు** - మీ = మీ; కున్ = కు; **నాకుఁగలరూపుఁజూపి** - నాకుగల = నా యొక్క; రూపుజూపి = సాక్షాత్కారమిచ్చి; **యేను** - ఏను = నేను; **తిరంబులగు** - తిరంబులు = స్థిరములు; అగు = ఐన; వరంబులు = కోరికలు; **వేఁడుఁడనిన** - వేడుడు = కోరుకొనుడు; అనినన్ = అనగా; మీరు = మీరు; నా = నా యొక్క; **మాయంబాయని** - మాయన్ = మాయను; పాయని = తొలగని; **మోహంబున** - మోహంబునన్ = మోహమువలన; బిడ్డలు = సంతానము; లేని = లేనట్టి; **దొడ్డయడ్డంబున** - దొడ్డ = పెద్ద; అడ్డంబునన్ = ఇబ్బందివలన; **దుర్గమంబగునపవర్గంబుఁగోరక** - దుర్గమంబు = పొందరానిది; అగు = ఐన; అపవర్గంబున్ = మోక్షమును; కోరకన్ = కోరుకొనకుండగ; నా = నాకు; **యీడు** - ఈడు = సమానమైన; **కొడుకునడిగిన** - కొడుకున్ = పుత్రుని; అడిగినన్ = కోరుకొనగా; మెచ్చి = మెచ్చుకొని; **యట్ల** - అట్ల = ఆ విధముగనే; **వరంబిచ్చి** - వరంబున్ = వరమును; ఇచ్చి = ప్రసాదించి; **మీకేను** - మీ = మీ; కున్ = కు; ఏను = నేను; **పృశ్నిగర్భుండనునర్భకుండనైతి** - పృశ్నిగర్భుండు = పృశ్నికి పుట్టినవాడు; అను = అనెడి; అర్భకుండను = పిల్లవాడను; ఐతి = అయితిని; మఱియును = ఇంకను.

10.1-132-క.| **అదితియు** - అదితియున్ = అదితి; **కశ్యపుఁడనగా** - కశ్యపుడు = కశ్యపుడు; అనగా = అనగా; **విదితులరగు** - విదితులరు = తెలియబడినవారు; అగు = ఐన; **మీకుఁగుఱుచ** - మీ = మీ; కున్ = కు; కుఱుచ = పొట్టివాని; **వేషంబున** - వేషంబునన్ = ఆకృతితో; **నేనుదయించితి** - నేన్ = నేను; ఉదయించితిన్ = అవతరించితిని; **వామనుఁడనత్రిదశేంద్రానుజుడనై** - వామనుడు = వామనుడు; అనన్ = అనగా; త్రిదశేంద్ర = దేవేంద్రునికి {త్రిదశేంద్రుడు - త్రిదశు (దేవత)ల ఇంద్రుడు, దేవేంద్రుడు}; అనుజుండను = సోదరుడను; ఐ = అయ్యి; ద్వితీయ = రెండవ (2); భవమునన్ = జన్మమునందు.

10.1-133-క.| ఇప్పుడు = ప్రస్తుతము; **మూఁడవ** - మూడవ = మూడవ (3); **బాముునదప్పక** - బామునన్ = జన్మమునందు; తప్పకన్ = విడువకుండ; **మీకిరువురకునుఁదనయుఁడనైతింజెప్పితిఁబూర్వము** - మీ = మీ; కున్ = కు; ఇరువుర = ఇద్దర (2); కునున్ = కు; తనయుడను = పుత్రుడను; ఐతిన్ = అయినాను; చెప్పితిన్ = తెలియజేప్పితిని;

పూర్వము = ఇంతకుముందే; **మీయందెప్పటికిని** - మీ = మీ; అందున్ = కు; ఎప్పటికిని = ఎప్పటికి; లేదు = ఉండదు; **జన్మమిటపై** - జన్మము = పునర్జన్మము; ఇట = ఇక; పై = మీదట; **నాకున్** - నా = నా; కున్ = కు కూడ.

10.1-134-క.| **నందనుఁడనియుంబరమానందంబగు** - నందనుడు = పుత్రుడు; అనియున్ = అని; పరమానందము = మిక్కిలి ఆనందము ; అగున్ = కలుగును; **బ్రహ్మమనియు** - బ్రహ్మము = పరబ్రహ్మము; అనియున్ = అని; **ననుఁదలచుచు** - ననున్ = నన్ను; తలచుచున్ = భావించుచు; నా = నాకు చెందిన; **పెందెరువునొందెదరు** - పెందెరువున్ = పరమపదమును {పెందెరువు - పెంపు (ఉత్కృష్టమైన) తెరువు (దారి) , పరమపదము}; ఒందెదరు = పొందెదరు; నా = నా; **యందుల** - అందులన్ = ఎడల; **ప్రేమమున** - ప్రేమమునన్ = భక్తివలన; **భవమునందరు** - భవమున్ = పునర్జన్మను; అందరు = పొందరు; మీరల్ = మీరు.

10.1-135-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; పలికి = చెప్పి; **యీశ్వరుండా** - ఈశ్వరుండు = శ్రీహరి; ఆ = ఆ; **రూపంబు** - రూపంబున్ = ఆకృతిని; విడిచి = వదలివేసి.

10.1-136-క.| **ఱెప్పలిడక** - ఱెప్పలు = కనురెప్పలు; ఇడకన్ = మూయకుండగ; **తలిదండ్రులు** - తల్లిదండ్రులు = తల్లిదండ్రులు; **తప్పకఁదనుఁజూడ** - తప్పకన్ = విడువకుండగ; తనున్ = అతనిని; చూడన్ = చూచుచుండగా; **మాయఁదనరి** - మాయన్ = మహిమతో; తనరి = అతిశయించి; **లలితుఁడై** - లలితుడు = మిక్కిలి కోమలుడు; ఐ = అయ్యి; **యప్పుడటుగన్న** - అప్పుడ = అప్పుడే; అటు = అలా; కన్న = ప్రసవించబడిన; పాపని = బిడ్డ; **యొప్పున** - ఒప్పునన్ = వలె; వేడుకలు = వినోదపుచేష్టలు; **చేసెనొక** - చేసెన్ = చేసెను; ఒక = ఒకానొక; కొన్ని = కొన్ని; నృపా = రాజా.

10.1-137-వ.| అంత = అంతట; వసుదేవుండు = వసుదేవుడు; **తనకుంజేయవలసిన** - తన = అతని; కున్ = కు; చేయవలసిన = పూర్తిచేయవలసిన; **పనులీశ్వరుండైన** - పనులు = కార్యములు; ఈశ్వరుండు = భగవంతుడు; ఐన = అయినట్టి; **హరివలననెఱింగిన** - హరి = విష్ణుమూర్తి; వలనన్ = వలన; ఎఱింగిన = తెలుపబడిన; **వాడుగావున** - వాడు = వాడు; కావునన్ = కనుక.

10.1-138-క.| ఆ = ఆ; పురిటి = ప్రసవముజరిగిన; **యిల్లు** - ఇల్లు = నివాసమును; వెలువడి = బయటపడి; **పాపనిఁదరలించుకొనుచుఁబఱచెదననుచున్** - పాపనిన్ = చంటిపిల్లవానిని; తరలించుకొనుచున్ = తీసుకెళ్ళుచు; పఱచెదను = వేగముగా వెళ్ళెదను ; అనుచున్ = అని భావించుచు ; **రూపింప** - రూపింపన్ = నిశ్చయించుకొనగా; **నందుభార్యకుఁబాప** - నందు = నందుని యొక్క; భార్య = భార్య; కున్ = కు; పాప = బిడ్డ; **యగుచు** - అగుచున్ = ఔతు; **యోగమాయప్రభవించె** - యోగమాయ = యోగమాయాదేవి; ప్రభవించెన్ = పుట్టెను; నృపా = రాజా.

10.1-139-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.1-140-క.| బిడ్డనిఁగరముల - బిడ్డని = చంటిపిల్లవానిని; కరములన్ = చేతులతో; ఱొమ్మునఁనడ్డంబుగబట్టి - ఱొమ్మునన్ = వక్షస్థలమున; అడ్డంబున్ = అడ్డముగా; పట్టి = పట్టుకొని; పదములల్లన - పదములు = అడుగులు; అల్లనన్ = మెల్లగా; యిడుచున్ - ఇడుచున్ = వేయుచు; జడ్డనఁగావలి - జడ్డనన్ = తిన్నగా; కావలి = కాపలా; వారల - వారలన్ = వాళ్ళ యొక్క; యొడ్డుగడచి - ఒడ్డు = అడ్డమును; గడచి = దాటి; పురిటిసాల - పురిటిసాలన్ = ప్రసవగృహమును; యొయ్యన - ఒయ్యనన్ = చటుక్కున; వెడలెన్ = బయటపడెను.

10.1-141-వ.| అంతనట - అంతన్ = అప్పుడు; అట = అక్కడ.

10.1-142-క.| నందునిసతికి - నందుని = నందుని యొక్క; సతి = భార్య; కిన్ = కి; యశోదకుఁబొందుగ - యశోద = యశోద; కున్ = కు; పొందుగన్ = చక్కగా; హరియోగమాయ - హరి = విష్ణుమూర్తి యొక్క; యోగమాయ = యోగమాయాదేవి; పుట్టిన - పుట్టినన్ = జన్మించగా; మాయా = మాయ యొక్క; స్పందముననొక్క - స్పందమునన్ = ప్రభావము వలన; ఒక్క = ఒకానొకవిధమైన; యెఱుఁగమి - ఎఱుగమి = మైకము; క్రందుకొనియెనూరి - క్రందుకొనియెన్ = కమ్ముకొనెను; ఊరి = వ్రేపల్లెలోని; వారిఁగావలి - వారిన్ = వారిని; కావలి = కాపలా; వారిన్ = వాళ్ళను.

10.1-143-వ.| అప్పుడు = ఆ సమయమునందు; చప్పుడు = శబ్దము; కాకుండఁదప్పుటడుగులిడుచునినుపగొలుసుల - కాకుండన్ = అవ్వకుండగ; తప్పుటడుగులు = ఎత్తెత్తిఅడుగులు; ఇడుచున్ = వేస్తూ; ఇనపగొలుసుల = ఇనపసంకెళ్ళ; మెలుసులు = సంబంధములు, లింకులు; వీడినదాలంబులు - వీడినన్ = విడిపోగా; తాలంబులున్ = బీగములు; మహోత్తాలుండైన - మహా = మిక్కిలి; ఉత్తాలుండు = గొప్పవాడు; ఐన = అయిన; బిడ్డనికినడ్డంబుగాక - బిడ్డన్ = పిల్లవాని; కిన్ = కి; అడ్డంబు = అడ్డము; కాక = కాకుండగా; కీలూడి - కీలు = కీళ్ళు; ఊడి = వదలివేసి; వీడిపడి = విడిపోయి; యరళంబులు - అరళంబులు = తలుపులు; విరళంబులయిన - విరళంబులు = ఎడముగలవి; అయినన్ = కాగా; సరళంబులగు - సరళంబులు = ప్రతిబంధకములులేనివి; అగు = ఐన; మొగసాలలంగడచి - మొగసాలన్ = సింహద్వారములను; గడచి = దాటి; పాఁపఱేఁడు - పాపఱేడు = ఆదిశేషుడు {పాపఱేడు - పాప (సర్పము)లకు ఱేడు (రాజు), ఆదిశేషుడు}; వాకిళ్ళు - వాకిళ్ళున్ = ద్వారములను; మరల = మళ్ళా; మూయుచుఁబడగలెడగలుగ - మూయుచున్ = మూసివేయుచు; పడగలు = పడగలను; ఎడగలుగన్ = విశాలమగునట్లు; విప్పి = విడదీసి; కప్పి = గొడుగువలెకప్పి; యేచి - ఏచి = అతిశయించి; కాచికొని = కనిపెట్టుకొనియుండి; వెంటనంటిరాఁగదూఁగి - వెంటనంటి = వెనుకనే; రాగా = వస్తుండగా; తూగి = పూని; నడచునెడ - నడచున్ = వెళ్ళుతున్న; ఎడన్ = సమయమునందు.

10.1-144-క.| ఆ = ఆ; శౌరికిఁదెరువొసఁగెఁబ్రకాశోద్ధత - శౌరి = వసుదేవుని {శౌరి - శూరిని పుత్రుడు, వసుదేవుడు}; కిన్ = కి; తెరువు = దారి; ఒసంగెన్ = ఇచ్చెను; ప్రకాశ = బాగుగాకనబడుతు; ఉద్ధతన్ = అతిశయించిన; తుంగభంగ - తుంగ = పొడవైన; భంగ = అలలు; కలిత = కలిగిన; ధరాశాకాశ - ధర = భూమి; ఆశ = దిక్కులు; ఆకాశ = ఆకాశము కలది; యగు - అగు = ఐన; యమున = యమునానది; మును = ఇంతకుపూర్వము; సీతేశునకుఁబయోధి - సీతేశున్ = శ్రీరాముని

{సీతేశుడు - సీతాదేవి యొక్క భర్త , రాముడు}; కున్ = కు; పయోధి = సముద్రము {పయోధి - పయస్ (నీటి)కి నిధి , కడలి}; త్రోవ = దారి; యిచ్చిన - ఇచ్చిన = ఇచ్చిన; భంగిన్ = విధముగా.

10.1-145-వ.| ఇట్లు = ఈ విధముగ; యమున = యమునానది; దాఁటి - దాటి = దాటివేసి; దూఁటి - దూటి = త్వరితముగా; చని = వెళ్ళి; నందుని = నందుని యొక్క; మందంజేరి - మందన్ = పల్లెను; చేరి = ప్రవేశించి; యందమంద - అందు = అక్కడ; అమంద = గాఢమైన, మందంకాని; నిద్రంబొంది - నిద్రన్ = నిద్రను; పొంది = పోయి; యొడలెఱుంగని - ఒడలు = ఒల్లు; ఎఱుంగని = తెలియని; గొల్లలందెలుపనొల్లక - గొల్లలన్ = యాదవులకు; తెలుపన్ = తెలిజేయుటకు; ఒల్లకన్ = అంగీకరించకుడా; నిత్యప్రసాద - నిత్య = ఎల్లప్పుడును; ప్రసాద = నవ్వుమొగముగలామె; యగు - అగు = ఐన; యశోదశయ్యనొయ్యన - యశోదన్ = యశోద యొక్క; శయ్యన్ = పక్కమీద; ఒయ్యన్ = త్వరితముగా; చిన్నినల్లనయ్యనునిచి - చిన్ని = చిన్నపిల్లవాడైన; నల్లనయ్యను = శ్రీకృష్ణుని {నల్లనయ్య - నల్లని అయ్య , కృష్ణుడు}; చయ్యననయ్యవ్వకూఁతునెత్తుకొని - చయ్యనన్ = చటుక్కున; ఆ = ఆ; అవ్వ = అమ్మ యొక్క; కూతున్ = పుత్రికను; ఎత్తుకొని = చేతులలోకితీసుకొని; మరలనింటికిఁబంటింపక - మరలన్ = వెనుకకి; ఇంటి = తన నివాసమున; కిన్ = కి; పంటింపకన్ = సంకోచింపకుండగ; వచ్చి = వచ్చి; యచ్చిఱుతపాపను - ఆ = ఆ; చిఱుత = చిన్ని; పాపను = బిడ్డను; దేవకిప్రక్కంజక్కనిడి - దేవకి = దేవకీదేవి; ప్రక్కన్ = పక్కన; చక్కన్ = చక్కగా; ఇడి = పెట్టి.

10.1-146-క.| పదముల - పదములన్ = కాళ్లకు; సంకెలలిడుకొని - సంకెలల్ = సంకెళ్ళు; ఇడికొని = పెట్టుకొని; మదిఁదలఁకుచు - మదిన్ = మనసునమదు; అలకుచు = బెదురుతు; శూరసుతుడు = వసుదేవుడు {శూరసుతుడు - శూరుని యొక్క పుత్రుడు, వసుదేవుడు}; మందుఁడుబోలెన్ - మందుడు = ఏమి ఎరుగనివాని; పోలెన్ = వలె; బెదరుగల - బెదురు = బెరుకు; కల = ఉన్నట్టి; రీతి - రీతిన్ = విధముగా; దేహముగదలించుచునొదిఁగి - దేహమున్ = శరీరమును; కదిలించుచున్ = వణికించుచు; ఒదిగి = ముడుచుకొని; యుండె - ఉండెన్ = ఉండెను; గఱువతనమునన్ = గడుసుతనముతో.

10.1-147-క.| వనజాక్షునిఁదెచ్చుటయునుదన - వనజాక్షునిన్ = శ్రీకృష్ణుని {వనజాక్షుడు - వనజము (పద్మము)ల వంటి అక్షుడు (కన్నులు కలవాడు) , విష్ణువు}; తెచ్చుటయును = తీసుకువచ్చుట; తన = తన యొక్క ; సుతఁగొనిపోవుటయునుదానెఱుఁగక - సుతన్ = పుత్రికను; కొనిపోవుటయును = తీసుకెళ్ళుట; తాన్ = ఆమె; ఎఱుగకన్ = తెలియక; మూఁగిన - మూగిన్ = ముంచుకొచ్చిన; నిద్రఁజొక్కి - నిద్రన్ = నిద్ర యందు; చొక్కి = మైమరచిపోయి; యుండెను - ఉండెను = ఉండెను; వనజాక్షి = అందగత్తె {వనజాక్షి - పద్మాక్షి, సుందరి}; యశోద = యశోదాదేవి; రేయి = ఆ రాత్రి; వసుధాధీశా - వసుధాధీశ = రాజా {వసుధాధీశుడు - భూమికి ప్రభువు, రాజు}.

10.1-148-సీ.| అంత - అంతన్ = అప్పుడు; బాలిక = ఆ ఆడపిల్ల; యావురని - ఆవురు = ఆ...; అని = అనుచు; యేడ్చు - ఏడ్చు = రోదించెడి; చిఱుచప్పుడాలించి - చిఱు = చిన్న; చప్పుడున్ = శబ్దమును; వేకన - వేకనన్ = వేకువజామున;

నాఁకయింటి - నాకయింటి = చెరసాల; కావలివారలు = కాపలావాళ్ళు; మేల్కని = నిద్రలేచి; చూచి = పరిశీలనగాచూసి; తలుపుల = ద్వారముల యొక్క; తాళముల్ = బీగములు; తొంటివిధముననుండఁదెలిసి - తొంటి = ఇంతకుముందు; విధమునన్ = విధముగానే; ఉండన్ = ఉన్నట్లుగా; తెలిసి = చూసుకొని; చక్కనవచ్చి - చక్కనన్ = చక్కగా; వచ్చి = వచ్చి; దేవకి = దేవకీదేవి; నీళ్ళాడె - నీళ్ళాడెన్ = ప్రసవించెను; రమ్ము = రా; రమ్మని - రమ్ము = రా; అని = అని; భోజరాజుతోడఁజెప్పిననాతఁడు - భోజరాజు = కంసుని {భోజరాజు - బోజదేశమునకు రాజు, కంసుడు}; తోడన్ = తోటి; చెప్పినన్ = తెలుపగా; ఆతడున్ = అతను; చిడిముడిపాటుతోఁదల్పంబు - చిడిముడిపాటు = తొట్రుపాటు; తోన్ = తోటి; తల్పంబున్ = మంచము; పై - పైన్ = మీంచి; లేచి = లేచి; తత్తఱమున - తత్తఱమునన్ = తొందరలో.

10.1-148.1-తే.| వెండ్రుకలు - వెండ్రుకల్ = తలవెంట్రుకలు; వీడఁబైచీర - వీడన్ = వీడిపోగా; పైన్ = వంటిమీది; చీర = బట్ట; వ్రేలియాడ - వ్రేలి = వేళ్ళాడుతుండగ; తాల్మి = ధైర్యము; కీలూడ - కీలూడన్ = చెదిరిపోగా; రోషాగ్ని - రోష = కోపము అనెడి; అగ్నిన్ = అగ్నితోటి; భూరి = అత్యధికమైన; వైరంబుతోఁగూడఁబురిటియింటి - వైరంబున్ = శత్రుత్వము; తోగూడన్ = కలిగియుండి; పురిటియింటి = ప్రసవగృహము; జాడఁజనుదెంచి - జాడన్ = దారిని; చనుదెంచి = వచ్చి; యా - ఆ = ఆ; పాపఁజంపఁగదియ - పాపన్ = ఆ బిడ్డను; చంపన్ = వధించుటకు; కదియన్ = దగ్గరకురాగానే.

10.1-149-వ.| అంత - అంతన్ = అప్పుడు; దేవకీదేవి - దేవకీ = దేవకి అనెడి; దేవి = ఉత్తమురాలు; యడ్డంబు - అడ్డంబు = అడ్డుకొన; వచ్చి = వచ్చి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-150-ఉ.| అన్న = పెద్దసోదరుడా; శమింపుమన్న - శమింపుము = ఓర్చుకొనుము; అన్న = తండ్రి; తగదల్లుఁడుగాఁడిది - తగదు = ఇది మంచిదికాదు; అల్లుడు = నీకు అల్లుడయ్యే బాలుడు; కాడు = కాడు; ఇది = ఈమె; మేనగోడలౌ - మేనకోడలు = మేనకోడలు (ఆడపిల్ల); ఔ = అగును; మన్ననజేయుమన్న - మన్ననజేయుము = మన్నింపుము; అన్న = తండ్రి; విను = వినుము; మానినిఁజంపుట - మానినిన్ = స్త్రీని; చంపుట = వధించుట; రాచపాడిగాదన్న - రాచ = క్షత్రియులకు; పాడి = తగినది; కాదు = కాదు; అన్న = తండ్రి; సుకీర్తివై - సు = మంచి; కీర్తివి = కీర్తికలవాడు; ఐ = అయ్యి; మనఁగదన్న - మనన్ కద = బ్రతుకుము; అన్న = తండ్రి; మహాత్ములు = గొప్పవారు; పోవు = నడచెడి; త్రోవఁబోవన్న - త్రోవన్ = దారిలో; పోవు = వెళ్ళుము; అన్న = తండ్రి; భవత్సహోదరిఁగదన్న - భవత్ = నీ యొక్క; సహోదరిన్ = తోడబుట్టినదానిని; కద = కదా; అన్న = తండ్రి; నినున్ = నిన్ను; శరణంబు - శరణంబున్ = రక్షణముకై; వేడెదన్ = ప్రార్థించెదను.

10.1-151-క.| కట్టా = అయ్యో; యార్గురు - ఆర్గురు = ఆరుగురు (6); కొడుకులఁబట్టి - కొడుకులన్ = నా పుత్రులను; పట్టి = పట్టుకొని; వధించితివి = చంపేసితివి; యాఁడుఁబడుచిది - ఆడుపడుచు = ఆడపిల్ల; ఇది = ఈమె; కోడల్ = మేనకోడలు (ఆడపిల్ల); నెట్టన - నెట్టనన్ = అక్కరతో; చంపఁగవలెనే - చంపగన్ = వధించవలెనా; కట్టిఁడివిగదన్న - కట్టిడివి =

కఠినాత్ముఁడవు; కద = కదా; అన్న = అయ్య; యన్న - అన్న = సోదరుడా; కరుణింపఁగదే - కరుణింపగదే = దయచూపుము.

10.1-152-క.| పుత్రుడు = కొడుకు; నీ = నీ యొక్క; బ్రతుకునకును - బ్రతుకున్ = జీవితమున; కును = కు; శత్రుండని - శత్రుండు = విరోధి; అని = అని; వింటిగాన - వింటిన్ = విన్నావు; కాన = కనుక; సమయింపఁదగున్ - సమయింపన్ = వధించుటకు; తగున్ = యుక్తము అగును; పుత్రులకు - పుత్రుల్ = కొడుకుల; కున్ = కు; నోమనైతిని = నోచుకొనలేదు పోనీ; పుత్రీ = కూతురును; దానంబుజేసి - దానంబున్ = దానము; చేసి = చేసి; పుణ్యముఁగనవే - పుణ్యమున్ = పుణ్యమును; కనవే = మూటగట్టుకొనుము.

10.1-153-వ.| అని = అని; పయ్యెదఁజక్కఁగ - పయ్యెదన్ = కొంగును; చక్కగన్ = చక్కగా; సవరించుకొనుచుఁబలవరించుచు - సవరించుకొనుచున్ = సరిచేసుకొనుచు; పలవరించుచున్ = మొత్తుకొనుచుండగా; భ్రాంతిపడి = కలవరపడిపోయి; కూఁతుంగ్రక్కుననక్కునంజక్క - కూతున్ = పుత్రికను; గ్రక్కునన్ = తటాలున; అక్కునన్ = రొమ్మునందు; చక్కన్ = చక్కగా; హత్తుకొని = చేర్చిపట్టుకొని; చెక్కుచెక్కున - చెక్కు = చెంపకు; చెక్కున = చెంపని; మోపి = ఆన్చి; చక్కననుత్తరీయాంచలంబున - చక్కనన్ = ఒప్పుగా; ఉత్తరీయాంచలంబున = పైటచెఱగుతో; సంచలతంగప్పి - సంచలతన్ = ఖంగారును; కప్పి = కప్పిపుచ్చుకొని; చప్పుడుగాఁగుయ్యిడనయ్యెడంగ్రయ్యంబడి - చప్పుడుగాన్ = గట్టిగా; కుయ్యిడన్ = రోదించగా; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు; క్రయ్యంబడి = కలియబడి; వాఁడు - వాడు = అతను; పోఁడిమి - పోడిమి = పద్ధతి; చెడఁదోబుట్టువుందిట్టి - చెడన్ = తప్పి; తోబుట్టువున్ = చెల్లెలిని; తిట్టి = దూషించి; చిట్టిపట్టినావురని - చిట్టి = చిన్ని; పట్టిన్ = పాపను; ఆవురు = ఆ...; అని = అని; వాపోవఁగావరంబుననడుగులొడిసి - వాపోవగన్ = ఏడ్చుచుండగా; కావరంబునన్ = గర్వముతో; అడుగులు = కాళ్ళు; ఒడిసి = ఒడిసిపట్టికొని; తిగిచి = లాగిపెట్టి; వడింబెడిసిపడంబుడమిపైంబడవ్రేసిననబ్బాలయు - వడిన్ = వేగముగా; బెడిసిపడన్ = మిటడిసిపాటుతో; పుడమి = నేల; పైన్ = మీదకి; పడవేసినన్ = విసిరికొట్టగా; ఆ = ఆ; బాలయున్ = ఆడపిల్ల; నేలంబడక - నేలన్ = నేలమీద; పడకన్ = పడిపోకుండ; లీలనెగసి - లీలన్ = అద్భుతముగా; ఎగసి = ఎగిరి; నవ్య = సరికొత్త; దివ్య = దివ్యమైన; మాలికా = పూలమాలలతో; గంధ = సువాసన; బంధుర = తరుచైన; మణిహారాంబరాద్యలంకార - మణి = రత్నాల; హార = దండలు; ఆది = మున్నగు; అలంకార = భూషణములతో; మనోహారిణియు - మనోహారిణియున్ = అందమైనది; గదా = గద; శంఖ = శంఖము; చక్ర = చక్రము; పద్మ = పద్మము; శర = బాణములు; చాపాసి - చాప = విల్లు; అసి = ఖడ్గము; శూలధారిణియునై - శూల = శూలము; ధారిణియున్ = ధరించినామె; ఐ = అయ్యి; యెనిమిది - ఎనిమిది = ఎనిమిది (8); కరంబులంగరంబొప్పుచు - కరంబులన్ = చేతులతో; కరంబున్ = మిక్కిలి; ఒప్పుచున్ = ప్రకాశించుచు; సిద్ధ = సిద్ధులు; చారణ = చారణులు; కిన్నర = కిన్నరులు; గరుడ = గురుడులు; గంధర్వాది - గంధర్వ = గంధర్వులు; ఆది = మున్నగు; వైమానికనికాయంబు - వైమానిక = దేవయోనివిశేషముల {వైమానికులు - విమానములందు సంచరించువారు, దేవయోని విశేషములు}; నికాయంబు = సమూహములు; కానుకలిచ్చి - కానుకలు = బహుమతులు; ఇచ్చి = సమర్పించి;

**పొగడనెగడుచునచ్చరల** - పొగడన్ = స్తోత్రములు చేయుచుండ ; నెగడుచున్ = ప్రకాశించుచు; అచ్చరల = అప్సరసల యొక్క; **యాటపాటలకు** - ఆట = నాట్యములు; పాటల = గానముల; కున్ = కు; **మెచ్చుచు** - మెచ్చుచున్ = మెచ్చుకొనుచు; **మింటనుండికంటఁబడి** - మింటన్ = ఆకాశము; నుండి = నుండి; కంటబడి = కనిపించి; **కంటుపడఁగంసునికిట్లనియె** - కంటుపడన్ = కసిదీర; కంసున్ = కంసుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ ; అనియె = పలికెను;

10.1-154-ఉ.| **తెంపరివై** - తెంపరివి = తెగువకలవాడవు; ఐ = అయ్యి; పొరింబొరిని = వరుసగా; దేవకి = దేవకి యొక్క; **బిడ్డలఁజిన్ని** - బిడ్డలన్ = పుత్రులను; చిన్ని = చంటి; **కుఱ్ఱలంజంపితివింకనైననుపశాంతి** - కుఱ్ఱలన్ = పిల్లవాళ్ళను; చంపితివి = వధించినావు; ఇంకన్ = ఇంతటితో; ఐననున్ = అయిన; ఉపశాంతి = ఓర్పు; వహింపక = పట్టకుండ; **ఱాలమీఁదనొప్పింపితివిస్సిరో** - ఱాల = రాళ్ళ; మీదన్ = పైన; నొప్పింపితి = కొట్టితివి; ఇస్సిరో = ఛీ; **యిదియు** - ఇదియున్ = ఇదికూడ; బీరమె = మగతనమేనా, కాదు; నా = నాకు; సరసన్ = తోడనే; జనించి = పుట్టి; నిన్ = నిన్ను; **జంపెడు** - చంపెడు = వధించెడి; **వీరుఁడొక్క** - వీరుడు = శూరుడు; ఒక్క = ఒకానొక; **దెస** - దెసన్ = పక్కన; **సత్కృతినొందెడు** - సత్కృతిన్ = సమ్మానములను, మంచిగ చూడబడుట ; ఒందెడున్ = పొందుచున్నాడు; వాడు = అతను; దుర్మతీ = చెడ్డబుద్ధిగలవాడా.

10.1-155-వ.| అని = అని; పలికి = చెప్పి.

10.1-156-క.| మహనీయ = మిక్కిలిగొప్పదైన; **గుణాస్పదయై** - గుణ = సుగుణములకు; ఆస్పద = ఉనికిపట్టు; ఐ = అయ్యి; **మహిలోనా** - మహి = భూలోకము; లోన్ = అందు; ఆ = ఆ; దేవి = దేవత; జనము = ప్రజలు; మన్నింపంగా = పూజించుచుండగా; బహు = అనేకమైన; నామ = పేర్లు కల; **నివాసంబుల** - నివాసంబులన్ = స్థలములందు; బహు = అనేకమైన; **నామములంజరించె** - నామములన్ = పేర్లతో; చరించెన్ = వర్తిల్లెను; **భద్రాత్మికయై** - భద్రాత్మిక = శుభములనిచ్చునది; ఐ = అయ్యి.

10.1-157-వ.| **అంతనాబోటి** - అంతన్ = అంతట; ఆ = ఆ; బోటి = ఆమె; పలికిన = చెప్పిన; కలికి = చతురమైన; పలుకులు = మాటలు; **ములుకులై** - ములుకులు = బాణములు; ఐ = అయ్యి; **చెవులఁజిలికిననులికిపడి** - చెవులన్ = చెవులయందు; చిలికినన్ = సోకగా; ఉలికిపడి = అదిరిపోయి; **జళుకుగదిరిన** - జళుకు = దిగులు; కదిరిన = పుట్టిన; **మనంబున** - మనంబునన్ = మనసుతో; **ఘనంబుగ** - ఘనంబుగా = మిక్కిలి అధికముగా; **వెఱఁగంది** - వెఱగంది = బెదిరిపోయి; కంది = సంతాపించి; కుందెడు = దుఃఖించెడి; **దేవకీవసుదేవుల** - దేవకీ = దేవకి; వసుదేవులన్ = వసుదేవులను; రావించి = పిలిపించి; **యాదరంబున** - ఆదరంబునన్ = ఆత్మీయతతో; గారవించి = మన్నించి; చేరి = దగ్గరకుపోయి; **వారితోనిట్లనియె** - వారి = వారల; తోన్ = తోటి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-158-ఉ.| **పాపుఁడ** - పాపుడన్ = పాపముచేసినవాడను; **బాలఘాతకుఁడ** - బాల = శిశువులను; ఘాతకుడన్ = చంపినవాడను; **బంధువిరక్తుఁడ** - బంధు = చుట్టములపై; విరక్తుడన్ = ప్రేమలేనివాడను; **దుష్టచిత్తుఁడన్** - దుష్టచిత్తుడన్ = చెడ్డబుద్ధిగలవాడను; **గోపనుఁడన్** - కోపనుడన్ = అధికకోపము కలవాడను ; **జరన్మృతుఁడఁగ్రూరుఁడ** - చరత్ = తిరుగుతున్న; మృతుడన్ = శవముతో సమానుడను ; క్రూరుడన్ = కఠినుడును; బ్రాహ్మణహంత = బ్రహ్మహత్యచేసెడివాని; **భంగి** - భంగిన్ = వలె; మీ = మీ యొక్క; **పాపలజంపితిన్** - పాపలన్ = పిల్లలను; చంపితిన్ = వధించితిని; **బయలిపల్కుల** - బయలి = ఆకాశవాణి; పల్కులన్ = మాటలను; **నమ్మితి** - నమ్మితిన్ = విశ్వసించితిని; **సాధులార** - సాధులారా = సజ్జనులులారా; నా = నా యొక్క; **పాపములుగ్గడింపక** - పాపములున్ = పాపపుపనులను; ఉగ్గడింపక = ఉదహరింపకుండ; **కృపాపరులై** - కృపాపరులు = దయగలవారు; ఐ = అయ్యి; కనరే = చూడండి; శమింపరే = శాంతించండి.

10.1-159-ఉ.| **ఒక్కెడఁబ్రాణులందఱు** - ఒక్క = ఒకానొక; ఎడన్ = చోట; **నిజోచిత** - నిజ = తమకు; ఉచిత = తగిన; **కర్మములోలిఁద్రిప్పఁగానొక్కొక** - కర్మముల్ = పనులను; ఓలిన్ = క్రమముగా; త్రిప్పగా = నడిపించుతుండగా; ఒక్కొక్క = ఒకటితరువాత ఒకటి ; **మేనితోబొడమి** - మేని = దేహముల; తోన్ = తోటి; పొడమి = పుట్టి; **యొక్కొక** - ఒక్కొక్క = వేరువేరువిధముల; త్రోవను = దారులందు; **రాకపోకలంజిక్కులఁబొందుచుండుదురు** - రాకపోకలన్ = జననమరణములందు; చిక్కులన్ = ఇక్కట్లను; పొందుచుండుదురు = అనుభవించెదరు; చెల్మిని = స్నేహభావముతో; **సంసృతితోడఁబాయలేరెక్కడి** - సంసృతి = సంసార లంపటము; తోడన్ = నుండి; పాయలేరు = విడివడలేరు; ఏన్ = నేను; ఎక్కడి = ఎక్కడి; హంత = చంపినవాడను; మీ = మీ యొక్క; **శిశువులెక్కడి** - శిశువుల్ = పిల్లలు; ఎక్కడి = ఎక్కడి; హన్యులు = హత్యచేయబడినవారు; **దూఱనేటికిన్** - దూఱన్ = దూషించుట; ఏటికిన్ = ఎందుకు.

10.1-160-క.| **పగతురఁజెఱిచితిననియును** - పగతురన్ = శత్రువులను; చెరచితిన్ = వధించితిని; అనియునున్ = అని; **బగతురచేఁజెడితిననియు** - పగతుర = వైరుల; చేన్ = వలన; చెడితిని = పాడైపోతిని; అనియున్ = అని; **బాలుఁడు** - బాలుడు = తెలివితక్కువవాడు; **తలఁచున్** - తలచున్ = భావించును; **బగ** - పగ = శతృత్వము; చెలుములు = స్నేహములు; **లేవాత్మకుఁబగ** - లేవు = ఉండవు; ఆత్మ = ఆత్మ; కున్ = కి {బగచెలుములకీలు కర్మబంధము సుండీ}; పగ = శతృత్వము; చెలుముల = మిత్రత్వముల; కీలు = మర్మము, సంబంధము; కర్మ = చేసికొన్నకర్మలకు; బంధము = సంబంధించినవి; సుండీ = సుమా.

10.1-161-వ.| అని = అని; పలికి = చెప్పి; **కన్నీరునించి** - కన్నీరు = కన్నీటిని; నించి = కార్చి; వగచి = విచారించి; **వెఱచుచు** - వెఱచుచున్ = బెదురుతూ; **దేవకీవసుదేవుల** - దేవకీ = దేవకి; వసుదేవుల = వసుదేవుల యొక్క ; **పాదంబులఁబట్టుకొని** - పాదంబులన్ = కాళ్ళు; పట్టుకొని = పట్టుకొని; **సంకెలలు** - సంకెలలన్ = సంకెళ్ళను; విప్పించి = ఊడదీయించి; మిక్కిలి = అధికమైన; **యక్కఱగల** - అక్కఱ = ప్రీతి; కల = కలిగిన; **వాక్యంబులనైక్యంబులు** - వాక్యంబులన్ = మాటలతో; ఐక్యంబులు = దగ్గరితనములు; **నెఱపిన** - నెఱపినన్ = నడపగా; **వారునుబరితప్తుండైన** - వారును = వారు;

పరి = మిక్కిలి; తప్తుండు = పాశ్చాత్తాపముపడువాడు; ఐన = అయినట్టి; **కంసునిఁజూచి** - కంసునిన్ = కంసుని; చూచి = కనుగొని, ఉద్దేశించి; **రోషంబునుబాసిరంతనా** - రోషంబునున్ = కోపమును; పాసిరి = విచిచిపెట్టిరి; అంతన్ = అంతట; ఆ = ఆ; వసుదేవుండు = వసుదేవుడు; **బావకిట్లనియె** - బావ = భార్యకి అన్న; కిన్ = తోటి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.1-162-శా.| బావా = బావా; నీ = నీ యొక్క; వచనంబు = మాట; నిక్కము = నిజమే; సుమీ = సుమా; ప్రాణుల్ = జీవులు; **గతజ్ఞానులై** - గత = పోయిన; జ్ఞానులు = విజ్ఞానముకలవారు; ఐ = అయ్యి; **నీవేనంచును** - నీవు = నీవు; ఏను = నేను; అంచునున్ = అనుచు; లోభ = లోభము; మోహ = మోహము; మద = మదము; భీ = భీతి; నిర్మిత్రతామోద = స్నేహంగీకార రాహిత్యము ; **శోకావేశంబులనొండొరుంబొడుతురేకాకారుఁడై** - శోక = దుఃఖము; ఆవేశంబులన్ = ఆవేశములతో; ఒండొరున్ = ఒకరినొకరు; పొడుతురు = చంపెదరు; ఏకాకారుడు = అఖండస్వరూపుడు; ఐ = అయ్యి; **సర్వరూపావిష్టుండగునీశ్వరుందెలియలేరన్యోన్య** - సర్వ = సమస్తమైన; రూప = రూపములజీవులందు; ఆవిష్టుండు = ఉన్నవాడు; అగు = ఐన; ఈశ్వరున్ = భగవంతుని; తెలియ = తెలిసికొన; లేరు = లేరు; అన్యోన్య = ఒకిరిపైనొకరు; **విభ్రాంతులై** - విభ్రాంతలు = నమ్మలేనివారు; ఐ = అయ్యి.

10.1-163-వ.| అని = అని; **యిట్లుప్రసన్నులైన** - ఇట్లు = ఈ విధముగ; ప్రసన్నులు = అనుకూలురు; ఐన = అయినట్టి; **దేవకీవసుదేవుల** - దేవకీ = దేవకీదేవి; వసుదేవుల = వసుదేవుల; **యనుజ్ఞబడసి** - అనుజ్ఞ = శలవు; పడసి = తీసుకొని; **కంసుండింటికింజని** - కంసుండు = కంసుడు; ఇంటికిన్ = తన నివాసమున; కిన్ = కి; చని = వెళ్ళి; **యా** - ఆ = ఆ; రేయి = రాత్రి; గడపి = గడపి; **మఱునాఁడు** - మఱునాడు = మర్నాడు; **ప్రొద్దునం గ్రద్దనం దనకుంబరతంత్రులగు** - ప్రొద్దునన్ = ఉదయమే; క్రద్ధనన్ = త్వరితముగ; తన = అతని; కున్ = కి; పరతంత్రులు = మిక్కిలి అనుకూలురు ; అగు = ఐన; **మంత్రుల** - మంత్రులన్ = మంత్రులను; రావించి = పిలిపించి; **యోగనిద్రవలనందా** - యోగనిద్ర = యోగమాయ; వలనన్ = నుండి; తాన్ = అతను; వినిన = విన్నట్టి; **వృత్తాంతంబంతయు** - వృత్తాతంబు = వర్తమానము; అంతయున్ = అంతా; **మంతనంబుననెఱింగించిననపుడు** - మంతనంబునన్ = ఏకాంతమున; ఎఱింగించినన్ = తెలుపగా; అపుడు = అప్పుడు; **వారలతనికిట్లనిరి** - వారలు = వారు; అతని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనిరి = చెప్పిరి.

10.1-164-క.| **ఇట్టయినఁదడయనేటికి** - ఇట్టయినన్ = అలా అయితే ; తడయన్ = ఆలస్యముచేయుట; ఏటికిన్ = ఎందుకు; **పట్టణముల** - పట్టణములన్ = పురములలోను; **మందలందుఁబల్లెలనెల్లన్** - మందలు = గొల్లపల్లెలు; అందున్ = లోను; పల్లెలన్ = పల్లెటూళ్ళలోను; ఎల్లన్ = అన్నిచోట్లను; **బుట్టెడి** - పుట్టెడి = పుట్టినట్టి; **పెరిఁగెడి** - పెరిగెడి = పెరుగుతున్నట్టి; **శిశువులఁబట్టి** - శిశువులన్ = చంటిపిల్లలను; పట్టి = పట్టుకొని; వధించెదము = చంపెదము; **మమ్ముఁబంపుమధీశా** - మమ్ముఁన్ = మమ్ములను; పంపుము = పంపించుము; అధీశా = నాయకుడా, రాజా.

10.1-165-మ.| **భవదీయోజ్జ్వల** - భవదీయ = నీ యొక్క; ఉజ్జ్వల = ప్రకాశవంతమైన; బాహు = భుజబల; చాప = ధనుస్సునందు; **విలసద్బాణావళీ** - విలసత్ = విలసిల్లెడి; బాణ = బాణముల; ఆవళీ = సమూహములచేత; **భగ్నులై** - భగ్నులు = ఒడిపోయినవారు; ఐ = అయ్యి; **దివిజాధీశ్వరులేక్రియంబడిరొ** - దివిజ = దేవతా; అధీశ్వరులు = ప్రభువులు; ఏక్రియన్ = ఎలా; పడిరో = పడిపోయారో; **యే** - ఏ = ఏ; **దేశంబులండాఁగిరో** - దేశంబులన్ = దేశములలో; డాగిరో = దాక్కొన్నారో; **శివునింజొచ్చిరొ** - శివునిన్ = శంకరుని; చొచ్చిరొ = శరణువేడిరో; **బ్రహ్మఁజెందిరొ** - బ్రహ్మన్ = బ్రహ్మదేవుని; చెందిరొ = చేరిరో; హరిన్ = విష్ణుమూర్తిని; సేవించిరో = కొలిచిరో; మౌని = మునుల; **వృత్తి** - వృత్తని = విధానమున; **వనాంతంబుల** - వనాంతంబులన్ = అడవులలో; **నిల్చిరో** - నిల్చిరొ = వసించిరో; **మనకు** - మన = మన; కున్ = కు; **శోధింపందగున్** - శోధింపన్ = వెతుకుట; తగున్ = యుక్తమైనపని; వల్లభా = రాజా.

10.1-166-క.| నొచ్చిరి = దెబ్బతిన్నారు; **శాత్రవులనుచును** - శాత్రవులు = వైరులు; అనుచునున్ = అనుకొనుచు; **విచ్చలవిడిఁదిరుగ** - విచ్చలవిడిన్ = స్వేచ్ఛగా; తిరుగన్ = సంచరించుట; వలదు = పనికిరాదు; **వివిధాకృతులన్** - వివిధ = అనేకవిధములైన; ఆకృతులన్ = రూపములలో; ముచ్చిలి = మోసపుచ్చి; వత్తురు = వచ్చెదరు; **వారలు** - వారలున్ = వారు; **సచ్చినయందాఁక** - సచ్చిన = చచ్చిపోయే; అందాక = వరకు; **మఱవఁజనదధిపునకున్** - మఱవన్ = ఉపేక్షించుట; చనదు = తగదు; అధిపున్ = రాజున; కున్ = కు.

10.1-167-క.| **ఒత్తికొనుచు** - ఒత్తికొనుచున్ = తోసుకొనుచు; **రానీఁజనఁదెత్తిన** - రానీన్ = రానిచ్చుట; చనదు = తగదు; ఎత్తిన = వృజృంభించిన; **రోగముల** - రోగములన్ = జబ్బులను; **రిపులనింద్రియములనుత్పత్తి** - రిపులన్ = శత్రువులను; ఇంద్రియములనున్ = ఇంద్రియములను; ఉత్పత్తి = పుట్టెడి, అంకురించిన; **సమయములఁజెఱుపక** - సమయములన్ = అప్పుడే; చెఱుపక = నశింపజేయకుండ; **మెత్తనగారాదు** - మెత్తనన్ = మెత్తబడుట, ఉపేక్షించుట; కారాదు = చేయరాదు; రాదు = వీలుకాదు; **మీఁద** - మీదన్ = ఆతరువాత; జయింపన్ = లొంగదీసుకొనుటకు.

10.1-168-మ.| **అమరశ్రేణికినెల్లఁజక్రి** - అమర = దేవతల; శ్రేణి = సమూహముల; కిన్ = కి; ఎల్లన్ = అందరకు; చక్రి = విష్ణుమూర్తి {చక్రి - చక్రాయుధము కలవాడు , హరి}; **ముఖరుండా** - ముఖరుండు = ముఖ్యమైనవాడు; ఆ = ఆ; చక్రి = విష్ణుమూర్తి; **యేధర్మమందమరున్** - ఏ ధర్మంబున్ = ఏయే ధర్మముల ; అందున్ = అందు; అమరున్ = ఒప్పియుండును; గోవులు = ఆవులు; **భూమిదేవతలుదితిక్షామ్నాయ** - భూమిదేవతలు = బ్రాహ్మణులు; తితీక్ష = క్షాంతి, ఓర్పు; ఆమ్నాయ = వేదములు; **కారుణ్యసత్యములున్** - కారుణ్య = భూతదయ; సత్యములున్ = సత్యములు; **యాగతపోదమంబులును** - యాగ = యజ్ఞములు; తపస్ = తపస్సులు; దమంబులును = ఇంద్రియనిగ్రహములు; **శ్రద్ధాశాంతులున్విష్ణుదేహములిన్నింటిని** - శ్రద్ధ = శ్రద్ధ; శాంతులున్ = నెమ్మదితనములు; విష్ణున్ = విష్ణుమూర్తి; దేహములు = స్వరూపములు; ఇన్నిటిన్ = ఇన్నిటిని; **సంహరించిన నతండంతంబునుం బొందెడిన్** - సంహరించినన్ = నాశనముచేసినచో; అతండున్ = అతడు; అంతంబున్ = నాశనమును; పొందెడిన్ = పొందగలడు.

10.1-169-వ.| **కావున** - కావునన్ = కనుక.

10.1-170-ఉ.| చంపుదుమే = వధించమంటావా; నిలింపులను = దేవతలను, బ్రహ్మవేత్తలని; **జంకెల** - జంకెలన్ = అదలిచుటలతో; **అంకెలఁదాపసావళింబంపుదుమే** - అంకెలన్ = బొబ్బలు అరుపులతో ; తాపస = ఋషుల; ఆవళిన్ = సమూహములను; పంపుదుమే = పంపించమంటివా; కృతాంతకుని = యముని; **పాలికిఁగ్రేపులతోడ** - పాలి = వద్ద; కిన్ = కి; క్రేపుల = దూడల; తోడన్ = తోపాటు; గోవులన్ = ఆవులను; **ద్రుంపుదుమే** - త్రుంపుదుమే = నరకమంటివా; **ధరామరులఁదోలుదుమే** - ధరామరులన్ = బ్రాహ్మణులను {ధరామరులు - ధర (భూమి)పై అమరులు (దేవతలు) , విప్రులు}; తోలుదుమే = తరిమేయమంటివా; నిగమంబులన్ = వేదములను; విదారింపుదుమే = భేదించమంటివా; **వసుంధర** - వసుంధరన్ = భూమిని; హరింపుదుమే = అపహరించమందువా; జననాథ = రాజా; పంపుమా = ఆజ్ఞాపింపుము.

10.1-171-వ.| అని = అని; పలుకు = బోధించెడి; **మంత్రుల** - మంత్రులన్ = మంత్రుల యొక్క ; **మంత్రంబుల** - మంత్రంబులన్ = ఆలోచనలచేత; **నిమంత్రితుండై** - నిమంత్రితుండు = ప్రభావములో పడినవాడు ; ఐ = అయ్యి; **బ్రాహ్మణనిరోధంబు** - బ్రాహ్మణ = బ్రహ్మణులను; నిరోధంబున్ = అడ్డగించుట; **నిషేధంబని** - నిషేధంబున్ = కూడనిపని; అని = అని; **తలంపక** - తలపక = ఎంచకుండ; **కాలపాశబద్ధుండయి** - కాల = కాలము అనెడి ; పాశ = పాశములకు; బద్ధుండు = చిక్కినవాడు; అయి = ఐ; **విప్రాది** - విప్ర = బ్రాహ్మణులు; ఆది = మున్నగు; సాధు = మంచి; **మానవులఁజంప** - మానవులన్ = వారిని; చంపన్ = సంహరించుటకు; **దానవులంబంపి** - దానవులన్ = రాక్షసులను; పంపి = నియమించి; **యంతిపురంబునకుంజనియెననంతరంబ** - అంతిపురంబున్ = అంతఃపురమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; అనంతరంబ = ఆ తరువాత; **యా** - ఆ = ఆ; రక్కసులు = రాక్షసులు; **వెక్కసంబులగు** - వెక్కసంబులు = సహింపరానివి; అగు = ఐన; **మొక్కలంబుల** - మొక్కలంబులన్ = క్రూరవర్తనములచేత; సజ్జనుల = మంచివారి; పజ్జలంబడి = వెంటబడి; తర్జన = బెదిరించుటలు; గర్జన = అరుపులు; **భర్జనాది** - భర్జన = గద్దించుటలు; ఆది = మున్నగు; **దుర్జనత్వంబులంజేసి** - దుర్జనత్వంబులన్ = దుష్టచేష్టలను; చేసి = చేసి; నిర్జించి = వధించి; **పాపంబులార్జించిరి** - పాపంబులున్ = పాపములను; ఆర్జించిరి = సంపాదించిరి.

10.1-172-ఆ.| వెదకివెదకి = బాగావెతికిమరీ; దైత్య = రాక్షస; వీరులు = సైనికులు; **సాధులనడఁప** - సాధులన్ = సాధువులను; అడపన్ = అణచివేయుచుండగా; వారి = ఆ రాక్షసుల ; **బలములణఁగిపోయె** - బలములు = శక్తులు; అణగిపోయెన్ = క్షీణించిపోయినవి; **యశము** - యశమున్ = కీర్తి; **సిరియు** - సిరియున్ = సంపదలు; **ధర్మమాయువు** - ధర్మమున్ = పుణ్యము; ఆయువు = ఆయుష్షు; **భద్రంబునార్యహింస** - భద్రంబున్ = మేలు; ఆర్య = ఉత్తములను; హింస = హింసించుట; **చేయనడఁగుఁగాదె** - చేయన్ = చేసినచో; అడగున్ = అణగిపోవును; కదె = కదా, నిజముగ.

10.1-173-వ.| **అంత** - అంతన్ = అప్పుడు; **మందలో** - మంద = వ్రేపల్లె; లోన్ = అందు; నందుండు = నందుడు; నందనుండు = పుత్రుడు; పుట్టుట = జన్మించుట; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **మహానందంబున** - మహా = గొప్ప;

ఆనందంబుననన్ = సంతోషముతో; సెబువాదులగు - సెబువాదులు = మిక్కిలివిద్వాంసులు; అగు = ఐన; వేదవిదులంబిలిపించి - వేదవిదులన్ = వేదపండితులను; పిలిపించి = రావించి; జలంబులాడి = స్నానములుచేసి; శుచియై - శుచి = పరిశుద్ధుడు; ఐ = అయ్యి; శృంగారించుకొని = అలంకరించుకొని; స్వస్తిపుణ్యాహవచనంబులు - స్వస్తి = శుభకరములు; పుణ్య = పుణ్యమును; ఆవహ = కలిగించునవి అగు ; వచనంబులున్ = మంత్రములు; చదివించి = పఠింపజేసి; జాతకర్మంబుజేయించి - జాతక్రమంబున్ = పుట్టినప్పుడుజేయుకర్మ {జాతకర్మము - షోడశకర్మములలో శిశువుపుట్టినప్పుడు చేయుకర్మము, బారసాల}; చేయించి = చేయించి {షోడశకర్మములు - 1గర్భాదానము 2పుంసవనము 3సీమంతము 4జాతకర్మము 5నామకరణము 6అన్నప్రాసన 7చౌలము 8ఉపనయనము 9ప్రాజాపత్యము 10సౌమ్యము 11ఆగ్నేయము 12వైశ్వేదేవము 13గోదానము 14సమావర్తము 15వివాహము 16అంత్యకర్మము}; పితృదేవతలనర్చించి - పితృదేవతలన్ = పితృదేవతలను {పితృదేవతలు - వసురుద్రాది రూపులైన అగ్నిష్వాత్తుడు కవ్యవాహనుడు మొదలైనవారు}; అర్చించి = పూజించి; క్రేపులతోడఁగూడఁగైజేసిన - క్రేపుల = దూడల; తోడన్ = తో; కూడన్ = పాటు; కైచేసిన = అలంకరించిన; పాఁడిమొదవుల - పాడి = పాలిచ్చెడి; మొదవులన్ = ఆవులను; రెండులక్షలనుగనక - రెండులక్షలను = రెండులక్షలను ( 2,00,000); కనక = బంగారు; కలశ = కుండలచేతను; మణి = రత్నములచేతను; వసన = వస్త్రములచేతను; విశాలంబులైన - విశాలంబులు = విరివిగాచేయబడినవి; ఐన = అగు; తిలశైలంబులలేడింటిని - తిల = నువ్వుల; శైలంబులన్ = కుప్పలను; ఏడింటిని = ఏడింటిని (7); భూదేవతలకిచ్చిన - భూదేవతల్ = విప్రుల; కిన్ = కు; ఇచ్చినన్ = దానముచేయగా.

10.1-174-క.| ఈ = ఈ; యాభీర - ఆభీర = గొల్ల; కుమారుఁడు - కుమారుడు = పిల్లవాడు; శ్రీయుతుడై - శ్రీ = సంపదలతో; యుతుడు = కూడినవాడు; ఐ = అయ్యి; వీరవైరిజేతయునై - వీర = శూరులైన; వైరి = శత్రువులను; జేతయున్ = జయించినవాడు; ఐ = అయ్యి; దీర్ఘాయుష్మంతుండగునని - దీర్ఘ = ఎక్కువ; ఆయుష్మంతుడు = ఆయుష్షుకలవాడు; అగును = అగుగాక; అని = అని; పాయక = తప్పక; దీవించిరపుడు - దీవించిరి = ఆశీర్వదించిరి; అపుడు = అప్పుడు; బ్రాహ్మణ = విప్రులైన; జనముల్ = వారు.

10.1-175-క.| దుందుభులు = నగరాలు, భేరీలు; మొరసె - మొరసెన్ = మోగినవి; గాయక = గానములు చేసెడివారి; సందోహము = సమూహము; పాడె - పాడెన్ = ఆలపించెను; సూత = పొగడువారి; సముదాయముతో - సముదాయము = సమూహముల; తోన్ = తోటి; వందిజనులు = స్తుతించువారు; కీర్తించిరి = స్తోత్రములుచేసిరి; క్రందుగ - క్రందుగన్ = సందడిగా; వీతెంచె - వీతెంచెన్ = వినబడెను; భద్ర = మంగళకరములైన; కాహళ = పెద్దబాకాల; రవముల్ = ధ్వనులు.

10.1-176-క.| పల్లవ = చిగురుటాకుల; తోరణ = వరుసలుకట్టినవానితోను; సురుచిర = చక్కనైన; వల్లీ = తీగలకుగల; ధ్వజరాజి - ధ్వజ = జండాల; రాజి = సమూహములతోను; ధూప = సాంబ్రాణి మున్నగువాని ; వాసనములతో - వాసనముల = సువాసనల; తోన్ = తోటి; సల్లలితములై - సల్లలితములు = మిక్కలి అందమైనవి; ఐ = అయ్యి; యొప్పెను

- ఒప్పెన్ = చక్కగానుండెను; **వల్లవవల్లభుల** - వల్లవ = గొల్లల, యాదవుల; వల్లభలు = శ్రేష్ఠుల; **యిండ్ల** - ఇండ్ల = నివాసముల; **వాకిండ్లెల్లన్** - వాకిండ్లు = వాకిళ్ళు; ఎల్లన్ = అన్నియును.

10.1-177-క.| **పసుపులు** - పసువులు = పసుపు కుంకుమ గంధములు; **నూనెలునలఁదిన** - నూనెలు = చమురులు; అలదిన = రాసినట్టి; **పసఁదనరి** - పసన్ = చాతుర్యముచేత; తనరి = అతిశయించి; సువర్ణ = బంగారు ఆభరణము; బర్హి = నెమళ్ళ; బర్హ = పింఛముల; **ప్రభతోఁ** - ప్రభ = కాంతులు; తోన్ = తోటి; **మిసిమిగలిగి** - మిసిమిన్ = మెఱుగులు; కలిగి = కలపై; **వెలుగొందుచుఁబసులన్నియుఁ** - వెలుగొందుచున్ = ప్రకాశించుచు; పసులు = ఆవులు; అన్నియున్ = ఎల్లను; **మందలందుఁబ్రసరించె** - మందలు = గొల్లపల్లెల; అందున్ = లో; ప్రసరించెన్ = మెలగెను; నృపా = రాజా.

10.1-178-క.| **క్రేళ్ళుఱికి** - క్రేళ్ళు = చెంగుమని; ఉఱికి = దూకుచూ; **మసలె** - మసలెన్ = మెలగెను; **లేఁగలు** - లేగలు = లేగదూడలు; మల్లడిగొని = మత్తెక్కి; **ఱంకెలిడియె** - ఱంకెలు = రంకెలు (ఎద్దు అరుపు) ; ఇడియెన్ = వేసినవి; **మదవృషభంబుల్** - మద = మదించిన; వృషభంబులు = ఎద్దులు; **పెల్లుగ** - పెల్లుగన్ = అదికముగా; మొదవులు = ఆవులు; **పొదుఁగుల** - పొదుగులన్ = పొదుగులనుండి; **జల్లించెంబాలు** - జల్లించెన్ = కురిపించెను; పాలు = క్షీరములను, పాలను; బాలు = బాలకృష్ణుని; **సంభవవేళన్** - సంభవ = జన్మించిన; వేళన్ = సమయమునందు.

10.1-179-క.| **ఆరఁగఁజదివెడి** - ఆరగన్ = నిండుగా; చదివెడి = పఠించెడి; పొగడెడి = స్తుతించెడి; **వారికి** - వారి = వారల; కిన్ = కు; **విద్యలనుబ్రతుకు** - విద్యలను = విద్యలుచూపుటద్వారా; బ్రతుకు = జీవికసాగించెడి; **వారికి** - వారి = వారల; కిన్ = కు; **లేమింజేరిన** - లేమిన్ = పేదరికమువలన; చేరిన = ఆశ్రయించిన; **వారికినెల్లనుగోరకమును** - వారి = వారల; కిన్ = కు; ఎల్లను = అందరకు; కోరక = అడుగక; ముందే = ముందుగనే; **నందుడిచ్చె** - నందుడు = నందుడు; ఇచ్చెన్ = దానముచేసెను; గో = ఆవుల; ధన = ధనముల; చయముల్ = సమూహములను.

10.1-180-వ.| ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.1-181-క.| కంచుకములు = చొక్కాలు; తలచుట్లును = తలపాగాలు; కాంచన = బంగారు; **భూషాంబరములుఁగడు** - భూష = ఆభరణములు; అంబరములు = వస్త్రములు; కడు = మిక్కలి; **మెఱయఁగనేతెంచిరి** - మెఱయగన్ = ప్రకాశించుచుండగా; ఏతెంచిరి = వచ్చిరి; **గోపకులందఱు** - గోపకులు = గొల్లలు; అందఱున్ = ఎల్లరు; మంచి = మేలైన; **పదార్థములుగొనుచు** - పదార్థములున్ = వస్తువులను; కొనుచు = తీసుకొచ్చి; **మాధవుఁజూడన్** - మాధవున్ = శ్రీకృష్ణుని {మాధవుడు - మాధవి భర్త, కృష్ణుడు}; చూడన్ = చూచుటకు.

10.1-182-క.| ఏతెంచి = వచ్చి; చూచి = చూసి; **చెలఁగుచు** - చెలగుచున్ = చెలరేగుచు; **నేతులఁబెరుఁగులనుబాలనీళ్ళను** - నేతులన్ = నేతితోను; పెరుగులనున్ = పెరుగుతోను; పాలన్ = పాలతోను; నీళ్ళనున్ = నీళ్ళతోను; **వెన్నంబ్రీతి** - వెన్నన్ = వెన్నతోను; ప్రీతిన్ = ఇష్టముగా; **వసంతములాడిరి** - వసంతములు =

ఒకరిపైనొకరుజల్లుకొనుట; ఆడిరి = ఆటలు ఆడిరి ; **యాతురులై** - ఆతురులు = ఆసక్తి కలవారు; ఐ = అయ్యి; **సరసభాషలాడుచు** - సరస = సరసపు; భాషలు = మాటలు; ఆడుచున్ = ఆడుకొనుచు; **గొల్లల్** - గొల్లలు = యాదవులు.

10.1-183-వ.| తదనంతరంబ = ఆ తరువాత.

10.1-184-ఆ.| ఏమి = ఎట్టి; **నోముఫలమొ** - నోము = వ్రతములునోచిన; ఫలమొ = ఫలితముగనో; **యింతప్రొద్దిక** - ఇంతప్రొద్దు = ఇప్పటికి; ఒక = ఒకానొక; **వార్త** - వార్తన్ = శుభవార్తమానమును; **వింటిమబలలార** - వింటిమి = విన్నాము; అబలలార = ఇంతులూ {అబల - బలము తక్కుగా ఉండునామె , స్త్రీ}; **వీనులలర** - వీనులు = చెవులు; అలరన్ = ఆనందించగా; మన = మన యొక్క; యశోద = యశోద; చిన్ని = చంటి; **మగవానిఁగనెనట** - మగవాని = మగపిల్లవాడిని; కనెను = ప్రసవించెను; అటన్ = అట; చూచి = చూసి; వత్తమమ్మ = వచ్చెదమమ్మ; సుదతులార = సుందరీమణులారా {సుదతి - మంచి పలువరుస కలామె, అందగత్తె}.

10.1-185-వ.| అని = అని; **యొండొరుల** - ఒండొరులన్ = ఒకరినొకరు; లేపికొని = బయలుదేరదీసికొనుచు; **గోపికలోపికలు** - గోపికలు = గొల్లస్త్రీలు; ఒపికలు = తాలుములు, ఓర్పులు; లేని = లేనట్టి; **చిత్తంబులనెత్తిన** - చిత్తంబులన్ = మనసులతో; ఎత్తిన = కలిగిన; **తత్తఱంబులొత్తుకొననుదారంబులగు** - తత్తఱంబులు = తొట్రుబాటులు; ఒత్తుకొనన్ = కమ్ముకొనగా; ఉదారంబులు = విరివియైనవి; అగు = ఐన; **శృంగారంబులతోనిండ్లు** - శృంగారంబుల = అలంకారముల; తోన్ = తోట్; ఇండ్లు = తమ నివాసములనుండి; వెలువడి = బయలుదేరి.

10.1-186-క.| **జడగతులునుబలుపిఱుదులుఁబిడికెడు** - జడ = మెల్లని; గతులునున్ = నడకలు; పలు = పెద్ద; పిఱుదులున్ = పిర్రలు; పిడికెడు = పిడికిట్లోసరిపడు సన్నని; **నడుములును** - నడుములునున్ = నడుములు; **వలుఁద** - వలుద = లావైన; బిగి = గట్టి, బిగుపైన; **చనుఁగవలున్** - చను = స్తనముల; కవలున్ = జంటలు; **వెడఁద** - వెడద = వెడల్పైన; **నయనములు** - నయనములున్ = కళ్ళు; సిరి = సౌభాగ్యములు; **తడఁబడు** - తడబడు = మెదలెడి; **మోములు** - మోములున్ = ముఖములు; భ్రమర = తుమ్మెదలవంటి; **చికురభరములునమరన్** - చికుర = శిరోజములు; భరములున్ = విరివైనవి, అధికమైనవి; అమరన్ = అమరి ఉండగా.

10.1-187-ఉ.| **వేడుకతోడఁగ్రొమ్ముడులు** - వేడుకన్ = సరదాగా; క్రొత్త = సరికొత్త; ముడులు = కొప్పులు; **వీడఁగుచోపరి** - వీడన్ = సడలుతుండగా; కుచ = స్తనముల; ఉపరి = మీది; **హారరేఖలల్లాడఁగపోలపాలికల** - హార = హారముల; రేఖలు = వరుసలు; అల్లాడన్ = చలించుచుండగా; కపోలపాలికలన్ = చెంపలప్రదేశమునందు; హాటక = బంగారు; పత్ర = పత్రముల; రుచుల్ = కాంతులు; **వినోదనంబాడఁబటాంచలంబులసియాడఁగఁజేరి** - వినోదనంబున్ = వేడుకగా; ఆడన్ = కదులుతుండగా; పటాంచలంబులు = పైటకొంగులు; అసియాడగన్ = వేళ్ళాడగా; చేరి = కూడి; యశోద = యశోద యొక్క; **యింటికిన్** - ఇంటి = నివాసమున; కిన్ = కు; **జేడియలేగి** - చేడియలు = పడతులు; ఏగి = వెళ్ళి; **చూచిరొగి** - చూచిరి =

చూసిరి; ఒగిన్ = ఒక్కసారిగా; జిష్ణుని = శ్రీకృష్ణుని {జిష్ణుడు - జయించెడి శీలము కలవాడు , విష్ణువు}; **విష్ణునిఁజిన్నికృష్ణునిన్** - విష్ణుని = శ్రీకృష్ణుని {విష్ణువు - సర్వవ్యాపకుడు, హరి}; చిన్నికృష్ణునిన్ = బాలకృష్ణుని.

10.1-188-వ.| చూచి = చూసి; సంతసించి = సంతోషించి; తెచ్చిన = తీసుకొచ్చిన; **కానుకలిచ్చి** - కానుకలు = బహుమానములను; ఇచ్చి = సమర్పించి.

10.1-189-తే.| **పాపనికి** - పాపని = బాలుని; కిన్ = కి; **నూనెఁదలయంటి** - నూనెన్ = చమురుపెట్టి; తలయంటి = అభ్యంగనస్నానముచేసి; **పసుపుఁబూసి** - పసుపు = పసుపును; పూసి = రాసి; బోరుకాడించి = జలకములాడించి; **హారిరక్ష** - హరి = శ్రీహరే; రక్ష = అండ; **పొమ్మటంచు** - పొమ్ము = కావలెను; అంచున్ = అనుచు; **జలములొకకొన్ని** - జలములు = నీళ్ళు; ఒకకొన్ని = కొంచము; చుట్టి = చూట్టూరాతిప్పి; **రాఁజల్లి** - రాజల్లి = వచ్చునట్లు చల్లి; **తొట్లనునిచి** - తొట్లన్ = ఉయ్యాలా యందు; ఉనిచి = ఉంచి, పడుకోబెట్టి; దీవించి = ఆశీర్వదించి; **పాడిరయ్యువిదలెల్ల** - పాడిరి = పాటలుపాడిరి; ఉవిదలు = పడతులు; ఎల్లన్ = అందరు.

10.1-190-క.| జోజో = బజ్జోనాయనాబజ్జో; **కమలదళేక్షణ** - కమల = తామర; దళ = రేకులవంటి; ఈక్షణ = కన్నులు కలవాడా; జోజో = బజ్జోనాయనాబజ్జో; **మృగరాజమధ్య** - మృగరాజ = సింహము వంటి; మధ్య = నడుము కలవాడా; జోజో = బజ్జోనాయనాబజ్జో; కృష్ణా = నల్లనయ్యా {కృష్ణుడు - సృష్టి స్థితి లయ తిరోదాన అనుగ్రహములు అనెడి పంచకృత్యములు చేయువాడు, శ్రీకృష్ణుడు}; జోజో = బజ్జోనాయనాబజ్జో; **పల్లవకరపద** - పల్లవ = చిగురుటాకులవంటి; కర = చేతులు; పద = పాదములు కలవాడా; జోజో = బజ్జోనాయనాబజ్జో; **పూర్ణేందువదన** - పూర్ణ = నిండు; ఇందు = చంద్రుని వంటి; వదన = మోము కలవాడా; జోజో = బజ్జోనాయనాబజ్జో; **యనుచున్** - అనుచున్ = అనుచు.

10.1-191-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

10.1-192-క.| పలు = అనేక; **తోయంబులు** - తోయంబులున్ = మారులు; **జగములఁబలు** - జగములన్ = భువనములను; పలు = అధికములైన (ప్రళయ); **తోయములందు** - తోయములు = జలముల (సముద్రముల); అందున్ = లో; ముంచి = ముంచేసి; **భాసిల్లెడి** - భాసిల్లెడు = ప్రకాశించెడి; **యా** - ఆ = ప్రసిద్ధుడైనట్టి; **పలుతోయగాఁడు** - పలు = బహు; తోయగాడు = విధములు కలవాడు; వల్లవ = గోపికా; లలనా = స్త్రీల; **కరతోయములఁజెలంగుచుఁదడియున్** - కర = చేతులతో పోయబడెడి; తోయములన్ = నీళ్ళలో; చెలంగుచున్ = చెలరేగుచు; తడియున్ = తడిసెను.

10.1-193-క.| **లోకములు** - లోకములున్ = ఎల్లలోకులను; **నిదురబోవఁగ** - నిదురపోవగన్ = నిద్రించేలాగ; **జోకొట్టుచు** - జోకొట్టుచున్ = నిద్రపుచ్చుతు; **నిదురబోని** - నిదురపోని = ఏమరుపాటుపొందని; **సుభఁగుడు** - సుభగుడు = అందగాడు; రమణుల్ = సుందరీమణులు; జోకొట్టి = నిద్రపుచ్చి; **పాడ** - పాడన్ = పాటలుపాడగా; **నిదురంగైకొను** - నిదురన్ = నిద్రను;

కైకొను = స్వీకరించుతున్న; క్రియనూరకుండెఁగనుదెఱవకయున్ - క్రియన్ = అనిపించునట్లు; ఊరకుండెన్ = కదలకమెదలక ఉండెను; కను = కళ్ళు; తెఱవకయున్ = తెరవకుండా.

10.1-194-సీ.| ఏబాములెఱుగక - ఏ = ఎట్టి; బాములున్ = పుట్టుకలు; ఎఱుగక = ఎప్పుడులేకుండగ; యేపారుమేటికిఁబసులకాపరి - ఏపారు = అతిశయించెడి; మేటి = గొప్పవాని; కిన్ = కి; పసులకాపరి = ఆవులుకాసే గొల్లల; యింటఁబాముగలిగెనే - ఇంటన్ = ఇంట్లో; బాము = పుట్టుట; కలిగెన్ = సంభవించెను; ఏ = ఏవిధమైన; కర్మములు = కర్మలు; లేక = అంటక; యెనయునెక్కటికిని - ఎనయు = పొందిక కలిగిన; ఎక్కటి = ఒంటరి; కినిన్ = కి; జాతకర్మంబులు = పుట్టినప్పుడు చేయుక్రియ ; సంభవించెనే - సంభవించెన్ = పొందెను; ఏ = ఏవిధమైన; తల్లి = మాతృమూర్తి; చనుఁబాలునెఱుఁగని - చను = స్తనముల; పాలున్ = క్షీరమును; ఎఱుగని = తెలియని; ప్రోడ = నిపుణుడు; యశోద = యశోద యొక్క; చన్నులపాల - చన్నుల = స్తనముల; పాలన్ = క్షీరమునందు; చొరవనెఱిఁగెనే - చొరవన్ = ఆసక్తిని; ఎఱిగెన్ = చూసెను; ఏ = ఎటువంటి; హానివృద్ధులునెఱుఁగని - హాని = కీడు; వృద్ధులున్ = మేలు; ఎఱుగని = ఏమాత్రములేని; బ్రహ్మంబు = పరబ్రహ్మ; పొదిఁగిటిలో - పొదిగిటి = ఒడి; లోన్ = అందు; వృద్ధిఁబొందఁజొచ్చెనే - వృద్ధిన్ = వర్ధిల్లుటను; పొందజొచ్చెన్ = పొందసాగెను; ఏ = ఎట్టి.

10.1-194.1-తే.| తపములనైననెలమిఁబండని - తపములన్ = తపస్సులను; ఐనన్ = అయినప్పటికి; ఎలమిన్ = వికసించి; పండని = ఫలించని; పంట = పరమపదము; వల్లవీ = గోపికాస్త్రీ; జనముల = జనముల యొక్క; వాడఁబండెనే - వాడన్ = పల్లెలో; పండెన్ = పండుకొనెను, ఫలించెను; ఏ = ఎటువంటి; చదువులనైననిట్టిట్టిదనరాని - చదువలన్ = విద్యలవలన; ఐనన్ = అయినప్పటికి; ఇట్టిట్టిది = అలాంటిది ఇలాంటిది ; అనరాని = అనిచెప్పసాధ్యముకాని; యర్థమవయములనందమందె - అర్థము = పదార్థము; అవయవములన్ = కరచరణాదులందు; అందము = అందమును; అందెన్ = పొందెను.

10.1-195-మ.| చెయువుల్ = పాకుటపలుకుటాదిచేష్టలు; చేయుతఱిన్ - చేయు = చేయుమొదలిడెడి; తఱిన్ = సమయమునందు; విధాతకరణిఁజెన్నొందు - విధాత = బ్రహ్మదేవుని; కరణిన్ = విధముగా; చెన్నొందున్ = ఒప్పును; సంతోషదృష్టియుతుండై - సంతోష = ఆనందపు; దృష్టి = చూపులతో; యుతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; నగుచున్ = నవ్వుతూ; జనార్దనుని = విష్ణుమూర్తి; మాడ్కిఁబొల్చు - మాడ్కిన్ = వలె; పొల్చున్ = పోలియుండును; రోషించియున్నయెడన్ - రోషించి = కోపగించి; ఉన్న = ఉన్నట్టి; ఎడన్ = సమయమునందు; రుద్రుని = పరమశివుని; భంగినొప్పును - భంగిన్ = వలె; ఒప్పును = చక్కగానుండును; సుఖానందంబునంబొంది - సుఖ = సుఖములవలన; ఆనందంబున్ = సంతోషమును; పొంది = పొంది; తన్మయుడై - తన్మయుడు = పరవశముపొందినవాడు; ఐ = అయ్యి; బ్రహ్మము = పరబ్రహ్మ; భాతి - భాతిన్ = వలె; బాలుఁడమరున్బాహుళ్య - బాలుడు = పిల్లవాడు; అమరున్ = చక్కగా అమరియుండును; బాహుళ్య = గొప్ప; బాల్యంబునన్ = బాల్యావస్థయందు.

10.1-196-వ.| **అయ్యవసరంబున** - అయ్యవసరంబునన్ = అప్పుడు.

10.1-197-ఆ.| **కొడుకుఁగన్న** - కొడుకున్ = పుత్రుని; కన్న = ప్రసవించిన; **వేడ్క** - వేడ్కన్ = సంతోషము; **కొనసాగ** - కొనసాగన్ = కలకాలము ఉండుటకు ; **రోహిణిఁజీరఁబంచి** - రోహిణిన్ = రోహిణీదేవిని; చీరబంచి = పిలిపించి; **చిత్రచేలములను** - చిత్ర = నానావిధరంగుల; చేలములన్ = వస్త్రములను; **మండనములనిచ్చి** - మండనములన్ = ఆభరణములను; ఇచ్చి = బహూకరించి; **మన్నించె** - మన్నించెన్ = గౌరవించెను; **నందుఁడా** - నందుండు = నందుడు; ఆ = ఆ; **యంబుజాక్షి** - అంబుజాక్షి = పద్మాక్షి, పడతి; **ప్రీతయై** - ప్రీత = సంతోషించినది; ఐ = అయ్యి; **చరించె** - చరించెన్ = వర్తించెను.

10.1-198-వ.| **అదిమొదలు** - అది = అప్పటి; మొదలు = నుంచి; మొదవుల = పాడియావుల; కదుపులు = గుంపులు; **పొదువులుగలిగి** - పొదుపులు = నిండైనపొదుగులు; కలిగి = కలిగి; **యుండెనంత** - ఉండెన్ = ఉండెను; అంతన్ = అంతట; నందుండు = నందుడు; **గోపకులననేకుల** - గోపకులన్ = గొపాలకులను; అనేకులన్ = అనేకమందిని; **గోకులరక్షకు** - గోకుల = గోవులమందలను; రక్ష = కాపాడుట; కున్ = కోసము; **దక్షులైన** - దక్షులు = సమర్థులు; ఐనన్ = అయినట్టి; వారిని = వారలను; నియమించి = ఏర్పరచి; **మథురకుంజని** - మథుర = మథురానగరి; కున్ = కి; చని = వెళ్ళి; **కంసునకునేఁటేఁటంబెట్టెడి** - కంసున్ = కంసుని; కున్ = కి; ఏటేటన్ = ప్రతిసంవత్సరము; పెట్టెడి = కట్టవలసిన; **యరింబెట్టి** - అరిన్ = కప్పమును, పన్నును; పెట్టి = కట్టి; వీడ్కొని = శలవుతీసుకొని; వసుదేవుని = వసుదేవుడి; **కడకుంజని** - కడ = దగ్గర; కున్ = కు; చని = వెళ్ళి; **యథోచితంబుగా** - యథోచితంబుగాన్ = తగినవిధముగా; **దర్శించిన** - దర్శించినన్ = చూడబోగా.

10.1-199-క.| **నందునిగనుఁగొని** - నందునిన్ = నందుడును; కనుగొని = చూసి; **ప్రాణముఁబొందిన** - ప్రాణమున్ = ప్రాణములను; పొందిన = తిరిగిపొందినట్టి; **బొందియునుఁబోలెఁ బొలుపారుచు నానందాశ్రులు గడకన్నులన గ్రందుకొనం గేలు** - బొందియునున్ = శవము; పోలన్ = వలె సంతోషముతో; పొలుపారుచున్ = ఒప్పుచు; ఆనంద = ఆనందముతో కూడిన; అశ్రులు = కన్నీరు; కడకన్నులన్ = కనుగొలకులందు; క్రందుకొనన్ = కమ్ముకొనగా; కేలున్ = చేతులు; **సాఁచి** - సాచి = చాచి; **కౌఁగిటఁజేర్చెన్** - కౌగిటన్ = కౌగిటియందు; చేర్చెన్ = చేర్చుకొనెను.

10.1-200-వ.| **మఱియుఁగౌఁగిలించుకొని** - మఱియున్ = మరింకను; కౌగలించుకొని = ఆలింగనములుచేసి; **సుఖాసీనునింగాఁజేసి** - సుఖా = సుఖవంతమైన; ఆసీనునిన్ = పీఠంపై కూర్చున్నవాని; కాన్ = అగునట్లు; చేసి = చేసి; **వసుదేవుండుఁదన** - వసుదేవుండు = వసుదేవుడు; తన = తన యొక్క; **కొడుకువలని** - కొడుకు = పుత్రుని; వలని = ఎడలి; మోహంబు = ప్రేమము; **దీపింప** - దీపింపన్ = ప్రకాశించునట్లుగా; **నందునికిట్లనియె** - నందుని = నందుడుతో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-201-క.। సంతతి = పిల్లలు; లేదని - లేదు = కలుగలేదు; అని = అని; మును = ఇంతకుముందు; ఘన = గొప్ప; చింతనముల - చింతనములన్ = విచారములందు; మునిఁగి - మునిగి = ములిగిపోయి; ముదిసి = ముసలితనముపొంది; చిక్కిన = కృశించిన; నీకున్ - నీ = నీ; కున్ = కు; సంతతిగలిగెను - సంతతి = సంతానము; కలిగెన్ = లభించినది; భాగ్యము = నీదే అదృష్టము; సంతతి = సంతానము; హీనునికి - హీనుని = లేనివాని; కిన్ = కి; సౌఖ్య = సుఖముల; సంతతిగలదే - సంతతి = విశేషము; కలదే = కలుగునా, కలుగదు.

10.1-202-క.। పొడగంటి = కనుగొంటిని; నిన్ను - నిన్నున్ = నిన్ను; బ్రతికితిఁగడచితినాపదలనింకఁగార్యములందే - బ్రతికితిన్ = బతికిపోయాను; కడచితి = దాటితిని; ఆపదలన్ = ఇడుములను; ఇంకన్ = ఇకమీద; కార్యములు = పనులు; అందున్ = ఎడల; ఏ = ఎట్టి; యెడమడుగులేని - ఎడమడుగు = అరమరికలు; లేని = లేనట్టి; నెచ్చలీఁబొడగాంచుట - నెచ్చలిన్ = స్నేహితుని; పొడగాంచుట = దర్శించుట; చచ్చి = చచ్చిపోయినవెనుక; మరలఁబుట్టుటగాదే - మరల = తిరిగి; పుట్టుట = బతుకుట; కాదే = కదా, అవును.

10.1-203-క.। పలుపాటులఁబడు - పలు = బహువిధమైన; పాటులన్ = శ్రమలను; పడు = పొందెడి; జనులకునిలనొకచోనుండఁగలదే - జనుల్ = మానవుల; కున్ = కు; ఇలన్ = భూమండలముపై; ఒక = ఒకటే; చోన్ = స్థలమునందే; ఉండన్ = ఉండుట; కలదే = కుదురునా, కుదరదు; యేఱుల - ఏఱుల = నదీప్రవాహ; వెంటంగలసి - వెంటన్ = మార్గమున; కలసి = పక్కపక్కన; చను = వెళ్ళెడి; మ్రాఁకులన్నియుఁబలు - మ్రాకులు = చెట్లమానులు; అన్నియున్ = అన్నీ; పలు = అనేక; వెంటలఁబోవుఁగాక - వెంటలన్ = మార్గములలో; పోవు = కొట్టుకుపోవుచుండును; కాక = కాని; పాయక = ఒకదానినొకటివిడువక; యున్నే - ఉన్నే = ఉండునా, ఉండవు.

10.1-204-మ.। పలు = వివిధములైన; రోగంబులనొందకున్నవె - రోగంబులన్ = జబ్బులను; పొందక = పడకుండగ; ఉన్నవె = సుఖముగనున్నవా; పసుల్ = పసువులు; పాలిచ్చునే - పాలున్ = పాలను; ఇచ్చున్ = సమృద్ధిగానిచ్చుచున్నవా; ధేనువుల్ = ఆవులు; గొలఁకుల్ - కొలకుల్ = చెరువులు; వాగులు = ఏర్లు; వారిపూరితములే - వారి = నీటితో; పూరితములే = నిండుగానున్నవికదా; గోష్ఠప్రదేశంబులంబులులున్ - గోష్ఠ = పశువులదొడ్ల; ప్రదేశంబువన్ = చుట్టుపక్కలకి; పులులున్ = వ్యాఘ్రములు, పెద్దపులులు; దుప్పులు = లేళ్ళు; సంచరింపవుగదా - సంచరింపవు = తిరుగుటలేదు; కదా = కదా; పొల్పారునే = బాగున్నవికదా; ఘోషముల్ = గొల్లపల్లెలు; కలవే - కలవె = సమృద్ధిగనున్నవిగదా; పచ్చని = పచ్చ; పూరిజొంపములు - పూరి = గడ్డి; జొంపములున్ = దుబ్బులు; తత్కాంతార - తత్ = అక్కడి; కాంతార = అటవీ; భాగంబులన్ = ప్రదేశములందు.

10.1-205-క.| తన = తన యొక్క; పుత్ర = కుమారులు; మిత్ర = మిత్రులు; ముఖరులఁదనుపక - ముఖరులన్ = మున్నగువారిని; తనుపక = సంతోషపెట్టకుండ; చూడకయు - చూడకయున్ = కళ్ళారాచూడకుండగ; వారుదఱిఁగి - వారు = వారలు; తఱిగి = కృశించి; నశింపన్ = నశించిపోతుండగ; మనుచు = బతికి; గృహమేధి = మరియొకగృహస్థుని;

యాశ్రమముననుండెడు - ఆశ్రమమునన్ = ఇంటియందు; ఉండెడు = ఉండెడి; వానికొక్క - వాని = అతని; కిన్ = కి; ఒక్క = ఏవిధమైన; మోదముగలదే - మోదమున్ = సంతోషమైనను; కలదే = ఉండునా, ఉండదు.

10.1-206-క.| నీ = నీ యొక్క; కాంతయొద్ద - కాంత = భార్య; ఒద్దన్ = దగ్గర; నీవును - నీవునున్ = నువ్వు; నీ = నీ యొక్క; కాంతయుగారవింప - కాంతయున్ = భార్య; గారవింపన్ = గారాబముచేయుచుండగ; నినుఁదండ్రిగనాలోకించుచు - నినున్ = నిన్ను; తండ్రిగన్ = కన్నతండ్రిగా; ఆలోకించుచున్ = భావించుచు; నీ = నీ యొక్క; మందను = పల్లె యందు; నా = నా యొక్క; కొడుకున్నాఁడె - కొడుకున్ = పుత్రుడు; ఉన్నాడె = పెరుగుతున్నాడా; నంద = నందుడా; నందాన్వితుఁడై - నంద = ఆనందముతో; ఆన్వితుడు = కూడినవాడు; ఐ = అయ్యి.

10.1-207-వ.| అనిన - అనినన్ = అనగా; నందుండిట్లనియె - నందుండు = నందుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-208-శా.| నీకున్ - నీ = నీ; కున్ = కు; దేవకికిన్ - దేవకి = దేవకీదేవి; కిన్ = కి; జనించిన = పుట్టినట్టి; సుతానీకంబుఁదోడ్తోడ - సుతా = పుత్రులను; అనీకంబున్ = అందరను; తోడ్తోడన్ = వరుసగా; మున్నీ - మున్ను = ఇంతకుముందే; ఈ = ఈ; కంసుండు = కంసుడు; వధించె - వధించెన్ = చంపివేసెను; మీ = మీ యొక్క; సుతఁదుదిన్ - సుతన్ = పుత్రికను; హింసింపఁజేతప్పి - హింసింపన్ = చంపబోగా; చేన్ = చేతులోనుండి; తప్పి = తప్పించుకొని; తానాకాశంబునకేగె - తాన్ = ఆమె; ఆకాశంబున్ = ఆకాశమున; కున్ = కు; ఏగెన్ = ఎగిరిపోయెను; బాల = చిన్నపిల్ల; యిది - ఇది = ఇట్టి స్థితి; దైవాధీనమాపద్దశన్ - దైవాధీనమున్ = విధివశాత్తుజరిగినది; ఆపత్ = ఆపదలుకలిగెడి; దశన్ = కాలమునందు; శోకంబందునె - శోకంబున్ = దుఃఖమును; అందునె = పొందునా, పొందదు; తజ్జ్ఞఁడూరడిలు - తజ్ఞుడు = వివేకి; ఊరడిలు = ఊరుకొనుము; నా = నా యొక్క; సూనుండు = పుత్రుడు; నీ = నీకును; సూనుఁడే - సూనుడే = పుత్రుడే.

10.1-209-వ.| అనిన - అనినన్ = అనగా; వసుదేవుండు = వసుదేవుడు; నందునికి - నందున్ = నందుని; కిన్ = కి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకా; ఇట్లు = ఈవిధముగ; అనియె = చెప్పెను.

10.1-210-క.| జనపతికరి - జమపతి = రాజున; కిన్ = కు; అరి = కప్పము; యిడితివి - ఇడితివి = కట్టితివి; మముఁగనుఁగొంటివి - మమున్ = మమ్ములను; కనుగొంటివి = చూచితివి; మేము - మేమున్ = మేముకూడ; నిన్నుఁగంటిమి - నిన్నున్ = నిన్ను; కంటిమి = చూచితిమి; మేలయ్యెనుబొమ్మింకను - మేలు = బాగుగనే; అయ్యెన్ = జరిగినది; పొమ్ము = వెళ్ళిపొమ్ము; ఇంకను = వెంటనే; గోకులముననుత్పాతములుదోఁచు - గోకులమునన్ = మందయందు; ఉత్పాతములన్ = ఆపదలుతోపించుట; తోచున్ = కనబడుచున్నది; మునుకొనవలయున్ = ఎదుర్కొనవలెను.

10.1-211-వ.| అని = అని; పలికి = హెచ్చరించి; వసుదేవుండు = వసుదేవుడు; **నందాదులైన** - నంద = నందుడు; ఆదులైన = మొదలైన; **వల్లవుల** - వల్లవులన్ = గోపకులను; **వీడ్కొలిపిన** - వీడ్కొలిపినన్ = శలవియ్యగా; వారలు = వారు; **గొబ్బున** - గొబ్బుననన్ = వెంటనే; **వడిగల** - వడి = వేగముగాపోవుటకు; కల = సమర్థములైన; **గిబ్బలంబూనిన** - గిబ్బలన్ = ఎద్దులను; పూనిన = కట్టినట్టి; **శకటంబులు** - శకటంబులున్ = బళ్ళను; **ప్రకటంబులుగనెక్కి** - ప్రకటంబులుగన్ = ప్రసిద్ధముగా; ఎక్కి = అధిరోహించి; తమతమ = వారివారి; **పల్లెలత్రోవలు** - పల్లెల = మందల యొక్క ; త్రోవలున్ = దారులను; పట్టి = పడి; **చనిరా** - చనిరి = వెళ్ళిపోయిరి; ఆ = ఆ; **నందుండు** - నందుండున్ = నందుడుకూడ; **ప్రతీతంబులైన** - ప్రతీతంబులు = ఎరుకపడుచున్నవి; ఐన = అయిన; **యుత్పాతంబులు** - ఉత్పాతంబులున్ = ఆపదసూచకములను; **ముందరఁబొడగని** - ముందరన్ = ఎదురుగా; పొడగని = కనుగొని; శౌరి = వసుదేవుడు {శౌరి - శూరుని పుత్రుడు, వసుదేవుడు}; **తనతోఁబలికిన** - తన = అతని; తోన్ = తోడ; పలికిన్ = హెచ్చరించిన; పలుకులు = మాటలు; **తప్పవనుచుఁదలంచుచుండెనంత** - తప్పవు = తప్పిపోవుటలేదు; అనుచున్ = అని; తలంచుచున్ = భావించుచు; ఉండెన్ = ఉండెను; అంతన్ = అప్పుడు.

10.1-212-సీ.| **కంసుపంపున** - కంసు = కంసుని యొక్క; పంపునన్ = ఆజ్ఞప్రకారము; **బాలఘాతని** - బాల = శిశువులను; ఘాతని = హంతకురాలు; పూతన = పూతన (అనురాక్షసి); **పల్లెల** - పల్లెలన్ = ఊర్లయందు; **మందలఁబట్టణములనిల** - మందలన్ = ఘోషములందు; పట్టణములన్ = పురములందు; ఇలన్ = భూమండలముమీద; **యెల్లచో** - ఎల్ల = అన్ని; చోన్ = ప్రదేశములందు; **బాలహింసగావించుచుఁజనుచునెవ్వని** - బాల = శిశువులను; హింసన్ = చంపుట; కావించుచున్ = చేయుచు; చనుచున్ = పోతుండగా; ఎవ్వని = ఎవని యొక్క; పేరు = నామము; **శ్రవణవీధిఁబడిన** - శ్రవణ = చెవుల; వీధిన్ = మార్గమున; పడినన్ = వినబడిన; **యంతన** - అంతనన్ = వెంటనే; **సర్వభయనివారణమగునట్టి** - సర్వ = సమస్తమైన; భయ = భయములనుండి; నివారణము = విముక్తి; అగున్ = కలుగునో; అట్టి = అటువంటి; **దైత్యాంతకుండవతరించి** - దైత్యాంతకుండున్ = విష్ణుమూర్తి; అవతరించి = పుట్టి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; నందుని = నందుడుయొక్క; **పల్లెకొకనాడు** - పల్లె = వ్రేపల్లె; కున్ = కు; ఒక = ఒకానొక; నాడు = దినమున; ఖేచరి = అదృశ్యగమన {ఖేచరి - ఖః (ఆకాశమున, కనబడకుండగ) చరి (తిరుగునామె), అదృశ్యగమనముగల స్త్రీ}; **యై** - ఐ = అయ్యి; వచ్చి = చేరి; **యందు** - అందున్ = దానిలో; మాయా = మాయను; **ప్రయుక్తిఁగామరూపిణి** - ప్రయుక్తిన్ = పన్నుటచే; కామరూపిణి = మారువేషధారి.

10.1-212.1-తే.| **యై** - ఐ = అయ్యి; చొచ్చి = ప్రవేశించి; **కానకుండనరిగి** - కానకుండన్ = కనబడకుండగా; అరిగి = వెళ్ళి; **యిల్లిల్లుదప్పక** - ఇల్లిల్లున్ = ప్రతి ఇంటిని; తప్పకన్ = విడువకుండగ; **యరసికొనుచు** - అరసికొనుచున్ = వెతుక్కొనుచు; **నందగృహమున** - నంద = నందుని యొక్క ; గృహమునన్ = ఇంటిలో; **బాలుని** - బాలునిన్ = చిన్నపిల్లవాని; **నాదమొకటి** - నాదమున్ = చప్పుడు; ఒకటిన్ = ఒకదానిని; విని = విని; ప్రమోదించి = సంతోషించి; **సుందరీవేషయగుచు** - సుందరీ = మంచిఅందగత్తె; వేష = వేషధారి; అగుచు = ఔతూ.

10.1-213-మత్త.| **క్రాలుకన్నులు** - క్రాలు = చలించెడి; కన్నులున్ = కళ్ళు; **గుబ్బచన్నులుఁగందుఁబొందని** - గుబ్బ = గుండ్రటి; చన్నులున్ = స్థనములు; కందు = మచ్చ; పొందని = లేనట్టి; **చందురుంబోలు** - చందురున్ = చంద్రుని; పోలు = వంటి; **మోమునుగల్గులేదను** - మోమునున్ = ముఖము; కల్గులేదు = ఉందోలేదో; అను = అనెడి; **బుద్ధిదూఱని** - బుద్ధిన్ = ఆలోచన; దూఱని = కలుగని; కౌను = నడుము; **హేరాళమైన** - హేరాళము = మిక్కలి విశాలము; ఐన = అయిన; **పిఱుందు** - పిఱుందున్ = పిరుదులు; **పల్లవరాగ** - పల్లవ = చిగుళ్ళవలెమృదువైన; రాగ = ఎర్రని; పాద = పాదములు; **కరంబులుంజాల** - కరంబులున్ = చేతులు; చాలన్ = మిక్కిలిగా; **దొడ్డగు** - దొడ్డ = పెద్దది; అగు = ఐన; **కొప్పునొప్పగ** - కొప్పు = జుట్టుముడి; ఒప్పు = చక్కనిది; అగు = ఐన; **సర్వమోహన** - సర్వ = అందరిని; మోహన = మోహింపజేసెడి; **మూర్తితోన్** - మూర్తి = స్వరూపము; తోన్ = తోటి.

10.1-214-మాని.| **కాంచనకుండలకాంతులు** - కాంచన = బంగారు; కుండల = చెవికుండలముల; కాంతులున్ = తళతళలు; **గండయుగంబునఁగ్రేళ్ళుఱుకన్** - గండ = చెక్కిళ్ళ; యుగంబునన్ = జంటపై; క్రేళ్ళుఱుకన్ = చిందులాడగా; **జడపై** - జడ = జడగానల్లినజుట్టు; పైన్ = మీద; మించిన = అతిశయించిన; మల్లెల = మల్లెపూల; **మేలిమితావులు** - మేలిమి = మంచి; తావులున్ = సువాసనలు; మెచ్చి = అపేక్షించి; **మదాళులు** - మద = మత్తెక్కిన; ఆళులు = గండుతుమ్మెదలు; మింటను = ఆకాశమునందు; **రానంచిత** - రాన్ = వస్తుండగా; అంచిత = అలంకరించుకొన్న; కంకణ = చేతికంకణములు; **హారరుచుల్** - హార = మెడలోని హారముల ; రుచుల్ = తళతళలు; **చెలువారఁగఁబైవలువంచలనించించుక** - చెలువారగన్ = అందగిస్తుండగా; పైవలువ = కొంగు; అంచలన్ = అంచులను; ఇంచించుకన్ = కొద్దికొద్దిగా; **జారఁగనిందునిభానన** - జాఱగన్ = జారునట్లుగా; ఇందునిభానన = సుందరి {ఇందునిభానన - చంద్రముఖి, అందగత్తె}; **యేగెఁగుమారుని** - ఏగెన్ = వెళ్ళెను; కుమారుని = బాలకృష్ణుని; **యింటికినై** - ఇంటి = నివాసమున; కినై = కోసము.

10.1-215-వ.| **ఆసమయంబునన్** - ఆ = ఆ; సమయంబునన్ = సమయమునందు.

10.1-216-మ.| సిరి = లక్ష్మీదేవి; మమ్ముఁన్ = మమ్ములను; **బ్రతుకంగఁజూచుకొఱకై** - బ్రతుకంగజూచుట = బతికించుట; కొఱకై = కోసము; **శృంగారవేషంబుతోనరుదేనోపునటంచు** - శృంగార = అందమైన; వేషంబు = మారువేషము; తోన్ = తోటి; అరుదేనోపున్ = వచ్చియుండవచ్చును; అట = అని; అంచున్ = అనుచు; గోపికలు = గోపస్త్రీలు; **జిహ్వాల్** - జిహ్వాలు = మాటలు; రాక = పెగలక; మోహించి = మోహములపడిపోయి; **తత్పరులై** - తత్ = ఆమె యందే ; పరులు = ఆసక్తిగలవారు; ఐ = అయ్యి; **చూడ** - చూడన్ = చూచుచుండగా; లతాంగి = సుందరి {లతాంగి - లతలవంటి దేహముకలామె, స్త్రీ}; పోయి = వెళ్ళి; **కనియెంబర్యంకమధ్యంబునంబరు** - కనియెన్ = చూసెను; పర్యంక = పాన్పు; మధ్యంబునన్ = మధ్యలో; పరున్ = హరిని, కృష్ణుని; **భస్మానలతేజు** - భస్మానల = నివురుగప్పిన అగ్నివంటి; తేజున్ = ప్రకాశముకలవానిని; **దుర్జనవధ** - దుర్జన = దుష్టులను; వధ = సంహరించుట; ప్రారంభకున్ = ప్రారంభించువానిని; డింభకున్ = బాలుని.

10.1-217-వ.| కని = చూసి; కదియవచ్చు = సమీపించెడి; సమయంబున = సమయమునందు.

10.1-218-శా.| ఆ = ఆ; **లోకేశ్వరుఁడా** - లోకేశ్వరుడు = కృష్ణుడు {లోకేశ్వరుడు - సమస్తమైనలోకములకు ప్రభువు, విష్ణువు}; ఆ = ఆ; **చరాచరవిభుండా** - చరాచరవిభుండు = కృష్ణుడు {చరాచరవిభుడు - కదలగలవిలేనివిరెంటికి ప్రభువు, విష్ణువు}; ఆ = ఆ; **బాలగోపాలుఁడా** - బాల = శిశురూపుడైన; గోపాలుడు = యాదవుడు, కృష్ణుడు; ఆ = ఆ; **బాలధ్వంసిని** - బాల = శిశు; ధ్వంసిని = హంతను; గొంటు = దుష్టురాలు; **కంటిడి** - కంటన్ = పగ, పట్టు; ఇడి = పట్టి; వెసన్ = శీఘ్రముగా; బాలింత = పసిబిడ్డతల్లి; చందంబునన్ = వలె; **బాలిండ్లన్** - పాలిండ్లన్ = స్తనములందు; **విషమూని** - విషమున్ = విషమును; ఊని = ధరించి; వచ్చుట = వచ్చుటను; మదిన్ = మనసులో; భావించి = ఊహించి; **లో** - లోన్ = మనసులో; నవ్వుచున్ = నవ్వుకొనుచు; **గాలుంగేలునెఱుంగకున్న** - కాలున్ = ఇవి కాళ్ళు; కేలున్ = ఇవి చేతులు; ఎఱుంగకన్ = అని తెలియని స్థితిలో; ఉన్న = ఉన్నట్టి; **కరణింగన్మోడ్చి** - కరణిన్ = విధముగ; కన్ = కళ్ళను; మోడ్చి = మూసికొని; గుర్వెట్టుచున్ = గుర్రుపెడుతు.

10.1-219-క.| ఆ = ఆ; పాపజాతి = రాక్షస {పాపజాతి - పాపిష్టివంశస్తులు, రాక్షసులు}; సుందరి = స్త్రీ; **యా** - ఆ = ఆ; పాపని = శిశువు యొక్క; **పాన్పుఁజేరనరిగి** - పాన్పున్ = పక్కవద్దకి; చేరన = దగ్గరకు; అరిగి = వెళ్ళి; కరములన్ = చేతులతో; లేపి = లేవదీసి; **చనుంగవ** - చను = స్తనముల; కవన్ = జంటను; శిశువున్ = చంటిపిల్లవానిని; **మోపుచు** - మోపుచున్ = ఆన్చుచు; ముద్దాడి = ముద్దుపొట్టుకొని; **శిరము** - శిరమున్ = తలను; మూర్కొని = మూజూచి; పలికెన్ = పలికెను.

10.1-220-క.| **చను** - చనున్ = చనుబాలను; **నీకుగుడుపఁజాలెడి** - నీ = నీ; కున్ = కు; కుడుపన్ = తాగించుటకు; చాలెడు = సమర్థులైన; చనువారలు = తగినవారు; లేరు = ఎవరూలేరు; నీవు = నీవు; **చనవలెననుచుంజనుఁగుడిపి** - చనవలెన్ = వెళ్ళవలెను, చావవలెను; అనుచున్ = అనుచు; చను = చనుబాలు; కుడిపి = తాగించి; **మీఁద** - మీదన్ = ఆపైన; **నిలుకడ** - నిలుకడన్ = నెమ్మదిగా; **జనుదాననంగ** - చనుదానన్ = వెళ్ళెదను; అనగన్ = అనెడి; **వేడ్కఁజనుఁజనుఁగుడుపన్** - వేడ్కన్ = కుతూహలముతో; చనున్ = వెళ్ళును; చను = చనుబాలు; కుడుపన్ = తాగించుటకు.

10.1-221-క.| నా = నా యొక్క; **చనుఁబాలొక** - చనుబాలు = స్తన్యము; ఒక = ఒకే ఒక్క; **గుక్కెఁడునో** - గుక్కెడున్ = ఒకగుటకవేయగలిగినంత; ఓ = ఓయీ; **చిన్నికుమార** - చిన్ని = చంటి; కుమార = పిల్లవాడ; **త్రావుమొయ్యన** - త్రావుము = తాగుము; ఒయ్యనన్ = తిన్నగా; పిదపన్ = తరువాత; నీ = నీ యొక్క; **చెలువమెఱుఁగవచ్చును** - చెలువము = చక్కదనమును; ఎఱుగవచ్చును = చూడవచ్చును; నా = నా యొక్క; చెలువము = చందము; **సఫలమగును** - సఫలము = పండినది; అగును = అగును; **నళినదళాక్షా** - నళినదళాక్ష = పద్మాక్షుడా.

10.1-222-వ.| అని = అని; **బాలునుద్దేశించి** - బాలున్ = బాలుని; ఉద్దేశించి = గురించి; ముద్దాడెడి = ముద్దుచేయుచున్న; **భంగి** - భంగిన్ = వలె; మాటలాడెడి = మాట్లాడుచున్న; **చేడియంజూచి** - చేడియన్ = స్త్రీని; చూచి = కనుగొని;

10.1-223-మ.| వనితా = ఇంతి; **ముట్టకుమమ్మ** - ముట్టకుము = తాకవలదు; అమ్మ = తల్లి; **చన్నుఁగుడుపన్వల్దమ్మ** - చన్నున్ = స్తన్యమును; కుడుపన్ = తాగించుట; వలదు = వద్దు; అమ్మ = తల్లి; **నీచన్నుమా** - నీ = నీ యొక్క; చన్నున్ = స్తన్యమును; మా = మా యొక్క; **తనయుండొల్లఁడు** - తనయుండు = పిల్లవాడు; ఒల్లడు = అంగీకరించడు; **పాసిపొమ్మని** - పాసి = విడిచి; పొమ్ము = వెళ్ళిపొమ్ము; అని = అని; **యశోదారోహిణుల్** - యశోద = యశోదాదేవి; రోహిణుల్ = రోహిణీదేవి; **చీరఁగైకొనకీక్షించుచు** - చీరన్ = పిలుచుచుండగా; కైకొనకన్ = లెక్కజేయకుండ; ఈక్షించుచున్ = చూచుచు; **మాయఁబన్ని** - మాయన్ = మాయను; పన్ని = పరచి; **పెలుచంగోశంబులోవాలు** - పెలుచన్ = భయంకరముగ; కోశంబు = ఒర; లోన్ = లోని; వాలున్ = కత్తి; **మెల్పున** - మెల్పునన్ = వలె; **రాజిల్లుచు** - రాజిల్లుచున్ = ప్రకాశించుచు; **మాటమెత్తఁదనమున్** - మాట = నోటిమాటయందలి; మెత్తదనమున్ = సున్నితత్వమును; **లోవాడియునేర్పడన్** - లోన్ = మనసునందు; వాడియున్ = తీవ్రస్వభావమును; ఏర్పడన్ = కలుగునట్టుగ.

10.1-224-వ.| కదిసి = చేరి; కలికి = మనోజ్ఞమైన; పలుకులు = మాటలు; **పలుకుచునులుకుచెడి** - పలుకుచున్ = చెప్పుతు; ఉలుకుచెడి = బెదురులేకుండ; **జళుకుచొరక** - జళుకున్ = తత్తరపాటును; చొరకన్ = పొందకుండగ; **యెదుర** - ఎదురన్ = తన యెదుట; **నిదురంగదిరిన** - నిదురన్ = నిద్ర; కదిరిన = పోయిన; ఫణిని = పామును; **ఫణియని** - ఫణి = పాము; అని = అని; **యెఱుంగక** - ఎఱుంగక = తెలిసికొనలేక; **గుణమతిందిగుచు** - గుణమతిన్ = తాడు అని భ్రమించి; తిగుచు = లాగుటకుయత్నించు; **జడమతి** - జడమతిన్ = బుద్ధిహీనుని; **బెడంగునఁగఱటి** - బెడంగునన్ = విధముగ; కఱటి = వంచకురాలు; **జఱభితెఱవ** - జఱభి = దుష్ట; తెఱవ = స్త్రీ; **వెరవునంజనుదెంచి** - వెరవునన్ = బెదురుగ; చనుదెంచి = వచ్చి; పఱపు = పాన్పు; **నడుమనొఱపుగలిగి** - నడుమన్ = మధ్యన; ఒఱపు = చక్కదనములు; కలిగి = ఉండి; **మెఱయుచుఁగనుంగవందెఱవక** - మెఱయుచున్ = ప్రకాశించెడి; కనున్ = కళ్ళ; కవన్ = జంటను; తెఱవకన్ = తెరవకుండ; వెఱపు = బెదురు; మఱపు = నదరు; **నెఱుంగక** - ఎఱుంగక = లేకుండగ; **కొమరుమిగులు** - కొమరు = మనోజ్ఞత; మిగులు = అతిశయించెడి; **చిఱుతకొమరునిందిగిచి** - చిఱుత = చంటి; కొమరున్ = పిల్లవానిని; తిగిచి = తీసుకొని; **తొడలనడుమనిడుకొని** - తొడలనడుమ = ఒడిలో; ఇడుకొని = ఉంచుకొని; **యొడలు** - ఒడలు = దేహము; **నివురుచునెడనెడ** - నివురుచన్ = తడువుతు; ఎడనెడ = మధ్యమధ్యలో; **మమతంగడలుకొలుపుచునాఁకొన్న** - మమతన్ = ప్రేమను; కడలుకొలుపుచు = కలిగించుచు; ఆకొన్న = ఆకలితోనున్న; చిన్ని = చంటి; **యన్న** - అన్న = నాయనా; **చన్నుగుడువుమని** - చన్నున్ = చనుబాలు; కుడువుము = తాగుము; అని = అని; **చన్నిచ్చు** - చన్నున్ = స్తనమును; ఇచ్చు = అందిచ్చెడి; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.1-225-సీ.| మేల్కొన్న = నిద్రలేచిన; **తెఱఁగున** - తెఱంగునన్ = విధముగ; **మెల్లనఁగనువిచ్చి** - మెల్లనన్ = మెల్లిగా; కను = కళ్లు; విచ్చి = తెరచి; **క్రేగంటఁజూచుచుఁగిదికి** - క్రేగంటన్ = ఒరకంటితో; చూచుచున్ = చూచుచు; కిదికి =

ఒడలువిరుచుకొని; నీల్గి = నిక్కి; యావులించుచుఁజేతులాకసంబునఁజాచి - ఆవులించుచున్ = ఆవులిస్తూ; చేతులున్ = చేతులను; ఆకసంబునన్ = పైకి; చాచి = చాసి; యొదిఁగిలి - ఒదిగిలి = ఒత్తిగిలి; యాఁకొన్న - ఆకొన్న = ఆకలివేయుచున్న; యోజనూది - ఒజన్ = విధముగ; ఊది = అవలంబించి; బిగిచన్నుగవఁగేలఁబీడించి - బిగి = బిగువైన; చన్నున్ = స్తనముల; కవన్ = జంటను; కేలన్ = చేతులతో; పీడించి = పిసికి; కబళించి = నోటిలోపెట్టుకొని; గ్రుక్కగ్రుక్కకు - గ్రుక్కగ్రుక్కకున్ = ఒక్కొకగుక్కపీల్చునపుడు; గుటుగుటుకుమనుచునొకరెండు - గుటుగుటుకున్ = గుటుక్కుగుటుక్కు; అనుచు = అని శబ్దముతోతాగుతూ; ఒకరెండు = రెండేరెండు; గ్రుక్కలనువిద - గ్రుక్కలను = గుక్కలతో; ఉవిద = స్త్రీ; ప్రాణంబులు - ప్రాణంబులన్ = ప్రాణవాయువుల; సైతము = తోపాటు; మేనిలో - మేని = దేహము; లోన్ = అందలి; సత్వమెల్లఁద్రావెనదియును - సత్వము = శక్తి; ఎల్లన్ = అంతటిని; త్రావెన్ = తాగివేసెను; అదియునున్ = ఆమెకూడ.

10.1-225.1-తే.| గుండెలుదల్లడిల్లఁ - గుండెలు = హృదయము; తల్లడిల్లన్ = భోదిల్లగా; జిమ్మదిరుగుచు - జిమ్మ = అధికముగా; తిరుగుచున్ = భ్రమించుచు; నిలువక - నిలువకన్ = తట్టుకొనలేక; శిరము - శిరమున్ = తలను; వ్రాలనితర - వ్రాలన్ = వాలిపోతుండగా; ఇతర = మిగిలిన; బాలుర = పిల్లల; క్రియవాఁడవీవుగావు - క్రియన్ = వంటి; వాడవు = వాడివి; ఈవున్ = నీవు; కావు = కావు; చన్ను - చన్నున్ = స్తనమును; విడువుము = వదలిపెట్టుము; విడువుము = విడిచిపెట్టుము; చాలుననుచు - చాలున్ = ఇకచాలు; అనుచున్ = అంటు.

10.1-226-క.| నిబ్బరపు = అధికమైన; దప్పి - దప్పిన్ = దాహముతో; మంటలు = మండిపోవుటలు; ప్రబ్బిన - ప్రబ్బినన్ = వ్యాపించగా; ధృతి = పట్టు; లేక = తప్పి; నేత్ర = కళ్ళు; పద = కాళ్ళు; హస్తంబుల్ = చేతులు; గొబ్బున - గొబ్బునన్ = శీఘ్రముగా; వివృతములుగ - వివృతములుగన్ = విస్తారమైనట్టి; ఆ = ఆ; గుబ్బనుచున్నట్టి - గుబ్బ = గుబ్బు; అనుచున్నట్టి = అనెడి; కూఁతఁగూలెన్నేలన్ - కూతన్ = శబ్దముతో; కూలెన్ = పడిపోయెను; నేలన్ = నేలమీద.

10.1-227-మ.| అదరెంగొండలతోడ - అదరెన్ = కంపించెను; కొండల = గిరుల; తోడన్ = తోపాటు; భూమి = నేల; గ్రహతారానీకముల్ - గ్రహ = గ్రహములు; తార = నక్షత్రముల; అనీకముల్ = సమూహములు; మింటిపై - మింటి = ఆకాశము; పైన్ = మీద; బెదరెన్ = భయబడినవి; దిక్కుల = నల్దిక్కులందు; మారుమ్రోతలెసఁగెన్ - మారుమ్రోతలు = ప్రతిధ్వనులు; ఎగసెన్ = లేచినవి; భీతిల్లి = భయపడిపోయి; లోకంబులుంగదలంబాఱెను - లోకంబులున్ = ముల్లోకములజీవులు; కదలంబాఱెను = కలతచెందెను; వజ్రభిన్నగిరి - వజ్ర = వజ్రాయుధముచేత; భిన్న = నరకబడిన; గిరి = పర్వతము; రేఖంబూర్వదేహంబుతోఁద్రిదశధ్వంసినిగూలి - రేఖన్ = వలె; పూర్వదేహంబు = ఎప్పటిరూపు; తోన్ = తోటి; త్రిదశ = దేవతలను; ధ్వంసిని = హింసించెడియామె; కూలి = పడిపోయి; కుయ్యిడినదద్దీర్ఘోరు - కుయ్యిడినన్ = కుయ్యోమనగా; తత్ = ఆ యొక్క; దీర్ఘ = పెద్దదైన; ఉరు = గట్టి; ఘోషంబునన్ = అరుపుతో.

10.1-228-క.| అప్పుడుదెప్పరమగునా - అప్పుడు = ఆ సమయమునందు; తెప్పరము = దుస్సహమైనది; అగు = ఐన; ఆ = ఆ; చప్పుడు = శబ్దము; హృదయములఁజొచ్చి - హృదయములన = గుండెలలో; చొచ్చి = దూరి; సందడిపెట్టన్ -

సందడి = సంకట; పెట్టన్ = పెడుతుండగా; ముప్పిరిఁగొని - ముప్పిరిగొని = ఉక్కిరిబిక్కిరి; పడిరెఱుకలుదప్పి - పడిరి = ఐపోయిరి; ఎఱుకలు = దేహస్మృతులు; తప్పి = తప్పిపోయి; ధరన్ = నేలమీద; గొల్లలెల్లఁదల్లడపడుచున్ - గొల్లలు = గోపకులు; ఎల్లన్ = అందరును; తల్లడపడుచున్ = తత్తరపడుతు.

10.1-229-క.| ఆ = ఆ; జఱభి = వంచకురాలు; రండ = కుంకముండ (తిట్టు); రక్కసి = రాక్షసి; నైజ = తనసహజమైన; శరీరంబు - శరీరంబున్ = దేహముతో; నేలనలియంబడినన్ - నేలన్ = భూమి; నలియన్ = నలిగిపోవునట్లుగా; పడినన్ = పడిపోగా; యోజనమున్నర = ఒకటిన్నరయోజనముల; మేర - మేరన్ = వరకు; ధరాజంబులు = చెట్లు {ధరాజము - ధర (నేల)ను జము (పుట్టినది) , చెట్టు}; నుగ్గులయ్యె - నుగ్గులు = చూర్ణములైనవి; అయ్యెన్ = అయినవి; రాజవరేణ్యా - రాజవరేణ్య = మహారాజ.

10.1-230-సీ.| దారుణలాంగూల - దారుణ = భయంకరమైన; లాంగూల = పొడవైవ; దండదంతంబులు - దండ = పెద్ద; దంతంబులున్ = పళ్ళు; నగగహ్వరముఁబోలు - నగ = కొండ; గహ్వరమున్ = గుహ; పోలు = వంటి; నాసికయును = ముక్కు; గండశైలాకృతిగల - గండశైల = గండ్రాళ్ళ; ఆకృతి = వంటిరూపు; కల = కలిగిన; కుచయుగమును - కుచ = స్తనముల; యుగమును = జంట; విరిసి = విరబోసుకొని; తూలెడు = చలించెడి; పల్ల = కావిరంగు; వెంట్రుకలనుజీఁకటి - వెంట్రుకలను = శిరోజములు; చీకటి = మిక్కిలిలోతైన; నూతులఁజెనయు - నూతులన్ = బావుల; చెనయు = వంటి; నేత్రంబులుఁబెనుదిబ్బఁబోలెడి - నేత్రంబులున్ = కళ్ళు; పెను = పెద్ద; దిబ్బన్ = మట్టిదిబ్బలను; పోలెడి = వంటి; పెద్ద = పెద్దపెద్ద; పిఱుఁదుఁజాఁగుకట్టలఁబోలు - పిఱుదున్ = పిర్రలు; చాగు = దీర్ఘమైన; కట్టలున్ = కట్టెలు; పోలు = వంటి; చరణోరుహస్తంబులింకిన - చరణ = కాళ్ళు; ఊరు = తొడలు; హస్తంబున్ = చేతులు; ఇంకిన = ఎండిపోయిన; మడువుతోనెనయు - మడువు = చెరువు; తోన్ = తోటి; ఎనయు = పోలెడి; కడుపుఁగలిగి - కడుపున = పొట్ట; కలిగి = ఉండి.

10.1-230.1-తే.| షట్క్రోశ - షట్ = ఆరు (6); క్రోశ = కోసుల; దీర్ఘమై - దీర్ఘము = పొడవుకలది; ఐ = అయ్యి; కదిసి = దగ్గరకు వెళ్ళి; చూడ - చూడన్ = చూచుటకు; భయదమగు - భయదము = భీకరము; అగు = అయిన; దాని = ఆమె యొక్క; ఘనకళేబరముఁజూచి - ఘన = పెద్ద; కళేబరమున్ = ప్రాణములేని కట్టెను; చూచి = కనుగొని; గోపగోపీజనంబులు - గోప = గోపకులు; గోపీ = గోపికలైన; జనంబులు = వారు; గుంపుగూడి = గుంపులుకట్టి; బెగడుచుండిరి = వెరచుచుండిరి; మనముల - మనములన్ = మనసులందు; బెదురుగదిరి - బెదురు = భయము; కదిరి = కలిగి.

10.1-231-వ.| ఇవ్విధంబునన్ - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

10.1-232-క.| ఆతతిఁగుడువఁగనడచెను - ఆ = ఆ; తఱిన్ = సమయమునందు; కుడువగన్ = చనుబాలుతాగుటద్వారా; అడచెను = అణచివేసెను; నూతనపుల్లాబ్జలోచనుఁడు - నూతనపుల్లాబ్జలోచనుడు = బాలకృష్ణుడు

{నూతనఫుల్లాబ్జలోచనుడు - కొత్తగావిరిసిన పద్మములవంటి కన్నులు కలవాడు, విష్ణువు}; హరి = బాలకృష్ణుడు {హరి - భక్తుల పాపములను హరించువాడు , విష్ణువు}; మృత్యుద్యోతనఁగృత - మృత్యు = మరణమును; ద్యోతనన్ = కనిపింపజేయునామెను; కృత = కలిగించిన; ముని = ఋషుల యొక్క; సముదయ = సమూహములకు; యాతనఁబూతనసెఱింగి - యాతనన్ = కష్టపెట్టెడియామె; పూతనన్ = పూతనను; ఎఱింగి = తెలిసికొని; యాతనలీలన్ - ఆ = అటువంటి; తన = తన యొక్క; లీలన్ = లీలాకృత్యముతో.

10.1-233-క.| విషధరరిపుగమనునికిని - విషధరరిపు = గరుత్మంతునిపై {విషధరరిపుడు - విషధర (సర్పములకు) రిపుడు (శత్రువు), గరుత్మంతుడు}; గమనుని = విహరించువాని; కిని = కి; విషగళసఖునికిని - విషగళ = పరమశివుని {విషగళుడు - విషమును కంఠమున ధరించినవాడు, శంకరుడు}; సఖుని = స్నేహితుని; కిని = కి; విమల = నిర్మలమైన; విషశయనునికిన్ - విషశయనుని = శేషశాయి {విషశయనుడు - విష (సర్పము , ఆది శేషు)పై శయనుడు , విష్ణువు}; కిన్ = కి; విషభవభవజనకునికిని - విషభవభవ = బ్రహ్మదేవుని {విషభవభవుడు - విష (నీటియందు) భవ (పుట్టెడిది) యైన పద్మమున భవ (పుట్టినవాడు), బ్రహ్మ}; జనకుని = తండ్రి; కిని = కి; విషకుచ - విష = విషముపూసిన; కుచ = స్తనముల; చను = ఉండెడి; విషముఁగొనుట - విషమున్ = విషమును; కొనుట = తీసుకొనుట; విషమే = కష్టమా, కాదు; తలపఁన్ - తలపన్ = తరచిచూసినచో.

10.1-234-వ.| అంతనా - అంతన్ = అప్పుడు; ఆ = ఆ; గోపగోపీజనంబులుదెలిసి - గోప = గోపకులు; గోపీ = గోపికలైన; జనంబులు = వారు; తెలిసి = తెలిసికొని; రోహిణీయశోదలంగూడుకొని - రోహిణీ = రోహిణీదేవి; యశోదలన్ = యశోదాదేవిలను; కూడుకొని = తోపాటు; బెగ్గడిలక = వెరవకుండగ; డగ్గఱి = దగ్గరకువెళ్ళి.

10.1-235-శా.| నేలంగూలిన - నేలన్ = భూమిపైన; కూలిన = పడిపోయిన; దాని = ఆమె యొక్క; పెన్నురముపై - పెన్ను = బాగపెద్ద; ఉరము = వక్షస్థలము; పైన్ = మీద; నిర్భీతిఁగ్రీడించునో - నిర్భీతిన్ = భయములేకుండగ; క్రీడించు = ఆడుకొంటున్న; ఓ = ఓయీ; బాలారమ్మని - బాలా = పిల్లవాడా; రమ్ము = రా; అని = అని; మూపుఁజేర్చుకొని - మూపున్ = భుజముపై; చేర్చుకొని = ఎత్తుకొని; సంస్పర్శించియూరార్చుచున్ - సంస్పర్శించి = ఒడలునిమిరి; ఊరార్చుచున్ = ఊరడించుచు; గోలాంగూలముఁద్రిప్పి - గో = ఆవుయొక్క; లాంగూలమున్ = తోకను; త్రిప్పి = దిగదుడిచి; గోవురజమున్ - గోవు = ఆవు యొక్క; రజమున్ = కాలిదుమ్మును; గోమూత్రముంజల్లి - గో = ఆవు యొక్క; మూత్రమున్ = పంచితము (ఉచ్చ); చల్లి = చిలకరించి; తద్బాలాంగంబుల - తత్ = ఆ; బాల = పిల్లవాని; అంగంబులన్ = ద్వాదశావయవములకు (12) {ద్వాదశావయవములు - 1నుదురు 2మెడ 3రొమ్ము 4బొడ్డు 5-6మూపులు 7-8మోచేతులకీళ్ళు 9-10మణికట్టులు 11-12మోకాళ్ళు}; గోమయంబలఁదిరా - గో = ఆవు యొక్క; మయంబున్ = పేడను; అలదిరి = రాసిరి; ఆ = ఆ; పండ్రెండు = ద్వాదశ (12); నామంబులన్ = కేశవనామములు.

10.1-236-వ.| **మఱియునంతటందనియక** - మఱియున్ = ఇంకను; అంతటన్ = వానితో; తనియకన్ = తనివితీరక; **గోపికలాచమనంబుజేసి** - గోపికలు = గొల్లస్త్రీలు; ఆచమనంబు = సంకల్పముచెప్పికొనుట; చేసి = చేసి; **దక్షులై** - దక్షులు = అర్హతగలవారు; ఐ = అయ్యి; **మునుపుగాఁదమకు** - మునుపుగాన్ = ముందుగా; తమ = వారి, స్వంతమునకు; కున్ = కి; **రక్షాకరంబగు** - రక్షాకరంబు = రక్షణకలిగించునవి; అగు = ఐన; **బీజన్యాసంబు** - బీజన్యాసంబున్ = బీజన్యాసమును {బీజన్యాసముచేయుట - ప్రణవాదిగా ద్వాదశాక్షరి (ఓంనమో భగవతే వాసుదేవాయః) జపము అంగన్యాసపూర్తిగా (లలాటాది స్థానములను తాకుటకలదిగా) ఆచరించుట}; చేసికొని = చేసికొని; చిన్ని = చంటి; **యన్న** - అన్న = తండ్రి; నీ = నీ యొక్క; **యడుగులజుండును** - అడుగులన్ = అడుగుల యందు; అజుండును = బ్రహ్మదేవుడు; **జానువులననిలుండునుదొడల** - జానువులన్ = మోకాళ్ళను; అనిలుండును = వాయుదేవుడును; తొడలన్ = తొడలను; **యజ్ఞుండునుగటితలంబచ్యుతుండునుగడుపు** - యజ్ఞుండును = యజ్ఞమూర్తియైన అగ్ని; కటి = మొల; తలంబునన్ = ప్రాంతమును; అచ్యుతుండును = విష్ణుమూర్తి {అచ్యుతుడు - చ్యుతము (జారుట) లేనివాడు, విష్ణువు}; కడుపున్ = బొజ్జను; హయాస్యుండును = హయగ్రీవమూర్తి; **హృదయంబుకేశవుండునురమునీశుండునుగంఠంబునినుండును** - హృదయంబున్ = మనసును; కేశవుండును = విష్ణుమూర్తి {కేశవుడు - కేశి అనెడి రాక్షసిని చంపినవాడు, విష్ణువు}; ఉరమున్ = వక్షస్థలమును; ఈశుడున్ = ఈశానుడును; కంఠంబున్ = గొంతును; ఇనుండును = సూర్యుడు; **భుజంబులజతుర్భుజుండును** - భుజంబులన్ = బాహువులను; చతుర్భుజుండును = విష్ణుమూర్తి {చతుర్భుజుడు - నాలుగు చేతులు గలవాడు, విష్ణువు}; **ముఖంబు** - ముఖంబున్ = మోమును; త్రివిక్రముండును = వామనుడు {త్రివిక్రముడు - ముల్లోకమును ఆక్రమించిన వాడు, వామనావతారుడు, విష్ణువు}; **శిరంబీశ్వండును** - శిరంబున్ = తలను; ఈశ్వరుండును = పరమశివుడు; రక్షింతురు = కాపాడుగాక; ముందు = ముందువైపు; **చక్రియు** - చక్రియున్ = విష్ణుమూర్తి {చక్రి - చక్రము ఆయుధముగా కలవాడు, విష్ణువు}; **వెనుక** - వెనుకన్ = వీపువైపు; **గదాధరుండైన** - గదా = గదాయుధము; ధరుండు = ధరించినవాడు; ఐన = అయిన; **హరియుఁబార్శ్వంబుల** - హరియున్ = విష్ణుమూర్తి; పార్శ్వంబులన్ = ఇరుపక్కల; **ధనుర్ధరుండైన** - ధనుస్ = విల్లును; ధరుండు = ధరించినవాడు; ఐన = అయిన; **మధువైరియునసిధరుండగు** - మధువైరియున్ = విష్ణుమూర్తి {మధువైరి - మధు అనెడి రాక్షసుని శత్రువు , విష్ణువు}; అసి = ఖడ్గమును; ధరుండు = ధరించినవాడు; అగు = అయిన; **జనార్ధనుండునుగోణంబుల** - జనార్ధనుండును = విష్ణుమూర్తి {జనార్ధనుడు - జనులను రక్షించువాడు, విష్ణువు}; కోణంబులన్ = మూలలందు; **శంఖచక్రగదాధరుండైన** - శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదా = గద; ధరుండు = ధరించినవాడు; ఐన = అయిన; **యురుగాయుండును** - ఉరుగాయుండును = ఉరుగాయుడు; **మీఁదునుపేంద్రుడునుగ్రిందుదార్క్ష్యుండునంతటను** - మీదను = పైభాగమందు; ఉపేంద్రుడును = విష్ణుమూర్తి {ఉపేంద్రుడు - ఇంద్రుని సోదరుడు , విష్ణువు}; క్రిందున్ = కిందవైపునందు; తార్క్ష్యుండును = గరుడుడు; అంతటను = సర్వప్రదేశములందును; **హలధరుండగు** - హల = నాగేలు ఆయుధము ; ధరుండు = ధరించినవాడు; అగు = ఐన; **పురుషుండునుగాతురు** - పురుషుండును = సర్వకారణభూతుండు; కాతురు = కాపాడుగాక; నీ = నీ యొక్క; **యింద్రియంబుల** - ఇంద్రియంబులన్ = సర్వేంద్రియములను {ఏకదశేంద్రియములు - 5జ్ఞానేంద్రియములు (1కన్ను 2ముక్కు 3నాలుక 4చెవి 5చర్మము) 5కర్మేంద్రియములు (1కాళ్ళు 2చేతులు 3నోరు 4గుహ్యేంద్రియము 5గుదము) మరియు 1మనసు మొత్తం

11}; హృషీకేశుండునుబ్రాణంబుల - హృషీకేశుండును = విష్ణుమూర్తి {హృషీకేశుడు - హృషీకము (ఇంద్రియము)లకు ఈశుడు (ప్రభువు), విష్ణువు}; ప్రాణంబులన్ = పంచప్రాణములను {పంచప్రాణములు - 1ప్రాణము 2అపానము 3సమానము 4ఉదానము 5వ్యానము}; నారాయణుండునుజిత్తంబు - నారాయణుండును = విష్ణుమూర్తి {నారాయణుడు - నారములందు పుట్టినవాడు, విష్ణువు}; చిత్తంబున్ = చిత్తమును; శ్వేతద్వీపపతియును = శ్రీహరి {శ్వేతద్వీపపతి - శ్వేతద్వీపవాసిని (లక్ష్మీదేవి) పతి (భర్త), విష్ణువు}; మనంబు - మనంబున్ = మనస్సును; యోగీశ్వరుండును = కపిలుడు {యోగీశ్వరుడు - యోగులలో ఈశ్వరుడు, కపిలావతారుడు, విష్ణువు}; బుద్ధినిబృశ్నిగర్భుండునహంకారంబున - బుద్ధినిన్ = మతిని; పృశ్నిగర్భుండును = విష్ణుమూర్తి {పృశ్నిగర్భుడు - పృశ్ని కుమారుడు, విష్ణువు}; అహంకారంబుననన్ = అహంకారమునందు; భగవంతుండైన - భగవంతుండు = భగవంతుడు {భగవంతుడు - షడ్గుణైశ్వర్య సంపన్నుడు}; ఐన = అయిన; పరుండునుబాలనంబు - పరుండునున్ = పరబ్రహ్మ {పరుడు - పరాత్పరుడు, పరబ్రహ్మ, విష్ణువు}; పాలనంబునన్ = కాపాడుట; చేయుదురు = చేయుగాక; నీవు - నీవున్ = నీవు; క్రీడించునెడ - క్రీడించున్ = ఆడెడి; ఎడన్ = సమయములందు; గోవిందుండును - గోవిందుడును = విష్ణుమూర్తి {గోవిందుడు - వేదవేది, విష్ణువు}; శయనించు = పరుండు; తఱి - తఱిన్ = సమయుంలందు; మాధవుండును = విష్ణుమూర్తి {మాధవుడు - లక్ష్మీపతి, విష్ణువు}; నడచువేళ - నడచున్ = నడచెడి; వేళన్ = అప్పుడు; వైకుంఠుండునుగూర్చున్న - వైకుంఠుండును = విష్ణుమూర్తి {వైకుంఠుడు - వైకుంఠము (మొక్కవోనిలోకము)నకు అధిపతి, విష్ణువు}; కూర్చున్న = కూర్చుండెడి; సమయంబున - సమయంబునన్ = అప్పుడు; శ్రీపతియునుగుడుచు - శ్రీపతియున్ = లక్ష్మీపతి; కుడుచున్ = తినెడి; కాలంబున - కాలంబునన్ = అప్పుడు; సర్వభక్షకుండయిన - సర్వభక్షకుండు = అన్నిటిని తినువాడు; అయిన = ఐనట్టి; యజ్ఞభుజుండునేమఱకుండుదురు - యజ్ఞభుజుండున్ = విష్ణుమూర్తి {యజ్ఞభుజుడు - అన్ని హవిర్భాగములను (ఆయా దేవతా రూపములలో) తినువాడు విష్ణువు}; ఏమఱకుండుదురు = అప్రమత్తులుగకాపాడుగాక; నిన్నుఁబేర్కొనిన - నిన్నున్ = నీ యొక్క ; పేర్కొనిన = పేరుతలచినచో; దుస్వప్న = చెడ్డకలలు; వృద్ధ = వృద్ధగ్రహములు; బాలగ్రహంబులునుగూశ్మాండ - బాలగ్రహంబున్ = బాలగ్రహములు; కూశ్మాండ = కూశ్మాండపిశాచములు; డాకినీ = డాకినీపిశాచములు; యాతుధానులును = రాక్షసపిశాచములు; భూత = భూతపిశాచములు; ప్రేత = ప్రేతపిశాచములు; యక్ష = యక్షులు; రాక్షస = రాక్షసులు; పిశాచ = పిశాచములు; వినాయకులునుగోటరాదులును - వినాయకులున్ = వినాయక క్షుద్రదేవతలు; కోటరాదులు = కోటరీ ఆది పిశాచములు; జ్యేష్ఠాది - జ్యేష్ఠ = జ్యేష్ఠదేవత; ఆది = మున్నగు; భూతనాథులును - భూతనాథులునున్ = భూతాధిపతులు; మాతృకాదిగణంబులు - మాతృక = మాతృక ఆది {మాతృక - ఎడమపక్క కొమ్ము చెవి మున్నగునవి కొరవడిన ఏనుగు, దీని వలన అధిపతికి దారిద్ర్యము కలుగును}; గణంబులును = గణదేవతలును; నశియింతురు = నశించిపోదురు; నీ = నీ; యందుఁబ్రాణేంద్రియ - అందున్ = ఎడల; ప్రాణ = ప్రాణములకు; ఇంద్రియ = ఇంద్రియములకు; శరీర = దేహమునకు; నిరోధంబులైన - నిరోధంబులు = ఇబ్బందికలిగిచెడివి; ఐన = అయిన; యున్మాదంబులునపస్మారంబులును - ఉన్మాదంబులున్ = చిత్తాది చాంచల్యములు; అపస్మారంబులును = బుద్ధిభ్రమకరణములు; మహోత్పాతంబులునుబొందకుండుంగావుత - మహా = గొప్ప; ఉత్పాతంబులును = ఆపదలనుసూచించునవి;

పొందకుండు = కలుగకుండు; కావుత = కాక; యని - అని = అని; రక్షచేసి = రక్షకట్టి; దీవించిరంత - దీవించిరి = ఆశీర్వదించిరి; అంత = అప్పుడు.

10.1-237-క.| ఆ = ఆ; పెద్ద = అధికమైన; వేడబంబుల = మాయలుగల; పాపనికినిజన్నుఁగుడిపి - పాపని = పిల్లవాని; కిన్ = కి; చన్నున్ = స్తన్యమును; కుడిపి = తాగించి; పానుపుపై - పానుపు = పక్క, పడక; పైన్ = మీద; సంప్రాపించి - సంప్రాపించి = పొందించి, పడుకోబెట్టి; కప్పి = దుప్పటికప్పి; కూరుకుమో - కూరుకుము = నిద్రపొమ్ము; ఓ = ఓయీ; పాపఁడ - పాపడ = పిల్లవాడ; యని - అని = అని; యశోద = యశోద; యొయ్యనఁబాడెన్ - ఒయ్యనన్ = తిన్నగా, వెంటనే; పాడెన్ = జోలపాడెను.

10.1-238-వ.| అంత - అంతన్ = అప్పుడు; నందుండు = నందుడు; మొదలయిన = మున్నగు; గోపకులు = యాదవులు; మథురనుండి - మథుర = మథురానగరము; నుండి = నుండి; వచ్చి = వచ్చి; రక్కసి = రాక్షసి యొక్క; మేనుఁగని - మేనున్ = కళేబరమును; కని = చూసి; వెఱఁగుపడి - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; మున్ను = ఇంతక్రితము; వసుదేవుండుత్పాతంబులెఱింగి - వసుదేవుండు = వసుదేవుడు; ఉత్పాతంబులున్ = గొప్పఆపదలను; ఎఱింగి = తెలిసికొని; చెప్పెనతండు - చెప్పెను = హెచ్చరించెను; అతండు = అతను; మహాయోగి - మహా = గొప్ప; యోగి = ఋషి; యని - అని = అని; పొగిడి = స్తుతించి; కఠోరంబగు - కఠోరంబులు = కఠినమైనది; అగు = ఐన; పూతన = పూతన యొక్క; యొడలుగుఠారంబుల - ఒడలున్ = కళేబరమును; కుఠారంబులన్ = గొడ్డళ్ళతో; నఱికి = నరికేసి; తమ = వారి యొక్క; కుటీరంబులకుందవ్వగు - కుటీరంబుల = నివాసముల; కున్ = కు; దవ్వు = దూరముగానుండునది; అగు = ఐన; ప్రదేశంబున - ప్రదేశంబునన్ = చోటునందు; పటీరంబుల - పటీరంబులన్ = గంధపుచెక్కలతో; దహనంబు = చితిని; సంగ్రహించి = పేర్చి; దహించిరి = కాల్చిరి; అంత = అప్పుడు.

10.1-239-ఆ.| పొగిలిపొగిలి = మిక్కిలిరాజుకొని; కాలు = దహిస్తున్న; మగువ = స్త్రీ యొక్క; దేహంబుననగరు - దేహంబునన్ = శరీరమునుండి; అగరు = అగరు సుగంధపు; పరిమళముల = సువాసనల; పొగలు = పొగలు; వెడలె - వెడలెన్ = వెలువడెను; దేహకల్మషములు - దేహ = శారీరక; కల్మషములున్ = దోషములు, కుళ్ళు; శ్రీహరి = శ్రీకృష్ణుని యొక్క; ముఖమునఁద్రావఁబడుటఁజేసి - ముఖముననన్ = నోటితో; త్రావబడుటన్ = తాగబడుట; చేసి = వలన; భూవరేణ్య = మహారాజ {భూవరేణ్యుడు - భూవరు (రాజులలో) వరేణ్యుడు (గొప్పవాడు) మహారాజు}.

10.1-240-క.| హరిదనమీఁదంబదములుగరములునిడి - హరి = శ్రీకృష్ణుడు; తన = ఆమె; మీదన్ = పైన; పదములున్ = కాళ్ళు; కరములన్ = చేతులను; ఇడి = పెట్టి; చన్నుగుడిచి - చన్నున్ = చనుపాలు; కుడిచి = తాగి; కదిసినమాత్రన్ - కదిసిన = దగ్గరచేరిన; మాత్రన్ = మాత్రముచేత; హరిజనని - హరి = విష్ణుమూర్తి; జనని = తల్లి; పగిదిఁబరగతికరిగెను - పగిదిన్ = వలె; పరగతి = పరమపదమున; కిన్ = కి; అరిగెను = వెళ్ళను; దురితములుపాసి - దురితములున్ = పాపములు; పాసి = తొలగి; యసురాంగనయున్ - అసుర = రాక్షస; అంగన = స్త్రీ.

10.1-241-క.| **వెన్నునికొకమఱి** - వెన్నుని = శ్రీకృష్ణుని; కిన్ = కి; ఒక = ఒకే ఒక్క; మఱి = సారి; **విషమగు** - విషమున్ = వ్యతిరిక్తమైనవి; అగు = ఐన; **చన్నిచ్చిన** - చన్నున్ = చనుపాలను; ఇచ్చినన్ = ఇవ్వగా; **బాలహంత్రి** - బాల = శిశు; హంత్రి = హంతకురాలు; **చనెనట** - చనెను = వెళ్ళినది; అట = అట; **దివికిన్** - దివి = స్వర్గమున; కిన్ = కు; **వెన్నునిఁగని** - వెన్నుని = శ్రీకృష్ణుని; కని = పుట్టించి; **పెంచుచుఁదన** - పెంచుచున్ = పోషించుచు; తన = ఆమె యొక్క; **చన్నిచ్చిన** - చన్నున్ = చనుబాలను; ఇచ్చినన్ = ఇచ్చినట్టి; **సతికి** - సతి = ఇల్లాలున; కిన్ = కు; **మఱియు** - మఱియున్ = మళ్ళీ; **జన్మముగలదే** - జన్మము = పుట్టుట; కలదే = కలుగునా, కలుగదు.

10.1-242-క.| **హరిఁగని** - హరిన్ = శ్రీకృష్ణుని; కని = జన్మనిచ్చి; **చన్నులుగుడిపెడి** - చన్నులు = చనుబాలు; కుడిపెడి = తాగించెడి; **తరుణులు** - తరుణులున్ = ఇంతులు; ప్రాపించు = పొందెడి; పదము = స్థానము; **తలఁపఁగవశమే** - తలపగన్ = ఊహించుట; వశమే = సాధ్యమా, కాదు; హరి = శ్రీకృష్ణుడు; **యారగించుటకుఁబాల్గురిసిన** - ఆరగించుట = తాగుట; కున్ = కు; పాలు = పాలను; కురిసిన = సమృద్ధిగానిచ్చిన; ధేనువులు = ఆవులు; **ముక్తికొనలఁజరించున్** - ముక్తి = మోక్షము; కొనలన్ = అంతమువరకు; చరించున్ = చేరుకొనును.

10.1-243-క.| ఆ = ఆ; పూతన = పూతన యొక్క; **మెయిగంధము** - మెయి = దేహపు; గంధము = సువాసన; **గోపాలురెఱింగి** - గోపాలురు = యాదవులు; ఎఱింగి = తెలిసికొని; **యిట్టి** - ఇట్టి = ఇటువంటి; **కువనిత** - కు = చెడ్డ; వనిత = స్త్రీ; **యొడలందీపాటి** - ఒడలున్ = దేహము; అందున్ = అందు; ఈపాటి = ఇంతటి; **స్వాదుగంధము** - స్వాదు = మంచి; గంధము = సువాసన; ప్రాపించెనె = పొందినదే, వింతకదా; **యనుచుఁజనిరి** - అనుచున్ = అనుచు; చనిరి = వెళ్ళిరి; **పల్లెలకధిపా** - పల్లెలు = మందల; కున్ = కు; అధిపా = రాజా.

10.1-244-వ.| **అంత** - అంతన్ = అప్పుడు; నందుండు = నందుడు; **పరమానందంబుననింటికిఁజని** - పరమానందంబునన్ = అత్యధికసంతోషముతో; ఇంటి = నివాసమున; కిన్ = కు; చని = వెళ్ళి; **ప్రేతలచేత** - ప్రేతల = గోపికల; చేతన్ = వలన; రక్కసి = రాక్షసస్త్రీ; **చేతలన్నియునెఱింగి** - చేతలు = చేష్టలు; అన్నియున్ = సమస్తమును; ఎఱింగి = తెలిసికొని; **వెఱఁగుపడి** - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; పాపని = శిశువును; లేపి = పైకితీసుకొని; **శిరంబు** - శిరంబున్ = తలను; మూర్కొని = మూచూచి; ముద్దాడి = ముద్దుచేసి; **ముదంబుననుండెనని** - ముదంబునన్ = సంతోషముతో; ఉండెను = ఉండెను; అని = అని; చెప్పిన = తెలియజెప్పిన; విని = విని; **పరీక్షిన్నరేంద్రుఁడిట్లనియె** - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రుండు = మహారాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-245-క.| ఏయే = ఎట్టి; **యవతారంబులనేయే** - అవతారంబువన్ = అవతారములందు; ఏయే = ఎట్టి; **కర్మములుజేసెనీశుఁడు** - కర్మముల్ = పనులు; చేసెన్ = ఆచరించను; ఈశుడున్ = నారాయణుడు {ఈశుడు - ఈశత్వము (సర్వనియామకత్వము), కలవాడు, విష్ణువు}; హరి = నారాయణుడు; **భద్రాయతనములన్నియు** - భద్రాయతనములు = మేలుకలిగించెడివి {భద్రాయతనములు - భద్రములు (మంగళములు) కి ఆయతనములు (ఇళ్ళు) , మేలుకలిగించెడివి};

**వినఁబాయదు** - వినన్ = వినుటను; పాయదు = వదలదు; **చిత్తంబు** - చిత్తంబున్ = మనస్సు; **చెవుల** - చెవులన్ = చెవులకి; **పండువులయ్యెన్** - పండువులు = ఆనందములు; అయ్యెన్ = కలిగెను.

10.1-246-క.| **ఉరుసంసారపయోనిధి** - ఉరు = గొప్ప; సంసార = సంసారము అనెడి; పయోనిధిన్ = సముద్రమును; తరణంబులు = దాటించునవి; **పాపపుంజ** - పాప = పాపముల; పుంజ = సమూహాములకు; దళనంబులు = ఖండించునవి; శ్రీ = శుభములను; కరణంబులు = కలిగించునవి; ముక్తి = మోక్షమును; **సమాచరణంబులు** - సమ = చక్కగా; ఆచరణంబులు = సమకూర్చునవి; **బాలకృష్ణు** - బాల = బాలునిగా ఉన్న; కృష్ణు = శ్రీకృష్ణుని; **సంస్మరణంబుల్** - సంస్మరణలు = మననముచేయుటలు.

10.1-247-వ.| అని = అని; తరువాత = పిమ్మట; **బాలకృష్ణుండేమి** - బాలకృష్ణుండు = బాలకృష్ణుడు; ఏమి = ఏమి; **చేసె** - చేసెన్ = ఆచరించను; నా = నా; **యందుఁగృపగలదేనింజెప్పవేయని** - అందున్ = ఎడల; కృప = కరుణ; కలదేని = ఉన్నట్లయితే; చెప్పవే = చెప్పుము; అని = అని; **యడిగిన** - అడిగిన = అర్థించినట్టి; **రాజునకు** - రాజున్ = పరీక్షిత్తు; కున్ = కి; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-248-సీ.| **బాలకుండొదిగిలఁబడనేర్చెనని** - బాలకుండు = పసిపిల్లవాడు; ఒదిగిలబడన్ = బోర్లాపడుట; నేర్చెన్ = నేర్చుకొనెను; అని = అని; **జన్మనక్షత్రమందొకనాడు** - జన్మనక్షత్రమున్ = పుట్టిననక్షత్రము; అందున్ = వేళ; ఒక = ఒకానొక; నాడున్ = దినమున; **నందుపొలతి** - నందు = నందుని; పొలతి = భార్య; **వేడుకతోడఁబొరుగు** - వేడుక = వినోదకార్యపు సరదా; తోడన్ = తోటి; పొరుగు = పక్కఇళ్ళనుండెడి; **ప్రేతలఁజీరి** - ప్రేతలన్ = గోపికలను; చీరి = పిలిచి; **వాదిత్రగీతారవంబు** - వాదిత్ర = వాద్యముల యొక్క; గీతా = పాటల యొక్క; రవంబున్ = శబ్దములు; **చెలఁగ** - చెలగన్ = తెలరేగగా; **విప్రులతోఁగూడ** - విప్రుల్ = బ్రాహ్మణుల; తోన్ = తో; కూడ = కలిసి; **వేదమంత్రంబులనభిషేచనాదికమాచరించి** - వేద = వేదములందలి; అభిషేచన = అభిషేకము; ఆదికమున్ = మున్నగువానిని; ఆచరించి = చేసి; వారి = వారి యొక్క; **దీవెనలొంది** - దీవెనలున్ = దీవెనలను; ఒంది = పొంది; **వారికి** - వారి = వారల; కిన్ = కి; **మొదవులునన్నంబు** - మొదవులున్ = పాడియావులు; అన్నంబున్ = అన్నము; **చీరలునడిగినట్టులిచ్చి** - చీరలున్ = వస్త్రములు; అడిగినట్టులు = ఎంతడిగితే అంత; ఇచ్చి = దానములు చేసి.

10.1-248.1-తే.| **బాలుఁదియ్యమెసఁగఁబానుపుఁజేర్చి** - బాలున్ = పిల్లవానిని; తియ్యమున్ = ప్రీతి; ఎసగన్ = అతిశయించగా; పాన్పుజేర్చి = పక్కపైపడుకోబెట్టి; **నిదురఁబుచ్చి** - నిదురబుచ్చి = నిదురపోవునట్లుచేసి; **గోపనివహమునకు** - గోప = యాదవుల; నివహమున్ = సమూహమున; కున్ = కు; **గోపికలకుఁబూజగొమరారఁజేయుచు** - గోపికల = ప్రేతల; కున్ = కి; పూజన్ = గౌరవించుటలు; కొమరారన్ = చక్కగా; చేయుచున్ = చేస్తూండెడి; జనని = తల్లి; **కొడుకు** - కొడుకున్ = బిడ్డని; **మఱచె** - మఱచెన్ = ఆదమరచెను; **సంభ్రమమున** - సంభ్రమమునన్ = పరాకువలన.

10.1-249-వ.| **ఆసమయంబున** - ఆ = ఆ; సమయంబునన్ = సమయమునందు.

10.1-250-క.| నిదురించిన = నిద్రపోయిన; **శిశువాకొని** - శిశువు = పసిపిల్లవాడు; ఆకొని = ఆకలివేసి; **కిదుకుచుఁజనుఁగోరి** - కిదుకుచన్ = ఒళ్ళువిరుచుకొనుచు; చనున్ = చనుబాలు; కోరి = కోరి; కెరలి = విజృంభించి; **కిసలయవిలసన్మృదు** - కిసలయ = చిగురుటాకు; విలసత్ = వంటి విలాసముగల; మృదు = మృదువైన, మెత్తనైన; చక్ర = చక్రము; చాప = విల్లు; **రేఖాస్పద** - రేఖా = రేఖలు; ఆస్పద = ఉనికిపట్టైన, ఉన్న; **పదమునఁదన్నెనొక్క** - పదమునన్ = కాలితో; తన్నెన్ = తన్నెను, కాలితోకొట్టెను; ఒక్క = ఒకానొక; బండిన్ = బండిని; దండిన్ = గట్టిగా.

10.1-251-క.| **శకటము** - శకటమున్ = బండిని; **హరిదన్నిన** - హరి = బాలకృష్ణుడు; తన్నినన్ = తన్నగా; **దివిఁబ్రకటంబై** - దివిన్ = ఆకాశముమీదికి; ప్రకటంబున్ = బాగాకనబడునది; ఐ = అయ్యి; **యెగసి** - ఎగసి = ఎగిరి; **యిరుసుభరమునఁగండ్లున్** - ఇరుసున్ = ఇరుసుపైపడిన {ఇరుసు - చక్రముతిరుగనాధారమైన గుండ్రటి కమ్మి}; భరమునన్ = బరువువలన; కండ్లున్ = కండిలు {కండి - ఇరుసుపై తిరిగెడి మధ్య రంధ్రముగల గుండ్రముగానుండి ఆకులుద్వారా చక్రమునలకు కలపబడి యుండెడిది}; **వికటంబుగ** - వికటంబుగన్ = ఆకులువిరిగి విడిపోయి; **నేలంబడెనకటా** - నేలన్ = నేలమీద; పడెన్ = పడిపోయెను; అకటా = అయ్యో; **యని** - అని = అని; **గోపబృందమాశ్చర్యపడన్** - గోప = గోపకుల; బృందము = సమూహము; ఆశ్చర్యపడన్ = ఆశ్చర్యపోగ.

10.1-252-వ.| **అప్పుడందున్న** - అప్పుడు = ఆ సమయమునందు; అందున్ = దానిలో; ఉన్న = ఉన్నట్టి; సరస = మంచి, రసవంతములైన; **పదార్థంబులు** - పదార్థంబులున్ = వస్తువులు; **వ్యర్థంబులై** - వ్యర్థంబులు = ప్రయోజనములేనివి; ఐ = అయ్యి; **నేలంగూలుటంజూచి** - నేలన్ = నేలమీద; కూలుటన్ = పడిపోవుటను; చూచి = చూసి; **యశోదానంద** - యశోద = యశోద మరియు; నంద = నందుడు; **ముఖ్యులైన** - ముఖ్యులు = మున్నగుముఖ్యులు; ఐన = అయిన; **గోపగోపికాజనంబులు** - గోప = గోపకులు; గోపికా = గోపికలైన; జనంబులున్ = వారు; **పనులు** - పనులున్ = చేస్తున్నపనులందు; మఱచి = విస్మృతిచెంది; **పబ్బంబులు** - పబ్బంబులున్ = వేడుకలను; మాని = వదలిపెట్టి; **యుబ్బుచెడి** - ఉబ్బు = ఉత్సాహములు; చెడి = లేనివారై; వెఱపులు = భయములు; **ఘనంబులుగ** - ఘనంబులుగా = మిక్కిలధికముగ; **మనంబులందుఁగదుర** - మనంబులన్ = మనసులందు; కదుర = పుట్టగా.

10.1-253-క.| **మిన్నునకూరకనెగయదు** - మిన్ననన్ = పైకి; ఊరకన్ = కారణములేకుండగ; ఎగయదు = ఎగరజాలదు; **తన్న** - తన్నన్ = తన్నుటకు; **సమర్థుండుగాఁడు** - సమర్థుండు = శక్తిగలవాడు; కాడు = కాడు; **తల్పగతుండీ** - తల్పగతుడు = పక్కమీంచిలేవలేనివాడు; ఈ = ఈ; **చిన్నికుమారుఁడు** - చిన్ని = చంటి; కుమారుడు = పిల్లవాడు; **తేరే** - తేరు = బండి; ఏ = ఏ; **విన్ననువుననెగసె** - విన్ననువునన్ = విధముగ, యత్నముచే; ఎగసెన్ = ఎగిరినది; దీని = ఇదిజరిగిన; **విధమెట్టిదియో** - విధము = విధానము; ఎట్టిదియో = ఏమిటో.

10.1-254-వ.| అని = అని; వితర్కించు = యోచించెడి; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.1-255-క.| **బాలకుఁడాకొని** - బాలకుడు = పిల్లవాడు; ఆకొని = ఆకలివేసి; **యేడ్చుచుగాలెత్తినఁదాఁకి** - ఏడ్చుచుచున్ = ఏడుస్తూ; కాలున్ = కాలు; ఎత్తినన్ = ఎత్తగా; తాకి = తగిలి; **యెగసెఁగాని** - ఎగసెన్ = ఎగిరినది; కాని = తప్పించి; **శకటమే** - శకటము = బండి; ఏ = మరింకేవిధమైన; **మూలముననెగయదని** - మూలమునన్ = కారణముచేతను; ఎగయదు = ఎగరలేదు; అని = అని; **తద్బాలుని** - తత్ = ఆ; బాలుని = పిల్లవాని; **కడనాడుచుండి** - కడన్ = వద్ద; ఆడుచుండి = ఆటలాడుకొనుచు; పలికిరి = చెప్పిరి; **శిశువుల్** - శిశువులు = చిన్నపిల్లలు.

10.1-256-వ.| ఇట్లు = ఈ విధముగ; శిశువులు = పిల్లలు; పలికిన = చెప్పుచున్నట్టి; పలుకులు = మాటలు; విని = విని.

10.1-257-శా.| **బాలుండెక్కడ** - బాలుండు = పిల్లవాడు; ఎక్కడ = ఎక్కడ; బండి = బండి; **యెక్కడ** - ఎక్కడ = ఎక్కడ; **నభోభాగంబుపైఁజేడ్పడంగాలందన్నుట** - నభోభాగంబు = ఆకాశము; పైన్ = మీదికి; చేడ్పడన్ = వికలమగునట్లుగా; కాలన్ = కాలితో; తన్నుట = తన్నడము; **యెక్కడేల** - ఎక్కడన్ = ఎక్కడ; ఏలన్ = ఎందుకని; పడుచుల్ = పిల్లలు; **గల్లాడిరీ** - కల్లలు = అబద్ధములు; ఆడిరి = పలికిరి; ఈ = ఇలాంటి; జడ్డు = తెలివిమాలిన; **పల్కే** - పల్కు = మాటలు; ఏ = ఏ; **లోకంబుననైనఁజెప్పఁబడునే** - లోకంబునన్ = లోకములో; ఐనన్ = అయినప్పటికి; చెప్పబడునే = వినబడుతుందా; **యే** - ఏ = ఎలాంటి; చందమో = హేతువో; కాక = కాని; **యంచాలపించుచుఁబ్రేలు** - అంచున్ = అనుచు; ఆలపించుచున్ = మాటలాడుకొనుచు; ప్రేలు = తపించునట్టి; ప్రేతలు = గోపికలు; **ప్రభూతాశ్చర్యలైరంతటన్** - ప్రభూత = పుట్టిన; ఆశ్చర్యలు = ఆశ్చర్యములుగలవారు; ఐరి = అయినారు; అంతటన్ = అటుపిమ్మట.

10.1-258-వ.| **అప్పుడా** - అప్పుడు = ఆ సమయమునందు; ఆ = ఆ; బాలుని = పిల్లవాని; రోదనంబు = ఏడుపు; విని = విని; యశోద = యశోద; పఱతెంచి = పరుగెట్టుకొచ్చి.

10.1-259-ఆ.| **అలసితివిగదన్న** - అలసితివి = అలసిపోయావు; కద = కదా; అన్న = నాయనా; **యాకొంటివిగదన్న** - ఆకొంటివి = ఆకలివేసినది; కద = కదా; అన్న = నాయనా; మంచి = బుద్ధిమంతుడివి; **యన్న** - అన్న = నాయనా; **యేడ్పు** - ఏడ్పున్ = రోదనమును; **మానుమన్న** - మానుము = మానివేయుము; అన్న = నాయనా; **చన్నుఁగుడువుమన్న** - చన్ను = చనుబాలు; కుడువుము = తాగుము; అన్న = నాయనా; **సంతసపడుమన్న** - సంతసపడుము = సంతోషింపుము; అన్న = నాయనా; **యనుచుఁజన్నుఁగుడిపెనర్భకునకు** - అనుచున్ = అంటూ; చన్నున్ = చనుబాలు; కుడిపెన్ = తాగించెను; అర్భకున్ = పిల్లవాని; కున్ = కి.

10.1-260-వ.| **అంతనబ్బాలుని** - అంతన్ = అప్పుడు; ఆ = ఆ; బాలుని = పిల్లవాని; **మేన** - మేనన్ = దేహమునందు; బాలగ్రహంబు = పిల్లలపిశాచము; **సోఁకునుగదా** - సోకునుకదా = పట్టవచ్చును; **యని** - అని = అని; శంకించి = సందేహించి; **గోపకులనేకులనేక** - గోపకులు = గొల్లలు; అనేకులు = చాలామంది; అనేక = బహువిధముల; బలి =

బలులిచ్చెడి; విధానంబులు = కార్యక్రమములు; చేసిరి = చేసితిరి; బ్రాహ్మణులు = విప్రులు; **దధికుశాక్షతంబుల** - దధి = పెరుగు; కుశ = దర్భలు; అక్షతంబుల = అక్షతలు {అక్షతలు - క్షతము (బాధ) లేనివి}; **హోమంబులాచరించిరి** - హోమంబులు = హోమములను; ఆచరించిరి = చేసిరి; ఋగ్యజుస్సామ = వేదత్రయమునకుచెందిన; **మంత్రంబులనభిషేచనంబులు** - మంత్రంబులన్ = మంత్రములతో; అభిషేచనంబు = అభిషేకములు; చేయించి = చేయించి; **స్వస్తిపుణ్యాహవచనంబులు** - స్వస్తిపుణ్యాహ = శుభప్రదమైన; వచనంబులు = మంత్రములను; చదివించి = పఠింపజేసి; **కొడుకునకభ్యుదయార్థంబు** - కొడుకున్ = పుత్రున; కున్ = కు; అభ్యుదయ = మేలుకలుగుట; అర్థంబున్ = కోసము; **నందుండలంకరించినపాఁడిమొదవుల** - నందుండు = నందుడు; అలంకరించిన = ఆభరణాదులిడిన; పాడి = పాలిచ్చెడి; మొదవులన్ = పశువులను; **విద్వజ్జనంబులకిచ్చి** - విద్వత్ = విద్వాంసులైన; జనంబుల్ = వారి; కిన్ = కి; ఇచ్చి = దానములు చేసి; వారల = వారి యొక్క; **యాశీర్వాదంబులుగైకొని** - ఆశీర్వాదంబులున్ = దీవెనలను; కైకొని = స్వీకరించి; **ప్రమోదించెనని** - ప్రమోదించెను = ఆనందించెను; అని = అని; **చెప్పిశుకుండిట్లనియె** - చెప్పి = తెలిపి; శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-261-క.| **కొడుకునొకనాడు** - కొడుకున్ = కుమారుడు; ఒక = ఒకానొక; నాడు = దినమున; **తొడపైనిడుకొని** - తొడ = ఒడి; పైన్ = అందు; ఇడుకొని = పెట్టుకొని; ముద్దాడి = ముద్దులుపెట్టి; తల్లి = తల్లి; **యెలమి** - ఎలమిన్ = ప్రేమతో; **నివురుచోఁగడు** - నివురుచోన్ = దేహముపైరాయుచుండగా; కడు = మిక్కిలి; దొడ్డ = పెద్ద; కొండ = కొండ యొక్క; శిఖరము = శిఖరము; **వడువున** - వడువునన్ = వలె; **ప్రేఁగయ్యెనతఁడు** - ప్రేగు = బరువెక్కినవాడు; అయ్యెన్ = అయిపోయెను; అతడు = అతను; **వసుధాధీశా** - వసుధాధీశ = రాజా.

10.1-262-క.| బరువైన = బరువెక్కినట్టి; **కొడుకు** - కొడుకున్ = పుత్రుని; మోవను = మోయుటకు; వెరవిడి = భయపడి; **యిలమీఁదఁబెట్టి** - ఇల = భూమి; మీదన్ = పైన; పెట్టి = ఉంచి; వెఱచి = బెదిరి; **జననిదా** - జనని = తల్లి; తాన్ = అతను; **ధరఁగావఁబుట్టిన** - ధరన్ = భూమిని; కావన్ = కాపాడుటకు; పుట్టిన = జన్మించిన; మహా = గొప్ప; **పురుషుఁడుగాఁబోలుననుచు** - పురుషుడు = యత్నశీలి; కాబోలున్ = అయివుండవచ్చును; అనుచున్ = అనుకొని; **బుద్ధిఁదలంచెన్** - బుద్దిన్ = మనసున; తలంచెన్ = భావించెను.

10.1-263-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

10.1-264-క.| ఖరుడు = కఠినుడు; అగు = ఐన; కంసుని = కంసుని యొక్క; **పంపుననరిగి** - పంపునన్ = ఆజ్ఞానుసారము; అరిగి = వెళ్ళి; **తృణావర్తుఁడవనికతి** - తృణావర్తుడు = తృణావర్తుడను రాక్షసుడు; అవని = లోకుల; కిన్ = కి; అవచాటముగా = అకస్మాత్తుగా; **సురకరువలియై** - సురకరువలి = సుడిగాలి; ఐ = అయ్యి; **బిసబిసనరుదరుదన** - బిసబిస = వేగముగా; అరుదు = వింతలలో; అరుదు = వింత; అనన్ = అనుచుండగ; **ముసరి** - ముసరి = ఆవరించి; **విసరి** - విసిరి = బలంగావీచి; **హరిఁగొనిపోయెన్** - హరిన్ = కృష్ణుని; కొనిపోయెన్ = తీసుకుపోయెను.

10.1-265-క.| సుడి = చలింపజేయబడుటన్నది; **యెఱుఁగని** - ఎఱుగని = తెలియని; **హరి** - హరిన్ = విష్ణుమూర్తి; **సుడివడ** - సుడివడన్ = చుట్టబెట్టికొనిపోవలెనని; సుడిగాలి = సుడిగాలి; తెఱంగు = వంటి; **రక్కసుఁడు** - రక్కసుండు = రాక్షసుడు; విసరెడి = బలంగావీస్తున్న; **యా** - ఆ = ఆ; సుడిగాలి = సుడిగాలి యొక్క; **ధూళి** - ధూళిన్ = దుమ్ము; **కన్నుల** - కన్నులన్ = కళ్ళలో; **సుడిసిన** - సుడిసినన్ = చుట్టుముట్టగా; గోపకులు = యాదవులు; బెగడి = భయపడిపోయి; **సుడివడిరధిపా** - సుడువడిరి = చుట్టచుట్టుకుపోయిరి; అధిపా = రాజా.

10.1-266-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **మలయపవనదనుజుండు** - మలయపవన = పైరగాలివంటి తృణావర్త; దనుజుండు = రాక్షసుడు; **విలయపవను** - విలయ = ప్రళయకాలపు; పవను = వాయువుల; **తెఱంగునఁగసిమసంగి** - తెఱంగు = వలె; కసిమసంగి = రేగి; ముసరి = చుట్టుముట్టి; ముసరుకవిసి = ఆక్రమించి; విసిరెడి = వీచెడి; **సురకరువలింబొడమిన** - సురకరువలిన్ = సుడిగాలిని; పొడమినన్ = చూపట్టిన; **పుడమిరజంబు** - పుడమి = నేలమీది; రజంబున్ = ధూళి; **వడినెగసి** - వడిన్ = వేగముగా; ఎగసి = ఎగిరివచ్చి; **గగనమున** - గగనమునన్ = ఆకాశమున; మెఱసి = అతిశయించి; **తరణికిరణములకు** - తరణి = సూర్యుని; కిరణముల = కిరణముల; కున్ = కు; **మఱుఁగుపడిన** - మఱుగుపడిన = కనబడకుండచేసిన; **నిబిడమగు** - నిబిడము = దట్టమైనది; అగు = ఐన; బెడిదంపు = భయంకరమైన; **తిమిరమున** - తిమిరమునన్ = చీకటియందు; **దశదిశలెఱుంగఁబడక** - దశదిశలు = దిక్కు {దశదిశలు - దిక్కులు4 (1తూర్పు 2దక్షిణము 3పడమర 4ఉత్తరము) మూలలు4 (1ఈశాన్యము 2ఆగ్నేయము 3నైరుతి 4వాయవ్యము) మరియు పైనకింద2}; ఎఱుంగబడక = తోచక; **గోకులంబాకులంబునొందనొండొరులనెఱుంగక** - గోకులంబున్ = వ్రేపల్లె; ఆకులంబున = కలతను; ఒందన్ = పొందగా; ఒండొరులన్ = ఒకరినొకరు; ఎఱుంగక = చూడలేక; బెండుపడుచున్న = నిశ్చేష్టులగుచున్న; జనంబుల = వారి; **మనంబుల** - మనంబులన్ = మనసులందు; **ఘనంబగు** - ఘనంబు = అత్యధికమైనది; అగు = ఐన; భయంబు = భయములు; **రయంబునంజెందనదభ్ర** - రయంబునన్ = శీఘ్రముగ; చెందెన్ = కలిగినవి; అదభ్ర = తక్కువకాని, అదికమైన; పరిభ్రమణ = తిరుగటవలని; **శబ్దంబున** - శబ్దంబునన్ = ధ్వనిచేత; **దిగంతంబులు** - దిగంతంబులున్ = దిక్కులకడలనుకూడ; చెవుడుపడి = చెవులుగళ్ళుపడి; **పరిభ్రాంతంబులుగనొక్క** - పరిభ్రాంతంబులు = మిక్కలి భ్రాంతిచెందినవారు; కన్ = అయిపోగ; ఒక్క = ఒకేఒక; **ముహూర్తమాత్రంబున** - ముహూర్త = ముహూర్తపు; మాత్రంబునన్ = కాలములోనే; భువన = లోకములకు; **భయంకరంబుదోఁచెనా** - భయంకరంబున్ = భీతిగొల్పెడిదిగా; తోచెన్ = కనబడెను; ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.1-267-ఉ.| **పాపనిఁజూడఁగానక** - పాపని = శిశువును; చూడన్ = చూచుటకు; కానక = కనబడని; **విపద్దశనొంది** - విపత్ = ఆపదల; దశన్ = స్థితిని; ఒంది = పొంది; కలంగి = కలతచెంది; తల్లి = తల్లి; **యో** - ఓ = ఓయీ; **పాపఁడ** - పాపడ = బిడ్డడ; **బాలసూర్యనిభ** - బాలసూర్య = ఉదయిస్తున్నసూర్యుని; నిభ = వంటివాడ; **బాలశిరోమణి** - బాల = శిశువులలో; శిరోమణి = శ్రేష్ఠుడా; నేడు = ఇవాళ; **గాలికింజేపడిపోయితే** - గాలి = వాయువుల; కిన్ = కి; చేపడిపోయితే = చిక్కుపడిపోతివా; **యనుచుఁజీరుచు** - అనుచున్ = అనుచు; చీరుచున్ = పిలుచుచు; **దైవముఁజాల** - దైవమున్ =

దేవుడిని; చాలన్ = ఎక్కువగా; దూఱుచుందాపమునొంది - దూఱుచున్ = తిడుతూ; తాపమున్ = బాధ; ఒంది = పడి; నెవ్వగల - నెవ్వ = అధికమైన; వగలన్ = విచారములచేత; డయ్యుచుఁగుందుచు - డయ్యుచున్ = కుంగిపోతూ; కుందుచున్ = దుఃఖించుచు; బిట్టుగూయుచున్ - బిట్టు = బిగ్గరగా; కూయుచున్ = ఏడ్చుచు.

10.1-268-క.| సుడిగాలి = సుడిగాలి; వచ్చి = వచ్చి; నిన్నున్ = నిన్ను; సుడిగొని = చుట్టుకొని; కొనిపోవ - కొనిపోవన్ = తీసుకుపోగా; మింట - మింటన్ = ఆకాశమున; సుడిసుడిగొనుచున్ = మిక్కలిబడలికపడుతు; బెడఁగడరెడు - బెడగు = అధికముగ; అడరెడు = కష్టపడెడి; నా = నా యొక్క; ముద్దుల = గారాల; కొడుకా = పుత్రుడా; యేమంటివనుచు - ఏమంటివి = ఏమంటున్నావు; అనుచున్ = అంటూ; ఘోరంబనుచున్ - ఘోరంబు = మిక్కలిభయంకరము; అనుచున్ = అంటు.

10.1-269-ఉ.| ఇక్కడఁబెట్టితిందనయుఁడిక్కడనాడుచునుండె - ఇక్కడన్ = ఈ ప్రదేశమునందే; పెట్టితిన్ = ఉంచితిని; తనయుడు = కొడుకు; ఇక్కడన్ = ఈ ప్రదేశమునందే; ఆడుచుండెన్ = ఆడుకొనుచుండెను; గాలిదానెక్కడినుండి - గాలి = సుడిగాలి; తాన్ = అది; ఎక్కడ = ఎక్కడ; నుండి = నుండి; వచ్చె - వచ్చెన్ = వచ్చినది; శిశువెక్కడి - శిశువున్ = పిల్లవాడు; ఎక్కడి = ఏ; మార్గము - మార్గమున్ = దారి; పట్టిపోయె - పట్టి = అమ్మట; పోయెన్ = వెళ్ళిపోయెను; నేనెక్కడఁజొత్తునంచుఁగమలేక్షణగ్రేపుఁదొఱంగి - నేన్ = నేను; ఎక్కడన్ = ఎక్కడ; చొత్తును = శరణుపొందగలను; అని = అని; అంచున్ = అనుచు; కమలేక్షణ = సుందరి {కమలేక్షణ - కమలములవంటి కన్నులుగలామె, అందగత్తె, స్త్రీ}; క్రేపున్ = దూడను; తొఱంగి = ఎడబాసి; ఖిన్నయై - ఖిన్న = ఖేదముపొందినామె; ఐ = అయ్యి; పొక్కుచు - పొక్కుచున్ = తపించుచు; వ్రాలు = నేలగూలెడి; గోవుక్రియ - గోవు = ఆవు; క్రియన్ = వలె; భూస్థలి - భూస్థలిన్ = నేలమీద; వ్రాలె - వ్రాలెన్ = పడెను; దురంత = అంతులేని; చింత = విచారముకలామె; యై - ఐ = అయ్యి.

10.1-270-క.| పాపనికై - పాపని = కొడుకు; కై = కోసము; యిటు - ఇటు = ఈ విధముగ; పొగిలెడి = దుఃఖించెడి; యా - ఆ = ఆ; పాపని = బిడ్డ; తల్లిఁజూచి - తల్లిన్ = తల్లిని; చూచి = చూసి; యారటపడుచున్ - ఆరాటపడుచున్ = ఖంగారుపడుతు; గోపాలసతులు - గోపాల = యాదవుల; సతులు = ఇల్లాండ్రు; బాష్పజలాపూరిత - బాష్పజల = కన్నీళ్ళతో; ఆపూరిత = నిండిన; నయనలైరి - నయనలు = కన్నులుగలవారు; ఐరి = అయినారు; యార్తింబడుచున్ - ఆర్తింబడుచున్ = దుఃఖపడుతు.

10.1-271-శా.| ఆలోఁజక్రసమీరదైత్యుఁడు - ఆ = అంత; లోన్ = లోపల; చక్రసమీరదైత్యుడు = తృణావర్తుడు {చక్రసమీరదైత్యుడు - చక్రసమీర (సుడిగాలి) దైత్యుడు (రాక్షసుడు) , తృణావర్తుడు}; మహాహంకారుఁడై - మహా = మిక్కలి; అహంకారుడు = అహంకారముగలవాడు; ఐ = అయ్యి; మింటికిన్ - మింటి = ఆకాసమున; కిన్ = కు; బాలుందోకొని - బాలున్ = పిల్లవానిని; తోకొని = తీసుకొని; పోయిపోయి = చాలాదూరముపోయి; తుదిఁదద్భారంబు - తుదిన్ = చివరకు; తత్ = అతని; భారంబున్ = బరువును; మోవన్ = మోయుటకు; బలశ్రీ - బల = బలము; శ్రీ = కలిమి; లేమింబరిశాంత -

లేమిన్ = లేకపోవుటచేత; పరి = మిక్కలి; శాంత = తగ్గిన; వేగుఁడగుచుంజేష్టింపఁగాలేక - వేగుడు = వేగముగలవాడు; అగుచున్ = ఔతూ; చేష్టింపగాలేక = కదలమెదలలేక; మున్నీలాగర్భకుఁ జూడనంచు నిటమీఁదెట్లంచుఁ జింతించుచున్ - మున్ను = ఇంతక్రితమెప్పుడును; ఇలాగు = ఇలా; అర్భకున్ = ఏ పిల్లవానిని; చూడన్ = చూడలేదు; అంచున్ = అనుచు; ఇటమీద = ఇకపై; ఎట్లు = ఎలాగ; అంచున్ = అనుచు; చింతించుచున్ = బాధపడుతు;

10.1-272-వ.| అట్లు = ఆ విధముగ; దనుజుండు = రాక్షసుడు; చింతించుచున్న = బాధపడుతున్న; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-273-క.| బాలద్విరద - బాల = పిల్ల, గున్న; ద్విరద = ఏనుగు; కరంబులఁబోలెడి - కరంబులన్ = తొండముల; పోలెడి = వంటి; కరములను = చేతులతో; దనుజుబొండుగు - దనుజున్ = రాక్షసుని; పొండుగున్ = మెడను; బిగియంగీలించి - బిగియన్ = గట్టిగా; కీలించి = చేర్చిపట్టుకొని; వ్రేలఁబడియెను - వ్రేలబడియెను = వేలాడబడెను; బాలకుఁడొక - బాలకుడు = పిల్లవాడు; ఒక = ఒక; కొండభంగి - కొండ = పర్వతము; భంగిన్ = వలె; బరువై = బరువెక్కినవాడయ్యి; యధిపా - అధిపా = రాజా.

10.1-274-క.| మెడ - మెడన్ = కంఠమును; బిగియఁబట్టుకొని - బిగియన్ = బిగుతుగా; పట్టుకొని = పట్టుకొని; డిగఁబడియెడి - డిగబడియెడి = దిగలాగెడి; బాలకునిచేతఁబర్వత - బాలకుని = పిల్లవాని; చేతన్ = వలన; పర్వత = పర్వతము; నిభుచే - నిభున్ = వలెబరువైనవాని; చేన్ = వలన; విడివడఁజాలక - విడివడజాలకన్ = వదిలించుకొనలేక; వాఁడురిఁబడి - వాడున్ = అతను; ఉరిన్ = ఉచ్చునందు; పడి = తగుల్కొని; బెగడెడు = వెఱచునట్టి; ఖగము = పక్షి; భంగి - భంగిన్ = వలె; భయముంబొందెన్ - భయమున్ = భీతిని; పొందెన్ = పొందెను.

10.1-275-క.| హరి = బాలకృష్ణుని; కరతల = అరచేతుల; పీడనమునఁబరవశుఁడై - పీడనమునన్ = నొక్కబడుటచేత; పరవశుడు = స్వాధీనముతప్పినవాడు; ఐ = అయ్యి; ఱాలమీఁద - ఱాల = రాళ్ళ; మీదన్ = పైన; భగ్నాంగకుఁడై - భగ్నాంకుడు = విరిగిన అంగాలుకలవాడు; ఐ = అయ్యి; సురవైరి = కంసుని {సురవైరి - సురల (దేవతల) వైరి (శత్రువు), కంసుడు}; భటుఁడుగూలెనుబురభంజను - భటుడు = బంటు; కూలెన్ = పడిపోయెను; పురభంజను = పరమశివుని {పురభంజనుడు - త్రిపురసంహారుడు, శివుడు}; కోలఁగూలు - కోలన్ = బాణమునకు; కూలు = పడిపోయిన; పురముంబోలెన్ - పురమున్ = పురములు; పోలెన్ = వలె.

10.1-276-వ.| అంత - అంతన్ = అప్పుడు; గోపకాంతలంతయుంగని - గోపకాంతలు = గోపికలు; అంతయున్ = ఇదంతా; కని = చూసి; రోదనంబులుమాని - రోదనంబులు = ఏడుపులు; మాని = మానేసి; సమ్మోదంబున - సమ్మోదంబునన్ = మిక్కిలఆనందముతో; విక్కవిరిసి = విరిసివిరిసి; రక్కసుని = రాక్షసుని; యురమున - ఉరమునన్ = వక్షస్థలమున; మురువుగలిగి - మురువు = మురిపము, విలాసముగ; కలిగి = ఉండి; బరువులేక - బరువు = బరువుగా; లేక =

ఉండకుండగ; వ్రేలు = వేలాడుచున్న; బాలునింగొనివచ్చి - బాలునిన్ = పిల్లవానిని; కొనివచ్చి = తీసుకొచ్చి; ముచ్చిరుచున్న = చింతిల్లుచున్న; తల్లికిచ్చిరప్పుడు - తల్లి = తల్లి; కిన్ = కి; ఇచ్చిరి = అందిచ్చిరి; అప్పుడు = ఆ సమయమునందు; గోపగోపికాజనంబులందఱుదమలోనిట్లనిరి - గోప = గోపకులు; గోపికా = గోపికలైన; జనంబులు = వారు; అందఱున్ = అందరు; తమలోన్ = వారిలోవారు; ఇట్లు = ఇలా; అనిరి = అనుకొనిరి.

10.1-277-క.| రక్షణములేక - రక్షణము = కాపుదలలేమియు; లేక = లేకున్నను; సాధుఁడు - సాధుడు = మంచివాడు; రక్షితుఁడగు - రక్షితుడు = కాపాడబడినవాడు; అగున్ = అగును; సమతఁజేసి - సమతన్ = సరియగుబుద్ధి; చేసి = వలన; రాయిడులందున్ - రాయిడుల్ = సంకటములుకలిగిన; అందున్ = సమయమందు; రక్షణములు - రక్షణములున్ = కాపుదలలు; వెయిగలిగిన - వెయి = అనేకములు; కలిగినను = ఉన్నప్పటికిని; శిక్షితుఁడగు - శిక్షితుడు = శిక్షింపబడినవాడు; అగున్ = అగును; ఖలుఁడు - ఖలుడు = దుర్జనుడు; పాపచిత్తుండగుటన్ - పాప = పాపపు; చిత్తుండు = మనసుగలవాడు; అగుటన్ = అగుటవలన.

10.1-278-మ.| గత = పూర్వ; జన్మంబులనేమినోచితిమొ - జన్మంబులన్ = జన్మలలో; ఏమి = ఏమి; నోచితిమో = నోమునోచితిమో; యాగ = యజ్ఞములు; శ్రేణులేమేమి - శ్రేణులు = సముదాయములను; ఏమేమి = ఏమి ఏమి; చేసితిమో = ఆచరించితిమో; యెవ్వరికేమి - ఎవ్వరి = ఎవరి; కిన్ = కి; ఏమి = ఏమిటి; పెట్టితిమొ = దానముచేసితిమో; యే - ఏ = ఎట్టి; చింతారతిం బ్రొద్దు - చింత = విచారించుట యెడలి; రతిన్ = ఆసక్తితో; ప్రొద్దున్ = కాలము; పుచ్చితిమో = గడపితిమో; సత్యములేమి - సత్యముల్ = సత్యములను; ఏమి = వేటిని; పల్కితిమొ - పల్కితిమో = చెప్పామో; యే - ఏ = ఎట్టి; సిద్ధప్రదేశంబుఁద్రొక్కితిమో - సిద్ధ = పవిత్రమైన; ప్రదేశంబున్ = చోటును; త్రొక్కితిమో = దర్శించితిమో; యిప్పుడు - ఇప్పుడున్ = ఈ సమయమున ; చూడఁగంటిమిచటం గృష్ణార్భకున్నిర్భయున్ - చూడగంటిమి = చూచుభాగ్యముపొందితిమి; ఇచటన్ = ఇక్కడ; కృష్ణా = కృష్ణుడనెడి; అర్భకున్ = బాలుని; నిర్భయున్ = భయములేనివానిని.

10.1-279-వ.| అని = అని; పలికిరంత - పలికిరి = అన్నారు; అంతన్ = అప్పుడు; నందుండు = నందుడు; మున్నుదనకు - మున్ను = ఇంతకుముందు; తన = అతని; కున్ = కి; వసుదేవుండుజెప్పిన - వసుదేవుండు = వసుదేవుడు; చెప్పిన = తెలిపినట్టి; మాటలకు - మాటలు = పలుకులు; కున్ = కు; వెఱంగుపడుచుండె - వెఱంగుపడుచుండెన్ = ఆశ్చర్యపోతుండెను; మఱియును = ఇంకను.

10.1-280-సీ.| జననాథ = రాజా {జననాథుడు - జనులకు పతి, రాజు}; యొకనాడు - ఒక = ఒకానొక; నాడు = దినమున; చన్నుచేపినఁదల్లి - చన్నున్ = స్తనమునందు; చేపిన = పాలు ఉబ్బగా; తల్లి = తల్లి; చిన్నిముద్దులకృష్ణుఁజేరఁదిగిచి - చిన్ని = చిన్నవాడైన; ముద్దుల = గారాల; కృష్ణున్ = కృష్ణుని; చేరన్ = దగ్గరకురమ్మని; తిగిచి = తీసుకొని; యెత్తి - ఎత్తి = ఎత్తుకొని; పెందొడలపైనిడికొని - పెందొడల = పెద్దవైనతొడల; పైన్ = మీద; ఇడికొని = పెట్టికొని; ముద్దాడి =

ముద్దులుపెట్టుకొని; **చన్నిచ్చి** - చన్నున్ = చనుబాలు; ఇచ్చి = తాగించి; **నెమ్మోము** - నెఱ = విశాలమైన; మోమున్ = ముఖమును; **చక్క** - చక్కన్ = చక్కగా; నివిరి = నిమిరి; **యల్లని** - అల్లని = మెల్లని; **నగవుతోనావులించిన** - నగవు = నవ్వు; తోన్ = తోపాటు; ఆవులించిన = ఆవులింతలిడగా; బాలు = పిల్లవాని; వదనగహ్వరమున = నోటియందు; **వారినిధులు** - వారినిధులున్ = సముద్రములు; **దిశలు** - దిశలున్ = దిక్కులు; **భూమియు** - భూమియున్ = భూమండలము; **వనద్వీపశైలంబులునేఱులు** - వన = అడవులు; ద్వీప = ద్వీపములు; శైలంబులున్ = పర్వతములు; ఏఱులున్ = నదులు; **గాలియునినుడు** - గాలియున్ = వాయువు; ఇనుడు = సూర్యుడు; **శశియు** - శశియున్ = చంద్రుడు.

10.1-280.1-ఆ.| **దహనుఁడాకసంబుదారలు** - దహనుడు = అగ్ని; ఆకసంబున్ = ఆకాశము; తారలున్ = నక్షత్రములు; **గ్రహములునఖిలలోకములు** - గ్రహములున్ = గ్రహములు; అఖిల = సమస్తమైన; లోకములున్ = లోకములు; **చరాచరంబులైన** - చర = చరించగలిగినవి; అచర = చరించలేనివి; ఐన = అయినట్టి; **భూతగణము లన్నియునుండుటఁ జూచి** - భూతగణములు = జీవజాలములు; అన్నియును = సమస్తము; ఉండుటన్ = ఉండుటను; చూచి = చూసి; **కన్నుమోడ్చి** - కన్ను = కళ్ళు; మోడ్చి = మూసికొని; చోద్యపడియె = ఆశ్చర్యపోయెను.

10.1-281-వ.| **అంతనొక్కనాడు** - అంతన్ = అంతట; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; **వసుదేవు** - వసుదేవున్ = వసుదేవుని చేత ; **పంపున** - పంపునన్ = చెప్పబడి; యాదవ = యాదవులకు; **పురోహితుండైన** - పురోహితుండు = పురోహితుడు; ఐన = అయినట్టి; గర్గుండు = గర్గుడు; **మందకుంజనుదెంచిన** - మంద = వ్రేపల్లె; కున్ = కు; చనుదెంచిన = రాగా; **నందుండతనిఁగనుంగొని** - నందుండు = నందుడు; అతనిన్ = అతనిని; కనుంగొని = చూసి; లేచి = ఆసనమునుండిలేచి; నిలిచి = నిలబడి; కృతాంజలి = నమస్కరించినవాడు; **యై** - ఐ = అయ్యి.

10.1-282-క.| కోరి = ప్రీతిగా; భజించెను = సేవించెను; **నందుఁడు** - నందుడు = నందుడు; **సారగుణాచారమార్గు** - సార = శ్రేష్ఠమైన; గుణ = సుగుణములు; ఆచార = నడవడికలతో; మార్గున్ = నడచువానిని; **సత్సంసర్గున్నారాధితు** - సత్ = మంచివారితో; సంసర్గున్ = చేరిక కలవానిని; ఆరాధిత = అర్చింపబడిన; భర్గున్ = పరమశివుడుగలవానిని; **మతి** - మతిన్ = మనసునుండి; దూరిత = దూరముచేయబడిన; **షడ్వర్గుఁగుజనదుర్గున్** - షడ్వర్గున్ = అరిషడ్వర్గములుకలవాని {అరిషడ్వర్గములు - 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములు}; కుజన = చెడ్డవారికి; దుర్గున్ = పొందరానివానిని; గర్గున్ = గర్గుడుని.

10.1-283-వ.| **మఱియుఁదగిన** - మఱియున్ = ఇంకను; తగిన = అర్హమైన; **సత్కారంబులు** - సత్కారంబులున్ = మర్యాదలు; చేసి = చేసి; **ఇట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-284-క.| ఊరక - ఊరకన్ = కారణములేకుండగ; రారు = రాబోరు; మహాత్ములు = గొప్పవారు {మహాత్ములు - గొప్ప చిత్తవృత్తి గలవారు , గొప్పవారు}; వారధముల - వారు = అట్టివారు; అధముల = అల్పుల; యిండ్లకడకు - ఇండ్ల = నివాసముల; కడ = వద్ద; కున్ = కు; వచ్చుటలెల్లంగారణము - వచ్చుట = రావడమన్నది; ఎల్లన్ = అంతయు; కారణము = కారణము; మంగళములకు - మంగళముల్ = శుభముల; కున్ = కు; నీ = నీ యొక్క; రాక = వచ్చుట; శుభంబు = మంచిది; మాకు - మా = మా; కున్ = కు; నిజము = తథ్యము యిది; మహాత్మా = గొప్పవాడా.

10.1-285-శా.| జ్యోతిశ్శాస్త్రులకెల్ల - జ్యోతిశాస్త్రుల = జ్యోతిషశాస్త్రపండితుల; కిన్ = కి; ఎల్లన్ = అందరిలోను; మేటరివి - మేటరవి = శ్రేష్ఠుడవు; తేజోమూర్తివాశాంతవిఖ్యాతస్ఫూర్తివి - తేజస్ = తేజస్సుకల; మూర్తివి = ఆకృతికలవాడవు; ఆశాంత = దిగంతములవరకు; విఖ్యాత = ప్రసిద్ధమైన; స్ఫూర్తివి = స్ఫురణకలవాడవు; బ్రహ్మబోధనుఁడవాకర్ణింపు - బ్రహ్మబోధనుడవు = బ్రహ్మజ్ఞానముగలవాడవు; ఆకర్ణింపు = వినుము; నా = నా యొక్క; పల్కు - పల్కున్ = మాటలను; నిర్ణీతుండైన - నిర్ణీతుండు = నిర్ణయింపబడినవాడు; ఐన = అయిన; గురుండు = గురువు; మానవులకున్ - మానవుల్ = నరుల; కున్ = కు; విప్రోత్తముండండ్రు - విప్ర = బ్రహ్మణుడైన; ఉత్తముండు = ఉత్తముడు; అండ్రున్ = అనెదరు; నీ = నీ యొక్క; చాతుర్యంబుననీ - చాతుర్యంబునన్ = నేర్పుతోటి; ఈ = ఈ; కుమారులకు - కుమారుల్ = బాలుర; కున్ = కు; సంస్కారంబుఁగావింపవే - సంస్కారంబు = నామకరణాది కర్మలను; కావింపవె = చేయుము.

10.1-286-వ.| అని = అని; రామకృష్ణులంజూపిన - రామ = బలరాముడు; కృష్ణులన్ = కృష్ణుడులను; చూపినన్ = చూపించగా; గర్గుండు = గర్గుడు; మున్ను = ఇంతకుపూర్వము; కంసునిచేత - కంసుని = కంసుడి; చేతన్ = వలన; ప్రేటుపడి = కొట్టబడి; దివికెగసిపోయిన - దివికిన్ = ఆకాశమునకు; ఎగసిపోయిన = ఎగిరిపోయినట్టి; తెఱవ = స్త్రీ; చెప్పిన = పలికిన; తెఱంగు = విధమును; తేటపఱచి = తెలియజెప్పి; దేవకీదేవి = దేవకీదేవి యొక్క; కొడుకని - కొడుకు = పుత్రుడు; అని = అని; కృష్ణుని = కృష్ణుని; కంసుండుదలంచుఁగావున - కంసుండు = కంసుడు; తలచున్ = భావించును; కావునన్ = కనుక; రహస్యంబున - రహస్యంబునన్ = ఇతరులకు తెలియకుండ; సంస్కారంబు = కర్మలు; చేయుట = ఆచరించుట; కార్యంబని - కార్యంబు = తగినపని; అని = అని; నందానుమతంబున - నంద = నందుని యొక్క; అనుమతంబునన్ = అంగీకారముతో; రోహిణీకుమారునుద్దేశించి - రోహిణీ = రోహిణీదేవి యొక్క; కుమారున్ = పుత్రుని; ఉద్దేశించి = గురించి.

10.1-287-క.| జనులు - జనులున్ = ప్రజలు; రమియింపఁదిరిగెడి - రమియింపన్ = సంతోషించునట్లుగ; తిరిగెడి = మెలగెడి; యనువు - అనువు = మెలకువ; కలిమి - కలిమిన్ = ఉండుటచేత; రాముఁడనియు - రాముడు = రాముడు; అనియున్ = అని; యదు = యాదవులను; సంకర్షంబున - సంకర్షంబునన్ = కలిపియుంచుటచే; సంకర్షణుఁడనియును - సంకర్షణుఁడు = సంకర్షణుడు; అనియునున్ = అని; ఘన = మిక్కిలి అధికమైన; బలమున - బలమునన్ = శక్తికలిగి యుండుటచే; బలుడుననియు - బలుడు = బలుడు; అనియున్ = అని; గణుతించె - గణుతించెన్ = ఎంచెను (నామములను); నృపా = రాజా.

10.1-288-వ.| **మఱియుంగృష్ణునుద్దేశించి** - మఱియున్ = ఇంకను; కృష్ణున్ = కృష్ణుని; ఉద్దేశించి = గురించి; తొల్లి = పూర్వము; **యీ** - ఈ = ఈ; శిశువు = బిడ్డడు; **ధవళారుణపీత** - ధవళ = తెల్లని; అరుణ = ఎఱ్ఱని; పీత = పచ్చని; **వర్ణుండై** - వర్ణుండు = వన్నెలుకలవాడు; ఐ = అయ్యి; **యిప్పుడు** - ఇప్పుడున్ = ప్రస్తుతము; **నల్లనైనకతంబునఁగృష్ణుండయ్యె** - నల్లన = నల్లటివాడు; ఐన = అయినట్టి; కతంబునన్ = కారణముచేత; కృష్ణుండు = కృష్ణుడు; అయ్యె = అయ్యెను; **వసుదేవునకునొక్కెడ** - వసుదేవున్ = వసుదేవున; కున్ = కు; ఒక్క = ఒకానొక; ఎడన్ = చోట; జన్మించిన = పుట్టిన; **కారణంబున** - కారణంబునన్ = కారణముచేత; **వాసుదేవుండయ్యెనీ** - వాసుదేవుండు = వాసుదేవుడు; అయ్యెన్ = అయ్యెను; ఈ = ఈ; **పాపనికి** - పాపని = బాలుని; కిన్ = కి; **గుణరూపకర్మంబులనేకంబులుగలుగుటంజేసి** - గుణ = సుగుణములు; రూప = స్వరూపములు; కర్మంబులున్ = చేసినపనులు; అనేకంబు = పెక్కులు; కలుగుటన్ = ఉండుట; చేసి = వలన; **నామంబులనేకంబులుగలవీ** - నామంబులున్ = పేర్లు; అనేకంబులున్ = పెక్కులు; కలవు = ఉన్నవి; ఈ = ఈ; **శాబకునివలన** - శాబకుని = పిల్లవాని; వలన = వలన; **మీరు** - మీరున్ = మీరు; **దుఃఖంబులఁదరియింతురీ** - దుఃఖంబులన్ = దుఃఖములను; తరియింతురు = దాటెదరు; ఈ = ఈ; **యర్భకునిచేత** - అర్భకుని = పిల్లవాని; చేతన్ = వలన; **దుర్జనశిక్షణంబు** - దుర్జన = దుష్టులు; శిక్షణంబున్ = శిక్షింపబడుట; **సజ్జనరక్షణంబునగునీ** - సజ్జన = మంచివారి; రక్షణంబున్ = కాపాడబడుట; అగున్ = జరుగును; ఈ = ఈ; కుమారుండు = బాలుడు; నారాయణ = విష్ణుమూర్తితో; **సమానుండని** - సమానుండు = సమానమైనవాడు; అని = అని; చెప్పి = తెలిపి; తన = అతని యొక్క; **గృహంబునకునమ్మునీశ్వరుండు** - గృహంబున్ = నివాసమున; కున్ = కు; ఆ = ఆ; ముని = మునులలో; ఈశ్వరుండు = శ్రేష్ఠుడు; **చనియె** - చనియెన్ = వెళ్ళిపోయెను; **నందుండునుబరమానందంబుననుండె** - నందుండునున్ = నందుడు; పరమ = అత్యధికమైన; ఆనందంబునన్ = ఆనందమున; ఉండెన్ = ఉండెను; అంత = అప్పుడు.

10.1-289-సీ.| **జానుభాగముల** - జానుభాగములన్ = మోకాళ్ళపైనుండి; **హస్తములు** - హస్తములున్ = చేతులు; **వీడ్వడఁజేసి** - వీడ్వడన్ = విడిచివచ్చునట్లుగ; చేసి = చేసి; **నిగుడుచల్లనఁబోదురింతనంతనవ్వల** - నిగుడుచున్ = నిక్కుతూ; పోదురు = వెళ్ళెదరు; ఇంతనంతన్ = కొంచముదూరము; అవ్వల = అమ్మల యొక్క; **పయ్యెదలంది** - పయ్యెదలు = పైటకొంగులు; అంది = అందుకొని; **జవ్వాడుదురాలక్రేపుల** - జవ్వాడుదురు = ఊగలాడెదరు; ఆలక్రేపుల = ఆవుదూడల; **తోఁకలలమి** - తోకలున్ = తోకలను; అలమి = ఒడిసి (గట్టిగా); పట్టి = పట్టుకొని; **విడువనేరక** - విడువన్ = వదల; నేరక = లేక; వాని = వాటి; **వెనువెంటజరుగుదురప్పంకముల** - వెనువెంటన్ = వెనకాతలనే; జరుగుదురు = జారుతారు; ఆ = ఆ; పంకములన్ = బురదలలో; **దుడుకడరజొత్తురెత్తి** - దుడుకు = దుడుకుతనము; అడరన్ = అతిశయించగా; చొత్తురు = దూరుదురు; ఎత్తి = ఎత్తుకొని; **చన్నిచ్చుచోనిరుదెస** - చన్నున్ = చనుబాలు; ఇచ్చుచోన్ = ఇచ్చునప్పుడు; ఇరు = రెండు (2); దెసన్ = పక్కల; **పాలిండ్లు** - పాలిండ్లున్ = స్తనములను; **చేతులఁబుడుకుచుఁజేపుగలుగ** - చేతులన్ = చేతులతో; పుడుకుచున్ = పిసుకుతూ.

10.1-289.1-తే.| దూటుదురు = పీల్చుకొనెదరు; గ్రుక్కగ్రుక్కకుదోరమగుచునాడుదురు - గ్రుక్కగ్రుక్క = ప్రతిగుక్క; కున్ = కు; తోరము = అధికరుచికరముగ; అగుచున్ = ఔతూ; ఆడుదురు = పలికెదరు; ముద్దుపలుకులవ్యక్తములుగఁగరములంఘ్రులల్లార్చి - ముద్దు = ఇంపైన; పలుకులు = మాటలు; అవ్యక్తములుగన్ = చక్కగతెలియకుండునట్లు; కరములు = చేతులను; అంఘ్రులున్ = కాళ్ళు; అల్లార్చి = ఊపుతూ; కదలుపుదురు = కదుపుతారు; రామకృష్ణులు - రామ = బలరాముడు; కృష్ణులున్ = కృష్ణుడులు; శైశవరతులఁదగిలి - శైశవ = బాల; రతున్ = క్రీడలందు; తగిలి = ఆసక్తులై.

10.1-290-క.| తడవాడిరి = పాకిరి {తడవాడుట - తడవి (కాళ్ళు చేతులతో) ఆడుట (మెలగుట) , పాకుట}; బలకృష్ణులుదడవాడిరి - బల = బలరాముడు; కృష్ణులున్ = కృష్ణుడు; తడవు = కొంతసేపు; ఆడిరి = నాట్యములాడిరి; వారిఁజూచి - వారిన్ = వారిని; చూచి = చూసి; తగ - తగన్ = తగినట్లుగ; రంభాదుల్ - రంభ = రంభ; ఆదుల్ = మున్నగువారు; దడవాడిరరులు - తడవి = తడుముకొనుచు; ఆడిరి = మెలగిరి; అరులు = శత్రువులు; భయమునఁదడవాడిరి - భయమునన్ = భీతిచేత; తడవు = చాలాసేపు; ఆడిరి = మాట్లాడుకొనిరి; మంతనములఁదపసులు - మంతనములన్ = రహస్యముగా; తపసులు = ఋషులు; వేడ్కన్ = కుతూహలముతో.

10.1-291-సీ.| తలలెత్తి - తలలు = శిరస్సులను; ఎత్తి = పైకెత్తి; మెల్లనఁదడవియాడెడు - మెల్లనన్ = మెల్లగా; తడవియాడెడి = పాకెడి; వేళ - వేళన్ = సమయమునందు; పన్నగాధీశుల = సర్పరాజుల {పన్నగాధీశులు - ఆదిశేషుడు అనంతుడు వాసుకి మున్నగు సర్పరాజులు }; పగిదిఁదాల్తురంగ - పగిదిన్ = విధమును; తాల్తురు = ధరింతురు; అంగ = అవయవములకు; సమ్మృష్ట = బాగాపూసుకొన్న; పంకాంగరాగంబులనేనుగు - పంక = బురద యనెడి; అంగరాగంబులన్ = గంధపుపూతలచే; ఏనుగు = ఏనుగు; గున్నలనెత్తువత్తురసమంబులైన - గున్నలన్ = పిల్లల; ఎత్తువత్తురు = సాటియగుదురు; అసమంబులు = సాటిలేని; ఐన = అయినటువంటి; జవ్వాడు = గంతులు వేసెడి; లేఖంబుల - లేఖంబులన్ = విధములచేత; సింగంపుఁగొదమల - సింగపు = సింహపు; కొదమల = పిల్లల; సిరి - సిరిన్ = మేలిమిని; వహింతురాననంబుల - వహింతురు = పొందెదరు; ఆననంబుల = మోములు; కాంతులంతంతకునెక్కు - కాంతులు = వికాసములు; అంతంతకున్ = అంతకంతకు; ఎక్కు = ఏక్కువగుతు; బాలార్క - బాల = అప్పుడే ఉదయించిన; అర్క = సూర్యబింబము; చంద్రుల = చంద్రబింబముల; పగిదిఁదోతురెలమిఁదల్లుల - పగిదిన్ = వలె; తోతురు = కనబడుదురు; ఎలమిన్ = చక్కగా; తల్లుల = తల్లుల యొక్క.

10.1-291.1-తే.| చన్నుఁబాలెల్లఁద్రావి - చన్నుబాలు = స్తన్యములు; ఎల్లన్ = అన్ని; త్రావి = తాగి; పరమయోగోద్భవామృతపానలీల - పరమ = సర్వోత్కృష్టమైన; యోగ = బ్రహ్మనిష్ఠవలన; ఉద్భవ = పుట్టిన; అమృత = ఆనందామృతమును; పాన = తాగిన; లీలన్ = విధముగ; సోలి = మైమరచి; యెఱుగని - ఎఱుగని = తెలియని; యోగుల = యోగుల; సొంపుగందురా - సొంపున్ = ఆనందమును; కందురు = పొందెదరు; ఆ = ఆ; కుమారులు = పిల్లలు; జనమనోహారులగుచు - జన = ప్రజలు; మనః = మనసులను; హారులు = దోచుకొనువారు; అగుచున్ = ఔతూ.

10.1-292-క.| చూడని = భక్తిలేకతననిలెక్కచేయని; వారలనెప్పుడుజూడక - వారలన్ = వారిని; ఎప్పుడును = ఏ సమయమునందును; చూడక = దయచూడకుండ; లోకములు - లోకములున్ = లోకములు {ముల్లోకములు - 1భూలోకము 2స్వర్గలోకము 3పాతాళలోకము}; మూఁడు - మూడున్ = మూడింటిని; చూపులఁదిరుగంజూడఁగ - చూపులన్ = తన ఆజ్ఞప్రకారము; తిరుగన్ = నడచునట్లుగ; చూడగన్ = చేయుట; నేర్చిన = తెలిసిన; బాలకచూడామణి - బాలక = బాలురలో; చూడామణి = శ్రేష్ఠుడు (తలపైనిమణివలె); జనులనెఱిఁగి - జనులన్ = చుట్టుపక్కలవారిని; ఎఱిగి = ఆనమాలుపట్టి; చూడఁగనేర్చెన్ - చూడగన్ = చూచుటను; నేర్చెన్ = నేర్చుకొనెను.

10.1-293-క.| నగవులనవిద్యపోఁడిమి - నగవులన్ = నవ్వులతో; అవిద్య = మాయలయొక్క; పోడిమి = సమర్థత; నగుబాటుగఁజేయనేర్చు - నగుబాటుగ = పరిహాసముగ; చేయన్ = చేయగలుగుట; నేర్చు = తెలిసిన; నగవరి = చిరునవ్వులుగలవాడు; యంతన్ - అంతన్ = అప్పుడు; నగుమొగముతోడ - నగు = నవ్వు; మొగము = మోము; తోడన్ = తోటి; మెల్లన - మెల్లనన్ = మృదువుగ; నగుమొగముల = చిరునవ్వులుగల; సతులఁజూచి - సతులన్ = ఇంతులను; చూచి = కనుగొని; నగ - నగన్ = నవ్వుట; నేర్చె - నేర్చెన్ = నేర్చుకొనెను; నృపా = రాజా.

10.1-294-క.| అవ్వలనెఱుఁగక - అవ్వలన్ = జననులు, ఇతరమైనది; ఎఱుగక = అసలులేకుండ; మువ్వురికవ్వల - మువ్వురి = త్రిమూర్తుల {త్రిమూర్తులు - బ్రహ్మ విష్ణు మహేశ్వరులు}; కున్ = కు; అవ్వల = అతీతముగ; వెలుఁగొందు - వెలుగొందు = ప్రకాశించెడి; పరముఁడర్భకుఁడై - పరముడు = అతీతమైన భగవంతుడు; అర్భకుడు = పిల్లవాడు; ఐ = అయ్యి; యా - ఆ = ఆ; యవ్వలకు - అవ్వలు = తల్లుల; కున్ = కు; సంతసంబుగనవ్వా - సంతసంబుగన్ = సంతోషముకలుగునట్లుగ; అవ్వా = అమ్మ; యవ్వా - అవ్వా = అమ్మ; యనంగనల్లన - అనంగన్ = అనుటను; అల్లనన్ = మెల్లగా; నేర్చెన్ = నేర్చుకొనెను.

10.1-295-క.| అడుగులు = కాళ్ళు; పేగలిగియున్ = వేయగలిగినను; రెండడుగులనే - రెండు = రెండు (2); అడుగులనే = అడుగులతోనే; మన్నుమిన్నునలమిన - మన్నున్ = భూమండలము; మిన్నున్ = ఆకాశములను; అలమిన = ఆక్రమించిన; బాలుండడుగిడఁదొడఁగెను - బాలుండు = పిల్లవాడు; అడుగిడన్ = అడుగులువేయుట; తొడగెన్ = మొదలిడెను; శాత్రవులడుగులు - శాత్రవుల = శత్రువుల యొక్క; అడుగులు = అడుగులువేయుట; సడుగులును = కీళ్ళును; వదలి = వదులైపోయి; యడుగవనిఁబడన్ - అడుగు = అడుగు; అవనిన్ = నేలపై; పడన్ = వేస్తుండగా.

10.1-296-వ.| మఱియును - మఱియున్ = ఇంకను.

10.1-297-సీ.| తనువుననంటిన - తనువున్ = ఒంటికి; అంటిన = అంటుకొన్న; ధరణీ = మట్టి; పరాగంబు - పరాగంబున్ = మరకలు; పూసిన = రాసుకొన్న; నెఱిభూతి - నెఱి = నిండైన; భూతి = వీబూది; పూఁతగాఁగ - పూత = పూత; కాగన్ = అగుచుండగా; ముందఱ - ముందఱన్ = నుదుటిపై; వెలుగొందు = ప్రకాశించెడి; ముక్తాలలామంబు = ముత్యాలచేరు;

తొగలసంగడికాని = చంద్రుని {తొగలసంగడికాడు -తొగ (కలువ)ల సంగటికాడు (స్నేహితుడు) , చంద్రుడు}; **తునుకగాఁగ** - తునుక = రేఖ; కాగన్ = అగుచుండగా; **ఫాలభాగంబుపైఁబరగు** - ఫాలభాగంబు = నుదిటి; పైన్ = మీద; పరగు = ఉండునట్టి; కావిరిబొట్టు = నల్లబొట్టు; కాముని = మన్మథుని; గెల్చిన = జయించిన; **కన్నుగాఁగఁగంఠమాలికలోని** - కన్ను = కన్ను (మూడవకన్ను); కాగన్ = అగుచుండగా; కంఠమాలిక = మెడలోనిహారము; లోని = అందలి; **ఘననీల** - ఘన = బాగాపెద్ద; నీల = ఇంద్రనీల; రత్నంబు = మణి; **కమనీయమగు** - కమనీయము = అందమైనది; అగు = ఐన; **మెడకప్పుగాఁగ** - మెడకప్పు = కంఠమునందలినల్లదనం; కాగన్ = అగుచుండగా.

10.1-297.1-ఆ.| **హారవల్లులురగ** - హారవల్లులు = ముత్యాలహారపుపేటలు; ఉరగ = సర్పములనెడి; **హారవల్లులుగాఁగ** - హారవల్లులు = దండలపేర్లు; కాగన్ = అగుచుండగా; **బాలలీలఁబ్రౌఢబాలకుండు** - బాల = పసితనపు; లీలన్ = విలాసములతో; ప్రౌఢ = అన్నీతెలిసిన; బాలకుండు = పిల్లవాడు; శివుని = పరమశివుని; **పగిదినొప్పె** - పగిదిన్ = వలె; ఒప్పెన్ = కనబడుచుండెను; **శివునికిఁదనకును** - శివుని = పరమశివుని; కిన్ = కి; తన = తన; కును = కు; **వేఱులేమిఁదెలుప** - వేఱు = భేదము; లేమిన్ = లేకపోవుటను; తెలుపన్ = తెలియజేయుటకు; **వెలయునట్లు** - వెలయున = విలసిల్లిన; అట్లు = విధముగా.

10.1-298-క.| ఆ = ఆ; పాపల = శిశువుల; **విహరణములు** - విహరణములున్ = క్రీడలు; తీపులు = ఆసక్తిని; **పుట్టింప** - పుట్టింపన్ = కలిగిస్తుండగ; మరిగి = ఆసక్తిపెరిగి; **తేఁకువ** - తేకువ = భయము; **లేకా** - లేక = లేకుండగ; ఆ = ఆ; గోపాల = యాదవ; **సతులు** - సతులున్ = స్త్రీలు; **మక్కువనే** - మక్కువన్ = ప్రీతివలన; ఏ = ఏ యొక్క; పనులును = కార్యక్రమములను; **మఱచియుండిరీక్షణపరలై** - మఱచి = మరిచిపోయి; ఉండిరి = ఉండిపోయారు; ఈక్షణ = చూచుటయందు; పరలు = లగ్నమైనవారు; ఐ = అయ్యి.

10.1-299-వ.| ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు; బాలకుల = పిల్లల; **తల్లులుగోఱగోరుకొమ్ములుగల** - తల్లులు = తల్లులు; కోఱన్ = కోరలుగల; గోరు = గోర్లుగల; కొమ్ములుగల = కొమ్ములుగల; **జంతువులవలననేమఱక** - జంతువుల = ప్రాణుల; వలనన్ = నుండి; ఏమఱక = ప్రమత్తులుకాకుండ; జల = నీరు; దహన = అగ్ని; **కంటకాదుల** - కంటక = ముల్లు; ఆదులన్ = మున్నగువాని; **యెడ** - ఎడన్ = అందుకొని; మోసపోక = ఏమరకుండ; **బాలసంరక్షణంబు** - బాల = పిల్లల; సంరక్షణంబు = పోషణ; **చేయుచునుల్లంబుల** - చేయుచున్ = చేస్తూ; **మొల్లంబులైన** - మొల్లంబులు = అధికములు; ఐన = అయిన; **ప్రేమంబులభిరామంబులుగా** - ప్రేమంబులన్ = అభిమానములతో; అభిరామంబులుగా = మనోజ్ఞముగా; **విహరించుచుండిరంత** - విహరించుచుండిరి = క్రీడించుచుండిరి; అంతన్ = అప్పుడు.

10.1-300-క.| తన = తన; **యీడు** - ఈడు = వయసు; **గోపబాలురు** - గోప = యాదవ; బాలురు = పిల్లలు; **తనుఁగొలువఁగ** - తనున్ = అతనిని; కొలువగన్ = సేవించుచుండగా; **రాముఁగూడి** - రామున్ = బలరాముని; కూడి =

తోకలిసి; **తనువుగలుగుచుండను** - తనువున్ = మంచిదేహము; కలుగుచున్ = ఉండి; తను = చిన్న; **గమనంబులఁగృష్ణుఁడు** - గమనంబులన్ = నడకలతో; కృష్ణుడు = కృష్ణుడు; తనుమధ్యలు = పడతులు {**తనుమధ్యలు** - సన్నని నడుము కలవారు, స్త్రీలు}; **మెచ్చ** - మెచ్చన్ = మెచ్చుకొనునట్లుగా; **నీలతనురుచినమరెన్** - నీల = నల్లని; తను = శరీరపు; రుచిన్ = రంగుతో; మెఱసెన్ = చక్కగనుండెను.

10.1-301-వ.। **మఱియునా** - మఱియున్ = ఇంకను; కుమారుండు = పిల్లవాడు; **దినదినంబునకు** - దినదినంబున్ = రోజురోజు; కున్ = కి; సంచార = విహరించుటలు; సంభాషణ = మాట్లాడుట; **దక్షుండై** - దక్షుండు = వచ్చినవాడు; ఐ = అయ్యి.

10.1-302-ఉ.। చప్పుడు = అల్లరిశబ్దములు; **చేయకుండుమని** - చేయక = చేయకుండా; ఉండుము = ఉండు; అని = అని; జంకె = బెదిరించుట; **యొనర్చిననల్గిపోవఁగానప్పుడు** - ఒనర్చినన్ = చేసినచో; అల్గి = అలిగి; పోవగాన్ = వెళ్ళిపోయి; అప్పుడు = అప్పటికప్పుడే; **బారచాఁచి** - బారచాచి = చేతులునిడుపుగాచాసి; తన = అతని యొక్క; **యర్మిలి** - అర్మిలి = ప్రియ; విందులు = చెలికాళ్ళు; **వచ్చిరంచు** - వచ్చిరి = వచ్చారు; అంచున్ = అనుచు; **నవ్వొప్పఁగఁజీరు** - నవ్వొప్పగన్ = నవ్వొచ్చేటట్లుగ; చీరున్ = పిలుచును; తల్లి = తల్లి; **దెసకొత్తిలి** - దెసన్ = వైపున; కున్ = కు; ఒత్తిలి = గట్టిగా; **కృష్ణుఁడు** - కృష్ణుడు = కృష్ణుడు; **రంతుజేయుచున్నెప్పటియట్ల** - రంతుజేయుచున్ = ఏడుస్తూ; ఎప్పటియట్ల = ఎప్పటిలాగనే; **చన్గుడుచు** - చన్నున్ = చనుబాలు; కుడుచున్ = తాగును; **నింపొలయన్** - నింపు = చక్కదనము; ఒలయన్ = ఒలకబోస్తూ; మొలగంట = మొలకుకట్టినచిరుగంట; **మ్రోయఁగన్** - మ్రోయగన్ = శబ్దముచేయగా.

10.1-303-క.। **వల్లవగృహ** - వల్లవ = గోపికా; గృహంబున్ = ఇండ్లలోని; **నవనీతములెల్లను** - నవనీతములు = వెన్నలు; ఎల్లను = అన్నిటిని; భక్షించి = తినివేసి; వచ్చి = వచ్చి; **యెఱుఁగని** - ఎఱుగని = ఏమీతెలియనివాని; **భంగిందల్లిఁగదిసి** - భంగిన్ = వలె; తల్లిన్ = తల్లిని; కదిసి = చేరి; **చిట్టాడుచునల్లనఁజను** - చిట్టాడుచున్ = ఇటునటుతిరుగుచు; అల్లనన్ = మెల్లిగా; చనున్ = వెళ్ళును; **ఉువ్వఁబెట్టుమవ్వా** - ఉువ్వ = అన్నము; పెట్టుము = పెట్టు; అవ్వా = అమ్మా; **యనుచున్** - అనుచున్ = అంటూ.

10.1-304-వ.। **మఱియు** - మఱియున్ = ఇంకను; **గోపకుమారులంగూడికొని** - గోపకుమారులన్ = గొల్లపిల్లలను; కూడికొని = కలుపుకొని; కృష్ణుండు = కృష్ణుడు.

10.1-305-సీ.। **గోవల్లభుఁడ** - గోవల్లభుండన్ = ఎద్దును; నేను = నేను; గోవులు = ఆవులు; **మీరని** - మీరు = మీరందరు; అని = అని; **వడిఱంకె** - వడిన్ = వేగముగ; ఱంకె = ఎద్దుఅరుపువలెఱంకె; **వైచుచు** - వైచుచున్ = వేస్తూ; వంగి = ఎద్దువలెవంగి; **యాడు** - ఆడున్ = ఆటలాడును; **రాజు** - రాజున్ = రాజును; **నే** - నేన్ = నేను; భటులు = సేవకులు; మీరలు = మీరు; **రండురండని** - రండురండు = తొందరగారండి; అని = అని; **ప్రాభవంబునఁబెక్కు** - ప్రాభవంబునన్ = అధికారస్వరముతో; పెక్కు = అనేకమైన; **పనులుపనుచునేఁదస్కరుండ** - పనులున్ = పనులను; పనుచున్ = అప్పజెప్పును; నేన్ = నేను;

తస్కరుండన్ = దొంగను; **మీరింటివారని** - మీరున్ = మీరు; ఇంటివారు = గృహస్థులు; అని = అని; నిద్ర = నిద్ర; పుచ్చి = పోవునట్లుచేసి; **సొమ్ములుగొనిపోయి** - సొమ్ములున్ = ఆభరణములు; కొనిపోయి = తీసుకెళ్ళి; **డాఁగు** - డాగున్ = దాగుకొనును; **నే** - నేన్ = నేను; సూత్రధారి = దారములబట్టితిప్పువాడు; **మీరిందఱు** - మీరు = మీరు; అందఱున్ = అందరు; **బహురూపులని** - బహురూపులు = అనేకరూపములబొమ్మలు; అని = అని; **చెలంగుచునాటలాడఁబెట్టు** - చెలంగుచున్ = చెలరేగుచు; ఆటలాడబెట్టున్ = ఆట్లాడునట్లుచేయును.

10.1-305.1-తే.| **మూలలుఱుకును** - మూలలున్ = సందుగొందులలోకి; ఉఱుకును = పరుగెత్తును; **డాఁగిలిమూఁతలాడునుయ్యెలలనూఁగుఁజేబంతులొనరవైచు** - డాగిలిమూతలు = దాగుడుమూత ఆటలు ; ఆడును = ఆడును; ఉయ్యెలలన్ = ఉయ్యాలలు; ఊగున్ = ఊగును; చే = చేతిలోని; బంతులున్ = బంతులను; ఒనరన్ = చక్కగా; వైచున్ = వేయును; జార = జారుల; చోరుల = దొంగల; **జాడలఁజాల** - జాడలన్ = వలె; చాలన్ = మిక్కలి; **నిగుడు** - నిగుడున్ = వ్యాపించును; శౌరి = కృష్ణుడు {శౌరి - శూరుని వంశపు వాడు, కృష్ణుడు}; **బాలురతోనాడు** - బాలుర = పిల్లల; తోన్ = తోటి; ఆడు = ఆడెడి; సమయమందు = వేళ.

10.1-306-వ.| **మఱియునా** - మఱియున్ = ఇంకను; ఆ = ప్రసిద్ధుడైన; కుమారశేఖరుండు = కృష్ణుడు {కుమారశేఖరుడు - పిల్లలోశ్రేష్ఠుడు, కృష్ణుడు}; కపట = మాయా; **శైశవంబున** - శైశవంబునన్ = బాల్యమునందు; **దొంగజాడలంగ్రీడింప** - దొంగ = దొంగ; జాడలన్ = వలె; క్రీడింపన్ = విహరించుచుండగా; **గోపికలోపికలు** - గోపికలు = యాదవస్త్రీలు; ఓపికలు = తాలిమిలు; లేక = లేనివారై; **యశోదకడకు** - యశోద = యశోద; కడ = వద్ద; కున్ = కు; వచ్చి = వచ్చి; **యిట్లనిరి** - ఇట్లు = ఇలా; అనిరి = పలికిరి.

10.1-307-క.| **బాలురకుఁబాలులేవని** - బాలురు = పిల్లల; కున్ = కి; పాలు = తాగుటకు పాలు; లేవు = లేవు; అని = అని; బాలింతలు = పసిబిడ్డలతల్లులు; **మొఱలుపెట్టఁబకపక** - మొఱలుపెట్టన్ = మొత్తుకొనగా; పకపక = పకపక అని; నగి = నవ్వి; **యీ** - ఈ = ఈ; **బాలుండాలము** - బాలుండు = పిల్లవాడు; ఆలమున్ = అల్లరి; **చేయుచునాలకుఁగ్రేపులను** - చేయుచున్ = చేస్తూ; ఆల = ఆవుల; కున్ = కు; క్రేపులను = దూడలను; **విడిచెనంభోజాక్షీ** - విడిచెన్ = వదలిపెట్టెను; అంభోజాక్షీ = సుందరీ {అంబోజాక్షి - పద్మాక్షి, స్త్రీ}.

10.1-308-క.| **పడఁతీ** - పడతీ = ఇంతీ; నీ = నీ యొక్క; బిడ్డడు = పిల్లవాడు; మా = మా యొక్క; **కడవలలోనున్న** - కడవల = కుండల; లోన్ = అందు; ఉన్న = ఉన్నట్టి; మంచి = శుభ్రముగ; **కాఁగిన** - కాగిన = కాగినట్టి; **పాలా** - పాలున్ = పాలను; **పడుచులకుఁబోసి** - పడుచులు = పిల్లలకు; పోసి = తాగించి; చిక్కిన = మిగిలిన; **కడవలఁబోనడిచెనాజ్ఞ** - కడవలన్ = కుండలను; పోనడిచెన్ = పగులగొట్టెను; ఆజ్ఞ = అడ్డూఅదుపు; కలదో = ఉన్నవా; లేదో = లేవా.

10.1-309-క.| మీ = మీ యొక్క; పాపఁడు - పాపడు = పిల్లవాడు; మా = మా యొక్క; గృహములనాపోవఁగఁ బాలుద్రావ నగపడకున్నన్ - గృహములన్ = ఇండ్లలో; ఆపోవగన్ = సరిపడినంత; పాలు = పాలను; త్రావ = తాగుటకు; అగపడకన్ = కనబడకుండా; ఉన్నన్ = ఉండగా; గోపింపఁబిన్నపడుచుల - కోపింపన్ = కోపించినచో; పిన్నపడపచులన్ = పసిబిడ్డలను; వాపోవఁగఁజిమ్ముకొనుచువచ్చెందల్లీ - వాపోవగన్ = ఏడ్పించుచు; జిమ్ముకొనుచు = కాలితో ఎగజిమ్ముతో; వచ్చెన్ = వచ్చెను.

10.1-310-మత్త.| పుట్టిపుట్టఁడు - పుట్టిపుట్టడు = లేకలేకపుట్టినవాడు; నేడు = ఇవాళ; దొంగిలఁబోయి - దొంగిలబోయి = దొంగిలించుటకువెళ్ళి; మా = మా యొక్క; యిలుజొచ్చి - యిల్లున్ = నివాసమును; చొచ్చి = ప్రవేశించి; తానుట్టియందక - తాన్ = అతను; ఉట్టి = ఉట్టి {ఉట్టి - పాలుపెరుగులాంటివి పిల్లులకు అందకుండుటకై పైన వేళ్ళాడదీసెడి తాళ్ళసాధనము}; అందక = అందకపోవుటచే; ఒక = ఒక; ఱోలు - ఱోలున్ = రోటిని {రోలు - ధాన్యాదులను దంచుటకైన గుండ్రటి సాధనము }; పీఁటలునొక్క - పీటలు = పీటలు; ఒక్క = ఒక; ప్రోవిడి - ప్రోవు = పోగులా; ఇడి = పెట్టి; యెక్కి = పైకెక్కి; చై = చెయ్యి; పెట్టఁజాలక - పెట్ట = పెట్టుటకు; చాలకన్ = సరిపోకపోవుటచేత; కుండక్రిందొక - కుండ = కుండకు; క్రిందన్ = కిందపక్కని; ఒక = ఒకానొక; పెద్దతూఁటొనరించి - పెద్ద = పెద్ద; తూటు = కన్నము; ఒనరించి = చేసి; మీ = మీ యొక్క; పట్టి = పిల్లవాడు; మీఁగడపాలు - మీగడపాలు = మీగడకట్టినపాలను; చేరలఁబట్టి - చేరలన్ = దోసిళ్ళతో; పట్టి = పట్టుకొని; త్రావెఁదలోదరీ - త్రావెన్ = తాగెను; తలోదరీ = సుందరీ {తలోదరి - తల (పలుచ)నైన ఉదరము కలది, స్త్రీ}.

10.1-311-క.| ఆడంజని - ఆడన్ = అక్కడకు; చని = వెళ్ళి; వీరల = వీరి యొక్క; పెరుగోడక - పెరుగున్ = పెరుగును; ఓడకన్ = బెదులేకుండ; నీ = నీ యొక్క; సుతుఁడుద్రావి - సుతుండు = పుత్రుడు; త్రావి = తాగి; యొకయించుక = కొంచము; తాఁగోడలి - తాన్ = అతను; కోడలి = వారికొడుకుభార్య యొక్క; మూఁతింజరిమినఁగోడలు - మూతిన్ = నోటికి; చరిమినన్ = రాయగా; కోడలు = కోడలు; ముచ్చనుచునత్తగొట్టె - ముచ్చు = దొంగ; అనుచును = అనుచు; కొట్టెన్ = కొట్టినది; లతాంగీ = ఇంతి {లతాంగి - లతవంటి దేహము కలామె, స్త్రీ}.

10.1-312-క.| వారిల్లు - వారి = వారి యొక్క; ఇల్లున్ = నివాసమును; చొచ్చి = దూరి; కడవలఁదోరంబగు - కడవలన్ = కుండలలోని; తోరంబు = గట్టిగాపేరుకొన్నది; అగు = ఐన; నెయ్యిఁద్రావి - నెయ్యిన్ = నేతిని; త్రావి = తాగి; తుదినా - తుదిన్ = చివరకు; ఆ = ఆ; కడవల్ = కుండలను; వీరింట - వీరి = వీరి యొక్క; ఇంటన్ = ఇంటిలో; నీ = నీ యొక్క; సుతుండిడ - సుతుండు = పుత్రుడు; ఇడన్ = పెట్టగా; వారికి - వారి = వారల; కిన్ = కి; వీరికిని - వీరి = వీరల; కిని = కి; దొడ్డ = పెద్ద; వాదయ్యె - వాదు = జగడము; అయ్యెన్ = అయినది; సతీ = ఇల్లాలా.

10.1-313-క.| వేలుపులఁటె - వేలుపులటె = దేవతలా (ఇవి); నాకంటెను - నా = నాకు; కంటెను = వేరైన; వేలుపు = దేముడు; మఱి - మఱిన్ = ఇంకను; యెవ్వఁరనుచు - ఎవ్వరు = ఎవరున్నారు; అనుచున్ = అనుచు; వికవిక - వికవికన్ = విరగబడి వికవిక అనుచు; నగి = నవ్వి; మా = మా యొక్క; వేలుపులగోడపైనో - వేలుపులగోడ =

దేవతలనుచిత్రించినగోడ; పైన్ = మీద; ఓ = ఓహో; హేలావతి = విలాసవతీ; నీ = నీ యొక్క; **తనూజుఁడెంగిలిఁజేసెన్** - తనూజుడు = పుత్రుడు; ఎంగిలి = మైల; చేసెను = పరచెను.

10.1-314-క.| **వెన్నఁదినఁగఁబొడగని** - వెన్నన్ = వెన్నను; తినగన్ = తింటుండగా; పొడగని = కనుగొని; మా = మా యొక్క; పిన్నది = చిన్నమ్మాయి; **యడ్డంబు** - అడ్డంబున్ = అడ్డుపెట్టుటకు; వచ్చి = వచ్చి; **పిఱిఁదికిఁదివియన్** - పిఱిదికిన్ = వెనుకకు; తివియన్ = లాగగా; **జన్నొడిసిపట్టి** - చన్ను = స్తనమును; ఒడిసి = అనువుగా; పట్టి = పట్టుకొని; **చీఱెనుజిన్నికుమారుండె** - చీఱెను = గీరెను; చిన్ని = చిన్న; కుమారుండె = పిల్లవాడా; **యితఁడు** - ఇతడున్ = ఇతను; శీతాంశుముఖీ = సుందరీ {శీతుంశుముఖి - చంద్రముఖి, స్త్రీ}.

10.1-315-క.| **ఇమ్మగువ** - ఈ = ఈ; మగువ = ఇల్లాలు; **తన్ను** - తన్నున్ = అతనిని; **వాకిటఁగ్రుమ్మరుచోఁజీరి** - వాకిటన్ = ఇంటిగుమ్మంముందు; క్రుమ్మరుచోన్ = తిరుగుచుండగా; చీరి = పిలిచి; నిలిపికొని = నిలబెట్టి; **పేరడుగంగెమ్మోవిఁగఱచి** - పేరున్ = నామమును; అడుగన్ = ఏమిటని అడుగగా; కెంపు = ఎర్రని; మోవిన్ = పెదవిని; కఱచి = కరచి; **వడిఁజనెనమ్మా** - వడిన్ = వేగముగా; చనెన్ = వెళ్ళిపోయెను; అమ్మా = తల్లీ; **యీ** - ఈ = ఈ; **ముద్దుకుఱ్ఱఁడల్పుఁడె** - ముద్దు = మనోజ్ఞమైన; కుఱ్ఱడు = పిల్లవాడు; అల్పుడె = తక్కువవాడా, కాదు; చెపుమా = తెలుపుము.

10.1-316-క.| చేబంతి = చేబంతిఆడెడిబంతి; తప్పి = తప్పిపోయి; **పడెనని** - పడెను = పడిపోయినది; అని = అని; **ప్రాబల్యముతోడ** - ప్రాబల్యము = దబాయించుట; తోడన్ = తోటి; వచ్చి = వచ్చి; భవనము = మేడ; వెనుకన్ = వెనుక, పెరడులో; మా = మా యొక్క; బిడ్డ = ఆడపిల్ల; **జలకమాడఁగ** - జలకమాడగన్ = స్నానముచేయుచుండగా; నీ = నీ యొక్క; **బిడ్డఁడు** - బిడ్డడు = పిల్లవాడు; **వలువఁదెచ్చె** - వలువ = గుడ్డ; తెచ్చెన్ = తీసుకొచ్చేసెను; **నెలఁతుక** - నెలతుక = ఇంతి; తగునే = ఇది యుక్తమైనదేనా, కాదు.

10.1-317-క.| **ఇచ్చెలువఁజూచి** - ఈ = ఈ; చెలువన్ = అందగత్తెను; చూచి = చూసి; ముచ్చిలి = దొంగతనముగ; **యచ్చుగనుఱికించుకొనుచునరిగెద** - అచ్చుగన్ = చక్కగా; ఉఱికించుకొనుచున్ = లేపుకొని; అరిగెదన్ = పోయెదను; **నాతో** - నా = నా; తోన్ = తోటి; వచ్చెదవా = వస్తావా; **యని** - అని = అని; **యనినాఁడిచ్చిఱుతఁడు** - అనినాడు = అన్నాడు; ఈ = ఈ; చిఱుతడు = చిన్నవాడు; సుదతి = సుందరి {సుదతి - మంచి దంతములు కలామె, స్త్రీ}; **చిత్రమిట్టిదిగలదే** - చిత్రము = విచిత్రము; ఇట్టిది = ఇలాంటిది; కలదే = ఎక్కడైనా ఉందా, లేదు.

10.1-318-క.| కొడుకులు = పుత్రులు; **లేరని** - లేరు = కలుగలేదు; అని = అనుచు; **యొక** - ఒక = ఒకానొక; సతి = ఇల్లాలు; **కడువగవఁగఁదన్ను** - కడున్ = మిక్కలి; వగవన్ = విచారించగా; తన్నున్ = అతనిని; **మగనిఁగాఁగైకొనినంగొడుకులుగలిగెదరని** - మగనిన్ = భర్త; కాన్ = అగునట్లు; కైకొనిన్ = చేపట్టినచో; కొడుకులు = పుత్రులు; కలిగెదరు =

పుట్టెదరు; అని = అని; **పైఁబడినాఁడిది** - పైన్ = మీద; పడినాడు = పడ్డాడు; వినుము = విను; శిశువు = పిల్లవాళ్ళ; పనులే = చేతలాఇవి, కాదు; తల్లీ = అమ్మా.

10.1-319-క.| **తలఁగినదానందలమనఁదలఁగక** - తలగినదానన్ = బహిష్టురాలను; తలము = తప్పుకొనుము; అనన్ = అనగా; తలగక = తప్పుకొనక; **యా** - ఆ = ఆ; **చెలికి** - చెలి = ఇంతి; కిన్ = కి; నాన = సిగ్గు; **తలయెత్తఁగ** - తలయెత్తగ = కలుగునట్లుగా; నీ = నీ యొక్క; **తలఁగిన** - తలగిన = తొలగిన; **చోటెయ్యది** - చోటు = చోటు; ఎయ్యది = ఏది; **యని** - అని = అని; తల = శిరస్సును; **యూఁచెన్** - ఊచెన్ = ఊపెను; నీ = నీ యొక్క; సుతుండు = పుత్రుడు; తగవె = ఇదిధర్మమేనా. కాదు; మృగాక్షీ = సుందరీ {మృగాక్షి - లేడికన్నులామె, స్త్రీ}.

10.1-320-క.| **వ్రాలఁగ** - వ్రాలగన్ = మీదపడుటకు; **వచ్చిననీ** - వచ్చినన్ = రాగా; ఈ = ఈ; సతి = ఇంతి; **చూలాలందలఁగుమనుఁడుజూలగుటకునే** - చూలాలన్ = గర్భిణిని; తలగుము = తప్పుకొనుము; అనుడున్ = అనగా; చూలు = గర్భము; అగుట = కలుగుట; కున్ = కు; ఏ = ఏది; మూలంబు = కారణము; **చెప్పుమనెనీ** - చెప్పుము = చెప్పు; అనెన్ = అన్నాడు; నీ = నీ యొక్క; **బాలుఁడు** - బాలుడు = పిల్లవాడు; చెప్పుదురె = చెప్తారా; సతులు = ఇల్లాండ్రు; పర్వేందుముఖీ = సుందరీ {పర్వేందుముఖీ - పర్వ (పౌర్ణమినాటి) ఇందు (చంద్రునివంటి) ముఖి (మోముకలామె) స్త్రీ}.

10.1-321-క.| మగువా = ఇంతీ; నీ = నీ యొక్క; **కొమరుఁడు** - కొమరుడు = పుత్రుడు; మా = మా యొక్క; **మగవారటుపోవఁజూచి** - మగవారు = భర్తలు; అటున్ = అలా; పోవన్ = వెళ్ళిపోగా; చూచి = చూసి; **మంతనమునకుందగఁజీరి** - మంతనమున = రహస్యమున; కున్ = కు; తగన్ = చక్కగా; చీరి = పిలిచి; **పొందునడిగెను** - పొందు = కూడుటను; అడిగెను = అడిగెను; **జగముల** - జగములన్ = లోకములందు; **మున్నిట్టి** - మున్ను = ఇంతకుపూర్వము; ఇట్టి = ఇటువంటి; **శిశువు** - శిశువున్ = పిల్లవానిని; చదువంబడనే = ఎక్కడైనాచెప్పబడెనా,లేదు.

10.1-322-క.| నమ్మి = నమ్మకముగా; **నిదురటోవనా** - నిదురటోవన్ = నిద్రపోగా; ఆ = ఆ; పట్టి = చిన్నపిల్ల; **చుంచు** - చుంచున్ = జుట్టును; మా = మా యొక్క; **లేఁగతోఁకతోడ** - లేగ = లేగదూడ; తోక = తోక; తోడన్ = తోటి; **లీలఁగట్టి** - లీలన్ = విలాసముగా; కట్టి = కలిపికట్టేసి; **వీథులందుఁదోలె** - వీథులన్ = వీథుల; అందున్ = లో; తోలెన్ = తూలెను (ఆదూడను); వెలది = పడతి; నీ = నీ యొక్క; **కొమరుండు** - కొమారుండు = పుత్రుడు; **రాచబిడ్డఁడైన** - రాచబిడ్డడు = రాకుమారుడు; ఐనన్ = అయినప్పటికిని; **అవ్వమేలె** - అవ్వ = అల్లరిచేయుట; మేలె = మంచిదా, కాదు.

10.1-323-క.| నా = నా యొక్క; పట్టి = పిల్లవాని; పొట్ట = కడుపు; **నిండఁగఁబైపడి** - నిండగన్ = నిండా; పైన్ = మీద; పడి = ఎక్కి; నీ = నీ యొక్క; పట్టి = పిల్లవాడు; **వెన్న** - వెన్నన్ = వెన్నను; **బానెండిడినాఁడూపిరి** - బానెండు = పెద్దకుండెడు; ఇడినాడు = పెట్టాడు; ఊపిరి = శ్వాస; వెడలదు = రావటంలేదు; **వానింజూపెదనేమైన** - వానిన్ = అతనిని; చూపెదన్ = చూపించెదను; ఏమైనన్ = ఏదైనాప్రమాదముజరిగితే; నీవ = నీవే బాధ్యురాలవు; సుమ్ము = సుమా; లతాంగీ = సుందరీ.

10.1-324-క.| తెఱవ = ఇంతి; యొకతె - ఒకతె = ఒకర్తె; నిద్రింపఁగ - నిద్రింపగన్ = నిద్రపోతుంటే; నెఱిఁగట్టిన - నెఱిన్ = చక్కగా; కట్టిన = కట్టుకొన్న; వలువ - వలువన్ = చీరను; వీడ్చి = విప్పి; నేటగు - నేటు = దృఢమైనది; అగు = ఐన; తేలుంగఱపించి - తేలున్ = తేలుచేత; కఱపించి = కరిపించి; నీ = నీ యొక్క; కుమారుఁడు - కుమారుడు = పిల్లవాడు; వెఱచుచునది - వెఱచుచున్ = బెదిరిపోతూ; అది = ఆమె; పఱవ - పఱవన్ = పరుగెడుతుండగ; నగియె - నగియెన్ = నవ్వెను; విహితమె = తెలియునా; సాధ్వీ = అబల.

10.1-325-క.| నా = నా యొక్క; కొడుకును = పుత్రుడు; నా = నా యొక్క; కోడలునేకతమునఁబెనఁగఁబామునీతఁడు - కోడలున్ = కొడుకుభార్య; ఏకతమునన్ = ఏకాంతమందు; పెనగన్ = కలియుచుండగా; పామున్ = సర్పమును; ఈతడున్ = ఇతను; వైవంగోకలెఱుంగక - వైవన్ = వేయగా; కోకలు = వంటిమీదిబట్టలు; ఎఱుంగక = తెలియకుండ; పాఱినఁగూఁకలిడెన్ - పాఱినన్ = పరుగెట్టగా; కూకలు = కేకలు; ఇడెన్ = పెట్టెను; నీ = నీ యొక్క; సుతుండు = పుత్రుడు; గుణమె = మంచిబుద్దాఇది, కాదు; గుణాఢ్యా - గుణాఢ్య = ఇల్లాలా {గుణాఢ్య - సుగుణములచే ఉత్తమురాలు, స్త్రీ}.

10.1-326-ఆ.| తరుణి = పడతి {తరుణి - తరుణవయసుస్త్రీ }; యొకతె - ఒకతె = ఒకామె; పెరుగుఁదరుచుచుఁదుది - పెరుగున్ = పెరుగును; తరచుచున్ = చిలుకుతూ; తుదిన్ = ఆఖరున; వంగి = వంగొని; వెన్నదీయనొదిఁగి - వెన్నన్ = వెన్న; తీయన్ = తీయుచుండగా; ఒదిగి = పొంచియుండి; వెనుకఁగదిసి - వెనుకన్ = వెనుకవైపు; కదిసి = చేరి; మగువ = ఇంతి; నీ = నీ యొక్క; సుతుండు = పుత్రుడు; మగపోఁడుములు - మగపోడుములు = పోకిరీవేషములు; చేయసాఁగినాఁడు - చేయసాగినాడు = చేయుటమొదలెట్టెను; తగదె = ఉచితముకాదా, అవును; చక్కఁజేయ - చక్కజేయన్ = సరిదిద్దుట.

10.1-327-సీ.| కలకంఠి = పడతి {కలకంఠి - కోకిలకివంటి స్వరము కలామె, స్త్రీ}; మా = మా యొక్క; వాడ - వాడన్ = పేట, వీధి; గరితలమెల్ల - గరితలము = స్త్రీలము {గరితలు - ఉత్తమురాండ్రు, స్త్రీలు}; నీ = నీ యొక్క; పట్టి = పిల్లవాడు; రాఁగలడని - రాగలడు = వస్తాడు; అని = భావించి; పాలు = పాలను; పెరుగులిండ్లలోపలనిడి - పెరుగున్ = పెరుగును; ఇండ్ల = ఇళ్ళ; లోపలన్ = లో; ఇడి = పెట్టి; యేమెల్లఁదన - ఏము = మేము; ఎల్లన్ = అందరము; తన = అతని; త్రోవఁజూచుచోనెప్పుడు - త్రోవన్ = దారిలో; చూచుచోన్ = చూస్తుండగా; ఎప్పుడున్ = ఎప్పుడు; చొచ్చినాఁడొ - చొచ్చినాడొ = దూరాడో; తలుపుల = తలుపుల యొక్క; ముద్రల = గొళ్ళెముల; తాళంబులునుబెట్టి - తాళంబులునున్ = తాళములు; పెట్టి = వేసినవి; యున్న - ఉన్నన్ = అలానేఉన్న; చందంబుననున్నవరయనొక - చందంబునన్ = విధముగనే; ఉన్నవి = ఉన్నాయి; అరయ = తరచిచూసినను; ఒక = ఒకానొక; యింటిలోఁబాడునొక - ఇంటి = ఇంటి; లోన్ = అందు; పాడున్ = పాటలుపాడును; ఒక = ఒకానొక; యింటిలోఁనాడునొక - ఇంటి = నివాసము; లోన్ = అందు; ఆడున్ = నాట్యమాడును; ఒక = ఒకానొక; యింటిలో - ఇంటి = గృహము; లోన్ = అందు; నవ్వునొకటఁదిట్టునొకట - నవ్వున్ = నవ్వుతుండును; ఒకటన్ = ఒకదానిలో; తిట్టున్ = తిడుతుండును; ఒకటన్ = ఒకచోట.

10.1-327.1-ఆ.| వెక్కిరించునొక్కొకచో - వెక్కిరించున్ = వెక్కిరించును; ఒక్కొక్కచోన్ = కొన్నిచోట్ల; మృగ = జంతువుల; పక్షి = పక్షుల; ఘోషణములు - ఘోషణములున్ = అరుపులను; పరఁగఁజేయునిట్లు - పరగన్ = ప్రసిద్ధముగా; చేయున్ = చేయును; ఇట్లు = ఈ విధముగ; చేసి = చేసిన; వెనుకనెక్కడఁటోవునో - వెనుకన్ = తరువాత; ఎక్కడన్ = ఎక్కడకు; పోవునో = వెళ్ళిపోవునో; కానరాఁడు - కానరాడు = కనిపించడు; రిత్త = ఖాళీ; కడవలుండు - కడవలు = కుండలు; ఉండు = ఉండును.

10.1-328-క.| కడులచ్చిగలిగెనేనింగుడుతురుగట్టుదురుగాక - కడు = మిక్కుటమైన; లచ్చి = సంపదలు; కలిగెను = ఉన్నట్లు; ఏనిన్ = అయితే; కుడుతురు = మంచితిండితింటారు; కట్టుదురు = మంచిబట్టకడతారు; కాక = అంతేకాని; కొడుకుల - కొడుకులన్ = పుత్రులను; నగుచున్ = నవ్వుకొనుచు; బడుగుల = పేదల; వాడలపైఁబడ - వాడలన్ = పేట, వీధి; పైన్ = మీద; పడన్ = పడమని; విడుతురె = వదులుతారా, వదలరు; రాకాంతలెందు - రాకాంతలు = క్షత్రియపడతులు; విమలేందుముఖీ = సుందరీ {విమలేందుముఖి - స్వచ్ఛమైన మోము కలామె, స్త్రీ}.

10.1-329-క.| ఓ = ఓహో; యమ్మ - అమ్మ = తల్లి; నీ = నీ యొక్క; కుమారుఁడు - కుమారుడు = పుత్రుడు; మా = మా యొక్క; యిండ్లనుబాలు - ఇండ్లను = నివాసములలో; పాలున్ = పాలు; పెరుగు - పెరుగున్ = పెరుగు; మననీడమ్మా - మననీడు = బతకనీయడు; అమ్మా = తల్లీ; పోయెదమెక్కడికైనను - పోయెదము = పోతాము; ఎక్కడికైనను = మంరికొకచోటునకు; మా = మా యొక్క; యన్నల - అన్నల = తండ్రుల యొక్క ; సురభులాన - సురభులు = గోవులమీద; ఆన = ఒట్టు; మంజులవాణీ = సుందరీ {మంజులవాణి - మృదువుగా మాటలాడెడి యామె, స్త్రీ}.

10.1-330-వ.| అని = అని; మఱియుననేకవిధంబుల - మఱియున్ = ఇంకను; అనేక = వివిధ; విధంబులన్ = రకములుగా; బాలకృష్ణుండు = బాలకృష్ణుడు; చేయు = చేసెడి; వినోదంబులుదమ - వినోదంబులున్ = వేడుకపనులు; తమ = వారి; యందుఁజేయు - అందున్ = ఎడల; చేయు = చేసెడి; మహాప్రసాదంబులని - మహా = గొప్ప; ప్రసాదంబులు = అనుగ్రహములు; అని = అని; యెఱుంగక - ఎఱుంగక = తెలియక; దూఱుచున్నయట్టి = తిడుతున్నట్టి; గోపికలకు - గోపికల = గోపస్త్రీల; కున్ = కు; యశోద = యశోద; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-331-క.| చన్ను = చనుబాలుతాగుట; విడిచి = వదలి; చనఁడిట్టటునెన్నఁడుఁబొరిగిండ్ల - చనడు = వెళ్ళడు; ఇట్టట్టు = ఎటుపక్కకి; ఎన్నడున్ = ఎప్పుడుకూడ; పొరుగు = పక్కవారి; ఇండ్లన్ = ఇళ్ళకి; త్రోవలెఱుఁగఁడు - త్రోవలు = దారికూడ; ఎఱుగడు = తెలియనివాడు; నేడుంగన్నులుదెఱవని - నేడున్ = ఇప్పటికి; కన్నులు = కళ్ళు; తెఱవని = తెరవనట్టి; మా = మా యొక్క; యీ - ఈ = ఈ; చిన్ని = చంటి; కుమారకుని - కుమారకునిన్ = పిల్లవానిని; అవ్వ = అల్లరి, గొడవ; చేయందగునే - చేయన్ = చేయుట; తగునే = తగినపనేనా, కాదు.

10.1-332-క.| **అన్యమెఱుఁగఁడు** - అన్యమున్ = ఇతరమైనవేమి, తనకువేరైనది; ఎఱుగడు = తెలియనివాడు, అసలులేనివాడు; **తనయంతనాడుచుండు** - తనయంతన్ = అతనంటతనే, ఆత్మా; ఆడుచుండున్ = ఆడుకొనుచుండును, రాముడు; **మంచివాఁడీతడెగ్గులుమానరమ్మ** - మంచివాడు = ఉత్తముడు; ఈతడు = ఇతను; ఎగ్గులు = చాడీలు; మానరు = మానివేయండి; అమ్మ = తల్లి; రామలార = మనోజ్ఞరాళ్ళూ; **త్రిలోకాభిరామలార** - త్రిలోక = ముల్లోకములను; అభి = మిక్కిలి; రామలార = ఆనందింపజేసే ఇంతులూ; **తల్లులార** - తల్లులారా = మా అమ్మలారా ; **గుణవతీమతల్లులార** - గుణవతీమ = సుగుణములుకల తల్లులు.

10.1-333-వ.| అని = అని; యశోద = యశోద; **వారలనొడంబఱచి** - వారలన్ = వారిని; ఒడంబఱచి = ఒప్పించి; పంపి = సాగనంపి; **కొడుకుంగోపింపఁజాలక** - కొడుకున్ = పుత్రుని; కోపింపన్ = కోపగించుటకు; చాలక = మనసురాక; **యుండెనిట్లు** - ఉండెన్ = ఉండెను; ఇట్లు = ఈ విధముగ.

10.1-334-ఉ.| **కాంతలుదల్లితోఁదన** - కాంతలు = గోపికలు; తల్లి = తనతల్లి; తోన్ = తోటి; తన = తన యొక్క; **వికారములెల్ల** - వికారములు = వెకిలిపనులు; ఎల్లన్ = అన్నిటిని; **గణింప** - గణింపన్ = ఎంచిచెప్పగా; **భీతుఁడై** - భీతుడు = భయపడుతున్నవాడు; ఐ = అయ్యి; శాంతుని = పరమశాంతస్వభావుని; **సొంపునన్పరమ** - సొంపునన్ = విధముగ; పరమ = అతిమిక్కిలి; సాధుని = యోగ్యుని; **పెంపున** - పెంపునన్ = విధముగ; **గోలమాడ్కి** - గోల = ఏమీతెలియనివాని; మాడ్కిన్ = వలె; **విభ్రాంతునికైవడిన్** - విభ్రాంతుని = చిత్తముచలించినవాని; కైవడిన్ = వలె; జడుని = మూఢుని; **భంగిఁగుమారకుఁడూరకుండెనే** - భంగిన్ = వలె; కుమారకుడు = పిల్లవాడు; ఊరకన్ = చడీచప్పుడుచేయకుండ; ఉండెన్ = ఉండెను; ఏ = ఎట్టి; **వింతయు** - వింతయున్ = కపటము; **లేకదల్లి** - లేకన్ = లేకుండగ; తల్లి = తల్లి యొక్క; కుచ = స్తనముల; **వేదికపైఁదల** - వేదిక = స్థలము; పైన్ = మీద; తల = తలను; మోపి = ఆన్చి; **యాడుచున్** - ఆడుచున్ = ఆడుకొనుచు.

10.1-335-వ.| **అంతనొక్కనాడు** - అంతన్ = అప్పుడు; ఒక్క = ఒకానొక; నాడున్ = దినమున; **బలభద్రప్రముఖులైన** - బలభద్ర = బలరాముడు; ప్రముఖులు = ముఖ్యులు; ఐన = అయిన; **గోపకుమారులు** - గోప = యాదవ; కుమారులు = పిల్లలు; వెన్నుండు = కృష్ణుడు {వెన్నుడు (వి) - విష్ణువు (ప్ర)}; **మన్నుదినెనని** - మన్ను = మట్టిని; తినెను = తిన్నాడు; అని = అని; **చెప్పిన** - చెప్పినన్ = చెప్పగా; యశోద = యశోద; బాలుని = పిల్లవానిని; కేలు = చేయి; పట్టుకొని = పట్టుకొని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-336-క.| **మన్నేటికి** - మన్ను = మట్టిని; ఏటికిన్ = ఎందుకు; భక్షించెదు = తినెదవు; **మన్నియమములేల** - మత్ = నా యొక్క ; నియమములు = ఆంక్షలు, ఆజ్ఞలు; ఏలన్ = ఎందులకు; **నీవు** - నీవున్ = నీవు; మన్నింపవు = అనుసరించవు; నీ = నీ యొక్క; **యన్నయు** - అన్నయున్ = అన్నయ్య; **సఖులునుజెప్పెదరన్నా** - సఖులునున్ =

స్నేహితులు; చెప్పెదరు = చెప్పుతున్నారు; అన్నా = నాయనా; మన్నేల - మన్ను = మట్టి; ఏలన్ = ఎందుకు; మఱి = ఇంకేమి; పదార్థము = తినదగినవస్తువు; లేదే = లేదా ఏమి.

10.1-337-వ.| అని = అని; పలికిన = చెప్పుతున్న; ముగుదతల్లికి - ముగుద = ముగ్ధయైన; తల్లి = తల్లి; కిన్ = కి; నెఱదంట - నెఱ = మిక్కలి; దంట = దిట్టదనముగలవాడు; యైన - ఐన = అయినట్టి; కొడుకిట్లనియె - కొడుకున్ = పుత్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-338-శా.| అమ్మా = తల్లీ; మన్నుదినంగ - మన్నున్ = మట్టిని; తినంగ = తినుటకు; నే - నేన్ = నేను; శిశువునో = చంటిపిల్లాడినా; యాఁకొంటినో - ఆకొంటినో = ఆకలేసిఉన్నానా; వెఱ్ఱినో = వెర్రివాడినా; నమ్మంజూడకు = నమ్మబోకుము; వీరి = వీరి యొక్క; మాటలు - మాటలున్ = పలుకులను; మదిన్ = మనసునందు; నన్నీవుగొట్టంగ - నన్నున్ = నన్ను; నీవున్ = నీవు; కొట్టంగన్ = కొట్టుటకోసము; వీరిమ్మార్గంబు - వీరు = వీరు; ఈ = ఇలాంటి; మార్గమున్ = దారిని; ఘటించి = కూర్చి, కల్పించి; చెప్పెదరు = చెప్పుచున్నారు; కాదేనిన్ = కాకపోయినచో; మదీయాస్య - మదీయ = నా యొక్క; ఆస్య = నోటి; గంధమ్మాఘ్రాణము - గంధమున్ = వాసనను; ఆఘ్రాణము = వాసనచూచుట; చేసి = చేసి; నా = నా యొక్క; వచనముల్ = మాటలు; తప్పైన - తప్పు = అబద్ధమైనవి; ఐనన్ = అయినచో; దండింపవే = శిక్షించుము.

10.1-339-వ.| అని = అని; పలికి = చెప్పి; నెయ్యంబుననయ్యవ్వనియ్యకొలిపి - నెయ్యంబున్ = స్నేహముతో; ఆ = ప్రసిద్ధురాలైన; అవ్వన్ = తల్లిని; ఇయ్యకొలిపి = ఒప్పించి; క్రీడామనుజ - క్రీడా = విలాసార్థము; మనుజ = మానవునిగా అవతరించిన; బాలకుండైన - బాలకుండు = పిల్లవాడు; ఐన = అయినట్టి; యీశ్వరుండు - ఈశ్వరుండు = భగవంతుడు; తన = తన యొక్క; నోరుదెఱచి - నోరున్ = నోటిని; తెఱచి = తెరచి; ముఖంబుఁజూపిన - ముఖంబున్ = ముఖమును; చూపినన్ = చూపించగా.

10.1-340-క.| ఆ = ఆ; లలితాంగిగనుంగొనె - లలితాంగి = సుందరి {లలితాంగి - మృదువైన శరీరము కలామె, స్త్రీ}; కనుంగొనెన్ = చూచెను; బాలుని = పిల్లవాని యొక్క; ముఖమందు - ముఖము = మోము; అందున్ = అందు; జలధి = సముద్రములు {జలధి - నీటికి నిధి, కడలి}; పర్వత = పర్వతములు {పర్వతము - సంధులు కలది, కొండ}; వన = అడవులు; భూగోళ = భూమండలము; శిఖి = అగ్ని {శిఖి - సిగలు కలది, అగ్ని}; తరణి = సూర్యుడు {తరణి - అంధకారమును తరింపజేయువాడు, సూర్యుడు}; శశి = చంద్రుడు {శశి - కుందేలు గర్తు ధరించినవాడు, చంద్రుడు}; దిక్పాలాది - దిక్పాల = అష్టదిక్పాలకులు {అష్టదిక్పాలకులు - 1తూర్పు ఇంద్రుడు 2ఆగ్నేయము అగ్ని 3దక్షిణము యముడు 4నైఋతి నిర్ృతి 5పడమర వరుణుడు 6వాయవ్యము వాయువు 7ఉత్తరము కుబేరుడు 8ఈశాన్యము శివుడు}; ఆది = మోదలగువానికి; కరండమైన - కరండము = బరణి; ఐన = అయిన; బ్రహ్మాండంబున్ = విశ్వమంతా {బ్రహ్మాండము - ఒక పెద్ద గుడ్డు ఆకారమున ఉండు భూగోళ ఖగోళాది మొత్తము, విశ్వము}.

10.1-341-వ.| కనుంగొని = చూసి.

10.1-342-క.| కలయో = స్వప్నమా; **వైష్ణవమాయయో** - వైష్ణవ = విష్ణుమూర్తి యొక్క; మాయయో = మాయా; **యితర సంకల్పార్థమో** - ఇతరసంకల్పార్థమో = అసత్యమా, చిత్తభ్రమా {ఇతరసంకల్పార్థము - సరికాని ఆలోచనలవలన కలిగినది, అసత్యము, చిత్తభ్రమ}; సత్యమో = వాస్తవమా; **తలఁపన్** - తలపన్ = విచారించ; నేరక = లేక; **యున్నదాననొ** - ఉన్నదాననొ = ఉన్నానేమో; **యశోదాదేవిఁగానో** - యశోదాదేవిన్ = నేనసలు యశోదాదేవిని; కానో = కాదా; పరస్థలమో = ఇతరమైన; స్థలమో = ప్రదేశమా (ఇది); **బాలకుఁడెంత** - బాలకుడు = పిల్లవాడు; ఎంత = ఎంతటివాడు; **యీతని** - ఈతని = అతని యొక్క; **ముఖస్థంబై** - ముఖస్థంబు = ముఖమునందున్నది; ఐ = అయ్యి; **యజాండంబు** - అజాండంబు = విశ్వము; **ప్రజ్వలమై** - ప్రజ్వలము = మిక్కలి ప్రకాశించునది; ఐ = అయ్యి; **యుండుటకేమిహేతువొ** - ఉండుట = ఉండుట; కున్ = కు; ఏమి = ఏమి; హేతువో = కారణమో; **మహాశ్చర్యంబు** - మహా = గొప్ప; ఆశ్చర్యంబు = వింత; **చింతింపఁగన్** - చింతింపగన్ = విచారించగా.

10.1-343-ఆ.| **బాలమాత్రుఁడగు** - బాల = సామాన్య బాలునికి; మాత్రుడు = సమానమైనవాడు; అగు = ఐన; సలీలుని = లీలతోకూడియున్నవాని; **ముఖమందు** - ముఖము = ముఖము; అందున్ = లో; **విశ్వమెల్లనెట్లు** - విశ్వము = భువనభాండము; ఎల్లన్ = అంతయు; ఎట్లు = ఏ విధముగ; వెలసి = విలసిల్లి; **యుండు** - ఉండున్ = ఉండగలదు; **బాలు** - బాలున్ = పిల్లవాని; **భంగినితఁడు** - భంగిన్ = వలె; ఇతడు = ఇతను; **భాసిల్లుఁగాని** - భాసిల్లున్ = ప్రకాశించును; కాని = కాని; **సర్వాత్ముఁడాదివిష్ణుఁడగుట** - సర్వాత్ముడు = నారాయణుడు {సర్వాత్ముడు - సర్వమునందు (ఆత్మగా) నుండెడి వాడు, విష్ణువు}; ఆదివిష్ణుడు = నారాయణుడు {ఆదివిష్ణుడు - మూలాదారమైన సర్వవ్యాపకుడు, విష్ణువు}; అగుటన్ = ఐ ఉండుట; నిజము = తథ్యము.

10.1-344-వ.| అని = అని; నిశ్చయించి = నిర్ణయించుకొని.

10.1-345-ఆ.| ఏ = ఏ; **మహాత్మువలననీ** - మహాత్మున్ = గొప్పఆత్మగలవాని; వలనన్ = వలన; ఈ = ఈ; **విశ్వరూపంబుగానఁబడిన** - విశ్వ = భువనభాండము యొక్క; రూపంబున్ = స్వరూపము; కానబడినన్ = కనబడుటచేత; బుద్ధి = మనసు; **కంపమయ్యెనా** - కంపము = చలించినది; అయ్యెన్ = అయినది; ఆ = అట్టి; **మహాత్ము** - మహాత్మున్ = గొప్పమహిమకలవానిని; **విష్ణునఖిలలోకాధారు** - విష్ణున్ = నారాయణుని; అఖిల = సమస్తమైన; లోక = భువనములకు; ఆధారున్ = ఆధారభూతుని; ఆర్తులు = పీడలు; ఎల్లన్ = సమస్తము; ఎల్లన్ = అన్నిటిని; **నార్తులెల్లఁబాయనాశ్రయింతు** - పాయన్ = తొలగించుకొనుటకు; ఆశ్రయింతు = కొలచెదను.

10.1-346-క.| నా = నా యొక్క; మగడు = భర్త; **నేను** - నేనున్ = నేను; **గోవులునీ** - గోవులున్ = పశువులు; ఈ = ఈ; **మందయు** - మందయున్ = పల్లె; **గోపజనులునిబ్బాలుని** - గోపజనులును = యాదవులు; ఈ = ఈ; బాలుని = పిల్లవాని;

నెమ్మోమునను్న - నెఱ = నిండైన; మోమునన్ = ముఖమునందు; ఉన్న = ఉన్న; విధముఁగని - విధమున్ = విధానమును; కని = చూసి; యేమఱితిమిగాక - ఏమఱితిమి = భ్రమసితిమి; కాక = తప్పించి; యీశుఁడీతఁడు - ఈశుడు = భగవంతపడు; ఇతడున్ = ఇతను; మాకున్ - మా = మా అందరి; కున్ = కి.

10.1-347-వ.| అని = అని; తన్ను = అతనిని; పరమేశ్వరుండని - పరమేశ్వరుండు = భగవంతుడు; అని = అని; తలంచుచున్న - తలంచుచున్ = ఎంచుచున్నట్టి; యశోద - యశోదన్ = యశోద; యందునా - అందున్ = ఎడల; ఆ = ఆ; కృష్ణుండు = కృష్ణుడు; వైష్ణవ = విష్ణుమూర్తి యొక్క; మాయంబొందించిన - మాయన్ = మహిమను; పొందించినన్ = కలిగించగా.

10.1-348-క.| జడనుపడి = మూఢత్వములోపడిపోయి; యెఱుకచెడి - ఎఱుక = జ్ఞానము; చెడి = పోయి; యా - ఆ = ఆ; పడతుక = పడతి; సర్వాత్ముఁడనుచుఁబలుకక - సర్వాత్ముడు = విష్ణుమూర్తి; అనుచున్ = అనుచు; పలుకక = అనకుండా; యతనిం గొడుకని - అతనిన్ = అతనిని; కొడుకు = పుత్రుడు; అని = అని; తొడపైనిడుకొని - తొడ = ఒడి; పైన్ = మీద; ఇడుకొని = పెట్టుకొని; కడు = మిక్కలి; వేడుకతోడ - వేడుక = కుతూహలము; తోడన్ = తోటి; మమతఁగావించె - మమతన్ = ప్రీతి; కావించెన్ = చేసెను; నృపా = రాజా.

10.1-349-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; రాజిట్లనియె - రాజు = పరీక్షిత్తు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-350-ఆ.| జగదధీశ్వరునకుఁజన్నిచ్చు - జగదధీశ్వరున్ = హరి {జగదధీశ్వరుడు - జగత్ (లోకము) లన్నిటికి అధీశ్వరుడు (సర్వోత్కృష్ట అదిపతి), విష్ణువు}; కున్ = కి; చన్ను = చనుబాలు; ఇచ్చు = తాగించెడి; తల్లిగానేమి - తల్లి = అమ్మ; కాన్ = అగుటకు; ఏమి = ఎట్టి; నోము - నోమున్ = నోములను; నోఁచెనో - నోచెన్ = చేసెనో; ఈ = ఈ; యశోద = యశోద; పుత్త్రుఁడనుచునతనిఁబోషించు - పుత్రుడు = కుమారుడు; అనుచున్ = అంటూ; అతనిన్ = అతనిని; పోషింపన్ = పెంచుటకు; తండ్రిగా - తండ్రి = తండ్రి; కాన్ = అగుటకు; నందుఁడేమి - నందుడు = నందుడు; ఏమి = ఎట్టి (పుణ్యములు); చేసెనందితాత్మ - చేసెన్ = చేసెను; నందితాత్మ = శుకయోగి {నందితాత్మ - ఆనందమున ఉన్న ఆత్మ కలవాడు, శుకుడు}.

10.1-351-క.| ప్రబ్బిన = అతిశయించిన; భక్తిని = భక్తితో; హరిపైఁగబ్బంబులు - హరి = విష్ణుమూర్తి; పైన్ = మీద; కబ్బంబులున్ = కావ్యములు, కవిత్వము; చెప్పి = రచియించి; కవులు - కవులున్ = పండితులు; కైవల్యశ్రీకబ్బుదురఁట - కైవల్యశ్రీ = మోక్షసంపద; కిన్ = కున్; అబ్బుదురు = చెందుదురు; అట = అంటారు; హరిపోషణమబ్బిన - హరి = శ్రీహరి యొక్క; పోషణమున్ = పెంచుట; అబ్బిన = లభించిన; తలిదండ్రులెచటికబ్బుదురో - తలిదండ్రులు = తల్లిదండ్రులు; ఎచటి = ఎంతగొప్పపదమున; కిన్ = కు; అబ్బుదురో = పొందెదరు; తుదిన్ = చివరకు.

10.1-352-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **రాజయోగికి** - రాజయోగి = పరీక్షిత్తున; కిన్ = కు; **శుకయోగి** - శుక = శుకుడు అనెడి; యోగి = యోగులలో; ఇంద్రుండు = ఉత్తముడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-353-సీ.| అవనీశ = రాజా {అవనీశుడు - అవని (భూమి)కి ప్రభువు , రాజు}; విను = వినుము; **ద్రోణుఁడనువాఁడు** - ద్రోణుడు = ద్రోణుడు; అనువాడు = అనెడివాడు; వసువుల = వసువులు; **యందు** - అందున్ = లో; **ముఖ్యుఁడు** - ముఖ్యుడు = ముఖ్యమైనవాడు; ధర = ధర అనెడి యామె; **యతని** - అతని = అతని యొక్క; భార్య = భార్య; **వారినిద్దఱ** - వారిన్ = వారిని; ఇద్దఱన్ = ఇద్దరిని; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; **వసుధపై** - వసుధ = నేల; పైన్ = మీద; **జన్మించుడంచుఁబంపిన** - జన్మించుడు = పుట్టండి; అంచున్ = అనుచు; పంపినన్ = పంపించగా; **వారలతనిఁజూచి** - వారలు = వారు; అతనిన్ = అతనిని; చూచి = ఉద్దేశించి; **విశ్వేశ్వరుండైన** - విశ్వేశ్వరుండు = లోకములన్నిటికిప్రభువు; ఐన = అయిన; **విష్ణుసేవారతి** - విష్ణు = నారాయణుని; సేవా = కొలుచుట యందలి; రతిన్ = ఆసక్తి; **మాకిచ్చితేనిని** - మా = మా; కున్ = కు; ఇచ్చి = ప్రసాదించితివి; ఏనిని = ఐనచో; **మహి** - మహిన్ = భూలోకమున; **జనింతుమనవుడునట్లకాకనియె** - జనింతుము = పుట్టెదము; అనవుడు = అనగా; అట్ల = అట్లనే; కాక = అగుగాక; అనియె = పలికెను; వేల్పులపెద్ద = బ్రహ్మదేవుడు {వేల్పులపెద్ద - దేవతలందరి లోను అధికుడు , బ్రహ్మ}; **యా** - ఆ = ఆ ప్రసిద్ధుడైన; **ద్రోణుఁడీ** - ద్రోణుడి = ద్రోణుడే; ఈ = ఈ; **నందుఁడై** - నందుడు = నందుడు; ఐ = అయ్యి; **జనించె** - జనించెన్ = పుట్టెను.

10.1-353.1-ఆ.| ధర = ధర; **యశోదయ్యెదనుజేంద్రవైరియుఁగమలగర్భుమాట** - యశోద = యశోదగా; అయ్యెన్ = పుట్టెను; దనుజేంద్రవైరియున్ = శ్రీహరి {దనుజేంద్రవైరి- రాక్షసులకు శత్రువు, విష్ణువు}; కమలగర్భు = బ్రహ్మదేవుని; మాటన్ = పలుకును; గారవించి = మన్నించి; **తల్లిదండ్రులనుచుఁదగ** - తల్లిదండ్రులు = తల్లిదండ్రులు; అనుచున్ = అనుచు; తగన్ = చక్కగా; వారి = వారిని; **మన్నించెనధిక** - మన్నించెన్ = గౌరవించెను; అధిక = గాఢమైన; **భక్తితోడనలరినట్లు** - భక్తి = భక్తి; తోడన్ = తోటి; అలరిరి = ఒప్పిరి; అట్లు = ఆ విధముగ.

10.1-354-వ.| **అంతనొక్కనాఁడు** - అంతన్ = అప్పుడు; ఒక్క = ఒకానొక; నాడున్ = దినమునందు; తన = తన యొక్క; **యింటికడ** - ఇంటి = నివాసము; కడన్ = వద్ద; **పాపలందఱునయ్యై** - పాపలు = సేవకురాళ్ళు; అందఱున్ = అందరు; అయ్యై = వేరువేరు; **పనులందుఁబంపుపడిపోయిన** - పనులు = పనులు; అందున్ = లో; పడిపోయినన్ = మునిగిపోగా; **నందసుందరి** - నంద = నందుని యొక్క ; సుందరి = భార్య; **సంరంభంబునందరికంబంబు** - సంరంభంబునన్ = వేగిరపాటుతో; తరి = చిలుకుటకైన; కంబంబున్ = స్తంభము; **కడఁగుదురుగానొక్క** - కడన్ = వద్ద; కుదురుగాన్ = కదలకుండా {కుదురు - కుండ కదలకుండ కుండకింద పెట్టెడి గుండ్రని చుట్ట }; ఒక్క = ఒకానొక; **దధికుంభంబు** - దధి = పెరుగు; కుంభంబు = కుండను; పెట్టి = ఉంచి; **మిసిమిగల** - మిసిమి = వెన్న; కల = ఉన్నట్టి; **మీఁగడపెరుగు** - మీగడ =

తొరకకట్టిన; పెరుగున్ = పెరుగులను; కూడంబోసి - కూడన్ = కలియ; పోసి = పోసి; వీఁకనాఁకత్రాడు - వీకన్ = పూనికతో; నాకత్రాడు = కవ్వపుతాడు; కవ్వంబుననలంవరించి, - కవ్వంబునన్ = కవ్వమునకు; అలంవరించి = చక్కగాచుట్టి.

10.1-355-సీ.| కరకమలారుణ - కర = చేతులు అనెడి; కమల = పద్మముల; అరుణ = ఎర్రని; కాంతిఁగవ్వపుత్రాడు - కాంతిన్ = మెరుపువలన; కవ్వపుత్రాడు = నాకతాడు; పవడంపు = పగడాల; నునుఁదీఁగె - నును = నున్నటి; తీగె = దండ; పగిది - పగిదిన్ = వలె; మెఱయఁగ్రమముతో - మెఱయన్ = ప్రకాశించుచుండగా; క్రమము = ఒకపద్ధతి; తోన్ = ప్రకారము; రజ్జువాకర్షింపఁజాలిండ్లు - రజ్జువున్ = తాడును; ఆకర్షింపన్ = పట్టుకొని లాగుతుండగా; పాలిండ్లు = స్తనములు; వీడ్వడనొండొంటి - వీడ్వడన్ = విడివిడిగా; ఒండొంటిన్ = ఒకదానినొకటి; వీఁకనొత్తఁ గుచకుంభములమీఁది - వీకన్ = గట్టిగా; ఒత్తన్ = ఒరసికొనగా; కుచ = స్తనములు అనెడి; కుంభముల = కుండల; మీది = మీదనున్న; కొంగుజాఱఁగజిక్కుపడుచు - కొంగు = చీరకొంగు; జాఱగన్ = జారుచుండగా; చిక్కుపడుచున్ = మెలికలుపడుతు; హారావళుల్ - హార = మెడలోనిదండల; ఆవళుల్ = వరుసలు; బయలుపడగఁబొడమిన - బయలుపడగన్ = బయటికిరాగా; పొడమిన = పుట్టిన; చెమటతోఁబొల్చారు - చెమట = చెమటబిందువుల; తోన్ = తోటి; పొల్చారు = అందగిస్తున్న; నెమ్మోము - నెఱ = నిండైన; మోము = ముఖము; మంచుపైఁబడిన - మంచు = మంచు బిందువులు ; పైన్ = మీద; పడిన = పడినట్టి; పద్మంబుఁదెగడఁగౌను - పద్మంబున్ = పద్మములను; తెగడన్ = పరిహసించగా; కౌను = నడుము.

10.1-355.1-తే.| నులియంగఁగంకణ - నులియంగన్ = ఊగిసలాడగా; కంకణ = చేతికంకణముల, గాజుల; క్వణనమెసఁగఁ దుఱుము - క్వణన = శబ్దము; ఎసగన్ = అతిశయించగా; తుఱుము = జుట్టుముడి; బిగివీడఁగర్ణికాద్యుతులు - బిగి = బిగింపు; వీడన్ = వదులుకాగా; కర్ణికా = చెవి ఆభరణముల; ద్యుతులు = కాంతులు; మెఱయ - మెఱయన్ = మెరుస్తుండగా; బాలునంకించి - బాలున్ = బాలకృష్ణుని; అంకించి = ఉద్దేశించి; పాడెడి = పాడుతున్న; పాట = పాట; వలనఁదరువులిగురొత్త - వలన = వలన; తరువులు = చెట్లు; ఇగురొత్తన్ = చిగురించునట్లుగా; పెరుగింతిదరువఁజొచ్చె - పెరుగున్ = పెరుగును; ఇంతి = యశోద; తరువజొచ్చె = చిలకసాగెను.

10.1-356-వ.| ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-357-క.| సుడియుచు - సుడియుచున్ = గుండ్రాలుతిరుగుచు; వ్రాలుచుఁగిదుకుచు - వ్రాలుచున్ = వాలిపోతూ; కిదుకుచున్ = గారాలుపోతూ; సడిగొట్టుచునమ్మరమ్ము - చడిగొట్టుచన్ = గోలచేయుచు; అమ్మ = తల్లి; రమ్ము = రా; చన్నిమ్మనుచున్ - చన్ను = చనుబాలు; ఇమ్ము = ఇయ్యి; అనుచున్ = అంటూ; వెడవెడగంతులు - వెడవెడ = పిల్లిగంతులు; వైచుచుఁగడవఁగదిసి - వైచుచున్ = వేయుచు; కడవన్ = పెరుగుకుండను; కదిసి = చేరి; బాలకుండుగవ్వముఁబట్టెన్ - బాలకుండు = పిల్లవాడు; కవ్వమున్ = కవ్వమును; పట్టెన్ = పట్టుకొనెను.

10.1-358-క.| కవ్వముఁబట్టిన - కవ్వమున్ = కవ్వమును; పట్టిన = పట్టుకొనిన; ప్రియసుతునవ్వనరుహనేత్రదిగిచి - ప్రియ = ముద్దుల; సుతున్ = పుత్రుని; ఆ = ఆ; వనరుహనేత్ర = సుందరి {వనరుహనేత్ర - వనరుహ (పద్మములవంటి) నేత్రములు కలామె , స్త్రీ}; తిగిచి = తీసుకొని; యంకతలమునన్ - అంకతలమునన్ = ఒడిలో; నవ్వుచునిడుకొని - నవ్వుతున్ = నవ్వుతూ; ఇడుకొని = ఉంచుకొని; కూఁకటి - కూకటిన్ = జుట్టుపిలక; దువ్వుచుఁజన్నిచ్చెనతఁడు - దువ్వుచున్ = దువ్వుతూ; చన్ను = చనుబాలు; ఇచ్చెన్ = ఇచ్చెను; అతడున్ = అతను; దూఁటుచుఁగుడిచెన్ - దూటుచున్ = పీల్చుచు; కుడిచెన్ = తాగెను.

10.1-359-మ.| కడుపారంజనుబాలుద్రావని - కడుపారన్ = కడుపునిండుగా; చనుబాలు = చనుబాలు; త్రావని = తాగుటపూర్తిచేయని; సుతుంగంజాక్షి - సుతున్ = పుత్రుని; కంజాక్షి = పద్మాక్షి; పీఠంబుపైనిడి - పీఠంబు = పీట; పైన్ = మీద; ఇడి = పెట్టి; పొంగారెడు = పొంగిపోవుచున్న; పాలు - పాలున్ = పాలను; డించుటకుఁనై - డించుట = పొయ్యిమీంచిదింపుట; కున్ = కోసము; ఐ = అయ్యి; యేగంగఁదద్బాలుఁడెక్కుడు - ఏగంగన్ = వెళ్ళగా; తత = ఆ; బాలుడు = పిల్లవాడు; ఎక్కుడు = అధికమైన; కోపంబున - కోపంబునన్ = కోపముతో; వాఁడిఱాత - వాడి = సూదియైన; ఱాతన్ = రాయితో; దధిమత్కుంభంబుఁబోగొట్టి - దధిమత్కుంభంబున్ = పెరుగుతో నిండుగానున్న కుండను; పోగొట్టి = పగులగొట్టి; తెంపడరంగుంభములోని - తెంపు = పెంకితనము; అడరన్ = పెరిగిపోగా; కుంభము = కుండ; లోని = అందలి; వెన్నఁదినె - వెన్నన్ = వెన్నను; తినెన్ = తినెను; మిథ్యా = దొంగ; సంకులద్బాష్పుఁడై - సంకులత్ = కారుతున్న; భాష్పుడు = కన్నీరు కలవాడు; ఐ = అయ్యి.

10.1-360-వ.| అంతనా - అంతన్ = అప్పుడు; ఆ = ఆ; లోలలోచన = సుందరి {లోలలోచన - చలించెడి కన్నులుకలామె, స్త్రీ}; పాలు - పాలున్ = పాలను; డించి = పొయ్యిమీంచిదించి; వచ్చి = వెనుకకువచ్చి; వికలంబులయిన - వికలంబులు = పగిలిపోయిన; దధికుంభ = పెరుగుకుండ; శకలంబులఁబొడఁగని - శకలంబులన్ = పెంకులను; పొడగని = చూసి; తుంటకొడుకు - తుంట = తుంటరి; కొడుకు = కుమారుడు; వెన్నదింట - వెన్నన్ = వెన్నని; తింటన్ = తినుట; యెఱింగి - ఎఱింగి = తెలిసికొని; నగుచునా - నగుచున్ = నవ్వుతూ; ఆ = ఆ; కలభగామిని = సుందరి {కలభగామిని - కలభ (ఏనుగుగున్న వంటి) నడక కలామె, స్త్రీ}; యతనింగానక - అతనిన్ = అతనిని; కానకన్ = కనుగొనలేక; చనిచని = బాగాతిరిగి.

10.1-361-ఆ.| వికచకమలనయన = పడతి {వికచకమలనయన - విరిసిన పద్మముల వంటి కన్నులుగలామె, స్త్రీ}; వేఱొక = మరొకరి; యింటిలో - ఇంటి = నివాసము; లోన్ = అందు; వెలయ - వెలయన్ = చక్కగా; ఱోలుదిరుగవేసి - ఱోలున్ = రోటిని; తిరుగవేసి = తిరగేసి; యెక్కి - ఎక్కి = పైకెక్కి; యుట్టిమీఁది - ఉట్టి = ఉట్టి {ఉట్టి - పాలు పెరుగాదులు వేళ్ళాగ గట్టబడెడి చిక్కము}; మీది = పైనున్న; వెన్నునులుకుచునొక - వెన్నన్ = వెన్నను; ఉలుకుచున్ = బెదురుతూ; ఒక = ఒకానొక; కోఁతి - కోతి = కోతి; పాలు - పాలున్ = కిపెట్టుట; చేయుచున్న = చేస్తున్న; బాలుఁగనియె - బాలునిన్ = పిల్లవానిని; కనియెన్ = చూసెను.

10.1-362-మ.| కని = చూసి; చేతన్ = చేతితో; సెలగోలఁబట్టికొనుచుంగానిమ్ము - సెలగోల = చెర్నాకోల, కొరడాకర్ర {సెలగోల - కర్రచివర తాడువంటిది ఉండి గుర్రబ్బండి ఆదుల తోలు కొరడాకర్ర , చెర్నాకోల}; పట్టికొనుచున్ = పట్టుకొంటు; కానిమ్ము = చెయ్యి; కానిమ్మురా = అలాసేచెయ్యి; తనయా = కొడుకా; యెవ్వరి - ఎవ్వరి = ఎవరి; యందుఁజిక్కుపడనే - అందున్ = కును; చిక్కుపడన్ = దొరకినవాడనుకాను; ఏ = ఎట్టి; దండంబునుంగాననే - దండంబునున్ = శిక్షించుటను; కానన్ = చూసినవాడనుకాను; ఏ = ఎట్టి; వినివారంబునుఁబొందనే - వినివారంబునున్ = నిర్బంధమును; పొందన్ = పొందినవాడనుకాను; ఏ = ఎట్టి; వెఱపునే - వెఱపున్ = బెదిరించుటను; ఏ = ఏట్టి; విభ్రాంతియుంజెంద - విభ్రాంతియున్ = తొందరపాటులు; చెందన్ = చెందినవాడనుకాను; మున్ననియో - మున్ను = ఇప్పటివరకు; అనియో = అనా ఏమి; నీవిటు - నీవు = నువ్వు; ఇటున్ = ఇలా; నన్నుఁగైకొనమి - నన్నున్ = నన్ను; కైకొనమి = లక్ష్యపెట్టకపోవుట; నేఁడారీతి - నేడు = ఇవాళ; ఆరీతిన్ = ఆవిధముగ; సిద్ధించునే - సిద్ధించునే = జరుగునా, జరుగదు.

10.1-363-వ.| అని = అని; యదలించుచు - అదిలించుచున్ = బెదిరించుచు; కొడుకు - కొడుకున్ = పుత్రుని; నడవడిందలంచి - నడవడిన్ = ప్రవర్తనను; తలంచి = తలచికొని; తనుమధ్య = ఇంతి {తనుమధ్య - సన్నను నడుము కలామె, స్త్రీ}; తన = ఆమె యొక్క; మనంబున - మనంబునన్ = మనసునందు.

10.1-364-సీ.| బాలుఁడీతండని - బాలుడు = పిల్లవాడు; ఈతండు = ఇతను; అని = అని; భావింతునందునా = అనుకొందామంటే; యే - ఏ = ఎలాంటి; పెద్దలును = పెద్దవారుకూడ; నేరరీక్రమంబు - నేరరు = చేయలేరు; ఈక్రమంబున్ = ఈవిధముగా; వెఱపెఱుంగుటకునై - వెఱపున్ = భయము; ఎఱుంగుటకు = చెప్పుటకు; ఐ = కోసము; వెఱపింతునందునా - వెఱపింతును = భయపెట్టెదను; అందునా = అనుకొందామంటే; కలిగిలేకొక్కఁడుగానిలేఁడు - కలిగిలేక = లేకలేక; ఒక్కడు = ఇతడొక్కడే; కాని = తప్పించి; లేడు = మరొకడులేడు; వెఱపుతోనా - వెఱపు = భయపెటుట; తోన్ = తోటి; నా = నా యొక్క; బుద్ధి - బుద్ధిన్ = మంచిబుద్ధిని; వినిపింతునందునా - వినిపింతున్ = చెప్పెదను; అందునా = అనుకొందామంటే; తనుదాన - తనున్ = తనంతట; తాన = తానే; యై - ఐ = ఉండి; బుద్ధిఁదప్పకుండునొండెఱుంగక - బుద్ధిన్ = మంచిబుద్ధిని; తప్పకుండున్ = క్రమముగానుండును; ఒండున్ = ఇతరవిషయములేవీ; ఎఱుంగక = తెలిసికొనకుండ; యింటనుండెడినందునా - ఇంటన్ = ఇంట్లోనే; ఉండెడిన్ = ఉండుము; అందునా = అనుకొందామంటే; చొచ్చిచూడనిదొక - చొచ్చి = దూరి; చూడనిది = చూడనట్టిది; ఒక = ఒక్కటైనా; చోటు = స్థలము; లేదు = లేదు.

10.1-364.1-ఆ.| తన్నునెవ్వరైనఁదలపోయఁబాఱెడి - తన్నున్ = అతనిని; ఎవ్వరైనన్ = ఎవరైనాసరే; తలపోయెన్ = తలచుకొనినచో; పాఱెడి = పరిగెట్టిపోయెడి; యోజ - ఓజ = విధము; లేదు = లేదు; భీతి = భయము; యొకటెఱుంగఁడెలమినూరకుండఁడెక్కసక్కెములాడుఁబట్టి - ఒకటెఱుంగడు = అసలులేదు; ఎలమిన్ = చక్కగా; ఊరకుండడు = ఊరుకోడు; ఎకసక్కెములు = వంకరమాటలు; ఆడున్ = పలుకును; పట్టి = పట్టుకొని; శాస్తిజేయు - శాస్తి = తగినశిక్ష; చేయన్ = చేయవలసిన; భంగి = విధము; యెట్లు - ఎట్లు = ఏమిటి.

10.1-365-వ.| అని = అని; వితర్కించి = బాగుగ తర్కించుకొని.

10.1-366-క.| **లాలనమున** - లాలనమునన్ = గారాబముచేత; **బహుదోషములోలింబ్రాపించుఁదాడనోపాయములన్** - బహు = అనేకమైన; దోషములు = లోపములు; ఓలిన్ = క్రమముగా; ప్రాపించున్ = కలుగును; తాడనోపాయములన్ = దండోపాయములచేత; **జాల** - చాలన్ = మిక్కిలిగ; **గుణంబులుగలుగును** - గుణంబులున్ = సుగుణములు; కలుగును = లభించును; **బాలురకునుదాడనంబ** - బాలురు = మగపిల్లల; కును = కు; తాడనంబ = కొట్టిదండించుటయే; **పథ్యంబరయన్** - పథ్యంబు = తగినపని, మందు; అరయన్ = తరచిచూసినచో.

10.1-367-వ.| అని = అని; నిశ్చయించి = నిర్ణయించుకొని; **కేలనున్న** - కేలన్ = చేత; ఉన్న = ఉన్నట్టి; **కోల** - కోలన్ = కొరడాకర్రను; జళిపించి = వేగముగాఊపి; బాలా = పిల్లవాడా; **నిలునిలుమని** - నిలునిలుము = ఆగిపొమ్ము; అని = అని; **బగ్గుబగ్గుననదల్చుచుదల్లి** - బగ్గుబగ్గున = కోపముతోమండిపోతూ; అదల్చుచు = బెదిరించుచు; తల్లి = అమ్మ; **డగ్గఱిన** - డగ్గఱినన్ = దగ్గరకురాగా; బెగ్గడిలిన = భయపడిపోయిన; **చందంబుననగ్గలికచెడి** - చందంబునన్ = విధముగ; అగ్గలిక = ఉత్సాహము; చెడి = పోయి; **ఱోలు** - ఱోలున్ = రోటిని; **డిగ్గనుఱికి** - డిగ్గన = దుమికి; ఉఱికి = పరుగెట్టి.

10.1-368-క.| గజ్జలు = కాలిగజ్జలు; **గల్లని** - గల్లు = గల్లుగల్లు; అని = అని; **మ్రోయఁగనజ్జలుద్రొక్కుటలు** - మ్రోయగన్ = మోగుతుండగా; అజ్జలు = చిందులు; త్రొక్కుటలు = వేయుట; మాని = వదిలేసి; **యతి** - అతి = మిక్కిలి; **జవమున** - జవమునన్ = వేగముగా; యోషిజ్జనములు = ఆడవాళ్ళు; **నగఁదల్లియుఁబజ్జంజనుదేరనతఁడు** - నగన్ = నవ్వుతుండగ; తల్లియున్ = తల్లి; పజ్జన్ = కూడా; చనుదేరన్ = వస్తుండగా; అతడు = అతను; **పరువిడెనధిపా** - పరువిడెన్ = పరుగెట్టెను; అధిపా = రాజా.

10.1-369-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

10.1-370-మ.| **స్తనభారంబున** - స్తన = స్తనముల; భారమునన్ = బరువు వలన; **డస్సిగ్రుస్సి** - డస్సి = అలసిపోయి; క్రుస్సి = చిక్కిపోయి; **యసదై** - అసదు = సన్ననిది; ఐ = అయ్యి; జవ్వాడు = ఊగిపోయెడి; **మధ్యంబుతో** - మధ్యంబు = నడుము; తోన్ = తోటి; **జనితస్వేదముతోఁజలత్కబరితో** - జనిత = పట్టిన; స్వేదము = చెమట; తోన్ = తోటి; చలత్ = కదిలిపోతున్న; కబరి = జుట్టుముడి; తోన్ = తోటి; **స్రస్తోత్తరీయంబుతో** - స్రస్త = జారిపోయిన; ఉత్తరీయంబు = పైట; తోన్ = తోటి; **వనజాతేక్షణగూడ** - వనజాతేక్షణ = పద్మాక్షి; కూడ = వెంట; పాఱి = పరుగెట్టి; తిరిగెన్ = వెళ్ళెను; వారించుచున్ = ఆగమనుచు; వాకిటన్ = ఇంటిముందటివాకిట్లో; **ఘనయోగీంద్రమనంబులున్** - ఘన = గొప్ప; యోగి = యోగులలో; ఇంద్ర = శ్రేష్ఠుల; మనంబులున్ = మనసులందైనను; వెనుకొనంగాలేని = వెంటబడింపజాలని; లీలారతున్ = విహారములు కలవానిని.

10.1-371-వ.| **ఇట్లుగూడంజని** - ఇట్లు = ఈ విధముగ; కూడంజని = వెంటబడి.

10.1-372-సీ.| స్తంభాదికంబులుదనకునడ్డంబైననిట్టట్టుచని - స్తంభ = స్తంభము; ఆదికంబులు = మున్నగునవి; తన = అతని; కిన్ = కి; అడ్డంబు = అడ్డము; ఐనన్ = వచ్చినచో; ఇట్టట్టు = ఇటునటు; చని = వెళ్లి; పట్టనీని = పట్టుకోనీయని; వానినీ - వానిన్ = వానిని; ఈ = ఈ ఒక్క; తప్పు = తప్పును; సైరింపుమింక - సైరింపుము = ఓర్చుకొనుము; ఇంకన్ = ఇక; దొంగిలఁబోవ - దొంగిల = దొంగతనమునకు; పోవన్ = వెళ్ళను; నేనని - నేను = నేను; అని = అని; మునుముట్టనేడ్చువానిగాటుక - మునుముట్టన్ = ముందుగానే; ఏడ్చు = ఏడ్చేసే; వానిన్ = వానిని; కాటుక = కాటుక; నెఱయంగఁగన్నులు - నెఱయంగన్ = పాకిపోయేలాగ; కన్నులున్ = కళ్ళను; నులుముచు - నులుముచున్ = నులుముకొనుచు; వెడలు = కారుతున్న; కన్నీటితో - కన్నీరు = కన్నీరు; తోన్ = తోటి; వెగచువానిసే - వెగచు = వెక్కివెక్కి ఏడ్చెడి; వానిన్ = వానిని; ఏ = ఏ; దెసవచ్చునో - దెసన్ = వైపునుండి; వచ్చునో = వచ్చేస్తుందో; యిది - ఇది = ఈమె; యని - అని = అని; పలుమాఱు - పలు = అనేక; మాఱు = సార్లు; సురుగుచుఁగ్రేగంటఁజూచువానిఁగూడఁబాఱి - సురుగుచున్ = స్రుక్కుచు; క్రేగంటన్ = ఓరకంటితో; చూచు = చూచెడి; వానిన్ = వానిని; కూడబాఱి = వెంటబడి.

10.1-372.1-ఆ.| పట్టుకొని = పట్టుకొని; వెఱపించుచుఁజిన్న - వెఱపించుచన్ = బెదిరించుచు; చిన్న = చిన్నవాడైన; వెన్నదొంగ = వెన్ననుదొంగిలించువాడు; చిక్కెననుచునలిగి - చిక్కెను = దొరికెను; అనుచున్ = అంటు; అలిగి = కోపగించి; కొట్టఁజేతులాడక - కొట్టన్ = కొట్టుటకు; చేతులు = చేతులు; ఆడక = రాక; పూఁబోఁడి - పూబోడి = సుందరి {పూబోడి - పువ్వువలె సున్నితమైనామె, స్త్రీ}; కరుణతోఁడ - కరుణ = దయ; తోడన్ = తోటి; బాలుఁగట్టఁదలఁచి - బాలున్ = పిల్లవానిని; కట్టన్ = కట్టివేద్దామని; తలచి = భావించి.

10.1-373-వ.| ఇట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-374-క.| వీరెవ్వరు - వీరు = ఈ పెద్దమనిషి; ఎవ్వరు = ఎవరు; శ్రీకృష్ణులుగారా - శ్రీకృష్ణులు = కృష్ణుడుగారు; కారా = కాదా; యెన్నడును - ఎన్నడును = ఎప్పుడు; వెన్నఁగానరఁట - వెన్నన్ = వెన్నను; కానరు = చూడనేచూడలేదు; అట = అట; కదా = కాదా; చోరత్వంబించుకయును - చోరత్వంబున్ = దొంగతనము; ఇంచుకయును = కొంచముకూడ; నేరరఁట - నేరరు = తెలియదు; అట = అట; ధరిత్రినిట్టి - ధరిత్రిన్ = భూమిపైన; ఇట్టి = ఇలాంటి; నియతులుగలరే - నియతులు = పద్ధతిప్రకారముండువారు; కలరే = ఉన్నారా.

10.1-375-క.| పట్టినఁబట్టుపడని - పట్టినన్ = పట్టుకొన్నను; పట్టుబడని = చిక్కని; నినుఁబట్టెదనని - నినున్ = నిన్ను; పట్టెదన్ = పట్టుకుంటాను; అని = అని; చలముఁగొనినఁపట్టుట - చలము = పట్టుదల; కొనిన = పట్టినచో; పట్టుట = పట్టుకొనుట; బెట్టే = ఏమైనా ఘనకార్యమా; పట్టువడవండ్రు - పట్టువడవు = చిక్కవు; అండ్రున్ = అనెదరు; పట్టీ = కొడుకా; పట్టుకొనన్ = పట్టుకొనుటకు; నాఁకుఁగాక - నా = నా; కున్ = కు; కాక = తప్పించి; పరులకు - పరులు = ఇతరుల; కున్ = కు; వశమే = శక్యమే.

10.1-376-క.| **ఎక్కడనైననుదిరిగెదవొక్క** - ఎక్కడన్ = ఎక్కడను; ఐనన్ = అయినను; తిరిగెదవు = సంచరించెదవు; ఒక్క = ఏదోఒక; యెడన్ = చోట; **గుణముగలిగి** - గుణము = బుద్ధి; కలిగి = కలిగి; **యుండవు** - ఉండవు = ఉండవు; **నియమంబెక్కడిది** - నియమంబు = కట్టుబాటు; ఎక్కడిది = అసలులేదు; **నీకు** - నీకున్ = నీకు; **మఱచినఁజక్కగఁబోయెదవు** - మఱచినన్ = ఆదమరచినచో; చక్కగన్ = చక్కగా; పోయెదవు = వెళ్ళిపోయెదవు; పెక్కు = అనేకమైన; **జాడలఁబుత్రా** - జాడలన్ = దార్లమ్మట; పుత్రా = కొడుకా.

10.1-377-సీ.| **తోయంబులివి** - తోయంబులు = నీళ్ళు; ఇవి = ఇవి; **యని** - అని = అని; తొలగక = తప్పుకొనక; చొచ్చెదు = ప్రవేశించెదు (మత్యావతార సూచన); **తలఁచెదు** - తలచెదు = ప్రయత్నించెదవు; **గట్టైనఁదరలనెత్త** - గట్టైనన్ = కొండనైన; తరలనెత్తన్ = లేవనెత్తుటకు (కూర్మావతార సూచన); **మంటితోనాటలు** - మంటితోన్ = మట్టితో; ఆటలు = ఆటలాడుట; మానవు = వదలవు; **కోరాడెదున్నత** - కోరాడెదు = గుచ్చియెత్తదవు (వరాహావతార సూచన) ; ఉన్నత = ఎత్తైన; **స్తంభంబులూఁపఁబోయెదన్యులనల్పంబులడుగంగఁబాఱెదు** - స్తంభంబులున్ = స్తంభములను; ఊపబోయెదు = ఊపుటకుపోయెదవు (నరసింహావతార సూచన) ; అన్యులన్ = పరులను; అల్పంబులు = చిన్నవి; అడుగన్ = అర్థించుటకు; పాఱెదు = వెళ్ళెదవు (వామనావతార సూచన) ; **రాచపేఁటలఁజాల** - రాచ = పెద్ద (రాజులను); పేటలన్ = పేటలందు (పేటాడుటందు); చాలన్ = మిక్కిలి; **అవ్వఁదెచ్చెదలయవు** - అవ్వ = అపకీర్తి (గొడవలు); తెచ్చెదు = తీసుకొచ్చెదవు (పరశురామావతార సూచన) ; అలయవు = అలసటన్నది లేదు; **నీళ్ళకునడ్డంబుగట్టెదు** - నీళ్ళు = జలములు; కున్ = కు; అడ్డంబున్ = కట్టను; కట్టెదు = కట్టుదువు (రామావతార చూచన) ; **ముసలివై** - ముసలివి = వయసుమీరినవాడవు (ముసలము ధరించినవాడవు); ఐ = అయ్యి; **హలివృత్తి** - హలి = రైతువలె (హలధారివి); వృత్తిన్ = వలె; **మొనయఁజూచెదంబరంబు** - మొనయజూచెదు = ప్రవేశింపచూచెదవు (బలరామావతార సూచన); అంబరంబున్ = బట్టలు.

10.1-377.1-ఆ.| **మొలకునడుగవు** - మొలకున్ = మొలకికట్టుకొనుటకు; అడుగవు = కోరవు (బౌద్ధావతార సూచన); **తిరిగెదవింకఁగలికి** - తిరిగెదవు = నడచెదవు; ఇంకన్ = మళ్ళీ; కలికి = జగడపు; **చేతలేల** - చేతలు = పనులు; ఏలన్ = ఎందుకు (కల్క్యవతార సూచన); పుత్ర = కొడుకా; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **వంప** - వంపన్ = వంచుటకు; **వ్రాల్ప** - వ్రాల్పన్ = అణచుటకు; **నేనేరననియె** - నేన్ = నేను; నేరను = అసమర్థురాలను; అనియె = అనా; **నీవిట్టు** - నీవు = నీవు; ఇట్టు = ఇలా; **క్రిందుమీఁదునెఱుఁగకునికి** - కిందుమీదున్ = కిందమీద; ఎఱుగకున్ = తెలియకవర్తించుట (అలక్ష్యమున); కిన్ = కుకారణము.

10.1-378-వ.| అని = అని; **మర్మంబులెత్తి** - మర్మంబులు = ఎత్తిపొడుపుమాటలు; ఎత్తి = ఎత్తిపొడిచి ; పలికి = అని.

10.1-379-క.| ఆ = ఆ; **లలనగట్టె** - లలన = ఇంతి; కట్టెన్ = కట్టివేసెను; ఱోలన్ = రోటికి; లీలన్ = అవలీలగా; **నవనీతచౌర్యలీలుంబ్రియ** - నవనీతచౌర్యలీలున్ = వెన్నదొంగను; ప్రియ = ఇంపైన; **వాగ్జాలుంబరివిస్మిత** - వాక్ = మాటల;

జాలున్ = అనేకముపలుకువానిని; పరి = మిక్కిలిగా; విస్మిత = ఆశ్చర్యపోతున్న; గోపాలున్ = యాదవులు కలవానిని; **ముక్తాలలామఫాలున్** - ముక్తా = ముత్యాల; లలామ = ఆభరణము; ఫాలున్ = నుదుటకలవానిని; బాలున్ = బాలకృష్ణుని.

10.1-380-క.| ఱోలను = రోటికి; **కట్టుపడియునబ్బాలుఁడు** - కట్టుపడియున్ = కట్టివేయబడి; ఆ = ఆ; బాలుడు = బాలకృష్ణుడు; **విలసిల్లె** - విలసిల్లెన్ = ఒప్పెను; **భక్తపరతంత్రుండై** - భక్త = భక్తులకు; పరతంత్రుండు = లోబడునట్టివాడు; ఐ = అయ్యి; **యాలాన** - ఆలాన = ఏనుగుకట్టుకొయ్యకు; **సన్నిబద్ధ** - సత్ = మిక్కిలి; నిబద్ధ = కట్టివేయబడినట్టి; **విశాలమదేభేంద్ర** - విశాల = అధికమైన; మద = మదించిన; ఇభ = ఏనుగు; ఇంద్ర = శ్రేష్ఠము; కలభ = గున్నతో; **సమరుచినధిపా** - సమ = సమానమైన; రుచిన్ = ప్రకాశముతో; అధిపా = రాజా.

10.1-381-క.| వెలి = బయట; **లోను** - లోనున్ = లోపల; **మొదలు** - మొదలున్ = ఆది; తుది = అంతము; నడుములు = మధ్యభాగములు; లేక = కలుగక (పూర్ణుడు, ఏకము); **జగంబు** - జగంబున్ = విశ్వమునకు; **తుదియు** - తుదియున్ = అంతము; మొదలున్ = ఆది; నడుమున్ = మధ్యలోను; వెలియున్ = బయట; **లోనగునీశ్వరునలవడునే** - లోనన్ = లోపల; అగు = ఐ ఉండెడి; ఈశ్వరున్ = సర్వనియామకుని; అలవడునే = వీలగునా, వీలుకాదు; **కట్టఁబ్రణతురాల్** - కట్టన్ = కట్టివేయుటకు; ప్రణతురాల్ = భక్తురాలు; **గాకున్నన్** - కాకున్నన్ = కాకపోయినచో.

10.1-382-ఆ.| పట్టి = పట్టుకొని; **యెల్లబోఁటి** - ఎల్లబోటి = ఆమె; పట్టి = కుమారుడు; **యీతండని** - ఈతండున్ = ఇతను; అని = అని; **గట్టితలఁపుతోడఁగట్టెఁగాక** - గట్టి = దృఢమైన; తలపు = భావము; తోడన్ = తోటి; కట్టెన్ = కట్టివేసెను; కాని = అంతేతప్పించి; పట్టి = బాలకృష్ణుని; కడుపు = బొజ్జ; పెక్కు = అనేకములైన; **బ్రహ్మాండములు** - బ్రహ్మాండములున్ = విశ్వగోళములు; **పట్టుటెఱిఁగినేనిఁదల్లి** - పట్టున్ = లోపల ఇమిడి ఉండుట; ఎఱిగినేని = తెలిసినచో; తల్లి = తల్లి; **యేల** - ఏలన్ = ఎలా, ఎందుకు; **కట్టు** - కట్టున్ = కట్టివేయును.

10.1-383-క.| **చిక్కఁడు** - చిక్కడు = చిక్కుకొనడు; సిరి = లక్ష్మీదేవి యొక్క; **కౌగిలిలోఁజిక్కఁడు** - కౌగిలి = రెండుచేతులనడుమ; లోన్ = అందును; చిక్కడు = దొరకడు; **సనకాది** - సనక = సనకుడు {సనకాది - 1సనక 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాతులు అనెడి ఆది యోగులు }; ఆది = మున్నగు; **యోగిచిత్తాబ్జములంజిక్కఁడు** - యోగి = యోగుల; చిత్త = మనసులనెడి; అబ్జములన్ = పద్మములనైనను; చిక్కడు = కట్టుబడడు; **శ్రుతిలతికావళిఁజిక్కెనతఁడు** - శ్రుతి = వేదములనెడి; లతికా = తీగల; ఆవళిన్ = సమూహమునకైనను; చిక్కెను = దొరికెను; అతడు = అట్టివాడు; **లీలఁదల్లి** - లీలన్ = అవలీలగా, మాయతో; తల్లి = తల్లి యొక్క; చేతన్ = చేతిలో; ఱోలన్ = రోటికి.

10.1-384-వ.| ఇట్లు = ఈ విధముగ; **గ్రద్దననా** - గ్రద్దనన్ = చటుక్కున; ఆ = ప్రసిద్ధురాలైన; ముద్దియ = ముద్దరాలు; **ముద్దులపట్టి** - ముద్దుల = గారాల; పట్టిన్ = పుత్రుని; **యుదరంబుగట్టనడరుచుఁజతురంబుగఁజక్కనొక్క** - ఉదరంబున్ =

కడుపును; కట్టన్ = కట్టివేయుటకు; అడరుచున్ = పూనుచు; చతురంబుగన్ = నేర్పుగా; చక్కన్ = సరిగా; ఒక్క = ఒకానొక; త్రాడు - త్రాడున్ = తాడు; చుట్టిననది - చుట్టినన్ = చుట్టగా; అది = ఆతాడు; రెండంగుళంబులు - రెండు = రెండు (2); అంగుళంబులున్ = అంగుళములు; కడమపడియె - కడమ = తక్కువ; పడియెన్ = అయ్యెను; మఱియునొక్క - మఱియున్ = ఇంకను; ఒక్క = ఒకానొక; బంధంబు - బంధంబున్ = తాడు; సంధించి = కలిపి, ముడివేసి; వలగొనిననంతియ - వలగొనినన్ = చట్టుతిప్పగా; అంతియన్ = అంతే; కొఱంత = తక్కువ; యయ్యె - అయ్యెన్ = పడినది; వెండియునొక్క - వెండియున్ = ఇంకను; ఒక్క = ఒకానొక; పాశంబుగూర్చి - పాశంబున్ = తాడు; కూర్చి = ముడివేసి; పరివేష్టించిన - పరివేష్టించినన్ = చుట్టుతిప్పినను; వెల్తిఁజూపెనిట్లు - వెల్తి = తక్కువగుట; చూపెన్ = కనబడెను; ఇట్లు = ఈ విధముగ.

10.1-385-క.| తజ్జనని - తత్ = ఆ; జనని = తల్లి; లోఁగిటంగల - లోగిటన్ = ఇంటిలో; కల = ఉన్నట్టి; రజ్జు = తాళ్ళ; పరంపరలఁగ్రమ్మఱన్ - పరంపరలన్ = సమూహములచే; క్రమ్మఱన్ = మరల; సుతుఁగట్టన్ - సుతున్ = పుత్రుని; కట్టన్ = కట్టబోగా; బొజ్జదిరిగి - బొజ్జ = కడుపు; తిరిగి = చుట్టుతిరిగి; రాదయ్యె - రాదు = అందనిది; అయ్యెన్ = అయినది; జగజ్జాలములున్నబొజ్జఁగట్టన్ - జగజ్జాలములున్ = ఎల్లలోకములు; ఉన్న = లోనున్న; బొజ్జ = కడుపును; కట్టన్ = కట్టివేయుట; వశమే = శక్యమా, కాదు.

10.1-386-వ.| అప్పుడా - అప్పుడు = ఆ సమయమునందు; యవ్వయు - అవ్వయున్ = తల్లి; గోపికలును - గోపికలునున్ = గోపికలు; వెఱఁగుపడిరి = ఆశ్చర్యపోయిరి; తదనంతరంబ = ఆ తరువాత.

10.1-387-ఆ.| ఒడలఁజెమటలెగయనుత్తరీయము - ఒడలన్ = ఒంటినిండా; చెమటల్ = చెమట; ఎగయన్ = ఎగజిమ్మగా; ఉత్తరీయమున్ = కొంగు; జాఱ - జాఱన్ = జారిపోగా; వీడి = వదులైపోయి; యున్న - ఉన్న = ఉన్నట్టి; తుఱుము - తుఱుమున్ = జుట్టుముడినుండి; విరులు = పువ్వులు; రాలఁగట్టరాని - రాలన్ = రాలిపోతుండగా; కట్టరాని = లోబడజేసుకొననశక్యమైన; తన్నుఁగట్టెదనని - తన్నున్ = అతనిని; కట్టెదను = కట్టివేసెదను; అని = అనెడి; చింతఁగట్టుకొనిన - చింతన్ = విచారము; కట్టుకొనిన = మూటగట్టుకొనిన; తల్లిఁగరుణఁజూచి - తల్లిన్ = తల్లిని; కరుణన్ = దయతో; చూచి = చూసి.

10.1-388-క.| బంధవిమోచనుఁడీశుఁడు - బంధ = సంసారబంధములను; విమోచనుడు = తొలగిచువాడు; ఈశుడు = బాలకృష్ణుని; బంధింపఁబెనంగు - బంధింపన్ = కట్టివేయుటకు; పెనంగు = పెనగులాడుచున్నట్టి; జనని = తల్లి; పాటోర్చి - పాటున్ = శ్రమను; ఓర్చి = సహించి; సుహృద్బంధుఁడుగావున - సుహృత్ = ఆప్తులకు; బంధుడు = బంధువు; కావునన్ = కనుక; జననీ = తల్లి యొక్క; బంధంబునఁగట్టుపడియెఁబాటించి - బంధంబునన్ = బంధింపబడుటకు; కట్టుపడియెన్ = కట్టుబడిపోయెను; పాటించి = పూని; నృపా = రాజా.

10.1-389-క.| **సంగడిఁదిరిగెడు** - సంగడిన్ = పార్శ్వమున; తిరిగెడు = వర్తించెడి; **శంభుఁడునంగాశ్రయ** - శంభుడున్ = పరమశివుడు; అంగ = దేహమును; ఆశ్రయ = చేరియుండెడియామె; **యైన** - ఐన = అయిన; **సిరియునాత్మజుఁడై** - సిరియున్ = లక్ష్మీదేవి; ఆత్మజుడున్ = తనకుకలిగినవాడు; ఐ = అయ్యి; **యుప్పొంగెడు** - ఉప్పొంగెడు = సంతోషించునట్టి; **పద్మజుఁడును** - పద్మజుడు = బ్రహ్మదేవుడు; **గోపాంగన** - గోప = నందగోపకుని; అంగన = భార్య; **క్రియఁగరుణపడయరఖిలేశ్వరుచేన్** - క్రియన్ = వలె; కరుణ = కృపను; పడయరు = పొందరు; అఖిలేశ్వరు = నారాయణుని {అఖిలేశ్వరుడు - సర్వేశ్వరుడు, విష్ణువు}.

10.1-390-క.| **జ్ఞానులచే** - జ్ఞానులు = అధికజ్ఞానముకలవారు; చేన్ = వలన; **మౌనులచే** - మౌనులు = మునుల; చేన్ = వలన; **దానులచే** - దానులు = దాతల; చేన్ = వలన; యోగ = యోగవిద్యా; **సంవిధానులచేతంబూని** - సంవిధానుల = బాగుగానభ్యసించువారి; చేతన్ = వలన; పూని = ప్రయత్నించి; **నిబద్ధుండగునే** - నిబద్ధుండు = కట్టిబడినవాడు; అగునే = అగునా, కాడు; **శ్రీనాథుఁడు** - శ్రీనాథుడు = లక్ష్మీపతి, విష్ణువు; భక్తియుతుల = భక్తిగలవారి; **చేతంబోలెన్** - చేతన్ = వలన; పోలెను = విధముగా.

10.1-391-వ.| **అంతనయ్యశోద** - అంతన్ = అప్పుడు; ఆ = ఆ; యశోద = యశోద; **యింటికడంబనుల** - ఇంటి = ఇంటి; కడన్ = వద్ద; పనుల = ఉన్నట్టి పనులు; **వెంటందిరుగఁగృష్ణుఁడు** - వెంటన్ = అందు; తిరుగన్ = మెలగుచుండగా; కృష్ణుడు = బాలకృష్ణుడు; తొల్లి = పూర్వము; **నారదుశాపంబుననిరుమద్దులై** - నారదు = నారదునియొక్క; శాపంబునన్ = శాపమువలన; ఇరు = జంట; మద్దులు = మద్దిచెట్లు; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; నలకూబర = నలకూబరుడు {నలకూబరుడు - నల (నల్లటి) కూబర (మనోజ్ఞము) యైన వాడు }; **మణిగ్రీవులను** - మణిగ్రీవులు = మణిగ్రీవుడులు {మణిగ్రీవుడు - మణి (శ్రేష్టమైన) గ్రీవుడు (కంఠము) కలవాడు }; అను = అనెడి; **గుహ్యకులనిద్దఱంగని** - గుహ్యకులన్ = దైవజాతివారలను; ఇద్దఱన్ = ఇద్దరిని; కని = కనుగొని; **ఱోలీడ్చుకొని** - ఱోలు = రోలును; ఈడ్చుకొని = కూడలాగుచు; **చనియెనని** - చనియెన్ = వెళ్ళెను; అని = అని; **చెప్పిన** - చెప్పినన్ = చెప్పగా; **శుకయోగివరునకు** - శుక = శుకుడు అనెడి; యోగి = యోగులలో; వరున్ = ఉత్తమున; కున్ = కు; **భూవరుండిట్లనియె** - భూవరుండు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-392-క.| **నారదుఁడేల** - నారదుడు = నారదుడు; ఏలన్ = ఎందుకు; శపించెను = శాపమునిచ్చెను; **వారా** - వారున్ = వారు; ఆ = అట్టి; **వృక్షత్వమునకు** - వృక్షత్వమున్ = చెట్లుగా ఐపోవుట; కున్ = కు; వచ్చిన = దారితీసిన; **పనికింగారణమెయ్యది** - పని = చేష్ట; కిన్ = కి; కారణము = హేతువు; ఎయ్యది = ఏమిటి; **యోగికులారాధ్య** - యోగి = యోగులు; కుల = అందరచేత; ఆరాధ్య = పూజింపబడువాడ; **యెఱుంగఁజెప్పుమయ్య** - యెఱుంగన్ = తెలియునట్లు; చెప్పుము = తెలుపుము; అయ్య = తండ్రి; వినియెదన్ = వింటాను.

10.1-393-వ.| **అనిన** - అనినన్ = అనగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; మున్ను = పూర్వము; కుబేరుని = కుబేరుని యొక్క; **కొడుకులిరువురు** - కొడుకులు = పుత్రులు; ఇరువురు = ఇద్దరు; **శంకరకింకరులై** - శంకర = పరమశివుని; కింకరులు = సేవకులు; ఐ = అయ్యి; **యహంకరించి** - అహంకరించి = గర్వించి; **వెండికొండమీఁద** - వెండికొండ = కైలాసపర్వతము; మీదన్ = పైన; **విరులతోఁటలంబాడెడి** - విరుల = పూల; తోటలన్ = తోటలలో; పాడెడి = పాటలుపాడునట్టి; **చేడియలంగూడికొని** - చేడియలన్ = స్త్రీలను; కూడికొని = కలిసి; కరేణు = ఆడు ఏనుగులతో; **సంగతంబులైన** - సంగతంబులు = కూడుకొన్నవి; ఐన = అయినట్టి; **యేనుంగుల** - ఏనుంగుల = ఏనుగుల; **భంగి** - భంగిన్ = వలె; **సురంగంబులైన** - సురంగంబులు = చక్కగావ్యాపించునవి; ఐన = అయిన; **మందాకినీతరంగంబులంగ్రీడింపన్** - మందాకినీ = గంగానదిలోని; తరంగంబులన్ = అలలయందు; క్రీడింపన్ = విహరించుచుండగా; నారదుండు = నారదుడు; **వచ్చిననచ్చెలువలు** - వచ్చినన్ = రాగా; ఆ = ఆ; చెలువలు = స్త్రీలు; **చెచ్చెర** - చెచ్చెరన్ = వెంటనే; **వలువలు** - వలువలున్ = బట్టలను; ధరియించిరి = కట్టుకొనిరి; **మదిరాపాన** - మదిరా = మద్యము; పాన = తాగుటచే; **పరవశులుగావున** - పరవశులు = ఒళ్ళుమరచినవారు; కావునన్ = కనుక; **వారలిరువురు** - వారలు = వారు; ఇరువురున్ = ఇద్దరు; **వివస్త్రులై** - వివస్త్రులు = దిగంబరులు; ఐ = అయ్యి; **మెలంగుచున్ననా** - మెలంగుచున్నన్ = సంచరిస్తుండగా; ఆ = ఆ; **మునీశ్వరుండు** - ముని = మునులలో; ఈశ్వరుండు = శ్రేష్ఠుడు; చూచి = కనుగొని; శపియించు = శాపమునిచ్చెడి; **వాఁడై** - వాడు = వాడు; ఐ = అయ్యి; **ప్రతీతంబగు** - ప్రతీతంబు = ప్రసిద్ధము; అగు = ఐన; **గీతంబుబాడె** - గీతంబున్ = గీతమును; పాడెన్ = పాడెను; వినుము = విను.

10.1-394-శా.| **సంపన్నుండొరుఁగానలేఁడు** - సంపన్నుండు = ధనవంతుడు; ఒరున్ = ఇతరుని; కానలేడు = లెక్కజేయలేడు; తనువున్ = తన దేహమును; **సంసారమున్నమ్మి** - సంసారమున్ = సంసారమును; నమ్మి = విశ్వశించి; **హింసింపంజూచు** - హింసింపన్ = బాధించుటకు; చూచున్ = ప్రయత్నించును; **దరిద్రుఁడెత్తుబడి** - దరిద్రుడు = పేదవాడు; ఎత్తుబడి = దీనత్వమునుపొంది; **శుష్కీభూతుఁడై** - శుష్కీభూతుడు = కృశించిపోయినవాడు; ఐ = అయ్యి; చిక్కి = సన్నబడిపోయి; **హింసింపండన్యులనాత్మకున్** - హింసింపండు = బాధింపడు; అన్యులన్ = ఇతరులను; ఆత్మ = తన; కున్ = తో; **సములకాఁజింతించు నట్లౌటఁ దత్సంపన్నాంధున కంజనంబగుఁజుమీ** - సములన్ = సమానమైనవారి; కాన్ = ఐనట్లు; చింతించున్ = భావించును; అట్లు = అలా; ఔటన్ = అగుటచేత; తత్ = ఆ; సంపన్న = కలిగినసంపదలువలన; అంధున్ = గుడ్డివాడైనవాని; కిన్ = కి; అంజనంబు = కళ్ళుతెరిపించునది; అగున్ = అగును; సుమా = సుమా; **దారిద్ర్యమూహింపఁగన్** - దారిద్ర్యము = బీదతనము; ఊహింపగన్ = యోచించినచో.

10.1-395-వ.| అని = అని; **గీతంబు** - గీతంబున్ = గీతమును; పాడి = ఆలపించి; తన = తన యొక్క; **మనంబున** - మనంబునన్ = మనసునందు.

10.1-396-క.| కలవాని = సంపన్నుని; **సుతులమనుచునుగలకంఠులతోఁడఁగూడి** - సుతులము = పుత్రులము; అనుచున్ = అని యెంచుకొని; కలకంఠులు = సుందరీమణుల {కలకంఠి - కోయిలవంటి గొంతు కలామె, స్త్రీ}; తోడన్ = తోడి;

కూడి = చేరి; కానరు = లక్ష్యపెట్టరు; పరులంగలలోనైనను - పరులన్ = ఇతరులను; కల = స్వప్నము; లోన్ = అందు; ఐనను = అయినప్పటికి; వీరికిఁగల - వీరి = వీరల; కిన్ = కు; కల = కలిగినట్టి; క్రొవ్వడఁగించి - క్రొవ్వు = గర్వము; అడగించి = అణచివేసి; బుధులఁగలపుట - బుధులన్ = జ్ఞానులందు; కలపుట = చేర్చుట; యొప్పున్ - ఒప్పున్ = చక్కనిపని.

10.1-397-వ.| అని = అని; చింతించి = భావించి; విజ్ఞానవిశారదుండగు - విజ్ఞాన = విశిష్ట (బ్రహ్మ) జ్ఞానము; విశారదుండు = సమృద్ధిగా కలవాడు; అగు = ఐన; నారదుండు = నారదుడు {నారదుడు - నారములను ఇచ్చువాడు, బ్రహ్మమానస పుత్రుడు}; నలకూబర = నలకూబరుడు; మణిగ్రీవులఁజూచి - మణిగ్రీవులన్ = మణిగ్రీవుడులను; చూచి = ఉద్దేశించి; మీరలు = మీరు; స్త్రీమదాంధులరుగావున - స్త్రీ = స్త్రీల సాంగత్యము గల ; మద = గర్వమువలన; అంధులరు = గుడ్డివారైనవారు; కావునన్ = కనుక; భూలోకంబుననర్జునతరువులై - భూలోకంబునన్ = మానవలోకమున; అర్జునతరువులు = మద్దిచెట్లు; ఐ = అయ్యి; నూఱుదివ్యవర్షంబులుండుండటమీఁద - నూఱు = వంద ( 100); దివ్యవర్షంబులు = దివ్యసంవత్సరములు; ఉండుడు = ఉండండి; అటమీద = ఆపైన; గోవిందచరణారవింద - గోవింద = శ్రీకృష్ణుని; చరణ = పాదములు అనెడి; అరవింద = పద్మముల; పరిస్పందంబున - పరిస్పందంబునన్ = తాగుటచేత.

10.1-398-క.| ముక్తులరై - ముక్తులరు = మోక్షముపొందినవారు; ఐ = అయ్యి; భక్తులరై - భక్తులరు = భక్తులైనవారు; ఐ = అయ్యి; పరమసాధుభావ - పరమ = మిక్కిలి; సాధు = మంచి; భావ = స్వభావము అనెడి; శ్రీసంసక్తులరై - శ్రీ = సంపత్తితో; సంసక్తులరు = బాగుగాకూడినవారు; ఐ = అయ్యి; సురలోక - సుర = దేవ; లోక = లోకపు; వ్యక్తులరయ్యెదరు - వ్యక్తులరు = తెలియబడుమూర్తులు; అయ్యెదరు = అగుదురు; నాదు = నా యొక్క; వాక్యము = మాట; కతనన్ = నిమిత్తముచేత.

10.1-399-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ ; పలికి = శాపము ఇచ్చి; నారదుండు = నారదుడు; నారాయణాశ్రమంబునకుంజనియె - నారయణాశ్రమంబున్ = నారయణాశ్రమమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; వారిరువురు - వారున్ = వారలను; ఇరవురు = ఇద్దరు; సంగడిమద్దులైరి - సంగడిన్ = జంట; మద్దులరు = మద్దిచెట్లైనవారు; ఐరి = అయితిరి; పరమభాగవతుండైన - పరమ = అత్యుత్తమమైన; భాగవతుండు = భాగవతుడు; ఐన = అయినట్టి; నారదు = నారదుని యొక్క; మాటలు - మాటలున్ = మాటలను; వీటింబుచ్చక = వ్యర్థముచేయక; పాటించి = ధరించి.

10.1-400-క.| ముద్దుల = మనోజ్ఞమైన; తక్కరి = కపట; బిడ్డఁడు - బిడ్డడు = బాలకుడు; మద్దులఁగూల్పంగదలఁచి - మద్దులన్ = మద్దిచెట్లను; కూల్పంగన్ = పడద్రోయవలెనని; తలచి = అనుకొని; మసలక = ఆలస్యముచేయక; తానా - తాన్ = అతను; ఆ = ఆ; మద్ది = మద్దిచెట్ల; కవ = జంట; యున్నచోటికిఁ - ఉన్న = ఉన్నట్టి; చోటు = స్థలమున; కిన్ = కు; గ్రద్దన - గ్రద్దనన్ = శీఘ్రముగ; ఱోలీడ్చుకొనుచుఁగడకంజనియెన్ - ఱోలున్ = రోటిని; ఈడ్చుకొనుచున్ = లాగుకొంటూ; కడకన్ = పూని; చనియెన్ = వెళ్ళెను.

10.1-401-వ.। చని = వెళ్ళి; యా - ఆ = ఆ; యూర్జిత - ఊర్జిత = దృఢమైన; మహాబలుండు - మహా = గొప్ప; బలుండు = శక్తిశాలి; నిజోదరదామ - నిజ = తన యొక్క; ఉదర = పొట్టకి; దామ = కట్టబడి; సమాకృష్యమాణ - సమా = చక్కగా; ఆకృష్యమాణ = లాగబడుచున్నట్టి; తిర్యగ్భవదులూఖలుండై - తిర్యక్ = తిరుగుచున్నది; భవత్ = అగుచున్న; ఉలూఖలుండు = రోలుకలవాడు; ఐ = అయ్యి; యా - ఆ = ఆ; రెండు = రెండు (2); మ్రాకుల = చెట్ల; నడుమంజొచ్చి - నడుమన్ = మధ్యన; చొచ్చి = దూరి; ముందరికి - ముందరి = ముందు; కిన్ = కి; నిగుడుచు - నిగుడుచున్ = నిక్కుచు.

10.1-402-క.। బాలుఁడు - బాలుడు = బాలకృష్ణుడు; ఱోలడ్డముదివ - ఱోలు = రోలు; అడ్డమున్ = అడ్డముగా; తివన్ = లాగుటచేత; మూలంబులు = వేళ్లతోసహా; పెకలి = పెల్లగిల్లి; విటపములు = చెట్లు; విఱిగి = విరిగిపోయి; మహాభీల - మహా = మిక్కిలి; అభీల = భయంకరమైన; ధ్వనిఁగూలెను - ధ్వనిన్ = శబ్దముతో; కూలెను = పడిపోయెను; శాపాలస్య - శాపా = శాపమువలన కలిగిన; అలస్య = అలసత్వమును; వివర్జనములు - వివర్జనములున్ = తొలగినవి; యమళార్జునముల్ - యమళ = జంట; అర్జునములు = మద్దిచెట్లు.

10.1-403-వ.। ఇట్లు = ఈ విధముగ; నిర్మూలంబులై - నిర్మూలంబులు = వేళ్లతోసహాపెల్లగిలినవి; ఐ = అయ్యి; పడిన = పడిపోయిన; సాలంబులలోనుండి - సాలంబులునే = మద్దిచెట్ల; లోన్ = లోపల; నుండి = నుండి; కీలికీలలు - కీలి = అగ్ని; కీలలు = శిఖలు, జ్వాలలు; వెల్వడు = వెలువడెడి; పోలికనెక్కుడు - పోలికన్ = వలె; ఎక్కుడు = అధికమైన; తేజంబున - తేజంబునన్ = తేజస్సుతో; దిక్కులు - దిక్కులున్ = అన్నిదిశలు; పిక్కటిల్లంబ్రసిద్ధులైన - పిక్కటిల్లన్ = నిండుతుండగా; ప్రసిద్ధులు = కనబడినవారు; ఐన = అయినట్టి; సిద్ధులిద్దఱు - సిద్ధులు = సిద్ధపురుషులు; ఇద్దఱున్ = ఇద్దరు (2); వెడలివచ్చి - వెడలి = బయట; వచ్చి = పడి; ప్రబుద్ధులై - ప్రబుద్ధులు = మిక్కిలిబుద్ధిగలవారు; ఐ = అయ్యి; భక్తలోకపాలకుండైన - భక్త = భక్తులు; లోక = అందరకు; పాలకుండు = కాపాడువాడు; ఐన = అయినట్టి; బాలకునకు - బాలకున్ = బాలకృష్ణున; కున్ = కి; మ్రొక్కి = వంగినమస్కరించి; లేచి = లేచినలబడి; కరకమలంబులు - కర = చేతులు అనెడి; కమలంబులున్ = పద్మములను; మొగిడ్చి = జోడించి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-404-క.| బాలుఁడవె - బాలుడవె = సాధారణపిల్లాడివా, కాదు; నీవు - నీవున్ = నీవు; పరుఁడవనాలంబుఁడవధికయోగివాద్యుడవు - పరుడవు = పరాత్పరుడవు {పరుడు - పరా పశ్యంతి మధ్యమ వైఖరీ అనెడి వాక్కులకు అందనివాడవు }; అనాలంబుడవు = ఆలంబనలకతీతుడవు; అధిక = అధికమైన; యోగివి = వైభవములుకలవాడవు; ఆద్యుడవు = విశ్వకారణభూతుడవు; తను = సూక్ష్మ; స్థూలాకృతి - స్థూల = బహుళమైన; ఆకృతి = జగత్తులుకలది; యగు - అగు = ఐన; విశ్వము = భువనము; నీ = నీ యొక్క; లీలా = క్రీడా; రూపమండ్రు - రూపము = స్వరూపము; అండ్రు = అనెదరు; నిపుణులు = బాగాతెలిసినవారు; కృష్ణా = శ్రీకృష్ణా.

10.1-405-సీ.| ఎల్లభూతంబులకింద్రియాహంకృతి - ఎల్ల = సకల; భూతంబుల = ప్రాణుల; కిన్ = కు; ఇంద్రియ = జ్ఞానకర్మేంద్రియములు {చతుర్దశేంద్రియములు - ఐదు జ్ఞానేంద్రియములు (కన్ను ముక్కు చెవి నాలుక చర్మము) ఐదు

కర్మేంద్రియములు (కాళ్ళు చేతులు నోరు గుహ్యేంద్రియము గుదము) నాలుగు అంతరింద్రియములు (మనస్సు బుద్ధి చిత్తము ఆహంకారము)}; అహంకృతి = అహంకారము; ప్రాణంబులకునధిపతివి - ప్రాణంబుల్ = పంచప్రాణముల {పంచప్రాణములు - 1ప్రాణము 2అపానము 3సమానము 4ఉదానము 5వ్యానము}; కున్ = కు; అధిపతివి = ప్రభువువి; నీవ = నీవుమాత్రమే; ప్రకృతియుఁబ్రకృతి - ప్రకృతియు = అవ్యక్తము, మాయ; ప్రకృతి = ప్రకృతివలన; సంభవమహత్తును - సంభవ = పుట్టిన; మహత్తును = మహత్తు; నీవ = నీవె; వీనికన్నిటికిని - వీటి = వీని; కిన్ = కి; అన్నిటికిని = అన్నింటికి; విభుఁడవీవ - విభుడవు = అధిపతివి; ఈవ = నీవె; ప్రాకృతగుణ - ప్రాకృత = ప్రకృతిసంబంధమైన; గుణ = త్రిగుణములను {త్రిగుణముల - శాంత ఘోర మూఢవృత్తులుగల సత్త్వరస్తమోగుణములు }; వికారములఁబొందక - వికారములన్ = షడ్వికారములను {షడ్వికారములు - 1పుట్టుట 2పెరుగుట 3ముదియుట 4ఫలించుట 5ముదియుట 6చచ్చుట}; బొందక = చెందకుండగ; పూర్వ = ఈసృష్టికిపూర్వమే; సిద్ధుఁడవగు - సిద్ధుడవు = స్వప్రాకాశముకలవాడవు; నిన్నుఁజింతచేయ - నిన్నున్ = నిన్ను; చింతచేయ = భావింప; గుణయుతుండోపునే - గుణయుతుండు = త్రిగుణములతో కూడినవాడు; ఓపునే = శక్తికలవాడుగునే, కాడు; గుణహీన = త్రిగుణాతీత; నీ = నీ; యంద - అందన్ = లోపలనే; కల = ఉన్నట్టి; గుణంబుల - గుణంబులన్ = త్రిగుణములచేత; నీవ = నీవే; కప్పఁబడుదు - కప్పబడుదువు = మరుగునపడెదవు.

10.1-405.1-తే.| మొదలనెవ్వని - మొదలన్ = ఆది అందు; ఎవ్వని = ఎవనియొక్క; యవతారములు - అవతారములు = అవతారములు; శరీరులందు - శరీరులు = ప్రాణుల; అందున్ = అందు; సరిదొడ్డులేని - సరిదొడ్డులోని = సాటిలేని; వీర్యముల = పరాక్రమములు; తనువులడర - తనువులున్ = దేహములు; అడరన్ = వర్ధిల్లుచుండగా; జన్మించి = పుట్టి; వారల - వారి = ఆదేహధారుల; యందుఁజిక్కవట్టి - అందున్ = ఎడల; చిక్కవు = తగుల్కొనవు; అట్టి = అటువంటి; పరమేశ = సర్వోత్కృష్టభగవంతుడా; మ్రొక్కెదమయ్య - మ్రొక్కెదము = నమస్కరించెదము; అయ్య = తండ్రి; నీకు - నీ = నీ; కున్ = కు.

10.1-406-క.| భువనములు = లోకములను; చేయఁగావఁగనవతీర్ణుఁడవైతి - చేయగన్ = సృష్టించుటకు; కావగన్ = కాపాడుటకు; అవతీర్ణుడవు = అవతరించుచుండవాడవు; ఐతి = అయినావు; కాదె = కదా; యఖిలేశ్వర - అఖిలేశ్వర = సర్వేశ్వరుడా {అఖిలేశ్వరుడు - అఖిల - పంచకృత్యములన్నిటిని ( 1సృష్టి 2స్థితి 3లయ 4తిరోధాన 5అనుగ్రహ) చేయుటకు ఈశ్వరుడు (కర్త)}; యోగివరేణ్య - యోగి = యోగులచే; వరేణ్య = వరింపబడెడివాడా; విశ్వమంగళ - విశ్వ = భువనములకు; మంగళ = శుభప్రదుడా; కవిసన్నుత - కవి = కవులచే, సృష్టికర్తలచే; సన్నుతా = కీర్తింపబడెడివాడా; వాసుదేవ = శ్రీకృష్ణా {వాసుదేవుడు - లోకములన్ని తనయందు తను లోకములన్నిటి యందు వసించు వాడు , విష్ణువు}; కల్యాణనిధీ - కల్యాణ = శోభనకర; గుణ = సుగుణములకు; నిధీ = నిధివంటివాడా.

10.1-407-ఉవ్ర.| తపస్వి = ఋషి యొక్క; వాక్యంబులుదప్పవయ్యెన్ - వాక్యంబులు = మాటలు; తప్పవు = వట్టిపోనివి; అయ్యెన్ = అయినవి; నెపంబునంగంటిమి - నెపంబునన్ = వంకవలన(నారదశాపం); కంటిమి = చూడగలిగితిమి; నిన్నుఁజూడన్ - నిన్నున్ = నిన్ను; చూడన్ = చూచుటతోడనే; దపంబులొప్పెన్ - తపంబులు = మాతపస్సులు; ఒప్పెన్ =

సాఫల్యములాయెను; **మమున్దావకీయ** - మమున్ = మమ్ములను; తావకీయ = నీకు; **ప్రపన్నులంజేయుము** - ప్రపన్నులన్ = శరణాగతులనుగా; చేయుము = చేయుము; **భక్తమిత్రా** - భక్తమిత్ర = శ్రీకృష్ణ {భక్తమిత్రుడు - భక్తులకు ఆప్తుడు, విష్ణువు}.

10.1-408-శా.| నీ = నీ యొక్క; **పద్యావళులాలకించు** - పద్య = పద్యముల; ఆవళుల్ = సమూహములను; ఆలకించు = వినెడి; చెవులన్ = చెవులను; **నిన్నాడు** - నిన్నున్ = నిన్ను; ఆడు = స్తుతించెడి; వాక్యంబులన్ = మాటలను; నీ = నీకు; **పేరంబనిచేయు** - పేరన్ = సమర్పణగా; పనిచేయు = పనిచేసెడి; **హస్తయుగముల్** - హస్త = చేతుల; యుగముల్ = జంటలు; నీ = నీ యొక్క; **మూర్తిపైఁజూపులన్** - మూర్తి = స్వరూపము; పైన్ = మీది; చూపులను = దృష్టిని; నీ = నీ యొక్క; **పాదంబుల** - పాదంబులన్ = పాదముల; **వొంత** - వొంతన్ = దగ్గర; మ్రొక్కు = వాలినమస్కరించెడి; శిరముల్ = తలలు; నీ = నీ; **సేవపైఁజిత్తముల్** - సేవ = సేవచేయుట; పైన్ = అందే; చిత్తముల్ = మనసులు; నీ = నీ; **పై** - పైన్ = మీది; **బుద్ధుల** - బుద్ధులు = బుద్ధులు; **మాకునిమ్ము** - మా = మా; కున్ = కు; ఇమ్ము = ఇమ్ము; కరుణన్ = దయతో; నీరేజపత్రేక్షణా = శ్రీకృష్ణా {నీరేజపత్రేక్షణుడు - తామర రేకుల వంటి కన్నులు కలవాడు, విష్ణువు}.

10.1-409-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; కీర్తించిన = స్తుతించిన; **గుహ్యకులంజూచినగుచునులూఖల** - గుహ్యకులన్ = గుహ్యకులను (దేవజాతి); చూచి = కనుగొని; నగుచున్ = నవ్వుతు; ఉలూఖల = రోటికి; **బద్ధుండైన** - బద్ధుండు = కట్టబడినవాడు; ఐన = అయినట్టి; హరి = శ్రీకృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-410-క.| తమతమ = స్వ, వారివారి; **ధర్మముఁదప్పక** - ధర్మమున్ = ధర్మమును; తప్పకన్ = విడువకుండగ; **సములై** - సములు = సమబుద్ధికలవారు; ఐ = అయ్యి; **నను** - ననున్ = నన్ను; నమ్మి = విశ్వసించి; తిరుగు = మెలగెడి; **సభ్యులకును** - సభ్యుల్ = మంచివారల; కును = కు; బంధము = సాంసారికబంధము; **ననుఁజూచిన** - ననున్ = నన్ను; చూచిన = దర్శించినమాత్రముచే; **విరియునుగమలాప్తుఁడు** - విరియునున్ = విడిపోవును; కమలాప్తుడు = సూర్యుడు {కమలాప్తుడు - కమలములకు మిత్రుడు, సూర్యుడు}; **వొడమ** - వొడమన్ = ఉదయించుటతోనే; విరియు = తొలగిపోయెడి; **ఘనతమము** - ఘన = గాఢమైన; తమము = చీకటి; క్రియన్ = వలె.

10.1-411-క.| **కారుణ్యమానసుండగు** - కారుణ్య = దయా; మానసుండు = హృదయుడు; అగు = ఐన; నారదు = నారదుని యొక్క {నారదుడు - నరస్యేదంనారం నారంవిజ్ఞానానందదాతీతి నారదః అని వ్యుత్పత్తి, అవినాశమైనదానికి (ఆత్మ) చెందినది నారం (బ్రహ్మ) అట్టి బ్రహ్మజ్ఞానమును కలుగజేయువాడు నారదుడు అనబడును , బ్రహ్మవేత్త}; **వచనమునఁజేసి** - వచనమునన్ = మాట; చేసి = వలన; **ననుఁబొడఁగనుటన్** - ననున్ = నన్ను; పొడగనుటన్ = దర్శించుటచేత; **మీరు** - మీరున్ = మీరు; **ప్రబుద్ధులరైతిరి** - ప్రబుద్ధులు = మేలైనజ్ఞానము కలవారు; ఐతిరి = అయినారు; చేరెన్ = సమకూడెను; **నామీఁదిఁ** - నా = నా; మీది = పైని; **తలఁపు** - తలపు = ధ్యాస; సిద్ధము = తథ్యము, నిజముగ; **మీకున్** - మీ = మీ; కున్ = కు.

10.1-412-వ.| అని = అని; యీశ్వరుండు - ఈశ్వరుండు = శ్రీకృష్ణుడు {ఈశ్వరుడు - పంచకృత్యములను (1సృష్టి 2స్థితి 3లయ 4తిరోధాన 5అనుగ్రహములు) చేయుటకు కర్తృత్వము కలవాడు , విష్ణువు}; మీరు - మీరున్ = మీరు; మీ = మీ యొక్క; సెలవులకుంబొండని - సెలవులు = నిజస్థానముల; కున్ = కు; పొండు = వెళ్ళండి; అని = అని; యానతిచ్చిన - ఆనతి = విడ్కోలు; ఇచ్చినన్ = చెప్పగా; మహాప్రసాదంబని - మహా = గొప్ప; ప్రసాదంబు = అనుగ్రహము; అని = అని; వలగొని = ప్రదక్షిణముచేసి; పెక్కు = అనేకమైన; మ్రొక్కులిడి - మ్రొక్కులు = నమస్కారములు; ఇడి = చేసి; నలకూబర = నలకూబరుడు; మణిగ్రీవులుత్తరభాగంబునకరిగిరంత - మణిగ్రీవులు = మణిగ్రీవుడులు; ఉత్తరభాగంబున్ = ఉత్తరపుదిక్కున; కున = కు; అరిగిరి = వెళ్ళిపోయిరి; అంతన్ = అప్పుడు; నందాదులైన - నంద = నందుడు; ఆదులైన = మొదలైన; గోపాలకులు = యాదములు; నిర్మూలంబులై - నిర్మూలంబులు = వేళ్ళతోసహాపెళ్ళగిలినవి; ఐ = అయ్యి; పడిన = పడిపోయిన; సాలంబుల - సాలంబులన్ = మద్దిచెట్లయొక్క; చప్పుడు - చప్పుడును = శబ్దమును; పిడుగు = పిడుగుపడిన; చప్పుడని - చప్పుడు = చప్పుడు; అని = అని; శంకించి = అనుమానించి; వచ్చి = అక్కడకువచ్చి; చూచి = చూసి.

10.1-413-క.| ఈ = ఇంతటి; పాదపములుగూలఁగనీ - పాదపములున్ = వృక్షములు {పాదపము - వేళ్ళతో నీరుతాగునది, చెట్టు}; కూలగన్ = పడిపోగా; ఈ = ఈ; పాపఁడులూఖలముననిట - పాపడు = చిన్నపిల్లవాడు; ఉలూఖలమునన్ = రోటికి; ఇటన్ = ఇక్కడ; బద్ధుండై - బద్ధుండు = బంధింపబడినవాడు; ఐ = అయ్యి; యే - ఏ = ఏ; పగిది - పగిదిని = విధముగా; బ్రతికెఁగంటిరె - బ్రతికెన్ = జీవించి ఉన్నాడు; కంటిరె = చూసారా (ఈవింత); వాపోవఁడు - వాపోవడు = ఏడువడు; వెఱవఁడెట్టివాఁడో - వెఱవడు = బెదరడు; ఎట్టివాడో = ఎంతధైర్యవంతుడో; యితఁడున్ - ఇతడున్ = ఇతను.

10.1-414-తే.| పిడుగు = పిడుగేమీ; పడదుగాక - పడదు = పడలేదు; కాక = అదికాకుండ; పెనుగాలి = గట్టిగాలి; విసరదు = వేయలేదు; ఖండితంబులగుటగానరాదు - ఖండితంబులు = నరకబడినవి; అగుటన్ = అగుటకూడ; కానరాదు = కనబడదు; బాలుఁడితఁడు - బాలుడు = చిన్నపిల్లవాడు; ఇతడున్ = ఇతను; పట్టి = పట్టుకొని; పడఁద్రోయఁజాలఁడు - పడద్రోయన్ = పడునట్లుతోయుటకు; చాలడు = సరిపడడు; తరువులేలగూలె - తరువులు = వృక్షములు; ఏలన్ = ఎందుచేత; కూలెన్ = పడిపోయినవి; ధరణిమీఁద - ధరణి = నేల; మీదన్ = మీద.

10.1-415-వ.| అని = అని; పెక్కండ్రు = అనేకులు; పెక్కువిధంబులనుత్పాతంబులుగావలయునని - పెక్కు = అనేక; విధంబులన్ = విధములుగా; ఉత్పాతంబులు = తెలియకవచ్చుకీడు; కావలయును = అయ్యుండవచ్చును; అని = అని; శంకింపనక్కడనున్న - శంకింపన్ = సందేహించుచుండగా; అక్కడన్ = ఆ సమీపమున; ఉన్న = ఉన్నట్టి; బాలకులిట్లనిరి - బాలకులు = పిల్లలు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-416-క.| నందుని = నందుడి యొక్క; కొమరుఁడు - కొమరుడ = పుత్రుడు; వినుఁడీ - వినుడు = వినండి; ఈ = ఇక్కడి; సందున - సందునన్ = నడిమిసన్నిచోటునందు; మునుదూఱి - మునున్ = ముందుగా; దూఱి = దూరివెళ్ళి;

**ఱోలు** - ఱోలున్ = రోలు; **సరియడ్డముగా** - సరియడ్డము = బాగఅడ్డము; కాన్ = పడగా; **ముందఱికీడ్చిన** - ముందఱ = ఎదర; కిన్ = కు; ఈడ్చినన్ = లాగగా; **మద్దులుగ్రందుకొనంగూలె** - మద్దులు = మద్దిచెట్లు; క్రందుకొనన్ = పెద్దచప్పుడుచేస్తూ; కూలెన్ = పడిపోయెను; **జనులఁగంటిమిరువురన్** - జనులన్ = వ్యక్తులను; కంటిమి = చూసితిమి; ఇరువురన్ = ఇద్దరను (2).

10.1-417-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; పలికిన = చెప్పిన; **బాలకాలాపంబులు** - బాలక = చిన్నపిల్లల; ఆలాపంబులు = పలుకులు; విని = విని; మిథ్యా = అసత్యపు, భ్రాంతి; **రూపంబులని** - రూపంబులు = స్వరూపములు; అని = అని; **కొందఱనిరి** - కొందఱు = కొంతమంది; అనిరి = పలికిరి; కొందఱు = కొంతమంది; **నానావిధంబుల** - నానావిధంబులన్ = రకరకములుగా; సందేహించిరి = అనుమానపడిరి; **అంత** - అంతన్ = అప్పుడు; నందుండు = నందుడు; వికసిత = విప్పారిన; **వదనారవిందుండగుచుఁబట్టి** - వదన = మోము అనెడి ; అరవిందుడు = పద్మముకలవాడు; అగుచున్ = ఔతూ; పట్టి = పిల్లవాని; కట్లు = బంధనములు; విడిచెను = విప్పివేసెను; అట్టి = ఆ; **యెడఁదన** - ఎడన్ = సమయమునందు; తన = అతని యొక్క; **తెఱంగెవ్వరునెఱుంగకుండవలెనని** - తెఱంగు = విధమును; ఎవ్వరున్ = ఎవరుకూడ; ఎఱుంగకుండవలెను = తెలియకూడదు; అని = అని; ఠవర = మాయా, నేర్పరియైన; కుమారుండు = బాలకుడు.

10.1-418-శా.| పాడున్ = గీతములు పాడును; మందుని = ఏమీతెలియనివాని; **భంగి** - భంగిన్ = విదముగ; **గోపవనితల్** - గోపవనితలు = గోపికలు; పాణిధ్వనుల్ = చప్పట్లు; **సేయఁగానాడున్** - చేయగాన్ = కొడుతుండగా; ఆడున్ = నాట్యముచేయును; **జంత్రముకైవడింబరవశుండై** - జంత్రము = కీలుబొమ్మ; కైవడిన్ = వలె; పరవశుండు = మిక్కిలిఆనందించువాడు; ఐ = అయ్యి; హస్తముల్ = చేతులు; **త్రిప్పుచుంజూడన్** - త్రిప్పుచున్ = ఆడించుచు; చూడన్ = చూడ్డానికి; నేరనివాని = ఏమీతెలియనివాని; **భంగిజనులంజూచున్** - భంగిన్ = వలె; జనులన్ = ప్రజలను; చూచున్ = చూచును; నగున్ = నవ్వును; **బాలురంగూడుంబెద్దల** - బాలురన్ = పిల్లలతో; కూడున్ = కలియును; పెద్దల = పెద్దవారి; **పంపుచేయఁజను** - పంపున్ = చెప్పినపనిని; చేయన్ = చేయుటకు; చనున్ = వెళ్ళును; డాగున్ = మరుగునదాగును; **మట్టిఁజిట్టాడుచున్** - మట్టిన్ = మట్టిలో; చిట్టాడుడుచున్ = చిమ్ముకొనుచు.

10.1-419-క.| **చుంచొదవుఁబాలుద్రావుముదంచితముగననుఁడుఁబాలుద్రావి** - చుంచు = పిలక, బలము; ఒదవున్ = బాగగును, కలుగును; పాలున్ = పాలను; త్రావుము = తాగుము; ఉదంచితముగన్ = చక్కగా; అనుడున్ = అనిచెప్పగా; పాలున్ = పాలను; త్రావి = తాగి; **జననితోఁజుంచొదవదనుచు** - జనని = తల్లి; తోన్ = తోటి; చుంచు = జుట్టు, బలము; ఒదవదు = పెరగలేదు; అనుచు = అంటూ; **లీలాచుంచుండై** - లీలాచుంచుండు = లీలలందుఆసక్తికలవాడు; ఐ = అయ్యి; **యతఁడు** - అతడు = అతను; **చుంచుఁజూపె** - చుంచున్ = పిలకను; చూపెన్ = చూపించెను; నరేంద్రా = రాజా.

10.1-420-క.| సెలగోల = చెర్నాకోల, కొరడాకర్ర; పట్టుకొని = చేతబట్టి; **జలకలశములో** - జల = నీటి; కలశము = బాన; లోన్ = అందు; **నీడఁజూచి** - నీడన్ = ప్రతిబింబమును; చూచి = చూసి; **కలశయుతుండై** - కలశ = కుండలో; యుతుడు = ఉన్నవాడు; ఐ = అయ్యి; **సెలగోలఁపాపఁడొకఁడిదె** - సెలగోలన్ = కొరడాకర్రతో; పాపడు = చిన్నపిల్లవాడు; ఒకడు = ఒకానొకడు; ఇదె = ఇదిగో; తలచెన్ = అనుకుంటున్నాడు; **ననుఁగొట్టననుచుఁ దల్లికిజెప్పెన్** - ననున్ = నన్ను; కొట్టన్ = కొట్టాలి; అనుచున్ = అనుచు; తల్లి = తల్లి; కిన్ = కి; చెప్పెన్ = చెప్పెను.

10.1-421-క.| బిక్షులు = అడుక్కొనెడివారు; **వచ్చెదరేడ్చిన** - వచ్చెదరు = వస్తారు; ఏడ్చినన్ = ఏడ్చినచో; **బిక్షాపాత్రమున** - భిక్షాపాత్రమునన్ = బిక్షాపాత్రయందు; వైచి = వేసుకొని; బెగడించి = బెదిరించి; **నినున్** - నినున్ = నిన్ను; **శిక్షించెదరని** - శిక్షించెదరు = దండింతురు; అని = అని; **చెప్పిన** - చెప్పినన్ = చెప్పినచో; **బిక్షులఁగని** - బిక్షులన్ = బిచ్చగాళ్ళను; కని = చూసి; **తల్లిఁగనియు** - తల్లిన్ = తల్లిని; కనియున్ = కనుగొనినను; భీతిల్లె = భయపడెను; నృపా = రాజా.

10.1-422-వ.| ఇట్లు = ఈ విధముగ; కృష్ణుండు = బాలకృష్ణుడు; **బహువిధంబులఁగపట** - బహు = అనేక; విధంబులన్ = రకములుగా; కపట = మాయా; బాల = బాలుని; **లీలల** - లీలలన్ = క్రీడలతో; **వినోదింప** - వినోదింపన్ = వేడుకలుకలుగచేయగా; **బృహద్వనంబున** - బృహద్వనంబునన్ = బృహద్వనమనుపల్లెలో; **నందాదులైన** - నంద = నందుడు; ఆదులైన = మొదలైన; **గోపవృద్ధులు** - గోప = యాదవ; వృద్ధులు = పెద్దలు; **మహోత్పాతంబులగుటయు** - మహా = గొప్ప; ఉత్పాతంబులు = అనుకోనికీడులు; కలుగుటయున్ = సంభవించుట; **వానివలన** - వాని = వాటి; వలనన్ = నుండి; **బాలుఁడుత్తరించుటయుఁచూచి** - బాలుడు = బాలకృష్ణుడు; ఉత్తరించుటయున్ = దాటుట, బైటపడుట; చూచి = కనుగొని; **యేకాంతంబుననొక్కనాడు** - ఏకాంతంబునన్ = రహస్యముగ; ఒక్క = ఒకానొక; నాడున్ = దినమున; **విచారింపనుపనందుండను** - విచారింపన్ = చర్చించుచుండగా; ఉపనందుండు = ఉపనందుడు; అను = అనెడి; **వృద్ధగోపకుండు** - వృద్ధ = పెద్దవయసు; గోపకుండు = గొల్లవాడు; తన = తన యొక్క; **యెఱుక** - ఎఱుక = తెలివి; మెఱసి = చూపి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-423-ఉ.| **ఇక్కడనుందురే** - ఇక్కడన్ = ఇలాంటిచోట; ఉందురే = ఉంటారా; **మనుజులీ** - మనుజులు = మానవులెవరైనా; ఈ = ఈ; మన = మన యొక్క; **కృష్ణునకెగ్గు** - కృష్ణున్ = బాలకృష్ణుని; కిన్ = కి; ఎగ్గు = కీడు; **చేయఁగా** - చేయగాన్ = చేయుటకు; రక్కసురాలు = రాక్షసి; **చన్నొసఁగె** - చన్ను = చనుబాలు; ఒసగెన్ = ఇచ్చెను; **ఱాలపయిన్** - ఱాల = బండరాళ్ళ; పయిన్ = మీద; సుడిగాలి = సుడిగాలి; **వీచెఁబైగ్రిక్కిరియందరుల్** - వీచెన్ = వీచినది; పైన్ = అంతేకాక; కిక్కిరియన్ = మిక్కిలిదగ్గరగా, ఇరుకుగా; తరుల్ = చెట్లు; **పడియెఁగేశవు** - పడియెన్ = పడిపోయినవి; కేశవున్ = నారాయణుని; **సత్కృపఁదప్పెఁజాలు** - సత్కృపన్ = మిక్కిలికరణవలన; తప్పెన్ = తప్పినవి; చాలున్ = చాలును ఇంక; **నేఁడెక్కడికైనఁబోవలయునింకిట** - నేడు = ఇప్పుడు; ఎక్కడ = మరింకొకప్రాంతమున; కిన్ = కు; పోవలయున్ = వెళ్ళిపోవాలి; ఇంకన్ = ఇంక; ఇట = ఇక్కడనుంచి; గోపకులార = గొల్లలలారా; వింటిరే = విన్నారా(నామాట).

10.1-424-క.| **కసవుగలదిరవు** - కసవు = గడ్డి; కలది = ఉన్నట్టి; ఇరవు = చోటు; పసులకు = పశువులకు; **లసదద్రి** - లసత్ = చక్కటి; అద్రి = కొండలు; నదీ = నదులు; మహీజ = వృక్షములు; **లతికావళిఁబెంపెసఁగుననుగాపురమునకునుబొసఁగును** - లతికా = తీగల; ఆవళిన్ = సమూహములతో; పెంపు = సమృద్ధితో; ఎసగున్ = అతిశయించును; కాపురమున్ = సంసారములుచేయుట; కును = కు; పొసగును = తగియుండును; బృందావనంబు = బృందావనము; **పొదఁడచ్చటికిన్** - పొదడు = పదండిపోదాము; అచ్చటి = అక్కడ; కిన్ = కు.

10.1-425-వ.| అని = అని; **పలుకునుపనందుని** - పలుకు = చెప్పెడి; ఉపనందుని = ఉపనందుని యొక్క; **పలుకులకార్యులైన** - పలుకుల్ = మాటల; కున్ = కు; ఆర్యులు = పెద్దలు; ఐన = అయిన; **గోపకులిదియ** - గోపకులు = యాదవులు; ఇదియ = ఇదే; కార్యంబు = మనకర్తవ్యము; **మందల** - మందలన్ = మనఊరికి; **యని** - అని = అని; **కొందలమందక** - కొందలము = సంకటములు; అందక = పడక; **యాలమందలనమందగమనంబున** - ఆలమందలన్ = పశువులగుంపును; అమంద = వడిగల; గమనంబులన్ = నడకలతో; **ముందఱ** - ముందఱన్ = ముందు; **నడవంబనిచి** - నడవన్ = నడవవలెనని; బనిచి = పంపించి, నియమించి; **పిఱుందంగ్రందుకొనకుండ** - పిఱుందన్ = వెనుకనే; క్రందుకొనకుండన్ = సందడిచేయకండ; బాల = చిన్నపిల్లలు; **వృద్ధ** - వృద్ధ = ముసలివారు; **నారులెక్కిన** - నారులు = స్త్రీలు; ఎక్కిన = అధిరోహించిన; తేరులు = బండ్లు, రథములు; సాగించి = నడిపించి; తారు = తాము; తనుత్రాణ = కవచములు; తూణీర = అమ్ములపొదులు; **బాణధరులై** - బాణ = అమ్ములు; ధరులు = ధరించినవారు; ఐ = అయ్యి; **విండ్లు** - విండ్లున్ = విల్లులను; పట్టుకొని = చేతులలో పట్టుకొని; **నడవ** - నడవన్ = నడుస్తుండగా; **బండ్లవెనుకఁగొమ్ములిమ్ములంబూరించుచునవార్యంబులగు** - బండ్ల = బండ్లు; వెనుకన్ = వెనకాతల; కొమ్ములు = కొమ్ముబూరాలు; ఇమ్ములన్ = గట్టిగా; పూరించుచున్ = ఊదుచు; అనివార్యంబు = అడ్డగింపరానివి; అగు = ఐన; **తూర్యరవంబులనార్య** - తూర్య = వాద్యముల; రవంబులన్ = ఘోషతో, ధ్వనులతో; ఆర్య = పెద్దలు; పురోహిత = పురోహితులు; **సమేతులై** - సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; వేడుకలు = ఉత్సాహములు; **కొనలునిగుడ** - కొనలునిగుడన్ = అతిశయించుచుండగా; **మొనలేర్పఱచుకొని** - మొనలు = నాయకులను, బారులు; ఏర్పఱచుకొని = నియమించుకొని, తీర్చి; **పావనంబగు** - పావనంబు = పరిశుద్ధమైనది; అగు = ఐన; **బృందావనంబునకుంజనిరప్పుడు** - బందావనంబున్ = బృందావనమున; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; అప్పుడు = అప్పుడు.

10.1-426-త.| **పసుపులాడి** - పసుపులాడు = పసుపులు రాసుకొని స్నానములు చేసి; **యురోజకుంకుమపంకశోభితలై** - ఉరోజ = రొమ్ములపైనపూసుకొన్న; కుంకుమ = కుంకుమ; పంక = పల్చటిలేహ్యము, పాలుతో; సం = చక్కగా; శోభితలు = ప్రకాశించువారు; ఐ = అయ్యి; **లసద్వసనలై** - లసత్ = అందమైన; వసనలు = వస్త్రములుధరించినవారు; ఐ = అయ్యి; **కచభారచంపకదామలై** - కచభార = జుట్టుముడులలో; చంపక = సంపెగపూల; దామలు = దండలు కలవారు; ఐ = అయ్యి; **సులలామలై** - సు = చక్కగా; లలామలు = తిలకముధరించినవారు; ఐ = అయ్యి;

**పసిఁడిమాడలకాంతులబ్బులఁబర్వఁదేరులమీఁద** - పసిడి = బంగారు; మాడల = మాడల యొక్క; కాంతులు = మెరుపులు; అబ్బులన్ = మెడలయందు; పర్వన్ = పరచుకొనుచుండగా; తేరులు = రథములు, బండ్లు; మీదన్ = పైననుండి; **బెంపెసఁగబాడిరి** - పెంపు = ఉత్సాహములు; ఎసగన్ = అతిశయించగా; పాడిరి = పాటలుపాడిరి; **వ్రేతలా** - వ్రేతలు = గోపికలు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; హరి = శ్రీకృష్ణుని; **హేలలింపగునేలలన్** - హేలలు = లీలలను; ఇంపగు = మనోజ్ఞమైన; నేలలన్ = ప్రదేశములలో.

10.1-427-వ.| అప్పుడు = ఆ సమయమునందు ; **రోహిణీయశోదలేక** - రోహిణి = రోహిణీదేవి; యశోదలు = యశోదాదేవిలు; ఏక = ఒకే; **రథంబునఁబరిపూర్ణమనోరథలై** - రథంబునన్ = రథముపైన; పరిపూర్ణమనోరథులు = తృప్తితోనున్నవారు; ఐ = అయ్యి; **రామకృష్ణుల** - రామ = బలరాముడు; కృష్ణులన్ = కృష్ణుడులను; **ముందటనిడుకొని** - ముందటన్ = ఎదుట; ఇడుకొని = కూర్చోబెట్టుకొని; వారల = వారుచేయు; **వినోదంబులకుఁబ్రమోదంబునొందుచుండిరిట్లు** - వినోదంబుల్ = వినోదపుపనుల; కున్ = కు; ప్రమోదంబున్ = సంతోషము; ఒందుచుండిరి = పొందుచుండిరి; ఇట్లు = ఈ విధముగ; గోపకులు = యాదవులు; **బృందావనంబుఁజొచ్చి** - బృందావనంబున్ = బృందావనమును; చొచ్చి = ప్రవేశించి; **యందర్ధచంద్రాకారంబుగ** - అందున్ = అక్కడ; అర్ధచంద్ర = అర్ధచంద్రుని, అర్ధవృత్త; ఆకారంబుగ = ఆకృతిలో; **శకటసందోహంబు** - శకట = బండ్ల; సందోహంబున్ = సమూహమును; నిలిపి = ఆపికొని; మందలు = పశువులగుంపును; విడియించి = కుదురుగనుంచి; వసియించిరి = నివసించిరి.

10.1-428-క.| చెందిరి = చేరిరి; **బలమాధవులభినందించుచుఁబరమపావనముదంచిత** - బల = బలరాముడు; మాధవులు = కృష్ణుడులు {మాధవుడు - మాధవి (లక్ష్మీదేవి) భర్త, విష్ణువు}; అభినందించుచున్ = కొనియాడుతు; పరమ = అతిమిక్కిలి; పావనమున్ = పరిశుద్ధమైన; సంచిత = కూడిన; కాళింది = యమునానది యొక్క; సంజీవనమున్ = మంచినీళ్ళుకలిగిన; బృందావనమున్ = బృందావనమును; **మునీంద్ర** - ముని = ఋషులలో; ఇంద్ర = శ్రేష్ఠులను; **బృందావనమున్** - బృందావనమున్ = రక్షించెడిదానిని.

10.1-429-వ.| ఇట్లు = ఈ విధముగ ; **బృందావనంబు** - బృందావనంబున్ = బృందావనమునందు; చేరి = ప్రవేశించి; **కొంతకాలంబునకు** - కొంత = కొన్ని; కాలంబున్ = నాళ్ళు; కున్ = కి; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులున్ = కృష్ణుడు; **సమానవయస్కులైన** - సమానవయస్కులు = తమ ఈడువారు; ఐన = అయినట్టి; **గోపబాలకులంగూడుకొని** - గోప = గొల్ల; బాలకులన్ = పిల్లవారిని; కూడుకొని = కలుపుకొని; **వేడుకలూఁదుకొన** - వేడుకలు = ఉత్సాహములు; ఊదుకొనన్ = అతిశయించగా; **దూడలఁగాచుచు** - దూడలన్ = ఆవుదూడలను; కాచుచున్ = మేపుచు.

10.1-430-సీ.| **వేణువులూఁదుచు** - వేణువులు = పిల్లనగ్రోవులు; ఊదుచున్ = పూరించుచు; వివిధ = అనేకమైన; **రూపములతో** - రూపముల్ = ఆకృతుల; తోన్ = తోటి; **గంతులువైతురుగౌతుకమున** - గంతులు = చిందులు; వైతురు = వేసెదరు; కౌతుకమునన్ = కుతూహలముతో; **గురుకంబళాదుల** - గురు = పెద్దపెద్ద; కంబళ = కంబళ్ళు; ఆదులన్ =

మున్నగువానితో; గోవృషంబులఁబన్ని - గోవృషభంబులన్ = ఆబోతులను; పన్ని = ఏర్పరచి; పరవృషభములని - పర = ఇతరుల; వృషభములు = ఆబోతులు; అని = అని; ప్రతిభటింతురల్లులు - ప్రతిభటింతురు = ఎదురింతురు; అల్లులున్ = చల్లడములను, భుజాలు {చల్లడము - తొడలకు సగమువరకు వచ్చునట్లు కట్టుకొనెడి వస్త్రవిశేషము}; దట్టించి = బిగియగట్టి, చరచికొని; యంఘ్రుల - అంఘ్రుల = కాళ్ళ; గజ్జలు = గజ్జలు; మొఱయఁదన్నుదురోలి - మొఱయన్ = మోగుతుండగా; తన్నుదురు = కాళ్ళతో తన్నెదరు; ఓలిన్ = వరుసగా; ముమ్మరముగఁబన్నిదంబులు - ముమ్మరముగన్ = అధికముగా; పన్నిదంబులున్ = పందెములు; పైచి = వేసుకొని; ఫలమంజరులుగూల్చి - ఫల = పండ్లను; మంజరులున్ = పూలగుత్తులను; కూల్చి = రాలగొట్టి; వేటులాడుదురు - వేటులు = కొట్టుకొనెడి ఆటలు; ఆడుదురు = ఆడెదరు; ప్రావీణ్యమొప్ప - ప్రావీణ్యము = నేర్పులు; ఒప్పన్ = ఒప్పునట్లుగా.

10.1-430.1-తే.| వన్య = అడవి; జంతు = జంతువుల; చయంబులవానివాని - చయంబులన్ = సమూహములను; వానివాని = ఆయాజంతువుల; పదురు = కూతలను; పదురుచు - పదురుచున్ = అనుకరించికూయుచు; వంచించి = మోసగించి; పట్టఁబోదురంబుజాకారములఁజల్లులాడఁజనుదురా - పట్టన్ = పట్టుకొన; పోదురు = వెళ్ళెదరు; అంబుజాకారములన్ = తామరకొలనులలో {అంబుజాకరము - అంబుజ (పద్మముల) ఆకరము (నివాసము), చెరువు, కొలను}; చల్లులాడన్ = జలకాలాడుటకు; చనుదురు = వెళ్ళెదరు; ఆ = ఆ ప్రసిద్ధులైన; కుమారులు = బాలకులు; బాల్యవిహారులగుచు - బాల్య = పసితనపు; విహారులు = క్రీడలుక్రీడించువారు; అగుచున్ = ఔతూ.

10.1-431-క.| పోరుదురుగికురునపొడుచుచు - పోరుదురు = దెబ్బలాడుకొనుచు; కికిరుపొడుచుచున్ = వెక్కిరించుకొనుచు; దూఱుదురు = చొరబడెదరు; భయంబు - భయంబున్ = బెదురు; లేక = లేకుండ; తోరపుటిరవుల్ - తోరపు = గొప్పపైన; ఇరవుల్ = పొదరిండ్లలోకి; జాఱుదురు = జారెదరు; ఘనశిలాతతి - ఘన = పెద్దపెద్ద; శిలాతతిన్ = చాపరాళ్ళమీద; మీఱుదురెన్నంగరాని - మీఱుదురు = ఒకరినొకరు మించుదురు; ఎన్నంగరాని = ఎంచవీలుకాని; మెలఁకువల - మెలకువలన్ = మెలకువలతో; నృపా = రాజా.

10.1-432-వ.| అంతనొక్కనాడు - అంతన్ = అప్పుడు; యమునాతీరంబుననా - యమునా = యమునానదీ; తీరంబునన్ = తీరమునందు; ఆ = ఆ; కుమారులు = బాలకులు; గోపకుమారులుందారునుగ్రేపుల - గోపకుమారులున్ గొల్లపిల్లలు; తారును తాము; క్రేపులన్ = దూడలను; మేపనొక్క - మేపన్ = మేపుతుండగ; ఒక్క = ఒకానొక; రక్కసుండు = రాక్షసుడు; క్రేపురూపంబున - క్రేపు = ఆవుదూడ; రూపంబునన్ = ఆకృతితో; వచ్చి = చేరి; వారల - వారలన్ = వారిని; హింసింపందలంచి - హింసింపన్ = సంహరించవలెనని; తలంచి = భావించి.

10.1-433-క.| క్రేపుల = ఆవుదూడల; యఱ్ఱులు - అఱ్ఱులున్ = మెడలను; నాకుచుఁగ్రేపులలోనిదియె - నాకుచున్ = నాకుతూ; క్రేపుల = అన్నిదూడలలోను; ఇదియె = ఇదే; మంచి = మంచి; క్రేపనఁగఁగడుంజూపట్టె - క్రేపు = దూడ; అనగన్ = అన్నట్లుగా; కడున్ = మిక్కలి; చూపట్టె = కనబడి; భక్తసంగతిఁగ్రేపై - భక్తసంగత = తనభక్తుల; సంగతిన్ = వెంట; క్రేపు =

దూడ; ఐ = అయ్యి; చనువాని = వెళ్ళెడివానిని; మ్రోలఁగ్రేపై - మ్రోలన్ = ఎదుట; క్రేపు = దూడ; ఐ = అయ్యి; తిరిగెన్ = సంచరించెను.

10.1-434-వ.| వానినెఱింగి - వానిన్ = అతనిని; ఎఱింగి = తెలిసికొని; కృష్ణుండు = కృష్ణుడు; రామునకుంజెప్పి - రామున్ = బలరామున; కున్ = కు; చెప్పి = చెప్పి.

10.1-435-చ.| ఇది = ఇది; యొుక - ఒక = ఒకానొక; మంచిలేగ - మంచి = మంచి; లేగ = లేగదూడ; వినుండెంతయు నొప్పెడి నంచుదాని - వినుండు = వినండి; ఎంతయున్ = మిక్కలి; ఒప్పెడిన్ = అందముగనున్నది; అంచున్ = అనుచు; దాని = దానిని; తత్పదములు - తత్ = ఆ; పదములున్ = కాళ్ళు; తోఁకయున్ - తోకయున్ = తోక; బిగియఁబట్టి - బిగియన్ = గట్టిగా; పట్టి = పట్టుకొని; చెలంగి = చెలరేగి; వెలంగమ్రానితోఁజదియఁగనొక్క - వెలంగ = వెలగ; మ్రాని = చెట్టుబోదె; తోన్ = తోటి; చదియగన్ = నలియునట్లు; ఒక్క = ఒకానొక; పెట్టుగొని - పెట్టు = దెబ్బ; కొని = కొట్టి; చంపెఁగుమారుఁడు - చంపెన్ = సంహారించెను; కుమారుడు = బాలకృష్ణుడు; లేఁగరక్కసుంగుదులుకొనంగ - లేగరక్కసున్ = వత్సాసురుని; కుదులుకొనంగ = ముడుచుకుపోయేటట్లు; బాలకులు = గోపబాలురు; కోయని - కో = కో; అని = అని; యార్వనఖర్వలీలతోన్ - ఆర్వన్ = అరచుచుండగ; అఖర్వలీల = అవలీలయత్నము; తోన్ = తోటి.

10.1-436-వ.| ఇట్లు = ఈ విధముగ; రక్కసుండు = రాక్షసుడు; ప్రేటుపడి = చనిపోయి; విశాలంబగు - విశాలంబు = పెద్దది; అగు = ఐన; సాలంబుతో - సాలంబు = మాను; తోన్ = తోటి; నేలంగూలెను - నేలంగూలెన్ = మరణించెను; అప్పుడు = ఆ సమయమునందు.

10.1-437-క.| గొంగడులెగురఁగ - గొంగడులు = కంబళ్ళు, రగ్గులు; ఎగురగన్ = పైకెగురునట్లు; వైచుచుఁజంగున - వైచుచున్ = వేయుచు; చంగునన్ = చెంగుమని; దాఁటుచునుజెలఁగి - దాటుచునున్ = ఎగిరిదాటుతూ; చెలగి = విజృంభించి; చప్పటలిడుచుంబొంగుచుఁగృష్ణునిబొగడుచుఁద్రుంగిన - చప్పటలు = చప్పట్లు; ఇడుచున్ = కొట్టుతూ; పొంగుచున్ = ఉప్పొంగుతు; కృష్ణుని = బాలకృష్ణుని; పొగడుచున్ = స్తుతించుచు; త్రుంగిన = చచ్చిపోయిన; రక్కసునిఁజూచి - రక్కసునిన్ = రాక్షసుని; చూచి = కనుగొని; త్రుళ్ళిరి = గర్వించిగంతులువేసిరి; కొమరుల్ = బాలకులు.

10.1-438-వ.| ఆసమయంబున - ఆ సమయంబునన్ = అప్పుడు; వేలుపులువిరులవానలుగురియించిరప్పుడు - వేలుపులు = దేవతలు; విరుల = పూల; వానలు = జల్లులు; కురియించిరి = కురిపించిరి; ఈ = ఈ; విధంబునన్ = విధముగ;

10.1-439-క.| వత్సముల - వత్సములన్ = ఆవుదూడలను {వత్సము - ఒక సంవత్సరములోపు దూడ}; పగిది - పగిదిన్ = వలెనే; జగముల - జగములన్ = లోకములను; వత్సలతన్ = వాత్సల్యముతో; మనుపఁజూచువాఁడై - మనుపన్ = కాపాడవలెనని; చూచువాడు = పూనునట్టివాడు; ఐ = అయ్యి; యుంటన్ - ఉంటన్ = ఉండుటచే; వత్సముల -

వత్సములన్ = దూడలను; **మేపుచుండియు** - మేపుచుండియున్ = మేపుతున్నను; **వత్సాసురుఁజంపె** - వత్సారున్ = వత్సుడు అనెడి రాక్షసుని; చంపెన్ = సంహరించెను; **భక్తవత్సలుఁడధిపా** - భక్తవత్సలుడు = శ్రీకృష్ణుడు {భక్తవత్సలుడు - భక్తుల ఎడ వాత్సల్యము కలవాడు, విష్ణువు}; అధిపా = రాజా.

10.1-440-వ.| **మఱియునొక్కనాడు** - మఱియున్ = ఇంకను; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; రేపకడ = ఉదయమే; గోపకుమారులు = గొల్లపిల్లలు; **క్రేపులంగొంచునడవికింజని** - క్రేపులన్ = ఆవుదూడలను; కొంచున్ = తీసుకొని; అడవి = అడవి; కిన్ = కి; చని = వెళ్ళి; **యెండంబడి** - ఎండన్ = ఎండకు; పడి = గుఱై; **మెండుకొనినదప్పి** - మెండుకొనిన = అధికమైన; దప్పిన్ = దాహముతో; బెండుపడిన = నీరసించిపోగా; తమతమ = వారివారి; **లేఁగకదుపులనేర్పరించి** - లేగ = లేగదూడల; కదుపులన్ = సమూహములను; ఏర్పరించుకొని = విభజించుకొని; నిలువరించుకొని = నిలుపుకొని; కలంకంబు = బురద; లేని = లేనట్టి; **యొక్క** - ఒక్క = ఒకానొక; **కొలంకున** - కొలంకునన్ = చెరువలో; **నీరుద్రావించి** - నీరున్ = నీటిని; ద్రావించి = తాగించి; తారును = వారుకూడ; **జలపానంబుఁజేసి** - జలపానంబు = నీళ్ళుతాగుట; చేసి = చేసి; **వచ్చునెడనందు** - వచ్చున్ = వచ్చెడి; ఎడన్ = సమయము; అందు = అందు.

10.1-441-క.| అకలంకులు = కపటమెరుగనివారు; **బాలురుగనిరకుటిల** - బాలురున్ = పిల్లలు; కనిరి = చూసితిరి; అకుటిల = వాడితగ్గుటలేని; **దంభోళిహత** - దంభోళి = వజ్రాయుధముచేత; హత = కొట్టబడిన; **సితాద్రి** - సిత = తెల్ల; అద్రి = పర్వతపు; శిఖర = శిఖరము; రూపకమున్ = ఆకృతిగలదానిని; **హరిహింసారంభకమున్** - హరిన్ = బాలకృష్ణుని; హింసా = చంపెడి; ఆరంభకమున్ = ప్రయత్నము కలదానిని; బకమున్ = కొంగను; **విశాలభయదాంబకమున్** - విశాల = పెద్ద; భయద = భయముకలిగించెడి; అంబకమున్ = కన్నులు కలదానిని.

10.1-442-వ.| కని = చూసి; దాని = దాని యొక్క; **యొడలిపొడవునకు** - ఒడలి = దేహపు; పొడవున్ = భారీతనమున; కున్ = కు; **వెఱఁగుపడి** - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; చూచుచుండ = చూస్తుంగా.

10.1-443-ఆ.| ఎల్ల = అన్ని; పనులు = వ్యాపారములు; మాని = విసర్జించి; **యేకాగ్రచిత్తుఁడై** - ఏకాగ్రచిత్తుడు = మనసులగ్నమైనవాడు; ఐ = అయ్యి; **మౌనివృత్తినితర** - మౌని = మునుల; వృత్తిన్ = వలె; ఇతర = అన్యమైన; మతము = ఆలోచనలు; విడిచి = వదలిపెట్టి; **వనములోన** - వనము = అడవి; లోనన్ = అందు; నిలిచి = నిలబడి; **వనజాక్షుపైఁదృష్టి** - వనజాక్షున్ = కృష్ణుని {వనజాక్షుడు - వనజము (పద్మము)లవంటి అక్షుడు (కన్నులుగలవాడు), కృష్ణుడు}; పైన్ = మీద; దృష్టి = మనసును; చేర్చి = లగ్నముచేసి; **బకుఁడు** - బకుడు = బకాసురుడు; తపసి = తపసుల; **చెలువుఁదాల్చె** - చెలువున్ = రీతిని; తాల్చెన్ = ధరించెను.

10.1-444-వ.| **ఇవ్విధంబుననొదుగుపెట్టుకొని** - ఈ = ఈ; విధంబునన్ = లాగున; ఒదుగుపెట్టుకొని = పొంచి; **యుండి** - ఉండి = ఉండి.

10.1-445-ఉ.| **చంచువుదీఁటి** - చంచువున్ = ముక్కు; దీటి = సవరించుకొని; పక్షములు = రెక్కలు; **జల్లున** - జల్లునన్ = చటుక్కున; విచ్చి = విప్పుకొని; **పదంబులెత్తి** - పదంబులన్ = కాళ్ళు; ఎత్తి = ఎత్తి; **కుప్పించినభంబుపైకెగసి** - కుప్పించి = గెంతి; నభంబున్ = ఆకాశముపైపున; కున్ = కి; ఎగిసి = ఎగిరి; భీషణ = భయంకరమైన; ఘోషణ = గట్టిధ్వనిగల; వక్త్రుడై = నోరుగలవాడు; ఐ = అయ్యి; **విజృంభించి** - విజృంభించి = రెచ్చిపోయి; **గరుత్సమీరమున** - గరుత్ = రెక్కల; సమీరమునన్ = గాలిచేత; **భిన్నములై** - భిన్నములు = విరిగిపోయినవి; ఐ = అయ్యి; **తరులోలిఁగూలఁగా** - తరులు = చెట్లు; ఓలిన్ = వరుసగా; కూలఁగా = పడిపోగా; మించి = అతిశయించి; **బకాసురుండొడిసి** - బకాసురుండు = బకాసురుడు; ఒడిసి = ఒడిసిపచ్చుకొని; **మ్రింగె** - మ్రింగెన్ = మింగివేసెను; **సహిష్ణునిఁజిన్నికృష్ణునిన్** - సహిష్ణునిన్ = కృష్ణుని {సహిష్ణుడు - సుఖదుఃఖముల మానావమానముల జ్ఞానాజ్ఞానముల ఎడ మిక్కలి ఓర్పుగలవాడు , ద్వంద్వాతీతుడు, విష్ణువు}; చిన్ని = బాల; కృష్ణునిన్ = కృష్ణుని.

10.1-446-క.| **సంగడి** - సంగడిన్ = గుత్తగుచ్చి; **లోకములన్నియు** - లోకములు = లోకములను; అన్నియున్ = ఎల్లను; **మ్రింగుచుఁగ్రక్కుచును** - మ్రింగుచు = లయముచేసుకొనుచు; క్రక్కుచు = బహిర్గతముచేయుచు; బయల = ప్రకాశముగ; **మెలఁగించుచునువ్వొంగెడు** - మెలగించుచును = ప్రవర్తింపజేయుచు; ఉవ్వొంగెడు = సంతోషించుచుండునట్టి; **వేడుకకాఁడటు** - వేడుకకాడు = వినోదములు కలవాడు; అటు = అలా; మ్రింగుడుపడె = మింగబడెను; **బకునిచేత** - బకుని = బకాసురుని; చేతన్ = వలన; **మీఁదెఱిఁగి** - మీదన్ = జరగబోయెడిది; ఎఱిగి = తెలిసి; నృపా = రాజా {నృపుడు - నరులను పాలించువాడు, రాజు}.

10.1-447-క.| **దనుజుఁడు** - దనుజుడు = రాక్షసుడు; **మ్రింగినఁగృష్ణునిఁగనలేక** - మ్రింగినన్ = మింగివేయగా; కృష్ణునిన్ = కృష్ణుడిని; కనలేక = చూడలేక; **బలాది** - బల = బలరాముడు; ఆది = మున్నగు; **బాలకప్రముఖులచేతనులై** - బాలక = గొల్లపిల్లలలో; ముఖ్యులు = ప్రముఖులు; అచేతనులు = చేష్టలుడిగినవారు; ఐ = అయ్యి; **వెఱఁగందిరి** - వెఱగు = దిగ్భ్రమ; అందిరి = చెందిరి; **చయ్యనఁబ్రాణములేని** - చయ్యన = చటుక్కున; ప్రాణములు = ప్రాణములు; లేని = పోయిన; **యింద్రియంబుల** - ఇంద్రియంబుల = ఇంద్రియముల; భంగిన్ = వలె.

10.1-448-వ.| అట్లు = ఆ విధముగ ; మ్రింగుడుపడి = మింగబడి; **లోనికింజనక** - లోనికిన్ = కడుపులోకి; చనక = వెళ్ళకుండ.

10.1-449-శా.| **కంఠోపాంతము** - కంఠ = గొంతుక; ఉపాంతమున్ = లోపల (అంగిలి) అందు; దౌడలున్ = చెంపలలోపలనుండి; **మెఱిముచుంగాలాగ్ని** - నెరియుచున్ = నిండుగవ్యాపించుచు; కాలాగ్ని = ప్రళయాగ్ని; **చందంబునం** - చందంబునన్ = వలె; **కుంఠీభూతుఁడుగాక** - కుంఠీభూతుఁడు = అణగియుండువాడు; కాకన్ = కాకుండగా; **వేండ్రమగునా** - వేండ్రము = తపింపజేయువాడు; అగున్ = ఐన; ఆ = ఆ యొక్క; గోపాలబాలున్ = బాలకృష్ణుని; జయోత్కంఠున్ = గెలవనుత్సహించువానిని; **బ్రహ్మగురున్మహామహిముఁజక్కంమ్రింగరాదంచు** - బ్రహ్మ = బ్రహ్మదేవునికి;

గురున్ = తండ్రి యైనవానిని; మహా = గొప్ప; మహిమున్ = మహిమలుగలవానిని; చక్కన్ = అనువుగా; మ్రింగరాదు = మింగుటవీలుకాదు; అంచున్ = అనుచు; నొల్లుంతంటాడుచు = నిందించుచు; వాఁడుగ్రక్కె - వాడున్ = అతడు; గ్రక్కెన్ = వెళ్ళగ్రక్కెను; వెడలన్ = బయటకు; లోకంబశోకంబుగన్ - లోకంబు = సమస్తప్రాణులు; అశోకంబుగన్ = విచారములేనివగునట్లు.

10.1-450-క.| గ్రక్కి = వెడలగ్రక్కి; మహాఘోషముతోఁజక్కగఁదనుఁబొడువరాఁగఁజంచులు - మహా = గొప్ప; ఘోషము = అరుపుల; తోన్ = తోటి; చక్కగన్ = చక్కగా; తన్నున్ = తనను; పొడవరాగ = పొడవటోగా; చంచులు = ముక్కుపుటములు; రెండున్ = రెంటిని (2); స్రుక్కగఁబట్టి - స్రుక్కన్ = లొంగునట్లు; పట్టి = పట్టుకొని; తృణము = గడ్డిపోచ; క్రియగ్రక్కున - క్రియన్ = వలె; గ్రక్కున = చటుక్కున; హరిచీరె - హరి = కృష్ణుడు; చీరెన్ = చీల్చివేసెను; బకునిఁగలహోత్సుకునిన్ - బకుని = బకాసురుని; కలహ = కయ్యానికి; ఉత్సుకునిన్ = కాలుదువ్వువానిని.

10.1-451-వ.| అప్పుడా - అప్పుడు = అప్పుడు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; నందనందనుమీఁద - నందనందను = బాలకృష్ణుని {నందనందనుడు - నందునియొక్క నందనుడు (కొడుకు), కృష్ణుడు}; మీదన్ = పైన; వేలుపులు = దేవతలు; చాలపులుగా - చాలుపులుగాన్ = జల్లులుగా; నందనమల్లికాది - నందన = నందనవనములోని; మల్లిక = మల్లెలు; ఆది = మున్నగు; కుసుమవర్షంబులు - కుసుమ = పూల; వర్షంబులున్ = వానలను; హర్షంబునంగురియించిరి - హర్షంబుననన్ = సంతోషముతో; కురియించిరి = జల్లిరి; దేవ = దేవతా; వాద్యంబులు - వాద్యంబులున్ = వాయిద్యములు; మొరసె - మొరసెన్ = మోగినవి; రామాది - రామ = బలరాముడు; ఆది = మున్నగు; గోపకుమారులు = గొల్లపిల్లలు; ప్రాణంబులతోఁగూడిన - ప్రాణంబులన్ = జీవముల; తోన్ = తోటి; కూడిన = కలిగియున్న; యింద్రియంబులుంబోలెఁగ్రమ్మఱ - ఇంద్రియంబులున్ = ఇంద్రియముల; పోలెన్ = వలె; క్రమ్మఱన్ = మరల; కృష్ణునింగని - కృష్ణునిన్ = బాలకృష్ణుని; కని = కనుగొని; రమ్మని - రమ్ము = దగ్గరకురమ్ము; అని = అని; కౌఁగిలించుకొని - కౌగలించుకొని = కౌగలించుకొని; కృష్ణసహితులయి - కృష్ణ = కృష్ణునితో; సహితులు = కూడినవారు; అయి = ఐ; లేఁగదాఁటుల - లేగ = చిన్నదూడల; దాటులన్ = గుంపులను; మరల = మళ్ళీ; దాఁటించుకొని - దాటించుకొని = తోలుకొని; మందగమనంబున = మెల్లనినడకతో; మందకరిగిరి - మందకున్ = పల్లెకు; అరిగిరి = వెళ్ళిరి; వారలచేతనా - వారల = వారి; చేతన్ = వలన; ఆ = ఆ యొక్క; వృత్తాంతంబంతయు - వృత్తాంతంబు = జరిగినది; అంతయున్ = సమస్తమును; విని = విని; వెఱంగుపడి = ఆశ్చర్యపోయి; గోపగోపికాజనంబులు - గోప = యాదవులు; గోపికా = యాదవస్త్రీల; జనంబులు = సమూహములు.

10.1-452-క.| ఆపదలమీఁదనాపదలీ - ఆపద = ప్రమాదము, విపత్తు; మీదన్ = తరువాత; ఆపదలు = విపత్తులు; ఈ = ఈ; పాపనిఁజెంది - పాపనిన్ = కుర్రవానికి; చెంది = కలిగి; తొలఁగెనీ - తొలగెన్ = తప్పిపోయినవి; ఈ = ఈ; యర్భకుపై - అర్భకుని = పిల్లవాని; పైన్ = మీద; పేపడిన = కలియబడిన; ఖలులు - ఖలుల = దుష్టులు; దహనుని = మంటల; వైపున

- వైపున్ = లోనికి; శలభముల = మిడుతల; **పగిదిఁబడిరిధరిత్రిన్** - పగిదిన్ = వలె; పడిరిధరిత్రిన్ = నేలకూలిపోయిరి, చచ్చిరి.

10.1-453-వ.| అని = అని; పలికిరి = అనుకొనిరి; **మఱియునా** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ ప్రసిద్ధులైన; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; **క్రేపులంగాచుతఱి** - క్రేపులన్ = ఆవుదూడలను; కాచు = మేపెడి, పాలించెడి; తఱిన్ = సమయమునందు.

10.1-454-సీ.| **కపులమై** - కపులము = వానరులము; ఐ = అయ్యి; **జలరాశిఁగట్టుదమా** - జలరాశిన్ = వారధిని; కట్టుదుమా = కడదామా; **యని** - అని = అని; **కట్టుదురడ్డంబు** - కట్టుదరు = నిర్మించెదరు; అడ్డంబు = అడ్డకట్ట, ఆనకట్ట; **కాలువలకు** - కాలువలు = కాలువలు; కున్ = కు; **మునులమై** - మునులము = ఋషులము; ఐ = అయ్యి; **తపములు** - తపములున్ = తపస్సులు; మొనయుదమా = గట్టిగాచేద్దామా; **యని** - అని = అని; **మౌనులై** - మౌనులు = మాట్లాడనివారు; ఐ = అయ్యి; **యుందురు** - ఉందురు = ఉంటారు (కొంతసేపు); **మాటలేక** - మాటలేకన్ = మాట్లాడుటకుండగ; **గంధర్వవరులమై** - గంధర్వ = గాయక; వరులము = శ్రేష్ఠులము; ఐ = అయ్యి; **గానవిద్యలు** - గాన = పాటలుపాడుటయందు; విద్యలు = నేర్పులు; **మీఱఁబాడుదమా** - మీఱన్ = అతిశయించునట్లు; పాడుదమా = పాడుదామా; **యని** - అని = అని; **పాడఁజొత్తురప్సరోజనులమై** - పాడన్ = పాటలుపాడుట; చొత్తురు = మొదలిడుదురు; అప్సరస్ = అప్సరస; జనులము = సమూహములు; ఐ = అయ్యి; **యాడుదమా** - ఆడుదమా = నృత్యములుచేద్దామా; **యని** - అని = అని; **యాఁడు** - ఆడు = స్త్రీల; **రూపముఁదాల్చి** - రూపమున్ = ఆకృతి; తాల్చి = ధరించి; **యాఁడఁజనుదురమర** - ఆడన్ = నాట్యమాడుట; చనుదురు = మొదలిడుదురు; అమర = దేవతలు.

10.1-454.1-ఆ.| **దైత్యవరులమై** - దైత్య = రాక్షసులు; వరులము = శ్రేష్ఠులము; ఐ = అయ్యి; **యబ్ధిఁద్రత్తమా** - అబ్ధిన్ = సముద్రమును; త్రత్తమా = చిలికెదమా; **యని** - అని = అని; **సరోవరముల** - సరోవరములన్ = చెరువుల; **యందు** - అందున్ = లో; హస్త = చేతులు యనెడి; **దండచయముఁద్రిప్పి** - దండ = కర్రల; చయమున్ = సమూహములను; త్రిప్పి = తిప్పి; తరుతురు = తుళ్ళించెదరు; తమ = వారి; **యీడు** - ఈడు = తోటి; **కొమరులనుచరింపఁగొమరుమిగుల** - కొమరులు = పిల్లలు; అనుచరింపన్ = అలానేచేయుచుండగా; కొమరులు = అందములు; మిగులన్ = అతిశయించునట్లు.

10.1-455-వ.| **అంతనొక్కనాఁడు** - అంతన్ = అటుపిమ్మట; ఒక్క = ఒకానొక; నాడున్ = దినమున; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులున్ = కృష్ణుడులు; **కాంతారంబున** - కాంతారంబునన్ = అడవిలో; **బంతిచల్దులుగుడువనుద్యోగించి** - బంతి = సామూహిక; చల్దులు = చద్దితినుటలు; కుడువన్ = తినవలెనని; ఉద్యోగించి = అనుకొని; **ప్రొద్దునలేచిగ్రద్దనందమ** - ప్రొద్దునన్ = ఉదయమే; లేచి = నిద్రలేచి; క్రద్దనన్ = శీఘ్రముగా; తమ = వారి; **యింటిలేఁగకదుపులంగదలించి** - ఇంటి = ఇంటికిచెందిన; లేగ = ఆవుదూడల; కదుపులన్ = గుంపులను; కదలించి = వెడలదోలి; **సురంగంబులగు** - సురంగంబులు = సొరంగమువంటివి; అగు = ఐన; **శృంగంబులు** - శృంగంబులున్ = కొమ్ముబూరాలను; **పూరించిన** - పూరించినన్ =

ఊదగా; విని = విని; మేలుకని = నిద్రలులేచి; **సంరంభంబున** - సంరంభంబునన్ = సంబరముగా; **గోపడింభకులు** - గోప = యాదవుల; డింభకులు = పిల్లలు; **చలిదికావడులు** - చలిది = చద్ది; కావిడులున్ = కావిళ్ళను {కావిడి - రెండు కొసలలోను వస్తువులుంచుకొనెడి చిక్కములుకల భుజమున మోపుకొన వీలగు అడ్డకర్రలు}; **మూఁపునవహించి** - మూపునన = భుజములందు; వహించి = ధరించి; **సజ్జంబులగు** - సజ్జంబులు = మంచిరుచిగలవి; అగు = ఐన; **కజ్జంబులుగట్టుకొని** - కజ్జంబులు = భక్ష్యములను; కట్టుకొని = కట్టలుకట్టుకొని; పదత్రాణ = చెప్పులు; **వేత్రదండంధరులయి** - వేత్రదండ = బెత్తములు; ధరులు = ధరించినవారు; అయి = ఐ; **లెక్కకు** - లెక్క = లెక్కపెట్టుట; కున్ = కు; **వెక్కసంబైన** - వెక్కసంబు = వీలుకానివి; ఐన = అయిన; తమతమ = వారివారి; **క్రేపుకదుపులంజప్పుడించి** - క్రేపు = ఆవుదూడల; కదుపులన్ = గుంపులను; చప్పుడించి = అరచుచు; **రొప్పుకొనుచుగాననంబుఁజొచ్చి** - రొప్పుకొనుచు = తోలుకొనుచు; కాననంబున్ = అడవిని; చొచ్చి = చేరి; కాంచన = బంగారు; మణి = రత్నాల; పుంజ = సమూహముల; **గుంజాది** - గుంజ = గురువింద; ఆది = మున్నగువాని; భూషణ = ఆభరణములచే; **భూషితులయ్యును** - భూషితులు = అలంకరింపబడినవారు; అయ్యును = అయినప్పటికిని; ఫల = పళ్ళు; కుసుమ = పూలు; కోరక = మొగ్గలు; పల్లవ = చిగుళ్ళు; వల్లరులు = గుత్తులను; **తొడవులుగానిడుకొని** - తొడవులు = అలంకారములు; కాన్ = అగునట్లు; ఇడుకొని = పెట్టుకొని; **కొమ్ములిమ్ముగఁబూరించుచు** - కొమ్ములు = కొమ్ముబూరాలను; ఇమ్ముగా = గట్టిగా; పూరించుచున్ = ఊదుతూ; **వేణువులూఁదుచుఁదుమ్మెదలంగూడి** - వేణువులున్ = పిల్లనగ్రోవులను; ఊదుచున్ = ఊదుతూ; తుమ్మెదలన్ = తుమ్మెదలతో; కూడి = పాటు; **పాడుచు** - పాడుచున్ = పాడుతు; **మయూరంబులతోడంగూడి** - మయూరంబుల్ = నెమళ్ళ; తోడన్ = తోటి; కూడి = కలిసి; **యాడుచుఁబికంబులంగలసి** - ఆడుచున్ = నాట్యములాడుతూ; పికంబులన్ = కోయలలతో; కలసి = కూడి; కూయుచు = కూయనుచు; **శుకంబులంజేరి** - శుకంబులన్ = చిలుకలతో; చేరి = పాటు; **రొదలుజేయుచుఁబులుగుల** - రొదలుజేయుచు = అరచుచు; పులుగుల = (ఎగురుతున్న) పక్షుల; **నీడలంబాఱుచుఁబొదరిండ్లందూఱుచు** - నీడలన్ = నీడలతోపాటు; పాఱుచున్ = పరుగెడుతు; పొదరిండ్ల = పొదరిళ్ళలో; దూఱుచున్ = చొరబడుతూ; **సరాళంబులగు** - సరాళంబులు = పెద్దవి; అగు = ఐన; **వాఁగులుగడచుచు** - వాగులున్ = ఏరులను; కడచుచున్ = దాటుతూ; మరాళంబుల = హంసల; **చెంత** - చెంతన్ = పక్కలను; **నడచుచు** - నడచుచున్ = నడుస్తూ; **బకమ్ములంగని** - బకమ్ములన్ = కొంగలను; కని = చూసి; **నిలుచుచు** - నిలుచుచున్ = నిలబడుతు; **సారసంబులంజోపి** - సారసంబులన్ = బెగ్గురుపక్షులను; జోపి = తరమి; **యలంచుచు** - అలంచుచు = బెదరించుచు; **నదీజలంబులందోఁగుచుఁదీగె** - నదీ = ఏరులలోని; జలంబులన్ = నీటిలో; తోగుచున్ = మునుగుతూ; తీగె = లతల; **యుయ్యెలలనూఁగుచు** - ఉయ్యెలలన్ = ఉయ్యాలలందు; ఊగుచున్ = ఊగుతూ; **పల్లంబులండాగుచు** - పల్లంబులన్ = గోతులలో; డాగుచున్ = దాగికొనుచు; **దూరంబులకేగుచుఁగపుల** - దూరంబులు = ఎక్కువదూరములు; ఏగుచున్ = వెళ్ళుతు; కపుల = కోతుల; **సంగడిఁదరువులెక్కుచు** - సంగడిన్ = తోపాటు; తరువులు = చెట్లు; ఎక్కుచున్ = ఎక్కుతు; **ఫలంబులు** - ఫలంబులున్ = పళ్ళు; మెక్కుచు = ఎక్కువగాతినుచు; **రసంబులకుంజొక్కుచు** - రసంబులు = రుచుల; కున్ = కు; చొక్కుచున్ = పరవశించిపోతూ; **నింగికిన్నిక్కుచు** - నింగి = ఆకాశమున; కున్ = కు; నిక్కుచు = గెంతుతు; **నీడలు** - నీడలున్ = నీడలను; చూచి = చూసి; **నవ్వుచుఁగయ్యంబులకుఁగాలుదువ్వుచు** - నవ్వుచున్ = నవ్వుతు;

కయ్యంబులు = కలహములు; కున్ = కు; కాలుదువ్వుచు = ఉరుకుచు; చెలంగుచు - చెలంగుచున్ = చెలరేగిపోతూ; మెలంగుచు - మెలంగుచున్ = తిరుగుతూ; వ్రాలుచు = వంగుతూ; సోలుచు - సోలుచున్ = తూగుతూ; బహుప్రకారంబుల - బహు = అనేక; ప్రకారంబులన్ = రీతుల; శరీరవికారంబులుజేయుచు - శరీర = అవయవములు; వికారంబులున్ = తిప్పుటలు; చేయుచున్ = చేస్తూ; మఱియును = అంతేకాకుండా.

10.1-456-క.| ఒకనొకని = ఒకానొకని యొక్క; చల్దికావిడినొకఁడొకఁడడకించి - చల్ది = చద్ది; కావిడిన్ = కావిడిని; ఒకడొకడు = ఒకానొకడు; అడకించి = వంచించి; దాఁచునొకఁడొకఁడది - దాచున్ = దాచివేయును; ఒకడొకడు = ఒకానొకడు; అది = దానిని; వేఱొకడొకని = మరింకొకని; మొఱఁగికొని - మొఱగికొని = చాటుచేసుకొని; చనునొకడొకఁడదిదెచ్చి - చనున్ = పారిపోవును; ఒకడొకడు = ఒకానొకడు; అది = దానిని; తెచ్చి = తీసుకొనివచ్చి; యిచ్చునుర్వీనాథా - ఇచ్చున్ = ఇచ్చును; ఉర్వీనాథా = రాజా {ఉర్వీనాథుడు - ఉర్వి (భూమి)కి నాథుడు, రాజు}.

10.1-457-క.| ఒక్కఁడు - ఒక్కడు = ఒకానొకడు; మున్నేమఱి - మున్ను = ముందుకి; ఏమఱి = పరాకుపడి; చననొక్కఁడుబలు - చనన్ = పోగా; ఒక్కడున్ = ఒకానొకడు; పలు = పెద్ద; బొబ్బపెట్టునులికిపడన్ - బొబ్బన్ = కేకలు; పెట్టున్ = వేయును; ఉలికిపడన్ = ఉలికిపడునట్లుగా; వేఱొక్కఁడు - వేఱొక్కడు = మరింకొకడు; మిట్టి = అతిశయించి; తటాలుననొక్కని - తటాలున = చటుక్కున; ఒక్కని = ఒకానొకని; కనుదోయి - కను = కళ్ళు; దోయి = రెంటిని (2); మూయునొక్కఁడు - మూయున్ = చేతులతో కప్పివేయును; ఒక్కడున్ = ఒకానొకడు; నగఁగన్ - నగగన్ = నవ్వుతుండగా.

10.1-458-క.| తీపుగల - తీపు = తియ్యదనము; కల = ఉన్న; కజ్జమన్యుఁడు - కజ్జమున్ = భక్ష్యమును; అన్యుడు = ఇంకొకడు; కోపింపఁగనొడిసి - కోపింపన్ = కోపపడునట్లుగా; ఒడిసి = లాగి; పుచ్చుకొని = తీసుకొని; త్రోపాడంబైపడి - త్రోపాడన్ = తోయగా; పైపడి = మీదపడి; యదిగొని - అది = దానిని; కొని = తీసుకొని; యొక్కడు - ఒక్కడు = ఒకానొకడు; క్రేపులలోనిట్టునట్టుఁగికురించు - క్రేపుల = ఆవుదూడల; లోన్ = మధ్యలో; ఇట్టునట్టు = ఇటునటు; కికురించున్ = తప్పించుకొంటుతిరుగును; నృపా = రాజా.

10.1-459-క.| వనజాక్షుఁడు - వనజాక్షుడు = కృష్ణుడు; మున్నరిగిన - మున్ను = ముందుకు; అరిగినన్ = పోగా; మునుపడఁగానతని - మునుపడన్ = ముందుగా; అతనిన్ = అతనిని; నేనె = నేనే; ముట్టెదననుచుంజని - ముట్టెదన్ = ముట్టుకొనెదను; అనుచున్ = అంటూ; చని = వెళ్ళి; మునుముట్టని - మును = ముందుగా; ముట్టని = ముట్టుకొనని; వానిన్ = అతనిని; మునుముట్టిన - మును = ముందుగా; ముట్టిన = ముట్టుకొన్న; వాఁడు - వాడు = అతను; నవ్వు - నవ్వున్ = ఎగతాళిచేయును; మొనసి = పూని; నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నరులకు ఇంద్రుని వంటి వాడు, రాజు}.

10.1-460-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ.

10.1-461-ఉ.| ఎన్నడునైన - ఎన్నడున్ = ఎప్పుడు; ఐనన్ = కూడా; యోగివిభులెవ్వని - యోగి = ఋషులలో; విభులు = శ్రేష్ఠులు ఐనను; ఎవ్వని = ఎవరి యొక్క; పాద = కాలి; పరాగమింతయుంగన్నులఁగానరట్టి - పరాగమున్ = దుమ్మురేణువులు; ఇంతయున్ = కొంచముకూడ; కన్నులన్ = కళ్ళతో; కానరు = చూడలేరో; అట్టి = అటువంటి; హరిఁగౌఁగిటఁజేర్చుచుఁజెట్టపట్టుచుండనవ్వుచు - హరిన్ = విష్ణుమూర్తిని; కౌగిటన్ = ఆలింగనము; చేర్చుచున్ = చేసికొనుచు; చెట్టపట్టుచున్ = కలిసితిరుగుతూ; తన్నుచున్ = సరదాగాతన్నుకొనుచు; గ్రుద్దుచున్నగుచుఁ దద్దయుఁబైపడి - గ్రుద్దుచున్ = సరదాగాకొట్టుకొనుచు; నగుచున్ = నవ్వుకొనుచు; తద్దయున్ = అస్తమాను; పైపడుచున్ = మీదపడుతు; కూడియాడుచుంమన్ననజేయ - కూడి = కలిసిత; ఆడుచున్ = ఆడుకొనుచు; మన్ననజేయన్ = మన్నించుటకు; వల్లవకుమారులభాగ్యములింత - వల్లవ = యాదవ; కుమారుల = పిల్లల; భాగ్యములు = అదృష్టములు; ఇంత = ఎంత ఎక్కువగా; యొప్పునే - ఒప్పునే = చక్కగాకలిగెనవోకదా.

10.1-462-క.| విందులకును - విందుల్ = చుట్టములు, జ్ఞానులు; కును = కు; బ్రహ్మాసుఖానందంబై - బ్రహ్మ = అత్యధికమైన; సుఖ = సౌఖ్యము; ఆనందంబున్ = ఆనందముకలిగించునది; ఐ = అయ్యి; భక్తగణమునకు - భక్త = భక్తుల; గణమున్ = సమూహముల; కున్ = కు; దైవతమై - దైవతము = మిక్కిలిసేవింపదగినవాడు {దైవము - దైవతరము - దైవతమము}; ఐ = అయ్యి; మందులకు - మందులు = అజ్ఞానుల; కున్ = కు; బాలుఁడగు - బాలుడు = చిన్నపిల్లవాడు; అగు = ఐన; హరి - హరిన్ = శ్రీకృష్ణుని; పొందుఁగనిరి - పొందు = చేరిక; కనిరి = పొందిరి; గొల్లలిట్టి - గొల్లలు = యాదవులు; ఇట్టి = ఇంతటి; పుణ్యులుగలరే - పుణ్యులు = పుణ్యాత్ములు; కలరే = ఉన్నారా, ఉండరు.

10.1-463-వ.| అని = అని; పలికి = తెలియజెప్పి; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు యనెడి; యోగి = యోగులలో; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-464-క.| అమరులమృతపానంబుననమరిన - అమరులు = దేవతలు; అమృత = అమృతమును; పానంబున్ = తాగుట; అమరిన = చక్కగాకలగిన; వారయ్యునేనిశాటుని - వారు = వారు; అయ్యున్ = అయినప్పటికిని; ఏ = ఏ ఒక్క; నిశాటునిన్ = రాక్షసుని {నిశాటుడు - నిశ (రాత్రి) చరించువాడు, రాక్షసుడు}; పంచత్వమునకునెదుళ్ళు - పంచత్వంబున్ = చావున {పంచత్వము - పంచభూతములకు తిరిగి చెందుట, మరణము}; కున్ = కు; ఎదుళ్ళు = ఎదురుచూచుటలు; చూతురు - చూతురున్ = చూచెదరో; తము = తమశక్తిసామర్థ్యములను; నమ్మక = నమ్మలేక; యట్టి - అట్టి = అటువంటి; యఘుఁడు - అఘుడు = అఘాసురుడు; దర్పోద్ధతుఁడై - దర్ప = గర్వము; ఉద్ధతుడు = అధికముగాకలవాడు; ఐ = అయ్యి.

10.1-465-క.| బకునికిఁదమ్ముఁడుగావున - బకుని = బకాసురుని; తమ్ముడు = చిన్నసోదరుడు; కావునన్ = కనుక; బకమరణముఁదెలిసి - బక = బకాసురుని; మరణము = చావు; తెలిసి = తెలిసికొని; కంసు - కంసున్ = కంసునియొక్క; పంపున - పంపునన్ = ఆజ్ఞప్రకారముగ; గోపాలక = యాదవుల; బాలురఁతోఁగూడను - బాలుర = పిల్లల; తోన్ = తో;

కూడన్ = కలిపి; **బకవైరినిఁద్రుంతుననుచుఁబటురోషమునన్** - బకవైరినిన్ = శ్రీకృష్ణుని {బకవైరి - బకాసురుని శత్రువు, కృష్ణుడు}; త్రుంతును = సంహరించెదను; అనుచున్ = అనుచు; పటు = తీవ్రమైన; రోషమునన్ = కోపముతో.

10.1-466-క.| బాలురు = పిల్లలే; **ప్రాణంబులు** - ప్రాణంబులున్ = పంచప్రాణములు; **గోపాలురకు** - గోపాలుర = యాదవుల; కున్ = కు; **మదగ్రజాతు** - మత్ = నా యొక్క ; అగ్రజాతున్ = అన్న యొక్క {అగ్రజాతుడు - ముందు పుట్టినవాడు, అన్న}; ప్రాణము = చావునకు; **మారీ** - మారు = బదులు; ఈ = ఈ; **బాలురఁజంపిననంతియ** - బాలురన్ = పిల్లలను; చంపినన్ = చంపివేసినచో; అంతియన్ = అది; చాలును = సరిపోవును; **గోపాలురెల్ల** - గోపాలురన్ = గొల్లలను; ఎల్లన్ = అందరు; సమసిన = నశించిన; వారల్ = వారగు.

10.1-467-వ.| అని = అని; నిశ్చయించి = నిర్ణయించుకొని; యోజనంబు = ఆమడంత; నిడుపును = పొడవు; **మహాపర్వతంబు** - మహా = గొప్ప; పర్వతంబు = పర్వతమంత; **పొడుపునుగొండతుదల** - పొడవును = ఎత్తు; కొండ = కొండల; తుదలన్ = శిఖరముల; మీఱిన = మించిన; కోఱలును = కోఱపళ్ళు; **మిన్నుదన్ని** - మిన్నున్ = ఆకాశమువరకు; తన్ని = అంటి; పన్నిన = వ్యాపించిన; నల్ల = నల్లటి; **మొగిళ్ళ** - మొగిళ్ళు = మబ్బుల; **పెల్లుగల** - పెల్లు = అతిశయము; కల = కలిగినట్టి; పెదవులును = పెదవులు; **బిలంబులకునగ్గలంబులయిన** - బిలంబులు = గుహలు; కున్ = కు; అగ్గలంబులు = మించినట్టివి; అయిన = ఐన; **యిగుళ్ళ** - ఇగుళ్ళ = పళ్ళ ఇగుళ్ళ మధ్యనగల; **సందులునంధకారబంధురంబయిన** - సందులు = ఖాళీస్థలములు; అంధకార = చీకటితో; బంధురంబు = గుడ్డివైపోయినవి; అయిన = ఐనట్టి; **వదనాంతరాళంబును** - వదన = నోటి; అంతరాళంబును = లోపలిభాగము; **దావానలజ్వాలాభీలంబయిన** - దావానల = కార్చిచ్చు; జ్వాలా = మంటలవలె; అభీలంబు = భయంకరమైనవి; అయిన = ఐనట్టి; **దృష్టిజాలంబులును** - దృష్టిజాలంబును = చూపులు; **వేఁడిమికి** - వేడిమి = ఉష్ణత్వమున; కిన్ = కు; **నివాసంబులయిన** - నివాసంబులు = ఉనికిపట్లు; అయిన = ఐనట్టి; **యుచ్ఛ్వాసనిశ్వాసంబులును** - ఉచ్ఛ్వాసనిశ్వాసంబులును = ఊపిర్లు; **మెఱయ** - మెఱయన్ = ప్రకాశించుచుండగా; **నేల** - నేలన్ = నేలమీద; నాలుకలు = నాలుకలను; పఱచుకొని = జాపిపరచి; **ఘోరంబగునజగరాకారంబున** - ఘోరంబు = భయంకరమైనది; అగు = ఐనట్టి; అజగర = కొండచిలువ; ఆకారంబునన్ = రూపముతో;

10.1-468-క.| **జాపిరములేక** - జాపిరము = జాగు, ఆలస్యము; లేకన్ = జరగకుండ; **యిప్పుడుగ్రేపుల** - ఇప్పుడు = ఇప్పుడు; క్రేపులన్ = ఆవుదూడలను; **గోపాలసుతులఁగృష్ణునితోడన్** - గోపాల = యాదవుల; సుతులన్ = పిల్లలను; కృష్ణుని = కృష్ణుని; తోడన్ = తోపాటు; **గీపెట్టఁగ** - గీపెట్టగన్ = గీపెట్టి ఏడ్చునట్లుగ; **మ్రింగెదనని** - మ్రింగెదను = మింగివేసెదను; అని = అని; పాపపు = పాపిష్టి; **రక్కసుఁడు** - రక్కసుడు = రాక్షసుడు; **త్రోవఁబడియుండె** - త్రోవన్ = దారిలో; పడి = పడుకొని; ఉండెన్ = ఉండెను; నృపా = రాజా.

10.1-469-వ.| **ఆ సమయంబున** - ఆ = ఆ; సమయంబునన్ = సమయమునందు.

10.1-470-మ.| ఒక = ఒకానొక; **వన్యాజగరేంద్రమల్లదె** - వన్య = అడవి, పెద్ద; అజగర = కొండచిలువలలో; మల్లము = పెద్దది, బలిసినది; అదె = అదిగో; **గిరీంద్రోత్సేధమై** - గిరీంద్ర = హిమాలయాలంత; ఉత్సేధము = పొడవైనది; ఐ = అయ్యి; దావపావక = కార్చిచ్చు; **కీలాపరుష** - కీలా = మంటలవంటి; పరుష = తీవ్రమైన; ప్రచండతర = మిక్కిలిచేరరాని {ప్రచండము - ప్రచండతరము - ప్రచండతమము}; **నిశ్వాసంబుతో** - నిశ్వాసంబు = ఊపిరుల; తోన్ = తోటి; ఘోర = భయంకరమైన; వహ్ని = అగ్నివలె; **కరాళాతత** - కరాళ = భీతి; ఆతత = కలిగించెడి; **జిహ్వాతోడ** - జిహ్వ = నాలుకల; తోడన్ = తోటి; మనలన్ = మనలను; **హింసింపనీక్షించుచున్** - హింసింపన్ = చంపుటకు; ఈక్షించుచున్ = ఎదురుచూచుచు; **వికటంబై** - వికటంబు = అతిపెద్దది; ఐ = అయ్యి; పడి = పడుకొని; సాగి = సాగిలబడి; **యున్నది** - ఉన్నది = ఉంది; **పురోవీథింగనుంగొంటిరే** - పురో = ఎదురుగానున్న; వీథిన్ = దారిలో; కనుంగొంటిరే = చూసారుకదా.

10.1-471-వ.| అని = అని; **యొండొరులకుంజూపుచు** - ఒండొరుల్ = ఒకరికొకర; కున్ = కు; చూపుచున్ = చూపించుకొనుచు.

10.1-472-మ.| **బకునింజంపిన** - బకునిన్ = బకాసురుని; చంపిన = సంహరించిన; **కృష్ణుఁడుండ** - కృష్ణుండు = కృష్ణుడు; ఉండన్ = ఉండగా; **మనకుంబామంచుఁజింతింపనేటికి** - మన = మన; కున్ = కు; పాము = సర్పము; అంచున్ = అనుచు; చింతింపన్ = విచారపడుట; ఏటికిన్ = ఎందుకు; **రాపోదము** - రా = రమ్ము; పోదము = వెళ్ళెదము; **దాఁటి** - దాటి = దాటుకొని; కాక = ఆలాకాకపోయినచో; **యది** - అది = అది; **కౌటిల్యంబుతో** - కౌటిల్యంబు = కుటిలత్వము; తోన్ = తోటి; మ్రింగుడున్ = మింగివేసినచో; **బకువెంటంజనుఁగృష్ణుచేతనునుచుంబద్మాక్షునీక్షించి** - బకు = బకాసురుని; వెంటన్ = వెనుకనే; చనున్ = చచ్చిపోవును; కృష్ణు = కృష్ణుని; చేతన్ = వలన; అనుచున్ = అనుచు; పద్మాక్షున్ = కృష్ణుని; ఈక్షించి = ఉద్దేశించి; **యుత్సుకులై** - ఉత్సుకులు = ఉత్సాహముగలవారు; ఐ = అయ్యి; చేతులు = చేతులను; **వ్రేసికొంచు** - వ్రేసికొంచున్ = ఒకరిపైనొకరువేసికొని; నగుచున్ = నవ్వుతు; **దుర్వారులై** - దుర్వారులు = అడ్డగింపరానివారు; ఐ = అయ్యి; పోవగన్ = వెళ్ళుచుండగా.

10.1-473-వ.| **వారలంజూచి** - వారలన్ = వారిని; చూచి = కనుగొని; హరి = కృష్ణుడు; తన = అతని యొక్క; **మనంబున** - మనంబునన్ = మనసునందు.

10.1-474-మ.| **యర్భకులెల్లఁబాము** - అర్భకులు = చిన్నపిల్లలు; ఎల్లన్ = అందరు; పాము = సర్పమును; **దివిజాంతకుఁడౌట** - దివిజాంతకుడు = రాక్షసుడు {దివిజాంతకుడు - దివిజు (దేవత)లను అంతకుడు (చంపువాడు), రాక్షసుడు}; ఔటన్ = అయ్యి ఉండుటను; **యెఱుంగరక్కటా** - ఎఱుంగరు = తెలియనివారు; అక్కటా = అయ్యో; **నిర్భయులై** - నిర్భయులు = భయములేనివారు; **యెదుర్కొనిరి** - ఎదుర్కొనిరి = ఎదురుగా పోయితిరి; **నేఁగలనంచు** - నేన్ = నేను; కలను = ఉన్నానుకదా; అంచున్ = అని భావించుచు; **విమూఢులంచు నావిర్భావదాగ్రహత్వమున** - విమూఢులు = తెలివితక్కువవారు; అంచున్ = అనుచు; ఆవిర్భవత్ = పుట్టుచున్న; ఆగ్రహత్వమునన్ = కోపముతో; **వెందగులన్** - వెన్

తగులన్ = వెంబడింపగా; తమ = వారి యొత్త; **లేఁగపిండుతో** - లేగ = దూడల; పిండు = మందల; తోన్ = తో; దుర్భర = భరింపరాని; ఘోర = భయంకరమైన; సర్ప = పాము యొక్క; ఘన = అతిపెద్ద; **తుండబిలాంతముఁజొచ్చిరందఱున్** - తుండ = నోరు యనెడి; బిల = గుహ; అంతమున్ = లోపలికి; చొచ్చిరి = ప్రవేశించిరి; అందఱున్ = అందరు.

10.1-475-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.1-476-శా.| వేల్పుల్ = దేవతలు; చూచి = కనుగొని; **భయంబునొంద** - భయంబున్ = బెదిరి; ఒందన్ = పొగా; **గ్రసనావేశంబుతోనుజ్జ్వలత్కల్పాంతోజ్జ్వలమాన** - గ్రసన = మింగివేయవలెననెడి; ఆవేశంబునన్ = ఆతృతతో, అక్కరతో; ఉజ్జ్వల = మిక్కిలిప్రకాశించెడి; కల్పాంత = ప్రళయకాలపు; ఉజ్జ్వలమానత్ = మండుతున్న; **జిహ్వాదహనాకారంబుతో** - జిహ్వ = అగ్నికీలల; దహన్ = అగ్నివంటి; ఆకారంబు = ఆకృతి; తోన్ = తోటి; **మ్రింగెనస్వల్పాహీంద్రము** - మ్రింగెన్ = మింగివేసెను; అస్వల్ప = పెద్దది, చిన్నదికానిది; అహి = సర్పములలో; ఇంద్రము = గొప్పది; **మాధవార్పిత** - మాధవ = శ్రీకృష్ణునకు; అర్పిత = అర్పింపబడిన; **మనోవ్యాపారసంచారులన్** - మనోవ్యాపార = భావములు; సంచారులన్ = నడవడికలుగలవారిని; **యల్పాకారుల** - అల్ప = చిన్నచిన్న; ఆకారులన్ = ఆకారములు కలవారిని; **శిక్యభారులఁగుమారాభీరులన్** - శిక్య = కావడిచిక్కములు; భారులన్ = మోయుచున్నవారిని; కుమార = పిల్ల; అభీరులన్ = గోపాలకులను; ధీరులన్ = ధైర్యము కలవారిని.

10.1-477-వ.| ఇట్లు = ఈ విధముగ ; **పెనుబాముచేత** - పెను = అతిపెద్ద; పాము = సర్పము; చేత = వలన; మ్రింగుడుపడు = భక్షింపబడుతున్న; సంగడికాండ్ర = స్నేహితుల; **గమింజూచి** - గమిన్ = సమూహమును; చూచి = చూసి; కృష్ణుండు = కృష్ణుడు.

10.1-478-ఉ.| పడుచులు = పిల్లవాళ్ళు; **లేఁగలుంగలసి** - లేగలున్ = దూడలు; కలిసి = కూడి; పైకొని = ఉత్సహించి; వత్తురు = వచ్చెదరు; తొల్లి = ఇంతకుముందు; కృష్ణ = కృష్ణా; మా = మా యొక్క; **కొడుకులదేల** - కొడుకులు = కుమారులు; అదేల = ఎందుచేత; **రారనుచు** - రారు = రావటంలేదు; అనుచున్ = అనుచు; **గోపికలెల్లనుబల్కనే** - గోపికలు = గొల్లభామలు; ఎల్లన్ = అందరు; పల్కన్ = అడుగగా; ఏ = ఏ; క్రియన్ = విధముగ; **నొడివెద** - నొడివెదన్ = సమాధానముచెప్పెదను; **నేఁడు** - నేడు = ఇప్పుడు; **పన్నగమునోరికి** - పన్నగము = పాము యొక్క; నోరు = నోటి; కిన్ = తి; **వీరికినొక్కలంకెగా** - వీరి = వీరి; కిన్ = కి; ఒక్కలంకె = గుత్తగుచ్చిగా; కాన్ = అగునట్లు; **దొడఁబడనేలచేసె** - తొడబడన్ = కలుగునట్లు; ఏలన్ = ఎందుకు; చేసెన్ = చేసెను; విధి = బ్రహ్మదేవుడు; **యోడకజేయుఁగదయ్య** - ఓడకన్ = వెఱవక; జేయున్ = చేయును; కద = కదా; అయ్య = తండ్రి; క్రౌర్యముల్ = క్రూరపు పనులు.

10.1-479-వ.| అని = అని; తలపోసి = భావించి; **నిఖిలలోచనుండును** - నిఖిల = సమస్తమును; లోచనుండును = కాపాడువాడు; **నిజాశ్రిత** - నిజ = తనను; ఆశ్రిత = ఆశ్రయించినవారి; **నిగ్రహమోచనుండునైన** - నిగ్రహ = ఇబ్బందులను;

మోచనుండున్ = పోగొట్టువాడు; ఐన = అయినట్టి; తమ్మికంటి - తమ్మికంటిన్ = కృష్ణు {తమ్మికంటి - తమ్మి (పద్మ) కంటి (అక్షుడు), విష్ణువు}; మింటితెరువరులు = దేవతలు {మింటితెరువరులు - మింటి (ఆకాశ) తెరువు (మార్గమున) సంచరించెడి వరురు (ఉత్తములు) , దేవతలు}; మొఱలిడ = గోలపెడుతుండ; రక్కసులుక్కుమిగుల - రక్కసులు = రాక్షసులు; ఉక్కుమిగుల = మదింపగా; వెక్కసంబగునజగరంబయి - వెక్కసంబు = సహింపరానిది; అగు = ఐన; అజగరంబు = కొండచిలువ; అయి = రూపుదాల్చి; యున్న - ఉన్న = ఉన్నట్టి; యన్నరభోజను - ఆ = ఆ; నరభోజను = మనుషులనుతినువాని; కుత్తుకకుంబొత్తుగొని - కుత్తుకన్ = గొంతులో; పొత్తుగొని = గుంపుగూడి; మొత్తంబు = అందరు; వెంటనంటంజని - వెంటనంటన్ = కూడా; చని = వెళ్ళిన; తమ్మునందఱఁజిందఱవందఱ - తమ్మున్ = తమను; అందఱన్ = అందరిని; చిందఱవందఱ = చిన్నాభిన్నము; చేసి = చేసి; మ్రింగనగ్గలించునజగరంబు - మ్రింగన్ = మింగివేయ; అగ్గలించున్ = గమకించెడి; అజగరంబు = కొండచిలువ; కంఠద్వారంబున - కంఠద్వారంబునన్ = గొంతులోపల; సమీరంబు = గాలి; వెడలకుండఁదన - వెడలకుండన్ = పోకుండ; తన = అతని యొక్క; శరీరంబుఁబెంచి - శరీరంబున్ = దేహమును; పెంచి = పెద్దది చేసి; గ్రద్దన - గ్రద్దనన్ = సరిగ్గా; మిద్దెచఱచినట్లుండ - మిద్దెచఱచినట్లు = సజ్జాకట్టినట్లుగ {మిద్దెచరచు - స్లాబులులాంటివి వేయుటకు రాటలు నిలబెట్టి మిద్దెలా ఖాళీలేకుండ కట్టుట}; ఉండన్ = అవ్వగా.

10.1-480-క.| ఊపిరి = శ్వాస; వెడలక = ఆడక; కడుపున - కడుపునన్ = కడుపు; వాపొదవినఁబాము - వాపు = ఉబ్బరింపు; ఒదవినన్ = కలుగగా; పాము = సర్పము; ప్రాణవాతంబులు = ప్రాణవాయువుల; సంతాపించి = మిక్కలితపించిపోయి; శిరము - శిరమున్ = తల; వ్రక్కలు = బద్దలు; వాపికొనుచు - వాపికొనుచున్ = చేసికొనుచు; వెడలిచనియెఁబటు - వెడలిచనియె = చనిపోయెను; పటు = గట్టి; ఘోషముతోన్ - ఘోషము = చప్పుడు; తోన్ = తోటి.

10.1-481-శా.| క్రూర = భయంకరమైన; వ్యాళ = పాము యొక్క; విశాల = పెద్ద; కుక్షి = కడుపు; గతులన్ = లోపలికిపోవువారిని; గోవత్స = ఆవుదూడల {గోవత్సము - ఒక సంవత్సరములోపు ఆవు దూడ }; సంఘంబుతోగారుణ్యామృతవృష్టిచేత - సంఘంబు = గుంపు; తోన్ = తోటి; కారుణ్య = కరుణ యొనెడి; అమృత = అమృతపు; వృష్టి = వాన; చేత = వలన; బ్రతుకంగాఁజూచి - బ్రతుకంగాన్ = జీవించునట్లుగా; చూచి = చేసి; వత్సంబులున్ = ఆవుదూడలు; వారుందానుదదాస్యవీధి - వారున్ = వారు; తాను = అతను; తత్ = దాని; ఆస్య = నోటి; వీధిన్ = దారిని; మగుడన్ = వెనుకకు; వచ్చెన్ = వచ్చెను; ఘనోన్ముక్తుఁడై - ఘన = మబ్బులనుండి; ఉన్ముక్తుడు = వెలువడినవాడు; ఐ = అయ్యి; తారానీకముతోడనొప్పెసఁగునా - తార = నక్షత్రముల; అనీకము = గుంపుల; తోడన్ = తోటి; ఒప్పు = చక్కగా; ఎసగు = అతిశయించెడి; ఆ = ఆ ప్రసిద్ధుడైన; తారేశు = చంద్రుని {తారేశుడు - తారలకు ఈశుడు (భర్త) , చంద్రుడు}; చందంబునన్ = వలె.

10.1-482-ఆ.| అమరవరులకొఱకుఁగమలజాండంబెల్ల - అమర = దేవతా; వరుల = శ్రేష్ఠుల; కొఱకున్ = కోసము; కమలజాండంబున్ = బ్రహ్మాండము {కమలజాండము - కమలజ (బ్రహ్మ) అండము , బ్రహ్మాండము}; ఎల్లన్ = అంతటిని; బలిఁదిరస్కరించి - బలిన్ = బలిచక్రవర్తిని; తిరస్కరించి = తెగడి; బలియు = గ్రహించెడి; వడుగు = వామనావతారుడు;

**గోపసుతులకొఱకుఁబాపపుఁబెనుబాము** - గోప = యాదవ; సుతుల = కుమారులు; కొఱకున్ = కోసము; పాపపు = దుష్టమయిన; పెను = పెద్ద; పాము = సర్పము యొక్క; **గళముదూఁటుగట్ట** - గళము = కంఠమును; తూటుగట్ట = ఖండించుటకు; బలియకున్నె = తప్పక అతిశయించును.

10.1-483-ఉ.| ఆ = ఆ; **పెనుబాము** - పెను = పెద్ద; పాము = సర్పము; **మేననొక** - మేనన్ = దేహమునుండి; ఒక = ఒకానొక; **యద్భుతమైన** - అద్భుతము = ఆశ్చర్యకరమైనట్టిది; ఐన = అయిన; వెలుంగు = ప్రకాశము; **దిక్తటోద్దీపకమై** - దిక్తట = దిగ్భాగములను; ఉద్దీపకము = ప్రకాశింపజేయునది; ఐ = అయ్యి; వడిన్ = వేగముగా; వెడలి = వెలువడి; **దేవపథంబునఁదేజరిల్లుచున్** - దేవపథంబునన్ = ఆకాశమార్గమున; తేజరిల్లుచున్ = వెలిగిపోతూ; **క్రేపులు** - క్రేపులున్ = దూడలు; బాలురున్ = పిల్లలు; **బెదరఁగృష్ణుని** - బెదరన్ = భయపడుతుండగ; కృష్ణుని = కృష్ణుని యొక్క; **దేహము** - దేహమున్ = శరీరమును; వచ్చి = చేరి; **చొచ్చెనా** - చొచ్చెన్ = ప్రవేశించెను; ఆ = ఆ ప్రసిద్ధుడైన; **పాపఁడు** - పాపడు = బాలకృష్ణుడు; చొచ్చి = దూరి; **ప్రాణములఁబాపిన** - ప్రాణములన్ = ప్రాణములను; పాపినన్ = తీసివేసిన; **యంతన** - అంతన్ = వెంటనే; **శుద్ధసత్త్వమై** - శుద్ధ = నిష్కల్మషమైన; సత్త్వము = సత్త్వగుణోపేతమైనది; ఐ = అయ్యి.

10.1-484-క.| **తనరూపొకమార్రైనను** - తన = అతని యొక్క; రూపు = స్వరూపమును; ఒక = ఒకే ఒక్క; మార్రైనను = సార్రైనాసరే; **మనముననిడుకొనినఁబాపమయున్నైను** - మనమునన్ = మనసునందు; ఇడుకొనినన్ = ఉంచుకొన్నచో, తలచినచో; పాపమయున్ = పాపిని {త్రివిధపాపములు - 1అహం (గర్వము) 2ఆగ (ఆగడము, తప్పు) 3ఏనస్సు (అపరాధము)}; ఐనను = అయినప్పటికి; **లోఁగొనిచను** - లోగొనిచను = లయముచేసికొనెడి; హరి = విష్ణువు; **తను** - తనున్ = తనను; మ్రింగిన = మింగినట్టి; **దనుజునిఁగొనిపోవకున్నె** - దనుజునిన్ = రాక్షసుని; కొనిపోవకున్నె = స్వీకరించడా; **తనలోపలికిన్** - తన = అతని; లోపలి = లోపలి; కిన్ = కి.

10.1-485-వ.| **తదవసరంబున** - తదవసరంబునన్ = ఆ తరువాత; సురలు = దేవతలు; కుసుమ = పూల; **వర్షంబులుగురియించిరి** - వర్షంబులున్ = వానలు; కురియించిరి = కురిపించిరి; **రంభాదులాడిరి** - రంభాదులు = అప్సరసలు {రంభాదులు - రంభమున్నగువారు , ఏకత్రింశంతి యప్సరసలు , వీరి పేర్లకు చూ. వివరముల దస్త్రము }; ఆడిరి = నాట్యములు చేసిరి; **గంధర్వాదులు** - గంధర్వ = గంధర్వులు; ఆదులు = మున్నగువారు; పాడిరి = పాటలుపాడిరి; **మేఘంబులు** - మేఘంబులున్ = మేఘములు; మృదంగముల = మద్దెలల; **భంగి** - భంగిన్ = వలె; **ఘోషించె** - ఘోషించెన్ = మోగినవి; సిద్ధ = సిద్ధుల; గణంబులు = సమూహములు; **జయజయభాషణంబులు** - జయజయ = జయముదయము అనెడి; భాషణంబులు = ధ్వానములు; **భాషించిరంత** - భాషించిరి = చేసిరి; అంత = అప్పుడు.

10.1-486-శా.| ఆ = ఆ యొక్క; **వాద్యంబులునా** - వాద్యంబులున్ = ధ్వనులను; ఆ = ఆ; **మహాజయరవంబా** - మహా = గొప్ప; జయరావంబున్ = విజయధ్వానములను; ఆ = ఆ; **పాటలా** - పాటలు = పాటలను; ఆ = ఆ; **యాటలుం** - ఆటలున్ = నాట్యములను; **దేవజ్యేష్ఠుఁడు** - దేవ = దేవతలలో; జ్యేష్ఠ = పెద్దవాడు; పద్మజుండు = బ్రహ్మదేవుడు; విని = విని; ప్రీతిన్

= సంతోషముతో; భూమికేతెంచి - భూమి = భూలోకమున; కున్ = కు; ఏతెంచి = వచ్చి; నేఁడీ - నేడు = ఇప్పుడు; ఈ = ఈ; వత్సార్భకులన్ - వత్స = దూడలను; అర్భకులన్ = బాలురను; భుజంగపతి - భుజంగ = పాములలో; పతి = గొప్పది; హింసింపంగనీ - హింసింపంగన్ = చంపుతుండగా; ఈ = ఈ; బాలకుండేవెంటన్ - బాలకుండు = పిల్లవాడు; ఏవెంటన్ = ఏ విధముగా; బ్రతికించె - బ్రతికించెన్ = కాపాడెను; మేలనుచునూహించెంగడునివ్వెలోన్ - మేలు = గొప్పవిషయమే; అనుచున్ = అనుకొనుచు; ఊహించెన్ = అనుకొనెను; నివ్వెఱన్ = పారవశ్యముతో.

10.1-487-వ.| అంతనయ్యజగర - అంతన్ = ఆ తరువాత; ఆ = ఆ; అజగర = కొండచిలువ; చర్మంబు = కళేబరము; కొన్ని = కొద్ది; దివసంబులకెండి - దివసంబుల = కాలమున; కిన్ = కు; ఎండి = ఎండిపోయి; పెద్దకాలంబు - పెద్ద = చాలా; కాలంబు = కాలమువరకు; గోపాలబాలురకు - గోపాల = యాదవుల; బాలురు = పిల్లల; కున్ = కు; కేళీబిలంబై - కేళీ = ఆట; బిలంబు = గుహ; ఐ = వలెనయ్యి; యుండెనిట్లు - ఉండెన్ = ఉన్నది; ఇట్లు = ఈ విధముగ; కౌమార = చిన్ననాటి (<5సం.లు) {అవస్థాషట్కము - 1కౌమారము ( 5సం. వరకు) 2పౌగండము ( 10సం.) 3కైశోరము ( 15సం.) 4బాల్యము ( 16సం.) 6తారుణ్యము ( 25సం.) యౌవనము ( 50సం.) 7వృద్ధత్వము ( 70సం.) 8వర్షీయస్త్వము (90సం.వరకు)}; విహారంబులనైదవ - విహారంబులన్ = క్రీడలను; ఐదవ = అయిదవ (5); యేటఁగృష్ణుండఘాసురునిం దెగఁజూచుటయుఁదమ్ముంగాచుటయునాఱవ - ఏటన్ = ఏళ్ళవయసులో; కృష్ణుండు = కృష్ణుడు; అఘాసురునిన్ = అఘాసురుని {అఘాసురుడు - కొండచిలువ రాక్షసుడు}; తెగజూచుటయున్ = చంపుట; తమ్మున్ = వారిని; కాచుటయున్ = కాపాడుటలని; ఆఱవ = ఆరో (6); యేటిదైన - ఏటిది = ఏళ్ళవయసులోనిది; ఐన = అయినట్టి; పౌగండవృత్తాంతంబని - పౌగండ = 5-10 ఏళ్ళ వయసు; వృత్తాంతంబు = వర్తమానము; అని = అని; చిత్తంబుల = మనసులందు; గోపకుమారులుతలంచుచుందురని - గోప = యాదవుల; కుమారులు = బాలురు; తలంచుచుందురు = భావింతురు; అని = అని; చెప్పిననప్పుడమిఱేఁడప్పరమయోగీంద్రునకిట్లనియె - చెప్పినన్ = చెప్పగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; పుడమిఱేడు = రాజు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; పరమ = అతిగొప్ప; యోగి = ఋషులలో; ఇంద్రున్ = శ్రేష్ఠుని; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-488-సీ.| అయిదేండ్లు = అయిదేళ్ళవరకు; కౌమారమటమీఁదనయిదేండ్లు - కౌమారము = కౌమారావస్థ {అవస్థాషట్కము - 1కౌమారము (5సం. వరకు) 2పౌగండము (10సం.) 3కైశోరము (15సం.) 4బాల్యము (16సం.) 6తారుణ్యము (25సం.) యౌవనము (50సం.) 7వృద్ధత్వము (70సం.) 8వర్షీయస్త్వము (90సం.వరకు)}; అటమీద = ఆ పైన; అయిదు = అయిదు (5); ఏండ్లు = ఏళ్ళువరకు; పౌగండమనియెడు - పౌగండము = పౌగండావస్థ; అనియెడి = అనెడి; ప్రాయమందునయిదేండ్లవాడైన - ప్రాయము = ఈడు, వయస్సు; అందున్ = అలా ఉండగా; అయిదు = ఐదు ( 5); ఏండ్లవాడు = ఏళ్ళవయసువాడు; ఐన = అయినట్టి; యబ్జాక్షుచరితంబు - అబ్జాక్షు = కృష్ణుని; చరితంబున్ = వర్తనను; పౌగండమని - పౌగండము = పౌగండము; అని = అని; గోపబాలురెల్లఁదలఁతురంటివి - గోప = యాదవుల; బాలురు = పిల్లలు; ఎల్లన్ = అందరు; తలతురు = భావించెదరు; అంటివి = అన్నావు; యెట్లు - ఎట్లు = ఎలా; తలతురు =

అనుకొనెదరు; వారలు = వారు; నిరుడు = గడచినసంవత్సరమున; చేసిన = చేసినట్టి; పని - పనిన్ = పనిని; నేటిదనఁగ - నేటిది = ఇప్పటిది; అనగన్ = అనుట; వచ్చునే = సరియేనా, కాదు; యిదినాకు - ఇది = దీనిని; నా = నా; కున్ = కు; వరుసతోనెఱిఁగింపుమనవుడు - వరుసతోన్ = క్రమముగా; ఎఱిగింపుము = తెలుపుము; అనువుడు = అడుగగా; యతిచంద్రుఁడైన - యతి = యోగులలో; చంద్రుడు = ఉత్తముడు; ఐన = అయినట్టి; శుకుఁడు - శుకుడు = శుకుడు.

10.1-488.1-ఆ.| యోగ = జ్ఞాన; దృష్టిఁజూచి - దృష్టిన్ = దృష్టితో; చూచి = చూసి; యొక్కింత - ఒక్కింత = కొద్దిసేపు; భావించి = ఆలోచించుకొని; వినుము = వినుము; రాజవర్య = మహారాజ; వినయధుర్య = వినయము ధరించినవాడ; పరమగుహ్యమనుచుఁబలుకుదురార్యులు - పరమ = అతి; గుహ్యము = రహస్యమైనది; అనుచున్ = అనుచు; పలుకుదురు = చెప్పెదరు; ఆర్యులు = పెద్దలు; శిష్యజనులకీవు - శిష్య = శిష్యుల; జనులు = సమూహముల; కిన్ = కు; ఈవు = నీవు; చేయు = వేసెడి; తలఁపు - తలపున్ = సందేహముగురించి.

10.1-489-క.| ప్రియురాలివలని - ప్రియురాలి = ఇష్టసఖి; వలని = గురించిన; వార్తలు = విషయములు; ప్రియజనులకునెల్లప్రొద్దుఁబ్రియమగు - ప్రియజనుల్ = ఇష్టుల; కున్ = కు; ఎల్లపొద్దున్ = ఎల్లప్పుడు; ప్రియము = ఇష్టము; అగు = అయ్యెడి; భంగిన్ = విధముగ; ప్రియుఁడగు - ప్రియుడు = ఇష్టుడు, మేలుచేయువాడు; అగు = ఐన; హరిచరితంబులు - హరి = కృష్ణుని; చరితంబులు = వర్తనలు; ప్రియభక్తులకెల్లయెడలఁబ్రియములుగావే - ప్రియ = ఇష్టమైన; భక్తుల్ = భక్తుల; కున్ = కు; ఎల్ల = అన్ని; ఎడలను = సమయములందును; ప్రియము = ఇష్టము; కావే = కావా ఏమి, అగును.

10.1-490-వ.| అని = అని; పలికి = చెప్పి; యోగీంద్రుండు - యోగ = యోగులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; రాజేంద్రునకిట్లనియెనట్లఘాసురు - రాజేంద్రున్ = మహారాజున; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను; అట్లు = అలా; అఘాసురుని = అఘాసురుని; మొగంబువలనంగడచిచనిన - మొగంబు = నోటి; వలనన్ = నుండి; కడచిచనిన = బయటపడిన; లేఁగల - లేగలన్ = దూడలను; గోపకుమారులంబ్రతికించి - గోప = యాదవుల; కుమారులన్ = బాలురను; బ్రతికించి = కాపాడి; వారునుదానునుంజనిచని - వారునున్ = వారు; తానునున్ = అతను; చనిచని = శీఘ్రముగావెళ్ళి.

10.1-491-మ.| కనియెంగృష్ణుఁడు - కనియెన్ = కనుగొనెను; కృష్ణుడు = కృష్ణుడు; సాధునీరము - సాధు = మంచి; నీరమున్ = నీళ్ళు కలిగినదానిని; మహాగంభీరముంబద్మకోకనదాస్వాదు - మహా = మిక్కలి; గంభీరమున్ = లోతుగలదానిని; పద్మ = పద్మముల; కోకనద = ఎఱ్ఱకలువల; స్వాదు = కమ్మనిపూదేనెను; వినోదమోదమద - వినోద = వేడుకగా; ఆమోద = తీసుకొనుటచే; మద = మత్తెక్కిన; భృంగద్వంద్వఝుంకారమున్ - భృంగ = తుమ్మెదల; ద్వంద్వ = జంట యొక్క; ఝుంకారమున్ = ఝుంకారములుకలదానిని; ఘన = గొప్ప; కల్లోల = పెద్ద అలలు అనెడి; లతావితాన - లతా = తీగల; వితాన = సమూహమునందు; విహరత్కాదంబ - విహరత్ = విహరించుచున్న; కాదంబ = కలహంసల {కాదంబము - ధూమ్రవర్ణము కల ముక్కు కాళ్ళు కల హంస }; కోలాహల = కలకలమనెడి; స్వనవిస్ఫారము - స్వన =

ధ్వనులచేత; విస్ఫారమున్ = మిక్కిలిప్రకాశించెడిదానిని; **మందవాయుజ** - మంద = మెల్లని; వాయుజ = గాలివలనకలిగిన; **కణాసారంబుఁగాసారమున్** - కణ = నీటితుంపరలు; సారంబున్ = దట్టముగా కలదానిని; కాసారమున్ = సరస్సును.

10.1-492-వ.| కని = చూసి; తమ్మికంటి = కృష్ణుడు, పద్మాక్షుడు; తమ్ములయింటి = సరస్సుయొక్క {**తమ్ములయిల్లు - తమ్మి (పద్మము)లకు ఇల్లు (నివాసము), సరస్సు**}; **నొబగునకునిచ్చమెచ్చుకొనుచుఁజెచ్చెర** - నొబగున్ = చక్కదనమున; కున్ = కు; ఇచ్చన్ = మనసునందు; మెచ్చుకొనుచున్ = ప్రశించుచు; చెచ్చెరన్ = శీఘ్రముగా; **గాలినోలింగదలెడు** - గాలిన్ = గాలివలన; ఓలిన్ = మిక్కలి; కదలెడు = కదిలెడి; **కరళ్ళతుంపురులజల్లు** - కరళ్ళ = అలలవలని; తుంపురుల = నీటిబిందువుల; జల్లు = జల్లులయొక్క; **పెల్లుననొడళ్ళు** - పెల్లునన్ = అతిశయముచేత; ఒడళ్ళు = శరీరములు; **గగుర్పొడువఁగొలంకుకెలంకులఁగాయ** - గగుర్పొడువన్ = గగుర్పాటుచెందుతుండగ; కొలంకు = సరస్సు యొక్క; కెలంకులన్ = గట్లమీద; కాయ = కాయల; **పండులగెలల** - పండుల = పళ్ళ; గెలల = గుత్తుల; **ప్రేఁగున** - ప్రేగునన్ = బరువులకు; **వీఁగి** - వీగి = మొగ్గి; **పట్టుగల** - పట్టు = ధృఢత్వము; కల = కలిగిన; చెట్టు = వృక్షముల; **తుటముసీడలనొప్పుచున్న** - తుటము = సమూహముల; నీడలన్ = నీడలందు; ఒప్పుచున్న = చక్కగానున్నట్టి; **యిసుకతిప్పల** - ఇసుకతిప్పల = ఇసకదిబ్బల; **విప్పుఁజూచి** - విప్పు = విస్తారములను; చూచి = చూసి; వేడుక = ఉత్సాహము; **పిచ్చలింప** - పిచ్చలింపన్ = అతిశయించగా; **నెచ్చెలులకిట్లనియె** - నెచ్చలుల = స్నేహితుల; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను.

10.1-493-శా.| ఎండన్ = ఎండవలన; **మ్రగ్గితిరాఁకటంబడితిరింకేలా** - మ్రగ్గితిరి = మాడిపోయి ఉన్నారు; ఆకటన్ = ఆకలిచేత; పడితిరి = బడలితిరి; ఇంకన్ = ఇంకను; ఏల = ఎందుకు; **విలంబింపఁగా** - విలంబింపగాన్ = ఆలస్యముచేయుట; **రండో** - రండి = రండి; ఓ = ఓహో; బాలకులారా = పిల్లలూ; **చల్దిగుడువన్** - చల్దిన్ = చద్దికూడులను; కుడువన్ = తినుటకు; **రమ్యస్థలంబిక్కడీ** - రమ్య = అందమైన; స్థలంబు = చోటు; ఇక్కడ = ఇక్కడ; ఈ = ఈ; దండన్ = వైపున; **లేఁగలు** - లేగలు = దూడలు; **నీరుద్రావి** - నీరు = నీటిని; త్రావి = తాగి; **యిరవందంబచ్చికల్** - ఇరవందన్ = నెలకొని; పచ్చికల్ = పచ్చిగడ్డి; **మేయుచుందండంబై** - మేయుచున్ = తినుచు; తండంబు = గుంపుగట్టినవి; ఐ = అయ్యి; **విహరించుచుండఁగనమంద** - విహరించుచుండగన్ = తిరుగుతుండగా; అమంద = మిక్కుటమైన; **ప్రీతి** - ప్రీతిన్ = ఇష్టముతో; భక్షింతమే = తినెదము.

10.1-494-వ.| **అనిననగుఁగాక** - అనినన్ = అనగా; అగుగాక = అలగే; **యని** - అని = అని; **వత్సంబులనుత్సాహంబున** - వత్సంబులన్ = దూడలను; ఉత్సాహంబునన్ = హుషారుగా; **నిర్మలంబులగు** - నిర్మలంబులు = స్వచ్ఛమైనవి; అగు = ఐన; **జలంబులుద్రావించి** - జలంబులున్ = నీళ్ళు; త్రావించి = తాగించి; పచ్చికల = పచ్చిగడ్డి; **మొల్లంబులుగల** - మొల్లంబులు = దుబ్బులు; కల = ఉన్నట్టి; **పల్లంబుల** - పల్లంబులన్ = పల్లపుప్రదేశములందు; నిలిపి = ఉంచి;

చొక్కంబులగు - చొక్కంబులు = స్వచ్ఛమైనవి; అగు = ఐన; చల్దిచిక్కంబులు - చల్ది = చద్దికూడులుగల; చిక్కంబులున్ = కావిళ్ళలోని సంచులను; చక్క - చక్కన్ = చక్కగా; డించి = దింపుకొని.

10.1-495-మ.| జలజాంతస్థిత - జలజ = పద్మము; అంతస్థిత = అందలి; కర్ణికందిరిగిరా - కర్ణికన్ = బొడ్డును; తిరిగిరాన్ = చుట్టూరా; సంఘంబులై - సంఘంబులు = కలిసిగట్టుగానుండెడివి; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; ఱేకుల = దళముల; చందంబునఁగృష్ణునిందిరిగిరాఁగూర్చుండి - చందంబునన్ = వలె; కృష్ణునిన్ = కృష్ణుడి; తిరిగిరాన్ = చుట్టూరా; కూర్చుండి = కూర్చొని; వీక్షించుచున్ = చూచుచు; శిలలుంబల్లవముల్తృణంబులు - శిలలున్ = రాళ్ళు; పల్లవముల్ = చిగుళ్ళు; తృణముల్ = గడ్డిపోచలు; లతల్చిక్కంబులుంబువ్వులాకులు - లతల్ = లతలు; చిక్కంబులున్ = సంచులు; పువ్వులున్ = పువ్వులు; ఆకులున్ = ఆకులు; కంచంబులుగా - కంచంబులు = తినుటకైన పళ్ళములు; కాన్ = అగునట్లుగా; భుజించిరచటన్ - భుజించిరి = తింటిరి; అచటన్ = అక్కడ; గోపార్భకుల్ - గోప = గొల్లల; అర్భకుల్ = పిల్లలు; భూవరా = రాజా.

10.1-496-సీ.| మాటిమాటికి - మాటిమాటికిన్ = పలుమార్లు; వ్రేలు - వ్రేలున్ = వేలిని; మడిఁచి - మడిచి = వంచి; యూరించుచునూరుఁగాయలుదినుచుండునొక్కఁడొకని - ఊరించుచున్ = ఆసపెట్టుచు; ఊరగాయలున్ = ఆవకాయలాంటివి; తినుచున్ = తింటూ; ఒక్కడు = ఒకానొకడు; ఒక్కని = ఒకానొకని యొక్క; కంచములోనిదొడిసి - కంచము = కంచము; లోనిదిన్ = అందలిదానిని; ఒడిసి = ఒడుపుగా తీసుకొని; చయ్యన = చటుక్కున; మ్రింగి = తినేసి; చూడు = చూసుకొనుము; లేదని - లేదు = ఏమీలేదు; అని = అని; నోరు = నోటిని; చూపునొక్కఁడేగురార్గురి - చూపున్ = చూపెట్టును; ఒక్కడు = ఒకతను; ఏగురి = ఐదుగురు (5); ఆర్గురి = ఆరుగురి (6); చల్దులెలమిఁబన్నిదమాడి - చల్దులు = చద్దికూడులు; ఎలమి = రెచ్చిపోయి; పన్నిదము = పందెములు; ఆడి = వేసుకొని; కూర్కొనికూర్కొని = బాగాకూరేసుకుంటు; కుడుచునొక్కఁడిన్నియుఁ - కుడుచున్ = తినును; ఒక్కడు = ఒకతను; ఇన్ని = ఇంతఎక్కువగ; యుండగఁబంచి - ఉండగన్ = బోర్లించేసి; పంచి = పంచిపెట్టి; యిడుట - ఇడుట = ఇచ్చుట; నెచ్చలితనమనుచు - నెచ్చలితనము = స్నేహభావము; అనుచున్ = అనుచు; బంతెనగుండులాడునొకఁడు - బంతెనగుండులు = వరుసగ అందరికి ముద్దలు పెట్టుట {బంతెనగుండ్లు - బంతి (వరుస)గా కూర్చొన్న వారికి తలా ఒక గుండు ఇచ్చెడి ఆట }; ఆడున్ = చేయును; ఒకడున్ = ఒకతను.

10.1-496.1-ఆ.| కృష్ణుఁజూడుమనుచుఁగికురించి - కృష్ణున్ = కృష్ణుడుని; చూడుము = చూడు; అనుచున్ = అనుచు; కికురించి = మాయజేసి; వడి - వడిన్ = వేగముగా; మ్రోల - మ్రోలన్ = ఎదురుగానున్న; మేలి = మంచి; భక్ష్యరాశి - భక్ష్య = తినుబండారముల; రాశిన్ = గుంపును; మెసఁగునొకఁడు - మెసగు = వేగముగాతినును; ఒకడు = ఒకతను; నవ్వునొకఁడు - నవ్వున్ = నవ్వును; ఒకడు = ఒకతను; సఖులనవ్వించునొక్కఁడు - సఖులన్ = స్నేహితులను; నవ్వించున్ = నవ్వించును; ఒక్కడు = ఒకతను; ముచ్చటలాడునొకఁడు - ముచ్చటలాడు = కబుర్లుచెప్పును; మురియునొకఁడు - మురియున్ = మురిసిపోవును; ఒకడు = ఒకతను.

10.1-497-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.1-498-సీ.| **కడుపునదిండుగాఁగట్టిన** - కడుపున = పొట్టమీద; దిండుగా = నడుముకు దట్టీగా; కట్టిన = కట్టుకొన్న; **వలువలో** - వలువ = గుడ్డ; లోన్ = అందు; లాలిత = చక్కటి; **వంశనాళంబు** - వంశనాళంబున్ = మురళిని; చొనిపి = దూర్చి; విమల = నిర్మలమైన; శృంగంబును = కొమ్ముబూర; వేత్రదండంబును = బెత్తంకర్రలను; జాఱిరానీక = జారిపోకుండ; **డాచంకనిఱికి** - డాచంకన్ = ఎడమచంకలో; ఇఱికి = ఇరికించుకొని; **మీఁగడ** - మీగడ = మీగడబాగాకలగిన; **పెరుగుతో** - పెరుగు = పెరుగు; తోన్ = తో; మేళవించిన = కలిపిన; చల్ది = చద్దన్నము; ముద్ద = కబళము; **డాపలిచేత** - డాపలి = ఎడమ; చేతన్ = చేతిలో; **మొనయనునిచి** - మొనయన్ = చక్కగా; ఉనిచి = ఉంచుకొని; చెలరేగి = చెలరేగి; కొసరి = మరింకొంచమని అడిగి; తెచ్చిన = తీసుకొచ్చిన; **యూరుగాయలు** - ఊరుగాయలు = ఊరగాయముక్కలు; వ్రేళ్ళ = వేళ్ళ; **సందులయందు** - సందుల = మధ్య; అందు = లో; **వెలయనిఱికి** - వెలయన్ = ఉండునట్లు; ఇఱికి = ఇరికించుకొని.

10.1-498.1-ఆ.| సంగడీల = తోటివారి; **నడుమఁజక్కగఁగూర్చుండి** - నడుమన్ = మధ్యన; చక్కగన్ = చక్కగా; కూర్చుండి = కూర్చొని; **నర్మభాషణముల** - నర్మ = పరిహాసపు; భాషణములన్ = మాటలతో; నగవు = నవ్వులను; నెఱపి = వ్యాపింపజేసి; యాగభోక్త = హవిర్భాగములు భుజించువాడు; **కృష్ణుఁడమరులు** - కృష్ణుడు = శ్రీకృష్ణుడు; అమరులు = దేవతలు; **వెఱఁగంద** - వెఱగందన్ = అబ్బురపడగా; **శైశవంబు** - శైశవంబున్ = బాల్యమును; మెఱసి = ప్రకాశింపజేసి; **చల్దిగుడిచె** - చల్దిన్ = చద్దికూడులు; కుడిచె = తినెను.

10.1-499-వ.| ఇట్లు = ఈ విధముగ; **కృష్ణసహితులయిన** - కృష్ణ = కృష్ణునితో; సహితులు = కూడుకొన్నవారు; అయిన = ఐన; **గోపకుమారులు** - గోప = గొల్లల; కుమారులు = పిల్లలు; **చల్దులుగుడుచునెడఁగ్రేపులు** - చల్దులు = చద్దిభోజనములు; కుడుచున్ = తినెడి; ఎడన్ = సమయమునందు; క్రేపులు = దూడలు; **మేపులకుంజొచ్చి** - మేపులు = గడ్డితినుట; కున్ = కోసము; చొచ్చి = మొదలిడి; పచ్చని = పచ్చటి; **గఱికె** - గఱిక = గడ్డి; జొంపంబుల = దుబ్బుల; **గుంపులకుఱికి** - గుంపుల్ = సమూహములు; కున్ = కు; ఉఱికి = పరిగెట్టిపోయి; లంపులు = దొంగమేత; మేయుచు = తినుచు; **ఘోరంబగునరణ్యంబు** - ఘోరంబు = భయంకరమైనది; అగు = ఐన; అరణ్యంబున్ = అడవి; **నడుమందోరంబగు** - నడుమన్ = మధ్యలో; తోరంబు = అధికమైనది; అగు = ఐన; **దూరంబు** - దూరంబున్ = దూరమునకు; **చనిన** - చనినన్ = వెళ్ళగా; **వానింగానక** - వానిన్ = వాటిని, అవి; కానక = చూడలేక, కనబడక; వెఱచుచున్న = బెదురుతున్న; **గోపడింభకులకునంభోజనయనుండిట్లనియె** - గోప = గొల్లల; డింభకుల్ = పిల్లలు; కున్ = కు; అంభోజనయనుండు = కృష్ణుడు, పద్మాక్షుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-500-మ.| **వినుఁడో** - వినుడు = వినండి; ఓ = ఓహోయ్; **బాలకులార** - బాలకులారా = పిల్లలు; **క్రేపులటవీ** - క్రేపులు = దూడలు; అటవీ = అడవి; వీధిన్ = మార్గమువ; మహా = చాలా; **దూరముంజనియెన్** - దూరమున్ = దూరముగా; చనియెన్ = వెళ్ళినవి; కోమల = లేత; **ఘాసఖాదనరతోత్సాహంబుతోనెందుఁబోయెనో** - ఘాస = గడ్డిని; ఖాదన =

తినవలెననెడి; ఉత్సాహంబు = హుషారు; తోన్ = తో; ఎందున్ = ఎక్కడికి; పోయెనో = వెళ్ళినవో; యేమయ్యెనో - ఏమి = ఏమిటి; అయ్యెనో = జరిగినదో; క్రూరజంతువులచేనే - క్రూరజంతువుల = క్రూరజంతువుల {క్రూరజంతువులు - ఇతర జంతువులను చంపి తినెడి పులి మున్నగు జంతువులు }; చేన్ = వలన; ఏ = ఎట్టి; యాపదంబొందెనో - ఆపదన్ = ప్రమాదము, ఇక్కట్లను; పొందెనో = పొందినవో; కని = చూసి; తెత్తుంగుడువుండు - తెత్తున్ = తీసుకొచ్చెదను; కుడువండు = తినండి; చల్దిగొఱతల్ - చల్దిన్ = చద్దిభోజనములు; కొఱతలు = తక్కువపడుట; గాకుండ - కాకుండన్ = జరుగకుండా; మీరందఱున్ - మీరు = మీరు; అందఱున్ = అందరు.

10.1-501-వ.| అని = అని; చెప్పి = చెప్పి.

10.1-502-శా.| కర్ణాలంబిత - కర్ణ = చెవులమీద; ఆలంబిత = వేళ్ళాడుచున్న; కాకపక్షములతో - కాకపక్షముల = జులపాల; తోన్ = తోటి; గ్రైవేయహారాళితో - గ్రైవేయ = మెడలోవేసుకొన్న; హార = దండల; ఆళి = వరుసల; తోన్ = తోటి; స్వర్ణాభాసిత - స్వర్ణ = బంగారము; ఆభాసిత = తొడిగిన, తాపడముచేసిన; వేత్రదండకముతో - వేత్రదండకము = బెత్తంకర్ర; తోన్ = తోటి; సత్పింఛదామంబుతో - సత్ = మంచి; పింఛ = నెమలిపింఛముల; దామంబు = మాల; తోన్ = తోటి; పూర్ణోత్సాహముతో - పూర్ణ = నిండు; ఉత్సాహము = పూనిక; తోన్ = తోటి; ధృతాన్నకబళోత్ఫుల్లాబ్జహస్తంబుతో - ధృత = ధరింపబడిన; అన్న = అన్నపు; కబళ = ముద్దకలిగిన; ఉత్ఫుల్ల = విరిసిన; అబ్జ = పద్మమువంటి; హస్తంబు = చేతి; తోన్ = తోటి; తూర్ణత్వంబుననేఁగె - తూర్ణత్వంబునన్ = తొందరకలిగి; ఏగెన్ = వెళ్ళెను; లేఁగలకునై - లేగలు = దూడలు; కున్ = కోసము; ఐ = అయ్యి; దూరాటవీ - దూర = దూరమునందలి; అటవీ = అడవి; వీధికిన్ = మార్గమున.

10.1-503-వ.| ఇట్లేగుచు - ఇట్లు = ఈ విధముగ; ఏగుచున్ = వెళ్తు.

10.1-504-క.| ఇచ్చోఁబచ్చిక - ఈ = ఈ; చోన్ = చోటునందు; పచ్చిక = పచ్చిగడ్డి; మేసినవిచ్చోఁద్రావినవి - మేసినవి = తిన్నాయి; ఈ = ఈ; చోన్ = చోటునందు; త్రావినవి = తాగినవి; తోయమేగినవిచ్చోనిచ్చోట - తోయము = నీళ్ళు; ఏగినవి = వెళ్ళిపోయినవి; ఈ = ఈ; చోన్ = చోటునందు; ఈ = ఈ; చోటన్ = చోటునందు; మందగొన్నవి = గుంపుకట్టినవి; యిచ్చోఁబాసినవి - ఈ = ఈ; చోన్ = ప్రదేశమునందు; పాసినవి = విడిపోయినవి; జాడ = ఆనమాళ్ళు; యిదెయిదె - ఇదెయిదె = తప్పక ఇదే; యనుచున్ - అనుచున్ = అనుచు.

10.1-505-క.| కంజదళాక్షుఁడు - కంజదళాక్షుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; వెదకెనుగొంజక - వెదకెన్ = అన్వేషించెను; కొంజక = వెనుదీయక; లేఁగలనపార - లేగలన్ = దూడలను; అపార = అమితమైన; గురుతృణవనికా - గురు = గొప్ప; తృణ = గడ్డిగల; అవనికా = అడవి; పుంజంబుల - పుంజంబులన్ = సమూహములందు; భీకరమృగ - భీకర = భయంకరమైన; మృగ = జంతువులుకల; కుంజంబుల - కుంజంబులన్ = పొదలలో; దరుల - దరులన్ = గుహలలో; గిరులఁగొలఁకుల - గిరులన్ = కొండలలో; కొలకులన్ = చెరువులలో; నదులన్ = ఏర్లుయందు.

10.1-506-వ.| అంత = అప్పుడు.

10.1-507-శా.| బాలుండయ్యునితండఘాసురుఁడు - బాలుండు = చిన్నపిల్లవాడు; అయ్యున్ = అయినప్పటికి; ఇతండు = ఇతను; అఘాసురుఁడు = అఘాసురుడు; త్రుంపన్ = చంపి; బాలురంగ్రేపులన్ - బాలురన్ = పిల్లలను; క్రేపులన్ = దూడలను; యేలీలన్ - ఏ = ఎట్టి; లీలన్ = విధానముతో; బ్రతికించెనొక్కొ = కాపాచెనోకదా; భువినూహింపంగడుంజోద్యమంచాలోనంబుజసంభవుండు - భువిన్ = భూలోకమునందు; ఊహింపన్ = తలచుటకే; కడున్ = మిక్కిలి; చోద్యము = ఆశ్చర్యకరమైనది; అంచున్ = అనుచు; ఆలోనన్ = అంతలోపల; అంబుజసంభవుండు = బ్రహ్మదేవుడు {అంబుజసంభవుడు - అంబుజ (పద్మము)న సంభవుడు (పుట్టినవాడు). బ్రహ్మ }; చని = వెళ్ళి; మాయాబాలు = కపటబాలకుని; శుంభద్బలంబాలోకింపఁదలంచి - శుంభత్ = అధికమైన; బలంబున్ = శక్తిని; ఆలోకింపన్ = చూడవలెనని; తలంచి = భావించి; డాఁచెనొకచోనా - డాచెన్ = దాచివేసెను; ఒక = ఒకానొక; చోన్ = స్థలమున; ఆ = ఆ; లేఁగలన్ - లేగలన్ = దూడలను; బాలురన్ = పిల్లలను.

10.1-508-వ.| ఆసమయంబున - ఆసమయంబునన్ = అప్పుడు; దూడలు = ఆవుదూడలు; పోయిన = వెళ్ళిన; జాడ = ఆనమాళ్ళు; యెఱుంగక - ఎఱుంగక = తెలియక; తప్పి = తప్పిపోగా; యప్పద్మలోచనుండెప్పటి - ఆ = ఆ ప్రసిద్ధుడైన; పద్మలోచనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; ఎప్పటి = మునుపటి; కొలంకుకడకు - కొలంకు = కొలను; కడ = వద్ద; కున్ = కు; వచ్చి = వచ్చి; యచ్చోట - ఆ = ఆ; చోటన్ = ప్రదేశమునందు; నెచ్చలులంగానక - నెచ్చలులన్ = స్నేహితులను; కానక = కనుగొనలేక; వారింజీరి - వారిన్ = వారిని; చీరి = పిలిచి; లేకుండుట = అక్కడలేకపోవుటను; నిశ్చయించి - నిశ్చయించుకొని = స్థిరపరచుకొని; గోవిందుండు = శ్రీకృష్ణుడు {గోవిందుడు - గో (ఆవులు, జీవుల)కు విందుడు, విష్ణువు}; విశ్వవిదుండుగావుననిది - విశ్వ = సర్వము; విదుండు = తెలిసినవాడు; కావున = కనుక; ఇది = ఈ పని; విరించి = బ్రహ్మదేవుని యొక్క; మొఱంగని - మొఱంగు = మోసము; అని = అని; యెఱింగి - ఎఱింగి = తెలుసుకొని; తిరిగిపోవుచు - తిరిగి = వెనుకకు(మందకు); పోవుచున్ = వెళ్ళుతు.

10.1-509-శా.| వంచింపబనిలేదు - వంచింపన్ = మోసముచేయుటకు; పనిలేదు = అవసరములేదు; బ్రహ్మకిచటన్ - బ్రహ్మ = బ్రహ్మదేవునికి; ఇచటన్ = ఇక్కడ; వత్సంబులన్ = దూడలను; బాలురన్ = పిల్లలను; వంచించెంగనుఁబ్రామి - వంచించెన్ = మోసపుచ్చెను; కనుబ్రామి = మాయచేసి; తన్ను = అతనిని; మరలన్ = తిరిగి; వంచించుటాశ్చర్యమే - వంచించుట = మోసపుచ్చుట; ఆశ్చర్యమే = అబ్బురమా, కాదు; వంచింపందనకేల - వంచింపన్ = మోసపుచ్చుట; తన = తన; కిన్ = కి; ఏలన్ = ఎందుకులే; తెచ్చుటకునై = తీసుకొచ్చుట; వల్దంచు - వల్దు = వద్దులే; అంచున్ = అనుచు; బ్రహ్మాండముల్వంచింపన్ - బ్రహ్మాండముల్ = బ్రహ్మాండములనే; వంచింపన్ = మాయముచేయు; మరలింప = మరలపుట్టింప; నేర్చు = సమర్థుడైన; హరి = విష్ణువు; లీలన్ = విలాసముగా; మందహాసాస్యుఁడై - మందహాస = చిరునవ్వుకలిగిన; ఆస్యుడు = మోముకలవాడు; ఐ = అయ్యి.

10.1-510-క.| **గోపాలసుతులు** - గోపాల = గొల్లల; సుతులు = పిల్లలు; **లేరని** - లేరు = లేరు; అని = అని; **గోపికలకుఁజెప్పనేల** - గోపికలు = యాదవస్త్రీల; కున్ = కు; చెప్పన్ = చెప్పుట; ఏలన్ = ఎందుకు; గోపాలకులున్ = గొల్లలు; **గోపికలునలర** - గోపికలు = గొల్లభామలు; అలరన్ = సంతోషించునట్లు; **బాలుర** - బాలురన్ = పిల్లలు; **క్రేపుల** - క్రేపులన్ = దూడలు; **రూపములనేఁజరించెదననుచున్** - రూపములన్ = ఆకృతులందు; నేన్ = నేనే; చరించెదన్ = వర్తించెదను; అనుచున్ = అనుకొనుచు.

10.1-511-మ.| **కరముల్పాదములున్శిరంబులవలగ్నంబుల్ముఖంబుల్** - కరముల్ = చేతులు; పాదములున్ = కాళ్ళు; శిరంబుల్ = తలలు; అవలగ్నంబుల్ = నడుములు; ముఖంబుల్ = ముఖములు; **భుజాంతరము ల్ముక్కులు గన్నులుం** - భుజాంతరముల్ = వక్షస్థలములు; ముక్కులు = ముక్కలు; కన్నులున్ = కళ్ళు; **శ్రవణముల్దంతాదులుండండకాంబర** - శ్రవణముల్ = చెవులు; దంత = దంతములు; ఆదులున్ = మున్నగునవి; దండక = చేతికర్రలు; అంబర = దుస్తులు; **స్రగ్వేణు** - స్రక్ = పూలమాలలు; వేణు = పిల్లనగ్రోవులు; విషాణ = కొమ్ముబూరలు; భూషణ = అలంకారములు; **వయోభాషా** - వయస్ = ఈడు; భాషా = మాటలు; **గుణాఖ్యాన** - గుణ = గుణములు; ఆఖ్యాన = పేర్లు; **తత్పరతల్** - తత్పరతలు = ఆసక్తులు; **వీడ్వడకుండఁదాల్చె** - వీడ్వడకుండన్ = తప్పిపోకుండగ; తాల్చెన్ = ధరించెను; **విభుఁడా** - విభుడు = శ్రీకృష్ణుడు; ఆ = ఆ; **వత్సార్భకాకారముల్** - వత్స = దూడల; అర్భక = పిల్లల; ఆకారముల్ = ఆకృతులను.

10.1-512-క.| **రూపంబులెల్లనగు** - రూపంబులు = స్వరూపములు; ఎల్లన్ = సమస్తము; అగున్ = తానే ఐనట్టి; **బహురూపకుఁడిటు** - బహురూపకుడు = సర్వవ్యాపి; ఇటు = ఇలా; **బాలవత్సరూపంబులతోనేపారుటేమి** - బాల = పిల్లల; వత్స = దూడల; రూపంబులు = ఆకృతుల; తోన్ = తోటి; ఏపారుట = అతిశయించుటలో; ఏమి = ఏమి; చోద్యము = ఆశ్చర్యముకలదు, లేదు; **రూపింపఁగనతనికితర** - రూపింపగన్ = విచారించినచో; అతని = ఆ భగవంతుని; కిన్ = కంటె; ఇతర = అన్యమైన; **రూపముగలదే** - రూపమున్ = స్వరూపము; కలదే = ఉన్నదా, లేదు.

10.1-513-క.| **మరలుపుమనియెడు** - మరలుపుము = మళ్ళించు; అనియెడు = అనెడి; **కర్తయు** - కర్త = బాధ్యుడు; మరలించు = మళ్లించెడి; కుమారకులును = బాలురు; మరలెడి = మళ్ళెడి; క్రేపుల్ = దూడలు; **పరికింపఁదానయై** - పరికింపన్ = పరిశీలించిచూసినచో; తాన = తనే; ఐ = అయ్యి; హరి = కృష్ణుడు; **మరలంజనె** - మరలన్ = వెనుకకు; చనెన్ = వెళ్ళిపోయెను; **లీలతోడ** - లీల = విలాసము; తోన్ = తో; **మందకునధిపా** - మందకున్ = రేపల్లె; కున్ = కు; అధిపా = రాజా.

10.1-514-వ.| ఇట్లు = ఇలా; బాల = పిల్లల; వత్స = దూడల; **రూపంబులతో** - రూపంబుల్ = ఆకృతుల; తోన్ = తోటి; **విహరించుచు** - విహరించుచున్ = మెలగుచు; **మందకు** - మందకున్ = బృందావనమున; కున్ = కు; వచ్చి = చేరి; వారివారి = వారివారి; **దొడ్లనయ్యై** - దొడ్లన్ = పెరళ్ళలో; ఆయ్యై = ఆయా; **వత్సంబుల** - వత్సంబులన్ = దూడలను; **ముందరికందువల** - ముందరి = మునుపటి; కందువలన్ = చోట్లలో; నిలిపి = ఉంచి; **తత్తద్బాల** - తత్ = ఆయా; బాల =

పిల్లల; **రూపంబులనందఱి** - రూపంబులన్ = ఆకృతులలో; అందఱి = అందరి; **గృహంబులంబ్రవేశించి** - గృహంబులన్ = ఇళ్ళలోకి; ప్రవేశించి = వెళ్ళి; **వేణునాదంబులు** - వేణు = మురళీ; నాదంబులు = గానములు; **చేసిన** - చేసినన్ = చేయగా.

10.1-515-చ.| కొడుకుల = కుమారులు; **వేణునాదములు** - వేణు = పిల్లనగ్రోవులు; నాదములు = ధ్వనులు; **గొబ్బున** - గొబ్బునన్ = తటాలున; **వీనులకుంబ్రియంబులై** - వీనుల్ = చెవుల; కున్ = కు; ప్రియంబులు = ఇష్టమైనవి; ఐ = అయ్యి; **ముడిపడలేచి** - ముడిపడన్ = తగుల్కొనగా; లేచి = లేచినుంచుని; **యెత్తుకొని** - ఎత్తుకొని = ఎత్తుకొని; మూర్కొని = ముద్దుచేసి; **తల్లులుగౌగలించుచుంజడిగొనఁజేపు** - తల్లులు = ఆయా తల్లులు ; కౌగలించుచున్ = కౌగలించుకొనుచు; జడిగొనన్ = మిక్కిలిగా; చేపు = ఉబికి; వచ్చి = వచ్చిన; తమ = వారి; చన్నుల = స్తన్యముల; **యందు** - అందు = అందు; **సుధాసమంబులై** - సుధా = అమృతతో; సమంబులు = సమానమైనవి; ఐ = అయ్యి; **వెడిలెడి** - వెడలెడి = కారెడి; **పాలు** - పాలున్ = పాలను; నిండుకొను = సంపూర్ణమైన; **వేడుకనిచ్చిరి** - వేడుకన్ = కుతూహలముతో; ఇచ్చిరి = ఇచ్చిరి; **తత్సుతాళికిన్** - తత్ = ఆయా; సుత = బాలుర; ఆళి = సమూహమున; కిన్ = కి.

10.1-516-వ.| **మఱియుఁదల్లులుల్లంబులంబెల్లుగ** - మఱియున్ = ఇంకను; తల్లులు = తల్లులు; ఉల్లంబులన్ = మనసులలో; పెల్లుగ = అధికముగా; వెల్లిగొనిన = ఉబికెడి; **వేడుకలందమ** - వేడుకలన్ = ఉత్సాహములతో; తమ = వారివారి; **నందనులకు** - నందనుల్ = పిల్లల; కున్ = కు; **నలుంగులిడి** - నలుంగులు = నలుగులు; ఇడి = పెట్టి; **మజ్జనంబులుగావించి** - మజ్జనంబులు = స్నానములు; కావించి = చేయించి; **గంధంబులలంది** - గంధంబులన్ = గంధములను; అలంది = రాసి; **తొడవులుదొడిగి** - తొడవులు = ఆభరణములు; తొడిగి = తొడిగి; **నిటలతటంబుల** - నిటలతలంబులన్ = నొసటిప్రాంతమున; **రక్షాతిలకంబులు** - రక్షా = దిష్టి; తిలకంబులు = బొట్లు; పెట్టి = పెట్టి; సకల = అన్ని; **పదార్థసంపన్నంబులైన** - పదార్థ = వస్తువులు; సంపన్నంబులు = సమృద్ధిగానున్నవి; ఐన = అయిన; **యన్నంబులొసంగి** - అన్నంబులున్ = అన్నములను; ఒసంగి = పెట్టి; సన్నములుగాని = ఎక్కువలైన; మన్ననలు = గారములు; చేసిరి = చేసిరి.

10.1-517-క.| ఏ = ఏ; **తల్లులకేబాలకులే** - తల్లులు = తల్లుల; కిన్ = కి; ఏ = ఏ; బాలకులు = పిల్లలు; ఏ = ఏ; **తెఱఁగునఁదిరిగి** - తెఱంగునన్ = రీతిని; తిరిగి = మెలగి; **ప్రీతినెసగింతురు** - ప్రీతిన్ = సంతోషమును; ఎసగింతురు = అతిశయింపజేతురో; **మున్నా** - మున్ను = ఇంతకుముందు; ఆ = ఆయా; **తల్లులకాబాలకులా** - తల్లులు = తల్లుల; కిన్ = కి; ఆ = ఆయా; బాలకులు = పిల్లలు; ఆ = ఆయా; **తెఱఁగునఁబ్రీతిఁజేసిరవనీనాథా** - తెఱంగున్ = రీతిని; ప్రీతిన్ = సంతోషమును; చేసిరి = కలిగించిరి; అవనీనాథా = రాజా {అవనీనాథుడు - అవని (భూమి)కి నాథుడు, రాజు}.

10.1-518-వ.| ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.1-519-ఉ.| పాయని = తొలగని; **వేడ్కతోనునికిపట్టులకుంజని** - వేడ్క = ఉత్సాహములతో; ఉనికిపట్టులు = ఉండేచోటుల; కున్ = కు; చని = వెళ్ళి; **గోవులెల్లనంటే** - గోవులు = ఆవులు; ఎల్లన్ = అన్ని; అంటే = అంటా; **యని** - అని = అని; చీరి = అరచి; **హుమ్మనుచుఁబేరిచి** - హుమ్మ్ = హుమ్మ్; అనుచున్ = అనుచు; పేరిచి = అతిశయించి; మూర్కొని = మూజూసి; పంచితిల్లి = మూత్రమువిడిచి; **పెల్లై** - పెల్లు = అధికము; ఐ = అయ్యి; **యతిరేకమై** - అతిరేకము = మించినవి; ఐ = అయ్యి; **పొదుగులందెడలేక** - పొదుగులన్ = పొదుగులనుండి; ఎడలేక = ఎడతెగకుండ; స్రవించుచున్న = కారుచున్న; **పాలాయెడ** - పాలున్ = పాలు; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు; నాకుచున్ = దేహమునాకుచు; **సుముఖలై** - సుముఖులు = అనుకూలముగానున్నవి; ఐ = అయ్యి; **యొసఁగెన్** - ఒసగెన్ = ఇచ్చినవి; **నిజవత్సకోటికిన్** - నిజ = వానివాని; వత్స = దూడ; కోటి = సమూహమున; కిన్ = కు.

10.1-520-క.| **ప్రేతలకును** - ప్రేతలు = గోపికల; కును = కు; **గోవులకును** - గోవులు = గోవుల; కును = కు; మాతృత్వము = తల్లిదనము; **చాలఁగలిగె** - చాలన్ = మిక్కిలిగా; కలిగెన్ = కలిగినది; మఱి = ఇంకను; **మాధవుపై** - మాధవు = కృష్ణుని; పై = మీద; **మాతలని** - మాతలు = తల్లులు; అని = అని; **హరియు** - హరియున్ = కృష్ణుడు కూడ; నిర్మల = స్వచ్ఛమైన; **కౌతూహలమొప్పఁదిరిగెఁగడు** - కౌతూహలము = ఉత్సుకుతకలిగియుండుట; ఒప్పన్ = చక్కగానుండ; తిరిగెన్ = మెలగెను; కడు = మిక్కలి; బాల్యమునన్ = పసితనమునందు.

10.1-521-ఆ.| **ఘోషజనులకెల్లఁగుఱ్ఱలపై** - ఘోష = గొల్ల; జనుల = వారి; కిన్ = కి; ఎల్లన్ = అందరికి; కుఱ్ఱల = బాలుర; పై = మీద; వేడ్క = ప్రీతి; **పూఁటపూఁటకెలమిఁబొటకరించె** - పూటపూట = ఒక్కొక్కపూటగడిచేకొద్దీ; ఎలమిన్ = అతిశయించి; పొటకరించెన్ = పుట్టసాగెను; **నిచ్చగ్రొత్తయగుచు** - నిచ్చ = ఎల్లప్పుడు; క్రొత్త = అపూర్వములు; అగుచున్ = ఔతూ; **నీరజాక్షునిమీఁద** - నీరజాక్షుని = శ్రీకృష్ణుని; మీదన్ = పైన; **వేడ్కదమకుఁదొల్లి** - వేడ్క = కుతూహలము; తమ = వారల; కున్ = కు; తొల్లి = మునుపు; **వెలసినట్లు** - వెలసినట్టు = కుదుర్కొన్నట్లుగా.

10.1-522-వ.| ఇట్లు = ఈ విధముగ; కృష్ణుండు = కృష్ణుడు; **బాలవత్సరూపంబులుదాల్చి** - బాల = బాలుర; వత్స = దూడల; రూపంబులున్ = ఆకృతులను; తాల్చి = ధరించి; **తన్నుఁదాన** - తన్ను = అతనిని; తాన = అతనే; రక్షించుకొనుచు = పాలనచేయుచు; మందను = బృందావనంవిడిదిలో; **వనంబుననమంద** - వనంబునన్ = అడవియందు; అమంద = గొప్ప; **మహిమంబుననొక్క** - మహిమంబునన్ = మహిమతో; ఒక్క = ఒక ( 1); **యేఁడుగ్రీడించెనా** - ఏడున్ = సంవత్సరముపాటు; క్రీడించెను = విహరించెను; ఆ = ఆ యొక్క; **యేటికినైదాఱు** - ఏటి = సంవత్సరమున; కిన్ = కు; ఐదు = అయిదు (5); ఆఱు = ఆరు ( 6); దినంబులు = రోజులు; కడమపడి = మిగిలి; **యుండనందొక్కనాఁడు** - ఉండన్ = ఉండగా; అందున్ = అప్పుడు; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; **బలభద్రుండునుందానును** - బలభద్రుండును = బలరాముడు; తానునున్ = అతను; **వనంబునకుంజని** - వనంబున్ = అడవి; కున్ = కి; చని = వెళ్ళి; మంద = ప్రేపల్లెకు; **చేరువ** - చేరువన్ = దగ్గరగా; **లేఁగల** - లేగలన్ = దూడలను; **మేపనతి** - మేపన్ = మేపుతుండగా; అతి = చాలా; **దూరంబునంగోవర్ధన** - దూరంబునన్ = దూరమునందు; గోవర్ధన = గోవర్ధనము

అనెడి; **శైలశిఖరంబున** - శైల = కొండ; శిఖరంబునన్ = కొనయందు; **ఘాసంబులు** - ఘాసంబులున్ = గడ్డిపరకలను, కసవులు; **గ్రాసంబులుగొనుచున్న** - గ్రాసంబులుగొనుచు = ఆహారించుచు, మేయుచు; ఉన్న = ఉన్నట్టి; **గోవులా** - గోవులు = గోవులు; ఆ = ఆ యొక్క; **లేఁగలంగని** - లేగలన్ = దూడలను; కని = చూసి.

10.1-523-చ.| **ముదమునహుంకరించుచును** - ముదమునన్ = సంతోషముతో; హుంకరించుచును = హుమ్మనుచు; **మూఁపులపైమెడలెత్తిచాఁచుచున్** - మూపుల = మూపురముల; పైన్ = మీదకానునట్లు; మెడలు = మెడలను; ఎత్తి = ఎత్తి; చాచుచున్ = సాగదీయుచు; **బదములు** - పదములు = కాళ్ళు; నాల్గు = నాలుగు (4); **రెండయిన** - రెండు = రెండు (2); అయిన = ఐన; **బాగునఁగూడఁగబెట్టి** - బాగునన్ = విధముగా; కూడగబెట్ట = దగ్గరకుచేర్చి; **దాఁటుచున్** - దాటుచున్ = దూకుతూ; వదనములన్ = ముఖములను; విశాలతర = బాగాపెద్దవైన {విశాలము - విశాలతరము - విశాలతమము }; వాలములన్ = తోకలను; **వడినెత్తి** - వడిన్ = విసురుగా; ఎత్తి = పైకెత్తి; పాఱి = పరుగెట్టి; **యా** - ఆ = ఆ యొక్క ; **మొదవులుచన్నులంగుడిపెమూఁతులమ్రింగెడిభంగినాకుచున్** - మొదవులు = ఆవులు; చన్నులన్ = స్తన్యములను; కుడిపెన్ = తాగించెను; మూతులన్ = మూతులతో; మ్రింగెడి = మింగేస్తున్నాయా; భంగిన్ = అన్నవిధముగా; నాకుచున్ = (దూడలను) నాకుతు {నాకుట - నాలుకతో రాయుటాదులు చేయుట}.

10.1-524-వ.| **అంత** - అంతన్ = అప్పుడు; గోపకులు = గోపాలకులు; **గోవుల** - గోవులన్ = ఆవులను; **వారింపనలవిగాక** - వారింపన్ = ఆపుటకు; అలవి = శక్యము; కాక = కాకుండుటచే; **దిగ్గననలుకతోడి** - దిగ్గనన్ = శీఘ్రముగా; అలుక = కోపము; తోడి = తోగూడిన; **సిగ్గులగ్గలంబుగ** - సిగ్గులు = లజ్జలు; అగ్గలంబుగన్ = అతిశయించగా; దుర్గమ = అతికష్టమైన; మార్గంబున = దార్లమ్మట; **వానివెంటనంటివచ్చి** - వాని = వాటి; వెంటనంటి = కూడాపడి; వచ్చి = వచ్చి; **లేఁగల** - లేగలన్ = దూడలను; మేపుచున్న = కాచుచున్న; **కొడుకులంగని** - కొడుకులన్ = బిడ్డలను; కని = చూసి.

10.1-525-ఉ.| **అయ్యలఁగంటిమంచుఁబులకాంకురముల్వెలయంగఁగుఱ్ఱలంజయ్యన** - అయ్యలన్ = మాతండ్రులను; కంటిమి = చూసితిమి; అంచున్ = అనుచు; పులకాంకురములు = గగుర్పాటులు; వెలయంగన్ = ప్రసిద్ధముగకలుగగా; కుఱ్ఱలన్ = బిడ్డలను; చయ్యన = గబుక్కున; డాసి = చేరి; **యెత్తికొని** - ఎత్తికొని = ఎత్తుకొని; **సంతసమందుచుఁగౌగలింపఁదారయ్యెడనొదలల్మనములారఁగ** - సంతసమున్ = సంతోష; అందుచున్ = పడుతు; కౌగలింపన్ = ఆలింగనములుచేయుచు; తారు = వారు; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు; ఔదలల్ = మాడులను, నడినెత్తిలను; మనములారగ = మనస్ఫూర్తిగా; మూర్కొని = మూజూసి, ముద్దిడి; ముద్దు = గారాబములు; చేయుచున్ = చేయుచు; **దయ్యమెఱుంగు** - దయ్యము = దేవుడే; ఎఱుంగున్ = తెలియును; **గోపకులుదద్దయునుబ్బిరి** - గోపకులు = పశువులపాలించువారు; తద్దయున్ = మిక్కిలిగా; ఉబ్బిరి = పొంగిపోయిరి; నిబ్బరంబుగన్ = స్థిరముగా.

10.1-526-వ.| ఇట్లు = ఇలా; **బాలకాలింగనంబులనానందభాష్పపూరితనయనులై** - బాలక = బిడ్డలను; ఆలింగనంబులన్ = కౌగలింతలవలన; ఆనంద = సంతోషపు; భాష్ప = కన్నీళ్ళతో; పూరిత = నిండిన; నయనలు =

కన్నులు కలవారు; ఐ = అయ్యి; గోపకులు = గోవులనుపాలించెడివారు; **గోవుల** - గోవులన్ = ఆవులను; మరలించుకొని = మళ్ళించుకొని; **తలంగిచన** - తలంగి = తొలగి; చనన్ = పోగా; **వారలంజూచి** - వారలన్ = వారిని; చూచి = చూసి; బలభద్రుండు = బలరాముడు; **తనలోఁనిట్లని** - తనలోన్ = తనమనసునందు; ఇట్లు = ఈ విధముగ; అని = అని; తలంచె = అనుకొనెను.

10.1-527-సీ.| **చన్ను** - చన్నున్ = స్తన్యపానమును; మానిన = విడిచిపెట్టిన; **యట్టి** - అట్టి = అటువంటి; **శాబకశ్రేణిపై** - శాబక = పిల్లల, సంతానము; శ్రేణి = సమూహముల; పై = మీద; **గోగణంబులకును** - గో = ఆవుల; గణంబుల్ = సమూహముల; కును = కు; **గోపకులకునిబ్భంగి** - గోపకుల్ = యాదవుల; కున్ = కు; ఈ = ఈ; భంగిన్ = లాంటి; **వాత్సల్యమెబ్బంగినుదయించె** - వాత్సల్యము = ప్రేమ; ఏ = ఏ; భంగిన్ = విధముగా; ఉదయించెన్ = కలిగెను; **హరిఁదొల్లి** - హరిన్ = కృష్ణుని; తొల్లి = ఇంతకుముందు; మన్నించునట్లు = గౌరవించునట్లు; వీరు = వీరు; మన్నించుచున్నారు = గౌరవించుచున్నారు; **మమతఁజేయుచుఁబ్రీతినంబుజాక్షునిఁగన్న** - మమతన్ = ప్రేమ; చేయుచున్ = చూపుతు; ప్రీతిన్ = ఇష్టపూర్తిగా; అంబుజాక్షునిన్ = శ్రీకృష్ణుని; కన్న = చూసిన; **యట్లు** - అట్లు = ఆ విధముగా; **నాకుఁబ్రేమయయ్యెడి** - నా = నా; కున్ = కును; ప్రేమము = మమత; అయ్యెడిన్ = కలుగుచున్నది; **డింభబృందంబుఁగనుఁగొన్ననిది** - డింభ = బాలుర; బృందంబున్ = సమూహములను; కనుగొన్నన్ = చూసిన యెడల; ఇది = ఈ విషయము; **మహాద్భుతమెందునెఱుఁగరాదు** - మహా = గొప్ప; అద్భుతము = అబ్బురము; ఎందున్ = ఏవిధముగనో; ఎఱుంగరాదు = అర్థముగాదు.

10.1-527.1-తే.| మనుజ = మానవులు; దైవత = దేవతలు; దానవ = రాక్షసులు; మాయ = పన్నినమాయ; **యొక్కొ** - ఒక్కొ = ఏమో; కాక = అదికానిపక్షమున; నా = నా యొక్క; భర్త = ప్రభువు; **యగుచున్న** - అగుచున్న = అయినట్టి; కమలనయను = కృష్ణుని; **మాయయోగాక** - మాయయో = మాయ యేమో; కాక = అదికాకపోయినచో; **యితరుల** - ఇతరుల = అన్యుల; మాయ = మాయ; **నన్నుఁగలఁపనోపదు** - నన్నున్ = నన్ను; కలపన్ = కలతచెందించను; ఓపదు = సాధ్యముగాదు; **విభుమాయ** - విభు = (నా) ప్రభువు; మాయ = మాయ; **కాఁగనోపు** - కాగన్ = అయితే; ఓపున్ = అయ్యుండవచ్చు.

10.1-528-క.| అని = అని; మున్ను = ముందు; **ముగ్ధుఁడయ్యెనుదన** - ముగ్ధుడు = పరవశుడు; అయ్యెను = అయినప్పటికిని; తన = అతని; **యందుల** - అందులన్ = లోని; **దివ్యదృష్టిఁదప్పక** - దివ్యదృష్టిన్ = దివ్యదృష్టితో; తప్పక = సరిగా; **బుద్ధిన్** - బుద్ధిన్ = మనసునందు; తన = తన యొక్క; **చెలికాండ్రనుగ్రేపుల** - చెలికాండ్రను = స్నేహితులను; క్రేపులన్ = దూడలను; **వనజాక్షుండనుచుఁజూచె** - వనజాక్షుండ = కృష్ణుడే {వనజాక్షుడు - పద్మాక్షుడు, కృష్ణుడు}; అనుచున్ = అనుచు; చూచెన్ = గ్రహించెను; **వసుధాధీశా** - వసుధాధీశ = రాజా {వసుధాధీశుడు - వసుధ (భూమి)కి ఈశుడు (ప్రభువు), రాజు}.

10.1-529-వ.| ఇట్లు = ఇలా; విజ్ఞానదష్టింజూచి - విజ్ఞానదృష్టిన్ = దివ్యదృష్టితో; చూచి = గ్రహించి; యెఱింగియు - ఎఱింగియు = తెలుసుకొనియు; నమ్మక = నిశ్చయించుకొనలేక; బలదేవుండుగొందలపడుచుఁగృష్ణుంజూచి - బలదేవుండున్ = బలరాముడు; కొందలపడుచున్ = ఖంగారుపడుతు; కృష్ణున్ = శ్రీకృష్ణుని; చూచి = ఉద్దేశించి; మహాత్మా = మహానుభావుడా; తొల్లి = ఇంతకుముందు; యెల్లక్రేపులును - ఎల్ల = అన్ని; క్రేపులున్ = దూడలు; ఋషుల = మునుల; యంశంబనియును - అంశంబులు = అంశతోఋట్టినవారు; అనియును = అని; గోపాలకులు = యాదవులు; వేల్పుల = దేవతల; యంశంబనియునుదోచుచుండునిపుడు - అంశంబు = అంశతోఋట్టినవారు; అనియును = అని; తోచుచుండున్ = అనిపించెడిది; ఇపుడు = ఇప్పుడు; వత్సబాలకసందోహంబు - వత్స = దూడలు; బాలక = పిల్లల; సందోహంబున్ = సమూహము; సందేహంబులేక - సందేహంబు = అనుమానము; లేక = లేకుండగ; నీవ = నీవే; యని - అని = అని; తోఁచుచున్నది - తోచుచున్నది = తెలియుచున్నది; యిదియేమి - ఇదియేమి = ఇదేమిటి; యని - అని = అని; యడిగిన - అడిగిన = ప్రశ్నించిన; యన్నకునున్నరూపంబు - అన్న = అన్న; కున్ = కి; ఉన్నరూపంబు = వాస్తవమును; వెన్నుండు = విష్ణువు; మన్ననఁజేసి - మన్నన = మన్నించుట; చేసి = చేసి; క్రన్ననసెఱింగించెనతండునెఱింగె - క్రన్నన = వెంటనే; ఎఱింగించెన్ = తెలిపెను; అతండున్ = అతను; ఎఱింగెన్ = తెలుసుకొనెను; యివ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = లాగున; హరి = కృష్ణుడు; బాలవత్సంబులుదానయై - బాల = పిల్లలు; వత్సంబులున్ = దూడలు; తాన = తనే; ఐ = అయ్యి; సంచరించిన = మెలగిన; యేఁడు - ఏడు = సంవత్సరము; విరించికిఁదన - విరించి = బ్రహ్మదేవుని; కిన్ = కి; తన = అతని; మానంబుననొక్క - మానంబునన్ = కాలమానము ప్రకారము; ఒక్క = ఒకే ఒక; త్రుటిమాత్రంబైన - త్రుటి = చాలా కొద్దిసమయము {త్రుటి - సుమారు 0.39 మిల్లీసెకన్లు}; మాత్రంబు = మాత్రమే; ఐనన్ = కాగా; విరించి = బ్రహ్మదేవుడు; చనుదెంచి = వచ్చి; వత్సబాలకాకారుండైన - వత్సబాలక = దూడలమేపుపిల్లవాని; ఆకారుండు = ఆకారము గలవాడు; ఐన = అయినట్టి; కృష్ణబాలకుంజూచి - కృష్ణబాలకున్ = బాలకృష్ణుని; చూచి = కనుగొని; వెఱంగుపడి = ఆశ్చర్యపోయి; యిట్లని - ఇట్లు = ఈ విధముగ; అని = అని; వితర్కించె - వితర్కించెన్ = ఆలోచించుకొనెను.

10.1-530-శా.| మందంగల్గిన - మందన్ = గుంపుగా; కల్గిన = ఉన్నట్టి; వత్సబాలకులు - వత్స = దూడలు; బాలకులు = పిల్లలు; నా = నా యొక్క; మాయా = మాయ అనెడి; గుహాసుప్తులై - గుహా = గుహ యందుల ; సుప్తులు = మునిగినవారు; ఐ = అయ్యి; యెందుంబోవరు - ఎందున్ = ఎక్కడికిని; పోవరు = వెళ్ళలేరు; లేవరిప్పుడును - లేవరు = మేలుకొనలేరు; ఇప్పుడును = ఇప్పటికికూడ; వేఱే = ఇంకొకలా; చేయ - చేయన్ = చేయుటకు; నాకన్యులొండెందున్ - నా = నా; కున్ = కు; అన్యులు = సాటివారు; ఒండు = ఇంకొకరు; ఎందున్ = ఎక్కడను; లేరు = లేరు; విధాతలుంబరులు - విధాతలున్ = సృష్టికర్తలు; పరులు = అన్యులు; వీరెవ్వారలెట్లైరొకో - వీరు = వీరు; ఎవ్వారు = ఎవరు; ఎట్లు = ఎలా; ఐరి = కలిగిరో, పుట్టిరో; ఒకో = ఏమో; యెందేతెంచిరొ - ఎందున్ = ఎక్కడనుండి; ఏతెంచిరొ = వచ్చితిరో ఏమో; కృష్ణుతో - కృష్ణు = కృష్ణుని; తోన్ = తోపాటు; మెలఁగువారేఁడయ్యెడిన్ - మెలగు = వర్తించెడి; వారు = వాళ్ళు; ఏడయ్యెడిన్ = ఎలాకలిగారు; నేఁటికిన్ - నేటికిన్ = ఇవాళ్టికి.

10.1-531-మత్త.| బ్రహ్మ = బ్రహ్మదేవుని; **పంపునఁగాని** - పంపునన్ = అనుజ్ఞ ప్రకారము; కాని = తప్పించి; పుట్టదు = జనించదు; ప్రాణి = జీవ; సంతతి = జాలము; **యెప్పుడున్** - ఎప్పుడును = ఏకాలమునందు; **బ్రహ్మనొక్కఁడగాని** - బ్రహ్మన్ = సృష్టికర్తను; ఒక్కడన్ = నేనొక్కడనే; కాని = తప్పించి; వేఱొక = మరొక; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; **లేఁడు** - లేడు = లేడు; **సృజింపఁగా** - సృజింపగాన్ = సృష్టించుటకు; **బ్రహ్మ** - బ్రహ్మన్ = బ్రహ్మదేవుడను; నేను = నేను; **సృజింపనొండొక** - సృజింపన్ = సృష్టింస్తుండగా; ఒండొక = మరింకొక, ప్రతిసృష్టి; **బాలవత్స** - బాల = పిల్లల; వత్స = దూడల; **కదంబమే** - కదంబము = సమూహము; ఏ = ఏ యొక్క; బ్రహ్మ = బ్రహ్మదేవుని; **యందు** - అందున్ = వలన; **జనించెనొక్కట** - జనించెన్ = పుట్టెను; ఒక్కటన్ = ఏకకాలమున; **బ్రహ్మమౌనది** - బహ్మము = మహాద్భుతము; ఔన్ = ఐఉన్నది; అది = అది; **చూడఁగాన్** - చూడగాన్ = తరచిచూసినచో.

10.1-532-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; సకలంబును = సమస్తమును; **సుకరంబుగనెఱింగెడి** - సుకరంబుగన్ = సుళువుగా, తేలికగా; ఎఱింగెడి = తెలిసికొనగల; నెఱవాది = చతురుడు; ముదుక = పరిణతిచెందినవాడు; **యెఱుకగల** - ఎఱుక = జ్ఞానము; కల = కలిగిన; ప్రోడ = వివేకి, నేర్పరి; వెఱఁగుపడి = ఆశ్చర్యపోయి; **గ్రద్దనఁబెద్ద** - గ్రద్దన = శీఘ్రముగా; పెద్ద = చాలా; ప్రొద్దు = సేపు; **తద్దయుందలపోసి** - తద్దయున్ = మిక్కిలిగా; తలపోసి = ఆలోచించి; కర్జంబు = చేయవలసిన పని; **మందల** - మందలన్ = మేరలను; **యెఱుంగక** - ఎఱుంగక = తెలిసికొనలేక; **కొందలపడుచునాందోళనంబున** - కొందలపడుచున్ = ఖంగారుపడుతు; ఆందోళనంబునన్ = చలించినమనసుతో;

10.1-533-క.| మోహము = భ్రమపడుటన్నది; లేక = లేకుండ; **జగంబుల** - జగంబులన్ = లోకములను; **మోహింపఁగఁజేయనేర్చి** - మోహింపగన్ = మాయలోపడునట్లు; చేయన్ = చేయుటను; నేర్చిన = తెలిసినవాడై; మొనసిన = అతిశయించిన; విష్ణున్ = శ్రీకృష్ణుమూర్తిని; **మోహింపించెదననియెడు** - మోహింపించెదన్ = మోసముచేసెదను; అనియెడు = అనెడి; మోహమున = అజ్ఞానముచేత; విధాత = బ్రహ్మదేవుడు; తాన = అతనే; **మోహితుఁడయ్యెన్** - మోహితుడు = మోసపోయినవాడు; అయ్యెన్ = అయిపోయెను.

10.1-534-తే.| పగలు = సూర్యుడుండునప్పుడు; **ఖద్యోతరుచి** - ఖద్యోత = మిణుగురుపురుగుల; రుచి = కాంతి; చెడు = అణగిపోవు; **పగిది** - పగిదిన్ = విధముగ; రాత్రి = రాత్రికాలమునందు; మంచు = మంచుతెరలు; **చీఁకటి** - చీకటిన్ = చీకట్లో; **లీనమై** - లీనము = కలిసిపోయినవి; ఐ = అయ్యి; **మాయుమాడ్కి** - మాయు = మాయమగు; మాడ్కిన్ = విధముగ; **విష్ణుపైనన్య** - విష్ణు = శ్రీకృష్ణుమూర్తి; పైన్ = మీద; అన్య = ఇతరుల; మాయలు = మాయలు; విశదమగునె = పనిచేయునా, చేయవు; చెడి = నశించి; **నిజేశుల** - నిజ = తమని; ఈశులన్ = ప్రయోగించినవారల; **గరిమంబుఁజెఱుచుఁగాక** - గరిమంబున్ = యశస్సును, గొప్పదనం; చెఱుచున్ = పాడుచేయును; కాక = తప్పించి.

10.1-535-వ.| మఱియును = ఇంకను.

10.1-536-క.| పుట్టితి - పుట్టితిన్ = జన్మించితిని; బుద్ధి - బుద్ధి = వివేకమును, జ్ఞానము; యెఱింగితిఁబుట్టించితి - ఎఱింగితి = తెలుసుకొంటి; పుట్టించితిన్ = సృష్టించితిని; జగము - జగమున్ = లోకములను; సగము = అర్థభాగము; పోయెనుబ్రాయంబిట్టివి - పోయెను = గడచిపోయినది; ప్రాయంబు = వయసు; ఇట్టివి = ఇలాంటి; నూతన = సరికొత్త; సృష్టులు = సృష్టింపబడుటలు; పుట్టుట = కలుగుట; లేదౌరా - లేదు = జరుగలేదు; ఔరా = అయ్యో; యిట్టి - ఇట్టి = ఇలాంటి; బూమెలు = మాయలు; భూమిన్ = భూలోకమున.

10.1-537-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; తలవాకిట = నోటియందు {తలవాకిలి - తల (ముఖము)నకు వాకిలి (ముందుగుమ్మము), నోరు}; వాణిగల - వాణి = సరస్వతీదేవి {చతుష్షష్టివిద్యలు - అరవైనాలుగు కళలు (వీటి పేర్లకు చూ. వివరముల దస్త్రమునందు) }; కల = కలిగిన; పోఁడిమిచే - పోడిమి = చక్కదనమున; చేన్ = వలన; వాడిమికెక్కిన = ప్రసిద్ధినొందిన; నలుమొగంబుల - నలుమొగముల = చతుర్ముఖముల; తక్కరిగొంటు - తక్కరి = వంచకుడు; గొంటు = కుత్సితుడు; పెనుదంట - పెను = గొప్ప; తంట = మాయగాడు; పలువెంటలైన - పలువెంటలు = చెదిరినది; ఐన = అయినట్టి; తనమనంబున - తన = తన యొక్క ; మనంబునన్ = మనసునందు; వితర్కించి = తరచిచూసుకొని; విచారించునెడనతండు - విచారించున్ = ఆలోచించుకొనెడి; ఎడన్ = సమయమునందు; అతండు = అతను; కనుగొనుచుండనబ్బాలకులు - కనుగొనుచుండన్ = చూస్తుండగానే; ఆ = ఆ యొక్క; బాలకులు = పిల్లలు; మేఘశ్యాములును - మేఘ = మేఘములవలె; శ్యాములును = నల్లనివారు; హారకుండలకిరీట - హార = మెడలోహారములు; కుండల = చెవికుండలములు; కిరీట = కిరీటములు; వనమాలికాభిరాములును - వనమాలికా = పూలఆకులకలమాలలచే; అభిరాములును = మనోజ్ఞమైనవారు; శ్రీవత్స = శ్రీవత్సమనెడి మచ్చలతో; మంగళాంగద - మంగళ = శుభప్రదమైన; అంగద = భుజకీర్తులు; నూపుర = కాలిఅందెలు; కనక = బంగారపు; కటక = కడియములు, గాజులు; కంకణ = మురుగులు; కటిఘటితకాంచీగుణోద్దాములునునాపాదమస్తక - కటి = మొలకు; ఘటిత = కట్టిన; కాంచీగణ = మొలనూలులచేతను; ఉద్దాములునున్ = అధికులు; ఆపాదమస్తక = తలనుండిపాదాలవరకుగల; తులసీదళదాములును - తులసీ = తులసీదళములుకూర్చిన; దళ = దళముల; దాములును = దండలు కలవారు; విలసదంగుళీయక - విలసత్ = మెరిసిపోతున్న; అంగుళీయక = ఉంగరముల; స్తోములును = సమూహము కలవారు; శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదా = గద; కమల = కమలపువ్వు; హస్తులునుజతుర్భుజ - హస్తులును = చేతులందుకలవారును; చతుర్ = నాలుగు; భుజ = చేతులతో; ప్రశస్తులును = ప్రసిద్ధినొందినవారును; పీతకౌశేయవాసులును - పీత = పచ్చని; కౌశేయవాసులును = పట్టుబట్టలుధరించినవారు; చంద్రికాధవళహాసులును - చంద్రికా = వెన్నెలవంటి; ధవళ = స్వచ్ఛమైన; హాసులును = నవ్వులు కలవారు; కరుణాకటాక్షవీక్షణవిలాసులును - కరుణా = కృపాతోకూడిన; కటాక్ష = కడకంటి; వీక్షణ = చూపులతో; విలాసులును = విలసిల్లువారు; రవికోటిభాసులునునసంత - రవికోటి = కోటిసూర్యుల; భాసులునున్ = తేజస్సు కలవారు; అనంత = శాశ్వతమైన {అనంతము - దేశ కాల వస్తువులచేత భాగింపరానిది}; సచ్చిదానందరూప - సచ్చిదానంద = సచ్చిదానందముయొక్క {సత్ - అవస్థాత్రయమున (జాగ్రత్స్వప్న సుషుప్తులందు) చెడనిది}; రూప = స్వరూపముతో {చిత్ - తత్వజ్ఞానపరితమైనది}; మహితులును =

గొప్పవారు; యణిమాదిగుణోపేతులును - అణిమాదిగుణ = అష్టవిభూతులతో {అణిమాది, అష్టవిభూతులు, అష్టైశ్వర్యములు - 1అణిమ 2మహిమ 3గరిమ 4లఘిమ 5ప్రాప్తి 6 ప్రాకామ్యము 7ఈశత్వము 8వశిత్వము, వీని టిప్పణికై చూ. వివరముల దస్త్రము }; ఉపేతులును = కూడినవారు; విజాతీయభేదరహితులును - విజాతీయ = ఇతరజాతి; భేద = తేడాలు; రహితులును = లేనివారు; శ్రీమన్నారాయణప్రతిమాన - శ్రీమన్నారాయణ = శ్రీమహావిష్ణువుతో; ప్రతిమాన = సమానమైన; విగ్రహస్వరూపులునై - విగ్రహ = ఆకృతే; స్వ = తమ; రూపులున్ = ఆకృతికా కలవారు; ఐ = అయ్యి; తమకుఁబరతంత్రులగుచు - తమ = వారల; కున్ = కు; పరతంత్రులు = పరవశమువొందినవారు; అగుచు = ఔతూ; నృత్తగీతాదిసేవావిశేషంబులకుంజొచ్చి - నృత్త = నాట్యములాడుట; గీత = పాటలుపాడుట; ఆది = మున్నగు; సేవా = కొలుచుటయందలి; విశేషంబులు = విశిష్టతలు; కున్ = అందు; చొచ్చి = లగ్నమై; మెలంగుచు - మెలంగుచున్ = వర్తించుచు; మూర్తిమంతంబులయిన - మూర్తిమంతంబులు = ఆకృతివహించినవి; అయిన = ఐన; బ్రహ్మాదిచరాచరంబులునణిమాదిసిద్ధులును - బ్రహ్మ = బ్రహ్మదేవునితో; ఆది = మొదలుపెట్టి; చర = చరించగలిగినజీవులు; అచరంబులున్ = చరించలేనిజీవులు; అణిమాదిసిద్ధులును = అష్టైశ్వర్యములు {అణిమాది సిద్ధులు - నామదాదులకు వివరముల దస్త్రము చూ. }; మాయాప్రముఖంబులయిన - మాయా = పరాశక్తి {మయాదిశక్తులు - 1పరాశక్తి 2ఆదిశక్తి 3జ్ఞానశక్తి 4ఇచ్ఛాశక్తి 5క్రియాశక్తి, పంచవిధశక్తులు}; ప్రముఖంబులు = మున్నగునవి; అయిన = ఐన; శక్తులును = శక్తులు; మహదాది - మహత్ = మహత్తు, అవ్యక్తము; ఆది = మొదలైన; చతుర్వింశతితత్వంబులును - చతుర్వింశతి = ఇరవైనాలుగు (24) {చతుర్వింశతి తత్వముల టిప్పణికి చూ. వివరముల దస్త్రము}; తత్వంబులును = తత్వములు; గుణక్షోభ = అవ్యక్తచలనస్థితి {గుణక్షోభము - స్వభావము యొక్క కలతపాటు , త్రిగుణసమతావస్థ యైన అవ్యక్త చలన స్థితి }; కాల = ప్రజ్ఞాచైతన్యస్థితి {గుణక్షోభము - స్వభావము యొక్క కలతపాటు , త్రిగుణసమతావస్థ యైన అవ్యక్త చలన స్థితి }; పరిణామ = పరిణామస్థితి {పరిణామ - కాలస్థితి మాఱి ప్రపంచ వృత్తితో కూడి అహంకార రూపముగా పరిణమించునట్టి స్థితి }; హేతుసంస్కారకామకర్మగుణంబులును - హేతు = పంచభూతస్థితి {హేతు - ఆ అహంకార వృత్తియే జననకారణముగాగల అపంచీకృత పంచమహాభూత రూపముగా నుండుట}; సంస్కార = విషయస్థితి {సంస్కార - ఆ పంచభూతముల విషయములైన శబ్ద స్పర్శాదులుగా నుండుట}; కామ = అభిలాషస్థితి {కామ - ఆ శబ్దాదులందుగల రాగద్వేష రూపములైన అభిలాషలు కలిగి ఉండుట}; కర్మ = నడవడి {కర్మ - ఆ అభిలాషలకు తగిన నడవడులు }; గుణంబులు = స్వభావస్థితి {గుణంబులు - ఆ నడవడులకు తగిన స్వభావములు కలిగి ఉండుట }; సేవింప - సేవింపన్ = కొలచుచుండగా; వేదాంతవిదులకయిననెఱుంగరాని - వేదాంతవిదులు = బ్రహ్మజ్ఞానులు {వేదవిదులు - వేదాంతార్థములు తెలిసిన బ్రహ్మవేత్తలు}; కైనన్ = కి అయినను; ఎఱుంగరాని = తెలియబడని; తెఱంగున = విధముగ; మెఱయుచుఁగానబడిన - మెఱయుచున్ = ప్రకాశించుచు; కానబడిన = కనపడుతున్న; వారలంగనుంగొని - వారలన్ = వారిని; కనుంగొని = చూసి.

10.1-538-ఉ.| బాలురఁగంటి - బాలురన్ = చిన్నపిల్లలను; కంటిన్ = చూసితిని; నా = నా యొక్క; చెయిదిబాసిన - చెయిది = కృత్యమున; కిన్ = కు; పాసిన = మీరిన; వారిని = వారిని; మున్ను = ఇంతకుముందు; వారినేఁబోలఁగఁజూచునంతటన - వారిన్ = వాళ్ళను; నేన్ = నేను; పోలగన్ = సరిగా, పోల్చుకొన; చూచున్ = చూసెడి;

అంతన = అప్పటికి, సరికి; భూరి = అత్యధికమైన {భూరి - 1 తరువాత 34 సున్నాలుండే పెద్ద సంఖ్య (కోటికైతే 7 సున్నాలే ఉంటాయి), అతిపెద్దది}; నిరర్గళ = అడ్డములేని; దుర్గమ = పొందరాని; ప్రభా = కాంతుల; జాలముతోడఁజూపులకుఁజాలమిఁదెచ్చుచున్న - జాలము = సమూహముల; తోడన్ = తోటి; చూపుల్ = చూచుటకు; చాలమి = అశక్తతను; తెచ్చుచున్న = కలిగించుచున్నట్టి; వారలే - వారలు = వారు; ఏ = ఏమిటి; మూలమొ = కారణమో ఏమో; మార్గమెయ్యదియొ - మార్గము = దారితెన్ను, చేయదగ్గది; ఎయ్యదియొ = ఏదో ఏమిటో; మోసమువచ్చెఁగదే - మోసమువచ్చెన్ = మోసమువచ్చినది; కదే = కదా; విధాతకున్ = బ్రహ్మత్వమునకు.

10.1-539-వ.| అని = అని; సకలేంద్రియంబులకు - సకల = సమస్తమైన (మనసాది) {మనసాది, ఏకదశేంద్రియములు - 1మనస్సు 5జ్ఞానేంద్రియములు 5కర్మేంద్రియములు.}; ఇంద్రియంబుల్ = ఇంద్రియముల; కున్ = కు; వెక్కసంబైన - వెక్కసంబు = సహింపరానిది; ఐన = కాగా; స్రుక్కి = సంతాపముపొంది.

10.1-540-ఉ.| ఏ = ఏ ఒక్క; పరమేశు - పరమ = సర్వోత్కృష్టమైన; ఈశు = దేవుని; తేజమునన్ - తేజమునన్ = తేజస్సుచేత; ఈ = ఈ; సచరాచరమైన - సచరాచర = స్థావరజంగమాత్మకమైన; లోకముద్దీపితమయ్యెనట్టి - లోకము = లోకము; ఉద్దీపితము = ప్రకాశింపజేయబడినది; అయ్యెన్ = అయినదో; అట్టి = అటువంటి; విభుతేజముఁగన్నులఁజక్కఁజూడఁగానోపక - విభున్ = ప్రభువు యొక్క {విభుడు - శ్రుతి. నతత్ర సూర్యోభాతి న చంద్రతారకం,నేమా విద్యుతోభాంతి కుతోయమగ్నిః , తమేవ భాంతిమనుభాతి సర్వం ,తస్య సర్వమిదం విభాతి. }; తేజమున్ = తేజస్సును; కన్నులన్ = కళ్ళతో; చక్కన్ = చక్కగా; చూడగాన్ = చూచుటకు; ఓపక = శక్యముగాక; పారవశ్యమునునొందుచు - పారవశ్యమును = పరవశత్వమును; ఒందుచున్ = పొందుతు; సంస్తిమితాఖిలేంద్రియుండై - సంస్తిమిత = పనిచేయలేని {సంస్థిమిత - శబ్దస్పర్శాదివ్యాపారశూన్యములైన, వాటిపని అవి చేయలేని}; అఖిల = సమస్తమైన (మనసాది); ఇంద్రియుండు = ఇంద్రియములు కలవాడు; ఐ = అయ్యి; పరమేష్టి - పరమేష్ఠి = బ్రహ్మదేవుడు {పరమేష్ఠి - శ్రేష్ఠమైన స్థానమగు సత్యలోకమున ఉండువాడు, పరమ (శ్రేష్ఠమైన) ఇష్ఠి (యజ్ఞముచేయువాడు) ,బ్రహ్మ}; మైమఱచెనప్పుడు - మైమఱచెన్ = స్మృతితప్పినవాడయ్యెను; అప్పుడు = ఆ సమయమునందు; చిత్రపు = చిత్తరువునందలి; రూపుకైవడిన్ - రూపు = ఆకృతి, బొమ్మ; కైవడిన్ = వలె.

10.1-541-వ.| ఇట్లు = ఈ విధముగ; మాయాతీతుండును - మాయా = అవ్యక్తమును {మాయ - అనృత జడ దుఃఖ అనిత్య మలినములే రూపములుగా కలిగిన స్వస్వరూప విస్మృతికి కారణమైన అవ్యక్తము }; అతీతుండును = అతిక్రమించినవాడు; వేదాంత = ఉపనిషదర్థములందలి; విజ్ఞాన = విశిష్టజ్ఞానముచేతనైనను; దుర్లభుండును = పొందరానివాడు; స్వప్రకాశానందుండుననైన - స్వప్రకాశ = తనంతటతనేవెలుగెడి {స్వప్రకాశుడు - సాధనాంతరము లేక స్వయముగా ప్రకాశించువాడు}; ఆనందుడును = నిరతిశయానందము కలవాడు; ఐన = అయినట్టి; తన = తన యొక్క; బాహుళ్యంబుఁజూచి - బాహుళ్యంబున్ = అతిశయము, విరాడ్రూపము; చూచి = కనుగొని; నివ్వెఱపడిన = నిశ్చేష్టుడైన; బ్రహ్మంగని - బ్రహ్మన్ = బ్రహ్మదేవుని; కని = ఉద్దేశించి; యీశ్వరుండు - ఈశ్వరుండు = భగవంతుడు, శ్రీకృష్ణుడు.

10.1-542-శా.| బాలుండై - బాలుండు = తెలివి తక్కువగాకలవాడు; ఐ = అయ్యి; చతురాననుండు = బ్రహ్మదేవుడు {చతురాననుడు - నాలుగు ముఖములు కలవాడు, చతుర్ముఖబ్రహ్మ}; తన = అతనిదైనటువంటి; యీ - ఈ = ఈ యొక్క; బ్రహ్మభిమానంబునన్ - బ్రహ్మ = బ్రహ్మను అనెడి ; అభిమానంబునన్ = అహంకారమునకు; లోలుండై - లోలుండు = లొంగిపోయినవాడు; ఐ = అయ్యి; మతిదప్పి - మతి = బుద్ధి; తప్పి = చెడి; నా = నా యొక్క; మహిమనాలోకింపనేతెంచెఁదానాలోకింపఁగనెంతవాఁడనుచు - మహిమన్ = మహాత్మ్యమును; ఆలోకింపన్ = చూచుటకు; ఏతెంచెన్ = వచ్చెను; తాన్ = అతను; ఆలోకింపన్ = చూచుటకు, తెలిసికొనుటకు; ఎంతవాడు = ఎంతటివాడు, అశక్తుడు; అనుచున్ = అని; మాయాజాలమున్ - మాయా = మాయ యొక్క; జాలమున్ = ప్రభావమును (వల); విప్పి = తొలగించి; తల్లీలా - తత్ = ఆయా; లీలా = మాయ; రూపములెల్ల - రూపములు = స్వరూపములు; ఎల్లన్ = అన్నిటిని; డాఁచెనటఁగేళీచాతురీధుర్యుఁడై - డాచెన్ = అణచివేసెను; అటన్ = అక్కడ, అప్పుడు; కేళీ = క్రీడించుట యందు; చాతురీ = నేర్పును; ధుర్యుడు = ధరించినవాడు; ఐ = అయ్యి.

10.1-543-వ.| అంతలోననజీవుండు - అంతలోనన్ = అంతటితో; అజీవుండు = ప్రాణములుపోయినవాడు; సజీవుండైన - సజీవుండు = బతికున్నవాడు; ఐన = అయిన; తెఱంగుననెనిమిది - తెఱంగునన్ = విధముగ; ఎనిమిది = ఎనిమిది (8); కన్నులుగల - కన్నులు = కళ్ళు; కల = కలిగిన; వేల్పుగమికాఁడు - వేల్పుగమికాడు = బ్రహ్మదేవుడు {వేల్పుగమికాడు - వేల్పు (దేవత)లకు గమికాడు (నాయకుడు) , బ్రహ్మ}; తేఱి = తేరుకొని; తెప్పఱి = సంభాళించుకొని; కాలుఁగేలుఁగదలించి - కాలున్ = కాళ్ళు; కేలున్ = చేతులు; కదలించి = ఆడించి; చెచ్చెరంగన్నులు - చెచ్చెరన్ = శీఘ్రముగా; కన్నులు = కళ్ళు; విచ్చి = తెరుచుకొని; చూడ - చూడన్ = చూచుట; సమర్థుండై - సమర్థుండు = చేయగలవాడు; ఐ = అయ్యి; ముందటఁగని - ముందటన్ = ఎదురుగా; కని = చూసి; వెనుకఁజూచి - వెనుకన్ = వెనుకవైపు; చూచి = చూసి; దివి - దివిన్ = పైకి; విలోకించి = చూసి; దిక్కులు - దిక్కులున్ = అన్నిదిక్కులకు; వీక్షించి = చూసి; యెల్లయెడలంగలయదర్శించి - ఎల్లఎడలన్ = అన్నివైపులా; కలయన్ = తరచి; దర్శించి = చక్కగాచూసి; తన = అతని; పురోభాగంబున = ఎదుట; హరి = శ్రీకృష్ణుడు {హరి - ప్రళయకాలమున రుద్రరూపముతో సకలజీవులను లయింపజేయువాడు , విష్ణువు}; సంచరించుటంజేసి - సంచరించుటన్ = మెలగుట; చేసి = వలన; జాతివైరంబులేని - జాతి = జాతులమధ్యనుండు; వైరంబు = శత్రుత్వములు; లేని = లేనట్టి; నర = మానవులు; పక్షి = పక్షులు; మృగాదులకునాటపట్టయి - మృగ = జంతువుల; కున్ = కు; ఆటపట్టు = నివాసము; అయి = ఐ; సిరిగలిగి - సిరి = శాంతియనెడి సంపద; కలిగి = కలిగి; కామక్రోధాదిరహితులకు - కామక్రోధాది = అరిషడ్వర్గములు {అరిషడ్వర్గములు - 1కామము 2క్రోధము 3లోభము 4మోహము 5మదము 6మాత్సర్యము}; రహితుల్ = లేనివారల; కున్ = కు; జీవనంబైన - జీవనంబు = జీవనాధారము; ఐన = అయినట్టి; బృందావనంబుఁబొడగాంచి - బృందావనంబున్ = బృందావనమును; పొడగాంచి = చూచి; యందు - అందు = దానిలో.

10.1-544-సీ.| తనకన్యములు - తన = అతని; కిన్ = కి; అన్యములు = ఇతరములు; లేక = ఏవియులేక; తనరారి = ఒప్పి; మమ్మూల = ఆదిమూలకారణుడైన; విభుడయ్యుఁగ్రేపుల - విభుడు = ప్రభువు; అయ్యున్ = అయినప్పటికి;

క్రేపులన్ = దూడలను; **వెదకువానినఖిలజ్ఞుఁడై** - వెదకు = అన్వేషించెడి; వానిన్ = అతనిని; అఖిల = సమస్తము; జ్ఞుడు = తెలిసినవాడు; ఐ = అయ్యి; **యొక్కఁడయ్యునజ్ఞాకృతిఁజెలికాండ్రఁబెక్కండ్రఁజీరువాని** - ఒక్కడు = అద్వితీయుడు; అయ్యున్ = అయినప్పటికి; అజ్ఞాకృతిన్ = తెలివిలేనివానివలె; చెలికాండ్రన్ = స్నేహితులను; పెక్కండ్రన్ = అనేకమందిని; చీరు = పిలిచెడి; వానిన్ = వానిని; **బహిరంతరాద్యంతభావశూన్యుండయ్యునంతంతనడుగు** - బహిర్ = వెలుపల; అంతర = లోపల; ఆది = మొదలు; అంత = చివర, తుద అనెడి; భావ = భావమునకుకూడ; శూన్యుండు = లేనివాడు; అయ్యున్ = అయినప్పటికి; అంతంతన్ = అక్కడక్కడ; అడుగు = అడుగుల; **చొప్పరయువాని** - చొప్పు = జాడను; అరయు = వెదకెడి; వానిన్ = అతనిని; **గురుగభీరుండయ్యుఁగురువులువాఱుచునట్టిట్టు** - గురు = మిక్కలి; గభీరుండు = గాంభీర్యము కలవాడు; అయ్యున్ = అయినప్పటికి; గురువులువాఱుచున్ = వేగముగా పరుగెడుతు; అట్టిట్టు = అటునిటు; **పాతరలాడువాని** - పాతరలాడు = నటించెడి; వానిన్ = వానిని.

10.1-544.1-ఆ.| **జాతిరహితుఁడయ్యుఁజతుర** - జాతి = జాతిభేదములు; రహితుడు = లేనివాడు; అయ్యున్ = అయినప్పటికి; చతుర = నేర్పుగల; **గోపార్భక** - గోప = యాదవ; అర్భక = పిల్లల; **భావమెల్లనచ్చుపడినమేటి** - భావము = స్వభావము; ఎల్లన్ = అంతటిని; అచ్చుపడిన = ప్రతిరూపుగాపొందిన; మేటి = అధికుడైన; **చెలువువాని** - చెలువు = దేహసౌందర్యముకల; వానిన్ = వానిని; **హస్తశీతాన్నకబళంబు** - హస్త = చేతియందు; శీత = చద్ది; అన్న = అన్నపు; కబళంబు = ముద్దకలిగిన; **వానిఁగాంచెనపుడు** - వానిన్ = వానిని; కాంచెను = చూసెను; అపుడు = ఆ సమయమునందు; **వాణిమగఁడు** - వాణిమగడు = బ్రహ్మదేవుడు.

10.1-545-వ.| కని = చూసి; సంభ్రమించి = హుషారుచెంది; విరించి = బ్రహ్మదేవుడు; **రాయంచ** - రాయంచన్ = జంసవాహనమునుండి; డిగ్గనుఱికి = దుమికిదిగి; **కనకదండసుకుమారంబైన** - కనక = బంగారపు; దండ = కడ్డీవలెమెరిసెడి; సుకుమారంబు = కోమలము; ఐన = అయినట్టి; **శరీరముతోడ** - శరీరము = దేహము; తోడన్ = తోటి; **నేలంజాగిలంబడి** - నేలన్ = భూమిపైన; సాగిలపడి = సాష్టాంగనమస్కారముచేసి; **మణిగణసుప్రాకాశంబులైన** - మణి = రత్నాల; గణ = సమూహములచే; సు = మంచి; ప్రకాశంబులు = మెరిసిపోయెడివి; ఐన = అయిన; తన = అతని యొక్క; **కిరీటశిఖరప్రదేశంబులా** - కిరీట = కిరీటముల; శిఖర = పైపైపుకొనల; ప్రదేశంబులు = భాగములు; ఆ = ఆ యొక్క; కుమారుని = బాలుని; **పాదపద్మంబులు** - పాద = పాదములు అనెడి; పద్మంబులు = పద్మములు; **మోవ** - మోవన్ = తాకునట్లుగ; మ్రొక్కి = నమస్కరించి; **తొరంబులగునానందభాష్పజలపూరంబులనతని** - తొరంబులు = అధికములు; అగు = ఐన; ఆనంద = ఆనందమువలన కలిగిన; భాష్పజల = కన్నీటి; పూరంబులన్ = ప్రవాహములచే; అతని = అతని; **యడుగులుగడిగి** - అడుగులు = అడుగులను; కడిగి = కడిగి; మఱియును = ఇంకను.

10.1-546-క.| **అడుగులపైఁబడు** - అడుగుల = పాదముల; పైన్ = మీద; పడున్ = వాలిపడును; లేచున్ = పైకిలేచును; **పడుఁగ్రమ్మఱలేచునిట్లు** - పడున్ = వాలిపడును; క్రమ్మఱన్ = మరల; లేచున్ = పైకిలేచును; ఇట్లు = ఈ విధముగ; భక్తిన్ = భక్తితో; **మునుదాఁబొడగనిన** - మునున్ = ఇంతకుముందు; తాన్ = అతను; పొడగనిన = చూసినట్టి; **పెంపుఁదలఁచుచు**

- పెంపున్ = అతిశయమును; తలచుచున్ = గుర్తుచేసుకొనుచు; దుడుకని = ఉధృతికల(కృష్ణుని)వాని; **మహిమాబ్ధినజుఁడు** - మహిమ = ప్రభావము అనెడి; అబ్ధిన్ = సముద్రమునందు; అజుడు = బ్రహ్మదేవుడు; **దుడుకడఁచె** - దుడుకు = ఉధృతిని (తన); అడచెన్ = అణచివేసెను; నృపా = రాజా.

10.1-547-వ.| **అంతనల్లనల్లన** - అంతన్ = అప్పుడు; అల్లనల్లనన్ = మెల్లగా; లేచి = పైకిలేచి; నిలుచుండి = నిలబడి; **నయనారవిందంబులుదెఱచి** - నయన = కన్నులు అనెడి ; అరవిందంబులున్ = పద్మములను; తెఱచి = తెరచుకొని; **గోవిందుని** - గోవిందునిన్ = శ్రీకృష్ణుని; సందర్శించి = చక్కగాచూసి; చతుర్ముఖుండు = బ్రహ్మదేవుడు {చతుర్ముఖుడు - నాలుగు ముఖములవాడు, బ్రహ్మ}; **ముఖంబులు** - ముఖంబులున్ = మోములను; వంచి = వాల్చి; **కృతాంజలియై** - కృత = చేయబడిన; అంజలి = ముడిచినచేతులుకలవాడు; ఐ = అయ్యి; **దిగ్గన** - దిగ్గనన్ = తటాలున; **డగ్గుతికయిడికొనుచునేక** - డగ్గుతిక = గద్గదస్వరము; ఇడికొనుచు = పెట్టుకొని; ఏక = అచంచలమైన; **చిత్తంబున** - చిత్తంబునన్ = మనసుతో; **చతుర్ముఖంబులనిట్లని** - చతుర్ = నాలుగు; ముఖంబులన్ = మోములతోను; ఇట్లు = ఈ విధముగ; అని = అని; స్తుతియించె = స్తోత్రములు చేసెను.

10.1-548-సీ.| **శంపాలతికతోడి** - శంపా = మెరుపు; లతిక = తీగ; తోడి = తోకూడియున్న; **జలదంబుకైవడి** - జలదంబు = మేఘము; కైవడిన్ = వలె; **మెఱుఁగుటొల్లియతోడి** - మెఱుగు = మెరుస్తున్న; ఒల్లియ = పైబట్ట; తోడి = తోకూడుకొన్న; **మేనివానిఁ** - మేని = దేహముకల; వానిన్ = వానిని; **కమనీయమృదులాన్నకబళవేత్రవిషాణ** - కమనీయ = మనోజ్ఞమైన; మృదుల = మృదువైన; అన్న = అన్నపు; కబళ = ముద్ద; వేత్ర = బెత్తముకర్ర; విషాణ = కొమ్ము; **వేణుచిహ్నంబుల** - వేణు = మురళి; చిహ్నంబులన్ = గురుతులుగా; **వెలయువాని** - వెలయు = ప్రకాశించెడి; వానిన్ = అతనిని; గుంజా = గురివిందగింజలచేత; వినిర్మిత = చక్కగాచేయబడిన; **కుండలంబులవాని** - కుండలంబుల = చెవికుండలములుకల; వానిన్ = అతనిని; **శిఖిపింఛ** - శిఖి = నెమలి {శిఖి - తలపైన శిఖగలది , నెమలి}; పింఛ = పింఛముచేత; వేష్టిత = చుట్టుకొనబడిన; **శిరమువానిఁ** - శిరము = తల కలిగిన; వానిన్ = అతనిని; **వనపుష్పమాలికావ్రాత** - వన = అడవి; పుష్ప = పూల; మాలికా = దండల; వ్రాత = సమూహములున్న; **కంఠమువాని** - కంఠము = మెడకలిగిన; వానిన్ = అతనిని; **నళినకోమలచరణములవానిఁగరుణగడలుకొనిన** - నళిన = పద్మములవంటి; కోమల = మృదువైన; చరణముల = పాదములుకలిగిన; వానిన్ = వానిని; కరుణ = దయారసము; కడలుకొనిన = అతిశయించిన.

10.1-548.1-ఆ.| **కడకంటివాని** - కడకంటి = కంటిచివరలుకలిగిన; వానిన్ = వానిని; గోపాలబాలు = గొల్లపిలవాని; **భంగిఁబరగువాని** - భంగిన్ = వలె; **నగుమొగంబువాని** - నగు = నవ్వుతన్న; మొగంబు = ముఖముకలిగిన; వానిన్ = వానిని; **ననుఁగన్నతండ్రిని** - ననున్ = నన్ను; కన్న = పుట్టించిన; తండ్రిని = తండ్రిని; **నిను** - నిన్నున్ = నిన్ను; భజింతు = సేవింతును; మ్రొక్కి = నమస్కరించి; నీరజాక్ష = శ్రీకృష్ణా.

10.1-549-మ.| **ననుఁ** - ననున్ = నన్ను; మన్నించి = క్షమించి; **భవజ్జనంబులకునానందంబు** - భవత్ = నీ; జనంబులు = వారల; కున్ = కు; ఆనందంబున్ = సంతోషమును; నిండించు = పరిపూర్ణుగాజేయు; నీ = నీ యొక్క; తను = దేహము యొక్క; **రూపంబిదె** - రూపంబు = స్వరూపము; ఇదె = ఇదిగో; నా = నా యొక్క; **మనంబునకచింత్యంబయ్యె** - మనంబున్ = మనసున; కున్ = కు; అచింత్యంబు = విచారించశక్యముకానిది; అయ్యెన్ = అయినది; నీ = నీ యొక్క; **యుల్లసద్ఘన** - ఉల్లసత్ = ప్రకాశించునట్టి; ఘన = గొప్ప; **విశ్వాకృతినెవ్వఁడోపునెఱుఁగన్** - విశ్వాకృతిన్ = విరాడ్రూపమును; ఎవ్వడు = ఎవరుమాత్రము; ఓపున్ = శక్తికలవాడగును; ఎఱుగన్ = తెలిసికొనుటకు; **కైవల్యమై** - కైవల్యము = ముక్తిరూపుదాల్చినది; ఐ = అయ్యి; **యొప్పునాత్మ** - ఒప్పున్ = చక్కగానుండునది; ఆత్మ = పరమాత్మను; **నివేద్యంబగు** - నివేద్యంబు = ఎరిగింపదగినది; అగు = ఐన; నీదు = నీ యొక్క; వైభవము = మహిమముయొక్క; **చందంబెట్టిదో** - చందంబు = విధము; ఎట్టిదో = ఎలాంటిదో; **యీశ్వరా** - ఈశ్వరా = కృష్ణా {ఈశ్వరుడు - సర్వనియామకుడు, విష్ణువు}.

10.1-550-క.| విజ్ఞాన = అనుభవజన్యజ్ఞానము; **విధములెఱుఁగక** - విధముల్ = మార్గములను; ఎఱుగక = తెలియకపోయినను; తజ్ఞులు = తత్వజ్ఞానము కలవారు; నీ = నీ యొక్క; **వార్త** - వార్తన్ = వృత్తాంతమును; **చెప్పఁడనువాఙ్మనముల్** - చెప్పన్ = బోధింపగా; తను = దేహమును; మనముల్ = మనసులను; యజ్ఞేశ = శ్రీకృష్ణా {యజ్ఞేశుడు - యజ్ఞములకు కర్త, విష్ణువు}; **నీకునిచ్చిన** - నీ = నీ; కున్ = కు; ఇచ్చిన = సమర్పించిన; **యజ్ఞులు** - అజ్ఞులున్ = మూఢులుకూడ; **నినుఁబట్టి** - నినున్ = నిన్ను; పట్టి = కనుగొని; **గెలుతురజితుఁడవైనన్** - గెలుతురు = జయింతురు, పొందెదరు; అజితుడవు = జయింపరానివాడవు; ఐనన్ = అయినప్పటికిని.

10.1-551-క.| **శ్రేయములుగురియు** - శ్రేయములున్ = శుభములను; కురియు = సమృద్ధిగానిచ్చునట్టి; **భక్తినిజేయక** - భక్తిని = పూజించుట; చేయకన్ = చేయకుండగ; కేవలము = ఒక్క; బోధ = జ్ఞానము; **సిద్ధికిఁదపమున్** - సిద్ధి = పండుట; కిన్ = కుమాత్రమే; తపమున్ = తపస్సును; చేయుట = చేయుట; విఫలము = ఫలితములేనిది; **పొల్లుననాయము** - పొల్లునన్ = పొట్టునుండి, ఊకనుండి; ఆయము = వచ్చుబడిబియ్యము; **చేకుఱునె** - చేకూఱునె = లభించునా, లభించదు; **తలఁపనధికంబైనన్** - తలపన్ = తరచిచూసినచో; అధికంబు = ఎంత ఎక్కువ; ఐనన్ = ఉన్నప్పటికిని.

10.1-552-క.| **నిజముగ** - నిజముగన్ = వాస్తవమునకు; **నిన్నెఱుఁగఁగ** - నిన్నున్ = నీ తత్వమును ; ఎఱుగగన్ = తెలిసికొనుటకు; **మును** - మునున్ = ముందుగా; **నిజవాంఛలు** - నిజ = తమ; వాంఛలున్ = కోరికలందు; **నిన్నుఁజేర్చి** - నిన్నున్ = నిన్ను; చేర్చి = పెట్టుకొని; నీ = నీ యొక్క; కథ = వృత్తాంతము; వినుచున్ = శ్రద్ధగావినుచు; **నిజకర్మలబ్ధ** - నిజ = తము; కర్మ = చేసినకర్మలవలన; లబ్ధ = లభించిన; భక్తిన్ = భక్తితో; సుజనులు = సత్పురుషులు; **నీమొదలిటెంకిఁజొచ్చిరధీశా** - నీమొదలిటెంకి = పరమపదమును {నీమొదలిటెంకి - నీ (భగవంతుని యొక్క) మొదలి (మూల) టెంకి (నివాసము), వైకుంఠము, పరమపదము}; చొచ్చిరి = ప్రవేశించిరి; అధీశ = ప్రభూ.

10.1-553-సీ.| విక్రియా = వికారములు (షడ్విధ) {షడ్విధ వికారములు - 1పుట్టుట 2పెరుగుట 3ముదియుట 4చిక్కుట 5చచ్చుట 6గర్భనరకస్థితి}; శూన్యమై - శూన్యము = సంపూర్తిగాలేనిది; ఐ = అయ్యి; విషయత్వమునులేనిదగుచునాత్మాకారమై - విషయత్వములేనిది = ఇంద్రియాతీతము {విషయత్వములేనిది - విషయత్వము (ఇంద్రియార్థములైన 1శబ్ద 2స్పర్శ 3రూప 4రస 5గంధ లక్షణములేవియును) లేనిది, ఇంద్రియములకందనిది}; అగుచున్ = ఔతూ; ఆత్మ = పరబ్రహ్మ; ఆకారము = స్వరూపము; ఐ = అయ్యి; తనర్చునంతఃకరణమొక్క - తనర్చు = ఒప్పునట్టి; అంతఃకరణము = అంతరంగమునందు; ఒక్క = అఖండాకారమైన; యధిక - అధిక = సర్వోత్కృష్టమైన; సాక్షాత్కార = అపరోక్షమైన; విజ్ఞానమునఁబట్టి - విజ్ఞానమునన్ = అనుభవైకజ్ఞానమును; పట్టి = అవలంభించి; పేటోరులకుఁనెఱుఁగంగరానిదై - పేటోరులకు = మిగిలినవారికెవరికిని; ఎఱుంగరానిది = తెలిసికొనశక్యముకానిది; ఐ = అయ్యి; యేపారి - ఏపారి = అతిశయించి; యుండుటఁజేసి - ఉండుటన్ = ఉండుట; చేసి = వలన; నీ = నీ యొక్క; నిర్గుణ = గుణత్రయరహితమైన {నిర్గుణము - శాంత ఘోర మూఢ వృత్తులు కలగిన సత్వ రజస్తమో గుణత్రయరహితము}; శ్రీవిభాతి - శ్రీ = సంపద; విభాతి = విశిష్టప్రకాశము; బహిరంగవీధులఁబాఱక - బహిరంగవీధులన్ = బాహ్యప్రదేశములందు {బహిరంగవీధులు - అంతర బాహ్య శబ్ద దృశ్యాది విషయ పంచక మార్గములు , బాహ్యప్రదేశములు}; పాఱక = వ్యాపింపక; తిరములై - తిరములు = స్థిరముగానుండునవి; ఐ = అయ్యి; యమలంబులగునింద్రియములచేతనెట్టకేలకైననెఱుఁగంగనగుగాని - అమలంబులు = నిర్మలంబులు {అమలంబులు - నిర్మలములు, రాగద్వేషాదులు లేనివి }; అగు = ఐన; ఇంద్రియముల = ఇంద్రియముల; చేత = వలన; ఎట్టకేలకున్ = అతికష్టముచేతనైనను; ఎఱుగంగన్ = తెలిసికొనుట; అగున్ = సాధ్యము; కాని = కాని.

10.1-553.1-ఆ.| గుణవిలాసివగుచుఁగొమరుమిగులు - గుణ = సగుణ {సగుణవిలాసి - గుణత్రయముయొక్క విలాసముచే, సత్వగుణమువలన సకల దేవతల రూపములను రజోగుణముచేత సకల భూలోకజీవులను తమోగుణముచేత భౌతిక రూపములైన భూమి పర్వతములు శిలలు మున్నగునవి ధరించినవాడు}; విలాసివి = మెలగెడివాడవు; అగుచున్ = అగుచు; కొమరుమిగులు = అందగించునట్టి; నీ = నీ యొక్క; గుణ = సర్వగుణముల {గుణవ్రజము - సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వ సర్వపాలకత్వ సర్వస్రష్టత్వ సర్వసంహారకత్వ సర్వభోక్తృత్వాది గుణముల సముదాయము }; వ్రజంబు - వ్రజంబున్ = సమూహమును; నేరరాదెఱుఁగంగనొక్క - నేరరాదు = శక్యముకాదు; ఎఱుగంగ = తెలిసికొనుటకు; ఒక్క = ఏదో ఒక; మితము = పరిమితి అన్నది; లేక - లేకన్ = లేకుండగ; యుంటనీశ - ఉంటన్ = ఉండుటచేత; ఈశ = కృష్ణా {ఈశుడు - సర్వ నియామకుడు, విష్ణువు}.

10.1-554-క.| తారా = నక్షత్రముల; తుషార = మంచు; శీకర = తుంపరల; భూరజములకైన - భూరజముల = ధూళికముల; కైనన్ = అయినప్పటికి; లెక్క = లెక్కించివివరములను; బుధులిడుదురు - బుధులు = పండితులు; ఇడుదురు = ఇచ్చెదరు; భూభారావతీర్ణకరుఁడగు - భూ = భూమండలము మీది; భార = భారమును; అవతీర్ణుడవు = తగ్గించెడివాడవు; అగు = ఐన; నీ = నీ యొక్క; రమ్యగుణాలినెన్న - రమ్య = చక్కటి; గుణ = గుణముల; ఆలిన్ =

సమూహమును; ఎన్నన్ = గణించుట; నేరరగణ్యా - నేరరు = చేయలేరు {ప్రత్యక్షాది ప్రమాణములు ( 8) - 1ప్రత్యక్షము 2అనుమానము 3ఉపమానము 4శాబ్దము 5అర్థాపత్తి 6అనుపలబ్ధి 7సంభవము 8ఐతిహ్యము. వీనిలో మొదటి 4 తార్కికులమతము 6వేదాంతులమతము 8పౌరాణికుల మతము ప్రకారము ఎంచబడును }; అగణ్యా = శ్రీకృష్ణా {అగణ్యుడు - ప్రత్యక్షాది అష్ట ప్రమాణములచేతను ప్రమాణింప (గణింప) శక్యము కానివాడు విష్ణువు}.

10.1-555-శా.| ఏ = ఏ; వేళంగృపఁజూచునెన్నఁడు - వేళన్ = సమయమందు; కృపన్ = కరుణాదృష్టితో; చూచున్ = చూచునో (నన్ను); ఎన్నడు = ఎప్పుడు; హరిన్ = నారాయణుని; వీక్షింతునంచాఢ్యుఁడై - వీక్షింతున్ = దర్శించెదనో; అంచున్ = అనుచు; ఆఢ్యుడు = అధికాసక్తిగలవాడు; ఐ = అయ్యి; నీ = నీ యందు; వెంటంబడి = లగ్నమై {వెంటంబడి - వెంబడించి, చతుర్దశేంద్రియ వ్యాపారములను నీ యందె చేర్చి }; తొంటి = మునుపటి; కర్మచయమున్ - కర్మ = ప్రారబ్దకర్మముల {ప్రారబ్దకర్మములు - ఆగామి సంచిత కర్మములు}; చయమున్ = సముదాయమును; నిర్మూలముంజేయుచున్ - నిర్మూలమున్ = మొదలంటచెరచుట; చేయుచున్ = చేస్తూ; నీ = నీ దయకు పాత్రుడైన; వాఁడై - వాడు = వాడు; ఐ = అయ్యి; తనువాఙ్మనోగతుల = మనోవాక్కాయకర్మలను; నిన్ = నిన్ను; సేవించు = కొలిచెడి; విన్నాణివో = అతనే విజ్ఞానియే; కైవల్యాధిప - కైవల్య = పరమపదమునకు; అధిప = నాధుని సంబంధమైన; లక్ష్మినుద్దవడిఁదాఁగైకొన్నవాఁడీశ్వరా - లక్ష్మిన్ = సంపదను (మోక్ష) ; ఉద్దవడిన్ = అతిశీఘ్రముగా; తాన్ = అతను; కైకొన్నవాడు = పొందినవాడు.

10.1-556-ఉ.| మాయలుగల్గువారలను - మాయలున్ = కపటవ్యాపారములు; కల్గు = కలిగిన; వారలను = వారిని; మాయలఁబెట్టెడి - మాయలన్ = మాయలలో; పెట్టెడి = చిక్కించునట్టి; ప్రోడ = నేర్పరి; నిన్ను - నిన్నున్ = నిన్ను; నా = నా యొక్క; మాయఁగలంచి - మాయన్ = మాయచేత; కలంచి = కలవరపెట్టి; నీ = నీ యొక్క; మహిమ - మహిమన్ = ప్రభావము; మానముఁజూచెదనంచు - మానము = కొలదిని; చూచెదన్ = పరీక్షించెదను; అంచున్ = అనుచు; నేరమింజేయఁగాఁబూనితింగరుణచేయుము - నేరమిన్ = తెలియకపోవుటచేత; చేయగాన్ = చేయవలెనని; పూనితిన్ = ప్రయత్నించితిని; కరుణచేయుము = దయచూడుము; కావుము = కాపాడుము; యోగిరాజ - యోగి = యోగులలో; రాజ = శ్రేష్ఠుల; వాగ్గేయ - వాక్ = వాక్కులచేత; గేయ = కీర్తింపబడువాడ; దవాగ్నిఁదజ్జనిత - దవాగ్నిన్ = కార్చిచ్చును; తత్ = దానిలో; జనిత = పుట్టిన; కీలము = మంట; గెల్చి = జయించి, మీరి; వెలుంగ - వెలుంగన్ = ప్రకాశించ; నేర్చునే = చేయగలదా.

10.1-557-సీ.| సర్వేశ - సర్వేశా = శ్రీకృష్ణా {సర్వేశుడు - సర్వమునకు నియామకుడు, విష్ణువు}; నీ = నీకు సంబంధించిన; రజోజనితుండ - రజస్ = రజోగుణముచేత; జనితుండన్ = పుట్టినవాడను; మూఢుండఁబ్రభుఁడ - మూఢుండన్ = ఏమీతెలియనివాడను; ప్రభుడన్ = అధికారముకలవాడను; నేనని - నేన్ = నేనే; అని = అనుకొని; వెఱ్ఱిప్రల్లదమున - వెఱ్ఱి = పిచ్చి; ప్రల్లదమునన్ = పౌరుషముచేత; గర్వించినాఁడను - గర్వించినాడను = గర్వముపొందితిని; గర్వాంధకారాంధ - గర్వ = గర్వము యనెడి; అంధకార = చీకటిచేత; అంధ = కనిపించని; నయనుండఁగృపఁజూడు - నయనుండన్ = కళ్ళు

కలవాడిని; కృపన్ = దయతో; చూడు = అనుగ్రహింపుము; **ననుఁబ్రధాన** - ననున్ = నన్ను; ప్రధాన = అవ్యక్తము; **మహదహంకృతి** - మహత్ = మహత్తత్త్వము; అహంకృతి = అహంకారము; నభో = ఆకాశము; **మరుదగ్ని** - మరుత్ = వాయువు; అగ్ని = నిప్పు; జల = నీరు; భూమి = భూమి చేతను; **పరివేష్టితాండకుంభంబులోన** - పరివేష్టిత = పూర్తిగాఆవరింపబడిన (పై అష్టావరణములచేతను) ; అండకుంభంబు = బ్రహ్మాండభాండమునందు {అండకుంభము - బ్రహ్మాండములు కల కుండ , బ్రహ్మాండభాండము}; **నేడుజేనల** - ఏడు = ఏడు ( 7) {ఏడుజానలమేను - దేహి తన జానతో ఏడుజానల పొడుగు ఉండును అన్నది ఒక సాముద్రికశాస్త్ర ప్రమాణము. }; జేనల = జేనలకొలదిగల {జేన, జాన - బాగా సాచిన బొటకనవేలు చిటికినవేలుల చివర్ల మధ్య దూరము, (సుమారు 10 అంగుళములుండును)}; **మేననెనయునేనెక్కడనీ** - మేనన్ = దేహమునందు; ఎనయు = కూడియుండువాడను; నేను = నేను; ఎక్కడ = ఎక్కడ; ఈ = ఈ యొక్క; **దృగ్విధాండంబులేరికైన** - దృక్ విధ = కనబడెడి; అండంబులు = బ్రహ్మాండాలు, విశ్వాలు; ఏరి = ఎవరి; కైనన్ = కి అయినప్పటికి.

10.1-557.1-తే.| **సంఖ్యచేయంగ** - సంఖ్యచేయంగన్ = లెక్కించుట; రానివి = శక్యముకానివి; **సంతతంబునోలిఁబరమాణువుల** - సతతంబున్ = ఎల్లప్పుడు; ఓలిన్ = వరుసగా; పరమాణువుల = సూక్ష్మాతిసూక్ష్మకణముల {పరమాణువు - కిటికీలోంచి పడెడి సూర్య కిరణమునందు కనబడెడి రేణువునంద ఆరవ భాగము అణువు. ఇది కంటికి కనబడదు. అట్టి దానిలో ఆరవ భాగము పరమాణువు అనెదరు.}; **భంగినొడలిరోమ** - భంగిన్ = వలె; ఒడలి = ఒంటిమీది; రోమ = వెంట్రుకల; వివరముల = మూలరంధ్రముల; **యందు** - అందున్ = లో; వర్తించు = ఉండునట్టి; విపుల = విస్తారమైన; **భాతినెనయుచున్న** - భాతిన్ = విధముగా; ఎనయుచున్న = అతిశయించునట్టి; **నీవెక్కడనెంతకెంత** - నీవు = నీవు; ఎక్కడ = ఎక్కడ; ఎంతకెంత = పోల్చలేనంతతేడా ఉంది.

10.1-558-త.| కడుపు = గర్భము; **లోపలనున్న** - లోపలన్ = అందు; ఉన్న = ఉన్నట్టి; **పాపఁడు** - పాపడు = శిశువు; **కాలఁదన్నినఁగిన్కతోనడువఁబోలునె** - కాలన్ = కాలితో; తన్నినన్ = తన్నినప్పటికిని; కిన్క = కోపముతో; తోన్ = తోటి; అడువబోలునే = అణచివేయవచ్చా; **క్రాఁగి** - క్రాగి = మండిపడి; **తల్లికి** - తల్లి = మాతృమూర్తి; కిన్ = కి; నాథ = ప్రభువా; సన్నము = చిన్నది; **దొడ్డునై** - దొడ్డు = పెద్దది; ఐ = అనబడుతు; **యడఁగి** - అడగి = ఒకదానికొకటి అణగి; **కారణకార్యరూపమునైన** - కారణకార్యరూపము = కార్యకారణ సంబంధమే {కార్యకారణసంబంధము - సృష్టిలో కార్యము కారణములకు అవినాభావ (విడదీయరాని) సంబంధము కలదు అన్నది ప్రమాణము}; రూపమున్ = స్వరూపముగాగలది; ఐన = అయినట్టి; **యీ** - ఈ = ఈ; **సకలంబు** - సకలంబున్ = సమస్తము; నీ = నీ; కడుపు = గర్భము, అంతర్భాగము; **లోనిదెగాదె** - లోనిదె = లోపలిదే; కాదె = కదా; **పాపఁడఁగాక** - పాపడన్ = శిశువును (గర్భంలోని); కాక = కాకపోతే; **నే** - నేన్ = నేను; మఱి = ఇక; **యెవ్వఁడన్** - ఎవ్వడన్ = ఎవరిని.

10.1-559-క.| భూరిలయ = విస్తారమైనలయ, విలయ; **జలధినిద్రిత** - జలధిన్ = సముద్రమునందు {జలధి - జలము నిధి, కడలి}; నిద్రిత = నిద్రించెడి; **నారాయణనాభికమల** - నారాయణ = విష్ణుమూర్తియొక్క {నారాయణుడు - నారములు

(నీరు, జీవులు) యందు నివసించువాడు, విష్ణువు}; నాభి = బొడ్డు; కమల = తమ్మి; నాళముననజుండారయఁబుట్టెననుట - నాళమునన్ = కాడయందు; అజుండు = బ్రహ్మదేవుడు {అజుడు - పుట్టుకలేనివాడు, బ్రహ్మ}; ఆరయన్ = చక్కగా; పుట్టెను = జనించెను; అనుట = అని లోకులు చెప్పుట; నిజమో = నిజమైతే; రాజీవాక్ష = శ్రీకృష్ణా {రాజీవాక్షుడు - రాజీవము (పద్మము) లవంటి అక్షుడు (కన్నులు కలవాడు), విష్ణువు}; పుట్టెనోటు = పుట్టెను ఓటమి; తలంపన్ = తరచిచూసినచో.

10.1-560-సీ.| నళినాక్ష = శ్రీకృష్ణా {నళినాక్షుడు - నళినము (కమలము)ల వంటి అక్షుడు (కన్నులు కలవాడు) , విష్ణువు}; నీవాదినారాయణుండవు - నీవు = నీవు; ఆది = ప్రపంచాదియైన {ప్రపంచము - 1పంచభూతములు 2పంచజ్ఞానేంద్రియములు 3పంచకర్మేంద్రియములు 4పంచతన్మాత్రలు 5పంచవాయువులు అనెడి పంచ పంచకప్రవర్తకము }; నారాయణుండవు = నారాయణుడవు; జలము = జలము; నారము = నారము అనబడును; జీవచయము - జీవ = సకలజీవుల; చయము = జాలము; నారమందు - నారము = నారము అనబడును ; అందు = వానిలో; నీవుంట - నీవు = నీవు; ఉంటన్ = ఉండుటచేత; నీ = నీ; యందవి - అందున్ = లోపల; అవి = అవి; యుంటను - ఉంటను = ఉండుటచేత; నారాయణుండను - నారాయణుండు = నారాయణుడు {నారాయణుడు - శ్లో. ఆపోనారా ఇతి ప్రోక్తాః ఆపోవైనరసూనవః ఆయనంతస్యతాః ప్రోక్తాః తేన నారాయణ స్మృతః - విష్ణుపురాణ ప్రమాణము}; అను = అనెడి; నామమయ్యె - నామము = పేరు; అయ్యెన్ = కలిగినది; సకల = సమస్తమైన; భూతములకు = జీవులకు; సాక్షివధీశుండవబ్ది - సాక్షివు = అతీతముగానుండి చూచువాడవు; అధీశుండవు = అధిపతివి; అబ్దిన్ = సముద్రమునందు; నిద్రించు = నిద్రపోయెడి; నారాయణుఁడ - నారాయణుడ = నారాయణుడవు; నీ = నీ; మూర్తి = స్వరూపము; యిది - ఇది = ఇది (గోపాలరూపము); నీకు = నీకు; నిజమూర్తి = స్వస్వరూపము; యనరాదు - అనరాదు = అనితలపరాదు; నళిననాళము - నళిన = పద్మము; నాళము = కాడరంధ్రపు; త్రోవ - త్రోవన్ = దారిలో; నడచి = వెళ్ళి; మున్ను = పూర్వము.

10.1-560.1-తే.| కడఁగి - కడగి = పూని ప్రయత్నించి; నూఱేండ్లు - నూఱు = వంద (100); ఏండ్లు = సంవత్సరములు; వెదికితిఁనేఁగాననైతినేక - వెదికితిన్ = అన్వేషించితిని; నేన్ = నేను; కాననైతి = చూడలేకపోతిని; ఏక = ఒకే; దేశస్థుఁడవుగావనేక - దేశస్థుడవు = తావుననుండెడివాడవు; కావు = కావు; అనేక = బహువిధముల; రుచివి = ప్రకాశించెడివాడవు; జగములోనుందు - జగము = విశ్వము; లోన్ = అంతటను; ఉందు = ఉంటావు; నీలోన - నీ = నీ; లోనన్ = లోపల; జగములుండునరుదు - జగములు = లోకములన్నియు; ఉండున్ = ఉండును; అరుదు = అద్భుతమైనది; నీ = నీ యొక్క; మాయనెట్లయిననగుచునుండు - మాయ = ప్రభావము, మహిమ; ఎట్లు = ఏవిధముగను; అయినన్ = అయినప్పటికి; అగుచున్ = జరుగుతునే; ఉండు = ఉండును.

10.1-561-మ.| వినుము = వినుము; ఓ = ఓ; యీశ్వర - ఈశ్వర = కృష్ణా; వెల్వలన్వెలుఁగునీ - వెల్వలన్ = బయట,నీకంటెనన్యముగ; వెలుగు = ప్రకాశించెడి; ఈ = ఈ; విశ్వంబు = భువనములు; నీ = నీ యొక్క; మాయగాక - మాయ = మాయయే; కాక = అలా కాకుండ; నిజంబైన - నిజంబు = సత్యమైనది; ఐన = అయినచో; యశోద = యశోదాదేవి; యెట్లుగనియెంగన్నారఁ - ఎట్లు = ఏ విధముగా ; కనియెన్ = చూచెను; కన్నారన్ = కళ్ళారా; నీ = నీ;

కుక్షిలోఁగనెఁబోఁగ్రమ్మఱఁగాంచెనే - కుక్షి = కడుపు; లోన్ = అందు; కనెబో = చూసుందనుకో; క్రమ్మఱన్ = మరల; కాంచెనే = చూసినదికదా; భవదపాంగ - భవత్ = నీ యొక్క ; అపాంగ = కడకంటిచూపు యొక్క; శ్రీఁబ్రపంచంబు - శ్రీ = ప్రకాశముచేత; ప్రపంచంబు = లోకములన్నియు; చక్కన - చక్కనన్ = ఒప్పుగా; లోనౌ - లోన్ = లోపలున్నవి; ఔన్ = అగును; వెలియౌను - వెలియు = బయటనున్నవి; ఔన్ = అగును; లోను = లోపలనున్నవి; వెలియుంగాదేఁదదన్యంబగున్ - వెలియున్ = బయటనున్నవికూడా; కాదా = లేదా; తత్ = వాటికి (లోని బయటికి); అన్యంబు = భిన్నమైనవి; అగున్ = అగును.

10.1-562-మ.| ఒక్కఁడై - ఒక్కడు = అన్యరహితుడవు; ఐ = అయ్యి; యుంటివి - ఉంటివి = ఉన్నావు; బాలవత్సములలోనొప్పారితీవంతటన్ - బాల = పిల్లలు; వత్సములు = దూడలు; లోన్ = అందు; ఒప్పారితి = చక్కగానుండి; ఈవు = నీవు; అంతటన్ = సర్వత్ర; సకలోపాసితులౌ - సకల = సర్వప్రాణులచేత; ఉపాసితులు = సేవించునవి; ఔ = అయిన; చతుర్భుజులునై - చతుర్భుజులున్ = నాలుగుచేతులుకలవాడను; ఐ = అయ్యి; సంప్రీతి - సంప్రీతిన్ = మిక్కలిఇష్టముతో; నేఁగొల్వఁగాఁబ్రకటశ్రీగలవాఁడవైతివటపై - నేన్ = నేను; కొల్వగాన్ = సేవించుచుండగా; ప్రకట = ప్రసిద్ధమైన; శ్రీ = సంపద; కల = కలిగిన; వాడవు = వాడివి; ఐతివి = అయినావు; అటపై = పిమ్మట; బ్రహ్మాండముల్ = విశ్వగోళములు; చూపి = జనింపజేసి, ప్రకటితముజేసి; యొల్లక - ఒల్లక = అంగీకరించక; యిట్లొక్కఁడవైతి - ఇట్లు = ఇలా; ఒక్కడవు = ఒంటరివి; ఐతి = అయిపోతివి; నీ = నీ యొక్క; వివిధ = బహుళత్వము యొక్క; లీలత్వంబుఁగంటింగదె - లీలత్వంబున్ = క్రీడను; కంటిన్ = చూసితిని; కదే = కదా.

10.1-563-క.| ఎఱిఁగినవారికిఁదోఁతువు - ఎఱిగినవారి = బ్రహ్మజ్ఞానులు; కిన్ = కు; తోతువు = భావములో కనబడెదవు; నెఱిఁబ్రకృతింజేరి - నెఱిన్ = క్రమముగా; ప్రకృతిన్ = మాయతో; చేరి = కూడుకొని; జగము - జగమున్ = జగత్తును; నిర్మింపఁగనా - నిర్మింపగాన్ = సృష్టించుటకు; నా = నా; తెఱఁగున - తెఱంగునన్ = విధముగను; రక్షింపఁగ - రక్షింపన్ = పాలించుటకు; నీ = నీ (విష్ణుని); తెఱఁగునంబ్రహరింప - తెఱంగునన్ = విధముగను; ప్రహరింపన్ = సంహరించుటకు; రుద్రు = పరమ శివుని; తెఱఁగుననీశ - తెఱగునన్ = విధముగను; ఈశ = భగవంతుడా {ఈశుడు - సర్వనియామకుడు, విష్ణువు}.

10.1-564-వ.| అదియునుంగాక - అదియునన్ = అంతే; కాక = కాకుండగ.

10.1-565-క.| జలచర = మత్స్యకూర్మాది; మృగ = నరసింహాది; భూసుర = పరశురామాది; నర = రామాది; కులముల - కులములన్ = వంశములలో; జన్మించితీవు - జన్మించితి = అవతరించితివి; ఈవు = నీవు; కుజనులఁజెఱుపన్ - కుజనులన్ = దుష్టులను; చెఱుపన్ = సంహరించెడి; చెలిమిని - చెలిమిన్ = సుహృదముతో; సుజనుల - సుజనులన్ = మంచివారిని; మనుపనుదలపోయఁగరాదు - మనుపనున్ = కాపాడెడి; తలపోయగన్ = ఊహింప; రాదు = శక్యముకాదు;

నీ = నీ యొక్క; విధంబులనంతా - విధంబులున్ = వర్తనవిధములను; అనంతా = కృష్ణా {అనంతుడు - అంతములేని (కాల ప్రదేశ భావముల పరిమితులకు మీరిన) వాడు విష్ణువు}.

10.1-566-ఆ.| మబ్బుగొలిపి - మబ్బు = అజ్ఞానావరణలో (లోకమును); కొలిపి = కప్పి; యోగమాయ - యోగ = అవ్యక్తనామ {యోగమాయ -అవినాభావముగా భగవంతుని యందు వెలిగెడి అవ్యక్త నామక ప్రకృతి }; మాయన్ = ప్రకృతియందు; నిద్రించిన = సుషుప్తిలోనుండెడి; యో - ఓ = ఓయీ; పరాత్మభూమ = కృష్ణా {పరాత్మభూమ - పరబ్రహ్మము తానేఐన వాడు, విష్ణువు}; యోగిరాజ = కృష్ణా {యోగిరాజ - పరమయోగులలో శ్రేష్ఠుడు, విష్ణువు}; యే - ఏ = ఏ; తెఱంగులెన్ని - తెఱంగులు = పద్ధతులు, విధానములు; ఎన్ని = ఎన్నిఎన్ని; యెంత - ఎంత = ఎంతవరకు; యెచ్చోట - ఎచ్చోట = ఏఏ చోటులందు; నీ = నీ యొక్క; హేలలెవ్వఁడెఱుఁగునీశ్వరేశ - హేలలు = లీలలు (కలుగునని); ఎవ్వడు = ఎవరుమాత్రము; ఎఱుగున్ = తెలియగలరు; ఈశ్వరేశ = కృష్ణా {ఈశ్వరేశ - ఈశ్వరుల (సృష్టి స్థితి లయ తిరోధాన అనుగ్రహములను నియమించెడి బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వర సదాశివాదుల)కు ఈశ (నియామకుడా) విష్ణువు, భగవంతుడు}.

10.1-567-సీ.| అదిగాక = అంతేకాకుండ; నిజరూపమనరాదు - నిజరూపము = అసలుస్వరూపము(నీది); అనరాదు = అనుట యుక్తము కాదు; కలవంటిదై - కల = స్వప్నము, అసత్యము; వంటిది = లాంటిది; ఐ = అయ్యి; బహువిధ - బహు = అనేక; విధ = రకముల; దుఃఖమై - దుఃఖము = దుఃఖములు కలది; ఐ = అయ్యి; విహీన = పూర్తిగాలేని; సంజ్ఞానమై - సంజ్ఞానము = సరియగుజ్ఞానము కలది; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉండునట్టి; జగము - జగమున్ = లోకమును; సత్సుఖబోధ - సత్ = సత్యము {సత్యము - సర్వకాలసర్వావస్థలందు వికారములు లేనిది , సత్తు}; సుఖ = నిరతిశయానందము; బోధ = జ్ఞానము {బోధ - పరమాత్మ స్వస్వరూపమై తెలిసి యుండుట జ్ఞానము}; తనుఁడవై - తనుడవు = దేహముగా కలవాడవు; ఐ = అయ్యి; తుదిలేక = అనంతమవు యై {తుదిలేక - ఆది (సృష్టి) స్థితి అంతము(లయము)లు లేకుండ, అనంతమై}; తనరు = వర్తించెడి; నీదు = నీ యొక్క; మాయచేఁబుట్టుచు - మాయ = నీ యందలి ప్రకృతి; చేన్ = వలన; పుట్టుచున్ = జనించుచు; మనుచు - మనుచున్ = వృద్ధిపొందుతు; లేకుండుచునున్న - లేకుండుచున్ = నశించుచు, లయించుచు; ఉన్న = ఉన్నట్టి; చందంబుననుండుచుండు నొకఁడవాత్మ్మఁడవితరోపాధి - చందంబునన్ = విధముగ; ఉండుచుండు = తోచుచుండును; ఒకడవు = ఒంటరివి {ఒకడవు - సజాతీయ విజాతీయ స్వ గత భేధశూన్యుఁడవు, విష్ణువు}; ఆత్ముడవు = ఆత్మగా నుండువాడవు {ఆత్మ - అతతితత్తద్వస్తురూపేణ వ్యాప్నోతీత్యాత్మా ఆతసాతత్యగమనే (వ్యుత్పత్తి), సర్వ వస్తు నామ రూపములతో మరియు అందు అంతట నిండి యున్నట్టిది }; ఇతర = స్వేతర, తనకుభిన్నమైన; ఉపాధి = ఉపాధిత్రయము {ఉపాధిత్రయము - స్థూల సూక్ష్మ కారణోపాధులు }; శూన్యుండవాద్యుండవమృతుండవక్షరుండవద్వయుండవును - శూన్యుండవు = లేనివాడవు; ఆద్యుండవు = ఆది(మూల)కారణుడవు {ఆద్యుడ - విశ్వ సృష్టి స్థితి లయములకు మూలకారణుడు , విష్ణువు}; అమృతుండవు = ముక్తిప్రదాతవు {అమృతుడు - మోక్షమును యిచ్చుట ద్వారా జననమరణ చక్రమునుండి విముక్తి కలిగించువాడు , విష్ణువు}; అక్షరుండవు = శాశ్వతుడవు {అక్షరుడు - శ్లో. క్షరస్సర్వాణిభూతాని కూటస్థోక్షర ఉచ్యతే (గీత) , సర్వ భూతముల నాశము

పిమ్మటను యుండువాడు అక్షరుడు , విష్ణువు}; అద్వయుండవును = రెండవవస్తువులేనివాడవు {అద్వయుడు - శ్రు. ఏకమేవాద్వితీయంబ్రహ్మ, ఒక్కడై ఉండి తను తప్పించి రెండవ వస్తువు (స్వేతరము) లేనివాడు పరబ్రహ్మ అనబడును విష్ణువు};

10.1-567.1-ఆ.| స్వయంజ్యోతివాపూర్ణుఁడవు - స్వయంజ్యోతివి = స్వయంప్రకాశకుడవు {స్వయంజ్యోతి - తన వెలుగుచేతనే ప్రకాశించువాడు, విష్ణువు}; ఆపూర్ణుడవు = అఖండస్వరూపుడవు {ఆపూర్ణుడు - అంతట నిండియుండు వాడు, అఖండ స్వరూపుడు, విష్ణువు}; పురాణపురుషుఁడవు - పురాణపురుషుడవు = ఆదినపురుషుడవు {పురాణపురుషుడు - సృష్టికి ఆది (ముందు)నుండి ఉన్నవాడు , విష్ణువు}; నితాంతసౌఖ్యనిధివి = నిత్యసౌఖ్యప్రధాతవు {నితాంతసౌఖ్యనిధి - నితాంత (క్షీణములేని) సౌఖ్య (ఆనందమునకు) నిధివి (స్థానమైనవాడు), విష్ణువు}; నిత్యసత్యమూర్తివి = శాశ్వతమైనసత్యస్వరూపుడవు {నిత్యసత్యమూర్తివి - నిత్య (శాశ్వతమైన) సత్య (సత్యమే) మూర్తి (తన స్వరూపైనవాడు) , విష్ణువు}; నిరంజనుఁడవీవు - నిరంజనుడవు = పరిశుద్ధుడవు {నిరంజనుడు - మచ్చలేనివాడు, పరిశుద్ధుడు}; ఈవు = నీవు; తలఁపఁజనునె - తలపన్ = ఇట్టివాడవనిఊహించుటకు; చనునె = సాధ్యపడునా, కాదు; నిన్ను = నిన్ను.

10.1-568-వ.| దేవా = భగవంతుడా {దేవుడు - వ్యు. దీవ్యతి ఇతి దేవః , భూత భవిష్యద్వర్తమాన కాలములందు వెలుగుచుండువాడు, విష్ణువు}; యిట్టి - ఇట్టి = ఇటువంటి; నీవు = నీవు; జీవాత్మస్వరూపకుఁడవు - జీవాత్మస్వరూపకుడవు = క్షేత్రజ్ఞుడవు {జీవాత్మస్వరూపకుడు - సకల జీవులలోన ఉండెడి ఆత్మయే తన రూపైన వాడు , శ్లో. ప్రకృతింపురుషంచైవక్షేత్రం క్షేత్రమేవచ, ఇందంశరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే , ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతితద్విదః, క్షేత్రజ్ఞంచాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత (భగవద్గీత), అర్జునా క్షేత్రమనగా ప్రకృతి ప్రకృతి అనగా దేహము దానిని తెలియువాడు క్షేత్రజ్ఞుడు ఆ క్షేత్రజ్ఞుడను నేనని తెలియుము, విష్ణువు}; సకలాత్మలకునాత్మయైన - సకల = సమస్తమైన; ఆత్మల = జీవాత్మల {జీవాత్మ - జీవులలో నుండెడి జీవి (ఆత్మ) }; కున్ = కి; ఆత్మ = శరీరివి; ఐన = అయినట్టి; పరమాత్మస్వరూపకుఁడవని - పరమాత్మ = పరమాత్మ; స్వరూపకుడవు = తనరూపమైనవాడవు; అని = అని; యెవ్వరెఱుంగుదురు - ఎవ్వరు = ఎవరైతే; ఎరుంగుదురు = తెలియుదురో; వారుగదా - వారు = వారే; కదా = కదా; గురువనియెడు - గురువు = గురువు {గురువు - శ్లో. గుశబ్దస్త్వంధకారస్స్యా ద్రుశబ్దస్తన్నివర్తకః, అంధకార నివృత్తి త్వాద్గురు రిత్యభిధీయతే, అజ్ఞానాంధకార నివారకుడైన కారణాచార్యుడు}; అనియెడి = అనెడి; దినకరునివలనఁబ్రాప్తంబైన - దినకరుని = సూర్యుని {దినకరుడు - దినమును కలిగించు వాడు, సూర్యుడు}; వలన = వలన; ప్రాప్తంబు = లభించినది; ఐన = అయినట్టి; యుపనిషదర్థ - ఉపనిషత్ = వేదాంత; అర్థ = సారపు; జ్ఞానంబను - జ్ఞానంబు = అపరోక్ష జ్ఞానము; అను = అనెడి; సునేత్రంబునంజేసి - సు = మంచి; నేత్రంబునన్ = కన్నుల; చేసి = వలన; సంసార = సంసారమనెడి {సంసారము - శరీరేంద్రియాదులు నేననుట సంసారము}; మిథ్యాసాగరంబుఁదరించిన - మిథ్యా = అనృత; సాగరంబున్ = సముద్రమును; తరించిన = దాటిన; చందంబుననుండుదురు - చందంబునన్ = విధమున; ఉండుదురు = ఉండెదరు; రజ్జువందు - రజ్జువు = తాడు; అందు = ఎడల; రజ్జువని - రజ్జువు = తాడు; అని = అని; యెఱింగెడి - ఎఱింగెడి = తెలుసుకొనెడి; యెఱుక - ఎఱుక = జ్ఞానము; లేకుండనయ్యెఱుంగమినది - లేకుండన్ = లేక; ఆ = ఆ యొక్క; ఎఱుంగమిన్ = అజ్ఞానముచేత; అది = అది; సర్పరూపంబయి - సర్ప = పాము; రూపంబు = రూపము; అయి = కలిగి; తోఁచిన - తోచినన్ = కనపడిన;

**పిదపనెఱింగినవారివలన** - పిదపన్ = ఆ తరువాత ; ఎఱింగినవారి = తెలిసినవారి; వలన = వలన; రజ్జువు = తాడు; **రజ్జువని** - రజ్జువు = తాడే; అని = అని; **యెఱుంగుచుండ** - ఎఱుంగుచుండన్ = తెలుస్తుండగా; **సర్పరూపంబు** - సర్ప = పాము; రూపంబు = రూపము; **లేకుండుకైవడినాత్మ** - లేకుండు = ఉండని; కైవడిన్ = విధముగనే; ఆత్మ = జీవుడు; **యప్పరమాత్మ** - ఆ = ఆ; పరమాత్మ = పరబ్రహ్మము {పరమాత్మ - సర్వోత్కృష్టమైన ఆత్మ, సచ్చిదానంద పరబ్రహ్మము}; **యని** - అని = అని; **యెవ్వరెఱుంగరు** - ఎవ్వరు = ఎవరైతే; ఎఱుంగరు = తెలియరో; **వారికయ్యెఱుంగమివలన** - వారి = వారల; కిన్ = కు; ఆ = అట్టి; ఎఱుంగమి = అజ్ఞానము; చేత = వలన; సకల = సమస్తమైన; **ప్రపంచంబుగలిగి** - ప్రపంచంబు = లోకములు; కలిగి = ఉన్నట్లు; **తోఁచునాత్మ** - తోచున్ = కలబడును; ఆత్మ = జీవుడే; **యప్పరమాత్మ** - ఆ = ఆ; పరమాత్మ = పరబ్రహ్మము; **యని** - అని = అని; **యెవ్వరెఱుంగుదురు** - ఎవ్వరు = ఎవరైతే; ఎఱుంగుదురు = తెలిసినవారో; **వారికయ్యెఱుకవలనఁబ్రపంచంబు** - వారి = వారల; కిన్ = కు; ఆ = ఆ; ఎఱుక = జ్ఞానము; వలన = వలన; ప్రపంచంబు = ప్రపంచము; **లేకుండునజ్ఞానసంభావిత** - లేకుండున్ = అసత్తు అని తెలియును; అజ్ఞాన = తన్నుతానెరుగపోవుటచేత; సంభావిత = కలిగినవి; **నామకంబులైన** - నామకంబులు = అనెడి పేరుగలవి ; ఐన = అయినట్టి; **సంసారబంధమోక్షంబులు** - సంసార = సంసారముతో; బంధ = బంధములు; మోక్షంబులు = విడుదలలు; జ్ఞాన = వేదాంతాధ్యాయజన్యజ్ఞానము; **విజ్ఞానంబులలోనివిగావు** - విజ్ఞానంబులు = అనుభవజన్యజ్ఞానములకు; లోనివి = చెందినవి; కావు = కావు; **కావునఁగమలమిత్రునకహోరాత్రంబులులేని** - కావునన్ = అందుచేత; కమలమిత్రున్ = సూర్యుని {కమల మిత్రుడు - పద్మము లకు కావలసినవాడు , సూర్యుడు}; కున్ = కి; అహోరాత్రంబులు = రాత్రింబగళ్ళనెడితేడా; లేని = లేకపోయిన; **తెఱంగునఁబరిపూర్ణజ్ఞానమూర్తి** - తెఱంగునన్ = విధముగనే; పరిపూర్ణ = సంపూర్ణమైన; జ్ఞాన = తను తనేననెడి జ్ఞానమే; మూర్తి = స్వస్వరూపమైనది; **యగునాత్మ** - అగు = ఐన; ఆత్మ = ఆత్మ; **యందునజ్ఞానంబులేమిని** - అందున్ = ఎడల; అజ్ఞానంబు = అజ్ఞానము; లేమిని = లేకపోవుటచేత; బంధంబును = బంధములు; **సుజ్ఞానంబులేమిని** - సుజ్ఞానంబు = ఎరుక; లేమిని = లేకపోవుటచేత; **మోక్షంబు** - మోక్షంబున్ = విడుదలగుటలు; **లేవాత్మవయిన** - లేవు = ఉండవు; ఆత్మవు = పరబ్రహ్మమవు; అయిన = ఐనట్టి; నిన్ను = నిన్ను; **దేహాదికంబని** - దేహ = శరీరము; ఆదికంబు = మొదలగునవి; అని = అని; తలంచియు = ఎంచుకొనినను; **దేహాదికంబు** - దేహ = శరీరము; ఆదికంబు = మొదలగునవి; **నిన్నుఁగాఁదలంచియునాత్మ** - నిన్ను = నీవే; కాన్ = అయినట్లుగా; తలంచియున్ = భావించి; ఆత్మ = ఆత్మ; **వెలినుండునంచు** - వెలిన్ = వేరేగా; ఉండున్ = ఉండును; అంచున్ = అనుచు; మూఢులు = తెలివిలెనివారు; **మూఢత్వంబున** - మూఢత్వంబునన్ = మూర్ఖముగా; **వెదకుచుందురు** - వెదుకుచుందురు = శోధించుచుంటారు; **వారిమూఢత్వంబుఁజెప్పనేల** - వారి = వారల యొక్క ; మూఢత్వంబున్ = తెలివితక్కువను; చెప్పనేల = తలచుట ఎందుకు; **బుద్ధిమంతులయి** - బుద్ధిమంతులు = ఆత్మజ్ఞానము కలవారు; అయి = ఐ; **పరతత్వంబుగాని** - పరతత్వంబు = పరబ్రహ్మము; కాని = కానట్టి; జడంబును = చైతన్యముకానిదానిని; నిషేధించుచున్న = వదలివేయుచున్న; సత్పురుషులు = విజ్ఞానులు; **తమతమశరీరంబుల** - తమతమ = వారి యొక్క మాత్రమే; శరీరంబుల = దేహములు; **యంద** - అందే = లోనే; **నిన్నరయుచుందురదిగావున** - నిన్ను = నిన్ను; అరయుచుందురు = చూచుచుందురు; అదిగావున = అందుచేత.

10.1-569-శా.| దేవా = కృష్ణా {దేవా - స్వయంప్రకాశకుడు, విష్ణువు}; నీ = నీ యొక్క; చరణ = పాదముల; ప్రసాదకణ - ప్రసాద = అనుగ్రము యొక్క ; కణ = రేణువైన; లబ్ధింగాక - లబ్ధిన్ = దొరకుటచేత; కాక = తప్పించి; లేకున్ననొండేవెంటంజను - లేకున్న = లేకపోతే; ఒండేవెంటన్ = మరింకేవిధముగనైన; చనున్ = వీలగునా, కాదు; నీ = నీ యొక్క; మహామహిమనూహింపంగనెవ్వారికిన్ - మహా = గొప్ప; మహిమన్ = మహాత్మ్యమును; ఊహింపగన్ = ఊహించుటకైనను; ఎవ్వారికిన్ = ఎవరికైనను; నీ = నీకు; వారై - వారు = చెందినవారు; ఐ = అయ్యి; చనువారిలోనొకఁడనై - చను = వర్తించెడి; వారి = వారలలో; లోన్ = అందు; ఒకడను = ఒకానొకడను; ఐ = అయ్యి; నిన్ = నిన్ను; గొల్చు - కొల్చు = సేవించెడి; భాగ్యంబు - భాగ్యంబున్ = అదృష్టమును; నా = నా; కీవే - కున్ = కు; ఈవే = ఇమ్ము; యిప్పటి - ఇప్పటి = ప్రస్తుత; జన్మమందయిననొండెండైననో - జన్మము = పుట్టుక; అందున్ = లోన; అయినన్ = అయినప్పటికి; ఒండు = మరొకటి (జన్మము); ఎందు = దేనిలో; ఐనన్ = అయినప్పటికి; ఓ = ఓ; యీశ్వరా - ఈశ్వరా = శ్రీకృష్ణా {ఈశ్వరుడు - సర్వ కర్త, విష్ణువు}.

10.1-570-త.| క్రతు = యఙ్ఞములు; శతంబునఁబూర్ణకుక్షివిగాని - శతంబునన్ = నూటివలనను (100); పూర్ణకుక్షివి = నిండినకడుపుగలవాడవు {పూర్ణకుక్షివి - నిండిన కడుపు కల వాడవు, తృప్తుడవు}; కాని = కానట్టి; నీవిటు - నీవు = నీవు; ఇటు = ఈ విధముగ; క్రేపులున్ = దూడలుగ; సుతులునై - సుతులున్ = బాలురుగ; ఐ = అయ్యి; చనుఁబాలుద్రావుచుఁజొక్కి - చనుబాలు = స్తన్యము; త్రావుచున్ = తాగుచు; చొక్కి = సోలి, మైమరచి; యాడుచుఁగౌతుక - ఆడుచున్ = క్రీడించుచు; కౌతుక = కుతూహలము కలిగిన; స్థితిఁజరింపఁగఁదల్లులై - స్థితిన్ = విధముగ; చరింపన్ = మెలగుచుండగ; తల్లులు = తల్లిపాత్రలు పోషించుచు; ఐ = ఉండి; విలసిల్లు = ప్రకాశించెడి; గోవుల = ఆవుల యొక్క; గోపికా = యాదవ; సతుల = ఇల్లాళ్ళ యొక్క; ధన్యతలెట్లు - ధన్యతన్ = కృతార్థత్వములు; ఎట్లు = ఏ విధముగా; చెప్పఁగఁజాలువాఁడఁగృపానిధీ - చెప్పగజాలు = స్తుతించగలిగిన; వాడన్ = వాడిని; కృపానిధా = దయాసాగరా.

10.1-571-క.| పరిపూర్ణంబుఁబురాణముఁబరమానందంబునైన - పరిపూర్ణంబున్ = అంతటనిండియున్నది; పురాణంబున్ = సృష్ట్యాదినుండి ఉన్నది; పరమానందంబున్ = నిరతిశయసుఖరూపము; ఐన = అయినట్టి; బ్రహ్మమె = పరబ్రహ్మమేస్వయముగా; చెలికాఁడరుదరుదు - చెలికాడు = స్నేహితుడు; అరుదరుదు = అత్యద్భుతము; నందఘోష - నంద = నందునియొక్క; ఘోష = వ్రేపల్లెలో; స్థిరజనముల - స్థిర = నివసించెడి; జనములు = వారి యొక్క; భాగ్యరేఖ = అదృష్టము; చింతింపంగన్ - చింతింపగన్ = తరచిచూసినచో.

10.1-572-సీ.| ఏకదశేంద్రియాధీశులు - ఏకాదశేంద్రియ = ఏకదశేంద్రియములకు {ఏకదశేంద్రియములు - ఙ్ఞానేంద్రియములు (5) కర్మేంద్రియములు (5) మరియు మనస్సు మొత్తం (11)}; అధీశులు = అధిదేవతలు; చంద్రాదులేను - చంద్ర = చంద్రుడు {చంద్రాదులు - 1చంద్రుడు మనసునకు, 2దిక్కులు చెవికి, 3గాలి చర్మమునకు, 4సూర్యుడు కంటికి, 5వరుణుడు నాలుకకు, 6అశ్వినులు ముక్కునకు, 7అగ్ని వాక్కునకు, 8దేవేంద్రుడ హస్తమునకు, 9విష్ణువు పాదమునకు, 10మృత్యువు గుదమునకు, 11ప్రజాపతి గుహ్యమునకు అధిదేవతలు}; ఆదులు = మున్నగువారు; ఏనున్ = బ్రహ్మదేవుడనునేను {బ్రహ్మ -

బుద్ధీంద్రియమునకు అధిదేవత}; ఫాలాక్షుండునిట్లుగూడఁబదుముప్పురమునెడపడక - ఫాలాక్షుండును = పరమశివుడు {శివుడు - అహంకారేంద్రియమునకు అధిదేవత }; ఇట్లు = ఇలా; కూడన్ = కలుపుకొనినచో; పదముప్పురము = పదముగ్గురము (13); ఎడపడక = ఎడతెగక; యింద్రియ - ఇంద్రియ = ఇంద్రియములు అనెడి; పాత్రముల - పాత్రములన్ = పాత్రల యందు ; నీ = నీ యొక్క; పదాంభోజముల - పద = పాదములు అనెడి ; అంభోజముల = పద్మములందలి; మరందమమృతంబుగాఁద్రావి - మరంద = మకరందము అనెడి; అమృతంబున్ = అమృతమును (దుఃఖరహితస్థితి); కాన్ = ఐనట్లు; త్రావి = తాగి (స్వీకరించి); యమరనేకైకేంద్రియాభిమానులుమయ్యునతి - అమరన్ = ఒప్పియుండి; ఏకైక = ఒకే; ఇంద్రియ = ఇంద్రియములకు; అభిమానులము = అభిమానించువారము; అయ్యున్ = అయినప్పటికి; అతి = మిక్కిలి; కృతార్థభావులమైతిమి - కృతార్థ = ధన్యమైన; భావులము = కలిగినవారము; ఐతిమి = అయినాము; పరఁగ - పరగన్ = ప్రసిద్ధముగా; సర్వేంద్రియవ్యాప్తులు - సర్వ = ఎల్ల; ఇంద్రియ = ఇంద్రియముల యొక్క; వ్యాప్తులున్ = వర్తనలను; నీ = నీ; మీఁద - మీదన్ = అందే; వాల్చి = ఉంచి; తిరుగు = మెలగెడి.

10.1-572.1-తే.| గోప = యాదవులు, గొల్లలు; గోపికాజనముల - గోపిక = గోపికలు, గొల్లస్త్రీలు; జనముల = అందరి; గురు = గొప్ప; విశిష్ట = శ్రేష్ఠమైన; భాగ్య = అదృష్టము అనెడి; సంపద = కలిమి; తలపోసి = విచారించి; ప్రస్తుతింపనలవిగాదెవ్వరికినైననంబుజాక్ష - ప్రస్తుతింపన్ = స్తోత్రముచేయుటకు; అలవి = శక్యము; కాదు = కాదు; ఎవ్వరి = ఎవరి; కిన్ = కి; ఐనన్ = అయినప్పటికి; అంబుజాక్ష = పద్మాక్షా, కృష్ణా {అంబుజాక్షుడు - అంబుజము (పద్మము) వంటి అక్షుడు (కన్నులు కలవాడు) , విష్ణువు}; భక్తవత్సల = కృష్ణ {భక్తవత్సలుడు - భక్తుల ఎడ వాత్సల్యము కలవాడు , విష్ణువు}; సర్వేశ - సర్వేశా = కృష్ణ {సర్వేశుడు - సర్వులకు నియామకుడు , విష్ణువు}; పరమపురుష = కృష్ణ {పరమపురుషుడు - పురుషులలో (కారణభూతులలో) ఉత్తముడు (మూలమైనవాడు) విష్ణువు}.

10.1-573-శా.| ఏలా = ఎందులకు; బ్రహ్మపదంబు - బ్రహ్మ = బ్రహ్మదేవుడనెడి; పదంబు = పదవి, అధికారస్థానము; వేదములకున్ - వేదముల్ = చతుర్వేదములకైనను {చతుర్వేదములు - 1ఋగ్వేదము 2యజుర్వేదము 3సామవేదము 4అధర్వణవేదము}; వీక్షింపఁగారాని - వీక్షింపగాన్ = దర్శించుటకు; రాని = శక్యముగాని; నిన్నీ - నిన్ను = నిన్ను; ఈ = ఈ; లోకంబుననీ - లోకంబునన్ = లోకమునందు; ఈ = ఈ యొక్క; వనాంతరమునందీ - వన = అడవి; అంతరము = లోపల; అందున్ = అందు; ఈ = ఈ; మందలోఁగృష్ణయంచాలాపాది - మంద = గొల్లపల్లె; లోన్ = లోపల; కృష్ణ = కృష్ణుడా; అంచున్ = అనుచు; ఆలాప = ముచ్చటలాడుట; ఆది = మున్నగు; సమస్తభావములు - సమస్త = ఎల్ల; భావములున్ = వ్యాపారములు; నీ = నీ; యందే - అందే = ఎడలనే; సమర్పించునీ - సమర్పించు = భక్తిగానడపించెడి; ఈ = ఈ; ప్రేలందొక్కని - ప్రేలన్ = గోపాలుర; అందున్ = లో; ఒక్కని = ఏదో ఒకని; పాదరేణువులు - పాద = కాలి; రేణువులు = దుమ్ముకణములు; పైవేష్టించినంజాలదే - పైన్ = మీద (శరీరముమీద); వేష్టించినన్ = కమ్ముకొన్నను; చాలదే = సరిపోదా, సరిపోదు.

10.1-574-మ.| **నిను** - నినున్ = నిన్ను; **హింసించిన** - హింసించినన్ = బాధించినప్పటికి; **పూతనాదులకు** - పూతన = పూతన; ఆదులు = మొదలగువారి; కున్ = కి; మున్ = ఇంతకుముందు; **నీమేటి** - నీ = నీ యొక్క; మేటి = గొప్ప; **సంకేతమిచ్చితి** - సంకేతము = పరమపదమును; ఇచ్చితి = ప్రసాదించితివి; **నీకుంబుర** - నీ = నీ; కున్ = కు; పుర = పట్టణము, నివాసము; దార = భార్యలు; పుత్ర = కొడుకులు; గృహ = నివాసములు; గో = ఆవులు; శ్రీ = సంపదలు; ప్రాణ = పంచప్రాణులు; **దేహాదులెల్లను** - దేహ = శరీరములు; ఆదులు = మున్నగునవి; ఎల్లను = సర్వము; వంచింపక = వెనుదీయక; **యిచ్చు** - ఇచ్చు = సమర్పించెడి; **గోపకులకున్** - గోపకుల్ = యాదవుల; కున్ = కు; **లక్షింపనేమిచ్చెదో** - లక్షింపన్ = విచారించినచో; ఏమి = ఏమిటి; ఇచ్చెదో = ప్రసాదించెదవో; **యని** - అని = అని; **సందేహముదోఁచుచున్నది** - సందేహము = అనుమానము; తోచుచున్నది = కలుగుచున్నది; ప్రపన్నానీకరక్షామణీ = శ్రీకృష్ణా {ప్రపన్నానీకరక్షామణి - ప్రపన్న (ప్రపత్తిని [భక్తులు చేయు శరణాగతిని] పొందిన వారి) అనీక (సమూహమును)రక్షా (రక్షించునట్టి) మణి (శ్రేష్ఠుడు), విష్ణువు}.

10.1-575-క.| దేహము = శరీరము; కారాగేహము = చెరశాల వంటిది; మోహము = అత్యాసక్తి {మోహము - శరీరాదులు నేను అనుకోనుట}; నిగళంబు = సంకెళ్ళు; **రాగముఖరములు** - రాగముఖరంబులు = రాగద్వేషములు {రాగద్వేషములు - 1రాగము 2ద్వేషము 3కామము 4క్రోధము 5లోభము 6మోహము 7మదము 8మాత్సర్యము 9ఈర్ష్య 10అసూయ 11దంభము 12దర్పము 13అహంకారము}; రిపు = శత్రు; వ్యూహములు = సేనలు; **భక్తితో** - భక్తి = అనన్యభక్తి; తోన్ = తోటి; **నిన్నూహింపఁని** - నిన్ను = నిన్ను; ఊహింపని = తలచని; **యంతతడవునో** - అంత = అంత; తడవునే = సేపు; ఓ = ఓ; కమలాక్షా = పద్మాక్షి, కృష్ణా.

10.1-576-ఆ.| ఆశ్రయించు = నిన్ను ఆశ్రయించునట్టి; **జనులకానంద** - జనుల్ = వారల; కిన్ = కు; ఆనంద = సంతోషములు; **సందోహమీఁదలఁచి** - సందోహము = బహువిధములైనవి; ఈన్ = అయ్యవలెనని; తలచి = భావించి; **వివిధ** - వివిధ = అనేకరకముల; **హేలతోడనప్రపంచకుండవయ్యుఁబ్రపంచంబు** - హేల = విధవిలాసముల; తోడన్ = తోటి; అప్రపంచకుండవు = ప్రపంచాతీతుడవు; అయ్యున్ = అయినప్పటికిని; ప్రపంచంబున్ = జగత్తును; **వెలయఁజేయుదీవు** - వెలయుదు = బహిరంగపరచెదవు; ఈవు = నీవు {విశ్వము - శ్రు. విశ్వశబ్దస్య ఓంకారోభిధీయతే, శ్లో. ఓమితి బ్రహ్మ ఓమితీదగం సర్వం ఓమిత్యేకాక్షరం బ్రహ్మ (ఉపనిషత్) శ్రు. ఓం భూః ఓంభువః ఓంగసువః ఓంమహః ఓంజనః ఓంతపః ఓంగం సత్యం }; విశ్వమూర్తి = శ్రీకృష్ణా {విశ్వమూర్తి - విశ్వ (జగత్తు, ఓంకార) మూర్తి (స్వరూపుడు), విష్ణువు}.

10.1-577-క.| **ఎఱిఁగినవారలెఱుంగుదురెఱుఁగన్** - ఎఱిగినవారలు = బ్రహ్మవేత్తలు {బ్రహ్మవేత్తలు - శ్రు. బ్రహ్మై వేద బ్రహ్మవిద్భవతి, బ్రహ్మవేత్తలు బ్రహ్మమే (నీ స్వరూపులే) ఐయున్నారు}; ఎఱుంగుదురు = తెలిసికొందురు; ఎఱుగన్ = తెలిసికొనలేను (నేను); **బహుభాషలేలనీశ్వర** - బహుభాషలు = ఇన్నిమాటలు; ఏలన్ = ఎందుకు; ఈశ్వర = సర్వనియామకా; నీ = నీ యొక్క; **పెంపెఱుఁగ** - పెంపున్ = ఘనతను; ఎఱుగన్ = తెలిసికొనుటకు {తెలియరానివాడు - శ్రు. నతత్ర చక్షుర్గచ్ఛతి నవాగ్గచ్ఛతి నోమనః , నీవు ఇట్టివాడవు అని చూపులచేత మాటలచేత ఊహలచేత తెలియ శక్యము కాదు }; **మనోవాక్కులకున్** - మనస్ = మనసు; వాక్కుల = మాటల; కున్ = చేతను; **గుఱిచేయంగొలదిగాదు** - గుఱిచేయన్ =

లక్షించుటకు, అందుకొన; కొలది = శక్యము; కాదు = కాదు; గుణరత్ననిధీ = కృష్ణా {గుణరత్ననిధీ - సర్వజ్ఞత్వము సర్వేశ్వరత్వము సర్వభోక్తృత్వము మున్నగు గుణములలో రత్నముల (శ్రేష్ఠమైనవాని)కి నిధివంటివాడు లేదా రత్ననిధి (సముద్రమువంటివాడు), విష్ణువు}.

10.1-578-క.| సర్వము = సమస్తమును; నీవ = నీవే; యెఱుంగుదు - ఎఱుంగుదు = తెలియువాడవు; సర్వ = సమస్తమును; విలోకనుఁడవీవ - విలోకనుడవు = చక్కగా చూచువాడవు; ఈవ = నీవే; జగదధిపతివిన్ - జగత్ = విశ్వమంతటికి; అధిపతివిన్ = ఈశుడవు; సర్వాపరాధిననునో - సర్వ = ఎల్ల; అపరాధిన్ = తప్పులు చేసిన వాడను; ననున్ = నన్ను; ఓ = ఓ; సర్వేశ = కృష్ణా {సర్వేశుడు - సర్వమునకు ప్రభువైనవాడు , విష్ణువు}; యనుగ్రహింపు - అనుగ్రహింపు = కరుణచూపుము; చనియెదనింకన్ - చనియెదన్ = వెళ్ళిపోయెదను; ఇంకన్ = ఇక.

10.1-579-క.| జిష్ణు = కృష్ణా {జిష్ణుడు - జయశీలుడు , విష్ణువు}; నిశాటవిపాటన = కృష్ణా {నిశాటవిపాటన - నిశాట (రాత్రించరుల, రాక్షసుల)ను విపాటన (పడగొట్టువాడు) , విష్ణువు}; వృష్ణికులాంభోజసూర్య = కృష్ణా {వృష్ణికులాంభోజసూర్యుడు - వృష్ణి అనెడి కుల (వంశము) అనెడి అంభోజ (పద్మము)నకు సూర్యునివంటివాడు , విష్ణువు}; విప్రామరగో - విప్ర = బ్రాహ్మణులు; అమర = దేవతలు; గో = గోవులు; వైష్ణవసాగరహిమకర - వైష్ణవ = విష్ణుభక్తులు అనెడి; సాగర = సముద్రమునకు; హిమకర = చంద్రునివంటివాడా, కృష్ణ {హిమకరుడు - చల్లదనము ఇచ్చు వాడు , చంద్రుడు}; కృష్ణా = కృష్ణా; పాషండధర్మగృహదావాగ్ని - పాషండ = నాస్తికుల యొక్క; ధర్మ = ఆచారములనెడు; గృహ = ఇంటికి; దావాగ్ని = కార్చిచ్చువంటివాడ,కృష్ణా.

10.1-580-వ.| దేవా = కృష్ణా {దేవుడు - తనంతటతను వెలుగువాడు , విష్ణువు}; నీకుఁగల్పపర్యంతంబు - నీకున్ = నీకు; కల్ప = ఈకల్పము; పర్యంతము = అంతమైప్రళయమువరకు; నమస్కరించెదనని - నమస్కరించెదను = నమస్కారముచేసెదను; అని = అని; యివ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = రీతిగా; సంస్తుతించి = గట్టిగాస్తోత్రముచేసి; ముమ్మాఱు = మూడుసార్లు; వలగొని = ప్రదక్షిణముచేసి; పాదంబులపైఁబడి - పాదంబుల్ = కాళ్ళ; పైన్ = మీద; పడి = మ్రొక్కి ; వీడ్కొని = శలవుతీసుకొని; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; తన = తన యొక్క; నెలవునకుంజనియెనతని - నెలవున్ = నివాసమునకు; కున్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; మన్నించి = ఆదరించి; భగవంతుండైన - భగవంతుండు = కృష్ణా {భగవంతుడు - షడ్గుణైశ్వర్యముల (మహాత్వ ధైర్య యశో శ్రీ జ్ఞాన వైరాగ్యములు అనెడి ఐస్వర్యములు)తో సంపన్నుండు (సమృద్ధిగా కలవాడు), విష్ణువు}; ఐన = అయినట్టి; హరి = కృష్ణుడు {హరి - భక్తుల పాపములను హరించువాడు, విష్ణువు}; తొల్లిచెడి - తొల్లి = ఇంతకుముందు; చెడి = కనబడకుండపోయి; తిరిగివచ్చిన - తిరిగి = వెనుకకు; వచ్చిన = వచ్చినట్టి; వత్సబాలకులంగ్రమ్మఱంగైకొని - వత్స = దూడలు; బాలకుల్ = బాలురను; క్రమ్మఱన్ = మరల; కైకొని = స్వీకరించి; పులినంబుకడఁజేర్చెనిట్లు - పులినంబు = ఇసుకదిబ్బ (ముందు చల్దులు తిన కూర్చున్న స్థలము); కడన్ = వద్దకు; చేర్చెన్ = చేర్చెను; ఇట్లు = ఈ విధముగ.

10.1-581-క.| **క్రించుదనంబున** - క్రించుదనంబునన్ = అల్పత్వముతో; **విధిదము** - విధి = బ్రహ్మదేవుడు; తమున్ = తమను; వంచించిన = మొసపుచ్చిన; **యేఁడు** - ఏడు = సంవత్సరకాలము; **గోపవరనందనులొక్కించుక** - గోప = యాదవ; వర = శ్రేష్ఠుల; నందనులు = కుమారులు; ఒక్కించుక = చాలాకొద్ది; **కాలంబుగనీక్షించిరి** - కాలంబు = కాలము; కన్ = ఐనట్టు; ఈక్షించిరి = చూచిరి, భావించిరి; రాజేంద్ర = మహారాజా {రాజేంద్రుడు - రాజులలో ఇంద్రుని వంటివాడు , మహారాజు}; **బాలకృష్ణునిమాయన్** - బాలకృష్ణుని = చిన్నికృష్ణుని; మాయన్ = మహిమవలన.

10.1-582-ఆ.| ఏ = ఏ; మహాత్ము = మహిమగలవాని; **మాయనీ** - మాయన్ = మహిమత్వముచేత; ఈ = ఈ యొక్క; **విశ్వమంతయు** - విశ్వము = జగత్తు; అంతయున్ = సమస్తమును; **మోహితాత్మకమయి** - మోహిత = మోహముచెందిన; ఆత్మకము = ఆత్మకలది; అయి = అయ్యి; **ముణిఁగి** - ముణిగి = మునుచుకొని; **యుండునట్టి** - ఉండున్ = ఉండును; అట్టి = అటువంటి; **విష్ణుమాయనర్భకులొక్క** - విష్ణు = కృష్ణుని యొక్క {విష్ణువు - విశ్వమంత వ్యాపించి ఉండువాడు , హరి}; మాయన్ = మాయవలన; అర్భకులు = చిన్నపిల్లలు; ఒక్క = ఒకే ఒక; **యేఁడెఱుఁగకుండిరనుట** - ఏడున్ = సంవత్సరము; ఎఱుగకన్ = కలదని తెలియక; ఉండిరి = ఉన్నారు; అనుట = అని చెప్పుట; **యేమివెఱఁగు** - ఏమి = ఏమి; వెఱగు = వింత.

10.1-583-వ.| అప్పుడు = ఆ తరువాత.

10.1-584-మ.| **చెలికాఁడా** - చెలికాడా = స్నేహితుడా; **యరుదెంచితే** - అరుదెంచితే = వచ్చితివా; **యిచటికిన్** - ఇచటికిన్ = ఇక్కడికి; **క్షేమంబునంగ్రేపులున్** - క్షేమంబునన్ = కులాసాగా; క్రేపులున్ = దూడలును; నెలవుల్ = వాటిస్థానములకు; **చేరెనరణ్యభూమివలనన్** - చేరెన్ = తిరిగి వచ్చినవి; అరణ్య = అటవీ; భూమి = ప్రాంతము; వలనన్ = నుండి; **నీవచ్చునందాకఁజల్దులు** - నీవు = నీవు; వచ్చున్ = వచ్చెడి; అందాక = వరకు; చల్దులు = చల్దిభోజనములు; **వీరించుక** - వీరు = వీరందరు; ఇంచుకన్ = కొంచముకూడ; **యెవ్వరుంగుడువరాలోకింపు** - ఎవ్వరున్ = ఏవొక్కరు; కుడువరు = తినలేదు; ఆలోకింపుము = చూడుము; **రమ్మంచునా** - రమ్ము = రా; అంచున్ = అనుచు; ఆ = ఆ యొక్క; జలజాక్షుండు = పద్మక్షుడు, కృష్ణుడు; నగన్ = నవ్వుతుండగా; **భుజించిరచటన్** - భుజించిరి = తినిరి; సంభాషలన్ = కబుర్లుచెప్పుకొంటు; డింభకుల్ = బాలురు.

10.1-585-వ.| ఇట్లు = ఈ విధముగ; **బాలకులతోడఁజల్దిగుడిచి** - బాలకుల్ = పిల్లల; తోడన్ = తోటి; చల్ది = చద్దన్నములు; కుడిచి = తిని; **వారలకునజగరచర్మంబు** - వారల్ = వారి; కున్ = కి; అజగర = కొండచిలువ; చర్మంబు = కళేబరమును; **చూపుచు** - చూపుచున్ = చూపించుచు; **వనంబుననుండి** - వనంబున్ = అడవి; నుండి = నుండి; తిరిగి = మరలి.

10.1-586-పం.| **ప్రసన్నపింఛ** - ప్రసన్న = నిర్మలమైన; పింఛ = నెమలి పింఛముల; మాలికా = వనమాలల; ప్రభా = కాంతులచే; **విచిత్రితాంగుఁడుంబ్రసిద్ధ** - విచిత్రిత = అలంకరింపబడిన; అంగుండున్ = దేహముకలవాడు; ప్రసిద్ధ =

ఖ్యాతికెక్కిన; శృంగ = కొమ్ము; వేణునాద - వేణు = మురళీ; నాద = ధ్వనులనెడి; పాశబద్ధలోలుఁడుంబ్రసన్న - పాశబద్ధ = తాళ్ళచేకట్టివేయబడిన; లోకుండున్ = లోకులు కలవాడు; ప్రసన్న = స్వచ్ఛమైన; గోపబాలగీత - గోప = గొల్ల; బాల = పిల్లలు; గీత = కీర్తించెడి; బాహువీర్యుఁడయ్యునుల్లసించి - బాహువీర్యుడు = భుజబలముగలవాడు; అయ్యున్ = అయ్యి; ఉల్లసించి = సంతోషించి; యేగె - ఏగెన్ = వెళ్లెను; గోపకుల్ = యాదవులు; చెలంగి = చెలరేగి; చూడ - చూడన్ = చూచుచుండగా; మందకున్ = మందవిడిచినచోటికి.

10.1-587-వ.| ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-588-క.| పెనుఁబాముదమ్ము - పెను = పెద్ద; పాము = సర్పము; తమ్మున్ = తమను; మ్రింగిన - మ్రింగినన్ = మింగివేయగా; మన = మన యొక్క; నందసుతుండు - నంద = నందుని; సుతుండు = పుత్రుడు; పాము - పామున్ = సర్పమును; మర్దించి = చితగ్గొట్టి; మమున్ = మమ్ములను; మనిచెనరణ్యములోపలనని - మనిచెన్ = కాపాడెను; అరణ్యము = అడవి; లోపలన్ = అందు; అని = అని; ఘోషించిరి = చాటించిరి; కుమారులా - కుమారులు = బాలకులు; ఆ = ఆ యొక్క; ఘోషములోన్ - ఘోషము = గొల్లపల్లె; లోన్ = అందు.

10.1-589-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; నరేంద్రుండిట్లనియె - నరేంద్రుడు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-590-క.| కని = ప్రసవించి; మనిచి = పోషించి; యెత్తి - ఎత్తి = ఎత్తుకొని; పెంచిన = పెద్దచేసిన; తనుజన్ములకంటె - తనుజన్ముల = స్వంతపిల్లల; కంటెన్ = కంటెను; నందతనయుండా - నంద = నందుని; తనయుండు = పుత్రుడు; ఆ = ఆ యొక్క; ఘోష = గొల్లపల్లె; నివాసులకు - నివాసుల్ = ప్రజల; కున్ = కు; మనోరంజనుఁడెట్లయ్యెను - మనోరంజనుడు = ఇష్టుడు {మనోరంజనుడు - మనసును రంజింప చేయువాడు, ఇష్టుడు}; బుధేంద్ర - బుధ = జ్ఞానులలో; ఇంద్ర = శ్రేష్ఠుడా; చనునెఱిఁగింపన్ - చనున్ = తగును; ఎఱిగింపన్ = తెలియజేయ.

10.1-591-వ.| అనిన - అనినన్ = అనగా; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-592-సీ.| అఖిల = సమస్తమైన; జంతువులకునాత్మ - జంతువుల = ప్రాణుల; కున్ = కు; ఆత్మ = ఆత్మ; వల్లభమైన - వల్లభము = అతిప్రియమైనది; ఐన = అయినట్టి; భంగి - భంగిన్ = విధముగా; బిడ్డలునిండ్లుఁబసిఁడి - బిడ్డలున్ = పిల్లలు; ఇండ్లు = నివాసములు; పసిడి = బంగారము; మొదలు = మొదలగు; వస్తువులెవ్వియు - వస్తువులు = వస్తువులు; ఎవ్వియున్ = ఏవికూడ; వల్లభంబులుగావు - వల్లభంబులు = ప్రియతరములు; కావు = కావు; సకలాత్మకుండైన - సకల = సమస్తమును; ఆత్మకుండు = తనరూపముగకలవాడు; ఐన = అయినట్టి; జలజనేత్రుడఖిల - జలజనేత్రుడు = కృష్ణుడు {జలజనేత్రుడు - జలజము (పద్మము)ల వంటి నేత్రుడు (కళ్ళు కల వాడు), విష్ణువు}; అఖిల = సమస్తమైన;

జంతువులకునాత్మగావున - జంతువుల = జీవుల; కున్ = కు; ఆత్మ = జీవమైన వాడు; కావునన్ = కనుక; ఘోషవాసులకెల్లను - ఘోష = గొల్లపల్లెలో; వాసుల = నివసించెడివారల; కిన్ = కు; ఎల్లన్ = అందరకు; వల్లభత్వమున - వల్లభత్వమునన్ = ప్రీతుడైయుండులో; మిక్కిలొప్పెను - మిక్కలి = చాలా; ఒప్పెన్ = చక్కగానుండెను; మూడులోకములకు - మూడులోకముల్ = ముల్లోకముల {ముల్లోకములు - స్వర్గ మర్త్య పాతాళ లోకములు}; కున్ = కు; హితము = మేలు; చేయఁగ - చేయగన్ = చేయుటకు; జలజేక్షణుండు = కృష్ణుడు {జలజేక్షణుడు - జలజముల వంటి ఈక్షణములు (కళ్ళు)కలవాడు, విష్ణువు}.

10.1-592.1-ఆ.| మాయతోడ - మాయ = ప్రకృతి; తోడన్ = తోకూడి; మూర్తిమంతుడై - మూర్తిమంతుడు = దేహధారి; ఐ = అయ్యి; యొప్పారుగలఁడతండు - ఒప్పారు = అతిశయించును; కలడు = ఉన్నాడు; అతండు = అతను; నిఖిలగణములందు - నిఖిల = ఎల్ల; గణములు = జీవజాలము; అందున్ = లోను; భవతిధాతువెట్లు - భవతిధాతువు = భూదాతువు (సంస్కృతమున); ఎట్లు = ఎలా ఐతే; భావార్థమై - భావ = క్రియావాచ్యమైన; అర్థము = అర్థముకలది; ఐ = అయ్యి; సర్వ = సమస్తమైన {ధాతుగణము - భ్వాది, అదాది, జుహోత్యాది దివాది సునోత్యాది తుదాది రుధాది తనోత్యాది క్రాది చురాది}; ధాతుగణమునందుఁదనరునట్లు - ధాతు = ధాతువుల; గణమున్ = సమూహమున; అందున్ = కును; తనరు = అతిశయించును; అట్లు = ఆ విధముగనే.

10.1-593-క.| శ్రీపతిపదమను - శ్రీపతి = శ్రీవిష్ణుమూర్తి యొక్క; పదము = పాదాశ్రయము; అను = అనెడి; నావను = పడవను; ప్రాపించి = ఆశ్రయించి; భవాబ్ధి - భవ = సంసార, జన్మాది; అబ్ధి = సాగరమును; వత్సపదముగ - వత్స = దూడ యొక్క; పదము = గిట్టలముద్ర; కన్ = ఐనట్లు; ధీరుల్ = ఆత్మజ్ఞానసపన్నులు; రూపించి = నిశ్చయించుకొని; దాఁటి - దాటి = తరించి; చేరుదురాపత్పద - చేరుదురు = చెందెదరు; ఆపత్ = సకల దుఃఖములకు; పద = స్థానమైన అజ్ఞానము; రహితులగుచునమృతపదంబున్ - రహితులు = విడువబడినవారు; అగుచున్ = అగుచు; అమృత = మరణములేని, ముక్తి; పదంబున్ = స్థానమును.

10.1-594-ఆ.| అఘునిఁజంపి - అఘుని = అఘాసురుని; చంపి = సంహరించి; కృష్ణుఁడాప్తులుదానునుజల్దిగుడిచి - కృష్ణుడు = శ్రీకృష్ణుడు; ఆప్తులున్ = తనకు కావలసినవారు; తానునున్ = అతను; చల్ది = చద్దన్నములు; కుడిచి = తిని; జలజసంభవునకుఁజిద్విలాసమైన - జలజసంభవున్ = బ్రహ్మదేవుని; కున్ = కి; చిత్ = ప్రజ్ఞాస్వరూపమైనతన; విలాసము = లీలావిలాసము; ఐన = అయినట్టి; చెలువుఁజూపిన - చెలువున్ = చక్కదనమును; చూపిన = చూపినట్టి; కథఁజదువ - కథన్ = వృత్తాంతమును; చదువన్ = చదువుటవలన; వినినఁగోర్కి - వినినన్ = వినుట వలన; కోర్కి = వారియొక్కకోరిక; సంభవించు = తీరును.

10.1-595-వ.| అని = అని; చెప్పి = తెలిపి; మఱియు - మఱియున్ = ఇంకను; వ్యాసనందనుండిట్లనియె - వ్యాసనందనుండు = శుకుడు {వ్యాసనందనుడు - వ్యాసుని యొక్క కొడుకు, శుకమహర్షి}.

10.1-596-క.| **రాగంబున** - రాగంబునన్ = ఆత్మీయతతో; **బలకృష్ణులు** - బల = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; **పౌగండవయస్కులగుచుఁబశుపాలకతా** - పౌగండవయస్కులు = పౌగండావస్థచేరువారు; అగుచున్ = ఔతూ; పశుపాలకతా = పశువులను పాలించుట అనెడి ; **యోగంబున** - యోగంబునన్ = యోగవృత్తితో; బృందావన = బృందావనముయొక్క; **భాగంబునఁగాఁచిరంతఁబశువులనధిపా** - భాగంబునన్ = వాటికయందు; కాచిరి = మేపిరి; అంతన్ = అప్పుడు; పశువులన్ = గోవులను; అధిపా = రాజా.

10.1-597-వ.| **అయ్యెడఁగృష్ణుండొక్కనాడు** - ఆ = ఆ; ఎడన్ = సమయమునందు; కృష్ణుండు = శ్రీకృష్ణమూర్తి; ఒక్క = ఒకానొక; నాడున్ = దినమున; **రేపకడలేచి** - రేపకడ = ఉదయము; లేచి = నిద్రలేచి; **వేణువు** - వేణువున్ = మురళిని; పూరించి = ఊది; బలభద్ర = బలరామునితో; **సహితుండై** - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **గోపకుమారులుదన్ను** - గోప = గొల్ల; కుమారులు = పిల్లలు; తన్నున్ = అతనిని; **బహువారంబులుగైవారంబులు** - బహు = అనేక; వారంబులు = మార్లు; కైవారంబులు = స్తుతించుటలు; **చేయ** - చేయన్ = చేయగా; **మ్రోలనాలకదుపులనిడుకొని** - మ్రోలన్ = ముందర; ఆల = ఆవుల; కదుపలన్ = మందలను; ఇడుకొని = ఉంచుకొని; నిరంతర = ఎల్లప్పుడును; ఫల = పండ్లు; కిసలయ = చిగుళ్ళు; కుసుమంబులును = పూలు కలది; **కుసుమనిష్యంద** - కుసుమ = పూలనుండి; నిష్యంద = కారుతున్న; మకరంద = పూదేనె; **పానానందదిందింర** - పాన = తాగుటచేత; ఆనంద = సంతోషించుచున్న; ఇందిందిర = తుమ్మెదల; కదంబంబును = గుంపుకలది; **కదంబాది** - కదంబ = కడిమిచెట్టు; ఆది = మున్నదు; **నానాతరులతా** - నానా = అనేకరకముల; తరు = చెట్లు; లతా = తీగల యొక్క; *గుల్మ* = పొదల యొక్క ; సంకులంబును = సందడికలది; **కులవిరోధరహిత** - కుల = జాతి; విరోధ = వైరము; రహిత = లేనట్టి; **మృగపక్షిభరితంబును** - మృగ = జంతువులచేత; పక్షి = పక్షులచేత; భరితంబును = నిండియున్నది; భరిత = నిండైన; **సరస్సరోరుహపరిమళ** - సరస్ = సరస్సులందలి; సరోరుహ = తామరపూల యొక్క {సరోరుహము - సరస్సునందు పుట్టునది, తామరపూవు}; పరిమళ = సువాసనతో; మిళిత = కూడిన; **పవనంబునునైన** - పవనంబును = గాలికలది; ఐన = అయినట్టి; **వనంబుఁగని** - వనంబున్ = అడవిని; కని = చూసి; **యందు** - అందున్ = దానిలో; **వేడుకంగ్రీడింప** - వేడుకన్ = వినోదముగా; క్రీడింపన్ = విహరించవలెనని; నిశ్చయించి = అనుకొని; **వెన్నుండన్నకిట్లనియె** - వెన్నుండు = విష్ణువు, కృష్ణుడు; అన్న = సోదరుని; కిన్ = తో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-598-శా.| **శాఖాపుష్పఫల** - శాఖా = కొమ్మల యొక్క; పుష్ప = పూల యొక్క; ఫల = పండ్ల యొక్క; ప్రభార = అధికమైన బరువు వలన; **నతలై** - నతలు = వంగినవి, మొక్కుతిన్నవి; ఐ = అయ్యి; చర్చించి = విచారించుకొని; **యో** - ఓ = ఓయీ; **దేవ** - దేవా = దేవుడా; మా = మా యొక్క; **శాఖిత్వంబు** - శాఖిత్వంబున్ = వృక్షత్వమును, స్థావరజన్మమును; **హరింపుమంచు** - హరింపుము = పోగొట్టుము; అంచున్ = అనుచు; **శుకభాషన్** - శుక = చిలుకల; భాషన్ = పలుకులచేత; **నీకెఱింగించుచున్** - నీ = నీ; కున్ = కు; ఎఱింగించుచున్ = తెలుపుతు; **శాఖాహస్తములంబ్రసూనఫలముల్** - శాఖా = కొమ్మలు అనెడి ; హస్తములన్ = చేతులచేత; ప్రసూన = పువ్వులను;

ఫలములున్ = పండ్లు; చక్కన్ = చక్కగా; సమర్పించుచున్ = భక్తిగా ఇచ్చుచు; **శాఖిశ్రేణులు** - శాఖి = వృక్షముల; శ్రేణులు = వరుసలు; నీ = నీ యొక్క; **పదాబ్జములకోజన్** - పద = పాదములు అనెడి; అబ్జముల్ = పద్మముల; కున్ = కు; ఓజన్ = ఉత్సాహముగా; **మ్రొక్కెడింజూచితే** - మ్రొక్కెడిన్ = నమస్కరించుచున్నవి; చూచితే = చూచితివా.

10.1-599-సీ.| నిఖిల = సర్వమును; **పావనమైన** - పావనము = పరిశుద్ధముగాచేయునది; ఐన = అయిన; నీ = నీ యొక్క; **కీర్తిఁబాడుచునీ** - కీర్తిన్ = యశస్సును; పాడుచున్ = కీర్తించుచు; ఈ = ఈ; తుమ్మెదలు = తుమ్మెదలు; **వెంటనేగుదెంచె** - వెంటన్ = కూడా; ఏగుదెంచెన్ = వచ్చినవి; **నడవిలో** - అడవి = అరణ్యము; లోన్ = అందు; **గూఢుండవైన** - గూఢుండవు = రహస్యముగా మెలగువాడవు; ఐన = అయిన; **యీశుఁడవని** - ఈశుడవు = భగవంతుడవు; అని = అని; **మునరి** - మునరి = మూగి; **కొల్వఁగవచ్చె** - కొల్వగన్ = సేవించుటకు; వచ్చెన్ = వచ్చినవి; **మునిగణంబు** - ముని = ఋషుల; గణంబున్ = అందరును; **నీలాంబరముతోడి** - నీల = నల్లని; అంబరము = బట్టల; తోడి = తోనున్న; నీవు = నీవు; **జీమూతమవని** - జీమూతమవు = మేఘమవు; అని = అని; **నీలకంఠంబులాడఁదొడఁగెఁబ్రియముతోఁజూచు** - నీలకంఠంబులు = నెమళ్ళు; ఆడన్ = నాట్యముచేయుటను; తొడగెన్ = ఆరంభించినవి; ప్రియము = ఇష్టము; తోన్ = తోటి; చూచు = చూసెడి; గోపికల = గొల్లపడుచుల; **చందంబున** - చందంబునన్ = పగిదిని; **నినుఁజూచెనదె** - నినున్ = నిన్ను; చూచెన్ = చూచుచున్నవి; అదె = అదిగో; **హరిణీచయంబు** - హరిణీ = ఆడుజింకల; చయంబు = సమూహము.

10.1-599.1-ఆ.| **నీవు** - నీవున్ = నీవు; **విందవనుచు** - విందవు = చుట్టమవు; అనుచున్ = అనుచు; నిర్మల = శుద్ధమైన; **సూక్తులు** - సూక్తులున్ = మంచిమాటలను; **పలుకుచున్నవిచటఁబరభృతములు** - పలుకుచున్నవి = పలుకుచున్నవి; ఇచటన్ = ఇక్కడ; పరభృతములు = కోయిలలు; నేడు = ఇవాళ; విపినచరులు = అడవిలోసంచరించెడివారు; **నీవు** - నీవున్ = నీవు; **విచ్చేసిన** - విచ్చేసినన్ = రాగా; **ధన్యులైరిగాదె** - ధన్యులు = కృతార్థులు; ఐరి = అయినారు; కదే = కదా, అవును; **తలఁచి** - తలచి = విచారించి; **చూడ** - చూడన్ = చూసినచో.

10.1-600-సీ.| నీ = నీ యొక్క ; **పాదములు** - పాదములున్ = అడుగులు; **సోఁకి** - సోకి = తగిలి; నేడు = ఇవాళ; **నీరునుదృణపుంజంబుతో** - నీరును = జలము; తృణ = గడ్డి; పుంజంబు = దుబ్బుల; తోన్ = తోపాటు; భూమి = నేల; **పుణ్యయయ్యె** - పుణ్య = పుణ్యవంతమైనది; అయ్యెన్ = అయినది; నీ = నీ యొక్క; **నఖంబులుదాఁకి** - నఖంబులున్ = గోర్లు; తాకి = తగిలి; నేడు = ఇవాళ; **నానాలతా** - నానా = అనేకరకముల; లతా = తీగలు; **తరుసంఘములుగృతార్థంబులయ్యె** - తరు = చెట్ల; సంఘంబులున్ = సమూహములు; కృతార్థంబులు = ధన్యములు; అయ్యెన్ = అయినవి; నీ = నీ యొక్క; **కృపాదృష్టిచే** - కృపా = దయతోకూడిన; దృష్టి = చూపుల; చేన్ = వలన; నేడు = ఇవాళ; నదీ = నదులు; శైల = కొండలు; ఖగ = పక్షులు; **మృగంబులు** - మృగంబులున్ = జంతువులు; **దివ్యకాంతిఁనందె** - దివ్య = గొప్ప; కాంతిన్ = ప్రకాశమును; అందెన్ = పొందినవి; నీ = నీ యొక్క; **పెన్నురము** - పెన్ = పెద్ద; ఉరము = వక్షస్థలము; **మోవ** - మోవన్ = తగులగా; నేడు = ఇవాళ; గోపాంగనా = గోపికాస్త్రీలు; జనముల = సమూహముల; పుట్టువు = జన్మము; **సఫలమయ్యెనని** - సఫలము = ధన్యమైనది; అయ్యెన్ = అయినది; అని = అని.

10.1-600.1-ఆ.| యరణ్యభూమినంకించి - అరణ్య = అటవీ; భూమిన్ = ప్రదేశమును; అంకించి = పొగిడి; పసులను - పసులును = ఆవులు; మిత్రజనులుదాను - మిత్ర = స్నేహితుల; జనులున్ = సమూహము; తాను = అతను; మేపుచుండి = కాచుచుండి; నళినలోచనుండు = శ్రీకృష్ణుడు {నళినలోచనుడు - నళినము (పద్మముల) వంటి లోచనుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; నదులందు - నదులు = ఏరులు; అందున్ = లోను; గిరులందు - గిరులు = కొండలు; అందున్ = లోను; సంతసంబు = సంతోషము; మెఱయ - మెఱయన్ = ప్రకాశింపగా; సంచరించె - సంచరించెన్ = మెలగెను.

10.1-601-వ.| మఱియునయ్యీశ్వరుండు - మఱియున్ = ఇంకను; ఆ = ఆ ప్రసిద్ధుడైన; ఈశ్వరుండు = కృష్ణుడు, భగవంతుడు.

10.1-602-సీ.| ఒకచోట - ఒక = ఒకానొక; చోటన్ = స్థలమునందు; మత్తాళి - మత్త = మదించిన; ఆళి = తుమ్మెదల; యూథంబు = సమూహము; జుమ్మని - జుమ్మ్ = జుమ్మ్; అని = అనుచు; మ్రోయంగ - మ్రోయంగన్ = ధ్వని చేయుచుండగా; జుమ్మని - జుమ్మ్ = జుమ్మ్; అని = అనుచు; మ్రోయుచుండునొక - మ్రోయుచుండున్ = ధ్వని చేయుచుండును; ఒక = ఒకానొక; చోటఁగలహంస - చోటన్ = స్థలమునందు; కలహంస = శ్రేష్ఠమైన హంసల; యూథంబుగూడి - యూథంబున్ = సమూహములుగా; కూడి = కూడి; కేంకృతులు = కేం అనెడి ధ్వనులు; చేయంగఁగేంకృతులు - చేయంగన్ = చేయుచుండగా; కేంకృతులు = కేం అనెడి ధ్వనులు; చేయునొకచోట - చేయున్ = చేయును; ఒక = ఒకానొక; చోటన్ = ప్రదేశమునందు; మదకేకి - మద = మదించిన; కేకి = నెమళ్ళ; యూథంబులాడంగ - యూథంబులున్ = సమూహములు; ఆడంగన్ = నాట్యముచేయుచుండగా; హస్తాబ్జములుద్రిప్పి - హస్త = చేతులు అనెడి; అబ్జములున్ = పద్మములను; త్రిప్పి = ఆడించి; యాడఁదొడఁగునొకచోట - ఆడన్ = నాట్యమాడ; తొడగెన్ = మొదలిడును; ఒక = ఒకానొక; చోటన్ = స్థలమునందు; వనగజ - వన = అడవి; గజ = ఏనుగుల; యూథంబునడవంగ - యూథంబున్ = సమూహము; నడవంగన్ = నడచుచుండగా; నయముతో - నయము = మృదుత్వము; తోన్ = తోటి; మెల్లన = మెల్లగా; నడవఁజొచ్చు - నడవన్ = నడచుట; చొచ్చున్ = ఆరంభించును.

10.1-602.1-ఆ.| క్రౌంచ = క్రౌంచ పక్షులు; చక్ర = చక్రవాక పక్షులు; ముఖర = మున్నగునవి; ఖగములొక్కొకచోటఁబలుక - ఖగములు = పక్షులు; ఒక్కొక్క = ఒక్కొక్క; చోటన్ = చోట; పలుకన్ = కూయుచుండగా; వానియట్ల - వాని = వాటి; అట్లన్ = వలెనె; పలుకుఁగదిసి - పలుకున్ = కూయును; కదిసి = చేరి; పులుల = పెద్ద పులుల; సింహములనుబొడగని - సింహములను = సింహములను; పొడగని = కనుగొని; యొకచోటఁబఱచు - ఒక = ఒకానొక; చోటన్ = ప్రాంతమున; పఱచు = పరుగెట్టును; మృగములందుఁదఱచుగూడి - మృగముల్ = జంతువుల; అందున్ = తోటి; తఱచున్ = పలుమారు; కూడి = కలిసి.

10.1-603-వ.| మఱియును = ఇంకను.

10.1-604-సీ.| రా = రమ్ము; పూర్ణచంద్రిక = పూర్ణచంద్రిక; రా = రమ్ము; గౌతమీగంగ = గౌతమీగంగ; రమ్ము = రమ్ము; భగీరథరాజతనయ = భగీరథరాజతనయ; రా = రమ్ము; సుధాజలరాశి = సుధాజలరాశి; రా = రమ్ము; **మేఘబాలిక** - మేఘమాలిక = మేఘమాలిక; రమ్ము = రమ్ము; చింతామణి = చింతామణి; రమ్ము = రమ్ము; సురభి = సురభి; రా = రమ్ము; మనోహారిణి = మనోహారిణి; రా = రమ్ము; సర్వమంగళ = సర్వమంగళ; రా = రమ్ము; భారతీదేవి = భారతీదేవి; రా = రమ్ము; ధరిత్రి = ధరిత్రి; రా = రమ్ము; శ్రీమహాలక్ష్మి = శ్రీమహాలక్ష్మి; రా = రమ్ము; మందమారుతి = మందమారుతి; రమ్ము = రమ్ము; మందాకిని = మందాకిని; రా = రమ్ము; శుభాంగి = శుభాంగి.

10.1-604.1-ఆ.| **యనుచు** - అనుచున్ = అని; **మఱియుఁగలుగునాఖ్యలుగల** - మఱియున = ఇంకను; కలుగు = ఉన్న; ఆఖ్యలు = పేర్లు; కల = కలగిన; **గోవులడవిలోన** - గోవులు = పశువులు; అడవి = అడవి; లోనన్ = అందు; **దూరమందు** - దూరము = దూరము; అందున్ = అందు; **మేయ** - మేయన్ = గడ్డితినుచుండగా; ఘన = గొప్ప; గభీర = గంభీరమైన; **భాషఁగడునొప్పఁజీరునాభీరజనులు** - భాషన్ = గొంతుతో; కడున్ = మిక్కిలి; ఒప్పన్ = చక్కగా; చీరున్ = పిలిచును; ఆభీర = యాదవ; జనులు = ప్రజలు; **పొగడఁబెంపునెగడ** - పొగడన్ = కీర్తించుచుండగా; పెంపున్ = గొప్పదనముతో; నెగడన్ = అతిశయించగా.

10.1-605-క.| కాంతార = అడవి యందలి; **విహారమ్ముల** - విహారమ్ములన్ = సంచారములచేత; **శ్రాంతుండై** - శ్రాంతుండు = అలసినవాడు; ఐ = అయ్యి; **గోపకాంకశయుఁడగునన్నన్** - గోప = గొల్లవాని; అంక = ఒడి యందు; శయనుండు = పండుకొనువాడు; అగున్ = ఐన; అన్నన్ = అన్నను; **సంతుష్టిఁబొందఁజేయు** - సంతుష్టిన్ = సంతోషమును; పొందజేయున్ = కలుగజేయును; నిరంతర = ఎడతెరిపి లేకుండ; **కరచరణమర్ధనాదులనధిపా** - కర = చేతులు; చరణ = కాళ్ళు; మర్ధన = ఒత్తుట; ఆదులన్ = మున్నగువానివలన; అధిపా = రాజా.

10.1-606-క.| **పాడుచునాడుచు** - పాడుచున్ = పాటలు పాడుతు; ఆడుచున్ = ఆటలాడుతు; **ముచ్చటలాడుచు నొండొరులఁదాఁకునాప్తులఁగని** - ముచ్చటలాడుచున్ = కబుర్లుచెప్పుతు; ఒండొరులన్ = మిగతావారిని; తాకున్ = ముట్టుకొనును; ఆప్తులన్ = ఇష్టమైనవారిని; కని = చూసి; **బిట్టాడుచుఁజేతులు** - బిట్టు = గట్టిగా; ఆడుచున్ = మాట్లాడుతు; చేతులున్ = చేతులను; **ప్రేయుచుఁగ్రీడింతురు** - ప్రేయుచున్ = వేస్తు; క్రీడింతురు = విహరింతురు; **నగుచు** - నగుచున్ = నవ్వుతు; **బలుఁడుఁగృష్ణుఁడునొకచోన్** - బలుడున్ = బలరాముడు; కృష్ణుడున్ = శ్రీకృష్ణుడు; ఒక = ఒక; చోన్ = చోట.

10.1-607-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = ప్రకారముగా.

10.1-608-సీ.| వేదాంత = ఉపనిషత్తులచెప్పబడెడి {వేదాంతవీధులు - శ్లో. బ్రహ్మానారాయణః శివశ్చ నారాయణః శక్రశ్చ నారాయణః సర్వం నారాయణః నిష్కళంకో నిరంజనో నిర్వికారో నిరాకారో శుద్ధో కో నారాయణఃనద్వితీయోస్థి (నారయణోపనిషత్తు)

వంటి ప్రతిపాదనల మార్గములు}; వీథుల - వీథులన్ = మార్గములందు; విహరించు = సంచరించెడి; విన్నాణి = బహుసేర్పరి; విహరించుఁగాంతార - విహరించున్ = తిరుగును; కాంతార = అటవీ; వీథులందు - వీథుల్ = దారుల; అందున్ = లో; ఫణిరాజ = ఆదిశేషుడు అనెడి; శయ్యపైఁబవళించు - శయ్య = పాన్పు; పై = మీద; పవ్వళించు = పడుకొనెడి; సుఖభోగి - సుఖ = సుఖమును; భోగి = అనుభవించెడి భోగ పురుషుడు; పల్లవ = చిగురుటాకుల; శయ్యలఁబవ్వళించు - శయ్యలన్ = పక్కలమీద; పవ్వళించున్ = పడుకొనును; గురుయోగి - గురు = గొప్ప, త్రిలోకాచార్యులైన; యోగి = నారదాది మహర్షుల; మానసగుహలఁగ్రుమ్మరు - మానస = మనసులు అనెడి ; గుహలన్ = గుహలలో; క్రుమ్మరు = సంచరించెడి; మేటిగ్రుమ్మరునద్రీంద్రగుహలలోనఁ - మేటి = అతిగొప్పవాడు; క్రుమ్మరు = మెలగును; అద్రీంద్ర = గొప్పపర్వతముల; గుహల = గుహల; లోనన్ = అందు; కమలతోడఁబెనంగి - కమల = చిచ్ఛక్తియైన లక్ష్మీదేవి; తోడన్ = తోటి; పెనంగి = కూడి; కడు = మిక్కిలి; డయ్యు = అలసెడి; చతురుఁడాభీరజనులతోడఁబెనఁగి - చతురుడు = నేర్పరి; ఆభీర = గొల్ల; జనుల = వారి; తోడన్ = తోటి; పెనగి = కలసితిరిగి; డయ్యునఖిల - డయ్యున్ = అలసిపోవును; అఖిల = సమస్తమైన చతుర్దశ.

10.1-608.1-ఆ.| లోకములకునాశ్రయుండగు - లోకముల్ = లోకముల; కున్ = కు; ఆశ్రయుండు = శరణమిచ్చెడి వాడు; అగు = ఐన; ధీరుఁడలసి - ధీరుడు = ధైర్యశాలి; అలసి = బడలిక పొంది; తరుల = చెట్ల; నీడనాశ్రయించు - నీడన్ = నీడను; ఆశ్రయించున్ = చేరును; యాగభాగచయములాహరించు - యాగభాగ = హవిర్భాగములు; చయమున్ = అన్నిటిని; ఆహరించు = గ్రహించెడి; మహాత్ముఁడడవిలోని - మహాత్ముడు = పరమాత్ముడు; అడవి = అరణ్యము; లోని = అందలి; ఫలములాహరించు - ఫలములు = పండ్లను; ఆహరించు = తినును.

10.1-609-వ.| ఆ = ఆ యొక్క; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-610-సీ.| అలసినచోఁగొందఱతిమోదమున - అలసినచోన్ = అలసిపోయినప్పుడు; కొందఱు = కొంతమంది; అతి = మిక్కిలి; మోదమునన్ = సంతోషముతో; వీపులెక్కించుకొని - వీపుల్ = వీపులమీద; ఎక్కించుకొని = కూర్చుండబెట్టుకొని; పోదురేపు - పోదురు = తీసికెళ్ళదరు; ఏపు = శక్తి; మెఱసి = చూపి; సొలసి = బడలిక పొంది; నిద్రించినచోఁ నూరుతల్పంబులిడుదురు - నిద్రించినచోన్ = నిద్రపోవునప్పుడు; ఊరు = తొడలనెడి; తల్పంబులు = పాన్పులను; ఇడుదురు = ఇచ్చెదరు; కొందఱు = కొంతమంది; హితవుగలిగి - హితవు = ఇష్టము; కలిగి = కలిగి; చెమరించి = చెమటపట్టి; యున్నచోఁజిగురుటాకులఁగొందఱొయ్యన - ఉన్నచోన్ = ఉన్నట్లయిన ఎడల ; చిగురుటాకులన్ = లేత ఆకులతో; కొందఱు = కొంతమంది; ఒయ్యన్ = గట్టిగా; విసరుదురుత్సహించి - విసరుదురు = విసురుతారు; ఉత్సహించి = ఉత్సాహముతో; దవ్వేగి - దవ్వు = దూరము; ఏగి = వెళ్ళి; నిలుచుచోఁదడయకఁగొందఱు - నిలుచుచోన్ = ఆగినప్పుడు; తడయక = వెనుదీయక; కొందఱు = కొంతమంది; పదములొత్తుదురతి - పదములు = కాళ్ళు; ఒత్తుదురు = వత్తెదరు; అతి = మిక్కిలి; బాంధవమున - బాంధవమునన్ = చనువుతో.

10.1-610.1-ఆ.| **గోపవరులు** - గోప = యాదవ; వరులు = శ్రేష్ఠులు; **మఱియుఁగొందఱు** - మఱియున్ = ఇంకను; కొందఱు = కొంతమంది; **ప్రియమున** - ప్రియమునన్ = ప్రేమతో; **మాధవునకుఁబెక్కు** - మాధవున్ = కృష్ణున {మాధవుడు - మాధవి యొక్క భర్త, విష్ణువు}; కున్ = కు; పెక్కు = అనేకమైన; **మార్గములనుఱనులు** - మార్గములను = రకములుగా; పనులు = ఉపచారములను; **చేసిరెల్ల** - చేసిరి = చేసిరి; ఎల్ల = అన్ని (ఇదివరకెత్తిన); **భవములఁజేసిన** - భవములన్ = జన్మలందు; చేసిన = చేసినట్టి; **పాపసంచయములు** - పాప = పాపములు; సంచయములు = కూడబెట్టుకొన్నవి; **భస్మములుగ** - భస్మములు = బూడిదలు; కన్ = అగునట్లు.

10.1-611-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; శ్రీదామ = శ్రీదాముడు అనెడి; **నామధేయుండయిన** - నామధేయుండు = పేరు కలవాడు ; అయిన = ఐన; గోపాలకుండు = గొల్లవాడు; **రామకేశవులంజూచి** - రామ = బలరాముడు; కేశవులన్ = కృష్ణులను; చూచి = ఉద్దేశించి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-612-క.| **దూరంబునఁదాలతరు** - దూరంబునన్ = దురప్రాంతమున; తాలతరు = తాడిచెట్లు; **స్ఫారంబగు** - స్ఫారంబు = అధికముగా కలది; అగు = ఐన; **వనముగలదు** - వనము = తోట; కలదు = ఉన్నది; **పతితానుపతద్భూరి** - పతితానుపతత్ = అలాపడుతూనే ఉన్న; భూరి = అనేకమైన; **ఫలసహితమది** - ఫల = పండ్లు; సహితము = కలగినది; అది = అది; **యే** - ఏ = ఏ; **ధీరులుఁజొర** - ధీరులున్ = వీరులును; చొరన్ = ప్రవేశించుటకు; **వెఱతురందు** - వెఱతురు = భయపడెదరు; అందున్ = దాని యందు; **ధేనుకుఁడుంటన్** - ధేనుకుడు = ధేనుకాసురుడు; ఉంటన్ = ఉండుటచేత.

10.1-613-వ.| ఆ = ఆ; **ధేనుకాసురుండు** - ధేనుక = ధేనుకుడు అనెడి; అసురుండు = రాక్షసుడు; **మహాశూరుండును** - మహా = గొప్ప; శూరుండును = శౌర్యము కలవాడు; **ఖరాకారుండునై** - ఖర = గాడిద; ఆకారుండును = రూపు కలవాడు; ఐ = అయ్యి; సమాన = సమానమైన (తనతో); **సత్వసమేతులైన** - సత్వ = బలము; సమేతులు = కలిగినవారు; ఐన = అయినట్టి; **జ్ఞాతులుందానును** - జ్ఞాతులున్ = దాయాదులు; తానునున్ = అతను; **మనుష్యులంబట్టి** - మనుష్యులన్ = మానవులను; పట్టి = పట్టుకొని; **భక్షించుచుండునయ్యెడఁబరిమళోపేతంబులైన** - భక్షించుచుండున్ = తినివేయుచుండును; ఆ = ఆ యొక్క; ఎడన్ = ప్రదేశమునందు; పరిమళ = సువాసనలతో; ఉపేతంబులు = కూడుకొన్నవి; ఐన = అయినట్టి; నూతన = కొత్త; **ఫలవ్రాతంబులసంఖ్యాతంబులుగలవు** - ఫల = ఫండ్ల; వ్రాతంబులు = సమూహములు; అసంఖ్యాతంబులు = లెక్కలేనన్ని; కలవు = ఉన్నవి; **వినుఁడు** - వినుడు = వినండి.

10.1-614-క.| **ఫలగంధము** - ఫల = పండ్ల; గంధము = వాసన; **నాసాపుటములవెంటంజొచ్చి** - నాసా = ముక్కు; పుటముల = రంధ్రముల; వెంటన్ = ద్వారా; చొచ్చి = దూరి; కలంచి = కలంచి; **చిత్తములఁగొనిపోయెన్** - చిత్తములన్ = మనసులను; కొనిపోయెన్ = దొంగిలించెను; **ఫలముల** - ఫలములన్ = పళ్ళను; **నమలింపుఁడు** - నమలింపుడు =

తినిపించండి; **మము** - మమున్ = మమ్ములను; **బలియురకును** - బలియుర = బలవంతులు; కునున్ = కు; **మీకు** - మీ = మీ; కున్ = కు; **దైత్యభటులడ్డంబే** - దైత్య = రాక్షస; భటులు = యోధులు; అడ్డంబె = అడ్డమా ఏమిటి, కాదు.

10.1-615-వ.| అని = అని; **పలికిన** - పలికినన్ = చెప్పగా; చెలికాని = స్నేహితుని; **పలుకులాదరించి** - పలుకులు = మాటలను; ఆదరించి = మన్నించి; విని = విన్నవారై; నగి = నవ్వి; **వారునుందారునునుత్తాలంబగు** - వారునున్ = వాళ్ళు; తారునున్ = తాము; ఉత్ = ఎత్తైన; తాలంబు = తాడిచెట్లుగలది; అగు = ఐన; **తాలవనంబునకుంజనిరంత** - తాలవనంబు = తాటితోపున; కున్ = కు; చని = వెళ్ళి; అంత = పిమ్మట.

10.1-616-క.| **తత్తఱమున** - తత్తఱమునన్ = వేగిరపాటుతో; **బలభద్రుఁడుదత్తాలానోకహములఁదన** - బలభద్రుడు = బలరాముడు; తత్ = ఆ; తాల = తాడి; అనోకహములన్ = చెట్లను; తన = తన యొక్క; **భుజబలసంపత్తిఁ గదల్చుచుఁగ్రక్కున** - భుజబల = బాహుబలము యొక్క; సంపత్తిన్ = అధిక్యముతో; కదల్చుచున్ = ఊపేస్తూ; క్రక్కునన్ = చటుక్కున; మత్తేభము = మదించిన ఏనుగు; **భంగిఁబండ్లు** - భంగిన్ = వలె; పండ్లున్ = పళ్ళను; **మహిపై** - మహి = నేల; పై = మీద; **రాల్చెన్** - రాల్చన్ = పడగొట్టగా.

10.1-617-వ.| అప్పుడు = అప్పుడు; పండ్లు = పళ్ళు; రాల్చిన = రాలగొట్టబడిన; **చప్పుడు** - చప్పుడున్ = ధ్వని; **చెవులకుదెప్పరంబయిననదిరిపడి** - చెవుల్ = చెవుల; కున్ = కు; తెప్పరంబు = సహింపరానిది; అయినన్ = కాగా; అదిరిపడి = ఉలికిపడి; **రిపుమర్దన** - రిపు = శత్రువులను; మర్దన = శిక్షించెడి; **కుతుకంబున** - కుతుకంబునన్ = కుతూహలముతో; **గార్దభాసురుండు** - గార్దభ = గాడిద; అసురుండు = రాక్షసుడు.

10.1-618-మ.| పద = అడుగులు; విక్షేపములన్ = వేయుటలచే; సవృక్ష = చెట్లతోపాటు; **ధరణీభాగంబుగంపింపఁగా** - ధరణీ = భూ; భాగంబున్ = ప్రదేశము; కంపింపగాన్ = అదురుతుండగా; రదముల్ = దంతములు, పళ్ళు; **దీటుచుఁగత్తిరించిన** - దీటుచున్ = నూరుతు, కొరుకుచు; కత్తిరించిన = చలించెడి; చెవుల్ = చెవులు; **రాజిల్ల** - రాజిల్లన్ = విరాజిల్లుతుండగా; **వాలంబు** - వాలంబున్ = తోక; **భీతిదమై** - భీతిదము = భయంకరముగా; **తూలఁగఁగావరంబున** - తూలగన్ = ఊగుతుండగా; కావరంబున్ = గర్వముతో, కొవ్వెక్కి; **సముద్దీపించి** - సమ = మిక్కిలి; ఉద్దీపించి = ప్రకాశించి; గోపాలకుల్ = యాదవులు; బెదరన్ = భయపడునట్లుగా; **రామునిఱొమ్ముఁదన్నె** - రాముని = బలరాముని; ఱొమ్మున్ = వక్షస్థలమున; తన్నెన్ = తన్నెను (వెనుకకాళ్ళతో); **వెనుకై** - వెనుక = వెనుకు తిరిగినది; ఐ = అయ్యి; బీరంబు = శౌర్యము; తోరంబుగన్ = అతిశయించగా.

10.1-619-క.| మఱియును = ఇంకను; **దనుజుఁడు** - దనుజుడు = రాక్షసుడు; **రామునిఁగఱవఁగ** - రాముని = బలరాముని; కఱవగన్ = కరచుటకు; **గమకించి** - గమకింపన్ = యత్నించి; **తెఱపిఁగానక** - తెఱపి = సందు; కానక = చిక్కక; **యతనింజుఱచుఱఁజూచుచు** - అతనిన్ = అతనిని; చుఱచుఱ = కోపముగా {చుఱచుఱ - కోపముతో చురచురమను

నిప్పులాంటి చూపులు}; చూచుచున్ = చూస్తు; శౌర్యము - శౌర్యమున్ = శూరత్వము; పఱిబోవఁగనింతనంతఁ బదములఁ దన్నెన్ - పఱిపోవగన్ = వ్యర్థమైపోగా; ఇంతనంతన్ = ఇక్కడనక్కడ (నేలపై); పదములన్ = కాళ్ళతో; తన్నెన్ = తన్నెను.

10.1-620-వ.| అంత = పిమ్మట; బలభద్రుండు = బలరాముడు; రౌద్రాకారంబున - రౌద్ర = మిక్కలి భయంకరమైన; ఆకారంబునన్ = రూపముతో; గర్దభాసురుపదంబులు - గర్దభ = గాడిదరూపు; అసురున్ = రాక్షసుని; పదంబులన్ = కాళ్ళు; నాలుగునొక్క - నాలుగున్ = నాలుగింటిని (4); ఒక్క = ఒకటే; కేలనంటంబట్టి - కేలన్ = చేతి యందు; అంటన్ = చేర్చి; పట్టి = పట్టుకొని; బెట్టు = గట్టిగా; దట్టించి = అదల్చి; త్రిప్పి = తిప్పి; విగతజీవుంజేసి = చంపేసి {విగతజీవుని చేయు - విగత (పోయిన) జీవుని (ప్రాణములు కలవానిని) అగునట్లు చేయు సంహరించు};

10.1-621-మ.| ఒక = ఒకానొక; తాలాగ్రముఁదాఁకవైవనది - తాల = తాడిచెట్టు; అగ్రమున్ = తలకు, కొనను; తాకున్ = తగిలెడి; అట్లున్ = విధముగ; వైవన్ = విసరివేయగా; అది = అది; కంపోద్రిక్తమై - కంప = కంపనములు; ఉద్రిక్తము = విజృంభించినది; ఐ = అయ్యి; త్రుళ్ళి = తూలిపోయి; వేఱొక = ఇంకొక; తాలాగ్రముపైఁబడన్నదియు నయ్యుగ్రాహతిన్ - తాల = తాడిచెట్టు; అగ్రము = గొప్పదాని; పైన్ = మీద; పడన్ = పడిపోగా; అదియున్ = అదికూడ; ఆ = ఆ యొక్క; ఉగ్ర = భయంకరమైన; ఆహతిన్ = దెబ్బవలన; నిల్వకొండొక - నిల్వకన్ = నిలబడలేక; ఒండొక = మరొక; తాలాగ్రముపైఁబడన్ - తాల = తాడిచెట్టు; అగ్రము = శ్రేష్ఠము; పైన్ = మీద; పడన్ = పడిపోగా; విఱిగి = ముక్కలైపోయి; యిట్లొండొంటిపైఁదాల - ఇట్లు = ఇలా; ఒడొంటిపైన్ = ఒకదానిమీదొకటి; తాల = తాడి; వృక్షకముల్గూలెఁబ్రచండ - వృక్షములు = చెట్లు; కూలెన్ = కూలిపోయినవి; ప్రచండ = మిక్కలి తీవ్రమైన; మారుతముదాఁకంగూలు - మారుతము = గాలి; తాకన్ = తాకిడికి; కూలు = కూలిపోయెడి; చందంబునన్ = ప్రకారముగా.

10.1-622-ఉ.| తంతువులందుఁజేలము - తంతువులు = దారములు; అందున్ = నుండి; చేలము = బట్ట, వస్త్రము; విధంబుననే - విధంబునన్ = వలె; ఏ = ఏ; పరమేశుమూర్తి - పరమేశు = భగవంతుని {పరమేశుడు - పరమ (అత్యున్నతమైన) ఈశుడు (సర్వమును నియమించు వాడు) , ఆదిశేషుడు}; యందింతయుఁబుట్టునట్టి - అందున్ = నుండి; ఇంతయున్ = ఈ సృష్టి సమస్తమును; పుట్టున్ = జనించునో; అట్టి = అటువంటి; జగదీశుఁడనంతుఁడు - జగదీశుడు = ఆదిశేషుడు {జగదీశుడు - శ్రు. యతోవా ఇమాని భూతాని జాయంతే ఏనజాతాని జీవంతి యత్ప్రయంత్యభిసంవిశంతి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి, లోక స్థితి లయ కారణుడు , ఆదిశేషుడు}; అనంతుడు = ఆదిశేషుడు {అనంతుడు - అంతములేని కాల స్వరూపుడు , ఆదిశేషుడు}; దైత్యమాత్రునిట్లంతముచేయుటెంతపని - దైత్య = రాక్షసుడు; మాత్రునిన్ = మాత్రమే ఐనవాని; ఇట్లు = ఇలా; అంతముచేయుట = సంహరించుట; ఎంతపని = ఏపాటిదేమిటి, చిన్నది; యద్భుతమే - అద్భుతమే = ఆశ్చర్యకరమైనదా, కాదు; వినుమంతలోన - వినుము = వినుము; అంతలోనన్ = ఆ లోపున; వాఁడంతముఁబొందుటెల్లఁగని - వాడు = అతను; అంతముబొందుట = చనిపోయినరీతిని; ఎల్లన్ = అంతయు; కని = చూసి; యాతని - ఆతని = అతని యొక్క; బంధులు = చుట్టలు; గార్దభంబులై - గార్దభంబులు = గాడిదలు; ఐ = అయ్యి.

10.1-623-క.| **బలకృష్ణులపైఁగదిసిన** - బల = బలరాముడు; కృష్ణుల = కృష్ణుడుల; పైన్ = మీద; కదిసినన్ = కలియబడగా; బలియురు = బలవంతులను; ఖరదైత్య = గార్దభాసురుని; **భటులఁబశ్చిమ** - భటులన్ = యోధులను; పశ్చిమ = వెనుక; **పాదంబులఁబట్టి** - పాదంబులన్ = కాళ్ళను; పట్టి = పట్టుకొని; తాల = తాడిచెట్ల; **శిఖరంబులకెగురఁగ** - శిఖరంబులు = కొనలపైకి, తలలపైకి; ఎగురఁగ = ఎగురునట్లుగా; వైచి = విసిరేసి; వారు = వారలు; **పొరిగొనిరధిపా** - పొరిగొనిరి = చంపివేసిరి; అధిపా = రాజా.

10.1-624-వ.| అప్పుడు = ఆ సమయంబున.

10.1-625-క.| **ఆలమునఁవోలిఁగూలిన** - ఆలమునన్ = యుద్ధమున; ఓలిన్ = వరుసగా; కూలిన = కూలిపోయినట్టి; **తాలద్రుమ** - తాల = తాడి; ద్రుమ = చెట్ల; ఖండ = ముక్కలచేత; దైత్య = రాక్షస; తను = దేహ; ఖండములన్ = ముక్కలచేతను; **కీలితమై** - కీలితము = కలిగినది; ఐ = అయ్యి; ధర = నేల; జలధర = మేఘముల; **మాలావృతమైన** - మాలా = వరుసలచే; ఆవృతము = కమ్ముకొన్నది; ఐన = అయిన; మింటి = ఆకాశము; మాడ్కిన్ = వలె; వెలిగెన్ = ప్రకాశించెను.

10.1-626-క.| **ధేనుకవనమున** - ధేనుక = ధేనుకాసురుని యొక్క; వనమునన్ = తోట యందు; నమలిరి = తినిరి, భుజించిరి; **మానవులాపేళఁదాఁటిప్రాకుల** - మానవులు = మనుష్యులు; ఆవేళన్ = అప్పటి; దాటి = నుండి; తాటిప్రాకుల = తాడిచెట్ల; ఫలముల్ = పండ్లను; ధేనువులు = ఆవులు; **మెసఁగెఁగసవులు** - మెసగెన్ = మేసెను, తినెను; కసవులున్ = పచ్చికలను; **ధేనుకహర** - ధేనుక = ధేనుకాసురుని; హర = సంహరించిన; **భక్తకామధేనువుగలుగన్** - భక్త = భక్తులయెడ; కామధేనువు = కామధేనువువంటివాడు; కలుగన్ = ఉండుటచేత.

10.1-627-వ.| ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమందు; సురలు = దేవతలు; **విరులవానలుగురియించి** - విరుల = పూల; వానలు = జల్లులు; కురియించిరి = అధికముగా జల్లిరి; దుందుభులు = భేరీలను; **మొరయించిరంతఁగమలలోచనుండు** - మొరయించిరి = మోగించిరి; అంతన్ = అటు పిమ్మట; కమలలోచనుండు = శ్రీకృష్ణుడు; **గోపజనజేగీయమానవర్తనుండై** - గోపజన = గొల్లవారిచేత; జేగీయమాన = కీర్తింపబడుచున్న; వర్తనుండు = చరితములుకలవాడు; ఐ = అయ్యి; **యన్నయుందానును** - అన్నయున్ = సోదరుడు; తానునున్ = అతను; **గోగణంబులందోలుకొని** - గో = పశువుల; గణంబులన్ = సమూహములను; తోలుకొని = మరలించుకొని; **మందకుజనియెనయ్యెడ** - మందకున్ = గొల్లపల్లెకు; చనియెన్ = వెళ్ళెను; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు.

10.1-628-ఉ.| గోపదరేణు = గోధూళి {గోపదరేణు - పశువుల కాళ్ళచేరేగిన దుమ్ము, గోధూళి}; సంకలిత = కూడుకొన్న; **కుంతలబద్ధ** - కుంతల = తలవెండ్రుకలను; బద్ధ = కట్టి ఉంచిన; **మయూరపింఛునుద్దీపిత** - మయూర = నెమలి; పింఛున్

= పింఛముకలవానిని; ఉద్దీపిత = మిక్కిల ప్రకాశించుచున్న; మందహాస = చిరునవ్వుతోకూడిన; **శుభదృష్టిలసన్ముఖు** - శుభ = శుభకరమైన; దృష్టి = చూపులచే; లసత్ = చక్కనైన; ముఖున్ = మోము కల వానిని ; **వన్యపుష్పమాలాపరిపూర్ణు** - వన్య = అడవి; పుష్ప = పూల; మాలా = మాలలచే; పరిపూర్ణున్ = నిండుగానున్నవానిని; **గోపజనలాలిత** - గోప = గొల్ల; జన = వారిచే; లాలిత = కొనియాడబడినట్టి; **వేణురవాభిరామునా** - వేణు = మురళీ; రవ = గానముచేత; అభిరామున్ = మనోజ్ఞముగానున్నవాని; **గోపకుమారునింగనిరి** - గోప = గొల్ల; కుమారునిన్ = పిల్లవానిని; కనిరి = చూసిరి; **గోపసతుల్** - గోప = గోపికా; సతుల్ = స్త్రీలు; **నయనోత్సవంబుగన్** - నయన = కళ్ళకు; ఉత్సవంబు = సంతోషములు; కన్ = కలుగగా.

10.1-629-ఆ.| కమలనయను = కృష్ణుని; **వదనకమలమరందంబుదవిలి** - వదన = ముఖము అనెడి ; కమల = కలువపూవు యొక్క; మరందంబున్ = మకరందమును; తవిలి = ఆసక్తిగొని; నయన = కళ్ళు అనెడి; **షట్పదములవలనఁద్రావి** - షట్పదముల = తుమ్మెదల; వలనన్ = వలన; త్రావి = తాగి; **దినవియోగ** - దిన = పగటిపూట కలిగెడి; వియోగ = ఎడబాటు వలని; **తాపంబు** - తాపంబున్ = బాధను; మానిరి = వదలిరి; **గోపకాంతలెల్లఁగోర్కులలర** - గోప = గోపికా; కాంతలు = స్త్రీలు; ఎల్ల = అన్ని; కోర్కులు = కోరికలు; అలరన్ = తీరగా.

10.1-630-వ.| ఇట్లు = ఇలా; **గోపికలాదరంబునంజూడ** - గోపికలు = గోపస్త్రీలు; ఆదరంబునన్ = మన్ననతో; చూడన్ = చూచుచుండగా; **వ్రీడాహాస** - వ్రీడా = సిగ్గుచేతను; హాస = నవ్వులచేతను; **వినయంబులంజూచుచుం గ్రీడాగరిష్ఠుండైన** - వినయంబులన్ = అణకువలతో; చూచుచున్ = చూస్తు; క్రీడా = క్రీడించుటందు; గరిష్ఠుండు = గొప్పవాడు; ఐన = అయిన; ప్రోడ = బహుసమర్థుడు; **గోష్ఠంబు** - గోష్ఠంబున్ = మందయందు; **ప్రవేశించెనంత** - ప్రవేశించెన్ = చేరెను; అంతన్ = ఆ తరువాత; **రోహిణీయశోదలు** - రోహిణి = రోహిణీదేవి; యశోదలు = యశోదాదేవి; **కుఱ్ఱలవలని** - కుఱ్ఱల = కుమారుల; వలని = ఎడలి; మచ్చిక = మోహములు; **పిచ్చలింపనిచ్చకువచ్చినట్లయ్యె** - పిచ్చలింపన్ = అతిశయింపగా; ఇచ్చకువచ్చినట్లు = అత్యధికముగా (ఇష్టంవచ్చినట్టు); అయ్యె = ఆయా; **వేళల** - వేళలన్ = సమయములందు; దీవించిరి = ఆశీర్వదించిరి; వారును = వారుకూడ; **మజ్జనోన్మర్దనాదులంగీకరించి** - మజ్జన = స్నానములుచేయించుట; మర్దన = మర్దనాచేయుటలు; ఆదులు = మున్నగునవి; అంగీకరించి = గ్రహించి; సురభి = మంచివాసనకలిగిన; కుసుమ = పూలు; **గంధంబులుగైకొని** - గంధంబులున్ = గంధములు; కైకొని = స్వీకరించి; రుచిర = పరిశుద్ధమైన; **చేలంబులుగట్టికొని** - చేలంబులున్ = బట్టలు; కట్టికొని = కట్టుకొని; **రసోపపన్నంబులయిన** - రస = షడ్రస {షడ్రసములు - 1కషాయము (వగరు) 2మధురము (తీపి) 3లవణము (ఉప్పు) 4కటువు (కారము) 5తిక్తము (చేదు) 6ఆమ్లము (పులుపు) }; ఉపపన్నంబులు = ఉపేతంబులు, ఆధరవులుకలవి; అయిన = ఐన; **యన్నంబులుగుడిచి** - అన్నంబులు = ఆహారములు; కుడిచి = భుజించి; **తృప్తులయి** - తృప్తులు = తృప్తిచెందినవారు; అయి = అయ్యి; మంజుల = మృదువైన; **శయ్యల** - శయ్యలన్ = పక్కలమీద; **సుప్తులై** - సుప్తులు = నిద్రించినవారు; ఐ = అయ్యి; **యుండిరందు** - ఉండిరి = ఉన్నారు; అందున్ = ఆ తరువాత.

10.1-631-సీ.| **ఒకనాడు** - ఒక = ఒకానొక; నాడు = దినమున; **బలభద్రుఁడొక్కఁడు** - బలభద్రుడు = బలరాముడు; ఒక్కడు = మాత్రము; **రాకుండ** - రాకుండన్ = రాకుండగా; **గోపాలకులుదానుఁగూడి** - గోపాలకులున్ = యాదవులు; తానున్ = అతను; కూడి = కలిసి; **కృష్ణుఁడడవికిఁజని** - కృష్ణుడు = కృష్ణుడు; అడవి = అడవి; కిన్ = కి; చని = వెళ్ళి; **యెండనా** - యెండన్ = ఎండలో; ఆ = ఆ; గోవులును = పశువులు; **గోపకులు** - గోపకులున్ = యాదవులు; **నీరుపట్టునఁగుంది** - నీరుపట్టునన్ = దాహముతో; కుంది = కుంగిపోయి; డస్సి = బడలిక చెంది; **కాళిందిలో** - కాళింది = యమున; లోన్ = అందు; **విషకలిత** - విష = విషముతో; కలిత = కూడిన; **తోయముఁద్రావి** - తోయమున్ = నీటిని; త్రావి = తాగి; **ప్రాణానిలంబులు** - ప్రాణానిలంబులున్ = ప్రాణవాయువులు; **పాసిపడిన** - పాసి = పోయి; పడినన్ = పడిపోగా; **యోగీశ్వరేశుండు** - యోగి = యోగులలో; ఈశ్వర = శ్రేష్ఠులకు; ఈశుండు = ప్రభువు; **యోగివంద్యుఁడుగృష్ణుఁడీక్షణామృతధారలెలమిఁగురిసి** - యోగి = యోగులచే; వంద్యుడు = స్తుతింపబడువాడు; కృష్ణుడు = కృష్ణుడు; ఈక్షణ = చూపులు అనెడి; అమృత = అమృతపు; ధారలు = జల్లులు; ఎలమిన్ = ప్రేమతో; కురిసి = కురిపించి;

10.1-631.1-ఆ.| **పశుల** - పశులన్ = పశువులను; **గోపకులనుబ్రతికించె** - గోపకులనున్ = గొల్లవాండ్రను; బ్రతికించె = జీవింపజేసెను; మరలంగ = తిరిగి; **వారుఁదమకుఁగృష్ణువలన** - వారున్ = వారుకూడ; తమ = వారల; కున్ = కు; కృష్ణు = కృష్ణుని; వలన = వలన; **మరలఁ** - మరలన్ = మళ్ళీ; **బ్రతుకుగలిగెనంచు** - బ్రతుకు = జీవితము; కలిగెన్ = కలిగినది; అంచున్ = అని; భావించి = తలచుకొని; సంతుష్ట = సంతోషించిన; **మానసములఁజనిరి** - మానసములన్ = మనసులతో; చనిరి = వెళ్ళిరి; **మానవేంద్ర** - మానవేంద్రా = రాజా {మానవేంద్రుడు - మానవులకు ప్రభువు రాజు}.

10.1-632-క.| **కాళియఫణి** - కాళియ = కాళియుడు అనెడి; ఫణి = సర్పముచేత; దూషిత = కలుషితముచేయబడినది; **యగు** - అగు = ఐన; **కాళిందిఁబవిత్రఁజేయఁగానుత్సుకుఁడై** - కాళిందిన్ = యమునానదిని; పవిత్రంబు = పరిశుద్ధమైనదిగా; చేయన్ = చేయుటకొరకు; ఉత్సుకుడు = ఉత్సాహముకలవాడు; ఐ = అయ్యి; కాళిందీజలవర్ణుండు = కృష్ణుడు {కాళిందీజలవర్ణుడు - కాళిందీ (యమునా నది) యొక్క జల (నీటి) వలె నల్లని వర్ణుడు (రంగు దేహము కలవాడు), కృష్ణుడు}; **కాళియు** - కాళియున్ = కాళింగుని; **వెడలంగనడిచెఁగౌరవముఖ్యా** - వెడలంగనడిచెన్ = వెడలగొట్టెను; కౌరవముఖ్య = పరీక్షిన్మహారాజా {కౌరవముఖ్యుడు - కురువంశపు రాజులలో ముఖ్యమైన వాడు, పరీక్షిత్తు}.

10.1-633-వ.| **అనిననయ్యగాధ** - అనినన్ = అనగా; ఆ = ఆ; అగాధ = మిక్కిలి లోతుగల; **జలంబులవలన** - జలంబుల = నీటి; వలన = నుండి; **మాధవుండెట్టి** - మాధవుండు = కృష్ణుడు; ఎట్టి = ఎటువంటి; **నేర్పున** - నేర్పునన్ = నేర్పుచేత; సర్పంబు = ఆ పాము యొక్క ; **దర్పంబుమాపి** - దర్పంబున్ = మదమును; మాపి = పోగొట్టి; **వెడలించెనందుఁబెద్దకాలంబా** - వెడలించెన్ = వెడలగొట్టెను; అందున్ = ఆనదియందు; పెద్దకాలంబు = చాలాకాలమునుండి; **వ్యాళంబేల** - వ్యాళంబు = పాము; ఏల = ఎందుచేత; **యుండెనెఱిగింపుము** - ఉండెన్ = ఉన్నది; ఎఱిగింపుము = తెలియ చెప్పుము.

10.1-634-క.| తొఱ్ఱులఁగాచిన - తొఱ్ఱులన్ = ఆవులను; కాచిన = మేపెడి; నందుని = నందుని యొక్క; కుఱ్ఱని = కుమారుని; చరితామృతంబుగొనకొని - చరిత = చరిత్ర అనెడి ; అమృతంబున్ = అమృతమును; కొనకొని = పూని; చెవులన్ = చెవులతో; జుఱ్ఱంగఁదనివిగల్గునె - జుఱ్ఱంగన్ = ఆసక్తితో పీల్చుకొనగా; తనివి = తృప్తి; కల్గునె = కలుగునా, కలుగదు; వెఱ్ఱులకైననుదలంప - వెఱ్ఱుల్ = పిచ్చివాని; కిన్ = కి; ఐనను = అయినప్పటికి; తలంపన్ = తరచిచూసినచో; విప్రవరేణ్యా - విప్ర = బ్రాహ్మణ; వరేణ్యా = శ్రేష్ఠుడా.

10.1-635-వ.| అనిన - అనినన్ = అనగా; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-636-సీ.| మానవేశ్వర - మానవేశ్వరా = రాజా {మానవేశ్వరుడు - మానవులకు ప్రభువు, రాజు}; యొక్క - ఒక్క = ఒకానొక; మడుఁగు - మడుగు = మడుగు {మడుగు - ఏటిలో లోతైన నిడుపాటి ప్రాంతము , ప్రాదము}; కాళిందిలోఁగలదది - కాళింది = యమునానది; లోన్ = అందు; కలదు = ఉన్నది; అది = ఆ మడుగు; యెప్పుడుఁగాళియాహి - ఎప్పుడున్ = ఎల్లప్పుడు; కాళియ = కాళియుడు అనెడి; అహి = పాము యొక్క; విషవహ్నిశిఖలచే - విష = విషపు; అగ్ని = అగ్ని; శిఖల = జ్వాలల; చేన్ = చేత; వేచుచుండును = తపించిపోతుండును; మీఁదఁ - మీదన్ = పైన; పఱతెంచినంతన - పఱతెంచి = వెళ్ళిన; అంతనన్ = మాత్రముచేతనే; పక్షులైనఁబడి - పక్షులు = పక్షులు; ఐనన్ = అయినను; పడి = పడిపోయి; మ్రగ్గునందుఁదద్భంగశీకర - మ్రగ్గును = చచ్చిపోవును; అందున్ = ఆ మడుగునందు; తత్ = ఆ మడుగు యొక్క; భంగ = అలల వలని; శీకర = తుపుంరులతో; యుక్త = కూడినట్టి; పవనంబు = గాలి; సోఁకినఁబ్రాణులెవ్వి - సోకినన్ = తగులగానే; ప్రాణులు = జంతువులు; ఎవ్వి = ఏవి; యైననప్పుడ - ఐనన్ = అయినను; అప్పుడ = అప్పుడే; చచ్చునట్టి - చచ్చున్ = చనిపోవును; అట్టి = అటువంటి; యా - ఆ = ఆ; మడుఁగులోనుదకంబు - మడుగు = మడుగు; లోన్ = అందలి; ఉదకంబు = నీరు; పొంగుచునుడుకుచుండుఁజూచి - పొంగుచున్ = ఉబుకుచు; ఉడుకుచున్ = తెర్లుతు; ఉండున్ = ఉండును; చూచి = అది చూసి.

10.1-636.1-తే.| వెఱగంది = ఆశ్చర్యపడి; కుజనుల - కుజనులన్ = దుష్టులను; స్రుక్కఁజేయనవతరించిన - స్రుక్కజేయ = అణచివేయుటకు; అవతరించిన = పుట్టినట్టి; బలువీరుఁడాగ్రహించి - బలువీరుడు = బలమైనశౌర్యముకలవాడు; ఆగ్రహించి = కోపించి; భుజగవిషవహ్ని - భుజగ = కాళియసర్పము యొక్క; విష = విషపు; వహ్ని = అగ్ని వలని; దోషంబుఁబొలియఁజేసి - దోషంబున్ = కల్మషమును; పొలియజేసి = పోగొట్టి; సుజలఁగావించి - సుజలన్ = మంచినీరుకది; కావించి = చేసి; యా - ఆ = ఆ యొక్క; నదిఁజూతుననుచు - నదిన్ = నదిని; చూతున్ = కాపాడెదను; అనుచున్ = అనుచు.

10.1-637-వ.| కృతనిశ్చయుండై - కృతనిశ్చయుండు = నిర్ణయించుకొన్నవాడు; ఐ = అయ్యి; పూర్వజన్మ భాగ్యంబునం దన - పూర్వజన్మ = పూర్వజన్మలందు చేసిన; భాగ్యంబునన్ = సుకృతములవలన; తన = తన యొక్క; చరణ =

పాదముల; **సంస్పర్శనంబునకు** - సంస్పర్శనంబున్ = చక్కగానోకుటల; కున్ = కు; **యోగ్యంబై** - యోగ్యంబు = తగినది; ఐ = అయ్యి; **తత్సమీపంబున** - తత్ = ఆ మడుగునకు ; సమీపంబునన్ = దగ్గరలోని; విశాల = పెద్దదైన; విటప = చిగురించినరెమ్మలు; శాఖా = పెను కొమ్మలు; **కదంబంబుతోనున్న** - కదంబంబున్ = సమూహముల; తోన్ = తోటి; ఉన్న = ఉన్నట్టి; **కదంబభూజంబునెక్కి** - కదంబ = కడిమి; భూజంబున్ = చెట్టును; ఎక్కి = ఎక్కినవాడై.

10.1-638-మ.| **కటిచేలంబు** - కటి = మొలనున్న; చేలంబున్ = వస్త్రమును; బిగించి = గట్టిగా కట్టి; **పింఛమునఁజక్కంగొప్పు** - పింఛమునన్ = నెమలి పింఛముతో ; చక్కన్ = చక్కగా; కొప్పున్ = జుట్టుముడిని; బంధించి = కట్టి; దోస్తట = అరచేతులురెంటిని; **సంస్ఫాలనమాచరించి** - సంస్ఫాలనము = చఱచుట; ఆచరించి = చేసి; **చరణద్వంద్వంబుఁగీలించి** - చరణ = కాళ్ళు; ద్వంద్వంబున్ = రెంటిని; కీలించి = కీళ్ళువంచిబిగించి; **తత్కుటశాఖాగ్రము** - తత్ = ఆ యొక్క; కుట = చెట్టు; శాఖా = కొమ్మ; అగ్రము = కొన; **మీఁదనుండి** - మీద = పై; నుండి = నుండి; **యుఱికెన్** - ఉఱికెన్ = దుమికెను; **గోపాలసింహంబు** - గోపాల = గొల్లవాడైన; సింహంబు = అతి పరాక్రమవంతుడు; దిక్తటముల్ = దిగ్భాగములు; **మ్రోయ** - మ్రోయన్ = మారుమోగిపోవునట్లు; **హ్రదంబులో** - హ్రదంబు = మడుగు; లోన్ = లోనికి; **గుభగుభధ్వానంబనూనంబుగన్** - గుబగుబ = గుబగుబ అనెడి; ధ్వానంబు = శబ్దములు; అనూనంబు = అధికముగ; కన్ = కలుగునట్లు.

10.1-639-ఉ.| భూరి = అతి అదికమైన ; **మహాప్రతాపపరిపూర్ణ** - మహా = గొప్ప; ప్రతాప = తేజస్సుచే; పరిపూర్ణ = నిండియున్న; భయంకర = భీకరమైన; **గోపబాలకంఠీరవ** - గోప = యాదవ; బాల = బాలుడనెడి; కంఠీరవ = సింహము {కంఠీరవము - భీకరమైన కంఠధ్వని కలది , సింహము}; **పాతవేగవికటీకృత** - పాత = పడుట యొక్క ; వేగ = వడిచేత; వికటీకృత = తుళ్ళింపబడిన; **దుర్విషభీషణోర్మి** - దుర్ = చెడ్డ; విష = విషముతోటి; భీషణ = భయంకరమైన; ఊర్మి = అలలచేత; **సంపూరితమై** - సంపూరితము = పూర్తిగా నిండినది; ఐ = అయ్యి; **వడిఁగలఁగి** - వడిన్ = శీఘ్రముగా; కలగి = కలిగిపోయి; పొంగి = పైకి ఉబికి; **ధనుశ్శతమాత్ర** - ధనుః = విల్లులు; శత = నూటింటి యంత; మాత్ర = కొలదికల; **భాగవిస్తారము** - భాగ = ప్రదేశము; విస్తారమున్ = విస్తరించుటను; **పొందెనమ్మడుఁగు** - పొందెన్ = పొందినది; ఆ = ఆ యొక్క; మడుగు = హ్రదము; **తప్తపయఃకణ** - తప్త = తుళ్ళిన; పయః = నీటి; కణ = బిందువులు; **బుద్బుదోగ్రమై** - బుద్బుద = బుడగలతోను; ఉగ్రము = భయంకరమైనది; ఐ = అయ్యి.

10.1-640-శా.| **పాఠీనాకృతిఁదోయరాశి** - పాఠీన = తాబేలు (కూర్మావతారం); ఆకృతిన్ = రూపముతో; తోయరాశిన్ = సముద్రము {తోయరాశి - తోయము (నీరు) రాశిగా కలది, కడలి}; నడుమన్ = మధ్యలో; భాసిల్లి = ప్రకాశించి; **మున్నాఢ్యుఁడై** - మున్ను = పూర్వము; ఆఢ్యుడు = సుసంపన్నముగా కలవాడు; ఐ = అయ్యి; కాఠిన్య = కఠినమైనట్టి; **క్రియనీదు** - క్రియన్ = విధముగా; ఈదు = ఈదెడి; నేర్పు = ప్రావీణ్యము; **దనకుంగల్మిన్** - తన = అతని; కున్ = కి; కల్మిన్ = ఉండుటచేత; **భుజగేంద్ర** - భుజగ = పాములకు; ఇంద్ర = రాజు యొక్క; **హృత్పీఠాగ్రంబున** - హృత్ = హృదయము; పీఠ = మూలముల; అగ్రమునన్ = చివర్లవరకు; **రోషవహ్నులెగయన్** - రోష = కోపము అనెడి ; వహ్నులు = అగ్నులు; ఎగయన్ = వ్యాపించగా; **భీమంబుగానీదెనుల్లోలోత్తుంగ** - భీమంబుగాన్ = భయంకరముగా; ఈదెన్ = ఈదెను; ఉల్లోల = కల్లోలమైన;

ఉత్తుంగ = ఎత్తైన; తరంగమై - తరంగము = అలలుకలది; ఐ = అయ్యి; మడుఁగు - మడుగు = హ్రదము; దుర్లోక్యంబుగా - దుర్లోక్యంబు = చూడశక్యముకానిది; కాన్ = అగునట్లు; బాహులన్ = చేతులతో.

10.1-641-వ.| ఆ = ఆ యొక్క; సమయంబున - సమయంబునన్ = సమయంమునందు.

10.1-642-శా.| బాలుండొక్కఁడు - బాలుండు = పిల్లవాడు; ఒక్కడు = ఒకానొకడు; వీఁడు - వీడు = ఇతడు; నా = నా యొక్క; మడుఁగు - మడుగున్ = హ్రదమును; విభ్రాంతోచ్చలత్కీర్ణ - విభ్రాంత = విభ్రాతికరమైన; ఉచ్చలత్ = మిక్కిలిచలించిన; కీర్ణ = అంతట వ్యాపించిన; కల్లోలంబై - కల్లోలంబు = గొప్ప అలలుకలది; ఐ = అయ్యి; కలఁగంజరించెనిట - కలగన్ = కలిగిపోవునట్లు; చరించెన్ = మెలగెను; ఇట = ఇక్కడ; నే - నేన్ = నేను; లోనుంటంజూడండు - లోన్ = లోపల; ఉంటన్ = ఉండుటను; చూడండు = లెక్కజేయడు; మత్కీలాభీల - మత్ = నా యొక్క; కీలా = మంటలచేత; అభీల = భయంకరమైన; విశాల = విస్తారమైన; దుస్సహ = సహింపలేని; విషాగ్ని - విష = విషము అనెడి; అగ్ని = అగ్ని; జ్వాలలన్ = మంటలందు; భస్మమై - భస్మము = బూడిద; ఐ = అయిపోయి; కూలంజేసెద - కూలన్ = పడిపోవునట్లు; చేసెదన్ = చేసెదను; నేడు = ఇవాళ; లోకులకు - లోకుల్ = లోకములోని అందర; కున్ = కి; నా = నా యొక్క; కోపంబు = రోషము; దీపింపఁగన్ - దీపింప = ప్రకాశించినది; కన్ = అగునట్లు.

10.1-643-వ.| అని = అని; తలంచి = అనుకొని; విజృంభించి = రెచ్చిపోయి.

10.1-644-ఉ.| ఘోరవిషానల - ఘోర = అతిభయంకరమైన; విష = విషము అనెడి; అనల = అగ్ని; ప్రభలు = కాంతులు; గొబ్బునఁగ్రమ్మఁగ - గొబ్బునన్ = శీఘ్రముగా; క్రమ్మగన్ = కమ్ముకొనగా; సర్పసైన్య - సర్ప = పాముల; సైన్య = దండు; విస్ఫారుఁడుగాళియోరగుఁడు - విస్ఫారుడు = అధికముగా కలవాడు; కాళియ = కాళియుడు అనెడి; ఉరగుడు = సర్పము; పాఱి = పరుగెత్తుకెళ్ళి; వడింగఱచెన్ - వడిన్ = వేగముగా; కఱచెన్ = కరచెను; పయోధరాకారుఁబయోవిహారు - పయోధరాకారున్ = కృష్ణుని {పయోధరాకారుడు - పయోధరము (మేఘముల వలె) నల్లని ఆకారుడు (దేహము కలవాడు) , కృష్ణుడు}; పయస్ = నీటియందు; విహారున్ = ఈదుతున్నవానిని; భయకంపవిదూరు - భయ = భయము; కంప = బెరుకులు; విదూరున్ = లేనివానిని; మహాగభీరునాభీరకుమారు - మహా = గొప్ప; గభీరున్ = గంభీరమైనవానిని; ఆభీర = యాదవ; కుమారున్ = బాలుని; వీరు - వీరున్ = శూరుడుని; నవపీతశుభాంబరధారు - నవ = కొత్త; పీత = పచ్చని; శుభ = మంచి; అంబర = బట్టలు; ధారున్ = ధరించినవానిని; ధీరున్ = ధైర్యశాలిని.

10.1-645-క.| కఱచి = కరిచి; పిఱుతివక = ఆగక; మఱియును = పిమ్మట; వెఱవక - వెఱవక్ = బెదరక; నిజవదనజనిత - నిజ = తన యొక్క; వదన = ముఖములనుండి; జనిత = పుట్టిన; విషదహన - విష = విషము అనెడి; దహన = అగ్ని; శిఖల్ = మంటలు; మెఱయఁదన - మెఱయన్ = ప్రకాశించుచుండగ; తన = తన యొక్క; నిడుద = పొడుగైన; యొడలిని -

ఒడలిని = శరీరముతో; **నెఱి** - నెఱిన్ = పూర్తిగా; **హరిఁబెనగొనియె** - హరిన్ = కృష్ణుని; పెనగొనియెన్ = పెనవేసుకొనెను; **భుజగనివహపతి** - భుజగ = పాముల; నివహ = సమూహములకు; పతి = రాజు; వడిన్ = వేగముగా.

10.1-646-వ.| ఇట్లు = ఇలా; **భోగిభోగపరివేష్టితుండై** - భోగి = పాము; భోగ = శరీరముచేత; పరివేష్టింతుండు = చుట్టబడినవాడు; ఐ = అయ్యి; చేష్టలు = అంగచలనములు; **లేనివాని** - లేని = పోయినట్టి; వాని = వాడి; **తెఱంగునఁగానంబడుచున్న** - తెఱంగునన్ = విధముగా; కానంబడుచున్న = అగపడుతున్న; **ప్రాణసఖునింగనుంగొని** - ప్రాణసఖునిన్ = ప్రాణస్నేహితుని; కనుంగొని = చూసి; **తత్ప్రభావంబులెఱుంగక** - తత్ = అతని; ప్రభావంబులు = మహిమత్వములు; ఎఱుంగక = తెలియక; **తత్సమర్పిత** - తత్ = అతని యందే ; సమర్పిత = అర్పింపబడినట్టి; **ధనదారమనోరథమానసులుగావున** - ధన = సంపదలు; మనోరథ = కోరికలు కల; మానసులు = మనసుకలవారు; కావునన్ = కనుక.

10.1-647-చ.| అదె = అదిగో; మన = మన యొక్క; **కృష్ణునింగఱచి** - కృష్ణునిన్ = కృష్ణుని; కఱచి = కరిచి; **యంతటఁబోక** - అంతటన్ = దానితో; పోక = విడువక; భుజంగమంబు = పాము; **దుర్మదమున** - దుర్మదమునన్ = మహాచెడ్డగర్వముతో; **మేనఁజుట్టుకొని** - మేనన్ = శరీరమును; చుట్టుకొని = పెనవేసుకొని; మానక = విడువక; **యున్నది** - ఉన్నది = ఉన్నది; **యింకనేమి** - ఇంకన్ = ఇక; ఏమి = ఏమిటి; **చేయుదమెటఁజొత్తమే** - చేయుదము = చేసెదము; ఎటన్ = ఎక్కడ; చొత్తుము = శరణుజొత్తుము; ఏ = ఏ; **పురుషులోపుదురే** - పురుషులు = ధీరులు; ఓపుదురు = సమర్థులు; **యహినడ్డపెట్టనెయ్యది** - అహిన్ = ఈ పామును ; అడ్డపెట్టన్ = అడ్డగించుటకు; ఎయ్యది = ఏది; **సదుపాయమంచుఁబడిరార్తరవంబులఁదూలి** - సత్ = మంచి; ఉపాయము = ఉపాయము; అంచున్ = అనుచు; పడిరి = ఆరంభించిరి; ఆర్తారావంబులున్ = ఏడ్పుటలకు; తూలి = చలించిపోయి; గోపకుల్ = గొల్లలు.

10.1-648-క.| **గోపకుమారశేఖరునేపున** - గోప = గొల్ల; కుమార = పిల్లలలో; శేఖరున్ = శ్రేష్ఠుని; ఏపునన్ = గర్వముతో; **సర్పంబుగఱచుటీక్షించి** - సర్పంబున్ = పాము; కఱచుటన్ = కరిచివేయుటను; ఈక్షించి = చూసి; వగన్ = విచారముతో; **మేపులకుఁదొలఁగి** - మేపుల్ = గడ్డిమేయుటల; కున్ = కు; తొలగి = మాని; గోవులు = ఆవులు; **వాపోవుచునుండె** - వాపోవుచున్ = ఏడ్చుచును; ఉండెన్ = ఉండెను; **వృషభవత్సంబులతోన్** - వృషభ = ఎద్దులు; వత్సంబుల = దూడల; తోన్ = తోటి.

10.1-649-క.| భూతలము = భూమండలము; **వడఁకెనుల్కాపాతంబులు** - వడకెన్ = వణికిపోయినది, కంపించె; ఉల్కా = ఉల్కలు; పాతంబులున్ = పడుటలు; **మింటఁగానబడె** - మింటన్ = ఆకాశమునందు; కానబడెన్ = అగపడెను; **ఘోషములో** - ఘోషము = మంద; లోన్ = అందు; **ప్రేతలకును** - ప్రేతల = గోపికుల; కును = కు; **గోపకసంఘాతములకునదరె** - గోపక = గోపకుల; సంఘాతముల = సమూహముల; కున్ = కి; అదరెన్ = అదిరినవి;

**గీడుకన్నులిలేశా** - కీడు = చెడుసూచించు {కీడుకన్ను - మగవారికి ఎడమకన్ను స్త్రీలకు కుడికన్ను }; కన్నులు = కళ్ళు; ఇలేశా = రాజా {ఇలేశుడు - ఇల (భూమి)కి ఈశుడు, రాజు}.

10.1-650-వ.| **అంతనా** - అంతన్ = అంతట; ఆ = ఆ యొక్క; **దుర్నిమిత్తంబులు** - దుర్నిమిత్తంబులున్ = అపశకునంబులను; పొడగని = కనుగొని, చూసి; **బెగడుగదిరిన** - బెగడు = భయము; కదిరిన = విజృంభించిన; **చిత్తంబులనుత్తలపడుచు** - చిత్తంబులన్ = మనసులతో; ఉత్తలపడుచున్ = కలతపడుతు; **మందనున్న** - మందన్ = వ్రేపల్లెలో; ఉన్న = ఉన్నట్టి; నంద = నందుడు; **యశోదాదులైన** - యశోద = యశోదాదేవి; ఆదులు = మొదలైనవారు; ఐన = అయిన; **గోపగోపికాజనంబులు** - గోప = గోపకులు; గోపికా = గోపికల; జనంబులు = జనసమూహములు; **హరిదళసరి** - హరి = కృష్ణుని; దళసరి = సామర్థ్యము; **యెఱుంగక** - ఎఱుంగక = తెలియక; గోపాల = గొల్లల; **గోగణ** - గో = ఆవుల; గణ = సమూహములతో; **పరివృతుండైన** - పరివృతుండు = చుట్టబడినవాడు; ఐన = అయినట్టి; **కృష్ణుండెక్కడనైనంజిక్కనోపునని** - కృష్ణుండు = కృష్ణుడు; ఎక్కడన్ = ఎక్కడను; ఐనన్ = అయినను; చిక్కనోపున్ = చిక్కుబడియుండవచ్చు; అని = అని; **పొక్కుచుంబెక్కువలైన** - పొక్కుచున్ = దుఃఖించుచు; పెక్కువలు = అతిశయించినవి; ఐన = అయిన; మక్కువలు = ప్రేమలు; **చెక్కులొత్తనొక్కపెట్ట** - చెక్కులొత్తన్ = మీఱుచుండగా; ఒక్కపెట్టన్ = ఒక్కగుంపుగా; **బాలవృద్ధసమేతులై** - బాల = బాలురతోను; వృద్ధ = వృద్ధులతోను; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; **మహాఘోషంబుననా** - మహా = అధికమైన; ఘోషంబునన్ = గోలపెడుతు; ఆ = ఆ యొక్క; **ఘోషంబు** - ఘోషంబున్ = పల్లెనుండి; వెలువడి = బయలుదేరి.

10.1-651-క.| **వారిబ్భంగినెఱుంగని** - వారు = ఆ గోపకులు; ఈ = ఈ; భంగిన్ = ప్రకారముగా; ఎఱుంగని = తెలియని; **వారై** - వారు = వారు; ఐ = అయ్యి; **హరిఁజూడఁబోవ** - హరిన్ = కృష్ణుని; చూడబోవన్ = వెతకుటకుపోవుచుండగ; వడిగొని = మిక్కిలిగా; నగుచున్ = నవ్వుతు; **వారింపఁడయ్యె** - వారింపడు = అడ్డగింపనివాడు; అయ్యెన్ = అయ్యెను; **రాముఁడు** - రాముడు = బలరాముడు; వారిని = వారిని; హరి = కృష్ణుని; **లావెఱుంగువాఁడయ్యు** - లావు = శక్తి; ఎఱుంగువాడు = తెలిసినవాడు; అయ్యున్ = అయినప్పటికి; నృపా = రాజా.

10.1-652-వ.| అంతలోన = ఆలోపున; **వారునుందానునుగాంతారమార్గంబు** - వారునున్ = ఆ గోపకులు; తానును = అతను; కాంతార = అడవి; మార్గంబున్ = దారి; **పట్టిపోవుచునెడనెడ** - పట్టి = అమ్మట, వెంట; పోవుచున్ = వెళ్తూ; ఎడనెడ = అక్కడక్కడ; **గోపగోష్పదంబుల** - గోప = గోపాలుర; గో = ఆవుల; పాదంబులన్ = పాదముద్రలను; **సందులనింతనంతనక్కడక్కడ** - సందులన్ = మధ్యలో; ఇంతనంతన్ = ఇంతింత; అక్కడక్కడ = అక్కడక్కడ; **యవాంకుశ** - యవ = గోధుమగింజ; అంకుశ = అంకుశపు; హల = నాగలి; కమల = పద్మము; కులిశ = వజ్రము; చక్ర = చక్రము; చాప = విల్లు; **కేతనాది** - కేతన = ధ్వజము; ఆది = మొదలైన; **రేఖాలంకృతంబులై** - రేఖా = గుర్తులుగల రేఖలచే; అలంకృతంబులు = అలంకరింపబడినవి; ఐ = అయ్యి; **మార్గాభరణంబులయిన** - మార్గ = మార్గమునకు; ఆభరణంబులు = భూషణములు; అయిన = ఐనట్టి; **హరిచరణంబుల** - హరి = కృష్ణుని; చరణంబుల = పాదముద్రల; **జూడఁగని** - జూడన్ =

పోటడిగుర్తులు; కని = కనుగొని; **చొప్పుదప్పక** - చొప్పు = జాడ; తప్పక = విడువక; చని = వెళ్ళి; **దుర్ఘటంబైన** - దుర్ఘటంబు = చేరరానిది; ఐన = అయిన; **యమునాతటంబుఁజేరి** - యమునా = యమునానదీ; తటంబున్ = గట్టును; చేరి = చేరి; **వారిమధ్యంబుననితరులకసాధ్యంబయిన** - వారి = నీటి; మధ్యన = నడుమ; ఇతరుల = మామూలువారి; కిన్ = కి; అసాధ్యంబు = సాధింపశక్యముకానిది; అయిన = ఐనట్టి; **సర్పంబుచేతఁగాటుపడి** - సర్పంబున్ = పాము; చేతన్ = చేత; కాటుపడి = కాటువేయబడి; **దర్పంబుఁజూపక** - దర్పంబున్ = పరాక్రమము; చూపక = చూపించకుండ; **భోగిభోగపరివృతుండయిన** - భోగి = పాము; భోగ = శరీరముచేత; పరివృతుండు = పెనవేసుకోబడినవాడు; అయిన = ఐనట్టి; **శ్రీకృష్ణునింగని** - శ్రీకృష్ణుని = శ్రీకృష్ణుని; కని = చూసి; **కృష్ణ** - కృష్ణా = కృష్ణా; **కృష్ణేతి** - కృష్ణ = కృష్ణా; ఇతి = అని; **విలాపంబులఁదాపంబులంబొందుచు** - విలాపంబులన్ = ఏడ్పుటలను; తాపంబులన్ = తపించుటలను; పొందుచు = పొందుతు; **తత్కాలంబునఁబ్రతికూలంబయ్యెననుచు** - తత్ = ఆ; కాలంబునన్ = సమయము; ప్రతికూలంబు = వ్యతిరేకముచేయువాడు; అయ్యెను = అయ్యెను; అనుచున్ = అనుచు; **దైవంబుఁదిట్టు** - దైవంబున్ = భగవంతుడిని; తిట్టు = తిడుతున్నట్టి; గోపికలను = గొల్లస్త్రీలు; **గోపకులంగలసి** - గోపకులన్ = గొల్లలు; కలిసి = తోపాటు; **మేతలుడిగి** - మేతలు = గడ్డితినుటలు; ఉడిగి = మానివేసి; ఱెప్పలిడక = కనురెప్పలువాల్చకుండ; **కృష్ణునిందప్పకచూచుచునొఱలుచున్న** - కృష్ణునిన్ = కృష్ణుని; తప్పక = దృష్టితప్పక; చూచుచున్ = చూస్తు; ఒఱలుచున్న = విలపించుచున్న; **గోవులంగనిరందు** - గోవులన్ = ఆవులను; కనిరి = చూసిరి; అందు = అప్పుడు; గోపికలు = గొల్లస్త్రీలు; **యశోదంబట్టుకొని** - యశోదన్ = యశోదను; పట్టుకొని = కౌగలించుకొని; **విలపించుచుఁగృష్ణునుద్దేశించి** - విలపించుచున్ = ఏడ్చుచు; కృష్ణున్ = కృష్ణుని; ఉద్దేశించి = గూర్చి; **యిట్లనిరి** - ఇట్లు = ఇలా; అనిరి = పలికిరి.

10.1-653-సీ.| **ఎదురువచ్చినఁజాలనెదురుగాజనుదెంతువెదురువచ్చిన** - ఎదురువచ్చినన్ = ఎదురైతే; చాలన్ = మిక్కిలగా; ఎదురుగా = ముందుకు; చనుదెంతు = వచ్చెదవు; ఎదురు = ఎదురుగా; వచ్చినన్ = వచ్చినప్పటికి; **నేడదేల** - నేడు = ఇవాళ; అది = అదే; ఏల = ఎందుకు; రావు = రావటంలేదు; **చూచినఁగృపతోడఁజూచుచుందువు** - చూచినన్ = నిన్నుచూసినచో; కృప = దయాదృష్టి; తోడన్ = తోటి; చూచుచుందువు = చూసెదవు; నీవు = నీవు; **చూచినఁగనువిచ్చి** - చూచినన్ = ఎంతచూసినను; కను = కళ్ళు; విచ్చి = విప్పి; **చూడవేల** - చూడవు = నీవుచూచుటలేదు; ఏల = ఎందుకు; **డాసిననఱలేక** - డాసినన్ = నిన్నుచేరినచో; అఱలేక = అరమరికలేకుండ; **డాయంగ** - డాయంగన్ = చేరుటకు; వత్తువు = వచ్చెదవు; **డాసిననేటికి** - డాసినన్ = మేమువచ్చిచేరినను; ఏటికిన్ = ఎందుకు; **డాయవిచటఁజీరిననోయని** - డాయవు = దగ్గరకురావు; ఇచటన్ = ఇక్కడ; చీరినన్ = పిలిచినచో; ఓ = ఓహో; అని = అని; చెలరేగి = విజృంభించి; **పలుకుదువిది** - పలుకుదువు = సమాధానమిచ్చెదవు; ఇది = ఇది; **యేమి** - ఏమి = ఏమిటి; **చీరిననెఱుఁగకుంట** - చీరినన్ = పిలిచినను; ఎఱుగకుంటన్ = తెలియకుండుట.

10.1-653.1-ఆ.| **తలఁపుచేయునంతఁదలపోయుచుందువు** - తలపుచేయున్ = తలచిన; అంత = అంతమాత్రముచేతనే; తలపోయుచున్ = పట్టించుకొనుచు; ఉందువు = ఉండెదవు; **తలఁపుచేయ** - తలపుచేయన్ = తలచుకొంటున్నను; నేడు = ఇవాళ; **తలఁపవకట** - తలపవు = పట్టించుకొనవు; అకట = అయ్యో; **యనుచు** - అనుచున్ = అనుచు; భక్తి = భక్తిచేత; **వివశులాడెడికైవడి** - వివశులు = పరవశులైనవారు; ఆడెడి = పసికెడి; కైవడిన్ = ప్రకారముగా; **ప్రేతలెల్లనాడి** - ప్రేతలు = గోపికలు; ఎల్లన్ = అందరు; ఆడి = పలికి; **వివశలైరి** - వివశలు = పరవశత్వంపొందినవారు; ఐరి = అయితిరి.

10.1-654-వ.| ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు; నంద = నందుడు; **యశోదాదులు** - యశోద = యశోద; ఆదులు = మొదలగువారు; **హరింజూచి** - హరిన్ = కృష్ణుని; చూచి = చూసి; **యధికంబయిన** - అధికంబు = పెరిగిపోయినది; అయిన = ఐనట్టి; **శోకంబుననిట్లనిరి** - శోకంబునన్ = దుఃఖముతో; ఇట్లు = ఇలా; అనిరి = పలికిరి.

10.1-655-క.| **విషకుచయుగ** - విష = విషముగల; కుచ = చన్నుల; యుగ = జంటగలామె; **యగు** - అగు = ఐనట్టి; రక్కసి = రాక్షసి; **విషకుచదుగ్దంబుఁద్రావి** - విష = విషపూరిత; కుచ = చను; దుగ్దంబున్ = పాలను; త్రావి = తాగి; **విషవిజయుఁడపై** - విష = విషప్రభావముపై; విజయుడవు = జయించినవాడవు; ఐ = అయ్యి; విషరుహాలోచన = కృష్ణా {విషరుహాలోచనుడు - విషరుహ (నీటపుట్టు పద్మము)ల వంటి కన్నులు కలవాడు , కృష్ణుడు}; **యద్భుత** - అద్భుత = ఆశ్చర్యకరమైన; **విషయుండగు** - విషయుండు = వృత్తాంతముకలవాడవు; అగు = ఐన; **నీకు** - నీ = నీ; కున్ = కు; **సర్పవిషమెక్కెఁగదా** - సర్ప = పాము యొక్క; విషము = విషము; ఎక్కెను = వంటికి పట్టినది; కదా = కదా.

10.1-656-క.| కట్టా = అయ్యో; క్రూర = క్రూరమైన; **భుజంగముగట్టలుకన్** - భుజంగము = పాము; కట్ట = గట్టి; అలుకన్ = కోపముతో; **నిన్నుఁగఱవఁగంపించితివో** - నిన్నున్ = నిన్ను; కఱవన్ = కరచుటచేత; కంపించితివో = వణికిపోతివేమో; తిట్టితివో = తిట్టనావేమో; పాపపు = పాపిష్టి; **విధిఁబట్టి** - విధిన్ = దైవమును; పట్టి = పట్టుకొని; **మముందలఁచి** - మమున్ = మమ్ము; తలచి = తలచుకొని; **కాఁక** - కాకన్ = పరితాపముతో; పలవించితివో = విలపించితివో.

10.1-657-క.| పన్నగము = పాము; **మమ్ముఁగఱవక** - మమ్మున్ = మమ్మలను; కఱవకన్ = కరవకుండ; **నిన్నేటికిఁగఱచెఁగుఱ్ఱ** - నిన్నున్ = నిన్ను; ఏటికిన్ = ఎందుకు; కఱచెన్ = కరిచినది; కుఱ్ఱ = పిల్లవాడ; **నెమ్మిఁగలిగి** - నెమ్మి = క్షేమము; కలిగి = ఉన్నవాడవు; **నీవున్నను** - నీవు = నీవు; ఉన్నను = ఉంటేచాలు; **మము** - మమున్ = మమ్ములను; రక్షింతువు = కాపాడెదవు; నిన్నున్ = నిన్ను; **రక్షింపనేము** - రక్షింపన్ = కాపాడుటకు; ఏము = మేము; నేరము = శక్తులముకాము; తండ్రీ = అయ్యా.

10.1-658-ఉ.| **చూడవదేమి** - చూడవు = చూడవు; ఏమి = ఎందుకు; **గౌరవపుఁజూపుల** - గౌరవపు = గౌరవముతో కూడిన; చూపులన్ = చూపులతో; **మమ్ము** - మమ్మున్ = మమ్ములను; **సఖాలితోడ** - సఖ = స్నేహితుల; ఆలి =

సమూహము; తోడన్ = తోటి; మాటాడవదేమి - మాటాడవు = మాట్లాడుటలేదు; ఏమి = ఎందుకు; మర్మముగనందెలు - మర్మముగన్ = కొంటెగా; అందెలు = కాలిగజ్జెలు; పాదములందు - పాదముల = కాళ్ళ; అందున్ = అందు; మ్రోయ - మ్రోయన్ = మోగుతుండగ; నేడాడవదేమి - నేడు = ఇవాళ; ఆడవు = ఆడుటలేదు; ఏమి = ఎందులకు; నర్తనములవ్వల - నర్తనముల్ = నాట్యములు; అవ్వల = తల్లుల; మ్రోలను = ఎదురుగా; గోపికావళింగూడవదేమి - గోపికా = గోపికా స్త్రీల; అవళిన్ = సమూహములను; కూడవు = కలియవు; అది = అదే; ఏమి = ఎందుకు; నవ్వులను = నవ్వులతో; గోపకుమారవరేణ్య - గోప = గొల్ల; కుమార = పిల్లలలో; వరేణ్య = శ్రేష్ఠుడా; చెప్పుమా = చెప్పుము.

10.1-659-సీ.| శ్రవణ = చెవి; రంధ్రంబులు - రంధ్రంబులున్ = కన్నములు; సఫలతఁబొందంగనెలమి - సఫలతన్ = ధన్యము; పొందంగన్ = పొందునట్లు; ఎలమిన్ = ప్రీతితో; భాషించు = మాట్లాడెడి; వారెవ్వరింకఁగరచరణాదుల - వారు = వాళ్ళు; ఎవ్వరు = ఎవరు; ఇకన్ = ఇకపైన; కర = చేతులు; చరణ = కాళ్ళు; ఆదులన్ = మొదలగునవి; కలిమి - కలిమిన్ = కలుగుటచేత; ధన్యతనొందనెగిరి - ధన్యతన్ = కృతార్థత్వము; ఒందన్ = పొందగా; ఎగిరి = మీదికి దూకి; పైఁబ్రాఁకు - పైన్ = మామీదకు; ప్రాకు = పాకెడి; వారెవ్వరింక - వారు = వారు; ఎవ్వరు = ఎవరు; ఇంక = ఇకమీద; నయన = కళ్ళ; యుగ్మంబులున్నతిఁగృతార్థముగా - యుగ్మంబులు = జంటలు; ఉన్నతిన్ = అతిశయముతో; కృతార్థములుగా = ధన్యమగునట్లు; నవ్వులు = నవ్వులను; చూపు = కనపరచువారు; వారెవ్వరింక - వారు = వారు; ఎవ్వరు = ఎవరు; ఇంక = ఇకమీద; జిహ్వలు = నాలుకలు; గౌరవశ్రీఁజేరఁబాటల - గౌరవ = మన్నల; శ్రీన్ = సంపదలను; చేరన్ = చేరునట్లుగా; పాటల = పాటల; యెడఁబరికించు - ఎడల = అందు; పరికించు = చూచెడివారు; వారెవ్వరింక - వారు = వారలు; ఎవ్వరు = ఎవరు; ఇంకన్ = ఇకపైన.

10.1-659.1-ఆ.| తండ్రి = నాయనా; నీవు = నీవు; సర్ప = పాముచే; దష్టుండపై - దష్టుండవు = కాటువేయబడినవాడవు; ఐ = అయ్యి; యున్ననిచట - ఉన్నన్ = ఉండగా; ఇచటన్ = ఇక్కడ; మాకుఁబ్రభువులెవ్వరింక - మా = మా; కున్ = కు; ప్రభువులు = విభులు; ఎవ్వరు = ఎవరు; ఇంకన్ = ఇకపైన; మరిగి = మాలిమిగలవారమై; పాయలేము = ఎడబాయలేము; మాకు - మా = మా; కున్ = కు; నీతోడిద - నీ = నీ; తోడిద = తోమాత్రమే; లోకమీవు - లోకము = లోకము; ఈవు = నీవు; లేని = లేనట్టి; లోకమేల - లోకము = ప్రపంచము; ఏల = ఎందుకు.

10.1-660-వ.| అని = అని; యొండొరులంబట్టుకొని - ఒండొరులన్ = ఒకరినొకరు; పట్టుకొని = పట్టుకొని; విలపించుచుఁగృష్ణునితోడన - విలపించుచున్ = దుఃఖించుచు; కృష్ణుని = కృష్ణుని; తోడన = తోబాటే; మడుఁగుఁజొత్తము - మడుగున్ = మడుగునందు; చొత్తము = పడెదము; చత్తమనుచుఁగృష్ణవిరహవేదనానల - చత్తము = చనిపోయెదము; అనుచున్ = అనుచు; కృష్ణ = కృష్ణుని; విరహ = ఎడబాటువలని; వేదన = బాధ అనెడి; అనల = అగ్నిచే; భారతప్తులై - భార = బరువెక్కిన మనసులతో; తప్తులు = తపించెడివారు; ఐ = అయ్యి; మడుఁగు - మడుగున్ = మడుగునందు; చొరఁబాఱుచున్న - చొరన్ = పడుటకు; పాఱుచున్న = పరుగెడుతున్న; వారలంగనుంగొని - వారలన్ = వారిని; కనుంగొని = చూసి; భగవంతుండైన - భగవంతుండు = భగవత్స్వరూపుడు; ఐన = అయినట్టి; బలభద్రుండు - బలభద్రుండు =

బలరాముడు; మీరు = మీరు; **మీఁదెఱుఁగరు** - మీదన్ = భవిష్యత్తులోజరుగనున్నది; ఎఱుగరు = తెలియరు; **ధైర్యంబు** - ధైర్యంబున్ = స్థైర్యమును; విడుచుట = వదలుట; **కార్యంబుగాదు** - కార్యంబు = తగినపని; కాదు = కాదు; సహించి = ఓర్పువహించి; **చూడుండనుచు** - చూడుండు = జరుగబోవునదిచూడండి; అనుచున్ = అనుచు; వారిని = గోపజనులను; **వారించె** - వారించెన్ = ఆపెను.

10.1-661-క.| **తనుఁగూర్చి** - తన్నున్ = అతనిని; కూర్చి = గురించి; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = రీతిని; వనితలు = స్త్రీలు; **బిడ్డలునుదారు** - బిడ్డలును = పిల్లలు; తారు = వారు; వాపోయెడి = ఏడ్చుచున్న; ఘోష = పల్లె; **నివాసులఁగని** - నివాసులన్ = ప్రజలను; కని = చూసి; **కృష్ణుఁడు** - కృష్ణుడు = కృష్ణుడు; **మనుజునిక్రియనొక** - మనుజుని = మానవుని; క్రియన్ = వలె; ఒక = ఒకేఒక్క; **ముహూర్తమాత్రము** - ముహూర్త = ముహూర్తముకాలము; మాత్రము = మాత్రమే; జరపెన్ = గడిపెను.

10.1-662-శా.| **అంతంగృష్ణుఁడు** - అంతన్ = ఆ తరువాత; కృష్ణుండు = కృష్ణుడు; **మేనుపెంప** - మేను = శరీరమును; పెంపన్ = పెంచగా; **భుజగుండావృత్తులంబాసి** - భుజగుండు = ఆ కాళియ సర్పము; ఆవృత్తులను = తన చుట్లను; పాసి = విడిచి; **తా** - తాన్ = తను; **సంతప్తాయత** - సంతప్త = సంతాపముపొందిన; ఆయత = నిడుపాటి; **భోగుఁడై** - భోగుడు = దేహము కలవాడు ; ఐ = అయ్యి; **కఱచుటల్** - కఱచుటలు = కరుచుట; చాలించి = ఆపి; **నిట్టూర్పుతో** - నిట్టూర్పు = దీర్ఘశ్వాసల; తో = తో; **శ్రాంతుండై** - శ్రాంతుడు = బడలినవాడు; ఐ = అయ్యి; **తలలెత్తి** - తలలు = పడగలను; ఎత్తి = పైకెత్తి; **దుర్విషమునాసావీథులంగ్రమ్మ** - దుర్ = చెడ్డ; విషమున్ = విషమును; నాసా = ముక్కురంధ్రముల; వీదులన్ = దారిని; క్రమ్మన్ = కమ్ముకొన; దుశ్చింతన్ = చెడు ఆలోచనలతో; **దిక్కులు** - దిక్కులున్ = ఇటునటు; **చూచుచుందలగినిల్చెన్** - చూచుచున్ = చూస్తు; తలగి = తొలగి; నిల్చెన్ = నిలబడెను; **ధూమకాష్ఠాకృతిన్** - ధూమ = పొగతోటి; కాష్ఠ = కొఱవికట్టె; ఆకృతిన్ = లాగ.

10.1-663-చ.| **వెఱమఱలేని** - వెఱ = బెదురు; మఱ = మరపు; లేని = లేనట్టి; మేటి = గొప్పవాడు; **బలువీరుఁడు** - బలువీరుడు = మహాశూరుడు; **కృష్ణకుమారుఁడొక్క** - కృష్ణకుమారుడు = బాలకృష్ణుడు; ఒక్క = ఒకేఒక్క; **చేఁజఱచి** - చేన్ = చేతితో; చఱచి = కొట్టి; ఖగేంద్రు = గరుత్మంతుని; **చందమునఁజక్కన** - చందమునన్ = వలె; చక్కన = చక్కగా; దౌడలు = రెండుదౌడలను; పట్టి = పట్టికొని; **కన్నులంజొఱజొఱ** - కన్నులన్ = కళ్ళమ్మట; జొఱజొఱ = జొఱజొఱ అను ధ్వనితో; **దుర్విషానలము** - దుర్ = చెడ్డ; విష = విషము అనెడి; అనలము = అగ్ని; **జొబ్బిలుచుండఁగనెత్తి** - జొబ్బిలిచుండగన్ = స్రవించుచుండగా; ఎత్తి = పైకెత్తి; **లీలతోఁ** - లీల = విలాసము; తోన్ = తోటి; **జిఱజిఱఁద్రిప్పి** - జిఱజిఱ = జిఱజఱ అను ధ్వనితో; త్రిప్పి = తిప్పి; **వైచెఁబరిశేషిత** - వైచెన్ = విసిరివేసెను; పరిశేషిత = కొద్దిగమిగిలిన; **దర్పముఁగ్రూర** - దర్పము = మదముకలది; క్రూర = క్రూరమైన; సర్పమున్ = పామును.

10.1-664-వ.| ఇట్లు = ఇలా; **వేగంబుగ** - వేగంబుగన్ = వడిగా; **నాగంబు** - నాగంబున్ = పామును; వీచివైచి = విసిరేసి; **జగజ్జెట్టి** - జగత్ = లోకమునకే; జెట్టి = శూరుడు; **యైన** - ఐన = అయిన; **నందునిపట్టి** - నందుని = నందుని యొక్క; పట్టి = కుమారుడు; రెట్టించిన = ద్విగ్రుణీకృతమైన; **సంభ్రమంబున** - సంభ్రమంబుననన్ = వేగిరపాటుతో.

10.1-665-సీ.| ఘన = గొప్ప; **యమునానదీ** - యమునా = యమున అనెడి; నదీ = నదియొక్క; కల్లోల = పెద్దఅలల; ఘోషంబు = పెద్దధ్వని; **సరసమృదంగ** - సరస = రసయుక్తమైన; మృదంగ = మద్దెల; **ఘోషంబుగాఁగ** - ఘోషంబు = ధ్వని; కాగన = అగుతుండగ; సాధు = చక్కని; **బృందావనచర** - బృందావన = బృందావనమునందు; చర = మెలగెడి; చంచరీక = తుమ్మెదల; గానంబు = పాట; గాయక = గాయకుల; **సుగానంబుగాఁగ** - సు = మంచి; గానంబున్ = పాటలు; కాగన్ = అగుచుండగ; కలహంస = కలహంసల; సారస = బెగ్గురుపక్షుల; కమనీయ = మనోజ్ఞమైన; మంజు = ఇంపైన; శబ్దంబులు = ధ్వనులు; తాళ = పక్కతాళముపేయువారి; **శబ్దములుగాఁగ** - శబ్దములు = ధ్వనులు; కాగన్ = అగుచుండగ; **దివినుండి** - దివి = ఆకాశము; నుండి = నుండి; వీక్షించు = చూచెడి; దివిజ = దేవతలు; **గంధర్వాది** - గంధర్వ = గంధర్వులు; ఆది = మొదలైన; జనులు = ప్రజలు; **సభాసీన** - సభ = సభయందు; ఆసీన = కూర్చున్న; **జనులుగాఁగ** - జనులు = వారు; కాగన్ = అగుచుండగ.

10.1-665.1-తే.| **పద్మరాగాది** - పద్మరాగ = కెంపులు; ఆది = మొదలైన; **రత్నప్రభాసమాన** - రత్న = రత్నములచేత; ప్రభాసమాన = మిక్కలి వెలుగుచున్న; మహిత = గొప్ప; **కాళియఫణిఫణా** - కాళియ = కాళియుడు అనెడి; ఫణి = పాము; ఫణా = పడగలనెడి; **మండపమున** - మండపముననన్ = వేదికపైన; నళినలోచన = పద్మాక్షుడు, కృష్ణుడు; విఖ్యాత = అనిప్రసిద్ధుడైన; నర్తకుండు = నృత్యముచేయువాడు; **నిత్యనైపుణమునఁబేర్చి** - నిత్య = శాశ్వతమైన; నైపుణమునన్ = నేర్పుచేత; పేర్చి = అతిశయించి; **నృత్యమాడె** - నృత్యము = నాట్యములు; ఆడెన్ = చేసెను.

10.1-666-శా.| కుక్షిన్ = కడుపులో; **లోకములున్న** - లోకములు = చతుర్దశభువనములు; ఉన్న = ఉన్నట్టి; **గౌరవముతో** - గౌరవము = భారము; తోన్ = తోటి; **గోపాకృతిన్నున్న** - గోప = గొల్లవాని; ఆకృతిన్ = ఆకారముతో; ఉన్న = ఉన్న; **యా** - ఆ = ఆ ప్రసిద్ధుడైన; రక్షోహంత = కృష్ణుడు {రక్షోహంత - రాక్షసులను సంహరించువాడు, విష్ణువు}; వడిన్ = వేగముగా; మహా = గొప్ప; **ఫణిఫణారంగ** - ఫణి = పాము; ఫణా = పడగలనెడి; రంగ = వేదికా; **ప్రదేశంబుపైనక్షీణోద్ధతనాడుఁబాడుఁజెలఁగున్** - ప్రదేశంబు = స్థలము; పైన్ = మీద; అక్షీణ = అధికమైన; ఉద్ధతన్ = అతిశయముతో; ఆడున్ = నాట్యమాడును; పాడున్ = పాటలుపాడును; చెలగున్ = విజృంభించును; **హాసంబుతోడంబద** - హాసంబు = నవ్వుల; తోడన్ = తోటి; పద = అడుగులు; ప్రక్షేపంబులు = వేయుట; **చేయుఁగేళిగతులంబ్రాణైక** - చేయున్ = చేయును; కేళీ = లీలా; గతులన్ = రీతులతో; ప్రాణ = ప్రాణము; ఏక = ఒకటిమాత్రమే; **శేషంబుగన్** - శేషంబు = మిగిలినది; కన్ = అగునట్లు.

10.1-667-క.| ఘనతర = మిక్కిలి గొప్పదైన {ఘనము - ఘనతరము - ఘనతమము }; సుషిరానంద - సుషిర = ఒరరకమైనమురళియొక్క; ఆనంద = సంతోషకరమైన; స్వనములతో - స్వనముల = శబ్దముల; తోన్ = తోటి; సిద్ధ = సిద్ధుల; సాధ్య = సాధ్యుల; చారణ = చారణుల; గంధర్వ = గంధర్వుల; నిలింప = దేవతల; మునిసతులు - ముని = మునుల; సతులు = భార్యలు; చయ్యనగురిసిరి - చయ్యన = శీఘ్రముగా; కురిసిరి = కురిపించిరి; విరులవానలాడెడు - విరుల = పూల; వానలు = వానలను; ఆడెడి = నాట్యముచేయుచున్న; హరిపై - హరి = కృష్ణుని; పై = మీద.

10.1-668-వ.| ఇట్లు = ఇలాగున; దుష్టజన - దుష్ట = చెడ్డ; జన = వారి యెడల; దండధరావతారుండైన - దండధర = యముని; అవతారుండు = రూపుదాల్చినవాడు; ఐన = అయిన; హరి = కృష్ణుడు; వడిగలిగిన - వడి = బిగువు; కలిగిన = ఉన్న; పడగల = పాముపడగల; మీఁదఁదాండవంబు - మీదన్ = పైన; తాండవంబు = ఉద్ధృతమైన నాట్యమును; సలుప - సలుపన్ = చేయుచుండగా; బెండుపడి = నిస్సారుడై; యొండొండ - ఒండొండ = క్రమముగా; ముఖంబుల - ముఖంబులన్ = ముఖములనుండి; రక్తమాంసంబులుమియుచుఁగన్నుల - రక్త = రక్తము; మాంసంబులు = మాంసములు; ఉమియుచున్ = కక్కుతు; కన్నులన్ = కన్నులనుండి; విషంబుగ్రక్కుచు నుక్కుచెడి - విషంబున్ = విషమును; క్రక్కుచున్ = కక్కుతు; ఉక్కుచెడి = బలహీనపడి; చిక్కి = కృశించి; దిక్కులు = ఇటునటు; చూచుచుఁగంఠగతప్రాణుండై - చూచుచున్ = చూస్తు; కంఠ = కుత్తుకయందు; గత = ఉన్న; ప్రాణుండు = ప్రాణములు కలవాడు; ఐ = అయ్యి; ఫణీంద్రుండు - ఫణీంద్రుడు = సర్పరాజు; తన = తన యొక్క; మనంబున = మనసులో.

10.1-669-ఉ.| వేలుపులైన - వేలుపులు = దేవతలు; ఐనన్ = అయినను; లావు = శక్తి; చెడి = నశించి; వేదనఁబొందుచునా - వేదనన్ = సంకటమును; పొందుచున్ = పొందుచు; నా = నా యొక్క; విషానల - విష = విషము అనెడి; అనల = అగని; జ్వాలలు = మంటలు; సోఁకినంతటన - సోకినన్ = తాకిన; అంతటనన్ = మాత్రముచేతనే; చత్తురు = చనిపోయెదరు; నేడిది - నేడు = ఇవాళ; ఇది = ఇది; యేమి - ఏమి = ఏమిటి; చోద్యమాభీల - చోద్యము = విచిత్రము; ఆభీల = భయంకరమైన; విషాగ్నిహేతి - విష = విషమనెడి; అగ్ని = అగ్నిచేత; హేతి = దెబ్బల; చయపీడకునోర్చియుఁగ్రమ్మఱంగనీ - చయ = అనేకము యొక్క; పీడ = బాధ; కున్ = కు; ఓర్చియున్ = తట్టుకొనుటేకాక; క్రమ్మఱంగ = మరల; ఈ = ఈ యొక్క; బాలుఁడు - బాలుడు = చిన్నపిల్లవాడు; మత్ఫణాశతముభగ్నముగా - మత్ = నా యొక్క; ఫణా = పడగల; శతమున్ = నూటిని, సమూహమును; భగ్నము = నలిగిపోయినవి; కాన్ = అగునట్లు; వెసఁద్రొక్కి - వెసన్ = వేగముగా; త్రొక్కి = తొక్కి; యాడెడున్ - ఆడెడున్ = నృత్యముచేస్తున్నాడు.

10.1-670-క.| ఈతఁడు - ఈతడు = ఇతను; సర్వచరాచర - సర్వ = సమస్తమైన; చర = కదలగల; అచర = కదలలేని; భూతేశుండైన - భూత = జీవులకు; ఈశుండు = ప్రభువు; ఐన = అగు; పరమయోగిపురుషుఁడు - పరమ = అత్యుత్తమ; యోగి = యోగియైన; పురుషుడు = వాడు; సేవాప్రీతుఁడు - సేవా = భక్తులయందు; ప్రీతుడు = ప్రీతిగలవాడు; శ్రీహరి = విష్ణుమూర్తి {హరి - సుషుప్తి మరియు ప్రళయ కాలములందు సర్వమును తన యందు లయము చేసుకొని సుఖరూపమున

నుండువాడు, విష్ణువు}; యగునని - అగును = అగును; అని = అని; భీతిన్ = భయముతో; శరణంబునొందె - శరణంబు = శరణు; ఒందెన్ = చొచ్చెను; బిట్టలసి - బిట్టు = మిక్కిలి; అలసి = అలసిపోయి; నృపా = రాజా.

10.1-671-వ.| ఇట్లు = ఈ విధముగా; క్రూరంబులయిన - క్రూరంబులు = కఠినమైనవి; అయిన = ఐన; హరి = కృష్ణుని; చరణప్రహారంబులంబడగలెడసి - చరణ = పాదముల; ప్రహారంబులన్ = తాకిడిచే; పడగలు = పడగలు; ఎడసి = భగ్నమై; నొచ్చి = నొప్పిని పొందినవాడై; చచ్చినక్రియంబడియున్న - చచ్చిన = చనిపోయినవాని; క్రియన్ = వలె; పడియున్న = పడి ఉన్నట్టి; పతింజూచి - పతిన్ = భర్తను; చూచి = చూసి; నాగకాంతలు = ఆ కాళియుని భార్యలు; దురంతంబయిన - దురంతంబు = అంతులేనిది; అయిన = ఐనట్టి; చింతాభరంబుననివ్వటిల్లెడు - చింత = విచారము యొక్క; భరంబునన్ = అతిశయముచేత; నెవ్వగలనొల్లంబోయి - నెఱ = మిక్కిలి; వగలన్ = దుఃఖముతో; ఒల్లంబోయి = తపించి; పల్లటిల్లిన = కలతపడిన; యుల్లంబుల - ఉల్లంబుల = మనసులతో.

10.1-672-మ.| కచబంధంబులు - కచబంధంబలు = జుట్టుముళ్ళు; వీడ - వీడన్ = విడిపోతుండగ; భూషణములాకంపింపఁగౌఁదీవియల్ - భూషణములు = ఆభరణములు; ఆకంపింపన్ = అంతటనుచలించగా; కౌన్ = నడుములు అనెడి; తీవియల్ = లతలు; కుచయుగ్మంబుల - కుచ = స్తనములు; యుగ్మంబులు = జంటల; ప్రేగునంగదలఁబైకొంగుల్ - ప్రేగునన్ = బరువునకు; కదలన్ = చలింపగా; పైకొంగులు = పైటకొంగులు; వడిన్ = వేగముచేత; జారఁగాఁబ్రచుర - జార = తొలగుచుండగా; ప్రచుర = అధికమైన; భ్రాంతిఁగలంగి - భ్రాంతిన్ = తొట్రుపాటుచేత; కలంగి = కలతనొంది; ముందట = ఎదురుగా; రుదద్బాలావళింగొంచు - రుదత్ = ఏడ్చుచున్న; బాల = పిల్లల; ఆవళిన్ = సమూహమును; కొంచున్ = తీసుకొనుచు; స్రుక్కుచు = నొచ్చుకొనుచు; భక్తింజని - భక్తిన్ = భక్తితో; చని = వెళ్ళి; కాంచిరా - కాంచిరి = దర్శనముచేసికొనిరి; గుణమణిన్ = మంచిగుణములుకలవాని; గోపాలచూడామణిన్ - గోపాల = యాదవులలో; చూడామణిన్ = శిరోమణివంటివానిని.

10.1-673-వ.| కని = దర్శించి; దండప్రణామంబులాచరించి - దండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు; ఆచరించి = చేసి; నిటలతటఘటిత - నిటల = నొసటి; తట = ప్రదేశమున; ఘటిత = కూర్చబడిన; కరకమలలై - కర = చేతులు అనెడి; కమలలు = పద్మములు కలవారు; ఐ = అయ్యి; యిట్లనిరి - ఇట్లు = ఇలా; అనిరి = పలికిరి.

10.1-674-క.| క్రూరాత్ముల - క్రూర = కఠినమైన; ఆత్ములన్ = మనసులు కలవారిని; దండింపఁగ - దండింపగ = శిక్షించుటకు; ధారుణిపైనవతరించి - ధారుణి = భూమి; పైన్ = మీద; అవతరించి = పుట్టి; తనరెడి = ఒప్పునట్టి; నీకీ - నీ = నీ; కున్ = కు; ఈ = ఈ యొక్క; క్రూరాత్ముని = కఠినాత్ముని; దండించుట - దండించుట = శిక్షించుట; క్రూరత్వముగాదు - క్రూరత్వము = కఠినత్వము; కాదు = కాదు; సాధుగుణము = మృదుత్వము; గుణాఢ్యా = త్రిగుణసంపన్నుడా, కృష్ణా.

10.1-675-క.| పగవారి = శత్రులు యొక్క; **సుతుల** - సుతులన్ = బిడ్డలను; **యందునుబగ** - అందునున్ = ఎడల; పగ = శత్రుత్వము; **యించుక** - ఇంచుక = కొద్దిగా కూడ ; **లేక** - లేకన్ = లేకుండగ; **సమతఁబరగెడి** - సమతన్ = సమభావమున; పరగెడి = మెలగెడి; **నీకుంబగగలదె** - నీ = నీ; కున్ = కు; పగ = శతృభావము; కలదె = ఉన్నదా, లేదు; **ఖలులనణఁచుట** - ఖలులన్ = దుష్టులను; అణచుట = శిక్షించుట; **జగదవనముకొఱకుఁగాదె** - జగత్ = లోకమునకు; అవనము = రక్షించుట; కొఱకున్ = కోసము; కాదె = కాదా, అవును; **జగదాధారా** - జగదాధరా = కృష్ణా {జగదాధారుడు - జగత్తునకు ఆధారభూతమైనవాడు, విష్ణువు}.

10.1-676-క.| నిగ్రహమె = అడ్డగించుట, కాదు; **మము** - మమున్ = మమ్ములను; **విషాస్యులనుగ్రుల** - విష = విషముగల; ఆస్యులన్ = మోముగలవారము; ఉగ్రులన్ = భయంకరులను; **శిక్షించుటెల్లనూహింప** - శిక్షించుట = దండించుటలు; ఎల్లన్ = సమస్తము; **మహానుగ్రహముగాక** - మహా = గొప్ప; అనుగ్రహము = అనుగ్రహము; కాక = కాకుండగ; **మాకీ** - మా = మా; కున్ = కు; ఈ = ఈ యొక్క; నిగ్రహము = దండన; **విషాస్యభావనిర్గతిఁజేసెన్** - విష = విషపు; అస్య = ముఖముల; భావ = తత్వమునుండి; నిర్గతి = విడుదలౌటను; చేసెన్ = కలిగించెను.

10.1-677-ఉ.| ఎట్టి = ఎలాంటి; **తపంబు** - తపంబున్ = తపస్సును; **చేసెనొకొ** - చేసెన్ = చేసెనో; ఒకొ = ఏమో; **యెట్టి** - ఎట్టి = ఎలాంటి; **సుకర్మములాచరించెనో** - సుకర్మములు = మంచిపనులు; ఆచరించెనో = చేసెనో; **యెట్టి** - ఎట్టి = ఎలాంటి; **నిజంబుపల్కెనొకొ** - నిజంబున్ = సత్యమును; పల్కెన్ = పలికెనో; ఒకొ = ఏమో; **యీఫణి** - ఈ = ఈ యొక్క; ఫణి = సర్పము; **పూర్వభవంబునందు** - పూర్వ = ముందు; భవంబున్ = జన్మము; అందున్ = లో; **మున్నెట్టి** - మున్ను = ఇంతకు పూర్వము; ఎట్టి = ఎలాంటి; **మహానుభావులకునెన్నఁడుఁజేరువగాని** - మహానుభావుల = గొప్పవారల; కున్ = కు; ఎన్నడున్ = ఎప్పుడు; చేరువ = సన్నిహితుడు; కాని = కాని; నీవు = నీవు; **నేఁడిట్టి** - నేడు = ఇవాళ; ఇట్టి = ఇటువంటి; **వినోదలీలఁదలలెక్కి** - వినోద = వినోద; లీన = విలాసములను; **నటించెదవీ** - నటించెదవు = నాట్యము చేసెదవు; ఈ = ఈ యొక్క; **ఫణీంద్రుపై** - ఫణి = పాము; ఇంద్రు = శ్రేష్టుని; పైన్ = మీద.

10.1-678-మ.| బహు = చాల; కాలంబు = కాలము; **తపంబుచేసి** - తపంబున్ = తపస్సు; చేసి = చేసి; వ్రతముల్ = వ్రతములు; పాటించి = ఆచరించి; కామించి = కోరి; నీ = నీ; **మహనీయోజ్వల** - మహనీయ = గొప్ప; ఉజ్వల = ప్రకాశవంతమైన; **పాదరేణుకణ** - పాద = పాదముల; రేణు = ధూళి; కణ = లేశము; **సంస్పర్శాధికారంబు** - సంస్పర్శ = సోకునట్టి; అధికారంబు = అర్హతను; శ్రీమహిళారత్నము = లక్ష్మీదేవి; తొల్లి = పూర్వము; **కాంచెనిదె** - కాంచెన్ = పొందెను; ఇదె = ఇదిగో; **నేమంబేమియున్** - నేమంబు = నియమములు; ఏమియున్ = ఏమికూడ; **లేకనీ** - లేకన్ = లేకుండగనే; ఈ = ఈ యొక్క; **యహి** - అహి = సర్పము; నీ = నీయొక్క; **పాదయుగాహతింబడసె** - పాద = పాదముల; యుగ = జంట యొక్క; హతిన్ = దెబ్బలను; పడసె = పొందెను; **నేడత్యద్భుతంబీశ్వరా** - నేడు = ఇవాళ; అతి = మిక్కిలి; అద్భుతంబు = ఆశ్చర్యకరము; ఈశ్వరా = కృష్ణా.

10.1-679-ఉ.| ఒల్లరు = అంగీకరించరు; నిర్జరేంద్రపదమొల్లరు - నిర్జరేంద్ర పదము = దేవేంద్ర పదవిని; ఒల్లరు = అంగీకరింపరు; బ్రహ్మపదంబునొందఁగానొల్లరు - బ్రహ్మ = బ్రహ్మదేవుని; పదంబున = పదవు; ఒందగా = పొందుటకు; ఒల్లరు = అంగీకరించరు; చక్రవర్తిపదమొల్లరు - చక్రవర్తి = సార్వభౌమ; పదమున్ = స్థానమును; ఒల్లరు = అంగీకరింపరు; సర్వరసాధిపత్యమున్నొల్లరు - సర్వ = సమస్తమైన; రస = భూమండలమును; అధిపత్యమున్ = ఏలెడిఅధికారమును; ఒల్లరు = అంగీకరించరు; యోగసిద్ధి - యోగ = యోగసాధనలో; సిద్ధిన్ = సాఫల్యమును; మఱి = మరి; యొండు - ఒండు = ఇంకొక; భవంబులనొందనీని - భవంబులన్ = జన్మలను; ఒందనీని = పొందనియ్యని; నీ = నీ యొక్క; సల్లలితాంఘ్రిరేణువుల - సత్ = ప్రశస్తమైన; లలిత = మనోజ్ఞమైన; అంఘ్రి = పాద; రేణువుల = ధూళితోడి; సంగతినొందిన - సంగతిన్ = కూడికను; ఒందిన = పొందినట్టి; ధన్యులెప్పుడున్ - ధన్యులు = కృతార్థులు; ఎప్పుడున్ = ఎప్పుడైనను.

10.1-680-క.| ఘన = గొప్పదైన; సంసారాహతులగు - సంసార = సంసారపు; ఆహతులు = బారముపడినవారు; అగు = ఐన; జనులాకాంక్షింపఁగడునశక్యంబగు - జనులు = ప్రజలు; ఆకాంక్షింపన్ = కోరుకొనుటకైనన్; కడు = మిక్కలి; అశక్యంబు = అసాధ్యము; అగు = ఐన; శోభనము = మేలు; సమక్షంబుననహిగనియెందామసుఁడు - సమక్షంబునన్ = కంటికెదురుగా; అహి = ఈ సర్పము; కనియెన్ = దర్శించెను; తామసుడు = తమోగుణాన్వితుడు; రోషకలితుండయ్యున్ - రోష = కోపము; కలితుండు = కలవాడు; అయ్యున్ = అయినప్పటికి.

10.1-681-వ.| దేవా = భగవంతుడా; సకలపురుషాంతర్యామి - సకల = సమస్తమైన; పురుష = జీవులయొక్క; అంతర్యామి = లోపల వర్తించునట్టి; రూపత్వంబువలనఁబరమపురుషుండవయ్యునపరిచ్ఛిన్నత్వంబువలన - రూపత్వంబు = రూపముకలవాడవు; వలన = అగుట వలన; పరమపురుషుండవు = పరమపురుషుడవు {పురుషుడు - వ్యుత్పత్తి. పురీ శరీరేశేత ఇతి పురుషః, సకల జీవశరీరముల యందు వసించువాడు పురుషుడు}; అయ్యున్ = అయినప్పటికి; అపరిచ్ఛిన్నత్వంబు = అంఖడస్వభావము {అపరిచ్ఛిన్నము - దేశ కాల వస్తువుల చేత విభాగింపబడనిది}; వలన = వలన; మహాత్ముండవయ్యునాకాశాది - మహాత్ముండవు = మహాత్ముడవు {మహాత్ముడు - మహత్తత్వ అవ్యక్తములను మీరిన గొప్పరూపము కలవాడు }; అయ్యున్ = అయినప్పటికి; ఆకాశ = ఆకాశము; ఆది = మొదలగు; భూతసమాశ్రయత్వంబువలన - భూత = పంచభూతములకు {భూత - భూమి నీరు అగ్ని వాయువు ఆకాశము అనెడి పంచభూతములు ఆ భూతజన్యములైన జీవులు }; సమ = చక్కటి; ఆశ్రయత్వంబు = అండగానుండుతత్వము; వలన = వలన; భూతావాసుండవయ్యును - భూత = సమస్తభూతములకు; ఆవాసుండవు = నివాసమైనవాడవు; అయ్యును = అయినప్పటికి; భూతమయత్వంబువలన - భూత = సమస్త భూతముల; మయత్వంబు = నిండి యుండు తత్వము; వలన = వలన; భూతశబ్దవాచ్యుండవయ్యుఁగారణాతీతత్వంబువలనఁబరమాత్ముండవయ్యును - భూత = భూతము అనెడి; శబ్ద = నామము చేత; వాచ్యుండవు = పలుకబడువాడవు; అయ్యున్ = అయినప్పటికి; కారణా = మూల ప్రకృతి {మూలప్రకృతి - సర్వకారణములకు కారణమైనది }; అతీతత్వంబు = మీరినలక్షణము; వలన = వలన; పరమాత్ముండవు = పరమాత్ముడవు; అయ్యును = అయినప్పటికి; జ్ఞానవిజ్ఞాన - జ్ఞాన = అపరోక్షజ్ఞానమునందు; విజ్ఞాన =

పరోక్షజ్ఞానమునందు {పరోక్షజ్ఞానము - ప్రపంచకల్పనాది రూపముకలది }; పరిపూర్ణత్వంబుగలిగి - పరిపూర్ణత్వంబు = సంపూర్ణభావము; కలిగి = ఉండి; నిర్గుణత్వనిర్వికారత్వంబువలన - నిర్గుణత్వ = త్రిగుణాతీతస్వభావము {నిర్గుణత్వము - శాంతరూపైన సత్వగుణము ఘోరరూపైన రజోగుణము మూఢరూపైన తమోగుణము ఐన త్రిగుణములు లేకపోవుట}; నిర్వికారత్వంబు = షడ్భావవికారాతీతత్వము {నిర్వికారత్వము - షడ్విధ వికారములు లేకపోవుట ( 1గర్భములోనుండుట 2పుట్టుట 3పెరుగుట 4ముదియుట 5కృశించుట 6చనిపోవుట)}; వలన = వలన; బ్రహ్మంబవయ్యుఁబ్రకృతి - బ్రహ్మంబవు = పరబ్రహ్మవు {పరబ్రహ్మ - అఖండ పరిపూర్ణ సచ్చిదానంద పరబ్రహ్మ (శ్లో. బహిర్బ్రహ్మ వృద్ధై బృహతేర్థాతోః అర్థానుగమాత్ దేశతః కాలతః వస్తుతః అపరిచ్ఛిన్నం యద్వస్తు తద్బ్రహ్మేతి భాష్యం) }; అయ్యును = అయినప్పటికి; ప్రకృతి = నీ అవ్యక్తనామశక్తియొక్క; ప్రవర్తకత్వంబువలననంతశక్తివై - ప్రవర్తకత్వంబు = సర్వవ్యాపారప్రవర్తకము {సర్వవ్యాపారప్రవర్తకము - సమస్తమైన పంచవ్యాపారముల (సృష్టి 2స్థితి 3లయ 4తిరోధాన 5అనుగ్రహములు) యందు విచిత్రముగ వ్యాపించగలుగుట}; వలనన్ = వలన; అనంతశక్తివి = అంతులేనిశక్తికలవాడువు {అనంతశక్తి - 1సర్వజ్ఞత్వ 2సర్వేశ్వరత్వ 3సర్వభోక్తృత్వ 4సర్వపాలకత్వాది సామర్థ్యములు కలిగ ఉండుట}; ఐ = అయ్యి; యప్రాకృతుండవయ్యుఁగాలచక్ర - అప్రాకృతుండవు = ప్రకృతికి అతీతుడవు; అయ్యున్ = అయినప్పటికి; కాలచక్ర = కాలావయవములను {కాలచక్రము - అఖండమై నిమేష ఘటిక దిన మాస సంవత్సరాది కాలావయవము లనెడి భేదములచే చక్ర భ్రమణయుక్తమైన కాలము }; ప్రవర్తకత్వంబువలనఁగాలుండవయ్యుఁగాలశక్తి - ప్రవర్తకత్వంబు = నడిపించెడివాడవు; వలన = అగుట వలన; కాలుండవు = అఖండకాలస్వరూపుడవు; అయ్యున్ = అయినప్పటికి; కాల = కాలము అనెడి; శక్తి = శక్తికి (సృష్టిస్థితిలయాదులకు); సమాశ్రయత్వంబువలనగాలనాభుండవయ్యు - సమ = మేలైన; ఆశ్రయత్వంబు = ఆశ్రయభూతుడగుట; వలన = వలన; కాలనాభుండవు = కాలము స్వాధీనముగ కలవాడువు ; అయ్యున్ = అయినప్పటికి; సృష్టి = సృష్టి; జీవన = స్థితి; సంహారాది - సంహార = లయ; ఆది = మొదలగునవానిని; దర్శిత్వంబువలనంగాలావయవ - దర్శిత్వంబు = చూపువాడవు; వలన = అగుట వలన; కాల = కాలము యొక్క; అవయవ = భాగములకు (నిమేష సంవత్సరాదులు) ; సాక్షివయ్యునొప్పు - సాక్షివి = సాక్షివి {సాక్షి - కాల వస్తు స్థితి స్వభావముల ప్రభావములకు లోనుగాక చూచువాడు}; అయ్యున్ = అయ్యి; ఒప్పు = ఉండునట్టి; నీకు - నీ = నీ; కున్ = కు; నమస్కరించెదము = మ్రొక్కెదము; మఱియును = ఇంకను.

10.1-682-సీ.| విశ్వంబు = జగత్తు; నీవయై - నీవ = నీవే; ఐ = అయ్యి; విశ్వంబుఁజూచుచు - విశ్వంబున్ = జగత్తును; చూచుచున్ = సాక్షివై చూచుచు; విశ్వంబుఁజేయుచు - విశ్వంబున్ = జగత్తును; చేయుచున్ = సృష్టించుచు; విశ్వమునకు - విశ్వమున్ = జగత్తున; కున్ = కు; హేతువవై - హేతువవు = కారణభూతుడవు; పంచభూతమాత్రేంద్రియములకు - పంచభూత = పంచమహాభూతములకు {పంచమహాభూతములు - 1 భూమి 2నీరు 3అగ్ని 4వాయువు 5ఆకాశము}; మాత్ర = పంచతన్మాత్రలకు {మాత్రలు, పంచతన్మాత్రలు - 1శబ్దము 2స్పర్శము 3రూపము 4రసము 5గంధము}; ఇంద్రియముల్ = జ్ఞానకర్మేంద్రియముల {దశేంద్రియములు - జ్ఞానేంద్రియములు ఐదు (కన్ను ముక్కు చెవులు నాలుక చర్మములు) కర్మేంద్రియములు ఐదు (కాళ్ళు చేతులు నోరు గుదము గుహ్యములు)}; కున్ = కు; మనః = మనస్సునకు

{మనస్సు - సంకల్ప రూపము}; ప్రాణ = దశవాయువులకు {ప్రాణములు, దశవాయువులు - పంచవాయువులు ఐదు (ప్రాణ అపాన వ్యాన ఉదాన సమానములు) పంచ ఉపవాయువులు ఐదు (నాగ కూర్మ కృకర దేవదత్త ధనంజయములు)}; బుద్ధి = బుద్ధి {బుద్ధి - నిశ్చయము రూపము}; చిత్తములకెల్లనాత్మవై - చిత్తముల = చిత్తముల {చిత్తము - సంశయ రూపము }; కిన్ = కి; ఎల్లన్ = సమస్తమునకు; ఆత్మవు = స్వరూపుడవు; ఐ = అయ్యి; మొనసి = పూని; గుణంబులనావృతమగుచు - గుణంబులన్ = త్రిగుణములచేత; ఆవృతము = కప్పబడినవాడవు; అగుచున్ = అగుచు; నిజాంశభూతమగునాత్మచయమునకనుభూతి - నిజ = నీయొక్క; అంశ = అంశములో; భూతము = ఐనవవి; అగు = అయిన; ఆత్మచయమున = సర్వజీవజాలముల; కున్ = కు; అనుభూతి = జీన్మరణాద్యనుభవములు; చేయుచు - చేయుచున్ = కలుగజేయుచు; మూఢహంకృతులచే - మూఢహంకృతుల = త్రిగుణాత్మకహంకృతులు {త్రిగుణాత్మకహంకృతులు - రాజసాహంకృతి తామసాహంకృతి సాత్వికాహంకృతి }; చేన్ = వలన; ముసుఁగుబడక - ముసుగుబడకన్ = కమ్ముకొనబడకుండగ.

10.1-682.1-తే.| నెఱిననంతుఁడవై - నెఱిన్ = పరిపూర్ణత్వముచేత; అనంతుడవు = అంతములేనివాడవు {అనంతుడు - దేశ కాల వస్తు విభాగము లేనివాడు , అంతము లేనివాడు}; ఐ = అయ్యి; దర్శనీయరుచివిగాక - దర్శనీయ = చూడదగిన; రుచివి = తగినవాడవు {రుచి - ప్రకాశము, దృశ్యప్రపంచ రూపమైన ఇదంవృత్తి }; కాక = కాకుండగ; సూక్ష్ముఁడవై - సూక్ష్ముడవు = సూక్ష్మత్వముకలవాడవు; ఐ = అయ్యి; నిర్వికారమహిమఁదనరి - నిర్వికార = షడ్వికారశూన్యత్వ; మహిమన్ = మహత్యముచేత; తనరి = ఒప్పి; కూటస్థుఁడన - కూటస్థుడు = కూటస్థుడు {కూటస్థుడు - కూటస్థము (ఎల్లకాలము ఒకే విధముగా నుండెడి తత్వము) కలవాడు, పంచమహాభూతముల సమూహమున ఉండువాడు, క్షేత్రజ్ఞుడు}; అనన్ = అనబడుతు; సమస్తంబునెఱుఁగు - సమస్తంబున్ = సమస్తమును {సమస్తము - ద్రష్ట దృక్ దృశ్య మయమైన సమస్తము}; ఎఱుగు = తెలిసియుండెడి; నీకు - నీ = నీ; కున్ = కు; మ్రొక్కెదమాలింపు - మ్రొక్క దన్ = నమస్కరించెదను; ఆలింపుము = వినుము {పంచమలములు - 1ఆణవము 2కార్మికము 3మాయికము 4మాయేయము 5తిరోధానము, చూ. వీని విస్తారములకు వివరముల దస్త్రము చూడుడు}; నిర్మలాత్మ - నిర్మలాత్మా = కృష్ణా {నిర్మలాత్మ - పంచమలములు లేని పరబ్రహ్మ స్వరూపుడు, విష్ణువు}.

10.1-683-వ.| మఱియుఁగలండు - మఱియున్ = అంతేకాక; కలండు = దేవుడున్నాడు {కలండు - దేవుడు త్రికాలములు భూత భవిష్యత్ వర్తమానములందు ఉన్నాడు }; లేఁడు - లేడు = దేవుడులేడు {లేడు - దేవుడు త్రికాలములు భూత భవిష్యత్ వర్తమానములందు లేడు }; సర్వంబునెఱుంగునించుకనెఱుంగు - సర్వంబునెఱుంగున్ = దేముడు సర్వజ్ఞడు {సర్వంబునెఱుగు - సృష్టి స్థితి లయ తిరోధాననానుగ్రములనెడి పంచకృత్యములు మొదలైనవానిని అన్నిటినిదేముడు ఎరుగును}; ఇంచుకనెఱుంగును = దేముడు కించిద్జ్ఞుడు; బద్ధుండు - బద్ధుండు = మాయకు లోబడువాడు {బద్ధుండు - ప్రకృతి పాశములచేత కట్టుబడువాడు, మాయకు లోబడువాడు }; విముక్తుండొకండనేకుఁడుననునివి - విముక్తుండు = ముక్తిపొందినవాడు {విముక్తుడు - ప్రకృతి పాశములనుండి విముక్తి పొందినవాడు}; ఒకండు = అన్యరహితుడు; అనేకుండును =

సర్వదేవతారూపకుడు {అనేకుడు - శ్రు. ఏకోదేవా బహుధానివిష్టః, ఒక్కడుగాను అనేకులుగాను ఉన్నవాడు దేవుడు}; అను = అనెడి; ఇవి = ఇవి; మొదలుగాఁగల - మొదలురగాగల = మొదలైన; వాదంబులు = మతములు, ప్రసంగములు; మాయవలననురోధింపుదురుగావున - మాయ = భ్రమ; వలనన్ = వలన; అనురోధింపుదురు = జరిపెదరు; కావున = అందుచేత; నానావాదానురోధకుండవయ్యునభిధానాభిధేయ - నానా = అనేకవిధములైన; వాదా = ప్రసంగములకు; అనురోధకుండవు = అనుకూలుడవు; అయ్యున్ = అయినప్పటికి; అభిదాన = పేర్ల యొక్క; అభిధేయ = పేర్లుగల వస్తువులయొక్క; శక్తిభేదంబులవలన - శక్తి = వస్తుగుణముల; భేదంబుల = ఎక్కువతక్కుల; వలన = చేత; బహుప్రభావప్రతీతుండవయ్యుఁజక్షురాది - బహు = అనేకవిధములైన {బహుప్రభావప్రతీతుడు - క. నానా దేహోపాధుల , నానాత్వ భ్రాంతినొంది నానీదనుచున్, నానాభిమానములచే, నానావిభవంబులాయె నారాయణుఁడే (రామస్తవరాజము)}; ప్రభావ = సర్వజ్ఞత్వాదిమహిమలచేత; ప్రతీతుండవు = ప్రసిద్ధుడవు; అయ్యున్ = అయినప్పటికి; చక్షుస్ = కన్ను; ఆది = మొదలైన; రూపంబులవలనఁబ్రమాణ - రూపంబుల = అవయవములచేత; ప్రమాణ = నిశ్చయింపబడిన; రూపకుండవయ్యు - రూపకుండవు = రూపముకలవాడవు; అయ్యున్ = అయినప్పటికి; నిరపేక్షజ్ఞానంబుగలిమింగవివయ్యు - నిరపేక్ష = సాధానానంతరాపేక్షలేని; జ్ఞానంబున్ = విజ్ఞానమును; కలిమిన్ = కలిగుండుటచేత; కవివి = స్వయంప్రకాశుడవు; అయ్యున్ = అయినప్పటికి; వేదమయనిశ్వాసత్వంబువలన - వేదమయ = వేదస్వరూపమైన; నిశ్వాసత్వంబు = నిశ్వాసకలిగియుండుట; వలనన్ = చేత; శాస్త్రయోనివయ్యు - శాస్త్ర = శాస్త్రములకు; యోనివి = జన్మస్థానమైనవాడవు; అయ్యున్ = అయినప్పటికి; సంకర్షణ = అహంకారమునకధిదేవత; వాసుదేవ = బుద్ధికధిదేవత; ప్రద్యుమ్నానిరుద్ధ - ప్రద్యుమ్న = మనస్సునకధిదేవత; అనిరుద్ధ = చిత్తమునకధిదేవత; రూపంబులవలనఁజతుర్మూర్తివయ్యు - రూపంబుల = వ్యూహరూపములుకలవాడవు; వలన = అగుట వలన; చతుర్ = నాలుగువిధములైన; మూర్తివి = వ్యూహములు కలవాడవు; అయ్యున్ = అయినప్పటికి; భక్తజనపాలకుండవయ్యునంతఃకరణ - భక్త = అనన్యభక్తిగల; జన = వారిని; పాలకుండవు = ఏలువాడవు; అయ్యున్ = అయినప్పటికి; అంతఃకరణ = మనసులోపల {అంతఃకరణము - మనోబుద్ధి చిత్తాహంకారములకు మూలమైన ప్రధానము}; ప్రకాశత్వంబుగలిగి - ప్రకాశత్వంబున్ = తెలియబడుట {ప్రకాశత్వము - శబ్ద స్పర్శాది వ్యాపారములందు ప్రవర్తించునట్లు చేయుట}; కలిగి = కలవాడవై; సేవకజన = భక్తులకు; ఫలప్రదానంబుకొఱకు - ఫల = ధర్మార్థకామమోక్షఫలములు; ప్రదానంబు = ఇచ్చుట; కొఱకున్ = కోసము; గుణాచ్ఛాదకుండవయ్యుఁజిత్తాది - గుణ = త్రిగుణములచేత; ఆచ్ఛాదకుండవు = ఆవరింపబడినవాడవు; అయ్యున్ = అయినప్పటికి; చిత్తాది = చిత్తమమున్నగువాని {చిత్తాది వర్తనములు- 1చిత్తము 2అహంకారము 3మనస్సు 4బుద్ధి రూపములైన చతురంతఃకరణముల చలన కర్తవ్య సంకల్ప నిశ్చయ వ్యాపారములు నిర్వహించునవి}; వర్తనంబులఁగానందగిన - వర్తనంబులు = వ్యాపారములచేత; కానందగిన = తెలిసికొనదగిన; గుణంబులకు - గుణంబులన్ = ఆ త్రిగుణముల ; కున్ = కు; సాక్షివై - సాక్షివి = ఎడమగానుండి చూచువాడవు; ఐ = అయ్యి; యొరులకెఱుంగరామినగోచరుండవయ్యుఁదర్కింపరాని - ఒరులకు = బ్రహ్మజ్ఞానులకంటెనితరుల; కున్ = కు; ఎఱుంగరామిన్ = తెలిసికొనశక్యముగానిచేత; అగోచరుండవు = కంటికికనబడనివాడవు; అయ్యున్ = అయినప్పటికి; తర్కింపరాని = ఇట్టిదట్టిదనిచెప్పవీలుకాని; పెంపు = మహిమ; వలననవ్యాహత - వలనన్ = వలన; అవ్యాహత = ఊహింపరాని; విహారుండవయ్యు - విహారుండవు =

మహిమలుగలవాడవు; అయ్యున్ = అయినప్పటికి; సకలకార్య = సకలకార్యములకు {సకలకార్యములు - అవ్యక్తము మహత్తత్త్వము అహంకారము పంచతన్మాత్రలు పంచభూతము అనెడి చతుర్దశ కార్యములు}; హేతువయ్యునంతఃకరణ - హేతువు = మూలకారణభూతుడవు, ఉత్పత్తి స్థానమైనవాడవు ; అయ్యున్ = అయినప్పటికి; అంతఃకరణ = చతురంతఃకరణములను {చతురంతఃకరణములు - 1చిత్తము 2అహంకారము 3బుద్ధి 4మనస్సులు}; ప్రవర్తకత్వంబువలన - ప్రవర్తకత్వంబు = నడపువాడవు; వలన = అగుట వలన; హృషీకేశుండవయ్యును - హృషీకేశుండవు = హృషీకేశుడవు {హృషీకేశుడు - చతుర్దశేంద్రియములకు (దశేంద్రియములు చతురంతఃకరణములుకు) నియామకుడు }; అయ్యును = అయినప్పటికి; సాధనవశంబుగాని - సాధన = యోగాదిసాధనలచేనైనను; వశంబుగాని = స్వాధీనముకాని, అందని; యాత్మారామత్వంబువలన - ఆత్మారామత్వంబు = ఆత్మారాముడవు {ఆత్మారామత్వము - తన యందు తానే క్రీడించుట కలిగి యుండుట}; వలన = అగుట వలన; మునివయ్యు - మునివి = మౌనశీలివి; అయ్యున్ = అయినప్పటికి; స్థూలసూక్ష్మ - స్థూల = ఆదిభౌతికము; సూక్ష్మ = ఆధ్యాత్మికము; గతులనెఱుంగుచునెందుంజెందక - గతులన్ = మార్గములందును; ఎఱుంగుచున్ = తెలిసికొనుచు; ఎందున్ = దేనియందును; చెందక = అంటక, వస్త్వంతర సంబంధము లేక; నీవు = నీవు; విశ్వంబుగాకయు - విశ్వంబున్ = ప్రపంచస్వరూపుడవు; కాకయున్ = కాకపోయినను; విశ్వంబు = ప్రపంచస్వరూపము; నీవయ్యును - నీవ = నీవే; అయ్యును = అయినప్పటికి; విశ్వభావాభావసందర్శనంబు - విశ్వ = ప్రపంచము {విశ్వభావాభావసందర్శనము - భగవంతుడు ప్రపంచోత్పత్తికి ముందు లయముతరువాత నుండువాడు కనుక ఉండుట లేకపోవుటలు రెండు చూచును}; భావ = కలిమి, సృష్టితరువాత; అభావ = లేమి, లయముతరువాత; సందర్శనము = చూచుట; చేయుచు - చేయుచున్ = చేస్తు; విద్యావిద్యలకు - విద్య = ఆత్మజ్ఞానము; అవిద్యల = ఆత్మజ్ఞానమురాహిత్యము; కున్ = కు; హేతువైన - హేతువు = కారణభూతము; ఐన = అయినట్టి; నీకుంబ్రణామంబులాచరించెదము - నీ = నీ; కున్ = కు; ప్రణామంబులు = నమస్కారములు; ఆచరించెదము = చేసెదము; అవధరింపుము = చిత్తగింపుము.

10.1-684-క.| లోకజని - లోక = జగత్తునకు; జని = బ్రహ్మరూపమున సృష్టి; స్థితి = విష్ణురూపమునపాలన; లయములుగైకొని - లయములు = శివరూపమునలయము; కైకొని = స్వీకరించి; చేయుదువు = నీవే ఆచరించెదవు; త్రిగుణకలితుండవై - త్రిగుణ = మూడుగుణములుతోడ {త్రిగుణములు - 1శాంతవృత్తిగల సత్వగుణము 2ఘోరవృత్తిగల రజోగుణము 3మూఢవృత్తిగల తమోగుణము అనెడి మూడుగుణములు}; కలితుండవు = కూడుకొన్నవాడవు; ఐ = అయ్యి; కాలాకారముననమోఘ - కాల = కాలము యొక్క {కాలము - నిమేష ప్రళయాది రూపములు కలది, సర్వము కలిగించెడిది}; ఆకారమునన్ = స్వరూపముతో; అమోఘ = వ్యర్థముకాని, తిరుగులేని; శ్రీకలితుఁడవగుచు - శ్రీ = షడ్గుణైశ్వర్యములు; కలితుడవు = కలవాడవు; అగుచున్ = అగుచు; నిచ్చ - నిచ్చన్ = అపేక్షను; చెందక = పొందక; యీశా - ఈశా = కృష్ణా {ఈశుడు - బ్రహ్మాదులను సృష్ట్యాది కార్యములందు నియమించు వాడు, విష్ణువు}.

10.1-685-క.| ఈ = ఈ కనబడుచున్న ; శాంతలుగాని = శాంతాదిసద్గుణములులేని; **తనువులీశా** - తనువులు = దేహధారి జీవులు ; ఈశా = సర్వభోక్త, కృష్ణా; **యీ** - ఈ = ఈ కనబడుచున్న ; **మూఢజాతులీ** - మూఢ = నీ స్వరూపజ్ఞానములేని; జాతులు = జన్మలు; ఈ = ఈ కనబడుచున్న; **సజ్ఞాతుల్** - సజ్ఞాతుల్ = నీ స్వరూపజ్ఞానమున్నవి; **ఈశాంత** - ఈ = ఈ కనబడుచున్న ; శాంత = శాంతాదిసద్గుణములుకల; **తనువులందుఁబ్రకాశింతువు** - తనువులు = దేహధారి జీవులు ; అందున్ = అందు; ప్రకాశింతువు = వెలిగెదవు; **ధర్మహితముగా** - ధర్మ = వర్ణాచారములకు; హితముగా = మేలుకలుగుటకు; **సుజనులలోన్** - సుజనుల = సజ్జనుల; లోన్ = అందు.

10.1-686-ఉ.| **నేరములెన్ననెక్కడివి** - నేరములు = తప్పులు (శిక్షించదగినవి); ఎన్నన్ = తరచిచూసినచో; ఎక్కడివి = ఎక్కడ ఉన్నవి; **నేముదలంచు** - నేము = మేము; తలంచు = తలచెడి; **తలంపులందులో** - తలంపులు = ఆలోచనలు; అందులోన్ = అన్నిటిలోని; **నేరుపులున్నవే** - నేరుపులు = చతురత్వములు, నేర్పులు; ఉన్నవే = ఉన్నాయా, లేవు; సుతుల = కొడుకుల; **నేరముఁదండ్రులుద్రోచిపుచ్చరే** - నేరమున్ = తప్పును; తండ్రులు = తండ్రులు; ద్రోసిపుచ్చరే = విడిచిపెట్టరా, విడిచెదరు; నేరము = తప్పు; **చేయువారి** - చేయు = చేసెడి; వారిన్ = వారిని; **ధరణీపతులొక్కకమాటుగావరే** - ధరణీపతులు = రాజులు; ఒక్కొక్క = ఒక్కొక్క; మాటు = సారి; కావరే = క్షమించరా; **నేరముగల్గు** - నేరము = తప్పు; కల్గు = చేసినట్టి; **మద్విభుని** - మత్ = మా యొక్క; విభుని = భర్తను; **నేడిటఁగావఁగదే** - నేడు = ఇవాళ; ఇటన్ = ఇక్కడ; కావగదే = కాపాడుము; కృపానిధీ = దయాసాగరా, కృష్ణా.

10.1-687-శా.| **బాలుండీతఁడు** - బాలుండు = అమాయకుడు; ఈతడు = ఇతను; **మంచివాఁడనుచుఁజెప్పన్రాము** - మంచివాడు = యోగ్యుడు; అనుచున్ = అని; చెప్పన్ = చెప్పుటకు; రాము = వచ్చినవారముకాము; క్రూరుండు = చెడ్డమనసుకలవాడు; **దుశ్శీలుండౌనవునైన** - దుశ్శీలుండున్ = చెడునడవడికగలవాడు; ఔనవున్ = అవును; ఐనన్ = అయినప్పటికి; నేము = మేము; **సుభగశ్రీఁబాసి** - సుభగ = అయిదవతనమును; శ్రీన్ = సంపదను; పాసి = తొలగి; వైధవ్య = వైధవ్యమునెడి; **దుష్టాలంకారముఁబొందనోడెదమనాథాలాపమాలింపవే** - దుష్ట = చెడ్డ; అలంకారమున్ = అలంకారహీనమును; పొందన్ = పొందుటకు; ఓడెదము = భయపడుచున్నాము; అనాథ = నీవుతప్పదిక్కులేనివారి; ఆలాపమున్ = వేడ్కోనుటను; ఆలింపవే = వినుము; చాలున్ = ఇక చాలును; **నీపద** - నీ = నీ యొక్క; పద = అడుగుల; తాండవంబు = లయబద్దప్రక్షేపములు; **పతిబిక్షంబెట్టి** - పతిబిక్షన్ = భర్త అనెడి బిక్షను; పెట్టి = అనుగ్రహించి; రక్షింపవే = కాపాడుము.

10.1-688-ఉ.| **ఆకులమయ్యె** - ఆకులము = నలగినది; అయ్యెన్ = అయినది; **భోగమిదె** - భోగము = ఇతనిదేహము; ఇదె = ఇదిగో; **యౌదలలన్నియు** - ఔదలలు = పడగలు; అన్నియున్ = సర్వము; **వ్రస్సెఁబ్రాణముల్** - వ్రస్సెన్ = చిట్లెను; ప్రాణముల్ = పంచప్రాణవాయువులు; **రాకలఁబోకలంబొలిసె** - రాకలన్ = ఉఛ్వాశములు; పోకలన్ = నిశ్వాసములు; పొలిసె = క్షీణించెను; రాయిడి = బాధలు; పెట్టక = పెట్టకుండ; **మానిజేశుపై** - మా = మా యొక్క; నిజేశు = భర్త; పైన్ = మీద; నీ = నీ యొక్క; **కరుణాకటాక్షములు** - కరుణా = దయకలగిన; కటాక్షములున్ = కడగంటిచూపులను; **నిల్పఁగదే** -

నిల్పగదే = ఉంచుము; **తగనో** - తగన్ = నిండుగా; ఓ = ఓ; సమస్తలోకైకశరణ్య = కృష్ణా {సమస్తలోకైకశరణ్యుడు - సమస్తమైన చతుర్దశభువనములను ఒక్కడే ఐన రక్షకుడు , విష్ణువు}; **యో** - ఓ = ఓ; **యభయకారణ** - అభయకారణ = కృష్ణా {అభయకారణుడు - భక్తులకు భయములేకుండ చేయుటకు హేతువు ఐనవాడు, విష్ణువు}; **యో** - ఓ = ఓ; కమలామనోహరా = కృష్ణా {కమలామనోహరుడు - కమల (లక్ష్మీదేవికి) మనోహరుడు (భర్త) విష్ణువు}.

10.1-689-ఆ.| **మమ్ముఁబెండ్లిచేయు** - మమ్ముఁన్ = మమ్ములను; పెండ్లిచేయుము = పెళ్ళిచేయుము, కూర్చుము; మా = మా యొక్క; ప్రాణవల్లభు = భర్త యొక్క; **ప్రాణమిచ్చి** - ప్రాణమున్ = ప్రాణమును; ఇచ్చి = ఇచ్చి; కావు = కాపాడుము; భక్తవరద = కృష్ణా {భక్తవరదుడు - భక్తుల కోరికలు తీర్చువాడు , విష్ణువు}; నీవు = నీవు; చేయు = చేసెడి; పెండ్లి = పెళ్ళి, శుభము; నిత్యంబు = శాశ్వతమైనది; భద్రంబు = మేలైనది; పిన్ననాటి = మా చిన్నప్పటి; పెండ్లి = పెళ్ళి; **పెండ్లి** - పెళ్ళి = పెళ్ళి అని చెప్పదగినది; కాదు = కాదు.

10.1-690-ఇం.| **నీయాన** - నీ = నీమీద; ఆన = ఒట్టు; **యెవ్వారిని** - ఎవ్వారిని = ఎవరిని; **నిగ్రహింపండా** - నిగ్రహింపడు = బాధింపడు; ఆ = మునుపటి; **యుగ్ర** - ఉగ్ర = భయంకరమైన; **పాపాకృతినందడింకన్** - పాప = పాపరూపమైన; ఆకృతిన్ = ఆకారమును; అందడు = చెందడు; ఇంకన్ = ఇకపైన; నీ = నీవు పెట్టెడి; **యాజ్ఞలోనుండెడు** - ఆజ్ఞన్ = ఆజ్ఞకు; లోన్ = లోబడి; ఉండెడున్ = ఉండగలడు; **నేటఁగోలెన్** - నేట = ఇవాళ్టి; గోలెన్ = నుంచి; మా = మా యొక్క; **యీశు** - ఈశు = భర్త; **ప్రాణంబులు** - ప్రాణంబులున్ = ప్రాణములను; **మాకునీవే** - మా = మా; కున్ = కు; ఈవే = ఇమ్ము.

10.1-691-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఇలా; తమ = వారి యొక్క; **పెనిమిటిబ్రతుకుఁగోరెడి** - పెనిమిటి = భర్త; బ్రతుకున్ = జీవించియుండుటను; కోరెడి = వేడుకొనెడి; **భుజగసతుల** - భజగ = సర్ప; సతుల = స్త్రీల; **యందు** - అందున్ = ఎడల; **శరణాగతవత్సలుండైన** - శరణాగతవత్సలుండు = శరణుచొచ్చినవారి ఎడల అనుగ్రహము కలవాడు ; ఐన = అయిట్టి; పుండరీకాక్షుండు = కృష్ణుడు; కరుణించి = దయచూపి; చరణ = పాదముల; ఘట్టనంబు = తాకిడిని, తన్నులను; చాలించి = ఆపి; **తలంగిననెట్టకేలకుఁబ్రాణేంద్రియముల** - తలంగినన్ = ఇవతలకురాగా; ఎట్టకేలకున్ = బహు ప్రయాసముతో; ప్రాణ = ప్రాణములను; ఇంద్రియములన్ = ఇంద్రియములను; **మరలంబడసి** - మరలన్ = మళ్ళీ; పడసి = వశములోనికిపొంది; చిదిసి = చితికిపోయి; **నలఁగిన** - నలగిన = నలగిపోయిన; **తలలు** - తలలున్ = పడగలను; సవరించుకొని = చక్కజేసుకొని; **వగవుగదుర** - వగపు = విచారము; కదురన్ = కలుగగా; భుజగపతి = సర్పరాజు, కాళియుడు; **జలజనయనునికినంజలిచేసి** - జలజనయనుని = పద్మాక్షుని, కృష్ణుని; కిన్ = కి; అంజలి = నమస్కారము; చేసి = చేసి; మెల్లన = మెల్లిగా; **యిట్లనియె** - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-692-చ.| **మలఁకలుమాప్రచారములు** - మలకలు = వంకరలైనవి; మా = మా యొక్క; ప్రచారములు = నడకలు; **మాముఖముల్విషవహ్నిఘోరముల్** - మా = మా యొక్క; ముఖములు = మోములు; విష = విషము అనెడి; అగ్ని = అగ్నితో; ఘోరముల్ = భయంకరమైనవి; ఖలులము = దుష్టులము; **రోషజాతులము** - రోష = కోపముతోనే; జాతులము

= పుట్టినవారము; గర్వులమేమొక - గర్వులము = అహంకారము కలవారము; మేమున్ = మేము; ఒక = కొంచమైనా; మంచివారమే = మంచివాళ్ళమా, కాదు; నళినదళాక్ష = కృష్ణా {నళినదళాక్షుడు - నళిన (తామర) దళ (రేకులవంటి) అక్షుడు (కన్నులు కలవాడు) , కృష్ణుడు}; ప్రాణులకు - ప్రాణుల్ = జంతువుల; కున్ = కు; నైజగుణంబులు - నైజ = స్వభావమువలనకలిగిన; గుణంబులు = లక్షణములు; మాననేర్చునే - మానన్ = పోవుట; నేర్చునే = సాధ్యమా, కాదు; వెలయవె = ప్రసిద్ధములుకావా, అవును; మా = మా యొక్క; వికారములు = దుష్టచేష్టలు; వింతలె = విచిత్రమైనవా, కాదు; మేలొనరించితీశ్వరా - మేలు = మంచి; ఒనరించితి = చేసితివి; ఈశ్వరా = కృష్ణా.

10.1-693-సీ.| వివిధ = నానావిధములైన; భావాకార - భావ = జననాది వికారములు; ఆకార = ఆకృతులు; వీర్యబీజాశయ - వీర్య = శక్తులు; బీజ = మూలలక్షణములు; ఆశయ = అభిప్రాయములు; జవయోని - జవ = వేగములు; యోని = జన్మస్థానములు; యుతముగా - యూతముగా = కూడుకొన్నవి; కాన్ = అయిన; జగములెల్ల - జగములు = భువనములు; ఎల్లన్ = సమస్తమును; నీవ = నీవే; చేసితి = సృష్టించితివి; మున్న = ముందుగనే; నేమా - నేము = మేము; ఆ = ఆ; జగంబులో - జగంబు = విశ్వము; లోన్ = అందు; సహజకోపనులము = కోపముతోడనేపుట్టినవారము {సహజకోపనులము - సహ (కూడా) జ (పుట్టిన) కోపనులము (కోపముకలవారము) , పాములము}; సర్పములము = పాములము, ప్రాకులాడువారము; దుర్వారమైన - దుర్వారము = దాటరానిది; ఐన = అయిన; నీ = నీ యొక్క; తోరంపు = మిక్కిలి అధికమైన; మాయ - మాయన్ = మాయను; నేమెఱిఁగి - నేము = మేము; ఎఱిగి = తెలిసికొని; దాఁటెడు - దాటెడు = దాటుటను; పనికెంతవారమంతకుఁగారణమఖిలేశ్వరుండవు - పని = చేయుట; కిన్ = కు; ఎంతవారము = అశక్తులము; అంత = సమస్తమున; కున్ = కు; కారణము = కారణభూతుడవు; అఖిలేశ్వరుండవు = సర్వనియామకుడవు; సర్వజ్ఞుఁడవు - సర్వజ్ఞడవు = అన్నితెలిసినవాడవు; నీవు = నీవు; జలజనయన = పద్మాక్ష, కృష్ణా.

10.1-693.1-తే.| మనిచెదేనిని - మనిచెదు = కాపాడెడివాడవు; ఏనినిన్ = అయినచో; మన్నించి = ఆదరించి; మనుపు = కాపాడుము; నన్ను - నన్నున్ = నన్ను; నిగ్రహించెదవేనిని - నిగ్రహించెదవు = శిక్షించెడివాడవు; ఏనినిన్ = అయినచో; నిగ్రహింపుమింక - నిగ్రహింపుము = శిక్షింపుము; ఇంక = ఇక; సర్వేశ - సర్వేశా = కృష్ణా {సర్వేశుడు - పంచకృత్యములను (సృష్టి స్థితి లయ తిరోధానానుగ్రములను) నియమించు ప్రభువు , విష్ణువు}; మాయిమ్ములెందుఁగలవు - మా = మాకు; ఇమ్ములు = నివాసములు; ఎందు = ఎక్కడ; కలవు = కలిగించెదవు; చిత్తమందున్న - చిత్తము = నీ మనసు; అందున్ = లో; ఉన్న = ఉన్నట్టి; క్రమమునఁజేయఁదగును - క్రమమునన్ = ప్రకారముగా; చేయదగును = చేయుము.

10.1-694-క.| నా = నా యొక్క; పుణ్యమేమి - పుణ్యము = అదృష్టము; ఏమి = ఏమని; చెప్పుదు = చెప్పగలను; నీ = నీ యొక్క; పాదరజంబుఁగంటి - పాద = కాలి; రజంబున్ = దుమ్మును; కంటిన్ = పొందితిని; నే - నేన్ = నేను; సనకాదుల్ = పరమఋషులు {సనకాదులు - సనకుడు సనందనుడు సనత్కుమారుడు సనత్సుజాతుడు }; నీ = నీ యొక్క; పాదరజముఁగోరుదురేపదమందున్ననైననిట - పాద = పాద; రజమున్ = ధూళిని; కోరుదురు = అపేక్షింతురు; ఏ = ఏ; పదము = స్థానము; అందున్ = లో; ఉన్ననైనన్ = ఉండినను; ఇటన్ = ఇకమీద; మేలు = మంచిదే; హరీ = కృష్ణా.

10.1-695-వ.| అని = అని; **విన్నవించిన** - విన్నవించినన్ = మనవిచేసుకొన్న; కాళియు = కాళియుని యొక్క; పలుకులు = మాటలు; **విననవధరించి** - వినన్ = అంగీకరించుటకు; అవధరించి = గ్రహించి; **కారుణ్యమానసుండైన** - కారుణ్య = దయగల; మానసుండు = మనసుగలవాడు; ఐన = అయిన; **సర్వేశ్వరుండతనికిట్లనియె** - సర్వేశ్వరుండు = కృష్ణుడు; అతని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-696-క.| **గోవర్గముతో** - గో = ఆవుల; వర్గము = సమూహము; తోన్ = తోపాటు; **మనుజులుద్రావుదురీ** - మనుజులు = మానవులు; త్రావుదురు = తాగెదరు; ఈ = ఈ; **మడుఁగునీరుఁదగదిందుండన్** - మడుగు = మడుగులోని; నీరున్ = నీటిని; తగదు = యుక్తముకాదు; ఇందున్ = ఈ మడుగునందు; ఉండన్ = ఉండుట; నీవును = నీవు; నీ = నీ యొక్క; బాంధవులును = చుట్టాలు; నీ = నీ యొక్క; వనితలు = స్త్రీలు; **సుతులుఁజనుఁడు** - సుతులు = పిల్లలు; చనుడు = వెళ్ళండి; **నేఁడంబుధికిన్** - నేడు = ఇవాళ; అంబుధి = సముద్రమున {అంబుధి - అందు (నీటికి) నిధి, కడలి}; కిన్ = కు.

10.1-697-క.| **నిను** - నినున్ = నిన్ను; నే = నేను; శాసించిన = శిక్షించిన; కథ = వృత్తాంతము; **మనమునఁజింతించి** - మనమునన్ = మనసునందు; చింతించి = విచారించుకొని; **రేపుమాపునుగీర్తించిన** - రేపుమాపు = ప్రతిదినము; కీర్తించిన = స్తుతించినట్టి; మనుజులు = మానవులు; నీ = నీ వలన; భయమును = భీతిని; **వినుమెన్నడుబొందరెందు** - వినుము = వినుము; ఎన్నడున్ = ఎప్పుడును; పొందరు = పొందరు; ఎందున్ = ఎక్కడను; **విషవిజయముతోన్** - విష = విషమును; విజయము = జయించుట; తోన్ = తోటి.

10.1-698-మ.| ఇది = ఇప్పటి; **మొదలెవ్వరైన** - మొదలు = నుంచి; ఎవ్వరు = ఎవరు; ఐనన్ = అయినను; **నరులీ** - నరులు = మానవులు; ఈ = ఈ యొక్క; **యమునాతటినీ** - యమునాతటిన్ = యమునానదివద్ద; ఈ = ఈ యొక్క; **ప్రాదంబులో** - ప్రాదంబు = మడుగు; లోన్ = అందు; వదలక = పూని; **తోఁగి** - తోగి = స్నానముచేసి; **నన్నునుపవాసముతోడఁదలంచి** - నన్నున్ = నన్ను; ఉపవాసము = నిరాహారము; తోడన్ = తోటి; తలంచి = ధ్యానించి; **కొల్చుచుంగదలక** - కొల్చుచున్ = సేవించుచు; కదలక = స్థిరముగా; **దేవతాదులకుఁగా** - దేవతలు = దేవతలు; ఆదుల = మున్నగువారి; కున్ = కు; కాన్ = అగునట్లు; **జలతర్పణమాచరించినన్** - జలతర్పణము = నీటినితృప్తికైసమర్పించుట; ఆచరించినన్ = చేసినచో; **సదమలచిత్తులై** - సత్ = మిక్కలి; అమల = నిర్మలమైన; చిత్తులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; **దురితసంఘముఁబాయుదురా** - దురిత = పాపముల; సంఘమున్ = సముదాయమును; పాయుదురు = వదలివేసెదరు; ఆ = ఆ; క్షణంబునన్ = క్షణమునందే.

10.1-699-ఆ.| **గరుడభీతి** - గరుడ = గరుత్మంతుని వలన; భీతిన్ = భయముచేత; రమణక = రమణకము అనెడి; **ద్వీపమొల్లకీ** - ద్వీపమున్ = ద్వీపముననుండుటకు; ఒల్లక = అంగీకరింపక; ఈ = ఈ యొక్క; **మడువుఁజొచ్చితీవు** - మడువున్ = మడుగును; చొచ్చితివి = ప్రవేశించితివి; ఈవు = నీవు; **మత్పదాబ్జ** - మత్ = నా యొక్క ; పద = పాదములనెడి; అబ్జ = పద్మముల; లాంఛనములు = గుర్తులు; నీ = నీ యొక్క; **తలనునుంటఁజూచి** - తలనున్ =

పడగలపైన; ఉంటన్ = ఉండుటను; చూచి = చూసి; యా - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; పక్షిరాజు = గరుత్మంతుడు; నిన్నుఁబట్టడింక - నిన్నున్ = నిన్ను; పట్టడు = పట్టుకొనడు; ఇంక = ఇకపైన.

10.1-700-వ.| అని = అని; యిట్లువిచిత్రవిహారుండైన - ఇట్లు = ఈ విధముగ; విచిత్ర = ఆశ్చర్యకరమైన; విహారుండు = వర్తనకలవాడు; ఐన = అయిన; గోపాలకృష్ణకుమారుండానతిచ్చిననియ్యకొని - గోపాల = గోపాలుడైన; కృష్ణకుమారుండు = బాలకృష్ణుడు; ఆనతిచ్చినన్ = సెలవియ్యగా, చెప్పగా; ఇయ్యకొని = అంగీకరించి; చయ్యననయ్యహీంద్రుండు - చయ్యన = శీఘ్రమే; ఆ = ఆ యొక్క; అహి = సర్ప; ఇంద్రుడు = శ్రేష్ఠుడు; తొయ్యలులుందానును - తొయ్యలులున్ = భార్యలు; తానును = అతను; నెయ్యంబుననయ్యీశ్వరునకు - నెయ్యంబునన్ = భక్తితో; ఆ = ఆ ప్రసిద్ధుడైన; ఈశ్వరున్ = కృష్ణున; కున్ = కు; నవ్యదివ్యాంబరాభరణ - నవ్య = సరికొత్త; దివ్య = భవ్యమైన; అంబర = బట్టలు; ఆభరణ = భూషణములు; రత్నమాలికానులేపనంబులు - రత్నమాలిక = రత్నాలహారములు; అనులేపంబులు = మేని పూతము; సమర్పించి = చక్కగానిచ్చి; తేఁటి - తేటి = తుమ్మెదల; తండంబులకు - తండంబుల్ = బారుల; కున్ = కు; దండ = ఆవాసము; యగు - అగు = ఐన; నీలోత్పలంబుల - నీలోత్పలంబుల = నల్లకలువల; దండ = దండను; యిచ్చి - ఇచ్చి = ఇచ్చి; పుత్ర = కొడుకులతోను; మిత్ర = స్నేహితులతోను; కళత్ర = భార్యలతోను; సమేతుండై - సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; బహువారంబులు - బహు = అనేక; వారంబులు = మార్లు; కైవారంబు - కైవారంబులు = నమస్కారములు; చేసి = చేసి; వలగొని = ప్రదక్షిణలుచేసి; మ్రొక్కి = వంగి నమస్కరించి; లేచి = లేచి; వీడ్కొని = శలవుతీసుకొని; రత్నాకరద్వీపంబునకుంజనియెనిట్లు - రత్నాకర = కడలిలోని {రత్నాకరము - రత్నములు ఉండు స్థానము, సముద్రము}; ద్వీపంబున్ = ద్వీపమున; కున్ = కు; చనియె = వెళ్ళిపోయెను.

10.1-701-క.| వారిజలోచనుఁడెవ్వరు - వారిజలోచనుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; ఎవ్వరున్ = ఎవరుకూడ; వారింపగలేని = అడ్డుకొనలేని; ఫణి - ఫణిన్ = కాళియసర్పము యొక్క; నివాసత్వంబున్ = ఉనికిని; వారించిన - వారించినన్ = పోగొట్టగా; యమున = యమునానది; సుధా = అమృతపు; వారింబొలుపారెనెల్లవారికిఁబ్రియమై - వారిన్ = నీటిని; పొలుపారెన్ = ఒప్పియుండెను; ఎల్లవారి = లోకులందర; కిన్ = కి; ప్రియము = ఇష్టమైనది; అయ్యి = అయ్యి.

10.1-702-వ.| అనినవిని - అనినన్ = అనిచెప్పగా; విని = వినినవాడై; మునీంద్రా - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్ఠుడా; యేమి = ఏ; కారణంబునఁగాళియుండు - కారణంబునన్ = నిమిత్తమై; కాళియుండు = కాళియసర్పరాజు; భుజగ = పాములకు; నివాసంబైన - నివాసంబు = ఉనికిపట్టు; ఐన = అయిన; రమణకద్వీపంబు - రమణక = రమణకమనెడి; ద్వీపంబు = దీవిని {ద్వీపము - అన్ని పక్కల హద్దులలోను నీరు ఉండెడి నేల , దీవి - ద్వీపకల్పము - 4 పక్కల నీరు ఉండి ఒకపక్క నేల ఉండెడి భూభాగము }; విడిచెనతండొక్కరుండును - విడిచెన్ = వదలిపెట్టెను; అతండు = అతను; ఒక్కరుండును = ఒక్కడు; గరుడునకేమి - గరుడున్ = గరుత్మంతుని; కిన్ = కి; ఏమి = ఏమి; తప్పుఁదలంచెనని - తప్పు = అపకారము; తలంచెను = తలపెట్టెను; అని = అని; నరవరుండడిగిన - నరవరుండు = రాజు, పరీక్షిత్తు; అడిగినన్ =

అడుగగా; **మునివరుండిట్లనియె** - ముని = మునులలో; వరుండు = ఉత్తముడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.1-703-సీ.। **సర్పభీరువులైన** - సర్ప = పాములవలన; భీరువులు = భయపడువారు; ఐన = అయిన; **జనులెల్ల** - జనులు = ప్రజలు; ఎల్లన్ = అందరు; నెలనెల = ప్రతిమాసమునందు; **సరసభక్ష్యములు** - సరస = రసవంతములైన; భక్ష్యములు = భోజనపదార్థములు; వృక్షముల = చెట్ల; **మొదల** - మొదలన్ = మొదళ్ళవద్ద; **సర్పంబులకుఁబెట్ట** - సర్పంబుల్ = పాముల; కున్ = కోసము; పెట్టన్ = పెడుతుండగా; సర్పంబులును = పాములు; మును = పూర్వము; **సర్పాంతకుఁడుదమ్ముఁజంపకుండఁబ్రతి** - సర్పాంతకుడు = గరుత్మంతుడు {సర్పాంతకుడు - పాములకు యముని వంటి వాడు, గరుత్మంతుడు}; తమ్మున్ = వాటిని; చంపకుండన్ = చంపకుండ ఉండుటకు; ప్రతి = ప్రతి ఒక్క; **మాసమునుదమ** - మాసమునున్ = నెలయందు; తమ = వాటిపాలునండి; **భాగభక్ష్యంబులా** - భాగ = ఒకవంతు; భక్ష్యంబుల్ = తినుబండారములను; ఆ = ఆ ప్రసిద్ధుడైన; **పక్షిరాజునకిచ్చి** - పక్షిరాజున్ = గరుడుని; కిన్ = కు; ఇచ్చి = సమర్పించి; **బ్రతుకుచుండ** - బ్రతుకుచుండన్ = జీవించుచుండగా; **విషవీర్యదుర్మదావిష్టుఁడై** - విష = తనవిషపు; వీర్య = అధిక ప్రభావము వలన; దుర్ = చెడ్డ; మద = గర్వము; ఆవిష్టుడు = ఆవేశించినవాడు; ఐ = అయ్యి; **కాళియుఁడహికులాంతకుని** - కాళియుడు = కాళియుడు; అహికులాంతకుని = గరుత్మంతుని {అహికులాంతకుడు - అహి (సర్పముల) కుల (సమూహమునకు) అంతకుడు (యమునివంటివాడు) , గరుడుడు}; **పాలపహరించి** - పాలున్ = వంతు, భాగమును; అపహరించి = దొంగిలించి.

10.1-703.1-తే.| **యీక** - ఈకన్ = ఈయకపోవుటచేత; తన = అతని యొక్క; **పాలిభాగమెల్లఁదినిన** - పాలి = వంతునకువచ్చిన; భాగము = ఆహార భాగమును; ఎల్లను = అంతటిని; తినిన = భక్షించగా; విని = తెలిసికొని; **ఖగేంద్రుఁడు** - ఖగేంద్రుడు = గరుత్మంతుడు {ఖగేంద్రుడు - ఖగము (పక్షి)లందు ఇంద్రుడు (శ్రేష్ఠుడు) , గరుడుడు}; కోపించి = ఆగ్రహముపొందినవాడై; వీని = ఇతని; తలలు = పడగలను; చీఱి = చీల్చేసి; చెండాడి = ఎగురగొట్టి; **భోగంబు** - భోగంబున్ = దేహమును; చించిపైచి = ముక్కలుచేసి; **ప్రాణములఁబాపివచ్చెదఁబట్టి** - ప్రాణములన్ పాపి = చంపేసి; వచ్చెదన్ = వెనుకకువచ్చెదను; పట్టి = పట్టుకొని; **యనుచు** - అనుచు = అని భావించుచు.

10.1-704-క.| అక్షీణ = పెద్దవైన {అక్షీణము - క్షీణము (తక్కువ) కానిది, పెద్దది}; కనక = బంగారము; సన్నిభ = వంటి; **పక్షయుగోద్భూత** - పక్ష = రెక్కల; యుగ = జంటచేత; ఉద్భూత = పుట్టిన; ఘోర = భయంకరమైన; పవమాన = గాలి యొక్క; మహా = అధికమైన; **విక్షేపకంపితానేక** - విక్షేప = వీచుటచేత, ఎగపుచేత; కంపిత = చలించిపోయెడి; అనేక = పెక్కులైన; **క్షోణిధరేంద్రుఁడగుచు** - క్షోణిధర = పర్వత; ఇంద్రుడు = శ్రేష్ఠములుగలవాడు; అగుచున్ = ఔతూ; **గరుడుఁడు** - గరుడుడు = గరుత్మతుడు; వచ్చెన్ = వచ్చెను.

10.1-705-ఉ.| **వచ్చిన** - వచ్చినన్ = అలారాగా; **సర్పవైరిఁగని** - సర్పవైరిన్ = గరుడుని; కని = చూసి; వ్రాలక = వెనుదీయకుండగ; లేచి = పైకిలేచి; **మహాఫణావళుల్** - మహా = గొప్ప; ఫణా = పడగల; ఆవళుల్ = సమూహమును; విచ్చి = విప్పదీసుకొని; **దృగంచలంబుల** - దృక్ = కళ్ళ; అంచలంబుల్ = కొనలనుండి; నవీన = సరికొత్త; **విషాగ్ని** - విష = విషము అనెడి; అగ్ని = నిప్పు; **కణంబులొల్కఁగానుచ్చలదుగ్రజిహ్వలు** - కణంబుల్ = రవ్వలు; ఒల్కగన్ = రాలగా; ఉత్ = మిక్కలిగా; చలత్ = ఆడుతున్న; ఉగ్ర = భయంకరమైన; జిహ్వలు = నాలుకలు; **మహోద్ధతిఁద్రిప్పుచునూర్పులందుఁగార్చిచ్చెగయంగఁబాఱి** - మహా = మిక్కుటమైన; ఉద్ధతిన్ = గర్వముతో; త్రిప్పుచున్ = తిప్పుతూ; ఊర్పులు = శ్వాసముల; అందున్ = లోనుండి; కాఱ్చిచ్చు = దావాగ్ని; ఎగయన్ = చెలరేగునట్లుగా; పాఱి = పరుగెట్టుకెళ్ళి; కఱచెన్ = కాటువేసెను; **విహగేంద్రునహీంద్రుఁడుగ్రతన్** - విహగేంద్రున్ = గరుడుని {విహగేంద్రుడు - విహగము (పక్షి)లందు ఇంద్రుడు (శ్రేష్ఠుడు), గరుడుడు}; అహి = సర్పములలో; ఇంద్రుడు = గొప్పవాడు; ఉగ్రతన్ = భీకరముగా.

10.1-706-క.| **కఱచిన** - కఱచినన్ = కాటువేయగా; భుజగము = పాము; రదములు = కోరలు; **విఱుగఁగ** - విఱగగన్ = ముక్కలుకాగా; **వదనముల** - వదనములన్ = నోళ్ళనుండి; **విషము** - విషమున్ = విషము; **వెడలఁగ** - వెడలగ = పడగా; శిరముల్ = పడగలు; **పఱియలుగనడిచె** - పఱియలుగన్ = బద్దలుకాగ; అడిచెన్ = కొట్టెను; **గరుడుఁడు** - గరుడుడు = గరుత్మంతుడు; తఱిమి = తరుముతూ; కనక = బంగారు; **రుచులుగలుగు** - రుచులు = ఛాయలు; కలుగు = కలిగిన; తన = అతని యొక్క; **డాఱెక్కన్** - డాన్ = డాపలి, ఎడమ; ఱెక్కన్ = రెక్కతోటి.

10.1-707-వ.| **ఇట్లహికులారాతిచేత** - ఇట్లు = ఇలా; అహికులారాతి = గరుడుని {అహికులారాతి - సర్పవంశమునకు శత్రువు, గరుడుడు}; చేతన్ = వలన; వ్రేటుపడి = దెబ్బతిని; వెఱచి = భయపడి; పఱతెంచి = పారిపోయి; **కాళియుండీ** - కాళియుండు = కాళీయుడు; ఈ = ఈ యొక్క; **గభీరంబైన** - గభీరమైన = మిక్కిలిలోతైన; **మడుఁగుఁజొచ్చె** - మడుగున్ = మడుగును; చొచ్చెన్ = చేరెను; **మఱియునొక్క** - మఱియున్ = ఇంక; ఒక్క = ఒక; **విశేషంబుగలదు** - విశేషంబు = ప్రత్యేకకారణము; కలదు = ఉన్నది.

10.1-708-సీ.| మున్ను = పూర్వము; సౌభరి = సౌభరి; **యను** - అను = అనెడి; ముని = ఋషి; **యీ** - ఈ = ఈ యొక్క; **ప్రాదంబునఁదపము** - ప్రాదంబునన్ = మడుగునందు; తపమున్ = తపస్సు; **చేయుచునుండ** - చేయుచుండన్ = చేయుచుండగా; **ధరణిలోననాకలిగొని** - ధరణి = భూలోకము; లోనన్ = అందు; ఆకలిగొని = ఆకలేసి; **పన్నగాంతకుఁడొకనాడు** - పన్నగాంతకుడు = గరుడుడు {పన్నగాంతకుడు - పన్నగము (పాము) లకు అంతకుడు (యముని వంటి వాడు), గరుడుడు}; ఒక = ఒకానొక; నాడున్ = దినమున; చనుదెంచి = వచ్చి; **యందుల** - అందులన్ = దానిలో; **జలచరేంద్రునొడిసి** - జలచరేంద్రున్ = చేపలరాజును; ఒడిసి = ఒడుపుగాపట్టుకొని; **భక్షించిననున్న** - భక్షించినన్ = తినివేయగా; ఉన్న = మిగిలిన; **మీనములెల్ల** - మీనములు = చేపలు; ఎల్లన్ = అన్ని; **ఖిన్నంబులై** - ఖిన్నంబులు = దుఃఖించుచున్నవి; ఐ = అయ్యి; **వగఁగ్రిస్సి** - వగన్ = విచారముతో; క్రిస్సి = చిన్నబోయి; **యున్నఁజూచి** - ఉన్నన్ = ఉండగా; చూచి = కనుగొని; **యా** - ఆ = ఆ యొక్క; **మునిరాజు** - ముని = మునులలో; రాజు = శ్రేష్ఠుడు; శోకించి =

బాధపడి; కోపించి = ఆగ్రహించి; **గరుడుఁడు** - గరుడుడు = గరుత్మంతుడు; **నేఁడాదిగాఁగనిందుఁజొచ్చి** - నేడు = ఈదినము; ఆదిగాగాన్ = మొదలుకొని; ఇందున్ = దినిని; చొచ్చి = ప్రవేశించి.

10.1-708.1-తే.| మీనంబులను = చేపలను; **మ్రింగఁజూచెనేనిఁజచ్చుఁగావుతమని** - మ్రింగన్ = తినవలెనని; చూచెనేని = యత్నించినచో; చచ్చుఁగావుతము = మరణించుగాక; అని = అని; **యుగ్రశాపమిచ్చెఁగాళియుండొక్కఁడా** - ఉగ్ర = భయంకరమైన; శాపమున్ = శాపమును; ఇచ్చెన్ = పెట్టెను; కాళియుండు = కాళీయుడు; ఒక్కడు = ఒకడుమాత్రమే; ఆ = ఆ; **శాపకథనెఱుంగునితర** - శాప = శాపము యొక్క; కథన్ = వృత్తాంతమును; ఎఱుంగున్ = తెలిసిఉండెను; ఇతర = అన్యములైన; **భుజగంబులెవ్వియునెఱుఁగవధిప** - భుజగంబులు = పాములు; ఎవ్వియున్ = ఏవికూడ; ఎఱుంగవు = ఎరుగవు; అధిప = మహారాజ.

10.1-709-వ.| అది = దాని; **కారణంబుగాఁగాళియుండా** - కారణంబుగాన్ = నిమిత్తముచేత; కాళియుండు = కాళీయుడు; ఆ = ఆ ప్రసిద్ధమైన; **మడుఁగు** - మడుగున్ = మడుగును; **చొచ్చియున్న** - చొచ్చి = చేరి; ఉన్నన్ = ఉండుటచేత; గో = గోవులను; **మనుజరక్షణార్థంబు** - మనుజ = మానవులను; రక్షణ = కాపాడుట; అర్థంబున్ = కోసము; **కృష్ణుండతని** - కృష్ణుండు = కృష్ణుడు; అతనిన్ = అతనిని; **వెడలించెను** - వెడలించెన్ = వెడలగొట్టెను; ఇట్లు = ఈ విధముగ; **దివ్యగంధాంబర** - దివ్య = బహుగొప్ప; గంధ = పరిమళలేపనములు; అంబర = వస్త్రములు; సువర్ణ = బంగారపు; **మణిగణ** - మణి = రత్నాల; గణ = సమూహముచేత; **మాలికాలంకృతుండయి** - మాలిక = హారములచేతను; అలంకృతుండు = అలంకరింపబడినవాడు; అయి = ఐ; **మడుఁగు** - మడుగున్ = మడుగునుండి; వెడలివచ్చిన = బయటకొచ్చిన; **మాధవుంగని** - మాధవున్ = కృష్ణుని; కని = చూసి; **ప్రాణలాభంబులంబొందిన** - ప్రాణలాభంబులన్ = తిరిగిదక్కినప్రాణములు; పొందిన = పొందినట్టి; **యింద్రియంబులుంబోలె** - ఇంద్రియంబులున్ = ఇంద్రియములు; పోలెన్ = వలె; **యశోదారోహిణీసమేతలయిన** - యశోదా = యశోదాదదేవి; రోహిణీ = రోహిణీదేవిలతో; సమేతలు = కూడినవారు; ఐన = అయిన; గోపికలును = గోపికాస్త్రీలు; **నందసునందాదులయిన** - నంద = నందుడు; సునంద = సునందుడు; ఆదులు = మొదలగువారు; అయిన = ఐన; గోపకులును = గొల్లలు; **మూర్ఛలంబాసి** - మూర్ఛలన్ = బాధాపరవశులగుట; పాసి = తొలగి; **తేఱితెప్పఱిలి** - తేఱి = తేరుకొని; తెప్పఱిల్లి = స్తిమితపడి; లేచి = పైకిలేచి; **పరమానందంబులంబొందిరి** - పరమానందంబులన్ = మిక్కిలసంతోషములను; పొందిరి = పొందిరి; బలభద్రుండు = బలరాముడు; **తమ్ముని** - తమ్మునిన్ = తమ్ముడిని; **యాలింగనంబుఁజేసెనప్పుడు** - ఆలింగనంబు = కౌగలించుకొనుట; చేసెన్ = చేసెను; అప్పుడు = ఆ సమయమునందు.

10.1-710-క.| ఱంకెలు = గట్టిఅరుపులు; **పైచె** - పైచెన్ = అరచినవి; **వృషభములహంకారముతోడ** - వృషభములు = ఎద్దులు; అహంకారము = గర్వము; తోడన్ = తోటి; **లేఁగలట్టిట్టుఱికెంబొంకములనొప్పె** - లేగలు = దూడలు; అట్టిట్టు = అటునిటు; ఉఱికెన్ = పరుగులుపెట్టినవి; పొంకములన్ = పొందికలతో; ఒప్పెన్ = చక్కగానున్నవి;

ధేనువులంకురితములయ్యెదరువులా - ధేనువులు = ఆవులు; అంకురితములు = చిగురించినవి; అయ్యెన్ = అయినవి; తరువులు = చెట్లు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; హరి = కృష్ణుడు; రాకన్ = వచ్చుటచేత.

10.1-711-క.| నీ = నీ యొక్క; సుతుఁడహిచే - సుతుడు = కొడుకు; అహి = పాము; చేన్ = చేతిలోనుండి; విడివడె = బయటపడెను; నీ = నీ యొక్క; సురుచిరభాగ్యమహిమ - సు = మంచి; రుచిర = మేలైన; భాగ్య = అదృష్టముయొక్క; మహిమ = ప్రభావము; నిశ్చలమనుచున్ - నిశ్చలము = చలనములేనిది; అనుచున్ = అని; భూసురులు = బ్రాహ్మణులు {భూసురులు - భూమికి దేవతలు, బ్రాహ్మణులు}; సతులుఁదారును - సతులున్ = స్త్రీలు; తారును = వారు; భాసుర = ప్రసిద్ధములైన; వచనముల - వచనములన్ = మంచి మాటలతో; నందుఁబలికిరిలేశా - నందున్ = నందుని; పలికిరి = కీర్తించిరి; ఇలేశా = రాజా {ఇలేశుడు - ఇల (భూమి)కి ఈశుడు, రాజు}.

10.1-712-శా.| నిన్నా - నిన్నున్ = నిన్ను; ఆ = ఆ యొక్క; యుగ్ర - ఉగ్ర = భయంకరమైన; భుజంగమంబుగఱవన్ - భుజంగమంబు = పాము; కఱవన్ = కాటువేయగా; నీవాపదంబొందుచున్ - నీవున్ = నీవు; ఆపదన్ = ప్రమాదమును; పొందుచున్ = చెందుతు; నన్నేమంటి - నన్నున్ = నన్ను; ఏమి = ఏమి; అంటి = అడిగితివి; తనూజ = పుత్రుడా {తనూజుడు - తనువున జనించినవాడు, పుత్రుడు}; యోడవుగదా - ఓడవు = భయపడలేదు; కదా = కదా; నా = నా; కూన = కొడుకా; నా = నా; తండ్రి = నాయనా; రావన్నాయంచు - రావు = రమ్ము; అన్నా = అయ్యా; అంచున్ = అనుచు; శిరంబుమూర్కొని - శిరంబున్ = తలను; మూర్కొని = ముద్దాడి; నిజాంకాగ్రంబుపై - నిజ = తన; అంకాగ్రంబు = ఒడి; పైన్ = మీద; నిల్పుచున్ = ఉంచుకొనుచు; కన్నీరొల్కఁగఁగౌగలించెఁదనయున్ - కన్నీరు = కన్నీళ్ళు; ఒల్కగాన్ = కారుతుండగా; కౌగలించెన్ = ఆలింగనముచేసుకొనెను; తనయున్ = పుత్రుని; గారాముతోఁదల్లిదాన్ - గారాము = గారాబము; తోన్ = తోటి; తల్లి = తల్లి; తాన్ = తాను.

10.1-713-వ.| ఇట్లు = ఇలా; పరమ = మహా; సంతోషులై - సంతోషులు = ఆనందముపొందినవారు; ఐ = అయ్యి; ఘోషజనులా - ఘోష = మందలోని; జనులు = ప్రజలందరు; ఆ = ఆ యొక్క; రేయి = రాత్రి; కాళిందీ = యమునానదీ; తటంబుననాఁకలి - తటంబుననన్ = తీరమునందు; ఆకలిన్ = ఆకలిచేత; నీరుపట్టులడస్సి - నీరుపట్టులన్ = దాహములచేత; డస్సి = బడలికచెంది; క్రుస్సి = నీరశించి; గోవులుందారునుండ నగణ్యంబగు నయ్యరణ్యంబుననొక్క - గోవులున్ = ఆవులు; తారున్ = వారు; ఉండన్ = ఉండగా; అగణ్యంబు = ఎంచరానిది; అగు = ఐన; ఆ = ఆ యొక్క; అరణ్యంబునన్ = అడవియందు; ఒక్క = ఒకానొక; దవానలంబు = కార్చిచ్చు; పుట్టి = జనించి; చుట్టుముట్టుకొని = చుట్టుముట్టి; నడురేయి = అర్థరాత్రిసమయమునందు; నిద్రింతంబైన - నిద్రితంబు = నిదురపోయినవారుగలది; ఐన = అయిన; వ్రజంబుమీఁదగదిసిననదిరిపడిలేచి - వ్రజంబు = మంద; మీదన్ = పైన; కదిసినన్ = కమ్ముకొనగా; అదిరిపడి = ఉలిక్కిపడి; లేచి = మేలుకొని; దందహ్యమానదేహులై - దందహ్యమాన = కాలుచున్న; దేహులు = శరీరముకలవారు; ఐ = అయ్యి; సకల = ఎల్ల; జనులును = ప్రజలు; మాయామనుజబాలకుండైన - మాయా = మాయచేతనైన; మనుజ =

మానవ; బాలకుండు = చిన్నపిల్లవాడు; ఐన = అయిన; హరికి - హరి = కృష్ణుని; కిన్ = కి; శరణాగతులై - శరణాగతులు = శరణుజొచ్చినవారు; ఐ = అయ్యి; యిట్లనిరి - ఇట్లు = ఇలా; అనిరి = పలికిరి.

10.1-714-మ.| అదె = అదిగో; వచ్చెన్ = వచ్చేస్తున్నది; దవవహ్ని = దావాగ్ని; ధూమకణ - ధూమ = పోగచేతను; కణ = ధూళిచేతను; కీలాభీల - కీలా = మంటలచేతను; ఆభీల = భయంకరత్వముచేతను; దుర్వారమై - దుర్వారంబు = ఆపరానిది; ఐ = అయ్యి; యిదె - ఇదె = ఇదిగో; కప్పెన్ = కమ్ముకొనెను; మమునెల్లవారినిటమీఁదేలాగు - మమున్ = మమ్ములను; ఎల్లవారిని = అందరిని; ఇట = ఇక; మీఁదన్ = పైన; ఏలాగు = ఎలాగో ఏమిటో; రక్షింపు = కాపాడుము; నీ = నీ యొక్క; పదపద్మంబుల - పద = పాదములు అనెడి; పద్మంబులున్ = పద్మములు; కాని = తప్పించి; యొండెఱుఁగమో - ఒండు = ఇతరము; ఎఱుంగము = ఎరుగము; ఓ = ఓయీ; పద్మాక్షా = కృష్ణా {పద్మాక్షుడు - పద్మములవంటి కన్నులుగలవాడు, కృష్ణుడు}; యోకృష్ణా - ఓ = ఓయీ; కృష్ణా = కృష్ణా; మ్రొక్కెదమో - మ్రొక్కెదము = నమస్కరించెదము; ఓ = ఓయీ; రామ = బలరాముడా; మహాపరాక్రమ = గొప్పపరాక్రమశాలి; దవాగ్నిన్ = కార్చిచ్చును; వేగ - వేగన్ = శీఘ్రముగా; వారింపవే = అణచివేయుము.

10.1-715-క.| నీ = నీ యొక్క; పాదంబులు - పాదంబులున్ = పాదములను; నమ్మినవాపదలెక్కడివి - నమ్మిన = నమ్ముకొన్నచో; ఆపదలు = కష్టములు; ఎక్కడివి = రానేరావు; జనులకత్యుగ్ర - జనుల్ = ప్రజల; కున్ = కు; అతి = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; మహా = అధికముగ; దీపిత = మండుచున్న; తాపజ్వలనము - తాప = అతి వేడిగల; జ్వలనము = అగ్ని; పైఁబడకుండెడి - పైన్ = మీద; పడక = కమ్ముకొనకుండ; ఉండునట్టి = ఉండెడి; విధంబు - విధంబున్ = దారిని; భావింపఁగదే - భావింపగదే = ఆలోచించుం.

10.1-716-వ.| అని = అని; ఘోషించు = మొత్తుకుంటున్నట్టి; ఘోషజనులంగరుణించి - ఘోష = మందలోని; జనులన్ = ప్రజలను; కరుణించి = దయచూపి; జగదీశ్వరుండగుననంతుడనంతశక్తియుక్తుండై - జగదీశ్వరుండు = విశ్వానికి ప్రభువు; అగు = ఐన; అనంతుండు = ఆద్యంతరహితుడు; అనంతశక్తియుక్తుండు = అంతులేనిశక్తిగలవాడు; ఐ = అయ్యి; గహనంబు = అడవినంతటను; నిండిన = ఆక్రమించిన; దావదహనంబు - దావదహనంబున్ = కార్చిచ్చును; పానంబు = తాగుట; చేసిన = చేసినట్టి; విజయగానంబు = విజయగీతము; దశదిశల - దశదిశలన్ = అన్నిపక్కలకు {దశదిశలు - దిక్కులు 4(తూర్పు, దక్షిణము, పడమర, ఉత్తరము) మూలలు 4(ఈశాన్యము, ఆగ్నేయము, నైరుతి, వాయవ్యము) పైనకింద 2, మొత్తం పది}; నిగిడెనంత - నిగిడెన్ = ప్రసరించెను; అంతన్ = అప్పుడు; రామకృష్ణులు - రామ = బలరాముడు; కృష్ణులున్ = కృష్ణుడు; గోగణ - గో = గోవుల; గణ = మందతోను; జ్ఞాతి = బంధువులతోను; సహితులై - సహితులు = కూడినవారు; ఐ = అయ్యి; మందయానంబున - మంద = మెల్లని; యానంబున = నడకతో; మందకుంజనిరిట్లు - మందకున్ = వ్రేపల్లె; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; ఇట్లు = ఈ విధముగ; రామకేశవులు - రామ = బలరాముడు; కేశవులున్ = కృష్ణుడు; గోపాలబాలవేషంబులఁగ్రీడించు - గోపాల = యాదవుల; బాల = పిల్లల; వేషంబులన్ = రూపములందు; క్రీడించు = విహరించెడి; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-717-సీ.| **దినములంతంతకు** - దినములు = పగళ్ళు; అంతకంతకు = అంతటంతటికి; **దీర్ఘంబులై** - దీర్ఘంబులు = పెద్దవి; ఐ = అగుచు; **యుండె** - ఉండెన్ = ఉండెను; **దిననాథుఁడుత్తరదిశఁజరించె** - దిననాథుడు = సూర్యుడు {దిననాథుడు - పగళ్ళకు అధిపతి, సూర్యుడు}; ఉత్తరదిశ = ఉత్తరపువైపు, ఉత్తరాయణమున; చరించెన్ = తిరుగసాగెను; **నాఁటినాటికినెండ** - నాటినాటికి = రోజురోజుకి; ఎండ = ఎండ; **నవ్యమై** - నవ్యము = కొత్తది; ఐ = అయ్యి; **ఘనమయ్యె** - ఘనము = అధికము; అయ్యెన్ = అయినది; వెచ్చని = వేడి; గాడ్పులు = ఉష్ణవాయువులు; **విసరఁజొచ్చె** - విసరన్ = వీచుట; చొచ్చెన్ = మొదలిడెను; **మేదినీరేణువుల్** - మేదినీరేణువు = ధూళిధూసరితములు; **మింటసంకులమయ్యెనేఱులుఁగొలఁకులునిగిరి** - మింటన్ = ఆకాశమునందు; సంకులము = రేగినవి; అయ్యెన్ = అయినవి; ఏఱులున్ = కాలువలు; కొలకులున్ = చెరువులు; ఇగిరి = ఎండి; **పోయెఁబానీయశాలలఁబథిక** - పోయినవి = పోయినవి; పానీయశాలలన్ = మంచినీటిపందిరులలందు; పథిక = బాటసారులు; సంఘము = సమూహము; **నిల్చెఁజప్పరంబుల** - నిల్చెన్ = నిలబడిపోతుంటిరి; చప్పరంబులన్ = మంచెపట్టులందు; **భోగిచయము** - భోగి = పాముల; చయమున్ = సమూహములు; **డాఁగెఁదరులఁగుసుమ** - డాగి = దాగుకొనెను; తరులన్ = చెట్లు; కుసుమ = పూల.

10.1-717.1-ఆ.| **చయము** - చయమున్ = గుత్తులు; **దళములతో** - దళముల = పూరేకుల; తోన్ = తోటి; **వాడె** - వాడెన్ = వాడిపోయినవి; **మిథునకోటికి** - మిథున = దంపతుల; కోటి = సమూహములు; కిన్ = కు; **రతిమెండుదోఁచెనఖిల** - రతి = భోగమలందు; మెండు = అధిక్యము; తోచెన్ = కనిపించసాగెను; అఖిల = సమస్తమైన; **జంతు** - జీవులకు = జంతువులకు; **భీష్మమైన** - భీష్మము = భయంకరమైనది; ఐన = అయిన; గ్రీష్మము = గ్రీష్మరుతువు; **రాకఁగేలి** - రాకన్ = వచ్చినప్పుడు; కేలి = కృష్ణుడ; **యడవులందుఁగేలి** - అడవుల = అడవుల; అందున్ = లో; కేలి = క్రీడగా; **సలిపె** - సలిపెన్ = గడిపెను.

10.1-718-ఆ.| **వాఁడి** - వాడి = తీక్షణమైన; **రుచులుగలుగువాని** - రుచులు = కిరణములు; కలుగువాని = ఉండువాని, సూర్యుని; **వేఁడిమి** - వేడిమి = వేడి; **గ్రీష్మకాలమందు** - గ్రీష్మకాలము = గ్రీష్మరుతువు; అందున్ = అందు; **జగముగలయఁబడియె** - జగము = లోకమున; కలయబడియె = కమ్ముకొనెను; **బ్రహ్మజనులకొఱకు** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; జనుల = ప్రజల; కొఱకున్ = కోసము; **బ్రహ్మాండఘటమునను్ష్ణరసముఁదెచ్చి** - బ్రహ్మాండ = బ్రహ్మాండమనెడి; ఘటమున = భాండమున; ఉష్ణ = వేడి అనెడి; రసమున్ = రసమును; తెచ్చి = తీసుకొచ్చి; **యునిచెననఁగ** - ఉనిచెను = ఉంచెను; అనగ = అన్నట్లుగా.

10.1-719-వ.| **ఇట్లాభీలంబైన** - ఇట్లు = ఈ విధముగ; ఆభీలంబు = భయంకరమైనది; ఐన = అయినట్టి; నిదాఘకాలంబు = వేసవికాలము; **వర్తింప** - వర్తింపన్ = రాగా; **బృందావనంబు** - బృందా = బృంద యనెడి; వనంబు = అడవి; రామ = బలరాముడు; గోవింద = కృష్ణుడు; **మందిరంబైన** - మందిరంబు = నివాసము; ఐన = అయినట్టి; **కతంబున** - కతంబునన్ = కారణముచేత; **నిదాఘకాలలక్షణంబులంబాసి** - నిదాఘకాల = వేసవికాలపు; లక్షణంబులన్ = లక్షణములను; పాసి =

విడిచి; నిరంతర = ఎడతెగని; **గిరినిపతిత** - గిరి = కొండలనుండి; నిపతిత = పడునట్టి; నిర్ఝర = సెలయేళ్ళ యందలి; శీకర = తుంపుర్ల యొక్క; పరంపరా = జల్లుచే; భాసిత = ప్రకాశించెడి; పల్లవిత = చిగురించిన; కుసుమిత = పుష్పించిన; **తరుతలంబయ్యునుదరు** - తరు = చెట్లుగల; తలంబు = ప్రదేశము; అయ్యున్ = అయ్యి; తరు = వృక్షములు; లతా = తీగలు యొక్క; కుసుమ = పూల; పరిమళ = సువాసనలు; మిళిత = కలిసిన; **మృదులపవనంబయ్యునుబవనచలిత** - మృదుల = మిక్కిలి సున్నితమైన; పవనంబు = గాలులుకలది; అయ్యున్ = అయ్యి; పవన = గాలిచేత; చలిత = కదలింపబడిన; కమల = తామర; కల్హార = ఎఱ్ఱ కలువలు కల; సరోవర = చెరువులు; **మహాగభీర** - మహా = మిక్కిలి; గభీర = లోతైన; **నదీప్రాదంబయ్యును** - నదీ = నదియందలి; ప్రాదంబున్ = మడుగు కలది; అయ్యున్ = అయ్యి; **నదీప్రాద** - నదీ = నదియందలి; ప్రాద = మడుగు యొక్క; **కల్లోలకంకణ** - కల్లోల = పెద్ద అలలవలని ; కంకణ = నీటితుంపురలవలన; **ప్రభూతపంకంబయ్యునుబంక** - ప్రభూత = బాగా ఏర్పడిన; పంకంబు = బురద కలది; అయ్యున్ = అయ్యి; పంక = బురద యందు; సంజనిత = మొలచిన; హరితాయమాన = పచ్చనగుచున్న; **తృణనికుంజబయ్యును** - తృణ = గడ్డి; నికుంజంబు = పొదలు కలది; అయ్యున్ = అయ్యి; **జనమనోరంజనంబయిన** - జన = ప్రజల; మనః = మనసులకు; రంజనంబు = ఇంపునుపుట్టించునది; అయిన = అయినట్టి; వసంతకాల = వసంతఋతువుయొక్క; **లక్షణంబులుగలిగి** - లక్షణంబులున్ = లక్షణములను; కలిగి = ఉండి; లలిత = మనోహరమైన; మృగ = జంతువులు; పక్షి = పక్షులతో; **శోభింతంబై** - శోభితంబు = ప్రకాశించునది; ఐ = అయ్యి; **యొప్పుచుండె** - ఒప్పుచున్ = అందగించి; ఉండెన్ = ఉండెను; **మఱియునందు** - మఱియున్ = ఇంకను; అందున్ = దానిలో.

10.1-720-క.| పికముల = కోకిలల; కోలాహలమును = కలకలారావము; శుక = చిలుకల; సంఘము = సమూహము యొక్క; **కలకలంబు** - కలకలంబున్ = కలకలధ్వని; సుభగ = అందమైన; మయూర = నెమళ్ళ; ప్రకరము = సమూహము యొక్క; **కేకారవమళి** - కేకా = కేకల; రవము = అరుపులు; అళి = తుమ్మెదల; నికరము = గుంపు; **రొదయునుజెలంగె** - రొదయును = ఝుంకారధ్వని; చెలగె = చెలరేగెను; **నెఱినయ్యడవిన్** - నెఱిన్ = నిండుదనముతో; ఆ = ఆ యొక్క; అడవిన్ = అడవి యందు.

10.1-721-క.| ఆతత = విస్తారమైన; యమునా = యమునానది యందలి; సరసీ = చెరువులందు; జాత = పుట్టిన; **తరంగాభిషిక్త** - తరంగ = అలలలందు; అభిషిక్త = స్నానముచేసిన; జలరుహ = పద్మమముల; **గంధోపేతానిలమడఁచె** - గంధ = పరిమళములచే; ఉపేత = కూడుకున్న; అనిలము = గాలి; అడచెన్ = అణచివేసెను; **నిదాఘాతత** - నిదాఘ = వేసవికాలపు; ఆతత = విస్తారమైన; **దావాగ్నిపీడనవ్వనమందున్** - దావగ్ని = కార్చిచ్చువంటి; పీడన్ = బాధను; ఆ = ఆ యొక్క; వనము = అడవి; అందున్ = అందు.

10.1-722-వ.| **ఇట్లామని** - ఇట్లు = ఈ విధముగ; ఆమని = వసంత; **కందువ** - కందువన్ = ఋతువు; **తెఱంగుగలిగి** - తెఱంగు = విధము; కలిగి = ఉండి; **సుందరంబైన** - సుందరంబు = అందమైనది; ఐన = అయిన; **బృందావనంబునకు** - బృందావనంబున్ = బృందావనమున; కున్ = కు; **బలకృష్ణులు** - బల = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడు; **గోవుల** -

గోవులన్ = పశువులను; రొప్పికొని = తోలుకొని; చని = వెళ్ళి; **గోపకులుందారునునొండొరులతో** - గోపకులున్ = పశువులకాపరులు; తారును = వారు; ఒండొరులతోన్ = ఒకరితోనొకరు; **నగుచుఁదెగడుచుఁజెలంగుచుఁదలంగుచు** - నగుచున్ = నవ్వుకొనుచు; తెగడుచున్ = తిట్టుకొనుచు; చెలంగుచున్ = చెలరేగిపోతూ; తలంగుచున్ = తప్పించుకొంటు; **జిఱజిఱందిరుగుచుఁదరుల** - జిఱజిఱన్ = గిరగిర; తిరుగుచన్ = తిరుగుతు; తరుల = చెట్ల; **సందులకరుగుచు** - సందులన్ = మధ్యకి; అరుగుచు = వెళుతు; **దాఁగిలిమూతలాడుచు** - దాగిలిమూతలు = దాగుడుమూతలు; ఆడుచున్ = ఆడుకొనుచు; **గీతంబులు** - గీతంబులున్ = పాటలు; **పాడుచు** - పాడుచున్ = పాడుతు; **వేణునాదంబులుఘటియించుచు** - వేణు = మురళీ; నాదంబులు = రవములు; ఘటియించుచు = చేయుచు; **నటియించుచు** - నటియించుచున్ = నాట్యములు చేయుచు; **గతులుదప్పినక్రియనొరగుచుఁగుప్పలకుఱుకుచుఁజప్పటలు** - గతులు = తెలివి; తప్పిన = తప్పుతున్న; క్రియన్ = వలె; ఒరుగుచున్ = వాలిపోతూ; కుప్పల = గుట్టలమీదనుండి; కున్ = కు; ఉఱుకుచు = దుముకుచు; చప్పటలున్ = చప్పట్లు; **గొట్టుచుఁగందుకంబులఁదట్టుచునుప్పరంబెగసి** - కొట్టుచున్ = చరచుచు; కందుకంబులన్ = బంతులను, చెండ్లను; తట్టుచున్ = కొడుతు; ఉప్పరంబు = మీదికి; ఎగసి = ఎగిరి; దర్దురంబుల = కప్పల; **చందంబున** - చందంబునన్ = వలె; **దాఁటుచునామలక** - దాటుచున్ = గెంతుతు; ఆమలక = ఉసిరిక; **బిల్వాది** - బిల్వ = మారేడు; ఆది = మున్నగు; **ఫలంబుల** - ఫలంబులన్ = పండ్లను; **మీఁటుచుఁగుటవిటపంబులుఁగదల్చుచు** - మీటుచున్ = రాల్చుచు; కుట = చెట్ల; విటపంబులన్ = కొమ్మలను; కదల్చుచున్ = ఊపుతు; **మృగంబులనదల్చుచుఁబెరల** - మృగంబులన్ = జంతువులను; అదల్చుచున్ = బెదిరించుచు; పెరలన్ = తేనెపట్టులను; **రేపుచు** - రేపుచు = రేగగొట్టుచు; **మధుమక్షికలఁజోపుచుఁదేనియలుద్రావుచు** - మధుమక్షికలన్ = తేనెటీగలను; జోపుచున్ = చెదరగొట్టుచు; తేనియల్ = తేనెలను; త్రావుచున్ = తాగుతు; సొమ్మసిలంబోవుచు = మూర్ఛిల్లుతు; **గురుశిష్య** - గురు = గురువులు; శిష్య = శిష్యులు అని; **కల్పనంబులంబనులు** - కల్పనంబులన్ = ఏర్పరచుకొనుచు; పనులున్ = గురువులుచెప్పినపనులు; **చేయుచుఁగాకపక్షధరులై** - చేయుచు = చేస్తు; కాకపక్షధరులు = పిలకలుకలవారు; ఐ = అయ్యి; **ముష్టియుద్ధంబుల** - ముష్టియుద్ధంబులన్ = కుస్తీపట్లకు; **డాయుచుఁబన్నిదంబులు** - డాయుచున్ = చేరుచు; పన్నిదంబులు = పందెములు; **చఱచుచుఁబులుగుల** - చఱచుచున్ = వేసికొనుచు; పులుగుల = పక్షులతో; **భంగినఱచుచు** - భంగిన్ = వలె; అఱచుచున్ = కూయుచు; **బహురూపంబులు** - బహు = అనేకమైన; రూపంబులున్ = బొమ్మలు; **పన్నుచునెగిరి** - పన్నుచున్ = చేయుచు; ఎగిరి = ఎగిరి; **తన్నుచు** - తన్నుచున్ = తన్నుతు; **సేవ్యసేవక** - సేవ్య = కొలవబడువాని; సేవక = కొలచెడివాని; **మిత్రామిత్రభావంబులు** - మిత్ర = స్నేహపు; అమిత్ర = శత్రుత్వపు; భావంబులున్ = అనురీతులను; **వహించుచునుత్సహించుచు** - వహించుచున్ = ధరించుచు; ఉత్సహించుచున్ = పూనుతు; **మఱియుననేకవిధంబులఁగ్రీడించిరి** - మఱియున్ = ఇంకను; అనేక = బహు; విధంబులన్ = విధములుగా; క్రీడించిరి = విహరించిరి; **అందు** - అందున్ = వానిలో.

10.1-723-క.| మా = వారల; పాలికి = మట్టుకు; **బలకృష్ణులు** - బల = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడు; **భూపాలకులంచునెగిరి** - భూపాలకులున్ = రాజులు; అంచున్ = అని; ఎగిరి = ఉత్సాహముచెంది; **బొబ్బలిడుచునా** -

బొబ్బలు = కేకలు; ఇడుచున్ = పెట్టుచు; ఆ = ఆ యొక్క; గోపాలురు = గోపాలకులు; మోతురుబ్రమదాపాదకులగుచు - మోతురు = మోయుదురు; ప్రమద = మిక్కిలిసంతోషమును; ఆపాదకులు = పొందినవారు; అగుచున్ = ఔతు; వల్లికాందోళికలన్ - వల్లికా = తీగల; ఆందోళికలన్ = అందలములందు.

10.1-724-క.| గోపకులందఱునాడుచు - గోపకులు = గొల్లవాళ్ళు; అందఱున్ = ఎల్లరు; ఆడుచున్ = నృత్యములు చేయుచు; దీపింపఁగ - దీపింపగన్ = ప్రకాశించునట్లుగా; రామవాసుదేవుల - రామ = బలరాముడు; వాసుదేవుల = కృష్ణుడు {వాసుదేవుడు - వసుదేవుని పుత్రుడు, కృష్ణుడు}; వెనుకంగైకొని - వెనుకన్ = వెంబడిని; కైకొని = పూని; పాఠక = వంది {పాఠకుడు - వంశావళి వర్ణించుచు జీవించువాడు, వంది}; గాయక = మాగధుల {గాయకుడు - బిరుదులను ఉగ్గడించి కీర్తించుచు జీవించువాడు, గాయకుడు, మాగధుడు}; రూపంబులఁబొగడుదురు - రూపంబులన్ = వలె; పొగడుదురు = స్తుతింతురు; నిరూఢాత్మకులై - నిరూఢ = మిక్కలి దృఢమైన; ఆత్మకులు = మనసుకలవారు; ఐ = అయ్యి.

10.1-725-క.| ప్రీతిన్ = ఇష్టముగా; గోపకులందఱు - గోపకులు = యాదవులు; అందఱున్ = ఎల్లరు; గీతంబులు - గీతంబులున్ = పాటలు; పాడఁదరులక్రిందను - పాడన్ = పాడుచుండగా; తరుల = చెట్ల; క్రిందను = కింద; నగుచుంజేతులుద్రిప్పుచు - నగుచున్ = నవ్వుతు; చేతులున్ = చేతులను; త్రిప్పుచున్ = తిప్పుతూ; వెడవెడ - వెడవెడన్ = కొద్దికొద్దిగా; బాతరలాడును - పాతరలు = నాట్యములు; ఆడును = చేయును; యశోదపాపండడవిన్ - యశోదపాపండు = కృష్ణుడు {యశోదపాపడు - యశోదాదేవి పిల్లవాడు, కృష్ణుడు}; అడవిన్ = అడవి యందు.

10.1-726-మ.| జలజాక్షుండును = పద్మాక్షుడు, కృష్ణుడు; రాముఁడున్ - రాముడున్ = బలరాముడు; నటనముల్సల్పంగ - నటనముల్ = నృత్యములు; సల్పంగన్ = చేయుచుండగా; గోపాలమూర్తులతో - గోపాల = గొల్లవాళ్ళ; మూర్తుల్ = రూపముల; తోన్ = తోటి; వారలఁగొల్చు - వారలన్ = వారిని; కొల్చు = సేవించెడి; నిర్జరులు - నిర్జరులున్ = దేవతలు {నిర్జరులు - జర (ముసలితనము లేనివారు), దేవతలు}; సంతోషించి = ఆనందించి; వేణుస్వనంబులుగావించుచుఁగొమ్ములూదుచు - వేణు = పిల్లనగ్రోవి; స్వనంబులు = రవములు; కావించుచున్ = ఊదుతు; కొమ్ములున్ = కొమ్ముబూరాలు; ఊదుచున్ = ఊదుతు; శిరంబుల్ద్రిప్పుచుంబాడుచున్ - శిరంబుల్ = తలలు; త్రిప్పుచున్ = ఆడించుచు; పాడుచున్ = పాటలుపాడుతు; వలనొప్పన్ = అందగించునట్లుగ; వినుతించిరప్పుడు - వినుతించిరి = స్తోత్రములు చేసిరి; అప్పుడు = ఆ సమయమునందు; నటుల్ = నాట్యగత్తెలు; వర్ణించు = వర్ణించెడి; చందంబునన్ = విధముగ.

10.1-727-వ.| ఇట్లు = ఈ విధముగ; రామకృష్ణులు - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడు; నదనదీ - నద = పడమరకుపారు యేరుల; నదీ = తూర్పుకుపారు యేరుల; తీరంబులఁగొలంకుల - తీరంబులన్ = గట్లమీద; కొలంకుల = సరస్సుల; సమీపంబుల - సమీపంబులన్ = దగ్గరలో; గిరుల - గిరులన్ = కొండ; చఱుల = చరియలందు; సెలయేఱుల = సెలయేరుల; పొంతల - పొంతలన్ = పక్కన; మడుఁగుల - మడుగులన్ = మడుగుల; చెంతలబొదలక్రేవలఁబసిమిగల -

చెంతలన్ = దగ్గర; పొదల = పొదలకు; క్రేవల = సమీపమున; పసిమి = పచ్చదనము; కల = కలిగిన; కసవుజొంపంబులఁబసుల - కసవు = గడ్డి; జొంపంబులన్ = దుబ్బులను; పసులన్ = పశువులను; మేపుచుండంబ్రలంబుడను - మేపుచుండన్ = మేపుతుండగా; ప్రలంబుడు = ప్రలంబుడు {ప్రలంబుడు - ప్ర (మిక్కిలి) లంబుడు (పొడవుగానున్న వాడు) }; అను = అనెడి; రక్కసుండుక్కుమిగిలి - రక్కసుండు = రాక్షసుడు {రాక్షసుడు - ప్రమాణము శ్లో॥ వృక్షాన్ ఛిత్వా పశూన్ హత్వా కృత్వా రుధిరకర్దమం । బ్రాహ్మణావ యమిత్యేవం మౌస్యంతే రాక్షసాః కలౌ। రాక్షసాః కలిమాశ్రిత్య జాయంతే బ్రహ్మయోనిషు। బ్రాహ్మణానేవ బాధంతే పరిత్యక్తాఖిలాగమాః॥}; ఉక్కు = బలము; మిగిలి = ఎక్కువైపోయి; గోపాలరూపంబున - గోపాల = గొల్లవాని; రూపంబునన్ = స్వరూపముతో; వచ్చి = దగ్గరకుచేరి; వారలహింసజేయదలంచుచుండనయ్యఖిలదర్శనుండగు - వారలన్ = వారిని; హింస = చంపి; చేయన్ = వేయవలెనని; తలంచుచున్ = అనుకొనుచు; ఉండన్ = ఉండగా; ఆ = ఆ యొక్క; అఖిల = సమస్తమును; దర్శనుండు = చూచువాడు; అగు = ఐన; సుదర్శనధరుండెఱింగియునెఱుంగని - సుదర్శనధరుండు = కృష్ణుడు {సుదర్శన ధరుండు - సుదర్శనము అను చక్రాయుధము ధరించువాడు , విష్ణువు}; ఎఱింగియున్ = తెలిసినను; ఎరుంగని = తెలియనివాని; తెఱంగున - తెఱంగునన్ = విధముగ.

10.1-728-క.| ఆ = ఆ; రామునిసహజన్ముఁడు - రామునిసహజన్ముడు = కృష్ణుడు {రామునిసహజన్ముడు - బలరాముని యొక్క సోదరుడు, కృష్ణుడు}; రారమ్మని - రారమ్ము = తొందరగారా {రాముడు - శ్రు ॥ రమంతే యోగినోనంతే సత్యానందే చిదాత్మని। ఇతి రామ పదేనాసౌ పరబ్రహ్మాభియతే , పరమానందమునిచ్చెడి పరబ్రహ్మ}; అని = అని; వానిఁజీరి - వానిన్ = అతనిని; చీరి = పిలిచి; రాకంబోకన్ = ఇటునటుతిరుగునప్పుడు; గారాము = గారాబము; చేసి = చేసి; మెల్లన - మెల్లనన్ = మెల్లిగా; పోరామి = చెలిమి; యొనర్చెఁబిదపఁబొరిగొనుకొఱకున్ - ఒనర్చెన్ = చేసెను; పిదపన్ = తరువాత; పొరిగొను = చంపుట; కొఱకున్ = కోసము.

10.1-729-వ.| ఇట్లు = ఈ విధముగ ; ప్రలంబునితోఁజెలిమి - ప్రలంబుని = ప్రలంబాసురుని; తోన్ = తోటి; చెలిమి = స్నేహము; చేయుచుఁగృష్ణుండు - చేయుచున్ = చేస్తు; గోపాలకులకు - గోపాలకుల్ = గొల్లవారి; కున్ = కింద; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-730-ఆ.| మనకుఁబ్రొద్దుపోదు - మన = మనము అందరి; కున్ = కి; పొద్దుపోదు = కాలక్షేపమగుటలేదు; మనమిందఱము - మనము = మనము; ఇందఱుమున్ = ఈ అందరము; రెండు = రెండు (2); గములవారమగుచుఁగందుకముల - గముల = పక్షములుకట్టిన; వారము = వారలము; అగుచున్ = ఔతు; శిలలు - శిలలున్ = రాళ్ళను; గుఱులు = లక్ష్యములుగా; చేసి = చేసికొని; చేరి = కూడి; క్రీడింతము = ఆడుకొనెదము; రండు = రండి; వలయు - వలయున్ = పొందవలెను; జయపరాజయములు - జయ = గెలుపు; పరాజయములున్ = ఓటములు.

10.1-731-వ.| అని = అని; యిట్లుపలికి - ఇట్లు = ఈ విధముగ ; పలికి = చెప్పి; తానును = అతను; బలభద్రుండునుబెన్నుద్దులై - బలభద్రుండును = బలరాముడు; పెన్ = పెద్ద; ఉద్దులు = ఉద్దులు, జతగాడు; ఐ = అయ్యి; యితర - ఇతర = మిగిలిన; వల్లవులెల్లనుద్దించుకొని - వల్లవుల = గొల్లవాళ్ళను; ఎల్లను = అందరిని; ఉద్దించుకొని = జతపర్చుకొని; చిఱుద్దులై - చిఱు = చిన్న; ఉద్దులు = జతగాళ్ళు; ఐ = అయ్యి; వచ్చిన = రాగా; సమంబుగ - సమంబుగన్ = సరిసమానముగా; విభజించికొని - విభజించుకొని = పంచుకొని; రెండు = రెండు (2); గములవారై - గముల = పక్షముల; వారు = వారుగా; ఐ = ఏర్పరచుకొని; మార్గంబులందుఁదృణ - మార్గంబులందు = దారులమ్మట; తృణ = గడ్డి; దారు = కర్రలు; శిలా = రాళ్ళతో; కల్పితంబులగు - కల్పింతంబులు = ఏర్పరచుకొన్నవి; అగు = ఐన; గుఱులొడ్డి - గుఱులు = లక్ష్యములను; ఒడ్డి = పన్నుకొని; కందుక = బంతులు, చెండ్లు; శిలాది - శిల = రాళ్ళు; ఆది = మున్నగు; ప్రక్షేపణంబుల - ప్రక్షేపణంబులన్ = విసరుటచేత; లక్ష్యంబులఁదాఁక - లక్ష్యంబులన్ = లక్ష్యములను; తాకన్ = తగులునట్లుగా; వైచి = విసిరి; జయపరాజయ - జయ = గెలుపు; పరాజయ = ఓటములను; నిర్ణయంబులుగైకొని - నిర్ణయంబులున్ = నిశ్చయములు; కైకొని = చేసుకొని; వాహ్యవాహక - వాహ్య = మోయబడువాడు; వాహక = మోయువాడు అను; లక్షణంబులనిర్జితులు - లక్షణంబులన్ = పద్ధతిప్రకారము; నిర్జితులు = ఓడినవారు; జేతలవహించి - జేతలన్ = గెలిచినవారిని; వహించి = మోయుచు; క్రీడించుచు - క్రీడించుచున్ = ఆడుకొనుచు; బలరామునికి - బలరాముని = బలరాముడి; కిన్ = కి; వాని = అతని యొక్క; చందంబు - చందంబున్ = విధమును (కపటము); రహస్యంబుననెఱింగించి - రహస్యంబునన్ = రహస్యముగా; ఎఱింగించి = తెలిపి; పసులంబిల్చుచు - పసులన్ = గోవులను; పిల్చుచున్ = పిలిచికెళ్ళుతు; భాండీరకంబను - భాండీరకంబు = భాండీరకము; అను = అనెడి; వటంబుజేరిరా - వటంబున్ = మర్రిచెట్టును; చేరిరి = చేరిరి; ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; క్రీడయందుఁ - క్రీడ = ఆట; అందున్ = లో; శ్రీదామనామధేయండైనగోపకుండు - శ్రీదామ = శ్రీదాముడు అనెడి; నామధేయుండు = పేరుగలవాడు; ఐన = అయిన; గోపకుండు = గోపాలుడు; శ్రీకృష్ణుని = కృష్ణుని; వహించె - వహించెన్ = మోసెను; భద్రసేనుండు = భద్రసేనుడనువాడు; వృషభునెక్కించుకొనియె - వృషభున్ = వృషభుడనువానిని; ఎక్కించుకొనియె = ఎక్కించుకొనెను; బలభద్రుండు = బలరాముడు; ప్రలంబునారోహించెనప్పుడు - ప్రలంబున్ = ప్రలంబుని; అధిరోహించెన్ = ఎక్కెను; అప్పుడు = అప్పుడు.

10.1-732-మ.| వనజాక్షున్ = పద్మాక్షుని, కృష్ణుని; బలిమిన్బలాఢ్యుఁడు - బలిమిన్ = బలముతో; బలాఢ్యుడు = మిక్కిలిబలముకలవాడు; తృణావర్తుండు = తృణావర్తుడు; మున్మింటికింగొనిపోఁజాలక - మున్ను = ఇంతకుముందు; మింటి = ఆకాశమున; కిన్ = కు; కొనిపోన్ = తీసుకుపోవుటకు; చాలక = సమర్థుడుగాక; చిక్కినాఁడతని - చిక్కినాడు = చిక్కుపోయాడు; అతనిన్ = అతనిని; నాకున్ - నా = నా; కున్ = కుకూడ; మోవరాదంచునా - మోవన్ = మోయుట; రాదు = వల్లకాదు; అంచున్ = అని; ఆ = ఆ యొక్క; దనుజారిన్ గొనిపోఁదలంపక - దనుజారిన్ = కృష్ణుని {దనుజారి - దనుజ (రాక్షసులకు) అరి (శత్రువు) , విష్ణువు}; కొనిపోన్ = తీసుకుపోవలెనని; తలంపక = అనుకొనకుండా; వడిన్ = వేగముగా; దైత్యేశుఁడయ్యాటలోఁగొనిపోయెన్ - దైత్య = రాక్షసుల; ఈశుడు = ప్రభువు; ఆ = ఆ యొక్క; ఆట = క్రీడ; లోన్ = అందు; కొనిపోయెన్ = తీసుకెళ్ళెను; గిరి - గిరిన్ = ఎల్లను, కొండను; దాఁటి - దాటి = దాటేసి;

**రామునఖిలక్రూరక్షయోద్దామునిన్** - రామున్ = బలరాముని; అఖిల = సమస్తమైన; క్రూర = క్రూరులను; క్షయ = నశింపజేసెడి; ఉద్దామునిన్ = అధికుడిని.

10.1-733-వ.| ఇట్లు = ఈ విధముగా; **క్రీడాకల్పిత** - క్రీడా = ఆటలందు; కల్పిత = ఏర్పరచుకొన్న; **వాహనుండయిన** - వాహనుండు = మోసెడివాడు; అయిన = ఐన; **ప్రలంబుండు** - ప్రలంబుడు = ప్రలంబుడు; **బలభద్రునింగొని** - బలభద్రునిన్ = బలరాముని; కొని = తీసుకొని; **పోవుచు** - పోవుచున్ = వెళ్ళుచు.

10.1-734-మ.| గురు = పెద్ద; **శైలేంద్ర** - శైల = పర్వతములలో; ఇంద్ర = శ్రేష్ఠమైనదానితో; సమాన = సరితూగెడి; **భారుఁడగునా** - భారుండు = బరువు కలవాడు; అగున్ = ఐన; ఆ = ఆ యొక్క; గోపాలకున్ = గొల్లవానిని; మోవలేక = మోయలేనివాడై; **రయోద్రేకము** - రయోద్రేకమున్ = మిక్కిలివడిగాపోవుట; మాని = వదలిపెట్టి; **దైత్యుఁడు** - దైత్యుడు = రాక్షసుడు; **నరాకారంబు** - నర = మానవుని; ఆకారంబున్ = స్వరూపమును; చాలించి = వదలిపెట్టి; భీకర = భయంకరమైన; **దైత్యాకృతినేగె** - దైత్య = రాక్షసుని; ఆకృతిన్ = స్వరూపముతో; ఏగెన్ = వెళ్ళెను; **హేమకటకాకల్పంబుతో** - హేమ = బంగారు; కటక = కడియముల యొక్క; ఆకల్పంబు = అలంకారము; తోన్ = తోటి; **రాముతో** - రాము = బలరాముని; తోన్ = తోటి; **మురువొప్పంగఁదటిల్లతేందుయుతజీమూతంబు** - మురువు = మురిపము, అందము; ఒప్పంగ = కలుగునట్లుగా; తటిల్లత = మెరుపుతీగ; ఇందు = చంద్రుడితో; యుత = కూడిన; జీమూతంబు = మేఘము; చందంబునన్ = వలె.

10.1-735-ఉ.| **మోసములేక** - మోసము = వంచన, ప్రమాదము; లేక = లేకుండగ; **వానిపెనుమూఁపుననుండుచునా హలాయుధుండా** - వాని = అతని; పెను = పెద్ద; మూపునన్ = భుజముపై; ఉండుచున్ = ఉండి; ఆ = ఆ ప్రసిద్ధుడైన; హలాయుధుండు = బలరాముడు; ఆ = ఆ యొక్క; **సమయంబునంగనియె** - సమయంబునన్ = సమయమునందు; కనియెన్ = కనుగొనెను; హాటక = బంగారపు; రత్న = రత్నాల; కిరీట = కిరీటము; **కుండలోద్భాసిత** - కుండల = చెవికుండలములతో; ఉత్ = మిక్కిలి; భాసితున్ = ప్రకాశించుచున్న; మస్తకున్ = శిరము కలవానిని; భ్రుకుటి = బొమముడిచేత; భాసుర = ప్రకాశించునట్టి; దారుణ = భయంకరమైన; **నేత్రునుగ్రదంష్ట్రా** - నేత్రున్ = కన్నులు కలవానిని; ఉగ్ర = భయంకరమైన; దంష్ట్రా = దంతములు; **సహితుంబ్రలంబునురుశౌర్యవిలంబు** - సహితున్ = కలిగిన వానిని ; ప్రలంబున్ = ప్రలంబుని; ఉరు = మిక్కిలి; శౌర్య = శూరత్వముచేత; విలంబున్ = అతిశయించినవానిని; **మదావలంబునిన్** - మద = మదమును; అవలంబునిన్ = అవలంభించినవానిని.

10.1-736-వ.| కని = చూసి; **నక్తంచరుండని** - నక్తచరుండు = రాక్షసుడు {నక్తంచరుడు - నక్తము (రాత్రి) చరుడు (చరించువాడు), రాక్షసుడు}; అని = అని; **యించుక** - ఇంచుక = కొద్దిగా; శంకించి = అనుమానించి; **వెఱవక** - వెఱవకన్ = బెదిరిపోకుండా.

10.1-737-క.| కడువడిఁదను - కడు = మిక్కిలి; వడిన్ = వేగముగా; తనున్ = అతను; దివికింగొని - దివి = ఆకాశమున; కిన్ = కు; కొని = తీసుకొని; వడిఁజనియెడు - వడిన్ = వేగముగా; చనియెడు = పోతున్న; దనుజుని = రాక్షసుని; శిరము - శిరమున్ = తల; వ్రయ్యన్ = బద్దలగునట్లుగా; హలధరుండడరి - హలధరుండు = బలరాముడు {హలధరుడు - హలము నాగలి అనెడి ఆయుధము ధరించువాడు, బలరాముడు}; అడరి = విజృంభించి; పటు = తీవ్రమైనది; చటులతరమగు - చటులతరము = మిక్కిలికఠినమైనది {చటులము - చటులతరము - చటులతమము }; అగు = ఐన; పిడికిట - పిడికిటన్ = పిడికిలితో; వెసఁవిసరి - వెసన్ = వడిగా; విసరి = విసిరి; పొడిచె - పొడిచెన్ = కొట్టెను; బిఱుసునన‌లుకన్ - బిఱుసునన్ = కఠినత్వముతోటి; అలుకన్ = కోపముతోటి.

10.1-738-క.| హలధరు - హలధరున్ = బలరాముని; బలుపిడికిటహతిఁదల - బలు = బలమైన; పిడికిట = పిడికిలి; హతిన్ = పోటుతో; తల = శిరస్సు; పగిలిన - పగిలినన్ = బద్దలుకాగా; రుధిర = రక్తపు; జలము = ద్రవము; తనువివరములందొలఁక - తనువివరములన్ = నవరంధ్రములనుండి {తనువివరములు - నేత్రములు రెండు శోత్రములు రెండు నాసారంధ్రములు రెండు నోరు ఒకటి మలమూత్ర విసర్జక రంధ్రములు రెండు మొత్తం ఈ తొమ్మిది దేహమునందలి రంధ్రములు, నవరంధ్రములు}; ఒలకన్ = కారగా; మొఱయిడుచు - మొఱ = మొర్రో యని అరుచుట; ఇడుచున్ = చేయుచు; దనుజుఁడు - దనుజుడు = రాక్షసుడు; బలరిపు = ఇంద్రుని {బలరిపుడు - బలాసురుని శత్రువు, ఇంద్రుడు}; పవినిహత - పవిని = వజ్రాయుధముచేత; హత = కొట్టబడిన; నగము = పర్వతము; పగిదింబడియెన్ - పగిదిన్ = వలె; పడియెన్ = పడిపోయెను.

10.1-739-మత్త.| మేలుమేలుగదయ్య - మేలుమేలు = బాగుబాగు; కద = కదా; అయ్య = నాయనా; రాముఁడు - రాముడు = బలరాముడు; మేటి = గొప్ప; రక్కసునొక్కఁడున్ - రక్కసున్ = రాక్షసుని; ఒక్కడున్ = ఒంటరిగా; నేలఁగూలిచెనొక్క - నేలగూల్చెన్ = చంపెను; ఒక్క = ఒకేఒక్క; పోటున - పోటునన్ = గుద్దుతో; నేడు = ఇవాళ; విస్మయమంచు - విస్మయము = ఆశ్చర్యకరము; అంచున్ = అనుచు; గోపాలకుల్ గని - గోపాలకుల్ = గొల్లవాళ్ళు; కని = చూసి; చచ్చి = మరణించి; వచ్చిన = తిరిగిబతికిన; భ్రాతఁగన్న - భ్రాతన్ = సోదరుని; కన్న = కనుగొనిన; విధంబునంజాల - విధంబునన్ = విధముగా; చాలన్ = మిక్కిల; దీవనలిచ్చి - దీవనలు = ఆశీర్వచనములు; ఇచ్చి = ఇచ్చి; రాముని = బలరాముని; సత్కరించిరి = గౌరవించిరి; వేడుకన్ = సంతోషముతో.

10.1-740-క.| బలవంతుఁడగు - బలవంతుడు = మిక్కలిబలముకలవాడు; అగు = ఐన; ప్రలంబుఁడు - ప్రలంబుడు = ప్రలంబుడు; బలుముష్టిన్ - బలు = బలరాముని; ముష్టిన్ = పిడికిటిపోటుతో; నిహతుఁడైన - నిహతుడు = చచ్చినవాడు; ఐన = అయిన; బ్రతికితిమనుచున్ - బ్రతికితిమి = ఆపదనుండిబైటపడితిమి; అనుచున్ = అనుచు; బలసూదనాది - బలసూదన = ఇంద్రుడు {బలసూదనుడు - బలాసురుని సంహరించిన వాడు, ఇంద్రుడు}; ఆది = మున్నగు; దివిజులు = దేవతలు; బలుపైఁగుసుమముల - బలు = బలరాముని; పైన్ = మీద; కుసుమముల = పూల; వాన = వర్షము; పరఁగించిరొగిన్ - పరగించిరి = వ్యాపింపజేసిరి; ఒగిన్ = శీఘ్రముగా.

10.1-741-వ.| ఇట్లు = ఈ విధముగా ; గోపకులు = గోపాలకులు; **క్రీడింప** - క్రీడింపన్ = ఆడుకొనుచుండగా; **గోవులంతంతంగాంతారంబున** - గోవులు = ఆవులు; అంతంతన్ = అంతటంతట; కాంతారంబునన్ = అడవిలో; వింత = ఆశ్చర్యకరములైన; కసవులు = గడ్డి; **మెసవుచు** - మెసవుచున్ = మేయుచు; **మేఁతపడినొండడవికి** - మేతన్ = మేయుటందు; పడి = మునిగిపోయి; ఒండు = ఇంకొక; అడవి = అడవి; కిన్ = కి; దూరంబు = ఎక్కువదూరము; చని = వెళ్ళి; **యందు** - అందున్ = దానిలో; **దవదహనపవన** - దవదహన = కార్చిచ్చు యొక్క; పవన = గాలి; **సంస్పర్శంబు** - సంస్పర్శంబున్ = తగులుటను; సైరింపక = ఓర్చుకొనలేక; కంపించి = భయముతో వణకిపోయి; **దప్పినొప్పుచెడి** - దప్పిన్ = దాహముతో; ఒప్పుచెడి = స్థిమితముతప్పి; **ఘోషించిన** - ఘోషించినన్ = అరవగా.

10.1-742-శా.| ఆ = ఆ యొక్క; **గోపాలకులందఱుంబసుల** - గోపాలకులు = గోపకులు; అందఱున్ = ఎల్లరు; పసుల = పశువుల; **కుయ్యాలించి** - కుయ్ = అరుపులను; ఆలించి = విని; **కౌమారకేళీ** - కౌమార = పిల్లల; కేళీ = ఆటలందు; **గాఢత్వము** - గాఢత్వమున్ = ఆసక్తిని; మాని = విడిచిపెట్టి; **గోఖుర** - గో = ఆవుల; ఖుర = గిట్టల; **రదాళిచ్ఛిన్న** - రద = దంతములచేత; ఛిన్న = నలిగిపోయిన; **ఘాసంబుతో** - ఘాసంబు = గడ్డి; తోన్ = తోటి; **బాగై** - బాగు = చక్కగా; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **పథంబునంజని** - పథంబునన్ = దారిని; చని = వెళ్ళి; **దవాపన్నంబుగాకుండ** - దవ = కార్చిచ్చుచేత; ఆపన్నంబు = ఆపదలోపడినవి; కాకుండ = కాకుండగా; వేవేగన్ = మిక్కిలివేగముగా; **గోగణమున్** - గో = పశువుల; గణమున్ = సమూహమును; **మరల్చిరటవీ** - మరల్చి = మరలించిరి; అటవీ = అడవి; వీధిన్ = దారమ్మట; **జవంబొప్పఁగన్** - జవంబు = వడి; ఒప్పగన్ = కలుగునట్లుగా.

10.1-743-క.| జలధర = మేఘము వంటి ; **గభీరరవమున** - గభీర = గంభీరమైన; రవమునన్ = ధ్వనితో; **నళినదళాక్షుండుదమ్ము** - నళినదళాక్షుడు = శ్రీకృష్ణుడు; తమ్ము = వాటిని; **నామాంకములంబిలిచిన** - నామ = పేర్లు అనెడి; అంకములన్ = గురుతులతో; పిలిచినన్ = పిలువగా; విని = విని; **ప్రతిఘోషణములుజేయుచుఁ బసులుదిరిగె** - ప్రతిఘోషణములున్ = మారుపలుకటకైఅరచుట; చేయుచున్ = చేస్తు; పసులు = పశువులు; తిరిగెన్ = వెనుదిరిగెను; **ముదముననధిపా** - ముదమునన్ = సంతోషముతో; అదిపా = రాజా.

10.1-744-వ.| **అంతనవ్వనంబున** - అంతన్ = అంతట; ఆ = ఆ యొక్క; వనంబునన్ = అఢవి యందు; **దైవయోగంబునంబుట్టినగార్చిచ్చు** - దైవయోగంబునన్ = దైవికముగా; పుట్టిన = కలిగినట్టి; కార్చిచ్చు = అడవిఅంటుకొనుట; బిట్టు = అధికముగా; **విసరెడి** - విసెరెడి = వీచు; **కరువలివలన** - కరువలి = గాలి; వలన = వలన; **మిన్నుముట్ట** - మిన్ను = ఆకాశమును; ముట్టన్ = తాకునట్లు; **మిట్టిపడి** - మిట్టి = మీదికెగసి; పడి = వేగముతోటి; గట్టు = గుట్టలు; **చెట్టనక** - చెట్టు = చెట్లు; అనకన్ = లెక్కచేయకుండ; దరికొని = అంతటరగుల్కొని; **యట్టె** - అట్టె = అలాగే; **క్రాలుచుఁజుట్టుకొని** - క్రాలుచున్ = ప్రవర్తిల్లుచు; చుట్టుకొని = ఆవరించుకొని (నాలుగు పక్కలనుండి); **పరవంగని** - పరవన్ = వ్యాపించుచుండగా; కని = చూసి; పల్లటిల్లిన = దిగులుచెందిన; **యుల్లంబులతో** - ఉల్లంబుల్ = మనసుల; తోన్ = తోటి; **వల్లవులెల్లఁదల్లడిల్లి** - వల్లవులు = గొల్లవాళ్ళు; ఎల్లన్ = అందరు; తల్లడిల్లి = మిక్కలిభయపడి; **సబలుండైన** - సబలుండు =

మంచిబలముకలవాడు; ఐన = అయిన; **హరికి** - హరి = కృష్ణుని; కిన్ = కి; మృత్యుభీతుల = మరణభయము కలవారి; **రీతింజక్క** - రీతిన్ = వలె; చక్కన్ = చక్కగా; మ్రొక్కి = నమస్కరించి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగా; అనిరి = పలికిరి.

10.1-745-క.| **అభ్రంకష** - అభ్రన్ = ఆకాశమును; కష = ఒరసికొనుచున్న; **ధూమాయిత** - ధూమ = పొగలచేత; ఆయిత = విస్తరింపబడిన; విభ్రాంత = చెదరిపడిపోతున్న; **మహాస్ఫులింగవిసరోగ్రశిఖా** - మహా = గొప్ప; స్ఫులింగ = నిప్పురవ్వల యొక్క; విసర = సమూహములతోటి; ఉగ్ర = భయంకరమైన; శిఖా = మంటలచేత; విభ్రష్ట = మిక్కలిచెడిపోయి; **దగ్ధలోకాదభ్రంబై** - దగ్ధ = కాలిపోయిన; లోకా = లోకమునంతటను; అదభ్రంబు = పెరిగిపోయినది; ఐ = అయ్యి; **వచ్చెఁజూడు** - వచ్చెన్ = వచ్చినది; చూడు = చూడుము; దవశిఖి = దావాగ్ని; కృష్ణా = కృష్ణుడా.

10.1-746-శా.| నీ = నీ; **చుట్టాలకునాపదల్ గలుగునే** - చుట్టాల్ = బంధువుల, చెందినవారి; కున్ = కి; ఆపదల్ = కష్టములు; కలుగునే = కలుగునా, కలుగవు; **నేమెల్ల** - నేము = మేము; ఎల్లన్ = అందరము; **నీవారమన్యాచారంబులెఱుంగమీశుడవు** - నీ = నీకుచెందిన; వారము = వారలము; అన్య = ఇతర; ఆచారంబున్ = మతములను; ఎఱుంగము = తెలియము; ఈశుడవు = ప్రభువవు; **మాకాభీల** - మా = మా అందరకు; కున్ = కు; ఆభీల = భయంకరమైన; దావాగ్ని = కార్చిచ్చు; **నేడే** - నేడు = ఇవాళ; ఏ = ఏ; **చందంబుననింక** - చందంబునన్ = విధముగా; ఇక = మరి; **దాఁటుదుము** - దాటుదుము = దాటగలము; **మమ్మీక్షించి** - మమ్ము = మమ్ములను; ఈక్షించి = చూసి; **రక్షింపవన్నా** - రక్షింపవు = కాపాడుము; అన్నా = నాయనా; చంద్రాభ = చంద్రునివంటిచల్లనివాడ; విపన్నులన్ = ఆపదపొందినవారిని; **శిఖివితానచ్ఛన్నులన్** - శిఖి = మంటల; వితానత్ = సమూహముచేత; ఛన్నులన్ = ఆవరింపబడినవారిని; **ఖిన్నులన్** - భిన్నులన్ = దుఃఖించుచున్నవారిని.

10.1-747-వ.| అని = అని; **విన్నవించిరంత** - విన్నవించిరి = చెప్పుకొనిరి; అంతన్ = పిమ్మట.

10.1-748-ఉ.| **బంధుజనంబుచేతనిటు** - బంధు = చుట్టముల; జనంబు = సమూహము; చేత = చేత; ఇటున్ = ఇలా; **ప్రార్థితుఁడై** - ప్రార్థితుడు = వేడుకొనబడినవాడు; ఐ = అయ్యి; హరి = కృష్ణుడు; **విశ్వరూపుడో** - విశ్వరూపుడు = కృష్ణుడు {విశ్వరూపుడు - సమస్తమైన విశ్వము తన రూపమైన వాడు , విరాట్ పురుషుడు, విష్ణువు}; ఓ = ఓ; **బంధువులార** - బంధువులారా = ఓహో చుట్టములు; మీ = మీ యొక్క; **నయనపంకజముల్** - నయన = కన్నులు అనెడి; పంకజముల్ = పద్మములను; **ముకుళింపుఁడగ్నినీ** - ముకుళింపుడు = మూయుడు; అగ్ని = కార్చిచ్చును; ఈ = ఈ; **సంధినడంతు** - సంధిన్ = లోపున; అడంతున్ = అణచివేసెదను; **నేననినఁజక్కన** - నేను = నేను; అనినన్ = అని చెప్పగా; చక్కనన్ = చక్కగా; **వారలునట్ల** - వారలు = వారు; అట్ల = అలాసే; **చేయుఁడున్** - చేయుడన్ = చేయగా; బంధుర = ఆవరించినట్టి; **దావపావకముఁబట్టి** - దావపావకమున్ = కార్చిచ్చును; పట్టి = పట్టుకొని; **ముఖంబునఁద్రావె** - ముఖంబునన్ = నోటితో; త్రావెన్ = తాగెను; **లీలతోన్** - లీల = ఒక విలాసము; తోన్ = తోటి.

10.1-749-వ.| ఇట్లు = ఈ విధముగా ; నిజయోగ - నిజ = స్వంత, తనయొక్క; యోగ = యోగబలముయొక్క; వైభవంబున - వైభవంబునన్ = గొప్పదనముచేత; దావదహనంబుఁబానంబుచేసి - దావదహనంబున్ = కార్చిచ్చును; పానంబుచేసి = తాగి; నిమిష = కనురెప్పపాటు; మాత్రంబున - మాత్రంబునన్ = కాలములోనే; గోపకులనందఱ - గోపకులన్ = గోపాలకులను; అందఱన్ = అందరిని; భాండీరకవట - భాండీరక = భాండీరకము అనెడి {భాండీరకము - ఒక రకమైన కుంభము (కుండ), నవద్వారకలిత దేహమనువచ్చు }; వట = మఱ్ఱిచెట్టు {వటవృక్షము - సాంసారమునకు గుర్తు }; సమీపంబునకుందెచ్చి - సమీపంబున్ = వద్ద; కున్ = కు; తెచ్చి = తీసుకొచ్చి; విడిచిన - విడిచినన్ = వదలిపెట్టగా; వారు = వారు; వికసితనయనకమలులై - వికసిత = బాగాతెరుచుకొన్న; నయన = కన్నులు అనెడి; కమలులు = పద్మములుకలవారు; ఐ = అయ్యి; కృష్ణుని = కృష్ణుని; యోగమాయాప్రభావంబుననెరగలిచిచ్చు - యోగ = యోగబలముయొక్క; మాయా = మహిమ యొక్క; ప్రభావంబునన్ = ప్రభావమువలన; ఎరగలిచిచ్చు = దావాగ్ని; మ్రగ్గెనని - మ్రగ్గెను = నశించెను; అని = అని; యగ్గించుచుఁదమ - అగ్గించుచున్ = స్తుంతించుచు; తమ = వారి యొక్క; మనంబులందు - మనంబుల్ = మనసుల; అందున్ = లోపల.

10.1-750-క.| కార్చిచ్చార్చు - కార్చిచ్చు = దావాగ్నిని; ఆర్చు = ఆర్పివేసెడి; పటుత్వము = సామర్థ్యము; నేర్చునె = సంపాదించగలడా, లేడు; నరుఁడొకఁడు - నరుడు = మానవుడు; ఒకడు = మరింకొంకడు; శౌరి = కృష్ణుడు {శౌరి - శూరుని మనుమడు, కృష్ణుడు}; నేఁడిదె - నేడు = ఇవాళ; ఇదె = ఇదిగో; కార్చిచ్చార్చి - కార్చిచ్చు = దావాగ్నిని; ఆర్చి = ఆర్పివేసి; మనలఁరక్షింపఁగ - మనలన్ = మనలను; రక్షింపగన్ = కాపడుటను; నేర్చెనితండజుఁడో - నేర్చెన్ = చేయగలిగెను; ఇతండు = ఇతను; అజుడో = బ్రహ్మదేవుడుకాని; హరియొ = విష్ణుమూర్తికాని; నిటలాక్షుండో = పరమశివుడుకాని (అయ్యుండవచ్చు).

10.1-751-వ.| అని = అని; వితర్కించిరంతఁగృష్ణుండు - వితర్కించిరి = ఆలోచించుకొనిరి; అంతన్ = అప్పుడు; కృష్ణుండు = కృష్ణుడు; సాయాహ్న = సాయంకాల; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; రామ = బలరామునితో; సహితుండై - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; వంశనాళంబు - వంశనాళంబున్ = పిల్లనగ్రోవిని; పూరించుచు - పూరించుచున్ = ఊదుతు; గోపగణజేగీయమానుండై - గోప = గోపకుల; గణ = సమూహముచేత; జేగీయమానుండు = పొగడబడుతున్నవాడు; ఐ = అయ్యి; గోష్ఠంబు - గోష్ఠంబున్ = వ్రేపల్లెను; ప్రవేశించెనప్పుడు - ప్రవేశించెన్ = చేరెను; అప్పుడు = ఆ సమయమునందు.

10.1-752-క.| కమలాక్షునొద్దనుండని - కమలాక్షున్ = పద్మాక్షుని, కృష్ణుని; ఒద్దన్ = దగ్గర; ఉండని = ఉండనట్టి; నిమిషము = రెప్పపాటు కాలము; యుగశతముగాఁగ - యుగ = యుగములు; శతము = నూరు; కాగన్ = అయినట్లు; నెగడిన = అనిపించెడి; గోప = గోపికా; ప్రమదలు - ప్రమదుల = స్త్రీలు; సంభ్రమముననా - సంభ్రమమునన్ = వేగిరపాటుతో; ఆ = ఆ ప్రసిద్ధుడైన; కమలాక్షునిఁజూచి - కమలాక్షుని = పద్మాక్షుని, కృష్ణుని; చూచి = చూసి;

ముదముఁగనిరి - ముదమున్ = సంతోషమును; కనిరి = పొందిరి; మహీశా - మహీశ = రాజా {మహీశుడు - మహి (భూమి, రాజ్యము)నకు ఈశుడు (ప్రభువు), రాజు}.

10.1-753-వ.| ఆసమయంబున - ఆసమయంబునన్ = అప్పుడు; గోపకులిండ్లకడనున్న - గోపకులు = గోపాలురు; ఇండ్ల = నివాసముల; కడన్ = వద్ద; ఉన్న = ఉన్నట్టి; వృద్ధకాంతాజనంబులకు - వృద్ధ = ముసలి; కాంతా = స్త్రీ; జనంబులు = సమూహముల; కున్ = కు; రామకృష్ణుల - రామ = బలరాముని; కృష్ణుల = కృష్ణుడు యొక్క; చిత్రచరిత్రంబులు - చిత్ర = వింతైన; చరిత్రంబులున్ = వర్తనములను; చెప్పిన - చెప్పినన్ = చెప్పగా; విని = విని; వారు - వారున్ = వారు; వారిని = వారిని (బలకృష్ణులను); కార్యార్థులై - కార్యార్థులు = ఏదోపనికోసమై; వచ్చిన = వచ్చినట్టి; వియచ్చరవరులని - వియచ్చర = దేవతా {వియచ్చరులు - వియత్ (ఆకాశమున) చరులు (చరించువారు), దేవతలు}; వరులు = శ్రేష్ఠులు; అని = అని; తలంచిరంత - తలంచిరి = భావించిరి; అంత = అంతట.

10.1-754-సీ.| పూర్వవాయువులు - పూర్వ = తూర్పుకువీచెడి; వాయువులు = గాలులు; ప్రభూతంబులై - ప్రభూతంబులు = హెచ్చినవి; ఐ = అయ్యి; వీచెఁబడమటనింద్రచాపంబుదోఁచెఁబరివేష - వీచెన్ = వీచినవి; పడమటన్ = పశ్చిమదిక్కునందు; ఇంద్రచాపంబున్ = ఇంద్రధనుస్సు; తోచెన్ = కనబడెను; పరివేష = గుడికట్టుటతో {గుడికట్టుట - ఆకాశమునందు సూర్యునిచుట్టు ఏర్పడెడి ప్రకాశవంతమైన తెల్లని చక్రాకారము తయారగుట }; యుక్తమై - యుక్తము = కూడినది; ఐ = అయ్యి; భానుమండలమొప్పె - భాను = సూర్య; మండలము = బింబము; ఒప్పెన్ = అందగించినది; మెఱుపులుత్తరదిశ - మెఱుపులు = మెరుపులు; ఉత్తర = ఉత్తరపు; దిశన్ = దిక్కునందు; మెఱవఁదొడగె - మెఱవన్ = మెరియుట; తొడగెన్ = సాగెను; దక్షిణగాములై - దక్షిణ = దక్షిణపువైపు; గాములు = పోవునవి; ఐ = అయ్యి; తనరె - తనరెన్ = అతిశయించినవి; మేఘంబులు = మబ్బులు; జలచరానీకంబు - జలచర = జలచరముల; అనీకంబు = సమూహములు; సంతసించెఁజాతకంబుల - సంతసించెన్ = సంతోషించినవి; చాతకంబుల = చాతకపక్షుల, వానకోకిల; పిపాసలు = దప్పికలు; కడపలఁజేరెఁగాంతారవహ్నుల - కడపలజేరెన్ = తుదముట్టెను; కాంతారవహ్నుల = కార్చిచ్చుల; గర్వమడఁగె - గర్వము = అతిశయము; అడగెన్ = అణగిపోయెను.

10.1-754.1-ఆ.| నిజకరాళివలన - నిజ = తన యొక్క; కర = కిరణముల; ఆళి = సమూహముల; వలన = చేత; నీరజబంధుండుదొల్లి - నీరజబంధుండు = సూర్యుడు {నీరజబంధుడు - నీరజము (కలువపూల)కు బంధువు ఐనవాడు , సూర్యుడు}; తొల్లి = ఇంతకుముందు; పుచ్చుకొనిన - పుచ్చుకొనిన = తీసుకొన్నట్టి; తోయమెల్ల - తోయము = నీరు; ఎల్లన్ = అంతటిని; మరలనిచ్చుచుండె - మరలన్ = తిరిగి; ఇచ్చుచుండెన్ = ఇచ్చుచుండెను; మహిఁగర్షకానంద - మహిన్ = భూలోకమునందు; కర్షక = రైతుల, సేద్యగాండ్ర; ఆనంద = సంతోషమునకు; కందమైన - కందము = మూలము; ఐన = అయిన; వానకందువందు - వాన = వర్ష; కందువ = ఋతువు; అందున్ = అందు.

10.1-755-క.| **వర్షాకాలభుజంగుఁడు** - వర్షాకాల = వర్షఋతువు అనెడి; భుజంగుడు = విటుడు; **హర్షముతోనిడిన** - హర్షము = సంతోషము; తోన్ = తోటి; ఇడిన = పెట్టిన; **నవనఖాంకములనియుత్కర్షింప** - నవ = నూతనమైన; నఖాంకములు = నఖక్షతములు {నఖక్షతములు - గిల్లుటచేత చర్మముపై ఏర్పడు గోటి గుర్తు }; అని = అని; ఉత్కర్షింపన్ = పొగడునట్లుగా; **భూమిసతిపైఁ** - భూమి = భూమి అనెడి; సతి = స్త్రీ; పైన్ = మీద; **కర్షకహలరేఖలమరె** - కర్షక = సేద్యగాని; హల = నాగలి, నాగేటి; రేఖలు = చాళ్ళు; అమరె = అమరి ఉన్నాయి; **గహనాంతములన్** - గహన = అడవి; అంతములన్ = చివరలయందు.

10.1-756-క.| చెలువుడు = ప్రియుడు; **ప్రావుట్కాలుఁడు** - ప్రావుట్కాలుడు = వర్షఋతువు అనెడి పురుషుడు ; **పొలసినఁబులకించు** - పొలసిన = చేరరాగా; పులకించు = గగుర్పాటునొందు; భూమి = నేల; **పులకములనఁగా** - పులకములు = గగుర్పాటులు; అనగా = అన్నట్లుగా; మొలచి = మొలిచి; తలలెత్తి = నిటారుగానిలబడి; **నిక్కుచు** - నిక్కుచున్ = బిగువుకలిగి ఉండి; **సలలితగతిఁజాలువారె** - సలలిత = మిక్కలిమనోజ్ఞముగా; జాలువారెన్ = మొగ్గతొడగెను; **సస్యములధిపా** - సస్యములు = పైర్లు; అధిపా = రాజా.

10.1-757-వ.| **మఱియుఁజటులపవన** - మఱియున్ = ఇంకను; చటుల = గట్టి; పవన = గాలులచేత; **చలితంబులై** - చలితంబులు = కదల్చబడినవి; ఐ = అయ్యి; **మిన్నుదన్ని** - మిన్ను = ఆకాశమును; తన్ని = అంటి; **లెక్కకుమిక్కిలియై** - లెక్కకుమిక్కిలి = లెక్కలేనన్ని; ఐ = అయ్యి; **ఱెక్కలుగల** - ఱెక్కలు = రెక్కలు; కల = కలిగిన; **నీలగిరుల** - నీల = నల్లని; గిరుల = కొండల; **సిరుల** - సిరులన్ = చక్కదనములను; మీఱి = మించిపోయి; కాఱుకొని = నలుపెక్కి; తెఱపిపడక = ఎడతెగక; **నిబిడంబులై** - నిబిడంబులు = దట్టమైనవి; ఐ = అయ్యి; శిశిరకిరణ = చంద్రుని యొక్క; **తరణిమండలంబుల** - తరణి = సూర్యుని యొక్క {తరణి - అంధకారమునుండి తరింపజేయువాడు, సూర్యుడు}; మండలంబుల = బింబముల; **చొప్పుదప్పించి** - చొప్పు = చక్కదనములను; తప్పించి = మరుగుపరచి; **విప్పుగలిగి** - విప్పు = విస్తారము; కలిగి = ఉండి; **చదలుగప్పుకొనిన** - చదలు = ఆకాశమును; కప్పుకొనిన = కమ్ముకొన్న; **లీలంగ్రాలు** - లీలన్ = విధముగా; నీల = నల్లని; మేఘంబులును = మబ్బులు; **మేఘవిముక్తంబులై** - మేఘ = మేఘములనుండి; విముక్తంబులు = విడువవబడినవి; ఐ = అయ్యి; **జలదసమయవిటుండు** - జలదసమయ = వర్షఋతువు అనెడి; విటుండు = విటుడు; **సరసగతి** - సరస = సరసములాడు; గతిన్ = విధముగ; **ధరణిసతియురమ్మున** - ధరణిన్ = నేల అనెడి; సతి = స్త్రీ యొక్క; ఉరమునన్ = రొమ్ములపై; దర్పించి = విజృంభించి; **నేర్పునసమర్పించు** - నేర్పునన్ = ప్రౌఢత్వముతో; సమర్పించు = ఉంచెడి; **కర్పూరఖండంబుల** - కర్పూర = కర్పూరపు; ఖండంబుల = పలుకుల; **వడువునఁబుడమింబడు** - వడువునన్ = వలె; పుడమిన్ = నేలపై; పడు = పడుచున్నట్టి; **కరకలునుగరకానుగతంబులై** - కరకలును = వడగండ్లు; కరక = వడగండ్లను; అనుగతంబులు = వెంబడించునవి; ఐ = అయ్యి; **యసిత** - అసిత = నల్లని; **భోగిభోగంబుల** - భోగి = పాముల యొక్క; భోగంబుల = దేహముల; **బాగున** - బాగునన్ = వలె; **నీలమణిమాలికా** - నీలమణి = నీలాల; మాలికా = దండల; **విశేషంబుల** - విశేషంబులన్ = ఒకరకముల; **విధంబుననెడపడక** - విధంబునన్ = వలె; ఎడపడక = ఎడతెగక; పడు =

వర్షించు; **సలిలధారలును** - సలిల = నీటి; ధారలును = ధారలు; ధారాధర = మేఘముల నుండి; విగళిత = జారుతున్న; విమల = స్వచ్ఛములైన; **సలిలంబులందోఁగుచు** - సలిలంబులన్ = మంచినీటి యందు ; తోఁగుచున్ = తడియుచు; **మదజలాభిషిక్త** - మదజల = మదజలముచేత; అభిషిక్త = మిక్కిలతడిసిన; మాతంగంబుల = ఏనుగుల; **నొఱగుననుండు** - నొఱగునన్ = విధముగ; ఉండు = ఉండెడి; **కొండలునుగొండల** - కొండలున్ = కొండలు; కొండల = కొండల; **తుదలనుండి** - తుదల = కొనల; నుండి = నుండి; **గండశైలంబులపైఁబడి** - గండశైలంబులన్ = బండరాళ్ళ; పైన్ = మీద; పడి = పడి; **వికీర్యమాణంబులగు** - వికీర్యమాణంబులు = చెదురుచున్నవి; అగు = ఐన; **గిరినిర్ఝరంబుల** - గిరి = కొండల యందలి; నిర్ఝరంబులన్ = సెలయేళ్ళ యొక్క; శీకరంబులును = తుంపరలు; **శీకరపరంపరల** - శీకర = తుంపరల; పరంపరలన్ = జడితో; **చౌదుకులు** - చౌదుగులు = చెమ్మలు; **మడుగులుగొనినఁబిదపిదనగుచుఁజిదుకుచిదుకుమను** - మడుగులగొని = చెరువులుకట్టి; పిదపిదనగుచున్ = బురబురదగా ఔతు; చిదుకుచిదుకు = చిదుకు చిదుకు; అను = అనెడి; రొంపులును = బురదలు; **రొంపులుగ్రొచ్చి** - రొంపులున్ = బురదలలో; గ్రొచ్చి = పెల్లగించి; **క్రచ్చరనుచ్చలితంబులై** - క్రచ్చెరన్ = వేగముగా; ఉచ్చలితంబులు = మైకెగయునవి; ఐ = అయ్యి; మెదలి = కొద్దిగా కదిలి; కదలి = వెడలి; పాఱెడి = ప్రవహించి; **యేఱులునుసేఱులవెంట** - ఏరులును = ప్రవాహములు; ఏరుల = ప్రవాహముల; వెంటన్ = వెనుక; గఱులు = రెక్కలు; త్రిప్పుచు = కదల్చుచు; **గములుగొని** - గములు = గుంపులు; కొని = కట్టి; **క్రొన్నీటికెదురునడచు** - క్రొత్త = కొత్త; నీటి = నీటి ప్రవాహముల; కిన్ = కు; ఎదురు = ఎదురుగా; నడచు = ఈదెడి; మీనంబులును = చేపలు; మీననయనల = అందగత్తెల {మీననయన - మీన (చేపలవంటి) నయన (కన్నులు కలామె), సుందరి}; మేనుల = దేహముల; మెఱుంగు = కాంతులు; నొంపు = చక్కదనముల; **పెంపు** - పెంపున్ = అధిక్యమును; సైరింపక = ఓర్వలేక; కంపించి = వణికిపోయి; తిరిగి = వెనుదిరిగి; **సురిఁగి** - సురిగి = దాగి; చనియెడు = పోవునట్టి; **కరణి** - కరణిన్ = విధముగా; **మేఘుమధ్యంబులంబొలసి** - మేఘు = మబ్బుల; మధ్యంబులన్ = నడుమ; పొలసి = కనబడి; మలసి = వ్యాపించి; **నిలువక** - నిలువకన్ = నిలువకుండా; మరలిచను = మాయమగు; **క్రొమ్మెఱుంగులును** - క్రొత్త = నూతనమైన; మెఱుంగులును = మెరుపులు; మెఱుంగుల = మెరుపుల; **తెఱంగునఁదెఱవలు** - తెరంగునన్ = వలె; తెఱవలు = స్త్రీలు; **పురుషులందగిలి** - పురుషులన్ = పురుషులతో; తగిలి = లగ్నమై, నిలకడగకూడి; **నిలువరని** - నిలువరు = ఉండరు; అని = అని; **జనులకెఱుంగ** - జనుల్ = ప్రజల; కున్ = కి; ఎఱుంగ = తెలియునట్లు; నలువ = బ్రహ్మదేవుడు; మొఱయిడిన = మొత్తుకొన్న; **వడువున** - వడువునన్ = విధముగ; **మొరయునుఱుములునునుఱుములకులికిపడక** - మొరయు = ధ్వనించునట్టి; ఉఱుములును = ఉరుములు; ఉఱుముల్ = ఉరుముల; కున్ = కి; ఉలికిపడక = బెదిరిపోక; **కికురుపొడుచుచుఁబింఛంబులు** - కికురుపొడుచుచన్ = మెడలు తిప్పుతు ; పింఛంబులున్ = పింఛములను; కొంచెంబులుజేయక = ముడుచుకొనకుండ; **విప్పిదెప్పరంబుగ** - విప్పి = విప్పారించి; తెప్పరంబుగన్ = అధికముగ; **రొప్పుచు** - రొప్పుచున్ = కేకలువేయుచు; నర్తనంబులు = నాట్యములు; చేయు = చేయునట్టి; మయూరంబులును = నెమళ్ళు; **మయూరఘోషంబులు** - మయూర = నెమళ్ళ; ఘోషంబులు = కేకలు; **భీషణంబులై** - భీషణంబులు = భయంకరములుగ; ఐ = అయ్యి; **చెవులు** - చెవులున్ = చెవులకు; **సోఁకిననసూనంబులైన** - సోకినన్ = తగులగానే; అనూనంబులు = తక్కువకాని, అధికమైన; **మానంబులనాసలు** - మానంబులన్ = శీలములమీద; ఆసలు = ఆపేక్షలు; చెడి = పోయి; **యొండొరులకుంగ్రిందుపడి** - ఒండొరుల = రెండవవారి;

కున్ = కి; క్రిందుపడి = కిందపడి; క్రందుకొను = అతిశయించెడి; **విరహిజనులును** - విరహి = విరహముగల; జనులును = ప్రజలు; **జనులకు** - జనుల్ = మానవుల; కున్ = కు; **రేపుమాపని** - రేపుమాపు = పగలురాత్రి; అని = అనెడిభేదము; **రూపింపరాక** - రూపింపన్ = చెప్పుటకు; రాక = అనువుగాక; మాలతీ = జాజి; కుసుమ = పూల; విసర = సమూహముల యొక్క; వికసన = విరిసినట్లు; **విదితావసానంబులగు** - విదిత = తెలియుట; అవసానంబులు = ముగిసినవి; అగు = ఐన; **దుర్దినంబులును** - దుర్ = చెడ్డ; దినంబులును = రోజులు; దినావసాన = సాయంకాల; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు; **మినుకుమినుకుమని** - మినుకుమినుకు = మినుకుమినుకు; అని = అని; **మెఱయుచుందిరుగు** - మెఱయుచున్ = ఆరివెలుగుతు; తిరుగు = మెలగునట్టి; ఖద్యోతంబులును = మిణుగురు పురుగులును; ఖద్యోత = సూర్యుడు; **సందర్శనంబుగోరుచునుడుగక** - సందర్శనంబున్ = చక్కగాకనబడుటను; కోరుచును = అపేక్షించుచు; ఉడుగకన్ = తగ్గకుండ; **విడువకగురియు** - విడువకన్ = వదలకుండ; కురియు = వర్షించెడి; **జడింబడి** - జడిన్ = జల్లులందు; పడి = చిక్కుకొని; వలిగొని = చలిపెట్టి; **వడఁకుచునశనయత్నంబులు** - వడకుచున్ = వణికిపోతు; అశన = వంటవండెడి; ప్రయత్నంబులున్ = ప్రయత్నములను; వర్జించి = విడిచిపెట్టి; ఖర్జూర = ఖర్జూరము, పేరీతల; **జంబూఫల** - జంబు = నేరేడు; ఫల = పండ్లను; **భక్షణంబుల** - భక్షణంబులన్ = తినుటచేత; **దేహసంరక్షణంబులాచరించు** - దేహ = శరీర; సంరక్షణంబులు = పోషించుకొనుటలు; ఆచరించు = చేసెడి; వనచరులును = అడవిమనుషులు; **వనచరానందకారిణులై** - వనచర = అడవిమనుషులకు; ఆనంద = ఆనందమును; కారిణులు = కలిగించెడివారు; ఐన = అయినట్టి; **వారరమణులరుచిననవరత** - వారరమణుల = వేశ్యల; రుచిన్ = వలె; అనవరత = ఎల్లప్పుడు; భుజగ = విటులనెడి మిన్నాగులతో; **సమేతలగు** - సమేతలు = కూడినవి; అగు = ఐన; కేతకులును = పచ్చమొగలిచెట్లు; **కేతకీకదంబయూధికా** - కేతకీ = పచ్చమొగలి; కదంబ = కడిమి; యూధికా = అడవిమొల్ల; **కుటజకుసుమపరిమళమిళితంబులగు** - కుటజ = కొడిసె; కుసుమ = పూల; పరిమళ = సువాసనతో; మిళితంబులు = కూడినవి; అగు = ఐన; విపిన = అడవి; మార్గంబులును = దార్లు; **మార్గనిరోధంబులగుచుంబెరిగి** - మార్గ = దారిని; నిరోధంబులు = అడ్డగించునవి; అగుచున్ = ఔతు; పెరిగి = వృద్ధిపొంది; **రసికంబులై** - రసికంబులు = రుచికరముల్లైనవి; ఐ = అయ్యి; **పసరుదొలంకుచు** - పసరు = ఆకుపచ్చవన్నెను; తొలంకుచు = ధరించెడి; **హిరణ్మణికిరణపుంజంబుల** - హిరణ్మణి = పచ్చల; కిరణ = కాంతుల; పుంజంబుల = సమూహముల; **భంగి** - భంగిన్ = వలె; రంజిల్లి = ప్రకాశించి; **తొంగలించుచు** - తొంగలించుచున్ = అతిశయించుచు; జొంపంబులుగొనిన = గుబురులుగట్టిన; **కసువులునుగసువులు** - కసువులును = గడ్డిదుబ్బులు; కసువులున్ = గడ్డిదుబ్బులు; మెసవి = మేసి; **మిసమిసందనువులు** - మిసమిసన్ = మిసమిసమెరిసెడి; తనువులున్ = శరీరములు; **మెఱయ** - మెఱయన్ = మెరుస్తుండగా; వలుద = లావైన; **పొదుఁగుల** - పొదుగుల = పొదుగులు; **బరువున** - బరువునన్ = బరువు వలన ; **కదలకనిల్చి** - కదలకన్ = కదలకుండ; నిల్చి = నిలబడి; **నెమరమరనిడు** - నెమరు = నెమరువేయుట; అమరన్ = చక్కగా; ఇడు = చేయునట్టి; **ధేనువులునుగలిగి** - ధేనువులును = ఆవులు; కలిగి = కలద్రై; **ధేనువ్రజంబు** - ధేను = పాడిఆవుల; వ్రజంబు = మంద; **కైవడిఁబయఃకణ** - కైవడిన్ = వలె; పయస్ = నీటి, పాల; కణ = బిందువులచేత; **మనోహరంబై** - మనోహరంబు = అందగించినవి; ఐ = అయ్యి; **హరకరంబు** - హర = శంకరుని (సారంగధరుని); కరంబు = చేతి; **భంగిఁబరిపూర్ణ** - భంగిన్ = వలె; పరిపూర్ణ = నిండైన;

సారంగ = వానకోకిలలచేత, జింకతో; **భాసురంబై** - భాసురంబు = ప్రకాశించునది; ఐ = అయ్యి; సురగిరి = మేరుపర్వతము; **చెలువున** - చెలువునన్ = వలె; **హరిశరాసన** - హరి = ఇంద్ర, విష్ణువు అనెడి; శరాసన = ధనుస్సుతో, బాణమునకు విల్లు అగుటచేత; **విభీషణంబై** - విభీషణంబు = వైభవేచ్చకలది, మిక్కిలిభయంకరమైనది {విభీషణంబు - విభ + ఇషణంబు , వైభవేచ్ఛ}; ఐ = అయ్యి; విభీషణ = విభీషణుని; హృదయంబు = మనసు; **పోలికఁబ్రకటిత** - పోలికన్ = వలె; ప్రకటిత = ప్రసిద్ధముగ, ప్రసిద్ధమైన; **హరిశబ్ద** - హరి = కప్పల, హరి అనెడి; శబ్ద = చప్పుళ్ళుతో, మాటచేత; **వైభవంబై** - వైభవంబు = కలిమికలది, గొప్పదనము కలది ; ఐ = అయ్యి; **భవపూజనంబు** - భవ = శివుని; పూజనంబు = పూజించుట; **చందంబుననింద్రగోపాది** - చందంబునన్ = వలె; ఇంద్రగోప = ఆరుద్రపురుగులు, ఇంద్రునిపోషణ; ఆది = మున్నగువానియొక్క; **విభవజనకంబయి** - విభవ = కలిమికి, కలుములు; జనకంబు = జన్మస్థానము, కలుగునది; ఐ = అయ్యి; **జనకయాగంబు** - జనక = జనకమహారాజు యొక్క; యాగంబు = యజ్ఞము; **భాతి** - భాతిన్ = వలె; **సీతాప్రకరణాలంకృతంబయి** - సీతా = నాగేటిచాళ్ళు, సీతాదేవి; ప్రకరణ = చక్కగాచేయుటచేత, సంగతివలన; అలంకృతంబు = అలంకరింపబడినది; ఐ = అయ్యి; కృతయుగంబు = కృతయుగము; **నొంపున** - నొంపునన్ = వలె; **బహువర్షంబునై** - బహు = అధికమైన, అనేకమైన; వర్షంబున్ = వానలుకలది, సంవత్సరములు కలది; ఐ = అయ్యి; **వర్షాగమంబు** - వర్ష = వానాకాలము; ఆగమంబు = వచ్చుట; **వచ్చెనప్పుడు** - వచ్చెను = జరిగెను; అప్పుడు = ఆ సమయమునందు.

10.1-758-క.| **వాడక** - వాడకన్ = వడలిపోకుండ; **వ్రాలక** - వ్రాలకన్ = వాలిపోకుండ; **తెవుళులఁగూడక** - తెవుళులన్ = చీడలుతో; కూడకన్ = కూడి ఉండకుండ; **తగనల్లగెఱలుగొని** - తగన్ = చక్కగా, యుక్తముగా; నల్ల = నల్లని; గెఱలుకొని = ఛాయపొంది; **నవకములై** - నవకములు = కోమలములు; ఐ = అయ్యి; **చూడఁగ** - చూడగన్ = చూచుటకు; **భద్రములగుచును** - భద్రములు = బాగున్నవి; అగుచును = అగుచు; వీడెన్ = వికసించినవి; **సస్యంబులిడుమ** - సస్యంబులు = పైర్లు; ఇడుము = ఇక్కట్లు; **వీడెంబ్రజకున్** - వీడెన్ = తొలగెను; ప్రజ = జనుల; కున్ = కు.

10.1-759-క.| జీవనము = మంచిజీవితము; **చాలఁగలిగియుఁగావరమున** - చాలన్ = అధికముగనే; కలిగియున్ = ఉన్నను; కావరమునన్ = గర్వముతో; మిట్టిపడని = మిడిసిపడనట్టి; ఘనుని = గొప్పవాని; **క్రియ** - క్రియన్ = వలె; నదీ = నదుల యొక్క; జీవనములు = నీళ్ళు; **చొర** - చొరన్ = ప్రవేశించుచున్నను; జలనిధి = సముద్రము; **ప్రావుట్కాలమున** - ప్రావుట్కాలమునన్ = వర్షఋతువునందు; డిందుపడి = అణగియే; **యుండె** - ఉండెన్ = ఉండెను; నృపా = రాజా.

10.1-760-శా.| ఆ = ఆ యొక్క ; **వర్షాగమమందు** - వర్షాగమము = వర్షఋతువు; అందున్ = లో; **గోవుల నరణ్యాంతంబులన్** - గోవులన్ = ఆవులను; అరణ్య = అడవుల; అంతంబులన్ = లో; మేపుచున్ = కాచుచు; గోవిందుండు = కృష్ణుడు {గోవిందుడు - గోవులకు ఒడయుడు, కృష్ణుడు}; ప్రలంబవైరి = బలరామునితో {ప్రలంబవైరి - ప్రలంబాసురిని శత్రువు, బలరాముడు}; **యుతుఁడై** - యుతుడు = కూడినవాడు; ఐ = అయ్యి; గోపాల = గోపకుల; **వర్గంబుతోఁబ్రావీణ్యంబునఁగందమూల** - వర్గంబు = సమూహము; తోన్ = తోటి; ప్రావీణ్యంబునన్ = నేర్పరితనముతో; కంద = దుంపలు; మూల = వేళ్ళు; ఫలముల్ = పండ్లు; భక్షించుచున్ = తినుచు; మంజుల = చక్కటి;

**గ్రావాగ్రంబులఁబ్రీతిఁజల్దిగుడిచెంగాసార** - గ్రావ = కొండరాళ్ళ; అగ్రంబులన్ = మీద; ప్రీతిన్ = ఇష్టముగా; చల్ది = చల్దన్నములను; కుడిచెన్ = తినెను; కాసార = సరోవరముల; తీరంబులన్ = గట్లమీద.

10.1-761-వ.| **ఆసమయంబున** - ఆసమయంబునన్ = అప్పుడు.

10.1-762-సీ.| **విశ్వమోహనమైన** - విశ్వ = లోకములను; మోహనము = మోహింపజేయునది; ఐన = అయినట్టి; వేణు = మురళీ; నినాదంబు = రవము; సరస = నవరసభరితమైన {నవరసములు - 1శృంగారము 2హాస్యము 3కరుణము 4వీరము 5రౌద్రము 6భయానకము 7భీభత్సము 8అద్భుతము 9శాంతము}; గంభీర = గంభీరమైన; **గర్జనముగాఁగ** - గర్జనము = ఉఱుమువంటిది; కాగన్ = అగునట్లుగా; మహనీయ = గొప్పదైన; నిర్మల = స్వచ్ఛమైన; మందహాస = చిరినవ్వుల; ద్యుతి = కాంతి; లలిత = మనోజ్ఞమైన; **సౌదామనీలతికగాఁగఁదల** - సౌదామనీ = మెరుపు; లతిక = తీగ; కాగన్ = అగునట్లుగా; తల = శిరస్సు; చుట్టు = చుట్టూర, వలగొని; **బాగుగఁదనరు** - బాగుగన్ = చక్కగా; తనరు = అతిశయించునట్టి; **పింఛపుదండ** - పింఛపు = నెమలిపింఛము; దండ = మాల; **శైలభేదనుశరాసనముఁగాఁగఁగరుణాకటాక్షవీక్షణ** - శైలభేదనుశరాసనము = ఇంద్రధనుస్సు {శైలభేదనుశరాసనము - శైలభేదను (పర్వతములను కొట్టెడివాని ఇంద్రుని) శరాసనము (విల్లు), ఇంద్రధనుస్సు}; కాగన్ = అగునట్లుగా; కరుణా = దయతోకూడిన; కటా = కడ; అక్ష = కన్నుల; వీక్షణ = చూపులు అనెడి; **సుధావర్షంబు** - సుధా = అమృతపు; వర్షంబు = జల్లులు; **సలిలధారా** - సలిల = నీటి; ధారా = ధారలుగల; **ప్రవర్షంబుగాఁగఁ** - ప్రవర్షంబు = మంచివాన; కాగన్ = అగుచుండగ.

10.1-762.1-తే.| **జాడనేతెంచు** - జాడన్ = అనుసరించి; ఏతెంచు = వచ్చెడి; గోపాలజన = గొల్లవాళ్ళు; **మునీంద్ర** - ముని = ఋషి; ఇంద్ర = శ్రేష్ఠులు అనెడి; చాతకంబుల = చాతకపక్షుల, వానకోకిల; **దురవస్థఁజక్కఁజేసి** - దురవస్థన్ = బాధలను; చక్కన్ = బాగు; చేసి = చేసి; **కృష్ణమేఘంబు** - కృష్ణ = కృష్ణుడు అనెడి ; మేఘంబు = మేఘము; బహుతర = మిక్కలిఅధికమైన {బహు - బహుతరము - బహుతమము }; **కీర్తినొప్పె** - కీర్తిన్ = కీర్తితో; ఒప్పెన్ = ఒప్పెను; విమల = స్వచ్ఛమైన; **బృందావనాకాశవీధి** - బృందావన = బృందావనము అనెడి; ఆకాశ = ఆకాశపు; వీధి = దారి; **యందు** - అందున్ = లో.

10.1-763-క.| **గోవుల** - గోవులన్ = ఆవులను; **వృషవత్సంబుల** - వృష = ఎద్దులను; వత్సంబులన్ = దూడలను; **వావిరిఁబూజించి** - వావిరిన్ = అధికముగ; పూజించి = పూజించి; **పిదప** - పిదపన్ = తరువాత; వర్షాకాల = వర్షఋతుము అనెడి; **శ్రీవనితనుబూజించెను** - శ్రీవనితను = లక్ష్మీదేవిని; పూజించెను = పూజించెను; **శ్రీవల్లభుఁడయ్యు** - శ్రీవల్లభుండు = లక్ష్మీపతి; అయ్యున్ = అయినప్పటికి; **గోపశేఖరుఁడధిపా** - గోపశేఖరుడు = కృష్ణుడు {గోపశేఖరుడు - గోపకులలో శేఖరుడు (శ్రేష్ఠుడు), కృష్ణుడు}; అధిపా = రాజా.

10.1-764-వ.| ఇట్లు = ఈ విధముగ; కృష్ణుండు = కృష్ణుడు; **విహితవిహారంబుల** - విహిత = తగినట్టి; విహారంబులన్ = నడవడికలతో; **వర్షాకాలంబుఃబుచ్చెనంత** - వర్షాకాలంబున్ = వానాకాలమును; పుచ్చెన్ = గడపెను; అంత = అంతట.

10.1-765-క.| **జొంపములుగొనియె** - జొంపములున్ = గుబురులు; కొనియెన్ = కట్టెను; వనములు = అడవులు; **రొంపులిగిరె** - రొంపులు = బురదలు; ఇగిరెన్ = ఎండిపోయినవి; **నెమలిగముల** - నెమలి = నెమళ్ళ; గములన్ = సమూహములందు; **రొదలుడిగె** - రొదలు = కేకలిడుట; ఉడిగెన్ = తగ్గెను; నదుల్ = నీటిప్రవాహములు; **పెంపులకుఃబాసెనుఋముల** - పెంపుల్ = వరదల; కున్ = కు; పాసెన్ = దూరమయ్యెను; ఉఋములన్ = ఉరుములలో; శంపల = మరుపుల యొక్క; సంపదలు = సమృద్ధులు; **మానె** - మానెన్ = తొలగెను; శారదవేళన్ = శరదృతువునందు.

10.1-766-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; జీవనంబులు = ఉపాధులను; విడిచి = వదలిపెట్టి; **విమలజ్ఞాన వశంబున** - విమల = పంచమలములుతొలగిన {పంచమలములు - 1ఆణవ 2కార్మిక 3మాయిక 4మాయేయ 5తిరోధానములు అనెడి ఆధ్యాత్మవిద్యార్థనలో కలిగెడి మలములు}; జ్ఞాన = విజ్ఞానము; వశంబునన్ = చేత; **ముక్తులగు** - ముక్తులు = మోక్షముపొందినవారు; అగు = ఐన; **పురుషరత్నంబుల** - పురుష = పురుషులలో; రత్నంబుల = శ్రేష్ఠమైనవారి; **చెన్నునఃజెన్ను** - చెన్నునన్ = విధముగ; చెన్ను = చక్కగనుండుటను; వదలి = విడిచిపెట్టి; **మిన్ను** - మిన్నున్ = ఆకాశమును; విడిచి = వదలిపెట్టి; **వాయువశంబులై** - వాయు = గాలివాటు; వశంబులు = అనుగణముగాపోవునవి; ఐ = అయ్యి; **వెల్లివిరిసిచను** - వెల్లివిరిసి = చెదిరి; చను = పోవు; మేఘంబులును = మేఘములు; **మేఘపటల** - మేఘ = మేఘముల; పటల = సమూహములు; **రహితంబునుగలశభవముని** - రహితంబును = లేనిది; కలశభవ = అగస్త్య; ముని = ఋషితో; **సహితంబునునయి** - సహితంబును = కూడినది; అయి = ఐ; **విజ్ఞానదీప** - విజ్ఞాన = విమలజ్ఞానము అనెడి; దీప = దీపముచేత; **విలసితంబగు** - విలసితంబు = ప్రకాశించునట్టిది; అగు = ఐన; యోగి = ఋషుల; హృదయంబు = మనసు; **చందంబున** - చందంబునన్ = వలె; **శుభంబైన** - శుభంబు = పరిశుద్ధమైనది; ఐన = అయిన; నభంబును = ఆకాశమున; **నభంబున** - నభంబునన్ = ఆకాశమునందు; **నీలదుకూలవితాన** - నీల = నల్లనైన; దుకూల = మురికిలేని వస్త్రముల; వితాన = మేలుకట్టునందు; సంయుక్త = కూడుకొని ఉన్న; ముక్తాఫలంబుల = ముత్యముల; **వడువున** - వడువునన్ = వలె; **నెగడునుడుగణంబులునునుడుగణమయూఖంబు** - నెగడుచున్ = అతిశయించునట్టి; ఉడు = నక్షత్రముల యొక్క; గణంబులును = సమూహముల; ఉడు = నక్షత్ర; గణ = సమూహముల; మయూఖంబున్ = కాంతులయొక్క; **క్రొవ్వులువ్వెత్తుగఃగొనినివ్వటిల్లుచు** - కొవ్వులు = మదములను; ఉవ్వెత్తుగన్ = బహుమిక్కలిగా; కొని = అపహరించి; నివ్వటిల్లుచున్ = అతిశయించుచు; **బ్రహ్మాండకరండ** - బ్రహ్మాండ = బ్రహ్మాండము అనెడి; కరండ = భాండమునందలి; **కర్పూరఖండాయమానంబులగు** - కర్పూర = పచ్చకర్పూరపు; ఖండాయమానంబులు = పలుకులోయనదగినవి; అగు = ఐన; **చంద్రకిరణంబులునుజంద్రకిరణ** - చంద్ర = చంద్రుని యొక్క ; కిరణంబులును = కిరణములు; చంద్రకిరణ = వెన్నెలల; **సమ్మర్శనంబున** - సమ్మర్శనంబునన్ = బాగుగానోకుటచేత; **సగర్భంబులై** - సగర్భంబులు = పొట్టలుగలవి; ఐ = అయ్యి; **భూమికి** - భూమి = నేల; కిన్ = కు; **దుర్భరంబులగుచు** - దుర్భరంబులు =

భరింపరానివి; అగుచున్ = ఔతు; **నిండిపండి** - నిండి = నిండుగా; పండి = ఫలించి; **హాలికకరనిశిత** - హాలిక = సేద్యగాని, రైతు యొక్క; కర = చేతియందలి; నిశిత = వాడియైన; **లవిత్రధారా** - లవిత్ర = కొడవలి; ధారా = పదును యొక్క; **సంరంభంబుఁదలంచి** - సంరంభంబున్ = ఆటోపమును; తలంచి = తలచుకొని; తల్లడిల్లి = ఖంగారుపడిపోయి; **వెలవెలకంబాఱుచుఁదల్లియగు** - వెలవెలకన్ = తెలతెల్లగా; పాఱుచున్ = ఐపోతూ; తల్లి = తల్లి; అగు = ఐన; **విశ్వంభరకు** - విశ్వంభర = భూదేవి; కున్ = కి; మునుకొని = పూని; **ప్రణతంబులై** - ప్రణతంబులు = మొక్కునవి; ఐ = అయ్యి; **వడంకుచునెఱుంగ** - వడంకుచున్ = వణికిపోతూ; ఎఱుంగన్ = తెలియునట్లు; మొఱయిడుచున్న = మొరపెట్టుకొంటున్న; **పెంపున** - పెంపునన్ = విధముగా; **సంపన్నంబులైన** - సంపన్నంబులు = సమృద్ధిగానున్నవి; ఐన = అయిన; **యెన్నుల** - ఎన్నుల = వెన్నుల, కంకుల; **ప్రేగున** - ప్రేగునన్ = బరువు వలన; వ్రాలి = నేలకు వంగి; **గాలిందూలుచు** - గాలిన్ = గాలివాటునకు; తూలుచున్ = చలించుచు; **మర్మరధ్వనుల** - మర్మర = మరమరమనెడి; ధ్వనులన్ = చప్పుళ్ళతో; **సారస్యంబులగు** - సారస్యంబులు = రసవంతములైనవి; అగు = ఐన; **కలమాది** - కలమ = వరి; ఆది = మున్నగు; **సస్యంబులును** - సస్యంబులు = పైర్లు; సస్య = పైరుల; మంజరీ = కంకుల; **పుంజంబులంగొంచక** - పుంజంబులన్ = గుత్తులను; కొంచక = సంకోచింపకుండా; **చంచువులఁద్రుంచి** - చంచువులన్ = ముక్కులతో; త్రుంచి = తుంచుకొని; కబళించి = మింగి; పిల్ల = పిల్లపక్షులు; పెంటి = ఆడపక్షుల; **తండంబులంగూడి** - తండంబులన్ = సమూహములతో; కూడి = కలిసి; కడుపులునిండ = సంతుష్టిగా; మెక్కి = మిక్కిలిగతిని; విక్కవిరిసి = మిక్కలి ఉప్పొంగి; **చొక్కుచుఁద్రిక్కలుగొని** - చొక్కుచున్ = దేహములుమరచుచు; త్రిక్కలుగొని = తిక్కెత్తి, వెర్రెత్తి; **మహోత్తుంగసమంచిత** - మహా = గొప్ప; ఉత్తుంగ = ఎత్తైన; సమంచిత = చక్కటివి యైన; **మంచప్రదేశంబులెక్కి** - మంచ = మంచెలపై; ప్రదేశంబులు = చోట్లకు; ఎక్కి = ఎక్కి; **సంచరించుచు** - సంచరించుచున్ = మెలగుచు; **వెన్నులకావలియున్న** - వెన్నుల = కంకులకు; కావలి = కాపలాకాయుచు; ఉన్న = ఉన్నట్టి; **యన్నుల** - అన్నులన్ = స్త్రీల యొక్క; **కెమ్మోవులు** - కెంపు = ఎర్రని; మోవులున్ = పెదవులను; **బింబఫలంబులని** - బింబఫలంబులు = దొండపండ్లు; అని = అని; కఱచి = ముక్కులతోపొడిచి; **తత్కరాస్ఫాలనంబులనులికిపడి** - తత్ = వారి; కర = చేతుల; స్ఫానంబులన్ = చప్పట్ల వలన; ఉలికిపడి = అదరిపడి; **యెగసిచను** - ఎగసి = ఎగిరి; చను = పోవునట్టి; **శుకనికరంబుల** - శుక = చిలుకల; నికరంబుల = సమూహముల; **కలకలంబులునుగలహంస** - కలకలంబులును = కలకలధ్వనులు; కలహంస = రాజహంసల; కోక = చక్రవాకములు; సారస = బెగ్గురుపక్షులు; **కోలాహలమండితంబులై** - కోలాహల = కలకలధ్వనులచే; మండితంబులు = అలంకరింపబడినవి; ఐ = అయ్యి; నిండిన = నిండుగా ఉన్న; **నిర్మలజలంబులుగల** - నిర్మల = స్వచ్ఛమైన; జలంబులు = నీరు; కల = కలిగిన; జలాశయంబులును = చెరువులు; జలాశయముల = చెరువులలోని; **జలములనుదినమునిగుర** - జలములు = నీళ్ళు; అనుదినము = ప్రతిరోజు; ఇగురన్ = ఎండిపతుండగా; **గృహములఁబ్రతుకు** - గృహములన్ = ఇండ్లలో; బ్రతుకు = జీవించగల; దినములు = రోజులు; చనుట = గడచిపోవుచుండుట; **యెఱుంగని** - ఎఱుంగని = తెలిసికొనని; మనుజుల = మానవుల; **గమనికందిరుగు** - గమనికన్ = వలె; తిరుగు = మెలగెడి; **జలచరములును** - జలచరములు = మత్స్యాదులు; **జలచరహృదయముల** - జలచర = మత్స్యాదుల; హృదయముల = మనసులలో; **బెగడుగదుర** - బెగడు = బెదురు; కదురన్ = నెలకొనునట్లు; డొంకి = అడుగంటి; **యింకిన** - ఇంకిన = ఎండిపోయిన;

నదులును = ఏరులు; **నదులందుఁగర్పూరమండపంబుల** - నదుల = ఏరుల; అందున్ = లో; కర్పూర = కర్పూరపు; మండపంబుల = మండపముల; తెఱంగున = విధముగ; **మణికుట్టిమంబుల** - మణి = రత్నాల; కుట్టిమంబుల = అరుగుల; **మాడ్కిని** - మాట్కిని = వలె; **సౌధసోపానమార్గంబుల** - సౌధ = భవనముల; సోపాన = మెట్ల; మార్గంబుల = దారుల; జాడను = వలె; **విలోకితంబులగు** - విలోకితంబులు = కనబడునవి; అగు = ఐన; నూతన = కొత్త; సైకతంబులును = ఇసుకదిబ్బలు; సైకత = ఇసుకదిబ్బలపై; **ప్రదేశంబులనుదయవేళల** - ప్రదేశంబులను = స్థలములందు; ఉదయ = పొద్దుటి; వేళలన్ = పూట; **నిత్యకర్మానుష్ఠాన** - నిత్యకర్మ = ప్రతిరోజుచేయుకర్మలు {నిత్యకర్మలు - సంధ్యావందనాది విహిత కర్మలు}; అనుష్ఠాన = నడుపుట యందు; **నిరతులగు** - నిరతులు = మిక్కిలి నిష్ఠగలవారు; అగు = ఐన; మునులును = ఋషులు; **మునికన్యకాకర** - మునికన్యకా = ఋషికన్యల యొక్క; కర = చేతియందలి; కలశ = కుండలలోని; **సలిలాభిషిక్త** - సలిలా = నీటిచేత; అభిషిక్త = తడుపబడిన; **మూలంబులగు** - మూలంబులు = మొదళ్ళుకలవి; అగు = ఐన; తపోవన = మునివాటికలలోని; **బాలసాలంబులును** - బాల = లేత; సాలంబులును = చెట్లు; **సాలవిటపి** - సాల = మద్ది; విటపి = చెట్లు; వాసంతికా = పూలగురివింద; **కుంజపుంజంబుల** - కుంజ = పొదల; పుంజంబులన్ = సమూహముల యొక్క; **తఱచుననిముడుకొని** - తఱచున = దట్టమైఉండుటచేత; ఇముడకొని = చేరుకొని; దినకర = సూర్యుని; **కిరణములకుంగరువలికింజొర** - కిరణముల్ = కిరణములు; కున్ = కు; కరువలి = గాలి; కిన్ = కి; చొరన్ = ప్రవేశించుటకు; **వెరవుపడని** - వెరవు = వీలు; పడని = కాని; వనములును = అడవులు; **వనములందరుల** - వనములన్ = అడవులందు; తరుల = చెట్ల; **కొమ్మలనాకలమ్ములనేకలమ్ములై** - కొమ్మలన్ = కొమ్మలందు; ఆకలములున్ = ఆకులు అలములు; ఏకలమ్ములు = చుట్టబెట్టినవి; ఐ = చేసి; మెసంగి = మేసి; మసరుకవిసి = బలమెక్కి; క్రొవ్వి = మదించి; **కొమ్ముకొనల** - కొమ్ము = దంతముల; కొనల = చివర్ల; సూటి = వాడిదనముతో; **యేటిదరులు** - ఏటి = కాలువల; దరులున్ = గట్లను; **త్రవ్విచిమ్మి** - త్రవ్వి = తవ్వి; చిమ్మి = చెదరగొట్టి; కుమ్మి = కమ్ములతో పొడిచి; కోరాడెడు = మట్టి ఎగజల్లెడు; వనగజంబులును = అడవి ఏనుగులు; **గజకుంభ** - గజ = ఏనుగులయొక్క; కుంభ = కుంభస్థలమువంటి; **కనకకుంభ** - కనక = బంగారు; కుంభ = కుండలవంటి; రుచిర = ప్రకాశముకలిగిన; **కుచభారభీరుమధ్యసమంచితలగు** - కుచ = స్తనముల; భార = బరువుచేత; భీరు = భయపడుచున్నట్టి; మధ్య = నడుములుతోటి; సమంచితలు = చక్కగానున్నవారు; అగు = ఐన; **చెంచితలనుజెంచితల** - చెంచితలును = చెంచుస్త్రీలు; చెంచితల = చెంచుస్త్రీల; **క్రూరమ్ములగువాలమ్ముల** - క్రూరమ్ములు = భయంకరమైనవి; అగు = ఐన; వాలమ్ముల = బాణముల; **సారములు** - సారముల = సత్తువవలన; చెడి = నశించి; **బెడిదంబుగఁబాదంబులుదొట్రుపడఁబెనగాధంబులఁబడు** - బెడిదంబుగన్ = మిక్కిలిగా; పాదంబులున్ = కాళ్ళు; తొట్రుపడన్ = తడబడగా; పెను = పెద్దపెద్ద; అగాధంబులన్ = గోతులలో; పడు = పడిపోయెడి; వరాహ = అడవిపందులు; **పుండరీకంబులునుబుండరీక** - పుండరీకంబులును = పెద్దపులులు; పుండరీక = తెల్లతామరల; కుంద = కొండమల్లెల; కుముద = తెల్లకలువపూల; **కురంటకాది** - కురంటక = పచ్చగోరింట; ఆది = మున్నగు; **కుసుమమకరందంబుగ్రోలి** - కుసుమ = పూల యొక్క; మకరందంబు = తేనెలను; క్రోలి = తాగి; తేలి = తనిసి; సోలి = చొక్కి; వాలి = అతిశయించి; **మహాహంకృతుల** - మహా = గొప్ప; అహంకృతులన్ = అహంకారములతో; **ఝుంకృతులు** - ఝుంకృతులున్ = ఝూంకారములను; చేయు = చేసెడి; **తేఁటికదుపులునుగదుపులంగలయక** - తేటి =

తుమ్మెదల; కదుపులును = సమూహములు; కదుపులన్ = గుంపులలో; కలయకు = కూడకుండా; **యెదగలిగి** - ఎదకలిగి = ఎదకట్టి; **మదముననదనుపదనెఱింగి** - మదమునన్ = కామమదముచేత; అదను = తగినసమయము; పదను = పరిపాకములను; ఎఱింగి = తెలిసికొని; **మదనమార్గణ** - మదన = మన్మథుని; మార్గణ = బాణములచే; **ప్రేరితంబులై** - ప్రేరితంబులు = ప్రేరేపింపబడినవి; ఐ = అయ్యి; **పెంటితుటుముల** - పెంటి = ఆడజంతువుల; తుటుముల = సమూహముల; **వెంటంజని** - వెంటన్ = వెంబడి; చని = పోయి; **యొండొంటి** - ఒండొంటిన్ = ఒక్కొక్కదానిని; **గెంటించుచుఁదగులనెక్కి** - గెంటించుచన్ = దాటుతు; తగులన్ = ఆనిగానెక్కి; **గర్బంబులునెక్కొలుపు** - గర్బంబులున్ = చూలులను; నెక్కొలుపు = నిలబడజేయు; మృగ = మృగములును; **వృషభరాజంబులునుగలిగి** - వృషభరాజంబులు = ఆంబోతులు; కలిగి = కలిగినదై; **రాజరాజగృహంబు** - రాజరాజ = కుబేరుని; గృహంబున్ = ఇంటి; **పగిది** - పగిదిన్ = వలె; విలసిత = ప్రకాశించునట్టి; **కుందపద్మసౌభాగ్యంబై** - కుంద = మొల్లలతో, కుందనిధి; పద్మ = కమలములతో, పద్మనిధి; సౌభాగ్యంబు = కోరదగినది, సంపదకలది; ఐ = అయ్యి; భాగ్యహీను = దురదృష్టవంతుని; కర్మంబు = పని; **రేఖనశ్రుతనీలకంఠశబ్దంబై** - రేఖన్ = వలె; అశ్రుత = వినబడని; నీలకంఠ = నెమళ్ళ, శివుడు అనెడి; శబ్దంబు = కేకలుగలది, పేరుగలది; ఐ = అయ్యి; శబ్దశాస్త్రవేది = వ్యాకరణవేత్త యొక్క; హృదయంబు = మనసు; **బాగున** - బాగునన్ = వలె; **విశదప్రకాశాభిరామంబై** - విశద = నిర్మలమైన, స్పష్టమైన; ప్రకాశ = వెలుగులచే, వ్యక్తీకరణలతో; అభిరామంబు = మనోజ్ఞమైనది; ఐ = అయ్యి; **రామసంగ్రామంబు** - రామ = శ్రీరాముని; సంగ్రామంబు = యుద్ధము; **కైవడి** - కైవడిన్ = వలె; **బాణాసనాలంకృతంబై** - బాణ = నల్లగోరింట పేగిసలచే, విల్లులచే; అలంకృతంబు = అలంకరింపబడినది; ఐ = అయ్యి; కృతాంత = యముని; హృదయంబు = మనసు; **కరణినపంకంబై** - కరణిన్ = వలె; అపంకంబు = బురదలేనిది, పాపములేనిది; ఐ = అయ్యి; పంకజాసను = బ్రహ్మదేవుని; గేహంబు = నివాసము; **నొంపున** - నొంపునన్ = వలె; రాజహంస = రాయంచలచే, గొప్పఆత్మజ్ఞానులచే; **విరాజమానంబై** - విరాజమానంబు = విరాజిల్లునది; ఐ = అయ్యి; **మానధనుని** - మానధనుని = ఆత్మాభిమానముగలవాని; చరిత్రంబు = నడవడిక; **సొబగుననకల్మషజీవనంబై** - సొబగునన్ = వలె; అకల్మష = స్వచ్ఛమైన, కపటములేని; జీవనంబు = నీరుగలది, జీవితముకలది; ఐ = అయ్యి; వననిధి = సముద్రము {వననిధి - వనము (నీటికి) నిధి (గనివంటిది) , కడలి}; **పొలుపున** - పొలుపునన్ = వలె; సమ్మిళిత = సమృద్ధిగాకలిగిన; **భూభృద్వాహినీ** - భూభృత్ = కొండ, రాజుల; వాహినీ = వాగులతో, సేనావాహినితో; **సంకులంబై** - సంకులంబు = కలకలముగలది; ఐ = అయ్యి; **కులవధూరత్నంబు** - కుల = మంచివంశపు; వధూ = ఇల్లాళ్ళలో; రత్నంబు = శ్రేష్ఠురాలి; **చెలువుననదృష్టపయోధరంబై** - చెలువునన్ = వలె; అదృష్ట = కనబడని; పయోధరంబు = మేఘముకలది, పాలిండ్లకలామె; ఐ = అయ్యి; **ధరణికిందొడవగుచు** - ధరణి = భూమి; కిన్ = కి; తొడవు = అలంకారము; ఐ = అయ్యి; శరత్కాలంబు = శరదృతువు; **వచ్చెనందు** - వచ్చెన్ = వచ్చినది; అందున్ = అప్పుడు.

10.1-767-క.| వాజుల = గుర్రములకిచ్చెడి {వాజులనీరాజనములు - యుద్ధములకు పోబోవునప్పుడు గుర్రములు ఏనుగులు రథములు మున్నగు వానికి నీరాజనము (హారతి) ఇచ్చి హారతి మంటలు సవ్యముగా చలించిన జయము కలుగును అని భావించెడి వాడుక కలదు దానిని వాజులనీరాజనము అందురు}; నీరాజనములు = హారతులను శాంతికర్మలు; రాజుల =

రాజుల యొక్క; జయగమనములును = దిగ్విజయయాత్రలు; **రాజితలక్ష్మీపూజలు** - రాజిత = ప్రకాశించెడి; లక్ష్మీ = లక్ష్మీదేవికిచేసెడి; పూజలున్ = పూజలు; **దేవోత్సవములు** - దేవ = నానాదేవతల యొక్క; ఉత్సవములు = పండగలు; **రాజిల్లెను** - రాజిల్లెన్ = విలసిల్లెను; **జగతి** - జగతిన్ = లోకము; **యందు** - అందున్ = లో; రాజకులేంద్రా = మహారాజా.

10.1-768-క.| **చేగల** - చేగ = చేవ, పటువైన; **చెఱకువింటను** - చెఱుకు = చెరుకుగడ; వింటను = విల్లునందు; **బాగుగ** - బాగుగున్ = చక్కగా; **నీలోత్పలంబు** - నీలోత్పలంబున = నల్ల కలువపూవును; **బాణంబుగ** - బాణంబుగా = అమ్ముగా; సంయోగంబు = సంధించుట; చేసి = చేసి; **మదనుఁడు** - మదనుడు = మన్మథుడు; **వేగంబున** - వేగంబునన్ = వడిగా; **విరహిజనుల** - విరహిజనులన్ = విరహముగలవారిని; **వేటాడెనొగిన్** - వేటాడెన్ = వేటాడెను; ఒగిన్ = పూనికతో.

10.1-769-వ.| ఇట్లు = ఈ విధముగ ; **భాసురంబైన** - భాసురంబు = ప్రకాశవంతమైనది; ఐన = అయినట్టి; **శరద్వాసరంబుల** - శరత్ = శరదృతువునందలి; వాసరంబులన్ = దినములలో; **గోవిందుండు** - గోవిందుడు = కృష్ణుడు {గోవిందుడు - గోవులకు ఒడయుడు , కృష్ణుడు}; **గోబృంద** - గోప = గోపకుల; బృంద = సమూహముతో; **సమేతుండై** - సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **బృందావనంబునంబసులఁబొసంగ** - బృందావనంబునన్ = బృందావనములో; పసులన్ = పశువులను; పొసగన్ = చక్కగా; మేపుచు = పాలించుచు.

10.1-770-సీ.| **కర్ణావతంసిత** - కర్ణ = చెవియందు; అవతంసిత = సిగపువ్వుగాతురిమిన; కర్ణికార = కొండగోగిపువ్వు; ప్రభ = కాంతి; **గండభాగద్యుతిఁగడలుకొలుప** - గండభాగ = చెక్కిలిపలకల; ద్యుతిన్ = కాంతిని; కడలుగొలుప = ఓడించగా; **భువనమోహనమైన** - భువన = లోకములను; మోహనము = మోహింపజేయునది; ఐన = అయినట్టి; **భ్రూవిలాసంబుతో** - భ్రూ = కనుబొమల; విలాసంబు = చక్కటికదలికల; తోన్ = తోటి; **వామభాగానత** - వామ = ఎడమ; భాగ = పక్క; ఆనత = వంచబడిన; **వదనమొప్పనపసవ్యకర** - వదనము = మోము; ఒప్పన్ = అందగించుచుండగ; అపసవ్య = కుడి; కర = చేతి యొక్క; **మృదులాంగుళీచాతురి** - మృదుల = మృదువైన; అంగుళీ = వేళ్ళ యొక్క; చాతురి = నేర్పు; **షడ్జధ్వనికి** - షడ్జమ = షడ్జమస్వరము యొక్క; ధ్వని = ధ్వని; కిన్ = కి; మర్మ = రహస్య; **సరణిఁజూప** - సరణిన్ = మార్గమును; చూపన్ = చూపుచుండగా; డాకాలి = ఎడమకాలి; **మీఁదనడ్డము** - మీదన్ = మీద; అడ్డమున్ = అడ్డముగా; **చాఁచినిల్పిన** - చాచి = చాపి; నిల్పిన = ఉంచినట్టి; **పదనఖద్యుతి** - పద = కాలి; నఖ = గోర్ల; ద్యుతిన్ = కాంతి; **భూమిఁబ్రబ్బికొనఁగ** - భూమిన్ = నేలపైన; ప్రబ్బికొనగా = వ్యాపించగా.

10.1-770.1-తే.| **మౌళిపింఛముఁగంఠదామమును** - మౌళి = సిగయందలి; పింఛమున్ = నెమలి పింఛము; కంఠ = మెడలోని; దామమున్ = వనమాల; **మెఱయ** - మెఱయన్ = ప్రకాశించుచుండగా; **విలసితగ్రామముగనొక్క** - విలసిత = స్వచ్ఛమైతోచెడి; గ్రామమునన్ = సంగీతవిన్యాసముతో; ఒక్క = ఒకానొక; **వేణువందు** - వేణువు = పిల్లనగ్రోవి యందు; **బ్రహ్మగాంధర్వగీతంబు** - బ్రహ్మ = గొప్ప, వేదసంబంధమైన; గాంధర్వగీతంబు = అతిచక్కటిగానమును; **పరఁగఁజేసెఁజతురనటమూర్తి** - పరగన్ = ప్రకాశింప; చేసెన్ = చేసెను; చతురనటమూర్తి = శ్రీకృష్ణుడు {చతురనటమూర్తి -

చతుర (మిక్కిలినేర్పుగల) నటుని వంటి మూర్తి (స్వరూపము కలవాడు), కృష్ణుడు}; గోపాలచక్రవర్తి = శ్రీకృష్ణుడు {గోపాలచక్రవర్తి - గోపకులకు మహారాజు, కృష్ణుడు}.

10.1-771-వ.| ఇట్లు = ఈ విధముగ; హరి = కృష్ణుడు; వేణునాదంబు - వేణు = మురళీ; నాదంబున్ = రవమును; పూరింపఁగ - పూరింపగన్ = ఊదుతుండగా; మారవికారహేతువగు - మార = మన్మథ; వికార = వికారములకు; హేతువు = కారణము; అగు = ఐన; తద్గీతంబాలించి - తత్ = ఆ యొక్క; గీతంబున్ = గానమును; ఆలించి = విని; సిగ్గులు = లజ్జలను; చాలించి = వదలివేసి; మక్కువలు = అనురాగములు; చెక్కులొత్త - చెక్కులొత్తన్ = అతిశయించగా; గోపికలోపికలు - గోపికలు = గోపికాస్త్రీలు; ఓపికలు = తాలుములు; లేక = లేకపోవుటచేత; తమతమ = వారివారి; పొత్తుకత్తెలుందారునుదత్తఱంబుననంబదుగురునేగురుందుటుములుగట్టి - పొత్తుకత్తెలున్ = స్నేహితులు; తారును = తాము; తత్తఱంబుననన్ = తబ్బిబ్బుతో; పదుగురున్ = పదేసిమది; ఏగురున్ = ఐదేసిమంది; తుటుములు = గుంపులుగ; కట్టి = ఏర్పడి; జిలిబిలి = రహస్యపు; ముచ్చటలకుంజొచ్చి - ముచ్చటలు = కబుర్లుచెప్పుకొనుట; కున్ = కు; చొచ్చి = ఆరంభించి; తమలోన - తమలోనన్ = వారిలోవారు.

10.1-772-మ.| శ్రవణోదంచిత - శ్రవణ = చెవియందు; ఉదంచిత = మిక్కిలిచక్కగాఉంచబడిన; కర్ణికారమునతో - కర్ణికారమున్ = కొండగోగిపువ్వు; తోన్ = తోటి; స్వర్ణాభ - స్వర్ణ = బంగారము; అభ = వంటి; చేలంబుతోనవతంసాయిత - చేలంబు = వస్త్రము; తోన్ = తోటి; అవతంసాయిత = శిగయందుంచబడిన, ముడి పిన్నుగా ఉంచబడిన ; కేకిపింఛమునతోనంభోజ - కేకి = నెమలి; పింఛమున్ = పింఛము, కుంచము; తోన్ = తోటి; అంభోజ = పద్మముల; దామంబుతో - దామంబు = దండ; తోన్ = తోటి; స్వవశుండై - స్వవశుండు = స్వతంత్రుడు; ఐ = అయ్యి; మధురాధరామృతముచే - మధుర = తియ్యనైన; అధర = పెదవులస్పర్శ అనెడి; అమృతము = అమృతము; చేన్ = చేత; వంశంబుఁబూరించుచున్నవిదా - వంశంబున్ = మురళిని; పూరించుచున్ = ఊదుతు; ఉవిదా = వనితా; మాధవుఁడాలవెంట - మాధవుడు = కృష్ణుడు {మాధవుడు - మాధవి ప్రియుడు , కృష్ణుడు}; ఆల = ఆవుల; వెంటన్ = వెంబడిని; వనమందొప్పారెడింజూచితే - వనము = అడవి; అందున్ = లో; ఒప్పారెడిన్ = చక్కగాఉన్నాడు; చూచితే = చూచితివా.

10.1-773-శా.| రావే = రమ్ము; సుందరి = చక్కనిచుక్క; యేమె - ఏమె = ఒసేయ్; బోటి = వనితా; వినవే = వినుము; రాజీవనేత్రుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; బృందావీథిందగ - బృందా = బృందావనము; వీథిన్ = దారులమ్మట; తగన్ = చక్కగా; వేణువూఁదుచు - వేణువున్ = మురళిని; ఊదుచున్ = పూరించుచు; లసత్సవ్యానతాస్యంబుతో - లసత్ = తేటగాయున్న; సవ్య = ఎడమపక్కకు; ఆనత = వంచబడిన; ఆస్యంబు = మోము; తోన్ = తోటి; భ్రూవిన్యాసములంగుళీక్రమములుంబొల్పార - భ్రూ = కనుబొమల; విన్యాసములన్ = కదలించుటలతో; అంగుళీ = వేళ్ళ యొక్క; క్రమములున్ = వాడుటలోని లయలు; పొల్పారన్ = చక్కగాయుండునట్లు; షడ్జంబుగాఁగావించెన్ - షడ్జంబున్ = షడ్జమస్వరము; కాన్ = కలుగునట్లు; కావించెన్ = చేసెను, పలికించెను; నటు = నటుని; భంగి - భంగిన్ = వలె;

**బ్రహ్మమగుదద్గాంధర్వ** - బ్రహ్మము = గొప్పది, వేదమయమైనది; అగు = ఐన; తత్ = ఆ యొక్క; గాంధర్వ = గంధర్వులు చేయునట్టి; సంగీతమున్ = గానమును.

10.1-774-క.| **తలఁకెను** - తలకెను = చలించిపోయినది; **గొబ్బునఁజిత్తము** - గొబ్బునన్ = తటాలున; చిత్తము = నామనసు; నళినాక్షుని = పద్మాక్షుని, కృష్ణుని; మధుర = ఇంపైన; **వేణునాదము** - వేణు = మురళీ; నాదము = రవము; నా = నా యొక్క; **వీనులు** - వీనులన్ = చెవులందు; **సోఁకినంతమాత్రన** - సోకిన = తగిలిన; అంతమాత్రన్ = అంతమాత్రముచేతనే; చెలియా = స్నేహితురాల; **యిఁకనేటి** - ఇక = మరి; ఏటి = దేనికి; వెఱపు = బెదురు; **చింతింపఁగదే** - చింతింపగదే = ఆలోచించుము.

10.1-775-క.| **నాతోడ** - నా = నాకు; తోడన్ = తోటి, తోబుట్టువా; **వెఱవవలదే** - వెఱవన్ = బెదరు; వలదే = పడవద్దు; **నాతోడనెగొనుచుఁబోయి** - నా = నాకు; తోడనె = తోకూడా; కొనుచున్ = తీసుకొని; పోయి = వెళ్ళి; నళినదళాక్షున్ = కృష్ణుని {నళినదళాక్షుడు - నళిన (తామర) దళ (రేకులవంటి) అక్షుడు (కన్నులు కలవాడు) , కృష్ణుడు}; **నీతోడుతఁబలికించెద** - నీ = నీ; తోడుతన్ = తోటి; పలికించెదన్ = మాట్లాడించెదను; **నీతోడి** - నీ = నీ; తోటి = తోపాటి, సహచరులైన; జనంబు = వారు; **మెచ్చ** - మెచ్చన్ = మెచ్చుకొనునట్లుగా; **నీతోడు** - నీ = నీమీద; తోడు = ఒట్టు; సుమీ = సుమా.

10.1-776-వ.| అని = అని; పెక్కు = అనేక; **భంగులనోర్తోర్తునుద్దేశించి** - భంగులన్ = విధములుగా; ఒర్తోరును = ఒండొరులను; ఉద్దేశించి = గురించి; పలుకుచు = చెప్పుకొనుచు; **గోపసుందరులు** - గోప = గోపికా; సుందరులు = స్త్రీలు; **బృందావనంబునకు** - బృందావనంబున్ = బృందావనమున; కున్ = కు; **గోవిందునికెదురు** - గోవిందుని = కృష్ణుని; కిన్ = కి; ఎదురు = ఎదురుగా; చని = పోయి; **పరమానందంబుననతనిందము** - పరమ = అత్యధికమైన; ఆనందంబుననన్ = సంతోషముతో; అతనిన్ = అతనిని; తమ = వారియొక్క; **మనంబులఁబ్రతిపదంబును నాలింగనంబు** - మనంబులన్ = మనసులందు; ప్రతిపదంబునున్ = అడుగడుగునకు; ఆలింగనంబు = కౌగలించుకొనుట; **చేసినవారలగుచు** - చేసిన = చేసినట్టి; వారలు = వారు; అగుచున్ = అగుచు; **రామకృష్ణులనుద్దేశించి** - రామ = బలరామ; కృష్ణులన్ = కృష్ణులను; ఉద్దేశించి = గురించి.

10.1-777-మ.| **నవగోస్థానక** - నవ = కొత్త; గోస్థానక = పశువులదొడ్డి అనెడి; **రంగమందుఁబరమానందంబునం జూడఁ బల్లవ** - రంగము = రంగస్థలము; అందున్ = అందు; పరమ = మిక్కిలి; ఆనందంబుననన్ = సంతోషముతో; చూడన్ = చూచుచుడగా; పల్లవ = లేతచిగుళ్ళు; నీలోత్పల = నల్ల కలువపూవుల; పింఛ = నెమలిపింఛము; పద్మదళ = తామరపూలరేకుల; మాలా = దండలు; వస్త్ర = మంచిబట్టలు; **సంపన్నులై** - సంపన్నులు = కలిమిగలవారు; ఐ = అయ్యి; **కవయై** - కవ = జోడి, జతగా; ఐ = అయ్యి; **వేణువులూఁదుచున్** - వేణువులు = పిల్లనగ్రోవులను; ఊదుచున్ = పూరించుచు; బహు = మిక్కిలిగా; **నటాకారంబులంగేళీ** - నట = నటుల యొక్క; ఆకారంబులన్ = స్వరూపముతో; కేళీ = వినోదపు; తాండవముల్ = తీవ్రమైన నృత్యములను; **చేసెదరీ** - చేసెదరు = చేయుచున్నారు; ఈ = ఈ ప్రసిద్ధమైన;

కుమారకులు = బాలురు; **పేడ్కంగామినుల్ గంటిరే** - పేడ్కన్ = సంతోషముతో; కామినుల్ = పడతులు {కామిని - కామము కలామె, కామించదగినామె, స్త్రీ}; కంటిరే = చూసితిరా.

10.1-778-క.| ఓ = ఓహో; **చెలువలార** - చెలువలు = స్నేహితులులారా; **వినుఁడీ** - వినుడీ = వినండి; వాచా = నోటిమాటల (వర్ణింపలేని); **శతకంబులేల** - శతకంబు = వందలు; ఏలన్ = ఎందుకు; వర్ణింపంగా = స్తుతించుచుటకు; లోచనముల = చూపుల, కన్నులు; **కలిమికి** - కలిమి = సంపదల, ఉన్నందు; కిన్ = కు; **ఫలమీ** - ఫలము = ప్రయోజనము; ఈ = ఈ ప్రసిద్ధమైన; **చెలువురఁజూడఁగలుగుటింతియ** - చెలువురన్ = సుందరులను; చూడగలుగుట = చూడగలుగుట; ఇంతియ = ఇంతే; సుండీ = సుమా అండి.

10.1-779-వ.| అని = అని; **పలికిరందుఁగొందఱు** - పలికిరి = చెప్పుకొనిరి; అందున్ = వారిలో; కొందఱు = కొంతమంది; **గోవిందునుద్దేశించి** - గోవిందున్ = కృష్ణుని; ఉద్దేశించి = గురించి.

10.1-780-మ.| ఒనరన్ = చక్కగా; **ప్రేతలకించుకేనియును** - ప్రేతల = గోపికల; కున్ = కు; ఇంచుక = కొద్దిగా; ఏనియును = ఐయినను; **లేకుండంగ** - లేకుండగన్ = మిగలకుండునట్లుగా; **గోపాలకృష్ణుని** - గోపాల = గోవులనుపాలించెడి; కృష్ణుని = కృష్ణుని యొక్క; **కెమ్మోవి** - కెంపు = ఎర్రని; మోవి = పెదవనెడి, ముద్దులనెడి; **సుధారసంబుగొనుచుంజోద్యంబుగా** - సుధా = అమృతపు; రసంబున్ = ఊటను; కొనుచున్ = తీసికొనుచు; చోద్యంబుగా = వింతగా; **మ్రోఁగుచుందన** - మ్రోగుచున్ = పలుకుచు; తన = తన యొక్క; పర్వంబులు = కణుపులు; నేత్ర = కన్నులకు; **పర్వములుగా** - పర్వములు = పండుగులు; కాన్ = అగునట్లుగా; **దర్పించెఁబూర్వంబునన్** - దర్పించెన్ = గర్వించెను; పూర్వంబునన్ = పూర్వజన్మమునందు; వనితా = పడతీ; **యెట్టి** - ఎట్టి = ఎలాంటి; **తపంబు** - తపంబున్ = తపస్సును; చేసెనొకొ = చెసినదోకదా; **యీ** - ఈ = ఈ యొక్క; వంశంబు = వేణువు; **వంశంబులోన్** - వంశంబు = జాతి; లోన్ = అందు.

10.1-781-మ.| ముదితా = ముద్దుగుమ్మా; **యేతటినీ** - ఏ = ఏ యొక్క; తటినీ = నది యొక్క; **పయఃకణములన్** - పయస్ = నీటి; కణములన్ = బిందువులచే; మున్ = ఇంతకుముందు; **వేణువింతయ్యెనా** - వేణువు = వెదురుకర్ర; ఇంత = ఇంతగొప్పది; అయ్యెన్ = అయినదో; ఆ = ఆ యొక్క; నది = ఏరు; **సత్పుత్రునిఁగన్న** - సత్ = మంచి; పుత్రునిన్ = కొడుకును; కన్న = కనినట్టి; తల్లి = తల్లి; పగిదిన్ = వలె; **నందంబుతో** - నందంబు = సంతోషము; తోన్ = తోటి; నేడు = ఇవాళ; సమ్మద = సంతోషముకలిగించెడి; **హంసధ్వని** - హంస = హంసల యొక్క; ధ్వని = రుతము; **పాటగా** - పాట = గానము; కాన్ = కాగా; వికచ = వికసించిన; **పద్మశ్రేణి** - పద్మ = కమలములు; శ్రేణి = పంక్తి; **రోమాంచమై** - రోమాంచము = గగుర్పాటు; ఐ = అయ్యి; **యొదవందుంగతరంగ** - ఒదవన్ = జతపడగా; తుంగ = పొడవైన; తరంగ = అలలు అనెడి; **హస్తనటనోద్యోగంబుగావింపదే** - హస్త = చేతులతో; నటన = నాట్యాభినయనముల; ఉద్యోగంబున్ = ప్రయత్నములను; కావింపదే = చేయదా, చేయును.

10.1-782-క.| నళినోదరు = విష్ణుమూర్తి; భక్తునిఁగని - భక్తుని = భక్తుడుని; కని = చూసి; కులజులు = స్వకులస్థులు; ప్రమదాశ్రుజలముగురియు - ప్రమద = సంతోషపు; అశ్రుజలమున్ = కన్నీటిని; కురియన్ = కార్చు; తెఱఁగు - తెఱగున్ = విధముగా; ప్రూఁకులు - ప్రూకులు = చెట్లు; పూదేనియలొలికెడు - పూదేనియలు = మకరందములను; ఒలికెడున్ = కార్చుచున్నవి; నలినాక్షుని = పద్మాక్షుని, కృష్ణుని; చేతి = చేతిలోని; వంశనాళము = వేణువు; మ్రోతన్ = నాదమువలన.

10.1-783-శా.| నా = నేను చెందిన; మోసంబునకెద్ది - మోసంబున్ = మోసమునకు; ఎద్ది = ఏది; మేర = పరిమితి; విను = వినుము; నే - నేన్ = నేను; నా = నా యొక్క; పూర్వజన్మంబులన్ - పూర్వ = ముదటి; జన్మంబులన్ = పుట్టుకలలో; లేమా = యువతి {లేమ - లేత వయస్కురాలు}; నోములు = స్త్రీలు చేయు వ్రతములు; నోచుచోనకట - నోచుచోన్ = చేయునప్పుడు; అకట = అయ్యో; కాళిందీతటిన్ - కాళిందీ = యమునానదీ; తటిన్ = తీరమున; వేణువై - వేణువు = వెదురును; ఐ = అయ్యి; భూమింబుట్టెదనంచుఁగోరఁదగదే - భూమిన్ = భూలోకమున; పుట్టెదన్ = జన్మించెదను; అని = అని; అంచున్ = అనుచు; కోరన్ = కోరినచో; తగదే = సరిపోయెడిదికదా; బోధిల్లి = తెలివితెచ్చుకొని; యెట్లైననీ - ఎట్లైనను = ఎలాగైనను; ఈ = ఈ యొక్క; బామందిప్పుడు - బాము = జన్మ; అందున్ = లో; ఇప్పుడు = ఇప్పుడు; మాధవాధరాసుధాపానంబుగల్గుంగదే - మాధవ = కృష్ణుని; అధర = పెదవినోకుటనెడి; సుధా = అమృతము; పానంబు = తాగుట; కల్గున్ = లభించును; కదే = కదా.

10.1-784-క.| కాళిందీ - కాళందీ = యమునానదీ; కూలంబుననాళీ - కూలంబునన్ = గట్టునందు; ఆళీ = స్నేహితురాల; యీా - ఈ = ఈ యొక్క; నందతనయునధరామృతముంగ్రోలెడి - నందతనయున్ = కృష్ణుని {నందతనయుడు - నందుని కొడుకు, కృష్ణుడు}; అధర = పెదవినోకుటనెడి; అమృతమున్ = అమృతమును; క్రోలెడి = తాగెడి; వేణువునగు - వేణువున్ = వెదురుకర్రని, వేణువుని; అగు = అయ్యెడి; నోమేలాగున - నోమున్ = వ్రతమును; ఏ = ఏ; లాగునన్ = విధముగా; నోమవచ్చునెఱిఁగింపఁగదే - నోమ = ఆచరించ; వచ్చున్ = వచ్చునో; ఎఱిగింపగదే = తెలుపుము.

10.1-785-క.| వనితా = స్త్రీ; కృష్ణుఁడు - కృష్ణుడు = కృష్ణుడు; నల్లని = నల్లటి; ఘనమనియున్ - ఘనము = మేఘము; అనియున్ = అని; వేణురవము - వేణు = మురళీ; రవము = నాదము; గర్జనమనియున్ - గర్జనము = ఉరుము; అనియున్ = అని; మనమునఁదలఁచి - మనమునన్ = మనసునందు; తలచి = భావించి; రొప్పుచుననవరతము - రొప్పుచున్ = కేకలువేయుచు; అనవరతము = ఆగకుండగ; నెమలితుటుములాడెడిఁగంటే - నెమలి = నెమళ్ళ; తుటములు = సమూహములు; ఆడెడిన్ = నాట్యముచేయుచున్నవి; కంటే = చూసితివా.

10.1-786-క.| గిరిచర = గిరిజనులు; మిథునములోలింబరికింపఁగఁగృష్ణపాదపద్మాంకితమై - మిథునములు = దంపతులు; ఓలిన్ = చాటున ఉండి; పరికింపన్ = చూచుచుండగా; కృష్ణ = కృష్ణుని; పాద = పాదములు అనెడి; పద్మ = పద్మములుపెట్టిన; అంకితము = గుర్తులు కలది; ఐ = అయ్యి; సురరాజునగరికంటెనుదరుణీ - సురరాజునగరి = అమరావతి {సురరాజునగరి - సురరాజు (ఇంద్రుని) నగరి (పట్టణము) అమరావతి}; కంటెను = కంటె; తరుణీ = యువతీ {తరుణి -

తరుణ వయస్కురాలు, స్త్రీ}; బృందావనంబు = బృందావనము; తద్దయునొప్పెన్ - తద్దయున్ = అధికముగా; ఒప్పెన్ = చక్కగా ఉన్నది.

10.1-787-మ.| అమరేంద్రాంగనలాకసంబున - అమర = దేవతా; ఇంద్ర = శ్రేష్ఠుల; అంగనలు = భార్యలు; ఆకసంబునన్ = ఆకాశమునందు; విమానారూఢులై - విమాన = విమానములందు; ఆరూఢులు = ఎక్కినవారై; పోవుచుంగమలాక్షున్ - పోవుచున్ = వెళ్ళుతూ; కమలాక్షున్ = పద్మాక్షుని, కృష్ణుని; శుభమూర్తిఁగాంచి - శుభమూర్తిన్ = కృష్ణుని {శుభమూర్తి - శుభములు స్వరూపమైన వాడు, కృష్ణుడు}; కాంచి = చూసి; మురళీగానంబులందందఁగర్ణములన్ - మురళీ = వేణు; గానంబులన్ = నాదములతో; అందందన్ = మాటిమాటికి; కర్ణములన్ = చెవులందు; నిల్పుచు - నిల్పుచున్ = ఉంచుకొనుచు; మేఖలల్ = మొలతాళ్ళు; వదలఁగా - వదలగా = వీడగా; నాథాంకమధ్యంబులంబ్రమదా - నాథ = భర్తల; అంకమధ్యంబులన్ = ఒడిలో; ప్రమదా = సుందరీ {ప్రమద - మిక్కిలి, సంతోషము కలామె, స్త్రీ}; వ్రాలిరి = వాలి పోయిరి; చూచితే = చూసితివా; వివశలై - వివశలు = పరవశులు; ఐయ్యి = అయిపోయి; పంచాశుగ = మన్మథవేదనలచే {పంచాశుగుడు - 1అరవిందము 2అశోకము 3చూతము 4నవమల్లిక 5నీలోత్పలము అనెడి ఐదు బాణములు కలవాడు , మన్మథుడు}; భ్రాంతలై - భ్రాంతలు = భ్రమగొన్నవారు {మన్మథుని పంచబాణములు - 1మోహనము 2ఉన్మాదము 3సంతపనము 4శోషణము 5నిశ్చేష్టీకరణము}; ఐ = అయ్యి.

10.1-788-ఉ.| కానలనుండుచున్ - కానలన్ = అడవులలో; ఉండుచున్ = ఉంటు; సరస = నవరసభరితమైన {నవరసములు - 1శృంగారము 2హాస్యము 3కరుణము 4వీర్యము 5రౌద్రము 6భయానకము 7భీభత్సము 8అద్భుతము 9శాంతము, వీని సంఖ్య ఇతర సందర్భములలో హెచ్చుతగ్గులు కావచ్చు }; గాన = సంగీతపు; వివేక = తెలివి, జ్ఞానము; విహీనజాతలై - విహీన = లేనట్టి; జాతలు = పుట్టుకలుకలవి; ఐ = అయ్యి; వీనుల - వీనులన్ = చెవులందు; నేడు = ఇవాళ; కృష్ణముఖ - కృష్ణ = కృష్ణుని; ముఖ = మూలముగా; వేణురవామృతధార - వేణు = మురళీ; రవ = నాదము యనెడి; అమృత = అమృతపు; ధారన్ = జల్లులు; సోఁకినన్ - సోకినన్ = తగులటచేత; మేనులు - మేనులున్ = ఒళ్ళు; మేఁతలున్ - మేతలున్ = మేయుటలు; మఱచి = మరిచిపోయి; మెత్తనిచూడ్కి - మెత్తని = మృదువైన; చూడ్కిన్ = చూపులతో; మృగీమృగావళుల్ - మృగీ = ఆడజంతువులు; మృగా = మగజంతువుల; ఆవళుల్ = సమూహములు; మానిని = స్త్రీ {మానిని - మంచిమానము కలామె, స్త్రీ}; చూడవమ్మ - చూడవు = చూడుము; అమ్మ = తల్లి; బహుమానము = గౌరవించుట; చేసెఁగృతార్థచిత్తలై - చేసెన్ = చేసినవి; కృతార్థ = ధన్యమైన; చిత్తులు = మనసులుకలవి; ఐ = అయ్యి.

10.1-789-ఉ.| తల్లుల - తల్లులు = తల్లుల యొక్క; చన్నుఁబాలు - చన్నుబాలు = స్తన్యము; మునుద్రావుతఱిందమకర్ణ - మును = ఇంతకుముందు; త్రావు = తాగెడి; తఱిన్ = అప్పుడు; తమ = వాటి; కర్ణ = చెవుల; వీధులం - వీధులన్ = మార్గములద్వారా; వల్లభమైన - వల్లభము = ప్రీతికరము; ఐన = అయిన; మాధవుని = కృష్ణుని; వంశరవామృతధార - వంశ = వేణు; రవ = గానము అనెడి; అమృత = అమృతపు; ధార = పరంపరలు; చొచ్చినంద్రుళ్ళక - చొచ్చినన్ = దూరగా; త్రుళ్ళకన్ = గెంతులేయకుండ; పాలురాఁదివక - పాలు = స్తన్యము; రాన్ = వచ్చునట్లు; తివక = పీల్చుకొనకుండ, తాగక;

దూఁటక - దూటక = మూతితోపొడిచిచేపకుండ; మానకఁగృష్ణు - మానక = వదలకుండ; కృష్ణు = కృష్ణుని; మీఁద - మీదన్ = మీద; దృగ్వల్లులు - దృక్ = చూపులనెడి; వల్లులున్ = తీగలను; చేర్చి = ఉంచి; నిల్చెనదె - నిల్చెన్ = నిలుచున్నవి (కదలక); అదె = అదిగో; వత్సములంగనలారగంటిరె - వత్సములు = దూడలు; అంగనలార = అందగత్తెలు {అంగన - మంచి అంగములు కలామె, స్త్రీ}; కంటిరె = చూచితిరా.

10.1-790-మ.| మమతంమోములు - మమతన్ = మోహముతో; మోములు = మోరలు; మీఁదికెత్తుకొని - మీదికిన్ = పైకి; ఎత్తుకొని = ఎత్తి; రోమంథంబు = నెమరువేయుటలను; చాలించి = ఆపివేసి; హృత్కమలాగ్రంబులఁగృష్ణు - హృత్ = హృదయములు అనెడి ; కమల = పద్మముల; అగ్రంబునన్ = మీద; కృష్ణున్ = కృష్ణుని; నిల్పి = ఉంచుకొని; మురళీగానామృతశ్రేణి - మురళీ = పిల్లనగ్రోవి యొక్క; గాన = నాదము యనెడి; అమృత = అమృతపు; శ్రేణి = పరంపరలు; కర్ణములంగ్రోలుచు - కర్ణములన్ = చెవులతో; క్రోలుచున్ = తాగుతు; మేఁత - మేతన్ = మేతమేయుట; మాని = విడిచిపెట్టి; గళితానందాశ్రులై - గళిత = కారుచున్న; ఆనంద = సంతోషపు; అశ్రులు = కన్నీరు కలవి; ఐ = అయ్యి; చిత్రితోపమలై - చిత్రిత = చిత్తరవులోని బొమ్మలతో; ఉపమలు = పోల్చదగినవి; ఐ = అయ్యి; గోవులు = ఆవులు; చూచుచున్నవవిగో - చూచుచున్నవి = చూస్తున్నవి; అవిగో = అదిగో; పద్మాక్షి - పద్మాక్షీ = సుందరీ {పద్మాక్షి - పద్మముల వంటి కన్నులు కలామె, స్త్రీ}; వీక్షించితే = చూసితివా.

10.1-791-మ.| జగతీజంబుల - జగతీజంబులన్ = చెట్లయొక్క {జగతీజములు - భూమి యందు పుట్టునవి, వృక్షములు}; శాఖలెక్కి - శాఖలన్ = కొమ్మలను; ఎక్కి = ఎక్కి; మురళీశబ్దామృత - మురళీ = వేణు; శబ్ద = నాదము యనెడి; అమృత = అమృతపు; స్యందమున్ = స్రావమును; మిగులన్ = అధికముగా; వీనులఁద్రావి - వీనులన్ = చెవులతో; త్రావి = తాగి; ప్రేగుపడి - ప్రేగుపడి = మత్తుగొని, బరువెక్కి; నెమ్మింగృష్ణు - నెమ్మిన్ = నెమ్మదిగా; కృష్ణు = కృష్ణుని; రూపంబు - రూపంబున్ = రూపమును; చిత్తగమై - చిత్తగము = మనస్సునందుపొందినది; ఐ = అయ్యి; యుండఁగనడ్డపెట్టు - ఉండగన్ = ఉండిపోవునట్లుగా; అడ్డపెట్టి = అడ్డుపెట్టెడి; క్రియ - క్రియన్ = విధముగ; నేత్రంబుల్ దగన్ - నేత్రంబులు = కళ్ళు; తగన్ = చక్కగా; మూసి = మూసి; యీ - ఈ = ఈ యొక్క; ఖగముల్ = పక్షులు; చొక్కెడిఁజూచితే - చొక్కెడిన్ = సోలిపోతున్నవి; చూచితే = చూసితివా; మునిజనాకారంబులంగామినీ - ముని = ఋషులైన; జన = వారి; ఆకారంబులన్ = వలె; కామినీ = సుందరీ {కామిని - ప్రియసంగమునందు మిక్కిలి ఆశ కలామె స్త్రీ}.

10.1-792-మ.| క్రమమొప్పన్ = సక్రమముగా; నదులెల్ల - నదులు = నదులు; ఎల్లన్ = అన్ని; వంశరవమాకర్ణించి - వంశ = వేణువు యొక్క; రవమున్ = నాదమును; ఆకర్ణించి = విని; సంజాత = పుట్టిన; మోహములన్ = మోహములచేత; మన్మథసాయకక్షత - మన్మథ = మన్మథుని; సాయక = బాణములుచేతకలిగిన; క్షత = గాయములనదగిన; విశాలావర్తలై - విశాల = పెద్దపెద్ద; ఆవర్తలు = సుడిగుండములు కలవి; ఐ = అయ్యి; హంస = హంసల కూతలనెడి; వాక్యములంజీరి - వాక్యములన్ = పలుకులతో; చీరి = పిలిచి; తరంగ = అలలనెడి; హస్తములనాకర్షించి - హస్తములన్ = చేతులతో; ఆకర్షించి = దగ్గరకులాగుకొని; పద్మోపహారములం గృష్ణపదార్చనంబు - పద్మ = పద్మములు అనెడి ; ఉపహారములన్ =

కానుకలచేత; కృష్ణ = కృష్ణుని; పద = పాదముల; అర్చనంబు = పూజలు; సలిపెన్ = చేసెను; రామా = రమణీ {రామ - రమించునట్టియామె, స్త్రీ}; విలోకించితే = చూసితివా.

10.1-793-ఆ.| వనితా = యువతీ {వనిత - మిక్కలి అనురాగస్తురాలు, స్త్రీ}; నేడు = ఇవాళ; **కృష్ణువంశ** - కృష్ణు = కృష్ణుని యొక్క; వంశ = వేణువు యొక్క; నినాదంబు = మోతను; విని = విని; పయోధరంబు = మబ్బులు; **విరులుగురిసి** - విరులు = పూలు; కురిసి = వర్షించి; తన = దాని యొక్క; **శరీరమెల్ల** - శరీరము = దేహము; ఎల్లన్ = అంతటిని; **ధవళాతపత్రంబుఁజేసి** - ధవళ = తెల్లని; అతపత్రంబున్ = గొడుగుగా; చేసి = చేసి; **మింటనీడఁజేసెఁగంటే** - మింటన్ = ఆకాశమునందు; నీడన్ = ఛాయలను; చేసెన్ = చేసెను; కంటే = చూసితివా.

10.1-794-క.| మంచి = చక్కటి; **ఫలంబులు** - ఫలంబులున్ = పండ్లను; **హరిచే** - హరి = కృష్ణుని; చేన్ = చేతి యందు; నించి = నిండించి; **కరాలంబనముల** - కర = చేతులను; ఆలంబనములన్ = ఊతమిచ్చులతో; **నెగడుచునిదె** - నెగడుచున్ = అతిశయించుచు; ఇదె = ఇదిగో; **క్రీడించెదరంగన** - క్రీడించెదరు = వినోదించుచున్నారు; అంగన = ఇంతి; చూడుము = చూడుము; **చెంచెతలంబింఛ** - చెంచెతలన్ = చెంచుస్త్రీలు; పింఛ = నెమలి పింఛములవలె; పత్ర = చిత్రించిన; **చేలాంచితలన్** - చేల = వస్త్రములచే; అంచితలన్ = అలంకరింపబడినవారిని.

10.1-795-క.| ఉల్లసిత = ఉప్పొంగిన, నిక్కిన; **కుచభరంబుననల్లాడెడి** - కుచ = స్తనముల; భారంబునన్ = బరువులచేత; అల్లాడెడి = ఊగిపోతున్న; **నడుముతోడనలరుల** - నడుము = నడుము; తోడన్ = తోటి; అలరుల = పూల; దండన్ = మాలను; భిల్లి = ఎరుక యువతి; **యొకతె** - ఒకతె = ఒకామె; **హరికిచ్చెను** - హరి = కృష్ణుని; కిన్ = కి; ఇచ్చెను = ఇచ్చెను; హల్లోహల = మోహము {హల్లోహల - హల్ల హల్ల, మిక్కలి సంతోషము, లాలస}; కలిత = కలామె; **యగుచునంగన** - అగుచున్ = అగుచు; అంగన = సుందరి; **కంటే** - కంటె = చూసితివా.

10.1-796-క.| **గిరులెల్ల** - గిరులు = కొండలు; ఎల్లన్ = అన్ని; **జలములయ్యెనుదరులెల్లనుబల్లవించె** - జలములు = నీళ్ళుకలవి; అయ్యెను = అయినవి; తరులు = చెట్లు; ఎల్లన్ = అన్ని; పల్లవించెన్ = చిగురించినవి; **ధరణి** - ధరణిన్ = భూలోకమునందు; గగన = ఆకాశమునందు; భూ = నేలమీద; **చరులెల్లనుజొక్కిరి** - చరులు = మెలగెడివారు; ఎల్లను = అందరును; చొక్కిరి = సోలిపోయిరి; హరి = కృష్ణుని; **మురళిరవామృతము** - మురళి = వేణు; రవ = నాదము యనెడి; అమృతము = అమృతము; **సోఁకి** - సోకి = తగిలి; ముద్దియ = ముగ్ద; **కంటే** - కంటె = చూసితివా.

10.1-797-మ.| **బలకృష్ణాంఘ్రిసరోజ** - బల = బలరాముడు; కృష్ణ = కృష్ణుల; అంఘ్రి = పాదములనెడి; సరోజ = పద్మములతో; **సంగమముచే** - సంగమము = కలియగలుగుట, సోకుట; చేన్ = వలన; భాసిల్లుచున్ = ప్రకాశించుచు; **ధన్యమై** - ధన్యము = కృతార్థమైనది; ఐ = అయ్యి; ఫల = పండ్లు; **పుష్పంబులఁగానికల్ గురిసి** - పుష్పంబులన్ = పువ్వులు అనెడి ; కానికల్ = కానుకలను; కురిసి = సమృద్ధిగానిచ్చి; సంభావించి = గౌరవించి; **మిన్నందుచున్** -

మిన్నుందుచున్ = మిన్నుముట్టుచు; జల = నీళ్ళచేతను; ఘాసంబుల - ఘాసంబులన్ = గడ్డిచేతను; గోవులందనిపి - గోవులన్ = ఆవులను; తనిపి = తృప్తిపొందించి; చంచద్భూజ - చంచత్ = కదులుతున్న; భూజ = చెట్లు అనెడి; రోమాంచమై - రోమాంచము = గగుర్పాటులు కలది; ఐ = అయ్యి; వెలసెంజూడఁగదమ్మ - వెలసెన్ = ప్రకాశించెను; చూడగద = చూడుము; అమ్మ = తల్లీ; యీగిరిపురోవీధిన్ - ఈ = ఈ యొక్క; గిరి = కొండ; పురోవీధిన్ = మన ఎదుటి భాగమున; సరోజాననా - సరోజానన = సుందరి {సరోజానన - సరోజ (పద్మముల వంటి) ఆనన (మోముకలామె), స్త్రీ}.

10.1-798-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ ; బృందావన = బృందావనమునందు; విహారి = విహరించుచున్నవాడు; యైన - ఐన = అయిన; గోవిందుని = కృష్ణుని; సందర్శించి = చూసి; పంచబాణభల్లభగ్నహృదయలై - పంచబాణ = మన్మథుని {పంచబాణుడు - 1అరవిందము 2అశోకము 3చూతము 4నవమల్లిక 5నీలోత్పలము అనెడి ఐదు బాణములు కలవాడు , మన్మథుడు}; భల్ల = బాణములచే; భగ్న = తెబ్బతిన్న, లోనైన; హృదయలు = హృదయములు కలవారు; ఐ = అయ్యి; వల్లవకాంతలేకాంతంబులఁజింతించుచుఁ దత్పరతంత్రలై - వల్లవ = గోపికా; కాంతలు = స్త్రీలు {కాంత - కాంక్షిపదగినామె, స్త్రీ}; ఏకాంతంబునన్ = రహస్యప్రదేశములందు; చింతించుచున్ = స్మరించుకొనుచు; తత్ = అతని యందు; పరతంత్రలు = ఆసక్తి కలవారు; ఐ = అయ్యి; యుండిరంత - ఉండిరి = ఉన్నారు; అంత = ఆ సమయమునందు.

10.1-799-క.| శామంతికా = చేమంతిపూల; స్రగంచిత - స్రక్ = దండచేత; అంచిత = అలంకరింపబడిన; సీమంతవతీకుచోష్ణజితశీతభయ - సీమంతవతీ = పాపటలుకలిగినస్త్రీల; కుచ = పాలిండ్ల; ఉష్ణ = వేడిచేత; జిత = జయింపబడిన; శీత = చలివలని; భయ = భయము అనెడి; శ్రీమంతంబై - శ్రీమంతంబు = సంపదలు కలిగినవారు; ఐ = అయ్యి; గొబ్బున = తటాలున; హేమంతముదోఁచె - హేమంతము = చలికాలము; తోచెన్ = కనబడెను; మదనుఁడేఁచె - మదనుడు = మన్మథుడు; ఏచెన్ = బాధించెను, పీడించెను; విరహులన్ = విరహము కలవారు.

10.1-800-క.| ఉత్తరపుగాలి - ఉత్తరపు = ఉత్తరదిక్కునుండివచ్చెడి; గాలి = గాలి; విసరె - విసరెన్ = వీచెను; వియత్తలమునఁదుహినకిరణుండహితుండయ్యెంబొత్తు - వియత్తలమునన్ = ఆకాశమునందు; తుహినకిరణుండు = చంద్రుడు {తుహినకిరణుడు - తుహిన (మంచువలె చల్లని) కిరణములు కలవాడు , చంద్రుడు}; అహితుడు = అయిష్టుడు; అయ్యెన్ = అయ్యెను; పొత్తు = కలియుట; జరిగె - జరిగెన్ = జరిగినది; మిథునములకు - మిథునముల = దంపతుల; కున్ = కు; నెత్తమ్ములుదఱిగె - నెఱి = వికాసించిన; తమ్ములు = కమలములు; తఱిగెన్ = తగ్గెను; హిమము = మంచు; నెలకొనియె = వ్యాపించెను; నృపా = రాజా.

10.1-801-క.| అహములు - అహములున్ = పగటిసమయములు; సన్నములయ్యెను - సన్నములు = తగ్గినవి; అయ్యెను = అయ్యెను; దహనము = అగ్ని; హితమయ్యె - హితము = ఇష్టముకలది; అయ్యెన్ = అయినది; దీర్ఘదశలయ్యె - దీర్ఘ = ఎక్కువ; దశలు = కాలముండునవి; అయ్యెన్ = అయినవి; నిశల్ = రాత్రులు; బహు = మిక్కలి; శీతోపేతంబై - శీత =

చలితో; ఉపేతంబు = కూడినవి; ఐ = అయ్యి; హుహూయని - ఉహుహూ = ఉహుహూ అను ధ్వనితో; వడఁకె - వడకెన్ = వణకిపోయెను; లోకముర్వీనాథా - లోకము = జగత్తు; ఉర్వీనాథా = రాజా {ఉర్వీనాథుడు - ఉర్వి (భూమికి, రాజ్యమునకు) నాథుడు, రాజు}.

10.1-802-క.। అన్నుల = స్త్రీల యొక్క {అన్ను - పరవశింప చేయునామె , స్త్రీ}; చన్నుల = పాలిండ్ల; దండ - దండన్ = ప్రాపుచేత, అండచేత; విపన్నులుగాకెల్లవారు - విపన్నులు = ఆపదపొందినవారు; కాక = కాకుండగ; ఎల్ల = అందరు; వారున్ = జనులు; బ్రతికిరిగాకీ - బ్రతికిరి = కాపాడబడిరి; కాక = తప్పించి; ఈ = ఈ యొక్క; చన్నులమీఱిన - చన్నులన్ = పాలిండ్లను; మీఱినన్ = లెక్కచేయకపోయినచో; వలినాపన్నులుగాకుండఁదరమె - వలిన్ = చలిచేత; ఆపన్నులు = ఆపదలుపొందినవారు; కాకుండన్ = కాకుండుట; తరమె = శక్యమా, కాదు; బ్రహ్మాదులకున్ - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదుల = మొదలగువారల; కున్ = కు.

10.1-803-ఆ.। పొడుపుకొండ - పొడుపు = పొద్దుపొడుపు; కొండ = కొండ; మీఁద - మీద = పైన; పొడిచిన = ఉదయించినది; మొదలుగాఁబరువుపెట్టి - మొదలుగాన్ = మొదలెట్టి; పరువుపెట్టి = పరుగెట్టి; యినుఁడు - ఇనుడు = సూర్యుడు; పశ్చిమాద్రి - పశ్చిమ = పడమరవైపున్న; అద్రి = కొండ; మఱుఁగుఁజొచ్చెఁగాక - మఱుగున్ = చాటునకు; చొచ్చెన్ = దాగెను; కాక = కాని; నుసలినఁజలిచేతఁజిక్కెఁజిక్కెననఁగఁజిక్కకున్నె - నుసలినన్ = ఆలస్యము చేసినచో; చలి = చలి; చేతన్ = వలన; చిక్కెజిక్కెన్ = బలేచిక్కిపోయాడు; అనగన్ = అనిపరిహాసముచేయగా; చిక్కకన్ = చిక్కకుండ; ఉన్నె = ఉండునా, ఉండడు;

10.1-804-క.। చెంగల్వ = ఎఱ్ఱకలువ {చెంగల్వ - చెన్ను (ఎఱ్ఱదనము కలిగిన) కల్వ (కలువపువ్వు)}; విరుల = పూల యొక్క; గంధము = సువాసన; మంగళముగఁగ్రోలుచున్న - మంగళముగన్ = మిక్కిల మేలుగా ; క్రోలుచున్న = తాగుచున్న; మధుపములొప్పెన్నంగజవహ్నులపైనువ్పొంగి - మధుపములు = తుమ్మెదలు; ఒప్పెన్ = చక్కగానున్నవి; అంగజ = మన్మథ; వహ్నులు = అగ్నుల; పైన్ = మీద; ఉప్పొంగి = మిక్కలిగ సంతోషించి; విజృంభించు - విజృంభించి = చెలరేగునట్టి; పొగల = ధూమముల; పోలికనధిపా - పోలికన్ = వలె; అధిపా = రాజా.

10.1-805-ఆ.| శంభుకంటనొకటి - శంభు = శివుని; కంటన్ = కంటియందు; ఒకటి = ఒకటి; జలరాశినొక్కటి - జలరాశిన్ = సముద్రమునందు; ఒక్కటి = ఒకటి; మఱియునొకటి - మఱియున్ = ఇంకను; ఒకటి = ఒకటి; మనుజమందిరములనొదిగెఁగాక - మనుజ = మానవుల; మందిరములన్ = నివాసములందు; ఒదిగెన్ = దాగెను; కాకన్ = లేకపోయినచో; మెఱసి = బహిరంగముగామెలగుచు; యున్న - ఉన్నన్ = ఉండినచో; మూడగ్నులు = త్రేతాగ్నులు మూడు {త్రేతాగ్నులు - 1గార్హపత్యము 2ఆహవనీయము 3దక్షిణాగ్నులు అనెడి మూడు అగ్నులు}; చలికి - చలి = చలి; కిన్ = కి; యులికి - ఉలికి = అదిరిబెదిరి; భక్తి = సేవ; సలుపకున్నె - సలుపకన్ = చేయకుండగా; ఉన్నె = ఉండునా.

10.1-806-శా.| ఈ = ఈ యొక్క ; హేమంతము = చలికాలము; **రాకఁజూచి** - రాకన్ = వచ్చుటను; చూచి = చూసి; **రమణీహేలాపరీరంభ** - రమణీ = భార్యల యొక్క {రమణి - క్రీడింపదగినామె, స్త్రీ}; హేలా = విలాసపూరితమైన; పరిరంభ = ఆలింగనముల; **సత్సాహాయ్యంబునఁగాని** - సత్ = మంచి; సహాయ్యంబునన్ = తోడ్పాటువలన; కాని = తప్పించి; **దీని** - దీనిన్ = దీనిని; గెలువన్ = జయింప; **శక్యంబుగాదంచుఁదారూహాపోహ** - శక్యంబుగాదు = వీలుకాదు; అంచున్ = అనుచు; తార్ = వారు; ఊహాపోహల = తర్కించినిర్ణయించుకొన్న; **విధింద్రిమూర్తులు** - విధిన్ = విధముగా; త్రిమూర్తులు = బ్రహ్మవిష్ణుమహేశ్వరులు; **సతీయుక్తాంగులైనారుగాకోహో** - సతీ = భార్యలతో; యుక్త = కూడిన; అంగులు = దేహములుకలవారు; ఐనారు = అయితిరి; కాకన్ = అలాకాని పక్షమున; ఓహో = ఔరా; **వారలదేమి** - వారలు = వారు; అది = అలా; ఏమి = ఎందుకు; **సంతతవధూయోగంబు** - సంతత = ఎడతెగని; వధూ = భార్యతో; యోగంబున్ = కూడియుండుటను; **రాఁగందురే** - రాన్ = కలుగుటను; కందురే = పొందుదురా.

10.1-807-క.| ఈ = ఆ యొక్క ; హేమంతము = హేమంత ఋతువు; **రాకకు** - రాక = వచ్చుట; కున్ = కు; శ్రీహరి = విష్ణుమూర్తి; **యొక్కింత** - ఒక్కింత = బహుకొద్దిగా; **వడఁకి** - వడకి = వణకిపోయి; **చింతింపంగానోహో** - చింతింపంగా = బాధపడుచుండగా; ఓహో = ఓయీ; **వెఱవకుమని** - వెఱవకు = బెదిరిపోకు; అని = అని; **తామా** - తాము = అవి; ఆ = ఆ ప్రసిద్ధుడైన; **హరికిని** - హరి = విష్ణుమూర్తి; కిని = కి; **శ్రీకుచంబులభయంబిచ్చెన్** - శ్రీ = లక్ష్మీదేవి యొక్క; కుచంబులు = స్తనములు; అభయంబున్ = ధైర్యముచెప్పుట; ఇచ్చెను = చేసెను.

10.1-808-వ.| ఇట్టి = ఇటువంటి; **నితాంతంబగు** - నితాంతంబు = గాఢమైనది; అగు = అయిన; **హేమంతంబున** - హేమంతంబునన్ = హేమంతఋతువునందు; **మొదలినెల** - మొదలి = మొదటి; నెల = మాసము; **తొలిదినంబునందు** - తొలిదినంబున్ = మొదటిరోజు; అందున్ = లో; **నందునిమందంగల** - నందుని = నందుని యొక్క; మందన్ = వ్రేపల్లెలో; కల = ఉన్నట్టి; **గోపకుమారికలు** - గోప = గోపికా; కుమారికలు = యువతులు; రేపకడ = ఉదయమే; **లేచిచని** - లేచి = నిద్రలేచి; చని = వెళ్ళి; **కాళిందీజలంబులందోగి** - కాళిందీ = యమునానదీ; జలంబులన్ = నీటిలో; తోగి = స్నానములుచేసి; **జలతీరంబుననిసుమునంగాత్యాయనీ** - జల = నీటి; తీరంబునన్ = ఒడ్డునందు; ఇసుమునన్ = ఇసుకతో; కాత్యాయనీ = కాత్యాయనీదేవి యొక్క; **రూపంబుఁజేసి** - రూపంబున్ = బొమ్మను; చేసి = చేసి; సురభి = మంచి సువాసనలు కల; కుసుమ = పూలు; **గంధంబులిడి** - గంధంబులు = సువాసనద్రవ్యములను; ఇడి = సమర్పించి, పూజించి; ధూప = ధూపమును {ధూపము - అగరవత్తులు పొగను చూపుట అనెడి దేమునికి చేసెడి సేవ }; **దీపంబులిచ్చి** - దీపంబులు = దీపములను {దీపము - వెలిగించిన దీపమును చూపుట అనెడి దేమునికి చేసెడి సేవ }; ఇచ్చి = ఇచ్చి; **బహువిధోపచారంబులు** - బహు = అనేక; విధ = రకములైన; ఉపచారంబులున్ = నైవేద్యములను; సమర్పించి = నివేదించి.

10.1-809-క.| ఓ = ఓహో; **కాత్యాయని** - కాత్యాయనీ = పార్వతీ దేవి {కాత్యాయని - వ్యుత్పత్తి , కతి అయనాని మోక్షమార్గాస్సంతీతి విచారయతీతి కత్యయనః, కత్యయనస్సాపత్యంస్త్రీ కాత్యాయనీ. మోక్షమార్గములెన్ని కలవని విచారించువాడు

కత్యయనుడు (బ్రహ్మవేత్త),వాని యందు పుట్టినామె కనుక కాత్యాయనీ బ్రహ్మవిద్య , బ్రహ్మవిద్యాస్వరూపిణీ}; భగవతి = పార్వతీ దేవి {భగవతి - షడ్గుణైశ్వర్య సంపన్నురాలు , షడ్గుణసంపన్నురాలు, పార్వతీదేవి}; నీకున్ - నీ = నీ {షడ్గుణైశ్వర్యములు - 1మహత్వము 2ధైర్యము 3కీర్తి 4శ్రీ 5జ్ఞాన 6వైరాగ్యములు}; కున్ = కు {షడ్గుణములు - 1సర్వజ్ఞత 2సర్వస్వతంత్రత 3అనాదిబోధ 4నిత్యతృప్తి 5నిత్మలుప్త 6అనంతములు}; మ్రొక్కెదము = నమస్కరించెదము; మేము = మేము; నేడనుకంపన్ - నేడున్ = ఇవాళ; అనుకంపన్ = దయతో; మాకిందఱకును - మా = మా; కున్ = కు; ఇందఱకున్ = ఇంతమందికిని; వైళమ = శీఘ్రముగా; శ్రీకృష్ణుఁడు - శ్రీ = సంపత్కరుడైన; కృష్ణుడు = కృష్ణుడు; మగఁడుగాఁగఁజేయుము - మగడు = భర్త; కాగన్ = అగునట్లు; చేయుము = చేయుము; తల్లీ = అమ్మ.

10.1-810-క.| ఓ = ఓ; తల్లి = అమ్మ; మాకుఁగృష్ణుఁడు - మా = మా; కున్ = కు; కృష్ణుడు = కృష్ణుడు; చేతోవిభుఁడైననాడు - చేతోవిభుడు = పెనిమిటి {చేతోవిభుడు - చేతస్ (చిత్తమునకు) విభుడు , భర్త}; ఐన = అయిన; నాడున్ = రోజున; చెలువలమెల్లన్ - చెలువలము = అందగత్తెలము; ఎల్లన్ = మేమందరము; నేతివసంతములాడుచు - నేతి = నేతితో; వసంతములు = వసంతములు {వసంతములాడుట - వినోదముగా ఉత్సవాదులందు ఒకరిపైనొకరు జలము మున్నగునవి జల్లుకొనుట}; ఆడుచున్ = ఆడుతు; జాతర - జాతరన్ = ఉత్సవము; చేసెదము = చేయుదము; భక్తి = భక్తికలిగుండుటలోని; చాతురితోడన్ - చాతురిన్ = నేర్పు; తోడన్ = తోటి.

10.1-811-వ.| అని = అని; నమస్కరించి = నమస్కరించి; హవిష్యంబులుగుడుచుచునివ్విధంబున - హవిష్యంబులున్ = నేతిప్రసాదములను; కుడుచుచున్ = తినుచు; ఈ = ఈ; విధంబునన్ = లాగున; మాసవ్రతంబు - మాసవ్రతంబున్ = నెలరోజులాచరించునోము; సల్పిరందొక్కనాడు - సల్పిరి = చేసిరి; అందున్ = దానిలో; ఒక్క = ఒకానొక; దినంబునన్ = రోజున.

10.1-812-మ.| రమణుల్ = స్త్రీలు; ప్రొద్దునమేలుకాంచి - ప్రొద్దునన్ = ఉదయమే; మేలుకాంచి = నిద్రలేచి; సఖులన్ = స్నేహితురాళ్ళను; రండంచునాత్మీయనామములంజీరి - రండు = రండి; అంచున్ = అని పిలుచుచు; ఆత్మీయ = వారివారి; నామములన్ = పేరులతో; చీరి = పిలిచి; కుచద్వయీ - కుచ = పాలిండ్ల; ద్వయీ = జంట యొక్క; భరములన్ - భరమునన్ = బరువుచేత; మధ్యంబులల్లాడఁగాఁబ్రమదోద్దామ - మధ్యంబులు = నడుములు; అల్లలాడగాన్ = ఊగిపోతుండగా; ప్రమద = మిక్కిలసంతోషముచేత; ఉద్దామ = నివారింపరాని; గజేంద్రయానలగుచుంబద్మాక్షునింబాడుచున్ - గజ = ఏనుగు; ఇంద్ర = శ్రేష్టములవంటి; యానలు = నడకలు కలవారు; అగుచున్ = అగుచు; పద్మాక్షునిన్ = కృష్ణుని; పాడుచున్ = స్తుతించుచు; యమునాతీరముఁజేరఁబోయిరి - యమునా = యమునానదీ; తీరమున్ = గట్టు; చేరన్ = దగ్గరకు; పోయిరి = వెళ్ళిరి; గృహీతాన్యోన్య - గృహీత = పట్టుకోబడిన; అన్యోన్య = ఒండొరుల; హస్తాబ్జలై - హస్త = చేతులు అనెడి; అబ్జలు = పద్మములు కలవారు; ఐ = అయ్యి.

10.1-813-వ.| అట్లా = ఆ విధముగా; నదీతీరంబుచేరంజని - నదీ = యమునానదీ; తీరంబున్ = గట్టు; చేరన్ = వద్దకు; చని = వెళ్ళి; గజగమనలు = అందగత్తెలు {గజగమన - గజ (ఏనుగు వలె ఒయ్యారమైన) గమన (నడక కలామె) , స్త్రీ}; విజన = జనులెవ్వరులేని; ప్రదేశంబున - ప్రదేశంబునన్ = చోటునందు; వలువలు = బట్టలు; విడిచి = విప్పి; యిడి - ఇడి = పెట్టి; మది - మదిన్ = మనసులందు; శంక = వెరవు, అనుమానము; లేక = లేకుండా; యకలంకలైగ్రుంకులిడఁజలంబున - అకలంకలు = నిర్మలమనసుకలవారు; కుంకులిడన్ = స్నానములుచేయుటకు; చలంబునన్ = పట్టుదలతో; జలంబుఁజొచ్చి - జలంబున్ = నీటియందు; చొచ్చి = ప్రవేశించి.

10.1-814-క.| వారిజలోచనుఁబాడుచు - వారిజలోచనున్ = పద్మాక్షుని, కృష్ణుని; పాడుచున్ = కీర్తించుచ; వారిజలోచనలు - వారిజలోచనులు = సుందరీమణులు {వారిజలోచన - వారిజ (పద్మములవంటి) లోచన (కన్నులు కలామె), స్త్రీ}; వారివారికి - వారివారి = తమలోతాము; కిన్ = కి; వేడ్కన్ = వినోదముగా; వారివిహారము - వారి = జల; విహారమున్ = క్రీడలు; సలిపిరి = ఆడిరి; వారి = వారి యొక్క; విహారములు = వినోదసంచారములు; జగతివారికిఁగలవే - జగతి = లోకములోని; వారి = జనుల; కిన్ = కి; కలవే = ఉన్నాయా, లేవు.

10.1-815-వ.| ఆ = ఆ యొక్క; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-816-క.| తోయజనయనలు = పడతులు {తోయజనయన - పద్మములవంటి కన్నులు కలామె, స్త్రీ}; యమునా = యమునానదీ; తోయములందుండుటెఱిఁగి - తోయములన్ = నీటి; అందున్ = లో; ఉండుట = ఉండుటను; ఎఱిగి = తెలిసి; దూరగుఁడయ్యున్ - దూరగుడు = దూరముగానున్నవాడు; అయ్యున్ = అయినప్పటికి. తోయజనయనుఁడు - తోయజనయనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; హరి = కృష్ణుడు; తన = తన; తోయమువారలునుదానుఁదోతెంచె - తోయమువారలును = స్నేహితులు; తానున్ = అతను; తోతెంచెను = కలిసివచ్చెను; నృపా = రాజా.

10.1-817-త.| కదలకుండని - కదలకుండు = కదలబోకండి; అని = అని; తోడివారలఁగన్నుసన్నల - తోడివారలన్ = సహచరులను; కన్ను = కంటితోచేసెడి; సన్నలన్ = సంజ్ఞలచేత; నిల్పుచుంబదములొయ్యన - నిల్పుచున్ = నిలువరించుచు; పదములు = అడుగులను; ఒయ్యన = మెల్లగా; నేలఁబెట్టుచుఁబద్మనేత్రుఁడు - నేలన్ = నేలమీద; పెట్టుచున్ = వేయుచు; మౌనియై - మౌని = మౌనమువహించినవాడు; ఐ = అయ్యి; పొదల - పొదలన్ = పొదలకు; మాటుననల్లనల్లనఁబొంచిపొంచి - మాటునన్ = చాటుగా; అల్లనల్లన = మెల్లిమెల్లిగా; పొంచిపొంచి = మిక్కలిదాగుకొనుచు; నతాంగుఁడై - నత = వంగిన; అంగుడు = దేహము కలవాడు; ఐ = అయ్యి; యదనుగోరుచు - అదను = అవకాశము, సమయము; కోరుచున్ = అపేక్షించుచు; డాసి = చేరి; ప్రేతలయంబరంబులు - ప్రేతల = గోపికల యొక్క; అంబరంబులున్ = వస్త్రములను; దొంగిలెన్ = అపహరించెను.

10.1-818-వ.| ఇట్లు = ఈ విధముగ; దొంగిలి = అపహరించి.

10.1-819-శా.| **ఉద్యద్గంధ** - ఉద్యత్ = పుట్టుచున్న; గంధ = మదజలముకలిగిన; **గజేంద్ర** - గజ = ఏనుగులలో; ఇంద్ర = శ్రేష్ఠము వంటి; గౌరవముతో = గంభీరత్వముతో; **యోషాంబరంబుల్** - యోషా = స్త్రీల; అంబరంబుల్ = వస్త్రములను; **విభుండాద్యుండర్భకు** - విభుండు = కృష్ణుడు {విభుడు - సర్వేశ్వరుడు, విష్ణువు}; ఆద్యుండు = కృష్ణుడు {ఆద్యుడు - ప్రపంచోత్పత్తి స్థితి లయములకు మూలపురుషుడు , విష్ణువు}; అర్భకున్ = బాలుని; **భంగినర్భకులతో** - భంగిన్ = వలె; అర్భకుల్ = పిల్లల; తోన్ = తోటి; **హాసార్థియై** - హాస = నవ్వులాటను; అర్థి = కోరువాడు; ఐ = అయ్యి; **కొంచుదన్నద్యంభఃకణ** - కొంచున్ = అపహరించుచు; తత్ = ఆ; నది = నది యొక్క; అంభః = నీటి; కణ = తుంపరలచేత; **శీతవాత** - శీత = చల్లని; వాత = గాలివలన; **జనితానందంబుతోనెక్కెఁడా** - జనిత = కలిగిన; ఆనందంబు = సంతోషము; తోన్ = తోటి; ఎక్కెన్ = ఎక్కెను; తాన్ = అతను; **సద్యోముక్త** - సద్యః = అప్పటికప్పుడే; ముక్త = విడువబడిన; దురంత = అంతులేని; **పాదపజనుస్సంతాపమున్** - పాదప = వృక్షముగా; జనుః = ఎత్తుట అనెడి; సంతాపమున్ = పరితాపముకల దానిని; నీపమున్ = కడిమి చెట్టును.

10.1-820-వ.| **అప్పుడయ్యింతులిట్లనిరి** - అప్పుడు = ఆ సమయమునందు; ఇంతులు = స్త్రీలు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-821-క.| మామా = మావి మావి; వలువలు = వస్త్రములు; ముట్టకు = ముట్టుకొనకుము; మామా = నాయనా; కొనిపోకుపోకు = పట్టుకుపోబోకుము; మన్నింపు = మామాట గౌరవించుము; తగన్ = మిక్కిలిగా; మా = మా యొక్క; **మానమేల** - మానము = మర్యాదను; ఏల = ఎందుకు; **కొనియెదు** - కొనియెదవు = తీసెదవు; మా = మా యొక్క; **మానసహరణమేల** - మానస = మనస్సులను; హరణము = అపహరించుట; ఏలన్ = ఎందుకు; మానుము = విడువుము; కృష్ణా = కృష్ణుడా.

10.1-822-సీ.| **బహుజీవనముతోడ** - బహు = గొప్ప, అధికమైన; జీవనము = జీవిక, జలము; తోన్ = తోటి; భాసిల్లి = ప్రకాశించియుండుటో, మత్స్యావతారమున భాసిల్లి ; **యుండుటో** - ఉండుటో = ఉండుటకాని; **గోత్రంబు** - గోత్రంబున్ = వంశప్రతిష్టను, కొండను; నిలుపుటో = ఉద్దరించిటకాని, కూర్మమై అసరా ఇచ్చుటకాని ; **కూర్మితోడ** - కూర్మి = ప్రీతితో, ప్రేమతో; **మహినుద్ధరించుటో** - మహిన్ = రాజ్యమును, భూమండలమును; ఉద్ధరించుటో = ఏలుటకాని, వరహామువై భూమినెత్తుటకాని; **మనుజసింహాంబవై** - మనుజసింహాంబవు = మానవశ్రేష్ఠుడవు, నరసింహుడవు; ఐ = అయ్యి; **ప్రజలఁగాచుటో** - ప్రజలన్ = గోపకులను, లోకులను; కాచుటో = ఏలుటకాని, కాపాడుటకాని; **కాక** - కాకన్ = లేదా; **బలిఁదెరల్చి** - బలిన్ = కొవ్వినవారిని, బలిచక్రవర్తిని; తెరల్చి = తరిమికొట్టి; **పిన్నవై** - పిన్నవు = బాలుడవు, వామనుడవు; ఐ = అయ్యి; **యుండియుఁబెంపు** - ఉండియున్ = ఉన్నప్పటికి; పంపు = అతిశయము, త్రివిక్రముడి; వహించుటో = చూపుటకాని, ప్రదర్శించుటకాని; **రాజుల** - రాజులన్ = శత్రురాజులను, లోకములోని రాజులందరను ; గెలుచుటో = జయించుటకాని, పరశురామునిగా శిక్షించుటగాని; **రణములోన** - రణములోనన్ = యుద్ధభూమియందు; **గురునాజ్ఞ** - గురున్ = పెద్దల యొక్క , తండ్రి యొక్క ; ఆజ్ఞ = ఆజ్ఞను; చేయుటో = పాటించుటకాని, పాలించుటకాని; **గుణనిధివై** -

గుణనిధివి = మంచిగుణములు కలవాడవు; ఐ = అయ్యి; బల = బలముయొక్క, బలరాముని యొక్క; ప్రఖ్యాతిఁజూపుటో - ప్రఖ్యాతిన్ = ప్రసిద్ధిని; చూపుటో = ప్రదర్శించుటకాని, ప్రకాశముచేయుటకాని; భద్రలీల - భద్ర = శుభకరమైన; లీలన్ = విహారములతో.

10.1-822.1-ఆ.| బుధులు = జ్ఞానులు; మెచ్చ - మెచ్చన్ = శ్లాఘించునట్లుగా; భువిఁబ్రబుద్ధత - భువిన్ = భూలోకమున; ప్రబుద్ధతన్ = మిక్కిలి జ్ఞానముతో, బుద్ధునిగా; మెఱయుటో = ప్రకాశించుటకాని; కలికితనము = కొంటెతనపుపనులు, కల్కిచేయుపనులు; చేయ - చేయన్ = చేయుటయందు; ఘనతగలదె - ఘనత = గొప్పదనము; కలదె = ఉన్నదా; వావి = బంధుత్వములన్నది; లేదు = లేదు; వారివారు - వారి = ఇతరులకుచెందిన; వారు = వారు; నావారని - నా = తనకు చెందిన; వారు = వారు; అని = అని; యెఱుఁగ - ఎఱుగన్ = తెలిసికొన; వలదె = వద్దా; వలువలిమ్ము - వలువలు = వస్త్రములు; ఇమ్ము = ఇచ్చివేయుము; కృష్ణ = కృష్ణుడ.

10.1-823-క.| కొంటివి = దొంగిలించితివి; మా = మా యొక్క; హృదయంబులుగొంటివి - హృదయంబులున్ = హృదయములను; కొంటివి = అపహరించితివి; మా = మా యొక్క; మనము - మనమున్ = మనసును; లజ్జఁగొంటివి - లజ్జన్ = సిగ్గును; కొంటివి = పోగొట్టితివి; వలువల్గొంటివిఁకనెట్లు - వలువలు = వస్త్రములను; కొంటివిన్ = అపహరించితివి; ఇకన్ = ఇంక; ఎట్లు = ఏవిధముగ; చేసెదొ = చేసెదవో; కొంటెవుగద - కొంటెవు = కొంటెవాడివి; కద = కదా; నిన్నునెఱిఁగికొంటిమి - నిన్నున్ = నిన్ను; ఎఱిగికొంటిమి = తెలిసికొంటిమి; కృష్ణా = కృష్ణుడా.

10.1-824-సీ.| రాజసంబున - రాజసంబునన్ = రాచఠీవితో,రజోగుణముతో; నీవు - నీవున్ = నీవు; రంజిల్లుటెఱుఁగమే - రంజిల్లుటన్ = ప్రకాశించుటను; ఎఱుగమే = ఎరుగమా, ఎరుగుదుము; చెలరేఁగి - చెలరేగి = విజృంభించి; వింతలు = విచిత్రమైనపనులు,సృష్టి; చేయుచుండ - చేయుచుండన్ = చేస్తుండగా; సత్త్వసంపదగల్గి - సత్త్వసంపద = బలము, సత్త్వగుణము; కల్గి = కలిగుండి; జరుగుటఁదలపమే - జరుగుట = మెలగుట, స్థితినుంచుట; తలపమె = తెలియమా, తెలియును; సిరిగల్గి - సిరి = సంపదలు; కల్గి = ఉండి; యన్యులఁజెనకుచుండ - అన్యులన్ = సాత్వికులు కానివారిని; చెనకుచుండన్ = కలవరపెట్టుచుండగా; గురుతర = అత్యధికమైన {గురు - గురుతరము - గురుతమము}; శక్తి - శక్తిన్ = బలమును; యుక్తుఁడవౌట - యుక్తుడవు = కలవాడవు; ఔట = అగుట; యెఱుఁగమే - ఎఱుగమే = ఎరుగమా, ఎరుగుదుము; తామసంబుననెగ్గుదలఁచుచుండనొకభంగితోనుండకుంట - తామసంబునన్ = కోపముచేత, తమోగుణముతో; ఎగ్గు = చెరుపు, లయము; తలచుచుండన్ = పొందించుచుండగా; ఒక = ఒకేరకమైన; భంగిన్ = విధముగా; ఉండకుంటన్ = ఉండకపోవుటను; చింతింపమే = తెలియమా, తెలియును; మాయావివై - మాయావి = మాయలుచేయువాడవు; ఐ = అయ్యి; మాఱుమలయుచుండనేమిజాడవాఁడవేపాటిగలవాఁడవే - మాఱుమలయుచుండన్ = గర్వముతో మెలగుటను; ఏమి = ఎట్టి; జాడ = నడవడికగలవాడవు; ఏపాటిగలవాడవు = ఎంతశక్తిమంతుడవు; ఏ = ఎలాంటి , ఏ.

10.1-824.1-ఆ.| **గుణంబులనెఱుఁగవెల్ల** - గుణంబులు = మంచిగుణములు, త్రిగుణములు; ఎఱుగవు = నీయందులేవు; ఎల్ల = అన్ని; **యెడలనొదిగి** - ఎడలన్ = చోట్లయందు; ఒదిగి = అణిగి, ఇరుక్కొని; **యుండనేరవోరంత** - ఉండనేరవు = ఉండలేవు; ఓ = ఒక; అంత = కొంచమైన; **ప్రొద్దునుబటములీగదయ్య** - ప్రొద్దును = సమయముకూడ; పటములు = వస్త్రములు; ఈగదా = ఇమ్ము; అయ్య = నాయనా; పద్మనయన = పద్మాక్ష, కృష్ణా.

10.1-825-క.| **రాజులనెఱుఁగవు** - రాజులన్ = నినుశిక్షించగలవారిని; ఎఱుగవు = ఎవరులేరు; **బలిమిని** - బలిమినిన్ = స్వశక్తిచేత; రాజిల్లెదు = ప్రకాశించెదవు; **చీరలీవు** - చీరలు = వస్త్రములు; ఈవు = ఇయ్యవు; **రమణులమింకన్** - రమణులము = స్త్రీలము మేమందరము; ఇంకన్ = మరి; **రాజునకెఱిఁగించెదమో** - రాజున్ = ఈదేశపాలకున; కున్ = కు; ఎఱిగించెదము = తెలిపెదము; ఓ = ఓయీ; రాజీవదళాక్షా = కృష్ణా; **నీవు** - నీవున్ = నీవొక్కడవేనా; రాజవె = రాజువా ఏమి; ధరకున్ = భూమిపైన.

10.1-826-వ.| అని = అని; పలికిన = చెప్పిన; కన్నియల = కన్నెపిల్లల; **పలుకులాలించి** - పలుకులున్ = మాటలను; ఆలించి = విని; మందహాస = చిరునవ్వుగల; సుందర = అందమైన; **వదనారవిందుండై** - వదన = మోము అనెడి ; అరవిందుడు = పద్మముకలవాడు; ఐ = అయ్యి; **గోపాలబాలకుల** - గోపాల = గొల్ల; బాలకుల = పిల్లల; **కరంబులంగరంబులు** - కరంబులన్ = చేతులలో; కరంబులున్ = చేతులు; వ్రేసి = వేసి; **యమ్ముద్దియలనుద్దేశించి** - ఆ = ఆ యొక్క ; ముద్దియలన్ = ముగ్దల; ఉద్దేశించి = తో; నెఱవాది = చక్కగామాట్లాడువాడు; **చతురుండిట్లనియె** - చతురుండు = నేర్పరి, కృష్ణుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-827-శా.| రామల్ = స్త్రీలు; **రామలతోడినీ** - రామల = మగవారి; తోడి = తోటి; ఈ = ఇలాంటి; **పనికిగా** - పని = పని; కిగాన్ = కోసము; రాగింతురే = అనురాగము పొందుదురా; మీ = మీ; క్రియన్ = వలె; **మోమోటేమియు** - మోమోటము = మొహమాటము; ఏమియున్ = ఏమాత్రము; **లేక** - లేకన్ = లేకుండగా; దూఱెదరు = దూషించెదరు; మీ = మీ యొక్క; మోసంబు = మనసులోనిమాట; **చింతింపరంభోమధ్యంబుననుండి** - చింతింపరు = తలపరు; అంభో = నీటి; మధ్యంబునన్ = లోపల; నుండి = నుండి; వెల్వడి = బయటకొచ్చి; **వెసంబూర్ణేందుబింబాననల్** - వెసన్ = శీఘ్రమే; పూర్ణేందుబింబాననల్ = అందగత్తెలు {పూర్ణేందుబింబానన - పూర్ణ (నిండు) ఇందు (చంద్రుని) బింబ (బింబమువంటి) ఆనన (మోముకలామె) స్త్రీ}; మీమీ = మీలో ఎవరివివారు; **చీరలు** - చీరలున్ = వస్త్రములను; వచ్చి = ఇక్కడకొచ్చి; **పుచ్చుకొనుఁడా** - పుచ్చుకొనుడా = తీసుకొనండి; **మీకిచ్చెదంజెచ్చెరన్** - మీ = మీ; కున్ = కు; ఇచ్చెదన్ = ఇచ్చివేసెదను; చెచ్చెరన్ = వెంటనే.

10.1-828-వ.| **అనిననమ్మానవతులొండొండురుల** - అనినన్ = అనగా; ఆ = ఆ యొక్క; మానవతులు = అభిమానవంతులు; ఒండొరుల = ఒకరికొకరు; **మొగంబులు** - మొగంబులున్ = ముఖములు; చూచి = చూసి; **నగుచు** - నగుచున్ = నవ్వుతు; **మర్మంబులు** - మర్మంబులున్ = మర్మములను; నాటిన = తాకినట్టి; **మాటలకు** - మాటలు = మాటల; కున్ = కు; **మగుడంబలుక** - మగుడన్ = మారు; పలుకన్ = పలుకుటకు; **సిగ్గుపడుచునగ్గలంబైన** -

సిగ్గుపడుచున్ = లజ్జపొందుతు; అగ్గలంబు = అధికము; ఐన = అయినట్టి; చలిని = చలి వలన; వలిగొని = వణకుపుట్టి; కంఠప్రమాణ - కంఠ = మెడ; ప్రమాణ = లోతు; జలంబులందుండి - జలంబులన్ = నీటి; అందున్ = లో; ఉండి = ఉండి; డోలాయమాన = సందేహపడుతున్న; మానసలై - మానసలు = మనసులు కలవారు; ఐ = అయ్యి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-829-క.| మా = మా యొక్క; వలువలాగడంబున - వలువలు = వస్త్రములను; ఆగడంబునన్ = దుడుకుతనముతో; నీవేటికిఁబుచ్చుకొంటి - నీవున్ = నీవు; ఏటికిన్ = ఎందుకు; పుచ్చుకొంటి = తీసుకొంటివి; నీవల్పుఁడవే - నీవున్ = నీవు; అల్పుడవే = చిన్నవాడవా; నీవెఱుఁగనిదేమున్నది - నీవున్ = నీవు; ఎఱుగనిది = తెలియనట్టిది; ఏమి = ఏమిటి; ఉన్నది = ఉంది; నీవందఱిలోన - నీవున్ = నీవు; అందఱి = అందరి; లోనన్ = అందును; ధర్మనిరతుఁడవుగదే - ధర్మనిరతుడవు = ధర్మనిష్ఠగలవాడవు; కదే = కదా.

10.1-830-శా.| ఇంతుల్ = స్త్రీలు; తోయములాడుచుండ - తోయములాడుచున్ = స్నానములుచేయుచు; ఉండన్ = ఉన్నప్పుడు; మగవారేతెంతురే - మగవారు = పురుషులు; ఏతెంతురే = వచ్చెదరా; వచ్చిరా = వచ్చినప్పటికిని; యింతల్ - ఇంతల్ = ఇంత ఎక్కువగా; చేయుదురే = చేస్తారా; కృపారహితులై - కృపా = దయ; రహితుల్ = లేనివారు; ఐ = అయ్యి; యేలోకమందైననీ - ఏ = ఎట్టి; లోకము = లోకమున; అందున్ = లో; ఐనన్ = అయినప్పటికి; వింతల్ = ఇలాంటాశ్చర్యకరపనులు; నీ = నీ యొక్క; తలఁబుట్టెఁగాక - తలన్ = బుర్రలోనే; పుట్టన్ = పుట్టినవి; కాక = అంతేతప్పించి; మఱి = ఇంక; యేవీ - ఏవీ = ఎక్కడ ఉన్నవి; కృష్ణ - కృష్ణా = కృష్ణా; యోచల్ల - ఓచెల్ల = ఔరౌర; నీ = నీ; చెంతన్ = వద్ద; దాసులమై - దాసులము = భక్తులము; ఐ = అయ్యి; చరించెదము = మెలగెదము; మా = మా యొక్క; చేలంబులిప్పింపవే - చేలంబులు = వస్త్రములు; ఇప్పించవే = ఇచ్చివేయుము.

10.1-831-క.| వచ్చెదము = వత్తుము; నీవు - నీవున్ = నీవు; పిల్చిననిచ్చెదమేమైననఁగానిఎటు - పిల్చినన్ = పిలిచినచో; ఇచ్చెదము = ఇచ్చివేసెదము; ఏమైనన్ = ఏదైననుసరే; కానిన్ = కాని; ఎటున్ = ఎక్కడకు; చొరుమనినంజొచ్చెదము - చొరుము = చొరబడుడు; అనినన్ = అన్నప్పటికిని; చొరెదము = చొరబడెదము; నేడు = ఇవాళ; వస్త్రములిచ్చి - వస్త్రములున్ = బట్టలను; ఇచ్చి = ఇచ్చివేసి; మముుంగరుణతోడనేలుము - మమున్ = మమ్ములను; కరుణ = దయ; తోడన్ = తోటి; ఏలుము = పాలింపుము; కృష్ణా = కృష్ణ.

10.1-832-వ.| అనిన - అనినన్ = అనగా; దరహసితవదనుండై - దరహసిత = చిరునవ్వుగల; వదనుండు = మోముగలవాడు; ఐ = అయ్యి; హరి = కృష్ణుడు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-833-క.| ఏ = ఎవరు ఆ; తరుణుఁడు - తరుణుడు = యువకుడు {తరుణుడు - యుక్తవయసువాడు, యువకుడు}; మగఁడౌటకు - మగడు = భర్త; ఔట = అగుట; కున్ = కు; మీ = మీ యొక్క; తపములు - తపములున్ = తపస్సులు;

**చెప్పుఁడింక** - చెప్పుడు = చెప్పండి; ఇంకన్ = మరి; మీ = మీ మీ; **యానలు** - ఆనలు = ఒట్టు; **సుం** - సుండీ = సుమా; **తప్పిననీ** - తప్పినన్ = లేకపోయినట్లయితే; ఈ = ఇట్టి; కూరిమి = ప్రేమ; మీ = మీ యొక్క; తలలనె = మనసులందె; పుట్టెనోటు = కలిగినదా ఏమి; **మేదిని** - మేదినిన్ = భూలోకమునందు; లేదే = లేదా ఏమి, ఉన్నదేకదా.

10.1-834-క.| **ఎవ్వనిఁగని** - ఎవ్వనిన్ = ఎవరిని; కని = చూసి; **మోహించితిరెవ్వఁడు** - మోహించితిరి = మోహమున పడితిరి; ఎవ్వడు = ఎవరు; మీ = మీ యొక్క; **మానధనములెల్ల** - మాన = మానములు అనెడి; ధనమున్ = సంపదను; ఎల్లన్ = సమస్తమును; హరించెన్ = అపహరించెను; **నివ్వటిలె** - నివ్వటిలెన్ = వృద్ధిపొందెను; **మీకుఁగూరిమి** - మీ = మీ; కున్ = కు; కూరిమి = స్నేహము; **యెవ్వనిపైఁబలుకరాదె** - ఎవ్వని = ఎవరి; పైన్ = మీద; పలుకరాదె = చెప్పండి; **యేనన్యుఁడనే** - ఏన్ = నేను; అన్యుడనే = పరాయివాడనా,కాదుకదా.

10.1-835-వ.| **అనిన** - అనినన్ = అని అడుగగా; విని = విని; **సుందరులన్యోన్య** - సుందరులు = స్త్రీలు; అన్యోన్య = ఒకరినొకరు; సందర్శనంబులు = చూచుకొనుట; **చేయుచు** - చేయుచున్ = చేయచు; **హృదయారవిందంబులఁగందర్పుండు** - హృదయ = మనసులు అనెడి; అరవిందంబులన్ = పద్మములందు; కందర్పుండు = మన్మథుడు; **సందడింపనగుచు** - సందడింపన్ = అలజడిరేపగా; నగుచున్ = నవ్వుతు; **నిరుత్తరలయి** - నిరుత్తరల = మారుపలుకనివారు; అయి = అయ్యి; **యున్న** - ఉన్నన్ = ఉండగా; **లోకోత్తరుండిట్లనియె** - లోకోత్తరుండు = కృష్ణుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-836-క.| నా = నా యొక్క ; **యింటికి** - యింటి = నివాసమున, వద్ద; కిన్ = కి; **దాసులరై** - దాసులరు = సేవచేయువారు, భక్తులు; ఐ = అయ్యి; నా = నా యొక్క; **యాజ్ఞ** - ఆజ్ఞ = చెప్పినమాట; వహించి = పూని, ధరించి; మీరు = మీరు; **నడచెదరేనిన్** - నడచెదరు = అలావర్తించెదరు; ఏనిన్ = అయినచో; మీ = మీ యొక్క; **యంబరంబులిచ్చెదఁదోయంబులు** - అంబరంబులు = వస్త్రములు; ఇచ్చెదన్ = ఇచ్చివేసెదను; తోయంబులున్ = నీటినుండి; వెడలి = వెలువడి; రండు = రండి; తొయ్యలులారా = ఓ ఇంతులు.

10.1-837-వ.| **అనిన** - అనినన్ = అని చెప్పగా; విని = విని; హరిమధ్యలు = అందగత్తెలు {హరిమధ్య - సింహమువంటి నడుము కలవారు , స్త్రీలు}; **చలికి** - చలి = శీతగాలి; కిన్ = కి; వెఱచి = బెదరి; **సలిలమధ్యంబున** - సలిల = నీటి; మధ్యంబునన్ = లో; **నిలువనోపక** - నిలువన్ = ఉండ; ఓపకన్ = లేక;

10.1-838-క.| కొందఱు = కొంతమంది; **వెడలుదమందురు** - వెడలుదము = వెళ్దాము; అందురు = అనుచున్నారు; కొందఱు = కొంతమంది; **వెడలుటయు** - వెడలుటయున్ = వెళ్ళగానే; **సిగ్గుఁగొను** - శిగ్గున్ = సిగ్గిలునట్లు; కొనున్ = చేయును; **గోవిందుండందురు** - గోవిందుండు = కృష్ణుడు; అందురు = అనుచున్నారు; **కొందఱుదమలోఁగొందలమందుదురు** - కొందఱున్ = కొంతమంది; తమలో = మనసులమదు; కొందలము = కలత;

అందుదురు = పడుదరు; వడఁకుఁగొని - వడకున్ = వణికి; కొని = పోతు; మనుజేంద్రా - మనుజేంద్ర = రాజా {మనుజేంద్రుడు - మానవులకు ప్రభువు రాజు}.

10.1-839-వ.| మఱియునెట్టకేలకుఁజిత్తంబులు - మఱియున్ = మళ్ళీ; ఎట్టకేలకున్ = చిట్టచివరకు; చిత్తంబులున్ = మనసులు; గట్టిపఱచుకొని = దృఢపరచుకొని; తనుమధ్యలు = యువతులు {తనుమధ్యలు - సన్నని నడుము కలవారు, స్త్రీలు}; తోయమధ్యంబు - తోయ = నీటి; మధ్యంబు = నడుమనుండి; వెలువడి = బయటపడి.

10.1-840-క.| చంచత్పల్లవ - చంచత్ = వణుతున్నట్టి; పల్లవ = చిగురాకుల వంటి; కోమల = మృదువైన; కాంచన = బంగారపు; నవరత్నఘటిత - నవరత్న = నవరత్నములు {నవరత్నములు - 1వజ్రము 2వైఢూర్యము 3గోమేధికము 4పుష్యరాగము 5మరకతము 6మాణిక్యము 7నీలము 8ప్రవాళము 9ముత్యము అనెడి తొమ్మిది మణులు}; ఘటిత = పొదిగినట్టి; కంకణ = గాజులు; రుచిరోదంచిత - రుచిర = ప్రకాసవంతములైన; ఉత్ = మిక్కలి; అంచిత = అందమైన; కరసంఛాదిత - కర = చేతులచే; సంఛాదిత = బాగాకప్పుకొన్నట్టి; పంచాయుధగేహలగుచుఁబడతులు - పంచాయుధగేహలు = గుహ్యేంద్రియముకలవారు {పంచాయుధగేహము - పంచాయుధుని (మన్మధుని) గేహలు (నివాసము), స్త్రీల రహస్యేంద్రియము, ఉపస్థు}; అగుచున్ = ఔతు; పడతులు = ఇంతులు; వరుసన్ = వరసకట్టి.

10.1-841-వ.| చని = వెళ్ళి; ప్రౌఢలైన - ప్రౌఢలు = పెద్దవారు; ఐన = అయినట్టి; సుందరుల - సుందరులన్ = అందగత్తెలను; ముందటనిడుకొని - ముందటన్ = వరుసలోముందువైపు; ఇడుకొని = పెట్టుకొని; మందగమనలు = ఇంతులు {మందగమనలు - మెల్లని నడక కలవారు, స్త్రీలు}; మందహాసంబుతోడనెదుర - మందహాసంబు = చిరునవ్వుల; తోడన్ = తోటి; ఎదురన్ = ఎదురుగా; నిలిచిననరవిందనయనుండిట్లనియె - నిలిచినన్ = నిలబడగా; అరవిందనయనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; ఇట్లు = ఈ విధము; అనియె = పలికెను.

10.1-842-సీ.| శృంగారవతులార - శృంగారవతులారా = ఓ పడతులు; సిగ్గేల - శిగ్గన్ = లజ్జించుట; ఏలన్ = ఎందుకు; మిముఁగూడి - మిమున్ = మిమ్ములను; కూడి = కలిసి; పిన్ననాటనుగోలెఁబెరిగినాఁడనెఱుఁగనే - పిన్ననాటను = చిన్నప్పటి; గోలెన్ = నుండి; పెఱిగినాడన్ = పెరిగినవాడను; ఎఱుగనే = తెలిసినవాడనుకానా ఏమి; మీలోననెప్పుడునున్నాఁడ - మీ = మీ; లోనన్ = లోపల; ఎప్పుడున్ = ఎప్పుడు; ఉన్నాడన్ = ఉన్నవాడనే; నేనుజూడని - నేనున్ = నేను; చూడని = తెలియనట్టి; మర్మమెద్దిగలదు - మర్మము = రహస్యము; ఎద్ది = ఏమిటి; కలదు = ఉన్నది; వ్రతనిష్ఠలై - వ్రత = నోమునోచెడి; నిష్ఠలు = సంకల్పించుకొన్నవారు; ఐ = అయ్యి; యుండి - ఉండి = ఉండికూడ; వలువలుగట్టక - వలువలు = బట్టలు; కట్టకన్ = కట్టుకొనకుండ; నీరుజొత్తురె - నీరున్ = నీటిలోకి; చొత్తురె = దిగుతారా; మీరు = మీరు; నియతిఁదప్పి - నియతిన్ = నియమమును; తప్పి = తప్పి; కాత్యాయనీదేవిఁగల్ల - కాత్యాయనీదేవి = పార్వతీదేవిని; కల్ల = మోసము; చేయుటగాకనీరీతి - చేయుట = చేయుట; కాకన్ = అగునట్లుగా; ఈ = ఈ; రీతిన్ =

విధముగ; **నోమువారెందుఁగలరు** - నోమున్ = వ్రతమునోచు; వారు = వారలు; ఎందు = ఎక్కడ; కలరు = ఉంటారు, ఉండరు.

10.1-842.1-ఆ.| వ్రతము = నోము యొక్క ; **ఫలము** - ఫలమున్ = ప్రయోజనము; **మీకు** - మీ = మీ; కున్ = కు; **వలసినఁజక్కఁగఁనింతులెల్లఁజేతులెత్తి** - వలసినన్ = కావలసినచో; చక్కగా = చక్కగా; ఇంతులు = పడతులు; ఎల్లన్ = అందరు; చేతులన్ = చేతులను; ఎత్తి = పైకెత్తి; మ్రొక్కి = నమస్కరించి; చేరి = దగ్గరకొచ్చి; **పుచ్చుకొనుఁడు** - పుచ్చుకొనుడు = తీసుకోండి; చీరలు = వస్త్రములు; **సిగ్గుపోనాడనేల** - సిగ్గున్ = సిగ్గు; పోన్ = పడుతున్నట్లు; ఆడన్ = మాట్లాడుట; ఏలన్ = ఎందుకు; **యెగ్గులాడనేల** - ఎగ్గు = దూషణములు; ఆడన్ = పలుకుట; ఏలన్ = ఎందుకు.

10.1-843-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; మానవతులు = పడతులు {మానవతులు - మంచి మానము కలవారు, మంచిస్త్రీలు}; తమలోన = వారిలోవారు.

10.1-844-మ.| వ్రతముల్ = నోములు; **చేయుచునొక్క** - చేయుచున్ = నోచుచు; ఒక్క = ఒకేఒక; **మాటయిననెవ్వానిన్** - మాటు = సారి; అయినన్ = అయినప్పటికి; ఎవ్వానిన్ = ఎవనిని; విచారించినన్ = తలచినచో; **వ్రతభంగంబులు** - వ్రత = వ్రతములకు కలుగు; భంగంబులున్ = విఘ్నములు; **మానునట్టి** - మానున్ = తొలగిపోవునో; అట్టి = అటువంటి; వరదున్ = కృష్ణుని {వరదుడు - వరములను ఇచ్చువాడు, విష్ణువు}; **వామాక్షులీక్షించియున్** - వామాక్షులు = అందగత్తెలు {వామాక్షి - వామమైన (అందమైన) అక్షి (కన్నులు కలామె), స్త్రీ}; ఈక్షించియున్ = దర్శించినప్పటికి; **గతచేలాప్లవనంబు** - గత = విడిచిన; చేలా = వస్త్రములతో; ప్లవనంబు = స్నానముచేయుట; నేడు = ఇవాళ; **వ్రతభంగంబంచు** - వ్రత = నోమునకు; భంగంబున్ = చెరుపు; అంచున్ = అని; శంకించి = సందేహించి; **ఫాలతటన్యస్తకరాబ్జలై** - ఫాలతట = నుదుటిపై; న్యస్త = ఉంచిన; కర = చేతులు అనెడి; అబ్జలు = పద్మములు కలవారు; ఐ = అయ్యి; **సరసలీలన్** - సరస = తగిన; లీలన్ = విధముగ; **మ్రొక్కిరట్లందఱున్** - మ్రొక్కిరి = నమస్కరించిరి; అట్లు = ఆవిధముగ; అందఱున్ = ఎల్లరు.

10.1-845-క.| **బాలలకు** - బాలల = బాలికల; కున్ = కు; **హస్తకీలిత** - హస్త = చేతులు; కీలిత = కూర్చబడిన; **ఫాలలకు** - ఫాలల్ = నుదురుకలవారల; కున్ = కు; నితాంత = అధికమైన; **శీతపవనాగమనాలోలలకు నంబరములు గృపాలుఁడు** - శీత = చలి; పవన = గాలుల; ఆగమన = రాకచేత, వీచుటచేత; ఆలోలల్ = వణుకుతున్నవారల; కున్ = కు; అంబరములున్ = వస్త్రములను; కృపాలుడు = కృష్ణుడు {కృపాలుడు - అనుగ్రహించు స్వభావము కలవాడు, కృష్ణుడు}; హరి = కృష్ణుడు; **యిచ్చె** - ఇచ్చెన్ = ఇచ్చివేసెను; **భక్తపాలకుడగుటన్** - భక్త = భక్తులను; పాలకుడు = ఏలువాడు; అగుటన్ = అగుటచేత.

10.1-846-ఆ.| **చీరలపహరించి** - చీరలు = వస్త్రములను; అపహరించి = దొంగిలించి; సిగ్గులు = లజ్జలు; విడిపించి = తొలగించి; **పరిహాసించియైనబరఁగ** - పరిహాసించి = ఎగతాళిచేసి; ఐనన్ = అయినను; పరగన్ = ప్రసిద్ధముగా; **మనకు** -

మన = వారల; కున్ = కు; ఘనుఁడు - ఘనుడు = గొప్పవాడు; నోముకొఱఁతగాకుండ - నోము = వ్రతమునకు; కొఱత = లోటు; కాకుండ = జరుగకుండ; మ్రొక్కించెననుచు - మ్రొక్కించెన్ = నమస్కరింపజేసెను; అనుచు = అనుచు; హరి = కృష్ణుని; నుతించిరబలలెల్ల - నుతించిరి = స్తోత్రముచేసిరి; అబలలు = స్త్రీలు; ఎల్లన్ = అందరును.

10.1-847-క.| ఉల్లములునొవ్వనాడిఁనగల్లలు - ఉల్లములు = మనసులు; నొవ్వన్ = నొచ్చుకొనునట్లు; ఆడినన్ = పలికినను; కల్లలు = మోసములు; చేసినను = చేసప్పటికి; నగినఁగలఁచిననైనన్ - నగినన్ = పరిహాసములు చేసినను; కలచిననైన్ = కలవరపెట్టినను; వల్లభులు = ప్రియులు; చేయు = చేసెడి; కృత్యము - కృత్యములున్ = పనులు; వల్లభలకునెగ్గుగాదు - వల్లభల్ = ప్రియురాండ్ర; కున్ = కు; ఎగ్గు = అనాదరముగా; కాదు = తోచదు; వల్లభమధిపా - వల్లభము = ఇష్టమైనవి; అధిపా = రాజా.

10.1-848-వ.| ఇట్లు = ఈ విధముగా; హరి = కృష్ణుడు; వలువలిచ్చినఁగట్టుకొని - వలువలు = వస్త్రములను; ఇచ్చినన్ = ఇవ్వగా; కట్టుకొని = ధరించి; సతులతని - సతులు = ఇంతులు; అతని = అతని; యందు - అందున్ = ఎడల; బద్ధానురాగులై - బద్ధ = మిక్కలి, బంధించిన; అనురాగులు = అనురాగము కలవారు; ఐ = అయ్యి; యుచ్చరింపక - ఉచ్చరింపక = మారుపలుకక; ఱెప్పలిడక - ఱెప్పలు = కనురెప్పలు; ఇడకన్ = మూయక; తప్పక - తప్పకన్ = విడువకుండ; చూడనా - చూడన్ = చూచుచుండగా; ఆ = ఆ; ప్రోడ = వివేకి; యెఱింగి - ఎఱింగి = తెలుసుకొని; చేరి = కలిసి; వారికిట్లనియె - వారి = వారల; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.1-849-సీ.| లక్షణవతులార - లక్షణవతులారా = ఓ ప్రమదలు {లక్షణవతులు - శుభలక్షణములు కల స్త్రీలు}; లజ్జించి = సిగ్గుపడి; చెప్పరుగాని - చెప్పరు = చెప్పుటలేదు; కాని = తప్పించి; మీ = మీ యొక్క; మర్మముల్ గానఁబడియె - మర్మముల్ = రహస్యములు; కానబడియెన్ = తెలియవచ్చెను; ననుఁగొల్వఁజింతించినారు - ననున్ = నన్ను; కొల్వన్ = సేవించుటకు; చింతించినారు = యోచించితిరి; నాచేతను - నా = నా; చేతను = వలన; సత్యంబు = ఇది నిక్కము; మీ = మీ యొక్క; నోము = వ్రతము; సఫలమగును - సఫలము = ఫలప్రదము; అగును = అగును; గామితార్థంబులు - కామిత = కోరిన; అర్థంబులు = ప్రయోజనములు; కలిమిఁజెప్పఁగనేల - కలిమిన్ = సిద్ధించుటలను; చెప్పగన్ = చెప్పుట; ఏల = ఎందుకు; ననుఁగొల్వ - ననున్ = నన్ను; కొల్వన్ = సేవించుటచేత; ముక్తికి - ముక్తి = మోక్షమున; కున్ = కు; నడవవచ్చుఁగడమ - నడవవచ్చున్ = పోగలరు; కడమన్ = చివరకు; కూడఁగనంబికాదేవి - కూడగన్ = కలియుటకు; అంబికాదేవిన్ = అంబికాదేవిని; నోమంగనటమీఁద - నోమంగన్ = పూజించినచో; అటమీద = ఆ తరువాత; రాత్రుల - రాత్రులన్ = రాత్రులు; యందు - అందున్ = సమయమునందు; మీకు - మీ = మీ అందర; కున్ = కు.

10.1-849.1-ఆ.| నన్నుఁబొందఁగల్గు - నన్నున్ = నన్ను; పొందగల్గు = పొందుట లభించును; నమ్మి = నమ్మకముంచి; పొండని - పొండు = వెళ్ళండి; అని = అని; హరి = కృష్ణుడు; పల్కనింతులెల్ల - పల్కన్ = చెప్పగా; ఇంతులు = పడతులు; ఎల్లన్ = అందరును; భ్రాంతిఁజనిరి - భ్రాంతిన్ = భ్రమతో; చనిరి = వెళ్ళిరి; తపము - తపమున్ = తపస్సు (తమ) ;

పండెననుచుఁదత్పదాంభోజములు - పండెన్ = ఫలించినది; అనుచున్ = అనుచు; తత్ = అతని; పద = పాదములు అనెడి; అబ్జములున్ = పద్మములను; మానసించికొనుచు - మానసించుకొనుచున్ = స్మరించుకొనుచు; మందకడకు - మంద = గోకులమున; కున్ = కు.

10.1-850-వ.| ఇట్లు = ఈ విధముగా; గోపకన్యకలందుఁబ్రసన్నుండయి - గోప = గోపికా; కన్యకలు = యువతులు {కన్యక - అవివాహిత స్త్రీలు }; అందున్ = ఎడల; ప్రసన్నుండు = అనుగ్రహించినవాడు; అయి = ఐ; గోవిందుండు = కృష్ణుడు {గోవిందుడు - గోవులకు ఒడయుడు, కృష్ణుడు}; బృందావనంబు - బృందావనంబున్ = బృందావనము; దాఁటి - దాటి = గడచి; దూరంబున - దూరంబునన్ = దూరప్రాంతమున; ధేనువుల - ధేనువులన్ = ఆవులను; మేపుచుండఁజండకిరణుని - మేపుచుండన్ = కాచుచుండగా; చండకిరణుని = సూర్యుని {చండకిరణుడు - తీవ్రమైన కిరణములు కలవాడు , సూర్యుడు}; యెండంబడి - ఎండన్ = ఎండకు; పడి = గురియై; దండిచెడి = శక్తిక్షీణించి, నీరసించి; తరులదండనండగొనుచునాతపత్రాకారంబులయి - తరుల = చెట్లనీడలను; దండన్ = వద్ద; అండగొనుచున్ = ఆశ్రయముపొందుతు; ఆతపత్ర = గొడుగుల; ఆకారంబులన్ = వలె రూపుగొనినవి; అయి = ఐ; నీడలు - నీడలున్ = ఛాయలను; చేయుచున్న = ఏర్పరచుచున్నట్టి; వృక్షంబులనీక్షించి - వృక్షంబులన్ = చెట్లను; ఈక్షించి = చూసి; కృష్ణ - కృష్ణు = కృష్ణుడు; బలరామ = బలరాముడు; శ్రీదామ = శ్రీదాముడు; దేవప్రస్థ = దేవప్రస్థుడు; విశాలార్జున - విశాల = విశాలుడు; అర్జున = అర్జునుడు; ప్రముఖులకుందక్కిన - ప్రముఖుల్ = మొదలగువారి; కున్ = కి; తక్కిని = మిగతా; గోపకులిట్లనిరి - గోపకులు = గోపాలకులు; ఇట్లు = ఈ విధముగా; అనిరి = పలికిరి.

10.1-851-మ.| అపకారంబులు - అపకారంబులున్ = కీడులను; చేయవెవ్వరికినేకాంతంబులందుండునాతప - చేయవు = కలిగించవు; ఎవ్వరి = ఎవరి; కిన్ = కిని; ఏకాంతంబులన్ = నిర్మానుష్యప్రదేశముల; అందున్ = లో; ఉండున్ = ఉండును; ఆతప = ఎండను; శీతానిల - శీత = చలి; అనిల = గాలిని; వర్ష = వానలను; వారకములై - వారకములు = నివారించునవి; ఐ = అయ్యి; త్వగ్గంధ - త్వక్ = బెరడు, పైపట్ట; గంధ = సుగంధద్రవ్యములు; నిర్యాస = జిగురులు; భస్మ = బూడిద, వీబూధి; పలాశాగ్ర - పలాశ = ఆకులు; అగ్ర = చిగుళ్ళు; మరంద = తేనెలు; మూల = దుంపలు; కుసుమచ్ఛాయా - కుసుమ = పూలు; ఛాయ = నీడ; ఫల = పండ్లు; శ్రేణిచేనుపకారంబులు - శ్రేణి = పంక్తుల; చేన్ = చేత; ఉపకారంబులున్ = మేలులను; చేయునర్థులకునీ - చేయున్ = చేయును; అర్థులు = కోరినవారల; కున్ = కు; ఈ = ఈ యొక్క; యుర్వీజముల్ గంటిరే - ఉర్వీజములు = చెట్లు {ఉర్వీజము - ఉర్వి (భూమి యందు) జములు (పుట్టునవి) , వృక్షములు}; కంటిరే = చూసితురా.

10.1-852-వ.| అని = అని; చిగురాకు - చిగురు = చిగుళ్ళు; ఆకు = ఆకులు; పువ్వు = పూలు; కాయ = కాయలు; పండు = పండ్లు; తండంబుల = పెద్దసమూహముల; ప్రేఁగున - ప్రేగునన్ = బరువునకు; వీఁగిన - వీగిన = వంగిపోయిన; తరువుల = చెట్ల; నడిమి = మధ్య; తెరువునంబసుల - తెరువునన్ = దార్లమ్మట; పసుల = పశువుల; దాఁటుల - దాటులన్ = సమూహములను; దాఁటించి - దాటించి = గడచి; యమునకుంజని - యమున = యమునానది; కున్ = కు; చని = వెళ్ళి;

వెడఁద - వెడద = విశాలమైన; మడుఁగుల - మడుగులన్ = చెరువులందు; మెల్లనఁజల్లని - మెల్లనన్ = మెల్లిగా; చల్లని = చల్లటి; నీరుఁద్రావించి - నీరున్ = నీటిని; త్రావించి = తాగించి; తత్సమీపంబున - తత్ = ఆ; సమీపంబునన్ = దగ్గరలో; మేపుచు - మేపుచున్ = మేపుతు; వల్లవులెల్ల - వల్లవులు = గొల్లవారు; ఎల్లన్ = అందరును; మూఁకలుగొని - మూకలుగొని = గుంపులుకట్టి; యాఁకలిగొంటిమని - ఆకలిగొంటిమి = ఆకలివేయుచున్నది; అని = అని; విన్నవించినఁదనకు - విన్నవించినన్ = మనవిచేయగా; తన = అతని; కున్ = ఎడల; భక్తురాండ్రగు - భక్తురాండ్రు = భక్తికలిగినస్త్రీలు; విప్రభార్యలవలనంబ్రసన్నుండయి - విప్ర = బ్రాహ్మణ; భార్యల = సతుల; వలనన్ = ఎడల; ప్రసన్నుండు = అనుగ్రహముకలవాడు; ఐ = అయ్యి; వారలంజూచి - వారలన్ = వారిని; చూచి = చూసి; రామసహితుండయిన - రామ = బలరామునితో; సహితుండు = కూడినవాడు; అయిన = ఐన; హరి = కృష్ణుడు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.1-853-సీ.| వల్లవులార - వల్లవులారా = ఓ గోపకులు; యీ - ఈ = ఈ యొక్క; వనమున - వనమునన్ = అడవి యందు; విప్రులు - విప్రులు = బ్రాహ్మణులు; బ్రహ్మవాదులు = వేదమార్గులు; దేవభవనమునకునరుగుట కాంగిరిసాహ్వయ సత్రంబు - దేవభవనమున్ = స్వర్గమున; కున్ = కు; అరుగుట = వెళ్ళుట; కున్ = కై; అంగిరస = అంగిరసము అనెడి; ఆహ్వాయ = పేరు కలిగిన; సత్రంబున్ = యాగమును; సలుపుచున్నారు - సలుపుచున్నారు = చేయుచున్నారు; చనుఁడు - చనుడు = వెళ్ళండి; మీరు = మీరు; మా = మా యొక్క; నామములు = గోత్రనామములను; చెప్పి = తెలియజెప్పి; మైత్రితోనడిగిననన్నంబుఁబెట్టెదరనుచుఁబలుక - మైత్రి = స్నేహభావము; తోన్ = తోటి; అడిగినన్ = అడిగినచో; అన్నంబున్ = ఆహారమును, తిండిని; పెట్టెదరు = ఇచ్చెదరు; అనుచున్ = అని; పలుక = చెప్పగా; వారలు = వారు; చని = వెళ్ళి; విప్రవరులకెల్లను - విప్రవరుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; ఎల్లన్ = అఁదరకు; మ్రొక్కి = నమస్కరించి; పసులమేపుచు - పసులన్ = పశువులను; మేపుచున్ = మేపుతు; బలభద్ర = బలరాముడు; కృష్ణులలసి - కృష్ణులు = కృష్ణుడులు; అలసి = అలిసిపోయి.

10.1-853.1-తే.| పుత్తెంచిరిట - పుత్తెంచిరి = పంపిరి; ఇట = ఇప్పుడు; మమ్మునన్నమడుగ - మమ్మున్ = మమ్ములను; అన్నము = ఆహారము; అడుగన్ = అడుగుటకై; ధర్మవిదులార - ధర్మవిదులారా = ఓ ధర్మముతెలిసినవారు; యర్థిప్రదాతలార - అర్థిప్రదాతలార = ఓ కోరినవారికిచ్చువారు; పెట్టుడన్నంబు - పెట్టుడు = ఇవ్వండి; అన్నంబున్ = ఆహారమును; శ్రాంతులఁబిలిచి - శ్రాంతులన్ = అలసిపోయినవారిని; పిలిచి = పిలిచి; తెచ్చి = తీసుకొచ్చి; పెట్టుదురుగాదె = తినుటకు ఇచ్చువారుకదా; మిముబోఁటి - మిము = మీ; బోటి = వంటి; పెద్దలెల్ల - పెద్దలు = గొప్పవారు; ఎల్లన్ = అందరు.

10.1-854-క.| ఘన = గొప్పవారైన; దీక్షితునకునైనంజనుఁగుడువఁగఁబశువధంబు - దీక్షితున్ = దీక్షవహించినవాని {దీక్షితుడు - సోమముగల యజ్ఞమునందు దీక్ష వహించువాడు }; కున్ = కి; ఐనన్ = అయినను; చనున్ = తగును; కుడువంగన్ = భుజించుట; పశు = యాగపశువు; వధంబున్ = బలిచ్చుట; సౌత్రామణియుంజనిన - సౌత్రామణియున్ =

ఇంద్రహోమము {సౌత్రామణి - సుత్రాముడైన ఇంద్రుని సంబంధమైన హోమము}; చనిన = అయిన; వెనుక = పిమ్మట; దోషము = తప్పు; లేదనఘాత్మకులారా - లేదు = లేదు; అనఘాత్ములారా = ఓ పుణ్యాత్ములు {అనఘాత్ములు -అఘము (పాపము) లేని మనసుగల వారు, పుణ్యాత్ములు}; పెట్టుడన్నము - పెట్టుడు = పెట్టండి, ఇవ్వండి; అన్నము = ఆహారము; మాకున్ - మా = మా; కున్ = కు.

10.1-855-వ.| అని = అని; గోపకులు = యాదవులు; పలికిన - పలికినన్ = అడుగగా.

10.1-856-మ.| క్రతువున్మంత్రముఁదంత్రమున్ - క్రతువున్ = యజ్ఞము; మంత్రము = యజ్ఞపు మంత్రములు; ధనములుంగాలంబుదేశంబుదేవతయున్ - ధనములున్ = అవసరమైన విత్తములు; కాలంబు = తగిన కాలము; దేశంబున్ = ప్రదేశము; దేవతయున్ = అధిదేవత; ధర్మమునన్యముల్దలఁపనెవ్వాఁడట్టి - ధర్మమున్ = విధానము; అన్యములున్ = ఇతరములు; తలపన్ = తరచిచూడగా; ఎవ్వాడు = ఎవరో; అట్టి = అటువంటి; సర్వేశ్వరున్ = సర్వనియామకుని; మతినూహింపక - మతిన్ = మనసునందు; ఊహింపకన్ = తెలిసికొనక; గోపబాలుఁడనుచున్ - గోప = యాదవ; బాలుడు = పిల్లవాడు; అనుచున్ = అనుచు; మందస్థితింజూచి - మంద = జడ; స్థితిన్ = స్థితిలో; చూచి = చూసి; దుర్మతులై - దుర్మతులు = చెడ్డబుద్ధిగలవారు; ఐ = అయ్యి; యన్నము - అన్నము = భోజనము; లేదులేదనిరి - లేదులేదు = లేనేలేదు; అనిరి = అని చెప్పిరి; సన్మాన్యక్రియాశూన్యులై - సత్ = మంచి; మాన్య = మన్నన; క్రియా = చేయుట; శూన్యులు = లేనివారు; ఐ = అయ్యి.

10.1-857-వ.| అంత - అంతన్ = అంతట; గోపకులు = గొల్లవారు; నిరాశులై - నిరాశులు = నిరాశచెందినవారు; ఐ = అయ్యి; వచ్చి = వెనుకకువచ్చి; యెఱింగించిన - ఎఱింగించినన్ = తెలుపగా; హరి = కృష్ణుడు; లౌకికానుసారి - లౌకిక = లోకరీతి; అనుసారి = అనుసరించువాడు; యగుచు - అగుచున్ = అగుచు; మీరయ్యార్యులనడుగక - మీరు = మీరు; ఆ = ఆ యొక్క; ఆర్యులన్ = బ్రహ్మణులను; అడుగక = అడుగకుండా; వారి = వారి యొక్క; భార్యలకు - భార్యల్ = సతుల; కున్ = కు; మా = మేము; రాకఁజెప్పుఁడన్నంబు - రాకన్ = వచ్చుటను; చెప్పుడు = చెప్పండి; అన్నంబున్ = భోజనము; పెట్టుదురని - పెట్టుదురు = ఇచ్చెదరు; అని = అని; పంచిన - పంచినన్ = పంపగా; వారు = వారు; చని = వెళ్ళి; బ్రాహ్మణసతుల - బ్రాహ్మణ = విప్ర; సతులన్ = భార్యలను; దర్శించి = చూసి; నమస్కరించి = మ్రొక్కి ; సంపూజితులై - సత్ = చక్కగా; పూజితులు = గౌరవింపబడినవారు; ఐ = అయ్యి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-858-క.| గోవుల - గోవులన్ = ఆవులను; మేపుచునాఁకొని - మేపుచున్ = కాచుచు; ఆకొని = ఆకలేసి; గోవిందుండన్నమడిగికొనిరండని - గోవిందుండు = కృష్ణుడు; అన్నము = భోజనము; అడిగికొని = కోరి; రండు = రండి; అని = అని; మమ్మీవేళనుబుత్తెంచెను - మమ్మున్ = మమ్ములను; ఈవేళను = ఈరోజున; పుత్తెంచెను = పంపించెను; ధీవిలసితలారా = ఓబుద్ధివికాసముకలవారు {ధీవిలసిత - బుద్ధివికాసము కలామె , బుద్ధిమంతురాలు}; రండు = రండి; తెండన్నంబుల్ - తెండు = తీసుకురండి; అన్నంబుల్ = ఆహారపదార్థములు.

10.1-859-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; గోవిందసందర్శనకుతూహలలై - గోవింద = కృష్ణుని; సందర్శన = చూడవలెనని; కుతూహలలు = కుతూహలముకలవారు; ఐ = అయ్యి; ధరణీసురసుందరులు - ధరణీసుర = విప్ర; సుందరులు = అందగత్తెలు; సంభ్రమానందంబులు - సంభ్రమ = తొట్రుపాటు; ఆనందంబులున్ = సంతోషములు; డెందంబుల - డెందంబులన్ = మనసులందు; సందడింప - సందడింపన్ = అతిశయింపగా; భక్ష్య = కొరికితినగలిగినవి {పంచభక్ష్యములు - 1భక్ష్యము (కొరికి తినగలిగినవి) 2భోజ్యము (పిడుచగా తినగలిగినవి) 3లేహ్యము (నాకి చప్పరించగలవి) 4చోష్యము (జుఱ్ఱుకోదగినవి) 5పానీయము (తాగగలిగినవి) ఐన ఆహార పదార్థములు}; భోజ్య = పిడుచగాతినగలిగినవి; లేహ్య = నాకి, చప్పరించగలవి; చోష్య = జుఱ్ఱుకోదగినవి; పానీయ = తాగగలిగినవి; భేదంబులుంగలిగి - భేదంబులున్ = రకములై; కలిగి = ఉండి; సంస్కారసంపన్నంబు - సంస్కార = పరిశుద్ధత అనెడి; సంపన్నంబులు = సంపత్తికలగిన; యన్నంబులు - అన్నంబులున్ = ఆహారపదార్థములను; కుంభంబులనిడికొని - కుంభంబులన్ = కుండలలో; ఇడికొని = పెట్టుకొని; సంరంభంబున = వేగిరపాటుతో; సముద్రంబునకు - సముద్రంబు = కడలి; కున్ = కు; నడచు = పారెడి; నదుల = నదులు; తెఱంగున - తెఱంగునన్ = వలె.

10.1-860-క.| బిడ్డలు = పుత్రులు; మగలును = భర్తలు; భ్రాతలునడ్డము - భ్రాతలు = సోదరులు; అడ్డము = అడ్డముగా; చని = వెళ్ళి; వలదనంగనటుతలఁడని - వలదు = వద్దు; అనంగన్ = అని చెప్పగా; అటు = అవతలకి; తలడు = తొలగుడు; అని = అని చెప్పి; మాఱొడ్డుచు - మాఱొడ్డుచున్ = ఎదిరించిపలుకుతు; జగదీశ్వరునకు - జగదీశ్వరున్ = కృష్ణుని {జగదీశ్వరుడు - ఎల్లలోకములకు ఈశ్వరుడు, విష్ణువు}; కున్ = కి; జడ్డనన్నంబుగొనుచుజనిరా - జడ్డనన్ = శీఘ్రముగ; అన్నంబున్ = భోజనపదార్థములు; కొనుచున్ = తీసుకొని; చనిరి = వెళ్ళిరి; ఆ = ఆ యొక్క; సుదతుల్ = స్త్రీలు {సుదతి - మంచి దంతములు కలామె, స్త్రీ}.

10.1-861-వ.| చని = వెళ్ళి; యమునా = యమునానదీ; సమీపంబున - సమీపంబునన్ = వద్ద; నవపల్లవాతిరేకంబును - నవ = కొత్త; పల్లవ = జిగుళ్ళచేత; అతిరేకంబును = అతిశయించినది; విగతవనచరశోకంబునునైన - విగత = పోయిన; వన = అడవి యందు; చర = తిరుగువారి; శోకంబును = శోకములు కలది; ఐన = అయిన; యశోకంబుక్రింద - అశోకంబు = అశోకవృక్షము; క్రింద = కింద; నిర్మలస్థలంబున - నిర్మల = పరిశుభ్రమైన; స్థలంబునన్ = చోటునందు.

10.1-862-సీ.| ఒక = ఒకానొక; చెలికానిపైనొక - చెలికాని = స్నేహితుని; పైన్ = మీద; ఒక = ఒక; చెయి = చేతిని; చాఁచి - చాచి = చాపి ఉంచి; వేఱొక - వేఱు = మరి; ఒక = ఒక; చేత - చేతన్ = చేతిలో; లీలాబ్జమూఁచువానిఁగొప్పునకందని - లీలా = వినోదార్థపు; అబ్జమున్ = పద్మమును; ఊచు = ఊపెడి; వానిన్ = వాడిని; కొప్పున్ = సిగ, జుట్టుముడి; కిన్ = కి; అందని = పొడగుసరిపోని; కొన్ని = కొన్ని; కుంతలములు - కుంతలములున్ = తల వెంట్రుకలు ; చెక్కుల - చెక్కులన్ = చెంపలమీద; నృత్యంబు - నృత్యంబున్ = నాట్యములు; చేయువానిఁగుఱుచ - చేయు = చేయుచున్నట్టి; వానిన్ = వాడిని; కుఱుచ = పొట్టి; చుంగులు = కుచ్చిళ్ళు; పుచ్చి = పోసి; కొమరారఁగట్టిన - కొమరారన్ = చక్కగా; కట్టిన = ధరించిన; పసిఁడివన్నియగల - పసిడి = బంగారు; వన్నియ = రంగు; కల = కలిగిన; పటమువానిఁనొదలఁదిరిగిరానలవడఁజుట్టిన -

పటము = వస్త్రముగల; వానిన్ = వాడిని; మౌదలన్ = శిరస్సుకు; తిరిగిరాన్ = చుట్టివచ్చునట్లు; అలవడన్ = అనువుగా; చుట్టిన = కట్టిన; దట్టంపు = చిక్కటి; **పింఛపుదండవాని** - పింఛపు = నెమలి పింఛముల; దండ = దండగల; వానిన్ = వాడిని.

10.1-862.1-తే.| **రాజితోత్పల** - రాజిత = విరాజిల్లుతున్న; ఉత్పల = పద్మముల; **కర్ణపూరములవాని** - కర్ణపూరముల = చెవికుండలముల; వానిన్ = వాడిని; మహిత = మేలైన; పల్లవ = చిగుళ్ళ యొక్క; పుష్ప = పూల యొక్క; **దామములవాని** - దామముల = దండలుగల; వానిన్ = వాడిని; **భువనమోహన** - భువన = లోకములను; మోహన = మోహముపుట్టించెడి; **నటవేష** - నట = నటుని వంటి; వేష = వేషధారణ అనెడి; **భూతివానిఁగనిరి** - భూతి = సంపద కల; వానిన్ = వాడిని; కనిరి = చూసిరి; **కాంతలుగన్నులకఱవుదీఱ** - కాంతలు = స్త్రీలు; కన్నులకఱవుదీఱ = కన్నులకానందమగునట్లు.

10.1-863-క.| కని = చూసి; **లోచనరంధ్రంబుల** - లోచన = కళ్ళ; రంధ్రంబుల = ద్వారములగుండా; మునుమిడి = వరుసపెట్టి; **హరిలలితరూపమును** - హరి = కృష్ణుని; లలిత = మనోహరమైన; రూపమును = స్వరూపమును; **లోఁగొని** - లోగొని = గ్రహించి; **నెమ్మనములఁబరిరంభించిరి** - నెఱ = నిండైన; మనములన్ = మనసులతో; పరిరంభించిరి = కౌగలించుకొనిరి; తనుమధ్యలు = అందగత్తెలు {తనుమధ్య - తను (సన్నని) మధ్య (నడుము కలామె), స్త్రీ}; **హృదయజనిత** - హృదయ = మనసులందు; జనిత = పుట్టిన; **తాపము** - తాపమున్ = సంతాపమును; వాయన్ = తొలగిపోవునట్లుగా.

10.1-864-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

10.1-865-క.| వారిత = తొలగిన; **సర్వస్పృహలై** - సర్వ = సమస్తమైన; స్పృహలు = ఇచ్ఛలు కలవారు; ఐ = అయ్యి; **వారందఱుఁదన్నుఁజూడవచ్చుట** - వారు = వారు; అందఱున్ = అందరు; తన్నున్ = తనను; చూడన్ = దర్శించుటకు; వచ్చుటన్ = వచ్చుటను; **మదిలో** - మది = మనసు; లోన్ = అందు; **వారిజనయనుఁడు** - వారిజనయనుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; వొడగని = చూసి; **వారికినిట్లనియె** - వారి = వారల; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; నగి = నవ్వి; **యవారితదృష్టిన్** - అవారిత = అడ్డులేని; దృష్టిన్ = దృష్టితో.

10.1-866-శా.| **కాంతారత్నములార** - కాంతారత్నములారా = ఓ స్త్రీలలో ఉత్తములు; మీ = మీ యొక్క; **గృహములంగళ్యాణమే** - గృహములన్ = ఇండ్లలో; కళ్యాణమే = అంతాశుభమేకదా; **యేమిగావింతున్** - ఏమి = ఏమిటి; కావింతున్ = చేయగలను; **మీకిటు** - మీ = మీ యొక్క; కున్ = కు; ఇటు = ఈ పక్కకి; రండు = రండి; **మమ్మునిచటన్** - మమ్మున్ = మమ్ములను; ఇచటన్ = ఇక్కడ; **వీక్షింపనేతెంచినారెంతో** - వీక్షింపన్ = చూచుటకు; ఏతెంచినారు = వచ్చితిరి; ఎంతో = చాలా ఎక్కువ; **వేడుకతోనెఱుంగుదుము** - వేడుక = కుతూహలము; తోన్ = తోటి; ఎఱుంగుదుము = తెలిసి యున్నాము; **నిర్హేతుస్థితిన్** - నిర్హేతు = నిర్నిమిత్తమైనట్టి; స్థితిన్ = స్థితిలోనుండి; నన్ను = నన్ను; ధీమంతుల్ =

బుద్ధిమంతులు; మీ = మీ; క్రియఁజేరి - క్రియన్ = వలెనే; చేరి = దగ్గరకొచ్చి; కందురుగదా - కందురు = పొందెదరు; కదా = కదా; మత్సేవలన్ - మత్ = నా యొక్క; సేవలన్ = భక్తిచేత; సర్వమున్ = సమస్తమును.

10.1-867-వ.| కావున - కావునన్ = కనుక; గృహస్థులయిన - గృహస్థులు = సంసారులు; అయిన = ఐన; మీ = మీ యొక్క; పతులు = భర్తలు; మిమ్ముంగూడి - మిమ్మున్ = మీతో; కూడి = కలిసి; క్రతువు - క్రతువున్ = యజ్ఞమును; నిర్విఘ్నంబుగా = విఘ్నములులేకుండగా; సమాప్తింజేసెదరు - సమాప్తిజేసెదరు = నెరవేర్చెదరు; మీరు = మీరు; యాగవాటంబునకుంజనుఁడనిన - యాగవాటంబున్ = యజ్ఞశాల; కున్ = కు; చనుడు = వెళ్ళండి; అనినన్ = అనగా; విప్రభార్యలిట్లనిరి - విప్ర = బ్రాహ్మణ; భార్యలు = సతులు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-868-మ.| తగునె = తగినవా, కాదు; మాధవ - మాధవా = కృష్ణా {మాధవుడు - యదుపుత్రుడైన మధు యొక్క వంశమున పుట్టిన వాడు, కృష్ణుడు}; యిట్టి - ఇట్టి = ఇటువంటి; వాఁడిపలుకుల్ - వాడి = పదునైన; పలుకులు = మాటలు; ధర్మంబులే = ధర్మమేనా, కాదు; మా = మా; యెడన్ - ఎడన్ = గురించి; మగలుంబిడ్డలు - మగలున్ = భర్తలు; బిడ్డలున్ = పుత్రులు; సోదరుల్ = తోడబుట్టినవారు; జనకులున్ - జనకుల్ = తల్లిదండ్రులు; మమ్మున్నివారింప - మమ్మున్ = మమ్ములను; నివారింపన్ = అడ్డుకొనగా; మచ్చిగ - మచ్చిగన్ = మోహావేశముతో; నీ = నీ యొక్క; యంఘ్రులు - అంఘ్రులున్ = పాదములవద్దకు; చేరినారమటఁబోఁజేకొందురే - చేరినారము = చేరితిమి; చేకొందురే = అంగీకరింతురా; వారలా - వారలు = వారు; ఆ = అట్టి; పగిదేమొల్లము - పగిదిన్ = విధమును; ఏము = మేము; ఒల్లము = అంగీకరించము; కింకరీజనులఁగా - కింకరీ = సేవకురాండ్రైన; జనులన్ = వారిమి; కాన్ = అగునట్లు; భావించి = తలచి; రక్షింపవే = కాపాడుము.

10.1-869-వ.| అనిన - అనినన్ = అనగా; జగదీశ్వరుండు = కృష్ణుడు {జగదీశ్వరుడు - సర్వలోకములకు నియామకుడు, విష్ణువు}.

10.1-870-సీ.| నా = నా; సమీపమునను న్నారంచునలుగరు - సమీపంబుననన్ = వద్ద; ఉన్నారు = ఉన్నారు; అంచున్ = అని; అలుగరు = కోపింపరు; బంధులు = చుట్టములు; భ్రాతలు = తోడబుట్టినవారు; పతులు = భర్తలు; సుతులు - సుతులున్ = పుత్రులు; మిమ్ము - మిమ్మున్ = మిమ్ములను; దేవతలైన - దేవతలు = దేవతలు; ఐనన్ = కూడా; మెత్తురంగనలారా - మెత్తురు = మెచ్చుకొనెదరు; అంగనలారా = ఓ ఇంతులు; నా = నా యొక్క; దేహసంగంబు - దేహ = దేహముతో; సంగంబు = సాన్నిహిత్యము; నరులకెల్ల - నరుల = మానవుల; కున్ = కు; ఎల్లన్ = అందరకు; సౌఖ్యానురాగ - సౌఖ్య = భోగరూపమైనసుఖపు; అనురాగ = అనురక్తి; సంజనకంబుగాదు - సంజనకంబు = కలిగించెడిది; కాదు = కాదు; ముక్తిప్రదాయకము - ముక్తి = మోక్షమును; ప్రదాయకము = ఇచ్చునది, ప్రసాదించునది; నా = నా యొక్క; కీర్తనమున - కీర్తనమునన్ = స్తుతివలన; దర్శనాకర్ణన - దర్శన = దర్శించుట; ఆకర్ణన = చరిత్రవినుట; ధ్యానంబులనుగర్మబంధ -

ధ్యానంబులనున్ = ధ్యానములవలన; కర్మ = పుణ్య పాప కర్మలను; బంధ = బంధములుగల; దేహంబులఁబాసి - దేహంబులన్ = శరీరములను; పాసి = దూరమై; మీరు = మీరు.

10.1-870.1-తే.| మానసంబులు = మనసులను; నా = నా; యందు - అందున్ = ఎడలనే; మరుగఁజేసి - మరుగన్ = లగ్నము; చేసి = చేసి; నన్నుఁజేరెదరటమీఁదనమ్ముఁడనుచుఁబలికి - నన్నున్ = నన్ను; చేరెదరు = కలసెదరు; అటమీఁదన్ = ఆటుపిమ్మట; నమ్ముఁడు = నమ్మండి; అనుచున్ = అనుచు; పలికి = చెప్పి; వారలుదెచ్చిన - వారలు = వారు; తెచ్చిన = తీసుకొచ్చిన; భక్షణాదులాప్తవర్గంబుతో - భక్షణాదులు = పంచభక్ష్య పరమాన్నములు {భక్షణాదులు - పంచభక్ష్యము (1భక్ష 2భోజ్య 3లేహ్య 4చోష్య 5పానీయము) లతో కూడిన పరమ (శ్రేష్ఠమైన) అన్నములు (ఆహార పదార్థములు) }; ఆప్తవర్గంబు = తనవారి; తోన్ = తోటి; హరి = కృష్ణుడు; యారగించె - ఆరగించెన్ = భుజించెను.

10.1-871-క.| పరమేశ్వరార్పణంబుగఁబరజనులకు - పరమేశ్వర = భగవంతునికి; అర్పణంబుగన్ = సమర్పించినదిగా; పర = ఇతరులు; జనులుకు = ఎవిరికైనను; భిక్ష = ఆహారమును; యిడినఁబరమపదమునంబరఁగెదరఁట - ఇడినన్ = పెట్టినచో; పరమపదమున్ = వైకుంఠమునకు {పరమపదము - సర్వోత్కృష్ట స్థానము, మోక్షము}; పరగెదరు = వెళ్ళెదరు; అట = అంటారు; హరి = కృష్ణుడు; సాక్షాత్పరమేశ్వర - సాక్షాత్ = ప్రత్యక్షముగా; పరమేశ్వర = విష్ణువేయైన కృష్ణునికి; భిక్ష = ఆహారము ఇచ్చుట; చేయు = చెసినదానికి; ఫలమెట్టిదియో - ఫలము = ఫలితము; ఎట్టిదియో = ఎంతగొప్పగానుండునో.

10.1-872-వ.| ఇట్లు = ఈ విధముగ ; సర్వేశ్వరుండైన - సర్వేశ్వరుండు = సర్వులను నియమించువాడు; ఐనన్ = అయినట్టి; హరికి - హరి = కృష్ణుని; కిన్ = కి; భిక్ష = భిక్ష; యిడి - ఇడి = పెట్టి; తమ = వారి యొక్క; భార్యలతనివలనంగృతార్థులగుట - భార్యలు = సతులు; అతని = అతని; వలనన్ = వలన; కృతార్థులు = ధన్యులు; అగుట = అగుట; యెఱింగి - ఎఱింగి = తెలిసి; భూసురులు = విప్రులు; తమలోనిట్లనిరి - తమలోన్ = వారిలోవారు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = చెప్పుకొనిరి.

10.1-873-చ.| కటకట = అయ్యో; మోసపోయితిమి - మోసపోతిమి = ఏమరితిమి; కాంతల = స్త్రీలకున్న; పాటియు - పాటియున్ = అంతయైన; బుద్ధి = జ్ఞానము; లేదు = లేదు; నేడిట - నేడు = ఇవాళ; ఇటన్ = ఇక్కడ; హరిఁగానఁబోనెఱుఁగమేము - హరిన్ = కృష్ణుని; కానగన్ = దర్శించుటకు; పోన్ = వెళ్ళవలెనని; ఎఱుగము = తెలిసికొనలేకపోతిమి; దురాత్ముల = చెడ్డమనసు కలవారము; మేముగల్మషోద్భటులము - మేము = మేము; కల్మష = పాపములచేత; ఉద్భటులము = గర్వించినవారము; విష్ణుదూరగుల - విష్ణు = విష్ణుమూర్తికి; దూరగుల = దూరమైనవారి; ప్రాజ్ఞతలేల - ప్రాజ్ఞతలు = వివేకములు; ఏల = ఎందుకు, దండగ; తపంబులేల - తపంబులు = తపస్సులు; ఏలన్ = ఎందుకు, దండగ; పర్యటనములేల - పర్యటనములు = యాత్రలు; ఏలన్ = ఎందుకు, దండగ; శీలములు = సద్వర్తనములు; యాగములున్ = యజ్ఞములు; మఱియేల - మఱి = ఇంకా; ఏలన్ = ఎందుకు, దండగ; కాల్పనే = తగులబెట్టుటకా.

10.1-874-క.| జప = మంత్రములు జపించుట; హోమాధ్యయనంబులు - హోమ = హోమములు చేయుట ; అధ్యయనంబులు = వేదము చదువుట; తపములు - తపములున్ = తపస్సులు చేయుట; వ్రతములును = వ్రతములు చేయుట; లేని = చేయనివారైన; తరుణులు = స్త్రీలు; హరి = కృష్ణుని; సత్కృపఁబడసిరిన్ని గలిగియుఁజపలతఁబొందితిమి - సత్ = మంచి; కృపన్ = దయను; పడసిరి = పొందిరి; ఇన్ని = ఇవన్నికూడ; కలిగియున్ = ఉన్నప్పటికిని; చపలతన్ = తబ్బిబ్బు {చపలత - రాగద్వేషాదులచేత పనుల ఎడ కలుగు తబ్బిబ్బు }; పొందితిమి = పడితిమి; భక్తి = అనన్య భక్తి; సలుపమినకటా - సలుపమిన్ = చేయకపోవుటచేత; అకటా = అయ్యో.

10.1-875-క.| సురగురులగు - సుర = దేవతలలో; గురులు = శ్రేష్ఠులు; అగు = ఐన; యోగీంద్రులనరుదుగ - యోగి = ఋషి; ఇంద్రులన్ = శ్రేష్ఠులను; అరుదుగా = అప్పుడప్పుడు; మోహితులఁజేయు - మోహితులన్ = మాయలోపడినవారిగా; చేయు = చెసెడిది యైన; హరి = విష్ణువు యొక్క; మాయ = మాయ; మమున్ = మమ్మల్ని; నరగురుల - నర = మానవులలో; గురులన్ = గురువులను; మూఢ = అజ్ఞానము పొందిన; విప్రులనురవడి - విప్రులన్ = బ్రాహ్మణులను; ఉరవడిన్ = మిక్కలిశీఘ్రముగా; మోహితులఁజేయనోపక - మోహితులన్ = మాయలోపడినవారిగా; చేయనోపకన్ = చేయలేకుండ; యున్నే - ఉన్నే = ఉండునా, ఉండదు.

10.1-876-మ.| క్రతువుల్ = యజ్ఞములు; ధర్మము = ఆచారములు; మంత్రతంత్రధనముల్ - మంత్ర = మంత్రశక్తి; తంత్ర = తంత్రజ్ఞానములు అనెడి; ధనముల్ = సంపదలు; కాలంబు = కాలము; దేశంబుదేవతయున్ - దేశంబున్ = ప్రదేశము; దేవతయున్ = అధిదేవత; వహ్నులు = అగ్నులు, త్రేతాగ్నులు; మేదినీసురులునెవ్వాడట్టి - మేదినీసురులున్ = విప్రులు; ఎవ్వాడు = ఎవరో; అట్టి = అటువంటి; సర్వేశుఁడీ - సర్వేశ్వరుడు = సర్వనియామకుడు; ఈ = ఈ యొక్క; క్షితి - క్షితిన్ = భూలోకమును; రక్షింప - రక్షింపన్ = కాపాడుటకు; జనించినాఁడెఱుగమా - జనించినాడు = అవతరించినాడు; ఎఱుగము = తెలియము; ఆ = ఆ ప్రసిద్ధుడైన; శ్రీభర్తకుంగర్తకుంగుతలోద్ధర్తకు - శ్రీభర్త = కృష్ణుని {శ్రీభర్త - శ్రీ (లక్ష్మీదేవి)కి భర్త (పెనిమిటి), విష్ణువు}; కున్ = కి; కర్త = కృష్ణుని {కర్త - కారణభూతుడైనవాడు, విష్ణువు}; కున్ = కి; కుతలోద్ధర్త = కృష్ణుని {కుతలోద్ధర్త - కుతల (భూమిని) ఉద్ధర్త (ఉద్ధరించు వాడు) , విష్ణువు}; కున్ = కి; మేము - మేమున్ = మేము అందరము; మ్రొక్కెదము = నమస్కరించెదము; రక్షోనాథసంహర్తకున్ = కృష్ణుని {రక్షోనాథసంహర్త - రక్షస్ (రాక్షసుల యొక్క) నాథ (రాజులను) సంహర్త (చంపెడి వాడు), విష్ణువు}; కున్ = కి.

10.1-877-వ.| అని = అని; మఱియుననేకవిధంబులఁబశ్చాత్తాపంబునంబొంది - మఱియున్ = ఇంకను; అనేక = బహు; విధంబులన్ = ప్రకారములుగా; పశ్చాత్తాపంబునన్ = చేసినపనికిబాధపడుటను; పొంది = పొంది; హరిందలంచి - హరిన్ = కృష్ణుని; తలంచి = స్మరించుకొని; శమింపుమని - శమింపుము = క్షమింపుము, ఓర్చుము; అని = అని; మ్రొక్కి = నమస్కరించి; బ్రాహ్మణులు = విప్రులు; కంసభీతులై - కంస = కంసుని వలన; భీతులు = భయపడువారు; ఐ = అయ్యి; కృష్ణ = కృష్ణుని; సందర్శనంబుజేయంజనరైరి - సందర్శనంబు = దర్శించుకొనుట; చేయన్ = చేయుటకు; చనరు = వెళ్ళకుండువారు; ఐరి = అయ్యారు; అంతనక్కడనఖిలదర్శనుండైన - అంతన్ = ఆ తరువాత ; అక్కడన్ = అక్కడ;

అఖిలదర్శనుండు = సమస్తముతెలిసినవాడు; ఐన = అయిన; హరి = కృష్ణుని; **యింద్రయాగంబుజేయందలంచి** - ఇంద్రయాగంబున్ = ఇంద్రునికై యజ్ఞము; చేయన్ = చేయవలెనని; తలంచి = భావించి; **తనకడకు** - తన = అతని; కడ = వద్ద; కున్ = కు; **వచ్చిన** - వచ్చినన్ = రాగా; **నందాది** - నంద = నందుడు; ఆది = మున్నగు; **గోపవృద్ధులంగని** - గోప = గొల్లలలో; వృద్ధులన్ = పెద్దవారిని; కని = చూసి; **నందునకిట్లనియె** - నందున్ = నందుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను.

10.1-878-సీ.| **యాగంబుజేయంగనర్థించి** - యాగంబు = యజ్ఞము; చేయంగన్ = చేయవలెనని; అర్థించి = కోరి; **వచ్చితిరీ** - వచ్చితిరి = వచ్చారు; ఈ = ఈ యొక్క; **యాగమున** - యాగమునన్ = యజ్ఞము వలన; **ఫలమేమిగలుగునెవ్వాఁడు** - ఫలము = ప్రయోజనములు; ఏమి = ఏవి; కలుగున్ = కలుగును; ఎవ్వాడు = ఎవరు; **దీనికినీశ్వరుండధికారి** - దీని = దీని; కిన్ = కి; ఈశ్వరుండు = అధిదేవత; అధికారి = అధిపతి; **యెవ్వఁడు** - ఎవ్వడు = ఎవరు; **సాధనమెంతవలయు** - సాధనము = ఉపకరణసమూహము; ఎంత = ఎంత; వలయున్ = కావలెను; శాస్త్రీయమో = శాస్త్రవిహితమా; జనాచారమో = అలవాటుగాచేయునదా; కార్యంబు = ఏదైన కార్యక్రమము; **వైరులకెఱిఁగింప** - వైరుల్ = శత్రువుల; కున్ = కు; ఎఱిగింపన్ = తెలుప; **వలదుగాని** - వలదు = వద్దు; కాని = అంతేతప్పించి; **యెఱిఁగెడి** - ఎఱిగెడి = తెలిసిన; **మిత్రులకెఱిఁగింపఁదగుఁజేరి** - మిత్రుల్ = స్నేహితుల; కున్ = కి; ఎఱిగింపన్ = తెలుపుట; తగున్ = తగినపని; చేరి = దగ్గరగా, బాగా; **యెఱిఁగి** - ఎఱిగి = తెలిసి; **చేసినఁగోర్కులెల్లఁగలుగుఁబగయుఁజెలిమి** - చేసినన్ = చేసినచో; కోర్కులు = కోరికలు; ఎల్లన్ = అన్ని; కలుగున్ = సిద్ధించును; పగ = శత్రుత్వములు; చెలిమి = స్నేహములు.

10.1-878.1-ఆ.| **లేక** - లేకన్ = లేకుండగా; **పరఁగిన** - పరిగిన = ప్రసిద్ధమైన; **మిముబోఁటి** - మిము = మీ; బోటి = లాంటి; **మంచివారలకేల** - మంచి = యోగ్యులైన; వారల = వారి; కున్ = కి; ఏల = ఎందుకు; మంతనంబు = రహస్యపుభావనలు; **తలఁపులెల్ల** - తలపులు = భావించుటలు; ఎల్లన్ = సమస్తము; **మాకుఁదగనెఱిఁగింపవే** - మా = మా; కున్ = కు; తగన్ = పూర్తిగా; ఎఱిగింపవే = తెలుపుము; తాత = తండ్రీ; **వాక్సుధాప్రదాతవగుచు** - వాక్ = మాటలనెడి; సుధా = అమృతమును; ప్రదాత = చక్కగానిచ్చువాడవు; అగుచున్ = అగుచు.

10.1-879-వ.| **అనినఁబ్రౌఢకుమారునికిఁదండ్రి** - అనినన్ = అని పలుకగా; ప్రౌఢ = అన్నితెలిసినట్టి; కుమారుని = పుత్రుని; కిన్ = కి; తండ్రి = తండ్రి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-880-సీ.| **పర్జన్యుఁడధిపుండు** - పర్జన్యుడు = వర్షాధిపతి {పర్జన్యుడు - వర్షాధిపతి, ఇంద్రుడు}; అధిపుండు = గొప్పవాడు; **భగవంతుఁడమరేంద్రుఁడతనికిఁబ్రియమూర్తులగుచునున్న** - భగవంతుడు = షడ్గుణైశ్వర్య సంపన్నుడు; అమరేంద్రుడు = దేవేంద్రుడు; అతని = వాని; కిన్ = కి; ప్రియ = ఇష్ట; మూర్తులు = వస్తువులు; అగుచున్ = ఐ; ఉన్న = ఉన్నట్టి; మేఘ = మేఘముల; బృందంబులు = సమూహములు; మేదినీ = భూ; **తలముపైనతని** - తలము = మండలము; పై = మీద; అతని = వానిచేత; **పంపున** - పంపునన్ = నియమింపబడినట్లు; **భూతహర్షణముగ** - భూత =

జీవులకు; హర్షణము = సంతోషకరము; కన్ = అగునట్లు; **జలములుగురియుఁదజ్జల** - జలములున్ = నీటిని; కురియున్ = వర్షించును; తత్ = ఆ; జల = నీటియొక్క; **పూరములఁదోఁగి** - పూరములన్ = ప్రవాహములందు; తోగి = తడిసి; పండు = పండును; **సస్యంబులా** - సస్యంబులు = పంటలు; **పంటదమకు** - పంట = ఫలసాయము; తమ = వారి; కున్ = కి; **ధర్మార్థకామ ప్రదాయకములు** - ధర్మ = ధర్మమును, సద్వర్తన; అర్థ = అర్థము, సద్ప్రయోజన; కామ = కామములను, సదిచ్ఛ; ప్రదాయకములు = చక్కగానిచ్చునవి; **లోకులెల్లను** - లోకులు = ప్రజలు; ఎల్లను = అందరు; **బ్రతుకుదురింత** - బ్రతుకుదురు = సుఖముగాజీవింతురు; ఇంతన్ = ఇది అంతటిని; **యెఱిఁగి** - ఎఱిగి = తెలిసి.

10.1-880.1-తే.| **మేఘవిభుఁడైన** - మేఘ = మేఘములకు; విభుడు = ప్రభువు; ఐన = అయిన; **యింద్రుఁడు** - ఇంద్రుండు = ఇంద్రుడు; **మెచ్చుకొఱకునింద్రమఖములుజేయుదురెల్ల** - మెచ్చు = మెచ్చుకొనుట; కొఱకు = కోసము; ఇంద్రమఖములు = ఇంద్రయాగములు; చేయుదురు = చేసెదరు; ఎల్ల = సమస్తమైన; **నృపులుఁగామ** - నృపులున్ = రాజులు; కామ = కామము; లోభ = లోభము; భయ = భయము; **ద్వేషకలితులగుచుఁజేయకుండిన నశుభంబు** - ద్వేష = ద్వేషములు; కలితులు = కలవారు; అగుచున్ = అగుచు; చేయకుండినన్ = చేయకపోయినచో; అశుభంబు = కీడు; **చెందుఁబుత్ర** - చెందున్ = కలుగును; పుత్ర = కొడుకా.

10.1-881-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.1-882-ఆ.| **మఖముజేయ** - మఖమున్ = యాగమును; చేయన్ = చేసినచో; వజ్రి = ఇంద్రుడు {వజ్రి - వజ్రాయుధము ధరించువాడు, ఇంద్రుడు}; **మదిసంతసించును** - మదిన్ = మనసునందు; సంతసించును = తృప్తిచెందును; వజ్రి = ఇంద్రుడు; **సంతసింప** - సంతసింపన్ = సంతోషించగా; **వానగురియు** - వాన = వర్షములు; కురియున్ = వర్షించును; **వానగురియఁగసవు** - వాన = వర్షములు; కురియన్ = వర్షించినచో; కసవు = పచ్చగడ్డి; **వసుమతిఁబెరుగునుగసవు** - వసుమతిన్ = నేలపైన; పెరుగును = వృద్ధిచెందును; కసవున్ = గడ్డిని; మేసి = తిని; **ధేనుగణము** - ధేను = పశువుల; గణము = సమూహము; **బ్రతుకు** - బ్రతుకున్ = బాగుగా జీవించును.

10.1-883-క.| ధేనువులు = ఆవులు; **బ్రతికెనేనియు** - బ్రతికెన్ = బాగాజీవించునవి; ఏనియున్ = అయినచో; మానక = తప్పక; **ఘనమైన** - ఘనము = గొప్పది; ఐన = అయినట్టి; **పాఁడి** - పాడి = పాలదిగుబడి; **మందలఁగలుగున్** - మందలన్ = గోకులములందు; కలుగున్ = కలుగును; **నూనముగఁబాఁడిగలిగిన** - అనూనముగన్ = వెలితిలేకుడ; పాడి = పాలదిగుబడి; కలిగినన్ = కలిగినచో; మానవులును = మనుష్యులు; **సురలుఁదనిసి** - సురలున్ = దేవతలు; తనిసి = తృప్తిచెంది; మనుదురు = బాగుగా జీవింతురు; పుత్రా = కొడుకా.

10.1-884-వ.| అని = అని; **యిట్లునొడివిన** - ఇట్లు = ఈ విధముగ; నొడివిన = చెప్పిన; నందుని = నందుని యొక్క; **పలుకులు** - పలుకులున్ = మాటలను; విని = విని; **యింద్రునికిఁగోపంబు** - ఇంద్రుని = ఇంద్రుని; కిన్ = కి; కోపంబు =

కోపము; **దీపింప** - దీపింపన్ = చెలరేగునట్లుగా; దనుజదమనుండు = కృష్ణుడు {దనుజదమనుడు - దనుజ (రాక్షసులను) దమనుడు (శిక్షించువాడు), విష్ణువు}; **తండ్రికిట్లనియె** - తండ్రి = తండ్రి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను.

10.1-885-క.| **కర్మమునఁబుట్టు** - కర్మమునన్ = పాపపుణ్యకర్మలవలన; పుట్టున్ = పుట్టును; జంతువు = జీవి, ప్రాణి; **కర్మమునను** - కర్మముననున్ = కర్మముచేతనే; **వృద్ధిబొందుఁగర్మమునఁజెడుంగర్మమె** - వృద్ధిబొందున్ = పెద్దదగును, వర్ధిల్లును; చెడున్ = నశించును; కర్మమె = కర్మమే; **జనులకు** - జనులు = ప్రజల; కున్ = కు; దేవత = దైవము; కర్మమె = కర్మమే; **సుఖదుఃఖములకుఁగారణమధిపా** - సుఖ = సుఖములు; దుఃఖముల = దుఃఖముల; కున్ = కు; కారణము = హేతువు; అధిపా = రాజా.

10.1-886-క.| **కర్మములకుఁదగు** - కర్మముల్ = చేసినకర్మముల; కున్ = కు; తగు = తగినట్టి; **ఫలములు** - ఫలములున్ = ఫలితములను; **కర్ములకునిడంగ** - కర్ముల్ = సామాన్య మానవుల {కర్ములు - కర్మములు చేయువాడు , మానవుడు}; కున్ = కు; ఇడంగన్ = ఇచ్చుటకు; **రాజుగాని** - రాజు = ప్రభువు; కాని = అగునుకాని; సదా = ఎల్లప్పుడు; **నిష్కర్ముఁడగునీశ్వరుండునుగర్మవిహీనునికి** - నిష్కర్ముడు = కర్మములు చేయనివాడు; అగున్ = అయినట్టి; ఈశ్వరుండునున్ = భగవంతుడుకూడ; కర్మవిహీనుని = నిష్కామకర్ముని {కర్మవిహీనుడు - కర్మముల (బంధము) లేని వాడు, నిష్కాముగా కర్మ చేసినను అది వానికి అంటదు అందుచేత వాడు కర్మవిహీనుడు (నిష్కామకర్ముడు) }; కిని = కి; **రాజుగాఁడు** - రాజు = నియామకుడు, ప్రభువు; కాడు = కాలేడు; మహాత్మా = దివ్యజ్ఞానసంపన్నా.

10.1-887-వ.| **కావునఁగర్మానుయాతంబులైన** - కావునన్ = కనుక; కర్మ = కర్మములకు; అనుయాతంబులు = అనుసరించి వర్తించునవి; ఐన = అయినట్టి; **భూతంబులకుఁబురుహూతునివలని** - భూతంబుల్ = ప్రాణుల {భూతములు - పంచభూత కలితములు, ప్రస్తుతము ఐ (పుట్టి) ఉన్నవి (అశాశ్వతమైనవి) , జీవులు}; కున్ = కు; పురుహూతుని = ఇంద్రుని {పురుహూతుడు - యజ్ఞములందు ప్రచురమైన పిలుపు కలవాడు, పురువు అనెడి రక్కసుని చంపినవాడు, ఇంద్రుడు}; వలని = మూలమున; భీతి = భయము; **యేటికిఁబురాతన** - ఏటికిన్ = ఎందుకు; పురాతన = ముందటి, పూర్వ; **జన్మసంస్కారంబులు** - జన్మ = పుట్టుకలలోని; సంస్కారంబులు = సంచితకర్మములు; కుప్పలుగొని = రాసులుగానేర్పడి; **కప్పినఁగర్మంబులఁదప్పించి** - కప్పినన్ = కమ్ముకొన్నట్టి; కర్మంబులన్ = కర్మములను; తప్పించి = తొలగించి; **పెంపువడయనప్పరమేశ్వరుండును** - పెంపు = వృద్ధి; పడయన్ = పొందించుటను; ఆ = ఆ యొక్క; పరమేశ్వరుండును = దేవుడుకూడ {పరమేశ్వరుడు - పరమ (ఉత్కృష్టమైన) ఈశ్వరుడు (సర్వ నియామకుడు) , భగవంతుడు}; **నేరండితరులంజెప్పనేల** - నేరండు = చేయలేడు; ఇతరులన్ = మిగతావారివిషయము; చెప్పన్ = చెప్పుట; ఏల = ఎందుకు; **సురాసురనరానీకంబులతో** - సుర = దేవతలు; అసుర = రాక్షసుల; నర = మానవుల; అనీకంబుల్ = సమూహములన్నిటి; తోన్ = తోటి; లోకంబు = ప్రపంచము; నిజ = తన యొక్క; **సంస్కారవశంబై** - సంస్కార = కర్మములకు; వశంబు = లోబడినది; ఐ = అయ్యి; **యందడింది** - అందన్ = దానిలోనే; డింది = మునిగి, అణగి; **యున్నది** - ఉన్నది = ఉన్నది; సందేహంబు = అనుమానించవలసినది; లేదు = లేదు; దేహి = జీవుడు {దేహి - దేహమున ఉండువాడు,

జీవుడు}; **కర్మవశంబున** - కర్మ = కర్మమునకు; వశంబునన్ = అధీనముగా; **గురుతనుదేహంబులంజొచ్చి** - గురు = స్థూల, పెద్ద; తను = సూక్ష్మ, చిన్న; దేహంబులన్ = శరీరములందు; చొచ్చి = ప్రవేశించి, పుట్టి; **వెడలునొజ్జ** - వెడలున్ = బడటపడును, చచ్చును; ఒజ్జ = గురువు; వేలుపు = దేవుడు; నెచ్చలి = స్నేహితుడు; పగఱు = శత్రువు; చుట్టంబులు = బంధువులు; కర్మంబు = కర్మఫలములే; జీవుండు = ప్రాణి; **కర్మంబుతోడ** - కర్మంబు = కర్మము; తోడన్ = తోటి; **వర్తించునతనికిఁగర్మంబు** - వర్తించున్ = మెలగును; అతని = అతని; కిన్ = కి; కర్మంబు = కర్మమె; దైవతంబు = దేవుడు {దైవతము - ప్రకాశింపజేయువాడు, దేవుడు}; **కర్మంబునం** - కర్మంబునన్ = కర్మమువలన; **బ్రతుకుచునితరసేవజేయుట** - బ్రతుకుచున్ = జీవించుచు; ఇతర = ఇతరుల ఎడ; సేవ = భక్తి; చేయుట = చూపుట; **సతిపతివిడిచి** - సతి = భార్య; పతిన్ = భర్తను; విడిచి = వదలిపెట్టి; **జారుంజేరిన** - జారున్ = విటుని; చేరిన = చేరిన; **చందంబగు** - చందంబు = విధముగ; అగున్ = ఉండును; విప్రుండు = బ్రాహ్మణుడు; వైదిక = వేదవిహితమైన; **కర్మంబున** - కర్మంబునన్ = కర్మల యందు; మెలంగు = వర్తించును; నృపతి = రాజు; **ధరణీపాలనంబున** - ధరణి = రాజ్యమును; పాలనంబునన్ = పాలించుట యందు; **సంచరించు** - సంచరించున్ = వర్తించును; వైశ్యుండు = కోమటి; వాణిజ్య = వ్యాపారము; కృషి = వ్యవసాయము; కుసీద = వడ్డీవ్యాపారము; **గోరక్షాదుల** - గోరక్ష = పశుపాలన; ఆదులన్ = మొదలగువాని యందు; **వర్తించు** - వర్తించున్ = జీవించును; **శూద్రుండగ్రజన్ముల** - శూద్రుండు = శూద్రుడు; అగ్ర = ఉత్తమ; జన్ములన్ = కులస్థులను; సేవించి = కొలిచి; **బ్రతుకు** - బ్రతుకున్ = జీవించును; **రజస్సత్వ** - రజస్ = రజోగుణము; సత్త్వ = సత్వగుణము; **తమోగుణంబులుత్పత్తిస్థితి** - తమోగుణంబులున్ = తమోగుణములు; ఉత్పత్తి = పుట్టుటకు; స్థితి = ఉండుటకును; **లయకారణంబులందు** - లయ = నశించుటకు; కారణంబులు = హేతువులు; అందున్ = వానిలో; **రజంబున** - రజంబునన్ = రజోగుణమునందు; జగంబు = భువనములు; జన్మించు = పుట్టును; రజోగుణ = రజోగుణముచేత; **ప్రేరితంబులై** - ప్రేరితంబులు = ప్రేరేపింపబడినవి; ఐ = అయ్యి; మేఘంబులు = మేఘములు; **వర్షించు** - వర్షించున్ = వానకురిపించును; **వర్షంబునంబ్రజావృద్ధి** - వర్షంబునన్ = వర్షమువలన; ప్రజా = సంతానము, ప్రజలకు; వృద్ధి = పెరుగుట, వర్ధిల్లుట; **యగునింద్రుండేమిచేయంగలవాఁడు** - అగున్ = జరుగును; ఇంద్రుండు = ఇంద్రుడు; ఏమి = ఏమి; చేయంగలవాడు = చేయుటకు సమర్థుడు; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

10.1-888-శా.| **కోపింపంబనిలేదు** - కోపింపన్ = కోపగించవలసిన; పనిలేదు = అవసరములేదు; **శక్రునికిఁదాఁగోపించుఁగాకేమి** - శక్రుని = ఇంద్రుని {శక్రుడు - దుష్టులను శిక్షించుటకు శక్తిగల వాడు , ఇంద్రుడు}; కిన్ = కి; కోపించుగాక = కోపగించినప్పటికిని; **సంక్షేపంబయ్యెడిదేమి** - సంక్షేపంబు = విడిచిపోవుట; అయ్యెడిది = జరుగునది; ఏమి = ఏమున్నది; పట్టణములున్ = నగరములు; గేహంబులున్ = భవనములు; దేశముల్ = రాజ్యములు; **వ్యాపారంబులు** - వ్యాపారంబులున్ = వ్యాపారములు; **మీకుఁబోయెడినె** - మీ = మీ; కున్ = కు; పోయెడినె = పోవునా, లేదుకదా; **శైలారణ్యభాగంబులన్** - శైల = కొండలు; అరణ్య = అడవుల; భాగంబులన్ = ప్రదేశములందు; **గోపత్వంబుననుండుచున్** - గోపత్వంబునన్ = ఆవులనుకాచుకొనుచు; ఉండుచున్ = ఉండెడి; **మనకు** - మన = మన; కున్ = కు; **సంకోచింపఁగానేటికిన్** - సంకోచింపగాన్ = బెదరుట; ఏటికిన్ = ఎందుకు.

10.1-889-సీ.| **పసులకుఁగొండకు** - పసుల్ = పశువుల; కున్ = కు; కొండ = పర్వతమున; కున్ = కు; **బ్రాహ్మణోత్తములకు** - బ్రాహ్మణ = విప్ర {బ్రాహ్మణుడు - వ్యుత్పత్తి , బ్రహ్మణి పరబ్రహ్మణి నిష్ఠావత్త్వాత్ బ్రాహ్మణః. బ్రహ్మదేవుని ఉత్కృష్టమైన దైవమనెడి నిష్ఠ యందుండువాడు, విప్రుడు}; ఉత్తముల = శ్రేష్ఠుల; కున్ = కు; **మఖముగావించుట** - మఖమున్ = యాగమును; కావించుట = చేయుట; **మంచిబుద్ధి** - మంచి = చక్కటి; బుద్ధి = ఆలోచన; **యింద్రయాగంబునకేమేమిదెప్పింతురవి** - ఇంద్రయాగంబున్ = ఇంద్రయాగమున; కున్ = కు; ఏమేమి = ఏవేవైతే; తెప్పింతురు = సమకూర్చుకొనెదరో; అవి = వాటిని; **యెల్లఁదెప్పింపుఁడరసి** - ఎల్లన్ = అన్నిటిని; తెప్పింపుడు = రప్పించండి; అరసి = విచారించుకొని; మీరు = మీరు; **పాయసంబులునపూపములు** - పాయసంబులు = పరమాన్నములు {పాయసము - పాలతో వండినది, పరమాన్నము}; అపూపములు = అప్పములు; **సైఁదపుఁబిండి** - సైదపు = గోధుమ; పిండి = పిండితో చేయు; **వంటలుఁబప్పును** - వంటలున్ = వంటకములు; పప్పును = ముద్దపప్పు; **వలయునట్టి** - వలయున్ = కావలసిన; అట్టి = అటువంటి; **ఫలశాకములు** - ఫల = పండ్లు; శాకములున్ = కాయగూరలు; **వండఁబంపుఁడు** - వండన్ = వండుటకు; పంపుడు = నియమించండి, చెప్పండి; **హోమంబుఁజేయుఁడు** - హోమంబున్ = అగ్నిహోత్రమును; చేయుడు = చేయండి; **ధేనుదక్షిణలనిచ్చి** - ధేను = గోదానాదులు; దక్షిణలన్ = దక్షిణలను; ఇచ్చి = ఇచ్చి.

10.1-889.1-తే.| బహురసాన్నంబు = షడ్రసోపేతాన్నములు {బహురసాన్నములు - అనేకమైన రస (రుచులు) కలిగిన ఆహార పదార్థములు, షడ్రసోపేతములు}; **పెట్టుఁడు** - పెట్టుడు = పెట్టండి {షడ్రసములు - 1కషాయము (వగరు) 2మధురము (తీపి) 3లవణము (ఉప్పదనము) 4కటువు (కారము) 5తిక్త (చేదు) 6ఆమ్లము (పుల్లని) అనెడి ఆరు రుచులు}; **బ్రాహ్మణులకునచలులై** - బ్రాహ్మణుల = విప్రుల; కున్ = కు; అచలులు = చలింపనిబుద్ధికవారు; ఐ = అయ్యి; **పూజ** - పూజన్ = పూజించుటలు; **యొనరిపుడచలమునకునధమ** - ఒనరింపుడు = చేయండి; అచలముల్ = కొండల; కున్ = కు; అధమ = నీచవృత్తిననుండువారికి; చండాల = భీకరమైనవృత్తికలవారికి; శునక = కుక్కల; **సంహతికిఁదగిన** - సంహతి = సమూహముల; కిన్ = కి; తగిన = యోగ్యమైన; **భక్ష్యములు** - భక్ష్యములున్ = భోజనపదార్థములను; పెట్టి = పెట్టి; **కసవులు** - కసువులు = గడ్డి; **పసులకిండు** - పసుల్ = పశువుల; కిన్ = కి; ఇండు = ఇవ్వండి.

10.1-890-శా.| **గంధాలంకరణాంబరావళులచేఁగైచేసి** - గంధ = సుగంధద్రవ్యముల; అలంకరణ = ఆభరణముల; అంబర = వస్త్రముల; ఆవళులన్ = సమూహములను; కైచేసి = చేపట్టి, స్వీకరించి; **యిష్టాన్నముల్** - ఇష్ట = ఇష్టముగానుండెడి; అన్నముల్ = ఆహారపదార్థములను; **బంధుశ్రేణియు** - బంధు = చుట్టముల; శ్రేణి = సమూహములు; **మీరలుంగుడిచి** - మీరలున్ = మీరును; కుడిచి = తిని; నా = నా యొక్క; **భాషారతిన్** - భాష = మాట యందలి; రతిన్ = ప్రీతితో; వేడుకల్ = వినోదములు; సంధిల్లన్ = కలుగునట్లుగా; గిరి = కొండకు; గో = ఆవులకు; **ద్విజానల** - ద్విజ = బ్రాహ్మణులకు; అనల = అగ్నులకు; **నమస్కారంబుగావింపుఁడా** - నమస్కారంబు = నమస్కారములు; కావింపుడా = చేయండి; సంధిల్లున్ =

ఒనగూడును; **సకలేప్సితంబులును** - సకల = సమస్తమైన; ఈప్సితంబులును = కోరికలు; మీ = మీ యొక్క; జన్మంబు = పుట్టుకలు; **ధన్యంబగున్** - ధన్యంబు = కృతార్థములు; అగున్ = అగును.

10.1-891-వ.| అని = అని; **మఱియు** - మఱియున్ = ఇంకను; నిలింపపతి = దేవేంద్రుని {నిలింపపతి - నిలింపుల (దేవతల)కు పతి (ప్రభువు), ఇంద్రుడు}; సొంపు = అతిశయము, గర్వము; దింపు = తగ్గించవలెననెడి; **తలంపుననిమ్మఖంబు** - తలంపునన్ = భావముతో; ఈ = ఈ యొక్క; మఖంబు = యాగము; **తనకు** - తన = అతని; కున్ = కి; **సమ్మతంబని** - సమ్మతంబు = అంగీకారము; అని = అని; గోవిందుండు = కృష్ణుడు; **పలికిన** - పలికినన్ = చెప్పగా; **నందాదులు** - నంద = నందుడు; ఆదులు = మున్నగువారు; **మేలుమేలని** - మేలుమేలు = బహుబాగు; అని = అని; **తద్వచన** - తత్ = అతని; వచన = మాట; **ప్రకారంబుననంబుణ్యాహవాచనంబులు** - ప్రకారంబునన్ = ప్రకారము; పుణ్యాహవాచనంబులు = సంకల్పములు {పుణ్యాహవాచనము - పుణ్యము కలిగించెడి నిర్ణయము తెలుపుట , సంకల్పము}; చదివించి = పఠింపజేసి; **ధరణీసురులకు** - ధరణీసురుల్ = విప్రుల; కున్ = కు; **భోజనంబులిడి** - భోజనంబులు = భోజనములు; ఇడి = పెట్టి; **పసులకుంగసవులొసంగిరి** - పసుల్ = పశువుల; కున్ = కు; కసవులు = గడ్డి; ఒసంగిరి = వేసిరి; అప్పుడు = ఆ సమయమునందు.

10.1-892-మ.| **సకలాభీరులు** - సకల = సమస్తమైన; ఆభీరులున్ = గొల్లలు; **వీఁడె** - వీడె = ఇతడె; **కృష్ణుఁడన** - కృష్ణుడు = కృష్ణుడు అంటె ; అనన్ = అనుకొనునట్లు; **నైజంబైన** - నైజంబు = తనది; ఐన = అయినట్టి; **రూపంబుతోనకలంకస్థితినుండి** - రూపంబు = స్వరూపము; తోన్ = తోటి; అకలంక = స్వచ్ఛమైన; స్థితిన్ = స్థితిలో; ఉండి = ఉండి; **శైలమిదె** - శైలము = కొండ; ఇదె = ఇదిగో; **మీరర్చింప** - మీరు = మీరందరు; అర్చింపన్ = పూజించుటకు; **రండంచుఁదానొక** - రండు = రండి; అంచున్ = అనుచు; తాన్ = అతను; ఒక = ఒకానొక; **శైలాకృతిఁదాల్చి** - శైల = కొండ వలె; ఆకృతిన్ = రూపు; తాల్చి = ధరించి; **గోపకులతోనొండొండఁబూజించి** - గోపకుల = గొల్లవారి; తోన్ = తోటి; ఒండొండన్ = క్రమముగ; గోపక = గొల్లవారిచేత; **దత్తాన్నములాహరించె** - దత్తాన్నములు = నివేదించిన ప్రసాదములు; ఆహరించెన్ = భుజించెను; **విభుఁడా** - విభుడు = కృష్ణుడు; ఆ = ఆ ప్రసిద్ధమైన; ప్రత్యక్ష = సాక్షాత్కరించిన; **శైలాకృతిన్** - శైల = కొండయొక్క; ఆకృతిన్ = రూపముతో.

10.1-893-మ.| **వినుఁడీ** - వినుడీ = వినండి; శైలము = కొండ; కామరూపి = కోరినరూపముపొందగలది; ఖలులన్ = దుర్జనులను; **వేధించునాజ్యాన్నముల్** - వేధించున్ = బాధించును; ఆజ్య = నేతి; అన్నముల్ = వంటలు; **మనమొప్పింపఁగ నాహరించె** - మనమున్ = మనము, మనసులకు; ఒప్పింపగన్ = నివేదించగా, బాగుండగా; ఆహరించెన్ = ఆరగించెను; మనలన్ = మనలను; **మన్నించెఁజిత్తంబులోననుకంపాతిశయంబు** - మన్నించె = ఆదరించెను; చిత్తంబు = మనసుల; లోన్ = లో; అనుకంపాతిశయము = మిక్కిల కరుణచూపుట; **చేసె** - చేసెన్ = చేసినది; **మనపైనంచున్** - మన = మన; పైన్ = మీద; అంచున్ = అనుచు; **సగోపాలుఁడై** - సగోపాలుడు = గొల్లవారితో కూడినవాడు;

ఐ = అయ్యి; వనజాక్షుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; **నమస్కరించె** - నమస్కరించెన్ = మొక్కెను; **గిరికిన్** - గిరి = కొండ; కిన్ = కు; **వందారుమందారుఁడై** - వందారు = సేవించువారికి; మందారుడు = కల్పవృక్షమువంటివాడు; ఐ = అయ్యి.

10.1-894-వ.| ఇట్లు = ఈ విధముగ ; గోపకులు = యాదవులు; **హరిసమేతులై** - హరి = కృష్ణునితో; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; **గిరికింబూజనోపహారంబులు** - గిరి = కొండ; కిన్ = కు; పూజన = పూజించుట; ఉపహారంబులు = నైవేద్యములు; సమర్పించి = నివేదించి; **గోధనంబులంబురస్కరించుకొని** - గో = గోవులు అనెడి ; ధనంబులన్ = సంపదలను; పురస్కరించుకొని = ముందుంచుకొని; **భూసురాశీర్వాదవచనంబులతో** - భూసుర = విప్రుల; ఆశీర్వచన = దీవెనల; వచనంబుల = పలుకుల; తోన్ = తోటి; **గిరికింబ్రదక్షిణంబు** - గిరి = కొండ; కిన్ = కు; ప్రదక్షిణంబు = ప్రదక్షిణలు {ప్రదక్షిణ - రూపమునకు చుట్టును కుడివైపుగా భక్తితో తిరుగుట}; **చేసిరా** - చేసిరి = చేసిరి; ఆ = ఆ యొక్క; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.1-895-క.| గుఱ్ఱముల = గుర్రముల యొక్క; పరువు = పరుగును; మెచ్చని = గొప్పగా ఎంచని, మించెడి; **నఱ్ఱలగట్టిన** - నఱ్ఱలన్ = కొవ్విన ఎద్దులను; కట్టిన = పూన్చిన; **రథంబు** - రథంబున్ = బండ్లను; నంద = నందుడు; **ప్రముఖుల్ గుఱ్ఱల** - ప్రముఖుల్ = మొదలగువారు; కుఱ్ఱల = పిల్లల యొక్క; **యార్పులు** - ఆర్పులు = అరుపులు; **చెలఁగఁగఁదొఱ్ఱల** - చెలగగన్ = చెలరేగుచుండగా; తొఱ్ఱల = ఆవుల; **గమిపెంటనంటఁదోలిరిలేశా** - గమి = గుంపుల; పెంటనంటన్ = వెంబడించుచు; తోలిరి = పరుగెత్తించిరి; ఇలేశా = రాజా {ఇలేశుడు - ఇల (భూమి)కి ఈశుడు (ప్రభువు), రాజు}.

10.1-896-క.| పాటించి = పూని; **గానవిద్యా** - గాన = పాటలుపాడెడి; విద్యా = విద్య అందలి; **పాటవమునఁదేరులెక్కి** - పాటవమునన్ = నేర్పులతో; తేరులు = రథములు, బండ్లు; ఎక్కి = ఎక్కి; **బహుతానములంబాటలగంధులుగృష్ణునిబాటలు** - బహు = అనేకమైన; తానములన్ = తాళభేధములతో; పాటలగంధులు = అందగత్తెలు {పాటలగంధి - పాదిరిపూలవంటి దేహ సువాసన కలిగినామె , స్త్రీ}; కృష్ణుని = కృష్ణునిగురించిన; పాటలు = గీతములను; పాడిరి = ఆలపించిరి; **విరోధిపాటనుఁడనుచున్** - విరోధి = శత్రువులను; పాటనుడు = అణగగొట్టువాడు; అనుచున్ = అనుచు.

10.1-897-క.| కుండ = కడవల; **నిభాపీనంబులు** - నిభ = వంటి; అపీనంబులును = పొదుగులను; మండిత = అలంకరింపబడిన; వర్ణములు = వన్నెలు; **వివిధమహితాకృతులున్** - వివిధ = నానవిధమైన; మహిత = గొప్ప; ఆకృతులున్ = ఆకారములు; నిండిన = నిండినట్టి; **కడుపులుఁగన్నులపండువులుగఁబాఁడి** - కడుపులున్ = కడుపులు; కన్నుల = కళ్ళకు; పండువులుగన్ = ఆనందముకలిగించునవిగ; పాడి = పాలిచ్చెడి; **కుఱ్ఱ** - కుఱ్ఱ = ఆవుల; పదువులు = సమూహములు; **జరగెన్** - జరగెను = నడచెను.

10.1-898-క.| పొగరెక్కిన - పొగరు = మదము; ఎక్కిన = అతిశయించిన; మూఁపురములుదెగగల - మూపురములున్ = మూపురములు; తెగగల = నిడుపైన; వాలములు - వాలములున్ = తోకలు; శైలదేహంబులు - శైల = కొండలలాంటి; దేహంబులున్ = శరీరములు; భూగగనములు = భూమ్యాకాశములు; నిండు = వ్యాపించు; ఱంకెలు = రంకెలు {రంకె, ఱంకె - ఎద్దుల అరుపు}; మిగుల - మిగులన్ = మీరుచుండగా; మెఱయు = ప్రకాశించునట్టి; వృషభగణము - వృషభ = ఆబోతుల; గణము = సమూహము; మెల్లన - మెల్లనన్ = మెల్లిగా; నడచెన్ = నడచెను.

10.1-899-వ.| ఇట్లు = ఈ విధముగ; పర్వత = కొండకు; ప్రదక్షిణంబుచేసి - ప్రదక్షిణంబు = ప్రదక్షిణలు; చేసి = చేసి; గోపకులు = యాదవులు; మాధవ = కృష్ణునితో; సమేతులై - సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; మందకుంజనిరంత - మంద = వ్రేపల్లె; కున్ = కు; చనిరి = వెళ్ళిపోయిరి; అంత = అప్పుడు; మహేంద్రుండంతయునెఱింగి - మహేంద్రుండు = దేవేంద్రుడు; అంతయున్ = సమాచారమంతా; ఎఱింగి = తెలిసి; మహాకోపంబునఁబ్రళయప్రవర్తకంబులగు - మహా = మిక్కిలి అధికమైన; కోపంబునన్ = కోపముతో; ప్రళయ = ప్రళయమును; ప్రవర్తకంబులు = కలిగించెడివి; అగు = ఐన; సంవర్తకాది - సంవర్తక = సంవర్తకము {సంవర్తకాది, నవమేఘములు - 1సంవర్తకము 2ఆవర్తకము 3పుష్కరము 4ద్రోణము 5కాలము 6నీలము 7అరుణము 8తమస్సు 9వారుణము అనెడి మేఘములు }; ఆది = మున్నగు; మేఘంబులంజీఁ - మేఘంబులన్ = మేఘములను; చీఁ = పిలిచి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.1-900-మ.| పెరుగుల్ = పెరుగులు {పెరుగు - పాలు తోడుకొనుటచే ఏర్పడును}; నేతులుద్రావి - నేతులున్ = నెయ్యిలను; త్రావి = తాగి; క్రొవ్వి = మదించి, కొవ్వెక్కి; భువినాభీరుల్ - భువిన్ = భూలోకమునందు; ఆభీరుల్ = గొల్లవాళ్ళు; మదాభీరులై - మద, మత్ = గర్వముచేత, నా ఎడల; అభీరులు = భయములేనివారు; ఐ = అయ్యి; గిరి = పర్వత; సంఘాత = సమూహముల యొక్క; కఠోరపత్ర - కఠోర = కఠినమైన; పత్ర = రెక్కలను; దళనక్రీడా - దళన = ఖండించు, తెగగొట్టు; క్రీడా = ఆటయందు; సమారంభ = ఆటోపము కలిగిన; దుర్భర = భరింపరాని; దంభోళిధరుంబురందరు - దంభోళి = వజ్రాయుధము; ధరున్ = ధరించెవాడను; పురన్ = శత్రువులపట్టణములను; తరున్ = భేదించువాడను; ననుంబాటించి - ననున్ = నన్ను; పాటించి = ఆదరించి; పూజింపకగ్గిరికింబూజలు - పూజింపకన్ = పూజించకుండా; ఆ = ఆ యొక్క; గిరి = కొండ; కిన్ = కి; పూజలు = పూజలు; చేసి = చేసి; పోయిరిదిగో - పోయిరి = వెళ్ళిపోయిరి; ఇదిగో = ఇప్పుడే; కృష్ణుండు = కృష్ణుడు; ప్రేరేపఁగన్ - ప్రేరేపగన్ = రెచ్చగొట్టగా.

10.1-901-క.| గురు = గురువులను {గురుహీనుడు - తనకంటె పెద్దవాడు లేనివాడు }; దేవ = దైవమును {దేవహీనుడు - తనకుమించిన దైవము లేనివాడు}; హీను - హీనున్ = లక్ష్యపెట్టనివానిని; బాలుని = చిన్నపిల్లవానిని {బాలుడు - లోకోత్పత్తి కారణమైన ప్రథమస్ఫురణ రూపమైనవాడు కనుక బాలుడు }; గిరి = కొండలు {గిరిభూజప్రముఖవాసుడు - ససర్వనామా సచ విశ్వరూపా (శ్రుతి) చేత కొండలు చెట్లు మున్నగు సమస్తమును తానైనవాడు}; భూజ = చెట్లు; ప్రముఖ = మొదలగువాని యందు; వాసుఁగృష్ణుననీశుంబరిమాణ - వాసున్ = మెలగువానిని; కృష్ణున్ = కృష్ణుని {కృష్ణుడు - భక్తుల హృదయములు ఆకర్షించువాడు, శ్లో. కృషిర్భూవాచకశ్శబ్దో నశ్చ నిర్వృతివాచకః, పూర్ణానంద పరబ్రహ్మ కృష్ణ ఇత్యభీయతే., పూర్ణానంద పరబ్రహ్మము

కృష్ణుడు}; అనీశున్ = శిక్షకుడులేనివానిని {అనీశుడు - సర్వనియామకుడు కనుక మరొకరిచే నియమించుట లేనివాడు }; పరిమాణ = కొలతకిరానివానిని, తారతమ్యజ్ఞానము {పరిమాణవిరహితుడు - అణోరణాయాన్మహతో మహీయాన్ (శ్రుతి) చేత ఇంతవాడు అంతవాడు అని నిర్ణయింపరానివాడు}; శీల = మంచి నడవడి {శీలవిరహితుడు - నిత్యనిర్మలుడు నిష్కర్ముడు కనుక మంచి చెడు నడవడికలకు అతీతుడు}; కుల = మంచి వంశము {కుల - సమస్తము తానగుటచేత జాతి విభజన లేనివాడు}; గుణ = మంచి గుణములు {గుణవిరహితుడు - త్రిగుణాతీతుడు }; విరహితుఁజేపట్టి - విరహితున్ = లేనివానిని; చేపట్టి = అనుసరించి, ఆశ్రయించి; యింద్రు - ఇంద్రున్ = ఇంద్రుడిని; విడిచిరి = వదలివేసిరి; గొల్లల్ = యాదవులు.

10.1-902-ఆ.| విమల = నిర్మలమైన; ఘనతరాత్మవిజ్ఞాన - ఘనతర = మిక్కలిగొప్పదైన {ఘనము - ఘనతరము - ఘనతమము}; ఆత్మవిజ్ఞాన = బ్రహ్మవిద్య, ఆధ్యాత్మవిద్య; విద్యచే - విద్య = విజ్ఞానము; చేన్ = వలన; నిగుడ = అతిశయించ; లేక = సమర్థులుకాక; యుడుప - ఉడుప = తెప్పల; నిభములగుచుఁగర్మమయములైన - నిభముల్ = వంటివి; అగుచున్ = అగుచు; కర్మమయములు = కేవలకర్మస్వరూపములు; ఐన = అయిన; క్రతువుల - క్రతువులన్ = యజ్ఞములతో; భవమహార్ణవముఁగడవఁగోరినారు - భవ = సంసారము అనెడి ; మహా = గొప్ప; ఆర్ణవమున్ = సముద్రమును; గడవన్ = దాటవలెనని; కోరినారు = ఆశించుచున్నారు; వీరు = వీరు.

10.1-903-శా.| ఉద్యత్సంపదనమ్మి - ఉద్యత్ = పెరిగిన; సంపదన్ = కలిమిని; నమ్మి = నమ్మినవారై; నందతనయోద్యోగంబునన్ - నందతనయ = కృష్ణుని {నందతనయుడు - నందుని కొడుకు, కృష్ణుడు}; ఉద్యోగంబునన్ = పంపువలన; వెఱ్ఱులై - వెఱ్ఱులు = తెలివితక్కువవారు; ఐ = అయ్యి; మద్యాగంబు - మత్ = నా యొక్క; యాగంబున్ = క్రతువును; విసర్జనీయమనిరీ - విసర్జనీయము = వదలదగినది; అనిరి = అని నిశ్చయించిరి; ఈ = ఈ యొక్క; మర్త్యుల్ = మానవులు {మర్త్యులు - మరణము కలవారు, మానవులు}; వడిన్ = వేగముతో; మీరు = మీరు; మీ = మీ యొక్క; విద్యుద్వల్లులఁగప్పి - విద్యుత్ = మెరుపు; వల్లులన్ = తీగలతో; కప్పి = కమ్ముకొని; గర్జనములన్ = ఉరుములచేత; వేధించి = బాధించి; గోవుల్ = పశువులు; జనుల్ = ప్రజలు; సద్యోమృత్యువుఁబొంద - సద్యత్ = ఇప్పుడే; మృత్యువున్ = మరణమును; పొందన్ = పొందునట్లుగా; ఱాల్లురియుఁడీ - ఱాల్ = రాళ్ళను; కురియుడీ = వర్షించండి; శౌర్యంబవార్యంబుగన్ - శౌర్యంబు = శూరత్వము; అవార్యంబు = నిలుపరానిది; కన్ = అగునట్లు.

10.1-904-క.| మీవెంట - మీ = మీకు; వెంటన్ = వెనుకనే; వత్తునేనైరావణనాగంబునెక్కి - వత్తున్ = వచ్చెదను; ఏన్ = నేను; ఐరావణ = ఐరావతము అనెడి; నాగంబు = ఏనుగును; ఎక్కి = అధిరోహించి; రయమొప్పంగా - రయము = వేగము; ఒప్పంగన్ = బాగుండునట్లు; దేవగణంబులతోడను - దేవ = దేవతల; గణంబుల = సమూహముల; తోడను = తోటి; గోవిందుని = కృష్ణుని; మందలెల్లఁగొందలపెట్టన్ - మందలు = పశువుల మందలు; ఎల్లన్ = అన్నిటిని; కొందలపెట్టన్ = బాధపెట్టుటకు.

10.1-905-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ ; పలికి = చెప్పి; జంభవైరి = ఇంద్రుడు; సంరంభంబున - సంరంభంబునన్ = ఆటోపముతో; దంభోళి = వజ్రాయుధము; జళిపించి = ఊపి; బింకంబున - బింకంబునన్ = బిగువుతో, పట్టుదలతో; శంకింపక - శంకింపకన్ = సంకోచించకుండా; కిన్కతోడ - కిన్క = కోపము; తోడన్ = తోటి; సంకెలలు = సంకెళ్ళు; విప్పించిన - విప్పించినన్ = విడిపించగా; మహానిల - మహా = గొప్ప; అనిల = గాలిచేత; ప్రేరితంబులై - ప్రేరితంబులు = రేపబడినవి; ఐ = అయ్యి; చని = వెళ్ళి; నందుని = నందుడి యొక్క; మందమీఁదనమోఘంబులైన - మంద = గొల్లపల్లె; మీదన్ = పైన; అమోఘంబులు = తిరుగులేనివి; ఐన = అయిన; మేఘంబులు = మేఘములు; మహౌఘంబులై - మహ = గొప్ప; ఓఘంబులు = గుంపులు, దట్టములు; ఐ = అయ్యి; పన్ని = కమ్ముకొని; ప్రచండగతిఁజండమరీచి - ప్రచండ = మిక్కలి భీకరమైన; గతిన్ = రీతితో; చండమరీచి = సూర్య {చండమరీచి - భయంకరమైన ప్రకాశము కలవాడు, సూర్యుడు}; మండలంబుఁగప్పి - మండలంబున్ = బింబమును; కప్పి = మరుగుపరచి; దివినిండి - దివిన్ = ఆకాశమునందు; నిండి = నిండావ్యాపించి; దిశలావరించి - దిశల్ = అన్నిదిక్కులు; ఆవరించి = కమ్ముకొని; రోదోంతరాళంబు - రోదోంతరాళంబున్ = భూమ్యాకాశముల మధ్య ప్రదేశము; నిరంతరనీరంధ్రనిబిడాంధకారబంధురంబుగ - నిరంతర = ఎడతెగని; నీరంధ్ర = సందువిడువని; నిబిడ = దట్టమైన; అంధకార = అంధకారముచేత; బంధురంబుగన్ = దృఢముగా; నిరోధించి = అడ్డగించి; బలిభంజన = వామనుని యొక్క {బలిభంజనుడు - బలిని శిక్షించిన వాడు, వామనుడు}; ద్వితీయపాదపల్లవభగ్నంబైన - ద్వితీయ = రెండవ; పాద = అడుగు అనెడి; పల్లవ = చిగురాకుచేత; భగ్నంబు = పగిలినది; ఐన = అయిన; బ్రహ్మాండభాండంబు - బ్రహ్మాండ = బ్రహ్మాండము అనెడి; భాడంబు = కుండ; చిల్లులజల్లించినఁదొరఁగు - చిల్లులన్ = చిల్లులనుండి; చల్లించిన్ = రాల్చగా; తొరగు = కారునట్టి; బహిస్సముద్రసలిలనిర్ఝరంబుల - బహిః = బ్రహ్మాండమునకుబయటి; సముద్ర = సముద్రము యొక్క; సలిల = నీటి; నిర్ఝరంబుల = ప్రవాహముల; వడుపుననెడతెగక - వడుపునన్ = వలె; ఎడతెగక = ఆగకుండా; తోరంబులైన - తోరంబులు = లావుగాపడుచున్నవి; ఐన = అయిన; నీరధారలంగురియుచు - నీర = నీటి; ధారలన్ = ధారలను; కురియుచున్ = వర్షించుచు; శిలల - శిలలన్ = వడగండ్లను, రాళ్ళను; వర్షించుచుఁబిడుగుల - వర్షించుచున్ = కురియుచు; పిడుగులన్ = పిడుగులను; ఱువ్వుచు = విసరుతు; మిట్టపల్లంబులు - మిట్టు = మిట్ట; పల్లంబులు = పల్లములు; సమతలంబులై - సమతలంబులు = సమతలముగా; ఐ = అయ్యి; యేకార్ణవంబురూపునచూపి - ఏక = ఒకటే; అర్ణవంబున్ = సముద్రము; రూపున్ = స్వరూపమును; చూపి = కనబడి; నందుదుడుకడఁచుచు - నందు = నందుడి యొక్క ; దుడుకు = ఉద్ధతిని; అడచుచున్ = అణచివేయుచు; విలయశిఖిశిఖాసంరంభవిజృంభమాణ - విలయ = ప్రళయకాలపు; శిఖి = అగ్ని; శిఖా = మంటల; సంరంభ = చలనములు; విజృంభమాణ = రెచ్చిపోగొట్టబడిన; విద్యుల్లతావిలోకనంబుల - విద్యుత్ = మెరుపు; లతా = తీగల; విలోకనంబులన్ = కనబడుటలచేత; మిఱుమిట్లుగొని = కళ్ళుచీకట్లుకమ్మి; సొమ్మసిలంబోవు = మూర్ఛపోయెడి; లేగలును = దూడలు; లేఁగలకు - లేగల = దూడల; కున్ = కు; మూతులడ్డంబులిడి - మూతులన్ = ముట్టి లను ; అడ్డంబు = అడ్డము; ఇడు = పెట్టెడి; ప్రళయభైరవ - ప్రళయ = విలయకాలమందలి; భైరవ = భయంకరమైన; భేరీభాంకారభీషణంబులగు - భేరీ = దుందుభుల యొక్క ; భాంకార = భం అనెడి శబ్దములచేత; భీషణంబులు = భయంకరములైనవి; అగు = ఐన; గర్జనఘోషంబులఁజెవుడుపడి - గర్జన = ఉరుముల; ఘోషంబులన్ = గట్టిధ్వనులచేత;

చెవుడుపడి = చెవులువినిపించక; **చిందఱవందఱలైన** - చిందఱవందఱలు = చికాకుపడినవి; ఐన = అయిన; **డెందంబులంగంది** - డెందంబులన్ = మనసులందు; కంది = తపించిపోయి; కుంది = కుంగిపోయి; వ్రాలు = నేలకుపడునట్టి; ధేనువులును = ఆవులు; **ధేనువుల** - ధేనువులన్ = ఆవులను; **వెనుకనిడుకొని** - వెనుకన్ = వెనుకతట్టున; ఇడుకొని = ఉంచుకొని; దురంత = అంతులేని; **కల్పాంతకాలకేళీవిశాల** - కల్పాంత = ప్రళయ; కాల = కాలమున; కేళీ = సంహారక్రీడలో విహరించెడి; విశాల = అధికుడైన; **కాలకంఠగదాఘాతప్రభూతంబులైన** - కాలకంఠ = శివుని {కాలకంఠుడు - నల్లని కంఠము కలవాడు, శంకరుడు}; గదా = గదయొక్క; ఘాత = దెబ్బలవలన; ప్రభూతంబులు = పుట్టినవి; ఐన = అయిన; **నిర్ఘాతపాతంబులకు** - నిర్ఘాత = పిడుగులు; పాతంబుల్ = పడుటల; కున్ = కు; **భీతంబులై** - భీతంబులు = భయపడినవి; ఐ = అయ్యి; **హరికి** - హరి = కృష్ణుని; కిన్ = కి; మ్రొక్కి = నమస్కరించి; రక్షరక్షేతి = రక్షింపుము రక్షింపుమని; **శబ్దంబులు** - శబ్దంబులును = శబ్దములను; చేయు = చేయుచున్న; **కైవడి** - కైవడిన్ = విధముగ; విడువని = వదలని; **జడింబడి** - జడిన్ = వానలో; పడి = చిక్కి; సైరింపక = తట్టుకొనలేక; **శిరంబులు** - శిరంబులున్ = తలలు; వంచుకొని = వంచుకొని; **గద్గదకంఠంబులనంభారవంబులు** - గద్గద = డగ్గుతిక చెందిన; కంఠంబులన్ = కంఠస్వరములతో; అంభారవంబులు = అంభా యను శబ్దములు; చేయు = చేయుచున్న; వృషభంబులును = ఆబోతులు; **వృషభాది** - వృషభ = ఆబోతులు; ఆది = మున్నగు; **గోరక్షణంబు** - గో = పశువుల; రక్షణంబు = కాచుట; చేయుచు = చేస్తు; **దుర్వారఘోరశిలా** - దుర్వార = నిలుపరాని; ఘోర = భయంకరమైన; శిలా = రాళ్ళ; **సారంబుల** - సారంబులన్ = వానలచేత; **సారంబులుజెడి** - సారంబులు = సత్తువలు; చెడి = నశించి; శరీరంబులు = దేహములు; **భారంబులైన** - భారంబులు = బరువెక్కినవి; ఐనన్ = కాగా; మ్రానుపడు = నిశ్చేష్టులగునట్టి; గోపకులును = పశులకాపరులు; **గోపకులంబట్టుకొని** - గోపకులన్ = పశులకాపరులను; పట్టుకొని = పట్టుకొని; **దట్టంబైన** - దట్టంబు = గట్టిగాపడుతున్నది; ఐన = అయిన; **వానగొట్టునం** - వానన్ = వాన; కొట్టునన్ = దెబ్బచేత; బెట్టుపడి = శక్తినశించి; **బడుగునడుములు** - బడుగు = సన్నని; నడుములు = నడుములు; నుసులుపడ = వేళ్లాడిపోగా; **వడవడవడంకుచు** - వడవడ = వడవడమని; వడంకుచున్ = వణకిపోతు; **గోవిందునింజీరు** - గోవిందునిన్ = కృష్ణుని; చీరు = పిలిచెడి; గోపికలును = గొల్లస్త్రీలు; **గోపికాజన** - గోపికా = గొల్లస్త్రీ; జన = జనముల; **కఠినకుచకలశయుగళంబుల** - కఠిన = గట్టిపైన; కుచ = స్తనములనెడి; కలశ = కుంభముల; యుగళంబులన్ = జంటల; **మఱుంగునందలలు** - మఱుంగునన్ = చాటునందు; తలలు = శిరస్సులు; పెట్టుకొని = ఉంచుకొని; **పరవశులైన** - పరవశులు = స్వాధీనముతప్పినవారు; ఐన = అయిన; **శిశువులుంగలిగి** - శిశువులున్ = పిల్లలు; కలిగి = కలిగి; **మహాఘోషంబుతోడ** - మహా = గొప్ప; ఘోషంబు = గట్టిచప్పుళ్ళతో; **నష్టంబైన** - నష్టంబు = చెరుపుపొందినది; ఐన = అయిన; **ఘోషంబుఁజూచి** - ఘోషంబున్ = గోకులమును; చూచి = చూసి; **ప్రబుద్ధులైన** - ప్రబుద్ధులు = మంచిబుద్ధిమంతులు; ఐన = అయిన; **గోపవృద్ధులు** - గోప = గొల్లవారిలో; వృద్ధులు = పెద్దలు; కొందఱు = కొంతమంది; **దీనజనరక్షకుండైన** - దీన = దీనత్వముపొందిన; జన = వారిని; రక్షకుండు = కాపాడువాడు; ఐన = అయిన; **పుండరీకాక్షునకు** - పుండరీకాక్షున్ = పద్మాక్షుని, కృష్ణుని; కున్ = కి; మ్రొక్కి = మొరపెట్టుకొని; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-906-ఉ.| అక్కట = అయ్యో; వానఁదోఁగి - వానన్ = వర్షములో; తోఁగి = తడిసిపోయి; వ్రజమాకులమయ్యెఁగదయ్య - వ్రజము = గోకులము అంతయు; ఆకులము = వ్యాకులము; అయ్యెన్ = అయిపోయినది; కద = కదా; అయ్య = నాయనా; కృష్ణ = కృష్ణా; నీవెక్కడనుంటివింతదడవేల - నీవు = నీవు; ఎక్కడన్ = ఎక్కడ; ఉంటివి = ఉన్నావు; ఇంత = ఇంత ఎక్కువగా; తడవు = ఆలస్యముచేయుట; ఏల = ఎందుకు; సహించితి = ఓర్చుకొంటివి; నీ = నీ యొక్క; పదాబ్జముల్ - పద = పాదములు అనెడి; అబ్జముల్ = పద్మములు; దిక్కుగనున్న - దిక్కుగన్ = అండగా; ఉన్న = ఉన్నట్టి; గోపకులు = గొల్లవారు; దీనతనొంద - దీనతన్ = దైన్యమును; ఒందన్ = పొందగా; భయాపహారివై - భయాపహారివి = భయముపోగొట్టువాడవు; ఐ = అయ్యి; గ్రక్కునఁగావకిట్లునికి - గ్రక్కున = శీఘ్రముగ; కావకన్ = కాపాడకుండా; ఇట్లు = ఇలా; ఉనికి = ఉండుట; కారుణికోత్తమ - కారుణిక = దయగలవారిలో; ఉత్తమ = శ్రేష్ఠుడా; నీకుఁబాడియే - నీ = నీ; కున్ = కు; పాడియే = తగునా, కాదు.

10.1-907-క.| ఈ = ఈ యొక్క; యుఱుములునీ - ఉఱుములున్ = ఉరుములు; ఈ = ఈ యొక్క; మెఱుములునీ - మెఱుపులున్ = మెరుపులు; ఈ = ఈ యొక్క; యశనీఘోషణములునీ - అశనీ = పిడుగుల; ఘోషణములున్ = భీకరశబ్దములు; ఈ = ఈ యొక్క; జలధారల్ - జల = నీటి; ధారల్ = ధారలు; నీయాన = నీమీద ఒట్టు; తొల్లి = ఇంతకుముందు; యెఱుఁగము - ఎఱుగము = కనివినియెరుగము; కూయాలింపంగదయ్య - కూయ్ = మామొరలు; ఆలింపగద = వినుము; అయ్య = నాయనా; గుణరత్ననిధీ - గుణరత్ననిధి = కృష్ణా {గుణరత్ననిధి - సుగుణములనెడి మణులకు నిధివంటివాడవు, కృష్ణుడు}.

10.1-908-క.| వారి = నీరు; బరువయ్యె - బరువయ్యెన్ = భరింపరానిదైపోయెను; మందల - మందలన్ = గొల్లపల్లెలలోనుండెడి; వారికినిదె - వారి = వారల; కిన్ = కి; ఇదె = ఇదిగో; పరులు = ఇతరులు ఎవరును; లేరు = లేరు; వారింపంగా = తొలగించుటకు; వారిదపటల - వారిద = మేఘముల; పటల = సమూహములవలని; భయంబును = భయమును; వారిరుహదళాక్షా = కృష్ణా {వారిరుహదళాక్షుడు - వారిరుహ (పద్మముల) దళా (రేకులవంటి) అక్షుడు (కన్నులు కలవాడు), కృష్ణుడు}; నేడు = ఇప్పుడు; వారింపఁగదే - వారింపగదే = పోగొట్టుము.

10.1-909-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; సర్వజ్ఞుండైన - సర్వజ్ఞుండు = సమస్తముతెలిసినవాడు; ఐన = అయిన; కృష్ణుండంతయునెఱింగి - కృష్ణుండు = కృష్ణుడు; అంతయున్ = జరిగినదంతా; ఎఱింగి = తెలుసుకొని.

10.1-910-ఉ.| తన్నొక - తన్ను = అతనిని; యింతగైకొనరు - ఇంతన్ = కొంచముకూడ; కైకొనరు = లక్ష్యపెట్టరు; తప్పిరి = వాడుక తప్పించిరి; యాగము = యాగము; చేసిరంచుఁదా - చేసిరి = చేసితిరి; అంచున్ = అని; తాన్ = అతను; మిన్ననుండి - మిన్నునన్ = ఆకాశమునందు; ఉండి = ఉండి; గోపకులమీఁద - గోపకుల = గొల్లవారి; మీదన్ = పైన; శిలల్ = రాళ్ళను; గురియించుచున్నవాఁడున్నత - కురియించుచున్ = వర్షించుచు; ఉన్నవాడు = ఉన్నాడు; ఉన్నత = ఉన్నతమైన; నిర్జరేంద్రవిభవోద్ధతి - నిర్జరేంద్ర = దేవేంద్ర పదవీ ; విభవ = వైభవముచేత; ఉద్ధతి = కలిగిన;

**గర్వనగాధిరూఢుడై** - గర్వ = గర్వము అనెడి ; నగ = పర్వతము; అధిరూఢుడు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **కన్నులగానఁడింద్రుఁడిటు** - కన్నులగానడు = కళ్ళుకనిపించుటలేదు; ఇంద్రుడు = ఇంద్రుడు; ఇటు = ఈ విధముగ; **గర్వపరుండొరుఁగాన** - గర్వపరుండు = గర్వించినవాడు; ఒరున్ = ఇతరులను; కానన్ = చూడ; నేర్చునే = నేర్చునా, నేరడు.

10.1-911-క.| **దేవతలందఱు** - దేవతలు = దేవతలు; అందఱున్ = ఎల్లరు; నన్నునె = నన్నుమాత్రమే; సేవింతురు = కొలచెదరు; **రాజ్యమదముఁజెందరు** - రాజ్య = పాలనాధికారము వలని; మదమున్ = గర్వమును; చెందరు = పొందరు; చెఱుపంగా = నశింపజేయుట; వలదు = అక్కరలేదు; **మానభంగముఁగావింపఁగవలయు** - మాన = గర్వమును; భంగము = అణచివేయుట; కావింపగవలయున్ = చేయవలెను; **శాంతిగలిగెడుకొఱకై** - శాంతి = శాంతి; కలిగెడు = నెలకొనుట; కొఱకు = కోసము; ఐ = అయ్యి.

10.1-912-వ.| అని = అని; చింతించి = ఆలోచించి; **శిలావర్షహతులై** - శిలా = రాళ్ళ; వర్ష = వానచేత; హతులు = కొట్టబడినవారు; ఐ = అయ్యి; **శరణాగతులైన** - శరణాగతులు = శరణుకోరువారు; ఐన = అయినట్టి; **ఘోషజనుల** - ఘోష = గొల్లపల్లె; జనులన్ = ప్రజలను; రక్షించుట = కాపాడుట; **తగవని** - తగవు = తగినపని; అని = అని; **సకలలోకరక్షకుండైన** - సకల = సమస్తమైన; లోక = జగత్తునకు; రక్షకుండు = పాలించువాడు; ఐన = అయిన; విచక్షణుండు = వివేకి.

10.1-913-చ.| **కలఁగకుఁడీ** - కలగకుడీ = కలతచెందకండి; వధూజనులు = స్త్రీలు; **కంపమునొందకుఁడీ** - కంపమునొందకుడీ = భీతితోవణకిపోకండి; **వ్రజేశ్వరుల్** - వ్రజ = గొల్లల; ఈశ్వరుల్ = నాయకులు; **తలఁగకుఁడీ** - తలగకుడీ = తొలగిపోకండి; కుమారకులు = చిన్నపిల్లలు; తక్కినవారలు = ఇతరులు ఎవరును; **ఱాలవానచేనలయకుఁడీ** - ఱాల = రాళ్ళ; వానన్ = వర్షము; చేన్ = వలన; అలయకుడీ = సంకటపడకండి; **పశువ్రజమునక్కడనక్కడ** - పశు = పశువుల; వ్రజమున్ = సమూహములను; అక్కడక్కడ = విడివిడిగా; **నిల్వనీకుఁడీ** - నిల్వనీకుడీ = నిలబడనీయకండి; **మెలుపున** - మెలుపునన్ = మెలకువతో; **మీకునీశ్వరుఁడు** - మీ = మీ; కున్ = కు; ఈశ్వరుండు = భగవంతుడు; **మేలొసఁగుంగరుణార్ద్రచిత్తుఁడై** - మేలు = మంచిని, శుభమును; ఒసగున్ = కలిగించును; కరుణ = దయారసముచేత; ఆర్ద్ర = కరిగిన; చిత్తుడు = మనసుకలవాడు; ఐ = అయ్యి.

10.1-914-వ.| అని = అని; చెప్పి = ధైర్యముచెప్పి.

10.1-915-క.| కిరి = వరాహావతారుడు; **యై** - ఐ = అయ్యి; **ధర** - ధరన్ = భూమిని; **యెత్తిన** - ఎత్తిన = ఉద్ధరించినట్టి; హరి = కృష్ణుడు; కరి = ఏనుగు; **సరసిజముకుళమెత్తు** - సరసిజ = పద్మము {సరసిజము - సరసునందు జనించునది, కమలము}; ముకుళము = మొగ్గను; ఎత్తు = పైకెత్తుట; **గతిఁద్రిభువన** - గతిన్ = వలె; త్రిభువన = ముల్లోకములను; **శంకరకరుఁడై** - శంకరకరుడు = సుఖముకలిగించువాడు; ఐ = అయ్యి; **గోవర్ధనగిరినెత్తెంజక్కనొక్క** - గోవర్ధన = గోవర్ధనము అనెడి

{గోవర్ధనగిరి - గో (గోవులు, జీవులు, ఇంద్రియములు) వర్ధనము (వర్థిల్లజేయు) గిరి (ఉన్నతమైనది, పర్వతము)}; గిరిన్ = కొండను; ఎత్తెన్ = మీదికెత్తెను; చక్కన్ = చక్కగా; ఒక్క = ఒంటి; కేలన్ = చేతితో; లీలన్ = విలాసముగా.

10.1-916-క.| దండిని = సమర్థతతో; బ్రహ్మాండంబులు - బ్రహ్మాండంబులున్ = బ్రహ్మాండములను {బ్రహ్మాండము - భూగోళఖగోళాదికము, ఇది అండాకారముననుండును}; చెండుల = పూలబంతి; క్రియఁబట్టి - క్రియన్ = వలె; పట్టి = పట్టుకొని; యెగురఁజిమ్మెడు - ఎగురజిమ్మెడు = ఎగరవేసెడి; హరికిన్ గొండఁబెకలించి - హరికిన్ = కృష్ణునికి; కొండన్ = పర్వతమును; పెకలించి = పెళ్ళగించిలేపి; యెత్తుట - ఎత్తుట = మీదికెత్తుట; కొండొక = ఏదోఅల్పమైన; పనిగాక - పని = కార్యము; కాక = అంతేకాని; యొక్క - ఒక్క = ఒకానొక; కొండా = గొప్పకార్యమా, కాదు; తలఁపన్ - తలపన్ = తరచిచూసినచో.

10.1-917-వ.| ఇట్లు = ఈ విధముగ; గిరి - గిరిన్ = పర్వతమును; యెత్తి - ఎత్తి = పైకెత్తి.

10.1-918-శా.| బాలుండాడుచునాతపత్రమని - బాలుండు = పిల్లవాడు; ఆడుచున్ = క్రీడగా; ఆతపత్రము = గొడుగు; అని = అని; సంభావించి = ఎంచి, అనుకొని; పూగుత్తి - పూగుత్తిన్ = పూలగుత్తిని; కెంగేలందాల్చిన - కెంగేలన్ = అరచేతియందు; దాల్చిన = ధరించినట్టి; లీల - లీలన్ = విధముగ; లేనగవుతోఁగృష్ణుండుదానమ్మహా - లేనగవు = లేతనవ్వు, చిరునవ్వు; తోన్ = తోటి; కృష్ణుండు = కృష్ణుడు; తాన్ = అతను; ఆ = ఆ యొక్క; మహా = గొప్ప; శైలంబున్ = కొండను; వల = ఎడమ; కేలఁదాల్చి - కేలన్ = చేతిపై; దాల్చి = ధరించి; విపులచ్ఛత్రంబుగాఁబట్టెనాభీలాభ్రచ్యుత - విపుల = విస్తారమైనట్టి; ఛత్రంబు = గొడుగు; కాన్ = ఐనట్లుగా; పట్టెన్ = పట్టుకొనెను; ఆభీల = భయంకరమైన; అభ్ర = మేఘములనుండి; చ్యుత = పడుతున్నట్టి; దుశ్శిలాచకిత - దుః = చెడ్డ; శిలా = రాళ్ళవలన; చకిత = భయపడిన; గోపీ = గొల్లస్త్రీలు; గోప = గొల్లపురుషులు; గోపంక్తికిన్ - గో = ఆవుల; పంక్తి = సమూహముల; కిన్ = కొఱకు.

10.1-919-వ.| ఇట్లు = ఈ విధముగ; గోత్రంబుఛత్రంబుగాఁబట్టి - గోత్రంబున్ = కొండను; ఛత్రంబుగా = గొడుగువలె; పట్టి = పట్టుకొనియుండి; గోపజనులకు - గోప = గొల్ల; జనుల = వారల; కున్ = కు; గోపాలశేఖరుండిట్లనియె - గోపాలశేఖరుండు = కృష్ణుడు {గోపాలశేఖరుడు - పశువుల కాపరులలో శ్రేష్ఠుడు, కృష్ణుడు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.1-920-క.| రా = రండి; తల్లి = అమ్మలు; రమ్ము = రండి; తండ్రీ = నాయనలు; వ్రేతలు = గోపికలు; గోపకులు = యాదవుపురుషులు; రండు = రండి; వినుఁడీగర్త - వినుడు = వినండి; ఈ = ఈ యొక్క; గర్త = కొండను పెల్లగించిన; క్ష్మాతలముననుండుఁడు - క్ష్మాతలమునన్ = ప్రదేశమునందు; ఉండుడు = ఉండండి; గో = పశువుల; వ్రాతముతో - వ్రాతము = సమూహముల; తోన్ = తోటి; మీరు = మీరు; మీకు - మీ = మీరల; కున్ = కు; వలసిన = కావలసినట్టి; యెడలన్ - ఎడలన్ = చోటులందు.

10.1-921-శా.| **బాలుండీతఁడు** - బాలుండు = చిన్నపిల్లవాడు; ఈతడు = ఇతను; కొండ = పర్వతము; దొడ్డది = బాగాపెద్దది; మహా = మిక్కిలి; భారంబు = బరువైనది; **సైరింపఁగాఁజాలండో** - సైరింపగాన్ = భరించుటకు; చాలండో = సరిపోడేమో; **యని** - అని = అని; దీని = దీనికి; క్రింద = కింద; నిలువన్ = ఉండుటకు; **శంకింపఁగాబోలదీ** - శంకింపగాన్ = సందేహించుట; పోలదు = వలదు; ఈ = ఈ యొక్క; **శైలాంభోనిధి** - శైలంబున్ = కొండలు {శైలము - శిలలగుట్ట, కొండ}; అంభోనిధి = సముద్రము {అంభోనిధి - జలమునకు నిధానమైనది, సముద్రము}; జంతు = ప్రాణులతో; సంయుత = కూడినట్టి; **ధరాచక్రంబు** - ధరా = భూ; చక్రంబు = మండలము; **పైఁబడ్డనా** - పైబడ్డ = వచ్చిమీదపడినను; నా = నా యొక్క; **కేలల్లాడదు** - కేలు = వేలు; అల్లాడదు = చలించదు; **బంధులార** - బంధులారా = ఓ బంధువులు; **నిలుఁడీ** - నిలుడీ = ఉండండి; ఈ = దీని; **క్రిందంబ్రమోదంబునన్** - క్రిందన్ = కిందన; ప్రమోదంబునన్ = సంతోషముగ.

10.1-922-వ.| ఇట్లు = ఈ విధముగ; పలుకుచున్న = చెప్పుతున్న; హరి = కృష్ణుని; పలుకులు = మాటలు; విని = విని; **నెమ్మనమ్ముల** - నెఱ = నిండు; మనమ్ములన్ = మనసులతో; నమ్మి = విశ్వసించి; కొండ = పర్వతము; **యడుగున** - అడుగున = కింద; తమతమ = వారవారి; **యిమ్ములంబుత్ర** - ఇమ్ములన్ = నచ్చినచోటులందు; పుత్ర = పిల్లలు; మిత్ర = స్నేహితులు; **కళత్రాది** - కళత్ర = భార్యలు; ఆది = మున్నగువారితో; **సమేతులై** - సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; **గోవులుందారును** - గోవులున్ = పశువులు; తారును = తాము; గోపజనులు = గొల్లవారు; **జనార్దనకరుణావలోకనామృతవర్షంబుననాఁకలిదప్పుల** - జనార్దన = కృష్ణుని; కరుణా = దయతోడి; అవలోకన = చూపులనెడి; అమృత = అమృతపు; వర్షంబునన్ = వానచేత; ఆకలి = ఆకలి; దప్పులన్ = దాహములు; **చొప్పెఱుంగక** - చొప్పు = అన్నవే; ఎఱుంగక = తెలియకుండగ; **కృష్ణకథావినోదంబులనుండిరి** - కృష్ణ = కృష్ణుని యొక్క; కథా = కథలు చెప్పుకొనెడి; వినోదంబులన్ = వేడుకలందు; ఉండిరి = ఉన్నారు; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబున = విధముగ.

10.1-923-మ.| **హరిదోర్దండము** - హరి = కృష్ణుని; దోర్దండము = చేయి అనెడి; **కామగుబ్బశిఖరంబాలంబి** - కామ = కాడ; గుబ్బ = మొగ్గ యను; శిఖరంబున్ = శృంగమునుండి; ఆలంబి = వేలాడుతున్న; **ముక్తావళుల్** - ముక్త = ముత్యముల; ఆవళుల్ = సరములు వలె; **పరఁగంజారెడు** - పరగన్ = ప్రసిద్ధమగుచు; జారెడు = కారుతున్న; **తోయబిందువులు** - తోయ = నీటి; బిందువులు = బొట్లు; **గోపాలాంగనాపాంగ** - గోపాల = గోపికా; అంగన = స్త్రీల; అపాంగ = కడగంటి చూపులతోటి; **హాసరుచుల్** - హాస = చిరునవ్వుల; రుచుల్ = కాంతులు; **రత్నచయంబుగాఁగనచలచ్ఛత్రంబు** - రత్న = రత్నములు; చయంబున్ = సమూహములు; కాగన్ = అగునట్లుగా; అచల = కొండ యనెడి; ఛత్రంబు = గొడుగు; **శోభిల్లెఁదద్గిరిభిద్దుర్మదభంజి** - శోభిల్లెన్ = విలసిల్లెను; తత్ = ఆ యొక్క; గిరిభిత్ = ఇంద్రుని {గిరిభిత్ - గిరి (పర్వతములు) భిత్ (భేదించినవాడు), ఇంద్రుడు}; దుర్మద = దురహంకారమును; భంజి = భంగపరచునది; **యై** - ఐ = అయ్యి; **జలధరాఖిన్నప్రజారంజి** - జలధరా = మేఘములచేత; ఆఖిన్న = ఖేదముపొందిపడిన; ప్రజా = జనులకు; రంజి = సంతోషముకలిగించునది; **యై** - ఐ = అయ్యి.

10.1-924-క.| **రాజీవాక్షునిచేనొక** - రాజీవాక్షుని = కృష్ణుని {రాజీవాక్షుడు - రాజీవ (కలువలవంటి) అక్షుడు (కన్నులు కలవాడు), కృష్ణుడు}; చేన్ = చేతి యందు; ఒక = ఒకానొక; రాజీవము = తామరపువ్వు; **భంగి** - భంగిన్ = వలె; **శైలరాజము** - శైల = కొండలలో; రాజము = శ్రేష్ఠము; మెఱసెన్ = ప్రకాశించెను; **రాజేంద్ర** - రాజేంద్రా = మహారాజా; **మీఁద** - మీదన్ = పైనున్న; మధుకర = తుమ్మెదల; రాజి = సమూహముల; క్రియన్ = వలె; **మేఘరాజి** - మేఘ = మేఘముల; రాజి = సమూహము; **రాజిల్లెఁగడున్** - రాజిల్లెన్ = ప్రకాశించెను; కడున్ = మిక్కిలి.

10.1-925-క.| వడిగొని = తీవ్రమైనదై; బలరిపు = ఇంద్రునియొక్క {బలరిపు - బలాసురునిశత్రువు, ఇంద్రుడు}; **పనుపుననుడుగక** - పనుపున = ఆనతిచేత; ఉడుగక = వదలకుండ; **జడిగురిసెనేడహోరాత్రములయ్యెడ** - జడిన్ = జడివాన; కురిసెన్ = కురిసినది; ఏడు = ఏడు ( 7); అహోరాత్రములు = రాత్రింబగళ్ళు; ఆ = ఆ యొక్క; ఎడన్ = సమయమునందు; **గోపజనులు** - గోప = యాదవ; జనులు = ప్రజలు; **బ్రతికిరి** - బ్రతికిరి = రక్షింపబడిరి; **జడిఁదడియక** - జడిన్ = వానజల్లులకు; తడియకన్ = తడిసిపోకుండ; **కొండగొడుగు** - కొండ = పర్వతము అనెడి ; గొడుగు = గొడుగు; **చాటుననధిపా** - చాటునన్ = మఱుగునందు; అధిపా = రాజా.

10.1-926-వ.| ఇట్లు = ఈ విధముగ; హరి = కృష్ణుడు; **యేడహోరాత్రంబులు** - ఏడు = ఏడు (7); అహోరాత్రంబులున్ = రాత్రిబగళ్లు; **గిరి** - గిరిన్ = కొండను; **ధరించిన** - ధరించినన్ = మోయగా; గిరిభేది = ఇంద్రుడు {గిరిభేది - పర్వతములను భేదించినవాడు, ఇంద్రుడు}; విసిగివేసరి = మిక్కిలి విసిగిపోయి; **కృష్ణుచరితంబులు** - కృష్ణు = కృష్ణుని యొక్క; చరితంబులు = వర్తనలు; విని = విని; **వెఱఁగుపడి** - వెఱగుపడి = ఆశ్చర్యముచెంది; **విఫలమనోరథుండై** - విఫలమనోరథుండు = వ్యర్థయత్నముకలవాడు; ఐ = అయ్యి; **మేఘంబుల** - మేఘంబులన్ = మేఘములను; **మరలించుకొనిచనియెనంత** - మరలించుకొని = వెనుకకుపిలుచుకొని; చనియెన్ = వెళ్ళిపోయెను; అంతన్ = అంతట; నభోమండలంబు = ఆకాశము; **విద్యోతమానఖద్యోతమండలంబగుట** - విద్యోతమాన = ప్రకాశించుచున్నట్టి; ఖద్యోత = సూర్య; మండలంబు = మండలము కలది; అగుటన్ = ఐ యుండుటను; విని = విని; **గోవర్ధనధరుండు** - గోవర్ధనధరుండు = కృష్ణుడు {గోవర్ధనధరుడు - గోవర్ధనపర్వతము మోసినవాడు, కృష్ణుడు}; **గోపాలకులకు** - గోపాలకుల్ = గొల్లవారల; కున్ = కు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-927-క.| ఉడిగెను = వదిలినది; **వానయు** - వానయున్ = వర్షము; గాలియు = గాలి; **వడిచెడి** - వడి = ప్రవాహతీవ్రత; చెడి = తగ్గిపోయి; **నదులెల్లఁబొలుప** - నదులు = నదులు; ఎల్లన్ = అన్నిటియందు; పొలుపన్ = చక్కనకాగా; **వఱదలిగిరెఁగొండడుగుననుండక** - వఱదలు = పొంగిపొర్లిపోవుటలు; ఇగిరెన్ = ఇంకిపోయినవి; కొండ = పర్వతము; అడుగునన్ = కింద; ఉండకన్ = ఉండకుండా; **వెడలుఁడు** - వెడలుడు = బయటకురండి; **కొడుకులుఁగోడండ్రు** - కొడుకులు = పుత్రులు; కోడండ్రున్ = కోడళ్ళు; సతులు = స్త్రీలు; **గోవులు** - గోవులున్ = పశువులు; మీరున్ = మీరు.

10.1-928-వ.| **అనిన** - అనినన్ = అని చెప్పగా; విని = విని; **సకలగోపజనులు** - సకల = అందరు; గోప = యాదవ; జనులున్ = ప్రజలు; **శకటాద్యుపకరణ** - శకట = బండ్లు; ఆది = మున్నగు; ఉపకరణ = సాధనములతో; **సమేతులై** - సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; **గోవులుందారునుగొండ** - గోవులున్ = పశువులు; తారునున్ = వారు; కొండ = కొండ; **యడుగు** - అడుగు = కిందప్రదేమును; **విడిచివచ్చిరచ్యుతుండునుజెచ్చెరఁదొల్లింటి** - విడిచి = వదలివేసి; వచ్చిరి = వచ్చితిరి; అచ్యుతుండును = కృష్ణుడు {అచ్యుతుడు - చ్యుతము లేనివాడు, విష్ణువు}; చెచ్చెరన్ = శీఘ్రముగా; తొల్లిటి = ఇంతకుముందున్న; **యట్ల** - అట్ల = విధముగనే; **నిజస్థానంబున** - నిజస్థానంబునన్ = స్వస్థానమునందు; **గిరి** - గిరిన్ = కొండను; **నిలిపెనంత** - నిలిపెన్ = నిలబెట్టెను; అంతన్ = అప్పుడు; **వల్లవులెల్లంగృష్ణునిఁగౌగలించుకొని** - వల్లవులు = గోపకులు; ఎల్లన్ = అందరు; కృష్ణున్ = కృష్ణుని; కౌగలించుకొని = ఆలింగనముచేసి; సముచిత = తగిన; ప్రకారంబుల = విధముగ; సంభావించి = గౌరవించి; దీవించిరి = ఆశీర్వదించిరి; గోపికలు = గొల్లస్త్రీలు; **సేసలిడి** - సేసలు = అక్షతలు; ఇడి = వేసి; **దధ్యన్నకబళంబులొసంగుచునాశీర్వదించిరి** - దధి = పెరుగు; అన్న = అన్నపు; కబళంబులున్ = ముద్దలు; ఒసంగుచు = ఇచ్చుచు; ఆశీర్వదించిరి = దీవించిరి; నంద = నందుడు; బలభద్ర = బలరాముడు; రోహిణీ = రోహిణీదేవి; **యశోదలాలింగనంబుజేసి** - యశోదలు = యశోదాదేవి; ఆలింగనంబు = కౌగలించుకొనుట; చేసి = చేసి; **భద్రవాక్యంబులు** - భద్ర = శుభకరమైన; వాక్యంబులున్ = పలుకులు; పలికిరి = పలికిరి; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; **గంధర్వవరులు** - గంధర్వ = గంధర్వ; వరులు = ఉత్తములు; **విరులుగురియించిరి** - విరులున్ = పూలను; కురియించిరి = వర్షించిరి; సురలు = దేవతలు; శంఖ = శంఖములు; దుందుభులు = భేరీలు; మ్రోయించిరి = వాయించిరి; తుంబురు = తంబురుడు; **ప్రముఖులయిన** - ప్రముఖులు = మొదలైనవారు; గంధర్వులు = గంధర్వులు; **పాడిరప్పుడు** - పాడిరి = పాటలు పాడిరి; అప్పుడు = ఆసమయమునందు.

10.1-929-క.| **వల్లవకాంతలుదనకథలెల్లనుబాడంగ** - వల్లవ = గోపికా; కాంతలు = స్త్రీలు; తన = తన యొక్క; కథలు = కథలు; ఎల్లన్ = అన్నిటిని; పాడంగ = పాడుతుండగ; **నీరజేక్షణుఁడంతన్** - నీరజేక్షణుడు = కృష్ణుడు {నీరజేక్షణుడు - నీరజ (పద్మములవంటి) ఈక్షణుడు (కన్నులు కలవాడు) , కృష్ణుడు}; అంతన్ = అంతట; **వల్లవబల** - వల్లవ = గోపకులు; బల = బలరాములతో; **సంయుతుఁడై** - సంయుతుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **యల్లనగోష్ఠంబుఁజేరెనవనీనాథా** - అల్లన = మెల్లిగా; కోష్ఠంబున్ = మందను; చేరెన్ = చేరెను; అవనీనాథా = రాజా {అవనీనాథుడు - అవని (భూమికి) నాథుడు, రాజు}.

10.1-930-వ.| **అయ్యవసరంబునఁగృష్ణుచరిత్రంబులు** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; కృష్ణు = కృష్ణుని యొక్క; చరిత్రంబులు = నడవడికలను; తలంచి = తలచుకొని; **వెఱఁగుపడి** - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; **గోపజనులు** - గోప = గొల్ల; జనులు = వారు; **నందునకిట్లనిరి** - నందున్ = నందుని; కిన్ = తో; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-931-సీ.| కన్నులుదెఱవని = కళ్ళుతెరచుటకూడరాని; **కడుచిన్నిపాపఁడై** - కడు = మిక్కలి; చిన్ని = చంటి; పాపడు = పిల్లవాడు, శిశువు; ఐ = అయ్యి యుండి; **దానవిఁజనుఁబాలుద్రాగి** - దానవిన్ = దానవస్త్రీ యొక్క; చనుబాలు = స్తన్యము; త్రాగి = తాగి; **చంపె** - చంపెన్ = సంహరించెను; మూడవ = మూడవ (3); **నెలనాఁడు** - నెల = నెల; నాడు =

వయసునందు; ముద్దుల = బహుఅందమైన; **బాలుఁడై** - బాలుడు = పసిబిడ్డగా; ఐ = ఉండి; కోపించి = రోషముతెచ్చుకొని; **శకటంబుఁగూలఁదన్నెనేఁడాది** - శకటంబున్ = బండిని; కూలన్ = విరిగిపోవునట్లు; తన్నెన్ = కాలితో తన్నెను; ఏడాది = సంవత్సరవయసు; **కుఱ్ఱడై** - కుఱ్ఱడు = పిల్లవాడు; ఐ = అయ్యి; **యెగసి** - ఎగసి = మీదికెగిరి; **తృణావర్తు** - తృణావర్తున్ = తృణావర్తుడనురాక్షసుని; **మెడఁబట్టుకొని** - మెడ = గొంతుక; పట్టుకొని = పట్టుకొని; కూల్చి = పడగొట్టి; **మృతునిఁజేసెఁదల్లి** - మృతునిజేసె = సంహారించెను; తల్లి = తల్లి; **వెన్నలకునై** - వెన్నలు = వెన్నలుదొంగిలించిన; కున్ = అందుకోసము; ఐ = అయ్యి; **తనుఱోలఁగట్టినఁగొమరుఁడై** - తనున్ = అతనిని; ఱోలన్ = రోటికి; కట్టినన్ = బంధించగా; కొమరుడు = పిల్లవాడు; ఐ = అయ్యి యుండి; **మద్దులుగూలనీడ్చెఁబసులక్రేపులఁగాచుచు** - మద్దులన్ = మద్దిచెట్లను; కూలన్ = పడిపోవునట్లుగా; ఈడ్చెన్ = లాక్కెళ్ళెను; పసుల = ఆవు; క్రేపులన్ = దూడలను; కాచుచున్ = మేపుతు.

10.1-931.1-తే.| **బకునిఁజీఱె** - బకునిన్ = బకాసురుని; చీఱెన్ = చీల్చివేసెను; **వెలఁగతో** - వెలగ = వెలగచెట్టు; తోన్ = తోటి; **వత్సదైత్యుని** - వత్సదైత్యుని = వత్సాసురున్; వ్రేసి = వేసికొట్టి; **గెడపె** - గెడపెన్ = చంపెను; **సబలుఁడై** - సబలుడు = బలరామునితో కూడినవాడు; ఐ = అయ్యి; ఖరదైత్యుని = ధేనుకాసురుని; **సంహరించెనితఁడు** - సంహరించె = చంపెను; ఇతడు = ఇతను; **కేవలమనుజుఁడే** - కేవలమనుజుడే = సామాన్యమానవుడా, కాదు; **యెంచి** - ఎంచి = విచారించి; **చూడ** - చూడన్ = చూడగా.

10.1-932-క.| తెంపరి = తెగువ కలవాడు; **యై** - ఐ = అయ్యి; **రామునిచేఁజంపించెఁబ్రలంబు** - రాముని = బలరాముని; చేన్ = చేత; చంపించె = సంహారింపజేసెను; ప్రలంబున్ = ప్రలంబాసురుని; **మ్రింగెఁజటుల** - మ్రింగెన్ = తాగివేసెను; చటుల = తీవ్రమైన; దవాగ్నిన్ = కార్చిచ్చును; **సొంపుచెడఁద్రొక్కిగాళియుఁద్రుంపక** - సొంపు = గర్వము; చెడన్ = అణగిపోవునట్లు; త్రొక్కి = కాళ్ళతోతొక్కి; కాళియున్ = కాళియసర్పరాజును; త్రుంపకన్ = చంపకుండ; **కాళింది** - కాళిందిన్ = యమునానదిని; **వెడలఁదోలెన్** - వెడలన్ = వదలిపోవునట్లు; తోలెన్ = తరిమివేసెను; లీలన్ = విలాసముగా.

10.1-933-క.| **ఏడేండ్ల** - ఏడు = ఏడు (7); ఏండ్ల = సంవత్సరముల; **బాలుఁడెక్కడ** - బాలుడు = పిల్లవాడు; ఎక్కడ = ఏమిటి; **క్రీడంగరి** - క్రీడన్ = ఆటలాగ; కరి = ఏనుగు; **తమ్మి** - తమ్మిన్ = పద్మమును; **యెత్తు** - ఎత్తు = ఎత్తినంతసులువుపైన; **క్రియనందఱముంజూడ** - క్రియన్ = విధముగా; అందఱమున్ = మనమంతా; చూడన్ = చూస్తుండగా; **గిరి** - గిరిన్ = కొండను; **యెత్తుటెక్కడ** - ఎత్తుట = పైకెత్తుట; ఎక్కడ = ఏమిటి; **వేడుకనొక** - వేడుకన్ = విలాసముగా; ఒక = ఒంటి; **కేల** - కేలన్ = చేతితో; నేడు = ఇవాళ; **వెఱగౌఁగాదే** - వెఱగు = అద్భుతము; ఔగదే = అయినవిషయముకదా.

10.1-934-క.| ఓ = ఓయీ; **నందగోపవల్లభ** - నంద = నందుడనెడి; గోప = గొల్లల; వల్లభ = ప్రభువ; నీ = నీ యొక్క; **నందనుఁడాచరించు** - నందనుడు = కొడుకు; ఆచరించు = చేసెడి; నేర్పరితనముల్ = సమర్థతలు; **మానవులకు** - మానవుల్ = మనుషుల; కున్ = కు; శక్యంబులె = సాధ్యమగునవా, కాదు; మానవమాత్రుండె = మామూలుమనిషా, కాదు; నీ = నీ యొక్క; **కుమారుఁడు** - కుమారుడు = కొడుకు; తండ్రీ = నాయనా.

10.1-935-వ.| **అనిన** - అనినన్ = అని పలుకగా; విని = విని; నందుండు = నందుడు; **వారలంజూచి** - వారలన్ = వారిని; చూచి = ఉద్దేశించి; మున్ను = ఇంతకుపూర్వము; **తనకు** - తన = అతని; కున్ = కి; **గర్గమహాముని** - గర్గ = గర్గుడు అనెడి; మహా = గొప్ప; ముని = ఋషి; చెప్పిన = తెలియజెప్పిన; **సంకేతంబు** - సంకేతంబున్ = గుర్తులు; తెలిపి = తెలియజెప్పి; **శంకలేదు** - శంక = అనుమానము; లేదు = లేదు; కృష్ణుండు = కృష్ణుడు; **లోకరక్షకుండైన** - లోక = ఎల్లలోకములను; రక్షకుండు = రక్షించువాడు; ఐన = అయినట్టి; పుండరీకాక్షుని = విష్ణుమూర్తి యొక్క; **నిజాంశంబనుచునంతరంగంబుననంజింతింతునని** - నిజ = స్వంత; అంశంబు = అంశతోపుట్టినవాడు; అనుచున్ = అని; అంతరంగంబునన్ = మనసునందు; చింతింతున్ = భావింతును; అని = అని; **పలికిన** - పలికినన్ = చెప్పగా; **వెఱఁగుపడి** - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; గోపకులు = యావులులెల్ల; **కృష్ణుండనంతుండని** - కృష్ణుండు = కృష్ణుడు; అనంతుడు = విష్ణువే {అనంతుడు - నాశరహితమైన భగవంతుడు, విష్ణువు}; అని = అని; **పూజించిరంత** - పూజించిరి = పూజించిరి; అంత = అంతట.

10.1-936-మ.| హరి = కృష్ణుడు; కేలన్ = చేతితో; **గిరి** - గిరిన్ = కొండను; **యెత్తి** - ఎత్తి = మీదికెత్తి; **వర్షజల** - వర్ష = వాన; జల = నీటిచేత; **ఖిన్నాభీర** - ఖిన్న = ఖేదపడుతున్న; ఆభీర = గోపకుల; **గోరాజికిన్** - గో = ఆవుల; రాజి = సమూహముల; కిన్ = కు; **శరణంబైనత్రిలోకరాజ్యమదముంజాలించి** - శరణంబు = రక్షణఇచ్చినవాడు; ఐనన్ = కాగా; త్రిలోక = ముల్లోకములను; రాజ్య = ఏలెడి అధికారపు; మదమున్ = గర్వమును; చాలించి = విడిచిపెట్టి; **నిర్గర్వుఁడై** - నిర్గర్వుడు = గర్వములేనివాడు; ఐ = అయ్యి; **సురభింగూడి** - సురభిన్ = కామధేనువుతో; కూడి = కలిసి; **బలారివచ్చి** - బలారి = ఇంద్రుడు {బలారి - బలాసురుని శత్రువు, ఇంద్రుడు}; వచ్చి = వచ్చి; కనియెన్ = దర్శించుకొనెను; **సొంపేది** - సొంపు = వైభవమును; ఏది = పక్కనపెట్టి; **దుష్టప్రజేశ్వర** - దుష్ట = చెడ్డ; ప్రజేశ్వర = రాజుల; **దుర్మాననిరాకరిష్ణు** - దుర్మాన = దుర్మదమును; నిరాకరిష్ణున్ = అణచెడిస్వభావమువాని; **కరుణావర్ధిష్ణు** - కరుణావర్ధిష్ణున్ = దయాతిశయముకలవాని; **శ్రీకృష్ణునిన్** - శ్రీ = సంపత్కరమైన; కృష్ణునిన్ = కృష్ణుడిని.

10.1-937-క.| కని = దర్శించి; **యింద్రుఁడు** - ఇంద్రుడు = ఇంద్రుడు; పూజించెను = భక్తిచూపెను; దినకర = సూర్యునితో {దినకరుడు - పగటిని కలిగించు వాడు, సూర్యుడు}; నిభ = సరిపోలిన; **నిజకిరీటదీధితిచేతన్** - నిజ = తన యొక్క; కిరీట = కిరీటపు; దీధితి = కాంతి; చేతన్ = చేత; **మునిహృదలంకరణంబులు** - ముని = మునుల; హృత్ = హృదయములను; అలంకరణంబులు = అలంకరించునవి; **సునతోద్ధరణములు** - సు = మంచి; నత = భక్తులను; ఉద్ధరణములు = ఉద్ధరించునట్టివి; **నందసుతు** - నంద = నందుని యొక్క; సుతు = పుత్రుని యక్క; చరణంబుల్ = పాదములు.

10.1-938-వ.| ఇట్లు = ఈ విధముగ ; నమస్కరించి = నమస్కరించి; **కరకమలంబులు** - కర = చేతులనెడి; కమలంబులున్ = పద్మములను; ముకుళించి = జోడించి; **హరికి** - హరి = కృష్ణున; కిన్ = కు; హరిహయుండు = ఇంద్రుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-939-సీ.| పరమ = సర్వోత్కృష్టమైన; నిధానంబు = మోక్షస్థానము; భాసుర = ప్రకాశవంతమైన; సత్వంబు = సత్త్వగుణముగలది; శాంతంబు = శాంతవృత్తిగలది; హత = తొలగింపబడిన; **రజస్తమము** - రజస్ = రజోగుణ; తమమున్ = తమోగుణవృత్తులుగలది; **నిత్యమధిక** - నిత్యము = శాశ్వతమైనది; అధిక = మిక్కలిగ; **తపోమయమట్లుగావున** - తపస్ = తపస్సు యొక్క ; మయము = స్వరూపమైనది; అట్లు = ఆ విధముగా; కావునన్ = అగుటచేత; **మాయనెగడెడి** - మాయన్ = ప్రకృతియందు; నెగడెడి = అతిశయించెడి, కనబడెడి; గుణములు = త్రిగుణములు; **నీకు** - నీ = నీ; కున్ = కు; లేవు = లేవు; **గుణహీనుఁడవుగాన** - గుణహీనుడవు = నిర్గుణుడవు; కానన్ = అగుటచేత; **గుణములనయ్యెడి** - గుణములన్ = త్రిగుణమలచేత; అయ్యెడి = కలిగెడి; **లోభాదికములు** - లోభాదికము = దశవిధగుణములు {దశవిధగుణములు - 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్య 7దంభ 8దర్ప 9ఈర్ష్యా 10అసూయలు అనెడి గుణములు}; **నీలోనఁజేరవైన** - నీ = నీ; లోన్ = అందు; చేరవు = కలుగవు; ఐనన్ = అయినప్పటికి; **దుర్జననిగ్రహము** - దుర్జన = దుష్టులను; నిగ్రహము = శిక్షించుట; **శిష్టరక్షయుఁదగిలిజేయఁగ** - శిష్ట = సజ్జనులను; రక్షయున్ = కాపాడుట; తగిలి = పూని; చేయగ = చేయుటకు; **దండధారివగుచు** - దండ = ఆయుధములను; ధారివి = ధరించువాడవు; అగుచున్ = ఔతు.

10.1-939.1-తే.| **జగముభర్తవు** - జగమున్ = సర్వలోకములకు; భర్తవు = ప్రభువవు; గురుడవు = మార్గదర్శకుడవు; **జనకుఁడవును** - జనకుడవును = పుట్టించువాడవై ఉంటివి; **జగదధీశులమను** - జగత్ = ఒక్కొక లోకమునకు; అధీశులము = ఏలెడివారము; అను = అనెడి; **మూఢజనులుదలఁకనిచ్చపుట్టిన** - మూఢ = తెలివిమాలిన; జనులున్ = వారిని; తలకన్ = భయపడునట్లుగా; ఇచ్చపుట్టిన = ఇష్టమువచ్చిన; **రూపంబులీవుదాల్చి** - రూపంబులున్ = రూపములను; ఈవు = నీవు; తాల్చి = చేపట్టి; **హితముజేయుదుగాదె** - హితము = మేలు; చేయుదు = కలిగించెదవు; కాదె = కదా, అవును; లోకేశ్వరేశ = కృష్ణా {లోకేశ్వరేశుడు - లోకేశ్వరుల (సర్వలోకపాలకుల)కు ఈశుడు (ప్రభువు) విష్ణువు}.

10.1-940-క.| **నావంటి** - నా = నా; వంటి = లాంటి; వెఱ్ఱివారిని = తెలివితక్కువవారిని; శ్రీవల్లభ = శ్రీకృష్ణా {శ్రీవల్లభుడు - శ్రీ (లక్ష్మీదేవి)కి వల్లభుడు (భర్త), విష్ణువు}; నీవు = నీవు; శాస్తి = శిక్షించుట; **చేసితివేనింగావరము** - చేసితివి = చేసిన; ఏనిన్ = పక్షమునందు; కావరము = గర్వము; మాని = వదలిపెట్టి; పెద్దల = గొప్పవారి; త్రోవన్ = ప్రవర్తించినమార్గమున; జరుగుదురు = వర్తించెదరు; **బుద్ధితోడుతనీశా** - బుద్ధి = మంచిబుద్ధి; తోడుతన్ = కలిగి ఉండుటతో; ఈశా = స్వామీ.

10.1-941-క.| ఒక్కొక్క = ఒకటిచొప్పునమాత్రమే; **లోకముఁగాచుచునెక్కుడు** - లోకమున్ = లోకములు {చతుర్దశభువనములు - సప్త ఊర్ధ్వలోకములు ( 1భూలోకము 2భువర్లోకము 3సువర్లోకము 4మహర్లోకము 5జనలోకము 6తపోలోకము 7సత్యలోకము) సప్త అధోలోకములు ( 1అతలము 2వితలము 3సుతలము 4రసాతలము 5మహాతలము 6తలాతలము 7పాతాళము) అను పద్నాలుగు లోకములు}; కాచుచున్ = పాలించుచు; ఎక్కుడు = అదికమైన; **గర్వముననేమె** - గర్వమునన్ = మదముతో; ఏమె = మేమే; **యీశులమనుచుంజొక్కి** - ఈశులము = సర్వనియామకులము; అనుచున్ = అని; చొక్కి = మత్తుగొని; **ననుబోటి** - నను = నన్ను; బోటి = పోలిన; వెఱ్ఱులు = మూఢులు; **నిక్కము** - నిక్కమున్ =

నిజముగా; నీ = నీ యొక్క; **మహిమదెలియనేరరనంతా** - మహిమన్ = మహత్వమును; తెలియనేరరు = తెలిసికొనజాలరు; అనంతా = కృష్ణా {అనంతుడు - అంతములేని వాడు, విష్ణువు}.

10.1-942-ఆ.| వాసుదేవ = శ్రీకృష్ణా {వాసుదేవుడు - వ సనివాస ఇత్యస్మాద్ధాతోః వ సత్యస్మిన్సర్వం వ సత్యసౌసర్వత్రేతివాసుః దీవ్యతేప్రకాశత ఇతిదేవః సచాసౌచేతి వాసుదేవః (వ్యుత్పత్తి) సర్వలోకములునిండి ఆ లోకములు వసింపగా దివ్యముగా ప్రకాశించునో ఆదేవుడు వాసుదేవుడు అనబడును, విష్ణువు}; కృష్ణ = శ్రీకృష్ణా {కృష్ణ - కృఞకరణే అను ధాతువుచేత సృష్టిస్థితిలయములను చేయువాడు, శ్లో. కృషిర్భూవాచకశ్శబ్దోనశ్చ నిర్వృతివాచకః, తయోరైక్యాత్పరంబ్రహ్మ కృష్ణ ఇత్యభిధీయతే (ప్రమాణము), అజ్ఞానబంధమును తెంచివేయువాడు, కృష్ణుడు}; వరద = శ్రీకృష్ణా {వరదుడు - వరములనిచ్చువాడు, విష్ణువు}; స్వతంత్ర = శ్రీకృష్ణా {స్వతంత్రుడు - ఏ విషయమునందును ఒకరి సహాయము లేనివాడు , సర్వస్వతంత్రుడు, విష్ణువు}; విజ్ఞానమయ = శ్రీకృష్ణా {విజ్ఞానమయుడు - విజ్ఞాన స్వరూపమైన వాడు , విజ్ఞానం బ్రహ్మేతి వ్యజనాత్ (శ్రుతి) విజ్ఞానమే పరబ్రహ్మ, విష్ణువు}; మహాత్మా = శ్రీకృష్ణా {మహాత్ముడు - గొప్ప ఆత్మ కలవాడు , విష్ణువు}; సర్వపుణ్య = శ్రీకృష్ణా {సర్వపుణ్యుడు - సమస్తమైన సుకృతముల రాశియైన వాడు, విష్ణువు}; పురుష = శ్రీకృష్ణా {పురుషుడు - సమస్తమునకు కారణభూతుడు, విష్ణువు}; నిఖిలబీజ = శ్రీకృష్ణా {నిఖిలబీజుడు - సర్వప్రాణ సహిత రహితలకు మూల జన్మ స్థానము యైన వాడు , విష్ణువు}; భూతాత్మక = శ్రీకృష్ణా {భూతాత్మకుడు -పంచభూతములు తానైన వాడు, సర్వ ప్రాణులందు ఆత్మగానుండు వాడు, విష్ణువు}; బ్రహ్మ = శ్రీకృష్ణా {బ్రహ్మ - బృహిర్బృహ్మ వృద్ధౌ బృహతేర్ధాతోః అర్థానుగమాత్ దేశతః కాలతః స్వరూపతః అపరిచ్ఛిన్నం యద్వస్తు తద్బ్రహ్మ (వ్యుత్పత్తి)}; **నీకు** - నీ = నీ; కున్ = కు; వందనంబు = నమస్కారము; నిష్కళంక = శ్రీకృష్ణా {నిష్కళంకుడు - కలుషితము లేనివాడు, విష్ణువు}.

10.1-943-శా.| నీ = నీ యొక్క ; **సామర్థ్యమెఱుంగ** - సామర్థ్యమున్ = శక్తిని; ఎఱుంగ = ఎరుగను; **మేఘములచే** - మేఘముల = మేఘముల; చేన్ = చేత; నీ = నీ యొక్క; ఘోషమున్ = గొల్లపల్లెను; **భీషణోగ్రాసారంబున** - భీషణ = భయంకరమైన; ఉగ్ర = హింసాత్మకమైన; కాసారంబునన్ = వానవెల్లువలందు; ముంచితిన్ = మునుగునట్లు చేసితిని; మఖము = యాగము; **నాకై** - నా = నా; కై = కోసము; వల్లవుల్ = గోపకులు; **చేయరంచో** - చేయరు = చేయకపోతిరి; అంచున్ = అని; ఓ = ఓ; **సర్వేశ** - సర్వేశా = శ్రీకృష్ణా {సర్వేశుడు - సర్వులను (పిపీలకాది బ్రహ్మ పర్యంతము) నియమించువాడు, విష్ణువు}; **భవన్మహత్వమున** - భవత్ = నీ యొక్క ; మహత్వమునన్ = గొప్పదనముచేత; నా = నా యొక్క; **యుద్యోగమిట్లయ్యె** - ఉద్యోగము = ప్రయత్నము; ఇట్లు = ఇలా; అయ్యెన్ = ఐనది; నీ = నీ యొక్క; దాసున్ = సేవకుని; **నన్నుఃగృతాపరాధుఃగరుణన్** - నన్నున్ = నన్ను; కృతాపరాధున్ = అపరాధముచేసినవాడను; కరుణన్ = దయతోటి; దర్శింపవే = చూడుము; మాధవా = శ్రీకృష్ణా {మాధవుడు - లక్ష్మీపతి, విష్ణువు}.

10.1-944-మ.| నిను = నిన్ను; **బ్రహ్మాదులెఱుంగలేరు** - బ్రహ్మ = చతుర్ముఖబ్రహ్మ; ఆదులు = మున్నగువారు; ఎఱుంగలేరు = తెలిసికొనలేరు; **జడతానిష్ఠుండ** - జడత = మూఢత్వమునకు; ఆనిష్ఠుండన్ = ఉనికిపట్టైనవాడను; **లోకత్రయావనదుర్మానగరిష్ఠుఃడన్** - లోకత్రయా = ముల్లోకములను; ఆవన = పాలించెడివాడననెడు; దుర్మాన = దుర్మదము; గరిష్ఠుడన్ = అదికముగా కలవాడను; విపుల = విస్తారమైన; **దుర్వైదుష్యభూయిష్ఠుఃడన్** - దుర్వైదుష్య =

చెడ్డపాండిత్యము; భూయిష్ఠుడన్ = నిండుగా కలవాడను; వినయ = వినయము; **త్యాగకనిష్ఠుడంగుజనగర్విశ్రేష్ఠుఁడన్** - త్యాగ = ఈవి, దానబుద్ధి; కనిష్ఠుండన్ = తక్కువగా కలవాడు; కుజన = దుష్టుడైన; గర్వి = గర్విష్ఠులలో; శ్రేష్ఠుడన్ = హెచ్చైనవాడను; దేవ = శ్రీకృష్ణా {దేవుడు - ప్రకాశింపజేయు వాడు, విష్ణువు}; నీ = నీ యొక్క; **ఘనలీలావిభవంబు** - ఘన = మిక్కలిగొప్పదైన; లీలా = లీలల యొక్క; విభవంబున్ = వైభవము, ప్రభావము; **పెంపుఁదెలియంగానెవ్వఁడన్** - పెంపున్ = గొప్పదనము; తెలియంగాన్ = తెలిసికొనగలుగుటకు; ఎవ్వాడన్ = నేనెంతటివాడను; సర్వగా = శ్రీకృష్ణా {సర్వగుడు - ఎల్ల యెడల నిండి ఉండువాడు, విష్ణువు}.

10.1-945-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; నగుచు = నవ్వుతు; **జలధరగంభీర** - జలధర = మేఘములవలె; గంభీర = గంభీరమైన; **రవంబున** - రవంబునన్ = స్వరముతో; **శక్రునకుంజక్రి** - శక్రున్ = ఇంద్రుని {శక్రుడు - దుష్టులను శిక్షించుట యందు శక్తి కలవాడు , ఇంద్రుడు}; కున్ = కి; చక్రి = కృష్ణుడు {చక్రి - చక్రము ఆయుధముగా కలవాడు , విష్ణువు}; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను.

10.1-946-మ.| అమరాధీశ్వర = ఇంద్రుడా {అమరాధీశ్వరుడు - అమరుల (దేవతల)కు ఆధీశ్వరుడు (ప్రభువు) , ఇంద్రుడు}; **లక్ష్మితోఁదగిలి** - లక్ష్మి = ఐశ్వర్యము; తోన్ = తోటి; తగిలి = కూడినవాడవై; **యిట్లంధుండవై** - ఇట్లు = ఈ విధముగ ; అంధుండవు = కన్నుగాననివాడవు; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; నీ = నీ యొక్క; **సమదోద్రేకముఁద్రుంచివైచుటకునీ** - సమద = గర్వముతోకూడిన; ఉద్రేకమున్ = నిక్కును; త్రుంచివైచుటకు = తొలగించుటకోసము; **జన్నంబుఁదప్పించితింబ్రమద** - జన్నంబున్ = యాగమును; తప్పించితిన్ = జరుగకుండ చేసితిని; ప్రమద = అధికమైన గర్వమనెడి; **శ్రీరతదండధారినగు** - శ్రీ = సంపత్తియందు; రత = ఆసక్తి కలవారి యెడల; దండధారిని = శిక్షించుటపూనివాడను; అగు = ఐన; నన్ = నన్ను; **భావింపఁడెవ్వాఁడు** - భావింపడు = తలపడు; ఎవ్వాడు = ఎవరో; నిక్కము = తథ్యముగా; **శిక్షింపఁదలంతు** - శిక్షింపన్ = దండించవలెనని; తలంతు = భావించెదను; **వానినధనుంగావింతు** - వానిన్ = అతనిని; అధనున్ = ధనహీనుని; కావింతు = చేసెదను; జంభాంతకా = ఇంద్రుడా {జంభాంతకుడు - జంభాసురుని సంహరించిన వాడు, ఇంద్రుడు}.

10.1-947-క.| నా = నా యొక్క ; **యాజ్ఞజేయుచుండుము** - ఆజ్ఞన్ = అధిపత్యమునకులోబడి; చేయుచుండుము = మెలగుచుండు; నీ = నీ యొక్క; **యధికారంబునందు** - అధికారంబున్ = అధికార స్థానము; అందున్ = అందు; నిలువు = ఉండుము; సురేంద్రా = ఇంద్రుడా {సురేంద్రుడు - దేవతలకు ఇంద్రుడు}; **శ్రీయుతుఁడవై** - శ్రీ = సంపత్తితో; యుతుడవు = కూడినవాడవు; ఐ = అయ్యి; మదింపకు = గర్వించకుము; **శ్రేయంబులుగల్గుఁబొమ్ము** - శ్రేయంబులున్ = శుభములు; కల్గున్ = కలుగును; పొమ్ము = వెళ్ళుము; సితకరిగమనా = ఇంద్రుడా {సితకరిగమనుడు - సితకరి (తెల్ల ఏనుగు, ఐరావతము) పై గమనడు (తిరుగువాడు), ఇంద్రుడు}.

10.1-948-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; జిష్ణునింబలుకుచున్న - జిష్ణునిన్ = ఇంద్రునితో {జిష్ణుడు - జయశీలుడు, ఇంద్రుడు}; పలుకుచున్న = చెప్పుతున్న; కృష్ణునికి - కృష్ణుని = కృష్ణుని; కిన్ = కి; మ్రొక్కి = నమస్కరించి; గోగణసమేత - గో = గోవుల; గణ = సమూహములతో; సమేత = కూడుకొన్నది; యయిన - అయిన = ఐనట్టి; కామధేనువు = కామధేనువు; భక్తజనకామధేనువైన - భక్త = భక్తులయెడ; కామధేనువు = కామధేనువువంటివాడు; ఐన = అయినట్టి; యీశ్వరునకు - ఈశ్వరున్ = భగవంతుని; కున్ = ఉద్దేశించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-949-క.| విశ్వేశ = శ్రీకృష్ణా {విశ్వేశుడు - విశ్వమంతటిని ఏలువాడు, విష్ణువు}; విశ్వభావన = శ్రీకృష్ణా {విశ్వభావనుడు - విశ్వ (ప్రణవరూపముచే) భావనుడు (ధ్యానింపదగిన వాడు) , విష్ణువు}; విశ్వాకృతి = శ్రీకృష్ణా {విశ్వాకృతి - ప్రపంచమే తన రూపమైన వాడు, విశ్వంవిష్ణుః (శ్రుతి)}; యోగివంద్య = శ్రీకృష్ణా {యోగివంద్యుడు - యోగులచే స్తుతింపబడు వాడు , విష్ణువు}; విను = వినుము; నీచేతన్ - నీ = నీ; చేతన్ = అనుగ్రహము చేత; శాశ్వతులమైతిమిప్పుడు - శాశ్వతులము = నిలకడగలవారము; ఐతిమి = అయ్యాము; ఇప్పుడు = ఇప్పుడు; శాశ్వతముగఁగంటిమధిక - శాశ్వతముగ = స్థిరముగ; కంటిమి = పొందితిమి; అధిక = అధికమైన; సౌఖ్యంబు - సౌఖ్యంబున్ = సుఖములను; హరీ = శ్రీకృష్ణా {హరి - భక్తుల పాపములను హరించువాడు, విష్ణువు}.

10.1-950-వ.| దేవా = స్వామీ; మాకుంబరమదైవంబవింద్రుండవు - మా = మా; కున్ = కు; పరమ = అత్యుత్కృష్టమైన; దైవంబవు = భగవంతుడవు; ఇంద్రుండవు = ప్రభువవు; భూసుర = బ్రాహ్మణుల; గో = ఆవుల; సుర = దేవతల; సాధు = సజ్జనుల; సౌఖ్యంబులకొఱకునిన్నింద్రునింజేసి - సౌఖ్యంబుల = శుభములు; కొఱకున్ = కోసము; నిన్నున్ = నిన్ను; ఇంద్రున్ = అధిపతివిగా; చేసి = చేసి; పట్టముగట్టుమని - పట్టముగట్టుము = పట్టాభిషేకముచేయుము; అని = అని; విరించి = బ్రహ్మదేవుడు {విరించి - వివరముగా రచించువాడు, చతుర్ముఖబ్రహ్మ}; నియమించి = ఆజ్ఞాపించి, చెప్పి; పుత్తెంచె - పుత్తెంచెన్ = పంపించెను; నీవు = నీవు; భూతలభూరిభారనివారణంబు - భూతల = భూమండలమునందలి; భూరి = అత్యధికమైన; భార = భారమును; నివారణంబు = పోగొట్టుట; చేయనవతరించిన - చేయన్ = చేయుటకై; అవతరించిన = పుట్టినట్టి; హరివని - హరివి = విష్ణుమూర్తివి; అని = అని; పలికి = విన్నవించుకొని; యంత - అంత = అంతట.

10.1-951-మ.| సురభి = కామధేనువు యొక్క; క్షీరములన్ = పాలతో; సురద్విప = ఐరావతము యొక్క {సురద్విపము - దేవతల ఏనుగు, ఐరావతము}; మహాశుండాలతానీత - మహా = గొప్ప; శుండా = తొండము అనెడి; లతా = తీగచేత; ఆనీత = తేబడిన; నిర్జరగంగాంబువులన్ - నిర్జరగంగ = దేవగంగ యొక్క {నిర్జరగంగ - నిర్జర (ముసలితనములేనివారి, దేవతల) గంగానది, దేవగంగ}; అంబువులన్ = నీటితో; నిలింపజననీ = కామధేనువుతో; సన్మౌని = గొప్పఋషుల; సంఘంబుతో - సంఘంబు = సమూహము; తోన్ = తోటి; సురనాథుండభిషిక్తుఁజేసి - సురనాథుండు = ఇంద్రుడు {సురనాథుడు - దేవతలకు ప్రభువు, ఇంద్రుడు}; అభిషిక్తున్ = పట్టాభిషేకింపబడినవానిగా; చేసి = చేసి; పలికెన్ = అనెను; సొంపార = ఒప్పిదముగా, చక్కగా; గోవిందుఁడంచు - గోవిందుండు = గోవిందుడు; అంచున్ = అని; రణాక్రాంతవిపక్షుఁదోయజదళాక్షున్ - రణా =

యుద్ధమునందు; ఆక్రాంత = ఆక్రమింపబడిన; విపక్షున్ = శత్రువులు కల వాడు; తోయజదళాక్షున్ = శ్రీకృష్ణుని {తోయజదళాక్షుడు - పద్మదళముల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; సాధుసంరక్షణున్ = శ్రీకృష్ణుని {సాధుసంరక్షణుడు - సజ్జనులను కాపాడువాడు, కృష్ణుడు}.

10.1-952-సీ.| తుంబుర = తుంబురుడు; నారదాదులు - నారద = నారదుడు; ఆదులున్ = మున్నగువారు; సిద్ధ = సిద్ధులు; చారణ = చారణులు; గంధర్వులును = గంధర్వులు; హరి = విష్ణు; కథలు = కథలను; పాడిరమరకాంతలు - పాడిరి = గానముచేసిరి; అమర = దేవతా; కాంతలు = స్త్రీలు; మింటనాడిరి - మింటన్ = ఆకాశమునందు; ఆడిరి = నాట్యములు చేసిరి; వేల్పులు = దేవతలు; కురియించిరంచిత - కురియించిరి = వర్షింపజేసిరి; అంచిత = మనోజ్ఞమైన; కుసుమ = పూల; వృష్టి - వృష్టిన్ = వానను; జగములుమూఁడును - జగములుమూడును = ముల్లోకములు {ముల్లోకములు - 1భూలోకము 2స్వర్గలోకము 3నరకలోకము}; సంతోషమునుబొందెఁగుఱ్ఱులు - సంతోషమును = ఆనందమును; పొందెన్ = పొందినవి; కుఱ్ఱుల = పాడియావుల; చన్నులంగురిసెఁబాలు - చన్నులన్ = చన్నులనుండి; కురిసెన్ = వర్షించెను, సమృద్ధికలిగెను; పాలున్ = పాలు; నవజలంబులతోడ - నవజలంబుల్ = కొత్తనీటి; తోడన్ = తోటి; నదులెల్లఁబ్రవహించె - నదులు = ఏరులు; ఎల్లన్ = అన్ని; ప్రవహించెన్ = పారినవి; నిఖిల = సమస్తమైన; వృక్షములుదేనియలుబడిసె - వృక్షములున్ = చెట్లు; తేనియలు = మకరందములను; పడిసెన్ = పొందినవి.

10.1-952.1-తే.| సర్వలతికల - సర్వ = సమస్తమైన; లతికలన్ = తీగలందు; ఫల = పండ్లు; పుష్ప = పూల; చయములమరెఁబర్వతంబులు - చయముల్ = సమూహములు; అమరెన్ = చక్కగాకలిగెను; పర్వతంబులున్ = కొండలు; మణిగణప్రభలనొప్పెఁబ్రాణులకునెల్ల - మణి = రత్నాల; గణ = సమూహముల; ప్రభలన్ = కాంతులతో; ఒప్పెన్ = చక్కనయ్యెను; ప్రాణుల్ = జీవులు; కున్ = కు; ఎల్లన్ = అన్నిటికి; తమలోని - తమ = వాటి; లోని = అందలి; పగలు = విరోధభావములు; మానె - మానెన్ = తొలగెను; వాసుదేవుని = శ్రీకృష్ణుని {వాసుదేవుడు - వసుదేవుని పుత్రుడు, కృష్ణుడు}; యభిషేక - అభిషేక = పట్టముకట్టెడి; వాసరమున - వాసరమునన్ = వేళ.

10.1-953-వ.| ఇట్లు = ఈ విధముగ ; గోపగోగణపతిత్వంబునకు - గోప = గోపకుల; గో = పశువుల; గణ = సమూహములకు; పతిత్వంబున్ = అధిపత్యమున; కున్ = కు; గోవిందునభిషిక్తుంజేసి - గోవిందున్ = శ్రీకృష్ణుని; అభిషిక్తున్ = పట్టముకట్టబడినవానిగా; చేసి = చేసి; వీడ్కొని = శలవు తీసుకొని; పురందరుండు = ఇంద్రుడు {పురందరుడు - శత్రుపురములను వ్రక్కలించిన వాడు, ఇంద్రుడు}; దేవగణంబులతో - దేవ = దేవతల; గణంబుల్ = సమూహముల; తోన్ = తోటి; దివంబునకరిగెనంత - దివంబున్ = స్వర్గమున; కున్ = కు; అరిగెన్ = వెళ్ళెను; అంత = అప్పుడు.

10.1-954-సీ.| నందుఁడేకాదశి - నందుడు = నందుడు; ఏకాదశి = ఏకాదశితిథి; నాఁడుపవాసంబు - నాడు = దినమున; ఉపవాసము = నిరాహారుడైయుండుట; చేసి = చేసి; శ్రీహరిఁబూజ - శ్రీహరి = విష్ణుమూర్తి; పూజన్ = పూజను; చేసి = చేసి; దనుజవేళ = రాక్షసులు సంచరించువేళ; యెఱుంగక - ఎఱుంగక = తెలియక; వేగక = తెల్లవారక; ముందర = ముందే;

ద్వాదశీస్నానంబుఁదగనొనర్ప - ద్వాదశీ = ద్వాదశినాటి; స్నానంబున్ = స్నానమును; తగన్ = శీఘ్రముగా; ఒనర్పన్ = చేయుటకై; యమునాజలము - యమునా = యమునానది; జలమున్ = నీటియందు; చొరనందొక్క - చొరన్ = ప్రవేశించగా; అందున్ = ఆ సమయమునందు; ఒక్క = ఒకానొక; దైత్యుండు = రాక్షసుడు; నందుని - నందునిన్ = నందుడిని; వరుణుని = వరుణదేవుని; నగరమునకుఁగొనిపోవఁదక్కిన - నగరమున్ = పట్టణమున; కున్ = కు; కొనిపోవన్ = తీసుకుపోగా; తక్కిన = మిగతా; గోపకులందఱు - గోపకులు = గొల్లవారు; అందఱున్ = అందరు; నందగోపకునిఁగానక - నందగోపకునిన్ = నందుడిని; కానక = కనిగొనలేక; కలంగి = కలతపొంది.

10.1-954.1-తే.| రామకృష్ణులఁబేర్కొని - రామ = బలరాముని; కృష్ణులన్ = కృష్ణుని; పేర్కొని = పేరుపెట్టి పిలిచి; రవముజేయఁగృష్ణుఁడీశుండు - రవము = రోదనధ్వని; చేయన్ = చేయగా; కృష్ణుండు = కృష్ణుడు; ఈశుండు = కృష్ణుడు {ఈశుడు - సర్వాధికారి, విష్ణువు}; తమ = వారి యొక్క; తండ్రిఁగికురుపెట్టి - తండ్రిన్ = తండ్రిని; కికురుపెట్టి = మోసపుచ్చి; వరుణ = వరుణదేవుని; భృత్యుండుగొనిపోయి - భృత్యుండు = సేవకుడు; కొనిపోయి = తీసుకెళ్ళి; వరుణుఁజేర్చుటెఱిఁగి - వరుణున్ = వరుణదేవుని వద్దకు; చేర్చుట = చేరవేయుట; ఎఱింగి = తెలిసికొని; రయముననచ్చోటికేఁగెనధిప - రయమునన్ = వేగముగా; ఆ = ఆ యొక్క; చోటి = స్థలమున; కిన్ = కు; ఏగెన్ = వెళ్ళెను; అధిప = రాజా.

10.1-955-వ.| అప్పుడు = అప్పుడు.

10.1-956-క.| వచ్చిన = వచ్చినట్టి; మాధవుఁగనుఁగొని - మాధవున్ = కృష్ణుని; కనుగొని = చూసి; చెచ్చెర - చెచ్చెరన్ = శీఘ్రముగా; వరుణుండు = వరుణదేవుడు; పూజ - పూజన్ = పూజించుట; చేసి = చేసి; వినతుఁడై - వినతుడు = వినయముగావంగినవాడు; ఐ = అయ్యి; యచ్చుగనిట్లని - అచ్చుగన్ = స్వచ్ఛముగ; ఇట్లు = ఇలా; అని = అని; పలికెను - పలికెన్ = చెప్పెను; విచ్చేసితి = వచ్చితివి; దేవ = భగవంతుడ; నా = నా యొక్క; నివేశంబునకున్ - నివేశంబున్ = నివాసమున; కున్ = కు.

10.1-957-ఉ.| ఏ = ఏ యొక్క; విభు = దేవుని; పాదపద్మరతులెన్నఁడునెవ్వరుఁబొందలేని - పాద = పాదములనెడి; పద్మ = పద్మములలందు; రతులు = ఆసక్తికలవారు; ఎన్నడున్ = ఎప్పుడును; ఎవ్వరున్ = ఇతరమార్గాసక్తులెవ్వరు; పొందలేని = పొందజాలని; పెంద్రోవఁజరింతురట్టి - పెంద్రోవన్ = ముక్తి {పెంద్రోవ - పెన్ (గొప్ప) త్రోవ (స్థితి), మోక్షము}; చరింతురు = మెలగెదరు; అట్టి = అటువంటి; బుధతోషక - బుధ = జ్ఞానులను; తోషక = సంతోషపెట్టువాడ; నీవరుదెంచుటంబ్రమోదావృతమయ్యెఁజిత్తము - నీవు = నీవు; అరుదెంచుటన్ = వచ్చుటవలన; ప్రమోద = సంతోషముచేత; ఆవృతమయ్యెన్ = ఆవరింపబడినది; చిత్తము = మనసు; కృతార్థతనొందె - కృతార్థతన్ = ధన్యతను; ఒందెన్ = పొందినది; మనోరథంబు = మనోవాంఛలు; నీ = నిన్ను; సేవఁబవిత్ర - సేవన్ = కొలచుటవలన; పవిత్ర = పరిశుద్ధమైన; భావమునుజెందె - భావమున్ = విధమును; చెందెన్ = పొందెను; శరీరము = దేహము; నేఁడు - నేడు = ఇవాళ; మాధవా = శ్రీకృష్ణా.

10.1-958-ఉ.| ఏ = ఏ యొక్క; పరమేశ్వరున్ = భగవంతుని {పరమేశ్వరుడు - సర్వోత్కృష్టమైన సర్వనియామకుడు, విష్ణువు}; జగములిన్నిటిఁగప్పిన - జగములు = లోకములు; ఇన్నిటిన్ = ఈ అన్నింటిని; కప్పిన = ఆవరించిన; మాయగప్పఁగానోపక - మాయ = మూలప్రకృతి; కప్పగానోపక = ఆవరింపలేక; పారతంత్ర్యముననుండు - పారతంత్ర్యముననన్ = లోబడినదై; ఉండున్ = ఉండునో; మహాత్మక = విరాటస్వరూపక; యట్టి - అట్టి = అటువంటి; నీకునుద్దీపిత - నీ = నీ; కున్ = కు; ఉద్దీపిత = ప్రకాశించెడి; భద్రమూర్తికి - భద్రమూర్తి = కల్యాళస్వరూపి; కిన్ = కి; సుధీజనరక్షణవర్తికిందనూతాపము - సుధీజన = సజ్జనుల; రక్షణ = రక్షించుటందు; వర్తి = మెలగెడివాని; కిన్ = కి; తనూ = దేహసంబంధమైన; తాపమున్ = తాపత్రయములను {తాపత్రయము - 1ఆధ్యాత్మిక 2ఆధిదైవిక 3ఆధిభౌతిక రూపములైన తాపములు (బాధలు, ఇక్కట్లు)}; వాయ - వాయన్ = తొలగించుటకోసము; మ్రొక్కెదనుదారతపోధనచక్రవర్తికిన్ - మ్రొక్కె దన్ = నమస్కరించెదను; ఉదార = అధికమైన; తపస్ = తపస్సు అనెడి; ధన = సంపదచేత; చక్రవర్తి = సార్వభౌముని; కిన్ = కి.

10.1-959-చ.| ఎఱుఁగఁడు - ఎఱుగడు = తెలిసినవాడుకాదు; వీఁడు - వీడు = ఇతను; నా = నా యొక్క; భటుఁడొకించుక - భటుడు = సేవకుడు; ఇంచుక = అతికొంచము; యైన - ఐనన్ = అయినను; మనంబులోపలందెఱుకువ - మనంబు = మనసు; లోపలన్ = అందు; తెఱకువ = తెలివితేటలు; లేక - లేకన్ = లేకపోవుటచేత; నీ = నీ యొక్క; జనకుఁదెచ్చె - జనకున్ = తండ్రిని; తెచ్చెన్ = తీసుకొచ్చెను; దయంగొనిపొమ్ము - దయన్ = దయతో; కొనిపొమ్ము = తీసుకెళ్ళిపొమ్ము; ద్రోహమున్ = కీడును; మఱవుము = మరచిపొమ్ము; నన్ను - నన్నున్ = నన్ను; నీ = నీ యొక్క; భటుని = సేవకుడను; మన్ననచేయుము = మన్నింపుము; నీదు = నీ యొక్క; సైరణన్ = ఓర్పుచేత; వఱలుదుఁగాదె - వఱలుదున్ = వర్తించెదను; కాదె = కదా; యో - ఓ = ఓ; జనకవత్సల - జనక = తండ్రియెడల; వత్సల = వాత్సల్యము కలవాడ; నిర్మల = పరిశుద్ధుడా; భక్తవత్సలా - భక్త = భక్తులయెడ; వత్సలా = వాత్సల్యము కలవాడ.

10.1-960-వ.| అని = అని; ఇట్లు = ఈ విధముగ; పలుకుచున్న = విన్నవించుచున్న; వరుణునింగరుణించి - వరుణునిన్ = వరుణదేవుని; కరుణించి = అనుగ్రహించి; తండ్రిందోడ్కొని - తండ్రిన్ = తండ్రిని; తోడ్కొని = తీసుకొని; హరి = కృష్ణుడు; తిరిగివచ్చెనంత - తిరిగి = వెనుకకు మరలి; వచ్చెన్ = వచ్చెను; అంత = అంతట; నందుండు = నందుడు; తన్ను = అతనిని; వెన్నుండు = కృష్ణుడు {వెన్నుడు (వి) - విష్ణువు (ప్రకృతి)}; వరుణనగరంబుననుండి - వరుణ = వరుణుని; నగరంబున్ = పట్టణమున; నుండి = నుండి; విడిపించి = విడుదలచేయించి; తెచ్చిన = తీసుకొచ్చిన; వృత్తాంతబంతయు - వృత్తాంతంబు = విషయము; అంతయున్ = సమస్తము; బంధువులకెఱింగించిన - బంధువుల = చుట్టముల; కున్ = కు; ఎఱింగించినన్ = తెలుపగా; వారలు = వారు; కృష్ణుండీశ్వరుండని - కృష్ణుండు = కృష్ణుడు; ఈశ్వరుండు = భగవంతుడు; అని = అని; తలంచిరఖిలదర్శనుండీశ్వరుండును - తలంచిరి = భావించిరి; అఖిలదర్శనుండు = కృష్ణుడు {అఖిలదర్శనుడు - సర్వమును సాక్షిగా చూచుచుండువాడు, విష్ణువు}; ఈశ్వరుండు = కృష్ణుడు {ఈశ్వరుడు - సర్వనియామకుడు, విష్ణువు}; వారలతలంపెఱింగి - వారల = వారి యొక్క; తలంపు = భావన; ఎఱింగి = తెలిసి; వారి = వారి యొక్క; కోరిక - కోరికన్ =

కోరికను; సఫలంబుచేయుదునని - సఫలంబుచేయుదును = తీర్చెదను; అని = అని; వారినందఱి - వారిన్ = వారిని; అందఱిన్ = అందరిని; బ్రహ్మహ్రదంబున - బ్రహ్మ = బ్రహ్మ అనెడి, గొప్ప; హ్రదంబునన్ = మడుగునందు; ముంచి = మునగజేసి; యెత్తి - ఎత్తి = పైకితీసి.

10.1-961-ఆ.| ప్రకృతిఁగామకర్మ - ప్రకృతిన్ = మాయలోపడి; కామ = కోరికలు; కర్మ = కర్మములుచేయుటలో; పరవశమై - పరవశము = లోబడుట; ఐ = చెంది; యుచ్చ - ఉచ్చ = ఉత్తమ; నీచ = అధమ; గతులఁబొంది - గతులన్ = పునర్జన్మలమార్గమును; పొంది = చెంది; నెఱయ - నెఱయన్ = నిండుగా; భ్రమసి = భ్రమలోపడిపోయి; తిరుగుచున్న = సంచరించుచున్నట్టి; జనము = వారు; తెలియనేరరు - తెలియనేరరు = తెలిసికొనలేరు; నిజగతి - నిజ = తము; గతిన్ = పొందబోవు స్థితి; విశేషమీ - విశేషము = ఎట్టిదని; ఈ = ఈ యొక్క; జగంబునందు - జగంబున్ = లోకము; అందున్ = లో.

10.1-962-మ.| అని = అని; చింతించి = ఆలోచించి; దయాళుఁడైన - దయాళుడు = దయగలవాడు; ఐన = అయిన; హరి = కృష్ణుడు; మాయాదూరమై - మాయా = ప్రకృతిని; దూరము = మీరినది; ఐ = అయ్యి; జ్యోతి = ప్రకాశవంతమైనది; యై - ఐ = అయ్యి; యనిరూప్యంబయి - అనిరూప్యంబు = నిరూపించరానిది; అయి = ఐ; సత్యమై - సత్యము = నాశరహితమైనది {సత్యము - సర్వకాలసర్వావస్థలందు మార్పులేనిది}; ఐ = అయ్యి; యెఱుకయై - ఎఱుక = జడరహితమైనది; ఐ = అయ్యి; యానందమై - ఆనందము = నిర్విషయానందమైనది; ఐ = అయ్యి; బ్రహ్మమై - బ్రహ్మము = సర్వపరిపూర్ణమైనది {బ్రహ్మము - దేశకాలవస్తువులచే విభాగింపరానిది}; యనఘాత్ముల్ - అనఘాత్ముల్ = పాపరహితులు; గుణనాశమందుఁగను - గుణ = త్రిగుణాత్మకప్రకృతి; నాశము = నశించిన; అందున్ = పిమ్మట; కను = కనుగొనెడి; నిత్యాత్మీయలోకంబు - నిత్య = శాశ్వతమైనది {నిత్యాత్మీయలోకము - శాశ్వతమైనట్టి తనది (విష్ణునిది) అయినట్టి లోకము వైకుంఠము}; ఆత్మీయ = తనదైన; లోకంబున్ = లోకమును, వైకుంఠము; గ్రక్కునఁజూపెంగరుణార్ద్రచిత్తుఁడగుచున్ - గ్రక్కునన్ = చటుక్కున; చూపెన్ = కనబరచెను; కరుణా = దయారసముచేత; ఆర్ద్ర = కరిగిన; చిత్తుడు = మనసు కలవాడు; అగుచున్ = ఔతు; గోపాలక = యాదవుల; శ్రేణికిన్ - శ్రేణి = సమూహమున; కిన్ = కు.

10.1-963-వ.| ఇట్లు = ఈ విధముగ; హరి = కృష్ణుడు; మున్నక్రూరుండు - మున్ను = ఇంతకు పూర్వము; అక్రూరుండు = అక్రూరుడు; పొందిన = దర్శించగలిగిన; లోకమంతయుంజూపి - లోకము = పుణ్యాలోకము; అంతయున్ = ఎల్లను; చూపి = కనబరచి; బ్రహ్మలోకంబునుంజూపినంజూచి - బ్రహ్మలోకంబున్ = బ్రహ్మదేవునిలోకమును; చూపినన్ = కనబరచగా; చూచి = చూసి; నందాదులు - నంద = నందుడు; ఆదులున్ = మున్నగువారు; పరమానందంబునుంబొంది - పరమ = నిరతిశయ; ఆనందంబున్ = ఆనందమును; పొంది = పొంది; వెఱఁగుపడి - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; హంసస్వరూపకుండైన - హంస = పరమాత్మ; స్వరూపకుండు = స్వరూపమైనవాడు; ఐన = అయినట్టి; కృష్ణునింబొడగని - కృష్ణునిన్ = కృష్ణుని; పొడగని = కనుగొని; పొగడి = స్తుతించి; పూజించిరంత - పూజించిరి = అర్చించిరి; అంత = అప్పుడు.

10.1-964-చ.| **కలువలమేలి** - కలువల = కలువపూలకు; మేలి = మంచి, అనుకూలమైన; కందువలు = సమయములు; కాముని = మన్మథుని; కయ్యపు = యుద్ధ; నేలలున్ = భూములు; **విరక్తులుదలడించు** - విరక్తులు = వైరాగ్యమార్గులకు; తలడించు = అయిష్టములుకనబడెడి; వేళలు = సమయములు; చకోరక = చకోర పక్షుల; పంక్తుల = బారులకు; **భోగకాలముల్** - భోగ = సుఖములుకలిగెడి; కాలముల్ = సమయములు; చెలువలు = స్త్రీలు; సైరణల్ = నిబ్బరములు; విడిచి = వదలివేసి; **చిక్కుతఱుల్** - చిక్కు = ప్రియులకుచిక్కెడి; తఱుల్ = సమయములు; **ఘనచంద్రచంద్రికా** - ఘన = చిక్కటి; చంద్ర = చంద్రుని; చంద్రికా = వెన్నెలలచేత; జ్వలిత = ప్రకాశింపజేయబడిన; దిశల్ = దిక్కులు కలవి; **శరన్నిశలు** - శరత్ = శరదృతువునందలి; నిశల్ = రాత్రులు; జారక = వ్యభిచారులకు; **దుర్దశలయ్యెనయ్యెడన్** - దుర్దశలు = దురవస్థలు; అయ్యెన్ = కలిగెను; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు.

10.1-965-ఆ.| **కామతంత్రటీక** - కామతంత్ర = కామశాస్త్రమునకు; టీక = వ్యాఖ్యానమువంటిది; **కలువలజోక** - కలువల = కలువపూలను; జోక = వికసింపజేయునది; **కందర్పుడాక** - కందర్పు = మన్మథుని; డాక = విజృంభణము కలది; **విటులతాల్మిపోక** - విటుల = జారుల యొక్క; తాల్మి = ఓర్పు; పోక = నశింపజేయునది; **చకితచక్రవాక** - చకిత = భ్రమసంభ్రమముపొందిన; చక్రవాక = చక్రవాక పక్షులు కలది; **సంప్రీతజనలోక** - సంప్రీత = సంతోషింపజేయబడిన; జన = ప్రజల; లోక = సమూహములు కలది; **రాకవచ్చె** - రాక = నిండుపున్నమి; వచ్చెన్ = వచ్చినది; **మేలురాక** - మేలు = మంచి; రాక = కలుగుట; **యగుచు** - అగుచున్ = ఔతు.

10.1-966-క.| పతి = భర్త; తన = తన యొక్క; **కరముల** - కరములన్ = చేతులతో; కుంకుమ = కుంకుమమును; సతి = భార్య యొక్క; **మొగముననలఁదు** - మొగమునన్ = ముఖమునందు; అలదు = రాసెడి; **భంగి** - భంగిన్ = విధమున; సముదయ = చక్కగాఉదయించెడి; **వేళాంచితకరరాగమున** - వేళ = సమయమునందలి; అంచిత = చక్కటి; కర = కిరణముల; రాగమునన్ = ఎఱ్ఱదనముతో; నిశాపతి = చంద్రుడు {నిశాపతి - రాత్రికాలమునకు అధిపతి, చంద్రుడు}; రంజించెన్ = ఎఱ్ఱగాచేసెను; నరేంద్ర = రాజా; **ప్రాక్సతి** - ప్రాక్ = తూర్పుదిక్కు అనెడి; సతిన్ = స్త్రీ యొక్క; మొగమున్ = ముఖమును.

10.1-967-సీ.| **విటసేనపై** - విట = వ్యభిచారుల; సేన = దండు, సమూహము; పై = మీద; **దండువెడలెడు** - దండు = దండెత్తి; వెడలెడు = పోయెడి; వలరేని = మన్మథుని {వలఱేడు - రతిపతి, మన్మథుడు}; **గొల్లెనపై** - గొల్లెన = గుడారము; పై = మీది; **హేమకుంభమనఁగఁగాముక** - హేమ = బంగారపు; కుంభము = కలశము; అనగన్ = అనునట్లు; కాముక = కాముకుల యొక్క; ధృతి = ధైర్యము అనెడి; **వల్లికలుద్రెంపనెత్తిన** - వల్లికలున్ = తీగలను; తెంపన్ = తెగగొట్టుటకు; ఎత్తిన = సంధించిన; శంబరాంతకు = మన్మథుని {శంబరాంతకుడు - శంబరాసురుని సంహరించిన వాడు, మన్మథుడు}; చేతి = చేతిలో ధరించిన; **చక్రమనఁగ** - చక్రము = చక్రాయుధము; అనగన్ = అనునట్లు; మారుండు = మన్మథుడు {మారుడు - విరహిజనులను మరణింప చేయువాడు, మన్మథుడు}; **పాంథుల** - పాంథుడు = బాటసారుల {పాంథుడు - పథమున పోవువాడు, బాటసారి}; **మానాటవులుగాల్పఁగూర్చిన** - మాన = మానములు అనెడి; అటవులన్ = ఆడవులను; కాల్పన్ = కాల్చివేయుటకు; కూర్చిన = ఏర్పరచిన; **నిప్పులకుప్పయనఁగ** - నిప్పుల = నిప్పుల యొక్క; కుప్ప = రాశి; అనగన్ =

అనునట్లు; విరహిణీ = విరహమునున్నస్త్రీలనెడి; **మృగమ్ముల** - మృగములన్ = జంతువులను; **వేటాడ** - వేటాడన్ = వేటాడుటకు; **మదనుండుదెచ్చిన** - మదనుండు = మన్మథుడు {మదనుడు - మదింపజేయువాడు, మన్మథుడు}; తెచ్చిన = తీసుకొచ్చిన; **మోహంపుదీమమనఁగ** - మోహంపు = మోహముపుట్టించెడి; దీమము = పెంపుడుజంతువు {దీమము - పశుపక్షులను పట్టుటకు పెంచిన సజాతీయ పశుపక్షులు పెంపుడుజంతువు}; అనగన్ = అనునట్లు.

10.1-967.1-ఆ.| **వింతనునుపుగల్గి** - వింత = కొత్తగానున్న; నునుపు = స్నిగ్ధత్వము; కల్గి = కలిగి ఉండి; **వృత్తమై** - వృత్తము = గుండ్రముగానున్నది; ఐ = అయ్యి; **యరుణమై** - అరుణము = ఎఱ్ఱదనముకలది; ఐ = అయ్యి; **కాంతితోఁజకోరగణములుబ్బఁబొడుపుకొండచక్కిఁబొడిచె** - కాంతి = ప్రకాశము; తోన్ = తోటి; చకోర = చకోర పక్షుల; గణములు = సమూహములు; ఉబ్బన్ = ఉప్పొంగగా; పొడుపుకొండ = ఉదయపర్వతము; చక్కిన్ = వైపు; పొడిచె = ఉదయించెను; **రాకాచంద్రమండలంబు** - రాకా = నిండుపున్నమినాటి; చంద్ర = చంద్రుని; మండలంబు = బింబము; **గగనమండలమున** - గగన = ఆకాశ; మండలమునన్ = భాగమునందు.

10.1-968-వ.| ఇట్లు = ఈ విధముగ; పొడమి = ఉదయించి; **నవకుంకుమాంకిత** - నవ = అప్పుడేపెట్టుకొన్న; కుంకుమ = కుంకుమచేత; అంకిత = అలంకరింపబడిన; **రమాముఖమండలమండనంబై** - రమా = లక్ష్మీదేవి; ముఖమండల = నుదిటి; మండనంబు = అలంకారము; ఐ = అయ్యి; **యఖండంబైన** - అఖండంబు = నిండుకళలుకలది; ఐన = అయిన; **చంద్రమండలంబు** - చంద్ర = చంద్రుని; మండలంబున్ = బింబమును; పొడగని = చూసి; పుండరీకనయనుండు = కృష్ణుడు {పుండరీకనయనుడు - తెల్లతామరల వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; **యమునాతటంబున** - యమునా = యమునానదీ; తటంబునన్ = తీరమునందు; **జగన్మోహనంబుగనొక్క** - జగత్ = లోకములన్నిటికి; మోహనంబుగన్ = మోహముపుట్టించునట్లు; ఒక్క = ఒకానొక; **గీతంబు** - గీతంబున్ = పాటను; **పాడిన** - పాడినన్ = పాడగా; విని = విని; **పరాయత్తచిత్తలై** - పరాయత్త = పరవశమైన; చిత్తలు = మనసు కలవారు; ఐ = అయ్యి; **తత్తఱంబున** - తత్తఱంబున్ = తొట్రుబాటుతో; **ప్రేతలే** - ప్రేతలు = గొల్లభామలు; ఏ = ఎట్టి; **పనులకుంజేతులాడకయు** - పనుల్ = పనులు; కున్ = కు; చేతులాడకయున్ = తోచకుండా ఉండి; **గోవులకుంగ్రేపులవిడువకయు** - గోవుల్ = ఆవుల; కున్ = కు; క్రేపులను = దూడలను; విడువకయు = తాగుటకువదలకపోయి; విడిచి = వదలినచో; **విడిచియునీడకయునీడి** - విడిచియున్ = మళ్ళా వదలుతు; ఈడకయున్ = పితుకక పోయి; ఈడి = పితికినను; **యీడియునీడినపాలు** - ఈడియున్ = మరల పితుకుతు; ఈడిన = పితికిన; పాలు = పాలను; **కాఁపకయుఁగాఁచి** - కాపకయున్ = మరిగించక, కాగబెట్టపోయి; కాచి = మరిగించినచో; **కాఁచియుఁగాఁగిన** - కాచియున్ = మరల మరిగించి; కాగిన = మరిగించబడిన; పాలు = పాలను; **డింపకయు** - డింపకయున్ = పొయ్యిమీంచిదింపకపోయి; డించి = దించినను; డించియు = మరల దించుచు; **డించినపాలు** - డించిన = దించినట్టి; పాలున్ = పాలను; **బాలురకుఁబోయకయుఁబోసి** - బాలుర = పిల్లల; కున్ = కు; పోయకయున్ = తాగుటకు ఇవ్వకపోయి; పోసి = ఇచ్చినచో; **పోసియుఁబతులకుఁబరిచర్యలు** - పోసియున్ = మరల ఇచ్చి; పతుల్ = భర్తల; కున్ = కు; పరిచర్యలు = సేవలు; **చేయకయుఁజేసి** - చేయకయున్ = చేయకపోయి; చేసి =

చేసినను; **చేసియునశనంబులుగుడువకయుఁగుడిచి** - చేసియున్ = మరల చేయుచు; అశనంబులు = ఆహారములు; కుడువకయు = తినకపోయి; కుడిచి = తినినచో; **కుడిచియుఁగుసుమంబులు** - కుడిచియు = మరల తినుచు; కుసుమంబులు = పూలను; **ముడువకయు** - ముడువకయున్ = తలలోపెట్టుకొనకపోయి; ముడిచి = పెట్టుకొనినచో; **ముడిచియుఁదొడవులుదొడగకయుదొడిగి** - ముడిచియున్ = మరలపెట్టుకొనుచు; తొడవులు = ఆభరణములను; తొడగయున్ = ధరించకపోయి; తొడిగి = ధరించినచో; **తొడిగియుగోష్ఠంబుల** - తొడగియున్ = మరల ధరించుచు; కోష్ఠంబుల = పశువులకొట్టముల; **పట్టులనుండకయుఁబాయసంబు** - పట్టులన్ = తరిని; ఉండకయున్ = నిలువకపోయి; పాయసంబు = పరవాన్నములు; **నెఱయ** - నెఱయన్ = చక్కగా; **వండకయునయ్యె** - వండకయున్ = వండకపోయి; అయ్యె = ఆయా; **యెడల** - ఎడల = సమయములందు; **నిలువంబడకయుఁగాటుకలు** - నిలువంబడకయున్ = ఆగకపోయి; కాటుకలు = కంటికి పెట్టుకొనెడికాటుక; **సూటినిడకయుఁగురులు** - సూటిన్ = తిన్నగా; ఇడకయున్ = పెట్టుకొనకపోయి; కురులు = శిరోజములను; **చక్కనొత్తకయుఁగుచంబుల** - చక్కనొత్తకయున్ = దువ్వకొనకపోయి; కుచంబులన్ = స్తనములందు; గంధంబులు = చందనపుపూతలు; **కలయమెత్తకయుఁబయ్యెదలు** - కలయన్ = ఖాళీలేకుండకలియునట్లు; మెత్తకయు = పూసికొనకపోయి; పయ్యెదలు = పైటలు; విప్పి = విప్పుకొని; **కప్పకయు** - కప్పకయున్ = మరల కప్పుకొనకపోయి; **సఖులకుంజెప్పకయు** - సఖుల్ = స్నేహితుల; కున్ = కు; చెప్పకయు = చెప్పకుండ; సహోదరులు = అన్నదమ్ములు; **మగలుమామలు** - మగలు = భర్త; మామలు = భర్త తండ్రులు; మఱందులు = భర్త తమ్ముళ్ళు; **బిడ్డలునడ్డంబుచని** - బిడ్డలు = పిల్లలు; అడ్డంబుచని = అడ్డముగావచ్చి; **నివారింపందలారింపక** - నివారింపన్ = ఆపుతుండగా; తలారింపక = వెనుదిరగక, మరలక; సంచలించి = మిక్కిలి కలతనొంది; పంచభల్లుని = మన్మథుని {పంచభల్లుడు - ఐదు (పూల) బాణములు కలవాడు, మన్మథుడు}; భల్లంబుల = బాణముల యొక్క; **మొల్లంపుజల్లుల** - మొల్లంపు = అధికమైన; జల్లులన్ = వానలాపడుతుండగ; **పెల్లునందల్లడిల్లి** - పెల్లున = అతిశయముచేత; తల్లడిల్లి = తత్తరపడి; డిల్లపడి = డీలాపడిపోయి; **మొగిళ్ళగమి** - మొగిళ్ళ = మబ్బుల; గమి = సమూహమునుండి; వెలువడి = బయటపడి; **యుల్లసిల్లు** - ఉల్లసిల్లు = ప్రకాశించునట్టి; తటిల్లతల = మెరుపుతీగల; పొందున = వలె; **మందగమనలమందగమనంబుల** - మందగమనలు = స్త్రీలు {మందగమన - మెల్లిగా నడచునామె, స్త్రీ}; అమంద = వేగవంతమైన; గమనంబులన్ = నడగలతో; **మంద** - మందన్ = గొల్లపల్లెనుండి; వెలువడి = బయలుదేరి; **గోవిందసందర్శనంబునకుంజనిరి** - గోవింద = కృష్ణుని; సందర్శనంబున్ = చూచుట; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; అప్పుడు = అప్పుడు.

10.1-969-మ.| **తరుణుల్గొందఱు** - తరుణుల్ = స్త్రీలు {తరుణులు - తరుణవయసుకత్తెలు, స్త్రీలు}; కొందఱు = కొంతమంది; **మూలగేహములనుద్దండించి** - మూలగేహములన్ = మూలింటినుండి {మూలగేహము - ప్రధానగృహము?, బహిష్టులైనప్పుడు ఉండెడి మూలగది?}; ఉద్దండించి = దాటి; రారాక = రాలేక; **తద్విరహాగ్నిం బరితాపమొందుచు** - తత్ = అతనినుండి; విరహ = ఎడబాటు అనెడి; అగ్నిన్ = అగ్నిచేత; పరితాపము = సంతాపము, బాధలు; ఒందుచున్ = పొందుతు; **మనోవీథిన్** - మనోవీథిన్ = మనసులందు; విభున్ = ప్రభువును; **మాధవుంబరిరంభంబులు** - మాధవున్ =

కృష్ణుని; పరిరంభంబులు = కౌగలించుకొనుటలు; చేసి = చేసి; జారుఁడనుచున్ - జారుడు = వ్యభిచారి {జారుడు - పరస్త్రీ సంగమము చేయువాడు, వ్యభిచారి}; అనుచున్ = అని; భావించియుంజొక్కి - భావించియున్ = అనుకొనినను; చొక్కి = పరవశలై; పొందిరి = పొందిరి; ముక్తిన్ = మోక్షమును; గుణదేహముల్ - గుణ = త్రిగుణాత్మకమైన, భౌతిక; దేహముల్ = శరీరములను; విడిచి = వదలిపెట్టి; ప్రీతిన్ = సంతోషముతో; బంధనిర్ముక్తలై - బంధ = సంసారికబంధములనుండి; నిర్ముక్తులు = విముక్తులు; ఐ = అయ్యి.

10.1-970-వ.| అనిన - అనినన్ = అనగా; నరేంద్రుండిట్లనియె - నరేంద్రుండు = పరీక్షిన్మహారాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-971-క.| జారుఁడని - జారుడు = విటుడు; అని = అని; కాని = తప్పించి; కృష్ణుఁడు - కృష్ణుడు = కృష్ణుడు; భూరి = అతిగొప్ప; పరబ్రహ్మమనియు - పరబ్రహ్మము = పరమాత్మ; అనియున్ = అని; బుద్ధిఁదలంపన్ - బుద్ధిన్ = మనసునందు, తెలివితో; తలంపన్ = భావించుటకు; నేరరు = సమర్థులుకారు; గుణమయదేహములేరీతిన్ - గుణమయ = త్రిగుణవికారాత్మకమైన; దేహములు = శరీరములను; ఏరీతిన్ = ఏవిధముగా, ఎలా; విడిచిరింతులెఱిఁగింపు - విడిచితిరి = వదలిరి; ఇంతులు = స్త్రీలు; ఎఱిగింపు = తెలుపుము; శుకా = శుకమహర్షి.

10.1-972-వ.| అనిన - అనినన్ = అనగా; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-973-మ.| మును = ఇంతకు పూర్వము; నేఁజెప్పితిఁజక్రికింబగతుఁడై - నేన్ = నేను; చెప్పితిన్ = తెలిపితిని; చక్రి = కృష్ణునికి {చక్రి - చక్రాయుధము కలవాడు, కృష్ణుడు}; కిన్ = కి; పగతుడు = శత్రువు; ఐ = అయ్యి; మూఢుండు = తెలివిమాలినవాడు; చైద్యుండు = శిశుపాలుడు {చైద్యుడు - చేది దేశపు వాడు, శిశుపాలుడు}; పెంపునఁగైవల్యపదంబునొందెఁబ్రియలై - పెంపునన్ = అతిశయముతో; కైవల్యపదంబున్ = పరమపదమును {కైవల్యపదము - కేవలము తానే అగు స్థితి, పరమపదము, మోక్షము}; పొందెన్ = చెందెను; ప్రియలు = ప్రేమించినవారు; ఐ = అయ్యి; పొందంగరాకున్నదే - పొందన్ = పొందుట; రాకున్నదే = సాధ్యముకాదా, అవును; యనఘుండవ్యయుఁడప్రమేయుఁడగుణుండైనట్టి - అనఘుండు = పాపరహితుడు; అవ్యయుడు = నాశరహితుడు; అప్రమేయుడు = ఊహకందనివాడు; అగుణుండు = త్రిగుణాతీతుడు, నిర్గుణుడు; ఐనట్టి = అయినటువంటి; గోవిందమూర్తి = కృష్ణమూర్తి {గోవిందమూర్తి - గో (గోవుల, గోపకుల, జీవుల)కు విందుడు (బంధువు) రూపమైన వాడు, కృష్ణుడు}; నరశ్రేణికి - నర = మానవుల; శ్రేణి = జాతి; కిన్ = కి; ముక్తిదాయియె - ముక్తిన్ = మోక్షమును; దాయియె = ఇచ్చువాడే; సుమీ = సుమా; తెల్లంబు = ఇది స్పష్టమైనది; భూవల్లభా = రాజా {భూవల్లభుడు - భూమి (రాజ్యమున)కు వల్లభుడు (భర్త) రాజు}.

10.1-974-ఆ.| భాంధవముననైనఁబగనైన - భాంధవమున = బంధుత్వముచేత; ఐనన్ = అయినను; పగన = శత్రుత్వముచేత; ఐనన్ = అయినను; వగనైనఁబ్రీతినైనఁబ్రాణభీతినైన - వగన్ = చింతచేత; ఐనన్ = అయినను; ప్రీతిన్ = ప్రేమచేతను; ఐనన్ = అయినను; ప్రాణభీతి = అతిమిక్కిలి భయముచేత; ఐనన్ = అయినను; భక్తినైన - భక్తి = భక్తిచేతను; ఐనన్ = అయినను; హరికిఁబరతంత్రులై - హరి = విష్ణుమూర్తి; కిన్ = కి; పరతంత్రులు = లగ్నమైనవారు; ఐ = అయ్యి; యుండు - ఉండు = ఉండెడి; జనులు = వారు; మోక్షమునకుఁజనుదురధిప - మోక్షము = ముక్తి; కున్ = కు; చనుదురు = వెళ్ళెదరు; అధిప = రాజా.

10.1-975-వ.| అటుగావునఁబరమపురుషుండునజుండును - అటు = ఆ విధముగ; కావునన్ = అగుటచేత; పరమపురుషుండును = శ్రీకృష్ణుని {పరమపురుషుండు - పరమ (ఉత్కృష్టమైన) పురుషుడు (కారణభూతుడు) విష్ణువు}; అజుండును = శ్రీకృష్ణుని {అజుడు - జన్మములేనివాడు, విష్ణువు}; యోగీశ్వరేశ్వరుండునైన - యోగీశ్వరేశ్వరుండును = శ్రీకృష్ణుని {యోగీశ్వరేశ్వరుడు - యోగులలో శ్రేష్ఠులను పాలించువాడు విష్ణువు}; ఐన = అయినట్టి; హరిని = శ్రీకృష్ణుని; సోకిన - సోకిన = తాకునట్టి; స్థావరంబైన - స్థావరంబు = వృక్షాది, అచలభూతము; ఐనన్ = అయినను; ముక్తంబగు - ముక్తంబు = ముక్తిని పొందినది; అగున్ = అగును; వెఱఁగుపడవలవదు - వెఱగుపడ = ఆశ్చర్యపడుట; వలవదు = అక్కరలేదు; యివ్విధంబున - ఈ = ఈ; విధంబున = విధముగా.

10.1-976-క.| ఘనమధుర - ఘన = మిక్కిలి; మధుర = ఇంపైన; గీత = పాట యొక్క; నినదము = ధ్వని; విని = విని; వచ్చిన = వచ్చినట్టి; గోపికలను = గొల్లస్త్రీలను; వీక్షించి = చూసి; నయంబున - నయంబునన్ = మంచిమాటలతో; మేటి = మిక్కలి సమర్థుడు; సుగుణి = సుగుణములు కలవాడు; నేర్పరి = చతురుడు; తన = అతని యొక్క; వాగ్వైభవము - వాక్ = మాటల; వైభవము = అతిశయము; మెఱయఁదగనిట్లనియె - మెఱయన్ = ప్రకాశించునట్లు; తగన్ = చక్కగా; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-977-శా.| మేలా = క్షేమమేనా; మీకు - మీ = మీ; కున్ = కు; భయంబు = ఎలాంటిభయము; పుట్టదుగదా - పుట్టదు = కలుగదు; కదా = కదా; మీ = మీ యొక్క; మందకున్ - మంద = పల్లె; కున్ = కు; సింహ = సింహములు; శార్దూలానేకప - శార్దూల = పెద్దపులులు; అనేకప = ఏనుగులు; ముఖ్యముల్దిరిగెడిన్ - ముఖ్యముల్ = మున్నగునవి; తిరిగెడిన్ = తిరుగుతుంటాయి; దూరంబులేతెంతురే - దూరంబులు = ఇంతేసిదూరములు; ఏతెంతురే = వస్తారా, రారు; యేలా - ఏలా = ఎందుకు; వచ్చితిరీ - వచ్చితిరి = వచ్చారు; ఈ = ఈ యొక్క; నిశా = రాత్రి; సమయమందిచ్చోట - సమయము = వేళ; అందు = లో; ఈ = ఈ; చోటన్ = ప్రదేశమునందు; వర్తింతురే = సంచరించెదరా; చాలుంజాలు = ఇకచాలు; లతాంగులార - లతాంగులారా = అందగత్తెలు {లతాంగులు - లతల వంటి దేహములు కలవారు, స్త్రీలు}; చనుఁడీ - చనుడీ = వెళ్ళిపోండి; సంప్రీతితో - సంప్రీతి = సంతోషము; తోన్ = తోటి; మందకున్ - మంద = వ్రేపల్లె; కున్ = కు.

10.1-978-శా.| **మీరేతెంచిన** - మీరు = మీరు; ఏతెంచిన = వచ్చినట్టి; **జాడఁగానక** - జాడన్ = వివరము; కానక = తెలియక; వగన్ = విచారముతో; మీ = మీ యొక్క; **తల్లులుండండ్రులున్** - తల్లులు = తల్లులు; తండ్రులున్ = తండ్రులు; **మీరాముల్** - మీ = మీ యొక్క; రాముల్ = మగవారు; **మఱదుల్తనూజులు** - మఱదుల్ = మరుదులు; తనూజులు = సంతానము; గురుల్ = పెద్దలు; **మీసోదరుల్బంధువుల్** - మీ = మీ యొక్క; సోదరుల్ = తోడబుట్టినవారు; బంధువుల్ = చుట్టములు; మేరల్ = క్రమములు; మీఱిరి = తప్పిచరించిరి; లేరు = ఇక్కడలేరు; **పోయిరనుచున్** - పోయిరి = వెళ్ళిపోయారు; అనుచున్ = అనుచు; మీ = మీ యొక్క; ఘోష = గొల్లపల్లె; **భూభాగమందేరీతింబరికించిరో** - భూభాగము = ప్రదేశము; అందున్ = లో; ఏ = ఏ; రీతిన్ = విధముగా; పరికించిరో = వెతికిరో; తగవులే = తగినపనులే ఇవి, కావు; **యీ** - ఈ = ఈ యొక్క; **సాహసోద్యోగముల్** - సాహస = తెగువచూపెడి; ఉద్యోగముల్ = ప్రయత్నములు.

10.1-979-చ.| ఇలువడి = మంచినడత; **సున్నచేసి** - సున్నజేసి = పోగొట్టుకొని; **హృదయేశుల** - హృదయేశులన్ = భర్తలను; **సిగ్గులఁజంపి** - సిగ్గులన్ = లజ్జచేత; చంపి = చితికిపోవునట్లు చేసి; **యత్తమామలనెరియించి** - అత్త = భర్తతల్లిని; మామలన్ = భర్తతండ్రిని; ఎరియించి = తపింపజేసి; సోదరుల = తోడబుట్టువుల; **మానముసూఱలుపుచ్చి** - మానమున్ = గౌరవమును; చూఱలుపుచ్చి = కొల్లగొట్టి; తల్లిదండ్రుల = తల్లిదండ్రుల యొక్క; **రుచిమాన్చి** - రుచిన్ = కాంతి; మాన్చి = పోగొట్టి; **బంధులకు** - బంధుల్ = చుట్టముల; కున్ = కు; **రోఁత** - రోత = అసహ్యము; **యొనర్చుచు** - ఒనర్చుచుచు = కలుగజేయుచు; **జారవాంఛలన్** - జార = విటుని యందలి; వాంఛలన్ = కోరికలతో; వలనఱి = విధముతప్పి; **సత్కులాంగనలు** - సత్కుల = మంచి వంశపు; అంగనలు = స్త్రీలు; వత్తురె = ఇలావత్తురా, రారు; లోకులు = ప్రజలు; చూచి = చూసి; మెత్తురే = మెచ్చుకొంటారా,మెచ్చరు.

10.1-980-సీ.| **ప్రాణేశుఁడెఱిఁగినఁబ్రాణంబునకుఁదెగు** - ప్రాణేశుడు = మొగుడు; ఎఱిగినన్ = తెలిసికొన్నచో; ప్రాణంబున = ప్రాణముతీసినంతపని; కున్ = కి; తెగున్ = తెగబడును; **దండించునెఱిఁగిన** - దండించున్ = శిక్షించును; ఎఱిగినన్ = తెలిసినచో; **ధరణివిభుఁడు** - ధరణివిభుడు = రాజు; మామ = మావగారు; **యెఱింగిన** - ఎఱింగినన్ = తెలిసనచో; **మనువెల్లఁజెడిపోవుఁదలవరి** - మనువు = జీవితము; ఎల్లన్ = అంతా; చెడిపోవు = పాడగును; తలవరి = గస్తీతిరుగురాజభటుడు; **యెఱిఁగినఁదగులుజేయు** - ఎఱిగినన్ = తెలిసినచో; తగులు = న్యాయాధికారివద్ద తగవు; చేయు = చేయును; **తల్లిదండ్రులెఱిఁగినఁదలలెత్తకుండుదురేరాలెఱింగిననెత్తిపొడుచునాత్మజులెఱిఁగిననాదరింపరు**- తల్లిదండ్రులు = తల్లిదండ్రులు; ఎఱిగినన్ = తెలిసినచో; తలయెత్తకుండుదురు = తలవొంపులుచెందెదరు; ఏరాలు = తోడికోడలు; ఎఱింగినన్ = తెలిసినచో; ఎత్తిపొడుచు = దెప్పిపొడుచును; ఆత్మజులు = కడుపునపుట్టినవారు; ఎఱింగినన్ = తెలిసినచో; ఆదరింపరు = గౌరవించరు; చూచి = కనుగొని; **బంధువులెఱిఁగిన** - బంధువులు = చుట్టములు; ఎఱిగినన్ = తెలిసినచో; **బహి** - బహిన్ = వెలి, కులబహిష్కరణ; **యొనర్తురితరులెఱిఁగిరేని నెంతయుఁ జుల్కఁగాఁ జూతురిందునందు** - ఒనర్తురు = చేసెదరు; ఇతరులు = పైవాళ్ళు; ఎఱిగిరేని = తెలిసినచో; ఎంతయో = మిక్కిలి; చుల్కనగా = అలక్ష్యముచేసి; చూతురు = తలతురు; ఇందునందు = ఇహపరలములందు.

10.1-980.1-ఆ.| సుఖము = సుఖము; లేదు = లేదు; యశము = కీర్తి; లేదు = లేదు; నిర్భయానందమును = భయరహితానందము; లేదు = లేదు; **జారుఁజేరఁజనదు** - జారున్ = విటును; చేరన్ = దగ్గరకుపోవుట; చనదు = తగినపనికాదు; **చారుముఖికి** - చారుముఖి = స్త్రీకి {చారుముఖి - చారు (చక్కనైన) ముఖి (ముఖము, గుర్తింపు)కలామె, స్త్రీ}; కిన్ = కి.

10.1-981-క.| నడవడి = ప్రవర్తన; **కొఱగాకున్నను** - కొఱగాక = పనికిరానిదిగా; ఉన్నను = ఉన్నప్పటికి; **బడుగైనఁగురూపి** - బడుగు = పేదవాడు; ఐనన్ = అయినను; కురూపి = అందములేనివాడు; **యైనఁబామరుఁడైనన్** - ఐనన్ = అయినను; పామరుడు = పాండిత్యములేనివాడు; ఐనన్ = అయినను; **జడుడైన** - జడుడు = చొరవలేనివాడు; ఐనన్ = అయినను; రోగి = వ్యాధిగ్రస్థుడు; **యైనను** - ఐనను = అయినను; విడుచుట = వదలివేయుట; **మర్యాదగాదు** - మర్యాద = తగినపని; కాదు = కాదు; **విభునంగనకున్** - విభున్ = భర్తను; అంగన = స్త్రీ; కున్ = కి.

10.1-982-చ.| ఇది = ఇది; **యమునానదీజలసమేధిత** - యమునానదీ = యమునానది యొక్క; జల = నీటివలన; సమేధిత = పెరిగిన; పాదప = చెట్లు; పల్లవ = చిగుళ్ళు; **ప్రసూనదళ** - ప్రసూన = పూలతో; దళ = ఆకులతో; **విరాజితంబగు** - విరాజితంబు = విలసిల్లెడిది; అగు = ఐన; వనంబు = అడవి; **మనంబుల** - మనంబులన్ = చిత్తములందు; మేరదప్పెనో = వైకల్యముకలిగెనా ఏమి; **పొదిఁగిటనేడ్చు** - పొదిగిటన్ = చంకలో; ఏడ్చు = రోదిస్తున్న; **బిడ్డలకుఁబోయుఁడు** - బిడ్డలు = పిల్లల; కున్ = కు; పోయుడు = పట్టండి; **పాలు** - పాలున్ = పాలను; విడుండు = వదలండి; **లేఁగలన్** - లేగలన్ = దూడలను; మొదవులకున్ = పాడియావులకు; **నిజేశ్వరుల** - నిజ = మీ; ఈశ్వరులన్ = భర్తలను; **ముద్దియలార** - ముద్దిలయలార = ఓ ముగ్దలు; **భజింపుఁడొప్పుగన్** - భజింపుడు = సేవించండి; ఒప్పుగన్ = చక్కగా.

10.1-983-చ.| వనితలు = ఓ ఇంతులు; **నన్నుంగోరి** - నన్నున్ = నన్ను; కోరి = కలియగోరి; **యిట** - ఇటన్ = ఇక్కడకు; **వచ్చితిరింతఁగొఱంత** - వచ్చితిరి = వచ్చినారు; ఇంతన్ = ఇంతవరకు; కొఱంత = అకార్యము, తక్కువైనది; లేదు = కాదు; **మేలొనరె** - మేలు = మంచి; ఒనరెన్ = జరిగినది; సమస్త = ఎల్ల; **జంతువులునోలిఁబ్రియంబులుగావె** - జంతువులున్ = జీవులు; ఓలిన్ = తప్పక; ప్రియంబులు = ఇష్టమైనవి; కావె = కావా, అగును; **నాకునైనను** - నా = నా; కున్ = కు; ఐనను = అయినప్పటికిని; **నిలువంగఁబోలదు** - నిలువంగన్ = ఇక్కడ ఉండిపోవుట; పోలదు = తగదు; సనాతన = పూర్వ; **ధర్మములాఁడువారికింబెనిమిటులన్** - ధర్మములున్ = సంప్రదాయములు; ఆడువారికిన్ = స్త్రీలకు; పెనిమిటులన్ = భర్తలను; భజించుటలు = సేవించుట; పెద్దలు = పెద్దలు; **చెప్పుచునుందురెల్లెడన్** - చెప్పుచునుందురు = చెప్తుంటారు; ఎల్లెడలన్ = ఎల్లప్పుడు.

10.1-984-క.| **ధ్యానాకర్ణన** - ధ్యాన = నన్ను ధ్యానించుటచే; ఆకర్ణన = నాకథలు వినుటచే; దర్శన = నన్ను చూచుటచే; **గానంబుల** - గానంబులన్ = నా గుణములు పాడుటచే; నా = నా యొక్క; **తలంపుగలిగినఁజాలుంబూనెదరు** - తలంపు = భావన; కలిగినన్ = కలిగి ఉన్నచో; చాలున్ = సరిపోవును; పూనెదరు = పొందెదరు; **కృతార్థత్వము** - కృతార్థత్వమున్ =

ధన్యతను; మానవతుల్ = ఇంతులు {మానవతులు - మానము (శీలము) కల స్త్రీలు}; **చనుఁడు** - చనుడు = వెళ్ళండి; మరలి = వెనుదిరిగి; **మందిరములకున్** - మందిరముల్ = ఇళ్ళకు; కున్ = కు.

10.1-985-వ.| అనిన = అని చెప్పగా; విని = విని.

10.1-986-సీ.| **విరహాగ్ని** - విరహ = ఎడబాటు అనెడి; అగ్ని = అగ్ని; **శిఖలతో** - శిఖల = మంటల; తోన్ = తో; వెడలు = వెలివడు; **నిట్టూర్పుల** - నిట్టూర్పులన్ = నిట్టూర్పులు; **ముమ్మరంబులఁగంది** - ముమ్మరంబులన్ = అతిశయములవలన; కంది = ఎఱ్ఱగాకందిపోయి; **మోములెండఁగన్నుల** - మోములు = ముఖములు; ఎండన్ = ఎండిపోగా; కన్నులన్ = కళ్ళమ్మట; వెడలెడి = కారెడి; **కజ్జలధారలఁగుచ** - కజ్జల = కాటుకకలిసిన కన్నీటి; ధారలన్ = ధారలతో; కచ = స్తనములందలి; **కుంకుమంబులుగ్రుస్సి** - కుంకుమంబులు = కుంకుమపూతలు; క్రుస్సి = కరగిపోయి; **పాఱఁజెక్కులఁజేర్చిన** - పాఱన్ = ప్రవహించగా; చెక్కులన్ = చెక్కిళ్ళను; చేర్చిన = తాకుతుపెట్టుకొన్న; చేతుల = చేతుల యొక్క; **వేఁడిమి** - వేడిమిన్ = వేడివలన; **మోముఁదమ్ముల** - మోమున్ = ముఖములు అనెడి; తమ్ముల = పద్మముల; మేలి = మేలైనట్టి; మురువు = వికసము; **డిందఁబొరిఁబొరిఁబుంఖానుపుంఖంబులై** - డిందన్ = అణగిపోగా; పొరిబొరిన్ = పరంపలుగా; పుంఖానుపుంఖంబులు = అనేకములు; ఐ = అయ్యి; **తాఁకు** - తాకు = తగిలెడి; **మదనుకోలల** - మదను = మన్మథుని; కోలలన్ = బాణముల వలన; **ధైర్యమహిమ** - ధైర్య = నిబ్బరముల; మహిమ = గొప్పదనము; **వెడల** - వెడలన్ = తొలగిపోగా.

10.1-986.1-తే.| **దుఃఖభరమున** - దుఃఖ = దుఃఖము యొక్క; భరమునన్ = అతిశయములచేత; **మాటలుదొట్రుపడఁగఁబ్రియములాడని** - మాటలున్ = మాటలు; తొట్రుపడగన్ = తడబడగా; ప్రియములు = ప్రియభాషణములు; ఆడని = పలుకకున్నట్టి; **ప్రియుఁజూచి** - ప్రియున్ = ఇష్టుడైనకృష్ణుని; చూచి = చూసి; బెగ్గడిల్లి = భయపడి; చరణములు = పాదములను; **నేల** - నేలన్ = నేలమీద; వ్రాయుచు = రాస్తూ; **సంభ్రమమునఁగాంతలెల్లను** - సంభ్రమమున = తొట్రుపాటుతో; కాంతలు = స్త్రీలు; ఎల్లను = అందరు; **వగలనాక్రాంతలగుచు** - వగలన్ = విచారములతో; ఆక్రాంతలు = ఆక్రమింపబడినవారు; అగుచు = ఔతు.

10.1-987-వ.| **ఇట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-988-మ.| **అకటా** - అకట = అయ్యో; నమ్మితి = నమ్మినామునిన్ను; మేము = మేము; **క్రూరుఁడన** - క్రూరుడు = దయలేనివాడు; అనన్ = అనుట; **నిన్నర్హంబె** - నిన్నున్ = నిన్ను; అర్హంబె = తగినదే; మా = మా యొక్క; **యిండ్లలో** - ఇండ్ల = నివాసముల; లోన్ = అందు; సకల = సమస్తమైన; **వ్యాప్తుల** - వ్యాప్తులన్ = పనులను; డించి = విడిచిపెట్టి; నీ = నీ; **పదసరోజాతంబులర్చింపఁజిక్కక** - పద = పాదములనెడి; సరోజాతంబులన్ = పద్మములను; అర్చింపన్ = పూజించుటకు; చిక్కకన్ = విడువక; **యేతెంచితిమీశుఁడాఢ్యుఁడవు** - ఏతెంచితిమి = వచ్చితిమి; ఈశుడ =

భగవంతుడవు; ఆఢ్యుడవు = శ్రేష్ఠుడవు; **మోక్షాసక్తులంగాచు** - మోక్షాసక్తులన్ = ముక్తికోరువారిని; కాచు = కాపాడు; **పోలికఁగావందగుగావవే** - పోలికన్ = విధముగనే; కావన్ = కాపాడుటకు; తగున్ = తగినది; కావవే = కాపాడుము; **విడువ** - విడువన్ = వదలివేయుట; మేలే = మంచిపనా, కాదు; కాంతలన్ = స్త్రీలను; భ్రాంతలన్ = భ్రమపొందినవారిని.

10.1-989-మ.| పతులన్ = భర్తలను; **బిడ్డల** - బిడ్డలన్ = కన్నపిల్లలను; బంధులన్ = బంధువులను; **సతులకుంబాటించుటే** - సతుల్ = ఇల్లాండ్రు; కున్ = కు; పాటించుటే = ఆదరించుట; **ధర్మపద్ధతి** - ధర్మ = ధర్మబద్దమైన; పద్ధతి = విధానము; **యౌనంటివి** - ఔన్ = అయఉన్నది అని; అంటివి = అన్నావు; **దేహధారిణులకున్** - దేహధారిణుల్ = జీవులందరి; కున్ = కి; ధర్మజ్ఞ = ధర్మములన్నితెలిసినవాడ; చింతింపుమా = తరచిచూడుము; పతి = భర్త; **పుత్రాదిక** - పుత్ర = పిల్లలు; ఆదిక = మొదలైన; **నామమూర్తివగుచున్** - నామ = పేర్లు; మూర్తివి = రూపమువు కలవాడవు; అగుచున్ = ఔతు; భాసిల్లు = ప్రకాశించెడి; నీ = నీ; **యందుఁదత్పతి** - అందున్ = లో; తత్ = ఆయా; పతి = భర్త; **పుత్రాదిక** - పుత్ర = పిల్లలు; ఆదిక = మున్నగు; వాంఛలన్ = కోరికలను; సలిపి = చేసి; **సంభావించుటన్యాయమే** - సంభావించుట = గౌరవించుట; అన్యాయమే = అధర్మమా, కాదు.

10.1-990-మత్త.| నీ = నీ; పయిన్ = మీద; రతి = ఆపేక్ష; చేయుచుందురు = పెట్టుకొనుచుందుర; నేర్పరుల్ = చతురులు; **సతతప్రియోద్దీపకుండవుగాననెవ్వగదెచ్చు** - సతత = ఎల్లప్పుడు; ప్రియ = ఇష్టులను; ఉద్దీపకుండవు = ప్రాకాశింపజేసెడివాడవు; కాన్ = అగునట్లు; నెర = అధికమైన; వగన్ = విచారములను; తెచ్చు = కలిగించెడి; నాథ = భర్త; **సుతాదులంజూపనేటికి** - సుత = పుత్రులు; ఆదులన్ = మున్నగువారిని; చూపన్ = గుర్తుచేయుట; ఏటికిన్ = ఎందుకు; **మన్మహాశలు** - మత్ = మా యొక్క; మహా = గొప్ప; ఆశలు = కోరికలను; చుట్టి = మడిచేసి; **నీకడనుండఁగాఁబాపనేల** - నీ = నా; కడన్ = వద్ద; ఉండగా = ఉండగా; పాపన్ = దూరముచేయుట; ఏలన్ = ఎందుకు; మదీయ = మా యొక్క; **తాపముఁబాపఁబోలుఁగృపానిధీ** - తాపమున్ = బాధలను; పాపన్ = తొలగించుట; పోలున్ = తగును; కృపానిధీ = దయాసాగరా.

10.1-991-సీ.| నీ = నీ యొక్క; **పాదకమలంబునెమ్మి** - పాద = పాదములనెడి; కమలంబున్ = పద్మములను; నెమ్మిన్ = ప్రీతితో; **డగ్గఱఁగాని** - డగ్గఱన్ = సమీపించుటకు; కాని = కాని; **తరలిపోవంగఁబాదములు** - తరలిపోవగన్ = బయటకెళ్ళుటకు; పాదములున్ = మా కాళ్ళు; రావు = సహకరించవు; నీ = నీ యొక్క; **కరాబ్జంబులు** - కర = చేతులనెడి; అబ్జంబులున్ = పద్మములను; **నెఱినంటితివఁగాని** - నెఱిన్ = నిండుగా; అంటి = తాకి; తివన్ = తీయుటకే; కాని = కాని; తక్కిన = మరే యితరమైన; **పనికి** - పని = పని; కిన్ = కి; **హస్తములు** - హస్తములున్ = మా చేతులు; చొరవు = రావు; నీ = నీ; **వాగమృతధార** - వాక్ = మాటలు అనెడి; అమృత = అమృతపు; ధారన్ = ధారను; **నిండఁగ్రోలనెగాని** - నిండన్ = పూర్తిగా; క్రోలనె = తాగుటకే; కాని = కాని; **చెవులన్య** - చెవులు = మా చెవులు; అన్య = ఇతరమైన; **భాషలఁజేరి** - భాషలన్ = మాటలను; చేరి = సమీపించి; వినవు = వినరావు; నీ = నీ యొక్క; **సుందరాకృతి** - సుందర = అందమైన; ఆకృతిన్ = రూపమును; **నియతిఁజూడఁగఁగాని** - నియతిన్ = పూని; చూడగన్ = చూచుటకే; కాని =

కాని; **చూడవన్యంబులఁజూడ్కికవలు** - చూడవు = చూచుటకురావు; అన్యంబులన్ = ఇతరములను; చూడ్కి = కన్నుల; కవలు = జంటలు, రెండుకూడ.

10.1-991.1-ఆ.| **నిన్నెకాని** - నిన్నె = నిన్నుమాత్రమే; కాని = తప్పించి; **పలుకనేరవు** - పలుకన్ = మాటాలాడుటకు; నేరవు = రావు; మా = మా యొక్క; **జిహ్వాలొల్లననుచుఁబలుకనోడవీవు** - జిహ్వాలు = నాలుకలు; ఒల్లను = మిమ్ము అపేక్షింపను; అనుచు = అని; పలుకన్ = చెప్పుటకు; ఓడవు = వెనుదీయవు; ఈవు = నీవు; మా = మా యొక్క; **మనంబులెల్ల** - మనంబులు = మనసులు; ఎల్లన్ = అన్నిటిని; మరపించి = మాయచేసి; **దొంగిలితేమి** - దొంగిలితి = దొంగిలించినావు; ఏమి = ఏమిటి; **చేయువారమింకఁగృష్ణ** - చేయువారము = చేయగలవారము; ఇంకన్ = ఇకను; కృష్ణ = కృష్ణుడా.

10.1-992-చ.| **సిరికినుదార** - సిరి = లక్ష్మీదేవి; కిన్ = కి; ఉదార = మేలైన; **చిహ్నములు** - చిహ్నములున్ = సంతోషచిహ్నములను; చేయు = కలిగించెడి; **భవచ్చరణారవిందముల్** - భవత్ = నీ యొక్క; చరణ = పాదములనెడి; అరవిందముల్ = పద్మములు; సరసిజనేత్ర = పద్మాక్షుడా, కృష్ణుడా; మా = మా యొక్క; తపము = తపస్సుల; **సంపదఁజేరితిమెట్టకేలకున్** - సంపదన్ = కలిమివలన; చేరితిమి = సమీపించితిమి; ఎట్టకేలకున్ = చిట్టచివరకు; **మరలఁగలేము** - మరలగలేము = తిరిగిపోలేము; మా = మా యొక్క; **మగలమాటలనొల్లము** - మగల = భర్తల; మాటలన్ = అధికారములను; ఒల్లము = అంగీకరించము; **పద్మగంధముల్** - పద్మ = కమలముల; గంధముల్ = పరిమళములను; మరగిన = అలవాడుపడిన; **తేఁటులన్య** - తేటులు = తుమ్మెదలు; అన్య = ఇతరమైన; **కుసుమంబుల** - కుసుమంబులన్ = పూలకు; **చెంతనుజేరనేర్చునే** - చెంతను = దగ్గరగా; చేరనేర్చునే = వెళ్ళగలవా, వెళ్ళలేవు.

10.1-993-ఆ.| **సవతులేక** - సవతులు = సరిపోలదగినవారు; లేకన్ = లేకపోయినను; నీ = నీ యొక్క; విశాల = విస్తారమైన; **వక్షస్థలిఁదొళసితోడఁగూడఁదోయజాక్ష** - వక్షస్థలిన్ = వక్షముపైన; తొళసి = తులసి; తోడన్ = తో; కూడన్ = కలిసి; తోయజాక్ష = పద్మాక్షుడా, కృష్ణుడా; **మనుపుమనుచు** - మనుపుము = రక్షింపుము; అనుచున్ = అని; లక్ష్మి = లక్ష్మీదేవి; మాన్యైన = మనోజ్ఞమైన; నీ = నీ యొక్క; పాద = పాదములనెడి; **కమలరజముఁగోరుఁగాదె** - కమల = పద్మములంటిన; రజమున్ = రేణువులను; కోరున్ = కోరుకొనును; కాదే = కదా; కృష్ణ = కృష్ణుడా.

10.1-994-ఉ.| అత్తలు = మా అత్తగార్లు; మామలున్ = మా మామగార్లు; **వగవనాఱడికోడక** - వగవన్ = విచారపడుతుండగా; ఆఱడి = నిందల; కిన్ = కు; ఓడక = వెనుదీయక; నాథులన్ = మా భర్తలను; **శుగాయత్తులఁజేసి** - శుగాయత్తులన్ = శోకమువచ్చినవారిని; చేసి = చేసి; **యిల్వరుసలాఱడిపోవఁగ** - ఇల్వరుసలు = ఇంటిపరువులు; ఆఱడిపోవగన్ = చెడిపోవునట్లు; నీదు = నీ యొక్క; నవ్వులన్ = నవ్వులచేతను; మెత్తని = మృదువైన; మాటలన్ = మాటలచేతను; **మరుఁడు** - మరుడు = మన్మథుడు; మేల్కొని = లేచి; **యేఁచిన** - ఏచినన్ = వేపుకుతినగా; **వచ్చినారమే** - వచ్చినారము = వచ్చితిమి; ఏ = ఎట్టి ఇతరమైన; **పొత్తులనొల్లమో** - పొత్తులను = స్నేహములను; ఒల్లము =

అంగీకరించము; ఓ = ఓ; పురుషభూషణ = కృష్ణుడా {పురుషభూషణుడు - పురుషుల (మిక్కలి సమర్థుల)లో భూషణుడు (శ్రేష్ఠుడు), విష్ణువు}; దాస్యములిచ్చి - దాస్యములు = నిన్నుసేవించుకొనుటలు; ఇచ్చి = ఇచ్చి; కావవే = కాపాడుము.

10.1-995-మ.| మగువల్ = స్త్రీలెవరు; చిక్కరె = ప్రేమతో అధీనులుకారా; తొల్లి = ఇంతకుముందు; వల్లభులకున్ - వల్లభుల = ప్రియమైనవారల; కున్ = కు; మన్నించి = ఆదరించి; తద్వల్లభుల్ - తత్ = ఆయా; వల్లభుల్ = ప్రియులు; మగపంతంబు - మగపంతంబున్ = పౌరుషములను; తలంపరే = చూప తలచరా ఏమిటి; తగులముల్ = మోహములు, లాలసలు; మా = మా; పాలనే = ఎడలనే; పుట్టెనే - పుట్టనే = పుట్టినవా ఏమిటి; మగవారాడెడి - మగవారు = పౌరుషముకలవారు; ఆడెడి = చెప్పెడి; మాటలే = మాటలా ఏమిటి; తగవు = తగినవికావు; నీ = నీ యొక్క; మాటల్ = మాటలు; మనోజాగ్నిచేఁబొగలంజాలము - మనోజ = మన్మథ; అగ్ని = తాపము; చేన్ = తో; పొగలంజాలము = తపింపలేము; కౌఁగలింపుము - కౌగలింపుము = ఆలింగనముచేసికొనుము; మముంబుణ్యంబు - మమున్ = మమ్ములను; పుణ్యంబు = నీకుపుణ్యముంటుంది; పుణ్యాత్మకా = కృష్ణుడా {పుణ్యాత్మకుడు - పరిశుద్ధమైన మనసు కలవాడు, విష్ణువు}.

10.1-996-ఉ.| కుండల = కర్ణాభరణములచేత; దీప్త = ప్రకాశింపజేయబడిన; గండమునుగుంచిత - గండమున్ = చెక్కిళ్ళు కలది; కుంచిత = ఉంగరాలు తిరిగిన; కుంతల = శిరోజములుగల; ఫాలమున్ = నుదురు కలది; సుధా = అమృతముచేత; మండిత = అలంకరింపబడిన; పల్లవాధరము - పల్లవ = చిగురులవంటి; అధరము = పెదవి కలది; మంజుల = మనోజ్ఞమైన; హాస = చిరునవ్వుతోకూడిన; విలోకనంబునై - విలోకనంబున్ = చూపులు కలది; ఐ = అయ్యి; యుండెడు - ఉండెడు = ఉండునట్టి; నీ = నీ యొక్క; ముఖంబుఁగని - ముఖంబున్ = ముఖమును; కని = చూసికూడ; యుండఁగవచ్చునె - ఉండగవచ్చునె = చలింపకుండుటవీలగునా; మన్మథేక్షు - మన్మథ = మన్మథుని యొక్క; ఇక్షు = చెరకుగడ; కోదండ = వింటినుండి; విముక్త = వేయబడిన; బాణముల - బాణములన్ = బాణములవలన; దాసులమయ్యెదమాదరింపవే - దాసులము = సేవకులము; అయ్యెదము = అవుతాము; ఆదరింపవే = ఏలుకొనుము.

10.1-997-సీ.| నీ = నీ యొక్క; యధరామృత - అధర = మోవి యొక్క; అమృత = అమృతపు; నిర్ఝరంబులు - నిర్ఝరంబులున్ = ప్రవాహములు; నేడు = ఇవాళ; చేరి = కూడి; వాతెరలపైఁజిలుకకున్న - వాతెరల = మా అధరముల; పైన్ = మీద; చిలుకకున్నన్ = చిలకరించని యెడల; నీ = నీ యొక్క; విశాలాంతర = అతివిశాలమైన {విశాలము - విశాలాంతరము - విశాలాంతము}; నిర్మల = స్వచ్ఛమైన; వక్షంబుఁగుచకుట్మలంబులఁగూర్పకున్న - వక్షంబున్ = వక్షస్థలమునందు; కుచకుట్మంబులన్ = మా స్తనాగ్రములను; కూర్పకున్నన్ = చేర్చనియెడల; నీ = నీ యొక్క; రమ్యతర = అతిచక్కటి {రమ్యము - రమ్యతరము -రమ్యతమము}; హస్తనీరజాతంబులు - హస్త = చేతులనెడి; నీరజాతంబులు = పద్మములు; చికురబంధంబులఁజేర్పకున్న - చికురు = జుట్టు; బంధంబులు = ముళ్ళయందు; చేర్పకున్నన్ = చేర్చనియెడల; నీ = నీ యొక్క; కృపాలోకననివహంబు - కృపాలోకన = దయావీక్షణముల; నివహంబు =

సమూహములు; మెల్లన = సున్నితముగా; **నెమ్మొగంబుల** - నెఱ = మా నిండైన; మొగంబులన్ = ముఖముల; **మీఁద** - మీద = పైన; నిలుపకున్న = ఉంచనియెడల.

10.1-997.1-ఆ.| నీ = నీ యొక్క; నవీన = సరికొత్త; మాననీయ = మన్నింపదగిన; **సల్లాపంబు** - సల్లాపంబున్ = ముచ్చటలు; **కర్ణరంధ్రదిశలఁగప్పకున్ననెట్లు** - కర్ణ = మా చెవుల; రంధ్ర = కన్నములు; దిశలన్ = వైపు; కప్పకున్నన్ = పరవనియెడల; ఎట్లు = ఏ విధముగ; **బ్రతుకువారమెందుఁజేరెడువారమధిప** - బ్రతుకువారము = జీవించియుండగలము; ఎందున్ = ఎక్కడ; చేరెడువారము = శరణుపొందగలవారము; అధిప = రాజా; **వినఁగఁదగదె** - వినగదగదే = వినవచ్చునకదా; **యాఁడు** - ఆడు = స్త్రీల; **కుయిలు** - కుయలు = విన్నపములు, మొరలు.

10.1-998-మ.| **భవదాలోకన** - భవత్ = నీ యొక్క; ఆలోకన = చూపులనుండి; హాస = చిరునవ్వులనుండి; **గీతజములై** - గీత = పాటలనుండి; జములు = పుట్టినవి; ఐ = అయ్యి; భాసిల్లు = ప్రకాశించెడి; కామాగ్నులన్ = మన్మథతాపములను; **భవదీయాధరపల్లవామృతముచేఁబాఁపందగుంబాఁపవే** - భవదీయ = నీ యొక్క; అధర = పెదవి అనెడి; పల్లవ = చిగురుల యొక్క; అమృతము = అమృతము; చేన్ = చేత; పాపన్ = అణచుట; తగున్ = సరియైనది; పాపవేని = అణచని ఎడల; **వియోగానలహేతి** - వియోగ = విరహము అనెడి; అనల = అగ్ని; హేతి = మంటల; **సంహతులచే** - సంహతుల = సమూహముల; చేన్ = వలన; నీఱై = భస్మమైపోయి; **భవచ్చింతలన్** - భవత్ = నీమీది; చింతలన్ = విచారములతోనే; **భవదంఘ్రిద్వయ** - భవత్ = నీ యొక్క; అంఘ్రి = పాదములు; ద్వయ = రెంటి; **వీథిఁబొందెదము** - వీధి = వైపునకే; పొందెదము = చేరెదము; నీ = నీ యొక్క; పాదంబులాన = పాదములమీద ఒట్టు; ప్రియా = ప్రియుడా.

10.1-999-క.| తరు = చెట్లు (చేతనత్వములేనివి); మృగ = జంతులు (జ్ఞానములేనివి); ఖగ = పక్షులు (స్థిరములేనవి); గో = గోవుల, జీవుల; గణములు = సమూహములు; **కరమొప్పెడు** - కరము = మిక్కలి; ఒప్పెడు = చక్కనైన; **నిన్నుఁగన్నఁగానము** - నిన్నున్ = నిన్ను; కన్నన్ = చూసినను; గానము = నీ పాట; **విన్నంగరఁగి** - విన్నన్ = వినినను; కరగి = రక్తినిపొంది; **పులకించునబలలు** - పులకించున్ = పులకించిపోవును; అబలలు = స్త్రీలు; **కరఁగరె** - కరగరె = అనురక్తితోచొక్కరా; **నినుఁగన్న** - నిన్నున్ = నిన్ను; కన్నన్ = చూసినను; నీదు = నీ యొక్క; గానము = పాటను; విన్నన్ = వినినను.

10.1-1000-సీ.| ఈ = ఈ యొక్క; **పంచబాణాగ్నినేమిటనార్తుము** - పంచబాణ = మన్మథ; అగ్నిన్ = తాపమును; ఏమిటన్ = దేనిచేత; ఆర్తుము = ఉపశమింపగలము; నీ = నీ యొక్క; మంజు = మనోజ్ఞమైన; **వాగ్వృష్టి** - వాక్ = పలుకుల; వృష్టి = జల్లు; **నెగడదేనినీ** - నెగడదేనిన్ = మిక్కలిగాపడని ఎడల; ఈ = ఈ యొక్క; **మన్మథాంబోధినే** - మన్మథ = మన్మథమోహము అనెడి; అంబోధిన్ = సముద్రమును; ఏ = ఏ; **త్రోవఁగడతుము** - త్రోవన్ = రీతిగా; గడతుము = దాటగలము; నీ = నీ యొక్క; దృష్టి = దయావీక్షణము; నావ = తెప్ప; **యై** - ఐ = అయ్యి; **నిలువదేనినీ** - నిలువదేనిన్ = ఉండని ఎడల; ఈ = ఈ యొక్క; **చిత్తజధ్వాంతమే** - చిత్తజ = మన్మథమోహము అనెడి; ధ్వాంతము = అంధకారమును; ఏ

= ఏ; జాడఁజెఱుతుము - జాడన్ = విధముగ; చెఱుతుము = తొలగించగలము; నీ = నీ యొక్క; హాసచంద్రిక - హాస = చిరునవ్వులనెడి; చంద్రిక = వెన్నెల; నిగుడదేనినీ - నిగుడదేనిన్ = చక్కగాప్రసరించనిచో; ఈ = ఈ యొక్క; దర్పకజ్వరమే - దర్పక = మన్మథ; జ్వరమున్ = వేదనను; ఏ = ఏ; భంగినడఁతుము - భంగిన్ = విధముగ; అడతుము = అణచివేయగలము; నీ = నీ యొక్క; నవాధరసుధ - నవ = నవ్యమైన; అధర = పెదవుల; సుధ = అమృతముతో; నింపవేనినెట్లు - నింపవేనిన్ = నిండింపనిచో; ఎట్లు = ఏ విధముగ.

10.1-1000.1-ఆ.| నిర్వహింతుమేలాగు - నిర్వహింతుము = తట్టుకొనగలము; ఏలాగు = ఏమిటి; మాలాగు = మాగతి; కరుణ - కరుణన్ = దయ; చేయవేనిఁగదియవేని - చేయవేని = చూపనిచో; కదియవేని = దగ్గరకుతీయనిచో; మరుఁడు - మరుడు = మన్మథుడు; నిర్దయుండు = దయలేనివాడు; మననిచ్చునే = మమ్ము బతకనిచ్చునా; యశోదాకుమార = కృష్ణా; యువతిధైర్యచోర - యువతి = యౌవనస్త్రీల; ధైర్య = తాలిమిని, నిబ్బరమును; చోర = దొం

గిలించువాడ.

10.1-1001-క.| అమరులఁగాచిన - అమరులన్ = దేవతలను; కాచిన్ = పాలించిన; హరి = విష్ణుమూర్తి; క్రియఁగమలేక్షణ - క్రియన్ = వలె; కమలేక్షణ = పద్మాక్ష, కృష్ణ; నీవు = నీవు; నేడు = ఇవాళ; కరుణనభయహస్తము - కరుణన్ = దయతో; అభయ = అభయప్రదానమైన; హస్తమున్ = నీ చేతిని; మా = మా యొక్క; యురముల - ఉరములన్ = వక్షస్థలములందు; శిరములఁబ్రమదంబుననిడుము - శిరములన్ = తలలపైన; ప్రమదంబునన్ = సంతోషముకలుగునట్లు; ఇడుము = పెట్టుము; మూర్ఛ = తెలివితప్పుట; పాల్పడకుండన్ - పాలన్ = చెందుటను; పడకుండన్ = పొందకుండగా.

10.1-1002-క.| కట్టా = అయ్యో; తలమునకలునై - తలమునకలున్ = తలకుమించినవి; ఐ = అయ్యి; దట్టపు = చిక్కటి; విరహాగ్ని - విరహ = ఎడబాటు అనెడి; అగ్ని = అగ్ని; శిఖలు - శిఖలున్ = మంటలు; తరుణులనేఁపన్ సెట్టుంబలుకవు - తరుణులన్ = యుతులను; ఏపన్ = వేగించుచుండగా; ఎట్టున్ = ఏ విధముగను; పలుకవు = మాట్లాడవు; చూడవు = చూడవు; కట్టిఁడివిగదా - కట్టిడివి = కఠినుడవు; కదా = కదా; కరుణోదారా = దయమిక్కిలి కలవాడ.

10.1-1003-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; కుసుమశరుని = మన్మథుని; శరపరంపరాపరవశలై - శర = బాణముల; పరంపరా = ఎడతెగకతాకుటచే; పరవశలు = స్వాధీనతతప్పినవారు; ఐ = అయ్యి; యోపికలు - ఓపికలు = నిబ్బరములు; లేక = లేక; పలికిన = పలికినట్టి; గోపికల = గొల్లభామల; దీనాలాపంబులు = మొరలు; విని = వినినను; నవ్వి = నవ్వి; యోగీశ్వరేశ్వరుండైన - యోగీశ్వరేశ్వరుండు = కృష్ణుడు {యోగీశ్వరేశ్వరుడు - మునిశ్రేష్ఠులకు ప్రభువు, విష్ణువు}; ఐన = అయిన; కృష్ణుండాత్మారాముండై - కృష్ణుండు = కృష్ణుడు; ఆత్మన్ = మనసులను; రాముండు = సంతోషపెట్టువాడు; ఐ = అయ్యి; వారలతో - వారల = వారి; తోన్ = తోటి; రమించెనప్పుడు - రమించెన్ = కలిసెను; అప్పుడు = అప్పుడు.

10.1-1004-మ.। **కరుణాలోకములంబటాంచల** - కరుణా = దయతోకూడిన; ఆలోకములన్ = చూపులచేతను; పటాంచలన్ = పమిటచెంగులను; **కచాకర్షంబులన్** - కచ = శిరోజముల; ఆకర్షంబులన్ = లాగుటలచేత; మేఖలా = నడుముల; కర = చేతుల; బాహు = భుజముల; స్తన = కుచములను; **మర్శనంబుల** - మర్శనంబులన్ = స్పృశించుటచేత; **నఖాంకవ్యాప్తులన్** - నఖాంక = గోటితోపెట్టుగుర్తుల; వ్యాప్తులన్ = పరచుటచేత; **నర్మవాక్పరిరంభంబుల** - నర్మ = పరిహాసపు; వాక్ = సంభాషణలు; పరిరంభంబులన్ = ఆలింగనములచేత; **మంజులాధరసుధాపానంబులం గాంతలంగరగించెన్** - మంజుల = మనోజ్ఞమైన; అధరసుధాపానంబులన్ = చుంబనములచేతను {అధరసుధాపానము - పెదవులందలి అమృతమును తాగుట , చుంబనము}; కాంతలన్ = స్త్రీల; కరగించెన్ = మనసులుద్రవింపజేసెను; **రతికేళిఁగృష్ణుడుగృపంగందర్పుఁబాలార్చుచున్** - రతికేళిన్ = మన్మథక్రీడయందు; కృపన్ = దయతో; కందర్పున్ = మన్మథుని; పాలార్చుచున్ = తిరస్కరించుచు.

10.1-1005-క.| **మక్కువ** - మక్కువన్ = ప్రీతితో; వికసిత = వికసించిన; వదనలు = ముఖములు కలవారు; **చక్కఁగఁదనుఁగొల్వ** - చక్కగన్ = బాగుగా; తనున్ = అతనిని; కొల్వ = సేవించగా; **హాసచంద్రికతోడన్** - హాస = చిరునవ్వులనెడి; చంద్రిక = వెన్నెల; తోడన్ = తోటి; మిక్కలి = బాగా; **మెఱసెనుగృష్ణుఁడు** - మెఱసెను = ప్రకాశించెను; కృష్ణుడు = కృష్ణుడు; **చుక్కలగమి** - చుక్కల = నక్షత్రముల; గమిన్ = సమూహము; **నడిమి** - నడిమిన్ = మధ్యన; **పూర్ణసోముని** - పూర్ణ = నిండు; సోముని = చంద్రుని; భంగిన్ = వలె.

10.1-1006-ఆ.| **సతులుదన్నుఁబాడ** - సతులు = స్త్రీలు; తన్ను = అతనిని; పాడన్ = కీర్తించుచుండగా; **సంప్రీతినాడుచునఱుతనున్న** - సంప్రీతిన్ = మిక్కిలి ఇష్టముతో; ఆడుచున్ = నాట్యములుచేయుచు; అఱుతన్ = మెడలో; ఉన్న = ఉన్నట్టి; **వైజయంతితోడ** - వైజయంతి = వైజయంతి అనెడి మాల; తోడన్ = తోటి; వనజలోచనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; **వనభూషణుండయ్యె** - వన = అడవికి; భూషణుండు = అలంకారమైనవాడు; అయ్యెన్ = అయ్యెను; **యువతిజనశతంబులోలిఁగొలువ** - యువతి = యౌవనస్త్రీల; శతంబు = నూర్గురు (అనేకులు); ఓలిన్ = చక్కగా; కొలువన్ = సేవింపగా.

10.1-1007-ఉ.| చిక్కక = దొరకకుండ; **యీశుఁడై** - ఈశుడు = న్యామకుడు; ఐ = అయ్యి; **యెదిరిఁజిక్కులఁబెట్టెడు** - ఎదిరి = ఎదుటువారిని; చిక్కులన్ = ఇబ్బందులను; పెట్టెడు = పెట్టునట్టి; **మాయలానికింజిక్కి** - మాయలాని = మాయలుచేయువాని; కిని = కి; చిక్కి = లొంగిపోయి; **కృతార్థలై** - కృతార్థలు = ధన్యులు; ఐ = అయ్యి; మరుని = మన్మథుని; **చిక్కులఁజొక్కి** - చిక్కులన్ = తబ్బిబ్బులందు; చొక్కి = పరవశలై; **లతాంగులుండగా** - లతాంగులు = పడతులు {లతాంగి - లత వంటి దేహముకలామె, స్త్రీ}; ఉండగా = ఉండగా; **మక్కువ** - మక్కువన్ = ప్రేమోద్రేకమును; శాంతి = ఉపశమింప; **చేయుటకు** - చేయుట = చేయుట; కున్ = కు; **మన్ననఁజేసి** - మన్నన = ఆదరించుట; చేసి = చేసి; **ప్రసన్నుఁడౌటకుంజక్కననా** - ప్రసన్నుడు = అనుగ్రహించువాడు; ఔట = అగుట; కున్ = చేత; చక్కనన్ = చక్కగా; ఆ = ఆ;

విభుండు = ప్రభువు; గుణశాలి = మంచిగుణములవాడు; **తిరోహితుఁడయ్యెనయ్యెడన్** - తిరోహితుడు = కానరానివాడు; అయ్యెన్ = అయ్యెను; అయ్యెడన్ = అప్పుడు.

10.1-1008-వ.| ఇట్లు = ఈ విధముగ; హరి = కృష్ణుడు; కనుమొఱంగి = అంతర్ధానమై; **చనినఁగరింగానక** - చనినన్ = వెళ్ళిపోగా; కరిన్ = మగ ఏనుగును; కానక = కనుగొనలేక; తిరుగు = సంచరించెడి; కరేణువుల = ఆడ ఏనుగుల; **పెల్లుననుల్లంబులుదల్లడిల్ల** - పెల్లున = వలె; ఉల్లంబులు = మనసులు; తల్లడిల్ల = చలించిపోగా; **వల్లవకాంతలు** - వల్లవ = గోపికా; కాంతలు = స్త్రీలు; తదీయ = అతని; గమన = నడవడిచేత; హాస = చిరునవ్వులచేత; విలాస = ఒయ్యారముచేత; వీక్షణ = చూపులచేత; విహార = వేడుకసంచారములచేత; వచన = మాటలచేత; **రచనానురాగంబులంజిత్తంబులుగోల్పడ** - రచన = కూర్పులచేత; అనురాగంబులన్ = ప్రేమచేత; చిత్తంబులున్ = మనసులు; కోల్పడి = పరాయత్తములై; వివిధ = నానావిధములైన; **చేష్టలకుంబాల్పడి** - చేష్టలు = వర్తనలకు; కున్ = కు; పాల్పడి = పూనుకొని; **తదాత్మకత్వంబున** - తత్ = అతడే; ఆత్మకత్వంబునన్ = తాననుకొనుటచేత; నేననేన = ఎవరికివారు నేనే; **కృష్ణుండనని** - కృష్ణుండను = కృష్ణుడను; అని = అని; **కృష్ణగుణావేశంబులంజరియించుచు** - కృష్ణ = కృష్ణుని యొక్క ; గుణ = గుణములను; ఆవేశంబులన్ = ఆపాదించుకొనుటలవలన; చరియించుచు = సంచరించుచు.

10.1-1009-క.| భూతముల = సకల ప్రాణుల ; **లోనవెలిఁబ్రఖ్యాతుండగునట్టివానిఁగాంతలు** - లోనవెలిన్ = అంతర్బహిరంగములందు; ప్రఖ్యాతుండు = ప్రసిద్ధముగనుండువాడు; అగునట్టి = ఐనట్టి; వానిన్ = అతనిని; కాంతలు = ఇంతులు; **కాళిందీతీర** - కాళిందీ = యమునానదీ; తీర = తీరప్రాంతములందలి; **వనాంతరముల** - వనాంతరములన్ = అడవులలో; భ్రాంతిన్ = భ్రమలోనుండి; **వెదుకంగఁజనిరి** - వెదుకన్ = అన్వేషుంచుటకు; చనిరి = మొదలిడిరి; **పాడుచునధిపా** - పాడుచున్ = పాటలుపాడుతు; అధిపా = రాజా.

10.1-1010-సీ.| పున్నాగ = ఓ పొన్నచెట్టు ; కానవే = చూసావా; **పున్నాగవందితుఁదిలకంబ** - పున్నాగ = పురుషశ్రేష్ఠులచే, మగ ఏనుగుచేత ; వందితున్ = నమస్కరింపబడినవాడు; తిలకంబ = ఓ బొట్టుగ చెట్టు; కానవే = చూసితివా; తిలకనిటలు = తిలకమునుదుటకలవాడు; ఘనసార = ఓ కప్పురపు చెట్టు; కానవే = చూసితివా; **ఘనసారశోభితు** - ఘనసార = మేఘమువంటి కాంతిచే; శోభితున్ = ప్రకాశించువానిని; బంధూక = ఓ మంకెన చెట్టు ; కానవే = చూసితివా; **బంధుమిత్రు** - బంధు = బంధువుల ఎడ ; మిత్రున్ = మిక్కలిస్నేహముగలవాని; మన్మథ = ఓ వెలగచెట్టు; కానవే = చూసితివా; **మన్మాథాకారుని** - మన్మథ = మన్మథుని వంటి ; ఆకారుని = ఆకారము కలవానిని; వంశంబ = ఓ వెదురు పొద ; కానవే = చూసితివా; **వంశధరునిఁజందన** - వంశధరుని = మురళీధరుని; చందన = ఓ గంధపుచెట్టు; కానవే = చూసితివా; **చందనశీతలుఁగుందంబ** - చందన = మంచిగంధమువలె; శీతలున్ = చల్లనివానిని; కుందంబ = ఓ మొల్లచెట్టు; కానవే = చూసితివా; **కుందరదనునింద్రభూజము** - కుందర = మల్లెమొగ్గల వంటి; దనున్ = పండ్లు కలవానిని; ఇంద్ర = ఓ మరువపు; భూజము = చెట్టు.

10.1-1010.1-తే.| కానవే = చూసితివా; **యింద్రవిభవుఁగువల** - ఇంద్ర = ఇంద్రునివంటి; విభవున్ = వైభవముకలవాని; కువల = ఓ రేగు; వృక్షమ = చెట్టు; కానవే = చూసితివా; **కువలయేశుఁబ్రియకపాదప** - కువలయేశున్ = భూమికిప్రభువును; ప్రియక = ఓ కడప; పాదప = చెట్టు; కానవే = చూసితివా; **ప్రియవిహారుననుచుఁగృష్ణుని** - ప్రియ = మనోజ్ఞమైన; విహారున్ = విహారములు కలవాని; అనుచు = అని; కృష్ణుని = కృష్ణుని యొక్క; **వెదకిరయ్యబ్జముఖులు** - వెదకురి = అన్వేషించిరి; ఆ = ఆ యొక్క; అబ్జముఖులు = అందగత్తెలు {అబ్జముఖి - పద్మములవంటి మోములు కలామె, సుందరి}.

10.1-1011-వ.| మఱియును = ఇంకను.

10.1-1012-ఉ.| **నల్లనివాఁడు** - నల్లనివాడు = నల్లనిరంగువాడు,కృష్ణుడు; **పద్మనయనంబులవాఁడుగృపారసంబు** - పద్మనయనంబుల వాడు = పద్మాక్షుడు, కృష్ణుడు; కృపారసంబున్ = దయను; **పైఁజల్లెడువాఁడు** - పైన్ = మీద; చల్లెడువాడు = చిలికెడివాడు; **మౌళిపరిసర్పిత** - మౌళి = సిగ యందు ; పరిసర్పిత = చుట్టబడిన; **పింఛమువాఁడు** - పింఛమువాడు = నెమలిపింఛముగలవాడు; నవ్వు = చిరునవ్వులు; రాజిల్లెడు = ప్రకాశించెడి; **మోమువాఁడొకఁడు** - మోమువాడు = ముఖము కలవాడు; ఒకడు = ఒకానొకడు; **చెల్వల** - చెల్వలన్ = స్త్రీల; **మానధనంబుఁదెచ్చెనో** - మాన = శీలము అనెడి ; ధనంబున్ = సంపదను; తెచ్చెను = దొంగిలించుకొచ్చెను; ఓ = ఓ; **మల్లియలార** - మల్లియలారా = మల్లపూలు; మీ = మీ; **పొదల** - పొదలన్ = పొందలందు; మాటున = దాగుకొని; **లేఁడుగదమ్మ** - లేడు = లేడు; కదా = కదా; అమ్మ = తల్లి; చెప్పరే = చెప్పండి.

10.1-1013-ఉ.| **అంగజునైనఁజూడ** - అంగజున్ = మన్మథుని {అంగజుడు - దేహమున పుట్టువాడు, మన్మథుడు}; ఐనన్ = అయినను; చూడన్ = తననుచూడగానే; **హృదయంగముఁడై** - హృదయంగముడు = మనసుదోచుకున్నవాడు; ఐ = అయ్యి; **కరఁగించువాఁడు** - కరగించువాడు = మోహముపుట్టించువాడు; **శ్రీరంగదురంబువాఁడు** - శ్రీ = లక్ష్మీదేవికి; రంగత్ = రంగస్థలమైన; ఉరంబువాడు = వక్షస్థలము కలవాడు; **మధురంబగు** - మధురంబు = ఇంపైనది; అగు = ఐనట్టి; **వేణురవంబువాఁడు** - వేణు = మురళీ; రవంబువాడు = ధ్వనిచేయువాడు; **మమ్మంగజు** - మమ్మున్ = మమ్ములను; అంగజున్ = మన్మథుని; **పువ్వుఁదూపులకునగ్గము** - పువ్వు = పూల; తూపుల్ = బాణముల; కున్ = కు; అగ్గము = గురి యగునట్లు; **చేసె** - చేసెన్ = చేసెను; లవంగ = ఓ లవంగము చెట్టు; **లుంగనారంగములార** - లుంగ = ఓ పుల్లమాధీఫలముచెట్టు; నారంగములారా = ఓ నారింజ చెట్లు; **మీకడకు** - మీ = మీ; కడ = వద్ద; కున్ = కు; **రాఁడుగదా** - రాడు = రాలేదు; కదా = కదా; **కృప** - కృపన్ = దయ; **యుంచి** - ఉంచి = ఉంచి; చూడరే = చూసిచెప్పండి.

10.1-1014-సీ.| **మానినీమన్మథు** - మానినీ = స్త్రీలకు; మన్మథున్ = మోహముపుట్టించువాడు {మన్మథుడు - మనసును కలత పెట్టువాడు, రతీదేవి భర్త}; **మాధవుఁగానరే** - మాధవున్ = మాధవున్ {మా (లక్ష్మీదేవి) యొక్క భర్త }; **సలలితోదార** - సలలిత = మిక్కిలిమనోజ్ఞమైన; ఉదార = ఉన్నతమైన; **వత్సకములార** - వత్సకములారా = ఓ కొడిసె చెట్టులు;

సలలితోదార - సలలిత = మిక్కలిమనోజ్ఞమైన; ఉదార = మనసుగల; వత్సకవైరిఁగానరే - వత్సక = వత్సకాసురునికి; వైరిన్ = శత్రును; కానరే = చూసితిరా; సుందరోన్నతలతార్జునములార - సుందర = అందమైన; ఉన్నత = ఎత్తైన; లతా = తీగలతోకూడియున్న; అర్జనములారా = ఓ మద్దిచెట్లు; సుందరోన్నతలతార్జునభంజుఁగానరే - సుందర = అందమైన; ఉన్నత = ఎత్తైన; లత = లతలతోకూడియున్న; అర్జువ = మద్దిచెట్లను; భంజున్ = పడగొట్టినవానిని; కానరే = చూడలేదా; ఘనతర = మిక్కలి ఉన్నతమైనవి {ఘనము - ఘనతరము - ఘనతమము }; లసదశోకంబులార - లసత్ = చక్కటి; అశోకంబులారా = ఓ అశోకవృక్షములు; ఘనతరలసదశోకస్ఫూర్తిఁగానరే - ఘనతర = మిక్కిలి ప్రకాశవంతమైన {ఘనము - ఘనతరము - ఘనతమము }; లసత్ = ప్రకాశించునట్టి; అశోక = అధికానందమును; స్ఫూర్తిన్ = తోపించువాడాడైన; నవ్యరుచిర - నవ్య = ఓ తాజా; రుచిర = కాంతులుగల; కాంచనంబులార - కాంచనంబులరా = సంపెంగ పూలు.

10.1-1014.1-ఆ.| నవ్యరుచిరకాంచనకిరీటుఁగానరే - నవ్య = సరికొత్త; రుచిర = కాంతివంతమైన; కాంచన = బంగారపు; కిరీటున్ = కిరీటము కలవానిని; కానరే = చూసితిరా; గహన = అడవి; పదవిఁగురవకంబులార - పదవిన్ = మార్గమున; కురవకంబులారా = ఓ ఎర్రగోరింట చెట్లు; గహనపదవిగురవకనివాసిఁగానరే - గహన = అడవి; పదవిన్ = ప్రదేశములందు; కురవక = ఎర్రగోరింట చెట్లకింద; నివాసిన్ = ఉండువానిని; కానరే = చూసితిరా; గణికలార - గణికలారా = ఓ అడవిమెల్లపూలు; చారు = ఓ అందమైన; గణికలార - గణికలారా = ఆడ ఏనుగులు.

10.1-1015-సీ.| అదె = అదిగో; నందనందనుండంతర్హితుండయ్యెఁబాటలీ - నందనందనుండు = కృష్ణుడు {నందనందనుండు - నందుని కొడుకు, కృష్ణుడు}; అంతర్హితుండు = కనబడకపోయినవాడు; అయ్యెన్ = అయ్యెను; పాటలీ = ఓ పాదిరి; తరులార = చెట్లు; పట్టరమ్మ = వెతికిపట్టుకొనండి; హేలావతులఁగృష్ణ - హేలావతులన్ = విలాసినులను; కృష్ణ = కృష్ణుడా; యేల - ఏల = ఎందుకు; పాసితివని - పాసితివి = దూరమైతివి; అని = అని; యెలేయలతలార - ఐలేయ = ఓ ఏలకి; లతలార = తీగలు; యడుగరమ్మ - అడుగరమ్మ = అడగండి; వనజాక్షుఁడిచటికి - వనజాక్షుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; ఇచటి = ఇక్కడ; కిన్ = కి; వచ్చి = చేరి; డాఁగఁడుగదా - డాగడు = దాక్కోలేదు; కదా = కదా; చూతమంజరులార - చూత = ఓ తియ్యమామిడి; మంజరులార = గుబుర్లు; చూడరమ్మ = చూడండి; మానినీమదనుతో - మానినీ = స్త్రీలను; మదనున్ = మోహింపజేయువాని; తోన్ = తోటి; మారాక - మా = మేము; రాకన్ = వచ్చుటను; యెఱిఁగించి - ఎఱిగించి = తెలిపి; మాధవీలతలార - మాధవీ = ఓ పూలగురివింద; లతలార = తీగెలు; మనుపరమ్మ = కాపాడండి.

10.1-1015.1-ఆ.| జాతిసతులఁబాయ - జాతిసతులన్ = కులాంగనలను; పాయన్ = ఎడబాయుట; నీతియె = ధర్మమేనా; హరికని - హరి = కృష్ణుని {హరి - భక్తుల కష్టములు హరించువాడు, విష్ణువు}; కిన్ = కి; అని = అని; జాతులార = ఓ జాజిపొదలు; దిశలఁజాటరమ్మ - దిశలన్ = నలుదిక్కులను; చాటరమ్మ = చాటించండి; కదళులార = ఓ అరటిచెట్లు; పోయి = వెళ్ళి; కదలించి = బయలుదేరదీసి; శిఖిపింఛ - శిఖి = నెమలి; పింఛ = పింఛము, కుంచె; జూటుఁదెచ్చి - జూటున్ = సిగలోకలవాడు; తెచ్చి = తీసుకొచ్చి; కరుణఁజూపరమ్మ - కరుణన్ = దయతో; చూపరమ్మ = చూపించండి.

10.1-1016-క.| హరి = విష్ణుమూర్తి; **చరణములకుఁబ్రియమై** - చరణముల్ = పాదముల; కున్ = కు; ప్రియము = ఇష్టమైనవి; ఐ = అయ్యి; హరి = విష్ణుమూర్తి; **నిను** - నినున్ = నిన్ను; **మన్నింప** - మన్నింపన్ = ఆదరింపగా; **భద్రమందెడు** - భద్రమున్ = శోభను; అందెడు = పొందెడి; తులసీ = ఓ తులసి చెట్టు; హరి = కృష్ణుడు; నీ = నీ; **దెస** - దెసన్ = వైపునకు; **రాఁడుగదా** - రాడు = రాలేదు; కదా = కదా; హరి = కృష్ణుని; **చొప్పెఱిఁగించి** - చొప్పు = జాడ; ఎఱిగించి = తెలిపి; **శుభమునందింపఁగదే** - శుభమున్ = మేలును; అందింపగదే = కలుగజేయుము.

10.1-1017-తే.| **పొగడఁదగువానిఁగానరే** - పొగడన్ = కీర్తించుటకు; తగు = అర్హతకలిగిన; వానిన్ = వానిని; కానరే = చూసారా; పొగడలార = ఓ పొగడచెట్లు; **యీడెఱుంగని** - ఈడెఱుంగని = సాటివచ్చువారులేని; **విభుఁజూపుఁడీడెలార** - విభున్ = ప్రభువును; చూపుడు = చూపించండి; ఈడెలారా = ఓ కమలాఫల చెట్లు; **మొల్లమగుకీర్తివాఁడేడీ** - మొల్లము = అధికమైనది; అగు = ఐనట్టి; కీర్తి = యశస్సుకలిగిన; వాడు = అతడు; ఏడీ = ఎక్కడ ఉన్నాడు; **మొల్లలార** - మొల్లలార = ఓ మొల్లపొదలు ; **శుకనిగదితునిఁజెపుఁడు** - శుక = శుకమహర్షిచే; నిగదితుని = వర్ణింపబడినవానిని; చెపుడు = ఎక్కడున్నాడో చెప్పండి; **కింశుకములార** - కింశుకములారా = ఓ మోదుగ చెట్లు.

10.1-1018-క.| **తరుణీకుచ** - తరుణీ = ఇంతుల యొక్క; కుచ = స్తనములందలి; **కుంకుమయుత** - కుంకుమ = కుంకుముపువ్వుతో; యుత = కూడిన; **హరికంధరదామగంధమడరెడు** - హరి = కృష్ణుని; కంధర = మెడలోని; దామ = దండ యొక్క; గంధము = సువాసన; అడరెడున్ = వ్యాపించుటచేత; చూడ్కిన్ = చూపులతో; **హరిఁగనిన** - హరిన్ = కృష్ణుని; కనిన = చూసిన; **పగిదిఁదనరెడి** - పగిదిన్ = విధముగ; తనరెడి = అతిశయించెడి; హరిణీ = ఓ ఆడులేడి; హరి = కృష్ణుని; **జాడఁబుణ్యమయ్యెడిఁజెపుమా** - జాడన్ = వివరమును; పుణ్యము = నీకు పుణ్యము; అయ్యెడిన్ = ఉంటుంది; చెపుమా = చెప్పుము.

10.1-1019-క.| కిటి = వరాహావతారుడవు; **యై** - ఐ = అయ్యి; **కౌఁగిటఁజేర్చెను** - కౌగిటన్ = ఆలింగనమున; చేర్చెను = చేసెను; **వటుడై** - వటుడు = వామనావతారుడవు; ఐ = అయ్యి; వర్ధిల్లి = మిక్కిలిపెరిగి; **కొలిచె** - కొలిచెన్ = కొలతవేసెను; **వడిఁగృష్ణుండై** - వడిన్ = వేగముగ; కృష్ణుండు = కృష్ణుడు; ఐ = అయ్యి; **యిటు** - ఇటు = ఇలా; **పదచిహ్నములిడెఁగ్రిందటి** - పద = పాదముల; చిహ్నములు = గుర్తులు; ఇడెన్ = వేసెను; క్రిందటి = పూర్వపు; **బాముననేమి** - బామునన్ = జన్మయందు; ఏమి = ఎలాంటి; **నోచితమ్మ** - నోచితి = నోమునోచినావు; అమ్మ = తల్లి; ధరిత్రీ = భూమాత.

10.1-1020-వ.| **అనుచునున్మత్తచిత్తలై** - అనుచు = అని; ఉన్మత్త = వెర్రెత్తిన; చిత్తలు = మనసులుకలవారు; ఐ = అయ్యి; **తదాత్మకత్వకంబునఁగృష్ణు** - తత్ = అతని యందు ; ఆత్మకత్వంబునన్ = పొందిన మనసులతో; కృష్ణు = కృష్ణుని; **లీలలననుకరించుచు** - లీలలన్ = లీలలను; అనురకరించుచు = పోలినపనులు చేయుచు;

10.1-1021-సీ.| పూతన = పూతన; యై - ఐ = నేనై ఉన్నాననుచు; యొక్క - ఒక్క = ఒకానొక; పొలఁతి - పొలతి = స్త్రీ; చరింపంగ - చరింపంగన్ = వర్తించుచుండగా; శౌరి = కృష్ణుడను {శౌరి - శూరుని మనుమడు, కృష్ణుడు}; యై - ఐ = నేనై ఉన్నాననుచు; యొక - ఒక్క = ఒకానొక; కాంత = స్త్రీ; చన్నుగుడుచు = స్తన్యపానముచేయును; బాలుఁడై - బాలుడు = బాతకృష్ణుడను; ఐ = నేనై ఉన్నాననుచు; యొక - ఒక = ఒకానొక; భామ = స్త్రీ; పాలకునేడ్చుచో - పాలు = పాలు; కున్ = కోసము; ఏడ్చుచున్ = రోదించుచుండగ; బండి - బండిన్ = బండిని; నేనను - నేను = నేనై ఉన్నాను; అను = అనెడి; లేమఁబాఱదన్ను - లేమన్ = స్త్రీని; పాఱదన్ను = పడదన్నును; సుడిగాలినని - సుడిగాలిని = నేను సుడిగాలిని; అని = అని; యొక్క - ఒక్క = ఒకానొక; సుందరిగొనిపోవ - సుందరి = స్త్రీ; కొనిపోవ = తీసుకుపోతుండగ; హరి - హరిన్ = నేను కృష్ణుడను; యని - అని = అని; వర్తించునబ్జముఖియు - వర్తించు = నటించును; అబ్జముఖియు = స్త్రీ; బకుఁడ - బకుడన్ = బకాసురుని; నేనని - నేను = నేనై ఉన్నాను; అని = అని; యొక్క - ఒక్క = ఒకానొక; పడఁతి - పడతి = స్త్రీ; సంరంభింపఁబద్మాక్షుఁడను - సంరంభింప = హడావిడిచేయగా; పద్మాక్షుడన్ = నేను కృష్ణుడను; అను = అనెడి; కొమ్మ = స్త్రీ; పరిభవించునెలమి - పరిభవించున్ = పరాభవించును; ఎలమి = పూని.

10.1-1021.1-ఆ.| రామకృష్ణులింతులిద్దఱుగాఁగ - రామ = బలరాముడుగా; కృష్ణు = కృష్ణుడుగా; ఇంతులు = స్త్రీలు; ఇద్దరు = ఇద్దరు (2); కాగన్ = వలెనటించుచుండగ; గోపవత్స - గోప = కోపాలకులు; వత్స = దూడలు; గణము = సమూహము; కొందఱగుదురసురవైరిననుచునబల - కొందఱు = కొంతమంది; అగుదురు = ఐ వర్తించెదరు; అసురవైరిని = నేను కృష్ణుడను; అనుచు = అని; అబల = స్త్రీ; యొక్కతె - ఒక్కతె = ఒకానొక ఆమె; చీరుఁబసులమనెడి - చీరున్ = పిలుచును; పసులము = మేము పశువులము; అనెడి = అనునట్టి; సతుల - సతులన్ = స్త్రీలను; భరతముఖ్య = పరీక్షిన్మహారాజా {భరతముఖ్యుడు - భరత వంశమునందలి రాజులలో ముఖ్యుడు పరీక్షిత్తు}.

10.1-1022-ఆ.| లోకమెల్లఁగుక్షిలోపలనున్నట్టి - లోకము = జగత్తు; ఎల్లన్ = సమస్తము; కుక్షి = కడుపు; లోన్ = అందు; ఉన్నట్టి = ఉన్నటువంటి; నేను = నేను; మాధవుండ - మాధవుండన్ = కృష్ణుడను; మాతవీవు - మాతవు = తల్లివి; ఈవు = నీవు; చూడుమనుచునొక్క - చూడుము = చూడు; అనుచన్ = అని; ఒక్క = ఒకానొక; సుందరి = స్త్రీ; యొకతెకు - ఒకతె = ఒకామె; కున్ = కు; ముఖముదెఱచి - ముఖము = నోరు; తెఱచి = తెరిచి; చూపు - చూపున్ = చూపించును; ముఖ్యచరిత = పరీక్షిన్మహారాజా {ముఖ్యచరితుడు - ముఖ్య (ఉత్తమమైన) చరితుడు (వర్తన కలవాడు) పరీక్షిత్తు}.

10.1-1023-క.| వెన్నలు = వెన్నముద్దలు; దొంగిలి = దొంగిలించి; తినియెడి = తినెడి; వెన్నుఁడనని - వెన్నుడన్ = కృష్ణుడను; అని = అని; యొకతె - ఒకతె = ఒకామె; నుడువ = చెప్పగా; వేఱొక్కతె = ఇంకొకామె; చేసన్నల - చేతి = చేతులతోచేసెడి; సన్నలన్ = సంజ్ఞలతో; యశోదనంచునుగ్రన్ననఁగుసుమములదండఁగట్టునిలేశా - యశోదన్ = నేను యశోదను; అంచును = అని; క్రన్నన = శీఘ్రముగా; కుసుమముల = పూల; దండన్ = మాలతో; కట్టున్ = కట్టివేయును; ఇలేశా = రాజా {ఇలేశుడు - ఇల (రాజ్యమునకు) ఈశుడు (ప్రభువు) రాజు};

10.1-1024-క.| **కాళియఫణి** - కాళియ = కాళియుని యొక్క; ఫణి = పడగ; **యిది** - ఇది = ఇది; వీరలు = వీరంతా; కాళియఫణి = కాళియుడనుపాము; సతులు = భార్యలు; **మ్రొక్కఁగడఁగిరి** - మ్రొక్కన్ = దండములు పెట్ట ; కడగిరి = ఆరంభించిరి; **నే** - నేన్ = నేను; **గోపాలకుమారుఁడననుచును** - గోపాలకుమారుడను = కృష్ణుడను; అనుచును = అని; **లీలాగతినాడునొక్క** - లీలా = విలాస; గతిన్ = వైఖరితో; ఆడున్ = నాట్యములాడును; ఒక్క = ఒకానొక; లేమ = స్త్రీ; నరేంద్రా = రాజా.

10.1-1025-క.| తరుణులు = యుతులు; **గోపకులందఱు** - గోపకులు = గొల్లలు; అందఱున్ = మీరందరు; **హరిహయుఁడిదె** - హరిహయుడు = ఇంద్రుడు {హరిహయుడు - పచ్చని గుర్రములు కలవాడు, ఇంద్రుడు}; ఇదె = ఇదిగో; **వానగురిసె** - వానన్ = వర్షమును; కురిసెన్ = కురిపించెను; హరి = కృష్ణుడను; **నేనని** - నేను = నేను; అని = అని; భాసుర = ప్రకాశించునట్టి; **చేలాంచలమొక్కతె** - చేలా = చీర; అంచలమున్ = కొంగును; ఒక్కతె = ఒకామె; **గిరినెత్తెదననుచునెత్తుఁగెంగేల** - గిరిన్ = కొండను; ఎత్తెదను = ఎత్తుతాను; అనుచున్ = అని; ఎత్తున్ = పైకెత్తును; కెంగేలన్ = ఎర్రని చేతితో; నృపా = రాజా.

10.1-1026-క.| మీరలు = మీరు; **గోపకులేనసురారిని** - గోపకులు = యాదవులు; ఏన్ = నేను; అసురారిని = కృష్ణుడను; దావాగ్ని = కార్చిచ్చు; **వచ్చెనటు** - వచ్చెన్ = వచ్చినది; అటు = అటుపక్కకి; **చూడకుఁడీ** - చూడకుడీ = చూడకండి; **వారించెదనని** - వారించెదన్ = అడ్డుకొనెదను; అని = అని; **యొక్కతె** - ఒక్కతె = ఒకామె; చేరి = పూని; బయల్ = ఉత్తుత్తునే; కబళనంబు = మింగినట్టు; **చేయు** - చేయున్ = చేయును; నరేంద్రా = రాజా.

10.1-1027-వ.| ఇట్లు = ఈ విధముగ ; **తన్మయత్వంబునగోపసుందరులు** - తన్మయత్వంబునన్ = పరవశత్వముతో; గోపసుందరులు = గొల్లభామలు; **బృందావనంబునంగల** - బృందావనంబనన్ = బృందావనమునందు; కల = ఉన్నట్టి; **తరులతాదుల** - తరులు = చెట్లు; లత = తీగలు, పాదులు; ఆదులున్ = మున్నగువానిని; **హరినడుగుచు** - హరి = కృష్ణుని గురించి; అడుగుచున్ = అడగుతు; **నిరర్గళంబులయిన** - నిరర్గళంబులు = అడ్డులేనివి; అయిన = ఐన; **విపినమార్గంబుల** - విపిన = అడవి; మార్గంబులన్ = దారులమ్మట; సరోజాత = పద్మరేఖ; కేతన = ధ్వజరేఖ; హల = నాగలిరేఖ; **కులిశాంకుశాది** - కులిశ = వజ్రరేఖ; అంకుశ = అంకుశరేఖ; ఆది = మున్నగు; **లక్షణలక్షితంబులై** - లక్షణ = గుర్తులు; లక్షితంబులు = వేయబడినవి; ఐ = అయ్యి; **మనోహరంబులయిన** - మనోహరంబులున్ = మనోజ్ఞమైనవి; అయిన = ఐన; హరి = కృష్ణుని; **చరణంబుల** - చరణంబులు = పాదములను; **చొప్పుఁగని** - చొప్పు = జాడను; తప్పక = అనుమానము లేకుండా; **చెప్పికొనుచుఁదమలోనిట్లనిరి** - చెప్పికొనుడు = ముచ్చటించుకొనుచు; తమలోన్ = వారిలోవారు; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1028-సీ.| **కొమ్మకుఁబువ్వులు** - కొమ్మ = స్త్రీ; కున్ = కోసము; పువ్వులు = పువ్వులను; **కోసినాఁడిక్కడ** - కోసినాడు = కోసెను; ఇక్కడ = ఇక్కడ; మొనసి = పూని; **పాదాగ్రంబు** - పాద = పాదము యొక్క ; అగ్రంబున్ =

ముందుభాగము; **మోపినాఁడు** - మోపినాడు = ఆన్చెను; **సతినెత్తుకొని** - సతిన్ = స్త్రీని; ఎత్తుకొని = ఎత్తుకొని; **వేడ్క** - వేడ్కన్ = వినోదముగ; **జరిగినాఁడిక్కడఁదృణములోఁదోపఁదు** - జరిగినాడు = నడచినాడు; ఇక్కడ = ఇక్కడ; తృణము = గడ్డిసేల; లోన్ = అందు; తోపదు = కనబడదు; తెఱవ = స్త్రీ; జాడ = గుర్తులు; **ప్రియకు** - ప్రియ = ప్రియురాలి; కున్ = కి; **ధమ్మిల్లంబు** - ధమిల్లంబున్ = కొప్పు; **పెట్టినాఁడిక్కడఁగూర్చున్న** - పెట్టినాడు = చుట్టెను; ఇక్కడ = ఇక్కడ; కూర్చున్న = కూర్చుండిన; **చొప్పిదె** - చొప్పు = జాడ; ఇదె = ఇదిగో; **కొమరుమిగులునింతికిఁగెమ్మోవి** - కొమరు = అందము; మిగులు = అతిశయించున్నది; ఇంతి = స్త్రీ; కిన్ = కి; కెంపు = ఎఱ్ఱని; మోవి = పెదవి; **యిచ్చినాఁడిక్కడ** - ఇచ్చినాడు = అందిచ్చెను; ఇక్కడ = ఇక్కడ; **వెలఁది** - వెలది = స్త్రీ; నిక్కిన = పైకినిగిడిన; గతి = జాడ; **విశదమయ్యె** - విశదమయ్యెన్ = స్పష్టమై ఉన్నది.

10.1-1028.1-ఆ.| **సుదతితోడ** - సుదతి = స్త్రీ; తోడన్ = తోటి; **నీరు** - నీరున్ = నీటియందు; **చొచ్చినాఁడిక్కడఁజొచ్చి** - చొచ్చినాడు = ప్రవేశించెను, దిగెను; ఇక్కడ = ఇక్కడ; చొచ్చి = దిగి; **తోవెడలిన** - తోన్ = వెంటనే; వెడలిన = బయటికొచ్చిన; **చోటులమరెఁదరుణిఁగాముకేళిఁదనిపినాఁడిక్కడఁననఁగి** - చోటులు = గుర్తులు; అమరెన్ = ఏర్పడినవి; తరుణిన్ = స్త్రీని; కాముకేళి = మన్మథక్రీడయందు; తనిపినాడు = తృప్తిపరచెను; ఇక్కడ = ఇక్కడ; అణగి = అణిగిపోయి; **పెనఁగి** - పెనగి = కలిసిమెలిసి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **యందమొప్పె** - అందము = విధము; ఒప్పెన్ = చక్కగానున్నది.

10.1-1029-వ.| మఱియును = ఇంకను.

10.1-1030-సీ.| ఒక = ఒకానొక; **యెలనాగ** - ఎలనాగ = స్త్రీ; **చెయ్యూఁదినాఁడిక్కడ** - చెయ్యి = చేతిని; ఊదినాడు = పట్టుకొనెను; ఇక్కడ = ఇక్కడ; **సరసనున్నవి** - సరసన్ = పక్కపక్కన; ఉన్నవి = ఉన్నాయి; నాల్గు = నాలుగు (4); **చరణములునునొక** - చరణములునున్ = పాదములు; ఒక = ఒకానొక; **నీలవేణితోనొదిఁగినాఁడిక్కడ** - నీలవేణి = స్త్రీ; తోన్ = తోటి; ఒదిగినాడు = ఒత్తిగిలెను; ఇక్కడ = ఇక్కడ; మగ = మగవాని; **జాడలోనిదె** - జాడ = జాడ; లోన్ = అందు; ఇదె = ఇదిగో; మగువ = స్త్రీ; జాడ = జాడ; **యొక** - ఒక = ఒకానొక; లేమ = స్త్రీ; **మ్రొక్కిననురివినాఁడిక్కడ** - మ్రొక్కి నన్ = నమస్కరించగా; ఉరివినాడు = ఒడిసిపట్టెను; ఇక్కడ = ఇక్కడ; రమణి = స్త్రీ; మ్రొక్కి న = నమస్కరించిన; చొప్పు = జాడ; **రమ్యమయ్యెనొక** - రమ్యము = అందగించినది; అయ్యెన్ = అయినది; ఒక్క = ఒకానొక; **యింతికెదురుగానొలసినాఁడిక్కడనన్యోన్యముఖములై** - ఇంతి = స్త్రీ; కిన్ = కి; ఎదురుగా = ఎదురుగ; ఒలసినాడు = చేరినాడు; ఇక్కడ = ఇక్కడ; అన్యోన్యముఖములు = ఎదురుబొదురుగా ఉన్న; ఐ = అయ్యి; **యంఘ్రులొప్పెనొకతె** - అంఘ్రులు = పాదములు; ఒప్పెన్ = చక్కగానున్నవి; ఒకతె = ఒకామె.

10.1-1030.1-ఆ.| **వెంటఁదగులనుండక** - వెంటదగులన్ = వెంటపడగా; ఉండక = నిలబడకుండా; **యేగినాఁడడుగుమీఁదఁదరుణి** - ఏగినాడు = వెళ్ళినాడు; అడుగు = పాదముద్రల; మీద = పైన; తరుణి = స్త్రీ; **యడుగులమరెనబలలిరుగెలంకులందు** - అడుగులు = పాదముద్రలు; అమరె = వరసగానున్నవి; అబలలు = స్త్రీలు;

ఇరుగెలంకులు = రెండుపక్కల; అందున్ = అందు; రాఁదిరిగినాఁడాఱు - రాన్ = కూడావస్తుండగా; తిరిగినాడు = సంచరించెను; ఆఱు = ఆరు (6); పదములున్నవమ్మ - పదములున్ = పాదముద్రలు; ఉన్నవి = ఉన్నాయి; అమ్మ = తల్లి; యిచట - ఇచటన్ = ఇక్కడ.

10.1-1031-సీ.| ఈ = ఈ యొక్క; చరణంబులే = పాదములే; యిందునిభానన - ఇందునిభానన = స్త్రీ {ఇందునిభానన - చంద్రుని వంటి మోము కలామె, స్త్రీ}; సనకాది - సనక = సనకుడు; ఆది = మున్నగు; ముని = ఋషుల; యోగ = యోగపు; సరణినొప్పునీ - సరణిన్ = మార్గమున; ఒప్పున్ = చక్కగానుండు; ఈ = ఈ యొక్క; పాదతలములే = అరికాళ్ళే; యెలనాగ - ఎలనాగ = స్త్రీ; శ్రుతివధూసీమంతవీధులఁజెన్ను మిగులునీ - శ్రుతివధూసీమంతవీధులన్ = ఉపనిషత్తులందు {శ్రుతివధూసీమంతవీధులు - శ్రుతి (వేదములు అనెడి) వధూ (స్త్రీ యొక్క) సీమంత (పాపిట) వీధులు (ప్రదేశములు), ఉపనిషత్తులు}; చెన్నుమిగులున్ = మిక్కిలి చక్కగానుండును; ఈ = ఈ యొక్క; పదాబ్జంబులే - పద = పాదములు అనెడి; అబ్జంబులే = పద్మములే; యిభకులోత్తమయాన - ఇభకులోత్తమయాన = ఇంతీ {ఇభకులోత్తమయాన - ఏనుగులన్నిటికన్న ఉత్తమమైన నడక కలామె , స్త్రీ}; పాలేటిరాచూలి - పాలాటిరాచూలి = లక్ష్మీదేవికి {పాలేటిరాచూలి - పాలసముద్రుని రాకుమారి, లక్ష్మీదేవి}; పట్టుకొమ్మ లీ - పట్టుకొమ్మలు = ఆధారములు, నివాసములు; ఈ = ఈ యొక్క; సుందరాంఘ్రులే - సుందర = అందమైన; అంఘ్రులే = పాదములే; యిందీవరేక్షణ - ఇందీవరేక్షణ = సుందరి {ఇందీవరేక్షణ - నల్లకలువల వంటి కన్నులు కలామె, స్త్రీ}; ముక్తికాంతామనోమోహనంబులీ - ముక్తి = మోక్షము అనెడి; కాంతా = స్త్రీ యొక్క; మనస్ = మనసును; మోహనంబులు = మోహము పుట్టించునవి; ఈ = ఈ యొక్క.

10.1-1031.1-ఆ.| యడుగులరజమే - అడుగుల = పాదములంటిన; రజము = ధూళియే; యింతి - ఇంతి = స్త్రీ; బ్రహ్మేశాది - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఈశ = పరమ శివుడు; ఆది = మొదలగు; దివిజవరులు - దివిజ = దేవతా; వరులు = శ్రేష్ఠులు; మౌళి = తలల; దిశలఁదాల్తురనుచుఁగొందఱబలలబ్జాక్షుఁడేగిన - దిశలన్ = పైన; తాల్తురు = ధరింతురు; అనుచున్ = అని; కొందఱు = కొంతమంది; అబలలు = స్త్రీలు; అబ్జాక్షుడు = కృష్ణుడు; ఏగిన = వెళ్ళిన; క్రమముఁగనియునతనిఁగానరైరి - క్రమమున్ = విధమును; కనియున్ = చూసినప్పటికి; అతనిని = అతనిని; కానరు = కనుగొనలేనివరు; ఐరి = అయ్యిరి.

10.1-1032-వ.| అప్పుడు - అప్పుడ = అప్పుడు.

10.1-1033-సీ.| పతుల = భర్తల; దైన్యంబును = దీనత్వమును; భామల = స్త్రీల యొక్క; క్రౌర్యంబుఁజూపుచు - క్రౌర్యంబును = క్రూరత్వమును; చూపుతు = కనబరచుచు; విభుఁడొక్క - విభుడు = కృష్ణుడు; ఒక్క = ఒకానొక; సుదతితోడ - సుదతి = స్త్రీ; తోడన్ = తోటి; విహరింపనది - విహరింపన్ = క్రీడించగా; అది = ఆమె; యెల్ల - ఎల్ల = అందరు; వెలఁదుల - వెలదులన్ = స్త్రీలను; వర్జించి = వదలిపెట్టి; నా = నా; యొద్దనున్నాఁడు - యొద్దన్ = దగ్గర; ఉన్నాడు = ఉన్నాడు; నాథుఁడనుచు - నాథుడు = ప్రభువు; అనుచు = అని; గర్వించి = గర్వముపొంది; రాఁజాలఁగమలాక్ష - రాజాలన్ = రాలేను; కమలాక్ష = పద్మాక్షుడా, కృష్ణుడా; మూఁపుననిడుకొనుమనుఁడునయ్యీశ్వరుండు - మూపునన్ = వీపుమీద;

ఇడుకొనుము = ఎక్కించుకొనుము; అనుడున్ = అనగా; ఆ = ఆ; ఈశ్వరుండు = కృష్ణుడు; మొఱఁగి - మొఱగి = కనుమొరగి; పోయినఁదాపమునుబొంది - పోయినన్ = వెళ్ళిపోగా; తాపమును = విచారమును; పొంది = పొంది; యో - ఓ = ఓ; కృష్ణ = కృష్ణుడా; యెక్కడఁజనితి - ఎక్కడన్ = ఎక్కడకు; చనితి = వెళ్ళిపోతివి; ప్రాణేశ - ప్రాణేశా = నా ప్రాణనాథా; రమణ - రమణి = ప్రియుడా.

10.1-1033.1-తే.| నీకు - నీ = నీ; కున్ = కు; వరవుడనయ్యెద - వరవుడు = దాసురాలను; అయ్యెదన్ = అయ్యి ఉండెదను; నిలువుమనుచు - నిలువుము = ఆగుము; అనుచున్ = అని; వగవఁగొందఱు - వగవన్ = విచారించగా; కొందఱు = కొంతమంది; కాంతలా - కాంతలు = స్త్రీలు; ఆ = ఆ యొక్క; వనితఁజూచి - వనితన్ = స్త్రీని; చూచి = చూసి; వరుఁడు - వరుడు = విభుడు; మన్నింప - మన్నింపన్ = ఆదరించగా; గర్వించి = గర్వముచెంది; వనజనేత్ర = ఇంతి {వనజనేత్ర - పద్మాక్షి, స్త్రీ}; చిక్కె - చిక్కెన్ = చిక్కిపోయినది; నేఁడని - నేడు = ఇవాళ; అని = అని; వెఱఁగునుజెందిరపుడు - వెఱగును = ఆశ్చర్యమును; చెందిరి = పొందిరి; అపుడు = ఆ సమయమునందు.

10.1-1034-వ.| మఱియును = ఇంకను.

10.1-1035-సీ.| ఈ = ఈ యొక్క; పొదరింటిలోనిందాఁకఁగృష్ణుండు - పొదరింటి = గుబురుపొద; లోన్ = అందు; ఇందాక = కొంతసమయముముందు; కృష్ణుండు = కృష్ణుడు; నాతోడ - నా = నా; తోడన్ = తోటి; మన్మథనటనమాడె నియ్యోలమగు - మన్మథనటన = మదనక్రీడ; ఆడెన్ = ఆడెను; ఈ = ఈ యొక్క; ఓలము = మరుగుగానున్నది; అగు = ఐన; చోటనిందాఁకఁజెలువుండు - చోటన్ = చోటునందు; ఇందాకన్ = ఇందాక; చెలువుండు = అందగాడు; గాఢంబుగా - గాఢంబుగాన్ = గట్టిగా; నన్నుఁగౌఁగలించెనీ - నన్నున్ = నన్ను; కౌగలించెన్ = ఆలింగనము చేసికొనెను; ఈ = ఈ యొక్క; మహీజము = చెట్టు; నీడనిందాఁక - నీడన్ = నీడలో; ఇందాక = ఇందాక; సుభగుండు = మనోహరుడు, కృష్ణుడు; చిట్టంబు = చిలిపి, శృంగారపు; చేతల - చేతలన్ = పనులతో; సిగ్గుగొనియెనీ - సిగ్గుగొనియెన్ = నా సిగ్గుతీసెను; ఈ = ఈ యొక్క; పుష్పలత - పుష్ప = పూల; లతన్ = తీగ; పొంతనిందాఁక - పొంతన్ = వద్ద; ఇందాకన్ = ఇందాక; దయితుండు = ప్రియుడు; నను - ననున్ = నన్ను; డాసి = చేరి; యధరపానంబు - అధరపానంబు = ముద్దుపెట్టుకొనుట; చేసెనీ - చేసెన్ = చేసెను; ఈ = ఈ యొక్క.

10.1-1035.1-ఆ.| ప్రసూనవేదినిందాఁక - ప్రసూన = పూల; వేదిన్ = గట్టుమీద; ఇందాక = ఇందాక; రమణుండు = అందగాడు; కుసుమ = పూల; దామములనుగొప్పుఁదీర్చెననుచుఁగొందఱతివలంభోజనయనుని - దామములను = దండలను; కొప్పున్ = జుట్టుముడి యందు; తీర్చెన్ = చక్కగాపెట్టెను; అనుచున్ = అని; కొందఱు = కొంతమంది; అతివలు = స్త్రీలు; అంభోజనయనుని = పద్మాక్షుని; పూర్వలీలఁదలఁచి - పూర్వ = మునుపటి; లీలల్ = విలాసపు చేష్టలను; తలచి = గుర్తుచేసుకొని; పొగడిరధిప - పొగిడిరి = కీర్తించిరి; అధిప = రాజా.

10.1-1036-మ.| అని = అని; యిబ్భంగి - ఈ = ఈ; భంగిన్ = విధముగ; లతాంగులందఱును - లతాంగులు = అందగత్తెలు {లతాంగి - లత వంటి దేహము కలామె, స్త్రీ}; అందఱును = ఎల్లరు; బృందారణ్యమందీశ్వరున్ - బృందారణ్యము = బృందావనము; అందున్ = లో; ఈశ్వరున్ = కృష్ణుని; వనజాక్షుంబరికించి - వనజాక్షున్ = పద్మాక్షుని, కృష్ణుని; పరికించి = వెదికిచూసి; కానక = కనబడకపోవుటచేత; విభున్ = ప్రభువును, కృష్ణుని; వర్ణించుచుంబాడుచున్ - వర్ణించుచున్ = కీర్తించుచు; పాడుచున్ = స్తుతించుచు; మనముల్ = మనసులు; మాటలు = వాక్కులు; చేష్టలుంగ్రియలునమ్మానాథుపైఁజేర్చి - చేష్టలున్ = కాయములు; క్రియలున్ = కర్మలు; అమ్మానాథు = లక్ష్మీపతి, కృష్ణుని; పైన్ = మీద; చేర్చి = ఏకాగ్రముగానుంచి; వే - వేన్ = శీఘ్రమే; చనిరయ్యమున - చనిరి = వెళ్ళిరి; ఆ = ఆ; యమున = యమునానదిలోని; సైకతాగ్రమునకున్ - సైకతా = ఇసుకదిబ్బల; అగ్రమున్ = మీద; కున్ = కి; సంత్యక్త = మిక్కిలి విడువబడిన; గేహేచ్ఛలై - గేహ = ఇండ్లపై; ఇచ్ఛలు = ఆసక్తులు కలవారు; ఐ = అయ్యి.

10.1-1037-వ.| చని = వెళ్ళి; గోపికలు = గొల్లస్త్రీలు; హరినుద్దేశించి - హరిన్ = కృష్ణుని; ఉద్దేశించి = గురించి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1038-క.| నీవు - నీవున్ = నీవు; జనించిన = పుట్టుట; కతముననో - కతమునన్ = వలన; ఓ = ఓ; వల్లభ = ప్రియుడా; లక్ష్మి = సంపదలు; మందనొప్పెనధికమై - మందన్ = గొల్లపల్లెలో; ఒప్పెన్ = చక్కగా ఉన్నవి; అధికము = అతిశయించినవి; ఐ = అయ్యి; నీ = నీ; వెంటనె - వెంటనే = కూడానే; ప్రాణములిడి - ప్రాణములు = ప్రాణములను, ఆశలను; ఇడి = ఉంచి; నీ = నీకు చెందిన; వారరసెదరు - వారు = వారు; అరసెదరు = వెదుకుతున్నారు; చూపు = చూపించుము; నీ = నీ యొక్క; రూపంబున్ = స్వరూపమును.

10.1-1039-క.| శారద = శరత్కాలపు; కమలోదర - కమల = పద్మముల; ఉదర = లోపలి; రుచి - రుచిన్ = కాంతిని; చోరకమగు - చోరకము = దొంగిలించినది; అగు = ఐన; చూపువలన - చూపు = చూపుల; వలన = చేత; సుందర = అందగాడా; మమ్ముంగోరి - మమ్మున్ = మమ్ములను; కోరి = అపేక్షించి; వెలయాని = జీతములేని; దాసుల - దాసులన్ = బంటులను; ధీరతనొప్పించుటిది - ధీరతన్ = ధైర్యముతో; నొప్పించుట = బాధపెట్టుట; ఇది = ఇది; వధించుటగాదె - వధించుట = చంపుటయే; కాదే = కాదా, అవును.

10.1-1040-ఆ.| విషజలంబువలన - విష = విషపూరితమగు; జలంబు = నీటి; వలన = నుండి; విషధరదానవు - విషధర = సర్ప రూప (అఘాసురు); దానవు = రాక్షసుని; వలన - వలనన్ = నుండి; ఱాలవలన - ఱాల = రాళ్ళ (వాన); వలనన్ = నుండి; వహ్నినున్నవానివలననొగి - వహ్ని = కార్చిచ్చునుండి; ఉన్న = తక్కిన (ఆపదల); వాని = వాటి; వలనన్ = నుండి; ఒగిన్ = క్రమముగా; మమ్ము - మమ్మున్ = మమ్ములను; రక్షించి = కాపాడి; కుసుమశరుని = మన్మథుని {కుసుమశరుడు - పూలబాణము వాడు, మన్మథుడు}; బారిఁగూల్పఁదగునె - బారిని = బాధలకుదొరకునట్లు; కూల్పన్ = తోయుట; తగునే = యుక్తమేనా, కాదు.

10.1-1041-ఉ.| **నీవు** - నీవున్ = నీవు; **యశోదబిడ్డడవె** - యశోద = యశోదాదేవి యొక్క; బిడ్డడవె = కుడుకువా, అంతేకాదు; నీరజనేత్ర = పద్మాక్షుడా, కృష్ణుడా; **సమస్తజంతుచేతోవిదితాత్మవీశుఁడవు** - సమస్ = సమస్తమైన; జంతు = జీవుల యొక్క; చేతస్ = చిత్తములందు; విదిత = తెలియబడెడి; ఆత్మవు = పరబ్రహ్మవు; ఈశుడవు = సర్వనియామకుడవు; తొల్లి = ఇంతకుమునుపు; **విరించిదలంచి** - విరించి = బ్రహ్మదేవుడు; తలంచి = ధ్యానించి; **లోకరక్షావిధమాచరింపుమని** - లోక = జగత్తును; రక్షా = కాపాడునట్టి; విధమున్ = మార్గమును; ఆచరింపుము = చేయుము; అని = అని; సన్నుతి = స్తోత్రము; **చేయఁగ** - చేయగన్ = చేయగా; **సత్కులంబునన్** - సత్ = మంచి; కులంబునన్ = వంశమునందు; **భూవలయంబుఁగావనిటు** - భూవలయంబున్ = భూమండలమును; కావన్ = కాపాడుటకు; ఇటు = ఈ విధముగ; **పుట్టితిగాదె** - పుట్టితి = అవతరించితివి; కాదె = కదా; **మనోహరాకృతిన్** - మనోహర = అందమైన; ఆకృతిన్ = రూపముతో.

10.1-1042-ఆ.| **చరణసేవకులకు** - చరణ = పాదములను; సేవకుల = కొలచువారి; కున్ = కి; సంసార = సంసారము వలని; **భయమునుబాఁపి** - భయమును = భయమును; పాపి = పోగొట్టి; **శ్రీకరంబు** - శ్రీ = లక్ష్మీదేవి, శుభములను; కరంబు = చేతిని, కలిగించుటందు; **పట్టుగలిగి** - పట్టు = పట్టుకొనుట, పట్టుదల; కలిగి = ఉండి, పూని; కామప్రదాయి = కోరికలుతీర్చునది; **యైన** - ఐన = అయినట్టి; **కరసరోజంబు** - కర = చేయి అనెడి; సరోజంబు = పద్మమును; మా = మా యొక్క; **మస్తకములనునిచి** - మస్తకములను = తలలపై; ఉనిచి = ఉంచి; **మనుపుమీశ** - మనుపుము = కాపాడుము; ఈశ = స్వామీ.

10.1-1043-ఉ.| గోవుల = ఆవుల; **వెంటఁద్రిమ్మరుచుఁగొల్చిన** - వెంటన్ = వెంబడి; త్రిమ్మరుచున్ = తిరుగుతు; కొల్చిన = నిను సేవించిన; **వారల** - వారలన్ = వారి; పాప = పాపములు; **సంఘముల్ద్రోవఁగఁజాలి** - సంఘముల్ = సమూహములను; త్రోవంగన్ = తెలగించ; చాలి = సమర్థుడవై; **శ్రీఁదనరి** - శ్రీన్ = సంపదచేత; తనరి = చక్కగానుండి; దుష్ట = చెడ్డదైన; **భుజంగఫణాలతాగ్ర** - భుజంగ = సర్పము యొక్క; ఫణా = పడగలు అనెడి; లతా = తీగల; అగ్రమున్ = మీద; **సంభావితమైన** - సంభావితము = గౌరవింపబడినది; ఐన = అయినట్టి; నీ = నీ యొక్క; **చరణపద్మము** - చరణ = పాదము అనెడి; పద్మమున్ = పద్మమును; **చన్నులమీఁద** - చన్నుల = మా స్తనముల ; మీదన్ = పైన; మోపి = ఆనించి; **తద్భావజపుష్పభల్లభవబాధ** - తత్ = ఆ; భావజ = మన్మథుని; పుష్ప = పూల; భల్ల = బాణముల వలన కలిగెడి; బాధన్ = బాధను; హరింపు = పోగొట్టుము; వరింపు = మమ్ము ఆదరించుము; మాధవా = కృష్ణుడా.

10.1-1044-క.| **బుధరంజనియును** - బుధ = బ్రహ్మజ్ఞానులను; రంజనియునున్ = రంజిల్లచేయునది; **సూక్తయు** - సూక్తయున్ = మంచితెలుపునది; **మధురయునగు** - మధురయున్ = ఇంపైనది; అగు = అయినట్టి; నీదు = నీ యొక్క; వాణి = పలుకు; మరిగించెను = లాలసపుట్టించెను; నీ = నీ యొక్క; **యధరామృత** - అధరామృత = ముద్దులను; సంసేవన = చక్కగా అనుభవించెడి; **విధినంగజతాపమెల్ల** - విధిన్ = మార్గమున; అంగజ = మన్మథ; తాపము = తాపము; ఎల్లన్ = అంతటిని; **విడిపింపఁగదే** - విడిపింపగదే = తొలగించుము.

10.1-1045-క.| మగువల = స్త్రీల; **యెడనీ** - ఎడన్ = అందు; ఈ = ఇట్టి; క్రౌర్యము = కఠినత్వము; తగునే = యుక్తమైనదేనా, కాదు; **నిజభక్తభీతిదమనుఁడవకటా** - నిజ = నీవు నీ; భక్త = భక్తుల యొక్క; భీతిన్ = భయమును; దమనుడవు = అణచివేయువాడవు; అకట = అయ్యో; తగదు = తగినపనికాదు ఇది; **భవద్దాసులకును** - భవత్ = నీ యొక్క; దాసుల్ = భక్తుల; కున్ = కు; నగు = చిరునవ్వుతో కూడిన; **మొగముంజూపి** - మొగమున్ = ముఖమును; చూపి = చూపించి; కావు = కాపాడుము; నళినదళాక్షా = కృష్ణా {నళినదళాక్షుడు - నళినదళముల (పద్మపు రేకుల) వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}.

10.1-1046-మ.| **ఘనలక్ష్మీయుతమై** - ఘన = సర్వోత్కృష్టమైన; లక్ష్మి = మోక్షసంపదతో; యుతము = కూడినది; ఐ = అయ్యి; మహా = అధికమైన; **శుభదమై** - శుభదము = మేలులను ఇచ్చునది; ఐ = అయ్యి; కామాది = అరిషడ్వర్గములను {కామాది - అరిషడ్వర్గములు, 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములు}; విధ్వంసి = నశింపజేయునది; **యై** - ఐ = అయ్యి; సనకాది = సనకుడుమొదలైనవారిచే {సనకాది - 1సనక 2సనందన 3సనత్సుజాత 4సనత్కుమారుడు అను నలుగురు మహా యోగులు}; **స్తుతమై** - స్తుతము = స్తుతింపబడినది; ఐ = అయ్యి; **నిరంతరతపస్సంతప్త** - నిరంతర = ఎడతెగని; తపస్ = తపస్సుచేత; సంతప్త = బాగుగాకాగిన; **పున్నాగజీవనమై** - పున్నాగ = పురుషశ్రేష్టులకు; జీవనము = జీవిక; ఐ = అయ్యి; **యొప్పెడు** - ఒప్పెడు = ఒప్పునట్టి; నీ = నీ యొక్క; **కథామృతముద్రావంగల్గునే** - కథా = కథలనెడి; అమృతమున్ = అమృతమును; త్రావన్ = తాగినచో; కల్గునే = కలుగుతుందికదా; **భూరిదాన** - భూరి = అతిమిక్కిలియైన; దాన = దానముచేయవలెననెడి; **నిరూఢత్వములేనివారలకు** - నిరూఢత్వము = దృఢతలపులు; లేనివారల్ = పేదవారి; కున్ = కైనను; మానారీమనోహారకా = కృష్ణా {మానారీమనోహారుడు - మానారీ (లక్ష్మీదేవియొక్క, మా స్త్రీల) మనోహారుడు (మనస్సును దొంగిలించువాడు), విష్ణువు, కృష్ణుడు}.

10.1-1047-క.| నీ = నీ యొక్క; **నగవులు** - నగవులున్ = నవ్వులు; నీ = నీ యొక్క; చూడ్కులు = చూపులు; నీ = నీ యొక్క; నానా = నానావిధములైన; **విహరణములు** - విహరణములున్ = విహారములు; నీ = నిన్ను; ధ్యానంబుల్ = ధ్యానించుటలు; నీ = నీ యొక్క; **నర్మాలాపంబులు** - నర్మ = ప్రియములైన; ఆలాపంబులున్ = ముచ్చట్లు; **మానసముల** - మానసములన్ = మనస్సులందు; నాటి = అంటి; నేడు = ఇవేళ; మగుడవు = మరపునకురావు; కృష్ణా = కృష్ణుడా.

10.1-1048-ఆ.| **ఘోషభూమి** - ఘోషభూమిన్ = వ్రేపల్లెను; వెడలి = బయటకొచ్చి; **గోవుల** - గోవులన్ = ఆవులను; **మేపంగ** - మేపంగన్ = కాచుటకు; **నీరజాభమైన** - నీరజ = పద్మములకు; ఆభము = సమానమైనవి; ఐన = అయినట్టి; నీ = నీ యొక్క; పదములు = పాదములు; కసవు = గడ్డి; **శిలలుదాఁకి** - శిలలున్ = రాళ్ళు; తాకి = తగిలి; **కడునొచ్చునో** - కడున్ = బాగా; నొచ్చునో = నొప్పెట్టునేమో; **యని** - అని = అని; **కలఁగు** - కలగున్ = కలతచెందును; మా = మా యొక్క; మనములు = మనస్సులు; కమలనయన = పద్మాక్షా, కృష్ణా.

10.1-1049-ఉ.| **మాపటివేళ** - మాపటి = సాయంకాలపు; వేళన్ = సమయమునందు; **నీవు** - నీవున్ = నీవు; **వనమధ్యము** - వన = అడవి; మధ్యము = నడిమినుండి; వెల్వడి = బయలుదేరి; వచ్చి = వచ్చి; **గోష్పద** - గోః = ఆవుల; పద = కాళ్ళనుండి; ప్రాపిత = వ్యాప్తమైన; **ధూళిధూసరిత** - ధూళి = దుమ్ముచేత; ధూసరిత = మాసిన; భాసిత = ప్రకాశించెడి; **కుంతలమై** - కుంతలము = ముంగురులు కలది ; ఐ = అయ్యి; **సరోరుహోద్దీపితమైన** - సరోరుహ = పద్మములవలె; ఉద్దీపితము = వెలుగునట్టిది; ఐన = అయినట్టి; నీ = నీ యొక్క; **మొగము** - మొగమున్ = ముఖమును; ధీరజనోత్తమ = కృష్ణా {ధీరజనోత్తముడు - ధీర (మహాశౌర్యవంతమైన) జన (వారిలో) ఉత్తముడు (శ్రేష్ఠుడు), కృష్ణుడు}; **మాకు** - మా = మా; కున్ = కు; **వేడ్కతోఁజూపి** - వేడ్కన్ = కుతూహలము; తోన్ = తోటి; చూపి = చూపించి; మనంబులన్ = మా మనసుల యందు ; **మరునిఁజూపుదుగాదె** - మరుని = మన్మథుని; చూపుదు = చూపుచుందువు; కాదె = కదా; క్రమక్రమంబునన్ = వరుసగా.

10.1-1050-ఆ.| **భక్తకామదంబు** - భక్త = భక్తుల; కామదంబు = కోరికలు ఇచ్చునది; **బ్రహ్మసేవితమిలామండనంబు** - బ్రహ్మ = బ్రహ్మదేవునిచే; సేవితము = కొలువబడునది; ఇలా = భూమండలమునకు; మండనంబు = అలంకారమైనది; **దుఃఖమర్దనంబు** - దుఃఖ = దుఃఖములను; మర్దనంబు = అణచివేయునది; **భద్రకరమునైన** - భద్రకరము = శుభముకలిగించునది; ఐన = అయినట్టి; **భవదంఘ్రియుగము** - భవత్ = నీ యొక్క ; అంఘ్రి = పాద; యుగము = ద్వయము; మా = మా యొక్క; **యురములందు** - ఉరముల్ = హృదయముల; అందున్ = లో; రమణ = కృష్ణా {రమణుడు - మనోజ్ఞమైన వాడు, కృష్ణుడు}; **యునుపఁదగదె** - ఉనుపదగదె = ఉంచరాదా.

10.1-1051-ఆ.| **సురతవర్ధనంబు** - సురత = మన్మథక్రీడను; వర్ధనంబు = వృద్ధిపొందించునది; **శోకాపహరణంబు** - శోక = శోకమును; అపహరణంబు = పోగొట్టునది; స్వనిత = మోగుతున్న; వంశనాళ = పిల్లనగ్రోవితో; **సంగతంబునన్యరాగజయమునైన** - సంగతంబు = కూడియున్నది; అన్య = ఇతరమైన; రాగ = ఎర్రనివానిని; జయమున్ = గెలిచెడిది; ఐన = అయినట్టి; నీ = నీ యొక్క; **మధురాధరామృతమునఁదాపమార్పుమీశా** - మధుర = తీయనైన; అధర = పెదవి యొక్క; అమృతమున్ = అమృతముచేత; తాపమున్ = మా తాపమును; ఆర్పుము = చల్లార్చుము; ఈశా = భగవంతుడా;

10.1-1052-ఉ.| **నీవడవింబగస్ దిరుగ** - నీవు = నీవు; అడవిన్ = అడవిలో; పగలు = పగటిపూట; తిరుగన్ = సంచరించుచుండగా; నీ = నీ యొక్క; **కుటిలాలక** - కుటిల = ఉంగరాలు తిరిగిన; అలక = ముంగురులతో; **లాలితాస్యమిచ్ఛావిధింజూడకున్న** - లాలిత = మనోజ్ఞమైన; ఆస్యమున్ = ముఖమును; ఇచ్ఛావిధిన్ = ఇష్టమైన విధముగా; చూడక = చూడకుండా; ఉన్న = ఉన్నట్టి; నిమిషంబులు = నిమిషమాత్రపుకాలములు; **మాకు** - మా = మా; కున్ = కు; **యుగంబులై** - యుగంబులు = యుగప్రమాణములైనవి; ఐ = అయ్యి; **చనుంగావున** - చనున్ = గడచును; కావునన్ = కనుక; **రాత్రులైన** - రాత్రులు = రాత్రివేళలందు; ఐనన్ = అయినను; **నినుఁగన్నులనెప్పుడుఁజూడకుండ** - నినున్ = నిన్ను; కన్నులన్ = కళ్ళారా; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; చూడకుండన్ = చూచుటకువీలులేనట్టు; లక్ష్మీవర =

లక్ష్మీపతి, కృష్ణా; **ఱెప్పలడ్డముగఁజేసెనిదేల** - ఱెప్పలు = కనురెప్పలను; అడ్డముగ = అడ్డమువచ్చునట్లుగ; చేసెన్ = చేసెను; ఇది = ఇలా; ఏల = ఎందుకు; విధాత = బ్రహ్మదేవుడు; **క్రూరుఁడై** - క్రూరుడు = కఠినాత్ముడు; ఐ = అయ్యి.

10.1-1053-ఉ.| అక్కట = అయ్యో; బంధులున్ = బంధువులు; **మగలునన్నలుదమ్ములుఁబుత్రకాదులున్** - మగలున్ = భర్తలు; అన్నలున్ = అన్నలు; తమ్ములున్ = తమ్ముళ్ళు; పుత్రక = కొడుకులు; ఆదులున్ = మున్నగువారు; నెక్కొని = అడ్డగించి, పూని; **రాత్రిఁబోకుఁడన** - రాత్రిన్ = రాత్రివేళలందు; పోకుడు = పోకండి; అనన్ = అనగా; నీ = నీ యొక్క; **మృదుగీతరవంబు** - మృదు = సున్నితమైన; గీత = పాట యొక్క; రవంబు = ధ్వని; వీనులన్ = చెవులందు; **వెక్కసమైన** - వెక్కసము = అతిశయించినది; ఐనన్ = కాగా; వచ్చితిమి = వచ్చాము; వేగమె = శీఘ్రముగ; **మోహమునొంది** - మోహము = మోహమును, లాలస; ఒంది = పొంది; నాథ = ప్రభూ; **నీవెక్కడబోయితో** - నీవు = నీవు; ఎక్కడన్ = ఎక్కడికి; పోయితో = వెళ్ళితివో; **యెఱుఁగమీ** - ఎఱుగము = తెలియము; ఈ = ఈ; **క్రియ** - క్రియన్ = విధమైన; **నిర్దయుఁడెందుఁగల్గునే** - నిర్దయుడు = దయలేనివాడు; ఎందున్ = ఎక్కడ; కల్గునే = ఉండునా, ఉండడు.

10.1-1054-తే.| **మదనుఁడార్వంగ** - మదనుడు = మన్మథుడు; ఆర్వంగన్ = హడావిడిచేయునట్లు; **నీవాడు** - నీవు = నీవు; ఆడు = చెప్పెడి; మంతనములు = రహస్యపుమాటలు; **నవరసాలోకనంబగు** - నవరసా = నవరసములు {నవరసములు - 1శృంగారము 2వీరము 3కరుణము 4అద్భుతము 5హాస్యము 6భీభత్సము 7భయనకము 8రౌద్రము 9శాంతము అనెడి తొమ్మిది రసములు }; ఆలోకనంబు = కనబడునవి; అగు = ఐన; **నగుమొగంబు** - నగు = నవ్వు; మొగంబున్ = ముఖము; **కమలకిరవైన** - కమల = లక్ష్మీదేవి; కిన్ = కి; ఇరవు = ఉనికిపట్టులు; ఐనన్ = అయినట్టి; మహిత = గొప్ప; వక్షస్థలంబు = ఉరము; మా = మా యొక్క; **మనంబుల** - మనంబులన్ = మనసులను; **లోఁగొని** - లోగొని = ఆకర్షించి; **మరపెఁగృష్ణ** - మరపెన్ = మాలిమికలిగించెను; కృష్ణ = కృష్ణా.

10.1-1055-మ.| **అరవిందంబులకంటెఁగోమలములై** - అరవిందంబుల = పద్మముల; కంటెన్ = కంటె; కోమలములు = మృదువైనవి; ఐ = అయ్యి; **యందంబులై** - అందంబులు = చక్కటివి; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; నీ = నీ యొక్క; చరణంబుల్ = పాదములు; **కఠినంబులై** - కఠినంబులు = బాగాగట్టివి; ఐ = అయ్యి; మొనయు = అతిశయించెడి; మా = మా యొక్క; **చన్నుఁగవల్** - చన్నులన్ = స్తనముల; కవల్ = ద్వయమునందు; **మోవఁగా** - మోవగా = తగల్చగా; **నెఱియంబోలునటంచుఁబొక్కుదుమునయ్యో** - నెఱియంబోలునట = బీటలువారునేమో; అంచున్ = అని; పొక్కుదుము = దుఃఖించెదము; అయ్యో = అయ్యో; **కర్కశారణ్యభూ** - కర్కశ = కఠినమైన; అరణ్య = అటవీ; భూ = ప్రదేశములందు; **పరిసంచారము** - పరి = మిక్కిలియైన; సంచారము = మెలగుట; కృష్ణ = కృష్ణా; నీ = నీ యొక్క; **ప్రియలకుంబ్రాణవ్యథంజేయదే** - ప్రియలు = ప్రియురాండ్ర; కున్ = కు; ప్రాణవ్యథన్ = ప్రాణముపోవునంతబాధ; చేయదే = కలిగించదా, కలిగించును.

10.1-1056-క.| కట్టా = అయ్యో; మన్మథు = మన్మథుని యొక్క; కోలలునెట్టననో - కోలలున్ = బాణములు; ఎట్టననో = ఎలాగో, చాలాగట్టిగా; నాఁట - నాటన్ = తగులగా; బెగడి = భయపడిపోయి; నీ = నీ యొక్క; పాదంబుల్ = పాదములను; పట్టికొనఁగ - పట్టికొనగన్ = పట్టుకొనుటకు; వచ్చిన = వచ్చినట్టి; మము - మమున్ = మమ్ము; నట్టడవిని - నట్టడవినిన్ = అడవిమధ్లో; డించిపోవ - డించి = వదలిపెట్టి; పోవన్ = వెళ్ళిపోవుట; న్యాయమె = న్యాయమేనా, కాదు; కృష్ణా = కృష్ణా.

10.1-1057-క.| హృదయేశ్వర = మనోనాయక, కృష్ణ; మా = మా యొక్క; హృదయము - హృదయమున్ = మనస్సును; మృదుతరముగఁజేసి - మృదుతరముగన్ = మిక్కిలిమృదువుగా {మృదువు - మృదుతరము - మృదుతమము}; చేసి = చేసి; తొల్లి = ఇంతకుముందు; మిక్కిలికడ - మిక్కిలికడన్ = చివరకు; నీ = నీ యొక్క; హృదయము - హృదయమున్ = మనసును; కఠినముఁజేసెను - కఠినమున్ = కఠినమైనదిగా; చేసెను = చేసెను; మదీయ = మా యొక్క; సౌభాగ్యమిట్టి - సౌభాగ్యము = అదృష్టము; ఇట్టి = ఇటువంటి; మందముగలదే - మందమున్ = దురదృష్టమైనది; కలదే = ఉన్నదా, లేదు.

10.1-1058-ఉ.| క్రమ్మి = ఆక్రమించి; నిశాచరుల్ = రాక్షసులు {నిశాచరులు - రాత్రి సంచరించువారు , రాక్షసులు}; సురనికాయములన్ - సుర = దేవతల; నికాయములన్ = సమూహములను; వడిఁదాఁకి - వడిన్ = వేగముగా; తాకి = ఎదుర్కొని; వీఁక - వీకన్ = గర్వముతో; వాలమ్ముల - వాలమ్ములన్ = కత్తుల; తెట్టెలన్ = సమూహములతో; పఱవనడ్డమువచ్చి - పఱవన్ = తరుముతుండగా; అడ్డమువచ్చి = అడ్డపడి; జయింతువండ్రు - జయింతువు = గెలిచెదవు; అండ్రు = అంటారు; నిన్ = నిన్ను; నమ్మిన = నమ్ముకొన్న; ముగ్దలన్ = అమాయకురాళ్ళను; రహితనాథలనక్కట - రహితనాథలన్ = దిక్కులేనివారిని; అక్కట = అయ్యో; నేఁడు - నేడు = ఇవాళ; రెండుమూడమ్ముల - రెండుమూడు = ఐదు {రెండుమూడమ్ములయేటుకాడు - ఐదు (2+3) బాణముల వాడు, మన్మథుడు}; అమ్ముల = బాణముల; యేటుకాఁడెగువనడ్డము - యేటుకాడు = వేటగాడు; ఎగువన్ = తరుముతుండగా; అడ్డము = అడ్డపడుటకు; రాఁదగదే - రాదగదే = రారాదా, రమ్ము; కృపానిధీ = దయాసాగరా.

10.1-1059-క.| తియ్యవిలుకాఁడు - తియ్యవిలుకాడు = మన్మథుడు {తియ్యవిలుకాడు - తియ్యని (చెరకుగడ) విల్లుగా కలవాడు, మన్మథుడు}; డీకొని = తాకి; వ్రయ్యలుగాదూఱనేసె - వ్రయ్యలుగాన్ = ముక్కలగునట్లు; దూఱనేసె = బాణములనువేసెను; వనితల = స్త్రీల; మనముల్ = మనస్సులను; నియ్యాన - నీ = నీమీద; ఆన = ఒట్టు; యింకనైనంగుయ్యాలింపంగదయ్య - ఇంకనైనన్ = ఇప్పటికైనా; కుయ్యి = మొర; ఆలింపగదయ్య = వినుము; గోవింద = కృష్ణా {గోవిందుడు - వేదవాక్కులచే ఎరుగదగిన వాడు, విష్ణువు}; హరీ = కృష్ణా.

10.1-1060-మ.| అని = అని; యిట్లంగనలంచిత - ఇట్లు = ఈ విధముగ ; అంగనలు = స్త్రీలు; అంచిత = చక్కటి; స్వరముతోనంకించుచుంబాడుచుందను - స్వరము = కంఠస్వరము; తోన్ = తో; అంకించుచున్ = పొగడుతు; పాడుచున్ = పాడుతు; తను = అతనిని; రావేయని - రావే = రమ్ము; అని = అని; చీరి = పిలిచి; యేడువ - ఏడువన్ = రోదించగా; జగత్త్రాణుండు = కృష్ణుడు {జగత్త్రాణుడు - లోకరక్షకుడు, విష్ణువు}; త్రైలోక్యమోహనుఁడై - త్రైలోక్య = ముల్లోకములను;

మోహనుడు = మోహముపుట్టించువాడు; ఐ = అయ్యి; మన్మథమన్మథుండయి - మన్మథమన్మథుడు = మిక్కిలి అందగాడు; అయి = అయ్యి; మనోజ్ఞాకారి - మనోజ్ఞ = మనోజ్ఞమైన; ఆకారి = ఆకారముకలవాడు; యై - ఐ = అయ్యి; యంతటన్ - అంతటన్ = అప్పుడు; ఘనపీతాంబరధారి - ఘన = గొప్ప; పీతాంబర = పచ్చనిపట్టుబట్టలు; ధారి = ధరించినవాడు; యై - ఐ = అయ్యి; పొడమెఁదత్కాంతాసమీపంబునన్ - పొడమెన్ = కనబడెను; తత్ = ఆ; కాంతా = స్త్రీల; సమీపంబునన్ = వద్ద.

10.1-1061-క.| వచ్చిన = వచ్చినట్టి; వల్లభుఁగనుగొని - వల్లభున్ = ప్రియుని; కనుగొని = చూసి; విచ్చేసెనటంచు - విచ్చేసెన్ = వచ్చెను; అటంచున్ = అనుచు; సతులు = స్త్రీలు; వికసిత = వికసించిన; ముఖులై - ముఖులు = మోములుకలవారు; ఐ = అయ్యి; యచ్చుగ - అచ్చుగన్ = చక్కగా; నిల్చిరి = నిలబడిరి; ప్రాణము = జీవము; వచ్చిన = తిరిగిరాగా; నిలుచుండునవయవంబుల - నిలుచుండు = స్తిమితపడెడి; అవయవంబుల = అవయవముల; భంగిన్ = వలె.

10.1-1062-సీ.| అతివ = ఇంతి; యొక్కతె - ఒక్కతె = ఒకామె; భక్తినంజలిగావించి - భక్తిన్ = భక్తితో; అంజలిగావించి = నమస్కరించి; ప్రాణేశు = ప్రియుని; కెంగేలుఁబట్టుకొనియెనింతి - కెంగేలు = కోమలమైన చేతిని ; పట్టుకొనియె = పట్టుకొనెను; ఇంతి = పడతి; యొక్కతె - ఒక్కతె = ఒకామె; జీవితేశ్వరు = విభుని, కృష్ణుని; బాహువు - బాహువున్ = చేతిని; మూపుననిడుకొని - మూపునన్ = భుజముపైన; ఇడుకొని = ఉంచుకొని; ముదమునొందె - ముదమున్ = సంతోషమును; ఒందె = పొందెను; వనిత = స్త్రీ; యొక్కతె - ఒక్కతె = ఒకామె; తన = తన యొక్క; వల్లభు = ప్రియుని; తాంబూలచర్వితమాత్మ - తాంబులచర్వితంబున్ = తమ్మ {తాంబూలచర్వితము - తాంబూలము (కిళ్ళీ) చర్వితము (నమలబడి మెత్తగా ఐనది), తమ్మ}; ఆత్మ = తన యొక్క; హస్తమునఁదాల్చెఁబడతి - హస్తమునన్ = చేతిలో; తాల్చెన్ = ధరించెను; పడతి = యువతి; యొక్కతె - ఒక్కతె = ఒకామె; ప్రియుపదములు - ప్రియు = ప్రియుని యొక్క ; పదములున్ = పాదములను; విరహాగ్ని - విరహ = ఎడబాటు వలని ; అగ్ని = తాపముచే; తప్తకుచంబులఁదాపుకొనియె - తప్త = తపిస్తున్న ; కుచంబులన్ = స్తనములందు; దాపుకొనియె = ఆనించుకొనెను.

10.1-1062.1-ఆ.| భామ = మహిళ; యొకతె - ఒకతె = ఒకామె; భ్రుకుటిబంధంబుగావించి - భ్రుకుటి = కనుబొమలు; బంధంబుగావించి = ముడివేసుకొని; ప్రణయభంగ = మదనక్రీడాగుటచేకలిగిన; రోషభాషణమున - రోష = రోషపు; భాషమమునన్ = మాటలతో; దష్టదశన - దష్ట = కొరుకుతున్న ; దశన = పళ్ళుగలది; యగుచు - అగుచు = అగుచు; దండించుకైవడి - దండించు = శిక్షిస్తున్న ; కైవడిన్ = విధముగా; వాఁడి - వాడి = చురుకైన; చూడ్కిగముల - చూడ్కి = చూపుల; గములన్ = సమూహములతో; వరునిఁజూచె - వరుని = ప్రియుని; చూచెన్ = చూసెను.

10.1-1063-క.| హరిముఖకమలముఁజూచుచుఁదరుణి - హరి = కృష్ణుని; ముఖ = ముఖము అనెడి; కమలమున్ = పద్మమును; చూచుచున్ = చూస్తూ; తరుణి = యువతి; యొకతె - ఒకతె = ఒకామె; ఱెప్పలిడక - ఱెప్పలు =

కనురెప్పలను; ఇడక = మూయకుండా; **తనియక** - తనియకన్ = తృప్తిచెందకుండ; **యుండెన్** - ఉండెన్ = ఉండెను; **హరిపదకమలముఁజూచుచు** - హరి = కృష్ణుని; పద = పాదములు అనెడి; కమలమున్ = పద్మములను; చూచుచున్ = చూస్తూ; మరిగి = ఆసక్తుడై; తనివిలేని = తృప్తిచెందని; **సుజనుమాడ్కి** - సుజను = సజ్జను; మాడ్కిన్ = వలె; నరేంద్రా = రాజా.

10.1-1064-ఉ.| ఒక్క = ఒకానొక; లతాంగి = సుందరి; మాధవుని = కృష్ణుని; **యుజ్జ్వల** - ఉజ్జ్వల = కాంతివంతమైన; **రూపము** - రూపమున్ = ఆకారమును; **చూడ్కితీఁగలంజిక్కఁగఁబట్టి** - చూడ్కి = చూపులనెడి; తీగలన్ = తీగెలతోటి; చిక్కగన్ = గట్టిగా; పట్టి = పట్టుకొని; **హృద్గతముఁజేసి** - హృత్ = హృదయమునందు; గతము = ఉండునట్లు; చేసి = చేసి; **వెలింజనకుండ** - వెలిన్ = బయటకు; చనకుండ = వెళ్ళిపోకుండా; నేత్రముల్ = కన్నులను; **గ్రక్కునమూసి** - క్రక్కునన్ = చటుక్కున; మూసి = మూసివేసి; **మేనఁబులకంబులు** - మేనన్ = దేహమునందు; పులకంబులు = పులకరింతలు; **క్రమ్మఁగఁగౌఁగలించుచుంజొక్కములైన** - క్రమ్మగన్ = కమ్ముకొనగా; కౌగలించుచున్ = ఆలింగనముచేసికొని; చొక్కములు = స్వచ్ఛములు; ఐన = అయిన; **లోచవులఁజొక్కుచునుండెను** - లోచవులన్ = అంతరరుచులచేత; చొక్కుచునుండెన్ = పరవశించుచుండెను; **యోగికైవడిన్** - యోగి = ముని; కైవడిన్ = వలె.

10.1-1065-సీ.| ఎలయించి = చేరదీసి; **ప్రాణేశ** - ప్రాణేశా = జీవితేశ్వరా; **యెందుఁబోయితివని** - ఎందున్ = ఎక్కడకు; పోయితివి = వెళ్ళిపోతివి; అని = అని; **తోరంపులుకతో** - తోరంపు = అధికమైన; అలుక = కోపము; తోన్ = తోటి; **దూఱెనొకతె** - దూఱెన్ = తిట్టెను; ఒకతె = ఒకామె; **జలజాక్ష** - జలజాక్షా = కృష్ణా; **ననుఁబాసిచనఁగ** - ననున్ = నన్ను; పాసి = విడిచిపెట్టి; చనగన్ = వెళ్ళుటకు; నీ = నీ; **పాదంబులెట్లాడెనని** - పాదంబులు = కాళ్ళు; ఎట్లు = ఎలా; ఆడెన్ = సహకరించినవి; అని = అని; **వగనెదిరెనొకతె** - వగన్ = విచారముతో; ఎదిరెన్ = ఎదిరించెను; ఒకతె = ఒకామె; నాథ = స్వామీ; **నీవరిగిన** - నీవు = నీవు; అరిగిన = వెళ్ళిపోయిన; నా = నా యొక్క; **ప్రాణమున్నది** - ప్రాణము = ప్రాణము; ఉన్నది = పోకుండ ఉన్నది; కూర్మియే = స్నేహధర్మమేనా; **యిదియని** - ఇది = ఇది; అని = అని; **కుందెనొకతె** - కుందెన్ = దుఃఖించెను; ఒకతె = ఒకామె; **యీశ్వర** - ఈశ్వర = భగవంతుడా; **నిను** - నినున్ = నిన్ను; **నన్నునిందాఁక** - నన్నున్ = నన్ను; ఇందాకన్ = ఇప్పటివరకు; పాపెనే = దూరముచేసెను; పాపపు = పాపి యైన; విధి = అదృష్టము; **యని** - అని = అని; **పలికెనొకతె** - పలికెను = అనెను; ఒకతె = ఒకామె.

10.1-1065.1-ఆ.| **తలఁగిపోవునట్టి** - తలగిపోవు = దూరముచేసేటి; అట్టి = అంతటి; **తప్పేమి** - తప్పు = అపరాధము; ఏమి = ఏమిటి; **చేసితినధిప** - చేసితిన్ = చేసాను; అధిప = ప్రభు; పలుకు = చెప్పుము; **ధర్మమనియెనొకతె** - ధర్మము = న్యాయము; అనియె = అనెను; ఒకతె = ఒకామె; **యేమి** - ఏమి = ఏ; నోము = నోమునోచుటవలన కలిగిన; ఫలమొ = ప్రయోజనమో; హృదయేశ = ప్రియా; నీ = నీ యొక్క; **మోము** - మోమున్ = ముఖమును; **మరలఁగంటిననుచు** - మరలన్ = మళ్ళీ; కంటిని = చూడగలిగితిని; అనుచు = అని; **మసలెనొకతె** - మసలెన్ = మెలగెను; ఒకతె = ఒకామె.

10.1-1066-క.| **పలికిన** - పలికినన్ = నోటితోచేసిన; **ప్రతిజ్ఞదప్పెడిఁబలికించినఁగాని** - ప్రతిజ్ఞ = శపథము; తప్పెడిన్ = చెడును; పలికించిన = పలకరించితే; కాని = తప్పించి; **రమణుఁబలుకనటంచుంగలకంఠి** - రమణున్ = మనోజ్ఞమైనవానితో; పలుకన్ = మాట్లాడను; అటంచున్ = అని; కలకంఠి = యువతి {కలకంఠి - కోయిలవంటి కంఠస్వరము కలామె, స్త్రీ}; **యొకతె** - ఒకతె = ఒకామె; **చెలితోఁబలుకులనమృతములుగురియు** - చెలి = స్నేహితురాలి; తోన్ = తోటి; పలుకుల = మాటలందు; అమృతములు = అమృతపుసోనలు; కురియు = కారెడి; **పలుకులఁబలికెన్** - పలుకులన్ = మాటలను; పలికెన్ = చెప్పెను.

10.1-1067-క.| **పట్టినఁగాని** - పట్టినన్ = ముట్టుకొనిన; కాని = కాని; **మనోవిభుఁబట్టఁగదా** - మనోవిభున్ = హృదయేశ్వరుని; పట్టన్ = ముట్టుకొనను; కదా = కదా; **యంచుఁనొక్క** - అంచున్ = అనుచు; ఒక్క = ఒకానొక; బాలిక = పడచు; సఖి = స్నేహితురాలి; చే = చేతిని; పట్టుకొని = పట్టుకొని; **చెప్పె** - చెప్పెన్ = చెప్పెను; ధైర్యము = ధైర్యము; **పట్టెల్లను** - పట్టు = ఆధారము; ఎల్లను = అంతటిని; మరునిటెంకి = మన్మథస్థానమే; **పట్టుగనధిపా** - పట్టుగన్ = మూలముగాభావించి; అధిపా = రాజా.

10.1-1068-క.| **చెలువుఁడు** - చెలువుడు = ప్రియుడు; **చెప్పక** - చెప్పకన్ = చెప్పకుండా; **పోయిన** - పోయినన్ = వెళ్ళిపోగా; **సొలపుననొక** - సొలుపునన్ = అలకతో; ఒక = ఒకానొక; ముగ్ధ = ముద్దరాలు; మున్ను = ముందుగా; **చూడననుచునౌదల** - చూడను = చూడను; అనుచున్ = అని; ఔదల = తల; వంచి = వంచుకొని; **యుండఁజాలక** - ఉండజాలక = ఆగలేక; తల = తలను; **యెత్తెను** - ఎత్తెను = పైకెత్తను; లోన = మనసులోపల; **మరుఁడు** - మరుడు = మన్మథుడు; **తలయెత్త** - తలయెత్తన్ = పొడసూపగా; నృపా = రాజా.

10.1-1069-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

10.1-1070-క.| హరి = కృష్ణుడు; **సురుచిర** - సు = మంచి; రుచిర = కాంతిగల; **లలితాకృతిఁదరుణులుగని** - లలిత = మనోజ్ఞమైన; ఆకృతిన్ = రూపమును; తరుణులు = యువతులు; కని = చూసి; **ముక్తవిరహతాపజ్వరలై** - ముక్త = వదలిన; విరహ = ఎడబాటు వలని; తాప = సంతాపముచేత; జ్వరలు = తపించుటకలవారు; ఐ = అయ్యి; **పరమోత్సవంబు** - పరమ = అత్యుత్తమమైన; ఉత్సవంబున్ = వేడుకను; సలిపిరి = చేసిరి; **పరమేశ్వరుఁగనిన** - పరమేశ్వరున్ = భగవంతుని; కనిన = చూసిన; ముక్తబంధుల = ముక్తులు, యోగులు; భంగిన్ = వలె.

10.1-1071-వ.| **అతనక్కాంతుండు** - అంతన్ = అప్పుడు; ఆ = ఆ; కాంతుండు = అందగాడు; **కాంతాజనపరిక్రాంతుండై** - కాంతా = స్త్రీ; జన = జనులలచే; పరిక్రాంతుండు = చుట్టబడినవాడు; ఐ = అయ్యి; **వనాంతరంబున** - వన = అడవి; అంతరంబునన్ = నడిమియందు; **శక్తినికర** - శక్తి = సర్వశక్తులతో {శక్తినికరము - అవ్యక్త , మహదహంకారాది శక్తుల సమూహము, సర్వజ్ఞ సర్వతంత్ర అనాదిబోధ నిత్యతృప్తి నిత్యలుప్త అనంతాది శక్తుల సమూహము }; **సంయుక్తుండైన** -

సంయుక్తుండు = కూడినవాడు; ఐన = అయిన; పరమపురుషుడునుంబోలె - పరమపురుషుడునున్ = పరబ్రహ్మ; పోలెన్ = వలె; వారలందోడ్కొని - వారలన్ = వారిని; తోడ్కొని = కూడాతీసుకొని; మందార = మందారములు; కుంద = మొల్లలు; కుసుమ = పూల; పరిమళ = సువాసనలతో; మిళిత = కూడిన; పవమాన = వాయువు; మానిత = గౌరవింపబడిన; మధుకరనికర - మధుకర = తుమ్మెదల; నికర = సమూహముల; ఝంకార = జుమ్మనెడిశబ్దముచే; సుకుమారంబును = మృదువైనది; శరత్కాలచంద్రకిరణ - శరత్కాల = శరదృతువునందలి; చంద్రకిరణ = వెన్నెల యొక్క; సందోహ = సమూహములచేత; సందళితాంధకారంబును - సందళిత = చక్కగాఅణచబడిన; అంధకారంబును = చీకటి కలది; యమునాతరంగసంగత - యమునా = యమునానదీ; తరంగ = అలలచే; సంగత = కూడుకొన్న; కోమల = మృదువైన; వాలుకాస్ఫారంబునై - వాలుకా = ఇసుకతోటి; స్ఫారంబున్ = విస్తారమైనది; ఐ = అయ్యి; యమలినంబైన - అమలినంబు = నిర్మలము; ఐన = అయిన; పులినంబు = ఇసుకతిప్ప యందు; ప్రవేశించె - ప్రవేశించెన్ = చేరెను; వారును = వారు; జ్ఞానకాండంబుననీశ్వరుంగని - జ్ఞానకాండంబునన్ = జ్ఞానకాండాధ్యయములో; ఈశ్వరునిన్ = భగవంతుని; కని = చూసి; శ్రుతులు = వేదములు; ప్రమోదంబునంగామానుబంధంబుల - ప్రమోదంబనన్ = సంతోషముతో; కామానుబంధంబుల = కామక్రోధాదిబంధములు; విడిచిన = వదలివేసిన; విధంబున - విధంబునన్ = విధముగా; హరింగని - హరిన్ = కృష్ణుని; కని = చూసి; విరహవేదనల - విరహ = ఎడబాటు వలని; వేదనలన్ = బాధలను; విడిచి = వదలివేసి; పరిపూర్ణమనోరథలై - పరిపూర్ణమనోరథలు = పూర్తిగాధన్యురాండ్రు; ఐ = అయ్యి.

10.1-1072-క.| పాఠీననయనలెల్లనకాఠిన్య - పాఠీననయనలు = అందగత్తెలు {పాఠీననయన - చేపవంటి కన్నులు కలామె, స్త్రీ}; ఎల్లను = అందరు; అకాఠిన్య = మృదువైన; పటాంచలములఁగౌతుకములు - పటాంచలములన్ = చీరకొంగులచేత; కౌతుకములు = వేడుకలు; హృత్పీఠముల - హృత్ = హృదయములనెడి; పీఠములన్ = వేదికలందు; సందడింపఁగఁబీఠముఁగల్పించిరంతఁబ్రియునకునధిపా - సందడింపగన్ = తొందరపెట్టగా; పీఠమున్ = ఆసనమును; కల్పించిరి = ఏర్పాటుచేసిరి; అంతన్ = అప్పుడు; ప్రియున్ = కృష్ణుని; కున్ = కి; అధిపా = రాజా;

10.1-1073-ఆ.| పరమయోగి - పరమ = అతిగొప్ప; యోగి = యోగుల యొక్క; హృదయభద్రపీఠంబులనుండు - హృదయ = హృదయములు అనెడి; భద్ర = శుభస్వరూపములైన; పీఠంబులన్ = స్థానములందు; ఉండు = ఉండెడి; మేటి = గొప్పవాడు; వ్రజవధూత్తరీయ - వ్రజ = గోపికా; వధూ = స్త్రీల; ఉత్తరీయ = పైటలచేనేర్పరచిన; పీఠమున - పీఠమునన్ = ఆసనమునందు; వసించి = కూర్చుండి; పెంపారెఁద్రిభువన - పెంపారెన్ = అతిశయించెను; త్రిభువన = ముల్లోకములను ప్రకాశింపజేసెడి; దేవి = దివ్యమైన; లక్ష్మి = లక్ష్మీదేవి; మేనఁదేజరిల్ల - మేనన్ = తన దేహమునందు; తేజరిల్ల = విరాజిల్లగా.

10.1-1074-మ.| మదనోద్దీపితుఁడైన - మదన = మన్మథోద్రేకమును; ఉద్దీపితుడు = ప్రకాశింపజేయువాడు; ఐన = అయిన; నాథునికి - నాథుని = విభుని; కిన్ = కి; సన్మానంబుగావించుచున్ - సన్మానంబు = గౌరవించుటను; కావించుచున్ = చేయుచు; ముదితల్ = ముద్దరాళ్ళు; హాస = నవ్వులు; విలోక = చూపుల; విభ్రమములన్ = విలాసములచే; మోదించుచుంజేరి - మోదించుచున్ = సంతోషించుచ; చేరి = సంరంభించి; తత్పదముల్ - తత్ = అతని;

పదముల్ = పాదములను; హస్తతలంబులంబిసుకుచుంబైముట్టుచున్దూఱుచుంజదురుల్ - హస్తతలంబులన్ = అరిచేతులతో; పిసుకుచున్ = వత్తుతు; పైముట్టుచున్ = మీదచేతులుపేయుచు; దూఱుచున్ = దూషించుచు; చదురుల్ = వేళాకోళములు; పల్కుచుఁగూర్మినిట్లనిరి - పల్కుచున్ = ఆడుతు; కూర్మిన్ = ప్రేమతో; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి; యీషత్కోపదీప్తాస్యలై - ఈషత్ = కొద్దిగా; కోప = కోపముచేత; దీప్త = కాంతివంతమైన; ఆస్యలు = మోములు కలవారు; ఐ = అయ్యి.

10.1-1075-క.| కొలచినఁగొలుతురు - కొలచిన = తమను సేవించినచో; కొలుతురు = సేవింతురు; కొందఱుగొలుతురుఁదముఁగొలువకున్నఁగొందఱు - కొందఱు = కొంతమంది; కొలుతురు = సేవించెదరు; తమున్ = వారిని; కొలువకున్నన్ = సేవించకపోయినను; కొందఱు = కొంతమంది; పతులంగొలిచిననుగొలువకున్నను గొలువరు - పతులన్ = భర్తలను; కొలిచినన్ = సేవించిన; కొలవకున్నన్ = సేవించకపోయినను; కొలువరు = ఆదరించరు; మఱికొందఱెలమి - మఱి = ఇంకా; కొందఱు = కొంతమంది; ఎలమిన్ = నెమ్మదితో; గోపకుమార - గోపకుమారా = కృష్ణా.

10.1-1076-వ.| అని = అని; తన్నునుద్దేశించి - తన్నున్ = తనను; ఉద్దేశించి = గురించి; రహస్యంబుగాఁబల్కిన - రహస్యంబుగాన్ = రహస్యసంకేతములతో; పల్కిన = అనిన; సుందరుల = అందగత్తెల; పలుకులు = మాటలను; విని = విని; గోపాలసుందరుండిట్లనియె - గోపాలసుందరుండు = కృష్ణుడు {గోపాలసుందరుడు - గోవులను పాలించెడి సుందరమైనవాడు, కృష్ణుడు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1077-సీ.| కొలిచినఁగొలుతురు - కొలచినన్ = సేవించినచో; కొలుతురు = ఆదరించెదరు; కొందఱు = కొంతమంది; పశువుల = పశువులను; భజనము = మేపుట; భంగిని = వలె; ఫలముకొఱకునై - ఫలము = ఫలితము; కొఱకున్ = కోసము; ఐ = అయ్యి; సఖ్యధర్మములందు - సఖ్య = స్నేహ; ధర్మములు = ధర్మములు; అందున్ = అందు; సిద్ధింపవు = కలుగవు; కొందఱు = కొంతమంది; తండ్రుల = తండ్రుల యొక్క; గుణముఁదాల్చి - గుణమున్ = స్వభావమును; తాల్చి = ధరించి; దయగలవారునుదగిన - దయగలవారునున్ = దయామయులు; తగిన = యుక్తులైన; సుహృత్తులుగొలువని - సుహృత్తులు = స్నేహితులు; కొలువని = సేవించని; వారలఁగొల్తురెపుడు - వారలన్ = వారిని; కొల్తురు = ఆదరించెదరు; ఎపుడున్ = ఎల్లప్పుడు; ధర్మకామంబులు - ధర్మ = ధర్మములు; కామంబులున్ = కామములు; తలరంగఁగొందఱు - తలరంగన్ = తొలగిపోగా; కొందఱు = కొంతమంది; కొలువనివారినిఁగొలుచువారిఁగొలుచు - కొలువనివారిని = సేవించనివారిని; కొలుచువారిని = సేవించెడివారిని; కొలుచు = ఆసక్తి చూపెడి.

10.1-1077.1-ఆ.| తలఁపులేమిఁగొలువరాత్మారాములాప్తకాములజ్ఞులతికఠినులు - తలపు = భావన; లేమి = లేకపోవుటచేత; కొలువరు = ఆదరింపరు; ఆత్మారాముల్ = ఆత్మయందు రమించువారు; ఆప్తకాములు = నిరాశులు {ఆప్తకాములు - పొందబడినకోరికలు కలవారు, నిరాశులు}; అజ్ఞులు = తెలివిలేనివారు; అతి = మిక్కిలి; కఠినులు = కఠినమైన ఆత్మకలవారు; వారి = వారి; యందుఁబిదపవానిఁగాఁజింతించియే - అందున్ = లో; పిదపవాని = చివరవాని; కాన్ =

అగునట్లు; చింతించి = భావించేకదా; లతాంగులార = అందగత్తెలు; **యిట్టులనుట** - ఇట్టులు = ఈ విధముగ; అనుట = పలుకుట.

10.1-1078-క.| **ఏనిందెవ్వఁడనైనంగానంగనలార** - ఏన్ = వీరి; అందు = లో; ఎవ్వ డన్ = ఎవరిని; ఐనన్ = కూడ; కాన్ = కాదు; అంగనలార = ఓ యువతులు; **పరమకారుణికుండన్** - పరమ = మిక్కలి; కారుణికుంజన్ = దయగలవాడను; **మానసబంధుఁడ** - మానస = మనసులకు; బంధుడన్ = ప్రియచుట్టమును; నిత్య = శాశ్వతమైన; ధ్యానము = ధ్యానము; **మీకొనరవలసి** - మీ = మీ; కున్ = కు; ఒనరన్ = కలుగవలసి; **తలఁగితిఁజుండీ** - తలగితిన్ = తొలగితిని; సుండీ = సమా.

10.1-1079-మ.| **నను** - ననున్ = నన్ను; **సేవించుచునున్నవారలకు** - సేవించుచున్న = కొలుస్తున్న; వారల = వారి; కున్ = కి; **నేనారూపముంజూపఁజూచినఁజాలించి** - నేన్ = నేను; ఆ = ఆ కొలచుచున్న; రూపమున్ = స్వరూపమును; చూపన్ = చూపించను; చూపినన్ = చూపించినచో; చాలించి = మానివేసి; మదించి = గర్వించి; వారు = వారు; **మది** - మదిన్ = మనసునందు; నన్ = నన్ను; సేవింపరో = కొలువరేమో; **యంచు** - అంచున్ = అని; **నిర్ధనికుండాత్మధనంబు** - నిర్ధనికుండు = బీదవాడు; ఆత్మ = తన; ధనంబు = ధనము; **చెడ్డనెప్పుడుందత్పారవశ్యంబుఁదాల్చిన** - చెడ్డన్ = పోయినయెడల; ఎప్పుడున్ = ఎంతసేపు; తత్ = దానియందే; పారవశ్యంబునన్ = దృష్టికలిగియుండుటను; తాల్చిన = పూనిన; **భంగిన్ననుఁబాసి** - భంగిన్ = విధముగ; ననున్ = నన్ను; పాసి = ఎడబాసి; **మత్ప్రియుఁడుదాఁజింతించు** - మత్ = నా యొక్క; ప్రియుడు = భక్తుడు; తాన్ = అతను; చింతించున్ = తలపోయును; **నారూపమున్** - నా = నా యొక్క; రూపమున్ = రూపమును.

10.1-1080-త.| తగవు = న్యాయము; **ధర్మముఁజూడనొల్లకదల్లిదండ్రుల** - ధర్మమున్ = ధర్మమును; చూడన్ = ఎంచుటకు; ఒల్లక = అంగీకరించకుండ; తల్లిదండ్రులన్ = తల్లిదండ్రులను; బంధులన్ = బంధువులను; **మగల** - మగలన్ = భర్తలను; **బిడ్డలఁబాసి** - బిడ్డలన్ = సంతానమును; పాసి = విడిచిపెట్టి; వచ్చిన = వచ్చినట్టి; **మన్నిషక్తల** - మత్ = నా యొక్క; నిషక్తలన్ = సేవించువారిని; **మిమ్ము** - మిమ్మున్ = మిమ్ము; **నేఁదగదు** - నేన్ = నేను; తగదు = తగినపనికాదు (కాని); **పాసితిఁదప్పుసైపుఁడు** - పాసితిన్ = దూరమైతిని; తప్పు = అపరాధమును; సైపుడు = ఓర్చుకొనండి; **తద్వియోగభరంబునన్** - తత్ = ఆ యొక్క; వియోగ = ఎడబాటు వలని; భరంబునన్ = బాధచేత; **వగలఁబొందుచు** - వగలన్ = విచారములను; పొందుచున్ = అనుభవించుచు; **మీరలాడిన** - మీరలు = మీరు; ఆడిన = పలికిన; వాక్యముల్ = మాటలు; వినుచుండితిన్ = వింటున్నాను.

10.1-1081-ఉ.| పాయని = విడువరాని; **గేహశృంఖలలఁబాసి** - గేహ = గృహములు అనెడి; శృంఖలలన్ = బంధములను; పాసి = విడిచిపెట్టి; నిరంతర = ఎడతెగని; **మత్పరత్వముంజేయుచునున్న** - మత్ = నా యందలి ; పరత్వమున్ = ఆసక్తికలిగియుండుటను; చేయుచున్న = చేయుచున్న; **మీకుఁబ్రతిజేయ** - మీ = మీ; కున్ = కు; ప్రతి = ప్రత్యుపకారము; చేయన్ = చేయుటకు; **యుగంబులనైన** - యుగంబులన్ = అనేకయుగములు; ఐనన్ = పట్టినను; **నేర** - నేరన్ =

చేయసమర్థుడనుకాను; **నన్ బాయకగొల్చు** - నన్ = నన్ను; పాయక = విడువక; కొల్చు = సేవించు; **మానసము** - మానసమున్ = మనస్సును కలిగించుటే; **ప్రత్యుపకారముగాఁదలంచి** - ప్రత్యుపకారము = బదులు; కాన్ = ఐనట్లు; తలచి = భావించి; నా = నా యొక్క; **పాయుటదప్పుగాఁగొనక** - పాయుటన్ = అంతర్ధానమును; తప్పు = అపరాధము; కాన్ = అగునట్లు; కొనక = గ్రహింపకుండ; భామినులార = ఓ భామలు; కృపన్ = దయతో; శమింపరే = ఓర్చుకొనండి.

10.1-1082-క.| **చక్కఁగ** - చక్కగన్ = ఒప్పుగా; హరి = కృష్ణుడు; **యిటు** - ఇటు = ఇలా; పలికిన = చెప్పిన; చక్కని = చక్కటి; **వాక్యములనతని** - వాక్యములన్ = మాటలను; అతని = అతనితోటి; **సంగమమున** - సంగమమునన్ = కూడుట; **లో** - లోన్ = అందు; నిక్కిన = పొడచూపిన; వియోగ = ఎడబాటు వలని; **తాపములొక్కట** - తాపములు = బాధలను; ఒక్కటన్ = ఒక్కసారిగా; విడిచిరి = వదలిపెట్టిరి; **లతాంగులుర్వీనాథా** - లతాంగులు = పడతులు; ఉర్వీనాథ = రాజా.

10.1-1083-ఉ.| ఆ = ఆ యొక్క ; సమయంబునన్ = సమయమునందు; **విభుఁడనంతుఁడు** - విభుడు = ప్రభువు; అనంతుడు = మేరలేనివాడు; **కృష్ణుఁడు** - కృష్ణుడు = కృష్ణుడు; **చిత్రమూర్తి** - చిత్ర = విచిత్రముగా ధరించిన; మూర్తి = స్వరూపములు కలవాడు; **యై** - ఐ = అయ్యి; చేసెను = చేసెను; **మండలభ్రమణశీల** - మండల = వలయాకారమునందు; భ్రమణ = తిరిగెడి; శీల = లక్షణముగా కలిగినట్టిది; **పరస్పరబద్ధబాహు** - పరస్పర = ఒండొరులచేత; బద్ధ = పట్టుకొనబడిన; బాహు = చేతులు కలిగిన; కాంతా = స్త్రీల యొక్క; **సువిలాసమున్** - సు = చక్కటి; విలాసమున్ = అందముకలది; **బహువిధ** - బహు = అనేక; విధ = విధములుగా; **స్ఫురితానన** - స్ఫురిత = తోచునట్టి; ఆనన = ముఖములు; హస్త = చేతులు; పాద = కాళ్ళు యొక్క; **విన్యాసము** - విన్యాసమున్ = రచన కలిగినట్టిది; **రాసముంగృత** - రాసమున్ = రాసక్రీడను; కృత = చేయబడిన; **వియచ్చరనేత్రమనోవికాసమున్** - వియత్ = ఆకాశమునందు; చర = సంచరించువారి; నేత్ర = కన్నులకు; మనస్ = మనసులకు; వికాసమున్ = వికాసం కలిగించెడిదానిని.

10.1-1084-వ.| ఇట్లు = ఈ విధముగ; **బహుగతులందిరుగ** - బహు = అనేకవిధములైన; గతులన్ = గమనములందు; తిరుగన్ = సంచరించుటయందు; నేర్పరి = నేర్పు కలవాడు; **యగు** - అగు = ఐన; హరి = కృష్ణుడు; దర్పించి = విజృంభించి; తన = తన యొక్క; **యిరు** - ఇరు = రెండు; **కెలంకులనలంకృతలై** - కెలంకులన్ = వైపులందు; అలంకృతలు = అలంకరింపబడినవారు; ఐ = అయ్యి; **కళంకరహితచంద్రవదనలిద్దఱు** - కళంకరహిత = నిర్మలమైన; చంద్ర = చంద్రునివంటి; వదనలు = ముఖములు కలవారు; ఇద్దఱు = ఇద్దరు (2); **ముద్దియలందుకొని** - ముద్దియలు = ముగ్ధలు; అందుకొని = పూని; **వీణలంబ్రవీణలై** - వీణలన్ = వీణలనువాయించుటలో; ప్రవీణలు = నేర్పరులు; ఐ = అయ్యి; **సొంపుమెఱసి** - సొంపు = చక్కదనము; మెఱసి = అతిశయించగా; **యింపుగ** - ఇంపుగా = మనోజ్ఞముగా; **వాయించుచునానంద** - వాయించుచును = మీటుచు; ఆనంద = ఆనందపు; **లహరీనిధానంబగు** - లహరీ = రసప్రభావమునకు; నిధానంబు = ఉనికిపట్టు; అగు = ఐన; **గానంబు** - గానంబున్ = పాటను; **చేయనవిరళంబై** - చేయన్ = పాడగా; అవిరళంబు = ఎడతెగనిది; ఐ = అయ్యి; తరళంబుగాని = స్థిరమైన; **వేడుక** - వేడుకన్ = కుతూహలముతో; **సరళంబగు** - సరళంబు = ఉదారమైనధ్వనికలది; అగు = ఐన; **మురళంబు** - మురళంబున్ = వేణువును;

**లీలంగేలనందుకొని** - లీలన్ = విలాసముగా; కేలన్ = చేతిలోకి; అందుకొని = తీసుకొని; **మధురంబగునధరంబునంగదియించి** - మధురంబు = తియ్యటిది; అగు = ఐన; అధరంబునన్ = పెదవి యందు; కదియించి = చేర్చి; మించి = పెంపువహించి; కామినీజన = స్త్రీల యొక్క; కబరికా = కొప్పులందలి; సౌగంధిక = చెంగల్వల; **గంధబంధుర** - గంధ = సువాసనచే; బంధుర = బహుచక్కనైనట్టి; **కరాంగుళీకిసలయంబులు** - కర = చేతి; అంగుళీ = వేళ్ళు అనెడి; కిసలయంబులు = చిగుళ్ళు; **యతిలయంబులంగూడి** - యతి = యతి {యతి - తాళప్రాణకళావిశేషము, శ్లో. కాలోమార్గక్రియాంగాని గ్రహోజాతిః కళాలయః, యతిః ప్రస్తార ఇత్యేతే తాళ ప్రాణాదశ స్మృతాః (ప్రమాణము) , తాళము కాలముల ప్రమాణమునకై నిదానించుట}; లయంబులన్ = లయలతో {లయ - నృత్త గీత వాద్యముల మూడింటి సామ్యము , తాళము యొక్క కాలము}; కూడి = కలిసి; **వివరంబుగ** - వివరంబుగన్ = విశదముగా; **మురళీవివరంబులు** - మురళీ = వేణువు యొక్క; వివరంబులన్ = రంధ్రములందు; సారించి = ప్రసరింపజేసి; పూరించుచు = ఊదుతు; సరిలేని = సాటిలేని; **భంగింద్రిభంగి** - భంగిన్ = భంగిమలో; త్రిభంగి = ముక్కంకలభంగిమవాడు {త్రిభంగి - ముక్కంకల భంగిమ, మూడు వంకరలు (1కుడికాలు మీద ఎడమకాలు వంకరగా బొటకనవేలు నేలను తాకునట్లు పెట్టుటచేనగు వంకర 2తల ఎడమపక్కకు వాల్చుటచేనగు వంకర 3కుడి చేతిని వంచి వేణువురంధ్రవులందు వేళ్ళూనుట యందలి వంకర అనెడ మూడు వంకరలు) కలుగునట్లు వేణుమాధవుడు నిలబడెడి భంగిమ }; **యై** - ఐ = అయ్యి; కమల = పద్మము; **కర్ణికాకారంబున** - కర్ణిక = బొడ్డు; ఆకారంబునన్ = వలె; నడుమ = మధ్యభాగమున; నిలిచి = నిలబడి; మఱియు = ఇంకను; **గోపసుందరులెందఱందఱకునందఱయి** - గోప = గోపికా; సుందరులు = స్త్రీలు; ఎందఱున్ = ఎంతమంది ఉన్నారో; అందఱ = అంతమంది; కున్ = కి; అందఱు = అంతమంది; ఐ = అయ్యి; **సుందరులకవలి** - సుందరుల = అందగత్తెల; కున్ = కు; అవలి = నడుమ, అవలగ్నపు; **యెడలందానునుదనకవలి** - ఎడలన్ = స్థానములందు; తానును = అతను; తన = అతని (రెండురూపుల); కున్ = కి; అవలి = నడుమ; **యెడల** - ఎడలన్ = స్థానములందు; **సుందరులునుదేజరిల్ల** - సుందరులును = స్త్రీలు; తేజరిల్ల = ప్రకాశించుచుండగా; **నృత్యవిద్యామహార్ణవవేలావలయ** - నృత్యవిద్యా = నాట్యశాస్త్రము అనెడి; మహార్ణవ = మహాసముద్రపు; వేలావలయ = చెలియలికట్ట వలె; **వలయితంబై** - వలయితంబు = చుట్టకోబడినది; ఐ = అయ్యి; **విస్మితాఖండలంబైన** - విస్మిత = ఆశ్చర్యపరచబడిన; ఆఖండలంబు = ఇంద్రుడు కలది {ఆఖండలుడు - పర్వతములను భేదించిన వాడు, శత్రువులను ఖండించు వాడు, ఇంద్రుడు}; ఐనన్ = అయినట్టి; **రాసమండలంబుఁగల్పించి** - రాసమండలంబున్ = రాసక్రీడామండలమును {రాసము - జంటలుజంటలుగనుండి వర్తులాకారముగా మెలగుచు చేసెడి నృత్యవిశేషము}; కల్పించి = ఏర్పరచి; వేల్పులు = దేవతలు; **హర్షంబునంగుసుమవర్షంబులుగురియనందుఁబ్రసూనమంజరీ** - హర్షంబునన్ = సంతోషముతో; కుసుమ = పూల; వర్షంబులున్ = వానలు; కురియన్ = కురిపించగా; అందు = అప్పుడు; ప్రసూన = పూల; మంజరీ = గుత్తులను; **సహచరంబులైన** - సహచరంబులు = కూడి చరించెడివి; ఐనన్ = అయినట్టి; చంచరీకంబుల = తుమ్మెదల; **మించుఁబ్రకటించుచు** - మించున్ = అతిశయమును, శోభను; ప్రకటించుచున్ = కనబరచుచు; **సువర్ణమణిమధ్యగంబులైన** - సువర్ణ = బంగారపు; మణి = పూసల; మధ్యగంబులు = నడుమపొదిగినవి; ఐనన్ = అయిన; మహేంద్రనీలంబుల = ఇంద్రనీలముల; **తెఱంగు** - తెఱంగున్ = వలె; **నెఱపుచుఁగరణీవిహార** - నెఱపుచున్ = కనబరచుచు; కరణీ = ఆడయేనుగుల; విహార = విహరించుటలచేత; **బంధురంబులైన** - బంధురంబులు =

చక్కటివి; ఐనన్ = అయిన; **సింధురంబుల** - సింధురంబులన్ = ఏనుగుల; **చెలువుఁగైకొలుపుచుఁబల్లవిత** - చెలువున్ = అందమును; కైకొలుపుచున్ = పొందుతు; పల్లవిత = చిగురించిన; కుసుమిత = పుష్పించిన; **లతానుకూలంబులైన** - లతా = లతలకు; అనుకూలంబులు = అల్లుకోననువైనట్టి; తమాలంబుల = చీకటిమానుల; సొబగు = అందముతో; **నిగుడించుచు** - నిగుడించుచున్ = అతిశయించుచు; **మెఱుపుతీఁగల** - మెఱుపుతీగల = మెరుపుల; **యెడనెడల** - ఎడనెడల = మధ్యమధ్యన; బెడంగడరు = అందగించుచున్న; **నల్లమొగిళ్ళ** - నల్ల = నల్లని; మొగిళ్ళ = మబ్బుల; పెల్లు = అతిశయమును; **చూపుచుఁదరంగిణీ** - చూపుచున్ = ప్రదర్శించుచు; తరంగిణీ = నదులతో; **సంగతంబులైన** - సంగతంబులు = కూడినవి; ఐనన్ = అయినట్టి; రోహణాచల = రత్నపర్వతము యొక్క; **శృంగంబుల** - శృగంబులన్ = శిఖరముల; **బాగు** - బాగున్ = చక్కదనమును; **లాగించుచు** - లాగించుచున్ = గ్రహించుచు; **జగన్మోహనుండై** - జగత్ = జగత్తునకే; మోహనుండు = మోహముపుట్టించువాడు; ఐ = అయ్యి; **యుండి** - ఉండి = ఉండి; **రక్తకమలారుణంబులునుజంద్రశకల** - రక్తకమల = ఎర్ర తామరల వలె ; అరుణంబులును = ఎర్రనివి; చంద్ర = చంద్రుని యొక్క; శకల = ముక్క వలె; నిర్మల = స్వచ్ఛమైన; **నఖరసంస్ఫురణంబులును** - నఖర = గోళ్ళచేత; సంస్ఫురణంబులును = చక్కగాకనబడునవి; **శ్రుతినితంబినీసీమంతవీధికాలంకరణంబులును** - శ్రుతినితంబినీసీమంతవీధికా = ఉపనిషత్తులకు {శ్రుతినితంబినీసీమంతవీధి - వేదములనెడి స్త్రీల పాపిట ప్రదేశములు , ఉపనిషత్తులు}; అలంకరణంబులును = అలంకారములు; **సనకసనందనాది** - సనక = సనకుడు; సనందన = సనందనుడు; ఆది = మొదలగు; **యోగీంద్ర** - యోగి = ఋషులలో; ఇంద్ర = శ్రేష్ఠుల; **మానసాభరణంబులునునైన** - మానస = మనసులకు; ఆభరణంబులును = అలంకారములు; ఐన = అయినట్టి; **చరణంబులుగదియనిడి** - చరణంబులు = పాదములను; కదియన్ = దగ్గరగా; ఇడి = పెట్టి; **సమస్థితినంజలి** - సమస్థితి = చక్కటివిధముగ; అంజలి = దోసిళ్ళ; **పుటంబులంబుష్పంబులుల్లసిల్లఁజల్లి** - పుటంబులన్ = పొట్లలతో; పుష్పంబులు = పూలు; ఉల్లసిల్లన్ = మనసు ఆనందిచునట్లు; చల్లి = చల్లి; **సల్లలితకమలప్రశస్తంబులైన** - సల్లలిత = మిక్కిలిమృదువైన; కమల = పద్మములవలె; ప్రశస్తంబులు = శ్రేష్ఠమైనట్టివి; ఐన = అయిన; **హస్తంబులు** - హస్తంబులున్ = చేతులు; వల్లవీజనుల = గోపికాజనుల; **కంఠంబులపైనిడి** - కంఠంబుల = మెడల; పైన్ = మీద; ఇడి = పెట్టి; **గీతానుసారంబుగ** - గీతా = పాటకు; అనుసారంబుగన్ = అనుగుణముగ; **విచిత్రపాదసంచారంబులు** - విచిత్ర = అద్భుతమైన; పాద = కాళ్ళ; సంచారంబులు = కదలికలు; **సలుపుచు** - సలుపుచున్ = చేయుచు; **వర్తులాకార** - వర్తుల = గుండ్రని; ఆకార = ఆకారముగల; **రాసబంధంబుల** - రాసబంధంబులన్ = రాసక్రీడలోనిబంధములలో; **నర్తనంబునంబ్రవర్తించి** - నర్తనంబు = నృత్యముచేయుటలో; ప్రవర్తించి = మెలగుచు; **వెండియు** - వెండియున్ = ఇంతేకాక; **ప్రేతలుందానును** - ప్రేతలున్ = గోపికలు; తానును = అతను; శంఖ = శంఖాకారబంధము {శంఖబంధము - మొదట ఒకరు ఆవల ఇరువురు వారికవతల ముగ్గురునుగా రెండుపక్కల నిలబడి నడుమనుండువారికి హస్త విన్యాసాదులను చూపునట్టిది}; పద్మ = పద్మాకారబంధము {పద్మాకారబంధము - తామరరేకుల వలె పేర్పుగాను వలయాకారముగాను నిలిచి పరస్పర హస్త విన్యాసాదులు చూపునది}; వజ్ర = వజ్రాకారబంధము {వజ్రాకారబంధము - వజ్రాయుధపు అంచుల వలె ఎదురెదురుగాను వాలుగాను నిలిచి పరస్పరము హస్త విన్యాసాదులను కనబరచునది}; కందుక = కందుకబంధము {కందుకబంధము - పూలచెండ్లు ఎగరవేయునట్లు ఎగురుతుగాని పూలచెండ్లను ఎగురవేయుచుగాని హస్త

విన్యాసాదులు కనుపింపజేయుట }; చతుర్ముఖ = చతుర్ముఖ బంధము {చతుర్ముఖబంధము - నాలుగు వైపులకు ముఖములను తిప్పి లయబద్ధముగా తిరుగుచు హస్త విన్యాసాదులను కనుపింప చేయునది }; చక్రవాళ = చక్రవాళబంధము {చక్రవాళబంధము - తాళమాత్రపు కాలములోపల నృత్యమండలమును చుట్టివచ్చి హస్య విన్యాసాదులను చూపునట్టిది}; చతుర్భద్ర = చతుర్భద్రబంధము {చతుర్భద్రబంధము - నాలుగు మూలలందును వెనుక మొగముగా నిలిచి హస్త విన్యాసదులను కనుపింప చేయునది }; సౌభద్ర = సౌభద్రబంధము {సౌభద్రబంధము - వారివారికి అనువైన చొప్పున హస్త విన్యాసాదులను చూపునది}; నాగ = నాగబంధము {నాగబంధము - పాముల వలె పెనవైచుకొనుచు నర్తించుచు లయ తప్పక అంగ విన్యాసాదులను చూపునది }; నంద్యావర్త = నంద్యావర్తబంధము {నంద్యావర్తబంధము - అరవైనాలుగు అక్షరముల కాలముగల నంద్యావర్తము అనెడి తాళమానమునకు సరిపడ నృత్యమండలమును చుట్టివచ్చి హస్త విన్యాసాదులను కనుపింప చేయునది}; **కుండలీకరణ** - కుడలీకరణబంధము = కుండలీకరణబంధము {కుండలీకరణబంధము - ఒంటికాలితో నిలిచి చక్రాకారముగ గిరుక్కున తిరుగుచు హస్త విన్యాసాదులను కనబరచునది, కుండలాకారముగ అందరి చేతులు పైకెత్తుకొని లయ తప్పక నటించునది}; **ఖరళీ** - ఖురళీబంధము = ఖురళీబంధము {ఖురళీబంధము - చెట్టాపట్టాలు వేసుకున్నట్లు చేతులను కూర్చుకొని గిరగిర తిరుగునది }; **ప్రముఖంబులైన** - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయినట్టి; విశేష = విశిష్టములైన; రాస = రాసక్రీడ యందలి; **బంధంబులకుంజొక్కి** - బంధంబుల్ = మండలపుబంధములు; కున్ = కు; చొక్కి = పరవశులై; **యేకపాద** - ఏకపాద = ఏకపాదతానకము {ఏకపాదతానకము - ఒంటికాలితో అడుగులు వేయుట}; సమపాద = సమపాదతానకము {సమపాదతానకము - రెండు కాళ్ళు సమముగా ఉంచి నటించుట }; వినివర్తిత = వినివర్తితతానకము {వినివర్తితతానకము - పాదము వెలి పక్కకు అడ్డముగా తిప్పి మడమలు పిరుదులు సోకునట్లు నిలిచి నర్తించుట }; గతాగత = గతాగతతానకము {గతాగతతానకము - తాళమానమును మీరక పోకరాకలు చేయుచు నటించుట}; వలిత = వలితతానకము {వలితతానకము - ఇరుపార్శ్వములకు మొగ్గ వాలినట్లు దేహమును వాల్చుచు నటించుట }; వైశాఖ = వైశాఖతానకము {వైశాఖతానకము - కిందు మీదుగ శాఖల వలె చేతులు చాచి వేళ్ళు తాడించుకొనుచు నటించుట }; మండల = మండలతానకము {మండలతానకము - నటనము చేయుచు నృత్యమండలమును చుట్టి వచ్చుట}; త్రిభంగి = త్రిభంగితానకము {త్రిభంగితానకము - ముప్వంకల దేహము వంచి నటనము చేయుట }; **ప్రముఖంబులైన** - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయినట్టి; **తానకంబుల** - తానకంబులన్ = నిలబడుటలు యందు ; **నిలుచుచుఁగనకకింకిణీమంజుల** - నిలుచుచున్ = ఉండి; కనక = బంగారపు; కింకిణీ = గజ్జెలతో; మంజుల = మనోజ్ఞములైన; మంజీర = అందల యొక్క; **శింజనంబులు** - శింజనంబులన్ = మ్రోతలు; **జగజ్జనకర్ణ** - జగత్ = లోకమునందలి; జన = ప్రజల యొక్క; కర్ణ = చెవులకు; **రంజనంబులై** - రంజనంబులు = ఇంపుగానుండునవి; ఐ = అయ్యి; **చెలంగ** - చెలంగన్ = చెలరేగగా; ఘట్టిత = ఘట్టితపాదకర్మలు {ఘట్టితపాదకర్మలు - రెండు అడుగులను చేరబెట్టుట}; మర్దిత = మర్దితపాదకర్మలు {మర్దితపాదకర్మలు - బంకమన్ను కలియదొక్కునట్లు అడుగులెత్తి వేయుట }; పార్శ్వగ = పార్శ్వగపాదకర్మములు {పార్శ్వగపాదకర్మములు - పార్శ్వములందు పొందునట్లు బొటనవేలితో నేలరాయుచు అడుగులుంచుట }; **ప్రముఖంబులైన** - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయిన; **పాదకర్మభేదంబులు** - పాదకర్మ = కాలితో చేయు చేష్టా; భేదంబులు = విశేషములు; **చేయుచు** - చేయుచున్ = చేస్తూ; సమపాద = సమపాద పార్థివచారము {సమపాద పార్థివచారము - సరిగా అడుగులుంచుచు

పోవుట}; శకటవదన = శకటవదనపార్థివచారము {శకటవదనపార్థివచారము - ముందరి వైపున బండిచక్రము వలె కనబడునట్లు పాదములను తిప్పితిప్పి పెట్టుచు పోవుట}; మతల్లి = మతల్లిపార్థివచారము {మతల్లిపార్థివచారము - ప్రతి పర్యాయమున కాళ్ళు ముందు వెనుకలుగా ఎత్తి పెట్టుచు పోవుట }; శుక్తి = శుక్తిపార్థివచారము {శుక్తిపార్థివచారము - అడుగులు వంపుగా బోరగిలం చేర్చి పెట్టుచు పోవుట }; ప్రముఖంబులైన - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయిన; పార్థివచారి = నేలమీద సంచారపు; విశేషంబులునునపక్రాంత - విశేషంబులును = భేదములు; ఉపక్రాంత = ఉంపక్రాంతవ్యోమాచారి {ఉంపక్రాంతవ్యోమాచారి - కాలు పైకి ముందరికి చాచి మరల యథాస్థానమునందు అడుగులుంచుట }; డోలా - డోలాపాద = డోలాపాదవ్యోమాచారి {డోలాపాదవ్యోమాచారి - కాలు పైకి ఎత్తి ఊపిఊపి అడుగులుంచుట }; సూచీ = సూచీవ్యోమాచారి {సూచీవ్యోమాచారి - మొనవేళ్ళు నేలను తాకునట్లు మెలగుట}; ప్రముఖంబులైన - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయిన; వ్యోమచారి - వ్యోమాచారి = గాలిలో కాలుకదుపుటలో; విశేషంబులంజూపుచు - విశేషంబులన్ = భేదములను; చూపుచున్ = కనబరచుచు; సురేంద్రశాఖి = కల్పవృక్షము {సురేంద్రశాఖి - ఇంద్రుని చెట్టు , కల్పవృక్షము}; శాఖామనోహరంబులునపహసిత - శాఖా = కొమ్మలవలె; మనోహరంబులును = ఇంపైనవి; అపహసిత = ఎగతాళి చేయబడిన; దిక్కరీంద్రకరంబులునుద్రిలోక - దిక్కరీంద్ర = దిగ్గజముల; కరంబులును = తొండములు కలవి; త్రిలోక = ముల్లోకములకు; క్షేమకరంబులునునగు - క్షేమకరంబులును = మేలుచేయునవి; అగు = ఐన; కరంబులందిరంబులగు - కరంబులన్ = చేతులను; తిరంబులు = బాగాగట్టివి; అగు = ఐన; రత్నకటకంబుల = రత్నాలకడియముల; మెఱుంగులు = మెరుపులు; నింగి = ఆకాశమున; చెఱుంగులందఱచుకొననర్ధచంద్ర - చెఱుంగులన్ = నలుదిశలు; తఱచుకొనన్ = దట్టముగావ్యాపించగా; అర్ధచంద్ర = అర్ధచంద్రకరభావము {అర్ధచంద్రకరభావము - అర్ధచంద్రునివలె అన్నివేళ్ళు చాచి పట్టునది, శ్లో. అర్ధచంద్రకరస్సోయం పతాకేంగుష్ట సారణాత్}; కర్తరీముఖ = కర్తరీముఖకరభావము {కర్తరీముఖకరభావము - కత్తెరవలె చిటికినవేలు తర్జనివేలు తప్ప మిగిలినవి ముడిచి పట్టునది , శ్లో.అన్యైవచాపిహస్త తర్జనీచ కనిష్టకా బహిః ప్రసారితేద్వేత్స కరః కర్తరీముఖః}; కపిత్థ - కపిత్త = కపిత్తకరభావము {కపిత్తకరభావము - వెలగపండు ఆకృతిని బొటకనవేలు తర్జని తప్ప తక్కినవాటిని ముడిచి బొటకనవేలు ఇంచుక వంచి దానిపై తర్జనిని మోపి పట్టునది, శ్లో. అంగుష్టమూర్ధ్ని శిఖరేవక్రితాయది తర్జనీ, కపిత్థాఖ్యకరస్సోయం తన్నిరూపణముచ్యతే.}; కటకాముఖ = కటకాముఖకరభావము {కటకాముఖకరభావము - వలయము ముఖమువలె కపిత్థ హస్తమందు తర్జనిని మధ్యామాంగుష్టములతో పట్టునది , శ్లో. కపిత్థ తర్జనీర్ధ్వం మిశ్రితాంగుష్ట మధ్యమా , కటకాముఖహస్తోయం కీర్తితో భరతాదిభిః}; శుకతుండ = శుకతుండకరభావము {శుకతుండకరభావము - చిలుకముక్కు వలె బొటనవేలిని తర్జనీ అనామికలను వంచి పట్టునది , శ్లో. అస్మిన్ననామికా వక్రాశుకతుండకరోభవేత్ }; లాంగూల = లాంగూలకరభావము {లాంగూలకరభావము - తోకవలె అనామిక తప్ప తక్కిన వేళ్ళను సగము వంచి ఎడముగలవిగా చేసి అరచేయి పల్లముగా ఏర్పడునట్లు పట్టునది, శ్లో. పద్మకోశేనామికా చేన్నమ్రాలాంగూలకోభవేత్}; పద్మకోశ = పద్మకోశకరభావము {పద్మకోశకరభావము - తామరమొగ్గవలె ఐదువేళ్ళను కొంచము వంచి ఎడము కలవిగా చేసి అరచేయి పల్లముగ ఏర్పడునట్లు పట్టునది, శ్లో. అంగుళ్యో విరాళాః కించిత్కుంచితాస్త నిమ్నగాః , పద్మకోశాభిధో హస్తస్తన్నిరూపణముచ్యతే. }; పతాక = పతాకకరభావము {పతాకకరభావము - జండావలె బొటకనవేలు తప్ప తక్కినవేళ్ళన్నియు చాచి పట్టునది , శ్లో. అంగుళ్యఃకుంచితైంగుష్టా స్సంశ్లిష్టాః ప్రసృతాయది , సపతాకకరఃప్రోక్తోనృత్యకర్మవిశారదైః}; ప్రముఖంబులైన - ప్రముఖంబులు =

మొదలగునవి; ఐన = అయిన; స్వస్వభావ = ఆయాఅభిప్రాయములను; సూచక = కనబరచునట్టి; నానావిధ = అనేకరకములైన; **కరభావంబులాచరించుచుఁగటినిబద్ధ** - కరభావంబుల్ = చేతితో చేయు అభినయములు; ఆచరించుచు = చేయుచు; కటి = మొల యందు; నిబద్ధ = చక్కగా కట్టబడిన; **సువర్ణవర్ణ** - సువర్ణ = బంగారపు; వర్ణ = రంగుగల; **చేలాంచల** - చేలా = వస్త్రము యొక్క; అంచల = చెరగుల యొక్క; **ప్రభానికరంబులు** - ప్రభా = కాంతులు; నికరంబులు = సమూహములు; **సుకరంబులై** - సు = మంచి; కరంబులు = చేతులు; ఐ = అయ్యి; **దిశాంగనాముఖంబులకు** - దిశ = దిక్కులు అనెడి; అంగనా = స్త్రీల; ముఖంబులు = మోముల; కున్ = కు; **హరిద్రాలేపన** - హరిద్రా = పసుపును; లేపన = పూయుట; **ముద్రాలంకారంబులొసంగుచునాస్కందిత** - ముద్రా = అచ్చొత్తుట అనెడి; అలంకారంబులున్ = అలంకారములను; ఒసంగుచున్ = పెట్టుచు; ఆస్కందిత = ఆస్కందితజానువర్తన {ఆస్కందితజానువర్తన - మోకాళ్ళను సమముగా నేలమోపి నటించుట }; భ్రమర = భ్రమరజానువర్తన {భ్రమరజానువర్తన - రెండు మోకాళ్ళను ఒకసారిగా ఎత్తిఎత్తి పెట్టుచు నటించుట}; శకటాసన = శకటాసనజానువర్తన {శకటాసనజానువర్తన - బండి నిలిచినట్లు ఒక కాలు వంచి దానిలో మరియొక కాలు చొప్పించి నిలిచి నటించుట }; **ప్రముఖంబులైన** - ప్రముఖంబులు = మొదలగునవి {శకటాసనజానువర్తన - బండి నిలిచినట్లు ఒక కాలు వంచి దానిలో మరియొక కాలు చొప్పించి నిలిచి నటించుట }; ఐన = అయిన; జానుమండల = మోకాలివర్తనముల; **భేదంబులునలాత** - భేదంబులును = విశేషములు; అలాత = అలాతదైవమండలము {అలాతదైవమండలము - కొరవి తిప్పినట్లు రెండు చేతులను పైకెత్తి ఒకదానికొకటి తగులకుండ కిందికిమీదికి తిప్పుట}; దండలాత = దండలాతదైవమండలము {దండలాతదైవమండలము - బాణాకర్ర తిప్పునట్లు రెండు చేతులు చేర్చి మీదికెత్తి గిరగిర తిప్పుట}; లలిత = లలితదైవమండలము {లలితదైవమండలము - చేతులను మీదికి చాచి తిన్నగాను చక్కగాను తిప్పుట }; విచిత్ర = విచిత్రదైవమండలము {విచిత్రదైవమండలము - చేతులను మీదికి చాచి నానావిధములుగాను వింతగాను తిప్పుట }; **ప్రముఖంబులైన** - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయిన; **దైవమండలంబులొనర్చుచుఁగమనీయ** - దైవమండలంబులు = దైవమండలములను {దైవమండలము - చేతులను ఆకాశముకేసి చాచి నటించుట }; ఒనర్చుచు = చేయుచు; కమనీయ = చూడచక్కని; **కంబుకంఠాభిరామంబులునుద్దామ** - కంబు = శంఖమువంటి; కంఠ = కంఠములకు; అభిరామంబులు = చక్కనైనవి; ఉద్దామ = అధికమైన; **తేజోస్తోమంబులునునైన** - తేజస్ = తేజస్సుల యొక్క ; స్తోమంబులును = సమూహములుకలవి; ఐన = అయిన; నీల = ఇంద్రనీలములు; మౌక్తిక = ముత్యములు; వజ్ర = వజ్రములు; వైఢూర్య = వైఢూర్యముల; **దామంబులరుచులిందిరాసుందరికి** - దామంబుల = దండల; రుచులు = కాంతులు; ఇందిరాసుందరి = లక్ష్మీదేవికి; **మందిరంబులై** - మందిరంబులు = నివాసస్థానములు; ఐ = అయ్యి; **సుందరంబులయిన** - సుందరంబులు = అందమైనవి; అయిన = ఐన; **యురంబులందిరుగుడుపడి** - ఉరంబులన్ = వక్షస్థలములందు; తిరుగుడుపడి = చిక్కుకొని; **కలయంబడనంగాంతర** - కలయంబడన్ = కలిసిపోగా; అంగాంతర = అంగప్రత్యంగములను; **వాహ్యాలకు** - వాహ్యాల = వహించునట్టివారి; కున్ = కి; ఛత్ర = గొడుగులు; **ప్రముఖంబులైన** - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయిన; భ్రమణ = విలాస; **విశేషంబుల** - విశేషంబులన్ = భేదంబులతో; **విలసించుచునిద్దంబులగు** - విలసించుచున్ = ప్రకాశించుచు; నిద్దంబులు = మెరుస్తున్నవి; అగు = ఐన; **చెక్కుటద్దంబులనుద్దవిడిఁదద్దయుంబ్రభాజిత** - చెక్కుటద్దంబులను = చెక్కిళ్ళను అద్దములను; ఉద్దవిడిన్ =

అధికమైనతేజముచేత; దద్దయున్ = మిక్కిలిదియగు; ప్రభా = కాంతులచేత; జిత = జయింపబడిన; **చంద్రమండలంబులగు** - చంద్రమండలంబులు = చంద్రమండలములుగలవి; అగు = ఐన; **కుండలంబుల** - కుండలంబులన్ = చెవికుండలముల; మెఱుంగు = తళతళలు; మొత్తంబులు = సమూహములు; **నృత్యంబులొనరింపఁగటిభ్రాంత** - నృత్యంబులు = నాట్యము; ఒనరింపన్ = చేయుచుండగా; కటిభ్రాంత = కటిభ్రాంతకరణము {కటిభ్రాంతకరణము - నడుముమాత్రము కదలించుట}; దండరచిత = దండరచితకరణము {దండరచితకరణము - దేహము కర్రవలె బిగదీయుట}; లలాటతిలక = లలాటతిలకకరణము {లలాటతిలకకరణము - మొగము చిట్లించుట ద్వారా కనుబొమల వెంట్రుకలు నుదిటిబొట్టువలె కనబడ చేయుట}; మయూరలలిత = మయూరలలితకరణము {మయూరలలితకరణము - నెమలి వలె ఒయ్యారముగా మెడను నిక్కించి కదలించుట}; చక్రమండల = చక్రమండలకరణము {చక్రమండలకరణము - పాదములను కుడియెడమలుగా మార్చి ఉంచుకొని రెండుమోకాళ్ళను కౌగలించుకొనుట}; నికుంచిత = నికుంచితకరణము {నికుంచితకరణము - అవయవములను ముడుచుకొనుట}; గంగావతరణ = గంగావతరణకరణము {గంగావతరణకరణము - ముఖ కవళికలచేత ప్రవాహాది సూచకమైన అభినయంబులు చూపుట }; **ప్రముఖంబులైన** - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయిన; **కరణంబులెఱింగించుచు** - కరణంబులన్ = కరణములను; ఎఱిగించుచు = కనబరచుచు; **వెలిదమ్మి** - వెలి = తెల్ల; తమ్మి = తామర; విరుల = పూల; **సిరుల** - సిరులన్ = సౌందర్యసంపదల యొక్క; **చెన్నుమిగులు** - చెన్ను = అందమును; మిగులు = అతిశయించునట్టి; **కన్నులవలని** - కన్నుల = కళ్ళ; వలని = చేత; **దీనజనదైన్యకర్కశంబులై** - దీన = దీనులైన; జన = వారి; దైన్య = దీనత్వమునకు; కర్కశంబులు = హింసకములు; ఐ = అయ్యి; తనరు = ఒప్పునట్టి; **కటాక్షదర్శనజాలంబులు** - కటాక్ష = కడగంటి; దర్శన = చూపులనెడి; జాలంబులున్ = సమూహములు; **జాలంబులై** - జాలంబులున్ = వలలు; ఐ = అయ్యి; కామినీజన = కామినీజనుల; నయన = కన్నులనెడి; **మీనంబులనావరింప** - మీనంబులన్ = చేపలను; ఆవరింపన్ = కమ్ముకొనగా; లలిత = లలితచూడ్కులు {లలితచూడ్కులు - మనోహరభ్రూవిలాసాదులు కల చూపులు }; కుంచిత = కుంచితచూడ్కులు {కుంచితచూడ్కులు - సగము మూయబడిన చూపులు}; వికాస = వికాసచూడ్కులు {వికాసచూడ్కులు - చక్కగా తెరచిన చూపులు }; ముకుళ = ముకుళచూడ్కులు {ముకుళచూడ్కులు - చిట్లించిన చూపులు }; **ప్రముఖంబులైన** - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయిన; **చూడ్కులఁదేజరిల్లుచుననేక** - చూడ్కులన్ = చూపులతో; తేజరిల్లుచున్ = విలసిల్లుతు; అనేక = అనేకమైన; **పరిపూర్ణచంద్రసౌభాగ్య** - పరిపూర్ణ = పదహారు కళల నిండు; చంద్ర = చంద్రబింబ; సౌభాగ్య = మనోహరత్వమునకు; **సదనంబులగు** - సదనంబులు = ఉనికిపట్టులు; అగు = ఐన; **వదనంబులఁబ్రసన్నరాగంబుఁబ్రకటించుచునుదంచిత** - వదనంబులన్ = ముఖములచే; ప్రసన్నరాగంబున్ = ఆదరపూర్వకఆసక్తిని; ప్రకటించుచున్ = కనబరచుచు; ఉదంచిత = మిక్కలివిప్పారిన; **పింఛమాలికా** - పింఛ = నెమలిపింఛముల; మాలికా = సమూహముల; **మయూఖంబులకాలశక్రచాపంబుల** - మయూఖంబుల = కాంతికిరణములచే; అకాల = కాలముగానికాలపు; శక్రచాపంబుల = ఇంద్రధనుస్సుల; సొంపు = చక్కదనమును; **సంపాదింప** - సంపాదింపన్ = కలుగజేయగా; **నికుంచితాకుంచిత** - నికుంచిత = నికుంచితశిరోభావాలు {నికుంచితశిరోభావాలు - వంపబడిన శిరస్సు కలవి}; అకుంచిత = అకుంచితశిరోభావాలు {అకుంచితశిరోభావాలు - నిగుడించిన శిరస్సు కలవి}; **కంపితాకంపిత** - కంపిత = కంపితశిరోభావాలు

{కంపితశిరోభావాలు - కిందమీదలుగా కదలించి శిరస్సులు కలవి }; అకంపిత = అకంపితశిరోభావాలు {అకంపితశిరోభావాలు - సమముగా నిలిపిని శిరస్సులు కలవి }; పరివాహిత = పరివాహితశిరోభావాలు {పరివాహితశిరోభావాలు - ఇరుపక్కలకు చామరములు వీచునట్లు వంచిన శిరస్సులు కలవి}; పరావృత్త = పరావృత్తశిరోభావాలు {పరావృత్తశిరోభావాలు - వెనుకకు తిప్పిన శిరస్సులు కలవి }; **ప్రముఖంబులైన** - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయిన; **శిరోభావంబులు** - శిరోభావంబులున్ = శిరస్సుచే నటించుటలు; **నెఱపుచు** - నెఱపుచున్ = చేయుచు; మృగనాభి = కస్తూరి; **తిలకంబులుగల** - తిలకంబులు = బొట్లు; కల = ఉన్నట్టి; **నిటలఫలకంబులఁజికురంబుల** - నిటలఫలకంబులన్ = నుదుర్లపై; చికురంబుల = ముంగురుల; **నికరంబులుగప్పనపరాజిత** - నికరంబులు = సమూహములు; కప్పన్ = ఆవరింపగా; అపరాజిత = అపరాజితాంగహారము {అపరాజితాంగహారము - ఉత్సాహవర్ధక సూచకమును}; **సూచికావిద్ధ** - సూచికా = సుచికాంగహారము {సుచికాంగహారము - అభిప్రాయమును సూచించునవి}; అవిద్ధ = అవిద్ధ అంగహారము {అవిద్ధ అంగహారము - మనసునందు నాటుటను సూచించునవి}; పరిచ్ఛిన్న = పరిచ్ఛిన్నంగహారము {పరిచ్ఛిన్నంగహారము - భిన్నభావములను సూచించునవి}; విష్కంభ = విష్కంభ అంగహారము {విష్కంభ అంగహారము - విషయమును విరివిగా సూచించునవి }; రేచిత = రేచిత అంగహారము {రేచిత అంగహారము - వేళ్ళ కదలికలతో సూచించునవి}; **ప్రముఖంబులగునంగహారంబుల** - ప్రముఖంబులు = మొదలగునవి; అగు = ఐన; అంగ = అయయవముల; హారంబులు = కదలికలుచేత; విలసిల్లు = విరాజిల్లెడు; చరణ = పాదములయొక్క; కటి = పిరుదుల యొక్క; కర = చేతుల యొక్క; కంఠ = మెడల యొక్క; **రేచకంబులాచరించుచునొప్పెడునప్పుడా** - రేచకంబులు = కదలికలు; ఆచరించుచు = చేయుచు; ఒప్పెడు = చక్కటి; అప్పుడు = సమయములందు; ఆ = ఆ యొక్క; రాసంబు = రాసక్రీడ; సంజనిత = చక్కగా కలిగిన; **సకలజన** - సకల = సమస్తమైన; జన = వారి; **మానసోల్లాసకరంబై** - మానస = మనసులకు; ఉల్లాస = సంతోషమును; కరంబులు = కలిగించెవి; ఐ = అయ్యి; **సుధార్ణవంబునుంబోలెనుజ్జ్వలరసాభిరామంబై** - సుధార్ణవంబునున్ = పాలసముద్రమును; బోలెన్ = వలె; ఉజ్జ్వల = ప్రాకాశించునట్టి; రసా = క్షీరరసముచే, శృంగారరసముచే; అభిరామంబు = మనోజ్ఞము; ఐ = అయ్యి; రామ = శ్రీరామచంద్రుని; **రాజ్యంబునుబోలె** - రాజ్యంబును = రాజ్యపాలన; బోలెన్ = వలె; **రాగపరిపూర్ణంబై** - రాగ = అనురాగముచే, సంగీతములోని రాగముచే ; పరిపూర్ణంబు = బాగానిండియున్నది; ఐ = అయ్యి; **పూర్ణచంద్రమండలంబునుం** - పూర్ణ = పదహారుకళల నిండు; చంద్ర = చంద్ర; మండలంబునున్ = బింబమును; **బోలెఁగువలయానందంబై** - బోలెన్ = వలె; కువలయ = భూమండలమునకు, కలువకు; ఆనందంబు = ఆనందము కలిగించునది; ఐ = అయ్యి; **నందనవనంబునుంబోలె** - నందనవనంబునున్ = ఇంద్రునివనము; బోలెన్ = వలె; **భ్రమరవిరాజమానంబై** - భ్రమర = ముంగురులచే, తుమ్మెదలచే; విరాజమానంబు = ప్రకాశించుచున్నది; ఐ = అయ్యి; మానధనుని = అభిమానముకలవాని; **చిత్తంబునుంబోలెఁబ్రధానవృత్తి** - చిత్తంబునున్ = మనసు; బోలెన్ = వలె; ప్రధాన = ముఖ్య; వృత్తి = వృత్తియందు; **సమర్థంబై** - సమర్థంబు = నైపుణ్యము కలది; ఐ = అయ్యి; **సమర్థకవి** - సమర్థ = నేర్పు కల; కవి = కవి యొక్క; **విలసనంబునుంబోలె** - విలసనంబునున్ = విలాసములను; బోలెన్ = వలె; **బహుప్రబంధభాసురంబై** - బహు = అనేకమైన, నానావిధములై; ప్రబంధ = కావ్యములచే, ప్రకృష్టబంధములచేత; భాసురంబు = ప్రకాశించునది; ఐ = అయ్యి; **సురలోకంబునుంబోలె** - సురలోకంబునున్ = స్వర్గమును; బోలెన్ = వలె;

వసుదేవనందనవిశిష్టంబై - వసుదేవనందన = కృష్ణునిచేత, వసువులు దేవతలు నందనవనాదులచే ; విశిష్టంబు = ఉత్తమమైనది; ఐ = అయ్యి; శిష్టచరితంబునుం - శిష్ట = సజ్జనుల; చరితంబునున్ = ప్రవర్తనల; బోలె - బోలెన్ = వలె; ధరణీగగనమండల - ధరణీగగన = భూమ్యాకాశముల; మండల = చక్రములలో; సుందరంబై - సుందరంబు = అందము కలది; ఐ = అయ్యి; సుందరీరత్నంబునుంబోలెనంగహారమనోహరంబై - సుందరీ = స్త్రీలలో; రత్నంబున్ = శ్రేష్ఠురాలి; బోలెన్ = వలె; అంగహార = అవయవాల కదలికలచే, అవయవములుతో హారములుతో ; మనోహరంబు = మనోజ్ఞమైనది; ఐ = అయ్యి; హరవధూనిలయంబునుంబోలెననేకచారి - హరవధూ = పార్వతీదేవి; నిలయంబునున్ = నివాసస్థానము; బోలెన్ = వలె; అనేక = అనేకుల; చారి = సంచారములచేత; సుకుమారంబై - సుకుమారంబు = మృదువైనది; ఐ = అయ్యి; సుకుమారవృత్తంబునుంబోలెనుద్దీపిత - సు = మంచి; కుమార = పుత్రుని; వృత్తంబు = నడవడిక; బోలెన్ = వలె; ఉద్దీపిత = ప్రకాశింపజేయబడిన; వంశంబై - వంశంబు = కులము కలది, వేణువు కలది; ఐ = అయ్యి; యుండెనందు - ఉండెన్ = ఉన్నది; అందు = దానియందు.

10.1-1085-చ.| నడుములు = నడుములు; వీఁగియాడఁజిఱునవ్వులు - వీఁగియాడన్ = ఊగిపోతుండగా; చిఱునవ్వులున్ = చిరునవ్వులు; నివ్వటిలంగ - నివ్వటిల్లంగ = అతిశయించగా; హారముల్ = మెడలోని దండలు; సుడివడ - సుడివడన్ = చిక్కుపడిపోతుండగ; మేఖలల్ = మొలనూళ్ళు; వదలఁజూడ్కి - వదలన్ = జారిపోతుండగా; చూడ్కి = చూపుల; మెఱుంగులు = కాంతులు; పర్వ - పర్వన్ = పరచుకొంటుండగా; ఘర్మముల్ = చెమటలు; వొడమఁగురుల్ - వొడమన్ = పుట్టగా; కురుల్ = తలవెంట్రుకలు; చలింప - చలింపన్ = కదులుతుండగ; శ్రుతిభూషణముల్ - శ్రుతి = చెవుల యొక్క; భూషణముల్ = అలంకారములు; మెఱయన్ = ప్రకాశించుచుండగా; సకృష్ణలై - సకృష్ణలు = కృష్ణులతోకూడిఉన్నవారు; ఐ = అయ్యి; పడతుకలాడుచుంజెలఁగి - పడతుకలు = యువతులు; ఆడుచున్ = నాట్యమాడుతు; చెలంగి = ఉత్సాహించి; పాడిరి = పాటలు పాడిరి; మేఘతటిల్లతాప్రభన్ - మేఘ = మేఘములందలి; తటిల్లతా = మెరుపుతీగల; ప్రభన్ = ప్రకాశముతో.

10.1-1086-క.| అంకరహితేందువదనలు - అంకరహితేందు వదనలు = స్త్రీలు {అంకరహితేందువదనలు - నిర్మలమైన చంద్రుని వంటి ముఖములు కలవారు, స్త్రీలు}; పంకజలోచనునిఁగూడి - పంకజలోచనుని = పద్మాక్షునితో, కృష్ణునితో; కూడి = కలిసి; పరఁగ - పరగ = ప్రసిద్ధముగా; నటింపంగింకిణుల - నటింపన్ = ఆడగా; కింకిణుల = గజ్జల; నూపురంబుల = అందెల; కంకణముల = గాజుల; మ్రోఁతలెసఁగెఁగర్ణోత్సవమై - మ్రోతలు = శబ్దములు; ఎగసన్ = విజృంభించెను; కర్ణ = చెవులకు; ఉత్సవము = సంతోషముకలిగించునవి; ఐ = అయ్యి.

10.1-1087-క.| హరిణీనయనలతోడను - హరిణీనయనల = అందగత్తెల {హరిణీనయన - లేడివంటి కన్నులు కలామె, స్త్రీ}; తోడను = తోటి; హరి = కృష్ణుడు; రాసక్రీడ = రాసమండలమున; చేయనంబరవీధిన్ - చేయన్ = ఆడగా; అంబరవీధిన్ = ఆకాశమునందు; సురనాథులు - సురనాథుల్ = దేవతాప్రభువులు; భార్యలతో - భార్యల = భార్యల; తోన్ = తోటి; సొరిది -

సొరిదిన్ = వరసలుకట్టి; **విమానంబులెక్కి** - విమానంబుల్ = విమానములను; ఎక్కి = ఎక్కి; **చూచిరిలేశా** - చూచిరి = చూసితిరి; ఇలేశా = రాజా.

10.1-1088-క.| **కురిసెంబువ్వులవానలు** - కురిసెన్ = వర్షించెను; పువ్వుల = పూల; వానలున్ = వానలు; మొరసెన్ = మోగినవి; దుందుభులు = భేరీలు; **మింట** - మింటన్ = ఆకాశమునందు; **ముదితలుదారున్** - ముదితలున్ = ముగ్దలు; తారున్ = తాము; సరసన్ = చేరి; **గంధర్వపతుల్** - గంధర్వ = గంధర్వులలో; పతుల్ = శ్రేష్ఠులు; వరుసన్ = క్రమముగా; **హరిఁబాడిరపుడు** - హరిన్ = కృష్ణునిగురించి; పాడిరి = కీర్తించిరి; అపుడు = ఆ సమయమునందు; **వసుధాధీశ** - వసుధాదీశ = రాజా.

10.1-1089-క.| **రామలతోడను** - రామలు = పడతుల {రామ - రమింపజేయునామె, స్త్రీ}; తోడను = తోటి; **రాసము** - రాసమున్ = రాసక్రీడను; **రామానుజుఁడాడఁజూచి** - రామానుజుండు = కృష్ణుడు {రామానుజుడు - బలరాముని తోబుట్టువు, కృష్ణుడు}; ఆడన్ = ఆడుతుండగ; చూచి = చూసి; రాగిల్లి = రక్తినిపొంది; **మనోరాములమీఁద** - మనోరాముల = భర్తల; మీదన్ = పైన; వియచ్చర = దేవతా; రామలు = స్త్రీలు; **మూర్ఛిల్లిపడిరి** - మూర్ఛిల్లి = ఆనందముతో చొక్కి; పడిరి = వాలిపోయిరి; రామవినోదా = పరీక్షిన్మహారాజా {రామవినోదుడు - రామ (పరబ్రహ్మము, ప్రమాణము శ్లో. రమంతే యోగినోనంతే సత్యానందే చిదాత్మని, ఇతి రామపదేనాసౌ పరబ్రహ్మాభియతే.) అందు వినోదించువాడు పరీక్షిత్తు}.

10.1-1090-క.| తారాధిపనిభవదనలు = సుందరీమణులు {తారాధిపనిభ వదనలు - తారాధిపుడు (చంద్రుని) వంటి వదనముకలామె, స్త్రీ}; **తారాధిపవంశుఁగూడి** - తారాధిపవంశున్ = కృష్ణునితో {తారాధిపవంశుడు - తారాధిప (చంద్ర) వంశమువాడు, కృష్ణుడు}; కూడి = కలిసి; **తారు** - తారున్ = వారు; **నటింపందారలు** - నటింపన్ = ఆడగా; తారలు = నక్షత్రములు; నిల్చి = నిలబడి; **సుధాంశుఁడుఁదారును** - సుధాంశుడు = చంద్రుడు; తారును = అవి; **వీక్షింప** - వీక్షింపన్ = చూచుచుండగ; రేయి = రాత్రి; తడవుగ = ఆలస్యముగ; జరగెన్ = గడచినది.

10.1-1091-మ.| **యమునాకంకణచారి** - యమునా = యమునానదీ; కం = నీటి; కణ = తుంపురలతో; చారి = చలించునది; **యై** - ఐ = అయ్యి; **వనజపుష్పామోదసంచారి** - వనజ = అడవిలోపుట్టిన; పుష్ప = పూల; ఆమోద = సువాసనలతో; సంచారి = సంచరించెడిది; **యై** - ఐ = అయ్యి; **రమణీఘర్మనివారి** - రమణీ = స్త్రీల {రమణి - మనోజ్ఞమైనామె, స్త్రీ}; ఘర్మ = చెమటలను; నివారి = పోగొట్టునది; **యై** - ఐ = అయ్యి; **మదవతీరాసశ్రమోత్తారి** - మదవతీ = యువతుల యొక్క {మదవతి - యౌవనమదము కలామె, స్త్రీ}; రాస = రాసక్రీడవలని; శ్రమ = బడలికనుండి; ఉత్తారి = దాటించునది; **యై** - ఐ = అయ్యి; **ప్రమదామానసనవ్యభవ్యసుఖసంపత్కారి** - ప్రమదా = పడతుల యొక్క {ప్రమద - మిక్కిలి మదము కలామె, స్త్రీ}; మానస = మనసులకు; నవ్య = సరికొత్త; భవ్య = గొప్ప; సుఖ = సౌఖ్యములనెడి; సంపత్కారి = సంపదలను కలిగించెడిది; **యై** - ఐ = అయ్యి; చేరి = పూని; **యా** - ఆ = ఆ; **కమలాక్షుండలరంగ** - కమలాక్షుండు = కృష్ణుడు; అలరంగ

= సంతోషించునట్లు; గాలి = వాయువులు; **విసరెంగల్యాణభావంబునన్** - విసరెన్ = వీచెను; కల్యాణ = శుభకరమైన; భావంబునన్ = విధముగ.

10.1-1092-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

10.1-1093-చ.| ప్రమద = యువతి; **యొకర్తు** - ఒకర్తు = ఒకామె; **మాధవుఁడు** - మాధవుడు = కృష్ణుడు {మాధవుడు - మనసులకు ప్రభువు, విష్ణువు}; **పాడ** - పాడన్ = పాడలు పాడుతుండగ; విపంచి = వీణను; ధరించి = తీసుకొని; **కేల** - కేలన్ = చేతితో; **సంభ్రమమునఁదంత్రి** - సంభ్రమమున = సంతోషముతో; తంత్రిన్ = తీగను; **మీటుచుఁదిరంబుగ** - మీటుచున్ = వాయించుచు; తిరంబుగన్ = స్థిరమైన; **తాయముచేసి** - తాయము = స్వరస్థాయి; చేసి = చేసి; **యొక్క** - ఒక్క = ఒకానొక; **రాగముఁదగనాలపించి** - రాగము = రాగము; తగన్ = చక్కగా; ఆలపించి = పాడి; సుభగ = కోరదగిన; స్వర = సరిగమాదిస్వరములు; **జాతులు** - జాతులున్ = సమూహములు; **వేఱువేఱుకానమరఁగఁబాడెఁదన్** - వేఱువేఱు = వివరముగా; అమరన్ = అమరి ఉండునట్లు; పాడెన్ = పాడెను; తన్ = ఆమెను; **రమణుఁడౌనన** - రమణుడు = చక్కటివాడు, కృష్ణుడు; ఔననన్ = శ్లాఘించగా; **దారువులంకురింపఁగన్** - దారువులున్ = చెట్లు; అంకురింపన్ = చిగురించగా.

10.1-1094-క.| **ఆడుచుఁబాడుచునందొక** - ఆడుచున్ = ఆడుతు; పాడుచున్ = పాడుతు; అందు = వారిలో; ఒక = ఒకానొక; చేడియ = స్త్రీ; **మంజీరమంజుశింజితమమరంగూడి** - మంజీర = కాలి అందెల; మంజు = మనోజ్ఞమైన; శింజితము = ధ్వని; అమరన్ = కుదురునట్లుగ; కూడి = కలిసి; **హరికరము** - హరి = కృష్ణుని; కరమున్ = చేతిని; చనుగవ = పాలిండ్లజంట; పై = మీద; **డాయఁగఁదిగిచె** - డాయగన్ = చేరునట్లు; తిగిచె = లాగుకొనెను; **జఘనభారాలస** - జఘన = పిరుదుల యొక్క; భార = బరువులచేత; అలస = బడలికచెందినది; **యై** - ఐ = అయ్యి.

10.1-1095-క.| **చందనలిప్తంబై** - చందన = మంచిగంధముచే; లిప్తంబు = పూయబడనది; ఐ = అయ్యి; **యరవిందామోదముననొప్పు** - అరవింద = తామరపూల; ఆమోదమునన్ = సువాసనలతో; ఒప్పు = చక్కగానుండెడి; **విపులభుజము** - విపుల = విస్తారమైన; భుజము = భుజము; **గోవిందుఁడొక** - గోవిందుడు = కృష్ణుడు; ఒక = ఒకానొక; తరుణి = స్త్రీ; **మూపునఁబొందించిననదిదెమల్చి** - మూపునన్ = వీపుపైన; పొందించి = ఉంచగా; అది = ఆమె; తెమల్చి = ఉలికిపడి; **పులకించె** - పులకించెన్ = పులకరించెను; నృపా = రాజా.

10.1-1096-సీ.| చెలువ = సుందరి; **యొక్కతె** - ఒక్కతె = ఒకామె; **చెక్కుఁజెక్కుతో** - చెక్కు = చెంపను; చెక్కు = చెంప; తోన్ = తోటి; **మోపిన** - మోపినన్ = తాకించగా; **విభుఁడు** - విభుడు = కృష్ణుడు; **తాంబూలచర్వితముఁబెట్టినాడుచునొక** - తాంబులచర్వితము = తమ్మ; పెట్టెన్ = పెట్టెను; ఆడుచున్ = నటించుచు; ఒక = ఒకానొక; లేమ = చిన్నది {లేమ - లేతవయస్కురాలు, స్త్రీ}; **యలసినఁబ్రాణేశుఁడున్నత** - అలసిన = బడలికచెందగా; ప్రాణేశుడు = భర్త, కృష్ణుడు; ఉన్నత =

పొడవైన; దోస్తంభమూఁతఁజేసెఁజెమరించి - దోః = చేయి అనెడి; స్తంభమున్ = స్తంభమును; ఊత = ఆనుటకనువుగా; చేసెన్ = అమర్చెను; చెమరించి = చెమటలుపట్టి; యొకభామ - ఒక = ఒకానొక; భామ = స్త్రీ {భామ - క్రీడాసమయమునందు కోపము చూపునామె, స్త్రీ}; చేరినఁగడగోరఁజతురుఁడుగుచ - చేరినన్ = దగ్గరకురాగా; కడగోరన్ = కొనగోటితో; చతురుడు = నేర్పరి, కృష్ణుడు; కుచ = స్తనములందలి; ఘర్మజలముఁబాపెనలకంబులొక - ఘర్మజలమున్ = చెమటబిందువులను; పాపెన్ = మీటెను; అలకంబులు = ముంగురులు; ఒక = ఒకానొక; యింతికళిక - ఇంతి = స్త్రీ; కిన్ = కి; అళిక = నుదుటి; చిత్రకరేఖనంటినఁబ్రియుఁడు - చిత్రరేఖన్ = బొట్టునకు; అంటినన్ = అంటుకొనగా; ప్రియుడు = కృష్ణుడు; పాయంగ = విడునట్లు; దువ్వెఁబడతి - దువ్వెన్ = దువ్వెను; పడతి = పడచు.

10.1-1096.1-ఆ.| యొకతె - ఒకతె = ఒకామె; పాట = పాటలు; పాడి = పాడి; డస్సిన - డస్సినన్ = అలసిపోగా; యధరామృతమున - అధర = పెదవులందలి; అమృతమునన్ = అమృతముచే; నాథుఁడాదరించె - నాథుడు = కృష్ణుడు; ఆదరించె = ఆదరించెను; హారమొక్క - హారము = ముత్యాలపేరు; ఒక్క = ఒకానొక; సతికినంసావృతంబైనఁగాంతుఁడురముఁజేర్చి - సతి = స్త్రీ; కిన్ = కి; అంసావృతంబు = మూపునచుట్టుకొనుట; ఐన = కాగా; కాంతుడు = కృష్ణుడు; ఉరమున్ = (ఆమె) వక్షమునందు; చేర్చి = పొందించి; కౌఁగలించె - కౌగలించె = ఆలింగనము చేసెను.

10.1-1097-క.| హాసంబులఁగరతల - హాసంబులన్ = నవ్వులతో; కరతల = అరచేతులను; విన్యాసంబుల - విన్యాసంబులన్ = కదల్చుటచేత; దర్శనములనాలాపములన్ - దర్శనములన్ = చూపులచేత; ఆలాపములన్ = ముచ్చటలాడుటచేత; రాసశ్రాంతలనా - రాస = రాసక్రీడయందు; శ్రాంతలన్ = అలసినవారిని; ఆ = ఆ ప్రసిద్ధుడైన; హరిజేసెన్ - హరి = కృష్ణుడు; చేసెన్ = చేసెను; మన్ననలు = ఆదరించుటలు; కరుణఁజేసి - కరుణజేసి = దయతో; నరేంద్రా = రాజా.

10.1-1098-క.| హరితనుసంగ - హరి = కృష్ణుని; తను = దేహముతో; సంగ = కూడుటవలని; సుఖంబునబరవశలై - సుఖంబునన్ = సౌఖ్యముచేత; పరవశలు = చొక్కినవారు; ఐ = అయ్యి; ప్రేతలెల్లఁబయ్యదలు - ప్రేతలు = గొల్లస్త్రీలు; ఎల్లన్ = అందరు; పయ్యదలు = పైటలు; నిజాంబరములునెఱుఁగమి - నిజ = వారివారి; అంబరములున్ = బట్టలు; ఎఱుంగమి = తొలగిన తెలియకపోవుట; చోద్యమె = ఆశ్చర్యమా, కాదు; సురసతులీక్షించి - సుర = దేవతా; సతులు = స్త్రీలు; ఈక్షించి = చూసి; కరఁగి - కరగి = అనురాగముపొంది; చొక్కిరి = పరవశులైరి; మింటన్ = ఆకాశమునందు.

10.1-1099-వ.| ఇట్లు = ఈ విధముగ ; భగవంతుండైన - భగవంతుండు = దేవుడు {భగవంతుడు - షడ్గుణైశ్వర్య సంపన్నుడు, దేవుడు, విష్ణువు}; ఐన = అయినట్టి; కృష్ణుడాత్మారాముండయ్యును - కృష్ణుడు = కృష్ణుడు; ఆత్మారాముండు = పరమాత్మ {ఆత్మారాముడు - ఆత్మ యందే రమించెడి వాడు}; అయ్యును = అయినప్పటికిని; గోపసతులెందఱందఱకునందఱై - గోప = గోపికా; సతులు = స్త్రీలు; ఎందఱు = ఎంతమందైతే ఉన్నారో; అందఱు = అంతమంది; కున్ = కి; అందఱున్ = అంతమందిగా; ఐ = అయ్యి; నిజప్రతిబింబంబులతోడంగ్రీడించు - నిజ = తన యొక్క;

ప్రతిబింబంబుల = నీడల; తోడన్ = తోటి; క్రీడించు = ఆడునట్టి; **బాలు** - బాలుర = చిన్నపిల్లల; **పోలిక** - పోలికన్ = వలె; రాసకేళి = రాసక్రీడ; సలిపిన = చేయగా.

10.1-1100-క.| **తగఁగూడి** - తగన్ = చక్కగా; కూడి = కలిసి; **యాడి** - ఆడి = నటించి; **మనముల** - మనములన్ = మనసులందు; **నగెఁజూచెంబలికెనందనందనుండనుచున్** - నగెన్ = నవ్వెను; చూచెన్ = చూసెను; పలికెన్ = మాట్లాడెను; నందనందనుండు = కృష్ణుడు {నందనందనుండు - సంతోషమునకే సంతోషము కలిగించువాడు, కృష్ణుడు}; అనుచు = అని; మగువలు = స్త్రీలు; **పెద్దఱికముతోఁబొగడిరి** - పెద్దఱికము = గౌరవము; తోన్ = తోటి; పొగడిరి = స్తుతించిరి; తమ = వారి యొక్క; **పూర్వజన్మపుణ్యశ్రేణిన్** - పూర్వజన్మ = పూర్వజన్మలందలి; పుణ్య = పుణ్యముల యొక్క; శ్రేణిన్ = సమూహములవలన.

10.1-1101-వ.| ఇట్లు = ఈ విధముగ; హరి = కృష్ణుడు; రాసకేళి = రాసము ఆడుట; చాలించి = ఆపి; తలంగు = తొలగిపోవునట్టి; తటిల్లతల = మెరుపుతీగల; చెలువున = అందముతో; ఘర్మ = చెమట; **సలిలకణాక్రాంతలగు** - సలిలకణ = బిందువులచేత; ఆక్రాంతలు = నిండినవారు; అగు = ఐన; **కాంతలంగూడి** - కాంతలన్ = పడతులతో {కాంత - కోరదగినామె, స్త్రీ}; కూడి = కలిసి; **జలక్రీడాకుతూహలుండై** - జల = నీళ్ళయందు; క్రీడా = క్రీడించవలెనని; కుతూహలుండు = ఆసక్తికలవాడు; ఐ = అయ్యి; యమునా = యమునానది యొక్క; **జలంబుఁజొరనందు** - జలంబున్ = నీటిలోనికి; చొరన్ = ప్రవేశించగా; అందున్ = అప్పుడు; ముందర = ముందుగా; **సుందరులుజొచ్చి** - సుందరులున్ = అందగత్తెలు; చొచ్చి = ప్రవేశించి, నీటిలోదిగి; పదప్రమాణంబు = అడుగులోతు; జానుదఘ్నంబు = మోకాలిబంటిలోతు; **కటిద్వయసంబు** - కటిద్వయసంబు = పిరుదులజంటంతలోతు; మధ్యమాత్రంబు = నడుములోతు; కుచంబులబంటి = రొమ్ముబంటి; **యని** - అని = అని; **పలుకుచుంగుచ** - పలుకుచు = చెప్పుచు; కుచ = స్తనములు; నయన = కన్నులు; నాభివివర = బొడ్డుసుడి; కుంతలంబులు = శిరోజములు; చక్రవాక = చక్రవాకపక్షులు; **జలచరావర్త** - జలచర = చేపలు; ఆవర్త = సుగిగుండములు; శైవాలంబుల = నాచుల; **చందంబుననందంబుగనీడుపొందిన** - చందంబునన్ = వలె; అందంబుగన్ = సుందరమగుటయందు; ఈడుపొందిన = సామ్యముకలిగిన; **యేఱులని** - ఏఱులు = ఉపనదులు; అని = అని; **కళిందనందన** - కాళిందనందన = యమునానది {కాళిందనందన - కాళింద పర్వతమునందు పుట్టినది, యమునానది}; **కరంబులు** - కరంబులన్ = చేతులను; చాచి = చాచి; **పరిరంభంబులకునారంభించుకైవడినెదురు** - పరిరంభంబులు = కౌగలింతల; కున్ = కు; ఆరంభించు = మొలెట్టెడు; కైవడిన్ = విధముగ; ఎదురు = ఎదురుగా; చనుదెంచి = వచ్చి; **తాఁకు** - తాకు = తాకెడి; **తరంగంబులకునులుకుచు** - తరంగంబుల్ = అలల; కున్ = కు; ఉలుకుచు = ఉలుకిపడుతు; **సారసంబులకుంగరంబులు** - సారసంబుల్ = పద్మముల {సారసంబు - సరస్సులనుండునవి, తామరలు}; కున్ = కోసము; కరంబులు = చేతులు; **చాఁచుచు** - చాచుచున్ = చాస్తూ; **మరాళంబులం** - మరాళంబులన్ = హంసలను; **జోపుచుఁజెన్నుమిగిలిన** - జోపుచున్ = తోలుతూ; చెన్ను = అందము; మిగిలిన = అతిశయించిన; **చన్నుల** - చన్నులన్ = స్తనములతో; **యెత్తువత్తుమను** - ఎత్తువత్తుము = సమానమగుదుము; అను = అనెడి; **నెపంబులఁదపంబుల** - నెపంబులన్ = తలపులనెడికారణాలచే; తపంబులన్ = తపస్సులను; **నీటఁగావించు** - నీటన్ = నీటిలో; కావించు =

చేయుచున్న; మాడ్కిని = విధముగా; సంచరించు = మెలగెడి; **చక్రవాకంబులందోలుచు** - చక్రవాకంబులన్ = చక్రవాకపక్షులను; తోలుచు = తరిమివేయుచు; **నితాంతకాంతిసదనంబులగు** - నితాంత = మిక్కుటముల్లైన; కాంతి = కాంతులకు; సదనంబులు = ఉనికిపట్లు; అగు = ఐన; **వదనంబులకునోడి** - వదనంబుల్ = ముఖముల; కున్ = కు; ఓడి = సాటిరాలేక; వ్రీడంజెంది = సిగ్గుపడి; కంది = ఎర్రబారి; **చందురుఁడు** - చందురుడు = చంద్రుడు; **చలమ్ముడిగి** - చలమ్ము = పట్టుదల; ఉడిగి = విడిచిపెట్టి; **జలమ్మునంబడి** - జలమ్మునన్ = నీటిలో; పడి = పడిపోయి; కంపించు = వణకిపోయెడి; **కరణి** - కరణిన్ = విధముగా; **నిజకరచలితజలప్రతిఫలితుండై** - నిజ = తన యొక్క ; కర = కిరణములచే; చలిత = కదలింపబడిన; జల = నీటిలో; ప్రతిఫలితుండు = ప్రతిబింబించినవాడు; ఐ = అయ్యి; కదలు = కదలెడి; **చంద్రునింగని** - చంద్రునిన్ = చంద్రుని; కని = చూసి; మెచ్చి = మెచ్చుకొని; **సోలుచు** - సోలుచున్ = మైమరచిపోతూ; **సలిలావగాహసమయ** - సలిల = నీటి యందు; అవగాహ = మునిగెడి; సమయ = సమయమునందు; **సముచ్చలిత** - సమ = మిక్కిలి; ఉచ్చలిత = ఎగజిమ్మిన; **వారిశీకర** - వారి = నీటి; శీకర = తుంపరల; **పరంపరలవలన** - పరంపరల = సమూహముల; వలన = వలన; **మకరందపానమత్తమధుకరపక్షవిక్షేపణసంజాత** - మకరంద = పూదేనెలను; పాన = తాగుటచేత; మత్త = మదించిన; మధుకర = తుమ్మెదల; పక్ష = రెక్కలచే; విక్షేపణ = విసరబడుటచేత; సంజాత = బాగపుట్టిన; వాత = గాలిచేత; సముద్ధూత = ఎగురకొట్టబడిన; **కుముదాది** - కుముద = తెల్లకలువలు; ఆది = మున్నగువాని; **పరాగపటలంబులంజేరుచు** - పరాగ = పుప్పొళ్ళ; పటలంబులన్ = సమూహములను; చేరుచు = చేరుచు; **మోముదమ్ముల** - మోము = ముఖములు అనెడి; తమ్ములన్ = పద్మముల యొక్క; **కమ్మఁదనమ్ములకు** - కమ్మదనమ్ముల్ = సువాసనల; కున్ = కు; **మూఁగి** - మూగి = ముసరుకొని; **జుమ్మురను** - జుమ్మురు = ఝుంకారములు; అను = చేసెడి; **తుమ్మెదలకు** - తుమ్మెదల = తుమ్మెదల; కున్ = కు; **వెఱచుచుఁగరంబుల** - వెఱచుచు = బెదురుతు; కరంబులన్ = చేతులతో; **నీరెగయంజఱచుచు** - నీరు = నీటిని; ఎగయన్ = ఎగురునట్లు; చఱచుచున్ = అరచేతులతోకొట్టుతు; **నీలనీరద** - నీల = నల్లని; నీరద = మేఘములనుండి; **నిపతితపయోబిందు** - నిపతిత = పడుతున్న; పయస్ = నీటి; బిందు = బొట్ల యొక్క; **సందోహంబులందడియు** - సందోహంబులన్ = సమూహములందు; తడియు = తడిసిపోయెడి; **పువ్వుదీవియల** - పువ్వు = పూల; తీవియల = తీగల; **బాగునఁగృష్ణుకరద్వయంబునంజిలుకు** - బాగునన్ = వలె; కృష్ణు = కృష్ణుని; కర = చేయులు; ద్వయంబునన్ = రెంటిచేతను; చిలుకు = జల్లబడెడి; **తోయంబులందడియుచుఁగ్రందుకొని** - తోయంబులన్ = నీటియందు; తడియుచున్ = తడిసిపోతు; క్రందుకొని = సందడిచేస్తూ; **సుడియుచునసమబాణుని** - సుడియుచున్ = సోలిపోతూ; అసమబాణుని = మన్మథుని {అసమబాణుడు - బేసిసంఖ్యగల (ఐదు, 1అరవిందము 2అశోకము 3చూతము 4నవమల్లిక 5నీలోత్పలము లేదా 1ఉన్మాదన 2తాపన 3శోషణ 4స్తంబన 5సమ్మోహనము) బాణములు కలవాడు , మన్మథుడు}; పులుకడిగిన = పరిశుభ్రమైన {పులుకడిగిన - పరిశుభ్రమైన, మురికిపోగొట్టబడిన}; **కుసుమబాణంబుల** - కుసుమ = పూల; బాణంబులన్ = బాణముల; పగిది = వలె; మేనులు = శరీరములు; **మెఱయ** - మెఱయన్ = మెరిసిపోతుండగ; **సలిలావగాహనపరాయత్తచిత్తలగుచు** - సలిల = నీళ్ళయందు; అవగాహ = స్నానములుచేయుటలో; పరాయత్త = ఆసక్తముల్లైన; చిత్తలు = మనసులు కలవారు; అగుచున్ = ఔతు; **మొత్తంబులై** - మొత్తంబులు = గుంపులుగుంపులుగా; ఐ = అయ్యి; **సరసభాషణంబులంద్రుళ్ళుచు** - సరస = సరాగపు;

భాషణంబులన్ = మాటలతో; త్రుళ్ళుచున్ = సందడిచేస్తూ; బాహుల - బాహులన్ = చేతులలో, దోసిళ్ళలో; నీరునించుచు - నీరున్ = నీటిని; నించుచు = నింపుకొనుచు; హరిమీఁదంజల్లుచుఁజల్లునెడందడఁబడ - హరి = కృష్ణుని; మీదన్ = పైన; చల్లుచున్ = చిలుకుతు; చల్లున్ = చల్లెడి; ఎడన్ = అప్పుడు; తడబడన్ = తత్తరపాటుతో; దాఁటుచు - దాటుచున్ = తప్పించుకొనుచు; దాఁటిచనక - దాటిచనక = తప్పించుకోకుండగ; నిలువరించుచు - నిలువరించుచున్ = ఆపుతు; వినోదింప - వినోదింపన్ = వేడుకగానుండగ; హరియుంగరేణుకరవికీర్ణ - హరియున్ = కృష్ణుడు; కరేణు = ఆడ ఏనుగుల; కర = తొండములచే; వికీర్ణ = వెదజల్లబడిన; నీరధారాభిషిక్తంబగు - నీర = నీటి; ధారా = ధారలచే; అభిషిక్తంబు = తడిసినది; అగు = ఐన; శుండాలంబు = మగ ఏనుగు; లీలనాభీరకామినీకరసముజ్ఝిత - లీలన్ = వలె; ఆభీర = గొల్ల; కామినీ = భామల; కర = చేతులచేత; సముజ్జిత = చల్లబడిన; జలాసారంబులందోఁగుచు - జలా = నీటి; ఆసారంబులన్ = జల్లులలో; తోగుచున్ = తడియుచు; వ్రజవధూజన - వ్రజ = గోపికా; వధూజన = స్త్రీల; హస్తప్రయుక్త - హస్త = చేతులచేత; ప్రయుక్త = ప్రయోగింపబడిన; కల్హార = చెంగలువల; కైరవ = తెల్లకలువల; పరాగపటలంబువలన - పరాగ = పుప్పొడి; పటలంబు = సమూహము; వలన = వలన; భూతిభూషణసిరి - భూతిభూషణ = శంకరుని {భూతిభూషణుడు - వీభూదిచే అలంకరింపబడిన వాడు , శివుడు}; సిరిన్ = శోభను; వహించుచు = పొందుతు; గోపికాజనపాణికిసలయసమున్ముక్త - గోపికాజన = గోపికాస్త్రీల; పాణి = చేతులు అనెడి; కిసలయ = చిగుళ్ళనుండి; సమున్ముక్త = బాగావిడువబడిన; కమలదళంబులవలన - కమల = పద్మముల; దళంబుల = రేకుల; వలన = వలన; సహస్రనయనుని = ఇంద్రుని యొక్క {సహస్రనయనుడు - వెయ్యి కన్నులు కలవాడు , ఇంద్రుడు}; రూపుఁజూపుచు - రూపున్ = ఆకృతిని; చూపుచున్ = కనబరచుచు; గోపాలబాలికాకుచకలశ - గోపాల = గోపికా; బాలికా = యువతుల యొక్క; కుచ = స్తనములనెడి; కలశంబు = కలశములందలి; కుంకుమపంకంబువలనఁబ్రభాతబాలభానుని - కుంకుమపంకంబు = కుంకుమపువ్వులేపనము; వలన = వలన; ప్రభాత = ఉదయమున; బాల = ఉదయించుచున్న; భానుని = సూర్యుని {భానుడు - ప్రకాశించువాడు, సూర్యుడు}; భంగి - భంగిన్ = వలె; భాసిల్లుచు - భాసిల్లుచున్ = ప్రకాశించుచు; ఘోష = వ్రేపల్లెలోని; యోషాకటాక్షవిక్షేపణంబులవలన - యోషా = స్త్రీలయొక్క; కటాక్ష = కడగంటి చూపుల; విక్షేపంబుల = పరివ్యాప్తులచే; మధుపపరివృత - మధుప = తుమ్మెదలచే; పరివృత = ఆవరింపబడిన; హరిచందన = కల్పవృక్షము, మంచిగంధముచెట్టు; సౌందర్యంబునొందుచు - సౌందర్యంబున్ = చక్కదనమును; ఒందుచున్ = పొందుతు; వల్లవీహాసరుచులవలనఁజంద్రికాప్రభాభాసిత - వల్లవీ = గోపికల; హాస = నవ్వుల యొక్క; రుచుల = కాంతుల; వలనన్ = వలన; చంద్రికా = వెన్నెలల; ప్రభా = కాంతులచే; భాసిత = ప్రకాశించుతున్న; నీలశైలంబు = నీలగిరి; క్రియనమరెనంత - క్రియన్ = వలె; అమరెన్ = ఒప్పెను; అంత = అటుపిమ్మట.

10.1-1102-మ.| సతులుందానును - సతులున్ = స్త్రీలు; తానును = అతను; నీటిలో - నీటి = నీటి; లోన్ = నుండి; వెడలి = బయటకి వచ్చి; భూషాగంధ - భూషా = ఆభరణములు; గంధ = సుగంధలేపనములు; చేలాద్యలంకృతుఁడై - చేలా = వస్త్రములు; ఆది = మున్నగువానిచే; అలంకృతుడు = అలంకరింపబడినవాడు; ఐ = అయ్యి; కుంభికరేణుయూధములతోఁగ్రీడించు - కుంభి = మగ ఏనుగు; కరేణు = ఆడ ఏనుగుల; యూధంబుల = సమూహముల;

తోన్ = తోటి; క్రీడించు = విహరించెడి; చందంబునన్ = విధముగ; **లతలందుందరులందుఁ బుష్పమయ** - లతలు = తీగల, పొదుల; అందున్ = అందు; తరులు = చెట్ల; అందున్ = అందు; పుష్ప = పూలచే; మయ = ఐన; **లీలాశయ్యలందున్** - లీలా = విలాసపు; శయ్యలు = పరుపుల; అందున్ = అందు; **సుఖోన్నతుఁడై** - సుఖ = సుఖముచేత; ఉన్నతుడు = అతిశయించినవాడు; ఐ = అయ్యి; **కృష్ణుఁడు** - కృష్ణుడు = కృష్ణుడు; **క్రీడలందనిపెనా** - క్రీడలన్ = వినోదములందు; తనిపెన్ = తృప్తిపరచెను; ఆ = ఆ యొక్క; **నారీలలామంబులన్** - నారీ = స్త్రీలలో; లలామంబులన్ = శ్రేష్ఠులను.

10.1-1103-వ.| ఇట్లు = ఈ విధముగ ; **శరత్కాలంబున** - శరత్కాలంబునన్ = శరదృతువునందు; **వెన్నుండింద్రియస్థలనంబు** - వెన్నుండు = కృష్ణుడు; ఇంద్రియస్థలనంబు = ఇంద్రియస్థలనంబు; చేయక = చేయకుండ; **గోపికలతోడ** - గోపికల = గోపికాస్త్రీల; తోడన్ = తోటి; **రమించెనని** - రమించెను = క్రీడించెను; అని = అని; చెప్పిన = చెప్పగా; **మునివరునకు** - ముని = ఋషులలో; వరున్ = శ్రేష్ఠున; కున్ = కు; **భూవరుండిట్లనియె** - భూవరుండు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1104-మత్త.| **ధర్మకర్తయు** - ధర్మ = ధర్మమును; కర్తయున్ = నడపువాడు; **ధర్మభర్తయు** - ధర్మ = ధర్మమునకు; భర్తయున్ = ప్రభువు; **ధర్మమూర్తియునైన** - ధర్మ = ధర్మమే; మూర్తియున్ = స్వరూపమైనవాడు; ఐన = అయిన; **సత్కర్ముఁడీశుఁడు** - సత్ = మంచి; కర్ముడు = పనులు చేయువాడు; ఈశుడు = కృష్ణుడు; **ధర్మశిక్షయు** - ధర్మ = ధర్మమును; శిక్షయున్ = చక్కబెట్టుట; **ధర్మరక్షయు** - ధర్మ = ధర్మమును; రక్షయున్ = కాపాడుట; **చేయఁగానర్మిలిన్** - చేయగాన్ = చేయుటకై; అర్మిలిన్ = ప్రేమతో; **ధరమీఁదఁబుట్టి** - ధర = భూమి; మీదన్ = పైన; పుట్టి = అవతరించి; **పరాంగనాజనసంగమే** - పర = ఇతరుల; అంగనాజన = స్త్రీజనములతో; సంగము = కూడుట; ఏ = ఎట్టి; **ధర్మమంచుఁదలంచి** - ధర్మము = ధర్మము; అంచున్ = అని; తలంచి = భావించి; **చేసెనుదాత్తమానస** - చేసెను = చేసెను; ఉదాత్తమానస = శుకమహర్షి {ఉదాత్తమానసుడు - గొప్ప మనస్సు కలవాడు, శుకుడు}; చెప్పుమా = తెలియజెప్పుము.

10.1-1105-వ.| **అనిన** - అనినన్ = అనగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1106-ఆ.| **సర్వభక్షుఁడగ్ని** - సర్వభక్షుడు = అన్నిటిని భక్షించువాడు; అగ్ని = అగ్నిదేవుడు; **సర్వంబు** - సర్వంబున్ = సమస్తమును; భక్షించి = తినివేసినను; **దోషిగాని** - దోషి = అపరాధి; కాని = కానట్టి; **పగిది** - పగిదిన్ = వలె; **దోషమైనఁజేసి** - దోషము = తప్పు; ఐనన్ = అయినప్పటికిని; చేసి = చేసి; **దోషపదముఁజెందరు** - దోషపదమున్ = నీయస్థానమును; చెందరు = పొందరు; **తేజస్వులగుటఁజంద్రవాసవాదుఁలధిప** - తేజస్వులు = తేజస్సు కలవారు ; అగుటన్ = ఐ ఉండుటచేత; చంద్ర = చంద్రుడు; వాసవ = ఇంద్రుడు; ఆదులు = మున్నగువారు; అధిప = రాజా;

10.1-1107-క.| **ఈశ్వరుఁడుగానివాఁడు** - ఈశ్వరుడు = భగవంతుడు; కానివాడు = కానట్టివాడు; నరేశ్వర = రాజా {నరేశ్వరుడు - మానవులను ఏలువాడు, రాజు}; **పరకాంతఁదలఁచి** - పర = ఇతరుల; కాంతన్ = భార్యను; తలచి = తలచి; **యెట్లుబ్రదుకు** - ఎట్లు = ఏ విధముగా; బ్రదుకు = నశించకుండా ఉండును; **గౌరీశ్వరుఁడుదక్కనన్యుఁడు** - గౌరీశ్వరుడు = పరమశివుడు {గౌరీశ్వరుడు - గౌరీదేవి భర్త, శివుడు}; తక్కన్ = తప్పించి; అన్యుడు = మరియొకడు; **విశ్వభయదవిషము** - విశ్వ = సర్వలోకములకు; భయద = భయమును కలిగించెడి; విషమున్ = విషమును; మ్రింగి = భక్షించి; **వెలయంగలఁడే** - వెలయంగలడే = ప్రసిద్ధిని పొందకలడా.

10.1-1108-క.| సత్యము = యథార్థమైనది; ప్రభువుల = అధిపుల; వచనము = మాట; నిత్యము = ఎల్లప్పుడు; **తద్వచన** - తత్ = వారి; వచన = మాట; **వీధిని** - వీధిన్ = ప్రకారముగా; నిలుతురు = వర్తించెదరు; పెద్దల్ = జ్ఞానులు; **సత్యాసత్యముగావున** - సత్య = యదార్థమైనది; అసత్యమున్ = అసత్యమైనది; కావునన్ = కావచ్చునుకనుక; **సత్యమనఁగఁజనదు** - సత్యము = యదార్థమే; అనగన్ = అనుట; చనదు = తగినదికాదు; వారి = వారి యొక్క; చరితమును = ప్రవర్తనను; నృపా = రాజా.

10.1-1109-మ.| **ఘనులై** - ఘనులు = గొప్పవారు; ఐ = అయ్యి; **యెవ్వని** - ఎవ్వని = ఎవని యొక్క ; **పాదపంకజపరాగధ్యాన** - పాద = పాదములనెడి; పంకజ = పద్మముల; పరాగ = పుప్పొడి అనెడిదుమ్మును; ధ్యాన = ధ్యానించుట; **సంప్రాప్తయోగ** - సంప్రాప్త = పొందబడుట; యోగ = లభించిన; **నిరూఢత్వముచే** - నిరూఢత్వము = ప్రసిద్ధి; చేన్ = చేత; **మునీంద్రులు** - ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; **మహాకర్మంబులంబాసి** - మహా = గొప్పవి యైన; కర్మంబులన్ = కర్మబంధములను; పాసి = తొలగించుకొని; **బంధనిరోధంబులులేక** - బంధ = ఎట్టిబంధములు; నిరోధంబులు = అడ్డంకులు; లేక = లేకుండ; **విచ్చలవిడిందర్పింతురా** - విచ్చలవిడిన్ = యథేచ్ఛముగా; దర్పింతురు = అతిశయించెదరో; ఆ = అట్టి; **దివ్యశోభనుఁడెట్లుండిననుండెఁగాక** - దివ్య = దివ్యమైన; శోభనుండు = శుభస్వరూపుడు; ఎట్లు = ఏ విధముగ; ఉండినన్ = ఉన్నను; ఉండెగాక = ఉండివచ్చును; కలవే = ఉంటాయా (అతనికి); **బంధంబులుర్వీశ్వరా** - భంధంబులు = సంసారాదిబంధములు; ఉర్వీశ్వరా = రాజా {ఉర్వీశ్వరుడు - ఉర్వి (రాజ్యమునకు) ఈశ్వరుడు (ప్రభువు), రాజు}.

10.1-1110-ఆ.| **గోపజనములందు** - గోప = గొల్ల; జనము = వారి; అందున్ = అందు; **గోపికలందును** - గోపికలు = గొల్లస్త్రీల; అందును = అందు; సకల = సమస్తమైన; **జంతులందు** - జంతులు = జీవుల; అందున్ = అందు; **సంచరించునా** - సంచరించున్ = మెలగును; ఆ = అట్టి; **మహాత్మునకుఁబరాంగనలెవ్వరు** - మహాత్మున్ = గొప్పవాని; కున్ = కి; పరాంగనలు = పరస్త్రీలు; ఎవ్వరు = ఎవరు; **సర్వమయుఁడు** - సర్వమయుడు = సర్వముతానైనవాడు; **లీల** - లీలన్ = లీలలు; **సలిపెఁగాక** - సలిపెన్ = చేసెను; కాక = తప్పించి.

10.1-1111-వ.| అని = అని; చెప్పి = తెలియజెప్పి; **శుకుండిట్లనియెనంత** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; అంత = ఆ తరువాత; **బ్రాహ్మ్యముహూర్తంబునంగృష్ణు** - బ్రహ్మ్య ముహూర్తంబునన్ = తెల్లవారుజామున; కృష్ణున్ = కృష్ణుని; వీడ్కొని = శలవుతీసుకొని; **గోపికలిచ్చ** - గోపికలు = గొల్లభామలు; ఇచ్చ = ఇష్టము; **లేకయునిండ్ల** - లేకయున్ = లేకపోయినను; ఇండ్ల = ఇళ్ళ; **కడకేగినంగృష్ణమాయా** - కడ = వద్ద; కిన్ = కు; ఏగినన్ = వెళ్ళగా; కృష్ణ = కృష్ణుని యొక్క; మాయా = మాయవలన; **మోహితులై** - మోహితులు = మాయలోపడినవారు; ఐ = అయ్యి; గోపకులు = గొల్లలు; **వారలంగోపింపనేరైరి** - వారలన్ = వారిని; కోపింపనేరరు = కోపించజాలనివారు; ఐరి = అయ్యిరి.

10.1-1112-ఇం.| గోపాలకృష్ణుండును = శ్రీకృష్ణుని; **గోపకాంతల్** - గోపకాంతలు = గోపికాస్త్రీలు; ప్రాపించి = పొంది; క్రీడించిన = విహరించిన; **భంగులెల్లన్** - భంగులు = విధములు; ఎల్లన్ = అన్నిటిని; రూపించి = స్మరించి; వర్ణించి = స్తుతించి; నరుండు = మానవుడు; **హృత్సంతాపంబులంబాయునుదత్ప్రసక్తిన్** - హృత్ = హృదయములందలి; సంతాపములన్ = దుఃఖరూపములు; పాయున్ = విడిచిపెట్టును; తత్ = ఆ యొక్క; ప్రసక్తిన్ = స్మరించుటచేత;

10.1-1113-వ.| **అంతనొక్కనాడు** - అంతన్ = ఆ తరువాత; ఒక్కనాడు = ఒకరోజున; **నందాదులైన** - నంద = నందుడు; ఆదులు = మొదలగువారు; ఐన = అయిన; **గోపకులంబికావనంబునకు** - గోపకులు = యాదవులు; అంబికా = అంబిక అనెడి; వనంబున్ = అడవి; కున్ = కి; **శకటంబులెక్కి** - శకటంబులు = బళ్ళు; ఎక్కి = ఎక్కి; **జాతరకుంజని** - జాతర = ఉత్సవముచేసికొనుట; కున్ = కు; చని = వెళ్ళి; **సరస్వతీనదీజలంబుల** - సరస్వతీ = సరస్వతి అనెడి; నదీ = నది యొక్క; జలంబులన్ = నీటియందు; స్నానంబులు = స్నానములు; చేసి = చేసికొని; **యుమామహేశ్వరులనర్చించి** - ఉమామహేశ్వరులన్ = పార్వతీపరమేశ్వరులను; అర్చించి = పూజించి; **కానికలిచ్చి** - కానికలు = కానుకలు, దక్షిణలు; ఇచ్చి = చెల్లించి; **బ్రాహ్మణులకు** - బ్రాహ్మణుల్ = విప్రులు; కున్ = కు; గో = ఆవులు; హిరణ్య = బంగారము; **వస్త్రాన్న** - వస్త్ర = బట్టలు; అన్న = అన్నములను; **దానంబులొసంగి** - దానంబులు = దానములుగా; ఒసంగి = ఇచ్చి; జలప్రాశనంబు = ఉపవాసవిశేషము {జలప్రాశనంబు - నీరుమాత్రమే ఆహారముగా తీసుకొని ఉపవాసముండుట}; చేసి = చేసి; **నియమంబుననుండ** - నియమంబునన్ = వ్రతనిష్టలో; ఉండన్ = ఉండగా; **దైవయోగంబుననాఁకొని** - దైవయోగంబున = దైవికముగా; ఆకొని = ఆకలివేసి; **యొక్క** - ఒక్క = ఒకానొక; **మహోరగంబు** - మహా = పెద్ద; ఉరగంబు = పాము; నిదురబోయిన = నిద్దరోతున్న; **నందునింగఱచి** - నందునిన్ = నందుడిని; కఱచి = కరిచి; **మ్రింగనగ్గలింపనతఁడు** - మ్రింగన్ = మింగివేయుటకు; అగ్గలింపన్ = ప్రయత్నించుచుండగా; అతడు = అతను; **కృష్ణకృష్ణేతి** - కృష్ణకృష్ణ = కృష్ణా కృష్ణా; ఇతి = అనెడి; **వచనంబులందన్ను** - వచనంబులన్ = మాటలతో; తన్ను = తనను; **విడిపింపుమని** - విడిపింపుము = విడిపించుము; అని = అని; **మొఱయిడిన** - మొఱయిడినన్ = మొరపెట్టగా; విని = విని.

10.1-1114-క.| **గోపకులందఱు** - గోపకులు = గొల్లవారు; అందఱున్ = ఎల్లరు; మేల్కొని = నిద్రలేచి; **కోపముతోఁబెద్ద** - కోపము = రోషము; తోన్ = తోటి; పెద్ద = పెద్ద; **గుదెలఁగొఱవుల** - గుదెలన్ = దుడ్డుకర్రలతో; కొఱవులన్ =

మండుతున్న కర్రలతో; మొత్తన్ = బాదగా; **తాపమునొందియు** - తాపమున్ = బాధ; ఒందియున్ = కలిగినను; వదలక = వదిలిపెట్టకుండ; పాపపు = పాపిష్టి; **పెనుఁబాము** - పెను = పెద్ద; పాము = పాము; **నందుఁబట్టె** - నందున్ = నందుని; పట్టెన్ = పట్టుకొనెను; **నృపాలా** - నృపాల = రాజా.

10.1-1115-వ.| **అయ్యవసరంబునఁగృష్ణుండు** - ఆ = ఆ; అవసరంబున = సమయమునందు; కృష్ణుండు = కృష్ణుడు; దర్పించి = అహంకరించి; **పాదతాడనంబు** - పాద = కాలితో; తాడనంబు = తన్నుట; చేసి = చేసి; **త్రొక్కిన** - త్రొక్కినన్ = తొక్కగా; సర్పంబు = పాము; **సర్పరూపంబు** - సర్ప = పాము యొక్క ; రూపంబున్ = ఆకృతిని; విడిచి = వదలి; **విద్యాధరేంద్ర** - విద్యాధర = విదాధరుల; ఇంద్ర = ప్రభవు; **రూపంబుఁదాల్చి** - రూపంబున్ = ఆకృతిని; తాల్చి = ధరించి; **హరికిఁ** - హరి = కృష్ణున; కిన్ = కు; **మ్రొక్కిననతనికి** - మ్రొక్కి నన్ = నమస్కరించగా; అతని = అతని; కిన్ = ఉద్దేశించి; హరి = కృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-1116-ఉ.| మండిత = అలంకరింపబడిన; **మూర్తితోఁగనకమాలికతో** - మూర్తి = స్వరూపము; తోన్ = తోటి; కనక = బంగారపు; మాలిక = గొలుసు; తోన్ = తోటి; **శుభలక్షణుండవై** - శుభ = మంచి; లక్షణుండవు = లక్షణములు కలవాడవు; ఐ = అయ్యి; **యుండెడు** - ఉండెడు = ఉన్నట్టి; **నీకు** - నీ = నీ; కున్ = కు; దుష్టపు = చెడ్డదైన; **మహోరగ** - మహా = పెద్ద; ఉరగము = పాము యొక్క; **దేహమిదేల** - దేహము = దేహము; ఇది = ఇలా; ఏల = ఎందుకు; **వచ్చెనెవ్వండవు** - వచ్చెన్ = వచ్చినది; ఎవ్వండవు = ఎవరివి (నీవు); **నామమెయ్యది** - నామము = పేరు; ఎయ్యది = ఏమిటి; **భవంబునకెద్ది** - భవంబున్ = ఇలా జన్మించుట; కున్ = కి; ఎద్ది = ఏమిటి; మిషంబు = కారణము; **నాకునొండొండ** - నా = నా; కున్ = కు; ఒడొండ = ఒక్కొక్కటే; **యెఱుంగఁజెప్పుము** - ఎఱుంగన్ = తెలియునట్లు; చెప్పుము = చెప్పుము; **బుధోత్తమ** - బుధ = దేవత యైన; ఉత్తమ = ఉత్తముడా; **నీపని** - నీ = నీ యొక్క; పని = విషయము; **చోద్యమయ్యెడిన్** - చోద్యము = వింతగా; అయ్యెడిన్ = అయ్యి ఉన్నది.

10.1-1117-వ.| అనిన = అనగా; **వాఁడిట్లనియె** - వాడు = అతను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; దేవా = భగవంతుడా; **యేను** - ఏను = నేను; **సుదర్శనుండను** - సుదర్శనుండు = సుదర్శనుడు; అను = అనెడి; విద్యాధరుండ = విద్యాధరుడను; **విమానారూఢుండనై** - విమాన = విమానమును; ఆరూఢుండను = ఎక్కినవాడను; ఐ = అయ్యి; రూప = మంచిరూపము; **సంపద్గర్వంబులంజొక్కి** - సంపద = ధనముకలిమివలని; గర్వంబులన్ = గర్వములచే; చొక్కి = పరవశుడనై; **దిక్కులంజరించుచునొక్క** - దిక్కులన్ = ఎల్లదిక్కులందు; చరించుచున్ = సంచరించుచు; ఒక్క = ఒకానొక; **యెడనాంగిరసులైన** - ఎడన్ = చోట; అంగిరసులు = అంగిరసులు; ఐన = అయిన; **ఋషులంగురూపులైనవారలంగని** - ఋషులన్ = మునులను; కురూపులు = వికారరూపముకలవారు; ఐన = అయిన; వారలన్ = వారిని; కని = చూసి; **నగిన** - నగినన్ = నవ్వగా; వారు = వారు; నీవు = నీవు; **రూపదర్పంబునంమమ్ము** - రూప = మంచిరూపమువలని; దర్పంబునన్ = గర్వముచేత; మమ్మున్ = మమ్ములను; **నగితివిగావున** - నగితివి = అపహసించితివి; కావునన్ = కనుక; **మహాసర్పంబవై** - మహా = పెద్ద; సర్పంబవు = పామువు; ఐ = అయ్యి; **యుండుమని** - ఉండుము = ఉండు; అని = అని;

శపించి = శాపము ఇచ్చి; **పిదప** - పిదపన్ = తరువాత; **నేవేడుకొనిన** - నేన్ = నేను; వేడుకొనినన్ = ప్రార్థించగా; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1118-చ.| **యదుకులమందు** - యదు = యదువు యొక్క; కులము = వంశము; అందున్ = లో; భక్తుల = భక్తులయొక్క; **భయంబు** - భయంబున్ = భయమును; **హరించుటకున్** - హరించుటకు = పోగొట్టుట; కున్ = కోసము; **జనార్దనుండుదయమునొంది** - జనార్దనుండు = విష్ణుమూర్తి; ఉదయంబున్ = అవతారమును; ఒంది = పొంది; **యీ** - ఈ = ఈ యొక్క; **యడవికొక్క** - అడవి = అడవి; కిన్ = కి; ఒక్క = ఒకానొక; **దినంబున** - దినంబునన్ = రోజున; **రాఁగలండు** - రాగలండు = వచ్చును; **తత్పదమున** - తత్ = అతని; పదమున = కాలితో; **నీవుదన్నఁబడి** - నీవు = నీవు; తన్నబడి = తన్నబడి; పన్నగ = పాము; **దేహముతోడఁబాసి** - దేహమున్ = శరీరము; తోడన్ = నుండి; పాసి = విడువడి; నీ = నీ యొక్క; మొదలిటి = మునుపటి; **మేనుఁగాంచెదవు** - మేనున్ = దేహమును; కాంచెదవు = పొందెదవు; **మూఢుఁడ** - మూఢుడ = మూర్ఖుడా; **పొమ్మనిరో** - పొమ్ము = వెళ్ళిపొమ్ము; అనిరి = అని చెప్పిరి; ఓ = ఓ; దయానిధీ = దయాసాగరుడా, కృష్ణా.

10.1-1119-మ.| **నినుఁజింతించిన** - నినున్ = నిన్ను; చింతిచినన్ = తలచినచో; **విన్నఁబేరుకొనినన్** - విన్నన్ = నీ కథలు వినినను; పేరుకొనిన్ = నీనామముచ్చరించినను; **నిర్మూలమై** - నిర్మూలము = మొదలంటనాశనమై; క్రుస్సి = కృశించి; **పాపనికాయంబు** - పాప = పాపముల {పాపనికాయము - మనోవాక్కాయకర్మల చేత చేయబడిన పాపములు }; నికాయంబు = సమూహము; **వినష్టమౌనఁట** - వినష్టము = మిక్కిలినష్టము; ఔను = అగును; అట = ఇది ప్రసిద్ధము; **భవత్పాదంబు** - భవత్ = నీ యొక్క; పాదంబు = కాలు; **నామీఁదఁబెట్టినఁదద్బ్రాహ్మణశాప** - నా = నా; మీదన్ = పైన; పెట్టినన్ = పెట్టుటవలన; తత్ = ఆ యొక్క; బ్రాహ్మణ = విప్రుల; శాప = శాపముచేత; సంజనిత = కలిగిన; **కౌటిల్యంబుదా** - కౌటిల్యంబు = కుటిలునిగానుండుట; తాన్ = అది; నిల్చునే = నిలబడగల్గునా, లేదు; వనజాతేక్షణ = పద్మాక్ష, కృష్ణా; **నేడుబాసెనురగత్వంబెల్ల** - నేడు = ఇవాళ; పాసెను = తొలగెను; ఉరగత్వంబు = సర్పదేహము; ఎల్లన్ = అంతయును; **నేఁబోయెదన్** - నేన్ = నేను; పోయెదన్ = వెళ్ళిపోవుదును.

10.1-1120-వ.| అని = అని; విన్నవించి = మనవిచేసి; **హరికిఁబ్రదక్షిణంబువచ్చి** - హరి = కృష్ణుని; కిన్ = కి; ప్రదక్షిణంబువచ్చి = ప్రదక్షిణచేసి; మ్రొక్కి = నమస్కరించి; సుదర్శనుండు = సుదర్శనుడు; **దివంబునకుంజనియె** - దివంబున్ = స్వర్గమున; కున్ = కు; చనియె = వెళ్ళిపోయెను; **సర్పంబువలన** - సర్పంబు = పాము; వలన = నుండి; నందుండు = నందుడు; **విముక్తుండయ్యెఁదత్ప్రకారంబు** - విముక్తుండు = విడువబడినవాడు; అయ్యెన్ = అయ్యెను; తత్ = ఆ యొక్క; ప్రకారంబున్ = విధమును; విని = విని; **వెఱఁగుపడి** - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; గోపకులు = గొల్లవారు; **దేవతామహోత్సవంబు** - దేవతా మహోత్సవంబున్ = జాతరను; సమాప్తినొందించి = పూర్తిచేసి; **కృష్ణకీర్తనంబు** - కృష్ణ = కృష్ణుని; కీర్తనంబు = స్తోత్రములు; **చేయుచు** - చేయుచున్ = చేస్తూ; మరల = తిరిగి; **మందకుంజనిరి** - మంద = గొల్లపల్లె; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; అంత = అప్పుడు.

10.1-1121-చ.| **మఱియొక** - మఱియున్ = ఇంకను; ఒక = ఒకానొక; నాటి = రోజు; రాత్రి = రాత్రి; **బలమాధవులుజ్జ్వలవస్త్రమాలికాధరులును** - బల = బలరాముడు; మాధవులు = కృష్ణులు; ఉజ్జ్వల = ప్రకాశవంతమైన; వస్త్ర = బట్టలు; మాలికా = పూలదండలు; ధరులును = ధరించినవారు; **లేపనాభరణధారులునై** - లేపనా = సుగంధపుపూతలు; ఆభరణ = భూషణములు; ధారులున్ = ధరించినవారు; ఐ = అయ్యి; చని = వెళ్ళి; **మల్లికాది** - మల్లిక = మల్లెపూలు; ఆది = మున్నగు; **పుష్పరసనిమగ్నమైన** - పుష్ప = పూల; రస = మకరందమునందు; నిమగ్నము = మునిగినవి; ఐన = అయిన; మధుపంబుల = తుమ్మెదల; గీతము = గానము; **వించుఁదద్వనాంతరమున** - వించున్ = వినుచు; తత్ = ఆ యొక్క; వన = అడవి; అంతరంబుననన్ = లోపల; వెన్నెలన్ = వెన్నెల యందు; **వ్రజనితంబినులుండగఁబాడిరింపుగన్** - వ్రజ = గోపికా; నితంబినులు = స్త్రీలు {నితంబిని - గొప్ప పిరుదులు కలామె, స్త్రీ}; ఉండగన్ = ఉన్నప్పుడు; పాడిరి = పాటలు పాడిరి; ఇంపుగన్ = మనోజ్ఞముగా.

10.1-1122-క.| ఆ = ఆ యొక్క; పాట = గీతము; **చెవుల** - చెవులన్ = చెవులందు; **సోఁకిననేపాటియు** - సోకినన్ = వినబడగానే; ఏపాటియున్ = ఏమాత్రము; **దేహలతలనెఱుఁగక** - దేహ = శరీరము అనెడి; లతలన్ = తీగల యందు; ఎఱుగక = స్పృహ తెలియక; **దృగ్వాచాపాటవములు** - దృక్ = చూపుల యొక్క; వాక్ = మాటల యొక్క; పాటవములు = సామర్థ్యములు; చెడి = నశించి; **పడిరా** - పడిరి = పడిపోయిరి; ఆ = ఆ యొక్క; **పాటలగంధులెల్లనటవీవీధిన్** - పాటలగంధులు = స్త్రీలు {పాటలగంధులు - పాదిరి పూల వాసన కలామె, స్త్రీ}; ఎల్లన్ = అందరు; అటవీ = అడవి; వీధిన్ = మార్గమునందు.

10.1-1123-వ.| ఇట్లు = ఈ విధముగ; **సకలభూతసమ్మోహనంబగు** - సకల = సమస్తమైన; భూత = జీవులకు; సమ్మోహనంబు = మోహము పుట్టించునది; అగు = ఐన; **గానంబుజేయుచునిచ్ఛావర్తనంబులంబ్రమత్తుల** - గానంబు = పాట; చేయుచున్ = పాడుచు; ఇచ్ఛావర్తనంబులన్ = ఇష్టమువచ్చినట్లు; ప్రమత్తుల = మిక్కిలిమత్తులోపడ్డవారి; **చందంబున** - చందంబునన్ = విధముగా; **రామకృష్ణులుగ్రీడింపఁగుబేరభటుండు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణులు; క్రీడింపన్ = వినోదించుచుండగ; కుబేర = కుబేరుని; భటుండు = బంటు; **శంఖచూడుండనువాఁడు** - శంఖచూడుండు = శంఖచూడుడు; అనువాడు = అనెడివాడు; **రామకృష్ణరక్షితులగు** - రామ = బలరాముడు; కృష్ణ = కృష్ణులచే; రక్షితలు = రక్షింపబడువారు; అగు = ఐన; **గోపికలందన** - గోపికలన్ = యాదవస్త్రీలను; తన = తన యొక్క; **యోగబలంబుననుత్తరపు** - యోగ = మాయా; బలంబునన్ = శక్తిచేత; ఉత్తరపు = ఉత్తరము; **దిక్కునకుంగొనిపోవనయ్యోషిజ్జనంబులు** - దిక్కున్ = దిశ; కున్ = కు; కొనిపోవన్ = తీసుకొనిపోగా; ఆ = ఆ యొక్క; యోషిజ్జనంబులు = స్త్రీజనము; **రామకృష్ణేతి** - రామ = బలరామా; కృష్ణ = కృష్ణా; ఇతి = అనెడి; భాషణంబులు = కేకలు; **పలుకుచుఁబులికినగపడిన** - పలుకుచు = వేయుచు; పులి = పులి; కిన్ = కి; అగపడిన = కనబడినట్టి; మొదవుల = ఆవుల; **క్రియ** - క్రియన్ = వలె; **మొఱయిడిన** - మొఱయిడినన్ = మొరపెట్టగా; విని = విని.

10.1-1124-ఉ.| గ్రద్దన - గ్రద్దనన్ = శీఘ్రముగ; సాలవృక్షములుగైకొని - సాల = మద్ది; వృక్షములున్ = చెట్లను; కైకొని = చేతబట్టి; బల్లిదులన్నదమ్ములా - బల్లిదులు = బలవంతులు; అన్నదమ్ములు = అన్నదమ్ములు; ఆ = ఆ ప్రసిద్ధమైన; యిద్దఱు - ఇద్దఱు = ఇద్దరు; కాలమృత్యువుల - కాల = యముడు; మృత్యువుల = మృత్యుదేవతల; యేపున - ఏపునన్ = వలె; వేచని = వేగముగాపోయి; యోడకుండుఁడో - ఓడకుండు = బెదిరిపోకండి; ఓ = ఓ; ముద్దియలార = ముగ్దలు; యంచుఁదను - అంచున్ = అనుచు; తను = అతనిని; ముట్టినఁజూచి - ముట్టినన్ = తాకగ, ఎదుర్కొనగా; చూచి = చూసి; కలంగి = కలవరపడి; గుహ్యకుండుద్ధవడిందగంబఱచెనుత్తరమింతుల - గుహ్యకుండు = గుహ్యకుడు; ఉద్ధవడిన్ = మిక్కిలివేగముగా; తగన్ = చటుక్కున; పఱచెన్ = పారిపోయెను; ఉత్తరము = ఉత్తరదిక్కునకు; ఇంతులన్ = స్త్రీలను; డించి = దిగవిడిచి; భీతుఁడై - భీతుడు = భయపడినవాడు; ఐ = అయ్యి.

10.1-1125-వ.| ఇట్లు = ఈ విధముగ ; గుహ్యకునిచేత - గుహ్యకుని = గుహ్యకుని; చేత = నుండి; విడివడిన = విడువబడిన; గోపికలను = గోపస్త్రీలను; రక్షించుకొని = కాపాడుకొనుచు; యుండుమని - ఉండుము = ఉండుము; అని = అని; బలభద్రునింబలికి - బలభద్రునిన్ = బలరామునితో; పలికి = చెప్పి.

10.1-1126-శా.| ఓరి = ఓరి; గుహ్యక = గుహ్యకుడ; పోకుపోకుమని - పోకుపోకుము = పారిపోకు; అని = అని; రోషోక్తిం - రోష = కోపముతోకూడిన; ఉక్తిన్ = మాటలతో; బకారాతి = కృష్ణుడు {బకారాతి - బకాసురుని శత్రువు, కృష్ణుడు}; వాఁడే - వాడు = అతడు; ఏ = ఎటువంటి; రూపంబుననెందుఁజొచ్చెనెటుబోయెందోడఁదానేగి - రూపంబునన్ = ఆకారముతో; ఎందున్ = దేనిలో; చొచ్చెన్ = ప్రవేశించెనను; ఎటు = ఏ వైపునకు; పోయెన్ = వెళ్ళినను; తోడన్ = కూడా; తాను = అతను; ఏగి = వెళ్ళి; దుర్వారోదంచిత - దుర్వార = అడ్డగింపరాని; ఉదంచిత = పైకెత్తిన; ముష్టి - ముష్టిన్ = పిడికిటితో; వాని = అతడి (గుహ్యకుని); తలఁద్రెవ్వంబెట్టి - తల = తలను; త్రెవ్వన్ = పగులునట్లుగా; పెట్టి = పొడిచి; తద్వీరు - తత్ = ఆ; వీరు = వీరుని యొక్క; కోటీరభ్రాజిత - కోటీర = కిరీటమునందు; భ్రాజిత = ప్రకాశించుచున్న; రత్నముంగొనియె - రత్నమున్ = రత్నమును; కొనియెన్ = తీసుకొనెను; దండిన్ = గొప్పదనముతో; గోపికల్ = గోపికలు; చూడగన్ = చూచుచుండగా.

10.1-1127-వ.| ఇట్లు = ఈ విధముగ; శంఖచూడునింజంపి - శంఖచూడునిన్ = శంఖచూడుని; చంపి = సంహరించి; వాని = అతని; శిరోరత్నంబుఁదెచ్చి - శిరోరత్నంబున్ = తలమీదిరత్నమును; తెచ్చి = తీసుకొచ్చి; బలభద్రునకిచ్చి - బలభద్రున్ = బలరాముని; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; మెప్పించె = మెప్పించెను; మఱియునొక్క = ఇంకొక; దినంబునంగృష్ణుండు - దినంబునన్ = రోజున; కృష్ణుండు = కృష్ణుడు; వనంబునకుంజనిననతని - వనంబున్ = అడవి; కున్ = కి; చనిన = వెళ్ళగా; అతని = అతని యొక్క; లీలలు - లీలలున్ = లీలలను; పాడుచునిండ్లకడఁదద్విరహావేదనానల - పాడుచున్ = పాడుతు; ఇండ్ల = ఇళ్ళ; కడన్ = వద్ద; తత్ = అతని; విరహ = ఎడబాటువలని; వేదనా = బాధ అనెడి; అనల = తాపము యొక్క; భరంబు - భరంబున్ = అతిశయమును; సహింపక = ఓర్చుకొనలేక; గోపికలు = గొల్లస్త్రీలు; తమలోనిట్లనిరి - తమలోన్ = వారిలోవారు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1128-శా.| **భ్రూవిక్షేపముతోడ** - భ్రూ = కనుబొమలు; విక్షేపము = కదలికలు; తోడన్ = తోటి; **దాపలిభుజంబుం జెక్కు(గీలించి** - దాపలి = ఎడమ; భుజంబున్ = భుజముమీద; చెక్కున్ = చెక్కిలిని; కీలించి = చేర్చి; **కెమ్మోవిన్** - కెంపు = ఎర్రని; మోవిన్ = కిందిపెదవి యందు; **వేణువు(గూర్చి** - వేణువున్ = మురళిని; కూర్చి = అమర్చి; **సుస్వరముగా** - సు = మంచి; స్వరము = స్వరము; కాన్ = కలుగునట్లు; **మ్రోయించుచున్నంగుళీప్రావీణ్యంబు** - మ్రోయించుచున్ = వాయించుచు; అంగుళీ = వేళ్ళ యొక్క; ప్రావీణ్యంబున్ = నేర్పును; విభుండు = శ్రీకృష్ణుడు; **చూప(గని** - చూపన్ = కనబరచగా; కని = చూసి; **సప్రాణేశలై** - సప్రాణేశలు = భర్తలతోనున్నవారు; ఐ = అయ్యి; **యుండియున్** - ఉండియున్ = ఉన్నప్పటికి; **నీవీబంధములూడ(జొక్కుదురువో** - నీవీబంధములు = నడుముకుపేసేచీరముడి; ఊడన్ = విడిపోగా; చొక్కుదురువో = పరవశులగుదురుకదా; నింగిన్ = ఆకాశమునందు; **నిలింపాంగనల్** - నిలింప = దేవతా; అంగనల్ = స్త్రీలు.

10.1-1129-మ.| **నవమాధుర్యముగల్గు** - నవ = సరికొత్త; మాధుర్యము = రుచులు; కల్గు = కలిగినట్టి; కృష్ణు = కృష్ణుని యొక్క; **మురళీనాదామృతస్యందముల్** - మురళీ = వేణు; నాద = స్వరము అనెడి; అమృత = అమృతపు; స్యందముల్ = ధారలు; **చెవులంజొచ్చి** - చెవులన్ = చెవులందు; చొచ్చి = ప్రవేశించి; **హృదంతరాళముల** - హృత్ = మనసు; అంతరాళములన్ = లోపలపొరలను; భాసిల్లన్ = ప్రకాశింపగా; **సవత్సంబులై** - సవత్సంబులు = దూడలతో ఉన్నవి; ఐ = అయ్యి; **యువిదా** - ఉవిదా = మగువా; **మేపులకుందొఱంగి** - మేపుల్ = మేత మేయుట; కున్ = కు; తొఱంగి = మాని; మృగ = లేళ్ళ; **గోయూథంబులుత్కంఠతో** - గో = ఆవుల; యూథంబులు = సమూహములు; ఉత్కంఠ = అధికమైన ఆసక్తి; తోన్ = తోటి; **దివికింగంఠములెత్తి** - దివి = ఆకాశమువైపున; కిన్ = కు; కంఠములు = మెడలు; ఎత్తి = ఎత్తి; **లోవదలు(బో** - లో = లోపలనే; వదలుబో = అణచుకొనును సుమా; **దేహేంద్రియవ్యాప్తులన్** - దేహ = శారీరక; ఇంద్రియ = ఇంద్రియముల; వ్యాప్తులన్ = వ్యాపారములను.

10.1-1130-శా.| ఓ = ఓ; కంజేక్షణ = సుందరీ {కంజేక్షణ - కంజ (పద్మము)వంటి ఈక్షణ (కన్నులుకలామె) , స్త్రీ}; **కృష్ణు(డుజ్జ్వలిత** - కృష్ణుడు = కృష్ణుడు; ఉజ్జ్వలిత = తళతళలాడుతున్న; **హారోద్దాము(డై** - హార = కంఠహారములతో; ఉద్దాముడు = స్వతంత్రుడు; ఐ = అయ్యి; **గానవిద్యాకౌతూహలతన్** - గానవిద్యా = పాటలుపాడుట యందలి; కౌతూహలతన్ = కుతూహలముచే; **మనోజ్ఞమురళీధ్వానంబుగావింప(గానాకర్ణించి** - మనోజ్ఞ = మనోసునకింపైన; మురళీ = వేణు; ధ్వానంబున్ = నాదమును; కావింపగాన్ = చేయగా; ఆకర్ణించి = విని; **సశంపమై** - సశంపము = మెరుపతీగలతోకూడినది; ఐ = అయ్యి; మొరయు = గర్జించు; **నీలాభ్రంబుగా(జూచుచుం గేకారావములిచ్చుచున్** - నీల = నల్లని; అభ్రంబు = మేఘము; కాన్ = అయినట్లు; చూచుచున్ = భావించుచు; కేకారవములు = కేకలశబ్దములు; ఇచ్చుచున్ = చేయుచు; **మురియు(బో** - మురియుబో = మురిసిపోవునుసుమా; **కేకీంద్ర** - కేకి = నెమలి; ఇంద్ర = శ్రేష్ఠముల; సంఘాతముల్ = సమూహములు.

10.1-1131-మ.| లలనా = పడతి {లలన - విలసనశీలయైనామె, స్త్రీ}; యేటికి - ఏటికిన్ = ఎందుకు; తెల్లవాఱె - తెల్లవాఱెన్ = తెల్లవారినది; రవి = సూర్యుడు; యేలాదోఁచెఁబూర్వాద్రిపైఁగలకాలంబునహంబుగాక - ఏలా = ఎందుకు; తోచెన్ = కనబడెను; పూర్వా = తూర్పు; అద్రి = కొండ; పైన్ = మీద; కలకాలంబు = ఎల్లప్పుడు; అహంబు = పగలు; కాకన్ = కలుగకుండా; నిశిగాఁగల్పింపఁడా - నిశి = రాత్రి; కాన్ = అగునట్లు; కల్పింపడు = కలుగజేయడు; ఆ = ఆ యొక్క; బ్రహ్మదా - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; తాన్ = తాను; వలఱేఁడుంగృపలేఁడు - వలఱేడున్ = మన్మథుడును; కృపలేడు = దయలేనివాడు; కీరములు = చిలుకలు; దుర్వారంబులెట్లోకదే - దుర్వారంబులు = అడ్డగింపరానివి; ఎట్లోకదే = ఎలాగోఏమిటో; కలదే = ఉన్నదా అసలు; మాపటికాలమందు - మాపటి = రాత్రి; కాలము = సమయము; అందున్ = దానిలో; మనకుంగంజాక్షు - మన = మన; కున్ = కు; కంజాక్షు = పద్మాక్షునితో, కృష్ణునితో; సంభోగముల్ = కలియికలు.

10.1-1132-ఉ.| ఎప్పుడు = ఎప్పుడు; ప్రొద్దుగ్రుంకు - ప్రొద్దుగ్రుంకున్ = సాయంకాలమగును; హరి = కృష్ణుడు; యెప్పుడు - ఎప్పుడు = ఎప్పుడు; గోవుల = ఆవులను; మేపి = కాచి; వచ్చు - వచ్చున్ = వచ్చును; నాకెప్పుడు - నా = నా; కున్ = కు; ఎప్పుడు = ఎప్పుడు; తన్ముఖాంబుజసమీక్షణమబ్బునతండు - తత్ = అతని; ముఖ = ముఖము అనెడి; అంబుజ = పద్మము యొక్క; సమీక్షణము = చక్కగా చూచుట; అబ్బున్ = కలుగును; అతండు = అతను; వచ్చినన్నెప్పుడు - వచ్చి = వచ్చి; నన్నున్ = నన్ను; ఎప్పుడు = ఎప్పుడు; గారవించుఁదుది - గారవించున్ = మన్నించును; తుదిన్ = పూర్తగుట; యెప్పుడు - ఎప్పుడు = ఎప్పుడు; మద్విరహాగ్నిరాశికింజెప్పఁగదమ్మ - మత్ = నా యొక్క ; విరహ = ఎడబాటువలని; అగ్ని = తాపముల; రాశి = సమూహమున; కిన్ = కు; చెప్పగద = చెప్పుము; అమ్మ = తల్లి; బోటి = ఇంతి; మరుచేతలనుల్లము - మరు = మన్మథుని; చేతలన్ = పనులవలన; ఉల్లము = మనసు; తల్లడిల్లెడిన్ = తత్తరపడుచున్నది.

10.1-1133-మ.| చెలియా = మగువా; కృష్ణుఁడు - కృష్ణుడు = కృష్ణుడు; నన్నుఁబాసి - నన్నున్ = నన్ను; పాసి = విడిచిపెట్టి; వనముంజేరంగనయ్యాక్షణంబులు - వనమున్ = అడవిని; చేరంగన్ = ప్రవేశించగా; అయ్యా = ఆయా; క్షణంబులు = క్షణములు; నాకన్నియునుండనుండగఁదగంబూర్ణంబులై - నా = నా; కున్ = కు; అన్నియున్ = అన్నికూడ; ఉండనుండగన్ = ఉండగా ఉండగా; తగన్ = చటుక్కుచటుక్కున; పూర్ణంబులు = నిండుగానున్నవి; ఐ = అయ్యి; సాగి = పొడవు పెరిగిపోయి; లోపలఁదోఁచుంబ్రహరంబులై - లోపలన్ = మనసులోపల; తోచున్ = తోచుచుండును; ప్రహరంబులు = జాములు; ఐ = అయ్యి; దినములై - దినములు = రోజులు; ఐ = అయ్యి; పక్షస్వరూపంబులై - పక్ష = పక్షముల; స్వరూపంబులు = స్వరూపముకలవి; ఐ = అయ్యి; నెలలై - నెలలు = మాసములు; ఐ = అయ్యి; యబ్దములై - అబ్దములు = సంవత్సరములు; ఐ = అయ్యి; మహాయుగములై - మహాయుగములు = మహాయుగములు; ఐ = అయ్యి; నిండారు = నిండైన; కల్పంబులై - కల్పంబులు = కల్పములు; ఐ = అయ్యి.

10.1-1134-వ.| అని = అని; మఱియుఁగృష్ణవిరహదుఃఖంబున - మఱియున్ = ఇంకను; కృష్ణ = కృష్ణునితో; విరహ = ఎడబాటువలని; దుఃఖంబునన్ = దుఃఖముతో; బహువిధంబులబశ్చాత్తాపంబునొందుచు - బహువిధంబులన్ =

నానావిధములుగా; పశ్చాత్తాపము = పశ్చాతాపమును; ఒందుచున్ = పొందుతు; గోపికలోపికలులేకనెట్టకేలకు - గోపికలు = గోపస్త్రీలు; ఓపికలు = సహనములు; లేక = నశించి; ఎట్టకేలకున్ = చిట్టచివరకు; దివంబు - దివంబున్ = పగటిపూట; గడిపి = జరిపి; దినాంత = సాయంకాలము; సమయంబునందు - సమయంబున్ = సమయము; అందున్ = లో.

10.1-1135-మ.| అదె = అదిగో; భానుండపరాద్రిఁజేరెనిదె - భానుండు = సూర్యుడు; అపరాద్రిన్ = పడమటి కొండ యందు; చేరెన్ = చేరెను; ఇదె = ఇదిగో; సాయంకాలమేతెంచెనల్లదె - సాయంకాలము = సాయంత్రము; ఏతెంచెన్ = వచ్చెను; అల్లదె = అదిగో; గోపాదపరాగమొప్పెసఁగె - గో = గోవుల; పాద = కాలి; పరాగము = ధూళి; ఒప్పు = చక్కదనము; ఎసగెన్ = విజృంభించెను; బృందారణ్య = బృందావనము యొక్క; మార్గంబునందిదె - మార్గంబున్ = దారి; అందు = లో; ఇదె = ఇదిగో; వీతెంచె - వీతెంచెన్ = వినవచ్చును; వృషేంద్రఘోషము - వృషభేంద్ర = ఆబోతుల; ఘోషము = అంకెలచప్పుడు; ప్రియుండేతెంచె - ప్రియుండు = కృష్ణుడు; ఏతెంచెన్ = వచ్చెను; రండంచుఁదామెదురేతెంతురు - రండు = రండి; అంచున్ = అని; తాము = వారు; ఎదురు = ఎదురుగా; ఏతెంతురు = వస్తారు; మాపు = సాయంత్రపువేళ; కృష్ణునికినయ్యింతుల్ - కృష్ణుని = కృష్ణుని; కిన్ = కి; ఆ = ఆ; ఇంతులు = యువతులు; పరిభ్రాంతలై - పరి = మిక్కిలి; భ్రాంతలు = భ్రాంతిపొందినవారు; ఐ = అయ్యి.

10.1-1136-వ.| ఇట్లు = ఇలా; తనకెదురు - తన = అతని; కిన్ = కి; ఎదురు = ఎదురుగా; వచ్చిన - వచ్చినన్ = రాగా; మచ్చికనచ్చెలువలనచ్యుతుండిచ్ఛానువర్తనంబుల - మచ్చికన్ = ఇష్టముతో; ఆ = ఆ యొక్క; చెలువలన్ = స్త్రీలను; అచ్యుతుండు = కృష్ణుడు {అచ్యుతుడు - చ్యుతము లేనివాడు, విష్ణువు}; ఇచ్ఛ = ఇష్టములను; అనువర్తనంబులన్ = అనుసరించిన విధముగ; గారవించెనంతనొక్కనాడు - గారవించెన్ = ఆదరించెను; అంతన్ = ఆ తరువాత; ఒక్క = ఒకానొక; నాడు = రోజు.

10.1-1137-సీ.| ఎవ్వని = ఎవని యొక్క; మూఁపురమీక్షించి - మూపురము = కకుదము {మూపురము - ఎద్దు యొక్క భుజశిఖరము, కకుదము}; ఈక్షించి = చూసి; మేఘంబులద్రి - మేఘంబులు = మేఘములు; అద్రి = కొండ; శృంగంబని - శృంగంబు = శిఖరము; అని = అని; యాశ్రయించునెవ్వని - ఆశ్రయించున్ = చేరును; ఎవ్వని = ఎవని యొక్క; అంకె = రంకెలు; కర్ణేంద్రియంబులు - కర్ణేంద్రియంబులున్ = చెవులందు; సోఁక - సోకన్ = తాకగా; గర్భపాతనమగు - గర్భపాతనము = గర్భస్రావము; అగున్ = అగునో; గర్భిణులకునెవ్వని - గర్భిణుల్ = గర్భవతుల; కున్ = కు; ఎవ్వని = ఎవని యొక్క; పదహతినెగయు - పద = కాలి; హతిన్ = తొక్కిడిచే; ఎగయున్ = రేగునో; పరాగంబులంధకారారాతినావరించునెవ్వఁడు - పరాగంబులు = ధూళి; అంధకారారాతిన్ = సూర్యుని {అంధకారారాతి - చీకటికి శత్రువు, సూర్యుడు}; ఆవరించున్ = కప్పివేయునో; ఎవ్వండు = ఎవరు; కొమ్ములనెదిరించి - కొమ్ములన్ = కొమ్ములతో; ఎదిరించి = ఎదురుతిరిగి; చిమ్మినఁ - చిమ్మినన్ = ఎదజిమ్మినచో; బృథ్వీధరంబులు - పృథ్వీధరంబులు = కొండలు; పెల్లగిల్లునట్టి - పెకలింపబడున్ = పెళ్ళగిలి పడిపోవునో; అట్టి = అటువంటి.

10.1-1137.1-తే.| **వృషభాసురేంద్రుఁడహంకరించి** - వృషభ = వృషభుడు అనెడి; అసుర = రాక్షస; ఇంద్రుడు = ప్రభువు; అహంకరించి = గర్వించి; **వాలలతనెత్తి** - వాల = తోక అనెడి; లతన్ = తీగను; ఎత్తి = ఎత్తి; **పెనుఱంకె** - పెను = పెద్ద; ఱంకెన్ = రంకెను; వైచి = వేసి; **నేలఁగాలఁద్రవ్వుచు** - నేలన్ = భూమిని; కాలన్ = కాలితో; తవ్వుచున్ = తవ్వుతూ; నిశిత = వాడి యైన; శృంగములు = కొమ్ములు; **చాఁచి** - చాచి = చాచి; మంద = గోకులము; **బెదరంగఁగవిసెనమంద** - బెదరగా = బెదురుతుండగా; కవిసెన్ = వ్యాపించెను; అమంద = తీవ్రమైన; **గతిని** - గతిన్ = వేగముకలవాడై.

10.1-1138-వ.| ఇట్లు = ఈ విధముగ; **వృషభాకారంబుననరిష్టుండు** - వృషభ = ఎద్దు; ఆకారంబునన్ = రూపముతో; అరిష్టుండు = అరిష్టుడు; **హరికినరిష్టంబు** - హరి = కృష్ణుని; కిన్ = కి; అరిష్టంబు = చెరుపు; **చేయుందలంచి** - చేయన్ = చేయవలెనని; తలంచి = అనుకొని; **పైకుఱికిన** - పైన్ = మీద; కిన్ = కి; ఉఱికినన్ = దూకగా.

10.1-1139-ఉ.| క్రేపులు = దూడలు; **పాఱె** - పాఱెన్ = పరుగెత్తను; **గోవులకుఁగ్రేపులు** - గోవుల = ఆవుల; కున్ = కోసము; క్రేపులు = దూడలు; గోవులు = ఆవులు; **గోవృషంబులంబైపడె** - గోవృషంబులన్ = ఆబోతులను; పైపడెన్ = చేరెను; **వత్సధేనువృషభంబులు** - వత్స = దూడలు; ధేను = ఆవులు; వృషభంబులు = ఆబోతులు; **గోపకులందుఁజొచ్చెనా** - గోపకుల = గోపాలకుల; అందున్ = అండలోకి; చొచ్చెన్ = వెళ్ళినవి; ఆ = ఆ యొక్క; **గోపకులా** - గోపకులు = గోపాలకుల; ఆ = ఆ యొక్క; వృషేంద్రములు = ఆబోతులు; గోవులు = ఆవులు; **లేఁగలు** - లేగలు = దూడలు; **విచ్చిపాఱఁగా** - విచ్చి = చెదిరిపోయి; పాఱగాన్ = పారిపోతుండగా; **గోపచమూవిభుండుగనె** - గోపచమూవిభుండు = కృష్ణుడు {గోపచమూవిభుడు - గోపకుల సేనకు అధిపతి, కృష్ణుడు}; కనెన్ = చూసెను; **గోవృషదైత్యుఁడు** - గోవృషదైత్యుడు = వృషభాసురుడు; **వెంటనంటఁగన్** - వెంటనంటగన్ = తరుముతుండగా.

10.1-1140-వ.| ఇట్లు = ఈ విధముగ; **భయభ్రాంతులై** - భయ = భయముచేత; భ్రాంతులు = తత్తరపాటుచెందినవారు; ఐ = అయ్యి; **కాంతలుందారునుగృష్ణకృష్ణ** - కాంతలున్ = స్త్రీలు; తారును = వారు; కృష్ణ = కృష్ణా; కృష్ణ = కృష్ణా; **రక్షింపురక్షింపుమని** - రక్షింపు = కాపాడుము; రక్షింపుము = కాపాడుము; అని = అని; తన్ను = అతనిని; **వేఁడుకొనెడు** - వేడుకొనెడు = ప్రార్థించెడి; **గోపకులకునడ్డంబువచ్చి** - గోపకుల్ = గోపాలకుల; కున్ = కు; అడ్డంబువచ్చి = అడ్డముపడి; **దీనజనరక్షకుండయిన** - దీన = దీనులైన; జన = వారిని; రక్షకుండు = రక్షించువాడు; అయిన = ఐన; **పుండరీకాక్షుండిట్లనియె** - పుండరీకాక్షుండు = కృష్ణుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1141-ఉ.| **బాలురనింతులబసులఁబాఱఁగఁదోలుట** - బాలురన్ = పిల్లలను; ఇంతులన్ = స్త్రీలను; పసులన్ = పశువులను; పాఱగన్ = పారిపోవునట్లు; తోలుట = తరుముట; బంటు = శూరుని యొక్క; పంతమే = తగినవిధమా, కాదు; చాలు = ఇకచాలులే; **వృషాసురేంద్ర** - వృష = వృషభరూప; అసుర = రాక్షస; ఇంద్ర = ప్రభువా; **బలసంపదఁజూపఁగనెల్లఁబాడి** - బలసంపద = మిక్కిలిబలముండుట; చూపగన్ = చూపుటకు; ఎల్లన్ = అంతా; పాడి = తగినది; **గోపాలురమందఁగాదు** - గోపాలుర = గోపాలకుల; మంద = సమూహము; కాదు = కాదు; **చను** - చనున్ =

తగినది; **పైఁబడితేని** - పైబడితేని = మీదపడగలిగితే; ప్రచండ = మిక్కిలిభీకరమైన; **కృష్ణశార్దూలము** - కృష్ణ = కృష్ణుడు అనెడి; శార్దూలము = పెద్దపులి; నేడు = ఇవాళ; నీ = నీ యొక్క; **గళము** - గళమున్ = కంఠమును; **త్రుంపక** - త్రుంపకన్ = ఖండిపకుండ; **చంపక** - చంపకన్ = చంపకుండా; పోవనిచ్చునే = వెళ్ళనిచ్చునా, వెళ్ళనివ్వదు.

10.1-1142-ఆ.| **అనుచు** - అనుచున్ = అని; ధిక్కరించి = ఆక్షేపించి; **హస్తతలంబునఁజప్పళించి** - హస్తతలంబునన్ = అరచేతితో; చప్పళించి = చరిచి; నగుచు = నవ్వుతు; **సఖునిమీఁదఁబన్నగేంద్రభయద** - సఖుని = స్నేహితుని; మీద = పైన; పన్నగ = సర్ప; ఇంద్ర = రాజువలె; భయద = భయంకరమైన; **బాహుదండము** - బాహుదండమున్ = చేతిని; **చాఁచి** - చాచి = చాపి; **దండిమెఱసి** - దండి = ప్రతాపము; మెఱసి = బయల్పరచి; దనుజదండి = కృష్ణుడు {దనుజదండి - రాక్షసులను దండించువాడు, కృష్ణుడు}; **నిలిచె** - నిలిచెన్ = నిలబడెను.

10.1-1143-వ.| అప్పుడు = అప్పుడు.

10.1-1144-చ.| **ఖురముల** - ఖురములన్ = గిట్టలతో, డెక్కలతో; **నేలఁద్రవ్వుచునకుంఠిత** - నేలన్ = భూమిని; త్రవ్వుచున్ = కోరాడుచు; అకుంఠిత = అణపరాని; వాల = తోక విసురుటవలని; సమీరణంబులన్ = వాయువులచేత; **విరవిరఁబోయి** - విరవిరబోయి = చెదిరిపోయి; మేఘములు = మేఘములు; **విప్ప** - విప్పన్ = విడిపోగా; **విషాణములొడ్డికొంచు** - విషాణములు = కొమ్ములు; ఒడ్డికొనుచు = పూనుకొనుచు; **దుస్తరతరమూర్తి** - దుస్తరతర = మిక్కలిదాటరాని {దుస్తరము - దుస్తరతరము - దుస్తరతమము}; మూర్తి = స్వరూపముకలవాడు; **యై** - ఐ = అయ్యి; **వృషభదైత్యుఁడు** - వృషభదైత్యుడు = వృషభాసురుడు; **కన్నుల** - కన్నులన్ = కళ్ళమ్మట; **నిప్పులొల్కఁగా** - నిప్పులు = అగ్నికణములు; ఒల్కగా = రాలుచుండగా; దురతురన్ = బిరబిర; వచ్చి = వచ్చి; **తాఁకె** - తాకెన్ = తలపడెను; **రిపుదుర్మదమోచనుఁబద్మలోచనున్** - రిపు = శత్రువుల; దుర్మద = చెడ్డగర్వమును; మోచనున్ = పోగొట్టువానిని; పద్మలోచనున్ = శ్రీకృష్ణుని.

10.1-1145-ఉ.| **యాదవకుంజరుండు** - యాదవకుంజరుడు = శ్రీకృష్ణుడు {యాదవకుంజరుడు - యదువంశపు శ్రేష్ఠుడు, కృష్ణుడు}; వృషభాసురు = వృషభాసురుని; కొమ్ములు = కొమ్ములు; **రెండుఁబట్టి** - రెండున్ = రెంటిని; పట్టి = పట్టుకొని; **యష్టాదశపాదమాత్రము** - అష్టాదశ = పద్దెనిమిది; పాద = అడుగుల; మాత్రము = మేర; **గజంబు** - గజంబున్ = ఏనుగు; **గజంబునుద్రొబ్బుకైవడిన్** - గజంబునున్ = ఏనుగును; ద్రొబ్బు = నెట్టెడి; కైవడిన్ = విధముగా; **భేదిల** - భేదిలన్ = సంధులువిరిగిపడునట్లు; **ద్రొబ్బనయ్యసుర** - ద్రొబ్బన్ = తోసివేయగా; ఆ = ఆ యొక్క; అసుర = రాక్షసుడు; పిమ్మటనొంది = బాధనుపొంది; చమర్చి = చెమటలుకమ్మి; మ్రొగ్గి = వాలిపోయి; **దుర్మాదముతోడ** - దుర్మాదము = చెడ్డ ఆవేశము; తోడ = తోటి; **డీకొనెఁబ్రమత్తవిమర్దనునా** - డీకొనెన్ = ఎదిరించెను; ప్రమత్త = మిక్కలి మదించినవారిని; విమర్దనున్ = బాగాపీడించువానిని; ఆ = ఆ ప్రసిద్ధుడైన; **జనార్దనునన్** - జనార్దనున్ = శ్రీకృష్ణమూర్తిని {జనార్దనుడు - జనులను రక్షించువాడు, విష్ణువు}.

10.1-1146-ఆ.| అంత = అప్పుడు; గోపసింహుఁడసురఁగొమ్ములు - గోపసింహుడు = కృష్ణుడు {గోపసింహుడు - గోపకులలో శ్రేష్టుడు, కృష్ణుడు}; అసుర = రాక్షసుని; కొమ్ములు = కొమ్ములను; పట్టి = పట్టుకొని; ధరణి - ధరణిన్ = భూమిమీదకి; ద్రొబ్బి = పడగొట్టి; త్రొక్కి = కాలితో తొక్కిపెట్టి; దైత్యభటులకొమ్ము - దైత్య = రాక్షస; భటుల = సైన్యముల; కొమ్ము = పక్షము; వీఁగ - వీగన్ = నీరసించిపోగా; సురల = దేవతల; కొమ్ము = పక్షము; వర్ధిల - వర్ధిలన్ = వృద్ధిచెందగ; వాని = అతడి; కొమ్ము = కొమ్మును; పెఱికి = ఊడబీకి; మొత్తి = బలముగకొట్టి; కూల్చెనధిప - కూల్చెన్ = కూలదోసెను; అధిప = రాజా.

10.1-1147-క.| ఉక్కుచెడి - ఉక్కచెడి = శక్తినశించి; రొఁజి - రోజి = నిట్టూర్పు విడిచి; నెత్తురు = రక్తము; ముక్కున - ముక్కునన్ = ముక్కునుండి; వాతను = నోటినుండి; స్రవింప - స్రవింపన్ = కారగా; మూత్ర = పంచితము, ఉచ్చ; శకృత్తుల్ = పేడలు; మిక్కిలి = అధికముగా; విడుచుచుఁబసరపురక్కసుఁడని - విడుచుచున్ = వేస్తూ; పసరపురక్కసుడు = వృషభాసురుడు; అనిన్ = యుద్ధమునందు; సమసెఁబ్రజకు - సమసెన్ = చనిపోయెను; ప్రజ = జనుల; కున్ = కు; రాగములమరన్ - రాగములు = అనురాగములు; అమరెన్ = కలిగినవి.

10.1-1148-వ.| ఇట్లు = ఈ విధముగ ; వృషభాసురుంజంపిన - వృషభాసురున్ = వృషభాసురుని; చంపినన్ = సంహరించగా; నిలింపులు = దేవతలు; గుంపులుగొని = గుంపులుకట్టి; విరులు - విరులన్ = పూలను; వర్షింప - వర్షింపన్ = కురిపించగా; గోపకులు = గోపాలకుల; హర్షింప - హర్షింపన్ = సంతోషించగా; గోపసతులుత్కర్షింప - గోపసతులు = గోపికాస్త్రీలు; ఉత్కర్షింపన్ = స్తుతించగా; బలభద్రుండును = బలరాముడు; వారును = వారు; గోవిందుండునుబరమానందంబున - గోవిందుండును = కృష్ణుడు; పరమ = మిక్కిలి; ఆనందంబునన్ = సంతోషముతో; మందకుంజనిరంత - మంద = గొల్లపల్లె; కున్ = కు; చనిరి = వెళ్ళిపోయిరి.

10.1-1149-చ.| ఘనుఁడొకనాడు - ఘనుడు = గొప్పవాడు; ఒకనాడు = ఒకరోజు; నారదుఁడు - నారదుడు = నారదుడు; కంసునితోఁడ - కంసుని = కంసుడి; తోడన్ = తోటి; యశోద = యశోదాదేవి; కూఁతు - కూతున్ = పుత్రికను; తాఁగనుటయుఁజక్రి - తాన్ = ఆమె; కనుటయున్ = ప్రసవించుట; చక్రి = విష్ణుమూర్తి; దేవకికి - దేవకి = దేవకీదేవి; కిన్ = కి; గర్భజుఁడౌటయు - గర్భజుడు = కడుపునపుట్టినవాడు; ఔటయున్ = అగుట; మున్ను = అంతకుముందు; రోహిణీ = రోహిణీదేవి; తనయుఁడు - తనయుడు = కొడుకు; రాముఁడౌటయునుదద్విభులిద్దఱు - రాముడు = బలరాముడు; ఔటయున్ = అగుట; తత్ = ఆ యొక్క; విభులు = వైభవములుకలవారు; ఇద్దఱున్ = ఇద్దరు (2); మందనున్నవారని - మందన్ = వ్రేపల్లె యందు; ఉన్నవారు = ఉన్నారు; అని = అన; యెఱుఁగంగఁ జెప్పిన - ఎఱుగంగన్ = తెలియునట్లు; చెప్పినన్ = చెప్పగా; మహాద్భుతమంచుఁజలించిగిన్కతోన్ - మహా = చాలా; అద్భుతము = ఆశ్చర్యకరమైనది; అంచున్ = అని; చలించి = కలవరపడి; కిన్క = కోపము; తోన్ = తోటి.

10.1-1150-చ.| **కొడుకుల** - కొడుకులన్ = పుత్రులను; **మందలోననిడి** - మంద = గొల్లపల్లె; లోన్ = లోపల; ఇడి = ఉంచి; **గొంటుతనంబున** - గొంటుతనంబునన్ = దుష్టత్వముతో; **మోసపుచ్చెనీ** - మోసపుచ్చెన్ = మోసముచేసెను; ఈ = ఈ యొక్క; **బడుగునుబట్టి** - బడుగునున్ = అశక్తుని; పట్టి = పట్టుకొని; **చంపుటిది** - చంపుట = చంపివేయుట; ఇది = ఇది; **భావ్యమటంచుఁగృపాణపాణి** - భావ్యము = యుక్తమైనది; అటంచున్ = అనుచు; కృపాణపాణి = కత్తిచేతపట్టినవాడు; **యై** - ఐ = అయ్యి; **వడి** - వడిన్ = వేగముగా; **వసుదేవునిందునుము** - వసుదేవునిన్ = వసుదేవుడిని; తునుము = చంప; వచ్చిన = సిద్ధపడిన; **కంసునిఁజూచి** - కంసుని = కంసుడిని; చూచి = చూసి; **నారదుండుడుగుము** - నారదుండు = నారదుడు; ఉడుగుము = తగ్గుము, మానుము; **చంపఁబోలదని** - చంపన్ = చంపుట; పోలదు = తగినదికాదు; అని = అని; **యొడక** - ఒడక = వదలకుండ; మానిచి = మాన్పించి; **పోయె** - పోయెన్ = వెళ్ళిపోయెను; **మింటికిన్** - మింటి = ఆకాశముపైపున; కిన్ = కు.

10.1-1151-వ.| **మఱియునలుకదీఱక** - మఱియున్ = ఇంకను, దానితో; అలుక = కోపము; తీఱక = తీరకపోవుటచేత; కంసుండు = కంసుడు; **దేవకీవసుదేవుల** - దేవకీ = దేవకీదేవి; వసుదేవులన్ = వసుదేవులను; **లోహపాశబద్ధులంజేసి** - లోహ = ఇనప; పాశ = గొలుసులతో; బద్ధులన్ = కట్టబడినవారిగా; చేసి = చేసి; **కేశియను** - కేశి = కేశి; అను = అనెడి; **వానింబిలిచి** - వానిన్ = వాడిని; పిలిచి = పిలిచి; **రామకేశవులంజంపుమని** - రామ = బలరాముడు; కేశవులన్ = కృష్ణులను; చంపుము = చంపివేయుము; అని = అని; పంపి = నియమించి; మంత్రి = మంత్రులు; భట = సైనికులు; గజారోహక = ఏనుగుమావటీడు; చాణూర = చాణూరుడు; ముష్టిక = ముష్టికుడు; సాల్వ = సాల్వభూపతి; కోసల = కోసలరాజు; **ప్రముఖుల** - ప్రముఖులన్ = మొదలగువారిని; రావించి = రప్పించి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1152-శా.| ఎందున్ = ఎన్నడు; **నన్నెదిరించి** - నన్ను = నన్ను; ఎదిరించి = ఎదిరించి; **పోరుటకు** - పోరుట = యుద్ధమున; కున్ = కు; **దేవేంద్రాదులుంజాలరీ** - దేవేంద్ర = దేవేంద్రుడు; ఆదులున్ = మోదలగువారుకూడ; చాలరు = శక్తులుకారు; ఈ = ఇక్కడి; **బృందారణ్యము** - బృందారణ్యమున్ = బృందావనములోని; **మందనిప్పుడు** - మందన్ = గొల్లపల్లెలో; ఇప్పుడు = ఇప్పుడు; **మదాభీరార్భకుల్** - మద = మదమెక్కిన; ఆభీర = గొల్ల; అర్భకుల్ = పిల్లలు; **రామగోవిందుల్** - రామ = బలరాముడు; గోవిందుల్ = కృష్ణులు; **వర్ధిలుచున్నవారఁట** - వర్ధిల్లుచున్నవారు = పెరుగుతున్నారు; అట = అట; **రణోర్వింగంసునొప్పింతుమంచుందర్పంబులు** - రణ = యుద్ధ; ఉర్విన్ = భూమియందు; కంసున్ = కంసుడిని; నొప్పింతుము = దెబ్బతీసెదము; అంచున్ = అని; దర్పంబులున్ = గర్వపుమాటలు; **పల్కుచుందురఁట** - పల్కుచుందురు = చెప్పుచుందురు; అట = అట; **యీ** - ఈ = ఈ; చోద్యంబులన్ = విచిత్రములను; వింటిరే = విన్నారా.

10.1-1153-క.| **పట్టణజనములు** - పట్టణ = నగరములోని; జనములు = ప్రజలు; చూతురు = చూసెదరు; **దట్టంబుగ** - దట్టంబుగన్ = గట్టిగా; **మల్లరంగతలపార్శ్వములంబెట్టింపుఁడు** - మల్ల = కుస్తీపోటీజరిగెడి; రంగ = రంగస్థలము;

తలపార్శ్వములన్ = ఇరుపక్కలందు; పెట్టింపుడు = పెట్టించండి; **తమగంబులు** - తమగంబులున్ = మంచెలను; **పుట్టింపుఁడు** - పుట్టింపుడు = కలుగజేయండి; **వీట** - వీటన్ = పట్టణమునందు; **మల్లుపోరను** - మల్లుపోరు = కుస్తీపోటీ; అను = అనెడి; మాటన్ = మాటను.

10.1-1154-శా.| **విన్నాణంబులఁబోర** - విన్నాణంబులన్ = మల్లబంధములతో; పోరన్ = యుద్ధముచేయుట; నేర్తురు = నేర్పుకలిగినవారు; మహా = గొప్ప; **వీర్యప్రతాపాది** - వీర్య = శూరత్వము; ప్రతాప = పరాక్రమము; ఆది = మున్నగునవి; **సంపన్నుల్** - సంపన్నులు = అధికముగా కలవారు; మీరలు = మీరు; **మేటిమంతనములంబ్రఖ్యాతులై** - మేటి = అధిపుల; మంతనములన్ = మాటలతో; ప్రఖ్యాతంబులు = ప్రసిద్ధమైనవారు; ఐ = అయ్యి; **పెంపుతో** - పెంపు = గొప్పదనము; తోన్ = తోటి; **మన్నారా** - మన్నారు = జీవించారు; ఆ = ఆ యొక్క; **బలకృష్ణులంబెనఁకువన్** - బలభద్రుండును = బలరాముడు; కృష్ణులన్ = కృష్ణుడులను; పెనుకువన్ = మల్లయుద్ధమునందు; మర్దించి = చంపి; **మత్ప్రీతికాసన్నుల్ గండు** - మత్ = నా యొక్క; ప్రీతి = ప్రీతి; కిన్ = కి; ఆసన్నులు = సమీపించినవారు; కండు = అవ్వండి; **పురీజనుల్** - పురీ = నగరములోని; జనుల్ = ప్రజలు; **పొగడనో** - పొగడన్ = పొగడునట్లుగ; ఓ = ఓ; చాణుర = చాణూరుడా; **యో** - ఓ = ఓ; ముష్టికా = ముష్టికుడా.

10.1-1155-శా.| రారా = రమ్ము; **హస్తిపకేంద్ర** - హస్తిపక = మావటీలలో; ఇంద్ర = శ్రేష్టుడా; **గండమదధారాగంధ** - గండ = చెక్కిళ్ళ యందలి; మద = మదజలపు; ధారా = ధారలయొక్క; గంధ = వాసనయందు; **లోభాంధ** - లోభ = లాలసచేత; అంధ = కళ్ళుకానని; **గంభీరాళివ్రజమైన** - గంభీర = గంభీరమైన; అళి = తుమ్మెదలు; వ్రజము = సమూహము కలది; ఐన = అయినట్టి; **మత్కువలయాపీడ** - మత్ = నా యొక్క; కువలయాపీడ = కువలయాపీడము అనెడి; **ద్విపేంద్రంబు** - ద్విప = ఏనుగు {ద్విపము - తొండము నోరు రెంటితోను పానము చేయునది , ఏనుగు}; ఇంద్రంబు = శ్రేష్ఠమును; **మద్ద్వారోదంచిత** - మత్ = నా యొక్క; ద్వార = వాకిలి, గుమ్మమునందు; ఉదంచిత = మిక్కిలి చక్కగానున్న; దేహళీ = గడప; పరిసర = సమీపమునందలి; **స్తంభంబు** - స్తంభంబున్ = స్తంభమును; **డాయంగనాభీరుల్** - డాయంగన్ = సమీపించుటకు; ఆభీరులు = గోపకబాలురు; **రానదలించి** - రాన్ = రాగా; అదలించి = అదలించి; డీకొలుపుమీ = డీకొట్టునట్లు చేయుము; బీరంబు = వీరత్వము; తోరంబుగన్ = అతిశయించునట్లు.

10.1-1156-క.| **పశువిశసనములు** - పశు = పశువుల; విశసనములు = హింసలు; **చేయుఁడు** - చేయుడు = చేయండి; **పశుపతికింబ్రియముగాఁగ** - పశుపతి = శివుని; కిన్ = కి; ప్రియము = ప్రీతి; కాగన్ = అగునట్లు; భావించి = నిశ్చయించి; **చతుర్దశినాడు** - చతుర్దశి = చతుర్దశితిథి; నాడు = దినమున; ధనుర్యాగము = ధనుర్యాగమును; **విశదంబుగఁజేయవలయు** - విశదంబుగన్ = ప్రసిద్ధముగ; చేయవలయున్ = చేయవలెను; **విజయముకొఱకున్** - విజయము = విజయము; కొఱకున్ = కలుగుటకోసము.

10.1-1157-వ.| అని = అని; తనవారినందఱనయ్యె - తన = అతనికి చెందిన; వారిన్ = వారిని; అందఱన్ = అందరిని; అయ్యె = అయా; పనులకు - పనులు = పనులుచేయుట; కున్ = కు; నియమించి = పంపించి; యదుశ్రేష్ఠుండగునక్రూరునింబిలిచి - యదు = యదువంశమున; శ్రేష్ఠుండు = ఉత్తముడు; అగు = ఐన; అక్రూరుని = అక్రూరుని; పిలిచి = రమ్మని; చెట్టపట్టుకొని - చెట్ట = చేయి; పట్టుకొని = పట్టుకొని; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1158-శా.| అక్రూరత్వముతోడ - అక్రూరత్వము = క్రూరత్వములేని శీలము; తోడన్ = తోటి; నీవు = నీవు; మనఁగానక్రూరనామంబు - మనగా = జీవింపగా; అక్రూర = అక్రూరుడు అనెడి; నామంబు = పేరు; నిర్వక్రత్వంబునజెల్లె - నిర్వక్రత్వంబునన్ = సార్థకత్వముతో; చెల్లెన్ = సరిపోయినది; మైత్రి = స్నేహము; సలుపన్ = నెరపుట; వచ్చున్ - వచ్చును = చేయవచ్చు; నినుంజేరి - నినున్ = నిన్ను; చేరి = కూడి; నీవక్రోధుండవు - నీవు = నీవు; అక్రోధుండవు = కోపములేనివాడవు; మందలోన - మంద = వ్రేపల్లె; లోనన్ = అందు; బలకృష్ణాభీరులస్మద్వినాశక్రీడారతులై - బల = బలరాముడు; కృష్ణ = కృష్ణుడు అనెడి; ఆభీరులు = గోపకులు; అస్మత్ = నా యొక్క; వినాశ = నాశనము అనెడి; క్రీడా = వ్యాపారమునందు; రతులు = ఆసక్తిగలవారు; ఐ = అయ్యి; చరింతురఁట - చరింతురు = మెలగుదురట; యోజందెచ్చి - యోజన్ = తెలివిగా; తెచ్చి = తీసుకొచ్చి; యొప్పింపవే - ఒప్పింపవే = ఒప్పజెప్పుము.

10.1-1159-ఆ.| నాకు - నా = నా; కున్ = కు; వెఱచి = భయపడి; సురలు = దేవతలు; నారాయణుని = విష్ణుమూర్తిని; వేఁడికొనిననతఁడు - వేడికొనినన్ = ప్రార్థించగా; అతడు = అతడు; వచ్చి = వచ్చి; గోపకులమునందుగృష్ణమూర్తినానకదుందుభికుదితుఁడయ్యెననఁగనొకటి - గోపకులమున్ = గోపాలకుల వంశము ; అందున్ = లో; కృష్ణమూర్తిన్ = నల్లని ఆకృతితో; ఆనకదుందుభి = వసుదేవుని; కిన్ = కి; ఉదితుడు = పుట్టినవాడు; అయ్యెన్ = అయ్యెను; అనగ = అని చెప్పుటను; ఒకటి = ఒకవృత్తాంతము; వింటి = విన్నాను.

10.1-1160-వ.| కావున = అందుచేత; నీవు = నీవు; గోపకులచేతనరులుగొని - గోపకుల = ఆభీరుల; చేతన్ = వలన; అరులు = పన్నులు, కప్పములు; కొని = తీసుకొని; ధనుర్యాగంబు - ధనుర్యాగంబున్ = ధనుర్యాగమును; చూడ - చూడన్ = చూచుటకు; రండని - రండు = రండి; అని = అని; వారలందోడ్కొని - వారలన్ = వారిని; తోడ్కొని = కూడాతీసుకొని; రమ్ము = రా; తెచ్చిన = తీసుకువచ్చిన ఎడల.

10.1-1161-శా.| కొండల్గూలఁగఁద్రొబ్బు - కొండలున్ = గిరులను; కూలగన్ = కూలిపోవునట్లు; ద్రొబ్బు = పడగొట్టును; కొమ్ముల - కొమ్ములన్ = దంతముల; తుదింగోపించి - తుదిన్ = కొనలతో; కోపించి = కోపించి; కోరాడుచో - కోరాడుచోన్ = భూమిని తవ్వునప్పుడు; దండిన్ = బలసామర్థ్యముతో; దండినధఃకరించునొక - దండిన్ = యముని; అధఃకరించున్ = కిందుపరచును; ఒక = ఒకానొక; వేదండంబు = ఏనుగు; నా = నా యొక్క; యింట - ఇంటన్ = ఇంటిలో (ఉంది) ; బ్రహ్మాండంబైనఁగదల్పనోపు - బ్రహ్మాండంబున్ = బ్రహ్మాండమును; ఐనన్ = అయినను; కదల్పన్ = కదిలించుటకు; ఓపున్

= సమర్థతగలదు; **బలకృష్ణాభీరులంటోరిలో** - బల = బలరాముడు; కృష్ణ = కృష్ణుడు అనెడి; ఆభీరులన్ = గోపకులను; పోరి = యుద్ధము; లోన్ = అందు; **ఖండింపందడవెంత** - ఖండింపన్ = చంపుటకు; తడవెంత = ఎంతసేపుకావలెను; **దానికదియుంగాదేని** - దాని = దాని; కిన్ = కి; అదియున్ = దానితోను; కాదు = అవ్వకపోయిన; ఏని = ఎడల; **యక్రూరకా** - అక్రూరకా = అక్రూరుడా.

10.1-1162-శా.| చాణూరుండును = చాణూరుడు; ముష్టికుండును = ముష్టికుడు; **సభాసంఖ్యాత** - సభా = (మల్ల) సంఘమునందు; సంఖ్యాత = ఎంచదగిన; మల్లుల్ = మల్లయోధులు; జగత్ప్రాణున్ = వాయుదేవుని {జగత్ప్రాణుడు - సర్వలోకములకు ప్రాణము రూపమున ఉండువాడు, వాయువు}; మెచ్చరు = లక్ష్యపెట్టరు; **సత్వసంపదల** - సత్వ = బలము; సంపదలన్ = కలిగి ఉండుటలో; **బాహాబాహిసంగ్రామపారీణుల్** - బాహాబాహి = మల్ల; సంగ్రామ = యుద్ధమునందు; పారీణుల్ = మిక్కలి నేర్పరులు; వారలు = వారు; **రామకృష్ణుల** - రామ = బలరాముడు; కృష్ణులన్ = కృష్ణులను; **బలోద్రేకంబు** - బల = బలము యొక్క; ఉద్రేకంబున్ = అతిశయమును; సైరింతురే = ఓర్చుదురా; **క్షీణప్రాణులఁజేసి** - క్షీణ = కృశించిన; ప్రాణులన్ = ప్రాణములు కలవారినిగ; చేసి = చేసి; చూపుదురు = కలబరచెదరు; సంసిద్ధంబు = తప్పక; **యుద్ధంబునన్** - యుద్ధంబునన్ = పోరులో.

10.1-1163-సీ.| ఆ = ఆ యొక్క; **రామకేశవులంతరించిన** - రామ = బలరాముడు; కేశవులు = కృష్ణులు; అంతరించినన్ = నశించగా; వసుదేవ = వసుదేవుడు; **ముఖ్యులఁజంపి** - ముఖ్యులన్ = మొదలగువారిని; చంపి = సంహరించి; **తెగువ** - తెగువన్ = సాహసము; మెఱసి = కనబరచి; వృష్ణి = వృష్ణివంశస్థుల; భోజ = భోజవంశస్థుల; దశార్హ = దశార్హవంశస్థుల; **వీరులఁదెగటార్చి** - వీరులన్ = శూరులను; తెగటార్చి = సంహరించి; **ముదుకఁడు** - ముదుకడు = ముసలివాడు; **రాజ్యకాముకుఁడు** - రాజ్య = రాజ్యమునేలుట యందు; కాముకుడు = మిక్కిల ఆసక్తికలవాడు; **ఖలుఁడునగునుగ్రసేను** - ఖలుడు = దుర్జనుడు; అగు = ఐన; ఉగ్రసేనున్ = ఉగ్రసేనుని; మా = మా యొక్క; **యయ్యగీటడగించి** - అయ్యన్ = తండ్రిని; గీటడగించి = చంపేసి; పినతండ్రి = చిన్నాన్న; **దేవకుఁబిలుకుమార్చి** - దేవకున్ = దేవకుని; పిలుకుమార్చి = చంపి; **మఱియు** - మఱియును = ఇంకను యుండిన; **వైరులనెల్ల** - వైరులన్ = శత్రువులను; ఎల్లన్ = అందరిని; మర్దించి = అణగగొట్టి; **నే** - నేన్ = నేను; జరాసంధ = జరాసంధుడు; నరక = నరకుడు; బాణ = బాణుడు; **శంబరాది** - శంబర = శంబరుడు; ఆది = మొదలైన.

10.1-1163.1-ఆ.| **సఖులతోడ** - సఖుల = స్నేహితుల; తోడన్ = తోటి; **భూమిచక్రమేలెదఁబొమ్ము** - భూమిచక్రమున్ = భూమండలమును; ఏలెదన్ = పాలించెదను; పొమ్ము = వెళ్ళు; తెమ్ము = తీసుకురా; వేగమ = తొందరగా; **వసుదేవసుతుల** - వసుదేవ = వసుదేవుని; సుతులన్ = కుమారులను; మఖము = యాగము; పేరుచెప్పి = వంకపెట్టి; మంత్రభేదము = నమ్మించిచెరచుఆలోచన; **చేయవలయుఁబెంపఁజనదు** - చేయవలయును = చేయవలెను; పెంపజనదు = వృద్ధిపొందింపరాదు; వైరి = శత్రువులైన; జనుల = వారిని.

10.1-1164-వ.| **అనినసక్రూరుండిట్లనియె** - అనినన్ = అనగా; అక్రూరుండు = అక్రూరుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-1165-ఉ.| **పంపినఁబోనివాఁడనె** - పంపినన్ = వెళ్ళమనిచెప్పినచో; పోని = వెళ్ళకుండా ఉండెడి; వాడనె = వాడనా; **నృపాలక** - నృపాలకా = రాజా; **మానవులైన** - మానవులు = మనుష్యులుగా; ఐనన్ = ఉన్న; **తమ్ముమనూహింపరు** - తమ్మున్ = తమస్థితిని; ఊహింపరు = ఆలోచించుకొనరు; **దైవయోగములనించుకగానరు** - దైవయోగములన్ = దైవికముగకలిగెడివానిని; ఇంచుకన్ = కొంచమైనను; కానరు = తెలిసికొనలేరు; **తోఁచినట్లు** - తోచినట్లు = తోచిన విధముగ; **నిష్కంపగతిన్** - నిష్కంప = చలించని; గతిన్ = విధముగ; **చరింతురదిగాదనవచ్చునె** - చరింతురు = మెలగెదరు; అదికాదు = అలాకాదు; అనవచ్చునె = అనుటవీలగునా, కాదు; **యీశ్వరేచ్ఛఁదప్పింపఁగరాదు** - ఈశ్వర = భగవంతుని; ఇచ్ఛన్ = నిర్ణయము; తప్పింపగన్ = తప్పించుకొనుట; రాదు = శక్యముకాదు; నీ = నీ యొక్క; **పగతుబిడ్డలఁదెచ్చెదఁబోయివచ్చెదన్** - పగతు = శత్రువు యొక్క ; బిడ్డలన్ = పిల్లలను; తెచ్చెదన్ = తీసుకొస్తాను; పోయివచ్చెదన్ = వెళ్ళివస్తాను.

10.1-1166-వ.| అని = అని; పలికి = చెప్పి; **రథంబెక్కి** - రథంబున్ = రథము; ఎక్కి = ఎక్కి; **యక్రూరుండు** - అక్రూరుండు = అక్రూరుడు; **చనిన** - చనినన్ = వెళ్ళగా; **సకలజనులను** - సకల = ఎల్ల; జనులనున్ = వారిని; వీడుకొలిపి = సాగనంపి; **కంసుండంతిపురంబునకుంజనియెనంతఁగంసప్రేరితుండై** - కంసుండు = కంసుడు; అంతిపురంబున్ = అంతఃపురమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అంతన్ = ఆ తరువాత; కంస = కంసునిచే; ప్రేరేపితుండు = ప్రేరేపింపబడినవాడు; ఐ = అయ్యి.

10.1-1167-సీ.| **ఖురపుటాహతిఁదూలి** - ఖుర = వ్యాయామమప్పుడు; పుటా = గిట్టల; హతి = తాకుడులచే; తూలి = చలించి; **కుంభినీచక్రంబు** - కుంభినీచక్రము = భూమండలము; ఫణిరాజ = ఆదిశేషుని; **ఫణలకు** - ఫణలు = పడగల; కున్ = కు; బరువు = బరువెక్కువగుటను; **సేయ** - చేయన్ = కలుగజేయగా; భీషణ = భయంకరమైన; హేషా = సకిలింతలచేత; **విభీషితులై** - విభీషితలు = భయపెట్టబడినవారు; **మింటనమృతాంధులొండొరు నండఁగొనఁగఁ జటుల** - మింటన్ = ఆకాశమునందు; అమృతాంధులు = దేవతలు {అమృతాంధనులు - అమృతము ఆహారముగా కలవారు , దేవతలు}; ఒండొరులన్ = ఒకరినొకరు; అండకొనగ = అండగాచేసికొనగ; చటుల = తీవ్రముగా; చంచల = చలించుచున్న; **సటాఘటల** - సటా = జూలు; ఘటల = సమూహముల యొక్క; గాడ్పుల = వాయువులచేత; మేఘములు = మబ్బులు; **విమానములపై** - విమానముల = విమానముల; పైన్ = మీద; **ముసుఁగుపడఁగ** - ముసుగుపడగన్ = కమ్ముకొనగ; **వివృతాస్యగహ్వర** - వివృత = తెరవబడిన; అస్య = నోరు అనెడి; గహ్వర = బిలమునందలి; విపుల = పెద్దవైన; దంతంబులు = పళ్ళు; **ప్రళయాగ్ని** - ప్రళయ = ప్రళయకాలమందలి; అగ్ని = అగ్ని యొక్క; కీలల = మంటల; **పగిది** - పగిదిన్ = వలె; **మెఱయఁగాలపాశ** - మెఱయన్ = ప్రకాశింపగా; కాల = యముని; పాశ = పాశము.

10.1-1167.1-ఆ.| లీలగా = వలె; **వాలమేపార** - వాలము = తోక; ఏపార = అతిశయించగా; **వాహమగుచు** - వాహము = గుర్రము యొక్క; అగుచున్ = రూపముకలవాడుఅగుచు; గంధవాహ = గాలి; **గతుల** - గతులన్ = వీచెడివిధములుగ; **విజితశక్రపాశి** - విజిత = గెలువబడిన; శక్ర = ఇంద్రుడు; పాశి = వరుణుడు కలవాడు; **వీర్యపయోరాశి** - వీర్య = వీరత్వమునందు; పయోరాశి = సముద్రమువంటివాడు; కేశి = కేశి; **వచ్చె** - వచ్చెన్ = వచ్చెను; **మందక్లేశమంద** - మంద = గొల్లపల్లె; క్లేశము = దుఃఖమును; అంద = పొందగా.

10.1-1168-వ.| మఱియును = అంతేకాక.

10.1-1169-క.| భీషణ = భయంకరమైన; ఘోటక = గుర్రపురూపున ఉన్న; దానవ = రాక్షసుని; **హేషానిర్ఘోష** - హేషా = సకిలింతల; నిర్ఘోష = అధికమైన ధ్వనిచేత; **భిన్నహృదయ** - భిన్న = పగిలిన; హృదయ = గుండెలు కలిగిన; నిఖిల = సమస్తమైన; గో = ఆవులు; యోషా = స్త్రీలు; **పురుషార్భకమై** - పురుష = మగవారు; అర్భకము = పిల్లలు కలది; ఐ = అయ్యి; ఘోషము = మంద; హరి = కృష్ణుడు; **చూడ** - చూడన్ = చూచుచుండగా; **దైన్యఘోషంబయ్యెన్** - దైన్యఘోషంబు = మొరఇడెడి ధ్వని కలది; అయ్యెన్ = అయినది.

10.1-1170-వ.| **అయ్యవసరంబున** - అయ్యవసరంబునన్ = అప్పుడు.

10.1-1171-ఉ.| **పేదల** - పేదలన్ = అశక్తులను; **ఘోషగోపకుల** - ఘోష = మందలోని; గోపకులన్ = గొల్లవారిని; **బిట్టదలించుట** - బిట్టు = మిక్కిలిగ; అదలించుట = బెదిరించుట; వీర = వీరులకు; ధర్మమా = న్యాయమా; కాదు = కాదు; **వ్రజంబులో** - వ్రజంబు = మంద; లోన్ = అందు; **దనుజఘస్మరుఁడేడని** - దనుజఘస్మరుడు = కృష్ణుడు {దనుజఘస్మరుడు - రాక్షసులను సంహరించువాడు, విష్ణువు}; ఏడి = ఏక్కడ ఉన్నాడు; అని = అని; తన్ను = తనను; రోయు = నిందించెడి; **క్రవ్యాదునిఁజూచి** - క్రవ్యాదునిన్ = రాక్షసుని {క్రవ్యాదుడు - మాంసమును తిను వాడు , రాక్షసుడు}; చూచి = కనుగొని; **గోపకులకడ్డమువచ్చి** - గోపకుల్ = గొల్లవారి; కున్ = కి; అడ్డమువచ్చి = అడ్డపడి; నిశాట = రాక్షసుడా {నిశాటుడు - రాత్రించరుడు, రాక్షసుడు}; **యింకఁబోరాదని** - ఇంకన్ = ఇకమీదట; పోరాదు = పోవుటకువీలులేదు; అని = అని; శౌరి = కృష్ణుడు {శౌరి - శూరుని మనుమడు, కృష్ణుడు}; **చీరె** - చీరెన్ = పిలిచెను; మృగరాజు = సింహము; **క్రియనెదిరించె** - క్రియన్ = వలె; ఎదిరించెన్ = ఎదుర్కొనెను; **దైత్యుఁడున్** - దైత్యుడున్ = రాక్షసుడు.

10.1-1172-ఆ.| **నిష్ఠురోగ్ర** - నిష్ఠుర = కఠినమైన; ఉగ్ర = భయంకరమైన; **సింహనినదంబుతో** - సింహనినాదంబు = గర్జన; తోన్ = తోటి; నింగి = ఆకాశము; మ్రింగు = మింగివేయునట్టి; **భంగి** - భంగిన్ = విధముగ; నోరు = నోటిని; **మిగులఁదెఱచి** - మిగుల = అధికముగ; తెఱచి = తెరుచుకొని; **కఱవరాగనతఁడు** - కఱవన్ = కరుచుటకు; రాగన్ = రాగా; అతడు = అతను; కాటు = కరవబడుటను; **తప్పించినఁ** - తప్పించినన్ = తప్పించుకొనగా; **దన్నెనెగసి** - తన్నెన్ = కాలితో తన్నెను; ఎగసి = ఎగిరి; **తురగదానవుండు** - తురగదానవుడు = కేశి {తురగదానవుడు - గుర్రము రూపునగల రాక్షసుడు, కేశి}.

10.1-1173-ఉ.| తన్నిన - తన్నినన్ = కాలితో తన్నగా; తన్నునంబడక - తన్నునన్ = తన్నునకు; పడకన్ = దొరకకుండ; దానవహంత = కృష్ణుడు {దానవహంత - రాక్షసులను హతమార్చు వాడు , విష్ణువు}; సమీకరంత = యుద్ధములోక్రీడించు వాడు; యై - ఐ = అయ్యి; కన్నులఁగెంపు - కన్నులన్ = కన్నుల యందు; కెంపు = ఎర్రదనము; పెంపెనయ - పెంపు = పెరుగుట; ఎనయన్ = పొందగా; గ్రక్కున - గ్రక్కునన్ = చటుక్కున; ఘోటనిశాటు - ఘోటనిశాటున్ = గుర్రపురూపు రాక్షసుని; పాదముల్ = కాళ్ళు; వన్నె = చక్కదనము; చెడంగఁబట్టి - చెడంగన్ = నశించునట్లుగ; పట్టి = పట్టుకొని; పడవైచె = విసిరివేసెను; ధనుశ్శతమాత్ర - ధనుష్ = విల్లుపొడుగులు; శత = వందంత; మాత్ర = మేర; దూరమున్ = దూరముగా; పన్నగడింభమున్ - పన్నగ = పాము; డింభమున్ = పిల్లను; విసరి = విసిరి; పాఱఁగవైచు - పాఱగవైచు = పారేసెడి; ఖగేంద్రుకైవడిన్ - ఖగేంద్రున్ = గరుత్మంతుని {ఖగేంద్రుడు - పక్షులలో శ్రేష్ఠుడు, గరుత్మంతుడు}; కైవడిన్ = వలె.

10.1-1174-ఉ.| వైచిన - వైచినన్ = విసిరివేయగా; మ్రొగ్గి - మ్రొగ్గి = వాలిపోయి; లేచి = పైకిలేచినిలబడి; వెస - వెసన్ = శీఘ్రముగ; వాజినిశాటుఁడు - వాజినిశాటుడు = కేశి {వాజినిశాటుడు - గుర్రపు రూపున ఉన్న రాక్షసుడు, కేశి}; హుంకరించి = హుమ్మని; సంకోచము = జంకు; లేక = లేకుండ; పైఁబడిన - పైన్ = మీద; పడినన్ = పడగా; గోపకులేంద్రుఁడు - గోపకులేంద్రుడు = కృష్ణుడు {గోపకులేంద్రుడు - గోపకుల వంశమునందు శ్రేష్ఠుడు , కృష్ణుడు}; దిగ్గజేంద్రశుండాచటుల - దిగ్గజేంద్రము = ఐరైవతము {దిగ్గజేంద్రము - దిగ్గజములలో శ్రేష్ఠమైనది, ఐరావతము}; శుండా = తొండమువలె; చటుల = భయంకరమైన; ప్రభా = ప్రభావమునందు; బల = శక్తి యందు; విడంబకమైన - విడంబకము = పోలునది; ఐన = అయినట్టి; భుజార్గళంబు - భుజ = భుజము అనెడి ; అర్గళంబు = గడకర్రను; దోషాచరు = రాక్షసుని {దోషాచరుడు - పాపమునందు మెలగు వాడు, రాక్షసుడు}; నోటిలోననిడెఁజండఫణిన్ - నోటి = నోరు; లోన్ = అందు; ఇడెన్ = పెట్టెను; చండ = భయంకరమైన; ఫణిన్ = సర్పమును; గుహనుంచుకైవడిన్ - గుహన్ = పెద్దబిలములో; ఉంచు = పెట్టెడి; కైవడిన్ = విధముగ.

10.1-1175-శా.| దంభోళి = వజ్రాయుధముతోటి; ప్రతిమాన = సమానమైన; కర్కశ = కాఠిన్యముగల; మహోద్యద్వామ - మహా = గొప్పగా; ఉద్యత్ = పైకెత్తిన; వామ = ఎడమ; దోఃస్తంభమున్ = చేతిని; శుంభల్లీలనఘారి - శుంభత్ = అధికమైన; లీలన్ = విలాసముతో; అఘారి = కృష్ణుడు {అఘారి - అఘాసురుని శత్రువు, కృష్ణుడు}; వాని = అతని; రదముల్ = దంతములు; చూర్ణంబులై - చూర్ణంబులు = పొడిపొడిగ; ఐ = అయ్యి; రాలఁగా - రాలగా = రాలిపోవునట్లుగ; గంభీరంబుగఁగుక్షిలోఁజొనిపి - గంభీరంబుగన్ = గొప్పగా; కుక్షి = కడుపు; లోన్ = లోపలికి; చొనిపి = దూర్చి; వీఁకన్ - వీకన్ = ఉత్సాహముతో; వృద్ధిఁబొందించుచున్ - వృద్ధిబొందించుచున్ = పెద్దదిచేస్తూ; గుంభించెంబవనంబు - కుంభించెన్ = బంధించెను; పవనంబున్ = ప్రాణవాయువును; పిక్కటిలఁదత్కుక్షిన్నరేంద్రోత్తమా - పిక్కటిలన్ = పగిలిపోగా; తత్ = దాని; కుక్షిన్ = కడుపు; నరేంద్రోత్తమా = మహారాజా.

10.1-1176-క.| వాయువు = ఊపిరి; వెడలక = నడవకుండ; **నిలిచినగాయంబు** - నిలిచినన్ = ఆగిపోగా; కాయంబున్ = దేహము; **చెమర్పఁగన్నుఁగవ** - చెమర్పన్ = చలువలుకమ్ముకొనగ; కన్ను = కన్నులు; గవ = రెండును (2); వెలికుఱకన్ = బయటకురాగా; **మాయచెడి** - మాయ = మాయారూపము; చెడి = చెడిపోయి; **తన్నుకొనుచునుగూయుచునశ్వాసురుండుగూలెన్** - తన్నుకొనుచున్ = శరీరముకొట్టుకొనుచు; కూయుచున్ = అరచుచు; అశ్వాసురుండు = గుర్రపురాక్షసుడు; కూలెన్ = కూలిపోయెను; నేలన్ = నేలమీదకి.

10.1-1177-ఆ.| ఘోటకాసురేంద్రు = గుర్రపురాక్షసుని; **కుక్షిలోఁగృష్ణుని** - కుక్షి = కడుపు; లోన్ = లోపల; కృష్ణుని = కృష్ణుడి యొక్క; **బాహువధికమైనఁబట్టలేమిఁబగిలి** - బాహువు = చెయ్యి; అధికము = పెద్దది; ఐనన్ = కాగా; పట్టలేమిన్ = పట్టకపోవుటచేత; పగిలి = పగిలిపోయి; దోసపండు = దోసపండు; **పగిదిఁదద్దేహంబు** - పగిదిన్ = వలె; తత్ = వాని; దేహంబు = దేహము; వసుమతీశ = రాజా; **రెండువ్రయ్యలయ్యె** - రెండు = రెండు (2); వ్రయ్యలు = ముక్కలు; అయ్యె = అయ్యెను.

10.1-1178-క.| **నళినాక్షుఁడు** - నళినాక్షుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; **లీలాగతి** - లీలా = విలాయవంతమైన; గతిన్ = విధముగ; **విలయముఁబొందించెనిట్లు** - విలయము = చావును; పొందించెన్ = చెందించెను; ఇట్లు = ఈ విధముగ; **వీరావేశిన్ బలలాశిన్** - వీర = వీరత్వముచేత; ఆవేశిన్ = ఒళ్ళుతెలియనివానిని; పలలాశిన్ = రాక్షసుని {పలలాశి - మాంసము తినువాడు, రాక్షసుడు}; **జగదభినవబలరాశిన్** - జగత్ = లోకమునందు; అభినవ = సరికొత్త; బల = బలము యొక్క; రాశిన్ = పోగు కలవానిని; **విజితశక్రపాశింగేశిన్** - విజిత = గెలువబడిన; శక్ర = ఇంద్రుడు; పాశిన్ = వరుణుడు కలవానిని; కేశిన్ = కేశి అనువానిని.

10.1-1179-వ.| ఆ = ఆ యొక్క; **సమయంబునంబుష్పవర్షంబులుగురియించి** - సమయంబునన్ = సమయమునందు; పుష్ప = పూల; వర్షంబున్ = వానను; కురియించి = కురిపించి; సురలు = దేవతలు; **వినుతించిరంత** - వినుతించిరి = కీర్తించిరి; అంతన్ = అప్పుడు; **హరిభక్తివిశారదుండైన** - హరి = విష్ణుని యెడల ; భక్తి = భక్తి కలిగియుండుటలో; విశారదుండు = మిక్కిలి నేర్పు కలవాడు ; ఐన = అయినట్టి; నారదుండు = నారదుడు; వచ్చి = వచ్చి; గోవిందుని = కృష్ణుని; సందర్శించి = చూసి; **రహస్యంబుననిట్లనియె** - రహస్యంబునన్ = ఏకాంతమునందు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1180-సీ.| జగదీశ = కృష్ణ {జగదీశుడు - సర్వలోకప్రభువు, విష్ణువు}; యోగీశ = కృష్ణ {యోగీశుడు - యోగులకు ప్రభువు, విష్ణువు}; సర్వభూతాధార = కృష్ణ {సర్వభూతాధారుడు - సమస్తమైన (స్థావర జంగమ) జీవులకు ఆధారభూతమైనవాడు , విష్ణువు}; సకలసంపూర్ణ = కృష్ణ {సకలసంపూర్ణుడు - సమస్తమునందు నిండి యుండువాడు, విష్ణువు}; **యీశ్వర** - ఈశ్వర = కృష్ణ {ఈశ్వర - సర్వనియామకుడు, విష్ణువు}; మహాత్మ = కృష్ణ {మహాత్ముడు - మహత్వమే తానైన వాడు, విష్ణువు}; **కాష్ఠగత** - కాష్ట = కట్టలలో; గతః = ఉండెడి; **జ్యోతికైవడి** - జ్యోతి = నిప్పు; కైవడిన్ = వలె; **నిఖిలభూతములందునొక్కఁడవై** - నిఖిల =

సమస్తమైన; భూతములు = జీవుల; అందున్ = లోను; ఒక్కడవు = రెండవదిలేనివాడవు; ఐ = అయివుండి; **తనరుదీవు** - తనరుదు = అతిశయింతువు; ఈవు = నీవు; **సద్గూఢుఁడవు** - సత్ = మంచివారియందు; గూఢుడవు = దాగియుండువాడవు; **గుహాశయుఁడవు** - గుహ్ = ప్రాణులహృదయమున; ఆశయుడవు = ఉండువాడవు; సాక్షివి = అన్నిటినిదర్శించువాడవు; **నీయంతవాఁడవై** - నీయంతవాడవు = నీకు సమానులునీవే; ఐ = అయ్యి; నీవు = నీవు; **మాయఁగూడి** - మాయన్ = మూలప్రకృతితో {మాయ - కార్యకారణోపాధులకు కారణభూతమైనది, మూలప్రకృతి}; కూడి = చేరి; కల్పింతువు = సృష్టించెదవు; **గుణములు** - గుణములున్ = త్రిగుణములను {త్రిగుణములు - సత్వరజస్తమోగుణములు }; **వానిచేఁబుట్టించి** - వాని = వాటి; చేన్ = వలన; పుట్టించి = సృష్టించి {పుట్టించెదవు - చతుర్ముఖబ్రహ్మ రూపమున రజోగణముచే సృష్టించెదవు }; రక్షించి = కాపాడి {రక్షించెదవు - విష్ణుమూర్తి రూపమున సత్వదుణముతో లోకములను పాలించెదవు}; **పొలియఁజేయుఁదీ** - పొలియజేయుదు = నశింపజేయుజేసెదవు {పొలియజేయుదుదు - రుద్ర రూపమున సర్వమును తమోగుణముతో లయము చేసెదవు}; ఈ = ఈ యొక్క.

10.1-1180.1-ఆ.| **ప్రపంచమెల్లనిట్టి** - ప్రపంచము = లోకములు; ఎల్లన్ = అఖిలమును; ఇట్టి = ఇటువంటి; **నీవిప్పుడు** - నీవు = నీవు; ఇప్పుడు = ప్రస్తుతకాలమునందు; **రాజమూర్తులైన** - రాజ = ఏలికల యొక్క; మూర్తులు = ఆకృతులు కలిగినవారు; ఐన = అయినట్టి; రాక్షసులను = రాక్షసులను; సంహరించి = చంపి; **భూమిచక్రంబు** - భూమిచక్రంబున్ = భూమండలమును; **రక్షింపనవతరించినాఁడవయ్య** - రక్షింపన్ = కాపాడుటకై; అవతరించినాడవు = పుట్టితివి; అయ్య = తండ్రి; కృష్ణ = కృష్ణుడ.

10.1-1181-వ.| దేవా = భగవంతుడా; **నీచేతనింక** - నీ = నీ; చేతన్ = వలన; ఇంక = ఇకపైన; చాణూర = చాణూరుడు (మల్లుడు); ముష్టిక = ముష్టికుడు (మల్లుడు); గజ = కువలయాపీడ (ఏనుగు); శంఖ = శంఖచూడుడు(యక్షుడు); కంస = కంసుడు; యవన = కాలయవనుడు; ముర = మురాసురుడు; నరక = నరకాసురుడు; పౌండ్రక = పౌండ్రక వాసుదేవుడు; శిశుపాల = శిశుపాలుడు; దంతవక్త్ర = దంతవక్త్రుడు; సాల్వ = సాల్వుడు; ప్రముఖులు = మొదలగువారు; మడిసెదరు = మరణింతురు; **పారిజాతంబపహృతంబయ్యెడిని** - పారిజాతంబు = పారిజాతపూలవృక్షము; అపహృతంబు = సంపాదింపబడినది; అయ్యెడిని = అగును; నృగుండు = నృగుమహారాజు; **శాపవిముక్తుండగు** - శాప = శాపమునుండి; విముక్తుండు = విడుదలైనవాడు; అగున్ = అగును; **శ్యమంతకమణి** - శ్యమంతక = శ్యమంతకము అనెడి; మణి = రత్నము; **సంగ్రహంబగు** - సంగ్రహంబు = సంపాదింపబడినది; అగున్ = అగును; **మృతబ్రాహ్మణపుత్రప్రదానంబు** - మృత = మరణించిన; బ్రాహ్మణ = బ్రాహ్మణుని; పుత్ర = కొడుకు; ప్రదానంబున్ = తెచ్చియిచ్చుట; **సిద్ధించునర్జునసారథివై** - సిద్ధించున్ = జరుగును; అర్జున = అర్జునికి; సారథివి = రథముతోలువాడవు; ఐ = అయ్యి; **యనేకాక్షౌహిణీబలంబుల** - అనేక = పెక్కు; అక్షౌహిణీ = అక్షౌహిణులమేర; బలంబులు = సైన్యములను; వధియించెదవు = సంహరించెదవు; మఱియును = ఇంకను.

10.1-1182-శా.| కృష్ణా = కృష్ణుడా; నీవొనరించు - నీవున్ = నీవు; ఒనరించు = చేయు; కార్యములు - కార్యములున్ = పనులను; లెక్కింపన్ = గణించుటకు; సమర్థుండె = శక్తిగలవాడా, కాదు; వర్ధిష్ణుండైన - వర్ధిష్ణుండు = పెరిగెడివాడు {వర్ధిష్ణుడు - వృద్ధిచేయుస్వభావము కలవాడు, పెరిగెడివాడు}; ఐన = అయినట్టి; విధాత = బ్రహ్మదేవుడు; మూడుగుణముల్ = త్రిగుణములు {త్రిగుణములు - 1సత్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; దీపించు - దీపించున్ = వృద్ధిచెందును; లోపించు - లోపించున్ = నశించును; రోచిష్ణుత్వంబుననుండు - రోచిష్ణత్వంబునన్ = మిక్కలిప్రకాశించుటకలిగి; ఉండున్ = ఉండును; నీవలన - నీ = నీ; వలనన్ = చేత; నిస్సీమంబు = మేరలేనిది; నీ = నీ యొక్క; రూపు = స్వరూపము; నిన్ = నిన్ను; విష్ణున్ = విష్ణుమూర్తిని {విష్ణువు - సమస్తమునందు వ్యాపించు లక్షణము కలవాడు , విష్ణువు}; జిష్ణు - జిష్ణున్ = జయశీలుని {జిష్ణువు - జయించు స్వభావము కలవాడు, విష్ణువు}; సహిష్ణునీశునమితున్ - సహిష్ణున్ = సహనశీలుని {సహిష్ణువు - సహించు స్వభావము కలవాడు , విష్ణువు}; ఈశున్ = సర్వనియామకుని {ఈశుడు - సర్వనియామకుడు, విష్ణువు}; అమితున్ = అష్టప్రమాణాతీతుని {అమితుడు - అష్టప్రమాణము ( 1ప్రత్యక్షము 2అనుమానము 3ఉపమానము 4శబ్దము (లేదా ఆగమము) 5అర్థాపత్తి 6అనుపలబ్ధి 7సంభవము 8ఐతిహ్యము) లకు అందనివాడు , విష్ణువు}; విశ్వేశ్వరున్ = జగత్తుకేప్రభువుని {విశ్వేశ్వరుడు - జగత్తు అంతటికి ఈశ్వరుడు, విష్ణువు}; మ్రొక్కె దన్ = నమస్కరించెదను.

10.1-1183-వ.| అని = అని; వినుతించి = స్తోత్రముచేసి; వీడుకొని = శలవుతీసుకొని; నారదుండరిగెనంతనొక్కనాడు - నారదుండు = నారదుడు; అరిగెన్ = వెళ్ళిపోయెను; అంతన్ = అటుతరువాత; ఒక్క = ఒకానొక; నాడున్ = దినమున; కృష్ణసహితులై - కృష్ణ = కృష్ణునితో; సహితులు = కూడియున్నవారు; ఐ = అయ్యి; గోపకుమారులడవికింజని - గోప = గొల్లల; కుమారకులు = పిల్లలు; అడవి = అడవి; కిన్ = కి; చని = వెళ్ళి; పసుల - పసులన్ = పశువులను; మేపుచునొక్క - మేపుచున్ = కాచుచు; ఒక్క = ఒకానొక; కొండ = కొండ; దండనిలాయనక్రీడ - దండన్ = వద్ద; ఇలాయనక్రీడ = మేకలాట; చేసిరందు - చేసిరి = ఆడిరి; అందు = దానిలో.

10.1-1184-క.| కొందఱు = కొంతమంది; గొఱియలమంచునుగొందఱు - గొఱియలము = గొర్రెలము; అంచును = అని; కొందఱు = కొంతమంది; పాలకులమంచుఁగుటిలత్వమునంగొందఱు - పాలకులము = గొర్రలకాపరులము; అంచున్ = అని; కుటిలత్వముననన్ = వంకరబుద్ధితో; కొందఱు = కొంతమంది; దొంగలమనుచునుజెంది - దొంగలము = చోరులము; అనుచును = అనుచు; చెంది = భావములుపొంది; కుమారకులు = బాలురు; క్రీడఁజేసిరి - క్రీడజేసిరి = ఆటలాడిరి; తమలోన్ = వారిలోవారు.

10.1-1185-శా.| ఆలో - ఆలోన్ = ఆలోపల; దొంగలలో - దొంగల = చోరుల; లోన్ = అందు; మయాసురసుతుండాద్యుండు - మయా = మయుడను; అసుర = రాక్షసుని; సుతుండు = కొడుకు; ఆద్యుండు = మొదటివాడు; వ్యోముండు = వ్యోముడనువాడు; గోపాలుండై - గోపాలుండు = గొల్లవానివలె; ఐ = అయ్యి; చని = వెళ్ళి; మేషకల్పనలతో - మేష = గొర్రెలను; కల్పనలు = కల్పించుకొనుటలు; తోన్ = తోటి; భాసిల్లి = అతిశయించి; క్రీడించు = ఆడుచున్నట్టి; ద్వాలవ్రాతమునెల్ల - తత్ = ఆ యొక్క; బాల = పిల్లల; వ్రాతమున్ = సమూహము; ఎల్లన్ = అంతటను;

మెల్లనఁజతుఃపంచావశిష్టంబుగా - మెల్లనన్ = మెల్లిమెల్లిగా; చతుః = నలుగురు; పంచః = ఐదుగురు; అవశిష్టంబు = మాత్రమే మిగులుట; కాన్ = అగునట్లు; శైలాంతర్గుహలోనికింగొని - శైల = కొండ; అంతర్ = లోని; గుహ = గుహ; లోని = లోపలి; కిన్ = కి; కొని = తీసుకొని; చనెంజౌర్యంబవార్యంబుగన్ - చనెన్ = పోయెను; చౌర్యంబు = దొంగతనపునేర్పు; అవార్యంబు = అడ్డులేనిది; కాన్ = అగునట్లు.

10.1-1186-వ.| ఇట్లు = ఈ విధముగ; కొండగుహలోనఁగ్రమక్రమంబున - కొండ = కొండ యొక్క; గుహ = గుహ; లోనన్ = లోపల; క్రమక్రమంబునన్ = ఒకరితరువాతనొకరిని; గోపకుమారులనిడి - గోప = గొల్ల; కుమారులన్ = బాలురను; ఇడి = పెట్టి; యొక్క - ఒక్క = ఒకానొక; పెనుఱాతఁదద్ద్వారంబుఁగప్పి - పెను = పెద్ద; ఱాతన్ = రాతితో; తత్ = దాని; ద్వారంబున్ = ప్రవేశద్వారమును; కప్పి = మూసి; యెప్పటియట్ల - ఎప్పటి = ఎప్పటి; అట్లి = లాగ; వచ్చిన - వచ్చినన్ = రాగా.

10.1-1187-ఉ.| వీరుఁడు - వీరుడు = కృష్ణుడు {వీరుడు - వీరత్వము అదికముగా కలవాడు, కృష్ణుడు}; మాధవుండఖిలవేది - మాధవుండు = కృష్ణుడు {మాధవుడు - మనసును మధించువాడు , విష్ణువు}; అఖిలవేది = కృష్ణుడు {అఖిలవేది - సమస్తమునెఱిగిన వాడు , విష్ణువు}; నిశాచరభేది = కృష్ణుడు {నిశాచరభేది - రాక్షసులను హింసించువాడు , విష్ణువు}; నవ్వుతోనౌర - నవ్వుతోన్ = నవ్వుతూ; ఔరా = అబ్బో; నిశాట = రాక్షసుడ; దొంగతనమచ్చుపడెన్ - దొంగతనము = చోరకళ; అచ్చుపడెన్ = బహుచక్కగాకుదిరినది; నెఱదొంగవౌదువాభీరులనెల్ల - నెఱదొంగవు = మంచిదొంగవు; ఔదువు = అయినవాడవే; ఆభీరులన్ = గోపకులను; ఎల్లన్ = అందరను; శైలగుహఁబెట్టితి - శైల = కొండ; గుహన్ = గుహలో; పెట్టితి = పెట్టావు; చిక్కినవారిఁబెట్టరా - చిక్కిని = మిగిలిన; వారిన్ = వారినికూడ; పెట్టరా = పెట్టుము; రార = తొందరగారమ్ము; యటంచుఁబట్టె - అటన్ = అని; అంచున్ = అనుచు; పట్టెన్ = పట్టుకొనెను; మృగరాజు = సింహము {మృగరాజు - మృగములందు రాజువంటిది , సింహము}; వృకాఖ్యముఁబట్టుకైవడిన్ - వృకాఖ్యమున్ = తోడేలులాంటివానిని; పట్టు = పట్టుకొనెడి; కైవడిన్ = విధముగ.

10.1-1188-ఉ.| పంకజలోచనుండొడిసిపట్టిన - పంకజలోచనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; ఒడిసి = ఒడిసి; పట్టినన్ = పట్టుకొనగా; శైలనిభాసురాకృతిన్ - శైల = కొండను; నిభ = పోలిన; అసుర = రాక్షసుని; ఆకృతిన్ = రూపముతో; బింకముతోడఁబొంగి - బింకము = బిగువు; తోడన్ = తోటి; పొంగి = పెరిగి; విడిపించుకొనంగ - విడిపించుకొనంగన్ = విడిపించుకొనుటకు; బలంబులేమి - బలంబు = శక్తి; లేమిన్ = లేకపోవుటచేత; లో - లోన్ = మనసునందు; శంకిలి = జంకి; బిట్టు = అధికముగా; తన్నుకొనఁజక్కననా - తన్నుకొనన్ = తన్నుకొనగా; చక్కనన్ = చటుక్కున; ఆ = ఆ యొక్క; రణభీము - రణ = యుద్ధమునందు; భీమున్ = భీకరమైనవానిని; వ్యోమునింగొంకకఁ గూల్చెనవ్విభుఁడు - వ్యోమునిన్ = వ్యోమాసురుని; కొంకకన్ = వెనుదీయకుండ; కూల్చెన్ = సంహరించెను; ఆ = ఆ యొక్క; విభుడు = ప్రభువు, కృష్ణుడు; కోయని - కో = ఓహో; అని = అని; మింట - మింటన్ = ఆకాశమునందు; సుపర్వులార్వఁగన్ - సుపర్వులు = దేవతలు {సుపర్వులు - శుభప్రదమైన ఉత్సవములు కలవారు, దేవతలు}; ఆర్వగన్ = అరచుచుండగా.

10.1-1189-ఆ.| ఘోర = భీకరుడైన; దనుజు - దనుజున్ = రాక్షసుని; నేలగూల్చి = సంహరించి; పర్వతగుహా - పర్వత = కొండ; గుహ = గుహ యొక్క; వాతనున్నఱాయి - వాతన్ = గుమ్మమునందు; ఉన్న = ఉన్నట్టి; ఱాయిన్ = రాతిని; వ్రయ్యఁదన్ని - వ్రయ్యదన్ని = పగలగొట్టి; గుహఁజరించుచున్న - గుహన్ = గుహలో; చరించుచున్న = తిరుగుతున్న; గోపాలకులఁగొంచు - గోపాలకులన్ = గోవులుకాయువారిని; కొంచున్ = తీసుకొని; బల్లిదుండు = మిక్కిలిబలముకలవాడు; గోపపల్లికరిగె - గోపపల్లి = గొల్లపల్లె; కిన్ = కి; అరిగె = వెళ్ళిపోయెను.

10.1-1190-వ.| అంతనా - అంతన్ = ఆ తరువాత; ఆ = ఆనాటి; రాత్రి = రాత్రి; మథురానగరంబుననక్రూరుండు - మథుర = మథుర అనెడి ఆ ; నగరంబునన్ = పట్టణమునందు; అక్రూరుండు = అక్రూరుడు; వసియించి = ఉండి; మరునాడు = తరువాతిరోజు; రేపకడ - రేపకడన్ = తెల్లవారగట్ల, ప్రాతఃకాలమున; లేచి = నిద్రలేచి; నిత్యకృత్యంబులాచరించి - నిత్యకృత్యంబులు = దైనికచర్యలు; ఆచరించి = పూర్తిచేసుకొని; రథంబెక్కి - రథంబున్ = రథమును; ఎక్కి = ఎక్కి; కదలి - కదిలి = బయలుదేరి; నందగోకులంబునకుంబోవుచుందెరువునందనలోనిట్లనియె - నంద = నందుని యొక్క ; గోకులంబున్ = రేపల్లె; కున్ = కు; పోవుచున్ = వెళ్తూ; తెరువునన్ = దారిలో; తన = తన; లోన్ = మనసునందు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1191-ఉ.| ఎట్టి = ఎటువంటి; తపంబుఁజేయఁబడెనెట్టి - తపంబున్ = తపస్సు; చేయబడెన్ = చేయబడినదో; ఎట్టి = ఎటువంటి; చరిత్రము = నడవడి; లబ్ధమయ్యెనో - లభ్యము = కలుగుట; అయ్యెనో = జరిగినదో; యెట్టి - ఎట్టి = ఎటువంటి; ధనంబులర్థులకునీఁబడెనో - ధనంబుల్ = సంపదలు; అర్థుల్ = అర్థతకలవారల; కున్ = కు; ఈబడెనో = దానముచేయబడెనో; తొలిబామునందు - తొలి = పూర్వ; బాము = జన్మము; అందున్ = లో; నా = నా; యట్టి - అట్టి = లాంటి; వివేకహీనునకునాదిమునీంద్రులు - వివేకహీనున్ = తెలివితక్కువవాని; కున్ = కి; ఆది = ప్రథమ; ముని = ఋషులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; యోగదృష్టులంబట్టఁగలేని - యోగదృష్టులన్ = జ్ఞానదృష్టిచేత; పట్టగన్ = తెలిసికొన; లేని = శక్యముకాని; యీశ్వరుని - ఈశ్వరుని = భగవంతుని; బ్రహ్మమయున్ = పరబ్రహ్మతానైనవానిని; హరిఁజూడఁగల్గెడిన్ - హరిన్ = కృష్ణుని; చూడన్ = చూచుట; కలిగెడిన్ = లభించుచున్నది.

10.1-1192-ఉ.| సూరులుదొల్లి - సూరులు = పండితులు; తొల్లి = పూర్వము; యే - ఏ = ఏ యొక్క; విభుని = దేవుని యొక్క; శోభితపాదనఖ - శోభిత = ప్రకాశించెడి; పాద = కాలి; నఖ = గోరు; ప్రభావళిం జేరి - ప్రభా = కాంతుల; ఆవళిన్ = సమూహమును; చేరి = సమీపించి; భవాంధకారములఁజిక్కక - భవ = సంసార, జన్మాంతర; అంధకారములన్ = దుఃఖములనెడిచీకట్లలో; చిక్కకన్ = చిక్కుకొనకుండ; దాఁటుదురట్టి - దాటుదురు = గడచెదరు; అట్టి = అటువంటి; దేవునిన్ = భగవంతుని; వైరముతోడనైనఁబిలువన్ - వైరము = శత్రుత్వము; తోడన్ = తోటి; ఐనన్ = అయితేనేమి; పిలువన్ = పిలుచుకొచ్చుటకు; ననుఁబంచి - ననున్ = నన్ను; పంచి = పంపించి; శుభంబుఁజేసె - శుభంబున్ = మేలు; చేసెన్ = కలిగించెను; నిష్కారణ = అకారణమైన; ప్రేమతోడనిదె - ప్రేమ = ప్రేమ; తోడన్ = తోటి; ఇదె = ఇదిగో; కంసునిఁబోలు - కంసుని = కంసుడిని; బోలు = సాటివచ్చెడి; సఖుండుగల్గునే - సఖుండు = మిత్రుడు; కల్గునే = దొరకునా, దొరకదు.

10.1-1193-మ.| **ఇతడాఁ** - ఇతడు = ఇతను; ఆ = ఆ యొక్క; **కంసునిచేతఁబంపువడి** - కంసుని = కంసుడి; చేతన్ = చేత; పంపువడి = పంపబడి; నన్ = నన్ను; **హింసింపనేతెంచినాఁడతిదుష్టుండని** - హింసింపన్ = చంపుటకు; ఏతెంచినాడు = వచ్చెను; అతి = మిక్కిలి; దుష్టుండు = చెడ్డవాడు; అని = అని; చూచునో = తలచునేమో; సకల = నిఖిలమైన; **భూతాంతర్బహిర్మధ్య** - భూత = ప్రాణుల యొక్క ; అంతః = లోపలందు; బహిః = వెలుపలందు; మధ్య = మధ్యమందు; **సంగతుఁడౌటందలపోసి** - సంగతుడు = చేరియుండువాడు; ఔటన్ = అగుటచేత; తలపోసి = తర్కించుకొని; నన్ను = నన్ను; **సుజనుంగాఁజూచునో** - సుజనున్ = మంచివాని; కాన్ = అగునట్లు; చూచునో = తలపోయునేమో; **యెట్టి** - ఎట్టి = ఎటువంటి; **యున్నతింగావించునో** - ఉన్నతిన్ = గౌరవమును; కావించునో = చేయబోవునో; **యేక్రియంబలుకునో** - ఏ = ఎటువంటి; క్రియన్ = విధముగ; పలుకునో = మాట్లాడబోవుచున్నాడో; నా = నా యొక్క; **భాగ్యమెట్లున్నదో** - భాగ్యము = అదృష్టము; ఎట్లు = ఎలా; ఉన్నదో = ఉందో ఏమో.

10.1-1194-వ.| అని = అని; మఱియును = అటుపిమ్మట.

10.1-1195-మ.| **అలకభ్రాజితమై** - అలక = ముంగురులచేత; భ్రాజితము = ప్రకాశించునది; ఐ = అయ్యి; సుధాంశు = చంద్రబింబమును; **నిభమై** - నిభము = పోలునది; ఐ = అయ్యి; **హాసప్రభోద్దామమై** - హాస = నవ్వుల; ప్రభ = మెరుపులచేత; ఉద్దామము = గొప్పగానున్నది; ఐ = అయ్యి; **జలజాక్షంబయి** - జలజా = పద్మముల వంటి; అక్షంబు = కన్నులుకలది; అయి = ఐ; **కర్ణకుండలవిరాజద్గండమై** - కర్ణకుండల = చెవికుండలములచేత; విరాజత్ = ప్రకాశించుచున్నట్టి; గండము = చెక్కిళ్ళుకలది; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **యా** - ఆ = ఆ యొక్క ; జలజాతాక్షు = పద్మాక్షుని, కృష్ణుని; ముఖంబు = మోము; **చూడఁగలుగున్** - చూడన్ = చూచుట; కలుగున్ = జరుగును; సత్యంబుపో = ఇది తథ్యము; **నాకునావలదిక్కేగుచున్నవీ** - నా = నా; కున్ = కు; ఆవలదిక్కు = కుడివైపుగ; ఏగుచున్నవి = వెళ్ళుచున్నాయి; ఈ = ఈ; **వనమృగవ్రాతంబులీ** - వన = అడవిలోని; మృగ = జంతువుల; వ్రాతంబులు = సమూహములు; ఈ = ఈ; త్రోవలన్ = దారియందు.

10.1-1196-ఉ.| **మాపటివేళ** - మాపటి = సాయంకాల; వేళన్ = సమయానికి; నేను = నేను; చని = వెళ్ళి; **మాధవుపాద** - మాధవున్ = కృష్ణుని; పాద = కాళ్ళ; సమీపమందు = వద్ద; **దండాపతితుండనైననతఁడాశుగకాలభుజంగవేగ** - దండాపతితుండను = సాగిలపడిన వాడను; ఐనన్ = కాగా; అతడు = అతను; ఆశుగ = మిక్కిలి వేగవంతమైన; కాలభుజంగ = కాలసర్పము వలె; వేగన్ = వేగముతో; సంతాపిత = తపింపజేయబడిన; **భక్తలోకభయదారణమైన** - భక్త = భక్తుల; లోక = సమూహములయొక్క; భయ = వెరపులను; దారణము = భేదించునది; ఐన = అయినట్టి; **కరాబ్జమౌదలన్** - కర = చేయి అనెడి ; అబ్జమున్ = పద్మమును; ఔదలన్ = తలమీద; మోపి = ఉంచి; హసించి = నవ్వి; **నాకభయముంగృపతోడుతనీయకుండునే** - నా = నా; కున్ = కు; అభయమున్ = రక్షణమును; కృప = దయ; తోడన్ = తోటి; ఈయకుండునే = ఇవ్వకుండా ఉంటాడా.

10.1-1197-వ.| అని = అని; మఱియునక్రూరుండనేకవిధంబుల - మఱియున్ = ఇంకను; అక్రూరుండు = అక్రూరుడు; అనేక = పెక్కు; విధంబులన్ = విధములుగ; గోవింద = కృష్ణుని {గోవిందుడు - గోవులకు ఒడయుడు , కృష్ణుడు}; సందర్శనంబుగోరుచునమంద - సందర్శనంబు = చూచుటను; కోరుచున్ = ఆశించుచు; అమంద = వేగముగ; గమనంబున - గమనంబునన్ = వెళ్ళుటచేత; సుందర = అందమైన; స్యందనారూఢుండయి - స్యందన = రథమును; ఆరూఢుండు = ఎక్కినవాడు; అయి = ఐ; చనిచని = తొందరగావెళ్ళి.

10.1-1198-క.| ముందటఁగనె - ముందటన్ = ఎదురుగ; కనెన్ = చూసెను; ఘనచందన - ఘన = గొప్పవైన; చందన = గంధపుచెట్లు; కుంద = మొల్లచెట్లు; కుటజ = కొడిసెచెట్లు; తాల = తాడిచెట్లు; సాల = మద్దిచెట్లు; కురవక = ఎఱ్ఱగోరింటలు; వట = మఱ్ఱిచెట్టు; మాకందన్ = మామిడిచెట్లు కలదానిని; నందిత = సంతోషింపజేయబడిన; బలగోవిందన్ - బల = బలరాముడు; గోవిందన్ = కృష్ణులు కలదానిని; వికచారుణారవిందన్ - వికచ = వికసించిన; అరుణ = ఎఱ్ఱ; అరవిందన్ = తామరలు కలదానిని; బృందన్ = బృందావనమును.

10.1-1199-వ.| కని = చూసి; బృందావనంబుఁదఱియంజొచ్చి - బృందావనంబున్ = బృందావనమును; దఱియన్ = దగ్గరకు; చొచ్చి = వెళ్ళి; యందు - అందున్ = దానిలో; సాయంకాలంబుననడవికి - సాయంకాలంబునన్ = సాయంకాలమునందు; అడవి = అడవిలోని; కిన్ = కి; నెఱిగల - నెఱి = సమృద్ధిగా; కల = ఉన్నట్టి; మేతల - మేతలన్ = గడ్డిల; వెంబడి - వెంబడిన్ = వెంటపోవుటలో; దిగంబడి = లగ్నమై; రాక = తిరిగిరాకుండా; చిక్కిన = ఉండిపోయిన; కుఱ్ఱుకోడె - కుఱ్ఱు = పాడియావులు; కోడె = మగదూడలు; పడ్డ = తొలిచూలి ఆవులు; తండంబులంగానక - తండంబులన్ = సమూహములను; కానక = కనుగొనలేక; పొద = పొదలు; యిరువు - ఇరువులు = సందులు; మిఱ్ఱు = మిట్టలు; పల్లంబనక - పల్లంబు = గోతులు; అనక = అని లెక్కచేయక; తూఱి = చొరబడి; పాఱి = పరుగెత్తి; వెదకి = అన్వేషించి; కానక = కనుగొనలేక; చీరెడు = పిలుస్తున్న; గోపకుల = గోపాలకుల; యాహ్వానశబ్దంబులాకర్ణించుచుఁగోమల - ఆహ్వానశబ్దంబులన్ = పిలుపులను; ఆకర్ణించుచున్ = వినుచు; కోమల = మృదువైన, లేత; ఘాసఖాదన - ఘాస = గడ్డి; ఖాదన = మేసెడి; కుతూహలంబులంజిక్కి - కుతూహలంబులన్ = ఆసక్తులలో; చిక్కి = మైమరచి; మక్కువంగ్రేపులందలంచి - మక్కువన్ = మోహముచేత; క్రేపులన్ = దూడలను; తలంచి = తలచుకొని; తలారింపక = ఆగకుండ; తమకంబులందమతమయంతనంభారావంబులు - తమకంబులన్ = సంభ్రమములతో; తమతమంతయున్ = వాటంతటవే; అంబారావములు = అంబా అనెడి అరుపులు; చేయుచు - చేయుచున్ = చేస్తు; మూత్రంబులు - మూత్రంబులున్ = పంచితములు; స్రవింపఁబరువులిడు - స్రవింపన్ = కార్చుచుండగా; పరువులిడు = పరుగులుపెట్టెడి; ధేనువులును = ఆవులు; ధేనువులకునోసరించుచు - ధేనువుల్ = ఆవుల; కున్ = కు; ఓసరించుచు = దూరముచేయుచు; సద్యోజాతంబులగు - సద్యత్ = అప్పుడే; జాతంబులు = పుట్టినవి; అగు = అయిన; తర్ణకంబుల - తర్ణకంబులు = లేగ దూడలను {తర్ణకము - అప్పుడే పుట్టిన దూడ}; వహించి = ఎత్తుకొని; నవసూతికలు = కొత్తగాఈనిన ఆవులు; వెనుతగులుటవలన - వెనుతగులుట = వెండడించుట; వలన = చేత; దామహస్తులై - దామ = పలుపుతాడు;

హస్తులు = చేతులోపట్టుకొన్నవారు; ఐ = అయ్యి; చను = పోవుచున్నట్టి; **వల్లవుల** - వల్లవులన్ = గోపాలకులను; మెల్లన = ఖంగారుపడకుండ; విలోకించుచు = చూస్తూ; మంద = పశువుల సమూహము; **యిరుకెలంకులంగళంకరహితులై** - ఇరు = రెండు ( 2); కెలంకులన్ = వైపులందు; కళంకరహితులు = కలవరములులేనివవారు; ఐ = అయ్యి; పులి = చిరుతపులులు; శివంగి = ఆడసింహములు; **వేఁగి** - వేగి = పెద్దపులులు; లోనగు = మున్నగు; **వాలుమెకంబుల** - వాలు = క్రూర; మెకంబుల = మృగముల; **మొత్తంబులవలననప్రమత్తులై** - మొత్తంబుల = సమూహముల; వలన = నుండి; అప్రమత్తులు = ఏమరనివారు; ఐ = అయ్యి; కుఠార = గొడ్డళ్ళు; కుంత = ఈటెలు; శరాసన = విల్లులు; **ప్రముఖాయుధంబులు** - ప్రముఖ = మున్నగు; ఆయుధంబులున్ = ఆయుధములను; ధరియించి = పూని; కావలితిరుగు = కాపలాకాయుచున్న; **వ్రేలంగడచి** - వ్రేలన్ = గోపాలురను; గడచి = దాటి; **నానావిధ** - నానా = అనేక; విధ = విధములైన; **సరసతృణకబళ** - సరస = రుచికరములైన; తృణ = గడ్డిపరకల; కబళ = పుంజములను; **ఖాదనగరిష్ఠలై** - ఖాదన = తినుటయందు; గరిష్ఠలు = గొప్పవి; ఐ = అయ్యి; **గోష్ఠంబులు** - గోష్టంబులున్ = పశువులదొడ్లను; ప్రవేశించి = చేరి; **రోమంథలీలాలసలైయున్న** - రోమంథ = నెమరువేసెడి; లీలా = విలాసమందు; అలసలు = మైమరచినవి; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; **ధేనువులునుజన్నులుగుడిచి** - ధేనువులును = ఆవులు; చన్నులున్ = పొదుగుపాలను; కుడిచి = తాగి; తల్లుల = తల్లి ఆవుల; **మ్రోలఁబెల్లురేఁగి** - మ్రోలన్ = ముందర; పెల్లు = మిక్కిలి; రేగి = రెచ్చిపోయి; క్రేళ్ళుఱుకు = గంతులువేసెడి; **లేగలుఁను** - లేగలును = లేగదూడలు; **వెదలైన** - వెదలు = ఋతువులు; ఐన = అయినట్టి; **మొదవులంబైకొని** - మొదవులన్ = ఆవులను; పైకొని = వెంబడించి; పరస్పర = ఒకదానితోనొకటి; **విరుద్ధంబులై** - విరుద్ధంబులు = విరోధించినవి; ఐ = అయ్యి; ఢీకొని = ఎదుర్కొని; **కొమ్ములయుద్ధంబులు** - కొమ్ముల = కొమ్ములతో; యుద్ధంబులున్ = యుద్ధములను; సలుపు = చేసెడి; **వృషభంబులునునకుంఠితబలంబులఁ** - వృషభంబులును = ఆబోతులును; అకుంఠిత = మొక్కవోని; బలంబులన్ = బలము ఉండుటచేత; **కంఠరజ్జువులంద్రెంచుకొని** - కంఠరజ్జువులన్ = పలుపుతాళ్ళను; త్రెంచుకొని = తెంపుకొని; **పొదలుఱికి** - పొదలు = పొదలమీదుగా; ఉఱికి = దూకి; **దాఁటి** - దాటి = దాటి; **తల్లులందూటికుడుచు** - తల్లులన్ = తల్లి ఆవును; దూటి = పొదుగులుపొడిచి; కుడుచు = పాలుతాగెడి; **తఱపిదూడల** - తఱపిదూడలన్ = లేగలను; దట్టించి = నిలువరించి; పట్టనోపక = ఆపలేక; **గ్రద్దనఁబెద్దలంజీరు** - గ్రద్దన = శీఘ్రముగ; పెద్దలన్ = పెద్దవారిని; చీరు = పిలిచెడి; **గోపకుమారులునుగొడుకుల** - గోప = గొల్ల; కుమారులును = పిల్లలను; కొడుకులన్ = పుత్రులను; **మగల** - మగలన్ = భర్తలను; **మామలు** - మామలన్ = భర్తతండ్రులను; **మఱందుల** - మఱందులన్ = భర్తసోదరులను; వంచించి = మోసపుచ్చి; **పంచాయుధభల్లభగ్నహృదయలయి** - పంచాయుధ = మన్మథుని; భల్ల = బాణములచేత; భగ్న = దెబ్బతిన్న; హృదయలు = హృదయములు కలవారు; ఐ = అయ్యి; **గృహకృత్యంబులు** - గృహ = ఇంటి; కృత్యంబులన్ = పనులను; మఱచి = మరచిపోయి; శంకిలక = బెదరక; **సంకేతస్థలంబులఁగృష్ణాగమ** - సంకేత = గుర్తుగా పెట్టుకొన్న; స్థలంబులన్ = చోటులందు; కృష్ణ = కృష్ణుని; ఆగమ = రాకయందే; **తత్పరలయి** - తత్పరలు = లగ్నమైన వారు; అయి = ఐ; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **గోపకామినులును** - గోప = గొల్ల; కామినులును = భామలు; **గోష్ఠప్రదేశంబుల** - గోష్ఠప్రదేశంబులన్ = పశువులదొడ్లయందు; **గోవులకుఁగ్రేపుల** - గోవుల్ = ఆవుల; కున్ = కు; క్రేపులన్ = దూడలను; విడిచి = వదలిపెట్టి; **యొడ్డుచు** - ఒడ్డుచున్ = నిలువరించుచు; **మరలంగట్టుచునీడ్చుచుంగ్రీడించు** - మరలన్

= తిరిగి; కట్టుచున్ = కట్టేస్తూ; ఈడ్చుచున్ = పాలుపితుకుతు; క్రీడించు = వినోదించెడి; గోపకులును = గొల్లలు; **గోఖుర** - గో = ఆవుల యొక్క ; ఖుర = గిట్టలచేత; **సముద్ధూతకరీషపరాగపటలంబులవలననుల్లారిదులదులనైన** - సముద్ధూత = ఎగజిమ్మబడిన; కరీష = ఎండిన పేడ వలని ; పరాగ = దుమ్ము; పటలంబుల = తెరల; వలనన్ = వలన; ఉల్లారి = సహింపరానిదై; దులదులన్ = సంభ్రమించినవి; ఐన = కాగా; **ధేనుదోహనవేళావికీర్ణ** - ధేను = ఆవులను; దోహన = పాలుపితికెడి; వేళ = సమయమునందు; వికీర్ణ = చెదిరిపడిన; **పయోబిందు** - పయస్ = పాల; బిందు = చుక్కల; **సందోహపరంపరాసంపాదిత** - సందోహ = సమూహములయొక్క; పరంపరా = ఎడతెగక పడుటచేత; సంపాదిత = కలిగినట్టి; పంకంబులును = బిడ్డులు; **దోహనసమయ** - దోహన = పితికెడి; సమయ = అప్పుడు; **గోపకరాకృష్ట** - గోప = గోపకుల; కర = చేతిచే; ఆకృష్ట = ఈడువబడిన; **గోస్తననిర్గతంబులయి** - గో = ఆవుల యొక్క; స్తన = పొదుగులనుండి; నిర్గతంబులు = బయటకొచ్చెడివి; అయి = అయ్యి; **కలశంబులందుఁబడియెడు** - కలశంబుల్ = చెంబుల; అందున్ = లో; పడియెడు = పడుతున్నట్టి; **క్షీరధారల** - క్షీర = పాల; ధారల = ధారల యొక్క; చప్పుళ్ళును = ధ్వనులు; **మహోక్షకంఠ** - మహోక్ష = ఆబోతుల; కంఠ = మెడల **సంస్పర్శనస్నిగ్ధంబులయిన** - సంస్పర్శనన్ = రాపిడులచేత; స్నిగ్ధంబులు = నునుపుగలవి; అయిన = ఐనట్టివి; **మందిరద్వార** - మందిర = ఇండ్ల యొక్క ; ద్వార = గుమ్మముల, వాకిళ్ళ; **దారుస్తంభంబుల** - దారు = కర్ర; స్తంభంబుల = స్తంభముల; **పొంతలనుండి** - పొంతలన్ = దగ్గర; ఉండి = ఉండి; **యులికిపడి** - ఉలికిపడి = అదిరిపడి; **నలుదిక్కులుగనుంగొని** - నలుదిక్కులున్ = అన్నివైపులా {నలుదిక్కులు - 1తూర్పు 2దక్షిణము 3పడమర 4ఉత్తరము}; కనుంగొని = చూసి; **నూతనజనవిలోకనకుపితంబులయి** - నూతన = కొత్త; జన = వారిని; విలోకన = చూచుటచేత; కుపితంబులు = కోపించినవి; అయి = ఐ; కరాళించు = మొరిగెడి; **సారమేయంబులునుఁగలిగి** - సారమేయంబులును = కుక్కలు {సారమేయము - సరమ (ఆడు కుక్క) కు పుట్టినది , కుక్క}; కలిగి = కలిగి; **బలకృష్ణబాహుదండ** - బల = బలరాముడు; కృష్ణ = కృష్ణుల యొక్క; బాహుదండ = భుజములనెడి; **ప్రాకారరక్షావిశేషభూషణంబైన** - ప్రాకార = కొటగోడలచేత; రక్షా = కాపాడబడుట యనెడి; విశేష = మేలైన; భూషణంబు = అలంకారము కలది; ఐన = అయిన; **ఘోషంబుఁబ్రవేశించి** - ఘోషంబున్ = వ్రేపల్లెను; ప్రవేశించి = చేరి; అందు = దానిలో.

10.1-1200-క.| **జలజాంకుశాది** - జలజ = పద్మరేఖ; అంకుశ = అంకుశమురేఖ; ఆది = మున్నగు; **రేఖలుగల** - రేఖలు = శుభకరగీతలు; కల = కలిగిన; **హరిపాదముల** - హరి = కృష్ణుని; పాదములన్ = అడుగుల; **చొప్పుఁగని** - చొప్పున్ = చక్కదనమును; కని = చూసి; **మోదముతోఁబులకించి** - మోదము = సంతోషము; తోన్ = తోటి; పులకించి = గగుర్పాటుచెంది; **రథము** - రథమున్ = వాహనమును; డిగి = దిగి; **యుత్కలికన్** - ఉత్కలికన్ = తహతహతో; **సంతోషబాష్పకలితాక్షుండై** - సంతోష = సంతోషమువలన కలిగిన; బాష్ప = కన్నీరు; కలిత = కలిగిన; అక్షుండు = కన్నులు కలవాడు; ఐ = అయ్యి.

10.1-1201-మ.| **కనెనక్రూరుఁడు** - కనెన్ = చూసెను; అక్రూరుండు = అక్రూరుడ; పద్మనేత్రులను = బలకృష్ణులను {పద్మనేత్రులు - కమలములవంటి కన్నులు కలవారు , బలరాముడు మరియు కృష్ణుడు }; **రంగద్గాత్రులన్** - రంగత్ = కాంతివంతమైన; గాత్రులన్ = దేహము కలవారిని; **ధేనుదోహనవాటీగతులన్నలంకృతులనుద్యద్భాసులంబీత** - ధేను =

ఆవులను; దోహన = పితికెడి; వాటీ = శాలలందు; గతులన్ = ఉన్నవారిని; అలంకృతులన్ = శృంగారించుకొన్నవారిని; ఉద్యత్ = వృద్ధిచెందిన; భాసులన్ = ప్రకాశవంతులను; పీత = పసుపు పచ్చని; నీల = నల్లని; **నవీనోజ్జ్వలవాసులంగుసుమమాలాధారులన్** - నవీన = కొత్త; ఉజ్వల = మెరుస్తున్న; వాసులన్ = బట్టలుకట్టుకొన్నవారిని; కుసుమ = పూల; మాలా = దండలు; ధారున్ = ధరించినవారిని; ధీరులన్ = ధైర్యము కలవారిని; **వనితాకాములఁగృష్ణరాముల** - వనితా = స్త్రీలకు; కాములన్ = కోరబడువారిని; కృష్ణ = కృష్ణుడు; రాములన్ = బలరాములను; **జగద్వంద్యక్రమోద్దాములన్** - జగత్ = లోకమంతటికి; వంద్య = కొనియాడదగిన; క్రమ = మర్యాదచేత; ఉద్దాములన్ = గొప్పవారిని.

10.1-1202-క. కని = చూసి; **వారల** - వారలన్ = వారి; **పాదములకు** - పాదముల్ = కాళ్ళ; కున్ = కు; **వినయంబున** - వినయంబునన్ = అణకువతో; **మ్రొక్కి** - మ్రొక్కి = నమస్కరించి; **భక్తి** - భక్తిన్ = భక్తితో; **వివశుండగుచుందనువునఁబులకాంకురములు** - వివశుండు = పరవశత్వంపొందినవాడు; అగుచున్ = అగుచు; తనువు = దేహము; పులకాంకురములు = గగుర్పాటులు; **మొనయఁగనానందబాష్పములు** - మొనయగన్ = కలుగగా; ఆనంద = ఆనందముతో కలిగిన; బాష్పములు = కన్నీరు; **జడిఁగురియన్** - జడిన్ = జలజల; కురియన్ = వర్షించగా.

10.1-1203-వ. తదనంతరంబ = అటు పిమ్మట.

10.1-1204-క. **అక్రూరులైన** - అక్రూరులు = క్రూరత్వములేనివారు; ఐన = అయిన; **జనులనవక్రగతింగాచు** - జనులన్ = ప్రజలను; అవక్రగతిన్ = లెస్సగా; కాచు = కాపాడెడి; **భక్తవత్సలుఁడంతన్నక్రూరుఁగౌగలించెనుజక్రాంకిత** - భక్తవత్సలుడు = కృష్ణుడు {భక్తవత్సలుడు - భక్తుల యెడ వాత్సల్యము కలవాడు , కృష్ణుడు}; అంతన్ = అప్పుడు; అక్రూరున్ = అక్రూరుని; కౌగలించెను = ఆలింగనముచేసెను; చక్రా = చక్రము గుర్తులచేత; అంకిత = అలంకరింపబడిన; **హస్తతలముఁజాచి** - హస్తతలము = అరిచేతులను; చాచి = చాచి; నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నరులకు ప్రభువు, రాజు}.

10.1-1205-వ. **మఱియునక్రూరుఁడు** - మఱియున్ = అటుపిమ్మట; అక్రూరుడు = అక్రూరుడు; **బలభద్రునికింబ్రణతుండయినఁనతండుగౌగలించి** - బలభద్రుని = బలరాముని; కిన్ = కి; ప్రణతుండు = నమస్కరించినవాడు; అయిననన్ = కాగా; అతండు = అతను; కౌగలించి = ఆలింగనముచేసి; **చెట్టపట్టుకొని** - చెట్ట = చెయ్యి; పట్టుకొని = పట్టుకొని; **కృష్ణసహితుండై** - కృష్ణ = కృష్ణునితో; సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **గృహంబునకుంగొనిపోయి** - గృహంబున్ = ఇంటి; కున్ = కి; కొనిపోయి = తీసుకెళ్ళి; **మేలడిగి** - మేలు = క్షేమసమాచారము; అడిగి = అడిగి; **గద్దియనిడి** - గద్దియన్ = సింహాసనము; ఇడి = ఇచ్చి; **పాదప్రక్షాళనంబు** - పాద = కాళ్ళను; ప్రక్షాళనంబు = కడుగుట; చేసి = చేసి; మధుపర్కంబు = పెరుగుతోకలిపినతేనె; సమర్పించి = ఇచ్చి; **గోవునిచ్చి** - గోవున్ = ఆవును; ఇచ్చి = ఇచ్చి; **యాదరంబున** - ఆదరంబున = మన్ననతో; **రసవదన్నంబు** - రసవత్ = మంచిరసములుకలిగిన; అన్నంబున్ = ఆహారమును; పెట్టించి = తినుటకు ఇప్పించి; తాంబూల = తాంబూలము; గంధ =

మంచిగంధము; మాల్యంబులొసంగెనయ్యవసరంబున - మాల్యంబులున్ = పూలదండలు; ఒసంగెన్ = ఇచ్చెను; ఆ = ఆ యొక్క; అయ్యవసరంబునన్ = సమయమునందు; నందుండుపవిష్టుండై - నందుండు = నందుడు; ఉపవిష్టుండు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి; యక్రూరుని - అక్రూరుని = అక్రూరుడిని; సత్కరించి = గౌరవించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1206-క.| చెలియలు = చెల్లెలు; మొఱయిడనల్లుర - మొఱయిడన్ = ఏడ్చుచుండగా; అల్లుర = మేనళ్ళును; ఖలుఁడై - ఖలుడు = చెడ్డవాడు; ఐ = అయ్యి; పొరిగొనిన = చంపిన; యట్టి - అట్టి = అటువంటి; కంసుఁడు - కంసుడు = కంసుడు; బ్రదుకంగలదె - బ్రదుకన్ = జీవించి యుండగా ; కలదె = ఉన్నదా; మనకి - మన = మన; కిన్ = కి; దశార్హులకిలపై - దశార్హుల = దశార్హుని వంశస్థుల; కిన్ = కు; ఇల = భూమి; పై = మీద; మీ = మీ యొక్క; క్షేమమింకనేమని - క్షేమమున్ = కుశలము గురించి; ఇంకన్ = ఇంకను; ఏమి = ఏమి; అని = అని; యడుగన్ - అడుగన్ = అడుగగలను.

10.1-1207-వ.| అని = అని; పలికెనంతనక్రూరుండొక - పలికెన్ = అనెను; అంతన్ = అంతట; అక్రూరుండు = అక్రూరుడు; ఒక = ఒకానొక; పర్యంకంబున = మంచముమీద; సుఖోపవిష్టుండై - సుఖ = సుఖముగా; ఉపవిష్టుండు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి; యుండ - ఉండన్ = ఉండగా; హరి = కృష్ణుడు; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-1208-మ.| శుభమే = మంచిగనే ఉన్నదికదా; నీకుఁబ్రమోదమే - నీ = నీ; కున్ = కు; ప్రమోదమే = సంతోషమేకదా; సఖులకుంజుట్టాలకున్ - సఖుల్ = స్నేహితుల; కున్ = కు; చుట్టాలు = బంధువుల; కున్ = కు; క్షేమమే = కుశలమే కదా; యభయంబే - అభయంబే = భయములు లేవుకదా ; ప్రజకెల్ల - ప్రజల్ = ప్రజల; కిన్ = కు; ఎల్ల = అందరికి; గోత్రజులకత్యానందమే - గోత్రజుల్ = దాయాదుల; కున్ = కు; అతి = మిక్కిలి; ఆనందమే = సంతోషమే కదా; మామ = మా మేనమామ; ముక్తభయుండే - ముక్త = విడువబడిన; భయుండే = భయముకలవాడే కదా; వసుదేవదేవకులు - వసుదేవ = వసుదేవుడు {వసుదేవుడు - ధనాదికముచే ప్రకాశించువాడు}; దేవకులు = దేవకీదేవిలు; తత్కారాగృహంబందు - తత్ = ఆ యొక్క; కారాగృహంబున్ = చెరశాల; అందున్ = లో; మత్ప్రభవవ్యాజనిబద్ధులై - మత్ = నా యొక్క; ప్రభవ = పుట్టుక అనెడి; వ్యాజ = నెపమున, వంకవలన; నిబద్ధులు = బంధింపబడినవారు; ఐ = అయ్యి; బ్రతికిరే = జీవించి ఉన్నారా; ప్రాణానిలోపేతులై - ప్రాణానిల = ప్రాణ వాయువులతో; ఉపేతులు = కూడినవారు; ఐ = అయ్యి.

10.1-1209-మ.| నెఱి - నెఱిన్ = క్రమముగా; నేడిక్కడ - నేడు = ఇవాళ; నీవు - నీవున్ = నీవు; రాఁగ - రాగన్ = వచ్చుచుండగా; వగతో - వగ = విచారము; తోన్ = తోటి; నీతోడనేమైన - నీ = నీ; తోడన్ = తోటి; ఏమి = ఏ సమాచారమైన; ఐనన్ = అయినన; నాకెఱుఁగంజెప్పుమటంచుఁజెప్పరుగదా - నా = నా; కున్ = కు; ఎఱుగంగన్ = తెలియునట్లు; చెప్పుము = చెప్పుము; అటంచున్ = అని; చెప్పరు = చెప్పినవారుకాదు; కదా = కదా; యేమందురా - ఏమి = ఏమని; అందురు =

అంటారు; ఆ = ఆ యొక్క; వార్త = విషయము; **యే** - ఏ = ఎట్టి; **తెఱఁగున్** - తెఱగున్ = విధముగ; **లేదని** - లేదు = లేదు; అని = అని; డస్సిరో = కృశించిరో; వగచిరో = దుఃఖించిరో; **దీనత్వముంజెందిరో** - దీనత్వమున్ = దైన్యమును, బెదిరిపోవుట; చెందిరో = పొందిరో; **వెఱతో** - వెఱ = భయముచేత; నా = నా యొక్క; **తల్లిదండ్రులెట్లు** - తల్లిదండ్రులు = అమ్మనాన్నలు; ఎట్లు = ఏ విధముగా; పడిరో = బాధపడిరో; **విన్పింపుమక్రూరకా** - విన్పింపుము = తెలియజేయుము; అక్రూరకా = అక్రూరుడా.

10.1-1210-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **నీవేమి** - నీవున్ = నీవు; ఏమి = ఏ; **కారణంబున** - కారణంబునన్ = నిమిత్తమై; **వచ్చితని** - వచ్చితి = వచ్చినావు; అని = అని; హరి = కృష్ణుడు; **యడిగిననతండు** - అడిగినన్ = అడుగగా; అతండు = అతను; **కంసునికి** - కంసుని = కంసుడి; కిన్ = కి; నారదుండు = నారదుడు; వచ్చి = వచ్చి; చెప్పిన = వివరించిన; **వైరానుబంధ** - వైరా = శత్రుత్వమునకు; అనుబంధ = సంబంధించిన; **ప్రకారంబునుగంసుండు** - ప్రకారంబును = విధమైనమాటలు; కంసుండు = కంసుడు; **దేవకీవసుదేవుల** - దేవకీ = దేవకీదేవి; వసుదేవులన్ = వసుదేవుడులను; **వధియింపంగమకించి** - వధియింపన్ = చంపుటకు; గమకించి = సిద్ధపడి; మానిన = మానివేసిన; తెఱంగును = విధము; **ధనుర్యాగంబు** - ధనుర్యాగంబున్ = ధనుర్యాగము; **పేరుచెప్పి** - పేరు = వంక; చెప్పి = పెట్టి; పుత్తెంచిన = పంపించిన; **ప్రకారంబునెఱింగించిన** - ప్రకారంబును = వృత్తాంతము; ఎఱింగించినన్ = తెలుపగా; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; నగి = నవ్వి; **తమ్ముఁబరివేష్టించిన** - తమ్మున్ = వారిని; పరివేష్టించిన = చుట్టును ఉన్న; **నందాది** - నంద = నందుడు; ఆది = మున్నగు; **గోపకులంజూచి** - గోపకులన్ = గొల్లవారిని; చూచి = ఉద్దేశించి; **కృష్ణుండిట్లనియె** - కృష్ణుండు = కృష్ణుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1211-శా.| భూనాథుండు = రాజు; **మఖంబుఁజూడఁబిలువంబుత్తెంచినాఁడివ్విభుంగానంబోవలెఁబాలు** - మఖంబున్ = యాగమును; చూడన్ = చూచుటకు; పిలువన్ = పిలుచుకురావడానికి; పుత్తెంచినాడు = పంపించెను; కానన్ = కనుక; పోవలెన్ = వెళ్ళవలెను; పాలు = పాలు, క్షీరము; నెయ్యి = నెయ్యి, ఘ్రుతము; **పెరుగుల్గట్నంబులుం గానుకల్** - పెరుగుల్ = పెరుగులు, దధి; కట్నంబులు = బహుమానములు; కానుకల్ = ఉపహారములు; మీ = మీ యొక్క; **నేర్పొప్పఁగఁగూడఁబెట్టుఁడు** - నేర్పు = సామర్థ్యములు; ఒప్పగన్ = తెలియునట్లు; కూడబెట్టుడు = చేర్చండి; తగన్ = తగినట్లుగా; మీమీ = మీ అందరి యొక్క ; నివాసంబులన్ = ఇండ్లవద్ద; **యానంబుల్గొనిరండు** - యానంబుల్ = వాహనములను; కొనిరండు = తీసుకురండు; పొండు = వెళ్ళండి; **మధురాయాత్రాభిముఖ్యంబుగన్** - మధురా = మధురానగరమునకు; యాత్రా = తరలివెళ్ళుట; అభిముఖంబుగన్ = కొరకు.

10.1-1212-వ.| అని = అని; **నియమించెనంతనక్రూరుండు** - నియమించెన్ = చెప్పగా; అంతన్ = అంతట; అక్రూరుండు = అక్రూరుడు; **మధురకు** - మధుర = మధురానగరమున; కున్ = కు; **హరింగొనిపోయెడినని** - హరిన్ = కృష్ణుని; కొనిపోయెడిని = తీసుకొనివెళ్ళును; అని = అని; **యెఱింగి** - ఎఱింగి = తెలిసి; **ప్రేతలుగలంగి** - ప్రేతలు = గోపికలు; కలంగి = కలతచెంది.

10.1-1213-మ.| **హరినవ్వుల్** - హరి = కృష్ణుని; నవ్వుల్ = దరహాసములు; **హరిమాటలున్** - హరి = కృష్ణుని; మాటలున్ = మాటలు; **హరిమనోజ్ఞాలాపముల్** - హరి = కృష్ణుని; మనోజ్ఞ = ఇంపైన; ఆలాపముల్ = పాటలు; లీలలున్ = విలాసములు; **హరివేడ్కల్** - హరి = కృష్ణుని; వేడ్కల్ = వినోదములు; **హరిమన్ననల్** - హరి = కృష్ణుని; మన్ననల్ = గౌరవ మర్యాదలు; **హరికరాబ్జాలంబనాహ్వానముల్** - హరి = కృష్ణుని; కర = చేతులు అనెడి; అబ్జ = పద్మములను; ఆలంబ = ఆనుకొనుటలు; ఆహ్వానముల్ = పిలుచుటలు; **హరిణీలోచనలందఱున్** - హరిణీలోచనలు = సుందరీమణులు {హరిణీలోచన - లేడివంటి కన్నులు కలామె , అందగత్తె}; అందఱున్ = ఎల్లరు; **మఱియుంపాయంబెట్లొకో** - మఱియున్ = ఇంకొక; ఉపాయంబు = ఉపాయము; ఎట్లొకో = ఏముంది; **యంచు** - అంచున్ = అని; **లో** - లోన్ = మనసులలో; నెరియన్ = తపించగా; **ముచ్చటలాడిరంత** - ముచ్చటలు = మాట్లాడుకొనుట; ఆడిరి = చేసిరి; అంతన్ = అటుపిమ్మట; **గములై** - గములు = గుంపుగూడినవారు; ఐ = అయ్యి; **యేకాంతగేహంబులన్** - ఏకాంత = రహస్యపు; గేహంబులన్ = స్థానములందు.

10.1-1214-వ.| **మఱియుందమలోనిట్లనిరి** - మఱియున్ = ఇంకను; తమలో = వారిలోవారు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1215-ఉ.| మేటి = గొప్ప; గృహస్థు = గృహస్థుడు; **బ్రహ్మయని** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; అని = అని; మిక్కలి = చాలా; **నమ్మితిమమ్మ** - నమ్మితిమి = విశ్వసించినాము; అమ్మ = తల్లీ; **చూడనేపాటియు** - చూడన్ = తరచి చూసినచో; ఏపాటియున్ = కొంచెముకూడ; లేదు = లేనేలేదు; **మాకుఁబరిపాలకుఁడైన** - మా = మా; కున్ = కు; పరిపాలకుడు = ఏలిక; ఐనన్ = అయినట్టి; **సరోజనేత్రునిచ్చోట** - సరోజనేత్రుని = కృష్ణుని; ఇచ్చోటన్ = ఇక్కడనే; **వసింపనీకనొక** - వసింపనీక = ఉండనీయకుండ; ఒక = మరింకొక; **చోటికిఁబో** - చోటి = తావున; కిన్ = కి; పోన్ = వెళ్ళవలెనని; విధియించి = రాసిపెట్టి; పిన్నబిడ్డాటలు = చిన్నపిల్లలచేష్టలు; **చేసెనీ** - చేసెన్ = చేసెను; ఈ = ఈ యొక్క; **దుడుకులక్కట** - దుడుకులు = దుడుకుపనులగురించి; అక్కట = అయ్యో; **భారతికైనఁజెప్పరే** - భారతి = సరస్వతీదేవి; కిన్ = కి; ఐనన్ = అయినను; చెప్పరే = చెప్పండి.

10.1-1216-వ.| అని = అని; **విధిందూఱుచు** - విధిన్ = బ్రహ్మదేవుని; తూఱుచున్ = నిందించుచు; **మదనతాపాయత్తచిత్తలై** - మదన = మన్మథ; తాప = తాపమునకు; ఆయత్త = లోబడిన; చిత్తలు = మనసులు కలవారు; ఐ = అయ్యి.

10.1-1217-ఉ.| **రమ్మని** - రమ్ము = రావలసినది; అని = అని; **చీరినంతనె** - చీరిన = పిలిచిన; అంతనే = వెంటనే; **పురంబునకేగెడుఁగాని** - పురంబున్ = పట్టణమున; కిన్ = కు; ఏగెడున్ = బయలుదేరుచుండెను; కాని = అంతే తప్పించి; **నన్ననీ** - నన్నున్ = నన్ను; ఈ = ఈ యొక్క; కొమ్మలు = స్త్రీలు; నమ్మినారు = నమ్ముకొని ఉన్నారు; **మరుకోలలకగ్గము** - మరు = మన్మథుని; కోలల = బాణముల; కున్ = కు; అగ్గము = ఆధీనము; చేసి = చేసి; **పోవఁగా** - పోవగా =

వెళ్ళిపోయినచో; **ముమ్మరమైన** - ముమ్మరము = అధికము; ఐన = అయినట్టి; **తాపమున** - తాపమునన్ = సంతాపముచేత; మ్రొగ్గుదురో = కృశించిపోతారేమో; **యనఁడంబుజాక్షుఁడా** - అనడు = తలచడు; అంబుజాక్షుడు = కృష్ణుడు; ఆ = ఆ యొక్క; **యమ్మలు** - అమ్మలు = తల్లులు; **గోపవృద్ధులు** - గోప = యాదవులలో; వృద్ధులు = పెద్దలు; **ప్రయాణము** - ప్రయాణమున్ = ప్రయాణమును; **వల్దనరైరి** - వల్దు = వద్దు; అనరు = అనిచెప్పనివారు; ఐరి = అయ్యారు; చెల్లరే = అయ్యో.

10.1-1218-శా.| **అక్రూరుండని** - అక్రూరుండు = అక్రూరుడు; అని = అనెడి; **పేరుపెట్టుకొని** - పేరు = నామము; పెట్టుకొని = పెట్టుకొని; **నేఁడస్మన్మనోవల్లభుంజక్రిన్** - నేడు = ఇవాళ; అస్మత్ = మా యొక్క; మనస్ = మనస్సునకు; వల్లభుండు = ప్రియుడు; చక్రిన్ = కృష్ణుని; **మాకడఁబాపికొంచునరుగంజర్చించి** - మా = మా; కడన్ = దగ్గరనుండి; పాపికొనుచున్ = దూరముచేయుచు; కొంచున్ = తీసుకొని; అరుగన్ = వెళ్ళవలెనని; చర్చించి = తలచి; **యేతెంచినాఁడక్రూరుండఁట** - యేతెంచినాడు = వచ్చినవాడు; అక్రూరుడు = అక్రూరుడు; అటన్ = అట; **క్రూరుఁడీతఁడు** - క్రూరుడు = క్రూరస్వభావముగలవాడు; ఈతడు = ఇతను; **నిజంబక్రూరుఁడౌనేని** - నిజంబు = నిజంగా; అక్రూరుడు = క్రూరత్వములేనివాడు; ఔను = అయిన; ఏని = ఎడల; **నిర్వక్రత్వంబునఁగృష్ణుఁబెట్టి** - నిర్వక్రత్వంబునన్ = వంకరబుద్ధిలేకుండ; కృష్ణుని = కృష్ణుని; పెట్టి = ఇక్కడనే ఉంచి; **తనత్రోవంబో** - తన = తన; త్రోవన్ = దారిని; పోన్ = తను వెళ్ళవలెనని; **విచారింపఁడే** - విచారింపడే = భావించడా, భావించును.

10.1-1219-ఉ.| **ఫుల్లసరోజలోచనలు** - ఫుల్ల = వికసించిన; సరోజ = పద్మములవంటి; లోచనలు = కన్నులున్నవారు; **పూర్ణసుధాంశుముఖుల్** - పూర్ణ = నిండు; సుధాంశు = చంద్రుని వంటి; ముఖుల్ = మోములు కలవారు; **పురాంగనల్** - పురా = పట్టణపు; అంగనల్ = స్త్రీలు; **మెల్లనె** - మెల్లనన్ = మెల్లగా; యెల్లి = రేపు; పట్టణము = పట్టణములోని; **మేడలనుండి** - మేడల = భవనములపై అంతస్థుల; నుండి = నుండి; సువర్ణ = బంగారపు; లాజముల్ = పేలాలు; **చల్లఁగ** - చల్లగా = వేయగా; **వారిఁజూచి** - వారిన్ = వారిని; చూచి = చూసి; హరి = కృష్ణుడు; **సంగతిచేయఁదలంచుఁగాక** - సంగతిచేయన్ = కలియవలెనని; తలంచున్ = భావించును; కాక = కాక; **వ్రేపల్లె** - వ్రేపల్లెన్ = గొల్లపల్లెను; **వసించు** - వసించున్ = ఉండెడి; ముద్దియల = ముగ్దల; **పైఁబడనేల** - పైబడన్ = కలియుటకు; ఏల = ఎందుకు; **తలంచునక్కటా** - తలంచున్ = భావించును; అక్కటా = అయ్యో.

10.1-1220-క.| **పురసతుల** - పుర = పట్టణ; సతులన్ = స్త్రీల యొక్క; విలోకనములు = చూపులు; **సరసాలాపములు** - సరస = సరసమైన; ఆలాపములున్ = మాటలు; **నర్మసంభోగములున్** - నర్మ = పరిహాసపు; సంభోగములున్ = కలియుటలను; మరిగి = అలవాటుపడి; హరి = కృష్ణుడు; **మనలనొల్లఁడు** - మనలన్ = మనలను; ఒల్లడు = అంగీకరించడు; **నరవరులో** - నరవరులు = రాజులు {నరవరుడు - మానవులకు ప్రభువు, రాజు}; ఓ = ఓ; **యమ్మ** - అమ్మ = తల్లి; **నూతనప్రియులుగదే** - నూతన = కొత్తవాటి ఎడల; ప్రియులు = ఇష్టము కలవారు; కదే = కదా.

10.1-1221-క.| **పుట్టిన్నఁడు** - పుట్టి = జన్మయెత్తినతరువాత; ఎన్నడున్ = ఎప్పుడుకూడ; **హరినెఱుఁగని** - హరిన్ = కృష్ణుడిని; ఎఱుగని = తెలియనట్టి; **పట్టణసుందరులకితనిఁబతిఁజేసి** - పట్టణ = నగరపు; సుందరుల = అందగత్తెల; కున్ = కు; ఇతనిన్ = ఇతనిని; పతిన్ = పెనిమిటిగా; చేసి = చేసి; కడున్ = మిక్కలి; దట్టపు = అధికమైన; **విరహాగ్నులకునుగట్టిఁడి** - విరహ = ఎడబాటు అనెడి; అగ్నుల = తాపములకప్పజెప్పుట; కును = కు; కట్టిడి = కఠినుడైన; దైవంబు = భగవంతుడు; **ఘోషకాంతల** - ఘోష = గొల్ల; కాంతలన్ = భామలను; పెదకెన్ = వెతికిమరీ నియమించెను.

10.1-1222-మ.| **హరినేలా** - హరిన్ = కృష్ణుని; ఏలా = ఎందుకు; **కొనిపోయెదంచు** - కొనిపోయెదు = తీసుకుపోయెదవు; అంచున్ = అనుచు; **మనమా** - మనము = మనము; ఆ = ఆ యొక్క; **యక్రూరుఁబ్రార్థింతమా** - అక్రూరున్ = అక్రూరుడిని; ప్రార్థింతమా = వేడుకొనెదమా; **హరిఁబోనీకుఁడు** - హరిన్ = కృష్ణుని; పోనీకుడు = వెళ్ళిపోనీయకండి; నిల్పరే = ఆగునట్లుచేయరే; **యనుచు** - అనుచున్ = అని; **నేఁడర్చింతమా** - నేడు = ఇవాళ; అర్చింతమా = పూజించెదమా; వేల్పులన్ = దేవతలను; **హరిపాదంబులకడ్డముల్** - హరిన్ = కృష్ణుని; పాదంబుల్ = కాళ్ళ; కున్ = కు; అడ్డముల్ = అడ్డముగా; పడుదమా = పడిపోదామా; హా = ఓ; దైవమా = భగవంతుడా; **యంచునా** - అంచున్ = అని; ఆ = ఆ యొక్క; తరుణుల్ = స్త్రీలు; **కొప్పులుఁజీరలున్** - కొప్పులు = జుట్టుముళ్ళు; చీరలున్ = వస్త్రములు; మఱచి = మరిచిపోయి; **కందర్పజ్వరభ్రాంతలై** - కందర్ప = మన్మథ; జ్వర = తాపపు; భ్రాంతలు = పరవశులు; ఐ = అయ్యి.

10.1-1223-మ.| ఉవిదల్ = స్త్రీలు; **సిగ్గులుమాని** - సిగ్గులు = సిగ్గుపడుటలు; మాని = వదలి; **కన్గవల** - కన్ = కన్నుల; కవలున్ = జంటలనుండి (2); **నీరొండొండ** - నీరు = కన్నీరు; ఒడొండన్ = వరుసగా; వర్షించుచున్ = కురియించుచ; **వివశత్వంబులతోఁగపోలతట** - వివశత్వంబుల్ = పరవశముల; తోన్ = తోటి; కపోలతటన్ = చెక్కిళ్ళమీద; **సంవిన్యస్త** - సం = చక్కగా; విన్యస్త = ఉంచబడిన; **హస్తాబ్జలై** - హస్త = చేతులు అనెడి ; అబ్జలు = పద్మములు కలవారు; ఐ = అయ్యి; **పవనోద్ధూత** - పవన = గాలికి; ఉద్ధూత = చలించు; **లతాభలై** - లతా = లతల; ఆభలు = వంటివారు; ఐ = అయ్యి; **మముఁగృపంబాలింపు** - మమున్ = మమ్ములను; కృపన్ = దయతో; పాలింపు = ఏలుకొనుము; గోవింద = కృష్ణా {గోవిందుడు - గోవులకు ఒడయుడు, కృష్ణుడు}; మాధవా = కృష్ణా {మాధవుడు -యదువు కొడుకు మధు వంశస్థుడు, కృష్ణుడు}; దామోదరా = కృష్ణా {దామోదరుడు - తులసిమాల ఉదరమున కలవాడు, విష్ణువు}; **యంచునేడ్చిరి** - అంచున్ = అని; ఏడ్చిరి = విలపించిరి; **సుజాతంబైన** - సుజాతంబు = చక్కటిజాతులకుచెందినవి; ఐన = అయినట్టి; గీతంబులన్ = కీర్తనలచేత.

10.1-1224-వ.| **అంత** - అంతన్ = అటుపిమ్మట; మఱునాడు = మరుసటిరోజు; సూర్యోదయ = ఉదయపు; **కాలంబునందనతోడఁబయనంబునకు** - కాలంబునన్ = సమయము; తన = తన; తోడన్ = తోటి; పయనంబున్ = బయలుదేరుట; కున్ = కు; గమకించి = యత్నించి; నడచు = బయలుదేరి; గోపికలను = గొల్లభామలను; **మరలివత్తునని** - మరలివత్తును = తిరిగివచ్చెదను; అని = అని; **దూతికాముఖంబున** - దూతికా = దూతికల; ముఖంబునన్ = వలన; నివర్తించి = నిలువరించి; కృష్ణుండు = కృష్ణుడు; **శకటంబులందుఁగానుకలును** - శకటంబుల్ = బళ్ళ; అందున్ = లో; కానుకలు = బహుమతులు; **గోరసంబునిడికొని** - గోరసంబున్ = పాలును; ఇడికొని = ఉంచుకొని; **నందాదులైన** - నంద =

నందుడు; ఆదులు = మున్నగువారు; ఐన = అయిన; **గోపకులు** - గోపకులున్ = గొల్లవారు; **వెనుదగులనక్రూరచోదితంబైన** - వెనుదగులన్ = వెంటరాగా; అక్రూర = అక్రూరునిచేత; చోదితంబు = నడపబడుతున్నది; ఐన = అయిన; **రథంబెక్కి** - రథంబున్ = రథమును; ఎక్కి = ఎక్కి; **మథురాభిముఖుండై** - మథురా = మథురాపట్టణము; అభిముఖుండు = వైపునకుపోవువాడు; ఐ = అయ్యి; చను = వెళ్ళడి; సమయంబున = సమయమునందు.

10.1-1225-చ.| అదె = అదిగో; **చనుచున్నవాఁడు** - చనుచున్నవాడు = వెళ్ళిపోతున్నాడు; **ప్రియుఁడల్లదె** - ప్రియుడు = ప్రియమైనవాడు; అల్లదె = అదిగో; **తేరదె** - తేరు = రథము; అదె = అదిగో; వైజయంతి = వైజయంతి; **యల్లదె** - అల్లదె = అదిగో; రథ = రథమునయొక్క; **ఘోటకాంఘ్రి** - ఘోటక = గుర్రముల; అంఘ్రి = కాళ్ళ; **రజమా** - రజము = ధూళి; ఆ = ఆ; **దెస** - దెసన్ = వైపు; **మార్గము** - మార్గమున్ = దారిని; **చూడుఁడంచు** - చూడుడు = చూడండి; అంచున్ = అనుచు; **లోనొదవెడి** - లోన్ = లోపల; ఒదవెడి = కలిగెడి; మక్కువన్ = ప్రేమలచేత; **హరిరథోన్ముఖులై** - హరి = కృష్ణుని; రథ = రథము; ఉన్ముఖులు = వైపుచూచువారు; ఐ = అయ్యి; **గములై** - గములు = గుంపులుకూడినవారు; ఐ = అయ్యి; **వ్రజాంగనల్గదలక** - వ్రజ = గోపికా; అంగనలు = స్త్రీలు; కదలక = విడువకుండ; **నిల్చిచూచిరటు** - నిల్చి = నిలబడి; చూచిరి = చూసారు; అటు = ఆ వైపునకు; **కన్నులకబ్బిన** - కన్నుల్ = కళ్ళ; కున్ = కు; అబ్బిన = అందినంత; **యంత** - అంతన్ = అంతవరకు; దూరమున్ = దూరమువరకు.

10.1-1226-వ.| **ఇట్లునక్రూర** - ఇట్లు = ఈ విధముగ; అక్రూర = అక్రూరుడు; రామ = బలరాములతో; **సహితుండై** - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; చనిచని = చాలాదూరమువెళ్ళి.

10.1-1227-క.| **అవలోకించెనుగృష్ణుఁడు** - అవలోకించెను = చూసెను; కృష్ణుండు = కృష్ణుడు; **ప్రవిమలకల్లోలపవనభాసితజన్యన్నవసన్నపాపసైన్యంగవిజనమాన్యంగళిందకన్యన్** - ప్రవిమల = మిక్కిలినిర్మలమైన; కల్లోల = పెద్దఅలలు వలని; పవన = గాలిచేత; భాసిత = సుఖమును; జన్యన్ = కలిగించునది; అవసన్న = అవసానముపొందిన, పోయిన; పాప = పాపములు అనెడి; సైన్యన్ = సమూహములుగలదానిని; కవిజన = కవులందరిచేత; మాన్యన్ = గౌరవింపబడెడిదానిని; కళిందకన్యన్ = యమునానదిని {కళిందకన్య - కళిందపర్వతుని పుత్రిక, యమునానది}; ధన్యన్ = కృతార్థురాలను.

10.1-1228-వ.| కని = దర్శించి; **తత్కాళింది** - తత్ = ఆ యొక్క; కాళింది = యమునానది {కాళింది - కళిందపర్వతుని పుత్రిక, యమునానది}; **యందుఁబరికుణ్ణమణిగణసముజ్జ్వలంబులగు** - అందున్ = లో; పరికుణ్ణ = బాగా కలపబడిన; మణి = రత్నాల; గణ = సమూహమువలె; సముజ్జ్వలంబులు = మిక్కిలి మెఱుస్తున్నవి; అగు = ఐన; **జలంబులుద్రావి** - జలంబులున్ = నీటిని; త్రావి = తాగి; **తరుసమూహ** - తరు = చెట్ల; సమూహ = గుంపులకు; **సమీపంబున** - సమీపంబునన్ = దగ్గరలో; **రామసహితుండై** - రామ = బలరామునితో; సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; కృష్ణుండు = కృష్ణుడు; రథంబు = రథమును; **ప్రవేశించెనంతనక్రూరుండు** - ప్రవేశించెన్ = చేరెను; అంతన్ = అప్పుడు;

అక్రూరుండు = అక్రూరుడు; **వారలకు** - వారల్ = వారి; కున్ = కి; మ్రొక్కి = నమస్కరించి; వీడ్కొని = శలవుతీసుకొని; **కాళిందీహ్రదంబుఁజొచ్చి** - కాళిందీ = యమునానదిలోని; హ్రదంబున్ = మడుగును; చొచ్చి = ప్రవేశించి; **విధిపూర్వకంబుగా** - విధి = శాస్త్రమునిర్ణయించిన; పూర్వకంబుగాన్ = ప్రకారముగా; **వేదమంత్రంబులు** - వేద = వేదములందలి; మంత్రంబులున్ = మంత్రములను {మంత్రము - మంతారం త్రాయత ఇతి మత్రః (వ్యుత్పత్తి), తలచు (మననము) చేయు వానిని దుఃఖమునుండి రక్షించునది మంత్రము}; జపియించుచు = జపముచేయుచు.

10.1-1229-ఉ.| స్నానము = స్నానము; చేసిచేసి = బాగాచేసి; **నదిచల్లనినీటను** - నది = నది యొక్క; చల్లని = చల్లగా ఉన్న; నీటను = నీటి యందు; **రామకృష్ణులన్** - రామ = బలరాముడు; కృష్ణులన్ = కృష్ణుడులను; **మానుగఁజూచి** - మానుగన్ = చక్కగా; చూచి = చూసి; వారు = వారు; **రథమధ్యముపై** - రథ = రథము; మధ్యము = నడిభాగము; పైన్ = మీద; వసియించి = ఉండి; **యున్నవారీ** - ఉన్నవారు = ఉన్నట్టివారు; ఈ = ఈ; **నదినీటిలోపలికిన్నెప్పుడు** - నది = నది యొక్క; నీటి = జలముల; లోపలి = లోని; కిన్ = కి; ఎప్పుడు = ఎప్పుడు; **వచ్చిరటంచు** - వచ్చిరి = వచ్చారు; అటంచున్ = అనుకొనుచు; లేచి = లేచి; మేధానిధి = బుద్ధశాలి; **చూచె** - చూచెన్ = చూసెను; వారిని = వారిని; రథస్థుల = రథముపైనున్నవారిని; **భక్తమనోరథస్థులన్** - భక్త = భక్తుల; మనస్ = మనస్సులనెడి; రథస్థులన్ = రథములందున్నవారిని.

10.1-1230-వ.| చూచి = చూసి; **వెఱగుపడి** - వెఱగుపడి = ఆశ్చర్యపోయి.

10.1-1231-శా.| కంటిన్ = చూసితిని; మున్ను = ఇంతకుముందే; **రథంబుపై** - రథంబు = రథము; పైన్ = మీద; **జలములోఁగంటిందుదిఁగ్రమ్మఱంగంటిందొంటి** - జలము = నీటి; లోన్ = అందు; కంటిన్ = చూసితిన్; తుదిన్ = చివరగా; క్రమ్మఱన్ = మరల; కంటిన్ = చూసితిని; తొంటి = మునుపటి; **రథంబుమీఁదనిదె** - రథంబు = రథము; మీఁదన్ = పైన; ఇదె = ఇదిగో; **యీ** - ఈ = ఈ యొక్క; **కల్యాణచారిత్రులేవెంటందోఁచిరి** - కల్యాణ = శుభకరమైన; చారిత్రులు = నడవడికలు కలవారు; ఏ = ఏ; వెంటన్ = విధముగ; తోచిరి = కనబడిరి; రెండు = రెండు (2); **దిక్కుల** - దిక్కులన్ = చోటులందు; **మనోవిభ్రాంతియో** - మనస్ = మనసునందు కలిగిన; విభ్రాంతియో = కలవరమా ఏమి; **నీటిలోనుంటాశ్చర్యము** - నీటి = జలముల; లోన్ = లోపల; ఉంట = ఉండుట; ఆశ్చర్యము = వింత యైన విషయము; **చూతునంచు** - చూతును = పరిశీలించెదను; అంచున్ = అని; **మఱియున్నూహించి** - మఱియున్ = మరీమరీ; ఊహించి = భావించి; **మగ్నాంగుఁడై** - మగ్నాంగుడు = నీటిలోమునిగినవాడు {మగ్నాంగుడు - మునిగినదేహము కలవాడు, నీటిలోమునిగినవాడు}; ఐ = అయ్యి.

10.1-1232-ఉ.| **పోషితబాంధవుండు** - పోషిత = పోషింపబడిన; బాంధవుండు = చుట్టములు కలవాడు; **యదుపుంగవుఁడా** - యదు = యదువంశమునందు; పుంగవుడు = శ్రేష్ఠుడు (అక్రూరుడు); ఆ = ఆ యొక్క; **జలమందుఁగాంచె** - జలము = నీటి; అందున్ = లో; కాంచెన్ = చూసెను; **సద్భాషు** - సత్ = మంచిగ; భాషున్ = మాట్లాడువాడు; **సహస్రమస్తకవిభాసితభూషునహీశు** - సహస్ర = వెయ్యి (1000); మస్తక = తలలు (పడగలు) చే; విభాసిత

= ప్రకాశించునట్టి; భూషున్ = అలంకారము కలవానిని; అహి = సర్పముల; ఈశున్ = ప్రభువును; భూమిభృద్వేషుఁగృపాభిలాషుఁబ్రతివీరచమూవిజిగీషు - భూమిభృత్ = రాజు వలె; వేషున్ = వేషము కలవానిని; కృపా = దయచూపుట యందు; అభిలాషున్ = అపేక్ష కలవానిని; ప్రతి = శత్రు; వీర = వీరుల యొక్క; చమూ = సైన్యమును; విజగీషున్ = జయించు ఇచ్చగలవానిని; నిత్యసంతోషునరోషు - నిత్య = సదా; సంతోషున్ = ఆనందము కలవానిని; అరోషున్ = కోపము లేని వానిని; నిర్దళితదోషుననేకవిశేషు - నిర్దళిత = ఖండింపబడిన; దోషున్ = పాపములు కలవానిని; అనేక = పెక్కులైన; విశేషున్ = విశేషములు కలవానిని; శేషునిన్ = ఆదిశేషుని {శేషుడు - మహాప్రళయానంతరముకూడ శేషించి ఉండువాడు, విష్ణువు పాన్పు, చూ. వివరముల (అనుయుక్తముల) దస్త్రము}.

10.1-1233-వ.| మఱియు - మఱియున్ = ఇంతేకాక; నీలాంబరసంయుతుండును - నీల = నీలవర్ణముగల; అంబర = వస్త్రములు; సంయుతుండును = కలవాడును; సిద్ధోరగాది - సిద్ధ = సిద్ధులు; ఉరగ = సర్పములు; ఆది = మున్నగువారిచే; సన్నుతుండునునై - సన్నుతుండునున్ = స్తోత్రముచేయబడువాడు; ఐ = అయ్యి; యొప్పునప్పాపఱేనిందప్పక - ఒప్పు = చక్కగానుండెడి; ఆ = ఆ యొక్క; పాప = సర్ప; ఱేనిన్ = రాజును; తప్పక = తప్పకుండ; కనుంగొని = చూసి.

10.1-1234-సీ.| ఆ = ఆ; భోగిభోగపర్యంకమధ్యంబున - భోగి = సర్ప; దేహ = శరీరము అనెడి; పర్యంక = పాన్పు; మధ్యంబునన్ = నడిమిభాగమునందు; వలనొప్పు = అందముగనున్న; పచ్చని = పసుపుపచ్చని; వలువవాని = వస్త్రములు కలవానిని; మేఘంబుపైనున్న - మేఘంబు = మేఘముల; పైన్ = మీద; ఉన్న = ఉన్నట్టి; మెఱుంగు = మెరుపుల; చందంబుననురమున - చందంబునన్ = వలె; ఉరమున = వక్షస్థలమునందు; శ్రీదేవి = లక్ష్మీదేవి; యొప్పువాని - ఒప్పువానిన్ = చక్కగానుండువానిని; ముసురు = ఆవరించుచున్న; తేఁటులు - తేటులు = తుమ్మెదలు; విప్పముఖచతుష్కముగల - విప్పన్ = తొలగిపోగా; ముఖ = ముఖములు; చతుష్కము = నాలుగు; కల = కలిగిన; తనయుఁడాడెడి - తనయుడు = పుత్రుడు; ఆడెడి = క్రీడించు; బొడ్డుదమ్మివానిఁగదలని - బొడ్డు = నాభి; తమ్మివాని = పద్మముకలవానిని; కదలని = చలించని; బహుపదక్రమవిశేషంబుల - బహు = పెక్కు; పదక్రమ = నడవడికల; విశేషంబులన్ = విశిష్టతల యొక్క; రవము - రవమున్ = శబ్దమును; చూపెడి = చేసెడి; నూపురములవాని - నూపురములవానిన్ = కాలి అందెలుగలవానిని.

10.1-1234.1-ఆ.| జలజగర్భ = బ్రహ్మదేవుడు; రుద్ర = పరమశివుడు; సనకసనందన = సనకాదుల {సనకాదులు - 1సనకుడు 2సనందనుడు 3సనత్సుజాతుడు 3సనత్కుమారుడు అనెడి నలుగురు ఋషులు }; సద్ద్విజామర - సత్ = మంచి; ద్విజ = బ్రాహ్మణులు; అమర = దేవతలుచే; ప్రశస్యమాన = కీర్తింపబడుచున్న; చరితుఁడైనవాని - చరితుడు = వర్తన కలవాడు; ఐనవానిన్ = అయినవానిని; సౌందర్యఖనియైనవానినొక్క - సౌందర్యఖని = చక్కదనమునకు గని; ఐనవానిన్ = అయినవానిని; ఒక్క = ఒక; పురుషవర్యుఁగాంచె - పురుష = పురుషులలో; వర్యున్ = శ్రేష్ఠుని; కాంచెన్ = చూసెను.

10.1-1235-వ.| **మఱియుఁజారు** - మఱియున్ = ఇంకను; చారు = మనోజ్ఞమైన; **లక్షణలక్షిత** - లక్షణ = చిహ్నములచే; లక్షిత = గురుతులుకలిగిన; నఖ = గోళ్ళు; పాద = అరికాళ్ళు; గుల్ఫ = చీలమండలు; జాను = మోకాళ్ళు; **జంఘోరు** - జంఘ = పిక్కలు; ఊరు = తొడలు; కటి = పిరుదులు; నాభి = బొడ్డు; **మధ్యోదరుండును** - మధ్య = నడుము; ఉదరుండును = కడుపు కలవాడు; సాదరుండును = ఆదరించుటకలవాడు; శ్రీవత్స = శ్రీవత్సమను పుట్టుమచ్చ; కౌస్తుభ = కౌస్తుభమను మణి {కౌస్తుభము - చూ. వివరణల దస్త్రము }; వనమాలికా = ఆకులపూలదండలుతో; విరాజిత = విరాజిల్లుతున్న; **విశాలవక్షుండునుబుండరీకాక్షుండును** - విశాల = వెడలుపైన; వక్షుండును = వక్షస్థలము కలవాడు; పుండరీక = తెల్ల తామరల వంటి; అక్షుండును = కన్నులు కలవాడు; శంఖ = శంఖము; చక్ర = చక్రాయుధము; గదా = గదాయుధము; పద్మ = పద్మములు; హస్తుండును = చేతులందు కలవాడు; **సత్వగుణప్రశస్తుండును** - సత్వగుణ = సత్వగుణచేత; ప్రశస్తుండును = స్తుతింపదగ్గవాడు; బ్రహ్మసూత్ర = జంధ్యము, యజ్ఞోపవీతం; కటిసూత్ర = మొలతాడు; హార = హారములు; కేయూర = భుజకీర్తులు; కటక = కాలి అందెలు; కంకణ = చేతికడియములు; మకరకుండల = మొసలిరూపుచెవిపోగులు; **కిరీటాది** - కిరీట = కిరీటములు; ఆది = మున్నగునవి కలవాడు; **భక్తజనపోషణుండును** - భక్త = భక్తులైన; జన = వారిని; పోషణుండును = పోషించువాడు; **సుందరకపోల** - సుందర = అందమయిన; కపోల = చెక్కిళ్ళు; ఫాల = నుదురు; **నాసాధర** - నాసా = ముక్కులు; అధర = పెదవులు; వదన = మోములు; కర్ణుండును = చెవులు కలవాడు; **నీలనీరదవర్ణుండునుగంబుకంధరుండునుగరుణాగుణబంధురుండును** - నీల = నల్లని; నీరద = మేఘముల; వర్ణుండును = వన్నె కలవాడు; కంబు = శంఖమువంటి; కంధరుండును = కంఠము కలవాడు; కరుణా = దయా; గుణ = గుణముచే; బంధురుండును = గొప్పవాడును; ప్రహ్లాద = ప్రహ్లాదుడు; నారద = నారదుడు; సునంద = సునందుడు; నంద = నందుడు; **ప్రముఖసంభావితుండును** - ప్రముఖ = మొదలగువారిచే; సంభావితుండును = పూజింపబడువాడు; శ్రీ = శ్రీ; పుష్టి = బలుపు; తుష్టి = తృప్తి; కీర్తి = యశస్సు; **కాంతీలోర్జా** - కాంతి = లావణ్యము; ఇలా = భూమి; ఊర్జా = ఋజువు; విద్యాశక్తి = జ్ఞానశక్తి; **మాయాశక్త్యాది** - మాయాశక్తి = ప్రకృతిశక్తి; ఆది = మున్నగువానిచే; **సేవితుండునునై** - సేవితుండునున్ = కొలువబడువాడును; ఐ = అయ్యి; **యొప్పునప్పరమేశ్వరునకు** - ఒప్పు = చక్కగానుండెడి; ఆ = ఆ యొక్క; పరమేశ్వరున్ = సర్వోత్కృష్టుడైనదేవుని; కున్ = కి; మ్రొక్కి = నమస్కరించి; **భక్తిసంభ్రమంబులగ్గంబులుగ** - భక్తి = భక్తి; సంభ్రమంబులన్ = సంబరములు; అగ్గంబులుగన్ = కనబడుచుండగ; **గద్గదకంఠుండై** - గద్గద = డగ్గుతికచెందిన; కంఠుండు = కంఠము కలవాడు; ఐ = అయ్యి; **దిగ్గనంగరంబులు** - దిగ్గనం = చటుక్కున; కరంబులున్ = చేతులు; ముకుళించి = జోడించి; **యిట్లని** - ఇట్లు = ఈ విధముగ; అని = అని; వినుతించె = స్తోత్రముచేసెను.

10.1-1236-దం.| **శ్రీమానినీమానచోరా** - శ్రీ = లక్ష్మీదేవి అనెడి {శ్రీ - లక్ష్మీదేవి, బ్రహ్మవిద్య}; మానినీ = స్త్రీ {మానిని - మానస్యో ఇతి మానినీ (వ్యుత్పత్తి)}; మాన = మనసును; చోరా = దొంగిలించినవాడా; **శుభాకార** - శుభ = మంగళకరమైన; ఆకార = స్వరూపము కలవాడ; వీరా = శూరుడా; **జగద్ధేతుహేతుప్రకారా** - జగత్ = చతుర్దశభువనములకు {జగత్ - జాయతే గచ్ఛత ఇతి జగత్ (వ్యుత్పత్తి) , జనన లయములుగల పదునాలుగు లోకములు }; హేతు = కారణభూతమైన; ప్రకారా = విధముగలవాడా; **సమస్తంబునస్తంగతంబై** - సమస్తంబున్ = బ్రహ్మదిపిపీలక పర్యంతమైన; అస్తంగతంబు =

ప్రళయకాలమున నశించినది; ఐ = అయ్యి; **మహాలోలకల్లోలమాలాకులాభీల** - మహా = మిక్కలి; లోల = చలించునట్టి; కల్లోల = పెద్ద అలల; మాలా = పరంపరలచే; ఆకుల = వ్యాకులమై; ఆభీల = భయంకరమైన; **పాథోనిధింగూలఁగా** - పాథోనిధిన్ = సముద్రమునందు; కూలగాన్ = పడిపోగా; **బాలకేళీగతిందేలి** - బాల = పిల్లల; కేళీ = ఆటల; గతిన్ = వలె; తేలి = తేలుతు; **నారాయణాఖ్యంబటుఖ్యాతిశోభిల్లు** - నారయణ = నారాయణుడు అనెడి; ఆఖ్యన్ = పేరుతో; పటు = మిక్కిలి; ఖ్యాతిన్ = ప్రసిద్ధితో; శోభిల్లు = ప్రకాశించెడి; నీ = నీ యొక్క; **నాభికంజంబులో** - నాభి = బొడ్డు; కంజంబు = తమ్మి {కంజంబు - కం (నీటియందు) జంబు (పుట్టునది), పద్మము)}; లోన్ = అందు; **లోకపుంజంబులంబన్న** - లోక = సమస్త లోక; పుంజంబులన్ = సమూహములను; పన్నన్ = ఏర్పరుప, సృజింప; విన్నాణి = మిక్కలి నేర్పరి; **యై** - ఐ = అయ్యి; మన్న = ఉండునట్టి; **యా** - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; బమ్మ = బ్రహ్మదేవుడు; **యుత్పన్నుఁడయ్యెంగదా** - ఉత్పన్నుడయ్యెన్ = పుట్టినాడు; కదా = కదా; **పావకాకాశవాతావనీవార్యహంకార** - పావక = అగ్ని; ఆకాశ = ఆకాశము; వాత = వాయువు; అవనీ = భూమి; వారి = నీరు; అహంకార = అహంకారము; **మాయామహామానసాదుల్** - మాయా = మూలప్రకృతి; మహామానస = మహత్తత్వము; ఆదుల్ = మొదలగునవి, పంచతన్మాత్రలు; **హృషీకాదులున్లోకముల్** - హృషీక = చతుర్దశేంద్రియంలును; ఆదులున్ = వానివృత్తులు; లోకముల్ = చతుర్దశభువనములు; **లోకబీజంబులున్** - లోక = లోకములకు; బీజంబులున్ = కారణభూతులైన బ్రహ్మాదులు; **నిత్యసందోహమై** - నిత్య = సత్యము మొదలగు ; సందోహము = సమూహములు; ఐన్ = అయిన; నీ = నీ యొక్క; **మహాదేహమందుల్లసించున్** - మహాదేహము = విరాట్చరీరము; అందున్ = అందు; ఉల్లసించున్ = పుట్టును; వసించున్ = వర్ధిల్లును; నశించున్ = లయించును; **జడత్వంబులేకాత్మ** - జడత్వంబు = మూఢత్వము; లేక = లేనట్టి; ఆత్మ = పరమాత్మవు {ఆత్మ - ఆతతిత్తద్వస్తు రూపేణ సర్వత్ర వ్యాప్నోతీత్యాత్మా. (వ్యుత్పత్తి), సర్వ రూప నామ క్రియలతోకూడినది ఆత్మ }; **యై** - ఐ = అయ్యి; **యొప్పు** - ఒప్పు = ఉండెడి; నీ = నీ యొక్క; **యొప్పిదంబెల్లనోచెల్ల** - ఒప్పిదంబు = చక్కదనములు; ఎల్లన్ = సమస్తము; ఓచెల్ల = ఔరా; చెల్లన్ = తగినట్లు; **విచారింపఁదారెంత** - విచారింపన్ = తరచితెలిసికొనుటకు; తారు = వారు; ఎంత = సమర్థులు; **వారెంతవారైన** - వారు = వారు; ఎంతవారు = ఎంతగొప్పవారు; ఐనన్ = అయినను; **మాయాదులున్మాయతోఁగూడి** - మాయ = మూలప్రకృతి; ఆదులన్ = మొదలగునవి; మాయ = ప్రకృతి; తోన్ = తోటి; కూడి = చేరి; క్రీడించు = వినోదించునట్టి; **లోకానుసంధాత** - లోకా = లోకములను; అనుసంధాత = గూర్చువాడు; **యౌ** - ఔ = అయిన; ధాత = బ్రహ్మదేవుడు; నిర్ణేతలే = నిర్ణయించగలవారా; నీ = నీ యొక్క; **కళారాశికింగొందఱంభోజగర్భాదులధ్యాత్మలందున్నశేషాధిభూతంబులందున్ననేకాధిదైవంబులందున్** - కళా = చిత్కళా; రాశి = సముదాయమున; కిన్ = కు; కొందఱు = కొంతమందైన; అంభోజగర్భ = బ్రహ్మదేవుడు {అంభోజగర్భుడు - అంభోజ (పద్మము)నందు గర్భుడు (పుట్టినవాడు) , బ్రహ్మ}; ఆదులున్ = మొదలగువారు; అధ్యాత్మలు = చతుర్దశేంద్రియముల; అందున్ = వానిలో; అశేష = అనేకమైన; ఆధిభూతంబులు = ఇంద్రియవిషయములు; అందున్ = వానిలో; అనేక = అనేకులైన; అధిదైవంబులు = ఇంద్రియాధిదేవతలు (చంద్రాదులు); అందున్ = వానిలో; సదా = ఎల్లప్పుడు; **సాక్షివై** - సాక్షివి = ఎడంగానుండిచూచువాడు; ఐ = అయ్యి; **యుందువంచుందదంతర్గతజ్యోతివీశుండవంచుంద్రయీ** - ఉందువు = ఉంటావు; అంచున్ = అని; తత్ = వాని; అంతర్గత = లోనుండు; జ్యోతివి = ప్రకాశమవు; ఈశుండవు =

సర్వనియామకుడవు; అంచున్ = అని; త్రయీ = వేద; పద్ధతిఁగొందఱింద్రాదిదేవాభిదానంబులన్ - పద్ధతిన్ = మార్గమున; కొందఱు = కొంతమంది; ఇంద్ర = ఇంద్రుడు; ఆది = మొదలగు; దేవా = దేవతలు; అభిదానంబులన్ = పేర్లతో; నిక్కుదొక్కండవంచున్ - నిక్కున్ = నిజమునకు; ఒక్కండవు = ఇతరములేనివాడవు; అంచున్ = అని; మఱిఁగొందఱారూఢకర్మంబులంద్రెంచి - మఱిన్ = ఇంకను; కొందఱు = కొంతమంది; ఆరూఢ = స్థిరముల్లైన; కర్మంబులన్ = ప్రారబ్దకర్మలను; త్రెంచి = నాశనముచేసి; సంసారముంద్రుంచి - సంసారమున్ = భవబంధములను; త్రుంచి = తెగగొట్టి; సన్న్యస్తులై - సన్న్యస్తులు = సన్న్యశించినవారు; ఐ = అయ్యి; మించి = అతిశయించి; విజ్ఞానచక్షుండవంచున్ - విజ్ఞాన = బ్రహ్మజ్ఞానము అనెడి; చక్షుండవు = దృష్టిచేత తెలుసుకొనగలవాడు; అంచున్ = అని; మఱింబాంచరాత్రానుసారంబునందన్మయత్వంబుతోఁగొందఱీవాత్మవంచున్ - మఱిన్ = ఇంకను; పాంచరాత్ర = పాంచరాత్రాగమమును; అనుసారంబునన్ = అనుసరించుటచేత; తన్మయత్వంబు = ఇతరస్వరూపాక్షలేమి; తోన్ = తోటి; కొందఱు = కొంతమంది; ఈవు = నీవు; ఆత్మవు = ప్రత్యగాత్మవు; అంచున్ = అని; మఱిఁగొందఱా - మఱిన్ = ఇంకను; కొందఱు = కొంతమంది; ఆ = ప్రసిద్ధమైనట్టి; వాసుదేవాదిభేదంబులన్ - వాసుదేవాది = చతుర్వ్యూహముల {చతుర్వ్యూహములు - 1వాసుదేవ 2ప్రద్యుమ్న 3సంకర్షణ 4అనిరుద్ధ రచనావిశేషములు, ఇంకొక విధముగ వాసుదేవాదులు (1వాసుదేవుడు 2అచ్యుతుడు 3అనంతుడు 4గోవిందుడు)}; భేదంబులన్ = విశేషములచే; నల్వురై - నల్వురు = నలుగురు; ఐ = అయ్యి; చెల్వుబాటింతువంచున్ - చెల్వున్ = చక్కగా; పాటింతువు = వ్యక్తమౌతావు; అంచున్ = అని; మఱినీవు - మఱిన్ = ఇంకను; నీవు = నీవు; నారాయణాఖ్యుండవంచున్ - నారాయణ = నారాయణుడు అనెడి {నారాయణుడు - నారం విజ్ఞానం తదయనమాశ్రయో యస్యసః నారాయణః, రిష్యతే క్షీయత యితరః రిజ్‌క్షయే ధాతుః సనభవతీతి నరః అవినాశ్యాత్మా: (వ్యుత్పత్తి)}; ఆఖ్యుండవు = పేరుగలవాడవు; అంచున్ = అని; శివాఖ్యుండవంచున్ - శివ = శివుడు అనెడి {శివుడు - శిష్టజనుల హృదయముల శయనించువాడు}; ఆఖ్యుండవు = పేరుగలవాడవు; అంచున్ = అని; మఱింబెక్కుమార్గంబులన్ - మఱిన్ = ఇంకను; పెక్కు = అనేకమైన; మార్గంబులన్ = రీతులలో; నిన్నునగ్గింతురెగ్గేమి - నిన్నున్ = నిన్ను; అగ్గింతురు = స్తుతింతురు; ఎగ్గు = తక్కువ; ఏమి = ఏమున్నది; యేఱుల్ = నదులు; పయోరాశినే - పయోరాశిన్ = సముద్రమునందే; రాసులై - రాసులు = సమూహములు; ఐ = అయ్యి; కూడు = చేరునట్టి; క్రీడన్ = రీతిగా; విశేషంబులెల్లన్ - విశేషంబులు = జీవేశ్వరాదిభేదములు; ఎల్లన్ = సమస్తమును; విశేషంబులై - విశేషంబులు = మిగులుటలేకుండినవి; ఐ = అయ్యి; డింది = అణఁగి; నీ = నీ; యందనూనంబు - అందన్ = లోనే; అనూనంబు = కొఱతలేకుండునట్లుగా; లీనంబులౌనేక - లీనంబులు = ఐక్యమైనవి; ఔన్ = అగును; ఏకన్ = ఒకటే ఐన; రాకేందుబింబంబు - రాకేందు = నిండుపున్నమినాటి; బింబంబు = చంద్రబింబము; కుంభాంతరంభంబులంబింబితంబైన - కుంభ = కుండల; అంతర = లోని; అంభంబులన్ = నీళ్ళలో; బింబితంబు = ప్రతిఫలించెడిది; ఐన = అయినను; వేఱున్నదే - వేఱు = భేదము; ఉన్నదే = ఉన్నదాఏమి, లేదు; యెన్ననేలా - ఎన్నన్ = విచారించుట; ఏలా = ఎందులకు, అక్కరలేదు; ఘటాంతర్గతాకాశముల్దద్ఘటాంతంబులందేకమౌ - ఘటా = కుండల; అంతర్గత = లోని; ఆకాశముల్ = ఆకాశములు; తత్ = ఆయా; ఘటా = కుండల; అంతంబులన్ = పగిలిపోవుటలు; అందే = తోనే; ఏకము = ఒకటే; ఔ = అగు; రేఖ = విధముగ; లోకావధిన్ - లోకా = లోకములయొక్క; అవధిన్ = ముగియుటయందు; వీకనే - వీకన్ = పూనికతో; ఏ = ఎట్టి; పోకలంబోక - పోకలన్ = ప్రవర్తించుటకు {పోకలు -

పంచకృత్యములు (1సృష్టి 2స్థితి 3లయ 4తిరోధాన 5అనుగ్రహములు) లోని వర్తించుట}; పోకన్ = చెయ్యకుండ; యేకాకివై - ఏకాకి = ద్వితీయములేనివాడవు {ఏకాకి - శ్రు. ఏకమేవాద్వితీయం బ్రహ్మ:, బ్రహ్మ}; ఐ = అయ్యి; యుండుదీశా - ఉండుదు = ఉండెదవు; ఈశా = స్వామీ; కృశానుండు = అగ్ని {కృశానుడు - తాకినవానిని కృశింప చేయువాడు , అగ్ని}; నెమ్మోము = నిండైన ముఖము; సోముండు = చంద్రుడు; భానుండు = సూర్యుడు {భానుడు - ప్రకాశించువాడు, సూర్యుడు}; కన్నుల్ = కళ్ళు; దిశల్ = దిక్కులు; కర్ణముల్ = చెవులు; భూమి = భూమండలము; పాదంబులంభోనిధుల్గుక్షి - పాదంబులున్ = పాదములు; అంభోనిధులు = సముద్రములు {అంభోనిధి - అంభము (నీరు) కి నిధివంటిది , సముద్రము}; కుక్షి = కడుపు; శల్యంబులద్రుల్ - శల్యంబులు = ఎముకలు; అద్రుల్ = కొండలు; లతాసాలముల్ - లతా = తీగలు; సాలముల్ = చెట్లు; రోమముల్ = వెంట్రుకలు; గాలి = వాయువు; ప్రాణంబు = పంచప్రాణవాయువులు {పంచప్రాణములు - 1ప్రాణము 2అపానము 3సమానము 4ఉదానము 5వ్యానము}; బాహుల్ = చేతులు; సురేంద్రుల్ = ఇంద్రాదులు; ఘనంబుల్ = మేఘములు; కచంబుల్ = తలవెంట్రుకలు; నభోవీధి = ఆకాశప్రదేశము; నాభిప్రదేశంబు - నాభి = బొడ్డు; ప్రదేశంబు = ప్రాంతము; రేలుంబగళ్ళున్ - రేలున్ = రాత్రులు; పగళ్ళున్ = పగటిసమయములు; నిమేషంబులంభోజగర్భుండు - నిమేషంబులన్ = కనురెప్పపాటులు; అంభోజగర్భుండు = బ్రహ్మదేవుడు {అంభోజగర్భుడు - అంభోజము (పద్మమునందు) గర్భుడు (పుట్టినవాడు), బ్రహ్మ}; గుహ్యంబు = రహస్యావయవము; వర్షంబు = వాన; వీర్యంబు = రేతస్సు; నాకంబు = స్వర్గము; మూర్ధంబుగానేకమై - మూర్ధంబు = శిరస్సు; కాన్ = అగుచుండ; ఏకము = అఖండస్వరూపము; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; నీమేని - నీ = నీ యొక్క; మేని = దేహపు; దండంబయోజాతగర్భాండమ్ముల్ - దండన్ = అండగా కలిగి; పయోజాజగర్భాండమ్ముల్ = బ్రహ్మాండములు; మండితోదుంబరానోకహానేక - మండిత = అలంకరింపబడిన; ఉదంబర = అత్తి; అనోకహ = చెట్టుయొక్క; అనేక = పెక్కు; శాఖాఫలాపూరితానంత - శాఖా = కొమ్మలు; ఫలా = పండ్లయందు; ఆపూరితా = నిండియున్న; అనంత = లెక్కలేనన్ని; జంతు = జంతువుల; ప్రకాండంబు - ప్రకాండంబున్ = సమూహములు; లీలంబ్రసిద్ధోదరాశిస్థ - లీలన్ = వలెనే; ప్రసిద్ధ = ప్రసిద్ధమైనట్టి; ఉదరాశిస్థ = సముద్రమునందుండు; జంతు = జీవజాలము; ప్రకారంబుగా = వలెనే; నిండియుండున్ - నిండి = వ్యాపించి; ఉండున్ = ఉండును; మహారూప = గొప్పస్వరూపముకలవాడ; నీ = నీ యొక్క; రూపముల్ = స్వరూపములు; వెగ్గలంబుగ్గడింపన్ - వెగ్గలంబున్ = మిక్కుటమైనవి; ఉగ్గడింపన్ = ఇట్టిదని చెప్పుటకు; లయాంభోధిలో - లయాంబోధి = ప్రళయసముద్రము; లోన్ = అందు; మీనుమేనన్ - మీను = మత్స్యము; మేనన్ = దేహముతో; విరోధిన్ = శత్రుని (సోమకాసురుని); నిరోధించి = అడ్డగించి; సాధించి = సాధించి; మున్ = పూర్వము; వేధకున్ - వేధ = బ్రహ్మదేవుని; కున్ = కి; వేదరాశింబ్రసాదింపవేద్రుంపవే - వేదరాశిన్ = వేదములన్నిటిని; ప్రసాదింపవే = ఇవ్వలేదా; త్రుంపవే = నశింపజేయలేదా; కైటభశ్రీ - కైటభ = కైటభాసురుని; శ్రీన్ = కలిమిని; మధుంజక్రివై - మధున్ = మధు అనెడి రక్కసుని; చక్రివి = చక్రముధరించినవాడవు; ఐ = అయ్యి; మొత్తవే = శిక్షింపలేదా; యెత్తవే - ఎత్తవే = ఎత్తలేదా; మందరాగంబు - మందర = మందర అనెడి; ఆగంబున్ = పర్వతమును; రాగంబుతోఁగూర్మలీలాపరిష్పందివై - రాగంబు = అనురాగము; తోన్ = తోటి; కూర్మ = కూర్మావతారమనెడి; లీలా = విలాసపు; పరిష్పందివి = పరికరముకలవాడవు; ఐ = అయ్యి; పందివై - పందివి = వరాహావతారుడవు; ఐ = అయ్యి; మేదినిన్ = భూమండలమును; మీదికింద్రోచి - మీదికిన్ = పైకి; త్రోచి = ఎత్తి; దోషాచరుంగొమ్ములన్ - దోషాచరున్ =

రాక్షసుని (హిరణ్యాక్షుని); కొమ్ములన్ = కొమ్ములతో; నిమ్ములంజిమ్ముచుంగ్రువ్వవే - ఇమ్ములన్ = బాగా; చిమ్ముచుం = కుమ్ముతూ; గ్రువ్వవే = కూల్చలేదా; త్రెవ్వవే = పేగులు తెంపలేదా; ఘోరవైరిన్ - ఘోర = భయంకరుడైన; వైరిన్ = శత్రువును(హిరణ్యకశిపు); నృసింహుండవై - నృసింహుండవు = నరసింహావతారుండవు; ఐ = అయ్యి; దండివై - దండివి = బ్రహ్మచారివి {దండి - దండము ధరించువాడు, బ్రహ్మచారి}; ఐ = అయ్యి; దండి - దండిన్ = గాంభీర్యముతో; వైరోచనింజూచి - వైరోచనిన్ = బలిచక్రవర్తిని {వైరోచనుడు - విరోచనుని కొడుకు, బలి}; చూచి = చూసి; యాచింపవే = యాచించలేదా; పెంపవే = పెంచలేదా; మేను - మేనున్ = దేహమును; బ్రహ్మాండమున్నిండఁబాఱుండవై - బ్రహ్మాండమున్ = బ్రహ్మాండమునంతటిని; నిండన్ = నిండిపోవునట్లుగా; పాఱుండవు = బ్రాహ్మణుడవు (పరశురామావతారుడవు); ఐ = అయ్యి; రాజకోటిన్ - రాజ = రాజవంశస్థుల; కోటిన్ = సమూహమును; విపాటింపవే = సంహరించలేదా; రాజవై - రాజవు = రాజు,రామావతారుడవు; ఐ = అయ్యి; రాజబింబాస్యకై - రాజబింబాస్య = చంద్రముఖి (సీత); కై = కోసమై; దుర్మదారిన్ - దుర్ = చెడ్డ; మద = గర్వముగల; అరిన్ = శత్రువును(రావణుని); విదారింపవేనొంపవే - విదారింపవే = సంహరింపలేదా; నొంపవే = అణచివేయలేదా; క్రూరులన్ = క్రూరస్వభావులను; వాసుదేవాది = కృష్ణ బలరామాది {వాసుదేవాది - వాసుదేవ ప్రద్యుమ్న అనిరుద్ధ సంకర్షులు అనెడి చతుర్వ్యూహములు (మనోబుద్ధిచిత్తాహంకారములు ఈ నామములకు ఒప్పును) }; రూపంబులన్ = మూర్తులతో; శుద్ధ = పరిశుద్ధుడైన; బుద్ధుండవై - బుద్ధుండవు = బుద్ధావతారుడవు {బుద్ధుడు - జ్ఞానోదయము పొందిన శుద్ధోదనుడు, బుద్ధావతారము}; ఐ = అయ్యి; వైరిదారాంతరంగంబులన్నంతరంగంబులుంగాఁగరంగింపవే - వైరి = శత్రువు (త్రిపురాసురుల); దారా = భార్యల; అంతరంగంబులన్ = మనస్సులను; అంతరంగంబులు = స్వరూపనాశమైనవి; కాన్ = అగునట్లుగా; కరగింపవే = కరగజేయలేదా; పెంపు = అధిక్యము; దీపింపవే = ప్రకాశింపజేయలేదా; కల్కిమూర్తింబ్రవర్తించు - కల్కిమూర్తిన్ = కల్క్యావతారమున {కల్కి - కపటస్వభావము కలవాడు. కల్క్యవతారము}; ప్రవర్తించు = మెలగెడి; నిన్నెన్న - నిన్నున్ = నిన్ను; ఎన్నన్ = శ్లాఘింపగా; నేనెవ్వఁడన్ - నేన్ = నేను; ఎవ్వడన్ = ఎంతవాడను; నన్ను - నన్నున్ = నన్ను; మాయావిపన్నున్ - మాయా = మాయవలన; విపన్నున్ = ఆపదపొందినవాడను; విషణ్ణుంబ్రపన్నుంబ్రసన్నుండవయి - విషణ్ణున్ = మనోవేదనపొందినవాడను; ప్రపన్నున్ = ఆశ్రయించినవానిని; ప్రసన్నుండవు = అనుగ్రహించువాడవు; ఐ = అయ్యి; ఖిన్నతంబాపి - ఖిన్నతన్ = దుఃఖమును; పాపి = పోగొట్టి; మన్నింపవే = ఆదరింపుము; పన్నగాధీశతల్పా = శ్రీకృష్ణా {పన్నగాధీశతల్పుడు - పన్నగాధీశుడు (ఆదిశేషుడు) తల్పుడు (పాల్పుగా కలవాడు), విష్ణువు}; కృపాకల్పా = శ్రీకృష్ణా {కృపాకల్పుడు - దయ ఆభరణముగా కలవాడు, విష్ణువు}; వందారుకల్పా = శ్రీకృష్ణా {వందారుకల్పుడు - సేవకులకు కల్పవృక్షము వంటివాడు , విష్ణువు}; నమస్తే = నమస్కారము; నమస్తే = నమస్కారము; నమస్తే = నమస్కారము; నమః = నమస్కారించుచున్నాను.

10.1-1237-మ.| కలలంబోలెడి - కలలన్ = స్వప్నముల; పోలెడి = వంటి; పుత్రమిత్రవనితాగారాది - పుత్ర = కొడుకులు; మిత్ర = స్నేహితులు; వనితా = స్త్రీలు; ఆగార = ఇండ్లు; ఆది = మున్నగు; సంయోగముల్ = కలిములు; జలవాంఛారతి - జలవాంఛా = దప్పికవలని; రతిన్ = అపేక్షచేత; యెండమావులకునాసల్ - ఎండమావుల్ = ఎండమావుల; కున్ = కు; ఆసల్ = ఆశపడుట; చేయు = చేసెడి; చందంబునందలఁతున్నృచ్యములంచు - చందంబునన్ = విధముగ; తలతున్ =

భావింతును; రుచ్యములు = రుచికరములైనవి; అంచున్ = అని; **మూఢుఁడ** - మూఢుడన్ = తెలివితక్కువవాడను; **వృథాతత్వజ్ఞుఁడన్నాకు** - వృథా = పనికిమాలిన; తత్వజ్ఞడన్ = స్వభావము కలవాడను; నా = నా; కున్ = కు; నీ = నీ యొక్క; **విలసత్పాదయుగంబుఁజూపి** - విలసత్ = విలాసవంతమైన; పాద = పాదముల; యుగంబున్ = జంటను; చూపి = అండగానిచ్చి; కరుణన్ = దయతో; వీక్షింపు = చూడుము; లక్ష్మీపతీ = కృష్ణా {లక్ష్మీపతి - లక్ష్మీకిభర్త, విష్ణువు}.

10.1-1238-వ.| అని = అని; మఱియును = ఇంకననేకవిధముల; **వినుతింపనక్రూరునికి** - వినుతింపన్ = స్తుతింపగా; అక్రూరున్ = అక్రూరుని; కిన్ = కి; **యమునాజలంబులలోనందన** - యమునా = యమునానదీ; జలంబుల = నీటి; లోనన్ = లోపల; తన = తన యొక్క; మొదలి = మూల; **మేను** - మేనున్ = దేహమును; చూపి = చూపించి; చాలించి = ఆపివేసి; **నటునికైవడిఁదిరోహితుండైననక్రూరుండు** - నటుని = వేషములువేయువాని; కైవడిన్ = వలెనే; తిరోహితుండు = అంతర్ధానుడు; ఐన = కాగా; అక్రూరుండు = అక్రూరుడు; **నీరు** - నీరున్ = నీటినుండి; వెడలి = బయటకొచ్చి; **వెఱంగుపడుచు** - వెఱంగుపడుచున్ = ఆశ్చర్యపోతూ; వచ్చి = చేరి; **రథారోహణంబు** - రథా = రథమును; ఆరోహణంబు = ఎక్కుట; **చేసిన** - చేసినన్ = చేయగా; హరి = కృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1239-క.| జలములు = నీరు; **చేరువనున్నవి** - చేరువన్ = దగ్గరలోనే; ఉన్నవి = ఉన్నాయి; **తలపోయఁగ** - తలపోయగ = విచారించగా; నీవు = నీవు; పోయి = వెళ్ళి; **తడవయ్యె** - తడవు = చాలాసేపు; అయ్యెన్ = అయినది; **నదీజలమున** - నదీ = నది యొక్క ; జలమున = నీటియందు; **నభమున** - నభమునన్ = ఆకాశమునందు; **ధరణింగలుగని** - ధరణిన్ = భూమిమీద; కలుగని = లేనట్టి; చోద్యములు = వింతలు; **నీకుఁగానంబడెనే** - నీ = నీ; కున్ = కు; కానంబడెనే = కనబడినవా ఏమి.

10.1-1240-వ.| **అనిననతండిట్లనియె** - అనినన్ = అనగా; అతండు = అతను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1241-క.| **నీలోన** - నీ = నీ; లోనన్ = అందు; లేని = లేనట్టి; **చోద్యములే** - చోద్యములు = వింతలు; ఏ = ఏ ఒక్క; **లోకములందుఁజెప్పరీశ్వర** - లోకములు = లోకము {త్రిలోకములు - 1స్వర్గ 2మర్త్య 3పాతాళ లోకములు}; అందున్ = లోను; చెప్పరు = ఉన్నవని తెలుపుటలేదు; నీటన్ = నీటిలోను; నేలన్ = నేలమీద; **నింగిని** - నింగినిన్ = ఆకాశమునందు; **దిక్కుల** - దిక్కులన్ = నలుదిక్కులందు {నలుదిక్కులు - 1తూర్పు 2దక్షిణము 3పడమర 4ఉత్తరము}; **నీలో** - నీ = నీ; లోన్ = అందు; **చోద్యంబులెల్ల** - చోద్యంబులు = వింతలు; ఎల్లన్ = అన్నియు; నెగడు = వర్ధిల్లును; మహాత్మా = గొప్పవాడా.

10.1-1242-వ.| అని = అని; పలికి = చెప్పి; **సాయంకాలంబునకునక్రూరుండు** - సాయంకాలంబున్ = సంధ్యాసమయమున; కున్ = కు; అక్రూరుండు = అక్రూరుడు; **మథురానగరంబు** - మథురా = మథుర అనెడి; నగరంబున్ = పట్టణము; **చేర** - చేరన్ = చేరునట్లుగా; **రథంబుగడపెనంతటనటమున్న** - రథంబున్ = రథమును; గడపెన్ = నడిపెను; అంతట = ఆ తరువాత; అట = అంతకు; మున్న = ముందుగనే; చని = వెళ్ళి; **నందాదులు** - నంద = నందుడు; ఆదులు =

మున్నగువారు; **పురోపవనంబున** - పుర = పట్టణముదగ్గరి; ఉపవనంబునన్ = ఉద్యానవనమునందు; విడిసి = విడిదిచేసి; **యుండ** - ఉండన్ = ఉండగా; **వారలంగూడుకొని** - వారలన్ = వారిని; కూడుకొని = కలుసుకొని; **కృష్ణుండక్రూరునింజూచి** - కృష్ణుండు = కృష్ణుడు; అక్రూరునిన్ = అక్రూరుని; చూచి = చూసి; నీవు = నీవు; **రథంబుగొనుచు** - రథంబున్ = రథమును; కొనుచున్ = తీసుకొని; **నగరంబునకుంజనుము** - నగరంబున్ = పట్టణమున; కున్ = కు; చనుము = వెళ్ళుము; మేము = మేము; **వెనుక** - వెనుకన్ = తరువాత; **వచ్చెదమనిననతండిట్లనియె** - వచ్చెదము = వస్తాము; అనినన్ = అనగా; అతండు = అతను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1243-క.| నా = నా యొక్క; **యింటికి** - ఇంటి = నివాసమున; కిన్ = కి; **విచ్చేయుము** - విచ్చెయుము = రమ్ము; నీ = నీ యొక్క; **యంఘ్రిసరోజరేణు** - అంఘ్రి = పాదములు అనెడి; సరోజ = పద్మముల యొక్క; రేణు = ధూళికణముల; నికరము = సమూహము; సోకన్ = తాకగా; నా = నా యొక్క; **యిల్లు** - ఇల్లు = నివాసము; **పవిత్రంబగు** - పవిత్రంబు = పరిశుద్ధమైనది; అగున్ = అగును; శ్రీయుత = కృష్ణా {శ్రీయుతుడు - శ్రీ (లక్ష్మీదేవి, సంపత్కరము)తో యుతుడు (కూడినవాడు), విష్ణువు}; నీ = నీ యొక్క; **భటునిఁబెద్దజేయందగదే** - భటుని = సేవకుని; పెద్దజేయందగదే = మన్నింపుము.

10.1-1244-వ.| అని = అని; **మఱియుంబ్రార్థించిన** - మఱియున్ = ఇంకను; ప్రార్థించిన = వేడుకొనిన; హరి = కృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1245-క.| **యదుకుల** - యదు = యాదవ; కుల = వంశమునకు; **విద్వేషణుఁడై** - విద్వేషణుడు = విరోధముగలవాడు; ఐ = అయ్యి; మదమున = గర్వముచేత; వర్తించు = మడచెడి; **కంసు** - కంసున్ = కంసుని; మర్దించి = చంపి; **భవత్సదనంబుఁజూడ** - భవత్ = నీ యొక్క; సదనంబున్ = నివాసమును; చూడన్ = చూచుటకు; **వచ్చెదఁబొద** - వచ్చెదన్ = రాగలవాడను; పొద = పొమ్ము; **యీ** - ఈ = ఈ యొక్క ; **స్యందనముఁగొనుచుఁబురమునకనఘా** - స్యందనమున్ = రథమును; కొనుచున్ = తీసుకొనిపోవుచు; పురమున్ = నగరమున; కున్ = కు; అనఘా = పాపరహితుడా.

10.1-1246-వ.| అని = అని; **పలికిననక్రూరుండు** - పలికిన = చెప్పగా; అక్రూరుండు = అక్రూరుడు; **పురంబునకుంజని** - పురంబున్ = నగరమున; కున్ = కు; చని = వెళ్లి; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; **వచ్చిరని** - వచ్చిరి = వచ్చారు; అని = అని; **కంసునకెఱింగించి** - కంసున్ = కంసుని; కున్ = కి; ఎఱింగించి = తెలిపి; తన = తన యొక్క; **గృహంబునకుంజనియెనంతనపరాహ్ణంబున** - గృహంబున్ = నివాసమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; అంతన్ = ఆ తరువాత; అపరాహ్ణంబున = మధ్యాహ్నవేళనందు; **బలభద్రగోపాల** - బలభద్ర = బలరాముడు; గోపాల = గోపకులతో; **సహితుండై** - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; కృష్ణుండు = కృష్ణుడు.

10.1-1247-మ.| పరిఖల్గోటలు - పరిఖల్ = అగడ్తలు, కందకములు; కోటలు = నగరప్రాకారము; కొమ్మలుంబడగలుంబ్రాసాదముల్ - కొమ్మలున్ = బురుజులు; పడగలున్ = ధ్వజములు; ప్రాసాదముల్ = భవనములు; వీధులున్ = మార్గములు {వీధులు - ఇండ్లవరుసల మధ్యనుండు దారులు, మార్గములు}; హరులుందేరులు - హరులున్ = గుర్రములు; తేరులున్ = రథములు; వీరులుం - వీరులున్ = శూరులు; గజములుం - గజములున్ = ఏనుగులు; హర్మ్యంబులుం - హర్మ్యంబులున్ = మేడలు; వాద్యముల్ = వాద్యవిశేషములు; తరుణుల్ = స్త్రీలు; ధాన్యములుం - ధాన్యములున్ = పండినపంటలు; ధనంబులు = సంపదలు; మహోద్యానంబులుందీర్ఘికల్ - మహా = గొప్ప; ఉద్యానంబులున్ = తోటలు; దీర్ఘికల్ = దిగుడుబావులు; గరమాశ్చర్యరుచిందనర్చు - కరము = మిక్కలి; ఆశ్చర్య = అద్భుతమైన; రుచిన్ = ప్రకాశముతో; తనర్చు = చక్కగానున్నట్టి; మధురంగాంచెన్ - మధురన్ = మధురాపట్టణమును; కాంచెన్ = చూసెను; విభుండంతటన్ - విభుండు = కృష్ణుడు; అంతటన్ = అప్పుడు.

10.1-1248-వ.| కని = చూసి; యప్పురంబు - ఆ = ఆ యొక్క; పురంబున్ = నగరములోనికి; ప్రవేశించి = చేరి; వచ్చు = వచ్చెడి; సమయంబున = వేళ.

10.1-1249-ఉ.| నందతపఃఫలంబు = కృష్ణుడు {నందతపఃఫలము - నందుని యొక్క తపస్సునకు ఫలితముగ లభించినవాడు కృష్ణుడు}; సుగుణంబులపుంజము - సు = మంచి; గుణంబుల = గుణముల; పుంజంబు = పోగు; గోపకామినీ - గోప = గొల్ల; కామినీ = భామల; బృందమునోముపంట - బృందము = సమూహము యొక్క; నోము = వ్రతముల; పంట = ఫలము; సిరివిందుదయాంబుధి - సిరి = లక్ష్మీదేవికి; విందు = ప్రియుడు; దయాంబుధి = దయాసాగరుడు; యోగిబృందముల్ - యోగి = ఋషుల; బృందముల్ = సమూహముల; డెందములందుఁగోరెడు - డెందముల్ = మనసుల; అందున్ = లో; కోరెడు = అపేక్షించునట్టి; కడింది = అసాధ్యమైన; నిధానము = నిధి; చేరవచ్చెనో - చేరన్ = దగ్గరకు; వచ్చెన్ = వచ్చెను; ఓ = ఓ; సుందరులార = అందగత్తెలు; రండు = రండి; చని = వెళ్ళి; చూతము = చూచెదము; కన్నుల = కళ్ళ యొక్క; కోర్కిదీరఁగన్ - కోర్కి = కోరికలు; తీరగన్ = నెరవేరునట్లుగా.

10.1-1250-వ.| అని = అని; మఱియు - మఱియున్ = మిక్కలి; గోవిందసందర్శన - గోవింద = కృష్ణుని; సందర్శన = చూడవలెనని; కుతూహలంబునంబౌరసుందరులు - కుతూహలంబునన్ = వేడుకతోటి; పౌర = పురములోని; సుందరులు = స్త్రీలు; పరస్పరాహూయమానలై - పరస్పర = ఒకరిచేనొకరు; ఆహూయమానలు = పిలువబడినవారు; ఐ = అయ్యి; భుంజానలై - భుంజానలు = భోజనములుచేసినవారు; ఐ = అయ్యి; భోజనభాజనంబులుదలంగఁద్రోచియు - భోజనభాజనంబులు = తిన్నకంచములు; తలగ = తొలగ; త్రోచియున్ = తోసేసి; శయానలై - శయానలు = పండుకొన్నవారు; ఐ = అయ్యి; లేచియునభ్యంజమానలై - లేచియు = లేచిపోయి; అభ్యంజమానలు = తలంటుకొనువారు; ఐ = అయ్యి; జలంబులాడకయు - జలంబులాడకయు = స్నానములుచేయకుండ; గురుజనశిక్ష్యమాణలై - గురు = పెద్ద; జన = వారిచేత; శిక్ష్యమాణలు = నిగ్రహింపబడినవారు; ఐ = అయ్యి; యోడకయు - ఓడకయున్ = వెనుదీయకుండ; గృహకార్యప్రవర్తమానలై - గృహకార్య = ఇంటిపనులందు; ప్రవర్తమానలు =

చేయుచున్నవారు; ఐ = అయ్యి; **పరిభ్రమింపకయు** - పరిభ్రమింపకయున్ = మెదలకుండ; **రమణరమమాణలై** - రమణు = భర్తలను; రమమాణలు = రమింపజేయుచున్నవారు; ఐ = అయ్యి; **రమింపకయు** - రమింపకయున్ = క్రీడింపకుండ; **శిశుజనబిభ్రాణలై** - శిశుజన = చంటిబిడ్డలను; బిభ్రాణలు = ఎత్తుకొన్నవారు; ఐ = అయ్యి; **డించియునలంకుర్వాణలై** - డించియున్ = దింపేసి; అలంకుర్వాణలు = అలంకరించుకొనుచున్నవారు; ఐ = అయ్యి; **యన్యోన్య** - అన్యోన్య = ఒకరివొకరు, ఒండొరుల; **వస్త్రాభరణ** - వస్త్ర = బట్టలు; ఆభరణ = భూషణములు; **మాల్యానులేపనంబులు** - మాల్య = పూలదండలు; అనులేపనంబులున్ = గంధములు; **వీడ్వడ** - వీడ్వడన్ = జారిపోవునట్లు; **ధరించియునరిగి** - ధరించియున్ = ధరించి; అరిగి = వెళ్ళి.

10.1-1251-క.| **వీటఁగల** - వీటన్ = పురములో; కల = ఉన్నట్టి; **చేడెలెల్లను** - చేడెలు = స్త్రీలు; ఎల్లను = అందరును; హాటక = బంగారపు; మణి = రత్నాలు; ఘటిత = పొదిగిన; తుంగ = ఎత్తైన; **హర్మ్యాగ్రములంగూటువులుగొనుచుఁజూచిరి** - హర్మ్య = భవనముల; అగ్రములన్ = మీదభాగములందు; కూటువల్ = గుంపులు; కొనుచున్ = కూడుచు; చూచిరి = చూసారు; పాటించి = నిదానించి; **విశాలవక్షుఁబద్మదళాక్షున్** - విశాలవక్షున్ = కృష్ణుని {విశాలవక్షుడు - విశాలమైన వక్షస్థలము కలవాడు, కృష్ణుడు}; పద్మదళాక్షున్ = కృష్ణుని {పద్మదళాక్షుడు - తామరరేకులవంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}.

10.1-1252-సీ.| **వీఁడఁటే** - వీడటే = ఇతనేను; అటే = అట {అటే - అట (స్త్రీలనుద్దేశించి చెప్పుట) }; రక్కసి = రాక్షసిని (పూతనను); **విగతజీవగఁజన్నుఁబాలుద్రావిన** - విగతజీవ = మరణించినది; కన్ = అగునట్లు; చన్నుబాలు = స్తన్యము; త్రావిన = తాగినట్టి; మేటి = గొప్ప; బాలకుండు = పిల్లవాడు; **వీఁడఁటే** - వీడు = ఇతనేను; అటే = అట; నందుని = నందుడి; **వెలఁదికి** - వెలది = భార్య {వెలది - నిర్మలమైన స్త్రీ, భార్య}; కిన్ = కు; **జగమెల్ల** - జగము = భువనము; ఎల్లన్ = అంతటిని; **ముఖమందుఁజూపిన** - ముఖమున్ = నోటి; అందున్ = లో; చూపిన = చూపించినట్టి; **ముద్దులాఁడు** - ముద్దులాడు = ముద్దుగానున్నవాడు; **వీఁడఁటే** - వీడు = ఇతనేను; అటే = అట; **మందలో** - మంద = గొల్లపల్లె; లోన్ = అందు; **వెన్నలు** - వెన్నలున్ = వెన్నలను; దొంగిలి = దొంగిలించి; దర్పించి = విజృంభించి; మెక్కిన = అధికముగా తిన్న; **దాఁపరీఁడు** - దాపరీడు = దొంగ, చోరుడు; **వీఁడఁటే** - వీడు = ఇతనేను; అటే = అట; **యెలయించి** - ఎలయించి = ఆసక్తిగొలిపి; వ్రేతల = గోపస్త్రీల; **మానంబు** - మానంబున్ = మానమును; చూఱలాడిన = కొల్లగొట్టిన, దొంగిలించిన; **లోకసుందరుండు** - లోక = లోకము మొత్తము మీద; సుందరుండు = అందగాడు.

10.1-1252.1-తే.| **వీఁడు** - వీడు = ఇతను; లేకున్న = లేకపోయినచో; **పురమటవీస్థలంబు** - పురము = ఊరు; అటవీ = అడవి; స్థలంబు = ప్రాంతము; **వీనిఁబొందని** - వీనిన్ = ఇతనిని; పొందని = కలియని; జన్మంబు = పుట్టుక; విగతఫలము = పనికిరానిది; **వీనిఁబలుకని** - వీనిన్ = ఇతనితో; పలుకని = మాట్లాడని; వచనంబు = మాటలు; **విహగరుతము** - విహగ = పక్షుల; రుతము = కూతలు; **వీనిఁజూడని** - వీనిన్ = ఇతనిని; చూడని = చూడనట్టి; చూడ్కులు = చూపులు; వృథలువృథలు = మిక్కిలివ్యర్థములు.

10.1-1253-మ.| చెలియా = స్నేహితురాల; గోపికలీ - గోపికలు = గోపస్త్రీలు; ఈ = ఈ ప్రసిద్ధమైన; కుమారతిలకుం జింతించుచుం బాడుచుంగలయంబల్కుచునంటుచున్ - కుమార = బాలకులలో {కుమారుడు – కుచ్ఛితం స్వేతర బుద్ధిం మారయతి మాశయతీతి కుమారః (వ్యు) }; తిలకున్ = శ్రేష్ఠుని; చింతించుచున్ = స్మరించుచు; పాడుచున్ = కీర్తించుచు; కలయన్ = కలగలపుగా; పల్కుచున్ = మాట్లాడుతు; అంటుచున్ = తాకుతు; నగుచునాకర్షించుచున్ - నగుచున్ = నవ్వుతు; ఆకర్షించుచున్ = చేరదీయుచు; హస్తగామలక = చేతిలోఁఉసిరికాయ వంటి; క్రీడకుఁదెచ్చి - క్రీడ = ఆటల; కున్ = కి; తెచ్చి = తీసుకొచ్చి; నిచ్చలును - నిచ్చలున్ = ఎల్లప్పుడు; సమ్మానంబులంబొందఁగాఁదొలి - సమ్మానంబులు = మన్ననలు; పొందగాన్ = పొందుటకు; తొలి = ముందటి; జన్మంబులనేమి - జన్మంబులన్ = పుట్టుకలలో; ఏమి = ఏ విధముగ; నోఁచిరోకదే - నోచిరో = నోములు నోచినారో; కదే = కదా; దుర్గప్రదేశంబులన్ - దుర్గ = చేరరాని; ప్రదేశంబులన్ = చోటులందు.

10.1-1254-క.| అని = అని; మఱియుఁబౌరకాంతలు - మఱియున్ = మిక్కిలిగా; పౌర = నగర; పౌరకాంతలు = స్త్రీలు; మునుకొని = పూనుకొని; హరి = కృష్ణుని; రూపు - రూపున్ = స్వరూపమును; నేత్రముల - నేత్రములన్ = కళ్ళ; వెంటను - వెంటన్ = ద్వారా; లోఁగొని - లోగొని = గ్రహించి; తాల్చిరి = ధరించిరి; హృదయములను = మనసులందు; జనిత = కలిగిన; ప్రమదమున - ప్రమదమునన్ = సంతోషముతో; విరులు = పూలు; చల్లుచునధిపా - చల్లుచున్ = చల్లుతు; అధిప = రాజా.

10.1-1255-వ.| మఱియును = అప్పుడు.

10.1-1256-క.| నానావిధ - నానా = పెక్కు; విధ = రకములైన; గంధములు - గంధములున్ = సువాసనద్రవ్యములు; ప్రసూన = పూలు; ఫలాదులును - ఫల = పండ్లు; ఆదులును = మున్నగువానిని; హరితశుభలాజములుంగానుకలిచ్చుచు - హరిత = పచ్చని; శుభ = శుభసూచకములైన; లాజములున్ = అక్షింతలను; కానుకలు = బహుమతులుగా; ఇచ్చుచు = ఇస్తు; విప్రులు = బ్రాహ్మణులు; మానుగఁబూజించిరా - మానుగన్ = చక్కగా; పూజించిరి = అర్చించిరి; ఆ = ఆ ప్రసిద్ధులైన; కుమారోత్తములన్ - కుమార = బాలకులలో; ఉత్తములన్ = ఉత్తమమైన వారిని.

10.1-1257-వ.| ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; నగర = కోట; ద్వారంబుననుండి - ద్వారంబున్ = గుమ్మము; నుండి = నుండి; వచ్చు = వస్తున్న; రాగకారుండగునొక్క - రాగకారుండు = దూర్తుడు; అగు = ఐన; ఒక్క = ఒకానొక; రజకునింగాంచి - రజకున్ = చాకలివానిని {రజకుడు - బట్టలుతుకువాడు, చాకలి}; కాంచి = చూసి; హరి = కృష్ణుడు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1258-ఉ.| విందులమై - విందులము = చుట్టాలము; ఐ = అయ్యి; నరేశ్వరుని = రాజు యొక్క; వీటికి - వీటి = పట్టణమున; కిన్ = కు; వచ్చితిమేము - వచ్చితిమి = వచ్చాము; ఏము = మేము; మాకు - మా = మా; కున్ = కు; మా =

మా యొక్క; **మందలోనఁగట్టికొన** - మంద = వ్రేపల్లె; లోనన్ = అందు; కట్టికొనన్ = కట్టుకొనుటకు; మంచి = మేలయిన; పటంబులు = వస్త్రములు; లేవు = లేవు; నీ = నీ యొక్క; ముడిన్ = మూటలో; **సుందరధౌత** - సుందర = అందమైన; ధౌత = ఉతికిన; **చేలములు** - చేలములున్ = వస్త్రములు; **శోభిలుచున్నవి** - శోభిల్లచున్నవి = ప్రకాశించుచున్నవి; తెమ్ము = తీసుకురమ్ము; **నిన్ను** - నిన్నున్ = నీకు; **మేలందెదునిమ్ము** - మేలు = శుభములు; అందెదున్ = కలుగును; ఇమ్ము = ఇచ్చివేయుము; **రాజుదెసనల్లురమో** - రాజు = రాజు; దెసన్ = వైపు; అల్లురము = అల్లుళ్ళము; ఓ = ఓయీ; **రజకాన్వయాగ్రణీ** - రజక = రజకుల; అన్వయ = వంశపు; అగ్రణీ = గొప్పవాడా.

10.1-1259-వ.| **అనిన** - అనినన్ = అనగా; రోషించి = కొపగించి; **వాఁడిట్లనియె** - వాడు = అతడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-1260-శా.| ఎట్టెట్రా = ఎలాగెలాగ; మనుజేంద్రు = రాజు యొక్క; **చేలములు** - చేలములున్ = బట్టలను; **మీకీఁబాడియే** - మీ = మీ; కున్ = కు; ఈన్ = ఇచ్చుట; పాడియే = ధర్మమా; **మీరలుంగట్టంబోలుదురే** - మీరలున్ = మీరుమాత్రము; కట్టంబోలుదురే = కట్టుకొనగలరా; **పయోఘృతదధిగ్రాసంబులన్** - పయస్ = పాలు; ఘృత = నెయ్యి; దధి = పెరుగు; గ్రాసంబులన్ = తాగుటచేత; **మత్తులై** - మత్తులు = మత్తెక్కినవారు; ఐ = అయ్యి; **యిట్లాడంజనెగాక** - ఇట్లు = ఈ విధముగ ; ఆడన్ = అనుట; చనెగాక = జరిగి యుండవచ్చును; **గొల్లలకు** - గొల్లల్ = గోపకుల; కున్ = కు; **మీకిట్లాడనోరాడెడింగట్టా** - మీ = మీ; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; నోరాడెడిన్ = నోళ్ళుతిరుగుతున్నాయి; కట్టా = అయ్యబాబోయ్; **ప్రాణముఁగోలుపోయెదు** - ప్రాణము = ప్రాణము; కోలుపోయెదు = పోతుంది; సుమీ = సుమా; **కంసోద్ధతిన్** - కంస = కంసుడి యొక్క; ఉద్ధతిన్ = ఉద్వృత్తిచేత; బాలకా = పిల్లవాడా.

10.1-1261-క.| మా = మా; రాజు = రాజు యొక్క; **సొమ్ముగైకొననే** - సొమ్మున్ = సంపదలను; కైకొనన్ = తీసుకొనుటకు; ఏ = ఏ ఇతర; **రాజులు** - రాజులున్ = రాజులైనాసరే; **వెఱతురింత** - వెఱతురు = బెదరెదరు; ఇంత = ఇంత అధికమైన; **యెల్లిదమే** - ఎల్లిదమే = ఎగతాళియా; **నీకీ** - నీ = నీ; కున్ = కు; ఈ = ఈ ప్రసిద్ధమైన; **రాజరాజగృహముననీ** - రాజరాజ = మహారాజు యొక్క; గృహమునన్ = నివాసమునందు; ఈ = ఇలాంటి; **రాజసమేల** - రాజసము = రాజసము; ఏలన్ = ఎందుకు; గొల్ల = గోపకుడా; **యేగుము** - ఏగుము = వెళ్ళిపొమ్ము; **తలఁగన్** - తలగన్ = తొలగి.

10.1-1262-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; రోషించి = కోపగించి.

10.1-1263-క.| ఘోర = భయంకరమైన; **కరాగ్రతలంబున** - కరాగ్రతలంబునన్ = అరచేతితో; **ధీరుఁడు** - ధీరుడు = ధైర్యవంతుడు; కృష్ణుండు = కృష్ణుడు; **శిరముదెగిపడఁగొట్టెంబౌరుల** - శిరమున్ = తల; తెగి = తెగిపోయి; పడన్ = పడిపొవునట్లుగ; కొట్టెన్ = కొట్టెను; పౌరుల = పురజనుల; గుండెలు = హృదయములు; **పగులఁగ** - పగులగన్ =

ముక్కలగునట్లు; **వీరోద్రేకిన్** - వీర = మితిమీరిన; ఉద్రేకిన్ = ఉద్రేకము కలవానిని; **మదావివేకింజాకిన్** - మద = గర్వముచేత; అవివేకిన్ = తెలివిమాలినవానిని; చాకిన్ = రజకుని.

10.1-1264-వ.| **అంత** - అంతన్ = అప్పుడు; **భగ్నశిరుండైన** - భగ్న = తెగిన; శిరుండు = తలకలవాడు; ఐన = అయిన; **రజకుంజూచి** - రజకున్ = చాకలివానిని; చూచి = చూసి; **వానివారలు** - వాని = అతనికి చెందిన; వారలు = వారు; వెఱచి = బెదిరి; పటంబులు = బట్టలు; డించి = దింపేసి; పఱచిన = పారిపోయిన; **రామకృష్ణులు** - రామ = రాముడు; కృష్ణులు = కృష్ణుడులు; వలసిన = కావలసినట్టి; వస్త్రంబులు = బట్టలు; ధరియించి = తొడగికొని; కొన్ని = కొన్నిటిని; **గోపకులకొసంగి** - గోపకుల్ = గోపకుల; కున్ = కు; ఒసంగి = ఇచ్చి; **చనుచుండ** - చనుచుండన్ = వెళ్ళుతుండగ.

10.1-1265-క.| **అంతటనొక** - అంతటన్ = అప్పుడు; ఒక = ఒకానొక; **వాయకుఁడా** - వాయకుడు = బట్టలునేయువాడు; ఆ = ఆ యొక్క; క్రంతన్ = దారిలో; **వసుదేవసుతులఁగని** - వసుదేవసుతులన్ = బలరామ కృష్ణుడులను; కని = చూసి; **బహువర్ణాత్యంత** - బహు = అనేక; వర్ణా = రంగులు కలిగిన; అత్యంత = మిక్కలి; **మృదుపటాభరణము లెంతయు** - మృదు = మృదువైన; పటా = వస్త్రములు; ఆభరణములు = అలంకారములు; ఎంతయున్ = మిక్కలి; **సంతసముతోడనిచ్చెన్** - సంతసము = సంతోషము; తోడన్ = తోటి; ఇచ్చెన్ = ఇచ్చెను; మెచ్చన్ = మెచ్చుకొనునట్లు.

10.1-1266-శా.| **కారుణ్యంబున** - కారుణ్యంబునన్ = దయతో; **వానిఁగైకొని** - వానిన్ = వాటిని; కైకొని = తీసుకొని; **యలంకారంబుగావించి** - అలంకారంబున్ = శృంగారించుకొనుట; కావించి = చేసి; **శృంగారోదంచిత** - శృంగార = అలంకారములచే; ఉదంచిత = మిక్కలిచక్కనైన; **దిగ్గజేంద్రకలభాకారంబులంబొల్చిరా** - దిగ్గజ = గొప్ప ఏనుగు; ఇంద్ర = శ్రేష్ఠముల యొక్క; కలభ = ఏనుగు గున్నల; ఆకారంబులన్ = ఆకారములతో; పొల్చిరి = చక్కగనున్నారు; శూరుల్ = వీరులు; **మాధవుఁడంత** - మాధవుడు = కృష్ణుడు; అంతన్ = అప్పుడు; వాయకుని = నేతపనివాని; శుశ్రూషన్ = సేవచేత; **మహాప్రీతుఁడై** - మహా = మిక్కలి; ప్రీతుడు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; సారూప్యంబును = సమానమైన రూపమును; **లక్ష్మియున్నొసఁగెనైశ్వర్యాది** - లక్ష్మియున్ = సంపదలను; ఐశ్వర్య = ఐశ్వర్యము; ఆది = మున్నగునవి; **సంధాయియై** - సంధాయి = కూర్చెడివాడు; ఐ = అయ్యి.

10.1-1267-వ.| **అంతనా** - అంతన్ = తరువాత; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; **సుదాముండను** - సుదాముండు = సుదాముడు {సుదాముడు - సు (మంచి) దామములు (దండలు) వాడు, మాలాకారుడు}; అను = అనెడి; మాలాకారు = పువ్వులుకట్టువాని; **గృహంబునకుంజనిననతండుగని** - గృహంబున్ = నివాసమున; కున్ = కు; చనిన = వెళ్ళగా; అతండు = అతను; కని = చూసి; లేచి = లేచినిలబడి; గ్రక్కున = చటుక్కున; మ్రొక్కి = నమస్కరించి; **చక్కననర్ఘ్యపాద్యాదికంబులాచరించి** - చక్కనన్ = వెంటనే {అష్టార్ఘ్యములు - 1పెరుగు 2తేనె 3నెయ్యి 4అక్షతలు 5గఱిక 6నువ్వులు 7దర్భ 8పుష్పము}; అర్ఘ్య = అర్ఘ్యమిచ్చుట {అర్ఘ్యము - పూజకొఱకైనది, అష్టార్ఘ్యములు (1పెరుగు 2తేనె 3నెయ్యి 4అక్షతలు 5గఱిక 6నువ్వులు 7దర్భ 8పుష్పము)}; పాద్య = పాద్యమిచ్చుట {పాద్యము - పాదములకొఱకైనది, జలాదులు}; ఆది

= మున్నగునవి; ఆచరించి = చేసి; **సానుచరులయిన** - సానుచరులు = అనుచరులతోకూడినవారు; అయిన = ఐన; **వారలకుఁదాంబూల** - వారలు = వారి; కున్ = కి; తాంబూల = తాంబూలము; కుసుమ = పూలు; **గంధంబులొసంగి** - గంధంబులు = మంచిగంధములు; ఒసంగి = ఇచ్చి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1268-ఉ.| **పావనమయ్యె** - పావనము = పరిశుద్ధమైనది; అయ్యెన్ = అయినది; నా = నా యొక్క; కులము = వంశము; **పండెఁదపంబు** - పండెన్ = ఫలించినది; తపంబున్ = తపస్సు; **గృహంబు** - గృహంబున్ = నివాసముకూడ; **లక్ష్మికిన్** - లక్ష్మి = లక్ష్మీదేవి; కిన్ = కి; **సేవితమయ్యెనిష్టములు** - సేవితము = ఆశ్రయించదగినది; అయ్యెన్ = అయినది; ఇష్టములు = కోరికలు; **చేకుఱె** - చేకుఱెన్ = సిద్ధించెను; **విశ్వనిదానమూర్తులై** - విశ్వ = జగత్తునకు; నిదాన = మూలకారణమైన; మూర్తులు = వారలు; ఐ = అయ్యి; **భూవలయంబుఁగావనిటు** - భూవలయంబున్ = భూమండలమును; కావన్ = కాపాడుటకు; ఇటు = ఈ విధముగ; పుట్టిన = అవతరించిన; **మీరలురాకఁజేసి** - మీరలున్ = మీరు; రాకన్ = వచ్చుట; చేసి = వలన; **నేనేవిధమాచరింతుఁబనులెయ్యవి** - నేన్ = నేను; ఏ = ఎట్టి; విధము = ప్రకారము; ఆచరింతున్ = చేయవలెను; పనులు = నెరవేర్చవలసినపనులు; ఎయ్యవి = ఏవి; **బంటనెఱుంగజెప్పరే** - బంటన్ = బంటును, సేవకుడను; ఎఱుంగన్ = తెలియునట్లు; చెప్పరే = చెప్పండి.

10.1-1269-వ.| అని = అని; పలికి = చెప్పి.

10.1-1270-క.| దామోదర = కృష్ణుడు; **రాములకుద్దామ** - రాముల్ = బలరాములు; కున్ = కు; ఉద్దామ = అధికమైన; **యశోహసితతుహినధాములకు** - యశః = కీర్తిచేత; హసిత = ఎగతాళిచేయబడిన; తుహిధాముల్ = చంద్రులు కలవారికి; కున్ = కి; వధూ = స్త్రీలకు; **కాములకుఁదెచ్చి** - కాముల్ = మన్మథులవంటివారల; కున్ = కి; తెచ్చి = తీసుకొచ్చి; **యిచ్చె** - ఇచ్చెన్ = ఇచ్చెను; **సుదాముఁడు** - సుదాముడు = సుదాముడు; ఘన = గొప్ప; **సురభికుసుమదామములధిపా** - సురభి = పరిమళముకల, సంపెంగ; కుసుమ = పూల; దామము = దండలను; అధిపా = రాజా.

10.1-1271-క.| **వారును** - వారునున్ = వారుకూడ; **మాలికుఁడిచ్చిన** - మాలికుడు = మాలాకారుడు; ఇచ్చిన = ఇచ్చినట్టి; **భూరికుసుమదామములను** - భూరి = బహుపెద్ద; కుసుమ = పూల; దామములను = దండలచే; **భూషితులై** - భూషితులు = అలంకరింపబడినవారు; ఐ = అయ్యి; నీ = నీవు; కోరిన = కోరుకున్న; **వరమిచ్చెదమని** - వరమున్ = వరమును; ఇచ్చెదము = ఇస్తాము; అని = అని; కారుణ్యము = దయ; **చేయనతఁడుగని** - చేయన్ = చూపగా; అతడు = అతను; కని = చూసి; **యిట్లనియెన్** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.1-1272-క.| నీ = నీ యొక్క; **పాదకమల** - పాద = పాదములు అనెడి; కమల = పద్మముల యందు; **సేవయు** - సేవయున్ = భక్తి; నీ = నీ యొక్క; **పాదార్చకులతోడి** - పాద = పాదముల; అర్చకుల = భక్తుల; తోడి = తోటి; నెయ్యమును = స్నేహము; **నితాంతాపార** - నితాంత = విస్తారమైన; అపార = అంతులేని; **భూతదయయునుదాపసమందార** - భూత =

జీవుల యెడ; దయయును = దయకలిగి యుండుట; తాపసమందార = కృష్ణ {తాపసమందారుడు - తపస్సు చేయువారికి కల్పవృక్షము వంటివాడు, విష్ణువు}; నాకు - నా = నా; కున్ = కు; దయచేయఁగదే - దయచేయగదే = అనుగ్రహింపుము.

10.1-1273-వ.| అని = అని; వేఁడికొనిననిచ్చి - వేడికొనినన్ = అర్థించగా; ఇచ్చి = ప్రసాదించి; మఱియు - మఱియున్ = ఇంకను; మాధవుండమ్మాలికునకు - మాధవుండు = కృష్ణుడు; ఆ = ఆ యొక్క; మాలికున్ = మాలాకారుని; కున్ = కి; బలాయుః - బలా = బలము, శారీరకశక్తి; ఆయుః = ఆయుస్సు, జీవితకాలం; కాంతి = తేజస్సు; కీర్తి = యశస్సు; సంపదలొసంగి - సంపదలు = ధనాదులు; ఒసంగి = కూర్చి; వాని = అతని; గృహంబు - గృహంబున్ = నివాసమును; వెడలి = బయటకొచ్చి; రాజవీథింజనిచని - రాజవీధిన్ = ముఖ్య రహదారి; చనిచని = చాలాదూరము వెళ్ళి;

10.1-1274-క.| ఆ = ఆ ప్రసిద్ధుడైన; నళినాక్షుఁడుగాంచెను - నళినాక్షుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; కాంచెను = చూసెను; నానా = రకరకముల; లేపముల = మైపూతలు కల; భాజనముఁజేఁగొనుచుంబూని - భాజనము = పాత్రను; చేకొనుచున్ = తీసుకొనుచు; పూని = ధరించి; చనుదెంచుదానినినానన - చనుదెంచు = వచ్చుచున్న; దానిని = ఆమెను; ఆనన = ముఖము యొక్క; రుచినిచయ - రుచి = కాంతుల; నిచయ = సమూహము వలన; వినమితాబ్జంగుబ్జన్ - వినమిత = తలవంచుకొన్న; అబ్జన్ = పద్మములుకలామెను; కుబ్జన్ = మరుగుజ్జుస్త్రీ.

10.1-1275-వ.| కని = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1276-క.| ఎవ్వరిదానవు - ఎవ్వరి = ఎవరికిసంబంధించిన; దానవు = దానివి; లేపములెవ్వరికింగోరి - లేపములు = మైపూతలు, కలపములు; ఎవ్వరి = ఎవరి; కిన్ = కి; కోరి = కావాలని; కొనుచునేగెదు - కొనుచున్ = తీసుకొనుచు; ఏగెదు = పోవుచున్నావు; నీ = నీ యొక్క; పేరెవ్వరు - పేరు = నామధేయము; ఎవ్వరు = ఏమిటి; మాకిమ్మిన్నియు - మా = మా; కున్ = కు; ఇమ్ము = ఇవ్వవలసినది; ఇన్నియున్ = ఇవన్నిటిని; నివ్వటిలెదు = అతిశయించెదవు; చక్కనగుచు - చక్కన = అందముకలామెవు; అగుచున్ = అయ్యి; నీరజనేత్రా = సుందరీ {నీరజనేత్ర - నీరజ (కమలముల) వంటి నేత్ర (కన్నులు కలామె), స్త్రీ}.

10.1-1277-వ.| అనినయ్యబల - అనినన్ = అనగా; ఆ = ఆ యొక్క; అబల = స్త్రీ {అబల - బలములేనియామె,స్త్రీ}; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1278-ఉ.| చక్కనివాఁడవౌదు - చక్కని = అందముకలిగిన; వాడవు = వాడవు; ఔదు = అయ్యివుండవచ్చును; సరసంబుల నొంపకుమెల్లవారికింజక్కఁదనంబులెక్కడివి - సరసంబులన్ = సరసపుమాటలు; ఒంపకుము = ఒలకబోయకు; ఎల్లవారి = అందరి; కిన్ = కి; చక్కదనములు = అందముగానుండుట; ఎక్కడివి = ఎక్కడనుండివచ్చును; చారుశరీర - చారు = అందమైన; శరీర = దేహము కలవాడా; త్రివక్ర = త్రివక్ర {త్రివక్ర - ముప్వంకలామె}; యండ్రు - అండ్రు = అంటారు; నే - నేన్ = నేను; నిక్కము = నిజముగ; కంసుదాసిని - కంసు = కంసుని యొక్క; దాసిని = పరిచారికను;

వినిర్మలలేపనవిద్యదాన - వినిర్మల = మిక్కలి స్వచ్ఛమైన; లేపన = మైపూతలుచేసెడి; విద్యదాన = నేర్పుకలామెను; నన్ = నన్ను; మిక్కలి - మిక్కిలి = అధికముగ; రాజుమెచ్చుఁదగ - రాజు = రాజు (కంసుడు); మెచ్చున్ = మెచ్చుకొనును; తగన్ = చక్కగా; మీరు = మీరు; విలేపనముల్ = కలపములను; ధరింపరే = వేసుకొనండి.

10.1-1279-క.| అని = అని; పలికి = చెప్పి; యా - ఆ = ఆ యొక్క; కుమారుల = బాలుర; తనువులు - తనువులున్ = రూపులు; నగవులును = నవ్వులు; వీక్షితమ్ములు = చూపులు; మాటల్ = పలుకులు; తన = తన యొక్క; చిత్తముఁగరఁగించిననులేపములిచ్చె - చిత్తమున్ = మనసును; కరగించినన్ = మెత్తగాకరిగించగా; అనులేపములు = మైపూతలు; ఇచ్చెన్ = ఇచ్చెను; వారికబల - వారి = వారల; కిన్ = కు; అబల = స్త్రీ; ప్రియముతోన్ - ప్రియము = ఇష్టము; తోన్ = తోటి.

10.1-1280-సీ.| ఇవ్విధంబునఁగుబ్జ - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; కుబ్జ = కుబ్జ; యిచ్చిన - ఇచ్చినన్ = ఇవ్వగా; లేపంబులన్నయుఁదాను - లేపంబులు = మైపూతలు; అన్నయున్ = అగ్రసోదరుడు; తాను = అతను; దేహముననలఁదికొని - దేహమునన్ = శరీరముపై; అలదికొని = రాసుకొని; ప్రసన్నతనొంది - ప్రసన్నతన్ = సంతుష్టి; ఒంది = చెంది; కుబ్జముువ్వంకల - కుబ్జ = కుబ్జ యొక్క ; ముువ్వంకలన్ = త్రివక్రములుగల {ముువ్వంకలు - 1దొడ్డికాళ్ళు 2గూని 3మెడవంకర}; యొడలు - ఒడలు = దేహమును; చక్కఁగనొత్తి - చక్కగనొత్తి = చక్కబెట్టి; యునుపఁదలఁచి - ఉనుప = ఉంచవలెనని; తలచి = భావించి; తత్పదంబులమీఁదఁదన - తత్ = ఆమె; పాదముల = కాళ్ళ; మీదన్ = పైన; తన = అతని యొక్క; పదంబులుద్రొక్కి - పదంబులున్ = కాళ్ళతో; త్రొక్కి = తొక్కిపెట్టి; హస్తాంగుళద్వయమబల - హస్త = చేతి; అంగుళ = బొటకనవేళ్ళు; ద్వయమున్ = రెంటిని; అబల = స్త్రీ యొక్క; గవుద = చెంపల; క్రింద - క్రిందన్ = కింద; విప్పుగనిడి - విప్పుగన్ = విరివిగా; ఇడి = ఉంచి; కృష్ణుఁడు - కృష్ణుడు = కృష్ణుడు; మీఁదికినెత్తఁగ - మీది = పై; కిన్ = కి; ఎత్తగన్ = లేపగా; వక్రతలెల్ల - వక్రతలు = వంకరులు; ఎల్లన్ = సర్వము; మాని = పోయి.

10.1-1280.1-ఆ.| చక్కనైన - చక్కన = అందమైనది; ఐన = అయినట్టి; చిత్తజన్మబాణము - చిత్తజన్మ = మన్మథుని {చిత్తజన్ముడు - మనసున పుట్టువాడు, మన్మథుడు}; బాణము = బాణము; క్రియఁగొమరుమిగులఁ బిఱుఁదుఁ గుచయుగంబు - క్రియన్ = వలె; కొమరు = కోమలత్వము; మిగులన్ = అతిశయించగా; పిఱుదున్ = పిర్రలు; కుచ = స్తనముల; యుగంబున్ = జంటలు; నొంపుఁజేయఁదరుణి - నొంపు = చక్కదనము; చేయన్ = కలిగించగా; తరుణి = స్త్రీ {తరుణి - తరుణవయస్కురాలు}; సుందరమూర్తి - సుందర = అందమైన; మూర్తి = స్వరూపస్తురాలు; యై - ఐ = అయ్యి; కమలనయనుఁజూచి - కమలనయనున్ = పద్మాక్షుని, కృష్ణుని; చూచి = చూసి; కాంక్షతోడ - కాంక్ష = కోరిక; తోడన్ = తోటి.

10.1-1281-క.| వేంచేయుము = రమ్ము; నా = నా యొక్క; యింటికిఁబంచశరాకార - యింటి = నివాసమున; కిన్ = కు; పంచశరాకార = కృష్ణా {పంచశరాకారుడు - పంచశరుని (మన్మథుని) వంటి ఆకారము కలవాడు , కృష్ణుడు};

యనుచుఁబైకొంగాకర్షించి - అనుచున్ = అని పలుకుచు; పైకొంగు = ఉత్తరీయము చెంగును; ఆకర్షించి = లాగిపట్టుకొని; హరిఁదిగిచెఁగామిని - హరిన్ = కృష్ణుని; తిగిచి = పిలిచి; కామిని = స్త్రీ {కామిని - కామముగలామె, స్త్రీ}; పంచాశుగబాణజాలభగ్నహృదయ - పంచాశుగ = మన్మథుని {పంచాశుగుడు - ఐదుబాణములు కలవాడు, మన్మథుడు}; బాణ = బాణముల; జాల = పరంపరచేత; భగ్న = భంగపడిన; హృదయ = మనస్సుగలామె; యై - ఐ = అయ్యి.

10.1-1282-క.| కామిని = స్త్రీ; తిగిచినఁగృష్ణుఁడు - తిగిచినన్ = పిలువగా; కృష్ణుడు = కృష్ణుడు; రాముని = బలరాముని; వీక్షించి = చూసి; నగుచు - నగుచున్ = నవ్వుతు; రాజానన = చంద్రముఖి, సుందరి; మత్కామితముఁదీర్చి - మత్ = నాకు; కామితమున్ = కావలసినదానిని; తీర్చి = నెరవేర్చి; పిదపన్ = తరువాత; నీ = నీ యొక్క; మందిరమునకు - మందిరమున్ = నివాసమున; కున్ = కు; వత్తు - వత్తున్ = వచ్చెదను; నేఁడలుగకుమీ - నేడు = ఇవాళ; అలుగకుమీ = కోపగించవద్దు.

10.1-1283-వ.| అని = అని; వీడుకొలిపి = వోవననుజ్ఞ ఇచ్చి, సాగనంపి; కృష్ణుండు = కృష్ణుడు; విపణిమార్గంబునంజనిచని - విపణి = అంగళ్ళ; మార్గంబునన్ = వీధమ్మట; చనిచని = చాలాదూరముపోయి; తాంబూల = తాంబూలములు {తాంబూలము - తమలపాకులు యందు వక్కలు సున్నము ఇష్టానుసారముగ ఇతర సుగంధద్రవ్యాదులు కలిపి ఉంచబడినది}; మాలికాగంధంబులును - మాలికా = పూలదండలు; గంధంబులును = సుగంధద్రవ్యములు; బహువిధంబులయిన - బహు = అనేక; విధంబులు = విధములు; అయిన = ఐన; కానుకలు = బహుమతులు; పౌరులిచ్చినఁబరిగ్రహించుచు - పౌరులు = పురవాసులు; ఇచ్చినన్ = ఇవ్వగా; పరిగ్రహించుచు = పుచ్చుకొనుచు; ధనుశ్శాలకరిగి - ధనుశ్శాల = విల్లుంచిన ఇంటి; కిన్ = కి; అరిగి = వెళ్ళి; యందు - అందున్ = దానిలో.

10.1-1284-క.| సురరాజు = ఇంద్రుని; వింటికైవడి - వింటి = ధనుస్సు; కైవడి = వలె; గురుతరమై - గురుతరము = మిక్కిలిపెద్దది {గురుతము - గురుతరము - గురుతమము}; ఐ = అయ్యి; భూరివీర - భూరి = అనేకులైన; వీర = శూరులచేత; గుప్తంబై - గుప్తంబు = కాపాడబడుచున్నది; ఐ = అయ్యి; దుస్తరమైన - దుస్తరము = సాధించుటకురానిది; ఐన = అయినట్టి; విల్లు - విల్లున్ = ధనుస్సును; పొడగని = కనుగొని, చూసి; నరులు = అక్కడివారు; వలదనంగ - వలదు = వద్దు; అనంగన్ = అని చెప్పుచుండగా; బిట్టు = గట్టిగా; నగి = నవ్వి; వికసితుఁడై - వికసితుడు = ఉల్లాసము కలవాడు; ఐ = అయ్యి.

10.1-1285-శా.| బంధుల్ = చుట్టములు; మేలన - మేలు = బాగుబాగు; అనన్ = అనుచుండగ; వామహస్తమునఁజాపంబెత్తి - వామ = ఎడమ; హస్తమునన్ = చేతితో; చాపంబున్ = ధనుస్సును; ఎత్తి = పైకిలేపి; మౌర్వీలతా - మౌర్వీలత = అల్లెతాడును; సంధానంబొనరించి - సంధానంబు = కట్టుట; ఒనరించి = చేసి; కొంచెపు = సన్నటి; తెగన్ = అల్లెతాటిని; శబ్దించుచున్ = మోగించుచు; ధీరతాసింధుండా - ధీరతాసింధుండు = ధైర్యసముద్రుడు {}; ఆ = ఆ యొక్క; హరి = కృష్ణుడు; దాని - దానిన్ = దానిని; ఖండితముగాఁజేసెన్ - ఖండితము = విరిగిపోయినది; కాన్ =

అగునట్లు; చేసెన్ = చేసెను; జనుల్ = ప్రజలు; చూడగా = చూచుచుండగా; **గంధేభంబు** - గంధ = మదపు; ఇభంబు = ఏనుగు; **రసాలదండమునొగిన్** - రసాల = చెరుకు; దండమున్ = గడను; ఒగిన్ = చక్కగా; ఖండించు = విరగగొట్టు; చందంబునన్ = విధముగ.

10.1-1286-క.| **కోదండభగ్ననిర్గత** - కోదండ = విల్లు; భగ్న = విరిగుటచే; నిర్గత = వెలువడిన; నాదము = శబ్దము; **వీనులకు** - వీనుల్ = చెవుల; కున్ = కు; **భీషణంబై** - భీషణంబు = భయంకరమైనది; ఐ = అయ్యి; **యాశా** - ఆశా = దిక్కులు; రోదోంతరములు = భూమ్యాకాశములమధ్యన; **నిండుచు** - నిండుచున్ = వ్యాపించుచు; భేదించెన్ = చలింపజేసెను; **భోజవిభుని** - భోజవిభుడు = భోజవంపురాజు, కంసుని; **బింకమునధిపా** - బింకమున్ = శౌర్యమును; అధిపా = రాజా.

10.1-1287-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

10.1-1288-ఉ.| **అద్దిర** - అద్దిర = ఔరౌరా; **రాచవిల్విఱిచెనర్భకుఁడింతయు** - రాచవిల్లును = పెద్ద ధనుస్సును; విఱిచెన్ = విరగగొట్టెను; అర్భకుడు = పిల్లవాడు; ఇంతయున్ = కొంచముకూడ; **శంకలేక** - శంక = అనుమానము; లేక = లేకుండ; **నేడుద్దవిడిన్** - నేడు = ఇవాళ; ఉద్దవిడిన్ = అధికశౌర్యముతో; **సహింపఁదగదుగ్రతఁబట్టుదమంచుఁగ్రుద్ధులై** - సహింపన్ = తాళ; తగదు = రాదు; ఉగ్రతన్ = భీకరముగా; పట్టుదము = పట్టుకొనెదము; అంచున్ = అని; క్రుద్ధులు = కోపించినవారు; ఐ = అయ్యి; గ్రద్దన = తటాలున; లేచి = లేచినిలబడి; **తద్ధనువు** - తత్ = ఆ యొక్క; ధనువు = విల్లుకి; **కావలివారరుదేర** - కావలివారు = కాపలాకాసెడివారు; అరుదేర = రాగా; **వారినయ్యిద్దఱుఁగూడిఁబట్టి** - వారిన్ = వారిని; ఆ = ఆ; ఇద్దఱున్ = ఇద్దరు; కూడి = కలిసి; పట్టి = పట్టుకొని; **మడియించిరి** - మడియించిర = సంహరించిరి; **కార్ముకఖండహస్తులై** - కార్ముక = వింటి; ఖండ = విరిగినముక్కలు; హస్తులు = చేతిలో కలవారు; ఐ = అయ్యి.

10.1-1289-వ.| ఇట్లు = ఈ విధముగ; **రామకృష్ణులు** - రామ = బలరామ; కృష్ణులు = కృష్ణుడులు; **మథురాపురంబున** - మథురా = మథుర అనెడి; పురంబున్ = నగరములో; విహరించి = సంచరించి; వెడలి = బయలుదేరి; **విడిదులకుంజనిరి** - విడిదుల్ = తాము దిగి ఉన్న చోటి; కున్ = కి; చనిరి = వెళ్ళిరి; అంత = ఆ తరువాత.

10.1-1290-మ.| **గగనారణ్యచరాంధకార** - గగన = ఆకాశము అనెడి; అరణ్య = అడవి యందు; చర = తిరుగుతున్న; అంధకార = చీకటి అనెడి; **గజముంగాలాహ్వాయ** - గజమున్ = ఏనుగును; కాల = కాలము అని; ఆహ్వాయ = పిలువబడెడి; **వ్యాధుఁడచ్చ్యుగఁబట్టంగమకించి** - వ్యాధుడు = వేటగాడు, బోయవాడు; అచ్చ్యుగన్ = తప్పక; పట్టన్ = పట్టుకొనుట; గమకించి = మొదలెట్టి; **మచ్చిడుటకై** - మచ్చి = ప్రలోభము, ఎర; ఇడుట = పెట్టుట; కై = కోసము; **చూతాంకుర** - చూత = మామిడి; అంకుర = చిగుళ్ళ; **శ్రేణిచేనొగిఁగల్పించిన** - శ్రేణి = సమూహము; చేన్ = చేత; కల్పించిన = ఏర్పరచిన; **కందుకంబనఁగ** - కందుకంబు = బంతి; అనగన్ = అన్నట్లుగా; **సూర్యుండంత** - సూర్యుండు = సూర్యుడు;

అంత = అప్పుడు; **వీక్షింపఁగాఁదగె** - వీక్షింపగాన్ = చూచుటకు; తగెన్ = తగి యుండెను; **మందప్రభతోడఁబశ్చిమ** - మంద = తక్కువ; ప్రభ = ప్రకాశము; తోడన్ = తోటి; పశ్చిమ = పడమర; **మహాధాత్రీధరేంద్రంబునన్** - మహా = గొప్ప; కొండమీద {ధాత్రీధరము - భూమిని ధరించునది, పర్వతము}

10.1-1291-క.| **తరుణుఁడగు** - తరుణుఁడు = లేతవయసు కలవాడు; అగు = ఐన; శీతకిరణుని = చంద్రుని {శీతకిరణుని - చల్లని కిరణములు కలవాడు, చంద్రుడు}; మరిగి = వలచినది; ఐ = అయ్యి; **వియల్లక్ష్మి** - వియత్ = ఆకాశము అనెడి; లక్ష్మీ = దేవి, స్త్రీ; **తన్ను మాని** - తన్ను = తనను; మాని = విడిచిపెట్టి; **ముదుకఁడున్** - ముదుకడున్ = వయసుమీరినవాడు; **ఖరకరుఁడుననుచుఁద్రొబ్బిన** - ఖరకరుడు = సూర్యుడు {ఖరకరుడు - ఖర (తీక్షణమైన) కరుడు (కిరణములు కలవాడు) , సూర్యుడు}; అనుచున్ = అని; ద్రొబ్బిన = పడదోసిన; కరణిన్ = విధముగా; రవి = సూర్యుడు; పశ్చిమాద్రి = పడమటికొండ; **కడఁగ్రుంకె** - కడన్ = వద్ద; క్రుంకెన్ = అస్తమించెను; నృపా = రాజా.

10.1-1292-ఆ.| **కళలుగలుగుఁగాక** - కళలు = షోడశకళలు, శోభలు; కలుగుగాక = ఉంటేఉండనిమ్ము; కమల = లక్ష్మీదేవి; **తోడగుగాక** - తోడు = తోడబుట్టువు; అగుగాక = అయితే అయ్యుండనిమ్ము; శివుని = పరమేశ్వరుని; **మౌళిమీఁదఁజేరుఁగాక** - మౌళి = శిఖ; మీదన్ = పైకి; చేరుగాక = ఎక్కిఉంటే ఉండనిమ్ము; **యన్యునొల్లఁదపనుఁడైన** - అన్యున్ = ఇతరుని; ఒల్లన్ = అంగీకరించను; తపనుడు = తపింపజేయువాడు; ఐనన్ = అయినప్పటికి; **మత్పతి** - మత్ = నా యొక్క; పతి = భర్త; **యని** - అని = అనుచు; సాధ్వి = పతివ్రత; **భంగిఁగమలజాతి** - భంగిన్ = వలె; కమలజాతి = కమలములసమూహము; **మొగిడె** - మొగిడెన్ = ముడుచుకొనెను.

10.1-1293-క.| సుందర = అందమైన; **సాయంసంధ్యావందన** - సాయన్ = సాయంకాలపు; సంధ్యావందన = సంధ్యావందనముచేయు; **విప్రార్ఘ్యతోయవజ్రహతోద్యన్మందేహాసుర** - విప్ర = బ్రాహ్మణునిచేవిడువబడిన; అర్ఘ్య = అర్ఘ్యపు; తోయ = జలములనెడి; వజ్ర = వజ్రాయుధముచేత; హత = చంపబడుటచేత; ఉద్యత్ = పుట్టుచున్న; మందేహ = మందేహులనెడి; అసుర = రాక్షసుల యొక్క; **రక్తస్యందము** - రక్త = నెత్తుటి; స్యందము = స్రావము; **క్రియఁగెంపు** - క్రియన్ = వలె; కెంపు = ఎరుపురంగుచేత; **సొంపెసఁగెనపరదిశన్** - సొంపు = చక్కదనము; ఎసగెన్ = అతిశయించెను; అపర = పడమటి; దిశన్ = దిక్కునందు.

10.1-1294-ఆ.| **భూమినిండి** - భూమిన్ = భూలోకమంతా; నిండి = నిండిపోయి; **మింటఁబూర్ణమై** - మింటన్ = ఆకాశము అంతటను; పూర్ణము = నిండిపోయినది; ఐ = అయ్యి; కర్కట = కర్కాటక, ఎండ్రకాయలు; మకర = మకర, మొసళ్ళ; **మీనరాశి** - మీన = మీన, చేపల; రాశి = నక్షత్రరాశుల, గుంపులచే; **మహితమైన** - మహితము = గొప్పదనముకలది; ఐన = అయినట్టి; హరి = విష్ణుమూర్తి; **యశస్సుధాబ్ధి** - యశస్సు = కీర్తి; సుధాబ్ధి = పాలసముద్రము; **యందుల** - అందుల = లోని; **తుంపురులనఁగఁజుక్కలొప్పెనాకసమున** - తుంపురులు = నీటిబిందువులు; అనగన్ = అన్నట్లుగా; చుక్కల్ = నక్షత్రములు; ఒప్పెన్ = చక్కగనున్నవి; ఆకసమునన్ = ఆకాశమునందు;

10.1-1295-క.| **ఎల్లదిశలు** - ఎల్ల = అన్ని; దిశలున్ = దిక్కులందు; నిండిన = నిండినట్టి; శ్రీవల్లభు = విష్ణుదేవుని {శ్రీవల్లభుడు - లక్ష్మీదేవి భర్త , విష్ణువు}; **గుణమహిమ** - గుణ = గొప్పగుణముల; మహిమన్ = మహత్వమును; **బ్రహ్మవాసించుటకై** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; వాసించుట = పరిమళింపజేయుట; కై = కోసము; చల్లిన = చల్లినట్టి; **మృగమదమనఁగా** - మృగమదము = కస్తూరి; అనగా = అన్నట్లుగా; **వెల్లివిరిసెఁదమము** - వెల్లివిరిసెన్ = దట్టముగావ్యాపించెను; తమము = చీకటి; **గగనవీధులనెల్లన్** - గగన = ఆకాశపు; వీధులన్ = మార్గములందు; ఎల్లన్ = అంతటను.

10.1-1296-క.| ఆ = ఆ యొక్క; **చీఁకటి** - చీకటి = చీకట్లు; **వెనుదగిలినఁబ్రాచీదిశనుండి** - వెనుదగిలినన్ = వెంబడించి తరుమగా; ప్రాచీ = తూర్పు; దిశ = దిక్కు; నుండి = నుండి; **గంతుపరువున** - గంతు = గంతులతోకూడిన; పరువునన్ = పరుగుతో; రవి = సూర్యుడు; భర్మాచలము = మేరుపర్వతపు {భర్మాచలము - బంగారుకొండ, మేరుపర్వతము}; **మలఁకత్రోవను** - మలకత్రోవను = వంకరదారిలో; **వేచనియెంగాక** - వేచనియెన్ = తొందరగా వెళ్ళిపోయెను; కాక = అలాకానిచో; నిలిచి = ఆగి; **విఱుఁగకయున్నే** - విఱుగక = ఓడిపోకుండ; ఉన్నే = ఉండునా.

10.1-1297-ఉ.| **మీకును** - మీ = మీ; కును = కు; వైరి = శత్రువు; **యెప్పుడును** - ఎప్పుడును = ఎల్లప్పుడు; **మిక్కలి** - మిక్కలి = చాలా ఎక్కువగా; **మాకును** - మా = మా; కును = కు; వైరి = శత్రువు; రాజు = చంద్రుడు; **దోషాకరుఁడింకవచ్చు** - దోషాకరుడు = చంద్రుడు {దోషాకరుడు - దోషవర్తనకు అనుకూలమైన రాత్రిని కలిగించువాడు, చంద్రుడు}; ఇంక = ఇక; వచ్చున్ = ఉదయించును; జలజాతములార = ఓ కమలములు; మదీయ = నా యొక్క; **బాలురంజేకొనుఁడంచు** - బాలురన్ = పిల్లలను; చేకొనుడు = తీసుకోండి; అంచున్ = అని; **బాలకులఁజీఁకటి** - బాలకులన్ = పిల్లలను; చీకటిన్ = చీకట్లలో; **దాఁచిన** - దాచిన్ = దాచిన; **భంగిఁజిక్కిరా** - భంగిన్ = విధముగా; చిక్కిరి = చిక్కుకొనిరి; ఆ = ఆ యొక్క; రాక = నిండుపున్నమి; **వసించెఁదుమ్మెదలు** - వసించె = ఉన్నవి; తుమ్మెదలు = తుమ్మెదలు; రాత్రి = రాత్రి; **సరోరుహకుట్మంబులన్** - సరోరుహ = తామరపూల; కుట్మంబులన్ = మొగ్గల యందు.

10.1-1298-సీ.| **ప్రాచీదిశాంగనా** - ప్రాచీ = తూర్పు; దిశా = దిక్కు అనెడి; అంగనా = స్త్రీ యొక్క; ఫాలతలంబున = నుదుటి యందు; దీపించు = ప్రకాశించునట్టి; **సింధూరతిలకమనఁగ** - సింధూర = సింధూరపు; తిలకము = బొట్టు; అనగన్ = అన్నట్లుగా; దర్పించి = గర్వించి; విరహుల = ప్రియ ఎడబాటుగలవారి; **ధైర్యవల్లులు** - ధైర్య = ధైర్యము అనెడి; వల్లులు = తీగలు; **త్రెంప** - త్రెంపన్ = తెంపివేయుటకు; **దర్పకుండెత్తినదాత్రమనఁగ** - దర్పకుండు = మన్మథుడు; ఎత్తిన = చేతిలోపట్టుకొన్న; దాత్రము = కొడవలి; అనగన్ = అన్నట్లుగా; నలిగి = కోపించి; **కాలకిరాతుఁడంధకారమృగంబు** - కాల = కాలము అనెడి ; కిరాతుడు = వేటగాడు; అంధకార = అంధకారము అనెడి; మృగంబు = మృగమును; **ఖండింప** - ఖండింపన్ = నరకుటకు; మెఱయించు = ఝుళిపించుతున్న; **ఖడ్గమనఁగ** - ఖడ్గము = కత్తి; అనగన్ = అనగా; **గగనతమాలవృక్షము** - గగన = ఆకాశము అనెడి; తమాల = చీకటి; వృక్షము = మాను; **తూర్పుకొమ్మను** - తూర్పు =

తూర్పుదిక్కు; కొమ్మను = కొమ్మ యందు; **లలితమై** - లలితము = చక్కటివి; ఐ = అయ్యి; మెఱయు = మెరుస్తున్న; **పల్లవమనంగఁదొగలు** - పల్లవము = చిగురు; అనగన్ = అన్నట్లుగా; తొగలు = కలువలు.

10.1-1298.1-తే.| **సంతసిల్ల** - సంతసిల్లన్ = సంతోషింపగ, వికసించగా; దొంగలు = చోరులు; **భీతిల్లఁగడలి** - భీతిల్లన్ = భయపడునట్లు; కడలి = సముద్రము; మిన్నుముట్టి = మిక్కలి ఉప్పొంగి; **కడలుకొనఁగఁబొడిచె** - కడలు = గొప్ప అలలు; కొనగన్ = కలది అగునట్లు; పొడిచెన్ = ఉదయించెను; **శీతకరుఁడు** - శీతకరుడు = చంద్రుడు; **భూరిచకోరకప్రీతికరుఁడు** - భూరి = మిక్కలిగా; చకోరక = చకోరపక్షులకు; ప్రీతి = సంతోషమును; కరుడు = కలిగించువాడు; **జారభీతికరుఁడు** - జార = విటులకు; భీతిన్ = భయమును; కరుడు = కలిగించువాడు.

10.1-1299-క.| దర్పిత = విజృంభించిన; తారాధిప = చంద్రునియొక్క {తారాధిపుడు - నక్షత్రములకు భర్త, చంద్రుడు}; **పరిసర్పిత** - పరిసర్పిత = పూర్తిగా ఆవరించిన; **కిరణౌఘ** - కిరణ = కిరణముల; ఓఘ = సమూహములతో; మిళిత = కూడియున్న; **సకలదిశంబై** - సకల = ఎల్ల; దిశంబు = దిక్కులు కలది {దశదిశలు - 1తూర్పుదిక్కు 2పడమరదిక్కు 3దక్షిణముదిక్కు 4ఉత్తరముదిక్కు 5ఈశాన్యమూల 6ఆగ్నేయమూల 7నైఋతిమూల 8వాయవ్యమూల 9పైవైపు 10కిందవైపు}; ఐ = అయ్యి; **యేర్పడి** - ఏర్పడి = తయారై; కమలభవాండము = బ్రహ్మాండము {కమలభవాండము - కమలభవ (బ్రహ్మ) అండము, బ్రహ్మాండము}; కర్పూరపు = కర్పూరపు; క్రోవి = మూస; **భంగిఁగనుపట్టె** - భంగిన్ = వలె; కనుపట్టెన్ = కనబడెను; నృపా = రాజా.

10.1-1300-క.| ఆ = అట్టి; రేయి = రాత్రి; **గోపయుతులై** - గోప = గోపకులతో; యుతులు = కూడినవారు; ఐ = అయ్యి; **క్షీరాన్నముఁగుడిచి** - క్షీరాన్నమున్ = పరవాన్నమును {క్షీరాన్నము - పాలతో ఉడికించిన అన్నము, పరవాన్నము}; కుడిచి = భజించి; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; **మదిఁగంసారంభమెఱిఁగి** - మదిన్ = మనసునందు; కంస = కంసుని యొక్క; ఆరంభమున్ = ప్రయత్నములు; ఎఱిగి = తెలిసి; **యిష్టవిహారంబులనప్రమత్తులై** - ఇష్టవిహారంబులన్ = కీడాసంచారములందు; అప్రమత్తులు = జాగరూకత కలవారు; ఐ = అయ్యి; **యుండిరిటన్** - ఉండిరి = ఉన్నారు; ఇటన్ = ఇక్కడ.

10.1-1301-క.| తన = అతని యొక్క; **పురికి** - పురి = పట్టణమున; కిన్ = కు; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; చనుదెంచి = వచ్చి; **నిజానుచరులఁజంపుటయు** - నిజ = తన యొక్క ; అనుచరులన్ = సేవకులను; చంపుటయున్ = సంహరించుటను; **మహాధనువుఁగదిసి** - మహా = గొప్ప; ధనువున్ = విల్లును; కదిసి = చేరి; విఱుచుటయును = విరగొట్టుట; విని = వదలి; **కంసుఁడు** - కంసుడు = కంసుడు; **నిద్రలేక** - నిద్ర = నిద్ర; లేక = పట్టక; విహ్వలమతి = మతిస్థిమితము లేనివాడు; **యై** - ఐ = అయ్యి.

10.1-1302-సీ.| **కర్ణరంధ్రములు** - కర్ణ = చెవుల; రంధ్రములు = కన్నములు; **చేఁగప్పిన** - చేన్ = చేతితో; కప్పినన్ = కప్పినచో; లోపలి = లోపలుండెడి; ప్రాణ = ప్రాణవాయుసంచారపు; ఘోషము = ధ్వని; **వినఁబడక** - వినబడక = వినిపించకుండగ;

డించెదోయాదికములందుఁదొంగిచూచుచునుండ - డిందెన్ = అణగిపోయెను; తోయ = నీళ్ళు; ఆదికముల = మున్నగువాని; అందున్ = లోకి; తొంగి = వంగి; చూచునుండన్ = చూస్తుంటే; తలగానరాదయ్యెఁదనువుమీఁదఁగరశాఖ - తల = శిరస్సు; కానరాదు = కనబడకపోవుట; అయ్యెన్ = జరిగినది; తనువు = దేహము; మీదన్ = పైన; కరశాఖ = చేతివేలు; నాసికాగ్రంబుపైనిడి - నాసిక = ముక్కు; అగ్రంబు = కొన; పైన్ = మీద; ఇడి = పెట్టి; చూడ - చూడన్ = చూడగా; గ్రహతారకలు - గ్రహ = గ్రహములు; తారకలు = నక్షత్రములు; రెంటఁగానఁబడియె - రెంటన్ = రెండేసిగా; కానబడియెన్ = కనుపించెను; వెలుఁగున - వెలుగునన్ = ఎండలో; నిలుచుండి = నిలబడి; వీక్షింపఁగా - వీక్షింపగా = చూడగా; మేని = దేహము యొక్క; నీడ = నీడ; సరంధ్రమై - సరంధ్రము = రంధ్రము కలది; ఐ = అయ్యి; నేలఁదోఁచెనడుగుజాడ - నేలన్ = నేలపై, మట్టిలో; అడుగు = అడుగువేసిన; జాడ = ఆనమాలు.

10.1-1302.1-ఆ.| దృష్టమౌట - దృష్టము = కనబడినది; ఔట = అగుట; లేదయ్యెనుదరువులెల్ల - లేదు = లేకపోవుట; అయ్యెనున్ = జరిగెను; తరువులు = చెట్లు; ఎల్లను = అన్ని; హేమతరువులగుచు - హేమ = బంగారపు; తరువులు = చెట్లు; అగుచున్ = ఔతున్నట్లు; మెఱయుచుండెఁగాలమృత్యువు - మెఱయుచుండెన్ = ప్రకాశించుచుండెను; కాల = సమయము; మృత్యువు = చనిపోవుటకు; డగ్గఱ - డగ్గఱన్ = సమీపించగా; బుద్ధి = మనసు; యెల్లఁగలఁగె - ఎల్లన్ = అంత; కలగెన్ = కలతచెందెను; భోజపతికి - భోజపతి = కంసున; కిన్ = కు.

10.1-1303-క.| గరళముఁదినుటయుఁబ్రేతముబరిరంభించుటయు - గరళము = విషము; తినుటయున్ = తిన్నట్లుగను; ప్రేతమున్ = శవముతో; పరిరంభించుటయున్ = ఆలింగనముచేసికొన్నట్లు; నగ్నభావుఁడవుటయున్ - నగ్నభావుడు = దిగంబరుడు; అవుటయున్ = అగుట; శిరమునఁదైలము - శిరమునన్ = తలపై; తైలము = నూనె; పడుటయు - పడుటయున్ = పడినట్లు; ఖరపతినెక్కుటయునతఁడు - ఖరపతిన్ = గాడిదరాజును; ఎక్కుటయున్ = ఎక్కినట్లు; అతడు = అతను; కలలోఁగనియెన్ - కల = స్వప్నము; లోన్ = అందు; కనియెన్ = చూసెను.

10.1-1304-వ.| మఱియు - మఱియున్ = అంతే కాక; రక్తకుసుమమాలికాధరుండై - రక్త = ఎర్రని; కుసుమ = పూల; మాలికా = మాలలను; ధరుండు = ధరించినవాడు; ఐ = అయ్యి; యొక్కరుండునునెక్కడేనియుం జనుచున్నవాఁడ నని - ఒక్కరుండును = ఒంటరిగా; ఎక్కడేనియున్ = ఎక్కడకో; చనుచున్నవాడను = పోవుతున్నాను; అని = అని; కలఁగాంచి - కలన్ = స్వప్నములో; కాంచి = చూసి; మరణహేతుకభీతింజింతాక్రాంతుండై - మరణ = చావును; హేతుక = చూచకములనెడి; భీతిన్ = భయముతో; చింతా = విచారముతో; ఆక్రాంతుండు = ఆక్రమింపబడినవాడు; ఐ = అయ్యి; నిద్రఁజెందక - నిద్రన్ = నిద్ర; చెందకన్ = పొలేక; వేగించుచున్న = తపింపజేయుచున్న; సమయంబున = సమయమునందు.

10.1-1305-క.| అరుణ = ఉదయభానుడు అనెడి; హరినఖరవిదళిత - హరి = సింహము యొక్క; నఖర = గోళ్ళచేత; విదళిత = చీల్చబడిన; గురుతిమిరేభేంద్రకుంభకూట - గురు = గొప్ప; తిమిర = చీకటి అనెడి; ఇభ = ఏనుగు; ఇంద్ర =

శ్రేష్ఠము యొక్క; కుంభ = కుంభస్థలము అనెడి; కూట = శిఖరముల యందుండి; వినిర్ముక్త = రాలుతున్న; రుధిర = నెత్తురోడుతున్న; మౌక్తికముల = ముత్యాల; క్రియ - క్రియన్ = వలె; సురపతిదిశఁగెంపుతోడి - సురపతిదిశన్ = తూర్పుదిక్కువైపు; కెంపు = ఎరుపు; తోటి = తోటి; చుక్కలు = నక్షత్రములు; మెఱసెన్ = ప్రకాశించినవి.

10.1-1306-సీ.| పౌలోమి = శచీదేవి {పౌలోమి - పులోముని కుమార్తె , శచీదేవి}; తన = ఆమె యొక్క; బాలుపాన్పుపైఁగనుపట్టఁబన్నిన - బాలు = పిల్లవాని; పాన్పు = పక్క, మంచము; పైన్ = మీద; కనుపట్టన్ = కనబడునట్లుగా; పన్నిన = ఏర్పరచిన; పవడంపు = పగడపు; బంతి = చెండు; యననఁగనాయురర్థముల - అనగన్ = అన్నట్లుగ; ఆయుస్ = ఆయుష్షు అనెడి; అర్థముల = సంపదల; వ్యయంబులొత్తులి - వ్యయంబులు = తరుగుదలలను, క్షయములను; ఒత్తిలి = నొక్కి; చాటు = చెప్పెడి; కాలశాంఖికు = సమయసూచకుని {కాలశాంఖికుడు - సమయము తెలుపుటకై చాటింపు వేయువాడు, సమయసూచకుడు}; చేతి = చేతిలోని; ఘంట = గంట; యనఁగ - అనగన్ = అన్నట్లుగ; ఘనజంతు - ఘన = అనేకమైన; జంతు = జంతువుల యొక్క; జీవితకాలరాసుల - జీవితకాల = ఆయుష్షుల; రాసుల = సమూహములను; విధిగొల్వనెత్తిన - విధి = బ్రహ్మదేవుడు; కొల్వ = కొలచుటకు; ఎత్తిన = ఏర్పచిన; హేమకుంభమనఁగఁబశ్చిమదిక్కాంత - హేమ = బంగారపు; కుంభము = కుండ; అనగన్ = అన్నట్లుగ; పశ్చిమ = పడమటి; దిక్కు = దిక్కు అనెడి; కాంత = స్త్రీ; పరఁగఁగైసేయుచో - పరగన్ = చక్కగా; కైసేయుచోన్ = అలంకరించుకొనుచు; ముందరనిడుకొన్న - ముందరన్ = ఎదురుగా; ఇడుకొన్న = ఉంచుకొన్న; ముకురమనఁగఁగోకతాపోపశమ - ముకురము = అద్దము; అనగన్ = అన్నట్లుగ; కోక = చక్రవాకముల; తాప = తాపమును; ఉపశమ = తగ్గించెడి.

10.1-1306.1-తే.| దివ్యఘుటిక - దివ్య = మహత్తరమైన; ఘుటిక = మాత్ర, గుళిక; యనఁగఁబద్మినీకాంత - అనగన్ = అన్నట్లుగ; పద్మినీ = తామరతీగ అనెడి; కాంత = స్త్రీల యొక్క; నోములఫలమనంగ - నోముల = నోములు నోచుటవలన; ఫలము = కలిగిన ఫలితము; అనంగన్ = అన్నట్లుగా; మూడుమూర్తుల = త్రిమూర్తుల {త్రిమూర్తులు - 1బ్రహ్మ 2విష్ణు 3మహేశ్వరుడు}; సారంపు = సత్తచే చేయబడిన; ముద్ద = ముద్ద; యనఁగ - అనగన్ = అన్నట్లుగ; మిహిరమండలముదయాద్రిమీఁదనొప్పె - మిహిర = సూర్య; మండలము = గోళము, బింబము; ఉదయ = తూర్పు; అద్రి = కొండ; మీదన్ = పైన; ఒప్పెన్ = చక్కగనుండెను.

10.1-1307-క.| వచ్చెంజల్లని - వచ్చెన్ = వచ్చినవి; చల్లని = చల్లటి; గాడ్పులు = గాలులు; విచ్చెంగమలములుదమము - విచ్చెన్ = వికసించినవి; కమలములు = తామరలు; తమము = చీకట్లు; విరిసి = విడిపోయి; బిలంబుల్ = గుహలలో; చొచ్చెంబద్మమరందము - చొచ్చెన్ = దూరినవి; పద్మ = తామరల; మరందమున్ = మకరందమును; మెచ్చెందుమ్మెదలుగ్రోలి - మెచ్చెన్ = బాగుందనగా; తుమ్మెదలు = తుమ్మెదలు; క్రోలి = తాగి; మిహిరుఁడు - మిహిరుడు = సూర్యుడు; పొడమన్ = ఉదయించగా.

10.1-1308-క.| సంకాశితోదయాచల - సంకాశిత = చక్కగాప్రకాశించెడి; ఉదయా = తూర్పు; అచల = కొండ యందలి; పంకజసఖ = సూర్యుని {పంకజసఖుడు - పంకజ (పద్మములు) సఖుడు (స్నేహితుడు) , సూర్యుడు}; కిరణరాగ - కిరణ = కిరణముల యొక్క ; రాగ = ఎరుపుచేత; పరిపూర్ణంబై - పరిపూర్ణంబు = బాగానిండినది; ఐ = అయ్యి; పంకేరుహగర్భాండము = బ్రహ్మాండము {పంకేరుహగర్భాండము - పంకేరుహగర్భ (పద్మమునందు పుట్టినవాని , బ్రహ్మ) అండము, బ్రహ్మాండము}; కుంకుమసలిలంబు - కుంకుమ = కుంకుమకలిపిన; సలిలంబు = నీళ్ళు; క్రోవి = బుడ్డి; కొమరుననొప్పెన్ - కొమరున్ = వలె; ఒప్పెన్ = అందముగా ఉండెను.

10.1-1309-వ.| తదనంతరంబ = ఆ తరువాత.

10.1-1310-సీ.| పాషాణ = రాళ్ళు; వల్మీక = పుట్టలు; పంకాది - పంక = బురద; ఆది = మున్నగునవి; రహితంబు = లేనిది; మృదుల = మెత్తనైన; కాంచన = బంగారము; నిభ = లాంటి; మృణ్మయంబుగమనీయ - మృత్ = మట్టితో; మయంబు = నిండియున్నది; కమనీయ = మనోజ్ఞమైన; కస్తూరికాజలసిక్తంబు - కస్తూరికా = కస్తూరికలుపిన; జల = నీళ్ళచేత; సిక్తంబు = తడపబడినది; బద్ధచందన - బద్ధ = కట్టబడిన; చందన = మంచిగంధము; దారు = మ్రాకులచేత; పరివృతంబు = చుట్టును కలది; మహనీయ = గొప్ప; కుసుమదామ - కుసుమ = పూల; దామ = దండలు; ధ్వజ = స్తంభములు, జండాలు; తోరణ = తోరణములుచేత {తోరణము - అలంకరణార్థమై మామిడాకులు మున్నగువానిచే వరుసలుగా కట్టబడిన తాడు }; మండితోన్నత - మండిత = అలంకరింపబడిన; ఉన్నత = ఎత్తైన; మంచమధ్యమంబు - మంచ = మంచెలు, రంగస్థలము; మధ్యంబున్ = మధ్యన కలది; బ్రాహ్మణ = బ్రహ్మణులు; క్షత్రాది - క్షత్ర = రాజులు; ఆది = మున్నగు; పౌరకోలాహలంబశ్రాంత - పౌర = పురజనుల; కోలాహలంబు = కలకలధ్వని కలది; అశ్రాంత = ఎడతెగని; తూర్యత్రయాంచితంబు - తూర్యత్రయ = తూర్యత్రయములచే {తూర్యత్రయము - 1నాట్యము 2గీతము 3వాద్యములు అనెడి మూడు, 1తంత్రి 2చర్మ 3ఊదెడి రకముల వాద్యములు}; అంచితంబు = చక్కగానున్నది.

10.1-1310.1-ఆ.| నిర్మలంబు = పరిశుద్ధమైనది; సమము = సమతలముగానున్నది {సమతలము - మిట్టపల్లములు లేని ప్రదేశము}; నిష్కంటకంబునై - నిష్కంటకంబున్ = ముళ్ళులేనిది; ఐ = అయ్యి; పుణ్యపురుషు - పుణ్య = పుణ్యాత్ముడైన; పురుషున్ = మనుష్యుని; మనముఁబోలి - మనమున్ = మనసు; పోలి = సరిపోలి; కంససైన్యతుంగమగుచు - కంస = కంసుని యొక్క; సైన్య = సేనచేత; తుంగము = శ్రేష్ఠమైనది; అగుచున్ = అగుచు; సంతుష్టలోకాంతరంగమైన - సంతుష్ట = సంతోషించిన; లోక = జనుల యొక్క; అంతరంగము = మనసులు కలది; ఐన = అయిన; మల్లరంగమొప్పె - మల్ల = మల్లయుద్ధ; రంగము = రంగస్థలము; ఒప్పె = చక్కగా ఉన్నది.

10.1-1311-క.| ఆ = అట్టి; మల్లరంగపరిసరభూమిస్థిత - మల్ల = మల్లయుద్ధ; రంగ = రంగస్థలమునకు; పరిసర = సమీపమునన్నున్న; భూమి = నేలపై; స్థిత = వేయబడిన; మంచమందు - మంచము = ఆసనము; అందున్ = మీద; భోజేంద్రుఁడు - భోజేంద్రుడు = కంసమహారాజు {భోజేంద్రుడు - భోజవంశపు ప్రభువు, కంసుడు}; మాన్యామాత్య - మాన్య =

పూజ్యులు {మాన్యుడు - మన్నింపదగినవాడు, పూజ్యుడు}; అమాత్య = మంత్రులుతో {అమాత్యుడు - మంత్రముతో (ఆలోచనతో) కూడియుండువాడు, మంత్రి}; సంయుతుండై - సంయుతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; భూమీశులుగొలువనుండెబొక్కుచునధిపా - భూమీశులు = రాజులు {భూమీశుడు - భూమి (రాజ్యము)నకు ఈశుడు, రాజు}; కొలువన్ = సేవించుచుండగా; ఉండెన్ = ఉండెను; పొక్కుచున్ = తపించుచు.

10.1-1312-మ.| సకలాంభోనిధిమేఖలావహనముంజాలించి - సకల = సమస్తమైన; అంభోనిధిమేఖలా = భూమండలము యొక్క {అంభోనిధిమేఖల - సముద్రములు మొలనూలుగా కలది , భూమండలము}; - వహనమున్ = మోయుటను; చాలించి = ఆపి; యేతెంచు - ఏతెంచు = వచ్చెడి; నాగ = దిగ్గజములు; కులాగంబుల = కులపర్వతముల; భంగినొప్పుచుఁదగంగైసేసి - భంగిన్ = వలె; ఒప్పుచున్ = చక్కగానుండి; తగన్ = తగినట్లు; కైసేసి = అలంకరించుకొని; చాణూర = చాణూరుడు; ముష్టిక = ముష్టికుడు; కూటుల్ = కూటుడులు; చలకోసలుల్ - చల = చలుడు; కోసలుల్ = కోసలుడులు అను; గురువులన్ = ఆచార్యులను; సేవించుచున్ = కొలుచుచు; రంగధాత్రికిసేతెంచిరి - రంగ = మల్లయుద్ధ; ధాత్రి = క్షేత్రమున; కిన్ = కు; ఏతెంచిరి = వచ్చిరి; తూర్యఘోషములనుద్రేకంబనేకంబుగన్ - తూర్య = వాద్యముల యొక్క; ఘోషములన్ = ధ్వనులచేత; ఉద్రేకంబు = ఉద్విగ్నత; అనేకంబుగన్ = మిక్కిలి హెచ్చుతుండగ.

10.1-1313-క.| నందాదులైన - నంద = నందుడు; ఆదులు = మున్నగువారు; ఐన = అయినట్టి; గోపకులందఱు - గోపకులు = యాదవులు; అందఱున్ = ఎల్లరు; చని = పోయి; కానుకలు = కానుకలను; సమర్పించి = ఇచ్చి; నృపున్ = రాజును {నృపుడు - నరులను పాలించు వాడు, రాజు}; సందర్శించి = చూసి; తదనుమతిఁజెంది - తత్ = అతని; అనుమతిన్ = అంగీకారము; చెంది = పొంది; మహామంచమున - మహా = గొప్ప; మంచమునన్ = మంచెపై, అరుగుపై; వసించిరి = కూర్చుండిరి; వరుసన్ = వరుసలుగా.

10.1-1314-వ.| అంతనా - అంతన్ = ఆ పిమ్మట; ఆ = ఆ ప్రసిద్ధులైన; రామకృష్ణులునలంకృతులై - రామ = బలరాముడు; కృష్ణులున్ = కృష్ణుడులు కూడ; అలంకృతులు = శృంగారించుకొన్నవారు; ఐ = అయ్యి; మల్లదుందుభి - మల్ల = మల్లుల; దుందుభి = భేరీ; నినదంబు = ధ్వని; విని = విని; సందర్శన = చూడవలెనని; కుతూహలంబున = వేడుకతో.

10.1-1315-క.| ఒడక = వెనుదీయక; రంగద్వారము - రంగ = రంగస్థలము యొక్క; ద్వారము = గుమ్మము; జాడంజని - జాడన్ = దారమ్మట; చని = వెళ్ళి; వారుగనిరి - వారు = వారు; కనిరి = చూసిరి; సమద = మదించిన; కువలయాపీడంబున్ = కువలయాపీడమను ఏనుగును {కువలయాపీడము - కు (భూ) వలయ (మండలమును) పీడము (భాదించునది), కంసుని ఏనుగు పేరు}; భిన్నపరాక్రీడంబుంబ్రమద - భిన్న = విరిగిన; పర = శత్రువులనెడి; ఆక్రీడంబును = ఉద్యానవనములు కలది; ప్రమద = మిక్కలి మదించుటచే; కంటకిత = ముల్లువంటిది ఐన; చూడంబున్ - చూడంబును = శిరస్సు కలది.

10.1-1316-వ.| కని = చూసి; తత్కరిపాలకశ్రేష్ఠుండైన - తత్ = ఆ యొక్క; కరిపాలక = మావటిలలో {కరిపాలకుడు - ఏనుగును పాలించువాడు, మావటి}; శ్రేష్ఠుండు = ఉత్తముడు; ఐన = అయిన; యంబష్ఠునికి - అంబష్ఠుని = అంబష్ఠుని; కిన్ = కి; మేఘనాద = ఉరుము యొక్క; గంభీర = గంభీరత కలిగిన; భాషణంబుల - భాషణంబులన్ = పలుకులతో; రిపుభీషణుండగు - రిపు = శత్రువులకు; భీషణుండు = భయముకలిగించువాడు; అగు = ఐన; హరి = కృష్ణుడు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1317-శా.| ఓరీ = ఓయీ; కుంజరపాల = మావటివాడా {కుంజరపాలుడు - కుంజరము (ఏనుగు)ను కాచువాడు , మావటి}; మా = మా; దెసకునీ - దెస = వైపున; కున్ = కు; నీ = నీ యొక్క; యుద్యన్మదేభేంద్రముంబ్రేపం బనిలేదు ద్రిప్పు - ఉద్యత్ = ఉద్వేగము కలిగిన; మద = మదపు; ఇభ = ఏనుగు; ఇంద్రమున్ = శ్రేష్ఠమును; ప్రేరేపన్ = పురికొలుపవలసిన; పనిలేదు = అవుసరములేదు; త్రిప్పు = మరలించుము; మరలంబ్రేరేపినన్ - మరలన్ = ఇంకొకసారి; ప్రేరేపినన్ = పురికొల్పినచో; నిన్ను - నిన్నున్ = నిన్ను; గంభీరోగ్రాశని - గంభీర = గంభీరమైన; ఉగ్ర = భయంకరమైన; అశని = పిడుగుపాటుతో; తుల్య = సమానమైన; ముష్టిహతులన్ - ముష్టి = పిడికిటి; హతులన్ = పోట్లతో; భేదించి = బద్దలుచేసి; నేడంతకుంజేరంబుత్తు - నేడు = ఇవాళ; అంతకున్ = యమునికి; చేరన్ = దగ్గరకుపోవునట్లు; పుత్తున్ = పంపించెదను; మహత్తర = మిక్కలి గొప్ప {మహా - మహత్తరము - మహత్తమము}; ద్విపముతో - ద్విపము = ఏనుగు; తోన్ = తోటి; సిద్ధంబు = ప్రసిద్ధముగ; యుద్ధంబునన్ = యుద్ధమునందు.

10.1-1318-వ.| అని = అని; పలికి = చెప్పి.

10.1-1319-మ.| మించిన = మేలిమియైన; కొప్పుఁజక్కనిడి - కొప్పున్ = జుట్టుముడిని; చక్కన్ = చక్కగా; ఇడి = పెట్టుకొని; మేలనఁబచ్చని - మేలు = బాగుంది; అనన్ = అనిపించెడి; పచ్చని = పచ్చటి పీతాంబరము; చీర = బట్టను; కాశ = గోచీకట్టుతో; బంధించి = ఎగగట్టి; లలాటకుంతలతతిన్ - లలాట = నొసటి; కుంతల = ముంగురుల; తతిన్ = సమూహమును; మరలించుచు - మరలించుచున్ = వెనుకకు తోసుకొనుచు; సంగరక్రియాచుంచుతఁబేర్చి - సంగర = యుద్ధ; క్రియా = క్రీడకు; చుంచుతన్ = బలముగా; పేర్చి = చేర్చికట్టి; బాలకుఁడు - బాలకుడు = పసివాడు, కృష్ణుడు; చూచుజనంబులుదన్ను - చూచు = చూస్తున్న; జనంబులున్ = వారు; తన్ను = అతనిని; బాపురే = బళీ; యంచునుతింప - అంచున్ = అనుచు; నుతింపన్ = స్తుతించుచుండగ; డగ్గఱియె = దగ్గరకుపోయెను; హస్తజితాగము - హస్త = తొండముచేత; జిత = జయింపబడిన; అగమున్ = కొండలు కలదానిని; గంధనాగమున్ - గంధ = మదపు; నాగమున్ = ఏనుగును.

10.1-1320-క.| అంజక = జంకకుండ; బాలకుఁడనియునుగొంజక - బాలకుడు = పిల్లవాడు; అనియునున్ = అనియైనను; కొంజకన్ = జాలిచూపక; దయమాలి = దయలేనివాడై; రాజకుంజర = రాజశ్రేష్ఠుడా; యంతన్ గుంజరమును - అంతన్ = అప్పుడు; కుంజరమును = ఏనుగును; డీకొలిపెనుగుంజరపాలకుఁడు - డీకొలిపెన్ = డీకొట్టించెను;

కుంజరపాలకుడు = మావటీడు {కుంజరపాలకుడు - ఏనుగు కావలివాడు , మావటి}; గోపకుంజరుమీఁదన్ - గోప = గోపకులలో; కుంజరు = శ్రేష్ఠుని; మీదన్ = మీదికి.

10.1-1321-వ.| మఱియునయ్యనేకపంబనేకపపాలక - మఱియున్ = అంతేకాక; ఆ = ఆ యొక్క; అనేకపంబు = ఏనుగు; అనేకపపాలక = మావటివానిచే; ప్రేరితంబై - ప్రేరితంబు = పురిగొల్పబడినది; ఐ = అయ్యి; మహావాత - మహా = గొప్ప; వాత = గాలిచేత; సంఘాత = సమూహముచేత; సముద్ధూతంబగు - సముద్ధూతంబు = ఎగురకొట్టబడినది; అగు = ఐన; విలయకాలకీలి - విలయ = ప్రళయ; కాల = సమయపు; కీలి = అగ్ని; కేళిని = వలె; బిట్టుమిట్టిపడి - బిట్టు = మిక్కలి; మిట్టిపడి = ఎగిరిపడి; మృత్యుదేవత = యముని; యెత్తునంగాలు - యెత్తునన్ = వలె; కాలు = కాలపురుషుని; పోలిక - పోలికన్ = వలె; శమను = యముని; గమనికనెదిరి - గమనికన్ = తీరున; ఎదిరి = ఎదిరించి; మదసలిల - మద = మదపు; సలిల = జలము; పరిమళలుబ్ధ - పరిమళ = సువాసనలచే; లుబ్ధ = ఆసక్తికలిగి; పరిభ్రమదదభ్ర - పరిభ్రమత్ = తిరుగుచున్న; అదభ్ర = అల్పముకాని; భ్రమర = తుమ్మెదలు అనెడి; గాయక = పాఠకుల; ఝుంకృతులహుంకృతి - ఝుంకృతులన్ = ఝుంకారరూపమైన; హుంకృతి = హుంకారము; నొంపు = చక్కదనము; సంపాదింపంగులకుంభినీధర - సంపాదింపన్ = కలుగజేయగా; కులకుంభినీధర = కులపర్వతముల; గుహాకుంభ - గుహా = బిలములనెడి; కుంభ = కుండయందు; గుంభనంబుగ - గుంభనంబుగన్ = నిండిపోవునట్లుగా; ఘీంకరించి = గీకపెట్టి; రోషభీషణ - రోష = కోపముచే; భీషణ = భయంకరమైన; శేషభోగిభోగ - శేష = ఆదిశేషుడనెడి; భోగి = సర్పము యొక్క; భోగ = దేహమువలె; భయంకరంబగు - భయంకరంబు = వెరపుపుట్టించెడిది; అగు = ఐన; కరంబున - కరంబునన్ = తొండముచేత; శౌరింజీరి - శౌరిన్ = కృష్ణుని {శౌరి - శూరుని సంతతివాడు , కృష్ణుడు}; చీరి = తాకి; చీరికింగొనక = లక్ష్యపెట్టకుండ; పట్టఁ - పట్టన్ = పట్టుకొనగా; నందుపట్టి - నందుపట్టిన్ = కృష్ణుని {నందుపట్టి - నందుని పుత్రుడు, కృష్ణుడు}; యట్టిట్టు - అట్టిట్టున్ = అటునిటు; గెంటి = తోసి; విధుంతుద = రాహువు యొక్క; వదన = నోరు అనెడి; గహ్వరంబువలన - గహ్వరంబు = గుహ; వలన = నుండి; విడివడి = విడిపించుకొని; యుఱుకు - ఉఱుక = గెంతెడి; తరణి = సూర్యుని {తరణి - చీకటినుండి తరింపజేయువాడు, సూర్యుడు}; కరణి - కరణిన్ = వలె; దర్పించి = అహంకరించి; కుప్పించి = గెంతి; పాదమధ్యంబునకునసాధ్యుండై - పాద = కాళ్ళ; మధ్యంబున్ = నడిమి; కున్ = కి; అసాధ్యుండు = అందనివాడు; ఐ = అయ్యి; దూఁటి - దూటి = దూరి; దాఁటి - దాటి = దూకి; మాటుపడినం - మాటుపడినన్ = దాగికొనగ; సింధురంబుగ్రోధబంధురంబై - సింధురంబు = ఏనుగు; క్రోధ = కోపముచే; బంధురంబు = అతిశయించినది; ఐ = అయ్యి; మహార్ణవమధ్య - మహా = మహా; అర్ణవ = సముద్రము; మధ్యన్ = నడిమి యందు; మంథాయమాన = కవ్వముగా చేయబడిన; మంథరమహీధరంబు - మంథర = మంథర; మహీధరంబు = పర్వతము {మహీధరము - మహిని ధరించునది, పర్వతము}; కైవడి - కైవడిన్ = వలె; జిఱజిఱందిరిగి - జిఱజిఱన్ = గిరగిర; తిరిగి = తిరిగి; కానక = చూడలేక; భయానకంబై - భయానకంబు = భీకరమైనది; ఐ = అయ్యి; కాలివెరవునంగని - కాలి = కాలికి; వెరవునన్ = వెనుక; కని = చూసి; పొంగి = ఉప్పొంగి; చెంగటంబ్రళయదండి - చెంగటన్ = సమీపమునందు; ప్రళయ = ప్రళయకాలమునందలి; దండి = యముని యొక్క; దండ = దండమువలె; ప్రశస్తంబగు - ప్రశస్తంబు = గొప్పది; అగు = ఐన; హస్తంబువంచి - హస్తంబున్ =

తొండమును; వంచి = వంచేసి; వంచించి = ఏమార్చి; చుట్టిపట్టి = ఒడిసిపట్టుకొని; పడవేయం - పడవేయన్ = పడేయుటకు; గమకించినంజలింపక - గమకించినన్ = సిద్ధపడగ; చలింపకన్ = బెదరకుండా; తెంపున - తెంపునన్ = తెగువతో; హరి = కృష్ణుడు; కరి = ఏనుగు; పిఱిందికుఱికి - పిఱింది = వెనుక; కున్ = కి; ఉఱికి = దూకి; మహారాహు - మహా = గొప్ప; రాహు = రాహువు అనెడి పాము; వాలవల్లికాకర్షణోదీర్ణుండగు - వాల = తోక అనెడి; వల్లికా = తీగను; ఆకర్షణా = పట్టిలాగుట యందు; ఉదీర్ణుండు = అధికుడు; అగు = ఐన; సుపర్ణు = గరుత్మంతుని; తెఱంగుననెగిరి - తెఱంగునన్ = వలె; ఎగిరి = గెంతి; శుండాలంబు = ఏనుగు {శుండాలము - తొండముతో నీరు గ్రహించునది , ఏనుగు}; వాలంబు = తోకను; లీలంగేలనొడిసిపట్టి - లీలన్ = విలాసముగా; కేలన్ = చేతితో; ఒడిసి = ఒడుపుగా; పట్టి = పట్టుకొని; జళిపించి = కుదిపి; పంచవింశతి = ఇరవైయైదు (25); బాణాసనప్రమాణదూరంబున - బాణాసన = విల్లుల; ప్రమాణ = పొడుగు; దూరంబునన్ = దూరమునకు; జిఱజిఱంద్రిప్పి - జిఱజిఱన్ = గిరగిర; త్రిప్పి = తిప్పి; వైవనవ్వారణంబు - వైవన్ = విసిరివేయగా; ఆ = ఆ యొక్క; వారణంబు = ఏనుగు {వారణము - శత్రువు బలమును వారించునది , ఏనుగు}; దుర్నివారణంబై - దుర్నివారణంబు = నివారింపరానిది; ఐ = అయ్యి; రణంబునకోహటింపక - రణంబున్ = యుద్ధమున; కున్ = కు; ఓహటింపక = వెనుదీయకుండా; సవ్యాపసవ్య - సవ్యఅపసవ్య = కుడియెడమల; పరిభ్రమణంబులనవక్రంబై - పరిభ్రమణంబులు = తిరుగుటలందు; అవక్రంబు = తిరుగులేనివి; ఐ = కాగ; కవిసిననపసవ్యసవ్యక్రమణంబులఁదప్పించి - కవిసినన్ = ఆక్రమింపగా; అపసవ్యసవ్య = ఎడమకుడియందు; క్రమణంబులన్ = దాటుటచే; తప్పించి = తప్పించుకొని; ఱొప్పి = అదలించి; కుప్పించి = దూకి; యెదుర్కొని - ఎదుర్కొని = ఎదిరించి; కర్కశుండై - కర్కశుండు = కఠినత్వము కలవాడు; ఐ = అయ్యి; మేచకాచలతుంగ - మేచక = నల్లని; అచల = కొండ యొక్క; తుంగ = పెద్దదైన; శృంగ = శిఖరము; నిభంబగు - నిభంబు = వంటిది; అగు = ఐన; కుంభికుంభంబు - కుంభి = ఏనుగు యొక్క {కుంభి - కుంభస్థలము కలది , ఏనుగు}; కుంభంబు = కుంభస్థలమును; చక్కటి = సరిగా; వ్రక్కలై - వ్రక్కలు = ముక్కలు; ఐ = అయిపోయి; చెక్కులెగయ - చెక్కులు = ముక్కలు; ఎగయన్ = లేవగా; దురంత = మేరలేని; కల్పాంత = ప్రళయకాలపు; జీమూత = మేఘములందు; ప్రభూత = పుట్టిన; నిర్ఘాతనిష్ఠురంబగు - నిర్ఘాత = పిడుగువలె; నిష్ఠురంబు = కఠినము; అగు = ఐన; ముష్టి = పిడికిలి; సారించి = చాచిపెట్టి; యూఁచి - ఊఁచి = ఊపి; పొడిచినందద్వికీర్ణపూర్ణ - పొడిచినన్ = పొడవగా; తత్ = దానినుండి; వికీర్ణ = జారిపడి; పూర్ణ = పూర్తిగా; రక్తసిక్త - రక్త = రక్తముచేత; సిక్త = తడసిన; మౌక్తికంబులు = ముత్యములు; వసుంధరకు - వసుంధర = భూమి {వసుంధర - ధనాదికమును ధరించునది , భూమి}; కున్ = కి; సంధ్యారాగ - సంధ్యా = సంధ్యాకాలమునందలి; రాగ = ఎరుపుకాంతివలన; రక్త = ఎరుపు రంగుతో; తారకాచ్ఛన్నంబగు - తారకా = నక్షత్రములచేత; చన్నంబు = కప్పబడినది; అగు = ఐన; మిన్ను = ఆకాశము; చెన్నలవరింప - చెన్ను = అందమును; అలవరింప = అందుకొనగా; నిలువరింపక - నిలువరింపకన్ = ఆపుకొనలేక; మ్రొగ్గి = ముందుకు వంగిపోయి; మోఁకరిలి - మోకరిలి = మోకాళ్ళమీద పడిపోయి; మ్రగ్గక - మ్రగ్గకన్ = తపించిపోకుండ; దిగ్గననగ్గజంబు - దిగ్గనన్ = తటాలున; ఆ = ఆ యొక్క; దిగ్గజంబు = గొప్ప ఏనుగు; లేచి = పైకి లేచి; చూచి = చూసి; త్రోచినడచి - త్రోచి = నెట్టుకొని; నడచి = వచ్చి; సంహారసమయ - సంహార = ప్రళయ; సమయ = కాలమునందలి; సముద్ర = సముద్రముల; సంఘాత = సమూహమునందు; సంభూత = పుట్టిన; సముత్తుంగ = మిక్కలి ఎత్తైన; భంగ = అలలచేత; సంఘటితంబగు -

సంఘటితంబు = కొట్టబడినది; అగు = ఐన; కులాచలంబు = కులపర్వతముల; క్రియఁగ్రమ్మఱనమ్మహాభుజుని - క్రియన్ = వలె; క్రమ్మఱన్ = మరల; ఆ = ఆ యొక్క; మహాభుజుని = కృష్ణుని {మహాభుజుడు - గొప్ప భుజములు కలవాడు, కృష్ణుడు}; భుజాదండంబువలన - భుజా = చేయి అనెడి; దండంబు = కర్ర; వలన = వలన; ఘట్టితంబై - ఘట్టితంబు = కొట్టబడినది; ఐ = అయ్యి; కట్టలుక - కట్ట = మిక్కిలి; అలుకన్ = కోపముతో; ముట్టి = తాకి, కదిసి; నెట్టి = తోసి; ఢీకొని = ఢీకొని; ముమ్మరమ్ముగఁగొమ్ములంజిమ్మిననమ్మేటి - ముమ్మరమ్ముగన్ = అధికముగా; కొమ్ములన్ = దంతములతో; జిమ్మినన్ = విసిరివేయగా; ఆ = ఆ యొక్క; మేటి = శూరుడు; చేసూటి - చే = చేతి యొక్క; సూటి = గురి; మెఱసి = ప్రకాశింపజేసి; హస్తాహస్తి = హస్తముతోహస్తముపట్టు; సంగరంబునఁగరంబొప్పి - సంగరంబునన్ = యుద్ధమునందు; కరంబున్ = మిక్కలి; ఒప్పి = చక్కనై; దప్పింబడనొప్పించిననకుంఠిత - దప్పింబడన్ = బడలునట్లుగా; నొప్పించినన్ = కొట్టగా; అకుంఠిత = మొక్కవోని; కాలకంఠ = శివుని యొక్క {కాలకంఠుడు - నల్లని కంఠము కలవాడు, పరమేశ్వరుడు}; కఠోర = కరుకైన; భల్లభగ్నంబగు - భల్ల = బాణములచే; భగ్నంబు = చెడినది; అగు = ఐన; పురంబు - పురంబున్ = త్రిపురాసురులపట్టణముల; పగిది - పగిదిన్ = వలె; జలధింజటుల - జలధిన్ = సముద్రమునందు {జలధి - జలమునకునిధి, కడలి}; చటుల = ఊపేస్తున్న; ఝుంఝూనిలవికలంబగు - ఝుంఝూ = వానతో కూడిన గాలి {వాయువునందలి భేదములు - 1గోగంధనము 2వాసంతము 3చారము 4కించులుకము 5ఇరింగణము 6ఝుంఝు 7చూషకము 8వాత్య}; అనిల = గాలిచేత; వికలంబు = పగిలిపోయెడి; కలంబుకైవడినమ్మదకలభంబు - కలంబు = ఓడ; కైవడిన్ = వలె; ఆ = ఆ యొక్క; మద = మదపు; కలభంబు = ఏనుగు; బలంబుదక్కి - బలంబు = శక్తి; దక్కి = క్షీణించి; చిక్కి = నీరసించి; స్రుక్కిపడి - స్రుక్కి = తెలివితప్పి; పడి = పడిపోయి; లోభికరంబునుంబోలె - లోభి = లుబ్ధుని; కరంబునున్ = చేతుల; బోలె = వలె; దానసలిల = దానజల, మదజల; ధారావిరహితంబై - ధారా = ధారలు; విరహితంబు = లేనిది; ఐ = అయ్యి; విరహి = ఎడబాటుచెందినవారి; తలంపునుంబోలె - తలంపునున్ = భావనల; బోలె = వలె; నిరంతర = ఎడతెగని; చిత్తజాతజనక = కృష్ణుని, కోరిక {చిత్తజాతజనకుడు - చిత్తజాత (మన్మథుని) జనకుడు, కృష్ణుడు}; నిగ్రహంబై - నిగ్రహంబు = తిరస్కారముకలది {చిత్తజాతజనకము - చిత్తజాత (మన్మథుని) జనకము , కోరిక}; ఐ = అయ్యి; గ్రహణకాలంబునుబోలెఁబరాధీనఖరకరంబై - గ్రహణకాలంబునున్ = గ్రహణముపట్టుకాలము; బోలెన్ = వలె; పరాధీన = పగవారికి అధీనమైన, స్వాధీనముతప్పిన; ఖరకరంబు = సూర్యుడు కలది, గట్టి తొండము కలది {ఖరకరుడు - తీక్ష్ణమైన కిరణములు కలవాడు, సూర్యుడు}; ఐ = అయ్యి; ఖరకరోదయంబునుంబోలె - ఖరకరోదయంబునుం = సూర్యోదయమును; బోలె = వలె; భిన్న = విరిసిన, తెగిన; పుష్కరంబై - పుష్కరంబు = తామరలు కలది, తొండాగ్రము కలది; ఐ = అయ్యి; పుష్కరవైరి = చంద్రుని {పుష్కరవైరి - తామరల శత్రువు, చంద్రుడు}; విలసనంబునుంబోలెనభాసిత - విలసనంబునున్ = కాంతి; బోలెన్ = వలె; అభాసిత = వికసింపని, ప్రకాశింపని; పద్మకంబై - పద్మకంబు = పద్మములుకలది, ఏనుగు మొగమునందలి బొట్లు కలది ; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-1322-ఉ.| కాలంద్రొక్కి - కాలన్ = కాలితో; త్రొక్కి = తొక్కి; సలీలుఁడై - సలీలుడు = విలాసముతోనున్నవాడు; ఐ = అయ్యి; నగవుతోఁగంఠీరవేంద్రాకృతింగేలన్ - నగవు = నవ్వు; తోన్ = తోటి; కంఠీరవ = సింహ; ఇంద్ర = శ్రేష్ఠము; ఆకృతిన్ = రూపుతో; కేలన్ = చేతితో; భీషణ = భయంకరమైన; దంతముల్ = దంతములను; పెఱికి = పీకివైసి; సంక్షీణంబుగా - సక్షీణంబు = నశించిపోవుట; కాన్ = జరుగునట్లు; మొత్తి = కొట్టి; గోపాలగ్రామణి = కృష్ణుడు {గోపాలగ్రామణి - గోపాలురలో ముఖ్యుడు, కృష్ణుడు}; వీరమౌళిమణి - వీర = శూరులలో; మౌళిమణి = అతిశ్రేష్ఠుడు; యై - ఐ = అయ్యి; ప్రాణంబులంబాపెనా - ప్రాణంబులన్ = ప్రాణము; పాపెన్ = పోగొట్టెను; ఆ = ఆ యొక్క; శైలేంద్రాభముఁబ్రాణలోభమునుఁదంచత్సారగంధేభమున్ - శైల = పర్వత; ఇంద్రా = శ్రేష్ఠము వంటి; ఇభమున్ = ఏనుగును; ప్రాణ = ప్రాణముల యందు; లోభమున్ = అత్యాసక్తికలదానిని; ఉత్ = మిక్కలి; అంచత్ = చక్కనైన; సార = సత్తా కలిగిన; గంధ = మదపు; ఇభమున్ = ఏనుగును.

10.1-1323-వ.| మఱియు - మఱియున్ = అంతే కాకుండ; దంతిదంత - దంతి = ఏనుగు {దంతి - దంతములు కలిగినది, ఏనుగు}; దంత = దంతముల; తాడనంబుల - తాడనంబులన్ = దెబ్బలచేత; దంతావళపాలకుల - దంతావళపాలకులన్ = మావటివారిని {దంతావళపాలకులు - దంతావళము (ప్రశస్తమైన దంతములు కలది , పెద్ద ఏనుగు)ను పాలకులు (కాచువారు) , మావటీలు}; హరించి = చంపి; తత్ప్రదేశంబుఁబాసి - తత్ = ఆ; ప్రదేశంబున్ = చోటును; పాసి = విడిచిపెట్టి.

10.1-1324-మ.| కరిదంతంబులు - కరి = ఏనుగు; దంతంబులున్ = దంతములను; మూఁపునమెఱయన్ - మూపున = భుజముపై; మెఱయన్ = ప్రకాశించుచుండగా; ఘర్మాంబువుల్మోములన్ - ఘర్మ = చెమట; అంబువుల్ = నీళ్ళు; మోములన్ = ముఖములపై; నెరయన్ = నిండిపోతుండగా; గోపకులంతనంతన్ - గోపకుల్ = గొల్లవారు; అంతనంతన్ = సమీపప్రదేశములలో; మెలయన్ = మెలగుచుండగా; నిత్యాహవస్థేములా - నిత్య = శాశ్వతమైన; ఆహవ = యుద్ధ; స్థేములు = స్థైర్యము కలవారు; ఆ = ఆ యొక్క; హరిరాముల్ - హరి = కృష్ణుడు; రాముల్ = బలరాముడులు; చనుదెంచి = వచ్చి; కాంచిరి = చూసిరి, కనుగొనిరి; మహోగ్రాడంబరాపూరితామర - మహా = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; ఆడంబర = సందడిచేత; ఆపూరిత = నిండిన; అమర = దేవతలు; మర్త్యాది - మర్త్య = మానవులు; ఆది = మొదలగు; జనాంతరంగము - జన = వారి; అంతరంగమున్ = మనస్సులు కలది; లసన్మల్లావనీ - లసత్ = చక్కని; మల్ల = మల్లయుద్ధ; అవనీ = భూమి; రంగమున్ = ప్రదేశమును.

10.1-1325-సీ.| మహితరౌద్రంబున - మహిత = విశేషమైన; రౌద్రంబునన్ = రౌద్రముచేత; మల్లురకశని - మల్లుర్ = జెట్టీల; కున్ = కి; అశని = పిడుగు; యై - ఐ = అయ్యి; నరులకద్భుతముగ - నరుల్ = జనుల; కున్ = కు; అద్భుతముగన్ = ఆశ్చర్యకరముగ; నాథుఁడగుచు - నాథుడు = ప్రభువు; అగుచున్ = ఔతూ; శృంగారమునఁబురస్త్రీలకుఁగాముఁడై - శృంగారమునన్ = అందముతో; పుర = నగర; స్త్రీల = కాంతల; కున్ = కు; కాముడు = మన్మథుడు, మోహము కలుగజేయువాడు; ఐ = అయ్యి; నిజమృత్యువై - నిజ = అతనికి; మృత్యువు = మరణము; ఐ = అయ్యి; కంసునికి - కంసుని = కంసుని; కిన్ = కి; భయముగ - భయము = భీతి; కన్ = కలుగునట్లు; మూఢులు = తెలివితక్కువవారు;

**భీభత్సమునుబొంద** - భీభత్సమును = భయముచేతొట్రుపాటు; పొందన్ = పొందునట్లు; **వికటుఁడైదండ్రికి** - వికటుడు = వికటించువాడు; ఐ = అయ్యి; తండ్రి = తండ్రి; కిన్ = కి; **దయరాఁగఁదనయుడగుచు** - దయ = కరుణ; రాగన్ = కలుగునట్లు; తనయుడు = పుత్రుడు; అగుచున్ = అగుచు; **ఖలులకు** - ఖలుల్ = దుర్జనుల; కున్ = కు; **విరసంబుగా** - విరసంబు = వెగటు; కాన్ = కలుగునట్లు; **దండియై** - దండి = దండించువాడు; ఐ = అయ్యి; **గోపకులకు** - గోపకుల్ = గొల్లవారి; కున్ = కి; **హాస్యంబుగాఁగులజుఁడగుచు** - హాస్యంబుగా = వేళాకోళముగా; కులజుడు = స్వకులమువాడు; అగుచున్ = అగుచు.

10.1-1325.1-ఆ.| **బాంధవులకుఁబ్రేమ** - బాంధవుల్ = చుట్టముల; కున్ = కు; ప్రేమ = ప్రీతి; **భాసిల్ల** - భాసిల్లన్ = ప్రకాశించునట్లు; **వేలుపై** - వేలుపు = దేవుడు; ఐ = అయ్యి; **శాంతమొనర** - శాంతము = శాంతము; ఒనరన్ = ఒప్పునట్లు; యోగి = మునులైన; **జనులకెల్లఁబరమతత్త్వమగుచు** - జనుల = వారి; కిన్ = కి; ఎల్లన్ = అందరకు; పరమతత్త్వము = పరబ్రహ్మము; అగుచున్ = అగుచు; **భాసిల్లె** - భాసిల్లెన్ = ప్రకాశించెను; **బలునితో** - బలుని = బలరాముని; తోన్ = తోటి; మాధవుండు = కృష్ణుడు; **రంగమధ్యమందు** - రంగ = రంగస్థలము యొక్క; మధ్యము = నడిమి; అందున్ = ప్రదేశములో.

10.1-1326-వ.| అప్పుడు = అప్పుడు.

10.1-1327-క.| చచ్చిన = మరణించిన; **కుంభీంద్రంబును** - కంభీ = ఏనుగు; ఇంద్రంబును = శ్రేష్ఠమును; వచ్చిన = వచ్చినట్టి; **బలమాధవులను** - బల = బలరాముడు; మాధవులను = కృష్ణుడులను; **వరుసంగని** - వరుసన్ = వరసగా; కని = చూసి; **తా** - తాన్ = అతను; నొచ్చిన = బాధపడుతున్న; **చిత్తముతోడుతఁజెచ్చెరఁగడు** - చిత్తము = మనసు; తోడుతన్ = తోటి; చెచ్చెరన్ = శీఘ్రముగా; కడున్ = మిక్కలి; **వెఱచె** - వెఱచెన్ = భీతిచెందెను; **భోజసింహుండధిపా** - భోజసింహుడు = కంసుడు {భోజసింహుడు - భోజులలో సింహము వంటివాడు, కంసుడు}; అధిపా = రాజా.

10.1-1328-ఉ.| **ధీరుల** - ధీరులన్ = ధైర్యవంతులను; **వస్త్రమాల్యమణిదీప్త** - వస్త్ర = బట్టలు; మాల్య = పూలదండలు; మణి = రత్నములచేత; దీప్త = కాంతివంతమైన; **విభూషణధారులన్** - విభూషణ = ఆభరణములను; ధారులన్ = ధరించినవారిని; **నటాకారుల** - నట = నటులవంటి; ఆకారులన్ = రూపములు కలవారిని; **సర్వలోకశుభకారుల** - సర్వ = సమస్త; లోక = లోకములకు; శుభ = మేలుచేసెడి; ఆకారులన్ = రూపములు కలవారిని; **మానవమానినీ** - మానవ = పురుషుల; మాననీ = స్త్రీల; **మనోహారుల** - మనః = మనసులను; హారులు = దొంగిలించువారిని; **రంగభూతలవిహారుల** - రంగ = మల్లరంగస్థల; భూతల = ప్రదేశమునందు; విహారులన్ = చరించుచున్నవారిని; **గోపకుమారులన్** - గోప = యాదవ; కుమారులన్ = పిల్లలను; **మహావీరులఁజూచిచూచి** - మహా = గొప్ప; వీరులన్ = శూరులను; చూచిచూచి = ఎంతోసేపు చూసినను; **తనివిందుదిముట్టక** - తనవిన్ = తృప్తిని; తుదిముట్టక = పూర్తిగాచెందకుండ; **లోకులందఱున్** - లోకులు = ప్రజలు; అందఱున్ = ఎల్లరు.

10.1-1329-ఉ.| సన్నుత = స్తుతింపదగిన; **రామకృష్ణ** - రామ = బలరాముడు; కృష్ణ = కృష్ణుడుల; ముఖ = మోములు యొక్క; **చంద్రమయూఖ** - చంద్ర = చంద్రుని; మయూఖ = కిరణములనెడి; **సుధారసంబులంగన్నులఁద్రావు** - సుధారసంబులన్ = అమృతధారలను; కన్నులన్ = కళ్ళతో; త్రావు = తాగుతున్న; **చందమునఁగాంచుచు** - చందమునన్ = విధముగా; కాంచుచున్ = చూస్తూ; **జిహ్వలనంటి** - జిహ్వలన్ = నాలుకలతో; అంటి = తాకి; చూచు = చూస్తున్న; **లీలన్నుతి** - లీలన్ = విధముగా; నుతి = స్తోత్రములు; **చేయుచుంగరములంబరిరంభము** - చేయుచున్ = చేస్తూ; కరములన్ = చేతులతో; పరిరంభమున్ = కౌగలించుకొనుట; చేయు = చేస్తున్న; **భంగినత్యున్నతిఁజూపుచుందగిలి** - భంగిన్ = విధముగా; అతి = మిక్కలి; ఉన్నతిన్ = గౌరవమును; చూపుచున్ = చూపించుచు; తగిలి = ఆసక్తిని పొంది; **యొండొరుతోడ** - ఒండొరులతోడన్ = ఒకరితోనొకరు; **రహస్యభాషలన్** - రహస్య = రహస్యముగాపలికెడి; భాషలన్ = మాటలతో.

10.1-1330-క.| **వసుదేవునివాసంబున** - వసుదేవు = వసుదేవుని యొక్క; నివాసంబునన్ = ఇంటిలో; వసుధన్ = భూలోకమును {వసుధ - వసు (సంపదల)ను ధరించునది , భూమి}; **రక్షింప** - రక్షింపన్ = కాపాడుటకై; వీరు = వీరు; **వైష్ణవతేజోల్లసనమునఁబుట్టినారఁట** - వైష్ణవ = విష్ణుమూర్తి; తేజస్ = అంశ యొక్క; ఉల్లసనమునన్ = వికాసముచేత; పుట్టినారు = జన్మించిరి; అట = అనుచున్నారు; **పసిబిడ్డలనంగఁజనదు** - పసిబిడ్డలు = చిన్నపిల్లలు; అనగన్ = అనుట; చనదు = తగదు; **పరదేవతలన్** - పర = లోకాతీతులగు; దేవతలన్ = దేవుళ్ళను.

10.1-1331-సీ.| **చంపె** - చంపెన్ = సంహరించెను; **రక్కసిఁబట్టి** - రక్కసిన్ = రాక్షసిని, పూతనను; పట్టి = పట్టుకొని; **చక్రవాకునిఁగూల్చెఁబడఁద్రొబ్బె** - చక్రవాకునిన్ = తృణావర్తుని {చక్రవాకుడు - సుడిగాలివాడు, తృణావర్తుడు}; కూల్చెన్ = సంహరించెను; పడద్రొబ్బెన్ = పడదోసెను; **మద్దుల** - మద్దులన్ = జంటమద్దిచెట్లను; **బకునిఁజీఱెనఘుదైత్యుఁబొరిగొనెనడరి** - బకునిన్ = బకాసురుని; చీఱెన్ = చీల్చివేసెను; అఘుదైత్యున్ = అఘాసురుని; పొరిగొనెన్ = చంపెను; అడరి = విజృంభించి; **వత్సకుఁద్రుంచె** - వత్సకున్ = వత్సాసురుని; త్రుంచెన్ = చంపెను; గిరి = గోవర్ధనగిరిని; **యెత్తి** - ఎత్తి = ఎత్తి; **దేవేంద్రుఁగ్రిందుపఱిచెఁగాళియు** - దేవేంద్రున్ = ఇంద్రుని; క్రిందుపఱచెన్ = కించపరచెను; కాళియున్ = కాళియుడను సర్పమును; **మర్దించె** - మర్దించెన్ = శిక్షించెను; **గహనానలముఁద్రావెఁగేళినంతకుపురి** - గహనానలమున్ = కార్చిచ్చును; త్రావెన్ = తాగెను; కేళిన్ = తేలికగా; అంతకపురి = యయుని పట్టణము; **క్రేవకనిచె** - క్రేవ = దరి; కున్ = కి; అనిచెన్ = పంపించెను; **మయుపుత్త్రుఁబరిమార్చె** - మయుపుత్రున్ = వ్యోమాసురుని; పరిమార్చెన్ = చంపెను; **మఱియు** - మఱియున్ = ఇంకా; **దానవభటుల** - దానవ = రాక్షస; భటులన్ = కింకరులను; హరించి = చంపి; **గోపకులంబుఁగాచె** - గోపకులంబున్ = గోకులమును, గొల్లవారిని; కాచెన్ = కాపాడెను.

10.1-1331.1-తే.| గోపకాంతల = గోపికల యొక్క; మనముల = మనసులలోని; **కోర్కిదీర్చెనీ** - కోర్కి = కోరికను; తీర్చెన్ = నెరవేర్చెను; ఈ = ఈ యొక్క; **సరోరుహాలోచనుండీ** - సరోరుహాలోచనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; ఈ = ఈ యొక్క; **శుభాంగుఁడీ** - శుభాంగుడు = కృష్ణుడు {శుభాంగుడు - శోభనకరమైన దేహము కలవాడు, కృష్ణుడు}; ఈ = ఈ యొక్క;

మహామహుఁడీ - మహా = మిక్కలి; మహుడు = గొప్పవాడు; ఈ = ఈ యొక్క; దిగ్గజేంద్రమడఁచె - దిగ్గజేంద్రమున్ = కువలయాపీడమును {దిగ్గజేంద్రము - దిగ్గజమువంటి గొప్ప ఏనుగు , కువలయాపీడము}; అడచెన్ = చంపెను; మనుజమాత్రుఁడె - మనుజమాత్రుడే = సామాన్యమానవుడేమిటి; తలపోయ - తలపోయన్ = తరచిచూచినచో; మాధవుండు = కృష్ణుడు.

10.1-1332-వ.| అని = అని; పలుకుచు = మాట్లాడుకొనుచు; సకలజనులునుజూచుచుండ - సకల = సర్వ; జనులు = ప్రజలు; చూచుచుండన్ = చూస్తుండగా; రామకృష్ణులకుఁజాణూరుండు - రామ = బలరాముడు; కృష్ణుల్ = కృష్ణుల; కున్ = కు; చాణూరుండు = చాణూరుడు; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-1333-మ.| వనమార్గంబున - వన = అడవి; మార్గంబునన్ = దారిలో; గోపబాలకులతో - గోప = యాదవ; బాలకుల = పిల్లల; తోన్ = తోటి; వత్సంబులన్ - వత్సంబుల్ = దూడలను; మేపుచుంటెనఁగన్ - మేపుచున్ = కాచుచు; పెనగన్ = కొట్లాట; మిక్కలి = చాలాఎక్కువగా; నేర్చినారనుచునీ - నేర్చినారు = నేర్చుకొన్నారు; అనుచు = అని; ఈ = ఈ యొక్క; పృథ్వీజనుల్ - పృథ్వీ = రాజ్యములోని; జనులు = ప్రజలు; చెప్ప - చెప్పన్ = చెప్పుచుండగా; మా = మా యొక్క; మనుజేంద్రుండిట - మనుజేంద్రుండు = రాజు {మనుజేంద్రుడు - మానవులకు ప్రభువు , రాజు}; ఇటన్ = ఇక్కడకు; మిమ్ముఁజీరఁబనిచెన్ - మిమ్మున్ = మిమ్ములను; చీరన్ = పిలువ; పనిచెన్ = పంపించెను; మల్లాహవక్రీడకుంజనదే - మల్ల = కుస్తీపట్ల; ఆహవ = యుద్ధపు; క్రీడ = ఆట; కున్ = కి; చనదే = తగదా ఏమి, తగును; కొంత = కొంచెము; పరాక్రమింప - పరాక్రమింపన్ = పరాక్రమము చూపుట; మనకున్ - మన = మనల; కున్ = కి; సభ్యుల్ = సభ వారు; విలోకింపఁగన్ - విలోకింపగన్ = చూచునట్లుగా.

10.1-1334-మ.| జవసత్వంబులు - జవ = వేగము; సత్వంబులు = బలములు; మేలె = బాగా ఉన్నవా; సాముగలదే - సాము = వ్యాయము చేయుట; కలదే = కలదా; సత్రాణమే = బలముకలదా; మేను = దేహము; భూప్రవరుండౌనని - భూప్రవరుండు = రాజు; ఔను = భళీ; అని = అని; మిమ్మునంగవలెనే - మిమ్మున్ = మిమ్ములను; అనంగవలెనే = మెచ్చుకొనవలెనా; పాళీలభీష్టంబులే - పాళీలు = జూదము, పందెములు {పాళీలు - జూదము , మంచంకోడు వలెనుండు వ్యాయామ పరికరము (గద)లు }; అభీష్టంబులే = ఇష్టమేనా; పవివో = వజ్రాయుధమువా ఏమి; కాక = కాని ఎడల; కృతాంతదండకమవో - కృతాంత = యముని {కృతాంతుడు - చేయబడిన వినాశము కలవాడు, యముడు}; దండకమవో = దండాయుధమువా ఏమి; ఫాలాక్షు = శివుని {ఫాలాక్షుడు - నుదుట కన్ను కలవాడు, శివుడు}; నేత్రాగ్నివో - నేత్ర = కంటి; అగ్నివో = నిప్పువా ఏమి; నవనీతంబుల = వెన్న {నవనీతము - నవోద్ధృతము, నవీనమైన పెరుగునుండి తీయబడినది, వెన్న}; ముద్దగాదు - ముద్ద = కడి; కాదు = కాదు; మెసఁగన్ - మెసగన్ = మెక్కుటకు; నా = నా యొక్క; ముష్టి = పిడికిటి గుద్దు; గోపార్భకా - గోప = గొల్ల; అర్భకా = పిల్లవాడా.

10.1-1335-క.| జనములు = ప్రజలు; నేర్చిన = నేర్చుకొన్నట్టి; విద్యలు = నేర్పులు; **జననాథునికొఱకుఁగాదె** - జననాథుని = రాజు; కొఱకున్ = కోసము; కాదె = కాదా ఏమి; **జననాథుఁడునీ** - జననాథుడున్ = రాజు; ఈ = ఈ యొక్క; **జనములు** - జనములున్ = ప్రజలు; **మెచ్చఁగ** - మెచ్చగన్ = భళీ అనగా ; **యుద్ధంబున** - యుద్ధంబునన్ = మల్లయుద్ధక్రీడయందు; **మనముంగొంత** - మనమున్ = మనము; కొంత = కొంచము; ప్రొద్దు = సమయము; పుత్తమె = గడుపుదామా; కృష్ణా = కృష్ణా.

10.1-1336-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; హరి = కృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈవిధముగ; అనియె = పలికెను.

10.1-1337-ఉ.| సాములు = సాముగరిడీలుచేయుటలు; లేవు = లేవు; పిన్నలము = చిన్నవాళ్ళము; **సత్త్వముగల్గనరాదు** - సత్త్వము = బలము; కల్గు = ఉండు; అనరాదు = అనుటకులేదు; **మల్లసంగ్రామ** - మల్ల = కుస్తీ; సంగ్రామ = పోటీలలో; విశారదుల్ = మిక్కలి నేర్పరులు; **కులిశకర్కశదేహులు** - కులిశ = వజ్రాయుధమువలె; కర్కశ = కఠినములైన; దేహులు = శరీరములు కలవారు; మీరు = మీరు; **మీకడన్** - మీ = మీ; కడన్ = వద్ద; నేము = మేము; **చరించుటెట్లు** - చరించుట = మెలగుట; ఎట్లు = ఎలా; ధరణీశుని = రాజునకు; వేడ్కలు = వినోదములు; **చేయువారముంగాము** - చేయువారమున్ = చేసేవాళ్ళము; కాము = కాదు; వినోదముల్ = వేడుకలు; **సలుపఁగాదనవచ్చునె** - సలుపన్ = చేయుటను; కాదు = వద్దు; అనవచ్చునె = అనిచెప్పొచ్చా, చెప్పరాదు; **యొక్కమాటికిన్** - ఒక్క = ఒక; మాటికిన్ = సారికైనను.

10.1-1338-క.| నీ = నీ; **తోడుతనేఁబెనఁగెదఁబ్రీతిన్** - తోడుతన్ = తోటి; నేన్ = నేను; పెనగెద = కలబడెదను; ప్రీతిన్ = ఇష్టముతో; **ముష్టికునితోడఁబెనగెడి** - ముష్టికుని = ముష్టికుడి; తోడన్ = తోటి; పెనగెడిన్ = కలబడును; **బలుఁడుగ్రాతత** - బలుడు = బలరాముడు; ఉగ్ర = భయంకరమై; ఆతత = విశేషించినది ఐన; **మల్లాహవమున** - మల్ల = మల్ల; ఆహవమునన్ = యుద్ధమునందు; **భూతలనాథునికి** - భూతలనాథున్ = రాజు; కిన్ = కి; మెచ్చు = సంతోషమును; **పుట్టింతు** - పుట్టింతున్ = కలిగించెదను; సభన్ = సభలో.

10.1-1339-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; రోషించి = కోపించి; **చాణూరుండిట్లనియె** - చాణూరుండు = చాణూరుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1340-శా.| **నాతోఁబోరఁగనెంతవాఁడవిసిరో** - నా = నా; తోన్ = తోటి; పోరగన్ = పోరాడుటకు; ఎంతవాడవు = ఏమాత్రముతగనివాడవు; ఇసిరో = ఛీ; **నాపాటియే** - నా = నాకు; పాటియే = సరితూగువాడవా, కాదు; నీవు = నీవు; **విఖ్యాతుండంగులజుండ** - విఖ్యాతుండన్ = ప్రసిద్ధుడను; కులజుండన్ = మల్లులవంశమువాడను; **సద్గుణుఁడ** - సద్గుణుడన్ = సుగుణములు కలవాడను; **సత్కర్మస్వభావుండ** - సత్ = మంచి; కర్మ = పనులు చేసెడి; స్వభావుండన్ =

స్వభావము కలవాడను; **నీకేతాదృగ్విభవంబులెల్లఁగలవే** - నీ = నీ; కున్ = కు; ఏతత్ = అట్టి; దృగ్విభవంబులు = గుణసంపదలు; ఎల్లన్ = అన్ని; కలవే = ఉన్నాయా; **యీ** - ఈ = ఈ యొక్క ; **వీటఁబోరాడుటల్** - వీటన్ = పట్టణమునందు; పోరాడుటల్ = యుద్ధక్రీడలు; ప్రేతల్ = గోపికలు; **చూడఁగఁగుప్పిగంతులిడుటే** - చూడన్ = చూచుచుండగ; కుప్పిగంతులు = కుప్పిగంతులు; ఇడుటే = వేయటమా, కాదు; వీక్షింపు = ఆలోచించిచూసుకొనుము; **గోపార్భకా** - గోప = గొల్ల; అర్భకా = పిల్లవాడా.

10.1-1341-శా.| స్థాణున్ = శివుని {స్థాణుడు - ప్రళయకాలమునను నుండువాడు, శివుడు}; **మెచ్చఁడు** - మెచ్చడు = లెక్కజేయడు; **బ్రహ్మఁగైకొనఁడు** - బ్రహ్మన్ = బ్రహ్మదేవుని; కైకొనడు = లెక్కజేయడు; **విష్వక్సేను** - విష్వక్సేనున్ = విష్ణుమూర్తిని {విష్వక్సేనుడు - అంతటను వ్యాపించిన సేన కలవాడు, విష్ణువు}; నవ్వున్ = ఎగతాళిచేయును; జగత్ప్రాణున్ = వాయువును {జగత్ప్రాణుడు - విశ్వమునకు ప్రాణము ఐనవాడు , వాయువు, గాలి}; **రమ్మనఁడీడుగాఁడని** - రమ్ము = యుద్ధమునకు రా ; అనడు = అని పిలవడు; ఈడు = సరిజోడు; కాడు = కాడు; అని = అని; మహా = బహుమిక్కలి; **బాహాబల** - బాహా = భుజముల యొక్క; బల = బలము; **ప్రౌఢినక్షీణుండాజికినెల్లి** - ప్రౌఢిన్ = సామర్థ్యములచే; అక్షీణుండు = అధికుడు {అక్షీణుడు - తక్కువకానివాడు, అధికుడు}; ఆజి = యుద్ధమున; కిన్ = కు; ఎల్లి = రేపు; **నేడనఁడు** - నేడు = ఇవాళ; అనడు = అని చెప్పడు; పైచిత్రిన్ = విశేషవిధములతో; **వినోదించునచ్చాణూరుండొక** - వినోదించున్ = క్రీడించును; ఆ = అట్టి; చాణూరుండు = చాణూరుడు; ఒక = ఒక; **గోపబాలు** - గోప = గొల్ల; బాలున్ = పిల్లవాని; పనికిన్ = పనిపట్టుటకు,శిక్షించుటకు; **శక్తుండుగాకుండునే** - శక్తుండు = శక్తికలవాడు; కాకుండునే = కాకపోవునా, తప్పకగును.

10.1-1342-క.| **ప్రల్లదమేటికి** - ప్రల్లదము = బింకపుమాటలు; ఏటికి = ఎందుకు; గోపక = గొల్లవాడ; **బల్లిదుఁడను** - బల్లిదుడను = మిక్కలిబలశాలిని; **లోకమందుఁబ్రఖ్యాతుఁడ** - లోకము = లోకము; అందున్ = లో; ప్రఖ్యాతుడ = ప్రసిద్ధుడను; నా = నా యొక్క; చల్లడము = గుడిగ, తొడలాగు {చల్లడము - మోకాలివరకు గోచిపోసి కట్టుకొనెడి వస్త్ర కవచము, గుడిగి}; **క్రింద** - క్రిందన్ = కిందకి; దూఱని = దూరనట్టి; మల్లురు = మల్లవీరులు; **లేరెందు** - లేరు = ఎవరు లేరు; ఎందున్ = ఎక్కడకూడ; **ధరణిమండలమందున్** - ధరణిమండలము = భూమండలము; అందున్ = లో.

10.1-1343-సీ.| చలమున = పట్టుదలతో; **నను** - ననున్ = నన్ను; డాసి = ఎదిరించి; **జలరాశిఁజొరరాదు** - జలరాశిన్ = సముద్రమునందు; చొరరాదు = దూరకూడదు (మత్స్యావతారుడపై); నిగిడి = అతిశయించి, నిక్కి; గోత్రము = కొండ (మంథర)కు; దండ = ఆధారముగ; నిలువరాదు = ఉండకూడదు (కూర్మావతారుడపై); కేడించి = మారుమొగము పెట్టుకొని; **కుంభిని** - కుంభిన్ = భూమి; **క్రిందకిఁబోరాదు** - క్రింద = కింద; కిన్ = కి; పోరాదు = పోకూడదు (కూర్మావతారుడపై); **మనుజసింహుఁడనని** - మనుజసింహుడను = నరులలో సింహమును; అని = అని; మలయరాదు = మెలగకూడదు (నరసింహావతారుడపై); **చేరినఁబడవైతుఁజెయ్యి** - చేరినన్ = దగ్గరకొస్తే; పడవైతున్ = పడదోసెదను; చెయ్యి = చెయ్యి; **చాపఁగరాదు** - చాపగరాదు = చాపకూడదు; బెరసి = చేరి; నా = నా; **ముందరఁబెరుగరాదు** - ముందరన్ = ఎదుట; పెరుగరాదు = ఎదగకూడదు (త్రివిక్రముడపై); భూనాథ = రాజులను; **హింసకుఁబోరాదు** - హింస = చంపుట; కున్ =

కు; పోరాదు = పోకూడదు (పరశురాముడవై); **నను** - ననున్ = నన్ను; మీఱి = దాటి; **శోధింతుఁగానలఁజొరఁగరాదు** - శోధింతున్ = వెదకిపట్టుకొనెదను; కానలన్ = అడవులలో; చొరగరాదు = దూరకూడదు (శ్రీరామావతారుడవై).

10.1-1343.1-ఆ.| **ప్రబలమూర్తిననుచు** - ప్రబలమూర్తిని = గొప్పబలముకలవాడను; అనుచున్ = అని; **భాసిల్లఁగారాదు** - భాసిల్లగారాదు = ప్రకాశింపకూడదు (బలరామావతారుడవై); **ధరఁబ్రబుద్ధుఁడననిదఱుమరాదు** - ధరన్ = భూలోకమున; ప్రబుద్ధుడను = మిక్కిలిబుద్ధికలవాడను; అని = అని; తఱుమరాదు = తరిమేయకూడదు (బుద్ధావతారుడవై); కలికితనము = చాతుర్యము; చూపి = కనబరచి; **గర్వింపఁగారాదు** - గర్వింపగరాదు = అహంకరింపకూడదు (కల్క్యవతారుడవై); తరముగాదు = నీకు శక్యముకాదు; కృష్ణ = కృష్ణుడా; **తలఁగుతలఁగు** - తలగుతలగు = తొలగిపొమ్ము.

10.1-1344-వ.| అదిగాక = అంతేకాకుండ; నీవు = నీవు; **శ్రీహరినంటేని** - శ్రీహరిని = విష్ణుమూర్తిని; అంటేని = అనినచో.

10.1-1345-సీ.| **మహిమతోనుండగ** - మహిమన్ = మహిమలు; తోన్ = తోటి; ఉండగన్ = ఉండుటకు; **మథురాపురముగాని** - మథురా = ఇది మథుర అనెడి ; పురము = పట్టణము; కాని = కాని; పొలుపారు = ఒప్పెడి; **వైకుంఠపురముగాదు** - వైకుంఠపురము = వైకుంఠము; కాదు = కాదు; **గర్వంబుతోనుండఁగంసుని** - గర్వంబు = అహంకారము; తోన్ = తోటి; ఉండన్ = ఉండుటకు; కంసుని = కంసుడి యొక్క; **సభగాని** - సభ = సభ ఇది; కాని = కాని; సంసారరహితుల = ఏకాంతుల; **సభయుఁగాదు** - సభయున్ = సభ ఏమీ; కాదు = కాదు; ప్రకటించి = ప్రసిద్ధపఱచి; **వినఁగ** - వినగన్ = వినుటకు; నా = నా యొక్క; **బాహునాదముగాని** - బాహునాదము = భుజములుచరచినశబ్దం; కాని = కాని; నారదు = నారదుని యొక్క; **వీణాస్వనంబుగాదు** - వీణా = వీణవాయించిన; స్వనంబు = ధ్వని; కాదు = కాదు; **చదురులాడఁగ** - చదురులు = పరిహాసములు, నేర్పులు; ఆడగన్ = పలుకుటకు; **మల్లజన** - మల్ల = మల్లయోధులైన; జన = వారితోటి; **విగ్రహముగాని** - విగ్రహము = పోరాటము; కాని = కాని; **రమతోడి** - రమ = లక్ష్మీదేవి; తోడి = తోటి; ప్రణయ = ప్రేమ; **విగ్రహముగాదు** - విగ్రహము = కలహము; కాదు = కాదు.

10.1-1145.1-తే.| వెలసి = ప్రసిద్ధివహించి; **తిరుగంగ** - తిరుగంగన్ = మెలగుటకు; **వేదాంతవీధిగాదు** - వేదాంత = వేదాంతుల; వీధి = మార్గము; కాదు = కాదు; **మొఱఁగిపో** - మొఱగి = వంచించి; పోన్ = పోవుటకు; ముని = ఋషుల; మనముల = మనసులందలి; **మూలగాదు** - మూల = మూల; కాదు = కాదు; **చాఁగి** - చాగి = అతిశయించి; **నడువంగ** - నడువంగన్ = వెళ్ళుటకు; భక్తుల = భక్తుల యొక్క; **జాడగాదు** - జాడ = దారి; కాదు = కాదు; శౌరి = కృష్ణా; నా = నాకు; **మ్రోల** - మ్రోలన్ = ఎదురుగా; **నీవెందు** - నీవు = నీవు; ఎందున్ = ఎక్కడకి; **చనియెదింక** - చనియెదు = పోయెదవు; ఇంక = ఇకమీద.

10.1-1346-వ.| అని = అని; పలికి = పలికి.

10.1-1347-సీ.| **రోషాగ్ని** - రోష = కోపము అనెడి; అగ్ని = నిప్పువలని; ధూమ = పొగ; **ప్రరోహంబుకైవడి** - ప్రరోహంబు = పుట్టుట; కైవడిన్ = వలె; **శిరమున** - శిరమునన్ = తలపైన; సన్నపు = సన్నదైన; సిక = శిఖ; **వెలుంగనాశామదేభేంద్ర** - వెలుంగన్ = ప్రకాశించుచుండగా; ఆశా = దిక్కులందలి; మద = మదపు; ఇభ = ఏనుగు; ఇంద్ర = శ్రేష్ఠము యొక్క; **హస్తసన్నిభములై** - హస్త = తొండములతో; సన్నిభములు = సమానములు; ఐ = అయ్యి; **బాహుదండంబులు** - బాహు = భుజములు అనెడి ; దండంబులున్ = కర్రలు; **భయదములుగ** - భయదములున్ = భయంకరములు; కన్ = కాగా; **లయసమయాంతకోల్లసిత** - లయ = ప్రళయ; సమయ = కాల; అంతక = యముని; ఉల్లసిత = విజృంభించిన; దంష్ట్రల = కోరల; **భంగిఁజాగిన** - భంగిన్ = వలె; చాగిన = సాగినట్టి; కోఱ = పెద్ద; **మీసములు** - మీసములున్ = మీసములు; **మెఱయ** - మెఱయన్ = మెరుస్తుండగా; నల్లని = నలుపురంగుకల; **తెగఁగల** - తెగ = ఎత్తు; కల = కలిగిన; నడకొండ = నడచెడికొండ; **చాడ్పుననాభీల** - చాడ్పునన్ = వలె; ఆభీల = భయంకరమైన; నీల = నల్లని; దేహంబు = శరీరము; **వెలయఁజరణహతుల** - వెలయన్ = ప్రసిద్ధముకాగా; చరణ = అడుగుల; హతుల = తొక్కుడులచే.

10.1-1347.1-ఆ.| ధరణి = భూమి; **సంచలింపఁగ** - సంచలింపగన్ = అదురునట్లుగ; **నభోమండలంబునిండ** - నభః = ఆకాశ; మండలంబు = ప్రదేశము; నిండన్ = నిండిపోవునట్లుగ; మల్లచఱచి = భుజములుచరిచి; శౌరి = కృష్ణుని; **దెసకు** - దెస = వైపున; కున్ = కు; **నడచెఁజాణూరమల్లుండు** - నడచెన్ = వచ్చెను; చాణూర = చాణూరుడనెడి; మల్లుండు = మల్లవీరుడు; **పౌరలోకహృదయభల్లుఁడగుచు** - పౌర = పురజనుల; లోక = సమూహము యొక్క; హృదయ = మనస్సులకు; భల్లుడు = బల్లెమైనవాడు; అగుచున్ = అగుచు.

10.1-1348-వ.| **ఇట్లగ్గలంబగునగ్గలిక** - ఇట్లు = ఈ విధముగ; అగ్గలంబు = అధికము; అగు = ఐన; అగ్గలికన్ = ఉత్సాహముతో; డగ్గఱిన = సమీపించిన; **మల్లునిఁగని** - మల్లునిన్ = మల్లవీరుని; కని = చూసి; మెల్లన = తిన్నగా; **మొల్లంబగు** - మొల్లంబు = అధికము; అగు = ఐన; బీరంబు = శౌర్యము; **వెల్లిగొన** - వెల్లిగొనన్ = మిక్కిలి పెరగగా; **వల్లవీవల్లభుండుల్లసిల్లి** - వల్లవీవల్లభుండు = కృష్ణుడు {వల్లవీవల్లభుడు - గోపికలకు ప్రియుడు , కృష్ణుడు}; ఉల్లసిల్లి = ఉత్సహించి; **బాహునాదంబున** - బాహు = భుజములుచరచిన; నాదంబునన్ = శబ్దముతో; **రోదోంతరాళంబు** - రోదోంతరాళంబున్ = భూమ్యాకాశమధ్యభాగం; పూరించి = నిండించి; మించి = అతిశయించి; **కవిసెనట్లిద్దఱునుద్దవిడినున్నత** - కవిసెన్ = ఎదుర్కొనెను; అట్లు = అలా; ఇద్దఱును = ఇద్దరు (2); ఉద్దవిడిన్ = అధికప్రతాపముతో; ఉన్నత = హెచ్చుకలవి; **విషమంబులగు** - విషమంబులు = తక్కువకలవి; అగు = ఐన; **ఠాణలిడి** - ఠాణలు = నిలికడ ముద్రలు ; ఇడి = వేసి; కరి = ఏనుగు; కరియును = ఏనుగును; హరి = సింహము; హరియును = సింహమును; గిరి = కొండ; **గిరియునుండాఁకు** - గిరియునున్ = కొండను; తాకు = తలపడెడి; **వీఁకందలపడి** - వీకన్ = విధముగ; తలపడి = తలపడి; **యితరేతర** - ఇతరేతర = ఒండొంటి; **హేతిహింసితంబులగు** - హేతి = మంటలచే; హింసితంబులు = కొట్టబడినవి; అగు = ఐన; దవానలంబుల = కార్చిచ్చుల; **తెఱంగునఁబరస్పర** - తెఱంగునన్ = వలె; పరస్పర = ఒకదానినొకటి; **దీర్ఘనిర్ఘాత** - దీర్ఘ = పెద్ద; నిర్ఘాత = పిడుగులచో; **ఘట్టితంబులగు** - ఘట్టితంబులు = కొట్టబడినవి;

అగు = ఐన; మహాభ్రంబుల - మహా = గొప్ప; అభ్రంబుల = మేఘముల; విభ్రమంబుననన్యోన్య - విభ్రమంబునన్ = విలాసముచే; అన్యోన్య = ఒండొంటి యొక్క; తుంగతరంగతాడితంబులగు - తుంగతరంగ = పొతు అలలచేత ; తాడితంబులు = కొట్టబడినవి; అగు = ఐన; కల్పాంతకాల - కల్పాంత = ప్రళయ; కాల = సమయపు; సముద్రంబుల = సముద్రముల; రౌద్రంబుననొండరుల - రౌద్రంబునన్ = భీకరత్వముచేత; ఒండొరులన్ = ఒకరినొకరు; ముష్టిఘట్టనంబుల - ముష్టి = పిడికిటి; ఘట్టనంబులన్ = పోటులతో; ఘట్టితశరీరులై - ఘట్టిత = కొట్టబడిన; శరీరులు = దేహములు కలవారు; ఐ = అయ్యి; దద్దరిలక - దద్దరిలకన్ = చలింపక; డగ్గఱి = కదిసి; గర్ధననయ్యిద్దఱుందిరుగునెడ - గర్ధనన్ = పూనికతో; ఆ = ఆ; ఇద్దఱున్ = ఇద్దరు (2); తిరుగు = సంచరించు; ఎడన్ = అప్పుడు; హరి = కృష్ణుడు; చొచ్చి = చొరవచేసి; పేర్చి = విజృంభించి; యార్చి - ఆర్చి = సింహనాదముచేసి; జెట్టింబట్టి - జెట్టిన్ = మల్లవీరుని; పట్టి = పట్టుకొని; పడందిగిచి = పడగొట్టి; పాదంబుల - పాదంబులన్ = కాళ్ళతో; జాడించి = తన్ని; సముల్లాసంబుననెసకంబునకు - సమ = మిక్కలి; ఉల్లాసంబునన్ = ఉత్సాహముతో; ఎసకంబున్ = మీరుట, మించుట; కున్ = కు; వచ్చిన - వచ్చినన్ = రాగా; మెచ్చి = శ్లాఘించి; నొచ్చి = నొప్పిని పొంది; యచ్చపలుండు - ఆ = ఆ యొక్క ; చపలుండు = చపలత కలవాడు {చపలత - రాగద్వేషాదులచే పనుల యందు కలుగు తబ్బిబ్బు }; మీఱి = మించి, అతిశయించి; మోర = మూతి; సారించి = మీదికెత్తి; తెరలక = వెనుదీయక; వొరలంద్రొబ్బిననబ్బలానుజుండుబ్బి - వొరలన్ = కిందుమీదగునట్లు; ద్రొబ్బినన్ = తోయగా; ఆ = ఆ యొక్క; బలానుజుండు = కృష్ణుడు {బలానుజుడు - బలరాముని సోదరుడు, కృష్ణుడు}; ఉబ్బి = దేహముపెంచి; గొబ్బున - గొబ్బునన్ = తటాలున; మేను = శరీరము; వర్ధిల్లనర్ధాంగకంబుననుండి - వర్ధిల్లన్ = పెరుగగా; అర్ధాంగకంబునన్ = అర్ధాంగకము అను స్థానకమునందు; ఉండి = ఉండి; జానువులనొత్తుచునురవడింగరవడంబుననున్న నా - జానువులన్ = మోకాళ్ళతో; ఒత్తుచున్ = నొక్కుతూ; ఉరవడిన్ = మిక్కలి వడితో; కరవడంబునన్ = కరవడము అను స్థానకమునందు; ఉన్నన్ = ఉండగా; ఆ = ఆ యొక్క; దుర్నయుండును = దుష్టుడు; బాల = పిల్లాడా; మేలుమేలని - మేలుమేలు = బాగుబాగు; అని = అని; లీలంగాలు - లీలన్ = విలాసముగా; కాలు = కాలును; చొరనిచ్చి = దూర్చి, చొప్పించి; త్రోచినంజూచి - త్రోచినన్ = తోయగా; చూచి = చూసి; యేచి - ఏచి = విజృంభించి; ఖేచరులగ్గించి - ఖేచరులు = దేవతలు {ఖేచరులు - ఆకాశ గమనము కలవారు , దేవతలు}; అగ్గించి = పొగడి; యుగ్గడింపనగ్గోపకుమారుండు - ఉగ్గడింపన్ = చెప్పుకొనగా; ఆ = ఆ; గోపకుమారుండు = కృష్ణుడు {గోపకుమారుడు - గొల్లపిల్లవాడు, కృష్ణుడు}; పాటవంబున - పాటవంబున్ = నేర్పుచేత; రాటవంబునకుంజని - రాటవంబున్ = రాటవము అను మల్లస్థానకమున; కున్ = కు; చని = వెళ్ళి; వెన్నెక్కి - వెన్ను = వీపుమీదకు; ఎక్కి = ఎక్కి; నిక్కిననక్కంసభటుండు - నిక్కినన్ = నిక్కగా; ఆ = ఆ యొక్క; కంస = కంసుని యొక్క; భటుండు = సేవకుడు; మదజల = మదజలము; రేఖాబంధురంబగు - రేఖా = స్రావముచే; బంధురంబు = ఉన్నతమగునది; అగు = ఐన; గంధసింధురంబు - గంధ = మదపు; సింధురంబు = ఏనుగు; చందంబునఁపదంబునుబదంబునంజాపి - చందంబునన్ = వలె; పదంబును = పాదమును; పదంబునన్ = పాదములందు; చాపి = చాపి; కరంబునుగరంబునగ్రహించి - కరంబును = చేతిని; కరంబునన్ = చేతితో; గ్రహించి = పట్టుకొని; సహించి = నొప్పనోర్చుకొని; వహించి = పూని; నైపుణ్యంబున - నైపుణ్యంబునన్ = నేర్పుతో; లోపలందిరిగి - లోపలన్ = కాలుచేతులలోపలివైపుకు; తిరిగి = తిరిగి; యట్టిట్టు - అట్టిట్టు = అటునిటు; దట్టించిన - దట్టించినన్ =

బిగించగా; **దిట్టతనంబునందిటవుదప్పకనప్పద్మలోచనుండు** - దిట్టతనంబునన్ = చలింపనిసేర్పుతో; దిటవు = పట్టు; తప్పక = విడువకుండ; ఆ = ఆ యొక్క; పద్మలోచనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; కేడించి = వెనుకమొగమై; **యేచి** - ఏచి = చెలరేగి; **సమతలంబున** - సమతలంబునన్ = మిట్టపల్లములులేనిచోట; పైచి = పడదోసి; **ప్రచండంబగు** - ప్రచండంబు = అసాధ్యమైనది; అగు = ఐన; వాని = అతని; **పిచండంబు** - పిచండంబున్ = కడుపును; వాగించి = తట్టి; **కాలఁధిక్కరించి** - కాలన్ = కాలితో; ధిక్కరించి = తన్ని, నిలువరించి; **డొక్కరంబుగొనినయ్యభ్యాసి** - డొక్కరంబున్ = డొక్కరము అను మల్లవిజ్ఞానమును {డొక్కరము - మూపుమీద మోకాళ్ళు మోపి చేతులతో అణచిపట్టుట }; కొనినన్ = అవలంభింపగా; ఆ = ఆ యొక్క; అభ్యాసి = చాణూరుడు {అభ్యాసి - మంచి అభ్యాసము చేసినవాడు, చాణూరుడు}; సభ్యులు = సభికులు; **సన్నుతింపంగ్రమ్మరించి** - సన్నుతింపన్ = శ్లాఘించగా; క్రమ్మరించి = మరలించి; **జడ్డనఁగాలడ్డగించి** - జడ్డనన్ = తటాలున; కాలు = కాలును; అడ్డగించి = అడ్డముగపెట్టి; **రక్షించుకొనినినా** - రక్షించుకొనినన్ = కాపడుకొనగా; ఆ = ఆ యొక్క; రక్షోవైరి = కృష్ణుడు {రక్షోవైరి - రాక్షసుల శత్రువు, విష్ణువు}; **వైరికటిచేలంబు** - వైరి = పగవాని; కటి = నడుము; చేలంబున్ = బట్టను; పట్టి = పట్టుకొని; **యెత్తి** - ఎత్తి = పైకెత్తి; **యొత్తి** - ఒత్తి = నొక్కిపెట్టి; నడుమ = నడుమ; రాగె = రాగ అను విజ్ఞానము; **యిడి** - ఇడి = కనబరచి; సందుబెట్టి = సందుబెట్టి; **నవ్విన** - నవ్వినన్ = నవ్వగా; ఆ = ఆ యొక్క; విరోధి = శత్రువు, చాణూరుడు; పేధించి = పీడించి; **నిరోధించిన** - నిరోధించినన్ = అడ్డగించగా; **నిరోధంబుఁబాసి** - నిరోధంబున్ = అడ్డు; పాసి = తొలగించుకొని; **తిరిగిన** - తిరిగినన్ = మరలగా; వసుదేవుపట్టి = కృష్ణుడు; **పట్టిసంబుఁగొని** - పట్టిసంబు = ఇనుపగుదియను; కొని = చేతబట్టి; **దట్టించిననుబ్బరిక** - దట్టించినన్ = అదలించగా; ఉబ్బరిక = పైకెగిరుట; చేసి = చేసి; చాణూరుండు = చాణూరుడు; **హరికరంబుపట్టి** - హరి = కృష్ణుని; కరంబున్ = చేతిని; పట్టి = పట్టుకొని; **హుమ్మని** - హుమ్మ = హుమ్మ; అని = అని శబ్దముతో; **నెమ్మొగంబునంగాలిడి** - నెఱి = విశాలమైన; మొగంబునన్ = ముఖముమీద; కాలు = కాలును; ఇడి = పెట్టి; **మీఁదైనంగేళీబాలకుండు** - మీదైనన్ = పైకెక్కగా; కేళీబాలకుండు = కృష్ణుడు; **కాలుగాల** - కాలున్ = కాలును; కాలన్ = కాలితో; నివారించి = అడ్డగించి; **మీఁదైనెగడి** - మీద = మీరినవాడు; ఐ = అయ్యి; నెగడి = మించి; **యుండియునుండక** - ఉండియున్ = ఉండి; ఉండక = అట్లే ఉండకుండా; **దుర్వారబలంబున** - దుర్వార = నివారింపరాని; బలంబునన్ = బలముతో; **విదలించిలేచి** - విదలించి = విదల్చికొని; లేచి = పైకి లేచి; **గృహీతపరిపంథిచరణుండయి** - గృహీత = పట్టుకొబడిన; పరిపంథి = పగవాని; చరణుండు = కాళ్ళుకలవాడు; అయి = అయ్యి; విపక్షుని = పగవాని; వక్షంబు = రొమ్ముప్రదేశమును; **వజ్రివజ్ర** - వజ్రి = ఇంద్రుని; వజ్ర = వజ్రాయుధమును; **సన్నిభంబగు** - సన్నిభంబు = వంటిది; అగు = ఐన; **పిడికిటంబొడిచిన** - పిడికిటన్ = ముష్టితో; పొడిచినన్ = గుద్దగా; **వాఁడు** - వాడు = అతడు; **వాఁడిచెడక** - వాడి = ధైర్యము; చెడక = చెడినవాడుకాకుండ; విజృంభించి = చెలరేగి; **యంభోరాశిమధనంబునందిరుగు** - అంభోరాశి = సముద్ర; మధనంబునన్ = మధనము సమయములో; తిరుగు = తిరుగునట్టి; శైలంబు = మంధరపర్వతము; **పోలిక** - పోలికన్ = వలె; **నేలఁజిఱజిఱందిరిగితన్నిన** - నేలన్ = నేలమీద; జిఱజిఱన్ = గిరగిరా; తిరిగి = తిరిగి; తన్నినన్ = తన్నగా; వెన్నుండు = కృష్ణుడు; కుప్పించి = గెంతి; **యుప్పరంబెగసి** - ఉప్పరంబు = మీదకి; ఎగిసి = ఎగిరి; **మీఁదనుఱికిననతండు** - మీదన్ = మీదకి; ఉఱికినన్ = దుముకగా; అతండు = అతను; **కృష్ణపాదసంధి పరిక్షిప్తపాదుండై** - కృష్ణ = కృష్ణుని; పాద = కాలిచేత; సంధి = కీళ్ళసంధులందు; పరిక్షిప్త =

తన్నబడిన; పాదుండు = కాళ్ళుకలవాడు; ఐ = అయ్యి; **యెగసి** - ఎగసి = ఎగిరి; లేచి = పైకి లేచి; **సముద్ధతుండయ్యెనయ్యెడ** - సముద్ధతుండు = నిక్కినిలిచినవాడు; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ యొక్క; ఎడ = సమయమునందు.

10.1-1349-క.| **బలభద్రుఁడు** - బలభద్రుడు = బలరాముడు; **ముష్టికుఁడును** - ముష్టికుడును = ముష్టికుడు; బలములు = బలములు; **మెఱయంగఁజేసి** - మెఱయంగన్ = ప్రకాశించునట్లు; చేసి = చేసి; **బాహాబాహింప్రళయాగ్నుల** - బాహాబాహిన్ = చేతులతోపెనగులాటలచేత; ప్రళయ = ప్రళయకాలపు; అగ్నుల = అగ్నిశిఖల; **క్రియఁబోరిరి** - క్రియన్ = వలె; పోరిరి = పోరాడిరి; **వెలయఁగ** - వెలయగన్ = ప్రసిద్ధముగా; **బహువిధములైన** - బహు = అనేక; విధములు = విధములు; ఐన = అయినట్టి; విన్నాణములన్ = నేర్పులతో.

10.1-1350-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

10.1-1351-క.| వల్లవులు = బలరాముడు కృష్ణులు; **పెనఁగిరున్నత** - పెనగిరి = పోరాడిరి; ఉన్నత = శ్రేష్ఠమైన; **గల్లులతో** - గల్లుల = చెంపలుగలవారి, జెట్టీల; తోన్ = తోటి; **భిన్నదిగిభ** - భిన్న = భేదింపబడిన; దిగిభ = దిగ్గజముల {దిగిభము - దిక్ + ఇభము, దిగ్గజము}; **కరవల్లులతో** - కర = తొండములవంటి; వల్లుల = చేతులనుగీగలుగలవారి; తోన్ = తోటి; **మల్లురతో** - మల్లుర = మల్లవీరుల; తోన్ = తోటి; **రిపుమానసభల్లులతో** - రిపు = శత్రువుల; మానస = మనసులకు; భల్లుల = బల్లెమువంటివారి; తోన్ = తోటి; **భీతగోపపల్లులతోడన్** - భీత = భయపడిన; గోప = గొల్ల; పల్లుల = పల్లెలుగలవారి; తోడన్ = తోటి.

10.1-1352-వ.| ఆ = ఆ యొక్క ; **సమయంబునఁబౌరకాంతలు** - సమయంబునన్ = సమయమునందు; పౌర = పురమునందలి; కాంతలు = స్త్రీలు; **మూఁకలుగట్టి** - మూకలు = గుంపులు; కట్టి = కూడి; **వెచ్చనూర్చుచు** - వెచ్చనూర్చుచున్ = వెచ్చననిట్టూర్పులతో; **ముచ్చటలకుఁజొచ్చి** - ముచ్చటలు = కబుర్లాడుట; కున్ = కు; చొచ్చి = మొదలిడి; **తమలోనిట్లనిరి** - తమలోన్ = వారిలోవారు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1353-ఉ.| మంచి = యోగ్యులైన; **కుమారులంగుసుమమంజు** - కుమారులన్ = పిల్లలను; కుసుమ = పూలవంటి; మంజు = కోమలమైన; **శరీరులఁదెచ్చి** - శరీరులన్ = దేహములు కలవారిని; తెచ్చి = తీసుకు వచ్చి; చెల్లరే = అయ్యో; **యంచిత** - అంచిత = చక్కటి; **వజ్రసారులు** - వజ్ర = వజ్రాయుధమువంటి; సారులు = సత్త కలవారు; **మహాద్రి** - మహా = గొప్ప; అద్రి = కొండలవంటి; **కఠోరులునైన** - కఠోరులు = కఠినదేహము కలవారు; ఐన = అయినట్టి; **మల్లురంగ్రించులఁబెట్టి** - మల్లురన్ = మల్లవీరుల; క్రించులన్ = క్రూరులైన; పెట్టి = ఎదుట పెట్టి; రాజు = కంసుడు; **పెనఁగించుచుఁజూచుచున్నవాఁడు** - పెనగించుచున్ = పోరాడించుచ; ఉన్నవాడు = ఉన్నాడు; **మేలించుకలేదు** - మేలు = మంచితనము; ఇంచుకన్ = కొంచముకూడ; లేదు = లేదు; **మానుమనఁడిట్టి** - మానుము = ఆపివేయండి; అనడు =

అనుటలేదు; ఇట్టి = ఇలాంటి; దురాత్ముని = దుష్టుని; మున్ను - మును = ఇంతకుపూర్వమున్నట్లు; వింటిమే = విన్నామా, లేదు.

10.1-1354-క.| చూచెదరుగాని - చూచెదరు = చూస్తున్నారు; కాని = తప్పించి; సభికులునీ - సభికులున్ = సభలోని పెద్దలు; ఈ = ఇట్టి; చిన్నికుమారకులకునీ - చిన్ని = చిన్నవారైన; కుమారకుల్ = పిల్లల; కున్ = కు; ఈ = ఈ; మల్లురకుంనోచెల్ల - మల్లుర్ = మల్లవీరుల; కున్ = కు; ఓచెల్ల = అయ్యో; యీడుగాదని - ఈడు = సాటి; కాదు = కాదు; అని = అని; సూచింపరు = తెలియజేయరు; పతికిఁదమకు - పతి = రాజున; కిన్ = కు; తమ = వారల; కున్ = కు; శోకముగాదే - శోకము = దుఃఖము; కాదే = కలుగటలేదా.

10.1-1355-సీ.| వేణునాళములమై - వేణునాళములము = మురళీలము; ఐ = అయ్యి; వెలసిన = పుట్టినను; మాధవుం డధరామృతములిచ్చి - మాధవుండు = కృష్ణుడు; అధరామృతములున్ = ముద్దులను {అధరామృతములు - పెదవినుండిస్రవించెడి అమృతములు, ముద్దులు}; ఇచ్చి = ఇచ్చి; యాదరించుఁ బింఛదామములమై - ఆదరించున్ = మన్నించును; పింఛ = నెమలిపింఛముల; దామములము = దండలము; ఐ = అయ్యి; పెరిగిన - పెరిగినన్ = వర్థిల్లినచో; వెన్నుండు = కృష్ణుడు; మస్తకంబునఁదాల్చి - మస్తకంబునన్ = తలపైన; తాల్చి = ధరించి; మైత్రి = స్నేహమును; నెఱపుఁబీతాంబరములమై - నెఱపున్ = ప్రకటించును; పీతాంబరములము = పట్టువస్త్రములము; ఐ = అయ్యి; బెరిసిన - బెరిసినన్ = దరిచేరినచో; గోవిందుఁడంసభాగములఁబాయక - గోవిందుడు = కృష్ణుడు; అంసభాగములన్ = మూపులపై; పాయక = విడువకుండ; ధరించున్ = ధరించును; వైజయంతికలమై - వైజయంతికలము = వైజయంతీ మాలికలము; ఐ = అయ్యి; వ్రాలినఁగమలాక్షుఁడతి - వ్రాలినన్ = అతిశయించినచో; కమలాక్షుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; అతి = మిక్కలి; కుతూహలముననఱుతఁదాల్చుఁదనరు - కుతూహలమునన్ = వేడుకతో; అఱుతన్ = కంఠమునందు; తాల్చున్ = ధరించును; తనరు = అతిశయించెడి.

10.1-1355.1-తే.| బృందావనంబునఁదరులమైనఁగృష్ణుఁడానందమునఁజేరి - బృందావనంబునన్ = బృందావనమునందు; తరులము = చెట్లము; ఐనన్ = అయినచో; కృష్ణుడు = కృష్ణుడు; ఆనందమునన్ = ఆనందముతో; చేరి = దగ్గరచేరి; క్రీడ - క్రీడన్ = ఆటలాడుటను; సల్పునెట్టి - సల్పున్ = చేయును; ఎట్టి = ఎటువంటి; నోములనైన - నోములన్ = నోములునోచుటచే; ఐనన్ = అయినప్పటికి; మున్నిట్టి - మును = మునుపు; ఇట్టి = ఇలాంటి; విధములేలకామైతిమో - విధములు = రీతులము; ఏలన్ = ఎందుకు; కామైతిమో = కాకపోతిమో; యమ్మ - అమ్మ = తల్లి; యింకనెట్లు - ఇంకన్ = ఇక; ఎట్లు = ఏలానో.

10.1-1356-ఉ.| పాపపు = పాపరూపుడైన; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; గోపకుల = గొల్లవారి; పల్లెలలోన - పల్లెల = ఊర్ల; లోనన్ = అందు; సృజింపరాదె = పుట్టించకూడదా; మున్నీ - మున్ను = మునుపు; ఈ = ఈ యొక్క; పురిలోపలన్ - పురి = పట్టణము; లోపలన్ = అందు; మనలనేల - మనలన్ = మనలను; ఏలన్ = ఎందుకు; సృజించెనటైన - సృజించెన్ =

పుట్టించెను; అటు = అలా; ఐనన్ = అయినచో; నిచ్చలుంజేపడుఁగాదె - నిచ్చలున్ = ఎల్లప్పుడు; చేపడున్ = లభించును; కాదె = కాదా; యీ - ఈ = ఈ యొక్క; సుభగుఁజెందెడి - సుభగున్ = మనోహరుని; చెందెడి = పొందెడి; భాగ్యము - భాగ్యమున్ = అదృష్టమును; సంతతంబునీ - సంతతంబున్ = ఎల్లప్పుడు; ఈ = ఈ యొక్క; గోపకుమారుఁబొంద - గోప = గొల్లవారి; కుమారున్ = పిల్లవానిని; పొందన్ = పొందుటకు; మును = మునుపు; గోపకుమారికలేమి - గోప = గొల్ల; కుమారికలు = భామలు; ఏమి = ఎట్టి; నోఁచిరో - నోచిరో = నోములునోచితిరోకదా.

10.1-1357-క.| గోపాలకృష్ణుతోడను - గోపాల = గోవులనుపాలించెడివాడైన; కృష్ణు = కృష్ణుని; తోడను = తోటి; గోపాలన - గో = గోవులను; పాలన = కాచెడి; వేళలందుఁగూడి - వేళలు = సమయములు; అందున్ = లో; కూడి = కూడుకొని; తిరుగునా - తిరుగున్ = మెలగును; ఆ = అట్టి; గోపాలురెంత - గోపాలురు = గొల్లవారు; ఎంత = ఎంత అధికముగ; ధన్యులో = కృతార్థులో; గోపాలురకైననిట్టి - గో = స్వర్గమును; పాలురు = ఏలెడివారి; కైనన్ = అయినప్పటికి; ఇట్టి = ఇటువంటి; గురురుచిగలదే - గురు = గొప్ప; రుచి = గౌరవము; కలదే = ఉన్నదా, లేదు.

10.1-1358-క.| శ్రమజలకణ - శ్రమజల = చమటనీటి; కణ = బిందువులచే; సిక్తంబై - సిక్తంబు = తడసినది; ఐ = అయ్యి; కమలదళేక్షణుని = కృష్ణుని {కమలదళేక్షణుడు - తామర రేకులవంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; వదన = మోము అనెడి; కమలము = పద్మము; మెఱసెన్ = ప్రకాశించెను; హిమజలకణ - హిమ = మంచు; జల = నీటి; కణ = బిందువులచే; సిక్తంబై - సిక్తంబు = తడసినది; ఐ = అయ్యి; కమనీయంబగుచున్న - కమనీయంబు = అందైనది; అగుచున్ = అగుచు; ఉన్న = ఉన్నట్టి; కమలము = పద్మము; భంగిన్ = వలె.

10.1-1359-ఆ.| సభకుఁబోవఁజనదు - సభ = సభ {సభ - అనేకులు చేరిన కూటమి}; కున్ = కు; పోవన్ = వెళ్ళుట; చనదు = తగదు; సభవారి - సభ = సభలోని; వారి = వారి యొక్క; దోషంబునెఱిఁగి - దోషంబున్ = తప్పులను; ఎఱిగి = తెలిసి; యూరకున్ననెఱుఁగకున్ననెఱిఁగి - ఊరక = ఏమి అనకుండ; ఉన్నన్ = ఉండినను; ఎఱుగక = తెలియకుండ; ఉన్నన్ = ఉన్నప్పటికి; ఎఱిగి = తెలిసి; యుండియైననిట్టట్టు - ఉండియైనన్ = ఉన్నను; ఇట్టట్టు = ఇటుఅటు; పలికినఁబ్రాజ్ఞుఁడైనఁబొందుఁబాపచయము - పలికినన్ = మాట్లాడినచో; ప్రాజ్ఞుడు = మిక్కలి తెలివైనవాడు; ఐనన్ = అయినను; పొందు = చెందును; పాప = పాపముల; చయము = సమూహము;

10.1-1360-వ.| అని = అని; పెక్కండ్రు = అనేకులు; పెక్కువిధంబులంబలుకుచుండఁదద్బాహుయుద్ధంబున - పెక్కు = అనేక; విధంబులన్ = విధములుగా; పలుకుచుండన్ = మాట్లాడుచుండగా; తత్ = ఆ యొక్క; బాహుయుద్ధంబునన్ = మల్లయుద్ధమునందు;

10.1-1361-క.| ధృతిచెడి - ధృతి = ధైర్యము; చెడి = నష్టపోయి; లోఁబడె - లోబడెన్ = లొంగిపోయెను; మల్లుండతులితభవజలధితరికి - మల్లుండు = మల్లవీరుడు; అతులిత = సరిపోల్చరాని; భవ = సంసారము అనెడి; జలధి

= సముద్రమునకు; తరి = ఓడయైనవాని {తరి - దాటించునది, ఓడ}; కిన్ = కి; హతరిపుపురికిన్ - హత = కొట్టబడిన; రిపు = శత్రువుల; పురి = పట్టణములు కలవారి; కిన్ = కి; హితకరికిన్ - హిత = మేలు; కరి = చేయువాని; కిన్ = కి; ధృతగిరికిందదహరిరవభరిత - ధృత = ధరించిన; గిరి = కొండగలవాని; కిన్ = కి; తత్ = ఆ యొక్క; హరి = సింహ; రవ = నాదముచే; భరిత = నిండిన; శిఖరిదరికిన్ - శిఖరి = కొండల; దరి = వద్ద; కిన్ = కు; హరికిన్ - హరి = కృష్ణున; కిన్ = కు.

10.1-1362-క.| హరికిని - హరి = కృష్ణున; కిని = కి; లోఁబడి - లోబడి = అధీనుడై; బెగడక = బెదిరిపోకుండ; హరి = కృష్ణుని; యురము - ఉరమున్ = వక్షమును; మహోగ్ర - మహా = మిక్కలి; ఉగ్ర = భయంకరమైన; ముష్టినహితుఁడు - ముష్టిన్ = పిడికిలితో; అహితుడు = పగవాడు; పొడువన్ = పొడవగా; హరి = కృష్ణుడు; కుసుమమాలికా - కుసుమ = పూల; మాలికా = దండలచేత; హత = కొట్టబడిన; కరి = ఏనుగు; భంగిఁబరాక్రమించెగలహోద్ధతుఁడై - భంగిన్ = వలె; పరాక్రమించెన్ = పరాక్రమముజూపెను; కలహ = కలహమునందు; ఉద్ధతుడు = చెలరేగినవాడు; ఐ = అయ్యి.

10.1-1363-క.| శౌరి = కృష్ణుడు {శౌరి - శూరుని మనుమడు , కృష్ణుడు}; నెఱిఁజొచ్చి - నెఱిన్ = నిండుగా; చొచ్చి = చొరవచూపి; కరములఁగ్రూరగతింబట్టి - కరములన్ = చేతులతో; క్రూర = క్రూరమైన; గతిన్ = విధముగా; పట్టి = పట్టుకొని; త్రిప్పి = తిప్పి; కుంభిని - కుంభినిన్ = నేలపైన; వైచెన్ = పడవేసెను; శూరుంగలహగభీరున్ - శూరున్ = మహావీరుని; కలహ = పోరాటమునందు; గభీరున్ = గాంభీర్యము కలవానిని; వీరుంజాణూరు - వీరున్ = సత్తా కలవానిని; చాణూరున్ = చాణూరుని; ఘోరు - ఘోరున్ = భయంకరుడైనవానిని; వితతాకారున్ - వితత = గొప్ప; ఆకారున్ = రూపము కలవానిని.

10.1-1364-క.| శోణితము = రక్తము; నోరనొలుకఁగఁజాణూరుండట్లు - నోరన్ = నోటినుండి; ఒలుకగన్ = కారుతుండగా; చాణూరుండు = చాణూరుడు; అట్లు = ఆ విధముగ; కృష్ణు = కృష్ణుని; సంభ్రమమున - సంభ్రమముననన్ = ఆటోపముచేత; సంక్షీణుండై - సంక్షీణుండు = మిక్కిలినీరసించినవాడు; ఐ = అయ్యి; క్షోణింబడి - క్షోణిన్ = నేలపై; పడి = పడిపోయి; ప్రాణంబులు - ప్రాణంబులున్ = ప్రాణములను; విడిచెఁగంసు - విడిచెన్ = వదలివేసెను; కంసు = కంసుని యొక్క; ప్రాణముగలఁగన్ - ప్రాణమున్ = ప్రాణులు; కలగన్ = కలచెందగా.

10.1-1365-క.| బలభద్రుండును = బలరాముడు కూడ ; లోకులు = ప్రజలు; బలభద్రుండనంగఁబెనఁగి - బల = బలమునందు; భద్రుండు = మేలైనవాడు; అనంగన్ = అనునట్లుగా; పెనగి = పోరాడి; పటుబాహుగతిన్ - పటు = దృఢమైన; బాహు = భుజ; గతిన్ = విన్యాసములతో; బలభేది = ఇంద్రుడు; మెచ్చఁద్రిప్పెను - మెచ్చన్ = మెచ్చుకొనునట్లు; త్రిప్పెను = గిరగిరతిరుగునట్లుచేసెను; బలవన్ముష్టికునిఁగంసుబలములు - బలవన్ = బలవంతుడైన; ముష్టికునిన్ = ముష్టికుడిని; కంసు = కంసుని యొక్క; బలములు = సేనలు; బెగడన్ = భయముపొందగా.

10.1-1366-ఆ.| త్రిప్పి = గిరగిరతిప్పి; నేలపైవ - నేలన్ = నేలపైన; వైవన్ = పడవేయగా; దిగ్గన - దిగ్గనన్ = చటుక్కున; రక్తంబు = రక్తము; వదనగహ్వరమున - వదన = నోరు అనెడి ; గహ్వరముననన్ = గుహనుండి; వఱదవాఱ - వఱద =

వరదరూపమున; వాఱన్ = ప్రవించగా; ముష్టికుండు = ముష్టికుడు; ఘోర = భయంకరమైన; **ముష్టిసత్త్వము** - ముష్టి = మల్లయుద్ధ; సత్త్వము = సమర్థత; **చెడిగూలెఁ** - చెడి = నశించి; కూలెన్ = పడిపోయెను; **గాలిఁదరువుగూలునట్లు** - గాలి = గాలిచేత; తరువున్ = వృక్షము; కూలునట్లు = కూలిపోవువిధముగా.

10.1-1367-వ.| మఱియును = ఇంకను.

10.1-1368-క.| **పాటవమునఁబలుపిడికిట** - పాటవమునన్ = సమర్థతతో; బలు = పటువైన; పిడికిటి = ముష్టిచేత; **సూటింబడఁబొడిచె** - సూటిన్ = గురిపెట్టి; పడన్ = పడిపోవునట్లుగా; పొడిచెన్ = కొట్టెను; **బలుఁడు** - బలుడు = బలరాముడు; శోభిత = ప్రకాశించునట్టి; ఘన = గొప్ప; **బాహాటోప** - బాహా = భుజముల; ఆటోపన్ = పరాక్రమముతో; **నృపకిరీటుంగూటున్** - నృప = రాజు (కంసుని)కి; కిరీటున్ = ముఖ్యమైనవానిని; కూటున్ = కూటుడు అనువానిని; **వాచాటునధికఘోరలలాటున్** - వాచాటున్ = అతిగా వాగెడివానిని; అధిక = మిక్కలి; ఘోర = భయంకరమైన; లలాటున్ = నుదురు కలవానిని.

10.1-1369-వ.| **అంతనద్దనుజాంతకుండు** - అంతన్ = ఆ పిమ్మట; ఆ = ఆ యొక్క; దనుజాంతకుండు = కృష్ణుడు {దనుజాంతకుడు - రాక్షసులకు యముని వంటివాడు , విష్ణువు}; **చరణప్రహారణంబుల** - చరణ = కాలి; ప్రహారణంబులన్ = తాపులచేత; **భిన్నమస్తకులంజేసి** - భిన్న = పగిలిన; మస్తకులన్ = తలలు కలవారినిగా; చేసి = చేసి; వాని = అతడి; **చెలులనంతకాంతికంబునకనిచిన** - చెలులన్ = స్నేహితులను; అంతక = యముని; అంతికంబున్ = వద్ద; కున్ = కు; అనిచినన్ = పంపించగా.

10.1-1370-క.| **వల్లవబాలకులని** - వల్లవ = గొల్ల; బాలకులు = పిల్లవారు; అని = అని; మన = మన యొక్క; **మల్లవరులు** - మల్ల = చెట్టీ; వరులు = శ్రేష్ఠులు; **పెనఁగి** - పెనగి = పోరి; నేడు = ఇవాళ; మడిసిరి = చచ్చిపోయిరి; వీరల్ = వీరు; బల్లిదులు = మిక్కలి బలవంతులు; **తలఁడుతలఁడని** - తలడుతలడు = తొలగిపొండి; అని = అని; **చెల్లాచెదరైరి** - చెల్లాచెదురు = మిక్కలి చెదిరినవారు; ఐరి = అయ్యారు; పాఱి = పారిపోయి; చిక్కిన = మిగిలిన; మల్లుల్ = మల్లవీరులు.

10.1-1371-ఉ.| **మల్లురఁజంపి** - మల్లురన్ = మల్లవీరులను; చంపి = సంహరించి; **గోపకసమాజములో** - గోపక = గొల్లవారి; సమాజము = సమూహము; లోన్ = అందు; మృగరాజు = సింహము {మృగరాజు - మృగములలో రాజు వంటిది, సింహము}; **రేఖ** - రేఖన్ = వలె; **శోభిల్లఁగఁబాదపద్మములఁబెల్లుగనందెలు** - శోభిల్లగన్ = ప్రకాశించగా; పాద = పాదములు అనెడి; పద్మములన్ = పద్మములందు; పెల్లుగన్ = అధికముగా; అందెలు = కాలి కడియములు; **మ్రోయ** - మ్రోయన్ = మోగుతుండగా; **వచ్చునా** - వచ్చు = వచ్చుచున్న; ఆ = ఆ యొక్క; వల్లవరాజనందనుల = బలరామ కృష్ణులను {వల్లవరాజనందనులు - వల్లవరాజు (నందుని) నందనులు , బలరాముడు కృష్ణుడు}; వారక = ఉపేక్షింపకుండ; చూచి = చూసి; **మహీసురాదులల్లల్లన** - మహీసుర = బ్రాహ్మణులు {మహీసురుడు - భూమిపై దేవత, విప్రుడు}; ఆదులు = మున్నగువారు;

అల్లల్లన = మెల్లిమెల్లిగా; సంస్తుతించిరి = మిక్కలి కీర్తించిరి; **ప్రియంబుగఁగంసుఁడుదక్కనందఱున్** - ప్రియంబుగన్ = ఇష్టపూర్తిగా; కంసుడు = కంసుడు; తక్కన్ = తప్పించి; అందఱున్ = ఎల్లవారు.

10.1-1372-వ.| అంత = అప్పుడు; **సభాజనంబుల** - సభా = సభలోని; జనంబుల = ప్రజల యొక్క; **కలకలంబు** - కలకలంబున్ = కోలహలమును; నివారించి = అణచి; **మంత్రులనుఁజూచి** - మంత్రులను = సచివులను; చూచి = చూసి; **కంసుండిట్లనియె** - కంసుండు = కంసుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1373-ఉ.| **వల్లవబాలురన్** - వల్లవ = గొల్ల; బాలురన్ = పిల్లలను; **నగరివాకిటికిన్** - నగరి = అంతఃపురపు; వాకిటి = ద్వారము; కిన్ = బైటికి; **వెడలంగఁద్రొబ్బుఁడీ** - వెడలంగన్ = పోవునట్లు; ద్రొబ్బుడు = తోసివేయండి; ఈ = ఈ యొక్క; **గొల్లల** - గొల్లలన్ = గోపకులను; **ముట్టికోల్గొనుఁడు** - ముట్టకోల్గొనుడు = ఆక్రమించండి; క్రూరుని = క్రూరుడైన; **నందునిఁగట్టుడుర్వికిందెల్లముగాఁగ** - నందుని = నందుడిని; కట్టుడు = కట్టివేయండి; ఉర్వి = భూమి; కిన్ = కి; తెల్లము = స్పష్టము; కాగన్ = అగునట్లు; నేడు = ఇవాళ; **వసుదేవునిఁజంపుఁడు** - వసుదేవుని = వసుదేవుడిని; చంపుడు = చంపండి; **తండ్రిగాఁడు** - తండ్రి = తండ్రి; కాడు = కాదు; **వీఁడెల్లవిధంబులలంబరుల కిష్టుఁడు** - వీడు = ఇతడు; ఎల్ల = అన్ని; విధంబులన్ = రకములుగాను; పరుల్ = పగవారి; కిన్ = కి; ఇష్టుడు = కావలసినవాడు; **కావకుఁడుగ్రసేనునిన్** - కావకుడు = కాపాడకండి, చంపండి; ఉగ్రసేనునిన్ = ఉగ్రసేనుడిని.

10.1-1374-వ.| అని = అని; పలుకు = చెప్పెడి; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.1-1375-శా.| **జంఘాలత్వముతో** - జంఘాలత్వము = మిక్కలివేగమైనడక; తోన్ = తోటి; **నగోపరి** - నగ = కొండ; ఉపరి = మీద; **చరత్సారంగ** - చరత్ = తిరుగుతున్న; సారంగ = ఏనుగును; **హింసేచ్ఛనుల్లంఘింపన్** - హింస = చంపెడి; ఇచ్ఛన్ = కోరికతో; ఉల్లంఘింపన్ = దూకవలెనని; గమకించు = ఉత్సాహించునట్టి; సింహము = సింహము; క్రియన్ = వలె; లక్షించి = పూని; **పౌరప్రజాసంఘాతంబులు** - పౌర = పురములోని; ప్రజా = జనుల యొక్క; సంఘాతంబులు = సమూహములు; తల్లడిల్ల = కలతచెందుతుండగా; హరి = కృష్ణుడు; **కంసప్రాణహింసార్థి** - కంస = కంసుని యొక్క; ప్రాణ = ప్రాణములను; హింసా = పోగొట్టవలెనని; అర్థి = కోరువాడు; **యై** - ఐ = అయ్యి; **లంఘించెందమగంబు** - లంఘించెన్ = దూకెను; తమగంబు = గద్దె; **మీఁదికి** - మీది = పై; కిన్ = కి; **రణోల్లాసంబు** - రణ = యుద్ధమునందు; ఉల్లాసంబు = ఉత్సాహము; **భాసిల్లఁగన్** - భాసిల్లగన్ = ప్రకాశించగా.

10.1-1376-క.| **తమగమునకెగురు** - తమగమున్ = మంచెపైకి; ఎగురు = దుముకు; యదు = యదువంశపు; **సత్తమగణ్యునిఁజూచి** - సత్తమ = శ్రేష్ఠులలో; గణ్యునిన్ = ఎన్నదగినవానిని; చూచి = చూసి; **ఖడ్గధరుఁడై** - ఖడ్గ = కత్తి; ధరుడు = పట్టినవాడు; ఐ = అయ్యి; **యెదిరెందమగమివారలు** - ఎదిరెన్ = ఎదిరించెను; తమ = వారి యొక్క; గమి = సమూహము; వారలు = వారు; **వీరోత్తమ** - వీర = వీరులలో; ఉత్తమ = శ్రేష్ఠుడు; **గణవిభుఁడనఁగఁగంసధరణీపతియున్** -

గణ = రాజ్యమునకు; విభుడు = ప్రభువు; అనగన్ = అనునట్లుగా; కంస = కంసుడు అనెడి; ధరణీపతి = రాజు {ధరణీపతి - రాజ్యమునకు ప్రభువు, రాజు}.

10.1-1377-శా.| **పక్షీంద్రుండురగంబుఁబట్టు** - పక్షీంద్రుండు = గరుత్మంతుడు {పక్షీంద్రుడు - పక్షులలో శ్రేష్ఠుడు , గరుత్మంతుడు}; ఉరగమున్ = పామును; పట్టు = పట్టుకొనెడి; **విధమొప్పంగేశబంధంబు** - విధము = రీతి; ఒప్పన్ = వలె; కేశ = జుట్టు; బంధంబున్ = ముడిని; **లోకక్షోభంబుగఁబట్టి** - లోక = ప్రజలందరకు; క్షోభంబు = కలవరపాటు; కన్ = కలుగునట్లు; పట్టి = పట్టుకొని; **మౌళిమణులా** - మౌళి = శిఖ యందలి; మణులు = రత్నములు; **కల్పాంతవేళా** - కల్పాంత = ప్రళయ; వేళా = సమయమునందు; **పతన్నక్షత్రంబుల** - పతన్ = పడెడి; నక్షత్రంబుల = నక్షత్రముల; **భంగి** - భంగిన్ = వలె; **రాల** - రాలన్ = రాలుతుండగా; **రణసంరంభంబు** - రణ = యుద్ధ; సంరంభంబున్ = ఆటోపమును; డిందించి = అణచివేసి; **రంగక్షోణింబడఁద్రొబ్బెఁగృష్ణుఁడు** - రంగ = మల్లరంగస్థల; క్షోణిన్ = ప్రదేశమునందు; పడన్ = పడిపోవునట్లుగా; త్రొబ్బెన్ = తోసెను; కృష్ణుడు = కృష్ణుడు; **వెసంగంసున్** - వెసన్ = శీఘ్రముగ; కంసున్ = కంసుని; **నృపోత్తంసునిన్** - నృప = రాజులలో; ఉత్తంసునిన్ = గొప్పవానిని.

10.1-1378-శా.| **మంచాగ్రంబుననుండి** - మంచ = గద్దె; అగ్రంబునన్ = మీద; నుండి = నుండి; **రంగధరణీమధ్యంబునంగూలి** - రంగధరణీ = రంగస్థలము; మధ్యంబునన్ = నట్టనడిమి యందు; కూలి = పడిపోయి; **యే** - ఏ = ఎట్టి; సంచారంబును = కదలికలు; లేక = లేకుండ; చిక్కి = దొరికిపోయి; **జనులాశ్చర్యంబునుంబొందఁగాబంచత్వంబునుబొంది** - జనులు = ప్రజలు; ఆశ్చర్యంబును = ఆశ్చర్యమును; పొందగా = పడుతుండగా; పంచత్వంబును = మరణించుటను; పొంది = పొంది; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **విమతుంబద్మాక్షుఁడీడ్చెన్** - విమతున్ = పగవానిని; పద్మాక్షుడు = కృష్ణుడు; ఈడ్చెన్ = లాగెను; **వడింబంచాస్యంబు** - వడిన్ = వేగముగా; పంచాస్యంబు = సింహము {పంచాస్యము - విస్తీర్ణమైన ముఖము కలది, సింహము}; **గజంబునీడ్చు** - గజంబున్ = ఏనుగును; ఈడ్చు = ఈడ్చుకుపోవు; పగిదిన్ = విధముగా; **బాహాబలోల్లాసి** - బాహా = భుజముల; బల = బలముయొక్క; ఉల్లాసి = ఉత్సాహము కలవాడు; **యై** - ఐ = అయ్యి.

10.1-1379-క.| రోష = కోపమునందు; ప్రమోద = సంతోషమునందు; నిద్రా = నిద్ర యందు; **భాషాశన** - భాషా = మాట్లాడుట యందు ; అశన = ఆహారముతినుటయందు; పాన = తాగుటందు; **గతులఁబాయక** - గతులన్ = నడచుట యందును; పాయక = విడువకుండ; చక్రిన్ = కృష్ణుని; **దోషగతిఁజూచి** - దోష = తప్పుడు; గతిన్ = విధానమున; చూచి = చూసి; **యైన** - ఐనన్ = ఉన్నప్పటికిని; **విశేషరుచింగంసుఁడతనిఁజెందె** - విశేష = విశిష్ట మైన; రుచిన్ = తేజస్సుతో; కంసుడు = కంసుడు; అతనిన్ = అతనిని; చెందెన్ = లీనమయ్యెను; నరేంద్రా = రాజా.

10.1-1380-వ.| ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.1-1381-క.| **గోపాలుఁడొక్కఁడద్దిర** - గోపాలుడు = గొల్లవాడు; ఒక్కడు = ఒకడు; అద్దిర = ఔరా; **భూపాలకుఁజంపె** - భూపాలకున్ = రాజును {భూపాలకుడు - భూ (రాజ్యమును) పాలించువాడు, రాజు}; చంపెన్ = చంపెను; **వీనిఁబొడువుండేతద్రూపాలస్యములేలని** - వీనిన్ = ఇతనిని; పొడువుండు = చంపేయండి; ఏతద్రూప = అటువంటి; ఆలస్యములు = జాగుచేయుటలు; ఏల = ఎందుకు; అని = అని; **తాపాలఘు** - తాప = సంతాపమువలని; అలఘు = అధికమైన; **రోషులగుచు** - రోషులు = కోపము కలవారు ; అగుచున్ = అగుచు; **దర్పోద్ధతులై** - దర్ప = గర్వముచే; ఉద్ధతులు = అతిశయించినవారు; ఐ = అయ్యి.

10.1-1382-శా.| **న్యగ్రోధుండునుగహ్వుఁడున్** - న్యగ్రోధుండునున్ = న్యగ్రోధుడు {కంసుని సోదరులు - 1న్యగ్రోధుడు 2కహ్వుడు 3సునామకుడు 4శంకుడు 5సుభుడు 6రాష్ట్రపాలుడు 7విసృష్టుడు 8తుష్టిమానుడు}; కహ్వుడున్ = కహ్వుడు; **మొదలుగా** - మొదలుగాన్ = మున్నగువారు; **నానాయుధానీక** - నానా = వివిధములైన; ఆయుధ = ఆయుధముల; అనీక = ఆయుధ; **సామగ్రింగంసుని** - సామగ్రిన్ = పరికరములుతో; కంసుని = కంసుని యొక్క; **సోదరుల్గవియుఁడున్** - సోదరులు = తోడబుట్టినవారు; కవియుడున్ = తాకగా; **మాద్యద్గజేంద్రాభుఁడై** - మాద్యత్ = మదించిన; గజ = ఏనుగు; ఇంద్రుడు = శ్రేష్ఠమును; ఆభుడు = పోలినవాడు; ఐ = అయ్యి; **యుగ్రుండై** - ఉగ్రుండు = భయంకరుడు; ఐ = అయ్యి; **పరిఘాయుధోల్లసితుఁడై** - పరిఘ = ఇనపగుదియ అనెడి; ఆయుధ = ఆయుధముతో; ఉల్లసితుడు = ఉత్సాహించినవాడు; ఐ = అయ్యి; **యొండొండఁజెండాడి** - ఒండొండె = ఒక్కొక్కడిని; చెండాడి = పడగొట్టి; **కాలాగ్రక్షోణికిఁబంచె** - కాల = యముని; అగ్రక్షోణికిన్ = వాకిలికి; పంచెన్ = పంపించెను; **రాముఁడు** - రాముడు = బలరాముడు; **గరీయస్థేముఁడై** - గరీయ = అధికమైన; స్థేముడు = బలము కలవాడు; ఐ = అయ్యి; వారలన్ = వారిని.

10.1-1383-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.1-1384-క.| **చేతులఁదాళములొత్తుచు** - చేతులన్ = చేతితో; తాళముల్ = తాళములను; ఒత్తుచు = వాయించుచు; **చేతోమోదంబుతోడ** - చేతోమోదంబు = మనోల్లాసము; తోడన్ = తోటి; సిగముడి = జుట్టుముడి; **వీడంబాతరలాడుచు** - వీడన్ = జారిపోగా; పాతరలాడుచున్ = నాట్యముచేయుచు; మింటను = ఆకాశమునందు; గీతము = పాట; **నారదుఁడు** - నారదుడు = నారదుడు; **పాడెఁగృష్ణా** - పాడెన్ = పాడెను; కృష్ణా = కృష్ణా; **యనుచున్** - అనుచున్ = అని.

10.1-1385-క.| వారిజభవ = బ్రహ్మదేవుడు; **రుద్రాదులు** - రుద్ర = శివుడు; ఆదులు = మొదలగువారు; భూరి = మిక్కలి అధికమైన; **కుసుమవృష్టిఁగురిసి** - కుసుమ = పూల; వృష్టిన్ = వానను; కురిసెన్ = కురిపించి; పొగడిరి = కీర్తించిరి; కృష్ణున్ = కృష్ణుని; భేరులు = పెద్దనగారాలు; మ్రోసెను = మోగినవి; **నిర్జరనారులు** - నిర్జర = దేవతా; నారులు = స్త్రీలు; **దివినాడిరధిక** - దివిన్ = ఆకాశమునందు; ఆడిరి = నాట్యముచేసిరి; అధిక = విశేషమైన; **నటనముల** - నటనములన్ = నాట్యములతో; నృపా = రాజా.

10.1-1386-వ.| అంతంగంసాదుల - అంతన్ = అటు పిమ్మట; కంస = కంసుడు; ఆదులు = మున్నగువారి; కాంతలు = భార్యలు; భర్తృమరణదుఃఖాక్రాంతలై - భర్తృ = భర్త యొక్క ; మరణ = చావుకై; దుఃఖ = దుఃఖముచే; ఆక్రాంతలు = ఆక్రమింపబడినవారు; ఐ = అయ్యి; కరంబుల - కరంబులన్ = చేతులతో; శిరంబులు - శిరంబులన్ = తలలు; మోదికొనుచునశ్రుసలిల - మోదికొనుచున్ = మొత్తుకొనుచు; అశ్రు = కన్నీటి; సలిల = జలముల; ధారాపరిషిక్త - ధారా = ధారలచే; పరిషిక్త = బాగాతడపబడిన; వదనలై - వదనలు = ముఖములు కలవారు ; ఐ = అయ్యి; సదనంబులు - సదనంబులున్ = ఇండ్లనుండి; వెలువడి = బయటపడి; వచ్చి = వచ్చి; వీరశయ్యా = యుద్ధభూమియందు; నిద్రితులైన - నిద్రితులు = మరణించినవారు; ఐన = అయిన; విభులంగౌగలించుకొని - విభులన్ = భర్తలను; కౌగలించుకొని = ఆలింగనము చేసికొని; సుస్వరంబుల - సుస్వరంబులన్ = మంచిరాగములతో; విలపించిరందుఁగంసు - విలపించిరి = ఏడ్చిరి; అందున్ = వారిలో; కంసు = కంసుని యొక్క; భార్యలిట్లనిరి - భార్యలు = భార్యలు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1387-సీ.| గోపాలసింహంబుగోపించి - గోపాల = కృష్ణుడు అనెడి; సింహంబు = సింహము; కోపించి = కోపగించి; వెల్వడి = బయలుదేరి; నిను - నినున్ = నిన్ను; గజేంద్రుని - గజ = ఏనుగులలో; ఇంద్రుని = శ్రేష్ఠుని; భంగి - భంగిన్ = వలె; నేడుగూల్చె - నేడు = ఇవాళ; కూల్చెన్ = చంపెను; యాదవేంద్రానిలమాభీల - యాదవేంద్ర = కృష్ణుడు అనెడి {యాదవేంద్రుడు - గొల్లప్రభువు, కృష్ణుడు}; అనిలము = వాయువు; ఆభీల = భయంకరమైన; జవమున - జవమునన్ = వడితో; నిను - నినున్ = నిన్ను; మహీజము = వృక్షము; మాడ్కి - మాడ్కిన్ = వలె; నేలవ్రాల్చె - నేలగూల్చెన్ = చంపెను; వాసుదేవాంభోధి - వాసుదేవ = కృష్ణుడు అనెడి; అంభోధి = సముద్రపు; వారి = నీరు; యుద్వేలమై - ఉద్వేలము = చెలియలికట్టదాటినది; ఐ = అయ్యి; నిను - నినున్ = నిను; దీవికైవడి - దీవి = ద్వీపము; కైవడిన్ = వలె; నేడు = ఇవాళ; ముంచె - ముంచెన్ = ముంచివేసెను; దేవకీసుతవజ్రి - దేవకీసుత = కృష్ణుడు అనెడి; వజ్రి = ఇంద్రుడు; దేవతలలరంగ - దేవతలు = దేవతలు; అలరంగన్ = సంతోషించునట్లుగా; నినుఁగొండ - నినున్ = నిన్ను; కొండ = పర్వతము; క్రియ - క్రియన్ = వలె; నేడు = ఇవాళ; నిహతుఁజేసె - నిహతున్ = కొట్టబడినవానిగా; చేసెన్ = చేసెను.

10.1-1387.1-తే.| హా = అయ్యో; మనోనాథ = భర్తా; హా = అయ్యో; వీర = శూరుడా; హా = అయ్యో; మహాత్మా = గొప్పమనసు కలవాడ; హా = అయ్యో; మహారాజ = మహారాజ; నీవిట్లు - నీవు = నీవు; ఇట్లు = ఇలా; హతుఁడవైన - హతుడవు = చనిపోయినవాడవు; ఐనన్ = అయినచో; మనుచునున్నారమక్కట - మనుచున్ = జీవించుచు; ఉన్నారము = ఉన్నాము; అక్కట = అయ్యో; మమ్ముఁబోలు - మమ్ముn = మమ్ములను; పోలు = పోలెడి; కఠినహృదయలు - కఠిన = కఠినమైన; హృదయలు = మనసుకలవారు; జగతిపైఁగలరె - జగతి = లోకము; పైన్ = అందు; కలరె = ఉన్నారా, లేరు; యెందు - ఎందు = ఎక్కడకూడ.

10.1-1388-క.| భూతములకెగ్గు - భూతములు = జీవుల; కిన్ = కు; ఎగ్గు = కీడు; చేసిన - చేసినన్ = చేయగా; భూతంబులు = జీవులు; నీకునెగ్గు - నీ = నీ; కున్ = కు; ఎగ్గు = కీడు; పుట్టించె - పుట్టించెన్ = కలిగించెను;

వృథాభూతముగ - వృథాభూతము = వ్యర్థమైనది; కన్ = అగునట్లు; మనికి = జీవితము; యెల్లను - ఎల్లను = అంతయు; భూతద్రోహికిని - భూత = ప్రాణులకు; ద్రోహి = ద్రోహముచేయువాని; కిని = కి; శుభము = మేలు; పొందదధీశా - పొందదు = కలుగదు; అధీశ = రాజా.

10.1-1389-క.| గోపాలకృష్ణుతోడను - గోపాల = గొల్లవాడైన; కృష్ణు = కృష్ణుని; తోడను = తోటి; భూపాలక = రాజ; మున్ను = ఇంతకుమునుపు; తొడరి = తలపడి; పొలిసినవారిన్ - పొలిసిన = చచ్చిన; వారిన్ = వాళ్ళను; నీపాల - నీ = నీ; పాలన్ = దగ్గర; బుధులు = పెద్దలు; చెప్పరె = చెప్పలేదా; కోపాలస్యములు - కోప = కోపము; అలస్యములున్ = జడత్వములను; విడిచి = వదలివేసి; కొలువందగదే = సేవించవలసినది కదా.

10.1-1390-వ.| అని = ఈ విధముగ; విలపించుచున్న = తపించుచున్న; రాజవల్లభలనూరార్చి - రాజ = కంసుని యొక్క; వల్లభలన్ = భార్యలను; ఊరార్చి = ఊరడించి; జగద్వల్లభుండైన - జగత్ = లోకమునకు; వల్లభుండు = ప్రభువు; ఐన = అయినట్టి; హరి = కృష్ణుడు; కంసాదులకుంబరలోకసంస్కారంబులు - కంస = కంసుడు; అదుల్ = మొదలగువారల; కున్ = కు; పరలోకసంస్కారంబులు = అంత్యక్రియలు; చేయంబనిచి - చేయన్ = చేయుటకు; పనిచి = నియమించి; దేవకీవసుదేవుల - దేవకీ = దేవకీదేవి; వసుదేవులన్ = వసుదేవుడులను; సంకలియలు = బంధనములనుండి; విడిపించి = విడుదలచేయించి; బలభద్ర = బలరామునితో; సహితుండై - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; వారలకుంబ్రణామంబులు - వారల = వారి; కున్ = కి; ప్రణామంబులు = నమస్కారములు; చేసిన = చేయగా.

10.1-1391-మ.| కని = చూసి; లోకేశులుగాని - లోక = లోకములనేలెడి; ఈశులు = భగవంతులు; కాని = తప్పించి; వీరు = వీరు; కొడుకుల్గారంచుఁజిత్తంబులన్ - కొడుకులు = పుత్రులు; కారు = కారు; అంచున్ = అని; చిత్తంబులన్ = మనసులలో; జనయిత్రీజనకుల్ - జనయిత్రీ = తల్లి; జనకుల్ = తండ్రులు; విచారపరులై - విచారపరులు = విచారించువారు; ఐ = అయ్యి; శంకింపఁగృష్ణుండుదా - శంకింపన్ = సందేహించుచుండగా; కృష్ణుండు = కృష్ణుడు; తాన్ = అతను; జనసమ్మోహిని - జన = ఎల్లరను; సమ్మోహిని = మోహింపజేసెడిది; యైన - ఐన = అయినట్టి; మాయఁదదభిజ్ఞానంబు - మాయన్ = మాయచేత; తత్ = ఆ యొక్క; అభిజ్ఞానంబున్ = ప్రత్యక్షజ్ఞానమును; వారించి = పోగొట్టి; యిట్లనియెన్ - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; సాగ్రజుఁడై - సాగ్రజుడు = అన్నతో కూడినవాడు; ఐ = అయ్యి; మహా = మిక్కిలి; వినతుఁడై - వినతుడు = వినయము కలవాడు; ఐ = అయ్యి; యానందసంధాయి - ఆనంద = సంతోషమును; సంధాయి = కలిగించెడివాడు; యై - ఐ = అయ్యి.

10.1-1392-సీ.| మమ్ముఁగంటిరిగాని - మమ్మున్ = మమ్ములను; కంటిరి = జన్మింపజేసితిరి; కాని = తప్పించి; మా = మా యొక్క; బాల్య = శైశవపు {బాల్యము - తనకు తాను లేవలేని దశ ( 5 సం.), కౌమారము, పసితనము}; పొగండ = పొగండపు {పొగండము - లేచి నడవశక్తి చాలని దశ( 10 సం.)}; కైశోర = కిశోరపు {కైశోరము - మంచిచెడ్డలు చెప్పినను తెలిసికోవాలని దశ (15)}; వయసులఁగదిసి - వయసులన్ = ప్రాయములందు; కదిసి = చేరి; మీరలెత్తుచు - మీరలు = మీరు;

ఎత్తుచున్ = ఎత్తుకొనుచు; దించుచునెలమి - దించుచున్ = దింపుతు; ఎలమిన్ = సంతోషముతో; మన్నించుచునుండు - మన్నించుచున్ = గారాముచేయుచు; ఉండు = ఉండెడి; సౌభాగ్యంబునొందరైతిరాకాంక్ష గలిగియున్ననది - సౌభాగ్యంబున్ = అదృష్టమును; ఒందరు = పొందనివారు; ఐతిరి = అయ్యారు; ఆకాంక్ష = కోరుతు; కలిగియున్నన్ = ఉన్నప్పటికిని; అది = ఆస్థితి; దైవయోగంబు = దైవనిర్ణయము; తల్లిదండ్రుల = తల్లిదండ్రుల; యొద్ద - ఒద్దన్ = దగ్గర; తనయులుండి - తనయులు = పిల్లలు; ఉండి = ఉండి; యే - ఏ = ఏఏ; యవసరమునన్నెబ్బంగి - అవసరమునన్ = సమయములదు; ఎబ్బంగి = ఏ విధముగ; లాలితులగుచు - లాలితుల్ = లాలనచేయబడినవారు; అగుచున్ = అగుచు; వర్ధిల్లుదురట్టి - వర్ధిల్లుదురు = పెరుగుదురో; అట్టి = అటువంటి; మహిమ = గొప్పదనము.

10.1-1392.1-తే.| మాకునిన్నాళ్ళు - మా = మా; కున్ = కు; ఇన్ని = ఇన్ని; నాళ్ళు = దినములవరకు; లేదయ్యె - లేదు = కలుగనిది; అయ్యెన్ = అయినది; మఱియు - మఱియున్ = ఇంకను; వినుఁడు - వినుడు = వినండి; నిఖిల = సమస్తమైన; పురుషార్థహేతువై - పురుషార్థ = చతుర్విధపురుషార్థముల {చతుర్విధపురుషార్థములు - 1ధర్మము 2అర్థము 3కామము 4మోక్షము}; హేతువు = కారణభూతము; ఐ = అయ్యి; నెగడుచున్న = అతిశయించుచున్న; మేనికెవ్వారలాఢ్యులు - మేని = శరీరమున; కున్ = కు; ఎవ్వారలు = ఎవరు; ఆఢ్యులు = మూలమైనవారు; మీరకారె - మీర = మీరే; కారె = కాదా, అవును; యా - ఆ = ఆ యొక్క ; ఋణముఁదీర్ప - ఋణమున్ = పితృఋణము {ఋణత్రయము - 1దేవఋణము 2ఋషిఋణము 3పితృఋణము}; తీర్పన్ = తీర్చుకొనుటకు; నూఱేండ్లకైనఁజనదు - నూఱు = వంద; ఏండ్ల = సంవత్సరముల; కైనన్ = అయినప్పటికి; చనదు = శక్యముకాదు.

10.1-1393-క.| చెల్లుబడిగలిగి - చెల్లబడి = సాగుదల; కలిగి = ఉన్నను; యెవ్వఁడు - ఎవ్వడు = ఎవడైతే; తల్లికిఁదండ్రికిని - తల్లి = తల్లి; కిన్ = కి; తండ్రి = తండ్రి; కిని = కి; దేహధనముల - దేహ = శారీరక; ధనములన్ = ఆర్థిక; వృత్తుల్ = జరపదగిన పనులు; చెల్లింపఁడట్టి - చెల్లింపడు = జరుపడో; అట్టి = అలాంటి; కష్టుఁడు - కష్టుడు = కఠినుడు; ప్రల్లదుఁడామీఁదనాత్మపలలాశి - ప్రల్లదుడు = దుష్టుడు; ఆ = అటు; మీద = పిమ్మట; ఆత్మ = స్వంత; పలల = మాంసము; ఆశి = తినువాడు; యగున్ - అగున్ = అవుతాడు.

10.1-1394-క.| జననీజనకుల = తల్లిదండ్రులను; వృద్ధులఁదనయుల - వృద్ధులన్ = పెద్దవారిని; తనయులన్ = కొడుకులుకూతుళ్ళు; గురు = ఉపాధ్యాయులు; విప్ర = బ్రహ్మణులు; సాధు = సాధువులు; దారాదులనే - దార = భార్య; ఆదులన్ = మున్నగువారిని; ఏ = ఏ యొక్క; జనుఁడు - జనుడు = మానవుడు; ఘనుఁడయ్యుఁబ్రోవక - ఘనుడు = గొప్పవాడు; అయ్యున్ = అయినప్పటికిని; ప్రావక = పోషింపకుండ; వనరును - వనరునున్ = తపించునో; జీవన్మృతుండు - జీవన్మృతుడు = నడుస్తున్న శవము లాంటివాడు; వాఁడు - వాడు = అతడు; ధరిత్రిన్ = భూమిమీద.

10.1-1395-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

10.1-1396-శా.| **కారాశాలల** - కారాశాలలన్ = చెరశాలలో; మా = మా; **నిమిత్తము** - నిమిత్తమున్ = కారణముచేత; **మిముంగంసుండుగారింపఁగా** - మిమున్ = మిమ్ములను; కంసుండు = కంసుడు; కారింపగా = బాధించుచుండగా; **వారింపంగ** - వారింపంగన్ = అడ్డుకొనుటకు; **సమర్థతల్ గలిగియున్** - సమర్థతల్ = సామర్థ్యములు; కలిగియున్ = ఉన్నప్పటికి; **వారింపఁగాలేక** - వారింపగాన్ = మాన్పివేయుట; లేక = చేయలేక; **నిష్కారుణ్యాత్ములమైన** - నిష్కారుణ్య = దయలేని; ఆత్ములము = మనసుగలవారము; ఐన = అయిన; **క్రూరుల** - క్రూరులన్ = కఠినులను; **మహాకౌటిల్యసంచారులన్** - మహా = మిక్కలి; కౌటిల్య = వంకర; సంచారులన్ = నడకవారిని; **సారాతిక్షములార** - సారా = శ్రేష్ఠమైన; అతి = మిక్కలి; క్షములార = ఓర్పుకలవారలూ; **మమ్ముఁగొఱతల్** - మమ్మున్ = మమ్ములను; కొఱతల్ = నిష్ప్రయోజకత్వములను; సైరించి = ఓర్చి; రక్షింపరే = క్షమించండి.

10.1-1397-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ ; **మాయామనుష్యుండైన** - మాయా = మాయతోటి; మనుష్యుండు = మానవుడుగా; ఐన = వర్తించువాడు అయిన; హరి = కృష్ణుడు; **పలికినపలుకులకు** - పలికినన్ = చెప్పిన; పలుకుల్ = మాటల; కున్ = కు; **మోహితులై** - మోహితులు = మోహములోపడినవారు; ఐ = అయ్యి; **వారలనంకపీఠంబులనిడుకొని** - వారలన్ = వారిని; అంక = ఒడి అనెడి; పీఠంబులన్ = పీటలమీద; ఇడుకొని = ఉంచుకొని; కౌగలించుకొని = ఆలింగనముచేసికొని; **వారివదనంబులు** - వారి = వారి యొక్క ; వదనంబులు = ముఖములను; **కన్నీటందడుపుచుఁబ్రేమపాశబద్ధులై** - కన్నీటన్ = అశ్రుజలములచే; తడపుచున్ = తడిపేస్తూ; ప్రేమ = ప్రీతి అనెడి; పాశ = తాళ్ళచే; బద్ధులు = కట్టబడినవారు; ఐ = అయ్యి; **దేవకీవసుదేవులూరకుండిరంత** - దేవకీ = దేవకీదేవి; వసుదేవులు = వసుదేవుడులు; ఊరక = మారుమాట్లాడకుండ; ఉండిరి = ఉన్నారు; అంత = అటు పిమ్మట; **మాతామహుండైన** - మాతామహుండు = తాత (అమ్మకితండ్రి); ఐన = అయినట్టి; **యుగ్రసేనుంజూచి** - ఉగ్రసేనున్ = ఉగ్రసేనుని; చూచి = ఉద్దేశించి.

10.1-1398-చ.| అనఘ = పాపములేనివాడ; యయాతి = యయాతి యొక్క; **శాపమున** - శాపమునన్ = శాపమువలన; యాదవ = గోపక; **వీరులకున్** - వీరుల్ = శూరుల; కున్ = కి; **నరేశ్వరాసనముననుండరాదు** - నరేశ్వరాసనమునన్ = సింహాసనముమీద {నరేశ్వరాసనము - రాజుకి ఐన పీఠము , సింహాసనము}; ఉండరాదు = కూర్చొనకూడదు; **నృపసత్తమ** - నృప = రాజులలో; సత్తమ = శ్రేష్ఠుడా; **రాజవుగమ్ము** - రాజవు = రాజువిగా; కమ్ము = అగుము; భూమికిన్ = రాజ్యమునకు; **నినుఁగొలువంగ** - నినున్ = నిన్ను; కొలువంగన్ = సేవించుటకు; నిర్జరులు = దేవతలు {నిర్జరులు - జర (ముసలితనము) లేనివారు, దేవతలు}; **నీకరిఁబెట్టుదురన్య** - నీ = నీ; కున్ = కు; అరిబెట్టుదురు = కప్పమిత్తురు; అన్య = ఇతర; **రాజులంబనిగొనుటెంత** - రాజులన్ = రాజులను; పనిగొనుట = ఆజ్ఞాపించుట; ఎంత = ఎంతపని, చిన్నవిషయమే; రమ్ము = రా; **జనపాలనశీలివిగమ్ము** - జనపాలన = రాజ్యమేలుట; శీలివి = చేసెడివాడవు; కమ్ము = అగుము; **వేడ్కతోన్** - వేడ్క = సంతోషము; తోన్ = తోటి.

10.1-1399-వ.| అని = అని; పలికి = చెప్పి.

10.1-1400-క.| మన్నించి = గౌరవించి; రాజుఁజేసెను - రాజున్ = రాజుగా; చేసెన్ = చేసెను; వెన్నుఁడు - వెన్నుడు = కృష్ణుడు {విష్ణువు (ప్ర) - వెన్నుడు (వి) }; సత్యావధాను - సత్యా = సత్యమునందు; అవధానుడు = ఎచ్చరిక కలవాడు; విశ్రుతదానున్ - విశ్రుత = ప్రసిద్ధమైన; దానున్ = ఈవి కలవానిని; సన్నుతమానున్గదనచ్ఛిన్నాహిత సేను నుగ్రసేనున్ - సన్నుత = పొగడబడిన; మానున్ = నడవడిక కలవానిని; కదన = యుద్ధమునందు; ఛిన్న = ఛేదింపడిన; అహిత = శత్రు; సేనున్ = సేనలు కలవానిని; ఉగ్రసేనున్ = ఉగ్రసేనుని; దీనున్ = దీనావస్థలో ఉన్నవానిని.

10.1-1401-వ.| తదనంతరంబ = అటు పిమ్మట; తొల్లి = ఇంతకు ముందు; కంసభీతులై - కంస = కంసుని వలన; భీతులు = భయముచెందినవారు; ఐ = అయ్యి; విదేశంబులంగృశియించుచున్న - విదేశంబులన్ = అన్యరాజ్యములందు; కృశించి = అణగిపోయి; ఉన్న = ఉన్నట్టి; యదు = యాదవులు; వృష్ణి = వృష్ణికులు; భోజ = భోజులు; మరు = మరువులు; దశార్హ = దశార్హులు; కకురాంధక - కుకుర = కుకురులు; అంధక = అంధకులు; ప్రముఖులగు - ప్రముఖులు = మొదలగువారు; అగు = ఐన; సకల = అయినట్టి; జ్ఞాతి = దాయాదులు; సంబంధులను = చుట్టములను; రావించి = రప్పించి; చిత్తంబులలర - చిత్తంబులు = మనసులు; అలరన్ = సంతోషించునట్లు; విత్తంబులిచ్చి - విత్తంబులు = ధనములు; ఇచ్చి = ఇచ్చి; వారివారి = వారి యొక్క; నివాసంబులనుండ - నివాసంబులన్ = ఇండ్లలో; ఉండన్ = ఉండునట్లుగా; నియమించెనివ్విధంబున - నియమించెన్ = ఆజ్ఞాపించెను; ఈ = ఈ; విధంబున = విధముగా.

10.1-1402-క.| మధుసూదనసత్కరుణా - మధుసూదన = కృష్ణుని యొక్క {మధుసూదన - మధు అనెడి రాక్షసుని సంహరించినవాడు, విష్ణువు}; సత్ = మంచి; కరుణా = దయతోకూడిన; మధురాలోకన - మధుర = మధురమైన; ఆలోకన = చూపులచేత; విముక్త = విడువబడిన; మానసభయులై - మానస = మనస్సులందలి; భయులు = భయములు కలవారు; ఐ = అయ్యి; మధురవచనములఁదారును - మధుర = తియ్యని; వచనములన్ = మాటలతో; తారును = వారు; మథురానగరంబు - మథురా = మథుర అనెడి; నగరంబు = పట్టణము; ప్రజలు = పౌరులు; మనిరి = బతికిరి; నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నరులకు ఇంద్రుని వంటివాడు, రాజు}.

10.1-1403-వ.| అంతనొక్కనాడు - అంతన్ = అటు పిమ్మట; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; సంకర్షణసహితుండై - సంకర్షణ = బలరామునితో; సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; నందునింజీరి - నందుని = నందుడిని; చీరి = పిలిచి; గోవిందుండు = కృష్ణుడు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1404-శా.| తండ్రింజూడము - తండ్రిన్ = కన్నతండ్రిని; చూడము = చూసి ఎరుగము; తల్లిఁజూడము - తల్లిన్ = కన్నతల్లని; చూడము = చూసి ఎరుగము; యశోదాదేవియున్నీవు - యశోదదేవియున్ = యశోదమ్మ; నీవున్ = నీవు; మా = మా యొక్క; తండ్రిందల్లియునంచునుండుదుము - తండ్రిన్ = తండ్రి; తల్లియున్ = తల్లి; అంచున్ = అనుకొనుచు; ఉండుదుము = ఉండెదము; సద్ధర్మంబులందొల్లి - సద్ధర్మంబులన్ = మంచిస్వభావములుకలిగి; తొల్లి = ఇంతకు పూర్వము; యే - ఏ = ఎవరి; తండ్రుల్ = తండ్రులు; బిడ్డలనిట్లు - బిడ్డలన్ = పిల్లలను; ఇట్లు = ఈ విధముగ; పెంచిరి =

పెద్దచేసిరి; **భవత్సౌజన్య** - భవత్ = నీ యొక్క ; సౌజన్య = మంచితనపు; **భావంబులందండ్రీ** - భావంబులన్ = విధానములతో; తండ్రీ = తండ్రీ, నాన్న; **యింతటివారమైతిమిగదా** - ఇంతటి = ఇంతగొప్ప; వారము = వారలము; ఐతిమి = అయ్యాము; కదా = కదా; **తత్తద్వయోలీలలన్** - తత్తత్ = ఆయా; వయః = ప్రాయపు; లీలలన్ = వర్తనలందు.

10.1-1405-ఉ.| **ఇక్కడనున్న** - ఇక్కడన్ = ఇక్కడనే; ఉన్నన్ = ఉన్నట్టి; **బాంధవులకెల్లను** - బాంధవుల్ = చుట్టముల; కున్ = కు; ఎల్లన్ = అందరకు; **సౌఖ్యము** - సౌఖ్యమున్ = సుఖములు; చేసి = కలుగజేసి; **వత్తుమేమక్కడికిన్** - వత్తుము = వచ్చెదము; ఏము = మేము; అక్కడికిన్ = అక్కడికి; **మదీయులకునందఱికిన్** - మదీయుల్ = మనవారి; కున్ = కి; అందఱి = ఎల్లర; కిన్ = కు; **వినుపింపుమయ్య** - వినుపింపుము = చెప్పుము; అయ్య = తండ్రి; **యేమెక్కడనున్న** - ఏము = మేము; ఎక్కడన్ = ఎక్కడైన; ఉన్నన్ = ఉన్నప్పటికి; **మదినెన్నఁడు** - మదిన్ = మనసులోనుండి; ఎన్నడున్ = ఎప్పుడు; పాయవు = తొలగవు; మీ = మీ యొక్క; **వ్రజంబులో** - వ్రజంబు = మంద; లోన్ = లోని; **మక్కువతోడ** - మక్కువన్ = ప్రీతి; తోడ = తోటి; మీరు = మీరు; **కృప** - కృపన్ = దయతో; **మాకొనరించు** - మా = మా; కున్ = కు; ఒనరించు = చేసెడి; **క్రియావిశేషముల్** - క్రియా = ఉపచారాదుల గురించిన; విశేషముల్ = విషయములు.

10.1-1406-వ.| అని = అని; పలికి = చెప్పి; **వస్త్రభూషణాదులొసంగి** - వస్త్ర = బట్టలు; భూషణ = ఆభరణములు; ఆదులు = మున్నగునవి; ఒసంగి = ఇచ్చి; **సాదరంబుగంగౌగలించుకొని** - సాదరంబుగన్ = ఆదరముతోటి; కౌగలించుకొని = ఆలింగనముచేసికొని; **గోవిందుండనిచిన** - గోవిందుండు = కృష్ణుడు; అనిచినన్ = పంపించగా; నందుండు = నందుడు; **ప్రణయవిహ్వలుండై** - ప్రణయ = ప్రేమాతిశయముచే; విహ్వలుండు = చలించినమనసుకలవాడు; ఐ = అయ్యి; **బాష్పజలపూరితలోచనుండగుచు** - బాష్పజల = కన్నీటిచే; పూరిత = నిండిన; లోచనుండు = కన్నులు కలవాడు; అగుచున్ = అగుచు; **వల్లవులుందానును** - వల్లవులున్ = గోపకులు; తానునున్ = అతను; **వ్రేపల్లెకుంజనియెనంత** - వ్రేపల్లె = గొలపల్లి; కున్ = కి; చనియెన్ = వెళ్ళిపోయెను; అంత = అటు పిమ్మట.

10.1-1407-క.| **గర్గాది** - గర్గ = గర్గుడు; ఆది = మున్నగు; **భూసురోత్తమ** - భూసుర = బ్రాహ్మణ; ఉత్తమ = శ్రేష్ఠుల; **వర్గముచేనుపనయనము** - వర్గము = సమూహము; చేన్ = చేత; ఉపనయనము = వడుగు; **వసుదేవుఁడు** - వసుదేవుడు = వసుదేవుడు; **సన్మార్గంబుననఁజేయించెను** - సన్మార్గంబునన్ = మంచివిధానములతో; చేయించెను = చేయించెను; **నిర్గర్వచరిత్రులకును** - నిర్గర్వ = గర్వములేనట్టి; చరిత్రుల్ = నడవడిక కలవారి; కును = కి; **నిజపుత్రులకున్** - నిజ = తన; పుత్రుల్ = కుమారుల; కున్ = కు.

10.1-1408-క.| ద్విజరాజ = చంద్ర {ద్విజరాజు - బ్రాహ్మణులకు ప్రభువు , చంద్రుడు}; **వంశవర్యులు** - వంశ = కులపు; వర్యులు = శ్రేష్ఠులు; **ద్విజరాజ** - ద్విజ = బ్రాహ్మణుల {ద్విజుడు - పుట్టుక ఉపనయనము అనెడి రెండు జన్మలు కలవాడు, విప్రుడు}; రాజ = రాజుల యొక్క; **ముఖాంబుజోపదిష్టవ్రతులై** - ముఖ = ముఖములనెడి; అంబుజ = కమలములనుండి; ఉపదిష్ట = ఉపదేశించబడిన; వ్రతులు = వ్రతములు కలవారు; ఐ = అయ్యి; **ద్విజరాజత్వమునొందిరి** - ద్విజ =

రెండుజన్మలు కలిగిన {ద్విజ - పుట్టుక ఉపనయనము అనెడి రెండు జన్మలు }; రాజత్వమున్ = రాజులగుటను; ఒందిరి = పొందిరి; ద్విజరాజాదిక - ద్విజ = విప్రులు; రాజ = క్షత్రియులు; ఆదిక = మున్నగు; జనంబు = వారు; దీవింపంగన్ - దీవింపన్ = ఆశీర్వదింపగా.

10.1-1409-వ.| ఉపనయనానంతరంబున - ఉపనయన = వడుగు; అనంతరంబునన్ = అయిన పిమ్మట; వసుదేవుండు = వసుదేవుడు; బ్రాహ్మణులకు - బ్రాహ్మణుల్ = విప్రుల; కున్ = కు; సదక్షిణంబులుగాననేక - సదక్షిణంబులు = దక్షిణలతోకూడినవి; కాన్ = అయిన; అనేక = పెక్కు; గో = ఆవులు; హిరణ్యాది - హిరణ్య = బంగారము; ఆది = మున్నగు; దానంబులొసంగి - దానంబులు = దానములు; ఒసంగి = ఇచ్చి, దానముచేసి; తొల్లి = ఇంతకు పూర్వము; రామకృష్ణుల - రామ = బలరాము; కృష్ణుల = కృష్ణుడులయొక్క; జన్మసమయంబులందు - జన్మ = పుట్టిన; సమయంబుల్ = సమయముల; అందున్ = లో; నిజమనోదత్తలైన - నిజ = తన; మనః = మనసునందు; దత్తలు = దానముచేయబడినవి; ఐన = అయిన; గోవులనుచ్చరించి - గోవులన్ = ఆవులను; ఉచ్చరించి = చెప్పుకొని; యిచ్చి - ఇచ్చి = దానము చేసి; కామితార్థంబులనర్థులకుంబెట్టెనిట్లు - కామిత = కోరిన; అర్థంబులన్ = కోరికలను; అర్థుల్ = కోరినవారి; కున్ = కి; పెట్టెన్ = ఇచ్చెను; ఇట్లు = ఈ విధముగ; బ్రహ్మచారులై - బ్రహ్మచారులు = బ్రహ్మచర్యమునున్నవారు; ఐ = అయ్యి.

10.1-1410-శా.| ఉర్విన్ = భూలోమునందు; మానవులెవ్వరైన - మానవులు = మనుష్యులు {మానవుడు - మనువు వలన పుట్టినవాడు , మనుజుడు}; ఎవ్వరు = ఎవరు; ఐనన్ = అయినప్పటికి; గురువాక్యోద్యుక్తులై - గురువు = గురువువలన; వాక్య = ఉపదేశమును; ఉద్యుక్తులు = పొందినవారు; ఐ = అయ్యి; కాని = కాని; తత్పూర్వారంభము - తత్ = దానికి; పూర్వ = ముందుగనే; ఆరంభము = ప్రయత్నము; చేయఁబోలదనుచున్ - చేయబోలదు = చేయకూడదు; అనుచున్ = అని; బోధించు = తెలియజేసెడి; చందంబునన్ = రీతిని; సర్వజ్ఞత్వముతో - సర్వజ్ఞత్వము = అన్నితెలిసి యుండుట; తోన్ = తోకూడియుండి; జగద్గురువులై - జగత్ = లోకములకు; గురువులు = గొప్పవారు; ఐ = అయ్యి; సంపూర్ణులై - సంపూర్ణులు = ఎట్టిలోటు(లోపము)లేని వారు, నిండుస్వభావులు; ఐ = అయ్యి; యుండియున్ - ఉండియున్ = ఉన్నప్పటికిని; గుర్వంగీకరణంబు - గుర్వు = గురువును; అంగీకరణంబు = స్వీకరించుట; చేయఁజనిరా - చేయన్ = చేయుటకు; చనిరి = వెళ్ళిరి; ఆ = ఆ ప్రసిద్ధులైన; గోవిందుఁడున్ - గోవిందుడును = కృష్ణుడు; రాముఁడున్ - రాముడున్ = బలరాముడు.

10.1-1411-వ.| చని = వెళ్ళి; మహావైభవరాశి - మహా = గొప్ప; వైభవ = వైభవములకు; రాశి = ఉనికిపట్టు; యైన - ఐన = అయిన; కాశింజేరి - కాశిన్ = కాశీపట్టణమును {కాశి - ప్రకాశింపజేయునది }; చేరి = పోయి; తత్తీరంబుననవంతీపుర నివాసియు - తత్ = దాని; తీరంబునన్ = వెంబడి; అవంతీ = అవంతీ యనెడి; పుర = పురమునందు; నివాసియున్ = ఉండువాడు; సకలవిద్యావిలాసియునైన - సకల = సమస్తమైన; విద్యా = విద్యలకు; విలాసియున్ = విలాసము యైన వాడు; ఐన = అయిన; సాందీపుండను - సాందీపుండు = సాందీపుడు; అను = అనెడి; బుధవర్యునిఁగని - బుధ = పండిత; వర్యున్ = ఉత్తముని; కని = కనుగొని; యథోచితంబుగ = తగినవిధముగ; దర్శించి = దర్శనము చేసికొని;

**శుద్ధభావవర్తనంబుల** - శుద్ధ = స్వచ్ఛమైన; భావ = మనసులతో; వర్తనంబులన్ = నడవడికలతో; **భక్తిజేయుచునుండ** - భక్తిన్ = సేవించుట; చేయుచున్ = చేయుచు; ఉండన్ = ఉండగా; **వారలవలన** - వారల = వారి; వలన = వలన; సంతుష్టుండై = తృప్తిచెందినవాడు; ఐ = అయ్యి.

10.1-1412-శా.| **వేదశ్రేణియునంగకంబులు** - వేదశ్రేణి = చతుర్వేదములు {చతుర్వేదములు - 1ఋగ్వేదము 2యజుర్వేదము 3సామవేదము 4అథర్వణవేదము}; అంగకములు = వేదాంగములారింటిని {వేదాంగములు - 1శిక్ష 2వ్యాకరణము 3చంధస్సు 4నిరుక్తము 5జ్యోతిషము 6కల్పము}; **ధనుర్వేదంబుఁదంత్రంబు** - ధనుర్వేదంబున్ = విలువిద్య; తంత్రంబు = తంత్రశాస్త్రము; **మన్వాది** - మన్వు = మనువు; ఆది = మున్నగువారిచే; వ్యాహృత = తెలపబడిన; **ధర్మశాస్త్రములునుద్యన్న్యాయముందర్కవిద్యాదక్షత్వము** - ధర్మశాస్త్రములు = ధర్మశాస్త్రములు; ఉద్యత్ = మిక్కిలప్రకాశించెడి; న్యాయమున్ = నీతిశాస్త్రము; తర్కవిద్యా = తర్కశాస్త్రమునందు; దక్షత్వమున్ = పాటవమును; **రాజనీతియును** - రాజనీతి = రాజనీతిశాస్త్రము; **శబ్దప్రక్రియంజెప్పెనా** - శబ్దప్రక్రియన్ = శబ్దలక్షణప్రకారమును; చెప్పెన్ = తెలిపెను; ఆ = ఆ యొక్క; **భూదేవాగ్రణి** - భూదేవ = విప్ర; అగ్రణి = శ్రేష్ఠుడు; **రామకృష్ణులకు** - రామ = బలరాముడు; కృష్ణుల్ = కృష్ణుడుల; కున్ = కు; **సంభూతప్రమోదంబునన్** - సంభూత = పుట్టిన; ప్రమోదంబునన్ = సంతోషముతో.

10.1-1413-క.| అఱువదినాలుగు = అరవైనాలుగు (64); **విద్యలునఱువదినాలుగు** - విద్యలున్ = చతుషష్టివిద్యలను {చతుషష్టివిద్యలు - చౌషష్టి విద్యలు చూ. అనుయుక్తముల దస్త్రము ( X.i_537 వద్ద)}; అఱువదినాలుగు = అరవైనాలుగు (64); **దినంబులంతన** - దినంబుల్ = రోజుల; అంతనన్ = వ్యవధిలోనే; వారల్ = వారు; **నెఱవాదులైనకతమున** - నెఱవాదులు = మిక్కలి నేర్పరులు; ఐన = అయిన; కతమునన్ = కారణముచేత; **నెఱినొక్కొక** - నెఱిన్ = క్రమముగా; ఒక్కొక్క = ఒక్కొక్క; నాటి = దినమున; వినికి = వినుటచేతనే; **నేర్చిరిలేశా** - న = నేర్చుకొనిరి; ఇలేశా = రాజా {ఇలేశుడు - ఇల (రాజ్యము)నకు ఈశుడు (ప్రభువు), రాజు}.

10.1-1414-క.| **గురువులకునెల్ల** - గురువుల్ = గురువుల; కున్ = కు; ఎల్లన్ = అందరికంటెను; **గురులై** - గురులు = గొప్పవారు; ఐ = అయ్యి; **గురులఘుభావములు** - గురు = గొప్పదనము; లఘు = చిన్నతనము; భావములున్ = అనెడిభావములు; లేక = లేకుండగ; కొమరారు = చక్కనైనట్టి; **జగద్గురులు** - జగత్ = లోకములకు; గురులు = గురువులు; **త్రిలోకహితార్థము** - త్రిలోక = ముల్లోకములకు {ముల్లోకములు - భూలోకము స్వర్గలోకము పాతాళలోకములు లేక జాగ్రత్స్వప్న సుషుప్తులు }; హిత = మేలుకలిగించుట; అర్థము = కోసము; **గురుశిష్యన్యాయలీలఁగొలిచిరి** - గురుశిష్యన్యాయ = గురుశిష్యన్యాయము {గురుశిష్యన్యాయము - గురువు (నేర్పువాడు)ను శిష్యుడు (నేర్చుకొనువాడు) సేవించవలెననెడి గౌరవించవలెనెడి న్యాయము}; లీలన్ = విధానములో; కొలిచిరి = సేవించిరి; వేడ్కన్ = వినోదముగా.

10.1-1415-వ.| ఇట్లు = ఈ విధముగ; **కృతకృత్యులైన** - కృతకృత్యులు = తలచినపనినెరవేరినవారు; ఐన = అయిన; **శిష్యులంజూచి** - శిష్యులన్ = శిష్యులను; చూచి = చూసి; వారల = వారి యొక్క; **మహాత్మ్యంబునకు** - మహాత్మ్యంబు =

మహిమ; కున్ = కు; వెఱఁగుపడి - వెఱగుపడి = ఆశ్చర్యపోయి; సభార్యుండైన - సభార్యుండు = భార్యతోకూడినవాడు, పండితసభలలో గౌరవింపబడు వాడు; ఐన = అయిన; సాందీపుండిట్లనియె - సాందీపుండు = సాందీపుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-1416-శా.| అంభోరాశిఁబ్రభాసతీర్థమున - అంభోరాశిన్ = సముద్రమునందు; ప్రభాస = ప్రభాసము అనెడి {ప్రభాసము - మిక్కలి ప్రకాశించెడిది}; తీర్థంబునన్ = పుణ్యతీర్థమునందు; మున్నస్మత్తనూసంభవుండంభోగాహము - మున్ = ఇంతకు పూర్వము; అస్మత్ = మా యొక్క; తనూసంభవుండు = పుత్రుడు {తనూజుడు - తనువున పుట్టినవాడు, కొడుకు}; అంభోగాహము = స్నానము; చేయుచున్ = చేస్తూ; మునిఁగి - మునిగి = మునిగిపోయి; లేఁడయ్యెంగృపాంభోనిధుల్ - లేడయ్యెను = మరణించెను {లేడగు - ఎప్పటికి లేనివాడు అగు , మరణించు}; కృపాంభోనిధుల్ = దయాసాగరులు; శుంభద్వీర్యులు - శుంభత్ = ప్రకాశించెడి; వీర్యులు = పరాక్రమము కలవారు; మీరు = మీరు; మీ = మీ యొక్క; గురునకుంజోద్యంబుగా - గురున్ = గురువున; కున్ = కు; చోద్యంబుగా = అద్భుతముగా; శిష్యత = శిష్యత్వముయొక్క; గాంభీర్యంబునఁబుత్రదక్షిణ - గాంభీర్యంబునన్ = గొప్పదనముతో; పుత్ర = కొడుకు అనెడి; దక్షిణన్ = దక్షిణను; యిడంగర్తవ్యమూహింపరే - ఇడన్ = ఇచ్చుట; కర్తవ్యము = యుక్తమైనది; ఊహింపరే = ఆలోచించండి.

10.1-1417-క.| శిష్యులు - శిష్యులున్ = శిష్యులు; బలాఢ్యులైన - బలాఢ్యులు = శక్తిమంతులు; ఐనన్ = అయినచో; విశేష్యస్థితినొంది - విశేష్య = మేలైన; స్థితిన్ = స్థితిని; ఒంది = పొంది; గురువు = గురువు; జీవించును = బతుకును; నిర్దూష్యగుణ - నిర్దూష్య = దూషింపదగని మంచి; గుణ = లక్షణములచేత; బలగరిష్ఠులు - బల = బలముచేత; గరిష్ఠులు = గొప్పవారు; శిష్యులరై - శిష్యులరు = శిష్యులైనవారు; ఐ = అయ్యి; గురుని = గురువు యొక్క; కోర్కిఁజేయందగదే - కోర్చిన్ = కోరికప్రకారము; చేయన్ = చేయుట; తగదే = తగినదికాదా, అగును.

10.1-1418-వ.| అనిన - అనినన్ = అనగ; విని = విని; రామకృష్ణులు - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; గుర్వర్థంబుగా - గుర్వ = గురువు; అర్థంబుగా = కొరకు; దుర్వారరథారూఢులై - దుర్వార = ఆపరాని; రథా = రథమునందు; ఆరూఢులు = ఎక్కినవారు; ఐ = అయ్యి; రయంబునంజని - రయంబునన్ = వేగముగా; చని = వెళ్ళి; రౌద్రంబున - రౌద్రంబునన్ = భీకరముగ; సముద్రంబుఁజేరి - సముద్రంబున్ = సముద్రమును; చేరి = దగ్గరకుపోయి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1419-క.| సాగర = సముద్రుడా; సుబుద్ధితోడను - సుబుద్ధి = మంచి బుద్ధి ; తోడను = తోటి; మా = మా; గురుపుత్రకునిఁదెమ్ము - గురు = గురువు యొక్క; పుత్రకునిన్ = కుమారుని; తెమ్ము = తీసుకొనిరమ్ము; మాఱాడిన - మాఱాడినన్ = ఎదురుచెప్పినచో; నీవాగడమవుదువు - నీవున్ = నీవు; ఆగడము = నశించినవాడవు; అగుదువు = అయిపోవుదువు; దుస్సహవేగరణాభీల - దుస్సహ = సహింపరాని; వేగ = వడిగల; రణ = యుద్ధమునందు; ఆభీల = భీకరమైన; నిశిత = వాడియైన; విశిఖాగ్నులకున్ - విశిఖ = బాణములవలని; అగ్నుల్ = అగ్నుల; కున్ = చేత.

10.1-1420-వ.| **అనిన** - అనినన్ = అనగా; **వారలకు** - వారల్ = వారి; కున్ = కి; జలరాశి = సముద్రుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1421-ఉ.| వంచన = మోసము; **యేమిలేదు** - ఏమి = ఏమాత్రము; లేదు = లేదు; **యదువల్లభులార** - యదువల్లభులారా = ఓరామకృష్ణులు; **ప్రభాసతీర్థమందంచితమూర్తి** - ప్రభాస = ప్రభాసము అనెడి ; తీర్థమున్ = పుణ్యతీర్థము; అందున్ = లో; అంచిత = చక్కటి; మూర్తి = ఆకారము కలవాడు; **విప్రసుతుఁడాఢ్యుఁడు** - విప్ర = బ్రాహ్మణుని; సుతుడు = పుత్రుడు; ఆఢ్యుడు = ధన్యుడు; **తోయములాడుచుండనుత్సంచలితోర్మి** - తోయములు = జల; ఆడుచున్ = క్రీడలాడుచు; ఉండన్ = ఉండగా; ఉత్ = మిక్కలిమీదికి; సంచలిత్ = ఎగయుచున్న; ఊర్మి = అల; **యొక్కటి** - ఒక్కటి = ఒకానొకటి; **ప్రచండగతింగొనిపోయెఁబోవఁగాఁబంచజనుండు** - ప్రచండ = తీవ్రమైన; గతిన్ = వేగముతో; కొనిపోయెన్ = తీసుకుపోయెను; పోవగా = తీసుకుపోగా; పంచజనుండు = పంచజనుడను రాక్షసుడు; **మ్రింగెనతి** - మ్రింగెన్ = మింగివేసెను; అతి = మిక్కలి; **భాసురశీలుని** - భాసుర = ప్రకాశించెడి; శీలుని = నడవడిక కలవానిని; **విప్రబాలునిన్** - విప్ర = బ్రాహ్మణ; బాలునిన్ = పిల్లవానిని.

10.1-1422-వ.| అని = అని; వాని = అతని; వసియించు = నివసించెడి; **చోటెఱింగించిన** - చోటున్ = స్థలమును; ఎఱిగించిన = తెలుపగా.

10.1-1423-శా.| **శంఖారావముతోడఁబంచజనుఁడాశంకించి** - శంఖా = శంఖధ్వని వంటి; రావము = శబ్దము; తోడన్ = తోటి; పంచజనుడు = పంచజనుడు; ఆశంకించి = మిక్కలి భయపడి; **చిత్తంబులోవంఖిన్నుండయి** - చిత్తంబు = మనసు; లోవన్ = తపించగా; ఖిన్నుండు = దుఃఖించెడివాడు; అయి = ఐ; **వార్ధిఁజొచ్చె** - వార్ధిన్ = సముద్రమునందు; చొచ్చెన్ = దూరెను; **దహనజ్వాలాభ** - దహన = మండెడి; జ్వాలా = నిప్పు; ఆభ = వంటి; **హేమోజ్జ్వలత్పుంఖాస్త్రంబునఁగూల్చి** - హేమ = బంగారుమయమైన; ఉజ్వలత్ = వెలుగుచున్న; పుంఖ = పింజ కలిగిన; అస్త్రంబునన్ = బాణములచేత; కూల్చి = పడగొట్టి; **వాని** - వానిన్ = అతనిని; జఠరంబున్ = కడుపును; వ్రచ్చి = చించి; **గోవిందుఁడప్రేంఖచ్చిత్తుఁడు** - గోవిందుడు = కృష్ణుడు; అప్రేంఖత్ = డోలాయమానముకాని; చిత్తుడు = మనసు కలవాడు; **బాలుఁగానక** - బాలున్ = పిల్లవానిని; కానక = చూడకుండ; **గురుప్రేమోదితోద్యోగుఁడై** - గురు = గురువుమీద; ప్రేమ = ప్రీతి; ఉదిత = పుట్టిన; ఉద్యోగుడు = ప్రయత్నము కలవాడు; ఐ = అయ్యి.

10.1-1424-క.| దానవుని = రాక్షసుని యొక్క; **దేహజంబగు** - దేహజంబు = దేహములోనున్నది; అగు = ఐన; మానిత = గొప్ప; **శంఖంబుఁగొనుచు** - శంఖంబున్ = శంఖమును; కొనుచు = తీసుకొనుచు; మసలక = ఆలస్యముచేయకుండ; **బలుఁడుందోనేతేరఁగ** - బలుండున్ = బలరాముడు; తోన్ = కూడా; ఏతేరగన్ = వచ్చుచుండగ; రథి = రథమునెక్కినవాడు; **యై** - ఐ = అయ్యి; **దానవరిపుఁడరిగె** - దానవరిపుడు = కృష్ణుడు {దానవరిపుడు - రాక్షసశత్రువు, విష్ణువు}; అరిగెన్ = వెళ్ళెను; **దండధరుపురికి** - దండధరు = యముని; పురి = పట్టణమున; కిన్ = కు; నృపా = రాజా.

10.1-1425-వ.| చని = పోయి; **సంయమనీనామ** - సంయమనీ = సంయమనీ అనెడి; నామ = పేరు కలగిన; నగరంబు = పట్టణము; చేరి = దగ్గరకుపోయి; **తద్వారంబునఁబ్రళయకాల** - తత్ = అతని; ద్వారంబునన్ = వాకిటియందు; ప్రళయ = ప్రళయపు; కాల = సమయమందలి; **మేఘగంభీర** - మేఘ = మేఘములవంటి; గంభీర = గంభీరమైన; నినద = ధ్వనితో; **భీషణంబగు** - భీషణంబు = భయంకరము; అగు = ఐన; **శంఖంబు** - శంఖంబున్ = శంఖమును; **పూరించిన** - పూరించినన్ = ఊదగా; విని = విని; **వెఱఁగుపడి** - వెఱగుపడి = ఆశ్చర్యపోయి;

10.1-1426-శా.| **అస్మద్బాహుబలంబుఁగైకొనక** - అస్మద్ = నా యొక్క; బాహు = భుజముల; బలంబున్ = బలమును; కైకొనక = లెక్కపెట్టకుండా; **శంఖారావమున్** - శంఖా = శంఖముపూరించిన; రావమున్ = ధ్వనిని; **మానసాపస్మారంబుగనెవ్వఁడొక్కో** - మానస = మనసునకు; అపస్మారంబు = కలతపెట్టునది; కన్ = అగునట్లు; ఎవ్వడొక్కో = ఎవడో; **నగరప్రాంతంబునంజేసె** - నగర = పట్టణపు; ప్రాంతంబునన్ = దగ్గర; చేసెన్ = చేసెనో; **మద్విస్మేరాహవరోషపావకునిచే** - మత్ = నా యొక్క; విస్మేర = అట్టహాసముతోకూడిన; ఆహవ = యుద్ధములోని; రోష = కోపము అనెడి; పావకుని = అగ్ని; చేన్ = చేత; **విధ్వస్తుఁడై** - విధ్వస్తుడు = మిక్కిలి ధ్వంసమైనవాడు; ఐ = అయ్యి; **వాఁడుదా** - వాడు = అట్టివాడు; **భస్మంబై** - భస్మంబు = బూడిద; ఐ = అయ్యి; **చెడునంచునంతకుఁడు** - చెడున్ = నశించును; అంచున్ = అనుచు; అంతకుడు = యముడు; **కోపప్రజ్వలన్మూర్తి** - కోప = కోపముచేత; ప్రజ్వలన్ = మండిపడుతున్న; మూర్తి = ఆకృతి కలవాడు; **యై** - ఐ = అయ్యి.

10.1-1427-వ.| వచ్చి = బైటకు వచ్చి; **రామకృష్ణులంగని** - రామ = బలరాముడు; కృష్ణులన్ = కృష్ణుడులను; కని = చూసి; వారు = వారు; **లీలామనుష్యులైన** - లీలా = విలాసముగా; మనుష్యులు = మానవులు; ఐన = అయినట్టి; **విష్ణుమూర్తులని** - విష్ణు = విష్ణుదేవునియొక్క; మూర్తులు = స్వరూపములు కలవాడు; అని = అని; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **భక్తితోడ** - భక్తి = పూజ్యభావము; తోడన్ = తోటి; శుశ్రూష = పరిచర్యలు; చేసి = చేసి; **సర్వభూతమయుండగు** - సర్వ = సమస్తమైన; భూత = జీవులలోను; మయుండు = నిండియున్నవాడు; అగు = ఐన; **కృష్ణునకు** - కృష్ణున్ = కృష్ణుని; కున్ = కు; నమస్కరించి = నమస్కారముచేసి; **యేమి** - ఏమి = ఎట్టిపని; **చేయుదునానతిమ్మనినమ్మహాత్ముండు** - చేయుదున్ = చేయవలెను; ఆనతిమ్ము = తెలుపుము; అనినన్ = అనగా; ఆ = ఆ యొక్క; మహాత్ముండు = గొప్పవాడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1428-క.| **చెప్పెద** - చెప్పెదన్ = తెలిపెదను; మా = మా యొక్క; **గురునందనుఁదప్పుగలుగఁజూచి** - గురు = గురువు యొక్క; నందనున్ = పుత్రుని; తప్పు = దోషము; కలుగన్ = జరుగుటను; చూచి = కనుగొని; **నీవు** - నీవున్ = నీవు; **దండనమునకుందెప్పించినాఁడవాతనినొప్పింపుము** - దండనమున్ = దండనమున; కున్ = కు; తెప్పించినాడవు = తీసుకురమ్మంటివి; ఆతనిన్ = అతనిని; ఒప్పింపుము = అప్పజెప్పుము; **మాకు** - మా = మా; కున్ = కు; **వలయునుత్తమచరితా** - వలయున్ = కావలెను; ఉత్తమచరితా = యముడా {ఉత్తమచరితుడు - ఉత్తమమైన నడవడిక కలవాడు, యముడు}.

10.1-1429-క.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **వీఁడె** - వీడె = ఇతడే అతడు ; **వీనింగొనిపొండని** - వీనిన్ = ఇతనిని; కొనిపొండు = తీసుకువెళ్ళండి; అని = అని; **భక్తితోడ** - భక్తి = భక్తి; తోడన్ = తోటి; **గురునందనునిచ్చినఁగృష్ణుఁడు** - గురు = గురువు యొక్క; నందనునిన్ = పుత్రుని; ఇచ్చినన్ = ఇవ్వగా; కృష్ణుడు = కృష్ణుడు; **వీడ్కొలిపెను** - వీడ్కోలిపెను = శలవిచ్చిపంపెను; **ఘనదుర్జనదమను** - ఘన = గొప్ప; దుర్జన = చెడ్డవారిని; దమనున్ = శిక్షించువానిని; **మహిషగమనున్** - మహిష = దున్నపోతు; గమనున్ = వాహనముగా కలవానిని; శమనున్ = యముని {శమనుడు - ప్రాణములను శమింపజేయు వాడు, యముడు}.

10.1-1430-వ.| ఇట్లు = ఈ విధముగ; **జమునడగి** - జమున్ = యముడిని {యముడు (ప్ర) - జముడు (వి) }; తెచ్చి = తీసుకొచ్చి; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; **సాందీపునికింబుత్రుని** - సాందీపుని = సాందీపుని; కిన్ = కి; పుత్రుని = కుమారుని; సమర్పించి = ఇచ్చి; **యింకనేమి** - ఇంకన్ = ఇంతేకాకుండగ; ఏమి = ఏమి; **చేయవలయునానతిండనినమ్మహాత్ముండు** - చేయవలయున్ = చేయమనెదరు; ఆనతిండు = చెప్పండి; అనినన్ = అనగా; ఆ = ఆ యొక్క; మహాత్ముండు = గొప్పవాడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1431-క.| **గురునకుఁగోరిన** - గురున్ = గురువున; కున్ = కు; కోరిన = అపేక్షించినట్టి; **దక్షిణఁగరుణన్** - దక్షిణన్ = గురుదక్షిణను; కరుణన్ = దయతోటి; **మున్నెవ్వఁడిచ్చె** - మున్ను = ఇంతకు పూర్వము; ఎవ్వడు = ఎవడుమాత్రము; ఇచ్చెన్ = ఇచ్చెను; ఘనులార = ఓ గొప్పవారు; **భవద్గురునకుఁగోరిన** - భవత్ = మీ యొక్క; గురున్ = గురువున; కున్ = కు; కోరిన = అపేక్షించినట్టి; **దక్షిణఁదిరముగనిచ్చితిరి** - దక్షిణన్ = దక్షిణను; తిరముగన్ = శాశ్వతముగా; ఇచ్చితిరి = ఇచ్చారు; **మీరు** - మీరున్ = మీరు; దీపిత = ప్రకాశించెడి; **యశులై** - యశులు = కీర్తి కలవారు; ఐ = అయ్యి.

10.1-1432-క.| కాలుని = యముని; **వీటికిఁజని** - వీటి = పట్టణమున; కిన్ = కు; చని = వెళ్ళి; మృత = మరణించిన; **బాలకుఁదేనొరుల** - బాలకున్ = పిల్లవానిని; తేన్ = తీసుకొచ్చుట; ఒరుల = ఇతరులకు; **వశమె** - వశమే = శక్యమా, కాదు; భవదీయ = మీ యొక్క; కృపన్ = దయవలన; మేలు = శుభములు; **దొరఁకొనియె** - దొరకొనియెన్ = లభించెను; **మాకు** - మా = మా; కున్ = కు; **విశాలమగుంగాత** - విశాలము = విస్తారము; అగుంగాత = అగుగాక; మీ = మీ యొక్క; యశము = కీర్తి; **లోకములన్** - లోకమున్ = అన్నిలోకములందును.

10.1-1433-వ.| **మహాత్ములార** - మహాత్ములారా = ఓ గొప్పబుద్ధికలవారు; **యేను** - ఏను = నేను; **కృతార్థుండనైతినని** - కృతార్థుండను = ధన్యుడను; ఐతిని = అయినాను; అని = అని; **దీవించిన** - దీవించినన్ = ఆశీర్వదించగా; సాందీపుని = సాందీపుని; వీడ్కొని = శలవుతీసుకొని; **కృతకృత్యులై** - కృతకృత్యులు = తలచిపనిచేసినవారు; ఐ = అయ్యి; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; **రథారోహణంబు** - రథా = రథమును; ఆరోహణంబు = ఎక్కుట; చేసి = చేసి; **మథురకుఁజనుదెంచి** - మథుర = మథురానగరమున; కున్ = కు; చనుదెంచి = వచ్చి; **పాంచజన్యంబుఁబూరించిన** - పాంచజన్యంబున్ = పాంచజన్యమును {పాంచజన్యము - పంచజనుని యొక్క దేహమునుండి వచ్చిన శంఖము , కృష్ణుని

శంఖము}; పూరించినన్ = ఊదగా; విని = విని; నష్టధనంబులుగనినవారి - నష్ట = పోయిన; ధనంబులన్ = ద్రవ్యములను; కనిన = పొందిన; వారి = వారి; భంగింబ్రజలు - భంగిన్ = వలె; ప్రజలు = పౌరులు; ప్రమోదించిరంతనొక్కనాడేకాంతంబున - ప్రమోదించిరి = సంతోషించిరి; అంతన్ = ఆ తరువాత; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; ఏకాంతంబునన్ = రహస్యస్థానమునందు.

10.1-1434-శా.| నాపైఁజిత్తములెప్పుడున్ - నా = నా; పైన్ = మీద; చిత్తములు = మనసులను; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; నిలుపుచున్ = ఉంచుకొని; నా = నా; రాకఁగాంక్షించుచున్ - రాకన్ = వచ్చుటను; కాంక్షించుచున్ = కోరుకొనుచు; నా = నా; పేరాత్మలనావహించుచు - పేరు = నామములను; ఆత్మలన్ = మనసులందు; ఆవహించుచు = ధరించుచు, తలచుచు; వగన్ = తపించుటచేత; నానాప్రకారంబులన్ - నానా = పెక్కు; ప్రకారంబులన్ = విధములుగ; గోపాలాంగనలెంత - గోపాల = గొల్ల; అంగనలు = భామలు; ఎంత = ఎంత అధికమైన; జాలిఁబడిరో - జాలిన్ = దుఃఖమును; పడిరో = పొందినారో; కోపించిరో = కోపముచేసినారో; దూఱిరో = దూషించినారో; వ్రేపల్లెన్ = గొల్లపల్లెలో; నిజధర్మగేహములలో - నిజ = తమ; ధర్మ = పుణ్య; గేహముల = నివాసముల; లోన్ = అందు; విభ్రాంతచైతన్యలై - విభ్రాంత = మిక్కిలి భ్రాంతిపొందిన; చైతన్యలు = మనసులు కలవారు; ఐ = అయ్యి.

10.1-1435-వ.| అని = అని; చింతించి = తలచుకొని.

10.1-1436-క.| సిద్ధవిచారు - సిద్ధ = ఫలించెడి; విచారున్ = ఆలోచనలు కలవానిని; గభీరున్ = గంభీరమైనవానిని; వృద్ధవచోవర్ణనీయు - వృద్ధ = పెద్దలచేత; వచోవర్ణనీయున్ = వర్ణింపదగినవానిని; వృష్ణిప్రవరున్ - వృష్ణి = వృష్ణికులు; ప్రవరున్ = వంశస్థుని; బుద్ధినిధినమరగురుసమునుద్ధవునిఁజూచి - బుద్ధి = మంచి బుద్ధికి ; నిధిన్ = నిధివంటివానిని; అమరగురు = బృహస్పతితో {అమరగురువు - దేవతల గురువు, బృహస్పతి}; సమున్ = సమానమైనవానిని; ఉద్ధవునినన్ = ఉద్ధవుడిని; చూచి = చూసి; కృష్ణుఁడొయ్యనఁబలికెన్ - కృష్ణుడు = కృష్ణుడు; ఒయ్యనన్ = మెల్లగా; పలికెన్ = చెప్పెను.

10.1-1437-శా.| రమ్మా = రమ్ము; యుద్ధవ - ఉద్ధవ = ఉద్ధవుడా; గోపకామినులు - గోప = గోపికా; కామినులు = స్త్రీలు {కామిని - కామించదగినామె, స్త్రీ}; నా = నా యొక్క; రాకల్ = వచ్చుటలకై; నిరీక్షించుచున్ - నిరీక్షించుచున్ = ఎదురుచూచుచు; సమ్మోహంబునునన్నియున్ - సమ్మోహంబునన్ = అధికమైన మోహముతో; అన్నియున్ = ఎల్లకార్యములను; మఱచి = మరిచిపోయి; యే - ఏ = ఏ; చందంబునంగుందిరో - చందంబునన్ = విధముగా; కుందిరో = దుఃఖించిరో; తమ్మున్ = తమను; నమ్మినవారి - నమ్మిన = నమ్ముకొన్న; వారిన్ = వారిని; డిగ్గవిడువన్ = వదలిపెట్టుట; ధర్మంబుగాదండ్రు - ధర్మంబు = న్యాయము; కాదు = కాదు; అండ్రు = అనిపెద్దలు చెప్తారు; వే - వేన్ = శీఘ్రమే; పొమ్మా = వెళ్ళుము; ప్రాణములే - ప్రాణముల్ = ప్రాణములను; ఏ = ఏ; క్రియన్ = విధముగా; నిలిపిరో = నిలబెట్టుకొన్నారో; ప్రోద్యద్వియోగాగ్నులన్ - ప్ర = మిక్కిలి; ఉద్యత్ = పెరుగుచున్న; వియోగ = ఎడబాటు నెడి; అగ్నులన్ = తాపములచేత.

10.1-1438-క.| లౌకికమొల్లక - లౌకికమున్ = భౌతికవాంఛలను; ఒల్లక = అపేక్షింపకుండ; నన్నాలోకించు - నన్నున్ = నన్నే; ఆలోకించు = చూచెడి; ప్రపన్నులకును - ప్రపన్నులు = భక్తుల; కును = కు; లోఁబడి - లోబడి = అధీనుడనై; కరుణాలోకనములఁబోషింతును - కరుణా = దయతోకూడిన; ఆలోకనములన్ = చూపులతో; పోషింతున్ = కాపాడెదను; నాకాశ్రితరక్షణములు - నా = నా; కున్ = కు; ఆశ్రిత = ఆశ్రయించినవారిని; రక్షణములు = కాపాడుటలు; నైసర్గికముల్ = సహజధర్మములు, స్వాభావిక గుణములు.

10.1-1439-క.| సందేహము - సందేహమున్ = అనుమానములను; మానుండరవిందాననలార - మానుండు = విడిచిపెట్టండి; అరవిందనయనలారా = ఓ పద్మముఖులు; మిమ్ము - మిమ్మున్ = మిమ్ములను; విడువను = వదలివేయను; వత్తున్ = తప్పక వచ్చెదను; బృందావనమునకని - బృందావనమున = బృందావనమున; కున్ = కు; అని = అని; హరి = కృష్ణుడు; సందేశము - సందేశమున్ = సమాచారము; పంపెననుము - పంపెను = పంపించెను; అనుము = అని చెప్పుము; సంకేతమునన్ = సంకేతస్థలమునందు {సంకేతస్థలము - సంకేతము (రహస్యముగ ఏర్పాటు చేసుకొన్న గుర్తు)గా పెట్టుకొన్న చోటు}.

10.1-1440-వ.| అని = అని; మందహాససుందరవదనారవిందుండై - మందహాస = చిరునవ్వు కలిగిన; సుందర = అందమైన; వదన = ముఖము అనెడి; అరవిందుడు = పద్మము కలవాడు; ఐ = అయ్యి; కరంబు = చేతిని; కరంబునవలంబించి - కరంబునన్ = చేతితో; అవలంబించి = పట్టుకొని; సరసవచనంబులాడుచు - సరస = రసవంతములైన; వచనంబులున్ = మాటలు; ఆడుచున్ = పలుకుతూ; వీడుకొల్పిననుద్ధవుండును - వీడుకొల్పినన్ = శలవిచ్చిపంపగా; ఉద్ధవుండును = ఉద్ధవుడు; రథారూఢుండై - రథ = రథమును; ఆరూఢుండు = అధిరోహించినవాడు; ఐ = అయ్యి; సూర్యాస్తమయసమయంబునకు - సూర్యాస్తమయ = సాయంకాల; సమయంబున్ = సమయమున; కున్ = కు; నందవ్రజంబు - నంద = నందుని; వ్రజంబున్ = మందకు, ప్రేపల్లెకు; చేరి = దగ్గరకుపోయి; వనంబులనుండి - వనంబుల = అడవుల; నుండి = నుండి; వచ్చు = వెనుకకువచ్చెడి; గోవుల - గోవులన్ = పశువుల యొక్క ; చరణరేణువులంబ్రచ్ఛన్నరథుండై - చరణ = కాలి; రేణువులన్ = దుమ్ముచేత; ప్రచ్ఛన = కమ్మబడిన; రథుండు = రథము కలవాడు; ఐ = అయ్యి; చొచ్చి = చేరి; నందు = నందుని యొక్క; మందిరంబు - మందిరంబున్ = నివాసమును; ప్రవేశించిన - ప్రవేశించినన్ = ప్రవేశించగా.

10.1-1441-శా.| ఆ = ఆ యొక్క ; పుణ్యాత్మునిఁగౌగలించుకొని - పుణ్యాత్మునిన్ = మంచిమనసు కలవానిని; కౌగలించుకొని = ఆలింగనముచేసి; నందాభీరుఁడానంది - నంద = నందుడనెడి; ఆభీరుడు = గోపకుడు; ఆనంది = సంతోషించినవాడు; యై - ఐ = అయ్యి; మా = మా; పాలింటికిఁగృష్ణుఁడీతఁడనుచున్ - పాలింటి = మట్టు; కిన్ = కు; కృష్ణుడు = కృష్ణుడు; ఈతడు = ఇతనే; అనుచున్ = అని; మన్నించి = మిక్కలిమర్యాదలుచేసి; పూజించి = పూజించి; వాంఛాపూర్ణంబుగ - వాంఛా = కోరిక; ఆపూర్ణంబు = తీరినది; కన్ = అగునట్లుగ; మంజులాన్నమిడి - మంజుల = చక్కటి; అన్నము = అన్నమును; ఇడి = పెట్టి; మార్గాయాసముంబాపి - మార్గాయసమున్ = ప్రయాణబడలికను; పాపి = పోగొట్టి;

సల్లాపోత్సాహముతోడనిట్లనియె - సల్లాప = ముచ్చటలాడెడి; ఉత్సాహము = వేడుక; తోడన్ = తోటి; ఇట్లు = ఇలా; అనియెన్ = పలికెను; సంలక్షించి = చూచి; మోదంబునన్ = సంతోషముతో.

10.1-1442-క.| నా = నా యొక్క; మిత్రుఁడు - మిత్రుడు = స్నేహితుడు; వసుదేవుఁడు - వసుదేవుడు = వసుదేవుడు; సేమంబుగనున్న వాఁడె - సేమంబుగ = క్షేమముగా; ఉన్న వాడె = ఉన్నాడా; చెలువుగఁబుత్రుల్ - చెలువుగన్ = బాగుగా; పుత్రుల్ = కుమారులు; సేమంబున - సేమంబునన్ = నియమముతో; సేవింప - సేవింపన్ = కొలచుచుండగా; మహామత్తుండైన - మహా = మిక్కిలి; మత్తుండు = మదించినవాడు; ఐన = అయిన; కంసుఁడడగిన - కంసుడు = కంసుడు; అడగిన్ = చచ్చిన; పిదపన్ = పిమ్మట.

10.1-1443-శా.| అన్నా = సోదరుడా; భద్రమె - భద్రమే = కుశలమేనా; తల్లిదండ్రుల - తల్లిదండ్రులన్ = అమ్మానాన్నలను; మమున్ = మమ్మల్ని; హర్షించి = సంతోషించి; చింతించునే = తలచుకొనునా; తన్నుఁబాసిన - తన్నున్ = అతనిని; పాసిన = ఎడబాసినట్టి; గోపగోపికల - గోప = గోపకుల; గోపిక = గోపికాస్త్రీల; మిత్రవ్రాతమున్ - మిత్ర = స్నేహితుల; వ్రాతమున్ = సమూహములను; గోగణంబున్నిత్యంబుదలంచునే - గో = ఆవుల; గణంబున్ = సమూహములను; నిత్యంబున్ = అస్తమానూ; తలచునే = గుర్తుచేసుకొనుచుండునా; వననదీభూముల్ - వన = అడవి; నదీ = నదుల; భూముల్ = ప్రదేశములను; ప్రసంగించునే = చెప్పుతుండునా; వెన్నుండెన్నఁడు - వెన్నుండు = కృష్ణుడు {విష్ణువు (ప్ర) - వెన్నుడు (వి)}; ఎన్నడున్ = ఎప్పుడు; వచ్చునయ్య - వచ్చును = వచ్చును; అయ్య = తండ్రీ; యిట - ఇట = ఇక్కడి; మా = మా యొక్క; వ్రేపల్లెకున్నుద్ధవా - వ్రేపల్లె = గొల్లపల్లె; కున్ = కి; ఉద్ధవా = ఉద్ధవుడా.

10.1-1444-క.| అంకిలిగలుగక - అంకిలి = అడ్డు యేమియు; కలుగక = లేకుండ; మాకకలంకేందుని - మా = మా; కున్ = కు; అకలంక = కళంకములేని; ఇందుని = చంద్రుని; పగిదిఁగాంతి - పగిదిన్ = వలె; కాంతి = కాంతివంతమై; లలితంబగునప్పంకజనయనుని - లలితంబు = లావణ్యముకలది; అగున్ = ఐన; ఆ = ఆ యొక్క; పంకజనయనుని = పంకజాక్షుని, కృష్ణుని; నెమ్మొగమింక - నెఱి = నిండు; మొగమున్ = ముఖమును; ఇంకన్ = అసలు; విలోకింపఁగలదె - విలోకింపన్ = చూచుట; కలదె = కలుగునా; యీ - ఈ = ఈ; జన్మమునన్ = జన్మలో.

10.1-1445-క.| అని = అని; హరి = కృష్ణుడు; మున్నొనరించిన - మున్ను = మునుపు; ఒనరించిన = చేసిన; పనులెల్లనుజెప్పిచెప్పి - పనులు = పనులు; ఎల్లనున్ = అన్నిటిని; చెప్పిచెప్పి = వివరముగాచెప్పి; బాష్పాకులలోచనుఁడై - బాష్ప = కన్నీటిచే; ఆకుల = కలతచెందిన; లోచనుడు = కన్నులు కలవాడు; ఐ = అయ్యి; డగ్గుత్తికతో - డగ్గుతిక = బొంగురుపోయినగొంతు {డగ్గుతిక - దుఃఖాదులచే నోట మాట వెడలుటలోని ఇబ్బంది, గొంతు బొంగురు పోవుట}; తోన్ = తోటి; వినయంబుననుండె - వినయంబునన్ = అణకువతో; ఉండెన్ = ఉండెను; గోపవీరుండంతన్ - గోపవీరుండు = నందుడు {గోపవీరుడు - గోపకులలో వీరుడు, నందుడు}; అంతన్ = అంతట.

10.1-1446-క.| పెనిమిటి = భర్త; బిడ్డని = పిల్లవాని యొక్క; **గుణములు** - గుణములున్ = గుణములను; **వినిపింప** - వినిపింపన్ = చెప్పుతుండగా; యశోద = యశోదాదేవి; **ప్రేమవిహ్వలమతి** - ప్రేమ = ప్రేమవలని; విహ్వల = చలించిన; మతి = మనసు కలామె; **యై** - ఐ = అయ్యి; **చనుమొనలఁబాలుగురియఁగఁగనుఁగొనలను** - చనుమొనల = స్తనాగ్రములనుండి; పాలున్ = స్తన్యము; కురియగన్ = మిక్కలి స్రవించుచుండగా; కనుగొనలనున్ = కడకన్నులనుండి; **జలములొలుకఁగా** - జలములు = నీళ్ళు; ఒలుకగా = కారుతుండగా; బెగ్గిలియెన్ = శోకించెను.

10.1-1447-వ.| ఇట్లు = ఈ విధముగ ; **గోవిందసందర్శనాభావవిహ్వలురైన** - గోవింద = కృష్ణుని; సందర్శన్ = చూడగలుగట; అభావ = లేకపోవుటచేత; విహ్వలురు = కలతనొందిన వారు; ఐన = అయిన; **యశోదానందులకునుద్ధవుండు** - యశోదా = యశోదాదేవి; నందుల్ = నందుడుల; కున్ = కు; ఉద్ధవుండు = ఉద్ధవుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1448-క.| జననీజనకుల = తల్లిదండ్రులను; **మిమ్ముంగనుఁగొన** - మిమ్ముమ్ = మిమ్ములను; కనుగొనన్ = చూచుటకు; శీఘ్రంబె = తొందరలోనే; **వచ్చుఁగని** - వచ్చున్ = వచ్చును; కని = చూసి; భద్రంబుల్ = క్షేమములను, మేలు; **వనజాక్షండొనరించును** - వనజాక్షుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; ఒనరించున్ = చేయును; **మనమున** - మనమునన్ = మనసునందు; **వగవకుఁడు** - వగవకుడు = విచారపడకండి; ధైర్యమండనులారా = ఓ ధీరులు {ధైర్యమండనులు - ధైర్యమును అలంకారముగా కలవారు, ధీరులు}.

10.1-1449-మ.| **బలుడుంగృష్ణుఁడు** - బలుడున్ = బలరాముడు; కృష్ణుడున్ = కృష్ణుడు; మర్త్యులే = మానవులా, కాదు; **వసుమతీభారంబు** - వసుమతీ = భూమి యొక్క ; భారంబున్ = భారమును; **వారింప** - వారింపన్ = నివారించుటకై; వారల = వారి యొక్క; **రూపంబులఁబుట్టినాఁడు** - రూపంబులన్ = ఆకృతులతో; పుట్టినాడు = అవతరించెను; హరి = విష్ణువు; **నిర్వాణప్రదుండిప్పుడుజ్జ్వలుఁడై** - నిర్వాణ = మోక్షమును; ప్రదుండు = ఇచ్చువాడు; ఇప్పుడు = ఈ సమయమునందు; ఉజ్జ్వలుడు = ప్రకాశించుచున్నవాడు; ఐ = అయ్యి; **ప్రాణవియోగ** - ప్రాణ = ప్రాణము; వియోగ = పోయెడి; **కాలమునఁదత్సర్వేశుఁజింతించువాఁడలఘు** - కాలమునన్ = సమయము నందు; తత్ = ఆ యొక్క; పరమేశున్ = భగవంతుని {పరమేశుడు - అత్యున్నతమైన నియామకుడు, విష్ణువు}; చింతించు = తలచెడి; వాడు = వాడు; అలఘు = అధికమైన; **శ్రేయముఁబొందుబ్రహ్మమయుఁడై** - శ్రేయమున్ = మేలును, మోక్షమును; పొందున్ = పొందును; బ్రహ్మమయుడు = పరబ్రహ్మస్వరూపుడు {పరబ్రహ్మ - నజాయతే మ్రియతేవా కదాచిన్నాయంభూత్వా భవితా వా నభూయః , అజోనిత్యశ్శాశ్వత్వతోయం పురాణో నహన్యతే హన్యమానే శరీరే (శ్రుతి ప్రతిపాద్య బ్రహ్మతత్వము) }; ఐ = అయ్యి; **యర్కాభుఁడై** - అర్క = సూర్యుని {అర్కుడు - కిరణములు కలవాడు, సూర్యుడు}; అభుడు = పోలినవాడు; ఐ = అయ్యి; **నిత్యుఁడై** - నిత్యుడు = శాశ్వతమైనవాడు; ఐ = అయ్యి.

10.1-1450-సీ.| అట్టి = అటువంటి; నారాయణుండఖిలాత్మభూతుండు - నారాయణుండు = విష్ణుమూర్తి {నారాయణ - శ్లో. ఆపో నారా ఇతి ప్రోక్తాః ఆపోవై నరసూనవః , అయనంతస్యతా ప్రోక్తాః స్తేన నారాయణ స్మృత్యః. (విష్ణుపురాణము), నారాయణశబ్ద వాచ్యుడు, విష్ణువు}; అఖిల = స్థావరజంగమరూపసర్వ; ఆత్మ = ప్రాణులు; భూతుండు = తనరూపముగ కలవాడు; కారణమానవాకారుఁడైనఁజిత్తంబులతనిపైఁజేర్చి - కారణ = నిమిత్తార్థము, ప్రయోజనము కోసము; మానవ = మనుష్య; ఆకారుడు = రూపమువహించినవాడు; ఐన = అయిన; చిత్తంబులు = మనసులను; అతని = ఆ విష్ణువు; పైన్ = మీద; చేర్చి = లగ్నముచేసి; సేవించితిరతి - సేవించితిరి = కొలచిరి; అతి = మిక్కిలి; కృతార్థులరైతిరనవరతము - కృతార్థులరు = ధన్యమైనవారు; ఐతిరి = అయినారు; అనవరతము = ఎల్లప్పుడు; శోభిల్లునింధనజ్యోతి - శోభిల్లున్ = విలసిల్లును; ఇంధన = కట్టెలలోని; జ్యోతి = అగ్ని; చందంబుననఖిల - చందంబునన్ = ఉండుట వలె ; అఖిల = సమస్తమైన; భూతములందునతఁడతనికి - భూతములు = జీవుల; అందున్ = లోను; అతడున్ = అతను; అతని = అతని; కిన్ = కి; జననీజనక = తల్లిదండ్రులు; దార = భార్య; సఖి = మిత్రులు; పుత్ర = పిల్లలు; బాంధవ = బంధువులు; శత్రు = పగవారు; ప్రియాప్రియ - ప్రియ = ఇష్టులు; అప్రియ = అయిష్టులు అయిన; జనులు = వారు; లేరు = లేరు.

10.1-1450.1-ఆ.| జన్మకర్మములును - జన్మకర్మములు = జన్మహేతువులైనకర్మలు {జన్మకర్మములు - ఆగామికర్మములు (పాపపునులు ఫలితము ఇంకను ప్రారంభింబడనివి) సంచితకర్మములు (కూడబెట్టబడి ఫలితము ప్రారంభిపబోవునవి) ప్రారబ్ద కర్మములు (ఫలితము ప్రారంభించినవి), జన్మహేతువులైన కర్మములు , జన్మసంశ్రయములు}; జన్మంబులును = పుట్టుకలు; లేవు = లేవు; శిష్టరక్షణంబు - శిష్ట = యోగ్యులను; రక్షణంబు = రక్షించుటను; చేయుకొఱకు - చేయు = చేయుట; కొఱకు = కోసము; గుణవిరహితుఁడయ్యు - గుణ = త్రిగుణములు {త్రిగుణములు (వృత్తులు) - 1సత్వగుణము (శాంతవృత్తి) 2రజోగుణము (ఘోరవృత్తి) 3తమోగుణము (మూఢవృత్తి)}; విరహితుండు = బొత్తిగాలేని వాడు; అయ్యున్ = అయినప్పటికి; గుణియగు - గుణి = త్రిగుణములు కలవాడు; అగున్ = అగును; సర్వరక్షణ - సర్వ = సర్వులను {సర్వులు - బ్రహ్మాది పిపీలక పర్యంతము - బ్రహ్మ మొదలు క్రిమివరకు కల సమస్తమైన మూర్తులను }; రక్షణ = రక్షించుట; వినాశకేళి - వినాశ = నశింపజేయుట అనెడి; కేళిన్ = క్రీడను; సలుపుచుండు - సలుపుచుండున్ = చేయుచుండును.

10.1-1451-వ.| అని = అని; మఱియుఁబెక్కు - మఱియు = ఇంకను; పెక్కు = అనెక; విధంబుల - విధంబులన్ = విధములుగ; హరి = విష్ణువు యొక్క; ప్రభావంబులుపన్యసించుచునా - ప్రభావంబులున్ = మహిమలను; ఉపన్యసించుచున్ = పేర్కొనుచు; ఆ = ఆ యొక్క; రేయి = రాత్రి; గడపి = జరిపి; మఱునాఁడు - మఱునాడు = తరువాతి దినమున; దధిమథనశబ్దంబులాకర్ణించుచు - దధి = పెరుగు; మథన = చిలికెడి; శబ్దంబులు = ధ్వనులు; ఆకర్ణించుచున్ = వినుచు; లేచి = నిద్రలేచి; కృతానుష్ఠానుండై - కృతా = చేయబడిన; అనుష్ఠానుండు = ఆచారములు కలవాడు; ఐ = అయ్యి; యుద్ధవుండొక్క - ఉద్ధవుండు = ఉద్ధవుడు; ఒక్క = ఒకానొక; రహస్యప్రదేశంబుననున్న - రహస్య = సంకేత, ఏకాంత; ప్రదేశంబునన్ = స్థలమునందు; ఉన్నన్ = ఉన్నట్టి; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-1452-శా.| రాజీవాక్షుఁడు - రాజీవాక్షుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; సుందరాస్యుఁడు - సుందర = అందమైన; ఆస్యుడు = ముఖము కలవాడు; మహోరస్కుండు - మహా = పెద్ద; ఉరస్కుడు = వక్షస్థలము కలవాడు; పీతాంబరుండాజానుస్థిత - పీత = పచ్చని; అంబరుండు = వస్త్రములు కలవాడు; ఆజానుస్థిత = మోకాళ్ళవరకు ఉన్న; బాహుఁడంబురుహమాలాలంకృతుండుల్లసద్రాజత్కుండలుఁడొక్క - బాహుండున్ = చేతులు కలవాడు ; అంబురుహ = పద్మముల {అంబురుహము - నీట పుట్టినది, పద్మము}; మాల = దండచేత; అలంకృతుండు = అలంకరింపబడినవాడు; ఉల్లసత్ = వికాసము కలిగి; రాజత్ = ప్రకాశించుచున్నట్టి; కుండలుండు = కుండలములుగలవాడు; ఒక్క = ఒకానొక; వీరుఁడిచటన్ - వీరుడు = శూరుడు; ఇచటన్ = ఇక్కడ; రాజిల్లుచున్నాఁడు - రాజిల్లుచున్నాడు = విలసిల్లుచున్నాడు; మా = మా యొక్క; రాజీవాక్షుని = కృష్ణుని; భంగినంచుఁగనిరా - భంగిన్ = వలె; అంచున్ = అని పలుకుచు; కనిరి = చూసిరి; ఆ = ఆ యొక్క; రాజాన్వయున్ = ఉద్ధవుని {రాజాన్వయుడు - రాజ (చంద్ర) అన్వయుడు (వంశమువాడు), ఉద్ధవుడు}; గోపికల్ = గోపస్త్రీలు.

10.1-1453-వ.| కని = చూసి; లజ్జాసహిత - లజ్జా = సిగ్గుతో; సహిత = కూడిన; హాసవిలోకనంబులు - హాస = చిరునవ్వుల; విలోకనంబులు = చూపులు; ముఖంబులకుంజెలువొసంగను - ముఖంబుల్ = ముఖముల; కున్ = కుండలములుగలవాడు; చెలువ = సొగసు; ఒసంగను = కలిగించుచుండగా; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1454-చ.| ఎఱుఁగుదుమేము - ఎఱుగుదుము = తెలిసియున్నాము; ఏము = మేము; నిన్ను - నిన్నున్ = నిన్ను; వనజేక్షణమిత్రుఁడవీవు - వనజేక్షణ = కృష్ణుని {వనజేక్షణుడు - వన (నీటిలో) జ (పుట్టినది) (పద్మము) వంటి ఈక్షణుడు (కన్నులు కలవాడు) , కృష్ణుడు}; మిత్రుడవు = స్నేహితుడవు; ఈవు = నీవు; కూరిమిన్ = స్నేహమునందు; మెఱయుచుఁదల్లిదండ్రులకు - మెఱయుచున్ = అతిశయించుచు; తల్లిదండ్రుల్ = అమ్మానాన్నల; కున్ = కు; మేలెఱిఁగింపఁబ్రియుండు - మేలు = కుశలములు; ఎఱిగింపన్ = తెలుపుటకు; ప్రియుండు = మాకిష్టమైనవాడు; పంపఁగా - పంపగాన్ = పంపించగా; వఱలెడు = చక్కటి; భక్తి - భక్తిన్ = భక్తితో; వచ్చితివి = వచ్చావు; వారలనైన - వారలన్ = వారిని; ఐనన్ = అయినసైనను; మనంబులోపలన్ - మనంబు = మనసు; లోపలన్ = లో; మఱవఁడు - మఱవడు = మరచిపోడు; శౌరి = కృష్ణుడు {శౌరి - శూరుని మనుమడు, కృష్ణుడు}; మేలు = మంచిది; మఱి = ఇంక; మాన్యులు = మన్నింపదగినవారు; రాజునకెవ్వరిచ్చటన్ - రాజున్ = రాజు ఐన కృష్ణున; కున్ = కు; ఎవ్వరు = ఎవరున్నారు; ఇచ్చటన్ = ఇక్కడ.

10.1-1455-క.| మునివరులైనను - ముని = ముని; వరులు = శ్రేష్ఠులు; ఐననున్ = అయినను; బంధుల = బంధువులతోడి; ఘనసఖ్యము - ఘన = మిక్కలి అధికమైన; సఖ్యమున్ = స్నేహమును; విడువలేరుగాక - విడువలేరు = వదలలేరు; కాక = కాని; విడువరే = వదలరా, వదలెదరు; యనిమిత్తసఖ్యమాఁకటిపనిదీరిననళులు - అనిమిత్త = ప్రయోజనములేని; సఖ్యమున్ = స్నేహమును; ఆకటిపని = కడుపునిండుట; పనిదీరిన = పూర్తి యైన తరవాత; ఆళులు = తుమ్మెదలు; విరులఁబాయునోలేదో - విరులన్ = పూలను; పాయునోలేదో = విడుచునుకదా.

10.1-1456-చ.| అని = అని; యిటు - ఇటు = ఈ విధముగ ; గోపికల్ = గొల్లస్త్రీలు; పలుకనందొక - పలుకన్ = అనుచుండగా; అందున్ = వారిలో; ఒక = ఒకానొక; గోపిక = గొల్లస్త్రీ; కృష్ణపాదచింతనమునఁజొక్కి - కృష్ణ = కృష్ణుని; పాద = పాదములందు; చింతనమునన్ = తలచుకొనుట యందు; చొక్కి = పరవశురాలై; చేరువను = దగ్గరలో; దైవవశంబునఁగాంచెనుజ్జ్వలత్సునిశిత - దైవవశంబునన్ = దైవానిర్ణయానుసారము; కాంచెన్ = చూసెను; ఉజ్జ్వలత్ = ప్రకాశించుచున్న ; సునిశిత = మిక్కలి తీక్షణమైన; సద్వివేకముఁబ్రసూన - సత్ = మంచి; వివేకమున్ = తెలివి కలదానిని; ప్రసూన = పూల; మరందమదాతిరేకమున్ - మరంద = మకరందమువలని; మద = గర్వముయొక్క; అతిరేకమున్ = అతిశయముకలదానిని; ఘనమృదునాద - ఘన = గొప్ప; మృదు = మంజులమైన; నాద = ధ్వనిచేత; సంచలిత = చలింపచేయబడిన; కాముకలోకముఁజంచరీకమున్ - కాముక = కాముకులు; లోకమున్ = సమూహము కలదానిని; చంచరీకమున్ = తుమ్మెదను {చచంరీకము - పూలయందు చరించునది, తుమ్మెద}.

10.1-1457-వ.| కని = చూచి; హరిదన్నుంబ్రార్థింపఁబుత్తెంచిన - హరి = కృష్ణుడు; తన్ను = ఆమెను; ప్రార్థింపన్ = వేడుకొనుటకు; పుత్తెంచిన = పంపించినట్టి; దూతయని - దూత = రాయబారి; అని = అని; కల్పించుకొని = భావించుకొని; యుద్ధవునికినన్యాపదేశంబై - ఉద్ధవుని = ఉద్ధవుని; కిన్ = కి; అన్యాపదేశంబు = వంకపెట్టిచెప్పునది {అన్యాపదేశము - అన్యవస్తునెపనముగ చెప్పబడునది}; యెఱుకపడనయ్యళికిందొయ్యలి - ఎఱుకుడన్ = తెలియునట్లుగ; యిట్లనియె - ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-1458-మ.| భ్రమరా = తుమ్మెదా {భ్రమరము - భ్రమించుచునుండునది, తుమ్మెద, భ్రమింప చేయునది}; దుర్జనమిత్ర - దుర్జన = చెడ్డవారికి; మిత్ర = స్నేహితుడైనవాడ; ముట్టకుము = తాకవద్దు; మా = మా యొక్క; పాదాబ్జాతముల్ - పాద = పాదములు అనెడి ; అబ్జముల్ = పద్మములను; నాగర = పట్టణపు; ప్రమదాళీ - ప్రమద = స్త్రీల {ప్రమద - మిక్కలి యౌవనమదము కలామె}; ఆళీ = సమూహముల యొక్క; కుచకుంకుమాంకిత - కుచ = స్తనములందలి; కుంకుమ = కుంకుమ; అంకిత = అంటినట్టి; లసత్ప్రాణేశదామ - లసత్ = చక్కటి; ప్రాణేశు = మనోనాయకుని; దామ = పూలదండలోని; ప్రసూన = పువ్వుల యొక్క; మరందారుణితాననుండవగుటన్ - మరంద = మకరందముచేత; అరుణిత = ఎఱ్ఱనైన; ఆననుండవు = మోము కలవాడవు; అగుటన్ = అగుటచేత; నాథుండు = ప్రభువు; మన్నించుఁగాక - మన్నించుగాక = ఆదరించవచ్చుగాక; మమున్నేఁపుచుఁబౌరకాంతల - మమ్ముల్ = మమ్ములను; ఏపుచున్ = తపింపజేయుచు; పౌర = పురములోని; కాంతల = స్త్రీల; శుభాగారంబులన్నిత్యమున్ - శుభ = మేలైన; ఆగారంబులన్ = ఇండ్ల యందు; నిత్యమున్ = ప్రతిదినము.

10.1-1459-మ.| ఒక = ఒకానొక; పువ్వందలి - పువ్వు = పుష్పము; అందలి = లోని; తేనెఁద్రావి - తేనెన్ = మకరందమును; త్రావి = తాగి; మధుపా = తుమ్మెద {మధుపా - మధువు తాగునది, తుమ్మెద, కల్లు తాగుటచేత వలె మనసును కలతపెట్టునది }; యుత్సాహివై - ఉత్సాహివి = ఉత్సాహము కలవాడవు; ఐ = అయ్యి; నీవు = నీవు; వేఱొకటింబొందెడి - వేఱు = ఇంక; ఒకటిన్ = ఒకదానిని; పొందెడి = చేరెడి; భంగి - భంగిన్ = విధముగ;

మమ్ముధరపియ్యూషంబునందేల్చి - మమ్ముఁన్ = మమ్ములను; అధరపియూషంబున్ = అధరామృతములతో; తేల్చి = సంతృప్తులను చేసి; మా = మా యొక్క; యకలంకోజ్జ్వల - అకలంక = స్వచ్ఛమైన; ఉజ్జ్వల = ప్రకాశవంతమైన; యౌవనంబుగొని - యౌవనంబున్ = యౌవనమును; కొని = గ్రహించి, అపహరించి; యన్యాసక్తుఁడయ్యెన్ - అన్య = ఇతరుల యెడ ; ఆసక్తుడు = ఆసక్తి కలవాడు; అయ్యెన్ = అయినాడు; విభుండకటా - విభుండు = ప్రభువు; అకటా = అయ్యో; యాతనికెట్లు - ఆతని = అతని; కిన్ = కి; ఎట్లు = ఏ విధముగా; దక్కె - దక్కెన్ = దొరికెను; సిరి = లక్ష్మి; మిథ్యాకీర్తి - మిథ్యా = అబద్ధపు; కీర్తి = కీర్తి; యయ్యెంజుమీ - అయ్యెన్ = కలిగినది; సుమీ = సుమా.

10.1-1460-శా.| భృంగా = ఓ తుమ్మెదా {భృంగము - నీలిమను వహించునది, తుమ్మెద}; కృష్ణుఁడు - కృష్ణుడు = కృష్ణుడు; మంచివాఁడనుచు - మంచివాడు = మంచివాడు; అనుచు = అని; సంప్రీతింబ్రశంసించెదే - సంప్రీతిన్ = మిక్కలి ప్రీతితో; ప్రశంసించెదు = కీర్తించెదవు; ఈ = ఈ యొక్క; సంగీతంబుననేము - సంగీతంబునన్ = పాటలుపాడుట యందు; ఏము = మేము; చొక్కుదుమె = పరవశింతుమా, కాము; తచ్చారిత్రముల్ - తత్ = అతని; చారిత్రముల్ = నడవడికలు; వింతలే - వింతలె = కొత్తవా ఏమి , కాదు; యంగీకారముగావు - అంగీకారము = అంగీకరమైనవి; కావు = కావు; మాకుఁబురకాంతాగ్రప్రదేశంబులన్ - మా = మా; కున్ = కు; పుర = పట్టణపు; కాంతా = స్త్రీల; అగ్రప్రదేశంబులన్ = ముందర; సంగీతంబొనరింపు - సంగీతంబున్ = పాటలుపాడుటను; ఒనరింపుము = చేయుము; వారిడుదురోజన్నీకునిష్టార్థముల్ - వారు = వారు; ఇడుదురు = ఇచ్చెదరు; ఓజన్ = క్రమముగా; ఇష్టార్థముల్ = కోరినకోరికలను.

10.1-1461-శా.| సమదాళీశ్వర - సమద = మదముతో కూడిన; ఆళీ = తుమ్మెదల; ఈశ్వర = రాజా; చూడుముజ్జ్వలిత - చూడుము = ఆలోచించిచూడు; ఉజ్జ్వలిత = కాంతివంతమైన; హాస = చిరునవ్వులచేత; భ్రూవిజృంభంబులన్ - భ్రూ = కనుబొమల; విజృంభంబులన్ = కదలికలచేత; రమణీయుండగు - రమణీయుండు = మనోహరుడు; అగు = ఐన; శౌరిచేఁగరఁగరే - శౌరి = కృష్ణుని; చేన్ = చేత; కరగరే = అనురక్తిని పొందరా, పొందుతారు; రామల్ = స్త్రీలు {రామ - రమింపచేయునామె, స్త్రీ, రమింపచేయువాడు, పురుషుడు}; త్రిలోకంబులలంబ్రమదారత్నము - త్రిలోకంబులన్ = ముల్లోకములలోను; ప్రమదారత్నము = లక్ష్మీదేవి {ప్రమదారత్నము - స్త్రీలలో శ్రేష్ఠురాలు, లక్ష్మి}; లక్ష్మి = లక్ష్మీదేవి; యాతని - ఆతని = అతని యొక్క; పదాబ్జాతంబు - పదా = పాదములు అనెడి; అబ్జాతంబున్ = పద్మమును {అబ్జాతము - అప్పునందు జాతమైనది, పద్మము}; సేవించు - సేవించున్ = కొలచును; నిక్కము - నిక్కమున్ = నిజముగా; నేమెవ్వరమా - నేము = మేము; ఎవ్వరము = ఏపాటివారిమి; ఆ = ఆ యొక్క; కృపాజలధికింగారుణ్యముంజేయఁగన్ - కృపాజలధి = దయాసాగరుని; కిన్ = కి; కారుణ్యము = దయచూపుటకు; చేయన్ = చేయుటకు.

10.1-1462-శా.| రోలంబేశ్వర - రోలంబ = తుమ్మెదల; ఈశ్వర = రాజా; నీకు - నీవు = నీ; కున్ = కు; దూత్యము = రాయబారము చేయుట; మహారూఢంబు - మహా = మిక్కలి; రూఢంబు = అలవాటున్నది; నీ = నీ యొక్క; నేరుపుల్ = చమత్కారములు; చాలున్మచ్చరణాబ్జముల్ - చాలున్ = ఇక చాలు ; మత్ = మా యొక్క; చరణ = పాదములనెడి; అబ్జముల్ = పద్మములను; విడువుమస్మన్నాథపుత్రాదులన్ - విడువుము = వదులు; అస్మత్ = మా యొక్క; నాథ =

పెనిమిటి; పుత్ర = కొడుకులు; ఆదులన్ = మున్నగువారిని; **లీలంబాసి** - లీలన్ = అలక్ష్యముగా; పాసి = విడిచి; **పరంబు** - పరంబున్ = పరలోక సద్గతిని; డించి = వదలి; **తనకున్** - తన = అతని; కున్ = కి; **లీనత్వముంబొందు** - లీనత్వమున్ = ఐక్యమును; పొందు = చెందెడి; **మమ్మేలా** - మమ్మున్ = మమ్ములను; ఏలా = ఎందుకు; **పాసె** - పాసెన్ = దూరమయ్యెను; విభుండు = ప్రభువు; ధార్మికులు = ధర్మమున నిష్ఠకలవారు; **మున్నీ** - మున్ను = ఇంతకు పూర్వము; ఈ = ఈ; చందముల్ = విధములను; మెత్తురే = మెచ్చుదురా, మెచ్చరు.

10.1-1463-శా.| **వాలింజంపెను** - వాలిన్ = వాలిని; చంపెను = సంహరించెను; వేటగాని = బోయవాని; పగిదిన్ = వలె; వంచించి = మోసగించి; దైత్యానుజన్ = శూర్పణకను {దైత్యానుజ - దైత్యుడు (రావణాసురుడు) యొక్క అనుజ (సోదరి) , శూర్పణక}; **లోలంబట్టి** - లోలన్ = ఆసక్తి కలామెను; పట్టి = పట్టుకొని; **విరూపిఁజేసెను** - విరూపిన్ = వికృతరూపస్తురాలిగా; చేసెను = చేసెను; బలిన్ = బలి (చక్రవర్తి)ని; **లోభంబుతోఁగట్టి** - లోభంబు = లుబ్దత్వము; తోన్ = తోటి; కట్టి = బంధించి; **యీ** - ఈ = ఈ సమస్తమైన ; **త్రైలోక్యంబు** - త్రైలోక్యంబున్ = ముల్లోకముల రాజ్యమును; మొఱంగి = మోసగించి; పుచ్చుకొనియెన్ = తీసుకొనెను; **ధర్మజ్ఞుఁడే** - ధర్మజ్ఞుడే = ధర్మాత్ముడేనా, కాదు; **మాధవుండేలా** - మాధవుండు = కృష్ణుడు; ఏలా = ఎందుకే; షట్పద = తుమ్మెద {షట్పద - ఆరు కాళ్ళు కలది, తుమ్మెద, అటునిటి పోవునది}; **యెగ్గు** - ఎగ్గు = అనాదరము; మా = మా; వలన = ఎడల; **నీకెగ్గింపఁగానేటికిన్** - నీ = నీ; కున్ = కు; ఎగ్గింపగాన్ = పొగడుట; ఏటికిన్ = ఎందుకులే.

10.1-1464-ఉ.| పన్నుగ = యుక్తిగ; **మింటిపైకెగసి** - మింటి = ఆకాశము; పైన్ = మీదకి; ఎగిసి = ఎగిరి; పాఱు = పోతుండెడి; **విహంగములైన** - విహంగములు = పక్షులు; ఐనన్ = అయినను; **వీనులందన్నొక** - వీనులన్ = చెవులతో; తన్ను = అతనిని; ఒక = ఒకేయొక్క; మాటు = సారి; **విన్న** - విన్నన్ = వినిన పక్షమున; గృహ = నివాసము; దార = భార్య; **సుతాదులఁబాసి** - సుత = పిల్లలు; ఆదులన్ = మున్నగువారిని; పాసి = విడిచిపెట్టి; **విత్తసంపన్నత** - విత్త = ధనము; సంపన్నతన్ = మిక్కలికలిగుండుటను; డించి = అణచివేసి; సంసరణ = పునర్జన్మ; **పద్ధతిఁబాపెడువాఁడు** - పద్ధతిన్ = మార్గమును; పాపెడు = పోగొట్టెడు; వాడు = వాడు; నిత్య = ఎడతెగని; **కాంక్షన్నెఱినున్న** - కాంక్షన్ = లాలసతో, అపేక్షతో; నెఱిన్ = నిండి; ఉన్న = ఉన్నట్టి; మా = మా యొక్క; **బ్రతుకు** - బ్రతుకున్ = జీవితములను; **సైఁచునే** - సైచునే = ఓర్చునా; **యేల** - ఏల = ఏమిటి; **మధువ్రతోత్తమా** - మధువ్రత = తుమ్మెద {మధువ్రతము - మకరందమే గ్రహించెడి వ్రతము కలది, తుమ్మెద, చక్కటి వర్తన కలది}; ఉత్తమా = శ్రేష్ఠుడా.

10.1-1465-మ.| **కమనీయంబగు** - కమనీయంబు = ఇంపైనది; అగు = ఐన; **వేఁటకాని** - వేటకాని = వేగాడి; **పలుకాకర్ణించి** - పలుకున్ = పిలుపులను; ఆకర్ణించి = విని; **నిక్కంబుగాఁదమ** - నిక్కంబుగాన్ = నిజమైనదిగా; తమ = వాటి యొక్క; **చిత్తంబులఁజేర్చి** - చిత్తంబులన్ = మనసులందు; చేర్చి = గ్రహించి; చేరి = దగ్గరకుపోయి; **హరిణుల్దద్బాణనిర్భిన్నలై** - హరిణుల్ = ఆడుజింకలు; తత్ = వాని; బాణ = బాణములచేత; నిర్భిన్నలు = భేదింపబడినవి; ఐ = అయ్యి; **యమితోగ్రవ్యధనొందు** - అమిత = మిక్కలి; ఉగ్ర = భీకరమైన; వ్యధన్ = బాధను; ఒందు = చెందెడి; **భంగి** -

భంగిన్ = విధముగన్; హరి = కృష్ణుని; మాయాలాపముల్ - మాయా = మోసపు; ఆలాపముల్ = మాటలు; నమ్మి = నమ్మి; దుఃఖములంజెందితిమంగజాస్త్రజనితోగ్ర - దుఃఖములన్ = దుఃఖములు; చెందితిమి = పొందాము; అంగజ = మన్మథ; అస్త్ర = బాణములచేత; జనిత = కలిగినది; ఉగ్ర = భయంకరమైన; శ్రాంతినిందిందిరా - శ్రాంతిన్ = శ్రమచేత; ఇందిందిరా = తుమ్మెదా {ఇందిందిరము - పద్మములతో కూడి యుండునది, తుమ్మెద}.

10.1-1466-ఉ.| బంధుల - బంధులన్ = బంధువులను; బిడ్డలన్ = పిల్లలను; మగల - మగలన్ = భర్తలను; భ్రాతలఁదల్లులఁదండ్రులన్ - భ్రాతలన్ = తోబుట్టువులను; తల్లులన్ = తల్లులను; తండ్రులన్ = తండ్రులను; మనోజాంధతఁజేసి - మనోజ = మన్మథవేదనవలని; అంధతన్ = గుడ్డితనము; చేసి = చేత; డించి = విడిచి; తను - తనున్ = అతనిని; నమ్మిన = నమ్మినట్టి; మమ్ము - మమ్మున్ = మమ్ములను; వియోగ = ఎడబాటు వలని; దుర్దశాసింధువులోనఁద్రోచి - దుర్దశా = దుఃఖము నెడి; సింధువు = సముద్రములో; త్రోచి = పడతోసి; యిటు - ఇటు = ఈ పక్కకి; చేరకపోవుట = రాకపోవుట; పాడిగాదు - పాడి = న్యాయము; కాదు = కాదు; పుష్పంధయ = తుమ్మెద {పుష్పంధయము - పువ్వులలోని మధువును గ్రోలునది , తుమ్మెద}; మీ = మీ యొక్క; యధీశునకుఁబాదములంబడి - అధీశున్ = ప్రభువు; కున్ = కి; పాదములన్ = కాళ్ళమీద; పడి = పడి; యొత్తి - ఒత్తి = నొక్కి; చెప్పవే = చెప్పుము.

10.1-1467-సీ.| కాంచనరత్నసంఘటితసౌధంబులే - కాంచన = బంగారము; రత్న = మణులతో; సంఘటిత = కూర్చబడిన; సౌధంబులే = భవనములా; మా = మా యొక్క; కుటీరంబులు = పాకలు, గుడిసెలు; మాధవునకు - మాధవున్ = కృష్ణుని {మాధవుడు - యదుపుత్రుడైన మధువు వంశము వాడు , కృష్ణుడు}; కున్ = కి; వివిధనరేంద్రసేవితరాజధానియే - వివిధ = అనేకమైన; నరేంద్ర = రాజులచే; సేవిత = కొలువబడెడి; రాజధాని = ముఖ్యపట్టణమా ఏమి {రాజధాని - రాజుండెడిపట్టణము , ముఖ్యపట్టణము}; మా = మా యొక్క; పల్లె = పల్లెటూరు; యదువంశమండనునకు - యదువంశమండను = కృష్ణుని {యదువంశమండనుడు - యాదవ వంశమునకు అలంకారమైన వాడు, కృష్ణుడు}; కున్ = కి; సురభిపాదపలతాశోభితారామమే - సురభి = మనోహరమైనవి యైన; పాదప = చెట్లతోను; లతా = తీవెలతోను; శోభిత = అందమైన; ఆరామమే = ఉద్యానవనమా; మా = మా యొక్క; యరణ్యము - అరణ్యము = అడవి; సింహమధ్యమునకుఁగమనీయ - సింహమధ్యమున్ = కృష్ణుని {సింహమధ్యముడు - సింహము వంటి నడుము కలవాడు , కృష్ణుడు}; కున్ = కి; కమనీయ = మనోజ్ఞమైన; లక్షణగజతురంగంబులే - లక్షణ = శుభలక్షములు కల; గజ = ఏనుగులు; తురంగంబులు = గుర్రములునా; మా = మా యొక్క; ధేనువులు = ఆవులు; కంసమర్దనునకు - కంసమర్దనున్ = కృష్ణుని {కంసమర్దనుడు - కంసుని శిక్షించినవాడు, కృష్ణుడు}; కున్ = కి.

10.1-1467.1-తే.| రూపవిభ్రమనైపుణ్యరూఢలైన - రూప = చక్కటిస్వరూపముచేత; విభ్రమ = విలాసములచేత; నైపుణ్య = నేర్పరితనములచేత; రూఢలు = ప్రసిద్ధివహించినవారు; ఐన = అయిన; మగువలమె - మగువలమే = స్త్రీలమా; మేము = మేము; మన్మథమన్మథునకునేల - మన్మథమన్మథున్ = కృష్ణుని {మన్మథమన్మథుడు - మన్మథునికే మోహము పుట్టించువాడు, కృష్ణుడు}; కున్ = కి; ఏలన్ = ఎందుకు; చింతించు - చింతించున్ = తలచును; మముఁగృష్ణుఁడేల -

మమున్ = మమ్ములను; కృష్ణుడు = కృష్ణుడు; ఏలన్ = ఎందుకు; **తలఁచుఁబృథివినధిపులు** - తలచున్ = తలచుకొనును; పృథివిన్ = భూలోకమందు; అధిపులు = రాజులు; నూతన = కొత్తవాని యెడల; **ప్రియులుగారె** - ప్రియులున్ = ప్రీతి కలవారు; కారె = కాదా, అవును.

10.1-1468-వ.| అని = అని; **మఱియునిట్లనేక** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనేక = పెక్కు; **విధంబులఁగృష్ణసందర్శన** - విధంబులన్ = రకములుగా; కృష్ణ = కృష్ణుని; సందర్శన = చూడట యందు; **లాలసలై** - లాలసలు = అధికాసక్తి కలవారు; ఐ = అయ్యి; పలుకుచున్న = మాట్లాడుతున్న; గోపికల = గొల్లస్త్రీల యొక్క; వచనంబులు = మాటలు; విని = విని; **యుద్ధవుండు** - ఉద్ధవుండు = ఉద్ధవుడు; **మధురాలాపంబులనూరార్చుచు** - మధుర = తీయని; ఆలాపంబులన్ = మాటలతో; ఊరార్చుచున్ = ఊరడింపజేయుచు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1469-మ.| జప = మంత్రజపించుటలు; దాన = దానమిచ్చుటలు; వ్రత = వ్రతములాచరించుటలు; హోమ = యజ్ఞములు చేయుటలు; సంయమ = హింసాదులను విడుచుట; **తపస్స్వాధ్యయముఖ్యంబులన్** - తపస్ = తపస్సులు చేయుట; స్వాధ్యాయ = వేదములను చదువుట; ముఖ్యంబులన్ = మున్నగువానివలన; **నిపుణుల్గోరియునే** - నిపుణుల్ = నేర్పరులైనవారు; కోరియున్ = కోరుకొనుచున్నను; ఏ = ఏ; విభున్ = భగవంతుని; మనములన్ = మనసులందు; **నిల్పంగలేరట్టి** - నిల్పంగలేరు = నిలుపజాలరు; అట్టి = అటువంటి; **సద్విపులాకారునిపై** - సత్ = సత్యమైన, శాశ్వతమైన; విపుల = మిక్కలి విస్తారమైన; ఆకారుని = స్వరూపము కలవాని; పై = మీద; **మహామహిముపై** - మహా = గొప్ప; మహిము = మహిమకలవాని; పైన్ = మీద; **విశ్వేశుపై** - విశ్వేశు = కృష్ణుని {విశ్వేశుడు - లోకములను నియమించువాడు, విష్ణువు}; పైన్ = మీద; **మీకజస్రపటుధ్యానములిట్లు** - మీ = మీ; కున్ = కు; అజస్ర = నిత్యమైన, ఎడతెగని; పటు = దృఢమైన; ధ్యానములు = ధ్యానములు; ఇట్లు = ఇలా; నిల్చునె = ఉండునా; **భవచ్చారిత్రముల్** - భవత్ = మీ యొక్క; చారిత్రంబుల్ = చరిత్రలు; చిత్రముల్ = అద్భుతమైనవి.

10.1-1470-క.| **నను** - ననున్ = నన్ను; **మీకడకుంగృష్ణుఁడు** - మీ = మీ; కడ = వద్ద; కున్ = కు; కృష్ణుడు = కృష్ణుడు; పనిపంపెడు = కార్యార్థము పంపించెడి; **వేళఁబిలిచి** - వేళన్ = సమయమునందు; పిలిచి = పిలిచి; పలికిన = చెప్పిన; పలుకుల్ = మాటలను; **వినుఁడన్నియు** - వినుడు = వినండి; అన్నియున్ = అన్నిటిని; వివరించెద = వివరముగా తెలిపెదను; **వనజేక్షణలార** - వనజేక్షణలారా = ఓ ఇంతులు {వనజేక్షణ - వనజ (పద్మములవంటి) ఈక్షణ (కన్నులు కలామె), సుందరి}; మీరు = మీరు; **వగవకుఁడింకన్** - వగవకుండు = విచారించకండి; ఇంకన్ = ఇక.

10.1-1471-వ.| అని = అని; **హరివచనంబులుగానిట్లనియె** - హరి = కృష్ణుని; వచనంబులున్ = మాటలు; కాన్ = అగునట్లు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1472-సీ.| ఎల్ల = సర్వ; **కార్యములకు** - కార్యముల్ = కార్యముల; కున్ = కు; నేను = నేను; **ప్రధానకారణముగావున** - ప్రధాన = ముఖ్య; కారణము = హేతువును; కావునన్ = కనుక; **మీకు** - మీ = మీ; కున్ = కు; **రమణులార** - రమణులారా = ఓ మగువలు {రమణులు - రమింపజేయువారు , స్త్రీలు}; కలుగదు = కలుగనేరదు; **మద్వియోగము** - మత్ = నా యొక్క; వియోగము = ఎడబాటు; **చరాచరరూపములలో** - చర = జంగమ; అచర = స్థావర; రూపముల = జీవుల; లోన్ = అందును; మహాభూతములు = పంచమహాభూతములు {పంచమహాభూతములు (అంశము) - 1భూమి (చర్మము) 2జలము (రక్తము) 3అగ్ని (జఠరాగ్ని) 4వాయువు (ప్రాణాదులు) 5ఆకాశము (లోని అవకాశము)}; వసించు = ఉండెడి; **కరణినుండుదు** - కరణిన్ = విధముగ; ఉండుదు = ఉండెదను; **సర్వగతుఁడనై** - సర్వ = సమస్తమునందును; గతుడను = ఉండువాడను; ఐ = అయ్యి; **నే** - నేన్ = నేను; మనః = మనసుకి {మనస్సు - సంకల్పరూపమైనది}; **ప్రాణబుద్ధిగుణేంద్రియాశ్రయుండనాత్మయందాత్మచేనాత్మఁబుట్టింతు** - ప్రాణ = ప్రాణమునకు {పంచప్రాణములు - 1ప్రాణము 2అపానము 3సమానము 4ఉదానము 5వ్యానము}; బుద్ధి = బుద్ధికి {బుద్ధి - నిశ్చయరూపమైనది}; గుణ = త్రిగుణములకు, ప్రకృతికి {త్రిగుణములు - సత్వరజోస్తమ గుణములు }; ఇంద్రియ = చతుర్దశేంద్రియములకు {చతుర్దశేంద్రియములు - పంచజ్ఞానేంద్రియములు (5) పంచకర్మేంద్రియములు (5) అంతఃకరణచతుష్కము (4)}; ఆశ్రయుండను = ఆశ్రయమైనుండువాడను {ఆశ్రయము - పుట్టుట నిలుచుట వృద్ధి పొందుట క్షీణుంచుట నశించుటలకు ఆధారముగ ఉండుట}; ఆత్మ = జీవుల, నా; అందున్ = నుండి; ఆత్మ = జీవుల, నా; చేన్ = చేత; ఆత్మన్ = జీవులను, నన్నే; పుట్టింతున్ = జనింపజేసెదను; **రక్షింతునుద్రుంతు** - రక్షింతున్ = పోషించెదను; త్రుంతున్ = నశింపజేసెదను; **హృషీకభూత** - హృషీక = పద్నాలుగింద్రియములు {చతుర్దశేంద్రియములు - పంచజ్ఞానేంద్రియములు ( 5) పంచకర్మేంద్రియములు ( 5) అంతఃకరణచతుష్కము ( 4)}; భూత = పంచమహాభూతములు.

10.1-1472.1-తే.| **గుణగణాకారమాత్మలోఁగొమరుమిగుల** - గుణ = గుణత్రయము; గణ = సమూహముల యొక్క; ఆకారము = రూపములలో, వృత్తులలో; కొమరుమిగులన్ = చక్కదనము అతిశయించ; నిబిడ = దట్టమైన; **మాయానుభవమున** - మాయా = ప్రకృతి; అనుభవమునన్ = అభ్యాసముచేత; **నిత్యశుద్ధమాత్మ** - నిత్య = నిత్యము {నిత్యశుద్ధము - నిత్యము (భూత భవిష్య వర్తమానములందు చెడనిది) శుద్ధము (పంచమలములైన ఆణవ కార్మిక మాయిక మాయేయ తిరోధానములు లేనిది) }; శుద్ధము = నిర్మలమునైనది; ఆత్మ = పరమాత్మ; విజ్ఞానమయము = అపరోక్షజ్ఞానస్వరూపము; **వేఱయ్యు** - వేఱయ్యున్ = వేరుగాతోచినను; గుణము = అట్లుతోచెడి గుణము; **ప్రకృతికార్యమనోవృత్తిఁబట్టి** - ప్రకృతి = మాయయొక్క; కార్య = కార్యమైన; మనః = అంతఃకరణ; వృత్తిన్ = వ్యాపారమును; పట్టి = అవలంభించి; పొందు = పొందును.

10.1-1473-చ.| **కలఁగని** - కల = స్వప్నమును; కని = చూసి; లేచి = నిద్రలేచి; మున్ను = ఇంతకుముందు; **కలఁగన్న** - కలన్ = స్వప్నములో; కన్న = చూసిన; **సమస్తవిధంబు** - సమస్త = సర్వ; విధంబున్ = విషయములను; **కల్లగాదలఁచిన** - కల్ల = అసత్యములు; కాన్ = ఐనట్లు; తలచిన్ = ఎంచిన; **భంగి** - భంగిన్ = విధముగ; మానస = మనస్సు అనెడి;

**పదార్థముచే** - పదార్థము = వస్తువు; చేన్ = చేత; **నిఖిలేంద్రియార్థముల్** - నిఖిల = ఎల్ల; ఇంద్రియార్థముల్ = విషయములు; **బలమునఁగట్టి** - బలమునన్ = బలముగా; కట్టి = అణచి; **తద్జ్ఞుఁడు** - తద్జ్ఞుడు = తత్వవేత్త; **ప్రపంచములేదనుఁదన్మనంబుఁదారలయకగట్టుడున్** - ప్రపంచము = తనకితరమైనలోకము; లేదు = లేదు; అనున్ = అనును; తత్ = ఆ యొక్క; మనంబున్ = మనస్సును; తారు = వారు; అలయక = విసుగుచెందకుండ; కట్టుడున్ = నిలిపిన యెడల; **బుధులకవ్వలనొండొక** - బుధుల్ = తత్వజ్ఞాని; కిన్ = కి; అవ్వల = అటుపిమ్మట; ఒండొక = వేరొక; **భేదమున్నదే** - భేదము = భేదము; ఉన్నదే = కలదా, లేదు.

10.1-1474-ఆ.| సాంఖ్య = ఆత్మానాత్మవివేకము {సాంఖ్యము - బ్రహ్మజ్ఞానమును ఎంచి లెక్కించి తరచి తరచి చూసెడి మార్గమున అభ్యసించుట , చూ. అనుయుక్తముల దస్త్రము }; యోగ = చతుర్విధయోగాభ్యాసములు {చతుర్విధయోగాభ్యాసములు - మంత్ర లయ హఠ రాజ యోగాభ్యాసములు }; నిగమ = వేదాధ్యయనవిధానము {వేదాధ్యయనము - చతుర్వేదములు షష్టాంగకములు ఆదులను అధ్యయనము చేయుట }; సత్య = సత్యశోధన {సత్యము - నిత్యము అనంతము అనితరము అవిభక్తము అవిభాజ్యము ఐనది సత్యము అదే పరబ్రహ్మము అని విచారించుట సత్యశోధన}; **తపోదమములు** - తపస్ = తపస్సు {తపస్సు - స్వధర్మమును నడపుట , కాయికవాచికమానసికములనెడి త్రివిధనిష్ఠ}; దమములు = ఇంద్రియనిగ్రహములు {దమము - జ్ఞానేంద్రియ కర్మేంద్రియములను వశపరచుకొనుట }; **మనోనిరోధమునుగడపలగాఁగనుందు** - మనోనిరోధమును = మనోనిగ్రహము {మనోనిరోధము - మనస్సును విషయాసక్తము కానీకుండ లోబరచుకొనుట}; కడపల = మేర, అంతముగా కలది; కాగన్ = అగునట్లు; ఉందున్ = ఉండెదను; జలధి = సముద్రము; **కడపలగాఁగల** - కడపల = మేర, అంతముగా కలది; కాన్ = అగునట్లు; కల = ఉన్నట్టి; నదుల = నదుల; **భంగి** - భంగిన్ = వలె; నళిననయనలారా = ఓ గోపికలు {నళిననయనలు - పద్మముల వంటి కన్నులు కలవారు గోపికలు}.

10.1-1475-మ.| చెలువల్ = స్త్రీలు {చెలువలు - చెలువ (అందము) వ (కలామె), అందగత్తె}; **దవ్వులనున్న** - దవ్వులన్ = దూరముగా; ఉన్న = ఉన్నట్టి; **వల్లభులపైఁజిత్తంబులంగూర్తురుత్కలికంజేరువ** - వల్లభుల = ప్రియుల; పైన్ = మీద; చిత్తంబులన్ = మనసులతో; కూర్తురు = ప్రేమకలవారై ఉందురు; ఉత్కలికన్ = తహతహలచేత; చేరువన్ = దగ్గరలో ఉన్న; **వారికంటెనదియుంగాదెప్పుడున్** - వారి = వారి; కంటెన్ = కంటె; అదియున్ = అంతమాత్రమే; కాదు = కాదు; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; **నన్ను** - నన్నున్ = నన్ను; మీరలు = మీరు; **చింతించుచునుండఁగోరి** - చింతించుచున్ = తలచుకొనుచు; ఉండన్ = ఉండుటను; కోరి = అపేక్షించి; **యిటు** - ఇటు = ఈ విధముగ ; **దూరస్థత్వముంబొందితిందలకంబోలదు** - దూరస్థత్వము = దూరముగాఉండుటను; పొందితిన్ = పొందినాను; తలకన్ = కలతపడు; పోలదు = తగినదికాదు; **నన్నుఁబొందెదరు** - నన్నున్ = నన్ను; పొందెదరు = పొందగలరు; **నిత్యధ్యానపారీణులై** - నిత్య = ఎడతెగని; ధ్యాన = ధ్యానమునందు; పారీణులు = నేర్పరులైనవారు; ఐ = అయ్యి.

10.1-1476-వ.| అని = అని; **మీకుంజెప్పుమని** - మీ = మీ; కున్ = కు; చెప్పుము = చెప్పుము; అని = అని; కృష్ణుండు = కృష్ణుడు; **చెప్పెననవుడునుద్ధవునికి** - చెప్పెన్ = చెప్పెను; అనవుడు = అనగా; ఉద్ధవుని = ఉద్ధవుని; కిన్ = కి; గోపికలు = గొల్లస్త్రీలు; సంతసించి = సంతోషించి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.1-1477-ఉ.| **ఇమ్ములనున్నవాఁడె** - ఇమ్ములన్ = సుఖముగ; ఉన్నవాడె = ఉన్నాడా; హరి = కృష్ణుడు; **యిక్కడికెన్నడు** - ఇక్కడ = ఇక్కడ; కిన్ = కి; ఎన్నడున్ = ఎప్పుడు; **వచ్చు** - వచ్చున్ = వచ్చును; వచ్చి = వచ్చి; మా = మా; **యుమ్మలికంబుబాపునె** - ఉమ్మలికంబున్ = పరితాపమును; పాపునె = పోగొట్టునా; **ప్రియుండిట** - ప్రియుండు = కృష్ణుడు; ఇటన్ = ఇక్కడికి; **వచ్చెదనన్న** - వచ్చెదన్ = వస్తాను; అన్నన్ = అనగా; **సైతురె** - సైతురే = ఓర్చుకొనుదురా; **యమ్మథురాపురీ** - ఆ = ఆ యొక్క; మథుర = మథుర; పురీ = పట్టణపు; **రమణులడ్డము** - రమణులు = స్త్రీలు; అడ్డము = దారికడ్డముగ; **వత్తురుగాక** - వత్తురు = వచ్చెదరు; కాక = కదా; చెల్లరే = అయ్యో; **మమ్ము** - మమ్మున్ = మమ్ములను; విధాత = బ్రహ్మదేవుడు; **నిర్దయుఁడు** - నిర్దయుడు = దయలేనివాడు; **మన్మథవేదన** - మన్మథ = మన్మథతాపమువలని; వేదనన్ = వ్యధకు; పాలు = అదీనులుగా; చేసెనే = చేసెనుకదా.

10.1-1478-చ.| **మఱచునొకో** - మఱచునొకొ = మరచిపోయెనేమో; **మదిందలఁచి** - మదిన్ = మనసునందు; తలచి = తలచుకొని; **మాధవుఁడా** - మాధవుడు = కృష్ణుడు; ఆ = ఆ యొక్క; **యమునాతటంబునందఱుచగు** - యమునా = యమునానదీ; తటంబునన్ = తీరమునందు; తఱుచు = దట్టమైనది; అగు = అయిన; **దివ్యసౌరభలతాగృహసీమలనేము** - దివ్య = మంచి; సౌరభ = పరిమళములుగల; లతాగృహ = పొదరిండ్ల; సీమలన్ = ప్రదేశములందు; ఏము = మేము; రాగ = వచ్చుటతోనే; మా = మా యొక్క; **మఱువులనుండి** - మఱువుల = మాటుల; నుండి = నుండి; **నీడలకు** - నీడల్ = పొదరిండ్లనీడలలోని; కున్ = కి; **మమ్మెలయించి** - మమ్మున్ = మమ్ములను; ఎలయించి = చేర్చి; కలంచి = కలవరపెట్టి; దేహముల్ = ఒళ్ళు; **మఱచినఁదేల్చి** - మఱచినన్ = తెలియకపోగా; తేల్చి = పరవశముచేసి; నూల్కొలిపి = పురికొలిపి; **మన్మథలీలలఁదేల్చు** - మన్మథలీలలన్ = మన్మథక్రీడల యందు; తేల్చు = సంతోషపెట్టు; చందముల్ = విధములను.

10.1-1479-శా.| **నీతో** - నీ = నీ; తోన్ = తోటి; **నర్మగృహంబులంబలుకునే** - నర్మ = ఏకాంత; గృహంబులన్ = గృహములందు; పలుకునే = చెప్పునా; **నేమెల్ల** - నేము = మేము; ఎల్లన్ = అందరము; **వంశోల్లసద్గీతభ్రాంతలమై** - వంశ = మురళినుండి; ఉల్లసత్ = వెలువడెడి; గీత = పాటలచే; భ్రాంతలము = భ్రమించినవారము; ఐ = అయ్యి; **కళిందతనయాతీరంబునంజేరినంజేతోజాత** - కళిందతనయా = యమునానదీ {కళిందితనయ - కళింద పర్వతమునకు పుట్టినది, యమునానది}; తీరంబునన్ = గట్టుమీదకి; చేరినన్ = చేరగా; చేతోజాత = మన్మథక్రీడలవలని; **సుఖంబులందనిపి** - సుఖంబులన్ = సుఖములచేత; తనిపి = తృప్తిపరచి; మా = మా యొక్క; **చిత్తస్థితుల్** - చిత్త = మనసు; స్థితుల్ = రీతులను; **చూడ** - చూడన్ = పరీక్షించుటకు; **లీలాతంత్రజ్ఞతఁదాఁగి** - లీలా = విలాసపు; తంత్రజ్ఞతన్ = తంత్రములు తెలియుటచే; దాగి = మఱుగునదాగుకొని; మెల్లన = మెల్లిగా; **మదాలాపంబు** - మదాలాపంబుల్ = అప్పటిమాటలను; లాలించుటల్ = ఆదరించుటలను.

10.1-1480-క.| ముచ్చటవేళలఁజెప్పునె - ముచ్చట = వేడుకమాటలు; వేళలన్ = సమయములందు; చెప్పునే = చెప్పుతాడా; యచ్చుగ - అచ్చుగన్ = విశదముగా; మును = మునుపు; నేము = మేము; నోమునప్పుడు - నోమున్ = నోమునోచెడి; అప్పుడు = సమయమునందు; జలముల్జొచ్చిన - జలముల్ = నీళ్ళలో; చొచ్చినన్ = దిగగా; మా = మా యొక్క; చేలంబులు = బట్టలు; మ్రుచ్చిలి - మ్రుచ్చలి = దొంగిలించి; యిచ్చిన - ఇచ్చినన్ = తిరిగిచ్చిన; విధంబు - విధంబున్ = విధమునకు; మూలంబెల్లన్ - మూలంబు = కలకారణము; ఎల్లన్ = అంతటిని.

10.1-1481-శా.| ఏకాంతంబున - ఏకాంతంబునన్ = ఒంటరిగానున్నప్పుడు; నీదుపైఁనొరిగి - నీదు = నీ; పైన్ = మీదకు; ఒరిగి = వాలి; తానేమేని - తాను = అతను; ఏమేని = ఏదైనా; భాషించుచో = మాట్లాడునప్పుడు; మా = మా యొక్క; కాంతుండు = ప్రియుడు, కృష్ణుడు; వచించునే = చెప్పునా; రవిసుతామధ్యప్రదేశంబునన్ - రవిసుతా = యమునానదీ {రవిసుత - సూర్యుని పుత్రిక, యమున}; మధ్య = నడిమి; ప్రదేశంబునన్ = స్థలములందు; రాకాచంద్రమయూఖముల్ - రాకా = నిండుపున్నమినాటి; చంద్ర = చంద్రుని యొక్క; మయూఖముల్ = కిరణములు; మెఱయఁగా - మెఱయగా = మెరుస్తుండగా; రాసంబు - రాసంబున్ = రాసక్రీడను; మాతోడనంగీకారంబొనరించి - మా = మా; తోడన్ = తోటి; అంగీకారంబు = చేయనొప్పుకొనుట; ఒనరించి = చేసి; బంధనియతింగ్రీడించు - బంధ = రాసబంధముల; నియతిన్ = నియమములప్రకారము; క్రీడించు = ఆడిన; విన్నాణముల్ = నేర్పులు.

10.1-1482-సీ.| తనుఁబాసి - తనున్ = అతనిని; బాసి = విడిచి; యొక్కింత - ఒక్కింత = కొద్దిగానైన; తడవైననిటమీఁద - తడవు = ఆలస్యము; ఐనన్ = అయినను; ఇట = ఇక; మీద = పిమ్మట; నేలపై - నేల = భూమి; పైన్ = మీద; మేనులు = దేహములు; నిలువవనుము - నిలువవు = ఉండవు; అనుము = అని చెప్పుము; నేలపై - నేల = భూమి; పైన్ = మీద; మేనులు = దేహములు; నిలువక = ఉండుకపోయిన; యటమున్న - అటమున్నన్ = దానికిముందే; ధైర్యంబులొక్కటఁదలగుననుము - ధైర్యంబులు = స్థైర్యములు, తాలిమి; ఒక్కటన్ = మొత్తముగా; తలగున్ = తొలగిపోవును; అనుము = అని చెప్పుము; ధైర్యంబులొక్కటఁదలఁగిన - ధైర్యంబులు = తాలుములు; ఒక్కటన్ = మొత్తంఅంతా; తలగినన్ = తొలగిపోయిన; పిమ్మటఁజిత్తంబులిక్కడఁజిక్కవనుము - పిమ్మటన్ = తరువాత; చిత్తంబులు = మనసులు; ఇక్కడన్ = ఇచ్చట; చిక్కవు = నిలబడవు; అనుము = అని చెప్పుము; చిత్తంబులిక్కడఁజిక్కక - చిత్తంబులు = మనసులు; ఇక్కడన్ = ఇచ్చట; చిక్కకన్ = నిలబడని దశ; వచ్చినఁబ్రాణంబులుండక - వచ్చినన్ = రాగ; ప్రాణంబులు = ప్రాణములు; ఉండక = దేహమునునుండకుండ; పాయుననుము - పాయును = తొలగును; అనుము = అని చెప్పుము.

10.1-1482.1-తే.| ప్రాణములు = ప్రాణములు; పోవ - పోవన్ = పోయినచో; మఱి = ఇక; వచ్చి = ఇక్కడకు వచ్చి; ప్రాణవిభుఁడు - ప్రాణవిభుడు = మనోనాయకుడు,కృష్ణుడు; ప్రాణిరక్షకుఁడగు - ప్రాణి = ఎల్ల ప్రాణులను ; రక్షకుడు = రక్షించెడివాడు; అగు = ఐన; తన్నుఁబ్రాణులెల్లఁజేరి - తన్ను = అతనిని; ప్రాణులు = జీవులు; ఎల్లన్ = అందరు; చేరి = కూడి; దూఱంగ - దూఱంగన్ = దూషించుచుండగా; మఱి = పిమ్మట; యేమిజేయువాఁడు - ఏమి = ఏమిటి; చేయువాడు

= చేయగలడు; **వేగ** - వేగన్ = శీఘ్రమే; **విన్నపమొనరింపవే** - విన్నపము = మనవి; ఒనరింపవే = చేయుము; మహాత్మా = గొప్పవాడా.

10.1-1483-క.| తగులరె = మోహింపరా; మగలను = మగవారిని; **మగువలుదగులదె** - మగువలు = స్త్రీలు; తగులదె = మోహింపలేదా; **తను** - తనున్ = అతనిని; **మున్నుగమలదగవు** - మున్ను = పూర్వము; కమల = లక్ష్మీదేవి; తగవు = తమసంసారధర్మమును; **విడిచియుందగిలిన** - విడిచియున్ = వదలి; తగిలిన = మోహించినట్టి; **మగువల** - మగువలన్ = స్త్రీలను; **విడుచుటదగుదఁగదని** - విడుచుట = విడుచుట; తగున్ = తగినపని; తగదు = తగినపనికాదు; అని = అని; **తగవుబలుకఁదగుదువు** - తగవున్ = న్యాయము; పలుకన్ = చెప్పుటకు; తగుదువు = తగినవాడవు; **హరికిన్** - హరి = కృష్ణుని; కిన్ = కి.

10.1-1484-సీ.| **విభుఁడు** - విభుడు = కృష్ణుడు; మా = మా యొక్క; వ్రేపల్లె = గొల్లపల్లెలోని; **వీధులనేతేరఁజూతుమే** - వీధులన్ = వీధులలో; ఏతేరన్ = వచ్చుచుండగ; చూతమే = చూడగలమా; **యొకనాడు** - ఒకనాడున్ = ఏదినమునకైన; **చూడ్కులలరఁబ్రభుఁడు** - చూడ్కుల = కన్నులు; అలరన్ = ఆనందించగా; ప్రభుడు = కృష్ణుడు; **మాతో** - మా = మా; తోన్ = తో; **నర్మభాషలు** - నర్మ = ప్రియమైన; భాషలు = మాటలు; **భాషింప** - భాషింపన్ = పలుకగా; విందుమే = వినగలమా; **యొకనాఁడు** - ఒకనాడున్ = ఏరోజుకైన; **వీనులలరఁదనువులు** - వీనులు = చెవులు; అలరన్ = ఆనందించగా; తనువులు = శరీరములు; **పులకింప** - పులకింపన్ = గగుర్పాటు చెందగా; దయితుండు = ప్రియుడు; **డాసినఁగలుగునే** - డాసినన్ = దరిచేరగా; కలుగునే = లభించునా; **యొకనాఁడు** - ఒకనాడున్ = ఏదినమునకైన; **కౌఁగలింపఁబ్రాణేశు** - కౌగలింపన్ = ఆలింగనము చేసికొనుట; ప్రాణేశున్ = మనోవిభుని; **మమ్మేల** - మమ్మున్ = మమ్ము; ఏల = ఎందుకు; **పాసితివని** - పాసితివి = ఎడబాసితివి; అని = అని; **దూఱ** - దూఱన్ = దూషించుట; దొరకునే = లభించునా; **యొకనాఁడు** - ఒకనాడున్ = ఏదినమునకైన; **తొట్రుపడఁగ** - తొట్రుపడగన్ = తడబడునట్లుగా.

10.1-1484.1-తే.| వచ్చునే = కలుగునా; హరి = కృష్ణుడు; **మేమున్న** - మేము = మేము; ఉన్న = ఉన్నట్టి; **వనముఁజూడఁదలఁచునే** - వనమున్ = అడవిని; చూడన్ = చూచుటకు; తలచునే = గుర్తుచేసుకొనునా; భర్త = ప్రభువు; **మాతోడి** - మా = మా; తోడి = తోటి; తగులు = కల సంబంధము యొక్క; **తెఱఁగుఁదెచ్చునే** - తెఱగున్ = వివరమును; తెచ్చునే = తీసుకు వస్తాడా; **విధి** - విధి = బ్రహ్మదేవుడు; **మన్నాథుఁదిట్టువడక** - మత్ = మా యొక్క; నాథున్ = విభున్; తిట్టువడక = తిట్టగలుగుట; **యెఱుఁగబలుకు** - ఎఱుగన్ = తెలియ; పలుకు = చెప్పుము; **మహాత్మ** - మహాత్మా = గొప్పమనసు కలవాడ; **నీకెఱుఁగవచ్చు** - నీ = నీ; కున్ = కు; ఎఱుగవచ్చు = తెలిసుండవచ్చును.

10.1-1485-వ.| అని = అని; **దుఃఖార్ణవమగ్నంబయిన** - దుఃఖ = దుఃఖము అనెడి; అర్ణవము = సముద్రమున {అర్ణవము - నీటికి నిలయమైనది, సాగరము}; మగ్నంబు = మునిగినది; అయిన = ఐన; **గోపకులంబునుద్ధరింపుము** - గోప = గొల్లవారి; కులంబునున్ = వంశమును; ఉద్ధరింపుము = కాపాడుము; రమానాథ = కృష్ణుడా {రమానాథుడు - లక్ష్మీదేవికి భర్త,

విష్ణువు}; యని - అని = అని; గోపికలు = గొల్లస్త్రీలు; వగచి = శోకించి; తదనంతరంబ = అటు పిమ్మట; మఱియునుద్ధవ - మఱియున్ = ఇంకను; ఉద్ధవ = ఉద్ధవునిచే; నిగదితంబులయిన - నిగదితంబులు = చెప్పబడినవు; అయిన = ఐన; కృష్ణసందేశంబులవలన - కృష్ణ = కృష్ణుని యొక్క; సందేశంబులు = సమాచారములు; వలన = వలన; విరహవేదనలు - విరహ = ఎడబాటు వలని ; వేదనలు = తాపములను; విడిచి = వదలి; యుద్ధవునింబూజించిరిట్లు - ఉద్ధవునిన్ = ఉద్ధవుని; పూజించిరి = అర్చించిరి; ఇట్లు = ఈ విధముగ; కృష్ణలీలావర్ణనలు - కృష్ణ = కృష్ణుని యొక్క; లీలా = లీలలను; వర్ణనలు = వర్ణించుటలు; చేయుచు - చేయుచున్ = చేయుచు; వ్రేపల్లెనుద్ధవుండుగొన్ని - వ్రేపల్లెన్ = వ్రేతల పల్లెలో ; ఉద్ధవుండు = ఉద్ధవుడు; కొన్ని = కొద్ది; నెలలుండి - నెలలు = మాసములు; ఉండి = ఉండి; నందాదుల - నంద = నందుడు; ఆదులన్ = మున్నగువారిని; వీడ్కొని - వీడ్కొని = శలవుతీసుకొని; మరలి = వెనుతిరిగి; రథారూఢుండై - రథా = రథముపై; ఆరూఢుండు = అధిరోహించినవాడు; ఐ = అయ్యి; చనిచని - చనిచని = శీఘ్రమే పోయి.

10.1-1486-క.| సారమతిఁబ్రణుతిజేయుచునారయనుద్ధవుఁడుగాంచెనఘసంహారిన్ - సారమతి = మంచిబుద్ధితో; ప్రణుతి = స్తోత్రము; చేయుచున్ = చేయుచు; ఆరయన్ = కనుగొని; ఉద్ధవుడు = ఉద్ధవుడు; కాంచెను = చూసెను; అఘ = పాపములను; సంహారిన్ = నశింపజేయువానిని; హారిన్ = హారములు కలవానిని; మథురానగరవిహారిన్ - మథురా = మథుర అనెడి; నగర = పట్టణములో; విహారిన్ = విహరించువానిని; రిపుజనమదాపహారిన్ - రిపు = శత్రువులైన; జన = వారి; మద = గర్వమును; అపహారిన్ = అణచువానిని; శౌరిన్ = కృష్ణుని.

10.1-1487-వ.| కని = చూసి; యథోచితంబుగా - యథోచితముగా = అప్పటికి తగినట్లుగా; భాషించుచుఁదనచేత - భాషించుచున్ = మాట్లాడుతూ; తన = అతని; చేత = ద్వారా; నందాదులు - నంద = నందుడు; ఆదులు = మున్నగువారు; పుత్తెంచిన = పంపిన; కానుకలు - కానుకలున్ = బహుమతులను; బలకృష్ణులకునుగ్రసేనునికి - బల = బలరాముడు; కృష్ణుల్ = కృష్ణుడుల; కున్ = కు; ఉగ్రసేనుని = ఉగ్రసేనుని; కిన్ = కి; వేఱువేఱ = విడివిడిగా; యిచ్చెనని - ఇచ్చెను = ఇచ్చెను; అని = అని; చెప్పి = చెప్పి; శుకుండు = శుకుడు; పరీక్షిన్నరేంద్రునకిట్లనియె - పరీక్షిత్ = పరీక్షిత్తు; నరేంద్రున్ = మహారాజున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1488-మ.| తను = అతను; మున్నంగజకేళిఁగోరిన - మున్ను = మునుపు; అంగజ = మన్మథ {అంగజుడు - దేహమున పుట్టువాడు, మన్మథుడు}; కేళిన్ = క్రీడను; కోరిన = అడిగిన; లతాతన్విన్ = కుబ్జను {లతాతన్వి – తీగవంటి దేహముకలామె, స్త్రీ}; రతిక్రీడలందనుపంగోరి - రతి = మన్మథ; క్రీడలన్ = కేళిలో; తనుపన్ = తృప్తిపొందించవలెని; కోరి = అనుకొని; జనార్దనుండరిగె - జనార్దనుండు = కృష్ణుడు {జనార్దనుడు - జనులను రక్షించువాడు, విష్ణువు}; అరిగెన్ = పోయెను; రత్న = మణులు; స్వర్ణ = బంగారము; మాల్యానులేపన - మాల్య = దండలు; అనులేపన = మైపూతలు; భూషాంబర - భూష = ఆభరణములు; అంబర = వస్త్రములు; ధూప = వాసనపొగలు; దీప = దీపములచేత; పరిదీప్తంబై - పరిదీప్తంబు = మిక్కలిప్రకాశించెడిది; ఐ = అయ్యి; మనోజ = మన్మథోద్రేకమును; ప్రదీపనమై - ప్రదీపనము = ఉత్తేజపరచెడిది; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; తదీయ గేహమునకుం బంచేషుపంచేషుఁడై - తదీయ = ఆమె;

గేహమున్ = ఇంటి {గృహము (ప్ర) - గేహము (వి) }; కున్ = కి; పంచేషు = మన్మథునకే {పంచేషుడు - పంచబాణుడు, మన్మథుడు}; పంచేషుడు = మోహము కలిగించివాడు; ఐ = అయ్యి.

10.1-1489-వ.| ఇట్లరిగి - ఇట్లు = ఈ విధముగ; అరిగి = వెళ్ళి; తద్గేహంబున - తత్ = ఆమె; గేహంబునన్ = గృహమునందు.

10.1-1490-ఆ.| కాము = మన్మథుని; శరముఁబోలెఁగమలారికళఁబోలె - శరము = బాణము; బోలెన్ = వలె; కమలారి = చంద్రుని; కళ = కాంతి; బోలెన్ = వలె; మెలఁగి - మెలగి = నడచుచు; యాడనేర్చు - ఆడ = నటనలు; నేర్చు = నేర్చుకొన్న; మెఱుఁగుబోలె - మెఱుగున్ = మెరుపు; బోలెన్ = వలె; నిఖిల = ఎల్ల; భువనమోహినీదేవతయుఁబోలెఁజెలువు - భువన = లోకములను; మోహినీ = మోహింపజేసెడి; దేవతయున్ = దేవత; బోలెన్ = వలె; చెలువున్ = సౌందర్యముతో; మెఱసియున్న - మెఱసి = మెరిసిపోతు; ఉన్న = ఉన్నట్టి; చెలువఁగనియె - చెలువన్ = అందగత్తెను; కనియె = చూచెను.

10.1-1491-మ.| హరి = కృష్ణుడు; యేతెంచిన - ఏతెంచినన్ = రాగా; లేచి = లేచినిలబడి; సంభ్రమముతోనాళీ - సంభ్రమము = తత్తరపాటు; తోన్ = తోటి; ఆళీ = చెలికత్తెల; సమూహంబుచే - సమూహంబు = సమూహము; చేన్ = చేత; సిరి = శోభ; యొప్పన్ - ఒప్పన్ = చక్కగాకనబడునట్లు; విహితోపచారములు - విహిత = తగిన; ఉపచారములు = సేవలు; తాఁజేయించి - తాన్ = ఆమె; చేయించి = చేయించి; సౌవర్ణసుందరతల్పస్థితుఁజేసి - సౌవర్ణ = బంగారపు; సుందర = అందమైన; తల్ప = పాన్పున; స్థితున్ = ఉన్నవానిగా; చేసి = చేసి; యుద్ధవునినుద్యత్ప్రీతిఁబూజించి - ఉద్ధవునిన్ = ఉద్ధవుడిని; ఉద్యత్ = కలుచున్న; ప్రీతిన్ = ప్రేమతో; పూజించి = ఆరాధించి; భాసురపీఠంబుననుండఁబంచి - భాసుర = కాంతివంతమైన; పీఠంబునన్ = పీఠనుపైన; ఉండన్ = ఉండుము అని; పంచి = చెప్పి; మదినౌత్సుక్యంబు - మదిన్ = మనసునందు; ఔత్సుక్యంబు = ఉత్సాహము; శోభిల్లఁగన్ - శోభిల్లగన్ = ప్రకాశించుచుండగా.

10.1-1492-క.| ఆళీనివహ - ఆళీ = చెలికత్తెల; నివహ = సమూహముచే; నివేదిత = ఇయ్యబడిన; మాలా = పూలదండలు; మృగనాభిపంక - మృగనాభి = కస్తూరికలిపిన; పంక = గంధము; మణిమయభూషా - మణి = రత్నాలు; మయ = పొదిగిన; భూషా = ఆభరణములు; చేలాలంకృత - చేలా = వస్త్రములచే; అలంకృత = అలంకరింపబడినామె; యగుచును - అగుచును = అగుచు; హేలావతిగోరె - హేలావతి = విలాసవంతురాలు; కోరెన్ = అపేక్షించెను; వనరుహేక్షణుఁగవయన్ - వనరుహేక్షణున్ = కృష్ణుని; కవయన్ = కలయవలెనని.

10.1-1493-క.| లీలావతి = విలాసవంతురాలు; సుకృతోల్లసదేలాకర్పూరమిళిత - సుకృత = పుణ్యవశముచేత; ఉల్లసత్ = ఉత్సాహముకలిగించెడి; ఏలా = ఏలకులు; కర్పూర = పచ్చకర్పూపము; మిళిత = కలపబడిన; హితమధుర - హిత = రుచికరమైన; మధుర = తీయని; మహాహాలారస - మహా = గొప్ప; హాలారస = మద్యమును; పానమద - పాన =

తాగుటచే; మద = మత్తుచేత; శ్రీలాలిత - శ్రీ = వృద్ధిపొందిన; లాలిత = లాలిత్యముకలామె; యగుచునబల - అగుచున్ = అగుచు; అబల = కుబ్జ; చేరెంగృష్ణున్ - చేరెన్ = సమీపించెను; కృష్ణున్ = కృష్ణుడును.

10.1-1494-మ.| సరసాలోకన - సరస = సరసపు; ఆలోకన = చూపులు అను; వృష్టిపైఁగురియుచున్ - వృష్టిన్ = వానను; పైన్ = మీద; కురియుచున్ = కురిపించుచు; సమ్యగ్వచోవైఖరింగరఁగంజేసి - సమ్యక్ = మంచి; వచః = మాటల; వైఖరిన్ = రీతిచేత; కరగన్ = రక్తిపొందునట్లు; చేసి = చేసి; సువర్ణకంకణసమగ్రంబైన - సువర్ణ = బంగారు; కంకణ = కంకణములతో; సమగ్రంబు = నిండుదనముకలిగినది; ఐన = అయిన; సైరంధ్రి = కుబ్జ యొక్క {సైరంధ్రి - సైరంధ్రీ పరవేశ్మస్థా స్వవశా శిల్పకారికా. (అమరము), శృంగారించుటాదులకైన పనిగత్తె}; కేల్గరపద్మంబునఁబట్టి - కేల్ = చేతిని; కర = చేయి అనెడి; పద్మంబునన్ = పద్మముతో; పట్టి = పట్టుకొని; తల్పమునకాకర్షించి - తల్పమున్ = మంచముమీద; కున్ = కి; ఆకర్షించి = లాగి; గంభీరతంబరిరంభాదులనానపుచ్చి - గంభీరతన్ = గాఢముగా; పరిరంభ = కౌగలింతలు; ఆదులన్ = మున్నగువానిచే; నానపుచ్చి = సిగ్గుపోగొట్టి; మరు - మరున్ = మన్మథుని; సంభావించుచున్ = గౌరవించుచు; వేడుకన్ = కుతూహలముతో.

10.1-1495-ఉ.| జాతియుఁగాలముంగళయు - జాతియున్ = జాతిభేదమును {స్త్రీజాతులు - 1పద్మిని 2శంఖిణి 3చిత్తిని 4హస్తిని}; కాలమున్ = అనుకూలసమయము {సురతానుకూలకాలములు - జాతి (యామము) 1హస్తిని (మొదటి) 2శంఖిణి (రెండవ) 3చిత్తిని (మూడవ) 4పద్మిని (నాల్గవయామము, తెల్లవారగట్ల) మిక్కిలి అనుకూలము }; కళయున్ = కళాస్థానముల ఎరుక {కళాస్థానములు - బొటకనవేలు స్తనము చెక్కలి ముఖము ఆది కళాస్థానములు వాని శక్తి చంద్రకళలను అనుసరించును మరియొక విధముగ చతుష్షష్టి మన్మథ కళలు}; సత్వము = శక్తిసామర్థ్యలక్షణము {సత్వములు - 1దేవ 2మనుజ 3నాగ 4యక్ష 5గంధర్వ 6పిశాచ 7వాయస 8వానర 9గార్దభ 10కూర్మ 11పర్యటన సత్వములు}; దేశము = పుట్టినప్రదేశ ప్రభావము {దేశము - 1దేశీయ 2లాట 3ఆంధ్ర 4కోసలోత్తర 5పాటల మహారాష్ట్ర 6వంగ గౌళ 7కామరూప 8ఉత్కళ ఆది జన్మస్థానప్రత్యేకతలు }; భావచేష్టలున్ = స్వభావ లక్షణములను {భావభేదములు - 1శ్లథ 2ఘన 3పౌఢ 4బాల భావములు}; ధాతువుఁబ్రాయముం - ధాతువు = ప్రకృతిభేదము {ధాతుభేదములు - 1వాత 2పైత్య 3శ్లేష్మ ప్రకృతులు }; ప్రాయమున్ = వయోప్రభావము {ప్రాయోపభేదములు - 1బాల ( 16సం. వరకు) 2యౌవన ( 30సం. వరకు) 3పౌఢ ( 40సం. వరకు) 4లోల ( 40సం. పైన) ఆయా ప్రాయోబేధమును అనుసరించి ఉపచారలక్షణములు ఉండును }; గుణముఁదద్దశయుంహృదయంబుఁజూడ్కియుంబ్రీతివిశేషముందెలిసి - గుణమున్ = త్రిగుణప్రభావములు {త్రిగుణములు - 1సత్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; తత్ = ఆయా; దశయున్ = అవస్థలు {దశవిధమన్మథావస్థలు - 1చూచుట 2తలచుట 3కోరుట 4కాచుట 5చిక్కిపోవుట 6అరుచిపుట్టుట 7సిగ్గువిడుచుట 8నడచుట 9మూర్చిల్లుట 10ప్రాణముపోవుట}; హృదయంబున్ = మనసుగతి; చూడ్కులున్ = చూచునట్టిరీతి; ప్రీతివిశేషమున్ = ప్రీతిభేదము {ప్రీతివిశేషములు - 1అభ్యాసయోగము 2అభిమానయోగము 3సంప్రత్యయోగము 4వైషయికము 5స్వభావసాత్వికము}; తెలిసి = అర్థముచేసికొని; పెక్కువిధంబులఁదొయ్యలిన్ - పెక్కు = అనేకమైన; విధంబులన్ = విధములుగా; తొయ్యలిన్ = వనితను {తొయ్యలి -

పురుషునికి సహచరి?, స్త్రీ}; మనోజాత = మన్మథ, రతి; సుఖంబులందనిపె - సుఖంబులన్ = సుఖములందు; తనిపెన్ = తృప్తిపరచెను; శౌరి = కృష్ణుడు; వధూహృదయాపహారి - వధూ = ఇంతి; హృదయ = మనసును; అపహారి = దొంగిలించినవాడు; యై - ఐ = అయ్యి.

10.1-1496-క.| కరపద్మంబుల - కర = చేతులనెడి; పద్మంబులన్ = పద్మములచే; మాధవుఁగరమొప్పంగౌగలించి - మాధవున్ = కృష్ణుని; కరము = మిక్కలి; ఒప్పగన్ = చక్కగా; కౌగలించి = ఆలింగనముచేసికొని; కామానలముంగరభోరువు - కామ = మన్మథ; అనలమున్ = అగ్నిని; కరభోరువు = సుందరి, కుబ్జ {కరభోరువు - కరభమును (చేతిచిటికెనవేలికి మణికట్టునకు నడిమి భాగమును) పోలిన ఊరువు (తొడలు కలిగినామె) , అందగత్తె}; వర్జించెనుగరమరుదని - వర్జించెను = వదలిపెట్టను; కరము = మిక్కిలి; అరుదు = దుర్లభము; అని = అని; తోడి = తోటి; శీతకరముఖులలరన్ - శీతకరముఖులు = అందగత్తెలు {శీతకరముఖి - చంద్రముఖి, స్త్రీ}; అలరన్ = సంతోషించగా.

10.1-1497-మ.| సనకాదుల్దలపోసి - సనకాదులు = సనకాదిమునులు {సనకాదులు - 1సనకుడు 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాతుడు}; తలపోసి = తలచుకొన్నను; కానని = తెలిసికోజాలని; విభున్ = కృష్ణుని {విభుడు - సర్వవ్యాపకుడు}; సర్వప్రభున్ = కృష్ణుని {సర్వప్రభువు - సర్వులను (బ్రహ్మాది పిపీలక పర్యంతమును) ప్రభావము చూపు (నియమించు) వాడు, విష్ణువు}; దుర్లభున్ = కృష్ణుని {దుర్లభుడు - పొందరాని వాడు, విష్ణువు}; మునుదానిచ్చిన - మును = ఇంతకు ముందు ; తాన్ = ఆమె; ఇచ్చిన = ఇచ్చినట్టి; యంగరాగసుకృతామోదంబునంగూడియున్ - అంగరాగ = మైపూతల వలని ; సుకృత = పుణ్యము; ఆమోదంబునన్ = వాసనలచేత; కూడియున్ = కలిగి యున్నను; ఘననిర్వాణవిభూతి - ఘన = గొప్పదైన; నిర్వాణ = మోక్షము అనెడి; విభూతిన్ = వైభవమును, సంపదను; యిమ్మనకనా - ఇమ్ము = ఇవ్వవలసినది; అనక = అని అడుగకుండా; ఆ = ఆ యొక్క; కంజాక్షి = పద్మాక్షి, కుబ్జ; యేఁబాయఁజాల - ఏన్ = నేను; పాయజాల = ఎడబాయలేను; ననుంగొన్ని - ననున్ = నన్ను; కొన్ని = కొద్ది; దినంబులంగభవకేళిందేల్పవే - దినంబులున్ = రోజులు; అంగజభవ = మన్మథ {అంగజభవకేళి - అంగజ (మన్మథుని)చే భవ (కలిగిన) కేళి (క్రీడ), సురతము}; కేళిన్ = క్రీడ యందు; తేల్పవే = ఆనందింపజేయుము; నావుడున్ = అనగా.

10.1-1498-ఆ.| వనితగోరుకొనిన - వనిత = స్త్రీ, కుబ్జ; కోరుకొనిన = అడిగిన; వరమిచ్చి - వరమున్ = వరమును; ఇచ్చి = ప్రసాదించి; యా - ఆ = ఆ ప్రసిద్ధుడైన; శౌరి = కృష్ణుడు; యుద్ధవుండుదానునువిద - ఉద్ధవుండు = ఉద్ధవుడు; తానున్ = అతను; ఉవిద = స్త్రీ, కుబ్జ; యిల్లు - ఇల్లు = నివాసమును; వెడలెనపుడు - వెడలెన్ = వదలెను; అపుడు = అప్పుడు; తియ్యవిలుకాఁడు - తియ్యవిలుకాడు = మన్మథుడు; సురభితోఁదీగయిల్లు - సురభి = వసంతము; తోన్ = తోపాటు; తీగయిల్లు = పొదరిండ్లనుండి; వెడలు = బయల్పడు; తెఱఁగు - తెఱగున్ = రీతి; మెఱయ - మెఱయన్ = ప్రకాశమగునట్లు.

10.1-1499-క.| ఏ = ఎలాంటి; వేదంబులఁగానని - వేదంబులున్ = వేదవిద్యలచేనైనను; కానని = తెలియరాని; దేవోత్తముఁగాంచి - దేవ = దేవతా; ఉత్తమున్ = శ్రేష్ఠుని; కాంచి = చూసి, పొంది; ముక్తి - ముక్తిన్ = మోక్షము పొందెడి;

**తెరువడుగక** - తెరువున్ = మార్గమును; అడుగక = వేడుకొనకుండ; రాజీవేక్షణ = కుబ్జ {రాజీవేక్షణ - పద్మాక్షి, స్త్రీ}; రతి = సురతమును; **యడిగెను** - అడిగెను = కోరుకొనెను; **భావింపఁదదీయ** - భావింపన్ = తరచిచూసినచో; తదీయ = ఆమె యొక్క; **కర్మఫలమెట్టిదియో** - కర్మఫలము = పూర్వకర్మఫలము; ఎట్టిదియో = ఎలాంటిదో కాని.

10.1-1500-క.| **కారుణ్యంబునఁగృష్ణుఁడుదారుణ్యము** - కారుణ్యంబునన్ = దయతో; కృష్ణుడు = కృష్ణుడు; తారుణ్యము = యౌవనము; మెఱసి = ప్రకాశింపజేసి; **మదనతంత్రంబుల** - మదన = మన్మథ; తంత్రంబులన్ = ఉపాయములచేత; **లీలారణ్యవీథిఁదేల్చెను** - లీలా = విలాసపు; అరణ్య = అడవి; వీథిన్ = దారివెంట; తేల్చెను = ఆనందింపజేసెను; సైరంధ్రిన్ = కుబ్జను {సైరంధ్రి - సైరంధ్రీ పరవేశ్మస్థా స్వవశా శిల్పకారికా. (అమరము) , శృంగారించుటాదులకైన పనిగత్తె}; **విభవవిజితశక్రపురంధ్రిన్** - విభవశక్రపురంధ్రిన్ = వైభవముచేత; విజిత = గెలువబడిన; శక్ర = ఇంద్రుని; పురంధ్రిన్ = భార్య కలామెను.

10.1-1501-వ.| తదనంతరంబ = అటు పిమ్మట; **కృష్ణుండుద్ధవ** - కృష్ణుండు = కృష్ణుడు; ఉద్ధవ = ఉద్ధవుడు; రామ = బలరాముడులతో; **సహితుండై** - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **హస్తినాపురంబునకునక్రూరునింబనుపందలంచి** - హస్తినా = హస్తిన అనెడి ; పురంబున్ = పట్టణమున; కున్ = కు; అక్రూరునిన్ = అక్రూరుడును; పనుపన్ = పంపించవలెనని; తలంచి = భావించి; **తద్గృహంబునకుంజనిననతండు** - తత్ = అతని; గృహంబున్ = ఇంటి; కున్ = కి; చనినన్ = వెళ్ళగా; అతండు = అతను; **వారలంగని** - వారలన్ = వారిని; కని = చూసి; లేచి = లేచినలబడి; **రామకృష్ణులకు** - రామ = బలరాముడు; కృష్ణుల్ = కృష్ణుడుల; కున్ = కు; నమస్కరించి = నమస్కారముచేసి; **యుద్ధవుంగౌఁగలించుకొని** - ఉద్ధవున్ = ఉద్ధవుని; కౌగలించుకొని = ఆలింగనముచేసికొని; **వారినందఱ** - వారిన్ = వారలను; అందఱన్ = అందరిని; **యధావిధింబూజించి** - యధావిధిన్ = తగినవిధముగా; పూజించి = గౌరవించి; **హరిపాదంబులు** - హరి = కృష్ణును; పాదంబులున్ = కాళ్ళను; తన = అతని; **తొడలమీఁదనిడుకొని** - తొడల = తొడలు; మీదన్ = పైన; ఇడుకొని = ఉంచుకొని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1502-క.| **అనుచరులుఁదానుఁగంసుఁడు** - అనుచరులున్ = తోటివారితోపాటు; తానున్ = అతను; కంసుండు = కంసుడు; చనియెన్ = చనిపోయెను; **మీచేత** - మీ = మీ; చేతన్ = చేత; **జమునిసదనంబునకున్** - జముని = యముని {యముడు (ప్ర) - జముడు (వి) }; సదనంబున్ = ఇంటి; కున్ = కి; ఘనులార = ఓ మహాత్ములు; మీ = మీ; **బలంబుననొనరఁగ** - బలంబునన్ = సామర్థ్యముచేత; ఒనరంగ = చక్కగా; **యాదవకులంబునుద్ధృతమయ్యెన్** - యాదవ = యాదవుల; కులంబున్ = వంశము; ఉద్ధృతము = ఉద్ధరింపబడినది; అయ్యెన్ = అయినది.

10.1-1503-వ.| **మహాత్ములార** - మహాత్ములారా = ఓ మహాత్ములు; మీరు = మీరు; **విశ్వాదిపురుషులరు** - విశ్వ = జగత్తునకు; ఆది = మూల; పురుషులు = వ్యక్తరూపులు; **విశ్వకారణులరు** - విశ్వ = జగత్తు యొక్క ; కారణులరు = కారణభూతులైనవారు {కారణభూతులు - సృష్టి స్థితి లయాదులకు కారణమైనవారు}; **విశ్వమయులరగుట** - విశ్వ = జగత్తు;

మయులు = స్వరూపముగా కలవారు; అగుటన్ = అగుటచేత; **మీకుఁగార్యకారణంబులులేవవధరింపుము** - మీ = మీ; కున్ = కు; కార్య = పుట్టుట; కారణంబులు = పుట్టించునవి; లేవు = కలుగలుగవు; అవధరింపుము = నామనవి వినుము; పరమేశ్వరా = భగవంతుడా {పరమేశ్వరుడు - సర్వోత్కృష్టమైన మరియు సర్వుల (బ్రహ్మాది పిపీలకపర్యంతమును) నియామించు వాడు, విష్ణువు}; నీవు = నీవు; **రజోగుణంబుననఖిలంబు** - రజోగుణంబునన్ = రజస్సుతో; అఖిలంబున్ = జగత్తు సమస్తమును; సృజియించి = సృష్టించి; కారణ = కారణభూత {కారణభూతము - కార్యకారణన్యాయములో కారణము ఐ ఉండునది}; **రూపంబునఁదదనుపవిష్టుండవై** - రూపంబునన్ = రూపముతో; తత్ = దాని యందు; అనుపవిష్టుండవు = ప్రవేశించినవాడవు; ఐ = అయ్యి; **కృతదృష్టకార్యరూప** - కృత = కల్పింపబడినది; దృష్ట = చూడబడునది; కార్య = జగత్తు అనెడి; రూప = రూపములుకలది; **ప్రపంచాకారంబున** - ప్రపంచ = ప్రపంచము యొక్క ; ఆకారంబును = స్వరూపమునందు; దీపింపుదువు = ప్రకాశించెదవు; **కార్యరూప** - కార్య = కార్యము యొక్క; రూప = రూపములోనున్న; **చరాచర** - చర = జంగమ; అచర = స్థావర; **దేహంబులకుంగారణంబులైన** - దేహంబుల్ = శరీరముల; కున్ = కు; కారణంబులు = హేతువులు, ఉత్పత్తికారణములు; ఐన = అయిన; **భూప్రముఖంబులనుగతంబులైనఁగార్యరూపదేహంబులునై** - భూప్రముఖంబులు = పంచభూతములు; అనుగతంబులు = అనుసరించి ఏర్పడినవి; ఐన = అయిన; కార్య = కార్యము యొక్క; రూప = రూపమునన్నున్న; దేహంబులును = శరీరములు; ఐ = అయ్యి; ప్రకాశించు = వ్యక్తమగు; **చందంబుననొక్కండవుఁగారణరహితుండవునాత్మతంత్రుండవునై** - చందంబునన్ = విధముగా; ఒక్కండవున్ = ఒంటరివాడవు, అద్వితీయుడవు {ఒక్కండు - ఏకమేవాద్వితీయంబ్రహ్మ (శ్రుతి), సజాతీయ విజాతీయ స్వగత భేదములు లేనివాడు బ్రహ్మ, అద్వితీయుడు}; కారణ = నీ సృష్టాదులకు హేతువు; రహితుండవు = లేనివాడవు; ఆత్మతంత్రుండవును = స్వతంత్రుడవు; ఐ = అయ్యి; **యుండియు** - ఉండియున్ = ఉన్నప్పటికి; **విశ్వాకారంబునఁబెక్కగుదువు** - విశ్వాకారంబునన్ = జగద్రూపమున; పెక్కు = అనేకరూపములవాడవు; అగుదువు = అయ్యెదవు; **సృష్టిస్థితిలయంబులఁజేయుచుండియును** - సృష్టి = బ్రహ్మరూపమున పుట్టించుట; స్థితి = విష్ణురూపమున పాలించుట; లయంబులన్ = రుద్రరూపమున నాశనముచేయుట; చేయుచున్ = చేస్తూ; ఉండియున్ = ఉన్నప్పటికి; **విజ్ఞానమూర్తివగుటంబరిభ్రాంతుండైన** - విజ్ఞాన = పరబ్రహ్మ, జ్ఞానము; మూర్తివి = స్వరూపముగాకలవాడవు; అగుటన్ = అగుటచేత; పరిభ్రాంతుండు = సంసారములోభ్రమించు వాడు {పరిభ్రాంతుండు - జననమరణములలో తిరుగు తున్నవాడు , సంసారి}; ఐన = అయిన; జీవుని = జీవుని; **భంగి** - భంగిన్ = వలె; **గుణకర్మబద్ధుండవు** - గుణ = త్రిగుణములచే; కర్మ = జననమరణహేతువులచే; బద్ధుండవు = కట్టబడినవాడవు, జననాదులు కలవాడవు ; కావు = కావు; కావున = కనుక; సిద్ధంబు = స్వతసిద్ధముగనే; **తన్నిమిత్తంబున** - తత్ = వాని; నిమిత్తంబునన్ = వలన; **బంధహేతువు** - బంధ = జననమరణబంధ; హేతువు = కారణము; సిద్ధింపదు = కలుగదు.

10.1-1504-సీ.| **పరఁగ** - పరగన్ = ప్రసిద్ధముగ; **జీవునికైన** - జీవుని = జీవుని; కైనన్ = కి అయినను; **బంధమోక్షములంటవంటునే** - బంధ = సంసారబంధములు; మోక్షములు = ముక్తి {మోక్షము - సంసారబంధములనుండి విమోచనము, ముక్తి}; అంటవు = సోకవు; అంటునే = సోకునా, సోకవు; **పరతత్త్వమైన** - పరతత్వము = పరబ్రహ్మము, పరమాత్మ; ఐన =

అయిన; నిన్నునంటుసే - నిన్ను = నిన్ను; అంటుసే = సోకునా, సోకవు; యీశ - ఈశ = భగవంతుడా; దేహాద్యుపాధులుననిర్వచనీయములుగాన - దేహాది = దేహము మున్నగు ; ఉపాధులున్ = ఉపాధులు {ఉపాధులు - 1సమిష్ట వ్యష్టి స్థూల సూక్ష్మ కారణదేహములు 2జాగ్రత్త స్వప్న సుషుప్తి అనెడి మూడవస్థలు 3విశ్వ తైజస ప్రాజ్ఞ విరాట్ హిరణ్యగర్భ అవ్యాకృత నామములు మొదలైన వ్యాపారములు}; అనిర్వచనీయములు = మాయాకల్పితమగుటచేత ఉచ్చరింపదగనివి; కాన = కనుక; వరుస - వరుసన్ = క్రమముగా; నీకు - నీ = నీ; కున్ = కు; జన్మంబు = పుట్టుక; జన్మసంశ్రయభేదమును - జన్మసంశ్రయ = కర్మమముల {జన్మసంశ్రయములు - జన్మపొందుటకు హేతువులైన ఆగామి సంచిత ప్రారబ్ద కర్మములు }; భేదమును = భేదము; లేదు = లేదు; కావున = కనుక; బంధమోక్షములు - బంధ = కట్టుబడుట; మోక్షములు = కట్టువలనివిడుపు; లేవు = లేవు; గణుతింప - గణుతింపన్ = ఎంచిచూడ; నిన్నులూఖలబద్ధుఁడనుటయునహిముక్తుఁడనుటయునస్మదీయ - నిన్నున్ = నిన్ను; ఉలూఖల = రోటికి; బద్ధుడు = కట్టబడినవాడు; అనుటయున్ = అనుట; అహి = (కాళియ) సర్పముచేత; ముక్తుడు = విడువబడినవాడు; అనుటయున్ = అనుట; అస్మదీయ = మా యొక్క;

10.1-1504.1-ఆ.| బాలబుద్ధిగాదె - బాలబుద్ధి = మూఢబుద్ధి; కాదె = కాదా, అవును; పాషండముఖర - పాషండ = వేదనిందచేయుట {పాషండాదులు - పాషండ కాపాలిక బౌద్ధ చార్వాక జైన శైవ శాక్త గాణాపత్యాది మతస్థుల మార్గములు }; ముఖర = మున్నగు; మార్గములచేతనీ - మార్గముల = మతముల; చేతన్ = చేత; ఈ = ఈ యొక్క; జగద్ధితార్థమైన - జగత్ = లోకములకు; హిత = మేలు; అర్థము = కోసము; ఐన = అయిన; వేదమార్గమడఁగిపోవచ్చిననవతరించి - వేద = వేదోక్త; మార్గమున్ = రీతి; అడగిపోన్ = అణగిపోయెడిదశ; వచ్చినన్ = వచ్చినచో; అవతరించి = పుట్టి; నిలుపుదంబుజాక్ష - నిలుపుదు = నిలబెట్టెదవు ధర్మమును; అంబుజాక్ష = కృష్ణా {అంబుజాక్షుడు - పద్మాక్షుడు, విష్ణువు}.

10.1-1505-క.| ఆ = అట్టి; నీవు = నీవు; ధరణిభారము - ధరణిభారమున్ = భూభారమును; మానిచి = పోగొట్టి; రక్కసులనెల్ల - రక్కసులన్ = రాక్షసులను; ఎల్లన్ = అందరిని; మర్దించుటకై - మర్దించుట = చంపుట; కై = కోసము; యానకదుందుభి - ఆనకదుందుభి = వసుదేవుని {ఆనకదుందుభి - పుట్టినప్పుడు ఆనక (తప్పెట్లు) దుందుభి (భేరీలు) మోగిన వాడు, వసుదేవుడు}; యింటను - ఇంటను = ఇంటిలో; మానక = తప్పక; జన్మించితివి = పుట్టితివి, అవతరించితివి; సమంచితకీర్తిన్ - సమంచిత = మిక్కిలి చక్కటి; కీర్తిన్ = యశస్సుతో.

10.1-1506-మ.| త్రిజగత్పావన - త్రిజగత్ = లోకత్రయమును {లోకత్రయము - ముల్లోకములు, 1స్వర్గలోకము 3మర్త్యలోకము 3పాతాళలోకములు}; పావన = పవిత్రము చేయువాడ; పాదతోయములచే - పాద = పాదములుకడిగిన; తోయముల్ = నీళ్లు; చేన్ = చేత; దీపించి = ప్రకాశించి; వేదామర - వేద = వేదములు; అమర = దేవతలు {అమరులు - మరణము లేని వారు , దేవతలు}; ద్విజ = బ్రాహ్మణులు {ద్విజులు - జన్మ ఉపనయన యనెడి రెండు ( 2) జన్మలు కలవారు, విప్రులు}; ముఖ్యాకృతివైన - ముఖ్య = ప్రధానమైన; ఆకృతివి = స్వరూపముగాగలవాడవు; ఐన = అయిన; నీవు = నీవు; కరుణన్ = దయతో; విచ్చేయుటంజేసి - విచ్చేయుటన్ = వచ్చుట; చేసి = వలన; మా = మా యొక్క; నిజగేహంబులు -

నిజ = స్వంత; గేహంబులున్ = ఇండ్లు; **ధన్యతందనరెబో** - ధన్యతన్ = కృతార్థత్వమున; తనరెబో = చక్కగాచెందినవి; **నిన్నార్యులర్చింపఁగా నజితతత్వంబులు** - నిన్నున్ = నిన్ను; ఆర్యులు = పెద్దవారు; అర్చింపగాన్ = పూజించగా; అజిత = ఇంద్రియములచే జయింపబడకుండెడి; తత్వంబులున్ = స్థితులను; **వారికిత్తువనుకంపాయత్త** - వారి = వారల; కిన్ = కు; ఇచ్చువు = ఇచ్చెదవు; అనుకంపాయత్త = దయకు కలిగిన; **చిత్తుండవై** - చిత్తుండవు = మనసు కలవాడవు; ఐ = అయ్యి.

10.1-1507-శా.| ఏ = ఏ; **పుణ్యాతిశయ** - పుణ్య = పూర్వజన్మపుణ్యముల; అతిశయ = గొప్పదనము యొక్క; ప్రభావముననో = మహిమవలననో; **యీ** - ఈ = ఈ యొక్క; **జన్మమందిక్కడన్** - జన్మము = జన్మ; అందున్ = లో; ఇక్కడన్ = ఇచ్చట; నీ = నీ యొక్క; **పాదంబులుగంటి** - పాదంబులున్ = పాదములను; కంటిన్ = చూడగలిగితిని; **నిన్నెఱిఁగితిన్** - నిన్నున్ = నిన్ను; ఎఱిగితిని = తెలిసికొంటిని; **నీవుంగృపాళుండవై** - నీవున్ = నీవు; కృపా = దయాగల; అళుండవు = శీలము కలవాడవు; ఐ = అయ్యి; **నాపైనర్మిలిఁజేసి** - నా = నా; పైన్ = మీద; అర్మిలిన్ = కృప; చేసి = చూపి; **మాన్పుఁగదవే** - మాన్పగదవే = పోగొట్టుము; నానా = వివిధములైన; **ధనాగార** - ధన = సంపదలు; ఆగార = ఇండ్లు; కాంతా = స్త్రీలు; **పుత్రాదులతోడి** - పుత్రా = కుమారుల; ఆదుల = మున్నగువాని; తోడి = తోటి; **బంధనము** - బంధనమున్ = తగులమును; భక్తవ్రాతచింతామణీ = శ్రీకృష్ణా {భక్తవ్రాతచింతామణి - అనన్య భక్తుల సమూహమునకు చింతామణి (తలచిన కోరికలు తీర్చెడి మణి) వంటివాడు, విష్ణువు}.

10.1-1508-వ.| అని = అని; **పలికిననగుచునక్రూరుని** - పలికినన్ = స్తుతించగా; నగుచున్ = నవ్వుతు; అక్రూరుని = అక్రూరుడిని; **మాటలవలన** - మాటల = పలుకుల; వలన = వలన; **సంసారబంధంబగు** - సంసార = సంసారముతోటి; బంధంబు = తగులములు; అగు = ఐన; **మోహంబుగీలుకొలుపుచు** - మోహంబున్ = అజ్ఞానమును; కీలుకొలుపుచున్ = కూర్చుచు; హరి = శ్రీకృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1509-క.| బంధుండవు = చుట్టమైనవాడవు; **సద్యోహితసంధుండవు** - సద్యత్ = వెంటనే, తత్క్షణమే; హిత = మేలు; సంధుండవు = కూర్చెడి వాడవు; **వావిఁజూడ** - వావిన్ = బంధుత్వవరుసకి; చూడన్ = చూచినచో; **జనకుఁడవు** - జనకుడవు = తండ్రివి; **కృపాసింధుండవెల్ల** - కృపా = దయకు; సింధుడవు = సముద్రమువంటివాడవు; ఎల్ల = సర్వ; **గుణములనంధుండవుగావు** - గుణములన్ = సుగుణములందును; అంధుండవు = గుడ్డివాడవు; కావు = కావు; **ప్రోవనర్హులమెందున్** - ప్రోవన్ = మమ్ము పోషించుటకు; అర్హులము = తగినవారము; ఎందున్ = ఎక్కడైన సరే.

10.1-1510-చ.| కొలుతురు = సేవించెదరు; **మర్త్యులిష్టములుగోరి** - మర్త్యులు = లోకములోని మానవులు; ఇష్టములున్ = కోరికలు తీరవలెనని; కోరి = తలచెడివారై; శిలామయ = శిలాప్రతిమరూప; **దేవసంఘమున్** - దేవ = దేవతల; సంఘమున్ = సమూహములను; జలమయ = నీటిరూపముననుండు; **తీర్థసంఘమును** - తీర్థ = పుణ్యతీర్థ; సంఘమును = సమూహములను; **సంతతమున్నటు** - సంతతమున్ = ఎల్లప్పుడు; అటు = ఆ విధముగా; **వారుగొల్వఁగా** - వారు = వారు; కొల్వగా = సేవించుచుండగా; **వలదనరాదుగాక** - వలదు = వద్దు; అనరాదు = అని

చెప్పరాదు; కాక = కాని; భగవత్పదభక్తులరైన - భగవత్ = భగవంతుని; పద = పాదముల యందలి; భక్తులరు = భక్తిగలవారు; ఐన = అయిన; మీ = మీ; క్రియన్ = వలె; నొలయక = వెనుదీయక; దేవతీర్థములు - దేవ = దేవాలయములు; తీర్థములున్ = పుణ్యతీర్థములను; చూచిన - చూచినన్ = దర్శించిన; యంతనె - అంతనె = అంతమాత్రముచేతనే; కోర్కులిచ్చునే - కోర్కులు = కోరికలు తీరుటను; ఇచ్చునే = ఇచ్చునా, ఇవ్వలేవు.

10.1-1511-వ.| మహాత్మా = గొప్పవాడా; పరమభాగవతుండవైన - పరమ = ఉత్కృష్టమైన; భాగవతుండవు = భగవద్భక్తుడవు; ఐన = అయిన; నీవు = నీవు; మాకభీష్టంబులొనరింపనర్హుండవు - మా = మా; కున్ = కు; అభీష్టములున్ = కోరినకోరికలుతీరునట్లు; ఒనరింపన్ = చేయుటకు; అర్హుండవు = తగినవాడవు; వినుము = వినుము; పాండురాజు = పాండురాజు; పరలోకగతుండైనఁగుంతీసహితులైన - పరలోకగతుండు = మరణించినవాడు; ఐనన్ = కాగా; కుంతీ = కుంతీదేవితో; సహితులు = కూడినవారు; ఐన = అయిన; పాండవులు - పాండవులున్ = పాండవులు; ధృతరాష్ట్రుశాసనంబుననేతెంచి - ధృతరాష్ట్రు = ధృతరాష్ట్రుని; శాసనంబునన్ = ఆజ్ఞప్రకారము; ఏతెంచి = వచ్చి; కరిపురంబుననున్నవారఁట - కరిపురంబునన్ = హస్తినాపురమునందు; ఉన్నవారు = ఉన్నారు; అట = అట; నిజపుత్రమోహితుండగునయ్యంధ - నిజ = తన; పుత్ర = కొడుకు యందలి ప్రేమచే; మోహితుండు = మోహమున పడినవాడు; అగున్ = ఐన; ఆ = ఆ యొక్క; అంధ = గుడ్డి; నృపతి = రాజు; వారి = వారి; యందు - అందున్ = ఎడల; సమత్వంబునంజరింపండటుగావున - సమత్వంబునన్ = సమత్వభావముతో; చరింపడు = వర్తింపడు; అటుగాన = అట్లగుటచేత.

10.1-1512-క.| వారలుబంధులుగావున - వారలు = వారు; బంధులు = బంధువులు; కావునన్ = కనుక; వారలకు - వారల = వారి; కున్ = కి; మేలొనర్చి - మేలు = మంచి; ఒనర్చి = చేసి; వారలరంగా - వారలు = వారు; అలరంగా = సంతోషించగా; వారింపవలయు - వారింపవలయున్ = పోగొట్టవలెను; దుస్థితి - దుస్థితిన్ = దుర్దశను; వారిజరిపువంశ = అక్రూరా {వారిజరిపువంశుడు - వారిజరిపుని (చంద్రుని) వంశమువాడు, అక్రూరుడు}; పొమ్ము = వెళ్ళు; వారింజూడన్ - వారిన్ = వారిని; చూడన్ = చూచుటకు.

10.1-1513-వ.| అని = అని; పలికి = చెప్పి; సంకర్షణోద్ధవ - సంకర్షణ = బలరామునితో; ఉద్ధవ = ఉద్ధవునితో; సహితుండై - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; హరి = కృష్ణుడు; నిజగృహంబునకుంజనుటయునక్రూరుండు - నిజ = తన; గృహంబున్ = ఇంటి; కున్ = కి; చనుటయున్ = వెళ్ళగా; అక్రూరుండు = అక్రూరుడు; కౌరవరాజధాని - కౌరవ = కురువంశస్థుల; రాజధాని = ముఖ్యపట్టణము; యగు - అగు = ఐన; కరిపురికరిగి - కరిపురి = హస్తినాపురమున; కున్ = కు; అరిగి = వెళ్ళి; యందు - అందున్ = అక్కడ; ధృతరాష్ట్ర = ధృతరాష్ట్రుడు; భీష్మ = భీష్ముడు; విదుర = విదురుడు; బాహ్లిక = బాహ్లికుడు; భారద్వాజ = ద్రోణుడు; గౌతమ = కృపాచార్యుడు; దుర్యోధన = దుర్యోధనుడు; కర్ణాశ్వత్థామాదులంగుంతీసహితులైన - కర్ణ = కర్ణుడు; అశ్వత్థామ = అశ్వత్థాముడు; ఆదులన్ = ముస్గువారిని; కుంతీ = కుంతీదేవితో; సహితులు = కూడినవారు; ఐన = అయిన; పాండవులందక్కిన - పాండవులన్ = పాండవులను; తక్కిన =

తతిమా; బంధువులనుంగని - బంధువులనున్ = చుట్టములను; కని = చూసి, కలిసి; యథోచిత = తగినవిధమైన; సత్కారంబులనొంది - సత్కారంబులన్ = మర్యాదలను; ఒంది = పొంది; తత్తద్వర్తనంబులెఱింగికొనుచుఁగొన్నిదినంబులుండనొక్కనాడు - తత్తత్ = వారివారి; వర్తనంబులు = నడవడికలు; ఎఱింగికొనుచు = తెలిసికొనుచు; కొన్ని = కొద్ది; దినంబులున్ = రోజులు; ఉండన్ = ఉండగా; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; విదురుండు = విదురుడు; వినసేకతంబునసక్రూరునికిఁగుంతి - వినన్ = వినుచుండగా; ఏకతంబునన్ = రహస్యముగా; అక్రూరుని = అక్రూరుని; కిన్ = కి; కుంతి = కంతీదేవి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1514-శా.| అన్నా = సోదరా; తల్లులుఁదండ్రులున్ - తల్లులున్ = పినతల్లి పెదతల్లులు; తండ్రులున్ = పినతండ్రి పెదతండ్రులు; భగినులున్నల్లుండ్రు - భగినులున్ = అక్కచెల్లెళ్ళు; అల్లుండ్రున్ = మేనల్లుళ్ళు; మద్భ్రాతలున్ - మత్ = నా యొక్క; భ్రాతలున్ = అన్నదమ్ములు; నిన్నుంబొమ్మనువేళనేమనిరి - నిన్నున్ = నిన్ను; పొమ్మను = పంపించెడి; వేళన్ = సమయమునందు; ఏమి = ఏమని; అనిరి = చెప్పిరి; మానెవ్వల్ - మా = మా యొక్క ; నెవ్వల్ = ఆపదలను; విచారింతురే = తలచుకొందురా; యున్నారా - ఉన్నారా = ఉన్నారా; సుఖయుక్తులై - సుఖ = సౌఖ్యముతో; యుక్తులు = కూడినవారు; ఐ = అయ్యి; మృగి = ఆడులేడి; వృక = తోడేళ్ళ; వ్యూహంబులోనున్న - వ్యూహంబు = గుంపు; లోన్ = నడుమ; ఉన్న = ఉన్న; రేఖన్నేనిక్కడనున్నదానఁగుమనః - రేఖన్ = విధముగా; ఇక్కడన్ = ఇచ్చట; ఉన్నదానన్ = ఉన్నాను; కుమనః = దుష్టబుద్ధిగలవారు; కౌరవ్య = కౌరవుల; మధ్యంబునన్ = నడుమ.

10.1-1515-మ.| కఱపించెన్ = కరిపించెను; ఫణికోటిచే - ఫణి = పాముల {ఫణి - ఫణములు (పడగలు) కలది , సర్పము}; కోటి = సమూహాము; చేన్ = చేత; లతికలంగట్టించి - లతికలన్ = తీగలతో; కట్టించి = బంధింపించి; గంగానదిన్ = గంగానదిలో; నెఱిఁద్రోపించె - నెఱిన్ = పూర్తిగా; త్రోపించెన్ = తోయించెను; విషాన్వితాన్నమొసఁగెన్ - విష = విషముతో; అన్విత = కూడిన; అన్నమున్ = అన్నము, ఆహారము; ఒసగెన్ = పెట్టెను; నిద్రారతింజెంది - నిద్రా = నిద్ర యందు; ఆరతిన్ = ఆసక్తిని; చెంది = పొంది; యేమఱియుండంబొడిపించె నాయుధములన్మత్పుత్రులం దేమియుం గొఱగాఁడీ - ఏమఱి = పరాకుగా; ఉండన్ = ఉండగా; పొడిపించెన్ = పొడిపించెను; ఆయుధములన్ = ఆయుధములతో; మత్ = నా యొక్క; పుత్రుల్ = కొడుకుల; అందున్ = ఎడల; ఏమియున్ = కొంచమైనను; కొఱగాడు = సరిపడడు; ఈ = ఈ యొక్క; ధృతరాష్ట్రసూనుఁడు - ధృతరాష్ట్రసూనుడు = దుర్యోధనుడు {ధృతరాష్ట్రసూనుడు - ధృతరాష్ట్రుని కొడుకు , దుర్యోధనుడు}; మహాక్రూరుండు - మహా = మిక్కిలి; క్రూరుండు = క్రూరమైనవాడు; క్రౌర్యంబునన్ = క్రూరత్వముతో.

10.1-1516-మ.| బలుఁడుంగృష్ణుఁడునెన్నఁడైనఁదమలో - బలుడున్ = బలరాముడు; కృష్ణుడున్ = కృష్ణుడు; ఎన్నడు = ఎప్పుడు; ఐనన్ = అయినా; తమలో = వారిలోవారు; భాషించి = మాట్లాడుకొని; మేనత్త = మేనత్త యొక్క; బిడ్డలకున్ - బిడ్డల్ = కొడుకుల; కున్ = కు; మేలు = క్షేమమును; తలంతురే = తలచుకొనెదరా; వగపులన్ = దుఃఖములతో; డయ్యంగఁబాలయ్యెనే - డయ్యంగన్ = కృశించుటను; పాలయ్యెనే = చెందెనే అని; జలజాతాక్షుఁడు - జలజాతాక్షుడు =

పద్మాక్షుడు, కృష్ణుడు; **భక్తవత్సలుఁడిలాచక్రంబు** - భక్తవత్సలుడు = కృష్ణుడు {భక్తవత్సలుడు - భక్తుల యెడ వాత్సల్యము కలవాడు, విష్ణువు}; ఇలాచక్రంబున్ = భూమండలమును, రాజ్యమును; భాగించి = భాగము పంచి; **యిమ్ములనిప్పించునె** - ఇమ్ములన్ = చక్కగా; ఇప్పించునె = ఇప్పించునా; నా = నా యొక్క; **కుమారకులకున్** - కుమారకుల = పుత్రుల; కున్ = కు; **ముఖ్యప్రకారంబునన్** - ముఖ్య = గామిడి, శ్రేష్ఠమైన; ప్రకారంబునన్ = రీతిగా.

10.1-1517-వ.| అని = అని; పలికి = చెప్పి; **కృష్ణునిఁజిత్తంబున** - కృష్ణుని = కృష్ణుని; చిత్తంబునన్ = మనసులో; నిల్పి = ఉంచుకొని; నమస్కరించి = నమస్కారము చేసి; సంకీర్తనంబు = స్తుతించుట; చేసి = చేసి; సర్వాత్మ = సమస్తము నీవైనవాడ; సర్వపాలక = సర్వులను పాలించువాడ; పుండరీకాక్ష = పద్మాక్షుడా; **శరణాగతనైన** - శరణాగతను = శరణువేడుదానను; ఐన = అయిన; నన్ను = నన్ను; రక్షింపు = కాపాడు; **రక్షింపుమని** - రక్షింపుము = కాపాడు; అని = అని; **వగచుచున్న** - వగచుచున్ = దుఃఖించుచున్న; **కుంతికినక్రూరుండు** - కుంతి = కుంతీదేవి; కిన్ = కి; అక్రూరుండు = అక్రూరుడు; విదుర = విదురునితో; **సమేతుండై** - సమేతుండు = కూడుకొన్నవాడు; ఐ = అయ్యి; **ప్రియవచనంబుల** - ప్రియ = ఇంపైన; వచనంబులన్ = మాటలతో; **దుఃఖోపశమనంబు** - దుఃఖ = దుఃఖమును; ఉపశమనంబు = అణచుటను; చేసి = చేసి; వీడ్కొని = శలవుతీసుకొని; **బంధుమిత్రమధ్యంబునసుఖోపవిష్టుండైన** - బంధు = బంధువులు; మిత్ర = స్నేహితులు; మధ్యంబునన్ = నడుమ; సుఖ = సుఖముగా; ఉపవిష్టుండు = కూర్చున్నవాడు; ఐన = అయిన; **ధృతరాష్ట్రునకిట్లనియె** - ధృతరాష్ట్రున్ = ధృతరాష్ట్రున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1518-ఉ.| నీ = నీ యొక్క; **యనుజుండు** - అనుజుండు = తమ్ముడు; **పాండుధరణీవిభుఁడీల్గిన** - పాండు = పాండు; ధరణీవిభుడు = రాజు {ధరణీవిభుడు - రాజ్యమునకు ప్రభువు , రాజు}; ఈల్గిన = చనిపోవగా; నీవు = నీవు; భూమి = రాజ్యమును; **ధర్మాయతబుద్ధినేలుచుఁబ్రజావళిఁగాచుచు** - ధర్మా = ధర్మముచేత; ఆయత = విశాలమైన; బుద్ధన్ = బుద్ధితో; ఏలుచున్ = పాలించుచు; ప్రజా = జనుల, సంతతి; ఆవళిన్ = సమూహమును; కాచుచున్ = పోషించుచు; **గౌరవంబుతోఁబాయక** - గౌరవంబు = గురుత్వ, పెద్దరికము; తోన్ = తోటి; పాయక = విడువక; **లోకులందు** - లోకులు = ప్రజలు; అందున్ = ఎడల; **సమభావతఁజేసితివేనిఁగీర్తియున్** - సమభావతన్ = సమానముగాచూచుట; చేసితివి = నీవు చేసిన ఎడల; కీర్తియున్ = యశస్సు; **శ్రేయముఁగల్గు** - శ్రేయమున్ = మేలు; కల్గున్ = కలుగును; వేఱొకటి = మరొకలా; **చేసిన** - చేసినన్ = చేసినట్లైతే; **దుర్గతిగల్గు** - దుర్గతిన్ = నరకము, దుర్దశ; కల్గున్ = కలుగును; **భూవరా** - భూవర = రాజా, ధృతరాష్ట్రా {భూవర - భూమికివరుడు,రాజు}.

10.1-1519-సీ.| అవనీశ = రాజా, ధృతరాష్ట్రా {అవనీశ-భూమికి ఈశుడు,రాజు}; **పాండవులందు** - పాండవులు = పాండవులు {పాండవులు - పాండురాజు పుత్రులు , 1ధర్మరాజు 2భీముడు 3అర్జునుడు 4నకులుడు 5సహదేవుడు}; అందున్ = ఎడల; నీ = నీ యొక్క; **నందనులందు** - నందనులు = కొడుకులు; అందున్ = ఎడల; **సమానుండవగుట** - సమానుండవు = సమానముగాచూచువాడవు; అగుట = ఐ ఉండుట; బుద్ధి = మంచి బుద్ధి; **యెవ్వనితో** - ఎవ్వని = ఎవడి; తోన్ = తోటి; **యోగమిందెవ్వనికి** - యోగము = కూడిక; ఇందు = ఈ లోకమునందు; ఎవ్వనికిన్ = ఎవడికిమాత్రము;

నిత్యమంగనాగార - నిత్యము = శాశ్వతమైనది; అంగన = భార్య; ఆగార = ఇండ్లు; పుత్రాదికముల - పుత్ర = బిడ్డలు; ఆదికములు = మున్నగునవాని; వలననయ్యెడిదేమి - వలనన్ = వలన; అయ్యెడిది = కాగలమేలు; ఏమి = ఏమున్నది, ఏమీలేదు; వసుమతినొక - వసుమతిన్ = భూమిమీద {వసుమతి - బంగారము గర్భమున కలది, భూమి}; ఒక = ఒకానొక; జంతువుదయింపనొక - జంతువు = ప్రాణి; ఉదయింపన్ = పుట్టుతుండగా; ఒక = మరియొక; జంతువుక్కడంగునొకఁడు - జంతువు = ప్రాణి; ఉక్కడంగున్ = చచ్చును; ఒకడు = ఒకానొకడు; పుణ్యముజెందునొకఁడు - పుణ్యమున్ = పుణ్యమును; చెందున్ = పొందును; ఒకడు = మరియొకడు; పాపమునొందు - పాపమున్ = పాపమును; ఒందున్ = పొందును; మీనజీవనభూత - మీన = చేపలకు; జీవనభూత = జీవికతో; మిళిత = కూడిన; జలముఁదత్తనూజులెట్లుద్రావుదురట్లు - జలమున్ = నీటిని; తత్ = వాటి; తనూజులు = పిల్లలు; ఎట్లు = ఏవిధముగానైతే; త్రావుదురు = తాగెదరో; అట్లు = అదే విధముగ.

10.1-1519.1-ఆ.| మూఢాత్ము - మూఢాత్మున్ = మూఢబుద్ధి కలవాని; విత్తమెల్లనపహరింతురహితులైన - విత్తము = ధనము; ఎల్లన్ = అంతటిని; అపహరింతురు = లాగికొనెదరు; అహితులు = శత్రువుల వంటివారు; ఐన = అయిన; కొడుకులటమీఁద - కొడుకులు = పుత్రులు; అటమీద = అటు పిమ్మట; మనియైనఁజచ్చియైనఁదండ్రి - మనియైనన్ = జీవించి ఉన్నను; చచ్చియైనన్ = చచ్చిపోయినను; తండ్రి = తండ్రి; జాడఁజనరు - జాడన్ = వైపునకు; చనరు = వెళ్ళరు.

10.1-1520-క.| కావున - కావునన్ = అందుచేత; మూఢాత్ముఁడవై - మూఢాత్ముడవు = మూఢబుద్ధిగలవాడవు; ఐ = అయ్యి; నీవార్జించిన - నీవు = నీవు; ఆర్జించిన = సంపాదించిన; ధనంబు - ధనంబున్ = సంపదలను; నీ = నీ యొక్క; పుత్రులు = కొడుకులు; దుఃఖావహులు - దుఃఖ = దుఃఖమును; ఆవహులు = కలిగించువారు; పంచుకొనఁగా - పంచుకొనగా = పంచుకొనునప్పుడు; భూవర = రాజా, ధృతరాష్ట్రా; నిందితుఁడవగుదు - నిందితుడవు = దూషింపబడినవాడవు; అగుదువు = అయ్యెదవు; భూనాకములన్ - భూ = ఇహలోకమునందు; నాకములన్ = పరలోకమునందు.

10.1-1521-శా.| నిందంబొందకుమయ్య - నిందన్ = దూషింపబడుటను; పొందకుము = పొందవద్దు; అయ్య = నాయనా; యీ - ఈ = ఈ యొక్క; తనువుదా - తనువు = దేహము; తాన్ = అది; నిద్రాకళాదృష్టమౌ - నిద్రా = నిద్రయందు; ఆకళా = అవగాహనమగుదానివలె; దృష్టము = తోచునది; ఔ = ఐనట్టి; సందోహంబు = వస్తుసముదాయము; విధంబు = వంటిది; నిల్వదుసుమీ - నిల్వదు = స్థిరముగా ఉండదు; సుమీ = సుమా; జాత్యంధతంబొందియున్ - జాత్యంధతన్ = పుట్టుగుడ్డితనమును; పొందియున్ = పొందినప్పటికిని; మందప్రజ్ఞతలేల - మందప్రజ్ఞలు = తెలివిమాలినతనములు; ఏలన్ = ఎందుకు; చేసెదవు = చేయుచున్నావు; సమ్యగ్జ్ఞానచక్షుండవై - సమ్యక్ = మంచి; జ్ఞాన = బుద్ధి అనెడి; చక్షుండవు = కన్నులు కలవాడవు; ఐ = అయ్యి; సందేహింపక = అనుమానములు పెట్టుకోకుండ; యిమ్ము - ఇమ్ము = పంచి ఇచ్చివేయుము; పాండవులకున్ - పాండవుల్ = పాండవుల; కున్ = కు; సర్వంసహా = భూమి యందలి {సర్వంసహా - సమస్తమును భరించునది, భూమి}; భాగమున్ = భాగమును.

10.1-1522-వ.| **అనిన** - అనినన్ = అనగా; **ధృతరాష్ట్రుండిట్లనియె** - ధృతరాష్ట్రుండు = ధృతరాష్ట్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1523-సీ.| నీ = నీ యొక్క; మాట = పలుకు; మంచిది = మేలైనదే; **నిశ్చయమగునైననస్థిరంబైన** - నిశ్చయము = నిజమైనదే; అగున్ = ఔను; ఐనన్ = అయినను; అస్థిరంబు = నిలకడలేనిది; ఐన = అయిన; నా = నా యొక్క; **యంతరంగమందు** - అంతరంగము = మనసు; అందున్ = లో; నిల్వదు = నిలిచియుండదు; **సుదామాచలస్ఫటిక** - సుదామ = సుదామ అనెడి; అచల = కొండ యందలి; స్ఫటిక = స్ఫటికపు; **శిలాతత** - శిలా = రాతి; ఆతత = విస్తారమైన; ద్యుతి = కాంతితోమెరసెడి; తటిల్లతిక = మెరుపు; **భంగినమృతంబునొందియునానందితుఁడుగాని** - భంగిన్ = వలె; అమృతంబున్ = అమృతమును {అమృతము - మృతము (చావును) చేరనీయనిది }; ఒందియున్ = పొందినప్పటికిని; ఆనందితుడు = సంతోషించువాడు; కాని = అవ్వని; **నరుమాడ్కి** - నరు = మానవుని; మాడ్కిన్ = వలె; **నేనునానందమొందనీశ్వరాజ్ఞావిధమెవ్వఁడుదప్పింపనోపు** - నేనున్ = నేనుకూడ; ఆనందమున్ = సంతోషమును; ఒందన్ = పొందను; ఈశ్వరాజ్ఞావిధము = దైవయోగము; ఎవ్వడున్ = ఎవడుమాత్రము; తప్పింపన్ = తప్పించుటకు; ఓపున్ = చాలును; విజ్ఞాని = మిక్కలి జ్ఞానముకలవాడు; **యై** - ఐ = అయ్యి; **యుండియైన** - ఉండియైనన్ = ఉన్నప్పటికి.

10.1-1523.1-ఆ.| **విశ్వమెల్లఁజేసె** - విశ్వము = ప్రపంచము; ఎల్లన్ = అంతటిని; చేసె = సృష్టించెనో; విభజించి = వేరుపరచి; **గుణములనెవ్వఁడనుసరించెనెవ్వఁడవని** - గుణములన్ = త్రిగుణములను; ఎవ్వడు = ఎవరు; ఐనన్ = అయినను; అనుసరించెన్ = అవలంబించెనో; ఎవ్వడు = ఎవడు; అవని = భూమి యొక్క; **భారమెల్లఁబాపఁబ్రభవించె** - భారమున్ = భారమును {భారము - అధికమైన బరువు మీదనుండుట}; ఎల్లన్ = సర్వమును; పాపన్ = తొలగించుటకు; ప్రభవించెన్ = పుట్టెనో; **దేవకికెవ్వఁడాత్మతంత్రుఁడీశ్వరుండు** - దేవకి = దేవకీదేవి; కిన్ = కి; ఎవ్వడు = ఎవడు; ఆత్మతంత్రుడు = స్వతంత్రుడో; ఈశ్వరుండు = సర్వజ్ఞాదిసంపన్నుడో;

10.1-1524-వ.| అట్టి = అటువంటి; **కృష్ణునకు** - కృష్ణున్ = కృష్ణుని; కున్ = కి; **నమస్కరించెదనా** - నమస్కరించెదన్ = నమస్కారముచేసెదను; ఆ = ఆ ప్రసిద్ధుడైన; నందనందనుని = కృష్ణుని {నందనందనుడు - నందుని పుత్రుడు, కృష్ణుడు}; **దివ్యచిత్తంబునంగల** - దివ్య = మహిమాన్వితమైన; చిత్తంబునన్ = మనస్సులో; కల = ఉన్న; **తెఱంగునన్బ్రతుకంగలవారమని** - తెఱంగునన్ = రీతిగనే; బ్రతుకన్ = జీవించి; కలవారము = ఉండెడివారము; అని = అని; **వీడ్కొలిపిననక్రూరుండతని** - వీడ్కొలిపిన = సెలవిచ్చిపంపగా; అక్రూరుండు = అక్రూరుడు; అతని = అతని; **తలంపెఱింగి** - తలంపు = భావము; ఎఱింగి = తెలిసి; నీ = నీ యొక్క; **తలంపుఁగనుగొంటి** - తలంపు = ఉద్దేశమును; కనుగొంటి = తెలిసికొంటిని; **నీకిష్టంబగునట్లు** - నీ = నీ; కున్ = కు; ఇష్టంబు = ఇచ్చ; అగునట్లు = వచ్చిన విధముగ; **వర్తింపుమని** - వర్తింపుము = నడచుకొనుము; అని = అని; పలికి = చెప్పి; మరలి = వెనుదిరిగి; **మథురకుంజనుదెంచి** - మథుర = మథురానగరమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; తదీయ = అతని; **వృత్తాంతంబు** - వృత్తాంతంబున్ = సమాచారము; **రామకృష్ణులకెఱింగించె** - రామ = బలరాముడు; కృష్ణుల = కృష్ణుడుల; కున్ = కు; ఎఱింగించె = తెలిపెను; **అంతఁగంసు** -

అంతన్ = అప్పుడు; కంసు = కంసుని యొక్క; **భార్యలగునస్తియుబ్రాస్తియు** - భార్యలు = పెండ్లాములు; అస్తి = అస్తి; ప్రాస్తియున్ = ప్రాస్తి; **విధవలయి** - విధవలు = భర్తలేనివారు; అయి = అయ్యి; **దుఃఖించుచుందమ** - దుఃఖించుచున్ = ఏడుస్తూ; తమ = వారి యొక్క; తండ్రి = తండ్రి; **యయిన** - అయిన = ఐనట్టి; జరాసంధుని = జరాసంధుని {జరాసంధుడు - జర అనెడి రాక్షసిచే రెండుబాగములైన శరీరము సంధానింపబడి జీవించిన వాడు, మగధ దేశపు ఒక రాజు}; **కడకుంజని** - కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్ళి.

10.1-1525-శా.| వాండ్రున్ = వాళ్ళు; **వీండ్రును** - వీండ్రున్ = వీళ్ళు కూడ; రాజులే = రాజులేనా; **యనుచు** - అనుచున్ = అని; **గర్వప్రౌఢితో** - గర్వ = అహంకార; ప్రౌఢి = అతిశయము; తోన్ = తోటి; యాదవుల్ = రామకృష్ణులు {యాదవులు - యదువంశము వారు, కృష్ణుడు బలరాముడు}; **వేండ్రంబైన** - వేండ్రంబు = ప్రతాపముకలది; ఐన = అయిన; **బలంబుతో** - బలంబు = బలిమి; తోన్ = తోటి; **మధురకున్** - మధుర = మధురాపట్టణమున; కున్ = కు; **వేవచ్చి** - వే = వేగముగా; వచ్చి = వచ్చి; **నిష్కారణంబాండ్రున్** - నిష్కారణంబు = కారణములేకుండ; ఆండ్రున్ = ఆడవారు; **బిడ్డలు** - బిడ్డలున్ = పిల్లలు; బంధులున్ = బంధువులు; **వగవఁగంసాది** - వగవన్ = దుఃఖించునట్లుగ; కంస = కంసుడు; ఆది = మున్నగు; **క్షమానాథులందండ్రీ** - క్షమానాథులన్ = రాజులను {క్షమానాథుడు - భూమికి పతి, రాజు}; తండ్రీ = తండ్రీ; చంపిరి = చంపేసారు; **కృష్ణుచేతనిటు** - కృష్ణు = కృష్ణుని; చేతన్ = వలన; ఇటు = ఇలా; **వైధవ్యంబు** - వైధవ్యంబున్ = భర్తలేని విధవలము; **వచ్చెంజుమీ** - వచ్చెన్ = కావలసివచ్చెను; చుమీ = సుమా.

10.1-1526-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **ప్రళయకాలానలంబు** - ప్రళయకాల = ప్రళయకాలపు; అనలంబు = అగ్ని; **తెఱంగున** - తెఱంగునన్ = వలె; మండిపడి = మిక్కలి కోపించి; **శోకరోషంబులు** - శోక = దుఃఖము; రోషంబులు = కోపములు; **బంధురంబులుగా** - బంధురంబులు = తీవ్రమైనవి; కాన్ = అగుటచేత; **జరాసంధుండిట్లనియె** - జరాసంధుండు = జరాసంధుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1527-శా.| ఏమీ = ఏమిటీ; **కంసునిఁగృష్ణుఁడే** - కంసుని = కంసుడిని; కృష్ణుడే = కృష్ణుడు; **రణములో** - రణము = యుద్ధము; లోన్ = అందు; **హింసించెనోచెల్ల** - హింసించెనా = చంపెనా; ఓచెల్ల = ఔరా; నా = నా యొక్క; **సామర్థ్యంబుదలంపడించుకయు** - సామర్థ్యంబున్ = శక్తిని; తలపడు = తలచుకొనడు; ఇంచుకయు = కొంచముకూడ; **మచ్చండప్రతాపానలోద్దామార్చుల్** - మత్ = నా యొక్క; చండ = తీవ్రమైన; ప్రతాప = పరాక్రమము అనెడి; అనల = అగ్ని యొక్క; ఉద్దామ = అణచరాని; అర్చుల్ = మంటలు; **వడి** - వడిన్ = వేగమే; **నేడుగాల్చు** - నేడు = ఇవాళ; కాల్చున్ = మసిచేయును; **యదుసంతానాటవీ** - యదు = యాదవ; సంతాన = సంతతి అనెడి; అటవీ = అడవి; వాటికన్ = వరుసలను; **భూమింగ్రుంగిన** - భూమిన్ = భూమిలోకి; క్రుంగినన్ = దూరిపోయిన; **నింగిఁబ్రాకిన** - నింగిన్ = ఆకాశముపైకి; ప్రాకినన్ = ఎగబ్రాకిన; **మహాంభోరాశిలోఁజొచ్చినన్** - మహా = గొప్పదైన; అంభోరాశి = సముద్రము; లోన్ = లోపలకి; చొచ్చినన్ = మునిగిన.

10.1-1528-క.| యాదవవిరహిత - యాదవ = యదువంశము; విరహిత = లేనిది; యగుఁబో - అగుబో = ఐపోవునుగాక; మేదిని - మేదినిన్ = భూమిపైన; నాచేత - నా = నా; చేతన్ = చేత; నేడు = ఇవాళ; మీఁదుమిగిలి - మీదుమిగిలి = మీదుముక్కిలి; సంపాదితబలులై - సంపాదిత = కూర్చుకొన్న; బలులు = సేనలు కలవారు; ఐ = అయ్యి; హరి = విష్ణువు; రుద్రద్రుహిణేంద్రాదులెవ్వరడ్డంబైనన్ - రుద్ర = శివుడు; ద్రుహిణ = బ్రహ్మ; ఇంద్ర = ఇంద్రుడు; ఆదులు = మున్నగువారు; ఎవ్వరు = ఎవరైనసరే; అడ్డంబైనను = అడ్డుపడినను.

10.1-1529-వ.| అని = అని; పలికి = చెప్పి; సమరసన్నాహ - సమర = యుద్ధమునకు; సన్నాహ = సిద్ధపడుట యందు; సంకుల = త్వరపడుతున్న; చిత్తంబునఁగోపంబు - చిత్తంబునన్ = మనసుతో; కోపంబున్ = కోపము; దీపింప - దీపింపన్ = అతిశయింపగా; సంగరభేరి - సంగర = యుద్ధ; భేరి = భేరీలను; వ్రేయించి = వాయింపజేసి; కదలి = బయలుదేరి.

10.1-1530-క.| దక్షుండై - దక్షుండు = సమర్థుడు; ఐ = అయ్యి; యిరువదిమూడక్షౌహిణులైన - ఇరువదిమూడు = ఇరవైమూడు (23); అక్షౌహిణిలు = అక్షోహిణులు సంఖ్య {అక్షౌహిణి - 21,870 రథములు 21,870 ఏనుగులు 65,610గుర్రములు 109,350కాల్బలము కల సేనాసమూహము}; ఐన = కలిగిన; బలములనుగతములుగానాక్షణమ - బలములను = సేనలను; అనుగతంబులు = అనుసరించునవి; కాన్ = కాగా; ఆక్షణమ = అప్పుడే, తత్‌క్షణమే; జరాసంధుఁడు - జరాసంధుడు = జరాసంధుడు; ప్రక్షోభముతోడ - ప్రక్షోభము = అధికమైన తిరుగుబాటు; తోడన్ = తోటి; మథురపైఁజనియె - మథుర = మథురాపట్టణము; పైన్ = మీదకి; చనియెన్ = ముట్టడింప పోయెను; నృపా = రాజా.

10.1-1531-క.| గంధేభ - గంధ = మదించిన; ఇభ = ఏనుగులు; తురగ = గుర్రములు; రథ = రథములు; భట = కాల్బలముల; బంధుర = దట్టమైన; చరణోత్థితోగ్రపాంసుపటలయోగాంధీభూతములై - చరణ = అడుగులవలన; ఉత్థిత = పుట్టుచున్న; ఉగ్ర = భయంకరమైన; పాంసు = దుమ్ము యొక్క; పటల = సమూహములు; యోగ = కూడుటచేత, కమ్ముటచే; అంధీభూతములు = గుడ్డివి చేయబడినవి; ఐ = అయ్యి; దివి = ఆకాశమునందు; మంథరగతి - మంథర = మెల్లని; గతిన్ = నడకతో; నడచెనపుడు - నడచెన్ = పోవుచుండెను; అపుడు = అప్పుడు; మార్తాండ = సూర్యుని {మార్తాండుడు - మృతుండు అనువాని పుత్రుడు , బ్రహ్మాండము మృతి (రెండు ముక్కలు) ఐనప్పుడు పుట్టినవాడు, సూర్యుని సుషమ్న అనెడి రశ్మి యొక్క అవతారము}; హరుల్ = గుర్రములు.

10.1-1532-వ.| ఇట్లు = ఈ విధముగ; చని = పోయి; నిరంతర = దట్టమైన; కిసలయ = చిగుళ్ళు; పత్ర = ఆకులు; కోరక = మొగ్గలు; కుసుమ = పూలు; ఫలభార - ఫల = పండ్లు యొక్క; భార = అధికమైన బరువుచేత; వినమిత = మిక్కలి వంగిన; వృక్ష = చెట్లతో; విలసిత = విలసిల్లుచున్న; మహోద్యానంబునునుద్యానవనభాగ - మహా = గొప్ప; ఉద్యానంబును = ఉద్యానవనములు కలది; ఉద్యానవన = ఉద్యానవనముల; భాగ = ప్రదేశములందు; వలమాన = తిరుగుచున్న; జలోన్నయనదారుయంత్రలతానిబద్ధ - జల = నీటిని; ఉన్నయన = పైకి తోడుతున్న; దారు = చెక్క; యంత్ర = యంత్రములందు; లతా = తీగలచే; నిబద్ధ = కట్టబడిన; కలశవిముక్తసలిలధారా - కలశ = కుండలనుండి; విముక్త =

కారుతున్న; సలిల = నీటి; ధారా = ధారలు; శీకరపరంపరాసంపాదిత - శీకర = తుంపరలు; పరంపరా = జల్లులచే; సంపాదిత = కలుగజేయబడిన; వర్షాకాలంబునుగాలకింకర - వర్షాకాలంబునున్ = వర్షాకాలము కలది; కాల = యమ; కింకర = భటులు; సదృశ = సమానులైన; వీరభట - వీర = శూరులైన; భట = సైనికులు; రథ = రథములు; తురగ = గుర్రములు {తురగము - త్వరగా పోవునది, గుర్రము}; సామజ = ఏనుగులుతో {సామజము - సామవేదముల వలన పుట్టినది, ఏనుగు}; సంకులంబునుగులాచార - సంకులంబును = కలకలము కలది; కులా = తమతమ వంశము యొక్క; ఆచార = ఆచార వ్యవహారములలో; ధర్మప్రవీణ - ధర్మ = ధర్మమములలో; ప్రవీణ = నేర్పరులైన; పౌరజన = ప్రజలచే; భాసురంబును = ప్రకాశించునది; సురాభేద్యమాన - సురా = దేవతలచేనయినను; అభేద్యమాన = భేదింపరానిదగుచున్న; మహోన్నతాట్టాలకయంత్ర - మహా = మిక్కలి; ఉన్నత = ఎత్తైన; అట్టాలక = కోటబురుజుల (అటకల) యందలి; యంత్ర = ఆయుధములచే; భయంకర = భయంకరమైన; ప్రాకారచక్రంబునుజక్ర - ప్రాకారచక్రంబునున్ = కోటగోడవలయము కలది {ప్రాకార చక్రము - కోట యొక్క సరిహద్దుగా కల గోడ , బురుజులు, కందకము మున్నగు రక్షణ వలయములు }; చక్ర = చక్రవాక పక్షులు; సారస = బెగ్గురు పక్షులు; హంసాది - హంస = హంసలు; ఆది = మున్నగువాని; కలకలరవకలిత - కలకల = కోలాహల; రవ = ధ్వనితో; కలిత = కూడిన; సరోవరంబును = సరస్సులు కలది; సరోవర = సరస్సుల యందలి; సంఫుల్ల = పూర్తిగా వికసించిన; హల్లక = ఎఱ్ఱకలువలు; కమల = తామరలు యొక్క; పరిమళమిళిత - పరిమళ = సువాసనలచే; మిళిత = కూడుకున్న; పవనవిరాజితంబును - పవన = గాలులచే; విరాజితంబును = విలసిల్లుచున్నది; జితానేకమండలేశ్వరభూషణమణిగణరజోనివారిత - జితా = జయింపబడిన; అనేక = పెక్కుమంది; మండలేశ్వర = రాజుల యొక్క; భూషణ = ఆభరణములలోని; మణి = రత్నాలు; గణ = సమూహముల; రజః = పొడిచేత; నివారిత = తొలగింపబడిన; మదగజేంద్రదానజలప్రభూత - మద = మదించిన; గజ = ఏనుగు; ఇంద్ర = శ్రేష్ఠములు; దాన = మద; జల = జలమున; ప్రభూత = పుట్టినట్టి; పంకంబునుబంకరహిత - పంకంబును = బురదకలది; పంక = పాపములచే; రహిత = విడువబడిన; యాదవేంద్ర - యాదవ = యదువంశపు; ఇంద్ర = శ్రేష్ఠులచే; దత్త = ఇవ్వబడిన; సువర్ణాచల = కనకాచలము (అంత ధనము); కల్పతరు = కల్పవృక్షము (లాంటి తోటలు భూములు); కామధేను = కామధేనువులచే (లాంటి ఆవులు); సమ్మర్దిత = సందడికలిగిస్తున్న; విద్వజ్జన = విద్వాంసుల; నికేతనంబునుగేతనసన్నిబద్ధ - నికేతనంబును = నివాసములు కలది ; కేతన = స్తంభములకు; సన్నిబద్ధ = కట్టబడిన; చామర = వింజామరలు; మయూర = నెమలిపింఛములుకల; చాపశింజనీనినద - చాప = ధనుస్సుల యొక్క; శింజనీ = అల్లతేరాడుల; నినద = ధ్వనులతో; పరిపూరితాభ్రంబునభ్రంలిహ - పరిపూరిత = నిండిపోయిన; అభ్రంబును = ఆకాశము కలది; మహాప్రాసాద = రాజాంతఃపురము యొక్క; సౌధగవాక్షరంధ్రనిర్గత - సౌధ = భవనముల యొక్క ; గవాక్ష = కిటికీల; రంధ్ర = కన్నములనుండి; నిర్గత = వెలువడెడి; ఘనసార = కర్పూరపు; ధూపధూమపటల - ధూప = ధూపముల, అగరవత్తుల; ధూమ = పొగ; పటల = సమూహములను; విలోకన = చూచుటచే; సంజనిత = పుట్టిన; జలధర = మేఘములని; విభ్రాంత = భ్రమించుచున్న; శిఖండితాండవ - శిఖండి = నెమళ్ళ యొక్క; తాండవ = నాట్యములచేత; రుచిరంబునుజిరతరానేక - రుచిరంబును = ప్రకాశించుచున్నది; చిరతర = మిక్కిలి తరచైన; అనేక = పెక్కు; దేవాలయఘోఘుష్యమాణ - దేవాలయ = గుడుల యందు ; ఘోఘుష్యమాణ = ఘోషించుచున్న; తూర్యనినద - తూర్య = వాయిద్యముల; నినద = ధ్వనిచేత;

పరిభావిత = అవమానింపబడుతున్న; పారావార = సముద్రమునందలి {పారావారము - అపారమైన తీరము కలది, కడలి}; కల్లోలఘోషంబును - కల్లోల = పెద్ద అలల ; ఘోషంబును = ఘోషకలది; ఘోషకామినీప్రాణవల్లభ = కృష్ణుని {ఘోషకామినీప్రాణవల్లభుడు - గోపికాస్త్రీల ప్రాణముతో సమానమైన ప్రియుడు , కృష్ణుడు}; బాహుదండపరిరక్షితంబునై - బాహుదండ = భుజ; పరిరక్షితంబును = చక్కగాకాపడబడుతున్నది; ఐ = అయ్యి; పరులకునలక్షితంబైన - పరుల్ = శత్రువుల; కున్ = కు; అలక్షితంబున్ = చూడరానిది; ఐన = అయిన; మధురానగరంబు - మధురా = మధుర అనెడి; నగరంబున్ = పట్టణమును; చేరి = దగ్గరకు పోయి; వేలాలంఘనంబు - వేలా = చెల్లెలికట్ట; లంఘనంబు = దాటుట; చేసి = చేసి; వెల్లివిరిసిన = ప్రవాహరూపమునవెడలిన; మహార్ణవంబు - మహా = గొప్ప; అర్ణవంబు = సముద్రము; తెఱంగునఁబట్టణంబునకు - తెఱంగునన్ = వలె; పట్టణంబున్ = నగరమున; కున్ = కు; ముట్టణంబుచేసి = ముట్టడించి; చుట్టును = నాలుగు పక్కల; విడిసిన = విడిదిచేసుకొని ఉన్న; జరాసంధుని = జరాసంధుని; బలౌఘంబుఁగని - బల = సైన్యము యొక్క; ఓఘంబున్ = సమూహమును; కని = చూసి; వేళావిదుండగు - వేళావిదుండు = వేళతెలిసినవాడు; అగు = అయిన; హరి = కృష్ణుడు; తన = అతని; మనంబున - మనంబునన్ = మనసులో.

10.1-1533-మ.| అయిదున్నాలుగునాఱురెండునిరుమూడక్షౌహిణుల్సుట్టి - అయిదున్నాలుగునాఱురెండునిరుమూడు = ఇరవైమూడు (5+4+6+2+6 = 23); అక్షౌహిణుల్ = అక్షోహిణుల సైన్యము; చుట్టి = చుట్టుముట్టి; సంఛాదించెంబురమెల్ల - సంఛాదించెన్ = కమ్ముకొనెను; పురము = మధురానగరము; ఎల్లన్ = అంతటిని; మాగధునెడన్ - మాగధు = జరాసంధుని {మాగధుడు - మగధ దేశాధీశుడు , జరాసంధుడు}; ఎడన్ = విషయములో; సామంబు - సామంబున్ = సామము {చతురోపాయములు - 1సామ 2దాన 3భేద 4దండోపాయములు}; దానంబు = దానము; సంభేదంబుంబనిలేదు - సంభేదంబున్ = బేధములతో; పనిలేదు = అవసరములేదు; దండవిధి - దండవిధిన్ = దండోపాయము; శోభిల్లంబ్రయోగించి - శోభిల్లన్ = ప్రకాశించునట్లుగ; ప్రయోగించి = ఉపయోగించి; యీ - ఈ = ఈ; భూదేవీ = భూమి యొక్క; గురుభారమెల్లనుడుపంబోలున్ - గురు = అధిక; భారమున్ = భారము; ఎల్లన్ = అంతటిని; ఉడుపన్ = పోగొట్టుట; పోలున్ = తగును; జయోద్భాసినై - జయత్ = గెలుపుచేత; ఉద్భాసిని = ప్రకాశించువాడను; ఐ = అయ్యి.

10.1-1534-క.| ఏనవతరించుటెల్లను - ఏన్ = నేను; అవతరించుట = పుట్టుట; ఎల్లను = అంతయు; మానుగఁజతురంత - మానుగన్ = బాగుగా; చతుర = నాలుగు; అంతన్ = దిశలందలి; ధరణిమండలభరమున్ - ధరణీమండల = భూమండలము యొక్క; భరమున్ = భారమును; మానుపుకొఱకుంగాదె - మానుపు = పోగొట్టుట; కొఱకున్ = కోసమే; కాదె = కాదా, అవును; పూనెదనిది - పూనెదన్ = మెదలిడెదను; ఇది = దీనితో; మొదలుదగిలి - మొదలు = మొదలుకొని; తగిలి = ప్రయత్నించి; భూభారమడఁపన్ - భూ = భూమండలము యొక్క; భారమున్ = భారమును; అడపన్ = అణచుటకు.

10.1-1535-ఆ.| మగధనాథుఁబోర - మగధనాథున్ = జరాసంధుని {మగధనాథుడు - మగదదేశాధీశుడు, జరాసంధుడు}; పోరన్ = యుద్ధమునందు; మడియింపఁబోలదు - మడియింపన్ = ఇప్పుడేచంపుట; పోలదు = తగినదికాదు;

మడియకున్న - మడియక = చావకుండా; ఉన్నన్ = ఉన్నప్పటికి; వీఁడు - వీడు = ఇతను; మరలమరల = అనేకమారులు; బలముఁగూర్చుకొనుచుఁబఱతెంచుఁబఱతేరఁద్రుంపవచ్చు - బలమున్ = సైన్యములను; కూర్చుకొనుచు = సమకూర్చుకొనుచు; పఱతెంచున్ = పరుగెట్టివచ్చును; పఱతేరన్ = రాగానే; త్రుంపవచ్చు = చంపవచ్చును; నేలదొసఁగుదొఱఁగ - నేలన్ = భూమియొక్క; దొసగు = ఆపద, భారము; తొఱగన్ = తొలగునట్లుగా.

10.1-1536-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; చింతించుచున్న = ఆలోచించుచున్న; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; నభోభాగంబుననుండి - నభోభాగంబున = ఆకాశము; నుండి = నుండి; మహాప్రభాసమేతంబులును - మహా = మిక్కలి అధికమైన; ప్రభా = కాంతితో; సమేతంబులును = కూడుకొన్నవి; సపరిచ్ఛదసూతంబులుననేక - సపరిచ్ఛద = పైకప్పులుతో; సూతంబులును = సారథులతోకూడినవి; అనేక = పెక్కు; బాణబాణాసన - బాణ = అంబులు; బాణాసన = విల్లుల; చక్రాది - చక్ర = చక్రాయుధము; ఆది = మున్నగు; వివిధాయుధోపేతంబులునైన - వివిధ = పెక్కువిధములైన; ఆయుధ = ఆయుధములచే; ఉపేతంబులును = కూడుకొన్నవి; ఐన = అయిన; రథంబులు = తేరులు, రథములు; రెండు = రెండు (2); మనోరథంబులు - మనోరంథంబులు = కోరికలు; పల్లవింప - పల్లవింపన్ = చిగురించునట్లు, నెరవేరునట్లు; దైవయోగంబునం జేరవచ్చినం జూచి - దైవయోగంబునన్ = దైవనిర్ణయానుసారము; చేర = దగ్గరకు; వచ్చినన్ = రాగా; చూచి = చూసి; హరి = కృష్ణుడు; సంకర్షణునకిట్లనియె - సంకర్షణున్ = బలరాముని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1537-శా.| కంటే = చూసితివా; రామ = బలరాముడా; రథంబులాయుధములున్ - రథంబులున్ = రథములు; ఆయుధములున్ = ఆయుధములు; గాఢ = మిక్కలి; ప్రకాశంబులై - ప్రకాశంబులు = ప్రకాశవంతములు; ఐ = అయ్యి; మింటన్ = ఆకాశమునుండి; వచ్చెను = వచ్చినవి; వీనిఁగైకొని - వినిన్ = వీటిని; కైకొని = తీసుకొని; సురల్ = దేవతలు; మెచ్చన్ = మెచ్చుకొనునట్లు; నృపశ్రేణులంబంటింపంబనిలేదు - నృప = రాజుల; శ్రేణులన్ = సమూహములను; పంటింపన్ = సందేహించను; పనిలేదు = అక్కరలేదు; చంపుము = చంపివేయుము; ధరా భారంబు - ధరా = భూ; భారంబున్ = భారమును; వారింపుమీ - వారింపుము = పోగొట్టుము; ఈ = ఈ; వెంటన్ = రీతిని; నీ = నీ యొక్క; యవతారమున్ - అవతారమున్ = పుట్టుకకూడ; సఫలమౌ - సఫలము = ధన్యము; ఔన్ = అగును; వేవేగ - వేవేగన్ = శీఘ్రముగా; లెమ్మాజికిన్ - లెమ్ము = సిద్ధముకమ్ము; ఆజి = యుద్ధమున; కిన్ = కు.

10.1-1538-వ.| అని = అని; పలికి = చెప్పి.

10.1-1539-క.| ఖరులై - ఖరులు = తీక్ష్ణ స్వభావులు; ఐ = అయ్యి; దృఢకవచ - దృఢ = గట్టి; కవచ = కవచములను; ధనుశ్శరులై - ధనుః = ధనుస్సులు; శరులు = శరములు ధరించినవారు; ఐ = అయ్యి; యధిగత - అధిగత = పొందబడిన; రథానుచరులై - రథ = రథములు; అనుచరులు = అనుచరులు; ఐ = కలవారై; మదవత్కరులై - మదవత్ = మదించిన; కరులు = ఏనుగులు కలవారు; ఐ = అయ్యి; ఘనహరులై - ఘన = గొప్ప; హరులు = గుఱ్ఱములు కలవారు; ఐ = అయ్యి;

బలహరులయ్యెడనాజికేగిరతి - బల = బలరాముడు; హరులు = కృష్ణుడులు; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు; ఆజి = యుద్ధమున; కున్ = కు; ఏగిరి = వెళ్ళిరి; అతి = మిక్కిలి; భీకరులై - భీకరులు = భయంకరులు; ఐ = అయ్యి.

10.1-1540-వ.| ఇట్లు = ఈ విధముగ ; సమరసన్నాహంబునంబురంబు - సమర = యుద్ధము; సన్నాహంబునన్ = సిద్ధపడుట యందు; పురంబున్ = పట్టణము; వెడలి = వెలువడి.

10.1-1541-ఉ.| అన్యులు = శత్రువులు; తల్లడిల్ల - తల్లడిల్లన్ = కలతచెందునట్లుగా; దనుజాంతకుఁడొత్తె - దనుజాంతకుడు = కృష్ణుడు {దనుజాంతకుడు - రాక్షసులను సంహరించువాడు, విష్ణువు}; ఒత్తెన్ = పూరించెను; గభీర = గంభీరమైన; ఘోష = ధ్వనితో; కాఠిన్య = కఠినమైన; మహాప్రభావ - మహా = గొప్ప; ప్రభావ = ప్రభావముకలది; వికటీకృత = కలతనొందించబడిన; పద్మభవాండ = బ్రహ్మాండమునందలి {పద్మభవాండము - పద్మభవ (బ్రహ్మ) అండము, బ్రహ్మాండము}; జంతు = జీవుల; చైతన్యము - చైతన్యమున్ = చేతనత్వము కలది ; ధన్యమున్ = కృతార్థత్వము కలది; దివిజతాపసమాన్యముఁబ్రీతభక్తరాజన్యము - దివిజ = దేవతలచేత; తాపస = మునులచేత; మాన్యమున్ = గౌరవింపబడునది; ప్రీత = సంతోషంజేయబడిన; భక్త = భక్తులలో; రాజన్యమున్ = శ్రేష్ఠులు కలది; భీతదుశ్చరితశాత్రవసైన్యముఁబాంచజన్యమున్ - భీత = భయపెట్టబడిన; దుశ్చరిత = చెడ్డనడవడిక కల; శాత్రవ = శత్రువుల; సైన్యమున్ = సైన్యము కలది; పాంచజన్యమున్ = పాంచజన్యము అను శంఖము {పాంచజన్యము - పంచజనుని దేహమునుండి పుట్టిన శంఖము, కృష్ణుని శంఖము}.

10.1-1542-క.| సింధుర = ఏనుగులను; భంజనపూరిత - భంజన = భంగపెట్టునదిగా; పూరిత = ఊదబడిన; బంధురతర = మిక్కలిగంభీరమైన {బంధురము - బంధురతరము - బంధురతమము}; శంఖనినదభారమున - శంఖ = శంఖము యొక్క; నినద = ధ్వని యొక్క; భారమునన్ = అతిశయము వలన; జరాసంధునికింగల - జరాసంధుని = జరాసంధుని; కిన్ = కి; కల = ఉన్న; సైన్యములంధములై - సైన్యములు = సేనాబలగములు; అంధములు = గుడ్డివి; ఐ = అయ్యి; సంచలించెనాహవభూమిన్ - సంచలించెన్ = కలతచెందినవి; ఆహవ = యుద్ధ; భూమున్ = క్షేత్రమున.

10.1-1543-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ యొక్క; అవసరంబునన్ = సమయమునందు; మాగధుండు = జరాసంధుడు; మాధవునకిట్లనియె - మాధవున్ = కృష్ణుని; కిన్ = కి; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-1544-సీ.| అదలించి - అదలించె = బెదిరించి; రొప్పంగనాలమందలుగావు - రొప్పన్ = తోలుటకు; ఆలమందలు = ఆవులగుంపులు; కావు = కావు; గంధగజేంద్ర - గంధ = మదించిన; గజ = ఏనుగు; ఇంద్ర = శ్రేష్ఠముల; సంఘములుగాని - సంఘములు = సమూహములు; కాని = తప్పించి; పరికించి = తరచిచూసినచో; వినఁగనంభారావంబులుగావు - వినగన్ = వినుటకు; అంబారావంబులు = ఆవులఅరుపులు; కావు = కావు; వాజీంద్ర - వాజీ = గుర్రములలో; ఇంద్ర = శ్రేష్ఠముల; హేషారవంబుగాని - హేషా = సకిలింపుల; రవంబు = ధ్వని; కాని = కాని; పదహతిఁగూల్పంగఁబాత - పద = కాలి; హతిన్ =

తాకుడుచేత; గూల్పంగ = పడగొట్టుటకు; పాత = పాతపైపోయిన; **బండ్లివిగావు** - బండ్లు = బండ్లు; కావు = కావు; **నగసమాన** - నగ = పర్వతములతో; సమాన = సమానమైన; **స్యందనములుగాని** - స్యందనములున్ = రథములు; కాని = కాని; **ప్రియములాడంగ నాభీరలోకముగాదు** - ప్రియముల = సరసపు మాటలు; ఆడంగన్ = మాట్లాడుటకు; ఆభీర = గొల్లవాళ్ళ; లోకము = సమూహములు; కాదు = కాదు; **కాలాభవైరివర్గంబుగాని** - కాల = యమునితో; ఆభ = పోల్చదగిన; వైరి = శత్రువుల; వర్గంబు = సమూహము; కాని = కాని.

10.1-1544.1-తే.| **యార్ప** - ఆర్పన్ = ఆర్పివేయుటకు; **వనవహ్నిగాదు** - వనవహ్ని = కార్చిచ్చు; కాదు = కాదు; **బాణాగ్నిగాని** - బాణ = బాణముల; అగ్ని = నిప్పు; కాని = కాని; **మురియ** - మురియన్ = మురిసిపోవుటకు; **బృందావనముగాదు** - బృందావనము = బృందావనము; కాదు = కాదు; **మొనలుగాని** - మొనలు = సేనలు; కాని = కాని; **యమునగాదు** - యమున = యమునానది; కాదు = కాదు; **నటింప** - నటింపన్ = నాట్యము చేయుటకు; **ఘోరాజిగాని** - ఘోర = భయంకరమైన; ఆజి = యుద్ధభూని; కాని = కాని; పోరు = యుద్ధము; **నీకేల** - నీ = నీ; కున్ = కు; ఏల = ఎందుకు; గోపాల = కృష్ణుడా; పొమ్ముపొమ్ము = వెళ్ళిపొమ్ము.

10.1-1545-మ.| **తరుణింజంపుటయో** - తరుణిన్ = వనితను (పూతనను); చంపుటయో = చంపుటకాదు; **బకున్** - బకుని = బకాసురుని; గెడపుటో = చంపుటకాదు; ధాత్రీజముల్ = చెట్లను (మద్దిగవను); **గూల్చుటో** - కూల్చుటో = పడదోయుటకాదు; **ఖరునింద్రుంచుటయో** - ఖరుని = గాడిదను(ధేనుకాసురుని); త్రుంచుటయో = చంపుటకాదు; **ఫణింబఱపుటో** - ఫణిన్ = పామును (కాళియుని); పఱపుటో = తరుముటకాదు; గాలిన్ = గాలిని (తృణాసురుని); నిబంధించుటో = కట్టుటకాదు; **గిరి** - గిరిన్ = కొండను (గోవర్ధనమును); **హస్తంబునఁదాల్చుటో** - హస్తంబునన్ = చేతిమీద; తాల్చుటో = ధరించుటకాదు; **లయమహాగ్నిస్ఫారదుర్వార** - లయ = ప్రళయకాలమునందలి; మహా = గొప్ప; అగ్ని = మంటలు; స్ఫార = వ్యాపించుటలాంటి; దుర్వార = భరింపరాని; **బాణాహతినెట్లు** - బాణ = బాణములయొక్క; హతిన్ = దెబ్బలకు; ఎట్లు = ఏ విధముగ; నిల్చెదవు = తట్టుకొనెదవు; **సప్రాణుండవై** - సప్రాణుండవు = ప్రాణాలతోనున్నవాడవు; ఐ = అయ్యి; గోపకా = కృష్ణా.

10.1-1546-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

10.1-1547-సీ.| **గోపికావల్లకీ** - గోపికా = గొల్లస్త్రీల; వల్లకీ = వీణల యొక్క; **ఘోషణంబులుగావు** - ఘోషణంబులు = ధ్వనులు; కావు = కావు; **శింజనీరవములు** - శింజనీ = అల్లతాళ్ళ; రవములు = ధ్వనులు (టంకారములు); **చెవుడుపఱచు** - చెవుడు = చెవులు వినబడకుండ; పఱచున్ = చేయును; **వల్లవీకరముక్త** - వల్లవీ = గోపికల; కర = చేతులనుండి; ముక్త = జల్లబడిన; **వారిధారలుగావు** - వారి = నీటి; ధారలు = జల్లులు; కావు = కావు; **శరవృష్టి** - శర = బాణముల; వృష్టి = వాన; ధారలు = ధారలు; చక్కు = ఛిన్నభిన్నము; **చేయు** - చేయున్ = చేయును; **ఘోషాంగనాపాంగ** - ఘోషా = వ్రేపల్లె; అంగనా = స్త్రీల; అపాంగ = కడకంటి; **కుటిలాహతులుగావు** - కుటిల = వంకరల; ఆహతులున్ = దెబ్బలు;

కావు = కావు; **నిశితాసి** - నిశిత = వాడియైన; అసి = కత్తుల; నిహతులు = గట్టిదెబ్బలు; **నిగ్రహించునాభీరకామినీ** - నిగ్రహించున్ = చంపును; ఆభీర = గొల్ల; కామినీ = భామల; **హస్తాబ్జములుగావు** - హస్త = చేతులు అనెడి; అబ్జములు = పద్మములు; కావు = కావు; ముష్టి = పిడికిలి; ఘాతంబులు = పోట్లు; **మురువడంచునల్ల** - మురువు = గర్వమును; అడంచున్ = అణచివేయును; అల్ల = ఆ యొక్క.

10.1-1547.1-తే.| **వ్రేపల్లెగాదు** - వ్రేపల్లె = గొల్లపల్లె; కాదు = కాదు; **ఘోరావనీశ** - ఘోర = భయంకరమైన; అవనీశ = రాజులు అనెడు; మకర = మొసళ్ళ; సంఘాత = సమూహములతో; సంపూర్ణ = నిండిన; **మగధరాజ** - మగధ = మగధ దేశపు; రాజు = రాజు యొక్క; వాహినీ = సేనలు అనెడి {వాహిని - 81 ఏనుగులు 81రథములు 243 గుర్రములు 405 కాల్బంట్లు కల సేనాసమూహము}; **సాగరంబిది** - సాగరంబు = సముద్రము; ఇది = ఇది; వనజనేత్ర = పద్మాక్షా, కృష్ణా; నెఱసి = వ్యాపించి; **నిను** - నినున్ = నిన్ను; దీవి = ద్వీపమును; **కైవడి** - కైవడిన్ = వలె; నేడు = ఇవాళ; ముంచు = ముంచివేయును.

10.1-1548-వ.| **అనిన** - అనినన్ = అనగా; శ్రీహరి = కృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1549-ఉ.| **పంతములేల** - పంతములు = పంతముమాటలు; ఏలన్ = ఎందుకు; తొల్లి = మునుపు; **జనపాలురఁబోరులగెల్చినాఁడవండ్రంతియ** - జనపాలురన్ = రాజులను; పోరులన్ = యుద్ధములలో; గెల్చినాడవు = జయించావు; అండ్రు = అంటారు; అంతియ = అది; చాలదే = సరిపడదా, చాలులే; **బిరుదులాడుట** - బిరుదు = పౌరుషముమాటలు; ఆడుట = పలుకుట; బంటుతనంబు = శూరత్వపు; త్రోవయే = పద్ధతా, కాదు; **యింతటదీఱెనే** - ఇంతటన్ = దీనితోనే; తీఱెనే = అయిపోయిందా; మగధ = జరాసంధుడా {మగధ - మగధదేశాధీశుడు, జరాసంధుడు}; **యేటికి** - ఏటికిన్ = ఎందుకు; ప్రేలెదు = వదరెదవు; నీవ = నీవు; **యేల** - ఏలన్ = ఏమిటి; కల్పాంత = ప్రళయకాలపు; **మహోగ్రపావకునినైన** - మహా = మిక్కలి; ఉగ్ర = భయంకరమైన; పావకునిన్ = అగ్నిని; ఐనన్ = అయిన; హరింతు = నశింపజేసెదను; **వరింతు** - వరింతున్ = సంపాదించెదను; సంపదన్ = జయలక్ష్మిని.

10.1-1550-క.| **గోపాలుఁడవని** - గోపాలుడవు = గొల్లాడివి {గోపాలుడు - గోవులను పాలించువాడు, గొల్ల}; అని = అని; పలికితి = అన్నావు; భూపాలక = రాజా {భూపాలుడు - భూమి (రాజ్యము)ను పాలించువాడు, రాజు}; **దీననేమి** - దీనన్ = ఇంతోటిదానికి; ఏమి = ఏమున్నదిలే; పోరాడంగా = యుద్ధముచేయగా; గోపాల = యాదవుల; మహీపాల = రాజుల; **వ్యాపారాంతరముదెలియవచ్చుంబోరన్** - వ్యాపార = పనిలోని; అంతరము = తేడా; తెలియవచ్చు = విశదమగును; పోరన్ = యుద్ధమునందు.

10.1-1551-వ.| **అనిన** - అనినన్ = అనగా; **రోషబంధురుండై** - రోష = కోపముచేత; బంధురుండు = కమ్ముకోబడినవాడు; ఐ = అయ్యి; **జరాసంధుండిట్లనియె** - జరాసంధుండు = జరాసంధుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1552-ఉ.| **బాలుఁడవీవు** - బాలుడవు = పిల్లవాడవు, బలముతక్కువవాడవు; ఈవు = నీవు; కృష్ణ = కృష్ణుడా; **బలభద్రునిఁబంపు** - బలభద్రునిన్ = బలరాముడిని; పంపు = పంపించుము; **రణంబుజేయ** - రణంబు = యుద్ధము; చేయన్ = చేయుటకు; **గోపాలకబాలుతోడ** - గోపాలక = గొల్లవారి; బాలు = పిల్లవాని; తోడన్ = తోటి; **జనపాలశిఖామణి** - జనపాల = రాజులలో; శిఖామణి = మిక్కలిశ్రేష్ఠుడు; **యైన** - ఐన = అయిన; **మాగధుండాలము** - మాగధుండు = మగధాధీశుడు; ఆలము = దాడి; **చేసెనంచు** - చేసెను = చేసెను; అంచున్ = అని; **జనులాడెడి** - జనులు = ప్రజలు; ఆడెడి = పలికెడి; **మాటకు** - మాట = మాటల; కున్ = కు; సిగ్గు = లజ్జ; **పుట్టెడింజాలుఁదొలంగు** - పుట్టెడిన్ = కలుగుచున్నది; చాలున్ = ఇకచాలు; తొలంగు = తప్పుకొనుము; **దివ్యశరజాలురి** - దివ్య = మహిమాన్వితములైన; శర = బాణములువేయ; చాలురన్ = సమర్థులను; **మమ్ము** - మమ్మున్ = మమ్ము; జయింపవచ్చునే = గెలువశక్యమా, కాదు.

10.1-1553-వ.| **అనిన** - అనినన్ = అనగా; **నగధరుండిట్లనియె** - నగధరుండు = కృష్ణుడు {నగధరుడు - నగ (గోవర్ధనగిరిని) ధరుడు (ఎత్తిపట్టినవాడు), కృష్ణుడు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1554-క.| పొగడుకొనుదురే = పొగుడుకుందురా; శూరులు = వీరులు; **మగటిమిఁజూపుదురుగాక** - మగటిమి = శూరత్వమును; చూపుదురు = కనబరచెదరు; కాక = తప్పించి; మాగధ = జరాసంధుడ; **నీకున్** - నీ = నీ; కున్ = కు; **మగతనముగలిగెనేనియుఁదగు** - మగతనము = పౌరుషము; కలిగెను = ఉండిన; ఏనియున్ = అట్లయితే; తగు = తగును; **మెఱయ** - మెఱయన్ = విజృంభించుట; **వికత్థనములుదగదీ** - వికత్థనములు = గొప్పలుచెప్పుకొనుట; తగదు = చెల్లదు; ఈ = ఈ యొక్క; పోరన్ = యుద్ధమునందు.

10.1-1555-వ.| **అనిన** - అనినన్ = అనగా; రోషించి = కోపించి.

10.1-1556-చ.| **పవనుఁడు** - పవనుడు = వాయువు {పవనుడు - పరిశుద్ధము చేయువాడు , వాయుదేవుడు}; **మేఘరేణువుల** - మేఘ = మేఘములచేత; రేణువుల = ధూళికణములచేత; **భాను** - భానున్ = సూర్యుని {భానుడు - ప్రకాశించువాడు, సూర్యుడు}; **కృశానులఁగప్పు** - కృశానులన్ = అగ్నులను {కృశానుడు - తనను తాకినవానిని కృశింపజేయువాడు, అగ్ని}; కప్పు = ఆవరించు (క్రమముగా); కైవడిన్ = రీతిగా; **వివిధబలౌఘముంబనిచి** - వివిధ = పలువిధములైన; బల = సేనల; ఓఘమున్ = సమూహములను; పనిచి = పంపించి; వేగమ = శీఘ్రముగా; **మాగధుఁడావరించె** - మాగధుడు = జరాసంధుడు; ఆవరించెన్ = చుట్టుముట్టెను; **భూమ్యావనచరిష్ణులన్** - భూమి = భూలోకమును; ఆవన = కాపాడెడి; చరిష్ణులన్ = నడవడిక కలవారిని; **విమతమానవనాథనిరాకరిష్ణులన్** - విమత = శత్రువుల {విమతి - వ్యతిరేక పద్ధతి నడచువాడు , శత్రువు}; మానవనాథ = రాజులను; నిరాకరిష్ణులన్ = భంగపరచు స్వభావము కల వారిని ; **దివిషదలంకరిష్ణులనతిస్థిరజిష్ణుల** - దివిషత్ = దేవతలను; అలంకరిష్ణులన్ = అలంకరించు స్వభావము కల వారిని ; అతి = మిక్కలి; స్థిర = నిలుకడ కలిగిన; జిష్ణులన్ = జయించు స్వభావము కల వారిని ;

**రామకృష్ణులన్** - రామ = బలరాముడు {బలరాముడు - బలముచే రమింపజేయువాడు}; కృష్ణులన్ = కృష్ణుడులను {కృష్ణుడు - భూభారమును కృశింపజేయు స్వభావము కలవాడు}.

10.1-1557-మ.| **హయహేషల్** - హయ = గుర్రముల; హేషల్ = సకిలింతలు; **గజబృంహితంబులు** - గజ = ఏనుగుల; బృంహితంబులున్ = ఘీంకారములు; **రథాంగారవముల్** - రథాంగా = రథచక్రముల; రవముల్ = ధ్వనులు; **శింజనీచయ** - శింజనీ = వింటినారి {శింజని - ధనుస్సుకు సంధించెడి తాడు, అల్లెతాడు}; చయ = సమూహముల; టంకారములున్ = టం అను ధ్వనులు ; వివర్ధిత = వృజృంభించెడి; **గదాచక్రాస్త్ర** - గదా = గదాయుధముల యొక్క; చక్రా = చక్రాయుదముల యొక్క; అస్త్ర = అస్త్రముల; నాదంబులున్ = శబ్దములు; **జయశబ్దంబులు** - జయ = విజయ; శబ్దంబులున్ = నినాదములు; **భేరీభాంకృతులు** - భేరీ = పెద్దనగారాల యొక్క; భాంకృతులు = భాం అను మోతలు; **నిస్సాణాది** - నిస్సాణ = పెద్దడప్పులు, రాండోళ్ళు {నిస్సాణ - చర్మవాద్య విశేషము}; ఆది = మున్నగువాని; ఘోషంబులున్ = చప్పుళ్ళు; భయద = భయముకలిగించెడి; **ప్రక్రియనొక్కవీఁకనెగసెన్** - ప్రక్రియన్ = రీతిగా; ఒక్కవీగన్ = ఒకసారిగా; ఎగసెన్ = లేచినవి, మోగినవి; **బ్రహ్మాండభేద్యంబుగన్** - బ్రహ్మాండ = బ్రహ్మాండమును; భేద్యంబు = బద్దలుచేయునవి; కన్ = అయినట్లుగ.

10.1-1558-వ.| **మఱియునయ్యెడ** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; ఎడన్ = సమయమందు; మాగధ = జరాసంధుని; మాధవ = కృష్ణుని; **వాహినులు** - వాహినులున్ = సేనలు; **రెండునొండొంటిందాఁకి** - రెండున్ = రెండు (2); ఒండొంటిన్ = ఒకదానినొకటి; తాకి = ముట్టడించి; **రౌద్రంబున** - రౌద్రంబునన్ = భయంకరత్వముచేత; **సంవర్తసమయ** - సంవర్త = ప్రళయ; సమయ = కాలపు; సముద్రంబుల = సముద్రముల; **భంగి** - భంగిన్ = వలె; **నింగికింబొంగి** - నింగి = ఆకాశమున; కిన్ = కి; పొంగి = ఉప్పొంగి; చెలంగి = చెలరేగి; **చలంబునందలపడి** - చలంబునన్ = పట్టుదలతో; తలపడి = తాకి; **పోరునెడ** - పోరున్ = యుద్ధము చేయు ; ఎడన్ = సమయమందు; **మసరుకవిసి** - మసరు = మదము; కవిసి = ఎక్కి; **మహారణ్యంబులు** - మహా = గొప్ప; అరణ్యంబులున్ = అడవులనుండి; వెలువడి = బయల్పడి; మార్కొను = తలపడెడి; **మదగజంబుల** - మద = మదించిన; గజంబుల = ఏనుగుల; మాడ్కిని = వలె; **మహోత్కంఠంబులగు** - మహా = మిక్కిలి; ఉత్కంఠంబులు = తమకములు కలవి; అగు = అయిన; కంఠీరవంబుల = సింహముల {కంఠీరవము - కంఠమున ధ్వని కలది, సింహము}; **గ్రద్ధన** - గ్రద్దనన్ = వలె; **దుర్లభంబులగు** - దుర్లభంబులు = పట్టరానివి; అగు = ఐన; శరభంబుల = శరభమృగముల; **చాడ్పునంబ్రచండంబులగు** - చాడ్పునన్ = వలె; ప్రచండంబులు = భయంకరమైనవి {ప్రచండము - మిక్కలి తీవ్రమైనది, భయంకరమైనది}; అగు = ఐన; గండభేరుండంబుల = గండభేరుండపక్షులు; **గమనికందమతమ** - గమనికన్ = వలె; తమతమ = వారివారి; **మొనలకుందలకడచి** - మొనల = సేనల; కున్ = కి; తలకడచి = మీరి; **వీరరసంబులల** - వీరరసంబులన్ = వీరత్వములతో; **వివిధరూపంబులైన** - వివిధ = పెక్కువిధముల; రూపంబులు = వ్యూహములు కలది; ఐన = అయిన; **విధంబునంబదుగురునూర్వురేవురు** - విధంబునన్ = విధముగ; పదుగురు = పదేసిమంది (10); నూర్వురు = నూరేసిమంది (100); **గముల్తై** - గములు = సమూహములు; ఐ = అయ్యి; **కులకుధరగుహాంతరాళంబులు** - కులకుధర = కులపర్వతముల; గుహా = గుహల; అంతరాళంబులు = లోపలి

అవకాశములు; **నిండ** - నిండన్ = నిండిపోవునట్లుగా; **సింహనాదంబులొనర్చుచునార్చుచు నట్టహాసంబులుజేయుచునరివీరుల** - సింహనాదంబులు = గర్జనలు; ఒనర్చుచు = చేయుచు; ఆర్చుచున్ = పెడబొబ్బలు పెట్టుచు; అట్టహాసంబులు = పెడనవ్వులునవ్వుట; చేయుచున్ = చేయుచు; అరి = శత్రువుల యొక్క; వీరులన్ = శూరులను; **రోయుచు** - రోయుచున్ = నిందించుచు; పటహ = తప్పెటలు; కాహళ = బాకాలు, బూరాలు; భేరీ = భేరీలు; శంఖ = శంఖములు యొక్క; **శబ్దంబులకునుబ్బుచు** - శబ్దంబుల్ = ధ్వనుల; కున్ = కు; ఉబ్బుచున్ = ఉప్పొంగిపోతూ; **గర్వంబులంబ్రబ్బుచు** - గర్వంబులన్ = అహంకారములచే; ప్రబ్బుచున్ = కలయతిరుగుచు; **గదల** - గదలన్ = గదలతో; **వ్రేయుచుఁగాండంబులేయుచు** - వ్రేయుచున్ = మొత్తుచు; కాండంబులు = బాణములు; ఏయుచున్ = వేయుచు; **ముద్గరంబులనొత్తుచు** - ముద్గరంబులన్ = ఇనపగుదియలతో, సమ్మెటలతో; ఒత్తుచు = అణచివేయుచు; **ముసలంబుల** - ముసలంబులన్ = రోకళ్ళతో; **మొత్తుచుఁగుంతంబుల** - మొత్తుచున్ = కొట్టుతు; కుంతంబులన్ = ఈటెలతో; **గ్రుచ్చియెత్తుచుఁగరవాలంబులం ద్రెంచుచు జక్రంబులంద్రుంచుచు** - గ్రుచ్చి = పొడిచి; ఎత్తుచు = పైకెత్తుతు; కరవాలంబులన్ = కత్తులతో; త్రెంచుచున్ = తెగనరుకుతు; చక్రంబులన్ = చక్రములతో; త్రుంచుచున్ = తునకలుచేయుచు; **శస్త్రంబులఁ దఱుగుచుఁ జిత్రంబులందిరుగుచు** - శస్త్రంబులన్ = పెడకత్తులతో; తఱుగుచున్ = కోసివేయుచు; చిత్రంబులన్ = విచిత్రరీతులలో; తిరుగుచున్ = గుండ్రముగాతిరుగుచు; **పరిఘంబులఁద్రిప్పికొట్టుచుఁబ్రాసంబులఁబెట్టుచు** - పరిఘంబులన్ = ఇనపకట్లగుదియలను, బాణాకర్రలను; త్రిప్పి = తిప్పి; కొట్టుచున్ = కొట్టుతు; ప్రాసంబులన్ = బల్లెములతో; పెట్టుచు = నాటించుచు; **శూలంబులఁజిమ్ముచు** - శూలంబులన్ = శూలములతో; చిమ్ముచున్ = ఎగురగొట్టుచు; **సురియలగ్రుమ్ముచు** - సురియలన్ = చురకత్తులతో; క్రుమ్ముచు = పొడుచుచు; **బహుభంగులఁబరాక్రమించు** - బహు = పెక్కు; భంగులన్ = విధములుగ; పరాక్రమించు = పరాక్రమమును చూపెడి; వీర = శూరులైన; భటులును = సైనికులు కలది; **నిబిడనీరంధ్రంనేమి** - నిబిడ = దట్టమైన; నీరంధ్ర = ఎడతెగని; నేమి = రథచక్రములపైకమ్ముల; **నిర్ఘోషంబులనాకాశంబు** - నిర్ఘోషంబులన్ = గట్టి చప్పుళ్ళతో; ఆకాశంబు = ఆకాశము; **నిరవకాశంబుగననర్గళ** - నిరవకాశంబున్ = ఖాళీలేనిది, నిండినది; కన్ = కాగా; అనర్గళ = అడ్డములు లేని; **చక్రమార్గణంబులంబడు** - చక్ర = చక్రములు; మార్గణంబులన్ = బాణములచే; పడు = పడిపోయెడి; **పదాతులునుజదియునరదంబులును** - పదాతులును = కాల్బంట్లు; చదియు = చతికిలబడెడి; అరదంబులును = రథములు, తేరులు; **వివిధాయుధ** - వివిధ = బహువిధములైన; ఆయుధ = ఆయుధములను; **ప్రయోగంబుల** - ప్రయోగంబులన్ = ప్రయోగించుటలచేత; **వైరుల** - వైరులన్ = శత్రువులను; వ్రచ్చి = చీల్చి; వందఱలాడు = చెండాడు; రథికులును = రథముమీదియోధులు; **రథికశరపరంపరలఁగంపింపక** - రథిక = రథికుల యొక్క ; శర = బాణముల; పరంపరలన్ = జల్లులచే; కంపింపక = బెదిరిపోకుండ; **మహామోఘు** - మహా = గొప్ప; అమోఘు = చెదరని; **మేఘధారలకుఁజలింపని** - మేఘ = మేఘములువర్షించెడి; ధారల = జడి; కున్ = కి; చలింపన్ = బెదరని; **ధరణీధరంబులచాడ్పున** - ధరణీధరంబుల = పర్వతముల {ధరణీధరములు - భూమిని మోయునవి, పర్వతములు}; చాడ్పునన్ = వలె; **రథంబులకుంగవిసి** - రథంబుల్ = తేరుల; కున్ = కు; కవిసి = తాకి; **కల్పాంతకాల** - కల్పాంత = ప్రళయపు; కాల = సమయమునందలి; **దండిదండ** - దండి = యముని యొక్క {దండి - దండించుటను (శిక్షించుటను)

ధరించునవాడు, దండాయుధ ధారి , యముడు}; దండ = దండాయుధమువలె; ప్రచండంబులగు - ప్రచండంబులు = భీకరములు; అగు = ఐన; శుండాదండంబులు - శుండా = తొండములు అనెడి; దండంబులున్ = దండములను; సాఁచి - సాచి = చాచి, సాగదీసి {చాచి (ప్ర) - సాచి (వి) }; యూఁచి - ఊచి = ఊపి; కడనొగలొడిసి - కడలన్ = తొండము చివరలతో; నొగలన్ = రథములనొగలను {నొగ - రథములకు బండ్లకాడికి ఆధారముగ ముందుండెడి పొడవాటి చట్రము, కూబరము}; ఒడిసి = ఒడుపుగా; తిగిచి = లాగి; కుదిచి = కుదిపి; విఱిచి = ముక్కలుచేసి; కూబరములునుఱుములుగ - కూబరములున్ = బండినొగలు {కూబరము - రథములకు బండ్లకాడికి ఆధారముగ ముందుండెడి పొడవాటి చట్రము , నొగ}; ఉఱుములు = తునుకలు; కన్ = అగునట్లు; జిఱజిఱంద్రిప్పి - జిఱజిఱన్ = గిరగిర; త్రిప్పి = తిప్పి; పైచియు = విసిరేసి; భటులంజటులగతి - భటులన్ = సైనికులను; చటుల = భయంకరమైన; గతిన్ = విధముగ; బంతులక్రియనెగురవైచి - బంతుల = చెండ్ల; క్రియన్ = వలె; ఎగురవైచి = మీదికివిసిరేసి; దంతంబులగ్రుచ్చియు - దంతంబులన్ = దంతములతో; గ్రుచ్చియున్ = గుచ్చి; ఘోటకంబుల - ఘోటకంబులన్ = గుర్రములను {ఘోటకము - భూమి యందు పొరలునది, గుర్రము}; వ్రచ్చియు - వ్రచ్చియున్ = చీల్చివేసి; విచ్చలవిడిందిరుగు - విచ్చలవిడిన్ = ఇష్టంవచ్చినట్లు; తిరుగు = తిరుగుచున్నట్టి; కరులును = ఏనుగులు; వజ్రివజ్రధారలకుందప్పి - వజ్రి = ఇంద్రుని; వజ్ర = వజ్రాయుధము యొక్క; ధారల = పదును అంచుల; కున్ = కు; తప్పి = తప్పించుకొని; కకుప్పులకునెగయు - కకుప్పుల్ = దిక్కుల; కున్ = కు; ఎగయు = ఎగిరిపోయెడి; ఱెక్కలుగల - ఱెక్కలు = రెక్కలు; కల = ఉన్నట్టి; గిరుల = పర్వతముల; సిరులంబక్కెరలతోడ - సిరులన్ = వలె; పక్కెరల = కవచముల; తోడన్ = తోటి; హేషారవ - హేషా = సకిలింతల; రవ = ధ్వనిచేత; భీషణంబులయి - భీషణంబులు = భయంకరమైనవి; అయి = ఐ; మనోజవంబులగు - మనోజవంబులు = మనోవేగములు కలవి; అగు = ఐన; తురంగంబులంబఱపి - తురంగంబులన్ = గుర్రములను {తురంగము - త్వర యైన గమనము కలది , గుర్రము}; పఱపి = పరుగెత్తించి, తోలి; తురంగపద - తురంగ = గుర్రముల; పద = కాలి; పాంసుపటల - పాంసు = దుమ్ము; పటల = తెరలచే; ప్రభూత = కలిగిన; బహుళాంధకారంబులు - బహుళ = మిక్కలి అధికమైన; అంధకారంబులు = చీకట్లను; కరకలిత - కర = చేతులలో; కలిత = ఉన్నట్టి; కఠోరఖడ్గమరీచిజాలంబుల - కఠోర = గట్టి; ఖడ్గ = కత్తుల యొక్క; మరీచి = మెరుపుల; జాలంబులన్ = సమూహములచే; నివారించుచు - నివారించుచున్ = పోగొట్టుచు; నానాప్రకారంబులం బ్రతివ్యూహంబులంజించిచెండాడు - నానాప్రకారంబులన్ = బహువిధములుగా; ప్రతి = శత్రు; వ్యూహంబులన్ = సేనారచనలను {వ్యూహము - విశేషమైన శత్రుదుర్భేధ్యమైన సేనా రచనలు}; చించి = విరగదీసి; చెండాడు = బంతులవలె చెదరగొట్టు; రాహుత్తులుంగలిగి - రాహుత్తులును = గుర్రపు రౌతులు ; కలిగి = కలిగి; సంగ్రామంబు = యుద్ధము; భీమంబయ్యెనందు - భీమంబు = భయంకరమైనది; అయ్యెన్ = అయినది; అందు = దానిలో.

10.1-1559-క.| చెడు = చెడిపోయెడి; రథములుఁదెగు - రథములున్ = తేరులు; తెగు = తెగిపోయెడి; హరులునుబడు - హరులును = గుర్రములు; పడు = పడిపోయెడి; కరులును = ఏనుగులు; మడియు = చనిపోయెడి; భటులుఁబఱచు - భటులున్ = సైనికులు; పఱచు = ప్రవహించెడి; రుధిరమున్ = రక్తము; మడియు = తెగిపడిన; తలలొఱగు - తలలున్ = శిరస్సులు; ఒఱగు = వాలిపోయిన; తనువులుఁబొడియగు - తనువులున్ = దేహములు; పొడి = చూర్ణము; అగు =

అయిన; **తొడవులును** - తొడవులును = భూషణములు; **మధురిపుని** - మధురిపు = కృష్ణుని; **దెసఁగలిగెన్** - దెసన్ = వైపున; కలిగెన్ = కలిగినవి.

10.1-1560-క.| **భీతంబై** - భీతంబు = బెదిరిపోయినది; ఐ = అయ్యి; హత = చంపబడిన; **సుభటవ్రాతంబై** - సు = మంచి; భట = బంట్ల యొక్క; వ్రాతంబు = సమూహముకలది; ఐ = అయ్యి; భగ్న = దెబ్బతిన్న; తురగ = గుర్రములు; వారణ = ఏనుగులు {వారణము - శత్రుబలమును వారించునది, ఏనుగు}; రథ = తేరులు యొక్క; **సంఘాతంబై** - సంఘాతంబు = సమూహము కలది; ఐ = అయ్యి; **విజయశ్రీవీతంబై** - విజయ = గెలుపు యొక్క; శ్రీ = కలిమి; వీతంబు = లేనిది; ఐ = అయ్యి; **యదుబలంబు** - యదు = యాదవుల యొక్క; బలంబు = సైన్యము; **విఱిగె** - విఱిగెన్ = చెదరిపోయినది; నరేంద్రా = రాజా.

10.1-1561-శా.| **యోధాగ్రేసరుఁడా** - యోధా = యుద్ధవీరులలో; అగ్రేసరుడు = మొదటివాడు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; **హలాయుధుఁడు** - హలాయుధుడు = బలరాముడు {హలాయుధుడు - నాగలి ఆయుధముగా కలవాడు, బలరాముడు}; **లోకోత్కృష్టబాహాబలశ్రీధౌరేయుఁడుగృష్ణుఁడిట్టి** - లోక = ప్రపంచమునందు; ఉత్కృష్ట = మిక్కలి మేలైన; బాహాబల = భుజబలము అనెడి; శ్రీ = సంపద యొక్క; ధౌరేయుడు = భారముమోసెడివాడు; కృష్ణుడు = కృష్ణుడు; ఇట్టి = ఇటువంటి; **ఘనులంజిత్రంబు** - ఘనులన్ = గొప్పవారిని; చిత్రంబు = విచిత్రము; **నేడిట్లు** - నేడు = ఇవాళ; ఇట్లు = ఈ విధముగ; సంరోధించెన్ = నిరోధించెను; **బలముందెరల్చె** - బలమున్ = సేనలను; తెరల్చెన్ = పారిపోవునట్లుచేసెను; **మగధేంద్రుండంచునీక్షించుచున్** - మగధేంద్రుండు = జరాసంధుడు; అంచున్ = అనుచూ; ఈక్షించుచున్ = చూచుచు; **సౌధాగ్రంబులఁబౌరకాంతలు** - సౌధ = భవనముల; అగ్రంబులన్ = మీద; పౌర = పురమునందలి; కాంతలు = స్త్రీలు; **మహాసంతప్తలైరెంతయున్** - మహా = అధికమైన; సంతప్తలు = తాపముపొందునవారు; ఐరి = అయినారు; ఎంతయున్ = మిక్కుటముగా.

10.1-1562-వ.| ఇట్లు = ఈ విధముగ; తన = అతని; మొనలు = సేనలు; విఱిగి = చెదరి; **పాఱినంగనుంగొని** - పాఱినన్ = పోగా; కనుంగొని = చూసి; **సమరసంరంభంబున** - సమర = యుద్ధమునందలి; సంరంభంబునన్ = ఆటోపముచేత; హరి = కృష్ణుడు; **విశ్వంభరాభరణ** - విశంభర = భూమిని; భరణ = మోచునట్టి; **వేదండతుండాభంబులగు** - వేదండ = దిగ్గజముల; తుండా = తొండములును; ఆభంబులు = పోలునట్టివి; అగు = ఐన; **బాహుదండంబులంబెంచి** - బాహు = భుజములనెడి; దండంబులన్ = కర్రలను; పెంచి = చాచి; విజృంభించి = చెలరేగి; **బ్రహ్మాండకుహరకుంభపరిస్ఫోటనంబగు** - బ్రహ్మాండ = బ్రహ్మాండము అనెడి; కుహర = గుహల; కుంభ = కుంభమును; పరిస్ఫోటనంబు = బద్దలుచేయునది; అగు = ఐన; **పాంచజన్యనినదంబు** - పాంచజన్య = పాంచజన్యశంఖము; నినదంబు = ధ్వని; **నిబిడనిర్ఘాతశబ్దంబులుగనుదంచిత** - నిబిడ = దట్టమైన; నిర్ఘాత = పిడుగుల; శబ్దంబులు = ధ్వనులు; కన్ = అగునట్లుగాను; ఉదంచిత = బహుచక్కని; **పింఛదామంబు** - పింఛ = నెమలిపింఛముల; దామంబు = దండ; **సంక్రందనచాపంబుగఁబ్రశస్త** - సంక్రందనచాపంబుగ = ఇంద్రధనుస్సుగా {సంక్రందనుడు - శత్రువులను ఆక్రందనము (మొఱలు) పెట్టించు వాడు. దేవేంద్రుడు}; ప్రశస్త = శ్లాఘించదగిన;

హస్తలాఘవంబున - హస్తలాఘవంబునన్ = మెలకువవలన; శరాకర్షణ - శర = బాణమును; ఆకర్షణ = తీయుట; సంధాన = ధనుస్సనకూర్చుట; మోక్షణంబులేర్పడక - మోక్షణంబులు = వేయుటలు; ఏర్పడక = తెలియరాక; నిర్వక్రచక్రారాంబుతోడ - నిర్వక్ర = తిరుగులేని; చక్ర = గుండ్రని; ఆకారంబునన్ = ఆకారముతో; మార్తాండమండలప్రభాప్రచండంబగు - మార్తాండ = సూర్య; మండల = బింబపు; ప్రభా = ప్రకాశము యొక్క; ప్రచండంబు = తీవ్రతకలది; అగు = ఐన; శార్ఙ్గకోదండంబు - శార్ఙ్గ = శార్ఙ్గము అనెడి; కోదండంబు = ధనుస్సు యొక్క; క్రొమ్మెఱుంగులు = కొత్తతళుకులు; మెఱుంగులుగ - మెఱుంగులుగన్ = మెరుపులుగా; దిగ్గజేంద్రకర్ణభీషణంబులగు - దిగ్గజ = దిగ్గజ; ఇంద్ర = శ్రేష్ఠములకు; కర్ణ = చెవులకు; భీషణంబులు = వినిసహింపరానివి; అగు = ఐన; గుణఘోషంబులు - గుణ = వింటినారి; ఘోషంబులున్ = ధ్వనులు; ఘుమఘుమారావదుస్సహంబులయిన - ఘుమఘుమా = ఘుమఘుమ అనెడి ; రావ = శబ్దములచే; దుస్సహంబులు = సహింపరానివి; అయిన = ఐన; గర్జనంబులుగ = ఉరుములగర్జనలుగా; రథ = రథముల; తురంగమరింఖాసముద్ధూత - తురంగమ = గుఱ్ఱముల యొక్క ; రింఖా = గిట్టలతాకుడుచే; సముద్ధూత = బాగా రేగిన; పరాగపటలపరంపరాసంపాదిత - పరాగ = దుమ్ము; పటల = తెరల; పరంపరా = సమూహములచే; సంపాదిత = కలుగడేయబడిన; పుంజీభూతంబగు - పుంజీభూతంబు = దట్టముగానేర్పడినవి; అగు = ఐన; పెంజీఁకటి - పెంజీకటి = గాఢాంధకారము; యిరులుగనసమసమరసన్నాహచాతురీవిశేషంబులకుంజొక్కి - ఇరులుగన్ = చీకట్లుగా; అసమ = సాటిలేని; సమర = యుద్ధ; సన్నాహ = ప్రయత్నముల; చాతురీ = నేర్పుల; విశేషంబుల్ = ప్రత్యేకతల; కున్ = కుంభమును; చొక్కి = పరవశులై; నిక్కి = నిగిడి; కరంబులెత్తి - కరంబులు = చేతులు; ఎత్తి = ఎత్తి; నర్తనంబులంబ్రవర్తించు - నర్తనంబులన్ = నాట్యములందు; ప్రవర్తించు = తిరుగుచున్నట్టి; నారాదాదులు - నారద = నారదుడు; ఆదులు = మున్నగువారు; లీలాతాండవమండిత - లీలా = విలాసపు; తాండవ = నటనలచే; మండిత = చక్కనైన; మహోత్కంఠంబులగు - మహా = మిక్కుటమైన; ఉత్కంఠంబులు = తమకములు కలవి; అగు = ఐన; నీలకంఠంబులుగ = నెమళ్ళుగా; సుందరస్యందన - సుందర = అందమైన; స్యందన = రథముల; నేమినిర్ఘోషభీతులై - నేమి = కడకమ్ముల యొక్క; నిర్ఘోష = ధ్వనికి; భీతులు = భయపడినవారు; ఐ = అయ్యి; కుంభికుంభంబులపై - కుంభి = ఏనుగుల {కుంభి - కుంభస్థలము కలది, ఏనుగు}; కుంభంబుల = కుంభస్థలముల; పైన్ = మీద; వ్రాలు = ఒరగెడి; వీరులు = సైనికులు; మత్తమయూర - మత్త = మదించిన; మయూర = నెమళ్ళ; కేకారవ - కేకా = కేకల; రవ = శబ్దములచే; చకితులై - చకితులు = నిశ్చేష్టులు; ఐ = అయ్యి; యువతీకుచకుంభంబులమీఁద - యువతీ = స్త్రీల యొక్క ; కుచ = స్తనములు అనెడి; కుంభంబుల = కలశముల; మీదన్ = పైన; వ్రాలెడు = ఒరగునట్టి; కాముకులుగ = విటులుగా; నానానరేంద్రరక్తపిపాసాపరవశంబులై - నానా = పెక్కండ్రు; నరేంద్ర = రాజుల యొక్క; రక్త = రక్తమును; పిపాసా = తాగునిచ్చచేత; పరవశంబులు = చొక్కివి; ఐ = అయ్యి; వాచఱచుచున్న = శోకరాగాలుపెడుతున్న; భూతవ్రాతంబులు - భూత = భూతముల; వ్రాతంబులున్ = సమూహములు; వర్షవర్షేతి - వర్షవర్ష = వానవాన; ఇతి = అని; నిస్వనంబులొసంగు - నిస్వనంబులు = కేకలు; ఒసంగు = పెట్టెడి; చాతకంబులుగనభంగ - చాతకంబులుగ = చాతకపక్షులుగా, వానకోయిలలుగా; అభంగ = చెడని; సంగరప్రేరకుండగు - సంగర = యుద్ధమును; ప్రేరకుండు = ప్రరేపించువాడు; అగు = ఐన; హలాయుధుండు = బలరాముడు; వృష్టికారణంబగు - వృష్టి = వానకు; కారణంబు = హేతువు; అగు = ఐన;

**మందసమీరణంబుగననల్ప** - మంద = మెల్లని; సమీరణంబుగన్ = గాలిగా; అనల్ప = గొప్ప; కల్పాంతకాల = ప్రణయసమయపు; **నీలవలాహకంబు** - నీల = నల్లని; వలాహకంబు = మేఘముల; **భాతింబరఁగు** - భాతిన్ = వలె; పరగు = ప్రసిద్ధమగు; మేని = దేహపు; **చాయతోడందోయజనాభుండరాతి** - చాయ = వర్ణము, రంగు; తోడన్ = తోటి; తోయజనాభుండు = కృష్ణుడు {తోయజనాభుడు - పద్మనాభుడు, విష్ణువు}; ఆరాతి = శత్రువుల యొక్క; **చతురంగదేహక్షేత్రంబులంబుంఖానుపుంఖంబులుగనసంఖ్యాత** - చతురంగ = చతురంగసేనలోని; దేహ = భాగములు అనెడి; క్షేత్రంబులన్ = మూర్తులపై; పుంకానుపుంఖంబులుగన్ = పింజనంటి పింజలు నాటునట్లుగా ; అసంఖ్యాత = లెక్కలేనన్ని; **బహువిధ** - బహు = అనేక; విధ = విధములైన; **దివ్యబాణవర్షంబుగురియునెడ** - దివ్య = మహిమాన్వితములైన; బాణ = బాణముల; వర్షంబున్ = వానను; కురియు = వర్షించెడి; ఎడన్ = సమయమునందు; **శస్త్రాస్త్రపరంపరా** - శస్త్రా = కత్తిమొదలైన ఆయుధములు; అస్త్ర = బ్రహ్మాస్త్రాది ఆయుధముల; పరంపరా = జల్లుచేత; **సంఘట్టనజనితంబులగు** - సంఘట్టన = గట్టగాతగులుటచేత; జనితంబులు = పుట్టినవి; అగు = ఐన; **మిడుఁగుఱులు** - మిడుగుఱులు = నిప్పురవ్వలు; **వర్షాకాలవిహిత** - వర్షాకాల = వానాకాలమున; విహిత = తప్పకవచ్చెడివి అగు; విద్యోతమాన = మెరుస్తున్నవి అగు; ఖద్యోతంబులుగ = మిణుగురుపురుగులుగా; **విశిఖవికీర్ణ** - విశిఖ = బాణములచే; వికీర్ణ = చెదరగొట్టబడిన; **కోటీరఘట్టిత** - కోటీర = కిరీటములచే; ఘట్టిత = కూర్చబడిన; **పద్మరాగశకలంబులింద్రగోపంబులుగ** - పద్మరాగ = కెంపుల; శకలంబులు = ముక్కలు; ఇంద్రగోపంబులుగన్ = పుట్టగొడుగులుగా; **మహితమార్గణవిదళిత** - మహిత = మహిమాన్వితమైన; మార్గణ = బాణములచే; విదళిత = కొట్టబడిన; **మత్తమాతంగ** - మత్త = మదించిన; మాతంగ = ఏనుగుల {మాతంగము - మతంగుడు అను ఋషివలన పుట్టినది, ఏనుగు}; **కుంభమౌక్తికంబులు** - కుంభ = కుంభస్థలమునందలి; మౌక్తికంబులు = ముత్యాలు; **వడగండ్లుగఁజటులార్ధచంద్రశరచ్ఛిన్నంబులై** - వడగండ్లుగన్ = వడగళ్ళుగా; చటుల = భీకరమైన; అర్ధచంద్రశర = అర్ధచంద్రబాణములచే; ఛిన్నంబులు = విఱిగిపోయినవి; ఐ = అయ్యి; కృష్ణకృష్ణ = కృష్ణకృష్ణ; **నిలునిలుమని** - నిలునిలు = ఇక ఆగుము; అని = అని; **పలుకుచుంగూలెడి** - పలుకుచున్ = అనుచు; కూలెడి = పడునట్టి; **మేనులు** - మేనులున్ = దేహములు; **కృషీవలకర** - కృషీవల = రైతు {కృషీవలుడు - వ్యవసాయము చేయువాడు, రైతు}; కర = చేతిలోని; **పరశుధారా** - పరశు = గొడ్డలి; ధారా = పదునుచేత; విదళిత = నరకబడిన; **మూలవిశాల** - మూల = మొదళ్ళు; విశాల = లావుగాకలిగిన; సాలంబులుగ = చెట్లుగా; **భాసురభల్లభగ్నంబులైన** - భాసుర = ప్రకాశవంతములైన; భల్ల = బాణములచే; భగ్నంబులు = పగులగొట్టబడినవి; ఐన = అగు; **వదనగహ్వరంబులవలన** - వదనగహ్వరంబుల = నోళ్ళ; వలన = నుండి; **డుల్లెడు** - డుల్లెడి = రాలెడి; **దంతపుంజంబులు** - దంత = దంతముల, పండ్ల; పుంజంబులున్ = సమూహములు; **మాలతీకుసుమమంజరులుగ** - మాలతీ = జాజి; కుసుమ = పూల; మంజరులుగన్ = గుత్తులుగా; **నవ్యనారాచభిన్నదేహంబులయి** - నవ్య = కొత్త; నారాచ = బాణములచే; భిన్న = పగిలిన; దేహంబులు = శరీరములుకలవి; అయి = ఐ; **దిగ్గనఁగ్రొగ్గండ్లవలన** - దిగ్గనన్ = తటాలున; క్రొగ్గండ్ల = కొత్తగాయముల; వలన = నుండి; వెడలు = స్రవించు; **రక్తస్యంద** - రక్త = నెత్తుటి; స్యంద = ప్రవాహముల; **సందోహంబులతో** - సందోహంబుల్ = సమూహముల; తోన్ = తోటి; సంచరింపక = కదలకుండా; **ప్రాణంబులు** - ప్రాణంబులున్ = ప్రాణములను; విడుచు =

వదలివేసెడి; శుండాలంబులు = ఏనుగులు; **సెలయేఱులతోడి** - సెలయేఱుల = కొండ యేరుల ; తోడి = తోటి; **కొండలుగఁగఠోరకాండ** - కొండలుగన్ = కొండలుగా; కఠోర = కఠినములైన; కాండ = బాణములచే; **ఖండితంబులైన** - ఖండితంబులు = తెగిపోయినవి; ఐన = అగు; **భుజాదండంబులతోడంగలసిపడిన** - భుజా = చేతులు అను; దండంబుల్ = కర్రల; తోడన్ = తోటి; కలసి = కూడి; పడిన = పడిపోయిన; **వజ్రమయకంఠికాభరణంబులు** - వజ్ర = రత్నములు; మయ = పొదిగిన; కంఠికా = కంటెలు అనెడి; ఆభరణంబులు = భూషణములు; **భోగిభోగసమేత** - భోగి = సర్పముల; భోగ = దేహములుతో; సమేత = కూడిన; కేతకీ = మొగలి; **కుసుమంబులుగఁబ్రళయార్ణవ** - కుసుమంబులుగన్ = పూలుగా; ప్రళయ = ప్రళయకాల; అర్ణవ = సముద్రమునమందలి; **కల్లోలశబ్దసన్నిభంబులైన** - కల్లోల = పెద్ద అలల యొక్క; శబ్ద = ధ్వనులతో; సన్నిభంబులు = సమానములు; ఐన = అయిన; **భేరీరవంబులు** - భేరీ = దుందుభుల; రవంబులు = ధ్వనులు; **భీకరభేకీరవంబులుగ** - భీకర = భయంకరమైన; భేకీ = ఆడుకప్పల; రవంబులుగన్ = అరుపులుగా; **దారుణేషు** - దారుణ = క్రూరములైన; ఇషు = బాణములచేత; విలూన = నరకబడిన; వాహ = గుర్రముల; వారణ = ఏనుగుల; మనుజ = మానవుల; **మస్తమస్తిష్కంబు** - మస్త = తలల యందలి ; మస్తిష్కంబు = మెదళ్ళు; **రొంపియునై** - రొంపియున్ = బురద; ఐ = అయ్యి; **నొంపుమెఱయనాభీలకీలాలప్రవాహంబులు** - నొంపు = చక్కదనము; మెఱయన్ = అతిశయించగా; ఆభీల = భయంకరమైన; కీలాల = నెత్తుటి; ప్రవాహంబులు = వెల్లవలు; **ప్రవహించెనందు** - ప్రవహించెన్ = పారినవి; అందు = వానిలో; భుజంబులు = చేతులు; **భుజంగంబులుగఁగపాలంబులు** - భుజంగంబులుగన్ = పాములుగా; కపాలంబులు = పుర్రెలు; **కమఠంబులుగ** - కమఠంబులుగన్ = తాబేళ్ళుగా; **శిరోజంబులు** - శిరోజంబులున్ = తలవెంట్రుకలు; **శైవలంబులుగఁగరంబులు** - శైవలంబులుగన్ = నాచుతీగలుగా; కరంబులున్ = అరచేతులు; **మీనంబులుగ** - మీనంబులుగన్ = చేపలుగా; హయంబులు = గుర్రములు; **నక్రంబులుగ** - నక్రంబులుగన్ = మొసళ్ళుగా; **గజంబులు** - గజంబులున్ = ఏనుగులు; **దీవులుగ** - దీవులు = నడిమిదిబ్బలుగా; **ధవళఛత్రంబులు** - ధవళ = తెల్లని; ఛత్రంబులు = గొడుగులు; **నురువులుగఁజామరంబులు** - నురువులుగన్ = నురగలుగా; చామరంబులు = వింజామరలు; **కలహంసంబులుగ** - కలహంసలుగన్ = రాజహంసలుగా; **భూషణరత్నరేణురాసులు** - భూషణ = ఆభరణములలోని; రత్న = మణుల; రేణు = పొడుల యొక్క; రాసులు = సమూహములు; **పులినంబులుగనొప్పెనప్పుడు** - పులినంబులుగన్ = ఇసుకతిన్నెలుగా; ఒప్పెన్ = చక్కదనముపొందినవి; అప్పుడు = అప్పుడు.

10.1-1563-లవి.| హసిత = నవ్వబడిన; హరినీల = ఇంద్రనీలాలతో; నిభ = సమానమైన; వసనము = బట్ట; **విశాలకటినసమనయనాద్రి** - విశాల = పెద్దదైన; కటిన్ = నడుమునందు; అసమనయనాద్రి = కైలాసపర్వతముచే {అసమనయనాద్రి - అసమనయనుని (శివుని) అద్రి (పర్వతము) , కైలాసపర్వతము}; **పరిహసితమగు** - పరిహసిత = వెక్కిరింపబడినది; అగు = ఐన; **మేఘోల్లసనము** - మేఘ = మేఘము యొక్క ; ఉల్లసనమున్ = వికాసమును; **వహింపఁగరకిసలయము** - వహింపగన్ = పొందగా; కర = చేయి అనెడి; కిసలయము = చిగురాకు యొక్క; హేమ = బంగారపు; **మణివిసరవలయ** - మణి = రత్నాల; విసర = సమూహములు కల; వలయ = కడియముల; ద్యుతులు = మెరుపులు; **దెసలతుదలందుఁబసలఁగురియంగ** - దెసలతుదలు = దిగంతములు; అందున్ = అందు; పసలన్ =

ప్రకాశములను; కురియంగన్ = వెదచల్లగా; **సరభసమున** - సరభసమునన్ = హడావిడితో; బలుండు = బలరాముడు; దరహసితము = చిరునవ్వు; **ముఖాబ్జముననెసఁగ** - ముఖ = ముఖము అనెడి; అబ్జమునన్ = పద్మమునందు; ఎసగన్ = అతిశయించగా; **ఘనకాలాయసమయ** - ఘన = పెద్దది; కాలాయ = ఇనుపముతో చేయబడి; సమయ = చంపివేసెడి; **మహోగ్రతర** - మహా = మిక్కిలి; ఉగ్రతర = అతిభయంకరమైన {ఉగ్రము - ఉగ్రతరము - ఉగ్రతమము }; **ముసలము** - ముసలము = రోకటిని; వడిన్ = వేగముగా; విసరి = విసురుటచేత; **కసిమసఁగి** - కసి = కోపము; మసగి = రేగి; **శత్రువులనసువులకుఁబాపెన్** - శత్రువులను = విరోధులను; అసువులకుబాపెన్ = చంపెను.

10.1-1564-లవి.| **ప్రళయసమయాంతకుని** - ప్రళయసమయ = ప్రళయకాల; అంతకున్ = యముని; **చెలువునఁగటాక్షములనలఘు** - చెలువునన్ = వలె; కటాక్షముల = కడకండ్లనుండి; అలఘు = మిక్కుటమైన; **చటులాగ్నికణములు** - చటుల = తీక్ష్ణమైన; అగ్ని = నిప్పు; కణములు = రవ్వలు; **చెదరఁగోలాహలముగ** - చెదరన్ = ఎగిరిపడుతుండగా; కోలాహలముగన్ = కలకలధ్వనితో; **సువర్ణమణివలయ** - సువర్ణ = బంగారపు; మణి = రత్నాలుపొదిగిన; వలయ = కట్ల యొక్క; **నిచయోజ్జ్వలితహలము** - నిచయ = సమూహముచే; ఉజ్జ్వలిత = మెరుస్తున్న; హలమున్ = నాగలి ఆయుధమును; **వడిఁజాఁచి** - వడిన్ = విసురుగా; చాచి = సాగించి; **శిరములునురములున్నిర్దళితములుగన్** - శిరములున్ = తలలు; ఉరములున్ = వక్షస్థలములు; నిర్దళితములుగన్ = బద్దలైనవిగా; **శకలములుగనొనరింపఁగనిబెలుకుఱి** - శకలములుగన్ = ముక్కలుముక్కలుగా; ఒనరింపన్ = చేయగా; కని = చూసి; పెలుకుఱి = విహ్వలులై; జరాసుతుని = జరాసంధుని యొక్క; **బలము** - బలమున్ = సైన్యము; రణవీధిన్ = యుద్ధభూమి యందు; **జలిత** - చలిత = చెదరగొట్టబడిన; **దనుజావళికి** - దనుజ = రాక్షసుల; ఆవళి = సమూహముకలవాని; కిన్ = కి; **బలికి** - బలి = బలవంతున; కిన్ = కు; **భయభీతసురఫలికిఁద్రిజగచ్చలికి** - భయ = భయముచేత; భీత = బెదిరిన; సుర = దేవతలకు; ఫలి = ప్రయోజనకారి; కిన్ = కి; త్రిజగత్ = ముల్లోకములలోను; చలి = చరించుట కలవాని; కిన్ = కి; **హలికిఁదలడించెన్** - హలి = బలరాముని {హలి - హలాయుధము కలవాడు, బలరాముడు}; కిన్ = కి; తలడించెన్ = లొంగిపోయెను.

10.1-1565-శా.| **రోషోద్రేకకళాభయంకర** - రోష = కోపము యొక్క; ఉద్రేక = అతిశయములను; కళా = కళచేత; భయంకర = వెఱుపు పుట్టించుచున్న; **మహారూపంబుతోనొక్కచేనీషాదండము** - మహా = గొప్ప; రూపంబు = రూపము; తోన్ = తోటి; ఒక్క = ఒకానొక; చేన్ = చేతితో; ఈషా = నాగేటి, నాగలిఆయుధము; దండము = పట్టుకొనెడి పొడుగు కర్ర; **సాఁచి** - సాచి = చాచి {చాచు (ప్ర) - సాచు (వి) }; **లాంగలము** - లాంగలమున్ = నాగేటి ఆయుధమును; **భూమీశోత్తమ** - భూమీశ = రాజ; ఉత్తమ = శ్రేష్ఠుల; గ్రీవలన్ = మెడలందు; భూషల్ = ఆభరణములు; **రాలఁదగిల్చి** - రాలన్ = రాలిపోవునట్లు; తగిల్చి = తగుల్కొనునట్లుచేసి; **రాఁదిగిచి** - రాదిగిచి = దగ్గరకులాగి; **సంపూర్ణోద్ధతిన్** - సంపూర్ణ = పూర్తి; ఉద్ధతిన్ = శక్తితో; **రోఁకటన్** - రోకటన్ = ముసలముతో; వేషంబుల్ = వస్త్రాది అలంకారాములు; **చెడ** - చెడన్ = చెడిపోవునట్లు; **మొత్తె** - మొత్తెన్ =

కొట్టెను; **రాముఁడు** - రాముడు = బలరాముడు; **రణోర్విన్** - రణ = యుద్ధ; ఉర్విన్ = భూమిని; నెత్తురుల్ = రక్తములు; జొత్తిలన్ = ఎర్రగాచేయునట్లు.

10.1-1566-క.| **హలిహలహృత** - హలి = బలరాముడు; హల = నాగేటి ఆయుధముతో; హృత = హరింపబడిన; **కరికుంభస్థల** - కరి = ఏనుగుల; కుంభస్థల = కుంభస్థలమండలి; **ముక్తాఫలములోలిఁదనరెఁగృషిక** - ముక్తాఫలముల్ = ముత్యములు; ఓలిన్ = క్రమముగా; తనరెన్ = ఒప్పినవి; కృషిక = సేద్యగాని, రైతు; లాంగల = నాగలి; మార్గ = చాళ్ళందు; కీర్ణ = చల్లబడిన; **బీజావలి** - బీజ = విత్తనముల; ఆవలి = సమూహముల; **కైవడినద్భుతాహవక్షేత్రమునన్** - కైవడిన్ = వలె; అద్భుత = ఆశ్చర్యకరమైన; ఆవహ = యుద్ధ; క్షేత్రమునన్ = భూమియందు.

10.1-1567-క.| తఱిమి = వెంటబడి; హలి = బలరాముడు; **హలము** - హలమున్ = నాగలి ఆయుధమును; **విసరుచు** - విసరుచున్ = విసురుగా వేయుచు; **నెఱిఁగదిసిన** - నెఱిన్ = క్రమముగా; కదిసినన్ = దగ్గరకురాగా; బెగడి = వెరచి; **విమతనికరములెడలై** - విమత = శత్రువుల; నికరములు = సమూహములు; ఎడలు = చెదిరినవి; ఐ = అయ్యి; **వెఱఁగుపడునొదుఁగునడఁగును** - వెఱగుపడున్ = ఆశ్చర్యపోవును; ఒదుగున్ = ముడుచుకొనును; అడగును = అణగిపోవును; **మఱుపడుఁజెడు** - మఱుపడు = దాగును; చెడున్ = అంగవిహీనతచెందును; **మడియుఁబొరలు** - మడియున్ = చచ్చును; **మరలుందెఱలున్** - మరలున్ = వెనుదిరుగును; తెఱలున్ = పారిపోవును.

10.1-1568-క.| హరి = సూర్యుడు; **తిగ్మగోశతంబుల** - తిగ్మ = తీక్షములైన; గో = కిరణముల; శతంబులన్ = సమూహములచే; **హరిదంతరమెల్లఁగప్పునాకృతిఁగడిమిన్** - హరిత్ = దిక్కుల; అంతరము = నడిమిప్రాంతము; ఎల్లన్ = అంతటిని; కప్పు = ఆవరించడి; ఆకృతిన్ = విధముగనే; కడిమిన్ = శౌర్యముచేత; హరి = కృష్ణుడు; **తిగ్మగోశతంబుల** - తిగ్మ = తీక్షములైన; గో = బాణముల; శతంబులన్ = సమూహములచేత; **హరిదంతరమెల్లఁగప్పెనతి** - హరిత్ = దిక్కుల; అంతరము = నడిమిప్రాంతము; ఎల్లన్ = అంతటిని; కప్పెన్ = నింపెను; అతి = మిక్కలి; **భీకరుఁడై** - భీకరుడు = భయంకరుడు; ఐ = అయ్యి.

10.1-1569-సీ.| **పదుగురేగురు** - పదుగురు = పదేసిమంది (10); ఏగురు = ఐదుగురేసి (5); **దీర్ఘబాణముల్గాఁడిన** - దీర్ఘ = పొడవైన; బాణముల్ = బాణములు; కాడినన్ = నాటుకొనగా; గుదులు = గుత్తగా, కలిపి; గ్రుచ్చిన = గుచ్చిన; **భంగిఁగూలువారుఁదలలుద్రెవ్విన** - భంగిన్ = విధముగా; కూలు = చనిపోవు; వారున్ = వారు; తలలు = తలకాయలు; త్రెవ్వినన్ = తెగిపోగా; **మున్నుదారు** - మున్ను = అంతకుముందు; తారు = వారు; **వీక్షించినవారలనొప్పించి** - వీక్షించిన = చూసిన; వారలన్ = వారిని; నొప్పించి = కొట్టి; **వ్రాలువారుఁబదములుదెగిబడ్డ** - వ్రాలు = ఒరుగు; వారున్ = వారు; బదములు = కాళ్ళు; తెగి = తెగుటచేత; పడ్డ = పడిపోయిన; **బాహులఁబోరి** - బాహులన్ = చేతులతో; పోరి = పోరాడి; నిర్మూలిత = మొదలంటానరకబడిన; **బాహులై** - బాహులు = చేతులు కలవారు; ఐ = అయ్యి; **మ్రొగ్గువారు** - మ్రొగ్గు = వాలిపోవు; వారున్ = వారు; క్షతముల = గాయములనుండి; రుధిరంబు = రక్తము; **జల్లింప** - జల్లింపన్ = అధికముగా

కారగా; **నిర్ఝరయుత** - నిర్ఝర = సెలయేళ్ళతో; యుత = కూడి ఉన్న; శైలముల = పర్వతముల; **భంగినుండువారు** - భంగిన్ = వలె; ఉండు = ఉండెడి; వారున్ = వారు.

10.1-1569.1-ఆ.| **భ్రాతృ** - భాతృ = సోదరులు; పుత్ర = కొడుకులు; మిత్ర = స్నేహితులు; బంధువుల్ = చుట్టములు; **వీఁగిననడ్డమరుగుదెంచి** - వీగినన్ = చలించినచో; అడ్డము = అడ్డముగా; అరుగుదెంచి = వచ్చి; **యడఁగువారు** - అడుగు = అణగు; వారున్ = వారు; **వాహనములుదెగిన** - వాహనములున్ = వాహనములు; తెగినన్ = చెడిపోయినచో; **వడినన్యవాహనాధిష్ఠులగుచునెదిరిద్రెళ్ళువారు** - వడిన్ = వేగముగా; అన్య = ఇతరమైన; వాహనా = వాహనములను; అధిష్ఠులు = ఎక్కినవారు; అగుచున్ = అగుచు; ఎదిరిన్ = ఎదిరించి; త్రెళ్ళు = చనిపోవు; వారు = వారు;

10.1-1570-శా.| ఈ = ఈ యొక్క ; **కాయంబులఁబాసినంతటనే** - కాయంబులన్ = దేహములను; పాసిన = విడిచిన; అంతటనే = అంతమాత్రముచేత; **మాకెగ్గేమి** - మా = మా; కున్ = కు; ఎగ్గు = కీడు; ఏమి = ఏమిటి; **జేతృత్వమున్** - జేతృత్వమునన్ = జయశీలత్వము; **నీకుంజెల్లదు** - నీ = నీ; కున్ = కు; చెల్లదు = అందదు; కృష్ణ = కృష్ణా; **నిర్జరులమై** - నిర్జరులము = దేవతలము, జర లేని వారము ; ఐ = అయ్యి; **నిన్నోర్తుమీమీఁదటన్** - నిన్నున్ = నిన్ను; ఓర్తుము = గెలుచుకొందుము; ఈమీదటన్ = ఇకపైన; **వైకుంఠంబుననంచుఁబల్కు** - వైకుంఠంబునన్ = వైకుంఠమునందు; అంచున్ = అని; పల్కు = పలుకుతున్న; **క్రియ** - క్రియన్ = విధముగ; **దుర్వారాస్త్రభిన్నాంగులై** - దుర్వార = వారింపరాని; అస్త్ర = అస్త్రములచే; భిన్న = తెగిన; అంగులు = అవయవములు కలవారు; ఐ = అయ్యి; **యాకంపింపకగొందఱాడుదురు** - ఆకంపింపకన్ = వెరవక; కొందఱు = కొంతమంది; ఆడుదురు = పలికెదరు; **గర్వాలాపముల్గృష్ణునిన్** - గర్వా = గర్వపు; మాటల్ = మాటలను; కృష్ణునిన్ = కృష్ణుని గురించి.

10.1-1571-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబున = విధముగ.

10.1-1572-క.| జగతీశ = రాజా; **యేమిచెప్పుదునగణిత** - ఏమి = ఏమని; చెప్పుదున్ = చెప్పగలను; అగణిత = ఎంచరాని; **లయవార్ధిభయదమై** - లయ = ప్రళయకాలమందలి; వార్ధి = సముద్రమువలె {వార్ధి - నీటికి నిధి, కడలి}; భయదము = భయంకరమైనది; ఐ = అయ్యి; **మూఁగిన** - మూగిన = చుట్టుముట్టిన; **యమ్మగధేశు** - ఆ = ఆ యొక్క; మగధీశు = జరాసంధుని; **బలమునెల్లనుదెగఁజూచిరి** - బలమున్ = సైన్యమును; ఎల్లన్ = అంతటిని; తెగజూచిరి = చంపిరి {తెగజూచు - తెగునట్లు (చనిపోవునట్లు) చూచు, చంపు}; **హరియు** - హరియున్ = కృష్ణుడు; **హలియుఁదీవ్రక్రీడన్** - హలియున్ = బలరాముడు; తీవ్ర = తీవ్రమైన; క్రీడన్ = విధముగ.

10.1-1573-క.| భువన = లోకముల యొక్క ; **జనుస్థిత** - జనుః = పుట్టుక; స్థిత = ఉనికి, సంరక్షణము; **విలయములవలీలంజేయు** - విలయములున్ = నాశనములను; అవలీలన్ = సుళువుగా; చేయు = చేసెడి; **హరికినరినాశనమెంతవిషయమైన** - హరి = కృష్ణుని; కిన్ = కి; అరి = శత్రువుల; నాశనము = నాశముచేయుట; ఎంత =

ఏపాటి; విషయము = పని; ఐనన్ = అయినను; మనుజుఁడై - మనుజుడు = మానవునిగా; ఐ = అయ్యి; భవమొందుటఁజేసి - భవమున్ = పుట్టుక; ఒందుట = పొందుట; చేసి = వలన; పొగడఁబడియెంగృతులన్ - పొగడబడియెన్ = కీర్తింపబడెను; కృతులన్ = కావ్యములందు.

10.1-1574-వ.| ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.1-1575-శా.| అంహఃకర్ములుదల్లడిల్ల - అంహస్సు = పాపము; కర్ములు = కర్మములు చేయువారు; తల్లడిల్లన్ = చలించగా; భయదాహంకారుఁడై - భయద = భయంకరమైన; అహంకారుడు = అహంకారము కలవాడు; ఐ = అయ్యి; సీరి = బలరాముడు {సీరి - సీర (నాగలి) ఆయుధమును ధరించివాడు, బలరాముడు}; దోరంహంబొప్ప - దోః = భుజబలము యొక్క; అహంబు = గర్వము; ఒప్పన్ = ఒప్పునట్లుగా; హలాహతిన్ - హల = నాగేటి; ఆహతిన్ = దెబ్బతో; రథ = రథములను; ధనూరథ్యంబులంగూల్చి - ధనుః = విల్లులను; రథ్యంబులన్ = గుర్రములను; కూల్చి = పడగొట్టి; తత్సంహార - తత్ = అతనిని; సంహార = చంపుటయందలి; స్పృహఁజొచ్చి - స్పృహన్ = ఇచ్ఛచేత; చొచ్చి = చొరబడి; పట్టెను = పట్టుకొనెను; జరాసంధున్ = జరాసంధుడిని; మదాంధున్ - మదా = గర్వముచేత; అంధున్ = గుడ్డివాడైన వానిని; మహాసింహంబుంబ్రతిసింహముఖ్యము - మహా = గొప్ప; సింహంబు = సింహము; ప్రతి = ప్రతిపక్ష; సింహ = సింహ; ముఖ్యమున్ = శ్రేష్ఠమును; బలశ్రీఁబట్టు - బల = బలము యొక్క; శ్రీన్ = సంపదచేత; పట్టు = పట్టుకొను; నేర్పేర్పడన్ - నేర్పు = ప్రావీణ్యము; ఏర్పడన్ = తెలియబడునట్లుగ.

10.1-1576-వ.| ఇట్లు = ఈ విధముగ; పట్టుకొని = పట్టుకొని.

10.1-1577-ఉ.| కుంఠితులై - కుంఠితులు = ఓడిపోయినవారు; ఐ = అయ్యి; పరుల్ = శత్రువులు; బెగడ - బెగడన్ = వెరచుచుండగా; ఘోరబలుండు - ఘోర = భయంకరమైన; బలుండు = బలరాముడు {బలుడు - బలము కలవాడు, బలరాముడు}; వాని - వానిన్ = అతనిని; నోల్లుంఠములాడుచుందిగిచి - నోల్లుంఠములు = దెప్పిపొడుపుమాటలు {నోల్లుంఠములు - మర్మభేదకములైన మాటలు, దెప్పిపొడుపుమాటలు}; ఆడుచున్ = పలుకుచు; తిగిచి = దగ్గరకులాగి; లోకభయంకరమైన - లోక = లోకములకు; భయంకరమైన = భీకరమైన; ముష్టిచేఁగంఠగతాసుఁజేసి - ముష్టి = పిడికిటిపోటు; చేన్ = చేత; కంఠ = కంఠమున; గత = గల; ఆసున్ = ప్రాణములు కలవానిని; చేసి = చేసి; తమకంబునన్ - తమకంబు = సంభ్రమముతోటి; మొత్తఁగ - మొత్తగన్ = మోదగా; భూభర - భూ = భూమి; భర = భారమును; క్షయోత్కంఠుఁడు - క్షయ = అణచివేయుట యందు; ఉత్కంఠుండు = ఆసక్తి కలవాడు; చక్రి = కృష్ణుడు {చక్రి - చక్రము ఆయుధముగా కలవాడు, విష్ణువు, కృష్ణుడు}; మీఁదెఱిఁగి - మీదన్ = జరుగబోవునది; ఎఱిగి = తెలిసి; కార్యముగల్దని - కార్యము = పని; కల్దు = కలదు, ఉన్నది; అని = అని; మాన్పి = ఆపించి; యిట్లనున్ - ఇట్లు = ఈ విధముగ; అనున్ = అనుచుండెను.

10.1-1578-శా.| **దుఃఖింపంబనిలేదు** - దుఃఖింపన్ = విచారించవలసిన; పని = అవుసరము; లేదు = లేదు; పొమ్ము = వెళ్ళిపో; **బలసందోహంబులందెమ్ము** - బల = సైన్యముల; సందోహంబులన్ = సమూహములను; తెమ్ము = తీసుకురా; **చేతఃఖేదంబెడలంగరమ్ము** - చేతస్ = మనసులోని; ఖేదము = వ్యాకులత; ఎడలన్ = తొలగునట్లు; కరమ్ము = అధికముగా; **రిపులందండింపు** - రిపులన్ = శత్రువులను; దండింపు = శిక్షింపుము; **కాదేని** - కాదు = అలాకాని; ఏని = ఎడల; **భూస్స్వఃఖేల్లజ్జనమెల్ల** - భూ = భూలోకమున; స్వః = స్వర్గలోకమున; ఖేలత్ = విహరించెడి; జనము = వారు; ఎల్లన్ = అందరు; **మెచ్చ** - మెచ్చన్ = శ్లాఘించునట్లు; నృప = రాజా; నీ = నీ యొక్క; **శౌర్యోన్నతుల్చూపి** - శౌర్య = పౌరుషము యొక్క; ఉన్నతులున్ = అధిక్యములను; చూపి = కనబరచి; **మేదఃఖండంబులు** - మేదః = మెదడుకండల; ఖండంబులున్ = ముక్కలు; **భూతముల్దినఁదనుత్యాగంబు** - భూతముల్ = పిశాచములు; తినన్ = తినునట్లు; తనుత్యాగంబున్ = చనిపోవుట; **చేయందగున్** - చేయన్ = చేయుట; తగున్ = యుక్తమగును.

10.1-1579-వ.| **అనినగుచు** - అని = అని; నగుచున్ = నవ్వుతు; **విడిపించిన** - విడిపించినన్ = వదలిపెట్టగా; విడివడి = విడుదలపొంది; **చిడిముడికినగ్గలంబైన** - చిడిముడి = తొట్రుపాటు; కిన్ = కంటెను; అగ్గలంబు = మించిన; **సిగ్గున** - సిగ్గునన్ = సిగ్గుచేత; మ్రొగ్గి = తలవంచుకొని; **నెమ్మొగంబు** - నెఱి = నిండు; మొగంబున్ = ముఖమును; చూపక = కనబరచకుండ; కోప = కోపము; కపట = కపటము కల; **భావంబులు** - భావంబులున్ = భావములు; **మనంబునంబెనంగొనఁదపంబు** - మనంబున్ = మనసును; పెనంగొనన్ = చుట్టుముట్టగా; తపంబున్ = తపస్సును; చేసి = చేసి; **యైన** - ఐనన్ = అయినను; **వీరలం** - వీరలన్ = వీరిని; **జయించెదనని** - జయించెదను = గెలిచెదను; అని = అనుకొని; **పలాయితులైన** - పలాయితులు = పారిపోయినవారు; ఐన = అయిన; **రాజులంగూడుకొనుచు** - రాజులన్ = రాజులను; కూడుకొనుచు = కలుసుకొనుచు; జరాసంధుండు = జరాసంధుడు; విరిగి = ఓడి; **చనియె** - చనియెన్ = పోయెను; సురలు = దేవతలు; **కుసుమవర్షంబులుగురియ** - కుసుమ = పూల; వర్షంబులున్ = వానలు; కురియన్ = కురిపించగా; **హలియు** - హలియున్ = బలరాముడు; హరియును = కృష్ణుడు; **మథురానగర** - మథురా = మథుర అను; నగర = పట్టణపు; జన = ప్రజలచే; వంది = వందించువారిచే {వంది - వందించు (స్తుతి పాఠములు చదువు) వారు}; మాగధ = మాగధులచే {మాగధులు - వంశావళి చదువువారు}; **జేగీయమానులై** - జేగీయమానులు = కీర్తింపబడుచున్నవారు; ఐ = అయ్యి; వీణా = వీణలు; వేణు = మురళీలు; మృదంగ = మద్దెలలు; శంఖ = శంఖములు; **దుందుభినినదంబులాకర్ణించుచు** - దుందుభి = భేరీల యొక్క; నినదంబులు = ధ్వనులు; ఆకర్ణించుచున్ = వినుచు; **మృగమదజలసిక్త** - మృగమద = కస్తూరి కలిపిన; జల = నీళ్ళచే; సిక్త = కళ్ళాపిజల్లబడిన; విమల = నిర్మలమైన; **వీధికాశతంబును** - వీధికా = వీధుల; శతంబును = అనేకముకలది; వివిధ = పెక్కు; **విచిత్రకేతనాలంకృతంబును** - విచిత్ర = చిత్రితములైన; కేతనా = జండాలచే; అలంకృతంబును = అలంకరింపబడినది; సువర్ణ = బంగారము; **మణిమయ** - మణి = రత్నాలు; మయ = పొదిగిన; **జయస్తంభ** - జయ = గెలుపులను తెలుపు; స్తంభ = ధ్వజస్తంభములు; **నిబద్ధ** - నిబద్ధ = కట్టబడిన; తోరణ = తోరణములుతో; సంయుతంబును = కూడి యున్నది; **వేదనాద** - వేద = వేదపఠనముల; నాద = రవములుచే; **నినాదితంబును** - నినదితంబును = మోగునది; **సంతుష్టజన** - సంతుష్ట = తృప్తిచెందిన; జన = ప్రజల; సంకుల =

కలకలారావములు గల; **గోపురంబునునైన** - గోపురంబును = పురద్వారముల కలది; ఐన = అయిన; **పురంబుఁబ్రవేశించిరందు** - పురంబున్ = పట్టణమును (మథురను); ప్రవేశించిరి = ప్రవేశించిరి; అందు = దానిలో.

10.1-1580-ఉ.| **వెల్లువలైన** - వెల్లువలు = వరదలెత్తినట్టివి; ఐన = అయిన; **వైరినృపవీరులనెల్ల** - వైరి = విరోధి; నృప = రాజ; వీరులన్ = భటులను; ఎల్లన్ = అందరిని; జయించి = గెలిచి; **వీటికిన్** - వీడు = పట్టణమున; కిన్ = కు; **బల్లిదులైన** - బల్లిదులు = బలవంతులు; ఐన = అయిన; **కృష్ణబలభద్రులు** - కృష్ణ = కృష్ణుడు; బలభద్రులు = బలరాముడులు; **వచ్చుచునున్నవారు** - వచ్చుచున్నవారు = వస్తున్నారు; **రండుల్లములారఁజూతమని** - రండు = రండి; ఉల్లములు = మనసులు; ఆరన్ = చల్లారగా; చూతము = చూచెదము; అని = అని; **యున్నతసౌధములెక్కి** - ఉన్నత = ఎత్తైన; సౌధములు = మేడలు; ఎక్కి = ఎక్కి; **వారిపైఁబల్లవ** - వారి = వారల; పైన్ = మీద; పల్లవ = చిగుళ్ళను; పుష్ప = పూలను; **లాజములఁబౌరపురంధ్రులు** - లాజములన్ = పేలాలను; పౌర = పట్టణపు; పురంధ్రులు = స్త్రీలు {పురంధ్రి - గృహమును ధరించునామె, గృహిణి}; **చల్లిరెల్లెడన్** - చల్లిరి = చల్లిరి; ఎల్ల = అన్ని; ఎడన్ = చోటులందు.

10.1-1581-వ.| ఇట్లు = ఈ విధముగ ; **పురంబు** - పురంబున్ = పట్టణము; ప్రవేశించి = లోనికివెళ్ళి; **యుద్ధప్రకారంబెల్లనుగ్రసేనునకెఱింగించి** - యుద్ధ = యుద్ధముజరిగిన; ప్రకారంబున్ = విధమును; ఎల్లన్ = అంతటిని; ఉగ్రసేనున్ = ఉగ్రసేనుని; కిన్ = కి; ఎఱింగించి = తెలిపి; **కృష్ణుండిచ్ఛావిహారంబులనుండె** - కృష్ణుండు = కృష్ణుడు; ఇచ్ఛా = కోరినట్లు; విహారంబులన్ = విహరించుటలందు; ఉండెన్ = ఉండెను; **మఱియునెక్కువ** - మఱియున్ = తరువాత; ఎక్కువ = అధికమైన; **మత్సరంబుననమ్మాగధుండు** - మత్సర్యంబుననన్ = మాత్సర్యముతో; ఆ = ఆ; మాగధుండు = జరాసంధుడు {మాగధుడు - మగధదేశరాజు, జరాసంధుడు}; **మహీమండలంబునంగల** - మహీ = భూ; మండలంబునన్ = లోకములో; కల = ఉన్న; **దుష్టమహీపతులనెల్లంగూడుకొని** - దుష్ట = చెడ్డవారైన; మహీపతులన్ = రాజులను {మహీపతి - మహీ (రాజ్యమునకు) అధిపతి, రాజు}; ఎల్లన్ = అందరిని; కూడుకొని = కూడగట్టుకొని; సప్తదశ = పదిహేడు (17); వారంబులు = మారులు; **సప్తదశాక్షౌహిణీ** - సప్తదశ = పదిహేడు (17); అక్షౌహిణీ = అక్షౌహిణుల; **బలసమేతుండై** - బల = సేనలతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **మథురానగరంబుపై** - మథురా = మథుర; నగరంబున్ = పట్టణము; పైన్ = మీద; విడిసి = చుట్టుముట్టి; మాధవ = కృష్ణుని; **భుజాప్రాకార** - భుజ = భుజములు అనెడి; ప్రాకార = కోటచేత; **రక్షితులగు** - రక్షితులు = రక్షింపబడువారు; అగు = ఐన; **యాదవులతోడనాలంబు** - యాదవుల = గోపకుల; తోడన్ = తోటి; ఆలంబు = యుద్ధము; చేసి = చేసి; నిర్మూలిత = మొదలంటానశింపబడిన; **బలుండై** - బలుండు = సేనలుకలవాడు; ఐ = అయ్యి; పోయి = వెళ్ళి; **క్రమ్మఱనష్టాదశ** - క్రమ్మఱన్ = మరల; అష్టాదశ = పద్దెనిమిదవ; **యుద్ధంబునకు** - యుద్ధంబున్ = యుద్ధమున; కున్ = కు; **వచ్చునెడంగలహ** - వచ్చున్ = వచ్చుచున్న; ఎడన్ = సమయమునందు; కలహ = కలహములు పుట్టించెడి; **విద్యావిశారదుండగు** - విద్యా = నైపుణ్యములందు; విశారదుండు = మిక్కలినేర్పుకలవాడు; అగు = ఐన; నారదుండు = నారదుడు; **కాలయవనుకడకుంజని** - కాలయవను = కాలయవనుని; కడ = వద్ద; కున్ = కు; చని = వెళ్ళి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1582-మ.| యవనా = యవనుడా; నీవు = నీవు; సమస్త = ఎల్ల; భూపతుల - భూపతులన్ = రాజుల యొక్క; బాహాఖర్వగర్వోన్నతింబవనుండభ్రములన్ - బాహా = బాహుబలమువలని; అఖర్వ = అధికమైన; గర్వ = గర్వము యొక్క; ఉన్నతిన్ = అతిశయమును; పవనుండు = వాయుదేవుడు {పవనము - పరిశుద్ధము చేయునది , గాలి}; అభ్రములన్ = మేఘములను {అభ్రము - అప్పు (నీటిని) భరించునది, మేఘము}; హరించు = నశింపజేసెడి; పగిదిన్ = వలె; భంజించియున్నేల - భంజించియున్ = మొత్తి ఉన్నప్పటికి; ఏలన్ = ఎందుచేత; యాదవులన్ = గోపకులను; గెల్వవు = జయించవు; వారలన్ = వారిని; మఱచియో = మరచిపోవుటవలననా; దర్పంబు = పరాక్రమము; లేకుండియో = లేకపోవుటచేతనా; యవివేకస్థితినొందియో - అవివేక = తెలియని; స్థితిన్ = స్థితిని; ఒందియో = పొందుటచేతనా; వెఱచియో = బెదురుట వలననా; దైన్యంబునుంజెందియో - దైన్యంబునున్ = దీనత్వమును; చెందియో = పొందుటచేతనా.

10.1-1583-క.| యాదవులలోననొక్కఁడు - యాదవుల = గోపకులలో; ఒక్కడు = ఒకానొకడు; మేదినిపై - మేదిని = భూమి; పైన్ = మీద; సత్వరేఖ - సత్వరేఖన్ = బలాతిశయముచే; మెఱసి = ప్రకాశించుచు; జరాసంధాదులఁదూలందోలెనుదాదృశుఁడిలలేడు - జరాసంధ = జరాసంధుడు; ఆదులన్ = మున్నగువారిని; తూలందోలెను = తూలగొట్టెను; తాదృశుడు = వానికి సమానుడు; ఇలన్ = భూమిపైన; లేడు = ఎవడులేడు; వినవె = వినుము; తత్కర్మంబుల్ - తత్ = అతని; కర్మంబుల్ = పనులను.

10.1-1584-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; కాలయవనుండిట్లనియె - కాలయవనుండు = కాలయవనుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1585-శా.| ఏమీ = ఏమిటి; నారద = నారదుడా; నీవు = నీవు; చెప్పిన = చెప్పినట్టి; నరుండేరూపువాఁడెంతవాఁడేమేరన్ - నరుండు = మానవుడు; ఏ = ఎలాంటి; రూపు = స్వరూపము; వాడు = కలవాడు; ఎంత = ఎంతటి; వాడు = వాడు; ఏమేరన్ = ఎంతమర్యాదతో; విహరించునెవ్వఁడు - విహరించున్ = మెలగుచుండును; ఎవ్వడు = ఎవడు; సఖుండెందుండుండునేపాటి - సఖుండు = స్నేహితుడు; ఎందు = ఎక్కడ; ఉండున్ = ఉండును; ఏపాటి = ఎంతమాత్రము; దో - దోః = భుజముల; స్సామర్థ్యంబునఁగయ్యముల్ - సామర్థ్యంబునన్ = బలనుతోటి; కయ్యముల్ = పోరులను; సలుపునస్మద్బాహు - సలుపున్ = చేయును; అస్మత్ = నా యొక్క; బాహు = భుజముల; శౌర్యంబు - శౌర్యంబున్ = పరాక్రమమును; సంగ్రామక్షోణి - సంగ్రామక్షోణిన్ = యుద్ధభూమి యందు; భరించి = తట్టుకొని; నిల్వఁగలఁడే - నిల్వగలడే = నిలబడగలడా; గర్వారూఢ్యుఁడే - గర్వ = గర్వము అను ; ఆఢ్యుడే = సంపద కలవాడేనా; చెప్పుమా = తెలుపుము.

10.1-1586-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; దేవముని = నారదుడు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1587-సీ.| నీల = నల్లని; జీమూత = మేఘముల; సన్నిభ = లాంటి; శరీరమువాఁడు - శరీరము = దేహవర్ణము కల; వాడు = వాడు; తామరసాభ - తామరస = పద్మములతో; అభ = సాటిరాగల; నేత్రములవాఁడు - నేత్రములవాడు = కన్నులు కలవాడు ; పూర్ణేందుబింబంబుఁబోలెడి - పూర్ణేందు = నిండుపున్నమిచంద్రుని; బింబంబున్ = బింబమును; పోలెడి = వంటి; మోమువాఁడున్నత - మోము = ముఖము కలిగిన; వాడు = వాడు; ఉన్నత = గొప్ప; దీర్ఘ = పొడవైన; బాహువులవాఁడు - బాహులు = చేతులు కల; వాడు = వాడు; శ్రీవత్సలాంఛనాంచిత - శ్రీవత్స = శ్రీవత్సము అనెడి; లాంఛన = పుట్టుమచ్చచే; అంచిత = అలంకరింపబడిన; మహోరమువాఁడు - మహా = గొప్ప; ఉరము = వక్షస్థలము కల; వాడు = వాడు; కౌస్తుభమణి - కౌస్తుభ = కౌస్తుభము అనెడి; మణి = రత్నముకల; పతకంబువాఁడు - పతకంబు = పతకముకల {పతకము - మెడలోని హారమునకు వేళ్ళాడు బిళ్ళ}; వాడు = వాడు; శ్రీకర = శుభప్రదమైన; పీతకౌశేయచేలమువాఁడు - పీత = పచ్చని; కౌశేయ = పట్టు; చేలము = వస్త్రము కల; వాడు = వాడు; మకరకుండల - మకర = మొసలిరూపు; కుండల = చెవికుండలముల; దీప్తి = ప్రకాశము; మలయువాఁడు - మలయు = వ్యాపించెడి; వాడు = వాడు.

10.1-1587.1-తే.| రాజ = రాజా; యింతంతవాఁడనరానివాఁడు - ఇంత = ఇంతటివాడు; అంత = అంతటి; వాడు = వాడు; అనన్ = అనిచెప్పుటకు; రాని = వల్లకాని; వాడు = వాడు; మెఱసి = అతిశయించి; దిక్కులనెల్లను - దిక్కుల = దిశల; ఎల్లను = అన్నిటి యందు; మెఱయువాఁడు - మెఱయు = ప్రకాశించు; వాడు = వాడు; తెలిసి = నైపుణ్యము ఉండి; యే - ఏ = ఎట్టి; వేళలందైనఁదిరుగువాఁడు - వేళలన్ = సమయముల; అందు = అదు; ఐనన్ = అయినను; తిరుగు = సంచరించగల; వాడు = వాడు; పట్టనేర్చినఁగాని - పట్టన్ = పట్టుకొనుట; నేర్చినన్ = నేర్చుకొంటె; కాని = తప్పించి; లోఁబడనివాఁడు - లోబడని = లొంగను; వాడు = వాడు.

10.1-1588-వ.| అని = అని; మఱియునితర - మఱియున్ = ఇంకను; ఇతర = మిగిలిన; లక్షణంబులుంజెప్పిన - లక్షణంబులున్ = లక్షణములను; చెప్పినన్ = తెలియజెప్పగా; విని = విని; సరకుజేయక = లక్ష్యపెట్టకుండ.

10.1-1589-ఉ.| యాదవుఁడెంతవాఁడు - యాదవుడు = కృష్ణుడు; ఎంత = ఎంతమాత్రపు; వాడు = వాడు; ప్రళయాంతకుఁడైన - ప్రళయ = ప్రళయకాలపు; అంతకుడు = యముడు; ఐనన్ = అయినను; నెదిర్చెనేనియుంగాదనఁబోర - నెదిర్చెనేనియున్ = ఎదిరించినపక్షమున; కాదు = కాదు; అనన్ = అనను; పోరన్ = యుద్ధమునందు; మత్కలహ - మత్ = నా యొక్క ; కలహ = యుద్ధమునందు; కర్కశ = కఠినములైన; బాహు = చేతులచే; ధనుర్విముక్త - ధనుః = ధనుస్సునుండి; విముక్త = వదలబడిన; నానా = అనేకములైన; దృఢ = గట్టివి యైన; హేమపుంఖ - హేమ = బంగారపు; పుంఖ = పింజలచేత; కఠిన = కఠోరములైన; జ్వలదస్త్ర - జ్వలత్ = వెలుగుచున్న; అస్త్ర = అస్త్రముల; పరంపరా = సమూహములచే; సముత్పాదిత - సముద్పాదిత = పుట్టిన; వహ్ని = నిప్పు; కీలముల = మంటలతో; భస్మము = బూడిద; చేసెదఁదాపసోత్తమా - చేసెదన్ = చేసెదను; తాపస = ముని; ఉత్తమ = శ్రేష్ఠుడా.

10.1-1590-వ.| అని = అని; పలికి = పలికి; కాలయవనుండు = కాలయవనుడు; మూడుకోట్ల = మూడుకోట్ల (3,00,00,000); **మ్లేచ్ఛవీరులంగూడుకొని** - మ్లేచ్ఛ = తురకల; వీరులన్ = శూరులను; కూడుకొని = కూడగట్టుకొని; **శీఘ్రగమనంబున** - శీఘ్ర = వేగవంతమైన; గమనంబునన్ = నడకలతో; **దాడివెడలి** - దాడి = ముట్టడించుటకు; వెడలి = వెళ్ళి; **మథురాపురంబుమీఁద** - మథురా = మథుర అనెడి ; పురంబు = పట్టణము; మీదన్ = పైన; **విడిసినఁజూచి** - విడిసినన్ = ముట్టడించగా; చూచి = చూసి; బలభద్ర = బలరామునితో; **సహితుండై** - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **కృష్ణుండిట్లని** - కృష్ణుండు = కృష్ణుడు; ఇట్లు = ఈ విధముగ; అని = అని; **వితర్కించె** - వితర్కించెన్ = తనలోతాను అనుకొనెను.

10.1-1591-సీ.| యవనుండు = కాలయవనుడు; **పురమెల్లనావరించెను** - పురము = పట్టణము; ఎల్లన్ = అంతటిని; ఆవరించెను = కమ్ముకొనెను; నేటి = ఇవాళ; **యెల్లిటి** - ఎల్లటి = రేపు; **యెల్లుండి** - ఎల్లండి = ఎల్లుండి; **యీ** - ఈ = ఈ; **నడుమను** - నడుమన్ = మధ్యలో; మాగధుండును = జరాసంధుడును; వచ్చి = వచ్చి; **మనమీఁద** - మన = మన; మీదన్ = పైన; విడియును = యుద్ధమునకు దిగును; యవన = యవనులు; మాగధులు = మగధులు; **మహాప్రబలులు** - మహా = మిక్కలి; ప్రబలులు = అధికబలము కలవారు; **పురి** - పురిన్ = పట్టణమును; **రెండువంకలఁబోరుదురట్టిచోనోపిన** - రెండు = రెండు ( 2); వంకలన్ = వైపులనుండి; పోరుదురు = యుద్ధముచేయుదురు; ఇట్టి = ఇటువంటి; చోన్ = సమయమునందు; ఓపిన = సామర్థ్యము; **భంగినొక్కొక్కచోట** - భంగిన్ = కొలది; ఒక్కొక్క = ఒక్కొక్క; చోటన్ = తావునందు; మనము = మనము; యుద్ధము = పోరు; **చేయ** - చేయన్ = చేయుచుండగా; **మఱియునొక్కఁడు** - మఱియున్ = ఇంకను; ఒక్కడు = ఒకడు; చొచ్చి = చొరబడి; **బంధులనందఱఁబట్టి** - బంధులన్ = బంధువులను; అందఱన్ = అందరిని; పట్టి = పట్టుకొని; **చంపునొండెగొనిపోయి** - చంపున్ = చంపును; ఒండెన్ = లేదా; కొనిపోయి = తీసుకెళ్ళి.

10.1-1591.1-తే.| **చెఱఁబెట్టునుగ్రకర్ముఁడైన** - చెఱబెట్టున్ = బంధించును; ఉగ్ర = భయంకరమైన; కర్ముడు = పనులు చేయువాడు; ఐన = అగు; **మాగధుఁడదిగాన** - మాగధుడు = జరాసంధుడు; అదిగాన = అందుచేత; **యరివరులకు** - అరి = శత్రు; వీరుల్ = శూరుల; కున్ = కు; **విడియఁబోరాడఁగారాని** - విడియన్ = దాడిచేసి; పోరాడగా = యుద్ధముచేయుటకు; రాని = శక్యముకాని; **విషమభూమినొక్క** - విషమ = అననుకూలమైన, నీటిమధ్య; భూమిన్ = ప్రదేశమున; ఒక్క = ఒక; **దుర్గంబుఁజేసి** - దుర్గంబున్ = కోటను; చేసి = కట్టి; **యందునుపవలయు** - అందున్ = దానిలో; ఉనుపవలెను = బంధుజనులనునుంచవలె.

10.1-1592-వ.| అని = అని; వితర్కించి = ఆలోచించి; **సముద్రునడిగి** - సముద్రున్ = సముద్రుడిని; అడిగి = వేడుకొని; **సముద్రమధ్యంబునంబండ్రెండు** - సముద్ర = సముద్రమునకు; మధ్యంబునన్ = నడుమ; పండ్రెండు = పన్నెండు (12); యోజనంబుల = యోజనముల; **నిడుపునంతియ** - నిడుపు = పొడవు; అంతియ = అంతే; **వెడల్పుంగల** - వెడల్పున్ = వెడల్పు; కల = కలిగిన; **దుర్గమప్రదేశంబు** - దుర్గమ = చొరరాని; ప్రదేశంబున్ = చోటును; సంపాదించి = సంపాదించి; **తన్మధ్యంబునంగృష్ణుండు** - తత్ = దాని; మధ్యంబునన్ = నడుమ; కృష్ణుండు = కృష్ణుడు; **సర్వాశ్చర్యకరంబుగనొక్క** -

సర్వ = ఎల్లరకు; ఆశ్చర్య = ఆశ్చర్యమును; కరంబుగన్ = కలిగించెడిదిగ; ఒక్క = ఒక; **నగరంబు** - నగరంబున్ = పట్టణమును; **నిర్మింపుమని** - నిర్మింపుము = కట్టుము; అని = అని; **విశ్వకర్మంబంచిన** - విశ్వకర్మన్ = విశ్వకర్మని; పంచినన్ = నియమింపగా.

10.1-1593-ఆ.| **వరుణపురముకంటె** - వరుణపురము = శ్రద్ధావతీ పట్టణము {వరుణపురము - వరుణదేవుని పట్టణము, శ్రద్ధావతి}; కంటెన్ = కంటె; **వాసవుపురికంటె** - వాసవుపురి = అమరావతీ పట్టణము {వాసవుపురి - వాసవుని (వసువులు (రత్నములు) కల వాని , ఇంద్రుని) పట్టణము, అమరావతి}; కంటెన్ = కంటె; **ధనదు** - ధనదువీటి = అలకాపురీ పట్టణము {ధనదువీటి - ధనదుడు (ధనమును ఇచ్చు వాడు, కుబేరుని) వీటి (పట్టణము) , అలకాపురి}; కంటెన్ = కంటె; **దండధరునినగరికంటె** - దండధరునినగరి = సంయమనీ పట్టణము {దండధరుడు - దండించుటను ధరించిన వాడు , యముడు}; కంటెన్ = కంటె {దండధరునినగరి - యమపురి, సంయమని}; **బ్రహ్మనగరంబుకంటెఁబ్రస్ఫుటముగాఁగనొక్క** - బ్రహ్మనగరంబు = సత్యవతీ పట్టణము {బ్రహ్మనగరంబు - బ్రహ్మదేవుని పట్టణము, సత్యవతి}; కంటెన్ = కంటె; ప్రస్ఫుటము = మిక్కలి ప్రకాశింపైనది; కాగన్ = అగునట్లుగా; ఒక్క = ఒకానొక; **పురముఁజేసె** - పురమున్ = పట్టణమును; చేసె = నిర్మించెను.

10.1-1594-వ.| అందు = దానిలో.

10.1-1595-క.| **ఆకసముతోడిచూలనఁబ్రాకారము** - ఆకసము = ఆకాశము; తోడిచూలు = తోడబుట్టినది; అనన్ = అన్నట్లుగా; ప్రాకారము = కోటగోడ; **పొడవుగలదు** - పొడవున్ = ఎత్తుగా; కలదు = ఉన్నది; పాతాళ = పాతళము అనెడి; **మహాలోకముకంటెను** - మహా = గొప్ప; లోకము = లోకము; కంటెను = కంటె; **లోఁతెంతోకలదా** - లోతు = లోతు; ఎంతో = అధికముగా; కలదు = ఉన్నది; ఆ = ఆ యొక్క; పరిఖ = అగడ్త, కందకము; **యెఱుఁగ** - ఎఱుగను = తెలిసికొనుటకు; **దొరకదొకరికిన్** - దొరకదు = అందదు; ఒకరికిన్ = ఎవరికైనను.

10.1-1596-క.| **కోటయు** - కోటయున్ = కోట; **మిన్నునుదమలోఁబాటికి** - మిన్నున్ = ఆకాశము; తమలోన్ = ఒకదానితోనొకటి; పాటి = సరిపోలుట; కిన్ = కు; **జగడింపనడ్డిపడి** - జగడింపన్ = దెబ్బలాడుకొనుచుండగా; అడ్డిపడి = అడ్డుకొన వెళ్ళి; నిల్చిన = నిలబడినట్టి; వాచాటుల = తీర్పరుల; **రుచిఁదారకములు** - రుచిన్ = విధముగా; తారకలు = నక్షత్రములు; **కూటువలై** - కూటువులు = రాశులుగా; ఐ = అయ్యి; **కోటతుదలఁగొమరారు** - కోట = కోట యొక్క ; తుదలన్ = కొనలందు; కొమరారు = అందగించును; పురిన్ = ఆ పట్టణమునందు.

10.1-1597-శా.| సాధు = చక్కని; ద్వార = గుమ్మములు; కవాట = తలుపులు; కుడ్య = గోడలు; వలభి = వసారాలు, ముందు చూరులు; **స్తంభార్గళాగేహళీ** - స్తంభా = స్తంభములు; అర్గళా = గడియమాను, అడ్డగడియ; గేహళీ = గడపలు; **వీథీవేది** - వీథీ = వీధులు; వేది = అరుగులు; గవాక్ష = కిటికీలు; చత్వర = ముంగిళ్ళు; **సభావేశ్మ** - సభా = సభాస్థలములు

{సభ - అనేకులు కలసి సంభాషణాదులుకైన కూడునది}; వేశ్మ = ఇండ్లు; ప్రఘాణ = కొట్టుగది {ప్రఘాణము - తలవాకిటికి పక్కన ఉండెడి చిన్నగది , కొట్టుగది}; ప్రపా = పానీయశాలలు {ప్రప - చలిపందిరి, పానీయశాలిక}; సౌధాట్టాలక - సౌధ = రాజభవనములు {సౌధము - రాజగృహము, నగరు}; అట్టాలక = అటకల ఇళ్ళు; సాల = చావిడీ, శాల; హర్మ్య = మిద్దెళ్ళు, మేడలు; విశిఖా = రాజమార్గములు; సోపాన = మెట్లు; సంస్థానముల్ = సన్నివేశస్థలములు; శ్రీధుర్యస్థితిఁనొప్పుఁగాంచన - శ్రీ = శోభ; ధుర్య = వహించినట్టి; స్థితిన్ = విధముగా; ఒప్పున్ = చక్కగానున్నవి; కాంచన = బంగారము; మణి = రత్నాలు; స్నిగ్ధంబులై - స్నిగ్ధంబులు = చిక్కగాకలవి; ఐ = అయ్యి; యప్పురిన్ - ఆ = ఆ యొక్క; పురిన్ = పట్టణమునందు.

10.1-1598-క.| కూడిగ్రహంబులుదిరుగఁగ - కూడి = చేరి; గ్రహంబులున్ = సూర్యాది; తిరుగగన్ = తిరుగుచుండగా; మేడల - మేడలన్ = పై అంతస్తుల; తుదనెలవులందు - తుదనెలవులు = డాబాల; అందు = మీద; మెలఁగెడి - మెలగెడి = తిరుగునట్టి; బాలల్ = బాలికలు; క్రీడింపరు = రమింపరు; పురుషులతో - పురుషుల = పెనిమిటుల; తోన్ = తోటి; వ్రీడందద్వేళలందు - వ్రీడన్ = సిగ్గుచేత; తత్ = ఆయా; వేళలన్ = సమయములందు; వినుమా = నమ్ముము; ఆ = ఆ యొక్క; వీటన్ = పట్టణమునందు.

10.1-1599-ఉ.| ఆయత = ఎత్తైన, నిడుపైన; వజ్ర = వజ్రములు; నీలమణి - నీల = ఇంద్రనీలములు; మణి = రత్నములు; హాటక = బంగారముచేత; నిర్మిత = రచింపబడిన; హర్మ్య = మేడలు; సౌధ = రాజభవనముల యొక్క; వాతాయన = కిటకీల; రంధ్ర = రంధ్రములనుండి; నిర్యదసితాభ్ర - నిర్యత్ = వెడలుచున్న; అసిత = నల్లని; అభ్ర = మబ్బులలోని; మహాగరుధూప - మహా = గొప్ప; అగరుధూప = అగరొత్తుల; ధూమముల్ = పొగలను; తోయద = మేఘముల; పంక్తులో = సమూహములేమో; యనుచుఁదుంగమహీరుహ - అనుచున్ = అని; తుంగ = ఎత్తైన; మహీరుహ = వృక్షముల {మహీరుహము - భూమినందు పుట్టునది, చెట్టు}; రమ్యశాఖలంజేయుచునుండుఁదాండవ - రమ్య = మనోహరములైన; శాఖలన్ = కొమ్మలందు; చేయుచున్ = చేయుచూ; ఉండున్ = ఉండును; తాండవ = నాట్యములలోని; విశేషములప్పురి - విశేషముల్ = విశిష్టతలను; ఆ = ఆ యొక్క; పురి = పట్టణపు; కేకి = నెమలి; సంఘముల్ = సమూహములు.

10.1-1600-ఆ.| సరస - సరసన్ = పక్కన; నడచుచుండి = వెళ్ళుచు; సౌధాగ్ర - సౌధ = రాజగృహముల; అగ్ర = మీద; హేమ = బంగారు; కుంభములలోననినుఁడు - కుంభముల = కలశముల; లోనన్ = అందు; ఇనుడు = సూర్యుడు; ప్రతిఫలింపనేర్పరింపలేకనినులు - ప్రతిఫలింపన్ = ప్రతిబింబించగా; ఏర్పరింపన్ = వివరముతెలిసికొన; లేక = లేకపోవుటచేత; ఇనులు = సూర్యులు; పెక్కండ్రంచుఁబ్రజలు - పెక్కండ్రు = అనేకులున్నారు; అంచున్ = అని; ప్రజలు = లోకులు; చూచి = చూసి; చోద్యపడుదురందు - చోద్యపడుదురు = ఆశ్చర్యపోదురు; అందు = ఆ పట్టణమునందు.

10.1-1601-ఉ.| శ్రీరమణీయ - శ్రీ = శోభచేత; రమణీయ = మనోహరములైన; గంధములఁజెన్నువహించుఁ బురీవనంబులం గోరక - గంధములన్ = సువాసనలతో; చెన్ను = అందము; వహించున్ = కలిగి ఉండును; పురీ = ఆ పట్టణపు; వనంబుల్ = ఉద్యానవనములందు; కోరక = మొగ్గలు; జాలక = పసరుమొగ్గలు; స్తబక = పూలగుత్తులు; కుట్మల = విరియబోవు

మొగ్గలు; **పుష్పమరందపూర** - పుష్ప = పువ్వులు; మరంద = మకరందముల; పూర = ప్రవాహములచే; విస్ఫార = ప్రకాశించుచున్న; లతా = తీగలు; ప్రకాండ = చెట్టుమొదళ్ళు; **విటపచ్ఛద** - విటప = కొమ్మలు; ఛద = ఆకుల; **పల్లవవల్లరీ** - పల్లవ = చిగుళ్ళు; వల్లరీ = పూచినలేతకొమ్మలు; శిఫా = ఊడలు; **సారపరాగ** - సార = రసవంతములైన; పరాగ = పుప్పొడి; మూల = దుంపలు; ఫల = పండ్లుతో; సంభృత = నిండుదనముకలిగిన; **వృక్షలతావిశేషముల్** - వృక్ష = చెట్లు; లతా = తీగలు; విశేషముల్ = రకరకములవి.

10.1-1602-క.। **శ్రీకరములు** - శ్రీ = సంపదలను; కరములు = కలిగించునవి; **జనహృదయవశీకరములు** - జన = ప్రజల; హృదయ = మనస్సులను; వశీకరములు = మైమరపించెడివి; **మందపవనశీర్ణమహాంభశ్శీకరములు** - మంద = మెల్లని; పవన = గాలిచేత; శీర్ణ = చెదిరిన; మహా = గొప్ప; అంభః = నీటి; శీకరములు = తుంపరలు కలవి; **హంసవిహంగాకరములు** - హంస = హంసలకు; విహంగ = పక్షులకు; ఆకరములు = ఉనికిపట్లు; నగరి = పట్టణపు; కువలయాబ్జాకరముల్ = సరోవరములు {కువలయాబ్జాకరము - కువలయ (కలువల) అబ్జ (తామరల) కు ఉనికిపట్లు సరస్సులు}.

10.1-1603-క.। **నవకుసుమామోదభరాజవనము** - నవ = మృదువైన; కుసుమ = పూల; ఆమోద = సువాసనలతో; భర = నిండుటచేత; అజవనము = మెల్లనిది; **రతిఖిన్నదేహజస్వేదాంభో** - రతి = మన్మథక్రీడయందు; ఖిన్న = బడలినట్టి; దేహ = శరీరములందు; జ = పుట్టిన; స్వేద = చెమట; అంభః = నీటిని; లవనము = తొలగించునది; **సమధిగతవనము** - సమధిగత = పొందబడిన; వనము = తేమగలది; పవనము = గాలి; **విహరించుఁబౌరభవనములందున్** - విహరించున్ = వీచుచుండును; పౌర = పట్టణములోని; భవనములు = గృహముల; అందున్ = లో.

10.1-1604-క.| బ్రహ్మత్వము = బ్రహ్మపదవికలిగించుటకు; **లఘువగునని** - లఘువు = చులకన; అగున్ = కలుగును; అని = అని; **బ్రహ్మయు** - బ్రహ్మయున్ = బ్రహ్మదేవుడు కూడ; **బిరుదులకువచ్చి** - బిరుదుల్ = పోటీలకు; వచ్చి = వచ్చి; **పట్టఁడుగాకా** - పట్టడు = వహించడు; కాక = లేనిచో; ఆ = ఆ ప్రసిద్ధమైన; **బ్రహ్మాది** - బ్రహ్మ = వేదములు; ఆది = మున్నగు; **కళలఁదత్పురి** - కళలన్ = విద్యలందు; తత్ = ఆ యొక్క; పురి = పట్టణపు; బ్రహ్మజనుల్ = బ్రాహ్మణులు; **బ్రహ్మఁజిక్కుఁపరుపరె** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కున్ = కి; చిక్కు = కలతను; పరుపరె = చెందించరా, చెందింతురు; చర్చన్ = శాస్త్రవిచారములందు.

10.1-1605-క.| **నగరీభూసురకృత** - నగరీ = పట్టణపు; భూసుర = బ్రాహ్మణులచేత; కృత = చేయబడిన; **లసదగణిత** - లసత్ = ప్రకాశించుచున్న; అగణిత = లెక్కపెట్టలేనన్ని; **మఖధూమపిహితమైగాక** - మఖ = యాగముల యొక్క; ధూమ = పొగచేత; పిహితము = కప్పబడినది; ఐ = అగుటచేత; కాక = తప్పించి; మహాగగనము = మహాభూతమైనఆకాశము; **నీలంబగునే** - నీలంబు = నీలము రంగు కలది; అగునే = కాగలదా, కాలేదు; **మిగులఁగ** - మిగులగ = మిక్కలిగ; **బెడగగునె** - బెడగు = అతిశయించినది; అగునె = కాగలదా, కాలేదు; **గ్రహసమృద్ధంబయ్యున్** - గ్రహ = చుక్కలు; సమృద్ధంబు = అధికముగా కలది; అయ్యున్ = అయినప్పటికిని.

10.1-1606-క.| తిరుగరు = తప్పరు; **పలుకర్థులకును** - పలుకు = ఇచ్చినమాటను; అర్థుల్ = కోరినవారి; కున్ = కి; **సురుఁగరు** - సురుగరు = ముఖముచాటేయరు; **ధనమిత్తురితర** - ధనమున్ = ధనములను; ఇత్తురు = ఇచ్చెదరు; ఇతర = అన్య; సుదతీమణులన్ = స్త్రీలను; మరుగరు = మోహించరు; **రణమునఁబిఱిఁదికినరుగరు** - రణమునన్ = యుద్ధమునందు; పిఱిది = వెనుదిరగుట; కిన్ = కు; అరుగరు = వెళ్ళరు; **రాజన్యతనయులా** - రాజన్య = రాచవారి; తనయులు = పిల్లలు; ఆ = ఆ యొక్క; నగరమునన్ = పట్టణమునందు.

10.1-1607-క.| **రత్నాకరమై** - రత్న = రత్నములక; ఆకరము = నిధి; ఐ = అయి ఉండి; జలనిధి = సముద్రము {జలనిధి - నీటికి ఉనికిపట్టు, కడలి}; **రత్నములీనేరదద్ది** - రత్నముల్ = రత్నములను; ఈన్ = ఇచ్చుటకు; నేరదు = చాలదు; అద్ది = అది; రత్నాకరమే = సముద్రమేనా; **రత్నములఁగొనుదురిత్తురు** - రత్నములన్ = నవరత్నములను; కొనుదురు = వెలయిచ్చితీసుకొందురు; ఇత్తురు = అమ్ముదురు; **రత్నాకరజయులు** - రత్నాకర = సముద్రములను; జయలు = జయించువారు; **వైశ్యరత్నములు** - వైశ్య = వ్యాపారులలో; రత్నములు = శ్రేష్ఠులు; పురిన్ = ఆ పట్టణమునందు.

10.1-1608-క.| తుంగంబులు = ఉన్నతమైనవి; **కరహత** - కర = తొండముచేత; హత = కట్టబడిన; **గిరిశృంగంబులు** - గిర = కొండ; శృంగంబులు = శిఖరములుకలవి; **దానజలవశీకృత** - దాన = మద; జల = జలముచేత; వశీకృత = లోబరచుకొనబడిన; **భంగీభృంగంబులు** - భంగీ = అట్టివైన; భృంగంబులు = తుమ్మెదలు కలవి; **శైలాభ** - శైల = పర్వతముల; ఆభ = శోభతో; **సమాంగంబులు** - సమాగమంబులు = సరిపోలునవి; నగరి = పట్టణమునందలి; **మత్తమాతంగంబుల్** - మత్త = మదించిన; మాతంగంబుల్ = ఏనుగులు.

10.1-1609-క.| ప్రియములు = ప్రియమైనవి; **జితపవనమనోరయములు** - జిత = జయింపబడిన; పవన = గాలి యొక్క; మనః = మనస్సు యొక్క; రయములు = వేగములు కలవి; **కృతజయములధిక** - కృత = చేయబడిన; జయములు = విజయములు కలవి; అధిక = మిక్కిలి; **రమణీయగుణాన్వయములు** - రమణీయ = మనోహరమైన; గుణ = సుగుణములు; అన్వయములు = వంశపారంపర్యము కలవి; సవినయములు = చెప్పిన మాటవినునవి; నిర్భయములు = భయములేనివి; **హతరిపుచయములు** - హత = చంపబడిన; రిపు = శత్రువుల; చయములు = సమూహములు కలవి; **పట్టణహయముల్** - పట్టణ = పట్టణములోని; హయముల్ = గుర్రములు.

10.1-1610-క.| పులుల = పెద్దపులుల; **పగిదిఁగంఠీరవముల** - పగిదన్ = వలె; కంఠీరవముల = సింహముల; **క్రియ** - క్రియన్ = వలె; శరభముల = శరభమృగముల {శరభము - సింహములను తినునది, మీద కళ్ళు 8 కాళ్ళు ఉండెడి జంతువు, మీగండ్లమెకము}; **మాడ్కి** - మాడ్కిన్ = వలె; ముదిత = సంతోషించిన; మదేభంబుల = మదపుటేనుగుల; **తెఱఁగున** - తెఱగున = వలె; **నానావిధ** - నానా = పెక్కు; విధ = రకములైన; **కలహమహోద్భటులు** - కలహ = యుద్ధములందు; మహా = గొప్ప; ఉద్భటులు = దిట్టదనము వారు; **భటులుగలరా** - భటులు = సైనికులు; కలరు = ఉన్నారు; ఆ = ఆ యొక్క; వీటన్ = పట్టణమునందు.

10.1-1611-క.| ఆ = ఆ యొక్క; **వీటనుండువారికి** - వీటన్ = పట్టణములో; ఉండు = నివసించెడి; వారి = వారల; కిన్ = కు; **భావింపఁగ** - భావింపగన్ = తలచుటకు కూడ; లేవు = లేవు; **క్షుత్పిపాసాదులు** - క్షుత్ = ఆకలి బాధలు; పిపాస = దప్పిక బాధలు; ఆదులు = మున్నగునవి; **తద్గోవింద** - తత్ = ఆ ప్రసిద్ధుడైన; గోవింద = కృష్ణుని; **కృపావశమున** - కృపా = దయ యొక్క ; వశమునన్ = విశేషమువలన; **దేవప్రతిమానులగుచు** - దేవ = దేవతలతో; ప్రతిమానులు = సరితూగువారు; అగుచున్ = అవుతూ; **దీపింతురిలన్** - దీపింతురు = ప్రకాశించెదరు; ఇలన్ = భూమిమీద.

10.1-1612-సీ.| ఆసక్తి = ఇష్టము; **కృష్ణముఖావలోకనమంద** - కృష్ణ = శ్రీకృష్ణుని; ముఖ = ముఖమును; అవలోకనము = చూచుట; అంద = అందుమాత్రమే; **హరిపాదసేవనమంద** - హరి = శ్రీకృష్ణుని; పాద = పాదములను; సేవనము = కొలచుట; అంద = అందుమాత్రమే; చింత = స్మరించుకొనుట; వెఱపు = భయము; **నారాయణవిముఖ** - నారాయణ = శ్రీకృష్ణుని; విముఖ = వ్యతిరేకములైన; **కార్యములంద** - కార్యములు = పనులు; అంద = అందుమాత్రమే; పారవశ్యము = పరవశించుట; **విష్ణుభక్తి** - విష్ణు = శ్రీకృష్ణుని; భక్తి = భక్తి; **యంద** - అంద = అందుమాత్రమే; **బాష్పనిర్గతి** - బాష్ప = కన్నీళ్ళు; నిర్గతి = కార్చుట; **చక్రిపద్యసంస్తుతులంద** - చక్రి = శ్రీకృష్ణుని; పద్య = పద్యములు; సంస్తుతులు = స్తోత్రములు; అంద = అందుమాత్రమే; పక్షపాతము = మొగ్గుచూపుట; **శార్ఙ్గిభక్తులంద** - శార్ఙ్గి = శ్రీకృష్ణుని {శార్ఙ్గి - శార్ఙ్గము అను విల్లు కలవాడు, విష్ణువు}; భక్తులు = భక్తులు; అంద = అందుమాత్రమే; లేమి = లేకపోవులు; **గోవిందాన్యలీలాచరణమంద** - గోవింద = శ్రీకృష్ణునికంటె; అన్య = ఇతరమైనవారి; లీలా = లీలలను; ఆచరణము = నడపుట; అంద = అందుమాత్రమే; శ్రమము = శ్రమించుటలు; గోవింద = శ్రీకృష్ణుని; **పూజనములంద** - పూజనములు = పూజించుటలు; అంద = అందుమాత్రమే.

10.1-1612.1-తే.| బంధమన్యుత = శిక్షవలెనుండుటలు; **పరదుష్టపథములంద** - పర = ఇతరుల; దుష్ట = చెడ్డ; పథములు = మతములు; అంద = అందుమాత్రమే; జ్వరము = పరితాపము; **మాధవవిరహిత** - మాధవ = శ్రీకృష్ణుని; విరహిత = ఎడబాసిన; **క్షణములంద** - క్షణములు = వేళల; అంద = అందుమాత్రమే; **మత్సరములీశు** - మత్సరము = చలములు; ఈశు = కృష్ణుని; **కైంకర్యమతములంద** - కైంకర్య = కొలచుటలందలి; మతములు = పద్ధతులు; అంద = అందుమాత్రమే; నరవరోత్తమ = మహారాజా {నరవరోత్తముడు - నరవరుల (రాజుల)ల ఉత్తముడు , మహారాజు}; **వినుము** - వినుము = శ్రద్ధగావిను; **తన్నాగరులకు** - తత్ = ఆ యొక్క; నాగరుల్ = పట్టణమునందువారి; కున్ = కి.

10.1-1613-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **హరికింబారిజాత** - హరి = కృష్ణుని; కిన్ = కి; పారిజాత = కల్ప; మహీజంబును = వృక్షమును; సుధర్మ = సుధర్మ; **యనియెడి** - అనియెడి = అనెడి; **దేవసభను** - దేవ = దివ్యమైన; సభను = సభాగృహమును; **దేవేంద్రుండిచ్చెఁగర్ణైకదేశంబుల** - దేవేంద్రుండు = ఇంద్రుడు; ఇచ్చెన్ = ఇచ్చెను; కర్ణ = చెవులు; ఏక = ఒకే ఒక్క; దేశంబులన్ = చోటులందే; **నలుపుగలిగి** - నలుపు = నలుపురంగు; కలిగి = ఉండి; **మనోజవంబులును** - మనః = మనస్సు వంటి; జవంబులును = వేగములు కలిగినవి; **శుక్లవర్ణంబులునైన** - శుక్ల = తెల్లటి; వర్ణంబులున్ = రంగు కలవి; ఐన = అయినట్టి; **తురంగంబుల** - తురంగంబులన్ = గుర్రములను; **వరుణుండొసంగె** - వరుణుండు =

వరుణదేవుడు; ఒసంగెన్ = ఇచ్చెను; మత్య = మత్యము; కూర్మ = కూర్మము; పద్మ = పద్మము; మహాపద్మ = మహాపద్మము; శంఖ = శంఖము; ముకుంద = ముకుందము; కచ్ఛప = కచ్ఛపము; నీలంబులనునెనిమిది - నీలంబున్ = నీలములు; అను = అనెడి; ఎనిమిది = ఎనిమిది (8); నిధులఁగుబేరుండు - నిధులన్ = నిధులను {నిధులు - ఎనిమిది చెప్పబడినవి ( 1మత్య 2కూర్మ3పద్మ 4మహాపద్మ 5శంఖము 6ముకుందము 7కచ్ఛపము 8నీలము) మరియొక విధమున నవనిధులు అని చెప్పెదరు ( 1పద్మము 2మహాపద్మము 3శంఖము 4మకరము (చేప) 5కచ్ఛపము 6ముకుందము 7కుందము (పంది) 8నీలము 9వరము)}; కుబేరుండు = కుబేరుడు; సమర్పించె - సమర్పించెన్ = ఇచ్చెను; నిజాధికారశుద్ధికొఱకుఁదక్కిన - నిజ = తమతమ; అధికార = అధికారముల; శుద్ధి = స్థిరత్వముల; కొఱకున్ = కోసము; తక్కిన = మిగిలిన; లోకపాలకులునుదొల్లి - లోకపాలకులును = దిక్పాలకులు; తొల్లి = మునుపు; తమకు - తమ = వారి; కున్ = కి; భగవత్కరుణాకటాక్షవీక్షణంబుల - భగవత్ = పరమేశ్వరుని; కరుణా = దయగల; కటాక్ష = దృష్టితో; వీక్షణంబులన్ = చూచుటచేత; సంభవించిన = కలిగిన; సర్వసంపదల - సర్వ = సమస్తమైన; సంపదలన్ = సంపదలను; మరలనతిభక్తితో - మరల = తిరిగి; అతి = మిక్కిలి; భక్తి = భక్తి; తోన్ = తోటి; సమర్పించిరివ్విధంబున - సమర్పించిరి = ఇచ్చితిరి; ఈ = ఇట్టి; విధమున = విధముగా.

10.1-1614-క.| దర్పించి = విజృంభించి; చేసి = నిర్మించి; పురము - పురమున్ = పట్టణమును; సమర్పించెను = ఇచ్చెను; విశ్వకర్మ = విశ్వకర్మ అను దేవశిల్పి; మంగళగుణ - మంగళ = శుభప్రదమైన; గుణ = సుగుణములచేత; సంతర్పితగహ్వరికిని - సంతర్పిత = తృప్తింపొందింపబడినట్టి; గహ్వరి = భూదేవి కలవాని; కిని = కి; గురుదర్పిత - గురు = మిక్కలి, గురువునకు; దర్పిత = ఉప్పొంగెడి; దుఃఖప్రవాహతరికిన్ - దుఃఖ = దుఃఖపు; ప్రవాహ = వెల్లువను; తరి = దాటించెడివాని; కిన్ = కి; హరికిన్ - హరి = కృష్ణుని; కిన్ = కి.

10.1-1615-వ.| ఇట్లు = ఇలా; విశ్వకర్మ = విశ్వకర్మను దేవశిల్పిచే; నిర్మితంబైన - నిర్మితంబు = కట్టబడినది; ఐన = అయిన; ద్వారకానగరంబునకు - ద్వారకా = ద్వారక అనెడి ; నగరంబున్ = పట్టణమున; కున్ = కు; నిజయోగప్రభావంబున - నిజ = తన యొక్క ; యోగ = యోగమాయా; ప్రభావంబునన్ = మహిమచేత; మథురాపురజనులనందఱంజేర్చి - మథురా = మథుర అనెడి; పుర = పట్టణములోని; జనుల్ = ప్రజలను; అందఱన్ = అందరిని; చేర్చి = తరలించి; బలభద్రునకెఱింగించి - బలభద్రుని = బలరాముని; కిన్ = కి; ఎఱింగించి = తెలిపి; తదనుమతంబున - తత్ = ఆయన; అనుమతంబున = అంగీకారముతో; నందనవనంబు - నందనవనంబున్ = నందనవనమునుండి {నందనవనము - ఇంద్రుని ఉద్యానవనము}; నిర్గమించు = వెడలెడి; పూర్వదిగ్గజంబు = ఐరావతము {పూర్వదిగ్గజము - తూర్పు దిక్కునందలి ఏనుగు , ఐరావతము}; పెంపున - పెంపునన్ = వలె; మేరుగిరిగహ్వరంబు - మేరుగిరి = మేరుపర్వతము; గహ్వరంబున్ = గుహనుండి; వెలువడు = బయటకొచ్చెడి; కంఠీరవంబు = సింహము {కంఠీరవము - కంఠమున ధ్వని కలది , సింహము}; తెఱంగున - తెఱంగునన్ = వలె; హరిహయదిగంతరాళంబుననుదయించునంధకారపరిపంథికైవడి - హరిహయదిక్ = తూర్పుదిక్కు {హరిహయదిక్కు - ఇంద్రుని యొక్క దిక్కు , తూర్పు}; అంతరాళంబునన్ = మధ్యనుండి; అంధకారపరిపంథి = సూర్యుని {అంధకారపరిపంథి -

చీకటికి శత్రువు , సూర్యుడు}; కైవడిన్ = వలె; మథురానగరంబు - మథురా = మథుర అనెడి ; నగరంబున్ = పట్టణమునుండి; వెలువడి = బయటకొచ్చి; నిరాయుధుండై - నిరాయుధుండు = ఆయుధములేనివాడు; ఐ = అయ్యి; యెదుర - ఎదురన్ = ఎదురుగా; వచ్చుచున్న = వస్తున్నట్టి; హరింగని - హరిన్ = కృష్ణుని; కని = చూసి.

10.1-1616-మ.| కరిసంఘంబులు - కరి = ఏనుగుల; సంఘంబులు = సమూహములు; లేవు = రాలేదు; రావు = రాలేదు; తురగౌఘంబుల్ - తురగ = గుర్రముల; ఓఘంబుల్ = సమూహములు; రథ = రథముల; వ్రాతముల్ = సమూహములు; పరిసర్పింపవు = చుట్టిరాలేదు; రారు = రాలేదు; శూరులు = సైనికులు; ధనుర్బాణాసి - ధనుస్ = విల్లు; బాణ = బాణములు; అసి = కత్తి; ముఖ్యాయుధోత్కరముంబట్టఁడు - ముఖ్య = మున్నగు; ఆయుధ = ఆయుధముల; ఉత్కరమున్ = సమూహమును; పట్టడు = ధరించలేదు; శక్రచాపయుత - శక్రచాప = ఇంద్రధనుస్సుతో; యుత = కూడిన; మేఘస్ఫూర్తితో - మేఘ = మేఘము యొక్క; స్ఫూర్తి = ప్రకాశము; తోన్ = తోటి; మాలికాధరుఁడొక్కండదె - మాలికా = పూలదండలను; ధరుండు = ధరించినవాడు; ఒక్కండు = ఒకానొకడు; అదె = అదిగో; నిర్గమించె - నిర్గమించెన్ = వెలువడెను; నగరద్వారంబునంగంటిరే - నగర = పట్టణపు కోట; ద్వారంబునన్ = గుమ్మమునుండి; కంటిరే = చూసారా.

10.1-1617-శా.| ఎన్నేనయ్యె - ఎన్నేని = ఎన్ని; అయ్యెన్ = అయినవి; దినంబులీ - దినంబులు = రోజులు; ఈ = ఈ యొక్క; నగరిపై - నగరి = పట్టణము; పై = మీదికి; నేనుండి - నేను = నేను; ఉండి = ఉండి; పోరాటకున్ - పోరాట = దాడిచేయుట; కున్ = కు; మున్నెవ్వండును - మున్ను = ఇంతకు మునుపు; ఎవ్వండును = ఎవడు కూడ; రాఁడు - రాడు = రాలేదు; వీఁడొకఁడు - వీడు = ఇతను; ఒకడు = ఒక్కడే; నిర్ముక్తాయుధుండేగుదెంచెన్నన్నొర్వఁగనో - నిర్ముక్త = విడువబడిన; ఆయుధుండు = ఆయుధములు కలవాడు; ఏగుదెంచెన్ = వచ్చెను; నన్ = నన్ను; ఓర్వగన్ = తట్టుకొనుటకనా; ప్రియోక్తులకునో - ప్రియోక్తుల్ = సంధియత్నమాటల; కునో = కోసమా; శ్రీఁగోరియో - శ్రీన్ = సంపదలను; కోరియో = ఆశించియా; చూడుఁడంచున్నాత్మీయ - చూడుండు = చూడండి; అంచున్ = అని; ఆత్మీయ = తన యొక్క; జనంబుతోడ - జనంబు = పరివారము; తోడన్ = తోటి; యవనేశుండిట్లు - యవన = అరేబియాజాతీయుడైన; ఈశుండు = ఏలిక; ఇట్లు = ఈ విధముగ; తర్కింపఁగన్ - తర్కింపన్ = విచారించుచుండగా.

10.1-1618-క.| విభులగు - విభులు = ప్రభువులు; అగు = ఐన; బ్రహ్మప్రముఖులకభిముఖుఁడై - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ప్రముఖుల్ = మొదలగువారి; కిన్ = కి; అభిముఖుడు = ఎదుటబడినవాడు; ఐ = అయ్యి; నడవకుండునట్టి = మెలగకుండెడి; గుణాఢ్యుండిభరాజగమనమొప్పఁగనభిముఖుఁడై - గుణ = సుగుణములచేత; ఆఢ్యుండు = అధికముగా కలవాడు; ఇభ = ఏనుగు; రాజ = శ్రేష్ఠము యొక్క; గమనము = నడకవలె; ఒప్పగన్ = చక్కగానుండగా; అభిముఖుడు = ఎదురుగావచ్చువాడు; ఐ = అయ్యి; నడిచెఁగాలయవనునకధిపా - నడచెన్ = వచ్చెను; కాల = కాల అనెడి; యవనున్ = అరబ్బుదేశపువాని; కున్ = కు; అధిపా = రాజా.

10.1-1619-వ.| ఆ = ఆ యొక్క ; సమయంబునయ్యాదవేంద్రునినేర్పడంజూచి - సమయంబునన్ = వేళ; ఆ = ఆ ప్రసిద్ధుడైన; యాదవేంద్రునిన్ = కృష్ణుని {యాదవేంద్రుడు - యాదవుల ప్రభువు, కృష్ణుడు}; ఏర్పడన్ = నిదానించి; చూచి = చూసి.

10.1-1620-మ.| వనజాతాక్షుఁడు - వనజాతాక్షుడు = పద్మాక్షుడు; సింహమధ్యుఁడు - సింహ = సింహమువంటి; మధ్యుడు = నడుముగలవాడు; రమావక్షుండు - రమా = లక్ష్మి; వక్షుండు = వక్షస్థలమున కలవాడు; శ్రీవత్సలాంఛనుఁడంభోధరదేహుఁడిందుముఖుఁడంచద్దీర్ఘబాహుండు - శ్రీవత్స = శ్రీవత్సము అనెడి; లాంఛనుండు = పుట్టుమచ్చ కలవాడు; అంభోధర = మేఘము వంటి; దేహుండు = దేహము కలవాడు; ఇందు = చంద్రుని వంటి; ముఖుడు = ముఖము కలవాడు; అంచత్ = చక్కటి; దీర్ఘ = నిడుపాటి; బాహుండు = చేతులు కలవాడు; సద్వనమాలాంగద - సత్ = మంచి; వనమాల = ఆకులు పూలుకట్టినదండ; అంగద = భుజకీర్తులు; హార = ముత్యాలహారములు; కంకణ = చేతికడియములు; సముద్యత్కుండలుండీతఁడా - సమ = మిక్కిలి; ఉద్యత్ = మెరుపుగర; కుండలుండు = కర్ణాభరణములుగలవాడు; ఈతడు = ఇతనే; ఆ = ఆ ప్రసిద్ధుడైన; ముని = ముని, నారదుడు; సూచించిన = చెప్పిన; వీరుఁడౌననుచునమ్మూఢుండు - వీరుడు = వీరపురుషుడు; అనుచున్ = అని; ఆ = ఆ; మూఢుండు = తెలివితక్కువవాడు; గాఢోద్ధతిన్ - గాఢ = అధికమైన; ఉద్ధతిన్ = అహంకారముతో.

10.1-1621-సీ.| చటుల = భయంకరమైన; వాలాభీల - వాల = తోకవలె; ఆభీల = భీకరమైనట్టి; సైంహికేయుని = రాహువు; భంగి - భంగిన్ = వలె; లాలితేతర - లాలిత = మనోజ్ఞమైనది; ఇతర = కానట్టి; జటాలతికదూలఁబ్రళయావసర - జటాలతిక = పిలక; తూలన్ = తూగుతుండగా; ప్రళయ = ప్రళయపు; అవసర = కాలమునందలి; బృహద్భానుహేతిద్యుతిఁబరుషారుణ - బృహత్ = పెద్ద; భాను = సూర్యకిరణముల; హేతి = మంటలవంటి; ద్యుతిన్ = ప్రకాశముతో; పరుష = బిరుసైన; అరుణ = ఎఱ్ఱని; శ్మశ్రుపటలి - శ్మశ్రు = మీసముల; పటలి = సమూహము; ప్రేలఁగాదంబినీఛన్న - ప్రేలన్ = వేళ్ళాడుతుండగా; కాదంబనీ = మేఘములపంక్తిచే; ఛన్న = కప్పబడిన; కాంచనగిరి = మేరుపర్వతము; భాతిఁగవచసంవృత - భాతిన్ = వలె; కవచ = కవచముచే; సంవృత = కప్పబడిన; దీర్ఘకాయమమర - దీర్ఘ = ఉన్నతమైన; కాయము = శరీరము; అమరన్ = ఉండగా; వల్మీకసుప్త - వల్మీక = పుట్టలో; సుప్త = నిద్రిస్తున్న; దుర్వారాహి - దుర్వార = అడ్డగింపరాని; అహి = పాము; కైవడిఁగోశంబులో - కైవడిన్ = వలె; కోశంబు = ఒర; లోన్ = లోపల; వాలు = కత్తి; కొమరుమిగులనార్చి - కొమరుమిగులన్ = అందము అతిశయించగా; అర్చి = బిగ్గరగా అరచి.

10.1-1621.1-ఆ.| పేర్చి = అతిశయించి; మించి = మీరి; యశ్వంబుఁగదలించి - అశ్వంబున్ = గుర్రమును; కదలించి = బయలుదేరదీసి; కమలసంభావది - కమలసంభవ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగు; ఘనులకైనఁబట్టరాని - ఘనుల్ = గొప్పవారి; కైనన్ = కి అయినను; పట్టరాని = పట్టశక్యముకాని; ప్రోడఁబట్టెదనని - ప్రోడన్ = శక్తిమంతుని; పట్టెదను = పట్టుకొనెదను; అని = అని; జగదవనుఁబట్టఁగదిసె - జగదవనున్ = లోకరక్షకుని, కృష్ణుని; పట్టన్ = పట్టుకొనుటకు; కదియెన్ = సమీపించెను; యవనుఁడధిప - యవనుడు = యవనుడు; అధిప = రాజా.

10.1-1622-క.| **ఇటుదన్నుఁబట్టవచ్చినఁబటుతర** - ఇటు = ఈ విధముగ; తన్నున్ = అతనిని; పట్టన్ = పట్టుకొనుటకు; వచ్చినన్ = రాగా; పటుతర = మిక్కిలి అధికమైన {పటువు - పటుతరము - పటుతమము}; **జవరేఖ** - జవ = వేగపు; రేఖ = రీతి; మెఱసి = ప్రకాశించి; **పట్టుబడక** - పట్టుబడకన్ = దొరకకుండ; **దిక్తటములదుర** - దిక్తటములు = దిగంతములు; అదురన్ = అదిరిపోవునట్లుగా; హరి = కృష్ణుడు; **పాఱెంజటులగతిన్** - పాఱెన్ = పరుగెత్తెను; చటుల = తీవ్రమైన; గతిన్ = వేగముగపోవుటచే; **వాఁడుదోడఁజనుదేరంగన్** - వాడు = అతను; తోడన్ = కూడా, వెంట; చనుదేరన్ = వచ్చుచుండగా.

10.1-1623-వ.| అప్పుడు = ఆ సమయమునందు ; **కాలయవనుండిట్లనియె** - కాలయవనుండు = కాలయవనుడు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను.

10.1-1624-మ.| **యదువంశోత్తమ** - యదు = యాదవ; వంశ = వంశమునందలి; ఉత్తమ = శ్రేష్ఠుడా; పోకుపోకు = పారిపోకుము; **రణమీనర్హంబు** - రణమున్ = యుద్ధము; ఈన్ = నీతోచేయనిచ్చుటకు; అర్హంబు = తగినవాడనే; **కంసాదులంగదనక్షోణి** - కంస = కంసుడు; ఆదులన్ = మున్నగువారిని; కదనక్షోణిన్ = యుద్ధభూమిలో; **జయించితీవని** - జయించితి = గెలిచావు; ఈవు = నీవు; అని = అని; **సమిత్కామంబునన్** - సమిత్ = మిక్కలి; కామంబునన్ = కోరికతో; వచ్చితిన్ = వచ్చాను; **విదితఖ్యాతులు** - విదిత = ప్రసిద్ధమైన; ఖ్యాతులు = కీర్తులు; **వీటిపోవనరికిన్** - వీటిపోవన్ = నష్టపోవునట్లుగా; అరికిన్ = శత్రువునకు; వెన్నిచ్చి = వీపుచూపి; **యిబ్భంగినేగుదురే** - ఇబ్భంగిన్ = ఈ విధముగ ; ఏగుదురే = పారిపోదురా; రాజులు = క్షత్రియులు; **రాజమాత్రుఁడవె** - రాజమాత్రుండవే = సామాన్యరాజువా నీవు; వైగుణ్యంబు = అపకీర్తి, గుణహీనత; **వచ్చెంజుమీ** - వచ్చెన్ = వస్తుంది; చుమీ = సుమా.

10.1-1625-మ.| బలిమిన్ = బలవంతముగా; మాధవ = కృష్ణా; నేడు = ఇవాళ; నిన్ను = నిన్ను; **భువనప్రఖ్యాతిగాఁబట్టుదున్** - భువన = లోక; ప్రఖ్యాతి = ప్రసిద్ధము; కాన్ = అగునట్లు; పట్టుదున్ = పట్టుకొనెదను; **జలముల్దొచ్చిన** - జలముల్ = నీటిలో; చొచ్చినన్ = (మత్స్యముపై) మునిగిన; **భూమిక్రిందఁజనినన్** - భూమి = భూమి; క్రిందన్ = కిందికి వెళ్ళి; చనినన్ = (కూర్మముపై) దూరిన; **శైలంబుపైనెక్కినన్** - శైలంబున్ = కొండలు; పైన్ = మీదికి; ఎక్కినన్ = (వరాహుడపై) ఎక్కినను; **బలిదండన్** - బలి = బలిచక్రవర్తి; దండన్ = సహాయముచేత; విలసించినన్ = (వామనుడపై)విలసిల్లిన; **వికృతరూపంబుంబ్రవేశించినన్** - వికృత = వికారమైన; రూపంబున్ = (నరసింహ) వేషమును; ప్రవేశించినన్ = ధరించినను; **జలధిందాఁటిననగ్రజన్మహాలికాశ్వాటాకృతుల్** - జలధిన్ = సముద్రమును; దాటినన్ = (రాముడపై) దాటినను; అగ్రజన్మ = బ్రాహ్మణ (పరశురామ); హాలిక = దున్నేవాని (బలరామ); అశ్వాట = గుర్రంరౌతు (కల్కి); ఆకృతుల్ = వేషములను(అవతారాలు); **దాల్చినన్** - తాల్చిననన్ = ధరించినను.

10.1-1626-వ.| **అదియునుంగాక** - అదియునన్ = అంతే; కాక = కాకుండ.

10.1-1627-మ.| శరముల్ = బాణములేవీ; దూఱవు = నాటుకొనలేదు; మద్ధనుర్గుణలతాశబ్దంబులేతేరవీ - మత్ = నా యొక్క; ధనుః = వింటి; గుణ = నారి, అల్లెతాడు; శబ్దంబులు = ధ్వనులేవీ; ఏతేరవు = రానేలేదు; ఈ = ఈ యొక్క; హరిరింఖోద్ధతి - హరి = గుర్రము; రింఖా = డెక్కల, గిట్టల; ఉద్ధతిన్ = విజృంభణమువలని; ధూళిగప్పదకటా - ధూళిన్ = దుమ్మైనా; కప్పదు = ఆవరించలేదు; అకటా = అయ్యో; హాస్యుండపై - హాస్యుండవు = ఎగతాళిచేయబడెడివాడవు; ఐ = అయ్యి; పాఱెదుర్వరపైనే - పాఱెదున్ = పారిపోతున్నావు; ఉర్వార = భూమి; పైన్ = మీద; ఏ = ఏ; క్రియఁబోరితో - క్రియన్ = విధముగా; పోరితో = యుద్ధముచేసితివో; కదిసి = చేరి; మున్ = ఇంతకుముందు; వాతాశితోఁగేశితోఁగరితో - వాతాశి = అఘాసురుని {వాతాశి - వాయుభక్షకుడు, సర్పము, అఘాసురుడు}; తోన్ = తోటి; కేశి = కేశిఅను ఘోటకాసురుని {కేశి - కంసుని వద్ద ఉన్న కేశి అను పేరు గల గుర్రము రూపు రాక్షసుడు}; తోన్ = తోటి; కరి = కువలయాపీడము {కువలయాపీడము - కువలయ (భూమండలమునకు) పీడము (పీడగానున్నది), కంసుని వద్ద ఏనుగు}; తోన్ = తోటి; మల్లురతో - మల్లుర = చాణూర ముష్టికులాదుల {చాణూర ముష్టికాదులు - కంసుని వద్ద మల్లరు}; తోన్ = తోటి; జరాతనయుతోఁగంసావనీనాథుతోన్ - జరాతనయు = జరాసంధుని {జరాతనయుడు - జర అను రాక్షసి చేత పుట్టినప్పుడు 2 ఖండములుగ నున్న దేహము కలుపుటచేత బతికిన వాడు, మగధదేశాధీశుడు, జరాసంధుడు}; తోన్ = తోటి; కంస = కంసుడు అను; అవనీనాథు = రాజు {అవనీనాథుడు - అవని (రాజ్యమున)కు నాథుడు, రాజు}; తోన్ = తోటి.

10.1-1628-వ.| అని = అని; పలుకుచుఁగాలయవనుండు - పలుకుచున్ = చెప్పుతు; కాలయవనుండు = కాలయవనుడు; వెంటనరుగుదేర - వెంటన్ = వెంటపడి; అరుగుదేర = వస్తుండగా; సరకుచేయక = లక్ష్యపెట్టకుండ; మందహాసంబు = చిరునవ్వు; ముఖారవిందంబునకు - ముఖ = ముఖము అను; అరవిందంబున్ = పద్మమున; కున్ = కు; సౌందర్యంబునొసంగ - సౌందర్యంబున్ = అందమును; ఒసంగన్ = కలిగించుచుండగా; వేగిరపడకు - వేగిర = తొందర; పడకు = పడ వద్దు; రమ్మురమ్మనుచు - రమ్మురమ్ము = వచ్చెయ్యి; అనుచున్ = అని చెప్పుతు; హరియును = కృష్ణుడు.

10.1-1629-సీ.| అదె = అదిగో; యిదె - ఇదె = ఇదిగో; లోఁబడెనని - లోబడెన్ = చిక్కెను; అని = అని; పట్టవచ్చినఁగుప్పించి - పట్టన్ = పట్టుకొనుటకు; వచ్చినన్ = రాగా; కుప్పించి = గెంతి; లంఘించుఁగొంతదడవు - లంఘించున్ = దాటును; కొంత = కొంత; తడవు = సేపు; పట్టరాదీతని - పట్టరాదు = పట్టుకొనశక్యముగాదు; ఈతని = ఇతని యొక్క; పరువగ్గలంబని - పరువు = పరుగు; అగ్గలంబు = అధికమైనది; అని = అని; భావింపఁదన - భావింపన్ = తలచినచో; తన = అతని; సమీపమున - సమీపమునన్ = దగ్గరలోనే; నిలుచునడరి - నిలుచున్ = ఆగును; అడరి = విజృంభించి; పార్శ్వంబునకడ్డంబు - పార్శ్వంబున్ = పక్కలకి; కున్ = కు; అడ్డంబున్ = అడ్డముగా; వచ్చినఁగేడించి - వచ్చినన్ = వచ్చినచో; కేడించి = తప్పుకొని; యిట్టట్టుగికురుపెట్టు - ఇట్టట్టు = ఇటు నటు; కికురుపెట్టు = వంచించిపోవును; వల్మీక = పుట్టలు; తరు = చెట్లు; సరోవరములడ్డంబైన - సరోవరములు = చెట్లు; అడ్డంబున్ =

అడ్డముగావచ్చుట; ఐనన్ = జరిగినచో; సవ్యాపసవ్య - సవ్య = కుడి; అపసవ్య = ఎడమలకు; సంచరతఃజూపుఃబల్లముల - సంచరతన్ = తిరుగుటను; చూపున్ = కనబరచును; పల్లములన్ = గోతులలో.

10.1-1629.1-తే.| డాఁగు - డాగు = దాగుకొనును; దిబ్బల = గుట్టల మీదకి; బయలుపడును = కనబడును; నీడలకుఁబోవునిరవుల - నీడల్ = నీడలలోని; కున్ = కి; పోవున్ = వెళ్ళును; ఇరువుల = చాటుప్రదేశములందు; నిగిడి = నిక్కి; తాఁఱు - తాఱున్ = మరగుపడును; నన్నుఁబట్టిన - నన్నున్ = నన్ను; పట్టినన్ = పట్టుకొనినచో; నీవు = నీవు; మానవుఁడవనుచు - మానవుడవు = అభిమానము కలవాడవు; అనుచున్ = అని పలుకుచు; యవనుఁడెగువంగ - యవనుడు = కాలయవనుడు; ఎగువంగన్ = తరుముచుండగా; బహుజగదవనుఁడధిప - బహుజగదవనుడు = కృష్ణుడు {బహుజగదవనుడు - అనేక లోకములను రక్షించువాడు, విష్ణువు}; అధిప = రాజా.

10.1-1630-వ.| మఱియును = ఇంకను.

10.1-1631-సీ.| సకల = సమస్తమైన; భూతవ్రాతసంవాసుఁడయ్యును - భూత = స్థావరజంగమజీవుల; వ్రాత = సమూహములకు; సంవాసుడు = ఉనికిపట్టయినవాడు; అయ్యును = అయినప్పటికి; వనములు = అడవులను; నగములు - నగములున్ = కొండలను; వరుస - వరుసన్ = క్రమముగా; దాఁటు - దాటున్ = దాటును; లోకోన్నతుండును = లోకముకంటెఅధికుడు {లోకోన్నతుడు - అణోరణీయాన్మహతో మహీయాన్ (శ్రుతి) కనుక లోకముకంటె ఉన్నతుడు సూక్ష్ముడు , విష్ణువు}; లోకచక్షుఁడునయ్యు - లోకచక్షుడు = జగత్తంతనుచూచువాడు; అయ్యున్ = అయినప్పటికి; మాటిమాటికి = అస్తమాను; నిక్కి = నిగిడి; మగిడి = వెనుదిరిగి; చూచుఁబక్షవిపక్ష - చూచున్ = చూస్తుండెను; పక్ష = స్వపక్షమువారు; విపక్ష = విపక్షమువారు వంటి; సంబంధశూన్యుండయ్యుఁదనుఁ - సంబంధ = సంబంధములు; శూన్యుండు = లేనివాడు; అయ్యున్ = అయినప్పటికి; తనున్ = అతనిని; విపక్షుఁడు - విపక్షుడు = శత్రువు; వెంటఁదగుల - వెంటదగులన్ = వెంటపడగా; నిగుడు - నిగుడున్ = పారిపోవును; విజయాపజయభావ - విజయ = గెలుపు; అపజయ = ఓటములు వంటి; భావ = భావములు; విరహితుండయ్యుఁదానపజయంబునుజెందినట్లు - విరహితుండ = లేనవాడు; అయ్యున్ = అయినప్పటికి; తాన్ = అతను; అపజయంబునున్ = ఓటమి; చెందినట్లు = పొందినవిధముగ; చేయునభయ - చేయున్ = చేయును; అభయ = భయములేకపోవుట.

10.1-1631.1-ఆ.| భయ = భయము ఉండుట; విహీనుఁడయ్యు - విహీనుడు = లేనివాడు; అయ్యున్ = అయినప్పటికి; భీతుని = భెదిరిపోయినవాని; మాడ్కిఁగానఁబడును - మాడ్కిన్ = వలె; కానబడును = కనిపించును; సర్వకాలరూపుఁడయ్యుఁగాలచకితుఁడైన - సర్వకాల = సమస్తమైన కాలములు {సర్వకాలములు - నిమేషమాది మహాప్రళయాంతము వరకు కల సమస్తమైన కాలములు , సమస్తమైన కాలములు }; రూపుడు = తనరూపమే ఐనవాడు; అయ్యున్ = అయినప్పటికి; కాలచకితుడు = కాలముచేత వెరచువాడు {కాలచకితుడు - కాల ప్రభావమున కలుగు మరణాదులకు భయపడువాడు, కాలముచేత వెరచువాడు}; ఐన = అయిన; కైవడి - కైవడిన్ = విధముగా; వనమాలి =

కృష్ణుడు {వనమాలి - వనమాలలు ధరించువాడు, కృష్ణుడు}; **పఱచు** - పఱచున్ = పరుగెట్టును; **వెఱపుమాలి** - వెఱపు = భయము; మాలి = లేనివాడయ్యి; **యధిప** - అధిప = రాజా.

10.1-1632-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

10.1-1633-క.| దారిత = భేదింపబడిన; **శాత్రవభవనునపార** - శాత్రవ = శత్రువుల యొక్క; భవనునన్ = భవనములు కలవానిని; అపార = అమితమైన; **మహావేగవిజితపవనున్** - మహా = గొప్ప; వేగ = వేగముతో; విజిత = గెలువబడిన; పవనున్ = వాయువు కలవానిని; యవనున్ = కాలయవనుని; **దూరఃముగొనిచని** - దూరమున్ = మిక్కిలిదూరముగా; కొనిచని = తీసుకొనిపోయి; **కృష్ణుఃడు** - కృష్ణుడు = కృష్ణుడు; **ఘోరంబగునొక్క** - ఘోరంబు = భయంకరమైనది; అగు = ఐన; ఒక్క = ఒకానొక; **శైలగుహ** - శైల = కొండ; గుహన్ = గుహలోనికి; **వడిఃజొచ్చెన్** - వడిన్ = వేగముగా; చొచ్చెన్ = ప్రవేశించెను.

10.1-1634-క.| అదె = అదిగో; **లోఃబడెనిదె** - లోబడెన్ = దొరికెను; ఇదె = ఇదిగో; **లోఃబడెనదె** - లోబడెన్ = దొరికును; అదె = అదిగో; **యిదె** - ఇదె = ఇదిగో; **పట్టెదనటంచునాశావశుఃడై** - పట్టెదన్ = పట్టుకొనెదను; అటంచన్ = అని; ఆశావశుడు = ఆశకులోబడినవాడు; ఐ = అయ్యి; యదుసింహుని = కృష్ణుని {యదుసింహుడు - యాదవులలో సింహము వంటి వాడు , కృష్ణుడు}; **పదపద్ధతి** - పదపద్ధతిన్ = అడుగుజాడలను; వదలక = విడువకుండ; **గిరగహ్వరంబు** - గిరి = కొండ; గహ్వరంబున్ = గుహను; **వాఃడుంజొచ్చెన్** - వాడున్ = అతనుకూడ; చొచ్చెన్ = ప్రవేశించెను.

10.1-1635-వ.| ఇట్లు = ఈ విధముగ; చొచ్చి = ప్రవేశించి; **మూఢహృదయంబునుంబోలెఃదమఃపూర్ణంబయిన** - మూఢ = మూఢుని; హృదయంబున్ = మనసు; బోలెన్ = వలె; తమః = చీకటి అను అజ్ఞానముతో; పూర్ణంబు = నిండినది; ఐన = అగు; **గుహాంతరాళంబున** - గుహ = గుహ; అంతరాళంబునన్ = లోపలిభాగమునందు; **దీర్ఘతల్పనిద్రితుండయి** - దీర్ఘ = విశాలమైన; తల్ప = పక్కపై, మంచముపై; నిద్రితుండు = నిద్రపోతున్నవాడు; అయి = ఐ; గుఱకలిడుచున్న = గురకపెడుతున్న; **యొక్క** - ఒక్క = ఒకానొక; **మహాపురుషునింగని** - మహా = గొప్ప, పెద్ద; పురుషునిన్ = మానవుడిని; కని = చూసి; **శ్రీహరిగాఃదలంచి** - శ్రీహరి = కృష్ణుని; కాన్ = అయినట్లు; తలంచి = ఎంచికొని.

10.1-1636-ఉ.| **ఆలము** - ఆలమున్ = పోరు; చేయలేక = సలుపజాలక; పురుషాధమ = అల్పుడా {పురుషాధముడు - మగవారిలో తక్కువవాడు, అల్పుడు}; దుర్లభ = కష్టసాధ్యమైన; **కంటకద్రుమాభీల** - కంటక = ముళ్ళు; ద్రుమ = చెట్లతో; ఆభీల = భయంకరమైనట్టి; మహాశిలా = బండరాళ్ళతో; సహిత = కూడకొన్న; భీకర = భయంకరమైన; కుంజర = ఏనుగులు; ఖడ్గ = ఖడ్గమృగములు; సింహ = సింహములు; శార్దూల = పెద్దపులులు; తరక్షు = సివంగులుతో; సంకలిత = కూడుకొన్న; దుర్గ = చొరరాని; **పథంబునఃబాఱుదెంచి** - పథంబునన్ = దారిలో; పాఱుదెంచి = పరుగెత్తుకొచ్చి; **యీ** - ఈ =

ఈ యొక్క; **శైలగుహన్** - శైల = కొండ; గుహన్ = గుహలో; **సనిద్రు** - సనిద్రున్ = నిద్రపోతున్నవాని; **క్రియఁజాఁగి** - క్రియన్ = వలె; **నటించినఁబోవనిత్తునే** - నటించినన్ = వేషాలువేసినంతమత్రాన; పోవనిత్తునే = వదిలిపెట్టను.

10.1-1637-క.| **ఎక్కడసెవ్వారలకునుజిక్కవనుచు** - ఎక్కడన్ = ఎక్కడ; ఎవ్వారల = ఎవరి; కును = కి; చిక్కవు = దొరకవు; అనుచున్ = అని; నారదుండు = నారదుడ; చెప్పెను = చెప్పెను; **నాకుంజిక్కితివెక్కడఁబోయెదు** - నా = నా; కున = కు; చిక్కితివి = దొరికిపోయావు; ఎక్కడన్ = ఇక ఎక్కడకి; పోయెదు = పోగలవు; నిక్కముగా = తప్పకుండా; నిద్రపుత్తు = చంపెదను; **నిన్నీకొండన్** - నిన్నున్ = నిన్ను; ఈ = ఈ యొక్క; కొండన్ = కొండవద్ద.

10.1-1638-ఆ.| **అనుచు** - అనుచున్ = అని; **యవనుఁడట్టహాసంబుగావించి** - యవనుడు = కాలయనుడు; అట్టహాసంబున్ = బిగ్గరగానవ్వుటను; కావించి = చేసి; **చటులకఠినకులిశసదృశమైన** - చటుల = వడిగల; కఠిన = గట్టి; కులిశ = వజ్రాయధము; సద్రుశము = వంటిది; ఐన = అగు; **పాదమెత్తి** - పాదమున్ = కాలిని; ఎత్తి = ఎత్తి; **తన్నెఁబాఱి** - తన్నెన్ = తన్నెను; పాఱి = పరుగెటుకెళ్ళి; **తద్దేహంబు** - తత్ = ఆ యొక్క ; దేహంబున్ = శరీరమును; **నగగుహంబ్రతిస్వనంబు** - నగ = కొండ; గుహన్ = గుహ; ప్రతిధ్వనంబు = మారుమగుట; **నిగుడ** - నిగుడన్ = విజృంభించగా.

10.1-1639-ఉ.| **తన్నిన** - తన్నినన్ = తన్నుటచేత; లేచి = నిద్రలేచి; **నీల్గి** - నీల్గి = ఒళ్ళువరుచుకొని; **కనుదమ్ములు** - కను = కళ్ళు అనెడి ; తమ్ములున్ = పద్మములను; **మెల్లన** - మెల్లనన్ = మెల్లిగా; విచ్చి = తెరచికొని; లోపలన్ = మనసులోపల; **సన్నపుగిన్క** - సన్నపు = చిన్నగా; కిన్క = కినుక, కోపము; **వర్ధిల** - వర్ధిల్లన్ = పెరుగుతుండగా; **దిశల్గని** - దిశల్ = నలుదిక్కులకు; కని = చూసి; **దృష్టిసమిద్ధవిగ్రహోత్పన్న** - దృష్టి = చూపులందు; సమిద్ధ = మిక్కిలితేజరిల్లుతున్న; విగ్రహ = అసహనముచేత; ఉత్పన్న = కలిగిన; **మహాగ్ని** - మహా = గొప్ప; అగ్ని = నిప్పు; **కీలముల** - కీలములన్ = మంటలచేత; **భస్మముచేసెనతండు** - భస్మము = బూడిద; చేసెన్ = చేసెను; అతండు = అతను; **సాయకచ్ఛిన్నవిరోధికంఠవను** - సాయక = బాణములచే; ఛిన్న = భేదింపబడిన; విరోధి = శత్రువుల; కంఠ = కంఠములచే; అవనునన్ = పొందువానిని; శ్రీభవనున్ = కాలయవనుని {శ్రీభవనుడు - సంపదలకు నిలయమైన వాడు, కాలయవనుడు}; **యవనున్** - యవనున = కాలయవనుని; **లఘుక్రియన్** - లఘు = సుళువైన; క్రియన్ = విధముగ.

10.1-1640-వ.| **ఇట్లేక** - ఇట్లు = ఇలా; ఏక = ఒకేయొక; **క్షణమాత్రంబున** - క్షణ = క్షణప్రమాణకాలము; మాత్రంబునన్ = మాత్రములోనే; యవనుండు = కాలయవనుడు; **నీఱయ్యెననిన** - నీఱయ్యెను = బూడిద; అయ్యెను = అయ్యెను; అనినన్ = అనగా; విని = విని; రాజు = పరీక్షిత్తు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.1-1641-ఆ.| **ఎవ్వఁడాతఁడతనికెవ్వండుదండ్రి** - ఎవ్వడు = ఎవరు; ఆతడు = అతను; ఆతని = అతని; కిన్ = కి; ఎవ్వండు = ఎవరు; తండ్రి = నాన్న; **ఘోరాద్రిగుహకునేటికతఁడు** - ఘోర = భయంకరమైన; అద్రి = కొండ; గుహ = గుహ;

కున్ = కు; ఏటికన్ = ఎందుకని; అతండు = అతను; వచ్చి = చేరి; నిద్రపోయె - నిద్రపోయెన్ = నిద్రించెను; యవనునిటుగాల్పనెట్లోపెఁదెలియఁబలుకు - యవనునన్ = కాలయవనుని; ఇటు = ఇలా; కాల్పన్ = కాల్చివేయుటకు; ఎట్లు = ఏ విధముగా; ఓపెన్ = చేయగలిగెను; తెలియన్ = తెలియునట్లు; పలుకు = చెప్పుము; నాకు - నా = నా; కున్ = కు; ధీవరేణ్య = ప్రజ్ఞచేతశ్రేష్ఠుడా.

10.1-1642-వ.| అనినంబరీక్షిన్నరేంద్రునకునతికుతూహలంబుతో - అనినన్ = అనగా; పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రున్ = మహారాజు; కున్ = కి; అతి = మిక్కిలి; కుతూహలంబు = కౌతుకము; తోన్ = తోటి; శుకయోగివర్యుండిట్లనియెనిక్ష్వాకు - శుక = శుకుడు అనెడి ; యోగి = మునులలో; వరేణ్యుండు = శ్రేష్టడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; ఇక్ష్వాకు = ఇక్ష్వాకుని; కులసంభవుండు - కుల = వంశమందు; సంభవుండు = పుట్టినవాడు; మాధాత - మాంధాత్రు = మాంధాత యొక్క ; కొడుకు = పుత్రుడు; ముచికుందుండనురాజు - ముచికుందుండు = ముచికుందుడు; అను = అనెడి; రాజు = రాజు; రాక్షసభీతులైన - రాక్షస = రాక్షసులవలన; భీతులు = భయపడినవారు; ఐన = అయిన; వేల్పులంబెద్దగాలంబు - వేల్పులన్ = దేవతలను; పెద్దకాలంబు = చాలాకాలముపాటు; సంరక్షించిన - సంరక్షించినన్ = కాపాడగా; మెచ్చి = మెచ్చుకొని; వారమరలోకరక్షకుండైన - వారు = వారు; అమర = దేవతలను; రక్షకుండు = కాపాడినవాడు; ఐన = అయిన; యా - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; రాజకుమారునికడకుంజేరి - రాజకుమారుని = రాకుమారుడిని; కడ = వద్ద; కున్ = కు; చేరి = చేరి; వరంబు - వరంబున్ = వరమును; వేఁడుమనిన - వేడుము = కోరుకొనుము; అనినన్ = అనగా; వారలంగనుంగొని - వారలన్ = వారని; కనుంగొని = చూసి; మోక్షపదంబడిగిన - మోక్షపదంబున్ = ముక్తిమార్గమును; అడిగినన్ = కోరుకొనగా; వారలతనికిట్లనిరి - వారలు = వారు; అతని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1643-మ.| జగతిన్ = భూమిపైన; నిర్గతకంటకంబయిన - నిర్గత = పోయిన; కంటకంబు = శత్రువులు కలది; అయిన = అగు; రాజ్యంబున్ = రాజ్యమును {రాజ్యము - 1స్వామి 2అమాత్య 3సుహృత్ 4కోశ 5రాష్ట్ర 6దుర్గ 7బలంబులు అనెడి సప్తాంగములు కలది}; విసర్జించి = వదలిపెట్టి; శూరగణాగ్రేసర - శూర = మహావీరులు; గణ = అందరిలోను; అగ్రేసర = గొప్పవాడా; పెద్దకాలము = చాలాకాలముపాటు; మమున్ = మమ్ములను; రక్షించితీలోన - రక్షించితి = కాపాడితివి; ఈలోనన్ = ఈసమయమునందు; నీ = నీ యొక్క; మగువల్మంత్రులు - మగువలు = స్త్రీలు, భార్యలు; మంత్రులు = సచివులు; బంధులున్సుతులు - బంధులున్ = చుట్టములు; సుతులున్ = కొడుకులు; సంబంధుల్ - సంబంధులు = నీకుచెందినవారు; భువిన్లేరు - భువిన్ = భూమిపైన; లేరు = లేరు; కాలగతింజెందిరి - కాలగతిన్ = మరణమును; చెందిరి = పొందిరి; కాలమెవ్వరికి - కాలము = కాలప్రభావము; ఎవ్వరి = ఎవరి; కిన్ = కైనను; దుర్లంఘ్యంబుదానారయన్ - దుర్లంఘ్యంబు = దాటరానిది; తాన్ = అది; ఆరయన్ = తరచిచూసినచో.

10.1-1644-క.| కాలము = కాలము; ప్రబలురకును - ప్రబలురకునున్ = మిక్కిలిబలములవార కంటె; బలి = బలముకలది; కాలాత్ముండీశ్వరుండగణ్యుఁడు - కాలాత్ముండు = కాలస్వరూపుడు; ఈశ్వరుండు = భగవంతుడు;

అగణ్యుడు = ఈశ్వరుడు {అగణ్యుడు - ఇట్టివాడని ఎంచుటకు వాక్కుచేత కాని మనస్సుచేత కాని శక్యముకానివాడు , భగవంతుడు}; జనులంగాలవశులఁగాఁజేయునుగాలముఁ - జనులన్ = ప్రజలను; కాల = కాలమునకు; వశులన్ = అధీనమైన వారు; కాన్ = అగునట్లు; చేయును = చేయును; కాలమున్ = కాలమను; గడవంగలేరు = దాటలేరు; ఘనులెవ్వారున్ - ఘనులు = గొప్పవారు; ఎవ్వారున్ = ఎవరుకూడ.

10.1-1645-క.| వరమిచ్చెదమర్థింపుము - వరము = కోరికసాఫల్యమును; ఇచ్చెదము = ఇచ్చెదము; అర్థింపుము = కోరుకొనుము; ధరణీశ్వర = రాజా {ధరణీశ్వరుడు - రాజ్యమునకు ప్రభువు,రాజు}; మోక్షపదవిదక్కను - మోక్షపదవిన్ = మోక్షముపొందుటను; తక్కను = తప్పించి; మేమెవ్వరమును - మేము = మేము; ఎవ్వరమును = ఎవరముకూడ; విభులముగామీశ్వరుఁడగు - విభులము = అంతటి ప్రభువులము; కాము = కాము; ఈశ్వరుండు = భగవంతుడు; అగు = ఐన; హరిదక్క - హరి = విష్ణుమూర్తి; తక్కన్ = తప్పించి; మోక్షసంగతిఁజేయన్ - మోక్ష = ముక్తిని; సంగతిన్ = చెందునట్లు; చేయన్ = చేయుటకు.

10.1-1646-వ.| అని = ఇట్లు; పలికిన - పలికినన్ = చెప్పగా; దేవతలకు - దేవతల్ = దేవతల; కున్ = కు; నమస్కరించి = నమస్కారము చేసి; ముచికుందుఁడు - ముచికుందుడు = ముచికుందుడు; నిద్రఁగోరి - నిద్రన్ = నిద్రపోవుటను; కోరి = కోరుకొని; దేవదత్త - దేవ = దేవతలచే; దత్త = ఇవ్వబడిన; నిద్రావశుండయ్యి - నిద్రా = నిద్రకు; వశుండు = అధీనమైనవాడు; అయ్యి = ఐ; పర్వతగుహాంతరాళంబున - పర్వతగుహ = కొండగుహ; అంతరాళంబునన్ = లోపల; శయనించి = పడుకొని; యుండె - ఉండెన్ = ఉండెను; యవనుండు = కాలయవనుడు; నీఱయిన - నీఱు = బూడిద; అయిన = ఐన; పిమ్మట = తరువాత; హరి = కృష్ణుడు; ముచికుందుని = ముచికుందును; ముందఱ = ఎదుట; నిల్చిన - నిల్చినన్ = నిలబడగా.

10.1-1647-సీ.| వనరుహలోచను - వనరుహలోచనున్ = పద్మాక్షుని, కృష్ణుని; వైజయంతీదామశోభితు - వైజయంతీదామ = వైజయతీమాలచేత; శోభితున్ = శోభిల్లుతున్నవానిని; రాకేందుసుందరాస్యు - రాక = నిండు పున్నమినాటి; ఇందు = చంద్రుని వంటి; సుందర = అందమైన; అస్యున్ = ముఖము కలవానిని; మకరకుండలకాంతి - మకరకుండల = మొసలిరూపుచెవిపోగుల; కాంతి = ప్రకాశముచేత; మహితగండస్థలుఁ గౌస్తుభగ్రైవేయు - మహిత = మేలువహించిన; గండస్థలున్ = చెక్కిలిప్రదేశము కలవాని; కౌస్తుభ = కౌస్తుభమణిగల; గ్రైవేయున్ = కంఠహారముగలవానిని; ఘనశరీరు - ఘన = మేఘువర్ణపు; శరీరున్ = దేహముగల వానిని; శ్రీవత్సలాంఛనాంచితవక్షు - శ్రీవత్స = శ్రీవత్సమను; లాంఛన = పుట్టుమచ్చచే; అంచిత = ఒప్పుచున్న; వక్షున్ = వక్షస్థలముగల వానిని; మృగరాజమధ్యుఁజతుర్బాహు - మృగరాజ = సింహము వంటి ; మధ్యున్ = నడుము కలవానిని; చతుర్ = నాలుగు; బాహున్ = చేతులు కలవానిని; మందహాసుఁగాంచనసన్నిభకౌశేయవాసు - మందహాసున్ = చిరునవ్వు కలవానిని; కాంచన = బంగారమును; సన్నిభ = పోలిన; కౌశేయ = పట్టుబట్ట; వాసున్ = ధరించినవానిని; గాంభీర్యసౌందర్యశోభితుఁబ్రసన్ను నమ్మహాత్ముఁజూచి - గాంభీర్య = గాంభీర్యముచేత; సౌందర్య = అందముచేత; శోభితున్ =

ప్రకాశించువానిని; ప్రసన్నున్ = అనుగ్రహించువానిని; ఆ = ఆ యొక్క; మహాత్మునిన్ = గొప్పఆత్మ కలవానిని; చూచి = చూసి;

10.1-1647.1-ఆ.| యాశ్చర్యమునుబొంది - ఆశ్చర్యమును = ఆశ్చర్యమును; పొంది = పొంది; తన్మనోజ్ఞదీప్తిఁదనకుఁజూడనలవిగాక - తత్ = అతని; మనోజ్ఞ = మనోహరమైన; దీప్తిన్ = తేజస్సును; తన = తన; కిన్ = కు; చూడన్ = చూచుటకు; అలవిగాక = శక్యముకాక; చకితుఁడై - చకితుడు = నిశ్చేష్ఠుడు; ఐ = అయ్యి; యెట్టకేలకుఁబలికెఁబ్రీతినవనిపాలకుండు - ఎట్టకేలకున్ = చిట్టచివరకి; పలికెన్ = చెప్పెను; ప్రీతిన్ = ఇష్టపూర్తిగా; అవనిపాలకుండు = రాజు;

10.1-1648-మ.| శశివో = చంద్రుడవా {శశి - శశము (కుందేలు) బింబమున కలవాడు, చంద్రుడు}; యింద్రుఁడవో - ఇంద్రుడవో = ఇంద్రుడవా; విభావసుఁడవో - విభావసుడవో = సూర్యుడవా {విభావసుడు - విశేషమైన కాంతియే ధనముగ కలవాడు , సూర్యుడు}; చండప్రభారాశివో = అగ్నిదేవుడవా {చండప్రభారాశి - తీవ్రమైన కాంతుల సమూహము కలవాడు , అగ్ని}; శశిచూడామణివో = పరమశివుడవా {శశిచూడామణి - శశి (చంద్రుడు) చూడామణిగా (శిరో ఆభరణముగా) కలవాడు , శివుడు}; పితామహుఁడవో - పితామహుడవో = బ్రహ్మదేవుడవా {పితామహుడు - అందరి తండ్రులను పుట్టించినవాడు , బ్రహ్మ}; చక్రాంకహస్తుండవో = విష్ణుమూర్తివా {చక్రాంకహస్తుడు - చక్రాయుధము భూషణముగా చేతియందు కలవాడు , విష్ణువు}; దిశలున్ = దిక్కులందు; భూమియు - భూమియున్ = నేలను; మిన్ను - మిన్నున్ = ఆకాశమును; నిండెనిదె - నిండెన్ = నిండిపోయినది; ఇదె = ఇదిగో; నీ = నీ యొక్క; తేజంబుఁజూడంగ - తేజంబున్ = తేజస్సును; చూడంగన్ = చూచుటకు; దుర్వశమెవ్వండవిటేల - దుర్వశము = శక్యముకానిది; ఎవ్వడవు = ఎవరివి; ఇటు = ఈ పక్కకి; ఏల = ఎందుకు; వచ్చితిచటన్ - వచ్చితివి = వచ్చావు; ఇటన్ = ఇక్కడ; వర్తించెదేకాకివై - వర్తించెదు = మెలగెదవు; ఏకాకివి = ఒంటరివాడవు; ఐ = అయ్యి.

10.1-1649-క.| ఈ = ఈ యొక్క; యడవి - అడవి = అడవి; విషమకంటకభూయిష్ఠము - విషము = మిట్టపల్లాలుకలిగి; కంటక = ముళ్ళుచేత; భూయిష్టము = నిండి ఉన్నది; ఘోరసత్వపుంజాలభ్యంబో - ఘోర = భయంకరమైన; సత్వ = జంతువుల; పుంజ = సమూహములచేత; అలభ్యంబు = పొందరానిది; ఓ = ఓయి; యయ్య - అయ్య = తండ్రీ; యెట్లు - ఎట్లు = ఎలా; వచ్చితి = రాగలిగితివి; నీ = నీ యొక్క; యడుగులు - అడుగులు = పాదములు; కమలపత్రనిభములుజూడన్ - కమల = తామర; పత్ర = ఆకుల; నిభములు = వంటివి; చూడన్ = చూడబోతే.

10.1-1650-వ.| మహాత్మ - మహాత్మా = గొప్ప ఆత్మగలవాడా; యేను - ఏను = నేను; నీకు - నీ = నీ; కున్ = కు; శుశ్రూషణంబుజేయంగోరెద - శుశ్రూషణంబు = సేవ; చేయన్ = చేయవలెనని; కోరెదన్ = ఆశించుచున్నాను; నీ = నీ యొక్క; జన్మగోత్రంబులెఱింగింప - జన్మ = పుట్టుక; గోత్రంబులున్ = వంశమును; ఎఱిగింపన్ = తెలుపుటకు; నేనర్హుండనైననెఱింగింపు - నేన్ = నేను; అర్హుండను = తగినవాడను; ఐనన్ = అయినచో; ఎఱింగింపుము = తెలుపుము;

**నేనిక్ష్వాకువంశసంభవుండను** - నేను = నేను; ఇక్ష్వాకు = ఇక్ష్వాకుని; వంశ = వంశమునందు; సంభవుండను = పుట్టినవాడను; **మాంధాతృనందనుండను** - మాంధాత్రు = మాంధాత యొక్క ; నందనుండను = పుత్రుడను; **ముచికుందుండనువాఁడ** - ముచికుందుండు = ముచికుందుడు; అనువాడన్ = అను పేరుగల వాడను; **దేవహితార్థంబు** - దేవ = దేవతలకు; హిత = మేలుకలిగించుట; అర్థంబున్ = కోసము; **చిరకాలజాగరశ్రాంతుండనై** - చిర = చాలా; కాల = కాలము పాటు; జాగర = మెళుకువగానుండుటచే; శ్రాంతుండను = బడలికచెందినవాడను; ఐ = అయ్యి; **నిద్రనొంది** - నిద్రన్ = నిద్రను; ఒంది = పొంది; **యింద్రియ** - ఇంద్రియ = ఇంద్రియముల {ఇంద్రియసంచారములు - వినుట చూచుట మొదలైనవి, ఇంద్రియ విషయములు}; సంచారంబులు = వ్యాపారములు; మఱచి = లేకుండా.

10.1-1651-శా.| **ఏ** - ఏన్ = నేను; **నిద్రించుచునుండనొక్క** - నిద్రించుచున్ = నిద్రపోతూ; ఉండన్ = ఉండగా; ఒక్క = ఒకానొక; **మనుజుండేతెంచి** - మనుజుండు = మానవుడు; ఏతెంచి = వచ్చి; **దుష్కర్ముఁడై** - దుష్కర్ముడు = చెడ్డపనిచేసినవాడు; ఐ = అయ్యి; **తా** - తాన్ = అతను; **నీఱై** - నీఱు = బూడిద; ఐ = అయిపోయి; **చెడెనాత్మకిల్బిషమహాదావాగ్నిచేనంతటన్** - చెడెన్ = చనిపోయెను; ఆత్మ = స్వంత; కిల్బిష = పాపము అనెడి; దావాగ్ని = కార్చిచ్చు; చేన్ = చేత; అంతటన్ = తరువాత; **శ్రీనాథాకృతివైన** - శ్రీనాథ = విష్ణుమూర్తి {శ్రీనాథుడు - శ్రీ (లక్ష్మీదేవి , సంపదలు)కు నాథుడు, విష్ణువు}; ఆకృతివి = స్వరూపము కలవాడవు; ఐన = అయినట్టి; **నిన్నుఁగని** - నిన్నున్ = నిన్ను; కని = కనిగొని; **వీక్షింపన్నశక్తుండనై** - వీక్షింపన్ = చక్కగాచూచుటకు; అశక్తుండను = చాలనివాడను; ఐ = అయ్యి; **దీనత్వంబునుజెందితిన్** - దీనత్వంబునన్ = దైన్యము; చెందితిన్ = పొందితిని; **ననుఁగృపాదృష్టిన్** - ననున్ = నన్ను; కృపా = దయగల; దృష్టిన్ = చూపుతో; విలోకింపవే = చూడుము.

10.1-1652-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **మేఘగంభీరభాషల** - మేఘ = మేఘధ్వని(ఉరుము) వలె; గంభీర = గంభీరమైన; భాషలన్ = గొంతుతో; హరి = కృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.1-1653-సీ.| **భూరజంబులనైన** - భూరజంబు = భూమిమీది ఇసుక రేణువులను; ఐనన్ = అయినప్పటికి; భూనాథ = రాజా; **యెన్నంగఁజనుఁగాని** - ఎన్నంగ = గణించుట; చనున్ = శక్యమగును; కాని = కాని; నా = నా యొక్క; గుణ = గుణములు {భగవంతుని గుణములు - సర్వజ్ఞత అకింత అజ్ఞాత్వాది గుణములు }; జన్మ = జన్మలు, అవతారములు {భగవంతుని జన్మలు - స్థావర జంగమ జీవులన్ని తనే కనుక అసంఖ్యాకంబులు }; కర్మ = అసంఖ్యాకమైన పనులు; **నామంబులెల్లనెన్నంగనెవ్వరుఁజాలరదియేల** - నామంబులు = అసంఖ్యాకమైన పేర్లు {నామములు - గుణాదులను వర్ణించుచు సంకేతముగా ఉండు పేర్లు , శ్రీరామ, గోవింద నారాయణ ఆదులు }; ఎల్లన్ = అన్నిటిని; ఎన్నంగన్ = గణించుటకు; ఎవ్వరున్ = ఎవరూ కూడ; చాలరు = సమర్థులు కారు; అదియేల = అంతెందుకు; **నాకునునలవిగాదు** - నా = నా; కున్ = కుకు కూడా; అలవి = శక్యము; కాదు = కాదు; **నేలకు** - నేల = భూమండలమున; కున్ = కు; **ప్రేగైన** - ప్రేగు = భారముగా; ఐన = తయారైన; **నిఖిలరాక్షసులను** - నిఖిల = సమస్తమైన; రాక్షసులను = రాక్షసులను; నిర్జించి = చంపి; **ధర్మంబు** - ధర్మంబున్ = వర్ణాశ్రమధర్మములను; **నిలువఁబెట్ట** - నిలువబెట్టన్ = ఉద్ధరించుటకు; **బ్రహ్మచే** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; చేన్

= చేత; మున్ను = పూర్వము; నేఁబ్రార్థింపఁబడి - నేన్ = నేను; ప్రార్థింపబడి = వేడుకొనబడి; వసుదేవునింటను - వసుదేవుని = వసుదేవు యొక్క; ఇంటన్ = ఇంటిలో; వాసుదేవుఁడనఁగగరుణనవతరించి - వాసుదేవుడు = వాసుదేవుడు {వాసుదేవుడు - వసువులే (సంపదలే) తానైన దేవుడు, సర్వదేహములందు అంతరాత్మగా వసించెడి వాడు, విష్ణువు}; అనగన్ = అనుపేరుతో; కరుణన్ = దయతో; అవతరించి = పుట్టి, (తానేదిగివచ్చి).

10.1-1653.1-ఆ.| కంసాఖ్యతోనున్న - కంస = కంసుడు అను; ఆఖ్య = పేరు; తోన్ = తోటి; ఉన్న = ఉన్నట్టి; కాలనేమిఁజంపి - కాలనేమి = కాలనేమి అనురాక్షసుని; చంపి = సంహారించి; ఖలుల - ఖలులన్ = దుష్టులను; మఱియుద్రుంచుచున్నవాఁడఁదొడరి - మఱియున్ = ఇంకా ఉన్న వారిని; త్రుంచుచున్నవాడన్ = చంపుతున్నవాడను; తొడరి = పూని; నీ = నీ యొక్క; చూడ్కి = చూపుల వలన; నీఱైనవాఁడు - నీఱు = బూడిద; ఐన = అయిపోయిన; వాడు = అతడు; కాలయవనుఁడనఘ - కాలయవనుడు = కాలయవనుడు; అనఘ = పుణ్యుడా {అనఘుడు - పాపము లేనివాడు, పుణ్యాత్ముడు}.

10.1-1654-వ.| వినుము = శ్రద్ధగా వినుము; తొల్లియు - తొల్లియున్ = ముందునుండి; నీవు = నీవు; నన్ను - నన్నున్ = నన్ను; సేవించిన = కొలిచిన; కతంబున - కతంబునన్ = కారణముచేత; నిన్ననుగ్రహింపనీ - నిన్నున్ = నిన్ను; అనుగ్రహింపన్ = అనుగ్రహించుటకోసము; ఈ = ఈ యొక్క; శైలగుహకునేతెంచితినభీష్టంబులైన - శైల = కొండ; గుహ = గుహ; కున్ = కు; ఏతెంచితి = వచ్చితిని; అభీష్టంబులు = మిక్కలి ఇష్టమైనవి అగు ; వరంబులడుగుమిచ్చెద - వరంబులున్ = కోరికలుతీరుటను; అడుగుము = కోరుకొనుము; ఇచ్చెదన్ = ఇచ్చెదను; మద్భక్తులగు - మత్ = నా యొక్క; భక్తులు = భక్తులు; అగు = ఐన; జనులుగ్రమ్మఱ - జనులు = వారు; క్రమ్మఱన్ = మరల; శోకంబునకర్హులుగారనిన - శోకంబున్ = దుఃఖింపొందుట; కున్ = కు; అర్హులు = తగినవారు; కారు = కాదు; అనినన్ = అనగా; హరికి - హరి = కృష్ణుని; కిన్ = కి; ముచికుందుండు = ముచికుందుడు; నమస్కరించి = నమస్కారము చేసి {నమస్కారము - న మహః (నేను నీకు ఇతరుడను కాను) అనితెలుపుకొను ప్రక్రియ, చేతులు జోడించుటాది }; నారాయణదేవుండగుట - నారాయణదేవుడు = ఇతనే విష్ణుమూర్తి {నారాయణుడు - నారం విజ్ఞానం తదయనమాశ్రయో యస్యసః నారాయణః, రిష్యతే క్షీయత యితరః రిజ్‌క్షయే ధాతుః సనభవతీతి నరః అవినాశ్యాత్మాః (వ్యుత్పత్తి) }; అగుటన్ = అయి ఉండుటను; యెఱింగి - ఎఱింగి = తెలిసికొని; యిరువదియెనిమిదవ - ఇరువదియెనిమిదవ = ఇరవైయెనిమిదవ (28); మహాయుగంబున - మహాయుగంబునన్ = మహాయుగమునందు {మహాయుగము - ఒక చతుర్యుగపర్యంత కాలము (1కృతయుగము 1728000, 2త్రేత 1298000, 3ద్వాపర 864000 కలి 432000, మొత్తం 4320000 మానవ సంవత్సరముల కాలమునకు సమానము)}; నారాయణుండవతరించునని - నారాయణుండు = విష్ణుమూర్తి {నారాయణ - శ్లో. ఆపో నారా ఇతి ప్రోక్తాః ఆపోవై నరసూనవః, అయనంతస్యతా ప్రోక్తాః స్తేన నారాయణ స్మృత్యః. (విష్ణుపురాణము), నారాయణశబ్ద వాచ్యుడు, విష్ణువు}; అవతరించును = తన అంశతో పుట్టును; అని = అని; మున్ను = ఇంతకు పూర్వము; గర్గుండు = గర్గమహా ఋషి; చెప్పుటఁదలచి - చెప్పుట = తెలియజెప్పుట; తలచి = జ్ఞప్తితెచ్చుకొని, స్మరించి.

10.1-1655-క.| నీ = నీ యొక్క; **మాయఁజిక్కి** - మాయన్ = మాయ యందు; చిక్కి = చిక్కుకొని; పురుష = మగవారు; **స్త్రీమూర్తిక** - స్త్రీ = ఆడవారు అను; మూర్తిక = ఆకృతులు కలవారైన; జనము = జనసమూహము; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **సేవింపదు** - సేవింప = కొలువదు; **విత్తామయగృహగతమై** - విత్త = ధనము అనెడి; అమయ = తెగులు కల; గృహ = నివాసములను; ఆగతము = పొందినది; ఐ = అయ్యి; **సుఖతామసమై** - సుఖ = సుఖములనెడి; తామసము = చీకట్లు కలది; ఐ = అయ్యి; **కామవంచితంబై** - కామ = విషయాభిలాషలచే {కామము - ఇంద్రియ విషయములైన ఆహార నిద్రా భయ సంగమ పుష్ప చందనాదుల యెడ లాలస , విషయాసక్తి}; వంచితంబు = వంచింపబడినది; ఐ = అయ్యి; **యీశా** - ఈశా = సర్వనియమకస్వామీ.

10.1-1656-ఉ.| పూని = యత్నించి; **యనేకజన్మములఁబొంది** - అనేక = అసంఖ్యాకములైన {అనేకజన్మములు - పునరపి జననం పునరపి మరణం పునరపి జననీజఠరే శయనం (ఆచార్యోక్తి) అను విధముగ అసంఖ్యాక జన్మలెత్తుట}; జన్మములన్ = పుట్టుకలన; పొంది = పొంది; **తుదిందన** - తుదిన్ = చివరకు; తన = తన యొక్క; **పుణ్యకర్మ** - పుణ్య = మంచి; కర్మ = కర్మముల; సంతానము = ఫలితములు; **పేర్మిఁగర్మవసుధాస్థలిఁబుట్టి** - పేర్మిన్ = కూడుటచేత; కర్మవసుధా = కర్మభూమిభరతఖండంలో {కర్మవసుధ (కర్మభూమి) - శ్లో. గాయంతి దేవాః కిలగీతకాని ధన్యాస్తు యే భారతభూమిభాగే , స్వర్గాపవర్గాస్య ఫలార్జనాయ భవంతి భూయః పురుషాస్సురాత్వాత్. అను ప్రమాణముచేత భారతభూమి, భరతఖండము}; **ప్రపూర్ణదేహుఁడై** - ప్రపూర్ణ = మంచి నిండైన; దేహుఁడు = దేహము కలవాడు; ఐ = అయ్యి; **మానవుఁడై** - మానవుడు = మానవునిగా; ఐ = జన్మించినవాడు అయ్యి; **గృహేచ్ఛఁబడు** - గృహేచ్ఛన్ = సాంసారికవాంఛలందు; పడు = తగులముపొందును; **మందుఁడజంబు** - మందుడు = తెలివితక్కువవాడు; అజంబు = గొర్రె; **తృణాభిలాషి** - తృణ = గడ్డిని; అభిలాషి = కోరునది; **యై** - ఐ = అయ్యి; కానక = చూసుకోకుండ; పోయి = వెళ్ళివెళ్ళి; **నూతఁబడుకైవడి** - నూతన్ = నూతులో; పడు = పడిపోయెడి; కైవడిన్ = విధమున; నీ = నీ యొక్క; **పదభక్తిహీనుఁడై** - పద = పాదములందు; భక్తి = భక్తి; హీనుడు = లేనివాడు; ఐ = అయ్యి.

10.1-1657-క.| తరుణీ = స్త్రీలు; పుత్ర = కుమారులు; **ధనాదుల** - ధనా = ధనము; ఆదులన్ = మున్నగువాని యందు; మరిగి = వ్యసనముచెంది; **మహారాజ్యవిభవ** - మహా = గొప్ప; రాజ్య = ప్రభుత్వము వలని; విభవ = వైభవముల; **మదమత్తుఁడనై** - మద = మదముచేత; మత్తుడను = ఒళ్ళుతెలియనివాడను; ఐ = అయ్యి; **నరతనులుబ్ధుఁడనగు** - నర = మానవ; తను = శరీరమునందు; లుబ్ధుడను = లాలసకలవాడను; అగు = ఐన; **నాకరయఁగ** - నా = నా; కున్ = కు; అరయగన్ = విచారించిచూసినచో; **బహుకాలమీశ** - బహు = చాలా; కాలము = కాలము; ఈశ = భగవంతుడా; **యాఱడిబోయెన్** - ఆఱడిపోయెన్ = వ్యర్థమైపోయెను.

10.1-1658-క.| ఘట = మట్టికుండతోను; కుడ్య = గోడతోను; **సన్నిభంబగు** - సన్నిభంబు = పోల్చదగినది; అగు = ఐన; చటుల = చంచలమైన; **కళేబరముఁజొచ్చి** - కళేబరము = అత్మవినాదేహము; చొచ్చి = ప్రవేశించి; **జనపతినంచుంబటు** - జనపతిన్ = నేనురాజును; అంచున్ = అని; పటు = దిట్టమైన; **చతురంగంబులతోనిటునటుఁదిరుగుదును** -

చతురంగంబుల = చతురంగబలముల {చతురంగంబులు - దేహమురీత్యా 1పంచభూతములు 2జ్ఞానేంద్రియములు 3కర్మేంద్రియములు 4అంతరంగచతుష్కము అనెడి నాలుగు అంగములు కలది (ఇంకొక విధముగ) యుద్ధ సేన రీత్యా 1గజ 2తురగ 3రథ 4పదాతులను నాలుగు విభాగములు కల సేన}; తోన్ = తోటి; ఇటునటు = అటునిటు; తిరుగుదును = సంచరింతును; నిన్నునెఱుఁగమినీశా - నిన్నున్ = నిన్ను; ఎఱుగమిన్ = తెలియకపోవుటచేత; ఈశా = భగవంతుడా.

10.1-1659-ఆ.| వివిధ = అనేకరకములైన; కామ = కోరికలు {కామము - వస్తువులు ధనము స్త్రీలాదులు కావాలనెడి చిత్తవృత్తి}; లోభ = పిసినారితనములు {లోభము - వస్తువులు ధనాదులందు అపరిమితంగా సంపాదించుట విడువలేకపోవుట అనెడి చిత్తవృత్తి , పిసినారితనము}; విషయ = ఇంద్రియార్థములందు; లాలసు - లాలసున్ = అధికేచ్ఛ కలవాడనిని; మత్తునప్రమత్తవృత్తినంతకుండవైన - మత్తున్ = ఏమరినవాడనిని; అప్రమత్తక = ఏమరిపాటులేని; వృత్తిన్ = వ్యాపారములతో; అంతకుండవు = యముడుగాఐనవాడవు; ఐన = అయిన; నీవు = నీవు; వేళ = తగినసమయము; యరసి - అరసి = తెలిసి; త్రుంతువు = చంపెదవు; సర్పమొదిఁగి - సర్పము = పాము; ఒదిగి = పొంచియుండి; మూషకంబునొడియునట్లు - మూషకంబున్ = ఎలుకను; ఒడియున్ = ఒడిసిపట్టు; అట్లు = విధముగా.

10.1-1660-క.| నరవరసంజ్ఞితమై - నరవర = రాజు అని; సంజ్ఞితము = పిలువబడునది; ఐ = అయ్యి; రథ = రథములచేత; కరిసేవితమైన - కరి = ఏనుగులచేత; సేవితము = కొలువబడునది; ఐన = అయిన; యొడలు - ఒడలు = దేహము; కాలగతిన్ - కాల = కాలము; గతిన్ = గడుచుటచేత; భీకరమృగభక్షితమై - భీకర = భయంకరమైన; మృగ = జంతువులచేత; భక్షితము = తినబడునది; ఐ = అయ్యి; దుస్తరవిట్క్రిమిభస్త్రి - దుస్తర = దాటరాని; విట్ = మలము; క్రిమి = పురుగులు కల; భస్త్రి = తోలుతిత్తి; సంగతంబగునీశా - సంగతంబు = కూడినది; అగున్ = అగును; ఈశా = ఈశ్వరుడా.

10.1-1661-ఆ.| సకల = సమస్తమైన; దిశలు = వైపులరాజ్యములను; గెలిచి = జయించి; సములు = సాటివారు; వర్ణింపంగఁజారు - వర్ణింపంగ = శ్లాఘించుచుండగా; చారు = అందమైన; పీఠమెక్కి - పీఠము = సింహాసనమును; ఎక్కి = అభిషిక్తుడై; సార్వభౌముఁడైన - సార్వభౌముడు = చక్రవర్తి {సార్వభౌముడు - సర్వభూమికి ప్రభువు , చక్రవర్తి}; ఐనన్ = అయినప్పటికి; సతులగృహములందుఁగ్రీడాసక్తి - సతుల = భార్యల యొక్క; గృహములు = నివాసములు; అందున్ = లో; క్రీడన్ = రమించుటందు; ఆసక్తి = అభిలాష కల; వృత్తినుండు - వృత్తిన్ = నడవడికకలిగి; ఉండున్ = ఉండును; నిన్ను - నిన్నున్ = నిన్ను; వెదకలేఁడు - వెదకలేడు = విచారింపజాలడు.

10.1-1662-ఆ.| మానసంబుగట్టి - మానసంబున్ = మనస్సును; కట్టి = స్వాధీనముచేసికొని {మనసుకట్టి - మనసును ఇంద్రియ వ్యాపారములందు ప్రవర్తింపనీయక నిలిపికొనుట , మనసును స్వాధీనమున ఉంచుకొనుట}; మహితభోగంబులు - మహిత = అధికమైన; భోగంబులున్ = భోగములను; మాని = విడిచిపెట్టి; యింద్రియముల - ఇంద్రియముల = ఇంద్రియముల యొక్క; మదములడఁచి - మదములు = గర్వమును, విజృంభణ; అడచి = అణిచివేసి; తపము - తపమున్ = తపస్సు; చేసి = చేసి; యింద్రతయగోరుఁగాని - ఇంద్రియతతయ = ఇంద్రపదవి; కోరున్ = అపేక్షించును; కాని =

తప్పించి; నీ = నీ యొక్క; యమృత - అమృతపదమున్ = మోక్షస్థానమును; పదముఁగోరఁడజ్ఞఁడీశ - కోరడు = కోరుకొనడు; అజ్ఞడు = తెలివిమాలినవాడు; ఈశ = పరమేశ్వరుడా.

10.1-1663-సీ.| సంసారి = కుటుంబీకుడు, గృహస్తు; యై - ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; జనునకునీశ్వర - జనున్ = వాని; కున్ = కి; ఈశ్వర = భగవంతుడా; నీ = నీ యొక్క; కృప = దయ; యెప్పుడునెఱయఁగల్గునప్పుడ - ఎప్పుడున్ = ఎప్పుడైతే; నెఱయన్ = పూర్ణముగా; కల్గున్ = లభించునో; అప్పుడ = అప్పుడే; బంధంబులన్నియుఁదెగిపోవు - బంధంబులు = సంసారబంధములు; అన్నియున్ = అన్నీ; తెగిపోవున్ = తెగిపోవును; బంధమోక్షంబైనఁబ్రాప్తమగును - బంధ = తగులములనండి; మోక్షంబు = విముక్తి; ఐనన్ = జరిగినచో; ప్రాప్తము = లభించుట; అగును = జరుగును; సత్సంగమంబు = సత్పురుషులతో కూడిక; సత్సంగమంబున - సత్సంగమంబునన్ = సత్పురుషసహవాసంతో; నీదు = నీమీది; భక్తి = భక్తి; సిద్ధించు - సిద్ధించున్ = కలుగును; నీ = నీమీది; భక్తివలన - భక్తి = భక్తి; వలన = వలన; సన్ముక్తి - సత్ = సత్యమైనట్టి {సన్ముక్తి - మోక్షము, శ్లో. సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం, నిర్మోహత్వే నిశ్చలతత్వం నిశ్చలతత్వే జీవన్ముక్తిః...భజగోవిందం... (ఆదిశంకరాచార్యులవారు) }; ముక్తి = మోక్షము; యగు - అగున్ = కలుగును; నాకు - నా = నా; కున్ = కు; సత్సంగమునకంటె - సత్సంగమున్ = సత్పురుషసాంగత్యము; కంటెన్ = కంటె; మును = ముందుగా; రాజ్యబంధ - రాజ్య = రాజ్యాధికార; బంధ = తగులము యొక్క; నిర్మూలనంబుగలిగినది - నిర్మూలనంబు = మూలమునుండిపోవుట; కలిగినది = కలుగుట.

10.1-1663.1-తే.| దేవ = భగవంతుడా; నీ = నీ యొక్క; యనుగ్రహముగాదె - అనుగ్రహము = దయచూపుటచేత; కాదె = కాదా, అవును; కృష్ణ = కృష్ణ; నీ = నీ యొక్క; సేవగాని - సేవ = భక్తి; కాని = తప్పించి; తక్కినవి = మిగిలినవి ఏవి; వలదు = వద్దు; ముక్తి = మోక్షమును; సంధాయివగు - సంధాయి = కలుగజేయువాడవు; అగు = ఐన; నిన్ను - నిన్నున్ = నిన్ను; ముట్టఁగొలిచి - ముట్టను = చేరునట్లు; కొలిచి = సేవించి; యాత్మబంధంబుగోరునే - ఆత్మ = తనను; బంధంబున్ = సంసారబంధంలోపడుట; కోరునే = వాంఛించునా, వాంఛింపడు; యార్యుఁడెందు - ఆర్యుడు = జ్ఞాని; ఎందున్ = ఎన్నడైనను.

10.1-1664-వ.| కావున = కనుక; రజస్తమస్సత్వ - రజః = రజోగుణము; తమః = తమోగుణము; సత్త్వ = సాత్వికగుణము అనెడి; గుణంబులననుబంధంబులగునైశ్వర్య - గుణంబులన్ = గుణములచేత; అనుబంధంబులు = సంబంధించికలుగునవి; అగు = ఐన; ఐశ్వర్య = సంపదలు; శత్రు = పగవాడు; మరణ = చావు; ధర్మాది - ధర్మ = పుణ్యము; ఆది = మున్నగు; విశేషంబులు - విశేషంబులును = భేదములు; విడిచి = వదలిపెట్టి; యీశ్వరుండును - ఈశ్వరుండును = సర్వకర్తృత్వము కలవాడు; విజ్ఞానఘనుండును - విజ్ఞాన = అపరోక్షజ్ఞానముచేత; ఘనుండును = గొప్పవాడు; నిరంజనుండును = దోదృష్టిలేనివాడు; నిర్గుణుండునునద్వయుఁడునునైన - నిర్గుణండును = త్రిగుణాతీతుడు; అద్వయుండును = ఏకత్వమైనవాడు; ఐన = అయినట్టి; పరమపురుషుని = ఉత్కృష్టమైనపురుషుని; నిన్నాశ్రయించెదఁజిరకాలంబు - నిన్నున్ = నిన్ను; ఆశ్రయించెదన్ = ఆశ్రయించెదను; కర్మఫలంబులచేతనార్తుండనై -

కర్మ = త్రివిధకర్మల {త్రివిధకర్మములు - పుణ్య పాప మిశ్ర కర్మలు}; ఫలంబుల్ = ఫలానుభవముల; చేతన = చేత; ఆర్తుండను = పీడింపబడినవాడను; ఐ = అయ్యి; క్రమ్మఱందద్వాసనల - క్రమ్మఱన్ = మరల; తత్ = వానియందలి; వాసనలన్ = శేషావశిష్టానుభూతులచే; సంతుష్టుండనై - సంతుష్టుండను = సంతోషించినవాడను; ఐ = అయ్యి; తృష్ణంబాయక - తృష్ణన్ = లాలసలను; పాయక = విడువలేక; శత్రువులైన - శత్రువులు = విరోధులు {అరిషడ్వర్గములు - 1కామ 2క్రోధ 3లోభ 4మద 5మోహ 6మాత్సర్యములు}; ఐన = అయినట్టి {ఇంద్రియషట్కము - 1శ్రోత్రము 2త్వక్కు 3చక్షుః 4జిహ్వ 5ఘ్రాణము వీనిచేరికగల 6మనస్సు}; యింద్రియంబులాఱింటిని - ఇంద్రియంబులు = యింద్రియార్థములు; ఆఱింటిని = ఆరింటిని (6); గెలువలేని = స్వాధీనముచేసికొనలేని; నాకు - నా = నా; కున్ = కు; శాంతి = శాంతి; యెక్కడిది - ఎక్కడిది = ఎక్కడున్నది, లేదు; విపన్నుండనైన - విపన్నుండను = విపత్తుపొందినవాడను {విపన్నుడు - తాపత్రయములచేత విపత్తు పొందినవాడు}; ఐన = అయిన {తాపత్రయములు - 1ఆధ్యాత్మిక 2అధిభౌతిక 3ఆదిదైవికమైన తాపములు }; నన్ను - నన్నున్ = నన్ను; నిర్భయుంజేసి - నిర్భయున్ = భయములేనివానిగా; చేసి = చేసి; రక్షింపుమనిన - రక్షింపుము = కాపాడుము; అనినన్ = అనగా; ముచికుందునికి - ముచికుందుని = ముచికుందుడి; కిన్ = కి; హరి = కృష్ణుడు; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1665-ఉ.| మంచిది = యోగ్యమైనది; నీదు = నీ యొక్క; బుద్ధి = ప్రజ్ఞ; నృపమండన = రాజశ్రేష్ఠుడా; నీవు = నీవు; పరార్థ్యమెట్లు - పర = ముక్తి; అర్థ్యము = కోసము; ఎట్లు = ఏవిధముగ; వర్తించిననైనఁగోరికల - వర్తించిన = మెలగుట; ఐనన్ = చేసినను; కోరికలన్ = కోరికలందు; దిక్కునఁజిక్కవు - దిక్కునన్ = వైపునకు; చిక్కవు = తగుల్కొనవు; మేలు = మంచిది; నిర్మలోదంచితవృత్తి - నిర్మల = నిర్మలమైన; ఉదంచిత్ = చక్కనైన; వృత్తిన్ = నడవడికతో; నన్గొలుచు - నన్ = నన్ను; కొలుచు = సేవించు; ధన్యులబద్ధులునెట్లు - ధన్యులు = కృతార్థులు; అబద్ధులుఎట్లు = ఎట్లును బద్ధులుకారు; నీకు - నీ = నీ; కున్ = కు; నిశ్చంచలభక్తిగల్గెడిని - నిశ్చంచల = చలించని; భక్తి = భక్తి; కల్గెడిని = కలుగును; సర్వమునేలుము - సర్వమున్ = ఎల్లలోకములను; ఏలుము = పాలింపుము; మాననేటికిన్ - మానన్ = మానివేయుట; ఏటికిన్ = ఎందుకు.

10.1-1666-వ.| నరేంద్రా = రాజా; నీవు = నీవు; తొల్లి = పూర్వము; క్షత్రధర్మంబున = రాజధర్మమునందు; నిలిచి = ఉండి; మృగయావినోదంబుల = వేటలందు; జంతువుల - జంతువులన్ = అనేకజంతువులను; వధియించినాఁడవు - వధియించినాడవు = చంపితివి; తపంబునఁదత్కర్మవిముక్తుండవై - తపంబునన్ = తపస్సు చేయుటద్వారా; తత్ = ఆయా; కర్మ = కర్మములనుండి; విముక్తుండవు = విడువబడినవాడవు; ఐ = అయ్యి; తర్వాతి = తరువాత; జన్మంబున - జన్మంబునన్ = పుట్టుక యందు; సర్వభూత - సర్వ = ఎల్ల; భూత = జీవుల యందలి; సఖిత్వంబుగలిగి - సఖిత్వంబు = మైత్రి; కలిగి = ఉండి; బ్రాహ్మణశ్రేష్ఠుండవై - బ్రాహ్మణ = విప్ర; శ్రేష్ఠుండవు = ఉత్తముడవు; ఐ = అయ్యి; నన్నుఁజేరెదవని - నన్నున్ = నన్ను; చేరెదవు = పొందగలవు; అని = అని; వీడ్కొలిపిన = పోవననుమతివ్వగా; హరికిఁబ్రదక్షిణంబువచ్చి - హరి = కృష్ణుని; కిన్ = కి; ప్రదక్షిణంబు = ప్రదక్షిణలు; వచ్చి = చేసి; నమస్కరించి = నమస్కారము చేసి; గుహ - గుహన్ = కొండగుహనుండి; వెడలి = బయటకొచ్చి; సూక్ష్మప్రమాణదేహంబులతోనున్న - సూక్ష్మ = కురచ, పొట్టి; ప్రమాణ =

కొలతలుగల; దేహంబుల = దేహముల; తోన్ = తో; ఉన్న = ఉన్నట్టి; మనుష్య = మానవులు; పశు = జంతువులు; **వృక్షలతాదులంగని** - వృక్ష = చెట్లు; లత = లతలు; ఆదులన్ = మున్నగువానిని; కని = చూసి; కలియుగంబు = కలియుగము; **ప్రాప్తంబగునని** - ప్రాప్తంబగును = వచ్చును; అని = అని; తలంచి = ఎంచుకొని; **యుత్తరాభిముఖుండై** - ఉత్తరా = ఉత్తరదిక్కువైపునకు; అభిముఖుండు = పోవువాడు; ఐ = అయ్యి; **తపోనిష్ఠుండగుచు** - తపః = తపస్సునందు; నిష్ఠుండు = నిష్ఠ కలవాడు; అగుచు = అగుచు; సంశయంబులు = సందేహములు; విడిచి = వదలిపెట్టి; సంగంబులు = బంధాలు; పరిహరించి = తొలగించి; విష్ణుని = విష్ణుమూర్తి; **యందుఁజిత్తంబు** - అందున్ = ఎడల; చిత్తంబున్ = మనసును; చేర్చి = లగ్నముచేసి; **గంధమాదనంబు** - గంధమాదనంబున్ = గంధమదనపర్వతము; ప్రవేశించి = ప్రవేశించి; **మఱియు** - మఱియున్ = తరువాత; **నరనారాయణనివాసంబైన** - నరనారాయణ = నరుడు నారాయణ మునుల; నివాసంబు = ఉనికిపట్టు; ఐన = అయిన; **బదరికాశ్రమంబు** - బదరికాశ్రమంబున్ = బదరికాశ్రమమును; చేరి = చేరి; **శాంతుండై** - శాంతుడు = శాంతివహించినవాడు; ఐ = అయ్యి; **హరినారాధించుచుండెనిట్లు** - హరిన్ = విష్ణుమూర్తిని; ఆరాధించుచన్ = పూజించుతు; ఉండెన్ = ఉండెను; ఇట్లు = ఈ విధముగ; ముచికుందుని = ముచికుందుని; వీడ్కొని = పంపించి.

10.1-1667-శా.| అచ్ఛిద్ర = ఎడతెగని; ప్రకట = ప్రసిద్ధమైన; ప్రతాప = తేజస్సు అనెడి; **రవిచేనాశాంతరాళంబులన్** - రవి = సూర్యునిచే; చేన్ = చేత; ఆశా = దిక్కుల; అంతరాళంబులన్ = అంతములవరకు; **ప్రచ్ఛాదించుచుఁగ్రమ్మఱన్** - ప్రచ్ఛాదించుచున్ = చక్కగా కప్పుచు ; క్రమ్మఱన్ = మరల; **మథురకుంబద్మాక్షుఁడేతెంచి** - మథుర = మథురాపట్టణమున; కున్ = కు; పద్మాక్షుడు = కృష్ణుడు; ఏతెంచి = వచ్చి; **వీడాచ్ఛాదించి** - వీడున్ = పట్టణమును; ఆచ్ఛాదించి = కమ్ముకొని; **మహానిరోధముగఁజక్రాకారమై** - మహా = మిక్కలి; నిరోధము = నిర్బంధము; కన్ = అగునట్లు; చక్రాకారము = చక్రవ్యూహమగా; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **యా** - ఆ = ఆ యొక్క; **మ్లేచ్ఛవ్రాతమునెల్లఁద్రుంచె** - మ్లేచ్ఛ = తురకల; వ్రాతమున్ = సమూహమును; ఎల్లన్ = అంతటిని; త్రుంచెన్ = సంహరించెను; **రణభూమింబెంపు** - రణభూమిన్ = యుద్ధక్షేత్రమునందు; పెంపు = గొప్పదనము; **సొంపారఁగన్** - సొంపారగన్ = చక్కగాకనబడునట్లుగా.

10.1-1668-వ.| ఇట్లు = ఈ విధముగ; **మ్లేచ్ఛులంబొరిగొని** - మ్లేచ్ఛులన్ = తురకలను; పొరిగొని = చంపి; **మఱియు నమ్మథురానగరంబునంగల** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; మథురానగరంబునన్ = మథురాపట్టణమునందు; కల = ఉన్న; **ధనంబు** - ధనంబున్ = ధనమును; **ద్వారకానగరంబునకుంబంచిన** - ద్వారకానగరంబున్ = ద్వారకాపట్టణమున; కున్ = కు; పంచినన్ = పంపగా; **మనుష్యులుగొనిపోవునెడ** - మనుష్యులు = మానవులు; కొనిపోవు = తీసుకుపోతున్న; ఎడన్ = సమయమునందు;

10.1-1669-సీ.| **ఘోటకసంఘాత** - ఘోటక = గుర్రముల; సంఘాత = సమూహము యొక్క; **ఖురసమున్నిర్గత** - ఖుర = గిట్టలచే; సమ = మిక్కలి; ఉత్ = పైకి; నిర్గత = లేస్తున్న; ధూళి = దుమ్ము; జీమూత = మేఘముల; **సందోహముగను** - సందోహము = సమూహము; కను = అయినట్లు; మహనీయ = మిక్కిలిగొప్పవైన; మదకల = మదపుటేనుగు యొక్క;

**మాతంగకటదాన** - మాతంగకట = ఏనుగుచెక్కిళ్ళ యందలి; దాన = మదజలపు; ధారలు = కారెడి ధారలు; కీలాల = జల; **ధారలుగను** - ధారలు = ధారలు; కనున్ = అయినట్లు; నిరుపమ = సాటిలేని; **స్యందననేమి** - స్యందన = రథముల; నేమి = చక్రపుకమ్ముల యొక్క; నిర్ఘోషంబు = గట్టిధ్వని; దారుణ = భయంకరమైన; గర్జిత = ఉరుముల; **ధ్వానముగను** - ధ్వానము = చప్పుళ్ళు; కను = అయినట్లు; నిశిత = వాడి యైన; **శస్త్రాస్త్రమానిత** - శస్త్ర = శస్త్రముల యొక్క; అస్త్ర = అస్త్రముల యొక్క; మానిత = మనోజ్ఞమైన; **దీర్ఘరోచులు** - దీర్ఘ = అధికమైన; రోచులు = కాంతులు; **లలితసౌదామినీ** - లలిత = మనోజ్ఞమైన; **లతికలుగను** - సౌదమినీ = మెరుపు; లతికలు = తీగలు; కను = అయినట్లు.

10.1-1669.1-తే.| **శత్రురాజ** - శత్రు = విరోధి; రాజ = రాజుల; **ప్రతాపాగ్ని** - ప్రతాప = ప్రతాపము అనెడి; అగ్ని = అగ్ని; **శాంతముగను** - శాంతము = చల్లార్చునవి; కను = అయినట్లు; **వృష్టికాలమువచ్చునవ్విధముఁదోఁపనేగుదెంచె** - వృష్టికాలము = వానాకాలము; వచ్చు = వచ్చెడి; విధమునన్ = విధము; తోపన్ = కనబడునట్లు; ఏగుదెంచె = వచ్చెను; **జరాసంధుఁడిరువదియునుమూడునక్షౌహిణులుదన్ను** - జరాసంధుడు = జరాసంధుడు; ఇరువదియునుమూడున్ = ఇరవైమూడు; అక్షౌహిణులు = అక్షౌహిణుల సేన; తన్ను = అతనిని; మొనసి = పూని; **కొలువ** - కొలువన్ = సేవించుచుండగా.

10.1-1670-చ.| ఇటు = ఇలా; చనుదెంచి = వచ్చి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **మగధేశ్వరవాహినిఁజూచి** - మగధేశ్వర = జరాసంధుని {మగధేశ్వరుడు - మగధ దేశపు రాజు , జరాసంధుడు}; వాహినిన్ = సైన్యమును; చూచి = చూసి; **యుద్ధసంఘటనము** - యుద్ధ = యుద్ధమునకు; సంఘటనము = సన్నాహములు; మాని = చేయకుండ; **మానవులకైవడి** - మానవుల = సామాన్య మానవుల; కైవడిన్ = వలె; భీరుల = పిరికివారి; **భంగినోడి** - భంగిన్ = వలె; ఓడి = భయపడి; ముందటి = ముందరనున్న; **ధనమెల్ల** - ధనము = ధనములను; ఎల్లన్ = అన్నిటిని; డించి = దిగవిడిచి; **మృదుతామరసాభపదద్వయుల్** - మృదు = మెత్తని; తామరస = తామరలను; ఆభ = పోలిన; పద = పాదముల; ద్వయుల్ = యుగళములు కలవారు; **క్రియాపటువులు** - క్రియా = పనిసాధించుట యందు; పటువులు = దార్ఢ్యము గలవారు; **రామకేశవులు** - రామ = బలరాముడు; కేశవులు = కృష్ణులు; పాఱిరి = పరుగిడిరి; **ఘోరవనాంతరంబులన్** - ఘోర = భీకరమైన; వనా = అడవుల; అంతరంబులన్ = లోపలకి.

10.1-1671-వ.| ఇట్లు = ఈ విధముగ ; పఱచుచున్న = పరుగెడుతున్న; **కృష్ణబలభద్రులంజూచి** - కృష్ణ = కృష్ణుడు; బలభద్రులన్ = బలరాములను; చూచి = చూసి; వారల = వారి యొక్క; **ప్రభావంబులెఱుంగక** - ప్రభావంబుల్ = మహిమలను; ఎఱుంగక = తెలియక; పరిహసించి = ఎగతాళి చేసి.

10.1-1672-ఉ.| ఓ = ఓయీ; **యదువీరులార** - యదు = యాదవ వంశపు ; వీరులార = యుద్ధవీరులు; **రభసోద్ధతిఁబాఱకుఁడిట్లు** - రభస = తొందరపాటు యొక్క; ఉద్ధతిన్ = అతిశయముచేత; పాఱకుడు = పారిపోకండి; ఇట్లు = ఈ విధముగ; **పాఱినంబోయెడువాఁడఁగాను** - పాఱినన్ = పారిపోతున్నచో; పోయెడు = విడిచిపోయెడి; వాడను = వాడిని;

కాను = కాదు; మిము - మిమున్ = మిమ్ము; భూమినడంగిన - భూమిన్ = నెలలోనికి; అడంగినన్ = దూరిపోయిన; మిన్ను - మిన్నున్ = ఆకాశమునకు; ప్రాకినందోయధిఁజొచ్చినఁదగిలి - ప్రాకినన్ = ఎగిరిన; తోయధి = సముద్రమునందు; చొచ్చినన్ = మునిగినను; తగిలి = వెంటనంటి వచ్చి; త్రుంచెదనంచు - త్రుంచెదన్ = చంపెదను; అంచున్ = అని; సమస్తసేనతోఁబాయక - సమస్త = ఎల్ల; సేన = సేనల; తోన్ = తోటి; పాయక = విడువకుండ; వచ్చె - వచ్చెన్ = వచ్చెను; వెంటఁబడి - వెంటబడి = వెంబడించి; బాహుబలాఢ్యుఁడు - బాహుబల = భుజబలము యొక్క; ఆఢ్యుడు = సంపత్తి కలవాడు; మాగధేశుఁడున్ - మాగధేశుడున్ = జరాసంధుడు.

10.1-1673-వ.| మఱియుం - మఱియున్ = తరువాత; బలాయమానులై - పలాయమానులు = పారిపోవుచున్నవారు; ఐ = అయ్యి; బహుయోజనంబుల - బహు = అనేక; యోజనంబుల = యోజనముల; దూరంబు - దూరంబున్ = దూరము; చని = వెళ్ళి; విశ్రాంతులై - విశ్రాంతులు = అలసినవారు; ఐ = అయ్యి; తమకు - తమ = వారల; కున్ = కు; డాఁగ - డాగ = దాగుకొనుటకు; నెలవగునని - నెలవు = అనువగుచోటు; అని = అని; యింద్రుండు - ఇంద్రుండు = ఇంద్రుడు; మిక్కలి = అధికముగా; వర్షింపఁబ్రవర్షణాఖ్యంబై - వర్షింపన్ = వానకురిపించుచేత; ప్రవర్షణ = ప్రవర్షణ అనెడి; ఆఖ్యంబు = పేరుపొందినది; ఐ = అయి; పదునొకండు = పదకొండు (11); యోజనంబుల = యోజనముల కొలతగల; పొడవునునంతియ - పొడవును = పొడుగు; అంతియన్ = అంతే; వెడలుపునుంగల - వెడలుపునున్ = వెడల్పు; కల = కలిగిన; గిరి - గిరిన్ = కొండను; యెక్కిరంత - ఎక్కిరి = ఎక్కిరి; అంత = అటుపిమ్మట.

10.1-1674-శా.| ఆ = ఆ యొక్క; శైలేంద్రము - శైల = పర్వత; ఇంద్రము = శ్రేష్ఠము; చుట్టిరా = చుట్టూరా; విడిసి = చుట్టుముట్టి; రోషావిష్టుఁడై - రోషావిష్టుడు = రోషావేశముకలవాడు; ఐ = అయ్యి; మాగధోర్వీశుండా - మాగధోర్వీశుండు = జరాసంధుడు {మాగధోర్వీశుడు - మాగధ దేశ ప్రభువు, జరాసంధుడు}; ఆ = ఆ యొక్క; వసుదేవనందనులఁదా - వసుదేవ = వసుదేవుని; నందనులన్ = పుత్రులను; తాన్ = అతను; వీక్షింపఁగాలేక - వీక్షింపగాన్ = కనుగొన; లేక = లేకపోవుటచే; తన్నాశేచ్ఛన్ - తత్ = వారిని; నాశ = నాశనముచేయవలెనని; ఇచ్ఛన్ = కోరికతో; బిల = గుహలలోను; సాను = చరియలలోను; శృంగములఁబూర్ణక్రోధుఁడై - శృంగములన్ = శిఖరములలోను; పూర్ణ = పూర్తిగా; క్రోధుడు = కోపమెచ్చినవాడు; ఐ = అయ్యి; కాష్టముల్ = కర్రలను, దుంగలను; రాసుల్గానిడి - రాసులుగా = పోగులుగా; ఇడి = పెట్టి; చిచ్చుపెట్టఁబనిచెన్ - చిచ్చు = నిప్పు; పెట్టన్ = పెట్టుటకు; పనిచెన్ = నియమించెను; రౌద్రంబుతో - రౌద్రంబు = భీకరత్వము; తోన్ = తోటి; భృత్యులన్ = సేవకులను.

10.1-1675-వ.| ఇట్లు = ఈ విధముగ; జరాసంధపరిజనప్రదీపితంబైన - జరాసంధ = జరాసంధుని; పరిజన = సేవకులచే; ప్రదీపితంబు = రాజేయబడినది; ఐన = అయిన; మహానలంబుదరికొనియె - మహా = గొప్ప; అనలంబు = అగ్ని; తరికొనియెన్ = రగుల్కొనెను; అందు = దానిలో.

10.1-1676-క.| పొగలెగసెఁబొగల - పొగలు = ధూమములు; ఎగసెన్ = మీదికి లేచెను; పొగలన్ = పొగలకు; తుదలను - తుదలన్ = చివర్లలో; మిగులుచు - మిగులుచున్ = అతిశయించుచు; మిడుఁగుఱులు - మిడుగుఱులున్ = నిప్పురవ్వలు; నిగిడె - నిగిడెన్ = చెలరేగెను; మిడుఁగుఱుగమి - మిడుగుఱుల = నిప్పురవ్వల; గమి = సమూహము; మున్నుగ - మున్నుగన్ = ముందుగా; బ్రహ్మాండము = లోకమంతా; నిండను = నిండిపోతన్నట్లు; భగభగ = భగభగ (మంటల శబ్దం); యని - అని = అని; మంటలొదివె - మంటలు = మంటలు; ఒదివెన్ = పుట్టినవి; భయదములగుచున్ - భయదములున్ = భయంకరములుగా; అగుచున్ = అగుచు.

10.1-1677-వ.| మఱియునమ్మహానలంబు - మఱియున్ = తరువాత; ఆ = ఆ యొక్క; మహా = మిక్కిలి పెద్దదైన; అనలంబు = అగ్ని; బిల = గుహలలోను; సాను = కొండచరియలమీద; శృంగ = శిఖరములందు; వృక్ష = చెట్లకు; లతా = తీగలకు; కుంజ = పొదల; పుంజంబులదరికొని - పుంజంబులన్ = సమూహములందు; తరికొని = అంటుకొని; శిఖలు = అగ్నికీలలు; కిసలయంబులుగ - కిసలయంబులుగన్ = చిగుళ్ళులాగ; విస్ఫులింగంబులు - విస్ఫులింగంబులున్ = నిప్పురవ్వలు; విరులుగ - విరులుగన్ = పూలులాగ; సముద్ధూత - సమ = మిక్కిలి; ఉద్ధూత = మీదికెగయుచున్న; ధూమపటలంబులు - ధూమ = పొగ; పటలంబులున్ = సమూహములు; బంధురస్కంధశాఖా - బంధుర = చక్కటి; స్కంధ = చెట్టుబోదెలు; శాఖా = కొమ్మలు; విసరంబులుగననోకహంబుకైవడినభ్రంకషంబై - విసరంబులుగన్ = సమూహములులాగ; అనోకహంబు = వృక్షములు; కైవడిన్ = వలె; అభ్రన్ = ఆకాశమును; కషంబు = ఒరుసుకొనునది; ఐ = అయ్యి; ప్రబ్బి - ప్రబ్బి = వ్యాపించి, పాకి; కఠోరసమీరణసమున్నత - కఠోర = తీవ్రమైన; సమీరణ = గాలులచేత; సమున్నత = మిక్కిలిపెద్దపైన; మహోల్కాజాల - మహా = గొప్ప; ఉల్కా = నిప్పురవ్వలు; జాల = సమూహములవలన; తిరోహిత = వెనుతిరిగిన; వియచ్చర - వియచ్చర = ఆకాశమున తిగిగెడి; విమానంబును = విమానములు కలది; వివిధ = పెక్కు; విధూమవిస్ఫులింగ - విధూమ = పొగతోకూడిన; విస్ఫులింగ = నిప్పురవ్వల; విలోకనప్రభూత - విలోకన = చూచుటచేత; ప్రభూత = కలిగిన; నూతనతారకాభ్రాంతి - నూతన = కొత్త; తారకా = నక్షత్రములు అనెడి; భ్రాంతిన్ = భ్రమచేత; విభ్రాంత = ఆశ్చర్యపోతున్న; గగనచరంబును - గగనచరంబున్ = ఆకాశగమనులు కలది; సంతప్తమాన = ఉడికిపోతున్న; సరోవరసలిలంబును - సరోవర = చెరువులలోని; సలిలంబును = నీళ్ళుకలది; విశాల = బాగాపెద్దపైన; జ్వాలాజాల - జ్వాల = మంటల; జాల = సమూహములచే; జాజ్వల్యమాన = కాలిపోతున్న; తక్కోల = తక్కోలపుచెట్ల; చందనాగరు - చందన = గంధంచెట్ల; అగరు = అగులుచెట్ల; కర్పూర = ఘనసారపుచెట్ల; ధూమ = పొగల యొక్క; వాసనావాసిత - వాసనా = సువాసనులచే; వాసిత = పరిమళించుచున్న; గగనకుహరంబునుగరాళకీలాజాల - గగనకుహరంబునున్ = ఆకాశము; కరాళ = భయంకరమైన; కీలా = మంటల; జాల = సమూహములచేత; దందహ్యమాన = కాల్చబడుతున్న; కీచకనికుంజ - కీచక = వెదురు; నికుంజ = పొదల; పుంజసంజనిత - పుంజ = సమూహములందు; సంజనిత = పుట్టుచున్న; చిటచిటారావపరిపూరిత - చిటచిట = చిటపటమనెడి; ఆరావ = ధ్వనులచే; పరిపూరిత = పూర్తిగానిండిపోయిన; దిగంతరాళంబును - దిక్ = దిక్కుల; అంతరాళంబున్ = మధ్యప్రదేశమంతాకలది; భయంకర = భీకరమైన; బహుళతర = చాలాఎక్కువైన {బహుళము - బహుళతరము - బహుళతమము }; శాఖాభిద్యమాన - శాఖా =

శాఖలు; భిద్యమాన = విరిగిపడిపోవుటవలని; పాషాణఘోషణ - పాషాణ = బండరాళ్ళ; ఘోషణ = గట్టిధ్వనులుచేత; పరిమూర్చిత = మూర్ఛపొందిపబడిన; ప్రాణిలోకంబును - ప్రాణి = జీవ; లోకంబును = జాలము కలది; సంతప్యమాన = మిక్కిలికాలిపోతున్న; శాఖిశాఖాంతర - శాఖి = చెట్ల; శాఖా = కొమ్మలు; అంతరన్ = లోపల; నిబిడ = చిక్కుకొన్న; నీడనిహిత - నీడ = గూళ్ళ యందు; నిహిత = ఉంచబడిన; శాబకవియోగ - శాబక = పిల్లల; వియోగ = ఎడబాటువలని; దుఃఖ = దుఃఖముచేత; డోలాయమాన = చలించిపోయిన; విహంగకులంబును - విహంగ = పక్షుల; కులంబును = సమూహము; మహాహేతిసందీప్యమాన - మహా = పెద్దపెద్ద; హేతి = మంటలచేత; సందీప్యమాన = ప్రకాశింపజేయబడిన; కటిసూత్ర = మొలనూళ్ళకు; సంఘటిత = కట్టబడిన; మయూరపింఛ - మయూర = నెమలి; పింఛ = పింఛముల యొక్క; కుచకలశయుగళ - కుచ = స్తనములనెడి; కలశ = కలశములు; యుగళ = జంట యొక్క; భారాలస - భార = బరువుచేత; అలస = బడలిన; శబరకామినీసమాశ్రిత - శబర = బోయ; కామినీ = స్త్రీలచేత; సమాశ్రిత = ఆశ్రయింపబడిన; నిర్ఝరంబును = సెలయేళ్ళు కలది; దగ్ధానేక - దగ్ధ = కాలిపోయిన; అనేక = పెక్కు; మృగమిథునంబునునై - మృగ = లేళ్ళ; మిథునంబును = జంటలు కలది; ఐ = అయ్యి; యేర్చునెడ - ఏర్చున్ = దహించెడి; ఎడన్ = సమయమునందు.

10.1-1678-క.| ఇలనేకాదశ - ఇలన్ = భూమి యందు; ఏకాదశ = పదకొండు (11); యోజనముల = యోజనములప్రమాణము; పొడవగు - పొడవు = పొడుగు; అగు = కల; శైలశిఖరముననుండి - శైల = కొండ; శిఖరమునన్ = కొన; నుండి = నుండి; వడిన్ = వేగముగా; బలకృష్ణులు - బల = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; రిపుబలముల - రిపు = శత్రువుల; బలముల = సైన్యముల; వెలికుఱికిరి - వెలి = వెలుపలి; కిన్ = కి; ఉఱికిరి = పారిపోయిరి; కానఁబడక - కానబడకన్ = కనుపించకుండ; విలసితలీలన్ - విలసిత = ఆటలాడుతున్న; లీలన్ = విధముగా.

10.1-1679-వ.| ఇట్లు = ఈ విధముగ ; శత్రువుల = విరోధిసైన్యమును; వంచించి = మోసగించి; యాదవేంద్రులు - యాదవేంద్రులున్ = రామకృష్ణులు {యాదవేంద్రులు - యదు వంశపు ప్రభువులు, బలరాముడు కృష్ణుడు}; సముద్రపరిఖంబైన - సముద్ర = సముద్రము; పరిఖంబు = అగడ్తగా కలిగినది; ఐన = అయిన; ద్వారకానగరంబునకుంజనిరి - ద్వారకా = ద్వారక అనెడి ; నగరంబున్ = పట్టణమునకు; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; జరాసంధుండు - జరాసంధుండున్ = జరాసంధుడు కూడ; వారలు = వారు; దగ్ధులైరని - దగ్ధులు = కాలిపోయినవారు; ఐరి = అయితిరి; అని = అని; తలంచుచు = భావిస్తూ; బలంబులుందానును - బలంబులున్ = సైన్యములును; తానును = అతను; మగధదేశంబునకు - మగధదేశంబున్ = మగధదేశమున; కున్ = కు; మరలిచనియెనని - మరలి = వెనుతిరిగి; చనియెన్ = వెళ్ళిపోయెను; అని = అని; చెప్పి = చెప్పి; శుకుండు = శుకుడు; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1680-క.| ఆ = ఆ ప్రసిద్ధుడైన ; వనజగర్భు = బ్రహ్మదేవుని; పంపున - పంపునన్ = ఆజ్ఞచేత; రైవతుఁడను - రైవతుడు = రైవతుడు; అను = అనెడి; రాజుదెచ్చి - రాజున్ = రాజు; తెచ్చి = తీసుకొచ్చి; రామునకిచ్చెన్ - రామున్ =

బలరామునిని; కిన్ = కి; ఇచ్చెన్ = భార్యగా ఇచ్చెను; రేవతి = రేవతి; **యనియెడు** - అనియెడి = అనెడి; కన్యను = అవివాహితను; భూవర = రాజా; మును = ఇంతకు ముందు; **వింటిగాదె** - వింటి = విన్నావు; కాదె = కదా; **బుద్ధిందెలియన్** - బుద్ధిన్ = మనసునకు; తెలియన్ = తెలియునట్లుగా.

10.1-1681-వ.| తదనంతరంబ = ఆ తరువాత.

10.1-1682-మ.| **ఖగనాథుండమరేంద్రు** - ఖగనాథుండు = గరుత్మంతుడు {ఖగనాథుడు - పక్షుల ప్రభువు, గరుత్మంతుడు}; అమరేంద్రున్ = దేవేంద్రుని; గెల్చి = జయించి; సుధ = అమృతమును; **మున్ గైకొన్న** - మున్ = పూర్వము; కైకొన్న = తీసుకొన్న; చందంబునన్ = విధముగా; **జగతీనాథులఁజైద్యపక్షచరులన్** - జగతీనాథులన్ = రాజులను; చైద్య = శిశుపాలుని {చైద్యుడు - చేది దేశ ప్రభువు, శిశుపాలుడు}; పక్ష = పక్షమునందు; చరులన్ = వర్తించువారిని; **సాళ్వాదులన్** - సాళ్వ = సాళ్వుడు; ఆదులన్ = మొదలగువారిని; గెల్చి = జయించి; **భద్రగుఁడై** - భద్రగుడు = శుభమునుపొందువాడు; ఐ = అయ్యి; చక్రి = కృష్ణుడు {చక్రి - చక్రాయుధము కలవాడు, కృష్ణుడు, విష్ణువు}; **వరించె** - వరించెన్ = వివాహమాడెను; **భీష్మకసుతన్** - భీష్మక = భీష్మకుని యొక్క; సుతన్ = కుమార్తెను; **రాజీవగంధిన్** - రాజీవ = పద్మములవంటి; గంధిన్ = సువాసన కలామెను; **రమాభగవత్యంశభవన్** - రమా = లక్ష్మీ; భగవతి = దేవి యొక్క {భగవతి - షడ్గుణములచే (1మహాత్వ 2ధైర్య 3కీర్తి 4శ్రీ 5జ్ఞాన 6వైరాగ్యములుచే) ఐశ్వర్యురాలు, దేవి}; అంశ = అంశతో; భవన్ = పుట్టినామెను; **మహాగుణమణిన్** - మహా = గొప్ప; గుణ = సుగుణములనెడి {సుగుణములు - శమము దమము ఉపరతి తితిక్ష శ్రద్ధ సమాధానము ఆది గొప్ప మంచి గుణములు}; మణిన్ = రత్నములు కలామెను; **బాలామణిన్** - బాలా = కన్యకలందు; మణిన్ = శ్రేష్ఠురాలను; రుక్మిణిన్ = రుక్మిణిని.

10.1-1683-వ.| **అనిన** - అనినన్ = అనగా; **రాజిట్లనియె** - రాజు = పరీక్షిన్మహారాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; మున్ను = ఇంతకు ముందు; **రాక్షసవివాహంబున** - రాక్షస = రాక్షసము అనెడి {రాక్షసము - బలాత్కారమున కన్యను అపహరించి వివాహమాడు పద్ధతి}; వివాహంబునన్ = వివాహపద్ధతిని {అష్టవిధవివాహములు - 1బ్రాహ్మము 2దైవము 3ఆర్షము 4ప్రాజాపత్యము 5ఆసురము 6గాంధర్వము 7రాక్షసము 8పైశాచము}; **స్వయంవరంబునకు** - స్వయంవరంబున్ = స్వయంవరమున {స్వయంవరము - కన్య ఇష్టానుసారము భర్తను ఎంచుకొని వరించుట}; కున్ = కు; వచ్చిన = వచ్చినట్టి; హరి = కృష్ణుడు; **రుక్మిణింగొనిపోయెనని** - రుక్మిణిన్ = రుక్మిణిని; కొనిపోయెన్ = తీసుకెళ్ళెను; అని = అని; పలికితివి = చెప్పితివి; **కృష్ణుండొక్కరుండెవ్విధంబున** - కృష్ణుండు = కృష్ణుడు; ఒక్కరుండున్ = ఒక్కడు; ఏ = ఏ; విధంబునన్ = విధముగా; **సాళ్వాదుల** - సాళ్వ = సాళ్వుడు; ఆదులన్ = మున్నగువారిని; జయించి = గెల్చి; తన = తన యొక్క; **పురంబునకుంజనియె** - పురంబున్ = పట్టణమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.1-1684-శా.| కల్యాణాత్మకమైన - కల్యాణాత్మకము = శుభములు కలది; ఐన = అయిన; విష్ణుకథలాకర్ణించుచున్ - విష్ణు = విష్ణుమూర్తి యొక్క; కథలున్ = కథలను; ఆకర్ణించుచున్ = వినుచు; ముక్తవైకల్యుండెవ్వఁడు - ముక్త = విడువబడిన; వైకల్యుండు = వికలత్వము కలవాడు; ఎవ్వడు = ఎవరు మాత్రము; తృప్తుఁడౌనది - తృప్తుడు = తృప్తిచెందినవాడు; ఔన్ = అగును; అది = అట్టిది; వినంగాఁగ్రొత్తలౌచుండు - వినంగన్ = వినుచుండగా; క్రొత్తలు = అపూర్వమైనవిగా; ఔచుండున్ = అనిపించును; సాకల్యంబేర్పడ - సాకల్యంబు = సమస్తము; ఏర్పడన్ = విశదమగునట్లు; భూసురోత్తమ - భూసుర = బ్రాహ్మణ; ఉత్తమ = శ్రేష్ఠుడా; యెఱుఁగంబల్కవే - ఎఱుంగన్ = తెలియ; పల్కవే = చెప్పుము; రుక్మిణీ - రుక్మణీ = రుక్మిణీ దేవి యొక్క; కల్యాణంబు - కల్యాణంబున్ = కల్యాణ కథనమును; వినంగ - వినంగన్ = వినవలెనని; నాకు - నా = నా; కున్ = కు; మదిలోఁగౌతూహలంబయ్యెడిన్ - మది = మనసు; లోన్ = అందు; కౌతూహలంబు = కుతూహలముకలుగుట; అయ్యెడిన్ = పుట్టుచున్నది.

10.1-1685-క.| భూషణములు = అలంకారములు; చెవులకు - చెవుల్ = శ్రవణేంద్రియముల; కున్ = కు; బుధ = జ్ఞానులకు; తోషణములనేకజన్మ - తోషణముల్ = సంతోషమునిచ్చునవి; అనేక = పెక్కు; జన్మ = జన్మలకు చెందిన; దురితౌఘ - దురిత = పాపముల; ఓఘ = సమూహములను; వినిశ్శోషణములు = మిక్కలి ఆవిరి జేయునవి; మంగళతరఘోషణములు - మంగళతర = మిక్కిలి శుభకరమైన; ఘోషణములు = పులుకులు; గరుడగమను = విష్ణుమూర్తి యొక్క; గుణభాషణముల్ - గుణ = దివ్యగుణములు; భాషణముల్ = తెలిపెడి మాటలు.

10.1-1686-వ.| అని = అని; రాజడిగిన - రాజు = రాజు; అడిగినన్ = అడుగగా; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1687-చ.| వినుము = వినుము; విదర్భదేశమున - విదర్భ = విదర్భ అను; దేశమునన్ = దేశమునందు; వీరుఁడు - వీరుడు = యోధుడు; కుండినభర్త - కుండిన = కుండిన పట్టణమునకు; భర్త = రాజు; భీష్మకుండనునొక - భీష్మకుండు = భీష్మకుడు; అను = అనెడి; ఒక = ఒక; దొడ్డరాజుగలఁడాతనికేవురు - దొడ్డ = గొప్ప; రాజు = రాజు; కలడు = ఉన్నాడు; అతని = అతని; కిన్ = కి; ఏవురు = ఐదుగురు (5); పుత్రులగ్రజుండనయుఁడు - పుత్రుల్ = కొడుకులు; అగ్రజుడు = పెద్దవాడు {అగ్రజుడు - ముందు పుట్టినవాడు, పెద్దవాడు}; అనయుడు = చెడ్డవాడు; రుక్మినాఁబరఁగునందఱకుంగడగొట్టు - రుక్మినాన్ = రుక్మి అనుపేరుతో; పరగు = ప్రసిద్ధుడై ఉండెను; అందఱ = అందరిలో; కున్ = కి; కడగొట్టు = కడపటి; చెల్లెలై - చెల్లెలు = చెల్లెలు; ఐ = అయ్యి; మనుజవరేణ్య = రాజా; పుట్టెనొక - పుట్టెను = పుట్టెను; ఒక = ఒక; మానిని = స్త్రీ; రుక్మిణినాఁబ్రసిద్ధ - రుక్మిణినాన్ = రుక్మిణి అనుపేరుతో {రుక్మిణి - రుక్మమస్యాసీతి రుక్మిణి (వ్యుత్పత్తి), సువర్ణి}; ప్రసిద్ధ = ప్రసిద్ధురాలు; యై - ఐ = అయ్యి.

10.1-1688-క.| బాలేందురేఖదోఁచిన - బాలేందురేఖ = నెలవంక {బాలేందురేఖ - నెల మొదటిరోజు (అమావాశ్య వెళ్ళిన పాడ్యమునాటి) చంద్రబింబము యొక్క వంక , నెలవంక}; తోచినన్ = ఉదయించగా; లాలిత = మనోజ్ఞముగా;

యగునపరదిక్కులాగున - అగున్ = అయ్యెడి; అపరదిక్కు = పడమర; లాగునన్ = వలె; ధరణీపాలుని = రాజు యొక్క; గేహము = గృహము, నివాసము {గృహము (ప్ర) - గేహము (వి)}; మెఱసెను = ప్రకాశించెను; బాలిక = ఆడపిల్ల; జన్మించి = పుట్టి; యెదుగ - యెదుగన్ = పెరుగుచుండగా; భాసురమగుచున్ - భాసురము = మిక్కిలి ప్రకాశముకలది; అగుచున్ = అగుచు.

10.1-1689-వ.| మఱియును - మఱియునున్ = ఇంకను; నానాదినప్రవర్ధమాన - నానాదిన = నానాటికి; ప్రవర్ధమాన = పెరుగుచున్నది; ఐ = అయ్యి.

10.1-1690-సీ.| పేర్వేరబొమ్మల - పేర్వేరన్ = పేరుపేరున; బొమ్మల = ఆయా బొమ్మలకు; పెండ్లిండ్లు = పెళ్ళిళ్ళు; చేయుచునబలలతోడ - చేయుచున్ = చేస్తూ; అబలల = బాలికల; తోడన్ = తోటి; వియ్యంబులందు - వియ్యంబులు = సంబంధములు; అందున్ = చేయును; గుజ్జెనఁగూళులుగొమరొప్ప - గుజ్జనగూళులున్ = గుజ్జెనగూళ్ళు {గుజ్జెనగూళ్ళు - పిల్లలు ఆటలందు చిన్నచిన్న గిన్నెలలో తయారుచేసుకొను ఆహారపదార్థములు }; కొమరొప్ప = చక్కగా; వండించి = తయారుచేయించి; చెలులకుఁబెట్టించుఁజెలువుమెఱసి - చెలుల్ = స్నేహితుల; కున్ = కు; పెట్టించున్ = పెట్టించును; చెలువు = చక్కదనములు; మెఱసి = పెంపొందగా; రమణీయ = అందమైన; మందిరారామ - మందిర = గృహములందలి; ఆరామ = ఉద్యానవనములోని; దేశంబులఁబువ్వుఁదీగెలకునుబ్రోది - దేశంబులన్ = ప్రదేశములందు; పువ్వుతీగెల్ = పూలతీవల; కున్ = కు; ప్రోది = పోషించుట; చేయు - చేయున్ = చేయును; సదమల = మిక్కలినిర్మలమైన; మణిమయసౌధభాగంబుల - మణి = రత్నాలు; మయ = పొదిగిన; సౌధ = మేడలపై (డాబాల); భాగంబులన్ = భాగముల; లీలతో - లీల = విలాసముల; తోన్ = తోటి; భర్మడోలికలనూఁగు - భర్మ = బంగారు; డోలికలన్ = ఊయలలందు; ఊగున్ = ఊగును.

10.1-1690.1-తే.| బాలికలతోడఁజెలరేగి - బాలికల = బాలల; తోడన్ = తోటి; చెలరేగి = విజృంభించి; బంతులాడు - బంతులు = బంతులాటలు; ఆడున్ = ఆడును; శారికా = గోరువంకల; కీర = చిలుకల; పంక్తికిఁజదువుఁజెప్పు - పంక్తి = సమూహముల; కిన్ = కు; చదువున్ = పలుకులు పలుకుట; చెప్పున్ = చెప్పును; బర్హి = నెమళ్ళ; సంఘములకు - సంఘముల్ = సమూహముల; కున్ = కు; మురిపములుగరపు - మురిపెములున్ = నడకల వయ్యారములు; కరపున్ = నేర్పును; మదమరాళంబులకుఁజూపు - మద = మదించిన; మరాళంబుల్ = హంసల; కున్ = కు; చూపున్ = నేర్పును; మందగతులు - మంద = మెల్లని; గతులు = నడకలు.

10.1-1691-వ.| అంత - అంతన్ = అంతట.

10.1-1692-సీ.| దేవకీసుతు = కృష్ణుని యొక్క {దేవకీసుతుడు - దేవకీదేవి పుత్రుడు, కృష్ణుడు}; కోర్కి = కోరికలు అనెడి; తీఁగలు - తీగెలు = తీవెలు; వీడంగ - వీడంగన్ = కొనసాగగా, వర్ధిల్లగా; వెలఁదికి - వెలది = స్త్రీ; కిన్ = కి; మైదీఁగ - మై =

దేహము అనెడి ; తీగ = తీవె; వీడఁదొడఁగెఁగమలనాభుని - వీడన్ = వర్ధిల్ల, వికసింప; తొడగెన్ = మొదలెట్టెను; కమలనాభుని = కృష్ణుని యొక్క {కమలనాభుడు - కమలము (బ్రహ్మ పుట్టిన) బొడ్డున కలవాడు, విష్ణువు}; చిత్తకమలంబు - చిత్త = మనసు అనెడి ; కమలంబు = పద్మము; వికసింపఁగాంతినింతికి - వికసింపన్ = వికసించునట్లు; కాంతిన్ = ప్రకాశముతో; ఇంతి = సుందరి; కిన్ = కి; ముఖకమలమొప్పె - ముఖ = ముఖము అనెడి ; కమలము = పద్మము; ఒప్పెన్ = చక్కనయ్యెను; మధువిరోధికిలోన - మధువిరోధి = కృష్ణుని {మధువిరోధి - మధుఅనెడి రాక్షసుని శత్రువు , విష్ణువు}; కిన్ = కి; లోనన్ = మనసులో; మదనాగ్ని - మదనా = మన్మథ; అగ్ని = తాపము; పొడచూపఁబొలఁతికిజనుదోయి - పొడచూపన్ = కనబడగా; పొలతి = సుందరి; కిన్ = కి; చను = స్తనముల; దోయిన్ = ద్వయము; పొడవుజూపె - పొడవు = వృద్ధిచెందుట; చూపెన్ = కనబడెను; శౌరికి - శౌరి = కృష్ణుని {శౌరి - శూరుని మనుమడు, కృష్ణుడు}; కిన్ = కి; ధైర్యంబు = తాలిమి; సన్నమై - సన్నము = తక్కువ; ఐ = అయ్యి; డయ్యంగ - డయ్యంగన్ = పొందగా; జలజాక్షి = సుందరి యొక్క {జలజాక్షి - పద్మముల వంటి కన్నులామె, స్త్రీ}; మధ్యంబు = నడుము; సన్నమయ్యె - సన్నమున్ = సన్నముగా; అయ్యెన్ = అయినది.

10.1-1692.1-ఆ.| హరికిఁబ్రేమబంధమధికంబుగాఁగేశబంధమధికమగుచు - హరి = కృష్ణుని; కిన్ = కి; ప్రేమ = ప్రేమమీద; బంధము = ఆసక్తి; అధికంబు = పెరుగుతున్నది; కాన్ = అగుచుండగా; కేశ = తలవెంట్రుకల; బంధము = సమూహము; అధికము = సమృద్ధి; అగుచున్ = పొందుతు; బాలకమరెఁబద్మనయనువలనఁబ్రమదంబు - బాల = బాలిక; కున్ = కు; అమరెన్ = ఒప్పినది; పద్మనయను = కృష్ణుని {పద్మనయనుడు - పద్మాక్షుడు, కృష్ణుడు}; వలన = వైపు; ప్రమదంబు = సంతోషములు; నిండార - నిండారన్ = సమృద్ధి యగుచుండగ; నెలఁత - నెలత = సుందరి; యౌవనంబు - యౌవనంబున్ = ప్రాయము; నిండి = పరిపూర్ణమై; యుండె - ఉండె = ఉన్నది.

10.1-1693-వ.| ఇట్లు = ఈ విధముగ; రుక్మి = రుక్మి; రుక్మరథ = రుక్మరథుడు; రుక్మబాహు = రుక్మబాహువు; రుక్మకేశ = రుక్మకేశుడు; రుక్మనేత్రులనునేవురకుంజెలియలైన - రుక్మనేత్రులు = రుక్మనేత్రుడులు; అను = అనెడి; ఏవురు = ఐదుగురు (5); కున్ = కు; చెలియలి = చెల్లెలు; ఐన = అయినట్టి; రుక్మిణీదేవిదన - రుక్మిణీ = రుక్మిణి అనెడి; దేవి = దేవి; తన = తన యొక్క; యెలప్రాయంబున - యెల = లేత; ప్రాయంబునన్ = యౌవనమునందు.

10.1-1694-క.| తన = తన యొక్క ; తండ్రిగేహమునకుంజనుదెంచుచునున్న - తండ్రి = తండ్రి యొక్క ; గేహమున్ = ఇంటి; కున్ = కి; చనుదెంచుచున్ = వస్తూ; ఉన్న = ఉన్నట్టి; యతిథిజనులవలనఁగృష్ణుని - అతిథి = అతిథులుగావచ్చు; జనుల = వారి; వలనన్ = ద్వారా; కృష్ణుని = కృష్ణుని యొక్క; రూప = రూపసౌందర్యము; బల = శక్తిసామర్థ్యములు; గుణాదులు - గుణ = సుగుణములు; ఆదులున్ = మొదలగువాటిని; విని = విని; కృష్ణుఁడుదనకుఁదగిన - కృష్ణుడు = కృష్ణుడు; తన = ఆమె; కున్ = కు; తగిన = సరిపడు; విభుఁడని - విభుడు = భర్త; అని = అని; తలఁచెన్ - తలచెన్ = ఎంచెను.

10.1-1695-క.| ఆ = ఆ యొక్క ; లలన = సుందరి యొక్క; రూపు = రూపసౌందర్యము; బుద్ధియు - బుద్ధియున్ = చక్కటిప్రజ్ఞ; శీలము = నడవడిక; లక్షణము = మంచిలక్షణములు {లక్షణత్రయములు - 1ఆతద్వ్యావృత్తి లక్షణము 2తటస్థ లక్షణము 3స్వరూప లక్షణము}; గుణముఁజింతించి - గుణమున్ = సుగుణములు; చింతించి = విచారించి; తగన్ = తగినట్లు; బాలారత్నముఁదనకిల్లాలుగఁజేకొందుననుచు - బాలా = బాలికలలో; రత్నమున్ = శ్రేష్ఠురాలిని; తన = అతని; కిన్ = కి; ఇల్లాలుగన్ = భార్యగా; చేకొందును = చేపట్టెదను; అనుచున్ = అని; హరియుందలఁచెన్ - హరియున్ = కృష్ణుడు కూడ; తలచెన్ = భావించెను.

10.1-1696-వ.| అంత = అంతట.

10.1-1697-ఉ.| బంధువులెల్లఁగృష్ణునకు - బంధువులు = చుట్టములు; ఎల్లన్ = అందరు; కృష్ణున్ = కృష్ణుని; కున్ = కి; బాలికనిచ్చెదమంచు - బాలికను = కన్యకను, రుక్మిణిని; ఇచ్చెదము = పెండ్లిచేయుదుము; అంచున్ = అని; శేముషీసింధువులై - శేముషీ = సద్బుద్ధి; సింధువులు = సముద్రమంత కలవారు; ఐ = అయ్యి; విచారములు = ఆలోచనలు; చేయఁగ - చేయగన్ = చేయుచుండగా; వారలనడ్డపెట్టి - వారలన్ = వారిని; అడ్డపెట్టి = అడ్డుకొని; దుస్సంధుఁడు - దుస్సంధుడు = చెడ్డప్రతిజ్ఞ కలవాడు; రుక్మి = రుక్మి; కృష్ణునెడఁజాల - కృష్ణున్ = కృష్ణుని; ఎడన్ = అందు; చాల = అధికముగా; విరోధముఁజేసి - విరోధమున్ = శత్రుత్వము; చేసి = పెట్టుకొని; మత్తపుష్పంధయవేణినిత్తు - మత్త = మదించిన; పుష్పంధయ = తుమ్మెదలవంటి {పుష్పంధయము - పూలలోని మధువునుగ్రోలునది, తుమ్మెద}; వేణిన్ = జడకలామెను, రుక్మిణిన్; ఇత్తున్ = వివాహమున ఇచ్చెదను; శిశుపాలునకంచుఁదలంచెనంధుఁడై - శిశుపాలున్ = శిశుపాలుని; కిన్ = కి; అంచున్ = అని; తలచెన్ = ఎంచెను; అంధుడు = కన్నుగానని వాని వలె; ఐ = అయ్యి.

10.1-1698-ఉ.| అన్న = సోదరుని; తలంపు - తలంపున్ = ఆలోచనలను; తానెఱిఁగి - తాన్ = ఆమె; ఎఱిగి = తెలిసి; యన్నవనీరజగంధి - ఆ = ఆ యొక్క; నవనీరజగంధి = రుక్మిణి {నవనీరజగంధి - తాజాపద్మముల వంటి సువాసనలున్నామె, పద్మినీ జాతి సుందరి , రుక్మిణి}; లోననాపన్నతనొంది - లోనన్ = మనసులోపల; ఆపన్నతన్ = ప్రమాదస్థితిని; ఒంది = పొంది; యాప్తుఁడగు - ఆప్తుడు = కావలసినవాడు; అగు = ఐన; బ్రాహ్మణునొక్కనిఁజీరి - బ్రాహ్మణున్ = బ్రాహ్మణుడను; ఒక్కనిన్ = ఒకతనిని; చీరి = పిలిచి; గర్వసంఛన్నుఁడు - గర్వ = గర్వముచేత; సంఛన్నుడు = కప్పబడినవాడు; రుక్మి = రుక్మి; నేడు = ఇప్పుడు; ననుఁజైద్యునకిచ్చెదనంచునున్న వాఁడెన్నివిధంబులంజని - ననున్ = నన్ను; చైద్యున్ = శిశుపాలుని {చైద్యుడు - చేది దేశపువాడు, శిశుపాలుడు}; కిన్ = కి; ఇచ్చెదను = వివాహమున ఇచ్చెదను; అంచున్ = అనుచు; ఉన్నవాడు = ఉన్నాడు; ఎన్నివిధంబులన్ = ఏవిధముగానైన; చని = పోయి; బుధేశ్వరా - బుధ = పండితులలో; ఈశ్వరా = ఉత్తముడా; చక్రికి - చక్రి = కృష్ణుని; కిన్ = కి; విన్నవింపవే = మనిచేయుము.

10.1-1699-క.| అయ్యా = నాయనా; కొడుకు = పుత్రుని యొక్క; విచారములయ్యయు - విచారముల్ = ఆలోచనలను; అయ్యయున్ = తండ్రికూడ; వారింపఁజాలఁడటుగాకుండన్ - వారింపన్ = నిలువరింప; చాలడు = నేరడు; అటు = ఆ

విధముగ; కాకుండన్ = జరుగనీయకుండుటకు; నెయ్యమెఱిఁగించి - నెయ్యమున్ = నాస్నేహమును, నాప్రేమ; ఎఱిగించి = తెలిపి; చీరుము = పిలువుము; చయ్యన - చయ్యనన్ = శీఘ్రముగా; నిజసేవకానుసారిన్ - నిజ = తన యొక్క; సేవక = భక్తులును; అనుసారిన్ = అనుసరించువానిని; శౌరిన్ = కృష్ణుని.

10.1-1700-వ.| అని = అని; కొన్ని = కొన్ని, సరిపడెడి; రహస్యవచనంబులు - రహస్య = రహస్యమైన; వచనంబులున్ = మాటలు; చెప్పిన - చెప్పినన్ = చెప్పగా; విని = విని; బ్రాహ్మణుండు - బ్రాహ్మణుండున్ = బ్రాహ్మణుడు; ద్వారకానగరంబునకుంజని - ద్వారకానగరంబున్ = ద్వారకాపట్టణమున; కున్ = కు; చని = వెళ్ళు; ప్రతిహారులవలనఁదనరాక - ప్రతీహారుల = ద్వారపాలకుల; వలనన్ = ద్వారా; యెఱింగించి - ఎఱింగించి = తెలిపి; యన్నగధరుండున్న - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; నగధరుండు = కృష్ణుడు {నగధరుడు - నగ (గోవర్ధన పర్వతమును) ధరుడు (ధరించినవాడు), కృష్ణుడు}; ఉన్న = ఉన్నట్టి; నగరు = అంతఃపురము; ప్రవేశించి = లోనికివెళ్ళి; యందుఁగనకాసనాసీనుండయి - అందున్ = దానిలో; కనక = బంగారు; ఆసనా = ఆసనముపై; ఆసీనుండు = కూర్చున్నవాడు; అయి = ఐ; యున్న - ఉన్న = ఉన్నట్టి; పురుషోత్తముంగాంచి - పురుషోత్తమున్ = కృష్ణుని; కాంచి = చూసి; పెండ్లికొడుకవుగమ్మని - పెండ్లికొడుకవు = పెండ్లికొడుకువైనవాడవు; కమ్ము = అగుము; అని = అని; దీవించిన - దీవించినన్ = ఆశీర్వదించగా; ముసిముసినగవులు = చిరునవ్వులు; నగుచు - నగుచున్ = నవ్వుతు; బ్రహ్మణ్యదేవుండైన - బ్రహ్మణ్య = వైదికకర్మలందు; దేవుండు = పూజ్యుడైనవాడు; ఐన = అయినట్టి; హరి = కృష్ణుడు; తన = అతని యొక్క; గద్దియ - గద్దియన్ = ఆసనమును, పీఠమును; దిగ్గన - దిగ్గనన్ = చటుక్కున; డిగ్గి = దిగి; బ్రాహ్మణుంగూర్చుండ - బ్రాహ్మణున్ = విప్రుని; కూర్చుండన్ = కూర్చుండుము అని; నియోగించి = చెప్పి; తనకు - తన = అతని; కున్ = కి; దేవతలు = దేవతలు; చేయు = చేయునట్టి; చందంబునంబూజలు - చందంబునన్ = విధముగ; పూజలున్ = మర్యాదలుచేయుట; చేసి = చేసి; సరసపదార్థసంపన్నంబైన - సరస = రసవంతముల్తెన; పదార్థ = వస్తువులు; సంపన్నంబు = సమృద్ధిగాకలవి; ఐన = అయిన; యన్నంబుఁబెట్టించి - అన్నంబున్ = భోజనము; పెట్టించి = పెట్టించి; రెట్టించిన = దిగ్విణీకృతంబైన; ప్రియంబున - ప్రియంబునన్ = ప్రేమతో; నయంబున - నయంబునన్ = నమ్రతతో; భాసురుండైన - భాసురుండు = తేజస్సు కలవాడు; ఐన = అయిన; భూసురుంజేరి - భూసురున్ = విప్రుని {భూసురుడు - భూమిపైని దేవుడు , బ్రాహ్మణుడు}; చేరి = దగ్గరకు వెళ్ళి; లోకరక్షణప్రశస్తంబైన - లోక = సర్వలోకములను; రక్షణ = కాపాడుటలో; ప్రశస్తంబు = శ్లాఘింపదగినది; ఐన = అగు; హస్తంబుననతని - హస్తంబునన్ = చేతితో; అతని = అతని యొక్క; యడుగులు - అడుగులు = పాదములను; పుడుకుచు - పుడుకుచున్ = వత్తుతు; మెల్లననతనికిట్లనియె - మెల్లనన్ = మెల్లిగా; అతని = అతని; కిన్ = ఉద్దేశించి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1701-సీ.। జగతీసురేశ్వర - జగతీసుర = విప్రులలో {జగతీసురుడు - భూలోకమునకు దేవుడు , బ్రాహ్మణుడు}; ఈశ్వరా = శ్రేష్ఠుడా; సంతోషచిత్తుండవై - సంతోష = సంతోషముతోకూడిన; చిత్తుండవు = మనసుకలవాడవు; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; నీ = నీ యొక్క; ధర్మమతిసులభము - ధర్మము = స్వభావము; అతి = మిక్కిలి; సులభము = ఆమోదయోగ్యమైనది; వృద్ధసమ్మతమిది - వృద్ధ = పెద్దలచే; సమ్మతము = అంగీకరింపబడినది; ఇది = ఇది;

విత్తమెయ్యది - విత్తము = ధనము; ఎయ్యది = ఏది; యైనఁబ్రాపింప - ఐనన్ = అయినప్పటికి; ప్రాప్తింపన్ = లభించినచో; హర్షించు - హర్షించున్ = సంతోషించును; బ్రాహ్మణుండుదన - బ్రాహ్మణుండున్ = విప్రుడు; తన = అతని యొక్క, స్వ; ధర్మముననుండుఁదరలఁడా - ధర్మమునన్ = ధర్మమునందే; ఉండున్ = నిలుకడగా ఉండును; తరలడు = తప్పుకొనడు; ధర్మంబుగోరికలతనికిఁగురియుచుండు - ధర్మంబున్ = స్వధర్మమును; కోరికలు = కోరినవి; అతని = అతని; కిన్ = కి; కురియుచున్ = సమృద్ధిగాదొరకుచు; ఉండున్ = ఉండును; సంతోషిగాఁడేని - సంతోషి = సంతోషించినవాడు; కాడేని = కానిపక్షమున; శక్రుఁడైన - శక్రుడు = ఇంద్రుడు; ఐనన్ = అయినను; నశించు - నశించున్ = నశించిపోవును; నిర్ధనుండైనను - నిర్ధనుండు = మిక్కలి బీదవాడు; ఐననున్ = అయినను; నిద్రబోవు - నిద్రపోవున్ = సుఖముగా నిద్రించును.

10.1-1701.1-ఆ.। సంతసించెనేని = సంతోషించినచో; సర్వభూతసుహృత్తములకుఁబ్రాప్తలాభముదితమానసులకు - సర్వ = సమస్తమైన; భూత = ప్రాణులకు; సుహృత్తముల్ = మేలుకోరువారల; కున్ = కు; ప్రాప్త = పొందబడిన; లాభ = లాభములచేతనే; ముదిత = సంతోషించునట్టి; మానసుల్ = మనసులు కలవారిల; కున్ = కు; శాంతులకును - శాంతుల్ = శాంతస్వభావము కలవారి; కును = కి; సుజనులకును - సుజనుల్ = మంచివారి; కును = కి; గర్వహీనులకును - గర్వ = గర్వము; హీనుల్ = లేనివారి; కును = కి; వినతులేనొనర్తు - వినతులు = నమస్కారములు; ఏన్ = నేను; ఒనర్తు = చేయుదును.

10.1-1702-ఉ.। ఎవ్వని = ఎవరి; దేశమందునికి - దేశము = రాజ్యము; అందున్ = లో; ఉనికి = ఉండుట; యెవ్వనిచేఁగుశలంబుగల్గు - ఎవ్వని = ఎవరి; చేన్ = వలన; కుశలంబున్ = క్షేమము; కల్గున్ = కలుగును; మీకెవ్వని - మీ = మీ; కున్ = కు; ఎవ్వని = ఎవరి; రాజ్యమందుఁబ్రజలెల్ల - రాజ్యము = రాజ్యము; అందున్ = లో; ప్రజలు = జనులు; ఎల్లన్ = అందరు; సుఖింతురు = సుఖించెదరు; వాఁడు - వాడు = అతడు; మత్ప్రియుండీవ్వనరాశిదుర్గమునకేలరుదెంచితిరయ్య - మత్ = నా యొక్క; ప్రియుండు = ఇష్టుడు; ఈ = ఈ; వనరాశి = సముద్రపు; దుర్గమున్ = కోటకు; కున్ = కు; ఏల = ఎట్లు; అరుదెంచితిరి = వచ్చిరి; అయ్య = తండ్రి; మీరు - మీరున్ = మీరు; లేనవ్వులుగావు - లే = లేత; నవ్వులు = నవ్వులకు; కావు = చెప్పినవికావు; నీ = నీ యొక్క; తలఁపునంగల - తలపునన్ = మనసునందు; కల = ఉన్న; మేలొనరింతు - మేలున్ = మంచివాటిని; ఒనరింతున్ = చేసెదను; ధీమణీ = విజ్ఞులలో ఉత్తముడా.

10.1-1703-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; లీలాగృహీతశరీరుండైన - లీలా = విలాసముగా; గృహీత = గ్రహించిన; శరీరుండు = దేహము కలవాడు; ఐన = అయిన; యప్పరమేశ్వరుండడిగిన - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; పరమేశ్వరుండు = శ్రీకృష్ణుడు; అడిగినన్ = అడుగగా; ధరణీసురవరుండతనికిట్లనియె - ధరణీసుర = విప్ర; వరుండు = ఉత్తముడు; అతని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; దేవా = స్వామీ; విదర్భదేశాధీశ్వరుండయిన - విదర్భదేశ = విదర్భదేశమునకు; అధీశ్వరుండు = ప్రభువు; అయిన = ఐన; భీష్మకుండను - భీష్మకుండు = భీష్మకుడు; అను = అనెడి; రాజుగలండా - రాజు = రాజు; కలండు = ఉన్నాడు; ఆ = ఆ; రాజుకూఁతురు -

రాజు = రాజు యొక్క; కూతురు = కుమార్తె; రుక్మిణి = రుక్మిణి; యను - అను = అనెడి; కన్యకామణిగలదయ్యిందువదన - కన్యక = కన్యకలలో; మణి = శ్రేష్ఠురాలు; కలదు = ఉన్నది; ఆ = ఆ యొక్క; ఇందువదన = చంద్రముఖి, రుక్మిణి; నీకుంగైంకర్యంబుజేయంగోరి - నీ = నీ; కున్ = కు; కైంకర్యంబున్ = సేవించుట; చేయన్ = చేయవలెనని; కోరి = కోరుకొని; వివాహమంగళ - వివాహ = పెండ్లికి సంబంధించిన; మంగళ = శుభకరము; ప్రశస్తంబయిన - ప్రశస్తంబు = శ్లాఘింపదగినది; అయిన = ఐన; యొక్క - ఒక్క = ఒకానొక; సందేశంబు - సందేశంబున్ = సమాచారమును; విన్నవింపుమని - విన్నవింపుము = మనవిచేయుము; అని = అని; పుత్తెంచెనవధరింపుము - పుత్తెంచెను = పంపిచెను; అవధరింపుము = వినుము.

10.1-1704-సీ.| ఏనీ - ఏ = ఎట్టి; నీ = నీ యొక్క; గుణములుగర్ణేంద్రియంబులు - గుణములున్ = గొప్పగుణములు {భగవంతుని గుణములు - 1సర్వజ్ఞత్వము 2సర్వేశ్వరత్వము 3సర్వభోక్తృత్వము 4సర్వనియంతృత్వము 5సర్వాంతర్యామిత్వము 6సర్వసృష్టత్వము 7సర్వపాలకత్వము 8సర్వసంహారకత్వము మొదలగునవి}; కర్ణేంద్రియంబులు = చెవులను; సోఁక - సోకన్ = తాకినంతనే; దేహతాపంబులుదీఱిపోవునే - దేహ = శారీరక; తాపంబులు = బాధలు, తాపత్రయములు {తాపత్రయము - 1 ఆధ్యాత్మికము 2ఆదిదైవికము 3ఆదిభౌతికము అనెడి మూడు ఇడుములు }; తీఱిపోవున్ = నశించిపోవునో; ఏ = ఎట్టి; నీ = నీ యొక్క; శుభాకారమీక్షింపఁగన్నులకఖిలార్థలాభంబు గలుగుచుండు - శుభ = శోభనకరమైన; ఆకారమున్ = స్వరూపమును; ఈక్షింపన్ = చూచినచో; కన్నుల్ = కళ్ళ; కున్ = కు; అఖిల = సమస్తమైన; అర్థ = ప్రయోజనములు; లాభంబు = లభించుట; కలుగుచుండున్ = పొందుతుండునో; ఏ = ఎట్టి; నీ = నీ యొక్క; చరణసేవ - చరణ = పాదములను; సేవన్ = కెలచుటచే; యేప్రొద్దు - ఏప్రొద్దున్ = ఎల్లప్పుడు; చేసిన - చేసినన్ = చేసినచో; భువనోన్నతత్వంబుఁబొందఁగలుగునే - భువన = లోకమునందు; ఉన్నతత్వంబు = అధిక్యము; పొందగలుగు = లభించునో; ఏ = ఎట్టి; నీ = నీ యొక్క; లసన్నామమేప్రొద్దు - లసత్ = మంచి; నామమున్ = పేరులను; ఏప్రొద్దున్ = ఎల్లప్పుడు; భక్తితోఁదడవిన - భక్తి = భక్తి; తోన్ = తోటి; తడవినన్ = తలచిన ఎడల; బంధసంతతులు - బంధ = సంసారబంధముల {సంసారబంధములు - అష్టబంధములు, 1దయ 2జుగుప్స 3మోహము 4భయము 6సంశయము 7కులము 8శీలము}; సంతతులు = సమూహములన్ని; వాయునట్టి - వాయున్ = తొలగునో; అట్టి = అటువంటి.

10.1-1704.1-తే.| నీ = నీ; యందు - అందున్ = ఎడల; నా = నా యొక్క; చిత్తమనవరతము - చిత్తము = మనస్సు; అనవరతము = ఎల్లప్పుడు; నచ్చి = ఇష్టపడి; యున్నది - ఉన్నది = ఉన్నది; నీ = నీ మీద; యాన - ఆన = ఒట్టు; నాన = సిగ్గుపడుట; లేదు = లేదు; కరుణఁజూడుము - కరుణన్ = దయతో; చూడుము = చూడు; కంసారి = శ్రీకృష్ణా {కంసారి - కంసుని సంహరించినవాడు , కృష్ణుడు}; ఖలవిదారి = శ్రీకృష్ణా {ఖలవిదారి - దుర్జనులను సంహరించువాడు , కృష్ణుడు}; శ్రీయుతాకార = శ్రీకృష్ణా {శ్రీయుతాకారుడు - సౌందర్యసంపదలతో కూడి యున్న వాడు , కృష్ణుడు}; మానినీచిత్తచోర = శ్రీకృష్ణా {మానినీచిత్తచోరుడు - స్త్రీల మనసులను అపహరించు వాడు, కృష్ణుడు}.

10.1-1705-శా.| ధన్యున్ = కృతార్థుండు; **లోకమనోభిరాముఁగుల** - లోక = లోకుల; మనః = మనసులను; అభిరామున్ = నచ్చువాడు; కుల = వంశముచేత; విద్యా = విజ్ఞానముచేత; రూప = సౌందర్యముచేత; తారుణ్య = యౌవనశోభచేత; సౌజన్య = మంచితనముచేత; శ్రీ = సంపదలచేత; బల = శక్తిచేత; దాన = ఈవిచేత; శౌర్య = మిక్కలి వీరత్వముచేత; కరుణా = దయచేత; సంశోభితున్ = మిక్కలి ప్రకాశవంతుడు; **నిన్నునేకన్యల్గోరరు** - నిన్నున్ = నిన్ను; ఏ = ఏ; కన్యల్ = కన్యలుమాత్రము; కోరరు = కావలనుకొనరు; కోరదే = వరించలేదా; మును = పూర్వము; **రమాకాంతాలలామంబు** - రమా = లక్ష్మీదేవి యనెడి; కాంతాలలామంబు = శ్రేష్ఠురాలు; **రాజన్యానేకపసింహ** - రాజ = రాజులలో; అన్య = శత్రువులనెడి; అనేకప = ఏనుగులకు; సింహ = సింహమువంటివాడ; నా = నా ఒక్కర్తె; వలననే = యందే; జన్మించెనే = పుట్టినవా, పుట్టలేదు; మోహముల్ = మోహించుటలు.

10.1-1706-ఉ.| **శ్రీయుతమూర్తి** - శ్రీ = లక్ష్మీదేవితో, సంపదలతో; యుత = కూడియున్న; మూర్తి = స్వరూపుడా; **యో** - ఓ = ఓయీ; **పురుషసింహమ** - పురుష = పురుషులలో; సింహమా = శ్రేష్ఠుడా; **సింహముపాలిసొమ్ముగోమాయువుగోరు** - సింహము = సింహమునకు; పాలి = చెందిన; సొమ్మున్ = పశువును; గోమాయువున్ = నక్క; కోరు = ఆశించెడి; **చందమున** - చందమునన్ = విధముగ; **మత్తుఁడు** - మత్తుడు = మిక్కలిగర్వము కలవాడు; **చైద్యుఁడు** - చైద్యుడు = శిశుపాలుడు {చైద్యుడు - చేది దేశపువాడు, శిశుపాలుడు}; నీ = నీ యొక్క; **పదాంబుజధ్యాయిని** - పద = పాదములనెడి; అంబుజ = పద్మములందు; ధ్యాయిని = ధ్యానించుదానను; **యైన** - ఐన = అయిన; **నన్ను** - నన్నున్ = నన్ను; **వడిఁదాఁగొనిపోయెదనంచునున్నవాఁడా** - వడిన్ = వేగముగా, తీవ్రముగా; తాన్ = అతను; కొనిపోయెదను = తీసుకుపోయెదను; అంచున్ = అని; ఉన్నవాడు = ఉన్నాడు; ఆ = ఆ యొక్క; **యధమాధముండెఱుఁగఁడద్భుతమైన** - అధమ = నీచులలో; అధముండు = నీచుడు; ఎఱుగడు = ఎరుగడు; అద్భుతము = దివ్యము; ఐన = అయిన; **భవత్ప్రతాపమున్** - భవత్ = నీ యొక్క; ప్రతాపమున్ = పరాక్రమమును.

10.1-1707-మ.| వ్రతముల్ = నోములు; దేవ = దేవతలను; గురు = పెద్దలను; ద్విజన్మ = విప్రులను; బుధ = జ్ఞానులను; సేవల్ = కొలచుటలు; **దానధర్మాదులున్** - దాన = దానములిచ్చుటలు; ధర్మ = దర్మాచరణములు; ఆదులున్ = మున్నగువానిని; గత = పూర్వ; **జన్మంబులనీశ్వరున్** - జన్మంబులన్ = జన్మములలో; ఈశ్వరున్ = సర్వమునేలువాడనిని; **హరి** - హరిన్ = విష్ణమూర్తిని; **జగత్కళ్యాణుఁగాంక్షించి** - జగత్ = లోకమునకు; కల్యాణున్ = మేలుచేయువానిని; కాంక్షించి = కావాలని, కోరి; చేసితినేనిన్ = చేసినచో; **వసుదేవనందనుఁడు** - వసుదేవనందనుడు = కృష్ణుడు {వసుదేవనందనుడు - వసుదేవుని కొడుకు, కృష్ణుడు}; నా = నా యొక్క; **చిత్తేశుఁడౌఁగాక** - చిత్తేశుడు = భర్త {చిత్తేశుడు - మనసునకు ప్రభువు , భర్త}; ఔగాక = అగునుగాక; **నిర్జితులైపోదురుగాక** - నిర్జితులు = ఓడిపోయినవారు; ఐపోదురుగాక = అయ్యెదరుగాక; **సంగరములోఁజేదీశ** - సంగరము = యుద్ధము; లోన్ = అందు; చేదీశ = శిశుపాలుడు {చేదీశుడు - చేది దేశపు ప్రభువు, శిశుపాలుడు}; **ముఖ్యాధముల్** - ముఖ్య = మొదలగు; అధముల్ = నీచులు.

10.1-1708-ఉ.| **అంకిలిజెప్పలేదు** - అంకిలి = అడ్డు; చెప్పన్ = చెప్పుటకు; లేదు = లేదు; **చతురంగబలంబులతోడ నెల్లియో** - చతురంగబలంబుల్ = చతురంగసైన్యము {చతురంగబలము - 1రథములు 2ఏనుగులు 3గుర్రములు 4పదాతిదళము అనెడి నాలుగు అంగములు (విభగములు) కల సేన}; తోడన్ = తోటి; ఎల్లి = రేపు; ఓ = ఓయీ; పంకజనాభ = కృష్ణా {పంకజనాభుడు - పద్మము నాభి యందుగలవాడు, విష్ణువు}; నీవు = నీవు; శిశుపాల = శిశుపాలుడు; జరాసుతులన్ = జరాసంధుడులను; జయించి = గెలిచి; నా = నా; **వంకకు** - వంక = వైపు, సహాయపడుట; కున్ = కు; వచ్చి = వచ్చి; **రాక్షసవివాహమునన్** - రాక్షస = రాక్షసము పద్ధతి; వివాహమునన్ = వివాహమునందు; **భవదీయశౌర్యమే** - భవదీయ = నీ యొక్క; శౌర్యమున్ = పరాక్రమమును; **యుంకువ** - ఉంకువ = ఓలిగా {ఉంకువ - అల్లుడు కన్యకార్థముగా మామకిచ్చెడి ద్రవ్యము, శుల్కము}; చేసి = చేసి; కృష్ణ = కృష్ణ; **పురుషోత్తమ** - పురుష = పురుషులలో; ఉత్తమ = శ్రేష్ఠుడా; చేకొనిపొమ్ము = తీసుకువెళ్ళుము; వచ్చెదన్ = నేను వస్తాను.

10.1-1709-సీ.| **లోపలిసౌధంబులోన** - లోపలి = లోపలికి ఉన్న; సౌధంబు = అంతఃపురము; లోనన్ = అదు; **వర్తింపంగాఁదేవచ్చునే** - వర్తింపంగా = తిరుగుచుండగా; తేవచ్చునే = తీసుకురాగలమా; **నిన్నుఁదెత్తునేని గావలివారలఁగల** - నిన్నున్ = నిన్ను; తెత్తునేని = తీసుకొచ్చినను; కావలివారలన్ = కాపలాదారులను; కల = అక్కడున్న; **బంధువులఁజంపి** - బంధువులన్ = చుట్టములను; చంపి = సంహరించి; కాని = కాని; **తేరాదని** - తేరాదు = తీసుకురాలేము; అని = అని; కమలనయన = పద్మాక్షుడా, కృష్ణా; భావించెదేని = తలచెడి పక్షమున; **యుపాయంబు** - ఉపాయంబు = సుళువుమార్గమును; **చెప్పెదనాలింపు** - చెప్పెదన్ = తెలిపెదను; ఆలింపు = వినుము; **కులదేవయాత్రఁజేసి** - కులదేవ = ఇలవేల్పునికొలుచుటకైన; యాత్ర = ప్రయాణము; చేసి = అయ్యి; నగరంబు = అంతఃపురము; వెలువడి = బయలుదేరి; **నగజాతకును** - నగజాత = పార్వతీదేవి; కును = కి; **మ్రొక్కఁబెండ్లికి** - మ్రొక్కన్ = పూజించుటకు; పెండ్లి = వివాహమున; కిన్ = కు; **మునుపడఁ బెండ్లికూఁతుఁనెలమి** - మునుపడన్ = ముందుగా; పెండ్లికూతున్ = పెళ్ళికూతురును; ఎలమి = ప్రీతితో.

10.1-1709.1-తే.| మావారు = మావాళ్ళు; **పంపుదురేనునట్లు** - పంపుదురు = పంపించెదరు; ఏనున్ = నేనుకూడ; అట్లు = ఆ విధముగనే; పురము = అంతఃపురము; వెలువడి = బయలుదేరి; **యేతెంచి** - ఏతెంచి = వచ్చి; **భూతనాథుసతికి** - భూతనాథుసతి = పార్వతీదేవి {భూతనాథుసతి - భూతనాథు (శివు)ని సతి , పార్వతి}; కిన్ = కి; **మ్రొక్కంగ** - మ్రొక్కగన్ = పూజించుచుండగా; **నీవునా** - నీవున్ = నీవు; ఆ = ఆ యొక్క; **సమయమందు** - సమయము = సమయము; అందున్ = అందు; **వచ్చిగొనిపొమ్ము** - వచ్చి = చేరవచ్చి; కొనిపొమ్ము = తీసుకెళ్ళుము; **నన్నునవార్యచరిత** - నన్నున్ = నన్ను; అవార్యచరిత = నివారింపరానివాడా.

10.1-1710-మ.| **ఘనులాత్మీయ** - ఘనులు = గొప్పవారు; ఆత్మీయ = తమ యొక్క; **తమోనివృత్తికొఱకై** - తమః = అజ్ఞానమును; నివృత్తి = తొలగించుకొనెడి; వృత్తిన్ = ఉపాయము; కొఱకు = కోసము; ఐ = అయ్యి; గౌరీశు = శివుని {గౌరీశుడు - గౌరి యొక్క ప్రభువు , శివుడు}; **మర్యాదనెవ్వని** - మర్యాదన్ = వలెనే; ఎవ్వని = ఎవరి యొక్క;

**పాదాంబుజతోయమందు** - పాద = పాదములనెడి; అంబుజ = పద్మముల; తోయము = తీర్థము; అందున్ = అందు; **మునుఁగన్** - మునుగన్ = స్నానముచేయవలెనని; **వాంఛింతురేనట్టి** - వాంఛింతురు = కోరుదురో; ఏనున్ = నేను కూడ; అట్టి = అటువంటి; నీ = నీ యొక్క; **యనుకంపన్** - అనుకంపన్ = దయచేత; విలసింపనేని = మేలగకపోతే; **వ్రతచర్యన్** - వ్రత = వ్రతదీక్ష; చర్యన్ = వంటికార్యముగా; నూఱు = వంద ( 100); జన్మంబులున్ = రాబోవు జన్మములులో; **నినుఁజింతించుచుఁబ్రాణముల్ విడిచెదన్** - నినున్ = నిన్ను; చింతించుచున్ = తలచుచు; ప్రాణముల్ విడిచెదన్ = చనిపోయెదను; నిక్కంబు = ఇది తథ్యము; ప్రాణేశ్వరా = నా పాణమునకు ప్రభువా.

10.1-1711-సీ.| **ప్రాణేశ** - ప్రాణేశా = నా పాణమునకు ప్రభువా; నీ = నీ యొక్క; మంజు = మృదువైన; **భాషలు** - భాషలున్ = మాటలు; వినలేని = వినజాలని; కర్ణరంధ్రంబుల = చెవులు అనెడివి; కలిమి = ఉండి; **యేల** - ఏలన్ = ఎందుకు; **పురుషరత్నమ** - పురుష = పురుషులలో; రత్నమ = శ్రేష్ఠుడా; **నీవు** - నీవున్ = నీవు; **భోగింపఁగాలేని** - భోగింపగా = రమించుట; లేని = లేనట్టి; **తనులతవలని** - తను = దేహమనెడి; లత = తీగ; వలని = అందలి; **సౌందర్యమేల** - సౌందర్యము = అందము; ఏలన్ = ఎందుకు; **భువనమోహన** - భువన = ఎల్లలోకములను; మోహన = మోహింపజేయువాడ; **నిన్నుఁబొడగానఁగాలేని** - నిన్నున్ = నిన్ను; పొడగానగాలేని = చూడజాలని; చక్షురింద్రియముల = కళ్ళకున్; **సత్వమేల** - సత్వము = పటుత్వము; ఏలన్ = ఎందుకు; దయిత = ప్రియా; నీ = నీ యొక్క; **యధరామృతంబానఁగాలేని** - అధరామృతంబున్ = పెదవులతీయదనమును; పానగాలేని = ఆస్వాదించజాలని; **జిహ్వకు** - జిహ్వ = నాలుక; కున్ = కు; **ఫలరససిద్ధి** - ఫల = పండ్లను; రస = రుచిచూచుట; సిద్ధి = లభించుట; **యేల** - ఏలన్ = ఎందుకు.

10.1-1711.1-ఆ.| నీరజాతనయన = పద్మాక్షుడా, కృష్ణా; నీ = నీ యొక్క; వనమాలికా = పూలచిగుళ్ళమాలయొక్క; **గంధమబ్బదేని** - గంధము = సువాసన; అబ్బదేని = లభింపజాలని; **ఘ్రాణమేల** - ఘ్రాణము = ముక్కు; ఏలన్ = ఎందుకు; **ధన్యచరిత** - ధన్య = కృతార్థమైన; చరిత = నడవడి కలవాడా; **నీకు** - నీ = నీ; కున్ = కు; **దాస్యంబుజేయని** - దాస్యంబు = సేవ; చేయని = చేయజాలని; **జన్మమేల** - జన్మము = జీవించుట; ఏలన్ = ఎందుకు; **యెన్ని** - ఎన్ని = ఎన్ని; జన్మములకు = జన్మలెత్తినను {జన్మలెత్తు - పునర్జన్మలు పొందుట}.

10.1-1712-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; రుక్మిణీదేవి = రుక్మిణీదేవి; పుత్తెంచిన = చెప్పి పంపించిన; **సందేశంబులు** - సందేశంబులున్ = వృత్తాంతములు; రూప = రూపమునందలి; **సౌందర్యాది** - సౌందర్య = అందము; ఆది = మున్నగు; **విశేషంబులును** - విశేషంబులున్ = ప్రత్యేకతలను; బ్రాహ్మణుండు = విప్రుడు; **హరికి** - హరి = కృష్ణుని; కిన్ = కి; విన్నవించి = చెప్పి; **కర్తవ్యంబెద్ది** - కర్తవ్యంబు = చేయదగ్గపని; ఎద్ది = ఏదైతే అది; **చేయనవధరింపుమని** - చేయన్ = చేయవలెనని; అవధరింపుము = నిశ్చయించుకొనుము; అని = అని; **సవరణగానిట్లనియె** - సవరణగాన్ = చక్కగాబరచుటకు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1713-సీ.| పల్లవ = చిగురాకుల యొక్క; వైభవాస్పదములు - వైభవ = గొప్పదనములకు; ఆస్పదములు = ఉనికిపట్లు; పదములు - పదములున్ = పాదములు; కనకరంభా - కనక = బంగారపు; రంభా = అరటిబోదెలను; తిరస్కారులూరులరుణ - తిరస్కారులు = తిరస్కరించునవి; ఊరులు = తొడలు; అరుణ = ఎర్రనైన; ప్రభామనోహరములుగరములు - ప్రభా = కాంతులతో; మనోహరములు = అందమైనవి; కరములు = చేతులు; కంబు = శంఖము వంటి; సౌందర్యమంగళము - సౌందర్య = చక్కదనముచేత; మంగళము = శుభప్రదమైనది; గళము = కంఠము; మహిత = గొప్ప; భావాభావమధ్యంబు = ఉందోలేదో తెలియనిది {భావాభావమధ్యంబు - భావ(ఉందో) అభావ (లేనిది) మధ్యంబు (సందేహాస్పదమైనది), ఉందోలేదో తెలియనిది}; మధ్యంబు = నడుము; చక్షురుత్సవదాయి - చక్షుః = కన్నులకు; ఉత్సవ = సంతోషమును; దాయి = ఇచ్చునవి; చన్నుదోయి - చన్ను = స్తనముల; దోయి = ద్వయము; పరిహసితార్ధేందు - పరిహసిత = ఎగతాళి చేయబడిన ; అర్ధేందు = అర్ధచంద్రుల యొక్క; పటలంబు = సమూహము కలది; నిటలంబు = నుదురు; జితమత్త - జిత = గెలువబడిన; మధుకరశ్రేణి - మధుకర = తుమ్మెదల; శ్రేణి = సమూహములు వంటిది; వేణి = జడ.

10.1-1713.1-ఆ.| భావజాశుగముల - భావజ = మన్మథుని {భావజుడు - సంకల్పము చేత పుట్టువాడు , మన్మథుడు}; ఆశుగముల = బాణముల యొక్క; ప్రాపులు = ఉనికిపట్లు; చూపులు = దృష్టులు; కుసుమశరుని = మన్మథుని {కుసుమశరుడు - పుష్ప బాణములు కలవాడు , మన్మథుడు}; వింటి = ధనుస్సు యొక్క; కొమలు = కొసలు; బొమలు = కనుబొమ్మలు; చిత్తతోషణములు - చిత్త = మనస్సును; తోషణములు = సంతోషింపజేయునవి; చెలువభాషణములు - చెలువ = అందగత్తె; భాషణములు = మాటలు; జలజనయన = పద్మాక్షి; ముఖము = ముఖము; చంద్రసఖము - చంద్ర = చంద్రబింబమునకు; సఖము = మిత్రము, వంటిది.

10.1-1714-ఉ.| ఆ = ఆ యొక్క ; యెలనాగ - ఎలనాగ = యువతి {ఎలనాగ - లేతవయస్కురాలు , వనిత}; నీకుఁదగునంగనకుందగుదీవు - నీకున్ = నీకు; తగున్ = సరిపడును; అంగన = వనిత {అంగన - మంచి అంగములు కలామె, స్త్రీ}; కున్ = కు; తగుదువు = సరిపడుదువు; ఈవు = నీవు; మా = మా యొక్క; యుపాధ్యాయుల - ఉపాధ్యాయుల = గురువుల మీద ; యాన - ఆన = ఒట్టు; పెండ్లి = వివాహము; యగుఁదప్పదు - అగున్ = జరుగును; తప్పదు = తథ్యమిది; జాడ్యములేల - జాడ్యములు = ఆలసించుటలు; ఏలన్ = ఎందుకు; నీవు - నీవున్ = నీవు; నీ = నీ యొక్క; తోయమువారుఁగూడుకొని - తోయమువారు = తోటివారు; కూడుకొని = కలిసి; తోయరుహాననఁదెత్తుగాని - తోయరుహాననన్ = పద్మాక్షిని; తెత్తుగాని = తీసుకెచ్చెదరుగాని; విచ్చేయుము = రమ్ము; శత్రులనున్నుఱుముజేయుము - శత్రులన్ = విరోధులను; నుఱుము = పొడిగా, మర్ధించుట; చేయుము = చేయుము; చేయుముశోభనంబిలన్ - చేయుము = చేయుము; శోభనంబు = శుభములను; ఇలన్ = లోకమునకు.

10.1-1715-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ ; పలికిన = చెప్పిన; బ్రాహ్మణునివలన - బ్రాహ్మణుని = విప్రుని; వలన = వలన; విదర్భరాజతనయ = రుక్మిణీదేవి {విదర్భరాజతనయ - విదర్భరాజు (భీష్మకుడు) యొక్క పుత్రిక ,

**రుక్మిణి};** పుత్తెంచిన = పంపించిన; **సందేశంబును -** సందేశంబున్ = సమాచారము; రూప = చక్కదనము; **సౌందర్యాదివిశేషంబులును -** సౌందర్య = అందము; ఆది = మున్నగు; విశేషంబులున్ = విశిష్టతలను; **విననవధరించి -** వినన్ = వినవలెనని; అవధరించి = సమ్మతించి; **నిజకరంబుననతని -** నిజ = తన యొక్క; కరంబునన్ = చేతి యందు; అతని = అతని యొక్క; **కరంబుఁబట్టి -** కరంబున్ = చేతిని; పట్టి = పట్టుకొని; **నగుచునయ్యాదవేంద్రుండు -** నగుచున్ = నవ్వుతు; ఆ = ఆ యొక్క; యాదవేంద్రుండు = కృష్ణుడు; **యిట్లనియె -** ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1716-ఉ.| **కన్నియమీఁద -** కన్నియ = కన్యక; మీదన్ = పైన; నా = నా యొక్క; **తలఁపు -** తలపున్ = మనసులో; గాఢము = దృఢముగానున్నది; **కూరుకురాదు -** కూరుకు = నిద్ర; రాదు = రాదు; రేయి = రాత్రులందు; **నాకెన్నఁడు -** నా = నా; కున్ = కు; ఎన్నడున్ = ఎప్పుడు; నా = నాతోడి; **వివాహము -** వివాహమున్ = పెండ్లిని; సహింపక = ఓర్వజాలక; **రుక్మిదలంచు -** రుక్మి = రుక్మి; తలంచున్ = తలపెట్టును; కీడు = చెరుపును; **నే -** నేన్ = నేను; **మున్నె -** మున్న = ముందుగనే; **యెఱుంగుదుంబరులమూఁక -** ఎఱుంగుదున్ = తెలిసియుంటిని; పరుల = శత్రువుల; మూక = సమూహమును; వధించి = చంపి; **కుమారిఁదెత్తు -** కుమారిన్ = కన్యకను; తెత్తున్ = తీసుకొచ్చెదను; **విద్వన్నుత -** విద్వన్ = విద్వాంసులచేత; నుత = పొగడబడువాడ; **మ్రానుఁద్రచ్చి -** మ్రానున్ = కర్రను; త్రచ్చి = మథించి; **నవవహ్నిశిఖన్ -** నవ = కొత్త; వహ్ని = అగ్ని; శిఖన్ = మంటను; **వడిఁదెచ్చుకైవడిన్ -** వడిన్ = వేగముగా; తెచ్చు = తీసుకొచ్చెడి; కైవడిన్ = విధముగ.

10.1-1717-క.| **వచ్చెద -** వచ్చెదన్ = వస్తాను; **విదర్భభూమికిఁజొచ్చెద -** విదర్భ = విదర్భ అనెడి; భూమి = దేశమున; కిన్ = కు; చొచ్చెదన్ = చొరబడెదను; భీష్మకునిపురము = కుండిననగరమునందు; **సురుచిరలీలందెచ్చెద -** సురుచిర = మనోహరమైన; లీలన్ = విధముగ; తెచ్చెదన్ = తీసుకొచ్చెదను; బాలన్ = బాలికను; **ప్రేల్మిడి -** ప్రేల్మిడిన్ = చిటికలో; **వ్రచ్చెదనడ్డంబు -** వ్రచ్చెదన్ = చించెదను; అడ్డంబున్ = అడ్డగించుటకు; రిపులు = శత్రువులు; **వచ్చినఁబోరన్ -** వచ్చినన్ = వచ్చినచో; పోరన్ = యుద్ధమునందు.

10.1-1718-వ.| అని = అని; పలికి = చెప్పి; రుక్మిణీదేవి = రుక్మిణీదేవి యొక్క; **పెండ్లినక్షత్రంబుఁదెలిసిదన -** పెండ్లి = వివాహపు; నక్షత్రంబున్ = ముహూర్తమును; తెలిసి = తెలిసికొని; తన = అతని యొక్క; **పంపున -** పంపునన్ = ఆజ్ఞ ప్రకారము; **రథసారథి -** రథ = రథమును; సారథి = నడుపువాడు; **యైన -** ఐన = అయిన; దారకుండు = దారకుడు; సైబ్య = సైబ్య; సుగ్రీవ = సుగ్రీవ; మేఘపుష్ప = మేఘపుష్ప; **వలాహకంబులను -** వలాహకంబులు = వలాహకము; అను = అనెడి; **తురంగంబులంగట్టి -** తురంగంబులన్ = గుర్రములను; కట్టి = కట్టి; **రథమాయత్తంబు -** రథమున్ = రథమును; ఆయత్తంబు = సిద్ధము; చేసి = చేసి; **తెచ్చిననమోఘమనోరథుండైన -** తెచ్చినన్ = తీసుకురాగా; అమోఘ = తిరుగులేని; మనోరథుండు = కోరిక కలవాడు; ఐన = అయిన; హరి = కృష్ణుడు; తానును = అతను; బ్రాహ్మణుండును = విప్రుడు; **రథారోహణంబుజేసి -** రథ = రథమును; ఆరోహణంబున్ = ఎక్కుట; చేసి = చేసి; **యేకరాత్రంబుననానర్తకదేశంబులు -** ఏక = ఒకే; రాత్రంబునన్ = రాత్రిలోనే; ఆనర్తకదేశంబులన్ = ఆనర్తకదేశములను; గడచి = దాటి;

విదర్భదేశంబునకుఁజనియెనందు - విదర్భదేశంబున్ = విదర్భ అనెడి ; కున్ = కు; చనియెన్ = వెళ్ళెను; అందున్ = అక్కడ; కుండినపురీశ్వరుండైన - కుండినపుర = కుండిననగరమునకు; ఈశ్వరుండు = ప్రభువు; ఐన = అయిన; భీష్మకుండు = భీష్మకుడు; కొడుకునకు - కొడుకున్ = పుత్రుని; కున్ = కి; వశుండై - వశుండు = లొంగినవాడు; ఐ = అయ్యి; కూఁతు - కూతున్ = కుమార్తెను; శిశుపాలునకిత్తునని - శిశుపాలున్ = శిశుపాలుడి; కున్ = కి; ఇత్తున్ = భార్యగా ఇచ్చెదను; అని = అని; తలఁచి - తలచి = ఎంచి; శోభనోద్యోగంబులు - శోభన = శుభకార్య; ఉద్యోగంబులు = ప్రయత్నములు; చేయించెనప్పుడు - చేయించెన్ = చేయించెను; అప్పుడు = ఆ సమయమునందు.

10.1-1719-సీ.| రచ్చలుగ్రంతలు - రచ్చలు = రథ్యలు, రథబాటలు; క్రంతలు = చిన్నవీధులు, సందులు; రాజమార్గంబులు = ప్రధానమార్గములు; విపణిదేశంబులు - విపణి = వ్యాపార; దేశంబులున్ = ప్రదేశములు; విశదములుగఁజేసిరి - విశదములుగా = శుభ్రపరచినవిగా; చేసిరి = చేసిరి; చందనసిక్తతోయంబులు గలయంగఁ జల్లిరి - చందన = మంచిగంధము; సిక్త = కలిపిన; తోయంబులున్ = నీళ్ళు; కలయన్ = అంతటను, కళ్ళాపి; చల్లిరి = చల్లిరి; కలువడములు = కలువలసరములు {కలువడములు - స్తంభమునకు వేలాడదీసిన కలువపూల దండ }; రమణీయ = అందమైన; వివిధతోరణములుఁగట్టిరి - వివిధ = నానావిధములైన; తోరణములున్ = తోరణములను; కట్టిరి = కట్టిరి; సకల = ఎల్ల; గృహంబులు - గృహంబులున్ = గృహములను; చక్కఁజేసి - చక్కజేసి = బాగుపరచి; కర్పూర = పచ్చకర్పూరము; కుంకుమాగరుధూపములు - కుంకుమ = కుంకుమపువ్వు; అగరు = అగరుచెక్కల; ధూపములున్ = ధూపములను; పెట్టిరతివలుఁబురుషులునన్ని - పెట్టిరి = పట్టించిరి; అతివలు = ఆడవారు; పురుషులున్ = మగవారు; అన్ని = సర్వ; యెడల - ఎడలన్ = ప్రదేశులందు.

10.1-1719.1-ఆ.| వివిధ = రకరకముల; వస్త్రములను = బట్టలు; వివిధ = అనేకరకములైన; మాల్యాభరణానులేపనములనమరి - మాల్య = పూదండలు; ఆభరణ = భూషణములు; అనులేపనములన్ = మైపూతలతో; అమరి = అలంకరించుకొని; యుండిరఖిల - ఉండిరి = ఉన్నారు; అఖిల = ఎల్ల; వాద్యములు - వాద్యములున్ = వాయిద్యములను; మహాప్రీతి - మహా = మిక్కలి; ప్రీతిన్ = ప్రేమతో; మ్రోయించిరుత్సవమున - మ్రోయించిరి = వాయించిరి; ఉత్సవమునన్ = వేడుకలతో; నగరమొప్పి - నగరము = పట్టణము; ఒప్పి = చక్కగానై; యుండె - ఉండె = ఉండెను.

10.1-1720-వ.| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ యొక్క; భీష్మకుండు = భీష్మకుడు; విహితప్రకారంబునం బితృదేవతల నర్చించి - విహిత = పద్ధతి; ప్రకారంబునన్ = ప్రకారముగా; పితృదేవతలన్ = పిత్రుదేవతలను; అర్చించి = పూజించి; బ్రాహ్మణులకు - బ్రాహ్మణుల్ = విప్రులు; కున్ = కు; భోజనంబులు - భోజనంబులున్ = అన్నములు; పెట్టించి = పెట్టించి; మంగళాశీర్వచనంబులు - మంగళ = శుభప్రదమైన; ఆశీర్వచనంబులున్ = ఆశీర్వచనమంత్రములను {ఆశీర్వచనంబులు - దీవెనలుతోటి పుణ్యాహవచనములు }; చదివించి = పఠింపజేసి; రుక్మిణీదేవినభిషిక్తంజేసి - రుక్మిణీదేవినిన్ = రుక్మిణిని; అభిషిక్తన్ = స్నానమాచరింపబడినా మెగ; చేసి = చేసి; వస్త్రయుగళభూషితంగావించి - వస్త్ర =

వస్త్రములు; యుగళ = జతచేత; భూషితన్ = అలంకరింపబడినామెగా; కావించి = చేసి; **రత్నభూషణంబులిడి** - రత్న = రత్నాల; భూషణంబులు = ఆభరణములు; ఇడి = పెట్టి, ధరింపజేసి; **ఋగ్యజుస్సామ** - ఋక్ = ఋగ్వేద; యజుః = యజుర్వేద; సామ = సామవేద; **మంత్రంబుల** - మంతంబులన్ = మంత్రములచేత; **మంగళాచారంబులొనరించి** - మంగళ = శుభ; ఆచారంబులన్ = కార్యములను; ఒనరించి = చేసి; భూసురులు = విప్రులు; **రక్షాకరణంబులాచరించిరి** - రక్షాకరణంబులు = రక్షజేయుటలు; ఆచరించిరి = చేసిరి; పురోహితుండు = ఆస్థానవిప్రుడు; **గ్రహశాంతికొఱకు** - గ్రహశాంతి = నవగ్రహముల శాంతి; కొఱకు = కోసము; **నిగమనిగదితన్యాయంబున** - నిగమ = వేదములలో; నిగదిత = చెప్పబడిన; న్యాయంబునన్ = ప్రకారముగా; **హోమంబుగావించె** - హోమంబు = అగ్నిహోత్రమును; కావించె = నిర్వహించెను; **మఱియునా** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; రాజు = రాజు; దంపతుల = నవదంపతుల; **మేలుకొఱకుఁదిల** - మేలు = శ్రేయస్సు; కొఱకు = కోసము; తిల = నువ్వులు; ధేను = గోవులు; కలధౌత = రజత (వెండి); కనక = స్వర్ణ (బంగారము); **చేలాది** - చేలా = వస్త్రములు; ఆది = మున్నగు; **దానంబులు** - దానంబులున్ = దానములను; **ధరణీదేవతలకొసంగెను** - ధరణీదేవతల్ = బ్రాహ్మణులు; కున్ = కు; ఒసంగెను = ఇచ్చెను; **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.1-1721-మ.| **భటసంఘంబులతో** - భటసంఘంబుల్ = పదాతిదళముల; తోన్ = తోటి; **రథావళులతో** - రథా = రథముల; ఆవళుల్ = దళముల; తోన్ = తోటి; **భద్రేభయూథంబుతోఁబటు** - భద్ర = భద్రజాతి {భద్రము - శుభకార్యములందు పురప్రచార యోగ్యమైనది ఈ జాతి ఏనుగు }; ఇభ = గజ {త్రివిధగజజాతులు - 1భద్రము 2మందము 3మృగము}; యూథంబు = దళముల; తోన్ = తోటి; పటు = మిక్కుటమైన; **వేగాన్విత** - వేగ = వేగముగాపోవుట; అన్విత = కలిగిన; **ఘోటకవ్రజముతో** - ఘోటక = అశ్వ; వ్రజము = దళముల; తోన్ = తోటి; బంధు = బంధువుల; ప్రియ = ఇష్టుల; **శ్రేణితోఁగటు** - శ్రేణి = సమూహముల; తోన్ = తోటి; కటు = అధికమైన; **సంరంభముతో** - సంరంభము = ఆటోపము; తోన్ = తోటి; **విదర్భతనయంగైకొందునంచున్** - విదర్భతనయన్ = రుక్మిణిని {విదర్భతనయ - విదర్భరాజు కుమార్తె, రుక్మిణి}; కైకొందున్ = చేపట్టెదను; అంచున్ = అని; **విశంకటవృత్తింజనుదెంచెఁజైద్యుఁడుగడున్** - విశంకటవృత్తిన్ = గొప్పగా; చనుదెంచెన్ = వచ్చెను; చైద్యుడు = శిశుపాలుడు; కడున్ = మిక్కలి; గర్వించి = అహంకరించి; **యవ్వీటికిన్** - ఆ = ఆ యొక్క; వీటి = ఊరున, కుండినగరమున; కిన్ = కు.

10.1-1722-ఉ.| **బంధులఁగూడి** - బంధులన్ = బంధువులతో; కూడి = కలిసి; **కృష్ణబలభద్రులు** - కృష్ణ = కృష్ణుడు; బలభద్రులున్ = బలరాముడులు; **వచ్చినఁబాఱదోలి** - వచ్చినన్ = వచ్చినచో; పాఱదోలి = తరిమేసి; నిర్మంథర = చొరవగల {నిర్మంథరము - మంథరము (చొరవలేనిది) లేకుండునది}; **వృత్తిఁజైద్యునకు** - వృత్తిన్ = విధానములో; చైద్యున్ = శిశుపాలుని; కున్ = కి; **మానినిఁగూర్చెదమంచునుల్లసత్సింధుర** - మానిని = వనితను; కూర్చెదము = కలిపెదము; అంచున్ = అని; ఉల్లసత్ = ఉత్సాహించుచున్న; సింధుర = ఏనుగుల; వీర = శూరులైన భటుల; రథ్య = అశ్వ; రథ = రథ; **సేనలతోఁజనుదెంచిరా** - సేనల = సైనికదండు; తోన్ = తోటి; చనుదెంచిరి = వచ్చిరి; ఆ = ఆ యొక్క; **జరాసంధుఁడు** -

జరాసంధుడు = జరాసంధుడు; **దంతవక్త్రుఁడును** - దంతవక్త్రుడును = దంతవక్త్రుడు; సాల్వ = సాల్వుడు {సాల్వుడు - సాల్వదేశాధీశుడు}; విదూరథ = విదూరథుడు; **పౌండ్రకాదులున్** - పౌండ్రక = పౌండ్రకవాసుదేవుడు; ఆదులున్ = మొదలగువారు.

10.1-1723-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; **నానాదేశంబుల** - నానా = పెక్కు; దేశంబుల = దేశములకు చెందిన; **రాజులనేకులేతెంచిరందు** - రాజులు = ఏలికలు; అనేకులు = అనేకమంది; ఏతెంచిరి = వచ్చిరి; అందున్ = వారిలో; **శిశుపాలునెదుర్కొని** - శిశుపాలున్ = శిశుపాలుని; ఎదుర్కొని = ఎదురువెళ్ళి; పూజించి = గౌరవించి; **భీష్మకుండొక్క** - భీష్మకుండు = భీష్మకుడు; ఒక్క = ఒకానొక; **నివేశంబుననతని** - నివేశంబునన్ = నివాసమునందు; అతనిన్ = అతనిని; **విడియించెనంతఁదద్వృత్తాంతంబు** - విడియించెన్ = ఉంచెను; అంతన్ = తరువాత; తత్ = ఆ యొక్క; వృత్తాంతంబు = విషయము; విని = విని.

10.1-1724-చ.| హరి = కృష్ణుడు; **యొకఁడేగినాఁడు** - ఒకడు = ఒక్కడే; ఏగినాడు = వెళ్ళినాడు; **మగధాదులు** - మగధ = జరాసంధుడు; ఆదులున్ = మున్నగువారు; **చైద్యహితానుసారులై** - చైద్య = శిశుపాలునికి; హితానుసారులు = మేలుకోరువారు; ఐ = అయ్యి; **నరపతులెందఱేని** - నరపతులు = రాజులు; ఎందఱేని = ఎంతోమంది; చనినారు = వెళ్ళిరి; **కుమారికఁదెచ్చుచోట** - కుమారికన్ = కన్యకను; తెచ్చుచోటన్ = తీసుకువచ్చేటప్పుడు; **సంగరమగుఁదోడుగావలయుఁగంసవిరోధికినంచు** - సంగరము = యుద్ధము; అగున్ = జరుగును; తోడు = సహాయము; కావలయున్ = అవసరమగును; కంసవిరోధి = కృష్ణుని; కిన్ = కి; అంచున్ = అని; **వేగఁదానరిగె** - వేగన్ = వేగముగా; తాన్ = అతను; అరిగెన్ = వెళ్ళెను; **హలాయుధుండుగమలాక్షుని** - హలాయుధుండు = బలరాముడు {హలాయుధుడు - హల (నాగలి) ఆయుధము కలవాడు, బలరాముడు}; కమలాక్షుని = పద్మాక్షుని, కృష్ణుని; **జాడననేకసేనతోన్** - జాడన్ = వెనుకనే; అనేక = పెక్కు; సేన = సేనల; తోన్ = తోటి.

10.1-1725-క.| **ఆలోపలనేకతమునవాలోలవిశాలనయన** - ఆలోపలన్ = ఆ సమయమునందు; ఏకతమునన్ = ఏకాంతముగ; ఆలోల = చలించెడి; విశాల = పెద్దపెద్ద; నయన = కనులుగలామె; **యగు** - అగు = ఐన; **రుక్మిణిదన్నాలోకలోచనుఁడు** - రుక్మిణి = రుక్మిణీదేవి {రుక్మిణి - రుక్మము (బంగారము) కలిగినామె}; తన్నున్ = ఆమెను; ఆ = ఆ ప్రసిద్ధుడైన; లోకలోచనుడు = కృష్ణుడు {లోకలోచనుడు - లోకప్రకాశకులైన సూర్య చంద్రులు కన్నులుగా కలవాడు , విష్ణువు}; హరి = కృష్ణుడు; **యాలోకముచేసి** - ఆలోకము = చూసి; **కదియఁడని** - కదియడు = సమీపించడు; అని = అని; శంకిత = సంశయము కలది; **యై** - ఐ = అయ్యి.

10.1-1726-శా.| **లగ్నంబెల్లి** - లగ్నంబున్ = ముహూర్తము; ఎల్లి = రేపు; **వివాహముంగదిసెనేలా** - వివాహమున్ = పెండ్లిసమయము; కదిసెన్ = దగ్గరైనది; ఏలా = ఎందుకు; **రాఁడు** - రాడు = రాలేదు; **గోవిందుఁడుద్విగ్నంబయ్యెడి** - గోవిందుడు = కృష్ణుడు {గోవిందుడు - గోవులకు ఒడయుడు, కృష్ణుడు}; ఉద్విగ్నంబు = కలవరపడినది; అయ్యెడిన్ =

అగుచున్నది; మానసంబు - మానసంబున్ = మనస్సు; వినెనో - వినెనో = విన్నాడో లేదో ; వృత్తాంతమున్ = సమాచారమును; బ్రాహ్మణుండగ్నిద్యోతనుఁడేటికిందడసె - బ్రాహ్మణుండు = విప్రుడు; అగ్నిద్యోతనుడు = అగ్నిద్యోతనుడు; ఏటికి = ఎందుచేత; తడసెన్ = ఆలస్యముచేసెను; నా = నా యొక్క; యత్నంబు - యత్నంబున్ = ప్రయత్నము; సిద్ధించునో = ఫలించునో లేదో; భగ్నంబైచనునో - భగ్నంబై = చెడిపోయినది; ఐచనునో = అయిపోవునేమో; విరించికృతమెబ్బంగింబ్రవర్తించునో - విరించి = బ్రహ్మదేవుని {విరించి - వివరముగా రచించువాడు, బ్రహ్మ}; కృతము = రేసిపెట్టినది; ఎబ్బంగి = ఏ విధముగ; ప్రవర్తించునో = నడచునో.

10.1-1727-మ.| ఘనుడా - ఘనుడు = గొప్పవాడు; ఆ = ఆ యొక్క; భూసురుడేగెనో - భూసురుడు = విప్రుడు; ఏగెనో = వెళ్ళాడో లేదో; నడుమమార్గశ్రాంతుఁడై - నడుమన్ = మధ్యలో; మార్గ = ప్రయాణపు; శ్రాంతుడు = బడలిక చెందినవాడు; ఐ = అయ్యి; చిక్కెనో = చిక్కుబడిపోయెనేమో; విని = విన్నవాడై; కృష్ణుండది - కృష్ణుండు = కృష్ణుడు; అది = దానిని; తప్పుగాఁదలఁచెనో - తప్పు = తప్పు; కాన్ = అయినట్లు; తలచెనో = భావించెనేమో; విచ్చేసెనో = వచ్చెనేమో; యీశ్వరుండనుకూలింపఁదలంచునో - ఈశ్వరుండు = భగవంతుడు; అనుకూలింపన్ = అనుకూలించవలెనని; తలంచునో = ఎంచునో; తలఁపడో - తలపడో = ఎంచకుండునో; యార్యామహాదేవియున్ - ఆర్యామహాదేవియున్ = పార్వతీదేవి {ఆర్య - శ్రేష్ఠురాలు, పార్వతి}; నను - ననున్ = నన్ను; రక్షింపనెఱుంగునో - రక్షింపన్ = కాపాడవలెనని; ఎఱుంగునో = గుర్తించినదో; యెఱుఁగదో - ఎఱుగదో = గుర్తించలేదో; నా = నా యొక్క; భాగ్యమెట్లున్నదో - భాగ్యము = అదృష్టము; ఎట్లున్నదో = ఎలా ఉందో.

10.1-1728-వ.| అని = అని; వితర్కించుచు - వితర్కించుచున్ = తనలోతాను అనుకొనుచు.

10.1-1729-ఉ.| పోఁడను - పోడు = వెళ్ళి ఉండడు; అనున్ = అనును; బ్రాహ్మణుండు = విప్రుడు; యదుపుంగవు = కృష్ణుని {యదుపుంగవుడు - యాదవ వంశస్థులలో శ్రేష్ఠుడు , కృష్ణుడు}; వీటికి - వీటి = నగరమున; కిన్ = కు; వాసుదేవుఁడున్ - వాసుదేవుడున్ = కృష్ణుడు {వాసుదేవుడు - వసుదేవుని కొడుకు, కృష్ణుడు}; రాఁడనునింకఁబోయి - రాడు = వచ్చుటలేదు; ఇంకన్ = ఇంకను; పోయి = వెళ్ళి; హరి - హరిన్ = కృష్ణుని; రమ్మని - రమ్ము = రావలసినది; అని = అని; చీరెడునిష్టబంధుడున్ - చీరెడు = పిలిచెడు; ఇష్ట = ఆప్తుడైన; బంధుడున్ = మేలుకోరువాడు; లేఁడను - లేడు = ఎవడు లేడు; అనున్ = అనును; రుక్మికిందగవు - రుక్మి = రుక్మి {రుక్మి - రుక్మిణి పెద్దన్న}; కిన్ = కి; తగవు = న్యాయము; లేదటు - లేదు = లేదు; అటు = అలా; చైద్యునకిత్తునంచున్నాఁడను - చైద్యున్ = శిశుపాలుని; కిన్ = కి; ఇత్తున్ = ఇస్తాను; అంచున్ = అనుచు; ఉన్నాడు = ఎంచి ఉన్నాడు; అనున్ = అనును; గౌరికీశ్వరికి - గౌరి = పార్వతీదేవి {గౌరి - గౌరవర్ణము కలామె, పార్వతి}; కిన్ = కి; ఈశ్వరి = పరమేశ్వరి; కిన్ = కి; నావలనంగృపలేదు - నా = నా; వలనన్ = ఎడల; కృప = దయ; లేదు = లేదు; నేడనున్ - నేడు = ఇవాళ; అనున్ = అనును.

10.1-1730-ఉ.| చెప్పదు = తెలుపదు; **తల్లికిందలఁపుచిక్కు** - తల్లి = తల్లి; కిన్ = కి; తలపుచిక్కు = మనసులోనివిచారమును; దిశల్ = దిక్కులందు; **దరహాసచంద్రికల్గప్పదు** - దరహాస = చిరునవ్వుల; చంద్రికల్ = వెన్నెలలను; కప్పదు = ఆవరింపజేయదు; **వక్త్రతామరసగంధసమాగత** - వక్త్ర = ముఖము అనెడి; తామరస = పద్మము యొక్క; గంధ = సువాసనచే; సమాగత = చేరిన; భృంగ = తుమ్మెదల; సంఘమున్ = సమూహమును; రొప్పదు = అదిలించదు; **నిద్రగైకొనదురోజపరస్పరసక్త** - నిద్రన్ = నిద్రపోవుట; కైకొనదు = చేయదు; ఉరోజ = వక్షస్థలమునందు; పరస్పర = ఒకదానితోనొకటి; సక్త = చిక్కుకొన్న; హారముల్ = దండలను; విప్పదు = విడదీసుకొనదు; **కృష్ణమార్గగత** - కృష్ణ = కృష్ణుని; మార్గ = వచ్చుదారి యందు; గత = లగ్నమైన; **వీక్షణపంక్తులుద్రిప్పదెప్పుడున్** - వీక్షణ = చూపుల; పంక్తులున్ = వరుసలను; త్రిప్పదు = మరలింపదు; ఎప్పుడున్ = క్షణకాలమైన.

10.1-1731-చ.| తుడువదు = తుడుచుకొనదు; కన్నులన్ = కళ్ళమ్మట; వెడలు = కారెడి; **తోయకణంబులుగొప్పు** - తోయకణంబులున్ = నీటిబిందువులను; కొప్పు = జుట్టుముడిని; **చక్కఁగా** - చక్కగా = సరిగా; ముడువదు = చుట్టుకొనదు; **నెచ్చలింగదిసి** - నెచ్చలిన్ = స్నేహితురాలిని; కదిసి = చేరి; **ముచ్చటకుంజనదన్నమేమియుం గుడువదు** - ముచ్చట = కబుర్లు ఆడుట; కున్ = కు; చనదు = వెళ్ళదు; అన్నము = భోజనము; ఏమియున్ = ఏ కొంచము కూడ; కుడువదు = తినదు; **నీరముంగొనదు** - నీరమున్ = నీళ్ళైనా; కొనదు = తాగదు; **కూరిమి** - కూరిమిన్ = ప్రీతితో; **కీరముఁజేరి** - కీరమున్ = చిలుక; చేరి = వద్దకు వెళ్ళి; **పద్యముం** - పద్యమున్ = పద్యములను; నొడువదు = చెప్పదు; **వల్లకీగుణ** - వల్లకీ = వీణ యొక్క; గుణ = తీగలనుమీటెడి; **వినోదము** - వినోదమున్ = వేడుకలు; చేయదు = చేయదు; **డాయదన్యులన్** - డాయదు = సమీపించదు; అన్యులన్ = ఇతరులను.

10.1-1732-సీ.| మృగనాభి = కస్తూరి; **యలఁదదు** - అలదదు = రాసుకొనదు; **మృగరాజమధ్యమ** - మృగరాజ = సింహమువంటి; మధ్యమ = నడుము కలామె; జలకములాడదు = స్నానము చేయదు; **జలజగంధి** - జలజ = పద్మములవంటి; గంధి = సువాసన కలామె; **ముకురంబు** - ముకురంబున్ = అద్దములో; చూడదు = చూసుకొనదు; ముకుర = అద్దము; **సన్నిభముఖి** - సన్నిభ = లాంటి; ముఖి = మోము కలామె; **పువ్వులుదుఱుమదు** - పువ్వులున్ = పూలను; తుఱుమదు = తలలోపెట్టుకోదు; **పువ్వుఁబోఁడి** - పువ్వు = పూలవంటి; బోడి = దేహము కలామె; **వనకేళిఁగోరదు** - వన = వనములలో; కేళిన్ = విహారములను; కోరదు = ఇష్టపడదు; **వనజాతలోచన** - వనజాత = పద్మము వంటి ; లోచన = కన్నులు కలామె; **హంసంబుఁబెంపదు** - హంసంబున్ = హంసలను; పెంపదు = సాకదు; **హంసగమన** - హంస = హంసవంటి; గమన = నడక కలామె; **లతలఁబోషింపదు** - లతలన్ = తీగలను; పోషింపదు = పెంచదు; **లతికాలలితదేహ** - లతికా = తీగవలె; లలిత = మనోజ్ఞమైన; దేహ = దేహము కలామె; తొడవులు = ఆభరణములను; తొడువదు = తొడుగుకొనదు, ధరించదు; **తొడవుతొడవు** - తొడవు = భూషణములకే; తొడవు = భూషణప్రాయమైనామె.

10.1-1732.1-ఆ.| **తిలకమిడదు** - తిలకము = తిలకముబొట్టు; ఇడదు = పెట్టుకొనదు; **నుదుటఁదిలకినీతిలకంబు గమలగృహముఁ జొరదు** - నుదుటన్ = నుదురుమీద; తిలకినీ = స్త్రీలలో {తిలకిని - తిలకము ధరించునామె, స్త్రీ}; తిలకంబు = ఉత్తమురాలు; కమలగృహమున్ = చెరువులందు {కమలగృహము - పద్మములకు నిలయము, సరస్సు}; చొరదు = ప్రవేశింపదు; **కమలహస్త** - కమల = పద్మరేఖ; హస్త = చేతిలో కలామె; గారవించి = మన్నించి; **తన్నుఁగరుణఁగైకొన** - తన్నున్ = ఆమెను; కరుణన్ = దయతోటి; కైకొనన్ = చేపట్టుటకు; వనమాలి = కృష్ణుడు {వనమాలి - వనమాల ధరించువాడు, కృష్ణుడు}; **రాఁడు** - రాడు = వచ్చుటలేదు; **తగవుమాలి** - తగవు = న్యాయము; మాలి = లేనివాడై; **యనుచు** - అనుచున్ = అని.

10.1-1733-వ.| మఱియును = ఇంతేకాకుండా.

10.1-1734-మ.| **మలఁగున్** - మలగున్ = చలించును; మెల్లని = మెల్లగా వీచెడి; **గాలికింబటునటన్మత్త** - గాలి = గాలి; కిన్ = కి; పటు = మిక్కలి; నటత్ = చరించుచున్న; ఉన్మత్త = మత్తుగొన్న; **ద్విరేఫాళికిందలఁగుంగోయిలప్రోఁతకై** - ద్విరేఫా = తుమ్మెదల {ద్విరేఫము - తన పేరైన భ్రమరమునందు రెండు రేఫలు (రవత్తులు) కలది, రేఫ (రవత్తు) వంటి రెక్కలు రెండు కలది, తుమ్మెద}; ఆళి = సమూహమున; కిన్ = కు; తలగున్ = తప్పుకొనును; కోయిల = కోకిల; ప్రోత = కూతల; కై = వలన; **యలఁగునుద్యత్కీరసంభాషలంగలఁగున్** - అలగున్ = చిరాకుపడును; ఉద్యత్ = పుట్టుచున్న; కీర = చిలుకల; సంభాషలం = పలుకులకు; కలగున్ = కలతపడును; **వెన్నెలవేఁడిమింనలఁగు** - వెన్నెల = వెన్నెల యొక్క; వేడిమిన్ = తాపమునకు; నలగున్ = బడలికచెందును; **మాకందాంకురఛాయకుందొలఁగుంగొమ్మ** - మాకంద = తియ్యమామిడి; అంకుర = చిగుర్ల; ఛాయకున్ = నీడకు; తొలగున్ = తప్పించుకొనిపోవును; కొమ్మ = ఇంతి; **మనోభవానలశిఖాదోధూయమానాంగి** - మనోభవ = మన్మథ {మనోభవ - మనసునందు పట్టువాడు , మన్మథుడు}; అనల = అగ్ని యొక్క; శిఖా = మంటలచేత; దోధూయమాన = చలింపజేయబడిన; అంగి = దేహము కలామె; **యై** - ఐ = అయ్యి.

10.1-1735-వ.| ఇట్లు = ఈ విధముగ ; **హరిరాకకెదురుచూచుచు** - హరి = కృష్ణుడు; రాక = వచ్చుట; కిన్ = కై; ఎదురుచూచుచు = ప్రతీక్షించుచు; సకల = సమస్తమైన; **ప్రయోజనంబులందును** - ప్రయోజనంబులున్ = పనులు; అందును = ఎడల; విరక్త = ఇచ్ఛలేనిది; **యయి** - అయి = ఐ; **మనోజానలంబునంబొగులు** - మనోజ = మన్మథ {మనోజుడు - మనసున పుట్టువాడు , మన్మథుడు}; అనలంబున్ = తాపముచేత; పొగులు = తపించుచున్న; **మగువకు** - మగువ = వనిత; కున్ = కు; **శుభంబు** - శుభంబున్ = రాబోవు మేలు ; చెప్పు = సూచించు; **చందంబున** - చందంబునన్ = విధముగ; **వామోరు** - వామ = ఎడమపక్క; ఊరు = తొడ; లోచన = కన్ను; **భుజంబులదరెనంతఁగృష్ణు** - భుజంబుల్ = భుజములు; అదరెన్ = అదరినవి; అంతన్ = అంతట; కృష్ణు = కృష్ణుని చేత; **నియోగంబున** - నియోగంబునన్ = ఆజ్ఞ ప్రకారము; బ్రాహ్మణుండు = విప్రుడు; **చనుదెంచిననతని** - చనుదెంచినన్ = రాగా; అతని = అతని; **ముఖలక్షణంబుపలక్షించి** - ముఖ = ముఖము; లక్షణంబు = ఉండినరీతిని; ఉపలక్షించి = పరిశీలనగాచూసి; **యా** - ఆ = ఆ యొక్క; **కలకంఠకంఠి** - కలకంఠి = కోకిల కంఠము వంటి; కంఠి = కంఠము కలామె; **మహోత్కంఠతోడనకుంఠిత** - మహా

= మిక్కలి; ఉత్కంఠ = తహతహ; తోడన్ = తోటి; అకుంఠిత = వికాసముకలది {అకుంఠిత - కుంఠిత (మొద్దుబారు) కానియామె, వికాసము కలామె}; యయి - అయి = అయ్యి; మొగంబునంజిఱునగవు - మొగంబునన్ = ముఖమునందు; చిఱునగవు = దరహాసము; నిగుడనెదురుజని - నిగుడన్ = వ్యాపించగా; ఎదురుజని = ఎదురువెళ్ళి; నిలువంబడిన – నిలువం బడినన్ = నిలుచుండగా; బ్రాహ్మణుండిట్లనియె - బ్రాహ్మణుండు = విప్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1736-ఉ.| మెచ్చె - మెచ్చెన్ = మెచ్చుకొనెను; భవద్గుణోన్నతికమేయ - భవత్ = నీ యొక్క ; గుణ = సుగుణముల; ఉన్నతిన్ = మేలిమి; కిన్ = కి; అమేయ = అంతులేని; ధనావళులిచ్చె - ధనా = సంపదల; ఆవళుల్ = సమూహములను; ఇచ్చెన్ = ఇచ్చెను; నాకుఁదా - నా = నా; కున్ = కు; తాన్ = అతను; వచ్చె - వచ్చెన్ = వచ్చెను; సుదర్శనాయుధుఁడు - సుదర్శనాయుధుడు = కృష్ణుడు {సుదర్శనాయుధుడు - సుదర్శనమను చక్రాయుధము కలవాడు, విష్ణువు, కృష్ణుడు}; వాఁడె - వాడె = అతనే; సురాసురులెల్లనడ్డమై - సురాసురులు = దేవదానవులు; ఎల్లన్ = అందరు; అడ్డమై = అడ్డుపడుటకు; ఐ = అయ్యి; వచ్చినసైన = వచ్చినప్పటికి; రాక్షస వివాహమునం గొనిపోవు - రాక్షసవివాహమునన్ = రాక్షసవివాహ పద్ధతిని; కొనిపోవు = తీసుకెళ్ళును; నిన్ను - నినున్ = నిన్ను; నీ = నీ యొక్క; సచ్చరితంబు - సత్ = మంచి; చరితంబు = వర్తనల; భాగ్యమును = ఫలములు; సర్వము - సర్వమున్ = అంతా; నేడు = ఇవాళ; ఫలించెఁగన్యకా - ఫలించెను = ఫలితములనిచ్చినవి; కన్యకా = బాలికా.

10.1-1737-వ.| అనిన - అనినన్ = అనగా; వైదర్భి = రుక్మిణీదేవి {వైదర్భి - విదర్భదేశమునకు చెందినామె, రుక్మిణి}; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1738-మ.| జలజాతేక్షణుఁదోడి - జలజాతేక్షణున్ = పద్మాక్షుని, కృష్ణుని; తోడి = కూడా; తెచ్చితివి = తీసుకొచ్చితివి; నా = నా; సందేశముంజెప్పి - సందేశమున్ = సమాచారమును; చెప్పి = తెలిపి; నన్ - నన్నున్ = నన్ను; నిలువంబెట్టితి = రక్షించితివి; నీ = నీ యొక్క; కృపన్ = దయతోటి; బ్రతికితిన్ = కాపాడబడితిని; నీ = నీ; యట్టి - అట్టి = లాంటి; పుణ్యాత్మకుల్ గలరే - పుణ్యాత్మకుల్ = పుణ్యాత్ములు; కలరే = ఉన్నారా; దీనికి - దీని = దీని, (ఈ పని); కిన్ = కి; నీకుఁబ్రత్యుపకృతింగావింప - నీ = నీ; కున్ = కు; ప్రత్యుపకృతిన్ = ప్రత్యుపకారము; కావింపన్ = చేయుటకు; నేనేరనంజలిఁగావించెద - నేన్ = నేను; నేరన్ = చాలను; అంజలి = నమస్కారము; కావించెదన్ = చేసెదను; భూసురాన్వయమణీ - భూసుర = బ్రాహ్మణ; అన్వయ = వంశ; మణీ = శ్రేష్ఠుడా; సద్బంధుచింతామణీ - సద్బంధు = మంచికిబంధువులైనవారి; చింతామణి = చింతామణి వంటివాడ {చింతామణి - చింతించగానే కోరికలను సిద్ధింపజేసెడి మణి}.

10.1-1739-వ.| అని = అని; నమస్కరించెనంత - నమస్కరించెన్ = నమస్కారముచేసెను; అంతన్ = అటుపిమ్మట; రామకృష్ణులుదన - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; తన = అతని; కూఁతు - కూతు = పుత్రిక; వివాహంబునకు - వివాహంబున్ = పెండ్లి; కున్ = కి; వచ్చుట = వచ్చుట; విని = విని; తూర్యఘోషంబులతోనెదుర్కొని -

తూర్య = వాయిద్యముల; ఘోషంబు = ధ్వని; తోన్ = తోటి; ఎదుర్కొని = ఎదురువెళ్ళి; విధ్యుక్తప్రకారంబునంబూజించి - విధ్యుక్త = పద్ధతి; ప్రకారంబునన్ = ప్రకారముగా; పూజించి = గౌరవించి; మధుపర్కంబులిచ్చి - మధుపర్కంబులు = పెరుగుతో కలిపిన తేనెలు; ఇచ్చి = ఇచ్చి; వివిధాంబరాభరణంబులు - వివిధ = అనేకరకముల; అంబర = వస్త్రములు; ఆభరణంబులున్ = భూషణములు; మొదలైన = మున్నగు; కానుకలొసంగి - కానుకలు = బహుమతులు; ఒసంగి = ఇచ్చి; భీష్మకుండు = భీష్మకుడు; బంధుజనసేనాసమేతులైన - బంధు = బంధువుల; జన = సమూహములు; సేనా = సైన్యములతో; సమేతులు = కలిసి ఉన్నవారు; ఐన = అయిన; వారలకుందూర్ణంబ - వారల = వారి; కున్ = కి; తూర్ణంబ = శీఘ్రమే; సకలసంపత్పరిపూర్ణంబులైన - సకల = ఎల్ల; సంపత్ = వసతులతో; పరిపూర్ణంబులు = నిండినవి; ఐన = అయిన; నివేశంబులుగల్పించి - నివేశంబులు = నివాసములు; కల్పించి = ఏర్పరచి; విడియించి = విడిదులుగా దింపి; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; కూడిన = చేరిన; రాజులకెల్లను - రాజులు = రాజులు; కిన్ = కి; ఎల్లను = అందరికి; వయోవీర్యబలవిత్తంబులెట్లట్ల - వయః = వయస్సు; వీర్య = శూరత్వము; బల = సైనికబసములు; విత్తంబులు = ధనములను; ఎట్లట్ల = అనుసరించి; కోరినపదార్థంబులెల్లనిప్పించి - కోరిన = అడిగిన; పదార్థంబులు = వస్తువులు; ఎల్లన్ = అన్నిటిని; ఇప్పించి = సమకూర్చి; పూజించెనంత - పూజించెన్ = గౌరవించెను; అంతన్ = అటుపిమ్మట; విదర్భపురంబు = కుండిననగరము యొక్క {విదర్భపురము - విదర్భదేశపు పట్టణము , కుండిన}; ప్రజలు = పౌరులు; హరిరాక - హరి = కృష్ణుని; రాకన్ = వచ్చుటను; విని = తెలిసి; వచ్చి = వచ్చి; చూచి = దర్శనము చేసికొని; నేత్రాంజలులందదీయ - నేత్ర = కళ్ళు అనెడి; అంజలులన్ = దోసిళ్ళతో; తదీయ = అతని; వదనకమలమధుపానంబుఃజేయుచు - వదన = ముఖము అనెడి; కమల = పద్మము యొక్క; మధు = మకరందమును; పానంబుజేయుచు = తాగుతు.

10.1-1740-మ.| తగునీ - తగన్ = సరిపడును; ఈ = ఈ యొక్క; చక్రి = కృష్ణుడు; విదర్భరాజసుతకుందథ్యంబు - విదర్భ = విదర్భ దేశపు; రాజసుత = రాకుమారి; కున్ = కి; తథ్యంబు = నిజముగా; వైదర్భియుందగునీ - వైదర్భియున్ = రుక్మిణికూడ; తగున్ = సరిపోవును; ఈ = ఈ యొక్క; చక్రికినింతమంచిదగునే - చక్రి = కృష్ణుని; కిన్ = కి; ఇంతమంచిదగునే = చాలామంచిది అగును; దాంపత్యమీ - దాంపత్యము = ఆలుమగలకూడిక; ఈ = ఈ; యిద్దఱందగులంగట్టిన - ఇద్దఱన్ = ఇద్దరిని; తగులంగట్టినన్ = కూర్చినపక్షమున; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; నేర్పరిగదా - నేర్పరి = మంచినేర్పుగలవాడుకదా; దర్పాహతారాతి - దర్ప = పరాక్రమముచేత; హత = ఓడింపబడిన; ఆరాతి = శత్రువులు కలవాడు; యై - ఐ = అయ్యి; మగఁడౌఁగావుతఃజక్రి - మగడు = భర్త; ఔగావుత = అగునుగాక; చక్రి = కృష్ణుడు; యీ - ఈ = ఈ; రమణికిన్ - రమణి = ఇంతి; కిన్ = కి; మా = మా యొక్క; పుణ్యమూలంబునన్ - పుణ్య = పుణ్యముల; మూలంబునన్ = వలన.

10.1-1741-వ.| అని = అని; పలికిరాసమయంబున - పలికిరి = వారిలోవారు అనుకొనిరి; ఆ = ఆ యొక్క; సమయంబునన్ = సమయమునందు.

10.1-1742-సీ.| **సన్నద్ధులై** - సన్నద్ధులు = పోరుటకు సిద్ధపడినవారు; ఐ = అయ్యి; బహు = అనేకమైన; శస్త్ర = శస్త్రములుతో; **సమేతులై** - సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; బలిసి = ఆవరించి; చుట్టును = నాలుగువైపులా; **వీరభటులుగొలువ** - వీర = శూరులైన; భటులు = సైనికులు; కొలువన్ = సేవించుచుండగా; **ముందఱనుపహారములు** - ముందఱన్ = ముందువైపు; ఉపాహారములు = నైవేద్య వస్తువులను; **కానుకలుగొంచు** - కానుకలు = మొక్కులు; కొంచున్ = తీసుకొని; **వర్గంబులై** - వర్గంబులు = గుంపులుగ; ఐ = కూడి; **వారవనితలేఁగఁబుష్ప** - వారవనితలు = వేశ్యాస్త్రీలు; ఏగన్ = పోవుచుండగా; పుష్ప = పూలు; **గంధాంబర** - గంధ = గంధముపూతలు; అంబర = వస్త్రములు; **భూషణకలితలై** - భూషణ = ఆభకణములు; కలితలు = కలిగినవారు; ఐ = అయ్యి; **పాడుచు** - పాడుచున్ = పాటలు పాడుతు; **భూసురభార్యలరుగఁబణవ** - భూసుర = విప్రుల; భార్యలు = ఇల్లాళ్ళు; అరుగన్ = పోతుండగా; పణవ = తప్పెట్లు, ఉడుకలు; మర్దళ = మద్దెలలు; శంఖ = శంఖములు; పటహ = ఢంకాలు; కాహళ = తుతారలు, బాకాలు; వేణు = పిల్లనగ్రోవులు; **భేరీధ్వనుల** - భేరీ = పెద్దనగారాలు యొక్క; ధ్వనులన్ = శబ్దములవలన; మిన్ను = ఆకాశము; **పిక్కటిలఁగఁదగిలి** - పిక్కటిలగన్ = నిండిపోగా; తగిలి = కూడా.

10.1-1742.1-ఆ.| **సఖులుగొల్వఁదల్లులు** - సఖులున్ = పరిచారికలు; కొల్వన్ = సేవించుచుండగా; తల్లులున్ = తల్లులు; **బాంధవసతులుదోడ** - బాంధవ = బంధువుల; సతులు = స్త్రీలు; తోడన్ = కూడా; **రాఁగ** - రాగ = కూడా వస్తుండగా ; **సవినయముగ** - సవినయముగన్ = వినయపూర్వకముగా; **నగరు** - నగరున్ = అంతఃపురమునుండి; వెడలి = బయలుదేరి; **నడచె** - నడచెన్ = వెళ్ళను; **నగజాతకును** - నగజాత = పార్వతీదేవి {నగజాత - నగ (పర్వతుని) జాత (పుట్టినామె), పార్వతి}; కున్ = కి; బాల = యువతి; **చికురపిహితఫాల** - చికుర = ముంగురులచేత; పిహిత = కప్పబడిన; ఫాల = నుదురుకలామె; **యగుచు** - అగుచున్ = అగుచు.

10.1-1743-వ.| **మఱియు** - మఱియున్ = ఇంకను; సూత = కీర్తించువారు; మాగధ = ప్రతాపము వర్ణించువారు; వంది = స్తోత్రములు చేయువారు; గాయక = పాటలు పాడువారు; పాఠక = వంశావళి చదువువారు; **జనులంతంతనభినందించుచుఁజనుదేర** - జనులు = ప్రజలు; అంతంతన్ = అక్కడక్కడ; అభినందించుచున్ = పొగడుతు; చనుదేర = రాగా; **మందగమనంబున** - మంద = మెల్లని; గమనంబునన్ = నడకలతో; **ముకుందచరణారవిందంబులు** - ముకుంద = శ్రీకృష్ణుని; చరణ = పాదములనెడి; అరవిందంబులున్ = పద్మములను; **డెందంబునందలఁచుచునిందుధరసుందరీమందిరంబు** - డెందంబునన్ = మనసునందు; తలచుచు = స్మరించుతు; ఇందుధరసుందరీ = పార్వతీదేవి యొక్క {ఇందుధరసుందరి - ఇందుధరుని (శివుని) యొక్క సుందరి (భార్య) , పార్వతి}; మందిరంబున్ = గుడిని; చేరి = దగ్గరకువెళ్ళి; **సలిలధౌతచరణకరారవింద** - సలిల = నీటితో; ధౌత = కడగబడిన; చరణ = కాళ్ళు; కర = చేతులు అనెడి; అరవింద = పద్మములు కలామె; **యై** - ఐ = అయ్యి; వార్చి = ఆచమనము చేసి; శుచి = పరిశుద్ధురాలు; **యై** - ఐ = అయ్యి; **గౌరీసమీపంబునకుంజనియెనంత** - గౌరీ = పార్వతీదేవి; సమీపంబున్ = దగ్గర; కున్ = కు; చనియె = వెళ్ళను; అంతన్ = అంతట; **ముత్తైదువలగు** - ముత్తైదువలు = పునిస్త్రీలు {ముత్తైదువ - భర్త జీవించి

ఉన్నామె, పునిస్త్రీ}; అగు = ఐన; భూసురోత్తమభార్యలు - భూసుర = బ్రాహ్మణ; ఉత్తమ = శ్రేష్ఠుల; భార్యలు = స్త్రీలు; భవసహిత - భవ = శివునితో {భవుడు - సమస్తము తానే అగువాడు , శివుడు}; సహిత = కలిసి ఉన్నామె; యైన - ఐన = అయిన; భవానికి - భవాని = పార్వతీదేవి {భవాని - భవుని భార్య , పార్వతి}; కిన్ = కి; మజ్జనంబుగావించి - మజ్జనంబు = అభిషేకము; కావించి = చేసి; గంధాక్షతలిడి - గంధ = సుగంధ ద్రవ్యములు; అక్షతలు = అక్షింతలు {అక్షతలు - పసుపు కలిపిన బియ్యము గింజలు }; ఇడి = వేసి; వస్త్రమాల్యాది - వస్త్ర = బట్టలు; మాల్య = పూలదండలు; ఆది = మున్నగు; భూషణంబులనలంకరించి - భూషణంబులన్ = ఆలంకారములచేత; అలంకరించి = అలంకారము చేసి; ధూపదీపంబులొసంగి - ధూప = ధూపము; దీపంబులు = దీపములను; ఒసంగి = ఇచ్చి; నానావిధోపహారంబులు - నానా = అనేక; విధ = రకములైన; ఉపహారంబులున్ = నైవేద్యములను; సమర్పించి = ఇచ్చి; కానుకలిచ్చి - కానుకలు = కానికలు; ఇచ్చి = ఇచ్చి; దీపమాలికల - దీప = దీపముల; మాలికలన్ = వరుసలను; నివాళించి = హారతులిచ్చి; రుక్మిణీదేవిని = రుక్మిణీదేవిచేత; మ్రొక్కించిరప్పుడు - మ్రొక్కించిరి = నమస్కరింపజేసిరి; అప్పుడు = అప్పుడు.

10.1-1744-ఉ.| నమ్మితి - నమ్మితిన్ = నమ్మినాను; నా = నా యొక్క; మనంబున - మనంబునన్ = మనసునందు; సనాతనులైన - సనాతనులు = శాశ్వతులు; యుమామహేశులన్ - ఉమా = పార్వతీ {ఉమ - అనత్యీత్యమా అవసంరక్షణే (వ్యుత్పత్తి), రక్షించునామె, పార్వతి}; మహేశులన్ = పరమేశ్వరులను {మహేశుడు - మహాంశ్చాసావీశ్వరశ్చ మహేశ్వరః (వ్యుత్పత్తి), దేవతలలో శ్రేష్ఠుడు, శివుడు}; మిమ్ముఁబురాణదంపతుల - మిమ్మున్ = మిమ్ములను; పురాణదంపతులన్ = పురాతనమైన దంపతుల; మేలు = చక్కగా; భజింతుఁగదమ్మ - భజింతున్ = పూజించెదను; కదా = కదా; అమ్మ = తల్లీ; మేటి = గొప్ప; పెద్దమ్మ - పెద్దమ్మ = పెద్దతల్లీ; దయాంబురాశివిగదమ్మ - దయా = దయకు; అంబురాశివి = సముద్రమువంటి ఆమెవు; కదా = కదా; అమ్మ = తల్లీ; హరింబతిఁజేయుమమ్మ - హరిన్ = కృష్ణుని; పతిన్ = భర్తగా; చేయుము = కావింపుము; అమ్మ = తల్లీ; నిన్నునమ్మినవారికెన్నటికి - నిన్నున్ = నిన్ను; నమ్మిన = నమ్ముకొన్న; వారి = వారల; కిన్ = కి; ఎన్నటికిన్ = ఎప్పటికి; నాశము = చెరుపు; లేదుగదమ్మ - లేదు = లేదు; కద = కదా; అమ్మ = తల్లీ; యీశ్వరీ - ఈశ్వరీ = పార్వతీదేవి.

10.1-1745-వ.| అని = అని; గౌరీదేవికి - గౌరీదేవి = పార్వతీదేవి; కిన్ = కి; మ్రొక్కి = నమస్కరించి; పతులతోడంగూడిన - పతుల = భర్తల; తోడన్ = తోటి; కూడిన = కలసి ఉన్న; బ్రాహ్మణభార్యలకు - బ్రాహ్మణ = బ్రాహ్మణుల; భార్యలు = భార్యల; కున్ = కు; లవణాపూపంబులును - లవణ = ఉప్పు; ఆపూపంబులున్ = అప్పములను; తాంబూలకంఠసూత్రంబులును - తాంబూల = తాంబూలములు {తాంబూలము - తమలపాకులు వక్కలు ఆదులు కూడినది }; కంఠసూత్రంబులును = మెడనూళ్ళు; ఫలంబులునిక్షుదండంబులునిచ్చి - ఫలంబులున్ = పండ్లు; ఇక్షు = చెరకు; దండంబులున్ = గెడలు; ఇచ్చి = ఇచ్చి; రుక్మిణీదేవి = రుక్మిణీదేవి; వారలంబూజించిన - వారలన్ = వారిని; పూజించినన్ = ఆర్చించగా.

10.1-1746-ఆ.| వారలుత్సహించి - వారలు = వారు; ఉత్సహించి = సంతోషించి; వలనొప్ప - వలనొప్పన్ = బహుచక్కగా; దీవించి = ఆశీర్వదించి; సేసలిడిరి - సేసలు = అక్షింతలు; ఇడిరి = వేసిరి; యువతి = బాల; శిరమునందు - శిరమున్ =

తల; అందున్ = మీద; సేసలెల్లఁదాల్చి - సేసలు = అక్షింతలు; ఎల్లన్ = అన్నిటిని; తాల్చి = ధరించి; శివవల్లభకు - శివవల్లభ = పార్వతీదేవి {శివవల్లభ - శివునిభార్య ,పార్వతి}; కున్ = కి; మ్రొక్కి = నమస్కరించి; మౌననియతిమాని - మౌననియతిన్ = మౌనవ్రతమును; మాని = విడిచిపెట్టి; మగువ = యువతి; వెడలె - వెడలెన్ = బయలుదేరెను.

10.1-1747-వ.| ఇట్లు = ఈ విధముగ; మేఘమధ్యంబు - మేఘ = మబ్బుల; మధ్యంబున్ = నడుమనుండి; వెలువడి = బయటపడి; విలసించు = ప్రకాశించునట్టి; క్రొక్కారు = వానాకాలపు; మెఱుంగు = మెరుపుల; తెఱంగున = వలె; మృగధరమండలంబు - మృగధర = చంద్ర {మృగధరుడు - లేడి రూపును బింబమున ధరించినవాడు , చంద్రుడు}; మండలంబున్ = మండలమునుండి; నిర్గమించి = వెలువడి; చరించు = తిరుగుచున్నట్టి; మృగంబు = లేడి; చందంబునఁగమలభవనర్తకుండెత్తిన - చందంబునన్ = వలె; కమలభవ = బ్రహ్మదేవుడు అనెడి; నర్తకుండు = నాటకములాడించువాడు; ఎత్తిన = పైకెత్తిన; జవనిక = తెర {యవనిక (ప్ర) - జవనిక (వి) }; మఱుఁగుదెరలి - మఱుగు = చాటునుండి; తెరలి = బయటకొచ్చి; పొడచూపిన = కనబడిన; మోహినీదేవతకైవడి - మోహినీదేవత = మోహినీదేవత {మోహినీదేవత - లోకమును మోహింపజేసెడి దేవత }; కైవడిన్ = వలె; దేవదానవసంఘాత - దేవ = దేవతల; దానవ = రాక్షసుల; సంఘాత = సమూహము యొక్క; కరతల = అరచేతులచేత; సవ్యాపసవ్య = కుడిఎడమల తిరుగునట్లు; సమాకృష్యమాణ = లాగబడుచున్న; పన్నగేంద్ర = వాసుకిసర్పరాజు అను {పన్నగేంద్రుడు - పన్నగ (సర్పము)లకు రాజు , వాసుకి}; పాశ = తాడుచేత; పరివలయిత = చుట్టబడుటచేత; పర్యాయ = క్రమముగా; పరిభ్రాంత = తిరుగుచున్నట్టి; మంథరాచల - మథర = మంథర అను ; అచల = పర్వతము అను; మంథానమథ్యమాన - మంథాన = కవ్వముచేత; మథ్యమాన = చిలుకబడుతున్న ; ఘూర్ణిత = తిరుగుటలువలన; ఘుమఘుమాయత - ఘుమఘుమ = ఘుమఘుమ అనెడి ధ్వని; ఆయత = కలిగియున్న; మహార్ణవమధ్యంబుననుండి - మహార్ణవ = మహాసముద్రము; మధ్యంబునన్ = కడిలి; మధ్యంబునన్ = నడిమి; నుండి = ముండి; చనుదెంచునిందిరాసుందరీ - చనుదెంచు = వచ్చుచున్న; ఇందిరాసుందరీ = లక్ష్మీదేవివంటి; వైభవంబున - వైభవంబునన్ = వైభవముతో; బహువిధప్రభాభాసమాన - బహు = అనేక; విధ = రకముల; ప్రభా = కాంతులచేత; ప్రభాసమాన = మిక్కలి ప్రకాశించునది; యై - ఐ = అయ్యి; యిందుధరసుందరీ - ఇందుధరసుందరీ = పార్వతీదేవి {ఇందుధరసుందరి - ఇందుధర (శివుని) సుందరి, పార్వతి}; మందిరంబు - మందిరంబున్ = గుడినుండి; వెడలి = బయలుదేరి; మానసకాసారహేమకమలకానన - మానసకాసార = మానససరోవరములోని; హేమ = బంగారు; కమల = పద్మముల; కానన = సమూహమునందు; విహారమాణ = విహరించుచున్న; మత్తమరాళంబు - మత్త = మదించిన; మరాళంబు = హంస; భంగి - భంగిన్ = వలె; మందగమనంబునఁగనకకలశయుగళ - మంద = మెల్లని; గమనంబునన్ = నడకతో; కనక = బంగారు; కలశ = కలశముల; యుగళ = జంటతో; సంకాశ = సరిపోలునట్టి; కర్కశపయోధరభార - కర్కశ = కఠినములైన; పయోధర = స్తనముల {పయోధరము - పయః (పాలను) ధరించునది , కుచము}; భార = బరువుచేత; పరికంప్యమాన = మిక్కలి ఊపబడుతున్న ; మధ్య = నడుము కలామె; యై - ఐ = అయ్యి; రత్నముద్రికాలంకృతంబైన - రత్న = మణులు పొదిగిన; ముద్రికా = ఉంగరములుచే; అలంకృతంబు = అలకరింపబడినది; ఐన = అయిన; కెంగేలనొక్క - కెంపు = ఎర్రని; కేలన్ = చేతితో; ఒక్క = ఒక; సఖీలలామ - సఖీ = చెలికత్తెలలో; లలామ = శ్రేష్ఠురాలు; కైదండఁగొని - కైన్ =

చేతిని; దండగొని = అసరాతీసుకొని; **రత్ననివహ** - రత్న = మణుల; నివహ = సమూహముల; సమంచిత = చక్కగా అలంకరించిన; కాంచన = బంగారు; కర్ణపత్ర = చెవికమ్మల; మయూఖంబులు = కాంతులు; **గండభాగంబుల** - గండభాగంబులన్ = చెక్కిళ్ళపై; నర్తనంబులు = నాట్యములు; **సలుపనరవిందపరిమళ** - సలుపన్ = చేయుచుండగా; అరవింద = పద్మములయొక్క; పరిమళ = సువాసనలందలి; **కుతూహలావతీర్ణ** - కుతూహల = కౌతుకముచేత; అవతీర్ణ = వాలిన; **మత్తమధుకరంబుల** - మత్త = మదించిన; మధుకరంబులన్ = తుమ్మెదల; **మాడ్కినరాళంబులైన** - మాడ్కిన్ = వలె; అరాళంబులు = ఉంగరాలుతిరిగినవి; ఐన = అయిన; **కుంతలజాలంబులు** - కుంతల = తలవెంట్రుకల; జాలంబులు = సమూహములు; **ముఖమండలంబునఁగ్రందుకొన** - ముఖిన్ = ముఖము అను ; మండలంబునన్ = బింబమునందు; క్రందుకొనన్ = కమ్ముకొనగా; సుందర = అందమైన; **మందహాసరోచులు** - మందహాస = చిరునవ్వుల; రోచులు = కాంతులు; **దిశలందు** - దిశలు = నలుదిక్కుల; అందున్ = అందు; **బాలచంద్రికా** - బాల = లేత; చంద్రికా = వెన్నెలల; **సౌందర్యంబునావహింపనధరబింబఫలారుణ** - సౌందర్యంబున్ = అందమును; ఆవహింపన్ = కలుగజేయగా; అధర = కిందపెదవి అనెడి; బింబఫల = దొండపండు వంటి; అరుణ = ఎఱ్ఱనైన; **మరీచిమాలికలు** - మరీచి = కిరణ, కాంతి; మాలికలు = సమూహములు; **రదనకుందకుట్మలంబులకనురాగంబు** - రదన = పండ్లు అనెడి; కుంద = మల్లె; కుట్మలంబుల్ = మొగ్గల; కున్ = కు; అనురాగంబున్ = అనురక్తి, ఎఱ్ఱదనము; **సంపాదింప** - సంపాదింపన్ = కలుగజేయగా; **మనోజాతకేతన** - మనోజాత = మన్మథుని; కేతన = జండాను; **సన్నిభంబైన** - సన్నిభంబు = సరిపోలునట్టిది; ఐన = అయిన; **పయ్యెదకొంగుదూఁగ** - పయ్యెద = పైట; కొంగు = అంచు; తూగన్ = వేలాడుచుండగా; **సువర్ణమేఖలాఘటిత** - సువర్ణ = బంగారు; మేఖలా = మొలనూలియందు; ఘటిత = కూర్చబడిన; **మణికిరణ** - మణి = మణుల; కిరణ = కాంతుల; **పటలంబులకాలశక్రచాపజనకంబులై** - పటలంబులు = సమూహములు; అకాల = కాలముకానికాలములోని; శక్రచాప = ఇంద్రధనుస్సు; జనకంబులు = పుట్టిచునవి; ఐ = అయ్యి; **మెఱయఁజెఱుకువిలుతుండొరబెఱికి** - మెఱయన్ = ప్రకాశించుచుండగా; చెఱకువిలుతుండు = మన్మథుడు {చెఱకువిలుతుడు - చెరకుగడ ధనుస్సుగా కలవాడు, మన్మథుడు}; ఒరన్ = కత్తిఒరనుండి; పెఱికి = దూసి; **వాఁడి** - వాడి = పదునైన; **యడిదంబు** - అడిదంబున్ = కత్తిని; **జళిపించిన** - జళిపించినన్ = చలింపజేయగా; **ధగధగాయానంబులగు** - ధగధగ = ధగధగమనెడి మెరుపులు; ఆయమానంబులు = కలిగినవి; అగు = ఐన; **బాణంబుల** - బాణంబులన్ = బాణముల; **పగిది** - పగిదిన్ = వలె; **సురుచిర** - సు = మిక్కిలి; రుచిర = కాంతివంతమైన; విలోకన = చూపుల; **నికరంబులు** - నికరంబులున్ = సమూహములు; **రాజవీరుల** - రాజ = రాజుల; వీరుల = శూరుల; **హృదయంబులు** - హృదయంబులున్ = మనస్సులను; **భేదింప** - భేదింపన్ = బద్దలుకొడుతుండగా; శింజాన = అందెలధ్వని కలిగిస్తున్న; మంజు = మనోజ్ఞములైన; మంజీర = కాలిఅందెల; నినదంబులు = శబ్దములు; **చెవుల** - చెవులన్ = చెవులకు; పండువు = వేడుక; **చేయఁబాదసంచారంబున** - చేయన్ = కలిగించుచుండగా; పాదసంచారంబున = కాలినడకతో; **హరిరాకకెదురుచూచుచు** - హరి = కృష్ణుడు; రాక = వచ్చుటకు; ఎదురుచూచుచు = ఎదురుచూస్తు; **వీరమోహిని** - వీర = వీరులను; మోహిని = మోహింపజేయునామె; **యై** - ఐ = అయ్యి; **చనుదెంచుచున్న** - చనుదెంచుచున్న = వస్తున్న; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.1-1748-మ.| **అళినీలాలకఃబూర్ణచంద్రముఖినేణాక్షింబ్రవాళాధరింగలకంఠిన్** - అళి = తుమ్మెదలవలె; నీల = నల్లని; అలక = ముంగురులగలామెను; పూర్ణ = నిండు; చంద్ర = చంద్రుని వంటి; ముఖిన్ = ముఖము కలామెను; ఏణా = లేడివంటి; అక్షిన్ = కన్నులు కలామెను; ప్రవాళ = పగడమువంటి; అధరన్ = కిందిపెదవి కలామెను; కల = కోకిల వంటి; కంఠిన్ = కంఠస్వరము కలామెను; **నవపల్లవాంఘ్రియుగళన్** - నవ = లేత; పల్లవ = చిగురు వంటి; అంఘ్రి = పాదముల; యుగళన్ = జంటకలామెను; **గంధేభకుంభ** - గంధ = మద; ఇభ = గజము యొక్క; కుంభ = కుంభస్థలముల వంటి; **స్తనింబులిన** - స్తనిన్ = కుచములు కలామెను; పులిన = ఇసుక తిన్నెల వంటి; **శ్రోణినిభేంద్రయాననరుణాంభోజాత** - శ్రోణిన్ = పిరుదులు కలామెను; ఇభ = ఏనుగు; ఇంద్ర = శ్రేష్ఠము వంటి; యానన్ = నడక కలామెను; అరుణ = ఎఱ్ఱ; అంభోజాత = కలువవంటి; హస్తన్ = చేతులు కలామెను; **మహోత్పలగంధిన్** - మహా = గొప్ప; ఉత్పల = పద్మముల వంటి; గంధిన్ = సువాసన కలామెను; **మృగరాజమధ్యఁగని** - మృగరాజ = సింహము వంటి {మృగరాజు - మృగములలో రాజు , సింహము}; మధ్యన్ = నడుము కలామెను; కని = చూసి; **విభ్రాంతాత్ములైరందఱున్** - విభ్రాంత = మిక్కిలి చలించిన; ఆత్ములు = మనసు కలవారు; ఐరి = అయిరి; అందఱున్ = ఎల్లరు.

10.1-1749-వ.| **మఱియునయ్యింతి** - మఱియున్ = అంతేకాకుండా; ఆ = ఆ యొక్క; ఇంతి = పడతి, స్త్రీ; దరహాస = చిరునవ్వులతో; **లజ్జావలోకంబులంజిత్తంబులేమఱి** - లజ్జా = సిగ్గుతో కూడిన ; అవలోకనంబులన్ = చూపులచేత; చిత్తంబులు = మనస్సులు; ఏమఱి = పరాకుపడి; ధైర్యంబులు = తాలుములు; దిగనాడి = విడిచి; గాంభీర్యంబులు = పెద్దరికములు; విడిచి = వదలి; గౌరవంబులు = గొప్పతనములు; మఱచి = మరిచిపోయి; చేష్టలు = అవయవములకదలికలు; మాని = లేనివారై; **యెఱుకలుడిగి** - ఎఱుకలు = తెలివిడి; ఉడిగి = నశించి; **యాయుధంబులు** - ఆయుధంబులున్ = ఆయుధములను; దిగవైచి = జారవిడిచి; గజ = ఏనుగులు; తురగ = గుఱ్ఱములు; **రథారోహణంబులు** - రథా = రథములు; ఆరోహణంబులు = ఎక్కుటలు; చేయనేరక = చేయలేక; **రాజులెల్ల** - రాజులు = రాజులు; ఎల్లన్ = అందరు; **నేలకు** - నేల = భూమి; కున్ = మీదకి; **వ్రాలిరా** - వ్రాలిరి = ఒరిగిర; ఆ = ఆ యొక్క; **యేణీలోచన** - ఏణీలోచన = సుందరి {ఏణీలోచన - లేడివంటి కన్నులు కలామె , స్త్రీ}; తన = ఆమె యొక్క; **వామకరనఖంబులనలకంబులఁదలంగఁద్రోయుచునుత్తరీయంబు** - వామ = ఎడమ; కర = చేతి; నఖరంబులన్ = గోళ్ళతో; అలకంబులన్ = ముంగురులను; తలంగద్రోయుచున్ = ఎగదోసికొనుచు; ఉత్తరీయంబున్ = పైబట్ట, పైటను; **చక్కనొత్తుచుఁగడకంటి** - చక్కన్ = చక్కగా; ఒత్తుచున్ = సవరించుకొనుచు; కడకంటి = కడకన్నుల; **చూపులంగ్రమంబుననా** - చూపులన్ = చూపులచేత; క్రమంబునన్ = క్రమముగా; ఆ = ఆ యొక్క; **రాజలోకంబునాలోకించుచు** - రాజ = రాజుల; లోకంబున్ = సమూహమును; ఆలోకించుచు = చూస్తు.

10.1-1750-మ.| కనియెన్ = చూసెను; రుక్మిణి = రుక్మిణీదేవి; చంద్రమండల = చంద్రబింబము వంటి; **ముఖుంగంఠీరవేంద్రావలగ్నునవాంభోజదళాక్షుఁజారుతర** - ముఖున్ = ముఖము కలవానిని; కంఠీరవ = సింహ; ఇంద్ర = శ్రేష్ఠము వంటి; అవలగ్నున్ = నడుము కలవానిని; నవ = సరికొత్త; అంభోజ = తామర; దళ = రేకులవంటి; అక్షున్ =

కన్నులు కలవానిని; చారుతర = మిక్కిలి అందమైన {చారు - చారుతరము - చారుతమము }; వక్షున్ = వక్షస్థలము కలవానిని; మేఘసంకాశదేహు - మేఘ = మేఘములను; సంకాశ = పోలిన; దేహున్ = దేహము కలవానిని; నగారాతిగజేంద్రహస్తనిభ - నగారాతిగజేంద్ర = ఐరావతము యొక్క {నగారాతిగజేంద్రము - నగ (పర్వతములకు) ఆరాతి (శత్రువు) ఐన ఇంద్రుని గజశ్రేష్ఠము, ఐరావతము}; హస్త = తొండము; నిభ = వంటి; బాహుంజక్రిఁబీతాంబరున్ - బాహున్ = చేతులు కలవానిని; చక్రిన్ = చక్రాయుధుని, కృష్ణుని; పీతాంబరున్ = పసుపువన్నెవస్త్రమువాని; ఘనభూషాన్వితుఁగంబుకంఠు - ఘన = గొప్ప; భూష = ఆభరణములు; ఆన్వితున్ = కూడినవానిని; కంబు = శంఖము వంటి; కంఠున్ = మెడ కలవానిని; విజయోత్కంఠున్ - విజయ = జయించుట యందు ; ఉత్కంఠున్ = ఉత్కంఠము కలవానిని; జగన్మోహనున్ - జగత్ = లోకములను; మోహనున్ = మోహింపజేయువానిని.

10.1-1751-వ.| కని = చూసి; తదీయ = అతని; రూప = రూపసౌందర్యము; వయోలావణ్య - వయః = యౌవనపు; లావణ్య = దేహకాంతి; వైభవ = వైభవములు; గాంభీర్య = గంభీరత; చాతుర్య = నేర్పులు; తేజో - తేజః = తేజస్సుల; విశేషంబులకు - విశేషంబుల్ = విశిష్టతల; కున్ = కు; సంతసించి = సంతోషించి; మనోభవశరాక్రాంత - మనోభవ = మన్మథుని; శరా = బాణములచేత; ఆక్రాంత = ఆక్రమింపబడినామె; యై - ఐ = అయ్యి; రథారోహణంబుఁగోరుచున్న - రథా = రథమును; ఆరోహణంబున్ = ఎక్కుటను; కోరుచున్న = కోరుకుంటున్న; యవ్వరారోహంజూచి - ఆ = ఆ యొక్క ; వరారోహన్ = సుందరిని {వరారోహ - శ్రేష్ఠమైన పిరుదులు కలామె, స్త్రీ}; చూచి = చూసి; పరిపంథిరాజలోకంబు - పరిపంథి = శత్రు; రాజ = రాజుల; లోకంబున్ = సమూహము; చూచుచుండ - చూచుచుండన్ = చూస్తుండగా; మందగమనంబున - మంద = మెల్లని; గమనంబునన్ = నడకలతో; గంధసింధురంబు - గంధ = మద; సింధురంబు = ఏనుగు; లీలంజనుదెంచి - లీలన్ = వలె; చనుదెంచి = వచ్చి; ఫేరవంబుల = నక్కల; నడిమిభాగంబుఁగొనిచను - నడిమి = మధ్యనగల; భాగంబున్ = అమిషఖండమును; కొని = తీసికొని; చను = పోవు; కంఠీరవంబు = సింహము; కైవడి - కైవడిన్ = వలె; నిఖిల = ఎల్ల; భూపాలగణంబుల - భూపాల = రాజుల; గణంబులన్ = సమూహములను; గణింపకదృణీకరించి - గణింపక = లెక్కజేయక; తృణీకరించి = తృణప్రాయముగా ఎంచి; రాజకన్యకందెచ్చి - రాజకన్యకన్ = రాకుమారిని; తెచ్చి = తీసుకొచ్చి; హరి = కృష్ణుడు; తన = అతని యొక్క; రథంబుమీఁదనిడికొని - రథంబు = రథము; మీదన్ = పై; ఇడుకొని = పెట్టుకొని; భూనభోంతరాళంబు = భూమ్యాకాశమధ్యనంతా; నిండ - నిండన్ = నిండునట్లు; శంఖంబు - శంఖంబున్ = శంఖమును; పూరించుచు - పూరించుచున్ = ఊదుతూ; బలభద్రుండు = బలరాముడు; తోడనడవ - తోడన్ = వెంట; నడవ = రాగా; యాదవవాహినీ - యాదవ = యాదవుల; వాహినీ = సేనలచే; పరివృతుండై - పరివృతుండు = చుట్టునున్నవాడు; ఐ = అయ్యి; ద్వారకానగరమార్గంబు - ద్వారకా = ద్వారకా; నగర = పట్టణము; మార్గంబున్ = దారి; పట్టిచనియెనంత - పట్టి = వెంబడి; చనియెన్ = వెళ్ళను; అంత = అప్పుడు; జరాసంధవశులైన - జరాసంధ = జరాసంధునికి; వశులు = లోబడియున్నవారు; ఐన = అయిన; రాజులందఱు - రాజులు = రాజులు; అందఱున్ = ఎల్లరు; హరిపరాక్రమంబు - హరి = కృష్ణుని; పరాక్రమంబున్ = పరాక్రమ వృత్తాంతము; విని = విని; సహింపనోపక - సహింపన్ = ఓర్వ; ఓపక = చాలక.

10.1-1752-మ.| ఘన = గొప్ప; సింహంబుల = సింహముల యొక్క; **కీర్తి** - కీర్తిన్ = కీర్తిని; **నీచమృగముల్ గైకొన్న** - నీచ = అల్పమైన; మృగముల్ = జంతువులు; కైకొన్న = తీసుకొన్న; చందంబునన్ = విధముగ; మన = మన యొక్క; **కీర్తుల్ గొని** - కీర్తుల్ = కీర్తులను; కొని = తీసుకొని; **బాలఁదోడ్కొనుచునున్మాదంబుతో** - బాలన్ = కన్యను; తోడ్కొనుచున్ = కూడతీసుకొని; ఉన్మాదంబు = ఒళ్ళుతెలియనితనము; తోన్ = తోటి; గోపకుల్ = గొల్లవారు; **చనుచున్నారదె** - చనుచున్నారు = పోవుచున్నారు; అదె = అదిగో; **శౌర్యమెన్నటికి** - శౌర్యము = పరాక్రమము; ఎన్నిటికిన్ = ఇకదేనికి; మీ = మీ యొక్క; **శస్త్రాస్త్రముల్ గాల్పనే** - శస్త్ర = శస్త్రములు; అస్త్రములు = అస్త్రములు; కాల్పనే = దేనికి తగులబెట్టుటకా; తనుమధ్యన్ = యువతిని {తనుమధ్య - తను (సన్నని) మధ్య (నడుము కలామె), స్త్రీ}; విడిపింపమేని = విడిపించకపోయినచో; నగరే = నవ్వరా, ఎగతాళిచేయరా; **ధాత్రీజనుల్** - ధాత్రీ = భూలోక; జనుల్ = ప్రజలు; క్రంతలన్ = వీధులలో.

10.1-1753-వ.| అని = అని; **యొండొరులఁదెలుపుకొని** - ఒండొరులన్ = ఒకరికొకరు; తెలుపుకొని = చెప్పుకొని; రోషంబులు = పౌరుషములు; **హృదయంబులనిలుపుకొని** - హృదయంబులన్ = మనసులలో; నిలుపుకొని = ఉంచుకొని; సంరంభించి = ఆటోపించి; **తనుత్రాణంబులు** - తనుత్రాణంబులున్ = కవచములను; వహించి = ధరించి; **ధనురాది** - ధనుః = ధనుస్సు; ఆది = మొదలగు; **సాధనంబులు** - సాధనంబులున్ = ఆయుధములు; ధరియించి = ధరించి; **పంతంబులాడి** - పంతంబులు = బింకములు; ఆడి = పలుకుచు; తమతమ = వారివారి; **చతురంగబలంబులంగూడి** - చతురంగబలంబులన్ = చతురంగసైన్యముల; కూడి = తో కలిసి; **జరాసంధాదులు** - జరాసంధ = జరాసంధుడు; ఆదులు = మున్నగువారు; **యదువీరుల** - యదు = యాదవ; వీరుల = సైనికుల; **వెంటనంటఁదాఁకి** - వెంటన్ = వెంబడి; అంటదాకి = దరిచేరి; **నిలునిలుమని** - నిలునిలుము = ఆగిపొండి; అని = అని; ధిక్కరించి = గద్దించి; పలికి = కేకలువేసి; **యుక్కుమిగిలి** - ఉక్కుమిగిలి = విజృంభించి; **మహీధరంబులమీఁద** - మహీధరంబులన్ = కొండల {మహీధరంబులు - నేలను ధరించునవి, కొండలు}; మీదన్ = పైన; **సలిలధారలు** - సలిల = నీటి; ధారలు = జల్లులు; కురియు = వర్షించు; **ధారాధరంబుల** - ధారాధరంబులు = మేఘముల {ధారాధరంబులు - నీటిధారలను కలిగి ఉండునవి, మేఘములు}; **చందంబున** - చందంబునన్ = వలె; బాణ = బాణముల; **వర్షంబులుగురియించిన** - వర్షంబులున్ = వానలను; కురియించినన్ = కురిపించగా; **యాదవసేనలంగల** - యాదవ = యాదవుల; సేనలన్ = సైన్యములలో; కల = ఉన్న; దండనాయకులు = సేనానాయకులు; **కోదండంబులెక్కిడి** - కోదండంబులు = విల్లులను; ఎక్కిడి = ఎక్కుపెట్టి; **గుణంబులు** - గుణంబులున్ = అల్లెతాడులను; **మ్రోయించిరప్పుడు** - మ్రోయించిరి = టంకారములు చేయించిరి; అప్పుడు = ఆ సమయమునందు.

10.1-1754-క.| **అరిబలభటసాయకముల** - అరి = శత్రువుల; బల = సైన్యములోని; భట = సైనికుల; సాయకములన్ = బాణములచేత; **హరిబలములుగప్పఁబడిననడరెడు** - హరి = కృష్ణుని; బలములున్ = సైన్యములు; కప్పబడినన్ = ఆవరింపబడగా; అడరెడు = అతిశయించెడి; భీతిన్ = భయముతో; హరిమధ్య = సుందరి {హరిమధ్య - సింహము వంటి నడుము కలామె, స్త్రీ}; **సిగ్గుతోడను** - సిగ్గు = సిగ్గు; తోడను = తోటి; **హరివదనముఁజూచెఁజకితహరిణేక్షణ** - హరి = కృష్ణుని;

వదనమున్ = ముఖమును; చూచెన్ = చూసెను; చకిత = బెదరిన; హరిణ = లేడి వంటి; ఈక్షణ = చూపులు కలామె; యై - ఐ = అయ్యి.

10.1-1755-వ.| ఇట్లు = ఈ విధముగ; చూచిన - చూచినన్ = చూడగా.

10.1-1756-క.| వచ్చెదరదె - వచ్చెదరు = ముందుకువస్తున్నారు; అదె = అదిగో; యదువీరులు - యదు = యాదవ; వీరులు = సైనితులు; వ్రచ్చెదరరిసేననెల్ల - వ్రచ్చెదరు = భేదించెదరు; అరి = శత్రు; సేనన్ = సైన్యను; ఎల్లన్ = అంతటిని; వైరులు - వైరులున్ = శత్రువులను; పెలుచన్ = మిక్కుటముగ; నొచ్చెదరును - నొచ్చెదరు = దెబ్బతిసెదరు; విచ్చెదరునుజచ్చెదరును - విచ్చెదరును = చెల్లాచెదురు అగుదురు; చచ్చెదరును = మరణించెదరు; నేడు = ఇవాళ; జలజాతాక్షీ = పద్మాక్షీ, రుక్మిణి.

10.1-1757-వ.| అని = అని; రుక్మిణీదేవిని = రుక్మిణీదేవిని; హరి = కృష్ణుడు; యూరడించెనంత - ఊరడించెను = విచారముతగ్గించెను; బలభద్ర = బలరాముడు; ప్రముఖులైన - ప్రముఖులు = మొదలగువారు; ఐన = అయినట్టి; యదువీరులు - యదు = యాదవ; వీరులు = శూరులు; ప్రళయవేళ = ప్రళయకాలమునందు; మిన్నునంబన్ని - మిన్నునన్ = ఆకాశమునందు; పన్ని = కమ్మి; బలుపిడుగులడరించు - బలు = బలమైన; పిడుగులన్ = పిడుగులను; అడరించు = వ్యాపింపజేసెడి; పెనుమొగుళ్ళవడువున - పెను = గొప్ప; మొగుళ్ళ = మేఘముల; వడువునన్ = వలె; జరాసంధాది - జరాసంధ = జరాసంధుడు; ఆది = మున్నగు; పరిపంథిరాజచక్రంబుమీఁదనవక్ర - పరిపంథి = శత్రు; రాజ = రాజుల; చక్రంబు = సమూహము, వ్యూహము; మీదన్ = పైన; అవక్ర = తిరుగులేని; పరాక్రమంబున - పరాక్రమంబునన్ = శౌర్యముతో; శిఖిశిఖాసంకాశ - శిఖి = నిప్పు; శిఖా = మంటలతోటి; సంకాశ = సమానమైన; నిశిత = వాడియైన; శిలీముఖ = ఉక్కు అలుగు బాణము {శిలీముఖము - శల్యము (ముల్లు) కొనయందు కలది , ఇనప ముల్లు బాణము}; నారాచ = ఇనుప బాణము {నారాచము - నరసమూహము ఆచమించునది, అచ్చము ఇనుప బాణము}; ప్రముఖంబులైన - ప్రముఖంబులు = మొదలగునవి; ఐన = అయిన; బహువిధ - బహు = పెక్కు; విధ = విధములైన; బాణ = బాణముల; పరంపరలుగురియనదియును - పరంపరలు = వరుసలను; కురియన్ = జల్లులా వేయగా; అదియును = ఆ శత్రుసేన; విదళిత = నరకబడిన; మత్త = మదపు; మాతంగంబును = ఏనుగులు కలది; విచ్ఛిన్న - విచ్ఛిన్న = మిక్కిలిఛేదింపబడిన; తురంగంబును = గుర్రములు కలది; విభిన్న = విరిగగొట్టబడిన; రథవరూధంబును - రథ = తేరుల యొక్క; వరూధంబును = పైకప్పులు కలది; వినిహత = చంపబడిన; పదాతియూథంబును - పదాతి = కాల్బలముల; యూథంబును = సమూహము కలది; విఖండిత = నరకబడిన; వాహ = గుర్రములను; వారణ = ఏనుగులను; రథారోహణ - రథా = రథములను; ఆరోహణ = ఎక్కిన యోధుల; మస్తకంబును = తలలు కలది; విశకలిత = విచ్ఛేదము చేయబడిన; వక్షోమధ్య - వక్షః = వక్షస్థలములు; మధ్య = నడుములు; కర్ణ = చెవులు; కంఠ = మెడలు; కపోల = చెక్కిళ్ళు; హస్తంబును - హస్తంబునున్ = చేతులు కలది; విస్ఫోటిత - విస్ఫోటిత = పగులగొట్టబడిన; కపాలంబును = తల(పుర్రె)లు కలది; వికీర్ణ = చెదిరిన; కేశజాలంబును - కేశ = తలవెంట్రుకల; జాలంబును = సమూహములు కలది; విపాటిత = విరగగొట్టబడిన; చరణ

= పాదములు; జాను = మోకాళ్ళు; **జంఘుంబును** - జంఘుంబునున్ = పిక్కలు కలది ; విదళిత = రాలగొట్టబడిన; **దంతసంఘుంబును** - దంత = దంతముల; సంఘుంబును = సమూహము కలది; విఘటిత = విదలగొట్టబడిన; **వీరమంజీర** - వీర = వీరుల యొక్క; మంజీర = కాలి అందెలు; కేయూరంబును = భుజకీర్తులు కలది; విభ్రష్ట = జారిపోయిన; కుండల = చెవికమ్మలు; కిరీట = కిరీటములు; **హారంబును** - హారంబునున్ = మెడలోని దండలు ; విశ్రుత = వినబడిన; వీరాలాపంబును = బింకపుమాటలు కలది; విదార్యమాణ = చెక్కులెగయబడిన; **గదాకుంత** - గదా = గదలు; కుంత = ఈటెలు; తోమర = చిల్లకోలు, శర్వలలు; పరశు = గండ్రగొడ్డళ్ళు; పట్టిస = పట్టాకత్తులు; ప్రాస = బల్లెములు; కరవాల = కత్తులు; శూల = శూలములు; చక్ర = చక్రాయుధములు; చాపంబును = విల్లులు కలది; వినిపాతిత = కూలగొట్టబడిన; కేతన = టెక్కెములు, జండాలు; చామర = వింజామరలు; ఛత్రంబును = గొడుగులు కలది; విలూన = చీల్చివేయబడిన; **తనుత్రాణంబును** - తనుత్రాణంబునున్ = కవచములు కలది ; వికీర్యమాణ = చెల్లాచెదురు అగుచున్న; **ఘోటకసంఘ** - ఘోటక = గుర్రముల {ఘోటకము - భూమి యందు పొరలునది , గుర్రము}; సంఘ = సమూహముల యొక్క; **రింఖాసముద్ధూత** - రింఖా = గిట్టలచే; సముద్ధూత = రేగగొట్టబడిన; ధరణీపరాగంబును = దుమ్ము కలది; వినష్ట = చెడగొట్టబడిన; రథ = తేరుల యొక్క; వేగంబును = వేగము కలది; వినివారిత = నివారింపబడిన; సూత = కీర్తించువారి; మాగధ = ప్రతాపము వర్ణించువారి; వంది = స్తోత్రములు చేయువారి; వాదంబును = పరించుటలు కలది; వికుంఠిత = మొక్కపోని, తక్కువపడని; **హయహేషా** - హయ = గుర్రముల; హేషా = సకిలింతలు; పటహ = వాయిద్యముల; భాంకార = భాం అనుటలు; **కరటిఘటా** - కరటి = ఏనుగు; ఘటా = గుంపుల యొక్క; ఘీంకార = గీకలనెడి అరుపులు; **రథనేమి** - రథ = రథముల; నేమి = చక్రములకమ్ముల; పటాత్కార = పటపట అనుటలు; తురగ = గుర్రముల; **నాభిఘంటా** - నాభి = బొడ్డు సమీపమున కట్టిన; ఘంటా = గంటల యొక్క; ఘణఘణాత్కార = గణగణ అనుటలు; **వీరహుంకార** - వీర = యోధుల యొక్క ; హుంకార = హుం అనుటలు; **భూషణఝుణఝుణాత్కార** - భూషణ = ఆభరణముల యొక్క ; ఝుణఝుణత్కార = ఝుణఝుణ అనుటలు; **నిస్సాణధణధణాత్కార** - నిస్సాణ = ఢంకాల యొక్క; ధణధణాత్కార = ధణధణ అనుటలు; **మణినూపుర** - మణి = రత్నాల; నూపుర = అందెల; క్రేంకార = క్రేం అనుటలు; కింకిణీ = గజ్జల, చిరుగంటల; **కిణకిణాత్కార** - కిణకిణత్కార = కిణకిణ అనుటలు ; **శింజనీటంకార** - శింజనీ = వింటినారుల యొక్క; టంకార = టం అనుటలు; **భటపరస్పరధిక్కార** - భట = సైనికులు; పరస్పర = ఒకినొకరు; ధిక్కార = ధిక్కరించుకొనెడి; నాదంబును = ధ్వనులు కలది; వినిర్భిద్యమాన = మిక్కిలి భేదింపబడుతున్న; **రాజసమూహంబును** - రాజ = రాజుల యొక్క ; సమూహంబును = గుంపులు కలది; విద్యమాన = తెలియబడుతున్న; **రక్తప్రవాహంబును** - రక్త = రక్తపు; ప్రవాహంబును = కాలువలు కలది; విశ్రూయమాణ = వినబడుతున్న; **భూతబేతాళ** - భూత = భూతముల యొక్క {భూతము - పిశాచ భేదము}; బేతాళ = బేతాళముల యొక్క {బేతాళము - పిశాచ భేదము }; కలకలంబును = కలకల ధ్వనులు కలది; విజృంభమాణ = చెలరేగుతున్న; ఫేరవ = నక్కలు; కాక = కాకులు; **కంకాది** - కంక = రాపులుగు, బోరువ; ఆది = మున్నగునవి; **సంకులంబునుప్రచలిత** - సంకులంబును = వ్యాపించినది; ప్రచలిత = మిక్కలి కదులుతున్న; **కబంధంబునుప్రభూత** - కబంధంబును = తలలేనిమొండెములు కలది; ప్రభూత = పుట్టుచున్న; పలల = మాంసము యొక్క; **గంధంబునుప్రదీపిత** - గంధంబును = దుర్వాసన కలది; ప్రదీపిత = ప్రకాశింపజేయబడిన; **మేదోమాంస** - మేదః =

మెదడు; మాంస = మాంసము; రుధిర = రక్తములు; **ఖాదనంబునుబ్రవర్తిత** - ఖాదనంబును = తినుటలు కలది; ప్రవర్తిత = నడపబడుతున్న; డాకినీ = డాకినుల {డాకిని - పిశాచ భేదము}; **ప్రమోదంబునునయి** - ప్రమోదంబునున్ = సంతోషములు కలది; అయి = అయ్యి; **యుండెనప్పుడు** - ఉండె = ఉండెను; అప్పుడు = ఆ సమయమునందు.

10.1-1758-చ.| మగిడి = వెనుదిరిగి; చలించి = బెదిరిపోయి; పాఱుచును = పారిపోవుచు; మాగధ = జరాసంధుడు; **ముఖ్యులుగూడి** - ముఖ్యులున్ = మున్నగువారిని; కూడి = కలిసి; **యొక్కచో** - ఒక్క = ఒక; చోన్ = చోట; **వగచుచునాలిఁగోల్పడినవాని** - వగచుచున్ = దుఃఖించుచు; ఆలిన్ = భార్యను; కోల్పడిన = పోగొట్టుకున్న; వాని = వాడి; **క్రియంగడు** - క్రియన్ = వలె; కడున్ = మిక్కలి; పెచ్చనూర్పుచున్ = వేడినిట్టూర్పులు విడుస్తు; **మొగమునఁదప్పిదేరఁదమ** - మొగమునన్ = ముఖముమీద; దప్పిదేరన్ = శ్రమముకనబడుతుండ; తమ = వారి; **ముందఱఁబొక్కుచునున్న** - ముందఱన్ = ఎదురుగా; బొక్కుచున్న = తపించుచున్న; **చైద్యుతోఁబగతుర** - చైద్యున్ = శిశుపాలుని; తోన్ = తోటి; పగతుర = శత్రువుల; **చేతిలోఁబడక** - చేతిన్ = చేతికి; లోబడకన్ = చిక్కకుండ; **ప్రాణముతోడుతనున్నవాఁడవే** - ప్రాణము = ప్రాణాల; తోడుతన్ = తోటి; ఉన్నవాడవే = ఉన్నావా.

10.1-1759-వ.| అని = అని; మఱియును = ఇంకను.

10.1-1760-ఆ.| **బ్రతుకవచ్చునొడలఁబ్రాణంబులుండినఁ** - బ్రతుకవచ్చు = జీవింపగలము; ఒడలన్ = ఒంట్లో; ప్రాణంబులు = ప్రాణములు; ఉండినన్ = ఉన్నచో; **బ్రతుకుగలిగెనేని** - బ్రతుక = జీవించి ఉండుట; కలిగెనేనిన = జరిగినచో; **భార్యగలదు** - భార్య = భార్య; కలదు = ఎక్కడనైన దొరకును; **బ్రతికితీవు** - బ్రతికితివి = జీవించి ఉన్నావు; నీవు = నీవు; **భార్యపట్టు** - భార్యన్ = భార్యను; పట్టు = పట్టుకొనుట; **దైవమెఱుంగు** - దైవము = దేవునికే; ఎఱుంగు = తెలియునులే; **వగవ** - వగవన్ = విచారించుట; వలదు = వద్దు; చైద్య = శిశుపాలుడా; వలదువలదు = వద్దేవద్దు.

10.1-1761-వ.| వినుము = శ్రద్ధగా వినుము; దేహధారి = పురుషుడు {దేహధారి - శరీరము ధరించినవాడు, పురుషుడు}; **స్వతంత్రుండుగాఁడు** - స్వతంత్రుడు = స్వతంత్రత కలవాడు; కాడు = కాలేడు; జంత్రగాని = సూత్రధారి {యంత్రము (ప్ర) - జంత్రము (వి)}; చేతి = చేతిలోని; జంత్రపుబొమ్మ = కీలుబొమ్మ; **కైవడినీశ్వరతంత్ర** - కైవడిన్ = వలె; ఈశ్వర = భగవంతుని; తంత్ర = పాలనకు; **పరాధీనుండై** - పరాధీనుండు = అదీనుడు; ఐ = అయ్యి; **సుఖదుఃఖంబులందు** - సుఖ = సుఖములను; దుఃఖంబులు = దుఖములు; అందు = లో; నర్తనంబులు = నాట్యములు; **సలుపుఁదొల్లి** - సలుపున్ = చేయుచుండును; తొల్లి = పూర్వము; **యేను** - ఏను = నేను; **మథురాపురంబుపైఁబదియేడు** - మథురాపురంబు = మథురానగరి; పైన్ = మీదికి; పదియేడు = పదిహేడు (17); మాఱులు = పర్యాయములు; **పరాక్రమంబున** - పరాక్రమంబునన్ = శౌర్యముతో; విడిసి = చుట్టుముట్టి, దాడిచేసి; **సప్తదశవారంబులు** - సప్తదశ = పదిహేడు (17); వారంబులున్ = పర్యాయములు; **చక్రిచేత** - చక్రి = కృష్ణుని; చేతన్ = చే; నిర్మూలిత = నాశనముచేయబడిన; **బలచక్రుండనై** - బల = సేనా; చక్రుండను = సమూహముగలవాడను; ఐ = అయ్యి; **కామపాలుచేతంబట్టుబడి** - కామపాలు = బలరాముని; చేతన్ = చేతిలో; పట్టుబడి

= చిక్కుకొని; కృష్ణుండుగరుణ - కృష్ణుండు = కృష్ణుడు; కరుణ = దయ; చేసి = చూపి; విడిపించి = విడుదలచేయించి; పుచ్చిన - పుచ్చినన్ = పంపగా; వచ్చి = వచ్చి; క్రమ్మఱనిరువదిమూడక్షౌహిణులంగూడుకొని - క్రమ్మఱన్ = మరల; ఇరువదిమూడు = ఇరవైమూడు (23); అక్షౌహిణులన్ = అక్షౌహిణులసేనలు; కూడుకొని = కూడగట్టుకొని; పదునెనిమిదవ = పద్దెనిమిదవ (10); మాఱు = సారి; దాడిచేసి = దండెత్తి; శత్రువులందోలి - శత్రువులన్ = పగవారిని; తోలి = తఱిమి; విజయంబు - విజయంబున్ = విజయమును; చేకొంటిని - చేకొంటిన్ = పొందితిని; యిట్టి - ఇట్టి = ఇటువంటి; జయాపజయంబులందు - జయ = గెలుపు; అపజయంబులు = ఓటములు; అందున్ = అందు; హర్షశోకంబులంజెంద - హర్ష = సంతోషము; శోకంబులన్ = దుఃఖములను; చెందన్ = పొందను; నేనెన్నండు - నేన్ = నేను; ఎన్నడున్ = ఎప్పుడు కూడ; నేటి = ఇవాళ్టి; దినంబుననీ - దినంబునన్ = రోజు; ఈ = ఈ యొక్క; కృష్ణునెదిరి - కృష్ణున్ = కృష్ణుడిని; ఎదిరి = ఎదిరించి; పోర - పోరన్ = యుద్ధముచేసినచో; మన = మన యొక్క; రాజలోకంబెల్లనుగ్రాక్షుంగూడికొని - రాజ = రాజుల; లోకంబు = సమూహము; ఎల్లను = అంత; ఉగ్రాక్షున్ = పరమశివుని {ఉగ్రాక్షుడు - ఉగ్రమైన కన్నులు కలవాడు, శివుడు}; కూడుకొని = కూడగట్టుకొని; పోరిననోడుదుమింతియకాక - పోరినన్ = యుద్ధముచేసినను; ఓడుదుము = ఓడిపోదుము; ఇంతియ = ఇంతే; కాక = కాకుండ; దైవయుక్తంబైన - దైవ = దేవునిర్ణయమునకు; యుక్తంబు = తగినది; ఐన = అయిన; కాలంబునంజేసి - కాలంబునన్ = కాలము; చేసి = వలన; లోకంబులు - లోకంబులున్ = సర్వలోకములు; పరిభ్రమించుచుండును - పరిభ్రమించుచున్ = తిరుగుతు; ఉండును = ఉండును; అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

10.1-1762-మ.| తమకుంగాలము - తమ = వారి; కున్ = కి; కాలము = కాలము; మంచిదైన - మంచిది = అనుకూలమైనది; ఐన = కాగా; మనలంద్రైలోక్యవిఖ్యాతి - మనలన్ = మనలను; త్రైలోక్య = ముల్లోకములకు; విఖ్యాతి = ప్రసిద్ధిచెందిన; విక్రములన్ = పరాక్రమము కలవారిని; గెల్చిరి = జయించిరి; యాదవుల్ = యదువంశమువారు; హరి = కృష్ణుని; భుజాగర్వంబునన్ - భుజా = భుజబలము యొక్క; గర్వంబునన్ = అతిశయముచేత; నేడు = ఇవాళ; కాలము = కాలము; మేలై - మేలు = మనకి అనుకూలము; ఐ = అయ్యి; చనుదెంచెనేని - చనుదెంచినేని = వచ్చినచో; మనమున్ = మనముకూడ; లక్షించి = గురిపెట్టి; విద్వేషులన్ = శత్రువులను; సమరక్షోణి - సమరక్షోణిన్ = యుద్ధభూమిలో; జయింతమింతపనికై - జయింతము = గెలుతుము; ఇంత = ఇంతమాత్రపు; పని = విషయము; కై = కోసము; శంకింప - శంకింపన్ = సంకోచపడుట; నీకేటికిన్ - నీవు = నీ; కున్ = కు; ఏటికిన్ = ఎందుకు.

10.1-1763-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; జరాసంధుండునతని - జరాసంధుండున్ = జరాసంధుడు; అతని = అతని; యొద్ది - ఒద్ధి = దగ్గరున్న; రాజులును = రాజులు; శిశుపాలుని = శిశుపాలుడు యొక్క; పరితాపంబు - పరితాపంబున్ = విచారమును; నివారించి = పోగొట్టి; తమతమ = వారివారి; భూములకుంజనిరి - భూముల్ = రాజ్యముల; కున్ = కు; చనిరి = వెళ్ళిపోయిరి; శిశుపాలుండునను చర - శిశుపాలుండున్ = శిశుపాలుండు కూడ; అనుచర = అనుసరించుతున్న; సేనాసమేతుండయి - సేనా = సైన్యముతో; సమేతుండు = కూడినవాడు; అయి = ఐ; తన

= తన యొక్క; **నగరంబునకుంజనియెనంత** - నగరంబున్ = పట్టణమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; అంత = అటుపిమ్మట; రుక్మి = రుక్మి; **యనువాఁడు** - అనువాడు = అనెడివాడు; కృష్ణుండు = కృష్ణుడు; **రాక్షసవివాహంబునందన** - రాక్షసవివాహంబున = రాక్షసపెండ్లిపద్ధతిలో; తన = అతని; **చెలియలింగొనిపోవుటకు** - చెలియలిన్ = చెల్లెలును; కొనిపోవుట = తీసుకుపోవుట; కున్ = కు; **సహింపక** - సహింపకన్ = ఓర్చుకోలేక; **యేకాక్షౌహిణీ** - ఏక = ఒక; అక్షౌహిణీ = అక్షౌహిణుల; **బలంబుతోడ** - బలంబు = సేనల; తోడన్ = తోటి; **సమరసన్నాహంబునంగృష్ణుని** - సమర = యుద్ధ; సన్నాహంబునన్ = ప్రయత్నముతో; కృష్ణుని = కృష్ణుని; **వెనుదగిలిపోవుచుఁదన** - వెనుదగిలి = వెంబడించి; పోవుచున్ = వెళ్తూ; తన = తన యొక్క; **సారథితో** - సారథి = రథసారథి; తోన్ = తోటి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1764-ఉ.| **బల్లిదు** - బల్లిదున్ = బలవంతుడను; **నన్ను** - నన్నున్ = నన్ను; **భీష్మకజనపాలకుమారకుఁజిన్నచేసి** - భీష్మ = భీష్మక; జనపాల = రాజు యొక్క; కుమారకున్ = పుత్రుని; చిన్నచేసి = చిన్నబుచ్చి; నా = నా యొక్క; **చెల్లెలి** - చెల్లెలిన్ = సోదరిని; **రుక్మిణింగొనుచుఁజిక్కని** - రుక్మిణిన్ = రుక్మిణిని; కొనుచున్ = తీసుకుపోవుచు; చిక్కని = పటుత్వముగల; నిక్కపు = నిజమైన; **బంటుబోలెనీ** - బంటు = శూరుని; బోలెన్ = వలె; ఈ = ఈ యొక్క; **గొల్లఁడు** - గొల్లడు = యాదవుడు; పోయెడిన్ = వెళ్ళిపోతున్నాడు; **రథముగూడఁగఁదోలుము** - రథమున్ = తేరును; కూడగన్ = చేరునట్లు; తోలుము = వేగముగ నడుపుము; **తేజితోల్లసద్భల్ల** - తేజిత = వాడిగాచేయబడిన; ఉల్లసత్ = ప్రకాశించుచున్న; భల్ల = బాణముల; పరంపరన్ = వరుసలచే; **మదముఁబాపెదఁజూపెద** - మదమున్ = గర్వమును; పాపెదన్ = పోగొట్టెదను; చూపెదన్ = చూపించెదను; నా = నా యొక్క; ప్రతాపమున్ = పరాక్రమమును.

10.1-1765-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; రుక్మి = రుక్మి; **హరికొలంది** - హరి = కృష్ణుని; కొలంది = సామర్థ్యము; **యెఱుంగక** - ఎఱుంగక = తెలియకపోవుటచేత; **సారథినదలించి** - సారథిన్ = సారథిని; అదలించి = హెచ్చరించి; **రథంబుఁగూడందోలించి** - రథంబున్ = రథమును; కూడన్ = చేరునట్లు; తోలించి = వేగముగా నడిపింపజేసి; గోపాలక = గొల్లవాడా; వెన్నముచ్చ = వెన్నదొంగ; నిమిషమాత్రంబు = ఒక నిమిషముపాటు; **నిలునిలుమని** - నిలునిలుము = ఆగిపొమ్ము; అని = అని; ధిక్కరించి = తిరస్కారముగా మాట్లాడి; **బలువింట** - బలు = బలమైన; వింటన్ = విల్లునందు; **నారి** - నారిన్ = అల్లెతాడును; **యెక్కించి** - ఎక్కించి = ఎక్కుపెట్టి; **మూడువాఁడి** - మూడు = మూడు (3); వాడి = వాడి యైన; **తూపుల** - తూపులన్ = బాణములచేత; **హరినొప్పించి** - హరిన్ = కృష్ణుని; నొప్పించి = కొట్టి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1766-సీ.| **మాసరివాఁడవా** - మా = మాతో; సరివాడవా = సమానుడవా; మా = మా యొక్క; **పాపఁగొనిపోవ** - పాపన్ = బాలికను; కొనిపోవన్ = తీసుకుపోవుటకు; **నేపాటిగలవాడవేది** - ఏపాటి = ఏమాత్రము; కలవాడవు = అర్హతలు కలవాడవు; ఏది = ఏది; **వంశమెందు** - వంశము = నీ వంశము; ఎందున్ = ఎక్కడ; **జన్మించితివెక్కడఁబెరిగితివెయ్యది** - జన్మించితివి = పుట్టితివి; ఎక్కడ = ఎక్కడ; పెరిగితివి = పెద్దవాడవైతివి; ఎయ్యది = ఎలాంటి; **నడవడి** - నడవడిన్ =

నడవడికలవాడవు; **యెవ్వఁడెఱుఁగు** - ఎవ్వడు = ఎవరు; ఎఱుగున్ = తెలియును; **మానహీనుఁడవీవు** - మాన = శీలము; హీనుడవు = లేనివాడవు; ఈవు = నీవు; మర్యాదయును = గౌరవముకూడ; లేదు = లేనివాడవు; **మాయగైకొని** - మాయన్ = మాయమార్గములు; కైకొని = చేపట్టి; కాని = తప్పించి; **మలయరావు** - మలయన్ = సంచరింప; రావు = చాలవు; **నిజరూపమున** - నిజ = స్వ; రూపమునన్ = స్వరూపముతో; **శత్రునివహంబు** - శత్రు = శత్రువుల; నివహంబు = సమూహము; **పైఁబోవు** - పైన్ = మీదికి; పోవు = యుద్ధమునకు వెళ్ళవు; **వసుధీశుఁడవుగావు** - వసుధీశుడవు = రాజువు; కావు = కావు; వావి = బంధుత్వము, పద్ధతి; లేదు = లేదు.

10.1-1766.1-ఆ.| **కొమ్మనిమ్ము** - కొమ్మన్ = ఇంతిని; ఇమ్ము = ఇచ్చివేయుము; నీవు = నీవు; **గుణరహితుండవు** - గుణ = సుగుణములు; రహితుండవు = లేనివాడవు; విడువు = వదలిపెట్టుము; విడువవేని = వదలిపెట్టనిచో; విలయకాల = ప్రళయకాలపు; **శిఖిశిఖాసమాన** - శిఖి = అగ్ని; శిఖా = మంటలకు; సమాన = సమానమైన; **శితశిలీముఖముల** - శిత = తీక్ష్ణమైన; శిలీముఖములన్ = బాణములచేత {శిలీముఖము - ఉక్కుముఖములు కల బాణము }; **గర్వమెల్లఁగొందుఁగలహమందు** - గర్వమున్ = మదము; ఎల్లన్ = సర్వమును; కొందు = అపహరింతును; కలహము = యుద్ధము; అందున్ = లో.

10.1-1767-వ.| అని = అని; **పలికిన** - పలికినన్ = పలుకగా; నగధరుండు = కృష్ణుడు {నగధరుడు - (గోవర్ధన)నగమును ధరించినవాడు, కృష్ణుడు}; నగి = నవ్వి; **యొక్క** - ఒక్క = ఒక; **బాణంబున** - బాణంబునన్ = బాణముతో; **వానికోదండంబు** - వాని = అతని; కోదండంబున్ = ధనుస్సును; ఖండించి = ముక్కలుచేసి; **యాఱు** - ఆఱు = ఆరు (6); **శరంబుల** - శరంబులన్ = బాణములతో; **శరీరంబు** - శరీరంబున్ = దేహమునందు; **దూఱనేసి** - దూరన్ = దూరునట్లుగా; ఏసి = వేసి; **యెనిమిది** - ఎనిమిది = ఎనిమిది (8); **విశిఖంబుల** - విశిఖంబులన్ = బాణములచేత {విశిఖము - ముల్లులేని బాణము}; **రథ్యంబులంగూల్చి** - రథ్యంబులన్ = రథగుర్రములను; కూల్చి = పడగొట్టి; **రెండమ్ముల** - రెండు = రెండు (2); అమ్ములన్ = బాణములచేత; **సారథింజంపి** - సారథిన్ = రథసారథిని; చంపి = చంపి; మూడు = మూడు (3); **వాఁడి** - వాడి = వాడియైన; **తూపులంగేతనంబుఁద్రుంచి** - తూపులన్ = బాణములచేత; కేతనంబు = జండా; త్రుంచి = తెంచివేసి; **మఱియునొక్క** - మఱియున్ = ఇంక; ఒక్క = ఒక; **విల్లందినంద్రుంచి** - విల్లున్ = ధనుస్సును; అందినన్ = అందుకొనగా; త్రుంచి = తునకలుచేసి; **వెండియునొక్క** - వెండియున్ = మరల; ఒక్క = ఒక; **ధనువు** - ధనువున్ = వింటిని; **పట్టిన** - పట్టినన్ = పూనగా; విదళించి = చీల్చేసి; **క్రమంబునఁబరిఘ** - క్రమంబునన్ = వరుసగా; పరిఘ = ఇనపకట్లగుదియ; పట్టిస = అడ్డకత్తి; శూల = శూలము; **చర్మాసి** - చర్మ = డాలు; అసి = ఖడ్గము; శక్తి = శక్తి; తోమరంబులు = చర్నాకోలలు; **ధరియించినందునుకలు** - ధరియించినన్ = చేపట్టగా; తునుకలు = ముక్కలు; చేసి = చేసి; **క్రమ్మఱనాయుధంబులెన్ని** - క్రమ్మఱన్ = మరల; ఆయుధంబులున్ = ఆయుధములను; ఎన్ని = ఎన్ని; **యెత్తినయన్నియు** - ఎత్తినన్ = చేపట్టినను; అన్నియును = అన్నిటిని; **శకలంబులుగావించెనంతటందనివిజనక** - శకలంబులు = ముక్కలుగా; కావించెన్ = చేసెను; అంతట = అటుపిమ్మట; తనివి = తృప్తి; చనక = తీరక; **వాఁడు** - వాడు = అతడు; **రథంబు** - రథంబున్ = రథమును; డిగ్గి =

దిగి; **ఖడ్గహస్తుండై** - ఖడ్గ = కత్తిని; హస్తుండు = చేతపట్టుకొన్నవాడు; ఐ = అయ్యి; **దవానలంబుపైఁబడు** - దవానలంబు = కార్చిచ్చు; పైన్ = మీద; పడు = పడెడి; మిడుత = మిడుత; **చందంబునంగదిసిన** - చందంబునన్ = వలె; కదిసినన్ = దగ్గరకురాగా; **ఖడ్గకవచంబులు** - ఖడ్గ = కత్తిని; కవచంబులున్ = కవచములను; చూర్ణంబులు = పొడిపొడిగా; చేసి = చేసి; సహింపక = ఓరిమిపట్టలేక; మెఱుంగులు = కాంతులు, నిప్పురవ్వలు; **చెదరనడిదంబు** - చెదరన్ = వ్యాపించగా; అడిదంబు = కత్తిని; పెఱికి = ఒరనుండిబైటికితీసి; జళిపించి = చలింపజేసి; వాని = అతని; **శిరంబు** - శిరంబున్ = తలను; **తెగవ్రేయుదునని** - తెగవ్రేయుదును = నరికెదను; అని = అని; గమకించి = సిద్ధపడి; **నడచుచున్ననడ్డంబు** - నడచుచున్న = వెళ్ళుతుండగా; అడ్డంబు = అడ్డముగా; వచ్చి = వచ్చి; రుక్మిణీదేవి = రుక్మిణీదేవి; **హరిచరణారవిందంబులు** - హరి = కృష్ణుని; చరణ = పాదములు అనెడి; అరవిందంబులున్ = పద్మములను; పట్టుకొని = పట్టుకొని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1768-మత్త.| **నిన్నునీశ్వరు** - నిన్నున్ = నిన్ను; ఈశ్వరున్ = సర్వనియామకుని; దేవదేవుని = బ్రహ్మాదిదేవతలకిదేవుని; **నిర్ణయింపఁగ** - నిర్ణయింపగన్ = నిర్ధారించుకొనగ; లేక = లేక; **యో** - ఓ = ఓయి; **సన్నుతామలకీర్తిశోభిత** - సన్నుత = కొనియాడబడిన; అమల = నిర్మలమైన; కీర్తి = యశస్సుచేత; శోభిత = శోభిల్లువాడ; **సర్వలోకశరణ్య** - సర్వ = సమస్తమైన; లోక = భువనములకు; శరణ్య = రక్షణనిచ్చువాడ; మా = మా యొక్క; **యన్న** - అన్న = సోదరుడు; **యీతఁడు** - ఈతడు = ఇతని; నేడు = ఇవాళ; **చేసె** - చేసెన్ = చేసెను; **మహాపరాధము** - మహా = పెద్ద; అపరాధమున్ = తప్పును; నీ = నీ; యెడన్ = అందు; **నన్ను** - నన్నున్ = నన్ను; మన్నన = మన్నించుట; చేసి = చేసి; **కావుమనాథనాథ** - కావుము = కాపాడుము; అనాథ = దిక్కులేనివారికి; నాథ = దిక్కయినవాడ; దయానిధీ = దయకుఉనికిపట్టైనవాడ.

10.1-1769-మత్త.| కల్ల = తప్పు; **లేదని** - లేదు = చేయలేదు; అని = అని; **విన్నవించుటగాదు** - విన్నవించుట = చెప్పుట; కాదు = లేదు; వల్లభ = ప్రియమైనవాడ; **యీతనిన్** - ఈతనిన్ = అతనిని; **ప్రల్లదుండెగఁజూచితేనియు** - ప్రల్లదున్ = దుష్టుడను; తెగజూచితేనియున్ = చంపబోయితివేని; **భాగ్యవంతులమైతిమేమల్లుండయ్యె** - భాగ్యవంతులము = అదృష్టవంతులము; ఐతిమి = అయినాము; మేము = మేము; అల్లుండు = అల్లుడు {అల్లుడు - కూతురు భర్త}; అయ్యెన్ = అయ్యెను; **ముకుందుఁడీశ్వరుఁడంచు** - ముకుందుడు = మోక్షమునిచ్చువాడు; ఈశ్వరుడు = ఐశ్వర్యవంతుడు, కృష్ణుడు; అంచున్ = అని; **మోదితులైన** - మోదితుల = సంతోషించినవారు; ఐన = అయిన; మా = మా యొక్క; తల్లిదండ్రులు = తల్లిదండ్రులు; పుత్ర = కొడుకుమరణించిన; **శోకముదాల్చి** - శోకమున్ = దుఃఖమును; తాల్చి = పొంది; **చిక్కుదురీశ్వరా** - చిక్కుదురు = కృశింతురు; ఈశ్వరా = స్వామీ.

10.1-1770-మ.| అని = అని; **డగ్గుతికతో** - డగ్గుతిక = బొంగురుగొంతుక; తోన్ = తోటి; **మహాభయముతోనాకంపితాంగంబుతో** - మహా = మిక్కిలి; భయము = భయము; తోన్ = తోటి; ఆకంపిత = మిక్కిలి వణుకుతున్న; అంగంబు = శరీరము; తోన్ = తోటి; వినత = వంచిన; శ్రాంత = బడలిన; **ముఖంబుతో** - ముఖంబు = మఖము; తోన్ =

తోటి; **శ్రుతిచలద్వేణీకలాపంబుతోఁగనుదోయిన్** - శ్రుతిన్ = చెవిమీద; చలత్ = చలించుతున్న; వేణీ = జడ, జడపాయ అను; కలాపంబు = అలంకారము; తోన్ = తోటి; కను = కళ్ళ; దోయిన్ = జంటనుండి; జడిగొన్న = ధారగాకారుతున్న; **బాష్పములతోఁగన్యాలలామంబు** - బాష్పముల్ = కన్నీటి; తోన్ = తోటి; **మ్రొక్కి న** - మ్రొక్కినన్ = నమస్కరించగా; **రుక్మిందెగప్రేయఁబోక** - రుక్మిన్ = రుక్మిణిని; తెగప్రేయబోక = నరకబోవుట; **మగిడెం గృష్ణుండు** - మగిడెన్ = మానెను; కృష్ణుండు = కృష్ణుడు; **రోచిష్ణుఁడై** - రోచిష్ణుడు = ప్రకాశము కలవాడు; ఐ = అయ్యి.

10.1-1771-వ.| ఇట్లు = ఈ విధముగ; చంపక = సంహారుంకుండ; బావా = బావా; **రమ్మని** - రమ్ము = ఇటురావలసినది; అని = అని పిలిచి; చిఱునగవు = చిరునవ్వు; **నగుచు** - నగుచున్ = నవ్వుతు; **వానింబట్టి** - వానిన్ = అతనిని; పట్టి = పట్టుకొని; బంధించి = కట్టవేసి; గడ్డంబును = గడ్డము; **మీసంబునుందలయునునొక** - మీసంబును = మీసము; తలయున్ = తలమీదిజుట్టు; ఒక = ఒక; **కత్తివాతి** - కత్తి = కత్తివంటి; వాతి = పదునుగల; **యమ్ముఁన** - అమ్మునన్ = బాణముతో; **రేవులువాఱఁగొఱిగి** - రేవులు = చారలు; పాఱన్ = ఏర్పడునట్లు; గొఱిగి = గీసి; **విరూపింజేసెనంతట** - విరూపిన్ = వికారరూపునిగా; చేసెన్ = చేసెను; అంతట = అటుపిమ్మట; **యదువీరులు** - యదు = యాదవ; వీరులు = యోధులు; **పరసైన్యంబులంబాఱఁదోలి** - పర = శత్రువుల; సైన్యంబులన్ = సేనలను; పాఱదోలి = తరిమేసి; **తత్సమీపంబునకు** - తత్ = వారి; సమీపంబున = దగ్గర; కున్ = కు; **వచ్చిరప్పుడు** - వచ్చిరి = వచ్చిరి; అప్పుడు = అప్పుడు; **హతప్రాయుండై** - హతప్రాయుండు = సగముచచ్చినవాడు; ఐ = అయ్యి; కట్టుబడి = బంధింపబడి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **రుక్మింజూచి** - రుక్మిన్ = రుక్మిని; చూచి = చూసి; **కరుణజేసి** - కరణజేసి = దయచూపి; కామపాలుండు = బలరాముడు; వాని = అతని; **బంధంబులు** - బంధంబులున్ = కట్టు; విడిచి = విప్పదీసి; **హరి** - హరిన్ = కృష్ణుని; డగ్గఱి = చేరి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1772-క.| **తలమనక** - తలము = తప్పుకొనుము; అనకన్ = అనకుండ; **భీష్మనందనుఁదలయును** - భీష్మ = భీష్మకుని; నందనున్ = కొడుకు యొక్క; తలయును = శిరోజములు; **మూతియును** - మూతియున్ = మూతిమీది మీసములు; **గొఱుగఁదగవే** - గొఱుగన్ = తీసివేయుట; తగవే = ధర్మమా, కాదు; **బంధుందలయును** - బంధున్ = బంధువు యొక్క ; తలయును = శిరోజములు; **మూతియు** - మూతియున్ = మూతిమీదిమీసములు; గొఱుగుట = తీసివేయుట; **తల** - తలన్ = శిరస్సును; **తఱుఁగుటకంటెఁదుచ్ఛతరము** - తఱుగుట = నరుకుట; కంటెన్ = కంటెను; తుచ్ఛతరము = మిక్కిలినీచము {తుచ్ఛము - తుచ్ఛతరము - తుచ్ఛతమము}; మహాత్మా = గొప్పవాడా.

10.1-1773-క.| **కొందఱు** - కొందఱున్ = కొంతమంది; **రిపులని** - రిపులు = శత్రువులు; అని = అని; **కీడునుగొందఱు** - కీడును = చెడును; కొందఱున్ = కొంతమంది; **హితులనుచు** - హితులు = ఇష్టులు; అనుచున్ = అని; **మేలుగూర్పవు** - మేలున్ = మంచిని; కూర్పవు = కలిగింపవు; **నిజమీవందఱి** - నిజము = సత్యము ఇది; ఈవు = నీవు; అందఱి = అందరి; **యందును** - అందును = ఎడల; **సముఁడవు** - సముడవు = సమభావముగలవాడవు; **పొందఁగనేలయ్య** - పొందగన్ =

పొందుట; ఏలన్ = ఎందుకు; అయ్య = తండ్రీ; **విషమబుద్ధిననంతా** - విషమ = భేద; బుద్ధిన్ = బుద్ధిని; అనంతా = కృష్ణా {అనంతుడు - దేశ కాల వస్తువులచేత మేరలేని వాడు, విష్ణువు}.

10.1-1774-వ.| అని = అని; వితర్కించి = ఆక్షేపించి; పలికి = చెప్పి; **రుక్మిణీదేవినుపలక్షించి** - రుక్మిణీదేవిన్ = రుక్మిణిని; ఉపలక్షించి = ఉద్దేశించి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.1-1775-శా.| **తోడంబుట్టినవాని** - తోడంబుట్టినవానిన్ = సోదరుని; **భంగమునకున్** - భంగమున్ = అవమానమున; కున్ = కు; దుఃఖించి = విచారించి; మా = మా యొక్క; **కృష్ణునెగ్గాడంజూడకుమమ్మ** - కృష్ణున్ = కృష్ణుని; ఎగ్గాడన్ = నిందింప; చూడకుము = భావింపకుము; అమ్మ = తల్లీ; **పూర్వభవకర్మాధీనమై** - పూర్వ = మునుపటి; భవ = జన్మములందుజేసిన; కర్మ = కర్మములకు; అధీనము = అనుసరించునది; ఐ = అయ్యి; **ప్రాణులంగీడున్** - ప్రాణులన్ = జీవులకు; కీడున్ = ఆపద; **మేలునుజెందు** - మేలున్ = మంచి; చెందున్ = కలుగును; **లేఁడొకఁడు** - లేడు = లేడు; ఒకడు = వేరొకడు; **శిక్షింపంగ** - శిక్షింపంగన్ = శిక్షించుటకు; **రక్షింప** - రక్షింపన్ = కాపాడుటకు; నీ = నీ యొక్క; తోడంబుట్టువు = అన్న; **కర్మశేషపరిభూతుండయ్యె** - కర్మ = పూర్వజన్మకర్మఫలముల; శేష = మిగిలినదానిచేత; పరిభూతుండు = అవమానింపబడినవాడు; అయ్యెన్ = అయ్యెను; **నేడీ** - నేడు = ఇవాళ; ఈ = ఈ యొక్క; **యెడన్** - ఎడన్ = చోటునందు.

10.1-1776-క.| చంపెడి = చంపదగిన; **దోషముగలిగినఁజంపఁజనదు** - దోషము = తప్పు; కలిగినన్ = జరిగినను; చంపన్ = చంపివేయుట; చనదు = ధర్మముకాదు; **బంధుజనులఁజను** - బంధు = బంధువులైన; జనులన్ = వారిని; చనున్ = తగినపని; **విడువంగాఁజంపిన** - విడువంగాన్ = విడిచిపెట్టుట; చంపినన్ = చంపవేసినచో; దోషము = పాపము; సిద్ధము = తప్పకుండా కలుగును; **చంపఁగ** - చంపగన్ = చంపుట; మఱి = ఇంకా; **యేల** - ఏలన్ = ఎందుకు; **మున్నచచ్చినవానిన్** - మున్ను = ముందుగనే; చచ్చిన = చచ్చిపోయిన; వానిన్ = వాడిని.

10.1-1777-ఆ.| **బ్రహ్మచేత** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; చేత = వలన; **భూమిపతులకీ** - భూమిపతుల్ = రాజుల; కున్ = కు; ఈ = ఇలాంటి; **ధర్మంబుగల్పితంబు** - ధర్మంబు = ఆచారము; కల్పితంబు = ఏర్పరచబడినది; **రాజ్యకాంక్షఁజేసి** - రాజ్య = రాజ్యాధికారమునందలి; కాంక్షన్ = గట్టికోరిక; చేసి = వలన; **తోడిచూలునైనఁదోడఁబుట్టినవాఁడు** - తోడిచూలున్ = తోడబుట్టినవారిని; ఐనన్ = అయినప్పటికి; తోడబుట్టినవాడు = సోదరుడు; **చంపుచుండుఁగ్రూరచరితుఁడగుచు** - చంపుచున్ = చంపేస్తూ; ఉండున్ = ఉండును; క్రూర = క్రూరమైన; చరితుడు = నడవడికగలవాడు; అగుచున్ = అగుచు.

10.1-1778-క.| **భూమికి** - భూమి = రాజ్యము; కిన్ = కోసము; **ధనధాన్యములకు** - ధన = సిరి; ధాన్యముల్ = సంపదల; కున్ = కోసము; **భామలకును** - భామల్ = స్త్రీల; కును = కోసము; **మానములకుఁబ్రాభవములకుంగామించి** - మానముల్ = గౌరవముల; కున్ = కోసము; ప్రాభవముల = వైభవముల; కున్ = కోసము; కామించి = కోరి; **మీఁదుఁగానరు**

- మీదున్ = రాబోవునరకాదులను; కానరు = విచారింపరు; శ్రీ = సంపద; మదమున - మదమునన్ = గర్వముచేత; మానధనులు = మానమేధనంగాగలవారు; చెనఁకుదురొరులన్ - చెనకుదురు = హింసించెదరు; ఒరులన్ = ఇతరులను.

10.1-1779-వ.| వినుము = శ్రద్ధగా వినుము; దైవమాయంజేసి - దైవమాయన్ = వైష్ణవమాయ {మాయ - భ్రమకారకము}; చేసి = వలన; దేహాభిమానులైన - దేహాభిమానులు = శరీరాభిమానులు {దేహాభిమానులు - దేహమేతానను అభిమానము కలవారు}; ఐన = అయిన; మానవులకుంబగవాఁడు - మానవుల్ = మనుషుల; కున్ = కు; పగవాడు = శత్రువు; బంధుండుదాసీనుండునను - బంధుండు = మిత్రుడు; ఉదాసీనుడు = సంబంధములేనివాడు; అను = అనెడి; భేదంబు = తేడా; మోహంబున - మోహంబునన్ = మాయామోహమువలన; సిద్ధంబయి - సిద్ధంబు = తప్పకకలుగునవి; అయి = ఐ; యుండు - ఉండున్ = ఉండును; జలాదుల - జల = నీళ్ళు ( , అద్దము); ఆదుల = మున్నగువాని; యందుఁజంద్రసూర్యాదులును - అందున్ = లో; చంద్ర = చంద్రబింబము; సూర్య = సూర్యబింబము; ఆదులున్ = మున్నగునవి; ఘటాదులందు - ఘటా = కుండ; ఆదులన్ = మున్నగువాని; అందున్ = లో; గగనంబునుపెక్కులై - గగనంబును = ఆకాశము; పెక్కులు = అనేకములు; ఐ = అయి; కానంబడు = కనబడెడు; భంగి - భంగిన్ = విధముగ; దేహధారులకందఱకునాత్మ - దేహధారుల్ = సకలజీవుల {దేహధారులు - శరీరముధరించి ఉండువారు, జీవులు}; కున్ = కు; అందఱ = అందరి; కున్ = కి; ఆత్మ = పరమాత్మ {పరమాత్మ - ఏకమేవాద్వితీయంబ్రహ్మ (శ్రుతి), ఏకము కనుక సజాతీయ విజాతీయ స్వగత భేదములు లేనిది అద్వితీయము కనుక ఇతరము (తనుకానిది) లేనిది పరమాత్మ }; యొక్కండయ్యునుపెక్కండ్రై - ఒక్కండు = ఒక్కడే; అయ్యున్ = అయినప్పటికి; పెక్కండ్రు = అనేకులు; ఐ = అయినట్లు; తోఁచునాద్యంతంబులుగల - తోచున్ = అనిపించును; ఆద్యంతంబులు = జన్మనాశనములు; కల = ఉన్నట్టి; యీ - ఈ = ఈ యొక్క ; దేహంబు = శరీరము; ద్రవ్య = నవద్రవ్యములు {నవద్రవ్యములు - పృథ్వ్యాది, 1పృథివి 2అప్పు 3తేజము 4వాయువు 5ఆకాశము 6కాలము 7దిక్కు 8ఆత్మ 9మనస్సు}; ప్రాణ = పంచప్రాణములును {పంచప్రాణములు - 1ప్రాణము 2అపానము 3సమానము 4ఉదానము 5వ్యానము}; గుణాత్మకంబై - గుణ = పంచభూతగుణములు {పంచభూతగుణములు - శబ్దాది, 1శబ్దము 2స్పర్శము 3రూపము 4రసము 5గంధము}; ఆత్మకంబు = స్వరూపమునకలది; ఐ = అయ్యి; యాత్మ - ఆత్మ = పరమాత్మ; యందునవిద్యచేతఁగల్పితంబై - అందున్ = అందు; అవిద్య = అజ్ఞానము; చేతన్ = వలన; కల్పితంబు = లేనివి కలుగజేయబడినవి; ఐ = అయ్యి; దేహిని = జీవుని; సంసారంబునంద్రిప్పు - సంసారంబునన్ = సంసారమునందు; త్రిప్పున్ = తిప్పుచుండును; సూర్యుండు = సూర్యుడు; తటస్థుండై - తటస్తుండు = సాక్షి {తటస్తుడు - కార్యకారణముల ప్రభావము తనపై లేనివాడు, సాక్షి}; ఐ = అయ్యి; యుండంబ్రకాశమానంబులైన - ఉండన్ = ఉండగా; ప్రకాశమానంబులు = కనబడునవి; ఐన = అయినట్టి; దృష్టి = నేత్రములు; రూపంబులుంబోలెనాత్మ - రూపంబులున్ = ఆకృతులను; బోలెన్ = వలె; ఆత్మ = పరమాత్మ; తటస్థుండై - తటస్తుండు = సాక్షీభూతుడు; ఐ = అయ్యి; యుండ - ఉండన్ = ఉండగా; దేహేంద్రియంబులు - దేహ = దేహములు {దేహములు - స్థూల సూక్ష్మ కారణ దేహములు }; ఇంద్రియంబులు = చతుర్దశేంద్రియములు {చతుర్దశేంద్రియములు - జ్ఞానేంద్రియములు ఐదు కర్మేంద్రియములు ఐదు మరియు అంతఃకరణ చతుష్టయము (1మనస్సు 2బుద్ధి 3చిత్తము 4అహంకారము) నాలుగు}; ప్రకాశమానంబులగునాత్మకు - ప్రకాశమానంబులు =

తెలియబడునవి; అగున్ = అగును; ఆత్మ = పరమాత్మ; కున్ = కు; వేఱొక్కటితోడ - వేఱొక్కటి = మరియొక దాని; తోడన్ = తోటి; సంయోగవియోగంబులు - సంయోగ = కూడుట; వియోగంబులు = ఎడబాయుటలు; లేవు = కలుగవు; వృద్ధి = పెరుగుట; క్షయంబులు - క్షయంబులున్ = తరుగుటలు; చంద్రకళలకుంగాని - చంద్రకళలు = షోడశచంద్రకళల {షోడశచంద్రకళలు - 1అమృత 2మానద 3పూష 4తుష్టి 5సృష్టి 6రతి 7ధృతి 8శశిని 9చంద్రిక 10కాంతి 11జ్యోత్స్న 12శ్రీ 13ప్రీతి 14అంగద 15పూర్ణ 16పూర్ణామృత}; కున్ = కు; కాని = తప్పించి; చంద్రునికి - చంద్రుని = చంద్రుని; కిన్ = కి; లేని = లేనట్టి; క్రైవడి - క్రైవడిన్ = విధముగ; జన్మనాశంబులు - జన్మ = ఆది; నాశంబులు = అంతములు; దేహంబునకుంగాని - దేహంబున్ = శరీరమున; కున్ = కు; కాని = తప్పించి; యాత్మకుఁగలుగనేరవు - ఆత్మ = పరమాత్మ; కలుగన్ = కలుగ; నేరవు = చాలవు; నిద్రబోయినవాఁడాత్మను - నిద్రవోయినవాడు = నిద్రించినవాడు; ఆత్మను = తనయందు; విషయఫలానుభవంబులు - విషయ = ఇంద్రియార్థముల; ఫల = మేలుకీడుల; అనుభవంబులున్ = భోగములను; చేయించు = కలిగించు; తెఱంగుననెఱుక - తెఱంగునన్ = విధముగ; ఎఱుక = ఆత్మజ్ఞానము; లేనివాఁడు - లేనివాడు = లేనివాడు; నిజముగాని - నిజము = సత్యము; కాని = కానట్టి; యర్థంబులందుననుభవము నొందుచుండు - అర్థంబుల్ = విషయముల; అందున్ = లో; అనుభవమున్ = అనుభవమును; ఒందుచుండున్ = పొందుచుండును; కావున = కనుక.

10.1-1780-క.| అజ్ఞానజమగు - అజ్ఞాన = అజ్ఞానమువలన; జము = పుట్టునది; అగు = ఐన; శోకము = దుఃఖమును; విజ్ఞాన = ఆత్మజ్ఞానము అనెడి; విలోకనమున - విలోకనమునన్ = దృష్టిచేత; విడువుము = వదలివేయుము; నీకుంబ్రజ్ఞావతికిందగునే - నీ = నీ; కున్ = కు; ప్రజ్ఞావతి = సమర్థురాలు; కిన్ = కి; తగునే = తగినదా, కాదు; యజ్ఞానుల - అజ్ఞానుల = అజ్ఞానుల; భంగి - భంగిన్ = వలె; వగవనంభోజముఖీ - వగవన్ = దుఃఖించుట; అంభోజముఖీ = పద్మాక్షి, రుక్మిణీ.

10.1-1781-వ.| ఇట్లు = ఈ విధముగ ; బలభద్రునిచేతఁదెలుపంబడి - బలభద్రుని = బలరాముని; చేతన్ = చేత; తెలుపంబడి = జ్ఞానముకలుగజేయబడి; రుక్మిణీదేవి = రుక్మిణి; దుఃఖంబు - దుఃఖంబున్ = దుఃఖమును; మాని = విడిచి; యుండెనట - ఉండెన్ = ఉండెను; అట = అక్కడ; రుక్మి = రుక్మి; యనువాఁడు - అనువాడు = అనెడివాడు; ప్రాణావశిష్టుండై - ప్రాణ = ప్రాణములు మాత్రము; అవశిష్టుండు = మిగిలినవాడు; ఐ = అయ్యి; విడువంబడి = బంధవిముక్తుడై; తన = అతని; విరూపభావంబునకునెరియుచు - విరూపభావంబున్ = రూపవికారత్వమున; కున్ = కు; ఎరియుచున్ = తపించుచు; హరింగెలిచికాని - హరిన్ = కృష్ణుని; గెలిచి = జయించి; కాని = కాని; కుండినపురంబు - కుండినపురంబున్ = కుండిననగరమును; చొరనని - చొరను = ప్రవేశించను; అని = అని; ప్రతిజ్ఞచేసి - ప్రతిజ్ఞ = శపథము; చేసి = చేసి; తత్సమీపంబుననుండెనివ్విధంబున - తత్ = దాని; సమీపంబునన్ = దగ్గరలో; ఉండెన్ = ఉండెను; ఇవ్విధంబునన్ = ఈ విధముగ.

10.1-1782-క.| రాజీవలోచనుఁడు - రాజీవలోచనుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; హరి = కృష్ణుడు; రాజసమూహముల - రాజ = రాజుల; సమూహములన్ = సమూహములను; గెల్చి = జయించి; రాజసమొప్పన్ - రాజసము = గొప్పదనము;

ఒప్పన్ = చక్కగాకనబడుతుండ; రాజిత = ప్రకాశించునది; **యగు** - అగు = ఐన; తన = అతని; **పురికిని** - పురి = పట్టణమున; కిన్ = కు; **రాజాననఁదెచ్చె** - రాజాననన్ = చంద్రముఖిని, రుక్మిణిని; తెచ్చెన్ = తీసుకొచ్చెను; **బంధురాజినుతింపన్** - బంధు = బంధువుల; రాజిత = సమూహము; నుతింపన్ = పొగడుతుండగా.

10.1-1783-వ.| **అంతనయ్యాదవేంద్రుని** - అంతన్ = అటుపిమ్మట; ఆ = ఆ యొక్క; యాదవేంద్రుని = కృష్ణుని {యాదవేంద్రుడు - యాదవులలో ఉత్తముడు, కృష్ణుడు}; నగరంబు = పట్టణము; సమారబ్ద = ప్రారంభింపబడిన; వివాహ = పెండ్లి; **కృత్యంబునుప్రవర్తమాన** - కృత్యంబునున్ = పనులుకలది; ప్రవర్తమాన = జరుగుచున్న; గీత = పాటలుపాడుట; వాద్య = వాద్యములు వాయించుట; **నృత్యంబునుప్రతిగృహాలంకృతాశేష** - నృత్యంబున్ = నృత్యములాడుటలు కలది; ప్రతి = అన్ని; గృహ = ఇంటిలోను; అలంకృత = అలంకరింపబడిన; అశేష = ఎల్ల; నర = పురుషుల; నారీ = స్త్రీల; **వర్గంబునుపరిణయమహోత్సవ** - వర్గంబును = సమూహములు కలది ; పరిణయ = పెండ్లి యొక్క; మహా = గొప్ప; ఉత్సవ = వేడుకకు; సమాహూయమాన = పిలువబడుచున్న ; మహీపాల = రాజుల యొక్క; **గజఘటా** - గజ = ఏనుగుల; ఘటా = సమూహము యొక్క; గండమండల = చెక్కిలి ప్రదేశములందలి; **దానసలిలధారాసిక్త** - దాన = మద; సలిల = జల; ధారా = ధారలచేత; సిక్త = తడిసిన; **రాజమార్గంబునుప్రతిద్వార** - రాజమార్గంబునున్ = ప్రధానవీధులుకలది; ప్రతి = ఎల్ల; ద్వార = గుమ్మములందు; మంగళాచార = శుభకార్యమునకై; సంఘటిత = కట్టబడిన; క్రముక = పోకమానులు; కదళికా = అరటిచెట్లు; కర్పూర = కర్పూరము; **కుంకుమాగరు** - కుంకుమ = కుంకుమ; అగరు = అగరు (సుగంధద్రవ్యము); **ధూపదీప** - ధూప = ధూపములు; దీప = దీపములు; **పరిపూర్ణకుంభంబును** - పరిపూర్ణ = నిండు; కుంభంబును = కుంభములు కలది; విభూషిత = అలంకరింపబడిన; సకల = సమస్తమైన; **గృహవేదికా** - గృహ = ఇండ్లయొక్క; వేదికా = అరుగులు; కవాట = తలుపులు; దేహళీ = ద్వారబంధములు; స్తంభంబును = స్తంభములు కలది; విచిత్ర = విశేషమైన; **కుసుమాంబర** - కుసుమ = పూలు; అంబర = వస్త్రములు; **రత్నతోరణ** - రత్న = మణులు; తోరణ = తోరణములచేత {తోరణము - వరుసగా కట్టిన ఆకులు పూలు వంటివి కట్టిన పొడుగైన తాడు}; విరాజితంబును = విలసిల్లుచున్నది; సముద్ధూత = మిక్కలిమీదికెగురుతున్న; కేతన = జండాలచేత; **విభ్రాజితంబునునై** - విభ్రాజితంబును = మిక్కలిప్రకాశించుచున్నది; ఐ = అయ్యి; **యుండెనవ్వసరంబున** - ఉండెన్ = ఉండెను; ఆ = ఆ యొక్క; అవసరంబునన్ = సమయమునందు.

10.1-1784-మ.| **ధ్రువకీర్తిన్** - ధ్రువ = శాశ్వతమైన; కీర్తిన్ = కీర్తితో; హరి = కృష్ణుడు; **పెండ్లియాడె** - పెండ్లి = వివాహము; ఆడెన్ = చేసుకొనెను; **నిజచేతోహారిణిన్** - నిజ = తన యొక్క; చేతః = మనసును; హారిణిన్ = అపహరించినామెను; మాన = చిత్తౌన్నత్యము; వైభవ = ఐశ్వర్యము; గాంభీర్య = నిబ్బరములు కలిగి; విహారిణిన్ = విహరించెడి ఆమెను; నిఖిల = సర్వ; **సంపత్కారిణిన్** - సంపత్ = సంపదలను; కారిణిన్ = కలిగించెడి ఆమెను; సాధు = మంచివారిని; బాంధవ = బంధువులను; **సత్కారిణిఁబుణ్యచారిణి** - సత్కారిణిన్ = సత్కరించునామెను; పుణ్య = మంచి; చారిణిన్ = నడవడిక కలామెను; **మహాదారిద్ర్యసంహారిణిన్** - మహా = గొప్ప; దారిద్ర్య = పేదరికములను; సంహారిణిన్ = నశింపజేయునామెను;

**సువిభూషాంబరధారిణిన్** - సు = మంచి; విభూషా = ఆభరణములను; ధారిణిన్ = ధరించునామెను; **గుణవతీచూడామణిన్** - గుణవతీ = సుగుణవంతురాలలో; చూడామణిన్ = శ్రేష్ఠురాలును; రుక్మిణిన్ = రుక్మిణీదేవిని.

10.1-1785-క.| **సతులుందారునుబౌరులు** - సతులున్ = భార్యలు; తారునున్ = తాముకలిసి; పౌరులు = పురజనులు; **హితమతిఁగానుకలుదెచ్చి** - హితమతిన్ = ఇష్టపూర్వకముగా; కానుకలున్ = బహుమతులు; తెచ్చి = తీసుకొచ్చి; **యిచ్చిరి** - ఇచ్చిరి = ఇచ్చిరి; **కరుణోన్నతవర్ధిష్ణులకును** - కరుణ = దయచేత; ఉన్నత = గొప్పవహించిన; వర్ధిష్ణుల్ = వృద్ధిపొందు గుణము కల వారి ; కును = కు; మానిత = మన్నింపదగిన; **రోచిష్ణులకు** - రోచిష్ణుల = ప్రకాశవంతస్వభావముగల వారి; కున్ = కి; **రుక్మిణీకృష్ణులకును** - రుక్మిణీ = రుక్మిణీదేవి; కృష్ణుల = కృష్ణుడుల; కును = కు.

10.1-1786-క.| హరి = కృష్ణుని; **పెండ్లికిఁగైకేయక** - పెండ్లి = వివాహమున; కిన్ = కు; కైకేయ = కైకేయ వంశపు; కురు = కురు వంశపు; సృంజయ = సృంజయ వంశపు; యదు = యదు వంశపు; విదర్భ = విదర్భ దేశపు; కుంతి = కుంతి భోజుని వంశపు; **నరేంద్రుల్** - నరేంద్రులు = రాజులు; **పరమానందముఁబొందిరి** - పరమ = అధికమైన; ఆనందమున్ = సంతోషమును; పొందిరి = పొందిరి; **ధరణీశులలోన** - ధరణీశుల = రాజుల {ధరణీశుడు - ధరణి (భూమికి) ఈశుడు (ప్రభువు), రాజు}; లోనన్ = అందలి; **గాఢతాత్పర్యమునన్** - గాఢ = దృఢమైన; తాత్పర్యమునన్ = మంచి అభిప్రాయముతో.

10.1-1787-క.| హరి = కృష్ణుడు; **యీా** - ఈ = ఈ; **తెఱఁగున** - తెఱగునన్ = విధముగ; **రుక్మిణినరుదుగఁగొనివచ్చి** - రుక్మిణిన్ = రుక్మిణీదేవిని; అరుదుగన్ = అద్భుతముగా; కొనివచ్చి = తీసుకొచ్చి; **పెండ్లియాడుట** - పెండ్లి = వివాహము; ఆడుట = చేసికొనుట; విని = విని; **దుష్కరకృత్యమనుచు** - దుష్కర = అసాధ్యమైన; కృత్యము = పని; అనుచు = అని; వెఱగందిరి = ఆశ్చర్యపడిరి; **రాజులు** - రాజులున్ = రాజులు; **రాజసుతులు** - రాజసుతులున్ = రాకుమారులు; **దిక్కులనెల్లన్** - దిక్కులన్ = అన్నివైపుల ఉన్నవారు; ఎల్లన్ = అందరును.

10.1-1788-ఆ.| అనఘ = పుణ్యుడా; **యాదిలక్ష్మి** - ఆదిలక్ష్మి = ఆదిలక్ష్మి; **యైన** - ఐన = అయినట్టి; **రుక్మిణితోడఁగ్రీడ** - రుక్మిణి = రుక్మిణీదేవి; తోడన్ = తోటి; క్రీడన్ = క్రీడించుట; సలుపుచున్న = చేయుచున్న; **కృష్ణుఁజూచి** - కృష్ణున్ = కృష్ణుని; చూచి = చూసి; **పట్టణంబులోని** - పట్టణంబు = నగరము; లోని = అందలి; **ప్రజలుల్లసిల్లిరి** - ప్రజలు = జనులు; ఉల్లసిల్లిరి = ఆనందించిరి; **ప్రీతులగుచు** - ప్రీతులు = సంతోషముకలవారు; అగుచున్ = అగుచు; **ముక్తభీతులగుచు** - ముక్త = విడువబడిన; భీతులు = భయము కలవారు; అగుచున్ = అగుచు.

10.1-1789-వ.| అని = అని; చెప్పి = పలికి.

10.1-1790-క.| కువలయరక్షాతత్పర = శ్రీరామా {కువలయరక్షాతత్పరుడు - కు (భూమి) వలయ (మండలమును) రక్షా (కాపాడుట యందు) తత్పరుడు (ఆసక్తి కలవాడు) , శ్రీరాముడు}; కువలయదళనీలవర్ణకోమలదేహా = శ్రీరామా

{కువలయదళనీలవర్ణకోమలదేహుడు - కువలయ (నల్లకలువ) యొక్క దళ (రేకులవంటి) వర్ణ (రంగు కలిగిన) కోమల (మృదువైన) దేహుడు (శరీరము కలవాడు) , శ్రీరాముడు}; కువలయనాథశిరోమణి = శ్రీరామా {కువలయనాథరోమణి - కు (భూమి) వలయ(మండలమును) నాథ (ఏలువారిలో) శిరోమణి (తలమీది మణివలె శ్రేష్ఠమైన వాడు), శ్రీరాముడు}; కువలయజనవినుత = శ్రీరామా {కువలయజనవినుత - కువలయ (భూమండలము యొక్క) జన (సర్వప్రజలచేత) వినుత (స్తుతింపబడువాడు) , శ్రీరాముడ}; విమలగుణసంఘాతా = శ్రీరామా {విమలగుణసంఘాతుడు - విమల (స్వచ్ఛమైన) గుణ (సుగుణముల) సంఘాత (సమూహములు కలవాడు), శ్రీరాముడు}.

10.1-1791-మా.| సరసిజనిభహస్తా = శ్రీరామా {సరసిజనిభహస్తుడు - సరసిజ (పద్మము) నిభ (వంటి) హస్తుడు (అరచేతులు కలవాడు), శ్రీరాముడు}; సర్వలోకప్రశస్తా = శ్రీరామా {సర్వలోకప్రశస్తుడు - సర్వ (సమస్తమైన) లోక (లోకములలోను) ప్రశస్తుడు (శ్లాఘింపబడువాడు), శ్రీరాముడు}; నిరుపమశుభమూర్తీ = శ్రీరామా {నిరుపమశుభమూర్తి - నిరుపమ (సాటిలేని) శుభ (మేళ్ళు కలిగించెడి) మూర్తి (ఆకృతి కలవాడు), శ్రీరాముడు}; నిర్మలారూఢకీర్తీ = శ్రీరామా {నిర్మలారూఢకీర్తి - నిర్మల (పరిశుద్ధమైన) ఆరూఢ (నిలకడైన) కీర్తి (కీర్తి కలవాడు) , శ్రీరాముడు}; పరహృదయవిదారీ = శ్రీరామా {పరహృదయవిదారి - పర (విరోధుల) హృదయ (గుండెలను) విదారి (చీల్చెడి వాడు), శ్రీరాముడు}; భక్తలోకోపకారీ = శ్రీరామా {భక్తలోకోపకారి - భక్తులను లోక (ఎల్లరకు) ఉపకారి (ఉపకారము చేయువాడు), శ్రీరాముడు}; గురుబుధజనతోషీ = శ్రీరామా {గురుబుధజనతోషి - గురు (గొప్ప) బుధ (జ్ఞానము కల) జన (వారికి) తోషి (సంతోషము కలిగించు వాడు), శ్రీరాముడు}; ఘోరదైతేయశోషీ = శ్రీరామా {ఘోరదైతేయశోషి - ఘోర (క్రూరమైన) దైతేయ (రాక్షసులను) శోషి (నశింపజేయు వాడు) శ్రీరాముడు}.

10.1-1792-గ.| ఇది = ఇది; **శ్రీపరమేశ్వరకరుణాకలిత** - శ్రీ = సంపత్కరమైన; పరమేశ్వర = భగవంతుని; కరుణా = దయతో; కలిత = జన్మించిన; **కవితావిచిత్ర** - కవితా = కవిత్వముచెప్పుటలో; విచిత్ర = అద్భుతమైనవాడు; **కేసనమంత్రిపుత్ర** - కేసనమంత్రి = కేసనమంత్రి; పుత్ర = కుమారుడు; **సహజపాండిత్య** - సహజ = సహజసిద్ధముగ; పాండిత్య = పాండిత్యము కలవాడు; **పోతనామాత్య** - పోతన = పోతన; అమాత్య = మంత్రిచేత; **ప్రణీతంబయిన** - ప్రణీతంబు = చెప్పబడినది; అయిన = ఐన; **శ్రీమహాభాగతంబను** - శ్రీ = గొప్పదైన; మహాభాగవతము = మహాభాగవతము; అను = అనెడి; **మహాపురాణంబునందు** - మహా = గొప్ప; పురాణంబున్ = పురాణము; అందున్ = లో; దేవకీదేవి = దేవకీదేవి యొక్క; వివాహంబును = పెండ్లి; **గగనవాణీశ్రవణంబునుగంసోద్రేకంబును** - గగనవాణీ = ఆకాశవాణి యొక్క ; శ్రవణంబునున్ = పలుకుటలు; కంస = కంసుని యొక్క; ఉద్రేకంబును = ఉద్రేకము; **వసుదేవప్రార్థనయును** - వసుదేవ = వసుదేవుని; ప్రార్థనయును = ప్రార్థన; **యోగమాయాప్రభావంబును** - యోగమాయా = యోగమాయ యొక్క ; ప్రభావంబును = ప్రభావము; బలభద్రుని = బలరాముని; జన్మంబును = పుట్టుక; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగు; **సురస్తోత్రంబునుగృష్ణావతారంబును** - సుర = దేవతల; స్తోత్రంబునున్ = స్తోత్రము; కృష్ణా = కృష్ణుని యొక్క; అవతారంబును = పుట్టుట; ఘోషప్రవేశంబును = వ్రేపల్లను; ప్రవేశంబును = జేరుట; **యోగనిద్రాచరితంబును** - యోగనిద్రా = యోగనిద్ర (మాయాదేవి); చరితంబును = చరిత్ర; **నందపుత్రోత్సవంబునుబూతనా** - నంద = నందుని; పుత్ర = పుత్రుడు

కలిగిన; ఉత్సవంబును = ఉత్సాహము; పూతన = పూతనను; సంహారంబును = చంపుట; **శకటభంజనంబునుదృణావర్తు** - శకట = శకటాసురుని; భంజనంబు = చంపుట; తృణావర్తు = తృణావర్తుని; మరణంబును = చావు; **గర్గాగమనంబును** - గర్గ = గర్గమహర్షి; ఆగమనంబును = వచ్చుట; **నారాయణాది** - నారాయణ = నారాయణుడు; ఆది = మున్నగు; **నామనిర్దేశంబును** - నామ = నామములను; నిర్దేశంబును = నిర్ధారించుట; **బాలక్రీడయును** - బాల = బాలునిగా; క్రీడయును = క్రీడించుట; **మృద్భక్షణంబును** - మృత్ = మట్టి; భక్షణంబును = తినుట; వాసుదేవ = కృష్ణుని; **వదనగహ్వరవిలోక్యమానాఖిల** - వదనగహ్వరన్ = నోటి యందు; విలోక్యమాన = కనబడుచున్న; అఖిల = సమస్తమైన; **లోకాలోకనంబును** - లోక = లోకములను; ఆలోకనంబును = చూచుట; **నవనీతచౌర్యంబును** - నవనీత = వెన్నను; చౌర్యంబును = దొంగిలించుట; **యశోదారోషంబునులూఖలబంధనంబునర్జున** - యశోదా = యశోదాదేవి యొక్క; రోషంబును = కోపము; ఉలూఖల = రోటికి; బంధనంబునున్ = కట్టుట; అర్జున = మద్ది; **తరుయుగళ** - తరు = చెట్ల; యుగళ = జంటను; నిపాతనంబును = పడగొట్టుట; నలకూబర = నలకూబరుని; మణిగ్రీవుల = మణిగ్రీవుల యొక్క; **శాపమోక్షణంబును** - శాప = శాపము నుండి ; మోక్షణంబును = విముక్తి; **బృందావనగమనంబును** - బృందావన = బృందావనమునకు; గమనంబును = వెళ్ళుట; **వత్సపాలనంబును** - వత్స = దూడలను; పాలనంబు = మేపుట; **వత్సాసుర** - వత్స = వత్సఆకృతిని వచ్చిన; అసుర = రాక్షసుని; వధయును = చంపుట; **బకదనుజ** - బక = బకుడు అను; దనుజ = రాక్షసుని; **విదారణంబునఘాసుర** - విదారణంబును = చంపుట; అఘాసుర = అఘాసురుని యొక్క; మరణంబును = చావు; **వత్సాపహరణంబును** - వత్సా = దూడలు గోపబాలకులను; అపహరణంబును = దొంగిలించుట; నూతన = సరికొత్త; **వత్సబాలక** - వత్స = దూడలు; బాలక = పిల్లల; **కల్పనంబును** - కల్పనంబు = పుట్టించుడ; బ్రహ్మ = బ్రహ్మదేవుని; **వినుతియు** - వినుతియున్ = స్తోత్రము; **గోపాలకత్వంబును** - గో = ఆవులను; పాలకత్వంబును = పాలించుట; **గార్దభాసుర** - గార్దభాసురున్ = గార్దభరాక్షసుని; దమనంబును = శిక్షించుట; **కాళియఫణి** - కాళియ = కాళియుడను; ఫణి = పాము; **మర్దనంబును** - మర్దనంబును = మర్ధించుట; గరుడ = గరుడుడు; **కాళియ** - కాళియు = కాళీయుడను; నాగ = సర్పము; విరోధ = శత్రుత్వము యొక్క; **కథనంబునుబ్రలంబాసుర** - కథనంబును = కథ; ప్రలంబ = ప్రలంబుడను; అసుర = రాక్షసుని; హింసనంబును = చంపుట; దవానల = కార్చిచ్చును; పానంబును = తాగివేయుట; వర్షర్తు = వర్షరుతువు; వర్ణనంబును = వర్ణించుట; శరత్కాల = శరదృతువు యొక్క; లక్షణంబును = వర్ణించుట; వేణు = మురళితో; **విలాసంబును** - విలాసనంబును = విహరించుటలు; హేమంత = హేమంత ఋతువు; సమయ = సమయమునందు; సమాగమంబును = కలియుట; **గోపకన్యాచరిత** - గోపకన్యా = గోపికలచే; చరిత = ఆచరింపబడిన; హవిష్య = హవిష్యము అను; **వ్రతంబునుగాత్యాయనీ** - వ్రతంబును = వ్రతము; కాత్యాయనీ = కాత్యాయనీ దేవి; సేవనంబును = పూజించుట; **వల్లవీవస్త్రాపహరణంబును** - వల్లవీ = గోల్లపడచుల; వస్త్ర = బట్టలను; అపహరణంబును = దొంగిలించుట; **విప్రవనితా** - విప్ర = బ్రాహ్మణ; వనితా = స్త్రీలచేత; **దత్తాన్న** - దత్త = ఇవ్వబడిన; అన్న = అన్నమును; **భోజనంబునింద్రయాగ** - భోజనంబును = తినుట; ఇంద్రయోగ = ఇంద్రయోగమును; నివారణంబును = ఆపుట; నంద = నందుని; ముకుంద = కృష్ణుల; సంవాదంబును = సంభాషణ; **పర్వతభజనంబునుబాషాణసలిలవర్షంబును** - పర్వత = కొండకు; భజనంబును = పూజించుట; పాషాణ = బండరాళ్ళ; సలిల = నీటి; వర్షంబునున్ = వాన; **గోవర్ధనోద్ధరణంబును** -

గోవర్ధన = గోవర్ధన పర్వతమును; ఉద్ధరణంబును = పైకి ఎత్తుట; **వరుణకింకరుండు** - వరుణ = వరుణుని; కింకరుండు = సేవకుడు; **నందునిగొనిపోయిన** - నందునిన్ = నందుడిని; కొనిపోయినన్ = తీసుకుపోగా; హరి = కృష్ణుడు; తెచ్చుటయును = తీసుకొచ్చుట; **వేణుపూరణంబును** - వేణు = మురళిని; పూరణంబును = ఊదుట; **గోపికాజన** - గోపికా = గొల్లభామల; జన = సమూహము; **ఘోషనిర్గమంబును** - ఘోష = వ్రేపల్లెను; నిర్గమంబును = వెడలుట; **యమునాతీర** - యమునా = యమునానది యొక్క; తీర = ఒడ్డుననున్న; **వనవిహరణంబునుగృష్ణాంతర్ధానంబును** - వన = అడవిలో; విహరణంబును = విహరించుటలు; కృష్ణ = కృష్ణుని; అంతర్ధానంబును = మాయమగుట; **ఘోషకామినీ** - ఘోషకామినీ = గోపికల; **గణాన్వేషణంబును** - గణ = సమూహము యొక్క; అన్వేషణంబును = వెదకుట; **గోపికాగీతలును** - గోపికా = గోపికల; గీతలును = పాటలు; హరి = కృష్ణుని యొక్క; ప్రసన్నతయును = ప్రసన్నము; రాసక్రీడనంబును = రాసక్రీడ ఆడుట; **జలకేళియును** - జల = నీటిలో; కేళియును = క్రీడించుట; **సర్పరూపకుండైన** - సర్ప = పాము; రూపకుండు = రూపము కలవాడు; ఐన = అయినట్టి; సుదర్శన = సుదర్శనుడు అను; విద్యాధరుండు = విద్యాధరుడు; **హరిచరణతాడనంబున** - హరి = కృష్ణుని; చరణ = పాదము యొక్క; తాడనంబునన్ = తాకుడుచేత; **నిజరూపంబు** - నిజరూపంబున్ = తనస్వరూపమును; పడయుటయును = పొందుట; **శంఖచూడుండను** - శంఖచూడుండు = శంఖచూడుడు; అను = అనెడి; గుహ్యకుని = గుహ్యకుడిని; **వధించుటయును** - వధించుటయునున్ = చంపుట; **వృషభాసుర** - వృషభ = వృషభుడు అను; అసురన్ = రాక్షసుని; విదళనంబును = చంపుట; **నారదోపదేశంబున** - నారద = నారదుని యొక్క; ఉపదేశంబునన్ = చెప్పిన ప్రకారము; హరి = కృష్ణుని; **జన్మకథనెఱింగి** - జన్మ = పుట్టుక; కథన్ = వృత్తాంతము; ఎఱింగి = తెలిసి; కంసుండు = కంసుడు; **దేవకీవసుదేవుల** - దేవకీ = దేవకీదేవి; వసుదేవులన్ = వసుదేవుడులను; **బద్ధులంజేయుటయును** - బద్ధులన్ = బంధింపబడినవారిగా; చేయుటయును = చేయుట; **ఘోటకాసురుండైన** - ఘోటకాసురుండు = అశ్వాసురుడు; ఐన = అయిన; **కేశియను** - కేశి = కేశి; అను = అనెడి; దనుజుని = రాక్షసుని; వధియించుటయును = చంపుట; నారద = నారదుడు చేసిన; స్తుతియును = స్తోత్రము; వ్యోమదానవ = వ్యోమాసురుని; **మరణంబునక్రూరాగమంబునక్రూర** - మరణంబును = చావు; అక్రూర = అక్రూరుని; ఆగమనంబును = రాక; అక్రూర = అక్రూరుడు; **రామకృష్ణుల** - రామ = బలరాముడు; కృష్ణుల = కృష్ణుడుల; సల్లాపంబును = సంభాషణము; **ఘోషనిర్గమంబును** - ఘోష = వ్రేపల్లెనుండి; నిర్గమంబును = వెడలుట; **యమునాజలాంతరాళంబుననక్రూరుండు** - యమునా = యమునానది యొక్క; జల = నీటి; అంతరాళంబునన్ = లోపల; అక్రూరుండు = అక్రూరుడు; హరి = విష్ణుమూర్తి యొక్క; **విశ్వరూపంబునుగాంచుటయునక్రూర** - విశ్వరూపంబును = విశ్వరూపమును; కాంచుటయున్ = చూచుట; అక్రూర = అక్రూరుడు చేసిన; **స్తవంబును** - స్తవంబునున్ = స్తోత్రము; **మథురానగరప్రవేశంబును** - మథురానగర = మథురాపురమును; ప్రవేశంబును = ప్రవేశించుట; రజక = రజకుని; వధయును = చంపుట; వాయక = బట్టలునేయువాని; **మాలికులచే** - మాలికుల = మాలాకారుల; చేన్ = చేత; **సమ్మానంబునొందుటయును** - సమ్మానంబును = సన్మానించుట; ఒందుటయును = పొందుట; **కుబ్జాప్రసాదకరణంబును** - కుబ్జా = కుబ్జను; ప్రసాదకరణంబును = అనుగ్రహించుట; **ధనుర్భంగంబునుగంసు** - ధనుః = విల్లును; భంగంబునున్ = విరుచుట; కంసు = కంసుని యొక్క; **దుస్స్వప్నంబునుగువలయాపీడ** - దుస్స్వప్నంబును = దుస్స్వప్నములు; కువలయాపీడ =

కువలయాపీడగజమును; పీడనంబును = చంపుట; రంగస్థల = మల్లయుద్ధక్షేత్రమును; **ప్రవేశంబునుచాణూర** - ప్రవేశంబును = ప్రవేశించుట; చాణూర = చాణూరుడు; ముష్టికుల = ముష్టికుడులను; **వధయునుగంస** - వధయును = చంపుట; కంస = కంసుని; వధయును = చంపుట; **వసుదేవదేవకీబంధమోక్షణంబునుగ్రసేను** - వసుదేవ = వసుదేవుని; దేవకీ = దేవకీదేవిల యొక్క; బంధ = బంధములను; మోక్షణంబును = విడిపించుట; ఉగ్రసేనున్ = ఉగ్రసేనుని; **రాజ్యస్థాపనంబును** - రాజ్య = రాజ్యపాలనను; స్థాపనంబును = స్థిరపరచుట; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; **సాందీపునివలన** - సాందీపుని = సాందీపుని; వలన = నుండి; **విద్యలభ్యసించుటయును** - విద్యన్ = విద్యలను; అభ్యసించుట = నేర్చుకొనుట; సంయమనీనగర = సంయమనీపురమునకు; గమనంబును = వెళ్ళుట; **గురుపుత్ర** - గురు = గురువునకు; పుత్ర = కొడుకును; **దానంబునుద్ధవుని** - దానంబును = ఇచ్చుట; ఉద్ధవుని = ఉద్ధవుడి; **ఘోషయాత్రయును** - ఘోష = ప్రేపల్లె; యాత్రయును = వెళ్లుట; **భ్రమరగీతలునుగుబ్జావాస** - భ్రమరగీతలును = భ్రమరగీతలు; కుబ్జ = కుబ్జ యొక్క; ఆవాస = ఇంటికి; **గమనంబునుగరినగరంబునకునక్రూరుండు** - గమనంబును = వెళ్లుట; కరినగరంబున్ = హస్తినాపురమున; కున్ = కు; అక్రూరుండు = అక్రూరుడు; చని = వెళ్ళి; **కుంతీదేవినూరార్చుటయునుగంసభార్యలగునస్తి** - కుంతీదేవిని = కుంతిని; ఊరార్చుటయును = ఊరుకోబెట్టుట; కంస = కంసుని; భార్యలు = భార్యలు; అగు = ఐన; అస్తి = అస్తి; ప్రాస్తులు = ప్రాస్తులు; **జరాసంధునకుఁగంసుమరణంబెఱింగించుటయును** - జరాసంధున్ = జరాసంధుని; కంసు = కంసుని; మరణంబున్ = చావును; ఎఱింగించుటయును = తెలుపుట; జరాసంధుని = జరాసంధుడి; దండయాత్రయును = దండయాత్ర; మధురానగర = మధురాపురమును; నిరోధంబును = చుట్టుముట్టుట; **యుద్ధంబున** - యుద్ధంబును = యుద్ధము; జరాసంధుండు = జరాసంధుడు; సప్తదశ = పదిహేడు; వారంబులు = పర్యాయంబులు; **పలాయితుండగుటయును** - పలాయితుండు = ఓడినవాడు; అగుటయును = అగుట; **నారదప్రేరితుండై** - నారద = నారదునిచేత; ప్రేరితుండు = ప్రేరింపబడినవాడు; ఐ = అయ్యి; కాలయవనుండు = కాలయవనుడు; **మథురపై** - మథుర = మథురాపురము; పైన్ = మీద; **దాడివెడలుటయును** - దాడి = యుద్ధమునకు; వెడలుటయునున్ = వెళ్ళుట; ద్వారకానగర = ద్వారకాపురమును; నిర్మాణంబును = కట్టుటు; **మథురాపురనివాసులందన** - మథురాపుర = మథురాపురములోని; నివాసులన్ = ఉండువారిని; తన = అతని యొక్క; **యోగబలంబున** - యోగబలంబునన్ = యోగశక్తిచేత; హరి = కృష్ణుని; **ద్వారకానగరంబునకుందెచ్చుటయును** - ద్వారకానగరంబున్ = ద్వారకాపురమున; కున్ = కు; తెచ్చుటయును = తీసుకుట; కాలయవనుడు = కాలయవనుడు; హరి = కృష్ణుని; **వెంటజని** - వెంటన్ = వెనుక; చని = వెళ్ళి; **గిరిగుహ** - గిరి = కొండ; గుహ = గుహ; **యందు** - అందున్ = లోపల; **నిద్రితుండైన** - నిద్రితుండు = నిద్రించినవాడు; ఐన = అయిన; **ముచికుందునిదృష్టివలన** - ముచికుందుని = ముచికుందుడి యొక్క; దృష్టి = దృష్టి; వలన = వలన; నీఱగుటయును = బూడిదైపోవుట; ముచికుందుండు = ముచ్కుందుడు; హరిని = కృష్ణుని; సంస్తుతి = స్తోత్రము; చేసి = చేసి; **తపంబునకుంజనుటయును** - తపంబున్ = తపస్సుచేసికొనుటకు; చనుటయును = వెళ్ళుట; **జరాసంధుండుగ్రమ్మఱ** - జరాసంధుండు = జరాసంధుడు; క్రమ్మఱ = మరల; **రామకృష్ణులపైనేతెంచుటయునుబ్రవర్షణ** - రామ = బలరాముడు; కృష్ణుల = కృష్ణుడుల; పైన్ = మీదకు; ఏతెంచుటయును = వచ్చుట; ప్రవర్షణ = ప్రవర్షణము అను; **పర్వతారోహణంబును** -

పర్వత = కొండను; ఆరోహణంబును = ఎత్తుట; **గిరిదహనంబును** - గిరిన్ = కొండను; దహనంబును = కాల్చివేయుట; **గిరిడిగ్గనుఱికి** - గిరిన్ = కొండను; డిగ్గన్ = దిగి; ఉఱికి = పారిపోయి; **రామకృష్ణులుద్వారకకుంజనుటయును** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; ద్వారక = ద్వారకాపురమున; కున్ = కు; చనుటయును = వెళ్ళుట; **రుక్మిణీజననంబును** - రుక్మిణీ = రుక్మిణిదేవి యొక్క; జననంబును = పుట్టుక; **రుక్మిణీసందేశంబును** - రుక్మిణీ = రుక్మిణిదేవి పంపిన; సందేశంబును = సందేశము; **వాసుదేవాగమనంబును** - వాసుదేవ = కృష్ణుని; ఆగమనంబును = రాక; **రుక్మిణీగ్రహణంబును** - రుక్మిణీ = రుక్మిణీదేవిని; గ్రహణంబును = అపహరరించుట; **రాజలోక** - రాజ = రాజుల; లోక = సమూహము యొక్క; పలాయనంబును = పారిపోవుట; రుక్మి = రుక్మి; **యనువానిభంగంబును** - అనువాని = అనెడివాడి; భంగంబునున్ = అవమానముపొందుట; **రుక్మిణీకల్యాణంబును** - రుక్మిణీ = రుక్మణీదేవితో; కల్యాణంబును = పెండ్లి; **యను** - అను = అనెడి; **కథలుఁగల** - కథలు = కథలు; కల = కలిగిన; **దశమస్కంధంబునందుఁబూర్వభాగము** - దశమ = పదవ; స్కంధంబు = స్కంధము; అందున్ = లో; పూర్వ = ముందరి; భాగము = భాగము; సమాప్తము = పూర్తి అగుట.

# పోతన తెలుగు భాగవతము

# దశమ స్కంధము – ఉత్తర భాగము

# టీక - టిప్పణులు

10.2-1-క.। శ్రీకర = శ్రీరామ {శ్రీకరుడు - శ్రీ (సంపదలను) కరుడు (కలుగజేయు వాడు), రాముడు}; పరిశోషితరత్నాకర = శ్రీరామ {పరిశోషితరత్నాకరుడు - పరిశోషిత (ఇంకిపోవునట్లు చేసిన) రత్నాకరుడు (సముద్రుడు కలవాడు) , రాముడు}; కమనీయగుణగణాకర = శ్రీరామ {కమనీయగుణగణాకరుడు - కమనీయ (మనోజ్ఞములైన) గుణగణ (గుణముల సమూహము) లకు ఆకరుడు (నిధి వంటి వాడు) , రాముడు}; కారుణ్యాకర = శ్రీరామ {కారుణ్యాకరుడు - కారుణ్య (దయ)కి ఆకరుడు (నిధి వంటి వాడు), రాముడు}; భీకరశరధారాకంపితదానవేంద్ర = శ్రీరామ {భీకరశరధారాకంపితదానవేంద్రుడు - భీకర (భయంకరమైన) శర (బాణముల) దారా (పరంపరలచే) కంపిత (వణికింపబడిన) దానవేంద్రుడు (రాక్షస ప్రభువులు కలవాడు), రాముడు}; రామనరేంద్రా = శ్రీరామ {రామనరేంద్రుడు - రాముడు అనెడి నరేంద్రుడు (రాజు), రాముడు}.

10.2-2-వ.। మహనీయ = గౌరవింపదగిన; **గుణగరిష్ఠులగునమ్మునిశ్రేష్ఠులకు** - గుణ = గొప్పగుణములుగలవాడు; అగు = ఐన; ఆ = ఆ ప్రసిద్ధులగు; ముని = మునులలో; శ్రేష్ఠులు = ఉత్తములు; కున్ = కు; **నిఖిలపురాణవ్యాఖ్యానవైఖరీసమేతుండైన** - నిఖిల = సమస్తమైన; పురాణ = పురాణములను; వ్యాఖ్యాన = చెప్పుటలో; వైఖరీ = చక్కటి విధానముతో; సమేతుండు = కూడినవాడు; ఐన = అగు; **సూతుండిట్లనియెనట్లు** - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; అట్లు = ఆ విధముగ; **ప్రాయోపవిష్టుండైన** - ప్రాయోపవిష్టుండు = ప్రాయోపవేశంలోనున్న వాడు; ఐన = అయినట్టి; **పరీక్షిన్నరేంద్రుండు** - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రుండు = రాజు; **రుక్మిణీపరిణయానంతరంబుననైన** - రుక్మిణీ = రుక్మిణీదేవిని; పరిణయ = పెండ్లి యైన; అనంతరంబునన్ = తరువాత; ఐనన్ = జరిగిన; కథా = కథ; **వృత్తాంతంబంతయు** - వృత్తాంతంబు = వివరము; అంతయున్ = అంత; **వినిపింపుమనిన** - వినిపింపుము = చెప్పుము; అనినన్ = అని అడుగగా; **శుకయోగీంద్రుండిట్లనియె** - శుక = శుకుడు అనెడి; యోగి = యోగులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను;

10.2-3-ఉ.। **తామరసాక్షునంశమున** - తామరసాక్షు = విష్ణుమూర్తి యొక్క; అంశమునన్ = అంశతో; **దర్పకుడీశ్వరు** - దర్పకుడు = మన్మథుడు; ఈశ్వరు = పరమశివుని; **కంటిమంటలందా** - కంటి = కన్నులనుండి వెలువడిన; మంటలన్ = అగ్నివలన; తాన్ = తను; మును = ఇంతకుపూర్వము; **దగ్ధుడై** - దగ్ధుడు = దహింపబడినవాడు; ఐ = అయ్యి; **పిదపదత్పరమేశుని** - పిదప = తరువాత; తత్ = ఆ; పరమేశుని = శివుని; **దేహలబ్ధికై** - దేహ = శరీరము; లబ్ధి =

పొందుట; కై = కోసము; వేమఱు = అనేకమార్లు; నిష్ఠఁజేసి - నిష్ఠన్ = తపస్సు; చేసి = చేసి; హరివీర్యమునంబ్రభవించె - హరి = కృష్ణుని; వీర్యమునన్ = వీర్యముచేత; ప్రభవించె = పుట్టెను; రుక్మిణీకామినిగర్భమందసురఖండను - రుక్మిణీ = రుక్మిణీ; కామిని = దేవి; గర్భము = కడుపు; అందున్ = లో; అసురఖండను = కృష్ణుని {అసురఖండనుడు - అసురులను సంహరించువాడు, కృష్ణుడు}; మాఱటమూర్తియో = ప్రతిబింబమేమో; యనన్ - అనన్ = అన్నట్లుగ.

10.2-4-వ.| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ యొక్క; డింభకుండు = బాలుడు; ప్రద్యుమ్నుండను - ప్రద్యుమ్నుండు = ప్రద్యుమ్నుడు {ప్రద్యుమ్నుడు - ప్రకర్షణేద్యుమ్నంద్రవిణం అన్యేతి ప్రద్యుమ్నః (వ్యుత్పత్తి) , ప్రసిద్ధముగ ప్రజ్ఞానమనెడి ధనము కలవాడు}; అను = అనెడి; పేర - పేరన్ = పేరుతో; విఖ్యాతుండయ్యెనా - విఖ్యాతుండు = ప్రసిద్ధిపొందినవాడు; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ; శిశువు = పిల్లవాడు; సూతికాగృహంబునందల్లి - సూతికాగృహంబున్ = పురిటింటిలో; తల్లి = తల్లి యొక్క; పొదిఁగిటనుండఁదనకు - పొదిగిటన్ = సందిటలో; ఉండన్ = ఉండగా; తన = అతని; కున్ = కి; శత్రుండని - శత్రుండు = శత్రువు; అని = అని; యెఱింగి - ఎఱింగి = తెలిసికొని; శంబరుండను - శంబరుండు = శంబరుడు; అను = అనెడి; రాక్షసుండుదన - రాక్షసుండు = రాక్షసుడు; తన = వాని; మాయా = మాయయొక్క; బలంబునంగామరూపియై - బలంబునన్ = శక్తితో; కామరూపి = మాయారూపం కలవాడు; ఐ = అయ్యి; వచ్చి = వచ్చి; కొనిపోయి = తీసుకుపోయి; సముద్రంబులో - సముద్రంబు = సముద్రము, కడలి {సముద్రము - చంద్రోదయము వలన వృద్ధిపొందునది, కడలి}; లోన్ = అందు; వైచిజనియెనంతనా - వైచి = పడవేసి; చనియెన్ = వెళ్ళిపోయెను; అంతన్ = అప్పుడు; ఆ = ఆ యొక్క; శాబకుండు = పిల్లవాడు; జలధిజలంబున - జలధి = సముద్రము {జలధి - జలమునకునిధి,కడలి}; జలంబునన్ = నీటిలో; దిగఁబడనొడిసి - దిగబడన్ = మునిగిపోతుండగ; ఒడిసి = ఒడుపుగా పట్టుకొని; యొక - ఒక = ఒకానొక; మహామీనంబు - మహా = పెద్ద; మీనంబు = చేప; మ్రింగెనందు - మ్రింగెన్ = మింగివేసెను; అందున్ = అప్పుడు.

10.2-5-క.| జాలిఁబడి - జాలిబడి = దిగులుచెంది; పాఱు = పారిపోయెడి; జలచర = చేపల; జాలంబులఁబోవనీక - జాలంబులన్ = సమూహములను; పోవనీక = పోనీయకుండ; చని = వెళ్ళి; రోషాగ్నిజ్వాలలు - రోష = కోపపు; అగ్నిజ్వాలలు = మంటలు; నిగుడఁగనూరక - నిగుడన్ = అతిశయించగా; ఊరక = సందువిడువకుండ; జాలంబులు - జాలంబులున్ = వలలు; వైచి = వేసి; పట్టు = పట్టుకొనెడి; జాలరులంతన్ - జాలరులు = చేపలవేటగాళ్ళు; అంతన్ = అప్పుడు.

10.2-6-వ.| సముద్రంబులోననా - సముద్రంబు = సముద్రము; లోనన్ = అందు; ఆ = ఆ యొక్క; మీనంబునుదత్సహచరంబులైన - మీనంబునున్ = చేప; తత్ = దానితో; సహచరంబులు = కూడ తిరిగెడివి; ఐన = అయిన; మీనంబులనుంబట్టికొని - మీనంబులనున్ = చేపలను; పట్టికొని = పట్టుకొని; తెచ్చి = తీసుకొచ్చి; శంబరునకుంగానికఁగానిచ్చిననతండు - శంబరున్ = శంబరుని; కున్ = కి; కానికగాన్ = కానుకగా {కానిక, కానుక - రాజ దర్శనార్థము తెచ్చెడిది }; ఇచ్చినన్ = ఇవ్వగా; అతండు = అతను; వండి = వంటకముగ చేసి;

**తెండనిమహానసగృహంబునకుంబంచిన** - తెండు = తీసుకురండి; అని = అని; మహానసగృహంబు = వంట ఇంటి {మహానసము - అధికమైన నసము (వాసనలు) వచ్చునది, పాకస్థానము}; కున్ = కి; పంచినన్ = పంపించగా.

10.2-7-క.| **రాజునగరి** - రాజు = రాజుగారి; నగరి = ఇంటి; **యడబాలలు** - అడబాలలు = వంటవారు; **రాజీవముకడుపు** - రాజీవము = చేప; కడుపు = కడుపు, గర్భము; వ్రచ్చి = చీల్చి; **రాజనిభాస్యున్** - రాజ = చంద్రుని; నిభ = వంటి; ఆస్యునిన్ = ముఖము కలవానిని; **రాజశిశువుఁగని** - రాజశిశువున్ = రాచబిడ్డను; కని = చూసి; చెప్పిరి = చెప్పారు; **రాజీవదళాక్షియైన** - రాజీవ = తామర {రాజీవము - రాజును అనుసరించి జీవించునది, పద్మము}; దళా = రేకులవంటి; అక్షి = కన్నులు కలామె; ఐన = అయిన; **రతికి** - రతి = రతీదేవి; కిన్ = కి; నరేంద్రా = రాజా {నరేంద్రుడు - నరులకు ప్రభువు, రాజు}.

10.2-8-వ.| **అంత** - అంతన్ = ఆ సమయమునందు; నారదుండు = నారదుడు; వచ్చి = వచ్చి; బాలకుని = పిల్లవాని యొక్క; జన్మంబును = పుట్టుక; **శంబరోద్యోగంబును** - శంబర = శంబరుడు; ఉద్యోగంబును = చేసిన పని; **మీనోదరప్రవేశంబునుంజెప్పిన** - మీన = చేప; ఉదర = కడుపులో; ప్రవేశంబునున్ = చేరుట; చెప్పినన్ = చెప్పగా; విని = విని; **యా** - ఆ = ఆ యొక్క; రతి = రతీదేవి; మాయావతి = మాయావతి; **యను** - అను = అనెడి; **పేర** - పేరన్ = పేరుతో; **శంబరునియింటబాతివ్రత్యంబు** - శంబరుని = శంబరాసురుని; ఇంటన్ = ఇంటిలో; పాతివ్రత్యంబున్ = పతివ్రతాధర్మము; సలుపుచు = జరుపుచు; దహన = అగ్ని చేత; **దగ్ధుండయిన** - దగ్ధుండు = కాలిపోయినవాడు; అయిన = ఐన; తన = తన యొక్క; పెనిమిటి = భర్త; **శరీరధారణంబు** - శరీర = దేహము (ఇంకొకటి); ధారణంబు = ధరించుట; **సేయుటకెదురుచూచుచున్నయదిగావుననయ్యర్భకుండు** - చేయుట = చేయుట; కున్ = కు; ఎదురుచూచున్నయది = ఎదురుచూస్తున్నది; కావున = కాబట్టి; ఆ = ఆ యొక్క; అర్భకుండు = పిల్లవాడు; **దర్పకుండని** - దర్పకుండు = మన్మథుడు; అని = అని; తెలిసి = తెలిసికొని; మెల్లన = అల్లన; **పుత్రార్థినియైన** - పుత్ర = పిల్లలు; అర్థిని = కోరునామె; ఐన = అయిన; **తెఱంగున** - తెఱంగునన్ = విధముగ; శంబరుని = సంబరాసురుని; **యనుమతి** - అనుమతి = అంగీకారము; **వడసి** - పడసి = పొంది; సూపకారుల = వంటవారి; **యొద్దనున్న** - ఒద్దన్ = దగ్గర; ఉన్న = ఉన్నట్టి; **పాపనిందెచ్చి** - పాపనిన్ = శిశువును; తెచ్చి = తీసుకొచ్చి; **పోషించుచుండెనా** - పోషించుచుండెన్ = పెంచుతుండెను; ఆ = ఆ; కుమారుండును = పిల్లవాడు; **శీఘ్రకాలంబుననారూఢ** - శీఘ్రకాలంబునన్ = తొందరలోనే; ఆరూఢ = ఎక్కిన; **యౌవనుండై** - యౌవనుడు = యౌవనము కలవాడు; ఐ = అయ్యి.

10.2-9-క.| **సుందరమగు** - సుందరము = అందమైనది; అగు = ఐన; తన = అతని; రూపము = స్వరూపము; **సుందరులొకమాఱుదేఱి** - సుందరులు = అందగత్తెలు; ఒకమారు = ఒకమాటైనా సరే; తేఱి = తేరిపార; **చూచినఁజాలున్** - చూచినన్ = చూసినచో; చాలును = చూలు; **సౌందర్యమేమి** - సౌందర్యము = అందము; ఏమి = ఏమని; **చెప్పనుబొందెదమని** - చెప్పను = చెప్పాలి; పొందెదము = వీనిని కలసెదము; అని = అని; **డాయుబుద్ధిఁబుట్టించు** - డాయు = దగ్గరకుచేరెడి; బుద్ధి = తలంపు; పుట్టించున్ = కలిగించును; నృపా = రాజా.

10.2-10-సీ.| చక్కని = చక్కటి; వారల = వారియొక్క; **చక్కఁదనంబునకుపమింపనెవ్వండు** - చక్కదనంబున్ = అందమున; కున్ = కు; ఉపమింపన్ = పోలిక చెప్పుటకు; ఎవ్వండు = ఎవరు; **యోగ్యుఁడయ్యె** - యోగ్యుడు = తగినవాడు; అయ్యెన్ = అయి ఉండెను; మిక్కిలి = మిక్కుటమైన; **తపమున** - తపమునన్ = తపస్సుచేత; **మెఱయునంబికకునై** - మెఱయున్ = ప్రకాశించునట్టి; అంబిక = పార్వతీదేవి; కున్ = కు; ఐ = కోసము; **శంకరునెవ్వండు** - శంకరున్ = శివుని; ఎవ్వండు = ఎవరు; **సగముసేసె** - సగముచేసెన్ = అర్థనారీశ్వరునిచేసెను {సగముచేసె - అర్థ దేహము కలవానిగా చేసెను, అర్థనారీశ్వరునిగ చేసెను}; **బ్రహ్మత్వమునుబొంది** - బ్రహ్మత్వమునున్ = బ్రహ్మఅధికారస్థానము; పొంది = పొంది; **పరఁగు** - పరగు = ప్రసిద్ధిపొందినవాడు; విధాతను = బ్రహ్మదేవుని; **వాణికై** - వాణి = సరస్వతీ దేవి ; కై = కోసము; **యెవ్వఁడు** - ఎవ్వడు = ఎవరు; వావి = వావివరుసలు; **సెఱిచె** - చెఱిచెన్ = చెడిపోవునట్లు చేసెను; **వేయిడాఁగులతోడి** - వేయి = వెయ్యి; డాగుల = గుర్తులు, మరకలు; తోడి = తోటి; విబుధలోకేశుని = ఇంద్రుని {విబుధలోకేశుడు - దేవతల ప్రభువు, ఇంద్రుడు}; **మూర్తికినెవ్వఁడు** - మూర్తి = ఆకారమున; కిన్ = కు; ఎవ్వడు = ఎవరు; **మూలమయ్యె** - మూలము = ముఖ్యకారణము; అయ్యెన్ = అయ్యెను.

10.2-10.1-తే.| మునుల = ఋషుల యొక్క ; **తాలిమికెవ్వఁడు** - తాలిమి = ధైర్యము; కిన్ = కి; ఎవ్వడు = ఎవరు; **ముల్లుసూపు** - ముల్లుచూపున్ = బాధించునో; మగల = పురుషుల; **మగువలనెవ్వండు** - మగువలన్ = స్త్రీలను; ఎవ్వండు = ఎవరు; **మరులుకొలుపుగుసుమధనువుననెవ్వండు** - మరులు = మోహములు; కొలుపున్ = కలిగించును; కుసుమ = పూల; ధనువున్ = విల్లుచేత; ఎవ్వండు = ఎవరు; కొను = పొందునో; **విజయము** - విజయమున్ = గెలుచుటను; **చిగురువాలుననెవ్వండు** - చిగురు = చిగురుటాకులనెడి; వాలున్ = కత్తితో; ఎవ్వండు = ఎవరు; **సిక్కువఱుచు** - చిక్కుపఱచు = చీకాకుపెట్టునో(లోకులను).

10.2-11-వ.| అని = అని; **తన్ను** - తన్నున్ = తనను; లోకులు = ప్రజలు; వినుతించు = పొగడెడి; **ప్రభావంబులుగలిగి** - ప్రభావంబులున్ = మహిమత్వములు; కలిగి = కలవాడై; **పద్మదళ** - పద్మ = పద్మముల; దళ = రేకులవంటి; **లోచనుండునుబ్రలంబబాహుండును** - లోచనుండును = కన్నులు కలవాడు ; ప్రలంబ = మిక్కిలి పొడవుగావేలాడు; బాహుండును = చేతులు కలవాడు; **జగన్మోహనాకారుండునునైన** - జగత్ = లోకమునకు; మోహన = మోహము పుట్టించినట్టి; ఆకారుండును = ఆకారము కలవాడు; ఐన = అయిన; **పంచబాణునింగని** - పంచబాణుని = ప్రద్యుమ్నుని {పంచబాణుడు - 1ఉన్మాదన 2తాపస 3శోషణ 4స్తంభన 5సమ్మోహనములను ఐదు ( 5) బాణములు కలవాడు, 1అరవిందము 2అశోకము 3నవమల్లిక 4నీలోత్పలము అను ఐదు ( 5) పూలబాణములు కలవాడు, మన్మథుడు}; కని = చూసి; **లజ్జాహాసగర్భితంబులైన** - లజ్జా = సిగ్గుతో; హాస = నవ్వుతో; గర్భితంబులు = కూడినవి; ఐన = అయిన; **చూపులంజూచుచు** - చూపులన్ = చూపులతో; చూచుచున్ = చూస్తు; మాయావతి = మాయావతి; **సురతభ్రాంతిఁజేసినంజూచి** - సురత = క్రీడింపు; భ్రాంతిజేసినన్ = విలాసములు; చేసినన్ = చేయగా; చూచి = చూసి; **ప్రద్యుమ్నుండిట్లనియె** - ప్రద్యుమ్నుండు = ప్రద్యుమ్నుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.2-12-మత్త.| నా = నా యొక్క; తనూభవుఁడీతఁడంచును - తనూభవుడు = కొడుకు {తనూభవుడు - దేహమున పుట్టినవాడు, కుమారుడు}; ఈతడు = వీడు; అంచును = అని; నాన = సిగ్గు; యించుక - ఇంచుక = కొంచమైనను; లేక = లేకుండ; యో - ఓ = ఓ; మాత = తల్లీ; నీవిదియేమి - నీవు = నీవు; ఇది = ఇది; ఏమి = ఏమిటి; నేఁడిటు - నేడు = ఇవాళ; ఇటు = ఇలా; మాతృభావము = తల్లిదనము; మాని = వదలి; సంప్రీతిఁగామినిభంగిఁజేసెదు - సంప్రీతి = మిక్కిలి మక్కువతో; కామిని = కాముకురాలి; భంగిన్ = వలె; చేసెదు = చేయుచున్నావు; పెక్కు = అనేక; విభ్రమముల్ = విలాసపుచేష్టలు; మహాఖ్యాతవృత్తికి - మహా = మిక్కిలి; ఖ్యాత = శ్లాఘనీయమైన; వృత్తి = వర్తనకలామె; కిన్ = కు; నీకు - నీవు = నీ; కున్ = కు; ధర్మముగాదు - ధర్మము = తగిన పని; కాదు = కాదు; మోహము = వ్యామోహము; సేయఁగాన్ - చేయగన్ = చూపుట.

10.2-13-వ.| అనిన - అనినన్ = అని పలుకగా; రతి = మాయాదేవి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; నీవు = నీవు; నారాయణనందనుండవైన - నారాయణ = విష్ణుమూర్తి యొక్క; నందనుండవు = పుత్రుడవు; ఐన = అయిన; కందర్పుండవు = మన్మథుడవు {కందర్పుడు - కం (ఆనందముచేత) దర్పించువాడు (అతిశయించువాడు), మన్మథుడు}; పూర్వకాలంబున - పూర్వ = తొల్లిటి; కాలంబునన్ = కాలమునందు; నేను = నేను; నీకు - నీవు = నీ; కున్ = కు; భార్యనైన - భార్యను = భార్యను; ఐన = అయిన; రతిని = రతీదేవిని; నీవు = నీవు; శిశువై - శిశువు = చంటిబిడ్డవు; ఐ = అయ్యి; యుండునెడ - ఉండున్ = ఉన్న; ఎడన్ = అప్పుడు; నిర్దయుండై - నిర్దయుండు = దయలేనివాడు; ఐ = అయ్యి; దొంగిలి = దొంగతనముచేసి; తల్లిందొలంగఁజేసి - తల్లిన్ = నీ తల్లిని; తొలంగజేసి = పాపి, దూరము; శంబరుండు = శంబరుడు; కొని = తీసుకొని; వచ్చి = వచ్చి; నిన్ను = నిన్ను; నీరధిలో - నీరధి = సముద్రము {నీరధి - నీరు కి నిధి, కడలి}; లోన్ = లోపల; వైచిననొక్క - వైచినన్ = పడవేయగా; ఒక్క = ఒకానొక; మీనంబు = చేప; మ్రింగె - మ్రింగెన్ = మింగెను; మీనోదరంబు - మీన = చేప; ఉదరంబు = కడుపునుండి; వెడలితివు - వెడలితి = బడటకెచ్చితివి; ఈవు = నీవు; మీఁదటి - మీదటి = ఇకమీదచేయవలసిన; కార్యమాకర్ణింపుము - కార్యమున్ = పనిని; ఆకర్ణింపుము = వినుము.

10.2-14-క.| మాయావి = మాయలు కలవాడు; వీఁడు - వీడు = ఇతడు; దుర్మతి = దుష్టబుద్ధి కలవాడు; మాయఁడు - మాయడు = చంపబడడు; సంగరములందమర్త్యుల - సంగరములు = యుద్ధములు; అందున్ = లో; అమర్త్యులన్ = దేవతలను; గెలుచున్ = జయించును; మాయికరణమున - మాయికరణమునన్ = మాయలుపన్నుటచేత; వీనిన్ - వీనిని = ఇతనిని; మాయింపుము = చంపుము; మోహనాది = మోహనముమున్నగు; మాయలచేతన్ - మాయలన్ = విద్యల; చేతన్ = చేత.

10.2-15-మత్త.| పాపకర్ముఁడు - పాపకర్ముడు = పాపి; వీఁడు - వీడు = ఇతడు; నిన్నిఁటుఁబట్టి - నిన్ను = నిన్ను; ఇటన్ = ఈ విధముగ; పట్టి = పట్టుకొని; తెచ్చిన = తీసుకురాగా; లేచి = నిద్రలేచి; నా = నా యొక్క; పాపఁడెక్కడఁబోయెనో - పాపడు = పిల్లవాడు; ఎక్కడ = ఎక్కడికి; పోయెనో = వెళ్ళిపోయాడో; సుతుఁబాపితే - సుతున్ = కొడుకును; పాపితే = దూరముచేసితివి కదా; విధి = దైవమా; యంచుఁదాఁగ్రేపుఁబాసిన - అంచున్ = అని; తాన్ = ఆమె; క్రేపు = దూడను; పాసిన

= ఎడబాసిన; **గోవుభంగిని** - గోవు = ఆవు; భంగినిన్ = వలె; **ఖిన్నయై** - ఖిన్న = దుఃఖితురాలు; ఐ = అయ్యి; పడి = బాధపడి; **గాఢసం** - గాఢ = తీవ్రమైన; **తాపయై** - తాప = సంతాపము కలది; ఐ = అయ్యి; నిను = నిన్ను; **నోచి** - నోచి = ఎన్నోనోములు నోచి; కాంచిన = కనినట్టి; తల్లి = తల్లి; **కుయ్యిడకుండునే** - కుయ్యిడకన్ = మొఱపెట్టకుండా; ఉండునే = ఉండునా, ఉండదు.

10.2-16-వ.| **అనిపలికి** - అని = అని; పలికి = చెప్పి; మాయావతి = మాయావతి; **మహానుభావుండైన** - మహానుభావుండు = గొప్పమహిమ కలవాడు; ఐన = అయిన; **ప్రద్యుమ్ననికి** - ప్రద్యుమ్నని = ప్రద్యుమ్నని; కిన్ = కి; సర్వ = ఎల్ల; శత్రు = పగవారి; **మాయావినాశిని** - మాయా = మాయలను; వినాశిని = నశింపజేయెడిది; **యైన** - ఐన = అగు; **మహామాయవిద్యనుపదేశించెనివ్విధంబున** - మహామాయ = మహామాయ అను; విద్యన్ = విద్యను; ఉపదేశించె = ఉపదేశించెను; ఈ = ఈ; విధంబునన్ = విధముగ;

10.2-17-మ.| **గురుమాయారణవేదియై** - గురు = గొప్ప; మాయా = మాయలతోకూడిన; రణ = యుద్ధమును; వేది = ఎరిగినవాడు; ఐ = అయ్యి; **కవచియై** - కవచి = కవచము తొడిగినవాడు; ఐ = అయ్యి; **కోదండియై** - కోదండి = విల్లుగలవాడు {కోదండము - ధనుస్సులలో విశేషము, వెదురు విల్లు}; ఐ = అయ్యి; **బాణియై** - బాణి = బాణములు కలవాడు; ఐ = అయ్యి; **హరిజుండోరి** - హరిజుండు = ప్రద్యుమ్నుడు {హరిజుడు - కృష్ణుని పుత్రుడు, ప్రద్యుమ్నుడు}; ఓరి = ఒరేయ్; నిశాట = రాక్షసుడా {నిశాటుడు - రాత్రించరుడు, రాక్షసుడు}; పైచితివి = పడవేసితివి; **నాఁడంభోనిధిన్** - నాడు = ఆవేళ; అంభోనిధిన్ = సముద్రమునందు {అంభోనిధి - నీటికి నిధి, కడలి}; **నన్ను** - నన్నున్ = నన్ను; ఘోర = భీకరమైన; **రణాంభోనిధి** - రణ = యుద్ధము అనెడి ; అంభోనిధిన్ = సముద్రమునందు; **వైతు** - వైతున్ = వేసెదను, చంపెదను; **నిన్ననిదె** - నిన్నున్ = నిన్ను; ఇదె = ఇదిగో; **వేరమ్మంచుఁజీరెన్** - వేన్ = వేగముగా; రమ్ము = రా; అంచున్ = అని; చీరెన్ = పిలిచెను; మనోహర = మనోజ్ఞములైన; **దివ్యాంబరు నుల్లసద్దనుజసేనాడంబరున్** - దివ్య = దివ్యములైన; అంబరున్ = వస్త్రములు కలవానిని; ఉల్లసత్ = ఉత్సాహవంతమైన; దనుజ = రాక్షస; సేనా = సేనల; ఆడంబరున్ = ఆడంబరము కలవానిని; శంబరున్ = శంబరాసురున్.

10.2-18-చ.| అదలిచి = అదలించి; **యిట్టు** - ఇట్టు = ఈ విధముగ; **కృష్ణసుతుఁడాడిన** - కృష్ణసుతుడు = ప్రద్యుమ్నుడు; ఆడిన = చెప్పిన; నిష్ఠుర = కఠోరమైన; **భాషణంబులంబదహతమ్ము** - భాషణంబులన్ = మాటలచేత; పదహతము = కాలితోతన్నబడినజి; **వడింగవియు** - వడిన్ = వేగముగా; కవియు = ఆక్రమించునట్టి; **పన్నగరాజముఁబోలి** - పన్నగ = సర్పములలో; రాజమున్ = శ్రేష్టము; పోలి = వలెను; **శంబరుండదరుచు** - శంబరుండు = శంబరుడు; అదరుచున్ = తత్తరిల్లుచు; లేచి = బయలుదేరి; వచ్చి = వచ్చి; **గదనచ్యుతనందను** - గదన్ = గదతో; అచ్యుతనందనునన్ = ప్రద్యుమ్నని; **వ్రేసెనుజ్జ్వలద్భిదురకఠోరఘోషసమ** - వ్రేసెన్ = కొట్టెను; ఉజ్జ్వలత్ = ప్రకాశించుచున్న; భిదుర = వజ్రాయుధము యొక్క; కఠోర = కఠినమైన, భీకర; ఘోష = ధ్వనితో; సమ = పోలిన; **భీషణనాదముచేసి** - భీషణ = భయంకరమైన; నాదమున్ = ధ్వని; చేసి = కలుగజేసి; **యార్చుచున్** - ఆర్చుచున్ = సింహనాదముచేస్తూ.

10.2-19-క.| దనుజేంద్రుఁడు - దనుజ = రాక్షస; ఇంద్రుడు = రాజు; వ్రేసిన = కొట్టిన; గదఁదన - గదన్ = గదను; తన = తన యొక్క; గదచేఁబాయనడిచి - గద = గద; చేన్ = చేత; పాయన్ = తొలగ; నడచి = తోసి; దనుజులు = రాక్షసులు; బెదరన్ = భయపడునట్లు; దనుజాంతకునికుమారుఁడు - దనుజాంతకుని = కృష్ణుని {దనుజాంతకుడు - రాక్షసులను సంహరించు వాడు, విష్ణువు}; కుమారుడు = కొడుకు; దనుజేశుని = శంబరాసురుని; మీఁదనార్చి - మీదన్ = మీద; ఆర్చి = సింహనాదముచేసి; తన = తన యొక్క; గద = గదను; వైచెన్ = విసిరి వేసెను.

10.2-20-వ.| అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; రక్కసుండు = రాక్షసుడు {రాక్షసుడు(ప్ర) - రక్కసుడు(వి)}; వెక్కసంబగు - వెక్కసంబు = సహింపరానిది; అగు = ఐన; రోషంబునఁదనకుదొల్లి - రోషంబునన్ = కోపముచేత; తన = అతని; కున్ = కి; తొల్లి = పూర్వకాలమునందు; మయుండెఱింగించిన - మయుండు = మయుడు; ఎఱింగించిన = తెలియజేసిన; దైతేయమాయనాశ్రయించి - దైతేయ = రాక్షస; మాయా = మాయను; ఆశ్రయించి = చేపట్టి; మింటికినెగసి - మిన్ను = ఆకాశమున; కిన్ = కి; ఎగిసి = ఎగిరి; పంచబాణునిపై - పంచబాణుని = ప్రద్యుమ్నుని; పై = మీద; బాణవర్షంబుగురిసిననమ్మహారథుండు - బాణ = బాణముల; వర్షంబున్ = వర్షము; కురిసినన్ = కురిపించగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; మహారథుండు = మహారథుడు {మహారథుడు - పదకొండువేల యోధులతో ఎదిరించి యుద్ధము చేయజాలినవాడు (చూ. వివరములకు అనుయుక్తములు చూడండి}; నొచ్చియు = బాధనొందినను; సంచలింపక - సంచలింపక = సోలిపోక; మచ్చరంబున - మచ్చరంబునన్ = విడువని విరోధముతో; సర్వమాయావినాశిని - సర్వ = ఎల్ల; మాయా = మాయలను; వినాశిని = నశింపజేసెడిది; యైన - ఐన = అయిన; సాత్త్వికమాయంబ్రయోగించి - సాత్త్విక = స్వగుణప్రధానమైన; మాయన్ = మాయను; ప్రయోగించి = వాడి; దనుజుని = రాక్షసుని; బాణవృష్టి - బాణ = బాణముల; వృష్టి = వర్షముచేత; నివారించె = అణచివేసెను; మఱియు = ఇంకను; వాఁడు - వాడు = అతడు; భుజగ = సర్పముల; గుహ్యక = గుహ్యకుల; పిశాచ = పిశాచముల; మాయలుపన్ని - మాయలున్ = మాయలను; పన్ని = కలుగజేసి; నొప్పించిననన్నియుందప్పించి - నొప్పించినన్ = బాధించగా; అన్నియున్ = అన్నిటిని; తప్పించి = తొలగించి;

10.2-21-క.| దండధరమూర్తిఁగైకొని - దండధర = యముని వంటి ; మూర్తిన్ = స్వరూపము; కైకొని = గ్రహించి; యొండాడక - ఒండాడక = మారుపలుకకుండ; చక్రిసూనుఁడుగ్రతరాసిన్ - చక్రిసూనుడు = ప్రద్యుమ్నుడు {చక్రిసూనుడు - కృష్ణుని కొడుకు, ప్రద్యుమ్నుడు}; ఉగ్రతర = మిక్కిలి భీకరమైన {ఉగ్రము - ఉగ్రతరము - ఉగ్రతమము}; అసిన్ = ఖడ్గముచేత; ఖండించె = నరికెను; శంబరుని = శంబరాసురుని; తలఁగుండలకోటీర - తలన్ = శిరస్సును; కుండల = చెవి కుండలములు; కోటిర = కిరీటములందలి; మణులుగుంభిని - మణులు = రత్నాలు; కుంభినిన్ = నేలమీద; రాలన్ = రాలిపోవునట్లుగ.

10.2-22-క.| చిగురాకడిదపు - చిగురాకు = చిగురాకు అనెడి; అడిదపు = కత్తి యొక్క; ధారను = పదునుతో, అంచుతో; జగములఁబరవశము - జగములను = లోకములను; పరవశము = చొక్కునట్లు; సేయు - చేయు = చేయగలిగిన; చలపాదికి - చలపాది = ప్రద్యుమ్నుడు {చలపాది - మాత్సర్యశీలుడు, ప్రద్యుమ్నుడు}; కిన్ = కి; దొ - దొడ్డ = పెద్దది; అగున్ =

ఐన; ఉక్కు = ఉక్కు; అడిదంబునన్ = కత్తి; తన = తన యొక్క; **డ్డగునుక్కడిదంబునఁదన - పగతుండెగఁప్రేయుటెంతపని** - పగతున్ = శత్రువును; తెగప్రేయుట = సంహరించుట; ఎంతపని = పెద్దపనా, కాదు; చింతింపన్ = తరచిచూసినచో.

10.2-23-క.| **బెగడుచునుండఁగ** - బెగడుచును = భయపడుతు; ఉండగ = ఉన్నసమయమునందు; **శంబరుఁదెగడుచు బూవింటిజోదు** - శంబరున్ = శంబరాసురుని; తెగడుచున్ = నిందింస్తూ; పూవింటిజోదు = ప్రద్యుమ్నుని {పూవింటిజోదు - పూల ధనుస్సు యోధుడు, ప్రద్యుమ్నుడు}; **ధీరగుణంబుల్** - ధీర = ధైర్యము; గుణంబుల్ = గుణములు; **పొగడుచుగురిసిరి** - పొగడుచున్ = శ్లాఘించుచు; కురిసిరి = కురిపించిరి; ముదమున = సంతోషముతో; **నెగడుచుఁగుసుమముల** - నెగడుచున్ = అతిశయించుచు; కుసుమముల = పూల; ముసురు = ఎడతెగని వాన; **నిర్జరులధిపా** - నిర్జరులు = దేవతలు; అధిపా = రాజా.

10.2-24-వ.| ఇట్లు = ఈ విధముగ; శంబరుని = శంబరాసురుని; వధియించి = సంహరించి; విలసిల్లుచున్న = ప్రకాశించుచున్న; **యించువిలుకానింగొంచునాకాశచారిణియైన** - ఇంచువిలుకాడు = మన్మథుని {ఇంచువిలుకాడు - ఇంచు (ఇక్షు, చెరకు) విలుకాడు (విల్లు కలవాడు), మన్మథుడు}; కొంచున్ = తీసుకొని; ఆకాశచారిణి = ఆకాశగమనస్తురాలు; ఐన = అయిన; **యా** - ఆ = ఆ ప్రసిద్ధురాలైన; రతీదేవి = మాయాదేవి; **గగనపథంబుఁబట్టి** - గగన = ఆకాశ; పథంబున్ = మార్గమును; పట్టి = వెంబడి; **ద్వారకానగరోపరి** - ద్వారకానగర = ద్వారకానగరపు; ఉపరి = మీది; **భాగమునకుంజనుదెంచిన** - భాగమున్ = భాగమున; కున్ = కు; చనుదెంచిన = రాగా.

10.2-25-ఆ.| **మెఱుఁగుఁదీగెతోడి** - మెఱుగుతీగె = మెరుపుతీగె; తోడి = తోటి; **మేఘంబుకైవడి** - మేఘంబు = మేఘము; కైవడిన్ = వలె; **యువిదతోడ** - ఉవిద = స్త్రీ; తోడన్ = తోటి; **మింటినుండి** - మిన్ను = ఆకాశము; నుండి = నుంచి; కదలి = బయలుదేరి; **యరుగుదెంచె** - అరుగుదెంచె = వచ్చెను; **మదనుఁడంగనాజనములు** - మదనుడు = ప్రద్యుమ్నుడు; అంగనాజనములు = అంతఃపురస్త్రీలు; **మెలఁగుచున్న** - మెలగుచున్న = తిరుగెడి; **లోనిమేడకడకు** - లోనిమేడ = అంతఃపురము మేడ; కడ = వద్ద; కున్ = కు.

10.2-26-మ.| **జలదశ్యాముఁబ్రలంబబాహుయుగళుంజంద్రాననున్** - జలద = మేఘము వంటి ; శ్యామున్ = నీలివర్ణమువాని; ప్రలంబ = మిక్కిలి వేలాడుచున్న; బాహు = చేతుల; యుగళున్ = జంట కలవాని; చంద్రా = చంద్రునివంటి; ఆననున్ = ముఖము కలవానిని; **నీలసంకులవక్రాలకుఁబీతవాసు** - నీల = నల్లని; సంకుల = చలించుచున్న; వక్రా = ఉంగరాలుతిరిగిన; అలకున్ = ముంగురులు కలవాడు; పీత = పచ్చని; వాసున్ = వస్త్రములు కలవాని; **ఘనవక్షున్** - ఘన = పెద్ద; వక్షున్ = రొమ్ముకలవాని; **సింహమధ్యున్** - సింహ = సింహమువంటి; మధ్యున్ = నడుము కలవాని; **మహోత్పలపత్రేక్షణు** - మహా = పెద్ద; ఉత్పల = కలువ; పత్ర = రేకుల వంటి; ఈక్షణున్ = కన్నులు కలవాని; **మందహాసలలితుంబంచాయుధున్** - మందహాస = చిరునవ్వుచేత; లలితున్ = మనోహరున్; పంచాయుధున్ = ప్రద్యుమ్నుని {పంచయుధుడు - 1ఉన్మాదన 2తాపస 3శోషణ 4స్తంభన 5సమ్మోహనములను ఐదు (5) బాణములు కలవాడు,

1అరవిందము 2అశోకము 3నవమల్లిక 4నీలోత్పలము అను ఐదు ( 5) పూలబాణములు కలవాడు, మన్మథుడు}; నీరజాక్షులుదారేమఱుపాటఁజూచి - నీరజాక్షులున్ = స్త్రీలు; తారు = తాము; ఏమఱుపాటన్ = పరాకుగా; చూచి = చూసి; హరి = కృష్ణుడే; యంచుం - అంచున్ = అని; డాఁగిరయ్యె - డాగిరి = దాగుకొనిరి; అయ్యె = అయా; యెడన్ - ఎడన్ = ప్రదేశములందు.

10.2-27-క.| కొందఱు = కొంతమంది; హరి = కృష్ణుడు; యగునందురు - అగును = అగును; అందురు = అంటారు; కొందఱు = కొంతమంది; చిహ్నములు - చిహ్నములున్ = గురుతులు; కొన్నికొన్ని = కొంతమంది; హరికి - హరి = కృష్ణుని; కిన్ = కి; లేవందురు - లేవు = లేవు; అందురు = అంటారు; మెల్లనె - మెల్లనన్ = తిన్నగా; తెలియుదమందురు - తెలియుదము = తెలిసికొందము; అందురు = అనుచున్నారు; మరుఁజూచి - మరున్ = మన్మథుని; చూచి = చూసి; కొందఱబలలు - కొందఱు = కొంతమంది; అబలలు = స్త్రీలు; గుములై - గుములు = గుంపులుకూడుకొన్నవారు; ఐ = అయ్యి.

10.2-28-క.| హరి = కృష్ణుడు; యని - అని = అని; వెనుచని - వెను = వెనుకకు; చని = వోయి; పిదపన్ = పిమ్మట; హరిఁబోలెడువాఁడుగాని - హరిన్ = కృష్ణుని; పోలెడు = వంటి; వాడున్ = వాడు; కాని = తప్పించి; హరిగాఁడనుచున్ - హరి = కృష్ణుడు; కాడు = కాడు; అనుచున్ = అని; హరిమధ్యలల్లనల్లన - హరిమధ్యలు = సుందరీమణులు {హరిమధ్య - సింహము వంటి నడుము కలవారు, స్త్రీలు}; అల్లనల్లన = మెల్లమెల్లగా; హరినందను - హరినందనున్ = ప్రద్యుమ్నుని; డాయ = దగ్గరకు; వచ్చిరాశ్చర్యమునన్ - వచ్చిరి = వచ్చిరి; ఆశ్చర్యమునన్ = వింతగా.

10.2-29-ఉ.| అన్నులు = స్త్రీలు; సేర - చేరన్ = దగ్గరకు; వచ్చి = వచ్చి; మరునందఱుఁజూడఁగఁదాను - మరున్ = ప్రద్యుమ్నున్; అందఱున్ = అందరు; చూడగన్ = చూచుచుండగ; తాను = తాను; వచ్చి = వచ్చి; సంపన్నగుణాభిరామ - సంపన్నగుణ = మంచిగుణములచేత; అభిరామ = చక్కటియామె; హరిపట్టపుదేవి - హరి = కృష్ణుని; పట్టపుదేవి = పట్టపురాణి; విదర్భపుత్రి = రుక్మిణీదేవి; క్రేగన్నులనా - క్రేగన్నుల = కడకన్నులచేత; ఆ = ఆ యొక్క; కుమారకునికైవడిసేర్పడఁజూచి - కుమారకుని = పిల్లవాని; కైవడిన్ = వైపు; ఏర్పడన్ = విశదముగా; చూచి = చూసి; బోటితోఁజన్నులు - బోటి = చెలికత్తె; తోన్ = తోటి; చన్నులు = స్తనములు; సేఁపనిట్లనియె - చేపన్ = పాలుచేపుతుండగా; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; సంభ్రమదైన్యములుల్లసిల్లఁగన్ - సంభ్రమ = తొట్రుపాటు; దైన్యములున్ = దీనత్వములు; ఉల్లసిల్లన్ = ప్రకాశింపగా.

10.2-30-శా.| ఈ = ఈ; కంజేక్షణుఁడీ - కంజ = కమలములవంటి; ఈక్షణుడు = కన్నులుకలవాడు; ఈ = ఈ; కుమారతిలకుండీ - కుమార = బాలురలో; తిలకుడు = శ్రేష్ఠుడు; ఈ = ఈ; యిందుబింబాననుండీ - ఇందుబింబా = చంద్రబింబమువంటి; ఆననుండు = ముఖము కలవాడు; ఈ = ఈ; కంఠీరవమధ్యుఁడిచ్చటికి - కంఠీరవ = సింహమువంటి; మధ్యుడు = నడుము కలవాడు; ఇచ్చటి = ఇక్కడ; కిన్ = కి; నేఁడెందుండి - నేడు = ఇవాళ; ఎందుండి = ఎక్కడనుండి;

**యేతెంచెనో** - ఏతెంచెనో = వచ్చెనో; **యీ** - ఈ = ఈ; **కల్యాణునిఁగన్న** - కల్యాణునిన్ = శుభలక్షణుని; కన్న = కనినట్టి; భాగ్యవతి = అదృష్టవంతురాలు; **మున్నే** - మున్ను = మునుపు; ఏ = ఎట్టి; నోములన్ = వ్రతములను; **నోఁచెనో** - నోచెనో = ఆచరించెనో; **యే** - ఏ = ఏ; **కాంతామణి** - కాంతా = స్త్రీలలో; మణి = ఉత్తమురాలు; **యందు** - అందున్ = అందు; **వీని** - వీనిన్ = ఇతనిని; కనెనో = పొందెనో; **యేకాంతుఁడీకాంతునిన్** - ఏ = ఏ; కాంతుడు = పురుషుడు; ఈ = ఈ; కాంతునిన్ = అందగానిని.

10.2-31-శా.| ఆళీ = సఖీ; నా = నా యొక్క; **తొలుచూలిపాపనికి** - తొలుచూలి = మొదటికాన్పులోపుట్టిన; పాపని = బిడ్డడి; కిన్ = కి; బోర్కాడించి = స్నానముచేయించి; **నే** - నేన్ = నేను; **సూతికాశాలామధ్య** - సూతికాశాలా = పురిటింటి; మధ్య = లోపలి; విశాల = పెద్ద; **తల్పగతనై** - తల్ప = మంచము; గతను = పైనున్నదానిని; ఐ = అయ్యి; చన్నిచ్చి = స్తన్యము తాగించి; **నిద్రింపనా** - నిద్రింపన్ = నిద్రపోవుచుండగా; ఆ = ఆ; బాలున్ = పిల్లవానిని; **నాచనుఁబాలకుంజెఱిచి** - నా = నా యొక్క; చనుబాలు = స్తన్యమున; కున్ = కు; చెఱిచి = దూరముచేసి; **యే** - ఏ = ఏ; **పాపాత్ములే** - పాపాత్ములు = పాపచిత్తులు; ఏ = ఏ; **త్రోవ** - త్రోవన్ = మార్గమున; **మున్నే** - మున్ను = ఇంతకుముందు; ఏ = ఏ; **లీలంగొనిపోయిరో** - లీలన్ = విధముగ; కొనిపోయిరే = తీసుకొనిపోయిరో; **శిశువుఁదానే** - శిశువున్ = బాలుని; తాను = తాను; ఏ = ఏ; తల్లి = పుణ్యవతి; రక్షించెనో = పోషించెనో.

10.2-32-క.| **కొడుకఁడు** - కొడుకడు = కుమారుడు; నా = నా యొక్క; **పొదిగిఁటిలోఁజెడిపోయిన** - పొదిగిటి = ఒడి; లొన్ = లోనుండి; చెడిపోయిన = దూరమైన; **నాఁటనుండి** - నాటి = వేళ; నుండి = నుండి; చెలియా = సఖీ; **తెలియంబడదే** - తెలియంబడదు = తెలియరాదు; ఏ = ఏ; **వార్తయునతఁడే** - వార్తయున్ = విషయము; అతడు = వాడు; ఏ = ఏ; **వడువుననెచ్చోట** - వడువునన్ = విధముగ; ఏ = ఏ; చోటన్ = ప్రదేశమునందు; నిలిచి = ఉండి; వర్తించెడినో = నివసించుచుండెనో.

10.2-33-క.| **ఇందాఁక** - ఇందాకా = ఇన్నాళ్ళ వరకు; **వాఁడు** - వాడున్ = అతడు; బ్రదికిన = బతికుంటే; సందేహము = అనుమానము; లేదు = లేదు; దేహ = శరీరము చేత; చాతుర్య = నేర్పు చేత; **వయస్సౌందర్యంబుల** - వయః = వయస్సు చేత; సౌందర్యంబులన్ = చక్కదనముల చేత; లోకులు = ప్రజలు; **వందింపఁగనితని** - వందింపన్ = కొనియాడగా; ఇతని = వీని; **యంతవాఁడగుఁజుమ్మీ** - అంతవాడు = అంతటి వాడు; అగున్ = ఐ ఉండును; చుమ్మీ = సుమా.

10.2-34-మ.| అతివా = చెలీ; సిద్ధము = తప్పకుండా; **నాఁటి** - నాటి = ఆనాటి, అప్పటి; **బాలకునకీ** - బాలకున్ = పిల్లవాని; కున్ = కి; ఈ = ఈ; **యాకారమీ** - ఆకారము = రూపము; ఈ = ఈ; **వర్ణమీ** - వర్ణము = రంగు; ఈ = ఈ; గతి = నడక; **యీ** - ఈ = ఈ; హాస = నవ్వు; విలోకన = చూపులు; **స్వరములీ** - స్వరములు = కంఠస్వరములు; ఈ = ఈ; **గాంభీర్యమీ** - గాంభీర్యము = గాంభీర్యము; ఈ = ఈ; కాంతి = లావణ్యము; **వీఁడతఁడే** - వీడు = ఇతను; అతడే = అతనే; **కాఁదగునున్నవారలకు** - కాన్ = అయ్యి ఉండి; తగున్ = ఉండవచ్చును; వారలు = వారు; కున్ = కు; నా = నా యొక్క;

**యాత్మేశు** - ఆత్మ = సొంత; ఈశు = భర్త; **సారూప్యసంగతి** - సారూప్య = వంటిరూపము; సంగతి = కలిగి ఉండుట; సిద్ధింపదు = కలుగదు; **వీనియందు** - వీనిన్ = ఇతని; అందున్ = అందు; **మిగులంగౌతూహలంబయ్యెడిన్** - మిగులన్ = మిక్కిలి; కౌతూహలంబు = ఆసక్తి; అయ్యెడిన్ = కలుగుచున్నది.

10.2-35-క.| **పొదలెడి** - పొదలెడిన్ = పొంగిపొరలుతున్నది; **ముదమునఁజిత్తముగదలెడి** - ముదమునన్ = సంతోషముతో; చిత్తము = మనస్సు; కదలెడిన్ = అదురుచున్నది; నా = నా యొక్క; **యెడమ** - ఎడమ = ఎడమ; **మూఁపుగన్నుల** - మూపు = భజము; కన్నుల = కళ్ళ; **వెంటంబొదలెడినానందాశ్రులు** - వెంటన్ = వెంబడి; పొదలెడిన్ = పొంగిపొరలుతున్నవి; ఆనంద = సంతోష; ఆశ్రులు = బాష్పములు; **మెదలెడిఁబాలిండ్లఁబాలు** - మెదలెడిన్ = చేపుచున్నవి; పాలిండ్లన్ = స్తనమునుండి; పాలు = పాలు; **మేలయ్యెడినో** - మేలు = శుభము; అయ్యెడినో = కలుగుతుందేమో.

10.2-36-వ.| అని = అని; డోలాయమాన = ఊగిసలాడుతున్న; **మానసయై** - మానస = మనసుకలామె; ఐ = అయ్యి; వితర్కించుచు = ఆలోచించుకొనుచు.

10.2-37-క.| **తనయుఁడని** - తనయుడు = కొడుకు; అని = అని; **నొడువఁదలఁచునుదనయుఁడుగాకున్న** - నొడువన్ = చెప్పవలెనని; తలచును = అనుకొనును; తనయుడు = కొడుకు; కాక = కాకుండ; ఉన్నన్ = ఉన్నచో; **మిగులఁదతిగొని** - మిగులన్ = మిక్కిలి; తతికొని = గుంపుగూడి; సవతుల్ = సపత్నులు; **తనునగియెదరని** - తనున్ = తనను; నగియెదరు = పరిహాసముచేసెదరు; అని = అని; **తలఁచునతను** - తలచును = అనుకొనును; అతను = ఆధికమైన, తక్కువకాని; **సంశయమలమికొనఁగఁదనుమధ్య** - సంశయము = సందేహము; అలమికొనగ = ఆవరించగా; తనుమధ్య = ఇంతి (రుక్మిణి); మదిన్ = మనసునందు.

10.2-38-వ.| ఇట్లు = ఈ విధముగ; రుక్మిణీదేవి = రుక్మిణీసతి; **విచారించుచుండ** - విచారించుచున్ = తర్కించుకొనుచు; ఉండన్ = ఉండగా; లోపలినగరి = అంతఃపురపు; **కావలివారివలన** - కావలివారు = కాపాలాకాసెడివారల; వలన = వలన; విని = తెలిసికొని; కృష్ణుండు = కృష్ణుడు; **దేవకీవసుదేవులందోడ్కొని** - దేవకీ = దేవకీదేవి; వసుదేవులన్ = వసుదేవుడులను; తోడ్కొని = కూడతీసుకొని; చనుదెంచి = వచ్చి; **సర్వజ్ఞుండయ్యునేమియు** - సర్వజ్ఞుండు = అన్నితెలిసినవాడు; అయ్యున్ = అయినప్పటికి; ఏమియున్ = ఏమీ; **వివరింపక** - వివరింపకన్ = మాట్లాడకుండ; **యూరకుండెనంత** - ఊరక = ఊరికే; ఉండెను = ఉండెను; అంత = అప్పుడు; నారదుండు = నారదుడు; **సనుదెంచి** - చనుదెంచి = వచ్చి; **శంబరుఁడుగుమారునింగొనిపోవుట** - శంబరుడు = శంబరాసురుడు; కుమారునినిన్ = బిడ్డను; కొనిపోవుట = తీసుకుపోవుట; మొదలైన = మొదలగు; **వార్తలెఱింగించిన** - వార్తలున్ = విషయములు; ఎఱింగించినన్ = తెలుపగా;

10.2-39-క.| చచ్చిన = చచ్చిపోయిన; **బాలుఁడుగ్రమ్మఱ** - బాలుడు = పిల్లవాడు; క్రమ్మఱన్ = మరల; **వచ్చినక్రియ** - వచ్చిన = బతికి వచ్చిన; క్రియన్ = విధముగ; **వచ్చెఁబెక్కువర్షములకునీ** - వచ్చెన్ = వచ్చెను; పెక్కు = అనేక; వర్షములు = సంవత్సరములు; కున్ = కు; ఈ = ఈ; **సచ్చరితు** - సత్ = మంచి; చరితున్ = నడత కలవాడిని; **నేఁడుగంటిమి** - నేడు = ఇవేళ; కంటిమి = చూసితిమి; **చెచ్చెర** - చెచ్చెరన్ = చటుక్కున; **మున్నెట్టి** - మున్ను = మునుపు; ఎట్టి = ఎలాంటి; **తపము** - తపమున్ = తపస్సులు; **సేయంబడెనో** - చేయంబడెనో = చేయబడినవో కదా.

10.2-40-వ.| అని = అని; **యంతఃపురకాంతలును** - అంతఃపుర = అంతఃపురమున ఉండు; కాంతలును = స్త్రీలు; **దేవకీవసుదేవ** - దేవకీ = దేవకీదేవి; వసుదేవ = వసుదేవుడులు; **రామకృష్ణులును** - రామ = బలరాముడు; కృష్ణులును = కృష్ణుడు; **యథోచితక్రమంబుననా** - యథోచిత = తగిన; క్రమంబుననన్ = రీతిని; ఆ = ఆ; దంపతుల = భార్యాభర్తలను; **దివ్యాంబరాభరణాలంకృతుల** - దివ్య = దివ్యమైన; అబర = బట్టలు; అభరణలు = భూషణములచేత; అలంకృతుల = అలంకారములచేత; సత్కరించి = సన్మానముచేసి; సంతోషించిరి = సంతోషించారు; రుక్మిణీదేవియు = రుక్మిణీదేవి; **నందనుంగౌఁగిలించుకొని** - నందనున్ = కుమారుని; కౌగలించుకొని = కౌగలించుకొని;

10.2-41-శా.| అన్నా = నాయనా; నా = నా యొక్క; **చనుఁబాపి** - చనున్ = స్తన్యపానమును; పాపి = దూరముచూసి; నిన్ను = నిన్ను; **దనుజుండంభోనిధిన్** - దనుజుండు = రాక్షసుడు; అంభోనిధిన్ = సముద్రమునందు; వైచెనే = పడవేసెనా ఏమి; **యెన్నే** - ఎన్నే = ఎన్నో; **వర్షములయ్యెఁబాసి** - వర్షములు = సంవత్సరములు; అయ్యెన్ = ఆయెను; పాసి = ఎడబాసి; సుత = కుడుకా; **నీవేరీతి** - నీవు = నీవు; ఏ = ఏ; రీతిన్ = విధముగ; జీవించి = బతికివి; **యే** - ఏ = ఎట్టి; **సన్నాహంబున** - సన్నాహంబునన్ = యత్నములతో; శత్రు = శత్రువులను; **గెల్చితివో** - గెల్చితివో = జయించితివి; **యాశ్చర్యంబు** - ఆశ్చర్యంబు = వింతగా; సంధిల్లెడిన్ = అగుచున్నది; **నిన్నుంగాంచితినింతకాలమునకున్** - నిన్నున్ = నిన్ను; కాంచితి = చూచితిని; ఇంత = అన్ని; కాలమున్ = రోజుల; కున్ = కు; **నే** - నేన్ = నేను; **ధన్యతంజెందితిన్** - ధన్యతన్ = కృతార్థత్వము; చెందితిన్ = పొందితిని.

10.2-42-వ.| అని = అని; **కొడుకుంజూచి** - కొడుకున్ = కొడుకునప; చూచి = చూచి; సంతోషించి = సంతోషించి; కోడలి = కోడలు (మాయాదేవి); గుణంబులు = సుగుణములను; కైవారంబు = శ్లాఘించుట; **సేసి** - చేసి = చేసి; **వినోదించుచుండెనంత** - వినోదించుచుండన్ = ఆనందించుచుండగా; అంత = ఆ సమయమునందు; **ద్వారకానగరంబు** - ద్వారకానగరంబు = ద్వారకానగరము; ప్రజలు = పురజనులు; విని = విని; **హర్షించిరందు** - హర్షించిరి = సంతోషించిరి; అందున్ = అప్పుడు.

10.2-43-క.| సిరిపెనిమిటి = కృష్ణుని {సిరిపెనిమిటి - సిరి (లక్ష్మీదేవి) భర్త, కృష్ణుడు}; **పుత్త్రకుఁడగు** - పుత్త్రకుడు = కొడుకు; అగు = ఐన; **మరుఁగని** - మరున్ = ప్రద్యుమ్నుని; కని = చూసి; **హరిఁజూచినట్ల** - హరిన్ = కృష్ణుని; చూచిన = చూసిన; అట్ల = విధముగ; **మాతలుదమలోఁగరఁగుదురఁట** - మాతలు = తల్లులు; తమ = వారి; లోన్ = అందు; కరగుదురు =

అనురాగము కలవారు; అట = అట; పరకాంతలు - పర = ఇతర; కాంతలు = స్త్రీలు; మరుఁగని - మరున్ = ప్రద్యుమ్నుని; కని = చూసి; మోహాంధకారమగ్నలుగారే - మోహ = మోహము అను; అంధకార = చీకటిలో; మగ్నలు = మునిగినవారు; కారే = కారా, ఔతారు.

10.2-44-వ.| అని = అని; చెప్పి = చెప్పి; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-45-క.| సత్రాజిత్తు = సత్రాజిత్తు; నిశాచరశత్రునకుంగీడు - నిశాచరశత్రున్ = కృష్ణుని {నిశాచరశత్రువు - రాక్షసుల శత్రువు, విష్ణువు}; కున్ = కు; కీడు = చెడుపు; సేసి - చేసి = చేసి; సద్వినయముతోఁబుత్రి - సత్ = మంచి; వినయము = వినయము; తోన్ = తోటి; పుత్రిన్ = కుమార్తెను; శమంతకమణియును - శమంతక = శమంతకము అను; మణియును = మణి; మైత్రింగొని - మైత్రి = మిత్రత్వము; కొని = చేపట్టి; తెచ్చి = తీసుకొచ్చి; యిచ్చె - ఇచ్చెన్ = ఇచ్చెను; మనుజాధీశా - మనుజాధీశ = రాజా {మనుజాధీశుడు - మానవులకుప్రభువు, రాజు}.

10.2-46-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; రాజిట్లనియె - రాజు = పరీక్షిన్మహారాజు {రాజు - రజియింతి రాజః, రంజింపజేయువాడు రాజు, పరిపాలకుడు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-47-ఆ.| శౌరికేమి - శౌరి = కృష్ణుడు {శౌరి - శూరుని మనుమడు, కృష్ణుడు}; కిన్ = కి; ఏమి = ఎడల; తప్పు = తప్పు; సత్రాజితుఁడు - సత్రాజితుడు = సత్రాజిత్తు; సేసెఁగూఁతు - చేసెన్ = చేసెను; కూతున్ = కూతురును; మణినిసేల - మణిని = శమంతకమణిని; ఏలన్ = ఎందుకు; కోరి = అపేక్షించి; యిచ్చెనతనికెట్లుకలిగెనా - ఇచ్చెన్ = ఇచ్చెను; అతని = అతని; కిన్ = కి; ఎట్లు = ఏ విధముగ; కలిగెన్ = లభించెను; ఆ = ఆ యొక్క; శమంతకమణి - శమంతక = శమంతకము అను; మణి = రత్నము; విప్రముఖ్య - విప్ర = బ్రాహ్మణులలో; ముఖ్య = ముఖ్యమైనవాడ; నాకు - నా = నా; కున్ = కు; విస్తరింపు = వివరించి చెప్పుము.

10.2-48-వ.| అనిన - అనినన్ = అని అడుగగా; విని = విని; శుకయోగివర్యుండిట్లనియె - శుక = శుకుడు అను; యోగి = యోగులలో; వర్యుండు = స్తుతింపదగినవాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; సత్రాజిత్తనువాఁడు - సత్రాజిత్తు = సత్రాజిత్తు; అను = అనెడి; వాడు = అతను; సూర్యునకు - సూర్యున్ = సూర్యుడి; కున్ = కి; భక్తుండై - భక్తుండు = భక్తుడు; ఐ = అయ్యి; చెలిమి = స్నేహము; సేయనతనివలన - చేయన్ = చేయగా; అతని = అతని; వలన = ఎడల; సంతసించి = తృప్తిచెంది; సూర్యుండు = సూర్యుడు; శమంతకమణినిచ్చెనా - శమంతక = శమంతకము అను; మణిన్ = రత్నమును; ఇచ్చెన్ = ఇచ్చెను; ఆ = ఆ యొక్క; మణి - మణిన్ = రత్నమును; కంఠంబున - కంఠమునన్ = మెడలో; ధరియించి = వేసుకొని; సత్రాజిత్తు = సత్రాజిత్తు; భాస్కరుని = సూర్యుని; భంగి - భంగిన్ = వలె; భాసమానుండై - భాసమానుండు = ప్రకాశించువాడు; ఐ = అయ్యి; ద్వారకానగరంబునకు - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమున; కున్ = కు; వచ్చిన -

వచ్చినన్ = రాగా; **దూరంబుననతనింజూచి** - దూరంబునన్ = దూరమునుండి; అతనిన్ = అతనిని; చూచి = చూసి; జనులు = ప్రజలు; **మణిప్రభాపటల** - మణి = రత్నము యొక్క ; ప్రభా = కాంతి; పటల = సమూహముల; **తేజోహృతదృష్టులయి** - తేజః = తేజస్సుచేత; హృత = హరింపబడిన; దృష్టులు = చూపులు కలవారు; అయి = ఐ; **సూర్యుండని** - సూర్యుండు = సూర్యుడు; అని = అని; శంకించి = సందేహించి; వచ్చి = వచ్చి; **హరికిట్లనిరి** - హరి = కృష్ణుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.2-49-క.| నారాయణ = కృష్ణుడు {నారాయణుడు - మహాజలము స్థానముగానుండునట్టి వటపత్రశాయి, నారంవిజ్ఞానం తదయసమాశ్రయో యస్యసః నారాయణః (వ్యుత్పత్తి), నారము అనగా విజ్ఞానము దానికి సమాశ్రయుడు నారయణుడు , విష్ణువు}; దామోదర = కృష్ణుడు {దామోదరుడు - వనమాల ఉదరమున కలవాడు, శ్లో. దామాని లోకానామాని తానియస్యోదరాంతరే, తేన దామోదరో దేవశ్శ్రీధరస్త్వం సమాశ్రితః. వ్యాస వచనము , దామములు అనగా లోకములు పదునాలుగు ఉదరమున కలవాడు, విష్ణువు}; నీరజదళనేత్ర = కృష్ణుడు {నీరజదళనేత్రుడు - తామర రేకుల వంటి కన్నులు కలవాడు, విష్ణువు}; చక్రి = కృష్ణుడు {చక్రి - సుదర్శనము అను చక్రాయుధము ధరించినవాడు, కృష్ణుడు}; నిఖిలేశ = కృష్ణుడు {నిఖిలేశుడు - సర్వ లోకములకు ఈశుడు, విష్ణువు}; గదాధారణ = కృష్ణుడు {గదాధారణ - కౌమోదకి అను గదను ధరించువాడు, విష్ణువు}; గోవింద = కృష్ణుడు {గోవిందుడు - వేదములచేత తెలియబడు వాడు, విష్ణువు}; నమస్కారము = నమస్కారము; **యదుపుత్ర** - యదుపుత్ర = కృష్ణుడు {యదుపుత్రుడు - యదువంశమున పుట్టినవాడు, కృష్ణుడు}; నిత్యకల్యాణనిధీ = కృష్ణుడు {నిత్యకల్యాణనిధి - శాశ్వతమైన మేలులకు నిధివంటివాడు, విష్ణువు}.

10.2-50-మ.| **దివిజాధీశ్వరులిచ్ఛగింతురుగదా** - దివిజా = దేవతా; అధీశ్వరులు = శ్రేష్ఠులు, ప్రభువులు; ఇచ్ఛగింతురు = కోరుకొనెదరు; కదా = కదా; **దేవేశనిన్ జూడ** - దేవేశ = కృష్ణా {దేవేశుడు - దేవతలకు ఈశుడు, విష్ణువు}; నిన్ = నిన్ను; చూడన్ = దర్శించుటకు; **యాదవవంశంబున** - యాదవ = యదువు యొక్క ; వంశంబునన్ = వంశమునందు; **గూఢమూర్తివి** - గూఢ = రహస్యమైన; మూర్తివి = స్వరూపము కలవాడవు; **జగత్త్రాణుండవై** - జగత్ = లోకములకు; త్రాణుండవు = కాచువాడవు; ఐ = అయ్యి; **యుండఁగా** - ఉండగా = ఉండగా; **భవదీయాకృతిఁజూడ** - భవదీయ = నీ యొక్క; ఆకృతిన్ = స్వరూపమును; చూడన్ = చూచుటకు; **నేఁడిదె** - నేడు = ఇవాళ; ఇదె = ఇదిగో; **రుచిప్రచ్ఛన్నదిగ్భాగుఁడై** - రుచి = ప్రకాశముచేత; ప్రచ్ఛన్న = ఆవరింపబడిన; దిక్ = దిక్కుల; భాగుడు = ప్రదేశములు కలవాడు; ఐ = అయ్యి; రవియో = సూర్యుడో; **నీరజగర్భుఁడో** - నీరజగర్భుడో = బ్రహ్మదేవుడు {నీరజగర్భుడు - నీరజ (పద్మమున) గర్భుడు (పుట్టినవాడు), బ్రహ్మ}; **యొకఁడు** - ఒకడు = ఒకానొకడు; **సేరన్** - చేరన్ = చేరువకు; **వచ్చె** - వచ్చెన్ = వచ్చెను; మార్గంబునన్ = దారమ్మట.

10.2-51-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **పలికిన** - పలికినన్ = అనగా; **మూఢజనులఁజూచి** - మూఢ = తెలియని; జనులన్ = వారిని; చూచి = చూసి; గోవిందుండు = కృష్ణుడు; నగి = నవ్వి; మణి = రత్నము; **సమేతుండైన** - సమేతుండు = కలిగినవాడు; ఐన = అయిన; **సత్రాజితుండుగాని** - సత్రాజితుండు = సత్రాజిత్తు; కాని = తప్పించి;

సూర్యుండుగాఁడని - సూర్యుండు = సూర్యుడు; కాడు = కాడు; అని = అని; పలికెనంత - పలికెన్ = చెప్పెను; అంతన్ = అప్పుడు; సత్రాజితుండు = సత్రాజిత్తు; శ్రీయుతంబయి - శ్రీయుతంబు = కలిమితోకూడినది; అయి = అయ్యి; మంగళాచారంబైన - మంగళా = శుభ; ఆచారంబు = కార్యాచరణములు కలది; ఐన = అయిన; తన = తన యొక్క; గృహంబునకుంజని - గృహంబున్ = ఇంటి; కున్ = కి; చని = వెళ్ళి; మహీసురులచేత - మహీసురుల = బ్రాహ్మణుల {మహీసురులు - భూమికి దేవతలు, విప్రులు}; చేత = చేత; నిజదేవతామందిరంబుననమ్మణిశ్రేష్ఠంబు - నిజ = తన యొక్క; దేవతా = దేవుడి; మందిరంబునన్ = స్థానమునందు; ఆ = ఆ యొక్క; మణిన్ = రత్నములలో; శ్రేష్ఠంబున్ = ఉత్తమమైనదానిని; ప్రవేశంబు = లోనుంచుట; సేయించెనదియునుబ్రతిదినంబునెనిమిది - చేయించి = చేయించెను; అదియున్ = అది; ప్రతి = ప్రతి యొక్క; దినంబున్ = రోజుల; ఎనిమిది = ఎనిమిది (8); బారువుల = బారువుల {బారువ - ఇరవై ( 20) మణుగుల బరువు, మణుగు - ఎనిమిది వీశల బరువు }; సువర్ణంబుగలిగించుచుండు - సువర్ణంబు = బంగారమును; కలిగించుచుండున్ = ఇచ్చుచుండును.

10.2-52-క.| ఏ = ఏ; రాజేలెడు - రాజు = రాజు; ఏలెడు = పరిపాలించెడి; వసుమతినా - వసుమతిన్ = రాజ్యమునందు; ఆ = ఆ యొక్క; రత్నము = శమంతకమణి; పూజ్యమానమగునక్కడ - పూజ్యమానంబు = పూజింపబడుచుండునో; అక్కడ = అక్కడ; రోగారిష్ట - రోగ = వ్యాధులు; అరిష్ట = పీడలు; సర్వ = సమస్తమైన; మాయిక = వంచకుల; మారీ = క్షుద్రశక్తుల; దుర్భిక్షభయము - దుర్భిక్ష = కరువు; భయము = భయము; మాను - మానున్ = తొలగిపోవును; నరేంద్రా = రాజా.

10.2-53-క.| అమ్మణి - ఆ = ఆ యొక్క ; మణి = శమంతకమణిని; యాదవవిభునకునిమ్మని - యాదవవిభున్ = ఉగ్రసేనున; కున్ = కు; ఇమ్ము = ఇమ్ము; అని = అని; హరి = కృష్ణుడు; యడుగనాతఁడీక - అడుగన్ = అడగగా; ఆతడు = అతను; ఈక = ఇవ్వకుండ; ధనేచ్ఛంబొమ్మని - ధన = ధనముమీది; ఇచ్ఛన్ = ఆపేక్షచేత; పొమ్ము = పొమ్ము; అని = అని; పలికెనుజక్రికినిమ్మణి - పలికెను = పలికెను; చక్రి = కృష్ణుని; కిన్ = కి; ఈ = ఈ యొక్క; మణిన్ = రత్నమును; యీకున్న - ఈక = ఇయ్యక; ఉన్నన్ = పోయినచో; మీఁదనేమౌననుచున్ - మీదన్ = తరువాత; ఏమి = ఏమి; ఔను = అవుతుంది; అనుచున్ = అంటు.

10.2-54-వ.| అంత - అంతన్ = పిమ్మట.

10.2-55-చ.| అడరెడు = అతిశయించెడి; వేడ్కఁగంఠముననమ్మణిఁదాల్చి - వేడ్కన్ = కుతూహలముతో; ఆ = ఆ యొక్క; మణిన్ = రత్నమును; తాల్చి = ధరించి; ప్రసేనుఁడొక్కనాఁడడవికి - ప్రసేనుడు = ప్రసేనుడు {ప్రసేనుడు -సత్రాజిత్తుతమ్ముడు}; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; అడవి = అరణ్యమున; కిన్ = కు; ఘోరవన్యమృగయారతినేగిన - ఘోర = భయంకరమైన; వన్య = అడవి; మృగయా = జంతువులవేటయందు; ఆరతిన్ = ఆసక్తిచేత; ఏగినన్ = వెళ్ళగా; వానిఁజంపి - వానిన్ = అతనిని; చంపి = సంహరించి; పైఁబడి - పైన్ = మీద; పడి = పడి; మణిఁగొంచునొక్క - మణిన్ = రత్నమును; కొంచున్ = తీసుకొని; ఒక్క = ఒకానొక; హరి = సింహము; పాఱఁగ - పాఱగన్ = పారిపోగా; దాని - దానిన్ = దానిని; వధించి

= చంపి; డాసి = సమీపించి; యేర్పడఁగనె - ఏర్పడగన్ = ప్రకాశముగా; జాంబవంతుఁడు - జాంబవంతుడు = జాంబవంతుడు; ప్రభాత్తదిగంతమునా - ప్రభా = కాంతులచేత; ఆత్త = పొందబడిన; దిక్ = దిక్కుల; అంతమున్ = కొనలవరకు కలదానిని; ఆ = ఆ ప్రసిద్ధమైన; శమంతమున్ - శమంతకమున్ = శమంతకమణిని.

10.2-56-క.| కని = చూసి; జాంబవంతుఁడా - జాంబవంతుడు = జాంబవంతుడు; ఆ = ఆ యొక్క; మణిఁగొనిపోయి - మణిన్ = రత్నమును; కొనిపోయి = తీసుకుపోయి; సమీపశైలగుహఁజొచ్చి - సమీప = దగ్గరలోని; శైల = కొండ; గుహన్ = గుహను; చొచ్చి = ప్రవేశించి; ముదంబునఁదన - ముదంబునన్ = ప్రీతితో; తన = తన యొక్క; కూరిమిసుతునకు - కూరిమి = ఇష్ట; సుతున్ = కుమారుని; కున్ = కి; ఘనకేళీకందుకంబుగాఁజేసె - ఘన = గొప్ప; కేళీ = ఆడుకొనెడు; కందుకంబు = బంతి; కాన్ = అగునట్లు; చేసి = చేసెను; నృపా = రాజా.

10.2-57-వ.| అంత - అంతన్ = అంతట; సత్రాజితుండు = సత్రాజిత్తు; తన = తన యొక్క; సహోదరుండైన - సహోదరుండు = తోడబుట్టినవాడు; ఐన = అయిన; ప్రసేనునింగానక - ప్రసేనునిన్ = ప్రసేనుడిని; కానక = కనుగొనలేక; దుఃఖించుచు - దుఃఖించుచున్ = దుఃఖిస్తూ.

10.2-58-మ.| మణి - మణిన్ = రత్నమును; కంఠంబునఁదాల్చి - కంఠంబునన్ = మెడలో; తాల్చి = ధరించి; నేఁడడవిలో - నేడు = ఇవేళ; అడవి = అరణ్యము; లోన్ = లోపల; మామఁడు - మామవాడు = మామవాడు; వర్తింపఁగా - వర్తింపగాన్ = తిరుగుచుండగా; మణికై - మణి = రత్నము; కై = కోసము; పట్టి = పట్టుకొని; వధించినాఁడు - వధించినాడు = చంపెను; హరికిన్ - హరి = కృష్ణుని; కిన్ = కి; మరాద్య - మర్యాద = క్రమపద్ధతి; లేదంచు - లేదు = లేదు; అంచున్ = అని; దూషణముంజేయఁగ - దూషణమున్ = దూషించుట; చేయగ = చేయుటతో; వానిదూషణముఁగంసధ్వంసి - వానిన్ = అతని; దూషణమున్ = దూరుటను; కంసధ్వంసి = కృష్ణుడు {కంసధ్వంసి - కంసుని చంపినవాడు, కృష్ణుడు}; యాలించి - ఆలించి = విని; యే - ఏ = ఏ; వ్రణమున్ = దోషము, తప్పు; నా = నా; యెడ - ఎడన్ = అందు; లేదు = లేదు; నిందగలిగెన్ - నింద = అపవాదు, అపదూరు; కలిగెన్ = కలిగినది; వారించుటే - వారించుట = తొలగించుకొనుట; ఏ = ఏ; రీతియో = విధమునగునో.

10.2-59-వ.| అని = అని; వితర్కించి = ఆలోచించుకొని.

10.2-60-మ.| తనవారెల్లఁబ్రసేనుజాడఁదెలుపందర్కించుచున్ - తన = తనకు; వారు = కావలసినవారు; ఎల్లన్ = అందరు; ప్రసేను = ప్రసేనుని; జాడ = ఆనవాళ్ళు {జాడ - పోయిన దారి చూపు చిహ్నములు, ఆనవాళ్ళు}; తెలుపన్ = తెలియజేయగా; తర్కించుచు = విచారించుచు; వచ్చి = వచ్చి; తద్వనవీథింగనె - తత్ = ఆ యొక్క; వన = అడివి; వీథిన్ = దారి వెంట; కనెన్ = చూసెను; నేలఁగూలిన - నేలన్ = నేలమీద; కూలిన = పడిపోయిన; మహాశ్వంబుంబ్రసేనుంబ్రసేనుని - మహా = గొప్ప; అశ్వంబున్ = గుర్రమును; ప్రసేనున్ = ప్రసేనుని; ప్రసేనునిన్ = ప్రసేనుని; హింసించినసింహమున్ - హింసించిన =

చంపిన; సింహమున్ = సింహమును; మృగపతిన్ = సింహమును {మృగపతి - జంతువులకు రాజు వంటిది, సింహము}; నొప్పించిఖండించియేఁగిన - నొప్పించి = దెబ్బదీసి; ఖండించి = చంపి; ఏగిన = వెళ్ళిన; భల్లూకము - భల్లూకమున్ = ఎలుగుబంటిని; సొచ్చియున్న - చొచ్చి యున్న = ప్రవేశించిన; గుహయుంగృష్ణుండు - గుహయున్ = గుహను; కృష్ణుండు = కృష్ణుడు; రోచిష్ణుఁడై - రోచిష్ణుడు = ప్రకాశించు స్వభావము గలవాడు; ఐ = అయ్యి; అని = అని.

10.2-61-వ.| కని = చూసి; తనవెంట - తన = అతని; వెంటన్ = కూడా; వచ్చిన = వచ్చినట్టి; ప్రజలనెల్ల - ప్రజలన్ = జనులను; ఎల్లన్ = అందరిని; గుహాముఖంబున - గుహ = గుహ యొక్క; ముఖంబునన్ = ప్రవేశము వద్ద; విడిచి = వదలిలేసి; సాహసంబున - సాహసంబునన్ = తెగువతో; మహానుభావుండైన - మహానుభావుండు = గొప్పమహిమాన్వితుడు; ఐన = అయిన; హరి = కృష్ణుడు; నిరంతర = ఎడములేకుండా; నిబిడాంధకార - నిబిడ = దట్టమైన; అంధకార = చీకటి అనెడి; బంధురంబయి - బంధురంబు = మడ్డిపట్టినది; అయి = ఐ; భయంకరంబై - భయంకరంబు = భీతిగొల్పుచున్నది; ఐ = అయ్యి; విశాలంబయిన - విశాలంబు = పెద్దది, విరివిగలది; అయిన = అగు; గుహాంతరాళంబు - గుహ = గుహ యొక్క; అంతరాళంబున్ = లోపలి ప్రదేశమును; సొచ్చి - చొచ్చి = ప్రవేశించి; చని = వెళ్ళి; యక్కడనొక్క - అక్కడన్ = అక్కడ; బాలునకెదురు - బాలున్ = ఒక పిల్లవాని; కిన్ = కి; ఎదురన్ = ఎదురుగా; దర్శనీయ = చూడదగిన; కేళీకందుకంబుగా - కేళీ = వినోదపు; కందుకంబుగా = బంతిగా; ప్రేలంగట్టఁబడిన - ప్రేలన్ = వేలాడ; కట్టబడిన్ = కట్టినట్టి; యమ్మణి - ఆ = ఆ; మణి = రత్నములలో; శ్రేష్ఠంబుఁగని - శ్రేష్ఠంబున్ = ఉత్తమమైనదానిని; కని = చూసి; హరింప = అపహరింపవలెనని; నిశ్చయించి = నిర్ణయించుకొని;

10.2-62-క.| మెల్లన - మెల్లనన్ = మెల్లిగ; పదములిడుచు - పదములు = అడుగులు; ఇడుచు = పెడుతు; యదువల్లభుఁడా - యదువల్లభుడు = కృష్ణుడు {యదువల్లభుడు - యాదవ వంశపు ప్రభువు, కృష్ణుడు}; ఆ = ఆ యొక్క; శిశువుకడకు - శిశువు = చంటిపిల్లవాని; కడ = వద్ద; కున్ = కు; వచ్చిన - వచ్చినన్ = రాగా; గుండెల్‌జల్లనఁగఁజూచి - గుండెలుజల్లనగన్ = ఉలిక్కిపడి; చూచి = చూసి; కంపము = వణుకు; మొల్లంబుగ = పెరిగిపోగా; దానిదాది - దాని = ఆ శిశువు యొక్క; దాది = ఆయా; మొఱపెట్టె - మొఱపెట్టి = మొర్రోయని అరచెను; నృపా = రాజా.

10.2-63-వ.| అంతనా - అంతన్ = అప్పుడు; ఆ = ఆ; ధ్వని - ధ్వనిన్ = శబ్దమును; విని = విని; బలవంతుండైన - బలవంతుండు = మిక్కిలి బలము కలవాడు; ఐన = అగు; జాంబవంతుఁడు - జాంబవంతుడు = జాంబవంతుడు; వచ్చి = వచ్చి; తన = తన యొక్క; స్వామి = ఏలిక, ప్రభువు; యని - అని = అని; కృష్ణునెఱుంగక - కృష్ణున్ = కృష్ణుని; ఎఱుంగక = తెలిసికొనలేక; ప్రాకృత = సామాన్య; పురుషుండని - పురుషుండు = మానవుడు; అని = అని; తలంచి = భావించి, ఎంచి; కృష్ణునితో - కృష్ణుని = కృష్ణుని; తోన్ = తోటి; రణంబుచేసెనందు - రణంబున్ = యుద్ధము; చేసెన్ = చేసెను; అందు = ఆ సమయములో.

10.2-64-క.| **పలలమునకుఁబోరెడు** - పలలము = మాంసము; కున్ = కొఱకు; పోరెడు = పోరాటముచేసెడి; డేగల = డేగల; **క్రియ** - క్రియన్ = వలె; **శస్త్రములఁదరులఁగరముల** - శస్త్రములన్ = కత్తులతోటి; తరులన్ = చెట్లతోటి; కరములన్ = చేతులతోటి; **విజయేచ్ఛలనిరువదియెనిమిది** - విజయ = గెలువవలెననెడి; ఇచ్ఛలన్ = కోరికలతో; ఇరువదిఎనిమిది = ఇరవైఎనిమిది (28); **దినములు** - దినములున్ = రోజులపాటు; **పోరిరి** - పోరిరి = యుద్ధము చేసిరి; **నగచరేంద్రముఖ్యుఁడు** - నగచరేంద్రముఖ్యుడు = జాంబవంతుడు {నగచరేంద్రముఖ్యుడు - నగచర (కొండల మీద తిరిగెడిది, భల్లూకము)లలో ఇంద్ర (శ్రేష్ఠులలో) ముఖ్యమైనవాడు, జాంబవంతుడు}; హరియున్ = కృష్ణుడు.

10.2-65-క.| **అడిదములుఁదరులు** - అడిదములున్ = కత్తులు; తరులున్ = చెట్లు; **విఱిగిన** - విఱిగినన్ = విరిగిపోగా; **బెడిదములగు** - బెడిదములు = కఠినములు; అగు = ఐన; **మగతనములుబిఱుతివక** - మగతనములున్ = శూరత్వములు; పిఱుతివక = వెనుదీయక; **వడింబిడుగుల** - వడిన్ = వేగముగా; పిడుగుల = పిడుగుల; **వడువునఁబడియెడి** - వడుపునన్ = వలె; పడియెడి = పడుతున్నట్టి; **పిడికిటిపోటులనుగలన** - పిడికిటి = పిడికిళ్ళతో; పోటులన్ = కొట్టుటలచేత; కలనన్ = యుద్ధములో; **బెరసిరిరువురున్** - బెరసిరి = ముంచిరి; ఇరువురున్ = ఇద్దరు (2).

10.2-66-శా.| **స్ఫష్టాహంకృతులుల్లసిల్ల** - స్ఫష్టా = బాగుగా తెలియబడుచున్న; అహంకృతులున్ = అహంకారములు; ఉల్లసిల్ల = ప్రకాశింపగా; హరియున్ = కృష్ణుడు; **భల్లూకలోకేశుఁడున్** - భల్లూకలోకేశుడున్ = జాంబవంతుడు {భల్లూకలోకేశుడు - ఎలుగు బంట్లలోకమున ప్రభువు, జాంబవంతుడు}; **ముష్టాముష్టినహర్నిశంబు** - ముష్టాముష్టిన్ = పిడికిటి గుద్దులతో {ముష్టాముష్టి - పరస్పరము గుద్దులతో చేయు యుద్ధము }; అహర్నిశంబున్ = అహోరాత్రులు; **జయసమ్మోహంబునంబోరుచోఁబుష్టింబాసి** - జయ = గెలువవలెననెడి; సమ్మోహంబునన్ = కోరికలతో; పోరుచోన్ = యుద్ధము చేస్తుండగా; పుష్టిన్ = బలము; పాసి = తొలగి; ముకుంద = కృష్ణుని; **ముష్టిహతులంబూర్ణశ్రమోపేతుఁడై** - ముష్టి = పిడికిటి; హతులన్ = గుద్దులచేత; పూర్ణ = పూర్తిగా; శ్రమ = అలసటతో; ఉపేతుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **పిష్టాంగోరు** - ష్టిష్టా = పిండిపిండిచేయబడిన; అంగ = అవయవములు కల; ఉరు = పెద్దదయిన; **శరీరుఁడై** - శరీరుడు = దేహము కలవాడు ; ఐ = అయ్యి; **యతఁడుదా** - అతడు = అతను; తాన్ = తను; **భీతాత్ముఁడై** - భీత = భయపడిన; ఆత్ముడు = మనసు కలవాడు; ఐ = అయ్యి; **యిట్లనున్** - ఇట్లు = ఈ విధముగ; అనున్ = పలికెను.

10.2-67-వ.| దేవా = స్వామీ {దేవుడు - దివయంతి దేవా, స్వయంప్రకాశుడు}; **నిన్నుఁబురాణపురుషునధీశ్వరు** - నిన్నున్ = నిన్ను; పురాణపురుషున్ = కృష్ణుని {పురాణపురుషుడు - సృష్టికి పూర్వమునుండి ఉన్నపురుషుడు (కారణభూతుడు), విష్ణువు}; అధీశ్వరున్ = కృష్ణుని {అధీశ్వరుడు - సర్వోన్నత ఈశ్వరుడు, విష్ణువు}; **విష్ణుంబ్రభవిష్ణునెఱుంగుదు** - విష్ణున్ = కృష్ణుని {విష్ణువు - సృష్టికి అంతర్బహిః వ్యాప్తించెడి శీలము కలవాడు , విష్ణువు}; ప్రభవిష్ణున్ = కృష్ణుని {ప్రభవిష్ణువు - సర్వమును ప్రభవించు (సృజియించుట) శీలము కలవాడు, విష్ణువు}; ఎఱుంగుదు = తెలిసి ఉంటిని; **సర్వభూతంబులకుంబ్రాణ** - సర్వ = సకల; భూతంబుల = ప్రాణుల; కున్ = కు; ప్రాణ = ప్రాణము; ప్రతాప = ప్రతాపము; ధైర్య = ధైర్యము; బలంబులు = బలములు; నీవ = నీవే; **విశ్వంబునకు** - విశ్వంబున్ = జగత్తున; కున్ = కు; **సర్గస్థితిలయంబులెవ్వరాచరింతురు** - సర్గ =

సృష్టించుట; స్థితి = రక్షించుట; లయంబులు = నాశముచేయుటలు; ఎవ్వరు = ఎవరు; ఆచరింతురు = చేయుదురో (బ్రహ్మవిష్ణుమహేశ్వరులు); **వారికి** - వారి = వారల; కిన్ = కు; సర్గ = సృష్టించుట; **స్థితిలయంబులఁజేయునీశ్వరుండవు** - స్థితి = స్థితి; లయంబులన్ = లయములను; చేయున్ = చేసెడి; ఈశ్వరుండవు = సర్వనియామకుడవు; నీవ = నీవే; **యాత్మవు** - ఆత్మవున్ = పరబ్రహ్మవు; నీవ = నీవే; **యని** - అని = అని; మఱియును = ఇంకను.

10.2-68-సీ.| **బాణాగ్నినెవ్వఁడు** - బాణ = బాణములనెడి; అగ్నిన్ = అగ్నిని; ఎవ్వడు = ఎవరైతే; పఱపి = ప్రయోగించి; **పయోరాశినింకించి** - పయోరాశిన్ = సముద్రమును; ఇంకించి = ఆవిరిచేసి; బంధించి = కట్ట (వంతెన) కట్టి; **యేపుమాపెఁబరఁగనెవ్వఁడు** - ఏపు = గర్వము; మాపెన్ = పోగొట్టెనో; పరగన్ = ప్రసిద్ధముగ; ఎవ్వడు = ఎవరు; ప్రతాప = ప్రతాపము అనెడి; **ప్రభారాశిచే** - ప్రభా = కాంతి; రాశి = సమూహముల; చేన్ = చేత; **దానవ గర్వాంధతమసమడఁచెఁగంజాతములుద్రెంచు** - దానవ = రాక్షసుల; గర్వ = గర్వము అనెడి; అంధ = గుడ్డి; తమసమున్ = చీకటిని; అడచెన్ = అణచివేసెనో; కంజాతములున్ = పద్మములను {కంజాతము - కం (నీటిలో) జాతము (పుట్టినది), పద్మము}; త్రెంచు = పెరకునట్టి; **కరిభంగినెవ్వఁడు** - కరి = ఏనుగు; భంగిన్ = వలె; ఎవ్వడు = ఎవరు; దశకంఠు = రావణాసురుని {దశకంఠుడు - పది తలలు కలవాడు, రావణుడు}; **కంఠబృందములుద్రుంచె నాచంద్రసూర్యమ్ము** - కంఠ = కంఠముల; బృందములున్ = సమూహమును; త్రుంచెన్ = తెమచివేసెనో; ఆచంద్రసూర్యము = ఎప్పటికి ఉండునది {ఆచంద్రసూర్యము - సూర్య చంద్రులున్నంత వరకు ఉండునది , ఎప్పటికి ఉండునది }; ఐ = అయ్యి; **యమరు** - అమరు = ఒప్పునట్టి; **లంకారాజ్యమునకునెవ్వఁడు** - లంకా = లంక అందు; రాజ్యమున్ = రాజ్యమునేలు అధికారము; కున్ = కు; ఎవ్వడు = ఎవరు; విభీషణుని = విభీషణుని; **నిలిపె** - నిలిపెన్ = ఏర్పరచెనో.

10.2-68.1-తే.| **నన్నునేలిన** - నన్నున్ = నన్ను; ఏలిన = పాలించిన; **లోకాధినాథుఁడెవ్వఁడంచితోదార** - లోక = సకల లోకములకు; అధినాథుడు = ఉన్నతమైన ప్రభువు; ఎవ్వడు = ఎవరో; అంచిత = చక్కటి; ఉదార = గొప్పగా ఇచ్చెడి; **కరుణారసాబ్ధి** - కరుణారస = దయ అనెడి ; అబ్ధిన్ = సముద్రము వంటివాడు; **యెవ్వఁడాతఁడవు** - ఎవ్వడు = ఎవరో; ఆతడవు = అతడవు; నీవ = నీవే; కావె = కదా, అవును; మహాత్మ = మహిమాన్వితుడా; **నేఁడు** - నేడు = ఇవాళ; మాఱుపడి = పొరబడి; **యెగ్గు** - ఎగ్గు = తప్పు; **సేసితి** - చేసితిన్ = చేసితిని; మఱవవలయు = మరచిపొమ్ము.

10.2-69-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **పరమభక్తుండయిన** - పరమ = అత్యుత్తమమైన; భక్తుండు = భక్తుడు; అయిన = అగు; **జాంబవంతుండు** - జాంబవంతుడు = జాంబవంతుడు; **వినుతించిననతని** - వినుతించిన = స్తుతించగా; అతని = అతని; **శరీరనిగ్రహనివారణంబుగా** - శరీర = దైహిక; నిగ్రహ = శ్రమము; నివారణంబు = తొలగించుటకై; **భక్తవత్సలుండైన** - భక్త = భక్తుల యెడ; వత్సలుండు = వాత్సల్యము కలవాడు; ఐన = అయిన; **హరిదనకరంబుననతని** - హరి = కృష్ణుడు; తన = తన యొక్క; కరంబునన్ = చేతితో; అతని = అతని; **మేను** - మేనున్ = శరీరము; నిమిరి = మెల్లగారాసి; **గంభీరభాషణంబులనిట్లనియె** - గంభీర = గంభీరమైన; భాషణంబులన్ = పలుకులతో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-70-క.| ఈ = ఈ యొక్క; మణి = రత్నము; **మాచేఁబడెనని** - మా = మా యొక్క; చేబడెను = చేత గ్రహింపబడెను; అని = అని; **తామసులొనరించు** - తామసులు = అజ్ఞానులు; ఒనరించు = చేసెడి; **నిందదప్పెడుకొఱకై** - నిందన్ = నిందను; తప్పెడు = తొలగించుట; కొఱకై = కోసము; నీ = నీ యొక్క; **మందిరమగు** - మందిరము = నివాసము; అగు = ఐన; **బిలమునకేమరుదెంచితిమి** - బిలమున్ = గుహ; కున్ = కు; ఏము = మేము; అరుదెంచితిమి = వచ్చితిమి; **భల్లుకేశ్వర** - భల్లూకేశ్వర = జాంబవంతుడా {భల్లూకేశ్వరుడు - భల్లూకముల (ఎలుగుబంట్ల)కు ప్రభువు, జాంబవంతుడు}; వింటే = వినుము.

10.2-71-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; సంతసించి = సంతోషించి; **జాంబవంతుఁడు** - జాంబవంతుడు = జాంబవంతుడు; **మణియునుందన** - మణియునున్ = శమంతకమణిని; తన = తన; **కూఁతు** - కూతున్ = కుమార్తెను; జాంబవతి = జాంబవతి; **యను** - అనున్ = అనెడి; **కన్యకామణియునుందెచ్చి** - కన్యకా = కన్యలలో; మణియునున్ = ఉత్తమురాలిని; తెచ్చి = తీసుకొచ్చి; **హరికింగానికఁగా** - హరి = కృష్ణుని; కిన్ = కి; కానిక = బహుమతి; కాన్ = అగునట్లు; **సమర్పించెనటమున్న** - సమర్పించెన్ = ఇచ్చెను; అట = అంతకు; మున్న = పూర్వము; **హరివెంట** - హరి = కృష్ణుని; వెంటన్ = కూడా; **వచ్చిన** - వచ్చినన్ = వచ్చినట్టి; వారలు = జనులు; బిలంబు = గుహ; **వాకిటంబండ్రెండు** - వాకిటన్ = గుమ్మంముందు; పండ్రెండు = పన్నెండు; **దినంబులు** - దినంబులున్ = రోజులపాటు; **హరిరాకకెదురుచూచి** - హరి = కృష్ణుని; రాక = వచ్చుట; కిన్ = కు; ఎదురుచూచి = ప్రతీక్షించి; వేసరి = విసిగిపోయి; వగచి = దుఃఖించి; **పురంబునకుంజనిరంత** - పురంబున్ = నగరమున; కున్ = కు; చనిరి = వెళ్ళిపోయిరి; అంతన్ = అంతట; **దేవకీవసుదేవులును** - దేవకీ = దేవకీదేవి; వసుదేవులును = వసుదేవుడులు; **రుక్మిణియును** - రుక్మిణియునున్ = రుక్మిణీదేవి; మిత్ర = హితులు; బంధు = బంధువులు; **జ్ఞాతి** - జ్ఞాతి = జ్ఞాతులు; **జనులును** - జనులున్ = ప్రజలు; **గుహ** - గుహన్ = బిలమునెందు; **సొచ్చి** - చొచ్చి = ప్రవేశించి; కృష్ణుండు = కృష్ణుడు; రాక = తిరిగిరాలేక; **చిక్కెనని** - చిక్కెను = చిక్కుబడిపోయెను; అని = అని; శోకించి = దుఃఖించి.

10.2-72-క.| **దుర్గమమగు** - దుర్గమము = చొరరానిది; అగు = ఐన; **బిలమున** - బిలమునన్ = గుహ నుండి; హరి = కృష్ణుడు; **నిర్గతుఁడై** - నిర్గతుడు = వెలుపలుకొచ్చినవాడు; ఐ = అయ్యి; **చేరవలయు** - చేరవలయున్ = రావలెను; **నేఁడని** - నేడు = ఇవాళ; అని = అని; పౌరుల్ = ప్రజలు; **వర్గములై** - వర్గములు = గుంపులు కట్టినవారు; ఐ = అయ్యి; సేవించిరి = పూజించిరి; **దుర్గంగృతకుశలమార్గదోషితభర్గన్** - దుర్గన్ = దుర్గాదేవిని; కృత = ఏర్పరచబడిన; కుశల = క్షేమకరమైన; మార్గన్ = దారినిచ్చునామె; తోషిత = సంతోషింపజేయబడిన; భర్గన్ = శివుడు కలామెను.

10.2-73-క.| **డోలాయితమానసులై** - డోలాయిత = ఊగిసలాడుతున్న; మానసలు = మనస్సులుకలవారు; ఐ = అయ్యి; **జాలింబడి** - జాలిన్ = విచారమును; పడి = పొంది; **జనులుగొలువఁజండిక** - జనులున్ = పౌరులు; కొలువన్ = పూజించగా; చండిక = దుర్గాదేవి {చండిక - చండుడను దనుజుని సంహరించిన దేవి, పార్వతి శరీరమునుండి పుట్టిన దేవి, దుర్గ}; పలికెన్ = పలికెను; **బాలామణితో** - బాలా = కన్యకలలో; మణి = ఉత్తమురాలు; తోన్ = తోటి; **మణితో** - మణి = శమంతకమణి; తోన్ =

తోటి; **హేలాగతి** - హేలా = ఒయ్యారపు; గతిన్ = గమనముతో; **వచ్చునంబుజేక్షణుఁడనుచున్** - వచ్చున్ = వస్తాడు; అంబుజాక్షుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; అనుచున్ = అని.

10.2-74-క.| యత్నము = తలపెట్టినపని; **సఫలంబయిన** - సఫలంబు = నెరవేరినది; అయినన్ = కాగా; సపత్న = శత్రువుల {సపత్నులు - భూమికి పత్నులు (భర్తలు) కనుక తోటి (శత్రు) రాజులు సపత్నులు }; **సమూహములు** - సమూహములున్ = మూకలు; **బెగడఁబద్మాక్షుండా** - బెగడన్ = బెదిరిపోవునట్లు; పద్మాక్షుండు = కృష్ణుడు; ఆ = ఆ ప్రసిద్ధమైన; **రత్నముతోఁగన్యాజన** - రత్నము = మణి; తోన్ = తోటి; కన్యా = స్త్రీలు; జన = అందరిలోను; **రత్నముతోఁబురికివచ్చె** - రత్నము = ఉత్తమురాలు; తోన్ = తోటి; పురి = నగరమున; కిన్ = కు; వచ్చెన్ = చేరెను; **రయముననంతన్** - రయమునన్ = వేగముగా; అంతన్ = అంతట.

10.2-75-క.| **మృతుఁడైనవాఁడు** - మృతుడు = మరణించినవాడు; ఐన = గాఐనట్టి; వాడు = వాడు; **పునరాగతుఁడైన** - పునః = మరల; ఆగతుడు = వచ్చినవాడు; ఐన = అయిన; **క్రియందలంచి** - క్రియన్ = వలె; తలంచి = ఎంచి, భావించి; **కన్యామణి** - కన్యా = స్త్రీతోను; మణిన్ = శమంతకమణితోను; **సంయుతుఁడై** - సంయుతుడు = కూడినయున్నవాడు; ఐ = అయ్యి; వచ్చిన = వచ్చినట్టి; **హరిఁగని** - హరిన్ = కృష్ణుని; కని = చూసి; **వితతోత్సవ** - వితత = విస్తారమైన; ఉత్సవ = వేడుకల; **కౌతుకముల** - కౌతుకములు = కుతూహలములతో; వెలసిరి = ప్రకాశించిరి; పౌరుల్ = ప్రజలు.

10.2-76-వ.| ఇట్లు = ఈ విధముగ; **హరిదన** - హరి = కృష్ణుడు; తన = తన యొక్క; **పరాక్రమంబున** - పరాక్రమంబునన్ = పరాక్రమముతో; **జాంబవతీదేవింబరిగ్రహించి** - జాంబవతీదేవిన్ = జాంబవతీదేవిని; పరిగ్రహించి = చేపట్టి; **రాజ** - రాజు = రాజు (ఉగ్రసేనుని); **సభకు** - సభ = కొలువున; కున్ = కు; **సత్రాజిత్తుంబిలిపించి** - సత్రాజిత్తున్ = సత్రాజిత్తుని; పిలిపించి = రప్పించి; **తద్వృత్తాంతంబంతయునెఱిగించి** - తత్ = ఆ యొక్క ; వృత్తాంతంబు = జరిగిన కథను; అంతయున్ = సమస్తమును; ఎఱిగించి = తెలిపి; **సత్రాజిత్తునకు** - సత్రాజిత్తున్ = సత్రాజిత్తుని; కున్ = కి; **మణినిచ్చెనతండును** - మణిన్ = రత్నమును; ఇచ్చెన్ = ఇచ్చివేసెను; అతండును = అతను కూడ; **సిగ్గుపడిమణింబుచ్చుకొని** - సిగ్గుపడి = సిగ్గుపడి; మణిన్ = రత్నమును; పుచ్చుకొని = తీసుకొని; **పశ్చాత్తాపంబునొందుచు** - పశ్చాత్తాపంబున్ = జరిగిదానికిబాధ; ఒందుచున్ = పొందుతు; **బలవద్విరోధంబునకు** - బలవత్ = బలవంతునితో; విరోధంబున్ = శత్రుత్వమున; కున్ = కు; **వెఱచుచునింటికిఁజని** - వెఱచుచు = బెదురుతు; ఇల్లు = నివాసమున; కిన్ = కి; చని = వెళ్ళి;

10.2-77-క.| పాపాత్ముల = పాపబుద్ధికలవారి; **పాపములంబాపంగానోపునట్టి** - పాపములన్ = పాపములను; పాపంగాన్ = పోగొట్టుటకు; ఓపున్ = సామర్థ్యముకలిగిన; అట్టి = అటువమటి; **పద్మాక్షునిపైఁబాపముగలదని** - పద్మాక్షుని = కృష్ణుని; పైన్ = మీద; పాపమున్ = తప్పు; కలదు = ఉన్నది; అని = అని; నొడివిన = చెప్పిన; పాపాత్ముని = పాపాత్ముని; **పాపమునకుఁబారముగలదే** - పాపమున్ = పాపమున; కున్ = కు; పారము = అంతు; కలదే = ఉన్నదా, లేదు.

10.2-78-మ.| మితభాషిత్వము - మిత = తగినంతవరకుమాత్రమే; భాషిత్వమున్ = మాటలాడు స్వభావము; మాని = వదలిపెట్టి; యేల - ఏలన్ = ఎందుకు; హరిపై - హరి = కృష్ణుని; పైన్ = మీద; మిథ్యాభియోగంబు = లేనినింద, నీలాపనింద; సేసితిఁబాపాత్ముఁడనర్థలోభుఁడను - చేసితిన్ = చేసాను; పాపాత్ముడన్ = పాపిని; అర్థ = ధనమునందు; లోభుడను = అత్యాశ కలవాడిని; దుశ్చిత్తుండ - దుః = చెడ్డ; చిత్తుండను = ఆలోచనలు కలవాడిని; మత్తుండ = ఒళ్ళుతెలియని గర్విష్ఠిని; దుర్మతినీ - దుర్మతిన్ = చెడ్డబుద్ధి కలవాడిని; ఈ = ఇట్టి; దేహముఁగాల్పనే - దేహమున్ = పుట్టుక; కాల్పనే = తగులబెట్టుటకా; దురితమే - దురితము = పాపము; ఏ = ఏ; మార్గంబునం బాయునే - మార్గంబునన్ = విధముగా; పాయునే = తొలగును; ఏ = ఏ; గతిఁగంసారి - గతిన్ = విధముగా; కంసారి = కృష్ణుడు {కంసారి - కంసునిశత్రువు, కృష్ణ}; ప్రసన్నుఁడై - ప్రసన్నుడు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; మనుచు - మనుచున్ = పాలించును; నన్గారుణ్య - నన్ = నన్ను; కారుణ్య = దయగల; భావంబునన్ = తలపుతోటి.

10.2-79-ఆ.| మణినిగూఁతునిచ్చి - మణిన్ = శమంతకమణిని; కూతున్ = పుత్రికను; ఇచ్చి = సమర్పించి; మాధవుపదములు - మాధవు = కృష్ణుని {మాధవుడు - మాధవి (లక్ష్మీదేవి) భర్త , విష్ణువు}; పదములు = కాళ్ళు; పట్టుకొంటినేని - పట్టుకొంటినేన్ = పట్టుకొంటే; బ్రదుకుగలదు - బ్రదుకు = జీవనము; కలదు = ఉండును; సంతసించునతఁడు - సంతసించున్ = సంతోషించును; అతడున్ = అతను; సదుపాయమగునిది - సత్ = మంచి; ఉపాయము = ఉపాయము; అగు = ఔను; ఇది = ఇది; సత్యమితరవృత్తిఁజక్కఁబడదు - సత్యము = నిజానికి; ఇతర = మరొక; వృత్తిన్ = విధముతో; చక్కబడదు = సరికాదు.

10.2-80-మ.| అని = అని; యిబ్భంగి - ఈ = ఈ; భంగిన్ = విధముగా; బహుప్రకారములనేకాంతస్థుఁడై - బహు = అనేక; ప్రకారములన్ = విధములుగా; ఏకాంతస్థుడు = ఒంటరిగా ఉన్నవాడు; ఐ = అయ్యి; యింటిలోఁదన - ఇంటి = గృహము; లోన్ = లోపల; తన = తన యొక్క; బుద్ధిం బరికించి - బుద్ధిన్ = బుద్ధితో; పరికించి = విచారించి; నీతిగని - నీతిన్ = న్యాయవర్తనను; కని = తెలిసికొని; సత్రాజిత్తు = సత్రాజిత్తు; సంప్రాప్త = పొందిన; శోభనుఁడై - శోభనుడు = శోభకలవాడు; ఐ = అయ్యి; యిచ్చె - ఇచ్చెన్ = ఇచ్చెను; విపత్పయోధితరికిన్ - విపత్పయోధితరి = కృష్ణుని {విపత్పయోధితరి - విపత్తు (ఆపదలనెడి) పయోధి (సముద్రమును) తరి (దాటించువాడు) , విష్ణువు}; కిన్ = కి; భామామనోహారికిన్ - భామామనోహారి = కృష్ణుని {భామామనోహారి - భామా (స్త్రీల) మనః (మనస్సులను) హారి (హరించువాడు), కృష్ణుడు}; కిన్ = కి; దనుజాధీశవిదారికిన్ - దనుజాధీశవిదారి = కృష్ణుని {దనుజాధీశవిదారి - దనుజా (రాక్షస) అధీశ (రాజులను) విదారి (చంపువాడు), విష్ణువు}; కిన్ = కి; హరికిఁగాంతారత్నమున్ - హరి = కృష్ణుని; కిన్ = కి; కాంతా = యువతులలో; రత్నమున్ = శ్రేష్ఠురాలిని; రత్నమున్ = మణిని.

10.2-81-ఉ.| తామరసాక్షుఁడచ్యుతుఁడుదారయశోనిధి - తారమసాక్షుడు = కృష్ణుడు {తారమసాక్షుడు - కమలముల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; అచ్యుతుడు = కృష్ణుడు {అచ్యుతుడు - చ్యుతము (నాశము) లేనివాడు, విష్ణువు}; ఉదారయశోనిధి = కృష్ణుడు {ఉదారయశోనిధి - ఉదార (అధికమైన) యశః (కీర్తి)కి నిధి సముద్రము వంటివాడు , విష్ణువు};

పెండ్లియాడె = వివాహమాయెను; నానా = అనేకులైన; **మనుజేంద్రనందితగుణస్థితిలక్షణ** - మనుజేంద్ర = రాజులచే; మందిత = సుగుణముల యొక్క; స్థితి = స్థిరముగానుండు; లక్షణన్ = లక్షణములు కలామెను; **సత్యభామనుద్దామపతివ్రతాత్వ** - సత్యభామను = సత్యభామను; ఉద్దామ = ఘనమైన; పతివ్రతాత్వ = పాతివ్రత్యమనెడి; **నయధర్మవిచక్షణతా** - నయ = నీతి తోటి; ధర్మ = ధర్మమునందు; విచక్షణ = విచక్షణ; దయా = దయను; **యశఃకామను** - యశః = కీర్తిని; కామను = కోరునామెను; సత్యభామను = సత్యభామను; **ముఖద్యుతినిర్జితసోమనయ్యెడన్** - ముఖ = మోము యొక్క ; ద్యుతి = కాంతిచేత; నిర్జిత = ఓడింపబడిన; సోమన్ = చంద్రుడు కలామెను; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు.

10.2-82-క.| **మణి** - మణిన్ = రత్నమును; **యిచ్చినాఁడు** - ఇచ్చినాడు = ఇచ్చాడు; వాసరమణి = సూర్యుడు {వాసరమణి - వాసర (దినమునకు) మణి, సూర్యుడు}; **నీకును** - నీ = నీ; కును = కు; **మాకుఁగలవు** - మా = మా; కున్ = కు; కలవు = ఉన్నాయి; మణులు = రత్నాలు; **కుమారీమణి** - కుమారీ = కన్యకా; మణి = ఉత్తమురాలు; **చాలునంచుఁగృష్ణుఁడు** - చాలున్ = చాలును; అంచున్ = అని; కృష్ణుడు = కృష్ణుడు; **మణి** - మణిన్ = రత్నమును; **సత్రాజిత్తునకు** - సత్రాజిత్తున్ = సత్రాజిత్తున; కున్ = కు; **మరలఁగనిచ్చెన్** - మరల = తిరిగి; ఇచ్చెన్ = ఇచ్చివేసెను.

10.2-83-వ.| **అంతనక్కడఁగుంతీసహితులయిన** - అంతన్ = పిమ్మట; అక్కడ = అక్కడ (హస్తినలో); కుంతీ = కుంతీదేవితో; సహితులు = కూడినవారు; అయిన = అగు; పాండవులు = పాండవులు; **లాక్షాగారంబున** - లాక్ష = లక్క; ఆగారంబునన్ = ఇంటిలో; **దగ్ధులైరని** - దగ్ధులు = కాలిపోయిరి; అని = అని; విని = విని; **నిఖిలార్థదర్శనుండయ్యునుగృష్ణుండు** - నిఖిల = సర్వ; అర్థ = విషయములు; దర్శనుండు = తెలిసినవాడు; అయ్యును = అయినప్పటికి; కృష్ణుండు = కృష్ణుడు; బలభద్ర = బలరామునితో; **సహితుండై** - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **కరినగరంబునకుంజని** - కరినగరంబున్ = హస్తినాపురమున; కున్ = కు; చని = వెళ్ళి; కృప = కృపుడు; విదుర = విదురుడు; గాంధారీ = ధృతరాష్ట్రుడు {గాంధారీ - గాంధారి (గాంధార దేశపు రాజుగు సుబలుని కుమార్తె) భర్త , ధృతరాష్ట్రుడు}; భీష్మ = భీష్ముడు; **ద్రోణులంగని** - ద్రోణులన్ = ద్రోణాచార్యులను; కని = చూసి; **దుఃఖోపశమనాలాపంబులాడుచుండెనయ్యెడ** - దుఃఖ = దుఃఖము; ఉపశమన = తగ్గించెడి; ఆలాపంబులు = పలుకులు; ఆడుచుండెన్ = పలుకుచుండెను; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు.

10.2-84-సీ.| జగతీశ = రాజా {జగతీశుడు - రాజ్యమునకు ఈశుడు, ప్రభువు}; **వినవయ్య** - వినవు = వినుము; అయ్య = తండ్రి; **శతధన్వుఁబొడగని** - శతధన్వున్ = శతధన్వుని; పొడగని = చూసి; **యక్రూరకృతవర్మలాప్తవృత్తి** - అక్రూర = అక్రూరుడు; కృతవర్మలు = కృతవర్మలు; ఆప్తవృత్తిన్ = ఆప్తులవలె; **మనకిత్తుననుచు** - మన = మన; కిన్ = కి; ఇత్తును = ఇచ్చెదను; అనుచున్ = అని; **సమ్మతిఁజేసి** - సమ్మతిజేసి = ఒప్పుకొని; **తనకూఁతుఁబద్మాక్షునకునిచ్చి** - తన = అతని; కూతున్ = పుత్రికను; పద్మాక్షున్ = కృష్ణుని; కున్ = కి; ఇచ్చి = ఇచ్చి; **పాడిదప్పె** - పాడి = న్యాయము; తప్పెన్ = తప్పెను; **ఖలుఁడు** - ఖలుడు = దుష్టుడు; **సత్రాజిత్తుఁడలయకే** - సత్రాజిత్తుడు = సత్రాజిత్తు; అలయక = ఆలస్యము చేయకుండ; ఏ

= ఏ; **క్రియనైన** - క్రియన్ = విధముగా; ఐనన్ = అయినప్పటికి; **మణిపుచ్చుకొనుము** - మణిన్ = రత్నమును; పుచ్చుకొనుము = తీసుకొనుము; నీ = నీ యొక్క; మతము = పద్ధతి; మెఱసి = ప్రకాశింపజేసి; **యని** - అని = అని; **తన్నుఁబ్రేరేపనా** - తన్నున్ = తనను; ప్రేరేపన్ = పురిగొల్పగా; ఆ = ఆ యొక్క; **శతధన్వుఁడు** - శతధన్వుడు = శతధన్వుడు; **పశువుఁగటికివాఁడు** - పశువున్ = జంతువును; కటికివాడు = కసాయివాడు; పట్టి = పట్టుకొని; చంపు = చంపెడి.

10.2-84.1-ఆ.| **కరణి** - కరణిన్ = విధముగ; **నిదురవోవఁగడఁగి** - నిదురవోవన్ = నిద్రపోవుచుండగా; కడగి = పూని; **సత్రాజిత్తుఁబట్టి** - సత్రాజిత్తున్ = సత్రాజిత్తును; పట్టి = పట్టుకొని; చంపి = చంపి; వాని = అతని; **భామలెల్ల** - భామలు = స్త్రీలు; ఎల్లన్ = అందరు; **మొఱలువెట్ట** - మొఱలుపెట్టన్ = ఆక్రందనలు చేయుచుండ; **లోభమునఁజేసి** - లోభమునన్ = లుబ్ధత్వము; చేసి = వలన; **మణిగొంచుఁజనియెనొక్కనాఁడు** - మణిన్ = రత్నమును; కొంచున్ = తీసుకొనుచు; చనియెన్ = వెళ్ళిపోయెను; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; జనవరేణ్య = రాజా {జనవరేణ్యుడు - జనులలో ముఖ్యుడు, రాజు}.

10.2-85-వ.| ఇట్లు = ఈ విధముగ; **హతుండైన** - హతుండు = చంపబడినవాడు; ఐన = అగు; **తండ్రింగని** - తండ్రిన్ = తండ్రిని, నాన్నను; కని = చూసి; శోకించి = దుఃఖించి; సత్యభామ = సత్యభామ; **యతనిందైలద్రోణి** - అతనిన్ = అతనిని; తైల = నూనెల; ద్రోణిన్ = పాత్ర; **యందుఁబెట్టించి** - అందున్ = లో; పెట్టించి = పెట్టించి; **హస్తిపురంబునకుంజని** - హస్తిపురంబున్ = హస్తినాపురమున; కున్ = కు; చని = వెళ్ళి; **సర్వజ్ఞుండైన** - సర్వజ్ఞుండు = సమస్తము తెలిసిన వాడు; ఐన = అయినట్టి; **హరికి** - హరి = కృష్ణుని; కిన్ = కి; సత్రాజిత్తు = సత్రాజిత్తు యొక్క; **మరణంబు** - మరణంబున్ = చావును; విన్నవించిన = తెలుపగా; హరియును = కృష్ణుడు; **బలభద్రుండునీశ్వరులయ్యును** - బలభద్రుండు = బలరాముడు; ఈశ్వరులు = సర్వనియామకులు; అయ్యునున్ = అయినప్పటికి; **మనుష్యభావంబుల** - మనుష్య = సామాన్య మానవుల; భావంబులన్ = స్వభావములతో; **విలపించిరంత** - విలపించిరి = దుఃఖించిరి; అంతన్ = అంతట; బలభద్ర = బలరాముడు; **సత్యభామాసమేతుండై** - సత్యభామా = సత్యభామలతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; హరి = కృష్ణుడు; **ద్వారకానగరంబునకు** - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమున; కున్ = కు; మరలి = వెనుతిరిగి; వచ్చి = వచ్చి; **శతధన్వుంజంపెదనని** - శతధన్వున్ = శతధన్వుని; చంపెదను = చంపుతాను; అని = అని; **తలంచిననెఱింగి** - తలంచినన్ = భావించగా, అనుకొనగా; ఎఱింగి = తెలిసి; శతధన్వుండు = శతధన్వుడు; **ప్రాణభయంబునఁగృతవర్మునింటికింజని** - ప్రాణ = ప్రాణముపోవును అను; భయంబునన్ = భయముతో; కృతవర్మని = కృతవర్మ యొక్క; ఇల్లు = నివాసమున; కిన్ = కు; చని = వెళ్ళి; **తనకు** - తన = అతని; కున్ = కి; **సహాయుండవుగమ్మని** - సహాయుండవు = తోడుపడువాడవు; కమ్ము = అగుము; అని = అని; **పలికినంగృతవర్మ** - పలికినన్ = చెప్పగా; కృతవర్మ = కృతవర్మ; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-86-ఉ.| అక్కట = అయ్యయ్యో; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడులు; మహాత్ములు = గొప్పవారు; **వారలకెగ్గు** - వారల = వారి; కిన్ = కి; ఎగ్గు = కీడు; **సేయఁగానిక్కడనెవ్వఁడోపు** - చేయగాన్ = చేయుటకు;

ఇక్కడ = ఇక్కడ; ఎవ్వడు = ఎవరు; ఓపున్ = సమర్థుడు; **వినుమేర్పడఁగంసుఁడు** - వినుము = వినుము; ఏర్పడన్ = విశదమగునట్లు; కంసుడు = కంసుడు; బంధు = బంధువులతో; **యుక్తుఁడై** - యుక్తుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **చిక్కఁడె** - చిక్కడె = చిక్కుకుపోలేదా; మున్ను = మునుపు; **మాగధుఁడు** - మాగధుడు = జరాసంధుడు {మాగధుడు - మగధదేశము ప్రభువు, జరాసంధుడు}; **సేనలతోఁబదియేడు** - సేనల = సైన్యముల; తోన్ = తోటి; పదియేడు = పదిహేడు (17); తోయముల్ = మార్లు, పర్యాయములు; **దిక్కులఁబాఱఁడే** - దిక్కులన్ = దిక్కులయందు; పాఱడే = పారిపోలేదా; **మనకు** - మన = మన; కున్ = కు; దృష్టము = దృష్టాంతము, కనబడినది; వారల = వారి; లావు = బలము; వింతయే = కొత్తదా, కాదు.

10.2-87-వ.| అని = అని; **యుత్తరంబు** - ఉత్తరంబున్ = సమాధానము; **సెప్పిన** - చెప్పిన = చెప్పగా; విని = విని; **శతధన్వుండక్రూరుని** - శతధన్వుండు = శతధన్వుడు; అక్రూరుని = అక్రూరుని; **యింటికింజని** - ఇల్లు = నివాసమున; కిన్ = కు; చని = వెళ్ళి; **హరితోడ** - హరి = కృష్ణుని; తోడన్ = తోటి; **పగకుందోడు** - పగ = విరోధమున; కున్ = కు; తోడు = సహాయము; **రమ్మని** - రమ్ము = రా; అని = అని; **చీరినక్రూరుండు** - చీరినన్ = పిలువగా; అక్రూరుండు = అక్రూరుడు; హరి = కృష్ణుని; బల = బలము; పరాక్రమ = శౌర్యము; **ధైర్య** - ధైర్యము = ధైర్యము; **స్థైర్యంబులుగ్గడించి** - స్థైర్యంబులు = స్థిరత్వములను; ఉగ్గడించి = చెప్పి; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-88-సీ.| **ఎవ్వఁడు** - ఎవ్వడు = ఎవరు; **విశ్వంబునెల్ల** - విశ్వంబున్ = జగత్తును; ఎల్లన్ = అంతట; **సలీలుఁడై** - సలీలుడు = విలాసవంతుడు; ఐ = అయ్యి; పుట్టించు = సృష్టించును; **రక్షించుఁబొలియఁజేయునెవ్వని** - రక్షించున్ = రక్షించును; పొలియజేయున్ = నాశనముచేయును; ఎవ్వని = ఎవరి యొక్క; **చేష్టలనెఱుఁగరు** - చేష్టలన్ = పనులను; ఎఱుగరు = తెలిసికొనలేరు; **బ్రహ్మాదులెవ్వని** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులు = మున్నగువారు; ఎవ్వని = ఎవరి యొక్క; **మాయ** - మాయన్ = మాయచేత; మోహించు = మోహముచెందును; **భువనమేడేండ్లపాపఁడై** - భువనము = జగత్తు; ఏడు = ఏడు (7); ఏండ్లు = ప్రాయపు; పాపడు = పిల్లవాడు; ఐ = అయి ఉండగా; **యే** - ఏ = ఏ; **విభుఁడొకచేత** - విభుడు = ప్రభువు; ఒక = ఒకే ఒక్క; చేతన్ = చేతితో; **గోరక్షణమునకై** - గో = గోవులను; రక్షణమున్ = కాపాడుట; కై = కోసము; **కొండనెత్తెనెవ్వఁడు** - కొండన్ = గోవర్ధనగిరిని; ఎత్తెన్ = పైకెత్తిపట్టెనో; ఎవ్వడు = ఏ మహాత్ముడు; **కూటస్థుఁడీశ్వరుఁడద్భుతకర్ముఁడనంతుండు** - కూటస్థుడు = కూటస్థుడు {కూటస్థుడు - ఎల్లకాలము ఒకే రూపమున ఉండువాడు, విష్ణువు}; ఈశ్వరుడు = సర్వనియామకుడో; అద్భుత = అద్భుతమైన; కర్ముడు = పనులనుచేయువాడో; అనంతుండు = శాశ్వతుడో {అనంతుడు - అంతము (నాశము) లేనివాడు, శాశ్వతుడు, విష్ణువు}; కర్మసాక్షి = పరమాత్మయో {కర్మసాక్షి - సకల ఇంద్రియ వ్యాపారములను సాక్షిగా చూచుచుండువాడు, ఆత్మ}.

10.2-88.1-తే.| **యట్టి** - అట్టి = అటువంటి; **ఘనునకు** - ఘనున్ = గొప్పవాని; కున్ = కి; **శౌరికినవరతము** - శౌరి = కృష్ణుని {శౌరి - శూరుని మనుమడు , కృష్ణుడు}; కిన్ = కి; **మ్రొక్కెదముగాక** - మ్రొక్కెదము = నమస్కరింతుము; కాక =

అలాకాకుండ; **విద్వేషమునకు** - విద్వేషమున్ = విరోధించుట; కున్ = కు; **నేము** - ఏము = మేము; **వెఱతుమొల్లము** - వెఱతుము = భయపడుతాము; ఒల్లము = అంగీకరించము; నీ = నీ యొక్క; **వొందు** - ఒందు = మరొక; **వెంటఁబొమ్ము** - వెంటన్ = దారమ్మట; పొమ్ము = వెళ్ళిపో; చాలు = ఇకచాలు; **పదివేలువచ్చె** - పదివేలు = చాలాధనము; వచ్చెన్ = లభించెను; నీ = నీ యొక్క; సఖ్యమునను = స్నేహమువలన.

10.2-89-వ.| అని = అని; **యిట్లక్రూరుండుత్తరంబు** - ఇట్లు = ఈ విధముగ; అక్రూరుడు = అక్రూరుడు; ఉత్తరంబున్ = బదులు; **పలికిననమ్మహామణి** - పలికినన్ = చెప్పగా; ఆ = ఆ ప్రసిద్ధమైన; మహా = గొప్ప; మణిన్ = రత్నమును; **యక్రూరుని** - అక్రూరుని = అక్రూరుని; **యొద్దనునిచి** - ఒద్దను = దగ్గర; ఉనిచి = ఉంచి; వెఱచి = భయపడి; శతధన్వుండు = శతధన్వుడు; **తురగారూఢుండై** - తురగ = గుర్రము; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **శతయోజన** - శత = నూరు ( 100); యోజన = ఆమడల; **దూరంబు** - దూరంబున్ = దూరము; **సనియె** - చనియెన్ = పోయెను; **గరుడకేతనాలంకృతంబైన** - గరుడ = గరుడుని చిత్రించిన; కేతన = జండాచే; అలంకృతంబు = అలంకరింపబడినది; ఐన = అయిన; **తేరెక్కి** - తేరు = రథమును; ఎక్కి = ఎక్కి; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణులు; **వెనుచనిరంతనతండును** - వెను = వెంబడించి; చనిరి = పోయిరి; అంతన్ = అంతట; అతండును = అతనుకూడ; **మిథిలానగరంబుఁజేరి** - మిథిలా = మిథిల అనెడి; నగరంబున్ = పట్టణము; చేరి = దగ్గరకుపోయి; **తత్సమీపంబునందు** - తత్ = దాని; సమీపంబున్ = దగ్గర; అందున్ = లో;

10.2-90-చ.| తురగము = గుర్రము; డిగ్గి = దిగిపోయి; **తల్లడముతో** - తల్లడము = భయము, తల్లడపాటు; తోన్ = తోటి; **శతధన్వుఁడు** - శతధన్వుడు = శతధన్వుడు; **పాదచారియై** - పాదచారి = కాలినడకగలవాడు; ఐ = అయ్యి; **పరువిడఁబోకుపోకుమని** - పరువిడన్ = పరుగెత్తగా; పోకుపోకుము = పారిపోకుము; అని = అని; **పద్మదళాక్షుఁడుగూడఁబాఱి** - పద్మదళాక్షుడు = కృష్ణుడు; కూడన్ = వెనువెంట; పాఱి = పరుగెట్టిపోయి; **భీకరగతి** - భీకర = భయంకరమైన; గతిన్ = విధముగ; వాని = అతని; మస్తకము = తల; **ఖండితమై** - ఖండితము = తెగిపడినది; ఐ = అయ్యి; **పడ** - పడన్ = పడిపోవునట్లు; **ప్రేసెఁజక్రముంబరిహతదైత్యచక్రముఁబ్రభాచయమోదిత** - ప్రేసెన్ = ప్రయోగించెను; చక్రమున్ = చక్రమును (సుదర్శనం); పరిహత = సంహరింపబడిన; దైత్య = రాక్షస; చక్రమున్ = సమూహముకలదానిని; ప్రభా = కాంతుల; చయ = సమూహముచేత; మోదిత = సంతోషింపజేయబడిన; **దేవశక్రమున్** - దేవ = దేవతలు; శక్రమున్ = ఇంద్రుడు కలదానిని.

10.2-91-వ.| ఇట్లు = ఈ విధముగ; హరి = కృష్ణుడు; శతధన్వుని = శతధన్వుని; వధియించి = చంపి; వాని = అతని; **వస్త్రంబులందు** - వస్త్రంబులు = బట్టల; అందున్ = లో; మణి = రత్నము; వెదకి = వెతికి; **లేకుండటఁదెలిసి** - లేకుండుట = లేకపోవుట; తెలిసి = తెలిసికొని; **బలభద్రునికడకు** - బలభద్రుని = బలరాముని; కడ = వద్ద; కున్ = కు; వచ్చి = సమీపించి; **శతధన్వుండూరక** - శతధన్వుండు = శతధన్వుడు; ఉరక = వ్యర్థముగా, అనవసరంగా; **హతుండయ్యె** - హతుండు =

చంపబడినవాడు; అయ్యెన్ = అయ్యెను; మణిలేదనిన - మణి = రత్నము; లేదు = లేదు; అనినన్ = అని చెప్పగా; బలభద్రుండిట్లనియె - బలభద్రుండు = బలరాముడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-92-సీ.| ఆ = ఆ ప్రసిద్ధమైన ; మణి - మణిన్ = రత్నమును; శతధన్వుఁడపహరించుట - శతధన్వుడు = శతధన్వుడు; అపహరించుట = దొంగతనము చేయుట; నిక్కమెవ్వరిచే - నిక్కము = నిజము; ఎవ్వరి = ఎవరి; చేన్ = చేతికి; దాఁపనిచ్చినాఁడొ - దాపన్ = దాచుటకు; ఇచ్చినాడొ = ఇచ్చెనో; వేగమె = శీఘ్రమే; నీవేఁగి - నీవు = నీవు; ఏగి = వెళ్ళి; వెదకుము = అన్వేషించుము; పురిలోన - పురి = పట్టణము; లోనన్ = లోపల; వైదేహు - వైదేహున్ = జనకరాజుని {వైదేహుడు - విదేహరాజ్యమునకు ప్రభువు, జనకుడు}; దర్శింప - దర్శింపన్ = చూడవలెనని; వాంఛగలదు - వాంఛ = కోరిక; కలదు = కలిగినది; పోయి = వెళ్ళి; వచ్చెద - వచ్చెదన్ = వస్తాను; నీవు = నీవు; పొమ్మని - పొమ్ము = వెళ్ళు; అని = అని; వీడ్కొని = శలవిచ్చి; మెల్లన - మెల్లనన్ = తిన్నగా; రాముండు = బలరాముడు; మిథిలఁజొచ్చి - మిథిలన్ = మిథిలానగరమును {మిథిలానగరము - విదేహరాజ్య ముఖ్యపట్టణము}; చొచ్చి = లోనికి ప్రవేశించి; పోయిన - పోయినన్ = వెళ్ళగా; జనకుండు = జనకుడు; పొడగని = చూసి; హర్షించి = సంతోషించి; యెంతయుఁబ్రియముతోనెదురు - ఎంతయున్ = మిక్కిల; ప్రియము = ఇష్టము; తోన్ = తోటి; ఎదురు = ఎదురుగా; వచ్చి = వచ్చి.

10.2-92.1-తే.| యర్ఘ్యపాద్యాది - అర్ఘ్య = అర్ఘ్యమిచ్చుట {అర్ఘ్యము - పూజకొఱకైనది, అష్టార్ఘ్యములు - 1పెరుగు 2తేనె 3నెయ్యి 4అక్షతలు 5గఱిక 6నువ్వులు 7దర్భలు 8పుష్పము అను పూజకొరకైనది }; పాద్య = పాద్యమిచ్చుట {పాద్యము - కాళ్ళు కొరకైనది, జలాదికము}; ఆది = మున్నగు; కృత్యంబులాచరించి - కృత్యంబులు = పనులు; ఆచరించి = చేసి; యిచ్చగించిన - ఇచ్చగించిన = కోరిన; వస్తువులెల్లనిచ్చి - వస్తువులు = పదార్థములు; ఎల్లన్ = అన్నిటిని; ఇచ్చి = ఇచ్చి; యుండుమని - ఉండుము = ఇక్కడ ఉండుము ; అని = అని; భక్తిచేసిననుండె - భక్తిన్ = సేవించుట; చేసినన్ = చేయగా; ఉండెన్ = ఉండెను; ముసలి = బలరాముడు {ముసలి - ముసలము ఆయుధముగా కలవాడు, బలరాముడు}; కువలయేశ్వర = రాజా {కువలయేశ్వరుడు - కువలయము (భూమండలము)నకు ఈశ్వరుడు, రాజు}; మిథిలలోఁగొన్ని - మిథిల = మిథిలానగరమున; కొన్ని = కొన్ని; యేం డ్లు - ఏండ్లు = సంవత్సరములు.

10.2-93-వ.| అంత - అంతన్ = అంతట; దుర్యోధనుండు = దుర్యోధనుడు; మిథిలానగరంబునకుంజనుదెంచి - మిథిలా = మిథిలా అనెడి; నగరంబున్ = పట్టణమున; కున్ = కు; చనుదెంచి = వచ్చి; జనకరాజుచేత - జనకరాజు = జనకరాజు; చేత = చేత; సమ్మానితుండై - సమ్మానితుండు = గౌరవింపబడినవాడు; ఐ = అయ్యి.

10.2-94-క.| చలమున - చలమునన్ = పట్టుదలతో; గాంధారేయుఁడు - గాంధారేయుడు = దుర్యోధనుడు {గాంధారేయుడు - గాంధారి యొక్క కొడుకు, దుర్యోధనుడు}; లలిత = ఒప్పిదమైన; గదాయుద్ధగౌశలము - గదా = గదతో చేసెడి; యుద్ధ = యుద్ధమునందలి; కౌశలమున్ = నైపుణ్యములను; నేర్చెఁదగన్ - నేర్చెన్ = నేర్చుకొనెను; తగన్ = చక్కగా; హలిచేనాశ్రితనిర్జర - హలి = బలరాముని {హలి - హలము (నాగలి) ఆయుధము కలవాడు, బలరాముడు}; చేన్ =

వలన; ఆశ్రిత = ఆశ్రయించినవారికి; నిర్జర = దేవతా; ఫలిచేఁద్రైలోక్యవీరభటగణబలిచేన్ - ఫలి = వృక్షము వంటి వాని {ఫలి - ఫలములనిచ్చునది, చెట్టు}; చేన్ = వలన; త్రైలోక్య = ముల్లోకములందలి; వీర = శూరులైన; భట = సైనికుల; గణ = సమూహములు; బలి = సైన్యముగాకలవాడు; చేన్ = వలన.

10.2-95-వ.| అటఁగృష్ణుండును - అట = అక్కడ; కృష్ణుండును = కృష్ణుడు; ద్వారకానగరంబునకుంజని - ద్వారకా = ద్వారకా అను; నగరంబున్ = నగరమున; కున్ = కు; చని = వెళ్ళి; శతధన్వుని = శతధన్వుని; మరణంబును = చావును; మణి = రత్నము; లేకుండుటయును - లేకుండుటయునున్ = లేకపోవుట; సత్యభామకుంజెప్పి - సత్యభామ = సత్యభామ; కున్ = కు; చెప్పి = తెలియజెప్పి; సత్యభామాప్రియకరుండుగావున - సత్యభామా = సత్యభామకు; ప్రియ = ఇష్టమైనదానిని; కరుండు = చేయువాడు; కావునన్ = కనుక; సత్రాజిత్తునకుఁబరలోకక్రియలు - సత్రాజిత్తున్ = సత్రాజిత్తున; కున్ = కు; పరలోకక్రియలు = ఉత్తరక్రియలు {పరలోకక్రియలు - మరణానంతరము జీవి పై లోకములకేగుటకు చేసెడి విధులు / కార్యక్రమము , ఉత్తరక్రియలు}; సేయించెనక్రూర - చేయించెన్ = చేయిచెను; అక్రూర = అక్రూరుడు; కృతవర్మలు = కృతవర్మలు; శతధన్వుమరణంబు - శతధన్వు = శతధన్వుని; మరణంబున్ = చావును; విని = తెలిసికొని; వెఱచి = భయపడి; ద్వారకానగరంబు - ద్వారకా = ద్వారకా అను; నగరంబున్ = నగరమును; వెడలి = బయటికిపోయి; బహుయోజన - బహు = అనేక; యోజన = ఆమడల; దూర = దూరమునుండెడి; భూమికింజనిరక్రూరుండు - భూమి = ప్రదేశమున; కిన్ = కు; చనిరి = వెళ్ళిరి; అక్రూరుండు = అక్రూరుడు; లేమింజేసి - లేమిన్ = లేకపోవుట; చేసి = చేత; వానలు = వర్షములు; లేక = పడక; మహోత్పాతంబులును - మహా = గొప్పగొప్ప; ఉత్పాతంబులును = అపశకునములు {ఉత్పాతము - దుఃఖరోగప్రదములు, 1దివ్యము (అపూర్వ గ్రహ నక్షత్రములు పుట్టుట) 2అంతరిక్షము (పరివేషము ఇంద్రధనుస్సును కలుగుట కొఱవియు పిడుగును పడుట) 3భౌమము (అపూర్వములైన చరాచర వస్తువులు కలుగుట)}; శరీర = దేహమునకు సంబంధిచిన; మానస = మనసునకు సంబంధించిన; తాపంబులును = బాధలు; ద్వారకావాసులకు - ద్వారకా = ద్వారకానగర; వాసుల = పౌరుల; కున్ = కు; సంభవించిననందుల - సంభవించినన్ = కలుగగా; అందులన్ = వారిలో; వృద్ధజనులు = పెద్దవారు; బెగడి = భయపడి; హరికిట్లనిరి - హరి = కృష్ణుని; కిన్ = తోటి; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.2-96-సీ.| కమలాక్ష - కమలాక్షా = కృష్ణా; వినవయ్య - వినవు = వినుము; అయ్య = నాయనా; కాశీశుఁడేలెడి - కాశీ = కాశీపట్టణపు; ఈశుడు = రాజు; ఏలెడి = పాలించెడి; కుంభిని - కుంభినిన్ = రాజ్యమునందు; వానలుగురియకున్నఁగోరి - వానలు = వర్షములు; కురియకున్నన్ = పడకపోతే; కోరి = కావాలని; శ్వఫల్కునిఁగొనిపోయి - శ్వఫల్కుని = శ్వఫల్కుని; కొనిపోయి = తీసుకెళ్ళి; యతనికిఁగాందిని - అతని = అతని; కిన్ = కి; కాందిని = కాందిని; యనియెడు - అనియెడు = అను; కన్యనిచ్చి - కన్యన్ = కూతురును; ఇచ్చి = వివాహముచేసి; కాశీవిభుండు - కాశీ = కాశీ; విభుండు = ప్రభువు; సత్కారంబు = గౌరవములు; సేసిన - చేసినన్ = చేయగా; వానలుగురిసెనా - వానలు = వర్షములు; కురిసెన్ = పడినవి; ఆ = ఆ యొక్క; వసుధమీఁదనాతని - వసుధ = రాజ్యము; మీదన్ = అందు; ఆతని = అతని; పుత్త్రకుఁడైన - పుత్రకుడు =

కుమారుడు; ఐన = అయిన; **యక్రూరుండునంతటివాఁడు** - అక్రూరుండున్ = అక్రూరుడు కూడ ; అంతటి = అంతటి ప్రభావశాలియైన; వాడు = వాడే; **మహాతపస్వి** - మహా = గొప్ప; తపస్వి = తపస్సు చేసినవాడు.

10.2-96.1-ఆ.| మరలి = తిరిగి; వచ్చెనేని = వచ్చినట్లయితే; **మానునుత్పాతంబులెల్ల** - మానున్ = తొలగిపోవును; ఉత్పాతంబులు = ఉత్పాతములు; ఎల్లన్ = అన్ని; **వానగురియునీ** - వాన = వర్షములు; కురియున్ = పడును; ఈ = ఈ; స్థలమున = ప్రదేశమునందు; దేవ = స్వామీ; **యతనిఁదోడి** - అతనిన్ = అతనిని; తోడి = కూడా ఉండి; తెప్పింపు = రప్పించుము; మన్నింపు = మన్నించుము; **మానవలయుఁబీడ** - మానవలయున్ = పోవలెను; పీడ = దుఃఖప్రదములు; **మానవులకు** - మానవుల్ = ప్రజల; కున్ = కు.

10.2-97-వ.| అని = అని; పలుకు = చెప్పెడి; పెద్దల = పెద్దవారి; **పలుకులాకర్ణించి** - పలుకులు = మాటలు; ఆకర్ణించి = విని; **దూతలంబంపి** - దూతలన్ = రాయబారులను; పంపి = పంపించి; **కృష్ణుండక్రూరుని** - కృష్ణుండు = కృష్ణుడు; అక్రూరుని = అక్రూరుని; రావించి = రప్పించి; పూజించి = సన్మానించి; **ప్రియకథలు** - ప్రియ = ఇష్టమైన; కథలు = వృత్తాంతములను; కొన్ని = కొన్ని; **సెప్పి** - చెప్పి = చెప్పి; **సకలలోకజ్ఞుండుగావున** - సకల = సమస్తమైన; లోకజ్ఞుండు = లోకమంతాతెలిసినవాడు; కావునన్ = కాబట్టి; **మృదుమధుర** - మృదు = మెత్తని; మధుర = తియ్యని; **భాషణంబులనతనికిట్లనియె** - భాషణంబులన్ = మాటలతో; అతని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-98-సీ.| **తానేగుతఱి** - తాన్ = అతను; ఏగు = వెళ్ళు; తఱిన్ = సమయమునందు; శతధన్వుండు = శతధన్వుడు; **మణిఁదెచ్చి** - మణిన్ = రత్నమును; తెచ్చి = తీసుకొచ్చి; నీ = నీ యొక్క; **యింటఁబెట్టుట** - ఇంటన్ = నివాసమునందు; పెట్టుట = ఉంచుట అను; నిజము = నిజమును; **తెలిసినాఁడ** - తెలిసినాడ = తెలుసుకొన్నాను; **సత్రాజిత్తునకుఁబుత్త్రకులు** - సత్రాజిత్తున్ = సత్రాజిత్తున; కున్ = కు; పుత్రకులు = కొడుకులు; **లేమినతనికిఁగార్యంబులాచరించి** - లేమిన్ = లేకపోవుటచేత; అతని = అతని; కిన్ = కి; కార్యంబులు = ఉత్తరక్రియలు; ఆచరించి = చేసి; విత్తంబు = ఆస్తులు, ధనము; ఋణమును = అప్పులు; **విభజించుకొనియెదరతని** - విభజించుకొనియెదరు = పంచుకొంటారు; అతని = అతని యొక్క; **పుత్త్రికలెల్లనతఁడు** - పుత్రికలు = కూతుళ్ళు; ఎల్లన్ = అందరు; అతడు = అతడు; **పరులచేత** - పరుల = శత్రువుల; చేతన్ = చేత; **దుర్మరణంబుఁజెందినాఁడతనికై** - దుర్మరణంబు = హత్యచేయబడుట; చెందినాడు = చేయబడినాడు; అతని = అతని; కై = కోసము; సత్కర్మములు = సత్కార్యములు; **మీఁద** - మీదన్ = ఇకమీదట; **జరుపవలయు** - జరుపవలయున్ = చేయాలి.

10.2-98.1-ఆ.| మఱి = మరి; గ్రహింపు = తీసుకొనుము; మీవ = నీవే; మా = మా యొక్క; **యన్న** - అన్న = అన్న; **నను** - ననున్ = నన్ను; **నమ్మఁడెలమి** - నమ్మడు = నమ్మడు; ఎలమిన్ = వికాసముతో; **బంధుజనులకెల్లఁజూపుమయ్య** - బంధు = బంధువులైన; జనుల = వారి; కిన్ = కి; ఎల్లన్ = అందరికి; చూపుము = చూపెట్టుము; అయ్య = తండ్రి; నీ = నీ

యొక్క; గృహమున - గృహమునన్ = ఇంటిలో; హాటక = బంగారపు; వేదికా = తిన్నెలుతో; సహితమఖములమరు - సహిత = కూడిన; మఖములు = యాగములు; అమరున్ = చక్కగాజరుగును; సంతతమును = ఎల్లప్పుడు.

10.2-99-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; సామవచనంబులు - సామ = సానుకూలమైన; వచనంబులు = మాటలు; హరి = కృష్ణుడు; పలికిననక్రూరుండు - పలికినన్ = చెప్పగా; అక్రూరుండు = అక్రూరుడు; వస్త్రచ్ఛన్నంబైన - వస్త్ర = గుడ్డలలో; ప్రచ్ఛనంబు = దాచబడినది; ఐన = అగు; మణిందెచ్చి - మణిన్ = రత్నమును; తెచ్చి = తీసుకొచ్చి; హరికిచ్చిన - హరి = కృష్ణుని; కిన్ = కి; ఇచ్చినని = ఇవ్వగా.

10.2-100-ఉ.| సంతసమంది - సంతసము = సంతోషము; అంది = పొంది; బంధుజనసన్నిధికిన్ - బంధు = బందువులైన; జనుల = వారి; సన్నిధి = వద్ద; కిన్ = కు; హరిదెచ్చి - హరి = కృష్ణుడు; తెచ్చి = తీసుకొచ్చి; చూపెనశ్రాంతవిభాసమానఘృణిజాలపలాయిత - చూపెన్ = చూపెట్టెను; అశ్రాంత = నిరంతరమైన; విభాసమాన = ప్రకాశించుచున్న; ఘృణి = కాంతుల; జాల = సమూహములచేత; పలాయిత = తరిమికొట్టబడిన; భూనభోంతరధ్వాంతము - భూనభోంతర = భూమ్యాకాశములమధ్య; ధ్వాంతమున్ = చీకటి కలదానిని; హేమభారచయ - హేమ = బంగారము; భార = బారువలకొలది; చయ = సమూహములను; వర్షణవిస్మిత - వర్షణ = కురియుటచేత; విస్మిత = అద్భుతమొందిన; దేవ = దేవతలు; మానవ = మానవుల; స్వాంతముఁగీర్తి - స్వాంతమున్ = మనసులు కలదానిని; కీర్తి = యశస్సుచేత; పూరితదిశావలయాంతమునా - పూరిత = నిండిన; దిశావలయ = దిక్చక్రము యొక్క; అంతమున్ = చివరలు వరకు కలదానిని; ఆ = ఆ ప్రసిద్ధమైన; శమంతమున్ = శమంతకమణిని.

10.2-101-క.| చక్రాయుధుఁడీ - చక్రాయుధుడు = కృష్ణుడు {చక్రాయుధుడు - చక్రము ఆయుధముగా కలవాడు, విష్ణువు}; ఈ = ఈ; క్రియఁదన - క్రియన్ = విధముగ; తన = తన యొక్క; యక్రూరత్వంబు - అక్రూరత్వంబున్ = దోషములేమిని; జనులకందఱకును - జనులు = ప్రజలు; కున్ = కు; అందఱ = అందరి; కును = కి; నిర్వక్రముగఁదెలిపి - నిర్వక్రముగన్ = స్పష్టము {నిర్వక్రము - వంకరలేనిది, స్పష్టమైనది}; తెలిపి = తెలియజేసి; క్రమ్మఱనక్రూరునికిచ్చె - క్రమ్మఱన్ = మరల; అక్రూరుని = అక్రూరుని; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చివేసెను; మణిఁగృపాకలితుండై - మణిన్ = రత్నమును; కృపా = దయతో; కలితుండు = కూడినఉన్నవాడు; ఐ = అయ్యి.

10.2-102-క.| ఘనుఁడు - ఘనుడు = కృష్ణుడు {ఘనుడు - గొప్పవాడు, కృష్ణుడు}; భగవంతుఁడీశ్వరుఁడనఘుఁడు - భగవంతుడు = కృష్ణుడు {భగవంతుడు - షడ్గుణైశ్వర్యసంపన్నుడు, విష్ణువు}; ఈశ్వరుడు = కృష్ణుడు {ఈశ్వరుడు - సర్వనియామకుడు, విష్ణువు}; అనఘుడు = కృష్ణుడు {అనఘుడు - పాపరహితుడు, విష్ణువు}; మణిదెచ్చి - మణిని = రత్నమును; తెచ్చి = తీసుకొచ్చి; యిచ్చినట్టి - ఇచ్చినట్టి = తిరిగిచ్చినట్టి; కథనమున్ = వృత్తాంతమును; వినినఁబఠించినఁదలఁచిన - వినినన్ = వినిను; పఠించినన్ = చదివిన; తలచినన్ = స్మరించినను; జనులకు - జనులు =

మానవులు; కున్ = కు; దుర్యశముఃబాపసంఘముఃదలఁగున్ - దుర్యశము = చెడ్డపేరు; పాప = పాపములు; సంఘమున్ = సమూహము; తలగున్ = తొలగిపోవును.

10.2-103-వ.। అంతనొక్కనాఁడు - అంతన్ = ఆ తరువాత; ఒక్క = ఒకానొక; నాడు = రోజు; పాండవులంజూడ - పాండవులన్ = పాండవులను; చూడన్ = చూడవలెనని; నిశ్చయించి = కోరి; సాత్యకి = సాత్యకి; ప్రముఖ = మొదలగు; యాదవులుగొలువఁబురుషోత్తముండింద్రప్రస్థపురంబునకుంజనినంబ్రాణంబులంగనిన - యాదవులున్ = యాదవులు; కొలువ = సేవించుచుండగా; పురుషోత్తముండు = శ్రీకృష్ణుడు; ఇంద్రప్రస్థ = ఇంద్రప్రస్థము అను; పురంబున్ = పట్టణమున; కున్ = కు; చనినన్ = వెళ్ళగా; ప్రాణంబులన్ = ప్రాణములను; కనిన = పొందిన; యింద్రియంబులభంగి - ఇంద్రియంబుల = సర్వేంద్రియముల; భంగిన్ = వలె; వారఖిలేశ్వరుండైన - వారు = వారు; అఖిల = నిఖిల సృష్టికి; ఈశ్వరుండు = నియమించువాడు; ఐన = అయిన; హరింగని - హరిన్ = కృష్ణుని; కని = చూసి; కౌఁగిలించుకొని - కౌగలించుకొని = ఆలింగనముచేసికొని; కృష్ణుని = కృష్ణుని; దివ్యదేహసంగమంబున - దివ్య = దివ్యమైన; దేహ = శరీరమును; సంగమంబునన్ = తాకుటచేత; నిర్ధూతకల్మషులై - నిర్ధూత = పోగొట్టబడిన; కల్మషులు = పాపములు కలవారు; ఐ = అయ్యి; యనురాగహాసవిభాసితంబైన - అనురాగ = ఆత్మీయతతోటి; హాస = నవ్వులతోటి; విభాసితంబు = మిక్కిలి ప్రకాశించునది; ఐన = అగు; ముకుంద = కృష్ణుని; ముఖారవిందంబుదర్శించి - ముఖ = మోము అను; అరవిందంబు = పద్మమును; దర్శించి = చూసి; యానందంబునొందిరి - ఆనందంబున్ = సంతోషమును; ఒందిరి = పొందిరి; గోవిందుండును = కృష్ణుడు; యుధిష్ఠిరభీమసేనుల - యుధిష్ఠిర = ధర్మరాజు యొక్క; భీమసేనుల = భీముని యొక్క; చరణంబులకునభివందనంబులు - చరణంబుల్ = కాళ్ళ; కున్ = కు; అభివందనంబులు = నమస్కారములు; సేసి - చేసి = చేసి; యర్జునునాలింగనంబున - అర్జునున్ = అర్జునుడిని; ఆలింగనంబునన్ = కౌగసించుకొనుటతో; సత్కరించి = గౌరవించి; నకుల = నకులుడు; సహదేవులు = సహదేవుడులు; మ్రొక్కి న - మ్రొక్కి నన్ = నమస్కరించగా; గ్రుచ్చి = పొదవిపట్టుకొని; యెత్తి - ఎత్తి = పైకిలేపి; యుత్తమపీఠంబుననాసీనుండై - ఉత్తమ = శ్రేష్ఠమైన; పీఠంబునన్ = ఆసనముపై; ఆసీనుండు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి; యుండెనప్పుడు - ఉండెన్ = ఉండెను; అప్పుడు = ఆ సమయమునందు;

10.2-104-క.| చంచద్ఘనకుచభారాకుంచితయై - చంచత్ = చలించుచున్న; ఘన = పెద్ద; కుచ = స్థనముల; భారా = బరువుచేత; ఆకుంచిత = మిక్కిలి వంపబడినది; ఐ = అయ్యి; క్రొత్తపెండ్లికూఁతురగుటనించుక - క్రొత్త = కొత్తగా; పెండ్లికూతురు = పెళ్ళయిన ఇల్లాలు; అగుటన్ = అగుటచేత; ఇంచుక = కొంచము; సిగ్గు = సిగ్గు; జనింపఁగఁబాంచాలతనూజ - జనింపగన్ = పడుతుండగా; పాంచాలతనూజ = కృష్ణ {పాంచాలతనూజ - పాంచాలదేశము నేలెడి ద్రుపదమహారాజు కుమార్తె, ద్రౌపది}; మ్రొక్కెఁబద్మాక్షునకున్ - మ్రొక్కె న్ = నమస్కరించెను; పద్మాక్షున్ = కృష్ణున; కున్ = కు.

10.2-105-వ.| అంత = అప్పుడు; సాత్యకి = సాత్యకి; పాండువులచేతంబూజితుండై - పాండవుల = పాండవుల; చేతన్ = చేత; పూజితుండు = పూజింపబడినవాడు; ఐ = అయ్యి; యొక్క - ఒక్క = ఒకానొక; పీఠంబుననాసీనుండై - పీఠంబునన్ =

ఆసనముపై; ఆసీనుండు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి; యుండెఁదక్కిన - ఉండెన్ = ఉండెను; తక్కిన = తతిమా, మిగిలిన; యనుచరులును - అనుచరులును = పరిజనులు కూడ; వారిచేతఁబూజితులై - వారి = వారల; చేతన్ = చేత; పూజితులు = గౌరవింపబడినవారు; ఐ = అయ్యి; కొలిచి = కొలువుదీరి; యుండిరి - ఉండిరి = ఉన్నారు; హరియుంగుంతీదేవికడకుంజని - హరియున్ = కృష్ణుడు; కుంతీదేవి = కుంతీదేవి; కడ = దగ్గర; కున్ = కు; చని = వెళ్ళి; నమస్కరించి = నమస్కరించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-106-క.| అత్తా = అత్తా {అత్త - తండ్రి సోదరి }; కొడుకులుఁగోడలుఁజిత్తానందముగఁబనులు - కొడుకులున్ = కుమారులు; కోడలున్ = కోడళ్ళు {కోడలు - కొడుకు పెండ్లాము}; చిత్త = మనసునకు; ఆనందము = సంతోషము; కన్ = కలుగునట్లు; చిత్త = మనసునకు; ఆనందమున్ = సంతోషముకలుగ; పనులు = పనులు; సేయఁగనాత్మాయత్తానుగవై - చేయగన్ = చేస్తుండగా; ఆత్మా = మనసునకు; ఆయత్త = వచ్చినట్లు, నచ్చినట్లు; అనుగవ = వర్తించుదానవు; ఐ = అయ్యి; యాజ్ఞాసత్తాదులుగలిగి - ఆజ్ఞా = ఆజ్ఞాపించ; సత్త = కలుగుట; ఆదులు = మున్నగునవి; కలిగి = ఉండి; మనుదె = జీవించుచున్నావా; సమ్మోదమునన్ = సంతోషముతో.

10.2-107-చ.| అనవుడుఁబ్రేమవిహ్వలతనందుచు - అనవుడు = అని అడుగగా; ప్రేమ = ప్రేమవలని; విహ్వలతన్ = చొక్కుట; అందుచున్ = పొందుతు; గద్గదభాషణంబులంగనుఁగవనశ్రుతోయములుగ్రమ్మఁగఁగుంతి - గద్గద = బొంగురుపోయిన; భాషణంబులన్ = పలుకులతో; కను = కళ్ళ; కవన్ = జంటనందు; అశ్రుతోయములున్ = కన్నీరు; కమ్మగన్ = నిండిపోగా; కుంతి = కుంతీదేవి; సుయోధనుండు = దుర్యోధనుడు; సేసిన - చేసిన = చేసినట్టి; యపచారముందలఁచి - అపచారమున్ = కీడు; తలచి = తలచుకొని; చెందిన = పొందిన; దుఃఖములెల్లఁజెప్పి - దుఃఖములు = బాధలు; ఎల్లన్ = అన్నిటిని; చెప్పి = చెప్పి; యా - ఆ = ఆ; దనుజవిరోధికిట్లనియెఁ దద్దయుఁ బెద్దఱికంబు - దనుజవిరోధి = కృష్ణుని {దనుజవిరోధి - రాక్షసుల శత్రువు, విష్ణువు}; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; తద్దయున్ = మిక్కిలి; పెద్దఱికంబు = గౌరవము; సేయుచున్ - చేయుచున్ = చేస్తూ.

10.2-108-సీ.| అన్న = నాయనా; నీ = నీ యొక్క; చుట్టాలనరయుదు - చుట్టాలున్ = బంధువులను; అరయుదు = విచారింతువు; మఱవవు = మరచిపోవు; నీవు = నీవు; పుత్తెంచిన - పుత్తెంచిన = పంపించగా; నెమ్మితోడ - నెమ్మి = ప్రీతి; తోడన్ = తోటి; మా = మా యొక్క; యన్న - అన్న = సోదరుడు; యేతెంచి - ఏతెంచి = వచ్చి; మముఁజూచి - మమున్ = మమ్ము; చూచి = చూసి; పోయెను = వెళ్ళెను; నిల్చి = ఇలానిల్చి; యున్నారము - ఉన్నారము = ఉన్నాము; నీ = నీ యొక్క; బలమున - బలమునన్ = దన్నుతో, తోడువలన; నా = నా యొక్క; పిన్నవాండ్రకు - పిన్నవాండ్ర = పిల్లల; కున్ = కు; నాకు - నా = నా; కున్ = కు; దిక్కెవ్వరు - దిక్కు = రక్షకులు; ఎవ్వరు = ఎవరు; నేఁడాదిగానింక - నేడు = ఈవేళ; ఆదిగాన్ = మొదలెట్టి; ఇంకన్ = ఇక; నీవె = నీవే; కాక = తప్పించి; యఖిల - అఖిల = సర్వ; జంతువులకీవాత్మవుగావునఁబరులు - జంతువుల = జీవుల; కిన్ = కు; ఈవు = నీవు; ఆత్మవు = జీవమువు; కావున =

కాబట్టి; పరులు = ఇతరులు; **నావారని** - నావారు = నాకుకావసినవారు; అని = అని; భ్రాంతి = భ్రమచెందుట; **సేయవయ్య** - చేయవు = చెయ్యవు; అయ్య = తండ్రి.

10.2-108.1-తే.| నా = నా యొక్క; **భాగ్యమెట్టిదో** - భాగ్యము = అదృష్టము; ఎట్టిదో = ఎంత మంచిదో; **యనవరతముఁ జిత్తముననుండి** - అనవరతము = ఎల్లప్పుడు; చిత్తమున = మనసులో; ఉండి = ఉండి; **కరుణ** - కరుణనన్ = దయతో; మా = మా యొక్క; **చిక్కులెల్లఁ** - చిక్కులు = ఆపదలు; ఎల్లన్ = అన్నిటిని; **వాపుచుందువుగాదె** - వాపుచుందువు = తొలగింతువు; కాదె = కదా, అవును; **యో** - ఓ = ఓ; పరమపుణ్య = శ్రీకృష్ణా {పరమపుణ్యుడు - ఉత్కృష్టమైన పుణ్యవంతుడు, విష్ణువు}; యదుకుమారవరేణ్య = శ్రీకృష్ణా {యదుకుమారవరేణ్యుడు - యదువంశపు వారిలో వరేణ్యుడు (శ్రేష్ఠుడు), కృష్ణుడు}; బుధాగ్రగణ్య = శ్రీకృష్ణా {బుధాగ్రగణ్యుడు - బుధ (జ్ఞానులలో) అగ్రగణ్య (మొదటి లెక్కించువాడు, శ్రేష్ఠుడు), కృష్ణుడు}.

10.2-109-వ.| **అనిన** - అనినన్ = అని పలుకగా; **యుధిష్ఠిరుండిట్లనియె** - యుధిష్ఠిరుండు = ధర్మరాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-110-మ.| **పట్టఁగలేరు** - పట్టగలేరు = ఎరుగలేరు, గ్రహింపలేరు; **నిన్నుఁదమభావములందు** - నిన్నున్ = నిన్ను; తమ = వారి యొక్క; భావములు = మనసుల; అందున్ = లో; **సనందనాదులే** - సనందాదులున్ = సనకాదిబ్రహ్మవేత్తలును {సనకాదులు - 1సనక 2సనందన 3సనత్కుమార 4సమత్సుజాత అను నలుగు దేవర్షులు }; ఏ = ఎలాంటి; **పట్టుననైననట్టి** - పట్టునన్ = ప్రయత్నములతో; ఐనను = అయినప్పటికి; అట్టి = అటువంటి; **గుణభద్రచరిత్రుఁడవీవు** - గుణ = సద్గుణముల చేత {భగవంతుని సద్గుణములు - సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వ సర్వభోక్తృత్వ సర్వాంతర్యామిత్వ సర్వస్రష్టృత్వ సర్వపాలకత్వ సర్వసంహారకత్వాది సుగుణములు}; భద్ర = మంగళమగు; చరిత్రుడవు = వర్తన కలవాడవు; ఈవు = నీవు; **నేఁడు** - నేడు = ఇవాళ; మా = మా యొక్క; **చుట్టమవంచు** - చుట్టమవు = బంధువవు; అంచున్ = అని; వచ్చెదవు = వస్తున్నావు; **చూచెదవల్పులమైన** - చూచెదవు = చూస్తున్నావు; అల్పులము = అల్పజ్ఞానులము; ఐన = అయిన; **మమ్ము** - మమ్మున్ = మమ్ము; **నేమెట్టి** - నేము = మేము; ఎట్టి = ఎటువంటి; **తపంబు** - తపంబున్ = తపస్సు; **చేసితిమధీశ్వర** - చేసితిమి = చేసినామో; అధీశ్వరా = భగవంతుడా {అధీశ్వరుడు - పంచకర్తలైన బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వర సదాశివుల సృష్టి స్థితి లయములను నియామించువాడు , పరమాత్మ}; పూర్వశరీర = పూర్వజన్మ; వేళలన్ = కాలమునందు.

10.2-111-వ.| అని = అని; **ధర్మజుండుదన్నుఁబ్రార్థించిననింద్రప్రస్థపురంబువారలకు** - ధర్మజుండు = ధర్మరాజు; తన్ను = తనను; ప్రార్థించిన = వేడుకొనగా; ఇంద్రప్రస్థ = ఇంద్రప్రస్థము అను; పురంబు = పట్టణపు; వారలు = పౌరుల; కున్ = కు; నయనానందంబు = కన్నులపండువు; **సేయుచు** - చేయుచున్ = చేస్తూ; **హరికొన్ని** - హరి = కృష్ణుడు; కొన్ని = కొన్ని; నెలలు = మాసములు; వసియించి = ఉండి; **యుండెనందొక్కనాఁడు** - ఉండెన్ = ఉండెను; అందు = అట్లున్నప్పుడు; ఒక్క = ఒకానొక; నాడు = రోజు;

10.2-112-మ.| **తురగశ్రేష్ఠమునెక్కి** - తురగ = గుర్రములలో; శ్రేష్ఠమును = ఉత్తమమైనదానిని; ఎక్కి = ఎక్కి; **కంకటధనుస్తూణీశరోపేతుఁడై** - కంకట = కవచము; ధనుస్ = విల్లు; తూణీ = అమ్ములపొది; శర = బాణములతోటి; ఉపేతుడు = కూడుకున్నవాడు; ఐ = అయ్యి; **హరితోడన్** - హరి = కృష్ణుని; తోడన్ = తోటి; **వనభూమికేగి** - వన = అటవీ; భూమి = ప్రదేశమున; కిన్ = కు; ఏగి = వెళ్ళి; **విజయుండాసక్తుఁడై** - విజయుండు = అర్జునుడు {విజయుడు - విజయశీలము కలవాడు, అర్జునుడు}; ఆసక్తుడు = ఆసక్తికలవాడు; ఐ = అయ్యి; **చంపె** - చంపెన్ = సంహరించెను; శంబర = శంబర జింకలు {శంబరమృగము - ఎఱ్ఱనివన్నెగల చిన్న జింక}; శార్దూల = పెద్దపులులు; **తరక్షు** - కరక్షు = సివంగులు; శల్య = ఏదుపందులు; చమరీ = సవరపుమృగములు; భల్లూక = ఎలుగబంట్లు; గంధర్వ = గంధర్వ దుప్పులు {గంధర్వము - వట్రువు తోక దొడ్డ కడుపుగల దుప్పి}; కాసర = కారుదున్నపోతులు; కంఠీరవ = సింహములు; ఖడ్గ = ఖడ్గమృగములు; కోల = పందులు; హరిణీ = ఆడుజింకలు; **సారంగముఖ్యంబులన్** - సారంగ = మగజింకలు; ముఖ్యంబులన్ = మున్నగువానిని.

10.2-113-క.| **అచ్చోటఁబవిత్రములై** - ఆ = ఆ; చోటన్ = ప్రదేశమునందు; పవిత్రములు = పరిశుద్ధమైనవి, తినదగినవి; ఐ = అయ్యి; చచ్చిన = చచ్చిపోయిన; **మృగరాజినెల్ల** - మృగ = జంతువుల; రాజిన్ = సమూహము; ఎల్లన్ = అన్నిటిని; **జననాథునకుందెచ్చి** - జననాథున్ = రాజున {జననాథుడు - మానవులకు ప్రభువు, రాజు}; కున్ = కు; తెచ్చి = తీసుకొచ్చి; **యొసంగిరి** - ఒసంగిరి = ఇచ్చిరి; **మెచ్చుగఁజెచ్చెర** - మెచ్చుగన్ = మెచ్చుకొనునట్లుగ; చెచ్చెరన్ = శీఘ్రముగా; **నరుఁగొల్చియున్న** - నరున్ = అర్జునుని; కొల్చి = సేవించుచు; ఉన్న = ఉన్నట్టి; **సేవకులధిపా** - సేవకులు = బంట్లు; అధిపా = రాజా.

10.2-114-వ.| **అంతనర్జునుండు** - అంతన్ = అంతట; అర్జునుండు = అర్జునుడు; నీరుపట్టున = దప్పికతో; **డస్సిన** - డస్సినన్ = బడలికపొందగా; **యమునకుంజని** - యమున = యమునానది; కున్ = కి; చని = వెళ్ళి; **యమ్మహారథులైన** - ఆ = ఆ; మహారథులు = మహారథులు {మహారథుడు - పదకొండువేల యోధులతో ఎదిరించి యుద్ధము చేయజాలినవాడు (చూ. వివరములకు అనుయుక్తములు చూడండి}; ఐన = అయిన; **నరనారాయణులందు** - నర = అర్జునుడు {నరనారాయణులు - పూర్వ అవతారమునందు నరనారాయణులుగా అవతరించినవారు, అర్జునుడు కృష్ణుడు}; నారాయణులు = కృష్ణుడులు; అందు = దానిలో; వార్చి = ఆచమనములు చేసి; **జలంబులుద్రావి** - జలంబులు = నీరు; త్రావి = తాగి; **యొక** - ఒక = ఒకానొక; **పులినప్రదేశంబుననుండి** - పులినప్రదేశంబునన్ = ఇసుకతిన్నెపై; ఉండి = కూర్చుండి.

10.2-115-ఉ.| **ఉపగతులైనయట్టి** - ఉపగతులు = దగ్గరదగ్గరగానున్నవారు; ఐనయట్టి = అగు; పురుషోత్తమ = కృష్ణుడు {పురుషోత్తముడు - పురుషుడైన (జగత్తుకు కారణభూతుడైన) శ్రేష్ఠుడు, విష్ణువు}; **పార్థులుగాంచిరాపగావిపుల** - పార్థులున్ = అర్జునులు {పార్థుడు - పృథ (కుంతి) యొక్క పుత్రుడు, అర్జునుడు}; కాంచిరి = చూసిరి; విలోల = మిక్కిలి చలించుచున్న; నీలతర = మిక్కిలి నల్లనైన; **వీచికలందు** - వీచికలు = అలలు; అందున్ = లో; **శిరోజభార** - శిరోజ = తలవెంట్రుకల; బార = ముడి యొక్క; **రుచ్యపహసితాళిమాలికనుదంచిత** - రుచి = కాంతులచేత; అపహసిత = ఎగతాళిచేయబడిన; అళీ = తుమ్మెదల; మాలికన్ = సమూహముకలామెను; ఉదంచిత = మిక్కిలిచక్కటి; **బాలశశిప్రభాలికందపనుని** - బాలశశి =

లేతచంద్రుని; ప్రభా = ప్రకాశము కల; అలికన్ = నొసలు కలామెను; తపనుని = సూర్యుని {తపనుడు - తపింపజేయు వాడు, సూర్యుడు}; బాలికన్ = కుమార్తెను; మదనదర్పణతుల్య - మదన = మన్మథుని; దర్పణ = అద్దముతోటి; తుల్య = సమానమైన; కపోలపాలికన్ - కపోల = చెక్కిటి; పాలికన్ = ప్రదేశము కలామెను.

10.2-116-వ.| కని = చూసి; యచ్యుతుండు - అచ్యుతుండు = కృష్ణుడు; పంచిన - పంచినన్ = పంపించగా; వివ్వచ్ఛుండు = అర్జునుడు {వివ్వచ్ఛుడు - భీభత్సుడు, భయంకరమైన యుద్ధము చేయువాడు , అర్జునుడు}; సని - చని = వెళ్ళి; యా - ఆ = ఆ యొక్క; కన్యకిట్లనియె - కన్యన్ = యువతి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.2-117-మ.| సుదతీ = సుందరీ {సుదతి - మంచి దంతములు కలామె, స్త్రీ}; యెవ్వరిదానవేమికొఱకిచ్చోటం బ్రవర్తించెదెయ్యది - ఎవ్వరిదానవు = ఎవరిబిడ్డవు; ఏమి = దేని; కొఱకు = కోసము; ఇచ్చటన్ = ఇక్కడ; ప్రవర్తించెద = మెలగుచుంటివి; ఎయ్యది = ఏది; నీనామము - నీ = నీ యొక్క; నామము = పేరు; కోర్కియెట్టిది - కోర్కి = ఆకాంక్ష; ఎట్టిది = ఎలాంటిది; వివాహాకాంక్షతోఁగూడి - వివాహ = పెండ్లాడవలెనను; కాంక్ష = కోరిక; తోన్ = తో; కూడి = కూడి ఉండి; యీ - ఈ = ఈ; నదికిన్ - నది = నది; కిన్ = కి; వచ్చిన = వచ్చిన; జాడగానఁబడె - జాడ = ఆనమాలు; కానబడెన్ = కనిపించుచున్నది; ధన్యంబయ్యె - ధన్యంబు = కృతార్థము; అయ్యెన్ = అయినది; నీ = నీవు; రాక = వచ్చుట; నీ = నీ యొక్క; యుదయాదిస్థితినెల్లఁజెప్పుమబలా - ఉదయ = పుట్టుక; ఆది = మున్నగు; స్థితిన్ = వృత్తాంతము; ఎల్లన్ = అన్నిటిని; చెప్పుము = చెప్పుము; అబలా = యువతీ {అబల - బలము తక్కువ ఉండునామె, స్త్రీ}; యుద్యత్కురంగేక్షణా - ఉద్యత్ = మెరయుచున్న; కురంగ = లేడివంటి; ఈక్షణా = చూపులు కలబాలికా.

10.2-118-వ.| అనిననర్జునునకుఁగాళింది - అనినన్ = అని అడుగగా; అర్జునున్ = అర్జునుని; కున్ = కు; కాళింది = కాళింది; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-119-మ.| నరవీరోత్తమ - నర = మానవ, అర్జునా; వీర = వీరులలో; ఉత్తమ = శ్రేష్ఠుడా; యేను - ఏను = నేను; సూర్యుని = సూర్యుని యొక్క; సుతన్ = కుమార్తెను; నాపేరు - నా = నా యొక్క; పేరు = నామము; కాళింది = కాళింది; భాస్కరసంకల్పితగేహమందు - భాస్కర = సూర్యునిచేత; సంకల్పిత = ఏర్పరుపబడిన; గేహము = ఇల్లు; అందున్ = అందు; నదిలోఁగంజాక్షు - నది = నది; లోన్ = అందు; కంజాక్షున్ = కృష్ణుని {కంజాక్షుడు - పద్మాక్షుడు, విష్ణువు}; విష్ణుంబ్రభున్ - విష్ణున్ = కృష్ణుని {విష్ణువు - వ్యాపించుశీలము కలవాడు, హరి}; ప్రభున్ = కృష్ణుని {ప్రభువు - సర్వమునకు ఈశ్వరుడు, విష్ణువు}; వరుగాఁగోరి - వరున్ = భర్త; కాన్ = అగుటను; కోరి = అపేక్షించి; తపంబుసేయుదునొరున్ - తపంబున్ = తపస్సు; చేయుదున్ = చేయుచున్నాను; ఒరున్ = ఇతరుని; వాంఛింపఁగృష్ణుండు - వాంఛింపన్ = కోరను; కృష్ణుండు = కృష్ణుడు; వన్యరతిన్ = వేటాడవేడుకతో; వచ్చి = వచ్చి; వరించునంచుఁబలికెన్ - వరించును = పెండ్లాడును; అంచున్ = అని; పలికెన్ = చెప్పెను; నా = నా యొక్క; తండ్రి = నాన్న; నాతోడుతన్ - నా = నా; తోడుతన్ = తోటి.

10.2-120-వ.| అనిన - అనినన్ = అని చెప్పగా; విని = విని; ధనంజయుఁడా - ధనంజయుండు = అర్జునుడు; ఆ = ఆ యొక్క; నీలవేణి = సుందరి యొక్క {నీలవేణి - నల్లని శిరోజములు కలామె, స్త్రీ}; పలుకులు = మాటలు; హరికింజెప్పిన - హరి = కృష్ణుని; కిన్ = కి; చెప్పినన్ = చెప్పగా; విని = విని; సర్వజ్ఞుండైన - సర్వజ్ఞుండు = సర్వము తెలిసినవాడు; ఐన = అయిన; హరియు - హరియున్ = కృష్ణుడు; హరిమధ్యను = వనితను {హరిమధ్య - సింహామువంటి నడుము కలామె, స్త్రీ}; రథంబుమీఁదనిడుకొని - రథంబు = రథము; మీదన్ = పైన; ఇడుకొని = పెట్టుకొని; ధర్మరాజుకడకుంజని - ధర్మరాజు = ధర్మరాజు; కడ = దగ్గర; కున్ = కి; చని = వెళ్ళి; వారలుగోరిన - వారలు = వారు; కోరిన = అపేక్షించగా; విశ్వకర్మను = విశ్వకర్మను; రావించి = రప్పించి; వారి = వారల యొక్క; పురంబతివిచిత్రంబు - పురంబు = నగరమును; అతి = మిక్కిలి; విచిత్రంబు = అద్బుతమైనదిగా; సేయించె - చేయించె = చేయించెను.

10.2-121-క.| దేవేంద్రుని = దేవేంద్రుడి యొక్క; ఖాండవమప్పావకునకునీఁదలంచి - ఖాండవమున్ = ఖాండవవనమును; ఆ = ఆ ప్రసిద్ధుడైన; పావకున్ = అగ్నిదేవుని {పావకుడు - పవిత్రము చేయువాడు, అగ్ని}; ఈన్ = ఇవ్వవలెనని; తలంచి = భావించి; పార్థుని = అర్జునుని; రథికుంగావించి - రథికున్ = రథమునందలియోధునిగా; కావించి = చేసి; సూతుఁడయ్యెను - సూతుడు = సారథి; అయ్యెను = అయ్యెను; గోవిందుఁడు - గోవిందుడు = కృష్ణుడు; మఱఁదితోడఁగూరిమి - మఱిది = మేనత్తకొడుకు (అర్జునుని); తోడన్ = తోటి; కూరిమి = మైత్రి; వెలయన్ = ప్రకాశించగా.

10.2-122-వ.| ఇట్లు = ఈ విధముగ ; నరనారాయణులు = కృష్ణార్జునులు; సహాయులుగా - సహాయులు = తోడుపడినవారు; కాన్ = కాగా; దహనుండు = అగ్నిదేవుడు {దహనుడు - దహింపజేయు వాడు, అగ్ని}; ఖాండవవనంబు - ఖాండవ = ఖాండవము అను ; వనంబున్ = వనమును; దహించిన - దహించినన్ = కాల్చివేయగా; సంతసించి = సంతోషించి; విజయునకునక్షయతూణీరంబులునభేద్యకవచంబును - విజయున్ = అర్జునుని; కున్ = కి; అక్షయ = తరుగని; తూణీరంబులున్ = బాణములుగల పొదులు; అభేద్య = భేదింపరాని; కవచంబును = కవచమును; గాండీవమనియెడి - గాండీవము = గాండీవము; అనియెడి = అనెడి; బాణాసనంబును = విల్లును; దివ్యరథంబును - దివ్య = మహిమాన్వితమైన; రథంబును = రథమును; ధవళరథ్యంబులనునిచ్చెనందు - ధవళ = తెల్లని; రథ్యంబులను = గుర్రములను; ఇచ్చెన్ = ఇచ్చెను; అందున్ = అప్పుడు.

10.2-123-ఉ.| వాసవసూనుచేఁదనకు - వాసవసూను = అర్జునుని {వాసవసూనుడు - ఇంద్రుని కొడుకు, అర్జునుడు}; చేన్ = వలన; తన = అతని; కున్ = కి; వహ్నిశిఖాజనితోగ్రవేదనల్ - వహ్ని = అగ్ని; శిఖా = మంటలచేత; జనిత = కలిగెడి; ఉగ్ర = భయంకరమైన; వేదనల్ = బాధలు; పాసినఁజేసి - పాసినన్ = తొలగుట; చేసి = వలన; యొక్క - ఒక్క = ఒకానొక; సభ - సభన్ = సభామండపమును; పార్థునకిచ్చె - పార్థున్ = అర్జునుని; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; మయుండు = మయుడు; ప్రీతుఁడై - ప్రీతుడు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; యా - ఆ = ఆ; సభలోనఁగాదె - సభ = సభామండపము; లోనన్ = అందునే; కాదే = కాదా; గమనాగమనంబులఁగౌరవేంద్రుఁడుల్లాసముఁబాసి - గమన = పోక; ఆగమనంబులన్ = రాకలలో; కౌరవేంద్రుడు = దుర్యోధనుడు; ఉల్లాసమున్ = ఉత్సాహము; పాసి = విడిచి; యుండుట - ఉండుట = అగుట జరిగెను;

**జలస్థలనిర్ణయ** - జలస్థల = నీళ్ళుండు ప్రదేశము; నిర్ణయ = అవునోకాదోతెలిసెడి; **బుద్ధిహీనుఁడై** - బుద్ధి = జ్ఞానము; హీనుడు = లేనివాడు; ఐ = అయ్యి.

10.2-124-వ.| **అంతంగృష్ణుండు** - అంతన్ = పిమ్మట; కృష్ణుండు = కృష్ణుడు; **ధర్మరాజప్రముఖుల** - ధర్మరాజు = ధర్మరాజు; ప్రముఖుల = మున్నగువారి; వీడుకొని = శలవుతీసుకొని; సాత్యకి = సాత్యకి; ప్రముఖ = మున్నగు; **సహచరులుగొలువ** - సహచరులున్ = పరిజనులు; కొలువన్ = సేవించుచుండగా; మరలి = వెనుతిరిగి; తన = అతని యొక్క; **పురంబునకుంజని** - పురంబున్ = పట్టణమున; కున్ = కు; చని = వెళ్ళి; **బంధుజనంబులకుఁబరమానందంబు** - బంధు = బంధువులు; జనంబుల = అందరి; కున్ = కి; ఆనందంబున్ = సంతోషము; **సేయుచునొక్క** - చేయుచున్ = కలిగించుచు; ఒక్క = ఒకానొక; పుణ్య = మంచి; **దివసంబున** - దివసంబునన్ = రోజున; **శుభలగ్నంబునంగాళిందింబెండ్లి** - శుభలగ్నంబునన్ = మంచిముహూర్తమునందు; కాళిందిన్ = కాళిందిని; పెండ్లి = పెండ్లి; **యయ్యె** - అయ్యెన్ = ఆడెను; **మఱియునవంతిదేశాధీశ్వరులయిన విందానువిందులు** - మఱియున్ = పిమ్మట; అవంతి = అవంతి అను దేశమును; దేశాధీశ్వరులు = ఏలువారు; అయిన = ఐన; వింద = విందుడు; అనువిందులు = అనువిందులు; **దుర్యోధనునకువశులై** - దుర్యోధనున్ = దుర్యోధనుని; కున్ = కి; వశులు = ప్రేరణకులోనైనవారు; ఐ = అయ్యి; **హరికి** - హరి = కృష్ణుని; కిన్ = కి; మేనత్త = మేనత్త {మేనత్త - తండ్రికి చెల్లెలు}; **యైన** - ఐన = అగు; రాజాధిదేవి = రాజాధిదేవి యొక్క; **కూఁతురైన** - కూతురు = పుత్రిక; ఐన = అయిన; తమ = వారి; చెలియలిని = చెల్లెలును; వివాహంబు = పెండ్లి; **సేయనుద్యోగించి** - చేయన్ = చేయవలెనని; ఉద్యోగించి = ప్రయత్నించి; **స్వయంవరంబుఁజాటించిన** - స్వయంవరంబున్ = స్వయంవరమును {స్వయంవరము - రాకుమారి నిర్ణయించిన సభలోని వారిలో తనకు నచ్చిన లేదా నియమించిన పరీక్షలో నెగ్గిన వానిని అంగీకరించి వరించుట}; చాటించినన్ = ప్రకటించగా.

10.2-125-క.| భూరమణులు = రాజులు; **సూడఁగ** - చూడగన్ = చూస్తుండగా; హరి = కృష్ణుడు; **వీరతఁజేకొనియె** - వీరతన్ = శూరత్వముచేత; చేకొనియెన్ = చేపట్టెను; మిత్రవిందను = మిత్రవిందను; **నిత్యాపూరిత** - నిత్య = ఎల్లప్పుడు; ఆపూరిత = సంపూర్ణమైన; **సుజనానందంబారు** - సుజన = సత్పురుషుల; ఆనందన్ = సంతోషించుటకలామెను; చారు = మనోజ్ఞమైన; **చికురకాంతివిజితషట్పదబృందన్** - చికుర = ముంగురుల; కాంతిన్ = ప్రకాశముచేత; విజిత = జయింపబడిన; షట్పద = తుమ్మెదల {షట్పద - ఆరుకాళ్ళ పురుగు, తుమ్మెద}; బృందన్ = సమూహము కలామెను.

10.2-126-సీ.| జననాథ = రాజా; వినుము = వినుము; **కోసలదేశమేలెడి** - కోసల = కోసల అను ; దేశమున్ = రాజ్యమును; ఏలెడి = పాలించెడి; **నగ్నజిత్తను** - నగ్నజిత్తు = నగ్నజిత్తు; అను = అనెడి; **నరనాథుఁడొకడు** - నరనాథుడు = రాడు; ఒకడు = ఒకతను; సుమతి = మంచిబుద్ధిగలవాడు; **ధార్మికుఁడుదత్సుత** - ధార్మికుడున్ = ధర్మమునడపువాడు; తత్ = అతని; సుత = పుత్రిక; **నాగ్నజితి** - నాగ్నజిత్తి = నాగ్నజిత్తి; **యను** - అను = అనెడి; కన్యక = యువతి; **గుణవతిగలదు** - గుణవతి = గుణవంతురాలు; కలదు = ఉన్నది; **దానిఁబెండ్లియాడుటకునై** - దానిన్ = ఆమెను; పెండ్లి = వివాహము; ఆడుట = చేసికొనుట; కున్ = కు; ఐ = అయ్యి; **పృథివీశులేతెంచి** - పృథివీశులు = అనేకమైన రాజులు ;

ఏతెంచి = వచ్చి; వాఁడికొమ్ములుగల - వాడి = సూదిగానున్న, పదునైన; కొమ్ములు = కొమ్ములు; కల = కలిగిన; వాని - వానిన్ = వాటిని; వీర = వీరుల; గంధంబు = వాసన; సోఁకినఁగాలుద్రవ్వెడివానినతి - సోకినన్ = తగిలితేచాలు; కాలుద్రవ్వెడు = పోరుకుసిద్ధపడెడి; వానిన్ = వాటిని; అతి = మిక్కిలి; మదమత్తంబులైన - మద = మదముచేత; మత్తంబులు = ఒళ్ళుతెలియనావేశంగలవి; ఐన = అయిన; వాని - వానిన్ = వాటిని.

10.2-126.1-తే.| గోవృషంబులనేడింటిఁగూర్చి - గోవృషంబులన్ = ఆబోతులను; ఏడింటిన్ = ఏడింటిని (7); కూర్చి = కలిపికట్టి; తిగిచి = లాగి; బాహుబలముననెవ్వఁడు - బాహుబలముననన్ = భుజబలముతో; ఎవ్వడు = ఎవరు; పట్టి = పట్టుకొని; కట్టునతఁడు - కట్టునో = కట్టవేయునో; అతడు = అతనే; కన్యకుఁదగు - కన్య = బాల; కున్ = కు; తగు = తగిన; వరుండనిన - వరుండు = భర్త; అనినన్ = అనగా; వానిఁబట్టఁజాలక - వానిన్ = వాటిని; పట్టజాలక = పట్టలేక; పోదురు = పోవుచున్నారు; ప్రజలు = వచ్చినవారందరు; బెగడి = బెదిరిపోయి.

10.2-127-వ.| ఇట్లు = ఈ విధముగ ; గోవృషంబుల - గోవృషంబులన్ = ఆబోతులను; జయించినవాఁడక్కన్యకు - జయించి = గెలిచిన; వాడు = వాడే; ఆ = ఆ; కన్య = కుమారి; కున్ = కు; వరుండనిన - వరుండు = పెనిమిటి; అనినన్ = అనగా; భగవంతుండైన - భగవంతుండు = షడ్గుణైశ్వర్యసంపన్నుడు {భగవంతుడు - శ్లో. ఉత్పత్తించ వినాశంచ భూతానామా గతింగతిం, వేత్తి విద్యామవిద్యాంచ షణ్ణాంభగ ఇతీరితః. ఈ ఆరు కలవాడు భగవంతుడు }; ఐన = అగు; హరి = కృష్ణుడు; విని = విని; సేనాపరివృతుండై - సేనా = సైన్యములచేత; పరివృతుండు = చుట్టుగలవాడు; ఐ = అయ్యి; కోసలపురంబునకుంజనినంగోసలాధీశ్వరుండును - కోసల = కోసల అను; పురంబున్ = పట్టణమున; కున్ = కు; చనినన్ = వెళ్ళగా; కోసలా = కోసలపురమునకు; అదీశ్వరుండును = రాజు; హరినెదుర్కొని - హరిన్ = కృష్ణుని; ఎదుర్కొని = ఎదురేగి; యర్ఘ్య - అర్ఘ్య = అర్ఘ్యము ఇచ్చుట; పాద్యాది - పాద్య = పాద్యము ఇచ్చుట; ఆది = మున్నగు; విధులంబూజించి - విధులన్ = క్రియలచేత; పూజించి = అర్చించి; పీఠంబు = ఆసనము; సమర్పించి = ఇచ్చి; ప్రతివందితుండైయున్న - ప్రతివందితుండు = ప్రతినమస్కారము పొందిన వాడు; ఐ = అయ్యి; ఉన్న = ఉన్నట్టి; యెడ - ఎడన్ = సమయమునందు.

10.2-128-క.| ఆ = ఆ యొక్క; రాజకన్య = రాకుమారి; ప్రియముననా - ప్రియమునన్ = ఇష్టముతో; ఆ = ఆ ప్రసిద్ధుడైన; రాజీవాక్షు - రాజీవాక్షున్ = కృష్ణుని {రాజీవాక్షుడు - ఎఱ్ఱకలువలవంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; మోహనాకారుఁద్రిలోకారాధితు - మోహనాకారున్ = కృష్ణుని {మోహనాకారుడు - మోహము పుట్టించెడి ఆకారము కలవాడు, కృష్ణుడు}; త్రిలోకారాధితున్ = కృష్ణుని {త్రిలోకారాధితుడు - ముల్లోకములచేత ఆరాధింపబడు వాడు , విష్ణువు}; మాధవుఁదనకారాధ్యుండైన - మాధవున్ = కృష్ణుని {మాధవుడు - యదు పుత్రుడు అగు మధువు వంశమున అవతరించిన వాడు, కృష్ణుడు}; తన = ఆమె; కున్ = కు; ఆరాధ్యుండు = పూజనీయుండు; ఐన = అయిన; నాథుఁడని - నాథుడు = భర్త; అన = అని; కోరె - కోరెన్ = కోరుకొనెను; నృపా = రాజా.

10.2-129-వ.| మఱియునక్కన్యకారత్నంబు - మఱియున్ = ఇంతేకాక; ఆ = ఆ యొక్క; కన్యకా = బాలికలలో; రత్నంబు = ఉత్తమురాలు; తన = ఆమె యొక్క; మనంబున - మనంబునన్ = మనస్సునందు.

10.2-130-ఆ.| విష్ణుఁడవ్యయుండు - విష్ణుడు = కృష్ణుడు {విష్ణువు - సర్వవ్యాపకుడు, హరి}; అవ్యయుండు = కృష్ణుడు {అవ్యయుడు - నాశము లేని వాడు, విష్ణువు}; విభుఁడుగావలెనని - విభుడు = భర్త; కావలెను = అవ్వాలి; అని = అని; నోఁచినట్టి - నోచినట్టి = ఆచరించినటువంటి; తొంటి = పూర్వజన్మలలో; నోముఫలము - నోము = వ్రతుముల; ఫలము = ఫలితము; సిద్ధమయ్యెనేనిఁజేకొనుఁటో - సిద్ధమయ్యెనేని = నెరవేరినపక్షమున; చేకొనుటో = చేపట్టును కదా; నన్నుఁజక్రధరుఁడు - నన్నున్ = నన్ను; చక్రధరుడు = కృష్ణుడు {చక్రధరుడు - చక్రము ధరించు వాడు , విష్ణువు}; వైరిచక్రహరుఁడు - వైరి = శత్రువుల; చక్ర = సమూహములను; హరుడు = హరింపజేయువాడు.

10.2-131-మ.| సిరియుంబద్మభవేశ - సిరియున్ = లక్ష్మీదేవి; పద్మభవ = బ్రహ్మదేవుడు {పద్మభవుడు - పద్మమున పుట్టిన వాడు , బ్రహ్మ}; ఈశ = శివుడు; దిక్పతులు - దిక్పతులున్ = ఇంద్రాది అష్టదిక్పాలకులు {అష్టదిక్పాలకులు - 1 ఇంద్రుడు - తూర్పు దిక్కునకు 2 అగ్ని - ఆగ్నేయ మూలకు 3 యముడు - దక్షిణ దిక్కునకు 4 నిరృతి - నైఋతి మూలకు 5 వరుణుడు - పడమటి దిక్కునకు 6 వాయువు -వాయవ్య మూలకు 7 కుబేరుడు - ఉత్తర దిక్కునకు 8 ఈశానుడు - ఈశాన్య మూలకు పరిపాలకులు}; మున్ = పూర్వము; సేవించి = కొలిచి; యెవ్వాని - ఎవ్వాని = ఎవని యొక్క; శ్రీ = సంపత్కరమైన; చరణాంభోజపరాగముల్ - చరణ = పాదములు అనెడి; అంభోజ = పద్మముల; పరాగముల్ = దుమ్ము అను పుప్పొడిని; శిరములన్ = తలలయందు; సమ్యగ్గతిందాల్తురో - సమ్యక్ = చక్కనైన; గతిన్ = విధముగా; తాల్తురు = ధరించెదరో; ఈ = ఈ యొక్క; ధరణీచక్రభరంబు - ధరణీ = భూ; చక్ర = మండల; భరంబున్ = భారమును; వాపుటకునుద్యత్కేళిమూర్తుల్ - వాపుట = పోగొట్టుట; కునున్ = కు; ఉద్యత్ = పూనిన; కేళీ = లీలా; మూర్తుల్ = అవతారాలను, ఆకృతుల; దయాపరుఁడై - దయా = దయచూపుటందు; పరుడు = ఆసక్తి కలవాడు; ఐ = అయ్యి; యెవ్వఁడుదాల్చునట్టి - ఎవ్వడు = ఎవరైతే; తాల్చున్ = ధరించునో; అట్టి = అటువంటి; హరి = కృష్ణుడు; యెబ్భంగింబ్రవర్తించునో - ఏ = ఏ; భంగిన్ = విధముగా; ప్రవర్తించునో = నడచునో.

10.2-132-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; నాగ్నజితి - నాగ్నజిత్తి = నాగ్నజిత్తి; విచారించునెడఁగృష్ణుండా - విచారించున్ = ఆందోళనపడెడి; ఎడన్ = సమయమునందు; కృష్ణుండు = కృష్ణుడు; ఆ = ఆ యొక్క; రాజుంజూచి - రాజున్ = రాజును; చూచి = చూసి; మేఘగంభీరనినదంబుననిట్లనియె - మేఘ = ఉరుములవంటి; గంభీర = గంభీరమైన; నిదంబునన్ = కంఠధ్వనితో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-133-క.| అన్యుల - అన్యులన్ = ఇతరులను; యాచింపరు - యాచించరు = అడుగరు; రాజన్యులు = రాజవంశస్థులు; సౌజన్యకాంక్షఁజనుదెంచితి - సౌజన్య = సుజనత్వమునందలి; కాంక్షన్ = కోరికచేత; చనుదెంచితి = వచ్చితిని; నీ = నీ యొక్క; కన్యన్ = కుమార్తెను; వేఁడెదనిమ్మా - వేడెదన్ = కోరుచున్నాను; ఇమ్మా = ఇమ్ము;

కన్యాశుల్కదులమేముగాము - కన్యాశుల్కదులము = ఓలి ఇచ్చువారము; మేము = మేము; కాము = కాదు; నరేంద్రా = రాజా.

10.2-134-వ.| అనిన - అనినన్ = అని అడుగగా; రాజిట్లనియె - రాజున్ = ఆ రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-135-శా.| కన్యంజేకొననిన్నిలోకముల - కన్యన్ = కుమారిని; చేకొనన్ = పెండ్లాడుటకు; ఇన్ని = ఈ అన్ని; లోకములన్ = లోకములలోను; నీకన్నన్ - నీ = నీ; కన్నన్ = కంటెను; ఘనుండైన - ఘనుండు = గొప్పవాడు; ఐన = అయిన; రాజన్యుండెవ్వఁడు - రాజు = రాజు; అన్యుండు = ఇతరుడు; ఎవ్వడు = ఎవరు; నీ = నీ యొక్క; గుణంబులకునాశ్చర్యంబునుంబొంది - గుణంబుల్ = గొప్పగుణముల; కున్ = కు; ఆశ్చర్యంబునున్ = అద్భుతమును; పొంది = పొంది; తానన్యారంభము - తాన్ = తాను; అన్య = ఇతర; ఆరంభంబు = ప్రయత్నములు; మాని = విడిచి; లక్ష్మి = లక్ష్మీదేవి; భవదీయాంగంబునన్ - భవదీయ = నీ యొక్క ; అంగంబునన్ = దేహమునందు; నిత్యయై - నిత్య = నిలుకడగానుండునది; ఐ = అయ్యి; ధన్యత్వంబునుఁజెంది - ధన్యత్వంబునున్ = కృతార్థత; చెంది = చెంది; యున్నదిగదా - ఉన్నది = ఉన్నది; కదా = కదా; తాత్పర్యసంయుక్తయై - తాత్పర్య = తత్పరత్వముతో; సంయుక్త = కూడుకొన్నది; యై = అయ్యి.

10.2-136-శా.| చంచద్గోవృషసప్తకంబుఁగడిమిన్ - చంచత్ = తిరుగుచున్న; గోవృష = ఆబోతులు; సప్తకంబున్ = ఏడింటిని (7); కడిమిన్ = పరాక్రమముతో; సైరించి = తట్టుకొని; యెవ్వాఁడు - ఎవ్వాడు = ఎవరైతే; భంజించున్ = శిక్షించునో; వానికిఁగూఁతునిత్తునని - వాని = అతని; కిన్ = కి; కూతున్ = పుత్రికను; ఇత్తును = ఇచ్చెదను; అని = అని; యేఁజీరించినన్ - ఏన్ = నేను; చీరించినన్ = పిలిపించగా; వైభవోదంచద్గర్వులు - వైభవ = ఐశ్వర్యము; ఉదంచత్ = అతిశయముచేత; గర్వులు = గర్వము కలవారు; వచ్చి = చేరి; రాజతనయుల్ = రాకుమారులు; తత్పాద - తత్ = వాటి; పాద = కాళ్ళ యొక్క; శృంగాహతింగించిత్కాలమునోర్వకేగుదురనింగేడించి - శృంగ = కొమ్ముల యొక్క ; హతిన్ = తాకిడులను, దెబ్బలను; కించిత్ = కొద్ది; కాలమున్ = సమయమేనా; ఓర్వక = తట్టుకొనలేక; ఏగుదురు = పోవుచున్నారు; అనిన్ = పోరునకు; కేడించి = వెనుదీసి; భిన్నాంగులై - భిన్న = విరిగిన; అంగులు = అవయవములు కలవారు; ఐ = అయ్యి.

10.2-137-శా.| ఉష్ణాంశుండు = సూర్యుడు {ఉష్ణాంశుడు - ఉష్ణము కల అంశ కలవాడు, సూర్యుడు}; తమంబుఁదోలు - తమంబున్ = చీకటిని; తోలు = తరుము; క్రియ - క్రియన్ = విధముగా; నీవుగ్రాహవక్షోణిలోఁగృష్ణా - నీవు = నీవు; ఉగ్ర = భయంకరమైన; ఆహవ = యుద్ధ; క్షోణి = భూమి; లోన్ = యందు; కృష్ణా = కృష్ణా; వైరులఁదోలినాఁడవు - వైరులన్ = శత్రువులను; తోలినాడవు = తరిమేసితివి; రణక్రీడా - రణ = యుద్ధ; క్రీడా = క్రీడల యందు; విశేషంబులన్ = విశిష్టతలందు; నిష్ణాతుండవు = మిక్కిలినేర్పు కలవాడవు; సప్తగోవృషములన్ - సప్త = ఏడు ( 7); గోవృషములన్ = ఆంబోతులను;

**నేఁడాజి** - నేడు = ఇవాళ; ఆజిన్ = యుద్ధమునందు; భంజించి = శిక్షించి; **రోచిష్ణుత్వంబున** - రోచిష్ణుత్వంబునన్ = ప్రకాశశీలత్వముతో; వచ్చి = వచ్చి; చేకొనుము = వరించుము; మా = మా యొక్క; శీతాంశుబింబాననన్ = కుమారిని {శీతాంశుబింబానన - శీతాంశుబింబ (చంద్రబింబమువంటి) ఆనన (మోము కలామె), సుందరి}.

10.2-138-వ.| అని = అని; నగ్నజిత్తు = నగ్నజిత్తు; తన = అతని; **కూఁతు** - కూతున్ = కుమార్తెను; **వివాహంబునకుంజేసిన** - వివాహంబున్ = పెండ్లాడుట; కున్ = కి; చేసిన = పెట్టిన; సమయంబు = శపథమును; **సెప్పిన** - చెప్పినన్ = చెప్పగా; విని = విని.

10.2-139-చ.| **కనియెనఘారి** - కనియెన్ = చూసెను; అఘారి = కృష్ణుడు {అఘారి - అఘాసురునిశత్రువు, కృష్ణుడు}; **వత్సబకకంసవిదారి** - వత్స = వత్సాసుర; బక = బకాసుర; కంస = కంసులను; విదారి = సంహరించినవాడు; **ఖలప్రహారిదా** - ఖలప్రహారి = కృష్ణుడు {ఖలవిదారి - దుర్జనులను శిక్షించువాడు, కృష్ణుడు}; తాన్ = అతను; **ఘనతరకిల్బిషంబులనగణ్యభయంకరపౌరుషంబులన్** - ఘనతర = మిక్కలి అధికమైన; కిల్బిషంబులన్ = పాపములు చేసినవానిని; అగణ్య = ఎంచరాని; భయంకర = భీకరమైన; పౌరుషంబులన్ = పౌరుషములు కలవానిని; **సునిశితశృంగనిర్దళితశూరసమూహముఖామిషంబులన్** - సునిశిత = మిక్కలి వాడి యైన; శృంగ = కొమ్ములచే; నిర్దళిత = చీల్చబడిన; శూర = వీరుల; సమూహ = సమూహముల; ముఖ = ముఖములందలి; అమిషంబులన్ = మాంసములు కలవానిని; **హననగుణోన్మిషంబుల** - హనన = చంపెడి; గుణ = శీలములు; ఉన్మిషంబులన్ = విరిసినవానిని; **మహాపరుషంబుల** - మహా = అతి; పరుషంబులన్ = క్రూరమైనవానిని; గోవృషంబులన్ = ఆంబోతులను.

10.2-140-ఉ.| చేలము = వస్త్రమును; **చక్కఁగట్టుకొని** - చక్కన్ = చక్కగా బిగించి; కట్టుకొని = కట్టుకొని; **చిత్రగతిన్** - చిత్ర = వింతలైన; గతిన్ = గమనములతో; **వడినేడు** - వడిన్ = వేగముగా; ఏడు = ఏడు (7); **మూర్తులై** - మూర్తులు = రూపములుపొందినవాడు; ఐ = అయ్యి; **బాలుఁడు** - బాలుడు = చిన్నపిల్లాడు; **దారురూపములఁబట్టెడుకైవడిఁబట్టి** - దారు = చెక్క; రూపములన్ = బొమ్మలను; పట్టెడు = పట్టుకొను; కైవడిన్ = రీతిగా; పట్టి = పట్టుకొని; **వీరశార్దూలుఁడు** - వీరశార్దూలుడు = కృష్ణుడు {వీరశార్దూలుడు - వీరులలో పులి వంటి వాడు, కృష్ణుడు}; గ్రుద్ది = పిడికిటిపోటులువేసి; **నేలఁబడఁద్రోచి** - నేలన్ = నేలమీద; పడద్రోసి = పడగొట్టి; **మహోద్ధతిఁగట్టి** - మహా = మిక్కిలి; ఉద్ధతిన్ = గొప్పదనముతో; కట్టి = బంధించి; **యీడ్చె** - ఈడ్చెన్ = ఈడ్చెను; **భూపాలకులెల్ల** - భూపాలకులు = రాజులు; ఎల్లన్ = అందరు; **మెచ్చ** - మెచ్చన్ = మెచ్చుకొనగా; **వృషభంబులఁబర్వతసన్నిభంబులన్** - వృషభంబులన్ = ఆంబోతులను; పర్వత = కొండలను; సన్నిభంబులన్ = సరిపోలువానిని.

10.2-141-వ.| ఇట్లు = ఈ విధముగ; **వృషభంబులనన్నింటినింగట్టి** - వృషభంబులన్ = ఆంబోతులను; అన్నిటినిన్ = అన్నింటిని; కట్టి = కట్టేసి; **యీడ్చినంజూచి** - ఈడ్చినన్ = లాగివేయగా; చూచి = చూసి; **హరికి** - హరి = కృష్ణుని; కిన్ = కి; నగ్నజిత్తు = నగ్నజిత్తు; **నాగ్నజితినిచ్చిన** - నాగ్నజిత్తిన్ = నాగ్నజిత్తిని; ఇచ్చినన్ = ఇవ్వగా;

విధివత్ప్రకారంబునంబెండ్లియయ్యెనా - విధివత్ = పద్దతి; ప్రకారంబునన్ = ప్రకారముగా; పెండ్లియయ్యెన్ = పెండ్లాడెను; ఆ = ఆ యొక్క; రాజసుందరులానందంబునుబొందిరా - రాజ = రాజు యొక్క; సుందరులున్ = భార్యలు; ఆనందంబునున్ = సంతోషమును; పొందిరి = పొందిరి; ఆ = ఆ; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; బ్రాహ్మణాశీర్వాదంబులును - బ్రాహ్మణ = విప్రుల; ఆశీర్వాదంబులును = దీవెనలను; గీత = పాటలను; పటహ = తప్పెటలు; శంఖ = శంఖములు; కాహళ = బాకాలు; భేరీ = పెద్దనగారాలు; మృదంగ = మద్దెలలు యొక్క; నినదంబులునుజెలంగెనంతనా - నినదంబులును = పెద్దశబ్దములు; చెలంగెన్ = చెలరేగెను; అంతన్ = పిమ్మట; ఆ = ఆ యొక్క; కోసలేంద్రుండు = నగ్నజిత్తు {కోసలేంద్రుడు - కోసలదేశ రాజు, నగ్నజిత్తు}; దంపతుల - దంపతులన్ = భార్యాభర్తలను; రథారోహణంబు - రథ = రథముపై; ఆరోహణంబు = ఎక్కుట; సేయించి - చేయించి = చేయించి; పదివేల = పదివేలు (10000); ధేనువులును = ఆవులు; విచిత్రాంబరాభరణ - విచిత్ర = చిత్రముగనేసిన; అంబర = వస్త్రములు; ఆభరణ = భూషణములచే; భూషితలైన - భూషితలు = అలంకరింపబడినవారు; ఐన = అయిన; యువతులు = యౌవనస్త్రీలు; మూఁడువేలునుదొమ్మిదివేల - మూడువేలును = మూడువేలమందిని (3000); తొమ్మిదివేల = తొమ్మిదివేలు (9000); గజంబులును = ఏనుగులు; గజంబులకు - గజంబుల్ = ఏనుగుల; కున్ = కు; శతగుణంబులైన - శత = నూరు (100); గుణంబులు = ఱెట్లు; ఐన = అయిన; రథంబులును = రథములు; రథంబులకు - రథంబుల్ = రథముల; కున్ = కు; శతగుణంబులైన - శత = నూరు (100); గుణంబులు = ఱెట్లు; ఐన = అయిన; హయంబులును = గుర్రములు; హయంబులకు - హయంబుల్ = గుర్రముల; కున్ = కు; శత = వంద (100); గుణాధికంబైన - గుణ = ఱెట్లు కన్నా; అధికంబు = ఎక్కువ; ఐన = అయిన; భటసమూహంబునునిచ్చి - భట = సైనికుల; సమూహంబునున్ = సమూహము; ఇచ్చి = ఇచ్చి; పుత్తెంచిన - పుత్తెంచినన్ = పంపించగా; వచ్చునప్పుడు - వచ్చున్ = వచ్చెడి; అప్పుడు = సమయమునందు;

10.2-142-ఉ.| భూతి = వైభవము; యెలర్పఁగోసలుని - ఎలర్పన్ = అతిశయింపగా; కోసలుని = నగ్నజిత్తు యొక్క; పుత్త్రికకై - పుత్రిక = కూతురు; కై = కోసము; చనుదెంచి = వచ్చి; తొల్లి = ముందు; యాఁబోతులచేత నోటువడిపోయిన - ఆబోతుల = ఆంబోతుల; చేతన్ = చేత; ఓటిపడిపోయిన = ఓడిపోయిన; భూపతులెల్ల - భూపతులు = రాజులు; ఎల్లన్ = అందరు; మాధవుండా - మాధవుండు = కృష్ణుడు; ఆ = ఆ యొక్క; తరుణిన్ = యువతిని {తరుణి - తరుణ వయస్కురాలు, స్త్రీ}; వరించుట - వరించుటన్ = పెండ్లాడుట; చరావలిచే - చర = చారుల; అవలీ = సమూహము; చేన్ = వలన; విని = విని; త్రోవ - త్రోవన్ = దారిలో; సైన్యసంఘాతముతోడఁదాఁకిరరి - సైన్య = సేనా; సంఘాతము = సమూహము; తోడన్ = తోటి; తాకిరి = ఎదిరించిరి; అరి = శత్రువుల; గర్వవిమోచనుఁబద్మలోచనున్ - గర్వ = గర్వమును; విమోచనున్ = తొలగించువానిని; పద్మలోచనున్ = పద్మాక్షుని, కృష్ణుని.

10.2-143-ఉ.| దండినరాతులెల్ల - దండిన్ = పరాక్రమముతో; ఆరాతులు = శత్రువులు; ఎల్లన్ = అందరు; హరిఁదాఁకిననడ్డమువచ్చి - హరిన్ = కృష్ణుని; తాకినన్ = ఎదిరించగా; అడ్డమువచ్చి = అడ్డమువచ్చి; వీఁకతో - వీక =

పరాక్రమము; తోన్ = తోటి; భండనభూమియందుఁదన - భండన = యుద్ధ; భూమి = భూమి; అందున్ = లో; తన = అతని; బాంధవులెల్లను - బాంధవులు = బంధువులు; ఎల్లన్ = అందరు; సన్నుతింపఁగా - సన్నుతింపన్ = స్తుతించగా; గాండివచాపముక్త - గాండివ = గాండివము అను {గాండివము - అర్జునిని ధనుస్సు పేరు}; చాప = విటినుండి; ముక్త = విడువబడిన; విశిఖంబుల - విశిఖంబులన్ = బాణములతో; వైరులనెల్లఁజంపె నాఖండలనందనుండు - వైరులన్ = శత్రువులను; ఎల్లన్ = అందరిని; చంపెన్ = చంపెను; ఆఖండలనందనుండు = అర్జునుడు {ఆఖండలనందనుడు - ఆఖండలుడు (పర్వతములను ఖండించినవాడు, ఇంద్రుడు) యొక్క నందనుడు, అర్జునుడు}; శశకంబుల - శశకంబులన్ = కుందేళ్ళను; సింహము = సింహము; చంపుకైవడిన్ - చంపు = చంపు; కైవడిన్ = విధమున.

10.2-144-వ.| ఇట్లు = ఈ విధమున ; హరి = హరి; నాగ్నజితింబెండ్లియై - నాగ్నజిత్తిన్ = నాగ్నజిత్తిని; పెండ్లియై = పెండ్లాడి; యరణంబులు - అరణంబులు = కట్నములు; పుచ్చుకొని = తీసుకొని; ద్వారకానగరంబునకు - ద్వారకా = ద్వారక అను ; నగరంబున్ = పట్టణమున; కున్ = కు; వచ్చి = వచ్చి; సత్యభామతోడంగ్రీడించుచుండె - సత్యభామ = సత్యభామ; తోడన్ = తోటి; క్రీడించుచుండె = విహరించుచుండెను; మఱియును = ఇదికాక.

10.2-145-మ.| జనవంద్యన్ - జన = జనులచే; వంద్యన్ = పొగడబడునామెను; శ్రుతకీర్తినంద్యఁదరుణిన్ - శ్రుతకీర్తిన్ = శ్రుతకీర్తిని {శ్రుతకీర్తి - కృష్ణుని మేనత్త}; నంద్యన్ = సంతోషింపజేయునామెను; తరుణిన్ = యౌవనవతిని; సందర్శనక్షోణిపాద్యనుజన్ - సందర్శన = సందర్శనుడు అను ; క్షోణిపాది = రాజు యొక్క; అనుజన్ = సోదరిని; మేనమఱందలిన్ = మేనమరదలును {మేనమరదలు - మేనత్త కూతురు}; విమలలోలాపాంగఁగైకేయి - విమల = స్వచ్ఛమైన; లోలా = చలించెడి; అపాంగన్ = కడకన్నులు కలామెని; కైకేయన్ = కేకయరాజకుమారిని; నిర్ధనయోన్నిద్రఁబ్రపూర్ణసద్గుణసముద్రన్ - నిర్ధన్ = నున్ననిదేహముకలామెను; అయోన్నిద్రన్ = పరాకుపడని ఆమెను; ప్రపూర్ణ = సంపూర్ణమైన; సత్ = మంచి; గుణ = గుణములు; సముద్రన్ = సమృద్ధిగాకలామెను; భద్రనక్షుద్రనా - భద్రన్ = భద్ర అనునామెను ; అక్షుద్రన్ = అంగవైకల్యములులేనామె; ఆ = ఆ ప్రసిద్ధుడైన; వనజాతాక్షుఁడు - వనజాతాక్షుడు = పద్మాక్షుడు, కృష్ణుడు; పెండ్లియాడెనహితవ్రాతంబు - పెండ్లియాడెన్ = వివాహముచేసికొనెను; అహిత = శత్రువుల; వ్రాతంబు = సమూహము; భీతిల్లఁగన్ - భీతిల్లగన్ = భయపడునట్లుగా.

10.2-146-వ.| మఱియును = మరింక.

10.2-147-చ.| అమరులఁబాఱఁదోలి - అమరులన్ = దేవతలను; పాఱదోలి = తరిమేసి; భుజగాంతకుఁడైన - భుజగ = సర్పములకు {భుజగాంతకుడు - సర్పముల పాలిటి యముడు, గరుత్మంతుడు}; అంతకుడు = యముడు; ఐన = అయిన; ఖగేశ్వరుండు = గరుత్మంతుడు {ఖగేశ్వరుడు -ఖగము (పక్షు)లకు ఈశ్వరుడు, గరుత్మంతుడు}; మున్నమృతముఁదెచ్చుకైవడి - మున్ను = పూర్వము; అమృతమున్ = అమృతమును; తెచ్చు = తీసుకొచ్చిన; కైవడిని = విధముగా; మదాంధుల - మద = చెడ్డగర్వముచేత; అంధులు = కానరానివారైన; రాజులనుక్కడంచియా - రాజులన్ = రాజులను {రాజు - రంజయంతి

రాజః, రంజింపజేయువాడు, రాజు}; ఉక్కు = మదము; అడంచి = అణచివేసి; ఆ = ఆ ప్రసిద్ధుడైన; **కమలదళాయతేక్షణుఁడుగైకొని** - కమలదళాయతేక్షణుడు = కృష్ణుడు {కమలదళాయతేక్షణుడు - కమల (తామర) దళ (రేకులవంటి) ఆయత (విశాలమైన) ఈక్షణుడు (కన్నులు కలవాడు) , కృష్ణుడు}; కైకొని = చేపట్టి; తెచ్చెను = తీసుకొచ్చెను; **మద్రకన్యకన్** - మద్ర = మద్రదేశ రాజు యొక్క; కన్యకన్ = కూతురును; **సమదమృగేక్షణన్** - సమద = మదించిన; మృగ = లేడివంటి; ఈక్షణన్ = కన్నులుకలామెను; **నయవిచక్షణ** - నయ = నీతి యందు ; విచక్షణన్ = వివేచనకలామెను; **లక్షణఁబుణ్యలక్షణన్** - లక్షణన్ = లక్షణ అనునామెను; పుణ్య = శుభకరమైన; లక్షణన్ = లక్షణములు కలామెను.

10.2-148-వ.| ఇట్లు = ఈ విధముగా ; **హరికి** - హరి = కృష్ణుని; కిన్ = కి; **రుక్మిణియు** - రుక్మిణియున్ = రుక్మిణి; **జాంబవతియు** - జాంబవతియున్ = జాంబవతి; **సత్యభామయుఁగాళిందియు** - సత్యభామయున్ = సత్యభామ; కాళిందియున్ = కాళింది; **మిత్రవిందయు** - మిత్రవిందయున్ = మిత్రవింద; **నాగ్నజితియు** - నాగ్నజిత్తియున్ = నాగ్నజిత్తి; **భద్రయు** - భద్రయున్ = భద్ర; **మద్రరాజనందన** - మద్ర = మద్రదేశపు; రాజనందన = రాకుమారి; **యైన** - ఐన = అగు; **లక్షణయుననంగనెనమండ్రుభార్యలైరి** - లక్షణయున్ = లక్షణ; అనన్ = అనెడి; ఎనమండ్రు = ఎనిమిదిమంది (8); భార్యలు = భార్యలు; ఐరి = అయ్యారు; **మఱియు** - మఱియున్ = ఇంకను; **నరకాసురుని** - నరక = నరకుడను; అసురుని = రాక్షసుని; వధియించి = సంహరించి; **తన్నిరుద్ధకన్యల** - తత్ = అతనిచే; నిరుద్ధ = చెరపెట్టబడిన; కన్యలన్ = స్త్రీలను; షోడశసహస్ర = పదహారువేలమంది (16000); **కన్యల** - కన్యలన్ = యువతులను; రోహిణి = రోహిణి; మొదలైన = మున్నగు; **వారింబరిగ్రహించెనని** - వారిన్ = వారిని; పరిగ్రహించెను = చేపట్టెను; అని = అనగా; విని = విని.

10.2-149-క.| **ధరకుంబ్రియనందనుఁడగు** - ధర = భూదేవి; కిన్ = కి; ప్రియ = ఇష్టమైన; నందనుడు = కొడుకు; అగు = ఐన; నరకుని = నరకుడిని; శూరి = కృష్ణుడు {శూరి - శూరుని వంశమున పుట్టినవాడు, కృష్ణుడు}; **యేల** - ఏల = ఎందుకు; **చంపె** - చంపెన్ = సంహరించెను; **నరకాసురుఁడా** - నరక = నరకుడు అను ; అసురుడు = రాక్షసుడు; ఆ = ఆ యొక్క; **వరకుంతలలగు** - వరకుంతలలు = అందగత్తెలు {వరకుంతలు - చక్కటి శిరోజములుకలవారు, సుందరీమణులు}; అగు = ఐన; **చామీకరకుంభస్తనులనేల** - చామీకరకుంభస్తనుల = స్త్రీలను {చామీకరకుంభస్తనులు - చామీకర (బంగారు) కుంభ (కుండలవంటి) స్తనులు (స్తనములు కలవారు) స్త్రీలు}; ఏల = ఎందుకు; **కారంబెట్టెన్** - కారన్ = చెరలో; పెట్టెన్ = పెట్టెను.

10.2-150-వ.| **అనిన** - అనినన్ = అని అడుగగా; **నరేంద్రునకుమునీంద్రుండిట్లనియె** - నరేంద్రున్ = రాజున; కున్ = కు; ముని = మునులలో; ఇంద్రుండు = ఉత్తముడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = చెప్పెను; **నరకాసురునిచేతనదితి** - నరక = నరకుడు అను ; అసురుని = రాక్షసుని; చేతన్ = చేత; అదితి = అదితి యొక్క {అదితి - దేవతల తల్లి }; కర్ణకుండలంబులును = చెవికుండలములు; **వరుణచ్ఛత్రంబును** - వరుణ = వరుణుని; ఛత్రంబును = గొడుగు; **మణిపర్వతమనియెడునమరాద్రిస్థానంబునుగోలుపడుటయునింద్రుండు** - మణిపర్వతము = మణిపర్వతము {మణిపర్వతము - ఇంద్రుడు కొలువుదీరు మేరుపర్వత ప్రదేశము}; అనియెడు = అనెడి; అమరాద్రి = మేరుపర్వత; స్థానంబును = ప్రదేశమును; కోలుపడుటయున్ = అపహరింపబడగా; ఇంద్రుండు = ఇంద్రుడు; వచ్చి = వచ్చి; **హరికి** - హరి = కృష్ణుని;

కిన్ = కి; విన్నవించిన - విన్నవించినన్ = చెప్పుకోగా; హరి = కృష్ణుడు; నరకాసురవధార్థంబు - నరక = నరకుడు అను; అసుర = రాక్షసుని; వధ = చంపుట; అర్థంబు = కోసము; గరుడవాహనారూఢుండై - గరుడవాహన = గరుడవాహనమును; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; చను = వెళ్ళెడి; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; హరికి - హరి = కృష్ణుని; కిన్ = కి; సత్యభామ = సత్యభామ; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-151-శా.| దేవా = స్వామీ; నీవు = నీవు; నిశాటసంఘములనుద్దీపించి - నిశాట = రాక్షసుల {నిశాటుడు - రాత్రి చరించువాడు, రాక్షసుడు}; సంఘములను = సమూహములను; ఉద్దీపించి = మిక్కిలి తేజరిల్లి; చెండాడ - చెండాడన్ = నరికేస్తుండగా; నీ = నీ యొక్క; ప్రావీణ్యంబులు - ప్రావీణ్యంబులున్ = సమర్థతలు; సూడఁగోరుదుఁగదా - చూడన్ = చూడవలెనని; కోరుదున్ = అపేక్షింతును; కదా = కదా; ప్రాణేశ - ప్రాణేశా = పెనిమిటి {ప్రాణేశుడు - ప్రాణమునకు నాయకుడు, భర్త}; మన్నించి = మన్నించి; నన్నీ - నన్ను = నన్ను; నీ = నీ; వెంటంగొనిపొమ్ము - వెంటన్ = కూడా; కొని = తీసుకొని; పొమ్ము = వెళ్ళుము; నేఁడు - నేడు = ఇవాళ; కరుణన్ = దయతో; నేఁజూచి - నేన్ = నేను; చూచి = చూసి; యేతెంచి - ఏతెంచి = వచ్చి; నీ = నీ యొక్క; దేవీ = భార్యల; సంహతికెల్లఁజెప్పుదు - సంహతి = సమూహమువారి; కిన్ = కి; ఎల్లన్ = అందరికి; చెప్పుదున్ = వివరించెదను; భవద్దీప్త - భవత్ = నీ యొక్క; దీప్త = తేజరిల్లెడి; ప్రతాపోన్నతుల్ - ప్రతాప = శౌర్యము యొక్క; ఉన్నతుల్ = గొప్పదనములను.

10.2-152-వ.| అనినఁబ్రాణవల్లభకు - అనినన్ = అని అడుగగా; ప్రాణవల్లభ = ప్రియభార్య; కున్ = కు; వల్లభుండిట్లనియె - వల్లభుండు = ప్రియుడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-153-సీ.| సమదపుష్పంధయ - సమద = మిక్కిల మదించిన; పుష్పంధయ = తుమ్మెదల యొక్క {పుష్పంధయము - పూలలోని మధువుగ్రోలునది, తుమ్మెద}; ఝుంకారములుగావు - ఝుంకారములు = ఝుం అను శబ్దములు; కావు = కావు; భీషణకుంభీంద్రబృంహితములు - భీషణ = భయంకరమైన; కుంభి = ఏనుగు; ఇంద్ర = శ్రేష్ఠముల; బృంహితములు = అరుపులు; వాయునిర్గత - వాయు = గాలికి; నిర్గత = వెలువడిన; పద్మవనరేణువులుగావు - పద్మ = తామర; వన = తోటల; రేణువులు = పుప్పొడిరేణువులు; కావు = కావు; తురగరింఖాముఖోద్ధూతరజములాకీర్ణ - తురగ = గుర్రపు; రింఖా = గిట్టల; ముఖ = మొనలనుండు; ఉద్ధూత = వెలువడు; రజములు = దుమ్ము; ఆకీర్ణ = వెదజల్లబడిన; జలతరంగాసారములుగావు - జల = నీటి; తరంగ = అలల వలని; ఆసారములు = తుంపరుల వానలు; కావు = కావు; శత్రుధనుర్ముక్త - శత్రు = శత్రువుల; ధనుః = విల్లుల నుండి; ముక్త = విడువబడిన; సాయకములుగలహంస - సాయకములు = బాణములు; కలహంస = కలహంసలు {కలహంస - ధూమ్రవర్ణములైన ముక్కు కాళ్ళు రెక్కలు కలిగి మంచి స్వరముతో కలకలారావము చేయు హంసలు}; సారస = బెగ్గురుపక్షులు కల; కాసారములుగావు - కాసారములు = సరస్సులు {కాసారము - కః (నీరు)చేత శ్రేష్ఠమైనది, చెరువు}; కావు = కావు; దనుజేంద్రసైన్య - దనుజ = రాక్షస; ఇంద్ర = ప్రభుల; సైన్య = సేనల; కదంబకములు = సమూహములు.

10.2-153.1-తే.| కమలకహ్లార - కమల = ఎఱ్ఱ తామర; కహ్లార = సౌగంధిక {కహ్లారము - కొంచము ఎరుపు తెలుపు కలిగి మిక్కిలి పరిమళము కలిగిన కలువపువ్వు, సౌగంధికము}; కుసుమసంఘములుగావు - కుసుమ = పూల; సంఘములు = సమూహములు; కావు = కావు; చటుల = తీక్షణములైన; రిపు = శత్రువుల; శూల = శూలములు; ఖడ్గాది - ఖడ్గ = కత్తి; ఆది = మున్నగు; సాధనములు = ఆయుధములు; కన్య = పడుచు; నీవేడ - నీవు = నీవు; ఏడ = ఎక్కడ; రణరంగగమనమేడ - రణరంగ = యుద్ధభూమిలో; గమనము = తిరుగుట; ఏడ = ఎక్కడ; వత్తు - వత్తున్ = తిరిగివస్తాను; వేగమ = శీఘ్రముగా; నిలువుము = ఆగుము; వలదువలదు = వద్దేవద్దు.

10.2-154-వ.| అనినఁబ్రియునకుంబ్రియంబు - అనినన్ = అనగా; ప్రియున్ = భర్త; కున్ = కు; ప్రియంబు = ప్రేమ; జనియింప - జనియింపన్ = పుట్టునట్లుగా; డగ్గఱి = దగ్గరకు వచ్చి.

10.2-155-ఉ.| దానవులైననేమి - దానవులు = రాక్షసులు {దానవులు - దనువు యొక్క కొడుకులు, రాక్షసులు}; ఐనన్ = అయితే; ఏమి = ఏమయింది; మఱి = మరి; దైత్యసమూహములైననేమి - దైత్య = రాక్షస {దైత్యులు - దితి యొక్క కొడుకులు, రాక్షసులు}; సమూహములు = సమూహములు; ఐనన్ = అయితే; ఏమి = ఏమయింది; నీ = నీ యొక్క; మానితబాహుదుర్గముల - మానిత = గొప్ప; బాహు = భుజములు అను; దుర్గముల = కోటల; మాటుననుండఁగనేమి - మాటున = మరుగునందు; ఉండఁగన్ = ఉండగా; ఏమి = ఏమి; శంక = అనుమానము; నీతోనరుదెంతునంచుఁగరతోయజముల్ - నీ = నీ; తోన్ = తోటి; అరుదెంతున్ = వచ్చెదను; అంచున్ = అని; కర = చేతులు అనెడి; తోయజముల్ = పద్మములను; ముకుళించి = జోడించి; మ్రొక్కె - మ్రొక్కె న్ = నమస్కరించెను; నమ్మానినిదన్ను - ఆ = ఆ; మానిని = ఇంతి; తన్ను = తనను; భర్త = పెనిమిటి; బహుమాన పురస్సరదృష్టిఁ జూడఁగన్ - బహుమాన = మన్నించుట; పురస్సర = మెచ్చుకోలు; దృష్టిన్ = చూపులతో; చూడగన్ = చూచుచుండగా.

10.2-156-వ.| ఇట్లు = ఈ విధముగ; తనకు - తన = అతని; కున్ = కి; మ్రొక్కి న = నమస్కరించిన; సత్యభామను గరకమలంబులఁ గ్రుచ్చి - సత్యభామనున్ = సత్యభామను; కర = చేతులు అనెడి; కమలంబులన్ = పద్మములతో; గుచ్చి = పొదిగిపట్టి; యెత్తి - ఎత్తి = పైకిలేపి; తోడ్కొని - తోడు = కూడా; కొని = తీసుకొని; గరుడారూఢుండై - గరుడ = గరుడవాహనముపై; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; హరి = కృష్ణుడు; గగనమార్గంబునంజని - గగన = ఆకాశ; మార్గంబునన్ = మార్గమువెంట; చని = వెళ్ళి; గిరి = కొండలమయమును; శస్త్ర = ఆయుధములమయము; సలిల = నీటిమయము; దహన = అగ్నిమయము; పవన = గాలిమయము; దుర్గమంబై - దుర్గమంబు = కోటలు కలది; ఐ = అయ్యి; మురాసురపాశ - ముర = ముర అను {మురాసురుడు - ము (ఆనందము) ర (నశింపజేయు) అసురుడు (అజ్ఞానాహంకారుడు)}; అసుర = రాక్షసునిచే కల్పింపబడిన; పాశ = బంధనములచేత {అష్టపాశములు - 1పశుపాశము 2భవపాశము 3బంధపాశము 4మోహపాశము 5మోహపాశము 6కర్మపాశము 7దుఃఖపాశము 8కేశపాశము}; పరివృతంబయిన - పరివృతంబు = చుట్టబడినది; అయిన = ఐన; ప్రాగ్జ్యోతిషపురంబు - ప్రాగ్జోతిష = ప్రాగ్జోతిషము అను {ప్రాగ్జోతిషపురము - నరకాసురుని పట్టణము}; పురంబు = పట్టణము; డగ్గఱి = సమీపించి.

10.2-157-మ.| గదచేఁబర్వతదుర్గముల్ - గద = గదాయుధముచేత {విష్ణుమూర్తి గద - కౌమోదకి, వ్యుత్పత్తి. కుం భూమిం మోదయతి హర్షయతీతి కుమోదకో విష్ణుః తస్యేయం కౌమోదకీ, తా. భూమిని సంతోషింపజేయు విష్ణు సంబంధమయినది}; పర్వత = పర్వతమయమైన; దుర్గముల్ = దుర్గములను {దుర్గము - దాటరానిది, కోట}; శకలముల్గావించి - శకలముల్ = ముక్కలు; కావించి = చేసి; సత్తేజిత - సత్ = బాగా; తేజిత = పదునుపెట్టబడిన; ప్రదరశ్రేణుల - ప్రదర = బాణముల; శ్రేణులన్ = సమూహములచేత; శస్త్రదుర్గచయమున్ - శస్త్ర = బాణాదిమయమైన; దుర్గ = దుర్గముల; చయమున్ = సమూహమును; భంజించి = విరగకొట్టి; చక్రాహతింజెదరన్ - చక్రా = చక్రాయుధముతో; హతిన్ = కొట్టుటచేత; చెదరన్ = చెదిరిపోవునట్లు; వాయుజలాగ్ని - వాయు = గాలిమయము; జల = నీటిమయము; అగ్ని = అగ్నిమయము; దుర్గముల - దుర్గములన్ = దుర్గములను; నిశ్శేషంబులంజేసి - నిశ్శేషంబులన్ = మిగలకుండా; చేసి = చేసి; భీప్రదుఁడై - భీప్రదుడు = భయముకలిగించువాడు; ఐ = అయ్యి; వాలునఁద్రుంచెఁగృష్ణుఁడు - వాలునన్ = కత్తితో; త్రుంచెన్ = తెగగొట్టెను; మురప్రచ్ఛన్నపాశంబులన్ - ముర = మురాసురునిచేత; ప్రచ్ఛన్న = కప్పబడిన, కట్టిన; పాశంబులన్ = బంధనములను.

10.2-158-వ.| మఱియును = ఇంకను.

10.2-159-శా.| ప్రాకారంబు - ప్రాకారంబున్ = కోటగోడలను; గదాప్రహారములనుత్పాటించి - గదా = గదాయుధముచేత; ప్రహారములను = మోదుటలచేత; ఉత్పాటించి = పెల్లగిలగొట్టి; యంత్రంబులున్ = కీలుతోవాడుఆయుధాలను; నాకారాతుల = రాక్షసుల {నాకారాతులు - నాకా (స్వర్గవాసులైన దేవతలకు) ఆరాతులు (శత్రువులు) , రాక్షసులు}; మానసంబులును = హృదయములను; భిన్నత్వంబు - భిన్నత్వంబున్ = భేదించుట; సెందంగనస్తోకాకారుఁడు - చెందంగన్ = చెందునట్లుగా; అస్తోక = గొప్ప ఆకారము కల {అస్తోకము - స్తోకము (అల్పము) కానిది}; ఆకారుడు = రూపము కలవాడు; శౌరి = కృష్ణుడు {శౌరి - శూరుని మనుమడు , కృష్ణుడు}; యొత్తె - ఒత్తెన్ = పూరించెను, ఊదెను; విలయోద్ధూతాభ్రనిర్ఘాతరేఖా - విలయ = ప్రళయకాలమునందు; ఉద్ధూత = ప్రేరేపబడిన; అభ్ర = మేఘములవలని; నిర్ఘాత = పిడుగుల యొక్క; రేఖా = రీతిగల; కాఠిన్యముఁబాంచజన్యము - కాఠిన్యమున్ = కఠినత్వము కలది; పాంచజన్యమున్ = పాంచజన్యము అను శంఖమును; విముక్తప్రాణిచైతన్యమున్ - విముక్త = విడువబడిన; ప్రాణి = జీవుల యొక్క; చైతన్యమున్ = చైతన్యములు కలది.

10.2-160-వ.| అంత - అంతన్ = అంతట; లయకాల = ప్రళయకాలమునందలి; కాలాభ్రగర్జనంబు - కాల = నల్లని; అభ్ర = మేఘముల యొక్క; గర్జనంబు = ఉరుముల; పగిదినొప్పునమ్మహాధ్వని - పగిదిన్ = వలె; ఒప్పు = ఒప్పెడి; ఆ = ఆ యొక్క; మహా = గొప్ప; ధ్వనిన్ = శబ్దమును; విని = విని; పంచశిరుండైన - పంచశిరుండు = ఐదుతలలు కలవాడు; ఐన = అయిన; మురాసురుండు - ముర = ముర అను ; అసురుండు = రాక్షసుడు; నిదుర = నిద్రను; సాలించి - చాలించి = మేల్కొని; యావులించి - ఆవులించి = ఆవులించి; నీల్గి = ఒళ్ళువిరచికొని; లేచి = లేచి; జలంబులు = నీళ్ళనుండి; వెడలివచ్చి - వెడలి = బయటకు; వచ్చి = వచ్చి; హరింగని - హరిన్ = కృష్ణుని; కని = చూసి; ప్రళయకాల - ప్రళయ = ప్రళయము; కాల = కాలమునందలి; కీలి = అగ్ని; కైవడి - కైవడిన్ = వలె; మండుచు - మండుచున్ = మండిపడుతు;

దుర్నిరీక్ష్యుండై - దుర్నిరీక్ష్యుండు = చూడశక్యముకానివాడు; ఐ = అయ్యి; కరాళించుచుండన - కరాళించుచున్ = బొబ్బరించుచు, గర్జించుచు; తన = తన యొక్క; పంచ = ఐదు; ముఖంబులం - ముఖంబులన్ = నోళ్ళతోను; పంచభూతమయంబయిన - పంచభూత = పంచభూతములే {పంచభూతములు - పృథివ్యాప్తేజో వాయు ఆకాశములు అను ఐదు భూతములు }; మయంబు = ఆకారముగాకలవి; అయిన = అగు; లోకంబుల - లోకంబులన్ = లోకములను; మ్రింగనప్పళించు - మ్రింగన్ = మిగేయుటకు; అప్పళించు = ప్రయత్నించు; చందంబునంగదిసి - చందంబునన్ = విధముగా; కదిసి = సమీపించి; యాభీలకీలాజటాలంబగు - ఆభీల = భయంకరమైన; కీలా = మంటల; జటాలంబున్ = జటలుగలది; అగు = ఐన; శూలంబున - శూలంబునన్ = శూలముచేత; గరుడుని = గరుత్మంతుని; వైచి = కొట్టి; భూనభోంతరంబులు - భూ = భూమికి; నభః = ఆకాశము; అంతరంబులన్ = మధ్యప్రదేశములందు; నిండనార్చుచు - నిండన్ = నిండిపోవునట్లు; ఆర్చుచున్ = బొబ్బలుపెడుతు.

10.2-161-క.| దురదురఁబరువిడి - దురదుర = బిరబిర, గబగబ {దురదుర - వేగవంతమైన గమనము యొక్క ధ్వన్యనుకరణము}; పరువిడి = పరుగెత్తి; బిరుసున = పరుషత్వముతో; హరి = కృష్ణా; హరి = కృష్ణా; నిలునిలువుమనుచునసురయుఁగదిసెన్ - నిలు = అగు; నిలువుము = ఆగుము; అనుచున్ = అంటు; అసురయున్ = రాక్షసుడు; కదిసెన్ = సమీపించెను; ముురముర = బుడబుడమని {మురముర - అణగుట యందలి ధ్వన్యనుకరణ}; దివిజుల = దేవతల; హృదయము = మనసులలోని; మెరమెర = ఇబ్బంది {మెరమెర - కంట్లో నలుసు లాంటి ధ్వన్యనుకరణము}; యిదె - ఇదె = ఇదిగో ఇప్పుడె ; యడఁగుననుచు - అడగున్ = అణగిపోవును; అనుచున్ = అని; మెఱసెన్ = తేజరిల్లెను; హరియున్ = కృష్ణుడు.

10.2-162-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

10.2-163-క.| గరుడునిపైఁబడ - గరుడుని = గరుత్మంతుని; పైన్ = మీద; పడన్ = పడుటకు; వచ్చిన = వచ్చినట్టి; మురశూలము - ముర = మురాసురుని; శూలమున్ = శూలమును; నడుమనొడిసి - నడుమన్ = మార్గమధ్యన; ఒడిసి = ఒడుపుగా పట్టుకొని; ముత్తునియలుగాఁగరముల - మూడు = మూడు (3); తునియలు = ముక్కలు; కాన్ = అగునట్లు; కరములన్ = చేతులతో; విఱిచి = విగ్గొట్టి; ముకుందుఁడు - ముకుందుండు = కృష్ణుడు; మురముఖముల - ముర = మురాసురుని; ముఖములన్ = ముఖములందు; నిశితవిశిఖములు - నిశిత = వాడియైన; విశిఖములున్ = బాణములను; వడిఁజొనిపెన్ - వడిన్ = వేగముగా; జొనిపెన్ = చొప్పించెను, గుచ్చెను.

10.2-164-మ.| గద = గదను; వ్రేసెన్ = విసిరెను; మురదానవుండు - ముర = ముర; దానవుండు = అసురుడు; హరిపైఁగంసారియుందద్గదన్ - హరి = కృష్ణుని; పైన్ = మీద; కంసారియున్ = కృష్ణుడు {కంసారి - కంసునిశత్రువు, కృష్ణు}; తత్ = ఆ; గదన్ = గదను; గదచేఁద్రుంచి - గద = గదాయుధముచేత; త్రుంచి = విరగగొట్టి; సహస్రభాగములుగాఁగల్పించెనాలోన - సహస్ర = వెయ్యి, అనేకమైన; భాగములుగా = ముక్కలుగా; కల్పించెన్ = చేసెను; ఆలోన = అంతలోనే; వాఁడెదురై -

వాడు = అతడు; ఎదురు = మీదకి వచ్చువాడు; ఐ = అయ్యి; హస్తములెత్తికొంచు - హస్తములు = చేతులు; ఎత్తికొంచున్ = పైకెత్తుకొని; వడి - వడిన్ = వేగముగా; రానీక్షించి - రాన్ = వస్తుండగా; ఈక్షించి = చూసి; లీలాసమగ్రదశన్ - లీలా = వినోదపూరితమైన; సమగ్ర = సంపూర్ణమైన; దశన్ = విధముగా; వాని = అతని; శిరంబులైదును - శిరంబులు = తలలు; ఐదును = ఐదింటిని; వడిన్ = వేగముగా; ఖండించెజక్రాహతిన్ - ఖండించెన్ = తెగనరికెను; చక్రా = చక్రాయుధముతో; హతిన్ = కొట్టుటచేత.

10.2-165-వ.| ఇట్లు = ఈ విధముగ; శిరంబులు = తలలు; చక్రిచక్రధారాచ్ఛిన్నంబులయిన - చక్రి = కృష్ణుని {చక్రి - చక్రాయుధము ధరించు వాడు, కృష్ణుడు}; చక్రా = చక్రాయుధము యొక్క; ధారా = పదునులతో; ఛిన్నంబులు = నరకబడినవి; అయిన = కాగా; వజ్రివజ్రధారా - వజ్రి = ఇంద్రుని; వజ్ర = వజ్రాయుధము యొక్క; ధారా = అంచులచే; దళిత = నరకబడిన; శిఖరంబై - శిఖరంబు = శిఖరములు కలది; ఐ = అయ్యి; కూలెడి = పడిపోయెడి; శిఖరి = పర్వతము; చందంబున - చందంబునన్ = వలె; మురాసురుండు - ముర = మురఅను ; అసురుండు = రాక్షసుడు; జలంబులందుఁగూలిన - జలంబుల్ = నీటి; అందున్ = లో; కూలినన్ = పడిపోగా; వాని = అతని; సూనులు = కొడుకులు; జనకవధజనిత - జనక = తండ్రిని; వధ = చంపుట వలన; జనిత = కలిగిన; శోకాతురులై - శోక = దుఃఖముచేత; ఆతురులు = పీడింపబడినవారు; ఐ = అయ్యి; జనార్దనుమర్దింతుమని - జనార్ధనున్ = కృష్ణుని; మర్దింతుము = చంపుదుము; అని = అని; రణకుర్దనంబునందామ్రుండునంతరిక్షుండు - రణ = యుద్ధమువలని; కుర్దనంబునన్ = క్రీడలో; తామ్రుండు = తామ్రుడు; అంతరిక్షుండు = అంతరిక్షుడు; శ్రవణుండు = శ్రవణుడు; విభావసుండు = విభావసుడు; వసుండునభస్వంతుండునరుణుండుననునేడ్వురు - వసుండు = వసుడు; నభస్వంతుండు = నభస్వంతుడు; అరుణుండు = అరుణుడు; అనన్ = అనెడి; ఏడ్వురు = ఏడుగురు (7); యోధులు = వీరులు; సక్రోధులై - సక్రోధులు = కోపముకలవారు; ఐ = అయ్యి; కాలాంతకచోదితంబైన - కాలాంతక = ప్రళయకాల యమునిచే; చోదితంబు = ప్రేరేపింపబడినవి; ఐన = అగు; ప్రళయ = ప్రళయకాల; పవనసప్తకంబు - పవనసప్తకంబున్ = సప్తవాయువులు ( 7) {సప్తవాయువులు - 1ప్రవహము 2వివహము 3ఆవహము 4ప్రతివహము 5ఉద్వహము 6సంవహము 7పరివహము, మరియొక విధమున, 1గగనము 2స్పర్శనము 3వాయును 4అనిలము 5ప్రాణము 6ప్రాణేశ్వరము 7జీవము}; భంగి - భంగిన్ = వలె; నరకాసురప్రేరితులై - నరక = నరకుడు అను; అసుర = రాక్షసునిచే; ప్రేరితులు = ప్రేరేపింపబడినవారు; ఐ = అయ్యి; రయంబునఁబీఠుండనియెడు - రయంబునన్ = శీఘ్రముగా; పీఠుండు = పీఠుడు; అనియెడు = అనెడి; దండనాథుంబురస్కరించుకొని - దండనాథున్ = సేనానాయకుని; పురస్కరించుకొని = ముందుంచుకొని; పఱతెంచి = పరుగెత్తివచ్చి; హరిందాఁకి - హరిన్ = కృష్ణుని; తాకి = ఎదిరించి; శర = బాణములు; శక్తి = శక్తి ఆయుధము {శక్తి - పలుచేతులు వంటి ప్రక్క యలుగులును నిడుపాటి మొనయును కలిగిన ఆయుధ విశేషము}; గదా = గదాయుధము {గద - చేత పట్టుకొన వీలైన పొడవైన కడ్డీ దాని చివర పెద్ద బరువైన గుండ్రటి తల కలిగిన ఆయుధవిశేషము, గుదియ}; ఖడ్గ = కత్తి; కరవాల = పొడవైన కత్తి, చేకత్తి; శూలాది - శూల = శూలము {శూలము - బాగా పొడవైన సన్నని కడ్డీ చివరన కొన బాగా సూదిగా ఉండెడి దళసరిగా నున్న ఆకు రూపు ఆయుధవిశేషము}; ఆది = మున్నగు; సాధనంబులు = ఆయుధములు; ప్రయోగించిన - ప్రయోగించినన్ = ప్రయోగించగా.

10.2-166-ఉ.| ఆ = ఆ; దనుజేంద్రయోధ - దనుజ = రాక్షస; ఇంద్ర = రాజు యొక్క; యోధ = వీరుల; వివిధాయుధసంఘమునెల్లనుగ్రతన్ - వివిధ = నానవిధములైన; ఆయుధ = ఆయుధముల; సంఘమున్ = సమూహమును; ఎల్లనున్ = అన్నిటిని; ఉగ్రతన్ = తీవ్రతతో; మేదినిఁగూలనేయుచు - మేదినిన్ = నేలపై; కూలనేయుచున్ = పడగొట్టుచు; సమిద్ధనిరర్గళ - సమ = మిక్కిలి; ఇద్ధ = ప్రకాశవంతమైన; నిరర్గళ = అడ్డులేని; మార్గణాళిఁగ్రవ్యాదకులాంతకుండసుర - మార్గణ = బాణముల; ఆళిన్ = సమూహముచేత {క్రవ్యాదుడు - మాంస భక్షకుడు, రాక్షసుడు}; క్రవ్యాదకులాంతకుండు = కృష్ణుడు {క్రవ్యాదకులాంతకుడు - క్రవ్యాద (రాక్షస) కులమునకు అంతకుడు (యముడు), విష్ణువు}; అసుర = రాక్షసుల {అసురులు - సుర (దేవత)లు కాని వారు, రాక్షసులు}; హస్త = చేతులు; భుజానన - భుజ = భుజములు; ఆనన = ముఖములు; కంఠ = మెడలు; జాను = మోకాళ్ళు; జంఘాదులఁద్రుంచివైచెఁదిలలంతలు - జంఘా = పిక్కలు; ఆదులన్ = మున్నగువాటిని; త్రుంచివైచెన్ = నరికివేసెను; తిలలు = నువ్వుగింజలు; అంతలు = అంతేసి; ఖండములై - ఖండములు = ముక్కలు; ఐ = అయ్యి; యిలంబడన్ - ఇలన్ = నేలపై; పడన్ = పడునట్లుగా.

10.2-167-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; హరి = కృష్ణుని; శరజాలచక్రనిహతులయి - శర = బాణముల; జాల = సమూహముచేత; చక్ర = చక్రముచేత; నిహతులు = నరకబడినవారు; ఐ = అయ్యి; తనవారలు - తన = అతని; వారలు = పక్షము వారు; మడియుటకు - మడియుట = చచ్చుట; కున్ = కు; వెఱఁగుపడి = ఆశ్చర్యపోయి; రోషించి = కోపించి; గరుడగమనుని = కృష్ణుని {గరుడగమనుడు - గరుడ వాహనం పై గమనుడు తిరుగుచున్న వాడు, కృష్ణుడు}; దూషించి = తిట్టి; తన్ను = తనను; భూషించుకొని = పొగడుకొని; సరకుసేయక - సరకుచేయక = లక్ష్యపెట్టక; నరకుండు = నరకుడు; వరకుండలప్రముఖాభరణ - వర = శ్రేష్ఠములైన; కుండల = చెవికుండలములు; ప్రముఖ = మొదలైన; ఆభరణ = సొమ్ములు చేత; భూషితుండయి - భూషితుండు = అలంకరింపబడినవాడు; అయి = అయ్యి; దానసలిలధారాసిక్తగండంబులును - దాన = మద; సలిల = నీటిచే; సిక్త = తడసిన; గండంబులును = చెక్కిళ్ళు కలవి; మహోద్దండ - మహా = మిక్కిలి; ఉద్దండ = పొడవైనవి ఐన; శుండాదండంబులునైన - శుండా = తొండములు అను ; దండంబులున్ = కర్రలవంటివి కలిగినవి; ఐన = అయిన; వేదండంబులు = ఏనుగులు; తండంబులై - తండంబులు = గుంపులు గుంపులు; ఐ = అయ్యి; నడువ - నడువన్ = రాగా; వెడలి = బయలుదేరి; భండనంబునకుంజని - భండనంబున్ = యుద్ధభూమి; కున్ = కి; చని = వెళ్ళి.

10.2-168-మ.| బలవంతుండు = బలము కలవాడు; ధరాసుతుండుగనె - ధరాసుతుండు = నరకాసురుడు {ధరాసుతుడు - ధరా (భూదేవి యొక్క) సుతుడు (కొడుకు) , నరకుడు}; కనెన్ = చూసెను; శుంభద్రాజబింబోపరిస్థల - శుంభత్ = ప్రకాశించుచున్న; రాజబింబ = చంద్రబింబమునకు; ఉపరి = మీది; స్థల = ప్రదేశమునందుండు; శంపాన్విత - శంపా = మెరుపుతో; అన్విత = కూడుకొన్న; మేఘుమో = మేఘుమేమో; యన - అనన్ = అన్నట్లుగా; ఖగేంద్రస్కంధపీఠంబుపై - ఖగేంద్ర = గరుత్మంతుని {ఖగేంద్రుడు - ఖగ (పక్షులకు) ఇంద్రుడు (రాజు), గరుత్మంతుడు}; స్కంధ = మూపు, భుజముల; పీఠంబు = ఆసనము; పైన్ = మీద; లలానారత్నముఁగూడి - లలనారత్నము = ఉత్తమస్త్రీ సత్యభామతో; కూడి =

కూడుకొన్న; సంగరకథాలాపంబులంజేయు నుజ్జ్వలనీలాంగుఁ గనన్నిషంగుఁ గుహనాచంగున్ - సంగర = యుద్ధము యొక్క; కథా = వృత్తాంతములను; కలాపంబులన్ = చెప్పుకొనుట; చేయు = చేయుచున్న; ఉజ్జ్వల = మిక్కిలి ప్రకాశించుచున్న; నీల = నీలపు; అంగున్ = దేహముకలవానిని; కనత్ = ప్రకాశించుచున్న; నిషంగున్ = అమ్ములపొది కలవానిని; కుహనా = కపటపు; చంగున్ = నేర్పు కలవానిని; రణాభంగునిన్ - రణా = యుద్ధమునందు; అభంగునిన్ = భంగమునొందనివానిని.

10.2-169-వ.| కని = చూసి; కలహంబునకు - కలహంబున్ = యుద్ధమున; కున్ = కు; నరకాసురుండు - నరక = నరకుడు అను ; అసురుండు = రాక్షసుడు; గమకింపందమకింపక - గమకింపన్ = ప్రయత్నించగా; తమకింపన్ = చలింపక; విలోకించి = చూసి; సంభ్రమంబున - సంభ్రమంబునన్ = వేగిరపాటుతో.

10.2-170-శా.| వేణింజొల్లెము - వేణిన్ = జడను; చొల్లెము = ముడిగాచుట్టి; పెట్టి - పెట్టి = పెట్టి; సంఘటిత = చక్కగాబిగియకట్టిన; నీవీబంధయై - నీవీబంధ = పోకముడికలామె; ఐ = అయ్యి; భూషణ = ఆభరణములు; శ్రేణిందాల్చి - శ్రేణిన్ = సమూహమును; తాల్చి = ధరించి; ముఖేందుమండల - ముఖ = మోము అనెడి ; ఇందు = చంద్ర; మండల = బింబము యొక్క; మరీచీజాలముల్ - మరీచీ = కాంతికిరణముల; జాలముల్ = సమూహములు; పర్వఁగాఁబాణింబయ్యెదఁజక్కగాఁదుఱిమి - పర్వగాన్ = పరచుకొనునట్లు; పాణిన్ = చేతితో; పయ్యెద = కొంగు; చక్కగా = చక్కగా; తుఱిమి = దోపుకొని; శుంభద్వీరసంరంభయై - శుంభత్ = ప్రకాశించుచున్న; వీర = వీరరసముతోటి; సంరంభ = ఆటోపము కలది; ఐ = అయ్యి; యేణీలోచన - ఏణీలోచన = సుందరి {ఏణీలోచన - ఏణి (లేడివంటి) లోచన (కన్నులు కలామె), అందగత్తె}; లేచి = పైకిలేచి; నిల్చెఁదన - నిల్చెన్ = నిలబడెను; తన = ఆమెయొక్క; ప్రాణేశాగ్రభాగంబునన్ - ప్రాణేశు = భర్త; అగ్ర = ఎదుటి; భాగంబునన్ = ప్రదేశమునందు.

10.2-171-క.| జన్యంబున - జన్యము = యుద్ధమునందు; దనుజుల = రాక్షసుల; దౌర్జన్యములుడుపంగఁగోరి - దౌర్జన్యములున్ = చెడ్డతనములు; ఉడుపన్ = పోగొట్టవలెనని; కోరి = కోరి; చనుదెంచిన = వచ్చినట్టి; సౌజన్యవతిఁజూచి - సౌజన్యవతిన్ = మంచితనముకలామెను; చూచి = చూసి; యదురాజన్యశ్రేష్ఠుండు - యదు = యదువంశపు; రాజన్య = రాజులలో; శ్రేష్ఠుండు = ఉత్తముడు; సరససల్లాపములన్ - సరస = సరసములైన; సత్ = మంచి; ఆలాపములన్ = మాటలతో.

10.2-172-క.| లేమా = చిన్నదానా {లేమ - లేతవయస్కురాలు, స్త్రీ}; దనుజుల - దనుజులన్ = రాక్షసులను; గెలువఁగ - గెలువగ = జయింప; లేమా = సమర్థులముకామా; నీవేల - నీవు = నీవు; ఏల = ఎందుకు; కడఁగి - కడగి = యత్నించి; లేచితివిటు - లేచితివి = నిలబడితివి; ఇటు = ఈ వైపునకు; రా = రమ్ము; లే = లెమ్ము; మాను = వదలివేయుము; మానవేనిన్ - మానవు = మానని; ఏనిన్ = పక్షమున; లే - లే = లెమ్ము; మావిల్లందికొనుము - మా = మా యొక్క; విల్లున్ = ధనుస్సు; అందికొనుము = పుచ్చుకొనుము; లీలంగేలన్ - లీలన్ = విలాసముగా; కేలన్ = చేతితో.

10.2-173-వ.| అని = అని; పలికి = చెప్పి.

10.2-174-క.| హరిణాక్షికి - హరిణాక్షి = అందగత్తె {హరిణాక్షి - హరిణి (లేడి వంటి) కన్నులు కల స్త్రీ }; కిన్ = కి; హరి = కృష్ణుడు; యిచ్చెను - ఇచ్చెను = ఇచ్చెను; సురనికరోల్లాసనమును - సుర = దేవతా; నికర = సమూహము యొక్క; ఉల్లాసనమును = ఉల్లాసము కలిగించెడిది; శూరకఠోరాసురసైన్య - శూర = వీరులైన; కఠోర = కఠినులైన; అసుర = రాక్షస; సైన్య = సేనలకు; త్రాసనమునుబరగర్వనిరాసనమును - త్రాసనమును = భయముకలుగజేయునది; పర = శత్రువుల; గర్వ = అహంకారమును; నిరాసనమును = పోగొట్టునది; బాణాసనమున్ = ధనుస్సు.

10.2-175-శా.| ఆ = ఆ; విల్లంది - విల్లున్ = ధనుస్సును; అంది = అందుకొని; బలంబునొంది - బలంబున్ = బలము; ఒంది = పొంది; తదగణ్యానంత - తత్ = దాని వలన; అగణ్యా = ఎంచరాని; అనంత = అంతులేని; తేజోవిశేషా విర్భూత - తేజః = తేజస్సు యొక్క; విశేష = అతిశయముచే; ఆవిర్భూత = పుట్టిన; మహాప్రతాపమున - మహా = గొప్ప; ప్రతాపమునన్ = పరాక్రమముతో; వీరాలోక - వీర = వీరులు; ఆలోక = చూచుటకు; దుర్లోకయై - దుర్లోక్యము = చూడశక్యముగానిది; ఐ = అయ్యి; తా - తాన్ = ఆమె; వేగన్ = వడిగా; సగుణంబుఁజేసె - సగుణంబున్ = అల్లెతాడు కలదిగా; చేసెన్ = చేసెను; ధనువుందన్వంగి - ధనువున్ = విల్లును; తన్వంగి = సుందరి {తన్వంగి - తనువు (సన్నని) అంగి (దేహము కలది), స్త్రీ}; దైత్యాంగనాగ్రీవాసంఘము - దైత్య = రాక్షస; అంగనా = స్త్రీల యొక్క; గ్రీవా = మెడల; సంఘమున్ = సమూహము; నిర్గుణంబుగ - నిర్గుణంబు = తాడులేనివి; కన్ = అగునట్లు; రణక్రీడా మహోత్కంఠతోన్ - రణ = పోరు అను; క్రీడా = ఆట అందలి; మహా = మిక్కిలి; ఉత్కంఠ = తహతహ; తోన్ = తోటి.

10.2-176-క.| నారి = వింటితాడును; మొరయించె = మోగించెను; రిపుసేనారింఖణహేతువైన - రిపు = శత్రువుల; సేనా = సైన్యము యొక్క; రింఖణ = చలనమునకు; హేతువు = కారణము; ఐన = అయిన; నాదము = ధ్వని; నిగుడన్ = వ్యాపించగా; నారీమణి - నారీ = స్త్రీలలో; మణి = శ్రేష్ఠురాలు; బలసంపన్నారీభాదికము - బల = బలము; సంపన్న = అధికముగా కలిగిన; అరి = శత్రువులు; ఇభ = ఏనుగులు; ఆదికము = మున్నగునవి; మూర్ఛనంద - మూర్ఛన్ = మూర్ఛను; అందన్ = చెందునట్లుగా; నరేంద్రా = రాజా.

10.2-177-సీ.| సౌవర్ణ = బంగారు; కంకణ = చేతి కడియములు; ఝణఝణ = ఝణఝణ అను; నినదంబు = శబ్దము; శింజినీరవముతోఁజెలిమి - శింజనీ = అల్లెతాటి; రవము = చప్పుళ్ళ; తోన్ = తేటి; చెలిమి = స్నేహము; సేయఁదాటంక - చేయన్ = చేయగా; తాటంక = చెవి దుద్దుల యొక్క; మణిగణ - మణి = రత్నముల; గణ = సమూహము యొక్క; ధగధగ = ధగధగమనెడి; దీప్తులు = కాంతులు; గండమండల = చెక్కిటి ప్రదేశమునందలి; రుచిఁగప్పికొనఁగ - రుచిన్ = మెరుపును; కప్పికొనగ = కప్పివేయగా; ధవళతరాపాంగ - ధవళతర = మిక్కిలి తెల్లనైన {ధవళము - ధవళతరము - ధవళతమము}; అపాంగ = కడకంటి; ధళధళ = తళతళమనెడి; రోచులు - రోచులున్ = కాంతులు; బాణజాల - బాణ = అమ్ముల; జాల = సమూహముల యొక్క; ప్రభాపటలినడఁప - ప్రభా = కాంతుల; పటలిన్ = సమూహమును; అడపన్ =

అణచగా; **శరపాత** - శర = బాణములు; పాత = పడెడి; **ఘుమఘుమ** - ఘుమఘుమ = ఘుమఘుమ అనెడి; **శబ్దంబు** - శబ్దంబున్ = ధ్వని; పరిపంథి = శత్రుపక్షపు; సైనిక = సేనల యొక్క; కలకల = కలకల అనెడి; **స్వనమునుడుప** - స్వనమున్ = ధ్వని; ఉడుపన్ = అణచగా.

10.2-177.1-తే.| **వీరశృంగార** - వీర = వీరము; శృంగార = శృంగారము; **భయరౌద్ర** - భయ = భయానకము; రౌద్ర = రౌద్రము; **విస్మయములుగలసి** - విస్మయములున్ = అద్భుత రసములు ; కలిసి = కలిసిపోయి; భామిని = స్త్రీ రూపముగా; **యయ్యెనో** - అయ్యెనో = అయినదో; కాక = ఏమో; **యనఁగనిషువుఁదొడుగుటదివుచుట** - అనగన్ = అన్నట్లుగా; ఇషువున్ = బాణమును; తొడుగుట = సంధించుట; తివుచుట = లాగుట; **యేయుటెల్ల నెఱుఁగరాకుండనని** - ఏయుట = ప్రయోగించుట; ఎల్లన్ = అంతయు; ఎఱుగరాకుండన్ = తెలియరాకుండగా; అనిన్ = యుద్ధమునందు; **సేసెనిందువదన** - చేసెన్ = చేసెను; ఇందువదన = అందగత్తె {ఇందువదన - చంద్రుని వంటి మోము కలామె, స్త్రీ}.

10.2-178-మ.| **పరుఁజూచున్** - పరున్ = శత్రువును; చూచున్ = యత్నించును; **వరుఁజూచునొంపనలరింపన్** - వరున్ = పెనిమిటిని; చూచున్ = యత్నించును; ఒంపన్ = నొప్పింపవలెనని; అలరింపన్ = సంతోషపెట్టవలెనని; **రోషరాగోదయావిరతభ్రూకుటిమందహాసములతో** - రోష = కోపము యొక్క ; రాగ = అనురాము యొక్క; ఉదయ = పుట్టుకలచేత; అవిరత = అవిశ్రాంతమైన; భృకుటు = బొమముడితోను; మందహాసముల = చిరునవ్వుల; తోన్ = తోటి; **వీరంబు** - వీరంబున్ = వీర రసము ; శృంగారమున్ = శృంగార రసము; **జరగంగన్నులఁగెంపు** - జరగన్ = వర్తించగా; కన్నులన్ = కళ్ళు యందు; కెంపు = ఎర్రదనము; **సొంపుఁబరఁగంజండాస్త్రసందోహమున్** - సొంపు = మనోజ్ఞత; పరగన్ = వ్యాపించగా; చండ = తీక్షణమైన, చురుకైన; అస్త్ర = అస్త్రముల {అస్త్రము - మంత్రములచేత యంత్రములచేత ప్రయోగింప బడెడి ఆయుధములు, శస్త్రములు - సామాన్యమైన ఆయుధములు (కత్తి, గద, బాణము మొ.) }; సందోహమున్ = సమూహము; **సరసాలోక** - సరస = రసవంతములైన; ఆలోక = చూపుల; సమూహమున్ = సమూహము; **నెఱపుచుంజంద్రాస్య** - నెఱపుచున్ = ప్రసరించుచు; చంద్రాస్య = ఇందువదన {చంద్రాస్య - చంద్రుని వంటి మోము కలామె, స్త్రీ}; **హేలాగతిన్** - హేలా = విలాసమయమైన; గతిన్ = విధముగా.

10.2-179-మ.| **అలినీలాలక** - అలి = తుమ్మెద; నీల = నల్లని; అలక = ముంగురులుకలామె; **చూడనొప్పెసఁగెఁబ్రత్యాలీఢపాదంబుతో నలిక** - చూడన్ = చూచుటకు; ఒప్పున్ = చక్కదనముతో; ఎసగెన్ = అతిశయించెను; ప్రత్యాలీఢపాదంబు = విలుకాని నిలుకడ {ప్రత్యాలీఢపాదము - విలుకాడు ఎడమ కాలు ముందరికి చాచి నిలుచు స్థితి }; తోన్ = తోటి; అలిక = నొసలి యందలి; **స్వేదవికీర్ణకాలకలతోనాకర్ణికానీత** - స్వేద = చెమటతో; వికీర్ణక = చెదరి అంటుకొన్న; అలకల = ముంగురుల; తోన్ = తోటి; ఆకర్ణికా = చెవులవరకు; ఆనీత = లాగబడిన; **సల్లలిత** - సత్ = దృఢమైన; లలిత = మనోజ్ఞమైన; **జ్యానఖపుంఖదీధితులతో** - జ్యా = వింటినారి యందలి; నఖ = గోరు యొక్క; పుంఖ = బాణపు పింజ యొక్క; దీధితుల = కాంతుల; తోన్ = తోటి; **లక్ష్యావలోకంబుతో** - లక్ష్య = గురిచూచెడి; అవలోకంబు = చూపుల; తోన్ = తోటి; **వలయాకారధనుర్విముక్త** - వలయ = గుండ్రమైన; ఆకార = రూపుగా కనబడెడి; ధనుః = వింటినుండి; విముక్త =

విడువబడిన; విశిఖవ్రాతాహతారాతియై - విశిఖ = బాణముల; వ్రాత = సమూహముచేత; ఆహత = కొట్టబడిన; ఆరాతి = శత్రువులు కలది; ఐ = అయ్యి.

10.2-180-సీ.| బొమ్మపెండిండ్లకుఁబోనొల్లనను - బొమ్మ = పిల్లల బొమ్మలాటలోని; పెండిండ్లు = పెళ్ళిళ్ళు; కున్ = కు; పోన్ = వెళ్ళుటకు; ఒల్లను = ఓపికలేదు; అను = అనెడి; బాల = చిన్నది; రణరంగమునకెట్లు - రణ = యుద్ధ; రంగమున్ = క్షేత్రమున; కున్ = కు; ఎట్లు = ఏ విధముగ; రాఁదలంచె - రాన్ = రావాలని; తలంచె = అనుకొనెను; మగవారిఁగనినఁదా - మగవారిని = మగవాళ్ళను; కనినన్ = చూసినచో; తాన్ = తాను; మఱుఁగుజేరెడునింతి - మఱుగు = చాటుననకు; చేరెడు = చేరునట్టి; ఇంతి = చిన్నది; పగవారి = శత్రువుల; గెల్వనే - గెల్వన్ = జయింపవలెనని; ఏ = ఏ; పగిదిఁజూచెఁబసిఁడియుయ్యెలలెక్క - పగిదిని = విధముగా; చూచెన్ = అనుకొనెను; పసిడి = బంగారు; ఉయ్యెలలు = ఉయ్యాలలను; ఎక్కన్ = ఎక్కుటకు; భయమందు - భయమున్ = భీతిని; అందు = చెందెడి; భీరువు - భీరును = భయస్తురాలు; ఖగపతిస్కంధమే - ఖగపతి = గరుత్మంతుని; స్కంధమున్ = మూపుమీదకి; ఏ = ఏ; కడిఁదినెక్కె - కడిదిన్ = విధముగా; ఎక్కెన్ = ఎక్కెను; సఖుల = చెలికత్తెల; కోలాహల = కలకలల; స్వనములోర్వనికన్య - స్వనమున్ = ధ్వనులను; ఓర్వని = తట్టుకోలేని; కన్య = చిన్నది; పటహభాంకృతులకెట్బంగినోర్చె - పటహ = యుద్ధవాద్యముల; భాంకృతులన్ = భాం అనెడి మోతల; కున్ = కి; ఏ = ఏ; భంగిన్ = విధముగా; ఓర్చె = తట్టుకొనెను.

10.2-180.1-ఆ.| నీలకంఠములకు - నీలకంఠములు = నెమళ్ళ {నీలకంఠము - నీలముగా నున్న మెడ కలది, నెమలి}; కున్ = కు; నృత్యంబుఁగఱపుచుఁనలసి - నృత్యంబున్ = నాట్యములను; కఱపుచున్ = నేర్పుతు; అలసి = బడలిక చెంది; తలఁగిపోవునలరుఁబోఁడి - తలగిపోవు = తొలగునట్టి; అలరుబోడి = చిన్నది {అలరుబోడి - పుష్పము వలె సుకుమారమైన దేహము కలామె , స్త్రీ}; యే - ఏ = ఏ; విధముననునుండెనెలమినాలీఢాది - విధమునన్ = విధముగా; ఉండెన్ = నిలబడగలిగెను; ఎలమిన్ = వికాసముతో; ఆలీఢ = ఆలీఢము {ఆలీఢము - కుడికాలు ముందరికి చాచి యుద్ధము చేయుటకైన నిలుకడ}; ఆది = మున్నగు; మానములను = పదవిన్యాసములందు {ఆలీఢాదులు - పంచమానములు, 1ఆలీఢము 2ప్రత్యాలీఢము 3సమపదము 4విశాఖము 5మండలము అనెడి ఐదు విలుకాని పద విన్యాసములు}; రిపులమానమడఁప - రిపుల = శత్రువుల; మానమున్ = గర్వమును, గౌరవమును; అడపన్ = అణచివేయుటకు.

10.2-181-సీ.| వీణెఁజక్కఁగఁబట్ట - వీణెన్ = వీణను {వీణ - తంత్రీవాద్య విశేషము (సరస్వతి వీణ కచ్ఛపి; నారదుని వీణ మహతి; తుంబురుని వీణ కళావతి; తంజావూరు వీణ, బొబ్బిలి వీణ ప్రసిద్ధిచెందిన వీణలు) }; చక్కన్ = సరిగా; పట్టన్ = పట్టుకొనుటకు; వెరవెఱుంగని - వెరవు = సుళువు; ఎఱుంగని = తెలియని; కొమ్మ = చిన్నది; బాణాసనంబెట్లు - బాణాసనంబు = ధనుస్సులను; ఎట్లు = ఏ విధముగ; పట్టనేర్చె - పట్టన్ = పట్టుకొనుట; నేర్చెన్ = చేయగలిగెను; మ్రాకునఁదీగెఁగూర్పంగ - మ్రాకునన్ = చెట్టున; కున్ = కు; తీగెన్ = తీవెను; కూర్పంగన్ = చుట్టబెట్టుటకు; నేరని = శక్తురాలుకాని; లేమ = చిన్నది {లేమ - లేత దేహము కలామె , స్త్రీ}; గుణమునే - గుణమున్ = అల్లెతాటిని; ఏ = ఏ; క్రియ - క్రియన్ = విధముగా; ధనుఃకోటిఁగూర్చె - ధనుః = వింటి; కోటిన్ = కొనకు; కూర్చెన్ = కట్టెను; సరవి - సరవిన్ = దండలో వరుసగా; ముత్యము -

ముత్యమున్ = ముత్యములను; గ్రువ్వఁజాలని - గ్రువ్వజాలని = గుచ్చలేని; యబల - అబల = చిన్నది {అబల - బలంలేనియామె, స్త్రీ}; యే - ఏ = ఏ; నిపుణత - నిపుణతన్ = నేర్పులచేత; సంధించె - సంధించెన్ = కూర్చెను; నిశితశరముఁజిలుకకుఁబద్యంబు - నిశిత = వాడియైన; శరమున్ = బాణము; చిలుక = చిలుకలు; కున్ = కు; పద్యంబున్ = పద్యములను; సెప్పనేరని - చెప్పనేరని = చెప్పలేని; తన్వి = చిన్నది {తన్వి - సన్నని దేహముకలామె, స్త్రీ}; యస్త్రమంత్రములెన్నఁడభ్యసించెఁబలుకుమనినఁబెక్కు - అస్త్ర = అస్త్రముల; మంత్రములన్ = మంత్రాలని; ఎన్నడు = ఎప్పుడు; అభ్యసించెన్ = నేర్చుకొనెను; పలుకుము = మాట్లాడు; అనినన్ = అని చెప్పినచో; పెక్కు = ఎక్కువగా.

10.2-181.1-ఆ.| పలుకని = మాట్లాడని; ముగుద = ముగ్ద {ముగ్ద (ప్ర) - ముగుద (వి)}; యే - ఏ = ఏ; గతినొనర్చె - గతిన్ = విధముగా; ఒనర్చెన్ = చేసెను; సింహగర్జనములుననఁగ - సింహగర్జనములున్ = సింహనాదములు; అనగన్ = అనునట్లుగా; మెఱసెఁద్రిజగదభిరామ - మెఱసెన్ = తేజరిల్లెను; త్రిజగత్ = ముల్లోకములందు; అభిరామ = ఒప్పిదమైన; గుణధామ - గుణ = గుణములకు; ధామ = ఉనికిపట్టు; చారుసత్యభామ - చారు = చక్కటి; సత్య = సత్యము ఐన; భామ = కాంతిచేత లక్ష్మీదేవి; సత్యభామ = సత్యభామ.

10.2-182-శా.| జ్యావల్లీధ్వని - జ్యావల్లీ = అల్లెతాడు యొక్క; ధ్వని = మోత; గర్జనంబుగ - గర్జనంబు = ఉరుములుగా; సురల్ = దేవతలు; సారంగ = సారంగపక్షుల,వానకోయిల; యూథంబుగానా - యూథంబు = సమూహము; కాన్ = కాగా; ఆ = ఆ; విల్లింద్రశరాసనంబుగ - విల్లున్ = విల్లు (శార్ఙ్గము); ఇంద్రశరాసనమబు = ఇంద్రధనుస్సు; కన్ = కాగా; సరోజాక్షుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; మేఘంబుగాఁదా - మేఘంబు = మేఘము; కాన్ = కాగా; తాన్ = ఆమె; విద్యుల్లతభంగినింతి - విద్యుల్లత = మెరుపు; భంగిన్ = వలె కాగా; ఇంతి = స్త్రీ; సురజిద్దావాగ్ని - సురజిత్ = రాక్షసులు అను; దావాగ్ని = కార్చిచ్చు; మగ్నంబుగాఁబ్రావృట్కాలము - మగ్నంబు = మునిగిపోయినది; కాన్ = అగునట్లు; ప్రావృట్కాలము = వర్షాకాలము; సేసె - చేసెన్ = కనబర్చెను; బాణచయమంభశ్శీకరశ్రేణిగాన్ - బాణ = బాణముల; చయమున్ = సమూహము; అంభః = నీటి; శీకర = తుంపరల; శ్రేణి = ధార; కాన్ = కాగా.

10.2-183-సీ.| రాకేందుబింబమై - రాకేందు = పున్నమి చంద్రుని; బింబము = బింబము; ఐ = అయ్యి; రవిబింబమై - రవి = సూర్య; బింబము = బింబము; ఐ = అయ్యి; యొప్పు - ఒప్పు = చక్కగా ఉన్నది; నీరజాతేక్షణ = సత్యభామ {నీరజాతేక్షణ - నీరజాతము (కమలము) వంటి ఈక్షణ (కన్నులు కలామె), స్త్రీ, సత్యభామ}; నెమ్మొగంబు = అందమైన ముఖము {నెమ్మొగము - నెఱి (అందమైన) మొగము (ముఖము) }; కందర్పకేతువై - కందర్ప = మన్మథుని; కేతువు = జండా; ఐ = అయ్యి; ఘనధూమకేతువై - ఘన = గొప్ప; ధూమకేతువు = తోకచుక్క(అరిష్టసూచకం); ఐ = అయ్యి; యలరుఁబూఁబోఁడి - అలరున్ = ఒప్పును; పూబోడి = సుకుమారి {పూబోడి - పూవు వంటి సుకుమారి}; చేలాంచలంబు - చేల = చీర యొక్క; అంచలము = కొంగు, పైట; భావజు = మన్మథుని; పరిధియై - పరిధి = పరివేషము {పరిధి - సూర్యుని చుట్టు చంద్రుని చుట్టును ఏర్పడు కాంతి వలయము, పరివేషము}; ఐ = అయ్యి; ప్రళయార్కు - ప్రళయ = ప్రళయకాలపు; అర్కు = సూర్యుని; పరిధియై - పరిధి = పరివేషము; ఐ = అయ్యి; మెఱయునాకృష్టమై - మెఱయున్ = ప్రకాశించును; ఆకృష్టము =

లాగబడినది; ఐ = అయ్యి; **మెలఁత** - మెలత = వనిత, సత్యభామ; **చాపమమృత** - చాపము = విల్లు; అమృత = అమృతపు; **ప్రవాహమై** - ప్రవాహము = వెల్లువ; ఐ = అయ్యి; **యనలసందోహమై** - అనల = అగ్నుల; సందోహమున్ = సమూహము; ఐ = అయ్యి; **తనరారునింతి** - తనరారున్ = ఒప్పును; ఇంతి = యువతి; సందర్శనంబు = కనబడుట, చూచుటకు.

10.2-183.1-తే.| **హర్షదాయియై** - హర్ష = సంతోషమును; దాయి = ఇచ్చునది; ఐ = అయ్యి; **మహారోషదాయియై** - మహా = మిక్కిలి; రోష = కోపమును; దాయి = చూపునది; ఐ = అయ్యి; **పరఁగు** - పరగున్ = ప్రసిద్ధమగును; ముద్దరాలి = అందగత్తె యొక్క; **బాణవృష్టి** - బాణ = బాణముల; వృష్టి = వాన; **హరికినరికిఁజూడనందంద** - హరి = కృష్ణుని; కిన్ = కి; అరి = శత్రువున; కిన్ = కు; చూడన్ = చూడగా; అందందన్ = అక్కడికక్కడే; శృంగార = శృంగార రసము; **వీరరసములోలి** - వీరరసములు = వీర రసములు; ఓలిన్ = క్రమముగా; **విస్తరిల్ల** - విస్తరిల్లన్ = వ్యాపించగా.

10.2-184-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా.

10.2-185-క.| **శంపాలతాభ** - శంపాలత = మెరుపుతీగ; ఆభ = వంటి; **బెడిదపుటంపఱచే** - బెడిదపు = భయంకరమైన; అంపఱ = బాణ సమూహము; చేన్ = చేత; **ఘోరదానవానీకంబుల్** - ఘోర = భయంకరమైన; దానవ = రాక్షసుల; అనీకంబుల్ = సేనలు; **పెంపఱి** - పెంపు = ఘనత; అఱి = నశించి; సన్నాహంబుల = యుద్ధప్రయత్నముల; **సొంపఱి** - సొంపు = చక్కదనము; అఱి = నశించి; భూసుతుని = నరకాసురుని {భూసుతుడు - భూదేవి కొడుకు, నరకుడు}; **వెనుకఁజొచ్చెన్** - వెనుక = వెనుకకు; చొచ్చెన్ = దూరెను; విచ్చెన్ = చెదరిపోయెను.

10.2-186-వ.| **అయ్యవసరంబునంగంససంహారి** - ఆ = ఆ యొక్క; అవసరంబునన్ = సమయమునందు; కంసారి = కృష్ణుడు {కంసారి - కంసుని చంపినవాడు, కృష్ణుడు}; **మనోహారిణింజూచి** - మనోహారిణిన్ = ప్రియురాలిని; చూచి = చూసి; **సంతోషకారియుంగరుణారసావలోకన** - సంతోష = సంతోషమును; కారియున్ = కలుగజేయువాడును; కరుణారస = దయారసము కల; అవలోకన = చూపులను; **ప్రసారియు** - ప్రసారియున్ = పరపువాడును; **మధురవచనసుధారస** - మధుర = తియ్యని; వచన = పలుకు అను; సుధారస = అమృతమును; **విసారియుందదీయ** - విసారియున్ = వ్యాపింపజేయువాడును; తదీయ = అతని యొక్క; **సమరసన్నాహ** - సమర = యుద్ధ; సన్నాహ = సన్నద్ధతను; **నివారియునై** - నివారియున్ = నిలుపువాడును; ఐ = అయ్యి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-187-క.| కొమ్మా = చిన్నదానా; దానవనాథుని = నరకాసురుని {దానవనాథుడు - రాక్షస రాజు, నరకుడు}; **కొమ్మాహవమునకుఁదొలఁగె** - కొమ్ము = పక్షము; ఆహవమునన్ = యుద్ధమున; కున్ = నుండి; తొలగె = పారిపోయెను; గురు = గొప్ప; **విజయముఁగైకొమ్మా** - విజయమున్ = గెలుపును; కైకొమ్మా = చేపట్టుము; **మెచ్చితినిచ్చెదఁగొమ్మాభరణములు** - మెచ్చితిన్ = మెచ్చుకొంటిని; ఇచ్చెదన్ = ఇస్తాను; కొమ్మా = తీసుకొనుము;

ఆభరణములున్ = సొమ్ములు,భూషణములు; **నీవుగోరినవెల్లన్** - నీవు = నీవు; కోరినవి = కోరుకొన్నవి; ఎల్లన్ = అన్నిటిని.

10.2-188-వ.| అని = అని; పలికి = చెప్పి; **సమ్మానరూపంబులును** - సమ్మాన = మన్నన; రూపంబులును = విధములు; **మోహనదీపంబులును** - మోహన = మోహమును; దీపంబులును = కలిగించునవి; **దూరీకృతచిత్తవిక్షేపంబులునైన** - దూరీకృత = పోగొట్టబడిన; చిత్త = మనస్సు; విక్షేపంబులున్ = కరవరపాటు కలవి; ఐన = అయినట్టి; **సల్లాపంబులంగళావతిందద్దయుఁబెద్దఱికంబుసేసి** - సల్లాపంబులన్ = ముచ్చట్లతో; కళావతిన్ = సత్యభామను {కళావతి - కళలు తెలిసినామె, స్త్రీ}; దద్దయున్ = మిక్కిలి; పెద్దఱికంబు = గౌరవించుట; చేసి = చేసి; **తత్కరకిసలయోల్లసిత** - తత్ = ఆమె; కర = చేతులు అను; కిసలయ = చిగుర్లు యందు; ఉల్లసిత = ప్రకాశించుచున్నట్టి; **బాణాసనంబు** - బాణాసనంబున్ = విల్లును; **మరలనందుకొనియెనప్పుడు** - మరలన్ = తిరిగి; అందుకొనియెన్ = తీసుకొనెను; అప్పుడు = అప్పుడు; సురవైరి = నరకాసురుడు {సురవైరి - దేవతల శత్రువు, రాక్షసుడు}; **మురవైరికిట్లనియె** - మురవైరి = కృష్ణుని {మురవైరి - మురాసురుని శత్రువు, కృష్ణుడు}; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-189-క.| మగువ = స్త్రీ; మగవారి = పురుషుల; **ముందఱ** - ముందఱన్ = ఎదురుగా; మగతనములు = పౌరుషములు; **చూప** - చూపన్ = చూపిస్తుండగా; రణము = యుద్ధము; **మానుట** - మనుట = చేయక పోవుట; **నీకున్** - నీ = నీ; కున్ = కు; **మగతనముగాదు** - మగతనము = పౌరుషము; కాదు = కాదు; దనుజులు = రాక్షసులు; మగువల = స్త్రీల; **దెసఁజనరు** - దెసన్ = వైపు; చనరు = పోరుకి పోరు; **మగలమగలగుట** - మగల = మగవారికి; మగలు = మొగుళ్ళు, శిక్షించువారు; అగుటన్ = ఔటచేత; హరీ = కృష్ణా.

10.2-190-వ.| **అనిన** - అనినన్ = అని చెప్పగా; హరి = కృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా ; అనియె = పలికెను.

10.2-191-క.| నరకా = నరకాసురుడా; ఖండించెద = నరికేయుదును; **మత్కరకాండాసనవిముక్త** - మత్ = నా యొక్క; కర = చేతి; కాండాసన = వింటినుండి; విముక్త = విడువబడిన; **ఘనశరముల** - ఘన = గొప్ప; శరములన్ = బాణములతో; **భీకరకాయు** - భీకర = భయంకరమైన; కాయున్ = దేహము కలవానిని; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **సురకిన్నరకాంతలు** - సుర = దేవతా; కిన్నర = కిన్నర; కాంతలు = స్త్రీలు; **చూచి** - చూచి = చూసి; **నేఁడు** - నేడు = ఇవాళ; **నందంబొందన్** - నందంబు = ఆనందము; పొందన్ = పొందగా.

10.2-192-వ.| అని = అని; పలికి = పలికి; హరి = కృష్ణుడు; **నరకాసురయోధులమీఁద** - నరకాసుర = నరకాసురుని; యోధుల = వీరుల; మీద = పైన; శతఘ్ని = శతగ్ని, ఫిరంగి; **యను** - అను = అనెడి; **దివ్యాస్త్రంబు** - దివ్య = మహిమాన్వితమైన; అస్త్రంబు = అస్త్రమును; **ప్రయోగించినవొక్కవరుసను** - ప్రయోగించినన్ = ప్రయోగించగా;

ఒక్కవరుసను = ఒక్కమాటుగా; **వారలందఱు** - వారలు = వారు; అందఱున్ = అందరు; **మహావ్యథంజెందిరి** - మహా = తీవ్ర; వ్యథన్ = వేదనలు; చెందిరి = పొందిరి; మఱియును = ఇంకను.

10.2-193-మ.| శర = బాణముచేత; విచ్ఛిన్న = మిక్కిలి భేదింపబడిన; **తురంగమై** - తురంగము = గుర్రములుగలది; ఐ = అయ్యి; **పటుగదాసంభిన్న** - పటు = దృఢమైన; గదా = గదలచేత; సంభిన్న = ముక్కలైన; **మాతంగమై** - మాతంగము = ఏనుగలు కలది; ఐ = అయ్యి; **యురుచక్రాహత** - ఉరు = గొప్ప; చక్రా = చక్రాయుధముచేత; ఆహత = కొట్టబడిన; **వీరమధ్య** - వీర = శూరుల యొక్క; మధ్య = నడుములు; పద = కాళ్ళు; బాహు = చేతులు; స్కంధ = భుజములు; **ముఖ్యాంగమై** - ముఖ్య = మొదలైన; అంగము = అవయవములు కలది; ఐ = అయ్యి; **సురభిత్సైన్యము** - సురభిత్ = రాక్షస {సురభిత్తు - దేవతల శత్రువు, రాక్షసుడు}; సైన్యము = సేనలు; **దైన్యముంబొరయుచున్** - దైన్యమున్ = దీనత్వమునందు; పొరయుచున్ = పొందుతు; శోషించి = సారము ఎండిపోయి; **హైన్యంబుతో** - హైన్యంబు = హీనత్వము; తోన్ = తో; హరి = కృష్ణుని; మ్రోలన్ = ఎదురుగా; **నిలువంగ** - నిలువం = నిలబడ; లేక = లేక; పఱచెన్ = పారిపోయెను; **హాహానినాదంబులన్** - హాహా = హాహా అనెడి; నినాదంబులన్ = కారములతో.

10.2-194-వ.| అప్పుడు = అప్పుడు.

10.2-195-ఆ.| మొనసి = పూని; **దనుజయోధముఖ్యులు** - దనుజ = రాక్షస; యోధ = వీరులలో; ముఖ్యులు = ముఖ్యమైనవారు; నిగుడించు = ప్రయోగించు; **శస్త్రసముదయముల** - శస్త్ర = ఆయుధ; సముదయములన్ = సమూహమును; జనవరేణ్య = రాజా; **మురహరుండు** - మురహరుడు = కృష్ణుడు {మురహరుడు - మురాసురుని సంహరించినవాడు, కృష్ణుడు}; **వరుస** - వరుసన్ = వరసపెట్టి; **మూఁడేసి** - మూడేసి = మూడు (3) చొప్పున; **కోలలం** - కోలలన్ = బాణములతో; ఖండితంబు = ముక్కలుచేయబడినవిగా; **సేసె** - చేసెన్ = చేసెను; **గగనమందు** - గగనము = ఆకాశము; అందున్ = లోనే.

10.2-196-క.| వెన్నుని = కృష్ణుని {వెన్నుడు (వి) - విష్ణువు (ప్ర)}; సత్యను = సత్యభామను; **మోచుచుఁబన్నుగఁబద** - మోచుచున్ = మోస్తూ; పన్నుగన్ = నేర్పుగా; పద = కాళ్ళ; నఖర = గోళ్ళు; చంచు = ముక్కు; **పక్షాహతులన్** - పక్ష = రెక్కలచే; హతులన్ = కొట్టుటచేత; **భిన్నములు** - భిన్నములున్ = భేదింపబడినవానిగా; **సేసె** - చేసెన్ = చేసెను; **గరుడుఁడు** - గరుడుడు = గరుత్మంతుడు; పన్నిన = యుద్ధవ్యూహాలలోపన్నిన; **గజసముదయములఁ బౌరవముఖ్యా** - గజ = ఏనుగుల; సముదయములన్ = సమూహములను; పౌరవముఖ్య = పరీక్షిన్మహారాజా {పౌరవముఖ్యుడు - పురువంశస్థులలో ముఖ్యుడు, పరీక్షిత్తు}.

10.2-197-వ.| మఱియును = ఇంకను; **విహగరాజపక్ష** - విహగరాజ = గరుత్మంతుని; పక్ష = రెక్కలచే; **విక్షేపణసంజాతవాతంబు** - విక్షేపణ = ఆడించుటచేత; సంజాత = పుట్టిన; వాతంబు = గాలిని; సైరింపంజాలక =

సహింపలేక; **హతశేషంబైన** - హత = చనిపోగా; శేషంబు = మిగిలినది; ఐన = అగు; సైన్యంబు = సైన్యము, దండు; **పురంబు** - పురంబున్ = నగరములోనికి; **నొచ్చుటంజూచి** - చొచ్చుటన్ = దూరుటను; చూచి = చూసి; **నరకాసురుండు** - నరక = నరకుడు అను; అసురుండు = రాక్షసుడు; మున్ను = మునుపు; **వజ్రాయుధంబుందిరస్కరించిన** - వజ్రాయుధంబున్ = వజ్రాయుధమును; తిరస్కరించిన = అలక్ష్యముచేసిన; **తనచేతిశక్తింగొని** - తన = అతని యొక్క; చేతి = చేతనున్న; శక్తిన్ = శక్తి అను ఆయుధముతో; కొని = పూని; గరుడుని = గరుత్మంతుని; **వైచెనతండును** - వైచెన్ = కొట్టెను; అతండును = అతను; **విరులదండప్రేటునఁజలింపని** - విరుల = పూల; దండ = మాల యొక్క; ప్రేటునన్ = దెబ్బకు; చలింపని = చలించనట్టి; **మదోద్దండవేదండంబునుంబోలె** - మద = మదముచేత; ఉద్దండ = అతిశయించిన; వేదండంబునున్ = ఏనుగును; పోలెన్ = వలె; **విలసిల్లెనయ్యవసరంబున** - విలసిల్లెన్ = విరాజిల్లెను; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; **గజారూఢుండై** - గజ = ఏనుగను; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **కలహరంగంబున** - కలహ = యుద్ధ; రంగంబునన్ = క్షేత్రమున.

10.2-198-మ.| **సమదేభేంద్రమునెక్కి** - సమద = మదించిన; ఇభ = ఏనుగు; ఇంద్రమున్ = శ్రేష్ఠమును; ఎక్కి = ఎక్కి; **భూమిసుతుఁడా** - భూమిసుతుడు = నరకుడు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; చక్రాయుధున్ = కృష్ణుని {చక్రాయుధుడు - చక్రాయుధము ధరించువాడు , విష్ణువు}; **వైవ** - వైవన్ = కొట్టుటకు; **శూలము** - శూలమున్ = శూలమును; **చేఁబట్టిననంతలోన** - చేబట్టినన్ = ధరించగా; అంతలోనన్ = ఆలోపల; **రుచిమాలాభిన్న** - రుచి = కాంతుల యొక్క; మాలా = సమూహముచేత; అభిన్న = వేరుపడని; **ఘోరాసురోత్తమచక్రంబగు** - ఘోర = భీకరులైన; అసుర = రాక్షసులలో; ఉత్తమ = శ్రేష్ఠుల; చక్రంబు = సమూహముకలది; అగు = ఐన; **చేతిచక్రమున** - చేతి = తనచేతనున్న; చక్రమునన్ = చక్రముచేత; దైత్యధ్వంసి = కృష్ణుడు {దైత్యధ్వంసి - రాక్షసులను సంహరించువాడు, విష్ణువు}; **ఖండించె** - ఖండించెన్ = నరికెను; **రత్నమయోదగ్ర** - రత్నమయ = మణులుపొదిగిన; ఉదగ్ర = శ్రేష్ఠమైన; **వినూత్నకుండల** - వినూత్న = సరికొత్త; కుండల = చెవికుండలములతో; **సమేతంబైన** - సమేతంబు = కూడినది; ఐన = అయినట్టి; **తన్మూర్ధమున్** - తత్ = అతని యొక్క; మూర్ధమున్ = తలను.

10.2-199-శా.| **ఇల్లాలంగిటియైన** - ఇల్లాలన్ = భార్యను; కిటి = వరాహావతారుడు; ఐన = అయినట్టి; **కాలమున** - కాలమునన్ = కాలమందు; **మున్నేనంచు** - మున్ను = పూర్వము; ఏన్ = నేను; అంచున్ = అని; **ఘోషింతువో** - ఘోషింతువు = చాటించిచెప్పుదువు; ఓ = ఓ; తల్లీ = అమ్మా; **నిన్నుఁదలంచి** - నిన్నున్ = నిన్ను; తలంచి = తలచుకొని; **యైననిచటందన్నుంగృపంగావఁడే** - ఐనన్ = అయినప్పటికి; ఇచటన్ = ఇక్కడ; తన్ను = తనను; కృపన్ = దయతో; కావడే = కాపాడలేదుకదా; చెల్లంబో = అయ్యో; **తలఁద్రుంచెనంచునిలనాక్షేపించు** - తలన్ = శిరస్సును; త్రుంచెన్ = నరికేసెను; అంచున్ = అని; ఇలన్ = భూదేవిని; ఆక్షేపించు = ఆక్షేపిస్తున్న; **చందంబునన్ ద్రెళ్లెంజప్పుడుగాఁగ** - చందంబునన్ = విధముగా; త్రెళ్ళెన్ = తూలిపడెను; చప్పుడు = పెద్దశబ్దము; కాగన్ = కలుగునట్లు;

భూమిసుతుఁడుద్దీప్తాహవక్షోణిపై - భూమిసుతుడు = నరకుడు {భూమిసుతుడు - భూదేవి కొడుకు, నరకుడు}; ఉద్దీప్త = ప్రకాశించుచున్న; ఆహవ = యుద్ధ; క్షోణి = క్షేత్రము; పై = మీద.

10.2-200-క. కంటిమి = చూసితిమి; నరకుడు = నరకాసురుడు; పడఁగా - పడగా = చావగా; మంటిమి = బతికిపోతిమి; నేఁడనుచు - నేడు = ఇవాళ; అనుచున్ = అని పలుకుచు; వెసనమర్త్యులు - వెసన్ = వేగముగా; అమర్త్యులు = దేవతలు; మునులున్ = మునులు; మింటంబువ్వులుగురియుచుఁబంటింపక - మింటన్ = ఆకాశమునుండి; పువ్వులు = పూలను; కురియుచున్ = వర్షించుచు, చల్లుచు; పంటింపక = సంకోచించకుండా; పొగడిరోలిఁబద్మదళాక్షున్ - పొగిడిరి = పొగిడిరి; ఓలిన్ = క్రమముగా; పద్మదళాక్షున్ = కృష్ణుని {పద్మదళాక్షుడు - పద్మముల రేకుల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}.

10.2-201-వ. అంత - అంతన్ = అంతట; భూదేవి = భూదేవి; వాసుదేవుని = కృష్ణుని {వాసుదేవుడు - వసుదేవుని కుమారుడు, కృష్ణుడు}; డగ్గఱనేతెంచి - డగ్గఱన్ = దగ్గరకు; ఏతెంచి = వచ్చి; జాంబూనదరత్న - జాంబూనద = బంగారముతోను {జాంబూనదము - మేరుపర్వత సమీపమున ఉన్న నేరేడుపండ్ల రసముచే పాఱిన నది యందు పుట్టినది , బంగారము}; రత్న = మణులతోను; మండితంబైన - మండితంబు = అలంకరింపబడినవి; ఐన = అయిన; కుండలంబులును = చెవికుండలములను; వైజయంతియను - వైజయింతి = వైజయంతి; అను = అనెడి; వనమాలయును = వనమాలను; వరుణదత్తంబయిన - వరుణ = వరుణునిచే; దత్తంబు = ఇయ్యబడినది; అయిన = ఐన; సితచ్ఛత్త్రంబునునొక్క - సిత = తెల్లని; ఛత్రంబును = గొడుగు; ఒక్క = ఒకానొక; మహారత్నంబును - మహా = గొప్ప; రత్నంబును = మణిని; సమర్పించి = ఇచ్చి; మ్రొక్కి = నమస్కరించి; భక్తితాత్పర్యంబులతోడం గరకమలంబులు - భక్తి = భక్తితోటి; తాత్పర్యంబుల = లగ్నమైన అభిప్రాయము; తోడన్ = తోటి; కర = చేతులు అను; కమలంబులున్ = పద్మములను; ముకుళించి = జోడించి; విబుధవందితుండును - విబుధ = దేవతలచే; వందితుండును = కొనియాడబడువాడు; విశ్వేశ్వరుండునునైన - విశ్వేశ్వరుండును = సర్వమునేలువాడు; ఐన = అగు; దేవదేవునినిట్లని - దేవదేవుని = కృష్ణుని {దేవదేవుడు - దేవతలకే దేవుడు, విష్ణువు}; ఇట్లు = ఈ విధముగా; అని = అని; వినుతించె - వినుతించెన్ = స్తుతించెను.

10.2-202-సీ. అంభోజనాభునకంభోజనేత్రునకంభోజమాలాసమన్వితునకునంభోజపదునకనంతశక్తికి - అంభోజనాభున్ = పద్మనాభున {అంభోజనాభుడు - జగత్సృష్టికి కారణమైన బ్రహ్మ జనించిన కమలము నాభియందు కలవాడు, విష్ణుమూర్తి}; కిన్ = కి; అంభోజనేత్రున్ = పద్మాక్షున; కిన్ = కు; అంభోజ = పద్మముల; మాలా = దండ; సమన్వితున్ = కలిగిఉన్నవాని; కున్ = కి; అంభోజ = పద్మములవంటి; పదున్ = పాదములు కలవాని; కున్ = కి; అనంత = అంతులేని {అనంతశక్తి - సర్వజ్ఞత్వ సర్వేశ్వరత్వ సర్వభోక్తృత్వ సర్వ నియంతృత్వ సర్వనియామక సర్వాంతర్యామిత్వ సర్వసృష్టత్వ సర్వపాలక సర్వసంహారకాది మేరలేని సమర్థత కలవాడు , విష్ణువు}; శక్తి = శక్తి కలవాని; కిన్ = కి; వాసుదేవునకును - వాసుదేవున్ = కృష్ణుని {వాసుదేవుడు - శ్లో. వాసనాద్వాసుదేవస్య వాసితంతే జగత్రయం, సర్వభూతనివాసోసి వాసుదేవ నమోస్తుతే. విష్ణువు, ప్రపంచమును లోపలుంచుకొని ప్రపంచమదెల్లడల సర్వభూతములందు వసించి ఉండువాడు, విష్ణువు మరింకొక విధమున వసుదేవుని కొడుకు ,

కృష్ణుడు}; కును = కి; దేవదేవునకును - దేవదేవున్ = దేవుళ్ళకే దేవుని; కును = కి; భక్తులుగోరిన - భక్తులు = భక్తులు; కోరిన = అపేక్షించిన; భంగినే - భంగిన్ = విధముగా; ఏ = ఎట్టి; రూపైనఁబొందువానికినాదిపురుషునకునునఖిల - రూపు = స్వరూపము {ఏరూపైనబొందువాడు - జలచర స్థలచర ఉభయచర జంతు మానవాది ఎట్టి ఆకృతులైనను సూక్ష్మ స్థూలాది రూపములైనను చేపట్టువాడు}; ఐనన్ = అయినను; పొందు = ధరించెడి; వాని = వాని; కిన్ = కి; ఆదిపురుషున్ = మూలకారణభూతుడైనవాని; కును = కి; అఖిల = సమస్తమునకు; నిదానమైయపూర్ణవిజ్ఞానుఁడైన - నిదానము = ఆధారభూతమై; ఆపూర్ణ = సంపూర్ణమైన; విజ్ఞానుడు = విజ్ఞానముతనైనవాడు; ఐన = అయిన; వానికిఁబరమాత్మునకును - వాని = వాని; కిన్ = కి; పరమాత్మున్ = పరబ్రహ్మ ఐనవాని; కును = కి.

10.2-202.1-ఆ.| ధాతఁగన్న - ధాతన్ = బ్రహ్మను; కన్న = పుట్టించిన; మేటితండ్రికినజునికి - మేటి = గొప్ప; తండ్రి = తండ్రి; కిన్ = కి; అజున్ = పుట్టుక లేనివాని; కిన్ = కి; నీకు - నీ = నీ; కున్ = కు; వందనంబు = నమస్కారము; నేనొనర్తు - నేన్ = నేను; ఒనర్తున్ = చేసెదను; నిఖిలభూతరూప - నిఖిల = సమస్త; భూత = జీవ; రూప = స్వరూపుడ; నిరుపమ = పోలికలకతీతమైనవాడ; యీశ - ఈశ = సర్వనియామక; పరాపరాత్మ - పరా = పరాప్రకృతియు; అపరా = అపరాప్రకృతియు; ఆత్మ = స్వరూపమైనవాడ; మహిత = మిక్కిలగొప్పవాడ; యమితచరిత - అమిత = మేరలేని; చరిత = వర్తనకలవాడ.

10.2-203-వ.| దేవా = భగవంతుడా; నీవు = నీవు; లోకంబుల - లోకంబులన్ = సర్వలోకములను; సృజియించుటకు - సృజియించుట = సృష్టించుట; కున్ = కోసము; రజోగుణంబును = రజోగుణమును (బ్రహ్మ); రక్షించుటకు - రక్షించుట = కాపాడుట; కున్ = కు; సత్త్వగుణంబును = సత్త్వగుణము (విష్ణు); సంహరించుటకుఁదమోగుణంబును - సంహరించుట = నాశముచేయుట; కున్ = కు; తమోగుణంబున్ = తమోగుణము (శివుడు); ధరియింతువు = స్వీకరింతువు; కాలమూర్తివి - కాల = కాలము; మూర్తివి = స్వరూపమైనవాడవు; ప్రధానపూరుషుండవు = ప్రకృతి పురుషుడు రూపముగా కలవాడవు; పరుండవు = సర్వాతీతమైనవాడవు; నీవ = నీవే; నేనును = నేను (భూమి); వారియుననిలుండు - వారియున్ = జలము; అనిలుండు = వాయువు; వహ్నియునాకాశంబుఁ - వహ్నియున్ = అగ్ని; ఆకాశంబున్ = ఆకాశము; భూతతన్మాత్రలునునింద్రియంబులును - భూత = జీవుడు {పంచభూతము - 1భూమి 2జలము 3వాయువు 4అగ్ని 5ఆకాశము}; తన్మాత్రలు = పంచతన్మాత్రలు {పంచతన్మాత్రలు - 1శబ్దము 2స్పర్శము 3రూపము 4రసము 5గంధము}; దేవతలును = ఇంద్రియాధిదేవతలు; మనంబునుగర్తయును - మనంబును = మనస్సు; కర్తయును = అహంకారము; మహత్తత్త్వంబునుజరాచరంబైన - మహత్త్వంబును = బుద్ధి; చరా = చరించగలిగినవి; అచర = చరించలేనివి; ఐన = అయిన; విశ్వంబునునద్వితీయుండవైన - విశ్వంబునున్ = ప్రపంచము; అద్వితీయుండవు = రెండవదిలేనివాడు; ఐన = అయిన; నీయంద - నీ = నీ; అందున్ = అందే; సంభవింతుము = పుట్టుదుము.

10.2-204-చ.| దయనిటు - దయన్ = కృపాదృష్టితో; ఇటు = ఇటుపక్క; సూడుమా - చూడుమా = చూడు; నరకదైత్యుని = నరకాసురుని; బిడ్డఁడు - బిడ్డడు = కొడుకు; వీఁడు - వీడు = ఇతడు; నీ = నీ; దెసన్ = ఎడ; భయముననున్నవాఁడుగడు

- భయమునన్ = భయముతో; ఉన్నవాడు = ఉన్నాడు; కడున్ = మిక్కిలి; బాలుఁడనన్యశరణ్యుఁడార్తుఁడాశ్రయరహితుండుదండ్రి - బాలుడు = చిన్నవాడు; అనన్యశరణ్యుడు = మరేరక్షకులులేనివాడు; ఆర్తుడు = దుఃఖములో ఉన్నవాడు; ఆశ్రయరహితుడు = ఏప్రాపులేనివాడు; తండ్రి = కన్నతండ్రి; క్రియ - క్రియన్ = వలె; శౌర్యమునేరఁడు - శౌర్యము = వీరత్వముచూపు; నేరడు = శక్తుడుకాడు; నీ = నీ యొక్క; పదాంబుజద్వయిఁబొడఁగాంచె - పద = పాదములనెడి; అంబుజ = పద్మముల; ద్వయిన్ = జంటను; పొడగాంచెన్ = పొందెను; భక్తపరతంత్ర = కృష్ణా {భక్తపరతంత్రుడు - భక్తుల యెడ సాభిప్రాయము కలవాడు, విష్ణువు}; సువీక్షణ = సమరసదృష్టి కలవాడ; దీనరక్షణా - దీనరక్షకా = దీనులను కాపాడెడి వాడ.

10.2-205-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; భూదేవి = భూదేవి; భక్తితోడ - భక్తి = భక్తి; తోడన్ = తోటి; హరికింబ్రణమిల్లి - హరి = కృష్ణుని; కిన్ = కి; ప్రణమిల్లి = నమస్కరించి; వాక్కుసుమంబులంబూజించిననర్చితుండై - వాక్ = పలుకులు అను {వాక్కుసుమంబులంబూజించు - మాటలనెడి పూలతో పూజించు, స్తోత్రము చేయు }; సుమంబులన్ = పూలతో; పూజించినన్ = పూజించగా; అర్చితుడు = ప్రకాశించువాడు; ఐ = అయ్యి; భక్తవత్సలుండయిన - భక్తవత్సలుండు = భక్తులఎడప్రేమ కలవాడు; అయిన = ఐనట్టి; పరమేశ్వరుండు = కృష్ణమూర్తి; నరకపుత్త్రుండయిన - నరక = నరకుని; పుత్రుండు = కొడుకు; అయిన = ఐనట్టి; భగదత్తునకభయంబిచ్చి - భగదత్తున్ = భగదత్తున; కున్ = కు; అభయంబు = శరణ్యము; ఇచ్చి = ఇచ్చి; సర్వసంపదలొసంగి - సర్వ = సమస్తమైన {సర్వసంపదలు - అష్టైశ్వర్యములు, 1దాసీజనము 2భృత్యులు 3పుత్రులు 4మిత్రులలు 5బంధువులు 6వాహనము 7ధనము 8ధాన్యము}; సంపదలున్ = సంపదలను; ఒసంగి = ఇచ్చి; నరకాసురగృహంబు - నరకాసుర = నరకాసురుని; గృహంబున్ = నివాసము; ప్రవేశించి = లోనికి వెళ్ళి; యందు - అందున్ = అక్కడ.

10.2-206-ఉ.| రాజకులావతంసుఁడు - రాజకులావతంసుడు = కృష్ణుడు {రాజకులావతంసుడు - రాజ (చంద్ర) కులా (వంశమున) అవతంసుడు (సిగబంతివలె శ్రేష్ఠుడు) , కృష్ణుడు}; పరాజితకంసుఁడు = కృష్ణుడు {పరాజితకంసుఁడు - ఓడింపబడిన కంసుడు కలవాడు, కృష్ణుడు}; సొచ్చి - చొచ్చి = ప్రవేశించి; కాంచె - కాంచెన్ = చూసెను; ఘోరాజుల - ఘోర = భీకరమైన; ఆజులన్ = యుద్ధములందు; రాజులంబటుశరాహతి - రాజులన్ = రాజులనేకమందిని; పటు = బలమైన; శరా = బాణముల; హతి = దెబ్బలతో; నొంచి = నొప్పించి; ధరాతనూజుఁడుత్తేజితశక్తిఁదొల్లిఁజెఱదెచ్చిన - ధరాతనూజుడు = నరకాసురుడు; ఉత్తేజిత = మిక్కిలతేజరిల్లుతున్న; శక్తిన్ = శక్తితో; తొల్లి = మునుపు; చెఱన్ = చెరపట్టి; తెచ్చిన = తీసుకొచ్చిన; వారిఁబదాఱువేల - వారిన్ = వారిని; పదాఱువేలన్ = పదహారువేల (16000) మందిని; ధాత్రీజన = భూజనులచేత; మాన్యలన్ = గౌరవింపబడువారిని; గుణవతీవ్రతధన్యల - గుణవతీ = సుగుణవతుల; వ్రత = వ్రతములచే, నడవడికతో; ధన్యలన్ = కృతార్థులను; రాజకన్యలన్ = రాకుమారిలను.

10.2-207-మ.| కనిరా - కనిరి = చూసారు; ఆ = ఆ యొక్క; రాజకుమారికల్ = రాకుమారికలు; పరిమళత్కౌతూహలాక్రాంతలై - పరిమళత్ = పరిమళించుచున్న; కౌతూహల = వేడుకచేత; ఆక్రాంతలు =

ఆక్రమింపబడినవారు; ఐ = అయ్యి; దనుజాధీశచమూవిదారు - దనుజాధీశచమూ విదారున్ = కృష్ణుని {దనుజాధీశచమూవిదారుడు - రాక్షసరాజుల సైన్యాలని భేదించువాడు, కృష్ణుడు}; నతమందారున్ = కృష్ణుని {నతమందారుడు - మొక్కినవారికి కల్పవృక్షము వంటివాడు , కృష్ణుడు}; శుభాకారు - శుభ = శోభనకరమైన; ఆకారున్ = స్వరూపము కలవానిని; నూతనశృంగారు - నూతన = సరికొత్త; శృంగారున్ = అలంకారములుకలవానిని; వికారదూరు - వికారదూరున్ = వికారములకు అతీతుని {షడ్విధ వికారములు - 1పుట్టుట 2పెరుగుట 3ముదియుట 4చిక్కుట 5చచ్చుట 6గర్భనరకస్థితి}; సుగుణోధారున్ - సుగుణ = సుగుణములచేత; ఉదారున్ = గొప్పవానిని; మృగీలోచనాజనచేతోధనచోరు - మృగీలోచనా = వనితా {మృగీలోచన - మృగి (లేడి వంటి) కన్నులు కల స్త్రీ}; జన = జనుల; చేతః = మనసులు అను; ధన = సంపదలను; చోరున్ = అపహరించువానిని; రత్నమకుటస్ఫారున్ - రత్న = మణిమయ; మకుట = కిరీటముతో; స్ఫారున్ = ప్రకాశించువానిని; మనోహారునిన్ = మనోజ్ఞమైనవానిని.

10.2-208-వ.| కని = చూసి; యతని - అతని = అతని; సౌందర్య = చక్కదనమునకు; గాంభీర్య = చలింపని స్వభావము; చాతుర్యాది - చాతుర్య = నేర్పరితనము; ఆది = మున్నగు; గుణంబులకు - గుణంబుల్ = సుగుణముల; కున్ = వలన; మోహించి = మచ్చికపుట్టి; తమకంబులుజనియింప - తమకంబులన్ = త్వరపాటులు; జనియింపన్ = పుట్టగా; ధైర్యంబులుసాలించి - ధైర్యంబులు = తాలుములు; చాలించి = విడిచి; సిగ్గులు = లజ్జలను; వర్జించి = వదలివేసి; పంచశరసంచలిత - పంచశర = మన్మథునిబాణములచేత; సంచలిత = చలించిన; హృదయలై - హృదయలు = మనసులు కలవారు; ఐ = అయ్యి; దైవయోగంబునంబరాయత్తంబులైన - దైవయోగంబునన్ = దైవనిర్ణయానుసారము; పరాయత్తంబులు = పరవశములైన; చిత్తంబులనమ్మత్తకాశినులుదత్తరంబున - చిత్తంబులన్ = మనసులతో; ఆ = ఆ; మత్తకాశినులు = విలాసవంతురాళ్ళు {మత్తకాశిని - మదముచేత ప్రకాశించునామె, స్త్రీ}; తత్తఱంబునన్ = తొట్రుపాటుతో; మనోజుండుత్తలపెట్టనతండుదమకుఁబ్రాణవల్లభుండని - మనోజుండు = మన్మథుడు; ఉత్తలపెట్టన్ = పరితాపపడజేయగా; అతండు = అతను; తమ = వారల; కున్ = కి; ప్రాణవల్లభుండు = ప్రియమైన భర్త; అని = అని; వరియించి = కోరి.

10.2-209-ఉ.| పాపపు = పాపిష్టి; రక్కసుండు = రాక్షసుడు; సెఱపట్టెనటంచుఁదలంతుముఁ బెప్పుడుంబాపుఁడె - చెఱపట్టెన్ = బంధిచెను; అటంచున్ = అని; తలంతుము = భావిస్తున్నాము; ఎపుడున్ = ఎల్లప్పుడు; పాపుడె = నిజంగా పాపియేనా, కాదు; వాని = అతని యొక్క; ధర్మమునఁబద్మదళాక్షునిఁగంటిమమ్మ - ధర్మమునన్ = పుణ్యముచేత; పద్మదళాక్షునిన్ = కృష్ణుని {పద్మదళాక్షుడు - తామరరేకులవంటి కన్నులవాడు, కృష్ణుడు}; కంటిమి = చూడగలిగితిమి; అమ్మ = తల్లీ; మున్నీ - మున్ను = మునుపు, పూర్వజన్మలో; ఈ = ఈ; పురుషోత్తముంగదియనేమి - పురుషోత్తమున్ = కృష్ణుని; కదియన్ = దరిచేరుటకు; ఏమి = ఎలాంటి; వ్రతంబులు = నోములు; సేసినారమో - చేసినారమో = ఆచరించామో; యా - ఆ = ఆ ప్రసిద్ధుడైన; పరమేష్ఠి = బ్రహ్మదేవుడు {పరమేష్ఠి - శ్రేష్ఠమైన స్థానమగు సత్యలోకమున ఉండువాడు, బ్రహ్మ}; పుణ్యుఁడుగదమ్మ - పుణ్యుడు = పుణ్యాత్ముడు; కద = కదా; అమ్మ = తల్లీ; హరిన్ = కృష్ణుని; మముఁగూర్చెనిచ్చటన్ - మమున్ = మమ్మల్ని; కూర్చెన్ = కలిపెను; ఇచటన్ = ఇక్కడ.

10.2-210-క.| **ఉన్నతినీతఁడుగౌఁగిట** - ఉన్నతిన్ = గౌరవముతో; ఈతడు = ఇతడు; కౌగిటన్ = ఆలింగనములందు; **మన్నింపఁగనింక** - మన్నింపగన్ = సన్మానింపగా; ఇంక = మరి; బ్రదుకు = జీవించెడి; మానిని = మానవతి; **మనలో** - మన = మన అందరి ; లోన్ = అందు; **మున్నేమి** - మున్ను = పూర్వజన్మలలో; ఏమి = ఎట్టి; **నోము** - నోమున్ = వ్రతములను; **నోఁచెనొ** - నోచెనో = నోచినామో; **సన్నుతమార్గముల** - సన్నుత = పొగడదగిన; మార్గములన్ = విధములుగా; **విపినజలదుర్గములన్** - విపిన = అడవి; జల = జలము వంటి; దుర్గములన్ = చొరరాని ప్రదేశములలో.

10.2-211-క.| విన్నారమె = విన్నామా, లేదు; **యీ** - ఈ = ఈ యొక్క ; **చెలువముఁగన్నారమె** - చెలువము = చక్కదనము; కన్నారమె = చూసామా, లేదు; **యిట్టి** - ఇట్టి = ఇలాంటి; **శౌర్యగాంభీర్యంబుల్** - శౌర్య = ప్రతాపములు; గాంభీర్యంబుల్ = గంభీరత్వములు; **మన్నారమింతకాలముఁగొన్నారమె** - మన్నారము = బ్రతికినము; ఇంత = ఇన్ని; కాలమున్ = నాళ్ళు; కొన్నారమె = పొందామా, లేదు; **యెన్నఁడయినఁగూరిమి** - ఎన్నడు = ఎప్పుడు; అయినన్ = అయినాసరే; కూరిమి = స్నేహము; చిక్కన్ = లభించగా.

10.2-212-సీ.| వనజాక్షి = పద్మాక్షీ {వనజాక్షి - వనజము (పద్మము) వంటి కన్నులు కలామె , స్త్రీ}; **నేఁగన్క** - నేన్ = నేను; కన్కన్ = కనుక; **వైజయంతికనైనగదిసి** - వైజయంతికన్ = వైజయంతికమాలను; ఐనన్ = అయినచో; కదిసి = చేరి; **వ్రేలుదుగదా** - వ్రేలుదున్ = వేలాడుచుందును; కదా = కదా; **కంఠమందు** - కంఠము = మెడ; అందున్ = లో; బింబోష్ఠి = పడతి {బింబోష్ఠి - దొండపండు వంటి పెదవి కలామె, స్త్రీ}; **నేఁగన్కఁబీతాంబరమునైన** - నేన్ = నేను; కన్కన్ = కనుక; పీతాంబరమున్ = పచ్చనిపట్టవస్త్రమును; ఐనన్ = అయినచో; మెఱసి = ప్రకాశించి; **యుండుదుగదా** - ఉండుదున్ = ఉండేదాన్ని; కదా = కదా; మేను = దేహము; **నిండఁగన్నియ** - నిండన్ = అంతటా; కన్నియ = కన్య; **నేఁగన్కఁగౌస్తుభమణినైననొప్పు** - నేన్ = నేను; కన్కన్ = కనుక; కౌస్తుభమణిన్ = కౌస్తుభమణిని {కౌస్తుభమణి - విష్ణుమూర్తి వక్షస్థలమున ఉండెడి మణి}; ఐనన్ = అయినచో; ఒప్పు = మనోజ్ఞతను; **సూపుదుఁగదా** - చూపుదున్ = కనబరచేదానిని; కదా = కదా; **యురమునందు** - ఉరము = వక్షస్థలము; అందున్ = మీద; బాలిక = చిన్నదాన; **నేఁగన్కఁబాంచజన్యమునైన** - నేన్ = నేను; కన్కన్ = కనుక; పాంచజన్యమున్ = పాంచజన్యమను శంఖము; ఐనన్ = అయినచో; మొనసి = అతిశయించి; **చొక్కుదుఁగదా** - చొక్కుదున్ = పరవశించెదను; కదా = కదా; **మోవిఁగ్రోలి** - మోవిన్ = అధరామృతమును; క్రోలి = ఆస్వాదించి, తాగి.

10.2-212.1-ఆ.| పద్మగంధి = ఇంతి {పద్మగంధి - పద్మముల వంటి దేహ పరిమళము కల స్త్రీ }; **నేను** - నేనున్ = నేను; **బర్హదామమునైనఁజిత్రరుచులనుందు** - బర్హ = నెమలి పింఛముల ; దామమున్ = దండను; ఐనన్ = అయినచో; చిత్ర = పలువన్నెల; రుచులన్ = కాంతులతో; ఉందున్ = ఉండెదను; **శిరమునందుననుచుఁబెక్కుగతులనాడిరి** - శిరము = తల; అందున్ = పైన; అనుచున్ = అని; బెక్కు = బహు; గతులన్ = విధములుగా; ఆడిరి = చెప్పుకొనిరి; కన్యలు = యువతులు; **గములుగట్టి** - గములు = గుంపులు; కట్టి = కట్టి; **గరుడగమనుఁజూచి** - గరుడగమనున్ = కృష్ణుని {గరుడగమనుడు - గరుడవాహనముపై తిరుగువాడు,కృష్ణుడు}; చూచి = చూసి.

10.2-213-శా.| **భూనాథోత్తమ** - భూనాథ = రాజులలో; ఉత్తమ = ఉత్తముడా, ఉత్తముని; కన్యకల్ = కుమారికలు; **వరుసనంభోజాతనేత్రుండు** - వరుసన్ = వరుసపెట్టి; అంభోజనేత్రుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; నన్నే = నన్ను గురించే; **నవ్వెందగఁజూచె** - నవ్వెన్ = నవ్వెను; తగన్ = యుక్తముగా; చూచెన్ = చూసెను; **డగ్గఱియె** - డగ్గఱియెన్ = సమీపించెను; **వర్ణించెన్** - వర్ణించెను = రూపవిచారముచేసెను; **వివేకించె** - వివేకించెన్ = చక్కగా తెలుసుకొనెను; **సమ్మానించెంగరుణించెఁబేరడిగె** - సమ్మానించెన్ = మన్నించెను; కరుణించెన్ = దయచూపెను; పేరు = నామమును; అడిగెన్ = తెలియగోరెను; **సన్మార్గంబుతోఁబెండ్లి** - సన్మార్గంబునన్ = మంచి పద్ధతిలో; పెండ్లి = వివాహము; **యౌ** - ఔన్ = జరుగును; నేనే = నేనే; **చక్రికి** - చక్రి = కృష్ణుని; కిన్ = కి; **దేవినంచుఁదమలో** - దేవిన్ = భార్యను; అంచున్ = అని; **నిర్ణీతలైరందఱున్** - నిర్ణీతలు = నిర్ణయించేసుకొన్నవారు; ఐరి = అయ్యారు; అందఱున్ = అందరు.

10.2-214-వ.| ఇట్లు = ఈ విధమగా ; **బహువిధంబులందమతమ** - బహు = అనేక; విధంబులన్ = రకములుగా; తమతమ = వారలకు కలుగబోవు; **మన్ననలకునువ్విళ్ళూరు** - మన్ననలు = సన్మానముల; కున్ = కు; ఉవ్విళ్ళూరు = వేడుకపడెడి; **కన్నియలంబదాఱువేల** - కన్నియన్ = కన్యకలను; పదాఱువేలన్ = పదహారువేలమందిని (16000); **ధవళాంబరాభరణ** - ధవళ = తెల్లని, చక్కని; అంబర = వస్త్రములు; ఆభరణ = భూషణములు; **మాల్యానులేపనంబులొసంగి** - మాల్య = పూలమాలలు; అనులేపనంబులున్ = మైపూతలు; ఒసంగి = ఇచ్చి; **యందలంబులనిడి** - అందలంబులన్ = పల్లకీలలో {అందలము - పార్శ్వముల మఱుగులేని పల్లకి}; ఇడి = కూర్చుండబెట్టి; వారలను = వారిని; **నరకాసురభాండాగారంబులంగల** - నరకాసుర = నరకాసురుని; భాండాగారంబులన్ = కోశాగారంలో, బొక్కసంలో; కల = ఉన్నట్టి; నానా = అనేక; **విధంబులయిన** - విధంబులు = రకములు; అయిన = ఐనట్టి; **మహాధనంబులను** - మహా = గొప్ప; ధనంబులను = సంపదలను; **రథంబులనుదురంగంబులను** - రథంబులను = రథములను; తురంగంబులను = గుర్రములను; **ధవళంబులై** - ధవళంబులు = తెల్లటివి; ఐ = అయ్యి; **వేగవంతంబులై** - వేగవంతంబులు = వడిగలవి; ఐ = అయ్యి; **యైరావతకులసంభవంబులైన** - ఐరావత = ఐరావతము; కుల = జాతియందు; సంభవంబులు = పుట్టినవి; ఐన = అయిన; **చతుర్దంతదంతావళంబులను** - చతుర్దంత = నాలుగు దంతములున్న; దంతావళంబులను = పెద్ద ఏనుగులను {దంతావళము - ప్రశస్తమైన దంతములు కలది , పెద్ద ఏనుగు }; **ద్వారకానగరంబునకుంబనిచి** - ద్వారకానగరంబున్ = ద్వారక; కున్ = కు; పనిచి = పంపించి; **దేవేంద్రునిపురంబునకుంజని** - దేవేంద్రునిపురంబు = అమరావతి {దేవేంద్రునిపురము - ఇంద్రుని యొక్క పట్టణము , స్వర్గమునకు ముఖ్యపట్టణము, అమరావతి}; కున్ = కి; చని = వెళ్ళి; **యదితిదేవి** - అదితిదేవి = అదితి యొక్క; **మందిరంబు** - మందిరంబున్ = గృహమును; **సొచ్చి** - చొచ్చి = ప్రవేశించి; **యాపెద్దమ్మకు** - ఆ = ఆ; పెద్దమ్మ = వృద్ధమాత; కున్ = కు; ముద్దు = ఆదరమును; **సూపి** - చూపి = కనబరచి; **మణికిరణ** - మణి = రత్నాల; కిరణ = కిరణముల; **పటలపరిభావితభానుమండలంబులైన** - పటల = సమూహముచే; పరిభావిత = భంగపరచబడిన; భానుమండలంబులు = సూర్యబింబములుకలవి; ఐన = అయిన; **కుండలంబులొసంగి** - కుండలంబులు = చెవికుండలములు; ఒసంగి = ఇచ్చి; శచీ = శచీదేవితో; **సమేతుండైన** - సమేతుండు = కూడినవాడు; ఐన = అయిన; **మహేంద్రునిచేత** - మహేంద్రున్ =

దేవేంద్రుని; చేతన్ = చేత; సత్యభామతోడంబూజితుండై - సత్యభామ = సత్యభామ; తోడన్ = తోటి; పూజితుండు = పూజింపబడినవాడు; ఐ = అయ్యి; పిదప - పిదపన్ = పిమ్మట; సత్యభామ = సత్యభామ; కోరిన - కోరినన్ = కోరగా; నందనవనంబు - నందనవనంబున్ = నందనవనమును {నందనవనము - స్వర్గములోని ఇంద్రుని ఉద్యానవనము}; చొచ్చి - చొచ్చి = ప్రవేశించి.

10.2-215-మ.| హరి = కృష్ణుడు; కేలంబెకలించి - కేలన్ = చేతితో; పెకలించి = పెల్లగించి, నేలనుండి పీకి ; తెచ్చి = తీసుకొచ్చి; భుజగేంద్రారాతిపైఁబెట్టి - భుజగేంద్రారాతి = గరుత్మంతుని {భుజగేంద్రారాతి - సర్పశ్రేష్ఠముల శత్రువు, గరుత్మంతుడు}; పైన్ = మీద; పెట్టిన్ = పెట్టెను; సుందరగంధానుగత - సుందర = మనోజ్ఞమైన; గంధా = పరిమళమును; అనుగత = అనుసరించివచ్చి; భ్రమద్భ్రమర - భ్రమత్ = తిరుగుచున్న; భ్రమర = తుమ్మెదల యొక్క; నాదవ్రాతముంబల్లవాంకుర - నాద = ధ్వనుల; వ్రాతమున్ = సమూహముకలదానిని; పల్లవ = చిగుళ్ళ యొక్క; అంకుర = మొలకల యొక్క; శాఖా = కొమ్మలతో; ఫల = పండ్లు; పర్ణ = ఆకులు; పుష్ప = పూలు; కలికా = మొగ్గలు; గుచ్ఛాదికోపేతమున్ - గుచ్ఛా = గుత్తులు; ఆదిక = మున్నగువానితోటి; ఉపేతమున్ = కూడుకొని యున్నదానిని; గిరిభిత్త్రాతముఁబారిజాతముఁద్రిలోకీయాచకాఖ్యాతమున్ - గిరిభిత్ = ఇంద్రునిచేత; త్రాతమున్ = కాపాడబడుతున్నదానిని; పారిజాతమున్ = పారిజాతవృక్షమును {పారిజాతవృక్షము - కోరినకోరికలు తీర్చెడి దేవతావృక్షము, కల్పవృక్షము}; త్రిలోకీ = మూడులోకములు; యాచక = యాచకులుగాకలది అని; ఆఖ్యాతమున్ = ప్రసిద్ధిపొందినదానిని.

10.2-216-వ.| ఇట్లు = ఈ విధమగా; పారిజాతంబును = పారిజాతవృక్షమును; హరించి = అపహరించి; యదువల్లభుండు = కృష్ణుడు; వల్లభయుందానును - వల్లభయున్ = ప్రియురాలు; తానునున్ = తాను; విహగవల్లభారూఢుండై - విహగావల్లభ = గరుత్మంతునిపై; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; చనుచున్న = వెళ్తున్న; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.2-217-సీ.| నరకాసురుని = నరకాసురుని వలని; బాధ = బాధచేత; నలఁగి - నలగి = పీడితుడై; గోవిందుని = కృష్ణుని; కడకేగి - కడ = వద్ద; కున్ = కు; ఏగి = వెళ్ళి; తత్పాదకమలములకుఁదన - తత్ = అతని యొక్క; పాద = పాదములు అను; కమలములు = పద్మముల; కున్ = కు; తన = తన యొక్క; కిరీటము = కిరీటము; సోఁక - సోకన్ = తాకునట్లు; దండప్రణామముల్గావింపనా - దండప్రణామముల్ = సాగిలపడిమొక్కుట; కావింపన్ = చేయగా; చక్రి = కృష్ణుడు; కరుణ = దయ; సేసి - చేసి = చూపి; చనుదెంచి = వచ్చి; భూసుతు - భూసుతున్ = నరకుని; సమయించి = సంహరించి; తనవారిఁదన్ను - తన = తన యొక్క ; వారిన్ = వారిని; తన్నున్ = తనను; రక్షించుటఁదలఁప - రక్షించుటన్ = కాపాడుటను; తలపన్ = ఎంచక; మఱచి = మరచిపోయి; యింద్రుండు - ఇంద్రుండు = ఇంద్రుడు; బృందారకేంద్రత్వమదమునఁబద్మలోచన - బృందారక = దేవతల; ఇంద్రత్వ = ప్రభువు అను; మదమునన్ = గర్వముతో; పద్మలోచన = కృష్ణా; పోకు = వెళ్ళిపోకుము; పారిజాతతరువు - పారిజాత = పారిజాత; తరువున్ = వృక్షమును.

10.2-217.1-ఆ.| **విడువుమనుచుఁదాఁకెనడ్డము** - విడువుము = వదలిపెట్టుము; అనుచున్ = అంటు; తాకెన్ = ఎదిరించెను; అడ్డము = దారికి అడ్డముగా; వచ్చి = వచ్చి; తఱిమి = వెంటపడి; **సురలునట్లుదాఁకిరకట** - సురలున్ = దేవతలు; అట్లు = ఆ విధముగా; తాకిరి = ఎదిరించిరి; అకట = అయ్యో; **యెఱుక** - ఎఱుక = జ్ఞానము; వలదె = ఉండవద్దా; **నిర్జరేంద్రత** - నిర్జర = దేవతల; ఇంద్రత = ఇంద్రత్వము; కాల్పనే = తగులపెట్టుటకా; సురల = దేవతల; **తామససమునుజూడనరిది** - తామసమున్ = అజ్ఞానమును; చూడన్ = విచారింపగా; అరిది = ఆశ్చర్యముకరమైనది.

10.2-218-వ.| **ఇట్లుదనకునొడ్డారించి** - ఇట్లు = ఈ విధముగా; తన = అతని; కున్ = కి; ఒడ్డారించి = ద్వేషించి; **యడ్డంబువచ్చిన** - అడ్డంబు = అడ్డముగా; వచ్చినన్ = రాగా; **నిర్జరేంద్రాదుల** - నిర్జరేంద్రా = దేవేంద్రుడు; ఆదులన్ = ముదలగువారిని; నిర్జించి = జయించి; తన = తన యొక్క; **పురంబునకుంజని** - పురంబున్ = నగరమున; కున్ = కు; చని = వెళ్ళి; **నిరంతర** - నింరంతర = ఎల్లప్పుడు; సురభి = మంచి సువాసనగల; కుసుమ = పూల; **మకరందమాధురీ** - మకరంద = పూతేనె యొక్క; మాధురీ = తియ్యదనముల; **విశేషంబులకుఁజొక్కిచిక్కక** - విశేషంబుల్ = అతిశయముల; కున్ = కు; చొక్కి = పరవశించ; చిక్కక = అక్కడ ఉండిపోక; **నాకలోకంబుననుండి** - నాక = స్వర్గ; లోకంబునన్ = లోకము; నుండి = నుండి; **వెంటనరుగుదెంచు** - వెంటన్ = కూడా; అరుగుదెంచు = వచ్చుచున్న; **తుమ్మెదలకునెమ్మిదలంచుచున్న** - తుమ్మెదలు = తుమ్మెదల; కున్ = కు; నెమ్మిన్ = మేలును; తలంచుచున్న = కోరుతున్న; **పారిజాతమ్మునాశ్రిత** - పారిజాతమ్మున్ = పారిజాతవృక్షమును; ఆశ్రిత = ఆశ్రయించినవారికి; **పారిజాతుండయిన** - పారిజాతుండు = కల్పవృక్షమువంటివాడు; అయిన = ఐన; హరి = కృష్ణుడు; మహా = మిక్కిలి; **ప్రేమాభిరామ** - ప్రేమా = ప్రేమచేత; అభిరామ = ఒప్పినది; **యగు** - అగు = ఐన; **సత్యభామతోఁగ్రీడించు** - సత్యభామ = సత్యభామ; తోన్ = తోటి; క్రీడించు = విహరించెడి; **మహోద్యానంబున** - మహా = గొప్ప; ఉద్యానంబునన్ = ఉద్యానవనమునందు; సంస్థాపించి = పాతి, నాటి; నరకాసురుని = నరకాసురుని; **యింటందెచ్చిన** - ఇంటన్ = ఇంటినుండి; తెచ్చిన = తీసుకొచ్చిన; **రాజకన్యకలెందఱందఱకునన్ని** - రాజకన్యకలు = రాకుమారీమణులు; ఎందఱు = ఎంతమందో; అందఱ = అందరి; కున్ = కి; అన్ని = అన్ని; **నివాసంబులుగల్పించి** - నివాసంబులు = ఇళ్ళు; కల్పించి = ఏర్పాటుచేసి; **గృహోపకరణంబులు** - గృహోపకరణంబులున్ = ఇంటిసామగ్రి; సమర్పించి = ఇచ్చి.

10.2-219-చ.| **అమితవిహారుఁడీశ్వరుఁడనంతుఁడుదానొకనాఁడు** - అమిత = మితిలేని, అధికమైన; విహారుండు = సంచారములు కలవాడు; ఈశ్వరుడు = కృష్ణుడు {ఈశ్వరుడు - సర్వనియామకుడు, విష్ణువు}; అనంతుడు = కృష్ణుడు {అనంతుడు - అంతము లేనివాడు, విష్ణువు}; తాన్ = అతను; ఒక = ఒకానొక; నాడు = దినమున; మంచి = శుభ; **లగ్నమునఁబదాఱువేల** - లగ్నమునన్ = ముహూర్తమునందు; పదాఱువేల = పదహారువేల (16000); **భవనంబులలోనఁబదాఱువేల** - భవనంబుల = భవంతులలోను; పదాఱువేల = పదహారువేల (16000); **రూపములఁబదాఱువేల** - రూపములన్ = రూపములతో; పదాఱువేల = పదహారువేల (16000); **నృపబాలలఁబ్రీతిఁబదాఱువేల** - నృపబాలలన్ = రాకుమారీమణులను; పదాఱువేల = పదహారువేల (16000); **చందముల** -

చందములన్ = విధములుగా; **విభూతినొందుచు** - విభూతిన్ = వైభవమును; ఒందుచున్ = పొందుతు; **యథావిధితో** - యథావిధితోన్ = పద్ధతి ప్రకారము; **వరియించె** - వరియించెన్ = పెండ్లాడెను; భూవరా = రాజా.

10.2-220-ఉ.| **దానములందు** - దానములు = అడిగినవి ఇచ్చుటందు; **సమ్మదవిధానములందవలోక** - సమ్మద = సంతోష; విధానములు = కృత్యములు; అందున్ = లోను; అవలోక = చూపులందు; **భాషణాహ్వానములందునొక్కక్రియనా** - భాషణా = మాటలందు; ఆహ్వానములు = పిలుచుట; అందున్ = లోను; ఒక్క = ఒక; క్రియన్ = విధముగనే; ఆ = ఆ; **లలితాంగులకన్నిమూర్తులై** - లలితాంగులు = పడతులు; కున్ = కు; అన్ని = అన్ని; మూర్తులు = రూపములుపొందినవాడు; ఐ = అయ్యి; **తాననిశంబుగానఁబడి** - తాన్ = తాను; అనిశంబున్ = ఎల్లప్పుడు; కానబడి = కనబడుతు; తక్కువ = తక్కువకాని; **యెక్కువ** - ఎక్కువ = ఎక్కువకాని; లేక = లేకుండా; **యుత్తమజ్ఞానగృహస్థధర్మమునఁజక్రి** - ఉత్తమ = మంచి; జ్ఞాన = జ్ఞానము కల; గృహస్థ = గృహస్థుని; ధర్మమునన్ = నడవడిచేత; చక్రి = కృష్ణుడు; **రమించెఁబ్రపూర్ణకాముఁడై** - రమించెన్ = క్రీడించెను; ప్రపూర్ణ = పూర్తిగాతీరిన; కాముడు = కోరికలు కలవాడు; ఐ = అయ్యి.

10.2-221-క.| **తరుణులుపెక్కండ్రయిననుబురుషుఁడు** - తరుణులు = భార్యలు; పెక్కండ్రు = ఎక్కువమంది; అయినను = అయినచో; పురుషుడు = పెనిమిటి; **మనలేఁడు** - మనలేడు = బతకలేడు; **సవతిపోరాటమునన్** - సవతి = సవతుల మధ్యని; పోరాటమునన్ = కలహముల వలన; హరి = కృష్ణుడు; **యా** - ఆ = ఆ; పదాఱువేవురు = పదహారువేలమంది (16000); **తరుణులతో** - తరుణులు = స్త్రీల; తోన్ = తోటి; **సమతమనియె** - సమతన్ = సమత్వముతో; మనియె = జీవించెను; దక్షత్వమునన్ = సమర్థతతో.

10.2-222-శా.| **ఎన్నేభంగుల** - ఎన్నే = ఎన్నో; భంగుల = విధములైన; **యోగమార్గముల** - యోగ = యోగముల; మార్గములన్ = విధానములతో; **బ్రహ్మేంద్రాదులీక్షించుచున్** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఇంద్ర = ఇంద్రుడు; ఆదులు = మున్నగువారు; ఈక్షించుచున్ = చూస్తున్నను; **మున్నేదేవునిఁజూడఁగానక** - మున్ను = ముందు; ఏ = ఏ; దేవుని = దేవుడిని; చూడజాలక = చూడలేక; తుదిన్ = కడపట; **మోహింతురా** - మోహింతురు = మోహించెదరో; ఆ = ఆ; **మేటికే** - మేటి = గొప్పవాని; కిన్ = కి; ఏ = ఎట్టి; విన్నాణంబుననో = నేర్పుచేతనో; సతుల్ = యువతులు; **గృహిణులై** - గృహిణులు = భార్యలు; ఐ = అయ్యి; **విఖ్యాతి** - విఖ్యాతిన్ = ప్రసిద్ధితో; **సేవించి** - సేవించిరి = కొలిచిరి; **రచ్ఛిన్నాలోకన** - అచ్ఛిన్న = ఎడతెగని; ఆలోకన = చూపులచేతను; హాస = నవ్వులచేతను; భాషణ = మాట్లాడుటచేతను; **రతిశ్లేషానురాగంబులన్** - రతి = క్రీడించుటలుచేతను; శ్లేష = ఆలింగనములచేతను; అనురాగంబులన్ = ఆప్యాయతలచేతను.

10.2-223-సీ.| **ఇంటికి** - ఇల్లు = గృహమున; కిన్ = కు; **వచ్చిననెదురేగుదెంచుచునానీత** - వచ్చినన్ = రాగా; ఎదురేగుదెంచుచు = ఎదురుగావస్తూ; ఆనీత = తేబడిన; **వస్తువులందుకొనుచు** - వస్తువులన్ = వస్తువులను; అందుకొనుచు = తీసుకొంటు; **సౌవర్ణమణిమయాసనములు** - సౌవర్ణ = బంగారు; మణి = రత్నాలు; మయా =

మయములైన; ఆసనములు = పీటలు; **పెట్టుచుఁబదములుగడుగుచు** - పెట్టుచున్ = వేస్తూ; పదములున్ = కాళ్ళు; కడుగుచున్ = కడుగుతు; **భక్తితోడ** - భక్తి = పూజ్యభావము; తోడన్ = తోటి; సంవాసిత = సువాసనగల; **స్నానజలములందించుచు** - స్నానజలములన్ = స్నానములకైననీటిని; అందించుచున్ = అందిస్తూ; **సద్గంధవస్త్రభూషణములొసఁగి** - సద్గంధ = మంచిగంధము; వస్త్ర = బట్టలు; భూషణములు = ఆభరణములు; ఒసగి = ఇచ్చి; **యిష్టపదార్థంబులిడుచుఁదాంబూలాదులొసఁగుచు** - ఇష్ట = నచ్చిన; పదార్థంబులు = తినుబండారములు; ఇడుచున్ = ఇస్తూ; తాంబూల = తాంబూలము; ఆదులున్ = మున్నగువానిని; ఒసగుచున్ = ఇస్తూ; **విసరుచునోజ** - విసురుచున్ = వింజామరలువిసురుతు; ఓజన్ = చక్కదనముతో; మెఱసి = ప్రకాశింపజేసి.

10.2-223.1-తే.| **శిరము** - శిరమున్ = తల; **దువ్వుచు** - దువ్వుచున్ = దువ్వుతు; **శయ్యపైఁజెలువు** - శయ్య = పక్క, మంచము; పైన్ = మీద; చెలువు = అందము; **మిగులనడుగులొత్తుచు** - మిగులన్ = అతిశయింపగా; అడుగులు = కాళ్ళు; ఒత్తుచు = పిసుకుచు; **దాసీసహస్రయుక్తలయ్యుఁగొలిచిరి** - దాసీ = పనిగత్తెలు; సహస్ర = వేలమందితో; యుక్తులు = కూడియున్నవారు; అయ్యున్ = అయినప్పటికి; కొలిచిరి = సేవించిరి; **దాసులై** - దాసులు = ఆధీనులు, దాసురాళ్ళు; ఐ = అయ్యి; **హరినుదారుఁదారకాధిపవదనలుదారుదగిలి** - హరిన్ = కృష్ణుని; ఉదారున్ = ఘనుని; తారకాధిపవదనలు = స్త్రీలు {తారకాధిపవదనలు - తారకాధిప (చంద్రుని వంటి) వదనలు (మోము కలవారు), స్త్రీలు}; తారు = తాము; తగిలి = ఆసక్తలై;

10.2-224-శా.| నన్నే = నన్నుమాత్రమే; **పాయఁడు** - పాయడు = ఎడబాయడు; రాత్రులన్ = రాత్రివేళలందు; దివములన్ = పగటివేళలందు; నన్నే = నన్నుమాత్రమే; **కృపంజెందెడిన్** - కృపన్ = దయతో; చెందెడిన్ = పొందియుండును; నన్నే = నన్నుమాత్రమే; **దొడ్డగఁజూచు** - దొడ్డగన్ = గొప్పగా; చూచున్ = చూస్తాడు; **వల్లభలలో** - వల్లభలలోన్ = భార్యలలో; నాథుండు = పెనిమిటి; నా = నా; **యింటనే** - ఇంటనే = ఇంటిలోనే; **యున్నాడంచుఁబదాఱువేలుఁదమలోనూహించి** - ఉన్నాడు = ఉన్నాడు; అంచున్ = అనుచు; పదాఱువేలున్ = పదహారువేలమంది (16000); తమలో = తమమనసులలో; ఊహించి = తలచి; **సేవించిరా** - సేవించిరి = కొలిచిరి; ఆ = ఆ; **యన్నుల్** - అన్నుల్ = స్త్రీలు; **గాఢపతివ్రతాత్వ** - గాఢ = దట్టమైన; పతివ్రతాత్వ = పతివ్రతాభావముతో; పరిచర్యా = పూజించు; **భక్తియోగంబులన్** - భక్తి = సేవించు; యోగంబులన్ = యోగములతో.

10.2-225-క.| ఆ = ఆ; **రామలతోనెప్పుడుఁబోరాములు** - రామల = స్త్రీల; తోన్ = తోటి; ఎప్పుడున్ = ఎప్పుడు; పోరాములు = రాకపోకలు, స్నేహములు; **సాలనెఱపి** - చాలన్ = ఎంతో; నెఱపి = చేసి; **పురుషోత్తముఁడున్** - పురుషోత్తముడున్ = కృష్ణుడు; **గారామునఁదిరిగెను** - గారామునన్ = గారాబముతో, ప్రేమతో; తిరిగెను = మెలగెను; **సౌధారామ** - సౌధ = మేడలలో; ఆరామ = పూలతోటలలో; లతా = లతాకుంజములలో; **సరోవిహారముల** - సరః = సరస్సులలో; విహారములన్ = విహరించుటలచేత; నృపా = రాజా.

10.2-226-క.| ఏ = ఏ; **దేవుఁడు** - దేవుడు = దేవుడు; - జగములను = లోకములను; ఉత్పాదించును = పుట్టించునో; **మనుచుఁజెఱుచుఁబ్రాభవమున** - మనుచున్ = రక్షించునో; చెఱచున్ = నాశముచేయునో; ప్రాభవమునన్ = ప్రభుత్వముతో; **మర్యాదారక్షణమునకై** - మర్యాద = ఆచారములను; రక్షణమున్ = కాపాడుట; కై = కోసమై; **యా** - ఆ = ఆ; **దేవుండట్లు** - దేవుండు = దేవుడు; అట్లు = ఆ విధముగ; **మెఱసె** - మెఱసెన్ = ప్రకాశించెను; **యాదవులందున్** - యాదవులు = యదువంశస్థుల; అందున్ = లో.

10.2-227-వ.| **అంతనొక్కనాఁడు** - అంతన్ = ఆ తరువాత; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; రుక్మిణీదేవి = రుక్మిణీదేవి; **లోఁగిట** - లోగిటన్ = ఇంటిలో; మహేంద్రనీల = ఇంద్రనీలమణులు; **మరకతాది** - మరకత = పచ్చలు; ఆది = మొదలైన వానిచేతనైన; **మణిస్తంభ** - మణి = రత్నాల; స్తంభ = స్తంభములు; **వలభివిటంకపటల** - వలభి = చూరులు (ఇంటిముందు); విటంక = గువ్వగూళ్ళు; పటల = పైకప్పులు; **దేహళీకవాటవిరాజమానంబును** - దేహళీ = ద్వారబంధములు; కవాట = తలుపులు చేత; విరాజమానంబును = ప్రకాశించునది; **శాతకుంభ** - శాత = బంగారు; కుంభ = ఇంటిపైనుండు కుండలు; కుడ్య = గోడలు; గవాక్ష = కిటికీలు; వేదికా = అరుగులు; సోపానంబును = మెట్లు కలిగినవి; విలంబమాన = వేలాడగట్టబడిన; **ముక్తాఫలదామ** - ముక్తాఫల = ముత్యాల; దామ = దండలు; **విచిత్రకౌశేయవితానంబును** - విచిత్ర = బాగాచిత్రించిన; కౌశేయ = పట్టుబట్టల; వితానంబును = మేలుకట్టులు, చాందినీలు; **వివిధమణిదీపికావిసర** - వివిధ = నానావిధములైన; మణి = మణుల; దీపికా = కాంతుల; విసర = సమూహములచే; **విభ్రాజమానంబును** - విభ్రాజమాన = మిక్కిలి కాంతివంతమైనది; **మధుకరకుల** - మధుకర = తుమ్మెదల; కుల = సమూహములచే; కలిత = కూడుకొన్న; మల్లికాకుసుమ = మల్లెపూల; **మాలికాభిరామంబును** - మాలికా = దండలచే; అభిరామంబును = మనోహరమైనది; **జాలకరంధ్ర** - జాలక = పొగపోవుకిటికీ; రంధ్ర = కన్నములనుండి; వినిర్గత = వెలువడెడి; **కర్పూరాగరుధూపధూమంబును** - కర్పూర = కర్పూరహారతుల; అగరుధూప = అగరుధూపముల; ధూమంబును = పొగలు కలది; **వాతాయనవిప్రకీర్ణ** - వాతాయన = కిటికీలనుండి; వి ప్రకీర్ణ = మిక్కిలివ్యాపించు; **శిశిరకరకిరణస్తోమంబునుబారిజాతప్రసవామోద** - శిశిరకర = చంద్ర; కిరణ = కిరణముల; స్తోమంబును = సమూహము కలది; పారిజాత = పారిజాత; ప్రసవ = పూల; ఆమోద = సువాసనలచే; పరిమిళిత = పరిమళించు; పవన = వాయువులచే; **పవనసుందరంబునయిన** - సుందరంబున్ = అందమైనది; అయిన = ఐన; **లోపలిమందిరంబున** - లోపలిమందిరంబునన్ = అంతఃపురము లందు; **శరచ్చంద్రచంద్రికా** - శరత్ = శరత్కాలపు; చంద్ర = చంద్రుని; చంద్రికా = వెన్నెల వంటి; **ధవళపర్యంక** - ధవళ = తెల్లని; పర్యంక = పాన్పు, మంచము; **మధ్యంబున** - మధ్యంబునన్ = నడుమ; **జగదీశ్వరుండయిన** - జగదీశ్వరుండు = ఎల్లలోకాలకిప్రభువు; అయిన = అగు; హరి = కృష్ణుడు; **సుఖాసీనుండై** - సుఖాసీనుడు = చక్కగాకూర్చున్నవాడు; ఐ = అయ్యి; **యుండ** - ఉండన్ = ఉండగా; **సఖీజనంబులుందానును** - సఖీజనంబులున్ = చెలికత్తెలు; తానును = తను; డగ్గఱి = దగ్గరకెళ్ళి; కొలిచి = సేవచేయుచు; **యుండె** - ఉండె = ఉండె.

10.2-228-సీ.| **కుచకుంభములమీఁది** - కుచ = స్తనములు అను; కుంభముల = కుంభముల; మీది = పైనున్న; **కుంకుమతో** - కుంకుమ = కుంకుమపూత; తోన్ = తోటి; రాయు = ఒరుసుకొనెడి; **హారంబులరుణంబులగుచు** - హారంబులు = ముత్యాలదండలు; అరుణంబులు = ఎర్రనివి; అగుచున్ = ఔతు; **మెఱయఁగరపల్లవము** - మెఱయన్ = మెరుస్తుండగా; కర = చేతులు అను; పల్లవమున్ = చిగురాకులను; **సాఁచి** - చాచి = చాపి; **కదలింపనంగుళీయక** - కదలింపన్ = కదలించగా; అంగుళీయక = ఉంగరాల; **కంకణప్రభలావరింపఁగదలిన** - కంకణ = చేతికడియముల; ప్రభలు = కాంతులు; ఆవరింపన్ = ప్రసరించగా; కదలిన = చలిస్తున్న; **బహురత్నకలితనూపురముల** - బహు = అనేక; రత్న = మణులు; కలిత = కలిగిన; నూపురముల = కాలి అందెల; గంభీర = గంభీరమైన; **నినదంబుగడలుకొనఁగఁగాంచన** - నినదంబున్ = ధ్వనులు; కడలుకొనగన్ = అతిశయింపగా; కాంచన = బంగారు; **మణికర్ణికామయూఖంబులు** - మణి = రత్నాల; కర్ణికా = చెవిదుద్దుల; మయూఖంబులు = కాంతికిరణములు; **గండపాలికలపై** - గండపాలికల = చెక్కిటిప్రదేశముల; పైన్ = మీద; **గంతులిడఁగగురులు** - గంతులిడగన్ = తళతళలాడగా; కురులు = శిరోజములు.

10.2-228.1-తే.| **నర్తింపఁబయ్యెదకొంగుదూఁగ** - నర్తింపన్ = చలింపగా; పయ్యెద = పైట; కొంగు = చెరగు; తూగన్ = వేలాడుతుండగా; **బోటిచేనున్న** - బోటి = చెలికత్తె; చేన్ = చేతిలో; ఉన్న = ఉన్నట్టి; **చామరఁబుచ్చుకొనుచు** - చామరన్ = వింజామర, విసినికర్ర; పుచ్చుకొనుచు = తీసుకొని; **జీవితేశ్వరు** - జీవితేశ్వరున్ = భర్తని, కృష్ణుని; రుక్మిణి = రుక్మిణీదేవి; **సేరనరిగి** - చేరన్ = దగ్గరకు; అరిగి = వెళ్ళి; **వేడ్కలిగురొత్త** - వేడ్కలు = కోరికలు; ఇగురొత్తన్ = చిగురించగా; **మెల్లన** - మెల్లనన్ = మెల్లిగా; **వీవఁదొడఁగె** - వీవన్ = వీచుట; తొడగెన్ = మొదలిడెను.

10.2-229-వ.| అప్పుడు = ఆ సమయమున.

10.2-230-మ.| పతి = భర్త; **యే** - ఏ = ఏ; రూపము = ఆకృతి, అవతారము; **దాల్చినందదనురూపంబైన** - తాల్చినన్ = ధరించిన; తత్ = దానికి; అనురూపంబు = తగినది; ఐన = అయిన; **రూపంబుతో** - రూపంబు = ఆకృతి, స్వరూపము; తోన్ = తోటి; **సతిదానుండెడునట్టి** - సతి = ఉత్తమస్త్రీ; తాన్ = తాను; ఉండునట్టి = ఉండెడి; **రూపవతినా** - రూపవతిన్ = సౌందర్యవతిని; ఆ = ఆ; **చంద్రాస్యనా** - చంద్రాస్యన్ = అందగత్తెను; ఆ = ఆ ప్రసిద్ధమైన; **లక్ష్మినా** - లక్ష్మిన్ = లక్ష్మీదేవి అవతారిణిని; ఆ = ఆ; **సుతనున్** - సు = మంచి, చక్కటి; తనునన్ = దేహము కలామెను; **రుక్మిణినా** - రుక్మిణిన్ = రుక్మిణీదేవిని; ఆ = ఆ; **యనన్యమతినా** - అనన్యమతి = ఇతరులెవరిని తలచని; ఆ = ఆ; **శుద్ధాంతరంగంగళా** - శుద్ధ = పరిశుద్ధమైన; అంతరంగన్ = అంతరంగము కలామెను; కళా = శృంగార కళలోని; **చతురత్వంబున** - చతురత్వంబునన్ = నేర్పరితనములతో; శౌరి = కృష్ణుడు; **యిట్లనియెఁజంచన్మందహాసంబుతోన్** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; చంచత్ = మెరుస్తున్న; మందహాసంబు = చిరునవ్వు; తోన్ = తోటి.

10.2-231-మ.| **బలశౌర్యంబుల** - బల = బలములచేతను; శౌర్యంబులన్ = పరాక్రమముచేతను; భోగ = గొప్ప సౌఖ్యములు; మూర్తి = చక్కటి ఆకృతి; కుల = మంచి వంశము; రూప = చక్కదనము; త్యాగ = త్యాగగుణము;

సంపద్గుణంబుల - సంపత్ = సంపదలు; సద్గుణంబులన్ = మంచిగుణములుతో; దిక్పాలురకంటెఁజైద్యముఖరుల్ - దిక్పాలుర = అష్టదిక్పాలకుల {అష్టదిక్పాలకులు - 1 ఇంద్రుడు - తూర్పు దిక్కునకు 2 అగ్ని - ఆగ్నేయ మూలకు 3 యముడు - దక్షిణ దిక్కునకు 4 నిరృతి - నైఋతి మూలకు 5 వరుణుడు - పడమటి దిక్కునకు 6 వాయువు -వాయవ్య మూలకు 7 కుబేరుడు - ఉత్తర దిక్కునకు 8 ఈశానుడు - ఈశాన్య మూలకు పరిపాలకులు }; కంటెన్ = కంటె; చైద్య = శిశుపాలుడు {చైద్యుడు - చేదిదేశపువాడు, శిశుపాలుడు}; ముఖరుల్ = మొదలైనవారు; పూర్ణుల్ = సంపూర్ణవ్యక్తులు; ఘనుల్ = గొప్పవారు; వారికిన్ - వారి = వారల; కిన్ = కు; నెలఁతా - నెలతా = పడతీ, స్త్రీ; తల్లియుఁదండ్రియుంసహజుఁడున్ - తల్లియున్ = తల్లి; తండ్రియున్ = తండ్రి; సహజుడున్ = తోడబుట్టినవాడు; నిన్నిచ్చినంబోక - నిన్ను = నిన్ను; ఇచ్చినన్ = ఇవ్వబోగా; పోక = వెళ్ళకుండా; యీ - ఈ = ఈ; బలవద్భీరుల - బలవత్ = బలవంతులకు; భీరులన్ = భయపడువారిని; వార్ధిలీనుల - వార్ధి = సముద్రమున; లీనులన్ = అణగియుండువారిని; మముంబాటింప - మమున్ = మమ్ము; పాటింపన్ = అంగీకరించుట; నీకేటికిన్ - నీ = నీ; కున్ = కు; ఏటికిని = ఎందుకు.

10.2-232-సీ.| లోకుల = లోకుల యొక్క ; నడవడిలోనివారముగాము - నడవడి = పద్ధతి అనుసరించు; వారము = వాళ్ళము; కాము = కాదు; పరులకు - పరులు = ఇతరులలెవరి (భక్తులుకాని); కున్ = కి; మా = మా యొక్క; జాడ = విధము; బయలుపడదు = తెలియబడదు; బలమదోపేతులు - బలమద = అష్టమదములు {అష్టమదములు - 1కులము 2విద్య 3సంపద 4ఆచారము 5కీర్తి 6భోగము 7దాతృత్వము 8జ్ఞానము ల వలని గర్వములు}; ఉపేతులు = కలవారు; పగగొండ్రు = విరోధింతురు; మా = మా; తోడ - తోడన్ = తోటి; రాజపీఠములకు - రాజపీఠములు = సింహాసనముల; కున్ = కడకు; రాము = చేరము; తఱచు = ఎక్కువగా; శరణంబు = రక్షణనిచ్చుస్థావరము; మాకునీ - మా = మా; కున్ = కు; ఈ = ఈ; జలరాశి = సముద్రము; సతతంబు - సతతంబున్ = ఎల్లప్పుడు; నిష్కించనులమేము - నిష్కించనులము = ఏది (ప్రారబ్ద) లేనివారము; ఏము = మేము; నిధులు = నిధులు (సంచిత) ఏమీ; లేవు = లేవు; కలవారు = సంపన్నులు; చుట్టాలుగారు - చుట్టాలు = కావలసినవారు; కారు = కారు; నిష్కించనజన - నిష్కించన = బీదలైన; జన = వారి; బంధులము = బంధువులము; ముక్తసంగ్రహులము - ముక్త = విడిచిన; సంగ్రహులము = సంపాదన కలవారము (కర్మలు).

10.2-232.1-ఆ.| గూఢవర్తనులము = మరుగున ఉండువారము; గుణహీనులము = గుణాలు(త్రి)లేనివారము; భిక్షులైన - బిక్షులు = ఆశ్రితులు, బిక్షగాళ్ళు; ఐన = అయిన; వారిఁగానినాశ్రయింపమిందుముఖులుదగులరిటువంటి - వారిన్ = వారిని; కాని = తప్పించి; ఆశ్రయింపము = చేరము; ఇందుముఖులున్ = స్త్రీలు, ఆత్మలు {ఇందుముఖులు - చంద్రవదనలు, స్త్రీలు}; తగులుదురు = కూడుదురు; ఇటువంటి = ఇలాంటి; మముబోఁటి - మమున్ = మమ్ము (పరమాత్మను); బోటి = పోలెడి; వారినేలదగుల - వారిన్ = వారిని; ఏల = ఎందుకు; తగులన్ = కూడుట, కూడకూడదు; వారిజాక్షి = పద్మాక్షి.

10.2-233-క.| సిరియును = సంపదలు; వంశము = సవకులము; రూపును = రూపము; సరియైన - సరి = సమానముగా; ఐన = ఉన్న ఎడల; వివాహసఖ్య - వివాహ = వైవాహిక; సఖ్య = సఖ్యత; సంబంధంబుల్ = బాంధవ్యాలు; జరుగును = సరిగా నడచును; సరిగాకున్నను - సరి = సమానము; కాకున్నను = లేనిచో; జరగవు = సరిగానడవవు;

లోలాక్షి - లోలాక్షీ = స్త్రీ {లోలాక్షీ - చలించు కన్నులు కలామె, స్త్రీ}; యెట్టి - ఎట్టి = ఎలాంటి; సంసారులకున్ - సంసారుల్ = గృహస్థాశ్రమవాసుల; కున్ = కి ఐనై సరే.

10.2-234-క.| తగదని - తగదు = తగినదికాదు; అని = అని; యెఱుఁగవు - ఎరుగవు = నీకు తెలియదు ; మమ్ముందగిలితివి - మమ్మున్ = మమ్మల్ని; తగిలితివి = వరించితివి; మృగాక్షి - మృగాక్షీ = ఇంతి {మృగాక్షి - లేడివంటి కన్నులు కలామె, స్త్రీ}; దీనఁదప్పగు - దీనన్ = దీనివలన; తప్పు = లోపము; అగున్ = వచ్చును; నీకుందగిన - నీ = నీ; కున్ = కు; తగిన = తగినవాడైన; మనుజేంద్రునొక్కనిఁదగులుము - మనుజేంద్రుని = నరేంద్రుని; ఒక్కనిన్ = ఒక్కడిని; తగులుము = చేరుము, పట్టుకొనుము; గుణహీనజనులఁదగునే - గుణహీన = గుణములేలేని; జనులన్ = వారిని; తగునే = యుక్తమేనా; తగులన్ = చేరుట.

10.2-235-సీ.| సాల్వ = సాల్వుడు; జరాసంధ = జరాసంధుడు; చైద్యాది - చైద్య = శిశుపాలుడు; ఆది = మున్నగు; రాజులు = రాజులు; చెలఁగి - చెలగినన్ = చెలరేగి; నన్ = నన్ను; వీక్షించి = చూసి; మలయుచుండనదిగాక - మలయుచుండన్ = ద్వేషించుచుండగా; అదిగాక = వీరేకాక, ఇంతేకాక; రుక్మి = రుక్మి; నీ = నీ యొక్క; యన్నయు - అన్నయున్ = సోదరుడు; గర్వించి = మదించి; వీర్యమదాంధుఁడై - వీర్య = వీరత్వముచేత; మద = కొవ్వెక్కి; అంధుడు = కళ్ళుకనిపించనివాడు; ఐ = అయ్యి; వెలయుచున్న = ప్రకాశుంచుచుండగా; వారి - వారిన్ = వారి యొక్క; గర్వంబులు - గర్వంబులున్ = అహంకారములను; వారింపఁగాఁగోరి - వారింపగాన్ = అణచివేయవలెనని; కోరి = తలచి; చెలువ = సుందరి; నిన్నొడిచి - నిన్నున్ = నిన్ను; ఒడిచి = పట్టుకొని; తెచ్చితిమిగాని - తెచ్చితిమి = తీసుకొచ్చాము; కాని = అంతే తప్పించి; కాంతాతనూజార్థకాముకులముగాము - కాంతా = స్త్రీల; తనూజ = సంతానము; అర్థ = ధనములందు; కాముకులము = లాలసకలవారము; కాము = కాదు; కామమోహాదులఁ గ్రందుకొనము - కామమోహాదులన్ = అరిషడ్వర్గములచేత {అరిషడ్వర్గములు - 1కామ 2క్రోధ 3లోభ 4మోహ 5మద 6మాత్సర్యములు అను ఆరు శత్రువుల వలె నాశము చేయునవి}; క్రందుకొనము = చిక్కుపడము.

10.2-235.1-తే.| వినుముదాసీనులము - వినుము = వినుము; ఉదాసీనులము = దేనినంటక ఉండువారము; క్రియావిరహితులము - క్రియారహితులము = కర్మలంటనివారము; పూర్ణులము = అంతట నిండి యుండువారము; మేము = మేము; నిత్యాత్మ - నిత్య = శాశ్వతమైన; ఆత్మ = ఆత్మలము అను; బుద్ధితోడ - బుద్ధి = జ్ఞానము; తోడన్ = కలిగి; వెలుఁగుచుందుము - వెలుగుచుందుము = ప్రకాశించుచుందుము; గృహదీపవిధము - గృహ = ఇంటిలోని; దీప = దీపము; విధమున్ = వలె; మెఱసి = కాంతివంతమై; నవలతాతన్వి = రుక్మిణీదేవి {నవలతాతన్వి - నవ (లేత) లత వంటి తన్వి (దేహము కలామె), అందమైన స్త్రీ}; మాతోడ - మా = మా; తోడన్ = తోటి; నవయ = శ్రమపడ; వలదు = వద్దు.

10.2-236-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; భగవంతుడైన - భగవంతుడు = షడ్గుణైశ్వర్యసంపన్నుడు; ఐన = అయిన; హరిదన్నుఁబాయక - హరి = కృష్ణుడు; తన్ను = తనను; పాయక = విడువకుండా;

సేవించుటంబ్రియురాలను - సేవించుటన్ = కొలచుటచేత; ప్రియురాలు = ఇష్టురాలిని; అను = అనెడి; పట్టంపుదేవిననియెడి - పట్టపుదేవిని = ప్రధాన భార్యను; అనియెడి = అనెడి; రుక్మిణిదర్పంబు - రుక్మిణి = రుక్మిణీదేవి; దర్పంబున్ = అహంకారమును; నేర్పుననుపసంహరించి - నేర్పునన్ = చాతుర్యముతో; ఉపసంహరించి = అణచివేసి; యూరకుండిననమ్మానవతి - ఊరకుండినన్ = నిశ్శబ్దముగా ఉండగా; ఆ = ఆ; మానవతి = మానవంతురాలు; యప్రియంబులునపూర్వంబులునైన - అప్రియంబులు = అయిష్టదాయకములు; అపూర్వంబులున్ = మునుపులేనివి; ఐన = అయిన; మనోవల్లభు = భర్త యొక్క {మనోవల్లభుడు - మనసుకు ప్రియుడు, భర్త}; మాటలు = పలుకులు; విని = విని; దురంతంబైన - దురంతంబు = అణచుకోలేనంతది; ఐన = అయిన; చింతాభరంబున - చింతా = దుఃఖ; భరంబునన్ = అతిశయముచేత; సంతాపంబునొందుచు - సంతాపంబున్ = మిక్కిలి బాధను; ఒందుచున్ = పొందుతు.

10.2-237-సీ.| కాటుక = కంటి కాటుక ; నెఱయంగఁగన్నీరు - నెఱయంగన్ = కారిపోటుండగా; కన్నీరు = కన్నీళ్ళు; వరదలై - వరదలు = ప్రవాహములు; ఐ = అయ్యి; కుచకుంభయుగళ - కుచ = పాలిండ్లు అను ; కుంభ = కుంభముల; యుగళ = ధ్వయమునందలి; కుంకుమముదడియ - కుంకుమమువ్ = కుంకుమపూత; తడియన్ = తడిసిపోగా; విడువక = వదలకుండా; వెడలెడు = వస్తున్న; వేఁడినిట్టూర్పుల - వేడి = వేడి; నిట్టూర్పులన్ = నిట్టూర్పుల వలన; లాలితాధర - లాలిత = మనోజ్ఞమైన; అధర = కింది పెదవి అనెడి; కిసలయముగందఁజెలువంబు - కిసలయమున్ = చిగురాకు; కందన్ = కందిపోగా; చెలువంబు = కళ; నెఱిదప్పి - నెఱిన్ = బాగా; తప్పి = తగ్గిపోయి; చిన్నఁవోవుచున్న - చిన్నపోవు = చిన్నబోతు; ఉన్న = ఉన్నట్టి; వదనారవిందంబు - వదన = మోము అను ; అరవిందంబు = పద్మము; వాడుదోఁప - వాడు = వాడిపోవుట; తోపన్ = కనబడగా; మారుతాహతిఁదూలు - మారుతా = గాలి; ఆహతి = సోకుటచేత; తూలు = తూలిపడిపోయెడి; మహిత = గొప్ప; కల్పకవల్లి - కల్పక = పారిజాత; వల్లి = తీగ; వడువున - వడుపునన్ = వలె; మేన్ = దేహము; వడవడ = వడవడ అని {వడవడ - వణకుటందలి ధ్వన్యనుకరణ}; వడంకఁజిత్తమెఱియంగఁజెక్కిటఁజేయ్యి - వడంకన్ = వణకగా; చిత్తము = మనస్సు; ఎరియంగన్ = వికలముకాగా; చెక్కిటన్ = చెక్కిలి పై; చెయ్యి = చేతిని.

10.2-237.1-తే.| సేర్చి - చేర్చి = చేర్చి; కౌతుకంబేది - కౌతుకంబు = కుతూహలము; ఏది = పోయి; పదతలాగ్రమున - పదతల = పాదము యొక్క; అగ్రమునన్ = బొటకనవేలితో; నేల - నేలన్ = నేలమీద; వ్రాసి = రాసి; పెంపుచు - పెంపుచున్ = పెంచుతూ; మోమరవాంచి - మోము = ముఖమును; అర = సగము; వాంచి = వంచుకొని; వగలఁబొందె - వగలన్ = దుఃఖములను; పొందెన్ = పొందెను; మవ్వంబుగందిన - మవ్వంబున్ = కోమలత్వము; కందిన = మాసి ఎర్రబారిన; పువ్వుఁబోలె - పువ్వు = పూవు; బోలెన్ = వలె.

10.2-238-చ.| అలికులవేణి = రుక్మిణీదేవి {అలికులవేణి - తుమ్మెదల బారును పోలిన జడ కలామె , రుక్మిణి}; తన్నుఁబ్రియుఁడాడిన - తన్నున్ = ఆమెను; ప్రియుడు = పెనిమిటి; ఆడిన = అనిన; యప్రియభాషలిమ్మెయిన్ - అప్రియ = కఠినమైన; భాషలు = మాటలు; ఇమ్మెయిన్ = ఈ విధముగ; నొలవక = వెనుదీయక; కర్ణరంధ్రముల - కర్ణ = చెవుల; రంధ్రములన్ = కన్నములలోకి; సూదులు = సూదులు; చొచ్చిన = గుచ్చిన; రీతిఁగాఁగ - రీతి = అట్లు; కాగన్ = అవ్వగా;

బెబ్బులి = పెద్దపులి; **రొద** - రొదన్ = కాండ్రింపును; విన్న = వినినట్టి; లేడి = జింక; **క్రియఁబొల్పఱి** - క్రియన్ = వలె; పొల్పు = స్థైర్యము; అఱి = నశించి; **చేష్టలుదక్కి** - చేష్టలు = కదలికలు; తక్కి = తప్పి; **నేలపై** - నేలన్ = భూమి; పైన్ = మీద; **వలనఱి** - వలను = తెలివి; అఱి = తప్పి; **వ్రాలెఁగీలెడలి** - వ్రాలెన్ = పడిపోయెను; కీలు = కీళ్ళు; ఎడలి = వదలి; వ్రాలిన = పడిపోయిన; **పుత్తడిబొమ్మకైవడిన్** - పుత్తడిబొమ్మ = బంగారుబొమ్మ; కైవడిన్ = వలె.

10.2-239-వ.| ఇట్లు = ఇలా; **వ్రాలిన** - వ్రాసినని = పడిపోగా.

10.2-240-మ.| **ప్రణతామ్నాయుఁడు** - ప్రణతామ్నాయుడు = కృష్ణుడు; **కృష్ణుఁడంతఁగదిసెన్** - కృష్ణుడు = కృష్ణుడు; అంతన్ = అంతట; కదిసెన్ = సమీపించెను; **బాష్పావరుద్ధారుణేక్షణ** - బాష్పా = కన్నీటిచే; అవరుద్ధ = ఆవరింపబడుటచేత; అరుణ = ఎర్రబారిన; ఈక్షణన్ = కన్నులు కలామెను; విస్రస్త = వీడిపడిన; **వినూత్నభూషణ** - వినూత్న = సరికొత్త; భూషణన్ = ఆభరణములు కలామెను; దురుక్త = చెడ్డమాటలు అను; క్రూర = భీకరమైన; నారాచ = బాణములచే; **శోషణనాలింగితధారుణిన్** - శోషణన్ = శోషిల్లినామెను; ఆలంగితధారుణిన్ = నేలపైపడిపోయినామెను {ఆలంగితధారుణి - ఆలింగనము చేసికొన్న నేల కలామె , నేలపై పడిపోయినామె}; **నిజకులాచారైక** - నిజ = తన; కుల = వంశ; ఆచార = ఆచరములందు; ఏకన్ = నిష్ఠకలామెను; **సద్ధర్మచారిణి** - సత్ = మంచి; ధర్మ = ధర్మమున; చారిణిన్ = మెలగునామె; **విశ్లేషిణి** - విశ్లేషిణిన్ = విశ్లేషించుసేర్పరిని; **వీతతోషిణిఁబురంధ్రీగ్రామణిన్** - వీత = పోయిన; తోషిణిన్ = సంతోషము కలామెను; పురంధ్రీ = ఇల్లాండ్రలో; గ్రామణిన్ = ఉత్తమురాలిని; రుక్మిణిన్ = రుక్మిణిని.

10.2-241-సీ.| కని = చూచి; **సంభ్రమంబునఁదనువునందనువుగాననువునఁజందనంబల్లనలఁది** - సంభ్రమంబునన్ = తొట్రుపాటుతో; తనువునన్ = ఆమెదేహమునందు; తనువుగాన్ = ఆప్యాయముగా; అనువునన్ = పొందికగా; చందనంబు = మంచిగంధమును; అల్లన్ = మెల్లగా; అలది = పూసి; **కన్నీరు** - కన్నీరున్ = కన్నీటిని; **పన్నీటఁగడిగి** - పన్నీటన్ = పన్నీరుతో; కడిగి = శుభ్రముచేసి; **కర్పూరంపుఁబలుకులు** - కర్పూరంపు = కర్పూరము; పలుకులు = చిన్నచిన్న ముక్కలు; **సెవులలోఁబాఱనూఁది** - చెవుల = చెవుల; లోన్ = లోపలికి; పాఱన్ = వ్యాపించునట్లుగా; ఊది = ఊది; **కరమొప్ప** - కరము = మిక్కిలి; ఒప్పన్ = చక్కగా; **ముత్యాలసరుల** - ముత్యాల = ముత్యాల; సరులన్ = పేటలను, దండలను; **చిక్కెడలించి** - చిక్కు = చిక్కును; ఎడలించి = విడదీసి; **యురమునఁబొందుగా** - ఉరమునన్ = వక్షస్థలమున; పొందుగా = పొందికగా; నిరవుకొలిపి = అమర్చి; **తిలకంబు** - తిలకంబున్ = బొట్టును; **నునుఫాల** - నును = నున్నని; ఫాల = నొసలి; **ఫలకంబుపైఁదీర్చి** - ఫలకంబు = ఫలకము; పైన్ = మీద; తీర్చి = దిద్ది; వదలిన = వీడిన; **భూషణావళులఁదొడిగి** - భూషణా = ఆభరణముల; అవళులున్ = వరుసలను; తొడిగి = ధరింపజేసి.

10.2-241.1-తే.| కమలదళ = తామరరేకులచేత; చారు = అందమైన; **తాలవృంతమున** - తాలవృంతమునన్ = తాటాకువిసనకర్రతో; విసరి = విసిరి; పొలుచు = జారిపోయిన; **పయ్యెదఁగుచములఁబొందుపఱిచి** - పయ్యెదన్ = పైటను; కుచములన్ = స్తనములపై; పొందుపరచి = సర్దిపెట్టి; **చిత్తమిగురొత్తనొయ్యన** - చిత్తము = మనస్సు; ఇగురొత్తన్ =

వికాసమునొందునట్లు; ఒయ్యనన్ = తిన్నగా; సేదఁదీర్చి - సేదదీర్చి = బడలికపోగొట్టి; బిగియఁగౌఁగిటఁజేర్చి - బిగియన్ = గట్టిగా; కౌగిటన్ = కౌగిలిలో; చేర్చి = అదుముకొని; నెమ్మొగము - నెఱి = నిండు; మొగమున్ = ముఖమును; నిమిరి = నిమిరి.

10.2-242-తే.| నెరులుగల = ఉంగరాలు తిరిగిన; మరునీలంపుటురుల - మరు = మన్మధుని; నీలంపు = నల్లని; ఉరులన్ = ఉచ్చుల; సిరులనరులుగొనఁజాలి - సిరులన్ = సమృద్ధులు; అరులు = కప్పములుగా; కొనజాలి = తీసుకోగలిగి; నరులను = మానవులను; మరులుకొలుపు = మోహింపజేసెడి; యిరులు - ఇరులున్ = చీకట్లను; గెలిచిన = జయించిన; తుమ్మెద = తుమ్మెద; గఱులఁదెగడు - గఱులన్ = రెక్కలను; తెగడు = పరిహాసముచేయు; కురుల - కురులన్ = తలవెంట్రుకల; నులిదీర్చి - నులిన్ = చిక్కు; తీర్చి = విడదీసి; విరులిడి - విరులు = పువ్వులు; ఇడి = పెట్టి; కొప్పువెట్టి - కొప్పు = జుట్టుముడి; పెట్టి = వేసి.

10.2-243-క.| మురసంహరుఁడిందిందిర - మురసంహరుడు = కృష్ణుడు; ఇందిందిర = తుమ్మెద; గరుదనిలచల త్ప్రసూన కలికాంచిత - గరుత్ = రెక్కల; అనిల = గాలిచేత; చలత్ = కదులుతున్న; ప్రసూన = పూలచే; కలికా = మొగ్గలచే; అంచిత = అలంకరింపబడిన; సుందరశయ్యఁజేర్చె - సుందర = అందమైన; శయ్యన్ = పాన్పుపై; చేర్చెన్ = చేర్చెను; భీష్మకవరపుత్రిన్ - బీష్మకవరపుత్రిన్ = రుక్మిణీదేవిని {భీష్మకవరపుత్రి - భీష్మకుని ఉత్తమమైన కుమార్తె, రుక్మిణి}; నుతచరిత్ర - నుత = కొనియాడదగిన; చరిత్రన్ = నడవడిక కలామెను; వారిజనేత్రన్ - వారిజనేత్రన్ = పద్మాక్షిని.

10.2-244-వ.| ఇట్లు = ఈ విధముగా; పానుపునంజేర్చి - పానుపునన్ = పక్కమీదకి; చేర్చి = తీసుకెళ్ళి; మృదుమధుర - మృదు = మృదువైనట్టి; మధుర = తియ్యని; భాషణంబులననునయించిన - భాషణంబులన్ = మాటలతో; అనునయించినన్ = ఊరడింపగా;

10.2-245-క.| పురుషోత్తము = కృష్ణుని; ముఖకోమల - ముఖ = మోము అను ; కోమల = మృదువైన; సరసిజ మయ్యిందువదన - సరసిజమున్ = పద్మమును; ఆ = ఆ యొక్క; ఇందువదన = రుక్మిణి; సవ్రీడా = సిగ్గుతో కూడియున్న; హాసరుచిస్నిగ్ధాపాంగ - హాస = నవ్వు యొక్క ; రుచి = కాంచిచేత; స్నిగ్ధ = మెరుస్తున్న; అపాంగ = కడకంట; స్ఫురదవలోకనములొలయఁజూచిట్లనియెన్ - స్ఫురత్ = ప్రకాశమగుచున్న; అవలోకనములు = చూపులు; ఒలయన్ = ఒలుకుతుండ; చూచి = చూసి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.2-246-క.| మురహర = కృష్ణా {మురహరి - మురాసురుని సంహరించిన వాడు, కృష్ణుడు}; దివసాగమదళదరవిందదళాక్ష = కృష్ణా {దివసాగమదళదరవిందదళాక్షుడు - దివస ఆగమ (ప్రాతః కాలమునందు) తళత్ (ఇంచుక వికసించిన) అరవింద (తామరల యొక్క) దళ (రేకుల వంటి) అక్షుడు (కన్నులు కలవాడు) , కృష్ణుడు}; తలఁపనది - తలపన్ = తరచిచూసినచో; అది = నీవు చెప్పినది; యట్టిదగున్ - అట్టిది = వాస్తవము; అగున్ = ఔను; నిరవధిక = కాలవస్తుపరిచ్ఛేదాలులేని, మేరలేని;

విమలతేజో - విమల = నిర్మలమైన; తేజః = తేజస్సుచేత; వరమూర్తివి - వర = శ్రేష్ఠమైన; మూర్తివి = స్వరూపము కలవాడవు; భక్తలోకవత్సల - భక్తవత్సల = కృష్ణా {భక్తవత్సలుడు - భక్తుల ఎడ వాత్సల్యము కలవాడు, కృష్ణుడు}; యెందున్ - ఎందున్ = ఎల్లప్పుడు.

10.2-247-తే.| సంచిత = పోగుపడ్డ; జ్ఞాన - జ్ఞాన = జ్ఞానశక్తి; సుఖ = సుఖ శక్తి; బలైశ్వర్య - బల = బలశక్తి; ఐశ్వర్య = అష్టైశ్వర్య {అష్ట ఐశ్వర్యములు - 1అణిమ 2మహిమ 3గరిమ 4లఘిమ 5ప్రాప్తి 6ప్రాకామ్యము 7ఈశత్వము 8వశిత్వము, 1దాసీజనము 2భృత్యులు 3పుత్రుల 4మిత్రులు 5బంధువులు 6వాహనము 7ధాన్యము 8ధనము}; శక్తులాదిగాఁగల - శక్తులు = శక్తులు; ఆదిగాగల = మొదలైనవి అగు; సుగుణంబులమరు - సుగుణంబులు = మంచిగుణములు; అమరున్ = ఒప్పి యుండును; నీకు - నీ = నీ; కున్ = కు; నేనుదగుదునె - నేను = నేను; తగుదునె = తగినదాననేనా; సర్వలోకేశ్వరేశ - సర్వలోకేశ్వరేశా = కృష్ణా {సర్వలోకేశ్వరేశుడు - అఖిల లోకపాలకులకు ఈశ్వరుడు, విష్ణువు}; లీలమై = విలాసవంతమైనది; సచ్చిదానందశాలివనఘ - సత్ = శాశ్వతమైనది; చిత్ = అపరోక్షజ్ఞానమైనది; ఆనంద = శుద్ధ ఆనందమైనది; శాలివి = ఒప్పి యుండువాడవు; అనఘ = పాపరహితుడా.

10.2-248-సీ.| రూఢిమైఁబ్రకృతి - రూఢిమై = ప్రసిద్ధముగా; ప్రకృతి = మూలప్రకృతి; పూరుష = జీవుడి; కాలములకునీశ్వరుఁడవై - కాలములు = కాలస్వరూపములు; కున్ = కు; ఈశ్వరుడవు = ప్రభువవు; ఐ = అయ్యి; భవదీయ = నీ యొక్క; చారుదివ్య - చారు = మనోజ్ఞమైన; దివ్య = అప్రాకృతమైన; లలితకళాకౌశలముననభిరతుఁడై - లలిత = కోమలమైన; కళా = పంచకళలవలని {పంచ కళలు - 1సత్తు 2చిత్తు 3ఆనందము 4నిర్మలము 5పరిపూర్ణము}; కౌశలమునన్ = చాతుర్యములచేత; అభిరతుడు = ఆసక్తికలవాడవు; ఐ = అయ్యి; కడఁగు - కడగు = ప్రకాశించునట్టి; నీ = నీ యొక్క; రూపమెక్కడ - రూపము = స్వరూపము; ఎక్కడ = ఎక్కడ; మహాత్మ - మహాత్మా = గొప్ప ఆత్మ కలవాడా; సత్త్వాదిగుణ - సత్త్వాది = గుణత్రయముల {గుణత్రయము వృత్తులు - 1సత్వగుణము (శాంతవృత్తి) 2రజోగుణము (ఘోరవృత్తి) 3తమోగుణము (మూఢవృత్తి)}; గుణ = శాంతఘోరమూఢవృత్తుల; సముచ్చయయుక్త - సముచ్చయ = సమూహములతో; యుక్త = కూడి ఉన్న; మూఢాత్మనయిన - మూఢాత్మన్ = అజ్ఞానిని; అయిన = ఐన; నేనెక్కడననఘచరిత - నేను = నేను; ఎక్కడ = ఎక్కడ; అనఘచరిత = పాపరహితవర్తనుడా; కోరి = ఇష్టపడి; నీ = నీ యొక్క; మంగళగుణభూతి - మంగళ = శుభప్రదమైన; గుణ = గుణముల; భూతిన్ = సంపదను; గానంబు - గానంబున్ = పొగడుట; సేయంగఁబడునని - చేయంగబడును = చేయబడుతుంది; అని = అని భావించి; చెందు = కలిగెడి; భీతినంబునిధి - భీతిన్ = భయముచేత; అంబునిధి = సముద్రము.

10.2-248.1-తే.| మధ్యభాగమందమృతఫేన - మధ్యభాగము = నడుమ; అందున్ = అందు; అమృత = అమృతరసము యొక్క; ఫేన = నురుగల; పటల = తెట్టెల యొక్క; పాండుర = తెలుపుతో; నిభమూర్తి - నిభ = సమానమైన; మూర్తిన్ = రూపము కలవాడు; పన్నగేంద్ర = ఆదిశేషుని {పన్నగేంద్రుడు - సర్పములలో శ్రేష్ఠుడు , శేషుడు}; భోగశయ్యనుబవ్వళింపుచునుదనరునట్టి - భోగ = దేహము అను ; శయ్యనున్ = పాన్పుపై; పవ్వళింపుచును =

శయనించుచు; తనరు = ఒప్పుచుండు; అట్టి = అటువంటి; **యున్నతలీల** - ఉన్నత = గొప్ప; లీల = విలాసము; **దివ్యంబుదలఁప** - దివ్యంబు = దివ్యమైనది; తలపన్ = తరచిచూసినచో.

10.2-249-వ.| శబ్ద = శబ్దము; స్పర్శ = స్పర్శము; రూప = రూపము; రస = రసము; **గంధంబులనియెడు** - గంధంబులు = గంధములు; అనియెడు = అనెడి; **గుణంబులచేతఁబరిగ్రహింపఁబడిన** - గుణంబుల = పంచభూతగుణముల; చేతన్ = చేత; పరిగ్రహింపబడిన = అంగీకరింపబడినట్టి; మంగళ = శుభప్రదమైన; సుందర = చక్కటి; **విగ్రహుండవై** - విగ్రహుండవు = రూపము కలవాడవు; ఐ = అయ్యి; **యజ్ఞానాంధకార** - అజ్ఞాన = అజ్ఞానము అను; అంధకార = చీకటిని; **నివారకంబైన** - నివారకంబు = తొలగించునది; ఐన = అయినట్టి; **రూపంబుఁగైకొని** - రూపంబున్ = జ్ఞానరూపమును; కైకొని = పరిగ్రహించి; **భవదీయులైన** - భవదీయులు = నీవారు; ఐన = అయిన; **సేవకులకుననుభావ్యుండవైతి** - సేవకులు = భక్తుల; కున్ = కు; అనుభావ్యుండవు = అనుభవింపబడువాడవు {భగవదనుభవ ప్రకారములు - 1శ్రవణము 2మననము 3నిదిధ్యాసనము (మరిమరి తలచుట)}; ఐతి = అయినావు; **భవత్పాదారవిందమకరందరసాస్వాద** - భవత్ = నీ యొక్క; పాద = పాదములు అనెడి; అరవింద = పద్మముల; మకరందరస = పూదేనలను; ఆస్వాద = తాగుట యందు; **లోలాత్ములైన** - లోల = సక్తమైన; ఆత్ములు = మనసు కలవారు; ఐన = అయిన; **యోగీంద్రులకైనను** - యోగ = యోగులలో; ఇంద్రుల = శ్రేష్ఠులు; కున్ = కు; ఐనను్ = అయినను; **భవన్మార్గంబు** - భవత్ = నీ యొక్క; మార్గంబు = పద్ధతి; **స్ఫుటంబుగాదట్లగుటంజేసి** - స్ఫుటంబు = స్పష్టము; కాదు = కాదు; అట్లు = అలా; అగుటన్ = అగుట; చేసి = చేత; **యా** - ఈ = ఈ సర్వ; మనుజ = మానవులు అను; **పశువులకు** - పశువులు = జంతువుల; కున్ = కు; **దుర్విభావ్యంబగుట** - దుర్విభావ్యంబు = తెలిసికొనశక్యముకానిది; అగుటన్ = అగుటను; **యేమిసెప్పనిట్టి** - ఏమిచెప్పన్ = చెప్పేది ఏముంది; ఇట్టి = ఇటువంటి; **యీశ్వరుండవైన** - ఈశ్వరుండవు = ప్రభువవు; ఐన = అయిన; **నీకునిచ్ఛస్వతంత్రంబు గావున నదియును** - నీ = నీ; కున్ = కు; ఇచ్ఛ = చిత్తము, అభీష్టము; స్వతంత్రము = సర్వస్వతంత్రమైనవి; కావున = అయి ఉండుటచేత; అదియును = అదే; **నాకభిమతంబుగావున** - నా = నా; కున్ = కుకూడ; అభిమతంబున్ = సమ్మతమైనది; కావున = కాబట్టి; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **నేననుసరింతు** - నేన్ = నేను; అనుసరింతున్ = అనసరించెదను; దేవా = భగవంతుడా; **నీవకించనుఁడవైతేని** - నీవు = నీవు; అకించనుడవు = ఏమీలేనివాడవు; ఐతేని = అయినట్లైతే; **బలిభోక్తలయిన** - బలిన్ = బలిగాసమర్పించినవాటిని {బలి - కోరికలు తీర్చుటకు పెట్టునవి}; భోక్తలు = భుజించువారు; అయిన = ఐన; **బ్రహ్మేంద్రాదులెవ్వనికొఱకు** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఇంద్ర = ఇంద్రుడు; ఆదులు = మొదలగువారు; ఎవ్వని = ఎవరి; కొఱకున్ = కోసము; **బలి** - బలిన్ = బలులను; సమర్పణంబు = పెట్టుట; **సేసిరి** - చేసిరి = చేస్తారు; నీవు = నీవు; సమస్త = అఖిల; **పురుషార్థమయుండవనియును** - పురుషార్థ = చతుర్విధపురుషార్థములు {చతుర్విధపురుషార్థములు - 1ధర్మము 2అర్థము 3కామము 4మోక్షము}; మయుండవు = స్వరూపముగాగలవాడవు; అనియును = అని; **ఫలస్వరూపివనియును** - ఫల = యోగయాగాదులఫలము; స్వరూపివి = స్వరూపమైన వాడవు; అనియును = అని; **నీయందలి** - నీ = నీ; అందలి = ఎడల గల; **ప్రేమాతిశయంబులంజేసి** - ప్రేమా = నవవిధభక్తి {నవవిధభక్తి - 1శ్రవణము 2కీర్తనము 3స్మరణము 4పాదసేవనము 5అర్చనము 6వందనము 7దాస్యము 8సఖ్యము 9ఆత్మనివేదనము}; అతిశయంబులన్ = సంపన్నముల; చేసి

= వలన; **విజ్ఞానదీపాంకురంబున** - విజ్ఞాన = విజ్ఞానము అను; దీప = దీపము యొక్క; అంకురంబునన్ = చిరుమంటచేత; నిరస్త = పోయిన; సమస్త = ఎల్ల; **దోషాంధకారులై** - దోష = పాపములు అను; అంధకారులు = చీకట్లు కలవారు; ఐ = అయ్యి; **యిహసౌఖ్యంబులు** - ఇహ = ఈ లోకపు; సౌఖ్యంబులున్ = సుఖములు; విడిచి = వదలిపెట్టి; సుమతులు = మంచిబుద్ధిగలవారు; **భవదీయదాస** - భవదీయ = నీ యొక్క; దాస = భక్తులతోడి; **సంగంబుగోరుచుండుదురట్లు** - సంగంబున్ = సాంగత్యమును; కోరుచుందురు = కోరుకొనెదరు; అట్లు = ఆ విధముగ; **సేయనేరక** - చేయనేరక = చేయలేక; **నిజాధికారాంధకారమగ్నులైన** - నిజ = తమ; అధికార = అధికారస్థానము అను; అంధకార = చీకట్లులో; మగ్నులు = అణగినవారు; ఐన = అయిన; వారు = వారు; **భవత్తత్త్వంబుదెలిసి** - భవత్ = నీ యొక్క; తత్వంబున = స్వరూపమును; తెలిసి = తెలిసికొని; **బలిప్రక్షేపణంబులు** - బలిప్రక్షేపంబులున్ = బలులుఇచ్చుటలు; **సేయంజాలక** - చేయంజాలక = చేయలేక; **మూఢులై** - మూఢులు = తెలివిమాలినవారు; ఐ = అయ్యి; **సంసారచక్రంబునంబరిభ్రమింతురదియునుంగాక** - సంసార = సంసారము అను; చక్రంబున్ = వలయమునందు; భ్రమింతురు = తెరుగుచుందురు; అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.2-250-ఆ.| **వరమునీంద్ర** - వర = శ్రేష్ఠులైన; ముని = మునులలో; ఇంద్ర = ఉత్తములు; **యోగివర** - యోగి = యోగులలో; వర = ఉత్తములు; **సురకోటిచే** - సుర = దేవతలు; కోటి = సమూహములు; చేన్ = చేత; వర్ణిత = స్తుతింపబడు; ప్రభావ = మహిమ యొక్క; **వైభవంబుగలిగి** - వైభవంబున్ = సంపదలు; కలిగి = ఉండి; **యఖిల** - అఖిల = సర్వ; **చేతనులకు** - చేతనుల్ = ప్రాణులు; కున్ = కు; **విజ్ఞాన** - విజ్ఞాన = విజ్ఞానమును, ముక్తిని; **ప్రదుండ వగుదువభవ** - ప్రదుండవు = ఇచ్చువాడవు; అభవ = పుట్టుక లేనివాడ, కృష్ణా; దురితదూర = పాప హరా, కృష్ణా.

10.2-251-వ.| దేవా = భగవంతుడా, కృష్ణా; భవదీయ = నీ యొక్క; **కుటిలభ్రూవిక్షేపోదీరిత** - కుటిల = వంకరగాపెట్టిన; భ్రూ = బొమముడి; విక్షేప = కదలికలచేత; ఉదారిత = పుట్టిన; **కాలవేగంబుచేత** - కాల = కాలము యొక్క; వేగంబు = వడి; చేతన్ = వలన; **విధ్వస్తమంగళులగు** - విధ్వస్త = నాశముచేయబడు; మంగళులు = శుభములు కలవారు; అగు = ఐన; కమలభవ = బ్రహ్మదేవుడు; భవ = శివుడు; **పాకశాసనాదులందిరస్కరించినట్టి** - పాకశాసన = ఇంద్రుడు; ఆదులన్ = మున్నగువారిని; తిరస్కరించిన = తిరస్కరించుట చేసిన; అట్టి = అటువంటి; మదీయ = నా యొక్క; **చిత్తంబున** - చిత్తంబునన్ = మనసునందు.

10.2-252-చ.| **నిను** - నినున్ = నిన్ను; **వరియించినంబెలుచ** - వరియించినన్ = కోరగా; పెలుచన్ = భయంకరముగ్గై; నీరజలోచన = పద్మాక్షా, కృష్ణా; **శార్ఙ్గసాయకాసన** - శార్ఙ్గ = శార్ఙ్గము అను ; సాయకాసన = ధనుస్సు యొక్క; నినదంబులన్ = శబ్దములచేత; **సకలశత్రుధరాపతులన్** - సకల = సర్వ; శత్రు = విరోధి; ధరాపతులన్ = రాజులను; జయించి = గెలిచి; బోరన = శీఘ్రముగా; **పశుకోటిఁదోలు** - పశు = జంతువుల; కోటిన్ = అన్నిటిని; తోలు = తరిమెడి; మృగరాజు = సింహము; **నిజాంశము** - నిజ = తన; అంశమున్ = వాటా (అమిషము); **భూరిశక్తిఁగైకొనిన** - భూరి =

అధికమైన; శక్తిన్ = బలముతో; కైకొనిన = తీసికొనిన; విధంబునన్ = రీతిని; ననునకుంఠిత - ననున్ = నన్ను; అకుంఠిత = మొక్కపోని; శూరతఁదెచ్చితీశ్వరా - శూరతన్ = పరాక్రమముతో; తెచ్చితి = తీసికొచ్చితివి; ఈశ్వరా = ప్రభు, కృష్ణా.

10.2-253-ఉ.| అట్టి = అటువంటి; నృపాలకీటములనాజినెదుర్పఁగలేనివాని - నృపాల = రాజులు అను; కీటములన్ = పురుగులను; ఆజిన్ = యుద్ధమునందు; ఎదుర్పగలేని = ఎదిరించలేని; వాని = వాడి; యట్లొట్టిన - అట్లు = వలె; ఒట్టిన = కలిగిన; భీతిమైనిటు - భీతిమైన్ = భయముతో; ఇటు = ఈ విధముగ; పయోధిశరణ్యుఁడవైతివింతయున్ - పయోధి = సముద్రమును; శరణ్యుడవు = రక్షకముగాగలవాడవు; ఐతివి = అయ్యావు; ఇంతయున్ = ఇదంతా; నెట్టన - నెట్టనన్ = మిక్కిలి; మాయగాక - మాయ = కపటత్వము; కాక = తప్పించి; యివి - ఇవి = ఇవి; నిక్కములే = నిజమైనవేనా, కావు; భవదీయ = నీ యొక్క; భక్తులై - భక్తులు = భక్తులు; ఐనట్టి = అగు; నరేంద్రమౌళిమణులంచిత - నరేంద్ర = రాజ; మౌళిమణులు = శిఖామణులు, శ్రేష్ఠులు; అంచిత = యోగ్యులైన; రాజఋషుల్ = రాజర్షులు; ముదంబునన్ = సంతోషముతో.

10.2-254-ఆ.| వితత = విస్తారమైన; రాజ్యగరిమ - రాజ్య = రాజ్యాధికారము యొక్క; గరిమన్ = గౌరవమును; విడిచి = వదలిపెట్టి; కాననములనాత్మలందు - కాననములన్ = అడవులందు; ఆత్మలు = మనసులు; అందున్ = లో; మీ = మీ యొక్క; పదాబ్జయుగము - పద = పాదములు అనెడి ; అబ్జ = పద్మముల; యుగమున్ = జంటను; వలఁతిగాఁగ - వలతిగాగన్ = అనువుగా; నిలిపి = ఉంచుకొని; వాతాంబు - వాత = గాలి; అంబు = నీరు; పర్ణాశనోగ్ర - పర్ణ = ఆకులను; ఆశన = ఆహారముగా; ఉగ్ర = తీవ్రమైన; నియతులగుచునుందురభవ - నియతులు = నియమములు కలవారు; అగుచున్ = ఔతూ; ఉందురు = ఉంటారు; అభవ = కృష్ణా {అభవుడు - పుట్టుక లేనివాడు, విష్ణువు}.

10.2-255-మ.| విమలజ్ఞాననిరూఢులైన - విమల = నిర్మలమైన {విమల - రాగద్వేషాలులేని, నిర్మలమైన}; జ్ఞాన = విజ్ఞానముచేత; నిరూఢులు = దృఢపడినవారు; ఐన = అయిన; జనముల్ - జనములు = వారు; వీక్షింప - వీక్షింపన్ = చూచుచుండగా; మీ = మీ యొక్క; పాదకంజమరంద - పాద = పాదములు అనెడి; కంజ = పద్మముల యొక్క; మరంద = మకరందము వలె; స్ఫుట - స్ఫుటత్ = చక్కగా కనబడుతున్న; దివ్యసౌరభమునాస్వాదించి - దివ్య = బహుగొప్ప; సౌరభమున్ = పరిమళమును; ఆస్వాదించి = గ్రహించి; నిర్వాణ = మోక్ష; రూపము - రూపమున్ = స్వరూపమును; సత్పూరుషవాగుదీరితము - సత్పురుష = సజ్జనుల; వాక్ = నోటిచేత; ఉదీరితము = పలుకబడినది; శోభాశ్రీనివాసంబునౌ - శోభా = తేజస్సులు; శ్రీ = సంపదలకు; నివాసంబున్ = ఉనికిపట్టు; ఔ = అయిన; మిము - మిమున్ = మిమ్ము; సేవింపక = కొలువకుండ; మానవాధముని = నీచమానవుని; దుర్మేధాత్ము - దుర్మేధాత్మున్ = చెడ్డబుద్ధి కలవాని; సేవింతునే = కొలుస్తానా.

10.2-256-వ.| మఱియును = ఇంకను; దేవా = కృష్ణా; భూలోకంబునందును - భూలోకంబున్ = భూలోకము; అందునున్ = అందు; నిత్యనివాసంబునందును - నిత్యనివాసంబున్ = ఎప్పుడు ఉండుచోటులు {విష్ణువు ఎప్పుడు ఉండు

చోటులు - వైకుంఠము సత్పురుషుల హృదయములు మున్నగునవి}; అందునున్ = లోను; సకలప్రదేశంబులందును - సకల = ఎల్ల; ప్రదేశంబులు = చోటులు; అందునున్ = లోను; జగదీశ్వరుండవయిన - జగత్ = లోకములకు; ఈశ్వరుండవు = ప్రభుడవు; అయిన = ఐన; నిన్నునభిమతంబులయిన - నిన్నున్ = నిన్ను; అభిమతంబులు = అపేక్షించినవి; అయిన = ఐన; కామరూపంబులుగైకొని - కామరూపంబులు = ఇచ్ఛారూపములు; కైకొని = పొంది; వరియింతు - వరియింతున్ = వరునిగాచేకొందును; భవదీయ = నీ యొక్క; చరణారవిందమకరందాస్వాదన - చరణ = పాదములు అనెడి; అరవింద = పద్మముల; మకరంద = పూతేనెను; ఆస్వాదన = తాగుట యందు; చాతుర్యధుర్యభృంగియైన - చాతుర్యధుర్య = నేర్పుగల; భృంగి = ఆడు తుమ్మెద; ఐన = అయిన; కామిని = స్త్రీ; యతిహేయంబైన - అతి = మిక్కిలి; హేయంబు = అసహ్యమైనది; ఐన = అయిన; త్వక్ = చర్మము; శ్మశ్రు = మీసములు; రోమ = మేని వెంట్రుకలు; నఖ = గోర్లు; కేశంబులచేతఁగప్పంబడి - కేశంబుల్ = తలవెంట్రుకల; చేతన్ = చేత; కప్పంబడి = ఆవరింపబడి; యంతర్గతంబయిన - అంతర్గతంబు = లోనున్నవి; అయిన = అగు; మాంసాస్థి - మాంస = మాంసము; అస్థి = ఎముకలు; రక్త = రక్తము; క్రిమి = సూక్ష్మజీవులు; విట్కఫ - విట్ = మలము; కఫ = శ్లేష్మము; పిత్త = పైత్యము; వాతంబుగల - వాతంబు = జలుబు; కల = ఉండెడి; జీవచ్ఛవంబయిన - జీవ = జీవము ఉన్న; శవంబు = కళేబరము; అయిన = ఐన; నరాధముని = నీచమానవుని; మూఢాత్మయై - మూఢాత్మ = తెలివిమాలినామె; ఐన = అయ్యి; కామించునే = కోరునా, కోరదు; యదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.2-257-సీ.| నీరదాగమమేఘనిర్యత్పయఃపాన - నీరదాగమ = వానాకాలమునందలి; మేఘ = మేఘమునుండి; నిర్యత్ = జారుతున్న; పయః = నీటిని; పాన = తాగు; చాతకంబేగునే - చాతకంబు = చాతక పక్షి; ఏగునే = వెళ్ళునా, వెళ్ళదు; చౌటిపడెకుఁబరిపక్వ - చౌటిపడె = చౌటినేలలోని నీటిగుంట; కున్ = కు; పరిపక్వ = చక్కగాముగ్గిన; మాకందఫలరసంబులుగ్రోలు - మాకంద = మామిడి; ఫల = పండు; రసంబులున్ = రసములను; క్రోలు = తాగు; కీరంబు = చిలుక; సనునె - చనునె = పోవునా, పోదు; దుత్తూరములకు - దుత్తూరముల్ = ఉమ్మెత్తచెట్ల పూల; కున్ = కు; ఘనరవాకర్ణనోత్కలిక - ఘనరవ = మేఘధ్వనిని, ఉరుముల; ఆకర్ణన = వినుటయందు; ఉత్కలిక = ఉత్కంఠ కలిగిన; మయూరముగోరునే - మయూరము = నెమలి; కోరునే = కోరుతుందా, కోరదు; కఠిన = కర్ణకఠోరమైన; ఝిల్లీవరంబుఁగరికుంభ - ఝిల్లీ = చిమ్మెట, ఈలపురుగు; రవంబున్ = అరుపును; కరి = ఏనుగు; కుంభ = కుంభస్థలమునందలి; పిశిత = మాంసము అను; సద్గ్రాసమోదిత - సత్ = మంచి; గ్రాస = ఆహారముచేత; మోదిత = సంతోషపెట్టబడిన; సింహమరుగునే - సింహము = సింహము; అరుగునే = పోవునా, పోదు; శునకమాంసాభిలాషఁబ్రవిమలాకార - శునక = కుక్క; మాంస = మాంసమునందు; అభిలాషన్ = ఆపేక్షతో; ప్రవిమలాకార = కృష్ణా {ప్రవిమలాకారుడు - మిక్కిలి నిర్మలమైన స్వరూపము కలవాడు, కృష్ణుడు}.

10.2-257.1-తే.| భవదీయ = నీ యొక్క; పాదపద్మయుగ - పాద = పాదములు అనెడి; పద్మ = పద్మముల; యుగ = జంటను; సమాశ్రయ = చక్కగా ఆశ్రయించు; నైపుణోద్యోగచిత్తమన్యుఁజేరునె - నైపుణ్య = నేర్పుతో; ఉద్యోగ = చేసెడి;

చిత్తము = మనసు; అన్యున్ = ఇంకొకని; చేరునె = దగ్గరకువెళ్ళునా, వెళ్ళదు; తనకుపాస్యంబుగాఁగ - తన = తన; కున్ = కు; ఉపాస్యంబు = సేవింపదగినది; కాగన్ = అగునట్లు; భక్తమందార = కృష్ణా {భక్తమందారుడు - భక్తుల ఎడ కల్పవృక్షము వంటివాడు, కృష్ణుడు}; దుర్భరభవవిదూర = కృష్ణా {దుర్భరభవవిదూరుడు - దుర్ (చెడ్డ) భవ (జన్మము) భవ (కలుగుటను) విదూర (మిక్కిలి దూరము చేయువాడు), కృష్ణుడు}.

10.2-258-క.| వాసవవందిత = కృష్ణా {వాసవవందితుడు - ఇంద్రునిచే పొగడబడువాడు, ఇంద్రుడు}; భవ = శివుని యొక్క; కమలాసన = బ్రహ్మదేవుని యొక్క; దివ్యప్రభాసభావలికెపుడున్ - దివ్య = మానవాతీతమైన; ప్రభా = కాంతివంతమైన; సభావలి = సభలు; కిన్ = కు; ఎపుడున్ = ఎల్లప్పుడు; నీ = నీ యొక్క; సమధిక = మిక్కిలి ఎచ్చైన; చారిత్రకథా - చారిత్ర = ప్రవర్తనల; కథా = వృత్తాంతముల; సురుచిరగానమవితథంబయి - సు = మిక్కిలి; రుచిర = నొంపైన; గానము = సంకీర్తనము; అవితథంబు = సత్యమైనది, శాశ్వతము; ఐ = అయ్యి; చెల్లున్ = సాగుచుండును.

10.2-259-క.| ధరణీనాథులుదమతమ - ధరణీనాథులున్ = రాజులు; తమతమ = వారివారి; వరవనితామందిరముల - వర = వరించిన; వనితా = స్త్రీల; మందిరములన్ = ఇండ్లలో; వసియించుచు - వసియించుచున్ = కాపురముంటు; గో = వృషభముల {గోవులవలె - ఎడతెగని కృషి క్రియలచేత వృషభముల వలె) }; ఖర = గాడిదల {ఖరగతి - కేవల భారవాహకకృత్యములచేత గాడిదలవలె)}; మార్జాలంబుల = పిల్లుల {మార్జాలవిధము - ఎప్పుడు ఏమగునో అను భీతిచేత పిల్లివలె}; గతి - గతిన్ = వలె; స్థిరబద్ధులగుదురు - స్థిర = దిట్టముగా; బద్ధులు = కట్టబడినవారు (మోహ పాశముల చేత); అగుదురు = ఔతారు; నిన్నుఁదెలియని - నిన్నున్ = నిన్ను; తెలియని = తెలిసికొనని; కతనన్ = కారణముచేత.

10.2-260-ఆ.| జలజనాభ = కృష్ణా {జలజనాభుడు - పద్మనాభుడు , విష్ణువు}; సకలజగదంతరాత్మవైనట్టి - సకలజగత్ = త్రిలోకములంతట {త్రిలోకములు - అధిదేవతలు ఇంద్రియములు విషయములు అనెడి రూపములైన స్వర్గ మర్త్య పాతాళములు అను మూడు లోకములు }; అంతరాత్మవు = లోనుండెడివాడవు; ఐనట్టి = అగు; దేవ = కృష్ణా {దేవుడు - స్వయంప్రకాశుడు, విష్ణువు}; నీ = నీ యొక్క; పదారవిందయుగళి - పద = పాదములు అనెడి; అరవింద = పద్మముల; యుగళి = జంటను; సానురాగయుక్తమై - సానురాగ = అనురాగముతోనున్నది; యుక్తమై = యోగ్యమైనది అయ్యి; నా = నా యొక్క; మదిఁగలుగునట్లుగాఁగఁదలఁపుమనఘ - మదిన్ = మనసునందు; కలుగునట్లుగా = నిల్చునట్లుగా; తలపు = తలచుము; అనఘ = దుఃఖరహితుడా, కృష్ణా;

10.2-261-ఆ.| పృథు = గొప్ప; రజోగుణ = రజోగుణము; ప్రవృద్ధమైనట్టి - ప్రవృద్ధము = వృద్ధిచెందినది; ఐనట్టి = అయిన; నీ = నీ యొక్క; దృష్టిచేత - దృష్టి = చూపుల; చేతన్ = చేత; నన్నుఁదేఱుకొనఁగఁజూచుటెల్ల - నన్నున్ = నన్ను; తేఱుకొనగన్ = స్వస్థతనొందునట్లు; చూచుట = చేయుట; ఎల్లన్ = అంతా; పద్మలోచన = పద్మాక్ష, కృష్ణా; నా = నా; మీఁద - మీద = పైన ఉన్న ; ఘనదయార్ద్రదృష్టిగాఁదలంతు - ఘన = గొప్ప; దయా = దయారసముచే; అర్ద్ర = తడసిన; దృష్టిగా = చూపుగా; తలంతున్ = భావిస్తాను.

10.2-262-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండా; మధుసూదనా = కృష్ణా {మధుసూదనుడు - మధువు అను రాక్షసుని సంహరించినవాడు, విష్ణువు}; నీవాక్యంబులు - నీ = నీ యొక్క ; వాక్యంబులు = మాటలు; మిథ్యలుగావు - మిథ్యలు = అసత్యములు; కావు = కావు; తల్లివచనంబు - తల్లి = అమ్మయొక్క; వచనంబు = మాట; కూఁతునకభిమతంబుగాదె - కూతున్ = కుమార్తె; కున్ = కు; అభిమతంబు = ఇష్టమైనది; కాదె = కాదా, అవును; యౌవనారూఢమదంబున - యౌవన = వయసువలన; ఆరూఢ = ఎక్కిన; మదంబునన్ = కొవ్వుచేత; స్వైరిణి = తిరుగుబోతు {స్వైరిణి - స్వేచ్ఛగా (విచ్చలవిడిగా) తిరుగునట్టి స్త్రీ, తిరుగుబోతు}; యగు - అగు = ఐన; కామిని = స్త్రీ {కామిని - కామించదగినామె, కామము కలామె, స్త్రీ}; పురుషాంతరాసక్త - పురుష = మగవాడు; అంతర = ఇంకొకని; ఆసక్త = తగులుకొన్నది; యగుట - అగుట = ఔట; విచారించి = తెలిసికొని; పరిజ్ఞాని - పరిజ్ఞాని = విజ్ఞాని; యైనవాఁడు - ఐన = అయిన; వాడు = అతను; విడుచునవివేకి - విడుచున్ = వదలిపెట్టును; అవివేకి = తెలివితక్కువవాడు; యయిన - అయిన = ఐన; పురుషుండింద్రియలోలుండై - పురుషుండు = మగవాడు; ఇంద్రియ = ఇంద్రియవాంఛలకు; లోలుండు = లొంగినవోయినవాడు; ఐ = అయ్యి; రతిందగిలి - రతిన్ = రతిక్రీడ యందు; తగిలి = లాలసచెంది; దాని - దానిన్ = ఆమెను; విడువనేరక = వదలలేక; పరిగ్రహించి = చేపట్టి; యుభయలోక - ఉభయ = ఇహపర; లోక = లోకప్రయోజనములందు; చ్యుతుండగునట్లుగావున - చ్యుతుండు = జారినవాడు; అగున్ = అగును; అట్లుగావున = కాబట్టి; నీ = నీకు; యెఱుంగని - ఎఱుంగని = తెలియని; యర్థంబుగలదే - అర్థంబు = విషయము; కలదె = ఉన్నదా, లేదు; యని - అని = అని; విన్నవించిన = చెప్పిన; రుక్మిణీదేవి - రుక్మిణీదేవి = రుక్మిణీదేవి; వచనంబులకుఁగృష్ణుండు - వచనంబులు = మాటలు; కున్ = కు; కృష్ణుండు = కృష్ణుడు; సంతసిల్లి = సంతోషించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-263-చ.| అలికులవేణి = రుక్మిణీదేవి {అలికులవేణి - తుమ్మెదల బారు వంటి జడ కలామె, స్త్రీ}; నవ్వులకునాడిన - నవ్వుల = వేడుక, వేళాకోళమున; కున్ = కు; ఆడిన = పలికిన; మాటలకింత - మాటల = మాటల; కున్ = కు; ఇంత = ఇంత ఎక్కువగా; నీ = నీ యొక్క; మదింగలఁగఁగనేల - మదిన్ = మనస్సునందు; కలగన్ = కలతచెందుట; ఏల = ఎందుకు; వేటలనుగయ్యములన్ - వేటలన్ = వేటాడునప్పుడు; కయ్యములన్ = పోరులందు; రతులందు - రతులన్ = రతిక్రీడ యందు; నొవ్వఁగాఁబలికిన - నొవ్వగాన్ = నొచ్చునట్లుగా; పలికిన = అనెడి; మాటలెగ్గులని - మాటలు = మాటలు; ఎగ్గులు = దూషణములు; అని = అని; పట్టుదురే = గ్రహింతురా, గ్రహించరు; భవదీయ = నీ యొక్క; చిత్తముందెలియఁగఁగోరి - చిత్తమున్ = మనస్సును; తెలియగన్ = తెలిసికొనుట; కోరి = అపేక్షించి; యేఁబలికితిన్ - యేన్ = నేను; పలికితిన్ = అంటిని; మదిలోనిటుగుందనేఁటికిన్ - మది = మనస్సు; లోన్ = అందు; కుందన్ = దుఃఖించుట; ఏటికిన్ = ఎందుకు.

10.2-264-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.2-265-ఉ.| కింకలు = కినుకలు, స్వల్పకోపాలు; ముద్దుఁబల్కులునుగెంపుఁగనుంగవ - ముద్దుబల్కులున్ = ముద్దుమాటలు; కెంపు = ఎఱ్ఱని; కను = కళ్ళ; గవ = జంట; తియ్యమోవియున్ - తియ్య = మధురమైన; మోవియున్ =

పెదవులు; **జంకెలు** - జంకెలున్ = బెదిరింపుమాటలు; **తేఱిచూపులెకసక్కెములున్** - తేఱిచూపులున్ = తేరిపారచూచుటలు; ఎకసక్కెములున్ = పరిహాసములు; **నెలవంకబొమ్మలుంగొంకక** - నెలవంకబొమ్మలున్ = నఖక్షతములు; కొంకక = సంకోచింపక; **వీడనాడుటలుఃగూరిమియుంగల** - వీడనాడుటలు = ఖండితపుమాటలు; కూరిమియున్ = ప్రేమ; కల = కలిగిన; **కాంతఃగూడుటల్** - కాంతన్ = ప్రియురాలిని {కాంత - కాంక్షింపదగినామె, స్త్రీ}; కూడుటల్ = కలియుటలు; **అంకిలిలేక** - అంకిలి = అడ్డు; లేక = లేనట్టి; **జన్మఫలమబ్బుటగాదె** - జన్మ = పుట్టినందుకు; ఫలము = ఫలితము; అబ్బుట = లభించుట; కాదె = కాదా, అవును; కురంగలోచనా = రుక్మిణీదేవి {కురంగలోచన - లేడివంటి కన్నులు కలామె, స్త్రీ}.

10.2-266-వ.| అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-267-ఉ.| నీవు = నీవు; **పతిప్రతామణివి** - పతివ్రతా = పతివ్రతలలో {పతివ్రత - పతిని సేవించుటే వ్రతముగా కలామె}; మణివి = ఉత్తమురాలవు; నిర్మల = పరిశుద్ధమైన; **ధర్మవివేకశీల** - ధర్మ = ధర్మవర్తనచేసెడి; వివేక = తెలివికల; శీల = నడవడిక కల; **సద్భావవు** - సత్ = మంచి; భావవు = స్వభావముకలామెవు; నీ = నీ యొక్క; **మనోగతులఃబాయక** - మనోగతులన్ = ఆలోచనాసరళిని; పాయక = విడువక; **యెప్పుడునస్మదీయ** - ఎప్పుడున్ = ఎల్లప్పుడు; అస్మదీయ = నా యొక్క; సంసేవయ = చక్కటిసేవమాత్రమే; కాని = తప్పించి; **యన్యము** - అన్యమున్ = ఇతరమును; భజింపవు = సేవించవు; **పుట్టిననాఁటనుండి** - పుట్టిన = జన్మించిన; నాటి = అప్పటి; నుండి = నుండి; నీ = నీ యొక్క; **భావమెఱింగి** - భావమున్ = స్వభావమును; ఎఱింగి = తెలిసి; **యుండియునుబల్కిన** - ఉండియున్ = ఉండికూడ; పల్కిన = అనిన; **తప్పు** - తప్పున్ = పొరపాటును; సహింపు = ఓర్చుకొనుము; మానినీ = రుక్మిణీదేవి {మానిని - మానముగలామె, స్త్రీ}.

10.2-268-వ.| అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = మరియును; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; నీ = నీ యొక్క; **వాక్యంబులు** - వాక్యంబులున్ = మాటలు; **శ్రవణసుఖంబుగావించె** - శ్రవణ = చెవులకు; సుఖంబు = తృప్తినికలిగించెడివి; కావించె = చేసినవి; నీవు = నీవు; **వివిధంబులైన** - వివిధంబులు = నానావిధములు; ఐన = అయిన; **కామంబులుగోరితివేనినవి** - కామంబులున్ = కోరికలను; కోరితివేనిన్ = అడిగితే; అవి = అవి; **యన్నియు** - అన్నియున్ = ఎల్ల; **నాయంద** - నా = నా; అందే = వద్దనే; **యుండుటంజేసి** - ఉండుటన్ = కలుగుట; చేసి = వలన; **యేకాంతసేవాచతురవైన** - ఏకాంత = ఏకాంతమునందు; సేవా = సేవించు; చతురవు = నేర్పుకలామెవు; ఐన = అగు; **నీకునవి** - నీ = నీ; కున్ = కు; అవి = అవి; **యన్నియు** - అన్నియున్ = ఎల్ల; **నిత్యంబులై** - నిత్యంబులు = ఎప్పుడు ఉండునవి; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉంటాయి; నీ = నీ యొక్క; పాతివ్రత్యంబును = పతివ్రతాత్వము; నా = నా; **యందలిస్నేహంబునతివిశదంబులయ్యె** - అందలి = ఎడలి; స్నేహంబున్ = ప్రేమ; అతి = మిక్కిలి; విశదంబులు = స్పష్టమైనవి; అయ్యెన్ = అయినవి; నా = నా; **వాక్యములచేత** - వాక్యముల = మాటల; చేతన్ = వలన; భవదీయ = నీ యొక్క; చిత్తంబు = మనస్సు; **చంచలంబుగాక** - చంచలంబు = చలించినది; కాక = కాకుండా; నా = నా; **యందలి** - అందలి = అందుపొందిన; బుద్ధి = మనస్సు; **దృఢంబగుంగావున** - దృఢంబు = గట్టిది; అగున్ = అగును; కావున = కనుక;

**సకలసంపద్విలసితంబైన** - సకల = సర్వ; సంపత్ = సంపదలుతోను; విలసితంబు = విలసిల్లునది; ఐన = అగు; ద్వారకానగర = ద్వారకానగరమునందలి; **దివ్యమందిరంబులందు** - దివ్య = మహిమాన్వితమైన; మందిరంబులు = గృహములు; అందున్ = లో; నీదు = నీ యొక్క; **భాగ్యంబునంజేసి** - భాగ్యంబునన్ = అదృష్టము; చేసి = వలన; **సంసారికైవడి** - సంసారి = గృహస్థుని {సంసారి - సంసార సాగరమున మునిగిన వాడు, గృహస్థుడు}; కైవడి = వలె; నీ = నీ; **యందు** - అందున్ = తోటి; **బద్ధానురాగుండనై** - బద్ధ = మిక్కిలి; అనురాగుండను = అనురాగము కలవాడను; ఐ = అయ్యి; **వర్తింతుఁదక్కిన** - వర్తింతున్ = మెలగుదును; తక్కిన = మిగిలిన; **ప్రాణేంద్రియపరవశత్వంబున** - ప్రాణ = ప్రాణములందు; ఇంద్రియ = ఇంద్రియములందు; పరవశత్వంబునన్ = పారవశ్యముచేత; వికృత = వికారపు; **శరీరధారిణియైన** - శరీర = దేహము; ధారిణి = ధరించినామె; ఐన = అయిన; సతి = స్త్రీ; **నన్నుంజెందుట** - నన్నున్ = నన్ను; చెందుట = పొందుట; **దుష్కరంబదియునుంగాక** - దుష్కరంబు = సాధ్యముకాదు; అదియునున్ = అంతే; కాక = కాకుండా; **మోక్షప్రదుండనైన** - మోక్ష = ముక్తిని; ప్రదుండను = ఇచ్చువాడను; ఐన = అయిన; **నన్నుఁగామాతురలైన** - నన్నున్ = నన్ను; కామాతురలు = కామముచేపీడితులు; ఐన = అయిన; **యల్పమతులు** - అల్పమతులు = బుద్ధతక్కువవారు; వ్రత = వ్రతముల యొక్క; **తపోమహిమలచేత** - తపః = తపస్సుల యొక్క ; మహిమల = మహత్యముల; చేతన్ = చేత; దాంపత్య = ఆలుమగల; **యోగంబుకై** - యోగంబున్ = కలయికల; కై = కోసము; **సేవింతురదియంతయు** - సేవింతురు = కొలుతురు; అది = అది; అంతయున్ = ఎల్ల; నా = నా యొక్క; **మాయావిజృంభితంబు** - మాయా = మాయ యొక్క; విజృంభితంబు = చెలరేగుట; **దానంజేసి** - దానన్ = దాని; చేసి = వలన; వారు = వారు; **మందభాగ్యలై** - మందభాగ్యలు = అదృష్టహీనులు; ఐ = అయ్యి; **నిరయంబునొందుదురట్లుగావున** - నిరయంబున్ = నరకమును, దుర్గతిని; ఒందుదురు = పొందుతారు; అట్లుగావున = కాబట్టి; నీ = నీతో; **సమానయైనకాంత** - సమాన = సమానురాలు; ఐన = అయిన; కాంత = స్త్రీ; **యే** - ఏ = ఎట్టి; **కాంతలందైనఁగలదె** - కాంతలు = స్త్రీలు; అందున్ = అందు; ఐనన్ = అయినప్పటుకి; కలదె = ఉన్నదా, లేదు; నీ = నీ యొక్క; **వివాహకాలంబుననేక** - వివాహ = పెండ్లి; కాలంబునన్ = సమయమునందు; అనేక = చాలామంది; **రాజన్యవర్యులఁగైకొనక** - రాజన్య = రాజులలో; వర్యులన్ = ఉత్తములను; కైకొనక = చేపట్టకుండా; భవదీయ = నీ యొక్క; **మధురాలాపశ్రవణాత్మకుండనైన** - మధుర = ఇంపైన; ఆలాప = మాటలను; శ్రవణాత్మకుండను = వినువాడను; ఐన = అయిన; నా = నా యొక్క; **సన్నిధికి** - సన్నిది = వద్ద; కిన్ = కి; నా = నా యొక్క; **శరీరంబితర** - శరీరంబు = దేహము; **యోగ్యంబుగాదు** - యోగ్యంబు = తగినది; కాదు = కాదు; **నీకు** - నీ = నీ; కున్ = కు; **శేషంబనయి** - శేషంబు = సంబంధించినామెను; అయి = ఐ; **యున్నదాననని** - ఉన్నదానను = ఉన్నాను; అని = అని; **యేకాంతంబునం** - ఏకాంతంబునన్ = రహస్యముగా; **బ్రాహ్మణుంబుత్తెంచిన** - బ్రాహ్మణున్ = విప్రుని; పుత్తెంచినన్ = పంపించగా; **నేనునుజనుదెంచి** - నేనునున్ = నేను; చనుదెంచి = వచ్చి; నీ = నీ యొక్క; పరిణయ = వివాహ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు; **భవత్సహోదరుంబట్టి** - భవత్ = నీ యొక్క; సోదరున్ = అన్నను; పట్టి = పట్టుకొని; **విరూపుంగావించిననదిగనుంగొనియును** - విరూపున్ = వికారరూపుని; కావించినన్ = చేయగా; అది = దానిని; కనుంగొనియునున్ = చూసికూడ; నా = నా; **యందలి** - అందలి = తోటిదైన; **విప్రయోగభయంబుననూరకుండితివదిగావున** - విప్రయోగ = విప్రలంబ, వియోగ; భయంబునన్ = భయముచేత;

ఊరకుండితివి = ఊరుకున్నావు; అదిగావున = అందుచేత; **బహుప్రకారంబులైవర్తించు** - బహు = అనేక; ప్రకారంబులు = విధములు; ఐ = అయ్యి; వర్తించు = ఉండెడి; నీ = నీ యొక్క; **సద్గుణంబులకు** - సద్గుణంబుల్ = మంచిగుణములకు; కున్ = కు; **సంతసింతునని** - సంతసింతును = సంతోషిస్తాను; అని = అని; **యివ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; దేవకీసుతుండు = కృష్ణుడు; **నరలోకవిడంబనంబుగగృహస్థుని** - నర = మానవ; లోక = సమూహమును; విడంబనంబు = అనుకరించుట; కన్ = కలుగుటకు; గృహస్థుని = సంసారి; **భంగి** - భంగిన్ = వలె; **నిజగృహకృత్యంబులాచరించుచుండెనని** - నిజ = తన; గృహ = సాంసారిక; కృత్యంబులు = కార్యక్రమములు; ఆచరించుచుండెన్ = చేయుచుండెను; అని = అని; శుకుండు = శుకుడు; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-269-క.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఇలా; **కృష్ణుఁడాడిన** - కృష్ణుడు = కృష్ణుడు; ఆడిన = పలికిన; వినయ = మిక్కిలి మృదువైన; **వివేకానులాప** - వివేక = వివేకవంతములలైన; అనులాప = ముచ్చట్లు అను; **వితతామృత** - వితతా = విశేషమైన; అమృత = అమృతముచేత; సేచన = తడపబడిన; **ముదితహృదయయై** - ముదిత = సంతోషించిని; హృదయ = మనసుకలామె; ఐ = అయ్యి; **యవ్వనితామణి** - ఆ = ఆ ప్రసిద్ధమైన; వనితా = స్త్రీలలో; మణి = శ్రేష్ఠురాలు; **వికచవదనవనరుహ** - వికచ = వికసించిన; వదన = మోము అనెడి; వనరుహ = పద్మము {వనరుహము - వనము (నీరు) అందు పుట్టినది, పద్మము}; **యగుచున్** - అగుచున్ = ఔతు.

10.2-270-క.| **నగవామతించు** - నగవు = నవ్వును; ఆమతించు = ఆహ్వానించు; **చూపులు** - చూపులున్ = చూపులతో; **నగధరు** - నగధరున్ = కృష్ణుని {నగధరుడు - గోవర్ధనగిరి ధరించినవాడు, కృష్ణుడు}; మోమునను = ముఖముపై; నిలిపి = ఉంచి; **నయమునఁగరముల్** - నయమునన్ = అందముగా; కరముల్ = చేతులు; మొగిచి = జోడించి; **వినుతించెఁగృష్ణున్** - వినుతించెన్ = స్తుతించెను; కృష్ణున్ = కృష్ణుని; ఖగవాహున్ = కృష్ణుని {ఖగవాహుడు - ఖగ (పక్షి, గరుత్మంతుడు) వాహుడు (వాహనముగా కలవాడు), విష్ణువు}; **రుచిరదేహుఁగలితోత్సాహున్** - రుచిర = కాంతివంతమైన; దేహున్ = శరీరము కలవానిని; కలిత = పొందిన; ఉత్సాహున్ = ఉత్సాహము కలవానిని.

10.2-271-చ.| అతుల = సాటిలేని; **విరాజమానముఖుఁడై** - విరాజమాన = విరాజిల్లుతున్న; ముఖుడు = మోము కలవాడు; ఐ = అయ్యి; **వివిధాంబర** - వివిధ = నానావిధముల; అంబర = వస్త్రములు; **చారుభూషణ** - చారు = అందమైన; భూషణ = ఆభరణముల; **ప్రతతులతోఁడగోరిన** - ప్రతతుల = సమూహముల; తోడన్ = తోటి; కోరిన = కోరుకొన్న; **వరంబులు** - వరంబులున్ = వరములను; **దద్దయుఁనిచ్చెఁగృష్ణుఁడున్నతశుభమూర్తి** - తద్దయున్ = అధికముగా; ఇచ్చెన్ = ఇచ్చెను; కృష్ణుడు = కృష్ణుడు; ఉన్నత = గొప్ప; శుభ = మంగళకరమైన; మూర్తి = ఆకృతి కలవాడు; **దేవగణనందితకీర్తి** - దేవ = దేవతా; గణ = సమూహములచే; నందిత = స్తుతింపబడు; కీర్తి = యశస్సు కలవాడు; **దయానువర్తియై** - దయ = దయారసమున; అనువర్తి = మెలగువాడు; ఐ = అయ్యి; **యతిమృదువాణికింగిసలయారుణపాణికి** - అతి = మిక్కిలి;

మృదు = మెత్తని; వాణి = మాటలుకలామె; కిన్ = కి; కిసలయ = చిగురుటాకుల వంటి; ఆరుణ = ఎర్రని; పాణి = అరచేతులు కలామె; కిన్ = కు; **నీలవేణికిన్** - నీల = నల్లని; వేణి = శిరోజములు కలామె; కిన్ = కు.

10.2-272-వ.| ఇట్లు = ఈ విధముగ ; సమ్మానించి = మన్ననలుచేసి; కృష్ణుండు = కృష్ణుడు; **రుక్మిణియుందానును దదనంతరంబ** - రుక్మిణియున్ = రుక్మిణీదేవి; తానునున్ = అతను; తదనంతరంబ = తరువాత.

10.2-273-చ.| **ఎలమి** - ఎలమిన్ = సంతోషము; **ఘటింపఁగాఁగలసి** - ఘటింపంగాన్ = కలుగగా; కలిసి = కలిసి; **యీడెల** - ఈడెలన్ = ఎర్రకిత్తిలి చెట్ల; **నీడల** - నీడలన్ = నీడలందు; **మల్లికాలతావలిఁగరవీరజాతి** - మల్లికా = మల్లెతీగల; అవలిన్ = సమూహములందు; కరవీర = గన్నేరుచెట్ల; జాతిన్ = సమూహములందు; విరవాదుల = విజాజి చెట్ల; **వీథులఁగమ్మదెమ్మెరల్** - వీథులన్ = వరుసలందు; కమ్మ = కమ్మని; తెమ్మెరల్ = పిల్లవాయువులు; **పొలయు** - పొలయన్ = వ్యాపిస్తుండగా; **నవీనవాసములఁబొన్నలఁదిన్నెలఁబచ్చరచ్చలంగొలఁకుల** - నవీన = సరికొత్త; వాసములన్ = దుస్తులతో; పొన్నలన్ = పొన్నచెట్ల; తిన్నెలన్ = అరుగులమీద; పచ్చ = పచ్చలుతాపిన; రచ్చలన్ = మండపములమీద; కొలకుల = చెరువుల; **లేఁగెలంకులనుగోరికలీరికలొత్తఁగ్రొత్తలై** - లేత = సుకుమారమైన; కెలంకులనున్ = గట్లమీద; కోరికలు = కోరికలు; ఈరికలెత్త = చిగురింపగా; క్రొత్తలు = కొత్తకొత్తవి; ఐ = అయ్యి.

10.2-274-క.| **ఆరామభూములందు** - ఆరామ = ఉద్యానవన, పూదోటల; భూముల్ = ప్రదేశములు; అందున్ = అందు; **విహారామల** - విహార = విహరించుటలలోని; అమల = నిర్మలమైన; **సౌఖ్యలీలనతిమోదముతోనా** - సౌఖ్య = సుఖవంతమైన; లీలన్ = విధముగా; అతి = మిక్కిల; ఆమోదము = తృప్తి; తోన్ = తోటి; ఆ = ఆ ప్రసిద్ధుడైన; **రామానుజుఁడుండెనునా** - రామానుజుండు = రాముడు; ఉండెను = ఉన్నాడు; ఆ = ఆ; **రామామణియుఁదాను నభిరామముగన్** - రామా = స్త్రీలలో; మణియున్ = ఉత్తమురాలుకూడ; తానున్ = అతను; ఆభిరామముగన్ = మనోజ్ఞముగా.

10.2-275-వ.| **మఱియుననేకవిధ** - మఱియున్ = ఇంకను; అనేక = నానా; విధ = విధముల; విచిత్ర = అద్భుతమైన, చిత్రించిన; **మణివితానాభిశోభిత** - మణి = రత్నాల; వితాన = సమూహముసచేత; అభిశోభిత = ప్రకాశిస్తున్నట్టి; **ప్రాసాదోపరిభాగంబులను** - ప్రాసాద = మేడల; ఉపరి = మీది; భాగంబులను = ప్రదేశములందు; లాలిత = మనోజ్ఞములైన; నీలకంఠ = నెమళ్ళ; కలకంఠ = పావురముల; కలవింక = కోయిలిల; శుక = చిలుకల; **కలాపకలిత** - కలాప = సమూహములుతో; కలిత = కూడుకొన్న; **తీరంబులను** - తీరంబులన్ = చెరువులగట్లపైన; **మకరందపానమదవదిందిందిర** - మకరంద = పూదేనెలను; పాన = తాగుటచేత; మద = మదించిన, బలిసిన; ఇందిందిర = తుమ్మెదల; **ఝుంకారసంకుల** - ఝుంకార = ఝుమ్మనెడు; సంకుల = సందడి కల; కమల = తామరల చేత; కహ్లార = ఎర్ర కలువల చేత; సుధాసార = అమృతవర్షమునుపోలిన; **నీహారపూరిత** - నీహార = మంచుబిందువులతో; పూరిత = నిండిన; **కాసారంబులను** - కాసారంబులును = సరస్సులవద్ద; ధాతు = ఎర్ర మణిసిలమీద {ధాతువు - ఒక రకమైన మణిసిల (కొండ

మీది ఒక రకమైన ఎర్రమన్ను}; నిర్ఝరరంజిత - నిర్ఝర = సెలయేళ్ళచేత; రంజిత = ఎర్రనైన; సానుదేశ = చరియలు కల; గిరి = కొండల యొక్క; కుంజపుంజంబులను గృతకశైలంబులను గ్రీడాగృహంబులనుంజెలంగి - కుంజ = పొదరిళ్ళ; పుంజంబులను = సమూహములందు; కృతక = క్రీడా; శైలంబులనున్ = గిరులందు; క్రీడా = కేళికా; గృహంబులనున్ = గృహములందు; చెలంగి = చెలరేగి; నందనందనుండు = కృష్ణుడు {నందనందనుడు - నందునికొడుకు, కృష్ణుడు}; విదర్భరాజనందనందగిలి - విదర్భరాజనందనన్ = రుక్మిణిని; తగిలి = మోహించి; కందర్పకేళీలోలాత్ముండయ్యెననంతరంబా - కందర్ప = మన్మథ; కేళీ = క్రీడా; లోలాత్ముండు = ఆసక్తి కలవాడు; అయ్యెన్ = అయ్యెను; అనంతరంబు = తరువాత; ఆ = ఆ; సుందరీలాలామంబువలనఁబ్రద్యుమ్నుండు - సుందరీ = అందగత్తెలలో; లలామంబు = ఉత్తమురాలు; వలన = వలన; ప్రద్యుమ్నుండు = ప్రద్యుమ్నుడు; చారుధేష్ణుండు = చారుధేష్ణుడు; చారుదేవుండు = చారుదేవుడు; సుధేష్ణుండు = సుధేష్ణుడు; సుచారువు = సుచారువు; చారుగుప్తుండు = చారుగుప్తుడు; భద్రచారువు = భద్రచారువు; చారుభద్రుండు = చారుభద్రుడు; విచారువు = విచారువు; చారువుననియెడు - చారువున్ = చారువు; అనియెడు = అను; పదుగురు = పదిమంది (10); తనయులంబడసెనట్లు - తనయులన్ = పుత్రులను; పడసెన్ = పొందెను; అట్లు = అలాగే; సత్యభామా = సత్యభామ; జాంబవతీ = జాంబవతి; నాగ్నజితీ = నాగ్నజితి; కాళిందీ = కాళింది; మాద్రి = మాద్రి; మిత్రవిందా = మిత్రవింద; భద్రలకు - భద్రల్ = భద్రల; కున్ = కు; వేఱువేఱ = విడివిడిగా; పదుగురేసి = పదిమంది (10) చొప్పున; భద్రమూర్తులైన - భద్ర = అందమైన; మూర్తులు = రూపములు కలవారు; ఐన = అయిన; కుమారులుదయించిరివ్విధంబున - కుమారులున్ = పుత్రులు; ఉదయించిరి = పుట్టిరి; ఈ = ఈ; విధంబునన్ = లాగున; మఱియును = ఇంకను.

10.2-276-చ.| అనఘ = పుణ్యా, పరీక్షిన్మహారాజా; పదాఱువేల = పదహారువేల (16000); సతులందు - సతులు = భార్యలు; అందున్ = అందు; జనించిరి = పుట్టరి; వేఱువేఱ = విడివిడిగా; నందనదశకంబు - నందన = పుత్రుల; దశకంబున్ = పదేసిమంది; తత్సుతవితానముగాంచిరనేక - తత్ = ఆ; సుత = కొడుకుల; వితానమున్ = సమూహము; కాంచిరి = పొందిరి; అనేత = పెక్కుమంది; సూనులన్నెనయఁగనిట్లు - సూనులన్ = కుమారులను; ఎనయంగన్ = పొందికగా; ఇట్లు = ఈ విధముగ; పిల్లచెఱకీనినకైవడిఁబుత్రపౌత్ర - పిల్లచెఱుకు = చెరుకునకుపిలకలు; ఈనిన = పుట్టిన; కైవడిన్ = విధముగా; పుత్ర = కొడుకులు; పౌత్ర = మనుమలు; వర్ధనమున నొప్పెఁగృష్ణుఁడు - వర్ధనమునన్ = వృద్ధిచెందుటచేత; ఒప్పెన్ = ఒప్పి యుండెను; ముదంబునఁ దామరతంపరై - ముదంబునన్ = సంతోషముతో; తామరతంపర = తామరతీగల్లకొన్నట్లు; భువిన్ = భూలోకమునందు.

10.2-277-తే.| అట్లు = అలా; యదు = యాదవులు; వృష్ణి = వృష్ణులు; భోజాంధకాది - భోజ = భోజులు; అంధక = అంధకులు; ఆది = మొదలగు; వివిధ = నానావిధమైన; నామధేయాంతరములనెన్నంగనూటయొక్కటై - నామధేయా = పేర్ల; అంతరములన్ = తేడాలతో; ఎన్నంగన్ = లెక్కకు; నూటయొక్కటి = నూటొకటి (101); ఐ = అయ్యి; చాల - చాలన్ =

మిక్కిలి; **వర్ధిల్లెనక్కులంబు** - వర్ధిల్లెన్ = వృద్ధినొందెను; ఆ = ఆ; కులంబు = వంశము; **నృపకుమారులఁజదివించు** - నృపకుమారులన్ = రాకుమారులను; చదివించు = చదివించెడి; **నేర్పుగలుగు** - నేర్పు = సామర్థ్యము; కలుగు = ఉన్నట్టి.

10.2-278-తే.| **గురుజనంబులు** - గురు = ఉపాధ్యాయులైన; జనంబులు = వారు; విను = వినుము; **మూఁడుకోట్లమీఁద నెనుబదెనిమిదివేలపైనెసఁగనూర్వురన్నఁదద్బాలకావలియెన్నఁదరమె** - మూడుకోట్లమీద నెనుబదెనిమిదివేల పైనెసగనూర్వురు = మూడుకోట్ల ఎనభైఎనిమిదివేల వందమంది ( 388100); అన్నన్ = అంటే; తత్ = ఆ; బాలకా = పిల్లల; ఆవలి = సమూహమును; ఎన్నన్ = లెక్కించ; తరమె = శక్యమేనా, కాదు; **శూలికైననుదామరచూలికైన** - శూలి = శివునికైనా {శూలి - శూలాయుధము కలవాడు, శివుడు}; తామరచూలి = బ్రహ్మదేవుని {తామరచూలి - పద్మసంభవుడు, బ్రహ్మ}; కైన = కి అయినను.

10.2-279-వ.| **అందు** - అందున్ = వారిలో; **గోవిందనందనుండయిన** - గోవింద = కృష్ణుని; నందనుండు = కొడుకు; అయిన = అగు; **ప్రద్యుమ్ననకు** - ప్రద్యుమ్నన్ = ప్రద్యుమ్నుడి; కున్ = కి; **రుక్మికూఁతు** - రుక్మి = రుక్మి యొక్క {రుక్మి - రుక్మిణి వివాహసమయమున అవమానం చెందిన ఆమె అన్న }; కూతున్ = కూతురు; **వలననిరుద్ధుండు** - వలనన్ = అందు; అనిరుద్ధుండు = అనిరుద్ధుడు; **సంభవించెననిన** - సంభవించెను = పుట్టెను; అనినన్ = అని చెప్పగా; **మునివరునకు** - ముని = మునులలో; వరున్ = ఉత్తముని; కున్ = కి; **భూవరుండిట్లనియె** - భూవరుండు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.2-280-క.| **బవరమునఁగృష్ణుచే** - బవరమున = యుద్ధమునందు; కృష్ణు = కృష్ణుని; చేన్ = చేత; **మున్నవమానము నొంది** - మున్ను = మునుపు; అవమానము = అవమానము; ఒంది = పొంది; రుక్మి = రుక్మి; **యచ్యుతు** - అచ్యుతున్ = కృష్ణుని; **గెలువందివురుచుఁదన** - గెలువన్ = జయింపవలెనని; తివురుచున్ = ప్రయత్నించుచు; తన = తన యొక్క; **సుతనరిసంభవునకునెట్లిచ్చెనెఱుఁగఁబలుకు** - సుతన్ = కూతురును; అరి = శత్రువుకు; సంభవున్ = పుట్టినవాని; కున్ = కి; ఎట్లు = ఎలా; ఇచ్చెన్ = ఇచ్చెను; ఎఱుగన్ = తెలియ; పలుకు = చెప్పుము; **మునీంద్రా** - ముని = మునులలో; ఇంద్రా = శ్రేష్ఠుడా.

10.2-281-సీ.| నావుడు = అనగా; **శుకయోగి** - శుక = శుక; యోగి = ముని; **నరనాయకోత్తమ** - నరనాయక = రాజ; ఉత్తమా = శ్రేష్ఠుడా; నీవు = నీవు; చెప్పిన = చెప్పిన; **యట్ల** - అట్ల = విధముగ; **నెమ్మనమునఁబద్మాయతాక్షు చేఁబడిన** - నెఱ = నిండు; మనమునన్ = మనసునందు; పద్మాయతాక్షు = కృష్ణుని; చేన్ = చేత; పడిన = పొందిన; **బన్నమునకుఁగనలుచునుండియుననుజతోడి** - బన్నమున్ = అవమానమున; కున్ = కు; కనలుచుండియున్ = తపించుచున్నను; అనుజ = తోబుట్టువు; తోడి = తోటి; నెయ్యంబునను = స్నేహముచేత; **భాగినేయునకిచ్చెను గూఁతునంచిత** - భాగినేయున్ = మేనల్లుని, సోదరిపుత్రుని; కిన్ = కి; ఇచ్చెను = ఇచ్చెను; కూతున్ = పుత్రికను; అంచిత = ఒప్పదమైన; **పుష్పకోమలాంగిఁదనపూన్కిదప్పినఁదగ** - పుష్ప = పూలవంటి; కోమల = మృదువైన; అంగిన్ = దేహము

కలామెను; తన = తన యొక్క; పూన్కి = ప్రతిజ్ఞ; తప్పినన్ = తప్పిపోయినను; తగన్ = యుక్తమగునట్లు; విదర్భేశుండు - విధర్భేశుండు = రుక్మి {విదర్భేశుడు - విదర్భకు రాజు, రుక్మి}; వినుమెఱింగింతునవ్విధముదెలియఁబరఁగ - వినుము = వినుము; ఎఱిగింతున్ = తెలిపెదను; ఆ = ఆ; విధము = విధమును; తెలియన్ = వియదమగునట్లు; పరగన్ = ప్రసిద్ధముగ.

10.2-281.1-తే.| రుక్మవతీ = రుక్మవతి యొక్క {రుక్మవతి - రుక్మి కూతురు}; స్వయంవరమునకొగినరుగుదెండని - స్వయంవరమున = స్వయంవరసమయమున; కున్ = కు; ఒగిన్ = పూనికతో; అరుగుదెండు = రండు; అని = అని; భీష్మభూవరసుతుండు = రుక్మి {భీష్మభూవరసుతుడు - భీష్మకమహారాజు కొడుకు, రుక్మి}; వరుస - వరుసన్ = క్రమముగా; రప్పించె - రప్పించెన్ = రప్పించెను; రాజన్యవరకుమారవరులనను - రాజన్య = రాజులలో; వర = ఉత్తములైనవారి; కుమార = పుత్రులలో; వరులను = ముఖ్యులను; అను = అనెడి; వార్తకలరి - వార్త = వృత్తాంతమున; కున్ = కు; అలరి = సంతోషించి; యా - ఆ = ఆ; హరిసుతుండు = కృష్ణుని కొడుకు (ప్రద్యుమ్నుడు).

10.2-282-చ.| వరమణిభూషణ - వర = శ్రేష్ఠమైన; మణి = రత్నాల; భూషణ = ఆభరణముల; ప్రభలవర్గమనర్గళభంగిఁబర్వఁబ్రస్ఫురిత - ప్రభల = కాంతుల; వర్గము = సమూహము; అనర్గళ = అడ్డములేని; భంగిన్ = విధముగా; పర్వన్ = వ్యాపించగా; ప్రస్ఫురిత = మిక్కిలి ప్రకాశించునట్టి; రథాధిరోహణవిభూతిదలిర్ప - రథ = రథమును; అధిరోహణ = ఎక్కు; విభూతిన్ = వైభవము; తలిర్పన్ = చిగురించగా; మనోహరైక - మనోహర = మనోజ్ఞముగా; ఏక = ఒంటరిగా; సుస్థిర = మిక్కిలినిలుకడతో; శుభలీలనేగె - శుభ = మేలైన; లీలన్ = విధముగా; ఏగెన్ = వెళ్ళెను; యదుసింహకిశోరము - యదు = యాదవవంశపు; సింహకిశోరము = సింహపుపిల్ల; రాజకన్యకా = రాకుమారి యొక్క; పరిణయవైభవాగత - పరిణయ = పెండ్లి; వైభవ = వేడుకలకి; ఆగత = వచ్చిన; నృపాలక = రాజుల; కోటికి - కోటి = సమూహము కలదాని; కిన్ = కి; రుక్మివీటికిన్ - రుక్మి = రుక్మి యొక్క; వీడు = పట్టణమున; కిన్ = కు.

10.2-283-చ.| చని = వెళ్ళి; పురిఁజొచ్చి - పురిన్ = పట్టణమును; చొచ్చి = ప్రవేశించి; వృష్ణికులసత్తముఁడచ్చట - వృష్ణి = వృష్ణి; కుల = వంశపు; సత్తముడు = శ్రేష్ఠుడు; అచ్చటన్ = అక్కడ; మూఁగియున్న - మూగి = చేరి; ఉన్న = ఉన్నట్టి; యమ్మనుజవరేణ్యనందనుల - ఆ = ఆ; మనుజవరేణ్య = రాజ; నందనుల = కుమారుల; మానముదూలి - మానము = గౌరవము; తూలన్ = తొలగిపోగా; భయాకులాత్ములై - భయ = భయముచేత; ఆకులాత్ములు = కలతచెందినవారు; ఐ = అయ్యి; చనఁగననేక - చనగన్ = పారిపోవునట్లు; అనేక = పెక్కు; చండతర = మిక్కిలితీక్షణములైన {చండ - చండతరము - చండతమము}; సాయకసంపదఁజూపి - సాయక = బాణముల; సంపదన్ = కలిమిని; చూపి = కనబరచి; రుక్మినందనఁగొనివచ్చి - రుక్మినందనన్ = రుక్మావతిని; కొనివచ్చి = తీసుకొచ్చి; వేడ్క - వేడ్కన్ = లీలగా; నిజధామము - నిజ = తన; ధామమున్ = నివాసమును; నొచ్చెనవార్య శౌర్యుఁడై - చొచ్చెన్ = ప్రవేశించెను; అవార్య = నివారింపరాని; శౌర్యుడు = పరాక్రమము కలవాడు; ఐ = అయ్యి.

10.2-284-వ.| ఇట్లుతెచ్చి - ఇట్లు = ఈ విధముగ; తెచ్చి = తీసుకొచ్చి; ప్రద్యుమ్నుండు = ప్రద్యుమ్నుడు; హరినయనంబరిణయంబంది - హరినయనన్ = రుక్మావతిని {హరినయన - లేడి వంటి కన్నులు కలామె, రుక్మావతి}; పరిణయంబు = పెండ్లి; అంది = ఆడి; నిఖిల = ఎల్ల; సుఖంబులనుభవింపుచుండె - సుఖంబులన్ = సుఖములను; అనుభవించుచుండెన్ = అనుభవించుచుండెను; యనంతరంబ - అనంతరంబ = తరువాత.

10.2-285-క.| ధీరుఁడు - ధీరుడు = ధైర్యవంతుడు; కృతవర్మని = కృతవర్మ యొక్క; సుకుమారుఁడు - సు = మంచి; కుమారుడు = కొడుకు; వరియించె - వరియించెన్ = కోరి పెండ్లాడెను; రుచిరమండనయుత - రుచిర = ప్రకాశించుచన్న; మండన = ఆభరణములతో; యుతన్ = కూడినామెను; నంభోరుహముఖి - అంభోరుహముఖిన్ = పద్మాక్షిని; రుక్మిసుతంజారుమతీకన్యఁబ్రకట - రుక్మి = రుక్మి యొక్క; సుతన్ = కూతురును; చారుమతీ = చారుమతి అను; కన్యన్ = యువతిని; ప్రకట = ప్రసిద్ధులైన; సజ్జనమాన్యన్ - సజ్జన = సజ్జనులు; మాన్యన్ = గౌరవించునామెను.

10.2-286-తే.| ప్రకటచరితుండు - ప్రకట = ప్రసిద్ధమైన; చరితుండు = వర్తనకలవాడు; భీష్మభూపాలసుతుఁడు - భీష్మభూపాలసుతుడు = రుక్మి; మనము = మనస్సు; మోదింపఁదన - మోదింపన్ = సంతోషించగా; తన = తన యొక్క; కూర్మి = ప్రియమైన; మనుమరాలి - మనుమరాలిన్ = మనుమరాలిని; రుక్మలోచననసమాన - రుక్మలోచనన్ = రుక్మలోచన అనునామెను; అసమాన = సాటిలేని; రుక్మకాంతిఁజెలిమిననిరుద్ధునకుబెండ్లి - రుక్మ = బంగారమువంటి; కాంతిన్ = రంగు కలామెను; చెలిమిన్ = ఇష్టముగా; అనిరుద్ధున్ = అనిరుద్ధున; కున్ = కు; పెండ్లి = వివాహము; సేయునపుడు - చేయున్ = చేసెడి; అపుడు = సమయమునందు.

10.2-287-క.| పొలుపుగ - పొలుపుగన్ = చక్కగా; రత్నవిభూషోజ్జ్వలుఁలయి - రత్న = మణులు పొదిగిన; విభూష = ఆభరణములచే; ఉజ్జ్వలులు = వెలుగుచున్నవారు; అయి = ఐ; శుభవేళనవ్వివాహార్థము - శుభవేళ = మంచిముహూర్తమున; ఆ = ఆ; వివాహ = పెళ్ళి; అర్థమున్ = కోసము; నిర్మల = పరిశుద్ధమైన; బహువైభవ - బహు = పెక్కు; వైభవ = వేడుకలతో; శోభన = శుభకరములైనవానితో; కలితవిదర్భావనీశ - కలిత = కూడిన; విదర్భ = విదర్భదేశపు; అవనీశ = రాజు (రుక్మి) యొక్క; కటకంబునకున్ - కటకంబున్ = రాజధాని (కుండిన); కున్ = కి.

10.2-288-చ.| హరియును - హరియున్ = కృష్ణుడు; రుక్మిణీసతియునా - రుక్మిణీసతియున్ = రుక్మిణీదేవి; ఆ = ఆ ప్రసిద్ధుడైన; బలభద్రుఁడు - బలభద్రుడు = బలరాముడు; శంబరారియున్నరిమదభేది - శంబరారియున్ = ప్రద్యుమ్నుడు {శంబరారి - శంబరాసురుని శత్రువు, ప్రద్యుమ్నుడు}; అరి = శత్రువుల; మద = గర్వమును; భేది = అణచువాడు; సాంబుఁడునునాదిగ - సాంబుడునున్ = సాంబుడు; ఆదిగన్ = మున్నగు; రాజకుమారకోటి - రాజకుమార = రాకుమారులు; కోటి = సమూహము; సింధుర = ఏనుగులతో; రథ = రథములతో; వాజి = గుర్రములతో; సద్భటులతోఁజని - సద్భటుల = సైనికుల; తోన్ = తోటి; చని = వెళ్ళి; యందు - అందున్ = అక్కడ; సమగ్రవైభవాచరిత - సమగ్ర = సంపూర్ణమైన; వైభవా = వేడుకలు; ఆచరిత = చేయబడుతున్నట్టి; వివాహయుక్త - వివాహ = పెళ్ళితోటి; యుక్త = కూడిన;

**దివసంబులు** - దివసంబులున్ = రోజులను; **వేడుకఁబుచ్చి** - వేడుకన్ = వినోదములతో; పుచ్చి = గడిపి; **యంతటన్** - అంతటన్ = అటుపిమ్మట.

10.2-289-క.| **ఒకనాఁడు** - ఒక = ఒకానొక; నాడు = దినమున; **యదుకుమారకులకలంక** - యదు = యాదవ వంశమున; కుమారకులు = పుట్టినవారు; అకలంక = కలంకములేని; సమగ్ర = పరిపూర్ణమైన; **వైభవాటోప** - వైభవ = వైభవముల యొక్క ; ఆటోప = సందడి యందు; **మహోత్సుకులై** - మహా = మిక్కిలి; ఉత్సుకులు = ఉత్సాహముతోలగ్నమై; **యుండఁగఁజూపోపక** - ఉండగన్ = ఉండగా; చూపు = చూసి; ఓపక = సహింపక; **యెకసెక్కెముననవనిపాలురు** - ఎకసెక్కెమునన్ = పరుహాసముతో; అవనిపాలురు = రాజులు (కొందరు); వరుసన్ = క్రమముగా.

10.2-290-ఉ.| **ఎచ్చరికంగళింగధరణీశుఁడు** - ఎచ్చరికన్ = జాగ్రత్తతో; కళింగ = కళింగదేశపు; ధరణీశుడు = రాజు; రుక్మి = రుక్మి; **మొగంబు** - మొగంబున్ = వైపు; **సూచి** - చూచి = చూసి; నీ = నీ యొక్క; **యొచ్చెముఁదీర్చుకోనిదియ** - ఒచ్చెమున్ = భంగపాటును; తీర్చుకోన్ = బదులుతీర్చుకొనుటకు; ఇదియ = ఇదే; **యొప్పగు** - ఒప్పు = సరి; అగు = అయినది; **వేళ** - వేళన్ = సమయము; బలుండు = బలరాముడు; **జూదమందిచ్చగలండుగాని** - జూదము = ద్యూతకేళి; అందున్ = లో; ఇచ్చ = కోరిక; కలండు = ఉన్నవాడు; కాని = కాని; **పొలుపెక్కిన** - పొలుపు = స్థిర; ఎక్కిన = పడిన; **నేర్పరిగాఁడుగాన** - నేర్పరి = సమర్థుడు; కాడు = కాడు; కాన = కాబట్టి; **నీకిచ్చునవశ్యమున్** - నీ = నీ; కున్ = కు; ఇచ్చున్ = కలుగజేయును; అవశ్యము = తప్పకుండా; **జయమునీఁగుము** - జయమున్ = జయమును; ఈగుము = పోగొట్టుకొనుము; **తొల్లిటఁబడ్డబన్నమున్** - తొల్లిటన్ = మునుపు; పడ్డ = అనుభవించిన; బన్నమున్ = అవమానమును.

10.2-291-క.| అని = అని; **పురికొల్పిన** - పురికొల్పినన్ = ప్రేరేపించగా; **రుక్మియుఁదన** - రుక్మియున్ = రుక్మి; తన = తన యొక్క; **చేటుదలంపలేక** - చేటున్ = నాశమును; తలంపలేక = తెలుసుకొనలేక; **తాలాంకునితోడను** - తాలంకుని = బలరాముని {తాలంకుడు - తాడిచెట్టు జండా కలవాడు, బలరాముడు}; తోడనున్ = తోటి; **జూదమాడఁదివిరెను** - జూదము = ద్యూతకేళి; ఆడన్ = ఆడుటకు; తివిరెన్ = సిద్ధపడెను; **వనజాసనుకృతముగడచు** - వనజాసను = బ్రహ్మ {వనజాసనుడు - వనజము (పద్మము) ఆసనుడు (ఆసనముగా కలవాడు) , బ్రహ్మ}; కృతమున్ = నిర్ణయమును; కడచు = మీరగల; **వారెవ్వరిలన్** - వారు = వారు; ఎవ్వరు = ఎవరున్నారు; ఇలన్ = భూమ్మీద.

10.2-292-వ.| **అంత** - అంతన్ = అప్పుడు.

10.2-293-క.| కోరి = కావాలని; **విదర్భుఁడు** - విదర్భుడు = రుక్మి {విదర్భుడు - విదర్భదేశము వాడు, రుక్మి}; కుటిల = కపటముగ; **విహారుండై** - విహారుండు = మెలగువాడు; ఐ = అయ్యి; **పిలిచె** - పిలిచెన్ = ఆహ్వానించెను; **జూదమాడ** - జూదము = జూదము; ఆడన్ = ఆడుటకు; **జితారిన్** - జిత = జయింపబడిన; అరిన్ = శత్రువులు కలవానిని; హారిన్ =

ముత్యాహారములు ధరించిన వానిని; **సన్నుతసూరిన్** - సన్నుత = స్తుంతించెడి; సూరిన్ = పండితులు కలవానిని; సీరిన్ = బలరాముని {సీరి - సీరము (నాగలి) ఆయుధముగా కలవాడు, బలరాముడు}; **రైవతసుతార్ద్ర** - రైవతసుత = రేవతీదేవి యొక్క; ఆర్ద్ర = మృదువుగా యైన; **చిత్తవిహారిన్** - చిత్త = మనసునందు; విహారిన్ = విహరించువానిని.

10.2-294-ఆ.| పూని = యత్నించి; **మనముగొంత** - మనమున్ = మనము; కొంత = కొద్ది; **ప్రొద్దువోకకు** - ప్రొద్దుపోక = కాలక్షేపము; కున్ = కు; రామ = బలరాముడ; **నెత్తమాడ** - నెత్తము = జూదము; ఆడన్ = ఆడుట; నీవు = నీవు; **నేర్తువనఁగ** - నేర్తువు = వచ్చినవాడవు; అనగన్ = అని; **విందుమిపుడుగొంత** - విందున్ = విన్నాను; ఇపుడు = ఇప్పుడు; కొంత = కొంత; వెల = పందెము; **యొడ్డి** - ఒడ్డి = పెట్టి; **యాడుదమనిన** - ఆడుదము = ఆడుదాము; అనినన్ = అనగా; **బలుఁడు** - బలుడు = బలరాముడు; లెస్స = మంచిది; **యని** - అని = అని; చెలంగె = చెలరేగెను.

10.2-295-క.| **మదిలోని** - మది = మనస్సు; లోని = లోని; చలము = పెట్టుదల; **డింపక** - డింపకన్ = తగ్గించకుండా; పది = పది (10); **యిరువది** - ఇరువది = ఇరవై (20); నూఱు = వంద (100); వేయి = వెయ్యి (1000); **పదివేలిదె** - పదివేలు = పదివేలు (10000); ఇదె = ఇదిగో; **పన్నిదమని** - పన్నిదము = పందెము; అని = అని; **యొడ్డుచునాడిరి** - ఒడ్డుచున్ = పందెములువేయుచు; ఆడిరి = ఆడిరి; **మదముననిద్దఱును** - మదమునన్ = మదించి; ఇద్దఱునున్ = ఇద్దరు (2); దురభిమానము = చెడ్డగర్వము యొక్క; పేర్మిన్ = అతిశయముచేత.

10.2-296-ఉ.| ఆడిన = ఆడినట్టి; **యాటలెల్లను** - ఆటలు = ఆటలు; ఎల్లనున్ = అన్నిటిని; **హలాయుధుఁడోడిన** - హలాయుధుడు = బలరాముడు; ఓడినన్ = ఓడిపోగా {హలాయుధుడు - నాగలి ఆయుధము ధరించినవాడు, బలరాముడు}; రుక్మి = రుక్మి; **గెల్చుడున్దోడి** - గెల్చుడున్ = గెలుచుటతో; తోడి = తోటి; **నృపాలకోటి** - నృపాల = రాజుల; కోటి = సమూహము; **పరితోషముఁజెందఁగళింగభూవిభుండోడె** - పరితోషము = సంతోషము; చెందన్ = పొందగా; కళింగ = కళింగదేశపు; భూవిభుండు = రాజు; ఓడెన్ = ఓడిపోయెను; **బలుండటంచుఁ బ్రహాసోక్తుల నెంతయు** - బలుండు = బలరాముడు; అటంచున్ = అనుచు; ప్రహాస = ఎగతాళి; ఉక్తులన్ = మాటలతో; ఎంతయున్ = మిక్కిలి; **రాముఁజుల్కఁగానాడెను** - రామున్ = బలరాముని; చుల్కగాన్ = చులకనగా, అలక్ష్యముగా; ఆడెను = పలికెను; **దంతపంక్తి** - దంత = నోటిలోనిపళ్ళు; పంక్తి = వరుస; వెలి = బయటపడునవి; **యై** - ఐ = అయ్యి; **కనుపట్టఁగఁజాల** - కనుపట్టగన్ = కనిపించునట్లుగా; చాల = ఎక్కువగా; నవ్వుచున్ = నవ్వుతు.

10.2-297-తే.| **బలుఁడు** - బలుడు = బలరాముడు; కోపించి = కోపగించుకొని; **యొక** - ఒక = ఒకానొక; లక్ష = లక్ష (1000000); పణము = పందెముగా; **సేసి** - చేసి = పెట్టి; **యాడి** - ఆడి = ఆడి; ప్రకటంబుగా = ప్రసిద్ధముగా; **జూదమపుడు** - జూదమున్ = జూదమును; అపుడు = అప్పుడు; **గెల్చె** - గెల్చెన్ = జయించెను; గెల్చినను = జయించినను; రుక్మి = రుక్మి; **యిది** - ఇది = దీనిని; **యేను** - ఏను = నేను; **గెల్చియుండ** - గెల్చియుండన్ = జయించగా; గెలుపు = జయమును; **నీదని** - నీది = నీది; అని = అని; **కికురింపనలవి** - కికురింపన్ = మోసపుచ్చగా; అలవి = వీలు; **యగునె** - అగునె = అవుతుందా.

10.2-298-క.| అనవుడు - అనవుడున్ = అనగా; హలధరుఁడచ్చటి - హలధరుడు = బలరాముడు {హలధరుడు - నాగలి ఆయుధము ధరించువాడు, బలరాముడు}; అచ్చటి = అక్కడి; జనపాలకసుతులఁజూచి - జనపాకసుతులన్ = రాకుమారులను; చూచి = చూసి; సత్యము - సత్యమున్ = నిజము; పలుకుండని - పలుకుండు = చెప్పండి; అని = అని; యడిగిన - అడిగినన్ = అడగగా; వారలు = వారు; రుక్మని = రుక్మికి; హితులై - హితులు = కావలసినవారు; ఐ = అయ్యి; పలుకరైరి - పలుకరు = ఏమిచెప్పనివారు; ఐరి = అయ్యారు; మొగమోటమునన్ - మొగమాటమునన్ = మొహమాటముచేత.

10.2-299-ఉ.| అప్పటి = ఎప్పటి; యట్ల - అట్ల = లాగానే; యొడ్డి - ఒడ్డి = పందెముకాసి; ముసలాయుధుఁడేపుననాడి - ముసలాయుధుడు = బలరాముడు {ముసలాయుధుడు - ముసలము (రోకలి) ఆయుధముగా కలవాడు , బలరాముడు}; ఏపునన్ = విజృంభణముతో; ఆడి = ఆడి; జూదముంజొప్పడ - జూదమున్ = ద్యూతకేళి యందు; చొప్పడన్ = తగినట్లుగా; గెల్చి = గెలిచి; యీ - ఈ = ఈ; గెలుపు = జయము; సూడగ - చూడగన్ = విచారించిచూసినను; నాదియొ = నాదో; వానిదో = అతనిదో; జనుల్ = జనములార; తప్పక = న్యాయముగ; చెప్పుఁడన్న - చెప్పుడు = చెప్పండి; అన్నన్ = అనగా; విదితధ్వనితోనశరీరవాణి - విదిత = స్పష్టమైన; ధ్వని = ధ్వని; తోన్ = తోటి; అశరీరవాణి = ఆకాశవాణి; తానిప్పటి - తాను = ఇతనే; ఇప్పటి = ఇప్పటి; యాట - ఆటన్ = ఆటను; రాముఁడె - రాముడె = రాముడే; జయించె - జయించెన్ = గెలిచెను; విదర్భుఁడె - విదర్భుడె = రుక్మి; యోడె - ఓడెన్ = ఓడిపోయెను; నావుడున్ = అనగా.

10.2-300-వ.| అనిన - అనినన్ = అనగా; విని = విని; సకలజనంబులునద్భుతానంద - సకల = ఎల్ల; జనంబులున్ = వారును; అద్భుత = ఆశ్చర్యమునందు; ఆనంద = ఆనందమునందు; నిమగ్నమానసులైరి - నిమగ్న = మునిగిన; మానసులు = మనస్సులు కలవారు; ఐరి = అయ్యారు; కుటిలస్వభావులయిన - కుటిల = కపట; స్వభావులు = స్వభావముకలవారు; అయిన = ఐన; భూవరులు - భూవరులున్ = రాజులు; రుక్మింగైకొల్పిననతండు - రుక్మిన్ = రుక్మిని; కైకొల్పినన్ = పక్షము వహించగా; అతండు = అతను; తన = అతని యొక్క; తొల్లింటి = మునుపటి; పరాభవముదలంచి - పరాభవమున్ = అవమానమును; తలచి = గుర్తుపెట్టుకొని; యెదిరిందన్నునెఱుంగక - ఎదిరిని = ఎదుటివాని శక్తిని; తన్నున్ = తన శక్తిని; ఎఱుంగక = తెలిసికొనలేక; బలాబల - బల = బలములు; అబల = బలహీనతలు; వివేకంబుసేయనేరక - వివేకంబున్ = విమర్శనములు; చేయనేరక = చేయలేక; విధివశానుగతుండై - విధివశ = దైవనిర్ణయమును; అనుగతుండు = అనుసరించువాడు; ఐ = అయ్యి; చలంబున - చలంబునన్ = పట్టుదలతో; బలునింగని - బలునిన్ = బలరాముని; కని = చూసి; యిప్పటి - ఇప్పటి = ఇప్పటి; యాటయు - ఆటయున్ = ఆటకూడ; నేన = నేనే; గెల్చియుండ - గెల్చి = జయించి; ఉండన్ = ఉండగా; వృథా = అనవసరపు; జల్పకల్పనుండవయి - జల్ప = పొసగనిమాటలు; కల్పనుండవు = కల్పించువాడవు; అయి = అయ్యి; గెల్చితినని - గెల్చితిని = జయించాను; అని = అని; పల్కెదవక్షవిద్యానైపుణ్యంబుగల - పల్కెదు = అంటున్నావు; అక్షవిద్యా = ద్యూతమాడువిద్యయందు; నైపుణ్యంబు = మిక్కిలినేర్పు; కల = కలిగిన; భూపకుమారులతోఁబసులకాపరులెత్తువత్తురే - భూపకుమారుల = రాకుమారుల; తోన్ =

తోటి; పసులకాపరులు = గొల్లలు; ఎత్తువత్తురే = సాటిరాగలరా, లేరు; యని - అని = అని; క్రొవ్వున - కొవ్వునన్ = మదముతో; నవ్వుచుంబలికిననప్పలుకులు - నవ్వుచున్ = నవ్వుతు; పలికినన్ = అనగా; ఆ = ఆ; పలుకులు = మాటలు; సెవులకు - చెవులు = చెవుల; కున్ = కు; ములుకుల = బాణిముకొనల; క్రియందాఃకినఁగోపోద్దీపిత - క్రియన్ = వలె; తాకినన్ = సోకగా; కోప = కోపముచేత; ఉద్దీపిత = ఉద్రేకించిన; మానసుండై - మానసుండు = మనస్సు కలవాడు; ఐ = అయ్యి; పెటపెటంబండ్లుగొఱకుచుంగన్నుల - పెటపెటన్ = పెటపెటమనుధ్వనికలుగ; పండ్లు = దంతములు; కొఱుకుచున్ = కొరుకుతు; కన్నులన్ = కళ్ళమ్మట; నిప్పులుప్పతిల్లంగినుకందోఃకత్రొక్కిన - నిప్పుల = నిప్పులు; ఉప్పతిల్లన్ = ఉబుకుచుండగా; కినుకన్ = కోపముతో; తోక = తోకను; త్రొక్కిన = కాలితోతొక్కబడిన; మహోరగంబునోజ - మహా = గొప్ప; ఉరగంబున్ = పాము; ఓజన్ = వలె; రోఁజుచు - రోజుచున్ = రొప్పుతు, బుసకొడుతు; దండతాడితంబయిన - దండ = కర్రతో; తాడితంబు = కొట్టబడినది; అయిన = ఐన; పుండరీకంబు = పెద్దపులి; లీల - లీలన్ = వలె; హుమ్మని - హుమ్మ = హుం; అని = అని; మ్రోయుచుఁబ్రచండ - మ్రోయుచున్ = గాండ్రించుచున్; ప్రచండ = మిక్కిలి భయంకరమైన; బాహుదండంబులు - బాహు = చేతులను; దండంబులున్ = కర్రలను; సాఁచి - చాచి = చాపి; పరిఘంబందుకొని - పరిఘంబున్ = లాఠీకర్రను, గుదియను; అందుకొని = తీసుకొని; పరిపంథి = శత్రువు; యైన - ఐన = అయిన; రుక్మినినతనికనుకూలంబయిన - రుక్మినిన్ = రుక్మిని; అతని = అతని; కిన్ = కి; అనుకూలంబు = అనుకూలురు; ఐన = అయిన; రాజలోకంబును - రాజ = రాజుల; లోకంబును = సమూహమును; బడలుపడనడిచెనయ్యవసరంబున - పడలుపడన్ = గట్టలుగాపడునట్లు; అడిచెన్ = కొట్టెను; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు;

10.2-301-క.। మును = మునుపు; దంతపంక్తి = పలువరుస; వెలిగాఁదను - వెలిగా = బయల్పడునట్లుగా; తనున్ = తనను; నవ్విన = పరిహాసముచేసిన; యక్కళింగుఁదలవట్టి - ఆ = ఆ; కళింగున్ = కళింగరాజును; తలన్ = శిఖను; పట్టి = పట్టుకొని; రయంబునఁబడఁదిగిచి - రయంబునన్ = వేగముగా; పడన్ = పడిపోవునట్లు; తిగిచి = లాగి; వదనమేపునఁబెడచే - వదనమున్ = ముఖమును; ఏపునన్ = ఊపున; పెడచేన్ = పెడగాతిప్పినచేతితో; వ్రేసి = కొట్టి; దంతములు - దంతములున్ = పండ్లు; వెస - వెసన్ = శీఘ్రముగ; డులిచెన్ = రాల్చెను.

10.2-302-క.। అంతంబోవక - అంతన్ = దానితో; పోవక = వదలిపెట్టకుండ; రుక్మిని - రుక్మినిన్ = రుక్మిని; దంతంబులు - దంతంబులున్ = పండ్లు; మున్ను = ముందుగా; డులిచి = రాలగొట్టి; తనువగలింపన్నంతకుపురికేగెను - తనువు = దేహము; అగలింపన్ = నొప్పించగా; అంతకపురికేగెను = చచ్చిపోయెను {అంతకపురికేగు - అంతక (యముని) పురి (నగరమునకు) ఏగు (వెళ్ళు) , మరణించు}; వాఁడెంతయు - వాడు = అతడు; ఎంతయున్ = మిక్కిలి; భయమంది - భయమున్ = భీతిని; అంది = పొంది; రాజులెల్లంగలఁగన్ - రాజులు = రాజులు; ఎల్లన్ = అందరు; కలగన్ = కలతచెందగా.

10.2-303-వ.। అట్లుచేసి - అట్లు = అలా; చేసి = చేసి; యయ్యాదవసింహంబసహ్యవిక్రమంబునంజెలంగెనంత - ఆ = ఆ ప్రసిద్ధుడైన; యాదవసింహంబు = బలరాముడు {యాదవసింహము - యదువంశమున సింహము వంటి వాడు, బలరాముడు}; అసహ్య = సహింపశక్యముకాని; విక్రమంబునన్ = పరాక్రమముతో; చెలగెన్ = చెలరేగెను; అంత = అప్పుడు.

10.2-304-క.। భూవర = రాజా; పద్మాక్షుఁడుదన - పద్మాక్షుడు = కృష్ణుడు; తన = తన యొక్క; బావ = బావ {బావ - భార్య యొక్క అన్న }; హతుండగుటగనియుఁబలుకక - హతుండు = మరణించినవాడు; అగుటన్ = అగుటను; కనియున్ = చూసినను; పలుకకన్ = ఏమి అనకుండ; యుండెన్ - ఉండెన్ = ఉండెను; భావమున = ఆలోచనలలో; రుక్మిణీ = రుక్మిణీదేవి; బలదేవులకేమనఁగనెగ్గుదేఱునొ - బలదేవులు = బలరాముడుల; కున్ = కు; ఏమి = ఏమి; అనగన్ = అనినచో; ఎగ్గుదేఱునొ = చెడ్డగాతోచునో; యనుచున్ - అనుచున్ = అనుకొనుచు.

10.2-305-వ.। అంతనా - అంతన్ = అంతట; ఆ = ఆ; విదర్భానగరంబు - విదర్భ = విదర్భుని (రుక్మి); నగరంబున్ = పట్టణము (కుండిన); నిర్గమించి = వెలువడి.

10.2-306-క.| పరమానురాగరస - పరమ = మిక్కిలి; అనురాగరస = ప్రేమరసముచేత; సంభరితాంతఃకరణులగుచుఁబాటించి - సంభరిత = పూర్తిగానిండిన; అంతఃకరణులు = మనస్సులు కలవారు; అగుచున్ = ఔతు; పాటించి = ఆదరించి; వధూవరులను - వధూ = కొత్తపెళ్ళికూతురు; వరులను = పెళ్ళికొడుకులను; రథమందిడి - రథము = రథము; అందున్ = మీద; ఇడి = ఉంచి; హలధర = బలరాముడు; హరి = కృష్ణుడు; రుక్మిణులఁగొల్చి - రుక్మిణులన్ = రుక్మిణీదేవి లను; కొల్చి = సేవించుచు; తగ - తగన్ = ఒప్పునట్లు; యదువీరుల్ - యదు = యాదవ; వీరుల్ = భటులు.

10.2-307-ఉ.| మంగళతూర్య - మంగళ = శుభసూచకమైన; తూర్య = వాద్యముల; ఘోషములమందగతింజెలఁగంగ - ఘోషములు = ధ్వనులు; అమందగతిన్ = బిగ్గరగా; చెలగంగన్ = చెలరేగుతుండగా; మత్త = మదించిన; మాతంగ = ఏనుగుల; తురంగ = గుర్రముల; సద్భట = సైనికుల; కదంబముతోఁజని - కదంబము = సముదాయము; తోన్ = తోటి; చని = వెళ్ళి; కాంచిరంత - కాంచిరి = చూసిరి; అంతన్ = అంతట; నారంగ = నారదబ్బ, నారింజ; లవంగ = లవంగము; లుంగ = మాదీఫలములు అందు; విచరన్మదభృంగ - విచరిత్ = కలియతిరుగుతున్న; మద = మదించిన; భృంగ = తుమ్మెదల యొక్క; సురంగనాద - సురంగ = మనోజ్ఞమైన; నాద = ధ్వనులుతో; సత్సంగ - సత్ = మంచిగా; సంగన్ = కూడినదానిని; తరంగిణీకలిత - తరంగిణీ = సెలయేళ్ళ యందు; కలితన్ = కూడుకొన్నదానిని; సంతతనిర్మలనా - సంతత = ఎడతెగని; నిర్మలన్ = స్వచ్ఛతగలదానిని; ఆ = ఆ యొక్క; కుశస్థలిన్ = కుశస్థలి అను ప్రదేశమును.

10.2-308-వ.| ఇట్లు = ఈ విధముగ; పురోపవనోపకంఠంబునకుంజని - పుర = పట్టణపు; ఉపవన = ఉద్యానవనము యొక్క; ఉపకంఠంబున్ = దాపున; కున్ = కు; చని = వెళ్ళి.

10.2-309-క.| అందు - అందున్ = దానిలో; వసించిరి = ఉన్నారు; నందిత = కొనియాడబడిన; చందన = మంచిగంధము చెట్లు; మందార = మందార చెట్లు; కుంద = మొల్ల మొక్కలు; చంద్ర = కర్పూరపు చెట్లు; లసన్మాకందముల - లసత్ = ప్రకాశించుచున్న; మాకందముల = తియ్యమామిడిచెట్లుయొక్క; నీడ - నీడన్ = నీడలో; హృదయానందము - హృదయ

= మనస్సునకు; ఆనందము = ఆనందము; సంధిల్ల - సంధిల్లన్ = కలుగగా; నందనందనముఖ్యుల్ - నందనందన = కృష్ణుడు; ముఖ్యుల్ = మొదలగువారు.

10.2-310-వ.| తదనంతరంబ = అటు పిమ్మట; పురప్రవేశంబు - పుర = నగరమును; ప్రవేశంబున్ = లోనికి వెళ్ళుట; సేసిరని - చేసిరి = చేసిరి; అని = అని; చెప్పి = చెప్పి; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు అను; యోగీంద్రుడు = మహర్షి; పరీక్షిన్నరేంద్రునకిట్లనియె - పరీక్షిత్ = పరీక్షిత్తు; నరేంద్రున్ = మహారాజు; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-311-తే.| అనఘ = పుణ్యుడా; బలినందనులు - బలి = బలిచక్రవర్తి; నందనులు = కొడుకులు; నూర్వురందులోన నగ్రజాతుండు - నూర్వురు = వందమంది (100); అందున్ = వారి; లోనన్ = లో; అగ్రజాతుడు = పెద్దవాడు, మొదట పుట్టిన వాడు; బాణుఁడత్యుగ్రమూర్తి - బాణుడు = బాణుడు; అతి = మిక్కిలి; ఉగ్ర = భీకరమైన; మూర్తి = ఆకృతి కలవాడు; చిర = అధికమైన; యశోహారి = కీర్తిచేతమనోహరుడు; విహితపూజితపురారి - విహిత = పద్ధతిగా; పూజిత = పూజింపబడిన; పురారి = శివుడు కలవాడు {పురారి - త్రిపురములకు శత్రువు, శివుడు}; యహిత - అహిత = శత్రువులు అను ; తిమిరోష్ణకరుఁడు - తిమిర = చీకట్లకు; ఉష్ణకరుడు = సూర్యుడు {ఉష్ణకరుడు - వేడిమి (ఎండ)ను కలిగించెడి వాడు, సూర్యుడు}; సహస్రకరుఁడు - సహస్ర = వెయ్యి (1000); కరుడు = చేతులు కలవాడు.

10.2-312-క.| బాణుఁడు - బాణుడు = బాణుడు; విక్రమజితగీర్వాణుఁడు - విక్రమ = పరాక్రమముతో; జిత = జయింపబడిన; గీర్వాణుడు = దేవతలు కలవాడు; సని - చని = వెళ్ళి; కాంచె - కాంచెన్ = దర్శించెను; భక్తివశుఁడై - భక్తి = భక్తికి; వశుడు = వశమగువాడు; ఐన = అయిన; సగణ = గణములతోనున్న; స్థాణున్ = శివుని {స్థాణుడు - ప్రళయకాలముననను స్థిరముగ ఉండువాడు, శివుడు}; నిర్దళితాసమబాణుందాండవధురీణు - నిర్దళితాసమబాణున్ = శివుని {నిర్దళితాసమబాణున్ - చంపబడిన మన్మథుడు కలవాడు}; తాండవధురీణున్ = శివుని {తాండవధురీణుడు - తాండవము అను నృత్యమున మిక్కిలి నేర్పరి, శివుడు}; భక్తత్రాణున్ - భక్త = భక్తులను; త్రాణున్ = తరింపజేయువానిని.

10.2-313-క.| కని = దర్శించి; యనురాగ - అనురాగ = అనురక్తి వలని; వికాసముదన - వికాసము = వికసించుట; తన = తన యొక్క; మనమునఁగడలుకొనఁగ - మనమునన్ = మనసునందు; కడలుకొనగన్ = అతిశయింపగా; ధరఁజాఁగిలి - ధరన్ = భూమిపై; చాగిలి = సాగిలబడి; వందనమాచరించి - వందనము = నమస్కారము; ఆచరించి = చేసి; మోదముదనరఁగఁదాండవము - మోదము = సంతోషము; తనరగన్ = అతిశయింపగా; తాండవము = తాండవనాట్యము; సలుపు = చేయుచున్న; తఱినయ్యభవున్ - తఱిన్ = సమయమునందు; ఆ = ఆ; అభవున్ = శివుని.

10.2-314-ఉ.| సంచిత = కలిపి ఉంచిన; భూరిబాహుబలసంపద - భూరి = అనేకమైన; బాహు = భుజముల; బల = బలము యొక్క; సంపదన్ = కలిమి అందలి; పెంపుననారజంబు - పెంపునన్ = అధిక్యముచేతన్; ఆరజంబున్ = ఝుంజ

అను వాద్యమును; వాయించి = వాయించి; **యనేకభంగులనుమేశుఁద్రిలోకశరణ్యునాత్మ** - అనేక = పెక్కు; భంగులన్ = విధములుగా; ఉమేశున్ = శివుని; త్రిలోకశరణ్యున్ = శివుని; ఆత్మన్ = మనసులో; **మెచ్చించి** - మెప్పించి = మెచ్చుకొనునట్లుచేసి; **ప్రమోదియై** - ప్రమోది = మిక్కిలి సంతోషించినవాడు; ఐ = అయ్యి; **నిజవశీకృత** - నిజ = తనకు; వశీకృత = వశముగాచేయబడిన; **నిశ్చలితాంతరంగుఁగావించి** - నిశ్చలిత = చలింపని; అంతరంగున్ = మనస్సు కలవానిగా; కావించి = చేసి; **తదాననాంబురుహ** - తత్ = అతని (శివుని) ; ఆనన = మోము అనెడి; అంబురుహ = పద్మమును; **వీక్షణుఁడై** - వీక్షణుడు = చూచువాడు; ఐ = అయ్యి; **తగ** - తగన్ = తగినట్లు; మ్రొక్కి = నమస్కరించి; **యిట్లనున్** - ఇట్లు = ఈ విధముగ; అనున్ = పలికెను.

10.2-315-ఉ.| శంకర = శివుడు {శంకరుడు - శుభమును చేయువాడు, శివుడు}; భక్తమానసవశంకర = శివుడు {భక్తమానసవశంకరుడు - భక్తుల మనసులను వశపరచుకొనువాడు, శివుడు}; దుష్టమదాసురేంద్రనాశంకర = శివుడు {దుష్టమదాసురేంద్రనాశంకరుడు - దుర్మార్గులైన రాక్షసరాజులను నాశనము చేయువాడు , శివుడు}; పాండునీలరుచిశంకరవర్ణనిజాంగ = శివుడు {పాండునీలరుచిశంకరవర్ణనిజాంగుడు - పాండు (తెలుపు) నీల (నలుపు) రుచి (కాంతులచే) శంకర (శుభము కలుగజేయుచున్న) వర్ణ (రంగులు కల) నిజ (తన) అంగ (దేహము కలవాడు) , శివుడు}; భోగిరాట్కంకణ = శివుడు {భోగిరాట్కంకణుడు - భోగిరాట్ (సర్పరాజు , వాసుకి) కంకణముగా కలవాడు , శివుడు}; పార్వతీహృదయకైరవకైరవమిత్ర = శివుడు {పార్వతీహృదయకైరవకైరవమిత్రుడు - పార్వతి మనస్సు అను కైరవ (తెల్ల కలువకు) కైరవమిత్రుడు (చంద్రుడు వంటి వాడు) , శివుడు}; యోగిహృత్పంకజపంకజాప్త = శివుడు {యోగిహృత్పంకజపంకజాప్తుడు - యోగుల హృదయములను పంకజ (పద్మముల)కు పంకజాప్తుడు (సూర్యుని వంటి వాడు), శివుడు}; నిజతాండవఖేలన = శివుడు {నిజతాండవఖేలనుడు - నిజ (స్వకీయమైన) తాండవమను నాట్యమును ఖేలన (ఆడు వాడు) , శివుడు}; భక్తపాలనా = శివుడు {భక్తపాలనుడు - భక్తులను పాలించువాడు, శివుడు}.

10.2-316-వ.| అని = అని; వినుతించి = స్తుతించి.

10.2-317-ఉ.| దేవ = శివా; మదీయ = నా యొక్క; వాంఛితము = కోరికను; **తేటపడన్నిటు** - తేటపడన్ = విశదమగునట్లు; ఇటు = ఈ విధముగ; విన్నవించెదన్ = మనవిచేసికొనెదను; **నీవునునద్రినందనయు** - నీవునున్ = నీవు; అద్రినందనయున్ = పార్వతీదేవి {అద్రినయన - అద్రి (హిమవంతుడు అను పర్వత రాజు) నందన (కూతురు) , పార్వతి}; **నెమ్మిని** - నెమ్మినిన్ = ప్రీతితో; నా = నా యొక్క; **పురికోటవాకిటంగావలియుండి** - పురి = పట్టణములోని; కోటవాకిటన్ = కోటగుమ్మంవద్ద; కావలి = కాపలాకాస్తూ; ఉండి = ఉండి; **నన్నుఁగృపఁగావుము** - నన్నున్ = నన్ను; కృపన్ = దయతో; కావుము = కాపాడుము; **భక్తఫలప్రదాత** - భక్త = భక్తుల; ఫల = కోరిన ఫలితములను; ప్రదాత = ఇచ్చువాడ; **యో** - ఓ = ఓ; భావభవారి = శివా {భావభవారి - భావభవుని (మన్మథుని) అరి (శత్రువు) , శివుడు}; నీ = నీ యొక్క; **చరణపద్మములెప్పుడునాశ్రయించెదన్** - చరణ = పాదములు అను ; పద్మములు = పద్మములను; ఎప్పుడున్ = ఎప్పుడు; ఆశ్రయించెదన్ = ఆశ్రయిస్తాను.

10.2-318-వ.| అని = అని; యభ్యర్థించినంబ్రసన్నుండై - అభ్యర్థించినన్ = కోరగా; ప్రసన్నుండు = అనుగ్రహము కలవాడు; ఐ = అయ్యి; భక్తవత్సలుండగు - భక్త = భక్తుల; వత్సలుండు = వాత్సల్యము కలవాడు; పురాంతకుండు = శివుడు {పురాంతకుడు - పురములను నాశముచేసిన వాడు, శివుడు}; గౌరీ = పార్వతీదేవితో {గౌరి - గౌరవర్ణము కలామె, పార్వతి}; సమేతుండై - సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; తారకాంతక = కుమారస్వామి; గజాననాది - గజానన = వినాయకుడు; ఆది = మున్నగువారు; భూతగణంబులతోడ - భూత = ప్రమథుల; గణంబుల్ = సమూహము; తోడన్ = తోటి; బాణ = బాణుని; నివాసంబగు - నివాసంబు = ఉండుప్రదేశము; అగు = ఐన; శోణపురంబు - శోణపురంబున్ = శోణపురమును {శోణపురము - బాణుని పట్టణము}; వాకిటంగాఁపుండెఁబదంపడి - వాకిటన్ = కోటగుమ్మంవద్ద; కాపుండెన్ = కాపలాఉండెను; పదంపడి = అటుపిమ్మట; యొక్కనాఁడబ్బలినందనుండు - ఒక్క = ఒకానొక; నాడు = రోజు; ఆ = ఆ; బలినందనుండు = బాణాసురుని {బలినందనుడు - బలిచక్రవర్తి యొక్క కొడుకు, బాణుడు}.

10.2-319-తే.| దర్పమునఁబొంగి - దర్పమునన్ = మదముచేత; పొంగి = విజృంభించి; రుచిరమార్తాండదీప్త - రుచిర = ప్రకాశించుచున్న; మార్తాండ = సూర్యుని యొక్క; దీప్త = వెలుగునట్టి; మండలముతోడ - మండలము = బింబము; తోడన్ = తోటి; మార్పడు = మారురూపమైనవాడు; మహితశోణమణికిరీటము - మహిత = గొప్ప; శోణమణి = కెంపుల; కిరీటము = కిరీటము; త్రిపురసంహరుని = శివుని {త్రిపురసంహారుడు - త్రిపురాసురుల సంహరించిన వాడు, శివుడు}; పాదవనజములు - పాద = పాదములు అను; వనజములున్ = పద్మములు {వనజము - వన (నీట) జము (పుట్టినది), పద్మము}; సోఁక - సోకన్ = తాకునట్లుగా; మ్రొక్కి = నమస్కరించి; యిట్లని - ఇట్లు = ఈ విధముగ; అని = అని; నుతించె - నుతించెన్ = స్తోత్రము చేసెను.

10.2-320-సీ.| దేవ = శివా; జగన్నాథ - జగత్ = సర్వలోకములకు; నాథ = ప్రభువైనవాడ; దేవేంద్రవందిత - దేవేంద్ర = దేవేంద్రునిచో; వందిత = స్తుతింపబడువాడ; వితతచారిత్ర - వితత = గొప్ప; చారిత్ర = చరిత్ర కలవాడ; సంతతపవిత్ర - సంతత = సదా; పవిత్ర = పవిత్రమైన వాడా; హాలాహలాహార - హాలాహల = హాలాహలము అను విషమును; ఆహార = తినువాడ; యహిరాజకేయూర - అహిరాజ = సర్పరాజు; కేయూర = భుజకీర్తిలు కల వాడ; బాలేందుభూష - బాలేందు = బాలచంద్రుడు; భూష = ఆభరణముగా కలవాడ; సద్భక్తపోష - సత్ = మంచి; భక్త = భక్తులను; పోష = కాపాడువాడ; సర్వలోకాతీత - సర్వ = ఎల్ల; లోక = లోకములకు; అతీత = అతీతమైన వాడా; సద్గుణసంఘాత - సద్గుణ = సుగుణముల; సంఘాత = సమూహము కలవాడా; పార్వతీహృదయేశ - పార్వతీ = పార్వతీ దేవి యొక్క; హృదయ = హృదయమునకు; ఈశ = ప్రభువైనవాడ; భవవినాశ - భవ = సంసారబంధములు; వినాశ = తొలగించువాడ; రజతాచలస్థాన - రజతాచల = వెండికొండ, కైలాసపర్వతం; స్థాన = నివసించువాడ; గజచర్మపరిధాన - గజ = ఏనుగు; చర్మ = చర్మమును; పరిధాన = కట్టుకొనువాడ; సురవైరివిధ్వస్త - సురవైరి = రాక్షసులను {సురవైరి - దేవతల శత్రువు, రాక్షసుడు}; విధ్వస్త = సంహరించువాడ; శూలహస్త - శూల = త్రిశూలమును; హస్త = చేతపట్టుకొనువాడ.

10.2-320.1-తే.| **లోకనాయక** - లోక = లోకములకు; నాయక = ప్రభువా; **సద్భక్తలోకవరద** - సత్ = మంచి; భక్త = భక్తులు; లోక = అందరికి; వరద = వరములిచ్చువాడ; **సురుచిరాకార** - సు = మంచి; రుచిర = ప్రకాశించు; ఆకార = స్వరూపము కల వాడ; **మునిజనస్తుతవిహార** - ముని = ఋషులైన; జన = వారి; స్తుత = స్తోత్రములందు; విహార = విహరించువాడ; **భక్తజనమందిరాంగణపారిజాత** - భక్త = భక్తులు; జన = అందరికి; మందిర = ఇంటి; అంగణ = ముంగిళ్ళ యందలి; పారిజాత = కల్పవృక్షము వంటి వాడ ; **నిన్నునెవ్వఁడు** - నిన్నున్ = నిన్ను; ఎవ్వడు = ఎవరు మాత్రము; **నుతిసేయ** - నుతి = స్తోత్రము; చేయన్ = చేయుటను; **నేర్చునభవ** - నేర్చును = శక్తికలవాడు; అభవ = శివా {అభవ - పుట్టుక లేని వాడు, శివుడు}.

10.2-321-వ.| అని = అని; స్తుతియించి = కీర్తించి.

10.2-322-మ.| **అనిలో** - అని = యుద్ధము; లోన్ = అందు; **నన్నునెదిర్చి** - నన్నున్ = నన్ను; ఎదిర్చి = ఎదిరించి; **బాహుబలశౌర్యస్ఫూర్తిఁబోరాడఁజాలిన** - బాహుబల = భుజబలము; శౌర్య = పరాక్రమము; స్ఫూర్తిన్ = ప్రకాశముతో; పోరాడన్ = యుద్ధముచేయుటకు; చాలిన = శక్తికలిగిన; **వీరుండొకఁడైనబందెమునకున్** - వీరుడు = పరాక్రమవంతుడు; ఒకడు = ఒక్కడు; ఐనన్ = అయినప్పటికి; పందెమున్ = పందెమున; కున్ = కైనను; **లేఁడయ్యె** - లేడు = లేనివాడు; అయ్యెన్ = అయ్యెను; **భూమండలిన్ననయంబున్** - భూమండలిన్ = మొత్తంభూలోకమంతట; అనయంబున్ = మిక్కిలి; **భవదగ్రదత్తకరసాహస్రంబు** - భవత్ = నీ చేత; అగ్ర = ముఖ్యముగా; దత్త = ఇయ్యబడిన; కర = చేతులు; సహస్రంబున్ = వేయింటి యొక్క; కండూతి = దురద, తీట; **వాయునుపాయంబునులేద** - పాయు = తొలగునట్టి; ఉపాయంబున్ = ఉపాయము; లేద = లేకపోయెను; **యీ** - ఈ = ఈ; **భరమునెట్లోర్తున్నుమానాయకా** - భరమున్ = బరువును; నేన్ = నేను; ఎట్లు = ఏ విధముగ; ఓర్తున్ = తట్టుకొనగలను; ఉమానాయకా = శివా {ఉమానాయకుడు - ఉమ (పార్వతీదేవి) యొక్క నాయకుడు (భర్త), శివుడు}.

10.2-323-సీ.| హుంకార = హుమ్మనిబలంగావేయుట; **కంకణక్రేంకార** - కంకణ = చేతికడియాల; క్రేంకార = క్రేమ్మను శబ్దము; **శింజినీ** - శింజనీ = వింటితాటి; టంకార = టమ్మను శబ్దముల; **నిర్ఘోషసంకులంబు** - నిర్ఘోష = ధ్వనుల; సంకులంబు = కోలాహలము; చండ = భయంకరములైన; దోర్దండ = కర్రల్లాంటి చేతులందు; **భాస్వన్మండలాగ్ర** - భాస్వత్ = ప్రకాశించుచున్న ; మండలాగ్ర = కత్తుల యొక్క; ప్రకాండ = సమూహముల చేత; ఖండిత = నరకబడిన; **రాజమండలంబు** - రాజ = రాజుల; మండలంబు = సమూహముల చేత; **శూలాహతక్షతోద్వేల** - శూల = శూలాయుధములచే; ఆహత = కొట్టబడుటచేత; క్షత = గాయములనుండి; ఉద్వేల = కారుతున్న; కీలాల = నెత్తురును; కల్లోల = యుద్ధ; **కేళీసమాలోకనంబు** - కేళీ = క్రీడ యందు; సమాలోకనంబు = చూచుట; **శుంభదున్మద** - శుంభత్ = మిక్కిలి; ఉన్మద = మదము కల; కుంభి = ఏనుగుల; **కుంభస్థలధ్వంస** - కుంభస్థల = కుంభస్థలములను; ధ్వంస = భేదించుటచేత; సంభూత = పుట్టిన; **శౌర్యవిజృంభణంబు** - శౌర్య = శూరత్వము యొక్క; విజృంభణంబు = రేగుట, ఉప్పొంగుట.

10.2-323.1-తే.| **గలుగునుద్దామభీమసంగ్రామ** - కలుగు = కలిగినట్టి; ఉద్దామ = గంభీరమైన; భీమ = భయంకరమైన; సంగ్రామ = యుద్ధ; కేళి = క్రీడను; ఘన = గొప్ప; **పరాక్రమ** - పరా = శత్రువులను; ఆక్రమ = ఆక్రమించుట; **విక్రమక్రమముగాఁగ** - విక్రమ = శూరత్వము యొక్క ; క్రమము = వరుసగా; కాగన్ = కలుగునట్లు; **జరపలేనట్టి** - జరపలేని = చేయలేని; అట్టి = అటువంటి; **కరములు** - కరములున్ = చేతులు; కరము = మిక్కిలి; దుఃఖ = దుఃఖమును; **కరములగుఁగాక** - కరములు = కలుగించునవి; కాక = కాకుండా; **సంతోషకరములగునె** - సంతోష = సంతోషమును; కరములు = కలుగించునవి; అగునె = అవుతాయా, కావు.

10.2-324-ఉ.| కాన = కనుక; మదీయ = నా యొక్క; **చండభుజగర్వ** - చండ = భయమకరమైన; భుజగర్వ = బాహుబలము; పరాక్రమ = వీరత్వముల యొక్క; కేళికిన్ = విలాసములకు; **సముండీ** - సముండు = సమానుడు; ఈ = ఈ; **నిఖిలావనింగలఁడె** - నిఖిల = ఎల్ల; అవనిన్ = భూలోకమునందు; కలడె = ఉన్నాడా; **యిందుకళాధర** - ఇందుకళాధర = శివా {ఇందుకళాధర - ఇందుకళ (చంద్రవంక) ధరించిన వాడు , శివుడు}; **నీవుదక్కఁగానా** - నీవున్ = నీవు; తక్కగాన్ = తప్పించి; ఆ = ఆ; నిటలాంబకుండు = శివుడు {నిటలాంబకుడు - నిటల (నుదుట) అంబకుడు (కన్ను కలవాడు), శివుడు}; **దనుజాధిపు** - దనుజాధిపున్ = బాణాసురుని; **మాటకుఁజాల** - మాట = మాటలు; కున్ = కు; రోసి = అసహ్యించుకొని; **లోనూనిన** - లోన్ = మనసులో; ఊనిన = నాటుకొనగా; **రోషవార్ధిగడలొత్తఁగనిట్లని** - రోష = కోపము అను ; వార్ధి = సముద్రము; కడలు = గట్లు; ఒత్తుకొనగన్ = ఒరుసుకొనిగ (ఉప్పొంగగా); **పల్కె** - పల్కెన్ = చెప్పెను; **భూవరా** - భూవరా = రాజా.

10.2-325-క.| విను = వినుము; **మూఢహృదయ** - మూఢ = తెలివితక్కువ; హృదయ = మనసు కలవాడ; నీ = నీ యొక్క; **కేతనమెప్పుడకారణంబ** - కేతనము = జండాకర్ర; ఎప్పుడున్ = ఎప్పుడైతే; అకారణంబు = కారణములేకుండ; **ధారుణిపైఁగూలునునపుడ** - ధారుణి = భూమి; పైన్ = మీద; కూలునున్ = పడిపోవునో; అప్పుడ = అప్పుడే; నీ = నీ యొక్క; **భుజావలిదునియఁగ** - భుజ = బాహువుల; ఆవలి = వరుసలు; తునియగన్ = తెగగొట్టగ; నా = నాతో; **యంతవానితోననిగల్గున్** - అంత = సమానుడైన; వాని = వాడి; తోన్ = తోటి; అని = యుద్ధము; కల్గున్ = సంభవించును.

10.2-326-వ.| అని = అని; **పలికిననట్లు** - పలికినన్ = చెప్పగా; అట్లు = ఆ విధముగ; **సంప్రాప్తమనోరథుండై** - సంప్రాప్త = లభించిన; మనోరథుండు = కోరిక కలవాడు; ఐ = అయ్యి; **నిజభుజవినాశకార్యధురీణుండగు** - నిజ = తన; భుజ = చేతులు; నాశ = నశించెడి; కార్య = పనిని; ధురీణుండు = పూనిన వాడు; అగు = ఐన; బాణుండు = బాణాసురుడు; **సంతుష్టాంతరంగుండగుచు** - సంతుష్ట = తృప్తిచెందిన; అంతరంగుడు = మనసుకలవాడు; అగుచున్ = ఔతు; **నిజనివాసంబునకుంజని** - నిజ = తన; నివాసంబు = గృహమున; కున్ = కు; చని = వెళ్ళి; తన = తన యొక్క; ప్రాణవల్లభల = భార్యల; **యుల్లంబులు** - ఉల్లంబులున్ = మనసులు; **పల్లవింపఁజేయుచు** - పల్లవింప = చిగురింప; చేయుచున్ = చేయుచు; **నిజధ్వజనిపాతంబు** - నిజ = తన; ధ్వజ = జండాకర్ర; నిపాతంబున్ = పడిపోవుటను; **నిరీక్షించుచుండె** - నిరీక్షించుచుండెన్ = ఎదురుచూచుచుండెను; తదనంతరంబ = అటుపిమ్మట.

10.2-327-సీ.| ఆ = ఆ; దానవేశ్వరుననుఁగుఁగుమారి - దానవేశ్వరున్ = బాణాసురుని; అనుగున్ = ప్రియమైన; కుమారి = పుత్రిక; యుషాకన్య - ఉష = ఉష అను ; కన్య = బాల; విమలసౌజన్యధన్య - విమల = నిర్మలమైన; సౌజన్య = మంచితనముతో; ధన్య = కృతార్థురాలు; రూపవిభ్రమకళారుచిరకోమలదేహ - రూప = చక్కటి రూపము ; విభ్రమ = విలాసములు; కళా = విద్యలు; రుచిర = మనోజ్ఞమైన; కోమల = మృదువైన; దేహ = శరీరముకలామె; యతనునాఱవబాణమనఁగఁబరఁగు - అతను = మన్మథుని {అతను - ముక్కంటి చూపుకి భస్మమగుటచే తనువు లేని వాడు, మన్మథుడు}; ఆఱవ = ఆరవ (6); బాణము = బాణము; అనగన్ = అనగా; పరగు = ప్రసిద్ధమగు; సుందరీరత్నంబునిందునిభానన - సుందరీ = అందగత్తెలలో; రత్నంబు = శ్రేష్ఠురాలు; ఇందు = చంద్రుని; నిభ = వంటి; ఆనన = ముఖము కలామె; యలినీలవేణి - అలి = తుమ్మెదల వంటి; నీల = నల్లని; వేణి = జడ కలామె; పద్మాయతాక్షి - పద్మా = పద్మముల వలె; ఆయత = విశాలమైన; అక్షి = కన్నులు కలామె; యొకనాఁడు - ఒక = ఒకానొక; నాడు = రోజు; రుచిరసౌధోపరివేదికాస్థలమున - రుచిర = ప్రకాశిస్తున్న; సౌధ = మేడ; ఉపరి = మీది భాగము; వేదికాస్థలమున = తిన్నెమీద, డాబా; మృదుశయ్యనెలమిఁగూర్కి - మృదు = మెత్తని; శయ్యన్ = పాన్పుమీద; ఎలమిన్ = సుఖముగా; కూర్కి = నిద్రించి.

10.2-327.1-తే.| మున్నుదన - మున్ను = ఇంతకు ముందు; తన = తన యొక్క; చెవులనెన్నఁడు - చెవులన్ = చెవులతో; ఎన్నడున్ = ఎప్పుడు; విన్న = వినినట్టి; యతఁడుఁగన్నులారంగఁదాఁబొడగన్న - అతడు = వాడు; కన్నులు = కళ్ళు; ఆరంగన్ = నిండుగా; పొడగన్న = కనుగొన్న; యతఁడుఁగాని - అతడు = వాడు; కాని = కానట్టి; యసమాన - అసమాన = సాటిలేని; రూపరేఖావిలాస - రూప = చక్కటి రూపము ; రేఖా = ఆకృతి; విలాస = విలాసములతో; కలితుననిరుద్ధు - కలితున్ = కూడినవానిని; అనిరుద్ధున్ = అనిరుద్ధుడుని; నర్మిలిఁగవిసినటులు - నర్మిలిన్ = ప్రీతితో; కవిసినటులు = కలిసినట్లు.

10.2-328-చ.| కలగని - కల = స్వప్నము; కని = చూసి; యంత - అంతన్ = అంతట; మేలుకని = నిద్రలేచి; కన్నుల - కన్నులన్ = కళ్ళమ్మట; బాష్పకణంబులొల్కఁగాఁగలవలెఁగాక - బాష్ప = కన్నీటి; కణంబులు = బిందువులు; ఒల్కగా = కారగా; కల = స్వప్నము; వలె = వలె; కాక = కాకుండా; నిశ్చయముగాఁగమనీయ - నిశ్చయముగాన్ = యదార్థముగా; కమనీయ = చూడచక్కని; విలాస = ఒయ్యారము; విభ్రమా = అద్బుతాలంకారములు; కలిత = కలిగినట్టి; తదీయరూపము - తదీయ = అతని; రూపమున్ = స్వరూపమును; ముఖంబున - ముఖంబున్ = తన ఎదుట ; ప్రేలిన = పేలాడిన; యట్లదోఁచినంగళవళమందుచున్ - అట్ల = విధముగా; తోచినన్ = కనబడగా; కళవళమున్ = కలవరపాటు; అందుచున్ = పొందుతు; బిగియఁగౌఁగిటిచే - బిగియన్ = గాఢముగా; కౌగిటన్ = ఆలింగనము; చేన్ = చేత; బయలప్పళించుచున్ - బయలు = శూన్యమును; అప్పళించుచున్ = చేతులతో పట్టుకొనుచు.

10.2-329-వ.| మఱియును - మఱియున్ = ఇంకను.

10.2-330-చ.| **సరసమృదూక్తులుంగుసుమసాయకకేళియు** - సరస = సరసమైన; మృదు = మెత్తని; ఉక్తులున్ = మాటలు; కుసుమసాయకు కేళియు = మన్మథక్రీడ; **శాటికాకచాకరషణముల్** - శాటికా = పైట కొంగు ; కచా = శిరోజములను; ఆకరషణముల్ = లాగుట; **నఖక్రియలుఁగమ్రకపోల** - నఖక్రియలున్ = నఖక్షతములు; కమ్ర = ఇంపైన; కపోల = చెక్కిళ్ళు; లలాట = నొసలు; మేఖలా = మొలతాడు; కర = చేతులు; కుచ = స్థనములు; **బాహుమూలములుఁగైకొని** - బాహుమూలములున్ = చంకలు; కైకొని = చేతితో ఒత్తి; **యుండుటలాదిగాఁదలోదరి** - ఉండుటలు = ఉండుట; ఆదిగాన్ = మున్నగునవి; తలోదరి = యువతి {తలోదరి - తల (పల్చటి) ఉదరము కలామె, స్త్రీ}; **మది** - మదిన్ = మనసునందు; గాఢమై = గాఢముగా; **తగిలె** - తగిలెన్ = అంటెను; **దర్పకుఁడచ్చునన్ఒత్తినట్ల** - దర్పకుడు = మన్మథుడు; అచ్చున్ = అచ్చు; ఒత్తినట్లు = గుద్దినట్లు; **యై** - ఐ = అయ్యి, తోచి.

10.2-331-సీ.| **కలికిచేష్టలు** - కలికి = మనోజ్ఞురాలు, ఉష; చేష్టలు = క్రియలు; **భావగర్భంబులైననుబ్రియుమీఁది** - భావగర్భంబులు = అర్థవంతములు; ఐనను = అయినప్పటికి; ప్రియు = ప్రియుని; మీది = పై; కూరిమి = ప్రేమ; **బయలుపఱుపఁబిదపిదనై** - బయలుపఱుపన్ = బయటపడుతుండగా; పిదపిదపన్ = మృదువుగా; ఐ = అయ్యి; లజ్జ = సిగ్గు; **మదిఁబదనిచ్చినఁజెలి** - మదిన్ = మనసునందు; పదను ఇచ్చినన్ = ఆర్ద్రము కాగా; చెలి = చిన్నదాని; **మేనఁబులకలు** - మేనన్ = దేహమునందు; పులకలు = పులకరింతలు; చెక్కులొత్త = మిక్కుటముకాగా; మదనాగ్ని = మన్మథతాపముచేత; **సంతప్తమానస** - సంతప్త = తపించినట్టి; మానస = మనసు కలామె; **యగుటకు** - అగుటకున్ = అగుటచేత; **గురుకుచహారవల్లరులుగందఁజిత్తంబు** - గురు = పెద్ద; కుచ = స్తనములమీది; హార = ముత్యాలదండల; వల్లరులు = పేర్లు, పేటలు; కందన్ = కందిపోగా; చిత్తంబు = మనస్సు; **నాయకాయత్తమై** - నాయకా = ప్రియుని యందు; ఆయత్తము = లగ్నమైనది; ఐ = అయ్యి; **యుంటకు** - ఉంటకున్ = ఉండుటచేత; మఱుమాటలాడంగ = బదులుచెప్పుటకు; **మఱపుగదురనతివ** - మఱపు = మరచిపోవుట; కదురన్ = మిక్కుటముకాగా; అతివ = పడతి, ఉష.

10.2-331.1-తే.| **మనమున** - మనమునన్ = మనసునందు; సిగ్గు = సిగ్గు; **మోహంబు** - మోహంబున్ = మచ్చిక; **భయముఁబొడమనునుమంచు** - భయమున్ = వెఱపు; పొడమన్ = పుట్టగా; నునుమంచు = మంచుబిందువులు; **నెత్తమ్మిఁబొదువు** - నెఱి = అందమైన; తమ్మిన్ = తామరను; పొదువు = ఆవరించి; **మాడ్కిఁబ్రథమ** - మాడ్కిన్ = వలె; ప్రథమ = తొలి; **చింతాభరంబునఁబద్మనయన** - చింతా = వలపు; భరంబునన్ = అతిశయముచేత; పద్మనయన = ఉష; కోరి = కోరి; తలచీర = ముసుగును; **వాటింపనేరదయ్యె** - పాటింపదు = ధరించ; నేరదు = లేకపోతున్నది; అయ్యెన్ = అయ్యెను.

10.2-332-వ.| ఇట్లు = ఈ విధముగ ; **విరహవేదనాదూయమానమానసయై** - విరహ = ఎడబాటు వలని ; వేదన = పరితాపముచేత; దూయమాన = మనస్సు కలది; ఐ = అయ్యి; **యుండెనంత** - ఉండెన్ = ఉండెను; అంతన్ = అంతట; నెచ్చెలులు = చెలికత్తెలు; **డాయంజనుదెంచినందన** - డాయన్ = దగ్గరకు; చనుదెంచినన్ = రాగా; తన = తన యొక్క; **మనంబునంబొడము** - మనంబునన్ = మనసులో; పొడము = కలుగు; **మనోజవికారంబు** - మనోజ = మన్మథ;

వికారంబు = వికారములు; మఱుపెట్టుచునప్పుడు - మఱుపెట్టుచున్ = దాచుకొనుచు; అప్పుడు = ఆ సమయమునందు.

10.2-333-చ.| పొరిఁబొరిఁబుచ్చునూర్పుగమిఁబుక్కిటనుంచి - పొరిపొరిన్ = ఒకదానిమీదొకటి; పుచ్చు = వదలెడి; ఊర్పు = నిట్టూర్పుల; గమిన్ = సమూహమును; పుక్కిటన్ = పుక్కిలిలో {పుక్కలి - బుగ్గల లోపల భాగం}; ఉంచి = అణచుకొని; కుచాగ్రసీమపై - కుచాగ్ర = స్తనముల; సీమ = ప్రదేశము; పైన్ = మీద; బెరసిన = ఆవరించిన; సన్న = కొద్దిగా పట్టిన; లేఁజెమట - లేత = లేత; చెమట = చెమట యొక్క; బిందువులొయ్యనవార్చుఁగన్నులందొరఁగెడు - బిందువులున్ = బిందువులను; ఒయ్యన = మెల్లగా; ఆర్చున్ = ఊదుతు; కన్నులన్ = కళ్ళలో; తొరగెడు = స్రవించెడి; బాష్పపూరములుదొంగలి - బాష్పపూరములున్ = కన్నీటిని; తొంగలి = వాలుచున్న; ఱెప్పలనాని - ఱెప్పలన్ = కనురెప్పలందు; ఆని = నిలిపికొని; చుక్కలందరుణులు - చుక్కలన్ = నక్షత్రములను; తరుణులు = యువతులు; రండు = రండి; చూతమని - చూతము = చూసెదము; అని = అని; తా - తాన్ = ఆమె; మొగమెత్తును - మొగమున్ = ముఖమును; ఎత్తునున్ = పైకెత్తును; గూఢరాగయై - గూఢ = రహస్యమైన; రాగ = అనురాగము కలామె; ఐ = అయ్యి.

10.2-334-వ.| ఇవ్విధంబునంజరియించుచుండెనట్టియెడ - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; చరియించుచుండెన్ = మెలగుచుండెను; అట్టి = ఆ; ఎడన్ = సమయమునందు.

10.2-335-తే.| అంతకంతకు - అంతకంతకున్ = సమయముగడచుకొలది; సంతాపమతిశయించి - సంతాపము = వేదన; అతిశయించి = పెరిగిపోయి; వలుఁదచన్నులుగన్నీటి - వలుద = పెద్ద; చన్నులున్ = స్తనములు; కన్నీటి = కన్నీటి యొక్క; వఱదఁదడియఁజెలుల - వఱదన్ = ప్రవాహమునందు; తడియన్ = తడిసిపోగా; చెలుల = చెలికత్తెల; దెసఁజూడఁజాల - దెసన్ = వైపు; చూడన్ = చూచుటకు; చాలన్ = మిక్కిలి; లజ్జించి = సిగ్గుపడి; మొగము - మొగమున్ = ముఖమును; వాంచి = వంచుకొని; పలుకక = మాటలాడకుండ; యుండెనవ్వనరుహాక్షి - ఉండెన్ = ఉండెను; ఆ = ఆ; వనరుహాక్షి = పద్మాక్షి.

10.2-336-వ.| అంత - అంతన్ = అంతట.

10.2-337-తే.| బలితనూభవుమంత్రి - బలితనూభవు = బాణుని; మంత్రి = మంత్రి; కుంభాండుతనయ - కుంభాండు = కుంభాండుడు; తనయ = కూతురు; తన = తన యొక్క; బహిఃప్రాణమిది - బహిఃప్రాణము = బహిఃప్రాణము; ఇది = ఈమె; యనఁదనరునట్టి - అనన్ = అనునట్లు; తనురునట్టి = ఒప్పునట్టి; కామినీమణి - కామినీ = స్త్రీలలో; మణి = శ్రేష్ఠురాలు; ముఖపద్మకాంతి - ముఖ = మోము అను; పద్మ = పద్మము యొక్క; కాంతిన్ = ప్రకాశముచేత; విజిత = జయింపబడిన; శిశిరకర = చంద్రుని; చారురుచిరేఖ - చారు = అందమైన; రుచి = ప్రకాశవంతమైన; రేఖ = కళ కలామె; చిత్రరేఖ = చిత్రరేఖ.

10.2-338-వ.| **కదియవచ్చి** - కదియన్ = చేర; వచ్చి = వచ్చి; **యబ్బాలనుపలక్షించి** - ఆ = ఆ; బాలన్ = చిన్నదానిని; ఉపలక్షించి = ఉద్దేశించి.

10.2-339-తే.| **భామినీమణి** - భామినీ = యువతులలో; మణి = ఉత్తమురాలా; నొబగుని = అందగాడిని; **బయల** - బయలన్ = వెలుపల; వెదకు = అన్వేషించు; **విధముననునాత్మవిభుఁబాసి** - విధముననున్ = విధముగా; ఆత్మ = తన; విభున్ = పెనిమిటిని; పాసి = దూరమై; విహ్వలించు = పరవశముచేసెడి; **వగనుజేతికి** - వగనున్ = తాపముతో; చేతి = చేతి; కిన్ = కి; **లోనైనవానిఁబాసి** - లోనైన = దొరికిన; వానిన్ = వాడిని; పాసి = దూరమై; **భ్రాంతిఁబొందిన** - భ్రాంతి = భ్రమపడుట; పొందిన = పొందినట్టి; **భావంబు** - భావంబున్ = విధము; **ప్రకటమయ్యె** - ప్రకటము = కనబడునది; అయ్యెన్ = అయినది.

10.2-340-తే.| వనిత = యువతి; **నాకన్న** - నా = నా; కన్నన్ = కంటెను; **నెనరైనవారు** - నెనరు = ప్రేమ; ఐనవారు = కలిగిన వారు; **నీకుఁగలుగనేర్తురె** - నీ = నీ; కున్ = కు; కలుగనేరర్తురే = ఉండగలరా; నీ = నీ యొక్క; **కోర్కిఁదెలియఁజెప్పకున్న** - కోర్కిన్ = కోరికను; తెలియన్ = విశదమగునట్లు; చెప్పకున్న = చెప్పకపోయినచో; మీ = మీ; **యన్నతోడన్నఁగన్నుఁగవనునలరు** - అన్నతోడు = నాన్న మీద ఒట్టు; అన్నన్ = అనగా; కన్ను = కన్నుల; గవనున్ = రెంటి యందును; అలరు = వికసించెడి; **నునుసిగ్గుతో** - నును = లేత; సిగ్గు = సిగ్గు; తోన్ = తోటి; **నగవామతింప** - నగవు = నవ్వు; ఆమతింపన్ = పుట్టగా.

10.2-341-వ.| **ఇవ్విధంబునఁజిత్రరేఖంగనుంగొని** - ఈ = ఈ; విధంబునన్ = రీతిగా; చిత్రరేఖన్ = చిత్రరేఖను; కనుంగొని = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-342-చ.| చెలి = స్నేహితురలా; **కలలోననొక్క** - కల = స్వప్నము; లోనన్ = అందు; ఒక్క = ఒకానొక; **సరసీరుహనేత్రుఁడు** - సరసీరుహనేత్రుడు = అందగాడు; **రత్నహార** - రత్న = రత్నాల; హార = హారములు; కుండల = చెవి కుండలములు; **కటకాంగుళీయక** - కటక = చేతి కడియములు ; అంగుళీయక = ఉంగరాలు; **రణన్మణినూపురభూషణుండు** - రణత్ = మోగుచున్న; మణి = రత్నాల; నూపుర = కాలి అందెలతో; భూషణుండు = అలంకరింపబడినవాడు; నిర్మల = స్వచ్ఛమైన; **కనకాంబరుండు** - కనక = బంగారు; అంబరుండు = వస్త్రములు ధరించినవాడు; **సుకుమారతనుండు** - సుకుమార = మృదువైన; తనుండు = దేహము కలవాడు; **వినీలదేహుఁడుజ్జ్వల** - వినీల = నల్లని; దేహుడు = శరీరము కలవాడు; ఉజ్జ్వల = మిక్కిలి కాంతివంతమైన; రుచి = తేజస్సుగల; **నూతనప్రసవసాయకుఁడున్నతవక్షుఁడెంతయున్** - నూతన = సరికొత్త; ప్రసవసాయకుడు = మన్మథుడు {ప్రసవసాయకుడు - ప్రసవ (పూల) సాయకుడు (బాణములవాడు), మన్మథుడు}; ఉన్నత = ఉన్నతమైన; వక్షుడు = వక్షస్థలము కలవాడు; ఎంతయున్ = ఎంతగానో.

10.2-343-చ.| **నను** - ననున్ = నన్ను; **బిగియారఁగౌఁగిట** - బిగియార = గట్టిగా; కౌగిటన్ = ఆలింగనమునందు; **మనంబలరారఁగఁజేర్చి** - మనంబున్ = మనస్సు; అలరారగన్ = తృప్తిచెందునట్లు; చేర్చి = చేర్చి; **మోదముందనుకఁగనంచితాధరసుధారసమిచ్చి** - మోదమున్ = సంతోషము; తనుకగన్ = కలుగునట్లు; అంచిత = చక్కటి; అధరసుధారసము = అధరామృతము, ముద్దు; ఇచ్చి = ఇచ్చి; **మనోజకేళికింబనుపడఁజేసి** - మనోజకేళి = మన్మథక్రీడ; కిన్ = కు; పనుపడన్ = మరుగునట్లు; చేసి = చేసి; **మంజుమృదుభాషలఁదేలిచి** - మంజు = మనోజ్ఞమైన; మృదు = మెత్తని; భాషలన్ = మాటలతో; తేలిచి = తృప్తిపరచి; **యంతలోననే** - అంతలోననే = ఇంతట్లోనే; చనియెను = వెళ్ళిపోయెను; **దుఃఖవార్ధిఁబెలుచన్** - దుఃఖ = దుఃఖము అను ; వార్ధిన్ = సముద్రమున; పెలుచన్ = క్రూరముగా; **ననుఁద్రోచి** - ననున్ = నన్ను ; త్రోచి = పడదోసి; సరోరుహాననా = చిత్రరేఖా {సరోరుహానన - పద్మముఖి, స్త్రీ}.

10.2-344-వ.| **అనుచునమ్మత్తకాశిని** - అనుచున్ = అంటు; ఆ = ఆ యొక్క; మత్తకాశిని = ఉషాకన్య {మత్తకాశిని - మదముచేత ప్రకాశించు స్త్రీ}; **చిత్తంబు** - చిత్తంబున్ = మనస్సును; **చిత్తజాయత్తంబయి** - చిత్తజ = మన్మథునికి; ఆయత్తంబు = ఆధీనమైనది; అయి = అయ్యి; **తత్తరంబున** - తత్తరంబునన్ = తడబాటుతో; **విరహానలంబుత్తలపెట్టఁగన్నీరుమున్నీరుగా** - విరహ = ఎడబాటువలని; అనలంబున్ = తాపము; ఉత్తలపెట్టన్ = వేదించుచుండగా; **వగచుచు** - వగచుచున్ = దుఃఖించుచు; **విన్ననైన** - విన్నను = చిన్న; ఐన = పోయిన; **వదనారవిందంబువాంచి** - వదన = మోము అను ; అరవిందంబున్ = పద్మమును; వాంచి = వంచుకొని; **యూరకున్నఁజిత్రరేఖదన** - ఊరకున్నన్ = ఊరుకోగా; చిత్రరేఖ = చిత్రరేఖ; **మనంబుననయ్యింతి** - మనంబునన్ = మనస్సునందు; ఆ = ఆ; ఇంతి = పడతి, ఉష; **సంతాపంబు** - సంతాపంబున్ = పరితాపమును; చింతించి = విచారించి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-345-చ.| సరసిజనేత్ర = పద్మాక్షి; **యేటికి** - ఏటికి = ఎందుకు; విచారము = దుఃఖపడుట; నా = నా యొక్క; **కుశలత్వమేర్పడన్** - కుశలత్వము = నేర్పు; ఏర్పడన్ = విశదమగునట్లు; నర = మానవుల; సుర = దేవతల; యక్ష = యక్షుల; కింపురుష = కింపురుషుల; నాగ = నాగుల; నభశ్చర = ఆకాశగమనుల; సిద్ధ = సిద్ధుల; సాధ్య = సాధ్యుల; **కిన్నరవర** - కిన్నర = కిన్నరులలో; వర = పతులలో; **ముఖ్యులంబటమునన్** - ముఖ్యులన్ = ముఖ్యమైనవారిని; పటమునన్ = బొమ్మలేసే బట్టమీద; **లిఖియించినఁజూచి** - లిఖియించినన్ = గీయగా; చూచి = చూసి; నీ = నీ యొక్క; **మనోహరుఁగని** - మనోహరున్ = మనస్సుదొంగిలించినవాని; కని = చూసి; వీడె = ఇతడే; **పొమ్మనినప్పుడె** - పొమ్ము = పో, వెళ్ళు; అనినన్ = అనగాన్; అప్పుడె = వెంటనే; **వానిని** - వానినిన్ = అతనిని; **నీకుఁదెచ్చెదన్** - నీ = నీ; కున్ = కు; తెచ్చెదన్ = తీసుకొచ్చెదను.

10.2-346-వ.| అని = అని; **యొడంబఱిచి** - ఒడంబఱిచి = ఒప్పించి; **మిలమిలని** - మిలమిల = మిలమిల; అని = అని మెరుస్తు; **మంచుతోడంబురుడించు** - మంచు = మంచు; తోడన్ = తోటి; పురుడించు = సరిపోలునట్టి; **ధళధళమను** - ధళధళ = తళతళ; అను = అనెడి; **మెఱుంగులుదుఱంగలిగొను** - మెఱుంగులు = మెరుపులు; తుఱంగలిగొను = అతిశయించెడి; **పటంబునావటంబు** - పటంబున్ = పటమును; ఆవటంబు = సిద్ధము; **సేసి** - చేసి = పరచి; **వజ్రంబున** -

వజ్రంబునన్ = వజ్రము అను ద్రవ్యమున; మేదించి = కలిపి; **పంచవన్నియలు** - పంచ = ఐదు {పంచవన్నెలు - 1శుక్లము (తెలుపు) 2కృష్ణము (నలుపు) 3పీతము (పసుపు పచ్చ) 4హరితము (ఆకుపచ్చ) 5రక్తము (ఎరుపు)}; వన్నియలున్ = రంగులు; వేఱువేఱ = విడివిడిగా; కనక = బంగారు; రజత = వెండి; **పాత్రంబులనించి** - పాత్రంబులన్ = పాత్రలలో; నించి = నింపి; **కేలందూలిక** - కేలన్ = చేతిలో; తూలిక = చిత్తరవు రాసెడు కుంచెను; ధరించి = పట్టుకొని; **యొక్క** - ఒక్క = ఒకానొక; విజన = నిర్జనమైన; **స్థలంబునకుంజని** - స్థలంబునన్ = ప్రదేశమున; కున్ = కు; చని = వెళ్ళి; **ముల్లోకంబులంబేరుగలిగి** - ముల్లోకంబులన్ = ముల్లోకములందు {ముల్లోకములు - స్వర్గ మర్త్య పాతాళములను మూడు లోకములు }; పేరుకలిగి = ప్రసిద్ధినొందిన; **వయో** - వయస్ = వయస్సు యొక్క; రూప = అందముల; **సంపన్నులైన** - సంపన్నులు = కలిగినవారు; ఐన = అయిన; పురుష = పురుషులలో; **ముఖ్యులనన్వయ** - ముఖ్యులన్ = శ్రేష్ఠులను; అన్వయ = వంశము; **గోత్రనామధేయంబులతోడ** - గోత్ర = గోత్రము; నామధేయంబుల = పేరుల; తోడన్ = తోటి; వ్రాసి = గీసి; **యాయితంబయిన** - ఆయితంబు = సిద్ధము; అయిన = ఐనట్టి; **యప్పటంబుదన** - ఆ = ఆ; పటంబున్ = చిత్ర పటమును; **ముందటఁదెచ్చి** - ముందటన్ = ఎదురుగా; తెచ్చి = తీసుకొచ్చి; పెట్టి = ఉంచి; **యిప్పటంబునందగులని** - ఇ = ఈ యొక్క; పటంబునన్ = పటమునందు; తగులని = చిక్కని; వారు = వాళ్ళు; లేరు = లేరు; **వారింజెప్పెద** - వారిన్ = వారందరను; చెప్పెద = తెలియజెప్పెదను; **సావధానంబుగనాకర్ణింపుమని** - సావధానంబుగన్ = స్థిమితముగా; ఆకర్ణింపుము = వినుము; అని = అని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-347-సీ.| కమనీయ = చూడచక్కని; **సంగీతకలితకోవిదులు** - సంగీత = సంగీతజ్ఞానము; కలిత = కలిగిన; కోవిదులు = పండితులు; కింపురుష = కింపురుషుల; గంధర్వ = గంధర్వులు; కిన్నరులు = కిన్నరులు; వీరె = ఇక్కడున్నవారే; **సతతయౌవనయదృచ్ఛావిహారులు** - సతత = ఎప్పుడు; యౌవన = యౌవనము కలవారు; అదృశ్య = కంటికికనబడని; విహారులు = విహరించుటలు కలవారు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; **చారణనభశ్చరులు** - చారణ = చారణులు; నభశ్చరులు = ఆకాశగమనులు; వీరె = ఇదిగో వీరె; ప్రవిమల = మిక్కిలి పరిశుద్ధమైన; సౌఖ్య = సుఖములు; **సంపద్వైభవులు** - సంపత్ = సంపదలు; వైభవులు = వైభవములు కలవారు; **సుధాశనమరుద్యక్ష** - సుధాశన = దేవతలు {సుధాశనులు - అమృతము భుజించువారు, దేవతలు}; మరుత్ = మరుత్తులు; యక్ష = యక్షులు; రాక్షసులు = రాక్షసులు; వీరె = ఇదిగో వీరె; **నిరుపమరుచికళాన్వితకామరూపులై** - నిరుపమ = సాటిలేని; రుచి = కాంతి; కళా = కళతో; ఆన్విత = కూడిన; కామరూపులు = కోరినరూపమువొందువారు; ఐ = అయ్యి; పొగడొందునట్టి = కీర్తింపబడునట్టి; పన్నగులు = నాగులు; వీరె = వీరె.

10.2-347.1-తే.| **చూడుమని** - చూడుము = చూడుము; అని = అని; **నేర్పుఁదీపింపఁజూపుటయునుజిత్తము** - నేర్పు = నైపుణ్యము; దీపింపన్ = ప్రస్ఫుటమగునట్లు; చూపుటయును = చూపగా; చిత్తము = మనస్సు; **నిజమనోరథసిద్ధి** - నిజ = తన; మనోరథ = కోరిక; సిద్ధి = తీరుట; **పడయఁజాలకుండిన** - పడయజాలక = పొందలేక; ఉండినన్ = ఉండగా; **మధ్యమక్ష్మాతలాధిపతులఁజూపుచు** - మధ్యమ = మధ్యలోది అగు {మధ్యమ - లోకత్రయము (స్వర్గ భూ నరక లోకములు)లో

నడుమది, భూలోకము}; క్ష్మాతల = భూమండల; అధిపతులన్ = రాజులను; చూపుచున్ = చూపించుచు; వచ్చెనప్పద్మనయన - వచ్చెను = ఉండెను; ఆ = ఆ; పద్మనయన = పద్మాక్షి, చిత్రరేఖ.

10.2-348-ఉ.| మాళవ = మాళవ; కొంకణ = కొంకణ; ద్రవిడ = ద్రవిడ; మత్స్య = మత్స్య; పుళింద = పుళింద; కళింగ = కళింగ; భోజ = భోజ; నేపాళ = నేపాళ; విదేహ = విదేహ; పాండ్య = పాండ్య; కురు = కురు; బర్బర = బర్బర; సింధు = సింధు; యుగంధరాంధ్ర - యుగంధర = యుగంధర; ఆంధ్ర = ఆంధ్ర; బంగాళ = బంగాళ; కరూశ = కరూశ; టేంకణ = టేంకణ; త్రిగర్త = త్రిగర్త; సుధేష్ణ = సుధేష్ణ; మరాట = మరాట; లాట = లాట; పాంచాల = పాంచాల; నిషాద = నిషాద; ఘూర్జరక = ఘూర్జరక; సాళ్వ = సాళ్వ; మహీశులు = దేశపు ప్రభువులు; వీరె = ఇదిగో వీరె; కోమలీ = ఇంతి.

10.2-349-ఉ.| సింధురవైరి = సింహము వంటి {సింధురవైరి - సిందుర (ఏనుగు)కు వైరి (శత్రువు), సింహము}; విక్రముఁడు - విక్రముడు = పరాక్రమము కలవాడు; శీతమయూఖ - శీతమయూఖ = చంద్రుని వలె; మరాళికా = హంసపిల్లల వలె; పయస్సింధు = పాలసముద్రము వలె; పటీర = చందనము వలె; నిర్మలవిశేష - నిర్మల = స్వచ్ఛమైన; విశేష = అధికమైన; యశోవిభవుండు - యశః = కీర్తి యొక్క; విభవుండు = వైభవము కలవాడు; శౌర్యదర్పాంధ - శౌర్య = పరాక్రము చేత; దర్పా = మదము చేత; అంధ = కన్నులుకానని; రిపుక్షితీశ - రిపు = శత్రు; క్షితీశ = రాజుల; నికరాంధతమః - నికర = సమూహము అను; అంధ = గుడ్డి; తమః = చీకటి యొక్క; పటలార్కుఁడీ - పటల = సమూహమునకు; అర్కుడు = సూర్యుడు; ఈ = ఈ; జరాసంధునిఁజూడు - జరాసంధునిన్ = జరాసంధుడిని; చూడు = చూడుము; మాగధుని = మగధదేశపు వానిని; సద్బృహదశ్వసుతుంగృశోదరీ - సత్ = మంచి; బృహదశ్వ = బృహదశ్వుని; సుతున్ = కుమారుని; కృశోదరి = సుందరి {కృశోదరి - అణగిన కడుపు కల స్త్రీ}.

10.2-350-మ.| సకలోర్వీతలనాథసన్నుతుఁడు - సకల = ఎల్ల; ఉర్వీతలనాథ = రాజులచే; సన్నుతుడు = పొగడబడువాడు; శశ్వద్భూరి - శశ్వత్ = ఊర్జితమైన; భూరి = మిక్కిలి అధికమైన; బాహాబలాధికుం డుగ్రాహవకోవిదుండు - బాహాబల = భుజబలముచేత; అధికుండు = గొప్పవాడు; ఉగ్ర = భయంకరమైన; ఆహవ = యుద్ధముచేయుటందు; కోవిదుడు = నేర్పరి; త్రిజగద్విఖ్యాత - త్రిజగత్ = ముల్లోకములలోను; విఖ్యాత = ప్రసిద్ధమైన; చారిత్రకుండకలంకోజ్జ్వల - చారిత్రకుండు = వర్తన కలవాడు; అకలంక = కళంకములేని; ఉజ్జ్వల = ప్రకాశవంతమైన; దివ్యభూషుఁడు - దివ్య = గొప్ప; భూషుడు = ఆభరణములు కలవాడు; విదర్భాధీశ్వరుండైన - విధర్భా = విధర్బ దేశము యొక్క; అధీశ్వరుండు = రాజు; ఐన = అయిన; భీష్మకభూపాలకుమారుఁజూడుమితనిన్ - భీష్మకభూపాల కుమారున్ = రుక్మిని; చూడుము = చూడుము; ఇతనిన్ = ఇతనిని; మత్తద్విరేఫాలకా = ఉషాకన్య {మత్తద్విరేఫాలక - మత్తుగొన్న తుమ్మెదలవంటి ముంగురులు కల స్త్రీ}.

10.2-351-ఉ.| సంగరరంగ = యుద్ధభూమిలో; నిర్దళిత = నరకబడిన; చండవిరోధి - చండ = భయంకరమైన; విరోధి = శత్రువుల; మాతంగ = ఏనుగులు; తురంగ = గుర్రములు; సద్భట = మంచియోధులు; రథ = రథములు; ప్రకరైక - ప్రకర =

సమూహమును; ఏక = ఒంటి; భుజావిజృంభణా - భుజా = చేతి; విజృంభణా = ఆటోపముచేత; భంగ = భంగమునొందించిన; పరాక్రమ = శౌర్యమును; ప్రకట = ప్రదర్శించు; భవ్యయశోమహనీయమూర్తి - భవ్య = గొప్ప; యశః = కీర్తిచేత; మహనీయ = గొప్ప; మూర్తి = వ్యక్తి; కాళింగుఁడు - కాళింగుడు = కళింగదేశపు వాడు; వీఁడె - వీడె = ఇతడె; చూడు = చూడుము; తరళీకృతచారుకురంగలోచనా - తరళీకృత = చలింపజేయబడిన; చారు = అందమైన; కురంగలోచనా = లేడికన్నులు కలదానా.

10.2-352-మ.| సుగుణాంభోనిధి - సుగుణ = మంచి గుణములకు; అంభోనిధి = సముద్రము వంటివాడు; ఫాలలోచనునుమేశునాత్మ - ఫాలలోచనున్ = శివుని {ఫాలలోచనుడు - నొసట కన్ను కలవాడు, శివుడు}; ఉమేశున్ = శివుని {ఉమేశుడు - పార్వతీదేవి భర్త, శివుడు}; ఆత్మన్ = మనస్సు; మెప్పించి = మెచ్చుకొనునట్లు చేసి; శక్తిగరిష్ఠంబగు - శక్తి = శక్తి చేత ; గరిష్ఠంబు = గొప్పది; అగు = ఐన; శూలముంబడసెనక్షీణప్రతాపోన్నతిన్ - శూలమున్ = శూలమును; పడసెన్ = పొందెను; అక్షీణ = అధికమైన; ప్రతాప = శౌర్యము యొక్క; ఉన్నతిన్ = గొప్పదనముతో; జగతిన్ = భూమండలమంతటికి; మిక్కిలి = మిక్కిలి; మేటివీరుఁడు - మేటి = గొప్ప; వీరుడు = వీరుడు; రణోత్సాహుండు - రణ = యుద్ధముచేయుటందు; ఉత్సాహుండు = ఉత్సాహము కలవాడు; భూపౌత్త్రుఁడీ - భూ = భూదేవి {భూపౌత్రుడు - భూదేవి కొడుకైన నరకుని కొడుకు, భగదత్తుడు}; పౌత్రుడు = మనుమడు; ఈ = ఈ; భగదత్తుంగనుఁగొంటె - భగదత్తున్ = భగదత్తుని; కనుగొంటె = చూచితివా; పంకజముఖీ = పద్మముఖీ, ఉషా; ప్రాగ్జ్యోతిషాధీశ్వరున్ - ప్రాగ్జోతిష = ప్రాగ్జోతిషమునకు; అధీశ్వరున్ = రాజును.

10.2-353-మ.| వికచాంభోరుహపత్రనేత్రుఁడగు - వికచ = వికసించిన; అంభోరుహ = తామర; పత్ర = ఆకుల వంటి; నేత్రుడు = కన్నులు కలవాడు; అగు = ఐన; గోవిందుండుదాఁబూను - గోవిందుండు = కృష్ణుడు; తాన్ = అతను; పూను = ధరించునట్టి; నందక = నందకము అను ఖడ్గము; చక్రాబ్జ - చక్ర = చక్రాయుధము; అబ్జ = పద్మము; గదాదిచిహ్నములచేతన్ - గదా = గదాయుధము; ఆది = మున్నగు; చిహ్నముల = గుర్తుల; చేతన్ = వలన; వాసుదేవాఖ్యనుత్సుకుఁడై - వాసుదేవ = వాసుదేవుడు అను; ఆఖ్యన్ = పేరుతో; ఉత్సుకుడు = ఉత్సాహము కలవాడు; ఐ = అయ్యి; యెప్పుడు - ఎప్పుడున్ = ఎల్లప్పుడు; మచ్చరించు - మచ్చరించున్ = కోపించును; మదిఁగృష్ణుండన్నసే - మదిన్ = మనస్సునందు; కృష్ణుండు = కృష్ణుడు; అన్నన్ = అనిన పక్షమున; ఈ = ఈ; మేటి = ఘనుడు; పౌండ్రకుఁగాశీశసఖుంగనుంగొనుము - పౌండ్రకున్ = పౌండ్రకుని; కాశీశ = కాశీరాజునకు; సఖున్ = చెలికాని; కనుంగొనుము = చూడుము; వేడ్కంజంద్రబింబాననా - వేడ్కన్ = కుతూహలముతో; చంద్రబింబాననా = చంద్రముఖీ.

10.2-354-మ.| ద్విజశుశ్రూషయు - ద్విజ = బ్రాహ్మణుల; శుశ్రూషయున్ = సేవ; సూనృతవ్రతమునుద్వృత్తిన్ - సూనృత = నిజము పలుకు ; వ్రతమున్ = నియమము; ఉద్వృత్తిన్ = మంచి ప్రవర్తన; భుజాగర్వమున్ = భుజబలముచూపుట; విజయాటోపముఁజాప - విజయ = గెలుపు ఎడలి ; ఆటోపము = ఉత్సాహము; చాప = బాణప్రయోగమున; నైపుణియు - నైపుణియున్ = మిక్కిలి నేర్పు; ధీవిస్ఫూర్తియుంగల్గునీ - ధీవిస్ఫూర్తియున్ =

బుద్ధివికాసము; కల్గునన్ = ఉన్నట్టి; ఈ = ఈ ప్రసిద్ధులైన; రజనీనాథకుల = చంద్రవంశ {రజనీనాథుడు - రాత్రికి ప్రభువు, చంద్రుడు}; ప్రదీపకులఁబాఅంజూడు - ప్రదీపకులన్ = ప్రకాశింపజేయువారను; పాఅన్ = విశదముగ; చూడు = చూడుము; పద్మాక్షి - పద్మాక్షీ = పద్మనయన, ఉషా; ధర్మజ = ధర్మరాజు {ధర్మజుడు - యమధర్మరాజు పుత్రుడు, ధర్మరాజు}; భీమార్జున - భీమ = భీముడు {భీముడు - భయము కలిగించువాడు}; అర్జున = అర్జునుడు {అర్జునుడు - తెల్లని వాడు}; మాద్రినందనుల - మాద్రినందనులన్ = నకుల సహదేవులను {మాద్రి - పాండురాజు రెండవ భార్య , కుంతీదేవి మొదటి భార్య }; సంగ్రామైకపారీణులన్ - సంగ్రామ = యుద్ధము చేయుటందు; ఏక = ముఖ్యమైన; పారీణులన్ = మిక్కిలిసేర్పుకలవారిని.

10.2-355-మ.| బలిమిన్ = సైనిక బలముచేత; సర్వనృపాలురన్నదిమి - సర్వ = ఎల్ల; నృపాలురన్ = రాజులను; అదిమి = అణచి; కప్పంబుల్దగంగొంచునుజ్జ్వల - కప్పంబుల్ = పన్నులను, కరములను; తగన్ = తగినట్లు; కొంచును = తీసుకొనుచు; ఉజ్వల = ప్రకాసించుచున్న; తేజోవిభవాతిరేకమున - తేజస్ = తేజస్సు వలని; విభవ = వైభవము యొక్క; అతిరేకమునన్ = అతిశయముతోటి; భాస్వత్కీర్తి - భాస్వత్ = ప్రకాశించుచున్న; కీర్తి = కీర్తి; శోభిల్లగాఁబొలుపొందందను - శోభిల్లగాన్ = అందగించగా; పొలుపొందు = ఒప్పుతుండగా; తను = అతను; రాజరాజన - రాజరాజు = రాజులకే రాజు ; అనన్ = అనగా; మహాభూరి - మహా = మిక్కిలి; భూరి = బహుఅధికమైన; ప్రతాపంబులుంగల - ప్రతాపంబులున్ = పరాక్రమములు; కల = ఉన్నట్టి; దుర్యోధనుఁజూడు - దుర్యోధనున్ = దుర్యోధనుని; చూడు = చూడుము; సోదరయుతుంగంజాతపత్రేక్షణా - సోదర = తోడబుట్టినవారితో; యుతున్ = కూడి ఉన్నవాని; కంజాతపత్రేక్షణా = ఉషాకన్య {కంజాతపత్రేక్షణ - తామరరేకులవంటి కన్నులు కలస్త్రీ}.

10.2-356-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ ; సకలదేశాధీశ్వరులగు - సకల = ఎల్ల; దేశాధీశ్వరులు = రాజులు; అగు = ఐన; రాజవరులనెల్లఁజూపుచు - రాజ = రాజ; వరులన్ = శ్రేష్ఠులను; ఎల్లన్ = అందరిని; చూపుచున్ = చూపించుచు; యదువంశ = యాదవ వంశమున; సంభవులైన - సంభవులు = పుట్టినవారు; ఐన = అయినట్టి; శూరసేన = శూరసేనుడు; వసుదేవోద్ధవాదులంజూపి - వసుదేవ = వసుదేవుడు; ఉద్దవ = ఉద్ధవుడు; ఆదులన్ = మున్నగువారిని; చూపి = చూపించి; మఱియును = ఇంకను.

10.2-357-ఉ.| శారద = శరత్కాలపు; నీరదాబ్జ - నీరద = మేఘము వంటి ; అబ్జ = శంఖము వంటి; ఘనసార = కర్పూరము వంటి; సుధాకర = చంద్రుని వంటి; కాశ = రెల్లుపూల వంటి; చంద్రికా = వెన్నెల వంటి; సారపటీరవర్ణు - సారపటీర = మంచిగంధము వంటి ; వర్ణున్ = రంగువానిని; యదుసత్తమునుత్తమనాయకుంబ్రమత్తారి - యదు = యాదవవంశమునగల; సత్తమున్ = సమర్థుని; ఉత్తమనాయకున్ = ధీరోదాత్తనాయకుని; ప్రమత్త = మిక్కిలి మదము కల; అరి = శత్రువులైన; నృపాల = రాజులు అను; కానన = అడవికి; హుతాశనమూర్తిఁ బ్రలంబదైత్య సంహారునిఁ గామపాలుని - హుతాశన = అగ్ని; మూర్తిన్ = స్వరూపుని; ప్రలంబ = ప్రలంబుడు అను; దైత్య = రాక్షసుని; సంహారునిన్ = చంపినవానిని; కామపాలుని = బలరాముని; హలాయుధుఁజూడుము - హలాయుధున్ = బలరాముని {హలాయుధుడు - నాగలిఆయుధము కలవాడు, బలరాముడు}; చూడుము = చూడుము; దైత్యనందనా = రాక్షసకుమారి, ఉషా.

10.2-358-సీ.| కమనీయ = చూడచక్కని; శుభగాత్రుఁగంజాతదళనేత్రుఁ - శుభ = అందమైన; గాత్రున్ = దేహము కలవానిని; కంజాత = తామర; దళ = రేకు వంటి; నేత్రున్ = కన్నులు కలవానిని; వసుధాకళత్రుఁబావనచరిత్రు - వసుధాకళత్రున్ = కృష్ణుని {వసుధాకళత్రుడు - భూమి భార్యగా కలవాడు, విష్ణువు}; పావన = పవిత్రమైన; చరిత్రున్ = నడవడి కలవానిని; సత్యసంకల్పు - సత్య = సత్యమైన; సంకల్పున్ = సంకల్పము కలవానిని; నిశాచరోగ్రవికల్పు - నిశాచర = రాక్షసుల; ఉగ్ర = విజృంభణమును; వికల్పున్ = నాశము చేయువానిని; నతపన్నగాకల్పు - నత = స్తుతించెడి; పన్నగాకల్పున్ = శివుడు కలవానిని {పన్నగాకల్పుడు - పన్నగ (సర్పాలచే) ఆకల్పుడు (అలంకరింపబడినవాడు), శివుడు}; నాగతల్పుఁగౌస్తుభమణిభూషు - నాగతల్పున్ = శేషశాయి ఐనవానిని; కౌస్తుభ = కౌస్తుభము అను; మణిన్ = రత్నమును; భూషున్ = అలంకారముగాకలవానిని; గంభీరమృదుభాషు - గంభీర = గంభీరములైన; మృదు = మెత్తని; భాషున్ = మాటలాడువానిని; శ్రితజనపోషునంచితవిశేషు - శ్రిత = ఆశ్రయించిన; జన = వారిని; పోషున్ = కాపాడువానిని; అంచిత = చక్కటి; విశేషున్ = మేలిమి కలవానిని; నీలనీరదకాయు - నీల = నల్లని; నీరద = మేఘము వంటి; కాయున్ = దేహము కలవానిని; నిర్జితదైతేయు - నిర్జిత = జయింపబడిన; దైతేయున్ = రాక్షసులు కలవానిని; ధృతపీతకౌశేయు - ధృత = ధరింపబడిన; పీత = పచ్చని; కౌశేయ = పట్టుబట్టలు కలవానిని; నతవిధేయునఘుమహాగదవైద్యు - నత = మొక్కిన వారి ఎడల; విధేయున్ = వినయము కలవాడు; అఘు = పాపము అను; మహాగద = గొప్పవ్యాధులకు; వైద్యున్ = వైద్యుడు వంటి వానిని.

10.2-358.1-తే.| వేదాంతవేద్యు - వేదాంతవేద్యున్ = వేదాంతముచే; వేద్యున్ = తెలియబడువానిని; దివ్యమునిసన్నుతామోదుఁదీర్థపాదు - దివ్యముని = దేవర్షుల (సనకాది); సన్నుత = స్తోత్రములచే; ఆమోదున్ = సంతోషించువానిని; తీర్థ = గంగ పుట్టిన; పాదున్ = పాదములు కలవానిని; జిష్ణు - జిష్ణున్ = జయశీలుని; వరసద్గుణాలంకరిష్ణుఁగృష్ణుఁజూడు - వర = శ్రేష్ఠములైన; సద్గుణ = సుగుణములచేత; అలంకరిష్ణున్ = అలంకరింపబడువానిని; కృష్ణున్ = కృష్ణుని; చూడు = చూడుము; దైతేయకులబాల - దైతేయకుల = రాక్షసవంశపు; బాల = చిన్నదాన; సుభగలీల - సుభగ = మనోహరమైన; లీలన్ = విధముగా.

10.2-359-చ.| స్ఫురదళి - స్ఫురత్ = చలించుచున్న; అళి = తుమ్మెదలనెడు; శింజినీరవ - శింజనీ = వింటితాడు యొక్క; రవ = శబ్దముచే; విభూషిత = అలంకరింపబడిన; పుష్పధనుర్విముక్త - పుష్పధనుః = పూవింటి నుండి; విముక్త = వదలబడిన; భాస్వర - భాస్వర = ప్రకాశించెడి; నవచూతకోరక - నవ = లేత; చూత = మామిడి; కోరక = మొగ్గ అనెడి; నిశాత = వాడియైన; శిలీముఖ = బాణము; పాతభీత - పాత = పాటునకు; భీత = భయపడిన; పంకరుహభవాది - పంకరుహభవ = బ్రహ్మదేవుడు; ఆది = మున్నగు; చేతన = ప్రాణుల యొక్క; నికాయు - నికాయున్ = సమూహము కలవానిని; మనోజనిజాంశు - మనోజ = మన్మథుని; నిజ = స్వంత; అంశున్ = అంశతో పుట్టినవానిని; రుక్మిణీవరసుతు - రుక్మిణీ = రుక్మిణీదేవి యొక్క; వర = శ్రేష్ఠమైన; సుతున్ = పుత్రుని; రాజకీరపరివారుని - రాజకీర = రామచిలుకల;

పరివారుని = పరివారము కలవానిని; **మారునిఁజూడు** - మారునిన్ = ప్రద్యుమ్నుని; చూడు = చూడుము; కోమలీ = సుందరీ.

10.2-360-వ.| **ఇవ్విధంబునంజూపిన** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; చూపినన్ = చూపించగా.

10.2-361-మ.| **వనితారత్నము** - వనితా = స్త్రీలలో; రత్నము = ఉత్తమురాలు; **కృష్ణనందనుని** - కృష్ణనందునుని = ప్రద్యుమ్నుని; **భావప్రౌఢిఁదాఁజూచి** - భావ = మనోవికారము యొక్క; ప్రౌఢిన్ = ఎచ్చరికతో; తాన్ = ఆమె; చూచి = చూసి; **గ్రద్దనఁదన్నర్థి** - గ్రద్ధనన్ = తటాలున; తన్ను = తనను; అర్థిన్ = ప్రీతితో; వరించి = కోరి కలసి; చన్న = వెళ్ళిపోయిన; **సుగుణోత్తంసంబ** - సుగుణ = సద్గుణ; ఉత్తంసంబ = శిరోమణి; **కానాత్మలోననుమానించి** - కాన్ = ఐయినట్లు; ఆత్మ = మనసు; లోన్ = అందు; అనుమానించి = సందేహించి; **యనంతరంబ** - అనంతరంబ = అటు పిమ్మట; **యనిరుద్ధాఖ్యున్** - ఆ = ఆ ప్రసిద్ధుడైన; అనిరుద్ధ = అనిరుద్ధుడు అను; ఆఖ్యున్ = పేరు కలవానిని; **సరోజాక్షు** - సరోజాక్షున్ = పద్మాక్షుని; నూతన = నవ; **చేతోభవమూర్తిఁజూచి** - చేతోభవ = మన్మథుని వంటి; మూర్తిన్ = ఆకారము కలవానిని; చూచి = చూసి; **మది** - మదిన్ = మనసునందు; **సంతాపించుచున్నిట్లనున్** - సంతాపించుచున్ = మిక్కిలి తపించుచు; ఇట్లు = ఈ విధముగ; అనున్ = పలికెను.

10.2-362-ఉ.| ఇంతి = వనితా; మదీయ = నా యొక్క; **మానధనమెల్ల** - మాన = మానము అను; ధనము = సంపద; ఎల్లన్ = అంతటిని; హరించిన = దొంగిలించిన; **మ్రుచ్చునిమ్మెయింబంతమెలర్ప** - మ్రుచ్చున్ = దొంగను; ఇమ్మెయిన్ = ఈ విధముగ; పంతము = ప్రతిజ్ఞ; ఎలర్పన్ = నెరవేరగా; వ్రాసి = రాసి; **పటభాగనిరూపితుఁజేసినట్టి** - పట = చిత్తరువు యొక్క; భాగ = భాగములో; నిరూపితున్ = కనబడువానిగా; చేసినట్టి = చేసినట్టి; నీ = నీ; **యంతటి** - అంతటి = అంత ఎక్కువ; **పుణ్యమూర్తిఁగొనియాడఁగ** - పుణ్యమూర్తి = పుణ్యవంతురాలును; కొనియాడగ = పొగడుట; నేర్తునె = చేయగలనా, లేను; నీ = నీ; చరిత్రముల్ = నడవడికలు; వింతలె = కొత్తవా ఏమిటి, కాదు; **నాకునీ** - నా = నా; కున్ = కు; ఈ = ఈ; **మహితవీరు** - మహిత = గొప్ప; వీరున్ = వీరుడి యొక్క; **కులంబు** - కులంబున్ = వంశమును; **బలంబుఁజెప్పుమా** - బలంబున్ = సామర్థ్యములు; చెప్పుమా = చెప్పుము.

10.2-363-చ.| **అనవుడుఁజిత్రరేఖ** - అనవుడు = అనగా; చిత్రరేఖ = చిత్రరేఖ; **జలజాక్షికినిట్లనునీ** - జలజాక్షి = పద్మాక్షి, ఉష; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనున్ = పలికెను; ఈ = ఈ యొక్క; **కుమారకుండనఘుఁడు** - కుమారకుండు = చిన్నవాడు; అనఘుడు = పాపరహితుడు; **యాదవాన్వయసుధాంబుధి** - యాదవ = యాదవ; అన్వయ = వంశము అను; సుధాంబుధి = పాలసముద్రమునకు; **పూర్ణసుధాకరుండునాఁదనరిన** - పూర్ణ = నిండు; సుధాకరుండు = చంద్రుడు; నాన్ = అనగా; తనరిన = ప్రసిద్ధికెక్కిన; **కృష్ణపౌత్రకుఁడుదారచరిత్రుఁడు** - కృష్ణు = కృష్ణుని; పౌత్రకుడు = మనుమడు; ఉదార = సరళమైన; చరితుడు = నడవడిక కలవాడు; **భూరిసింహ** - భూరి = బహుమిక్కిలి; సింహ = శ్రేష్ఠమైన; **సంహననుఁడరాతిసైన్య** - సంహననుడు = శరీరము కలవాడు; అరాతి = శత్రు; సైన్య = సైన్యములను; **తిమిరార్కుఁడు** -

తిమిర = చీకటికి; అర్కుడు = సూర్యుడు; పేరనిరుద్ధుఁడంగనా - పేరు = నామధేయము; అనిరుద్ధుండు = అనిరుద్ధుడు; అంగనా = చిన్నదానా.

10.2-364-వ.| అని = అని; చెప్పి = చెప్పి; యేనతిత్వరితగతింజని - ఏను = నేను; అతి = మిక్కిలి; త్వరిత = వడిగల; గతిన్ = విధముగా; చని = వెళ్ళి; యక్కుమారరత్నంబుఁదోడ్కొని - ఆ = ఆ; కుమార = కుమార; రత్నంబున్ = శ్రేష్ఠుని; తోడ్కొని = కూడా తీసుకొని; వచ్చునంతకు - వచ్చున్ = వచ్చే; అంతకు = వరకు; సంతాపింపకుండుమని - సంతాపింపక = పరితపించకుండా; ఉండుము = ఉండుము; అని = అని; యా - ఆ = ఆ; క్షణంబ = క్షణములోనే; వియద్గమనంబునంజని - వియత్ = ఆకాశ; గమనంబునన్ = గమనమున; చని = వెళ్ళి; ముందట - ముందటన్ = ఎదురుగా.

10.2-365-క.| సరసిజముఖిగనుఁగొనె - సరసిజ = పద్మము వంటి; ముఖి = మోముకలామె; శుభ = శుభములచే; భరిత = నిండిన; విలోకన = చూపుచేత; విధూత = తొలగిన; భవ = సంసార; వేదనముంబరసాధనమును - వేదనమున్ = దుఃఖములు కలదానిని; పర = ముక్తి; సాధనమునున్ = సాధనమైన దానిని; సుకృతస్ఫురణాపాదనముఁగృష్ణు - సుకృత = పుణ్యము యొక్క; స్ఫురణ = ప్రకాశమును; ఆపాదనమున్ = కలిగించుదానిని; కృష్ణు = కృష్ణుని {కృష్ణుని పట్టణము - ద్వారక}; పుటభేదనమున్ = పట్టణమును.

10.2-366-వ.| కని = చూసి; డాయంజని - డాయన్ = దగ్గరకు; చని = వెళ్ళి; తదీయ = దాని యొక్క; సుషమావిశేషంబులకుంబరితోషంబునొందుచుంగామినీచరణ - సుషమా = శోభా; విశేషంబుల్ = అతిశయముల; కున్ = కు; పరితోషంబున్ = సంతోషమును; ఒందుచున్ = పొందుతు; కామినీ = స్త్రీల; చరణ = పాదముల; రణితమణినూపుర - రణిత = మోగుచున్న; మణి = రత్నాల; నూపుర = అందెలచేత; ఝుణంఝుణధ్వనిత - ఝుణంఝుణత్ = గల్లుగల్లు అని; ధ్వనిత = ధ్వనిస్తున్న; మణిగోపురంబునునతి - మణి = రతనాల; గోపురంబునున్ = గోపులములు; అతి = మిక్కిలి; విభవ = వైభవముచేత; విజిత = జయింపబడిన; గోపురంబునునగు - గో = స్వర్గలోకపు; పురంబునున్ = పట్టణము; అగు = ఐన; ద్వారకాపురంబు - ద్వారకాపురంబున్ = ద్వారకానగరము; నిశా = రాత్రి; సమయంబునంబ్రచ్ఛన్నవేషంబునంజొచ్చి - సమయంబునన్ = సమయమునందు; ప్రచ్ఛన్నవేషంబునన్ = మారువేషమున; చొచ్చి = ప్రవేశించి; కనకకుంభకలితసౌధాగ్రంబున - కనక = బంగారు; కుంభ = కుంభములు; కలిత = ఉన్న; సౌధ = మేడ; అగ్రంబునన్ = మీద; మణిదీపనిచయంబు - మణి = రత్నపు; దీప = దీపముల; నిచయంబున్ = సమూహము; ప్రకాశింపఁజంద్రకాంత - ప్రకాశింపన్ = ప్రకాశించుచుండగా; చంద్రకాంత = చంద్రకాంత; శిలాభవనంబున - శిలా = రాళ్ళచేకట్టబడిన; భవనంబునన్ = భవనమునందు; సుధాధామరుచిర - సుధాధామ = చంద్ర; రుచిర = కాంతి (వెన్నెల); రుచినిచయంబునపహసించు - రుచి = కాంతుల; నిచయంబున్ = సమూహమును; అపహసించు = పరిహాసము చేయు; హంసతూలికాతల్పంబున - హంసతూలికా = హంసల ఈకల (మెత్తని); తల్పంబునన్ = పాన్పుపై; నిజాంగనారతిశ్రమంబున - నిజ = తన; అంగనా = భార్యతోటి; రతి = రతిక్రీడవలని; శ్రమంబునన్ = బడలికచేత; నిద్రాసక్తుండై - నిద్రాసక్తుండు = నిద్రించినవాడు; ఐ = అయ్యి; యున్న - ఉన్న = ఉన్నట్టి; యనిరుద్ధుంజేరి - ఆ = ఆ; అనిరుద్ధున్ = అనిరుద్ధుని; చేరి = సమీపించి; తన = తన;

**యోగవిద్యామహత్త్వంబుననతనినెత్తుకొని** - యోగవిద్యా = యోగవిద్య యొక్క ; మహత్వంబునన్ = మహిమ వలన; అతనిన్ = అతనిని; ఎత్తుకొని = ఎత్తుకుపోయి; **మనోవేగంబున** - మనోవేగంబునన్ = మనస్సుయొక్కవేగముతో; **శోణపురంబునకుంజని** - శోణ = శోణ అను; పురంబున్ = పట్టణమున; కున్ = కు; చని = వెళ్ళి; **బాణాసురనందన** - బాణా = బాణుడు అను; అసుర = రాక్షసుని; నందన = పుత్రిక; **యగునుషాసుందరి** - అగు = ఐన; ఉషా = ఉష అను; సుందరి = అందగత్తె; **తల్పంబునందునిచి** - తల్పంబునన్ = పాన్పు, మంచము; అందున్ = అందు; ఉనిచి = ఉంచి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను. 10.2-367-క.| వనజాక్షి = పద్మాక్షి; చూడు = చూడుము; నీ = నీ యొక్క; **విభునినిమిషనగధీరు** - విభున్ = ప్రభువును; అనిమిషనగ = మేరుపర్వతము వంటి; ధీరున్ = ధైర్యము కలవానిని; **శూరునభినవమారున్** - శూరున్ = వీరుని; అభినవమారున్ = నవమన్మథుని; వనధి = సముద్రము వంటి; **గభీరునుదారుననిరుద్ధకుమారు** - గభీరున్ = గంభీరమైనవానిని; ఉదారునిన్ = సరళమైనవానిని; అనిరుద్ధ = అనిరుద్ధుడు అను; కుమారున్ = చిన్నవానిని; **విదళితాహితవీరున్** - విదళిత = చీల్చబడిన; అహిత = శత్రు; వీరున్ = వీరులు కలవానిని.

10.2-368-క.| **అనిననుషాసతిదన** - అనినన్ = అనగా; ఉషాసతి = ఉషాకన్య; తన = తన యొక్క; **మనముననమరాగిల్లి** - మనమునన్ = మనసునందు; అనురాగిల్లి = అనురాగము పొంది; **మేనఁబులకాంకురముల్** - మేనన్ = దేహమునందు; పులకాంకురముల్ = గగుర్పాటులు; **మొనయఁగనానందాశ్రులుగనుఁగవ** - మొనయగన్ = కలుగగా; ఆనంద = సంతోష; అశ్రులున్ = భాష్పములు; కను = కనుల; గవన్ = జంటలో; **జడిగురియ** - జడిన్ = వానవలె; కురియన్ = కురియగా; **ముఖవికాసమెలర్పన్** - ముఖ = మోమునందు; వికాసము = తేటదనము; ఎలర్పన్ = కలుగగా.

10.2-369-వ.| ఇట్లు = ఈ విధముగ ; **మనంబుననుత్సహించి** - మనంబునన్ = మనసునందు; ఉత్సహించి = సంతోషించి; **చిత్రరేఖంగనుంగొని** - చిత్రరేఖన్ = చిత్రరేఖను; కనుంగొని = చూసి; **యయ్యింతి** - ఆ = ఆ; ఇంతి = యువతి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-370-సీ.| అతివ = ఇంతి; నీ = నీ యొక్క; **సాంగత్యమను** - సాంగత్యము = సహవాసము; అను = అనెడి; **భానురుచి** - భాను = సూర్య; రుచిన్ = ప్రకాశముచేత; **నాకుఁ** - నా = నా; కున్ = కు; **గలుగుటఁగామాంధకారమడఁగెఁదరలాక్షి** - కలుగుటన్ = లభించుటచేత; కామ = మన్మథవేదన అను; అంధకారము = చీకటి; అడగెన్ = తొలగెను; తరలాక్షి = చిత్రరేఖ {తరలాక్షి - చలించు కన్నులు కల స్త్రీ}; నీ = నీ యొక్క; **సఖిత్వంబను** - సఖిత్వంబు = స్నేహము; అను = అను; **నావచేఁగడిఁది** - నావ = పడవ; చేన్ = చేత; కడిది = అసాధ్యమైన; **వియోగాబ్ధిఁగడవఁగంటినబల** - వియోగ = విరహము అను; అబ్ధిన్ = సముద్రమును; కడవగంటి = దాటగలిగితిన్; అబల = యువతి; నీ = నీ తోటి; **యనుబంధమను** - అనుబంధము = చేరిక; అను = అనెడి; **సుధావృష్టిచేనంగజ** - సుధా = అమృత; వృష్టి = జల్లు; చేన్ = వలన; అంగజ = మన్మథవేదన అను; **సంతాపమార్పఁగంటి** - సంతాపమున్ = తాపములను; ఆర్పంగంటి = చల్లార్చకొనగలిగితిని; వనిత = ఇంతి; నీ = నీతోటి; **చెలితనంబను** - చెలితనంబు = స్నేహము; అను = అనెడి; **రసాంజనముచే** - రసా = సిద్ధ; అంజనము =

అంజనము; చేన్ = చేత; నా = నా యొక్క; **మనోహర** - మనోహర = ప్రియుడు అను; **నిధానంబుఁగంటిఁగలలఁదోఁచిన** - నిధానంబున్ = నిధిని; కంటిన్ = పొందగలిగితిని; కలల = స్వప్నముల; లోన్ = అందు; తోచిన = కనబడిన.

10.2-370.1-తే.| **రూపుఁగ్రక్కన** - రూపున్ = స్వరూపమును; క్రక్కన = చటుక్కువ; లిఖించు = గీయు; **వారుఔనన్నఁదోడ్తెచ్చు** - వారున్ = వాళ్ళు; ఔను = సరే; అన్నన్ = అనినచో; తోడ్చెచ్చు = కూడాతీసుకొచ్చెడి; **వారుగలరె** - వారున్ = వారు; కలరె = ఉంటారా, ఉండరు; **నీటిలో** - నీరు = నీళ్ళు; లోన్ = లో; **జాడఁబుట్టించు** - జాడన్ = అడుగుల జాడను; పుట్టించు = కనిపెట్టు; నేర్పు = సామర్థ్యము; నీక = నీకే; **కాకగల్గునె** - కాక = తప్పించి; కల్గునె = వీలగుతుందా; **మూఁడు** - మూడు = మూడు (3); **లోకములయందు** - లోకముల = లోకముల; అందున్ = లోను.

10.2-371-వ.| అని = అని; వినుతించి = స్తుతించి; చిత్రరేఖను = చిత్రరేఖను; **నిజమందిరమునకుఁబోవంబనిచినం జనియెననంతరంబ** - నిజ = తన; మందిరమున్ = ఇంటి; కున్ = కి; పోవన్ = వెళ్ళుటకు; పనిచినన్ = పంపించగా; చనియెన్ = వెళ్ళిపోయెను; తదనంతరంబ = తరువాత; **వింతజనులకెవ్వరికింబ్రవేశింపరాని** - వింత = కొత్త; జనుల = వారి; కున్ = కి; ఎవ్వరు = ఏ ఒక్కరి; కిన్ = కి; ప్రవేశింపరాని = లోపలకురా శక్యముకాని; **యంతఃపురసౌధాంతరంబుననిరుద్ధుండు** - అంతఃపుర = అంతఃపురము యొక్క {అంతఃపురము - రాణివాసపు స్త్రీలు నివసించు గృహము}; సౌధ = మేడ; అంతరంబున్ = లోపల; అనిరిద్ధుండు = అనిరుద్ధుడు; మేల్కని = నిద్రలేచి; **యయ్యింతింగనుంగొని** - ఆ = ఆ; ఇంతిన్ = యువతిని, ఉషని; కనుంగొని = చూసి; **యప్పుడు** - అప్పుడు = అప్పుడు.

10.2-372-క.| **సురుచిర** - సు = మిక్కిలి; రుచిర = చక్కటి; **మృదుతల్పంబుననఁబరిరంభణ** - మృదు = మెత్తని; తల్పంబునన్ = పానిపుమీద; పరిరంభణ = కౌగలింతల; **సరసవచనభావకళా** - సరసవచన = సరసపుమాటలు; భావ = భావముల; కళా = కళల; చాతురి = నేర్పు; **మెఱయ** - మెఱయన్ = ప్రకాశింపగా; **రాకుమారుఁడు** - రాకుమారుడు = ప్రద్యుమ్నుడు; **తరుణీమణిఁబొందె** - తరుణి = స్త్రీలలో; మణిన్ = శ్రేష్ఠురాలిని; పొందెన్ = కూడెను; **మదనతంత్రజ్ఞుండై** - మదన = రతి; తంత్రజ్ఞుండు = శాస్త్రము తెలిసినవాడు; ఐ = అయ్యి.

10.2-373-వ.| **ఇవ్విధంబుననతిమనోహర** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; అతి = మిక్కిలి; మనోహర = అందమైన; **విభవాభిరామంబులగు** - విభవ = వైభవములచేత; అభిరామంబులు = చక్కటివి; అగు = ఐన; **దివ్యాంబరాభరణ** - దివ్య = గొప్ప; అంబరా = వస్త్రములు; ఆభరణ = అలంకారములు; **మల్యానులేపనంబులనుగర్పూర తాంబూలంబులను** - మాల్య = పూలమాలలు; అనులేపనంబులును = మైపూతలు; కర్పూర = పచ్చకర్పూరము వేసిన; తాంబూలంబులున్ = కిళ్ళీలు, తాంబూలములు; **వివిధాన్నపానంబులను** - వివిధ = బహువిధమైన; అన్న = అన్నములు; పానంబులనున్ = పానీయములుచేత; **సురుచిర** - సు = మిక్కిలి; రుచిర = కాంతివంతమైన; **మణిదీప** - మణి = రత్నాల; దీప = దీపములచేత; **నీరాజనంబులను** - నీరాజనంబులన్ = హారతులచేత; **సుగంధబంధురాగరుధూపంబులనునాటపాటల** - సుగంధ = మంచిగంధము; బంధుర = మేలైన; అగరుధూపంబులను = ఆగరుధూపములచేత; ఆట = నృత్యములు;

పాటలన్ = పాటలచేత; **వీణావినోదంబులనుబరితుష్టింబొంది** - వీణా = వీణావాయిద్యముల; వినోదంబులన్ = వేడుకలచేత; పరితుష్టిన్ = సంతృప్తిని; పొంది = పొంది; **కన్యాకుమారకులానందసాగరాంతర్నిమగ్నమానసులై** - కన్యా = ఉషాకన్య; కుమారకులు = అనిరుద్ధకుమారుడు; ఆనంద = సంతోషము అను; సాగర = సముద్రము; అంతర్ = లోపల; మగ్న = మునిగిన; మానసులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; **యుదయాస్తమయ** - ఉదయ = సూర్యోదయము; అస్తమయ = సూర్యాస్తమయములను; నిరూపణంబు = నిర్ణయించుకొనుట; **సేయనేరక** - చేయనేరక = చేయలేక; **ప్రాణంబులొక్కటియైన** - ప్రాణంబులు = ప్రాణములు; ఒక్కటి = ఒకటిగా కలసినవి; ఐన = అయినట్టి; **తలంపులంగదిసి** - తలంపులన్ = భావములతో; కదిసి = కూడి; **యిష్టోపభోగంబుల** - ఇష్ట = ఇచ్చవచ్చిన; ఉపభోగంబులన్ = సుఖానుభవములచేత; **సుఖియించుచుండిరంత** - సుఖియించుచున్ = అనుభవిస్తూ; ఉండిరి = ఉన్నారు; అంత = అటుపిమ్మట.

10.2-374-క.| **ఆలోననతిచిరమగు** - ఆలోనన = అంతలోపల; అతి = మిక్కిలి; చిరము = పెద్దది; అగు = ఐన; కాలము = కాలము; **సుఖలీల** - సుఖ = సౌఖ్యమైన; లీలన్ = విధముగా; **జరుగఁగా** - జరుగగా = గడవగా; **వరుసనుషాబాలాలలామకొయ్యనఁజూలేర్పడి** - వరుసనున్ = క్రమముగా; ఉషా = ఉష అను; బాల = యువతులలో; లలామ = ఉత్తమురాలు; కున్ = కు; ఒయ్యనన్ = మెల్లగా; చూలు = గర్భపిండము; ఏర్పడి = నిలిచి; **గర్భమొదవె** - గర్భమోదవెన్ = కడుపొచ్చెను; **సురుచిరభంగిన్** - సు = మిక్కిలి; రుచిర = విశదముగు; భంగిన్ = రీతిగా.

10.2-375-క.| ఆ = ఆ ప్రసిద్ధములైన; **చిన్నెలంగజాలలు** - చిన్నెలన్ = చిహ్నములను; అంగజాలలు = అంగరక్షకులు; **సూచి** - చూచి = చూచి; **భయాకులతనొంది** - భయ = వెరపు వలన ; ఆకులతన్ = వ్యాకులతను; ఒంది = పొంది; **స్రుక్కుచుఁదమలోనోచెల్ల** - స్రుక్కచున్ = సంతాపించుచు; తమలోన్ = వారిలోవారు; ఓచెల్ల = ఔరా; **యెట్టులో** - ఎట్టులో = ఎలానోఏమిటో; **యీ** - ఈ = ఈ; **రాచూలికిఁజూలు** - రాచూలి = రాకుమారి; కిన్ = కి; చూలు = గర్భము; నిలిచెరా = వచ్చిందిరా; **యిబ్భంగిన్** - ఈ = ఈ; భంగిన్ = రీతిగా.

10.2-376-క.| అని = అని; **గుజగుజవోవుచునిప్పనిదప్పక** - గుజగుజ = గుసగుసలు; పోవుచున్ = ఆడుతూ; ఈ = ఈ; పనిన్ = విషయమును; తప్పక = తప్పకుండా; **దనుజలోకపాలునితోడన్** - దనుజ = రాక్షస; లోకపాలుని = రాజు; తోడన్ = తోటి; **వినిపింపవలయునని** - వినిపింపవలయును = చెప్పాలి; అని = అని; వేచని = వేగంగావెళ్ళి; **బాణునిఁజేరి** - బాణునిన్ = బాణాసురుని; చేరి = దగ్గరకు వెళ్ళి; మ్రొక్కి = నమస్కరించి; **సద్వినయమునన్** - సత్ = మిక్కిలి; వినయమునన్ = వినయముతోటి.

10.2-377-క.| **మంతనమున** - మంతనమునన్ = రహస్యముగా; దేవర = ప్రభు; **కన్యాంతఃపురమేముగాచి** - కన్యా = రాకుమారి యొక్క; అంతఃపురమున్ = అంతఃపురమును; ఏమున్ = మేము; కాచి = కాపలా కాచి; **యరయుచునుండన్** - అరయుచున్ = చూస్తూ; ఉండన్ = ఉండగా; **వింతజనములకుఁజొరఁగ** - వింత = కొత్త; జనముల్ = వారల; కున్ = కు;

చొరగ = ప్రవేశించుట; దురంతము = దుర్లభము; విను = వినుము; పోతుటీఁగకైన - పోతు = మగ; ఈగ = ఈగ; కైనన్ = కి అయినను; సురారీ = బాణాసురా {సురారి - దేవతల శత్రువు, రాక్షసుడు}.

10.2-378-తే.| ఇట్టిచోఁగావలున్న - ఇట్టిచోన్ = ఇలా ఉండగా; కావలి = కాపలా; ఉన్న = ఉన్నట్టి; మేమెవ్వరమునునేమి - మేము = మేము; ఎవ్వరమున్ = ఏ ఒక్కరము; ఏమి = ఏమి; కనుమాయయో = కనికట్టో; కాని = కాని; యెఱుఁగమధిప - ఎఱుగము = తెలియము; అధిప = రాజా; నీ = నీ యొక్క; కుమారిక = కూతురు; గర్భంబు = కడుపు; నివ్వటిల్ల - నివ్వటిల్లన్ = పెరిగి; యున్నదన్నను - ఉన్నది = ఉంది; అన్ననున్ = అనగా; విని = విని; రోషయుక్తుఁడగుచు - రోష = కోపముతో; యుక్తుడు = కూడినవాడు; అగుచున్ = ఔతు.

10.2-379-వ.| అట్టియెడ - అట్టి = అటువంటి; ఎడన్ = సమయమునందు; దానవేంద్రుండు - దానవేంద్రుడు = బాణాసురుడు; రోషభీషణాకారుండై - రోష = కోపముచేత; భీషణ = భయంకరమైన; ఆకారుండు = ఆకారము కలవాడు; ఐ = అయ్యి; కటములదర - కటములు = చెక్కిళ్ళు; అదరన్ = అదురుతుండగా; బొమలు = కనుబొమలు; ముడివడంగనుంగవలననలకణంబులుప్పతిల్ల - ముడివడన్ = ముడిపడగా; కను = కళ్ళు; గవలన్ = రెంటినుండి; అనల = నిప్పు; కణములు = రవ్వలు; ఉప్పతిల్లన్ = పుట్టగా; సటలు = జూలు వెంట్రుకలను; పెటికినంజటులగతినెగయు - పెటికినన్ = పీకగా; చటుల = భయంకరమైన; గతిన్ = విధముగా; ఎగయు = ఎగిరెడి; సింగంబు - సింగంబున్ = సింహము; విధంబున - విధంబునన్ = వలె; లంఘించుచు - లంఘించుచున్ = దాటుతూ; భీకర = భయంకరమైన; కరవాలంబుగేలందాల్చి - కరవాలంబున్ = కత్తిని; కేలన్ = చేతిలో; తాల్చి = ధరించి; సముద్దండ - సమ = మిక్కిలి; ఉద్దండ = అధికమైన; గతింగన్యాసౌధాంతరంబునకుంజని - గతిన్ = వేగముతో; కన్యా = ఉషాకన్య యొక్క; సౌధ = మేడ; అంతరంబున్ = లోపలికి; చని = వెళ్ళి;

10.2-380-సీ.| కనియె - కనియెన్ = చూసెను; శుభోపేతుఁగందర్పసంజాతు - శుభ = శుభములతో; ఉపేతున్ = కూడుకొన్నవానిని; కందర్ప = మన్మథుని, ప్రద్యుమ్నుని; సంజాతున్ = పుత్రుని; మానితదేహునాజానుబాహు - మానిత = ఉన్నతమైన; దేహున్ = దేహము కలవానిని; ఆజానబాహున్ = ఆజానుబాహుని {ఆజానుబాహుడు - మోకాళ్ళునునట్లు వేలాడెడి చేతులు కలవాడు}; మకరకుండలకర్ణు - మకరకుండల = మకరకుండలములు కల; కర్ణున్ = చెవులు కలవానిని; మహితప్రభాపూర్ణుఁజిర - మహిత = గొప్ప; ప్రభా = తేజస్సుతో; ఆపూర్ణున్ = నిండుగా ఉన్నవానిని; చిర = మిక్కిలి; యశోల్లాసుఁగౌశేయవాసుఁగస్తూరికాలిప్తు - యశః = కీర్తిచేత; ఉల్లాసున్ = ప్రకాశించువానిని; కౌశేయవాసున్ = పట్టు బట్టలు కలవానిని; కస్తూరికా = కస్తూరి గంధము; ఆలిప్తున్ = పూసుకొన్నవానిని; ఘనకాంతికుముదాప్తు - ఘన = గొప్ప; కాంతిన్ = ప్రకాశము చేత; కుముదాప్తున్ = చంద్రుని వంటివానిని; హారశోభితవక్షునంబుజాక్షు - హార = ముత్యాలపేర్లుచేత; శోభిత = ప్రకాశించునట్టి; వక్షున్ = వక్షస్థలము కలవానిని; యదువంశతిలకు - యదు = యాదవ; వంశ = వంశమునకు; తిలకున్ = అలంకారమైన వానిని; మత్తాలినీలాలకు - మత్త = మదించిన; అలి = తుమ్మెదల వంటి; నీల = నల్లని; అలకున్ = ముంగురులు కలవానిని; నవపుష్పచాపుఁబూర్ణప్రతాపునభినవాకారునక్షవిద్యావిహారు - నవ =

నవ, క్రొత్త; పుష్పచాపున్ = మన్మథుని; పూర్ణ = కొరతలేని; ప్రతాపున్ = పరాక్రమము కలవానిని; అభినవ = నవనవాన్వితమైన; ఆకారున్ = స్వరూపము కలవాడు; అక్షవిద్యా = జూదమునందు; విహారున్ = తిరుగువాడు.

10.2-380.1-తే.| **మహితగుణవృద్ధు** - మహిత = గొప్ప; గుణ = సుగుణములచే; వృద్ధున్ = గొప్పవానిని; **మన్మథమంత్రసిద్ధుఁగలితపరిశుద్ధునఖిలలోకప్రసిద్ధుజతురుననిరుద్ధునంగనాజననిరుద్ధు** - మన్మథమంత్ర = రతితంత్రమునందు; సిద్ధున్ = సిద్ధిపొందినవానిని; కలిత = కూడి యున్న; పరిశుద్ధున్ = పరిశుద్ధము కలవానిని; అఖిల = సర్వ; లోక = లోకములందు; ప్రసిద్ధున్ = పేరుపొందినవానిని; చతురున్ = నేర్పరి; అనిరుద్ధున్ = అనిరుద్ధుని; అంగానాజన = స్త్రీలవద్ద; అనిరుద్ధు = అడ్డగింపబడనివాడు;

10.2-381-చ.| కని = కని; **కనలగ్గలింప** - కనలు = కోపము; అగ్గలింపన్ = అతిశయించగా; **సురకంటకుఁడుద్ధతి** - సురకంటకుడు = బాణాసురుడు {సురకంటకుడు - దేవతలకు శత్రువు, రాక్షసుడు}; ఉద్ధతిన్ = అతిశయముతో; **సద్భటావళింగనుఁగొని** - సద్భట = కావలి యోధుల; ఆవళిన్ = సమూహమును; కనుగొని = చూసి; **యీ** - ఈ = ఈ; **నరాధమునిఁగట్టుఁడు** - నర = మానవులలో; అధమునిన్ = అల్పుడిని; కట్టుడు = బంధించండి; **పట్టుఁడు** - పట్టుడు = పట్టుకొనండి; **కొట్టుఁడన్న** - కొట్టుడు = కొట్టండి; అన్నన్ = అనగా; **వారనుపమ** - వారు = వారు; అనుపమ = సాటిలేని; **హేతిదీధితులహర్పతితేజము** - హేతి = కత్తుల; దీధితులన్ = కాంతులతో; అహర్పతి = సూర్యుని; తేజమున్ = తేజస్సును; **మాయఁజేయ** - మాయన్ = మాసిపోవునట్లు; చేయన్ = చేయుచుండగా; **డాసిన** - డాసినన్ = సమీపించగా; **నృపశేఖరుండు** - నృప = రాజులలో; శేఖరుండు = శ్రేష్ఠుడు; **మదిఁజేవయు** - మదిన్ = మనసునందు; చేవయున్ = సామర్థ్యము; **లావును** - లావునున్ = బలము; నేర్పు = చాతుర్యము; దర్పమున్ = దర్పము.

10.2-382-చ.| కలిగి = ఉండుటచేత; **మహోగ్రవృత్తిఁబరిఘంబుగరంబున** - మహా = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; వృత్తిన్ = రీతిగా; పరిఘంబున్ = ఇనపకట్ల గుదియ; **లీలఁదాల్చి** - లీలన్ = విలాసముగా; తాల్చి = ధరించి; దోర్బల = భుజబలము యొక్క; **ఘనవిక్రమప్రళయభైరవు** - ఘన = గొప్ప; విక్రమ = పరాక్రమముచేత; ప్రళయ = ప్రళయ కాలపు; భైరవు = భైరవుని; **భంగి** - భంగిన్ = వలె; **విజృంభణక్రియా** - విజృంభణ = విజృంభించెడి; క్రియా = విధమైన; **కలననెదిర్చె** - కలనన్ = యుద్ధమున; ఎదిర్చెన్ = ఎదిరించెను; దానవ = రాక్షసుల; **నికాయముతోఁదలపాటుఁబోటునుంజలము** - నికాయము = సమూహము; తోన్ = తోటి; తలపాటున్ = తలపడుట; పోటునున్ = పరాక్రమము; చలమున్ = పట్టుదల; **బలంబు** - బలంబున్ = శక్తి; **ధైర్యమును** - ధైర్యమున్ = ధైర్యము; శౌర్యము = శూరత్వము; ప్రేటును = కొట్టుటను; **వాటుఁజూపుచున్** - పాటున్ = పడవేయుట; చూపుచున్ = చూపించుచు.

10.2-383-చ.| **పదములుబాహులుందలలు** - పదములున్ = కాళ్ళు; బాహులున్ = చేతులు; తలలు = శిరస్సులు; **ప్రక్కలుచెక్కులు** - ప్రక్కలు = పక్కభాగములు; చెక్కులున్ = చెక్కిళ్ళు; **జానుయుగ్మముల్** - జాను = మోకాళ్ళ; యుగ్మముల్ = జంటలు; **రదములుగర్ణముల్** - రదములున్ = దంతములు; కర్ణముల్ = చెవులు;

**మెడలురంబులుమూఁపులువీఁపులూరువుల్** - మెడలు = కంఠములు; ఉరంబులున్ = వక్షస్థలములు; మూపులు = భుజములు; వీపులు = వీపులు; ఊరువుల్ = తొడలు; **చిదురుపలై** - చిదురుపలు = చిన్నచిన్నముక్కలు; ఐ = అయ్యి; **ధరందొఱఁగఁజిందఱవందఱ** - ధరన్ = భూమిమీద; తొఱగన్ = పడగా; చిందఱవందఱ = ఛిన్నాభిన్నము; **సేయ** - చేయన్ = చేయగా; సైనికుల్ = భటులు; కదన = యుద్ధమునకు; **పరాఙ్ముఖక్రమముఁగైకొని** - పరాఙ్ముఖ = పెడముఖము అగు; క్రమమున్ = విధమును; కైకొని = అవలంభించి; పాఱిరి = పారిపోయిరి; **కాందిశీకులై** - కాందిశీకులు = వెఱపుతోపారిపోవు వారు; ఐ = అయ్యి.

10.2-384-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = రీతిగా; సైన్యంబు = సైన్యము; **దైన్యంబునొంది** - దైన్యంబున్ = దీనత్వమును; ఒంది = పొంది; **వెఱచియుంబఱచియు** - వెఱచియున్ = భయపడిపోయి; పఱచియున్ = పారిపోయి; **విచ్చియుంజచ్చియుఁగలంగియునలంగియు** - విచ్చియున్ = విడిపోయి; కలంగియున్ = కలతచెంది; **విఱిగియు** - విఱిగియున్ = వెనుదీసి; **సురిఁగియుఁజెదరియు** - సురిగియున్ = దాగి; చెదరియున్ = చెదిరిపోయి; **బెదరియుఁజేవదఱిఁగినుఱుములై** - బెదరియున్ = బెదిరిపోయి; చేవన్ = బలము; తఱిగి = తగ్గిపోయి; నుఱుములు = తొక్కిటలు; ఐ = చెంది; తన = అతని; **మఱుఁగు** - మఱుగునన్ = చాటుకి; **సొచ్చిన** - చొచ్చినన్ = చేరగా; బాణుండు = బాణుడు; **శౌర్యధురీణుండునుగోపోద్దీపిత** - శౌర్య = పరాక్రమము; ధురీణుండును = వహించినవాడు; కోప = కోపముచేత; ఉద్దీపిత = ఉద్రేకించిన; **మానసుండునై** - మానసుండున్ = మనస్సు కలవాడు; ఐ = అయ్యి; కదిసి = చేరి; **యేసియు** - ఏసియున్ = బాణములు వేసి; **వ్రేసియుఁబొడిచియు నడిచియుఁ బెనంగి** - వ్రేసియున్ = కత్తితో కొట్టి; పొడిచియున్ = శూలముతే పొడిచి; అడచియున్ = గదతో అణచి; పెనంగి = పెనుగులాడి;

10.2-385-క.| **క్రుద్ధుండై** - క్రుద్ధుండు = కోపించినవాడు; ఐ = అయ్యి; **యహిపాశ** - అహిపాశ = నాగపాశముచేత {నాగపాశము - వరుణుని ఆయుధము, (ఇది ప్రయోగింపబడిన వాని చలనములు బంధింపబడును)}; **నిబద్ధుంగావించెనసురపాలుఁడు** - నిబద్ధున్ = కట్టుబడ్డవాని; కావించెన్ = చేసెను; అసురపాలుడు = బాణాసురుడు; **రణసన్నద్ధున్** - రణ = యుద్ధమునకు; సనద్ధున్ = సిద్ధమగానున్నవానిని; **శరవిద్ధున్ననిరుద్ధున్** - శరవిద్ధున్ = బాణములునాటినవానిని; అనిరుద్ధున్ = అనిరుద్ధుని; **మహితప్రబుద్ధు** - మహిత = గొప్ప; ప్రబుద్ధున్ = మంచిబుద్ధులుకలవానిని; **రూపసమృద్ధున్** - రూప = అందము; సమృద్ధున్ = అధికముగా కలవానిని.

10.2-386-వ.| ఇట్లు = ఈ విధముగ; కట్టి = బంధించి; **త్రోచిననుషాసతి** - త్రోచినన్ = తోసివేయగా; ఉషాసతి = ఉషాదేవి; **శోకవ్యాకులితచిత్తయై** - శోక = దుఃఖముచేత; వ్యాకులిత = కలతచెందిన; చిత్త = మనస్సు కలామె; ఐ = అయ్యి; **యుండెనంత** - ఉండెను = ఉండెను; అంతన్ = అప్పుడు.

10.2-387-క.| **నీలపటాంచితమై** - నీల = నల్లని; పట = బట్టచేత; అంచితము = అలంకరింపబడినది; ఐ = అయ్యి; **సువిశాలంబై** - సు = మిక్కిలి; విశాలంబు = పెద్దది; ఐ = అయ్యి; **వాయునిహతిఁజండధ్వనినాభీలమగునతని** - వాయు =

గాలి; నిహతిన్ = తగులుటచేత; చండ = గట్టి; ధ్వనిన్ = శబ్దముతో; ఆభీలము = భయంకరము; అగు = ఐన; అతని = అతని (బాణుని); **కేతనమాలోననకారణంబ** - కేతనము = జండా; ఆలోనన్ = అంతలోనే; అకారణంబ = కారణములేకుండ; **యవనింగూలెన్** - అవనిన్ = నేలపై; కూలెన్ = పడిపోయెను.

10.2-388-క.| అది = దానిని; చూచి = చూసి; **దనుజపాలుఁడు** - దనజపాలుడు = బాణాసురుడు; **మదనాంతకుఁడాడినట్టి** - మదనాంతకుడు = శివుడు {మదనాంతకుండు - మన్మథుని దేహము అంతము చేసినవాడు, శివుడు}; ఆడినట్టి = పలికినట్టి; మాట = పలుకు; **నిజముగాఁగదనంబుగలుగుననుచునుఎదురెదురేచూచుచుండెనెంతయుఁబ్రీతిన్** - నిజము = తథ్యమైనది; కాన్ = అగునట్లు; కదనంబున్ = యుద్ధము; కలుగున్ = జరుగును; అనుచునున్ = అంటు; ఎదురు = ప్రతివిరోధికై; ఎదురేచూచుచుండె = ప్రతీక్షించుచుండెను; అంతయున్ = అంతట; ప్రీతిన్ = ఇష్టపూర్వకముగా;

10.2-389-వ.| **అంతనక్కడ** - అంతన్ = ఆ సమయమునందు; అక్కడ = అక్కడ.

10.2-390-క.| **ద్వారకలోననిరుద్ధకుమారుని** - ద్వారక = ద్వారకానగరము; లోనన్ = అందు; అనిరుద్ధ = అనిరుద్ధుడు అను; కుమారునిన్ = పిల్లవాని యొక్క; **పోకకును** - పోక = వెళ్ళిపోవుట; కునున్ = కు; **యదుసమాజము** - యదు = యాదవ; సమాజము = సమూహము అంతా; **వగలంగూరుచునొకవార్తయు** - వగలన్ = విచారములందు; కూరుచున్ = చెందుతూ; ఒక = ఒక్కటైనా; వార్త = విషయము; వినసేరక = వినజాలకపోవుటచేత; **చింతింపనాల్గునెలలరిగె** - చింతింపన్ = దుఃఖించుచుండగా; నాల్గు = నాలుగు (4); నెలలు = మాసములు; అరిగెన్ = గడచినవి; నృపా = పరీక్షిన్మహారాజా.

10.2-391-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.2-392-క.| శారద = శరత్కాలపు; నిర్మల = స్వచ్ఛమైన; నీరద = మేఘము యొక్క; పారద = పాదరసము యొక్క; **రుచిదేహుఁడతుల** - రుచి = వర్ణము కల; దేహుడు = దేహము కలవాడు; అతుల = సాటిలేని; **భాగ్యోదయుఁడా** - భాగ్య = అదృష్టము; ఉదయుడు = కలవాడు; ఆ = ఆ; **నారదముని** - నారద = నారదుడు అను; ముని = ఋషి; **యేతెంచెనపార** - ఏతెంచెన్ = వచ్చెను; అపార = మేరలేని; **దయామతి** - దయా = దయగల; మతి = బుద్ధి కలవాడు; **మురారిభజన** - మురారి = కృష్ణుని; భజన = సేవించెడి; ప్రీతిన్ = కోరికతో.

10.2-393-వ.| ఇట్లు = ఈ విధముగా ; **సనుదెంచిన** - చనుదెందిన = వచ్చినట్టి; **యద్దివ్యమునికి** - ఆ = ఆ; దివ్య = దేవతా; ముని = ఋషి; కిన్ = కి; నిర్మల = స్వచ్ఛమైన; **మణివినిర్మిత** - మణి = రత్నాలచే; వినిర్మిత = బాగాతయారుచేసిన; **సుధర్మాభ్యంతరంబున** - సుధర్మ = సుధర్మసభ {సుధర్మసభ - ఇంద్రుడు కృష్ణునికి గోవర్ధనగిరి ధరించిన పిమ్మట బహూకరించిన దేవ సభ }; అభ్యంతరమునన్ = లోపల; యదు = యాదవ; వృష్ణి = వృష్ణిక; **భోజాంధకవీరులుగొలువంగొలువున్నగమలలోచనుండు** - భోజ = భోజ; అంధక = అంధక; వీరులున్ = యోధులు; కొలువన్ = సేవించుచుండగా; కొలువున్న = కొలువుతీరి ఉన్నట్టి; కమలలోచనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు;

ప్రత్యుత్థానంబు = ఎదురేగుట; చేసి = చేసి; **యర్ఘ్యపాద్యాది** - అర్ఘ్య = పూజకుతగినది ఇచ్చుట {అర్ఘ్యము - పూజకొఱకైనది, అష్టార్ఘ్యములు - 1పెరుగు 2తేనె 3నెయ్యి 4అక్షతలు 5గఱిక 6నువ్వులు 7దర్భలు 8పుష్పము అను పూజకొరకైనది }; పాద్య = కాళ్ళకై జలాదికమిచ్చుట; ఆది = మొదలగు; **విధులంబూజించి** - విధులన్ = మర్యాదలచేత; పూజించి = గౌరవించి; సముచిత = తగినట్టి; **కనకాసనాసీనుంజేసిననత్తాపసోత్తముండు** - కనక = బంగారు; ఆసన = పీఠముపై; ఆసీనున్ = కూర్చున్నవానిగా; చేసినన్ = చేయగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; తాపస = మునులలో; ఉత్తముండు = గొప్పవాడు; **పురుషోత్తమునుదాత్తతేజోనిధింబొగడి** - పురుషోత్తమునున్ = కృష్ణుని; ఉదాత్త = ఉన్నతమైన; తేజస్ = తేజస్సునకు; నిధిన్ = ఉనికిపట్టైనవానిని; పొగిడి = స్తుతించి; **యనిరుద్ధు** - అనిరుద్ధు = అనిరుద్ధుని; **వృత్తాంతంబంతయుఁదేటపడనెఱింగించి** - వృత్తాంతంబు = విషయము; అంతయున్ = అంతటిని; తేటపడన్ = విశదమగునట్లు; ఎఱింగించి = తెలిపి; **యప్పుండరీకాక్షుని** - ఆ = ఆ; పుండరీకాక్షుని = పద్మాక్షుని, కృష్ణుని; **చేతనామంత్రణంబు** - చేత = వలన; ఆమత్రణంబు = అనుమతి; **వడసి** - పడసి = పొంది; **యంతర్ధానంబు** - అంతర్ధానంబున్ = అదృశ్యము అగుట ; **నొందెఁదదనంతరంబ** - ఒందెన్ = పొందెను; తదనంతరంబ = అటుపిమ్మట; కృష్ణుండు = కృష్ణుడు; **శుభముహూర్తంబున** - శుభ = మంచి; ముహూర్తంబునన్ = ముహూర్తమునందు; **దండయాత్రాభిముఖుండై** - దండయాత్ర = యద్ధమునకై తరలెడి; అభిముఖుండు = సిద్ధమగువాడు; ఐ = అయ్యి; **ప్రయాణభేరి** - ప్రయాణ = ప్రయాణమును తెలుపు; భేరి = పెద్దనగారా; ప్రేయించి = వాయింపించి; **బలంబుల** - బలంబులన్ = సైన్యమును; **వెడలింప** - వెడలింపన్ = బయలుదేరుటకు; **బ్రద్దలవారిం బనిచి** - బ్రద్దలవారిన్ = బెత్తాలుపట్టుకొనువారిని; పనిచినన్ = ఆజ్ఞాపించగా; **తానునుగట్టాయితం బయ్యెనంత** - తానునున్ = అతను కూడ; కట్టాయితంబు = సిద్ధమగుట; అయ్యెను = చేసెను; అంత = పిమ్మట.

10.2-394-సీ.| హార = కంఠాభరణములు; కిరీట = కిరీటము; కేయూర = భుజకీర్తులు; కంకణ = చేతి గాజులు; **కటకాంగుళీయక** - కటక = ముంజేతి కడియములు; అంగుళీయక = ఉంగరములు; **నూపురాది** - నూపుర = కాలి అందెలు; ఆది = మున్నగు; వివిధ = నానా విధమైన; **భూషణప్రతతిచేఁబొలుపారు** - భూషణ = ఆభరణముల; ప్రతతి = సమూహము; చేన్ = చేత; పొలుపారు = చక్కనైన; **కరముల** - కరములన్ = చేతులతో; **ఘనగదా** - ఘన = గొప్ప; గదా = గద; శంఖ = శంఖము; **చక్రములుదనర** - చక్రములున్ = చక్రములు; తనరన్ = ఒప్పుచుండగా; సురభి = మురు అనెడి సుగంధద్రవ్యము, మనోహరమైన; చందన = మంచి గంధము; లిప్త = పూయబడిన; **సురుచిరోరస్స్థలిఁబ్రవిమల** - సు = మంచి; రుచిర = ప్రకాశించుచున్న; ఉరస్స్థలిన్ = వక్షస్థలమున; ప్ర = మిక్కిలి; విమల = స్వచ్ఛమైన; **కౌస్తుభప్రభలు** - కౌస్తుభ = కౌస్తుభమణి యొక్క; ప్రభలు = కాంతులు; **నిగుడఁజెలువారు** - నిగుడన్ = ప్రసరించుచుండగా; చెలువారు = అందగించునట్టి; పీత = పచ్చటి; **కౌశేయచేలము** - కౌశేయ = పట్టు; చేలమున్ = వస్త్రమును; కాసె = గోచీపెట్టి; **వలనుగా** - వలనుగాన్ = విధముగా; **రింగులువాఱఁగట్టి** - రింగులువాఱన్ = కుచ్చెళ్ళు పోసి; కట్టి = ధరించి.

10.2-394.1-తే.| శైబ్య = శైబ్య; సుగ్రీవ = సుగ్రీవ; మేఘ = మేఘ; పుష్పక = పుష్పక; **వలాహకములఁబూన్చిన** - వలాహకములన్ = వలాహకమను గుర్రాలు; పూన్చిన = కట్టిన; **తేరాయితముగఁజేసి** - తేరు = రథమును; ఆయితముగన్ = సిద్ధముగ; చేసి = చేసి; **దారుకుఁడుదేరనెక్కె** - దారుకుడు = దారుకుడు; తేరన్ = తీసుకురాగా; ఎక్కెన్ = అధిరోహించెను; **మోదంబెలర్ప** - మోదంబు = సంతోషము; ఎలర్పన్ = అతిశయించగా; **భానుఁడుదయాచలంబెక్కు** - భానుడు = సూర్యుడు; ఉదయాచలంబున్ = తూర్పుకొండను; ఎక్కు = ఎక్కెడి; **పగిది** - పగిదిన్ = విధముగా; మెఱసి = అతిశయించి.

10.2-395-వ.| ఇట్లు = ఈ విధముగా; **రథారోహణంబు** - రథా = రథమును; ఆరోహణంబు = ఎక్కుట; **సేసి** - చేసి = చేసి; **భూసురాశీర్వచనపూతుండును** - భూసుర = విప్రుల; ఆశీర్వచన = దీవెనలచే; పూతుండును = పవిత్రుండును; మహిత = పూజనీయమైన; **దుర్వాంకురాలంకృతుండును** - దుర్వాంకుర = గఱికపోచలచే; అలంకృతుండును = అలంకరింపబడినవాడును; **లలితపుణ్యాంగనా** - లలిత = మనోజ్ఞమైన; పుణ్యాంగనా = పునిస్త్రీల యొక్క; కర = చేతులు అను; **కిసలయకలిత** - కిసలయ = చిగుళ్ళ అందు; కలిత = కలిగిన; **శుభాక్షత** - శుభ = శుభసూచకములైన; అక్షత = అక్షంతలు; **విన్యాసభాసురమస్తకుండును** - విన్యాస = ఉంచబడిన; భాసుర = ప్రకాశించుచున్న; మస్తకుండును = తల కలవాడు; మాగధ = స్తుతిపాఠకుల యొక్క; మంజుల = రమణీయమైన; **గానానుమోదితుండును** - గానా = పాటలచేత; అనుమోదితుండును = సంతోషించినవాడు; **వందిజనసంకీర్తనా నందితుండునుపాఠక** - వందిజన = బిరుదులుగ్గడించువారి; సంకీర్తనా = పొగడ్తలచేత; ఆనందితుండును = సంతోషించినవాడు; పాఠక = వేదపాఠకుని; **పఠనరవ** - పఠన = చదివెడి; రవ = నాదములచేత; వికాసిత = తేటబారిన; **హృదయుండునునయి** - హృదయుండును = మనస్సు కలవాడు ; అయి = అయ్యి; **వెడలునవసరంబున** - వెడలు = బయలుదేరెడి; అవసరంబునన్ = సమయమునందు;

10.2-396-సీ.| బలభద్ర = బలరాముడు; సాత్యకి = సాత్యకి; ప్రద్యుమ్న = ప్రద్యుమ్నుడు; ముఖ = మొదలగు; యదు = యదువులు; వృష్ణి = వృష్ణికులు; **భోజాంధక** - భోజ = భోజులు; అంధక = అంధకులు లోని; **వీరవరులు** - వీర = శూరులలో; వరులు = శ్రేష్ఠులు; దుర్వార = నివారింపరాని; పరిపంథి = శత్రువుల యొక్క; **గర్వభేదన** - గర్వ = అహంకారమును; భేదన = భేదింపజేసెడి; కళా = విద్యయందు; **చతురబాహాబలోత్సాహలీల** - చతుర = నేర్పుగల; బాహాబల = భుజబలముతోటి; ఉత్సాహ = విడువని పూనిక కల; లీలన్ = విధముగ; వారణ = ఏనుగుల; స్యందన = రథముల; వాజి = గుర్రముల; **సందోహంబు** - సందోహంబున్ = సమూహమును; సవరణ = సమాయత్తము; **సేయించి** - చేయించి = చేయించి; సంభ్రమమున = వేగిరపాటుతో; సముచిత = తగినట్టి; ప్రస్థాన = యుద్ధయాత్రకైన; చటుల = అదిరెడి; **భేరి** - భేరీ = నగారాల; భూరి = అతిమిక్కిలి; **ఘోషమంభోనిధి** - ఘోషము = ధ్వని; అంభోనిధి = సముద్రపు {అంభోనిధి - నీటికి ఉనికిపట్టు, సముద్రము}; **ఘోషమడఁప** - ఘోషమున్ = ధ్వనిని; అడపన్ = అణచివేయుచుండ.

10.2-396.1-తే.| **ద్వాదశాక్షౌహిణీ** - ద్వాదశా = పన్నెండు (12); అక్షౌహిణీ = అక్షౌహిణులు; **బలోత్కరములోలి** - బలోత్కరములు = సేనాసమూహములు; ఓలిన్ = వరుసగా; **నడచెఁగృష్ణుని** - నడచెన్ = నడచినవి; కృష్ణుని = కృష్ణుని;

రథము = రథమును; వెన్నంటి = అనుసరించుచు; **చెలఁగి** - చెలగి = విజృంభించి; **పృథులగతి** - పృథుల = అధికమైన; గతిన్ = వేగముతో; మున్ = పూర్వము; భగీరథు = భగీరథుని; రథము = రథమును; **వెనుకననుగమించు** - వెనుకన్ = వెనుకనే; అనుగమించు = అనుసరించిన; **వియన్నదిననుకరించి** - వియన్నది = ఆకాశగంగను {వియన్నది - వియత్ (ఆకాశ) నది, గంగ}; అనుకరించి = పోలి.

10.2-397-వ.| **ఇవ్విధంబునంగదలి** - ఈ = ఈ; విధంబునన్ = రీతిని; కదలి = బయలుదేరి; **కతిపయ** - కతిపయి = అనేకమైన; **ప్రయాణంబుల** - ప్రయాణంబులన్ = ప్రయాణులచేత; **శోణపురంబు** - శోణపురంబున్ = శోణపురమును; **సేరంజని** - చేరన్ = దగ్గరకు; చని = వెళ్ళి; వేలాలంఘునంబు = పొలిమేరదాటుటు; **సేసి** - చేసి = చేసి; **యదువీరులంత** - యదు = యాదవ; వీరులు = యోధులు; అంతన్ = అంతట.

10.2-398-మ.| **సరిదారామ** - సరిత్ = నదులు; ఆరామ = ఉద్యానవనములు; **సరోవరోపవన** - సరోవర = చెరువులు; ఉపవన = తోటలు; **యజ్ఞస్థానముల్** - యజ్ఞ = యాగ; స్థానముల్ = శాలలు; మాపి = పాడుచేసి; **వే** - వేన్ = శీఘ్రముగా; పరిఖల్ = అగడ్తలు; పూడిచి = మట్టితోనింపేసి; **యంత్రముల్దునిమి** - యంత్రముల్ = కీలు కల సాధనములు; తునిమి = ముక్కలుచేసి; **వప్రవ్రాతముల్** - వప్ర = కోటబురుజుల; వ్రాతముల్ = సమూహములను; ద్రొబ్బి = పడగొట్టి; **గోపురముల్గూలఁగఁద్రోచి** - గోపురముల్ = తోరణద్వారములను; కూలంగద్రోచి = కూలగొట్టి; **సౌధభవనంబుల్** - సౌధ = అంతస్థుల; భవనంబుల్ = ఇళ్ళు; నూకి = తోసేసి; ప్రాకారముల్ = ప్రహరీ గోడలను; ధరణింగూల్చి = నేలగూల్చి; కవాటముల్ = తలుపులను; **విఱిచిరుద్దండక్రియాలోలురై** - విఱిచి = విరగ్గొట్టి; ఉద్దండ = ఉద్ధండమైన; క్రియన్ = పనులుచేయుటందు; లోలురు = లగ్నమైనవారు; ఐ = అయ్యి.

10.2-399-వ.| **ఇట్లనేకప్రకారంబులు** - ఇట్లు = ఇలా; అనేక = నానా; ప్రకారంబులన్ = విధములుగా; గాసి = వేధించుట; చేసి = చేసి; **పురంబు** - పురంబున్ = పట్టణమును; నిరోధించి = ముట్టడించి; పేర్చి = విజృంభించి; **యార్చినంజూచి** - ఆర్చినన్ = బొబ్బలు పెట్టగా; చూచి = కనుగొని; **యాగ్రహసమగ్రోగ్రమూర్తియై** - ఆగ్రహ = కోపముచేత; సమగ్ర = పూర్తిగా; ఉగ్ర = భయంకరమైన; మూర్తి = ఆకారము కలవాడు; ఐ = అయ్యి; బాణుండు = బాణాసురుడు; సమర = యుద్ధమునకై; **సన్నాహసంరంభ** - సన్నాహ = సిద్ధపడుటలోని; సంరంభ = వేగిరపాటుతో; **విజృంభమాణుండై** - విజృంభమాణుండు = చెలరేగుచున్నవాడు; ఐ = అయ్యి; **సంగరభేరి** - సంగర = యుద్ధ; భేరిన్ = భేరీని; **వ్రేయించిన** - వ్రేయించినన్ = కొట్టించగా.

10.2-400-సీ.। **ఆచక్రవాళాచలాచక్రమంతయు** - ఆచక్రవాళాచల చక్రము = భూమండలము {ఆచక్రవాళాచలచక్రము - అచల (పర్వతముల) చక్రము (గుంపుల) పర్యంతము కల చక్రవాళము (మండలము), భూమండలము}; అంతయున్ = సర్వము; బలసి = విజృంభించి; కుమ్మరిసారె = కుండలు చేయు చక్రము {కుమ్మరిసారె - కుండలు చేయువాని చక్రము}; **పగిదిఁదిరిగె** - పగిదిన్ = వలె; తిరిగెన్ = తిరిగిపోయినది; ఘన = గొప్ప; **ఘోణిఖురకోటి** - ఘోణి = వరాహము యొక్క; ఖుర = గిట్టల; కోటి = సమూహముచేత; ఘట్టిత = కొట్టబడిన; నదముల = కాలువల; **కరణినంభోనిధుల్గలఁగి** - కరణిన్ = వలె;

అంభోనిధుల్ = సముద్రములు; కలగి = అల్లకల్లోలముల్లై; పొరలెఁగాలరుద్రాభీల - పొరలెన్ = పొర్లిపోయెను; కాల = ప్రళయకాలపు; రుద్ర = రుద్రుని యొక్క; ఆభీల = భయంకరమైన; కర = చేతిలోని; శూలహతి - శూల = త్రిశూలము యొక్క; హతిన్ = దెబ్బకు; రాలు = పడెడి; పిడుగుల = పిడుగుల; గతి - గతిన్ = వలె; రాలె - రాలెన్ = రాలిపోయెను; నుడుగణంబు - ఉడు = నక్షత్రముల; గణంబున్ = సమూహములు; చటులానిలోద్ధూత - చటుల = తీవ్రమైన; అనిల = గాలిచేత; ఉద్ధూత = ఎగురగొట్టబడిన; శాల్మలీతూలంబు - శాల్మలీ = బూరుగు; తూలంబు = దూది; చాడ్పున - చాడ్పునన్ = రీతిని; మేఘముల్ = మేఘములు; చదలఁదూలె - చదలన్ = ఆకాశమునందు; తూలెన్ = చెదిరిపోయినవి.

10.2-400.1-తే.। గిరులు = కొండలు; వడఁకాడె - వడకాడెన్ = అదిరినవి; దివి = ఆకాశము; పెల్లగిల్లె - పెల్లగిలెలన్ = ఉన్మీలితమయ్యె; సురల = దేవతల; గుండెలవిసె - గుండెలు = హృదయములు; అవిసెన్ = పగిలెను; రసాతలక్షోభమొదవె - రసాతల = పాతాళము యొక్క; క్షోభము = అల్లకల్లోలమగుట; ఒదవెన్ = కలిగెను; దిక్కులదరె - దిక్కులు = దిక్కలు; అదరెన్ = అదరెను; విమానముల్ = విమానములు; తెరలి = తుళ్ళి; చెదరెఁగలఁగి - చెదరెన్ = చెదిరినవి; కలగి = కలతనొంది; గ్రహరాజ = సూర్యుని; చంద్రుల = చంద్రుడుల; గతులుదప్పె - గతులు = గమనములు; తప్పెన్ = తప్పినవి.

10.2-401-వ.। అట్టి = అలాంటి; సమర = యుద్ధ; సన్నాహంబునకుఁగట్టాయితంబై - సన్నాహంబున్ = ప్రయత్నమున; కున్ = కు; కట్టాయితంబు = సిద్ధపడినది; ఐ = అయ్యి; మణిఖచితభర్మవర్మ - మణి = రత్నాలు; ఖచిత = పొదగబడిన; భర్మ = బంగారు; వర్మ = కవచముల; నిర్మలాంశు - నిర్మల = స్వచ్ఛమైన; అంశు = కిరణముల; జాలంబులును = సమూహములు; శిరస్త్రాణ - శిరస్ త్రాణ = తలపాగాల; కిరీట = కిరీటముల; కోటి = సమూహములందు; ఘటిత = కూర్చబడిన; వినూత్నరత్నప్రభాపటలంబులునుగనక - వినూత్న = సరికొత్త; రత్న = రత్నముల యొక్క; ప్రభా = కాంతుల; పటలంబులును = సమూహములు; కనక = బంగారపు; కుండల = చెవికుండలములు; గ్రైవేయ = కంఠాభరణములు; హార = దండలు; కంకణ = చేతి కంకణములు; తులాకోటి = కాలి అందెలు; వివిధ = అనేకరకముల్లైన; భూషణవ్రాత - భూషణ = అలంకారముల; వ్రాత = సమూహముల; రుచినిచయంబులును బ్రచండ - రుచి = కాంతుల; నిచయంబులును = సమూహములు; ప్రచండ = మిక్కిలి చురుకైన; బాహుదండ - బాహు = చేతులు అను; దండ = కర్రల, లాఠీల; సహస్రంబున - సహస్రంబును = వెయ్యితో; వెలుంగుచు = ప్రకాశించుచు; శర = అమ్ములు; శరాసన = విల్లులు; శక్తి = శక్తి అను ఆయుధములు {శక్తి - పలుచేతులు వంటి ప్రక్క యలుగులును నిడుపాటి మొనయును కలిగిన ఆయుధ విశేషము, ఇంకోలా గంటలుకట్టినఒకలాంటిబాణము, ఇంకోలా చర్నాకోల}; ప్రాస = బల్లెములు; తోమర = చర్నాకోలలు, సర్వలలు; గదా = గదలు; కుంత = ఈటెలు; ముసల = రోకళ్ళు; ముద్గర = ఇనుప గుదియలు; భిందిపాల = విడిచివాటుగుదియలు; కరవాల = కత్తులు; పట్టిస = అడ్డకత్తి; శూల = శూలము; క్షురికా = చురకత్తి; పరశు = గొడ్డలి; పరిఘాది - పరిఘ = ఇనపకట్లగుదియ; ఆది = మున్నగు; నిశాత = మిక్కిలి వాడియైన; హేతివ్రాతదీధితులును - హేతి = ఆయుధముల; వ్రాత = సమూహముల; దీధితులును = కాంతులు; వియచ్చరకోటి - వియత్ = ఆకాశమునందు; చర = తిరుగుచున్నవారికి; కోటి = ఎల్లర; నేత్రంబులకు - నేత్రంబుల్ = కళ్ళ; కున్ = కి; మిఱుమిట్లుగొలుపంగనకాచల - మిఱుమిట్లుగొలుపన్ =

చీకట్లుకమ్ముచుండగా {మిఱుమిట్లు కొలుపు - మిక్కిలి అధికమైన కాంతిని చూచుటాదులచేత కన్నులందు చీకట్లు కమ్ముట}; కనకాచల = మేరుపర్వత; శృంగసముత్తుంగంబగు - శృంగ = శిఖరముల వలె; సమ = మిక్కిలి; ఉత్తుంగంబు = ఎత్తైనవి; అగు = ఐన; రథంబెక్కి - రథంబున్ = రథములను; ఎక్కి = ఎక్కి; యరాతివాహినీ - అరాతి = శత్రువుల యొక్క; వాహినీ = సేనల; సందోహంబునకుందుల్యంబైన - సందోహంబున్ = సమూహముల; కున్ = కు; తుల్యంబు = సాటివచ్చునవి; ఐన = అయినట్టి; నిజసేనాసమూహంబులిరుగడల - నిజ = తన యొక్క ; సేనా = సైన్యముల; సమూహంబులు = సమూహములు; ఇరుగడలన్ = రెండువైపుల; నడవ - నడవన్ = వస్తుండగా; బాణుండక్షీణప్రతాపంబు - బాణుండు = బాణుడు; అక్షీణ = తగ్గని, అధికమైన; ప్రతాపంబున్ = పరాక్రమము; దీపింపననికి - దీపింపన్ = ప్రకాశించగా; వెడలెనయ్యవసరంబున - వెడలెన్ = బయలుదేరెను; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.2-402-చ.| వరదుఁడుదార - వరదుడు = కోరినవరములిచ్చువాడు; ఉదార = అధికముగా; భక్తజనవత్సలుఁడైన - భక్త = భక్తులైన; జన = వారి ఎడల; వత్సలుడు = వాత్సల్యము కలవాడు; ఐన = అయినట్టి; హరుండు = శివుడు {హరుడు - భక్తుల పీడను హరించువాడు, శివుడు}; బాణునిం‌గరమనురక్తినాత్మజులకంటె - బాణునిన్ = బాణుని; కరమున్ = మిక్కిలి; అనురక్తిన్ = అనురాగముతో; ఆత్మజుల = కన్నకొడుకుల; కంటెన్ = కంటె; దయామతిఁజూచుఁగానఁదా - దయా = దయతోడి; మతిన్ = బుద్ధితో; చూచున్ = కనిపెట్టి ఉండును; కాన = కనుక; తాన్ = తను; దురమొనరించు - దురము = యుద్ధము; ఒనరించు = చేసెడి; వేడ్కఁబ్రమథుల్ - వేడ్కన్ = కుతూహలముతో; ప్రమథుల్ = ప్రమథగణములు {ప్రమథగణములు - ప్రమథనము (వధించుట) చేసెడి శివుని భటుల గణములు (సమూహములు)}; గుహుఁడున్ - గుహుడున్ = కుమారస్వామి {గుహుడు - తన సైన్యమును రక్షించుకొనువాడు, కుమారస్వామి}; నిజభూతకోటియున్ - నిజ = తనను ఆశ్రయించి ఉండు; భూత = పిశాచ; కోటియున్ = సమూహములు; సరస - సరసన్ = పక్కన; భజింపనుజ్జ్వల - భజింపన్ = కొలుచుచుండగా; ఉజ్వల = కాంతివంతమైన; నిశాతభయంకరశూలహస్తుఁడై - నిశాత = వాడియైన; భయంకర = భయముపుట్టించు; శూల = త్రిశూలము; హస్తుడు = చేతబట్టినవాడు; ఐ = అయ్యి.

10.2-403-సీ.| ఖరపుటాహతి - ఖరపుటా = గిట్టల; ఆహతిన్ = తాకుడుల వలన; రేఁగు - రేగు = పైకెగయునట్టి; ధరణీపరాగంబు - ధరణీ = మట్టి; పరాగంబున్ = రేణువులు; పంకేరుహాప్త = సూర్య {పంకేరుహాప్తుడు - పంక (నీటిలో, బురదలో) ఈరుహ (పుట్టు) పద్మములకు ఆప్తుడు, సూర్యుడు}; బింబంబుఁబొదువ - బింబంబున్ = బింబమును; పొదువ = కమ్ముకొనగా; విపులవాలాటోప - విపుల = పొడవైన; వాలా = తోక యొక్క; ఆటోప = సంభ్రమముతోడి; విక్షేపజాత - విక్షేప = ఊపుటవలన; జాత = పుట్టిన; వాతాహతి - వాత = వాయువు యొక్క; ఆహతిన్ = దెబ్బచేత; వారివాహములు - వారివాహములున్ = మేఘములు; విరయఁగుఱుచ - విరయన్ = విడిపోగా; కుఱుచ = పొట్టి; తిన్నని = వంకరలులేని; వాఁడికొమ్ములఁజిమ్మిన - వాడి = వాడియైన; కొమ్ములన్ = కొమ్ములతో; చిమ్మినన్ = ఎగజిమ్మినచో; బ్రహ్మాండభాండ - బ్రహ్మాండ = బ్రహ్మాండము యొక్క; కర్పరము = పైకప్పు; పగులనలవోక - పగులన్ = పగిలిపోగా; అలవోకన్ =

వినోదముగా; ఖణిఖణిల్లని - ఖణిఖణిల్ = ఖణిల్లుఖణిల్లు; అని = అనెడి శబ్దముతో; ఉంకె = అరుచుట; పైచిన - పైచినన్ = చేయగా; రోదసీకుహరంబు = భూమ్యాకాశముల మధ్య ప్రదేశము; భేదిలంగ - భేదిలంగన్ = బద్దలుకాగా.

10.2-403.1-తే.| గళ = మెడలోని; చలద్భర్మఘంటికా - చలత్ = ఊగుతున్న; భర్మ = బంగారు; ఘంటికా = గంటల; ఘణఘణ = గణగణ అను; ప్రఘోషమున - ప్రఘోషమునన్ = గట్టిధ్వనిచేత; దిక్తటంబులాకులతనొంద - దిక్ = దిక్కులందలి; తటంబులు = ప్రదేశములు; ఆకులతన్ = వ్యాకులత; ఒందన్ = పొందగా; లీలనడతెంచు - లీలన్ = విలాసముగా; అడతెంచు = నడచునట్టి; కలధౌతశైలమనఁగనుక్కుమిగిలిన - కలధౌతశైలము = వెండికొండ; అనగన్ = అన్నట్లుగా; ఉక్కుమిగిలిన = బలముతో అతిశయించిన; వృషభేంద్రునెక్కి - వృషభేంద్రున్ = నందిని {వృషభేంద్రము - వృషభము (ఆబోతులలో) ఇంద్రము (శ్రేష్ఠము) , నంది, శివుని వాహనము }; ఎక్కి = అధిరోహించి; వెడలె - వెడలెన్ = బయలుదేరెను.

10.2-404-వ.| ఇట్లు = ఈ విధముగా; వెడలి = బయలుదేరి; సమరసన్నాహసముల్లాసంబు - సమర = యుద్ధ; సన్నాహ = ప్రయత్నమునందలి; సముల్లాసంబున్ = ఉత్సాహమును; మొగంబులకు - మొగంబుల్ = ముఖముల; కున్ = కు; వికాసంబు = తేటదనము; సంపాదింపంబ్రతిపక్షబలంబులతోడందలపడిన - సంపాదింపన్ = కలుగజేయగా; ప్రతిపక్ష = శత్రువుల యొక్క; బలంబుల్ = సైన్యముల; తోడన్ = తోటి; తలపడినన్ = ఎదిరించగా, తాకిన; ద్వంద్వయుద్ధంబయ్యెనప్పుడప్పురాతన - ద్వంద్వయుద్ధము = జతజతగాచేసేయుద్ధము; అయ్యెన్ = జరిగెను; అప్పుడున్ = అప్పుడు; ఆ = ఆ ప్రసిద్ధమైన; పురాతన = పురాతనమైన; యోధుల = శూరుల; యా - ఆ = ఆ యొక్క; యోధనంబుఁజూచు - యోధనంబున్ = పోరును; చూచున్ = చూసెడి; వేడ్కంజనుదెంచిన - వేడ్కన్ = కుతూహలముతో; చనుదెంచిన = వచ్చిన; సరసిజసంభవ = బ్రహ్మదేవుడు; శక్ర = ఇంద్రుడు; సుర = దేవతలు; యక్ష = యక్షులు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; చారణ = చారణులు; గంధర్వ = గంధర్వులు; కిన్నర = కిన్నరలు; కింపురుష = కింపురుషులు; గరుడోరగాదులు - గరుడ = గరుడులు; ఉరగ = నాగులు; ఆదులు = మున్నగువారు; నిజ = తమ; విమానారూఢులై - విమాన = విమానములందు; ఆరూఢులు = ఎక్కినవారు; ఐ = అయ్యి; వియత్తలంబున - వియత్తలంబునన్ = ఆకాశ ప్రదేశమునందు; నిలిచిరట్టియెడంగృష్ణుండును - నిలిచిరి = నిలుచుండిరి; అట్టి = అటువంటి; ఎడన్ = సమయమునందు; కృష్ణుండును = కృష్ణుడు; హరుండును - హరుండునున్ = శివుడులు; మారుండునుగుమారుండునుగూపకర్ణ - మారుండును = ప్రద్యుమ్నుడు; కుమారుండును = కుమారస్వామి లు; కూపకర్ణ = కుపకర్ణ; కుంభాండులునుగామపాలుండును - కుంభాండులును = కుంభాండులుతో; కామపాలుండును = బలరాముడును; బాణపుత్త్రుండగు - బాణ = బాణుని; పుత్రుండు = కొడుకు; అగు = ఐన; బలుండును = బలుడు తో; సాంబుండును = సాంబుడును {సాంబుడు - కృష్ణుని కొడుకు}; సాత్యకియును - సాత్యకియునున్ = సాత్యకి {సాత్యకి - కృష్ణుని రథ సారథి}; బాణుండును = బాణుడు లు; రథికులు - రథికులున్ = రథికులు; రథికులునునాశ్వికులునాశ్వికులును - రథికులును = రథికులతో; ఆశ్వికులున్ = గుర్రపురౌతులు; ఆశ్వికులునున్ =

గుర్రపురౌతులతో; **గజారోహకులు** - గజారోహకులున్ = ఏనుగులపైనియోధులు; **గజారోహకులునుబదాతులు** - గజారోహకులున్ = గజారోహకులతో; పదాతులున్ = కాలిబంట్లు; **పదాతులునుందలపడి** - పదాతులునున్ = కాలిబంట్లతో; తలపడి = తాకి; **యితరేతర** - ఇతరేతర = ఒకరినొకరు; **హేతిసం** - హేతి = ఆయుధములతో; **ఘట్టనంబుల** - ఘట్టనంబులన్ = కొట్టుటలతో; **మిణుఁగురులు** - మిణుగురులు = నిప్పురవ్వలు; **సెదరంబరస్పరాహ్వాన** - చెదరన్ = ఎగయగా; పరస్పర = ఒకరినొకరు; ఆహ్వాన = పిలుచుటలు; **బిరుదాంకిత** - బిరుదా = బిరుదులతో; అంకిత = గుర్తులతో; సింహనాద = బొబ్బలు; హుంకార = హుం అను ధ్వనులతోను; **శింజినీటంకార** - శింజనా = వింటితాడు యొక్క; టంకార = టం అను శబ్దములతో; **వారణఘీంకార** - వారణ = ఏనుగు; ఘీంకార = ఘీం అను శబ్దములతో; వాజి = గుర్రముల; **హేషారవంబులనుబటహ** - హేషా = సకిలింతల; రవంబులనున్ = శబ్దములతో; పటహ = యుద్ధవాద్యాలుతప్పెటలు; కాహళ = ఊదెడి వాద్యవిశేషము, బాకా; భేరీ = పెద్దనగారాలు; మృదంగ = మద్దెలలు; శంఖ = శంఖములు; తూర్య = యుద్ధ వాద్యముల; ఘోషంబులను = ధ్వనులు; **బ్రహ్మాండకోటరంబు** - బ్రహ్మాండ = బ్రహ్మాండము అనెడి; కోటరంబు = తొఱ్ఱ; **పరిస్ఫోటితంబయ్యెనయ్యవసరంబున** - పరిస్ఫోటితంబు = బద్దలైనది; అయ్యెన్ = అయినది; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు;

10.2-405-చ.| **జలరుహనాభుఁడార్చి** - జలరుహనాభుడు = కృష్ణుడు; నిజ = తన; శార్ఙ్గ = శార్ఙ్గము అను; శరాసన = విల్లునుండి; ముక్త = వదలబడిన; **సాయకావళి** - సాయకా = బాణముల; ఆవలిన్ = సమూహమును; నిగుడించి = ప్రయోగించి; **నొంచెఁబురవైరి** - నొంచెన్ = నొప్పించెను; పురవైరి = శివుని; పురోగములన్ = ముందుకొచ్చుసైనికులను; **రణక్రియా** - రణ = యద్ధపు; క్రియా = పనులలో; **కలితుల** - కలితులను = లగ్నమైనవారిని; గుహ్యక = గుహ్యకులు; ప్రమథ = ప్రమథగణములను; కర్బుర = రాక్షసులను {కర్బురుడు - కర్బర (పాపము, చిత్ర వర్ణము) కల వాడు , రాక్షసుడు}; భూత = భూతములు {భూతము - పిశాచ భేదము}; పిశాచ = పిశాచములు {పిశాచము - దేవయోని విశేషము}; డాకినీ = డాకినీలు {డాకినీ - పిశాచ స్త్రీ భేదము}; **బలవదరాతియోధులను** - బలవత్ = బలవంతులు అయిన ; అరాతి = శత్రు; యోధులను = వీరులను; బ్రమ్మెరపోయి = తత్తరపడి; కలంగి = కలతచెంది; **పాఱఁగన్** - పాఱగన్ = పారిపోవునట్లుగా.

10.2-406-వ.| **ఇట్లేసి** - ఇట్లు = ఈ విధముగా; ఏసి = బాణములను ప్రయోగించి; **యార్చిన** - ఆర్చినన్ = సింహనాదము చేయగా; **కుంభినీధరు** - కుంభినీధరున్ = కృష్ణుని {కుంభినీధరుడు - కుంభిని (భూమిని) ధరించినవాడు, విష్ణువు}; **భూజావిజృంభణ** - భుజా = భుజబలము యొక్క ; విజృంభణ = చెలరేగెడి; **సంరంభంబునకు** - సంరంభంబున్ = ఆటోపమున; కున్ = కు; **సహింపక** - సహింపకన్ = ఓర్వకుండా; **నిటలాంబకుండనలకణంబులుమియు** - నిటలాంబకుండు = శివుడు {నిటలాంబకుడు - నొసట కన్ను కలవాడు, శివుడు}; అనల = నిప్పు; కణంబులున్ = రవ్వలను; ఉమియు = రాల్చుచున్న; **నిశితాంబకంబులంబీతాంబరునినేసిన** - నిశిత = వాడియైన; అంబకంబులన్ = బాణములచే; పీతాంబరునిన్ = కృష్ణుని {పీతాంబరుడు - పచ్చని బట్టలు ధరించున వాడు, కృష్ణుడు}; ఏసినన్ = కొట్టగా; **వానినన్నింటి** - వానిన్ = వాటిని; అన్నింటిని = అన్నింటిని; **నడుమన** - నడుమన్ = మధ్యలోనే; **ప్రతిబాణంబులేసి** - ప్రతి = తిరుగుడు

చేయు; బాణంబులు = బాణములను; ఏసి = వేసి; చూర్ణంబు = నుగ్గునుగ్గు; సేసినంగనుంగొని - చేసినన్ = చేయగా; కనుంగొని = చూసి; మఱియును = ఇంకను.

10.2-407-మ.| అనలాక్షుండు - అనలాక్షుండు = శివుడు {అనలాక్షుడు - అగ్ని నేత్రములు కలవాడు, శివుడు}; త్రిలోకపూజ్యమగు - త్రిలోక = ముల్లోకములలోను; పూజ్యంబు = పూజింపబడునది; అగు = ఐన; బ్రహ్మాస్త్రంబరింబోసి - బ్రహ్మాస్త్రంబున్ = బ్రహ్మాస్త్రమును; అరిన్ = నారియందు; పోసినన్ = సంధించగా; యా - ఆ = ఆ; వనజాతేక్షణుమీఁదఁగ్రోధమహిమవ్యాకీర్ణుఁడై - వనజాతేక్షణు = కృష్ణుని; మీదన్ = పై; క్రోధ = కోపము యొక్క; మహిమా = అధిక్యమును; వ్యాకీర్ణుడు = వ్యాపింపజేయువాడు; ఐ = అయ్యి; యేసెనేసినఁదద్దివ్యశరంబుచేతనె - ఏసెన్ = వేసెను; ఏసినన్ = వేయగా; ఆ = ఆ; దివ్య = మహిమాన్వితమైన; శరంబు = బాణము; చేతనే = తోనే; మఱల్చెంగృష్ణుఁడత్యుద్ధతిన్ - మఱల్చెన్ = వెనుకకు మరల్చెను; కృష్ణుడు = కృష్ణుడు; అతి = మిక్కిలి; ఉద్ధతిన్ = విజృంభణముతో; జనితాశ్చర్యరసాబ్ధిమగ్నులగుచున్ - జనిత = కలిగిన; ఆశ్చర్య = ఆశ్చర్యము అను; రసా = రసము అను; అబ్ది = సముద్రమునందు; మగ్నులు = మునిగినవారు; అగుచున్ = ఔతు; శక్రాదులగ్గింపఁగన్ - శక్ర = ఇంద్రుడు {శక్రుడు - దుష్టులను శిక్షించు శక్తి కలవాడు, ఇంద్రుడు}; ఆదులు = మున్నగువారు; అగ్గింపన్ = శ్లాఘించుచుండగా.

10.2-408-శా.| వాయవ్యాస్త్రముపేంద్రుపైనలిగి - వాయవ్యాస్త్రంబున్ = వాయవ్యాస్త్రమును; ఉపేంద్రు = కృష్ణుని {ఉపేంద్రుడు - ఇంద్రుని తమ్ముడు, విష్ణువు}; పైన్ = మీద; అలిగి = కోపించి; దుర్వారోద్ధతిన్నేయ - దుర్వార = అడ్డగింపరాని; ఉద్ధతిన్ = అతిశయముతో; ఏయన్ = ప్రయోగించగా; దైతేయధ్వంసియుఁబార్వతాశుగముచేఁ ద్రెంచెంగ్రతుధ్వంసి - దైతేయధ్వంసియున్ = కృష్ణుడు {దైతేయధ్వంసి - రాక్షసులను నాశము చేయువాడు, విష్ణువు}; పర్వతాశుగము = పర్వతాస్త్రము; చేన్ = చేత; త్రెంచెన్ = ఖండించెను; క్రతుధ్వంసి = శివుడు {క్రతుధ్వంసి - క్రతు (యాగమును (దక్షుని)) ధ్వంసముచేసినవాడు, శివుడు}; యాగ్నేయాస్త్రంబడరించెనుగ్రగతి - ఆగ్నేయాస్త్రంబున్ = ఆగ్నేయాస్త్రమును; అడరించెన్ = ప్రయోగించెను; ఉగ్ర = భీకరమైన; గతిన్ = రీతిని; లక్ష్మీనాథుపై - లక్ష్మీనాథు = కృష్ణుని {లక్ష్మీనాథుడు - లక్ష్మీదేవి భర్త, విష్ణువు}; పైన్ = మీద; దాని - దానిన్ = దానిని; వే - వేన్ = శీఘ్రమే; మాయంజేసెనునైంద్రబాణమునఁబద్మాక్షుండు - మాయన్ = నశించునట్లు; చేసెన్ = చేసెను; ఐంద్రబాణముననన్ = ఐంద్రబాణముచేత; పద్మాక్షుండు = కృష్ణుడు; లీలాగతిన్ - లీలా = విలాసపు; గతిన్ = రీతిని.

10.2-409-వ.| మఱియును = ఇంకను.

10.2-410-ఉ.| పాయని = వదలని; కిన్కతో - కిన్క = కినుక, కోపము; తోన్ = తోటి; హరుఁడు - హరుడు = శివుడు {హరుడు - ప్రళయకాలమున సర్వమును హరించువాడు , శివుడు}; పాశుపతాస్త్రము - పాశుపతాస్త్రమన్ = పాశుపతాస్త్రమును; నారిఁబోసినన్దోయరుహాయతాక్షుఁడునుదోడన - నారిన్ = వింటితాడునందు; పోసినన్ = సంధించగా; తోయరుహాయ తాక్షుడునున్ = కృష్ణుడుకూడ {తోయరుహాయతాక్షుడు తోయరుహము (నీట పుట్టినదైన

పద్మమువలె) ఆయత (విశాలమైన) అక్షుడు (కన్నులు కలవాడు) , కృష్ణుడు}; తోడనన్ = వెంటనే; లోకభయంకరోగ్ర - లోక = ముల్లోకములకు; భయంకర = భయము పుట్టించెడి; ఉగ్ర = క్రూరమైన; నారాయణబాణరాజము - నారాయణబాణ రాజమున్ = నారయణాస్త్రమును; రయంబుననేసి - రయంబునన్ = వేగముగా; ఏసి = వేసి; మరల్చె = వెనుదిరుదునట్లు చేసెను; దానిఁజక్రాయుధుఁడిత్తెఱంగునఁబురారి - దానిన్ = దానిని; చక్రాయుధుడు = కృష్ణుడు; ఈ = ఈ; తెఱంగునన్ = రీతిగా; పురారి = శివుడు; శరావళి - శర = బాణముల; ఆవలిన్ = అనేకమును; రూపుమాపినన్ = నశింపజేయగా.

10.2-411-క.| ఊహకలంగియు - ఊహ = మనసు; కలంగియున్ = చలించినను; విగతోత్సాహుండగు - విగత = చెడినట్టి; ఉత్సాహుండు = ఉత్సాహము కలవాడు; అగు = ఐన; హరునిమీఁద - హరుని = శివుని; మీదన్ = పైన; జలజాక్షుడు = కృష్ణుడు; సమ్మోహన = సమ్మోహన; శిలీముఖంబవ్యాహత - శిలీముఖంబున్ = బాణమును; అవ్యాహత = ఓటమి ఎరుగని; జయశాలి - జయశీలి = జయించుశీలముగలవాడు; యగుచునడరించె - అగుచున్ = ఔతు; అడరించెన్ = ప్రయోగించెను; నృపా = రాజా.

10.2-412-వ.| అట్లేసిన - అట్లు = ఆ విధముగా; ఏసినన్ = వేయగా.

10.2-413-క.| జృంభణశరపాతముచే - జృంభణశర = సమ్మోహనాస్త్రముయొక్క; పాతము = పాటు; చేతన్ = చేత; శంభుఁడు - శంభుడు = శివుడు {శంభుడు - సుఖమును కలిగించువాడు, శివుడు}; నిజతనువు - నిజ = తన; తనువు = దేహము; పరవశంబయి - పరవశంబు = స్వాధీనతి తప్పినది; అయి = ఐ; సోలన్ = తెలివితప్పిపోగా; జృంభితుఁడై - జృంభితుడు = ఆవులించువాడు; ఐ = అయ్యి; ఘననిద్రారంభత - ఘన = గాఢమైన; నిద్రా = నిద్రించుట; ఆరంభతన్ = మొదలిడుటచేత; వృషభేంద్రు = నంది; మూఁపురముపై - మూపురము = మూపురము; పైన్ = మీద; వ్రాలెన్ = వాలెను.

10.2-414-వ.| ఇట్లు = ఇలా; వ్రాలినంజక్రపాణి - వ్రాలినన్ = వాలిపోగా; చక్రపాణి = కృష్ణుడు {చక్రపాణి - చక్రముచేతగలవాడు, కృష్ణుడు}; పరబలంబుల - పర = శత్రువుల; బలంబులన్ = సైన్యములను; నిశితబాణ - నిశిత = వాడియైన; బాణ = బాణముల; పరంపరలందునిమియునొక్క - పరంపరలన్ = వరుసలచేత; తునిమియున్ = ఖండించి; ఒక్క = ఒకానొక; యెడంగృపాణంబులంగణికలు - ఎడన్ = చోట; కృపాణంబులన్ = కత్తులను; కణికలు = తునకలుగా; సేసియునొక్క - చేసియున్ = చేసి; ఒక్క = ఒకానొక; చో - చోన్ = చోట; గదాహతులందుత్తుమురుగా - గదా = గద; హతులన్ = మోదుటలచేత; తుత్తురుముగా = నుగ్గునుగ్గుగా; మొత్తియునివ్విధంబునఁ బీనుంగుపెంటలఁ గావించెనంత - మొత్తియున్ = మొత్తి; ఈ = ఈ; విధంబునన్ = విధముగా; పీనుగపెంటలన్ = శవాలగుట్టలుగుట్టలుగా; కావించెన్ = చేసెను; అంత = పిమ్మట;

10.2-415-చ.| తఱిమి = వెంటబడి; మురాంతకాత్మజుఁడుదాత్తబలంబున - మురాంతకాత్మజుడు = ప్రద్యుమ్నుడు {మురాంతకాత్మజుడు - మురాంతకుని సంహరించిన కృష్ణుని పుత్రుడు, ప్రద్యుమ్నుడు}; ఉదాత్త = మిక్కుటమైన; బలంబునన్ =

బలముతో; బాహులేయుపైఁ - బాహులేయు = కుమారస్వామి; పైన్ = మీద; గఱకరిఁదాఁకి - గఱకరిన్ = నొప్పించగా; తాకి = తలపడి; తీవ్రశితకాండ - తీవ్ర = తీక్షణములైన; శిత = వాడియైన; కాండ = బాణముల; పరంపరలేసి - పరంపరన్ = వరుసలను; ఏసి = వేసి; నొంపఁగా - నొంపగా = నొప్పించగా; నెఱఁకులుగాఁడి - నెఱకులున్ = మర్మములను; కాడి = నాటి; పైఁదొరఁగు - పైన్ = పైకి; తొరగు = పొర్లుచున్న; నెత్తుటఁజొత్తిలి - నెత్తుటన్ = రక్తముతో; చొత్తిలి = తడిసి; పైరులార్వఁగాఁబఱచె - పైరులు = శత్రువులు; అర్వగాన్ = బొబ్బలిడగా; పఱచెన్ = పారిపోయెను; మయూరవాహనముఁబైకొని - మయూర = నెమలి; వాహనమున్ = వాహనమును; పైకొని = ఎక్కి; తోలుచునాజిభీతుఁడై - తోలుచున్ = వేగముగాతోలుతు; ఆజి = యుద్ధమునందు; భీతుడు = భయపడినవాడు; ఐ = అయ్యి.

10.2-416-ఉ.| పంబి = అతిశయించి; రణక్షితిన్ - రణ = యుద్ధ; క్షితిన్ = భూమి యందు; శరవిపాటితశాత్రవవీరుఁడైన - శర = బాణములచే; విపాటిత = పడగొట్టబడిన; శాత్రవ = శత్రువుల; వీరుడు = యోధులు కలవాడు; ఐన = అయిన; యా - ఆ = ఆ ప్రసిద్ధుడైన; సాంబుఁడు - సాంబుడు = సాంబుడు; హేమపుంఖశిత - హేమ = బంగారపు; పుంఖ = పింజలుగల, పిడులుగల; శిత = వాడియైన; సాయకజాలములేర్చి - సాయక = బాణముల; జాలముల్ = సమూహములు; ఏర్చి = సంధించి, చక్కబరచి; భూరి = మిక్కుటమైన; కోపంబుననేసినన్ - కోపంబునన్ = రోషముతో; ఏసినన్ = ప్రయోగించగా; బెదరి - బెదిరి = భయపడి; బాణతనూభవుఁడోడి - బాణతనూభవుడు = బలుడు; ఓడి = ఓడిపోయి; పాఱె - పాఱెన్ = పారిపోయెను; శౌర్యంబును = వీరత్వము; బీరముందగవునాఱడివోవ - బీరమున్ = పౌరుషము; తగవును = పద్ధతి; ఆఱడివోవన్ = వ్యర్థముకాగా; బలంబులార్వఁగన్ - బలంబులు = సేనలు; ఆర్వగన్ = గోలపెట్టగా.

10.2-417-మ.| వరబాహాబలశాలి - వర = శ్రేష్ఠమైన; బాహాబలశాలి = భుజబలముకలవాడు; యా - ఆ = ఆ ప్రసిద్ధుడైన; హలి = బలరాముడు {హలి - హలము ఆయుధముగా కల వాడు, బలరాముడు}; రణావష్టంభ - రణ = యుద్ధమునందు; అవష్టంభ = అవలంబము యొక్క; సంరంభ = వేగిరపాటు; విస్ఫురదుగ్రాశనితుల్యమైన - విస్ఫురత్ = బాగా కనబడుతున్న; ఉగ్ర = భయంకరమైన; అశని = వజ్రాయుధముతో; తుల్యము = సమానము; ఐన = అయిన; ముసలంబుంబూన్చి - ముసలంబున్ = రోకలిని; పూన్చి = ధరించి; వ్రేసెన్బొరింబొరిఁగుంభాండక - వ్రేసెన్ = కొట్టెను; పొరింబొరిన్ = బురబుర; కుంభాండక = కుంభాడకుడు; కూపకర్ణులు - కూపకర్ణులున్ = కూపకర్ణుడులు; శిరంబుల్ = తలలు; వ్రస్సి = పగిలి; మేదంబు - మేదంబున్ = మెదడు; నెత్తురుఁగర్ణంబుల - నెత్తురు = రక్తము; కర్ణంబులన్ = చెవులనుండి; వాతనుండొరఁగ - వాతనున్ = నోటినుండి; తొరగన్ = కారుతుండగా; సంధుల్ = కీళ్ళు; వ్రీలి = విడిపోయి; వే - వేన్ = వెంటనే; చావఁగన్ - చావగన్ = చచ్చిపోవునట్లుగా.

10.2-418-వ.| అట్టియెడ - అట్టి = అటువంటి; ఎడన్ = సమయమనందు; సైన్యంబు = సేనలు; దైన్యంబునొంది - దైన్యంబున్ = దీనత్వమును; ఒంది = పొంది; యనాథంబయి - అనాథంబు = దిక్కులేనిది; ఐ = అయ్యి; చెడి = ఓడి; విఱిగి = వెనుదీసి; పాఱినంగని - పాఱినన్ = పారిపోగా; కని = చూసి; బాణుండు = బాణుడు; సాత్యకింగేడించి - సాత్యకిన్ = సాత్యకిని; కేడించి = పరిహాసముచేసి; ప్రళయాగ్నియుంబోలె - ప్రళయ = ప్రళయకాలపు; అగ్నియున్ = అగ్ని; పోలెన్ =

వలె; విజృంభించి = రెచ్చిపోయి; చెయి = చేతిని; వీచి = ఊపి; **బలంబుల** - బలంబులన్ = సైన్యమును; **మరలంబురిగొల్పి** - మరలన్ = తిరిగి; పురిగొల్పి = ప్రేరేపించి; తానును = తనే; **ముంగలియై** - ముంగలి = ముందుండువాడు; ఐ = అయ్యి; **నడచెనప్పుడుభయ** - నడచెన్ = వెళ్ళగా; అప్పుడు = అప్పుడు; ఉభయ = ఇద్దరి; **సైన్యంబులన్యోన్యజయకాంక్షందలపడు** - సైన్యంబులున్ = సేనలు; అన్యోన్య = ఒకరినొకరు; జయ = గెలవవలెను; కాంక్షన్ = కోరికలతో; తలపడు = పోరెడి; **దక్షిణోత్తర** - దక్షిణ = దక్షిణపు; ఉత్తర = ఉత్తరపు; **సముద్రంబుల** - సముద్రంబులన్ = సముద్రములు; **రౌద్రంబున** - రౌద్రంబునన్ = బీకరత్వములను; **వీఁకందాఁకినంబోరు** - వీకన్ = ఉత్సాహముగా; తాకినన్ = పోరగా; పోరు = యుద్ధము; **ఘోరంబయ్యెనట్టియెడ** - ఘోరంబు = భీకరము; అయ్యెన్ = అయినది; అట్టి = ఆ; ఎడన్ = సమయమునందు; **గదల** - గదలన్ = గదలతో; **నడిచియుఁగుఠారంబులఁబొడిచియు** - నడచియున్ = అణచి; కుఠారంబులన్ = గొడ్డళ్ళతో; పొడిచియున్ = నరికి; **సురియలంగ్రుమ్మియు** - సురియలన్ = చురకత్తులతో; క్రుమ్మియున్ = పొడిచి; **శూలంబులంజిమ్మియు** - శూలంబులన్ = శూలములతో; చిమ్మియున్ = ఎగరగొట్టి; **శక్తుల** - శక్తులన్ = శక్తి అను ఆయుధాలతో; **నొంచియుఁజక్రంబులంద్రుంచియు** - నొంచియున్ = నొప్పించి; చక్రంబులన్ = చక్రములతో; త్రుంచియున్ = కోసి; **ముసలంబుల** - ముసలంబులన్ = రోకళ్ళతో; **మొత్తియు** - మొత్తి = మొత్తి; **ముద్గరంబులనొత్తియుఁగుంతంబుల** - ముద్గరంబులన్ = ఇనపగుదియలతో; ఒత్తియున్ = కొట్టి; కుంతలంబులన్ = ఈటెలతో; **గ్రుచ్చియుఁ బంతంబులిచ్చియుఁ బరిఘంబుల** - గ్రుచ్చియున్ = గుచ్చి; పంతంబులున్ = పంతములు; ఇచ్చియున్ = పెట్టుత; పరిఘంబులన్ = ఇనపకట్లగుదియలతో; **నొంచియుఁబట్టిసంబులంద్రుంచియు** - నొంచియున్ = కొట్టి; పట్టిసంబులన్ = అడ్డకత్తులతో; త్రుంచియున్ = నరికి; **శరంబులనేసియుఁగరవాలంబుల** - శరంబులన = బాణములను; ఏసియు = వేసి; కరవాలంబులన్ = కత్తులతో; **వ్రేసియు** - వ్రేసియున్ = నరికి; **సత్రాసులై** - సత్రాసులు = భయముకలవారు; ఐ = అయ్యి; పాసియు = పారిపోయి; **విత్రాసులై** - విత్రాసులు = భయములేనివారు; ఐ = అయ్యి; **డాసియుఁ బెనఁగినందునిసిన** - డాసియున్ = సమీపించి; పెనగినన్ = పోరాడగా; తునిసిన = తెగిన; **శిరంబులునుదునుకలైన** - శిరంబులును = తలలు; తునకలు = విరిగినవి; ఐన = అయిన; **కరంబులునుదెగిన** - కరంబులునున్ = చేతులు; తెగిన = తెగినట్టి; **కాళ్ళునుద్రెస్సిన** - కాళ్ళునున్ = కాళ్ళు; త్రెస్సిన = తెగిన; **వ్రేళ్ళునుదుమురులైన** - వ్రేళ్ళునున్ = వేళ్ళు; తుమురులు = పొడిపొడి; ఐన = అయిన; **యెముకలునుబ్రోవులైన** - ఎముకలును = ఎముకలు; ప్రోవులు = పోగులుపడినవి; ఐన = అయిన; ప్రేవులును = పేగులు; నులిసిన = తూలిన; మేనులును = దేహములు; నలిసిన = నలిగిన; జానువులును = మోకాళ్ళును; నొగిలిన = వికలములైన; **వర్మంబులునుబగిలిన** - వర్మంబులునున్ = కవచములు; పగిలిని = చిట్లిన; చర్మంబులును = చర్మములు; **వికలంబులయిన** - వికలంబులు = విరిగిపోయినవి; అయిన = ఐన; **సకలావయవంబులును** - సకల = ఎల్ల; అవయవంబులును = అవయవములు; **వికీర్ణంబులయిన** - వికీర్ణంబులు = తెగిపోయినవి; అయిన = ఐన; **కర్ణంబులును** - కర్ణంబులునున్ = చెవులు; **విచ్ఛిన్నంబులైన** - విచ్ఛిన్నంబులు = పగిలినవి; ఐన = అయిన; **నయనంబులును** - నయనంబులునున్ = కళ్ళు; వెడలు = కారుతున్న; **రుధిరంబులునుబడలుపడు** - రుధిరంబులు = రక్తములు; పడలుపడు = కుప్పకూలెడి; **బలంబులునుగొండలవడువునంబడు** - బలంబులును = సేనలు; కొండల = పర్వతాల; వడువునన్ = వలె; పడు = పడిపోవు; **మాంసఖండంబులును** - మాంస = మాంసము; ఖండంబులును = ముక్కలు;

**వాచఱచు** - వాచఱచు = వా అని అరచెడి ; కొఱప్రాణంబులును = కొనప్రాణమున్నవారు; వ్రాలిన = ఒరిగిన; **తేరులునుగూలిన** - తేరులును = రథములు; కూలిన = పడిన; **కరులునునొఱగిన** - కరులునున్ = ఏనుగులు; ఒఱగిన = పడిపోయిన; **గుఱ్ఱంబులునుదెరలిన** - గుఱ్ఱంబులును = గుర్రములు; తెరలిన్ = తుళ్ళిన; **కాలుబలంబులునుగలిగి** - కాలుబలంబులును = భటులు; కలిగి = కలిగి; **పలలఖాదనకుతూహలజనిత** - పలల = మాంసమును; ఖాదన = తినుట యందు; కుతూహల = వేడుకల వలన; జనిత = పుట్టిన; **మదాంధీభూతపిశాచ** - మద = కొవ్వుచేత; అంధీభూత = గుడ్డివైన; పిశాచ = పిశాచములు; డాకినీ = డాకినీలు; భూత = భూతములు; బేతాళ = బేతాళములు {**బేతాళము - పిశాచ భేదము**}; సమాలోల = విహరించుటలవలన; కోలాహల = కలకలలతో; **భయంకరారావ** - భయంకర = భయంకరమైన; ఆరావ = అరుపులతో; బధిరీకృత = చెవుడుకలుగజేయబడిన; సకల = ఎల్ల; **దిశావకాశంబయి** - దిశా = దిక్కులలోని; అవకాశంబున్ = ప్రదేశము కలది; అయి = అయ్యి; **సంగరాంగణంబు** - సంగరా = యుద్ధ; అంగణంబు = భూమి; **భీషణంబయ్యెనయ్యవసరంబున** - భీషణంబు = భయముగొల్పునది; అయ్యెన్ = అయినది; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.2-419-చ.| **శరకుముదంబులుల్లసిత** - శర = బాణములు అను; కుముదంబులున్ = తెల్లకలువలు; ఉల్లసిత = ప్రకాశించుచున్న; చామర = విజామరలు అను; **ఫేనములాతపత్ర** - ఫేనములు = నురుగలు; ఆతపత్ర = గొడుగులు అను; భాసుర = ప్రకాశించుచున్న; **నవపుండరీకములు** - నవ = నవనవలాడుతున్న; పుండరీకములున్ = తెల్లతామరలు; **శోణితతోయములస్థి** - శోణిత = రక్తము అను; తోయములు = నీళ్ళు; అస్థి = ఎముకలు అను; **సైకతోత్కరము** - సైకత = ఇసుక తిన్నెల; ఉత్కరమున్ = సమూహములు; **భుజాభుజంగమనికాయము** - భుజ = చేతులు అను; భుజంగమ = పాముల; నికాయమున్ = సమూహములు; **కేశకలాప** - కేశ = శిరోజముల; కలాప = సమూహములు అను; శైవల = పాచి; **స్ఫురణ** - స్ఫురణన్ = స్ఫురించుచుండుటచేత; **రణాంగణంబమరెఁబూరిత** - రణ = యుద్ధ; అంగణంబు = క్షేత్రము; అమరెన్ = ఒప్పి ఉన్నది; పూరిత = నిండుగా ఉన్న; **శోణనదంబు** - శోణ = రక్తపు; నదంబు = ఏరులు కలదాని; పోలికన్ = వలె.

10.2-420-వ.| అట్టి = ఆ; **యెడ** - ఎడన్ = సమయంబునన్; **బాణుండుగట్టలుకంగృష్ణునిపైఁదన** - బాణుండు = బాణుడు; కట్ట = మిక్కుటమైన; అలుకన్ = కోపముతో; కృష్ణుని = కృష్ణుని; పైన్ = మీద; తన = తన యొక్క; **రథంబుఁబఱపించి** - రథంబున్ = రథమును; పఱపించి = తోలించి; **యఖర్వబాహా** - అఖర్వ = విస్తారమైన; బాహా = చేతులు; సహస్ర = వేయింటితో (1000); **దుర్వారగర్వాటోప** - దుర్వార = వారింపరాని; గర్వ = అహంకారపు; ఆటోప = సంరంభముతో; **ప్రదీప్తుండై** - ప్రదీప్తుండు = మిక్కిలి ప్రకాశించువాడు; ఐ = అయ్యి; కదిసి = సమీపించి.

10.2-421-మ.| ఒక = ఒకానొక; **యేనూఱు** - ఏనూఱు = ఐదువందల ( 500); కరంబులన్ = చేతులతో; **ధనువులత్యుగ్రాకృతిందాల్చి** - ధనువులన్ = విల్లులు; అతి = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; ఆకృతిన్ = రీతితో; తాల్చి = ధరించి; **తక్కక** - తక్కకన్ = తప్పిపోకుండా; **యొక్కొక్కట** - ఒక్కొక్కటన్ = ఒకోదానిలోను; **సాయకద్వయము** - సాయక

= బాణముల; ద్వయమున్ = జంటను; వీఁకంబూన్చునాలోన - వీకన్ = ఉత్సాహముగా; పూన్చు = సంధించు; ఆలోనన్ = ఆ సమయమునందు; నందకహస్తుండు = కృష్ణుడు {నందకము - విష్ణువు యొక్క కత్తి}; తదుగ్రచాపచయ - తత్ = అతని {నందకహస్తుడు - నందకము చేతిలో ధరించినవాడు , కృష్ణుడు}; ఉగ్ర = భయంకరమైన; చాప = ధనుస్సుల; చయ = సమూహము యొక్క; విధ్వంసంబుగావించి - విధ్వంసంబున్ = విరగగొట్టుటను; కావించి = చేసి; కొంజక = సంకోచింపకుండా; తత్సారథిఁగూలనేసి - తత్ = ఆ యొక్క ; సారథిన్ = రథమునడపువానిని; కూలనేసి = పడగొట్టి; రథముంజక్కాడి - రథమున్ = రథమును; చక్కాడి = ముక్కలు చేసి; శౌర్యోద్ధతిన్ - శౌర్య = వీరత్వము; ఉద్ధతిన్ = ఉధృతితో.

10.2-422-తే.| ప్రళయ = ప్రళయకాలపు; జీమూత = మేఘముల; సంఘాత = సమూహమువలె; భయద = భయమును కలిగించెడి; భూరి = మిక్కిల అధికమైన; భైరవారావముగనొత్తెఁబాంచజన్యమఖిలజనులు - భైరవ = భీకరమైన; ఆరావము = ధ్వని; కను = కలుగునట్లు; ఒత్తెన్ = ఊదెను; పాంచజన్యమున్ = పాంచజన్యమను శంఖము {పాంచజన్యము - విష్ణుమూర్తి శంఖము }; అఖిల = ఎల్ల; జనులు = వారు; భయభ్రాంతులయి - భయ = భయముచేత; భ్రాంతులు = తత్తరిల్లినవారు; అయి = అయ్యి; చలింపఁగడఁగి - చలింపన్ = తడబడగా; కడగి = పూని; నిర్భిన్న = విచ్చిల్లిన; రాక్షసీగర్భముగను - రాక్షసీ = రాక్షస స్త్రీల; గర్భము = గర్భములు; కన్ = కలుగునట్లు.

10.2-423-వ.| అట్టి = అటువంటి; యవక్ర - అవక్ర = వంగని; విక్రమ = ప్రతాపముతోటి; పరాక్రమంబునకు - పరాక్రమంబున = పరాక్రమమున; కున్ = కు; నెగడుపడి = దిగ్భ్రమ చెంది; బాణుండు = బాణుడు; లేటమొగంబు = విముఖత్వము; వడి - పడి = పొంది; చేయునది = చేయగలిగినది; లేక = లేక; విన్నునయి - విన్నన = చిన్నబోయినవాడు; అయి = ఐ; యున్నయెడ - ఉన్న = ఉన్నట్టి; ఎడన్ = సమయమునందు.

10.2-424-సీ.| అత్తఱిఁగోటర - ఆ = ఆ; తఱిన్ = సమయమునందు; కోటర = కోటర; యను - అను = అనెడి; బాణజనయిత్రి - బాణ = బాణుని; జనయిత్రి = తల్లి; సుతుఁగాచు - సుతున్ = పుత్రుని; కాచు = కాపాడెడి; మతము - మతమున్ = పద్ధతిని; సన్మతిఁదలంచి - సన్మతిన్ = గట్టి ఆలోచనతో ; తలచి = ఆలోచించి; వీడి = విడిపోయిన; శిరోజముల్ = తలవెంట్రుకలు; వ్రేలంగ - వ్రేలంగన్ = వేళ్ళాడుతుండగా; నిర్ముక్త = విడిచిన; పరిధానయై - పరిధాన = పైవస్త్రములు కలది; ఐ = అయ్యి; మురాసురవిభేది = కృష్ణుని {మురాసురవిభేది - మురాసురుని సంహరించిన వాడు, కృష్ణుడు}; యెదుర - ఎదురన్ = ఎదుట; నిల్చినఁజూడ - నిల్చినన్ = నిలబడగా; చూడన్ = చూచుటకు; మదిఁజాల - మదిన్ = మనసునందు; చాలన్ = మిక్కిల; రోసి = అసహ్యించుకొని, రోతపడి; పరాఙ్ముఖుఁడై - పరాఙ్ముఖుడు = పెడముఖమువాడు {పరాఙ్ముఖుడు - పక్కకు తిప్పిన ముఖము కలవాడు, పెడముఖమువాడు}; ఐ = అయ్యి; యున్న నను - ఉన్నన్ = ఉండగా; అనువు = అనుకూలతను; వేచి = కనిపెట్టి; తల్లడించుచు - తల్లడించుచున్ = సంకట పడుతు; బాణుఁడుల్లంబుగలగంగఁదలచీర - బాణుడు = బాణుడు; ఉల్లంబున్ = మనస్సు; కలగంగన్ = కలత చెందగా; తలచీర = తలపాగా; వీడ - వీడన్ = ఊడిపోగా; యాదవులు = యాదవులు; నవ్వ - నవ్వన్ = నవ్వగా.

10.2-424.1-తే.| **నవ్యకాంచనమణిభూషణములు** - నవ్య = సరికొత్త; కాంచన = బంగారపు; మణి = రత్నాల; భూషణములు = ఆభరణములు; **రాలఁబాదహతి** - రాలన్ = రాలిపోగా; పాద = అడుగులు; ఆహతిన్ = వేయుటచే, తాకిడికి; **నేలఁగంపింపఁబాఱి** - నేల = భూమి; కంపింపన్ = అదురుతుండ; పాఱి = పారిపోయి; **యాత్మపురము** - ఆత్మ = తన; పురమున్ = నగరమునకు; **వడిఁజొచ్చెనప్పుడు** - వడిన్ = వేగముగా; చొచ్చెన్ = ప్రవేశించెను; అప్పుడు = అప్పుడు; **భూతగణములాకులతతోడనెక్కడేనరుగుటయును** - భూతగణములు = శివగణములు; ఆకులత = కలతపాటు; తోడన్ = తోటి; ఎక్కడేన్ = ఎక్కడికో; అరుగుటయును = పోగానే;

10.2-425-క.| శిరములు = తలలు; **మూఁడును** - మూడును = మూడు (3); ఘన = మిక్కుటమైన; **భీకరపదములు** - భీకర = భయంకరములైన; పదములు = కాళ్ళు; **మూఁడుఁగలిగి** - మూడున్ = మూడు (3); కలిగి = ఉండి; కనలి = కోపించి; **మహేశజ్వరముఉరు** - మహేశజ్వరము = శివజ్వరము; ఉరు = మిక్కిలి; **ఘోరాకృతితోనరుదేరఁగఁజూచి** - ఘోర = భయంకరమైన; ఆకృతి = రూపము; తోన్ = తో; అరుగుదేరన్ = రాగా; చూచి = చూసి; **కృష్ణుఁడల్లన** - కృష్ణుడు = కృష్ణుడు; అల్లనన్ = మెల్లిగా; నగుచున్ = నవ్వుతూ.

10.2-426-చ.| **పరువడి** - పరువడిన్ = మిక్కిలి వేగముగా; **వైష్ణవజ్వరముఁబంచిననయ్యుభయజ్వరంబులున్** - వైష్ణవజ్వరమున్ = వైష్ణవజ్వరమును; పంచినన్ = పంపగా; ఆ = ఆ; ఉభయ = రెండు; జ్వరంబులును = జ్వరములు; వెరవును = ఉపాయము, యుక్తి; **లావుఁజేవయును** - లావు = బలము; చేవయున్ = సమర్థత; వీరము = శూరత్వము; **బీరముగల్గి** - బీరము = బిగువు; కల్గి = ఉండి; ఘోర = భయంకరమైన; **సంగరమొనరింపనందుగరకంఠకృతజ్వరముగ్ర** - సంగరమున్ = యుద్ధమును; ఒనరింపన్ = చేయగా; అందున్ = వాటిలో; కరకంఠజ్వరము = శివజ్వరము; ఉగ్ర = భయంకరమైన; **వైష్ణవజ్వరమునకోడి** - వైష్ణవజ్వరమున్ = వైష్ణవజ్వరమున; కున్ = కు; ఓడి = ఓడిపోయి; **పాఱెననివారణ** - పాఱెన్ = పరుగెత్తెను; అనివారణ = ఆపరాని; వైష్ణవి = వైష్ణవజ్వరము; **వెంటనంటఁగన్** - వెంటనంటగన్ = వెనుకతరుముచుండగా.

10.2-427-తే.| పాఱి = పరుగెట్టి; **యే** - ఏ = ఎట్టి; **దిక్కుఁగానక** - దిక్కున్ = రక్షకము; కానక = కనబడక; **ప్రాణభీతినెనసి** - ప్రాణభీతిన్ = ప్రాణముపోవునను భీతితో; ఎనసి = పొంది; **యేడ్చుచునా** - ఏడ్చుచున్ = దుఃఖించుచు; ఆ = ఆ; హృషీకేశు = కృష్ణుని {హృషీకేశుడు - హృషీకములు (ఇంద్రియముల)కు ఈశుడు, విష్ణువు}; **పాదకంజములఁబడి** - పాద = పాదములు అను; కంజములన్ = పద్మములమీద; పడి = పడి; **ననుఁగావుకావుమనుచు** - ననున్ = నన్ను; కావు = కాపాడు; కావుము = కాపాడుము; అనుచున్ = అంటు; **నిటలతట** - నిటల = నుదురు; తట = ప్రాంతమున; **ఘటితాంజలిపుటయునగుచు** - ఘటిత = కూర్చబడిన; అంజలిపుటయున్ = జోడించిన చేతులుకలది; అగుచున్ = ఔతు.

10.2-428-వ.| ఇట్లు = ఈ విధముగ; **వినుతించె** - వినుతించెన్ = స్తుతించెను.

10.2-429-సీ.| అవ్యయుననఘుననంతశక్తినిబరులైనట్టి - అవ్యయున్ = నాశములేనివానిని; అనఘున్ = పాపరహితుని; అనంతశక్తిన్ = మేరలేని మహిమగలవాని; పరులు = మానవాతీతులు; ఐనట్టి = అయినట్టి; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్రామరేంద్ర - రుద్ర = శివుడు; అమరేంద్ర = దేవేంద్రుడు మున్నగు; వరులకీశ్వరుఁడైనవాని - వరుల్ = ప్రభువుల; కిన్ = కి; ఈశ్వరుడు = నియామకుడు; ఐన = అయినట్టి; సర్వాత్మకు - సర్వాత్మకున్ = సర్వముతనరూపైనవాని; జ్ఞానస్వరూపు - జ్ఞాన = ఆత్మజ్ఞానము; స్వరూపున్ = తన రూపమైనవాని; సమానరహితు - సమానరహితున్ = సాటిలేనివాని; వరదుని = కోరినవరములిచ్చువాని; జగదుద్భవ - జగత్ = లోకముల; ఉద్భవ = పుట్టుకకు; స్థితి = ఉనికికి; సంహార = లయములకు; హేతుభూతుని = కారణభూతమైనవాని; హృషీకేశునభవు - హృషీకేశున్ = ఇంద్రియములకీశుని; బ్రహ్మచిహ్నంబులై - బ్రహ్మ = పరబ్రహ్మ, పరమాత్మ; చిహ్నంబులు = గురుతులు; ఐ = అయ్యి; పరఁగు - పరగు = ప్రసిద్ధమగు; సుజ్ఞాన - సుజ్ఞాన = తత్వజ్ఞానము; శక్త్యాదులనొప్పు - శక్తి = సర్వేశసర్వజ్ఞానాదిశక్తులు; ఆదులన్ = మున్నగువానితో; ఒప్పు = ఒప్పి ఉండెడి; బ్రహ్మంబునీశునజు - బ్రహ్మంబున్ = బ్రహ్మదేవుడు; ఈశున్ = శివుడు; అజు = విష్ణువులు తానైనవాని.

10.2-429.1-ఆ.| షడూర్మిరహితు - షడూర్మిరహితున్ = ఆరుచింతలులేనివాని {షడూర్మి - 1ఆశన (ఆకలి) 2పిపాస (దాహము) 3శోక (దుఃఖము) 4మోహ (మోహము) 5జరా (ముసలితనము) 6మరణములు (చావు) అనెడి ఆరు బాధలు }; నిజయోగమాయా - నిజ = తన; యోగమాయ = యోగమాయచే; విమోహితాఖిలాత్మ - విమోహిత = మోహమునొందింపబడిన; అఖిల = సర్వ; ఆత్మన్ = ప్రాణులు కలవాని; ముఖ్యచరితు - ముఖ్యచరితున్ = ప్రధానవర్తనకలవాని; మహితతేజునాదిమధ్యాంతహీనునిఁజిన్మయాత్మ - మహితతేజున్ = గొప్పతేజస్సుకలవాని; ఆదిమధ్యాంతహీనుని = శాశ్వతుని, అనంతుని {ఆదిమధ్యాంతహీనుడు - ఆది (పుట్టుక, మొదలు) మధ్య (బతుకు , నడుమ) అంత (చావు , చివర)లు లేనివాడు , విష్ణువు}; చిన్మయాత్మన్ = చిత్తములందుండువాని; నిను - నినున్ = నిన్ను; భజింతుఁగృష్ణ - భజింతున్ = కొలచెదను; కృష్ణ = కృష్ణా.

10.2-430-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ; లోకంబున - లోకంబునన్ = లోకమునందు; దైవంబనేక - దైవంబు = దేవుళ్ళు; అనేక = బహు; ప్రకారంబులై - ప్రకారంబులు = విధములు; ఐ = అయ్యి; యుండునది - ఉండున్ = ఉంటారు; అది = అది; యెట్టిదనినంగళాకాష్ఠాముహూర్తంబులనంగల - ఎట్టిది = ఎలాగ; అనినన్ = అన్నచో; కళ = కల {కళ - ముప్పది కాష్టల కాలము}; కాష్ట = కాష్ట {కాష్ట - పదునెనిమిది రెప్పపాటుల కాలము}; ముహూర్తంబులు = ముహూర్తములు {ముహూర్తము - 2 గడియల కాలము, 12 క్షణముల కాలము}; అనన్ = అని; కల = ఉన్న; కాలంబును - కాలంబునున్ = కాలము; సుకృత = పుణ్యము, సుఖములను; దుష్కృతానుభవ - దుష్కృత = పాపము, కష్టములను; అనుభవ = అనుభవించుటయే; రూపంబులైన - రూపంబులు = స్వరూపములుగాగలవి; ఐన = అయినట్టి; జీవకర్మంబులును - జీవ = జీవుల, మానవుల; కర్మంబులును = కర్మములు; స్వభావంబును - స్వ = నేను అను ; భావంబును = భావములు; సత్త్వరజస్తమోగుణాత్మకంబైన - సత్వ = సత్వగుణము; రజస్ = రజోగుణము; తమోగుణ =

తమోగుణములతో; ఆత్మకంబు = కలది; ఐన = అయిన; ప్రకృతియును = మాయ; **సుఖదుఃఖాశ్రయంబైన** - సుఖ = సుఖములను; దుఃఖ = దుఃఖములను; ఆశ్రయంబు = అనుభవించుటకు ఆధారం; ఐన = అయిన; శరీరంబును = స్థూల దేహము; **జగజ్జంతు** - జగత్ = లోకములలోని; జంతు = జంతువులను; **నిర్వాహకంబైన** - నిర్వాహకంబు = నిర్వహించునది; ఐన = అయిన; ప్రాణంబును = ప్రాణము; **సకలపదార్థ** - సకల = ఎల్ల; పదార్థ = పదార్థములను; **పరిజ్ఞాన** - పరిజ్ఞాన = తెలుసుకొనుటకు; **కారణంబైన** - కారణంబు = కారణము; ఐన = అయిన; **యంతఃకరణంబును** - అంతఃకరణంబును = అంతరంగము; **మహదహంకార** - మహత్ = మహత్తత్వము; అహంకార = భూతాదియైన అహంకారము; శబ్ద = ధ్వని; స్పర్శ = తాకుట; రూప = ఆకృతి; రస = రుచి; గంధ = వాసన; తన్మాత్ర = అను పంచ తన్మాత్రలు; **తత్కార్యభూత** - తత్ = వాటికి; కార్యభూత = కార్యములగుచున్న; గగన = ఆకాశము; **పవనానలసలిల** - పవన = వాయువు; అనల = అగ్ని; సలిల = నీరు; **ధరాది** - ధర = భూమి; ఆది = మున్నగు; **పంచభూతంబులాదిగాఁగల** - పంచభూతంబులు = పంచభూతములు; ఆదిగాగల = మొదలైనవి; ప్రకృతి = మాయ వలన కలిగిన ; **వికారంబులునున్నింటి** - వికారంబులును = వికారములు; అన్నింటి = వీటన్నిటి; సంఘాతంబును = సముదాయము; బీజాంకుర = బీజము అంకురము అను; **న్యాయంబునంగార్యకారణ** - న్యాయంబునన్ = న్యాయము ప్రకారము; కార్య = కార్యము; కారణ = కారణము లు అను; రూప = స్వరూపము కల; **ప్రవాహంబునునై** - ప్రవాహంబునున్ = ఎడతెగక నడచునది; ఐ = అయ్యి; **జగత్కారణశంకితంబై** - జగత్ = లోకములకు; కారణ = కారణమై ఉండును అను; శంకితంబు = శంక కలది; ఐ = అయ్యి; **యుండునది** - ఉండునది = ఉండెడిది; **యంతయు** - అంతయున్ = సర్వము; భవదీయ = నీ యొక్క; మాయా = మాయ యొక్క; **విడంబనంబుగాని** - విడంబనంబ = ఆడంబరము మాత్రమే; కాని = తప్పించి; **యున్నయది** - ఉన్నయది = ఉన్నది; కాదు = కాదు; తదీయ = నీ యొక్క; మాయా = మాయను; **నివర్తకుండవైన** - నివర్తకుండవు = తొలగించివాడవు; ఐన = అయిన; నీవు = నీవు; నానావిధ = అనేక విధములైన; **దివ్యావతారాది** - దివ్య = దివ్యములైన; అవతార = అవతారములెత్తుట; ఆది = మొదలైన; **లీలలంజేసి** - లీలలన్ = విలాసముల; చేసి = వలన; **దేవగణంబులను** - దేవ = దేవతా; గణంబులను = సమూహములు; సత్పురుషులను = సజ్జనులను, మంచివారిని; **లోకనిర్మాణచణులైన** - లోక = లోకములను; నిర్మాణ = సృష్టించు; ఆచణులు = చాతుర్యము కలవారు; **బ్రహ్మాదులనుబరిరక్షించుచు** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులను = మున్నగువారిని; పరిరక్షించుచున్ = కాపాడుతు; **లోకహింసాప్రవర్తకులైన** - లోక = లోకులకు; హింసా = బాధను కలిగించు; ప్రవర్తకులు = ప్రవర్తన కలవారు; ఐన = అయిన; **దుష్టమార్గ** - దుష్ట = చెడ్డ; మార్గ = దారిని; **గతులంగ్రూరాత్ముల** - గతులన్ = అవలంబించువారిని; క్రూర = కఠినమైన; ఆత్ములన్ = మనసుకలవారిని; హింసించుచుందువు = చంపుచుందువు; **విశ్వవిశ్వంభరాభారనివారణంబు** - విశ్వ = సమస్తమైన; విశ్వంభర = భూమి యొక్క; భారన్ = బరువును; నివారణంబు = అణచుట; **సేయుటకుఁగదా** - చేయుట = చేయుట; కున్ = కోసమే; కదా = కదా; భవదీయ = నీ యొక్క; **దివ్యావతార** - దివ్య = గొప్ప; అవతార = అవతరించుటల యొక్క; **ప్రయోజనంబుగావున** - ప్రయోజనంబు = ప్రయోజనము; కావునన్ = కాబట్టి; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; శరణంబు = రక్షణము; **వేఁడెద** - వేడెదన్ = ప్రార్థించెదను.

10.2-431-సీ.| **శాంతమై** - శాంతము = శాంతమైనది; ఐ = అయ్యి; **మహితతీక్ష్ణ** - మహిత = మిక్కుటమైన; తీక్ష్ణ = తీక్షణము; **సుదుస్సహంబై** - సుదుస్సంహంబు = మిక్కిలి సహింపరానిది; ఐ = అయ్యి; **యుదారమై** - ఉదారము = అధిక్యతకలది; ఐ = అయ్యి; వెలుగొందు = ప్రకాశించెడి; తావకీన = నీ యొక్క; **భూరిభాస్వత్తేజమునఁ దాపమొందితిఁగడుఁగృశించితి** - భూరి = అతి అధికమైన; భాస్వత్ = ప్రకాశించు; తేజమునన్ = తేజస్సుచేత; తాపమున్ = బాధను; ఒందితిని = పొందితిని; కడు = మిక్కిలి; కృశించితిన్ = చిక్కిపోతిని; **నన్నుఁగరుణఁజూడుఁ మితరదేవోపాస్తిరతి** - నన్నున్ = నన్ను; కరుణన్ = దయతో; చూడుము = ఆదరించుము; ఇతర = ఇతర; దేవ = దేవుళ్ళ; ఉపాస్తి = ఉపాసన యందు; రతిన్ = ఆసక్తిని; మాని = విడిచిపెట్టి; మీ = మీ యొక్క; **పాదకమలముల్** - పాద = పాదములు అను ; కమలముల్ = కమలములను; సేవించు = కొలిచెడి; **విమలబుద్ధి** - విమల = నిర్మలమైన; బుద్ధిన్ = బుద్ధి; **యెందాక** - ఎందాక = ఎప్పటివరకు; **మదిదోఁపదందాఁకనే** - మదిన్ = మనసునందు; తోపదు = కలుగదో; అందాకనే = అప్పటివరకు మాత్రమే; కదా = కదా; ప్రాణులు = మానవులు; **నిఖిలతాపములఁబడుట** - నిఖిల = సర్వ; తాపములన్ = బాధలను {తాపత్రయములు - 1అధ్యాత్మిక 2ఆధిదైవిక 3ఆధిభౌతికము అను మూడు తాపములు}; పడుట = అనుభవించుట.

10.2-431.1-తే.| **యవిరళానన్యగతికులనరసి** - అవిరాళ = ఎడతెగక; అనన్యగతికులన్ = ఏకాగ్రమైనభక్తులను; అరసి = తరచివిచారించి; ప్రోచు = కాపాడు; **బిరుదుగల** - బిరుదు = ప్రతిజ్ఞ; కల = ఉన్నట్టి; **నీకు** - నీవు = నీ; కున్ = కు; **ననుఁగాచుటరుదె** - ననున్ = నన్ను; కాచుట = కాపాడుట; అరుదె = అపూర్వమైనదా, కాదు; దేవ = భగవంతుడా; **ప్రవిమలాకారా** - ప్రవిమల = మిక్కిలి నిర్మలమైన; ఆకారా = స్వరూపము కలవాడా; **సంసారభయవిదూర** - సంసార = సంసారము వలని; భయ = భయమును; విదూర = దూరముచేయువాడా; **భక్తజనపోషపరితోష** - భక్త = భక్తులు; జన = అందరకును; పోష = పోషణము; పరితోష = సంతోషము కలుగజేయు వాడా; పరమపురుష = పురుషోత్తమ.

10.2-432-చ.| **అనినఁబ్రసన్నుఁడై** - అనినన్ = అనగా; ప్రసన్నుడు = అనుగ్రహము కలవాడు; ఐ = అయ్యి; హరి = కృష్ణుడు {హరి - భక్తుల హృదయములు ఆకర్షించువాడు, విష్ణువు}; **యనంతుఁడు** - అనంతుడు = కృష్ణుడు {అనంతుడు - అంతము లేనివాడు, శాశ్వతుడు, విష్ణువు}; దైత్యవిభేది = కృష్ణుడు {దైత్యవిభేది - రాక్షసుల శత్రువు, విష్ణువు}; **దానికిట్లనియె** - దాని = దాని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; మదీయ = నా యొక్క; **సాధనమనన్యనివారణమౌట** - సాధనము = ఉపకరణమేదైనా; అనన్యనివారణము = ఇతరులచేనివారింపరానిది; ఔటన్ = అగుటను; నీ = నీ యొక్క; **మదింగని** - మదిన్ = మనసునందు; కని = తెలిసికొని; **ననునార్తిఁజొచ్చితివిగావున** - ననున్ = నన్ను; ఆర్తిన్ = దుఃఖముతో; చొచ్చితివి = శరణు కోరితివి; కావునన్ = కాబట్టి; **మజ్జ్వర** - మత్ = నా యొక్క; జ్వర = జ్వరము యొక్క; **తీవ్రదాహ** - తీవ్ర = తీక్షణమైన; దాహ = తాపము యొక్క; వేదన = బాధ; **నినుఁబొందదింకఁబరితాపముదక్కుము** - నినున్ = నిన్ను; పొందదు = పట్టుకొనదు; ఇంకన్ = ఇంక; తాపమున్ = బాధపడుటను; తక్కుము = విడువుము; నీ = నీ యొక్క; మనంబునన్ = మనస్సునందు.

10.2-433-వ.| అని = అని; మఱియునప్పుండరీకాక్షుండిట్లనునెవ్వరేనియు - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; పుండరీకాక్షుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; ఇట్లు = ఇలా; అనున్ = పలికెను; ఎవ్వరేనియున్ = ఎవరైనాసరే; నీ = నీ; యుభయజ్వర - ఉభయ = రెండు; జ్వర = జ్వరముల; వివాదంబును = తగవును; నీవు = నీవు; మత్ప్రపత్తింజొచ్చుటయునుఁజిత్తంబులందలంతురట్టిపుణ్యాత్ములు - మత్ = నా యొక్క ; ప్రతిపత్తిన్ = ప్రాపకమును; చొచ్చుటయున్ = చేరుటను; చిత్తంబులన్ = మనస్సులలో; తలంతురు = ఎంచుకొనెదరో; అట్టి = అటువంటి; పుణ్యాత్ములు = పుణ్యాత్ములు; శీతోష్ణజ్వరాది - శీత = చలి యొక్క ; ఉష్ణ = తాపము యొక్క; జ్వర = జ్వరము; ఆది = మున్నగు; తాపంబులఁబొరయరని - తాపంబులన్ = తాపములను; పొరయరు = పొందరు; అని = అని; యానతిచ్చిననమ్మహేశ్వరజ్వరంబు - ఆనతిచ్చినన్ = చెప్పగా; ఆ = ఆ; మహేశ్వరజ్వరంబు = శివజ్వరము; పరమానందభరిత - పరమ = మిక్కుటమైన; ఆనంద = ఆనందముతో; భరిత = నిండిన; హృదయంబై - హృదయంబు = మనస్సుకలవారు; ఐ = అయ్యి; యారథాంగపాణికి - రథాంగపాణి = కృష్ణుని {రథాంగపాణి - రథాంగ (చక్ర) పాణి (చేత ధరించనవాడు), కృష్ణుడు}; కిన్ = కి; సాష్టాంగదండప్రణామంబాచరించి - సాష్టంగదండప్రణామంబు = సాష్టాంగనమస్కారము {సాష్టాంగదండప్రణామము - 8 అవయవములు (2చేతులు 2పాదములు 2భుజాగ్రములు 1రొమ్ము 1నొసలు) భూమిని ఆనునట్లు కర్రవలె సాగి చేసెడి నమస్కారము }; ఆచరించి = చేసి; నిజేచ్ఛంజనియెనంత - నిజ = తన; ఇచ్ఛన్ = ఇష్టానుసారమున; చనియె = వెళ్ళిపోయెను; అంతన్ = పిమ్మట; బాణాసురుండునక్కడ - బాణా = బాణుడు అను ; అసురుండున్ = రాక్షసుడు; అక్కడ = అక్కడ.

10.2-434-సీ.| కమనీయ = మనోజ్ఞమైన; కింకిణీఘుంటికా - కింకిణీ = గజ్జలలోని; ఘుంటికా = చిరుగజ్జలు; సాహస్ర = వేయింటి; ఘణఘణధ్వనిచేత - ఘణఘణ = గణగణ మను ; ధ్వని = శబ్దముల; చేత = వలన; గగనమగలనన్యజనాలోకనాభీలతరళోగ్ర - గగనము = ఆకాశము; అగలన్ = బద్దలుకాగా; అన్య = శత్రు, పగ; జనా = జనుల, వారి; ఆలోకన = చూపులకు; ఆభీల = భయముకలిగించునవైన; తరళ = చలించునవి; ఉగ్ర = భయంకరమైన; కాంచనధ్వజపతాకలు - కాంచన = బంగారు; ధ్వజ = ధ్వజములమీది; పతాకలు = జండాలు, టెక్కెములు; వెలుంగఁబృథునేమి - వెలుంగన్ = ప్రకాశించుచుండగా; పృథు = పెద్దవి యైన; నేమి = చక్రాల, బండికంటికడకమ్మి; ఘట్టనఁబృథివి - ఘట్టనన్ = తాకుడులచేత; పృథివి = నేల; కంపింపంగ - కంపింపంగన్ = కంపిస్తుండగా; వలనొప్ప = పద్ధతిప్రకారము; పటుజవాశ్వములఁబూన్చినట్టి - పటు = బలమైన; జవ = వేగవంతమైన; అశ్వములను = గుర్రములను; పూన్చినన్ = కట్టిన; అట్టి = అటువంటి; యున్నత - ఉన్నత = ఎత్తైన; రథంబత్యుగ్రగతినెక్కి - రథంబున్ = రథమును; అతి = మిక్కలి; ఉగ్ర = భయంకరమైన; గతిన్ = విధముగ; ఎక్కి = ఎక్కి; కరసహస్రమున - కర = చేతులు; సహస్రమునన్ = వేయింటితో; భీకరతరాసి - భీకరతర = మిక్కిలిభీకరమైన; అసి = ఖడ్గములు.

10.2-434.1-తే.| శర = బాణములు; శరాసనముఖ - శరాసన = ధనుస్సులి; ముఖ = ఆది; దివ్యసాధనములుదనరఁ జలమును - దివ్య = గొప్ప; సాధనములున్ = ఆయుధములు; తనరన్ = ఒప్పుచుండ; చలమునున్ = పట్టుదల;

బలమునుత్కటముగాఁగ - బలమునున్ = బలము; ఉత్కటముగాగన్ = పెచ్చుమీరుతుండగా; హర్ష - హర్షము = సంతోషము; మిగురొత్తఁగయ్యంపుటాయితమునఁబురము - ఇగురొత్తన్ = చిగురించగా; కయ్యంపు = యుద్ధమునకు; ఆయితమునన్ = సిద్ధముగా; పురము = పట్టణమునుండి; వెలువడె - వెలువడెన్ = బయట కొచ్చెను; బలిపుత్త్రుఁడురుజవమున - బలిపుత్రుడు = బాణాసురుడు; ఉరు = మిక్కిలి; జవమునన్ = వేగముగ.

10.2-435-క.| చని = వెళ్ళి; రణభూమిని = యుద్ధభూమినందు; మధ్యందినమార్తాండ - మధ్యందిన = మధ్యాహ్న కాలమునందలి; మార్తాండ = సూర్యుని వలె; ప్రచండ = తీవ్రమైన; దీప్తాకృతితోఁదనరుచుఁబరిపంథిబలేంధన - దీప్త = మండుతున్న; ఆకృతి = రూపము; తోన్ = తోటి; తనరుచున్ = అతిశయించుచు; పరిపంథి = శత్రు పక్షము యొక్క; బల = సైన్యము అను; ఇంధన = కట్టెలకు; దవశిఖియైన - దవశిఖి = దావాగ్ని; ఐన = అయిన; కృష్ణుఁదాఁకెంబెలుచన్ - కృష్ణున్ = కృష్ణుని; తాకెన్ = ఎదుర్కొనెను; పెలుచన్ = ఆగ్రహముతో.

10.2-436-ఉ.| తాఁకి - తాకి = ముట్టడించి; భుజావిజృంభణము - భుజా = భుజబలము యొక్క; విజృంభణమున్ = ఆటోపము; దర్పము - దర్పమున్ = గర్వము; నేర్పునునేర్పడంగనొక్కూఁకున - నేర్పు = సామర్థ్యము; ఏర్పడంగన్ = తెలియబడునట్లుగా; ఒక్క = మిక్కిలి; ఊకున = ఊపుతో, పూనికతో; వేయి - వెయ్యి = వెయ్యి (1000); చేతుల - చేతులన్ = చేతులతో; మహోగ్రశరావళి - మహా = మిక్కుటమైన; ఉగ్ర = భీకరమైన; శర = బాణముల; ఆవళి = వరుసను; పింజపింజతోఁదాఁకఁగనేసినన్ - పింజపింజతోదాకగన్ = ఒకదానివెనికేయింకోటి {పింజపింజతోదాకన్ - ప్రతిబాణము పింజతోను ఇంకో బాణము తాకుతుండునట్లు}; ఏసినన్ = వేయగా; మురవిదారుఁడు - మురవిదారుడు = కృష్ణుడు; తోడన = వెంటనే; తచ్ఛరావళిన్నాఁకగొనకఁద్రుంచె - తత్ = ఆ; శర = బాణముల; ఆవళిన్ = వరుసను; ఆకగొనక = లక్ష్యపెట్టక; త్రుంచెన్ = విరిచెను; నిశితార్ధశశాంక - నిశిత = వాడియైన; అర్ధశశాంక = అర్ధచంద్ర; శిలీముఖంబులన్ = బాణములతో {శిలీముఖము - శల్యము (ముల్లు) కొన యందు కలది, బాణము}.

10.2-437-వ.| అంత - అంతన్ = అప్పుడు.

10.2-438-చ.| నుతనవపుండరీకనయనుండననొప్పు - నుత = పొగడబడిన; నవ = లేత; పుండరీక = తెల్ల తామరల వంటి; నయనుండు = కన్నులు కలవాడు; అనన్ = అనుటకు; ఒప్పు = తగినట్టి; మురారి = కృష్ణుడు; రోష = కోపముచేత; ఘూర్ణిత = చలిస్తున్న; మహితారుణాబ్జదళనేత్రుఁడుదానటు - మహిత = మిక్కిలి; అరుణ = ఎర్రని; అబ్జ = పద్మము; దళ = రేకులవంటి; నేత్రుడు = కన్నులు కలవాడు; తాన్ = అతను; అటు = అలా; పంచె - పంచెన్ = పంపెను; దైత్యుపై - దైత్యు = బాణాసురుని; పైన్ = మీదకి; దితిసుత = దైత్యులు అను; కాననప్రకర - కాననా = అడవుల; ప్రకర = సమూహమును; దీపితశుక్రము - దీపిత = కాల్చు; శుక్రమున్ = అగ్నిని; రక్షితాంచితాశ్రితజనచక్రమున్ - రక్షిత = కాపాడబడిన; అంచిత = చక్కని; ఆశ్రిత = ఆశ్రయించిన; జన = వారి; చక్రమున్ = సమూహముకలది; సతతసేవితశక్రము - సతత = ఎల్లప్పుడు;

సేవిత = కొలిచెడి; శక్రమున్ = ఇంద్రుడు కలది {శక్రుడు - దుష్టులను శిక్షించు శక్తి కలవాడు, ఇంద్రుడు}; దివ్యచక్రమున్ - దివ్య = మహిమాన్వితమైన; చక్రమున్ = చక్రమును.

10.2-439-వ.| అదియునుంబ్రచండమార్తాండమండల - అదియును = అది; ప్రచండ = మిక్కిలి తీవ్రమైన; మార్తాండ = సూర్య; మండల = మండలము యొక్క; ప్రభావిడంబితంబును - ప్రభా = ప్రకాశము; విడంబితంబును = మీరినది; భీషణ = భీకరమైన; శతసహస్రకోటిదంభోళి - శతసహస్ర = వందవేల, అనేక; కోటి = అంచులు కల; దంభోళి = వజ్రాయుధము వలె; నిష్ఠుర = కఠినమైన; నిబిడ = దట్టమైన; నిశిత = వాడియైన; ధారాసహస్రప్రభూత - ధారా = మొనలు, పళ్ళు; సహస్ర = వేయింటి యందు; ప్రభూత = పుట్టిన; జ్వలనజ్వాలికాపాస్త - జ్వలన = మండుతున్న; జ్వాలికా = చిరుమంటలతో; అపాస్త = తొలగింపబడిన; సమస్తకుటిల - సమస్త = ఎల్ల; పరిపంథి = శత్రువుల; దుర్వారబాహాఖర్వ - దుర్వార = వారింపరాని; బాహా = భుజబలము యొక్క; అఖర్వ = అధికమైన, చిన్నదికాని; గర్వాంధకారంబును - గర్వ = గర్వము అను ; అంధకారంబును = చీకటి కలది; సకల = ఎల్ల; దిక్పాల = అష్టదిక్పాలకుల చేత {అష్టదిక్పాలకులు - 1 ఇంద్రుడు - తూర్పు దిక్కునకు 2 అగ్ని - ఆగ్నేయ మూలకు 3 యముడు - దక్షిణ దిక్కునకు 4 నిరృతి - నైఋతి మూలకు 5 వరుణుడు - పడమటి దిక్కునకు 6 వాయువు -వాయవ్య మూలకు 7 కుబేరుడు - ఉత్తర దిక్కునకు 8 ఈశానుడు - ఈశాన్య మూలకు పరిపాలకులు }; దేవతాగణ - దేవతా = దేవతల; గణ = సమూహములచేత; జేగీయమానంబును - జేగీయమానంబునున్ = కొనియాడబడునది {జేగీయమానము - జయజయధ్వానములు కలది , కొనియాడబడునది}; సమదదానవజన - సమద = అహంకారముకల; దానవ = రాక్షస; జన = సమూహము యొక్క; శోకకారణభయంకరదర్శనంబును - శోక = దుఃఖమునకు; కారణ = కారణమై; భయంకర = భయము పుట్టించు; దర్శనంబును = కనబడుటకలది; సమంచిత = చక్కనైన; సజ్జనలోకప్రియంకరస్పర్శనంబునునగు - సజ్జన = మంచివారి; లోక = సమూహమునకు; ప్రియంకర = ప్రీతిని కలిగించు; స్పర్శనంబును = తాకుట కలది; అగు = ఐన; సుదర్శనంబసురాంతక - సుదర్శనంబు = సుదర్శనచక్రము; అసురాంతక = కృష్ణునిచేత; ప్రేరితంబై - ప్రేరితంబు = ప్రేరేపింపబడినది; ఐ = అయ్యి; చని = వెళ్ళి; యారామకారుండు - ఆరామకారుండు = తోటపనివాడు; కదళికా = అరటి చెట్లు; కాండంబులనేర్చు - కాండంబులన్ = బోదెలను; ఏర్చు = చక్కగా నరికెడి; చందంబునంబేర్చి - చందంబునన్ = విధముగా; పేర్చి = అతిశయించి; సమదవేదండ - సమద = మదముతోకూడిన; వేదండ = ఏనుగు యొక్క; శుండాదండంబుల - శుండా = తొండములు అను ; దండంబులన్ = కర్రలను; విడంబించుచుఁగనకమణివలయ - విడంబించుచు = మీరుతూ; కనక = బంగారపు; మణి = రత్నాల; వలయ = కడియములు; కేయూర = భుజకీర్తులు; కంకణాలంకృతంబునగు - కంకణ = కంకణములచేత; అలంకృతంబున్ = అలంకరింపబడినవి; అగు = ఐన; తదీయ = అతని; బాహాసహస్రంబుఁగరచతుష్టయావశిష్టంబుగాఁదునుమునవసరంబున - బాహా = చేతులు; సహస్రంబున్ = వెయ్యింటిని (1000); కర = చేతులు; చతుష్టయ = నాలుగు (4); ఆవశిష్టంబు = మిగిలినవి; కాన్ = అగునట్లు; తునుము = నరకు; అవసరంబునన్ = సమయమునందు;

10.2-440-తే.| కాలకంఠుఁడు - కాలకంఠుడు = శివుడు {కాలకంఠుడు - నల్లని కంఠము కలవాడు , శివుడు}; బాణుపైఁగరుణగలఁడుగాననఖిలాండపతిఁగృష్ణుఁగదియవచ్చి - బాణు = బాణుని; పైన్ = మీద; కరుణ = దయ; కలడు =

కలవాడు; కానన్ = కాబట్టి; అఖిలాండపతిన్ = కృష్ణుని {అఖిలాండపతి - సర్వులకు అండ (ఆశ్రయము) ఐన పతి (ప్రభువు), అఖిల (ఎల్ల) అండ (బ్రహ్మాండములకు) పతి (నాయకుడు), విష్ణువు}; కృష్ణుని = కృష్ణుని; కదియన్ = దగ్గరకు; వచ్చి = వచ్చి; **పురుషసూక్తంబు** - పురుషసూక్తంబున్ = పురుషసూక్తము {పురుషసూక్తము - ఒక విశిష్ఠమైన విష్ణు స్తోత్రము, పురుష (శాస్త్రమును అనుసరించి , పరమపురుషుని గురించి) సూక్తము (పలుకబడినది) }; **సదివి** - చదివి = చదివి; **డగుచుఁబద్మాయతాక్షునిట్లని** - సంపుట = జోడించిన, దోసిలిపట్టిన; కర = చేతులు అను; అబ్జుడు = పద్మములు కలవాడు; అగుచున్ = ఔతు; పద్మాయతాక్షుని = కృష్ణుని {పద్మాయతాక్షుడు - పద్మముల వలె విశాలమైన కన్నులు కలవాడు, విష్ణువు}; ఇట్లని = ఈ విధముగ; స్తుతించె = స్తుతించెను, పొగిడెను.

10.2-441-వ.| దేవా = ప్రభూ; నీవు = నీవు; **బ్రహ్మరూపంబగు** - బ్రహ్మ = పరబ్రహ్మ; రూపంబు = స్వరూపము; అగు = ఐన; **జ్యోతిర్మయుండవు** - జ్యోతిః = తేజస్సు; మయుండవు = స్వరూపముగా కలవాడవు; నిఖిల = సర్వ; వేద = వేదముల; వేదాంత = ఉపనిషత్తుల సారముల; నిగూఢుండవు = మరగుననుండువాడవు; నిర్మలుండవు = మాలిన్యరహితుడవు; **సమానాధికరహితుండవు** - సమాన = సమానమైన వారుకాని; అధిక = అధికమైన వారు కాని; రహితుండవు = లేనివాడవు; **సర్వవ్యాపకుండవైన** - సర్వ = సర్వలోకమునందు; వ్యాపకుండవు = నిండియుండువాడవు; నిన్ను = నిన్ను; **నిర్మలాంతఃకరణులైనవారలాకాశంబు** - నిర్మల = రాగద్వేషాదులులేని; అంతఃకరణులు = అంతరంగము కలవారు; ఐన = అయినట్టి; వారలు = వారు; ఆకాశంబు = ఆకాశము, space {ఆకాశము - అంతట నిండి ఉండి అన్నిటిని అంటియు అంటక ఉండునది ఆకాశము , SPACE}; **పగిదినవలోకింతురదియునుంగాక** - పగిదిని = వలె; అవలోకింతురు = చూతురు; అదియునున్ = అంతే; కాక = కాకుండా; **పంచోపనిషన్మయంబయిన** - పంచోపనిషత్ = పంచోపనిషత్తులందు; మయంబు = నిండియుండువాడవు; అయిన = ఐన; భవదీయ = నీ యొక్క; **దివ్యమంగళ** - దివ్య = అప్రాకృతమైన, దివ్యమైన; మంగళ = శుభస్వరూపమైన; మహావిగ్రహ = విరాడ్రూపము యొక్క; **పరిగ్రహంబు** - పరిగ్రహంబున్ = ధరించుట; **సేయునెడ** - చేయునెడ = చెయునప్పుడు; **నాభియందాకాశంబును** - నాభి = బొడ్డు; అందున్ = అందు; ఆకాశంబునున్ = ఆకాశము; **ముఖంబునంగృశానుండును** - ముఖంబునన్ = ముఖమునందు; కృశానుండును = అగ్ని {కృశానుడు - తన్నంటినవానిని కృశింపజేయు వాడు , అగ్ని}; **శిరంబున** - శిరంబునన్ = తల యందు ; **స్వర్గంబును** - స్వర్గంబునున్ = స్వర్గలోకము; **శ్రోత్రంబుల** - శ్రోత్రంబులన్ = చెవుల యందు ; **దిశలును** - దిశలునున్ = దిక్కులు; **నేత్రంబుల** - నేత్రంబులన్ = కన్నులందు; సూర్యుండును = సూర్యుడు; **మనంబునఁజంద్రుఁడునుబాదంబుల** - మనంబునన్ = మనస్సునందు; చంద్రుడును = చంద్రుడు; పాదంబులన్ = పాదముల యందు; **వసుంధరయునాత్మ** - వసుంధరయున్ = భూమండలము; ఆత్మ = ఆత్మ; **యందహంకారంబును** - అందున్ = అందు; అహంకారంబును = భూతాదియైనఅహంకారం; **జఠరంబున** - జఠరంబునన్ = కడుపునందు; **జలధులును** - జలధులునున్ = సముద్రములు; **రేతంబుననంబువులును** - రేతంబునన్ = రేతస్సు; అందున్ = అందు; అంబువులును = నీరు; **భుజంబులనింద్రుండును** - భుజంబులన్ = బాహువులందు; ఇంద్రుండు = ఇంద్రుడు; **రోమంబుల** - రోమంబులన్ = మేనిపెంట్రుకలందు; **మహీరుహౌషధీవ్రాతంబును** - మహీరుహ = చెట్లు; ఓషధీ = పైరులు, మొక్కలు; వ్రాతంబును =

సమూహములు; **శిరోజంబుల** - శిరోజంబులన్ = తల వెంట్రుకలు అందు; బ్రహ్మలును = బ్రహ్మదేవుడాదిసృష్టికర్తలు; **జ్ఞానంబున** - జ్ఞానంబునన్ = తెలివి అందు; **సృష్టియునవాంతర** - సృష్టియు = సమస్తమైన సృష్టి; అవాంతర = సృష్టిలోపలి; **ప్రజాపతులును** - ప్రజాపతులునున్ = ప్రజాపతులు; **హృదయంబున** - హృదయంబున్ = అంతఃకరణమునందు; **ధర్మంబునుగలిగి** - ధర్మంబును = ధర్మము; కలిగి = కలిగి; **మహాపురుషుండవై** - మహాపురుషుండవు = పంచకర్తలనుమీరినవాడవు {పంచకర్తలు - బ్రహ్మ విష్ణు రుద్ర మహేశ్వర సదాశివులు అను ఐదుగురు పురుషులు (కారణభూతులు, కర్తలు)}; ఐ = అయ్యి; **లోకకల్పనంబుకొఱకు** - లోక = లోకములను; కల్పనంబు = సృష్టించుట; కొఱకు = కోసము; నీ = నీ యొక్క; **యకుంఠిత** - అకుంఠిత = కొరతపడని; **తేజంబు** - తేజంబున్ = తేజస్సును; **గుప్తంబుసేసి** - గుప్తంబు = దాచినది; చేసి = చేసి; **జగదుద్భవంబుకొఱకుఁగైకొన్న** - జగత్ = జగత్తు; ఉద్భవంబు = పుట్టుక; కొఱకు = కొరకు; కైకొన్న = గ్రహించిన; **భవదీయదివ్యావతారవైభవంబెఱింగి** - భవదీయ = నీ యొక్క; దివ్య = దివ్యమైన; అవతార = అవతారముల; వైభవంబున్ = విస్తృతిని; ఎఱింగి = తెలిసికొని; **నుతింపనెంతవారము** - నుతింపన్ = స్తుతించుటకు; ఎంతవారము = ఏపాటివారము; నీవు = నీవు; **సకలచేతనాచేతన** - సకల = సమస్తమైన; చేతనా = ప్రాణుల యొక్క; అచేతన = జడముల యొక్క; **నిచయంబులకునాద్యుండవు** - నిచయంబులు = సమూహములు; కున్ = కు; ఆద్యుండవు = మూలకారణుడవు; **యద్వితీయుండవు** - అద్వితీయుండవు = రెండవది లేనివాడవు; **పురాణపురుషుండవు** - పురాణ = పంచకర్తలకుముందునున్న; పురుషుండవు = కర్తవు; **సకలసృష్టి** - సకల = సమస్తమైన; సృష్టి = సృష్టికి; **హేతుభూతుండవునీశ్వరుండవు** - హేతుభూతుండవు = కారణభూతుడవు; ఈశ్వరుండవు = నియామకుండవు; దినకరుండు = సూర్యుడు {దినకరుడు - పగలు కలిగించువాడు, సూర్యుడు}; కాదంబినీ = మేఘముల {కాదంబిని - కదంబ వృక్షములను పుష్పించుట కలిగి ఉండునది , మేఘము}; **కదంబావృతుండగుచు** - కదంబ = సమూహములచే; ఆవృతుండు = ఆవరింపబడినవాడు; అగుచున్ = ఔతు; **భిన్నరూపుండై** - భిన్న = వేరువేరు; రూపుండు = రూపములు కలవాడు; ఐ = అయ్యి; **బహువిధచ్ఛాయలందోఁచు** - బహు = అనేక; విధ = విధములైన; ఛాయలన్ = రంగులతో; తోచు = కనబడెడి; **విధంబున** - విధంబునన్ = విధముగా; నీ = నీ; **యఘటితఘటనా** - అఘటిత = కూర్పరాని వాటిని; ఘటనా = కూర్పగల; **నిర్వాహకంబైన** - నిర్వాహకంబు = సామర్థ్యముకలది; ఐన = అయిన; **సంకల్పంబునఁద్రిగుణాతీతుండవయ్యును** - సంకల్పంబునన్ = సంకల్పము చేత; త్రిగుణా = త్రిగుణములకు {త్రిగుణములు - 1సత్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; అతీతుండవు = మీరినవాడవు; అయ్యునున్ = అయినప్పటికి; **సత్త్వాదిగుణ** - సత్వాదిగుణ = త్రిగుణముల; **వ్యవధానంబులననేక** - వ్యవధానంబులు = భేదములచేత; అనేక = అనేకమైన; **రూపుండవై** - రూపుండవు = ఆకారములు కలవాడవు; ఐ = అయ్యి; **గుణవంతులైన** - గుణవంతులు = సజ్జనులు {గుణవంతులు - సుగుణములు (శమము దమము ఉపరతి తితిక్ష ఆది గుణములు) కలవారు , సజ్జనులు}; ఐన = అయిన; **సత్పురుషులకుఁదమోనివారకంబైన** - సత్పురుషుల = మంచివారి; కున్ = కి; తమః = తమోగుణమును; నివారకంబు = తొలగించునది; ఐన = అయిన; దీపంబు = దీపము; **రూపంబునంబ్రకాశించుచుందువు** - రూపంబునన్ = వలె; ప్రకాశించుచుందువు = ప్రకాశిస్తుంటావు; **భవదీయమాయా** - భవదీయ = నీ యొక్క ; మాయా = మాయచేత; **విమోహితులయిన** - విమోహితులు = మోహమునపడినవారు; అయిన = ఐన; జీవులు = మానవులు; **పుత్ర** - పుత్ర =

సంతానము; దార = భార్య; గృహ = ఇండ్లు; **క్షేత్రాది** - క్షేత్ర = పొలము; ఆది = మున్నగు; **సంసారరూపకంబైన** - సంసార = సంసారము అను; రూపకంబు = రూపముకలది; ఐన = అయిన; **పాపపారావారమహావర్తగర్తంబుల** - పాప = పాపముల; పారావార = సముద్రమునందలి; మహా = పెద్ద; ఆవర్త = సుడిగుండములు; గర్తంబులన్ = లోతులలో; **మునుంగుచుందేలుచుండుదురు** - మునుంగుచున్ = ములుగుచు; తేలుచున్ = తేలుతూ; ఉందురు = ఉంటారు; దేవా = భగవంతుడా; భవదీయ = నీ యొక్క; **దివ్యరూపానుభవంబు** - దివ్య = ప్రకృతికతీతమైన; రూప = రూపమును; అనుభవంబున్ = సేవించుట; **సేయంజాలక** - చేయంజాలక = చేయనేరక; **యింద్రియ** - ఇంద్రియ = ఇంద్రియములకు; **పరతంత్రుండై** - పరతంత్రుడు = లోబడినవాడు; ఐ = అయ్యి; **భవత్పాద** - భవత్ = నీ యొక్క; పాద = పాదములు అను; **సరసీరుహంబులఁజేరనెఱుంగని** - సరసీరుహంబులన్ = పద్మములను; చేరన్ = చేరుట; ఎఱుంగని = తెలిసికొనలేని; **మూఢాత్ముండాత్మవంచకుండనంబడు** - మూఢాత్మ = తెలివిమాలినవాడు; ఆత్మ = ఆత్మ; వంచకుడు = ద్రోహి; అనంబడు = అనబడును; **విపరీతబుద్ధింజేసి** - విపరీత = నీకన్యమైన; బుద్ధిన్ = భక్తి; చేసి = వలన; **ప్రియుండవైన** - ప్రియుండవు = మేలుచేయువాడవు; ఐన = అయిన; **నిన్నునొల్లక** - నిన్నున్ = నిన్ను; ఒల్లక = అంగీకరించకుండా; **యింద్రియార్థానుభవంబు** - ఇంద్రియార్థ = విషయములను; అనుభవంబున్ = అనుభవించుట; **సేయుట** - చేయుట = చేయుట; **యమృతంబుమాని** - అమృతంబున్ = అమృతమును; మాని = వదలి; **హాలాహలంబు** - హాలాహలంబున్ = విషమును; **సేవించుటగాదె** - సేవించుట = భుజించుట; కాదె = కాదా, అవును; **జగదుదయపాలన** - జగత్ = భువనముల; ఉదయ = సృష్టి; పాలన = స్థితి; లయ = నాశము అను; **లీలాహేతుండవై** - లీలా = విలాసములకు; హేతుండవు = కారణభూతుడవు; ఐ = అయ్యి; **శాంతుండవయి** - శాంతుండవు = శుద్ధసత్వవృత్తికలవాడవు; అయి = అయ్యి; **సుహృజ్జన** - సుజ్జన = మిత్రజనులు; **భాగధేయుండవై** - భాగధేయుండవు = భాగ్యస్వరూపుండవు; ఐ = అయ్యి; **సమానాధికవస్తుశూన్యుండవైన** - సమాన = సమానమైనవారు; అధిక = అధికమైనవారు; వస్తు = వస్తువులు; శూన్యుండవు = లేనివాడవు; ఐన = అయిన; నిన్ను = నిన్ను; **నేనును** - నేను = నేను; అనచు = అంటు; **బ్రహ్మయుంబరిణతాంతఃకరణులైన** - బ్రహ్మయున్ = బ్రహ్మదేవుడు; పరిణత = పరిణితిచెందిన; అంతఃకరణులు = మనస్సుకలవారు; ఐన = అయిన; **మునిగణంబులును** - ముని = మునుల; గణంబులును = సమూహములు; **భజియించుచుండుదుము** - భజియించుచున్ = కొలుచుచు; ఉందుము = ఉంటాము; మఱియును = ఇంకను.

10.2-442-తే.| **అవ్యయుండవనంతుండవచ్యుతుండవాదిమధ్యాంతశూన్యుండవఖిలధృతివి** - అవ్యయుండవు = నశించుటరానివాడవు; అనంతుండవు = అంతములేనివాడవు; అచ్యుతుండవు = చ్యుతమగుటలేనివాడవు; ఆదిమధ్యాంతశూన్యుండవు = శాశ్వతుడవు; అఖిలధృతివి = సర్వముధరించువాడవు; **నిఖిలమందెల్ల** - నిఖిలము = ప్రపంచములోని సర్వము; అందున్ = లోను; ఎల్ల = అంతట; **వర్తింతునీవుదగిలి** - వర్తింతు = ఉందువు; నీవు = నీవు; తగిలి = పూని; **నిఖిలమెల్లను** - నిఖిలము = ప్రపంచములోని సర్వము; ఎల్లను = వెలుపలలోపల అంతయు; **నీయంద** - నీ = నీ; అందన్ = అందే; **నెగడుఁగృష్ణ** - నెగడు = కలిగివ్యాపించును; కృష్ణ = కృష్ణా.

10.2-443-సీ.| అని = అని; సన్నుతించిన = పొగడగా; హరి = కృష్ణుడు; యాత్మమోదించి - ఆత్మన్ = మనసునందు; మోదించి = సంతోషించి; మొగమునఁజిఱునవ్వు - మొగమునన్ = ముఖమునందు; చిఱునవ్వు = చిరునవ్వు; మొలకలెత్త - మొలకలెత్తన్ = చిగురించగా; లలితబాలేందుకళామౌళికిట్లను - లలితబాలేందుకళా మౌళి = శివుని {లలితబాలేందుకళామౌళి -మనోజ్ఞమైన బాలచంద్రుని రేఖతోడి శిఖ కలవాడు, శివుడు}; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనున్ = అనెను; శంకర = శివా; నీ = నీవు; మాట = చెప్పిన మాట; సత్యమరయనేది - సత్యము = నిజము; అరయన్ = విచారించినచో; ఏది = ఏదైతే; నీకిష్టమై - నీ = నీ; కున్ = కి; ఇష్టము = కావలసినది; ఐ = అయ్యి; యెసఁగెడు - ఎసగెడు = అతిశయించునో; దానిన - దానిని = దానిని; వేఁడుము - వేడుము = కోరుకొనుము; నీకిత్తు - నీ = నీ; కున్ = కు; ఇత్తున్ = ఇచ్చెదను; వీఁడవధ్యుఁడిది - వీడు = ఇతడు; అవధ్యుడు = చంపదగినవాడుకాదు; ఇది = ఇలా అగుట; యెట్టిదనినఁబ్రహ్లాదుండు - ఎట్టిది = ఎలాంటిది; అనినన్ = అనగా; ప్రహ్లాదుండు = ప్రహ్లాదుడు; మద్భక్తుఁడతనికి - మత్ = నా యొక్క; భక్తుడు = భక్తుడు; అతని = అతని; కిన్ = కి; వరము = వరమిచ్చి; నీ = నీ; యన్వయమున - అన్వయమున = వంశమున.

10.2-443.1-తే.| జననమందిన = పుట్టిన; వారలఁజంపననుచుఁగడఁక - వారలన్ = వారిని; చంపను = చంపను; అనుచు = అని; కడకన్ = పూని; మన్నించితిని - మన్నించితిన్ = ఆదరించితిని; యది - అది = ఆ; కారణమున - కారణమునన్ = కారణముచేత; విశ్వవిశ్వంభరాభార - విశ్వ = సమస్తమైన; విశ్వంభర = భూమి యొక్క; భార = భారము యొక్క; విపులభూరి - విపుల = విస్తారమైన; భూరి = అతి మిక్కుటమైన; బలభుజాగర్వమడఁపంగవలయుఁగాన - బల = బలము కలిగిన; భుజ = బాహువుల వలని; గర్వమున్ = గర్వమును; అడపంగవలయున్ = అణచవలెను; కాన = కాబట్టి.

10.2-444-క.| కరములు - కరములున్ = చేతులు; నాలుగు = నాలుగు (4); సిక్కంబరిమార్చితి - చిక్కన్ = మిగులునట్లు; పరిమార్చితిన్ = తొలగించితిని; వీఁడు - వీడు = ఇతడు; నీదు = నీ యొక్క; భక్తులకగ్రేసరుఁడై - భక్తుల = భక్తుల; కున్ = కు; అగ్రేసరుడు = ముఖ్యుడు; ఐ = అయ్యి; పొగడొంది - పొగడు = కీర్తింపబడుటను; ఒంది = పొంది; జరామరణాది - జరా = ముసలితనము; మరణ = చావు; ఆది = మున్నగు; భయంబుదక్కి - భయంబున్ = భయములు; తక్కి = తొలగి; మనునిటమీఁదన్ - మనున్ = జీవించును; ఇటమీదన్ = ఇకముందు.

10.2-445-వ.| అని = అని; యానతిచ్చిననంబికావరుండు - ఆనతిచ్చినన్ = చెప్పగా; అంబికావరుండు = శివుడు {అంబికావరుడు - అంబిక (పార్వతీదేవి) యొక్క వరుడు (భర్త), శివుడు}; సంతుష్టాంతరంగుండయ్యె నబ్బలినందనుండట్లు - సంతుష్ట = సంతోషించిన; అంతరంగుండు = మనస్సుకలవాడు; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ; బలినందనుండున్ = బాణాసురుడు; అట్లు = ఆ విధముగా; రణరంగవేదింగృష్ణదేవతా - రణరంగ = యుద్ధభూమి అను; వేదిన్ = వేదిక యందు; కృష్ణదేవతా = కృష్ణభగవానుని; సన్నిధింబ్రజ్వలిత - సన్నిధిన్ = ఎదుట; ప్రజ్వలిత = మిక్కిలి ప్రకాశించుచున్న; చక్రకృశానుశిఖాజాలంబులందు - చక్ర = సుదర్శనచక్రము యొక్క; కృశాను = అగ్ని; శిఖా = మంటలు; జాలంబులు = సమూహములు; అందున్ = అందు; నిజబాహాసహస్ర - నిజ = తన; బాహా = చేతులు; సహస్ర = వేయి (1000) అను;

శాఖా = కొమ్మలు; సమిత్ప్రచయంబునుదత్క్షతోద్వేల - సమిత్ = సమిధల; ప్రచయంబును = సమూహములు చేత; తత్ = ఆ; క్షత = గాయములనుండి; ఉద్వేల = ఉబికికారుచున్న; కీలాల = నెత్తురు అనెడి; మహితాజ్యధారాశతంబునుబరభయంకర - మహిత = అధికమైన; అజ్య = నేతి; ధరా = ధారలు; శతంబును = వందలాదిచేత; పర = శత్రువులకు; భయంకర = భయముపుట్టించు; వీరహుంకార - వీర = యోధుల యొక్క; హుంకార = హుంకారములు అను; మంత్రంబులతోడ - మంత్రంబులు = మంత్రములు; తోడన్ = తోటి; వేల్చి = హోమము చేసి; పరిశుద్ధింబొంది - పరిశుద్ధిన్ = రాగద్వేషాదులుతొలగుట; పొంది = పొంది; విజ్ఞానదీపాంకురంబున - విజ్ఞాన = ఆత్మజ్ఞానము అను; దీప = దీపము యొక్క; అంకురంబునన్ = మంటలచేత; భుజాఖర్వగర్వాంధకారంబు - భుజా = అధిక భుజముల వలని; ఖర్వ = అధమమైన; గర్వ = గర్వము అను; అంధకారంబున్ = చీకటిని; నివారించినవాఁడై - నివారించిన = తొలగిన; వాడు = వాడు; ఐ = అయ్యి; యనవరత - అనవరత = ఎల్లప్పుడును; పూజితస్థాణుండగునబ్బాణుండు - పూజిత = పూజిపబడిన; స్థాణుండు = శివుడు కలవాడు {స్థాణుడు - ప్రళయకాలమునను ఉండువాడు, శివుడు}; అగు = ఐన; ఆ = ఆ; బాణుండు = బాణాసురుడు; భుజవనవిచ్ఛేదజనితవిరూపితస్థాణుండయ్యునుదదీయవరదాన - భుజ = చేతులు అను ; వన = అడవిని; విచ్ఛేద = నరకుట వలన; జనిత = కలిగిన; విరూపిత = వికారముగా చేయబడిన; స్థాణుండు = మోడు/స్థిరము ఐనవాడు; అయ్యునున్ = అయినప్పటికి; తదీయ = ఆ శివునిచేత; వర = వరము; దాన = ఇవ్వబడుటచేత; కలితానందహృదయారవిందుండగుచు - కలిత = కలిగిన; ఆనంద = సంతోషముతో కూడిన; హృదయ = హృదయము అను; అరవిందుండు = పద్మము కలవాడు; అగుచున్ = ఔతు; గోవిందచరణారవిందంబులకుఁబ్రణామంబులాచరించి - గోవింద = శివుని; చరణ = పాదములు అను; అరవిందంబులు = పద్మములు; కున్ = కు; ప్రణామంబులు = నమస్కారములు; ఆచరించి = చేసి; యనంతరంబ - అనంతరంబ = పిమ్మట.

10.2-446-క.| పురమునకేగి - పురమున్ = నగరమున; కున్ = కు; ఏగి = వెళ్ళి; యుషా - ఉషా = ఉష అను ; సుందరికినిననిరుద్ధునకు - సుందరి = కన్య; కినిన్ = కి; అనిరుద్ధున్ = అనిరుద్ధుని {అనిరుద్ధుడు - ఇతరులచే రుద్ధము (అడ్డగింపబడుట) లేనివాడు }; కున్ = కి; ముదంబున - ముదంబునన్ = సంతోషముతో; భూషాంబర - భూష = అలంకారములు; అంబర = వస్త్రములు; దాసదాసికాజన - దాస = పనివాడ్రు; దాసికా = పనికత్తెల; జన = సమూహమును; వరవస్తువితానమొసఁగి - వర = శ్రేష్ఠమైన; వస్తు = వస్తువుల; వితానము = సమూహము; ఒసగి = ఇచ్చి; వారని = తగ్గని; భక్తిన్ = భక్తితో.

10.2-447-క.| కనకరథంబుననిడుకొని - కనక = బంగారపు; రథంబునన్ = రథముమీద; ఇడుకొని = ఉంచుకొని; ఘనవైభవమొప్పఁగన్యకా - ఘన = గొప్ప; వైభవము = వైభవము; ఒప్పన్ = కనబడుతుండగా; కన్యకా = కన్యతో; యుక్తముగాననిరుద్ధుని - యుక్తముగా = కూడిన; అనిరుద్ధున్ = అనిరుద్ధుని; గోవిందుండనుమోదింపఁదెచ్చి -

గోవిందుండు = కృష్ణుడు; అనుమోదింపన్ = సంతోషించగా; తెచ్చి = తీసుకొచ్చి; యర్పించె - అర్పించెన్ = ఇచ్చెను; నృపా = రాజా.

10.2-448-ఉ.| అంత - అతన్ = పిమ్మట; మురాంతకుండు = కృష్ణుడు; త్రిపురాంతకు - త్రిపురాంతకున్ = శివుని; వీడ్కొని = శలవుతీసుకొని; బాణునిల్పి - బాణుని = బాణుని; నిల్పి = ఆపి; యత్యంత - అత్యంత = మిక్కిలి; విభూతిమై - విభూతిమైన్ = వైభవముతో; నిజబలావలితోఁజనుదేరనా - నిజ = తన; బల = సైనిక; ఆవలి = సమూహము; తోన్ = తోటి; చనుదేరన్ = బయలుదేరగా; ఆ = ఆ; యుషాకాంతుఁడు - ఉషాకాంతుడు = అనిరుద్ధుడు; మున్నుగాఁబటహ - మున్నుగా = ముందువైపున ఉంచుకొని; పటహ = తప్పెటలు; కాహళ = బాకాలు; తూర్యనినాద - తూర్య = వాయిద్యాల; నినాద = మోతలతో; పూరితాశాంతరుఁడై - పూరిత = నిండిన; ఆశాంతరుండు = దిక్భాగములు కలవాడు; ఐ = అయ్యి; వెసంజనియెనాత్మపురీముఖుఁడై - వెసన్ = శీఘ్రముగా; చనియెన్ = వెళ్ళను; ఆత్మ = తన; పురీ = నగరము; ముఖుండు = వైపుపోవువాడు; ఐ = అయ్యి; ముదంబునన్ = సంతోషముతో.

10.2-449-మ.| కనియెన్ = చూసెను; గోపకుమారశేఖరుఁడు - గోపకుమారశేఖరుడు = కృష్ణుడు {గోపకుమారశేఖరుడు - గోపక వంశము పుట్టినవారిలో శ్రేష్ఠుడు, కృష్ణుడు}; రంగత్ఫుల్లరాజీవ - రంగత్ = చలించుచున్న; ఫుల్ల = వికసించిన; రాజీవ = తామరపూలతోటి; కోకనదోత్తుంగ - కోకనద = చెంగలువలతోటి; ఉత్తుంగ = ఎత్తైన; తరంగసంగత - తరంగ = అలలతో; సంగత = కూడిన; లసత్కాసారకన్ - లసత్ = ప్రకాశించుచున్న; కాసారకన్ = సరస్సులు కలదానిని; భూరి = అధికమైన; శోభన = శుభకార్యములతో; నిత్యోన్నత - నిత్య = ఎడతెగని; ఉన్నత = అతిఎశయించిన; సౌఖ్యభారకనుదంచద్వైభవోదారకన్ - సౌఖ్య = సుఖముల యొక్క; భారకన్ = మిక్కుటముగా కలదానిని; ఉదంచత్ = విజృంభించిన; వైభవ = సంపత్సమృద్ధికలిగుండుట; ఉదారకున్ = మిక్కుటముగా కలదానిని; సుజనసంతాప - సుజన = సజ్జనుల; సంతాప = పరితాపములను; నివారకన్ = తొలగించుదానిని; సుజనభాస్వత్తారకన్ - సుజన = సుజ్జనులు అను; భాస్వత్ = వెలుగుచున్న; తారకన్ = నక్షత్రములు కలదానిని; ద్వారకన్ = ద్వారకానగరమును.

10.2-450-వ.| కని = చూసి; డాయంజనఁబురలక్ష్మి - డాయన్ = దగ్గరకు; జనన్ = వెళ్ళగా; పుర = పట్టణ వైభవము అను; లక్ష్మి = లక్ష్మీదేవి; కృష్ణసందర్శన - కృష్ణ = కృష్ణుని; సందర్శన = చూచుట యందలి; కుతూహలయై - కుతూహల = వేడుక కలామె ; ఐ = అయ్యి; చేసన్నలంజీరు - చే = చేతి; సన్నలన్ = సైగలచేత; చీరు = పిలుచుచున్న; చందంబుననందంబునొందునుద్ధూత - చందంబునన్ = రీతిగా; అందంబున్ = అందమును; ఒందుచునున్ = పొందుతు; ఉద్ధూత = ఎగురవేయబడిన; తరళ = చలించుచున్న; విచిత్ర = నానావర్ణభరితమైన; కేతు = ధ్వజమునందలి; పతాకాభిశోభితంబును - పతాకా = జండాల చేత ; శోభితంబును = ప్రకాశించుచున్నది; మహనీయ = గొప్ప; మరకతతోరణమండితంబునుగనక - మరకత = పచ్చల; తోరణ = తోరణములచే; మండితంబునున్ = అలంకరింపబడినది; కనక = బంగారపు; మణి = రత్నాలచేత; వినిర్మిత = కట్టబడిన; గోపుర = గోపురములు; సౌధ = మేడలు; ప్రాసాద = భవనములు; వీథికా = దారుల చేతను; విలసితంబును = ప్రకాశించునది; మౌక్తికవితానవిరచిత -

మౌక్తిక = ముత్యాల; వితాన = సమూహముచేత; విరచిత = వేయబడిన; మంగళ = శుభప్రదమైన; రంగవల్లీ = ముగ్గులచే; విరాజితంబును = విరాజిల్లుతున్నది; **శోభనాకలిత** - శోభనా = శుభకార్యములకు; ఆకలిత = అంతటకూర్చబడినవై; విన్యస్త = ఉంచబడిన; **కదళికాస్తంభ** - కదళికా = అరటిబోదెల; స్తంభ = స్తంభములచేత; సురభి = పరిమళించుచున్న; **కుసుమమాలి కాక్షతాలంకృతంబును గుంకుమ** - కుసుమ = పూల; మాలికా = దండలచేత; అక్షతా = అక్షింతలచేత; అలంకృతంబును = అలంకరింపబడినది; కుంకుమ = కుంకుమకలిపిన; సలిల = నీటితో; సిక్త = తడపబడిన; **విపణిమార్గంబును** - విపణి = బజారు; మార్గంబును = వీధులు కలది; **శంఖదుందుభి** - శంఖ = శంఖములు; దుందుభి = పెద్దనగారాలు; భేరీ = రాండోళ్ళు; మృదంగ = మద్దెలలు; పటహ = తప్పెటలు; **కాహళాది** - కాహళ = బాకాలు; ఆది = మున్నగు; తూర్య = వాయిద్యాల; **మంగళారావ** - మంగళ = శుభకరమైన; ఆరావ = శబ్దములతో; కలితంబును = కూడినది; వంది = స్తుతి పాఠకుల {వంది - వందించు (వంశావళి స్తుతి పాఠములు చదువి) జీవించువారు వారు }; మాగధ = బిరుదులుగ్గడించువారల {మాగధుడు - బిరుదులను ఉగ్గడించి కీర్తించుచు జీవించువాడు, గాయకుడు, మాగధుడు}; సంగీత = కీర్తనలుపాడువారల; **ప్రసంగంబునునై** - ప్రసంగంబునున్ = పలుకుబడులు కలది; ఐ = అయ్యి; **యతిమనోహర** - అతి = మిక్కిలి; మనోహర = మనోజ్ఞమైన; **విభవాభిరామంబైన** - విభవ = వైభవములతో; అభిరామంబున్ = విరాజిల్లుతున్నది; ఐన = అగు; **యప్పురవరంబు** - ఆ = ఆ ప్రసిద్ధమైన; పుర = పట్టణములలో; వరంబున్ = ఉత్తమమైనదానిని; సచివ = మంత్రులు; పురోహిత = పురోహితులు; **సుహృద్బాంధవ** - సుహృత్తులు = స్నేహితులు; బాంధవ = బంధువులు; **ముఖ్యులెదురుకొన** - ముఖ్యులు = మొదలగువారు; ఎదురుకొనన్ = ఎదురురాగా; **భూసురాశీర్వాదంబులనుబుణ్యాంగనా** - భూసుర = విప్రుల; ఆశార్వాదంబులును = దీవెనలు; పుణ్యాంగనా = పునిస్త్రీల; **కరకలిత** - కర = చేతులలో; కలిత = ఉన్నట్టి; **లలితాక్షతలనుగైకొనుచుం గామినీమణులుగర్పూరనీరాజనంబులు** - లలిత = అందమైన; అక్షతలనున్ = అక్షింతలను; కైకొనుచున్ = తీసుకొంటు; కామినీ = సుందరీమణులు; కర్పూర = కర్పూరపు; నీరాజనంబులున్ = హారతులను; **నివాళింప** - నివాళింపన్ = దిష్టితీయగా; **నిజమందిరంబుంబ్రవేశించి** - నిజ = తన; మందిరంబున్ = నివాసమును; ప్రవేశించి = ప్రవేశించి; **యప్పుండరీకాక్షుండు** - ఆ = ఆ ప్రసిద్ధమైన; పుండరీకాక్షుండు = కృష్ణుడు; **పరమానందంబున** - పరమ = మిక్కిలి; ఆనందంబునన్ = సంతోషముతో; **సుఖంబుండెనంత** - సుఖంబు = సుఖముగా; ఉండెన్ = ఉండెను; అంత = అతట.

10.2-451-క.| శ్రీకృష్ణుని = శ్రీకృష్ణుని; **విజయంబగునీ** - విజయంబు = గెలుపుగలది; అగున్ = ఐన; ఈ = ఈ; **కథఃబఠియించువారలెప్పుడు** - కథన్ = వృత్తాంతమును; పఠియించువారలు = చదువువారు; ఎప్పుడున్ = ఎల్లప్పుడును; **జయముంగైకొని** - జయమున్ = విజయమును; కైకొని = చేపట్టి; **యిహపరసౌఖ్యములాకల్పోన్నతి** - ఇహ = ఈ లోకపు ; పర = పర లోకపు; సౌఖ్యములు = సుఖములను; ఆకల్ప = కల్పాంతమువరకు; ఉన్నతిన్ = ఉన్నతిని; **వహింతురవనీనాథా** - వహింతురు = పొందుదురు; అవనీనాథా = పరీక్షిన్మహారాజా.

10.2-452-క.| అని = ఇట్లు; చెప్పిన = తెలియజెప్పిన; **శుకయోగికి** - శుక = శుకుడు అను; యోగి = ఋషి; కిన్ = కి; **జననాయకుఁడనియెఁగృష్ణచరితము** - జననాయకుడు = రాజు (పరీక్షిత్తు); అనియెన్ = చెప్పెను; కృష్ణ = కృష్ణుని; చరితము = వృత్తాంతములు; **విన** - వినన్ = వినుట యందు ; నా = నా యొక్క; **మనమెప్పుడుఁదనియదింకను** - మనము = మనస్సు; ఎపుడున్ = ఎప్పటికి; తనియదు = తృప్తిచెందదు; ఇంకను = ఇంకా; **విన** - వినన్ = వినవలెనని; **వలతుంగరుణఁజెప్పవే** - వలతున్ = కోరెదను; కరుణన్ = దయతో; చెప్పవే = చెప్పుము; **మునినాథా** - ముని = మునులలో; నాథా = శ్రేష్ఠుడా.

10.2-453-వ.| **అనినఁబరీక్షిన్నరేంద్రునకు** - అనినన్ = అని అడుగగా; పరీక్షిత్ = పరీక్షిత్తు అను; నరేంద్రున్ = మహారాజున; కున్ = కు; **శుకయోగీంద్రుండిట్లనియె** - శుక = శుకుడు అను ; యోగి = యోగులలో; ఇంద్రుండు = ఉత్తముడు; ఇట్లు = ఇలా; అనియెన్ = పలికెను.

10.2-454-సీ.| ధరణీశ = రాజా; **యొకనాఁడు** - ఒక = ఒకానొక; నాడు = రోజు; **హరితనూజులు** - హరి = కృష్ణుని; తనూజులు = కొడుకులు {తనుజుడు - తనువున పుట్టిన వాడు , పుత్రుడు}; రతీశ్వర = ప్రద్యుమ్నుడు {రతీశ్వరుడు - మాయాదేవిగా ఉన్న రతీదేవి భర్త, ప్రద్యుమ్నుడు}; సాంబ = సాంబుడు; సారణ = సారణుడు; **చారుభానులాదిగా** - చారు = చారువు; భానులు = భానుడు లు; ఆదిగా = మొదలైన; **యదుకుమారావలి** - యదు = యాదవ వంశపు; కుమార = బాలుర; ఆవలి = సమూహము; **యుద్యానవనమునకతివైభవముననేగి** - ఉద్యానవనమున్ = ఉద్యానవనమున; కున్ = కు; అతి = మిక్కిలి; వైభవమునన్ = వైభవముతో; ఏగి = వెళ్ళి; **వలనొప్పనిచ్చానువర్తులై** - వలనొప్పన్ = యుక్తమైనవిధముగా; ఇచ్చానువర్తులు = ఇష్టానుసారంతిరుగువారు; ఐ = అయ్యి; **సుఖలీలఁజరియించి** - సుఖ = సౌఖ్యమైన; లీలన్ = విధముగా; చరియించి = సంచరించి; **ఘనపిపాసలనుజెంది** - ఘన = అధికమైన; పిపాసలనున్ = దాహములను; చెంది = పొంది; నెఱిదప్పి = క్రమము తప్పి; **సలిలమన్వేషించుచును** - సలిలమున్ = నీటిని; అన్వేషించుచు = వెతుకుతు; **వేగ** - వేగన్ = వేగముగా, వడిగా; **వచ్చుచోనొకచోట** - వచ్చుచోన్ = వస్తున్నప్పుడు; ఒక = ఒకానొక; చోటన్ = ప్రదేశమునందు; **వారిరహిత** - వారి = నీరు; రహిత = లేని.

10.2-454.1-తే.| **కూపమునునందులోనొక** - కూపమునున్ = నూతిని, బావిని; అందులోన్ = దానిలో; ఒక = ఒకానొక; **కొండవోలె** - కొండ = కొండ; పోలెన్ = వలె; **విపులమగు** - విపులము = పెద్దది; అగు = ఐన; మేని = శరీరము కల; **యూసరవెల్లిఁగాంచి** - ఊసరవెల్లిన్ = ఊసరవెల్లిని {ఊసరవెల్లి - తొండజాతి తొండకన్న పెద్దది ఐన జంతువు , ఇది రంగులు మార్చుకొనును అని ప్రతీతి}; కాంచి = చూసి; **చిత్తముల** - చిత్తములన్ = మనసులందు; **విస్మయంబంది** - విస్మయంబున్ = ఆశ్చర్యము; అంది = పొంది; **తత్తఱమున** - తత్తఱమునన్ = హడావిడిగా; **దాని** - దానిన్ = దానిని; వెడలించు = బయటకుతీయు; **వేడుకదగులుటయును** - వేడుకన్ = కుతూహలము; తగులుటయును = కలుగగా.

10.2-455-చ.| పరువిడి = పరుగెత్తి; పోయి = వెళ్ళి; తెచ్చి = తీసుకొచ్చి; ఘనపాశచయంబులనంటఁగట్టి - ఘన = పెద్ద; పాశచయంబున్ = తాళ్ళను; అంటగట్టి = గట్టిగా కట్టి; యగ్గురుభుజులందఱుంగదిసి - ఆ = ఆ; గురు = గొప్ప; భుజులు = బాహుబలము కలవారు; అందరున్ = అందరు; కదిసి = చేరి; కోయని - కో = కో; అని = అని; యార్చుచు - ఆర్చుచున్ = కేకలు వేయుచు ; దాని - దానిన్ = దానిని; నెమ్మెయిందరలఁగఁదీయలేక - నెఱి = నిండైన; మెయిన్ = శరీరమును; తరలగన్ = కదల్చి; తీయలేక = తీయలేక; దగదట్టముగా - దగ = దాహము; దట్టము = అధికము; కాన్ = కాగా; మదిదుట్టగిల్లనొండొరుగడవంగ - మది = మనస్సు; తుట్టగిల్లన్ = తపింపగా; ఒండొరున్ = ఒకరినొకరుమించి; వే - వేన్ = వేగముగా, వడిగా; చని = వెళ్ళి; పయోరుహనాభునకంతఁజెప్పినన్ - పయోరుహనాభున్ = కృష్ణున {పయోరుహనాభుడు - పద్మము బొడ్డునగల వాడు, విష్ణువు}; కున్ = కు; అంతన్ = సమస్తవృత్తాంతమును; చెప్పినన్ = చెప్పగా.

10.2-456-ఉ.| విని = విని; సరసీరుహాక్షుఁడతివిస్మితుఁడై - సరసీరుహాక్షుడు = కృష్ణుడు; అతి = మిక్కిలి; విస్మితుడు = ఆశ్చర్యపోయినవాడు; ఐ = అయ్యి; జలశూన్యకూపమల్లన - జల = నీళ్ళు; శూన్య = లేని; కూపమున్ = నూతిని; అల్లనన్ = మెల్లగా; కదియంగనేఁగి - కదియంగన్ = చేరుటకు; ఏగి = వెళ్ళి; కృకలాసమునొక్క - కృకలాసమున్ = ఊసరవెల్లిని {కృకలాపము - కంఠముతో ఆడునది, ఊసరవెల్లి, తొండ}; ఒక్క = ఒకేఒక్క; తృణంబుఁబోలె - తృణంబున్ = గడ్డిపోచ; పోలెన్ = వలె; గొబ్బున - గొబ్బునన్ = శీఘ్రముగ; వెడలించె - వెడలించెన్ = బయటకుతీసెను; వామకర - వామ = ఎడమ; కర = చేయి అను; పద్మమునన్నది - పద్మమునన్ = పద్మముతో; అది = అది; యంతలోనఁగాంచనరుచి - అంతలోనన్ = అంతలేపల; కాంచన = బంగారు; రుచి = ఛాయ; మేనఁగల్గు - మేనన్ = దేహమున; కల్గు = ఉన్న; పురుషత్వముతోఁబొడసూపి - పురుషత్వము = మనుష్యుని రూపము; తోన్ = తోటి; పొడసూపి = కనబడి; నిల్చినన్ = నిలబడగా.

10.2-457-వ.| చూచి = చూసి; కృష్ణుండతని - కృష్ణుండు = కృష్ణుడు; అతనిన్ = అతని; వృత్తాంతంబంతయు నెఱింగియు నక్కడి - వృత్తాంతంబున్ = విషయము; అంతయున్ = సమస్తము; ఎఱింగియున్ = తెలిసి ఉన్నను; అక్కడి = అక్కడ ఉన్న; జనంబులుంగుమారవర్గంబునుదెలియుకొఱకునతనిచేత - జనంబులున్ = వారు; కుమార = కొడుకుల; వర్గంబును = సమూహము; తెలియు = తెలిసికొనుట; కొఱకున్ = కోసము; అతనిన్ = అతని; చేత = చేత; తద్వృత్తాంతంబంతయునెఱింగించువాఁడై - తత్ = అతని; వృత్తాంతంబున్ = విషయము; ఎఱింగించువాడు = తెలియజేయువాడు; ఐ = అయ్యి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-458-చ.| కనదురు - కనత్ = మెరుస్తున్న; ఉరు = పెద్ద; రత్నభూషణ - రత్న = మణిమయ; భూషణ = అలంకారముల; నికాయుఁడవై - నికాయుడవు = సమూహముకలవాడవు; ఐ = అయ్యి; మహనీయ = గొప్ప; మూర్తివై - మూర్తివి = రూపము కలవాడవు; ఐ = అయ్యి; యనుపమకీర్తి - అనుపమ = సాటిలేని; కీర్తి = యశస్సుచేత; శోభితుఁడవై - శోభితుడవు = ప్రకాశించువాడవు; ఐ = అయ్యి; విలసిల్లుచు - విలసిల్లుచున్ = చక్కగా ఉంటూ; ధాత్రిమీఁదఁబెంపొనరిన - ధాత్రిన్ = భూమి; మీదన్ = పైన; పెంపొనరిన = అతిశయించిన; నీకునేమి - నీ = నీ; కున్ = కు; ఏమి = ఎట్టి;

**గతినూసరవెల్లితనంబు** - గతిన్ = విధమున; ఊసరవెల్లితనంబున్ = ఊసరవెల్లిగ అగుట; చొప్పడెన్ = కలిగెను; **వినినిది** - వినన్ = వినుటకు; ఇది = ఇది; **చోద్యమయ్యె** - చోద్యము = ఆశ్చర్యము; అయ్యెన్ = కలిగెను; **సువివేకచరిత్ర** - సు = మంచి; వివేక = తెలివి; చరిత్ర = నడవడి కలవాడ; **యెఱుంగఁజెప్పుమా** - ఎఱుంగన్ = తెలియునట్లు; చెప్పుమా = చెప్పుము.

10.2-459-క.| అని = అని; **యడిగిన** - అడిగినన్ = అడుగగా; మురరిపు = కృష్ణుని; **పదవనజంబులఁదన** - పద = పాదములు అను ; వనజంబులన్ = పద్మములను; తన = తన యొక్క; **కిరీటవరమణులొరయన్** - కిరీట = కిరీటములోని; వర = శ్రేష్ఠమైన; మణులు = రత్నాలు; ఒరయన్ = రాసుకొనునట్లు; **వినయమున** - వినయమునన్ = అణకువతో; మ్రొక్కి = నమస్కరించి; **యిట్లను** - ఇట్లు = ఈ విధముగ; అనున్ = అనెను; **ఘనమోదముతోడ** - ఘన = అధికమైన; మోదము = సంతోషము; తోడన్ = తోటి; నిటల = నుదుట; **ఘటితాంజలియై** - ఘటిత = కూర్చిన; అంజలి = జోడించినచేతులుగలవాడు; ఐ = అయ్యి.

10.2-460-తే.| విశ్వసంవేద్య = కృష్ణ {విశ్వసంవేద్యుడు - విశ్వమంతటిని సంవేద్యుడు (చక్కగా తెలిసిన వాడు), విష్ణువు}; మహిత = గొప్పవాడ; **యీా** - ఈ = ఈ; **విశ్వమందుఁబ్రకటముగ** - విశ్వము = ప్రపంచము; అందున్ = లో; ప్రకటముగ = ప్రసిద్ధముగ; **నీవెఱుంగనిదొకటిగలదె** - నీవున్ = నీవు; ఎఱుంగనిది = తెలియనిది; ఒకటిన్ = ఒక్కటైనా; కలదె = ఉన్నదా, లేదు; **యైన** - ఐనన్ = అయినప్పటికి; **నాచేత** - నా = నా; చేతన్ = చేత; **వినినిష్టమయ్యెనేనినవధరింపుము** - వినన్ = వినుటకు; ఇష్టము = ఇచ్ఛ; అయ్యెన్ = కలిగెన; ఏనిన్ = అయినచో; అవధరింపుము = వినుము; **వినిపింతునంబుజాక్ష** - వినిపింతున్ = చెప్పెదను; అంబుజాక్ష = కృష్ణ.

10.2-461-శా.| **ఏనిక్ష్వాకుతనూజుఁడన్** - ఏన్ = నేను; ఇక్ష్వాకు = ఇక్ష్వాకుని; తనూజుడన్ = కొడుకును; **నృగుఁడు** - నృగుడు = నృగుడు; **నానేపారు** - నాన్ = అనగా; ఏపారు = అతిశయించు; **భూపాలుఁడన్** - భూపాలుడన్ = రాజును; **దీనవ్రాతమునర్థిఁబ్రోచుచు** - దీన = దీనుల; వ్రాతమున్ = సమూహమును; అర్థిన్ = ప్రీతితో; ప్రోచుచున్ = రక్షించుచు; **ధరిత్రీనాయకుల్గొల్చి** - ధరిత్రీనాయకుల్ = రాజులు; కొల్చి = సేవించి; **సమ్మానింపంజతురంత** - సమ్మానింపన్ = గౌరవింపగా; చతుర = నాలుగు; అంత = చెరగుల మేరగల; **భూభరణసామర్థ్యుండనై** - భూ = భూమినంతటి; భరణ = ఏలునట్టి; సామర్థ్యుండను = సమర్థత కలవాడను; ఐ = అయ్యి; సంతత = ఎల్లప్పుడు; శ్రీ = కలిమి; **నిండారినవాఁడనుల్లసిత** - నిండారిన = నిండుగా ఉన్న ; వాడన్ = వాడను; ఉల్లసిత = ప్రకాశితమగు; **కీర్తిస్ఫూర్తి** - కీర్తి = కీర్తి; స్ఫూర్తి = కనబడుట; **శోభిల్లఁగన్** - శోభిల్లగన్ = ప్రకాశించుచుండగా.

10.2-462-చ.| **పలుకులఁదన్నుఁదాఁబొగడఁబాతకమందురటుండెఁదారకావలి** - పలుకులన్ = తన నోటితో ; తన్నున్ = తనను; తాన్ = తనే; పొగడన్ = పొగడుకొనుట; పాతకము = పాపము; అందురు = అంటారు; అటుండెన్ = అది అలా ఉండనిమ్ము; తారకా = నక్షత్రముల; ఆవలి = సమూహము; **సికతావ్రజంబు** - సికతా = ఇసుక రేణువుల ; వ్రజంబు =

సమూహము; **హిమవారికణంబులు** - హిమవారి = మంచునీళ్ళ; కణంబులున్ = అణువులు, బిందువులు; **లెక్క** - లెక్కపెట్టగాన్ = లెక్కించుట; **పెట్టగానలవడుఁగాని** - అలవడున్ = వీలగును; కాని = కాని; **యేను** - ఏను = నేను; వసుధామర = విప్ర; **కోటికి** - కోటి = సమూహమున; కిన్ = కు; **దానమిచ్చు** - దానము = దానముగా; ఇచ్చు = ఇచ్చు; **గోవుల** - గోవులన్ = ఆవులను; **గణుతింప** - గణుతింపన్ = లెక్కించుటకు; **ధాతయుననోపఁడు** - ధాతయున్ = బ్రహ్మదేవుడు కూడ; ఓపడు = సరిపోడు; మాధవ = కృష్ణ; **యేమిసెప్పుదున్** - ఏమి = ఏమని; చెప్పుదున్ = చెప్పగలను.

10.2-463-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

10.2-464-చ.| పొలుచు = పొలుపారు, చక్కటి; **సువర్ణశృంగఖురముల్** - సువర్ణ = బంగారు; శృంగ = కొమ్ములు; ఖురముల్ = కాలిగిట్టలు; **దనరందొలిచూలులై** - తనరన్ = ప్రకాశింపగా; తొలి = మొదటి; చూలులు = ఈత కలవి; ఐ = అయ్యి; **సువత్సలుగల** - సు = మంచి; వత్సలు = దూడలు; కల = ఉన్నట్టి; **పాఁడియావులనుదాత్త** - పాడి = పాలిచ్చెడి; ఆవులనున్ = అవులను; ఉదాత్త = ఉన్నతములైన; **తవోవ్రత** - తపః = తపస్సు; వ్రత = వ్రతములు; **వేదపాఠముల్గలిగి** - వేద = వేదములు; పాఠముల్ = చదువుటలు; కలిగి = ఉండి; **కుటుంబులై** - కుటుంబులు = గృహస్థులు; ఐ = అయ్యి; **విహితకర్మములంజరియించు** - విహిత = శాస్త్రాలలో విధింపబడిన; కర్మములన్ = యాగాది క్రియలందు; చరియించు = మెలగెడి; పేద = ధనహీనులైన; **విప్రులకు** - విప్రుల్ = బ్రాహ్మణుల; కున్ = కు; **సదక్షిణంబుగ** - సదక్షిణంబు = దక్షిణలతోకూడినవి; కన్ = అగునట్లు; **విభూతిదలిర్పఁగనిత్తునచ్యుతా** - విభూతిన్ = వైభవము; తలిర్పగన్ = కలుగగా; ఇత్తున్ = ఇచ్చుచుందును; అచ్యుతా = కృష్ణా.

10.2-465-వ.| మఱియును = ఇంక; **న్యాయసముపార్జిత** - న్యాయ = న్యాయబద్ధముగా; సముపార్జిత = సంపాదించిన; **విత్తమ్ములగు** - విత్తములు = సంపదలు; అగు = ఐన; గో = గోవులను; భూ = పొలములను; హిరణ్య = మాడలు, డబ్బులు; రత్న = రత్నాలను; నివాస = గృహములను; రథ = రథములను; హస్తి = ఏనుగులను; వాజి = గుర్రములను; కన్యా = కన్యకలను; సరస్వతీ = విద్య; వస్త్ర = బట్టలను; తిల = నువ్వులను; కాంచన = బంగారమును; రజత = వెండిని; **శయ్యాది** - శయ్య = పాన్పులను; ఆది = మున్నగు; బహువిధ = నానావిధములైన; **దానంబులనూనంబులుగాననేకంబులు** - దానంబులన్ = దానములను; అనూనంబులుగా = వెలితిలేకుండగ; అనేకంబులున్ = అనేకములను; **సేసితిఁబంచమహాయజ్ఞంబులొనరించితి** - చేసితిన్ = చేసాను; పంచమహాజ్ఞంబులు = పంచమహాయిష్టులను {పంచమహాయజ్ఞములు - 1వేదపఠనము (దేవ యజ్ఞము) 2వైశ్వదేవాది హోమము (బ్రహ్మ యజ్ఞము) 3అతిథి పూజ (అతిథి యజ్ఞము) 4పితృతర్పణము (పితృ యజ్ఞము) 5భూతబలి (భూత యజ్ఞము), పంచ ఇష్టులు}; ఒనరించితిన్ = చేసాను; వాపీ = నడబావులు, దీర్ఘిక {పూర్తములు - వాపీ (నడబావి) కూప (బావి) తటాక (చెరువు) ఆరామ (ఉపవనము) దేవాలయ (గుడి) నిర్మాణములు మరియు అన్నదానము (ధర్మసత్రము) }; కూప = నూతులు; తటాక = చెరువులు; వన = ఉపవనాలు, ఆరామాలు; నిర్మాణంబులు = దేవాలయాల సత్రాల నిర్మాణములు ; **సేయించితినివ్విధంబునంజేయుచునొక్కనాఁడు** - చేయించితిని = చేయించాను {ఇష్టాపూర్తములు - పంచమహాయిష్టులు

షడ్విధపూర్తములు ఆచరించుట}; ఈ = ఈ; విధంబునన్ = లాగున; చేయుచోన్ = చేస్తుండగా; ఒక్క = ఒకానొక; నాడు = దినమున;

10.2-466-క.| అనఘా = పాప రహితుడా ; మునుపడఁగశ్యపుఁడను - మునుపడన్ = ఇంతకు ముందు ; కశ్యపుడు = కశ్యపుడు; అను = అనెడి; విప్రునకేనకల్మషాత్ముఁడనై - విప్రున్ = బ్రాహ్మణుని; కిన్ = కి; ఏన్ = నేను; అకల్మషుడను = కపటములేనివాడను; ఐ = అయ్యి; యిచ్చిన - ఇచ్చిన = దానముచేసిన; గోవుదప్పి - గోవు = ఆవు; తప్పి = తప్పిపోయి; నా = నా యొక్క; మందనుగలసినఁదెలియలేక - మందను = ఆవులమందలో; కలసినన్ = కలిసిపోగా; తెలియలేక = కనుగొనలేక; తగనా - తగన్ = చటుక్కున; ఆ = ఆ; గోవున్ = ఆవును.

10.2-467-క.| ఒండొక - ఒండు = వేరు; ఒక = ఒక; భూమీసురకుల - భూమీసుర = బ్రాహ్మణ; కుల = వంశమున; మండనునకు - మండనున్ = భూషణము వంటివాని; కున్ = కి; దానమీయ - దానము = దానము; ఈయన్ = ఇవ్వగా; మసలక = ఆలస్యము చేయకుండా; యా - ఆ = ఆ; విప్రుండా - విప్రుండు = బ్రాహ్మణుడు; ఆ = ఆ; గోవుంగొని - గోవున్ = ఆవును; కొని = తీసుకొని; చనుచుండన్ = వెళుతుండగా; మును = మునుపు; ధారగొన్న - ధారన్ = దానముగా; కొన్న = తీసుకొన్న ; యుర్వీసురుఁడున్ - ఉర్వీసురుడున్ = విప్రుడు.

10.2-468-క.| మది - మదిన్ = మనసునందు; రోషమొదవ - రోష = కోపము; ఒదవన్ = కలుగగా; దోవతి - దోవతిన్ = దోవతిని; వదలిన - వదలినన్ = వదులుకాగా; బిగియించుకొనుచు - బిగియించుకొనుచు = గట్టిగా చేసికొనుచు; వడిఁగదిసిది - వడిన్ = వేగముగా; కదిసి = సమీపించి; నా = నా యొక్క; మొదవు = పాడి ఆవు; నడివీథి - నడివీథిన్ = వీధిమధ్యలో; దొంగిలి = దొంగిలించి; వదలక = విడువకుండా; కొనిపోయెదిట్టివారుంగలరే - కొనిపోయెదు = తీసుకుపోతున్నావు; ఇట్టివారున్ = ఇలాంటివారుకూడ; కలరే = ఉంటారా.

10.2-469-చ.| అనవుడునాతఁడిట్లనియెనాతనితోనిపుడేను - అనవుడున్ = అనగా; ఆతడు = ఆ బ్రాహ్మణుడు; ఇట్లు = ఇలా; అనియె = అనెను; అతని = ఆ కశ్యపుని; తోన్ = తోటి; ఇప్పుడు = ఇప్పుడే; ఏను = నేను; దీనినీ - దీనిని = ఈ ఆవును; ఈ = ఈ; జనపతిచేత - జనపతి = రాజు; చేతన్ = చేత; ధారగొని - ధారన్ = దానముగా; కొని = తీసుకొని; సాధుగతింజన - సాధు = యోగ్యమైన; గతిన్ = రీతిగా; చనన్ = వెళ్తుండగా; నీది = నీది; యంట - అంటన్ = అనుట; యెట్లనిననతండు - ఎట్లు = ఏలాకుదురుతుంది; అనినన్ = అనగా; అతండు = అతను; నేనును - నేనునున్ = నేను కూడ; ధరాధిపుచే - ధరాధిపు = రాజు; చేన్ = చేత; మును = మునుపు; ధారగొన్న - ధారన్ = దానముగా; కొన్న = తీసుకొన్న ; యావని - ఆవు = ఆవు; అని = అని; వినిపింపనిద్దఱకునయ్యెనపార - వినిపింపన్ = చెప్పగా; ఇద్దఱు = ఇద్దరి; కిన్ = కి; అయ్యెన్ = అయినది; అపార = అంతులేని; వివాదమచ్చటన్ - వివాదము = కలహము; అచటన్ = అక్కడ.

10.2-470-వ.| ఇట్లు = ఇలా; విప్రులిద్దఱుందమలోనంతకంతకు - విప్రులు = బ్రాహ్మణులు; ఇద్దఱున్ = ఇద్దరు; తమలో = తమలోతాము; మచ్చరంబు - మచ్చరంబున్ = పట్టుదలతో; పెచ్చుపెరిఁగి - పెచ్చుపెరిగి = మిక్కిలి పేట్రేగిపోయి; కలహించి = దెబ్బలాడుకొని; నాయున్న - నాన్ = నేను; ఉన్న = అన్న; యెడకుంజనుదెంచిరి - ఎడ = చోటున; కున్ = కు; చనుదెంచిరి = వచ్చిరి; మున్ను = ముందుగా; నాచేత - నా = నా; చేతన్ = నుండి; గోదానంబుగొన్న - గోదానంబున్ = గోవును దానముగ; కొన్న = తీసుకొన్న; బ్రాహ్మణుండిట్లనియె - బ్రాహ్మణుండు = విప్రుడు; ఇట్లు = ఇలా; అనియెన్ = అన్నాడు.

10.2-471-సీ.| మనుజేంద్ర - మనుజేంద్రా = రాజా (నృగమహారాజా); ప్రజలధర్మప్రవర్తనముల - ప్రజలన్ = జనులను; అధర్మ = ధర్మముతప్పిన; ప్రవర్తనములన్ = నడతలందు; నడవకుండఁగనాజ్ఞ - నడవకుండగన్ = మెలగకుండా; ఆజ్ఞన్ = నియమించుట; నడపు = చేసెడి; నీవు = నీవు; మనముననే - మనమునన్ = మనస్సులో; ఏ = ఎలాంటి; ధర్మమని - ధర్మము = ధర్మబద్ధమైనది; అని = అని; యాచరించితి - ఆచరించితివి = చేసితివి; మును = ముందుగా; నాకునిచ్చిన - నా = నా; కున్ = కు; ఇచ్చిన = ఇచ్చినట్టి; మొదవుదప్పి - మొదవున్ = ఆవు; తప్పి = తప్పిపోయి; వచ్చి = వచ్చి; నీ = నీ యొక్క; మందలోఁజొచ్చిననిప్పుడీ - మంద = ఆవుల గుంపు; లోన్ = లో; చొచ్చినన్ = చేరగా; ఇప్పుడు = ఇప్పుడు; ఈ = ఈ; భూసురునకు - భూసురన్ = విప్రున; కున్ = కు; ధారవోసి - ధారపోసి = దానముగా; యిచ్చి - ఇచ్చి = ఇచ్చి; తగవు - తగవున్ = న్యాయమును; మాలితివి = తప్పితివి; దాతవునపహర్తవునైన - ధాతవున్ = దానమిచ్చువాడవు; అపహర్తవున్ = అపహరించినవాడవు; ఐన = అయిన; నిన్నేమందునవనినాథ - నిన్నున్ = నిన్ను; ఏమందున్ = ఏమి అనవచ్చును; అవనీనాథ = రాజా (నృగమహారాజా).

10.2-471.1-తే.| యనిన - అనినన్ = అన్నట్టి; మాటలు = పలుకులు; సెవులు - చెవులున్ = చెవులలో; సోఁకినఁగలంగి - సోకినన్ = పడగానే; కలంగి = కలవరపడి; భూసురోత్తమ = విప్రశ్రేష్ఠుడా; యజ్ఞానపూర్వకముగనిట్టి - అజ్ఞానపూర్వకముగా = తెలియక; ఇట్టి = ఇలాంటి; పాపంబుదొరసె - పాపంబున్ = పాపము; దొరకొనెన్ = జరిగినది; నేనెఱిఁగి - నేన్ = నేను; ఎఱిగి = తెలిసి; సేయఁగొనుము - చేయన్ = చేయలేదు; కొనుము = తీసికొనుము; నీకిత్తునొకలక్ష - నీ = నీ; కున్ = కు; ఇత్తున్ = ఇచ్చెదను; ఒకలక్ష = లక్ష (10000000); గోధనంబు - గో = ఆవుల; ధనంబున్ = సంపదను.

10.2-472-క.| అని = అని; మఱియునునవ్విప్రుని - మఱియున్ = ఇంకను; ఆ = ఆ; విప్రుని = బ్రాహ్మణుని; సునయోక్తులననునయింపుచునునిట్లంటిన్ - సు = మంచి; నయ = మెత్తని; ఉక్తులన్ = మాటలతో; అనునయింపుచును = సమాధానపరచుచు; ఇట్లు = ఈ విధముగా; అంటిని = చెప్పితిని; ననుఁగావు - ననున్ = నన్ను; కావు = కాపాడుము; నరకకూపంబునఁబడఁగాజాలఁ - నరక = నరకమనెడి; కూపంబునన్ = గోతిలో; పడగాజాలన్ = పడలేను; విప్రపుంగవ - విప్ర = బ్రహ్మణ; పుంగవ = ఉత్తమ; యనుచున్ - అనుచున్ = అంటు.

10.2-473-తే.| ఎంత = ఎంత ఎక్కువగా; వేఁడిన - వేడినన్ = వేడుకొనినను; మచ్చరంబంత - మచ్చరంబున్ = పట్టుదల; అంత = అంతగా; పెరిఁగి - పెరిగి = పెంచుకొని; మొదల = ముందుగా; నాకిచ్చినట్టి - నా = నా; కున్ = కు; ఇచ్చినట్టి = ఇచ్చినట్టి; యీ - ఈ = ఈ; మొదవె = ఆవుమాత్రమె; కాని = తప్పించి; యెనయ - ఎనయన్ = బదులుగా; నీ = నీ యొక్క; రాజ్యమంతయునిచ్చితేనినొల్లనని - రాజ్యమున్ = రాజ్యమును; అంతయున్ = అంతటిని; ఇచ్చితేనిన్ = ఇచ్చినప్పటికి; ఒల్లను = అంగీకరించను; అని = అని; విప్రుఁడచ్చటనుండకరిగె - విప్రుడు = బ్రాహ్మణుడు; అచ్చటన్ = అక్కడ; ఉండకన్ = నిలబడకుండ; అరిగెన్ = వెళ్ళిపోయెను.

10.2-474-వ.| అట్లతండరిగినఁనా - అట్లు = అలా; అతండున్ = అతను; అరిగినన్ = వెళ్ళిపోగా; ఆ = ఆ; రెండవ = రెండవ (2); బ్రాహ్మణునింబ్రార్థించిననతండునుజలంబు - బ్రాహ్మణునిన్ = విప్రుని; అర్థించినన్ = వేడుకొనినను; అతండును = అతనుకూడ; చలంబున్ = పట్టినపట్టు; డింపక - డింపకన్ = వీడకుండ; పదివేలేఁటికోరిన - పదివేలు = పదివేలు (10000); ఏఱి = ఎంచుకొని; కోరిన = అడిగిన; పాఁడిమొదవులనిచ్చిననైనను - పాడి = పాలిచ్చెడి; మొదవులన్ = ఆవులను; ఇచ్చిననైననున్ = ఇచ్చినప్పటికిని; దీనిన = దీనినే; కాని = తప్పించి; యొల్లనని - ఒల్లను = అంగీకరింపను; అని = అని పలికి; నిలువకచనియెనంతఁగాలపరిపక్వంబైన - నిలువక = ఆగకుండా; చనియెన్ = వెళ్ళిపోయెను; అంతన్ = పిమ్మట; కాలపరిపక్వంబు = మృత్యుకాలము; ఐనన్ = రాగా; నన్ను - నన్నున్ = నన్ను; దండధరకింకరులుగొనిపోయి - దండధరకింకరులున్ = యమభటులు; కొనిపోయి = తీసుకుపోయి; వైవస్వతు = యముని {వైవస్వతుడు - వివస్వతుని (సూర్యుని) కుమారుడు, యముడు}; ముందటంబెట్టిననతండు - ముందటన్ = ఎదురుగా; పెట్టినన్ = పెట్టగా; అతండున్ = అతడు; నన్నునుద్దేశించి - నన్నున్ = నన్ను; ఉద్దేశించి = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగా ; అనియె = పలికెను.

10.2-475-మ.| మనుజేంద్రోత్తమ = మహారాజా; వంశపావన - వంశ = వంశమును; పావన = పవిత్రము చేయువాడ; జగన్మాన్యక్రియాచార - జగత్ = లోకులందరకు; మాన్య = గౌరవింపదగిన; క్రియా = కార్యములు; ఆచార = చేసినవాడ; నీ = నీ యొక్క; ఘనదాన - ఘన = గొప్ప; దాన = దానములు; క్రతుధర్మముల్ - క్రతు = యజ్ఞములు; త్రిభువన = ముల్లోకములందు; ఖ్యాతంబులై - ఖ్యాతంబులు = ప్రసిద్ధములు; ఐ = అయ్యి; చెల్లెడిన్ = ఉన్నవి; మును = ముందుగా; దుష్కర్మఫలంబునొంది - దుష్కర్మ = పాప; ఫలంబున్ = ఫలితములను; ఒంది = అనుభవించి; పిదపంబుణ్యానుబంధంబులై - పిదపన్ = పిమ్మట; పుణ్య = పుణ్యకర్మలచే; అనుబంధంబులు = సంబంధినవి; ఐ = అయ్యి; చను = నడచు; సౌఖ్యంబులఁబొందు - సౌఖ్యంబులన్ = సౌఖ్యములను; పొందు = పొందుము; పద్మజుని = బ్రహ్మదేవుని; యాజ్ఞంద్రోవఁగా - ఆజ్ఞన్ = ఆజ్ఞను; త్రోవగాన్ = తోసిపుచ్చుట; వచ్చునే = శక్యము అగునా, కాదు.

10.2-476-వ.| అని = అని; వేగంబున - వేగంబునన్ = వడిగా; ద్రొబ్బించిన - ద్రొబ్బించినన్ = తోయించగా; నేనుబుడమింబడునపుడ - నేనున్ = నేను; పుడమిన్ = భూమిపై; పడున్ = పడిపోవు; అపుడు = సమయమునందు; యీ - ఈ = ఈ; నికృష్టంబయిన - నికృష్టంబు = నీచము; అయిన = ఐన; యూసరవెల్లి - ఊసరవెల్లి = ఊసరవెల్లి;

రూపంబుఁగైకొంటినింత - రూపంబున్ = స్వరూపమును; కైకొంటిని = గ్రహించితిని; ఇంత = ఇన్ని; కాలంబుదద్దోషనిమిత్తంబుననిద్దురవస్థంబొందవలసెఁబ్రాణులకుఁబుణ్య - కాలంబున్ = దినములు; తత్ = ఆ; దోష = పాపము; నిమిత్తంబునన్ = కారణముచేత; ఈ = ఈ; దురవస్థన్ = చెడ్డ అవస్థను; పొందవలసెన్ = అనుభవించవలసివచ్చెను; ప్రాణుల్ = జీవుల; కున్ = కు; పుణ్య = పుణ్యకర్మల ఫలము; పాపంబు లనుభావ్యంబులుగాని - పాపంబులన్ = పాపకర్మల ఫలము; అనుభావ్యంబులు = అనుభవించవలసినవే; కాని = అంతే తప్పించి; యూరక - ఊరక = అనుభవించకుండగ; పోనేరవు = తొలగిపోలేవు; నేఁడు - నేడు = ఇవాళ; సమస్త = ఎల్ల; దురితనిస్తారకంబయిన - దురిత = పాపములను; నిస్తారకంబు = పూర్తిగాదాటించునవి; అయిన = అగు; భవదీయ = నీ యొక్క; పాదారవింద - పాద = పాదములు అను; అరవింద = పద్మముల; సందర్శనంబునంజేసి - సందర్శనంబునన్ = చూచుట; చేసి = వలన; యీ - ఈ = ఈ; ఘోరదుర్దశలంబాసి - ఘోర = భయంకరమైన; దుర్దశలన్ = నీచఅవస్థలను; పాసి = దూరమై; నిర్మలాత్మకుండనైతినని - నిర్మల = విమలమైన; ఆత్మకుండను = మనస్సుకలవాడను; ఐతిని = అయ్యాను; అని = అని; పునఃపునః = మళ్ళీమళ్ళీ; ప్రణామంబులాచరించి - ప్రణామంబులు = నమస్కారములు; ఆచరించి = చేసి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-477-ఆ.| కృష్ణ = కృష్ణా {కృష్ణుడు - నల్లనివాడు , భక్తుల హృదయములను ఆకర్షించు వాడు }; వాసుదేవ = కృష్ణా {వాసుదేవుడు - సర్వము నీయందు సర్వమునందు నీవు వసించి ఉండువాడు , విష్ణువు}; కేశవ = కృష్ణా {కేశవుడు - కేశవుని సంహరించినవాడు, విష్ణువు}; పరమాత్మ = కృష్ణా {పరమాత్మ - పరబ్రహ్మస్వరూపమున ఉండువాడు, విష్ణువు}; యప్రమేయ - అప్రమేయ = కృష్ణా {అప్రమేయుడు - కొలది తెలియబడువాడు, అష్టప్రమాణములను మీరినవాడు, విష్ణువు}; వరద = కృష్ణా {వరదుడు - వరములను ఇచ్చువాడు, విష్ణువు}; హరి = కృష్ణా {హరి - భక్తుల పాపములను హరించువాడు, విష్ణువు}; ముకుంద = కృష్ణా {ముకుంద - మోక్షమును ఇచ్చువాడు, విష్ణువు}; నిన్నుఁజూడఁగంటి - నిన్నున్ = నిన్ను {ప్రమాణములు - 1 ప్రత్యక్షము 2అనుమానము 3ఉపమానము 4శాబ్దము 6అర్థాపత్తి 7అనుపలబ్ధి 8ఐతిహ్యము, వీనిలో మొదటి నాలుగు ( 4) తార్కికుల మతమునందు ఆరు (6) వేదాంతుల మతమునందు ఎనిమిది ( 8) పౌరాణికుల మతమందు చెల్లును}; చూడగంటి = చూడగలిగితిని; నీ = నీ యొక్క; కృపంగనుగొంటినఖిల - కృపన్ = దయను; కనుగొంటిన్ = పొందితిని; అఖిల = సర్వ; సౌఖ్యపదవులందఁగంటి - సౌఖ్య = సుఖవంతమైన; పదవులన్ = స్థితులను; అందగంటి = పొందగలిగితిని.

10.2-478-వ.| అని = అని; యనేకభంగులంగొనియాడి - అనేక = నానా; భంగులన్ = విధములుగా; కొనియాడి = స్తుతించి; గోవిందుని - గోవిందున్ = కృష్ణుని {గోవిందుడు - గోవులకు ఒడయుడు, కృష్ణుడు}; పదంబులుదన - పదంబులున్ = పాదములను; తన = తన యొక్క; కిరీటంబు - కిరీటంబున్ = కిరీటము; సోఁకంబ్రణమిల్లి - సోకన్ = తగులునట్లు; ప్రణమిల్లి = నమస్కరించి; దేవా = భగవంతుడా; భవదీయ = నీ యొక్క; పాదారవిందంబులు - పాద = పాదములు అను; అరవిందంబులు = పద్మములు; నా = నా యొక్క; హృదయారవిందంబును బాయకుండునట్లుగాఁబ్రసాదింపవే - హృదయ = అంతరంగము అను ; అరవిందంబున్ = పద్మమును; పాయక = విడువకుండా; ఉండునట్లుగా = ఉండెటట్లుగా; ప్రసాదింపవే = అనుగ్రహింపుము; యని - అని = అని పలికి; తదనుజ్ఞాతుండై - తత్ = అతని (కృష్ణుని); అనుజ్ఞాతుండు =

అనుమతిపొందినవాడు; ఐ = అయ్యి; **యచ్చటి** - అచ్చటి = అక్కడున్న; జనంబులు = వారు; **సూచి** - చూచి = చూసి; **యద్భుతానందంబులంబొందనతుల** - అద్భుత = ఆశ్చర్యమును; ఆనందంబులన్ = సంతోషములను; పొందన్ = పొందుతుండగా; అతుల = సాటిలేని; **తేజోవిరాజిత** - తేజః = తేజస్స్పృత; విరాజిత = విరాజిల్లుచున్న; **దివ్యవిమానారూఢుండై** - దివ్య = దేవసంబంధమైన; విమాన = విమానమునందు; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **దివంబునకరిగెనంతనమ్మాధవుండునచ్చటనున్న** - దివంబున్ = స్వర్గలోకమున; కున్ = కు; అరిగెన్ = వెళ్ళెను; అంత = అంతట; ఆ = ఆ ప్రసిద్ధుడైన; మాధవుండు = కృష్ణుడు; అచ్చటన్ = అక్కడ; ఉన్న = ఉన్నట్టి; **పార్థివోత్తములకు** - పార్థివ = రాజులలో; ఉత్తములు = శ్రేష్ఠుల; కున్ = కు; **ధర్మబోధంబుగానిట్లనియె** - ధర్మ = ధర్మమును; బోధంబు = బోధించుట; కాన్ = అగుటకు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-479-సీ.| **నరనాథకుల** - నరనాథ = రాజుల; కుల = వంశములు అను; **కాననము** - కాననమున్ = అడవిని; **దహించుటకునునవనీసురుల** - దహించుట = కాల్చిబూడిదచేయుట; కునున్ = కు; అవనిసురుల = విప్రుల; **విత్తమగ్నికీల** - విత్తము = ధనము, సంపద; అగ్ని = నిప్పు; కీల = మంట; జననాయకుల = రాజుల; **నిజైశ్వర్యాబ్ధినింకింప** - నిజ = స్వంత; ఐశ్వర్య = ఐశ్వర్యము అను; అబ్ధిన్ = సముద్రమును; ఇంకింపన్ = ఆవిరిచేయుటకు; **బ్రాహ్మణక్షేత్రంబు** - బ్రాహ్మణ = విప్రుల; క్షేత్రంబు = పొలము; బాడబంబు = బడబానలము; పార్థివోత్తముల = రాజోత్తముల; **సంపచ్ఛైలములఁగూల్ప** - సంపత్ = సంపదలు అను ; శైలములన్ = పర్వతములను; కూల్పన్ = పడగొట్టుటకు; **భూసురధనము** - భూసుర = విప్రుల; ధనము = ధనము; **దంభోళిధార** - దంభోళి = వజ్రాయుధము యొక్క; ధార = అంచు, పదును, వాయి; జగతీవరుల = రాజుల యొక్క; **కీర్తి** - కీర్తిన్ = కీర్తి అను; **చంద్రిక** - చంద్రికన్ = వెన్నెలను; **మాప** - మాపన్ = తొలగించుటకు; విప్రోత్తము = బ్రాహ్మణశ్రేష్ఠుని; ధనము = ధనము; **సూర్యోదయంబు** - సూర్యోదయంబు = పొద్దుపొడుపు.

10.2-479.1-తే.| **విప్రతతి** - విప్ర = బ్రాహ్మణ; తతి = సమూహము యొక్క; **సొమ్ముకంటెను** - సొమ్మున్ = ధనము; కంటెను = కంటె; విషము = విషము; మేలు = మంచిది; **గరళమునకునుబ్రతికృతిగలదుగాని** - గరళమున్ = విషమున; కున్ = కు; ప్రతికృతి = విరుగుడు; కలదు = ఉన్నది; కాని = కాని; **దాని** - దానిన్ = దానిని; **మాన్పంగ** - మాన్పంగన్ = తొలగించుటకు; **భువినౌషధములు** - భువిని = భూలోకమున; ఔషధములు = మందులు; **లేవుగాన** - లేవు = లేవు; కాన = కాబట్టి; **బ్రహ్మస్వములుగొంటగాదు** - బ్రహ్మస్వములు = విప్రులకు చెందినవానిని; కొంటన్ = తీసుకొనుట; కాదు = పనికిరాదు; **పతికి** - పతి = రాజున; కిన్ = కిరీటము.

10.2-480-క.| **ఎఱుఁగమినైనను** - ఎఱుగమిన్ = తెలియక; ఐనను = అయినప్పటికి; **భూసురవరుల** - భూసుర = బ్రాహ్మణ; వరుల = ఉత్తముల; **ధనంబపహరింప** - ధనంబున్ = సంపదలను; అపహరింపన్ = తీసుకొనుట; వలవదు = వద్దేవద్దు; **పతికిన్** - పతి = రాజున; కిన్ = కు; **మఱపుననలము** - మఱపునన్ = మరచిపోయి ఐనప్పటికి; **ముట్టిన** -

ముట్టినన్ = తాకినంతమాత్రమున; దరికొని = రగుల్కొని; **వెసఁగాల్పకున్నె** - వెసన్ = వడిగా; కాల్పక = కాల్చకుండా; ఉన్నె = ఉండునా, ఉండదు; **తనువెరియంగన్** - తనువు = దేహము; ఎరియంగన్ = పరితపించిపోగా.

10.2-481-వ.| **మఱియునుదన** - మఱియునున్ = ఇంకను; తన = తన యొక్క; **ధనంబు** - ధనంబున్ = సంపదలను; **పరులచేతఁగోల్పడిన** - పరుల = ఇతరుల; చేతన్ = వలన; కోల్పడిన = పోగొట్టుకున్న; విప్రుండు = బ్రాహ్మణుడు; **దుఃఖమున** - దుఃఖమునన్ = దుఃఖముతో; **రోదనంబుసేయ** - రోదనంబున్ = విలపించుట; చేయన్ = చేయుటవలన; రాలిన = రాలినట్టి; **యశ్రుకణంబులనవని** - అశ్రు = కన్నీటి; కణంబులు = బిందువులు; అవని = మట్టి; **రేణువులెన్ని** - రేణువులు = రేణువులు; ఎన్ని = ఎన్ని; **తడియునన్ని** - తడియున్ = తడిసిపోవునో; అన్ని = అన్ని; **వేలేండ్లు** - వేల = వేలకొలది (1000); ఏండ్లు = సంవత్సరములు; **తదుపేక్షాపరుండైన** - తత్ = ఆ; ఉపేక్షాపరుండు = అలక్ష్యముచేయువాడు; ఐన = అయిన; పతి = రాజు; దారుణ = భయంకరమైన; **వేదనలుగల** - వేదనలు = బాధలు; కల = కలిగిన; **కుంభీపాకనరకంబునొందు** - కంభీపాక = కుంభీపాకము అను ; నరకంబున్ = నరకమును; ఒందున్ = పొందును; **మఱియునతనితోడఁగ్రిందటఁబది** - మఱియున్ = ఇంకను; అతని = వాని; తోడన్ = తోటి; కిందటన్ = గడచిపోయిన; పది = పది (10); **తరంబులవారును** - తరంబుల = తరముల; వారును = వారు; **ముందటఁబదితరంబులవారును** - ముందటన్ = రాబోవు; పది = పది (10); తరంబుల = తరముల; వారును = వారు; **మహానరక** - మహా = గొప్ప; నరక = నరకలోకపు; **వేదనలంబొందుదురు** - వేదనలన్ = బాధలను; పొందుదురు = పొందుతారు; **స్వదత్తంబైననర్థలోభంబునంజేసి** - స్వ = తనచే; దత్తంబు = ఇవ్వబడినది; ఐన = అయినట్టి; అర్థ = ధనమునందలి; లోభమునన్ = లోభము, లాలస; చేసి = వలన; **దుశ్శీలుండై** - దుశ్శీలుండు = చెడ్డస్వభావము కలవాడు; ఐ = అయ్యి; **యెవ్వఁడు** - ఎవ్వడు = ఎవరైతే; **బ్రాహ్మణక్షేత్ర** - బ్రాహ్మణ = విప్రుల; క్షేత్ర = పొలములో; సంభూత = పండిన; **ధాన్యధనాదికంబు** - ధాన్య = ధాన్యము; ధన = సంపదలు; ఆదికంబున్ = మున్నగువవానిని; **భుజించునప్పాపాత్ముండఱువదివేల** - భుజించున్ = అనుభవించునో; ఆ = అట్టి; పాపాత్ముండు = పాపబుద్ధి కలవాడు; అఱువదివేల = అరవైవేల (60000); **సంవత్సరంబులు** - సంవత్సరంబులున్ = ఏళ్ళు; **మలకూపంబునంగ్రిమిరూపంబున** - మల = మలము కల ; కూపంబునన్ = గుంటలో; క్రిమి = పురుగు; రూపంబునన్ = రూపముతో; **వర్తించునట్లగుట** - వర్తించున్ = తిరుగును; అట్లు = ఆ విధముగా; అగుటన్ = జరుగుట; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **విప్రుడెంత** - విప్రుడు = బ్రాహ్మణుడు; ఎంత = ఎంతపెద్ద; తప్పు = తప్పు; **చేసిననెన్నిగొట్టిననెన్నిదిట్టిననతనికెదురు** - చేసినను = చేసినప్పటికి; ఎన్ని = ఎంత ఎక్కువగా; కొట్టినను = కొట్టినప్పటికి; ఎన్ని = ఎంత ఎక్కువగా; తిట్టినన్ = తిట్టినప్పటికి; అతని = ఆ విప్రుని; కిన్ = కి; ఎదురు = విరుద్ధముగా; పలుకక = మాట్లాడకుండ; **వినయంబున** - వినయంబునన్ = వినయముతో; **వందనంబాచరించు** - వందనంబు = నమస్కారము; ఆచరించి = చేసెడి; పుణ్యాత్ములు = సజ్జనులు; నాదు = నాకు; **పాలింటివారదియునుంగాక** - పాలింటి = సంబంధించిన; వారు = వారు; అదియునున్ = అంతే; కాక = కాకుండ; **యేనునుబ్రతిదినంబును** - ఏనునున్ = నేనుకూడ; ప్రతి = ప్రతీ; దినంబునున్ = రోజు; **భూసురులనతి** - భూసురులన్ = విప్రులను; అతి = మిక్కిలి; **వినయంబునఁబూజింతునిట్లు** - వినయంబునన్ = వినయముతో; పూజించున్ = కొలుస్తాను; ఇట్లు = ఇలా; **సేయక** - చేయక = చేయకుండ;

విపరీతవర్తనులైన - విపరీత = వ్యతిరేకముగా; వర్తనులు = మెలగువారు; ఐన = అయిన; తామసుల - తామసులన్ = మూర్ఖులను; నేను = నేను; వెదకి - వెదికి = వెతికి మరీ; దండింతునదిగావున - దండింతున్ = శిక్షింస్తాను; అదిగావున = కాబట్టి; మీరలును = మీరు కూడ; బ్రాహ్మణజనంబుల - బ్రాహ్మణ = విప్రుల; జనంబుల = అందరి; వలనంబరమభక్తిగలిగి - వలనన్ = ఎడల; పరమ = అధికమైన; భక్తి = భక్తి; కలిగి = కలిగి; మెలంగుండని - మెలంగుండు = జీవించండి; అని = అని; యానతిచ్చి - ఆనతిచ్చి = చెప్పి; యాదవప్రకరంబులు - యాదవ = యాదవుల; ప్రకరంబులు = సమూహములు; సేవింపనఖిలలోకశరణ్యుండైన - సేవింపన్ = కొలచుచుండగా; అఖిల = సర్వ; లోక = లోకములకు; శరణ్యుండు = రక్షించువాడు; ఐన = అయిన; యప్పుండరీకాక్షుండు - ఆ = ఆ; పుండరీకాక్షుండు = కృష్ణుడు; నిజ = తన; నివాసంబునకుంజనియెనని - నివాసంబున్ = గృహమున; కున్ = కు; చనియె = వెళ్ళెను; అని = అని; చెప్పి = చెప్పి; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.2-482-క.| ఈ = ఈ; కథఁజదివిన - కథన్ = వృత్తాంతమును; చదివిన = చదివిని; వారలుఁగైకొని - వారలున్ = వారు; కైకొని = పూని; వినువారు - విను = వినెడి; వారున్ = వారు; విగత = తొలగిన; కలుషాత్మకులై - కలుషా = పాపములు; ఆత్మకులు = కలవారు; ఐ = అయ్యి; లౌకికసౌఖ్యమునొందుదురా - లౌకిక = ఇహలోకపు; సౌఖ్యమున్ = సౌఖ్యములను; ఒందుదురు = పొందుతారు; ఆ = ఆ; కైవల్యంబుఁగరతలామలకమగున్ - కైవల్యంబున్ = మోక్షముకూడ; కరతలామలకము = సులువుగాలభించునది {కరతలామలకము - కరతల (అరచేతిలోని) అమలకము (ఉసరికాయ) వలె సులభముగ అందునది}; అగున్ = అగును.

10.2-483-సీ.| నరనాథ = పరీక్షిన్మహారాజా; వినుమొకనాఁడు - వినుము = వినుము; ఒక = ఒకానొక; నాడు = దినమున; తాలాంకుండు = బలరాముడు {తాలాంకుడు - తాడిచెట్టు జండాగా కలవాడు, బలరాముడు}; చుట్టాల - చుట్టాలన్ = చుట్టములను; బంధులఁజూచు - బంధులన్ = జ్ఞాతులను; చూచు = చూసెడి; వేడ్క - వేడ్కన్ = కుతూహలముతో; సుందర = అందమైన; కాంచన = బంగారు; స్యందనారూఢుఁడై - స్యందన = రథమును; ఆరూఢుడు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; భాసిల్లుచున్న = ప్రకాశించుచున్న; వ్రేపల్లెకరిగి - వ్రేపల్లె = వ్రేపల్లె {వ్రేపల్లె - రామ కృష్ణులు చిన్నతనము గడపిన నందుని మంద}; కున్ = కు; అరిగి = వెళ్ళి; చిరకాల = చాలాకాలమునకు; సంగత = కూడిన; స్నేహులై - స్నేహులు = మిత్రులు కలవాడు; ఐ = అయ్యి; గోప = గోపకులు; గోపాంగనా = గోపికాస్త్రీల; నికరమాలింగనములు - నికరము = సమూహము; ఆలింగనములు = కౌగలింతలను; సముచిత = తగిన; సత్కృతుల్ = మర్యాదలు; సలుపఁగైకొని - సలుపన్ = చేయుచుండగా; కైకొని = స్వీకరించి; మహోత్సుకలీల - మహా = గొప్పగా; ఉత్సుక = ఇష్టమైనకార్యముచేయు; లీలన్ = రీతిని; నందయశోదలకును - నంద = నందుడు; యశోదల = యశోదాదేవిల; కునున్ = కు.

10.2-483.1-తే.| వందనంబాచరించిన - వందనంబులు = నమస్కారములు; ఆచరించినన్ = చేయగా; వారు - వారున్ = వారు; మోదమంది - మోదమున్ = సంతోషమును; అంది = పొంది; బిగియారఁగౌఁగిళ్లనొందఁజేర్చి - బిగియార = గట్టిగా; కౌగిళ్ళన్ = సందిళ్ళలో; ఒందన్ = పొందునట్లు; చేర్చి = చేర్చుకొని; సమత - సమతన్ = చక్కగా; దీవించి = ఆశీర్వదించి;

యంకపీఠమునఁజేర్చి - అంకపీఠమునన్ = ఒడిలో; చేర్చి = ఉంచుకొని; శిరము - శిరమున్ = తలను; మూర్కొని = మూజూసి, వాసనచూసి; చుబుకంబుఁగరము - చుబుకంబున్ = గడ్డమును; కరమున్ = చేతితో; పుణికి = పుణికిపట్టుకొని.

10.2-484-వ.| మఱియునానందబాష్పధారాసిక్త - మఱియున్ = ఇంకను; ఆనంద = సంతోషముతోటి; బాష్ప = కన్నీటి; ధారా = ధారలతో; సిక్త = తడిసిన; కపోలయుగళంబులతోడంగుశలప్రశ్నంబుగానిట్లనిరన్నా - కపోల = చెక్కిళ్ళ; యుగళంబుల = జంటల; తోడన్ = తోటి; కుశలప్రశ్నంబు = క్షేమసమాచారమడుగుచు; ఇట్లు = ఇలా; అనిరి = పలికిరి; అన్నా = నాయనా; నీవును = నీవు; నీచిన్నతమ్ముండగు - నీ = నీ యొక్క; చిన్న = చిన్న; తమ్ముండు = తమ్ముడు; అగున్ = ఐన; వెన్నుండును = కృష్ణుడు; లెస్సయున్నవారె - లెస్స = బాగా; ఉన్నవారె = ఉన్నారా; మమ్మెప్పుడునరసి - మమున్ = మమ్ములను; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; అరసి = చూసుకొని; రక్షింపవలయు - రక్షింపవలయున్ = కాపాడవలెను; మాకునేడుగడయ - మా = మా; కున్ = కు; ఏడుగడయ = రక్షకులు; మీరకాక - మీర = మారే; కాక = తప్పించి; యొరులుగలరేయని - ఒరులు = మరింకొకరు; కలరే = ఉన్నారా, లేరు; అని = అని; సముచిత = తగినట్టి; సంభాషణంబులంబ్రొద్దుపుచ్చుచుండిరంత - సంభాషణంబులన్ = మాటలతో; ప్రొద్దు = కాలము; పుచ్చుచున్ = గడపుచు; ఉండిరి = ఉన్నారు; అంత = అంతట.

10.2-485-క.| గోపాలవరులు - గోపాల = గోపకులలో; వరులు = ముఖ్యులు; ప్రమదంబాపోవని - ప్రమదంబు = సంతోషము; ఆపోవని = తనివితీరని; మది - మదిన్ = మనసుతో; నివర్తితాఖిలగేహ - నివర్తిత = విడువబడిన; అఖిల = ఎల్ల; గేహ = గృహసంబంధమైన; వ్యాపారులగుచు - వ్యాపారులు = పనులుకలవారు; అగుచున్ = ఔతు; హలధరు = బలరాముని; శ్రీపాదంబులకు - శ్రీ = సంపత్కరములగు; పాదంబుల్ = పాదముల; కున్ = కు; నతులు = మొక్కుట; సేసిరి - చేసిరి = చేసిరి; వరుసన్ = వరసగా.

10.2-486-క.| సీరియు - సీరియున్ = బలరాముడు {సీరి - సీరము (నాగలి) ఆయుధముగా కలవాడు, బలరాముడు}; వారికిఁగరుణోదారుండై - వారి = వారల; కిన్ = కి; కరుణ = దయ; ఉదారుండు = అధికముగా కలవాడు; ఐ = అయ్యి; నడపె - నడపెన్ = చేసెను; సముచితక్రియలంతంగోరి - సముచిత = తగిన; క్రియలన్ = మర్యాదలను; అంతన్ = అంతట; కోరి = ఇష్టముతో; తనయీడు - తన = అతనికి; ఈడు = సమానవయస్కులైన; గోపకుమారులఁజే - గోప = గొల్ల; కుమారులన్ = పిల్లవాళ్ళను; చేన్ = చేతితో; చఱచి = తట్టి; బలుఁడు - బలుడు = బలరాముడు; మందస్మితుఁడై - మందస్మితుడు = చిరునవ్వుకలవాడు; ఐ = అయ్యి.

10.2-487-క.| నిజసుందర - నిజ = తన; సుందర = అందమైన; దేహద్యుతి - దేహ = శరీరపు; ద్యుతిన్ = కాంతితో; రజతాచలరుచులఁదెగడ - రజతాచల = కైలాసపర్వతము; రుచులన్ = కాంతులను; తెగడన్ = తిరస్కరింపగా; రాముఁడు - రాముడు = బలరాముడు; వారల్ = వారు; భజియింపనేగి - భజియింపన్ = కొలుచుచుండగా; ఏగి = వెళ్ళి; యొకచో -

ఒక = ఒకానొక; చోన్ = చోట; **విజనస్థలమున** - విజన = నిర్జనమైన; స్థలమునన్ = ప్రదేశమునందు; వసించి = ఉండి; **విలసిల్లునెడన్** - విలసిల్లున్ = వినోదించుచుండు; ఎడన్ = సమయమునందు.

10.2-488-కవి.| **చరణములంగనక** - చరణములన్ = కాళ్లకు; కనక = బంగారపు; **స్ఫుటనూపురజాలము** - స్ఫుటత్ = పెద్దగా కనబడుతున్న; నూపుర = అందెల; జాలము = సమూహము; **గల్లనుచుంజెలఁగంగరములఁగంకణముల్** - గల్లు = గల్లు; అనుచున్ = అను శబ్దము చేయుచు; చెలంగన్ = మోగుంతుండగా; కరములన్ = చేతులందలి; కంకణముల్ = కడియములు; మొరయున్ = చప్పుడు చేసినవి; **నలికౌనసియాడఁగుచాగ్రములన్** - నలి = సన్నని; కౌను = నడుము; అసియాడన్ = ఊగుతుండగా; కుచ = స్థనముల; అగ్రములన్ = పైన; **సరులునటింపఁగురుల్** - సరులు = హారములు; నటింపన్ = అల్లాడుచుండగా; కురుల్ = తల వెంట్రుకలు; గునియన్ = కదలాడుచుండగా; **విలసన్మణికుండలకాంతులు** - విలసత్ = ప్రకాశించుచున్న; మణి = రత్నాల; కుండల = చెవికుండలముల; కాంతులు = ప్రకాశపు కిరణములు; **విస్ఫురిత** - విస్ఫురిత = బాగా కనబడుతున్న; కపోలములన్ = చెక్కిళ్ళ యందు; బెరయన్ = వ్యాపించగా; **వ్రజసుందరులందఱమందగతిన్** - వ్రజ = గొల్ల; సుందరులు = భామలు; అందఱున్ = అందరు; మంద = మెల్లని; గతిన్ = నడకతో.

10.2-489-కవి.| చని = పోయి; బలభద్రుని = బలరాముని; **శౌర్యసముద్రుని** - శౌర్య = పరాక్రమము; సముద్రుని = సముద్రమంత కలవానిని; **సంచితపుణ్యునగణ్యునిఁజందన** - సంచిత = కూడగట్టుకొనిన; పుణ్యున్ = పుణ్యము కలవానిని; అగణ్యునిన్ = ఎంచశక్యము కానివానిని; చందన = మంచిగంధము; ఘనసార = కర్పూరము; పటీర = మంచిగంధము పూత; తుషార = మంచు; **సుధారుచికాయు** - సుధా = అమృతము వంటి; రుచి = వర్ణముకల; కాయున్ = దేహము కలవానిని; **విధేయు** - విధేయున్ = వినయము కలవానిని; సుధాశనరిపుఖండను = బలరాముని {సుధాశనరిపుఖండనుడు - సుధాశన (అమృతము ఆహారముగాగల, దేవతల) రిపు (శత్రువులను) ఖండనుడు (సంహారించిన వాడు), బలరాముడు}; **సన్మణిమండను** - సత్ = మంచి; మణి = రత్నాలచే; మండనున్ = అలంకరింపబడినవాని; **సారవివేకునశోకు** - సార = మిక్కిలి; వివేకున్ = వివేకము కలవానిని; అశోకున్ = నిత్యానందుడైనవానిని; **మహాత్మునిఁగని** - మహాత్మునిన్ = గొప్పవానిని; కని = చూసి; **గోపికలోపిక** - గోపికలు = గొల్లభామలు; ఓపిక = తాలిమి; లేక = లేక; **యదుప్రభునిట్లనిరుత్కలికన్** - యదు = యాదవ; ప్రభున్ = రాజుని; ఇట్లు = ఈ విధముగ; అనిరి = చెప్పిరి; ఉత్కలికన్ = తమకములతో.

10.2-490-చ.| హలధర = బలరామా; నీ = నీ యొక్క; **సహోదరుఁడుదంచితకంజవిలోచనుండు** - సహోదరుడు = తోడపుట్టినవాడు; ఉదంచిత = మిక్కిలి చక్కనైన; కంజవిలోచనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; సల్లలిత = మిక్కిలి మనోజ్ఞమైన; **పురాంగనా** - పుర = పట్టణవాసపు; అంగనా = స్త్రీల; **జనవిలాస** - జన = సమూహము యొక్క; విలాస = వినోదకరమైన; విహార = సంచారములు వలన; సమగ్ర = పరిపూర్ణమైన; **సౌఖ్యముల్గలిగి** - సౌఖ్యముల్ = సుఖములు; కలిగి = కలిగి; సుఖించుచునే = సుఖముగానున్నాడా; **మమునొకానొక** - మమున్ = మమ్మల్ని; ఒకానొక = ఏదైనా ఒక;

**వేళన** - వేళనన్ = సమయమునందు; **యేని** - ఏనిన్ = అయినను; **బుద్ధిలోఁదలఁచునొ** - బుద్ధి = మనస్సు; లోన్ = అందు; తలచునొ = తలచుకొనునా; **నూతనప్రియలఁదార్కొనియేమియుఁబల్కకుండునో** - నూతన = కొత్త; ప్రియలన్ = ప్రియురాండ్రను; తార్కొని = కలిసి; ఏమియున్ = ఏమికూడ; పల్కకకుండునొ = తలచకుండునా.

10.2-491-క.| **జననీజనకులననుజులఁదనుజుల** - జననీజనకులన్ = పుట్టించిన తల్లిదండ్రులను; అనుజులన్ = తోడబుట్టినవారిని; తనుజులన్ = తనకుపుట్టినవారిని; **బంధువుల** - బంధువులన్ = చుట్టములను; **మిత్రతతుల** - మిత్ర = స్నేహితుల; తతులన్ = సమూహములను; విడిచి = విడిచిపెట్టి; **నెమ్మనమునవెండుదలంపక** - నెమ్మనమునన్ = నిండుమనసుతో; ఒండు = మరొక; తలంపక = చింతలేకుండ; **తను** - తనున్ = తనను; **నమ్మినవారి** - నమ్మిన = నమ్మినట్టి; వారిన్ = వారిని; **విడువఁదగునే** - విడువన్ = విడిచిపెట్టుట; తగునె = న్యాయమేనా; **హరికిన్** - హరి = కృష్ణుని; కిన్ = కి.

10.2-492-సీ.| సలలిత = మనోజ్ఞమైన; **యామునసైకత** - యామున = యమునానది యొక్క; సైకత = ఇసుకతిన్నెల మీది; **స్థలముననుండ** - స్థలమునన్ = ప్రదేశమునందు; ఉండన్ = ఉండగా; **మమ్మేమని** - మమ్ము్న్ = మమ్మల్ని; ఏమి = ఏమి; అని = చెప్పి; **యూఱడించె** - ఊఱడించెన్ = ఊరుకోబెట్టెను; విమల = నిర్మలమైన; **బృందావనవీథి** - బృందావన = బృందావనమునందలి; వీథిన్ = ప్రదేశమునందు; మా = మా యొక్క; చుబుకముల్ = గడ్డములు; **పుణుకుచేనేమని** - పుణుకుచున్ = పట్టుకొని; ఏమి = ఏమి; అని = చెప్పి; **బుజ్జగించెఁ బుష్పవాటికలలోఁబొలుచు** - బుజ్జగించెన్ = సముదాయించెను; పుష్ప = పూల; వాటికల = తోటల; లోన్ = లో; పొలుచు = ఉన్నట్టి; మా = మా యొక్క; **కుచయుగ్మమంటుచునేమని** - కుచ = స్తనముల; యుగ్మమున్ = జంటను; అంటుచున్ = తాకుతు; ఏమి = ఏమి; అని = చెప్పి; **యాదరించెఁగాసారముల** - ఆదరించెన్ = ఓదార్చెను; కాసారముల = సరస్సుల; **పొంతఁగౌఁగిట** - పొంతన్ = వద్ద; కౌగిటన్ = కౌగిళ్ళలో; **మముఁజేర్చి** - మమున్ = మమ్మల్ని; చేర్చి = తీసుకొని; **నయమొప్పనేమని** - నయము = బాగుండుట; ఒప్పన్ = కలుగగా; ఏమి = ఏమి; అని = చెప్పి; **నమ్మఁబలికెనన్నియు** - నమ్మబలికెన్ = నమ్మించెను; అన్నియున్ = అన్నిటిని.

10.2-492.1-తే.| **మఱచెఁగాఁబోలు** - మఱచెన్ = మరచిపోయేడు; కాబోలు = కాబోలు; **వెన్నుఁడాత్మగోరి** - వెన్నుడు = కృష్ణుడు; ఆత్మ = మనసునందు; కోరి = కావాలని; **తాఁజాయలున్నైనవారి** - తాన్ = తను; జాయలున్ = ప్రియురాండ్రు; ఐన = అగు; వారిన్ = వారిని; విడుచునట్టి = వదలిపెట్టెడి; **కృష్ణుఁడుదము** - కృష్ణుడు = కృష్ణుడు; తమున్ = తమను; **అట్టుపెట్టుననక** - అట్టుపెట్టున్ = అల్లరిచేయును; అనక = ఎంచక; **యేల** - ఏల = ఎందుకు; నమ్మిరి = నమ్మారు; **పురసతుల్** - పుర = పట్టణవాసపు; సతుల్ = స్త్రీలు; **బేలలగుచు** - బేలలు = తెలివిలేనివారు; అగుచున్ = ఔతు.

10.2-493-మ.| అని = అని; **యిబ్భంగి** - ఈ = ఈ; భంగిన్ = విధముగ; సరోజలోచనుని = కృష్ణుని {సరోజలోచనుడు - పద్మాక్షుడు, కృష్ణుడు}; నర్మాలాపముల్ = చతురోక్తులను; **నవ్వులున్ననుబంధుల్** - నవ్వులున్ = నవ్వులను;

అనుబంధుల్ = సంబంధములు; **పరిరంభణంబులు** - పరిరంభణంబులున్ = ఆలింగనములు; రతి = కలయికల; వ్యాసంగముల్ = వ్యవహారములు; భావముల్ = తలపులు; వినయంబుల్ = అనుకూలవర్తనలు; **సరసోక్తులుందలఁచి** - సరస = సరసపు; ఉక్తులున్ = మాటలు; తలచి = తలచుకొని; **యువ్విళ్ళూరు** - ఉవ్విళ్ళూరు = ఉత్సహించెడి; చిత్తంబులన్ = మనసునందు; **జనితానంగశరాగ్నిచేత** - జనిత = పుట్టిన; అనంగ = మన్మథుని; శర = బాణములు అను; అగ్ని = తాపము; చేతన్ = చేత; **దురవస్థంబొంది** - దురవస్థన్ = దుర్దశలు; పొంది = పొంది; శోకించినన్ = విలపించగా.

10.2-494-వ.| **అంత** - అంతన్ = అంతట; బలభద్రుండు = బలరాముడు; వారల = వారి; **మనంబుల** - మనంబులన్ = మనస్సులలోని; **సంతాపంబులు** - సంతాపంబులున్ = దుఃఖములను; **వారింపనుపాయంబులగు** - వారింపన్ = తొలగించు; ఉపాయంబులు = ఉపాయములు; అగు = ఐన; **సరసచతురవచనంబులఁగృష్ణుని** - సరస = సరసపు; చతుర = చలోక్తుల; వచనంబులన్ = మాటలతో; కృష్ణుని = కృష్ణుని; **సందేశంబులు** - సందేశంబులున్ = చెప్పపంపినమాటలు; **సెప్పి** - చెప్పి = చెప్పి; **విగతఖేదలంజేసి** - విగత = తొలగిన; ఖేదలన్ = దుఃఖముకలవారిని; చేసి = చేసి; **యచ్చట** - అచ్చటన్ = అక్కడ; **మాసద్వయంబు** - మాస = నెలలు; ద్వయంబున్ = రెండు (2); నిలిచి = ఆగి; **వసంతవాసరంబులు** - వసంత = వంసతకాలపు; వాసరంబులున్ = రోజులు; **గడపుచుఁగాళిందీతీరంబున** - గడపుచున్ = వెళ్ళబుచ్చచు; కాళిందీ = యమునానది యొక్క; తీరంబునన్ = తీరమునందు.

10.2-495-సీ.| మాకంద = మామిడి; జంబీర = నిమ్మ; మందార = మందార; ఖర్జూర = ఖర్జూర; ఘనసార = కర్పూర చెట్లచే; శోభిత = ప్రకాశించుచున్న; **వనములందునేలాలతాలోల** - వనములు = అడవులు; అందున్ = లో; ఏలాలతా = ఎలకుల తీగల; అలోల = చలించుచున్న; మాలతీ = జాజితీగలు; మల్లికా = మల్లెతీగలు; వల్లీమతల్లికా = శ్రేష్ఠములైనతీగల; **వాటికలనుదరళ** - వాటికలను = తోపులందు; తరళ = కదులుతున్న; **తరంగ** - తరంగ = అలల; శీకర = నీటితుంపరలుచే; సాధు = చక్కగానున్న; శీతల = చల్లని; సైకతవేదికా = ఇసుకతిన్నెలమీది; **స్థలములందు** - స్థలముల్ = ప్రదేశముల; అందున్ = అందు; మకరందరస = పూతేనెలను; పాన = తాగుటచేత; **మదవదిందిందిర** - మద = మత్తెక్కిన; ఇందిందిరన్ = తుమ్మెదల; పుంజ = సమూహములచేత; రంజిత = అందగిస్తున్న; **మంజుకుంజములను** - మంజు = మనోజ్ఞమైన; కుంజములను = పొదరిండ్లలో.

10.2-495.1-తే.| **విమలరుచిగల్గు** - విమల = నిర్మలమైన; రుచి = చక్కదనములు; కల్గు = ఉండు; **సానుదేశములయందు** - సానుదేశముల = చదునైన కొండచరియల; అందున్ = అందు; లలిత = అందమైన; శశికాంత = చంద్రకాంత; **ఘనశిలాతలములందు** - ఘన = గొప్ప; శిలా = శిలల; తలముల = బల్లపరపుప్రాంతముల; అందున్ = అందు; **లీలనిచ్ఛావిహార** - లీలన్ = విలాసముగా; ఇచ్ఛా = ఇష్టమువచ్చినట్టు; విహార = సంచరించుటందు; **విలోలుఁడగుచు** - విలోలుండు = ఆసక్తికలవాడు; అగుచున్ = ఔతు; **సుందరీజనములుగొల్వఁజూడనొప్పె** - సుందరీ = అందగత్తెల; జనములున్ = సమూహములు; కొల్వన్ = సేవించుచుండ; చూడన్ = చూడ; ఒప్పెన్ = చక్కగా ఉండెను.

10.2-496-తే.| అట్లు = అలా; విహరింప - విహరింపన్ = విహరించుచుండగా; వరుణుని = వరుణదేవుని; యాజ్ఞఁజేసి - ఆజ్ఞన్ = ఆజ్ఞ; చేసి = వలన; వారుణీదేవి = వారుణి అను రసాధిదేవత; మద్యభావంబునొంది - మద్య = మద్యమును; భావంబున్ = ఆకృతి; ఒంది = పొంది; నిఖిల = ఎల్ల; తరుకోటరములందు - తరు = వృక్షముల; కోటరముల = తొఱ్ఱల; అందున్ = నుండి; నిర్గమించిమించు - నిర్గమించు = బయటకొచ్చు; వాసనచేత - వాసన = పరిమళము; చేతన్ = చేత; వాసించె = వ్యాపించెను; వనము = అడవి అంతా.

10.2-497-వ.| అట్టియెడ - అట్టి = అలాంటి; ఎడన్ = సమయమునందు.

10.2-498-మ.| కరమొప్పారు - కరము = మిక్కిలి; ఒప్పారు = చక్కగా ఉండెడి; నవీనవాసనలనాఘ్రాణించి - నవీన = సరికొత్త, తాజా; వాసనలన్ = సువాసనలను; ఆఘ్రాణించి = వాసనచూసి; గోపాల = గొల్ల; సుందరులుందానును - సుందరులున్ = సుందరీమణులు; తానునున్ = అతను; డాయనేగి - డాయన్ = దగ్గరకు; ఏగి = వెళ్ళి; యతిమోదంబొప్ప - అతి = మిక్కిలి; మోదంబు = సంతోషము; ఒప్పన్ = కలుగుచుండగా; సేవించి = తాగి; యా - ఆ = ఆ; తరళాక్షుల్ = స్త్రీలు {తరళాక్షులు - తరళ (చలించెడి) అక్షులు (కన్నులు కలవారు), స్త్రీలు}; మణిహేమ - మణి = రత్నాల; హేమ = బంగారపు; కంకణఝుణత్కారానుకారంబులై - కంకణ = గాజులు; ఝుణత్ = ఝుణఝుణ అనుధ్వనులు; కార = చేయుటను; అనుకారంబులు = అనుసరించునవి; ఐ = అయ్యి; కరతాళంబులుమ్రోయఁ బాడుచును - కరతాళంబులున్ = చప్పట్లు; మ్రోయన్ = కొడుతు; పాడుచును = పాడుతు; వేడ్కన్నాడుచున్ - వేడ్కన్ = వినోదముగా; ఆడుచున్ = నాట్యములు చేయుచు; సోలుచున్ = వివశులై వాలుతు.

10.2-499-సీ.| తనమీఁది - తన = అతను, బలరాముని; మీదన్ = మీద; బిరుదాంకితములైన - బిరుద = సమర్థతలకు; అంకితములు = గురించినవి; ఐన = అయిన; గీతముల్ = పాటలు; వాడుచు - పాడుచున్ = పాడుతు; రా - రాన్ = రగా; బలభద్రుఁడంత - బలభద్రుడు = బలరాముడు; అంతన్ = అంతట; మహిత = గొప్ప; కాదంబరీ = కాదంబరి అను {కాదంబరి - కదంబ రసముచే చేయబడిన మద్యము}; మధుపానమదవిహ్వలాక్షుండు - మధు = మద్యమును; పాన = తాగిన; మద = మత్తుచేత; విహ్వల = తేలిపోతున్న; అక్షుండు = కన్నులు కలవాడు; లలితనీలాలకుండునాలోల - లలిత = మృదువైన; నీల = నల్లని; అలకుండున్ = ముంగురులు కలవాడు; ఆలోల = ఊగుతున్న; నవపుష్పమాలికోరస్థ్సలుఁడనుపమ - నవ = తాజా; పుష్ప = పూల; మాలికా = దండలు కల; ఉరస్థలుడు = వక్షస్థలము కలవాడు; అనుపమ = సాటిలేని; మణికుండలాంచితుండు - మణి = రత్నాల; కుండల = చెవికుండలములచేత; అంచితుండు = అలంకరింపబడినవాడు; ప్రాలేయ = మంచు బిందువులతో; సంయుక్త = కూడిన; పద్మంబుగతినొప్పు - పద్మంబు = పద్మముల; గతిన్ = రీతిని; ఒప్పు = చక్కగానున్న; సలలితానన - సలలిత = మనోజ్ఞమైన; ఆనన = ముఖమునందు; ఘర్మజలకణుండునగుచు - ఘర్మ = చెమట; జలకణుండు = నీటిబిందువులు కలవాడు; అగుచున్ = ఔతు.

10.2-499.1-తే.| **వనమధ్యమున** - వన = అడవి; మధ్యమునన్ = లోపల; **సలిలావగాహాశీలుఁడై** - సలిల = నీటిలో; అవగాహ = స్నానము చేయవలెనని; శీలుండు = సిద్ధపడువాడు; ఐ = అయ్యి; **జలకేళికిఁజేరి** - జలకేళిన్ = జలకాలాడుట; కిన్ = కోసము; చేరి = పూని; **యముననిందు** - యమునన్ = యమునానదిని; ఇందున్ = ఇక్కడకి; **రమ్మని** - రమ్ము = రమ్ము; అని = అని; **పిలువఁగాళింది** - పిలువగాన్ = పులువగా; కాళింది = యమున; **యతని** - అతనిన్ = బలరాముని; **మత్తుఁడని** - మత్తుడు = ఒళ్ళుమరచినవాడు; అని = అని; **సడ్డసేయక** - సడ్డజేయక = లక్ష్యపెట్టకుండ; మసలుటయును = మెలగెను.

10.2-500-చ.| **ఘనకుపితాత్ముఁడై** - ఘన = మిక్కిలి; కుపిత = కోపము వచ్చిన; ఆత్ముడు = మనసుకలవాడు; ఐ = అయ్యి; **యమునఁగన్గొని** - యమునన్ = యమునానదిని; కన్గొని = ఉద్దేశించి; **రాముఁడు** - రాముడు = బలరాముడు; **వల్కె** - పల్కెన్ = పలికెను; **డాయఁజీరినఁజనుదేక** - డాయన్ = దగ్గరకు; చీరినన్ = పిలిచినను; చనుదేక = రాకుండ; తక్కితి = తిరస్కరింతితివి; పురే = బాపురే; **వినునిందఱుఁజూడ** - విను = వినుము; ఇందఱున్ = ఈ అందరు; చూడన్ = చూచుచు ఉండ; **మద్భుజా** - మత్ = నా యొక్క ; భుజా = చేతిలో ఉండెడి; **సునిశిత** - సునిశి = వాడియైన; **లాంగలాగ్రమున** - లాంగల = నాగేటి; అగ్రమునన్ = కొన యందు; **నొంపఱనిప్పుడు** - నొంపాఱ = అందగించునట్లు; ఇప్పుడు = ఇప్పుడే; నూఱు = వంద (100); **త్రోవలై** - త్రోవలు = దారుల కలది ; ఐ = అయ్యి; **చన** - చనన్ = పోగా; **వెసఁజించివైతునని** - వెసన్ = శీఘ్రముగ; చించివైతు = చింపేసెదను; **చండపరాక్రమమొప్పనుగ్రుఁడై** - చండ = తీవ్రమైన; పరాక్రమము = శౌర్యము; ఒప్పన్ = కనబడినట్లుగా; ఉగ్రుడు = కోపించినవాడు; ఐ = అయ్యి.

10.2-501-వ.। అట్లు = ఆ విధముగ; **కట్టలుక** - కట్ట = మిక్కిలి; అలుకన్ = కోపముతో; **రాముడుద్దామంబగు** - రాముడు = బలరాముడు; ఉద్దామంబు = అడ్డులేనిది; అగు = ఐన; **బాహుబలంబున** - బాహుబలంబునన్ = భుజబలముచేత; **హలంబు** - హలంబున్ = నాగలిని; **సాఁచి** - చాచి = చాపి; **యమ్మహావాహినిందగిల్చి** - ఆ = ఆ యొక్క; మహా = గొప్ప; వాహినిన్ = నదిని; తగిల్చి = తగిలించి; **పెకలిరాఁదిగిచినన్నది** - పెకలిరాన్ = పెల్లగించుకొచ్చేలా; తిగిచినన్ = లాగగా; ఆ = ఆ; నది = నది; **భయభ్రాంతయై** - భయ = భయముచేత; భ్రాంత = వివశురాలు; ఐ = అయ్యి; **సుందరీరూపంబుగైకొని** - సుందరీ = స్త్రీ; రూపంబున్ = రూపమును; కైకొని = చేపట్టి; **యతిరయంబునంజనుదెంచి** - అతి = మిక్కిలి; రయంబునన్ = వేగముగా; చనుదెంచి = వచ్చి; **యయ్యదువంశతిలకుండగు** - ఆ = ఆ; యదు = యాదవ; వంశ = కులమునకు; తిలకుండు = అలకారమైనవాడు; అగు = ఐన; హలధరుని = బలరాముని; **పాదారవిందంబులకు** - పాద = పాదములు అను; అరవిందంబుల్ = పద్మముల; కున్ = కు; **వందనంబాచరించి** - వందనంబు = నమస్కరించుట; ఆచరించి = చేసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-502-మ.। **బలరామా** - బలరామ = బరరాముడా; **ఘనబాహ** - ఘన = దృఢమైన; బాహ = భుజబలముకలవాడా; నీ = నీ యొక్క; **యతుల** - అతుల = సాటిలేని; **శుంభద్విక్రమంబంగనల్దెలియంజాలెడివారె** - శుంభత్ = ప్రకాశించెడి; విక్రమంబు = పరాక్రమమును; అంగనల్ = స్త్రీలు; తెలియంజాలెడివారె = తెలియగలరవారా, కాదు; **యీ** - ఈ = ఈ;

**యఖిలధాత్రీభారధౌరేయ** - అఖిల = ఎల్ల; ధాత్రీ = భూ; భార = భారమును; ధౌరేయ = వహించునట్టి; నిశ్చల = చలించని; **సత్త్వుండగు** - సత్త్వుండు = శక్తికలవాడు; అగు = ఐన; **కుండలీశ్వరుఁడునుంజర్చింప** - కుండలీశ్వరుడునున్ = ఆదిశేషుడుకూడ {కుండలి - కుండలాకార శరీరము కలది, సర్పము}; చర్చింపన్ = విచారించగా; నీ = నీ యొక్క; సత్కళా = మంచి కళ; **కలితాంశ** - కలిత = కలిగిన; అంశన్ = అంశతో; ప్రభవుండు = పుట్టినవాడు; నీ = నీ యొక్క; **గురుభుజాగర్వంబు** - గురు = అధికమైన; భుజా = భుజముల; గర్వంబు = గర్వము; సామాన్యమే = సామాన్యమైనదా, కాదు.

10.2-503-చ.| అని = అని; వినుతించి = స్తుతించి; **యేను** - ఏను = నేను; **భవదంఘ్రి** - భవత్ = నీ యొక్క; అంఘ్రి = పాదములు అను; **సరోజములాశ్రయించెదన్** - సరోజములున్ = పద్మములను; ఆశ్రయించెదన్ = చేరెదను; **ననుఁగరుణింపుమన్న** - ననున్ = నన్ను; కరుణింపుము = కాపాడుము; అన్నన్ = అనగా; **యదునందనుఁడన్నదిఁబూర్వమార్గపై** - యదునందనుండు = బలరాముడు; ఆ = ఆ; నదిన్ = నదిని; పూర్వమార్గపు = ముందటిదారినే పోవునది; ఐ = అయ్యి; **చనుమని** - చనుము = పొమ్ము; అని = అని; **కామినీనికర** - కామినీ = స్త్రీల; నికర = సమూహముతో; **సంగతుఁడై** - సంగతుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **జలకేళి** - జలకేళిన్ = జలకాలాటలు; **సల్పెనింపెనయఁగరేణుకాయుత** - సల్పెన్ = చేసెను; ఇంపు = చక్కదనములు; ఎనయన్ = కలుగునట్లుగా; కరేణుకా = ఆడ ఏనుగులతో; యుత = కూడి యున్న; మదేభము = మదపుటేనుగు; **చాడ్పుననమ్మహానదిన్** - చాడ్పునన్ = రీతిగా; ఆ = ఆ; మహా = గొప్ప; నదిన్ = నది యందు.

10.2-504-తే.| **అంత** - అంతన్ = పిమ్మట; **జలకేళి** - జలకేళిన్ = జలకాలాటలను; **సాలించి** - చాలించి = ఆపి; **సంతసంబునందుచుండ** - సంతసంబున్ = సంతోషమును; అందుచుండన్ = పొందుచుండగా; **వినీలవస్త్రాదిరత్న** - వినీల = మిక్కిలి నల్లనైన; వస్త్ర = బట్టలు; ఆది = మొదలయినవి; రత్న = రత్నాల; **మండనంబులుఁగాంచనమాలికయునుదెచ్చి** - మండనంబులున్ = ఆభరణములు; కాంచన = బంగారు; మాలికయునున్ = గొలుసు; తెచ్చి = తీసుకొచ్చి; **హలికిచ్చి** - హలి = బలరాముని; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చి; **చనెనా** - చనెన్ = వెళ్ళిపోయెను; ఆ = ఆ; నదీలలామ = యమున {నదీలలామ - నదులలో లలామ (శ్రేష్ఠురాలు), యమున}.

10.2-505-క.| అవి = వాటిని; **యెల్లఁదాల్చి** - ఎల్లన్ = అన్నిటిని; తాల్చి = ధరించి; **హలధరుఁడవిరళగతినొప్పి** - హలధరుడు = బలరాముడు; అవిరళ = మంద, సెమ్మదైన; గతిన్ = గమనముతో; ఒప్పి = చక్కగానుండి; **వల్లవాంగనలునుదా** - వల్లవ = గోపికా; అంగనలునున్ = స్త్రీలు; తాన్ = అతను; **దివిజేంద్రుఁబోలి** - దివిజేంద్రున్ = దేవేంద్రుని; పోలి = వలె; **మహితోత్సవమున** - మహిత = మిక్కుటమైన; ఉత్సవమునన్ = సంతోషముతో; **వర్తించుచుండె** - వర్తించుచుండెన్ = మెలగుచుండెను; **సౌఖ్యోన్నతుఁడై** - సౌఖ్య = సుఖమనుభవించుటలో; ఉన్నతుడు = గొప్పవాడు; ఐ = అయ్యి.

10.2-506-క.| అవనీశ = పరీక్షన్మహారాజా; **యిట్లు** - ఇట్లు = ఇలా; **హలమునఁదివిచినఁగాళింది** - హలమునన్ = నాగలిచేత; తివిచినన్ = లాగిన; కాళింది = యమున; **వ్రయ్యదెలియఁగ** - వ్రయ్యన్ = చీలిక వలన ; తెలియగన్ = తెలియునట్లుగ; **నేఁడున్** - నేడున్ = ఈనాటికి; **భువి** - భువిన్ = భూలోకమున; నుతికెక్కెను = ప్రసిద్ధమయ్యెను; రాముని = బలరాముని; **ప్రవిమలతరమైన** - ప్రవిమలతరము = మిక్కిల స్వచ్ఛము {విమలము - విమలతరము - విమలతమము}; ఐన = అయిన; **బాహుబలసూచకమై** - బాహుబల = భుజబలమును; సూచకము = సూచించునది; ఐ = అయ్యి.

10.2-507-వ.| **అంత** - అంతన్ = అంతట; బలభద్రుండు = బలరాముడు; **వ్రజసుందరీ** - వ్రజ = గోపికా; సుందరీ = స్త్రీలతో; **సమేతుండై** - సమేతుండు = కూడి యున్నవాడు ; ఐ = అయ్యి; **నందఘోషంబునంబరితోషంబునొందుచుండె నంతనక్కడఁగరూశాధిపతియైన** - నంద = నందుని; ఘోషంబునన్ = మందలో; పరితోషంబున్ = సంతోషమును; ఒందుచున్ = పొందుతు; ఉండెన్ = ఉండెను; అక్కడ = కరూశ దేశమున; కరూశా = కరూశదేశపు; అధిపతి = రాజు; ఐన = అయిన; పౌండ్రకుండు = పౌండ్రకుడు; తన = తన యొక్క; **దూతంబిలిచి** - దూతన్ = దూతను; పిలిచి = పిలిచి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-508-సీ.| మనుజేశ = రాజా; **బలగర్వమున** - బల = పెద్దసైన్యముకలుగుటచే; గర్వమునన్ = అహంకారముతో; **మదోన్మత్తుఁడై** - మద = మదము చేత; ఉన్మత్తుడు = ఒళ్ళుతెలియనివాడు; ఐ = అయ్యి; **యవనిపై** - అవని = భూమి; పైన్ = మీద; **వాసుదేవాఖ్యుఁడనఁగ** - వాసుదేవ = వాసుదేవుడు; ఆఖ్యుడు = పేరు కలవాడు; **నేనొక్కరుఁడగాక** - నేన్ = నేను; ఒక్కరుడన్ = ఒక్కడినే; కాక = తప్పించి; **యితరులకీ** - ఇతరుల్ = అన్యుల; కున్ = కు; ఈ = ఈ; **నామమలవడునే** - నామము = పేరు; అలవడునే = సరిపడునా, సరిపోదు; **యని** - అని = అని; **యదటు** - అదటు = గర్వము; మిగిలి = అతిశయించి; తెగి = ఖండితముగ; **హరిదా** - హరి = కృష్ణుడు; తాన్ = తనే; **వాసుదేవుఁడననుకొనునఁట** - వాసుదేవుడన్ = వాసుదేవుడను; అనుకొనున్ = అనుకొంటాడు; అట = అట; పోయి = వెళ్ళి; **వలదనుమనుచు** - వలదు = వద్దు; అనుము = అని చెప్పుము; అనుచున్ = అని; **దూతఁబద్మాయతాక్షుని** - దూతన్ = దూతను; పద్మాయతాక్షుని = కృష్ణుని; **పాలికిఁబొమ్మన** - పాలి = వద్ద; కిన్ = కు; **నరిగి** - పొమ్మనన్ = వెళ్ళమనగా; **వాఁడంబుజోదరుఁడు** - వాడు = అతడు; అంబుజోదరుడు = కృష్ణుడు; పెద్ద = పెద్ద.

10.2-508.1-తే.| **కొలువుఁగైకొని** - కొలువున్ = సభ; కైకొని = తీరి; **యుండ** - ఉండన్ = ఉండగ; సంకోచపడక = సంకోచించకుండ; వినుము = వినుము; మా = మా యొక్క; **రాజుమాటగా** - రాజు = రాజు; మాటగా = చెప్పిన మాటగా; **వనజనాభ** - వనజనాభా = కృష్ణా; **యవని** - అవనిన్ = భూమిపై; **రక్షింప** - రక్షింపన్ = పాలించుటకు; **వాసుదేవాఖ్యనొందినట్టి** - వాసుదేవ = వాసుదేవుడు అను; ఆఖ్యన్ = ప్రసిద్ధి; ఒందినట్టి = పొందినట్టి; **యేనుండ** - ఏను = నేను; ఉండన్ = ఉండగా; సిగ్గు = సిగ్గును; **వోఁదట్టి** - పోదట్టి = విడిచి; నీవు = నీవు.

10.2-509-క.| నా = నా యొక్క; పేరును = పేరును; నా = నా యొక్క; **చిహ్నములేపున** - చిహ్నములున్ = గుర్తులు; ఏపునన్ = గర్వముతో; ధరియించి = తాల్చి; **తిరిగెదిది** - తిరిగెదు = తిరుగుచున్నావు; ఇది = ఇది; పంతమె = పౌరుషపుపనేనా, కాదు; **యింతేపో** - ఇంతేపో = ఇంతేలే; **మదిఁబరికించినచే** - మదిన్ = మనసునందు; పరికించినన్ = విచారించిచూసినచో; ఏ = ఎలాంటి; **పంతమెఱుంగు** - పంతమున్ = పౌరుషమును; ఎఱుంగున్ = ఎరుగును; **గొల్లఁడేమిటనైనన్** - గొల్లడు = గొల్లవాడు; ఏమిటనైనన్ = ఏమిచేసినను.

10.2-510-ఆ.| ఇంతనుండి = ఇదిమొదలుకొని; **యైన** - ఐనన్ = అయినప్పటికి; **నెదిరిఁదన్నెఱింగి** - ఎదిరిన్ = ఎదుటివాని శక్తి; తన్నున్ = తన శక్తి; ఎఱింగి = తెలిసి; నా = నా; **చిన్నెలెల్ల** - చిన్నెలు = గుర్తులు; ఎల్లన్ = అన్నిటిని; విడిచి = వదలిపెట్టి; చేరి = నా దగ్గరకు చేరి; కొలిచి = సేవించి; **బ్రదుకుమనుము** - బ్రదుకుము = బతికిపొమ్ము; కాక = లేకపోతే; **పంతంబులాడెనా** - పంతంబులు = పౌరుషపుమాటలు; ఆడెనా = పలికినచో; **యెదురుమనుము** - ఎదురుము = ఎదుర్కొనుము; అనుము = అని చెప్పుము; **ఘోరకదనముననను** - ఘోర = భయంకరమైన; కదనమునన్ = యుద్ధమునందు.

10.2-511-క.| అను = అనెడి; **దుర్భాషలు** - దుర్భాషలున్ = చెడ్డమాటలను; సభ్యులు = సభలోనివారు; విని = విని; యొండొరుమొగము = ఒకరిముఖమొకరు; **సూచి** - చూచి = చూసి; **విస్మితులగుచున్** - విస్మితులు = ఆశ్చర్యమునొందినవారు; అగుచున్ = ఔతు; జనులార = ప్రజలు; **యెట్టి** - ఎట్టి = ఎటువంటి; క్రొత్తలు = వింతమాటలు; **వినఁబడియెడునిచట** - వినబడియెడున్ = వినబడుతున్నాయి; ఇచట = ఇక్కడ; లెస్స = సరిగా; వింటిరె = విన్నారా; **యనఁగన్** - అనగన్ = అని పలుకగా.

10.2-512-వ.| **అట్టియెడ** - అట్టి = ఆ; ఎడన్ = సమయమునందు; కృష్ణుండు = కృష్ణుడు; **వానికిట్లనియె** - వాని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-513-మ.| వినరా = వినుము; మీ = మీ యొక్క; **నృపుఁడన్న** - నృపుడు = రాజు; అన్న = చెప్పిన; **చిహ్నములు** - చిహ్నములున్ = గురుతులను; **నే** - నేన్ = నేను; **వేవచ్చి** - వే = శీఘ్రముగా; వచ్చి = వచ్చి; **ఘోరాజిలోదనమీఁదన్** - ఘోర = భయంకరమైన; ఆజి = యుద్ధము; లోన్ = అందు; తన = మీ రాజు; మీదన్ = పైన; **వెస** - వెసన్ = వడిగా; **వైవఁగంకముఖగృధ్రవ్రాతముల్** - వైవన్ = వేయగా; కంక = రాబందు; ముఖ = మొదలగునవి; గృధ = గద్దల; వ్రాతముల్ = గుంపులు; **మూఁగఁగాననిలో** - మూగగాన్ = ఆవరించగా; అని = యుద్ధము; లోన్ = అందు; **దర్పముదూలి** - దర్పము = అహంకారము; తూలి = పోయి; కూలి = పడిపోయి; **వికలంబై** - వికలంబు = సంధులు వీడిపోయి; **సారమేయాళికిన్ననయంబున్** - సారమేయ = కుక్కల; ఆళి = సమూహమున; కిన్ = కు; అనయంబున్ = అవశ్యము; **నశనంబవయ్యెదనుమేనన్నట్లుగా** - అశనంబవు = ఆహారమవు; అయ్యెదు = అయిపోయెదవు; అనుము = అని చెప్పుము; మేము = మేము; అన్నట్లుగాన్ = చెప్పినట్లుగా; **వానితోన్** - వాని = అతడి; తోన్ = తోటి.

10.2-514-క.| అని = అని; **యుద్రేకముగానాడిన** - ఉద్రేకముగా = ఉద్రేకముతో; ఆడిన = పలికిన; **మాటలకులికి** - మాటలు = మాటలు; కిన్ = కి; ఉలికి = ఖంగారుపడి; **వాఁడుడెందముగలఁగంజని** - వాడున్ = ఆ దూత; డెందము = హృదయము; కలగన్ = కలతచెందగా; చని = వెళ్ళి; తన = తన యొక్క; **యేలికకంతయు** - ఏలిక = రాజున; కున్ = కు; అంతయున్ = సమస్తము; **వినిపించెనునతని** - వినిపించెను = తెలియజెప్పెను; అతని = వాని; **మదికి** - మది = మనస్సున; కిన్ = కు; **విరసముగదురన్** - విరసము = ద్వేషము; కదురన్ = కలుగగా.

10.2-515-వ.| **అంతఁగృష్ణుండు** - అంతన్ = పిమ్మట; కృష్ణుండు = కృష్ణుడు; **దండయాత్రోత్సుకుఁడై** - దండయాత్ర = యుద్ధానికివెళ్లుటకు; ఉత్సుకుడు = ఉత్సాహము కలవాడు; ఐ = అయ్యి; **వివిధాయుధ** - వివిధ = నానావిధమైన; ఆయుధ = ఆయుధములతో; కలితంబును = కూడినది; **విచిత్రకాంచనపతాకాకేతు** - విచిత్ర = నానావర్ణమయమైన; కాంచన = బంగారు; పతాక = జండాకర్రలు; కేతు = జండాలుతో; **విలసితంబునగు** - విలసితంబు = ప్రకాశించునది; అగు = ఐన; సుందర = అందమైన; **స్యందనంబుఁబటు** - స్యందనంబున్ = రథము; పటు = మిక్కిలి; **జవతురంగంబులంబూన్చి** - జవ = వేగముగల; తురంగంబులన్ = గుర్రములను; పూన్చి = కట్టి; దారుకుండు = దారకుడు {దారకుడు - కృష్ణుని రథసారథి}; **తెచ్చిననెక్కి** - తెచ్చినన్ = తీసుకురాగా; ఎక్కి = ఎక్కి; **యతిత్వరితగతింగాశికానగరంబునకరిగినంబౌండ్రకుండును** - అతి = మిక్కిలి; త్వరిత = వేగముగల; గతిన్ = గమనముతో; కాశికా = కాశీ; నగరంబున్ = పట్టణమున; కున్ = కు; అరిగినన్ = వెళ్ళగా; పౌండ్రకుండును = పౌండ్రకుడు; **రణోత్సాహంబు** - రణ = యుద్ధమునందలి; ఉత్సాహంబున్ = ఉత్సాహము; **దీపింపనక్షౌహిణీ ద్వితయంబుతోడంబురంబు** - దీపింపన్ = ప్రకాశించగా; అక్షౌహిణీ = సైనిక అక్షౌహిణులు; ద్వితయంబు = రెంటి (2); తోడన్ = తోటి; పురంబున్ = పట్టణమునుండి; **వెడలెనప్పుడతని** - వెడలెన్ = బయటకొచ్చెను; అప్పుడు = అప్పుడు; అతని = వాని; **మిత్రుండైన** - మిత్రుండు = స్నేహితుడు; ఐనన్ = అయిన; **కాశీపతియును** - కాశీ = కాశీపట్టణమునకు; పతియును = రాజు; **మూఁడక్షౌహిణులతోడందోడుపడువాఁడై** - మూడు = మూడు (3); అక్షౌహిణుల = అక్షౌహిణుల; తోడన్ = తోటి; తోడు = సహాయ; పడు = చేయు; వాడు = వాడు; ఐ = అయ్యి; **వెడలెనిట్లాప్త** - వెడలెన్ = బయలుదేరెను; ఇట్లు = ఈ విధముగ; ఆప్త = మిత్రులతో; **యుతుండై** - యుతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **వచ్చువాని** - వచ్చు = వస్తున్న; వానిన్ = అతనిని, పౌండ్రకుని.

10.2-516-సీ.| చక్ర = చక్రాయుధము; గదా = గదాయుధము; శంఖ = శంఖము; **శార్ఙాది** - శార్ఙ = శార్ఙము అను విల్లు {శార్ఙము - శృంగము సంబంధమైనది, విష్ణువు యొక్క విల్లు }; ఆది = మున్నగు; **సాధనుఁగృత్రిమగౌస్తుభ** - సాధనున్ = యుద్ధోపకరణాలుగలవాని; కృత్రిమ = కల్పింపబడిన; కౌస్తుభ = కౌస్తుభమణియొక్క; **శ్రీవిలాసు** - శ్రీవిలాసున్ = కాంతికి ఉనికిపట్టైనవాని; మకరకుండల = కర్ణకుండలములు {మకరకుండలములు - మకర (మొసలి ఆకృతిలోగల) కుండలములు}; హార = ముత్యాలపేరులు; మంజీర = కాలిచిరుగజ్జలు; కంకణ = చేయికడియములు; **మణిముద్రికా** - మణి = రత్నాల; ముద్రికా = ఉంగరములు; **వనమాలికాంకుఁదరళ** - వనమాలికా = వనమాలు; అంకున్ = గురుతులుగా కలవాడు; తరళ =

ఎగురుతున్న; విచిత్ర = వర్ణములచోచిత్రించిన; పతంగపుంగవకేతుఁజెలువొందు - పతంగపుంగవ = గరుడుని; కేతున్ = ధ్వజము కలవాని; చెలువొందు = అందగించునట్టి; పీతకౌశేయవాసు - పీత = పచ్చని; కౌశేయ = పట్టుబట్ట; వాసున్ = కట్టినవానిని; జవనాశ్వకలిత - జవన = వడిగల; అశ్వ = గుర్రములు; కలిత = కలిగిన; కాంచన = బంగారు; రథారూఢుని - రథా = రథముపై; ఆరూఢునిన్ = ఎక్కినవాని; రణకుతూహలు - రణ = యుద్ధమునందు; కుతూహలున్ = కుతూహలము కలవానిని; లసన్మణికిరీటునాత్మసమవేషు - లసత్ = మంచి; మణి = రత్నాల; కిరీటున్ = కిరీటము కలవానిని; ఆత్మ = తనతో; సమ = సమానమైన; వేషున్ = వేషమువేసినవానిని.

10.2-516.1-తే.| రంగవిహారకలిత - రంగవిహార = రంగస్థలమున; కలిత = ఉన్న; నటసమానునిఁబౌండ్రభూనాథుఁగాంచి - నట = నటునితో; సమానునిన్ = సమానమైనవానిని; పౌండ్ర = పౌండ్రకుడు అను; భూనాథున్ = రాజుని; కాంచి = చూసి; హర్షమిగురొత్త - హర్షము = సంతోషము; ఇగురొత్త = చిగురించగా; నవ్వెఁబద్మాయతాక్షుఁడంత - నవ్వెన్ = నవ్వెను; పద్మాయతాక్షుడు = కృష్ణుడు {పద్మాయతాక్షుడు - పద్మమువలె విశాలమైన కన్నులు కలవాడు, కృష్ణుడు}; అంతన్ = అంతట; వాఁడునునుద్వృత్తుఁడగుచునడరి - వాడును = అతను కూడ; ఉద్వృత్తుడు = సిద్ధమైనవాడు; అగుచున్ = ఔతు; అడరి = విజృంభించి.

10.2-517-క.| పరిఘ = ఇనపకట్లగుదియ; శరాసన = విల్లు; పట్టిస = అడ్డకత్తి; శర = బాణము; ముద్గర = ఇనపగుదియ, సమ్మెట. సుత్తి ; ముసల = రోకలి; కుంత = ఈటె; చక్ర = చక్రము; గదా = గుదియ; తోమర = చిల్లకోల; భిందిపాల = విడిచివాటుగుదియ; శక్తి = శక్తి ఆయుధము {శక్తి - ఒంటిమొనకల శూలము వంటి ఆయుధము}; క్షురికాసి - క్షురికా = చురకత్తి; అసి = పెద్దకత్తి; ప్రాస = బల్లెము; పరశు = గండ్రగొడ్డలి; శూలముల - శూలములన్ = శూలములను; వెసన్ = వడిగా.

10.2-518-చ.| పరువడి - పరువడిన్ = వరుసగా; పైచినన్ - పైచినన్ = ప్రయోగించగా; దనుజభంజనుఁడంత - దనుజభంజనుడు = కృష్ణుడు; అంతన్ = అంతట; యుగాంతకాల - యుగాంత = ప్రళయ; కాల = సమయమునందలి; భీకరమహితోగ్ర - భీకర = భయంకరమైన; మహిత = గొప్ప; ఉగ్ర = తీక్షణమైన; పావకునికైవడిఁనేచి - పావకుని = అగ్ని {పావకుడు - పవిత్రము చేయువాడు, అగ్ని}; కైవడిన్ = వలె; ఏచి = విజృంభించి; విరోధి = శత్రువు యొక్క; సాధనోత్కరములనొక్కటన్ - సాధన = యుద్ధపరికరముల; ఉత్కరములన్ = సమూహమును; ఒక్కటన్ = ఒక్కపెట్టున; శరనికాయములన్ - శర = బాణముల; నికాయములన్ = సమూహమును; నిగిడించి = ప్రయోగించి; త్రుంచి = ఖండించి; భాస్వరగతినొత్తె - భాస్వరగతిన్ = ప్రకాశించునట్లు; ఒత్తెన్ = ఊదెను; సంచలితశాత్రవసైన్యముఁబాంచజన్యమున్ - సంచలిత = మిక్కిలిచలించిన; శాత్రవ = శత్రువు యొక్క; సైన్యమున్ = సైన్యము కలదానిని; పాంచజన్యమున్ = పాంచజన్యశంఖమును {పాంచజన్యము - విష్ణుమూర్తి శంఖము పేరు}.

10.2-519-ఉ.| వారని = వారింపరాని; **యల్కతోఁగినిసి** - అల్క = అలుక; తోన్ = తోటి; కినిసి = కొపించి; **వారిజనాభుఁడు** - వారిజనాభుడు = కృష్ణుడు; వారి = శత్రువు యొక్క; సైన్యముల్ = సేనలను; మారి = మారి అను ప్రాణిసంహారక దేవత; మసంగినట్లు = విజృంభించినట్లు; **నుఱుమాడినఁబీనుఁగుఁబెంటలై** - నుఱుమాడిన్ = చూర్ణముచేయగా, చంపగా; పీనుగు = శవాల; పెంటలు = గుట్టలు; ఐ = అయ్యి; **వెసందేరులు** - వెసన్ = వేగముగా; తేరులున్ = రథములు; **వ్రాలెనశ్వములుద్రెళ్ళె** - వ్రాలెన్ = కూలిపోయెను; అశ్వములు = గుర్రములు; త్రెళ్ళెన్ = చచ్చిపోయెను; **గజంబులు** - గజంబులున్ = ఏనుగులు; **మ్రొగ్గె** - మ్రొగ్గెన్ = పడిపోయెను; **సద్భటుల్** - సద్భటులు = యోధులు; **ధారుణిఁగూలిరిట్లు** - ధారుణిన్ = నేల; కూలిరి = కూలిరి; ఇట్లు = ఈ విధముగ; **నెఱిదప్పి** - నెఱి = క్రమము; తప్పి = చెడి; చనెన్ = పారిపోయెను; **హతశేషసైన్యముల్** - హత = చావగా; శేష = మిగిలిన; సైన్యముల్ = సేనలు.

10.2-520-వ.| **అట్టియెడ** - అట్టి = ఆ; ఎడన్ = సమయమునందు; రుధిర = రక్తపు; ప్రవాహంబులును = కాలువలు; **మేదోమాంసపంకంబునునై** - మేదః = మెదడు; మాంస = మాంసము అను; పంకంబునున్ = బురదలును; ఐ = కలద్దై; **సంగరాంగణంబు** - సంగర = యుద్ధ; అంగణంబు = భూమి; **ఘోరభంగి** - ఘోర = భయంకరమైన; భంగి = వలె; **యయ్యెనయ్యవసరంబునసంగయ్యంబునకుంగాలుద్రవ్వునప్పౌండ్రకునింగనుంగొని** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; కయ్యంబున్ = పోరుకు; కాలుదువ్వు = రెచ్చగొట్టుతున్న; ఆ =; పౌండ్రకునిన్ = పౌండ్రకుడిని; కనుంగొని = చూసి; **హరి** - హరిన్ = కృష్ణుని; సంబోధించి = ఉద్దేశించి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-521-మ.| **మనుజేంద్రాధమ** - మనుజేంద్ర = రాజులలో; అధమ = నీచుడా; **పౌండ్రభూపసుత** - పౌండ్ర = పౌండ్రక దేశపు; భూపసుత = రాకుమార; **నీమానంబు** - నీ = నీ యొక్క; మానంబున్ = గౌరవమును; **బీరంబు** - బీరంబున్ = శౌర్యమును; **నేఁడనిలో** - నేడు = ఈనాడు; అని = యుద్ధము; లోన్ = అందున్; **మాపుదునెద్దు** - మాపుదున్ = పోగొట్టెదను; ఎద్దు = ఎద్దు; క్రొవ్వి = గర్వించి; **పెలుచన్నాఁబోతుపై** - పెలుచన్ = గట్టిగా; ఆబోతు = ఆబోతు; పై = మీది; **అంకెపైచిన** - అంకె = రంకె; పైచిన = పైచిన; చందంబున = విధముగ; **దూతచేతననునాక్షేపించి** - దూత = దూత; చేతననున్ = ద్వారా; ఆపేక్షించి = పరిహసించి; **వల్లన్న** - వల్లు = అక్కఱ లేదు; అన్నన్ = అనినను; **పేరునుజిహ్నంబులు** - పేరును = పేరును; చిహ్నంబులును = గుఱుతులు; **నీపయిన్** - నీ = నీ; పయిన్ = మీద; **విడుతునర్చుల్** - విడుతున్ = ప్రయోగించెదను; అర్చుల్ = అరుపులు; **పర్వనేఁడాజిలోన్** - పర్వన్ = వ్యాపించగా; నేడు = ఇవాళ; ఆజి = యుద్ధము; లోన్ = అందున్.

10.2-522-క.| **అదిగాక** - అది = అలా; కాక = కాకపోయినచో; నీదు = నీ యొక్క; శరణము = ప్రాపును; పదపడి = పిమ్మట; **యేఁజొత్తు** - ఏన్ = నేను; చొత్తు = చేరుదును; నీవు = నీవు; **బలవిక్రమసంపదగల** - బల = బలము; విక్రమ = పరాక్రమముల; సంపద = సమృద్ధి; కల = ఉన్న; **పోటరిపేనింగదలక** - పోటరివి = పోటగాడవు; ఏనిన్ = అయినచో; కదలక

= పారిపోకుండ; **నిలుమనుచు** - నిలుము = ఆగుము; అనుచున్ = అని; **నిశితకాండములంతన్** - నిశిత = వాడియైన; కాండములు = బాణములు; అంతన్ = అంతట.

10.2-523-మ.| **చలమొప్పన్** - చలము = పట్టుదల; ఒప్పన్ = నిరుపితమగునట్లు; నిగుడించి = సారించి, వేసి; వాని = అతని; **రథముంజక్కాడి** - రథమున్ = రథమును; చక్కాడి = విరగ్గొట్టి; **తత్సారథిందల** - తత్ = ఆ; సారథిన్ = రథమునడుపువాని; తల = శిరస్సును; **వే** - వేన్ = వడిగా; త్రుంచి = తెగగొట్టి; హయంబులన్ = గుర్రములను; నరికి = చంపి; **యుద్ధండప్రతాపక్రియంబ్రళయార్కప్రతిమాన** - యుద్ధండ = మిక్కిటమైన; ప్రతాప = పరాక్రమమైన; క్రియన్ = చేతలతో; ప్రళయ = ప్రళయకాలపు; అర్క = సూర్యునితో; ప్రతిమాన = సమానమైన; **చక్రమునపౌండ్రున్** - చక్రమున్ = చక్రాయుధము చేత ; ఆ = ఆ యొక్క; పౌండ్రున్ = పౌండ్రకుని; **వెసంద్రుంప** - వెసన్ = వేగమె; త్రుంపన్ = తలనరకగా; **వాఁడిలఁగూలెంగులిశాహతిన్నొరగు** - వాడు = అతడు; ఇలన్ = నేలపై; కూలెన్ = పడిపోయెను; కులిశ = వజ్రాయుధపు; ఆహతిన్ = పెట్టుచేత; ఒరగు = పడిపోవు; **శైలేంద్రాకృతిన్** - శైల = పర్వత; ఇంద్ర = శ్రేష్ఠము; ఆకృతిన్ = వలె; **భూవరా** - భూవర = పరీక్షిన్మహారాజా.

10.2-524-చ.| మడవక = వెనుదీయక; **కాశికావిభుని** - కాశికా = కాశీపట్టణపు; విభుని = రాజు యొక్క; **మస్తకముద్ధతిఁద్రుంచి** - మస్తకమున్ = తలను; ఉద్ధతిన్ = అతిశయముతో; త్రుంచి = తెగనరికి; బంతి = బంతి; **కైవడినది** - కైవడిన్ = వలె; అది = దానిని; పింజపింజగఅవన్ = ఒకటివెనుకొకటిచొప్పున; **విశిఖాళి** - విశిఖ = బాణములు; ఆళిన్ = పరంపరను; నిగుడ్చి = వేసి; వాని = అతను; **యేలెడి** - ఏలెడి = పాలిచెడి; **పురిలోన** - పురి = పట్టణము; లోనన్ = అందు; **పైచెనవలీల** - పైచినన్ = వేయగా; లీలన్ = విలాసముగా; **మురాంతకుఁడిట్లు** - మురాంతకుడు = కృష్ణుడు; ఇట్లు = ఇలా; **వైరులంగడఁగి** - వైరులన్ = శత్రువులను; కడగి = పూని; జయించి = గెలిచి; **చిత్తమునఁగౌతుకముంజిగురొత్తనత్తఱిన్** - చిత్తమునన్ = మనసునందు; కౌతుకము = కుతూహలము; చిగురొత్తన్ = కలుగగా; ఆ = ఆ; తఱిన్ = సమయమునందు.

10.2-525-క.| సుర = దేవతల; గంధర్వ = గంధర్వుల; నభశ్చర = ఖేచరుల; **గరుడోరగ** - గరుడ = గరుడుల; ఉరగ = నాగుల; సిద్ధ = సిద్ధుల; **సాధ్యగణము** - సాధ్య = సాధ్యుల; గణము = సమూహము; నుతింపన్ = స్తుతించగా; మరలి = వెనుదిరిగి; చనుదెంచి = వచ్చి; హరి = కృష్ణుడు; **నిజపురమున** - నిజ = తన; పురమునన్ = పట్టణమునందు; **సుఖముండెనతివిభూతిదలిర్పన్** - సుఖమునన్ = సౌఖ్యముగా; ఉండెన్ = ఉండెను; అతి = మిక్కిలి; విభూతి = వైభవము; తలిర్పన్ = అతిశయించగా.

10.2-526-క.| వనజోదరు = కృష్ణుని {వనజోదరుడు - వనజము (పద్మము) ఉదరమున కలవాడు , విష్ణువు}; **చిహ్నంబులుగొనకొని** - చిహ్నములున్ = గురుతులను; కొనకొని = పూని; ధరియించి = ధరించి; **పౌండ్రకుఁడు** - పౌండ్రకుడు = పౌండ్రకుడు; **మచ్చరియై** - మచ్చరి = గర్వముకలవాడు; ఐ = అయ్యి; **యనవరతము** - అనవరతము = ఎల్లప్పుడు; **హరిదన** - హరి = కృష్ణుడు; తన = తన యొక్క; **తలఁపునఁదగులుటఁజేసి** - తలపున = మనస్సులో;

తగులుటన్ = లగ్నమై ఉండుట; చేసి = వలన; ముక్తిఁబొందె - ముక్తిన్ = మోక్షమును; పొందెన్ = పొందెను; నరేంద్రా = రాజా.

10.2-527-సీ.| అక్కడఁగాశిలోనా - అక్కడ = అక్కడ; కాశి = కాశీపట్టణము; లోన్ = అందు; ఆ = ఆ; రాజు = రాజు యొక్క; మందిరాంగణమునఁగుండల - మందిర = ఇంటి; అంగణమునన్ = ముంగిలి అందు; కుండల = చెవికుండలములు; కలితమగుచుఁబడి - కలితము = కూడినది; అగుచున్ = ఔతు; పడి = పడిపోయి; యున్న - ఉన్న = ఉన్నట్టి; తలఁజూచి - తలన్ = తలను; చూచి = చూసి; పౌరజనంబులుదమ - పౌరజనులున్ = ప్రజలు; తమ = వారి; రాజు = రాజు యొక్క; తలయకాఁదగనెఱింగి - తలయ = శిరస్సు; కాన్ = అయ్యి ఉండుట; ఎఱింగి = తెలిసికొని; చెప్పిననా - చెప్పినన్ = తెలుపగా; ఆ = ఆ; నృపు = రాజు యొక్క; జీవితేశ్వరులును = భార్యలు; సుతులు - సుతులున్ = పిల్లలు; బంధువులును = చుట్టములు; హితులుగూడి - హితులున్ = స్నేహితులు; కూడి = గుంపుగా కూడి; మొనసి = పూని; హాహాకారముననేడ్చిరతత్తఱిఁదత్తనూభవుఁడు - హాహాకారముననన్ = హాహా అనుచు; ఏడ్చిరి = విలపించిరి; తత్ = ఆ; తఱిన్ = సమయమునందు; తత్ = అతని; తనూభవుడు = పుత్రుడు {తనూభవుడు - తనువున పుట్టిన వాడు , కొడుకు}; సుదక్షిణుండు = సుదక్షిణుడు.

10.2-527.1-తే.| వెలయఁదండ్రికిఁబరలోకవిధులొనర్చి - వెలయన్ = విశదముగ; తండ్రి = తండ్రి; కిన్ = కి; పరలోకవిధులు = ఉత్తరక్రియలు; ఒనర్చి = చేసి; జనకునినిలో - జనకునిన్ = తండ్రిని; అని = యుద్ధము; లోన్ = అందు; వధించిన = చంపిన; చక్రపాణినడరి - చక్రపాణిన్ = కృష్ణుని; అడరి = విజృంభించి; మర్దింపఁదగునుపాయంబుదలఁచి - మర్దింపన్ = చంపుటకు; తగు = తగినట్టి; ఉపాయంబున్ = ఉపాయమును; తలచి = ఆలోచించి; చతురుఁడగునట్టి - చతురుడు = తెలివి కలవాడు; అగునట్టి = ఐన; తన = తన యొక్క; పురోహితునిఁబిలిచి - పురోహితునిన్ = పురోహితుని {పురోహితుడు - శుభాశుభ వైదిక కర్మములను చేయించుచు మేలుకీడులను తెలుపు ఆచార్యుడు ఒజ్జ}; పిలిచి = పిలిచి.

10.2-528-క.| అతడుందానునుజని - అతడున్ = పురోహితుడు; తానునున్ = సుదక్షిణుడు; చని = వెళ్ళి; పశుపతి = శివుని యొక్క {పశుపతి - ప్రమథగణములకు జంతువులకు ప్రభువు , సాంబశివుడు}; పదసరసిజములకును బ్రమదముతోనానతుఁడై - పద = పాదములు అను; సరసిజములు = పద్మముల; కున్ = కు; ప్రమదము = సంతోషము; తోన్ = తోటి; ఆనతుడు = మొక్కినవాడు; ఐ = అయ్యి; యద్దేవుని - ఆ = ఆ; దేవుని = భగవంతుడిని; బహు = అనేక; గతులంబూజింపనతఁడు - గతులన్ = విధములుగా; పూజింపన్ = పూజించగా; అతడున్ = శివుడు; కరుణాన్వితుఁడై - కరుణా = దయ; అన్వితుడు = కలవాడు; ఐ = అయ్యి.

10.2-529-క.| మెచ్చితినే - మెచ్చితిన్ = మెచ్చుకొన్నాను; ఏ = ఎలాంటి; వరమైననునిచ్చెద - వరమున్ = వరమును, కోరికను; ఐనను = అయినప్పటికి; ఇచ్చెదన్ = ఇస్తాను; నను - ననున్ = నన్ను; వేఁడుమనిననీశ్వర - వేడుము = కోరుము; అనినన్ = అనగా; ఈశ్వరా = శివా {ఈశ్వరుడు - స్వభావము చేతనే ఐశ్వర్యములు కలవాడు, శివుడు}; నన్నున్ =

నన్ను; మచ్చిక - మచ్చికన్ = ప్రీతితో; రక్షింతువు = కాపాడుతావు; పొరపొచ్చెము = కపటము, న్యూనత; సేయక - చేయక = చేయకుండ; మహేశ = శివా {మహేశ - నియామకుల (దేవుళ్ళ)కే నియామకుడు, శివుడు}; పురహర = శివా {పురహరుడు - త్రిపురములను హరించిన వాడు, శివుడు}; యభవా - అభవ = శివా {అభవుడు - పుట్టుకలేనివాడు}.

10.2-530-క.| దేవా = భగవంతుడా {దేవ - స్వయం ప్రకాశకుడు , స్వతంత్రుడు, భగవంతుడు}; మజ్జనకుని - మత్ = నా యొక్క; జనకునిన్ = నాన్నను; వసుదేవాత్మజుఁడాజిలో - వసుదేవ = వసుదేవుని; ఆత్మజుడు = కొడుకు; ఆజి = యుద్ధము; లోన్ = అందు; వధించెను = చంపెను; నేనా - నేను = నేను; ఆ = ఆ; గోవిందునినని లోపలనే - గోవిందుని = కృష్ణుని; అని = యుద్ధము; లోపలన్ = అందు; ఏ = ఏ; విధమున - విధమునన్ = విధముగా; గెలుతునానతీవె - గెలుతున్ = జయింపగలను; ఆనతీవె = తెలియజెప్పుము; పురారీ = శివా {పురారి - త్రిపురాసురులకు శత్రువు, శివ}.

10.2-531-తే.| అనిన - అనినన్ = అనగా; శంకరుఁడతనికిననియెననఘ - శంకరుడు = శివుడు; అతని = అతని; కిన్ = కి; అనియెన్ = చెప్పెను; అనఘ = పాపరహితుడా; నీవు = నీవు; ఋత్విజులును = యజ్ఞము చేయించువారు; భూసురావళియునుబ్రీతినభిచారమొనరింప - భూసుర = విప్రులు; ఆవళియును = సమూహములు; ప్రీతిన్ = ఇష్టపూర్వకముగా; అభిచార = మారణహోమమును {అభిచారము - హింసార్థమైన హోమము, మారణహోమము}; ఒనరింపన్ = చేయగా; భూతయుక్తుఁడగుచుననలుండుదీర్చు - భూత = భూతములతో; యుక్తుడు = కూడినవాడు; అగుచున్ = ఔతు; అనలుండు = అగ్నిదేవుడు; తీర్చున్ = నెరవేర్చును; నీ = నీ యొక్క; యభిమతంబు - అభిమతమున్ = కోరికను, ఇచ్చును.

10.2-532-తే.| అనిననా - అనినన్ = అని చెప్పగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; చంద్రమౌళి = శివుని యొక్క {చంద్రమౌళి - చంద్రుడు శిఖయందు కలవాడు , శివుడు}; వాక్యముల - వాక్యములన్ = మాటల; భంగి - భంగిన్ = ప్రకారము; భూరినియమముతోనభిచారహోమమొనరఁగావింపనగ్ని - భూరి = మిక్కుటమైన; నియమము = నిష్ఠ; తోన్ = తోటి; అభిచారహోమమున్ = హింసార్థమైన హోమము; ఒనరన్ = చక్కగా; కావింపన్ = చేయగా; అగ్ని = అగ్నిదేవుడు; యథోచితముగఁజెలఁగు - యథోచితముగ = తగినట్లు; చెలగు = విజృంభించెడి; దక్షిణవలమాన - దక్షిణవలమాన = ప్రదక్షిణముగా, కుడివైపుగాతిరుగు; శిఖల - శిఖలన్ = మంటలతో; వెలిఁగె - వెలిగెన్ = వెలిగెను, మండెను.

10.2-533-వ.| అందుఁదామ్రశ్మశ్రుకేశకలాపంబులునశనిసంకాశంబులైన - అందున్ = దానిలోంచి; తామ్ర = రాగిరంగు; శ్మశ్రు = గడ్డము, మీసముల; కేశ = శిరోజముల; కలాపంబును = సమూహములు; అశని = వజ్రాయుధము; సంకాశంబులు = సరిపోలునవి; ఐనను = అయినట్టి; నిడుదకోఱలును - నిడుద = పొడవైన; కోఱలును = కోర పళ్ళు; నిప్పులుప్పతిల్లు - నిప్పులు = నిప్పు (రవ్వలు); ఉప్పతిల్లు = రాలుతున్న, పుట్టుచున్న; చూడ్కులును = చూపులు; ముడివడిన - ముడిపడిన = కలిసిపోయిన; బొమలును = కనుబొమలు; జేవురించిన = ఎఱ్ఱబారిన; మొగంబునుగలిగి - మొగంబును = ముఖము; కలిగి = కలిగినట్టి; కృత్య = కృత్య {కృత్య - సంహారార్థము ప్రయోగింపబడిన క్షుద్రదేవత};

**యతిరౌద్రాకారంబునఁబ్రజ్వరిల్లుచుఁ** - అతి = మిక్కిలి; రౌద్ర = భయంకర; ఆకారంబునన్ = ఆకృతితో; ప్రజ్వరిల్లుచున్ = మండిపోతూ, ప్రకాశించుచు; **గుండంబు** - గుండంబున్ = అగ్ని గుండము నుండి; వెలువడి = బయటకు వచ్చి; **యనుదిన** - అనుదిన = ఎల్లప్పుడు; నిహన్యమాన = చంపబడుతున్న; **ప్రాణిరక్తారుణ** - ప్రాణి = ప్రాణుల; రక్త = నెత్తుటిచేత; అరుణ = ఎర్రగానైన; **మృత్యుకరవాలంబు** - మృత్యు = మరణదేవత యొక్క ; కరవాలంబు = కత్తి; **లీలంజూపట్టు** - లీలన్ = వలె; చూపట్టు = కనబడుతున్న; నాలుకను = నాలుకతో; **సెలవుల** - సెలవులన్ = బుగ్గలను; **నాకికొనుచునగ్ని** - నాకికొనుచున్ = నాకుకొనుచు; అగ్ని = అగ్ని; **కీలాభీలంబగు** - కీలా = మంటల వలె; ఆభీలంబు = భయంకరము; అగు = ఐన; **శూలంబుగేలందాల్చి** - శూలంబున్ = శూలమును; కేలన్ = చేత; తాల్చి = ధరించి; **భువనకోలాహలంబుగానార్చుచునుత్తాల** - భువన = లోకములను; కోలాహలంబు = అల్లకల్లోలము; కాన్ = అగునట్లు; ఆర్చుచున్ = అరుస్తూ; ఉత్తాల = ఎత్తైన; **తాలప్రమాణ** - తాల = తాడిచెట్టుల వలె; ప్రమాణ = పొడవైన; **పాదద్వయహతులందూలు** - పాద = కాళ్ళ; ద్వయ = జంట యొక్క; ఆహతులన్ = తాకుడులచే; తూలు = రేగుచున్న; పెంధూళి = మిక్కుటమైన; ధూళి = దుమ్ము; **నింగిమ్రింగ** - నింగిన్ = ఆకాశమును; మ్రింగన్ = కమ్ముకోగా; భూతంబులు = బేతాళాది భూతములు; **సేవింప** - సేవింపన్ = కొలుస్తుండగా; **నగ్నవేషయై** - నగ్నవేష = దిసమొలకలది, దిగంబరి; ఐ = అయ్యి; **నిజవిలోచనసంజాత** - నిజ = తన; విలోచన = కన్నులనుండి; సంజాత = పుట్టెడి; సముద్ధూత = మీదికెగురుతున్న; నిఖిల = ఎల్లరకు; **భయంకరజ్వాలికా** - భయంకర = భయము కలిగిస్తున్న; జ్వాలికా = మంటల; జాలంబున = సమూహముచేత; **దిశాజాలంబునోలిం బ్రేల్చుచునుద్వేగగమనంబున** - దిశా = దిక్కులు; జాలంబున్ = ఎల్ల; ఓలిన్ = క్రమముగా; ప్రేల్చుచున్ = మండిచేస్తు; ఉద్వేగ = మిక్కిలి వేగవంతమైన; గమనంబునన్ = నడకతో; నగధరు = కృష్ణుని; **నగరంబునకరుగుదేరఁబౌరజనంబులు** - నగరంబున్ = పట్టణమున; కున్ = కు; అరుగుదేరన్ = రాగా; పౌరజనంబులు = ప్రజలు; **భయాకులమానసులై** - భయ = భయముచేత; ఆకుల = కలతనొందిన; మానసులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; **దావదహనునింగని** - దావదహనునిన్ = కార్చిచ్చును; కని = చూసి; పఱచు = పారిపోయెడి; **వనమృగంబుల** - వన = అడవి; మృగంబులన్ = జంతువుల; **చాడ్పునంబఱచి** - చాడ్పునన్ = వలె; పఱచి = పారిపోయి; **సుధర్మాభ్యంతరంబున** - సుధర్మ = సుధర్మ సభ; అభ్యంతరంబునన్ = లోపల; **జూదమాడు** - జూదము = జూదము; ఆడు = ఆడుచున్న; **దామోదరునింగని** - దామోదరునిన్ = కృష్ణుని {దామోదరుడు - దామము (పద్మము) ఉదరమున కలవాడు, విష్ణువు}; కని = చూసి; **రక్షరక్షేతి** - రక్షరక్ష = కాపాడుకాపాడు; ఇతి = అను; **రవంబులనార్తులయి** - రవంబులన్ = కేకలతో; ఆర్తులు = దుఃఖకంఠములతో; **కృష్ణకృష్ణ** - కృష్ణ = కృష్ణా కృష్ణా ; **పెనుమంటలబురంబుగాల్పంబ్రళయాగ్ని** - పెను = పెద్ద పెద్ద ; మంటలన్ = మంటలతో; పురంబున్ = పట్టణమును; కాల్పన్ = కల్చివేయుటకు; ప్రళయా = ప్రళయకాల; అగ్ని = అగ్ని; **సనుదెంచెనన** - చనుదెంచెన్ = వచ్చినది; అనన్ = అనగా; **వారింజూచి** - వారిన్ = వారిని; చూచి = చూసి; **యోడకోడకుఁడని** - ఓడకుడు = భయపడకుండుడు; ఓడకుడు = భయపడకుండుడు; అని = అని; **భయంబు** - భయంబున్ = భయమును; నివారించి = పోగొట్టి; **సర్వరక్షకుండైన** - సర్వరక్షకుండు = ఎల్లరనుకాపాడువాడు; ఐన = అయిన; పుండరీకాక్షుండు = కృష్ణుడు; **జగదంతరాత్ముండుగావునందద్వృత్తాంతంబంతయుఁదన** - జగత్ = లోకమంతటికి; అంతరాత్ముడు = అంతరాత్మగా

ఉన్నవాడు; కావునన్ = కాబట్టి; తత్ = ఆ; వృత్తాంతంబు = వర్తమానము; అంతయున్ = సమస్తమును; తన = తన యొక్క; **దివ్యచిత్తంబుననెఱింగి** - దివ్య = దైవ సంబంధమైన ; చిత్తంబునన్ = మనస్సునందు; ఎఱింగి = తెలిసికెని; **కాశీరాజపుత్ర** - కాశీరాజపుత్ర = సుదక్షిణునిచేత; **ప్రేరితయైన** - ప్రేరిత = ప్రేరేపింపబడినది; ఐన = అయిన; **యమ్మహాకృత్యను** - ఆ = ఆ; మహా = గొప్ప; కృత్యను = కృత్యను; **నిగ్రహింపందలంచి** - నిగ్రహింపన్ = అణచివేయుటకు; **నిజపార్శ్వవర్తియయి** - నిజ = తన; పార్శ్వ = పక్కననే; వర్తి = మెలగెడి; అయి = ఐ; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **యద్దివ్య** - ఆ = ఆ; దివ్య = దివ్యమైన; **సాధనంబుగనుంగొని** - సాధనంబున్ = ఆయుధమును; కనుంగొని = చూసి; **యప్పుడు** - అప్పుడు = అప్పుడు.

10.2-534-సీ.| **భీమమై** - భీమము = భయంకరమైనది; ఐ = అయ్యి; **బహుతీవ్రధామమై** - బహు = మిక్కిలి; తీవ్ర = తీక్షణతకు; ధామము = ఉనికిపట్టు; ఐ = అయ్యి; **హతరిపుస్తోమమై** - హత = చంపబడిన; రిపు = శత్రువుల; స్తోమము = సమూహముకలది; ఐ = అయ్యి; **సుమహితోద్దామమగుచుఁజండమై** - సు = గొప్ప; మహిత = మహిమచేత; ఉద్దామము = అడ్డులేనిది; అగుచున్ = ఔతు; చండము = భీకరమైనది; ఐ = అయ్యి; **విజితమార్తాండమై** - విజిత = గెలువబడిన; మార్తాండము = సూర్యమండలము కలది; ఐ = అయ్యి; **పాలితాజాండమై** - పాలిత = ఏలబడిన; అజాండము = బ్రహ్మాండము కలది; ఐ = అయ్యి; **విజయప్రకాండమగుచు** - విజయ = గెలుపుయొక్క; ప్రకాండము = మేలు కలది; అగుచున్ = ఔతు; **దివ్యమై** - దివ్యము = అప్రాకృతమైనది; ఐ = అయ్యి; **నిఖిలగంతవ్యమై** - నిఖిల = ఎల్లచోట్లకు; గంతవ్యము = పోగలది; ఐ = అయ్యి; సుజన = మంచివారి; **సంభావ్యమై** - సంభావ్యము = గౌరవింపబడినది; ఐ = అయ్యి; **సద్భక్త** - సత్ = మంచి; భక్త = భక్తులచేత; **సేవ్యమగుచు** - సేవ్యము = సేవింపబడునది; అగుచున్ = ఔతు; **నిత్యమై** - నిత్యము = శాశ్వతమైనది; ఐ = అయ్యి; **నిగమసంస్తుత్యమై** - నిగమ = వేదములచే; సంస్తుతము = మిక్కుటముగాస్తుతింపబడునది; ఐ = అయ్యి; **వినమితాదిత్యమై** - వినమిత = మొక్కుచున్న; ఆదిత్యము = దేవతలు కలది; ఐ = అయ్యి; **నిర్జితదైత్యమగుచు** - నిర్జిత = జయింపబడిన; దైత్యము = రాక్షసులు కలది; అగుచున్ = ఔతు.

10.2-534.1-తే.| **విలయసమయ** - విలయ = ప్రళయకాల; సమయ = కాలమున; సముద్భూత = మిక్కిలిఎగసెడి; **విపులభాస్వదళికలోచన** - విపుల = విస్తారమైన; భాస్వత్ = ప్రకాశించుచున్న; అళికలోచన = శివుని కంటి {అళికలోచనము - అళిక (నొసటందుండు) లోచనము (కన్ను) , శివుడి మూడవ కన్ను }; **లోచనానల** - లోచనా = చూపుల యొక్క; అనల = అగ్ని; **సహస్రఘటిత** - సహస్ర = వేలకొలదితో; ఘటిత = కూర్చబడిన; **పటుసటాజ్వాలికా** - పటు = దృఢమైన; సటా = జటలు అను; జ్వాలికా = మంటలచేత; చటుల = తీక్షణమైనట్టి; **సత్త్వభయదచక్రంబు** - సత్త్వ = ప్రాణులకు; భయద = భయము కలిగిస్తున్న; చక్రంబున్ = చక్రాయుధమును; **కృత్యపైఁబంపె** - కృత్య = కృత్య (క్షుద్రదేవత); పైన్ = మీదకి; పంపెన్ = ప్రయోగించెను; శౌరి = కృష్ణుడు {శౌరి - శూరుని మనుమడు, కృష్ణుడు}.

10.2-535-వ.| **అదియునుబ్రళయవేళాసంభూత** - అదియును = ఆ చక్రము; ప్రళయ = ప్రళయ; వేళా = కాలమునందు; సంభూత = పుట్టు; జీమూత = మేఘముల; సంఘాత = సమూహములందు; ప్రభూత = జనించు; **ఘుమఘుమాటోప** -

ఘుమఘుమ = ఘుమఘుమ అనుశబ్దముయొక్క; ఆటోప = విజృంభణముగల; **నినదాధరీకృత** - నినద = ధ్వనిని; అధరీకృత = కించపరచెడి; **మహాదుస్సహ** - మహా = మిక్కిలి; దుస్సహ = సహింపరాని; కహకహ = కహకహ అను; **నిబిడనిస్వననిర్ఘోషపరిపూరిత** - నిబిడ = దట్టమైన, గట్టి; నిస్వన = ధ్వని యొక్క; నిర్ఘోష = మోతచేత; పరిపూరిత = పూర్తిగా నిండిపోయిన; **బ్రహ్మాండకుహరంబునునభ్రంలిహ** - బ్రహ్మాండ = బ్రహ్మాండము అను; కుహరంబును = బిలము కలది; ఆభ్రన్ = ఆకాశమును; లిహ = ఒరయుచున్న; **కీలాసముత్కట** - కీలా = మంటలచేత; సముత్కట = అతిశయించిన; పటు = వేండ్రములైన; చిటపట = చిటపట అను; **స్ఫుటద్విస్ఫులింగచ్ఛటాభీలంబును** - స్ఫుటత్ = స్పష్టమైన; విస్ఫులింగత్ = మిణుగురుల, అగ్నికణముల; ఛటా = సమూహములచే; ఆభీలంబును = మిక్కిలి భయంకరమైనది; **సకలదేవతాగణ** - సకల = సర్వ; దేవతా = దేవతల; గణ = సమూహముచేత; **జయజయశబ్దకలితంబుననంతతేజో** - జయజయ = జయముజయము అను ; శబ్ద = శబ్దములతో; కలితంబును = కూడినది; అనంత = అంతలేని; తేజస్ = తేజస్సుచేత; **విరాజితంబునునగుచుంగదిసినంబంటింపక** - విరాజితంబును = ప్రకాశించునది; అగుచున్ = ఔతు; కదిసిన = సమీపించగా; పంటింపకన్ = వెనుదీయకుండ; కంటగించు = విరోధించునట్టి; కృత్యను = కృత్యను; గెంటి = తోసివేసి; **వెంటనంటిననది** - వెంటనంటినన్ = వెంబడించగా; అది = ఆ కృత్య; తన = తన యొక్క; తొంటి = మునుపటి; **రౌద్రంబు** - రౌద్రంబును = భీకరత్వమును; విడిచి = వదలిపెట్టి; మరలి = వెనుదిరిగి; **కాశీపురంబునొచ్చి** - కాశీ = కాశీ; పురంబున్ = పట్టణమును; చొచ్చి = ప్రవేశించి; **పౌరలోకంబు** - పౌర = పురజనులు; లోకంబు = సర్వము; **భయాకులతంబొంది** - భయ = భయముచేత; ఆకులతన్ = కలతను; పొంది = పొంది; **వాపోవ** - వాపోవన్ = మొరపెట్టగా; **రోషభీషణాకారంబుతోనప్పుడు** - రోష = క్రోధముతోకూడిన; భీషణ = భయంకరమైన; ఆకారంబు = ఆకృతితో; అప్పుడు = అప్పుడు; **ఋత్విఙ్నికాయ** - ఋత్విక్ = ఋత్విక్కుల; నికాయ = సమూహములతో; **యుతంబుగ** - యుతంబుగన్ = సహా; సుదక్షిణుని = సుదక్షిణుడిని; **దహించెనత్తఱిఁజక్రంబునుదన్నగరంబు** - దహించెన్ = దహించివేసెను; ఆ = ఆ; తఱిన్ = సమయమునందు; చక్రంబునున్ = చక్రము; తత్ = ఆ; నగరంబున్ = పట్టణము; సౌధ = మేడలతో; ప్రాకార = కోటగోడలు; **గోపురాట్టాలకాది** - గోపుర = గోపురములు; అట్టాలక = కోటబురుజులు; ఆది = మున్నగు; వివిధ = నానావిధ; వస్తు = పదార్థములు; వాహన = వాహనముల; **నికరంబుతో** - నికరంబున్ = సమూహము; తోన్ = తోటి; **భస్మంబుగావించి** - భస్మంబు = బూడిద; కావించి = చేసి; మరలి = వెనుతిరిగి; **యమరులు** - అమరులు = దేవతలు; **వెఱఁగందఁగమలలోచన** - వెఱగందన్ = ఆశ్చర్యపోతుండగా; కమలలోచన = కృష్ణుని; పార్శ్వవర్తి = పక్కనుండునది; **యై** - ఐ = అయ్యి; **నిజప్రభాపుంజంబు** - నిజ = తన యొక్క ; ప్రభా = కాంతి; పుంజంబున్ = సమూహమును; **వెలుఁగొందఁగొల్చియుండెనని** - వెలుగొందన్ = ప్రకాశించుచుండగా; కొల్చి = సేవించుచు; ఉండెను = ఉండెను; అని = అని; చెప్పి = చెప్పి; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-536-క.| మురరిపు = కృష్ణుని; **విజయాంకితమగు** - విజయ = విజయముచే; అంకితము = అలంకరింపబడినది; అగు = ఐన; **చరితము** - చరితమున్ = వృత్తాంతమును; **సద్భక్తిఁదగిలి** - సద్భక్తి = మంచి భక్తితో ; తగిలి = ఆసక్తులై;

**చదివిన** - చదివినన్ = చదివినను; వినినన్ = వినినను; **దురితములఁబాసి** - దురితములన్ = పాపములను; పాసి = దూరమై; **జనులిహ** - జనులు = మానవులు; ఇహ = ఇహలోకపు; పర = పరలోకపు; **సౌఖ్యములతనిచేతఁ బడయుదురధిపా** - సౌఖ్యముల్ = సుఖములను; అతని = ఆ కృష్ణుని; చేతన్ = చేత; పడయుదురు = పొందెదరు; అధిపా = రాజా.

10.2-537-వ.| **అనిన** - అనినన్ = అని చెప్పగా; **శుకయోగికి** - శుక = శకుడు అను ; యోగి = ముని; కిన్ = కి; **రాజయోగి** - రాజ = రాజులలో; యోగి = ఋషి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = అడిగెను.

10.2-538-క.| **బలభద్రుఁడప్రమేయుండలఘుఁడనంతుండునతని** - బలభద్రుడు = బలరాముడు; అప్రమేయుండు = మేరలేనివాడు; అలఘుడు = గొప్పవాడు; అనంతుండు = అంతములేనివాడు; అతని = అతని యొక్క; **యద్భుతకర్మంబులు** - అద్భుత = అపురూపమైన; కర్మంబులు = పనులు; **వినియుదనియదింకనుదెలియఁగ** - వినియున్ = ఎంతవినినను; తనియదు = తనవితీరదు; ఇంకనున్ = ఇంకను; తెలియగన్ = తెలియునట్లు; **నాకానతిమ్ము** - నాకున్ = నాకు; ఆనతిమ్ము = చెప్పుము; **దివ్యమునీంద్రా** - దివ్య = శ్రేష్ఠమైన; ముని = ఋషి; ఇంద్రా = ఉత్తముడా.

10.2-539-వ.| **అనిన** - అనినన్ = అని అడుగగా; **రాజునకు** - రాజున్ = రాజున; కున్ = కు; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-540-క.| జననాయక = రాజా; విను = విను; సుగ్రీవుని = సుగ్రీవుడి యొక్క; **సచివుఁడు** - సచివుడు = మంత్రి; **మైందునకు** - మైందున్ = మైందుని; కున్ = కి; **సహోదరుఁడనఁగా** - సహోదరుడు = తోడబుట్టినవాడు; అనగా = అనెడి; **వినుతికిసెక్కినద్వివిదుండను** - వినుతికిన్ = ప్రసిద్ధి; ఎక్కిన = చెందిన; ద్వివిధుండు = ద్వివిధుడు; అను = అను పేరు కలవాడు; **ప్లవగుఁడు** - ప్లవగుడు = వానరుడు; **నరకసఖ్యుఁడతిదర్పితుఁడై** - నరక = నరకుని; సఖ్యుడు = స్నేహితుడు; అతి = మిక్కిలి; దర్పితుడు = అహంకారము కలవాడు; ఐ = అయ్యి.

10.2-541-సీ.| చెలికాని = మిత్రుని; **పగఁదీర్పఁదలఁచి** - పగన్ = పగను; తీర్చన్ = తీర్చవలెనని; తలచి = ఎంచి; **కృష్ణుండేలు** - కృష్ణుండు = కృష్ణుడు; ఏలు = పరిపాలించెడి; పురములు = పట్టణములు; జనపదంబులు = ఊర్లు; దహించి = కాల్చి; **సరిదుపవన** - సరిత్ = సెలయేర్లు; ఉపవన = ఉద్యానవనములు; **సరోవరములుగోరాడి** - సరోవరములున్ = సరోవరములు; కోరాడి = చిందరవందరచేసి; **మందలఁగొందలమందఁజేసి** - మందలన్ = ఆవులమందలు; కొందలము = కలత; అందన్ = పొందునట్లు; చేసి = చేసి; **ప్రాసాదములు** - ప్రాసాదములున్ = రాజగృహములు; **ద్రొబ్బి** - ద్రొబ్బి = పడదోసి; పరిఖలు = అగడ్తలను; మాయించి = పూడ్చి; **చతురంగబలముల** - చతురంగబలములన్ = చతురంగబలములన్ {చతురంగబలములు - 1రథ 2గజ 3తురగ 4పదాతి దళములు అను 4 రంగములు కల సైన్యము}; **సమయఁజేసి** - సమయజేసి = చంపేసి; **పురుషుల** - పురుషులన్ = పురుషులను; **సతులను** - సతులనున్ = స్త్రీలను;

**భూధరగుహలలోఁబెట్టి** - భూధర = కొండ; గుహల్ = బిలములు; లోన్ = లోపల; పెట్టి = పెట్టి; **వాకిలిగట్టి** - వాకిలిన్ = ప్రవేశములను; కట్టి = మూసేసి; బిట్టు = గట్టిగా; నొంచి = బాధించి.

10.2-541.1-తే.| ఫలిత = పండ్లతోనున్న; **తరువులఁద్రుంచి** - తరువులన్ = చెట్లను; త్రుంచి = విరిచి; **సాధులనలంచి** - సాధులన్ = సజ్జనులను; అలంచి = శ్రమపెట్టి; **కోటలగలించి** - కోటలున్ = కోటగోడలను; అగలించి = పెల్లగించి; **పడుచుల** - పడుచులన్ = యువతులను; **నీట** - నీటన్ = నీళ్ళలో; ముంచి = ముంచి; **ధరణినిబ్భంగిఁబెక్కుబాధలఁజలంబు** - ధరణిన్ = రాజ్యంలో; ఈ = ఈ; భంగిన్ = విధముగా; పెక్కు = అనేకమైన; బాధలన్ = బాధలచేత; చలంబున్ = మాత్సర్యమును (తన); **పరఁగఁజేయుచునొకనాఁడు** - పరగన్ = ప్రసరించుట; చేయుచున్ = చేస్తూ; ఒక = ఒకానొక; నాడు = రోజు; **ప్లవగవరుఁడు** - ప్లవగ = వానర {ప్లవంగము - దాటుచు పోవునది, కోతి}; వరుడు = శ్రేష్ఠుడు.

10.2-542-క.| చతురత = నేర్పుగలది; మృదు = మెత్తని; **గీతరవమున్నతి** - గీత = పాటపాడెడి; రవము = శబ్దము; ఉన్నతిన్ = మేలిమిగా; **వీతెంచినఁజెలంగి** - వీతెంచినన్ = వినిపించగా; చెలంగి = చెలరేగి; **నగచరుఁడా** - నగచరుడు = కోతి {నగచరుడు - కొండలమీద చరించువాడు, వానరుడు}; ఆ = ఆ; **రైవతగిరి** - రైవత = రైవతమను; గిరి = పర్వతము యొక్క; **కందరమునకాయతిగతిఁజని** - కందరమున్ = గుహ; కున్ = కు; ఆయత = వడిగల; గతిన్ = గమనముతో; చని = వెళ్ళి; **యందు** - అందున్ = అక్కడ; **సెత్తమాడెడు** - సెత్తమున్ = పాచికలాట; ఆడెడు = ఆడుతున్న; వానిన్ = వాడిని.

10.2-543-చ.| **లలితవినీలవస్త్రుని** - లలిత = మనోజ్ఞమైన; వినీల = మిక్కిలి నీలముగానున్న; వస్త్రునిన్ = వస్త్రములు ధరించినవానిని; **విలాసవతీయుతుఁజంద్రచంద్రికాకలిత** - విలాసవతీ = స్త్రీలతో {విలాసవతి - విలాసవంతమైన స్త్రీ}; యుతున్ = కూడి ఉన్నవానిని; చంద్ర = చంద్రుని యొక్క; చంద్రికా = వెన్నెల వంటి రుచి; కలిత = కలిగిన; **మహోన్నతాంగు** - మహా = గొప్ప; ఉన్నత = ఎత్తైన; అంగున్ = దేహము కలవానిని; **మణికాంచన** - మణి = రత్నాల; కాంచన = బంగారపు; **దివ్యవిభూషణోన్నతున్** - దివ్య = గొప్ప; విభూషణ = విశిష్టమైన ఆభరణములతో ఉన్న ; ఉన్నతున్ = గొప్పవానిని; **విలసితవారుణీ** - విలసిత = చక్కటి; వారుణీ = మద్యము వలన; **సమదవిహ్వల** - సమద = మత్తుకల; విహ్వల = చలించుచున్న; **లోచనుఁగాంచె** - లోచనున్ = కన్నులు కలవానిని; కాంచెన్ = చూసెను; సీర = నాగేటి ఆయుధముతో; నిర్దళిత = పడగొట్టబడిన; **రిపుక్షితీశ** - రిపు = శత్రుపక్షపు; క్షితీశ = రాజుల యొక్క; **నిజధాముని** - నిజ = స్వంత; ధామునిన్ = నివాసములు కలవానిని; రాముని = బలరాముని; కామపాలునిన్ = బలరాముని {కామపాలుడు - భక్తుల కోరికలను తీర్చువాడు, కుమారుడగు మన్మథుని పాలించువాడు, బలరాముడు}.

10.2-544-సీ.| **కనుఁగొని** - కనుగొని = చూసి; **తత్పురోగమ** - తత్ = అతని; పురోగమ = ఎదుటనున్న; **భూమిరుహశాఖలెక్కి** - భూమిరుహ = చెట్టు {భూమిరుహము - భూమి యందు పుట్టునది, చెట్టు}; శాఖలున్ = కొమ్మలను; ఎక్కి = ఎక్కి; **యూఁచుచుఁజాల** - ఊచుచున్ = ఊపుచు; చాలన్ = ఎక్కువగా; **వెక్కిరించుఁగికురించుచునుబండ్లిగిల్చి** - వెక్కిరించుచున్ = వెక్కరిస్తు {వెక్కిరించు - వికారపు చేష్టలతో అపహాస్యము చేయుట}; కికురించుచున్ = ఏమార్చుచు; పండ్లు

= నోటిలోని పళ్ళను; ఇగిల్చి = వెలిపెట్టి, బయటపెట్టి; **చూపుచు** - చూపుచున్ = చూపిస్తు; **వెసఁగొమ్మకొమ్మకునుఱుకుచునదల్చుఁదోఁకనూరక** - వెసన్ = వేగముగా; కొమ్మకొమ్మకున్ = ఆకొమ్మనుండి ఆకొమ్మకు; ఉఱుకుచున్ = దూకుతు; అదల్చున్ = అదలించును; తోకన్ = తోకను, వాలమును; ఊరక = కారణములేక, ఉత్తినే; **మేను** - మేనున్ = దేహమును; **సోఁకఁగ** - సోకగన్ = తాకునట్లు; **నులిపెట్టు** - నులిపెట్టున్ = మెలితిప్పును; **పెడపెడ** - పెడపెడన్ = కొద్దికొద్దిగా; **నాలుక** - నాలుకన్ = నాలుకను; **పెడలఁబెట్టుబరుల** - పెడలన్ = బయట; పెట్టున్ = పెట్టును; పరులన్ = దేహపార్శ్వము, పక్కలను; **నఖంబుల** - నఖంబులన్ = గోళ్ళతో; గిరగిర = గిరగిర అని చప్పుడయ్యేలా; **గోఁకుచుఁబొరిఁబొరి** - గోకుచున్ = గీరుకొనుచు; పొరిపొరిన్ = మాటిమాటికి; **ఫలములుగఱచిపైచు** - ఫలములున్ = పండ్లు కాయలు; కఱచి = కొరికి; పైచున్ = విసురును.

10.2-544.1-తే.| గోళ్ళు = గోళ్ళను; **తెగగొర్కి** - తెగన్ = మిక్కిలిగా; కొర్కి = కొరికి; **యుమియును** - ఉమియునున్ = ఉమ్మును; గుదము = ముడ్డిని; **సూపు** - చూపున్ = చూపించును; బలసి = కొవ్వి, అహంకరించి; మర్కటజాతి = కోతిపుట్టుకకలది; **యిప్పగిదిఁజేయఁగోపమున** - ఈ = ఈ; పగిదిన్ = విధముగా; చేయన్ = చేయగా; కోపమున = కోపముతో; **హలధరుండొక** - హలధరుండు = బలరాముడు; ఒక = ఒకానోక; **గుండుపైవ** - గుండు = గుండ్రని రాయిని; పైవన్ = విసరగా; **దానిఁదప్పించుకొని** - దానిన్ = దానిని; తప్పించుకొని = తప్పించుకొని; **ప్రల్లదముననతని** - ప్రల్లదమునన్ = దుష్టత్వమున; అతనిన్ = అతనిని.

10.2-545-క.| నగి = నశించి; **యాసవకలశముఁగొని** - ఆసవ = మద్యపు; కలశమున్ = కుండను; కొని = తీసుకొని; **జగతీరుహశాఖ** - జగతీరుహ = చెట్టు {జగతీరుహము - భూమిపై పుట్టునది, చెట్టు}; శాఖన్ = కొమ్మను; **యెక్కి** - ఎక్కి = ఎక్కి; **చాపలముననజ్జగతిపయి** - చాపలమున = చపలత్వముతో; ఆ = ఆ; జగతి = నేల; పయిన్ = పైన; **వైచెఁదద్ఘటమగలగఁనది** - వైచెన్ = విసరివేసెను; తత్ = ఆ; ఘటమున్ = కుండను; అగలగన్ = పగిలిపోవునట్లు; అది = దానిని; చూచి = చూసి; **కోపమగ్గలమొదవన్** - కోపమున్ = కోపము; అగ్గలము = అధికముగా; ఒదవన్ = కలుగగా.

10.2-546-వ.| మఱియును = ఇంకను.

10.2-547-క.| **సీరినిఁదన** - సీరినిన్ = బలరాముని; తన = తన; **మనముననొక** - మనమునన్ = మనస్సులో; ఒక = ఒక్క; **చీరికిఁగైకొనక** - చీరి = పూతికపుల్ల; కిన్ = కు సమానముగనైనను; కైకొనక = లెక్కపెట్టకుండ; కదిసి = సమీపించి; **చీరలు** - చీరలున్ = బట్టలను; చింపన్ = చింపగా; **వారకదా** - వారకన్ = తప్పకుండ; తాన్ = తాను; **భువిజనములఁగారించుట** - భువి = దేశంలోని; జనములన్ = ప్రజలను; కారించుట = బాధించుట, వేపుకుతినుట; **మాన్పఁదలఁచి** - మాన్పన్ = మానిపించవలెనని; తలచి = అనుకొని; **ఘనకుపితుండై** - ఘన = మిక్కుటమైన; కుపితుండు = కోపము కలవాడు; ఐ = అయ్యి.

10.2-548-వ.| ఇట్లు = ఈ విధముగ ; కోపోద్దీపితమానసుండై - కోప = కోపముచేత; ఉద్దీపిత = మండిపడుతున్న; మానసుండు = మనసు కలవాడు; ఐ = అయ్యి; కనుంగొని = చూసి; హలాయుధుండప్పుడు - హలాయుధుండు = బలరాముడు; అప్పుడు = అప్పుడు.

10.2-549-చ.| ముసలముఁదీవ్రశాతహలమున్ - ముసలమున్ = రోకలిఆయుదమును; తీవ్ర = క్రూరమైన; శాత = వాడియైన; హలమున్ = నాగలిఆయుధమును; ధరియించి = పూని; సమస్తచేతన - సమస్త = ఎల్ల; చేతన = ప్రాణులను; గ్రసనమునాఁడు - గ్రసనము = మింగునట్టి; నాడు = కాలమున; పొంగు = విజృంభించు; లయకాలునిభంగినదల్చి - లయ = ప్రళయకాలపు; కాలుని = యముని; భంగిన్ = వలె; అదల్చి = అదలించి; నిల్వ - నిల్వన్ = నిలబడగా; వాడసదృశ - వాడు = అతడు, ద్వివిదుడు; అసదృశ = సాటిలేని; విక్రమక్రమ - విక్రమ = పరాక్రమ; క్రమ = పద్ధతిలో; విహారమెలర్ప - విహారమున్ = మెలగుటందు; ఎలర్పన్ = ప్రకాశింపజేయగా; సమీపభూజమున్ - సమీప = దగ్గరలోని; భూజమున్ = చెట్టును {భూజము - భూమియందు పుట్టునది, చెట్టు}; వెసఁబెకలించి - వెసన్ = వడిగా; పెకలించి = పీకి; మస్తకము - మస్తకమున్ = తలమీద; వ్రేసెఁజలంబు - వ్రేసెన్ = కొట్టెను; చలంబు = మచ్చరము; బలంబు - బలంబున్ = శక్తి; చొప్పడన్ = తెలియునట్లు.

10.2-550-వ.| ఇట్లు = ఈ విధముగ; వ్రేయ - వ్రేయన్ = కొట్టగా; బలుండప్పుడు - బలుండు = బలరాముడు; అప్పుడు = అప్పుడు.

10.2-551-చ.| ఉరవడి - ఉరవడిన్ = మిక్కుటమైన వేగముగా; దండతాడిత - దండ = కర్రచే; తాడిత = కొట్టబడిన; మహోరగుభంగిఁగడంగి - మహా = గొప్ప; ఉరగున్ = సర్పము; భంగిన్ = వలె; కడంగి = పూని; వీర = వీరరసము అను; సాగరముననేచి - సాగరమునన్ = సముద్రమువలె; ఏచి = విజృంభించి; హేమకటకంబులనొప్పు - హేమ = బంగారు; కటకంబులన్ = కట్లతో; ఒప్పు = ఒప్పుచున్న; సునందనామ - సునంద = సనంద అను {సునందము - బలరాముని ముసలాయుధము పేరు }; నామ = పేరుగల; భీకర = భయము కలిగించెడి; ముసలంబునన్ = ముసలముతో; ద్వివిదుకంఠము - ద్వివిదు = ద్వివిదుని; కంఠమున్ = మెడకాయను; వ్రేసినఁబొల్చె - వ్రేసినన్ = కొట్టగా; పొల్చెన్ = కనబడెను; వాఁడు - వాడు = అతడు; జేగురుగల - జేగురు = జేగురుమన్ను (ఎర్రచారలు); కల = ఉన్నట్టి; కొండచందముననఁగోయని - కొండ = పర్వతము; చందమునన్ = వలె; కో = కో; అని = అని; యార్చి - ఆర్చి = అరిచి; సురల్ = దేవతలు; నుతింపఁగన్ - నుతింపగన్ = స్తుతించగా.

10.2-552-మత్త.| అంత - అంతన్ = అంతట; వాఁడొకయింత - వాడు = అతడు; ఒకయింత = కొద్దిగా; మూర్ఛిలి - మూర్ఛిలి = మూర్ఛపోయి, తెలివితప్పి; యంతలోఁదెలివొంది - అంతలోన్ = వెంటనే; తెలివొంది = తేరుకొని; దుర్దాంతభూరి - దుర్దాంత = అణపరాని; భూరి = మిక్కుటమైన {భూరి - సంఖ్యలలో భూరి వలె పెద్దదైన}; భుజావిజృంభణుఁడై - భుజా = భుజబలము యొక్క; విజృంభణుడు = విజృంభించినవాడు; ఐ = అయ్యి; మహీజము = చెట్టును {మహీజము - మహిన్

(నేలపై) పుట్టునది, చెట్టు}; పూన్చి = ధరించి, ఊచిపెట్టి; దైత్యాంతకాగ్రజు - దైత్యాంతకాగ్రజున్ = బలరాముని; వ్రేసె - వ్రేసెన్ = దెబ్బవేయగా; వ్రేసిననాగ్రహంబున - వ్రేసినన్ = వేయగా; ఆగ్రహమునన్ = కోపముతో; దానినింతింతలై - దానినిన్ = దానిని; ఇంతింతలు = చిన్నచిన్నముక్కలు; ఐ = అయ్యి; ధర - ధరన్ = నేలమీద; రాలఁజేసెనహీనవిక్రమశాలియై - రాలన్ = రాలిపడునట్లు; చేసెన్ = చేసెను; అహీన = మిక్కిలి; విక్రమశాలి = పరాక్రమవంతుడు; ఐ = అయ్యి.

10.2-553-క.| మఱియునుజలముడుగక - మఱియునున్ = ఇంకను; చలము = మచ్చరము; ఉడుగక = తగ్గక; వెసఁదరుచరుఁడొకతరువు - వెసన్ = వడిగా; తరుచరుడు = కోతిగాడు {తరుచరము - తరువుల (చెట్లపై) చరించునది, కోతి}; ఒక = ఒకానొక; తరువున్ = వృక్షమును; వ్రేయఁదాలాంకుఁడనాదరమునఁదునిమిన - వ్రేయన్ = వేయగా; తాలంకుడున్ = బలరాముడు; అనాదరమునన్ = తిరస్కారముతో; తునిమునన్ = ముక్కలు చేయగా; వెండియుఁదొరఁగించెఁగుజంబులతఁడుదోడ్తోఁదునుమన్ - వెండియున్ = మరల; తొరగించెన్ = త్వరత్వరగావేసెను; కుజంబులన్ = చెట్లను; అతడు = వాడు, ద్వివిదుడు; తోడ్తోడన్ = వెంటవెంటనే; తునుమన్ = ముక్కలు చేయగా;

10.2-554-క.| ఆ = ఆ; చందంబున - చందంబునన్ = విధముగ; వనచరుఁడేచి - వనచరుడు = కోతిగాడు; ఏచి = విజృంభించి; మహీరుహచయంబులెల్లను - మహీరుహ = చెట్ల; చయంబులు = సమూహములు; ఎల్లనున్ = అన్నిటిని; హలిపై - హలి = బలరాముని {హలి - హలాయుధముగలవాడు , బలరాముడు}; పైన్ = మీద; పైచి = వేసి; యవి - అవి = అవన్ని; శూన్యమగుటయుఁజూచి - శూన్యము = వ్యర్థము; అగుటయున్ = కాగా; చూచి = చూసి; శిలావృష్టిఁగురిసె - శిలా = రాళ్ళను; వృష్టిన్ = వానగా; కురిసెన్ = కురిపించెను; సురలగ్గింపన్ - సురలు = దేవతలు; అగ్గింపన్ = శ్లాఘించగా.

10.2-555-క.| బలుఁడపుడు - బలుడు = బలరాముడు; అపుడు = అప్పుడు; ఱాలు = రాళ్ళు; తుమురై - తుమురు = పొడిపొడిగా; ఐ = అయ్యి; యిల - ఇలన్ = నేలపై; రాలఁగఁజేసి - రాలగన్ = రాలునట్లు; చేసి = చేసి; యార్వన్ - ఆర్వన్ = సింహనాదము చేయగా; ఏన్ = ఏమాత్రము; వుడుగక - ఉడుగక = వెనుదీయకుండ; యా - ఆ = ఆ; వలిముఖుఁడు - వలిముఖుడు = కోతిగాడు {వలీముఖము - ముడుతలతో కూడిన ముఖము కలది, కోతి}; తాల సన్నిభములయిన - తాల = తాడిచెట్టు; సన్నిభములు = వంటి; అయిన = ఐన; నిజబాహుదండముల నుగ్రుండై - నిజ = తన యొక్క ; బాహుదండములన్ = చేతులు అను కర్రలతో; ఉగ్రుండు = భయంకరుడు; ఐ = అయ్యి.

10.2-556-క.| వడిఁబిడుగుఁబోని - వడిన్ = వేగముగా; పిడుగును = పిడుగును; పోని = పోలిన; పిడికిటఁబొడిచిన - పిడికిటన్ = ముష్టితో; పొడిచినన్ = గుద్దగా; వడి - వడిన్ = వేగము; సెడక - చెడక = తగ్గకుండా; బలుఁడు - బలుడు = బలరాముడు; ముసలము - ముసలమున్ = రోకలిని; హలమున్ = నాగలిని; విడిచి = వదలిపెట్టి; ప్లవంగుని = వానరుని; మెడఁగడు - మెడన్ = కంఠమును; కడు = మిక్కిలి; వెడవెడ = కొద్దికొద్దిగా; బిగియించె - బిగియించెన్ = బిగించెను; గ్రుడ్లు = కనుగుడ్లు; వెలికుబుకంగన్ - వెలి = బయట; కున్ = కు; ఉబుకంగన్ = ఉబుకునట్లుగా.

10.2-557-క.| **వదనమునఁజెవుల** - వదనమునన్ = నోటి నుండి; చెవులన్ = చెవులనుండి; రుధిరము = రక్తము; **మెదడునుదొరఁగంగ** - మెదడును = కొవ్వు; తొరగంగన్ = కారుతుండగా; **వాఁడు** - వాడు = వాడు; **మేదినిమీఁదంజదికిలఁబడి** - మేదిని = నేల; మీదన్ = పైన; చతికిలబడి = కూర్చుండిపోయి; **యొకయింతయు** - ఒకయింతయున్ = చాలాకొంచముకూడ; **మెదలక** - మెదలకన్ = కదలకుండగ; మిడుకంగలేక = లేవలేక; **మృతిఁబొందె** - మృతిన్ = చావును; పొందెన్ = పొందను; నృపా = రాజా.

10.2-558-తే.| **వానిపాటునకప్పుడు** - వాని = వాడి యొక్క; పాటునన్ = పడిపోవుటచేత; అప్పుడు = ఆ సమయమునందు; **వనసమేతమగుచునా** - వన = అడవితో; సమేతము = కూడినది; అగుచున్ = ఔతు; ఆ = ఆ; **శైలరాజమల్లల్లనాడె** - శైలరాజము = పర్వతము, రైవతము; అల్లల్లాడెన్ = చలించెను; **సురగణంబులు** - సురలు = దేవతా; గణంబులున్ = సమూహములు; **రాముపై** - రాము = బలరాముని; పైన్ = మీద; సురభి = మంచిసువాసనగల; కుసుమ = పూల; **వృష్టిగురియించిరతుల** - వృష్టిన్ = వానను; కురియించిరి = కురిపించిరి; అతుల = మిక్కిలి; **సంతుష్టి** - సంతుష్టిన్ = తృప్తితో; మెఱసి = ప్రకాశింపజేసి.

10.2-559-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; **భువనకంటకుండైన** - భువన = లోకములకు; కంటకుడు = బాధించు, ముల్లువలె బాధించు వానిని; ఐన = అయిన; **దుష్టశాఖామృగేంద్రుని** - దుష్ట = చెడ్డ; శాఖామృగ = వానర; ఇంద్రుని = శ్రేష్ఠుని; **వసుంధరకుం** - వసుంధర = భూదేవి; కున్ = కి; బలిచేసి = సంహరించి; సకల = ఎల్ల; **జనంబులుఁబరమానంద** - జనంబులు = ప్రజలు; పరమ = మిక్కిలి; ఆనంద = సంతోషముచేత; కందళిత = వికసించిన; **హృదయారవిందులై** - హృత్ = హృదయము అను; అరవిదలు = పద్మములు; ఐ = అయ్యి; **తన్ను** - తన్నున్ = తనను; **నందింపనయ్యదునందనుండు** - నందింపన్ = సంతోషింపజేయగా; ఆ = ఆ; యదు = యాదవ; నందనుండు = కుమారుడు; నిజ = తన; **నగరంబునకరుదెంచెనని** - నగరంబున్ = పట్టణమున; కున్ = కు; అరుగుదెంచెను = వచ్చెను; అని = అని; శుకుండు = శుకుడు; **వెండియునమ్మనుజపతికిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఆ = ఆ; మనుజపతి = రాజున; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.2-560-సీ.| కోరి = కావలని; సుయోధను = సుయోధనుని; **కూఁతురు** - కూతురు = పుత్రిక; **సర్వలక్షణములుగల్గి** - సర్వ = ఎల్ల; లక్షణములున్ = శుభలక్షణములు; కల్గిన్ = కలిగిన; లక్షణ = లక్షణ అని; **యనంగ** - అనంగన్ = అనగా; **మహినొప్పు** - మహిన్ = భూమిమీద; ఒప్పు = చక్కగానుండెడి; **కన్యకామణి** - కన్యక = పెళ్ళికావలసిన వధువు; మణి = శ్రేష్ఠురాలు; **వివాహంబునఁజక్రహస్తుని** - వివాహంబునన్ = వివాహసమయమున; చక్రహస్తుని = కృష్ణుని {చక్రహస్తుడు - చక్రము ధరించినవాడు, కృష్ణుడు}; **తనూజాతుఁడైన** - తనూజాతుడు = కుమారుడు; ఐన = అయిన; **సాంబుఁడు** - సాంబుడు = సాంబుడు; **బలసాహసముననెత్తుకపోవఁగౌరవులీక్షించి** - బల = బలము చేత; సాహసమునన్ = తెగువచేత; ఎత్తుకుపోవన్ = తీసుకుపోతుండగా; కౌరవులు = కౌరవులు, దుర్యోధనాదులు {కౌరవులు - కురువంశపువారు, ధృతరాష్ట్రుని కుమారులు వందమంది (100), చూ. వివరములకు అనుయుక్తములందు}; ఈక్షించి = చూసి; **కడఁగి** - కడగి = ప్రయత్నపడి;

క్రొవ్వి = మదించి; **పడచువాఁడొకఁడదె** - పడచువాడు = కుర్రవాడు; ఒకడు = ఒక్కడు; అదె = అదిగో; **బాలికఁగొనిపోవుచున్నాఁడుగైకొనకుక్కుమిగిలి** - బాలికన్ = కన్యకను; కొనిపోవుచున్నాడు = తీసుకుపోతున్నాడు; కైకొనక = లక్ష్యపెట్టకుండ; ఉక్కుమిగిలి = బలము అతిశయించి;

10.2-560.1-తే.| **యిట్టి** - ఇట్టి = ఇటువంటి; **దుర్మదుఁగయిముట్టి** - దుర్మదున్ = చెడ్డగర్విష్ఠిని; కయి = చేయి; ముట్టి = అందుకొని; పట్టి = పట్టుకొని; తెచ్చి = తీసుకొచ్చి; జనులు = ప్రజలెల్లరు; **వెఱఁగందఁజెఱపట్టి** - వెఱగందన్ = ఆశ్చర్యపోవునట్లు; చెఱపట్టి = బంధించి; **యునుతుమేని** - ఉనుతుమేని = మనము ఉంచిన పక్షమున; **యదువులు** - యదువులున్ = యాదవులు; **మనలనేమి** - మనలన్ = మనని; ఏమి = ఏమి; **సేయంగఁగలరొ** - చేయంగగలరో = చేయగలరు, ఏమిచేయలేరు; **యనుచుఁగురువృద్ధజనముల** - అనుచున్ = అని; కురు = కురు వంశపు; వృద్ధ = పెద్ద; జనముల = వారి; **యనుమతమున** - అనుమతంబునన్ = అనుజ్ఞతో.

10.2-561-వ.| **ఇట్లుగడంగి** - ఇట్లు = ఈ విధముగ; కడంగి = పూని; **యుద్ధసన్నద్ధులై** - యుద్ధ = యుద్ధమునకు; సన్నద్ధులు = సిద్ధపడినవారు; ఐ = అయ్యి; **బలశౌర్యోపేతులగు** - బల = పెద్దసైన్యముతో; శౌర్యము = పరాక్రమముతో; ఉపేతులు = కూడుకొన్నవారు; అగు = ఐన; కర్ణ = కర్ణుడు; శల్య = శల్యుడు; **భూరిశ్రవోయజ్ఞకేతు** - భూరిశ్రవః = భూరిశ్రవుడు; యజ్ఞకేతు = యజ్ఞకేతుడు; **సుయోధనాదులు** - సుయోధన = దుర్యోధనుడు; ఆదులున్ = మున్నగువారు; **సమున్నతరథారూఢులై** - సమ = మిక్కిలి; ఉన్నత = ఎత్తైన; రథ = రథములపై; ఆరూఢులు = ఎక్కినవారు; ఐ = అయ్యి; **కూడనరిగిన** - కూడనరిగినన్ = వెంటనంటగా; **వారలఁగనుంగొని** - వారలన్ = వారిని; కనుంగొని = చూసి; జాంబవతీనందనుండు = సాంబుడు {జాంబవతీనందనుడు - జాంబవతి అందు కృష్ణునికి జన్మించిన వాడు , సాంబుడు}; మందస్మిత = చిరునవ్వు కల; **వదనారవిందుండగుచు** - వదన = మోము అను; అరవిందుడు = పద్మము కలవాడు; అగుచున్ = ఔతు; సింగంబు = సింహము; **భంగి** - భంగిన్ = వలె; గర్జించుచు = బొబ్బలు వేయుచు; **మణిదీప్తంబైన** - మణి = రత్నాలచే; దీప్తంబు = ప్రకాశించునది; ఐన = అయిన; **చాపంబుఁబూనినిల్చిన** - చాపంబునునన్ = ధనుస్సును; పూని = ధరించి; నిల్చినన్ = నిలువగా; వారును = వారుకూడ; **సాంబునదల్చి** - సాంబున్ = సాంబుడిని; అదల్చి = అదలించి; **నిలునిలుమని** - నిలునిలుము = ఆగిపొమ్ము; అని = అని; పలికి = కేకలేసి.

10.2-562-తే.| **చండకోదండ** - చండ = తీవ్రమైన; కోదండ = ధనుస్సునుండి; ముక్త = విడువబడిన; నిశాత = వాడియైన; **విశిఖజాలమందంద** - విశిఖ = బాణముల యొక్క; జాలమున్ = సమూహమును; అందంద = ఒకదానిమీదొకటి; **పఱపి** - పఱపి = ప్రయోగించి; **యాభీలముగను** - ఆభీలముగను = భయంకరముగ; నందనందననందన = సాంబుని {నందనందననందనుడు - నందుని కొడుకు (కృష్ణుని) కొడుకు , సాంబుడు}; **స్యందనంబు** - స్యందనంబున్ = రథమును; **ముంచిరచలేంద్రమును** - ముంచిరి = మునుగునట్లు చేసిరి; అచల = పర్వత; ఇంద్రమును = శ్రేష్ఠమును; ముంచు = ముంచివేసెడి; మంచు = మంచుతెర; **పగిది** - పగిదిన్ = వలె.

10.2-563-వ.| మఱియును = ఇంకను.

10.2-564-శా.| **శౌర్యాటోప** - శౌర్య = శౌర్యముచేత; ఆటోప = ఉత్సుకతచేత; **విజృంభణంబుల** - విజృంభణంబులన్ = విజృంభించుటచేత; సరోజాతాక్షసూనున్ = సాంబుని {సరోజాతాక్షసూనుడు - సరోజాతాక్షుడు (కృష్ణుడు) యొక్క సూనుడు (కొడుకు), సాంబుడు}; **సురాహార్యస్థైర్యునిమీఁదనేయనతఁడుద్యద్భూరి** - సురాహార్య = మేరుపర్వతమంత {సురాహార్యము - సురా (దేవత) ఆహార్యము (కొండ), మేరుపర్వతము}; స్థైర్యుని = చలింపకనుండువాని; మీదన్ = పైన; వేయన్ = ప్రయోగించగా; అతడున్ = అతడు, సాంబుడు; ఉద్యత్ = ఉప్పొంగుచున్న; భూరి = మిక్కుటమైన; **బాహాబలావార్యుండై** - బాహాబలా = భుజబలముచేత; అవార్యుండు = అడ్డగింపరానివాడు; ఐ = అయ్యి; **శితసాయకాలినవి** - శిత = వాడియైన; సాయిక = బాణముల; ఆలిన్ = సమూహముచేత; అవి = వానిని; **మాయంజేసినన్** - మాయన్ = నశింప; చేసినన్ = చేయగా; దేవతా = దేవతల; **తూర్యంబుల్** - తూర్యంబులు = వాయిద్యములు; **దివి** - దివిన్ = ఆకాశమున; **మ్రోసెఁనంతనతఁడస్తోకప్రతాపోన్నతిన్** - మ్రోసెన్ = మోగినవి; అంతన్ = పిమ్మట; అతడున్ = అతడు; అస్తోక = మిక్కుటమైన {అస్తోకము - తక్కువకానిది,అధికమైనది}; ప్రతాప = శౌర్యము యొక్క; ఉన్నతిన్ = గొప్పదనముచేత.

10.2-565-వ.| **ఇట్లుగడంగి** - ఇట్లు = ఈ విధముగ; కడంగి = ఉత్సాహపడి; **బాణజాలంబులు** - బాణ = బాణముల; జాలంబులున్ = సమూహములను; **పరఁగించి** - పరగించి = ప్రయోగించి; **యందఱకన్నిరూపులై** - అందఱ = అందరి; కిన్ = కి; అన్ని = అన్ని; రూపులు = విధములుగా ఎదుర్కొనువాడు; ఐ = అయ్యి; రథ = తేరులను; రథ్య = గుర్రములను; సూత = రథసారథులను; ధ్వజ = జండాలను; **పతాకాతపత్రంబులు** - పతాకా = జండాలను; ఆతపత్రంబులున్ = గొడుగులను; **చూర్ణంబులుగావించి** - చూర్ణంబులు = నుగ్గునుగ్గు; కాన్ = అగునట్లు; కావించి = చేసి; **విరథులంజేసి** - విరథులన్ = రథమునష్టపోయినవారిని; చేసి = చేసి; **వారల** - వారలన్ = వారిని; **మెయిమఱువులఱువుళ్ళుగావించి** - మెయిమఱపులన్ = కవచములను; అఱవుళ్ళు = చిల్లులుపడినవానిగా; కావించి = చేసి; **యొక్కొక్కనిఁబెక్కు** - ఒక్కొక్కని = ప్రతి ఒక్కరిని; పెక్కు = అనేక; **బాణంబులనుచ్చిపోనేసిన** - బాణంబులన్ = బాణములచేత; ఉచ్చిపోన్ = దూసిపోవునట్లు; ఏసినన్ = వేయగా; వారలు = వారు, కౌరవులు; **శోణితదిగ్ధాంగులై** - శోణిత = రక్తము చేత; దిగ్ధ = తడిసిన; అంగులు = దేహములు కలవారు; ఐ = అయ్యి; కుసుమిత = పుష్పించిన; **కింశుకంబులంబోలియుండిరంత** - కింశుకంబులన్ = మోదుగ చెట్లను; పోలి = సరిపోలుతూ; ఉండిరి = ఉన్నారు; అంతన్ = అంతట.

10.2-566-ఉ.| **వారలనేకులయ్యు** - వారలు = వారు; అనేకులు = చాలామంది; అయ్యున్ = ఐ ఉన్నను; **బలవంతులునయ్యు** - బలవంతులు = బలముకలవారు; అయ్యున్ = అయినప్పటికి; **మహోగ్రసంగరోదార** - మహా = మిక్కిలి; ఉగ్ర = భీకరమైన; సంగర = యుద్ధమునందు; ఉదార = విస్తారమైన; పరాక్రమ = విక్రమము; **ప్రకటదక్షులునయ్యుఁగుమారకున్** - ప్రకట = చూపుటంబు; దక్షులున్ = సమర్థులు; అయ్యున్ = అయినప్పటికి; కుమారకున్ = బాలుని; **జగద్వీరునినొక్కనింజెనకి** - జగత్ = లోకమునందలి; ఒక్కనిన్ = ఒంటరివానిని; చెనకి = తాకి, ఎదిరించి; **ప్రేలును** - ప్రేలునున్ = పేలును కూడ; **వంపఁగలేక** - వంపలేక = వంచలేక; **సిగ్గునంగూరిన** - సిగ్గునన్ = లజ్జతో;

కూరిన = పొందిన; చింతనొండొరులఁగూడుచు - చింతన్ = విచారముతో; కూడుచున్ = కలిసికొనుచు; విచ్చుచు - విచ్చుచున్ = విడిపోతూ; వెచ్చనూర్చుచున్ - వెచ్చనూర్చుచున్ = నిట్టూరుస్తు.

10.2-567-వ.| మగిడి = మరల; సమరసన్నద్ధులై - సమర = యుద్ధమునకు; సన్నద్ధులు = సిద్ధపడినవారు; ఐ = అయ్యి; సంరంభించి = త్వరపాటుతో పూని.

10.2-568-ఉ.| అందఱునొక్కపెట్ట - అందఱున్ = అందరు; ఒక్కపెట్టన్ = ఒక్కసారిగా; దనుజాంతకనందనుఁజుట్టుముట్టి - దనుజాంతకనందనున్ = సాంబుని; చుట్టుముట్టి = చుట్టును ఎదిరించి; యందంద - అందంద = మాటిమాటికి; నిశాత = వాడియైన; సాయక = బాణముల; చయంబుల - చయంబులన్ = సమూహమునందు; ముంచి = ఆవరించి; రథంబునుగ్ర - రథంబును = రథమును; ఉగ్ర = భయంకరమైన; లీలందునుమాడి - లీలన్ = రీతిలో; తునుమాడి = తెగనరికి; చాపము = వింటిని; చలంబునఁద్రుంచి - చలంబునన్ = పట్టుదలతో; త్రుంచి = నరికి; హయాలిఁజంపి - హయ = గుర్రముల; ఆలిన్ = సమూహమును; చంపి = చంపి; సూతుందెగటార్చి - సూతున్ = సారథిని; తెగటార్చి = చంపి; యంత - అంతన్ = అంతట; విరథుండగుడున్ - విరథుండు = రథములేనివాడి; అగుడున్ = అగుటచేత; వెసఁజొచ్చి - వెస = వడిగా; చొచ్చి = చేరబోయి; పట్టినన్ = పట్టుకొనగా.

10.2-569-తే.| బాలకుఁడు - బాలకుడు = పిల్లవాడు; చేయునది = చేయగలిగినది; లేక = లేకపోవుటచేత; పట్టువడియెఁగౌరవులుదమ - పట్టుపడియె = పట్టుబడెను; కౌరవులున్ = కౌరవులు; తమ = వారి; మనములఁగౌతుకంబులొలయఁ - మనములన్ = మనస్సులందు; కౌతుకంబులు = కుతూహలములు; ఒలయన్ = అతిశయింపగా; సాంబునిఁగన్యకాయుక్తముగనుబురమునకుఁదెచ్చిరతులవిభూతి - సాంబునిన్ = సాంబుడుని; కన్యకా = బాలికతో; యుక్తముగను = పాటు; పురమున్ = పట్టణమున; కున్ = కు; తెచ్చిరి = తీసుకొచ్చిరి; అతుల = సాటిలేని; విభూతిన్ = వైభవము; మెఱసి = ప్రకాశింపజేసి.

10.2-570-వ.| అంత - అంతన్ = అంతట; ద్వారకానగరంబున - ద్వారకా = ద్వారకా; నగరంబునన్ = నగరమునందు.

10.2-571-ఉ.| జాంబవతేయు = సాంబుని; వార్త = వృత్తాంతము; యదుజాతులు = బలరామకృష్ణులు; నారదయోగిచే - నారద = నారద; యోగి = ముని; చేన్ = వలన; సమస్తంబును = సర్వమును; విన్నవారగుచు - విన్నవారు = వినినవారు; అగుచున్ = ఔతు; సంగరకౌతుకముప్పతిల్లఁజిత్తంబులఁగౌరవాన్వయకదంబమునొక్కటనుక్కడంచు - సంగర = యుద్ధ; కౌతుకము = కుతూహలములు; ఉప్పతిల్లన్ = పుట్టుచుండగా; చిత్తంబులన్ = మనసులందు; కౌరవా = కౌరవవంశస్థుల; కదంబమున్ = అందరిని; ఒక్కటన్ = ఒక్కసారిగా; ఉక్కడంచు = చంపేయాలన్నంత; కోపంబుననుగ్రసేన - కోపంబుననున్ = కోపముతో; ఉగ్రసేన = ఉగ్రసేనుడు అను; జనపాలుననుజ్ఞననూన - జనపాలున్ = రాజు; అనుజ్ఞన్ = అనుమతిని; అనూన = సమస్తమైన; సైన్యముల్ = సేనలు.

10.2-572-తే.| కూడి = కూడగట్టుకొని; నడవంగఁగని - నడవన్ = బయలుదేరిపోతుండగా; కని = చూసి; వారితోడ - వారి = వారల; తోడన్ = తోటి; బలుఁడు - బలుడు = బలరాముడు; ధార్తరాష్ట్రులు - ధార్తరాష్ట్రులు = కౌరవులు {దార్తరాష్ట్రులు - ధృతరాష్ట్రుని కొడుకులు, కౌరవులు 100 మంది}; మనకునెంతయును - మన = మన; కున్ = కు; ఎంతయున్ = మిక్కిలి; డాసినట్టి = దగ్గరి; బంధులు - బంధులున్ = బంధువులు; వారిపైనిట్టి - వారి = వారల; పైన్ = మీద; ఇట్టి = ఇటువంటి; యలుకనెత్తి - అలుకన్ = కోపగించుట; ఎత్తి = దండెత్తి; చనుచుంట - చనుచుంటన్ = పోవుట; యిది - ఇది = ఇది; నీతియే - నీతియె = పాడియేనా; తలంప - తలంపన్ = విచారించగా.

10.2-573-వ.| అని = అని; వారల - వారలన్ = వారని; వారించి = ఆపి; తత్క్షణంబ = వెంటనే; బంధుప్రియుండైన - బంధు = బంధవుల ఎడ ; ప్రియుండు = ప్రీతి కలవాడు; ఐన = అయిన; బలరాముండనలార్కసంకాశంబగు - బలరాముండు = బలరాముడు; అనల = అగ్నితో; అనలార్క = సూర్యునితో; సంకాశంబు = పోలినది; అగు = ఐన; కాంచనరథంబెక్కి - కాంచన = బంగారు; రథంబున్ = తేరుని; ఎక్కి = ఎక్కి; యనురక్తులైన - అనురక్తులు = ప్రీతి కలవారు; ఐన = అయిన; భూసురులునునుద్ధవాదులగు - భూసురులును = విప్రులు; ఉద్ధవ = ఉద్ధవుడు; ఆదులున్ = మున్నగువారు; అగు = ఐన; కులవృద్ధులును - కుల = కులమునందు; వృద్ధులును = పెద్దలు; సేవింపంగరిపురంబునకుంజని - సేవింపన్ = కొలుచుచుండగా; కరిపురంబున్ = హస్తినాపురమున; కున్ = కు; చని = వెళ్ళి; తత్పురోపకంఠవనంబున - తత్ = ఆ; పుర = పట్టణము యొక్క; ఉపకంఠ = దాపునగల; వనంబునన్ = తోటయందు; సురభికుసుమ - సురభి = మంచి సువాసనలు కల; కుసుమ = పూలుతో; ఫలభరిత - ఫల = పళ్ళతో; భరిత = నిండియున్న; తరుచ్ఛాయా - తరు = చెట్ల; ఛాయా = నీడలలో; విరచిత = ఏర్పరచిన; చంద్రకాంతశిలాతలంబునందు - చంద్రకాంతశిలా = చలువరాతి; తలంబున్ = ప్రదేశము; అందున్ = లో; వసియించి = ఉండి; మహితగ్రహమధ్యగతుండైన - మహిత = మహిమాన్వితమైన; గ్రహ = నవగ్రహముల {నవగ్రహములు - 1సూర్యుడు 2చంద్రుడు 3అంగారకుడు 4బుధుడు 5బృహస్పతి 6శుక్రుడు 7శని 8రాహువు 9కేతువు}; మధ్య = నడుమ; గతుండు = ఉండువాడు; ఐన = అయిన; పూర్ణచంద్రుననుకరించి - పూర్ణచంద్రునిన్ = నిండుచంద్రుని; అనుకరించి = పోలి; యుండెనంతఁగార్యబోధనంబు - ఉండెను = ఉండెను; అంతన్ = అంతట; కార్యబోధనంబున్ = వచ్చినపనితెలియ; సేయుటకై - చేయుట = చేయుట; కై = కోసము; కౌరవులకడకుఁబ్రబుద్ధుండైన - కౌరవుల = కౌరవుల; కడ = వద్ద; కున్ = కు; ప్రబుద్ధుండు = మిక్కిలి బద్ధిశాలి; ఐన = అయిన; యుద్ధవునింబనిచినంజని - ఉద్ధవునిన్ = ఉద్ధవుడిని; పనిచినన్ = పంపించగా; చని = వెళ్ళి; యతండాంబికేయునకు - అతండు = అతను; ఆంబికేయున్ = ధృతరాష్ట్రున {ఆంబికేయుడు - అంబిక యందు వ్యాసభగవానుని వలన పుట్టిన వాడు, ధృతరాష్ట్రుడు}; కున్ = కు; ధనురాచార్యాపగాతనూభవ - ధనురాచార్య = ద్రోణాచార్యుడు {ధనురాచార్యుడు - కౌరవపాండవులకు ధనుర్విద్య బోధించిన ఆచార్యుడు , ద్రోణుడు}; ఆపగాతనూభవ = భీష్ముడు {ఆపగాతనూభవుడు - ఆపగా (ఉదకముచే పోవునది , గంగకు) శంతనుని వలన పుట్టినవాడు , భీష్ముడు}; సుయోధనులకుంబ్రణమిల్లి - సుయోధనులు = దుర్యోధనుల; కున్ = కు; ప్రణమిల్లి = నమస్కరించి;

**వారిచేతనభినందితుండై** - వారి = వారి; చేతన్ = చేత; అభినందితుండు = సమ్మానింపబడినవాడు; ఐ = అయ్యి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-574-సీ.| **భూరియశోధనులార** - భూరి = అత్యధికమైన; యశః = కీర్తి అను; ధనులారా = ధనము సమృద్ధిగా కలవారలూ; తాలాంకుండు = బలరాముడు {తాలాంకుడు - తాడిచెట్టు జండాగా కలవాడు, బలరాముడు}; చనుదెంచి = వచ్చి; **నగరోపవనమునందునున్నవాఁడనిన** - నగర = పట్టణము దగ్గరి; ఉపవనమున్ = తోట; అందున్ = లో; ఉన్నవాడు = ఉన్నాడు; అనినన్ = అని చెప్పగా; **వారుత్సాహమున** - వారు = వారు; ఉత్సాహమునన్ = ఉత్సాహముతో; **బలుఁబొడగను** - బలున్ = బలరాముని; పొడగను = చూచెడి; వేడుక = కుతూహలము; **బుద్ధిఁదోఁపఁదనరారు** - బుద్ధిన్ = మనస్సునందు; తోపన్ = కలుగగా; తనరారు = ఉన్నతమైన; **కానికల్గొని** - కానికల్ = కానుకలు, బహుమతులు; కొని = తీసుకొని; చని = వెళ్ళి; **యర్ఘ్యపాద్యాది** - అర్ఘ్య = అర్ఘ్యము; పాద్య = పాద్యము; ఆది = మున్నగు; సత్కృతులు = మర్యాదలు; **నెయ్యమునఁజేసి** - నెయ్యమునన్ = ప్రీతితో; చేసి = చేసి; **ధేనువునిచ్చి** - ధేనువున్ = పాడిఆవుని; ఇచ్చి = ఇచ్చి; సమ్మానించి = గౌరవించి; **యందఱునందంద** - అందఱున్ = అందరున్; అందంద = మరీమరీ, పునఃపునః; **వందనంబాచరించి** - వందనంబు = నమస్కారము; ఆచరించి = చేసి.

10.2-574.1-తే.| **యుచితభంగినిచటఁగూర్చున్న** - ఉచిత = తగిన; భంగిన్ = విధముగా; అచటన్ = అక్కడ; కూర్చున్న = ఆశీనులై ఉన్న; **యెడనుగుశలమే** - ఎడను = సమయమునందు; కుశలమే = క్షేమమే; **మీకు** - మీ = మీ; కున్ = కు; **మాకునుగుశలమనుచుఁబలికె** - మా = మా అందర; కున్ = కు; కుశలము = క్షేమమే; అనుచున్ = అని; పలికె = పలకరించి; **రాముఁడు** - రాముడు = బలరాముడు; **కురునరపాలుఁజూచి** - కురునరపాలున్ = ధృతరాష్ట్రుని; చూచి = చూసి; **యచటి** - అచటి = అక్కడి; జనములు = వారు; **వినఁగనిట్లనియెఁదెలియ** - వినగన్ = వినునట్లుగా; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; తెలియన్ = తెలియునట్లు.

10.2-575-ఉ.| మా = మా యొక్క ; **నరనాథునాజ్ఞ** - నరనాథున్ = ఉగ్రసేన రాజు ; ఆజ్ఞన్ = ఉత్తరువును; నిజమస్తములన్ధరియించి = శిరసావహించి; కౌరవుల్ = కురువంశస్థులు; **మానుగఁజేయుటొప్పగుఁ గుమారకు నొక్కనిఁబెక్కు** - మానుగన్ = చక్కగా; చేయుట = నడచుట; ఒప్పు = సరియైనది; అగున్ = ఐ ఉండును; కుమారకుని = చిన్నపిల్లవానిని; ఒక్కనిన్ = ఒక్కడిని; పెక్కు = అనేకులైన; యూథపుల్ = యోధులైన పురుషులు; **పూనిన** - పూనినన్ = కూడగట్టుకొన్న; **లావుమైనెదిరి** - లావుమైన్ = బలములతో; ఎదిరి = తాకి, ఎదిరించి; **పోర** - పోరన్ = యుద్ధముచేసి; జయించుట = గెలుచుట; **మీఁది** - మీది = మీ యొక్క; తప్పు = నేరము; **తప్పైననుగాచె** - తప్పు = నేరము; ఐననున్ = అయినప్పటికి; కాచెన్ = మన్నించెను; బాంధవ = బంధువుల యెడ; **హితాత్మకుఁడై** - హిత = మేలుకోరు; ఆత్మకుడు = మనస్సుకలవాడు; ఐ = అయ్యి; **మనుజాధినాథుఁడున్** - మనుజాధినాథుడున్ = మహారాజు.

10.2-576-క.| అను = అనెడి; మాటలు = పలుకులు; విని = విని; కౌరవజననాయకుఁడాత్మనలిగి - కౌరవజననాయకుడు = దుర్యోధనుడు; ఆత్మన్ = మనస్సునందు; అలిగి = కోపించి; చాలుఁబురే - చాలున్ = చాలించు; పురో = ఔరా; యేమనఁగలదు - ఏమనగలదు = ఏమనుటకున్నది; కాలగతి - కాల = కాలము యొక్క; గతి = ప్రభావము; చక్కనఁగాలందొడుగు - చక్కనన్ = చక్కగా; కాలన్ = కాళ్ళకు; తొడగు = తొడుగుకొను; పాదుకలుదలకెక్కెన్ - పాదుకలున్ = చెప్పులు; తల = తల మీద; కిన్ = కి; ఎక్కెన్ = ఎక్కినవి.

10.2-577-ఆ.| మనము - మనమున్ = మనం (కౌరవులం); బంధువరుస - బంధు = చుట్టరికపు; వరుసన్ = వరుసను; మన్నించు = గౌరవించు; మన్ననఁగాదె - మన్ననన్ = గౌరవములచేతనే; కాదె = కదా; రాజ్యభోగగరిమఁబొదలి - రాజ్య = రాజరికపు; భోగ = భోగముల; గరిమన్ = గొప్పదనముతో; పొదలి = అతిశయించి; వసుధఁబేరుగలిగి - వసుధన్ = భూమండలమునందు; పేరు = ప్రఖ్యాతి; కలిగి = పొంది; వాసికినెక్కుటఁదమకుననుభవింపఁదగని - వాసికిన్ = ప్రసిద్ధి; కిన్ = కి; ఎక్కుటన్ = పొందుట చేత; తమ = వారి; కున్ = కి; అనుభవింపన్ = అనుభవించుటకు; తగని = మీరిన; యట్టి - అట్టి = అటువంటి.

10.2-578-వ.| సితచ్ఛత్ర - సిత = తెల్లని; ఛత్ర = గొడుగు; చామర = వింజామర; శంఖ = శంఖము; కిరీట = కిరీటము; చిత్రశయ్యా - చిత్రశయ్య = విశిష్టమైనపాన్పులు; సౌధ = భవనములు; సింహాసనంబులుగైకొనుట - సింహాసనంబులున్ = సింహాసనములు; కైకొనుట = చేపట్టగలుగుట; మనమందెమేలంబునంగాదె - మనమున్ = మన; మందెమేలంబునన్ = ఉపేక్షచేత; కాదె = కాదా; యిట్టిచో - ఇట్టిచో = ఇలా ఉండగా; సరివారునుంబోలెనూరక - సరి = సమానస్థాయి; వారునున్ = వారి; పోలెన్ = వలె; ఊరక = ఉత్తినే; గర్వించు = అహంకరించు; యదుకులులతోడి - యదుకులుల = యాదవవంశస్థుల; తోడి = తోటి; సంబంధ = సంబంధాలు; సఖ్యంబులు - సఖ్యంబులున్ = మిత్రత్వములు; సాలుఁబాములకుఁబాలు - చాలున్ = ఇక చాలు; పాములు = సర్పముల; కున్ = కు; పాలు = క్షీరములు; వోసి - పోసి = ఇచ్చి; పెంచిన - పెంచినన్ = పోషించినను; విషంబుదప్పునే - విషంబున్ = విషము; తప్పునే = పోవునా; మమ్ముందమ - మమ్మున్ = మమ్మల్ని; తమ = వారి; పంపుసేయమనుట - పంపున్ = ఉత్తరువులు అనుసరించుట; చేయుము = చేయమని; అనుట = అని చెప్పుట; సిగ్గులేకుంటఁగాదె - శిగ్గు = శిగ్గు {శిగ్గు - స్తుత్యాదులచే కలిగు సంకోచము}; లేకుంటన్ = లేకపోవుటచేత; కాదె = కాదా; యదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ; దివ్యాస్త్రకోవిదులైన - దివ్య = బహుగొప్ప; అస్త్ర = అస్త్రవిద్యలందు; కోవిదులు = పండితులు; ఐన = అగు; గంగానందన = భీష్ముడు; గురు = ద్రోణాచార్యుడు; కృపాశ్వత్థామ - కృప = కృపాచార్యుడు; అశ్వత్థామ = అస్వత్థాముడు; కర్ణాది - కర్ణ = కర్ణుడు; ఆది = మొదలగు; యోధవీరులకున్ - యోధ = శూరులైన; వీరులు = వీరులు; కున్ = కు; లోఁబడ్డవానిని - లోబడ్డ = చిక్కిన; వానినిన్ = వాడిని; మహేంద్రునకైనను - మహేంద్రున్ = మహేంద్రుడి; కిన్ = కి; ఐనను = అయినను; విడిపింపఁవచ్చునే - విడిపింపన్ = విడిపించుట; వచ్చునే = శక్యమగునా, కాదు; యహహ - అహహ = ఔరా; వృథాజల్పంబులకేమిపని - వృథా = అనవసరపు; జల్పంబుల్ = ప్రేలాపన; కిన్ = కు; ఏమి = ఏమిటి; పని = అవసరము; యని - అని = అని; దుర్భాషలాడుచు - దుర్భాషలు = నిందలు;

ఆడుచున్ = పలుకుతు; దిగ్గున - దిగ్గునన్ = చటుక్కున; లేచి = లేచిపోయి; నిజమందిరంబునకుంజనియెనప్పుడు - నిజ = తన; మందిరంబున్ = నివాసమున; కున్ = కు; చనియె = వెళ్ళిపోయెను; అప్పుడు = అప్పుడు; హలాయుధుండమ్మాటలకదిరిపడి - హలాయుధుండు = బలరాముడు {హలాయుధుడు - నాగలిఆయుధము కలవాడు, బలరాముడు}; ఆ = ఆ; మాటలు = పలుకులు; కున్ = కు; అదిరిపడి = కోపించి.

10.2-579-ఉ.| కౌరవుఁడాడి - కౌరవుడు = దుర్యోధనుడు {కౌరవుడు - కురువంశపు వాడు, దుర్యోధనుడు}; ఆడి = అని; పోయిన = వెళ్ళిపోయిన; యగౌరవభాషలకాత్మఁగిన్క - అగౌరవ = అవమానపూర్వక; భాషల్ = మాటల; కున్ = కి; ఆత్మన్ = మనస్సునందు; కిన్కన్ = కోపము; దైవాఱఁగనుల్లసత్ప్రళయభానునికైవడి - దైవాఱన్ = అతిశయించగా; ఉల్లసత్ = మిక్కిలిప్రకాశించుచున్న; ప్రళయ = ప్రళయకాలపు; భానుని = సూర్యుని {భానుడు - ప్రకాశించువాడు, సూర్యుడు}; కైవడిన్ = వలె; మండి = మండిపడి; చండ = తీవ్రమైన; రోషారుణితాంబకుండగుచు - రోష = కోపముచేత; అరుణిత = ఎర్రబారిన; అంబకుండు = కన్నులు కలవాడు; అగుచున్ = ఔతు; యాదవవృద్ధులఁజూచి - యాదవ = యాదవులలో; వృద్ధులను = పెద్దవారిని; చూచి = చూసి; పల్కెఁబెంపారిన - పల్కెన్ = పలికెను; పెంపారిన = పెద్దదైపోయిన; రాజ్యవైభవ - రాజ్య = రాజ్యాధికార; వైభవ = వైభవముచేత; మదాంధుల - మద = కొవ్వువలన; అంధులు = కళ్ళుకనిపించనివారి; మాటలు = మాటలు; మీరు = మీరు; వింటిరే = విన్నారా.

10.2-580-తే.| శ్రీమదాంధులు - శ్రీ = సంపదలవలని; మద = కోవ్వుచేత; అంధులు = కన్నులు కనుపించనివారు; సామంబుచేతఁజక్కఁబడుదురే - సామంబున్ = మంచిగాచెప్పుట; చేతన్ = వలన; చక్కబడుదురే = బాగుపడుదురా, బాగుపడరు; యెందుబోయఁడుబసులఁదోలు - ఎందున్ = ఎక్కడైనను; బోయడు = వేటగాడు; పసులన్ = జంతువులను; తోలు = తఱుమునట్టి; పగిదినుగ్రభుజా - పగిదిన్ = విధమున; భుజ = భుజబలము యొక్క; విజృంభణ = విజృంభణమును; సమగ్ర = సంపూర్ణమైన; సుమహితాటోపమనిలోనఁజూపకున్న - సుమహిత = మిక్కిలి అధికమైన; ఆటోపమున్ = పరాక్రమమును; అని = యుద్ధము; లోనన్ = అందు; చూపకున్న = చూపించకపోయినచో.

10.2-581-క.| కౌరవులు - కౌరవులున్ = కౌరవులను; సమయఁజేయనుదారత - సమయ = అణచుట; చేయన్ = చేయుటకు; ఉదారతన్ = ఉత్సాహముతో; యదువీరవరుల - యదు = యాదవకుల; వీర = యోధులలో; వరులన్ = ఉత్తములను; దామోదరుఁడున్ - దామోదరుడున్ = కృష్ణుడు; రా - రాన్ = వస్తుండగా; రావలదని - రావలదు = రావద్దు; అని = అని; యచ్చట - అచ్చటన్ = అక్కడ; వారించితిఁగాదె - వారించితిన్ = అడ్డుచెప్పితిని; కాదె = కదా; బంధువత్సల - బంధు = బంధువుల యెడలి; వత్సల = ప్రీతి; యుక్తిన్ = తోటి.

10.2-582-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

10.2-583-సీ.| ఏ = ఏ; దేవు = భగవంతుని; భృత్యులై - భృత్యులు = భక్తులు; ఐ = అయ్యి; యింద్రాది - ఇంద్ర = ఇద్రుడు; ఆది = మున్నగు; దిక్పాలవరులు - దిక్పాల = దిక్పాలక {అష్టదిక్పాలకులు - 1 ఇంద్రుడు - తూర్పు దిక్కునకు 2 అగ్ని - ఆగ్నేయ మూలకు 3 యముడు - దక్షిణ దిక్కునకు 4 నిర్రుతి - నైఋతి మూలకు 5 వరుణుడు - పడమటి దిక్కునకు 6 వాయువు -వాయవ్య మూలకు 7 కుబేరుడు - ఉత్తర దిక్కునకు 8 ఈశానుడు - ఈశాన్య మూలకు పరిపాలకులు}; వరులున్ = ఉత్తములు; భజింతురు = కొలచెదరు; వరుసతోడనే - వరుసన్ = క్రమము; తోడన్ = తోటి; ఏ = ఏ; దేవుమందిరంబేపారు - దేవున్ = దేవుని; మందిరంబున్ = నివాసము; ఏపారున్ = అతిశయించును; దేవతాతరు = కల్పవృక్షము యొక్క; సభావిభవసుందరతఁజెంది - సభా = సభ యొక్క; విభవ = వైభవము; సుందరతన్ = అందమును; చెంది = పొంది; యే - ఏ = ఏ; దేవుపదయుగంబేప్రొద్దు - దేవు = దేవుని; పద = పాదముల; యుగంబు = జట; ఏపొద్దు = సర్వదా; సేవించునఖిల - సేవించున్ = కొలచును; అఖిల = ఎల్ల; జగన్మాతయైన - జగత్ = లోకములకు; మాత = తల్లి; ఐన = అగు; లక్ష్మి = లక్ష్మీదేవి; యే - ఏ = ఏ; దేవు = దేవుని; చారుసమిద్ధకళాంశ - చారు = మనోజ్ఞమైన; సమిద్ధ = మిక్కిలి ప్రకాశవంతమైన; కళ = కళ యొక్క; అంశ = చిరుభాగముచేత; సంభవులము = జనించినవారము; పద్మజభవులు - పద్మజ = బ్రహ్మదేవుడు; భవులు = శివుడులు; నేనునట్టి - నేనున్ = నేను; అట్టి = అటువంటి.

10.2-583.1-తే.| దేవుండు = దేవుడు; దుష్టసంహారకుండు - దుష్ట = దుష్టులను; సంహారకుండు = సంహరించువాడు; హరి = కృష్ణుడు; ముకుందుండు = కృష్ణుడు; పంపుసేయంగనొప్పునుగ్రసేనుని - పంపు = ఆజ్ఞాపాలనము; చేయగన్ = చేయుచుండగా; ఒప్పు = చక్కగానుండెడి; ఉగ్రసేనుని = ఉగ్రసేనుని; రాజ్యసమగ్రగరిమ - రాజ్య = రాజ్యాధికారము యొక్క; సమగ్రగరిమ = సార్వభౌమత్వము; యంతయునుదార - అంతయునున్ = ఎల్ల; తార = తాము; యిచ్చినదంట - ఇచ్చినది = ఇచ్చినదే; అంట = అట; తలఁప - తలపన్ = విచారించగా.

10.2-584-చ.| అదియునుగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ; యెవ్వని - ఎవ్వని = ఎవనియొక్క; పదాంబుజ - పద = పాదములు అను ; అంబుజ = పద్మముల; చారురజోవితానమా - చారు = చక్కటి; రజస్ = ధూళికణముల; వితానము = సమూహముచేత; ఆ = ఆ ప్రసిద్ధులైన; త్రిదివవరాది - త్రిదివవర = ఇంద్రుడు; ఆది = మున్నగు; దిక్పతి = అష్టదిక్పతుల; కిరీటములందునలంకరించు - కిరీటములు = కిరీటములు; అందున్ = అందు; అలంకరించున్ = గౌరవముగా ఉండునో; భూవిదితపుఁదీర్థముంగడుఁబవిత్రము - భూ = భూలోకమండలి; విదితపు = ప్రసిద్ధమైనట్టి; తీర్థమున్ = పుణ్యతీర్థమును; పవిత్రము = పవిత్రమైనదిగా; సేయునునట్టి - చేయునున్ = చేయునో; అట్టి = అటువంటి; కృష్ణుచేఁబొదలిన - కృష్ణు = కృష్ణుని; చేన్ = చేత; పొదలిన = వృద్ధిచెందిన; రాజ్యచిహ్నములఁబొందఁగ - రాజ్య = రాజ్యాధికారముచూపు; చిహ్నములన్ = గుర్తులను; పొందగన్ = పొందుట; రాదఁట - రాదు = కూడదు; అట = అట; యేమిచోద్యమో - ఏమి = ఎలాంటి; చోద్యమో = వింతో ఇది.

10.2-585-క.| తామఁట - తాము = వారు; అటన్ = అట; తలఁపందలలఁట - తలపన్ = విచారించినచో; తలలు = శిరస్సులు; అట = అట; యేమఁట - ఏము = మేము; అట = అట; పాదుకలమఁటఁ - పాదుకలము = కాలి చెప్పులము;

అట = అట; **గణింపఁగ** - గణింపగన్ = ఎంచిచూసినచో; **రాజ్యశ్రీమదముననిట్లాడిన** - రాజ్య = రాజ్యాధికారము అను; శ్రీ = సంపదలవలని; మదమునన్ = కొవ్వువలన; ఇట్లు = ఇలా; ఆడిన = పలికిన; **యీ** - ఈ = ఈ; **మనుజాధముని** - మనుజ = మానవులలో; అధముని = నీచుని; **మాటకేమన** - మాట = మాటలు; కున్ = కి; ఏమి = ఎట్టి యుక్తములు; అనన్ = అనుటకు; వచ్చున్ = వీలగును.

10.2-586-వ.| అని = అని; **సక్రోధమానసుండై** - సక్రోధ = కోపముతో కూడిన; మానసుండు = మనస్సు కలవాడు; ఐ = అయ్యి; **యప్పుడు** - అప్పుడు = అప్పుడు.

10.2-587-క.| **ధారుణినిటమీఁదట** - ధారుణిన్ = భూమండలమును; ఇటమీదట = ఇకపైన; **నిష్కౌరవముగఁజేయకున్నఁగాదని** - నిష్కౌరవము = కౌరవవంశస్థుల లేనిది; కన్ = అగునట్లు; చేయకున్న = చేయకపోయిన పక్షమున; కాదు = సరికాదు; అని = అని; **యుగ్రాకారుండై** - ఉగ్రా = భీకరమైన; ఆకారుండు = ఆకారము కలవాడు; ఐ = అయ్యి; **బలభద్రుఁడు** - బలభద్రుడు = బలరాముడు; **సీరము** - సీరమున్ = నాగేటి ఆయుధమును; **వెసఁబూన్చి** - వెసన్ = వడితో; పూన్చి = సంధించి; **లావుఁజేవయునెసఁగన్** - లావున్ = శక్తి; చేవయున్ = సామర్థ్యము; ఎసగన్ = అతిశయించగా.

10.2-588-వ.| ఇట్లు = ఈ విధముగా ; పూని = సిద్ధమై; **కౌరవరాజధానియైన** - కౌరవ = కౌరవుల; రాజధాని = ముఖ్యపట్టణము; ఐన = అయిన; **కరినగరంబు** - కరినగరంబున్ = హస్తినాపురమును; **కడతల** - కడ = చివరి, కొన; తల = తట్టునందు; **హలాగ్రంబునుజొనిపి** - హల = నాగేటి ఆయుధము యొక్క; అగ్రంబున్ = కొనను; చొనిపి = దూర్చి; **యప్పుటభేదనవిస్తారంబగు** - ఆ = ఆ; పుటభేదన = పట్టణము అంత; విస్తారంబు = విస్తరించినది; అగు = ఐన; **గడ్డ** - గడ్డన్ = నేలపలకను, నేలపెళ్ళను; **భుజాగర్వ** - భుజా = భుజబలముయొక్క; గర్వ = అధిక్యముచేత; **దుర్వారుండై** - దుర్వారుండు = వారింపరానివాడు; ఐ = అయ్యి; పెకలించి = పెళ్ళగించి; తిగిచి = లాగి; **గంగాప్రవాహంబునంబడఁద్రోయ** - గంగా = గంగానదీ; ప్రవాహంబునన్ = ప్రవాహమునందు; పడ = పడునట్లు; త్రోయన్ = తోయుటకు; **గమకించిననప్పుడు** - గమకించినన్ = ప్రయత్నిస్తుండగా; అప్పుడు = ఆ సమయమునందు; **మహాజలమధ్య** - మహాజల = సముద్రపునీటి; మద్యన్ = నడుమ; **విలోలంబగు** - విలోలంబు = తూగునది; అగు = అయ్యెడి; నావ = పడవ; **చందంబుననన్నగరంబు** - చందంబునన్ = వలె; ఆ = ఆ; నగరంబు = పట్టణము; వడవడ = వడవడ అనుచు; **వడంకుచు** - వడంకుచున్ = వణకిపోతూ; గోపుర = గోపురములు; వప్ర = కోట; ప్రాకార = ప్రహరీగోడలు; **సౌధాట్టాలక** - సౌధా = భవంతులు; అట్టాలక = మేడలు; తోరణ = తలవాకిళ్ళు; ధ్వజ = ధ్వజస్తంభములు; ద్వార = గుమ్మాలు; కవాట = తులుపులు; కుడ్య = గోడలు; వీథీ = ఇండ్లవరుసలు; **యుతంబుగానొడ్డగెడపైనఁబౌరజనంబులు** - యుతంబుగాన్ = కూడినదిగా; ఒడ్డగెడవు = ఒరిగినది; ఐనన్ = కాగా; పౌర = పురమునందలి; జనంబులున్ = ప్రజలు; **పుడమినడుగులిడంగ** - పుడమిన్ = నేలమీద; అడుగు = అడుగులు; ఇడంగన్ = వేయుటకు; రాక = వీలుపడక; **తడంబడుచునార్తులై** - తడంబడచున్ = తడబడుతు; ఆర్తులు = దుఃఖమునొందినవారు; ఐ = అయ్యి; **కుయ్యిడుచుండిరట్టియెడనమ్మహోత్పాతంబులుగనుంగొని** - కుయ్యిడుచుండిరి =

మొరపెట్టసాగిరి; అట్టి = అలాంటి; ఎడన్ = సమయమునందు; ఆ = ఆ; మహా = గొప్ప; ఉత్పాతంబులున్ = ఉపద్రవములను; కనుంగొని = చూసి; **తాలాంకుండుగినుక** - తాలంకుండున్ = బలరాముడు; కినుకన్ = కోపము; **వొడమి** - వొడమి = కలిగి; కావించిన = చేసిన; **యుపద్రవంబుగానెఱింగి** - ఉపద్రవంబు = ప్రమాదము; కాన్ = అయినట్లు; ఎఱింగి = తెలిసికొని; **దానికిఁబ్రతీకారంబు** - దాని = ఆ ఉపద్రవమున; కిన్ = కు; ప్రతీకారంబున్ = ప్రతిక్రియ; **లేమినిగళవళంబున** - లేమిని = లేకపోవుటచేత; కళవళంబునన్ = గాబరాతో; **భయాకులమానసులై** - భయ = భయపడుటచే; ఆకుల = కలతచెందిన; మానసులు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; పుత్ర = కొడుకులు; మిత్ర = హితులు; కళత్ర = భార్యలు; బంధు = జ్ఞాతులు; భృత్య = సేవకులు; పౌరజన = పురప్రజలతో; సమేతంబుగా = కూడినవారై; భీష్మ = భీష్ముడు; **దుర్యోధనాది** - దుర్యోధన = దుర్యోధనుడు; ఆది = మున్నగు; కౌరవులు = కౌరవులు; **వేగంబుననతని** - వేగంబునన్ = శీఘ్రమే; అతని = అతని యొక్క; **చరణంబుల** - చరణంబులన్ = పాదములను; **శరణంబులుగాఁదలంచి** - శరణంబులు = రక్షకములు; కాన్ = అగునట్లు; తలంచి = విచారించుకొని; **సాంబునిఁగన్యకాయుక్తంబుగానసేక** - సాంబునిన్ = సాంబుడును; కన్యకా = బాలికతో; యుక్తంబుగా = కూడినవానిగా, సహా; **మణిమయ** - మణి = రత్నాలు; మయ = పొదిగిన; **భూషణాంబర** - భూషణ = అలంకారములు; అంబర = వస్త్రములు; **జాలంబుతోఁగొనివచ్చి** - జాలంబు = సమూహము; తోన్ = తోటి; కొనివచ్చి = తీసుకొచ్చి; **దండప్రణామంబులాచరించి** - దండప్రణామంబులు = సాగిలపడి మొక్కుటలు {దండప్రణామము - కర్ర వలె నేలపై పడి నమస్కరించుట, సాగిలపడి మొక్కుట}; ఆచరించి = చేసి; **కరకమలంబులు** - కర = చేతులు అను; కమలంబులున్ = కమలములను; మొగిడ్చి = జోడించి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగా; అనిరి = పలికిరి.

10.2-589-క.| రామ = బలరాముడా; **సమంచితముక్తా** - సమంచిత = మిక్కిలి మనోజ్ఞమైన; ముక్తా = ముత్యాల; దామ = దండ వంటి; **యశఃకామ** - యశః = యశస్సును; కామ = కోరువాడు; **ఘనసుధాధామరుచిస్తోమ** - ఘన = అధికమైన; సుధాధామ = చంద్రుని వంటి; రుచి = దేహకాంతుల; స్తోమ = సమూహము కలవాడా; **జయసీమ** - జయ = గెలుపునకు; సీమ = మేర ఐనవాడా; **జగదభిరామగుణోద్దామ** - జగత్ = లోకములకు; అభిరామ = మనోజ్ఞములైన; గుణ = సుగుణములచేత; ఉద్దామ = అధికుడైనవాడా; **నిఖిలరాజలలామా** - నిఖిల = ఎల్ల; రాజ = రాజులకు; లలామ = భూషణమైనవాడా.

10.2-590-క.| నీ = నీ యొక్క ; **మహిమ** - మహిమన్ = గొప్పదనమును; **యెఱిఁగి** - ఎఱిగి = తెలిసికొని; **పొగడఁగఁనేమెంతటివారమఖిలనేతవు** - పొగడగన్ = కీర్తించుటకు; ఏము = మేము; ఎంతటివారము = ఏపాటివాళ్ళము; అఖిల = సర్వ; నేతవు = నియామకుడవు; **త్రిజగత్క్షేమంకరుఁడవు** - త్రిజగత్ = ముల్లోకములకు; క్షేమము = మేలు; కరుడవు = చేయువాడవు; సుమతివి = మంచిబుద్ధిశాలివి; **తామసులము** - తామసులమున్ = అజ్ఞానులము; **మమ్ముఁగావఁదగు** - మమ్మున్ = మమ్మలిని; కావదగున్ = కాపాడుము; హలపాణీ = బలరామా {హలపాణి - నాగలిచేత ధరించిన వాడు, బలరాముడు}.

10.2-591-క.| **భూచక్రమెల్లఁదాల్చిన** - భూచక్రము = భూమండలము; ఎల్లన్ = సమస్తమును; తాల్చిన = ధరించిన; **యా** - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; **చక్రీశ్వరుఁడుదావకాంశుఁడు** - చక్రీశ్వరుడు = ఆదిశేషుడు {చక్రీశ్వరుడు - చక్రి (సర్పములకు) ఈశ్వరుడు (ప్రభువు) , ఆదిశేషుడు}; తావక = నీ యొక్క; అంశుడు = అంశ కలవాడు; బలదేవా = బలరాముడా; **చక్రికినగ్రజుఁడవు** - చక్రి = కృష్ణుని; కిన్ = కి; అగ్రజుడవు = అన్నవి {అగ్రజుడు - ముందు పుట్టినవాడు, అన్న}; **నీచక్రియలుడుపఁజెల్లు** - నీచ = అల్పపు; క్రియలున్ = పనులను; ఉడుపన్ = విడుచుట; చెల్లున్ = తగును; **నీకు** - నీ = నీ; కున్ = కు; జితారీ = జయింపబడినశత్రువులుకలవాడ.

10.2-592-క.| రక్షింపుము = కాపాడుము; **రక్షింపుముపేక్షింపక** - రక్షింపుము = కాపాడుము; ఉపేక్షింపకన్ = అనాదరముచేయకుండ; **నమితనిఖిలబృందారక** - నమిత = నమస్కరింపబడిన; నిఖిల = సర్వ; బృందారక = దేవతలు కలవాడా; ఘోర = భయంకరమైన; **క్షణదాచరవిషనిటలాక్ష** - క్షణదాచర = రాక్షసులు అను {క్షణదాచర - క్షణద (ప్రజలకు తీరిక ఇచ్చునది, రాత్రి) చర (చరించువాడు), రాక్షసుడు}; విష = కాలకూటవిషమునకు; నిటలాక్ష = శివునివంటివాడా {నిటలాక్షుడు - నొసట కన్ను కలవాడు , శివుడు}; **భయాతురుల** - భయ = భయముచేత; ఆతురులము = పీడింపబడువారము; **మమ్మునరయుమనంతా** - మమ్మున్ = మమ్మలిని; అరయుము = ఆదరించికాపాడుము; అనంతా = శేషావతారుడా.

10.2-593-వ.| మఱియును = ఇంకను; దేవా = భగవంతుడా; **యీ** - ఈ = ఈ; **సచరాచరంబునయిన** - సచరాచరంబున్ = చర అచరప్రాణులతోకూడినట్టిది; అయిన = ఐన; **జగంబుల** - జగంబులన్ = లోకములను; నీ = నీ; లీలా = క్రీడా; **వినోదంబులంజేసి** - వినోదంబులన్ = వినోదములు అగుట; చేసి = వలన; **దుష్టజనమర్దనంబును** - దుష్ట = దుష్టులైన; జన = వారిని; మర్దనంబును = దండించుట; **శిష్టజనరక్షణంబునుంజేయుచు** - శిష్ట = సజ్జనులైన; జన = వారిని; రక్షణంబునున్ = కాపాడుట; చేయుచున్ = చేస్తూ; **జగదుత్పత్తి** - జగత్ = భువనమును; ఉత్పత్తి = సృష్టించుట; స్థితి = పాలించుట; **లయహేతువైన** - లయ = నశింపజేయుటకు; హేతువు = కారణభూతుడువు; ఐన = అయినట్టి; **నీకు** - నీ = నీ; కున్ = కు; **నమస్కరింతుమని** - నమస్కరింతుము = నమస్కరించెదము; అని = అని; **వెండియునిట్లనిరి** - వెండియున్ = మరల; ఇట్లు = ఈ విధముగా; అనిరి = అన్నారు.

10.2-594-తే.| **అవ్యయుండువు** - అవ్యయుండవు = వ్యయమగుట లేనివాడవు; **సర్వభూతాత్మకుఁడవు** - సర్వ = ఎల్ల; భూత = జీవులు; ఆత్మకుడవు = నీవే ఐనవాడవు; **సర్వశక్తిధరుండవు** - సర్వ = సమస్తమైన; శక్తిన్ = శక్తులను {శక్తులు - సర్వజ్ఞత్వాది శక్తులు}; ధరుండవు = ధరించినవాడువు; **శాశ్వతుఁడవు** - శాశ్వతుడవు = శాశ్వతమైనవాడవు; **విశ్వకరుఁడవు** - విశ్వ = జగత్తును; కరుడవు = నిర్మింపజేయువాడవు; **గురుఁడవు** - గురుడవు = జ్ఞానమును ఇచ్చువాడవు; **విమలమూర్తివైన** - విమల = స్వచ్ఛత; మూర్తివి = స్వరూపమైనవాడవు; ఐన = అయిన; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **నుతింప** - నుతింపన్ = స్తుతించుటకు; **బ్రహ్మకునుదరమె** - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కునున్ = కైనను; తరమె = శక్యమా, కాదు.

10.2-595-చ.| అని = అని; **వినుతించినంబ్రముదితాత్మకుఁడై** - వినుతించినన్ = స్తుతించగా; ప్రముదిత = మిక్కిలి సంతోషించిన; ఆత్మకుడు = మనస్సుకలవాడు; ఐ = అయ్యి; **హలపాణి** - హలపాణీ = బలరాముడు; **వారలంగనుఁగొని** - వారలన్ = వారిని; కనుంగొని = చూసి; **యొడకోడకుఁడు** - ఒడకుడు = బెదరకండి; ఒడకుడు = బెదిరిపోకండి; **కార్యగతిందగిలిట్లు** - కార్య = కార్యసాధన; గతిన్ = మార్గమును; తగిలి = పూని; ఇట్లు = ఈ విధముగా; మీరు = మీరు; **సేసిన** - చేసిన = చేసినట్టి; **యవినీతిచేతనిటు** - అవినీతి = అవజ్ఞ; చేతన్ = వలన; ఇటు = ఈ విధముగా; **చేసితినింక** - చేసితిన్ = చేసాను; ఇంకన్ = ఇకపై; **భయంబుదక్కి** - భయంబున్ = భయమును; తక్కి = విడిచిపెట్టి; **పొండనిన** - పొండు = వెళ్ళండి; అనినన్ = అని చెప్పగా; సుయోధనుండు = దుర్యోధనుడు; **వినయంబుననల్లునిఁగూఁతునుందగన్** - వినయంబునన్ = వినయముతో; అల్లుని = అల్లుడిని; కూతున్ = పుత్రికను; తగన్ = తగినట్లు.

10.2-596-క.| **అనుపుచునరణము** - అనుపుచున్ = పంపించుచు; అరణము = కట్నముగా; **దాసీజనముల** - దాసీ = సేవకురాండ్రైన; జనములన్ = వారిని; **వేయింటి** - వేయింటిన్ = వెయ్యి మందిని (1000); లక్ష = లక్ష (100000); **సైంధవములఁదానినుమడి** - సైంధవములన్ = గుర్రములను; తాన్ = వాటికి; ఇనుమడి = రెట్టింపు; **యేనుంగులఁగాంచన** - ఏనుంగులన్ = ఏనుగులను; కాంచన = బంగారు; **రథములనాఱువేల** - రథములన్ = తేరులను; ఆఱువేలన్ = ఆరువేలు (6000); **సమ్మతినిచ్చెన్** - సమ్మతిన్ = ఇష్టముతో; ఇచ్చెన్ = ఇచ్చెను.

10.2-597-వ.| **ఇట్లిచ్చి** - ఇట్లు = ఈ విధముగా; ఇచ్చి = ఇచ్చి; **యనిచిన** - అనిచినన్ = పంపించగా; **బలభద్రుండుగొడుకునుంగోడలిందోడ్కొనుచుఁ** - బలభద్రుండు = బలరాముడు; కొడుకునున్ = కుమారుడుని, సాంబుడుని; కోడలినిన్ = కోడలును, లక్షణను; తోడ్కొనుచున్ = వెంటబెట్టుకొనుచు; **బరమానందంబునొందుచు నక్కడక్కడి** - పరమ = మిక్కుటమైన; ఆనందంబునన్ = సంతోషము; ఒందుచున్ = పొందుతు; అక్కడక్కడి = ఆయాప్రదేశాలలోని; **జనంబులు** - జనంబులున్ = ప్రజలు; పదివేల = పదివేల (10000), అనేక; **విధంబులంబొగడ** - విధంబులన్ = రకములుగా; పొగడన్ = స్తుతించుచుండగా; **నిజపురంబునకరిగి** - నిజ = తన; పురంబున్ = పట్టణమున; కున్ = కు; అరిగి = వెళ్ళిపోయి; **యచ్చట** - అచ్చట = అక్కడ; **యాదవులతోడఁదాఁ గరిపురంబునకుం బోయిన** - యాదవుల = యాదవులు; తోడన్ = తోటి; తాన్ = అతను కూడ; కరిపురంబున్ = హస్తినాపురమున; కున్ = కు; పోయిన = వెళ్ళిన; విధంబును = వివరములును; **వారలాడిన** - వారలు = వారు; ఆడిన = అనిన; **దురాలాపంబులునుదానందులకై** - దురాలాపంబులును = దుష్టపుమాటలు; తాన్ = తను; అందులకై = దానికిప్రతిగా; **యొనర్చిన** - ఒనర్చిన = చేసిన; **ప్రతీకారంబునునెఱింగించి** - ప్రతీకారంబునున్ = ప్రతీకారమును; ఎఱింగించి = తెలిపి; **సుఖంబుండె** - సుఖంబున్ = సుఖముగా; ఉండెన్ = ఉండెను; వారణపురంబు = హస్తినాపురము; **నేఁడును** - నేడునున్ = ఇవాళ్టికిని; **దక్షిణంబెగసి** - దక్షిణంబు = దక్షిణము వైపు; ఎగిసి = ఎత్తుగాలేచి; **యుత్తరభాగంబొకించుక** - ఉత్తర = ఉత్తరదిక్కు వైపు; భాగంబు = భాగము; ఒకించుక = కొద్దిగా; **గంగకై** - గంగ = గంగానది; కై = వైపునకు; క్రుంగి = కుంగి; **బలభద్రునిమాహాత్మ్యంబుఁదెలుపుచున్నదని** - బలభద్రుని = బలరాముని; మహాత్మ్యంబున్ = మహిమని; తెలుపుచున్ = తెలియజేయుచు; ఉన్నది = ఉంది; అని = అని;

యమ్మహాత్ముని - ఆ = ఆ; మహాత్ముని = గొప్పవాని; భుజవీర్యంబవార్యంబనిచెప్పి - భుజ = భుజబలము; వీర్యంబున్ = శౌర్యము; అనివార్యంబు = అడ్డుకొనరానిది; అని = అని; చెప్పి = చెప్పి; శుకయోగీంద్రుడు - శుక = శుకుడు అను; యోగి = యోగులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; పరీక్షిన్నరేంద్రునకిట్లనియె - పరీక్షిత్ = పరీక్షిత్తు; నరేంద్రున్ = రాజున; కున్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-598-చ.| నరవర = రాజా; యొక్కనాఁడు - ఒక్క = ఒకానొక; నాడు = రోజు; విను = వినుము; నారదసంయమి - నారద = నారద; సంయమి = ముని {సంయమి - సంయమనము కలవాడు, యోగి}; మాధవుండుదా - మాధవుండు = కృష్ణుడు; తాన్ = తను; నరకునిఁద్రుంచి - నరకుని = నరకాసురుని; త్రుంచి = చంపి; వాని = అతని యొక్క; భవనంబుననున్న - భవనంబునన్ = ఇంటిలో; ఉన్న = ఉన్నట్టి; పదాఱువేల = పదహారువేల (16000); సుందరులనునొక్కమాటు - సుందరులన్ = అందగత్తెలను; ఒక్క = ఒకే; మాటు = సారి; ప్రమదంబుననందఱకన్ని - ప్రమదంబునన్ = మనస్సునందు; అందఱ = అందరి; కున్ = కి; అన్ని = అన్ని; రూపులై - రూపులు = స్వరూపములు కలవాడు; ఐ = అయ్యి; పరిణయమయ్యె - పరిణయము = వివాహము; అయ్యెన్ = అయ్యెను; నా - నాన్ = అనగా; విని = విని; శుభస్థితిఁదద్విభవంబుఁజూడఁగన్ - శుభ = శోభనకరమైన; స్థితిన్ = రీతిలో; తత్ = ఆ యొక్క; విభవంబున్ = వైభవమును; చూడగన్ = చూడవలెనని.

10.2-599-వ.| ఇట్లుదలంచి - ఇట్లు = ఇలా; తలంచి = భావించుకొని; కృష్ణపాలితంబయిన - కృష్ణు = కృష్ణునిచే; పాలితంబున్ = పరిపాలింపబడినది; అయిన = ఐన; ద్వారకానగరంబుడాయంజని - ద్వారకా = ద్వారకా; నగరంబున్ = పట్టణమును; డాయన్ = దగ్గరకు; చని = వెళ్ళి; ముందట - ముందటన్ = ఎదురుగా.

10.2-600-సీ.| శుక = చిలుకలు; శారికా = గోరువంకలు; శిఖి = నెమళ్ళు; పిక = కోయిలలు యొక్క; కూజిత = కూతల చేత; ప్రసవాంచితోద్యానవనౌఘములనుగలహంస - ప్రసవ = పూలచేత; అంచిత = మనోజ్ఞములైన; ఉద్యానవన = ఉద్యానవనముల; ఓఘములను = సమూహములు; కలహంస = ఉత్తమజాతి హంసలచేత; సారస = బెగ్గురు పక్షులచేత; కైరవ = తెల్ల కలువలు; కమల = తామరపూలు; కహ్లార = ఎఱ్ఱ కలువలు చేత; శోభిత = శోభిల్లుచున్న; కమలాకరములఁగలమాది - కమలాకరములన్ = సరస్సులచేత; కలమ = వరి; ఆది = మున్నగు; సస్య = పైరుల యొక్క; సంకుల = వ్యాపించుటతోటి; వరేక్షుక్షేత్ర - వర = ఉత్తమమైన; ఇక్షు = చెరకు; క్షేత్ర = పొలములు చేత; భూరి = మిక్కుటమైన; లసన్నదీతీరములను - లసత్ = ప్రకాశించెడి; నదీ = నదుల; తీరములను = గట్లుచేత; గిరిసాను - గిరి = కొండ; సాను = చరియలనుండి; పతిత = పడుచున్న; నిర్ఝరకణ - నిర్ఝర = సెలయేళ్ళ; కణ = నీటితుంపరల; సందోహ = ప్రవాహములచేత; సంతత = ఎడతెగని; హేమంతసమయములనుగమలసంభవ - హేమంత = హేమంత; సమయమునలను = ఋతువులును; కమలసంభవ = బ్రహ్మదేవుడు అను;

10.2-600.1-| కాంచనకార - కాంచనాకర = కంసాలిచే, బంగారంపనివాడిచే; రచిత = చేయబడిన; చిరతరైశ్వర్య - చిరతర = మిక్కిలిఅధికమైన; ఐశ్వర్య = సంపదలతో కూడిన; నగరలక్ష్మీకరాబ్జ - నగర = పురము అను; లక్ష్మీ = లక్ష్మీదేవి; కర = చేతులు అను; అబ్జ = పద్మములందు; ఘటిత = కూర్చబడిన; నవరత్నమయ - నవరత్న = నవరత్నాలతో {నవరత్నాలు - 1వజ్రము 2వైడూర్యము 3గోమేధికము 4పుష్యరాగము 5మరకతము 6మాణిక్యము 7నీలము 8ప్రవాళము 9ముత్యము అను తొమ్మిది మణులు}; మయ = పొదగబడిన; హేమకటకమనఁగ - హేమ = బంగారపు; కటకము = చేతిగాజులు; అనగన్ = అన్నట్లుగా; సొబగు = అందము; మీఱిన = అతిశయించిన; కోటయుఁజూచె - కోటయున్ = కోటను; చూచెన్ = చూసెను; మౌని = మహర్షి.

10.2-601-వ.। మఱియును = ఇంకను; సముత్తుంగ - సముత్తంగ = మిక్కిలి ఎత్తైన; మణిసౌధ - మణి = రత్నాల; సౌధ = మేడల; గవాక్షరంధ్ర - గవాక్ష = కిటికీ; రంధ్ర = కన్నముల; నిర్గత = వెలువడు; నీరంధ్రమున - నీరంధ్రమునన్ = ఎడతెగని; ఘనసార = కర్పూరము; చందనాగరు - చందన = గంధపు; అగరు = అగరు; ధూపధూమపటల - ధూప = ధూపముల యొక్క {ధూపము - సువాసనల పొగను సమర్పించుట}; ధూమ = పొగల; పటలన్ = సమూహములను; విలోకన = చూచుటచేత; సంజనిత = కలిగిన; పయోధరాభిశంకాంగీకృత - పయోధర = మేఘముల; అభిశంకా = గట్టిఅనుమానమును; అంగీకృత = నిజమనిభావించి; తాండవకేళీవిలోల - తాండవ = నాట్యము; కేళీ = ఆడుట యందు; విలోల = మునిగిన; పురకామినీజనోపలాలిత - పుర = పట్టణములో ఉండు; కామినీ = స్త్రీల; జన = సమూహములచే; ఉపలాలిత = పోషింపబడుతున్న; నీలకంఠ = నెమళ్ళ; సముదయంబునుజంద్రకాంతమణిస్ఫటిక - సముదయంబును = సమూహము కలది; చంద్రకాంత = చలువరాయి; మణి = రాళ్ళ; స్ఫటిక = మెరుపురాళ్ళ; స్తంభ = స్తంభముల చేత; సంభృత = చక్కగా భరించబడిన; మరకత = పచ్చలు; పద్మరాగ = కెంపులు; ఘటిత = పొదిగిన; నవరత్న = నవరత్నాలు (9) గల; కాంచన = బంగారు; ప్రాసాదశిఖరాగ్ర - ప్రాసాద = భవనముల; శిఖర = పైభాగపు; అగ్ర = మీద; విన్యస్త = పొదిగిన; బహు = అనేకమైన; సూర్యవిభ్రమకృదంచిత - సూర్య = సూర్యులు; విభ్రమ = అనెడి భ్రమించుట; కృత్ = కలుగజేయుచున్న; అంచిత = చక్కటి; శాతకుంభ = బంగారు; కుంభ = కుంభముల; నిచయంబును = సమూహముకలది; సమస్త = సకలమైన; వస్తు = పదార్థములను; విస్తార = అధికముగా; సమర్పిత = ఉంచబడిన; వైశ్యాగారవీథీ - వైశ్య = వ్యాపారముచేయువారి; ఆగార = ఇళ్ళుగల; వీథీ = వీధులయందలి; వేదికాకలితంబును - వేదికా = అరుగులు; కలితంబును = కలది; మహితాతపనివారణ - మహిత = అధికమైన; ఆతప = ఎండవేడిమిని; నివారణ = పోగొట్టుటకు; తరళవిచిత్రకేతనాబద్ధ - తరళ = చలించుచున్న; విచిత్ర = విశిష్ఠమగా చిత్రించిన; కేతనా = కేతనములందు; ఆబద్ధ = కట్టబడిన; మయూరశింజినీ - మయూర = నెమలిఈకలు యొక్క; శింజనీ = చిరుగజ్జల; నినదపూరితాశాంతరిక్షంబును - నినద = శబ్దములతో; పూరిత = నిండిన; ఆశా = దిక్కులు; అంతరిక్షంబును = ఆకాశముకలది; సరోజనాభ = కృష్ణుని యొక్క; పూతనా = పూతన అను రాక్షసి; చేతనాపహారాది - చేతనా = ప్రాణములను; అపహర = అపహరించుట; ఆది = మున్నగు; నూతన = నవీనమైన; విజయసందేశ - విజయ = గెలుపుల యొక్క; సందేశ = సందేశములను; లిఖిత = రాయబడిన; స్వర్ణవర్ణావళీ - స్వర్ణ = బంగారు; వర్ణ = అక్షరముల; ఆవళీ =

వరుసలచేత; విభాసిత = ప్రకాశింపజేసిన; **గోపురమణి** - గోపుర = పురద్వారములందలి; మణి = రత్నాల; **విటంకప్రదేశంబును** - విటంక = చూరుల; ప్రదేశంబును = ప్రదేశములు కలది; **యాదవేంద్రదర్శనోత్సవాహూయమాన** - యాదవేంద్ర = కృష్ణుని; దర్శన = చూచుటకు; ఉత్సవ = వేడుకలకు; ఆహూయమాన = పిలువబడినవారై; సమాగత = వచ్చిన; **నానాదేశాధీశ** - నానా = వివిధ; దేశ = దేశముల; అధీశ = రాజుల యొక్క; **భూరివారణదానజల** - భూరి = అతిపెద్దవైన; వారణ = ఏనుగుల; దానజల = మదజలముచేత; **ప్రభూతపంకనిరసనైక** - ప్రభూత = పుట్టిన; పంక = బురదను; నిరసన = అణచుటను; ఏక = ముఖ్యమైన; గతాగత = రాకపోకలచేయు; **జనసమ్మర్ద** - జన = వారియొక్క; సమ్మర్ద = సాంద్రత వలని; కరకంకణ = చేతిగాజులు; **కర్షణవికీర్యమాణరజఃపుంజంబును** - కర్షణ = ఒరిపిడులచేత; వికీర్యమాణ = రాసుచున్న; రజః = రజను యొక్క; పుంజంబును = సమూహముకలది; వినూత్న = సరికొత్త; **రత్నమయ** - రత్న = రత్నాలతో; మయ = నింపిన; మంగళ = శుభసూచకమైన; రంగవల్లీ = ముగ్గులచేత; విరాజిత = ప్రకాశించునట్టి; **ప్రతిగృహప్రాంగణంబునుగుంకుమ** - ప్రతిగృహ = అన్ని ఇళ్ళ ; ప్రాంగణంబునున్ = ముంగిళ్ళు కలది; కుంకుమ = కుంకుమకలిపిన; **సలిలసిక్త** - సలీల = నీటిచేత; సిక్త = తడపబడిన; **విపణిమార్గంబును** - విపణి = వ్యాపార, బజారు; మార్గంబును = వీధులు కలది; **వందిమాగధ** - వంది = స్తుతిపాఠకులు; మాగధ = బిరుదులుగ్గడించువారి; **సంగీతమంగళారావవిలసితంబును** - సంగీత = పాటల యొక్క; మంగళ = మేలైన; ఆరావ = ధ్వనులచేత; విలసితంబును = విలసిల్లుచున్నది; భేరీ = రాండోళ్ళు; మృదంగ = మద్దెలలు; కాహళ = బాకాలు; శంఖ = శంఖములు; **తూర్యరవాధరీకృత** - తూర్య = వాయిద్యముల; రవ = ధ్వనులచేత; అధరీకృత = కిదుపరచబడిన; **సాగరఘోషంబునునై** - సాగర = సముద్ర; ఘోషంబును = ఘోషకలది; ఐ = అయ్యి; **యమరావతీపురంబునుం బోలె** - అమరావతీ = దేవతల ఉనికిపట్టైన {దేవతల పట్టణము - అమరావతి }; పురంబునున్ = పట్టణమును; పోలె = వలె; **వసుదేవనందననివాసంబై** - వసుదేవనందన = కృష్ణుడు, వసువుల దేవతల ఉద్యానవనాలు; నివాసంబు = ఉండుస్థలము; ఐ = అయ్యి; **యనల** - అనల = అగ్నిదేవుని; **పుటభేదనంబునుంబోలెఁగృష్ణమార్గ** - పుటభేదనంబునున్ = పట్టణమును; పోలెన్ = వలె; కృష్ణమార్గ = కృష్ణుడుదారిలో, నల్లనిమార్గముల; **సంచారభూతంబై** - సంచారభూతంబు = తిరుగుటకలిగినది, వ్యాప్తికలది; ఐ = అయ్యి; సంయమనీ = సంయమని అను {సంయమని - యముని పట్టణము }; నామ = పేరుగల; **నగరంబునుంబోలె** - నగరంబునున్ = పట్టణమును; పోలెన్ = వలె; **హరితనూభవాభిరామంబై** - హరితనూభవ = కృష్ణునికొడుకులచే, సూర్యపుత్రుని (యముని)చే; అభిరామంబు = మనోజ్ఞమైనది; ఐ = అయ్యి; **నైరృతినిలయంబునుంబోలెఁబుణ్యజనాకీర్ణంబై** - నైరృతి = నైరృతి; నిలయంబునున్ = పట్టణము; పోలెన్ = వలె; పుణ్యజనా = రాక్షసులచే,పుణ్యవంతులైనవారిచే; ఆకీర్ణంబు = నిండుగా ఉన్నది; ఐ = అయ్యి; **వరుణనివాసంబునుఁబోలె** - వరుణ = వరుణుని; నివాసంబునున్ = పట్టణమును; పోలెన్ = వలె; **గోత్రరక్షణ** - గోత్ర = కొండల(మైనాకాది), స్వవంశస్థుల; రక్షణ = కాపాడుటచే; **భువనప్రశస్తంబై** - భువన = లోకులచే; ప్రశస్తంబు = శ్లాఘించబడునది; ఐ = అయ్యి; ప్రభంజన = వాయుదేవుని; **పట్టణంబునుంబోలె** - పట్టణంబునున్ = పట్టణమును; పోలెన్ = వలె; **మహాబలసమృద్ధంబై** - మహాబల = మిక్కిలిశక్తి, గొప్ప సైన్యములు ; సమృద్ధంబు = అధికముగా కలది; ఐ = అయ్యి; **యలకాపురంబునుంబోలె** - అలకాపురంబును = కుబేరునిపట్టణమును {అలకాపురము - కుబేరుని పట్టణము}; పోలెన్ = వలె; ముకుంద = ముకుందము, కృష్ణుని యొక్క; వర = వరము, ఉత్తమమైన; శంఖ =

శంఖము, శంఖముతో; **మకరాంక** - మకర = మకరము అనునిధుల, మొసలి; అంక = గురుతులు, గుర్తుగల జండాతో; **కలితంబయి** - కలితంబు = కలది, కూడినది; అయి = ఐ; **రజతాచలంబునుంబోలెనుగ్రసేనాధిపార్యాలంకృతంబయి** - రజతాచలంబునున్ = వెండికొండ, కైలాసము {కైలైసము - శివుని పట్టణము}; పోలెన్ = వలె; ఉగ్రసేనాధిపార్య = శివుడు కుమారస్వామి పార్వతులచే , ఉగ్రసేనమహారాజు అర్యులచే ; అలంకృతంబున్ = అలంకరింపబడినది; అయి = ఐ; **నిగమంబునుంబోలె** - నిగమంబునున్ = వేదమును; పోలెన్ = వలె; **వివిధవర్ణక్రమవిధ్యుక్తసంచారంబయి** - వివిధ = నానవిధములైన; వర్ణక్రమ = అక్షరమాల, వర్ణస్థుల పద్ధతులను ; విధ్యుక్త = పద్ధతిగావాడబడిన, పద్ధతిప్రకారము; సంచారంబు = వ్యాప్తికలది, నడచుటలుకలది; అయి = ఐ; **గ్రహమండలంబునుంబోలె** - గ్రహమండలంబునున్ = గ్రహమండలము; పోలెన్ = వలె; గురు = గురుగ్రహంచే, పూజ్యులైన; బుధ = బుధగ్రహంచే, జ్ఞానులైన; **కవిరాజమిత్ర** - కవిరాజ = చంద్రునిచే, పండితోత్తముల; మిత్ర = సూర్యునిచే, స్నేహితముచేత; **విరాజితంబయి** - విరాజితంబు = విరాజిల్లుతున్నది; అయి = ఐ; సంతత = ఎడతెగని; **కల్యాణవేదియుంబోలె** - కల్యాణవేదియున్ = పెళ్ళిమండపము; పోలెన్ = వలె; **వైవాహికోపేతంబయి** - వైవాహిక = పెళ్ళిళ్ళతో; ఉపేతంబున్ = కూడినది; అయి = ఐ; **బలిదానవకరతలంబునుం బోలె** - బలిదానవ = బలిచక్రవర్తి యొక్క; కరతలంబునున్ = అరచేతి; పోలెన్ = వలె; **సంతతదానవారియుక్తం బయి** - సంతత = ఎడతెగని; దానవారి = కృష్ణునితో, దానోదకముతో; యుక్తంబు = కూడినది; అయి = ఐ; **యొప్పు నప్పురంబు** - ఒప్పు = చక్కగానుండు; ఆ = ఆ ప్రసిద్ధమైన; పురంబున్ = పట్టణము; ప్రవేశించి = లోపలికెళ్ళి; **యందు** - అందున్ = దానిలో; **విశ్వకర్మనిర్మితంబైన** - విశ్వకర్మ = విశ్వకర్మచే; నిర్మితంబు = నిర్మింపబడినది; ఐన = అయిన; **యంతఃపురంబుననుండు** - అంతఃపురంబునన్ = అంతఃపురమలో; ఉండు = ఉండెడి; షోడశసహస్ర = పదహారువేల (16000); **హర్మ్యంబులందు** - హర్మ్యంబుల్ = భవనముల; అందున్ = లోపల.

10.2-602-సీ.| **పటికంపుఁగంబముల్** - పటికంబు = స్పటికపు; కంబముల్ = స్తంభములు, కోళ్ళు; **పవడంపుఁబట్టెలు** - పవడంపు = పగడాల; పట్టెలు = కమ్మీపట్టీలు; **మరకతరచితముల్** - మరకత = పచ్చలతో; రచితముల్ = రచింపబడిన; **మదురులమర** - మదురులు = మంచములు; అమరన్ = చక్కగానుండగా; **వైడూర్యమణిగణవలభులఁబద్మరాగంబుల** - వైడూర్య = వైఢూర్యములు; మణి = రత్నాలు; గణ = సమూహములచే; వలభలన్ = చంద్రశాలలుచే; పద్మరాగంబుల = కెంపుల; మొగడుల = ఇంటినడికొప్పుల; **కాంతులొలయ** - కాంతులు = ప్రకాశములు; ఒలయన్ = వ్యాపించగా; **సజ్జాతివజ్రలసజ్జాల** - సత్ = మంచి; జాతి = జాతిగల; వజ్రల = వజ్రముల; సజ్జాల = అలంకారముల; **రుచులతో** - రుచుల = ప్రకాశముల; తోన్ = తోటి; భాసిల్లు = మెరిసిపోయెడి; **నీలసోపానములును** - నీల = నీలాల; సోపానములును = మెట్లు; గరుడపచ్చల = గరుడపచ్చలతోచేసిన; విటంకములును = గువ్వల గూళ్లును; **ఘనరుచి** - ఘన = మిక్కుటమైన; రుచిన్ = కాంతులతో; వెలసిన = ఏర్పడిన; శశికాంత = చంద్రకాంత శిలల; వేదికలును = అరుగులు.

10.2-602.1-తే.| వఱలు = చక్కగానున్న; **మౌక్తికఘటిత** - మౌక్తిక = ముత్యాలు పొదిగిన; **కవాటములునుబ్రవిమల** - కవాటములును = తలుపులు; ప్రవిమల = మిక్కిలి స్వచ్ఛమైన; **స్వర్ణమయ** - స్వర్ణమయ = బంగారము పూర్తిగా కల;

సాలభంజికలును = బొమ్మలు; మించు = అతిశయించునట్టి; కలరవమెసఁగఁగ్రీడించు - కల = మధురమైన; రవము = కూతలు; ఎసగన్ = వెలువడుచుండగా; క్రీడించు = క్రీడిస్తుండెడి; మిథునలీలనొప్పు - మిథున = ఆలుమగల; లీలన్ = విలాసములు; ఒప్పు = కలిగుండు; కపోతపాలికలుఁగలిగి - కపోత = పావురాల; పాలికలున్ = గూళ్ళు; కలిగి = కలిగి.

10.2-603-తే.| చేటికానీకపద - చేటికా = పరిచారికల; అనీక = సమూహముల; పద = పాదములందలి; తులాకోటి = అందెల; మధురనినదభరితమై - మధుర = మధురమైన; నినద = రవములతో; భరితము = నిండినది; ఐ = అయ్యి; రుచిర = కాంతివంతమైన; మాణిక్యదీపమాలికయుఁగల్గి - మాణిక్య = మాణిక్యపుమణి; దీప = దీపముల; మాలికయున్ = వరుసలు; కల్గి = కలిగి; చూపట్టఁగ్రాలునొక్క - చూపట్టన్ = కనబడుట; క్రాలు = వర్తిల్లు; ఒక్క = ఒకానొక; జలజలోచన = సుందరి యొక్క {జలజలోచన - పద్మాక్షి , స్త్రీ}; నిజసౌధతలమునందు - నిజ = స్వంత; సౌధ = భవన; తలమున్ = ప్రదేశము; అందున్ = లో.

10.2-604-తే.| కనక = బంగారు; కంకణ = గాజుల; ఝణఝణత్కార = గలగలమను శబ్దములను; కలిత = కలిగిన; చంద్రబింబాననా - చంద్రబింబానన = స్త్రీల {చంద్రబింబాననలు - చంద్రబింబమువంటి ముఖముకల స్త్రీలు}; హస్తజలజ - హస్త = చేతులు అను ; జలజ = పద్మములందు; ఘటిత = పట్టుకోబడిన; చామరోద్ధూత - చామర = విజామరలచే; ఉద్ధూత = విసరబడుతున్న ; మారుత = గాలిచేత; చలిత = కదులుతున్న ; చికురపల్లవునిఁగృష్ణు - చికురన్ = ముంగురులు అను; పల్లవునిన్ = చిగురాకులు కలవానిని; కృష్ణునిన్ = కృష్ణుడుని; వల్లవీవల్లవునిని - వల్లవీ = గోపికలకి; వల్లవునిని = ప్రియుడిని.

10.2-605-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; హాటకనిష్కంబులఱ్ఱులందు - హాటక = బంగారు; నిష్కంబులు = మాడలు {నిష్కము - పాతకాలపు టంకము (డబ్బు బిళ్ళ)}; అఱ్ఱులు = మెడల; అందున్ = లో; వెలుగొందఁగంచుకంబులు - వెలుగొందన్ = ప్రకాశించగా; కంచుకంబులున్ = రవికెలు, వక్షస్థలాచ్ఛాదనములు; శిరోవేష్టనంబులుఁగనకకుండలంబులు - శిరోవేష్టనంబులున్ = తలపాగాలు; కనక = బంగారు; కుండలంబులున్ = చెవికుండలాలు; ధరించిసంచరించు - ధరించి = ధరించి; సంచరించు = వర్తిల్లెడి; కంచుకులును = అంతఃపురకావలివారు; సమాన = సరిసమానమైన; వయోరూపగుణ - వయస్ = వయస్సు; రూప = అందము; గుణ = సుగుణములు; విలాసవిభ్రమ - విలాస = మెలగుటలు; విభ్రమ = తిరుగుటలు; కలితలయిన - కలితలు = కలిగినవారు; అయిన = ఐన; విలాసినీ = స్త్రీల; సహస్రంబులునుగొలువంగొలువున్న - సహస్రంబులును = వేలమంది (1000), అనేకులు; కొలువన్ = సేవించుచుండగా; కొలువున్న = కొలువుతీరి ఉన్న ; యప్పద్మలోచనుంగాంచన - ఆ = ఆ ప్రసిద్ధుడైన; పద్మలోచనున్ = పద్మాక్షుని, కృష్ణుని; కాంచన = బంగారు; సింహాసనాసీనుంగాంచెనప్పుండరీకాక్షుండును - సింహాసన = సింహాసనముపై; ఆసీనున్ = కూర్చున్నవానిని; కాంచెన్ = చూసెను; పుండరీకాక్షుండును = పద్మాక్షుడు, కృష్ణుడు; నారదుంజూచి - నారదున్ = నారదుడిని; చూచి = చూసి; ప్రత్యుత్థానంబు = లేచి ఎదురువెళ్ళుట; సేసి - చేసి = చేసి; యప్పుడు - అప్పుడు = పిమ్మట.

10.2-606-క.| **మునివరు** - ముని = ఋషి; వరున్ = ఉత్తముని; **పాదాంబుజములుదన** - పాద = పాదములు అను; అంబుజములున్ = పద్మములను; తన = తన యొక్క; **చారుకిరీటమణి** - చారు = అందమైన; కిరీట = కిరీటములోని; మణి = రత్నాల; **వితానము** - వితానమున్ = సమూహము; **సోఁకన్** - సోకన్ = తాకునట్లు; **వినమితుఁడై** - వినమితుడు = నమస్కరించినవాడు; ఐ = అయ్యి; **నిజసింహాసనమునఁగూర్చుండఁబెట్టి** - నిజ = తన యొక్క; సింహాసనమునన్ = సింహాసనముపై; కూర్చుండబెట్టి = కూర్చోబెట్టి; **సద్వినయమునన్** - సత్ = మిక్కిలి; వినయమునన్ = వినయముతో.

10.2-607-క.| తన = తన యొక్క; **పాదకమలతీర్థంబున** - పాద = పాదములు అను; కమల = పద్మములందలి; తీర్థంబునన్ = జలముతో; **లోకములంబవిత్రముగఁజేయు** - లోకములన్ = ఎల్లలోకములను; పవిత్రముగన్ = పావనముగా; చేయు = చేసెడి; పురాతనమౌని = కృష్ణుడ {పురాతనమౌని - బహుపాత కాలపు ముని, నారాయణఋషి ఐనవాడు, విష్ణువు}; **లోకగురుఁడమ్మౌని** - లోకగురుడు = కృష్ణుడు {లోకగురుడు - ఎల్లలోకములకు తండ్రి, విష్ణువు}; ఆ = ఆ ప్రసిద్ధుడైన; ముని = నారదముని; **పదతీర్థంబు** - పద = పాదములందలి; తీర్థంబున్ = జలమును; **మస్తమున** - మస్తమునన్ = తలమీద; ధరియించెన్ = ధరించెను.

10.2-608-వ.| ఇట్లు = ఈ విధముగ; **బ్రహ్మణ్యదేవుండును** - బ్రహ్మణ్య = వేదోక్తధర్మమునడపునట్టి; దేవుండును = భగవంతుడు; **నరసఖుండునైన** - నర = అర్జునునకు; సఖుండునున్ = స్నేహితుడు; ఐన = అయినట్టి; **నారాయణుండశేష** - నారాయణుండు = కృష్ణుడు; అశేష = లెక్కలేనన్ని; **తీర్థోపమానంబయిన** - తీర్థ = పుణ్యతీర్థములకు; ఉపానంబులు = సరిపోలునవి; అయిన = అగు; **మునీంద్రపాద** - ముని = ఋషి; ఇంద్ర = ఉత్తముని; పాద = పాదములందలి; **తీర్థంబు** - తీర్థంబున్ = జలమును; **ధరించినవాఁడయి** - ధరించినవాడు = ధరించినవాడు; అయి = అయ్యి; **సుధాసారంబులైన** - సుధా = అమృతము; సారంబులు = వంటివి; ఐన = అయినట్టి; **మితభాషణంబుల** - మితి = తక్కువపలుకులు కల; భాషణంబులన్ = మాటలతో; **నారదునకిట్లనియె** - నారదున్ = నారదముని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-609-క.| ఏ = ఏ; **పని** - పనిన్ = పనిని; **పంచినఁజేయుదుఁదాపసవర** - పంచినన్ = చేయమనినను; చేయుదన్ = చేసెదను; తాపస = ఋషి; వర = శ్రేష్ఠుడా; **యనుడునతఁడు** - అనుడున్ = అనగా; అతడు = నారదుడు; దామోదర = కృష్ణా; చిద్రూపక = జ్ఞానస్వరూపమైనవాడా; **భవదవతార** - భవత్ = నీ యొక్క; అవతార = అవతారమెత్తిన; వ్యాపారము = ప్రయోజనము, పని; **దుష్టనిగ్రహార్థముగాదే** - దుష్ట = దుష్టులను; నిగ్రహ = శిక్షంచుట; అర్థము = కోసము; కాదే = కాదా, అవును.

10.2-610-తే.| **అఖిలలోకైకపతివి** - అఖిల = సర్వ; లోక = లోకములకు; ఏకైక = ప్రధానమైన; పతివి = ప్రభువవు; **దయార్ద్రమతివి** - దయా = దయారసముచేచ; ఆర్ద్ర = తడసిన; మతివి = మనస్సుకలవాడవు; **విశ్వసంరక్షకుండవు** - విశ్వ = సర్వజగత్తును; సంరక్షకుండవు = కాపాడెడివాడవు; **శాశ్వతుఁడవు** - శాశ్వతుడవు = భూతభవిష్యద్వర్తమానముల

ఉండువాడవు; **వెలయనే** - వెలయన్ = ప్రసిద్ధముగా; ఏ = ఏ; **పనియైనగావింతుననుట** - పనిన్ = పనిని; ఐనన్ = అయినను; కావింతును = చేసెదను; అనుట = అనుట; **యార్తబంధుండవిది** - ఆర్త = ఆర్తిచెందినవారి ఎడల; బంధుండవు = బంధువువంటివాడవు; ఇది = ఇది; **నీకునద్భుతంబె** - నీ = నీ; కున్ = కు; అద్భుతంబె = విచిత్రమా.

10.2-611-తే.| అబ్జసంభవ = బ్రహ్మదేవుడు; హర = శివుడు; **దేవతార్చనీయ** - దేవతా = దేవతలచేత; అర్చనీయ = అర్చింపదగినవాడ; **భూరిసంసార** - భూరి = అతిమిక్కుటమైన {భూరి - అతి పెద్ద సంఖ్యయైన భూరి (1 తరువాత 34 సున్నాలు కల సంఖ్య) వలె అధికమైన }; సంసార = సంసారము అను; **సాగరోత్తారణంబునవ్యయానంద** - సాగర = సముద్రమును; ఉత్తారణంబున్ = తరించుసాధనము, దాటించునది; అవ్యయ = తరగని; ఆనంద = ఆనందమును; **మోక్షదాయకమునైన** - మోక్ష = ముక్తిని; దాయకమును = ఇచ్చునది; ఐన = అయిన; నీ = నీ యొక్క; **పదధ్యానమాత్మలో** - పద = పాదముల యొక్క; ధ్యానమున్ = ధ్యానమును; ఆత్మ = మనసు; లోన్ = అందు; **నిలువనీవె** - నిలువన్ = నిలుచునట్లు; ఈవె = ప్రసాదించుము.

10.2-612-వ.| అని = అని; **యభ్యర్థించి** - అభ్యర్థించి = వేడుకొని; **యద్దేవునివలనంబ్రసన్నత** - ఆ = ఆ; దేవుని = భగవంతుని; వలనన్ = వలన; ప్రసన్నతన్ = అనుగ్రహమును; **వడసి** - పడసి = పొంది; **తన్మందిరంబువెడలి** - తత్ = ఆ; మందిరంబున్ = ఇంటినుండి; వెడలి = బయటకొచ్చి; **మునివరుండమ్మహాత్ముని** - ముని = యోగి; వరుండు = ఉత్తముడు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; మహాత్ముని = గొప్పమహిమ కలవాని యొక్క; **యోగమాయా ప్రభావంబుదెలియంగోరి** - యోగ = యోగముయొక్క, కలుగజేయగల; మాయా = మహిమల; ప్రభావంబున్ = ప్రభావమును; తెలియన్ = తెలిసికొన; కోరి = తలచి; **వేఱొక** - వేఱు = మరింక; ఒక = ఒక; **చంద్రబింబాననాగేహంబునకుంజని** - చంద్రబింబాననా = స్త్రీ యొక్క; గేహంబున్ = ఇంటి; కున్ = కి; చని = వెళ్ళి; **యందు** - అందున్ = దానిలో; **నెత్తమాడుచున్న** - నెత్తము = పాచికలు; ఆడుచున్న = ఆడుతున్నట్టి; **పురుషోత్తమునుద్ధవయుతుంగని** - పురుషోత్తమునున్ = కృష్ణుని; ఉద్ధవ = ఉద్ధవునితో; యుతున్ = కూడి ఉన్నవానిని; కని = చూసి; **యద్భుతంబునొందుచునతనిచేత** - అద్భుతంబున్ = ఆశ్చర్యమును; ఒందుచున్ = పొందుతు; అతని = ఆ కృష్ణుని; చేత = చేత; **సత్కృతుండై** - సత్కృతుండు = సన్మానింపబడినవాడు; ఐ = అయ్యి; **యచ్చోట** - ఆ = ఆ; చోటన్ = తావును; **వాసి** - పాసి = విడిచి; **చని** - చెని = పోయి.

10.2-613-క.| **మునివరుఁడు** - ముని = యోగి; వరుడు = సత్తముడు; **కాంచెనొండొక** - కాంచెన్ = చూసెను; ఒండు = మరింక; ఒక = ఒక; వనజాయతనేత్ర = సుందరి యొక్క {వనజాయతనేత్ర - వనజ (పద్మము వలె) ఆయత (విస్తారమైన) నేత్రములు కల స్త్రీ}; **నిజనివాసంబున** - నిజనివాసంబునన్ = ఇంటిలో; **నందనయుతు** - నందన = కొడుకులతో; యుతున్ = కూడి ఉన్నవానిని; **జిష్ణు** - జిష్ణున్ = జయశీలుని; సహిష్ణున్ = సహనశీలమేతానైనశీలుని; **వినుతగుణాలంకరిష్ణు** - వినుత = కొనియాడదగిన; గుణ = సుగుణాలచేత; అలంకరిష్ణున్ = అలంకరింపబడినవాడు; **విష్ణుంగృష్ణున్** - విష్ణున్ = సర్వవ్యాపకశీలుని; కృష్ణున్ = కృష్ణుని.

10.2-614-క.| నారదుఁడట - నారదున్ = నారదుని; అట = అక్కడనుండి; చని = వెళ్ళి; కనెనొక - కనెన్ = చూసెను; ఒక = ఒకానొక; వారిజముఖియింటనున్నవాని - వారిజముఖి = పద్మాక్షి యొక్క; ఇంటన్ = ఇంటిలో; ఉన్నవానిన్ = ఉన్నవాడిని; మురారిన్ = కృష్ణుని {మురారి - మురాసురుని సంహరించినవాడు, కృష్ణుడు}; హారిన్ = ముత్యాలహారాలుధరించినవానిని; దానవకులంసంహారింగమలామనోవిహారిన్ - దానవ = రాక్షస; కుల = వంశమును; సంహారిన్ = చంపువానిని; కమలా = లక్ష్మీదేవి యొక్క; మనః = మనస్సునందు; విహారిన్ = విహరించువానిని; శౌరిన్ = కృష్ణుని {శౌరి - శూరుని మనుమడు, కృష్ణుడు}.

10.2-615-వ.| ఇట్లు = ఈ ప్రకారముగా ; కనుంగొనుచుంజనుచుండనొక్కయెడనమ్మునీంద్రునకు - కనుంగొనుచున్ = చూచుచు; ఉండన్ = ఉండగా; ఒక్క = ఒకానొక; ఎడన్ = చోట; ఆ = ఆ; ముని = ఋషి; ఇంద్రున్ = ఉత్తముని; కున్ = కి; ముకుందుండు = కృష్ణుడు {ముకుందుడు - ముక్తిని ఇచ్చువాడు, విష్ణువు}; ప్రత్యుత్థానంబు = లేచి ఎదురొచ్చుట; చేసి = చేసి; మునీంద్రా - ముని = ఋషి; ఇంద్రా = ఉత్తముడా; సంపూర్ణకాములయిన - సంపూర్ణకాములు = తీరిన కోరికలుమాత్రమే కలవాడు; అయిన = ఐన; మిమ్మునపూర్ణకాములమైన - మిమ్మున్ = మిమ్ములను; అపూర్ణకాములము = తీరని కోరికలు కలవారము; ఐన = అయిన; మేమేమిటఁబరితృప్తినొందఁజేయంగలవారము - మేమున్ = మేము; ఏమిటన్ = దేనితో; పరితృప్తిన్ = సంతృప్తిని; ఒందజేయగలవారము = కలిగించగలము; భవదీయదర్శనంబున - భవదీయ = నీ యొక్క; దర్శనంబునన్ = దర్శనముకలుగుటచేత; నిఖిలశోభనంబుల నందెదమని - నిఖిల = సర్వ; శోభనంబులన్ = శుభములను; అందెదము = పొందెదము; అని = అని; ప్రియపూర్వకంబుగాఁబలికిననా - ప్రియ = ఇష్టము; పూర్వకంబుగాన్ = నిండిఉన్నట్టు; పలికిన = మాట్లాడిన; ఆ = ఆ; నందనందను - నందనందనున్ = కృష్ణుని {నందనందనుడు - నందుని కొడుకు, కృష్ణుడు}; మాటలకునానంద కందళితహృదయారవిందుండును - మాటలు = మాటలు; కున్ = కు; ఆనంద = ఆనందముతో; కందళిత = విరిసిన; హృదయ = హృదయము అను; అరవిందుండును = పద్మము కలవాడు; మందస్మిత = చిరునవ్వు కల; సుందర = అందమైన; వదనారవిందుండునునగుచు - వదన = మోము అను; అరవిందుడును = పద్మము కలవాడు; అగుచున్ = ఔతు; నారదుండు = నారదుడు; వెండియుఁజనిచని - వెండియున్ = ఇంకను; చనిచని = చాలాచోట్లకుపోయి.

10.2-616-క.| అనఘాత్ముఁడుగనుఁగొనెనొక - అనఘాత్ముడు = పుణ్యాత్ముడు; కనుగొనెన్ = చూసెను; ఒక = ఒకానొక; వనితామణి - వనితా = స్త్రీ; మణి = ఉత్తమురాలి; మందిరమున - మందిరమునన్ = ఇంటిలో; వనకేళీ - వన = జల; కేళీ = విహారము వలన; సంజనితానందునినిమిషవినమిత - సంజనిత = కలిగిన; ఆనందుని = సంతోషము కలవానిని; అనిమిష = దేవతలచేత; వినమిత = మొక్కబడిన; చరణారుణారవిందు - చరణ = పాదములు అను ; అరుణ = ఎఱ్ఱని; అరవిందున్ = కలువలు కలవానిని; ముకుందున్ = కృష్ణుని.

10.2-617-క.| పరమేష్ఠిసుతుఁడుగనెనొక - పరమేష్ఠిసుతుడు = నారదుడు {పరమేష్ఠిసుతుడు - బ్రహ్మదేవునికొడుకు, నారదుడు}; కనెన్ = చూసెను; ఒక = ఒకానొక; తరుణీభవనంబునందుఁదనుదాన - తరుణీ = యువతి యొక్క ;

భవనంబున్ = ఇంటి; అందున్ = లో; తనున్ = తనను; తాన = తానే; **మనోంబురుహమునఁదలఁచుచుండెడి** - మనః = మనస్సు అను ; అంబురుహమునన్ = పద్మమునందు {అంబురుహము - అంబువు (నీటియందు) రుహము (పుట్టునది), పద్మము}; తలచుచున్ = విచారించుకొనుచు; ఉండెడి = ఉన్నట్టి; **నరకాసురదమనశూరు** - నరకాసుర = నరకాసురుని; దమన = సంహరించిన; శూరున్ = వీరుడిని; నందకుమారున్ = కృష్ణుని.

10.2-618-వ.| **మఱియుంజనిచని** - మఱియున్ = ఇంకను; చనిచని = వెళ్ళి వెళ్ళి.

10.2-619-సీ.| **ఒకచోటనుచిత** - ఒక = ఒకానొక; చోటన్ = తావునందు; ఉచిత = తగినవిధంగా; **సంధ్యోపాసనాసక్తునొకచోటఁబౌరాణికోక్తి** - సంధ్యోపాసనా = సంధ్యావందనముచేయుటందు; ఆసక్తున్ = ఆసక్తికనబరచువానిని; ఒక = ఒకానొక; చోటన్ = ప్రదేశమున; పౌరాణిక = పురాణముచెప్పువాని; ఉక్తిన్ = ప్రసంగమువినుటను; **కలితునొకచోటఁబంచయజ్ఞోచిత** - కలితున్ = కూడినవానిని; ఒక = ఒకానొక; చోటన్ = చోటునందు; పంచయజ్ఞ = పంచమహాయజ్ఞములుచేయుటకు {పంచమహాయజ్ఞములు - 1దేవయజ్ఞము 2పితృయజ్ఞము 3భూతయజ్ఞము 4మనుష్యయజ్ఞము 5బ్రహ్మయజ్ఞము, చూ. అనుయుక్తములు}; ఉచిత = తగిన; **కర్మినొకచోటనమృతోపయోగలోలునొకచోట** - కర్మిని = పనులుచేయువానిని; ఒక = ఒకానొక; చోటన్ = స్థలమునందు; అమృత = నీటిని; ఉపయోగ = తాగుటందు; లోలున్ = లగ్నమైనవానిని; ఒక = ఒకానొక; చోటన్ = తావునందు; **మజ్జనోద్యోగానుషక్తునినొకచోట** - మజ్జన = స్నానముచేయు; ఉద్యోగ = ప్రయత్నమున; అనుషక్తుని = నిమగ్నమైనవానిని; ఒక = ఒకానొక; చోటన్ = తావున; **దివ్యభూషోజ్జ్వలాంగునొకచోట** - దివ్య = గొప్ప; భూష = ఆభరణములచే; ఉజ్వల = మెరిసిపోతున్న; అంగున్ = దేహము కలవానిని; ఒక = ఒకానొక; చోటన్ = తావున; **ధేనుదానోత్కలితాత్మునినొకచోట** - ధేను = పాడియావులను; దాన = దానముచేయుటందు; ఉత్కలిక = ఉత్సాహముకల; ఆత్మునిన్ = మనస్సుకలవానిని; ఒక = ఒకానొక; చోటన్ = తావున; **నిజసుత** - నిజ = తన; సుత = పిల్లల; **ప్రకరయుక్తునొక్కచోటను** - ప్రకర = సమూహముతో; యుక్తున్ = కూడి ఉన్నవానిని; ఒక్క = ఒకానొక; చోటన్ = తావున.

10.2-619.1-తే.| **సంగీతయుక్తచిత్తునొక్కచోటను** - సంగీత = పాటల కార్యక్రమమున; యుక్త = కూడిన; చిత్తున్ = మనస్సుకలవానిని; ఒక = ఒకానొక; చోటును = తావున; **జలకేళియుతవిహారునొక్కచోటను** - జలకేళీ = జలక్రీడ యందు; యుత = కూడిన; విహారున్ = విహారము కలవానిని; ఒక్క = ఒకానొక; చోటను = తావున; **సన్మంచకోపయుక్తునొక్కచోటను** - సన్మంచక = మంచి మంచయందు, సత్సంగమమున; ఉపయుక్తున్ = పాల్గొనుచున్నవానిని; ఒక్క = ఒకానొక; చోటను = తావున; **బలభద్రయుక్తచరితు** - బలభద్ర = బలరామునితో; యుక్త = కూడి; చరితున్ = చరించువానిని.

10.2-620-వ.| మఱియును = ఇంకను.

10.2-621-సీ.| **సకలార్థసంవేది** - సకల = సర్వ; అర్థ = విషయములు; సంవేది = సంపూర్ణముగా తెలిసినవాడు; **యొక** - ఒక = ఒకానొక; **యింటిలోపలఁజెలితోడ** - ఇంటి = ఇంటి; లోపలన్ = లోపల; చెలి = ప్రియురాలి; తోడన్ = తోటి; ముచ్చటల్ = ఇష్టాగోష్టి వాక్యములు; **సెప్పుచుండు** - చెప్పుచున్ = చెప్తూ; ఉండు = ఉన్నట్టి; **విపులయశోనిధి** - విపుల = విస్తారమైన; యశః = కీర్తికి; నిధి = ఉనికిపట్టైనవాడు; **వేఱొకయింటిలో** - వేఱు = మరి; ఒక = ఒకానొక; ఇంటి = ఇంటి; లోన్ = లోపల; **సరసిజాననఁగూడి** - సరసిజాననన్ = పద్మాక్షితో; కూడి = కూడుకొని; **సరసమాడుఁబుండరీకదళాక్షుఁడొండొకయింటిలోఁదరుణికి** - సరసము = సరసములు; ఆడున్ = ఆడుచున్న; పుండరీక = పద్మముల; దళ = రేకులవంటి; అక్షుడు = కన్నులు కలవాడు; ఒండు = మరి; ఒక = ఒక; ఇంటి = ఇంటి; లోన్ = లోపల; తరుణి = యువతి; కిన్ = కి; **హారవల్లరులు** - హార = పూల దండలకు ; వల్లరులు = పూలగుత్తులను; **గ్రుచ్చుఁగరుణాపయోనిధి** - గ్రుచ్చున్ = గుచ్చుచున్న; కరుణా = దయా; పయోనిధిన్ = సముద్రుడు; **మఱియొక** - మఱి = ఇంక; ఒక = ఒకానొక; **యింటిలోఁజెలిఁగూడి** - ఇంటి = ఇంటి; లోన్ = లోపల; చెలిన్ = ప్రియురాలిని; కూడి = చేరి; **విడియము** - విడియమున్ = తాంబూలములు; **సేయుచుండు** - చేయుచుండు = చేస్తుండును.

10.2-621.1-ఆ.| **వికచకమలనయనుఁడొకయింటిలో** - వికచ = విరసిన; కమల = కమలములవంటి; నయనుడు = కన్నులు కలవాడు; ఒక = ఒకానొక; ఇంటి = ఇంటి; లోన్ = లోపల; **నవ్వుబ్రవిమలాత్ముఁడొకటఁబాడుచుండు** - నవ్వున్ = నవ్వుచున్న; ప్రవిమల = మిక్కిలినిర్మలమైన; ఆత్ముడు = మనస్సుకలవాడు; ఒకటన్ = ఒకచోట; పాడుచుండు = పాడుతున్న; **యోగిజనవిధేయుఁడొకయింట** - యోగి = యోగులైన; జన = వారికి; విధేయుడు = లోబడియుండువాడు; ఒక = ఒకానొక; ఇంటన్ = ఇంటిలో; **సుఖగోష్ఠి** - సుఖగోష్ఠిన్ = సుఖసల్లాపములు; **సలుపుననఘుఁడొకటఁజెలఁగుచుండు** - సలుపున్ = చేయుచుండును; అనఘుడు = పుణ్యుడు; ఒకటన్ = ఒకచోట; చెలగుచుండు = ఉత్సాహించుచుండును.

10.2-622-వ.| ఇట్లు = ఈ విధముగ; **సూచుచుంజనిచని** - చూచుచున్ = చూస్తూ; చనిచని = వెళ్ళివెళ్ళి.

10.2-623-క.| **చతురాననననందనుఁడంచితమతిఁజని** - చతురాననననందనుడు = నారదుడు {చతురాననననందనుడు - చతురానన (చతుర్ముఖ బ్రహ్మ యొక్క) నందనుడు, నారదుడు}; అంచిత = చక్కటి; మతిన్ = బుద్ధితో; చని = వెళ్ళి; **కాంచెనొక్క** - కాంచెన్ = చూసెను; ఒక్క = ఒకానొక; **చెలిగేహమునంగ్రతుకర్మాచరణునినాశ్రిత** - చెలి = స్త్రీ; గేహమునన్ = ఇంటిలో; క్రతు = యజ్ఞ; కర్మా = కర్మలను; ఆచరణునిన్ = చేయువానిని; ఆశ్రిత = ఆశ్రయించినవారి; **భయహరణున్** - భయ = భయములను; హరణున్ = పోగొట్టువానిని; **సురేంద్రసేవితచరణున్** - సురేంద్ర = దేవేంద్రునిచే; సేవిత = సేవింపబడు; చరణున్ = పాదములు కలవానిని.

10.2-624-క.| **వృత్రారినుతునిఁబరమపవిత్రుని** - వృత్రారి = ఇంద్రునిచే {వృత్రారి - వృత్రాసురుని చంపినవాడు, ఇంద్రుడు}; నుతునిన్ = స్తుతింపబడువానిని; పరమ = మిక్కిలి; పవిత్రునిన్ = పరిశుద్ధుని; **నారదుఁడుగాంచె** - నారదుడు = నారదుడు; కాంచెన్ = చూసెను; **వేఱొక** - వేఱు = ఇంక; ఒక = ఒక; **యింటంబుత్త్రక** - ఇంటన్ = ఇంటిలో; పుత్రక =

కొడుకులతో; **పౌత్రక** - పౌత్రుక = మనుమలతో; దుహితృ = కొమార్తెలతో; **కళత్రసమేతునిననంతు** - కళత్ర = భార్యతో; సమేతునిన్ = కూడియున్నవానిని; అనంతున్ = అంతములేనివానిని, కృష్ణుని; లక్షణవంతున్ = శుభలక్షణములు కలవానిని.

10.2-625-క.| **సుందరమగునొకసుందరి** - సుందరము = అందమైనది; అగు = ఐన; ఒక = ఒకానొక; సుందరి = అందగత్తె; **మందిరమునఁబద్మభవకుమారుఁడుగాంచెన్** - మందిరమునన్ = ఇంటిలో; పద్మభవకుమారుడు = నారదుడు {పద్మభవకుమారుడు - పద్మభవ (బ్రహ్మదేవుని) కుమారుడు, నారదుడు}; కాంచెన్ = చూచెను; నందితనందున్ = కృష్ణుని {నందితనందుడు - ఆనందింపజేయబడిన నందుడు కలవాడు, కృష్ణుడు}; **సుజనానందున్** - సుజన = సజ్జనులను; ఆనందున్ = ఆనందము ఇచ్చువానిని; **గోవిందు** - గోవిందున్ = కృష్ణుని {గోవిందుడు - గోవులకు ఒడయుడు, కృష్ణుడు}; **నతసనందు** - నత = స్తుతించిన; సనందున్ = సనందాదులు కలవానిని; ముకుందున్ = కృష్ణుని.

10.2-626-క.| **జలజభవసుతుఁడుగనెనొక** - జలజభవసుతుడు = నారదుడు {జలజభవసుతుడు - జలజభవ (బ్రహ్మదేవుని) సుతుడు, నారదుడు}; కనెను = చూసెను; ఒక = ఒకానొక; **నలినాక్షినివాసమందు** - నలినాక్షి = స్త్రీ; నివాసము = ఇంటి; అందున్ = లోపల; **నతభద్రేభున్** - నత = మొక్కబడిన; భద్రేభున్ = గజేంద్రుడు కలవానిని; **జలదాభున్** - జలద = మేఘమువంటి; ఆభున్ = దేహముకలవానిని; **గతలోభున్నలకాళిజితద్విరేఫునంబుజనాభున్** - గత = తొలగిన; లోభున్ = లోభము కలవానిని; అలక = ముంగురుల; ఆళి = సమూహముచే; జిత = జయింపబడిన; ద్విరేఫున్ = తుమ్మెదలు కలవానిని; అంబుజనాభున్ = కృష్ణుని {అంబుజనాభుడు - పద్మనాభుడు, విష్ణువు};

10.2-627-మ.| **ఒకయింటం** - ఒక = ఒకానొక; ఇంటన్ = ఇంటిలో; **గజవాజిరోహకుఁడునై** - గజ = ఏనుగును; వాజి = గుర్రమును; ఆరోహకుడున్ = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **యొక్కింట** - ఒక్క = ఒకానొక; ఇంటన్ = ఇంటిలో; **భుంజానుఁడై** - భుంజానుడు = భోజనముచేయువాడు; ఐ = అయ్యి; **సకలాత్ముండు** - సకల = సర్వము; ఆత్ముండు = తనయందు కలవాడు; పరుండు = సర్వాతీతమైనవాడు; షోడశసహస్ర = పదహారువేల (16000); **స్త్రీనివాసంబులందొక** - స్త్రీ = భార్యల; నివాసంబులన్ = ఇండ్ల; అందున్ = లోను; ఒక = ఏ ఒక్క; **బోటింటనుదప్పకుండ** - బోటి = స్త్రీ; ఇంటనున్ = ఇంటిలోను; తప్పకుండ = విడువకుండ; **నిజమాయోత్సాహుఁడై** - నిజ = తన; మాయా = మాయవలని; ఉత్సాహుడు = ఉత్సాహముకలవాడు; ఐ = అయ్యి; **యుండనయ్యకలంకున్** - ఉండన్ = ఉండగా; ఆ = ఆ; అకలంకున్ = కళంకములేనివానిని; వరదున్ = వరములిచ్చువానిని; **మహాపురుషు** - మహాపురుషున్ = కృష్ణుని {మహాపురుషుడు - విరాట్పురుషుడు, విష్ణువు}; **బ్రహ్మణ్యున్నతాబ్జాసనున్** - బ్రహ్మణ్యున్ = వేదధర్మప్రవర్తకుని; నత = సేవింపబడిన; అబ్జాసనున్ = బ్రహ్మదేవుడు కలవానిని {అబ్జాసనుడు - అబ్జము (పద్మము) ఆసనముగా కలవాడు, బ్రహ్మ}.

10.2-628-క.| **అస్తోకచరితు** - అస్తోక = ఘనమైన; చరితున్ = నడవడికలవానిని; నమిత = నమస్కరించిన; **సమస్తసుధాహారు** - సమస్త = ఎల్ల; సుధాహారున్ = దేవతలు కలవానిని {సుధాహారులు - అమృతము భుజించువారు,

దేవతలు}; వేదమస్తకతల - వేదమస్తక = వేదాంతముల; తల = ప్రదేశములందు; విన్యస్తపదాంబుజయుగళునపాస్త - విన్యస్త = ఉంచబడిన; పద = పాదములు అను; అంబుజ = పద్మముల; యుగళున్ = జంటగలవానిని; అపాస్త = తొలగిన; శ్రితనిఖిలపాపుఁబరమునననంతున్ - శ్రిత = ఆశ్రయించినవారి; నిఖిల = సర్వ; పాపున్ = పాపములు కలవాని; పరమున్ = సర్వోత్తముడైనవానిని; అనంతున్ = కృష్ణుని.

10.2-629-ఆ.| పరమభాగవతుఁడు - పరమ = అత్యుత్తమమైన; భాగవతుడు = భాగవతధర్మానుష్ఠానుని; పరమేష్ఠితనయుండు = నారదుడు {పరమేష్ఠితనయుడు - బ్రహ్మపుత్రుడు, నారదుడు}; మనుజలీలఁజెంది - మనుజ = సామాన్య మానవుని; లీలన్ = విధమును; చెంది = పొంది; మహితసౌఖ్య - మహిత = గొప్ప; సౌఖ్య = సుఖముల తగిలిన; చిత్తుఁడైన - చిత్తుడు = మనస్సుకలవాడు; ఐన = అయిన; యా - ఆ = ఆ; హృషీకేశు - హృషీకేశున్ = కృష్ణుని యొక్క {హృషీకేశుడు - హృషీకములు (సర్వేంద్రియములను) ఈశుడు (వర్తింప చేయువాడు) , విష్ణువు}; యోగమాయా - యోగ = యొగశక్తి యొక్క; మాయా = మహిమల; ప్రభావమునకునాత్మనలరి - ప్రభావమున్ = వైభవముల; కున్ = కు; ఆత్మన్ = మనస్సునందు; అలరి = సంతోషించి.

10.2-630-క.| మాయురె = ఔరా; హరిహరి - హరి = కృష్ణ {హరి - నిద్ర అను ప్రళయమున సర్వము తన యందు లీనము చేసికొనువాడు, విష్ణువు}; హరి = కృష్ణ {హరి - భక్తుల పాపములను హరించువాడు, విష్ణువు}; వరద = వరములనిచ్చువాడా; యమేయగుణా - అమేయ = అమితమైన; గుణా = సుగుణములు కలవాడా; యనుచునాత్మ - అనుచున్ = అనుకొంటు; ఆత్మన్ = మనస్సునందు; మెచ్చి = మెచ్చుకొని; మునీంద్రుండా - ముని = ఋషి; ఇంద్రుండు = సత్తముడు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; యదు = యాదవ; నాయకు - నాయకున్ = ప్రభువుని; సుజనవిధేయునికిట్లనియె - సుజన = సజ్జనులందు; విధేయుని = లొంగి ఉండువాని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; దేవ = భగవంతుడా; త్రిజగములందున్ - త్రిజగములు = ముల్లోకములు; అందున్ = లోను.

10.2-631-క.| నీ = నీ యొక్క; మాయఁదెలియువారలె - మాయన్ = మాయను; తెలియువారలె = తెలిసికొనగలవారా, కాదు; తామరసాసన = బ్రహ్మదేవుడు {తామరసాసనుడు - పద్మము ఆసనముగా కలవాడు, బ్రహ్మ}; సురేంద్ర = ఇంద్రుడు {సురేంద్రుడు - దేవతలప్రభువు, ఇంద్రుడు}; తాపసులైనన్ - తాపసులు = తపసంపన్నులు; ఐనన్ = అయినప్పటికిని; ధీమంతులు = జ్ఞానవంతులు; నీభక్తిసుధామాధుర్యమునఁబొదలు - నీ = నీ యొక్క ; భక్తి = భక్తి అను; సుధా = అమృతము యొక్క; మాధుర్యమునన్ = మధురముచేత; పొదలు = వృద్ధిపొందు; ధన్యులుదక్కన్ - ధన్యులు = కృతార్థులు; తక్కన్ = తప్పించి.

10.2-632-క.| అని = అని; హర్షించుచునింక - హర్షించుచున్ = సంతోషించుచు; ఇంక = ఇక; నేఁబనివినియెద - నేన్ = నేను; పనివియెదన్ = పోయెదను; నిఖిలలోకపావనమును - నిఖిల = సర్వ; లోక = లోకములను; పావనమును = పవిత్రము చేయునది; సజ్జనహితమునైన - సజ్జన = సత్పురుషులకు; హితము = మేలుకలిగించునది; ఐన = అయిన; నీ

= నీ యొక్క; **కీర్తనమఖిల** - కీర్తనము = ఖ్యాతిని; అఖిల = సమస్తమైన; **జగంబులందుఁదగ నెఱిఁగింతున్** - జగంబులు = లోకములు; అందున్ = లోను; తగన్ = చక్కగా; ఎఱిఁగింతున్ = తెలియజేయుదును.

10.2-633-క.| అని = అని; **తద్వచనసుధాసేచనమున** - తత్ = ఆ కృష్ణుని ; వచన = మాటలు అను; సుధా = అమృతమును; సేచనమునన్ = తడయుటచేత; **ముదితాత్ముఁడగుచు** - ముదిత = సంతోషించిన; ఆత్ముడు = మనస్సుకలవాడు; అగుచున్ = ఔతు; సంయమి = ఋషి, నారదుడు {సంయమి - సంయమము కలవాడు, ఋషి}; **చిత్తంబునఁదన్మూర్తిందగనిడుకొని** - చిత్తంబునన్ = మనస్సునందు; తత్ = అతని; మూర్తిన్ = రూపమును; తగన్ = చక్కగా; ఇడుకొని = ఉంచుకొని; చనియెను = వెళ్ళిపోయెను; **హరినుతైకకోవిదుఁడగుచున్** - హరి = విష్ణు; నుత = కీర్తనలుచేయుటందు; ఏక = ప్రధానమైన; కోవిదుడు = విద్వాంసుడు; అగుచున్ = ఔతు.

10.2-634-క.| ఈ = ఈ; **పగిది** - పగిదిన్ = విధము; **లోకహితమతినా** - లోక = సర్వలోకములకు; హిత = మేలుచేయు; మతి = బుద్ధితో; ఆ = ఆ; **పరమేశ్వరుఁడు** - పరమేశ్వరుడు = కృష్ణుడు; **మానవాకృతిఁద్రిజగద్దీపితచారిత్రుఁడు** - మానవ = మానవ; ఆకృతిన్ = రూపముతో; త్రిజగత్ = ముల్లోకముల యందు; ఉద్దీపిత = మిక్కిలి ప్రకాశింపజేసినట్టి; చారిత్రుడు = నడవడిక కలవాడు; **బహురూపములంబొందె** - బహు = అనేక; రూపములన్ = స్వరూపములతో; పొందెన్ = కూడెను; **సుందరుల** - సుందరులన్ = స్త్రీలను; నరనాథా = పరీక్షిన్మహారాజా.

10.2-635-చ.| అని = అని; హరి = కృష్ణుడు; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగా ; షోడశసహస్ర = పదహారువేల (16000)మంది; **వధూమణులంబ్రియంబునన్** - వధూ = స్త్రీ; మణులన్ = రత్నములను; ప్రియంబునన్ = ప్రీతితో; **మనసిజకేళిఁదేల్చిన** - మనసిజ = మన్మఖ; కేళిన్ = క్రీడ యందు; తేల్చినన్ = సంతోషింపజేసినట్టి; **యమానుషలీల** - అమానుష = మానవాతీతమైన; లీలన్ = లీలలను; సమగ్ర = సంపూర్తి; **భక్తితో** - భక్తి = భక్తి; తోన్ = తోటి; **వినినఁబఠించినంగలుగు** - వినినన్ = వినినను; పఠించినన్ = చదివినను; కలుగున్ = కలుగును; **విష్ణుపదాంబుజ** - విష్ణు = శ్రీమహావిష్ణువు యొక్క; పద = పాదములను; అంబుజ = పద్మముల ఎడలి; భక్తియున్ = భక్తి; మహా = గొప్ప; ధన = సంపదలు; పశు = గోవులు; **పుత్త్ర** - పుత్ర = కుమారులు; మిత్ర = స్నేహితులు; **వనితాముఖ** - వనితా = భార్య; ముఖ = మొదలగు; సౌఖ్యములున్ = సుఖములు; నరేశ్వరా = మహారాజా.

10.2-636-వ.| అని = అని; చెప్పి = చెప్పి; **యప్పారాశర్యనందనుండభిమన్యునందనుకిట్లనియెనా** - ఆ = ఆ గొప్ప ; పారాశర్యనందనుండు = శుకమహర్షి {పారాశర్యనందనుడు - పారాశర్యుడు (పరాశరుని కుమారుని, వ్యాసుని) నందనుడు (కుమారుడు), శుకుడు}; అభిమన్యునందనున్ = పరీక్షిన్మహారాజున {అభిమన్యునందనుడు - అభిమన్యుని కొడుకు, పరీక్షిత్తు}; కున్ = కు; ఇట్లు = ఈ విధముగా; అనియె = చెప్పెను; ఆ = ఆనాటి; **నిశావసానంబునఁబద్మబాంధవాగమనంబునుగమలినీ** - నిశావసానంబున = రాత్రితరువాత,తెల్లవారుఝామున; పద్మబాంధవ = సూర్యుని {పద్మబాంధవుడు - పద్మములకు బంధువు, సూర్యుడు}; ఆగమనంబునున్ = ఉదయించుటను;

కమలినీ = తామరకొలనులు; **లోకంబునకు** - లోకంబున్ = అన్నిటి; కున్ = కి; **మునుకలుగనెఱింగించు** - మునుకలుగన్ = ముందుగా; ఎఱింగించు = తెలిపెడి; **చందంబునంగలహంస** - చందంబునన్ = విధముగా; కలహంస = రాజహంసలు; సారస = బెగ్గురు పక్షులు; **రథాంగముఖ** - రథాంగ = చక్రవాక పక్షులు; ముఖ = మున్నగు; **జలవిహంగంబులరవంబులు** - జలవిహంగంబుల = నీటిపక్షుల; రవంబులున్ = కూతలు; **సెలంగనరుణోదయంబున** - చెలంగన్ = చెలరేగగా; అరుణోదయంబునన్ = అరుణుడు ఉదయించునప్పుడు {అరుణుడు - సూర్యుని రథసారథి}; **మంగళపాఠక** - మంగళ = శుభకరమైన; పాఠక = వేదపాఠములు చదువువారి; సంగీత = చక్కటి గీతముల; **మృదుమధుర** - మృదు = మృదువైన, సున్నితమైన; మధుర = ఇంపైన; గాన = పాటల; నినదంబును = ధ్వనులు; **లలితమృదంగ** - లలిత = మనోజ్ఞమైన; మృదంగ = మద్దెలల యొక్క; **వీణావేణు** - వీణా = వీణల యొక్క ; వేణు = మురళీల యొక్క; **నినాదంబును** - నినాదంబునున్ = ధ్వనులు; **యేతేర** - ఏతేరన్ = వస్తుండగా; మేలుకని = నిద్రలేచి; **తనచిత్తంబునఁజిదానందమయుంబరమాత్మునవ్యయునవికారునద్వితీయునజితునన్నంతునచ్యుతునమేయునాఢ్యునాద్యంతవిహీనుఁబరమబ్రహ్మంబునైన** - తన = తన యొక్క; చిత్తంబునన్ = మనసునందు; చిదానందమయున్ = చిత్తము అనందముచే నిండినవాని ; పరమాత్మున్ = పరమాత్మ ఐనవానిని; అవ్యయున్ = తరుగుటలేనివానిని; అవికారున్ = మార్పులన్నవి లేనివానిని; అద్వితీయున్ = రెండవది లేనివానిని; అజితున్ = జయింపరానివానిని; అనంతున్ = దేశకాలవస్త్వాది పరిచ్ఛేదము లేనివాని ; అచ్యుతున్ = చ్యుతము(దిగజారుట) లేనివానిని; అమేయున్ = మేరలన్నవి లేనివానిని; ఆఢ్యున్ = అష్టైశ్వర్యసంపన్నుని; ఆద్యంతవిహీనున్ = మొదలుతుదులసలు లేనివానిని; పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మ; ఐన = అయిన; **తన్నుందానొక్కింత** - తన్నున్ = తనను; తాను = తానే; ఒక్కింత = కొద్దిగా; చింతించి = ధ్యానించి; **యనంతరంబ** - అనంతరంబ = పిమ్మట; **విరోధిరాజన్య** - విరోధి = శత్రువులైన; రాజన్య = రాజుల యొక్క; **నయనకల్హారంబులు** - నయన = కన్నులు అను ; కల్హారంబులున్ = ఎఱ్ఱకలువలు; **ముకుళింప** - ముకుళింపన్ = ముడుచుకుపోగా; **భక్తజన** - భక్త = భక్తులైన; జన = వారి; **నయనకమలంబులు** - నయన = కన్నులు అను ; కమలంబులు = తామరలు; **వికసింప** - వికసింపన్ = వికాసము పొందగా ; **నిరస్తనిఖిలదోషాంధకారుండైన** - నిరస్త = తొలగింపబడిన; నిఖిల = సర్వ; దోషా = పాపములు అను; అంధకారుండు = చీకట్లు కలవాడు; ఐన = అయిన; గోవిందుండు = కృష్ణుడు; మొగిచిన = మూసుకొన్న; **లోచనసరోజంబులు** - లోచన = కన్నులు అను; సరోజంబులున్ = పద్మములను; **వికసింపఁజేయుచుఁదల్పంబు** - వికసింపన్ = వికాసముపొందునట్లు, తెరచుట; చేయుచున్ = చేస్తూ; తల్పంబున్ = మంచమును, పాన్పును; డిగ్గి = దిగి; చనుదెంచి = వచ్చి; **యంత** - అంత = పిమ్మట.

10.2-637-సీ.| మలయజ = మంచిగంధముచేత; కర్పూర = పచ్చకర్పూరముచేత; మహిత = మహిమ కలుగజేయబడినదై; **వాసితహేమ** - వాసిత = పరిమళిస్తున్న; హేమ = బంగారు; **కలశోదకంబుల** - కలశ = చెంబులోని; ఉదకంబులన్ = నీళ్ళతో; **జలకమాడి** - జలకము = స్నానము; ఆడి = చేసి; **నవ్యలసన్మృదు** - నవ్య = సరికొత్త; లసత్ = ప్రకాశవంతమైన; మృదు = మృదువైన; **దివ్యవస్త్రంబులు** - దివ్య = మేలిమిపైన; వస్త్రంబులున్ = బట్టలను; **వలనొప్ప** - వలను = నేర్పు; ఒప్పన్ = చక్కగానగుటకు; **రింగులువాఱఁగట్టి** - రింగులువాఱన్ = కుచ్చిళ్ళువేలాడునట్లుగా; కట్టి =

ధరించి; **మకరకుండలహార** - మకర = మొసలి ఆకారపు; కుండల = చెవికుండలములు; హార = ముత్యాలహారములు; మంజీర = కాలి అందెలు; కేయూర = భుడకీర్తులు; **వలయాది** - వలయ = చేతి కంకణములు ; ఆది = మున్నగు; **భూషణావలులుదాల్చి** - భూషణ = ఆభరణముల; ఆవలులున్ = సమూహములను; తాల్చి = ధరించి; ఘనసార = పచ్చకర్పూరముతో; కస్తూరికా = కస్తూరితో; హరిచందన = మంచిగంధముచేత; **మిళితపంకము** - మిళిత = కలుపబడిన; పంకమున్ = మైపూతను; **మేననలరనలఁది** - మేనన్ = దేహమునందు; అలది = రాసి.

10.2-637.1-తే.| **మహితసౌరభ** - మహిత = శ్లాఘ్యమైన; సౌరభ = పరిమళము కల; **నవకుసుమములుదుఱిమి** - నవ = తాజా; కుసుమములున్ = పువ్వులు; తుఱిమి = తలలో పెట్టుకొని; **పొసంగ** - పొసంగన్ = చక్కటి; **రూపైన** - రూపు = స్వరూపము; ఐన = కలిగిన; **శృంగారరసమనంగ** - శృంగారరసము = శృంగారరసము; అనంగన్ = అనగా; **మూర్తిఁగైకొన్న** - మూర్తిన్ = ఆకృతిని; కైకొన్న = పరిగ్రహించిన; **కరుణాసముద్రమనఁగ** - కరుణా = దయా; సముద్రము = సముద్రము; అనగన్ = అనగా; **రమణనొప్పుచు** - రమణన్ = మనోజ్ఞముతో; ఒప్పుచున్ = చక్కదనముతోనుండి; **లలితదర్పణము** - లలిత = చక్కటి; దర్పణమున్ = అద్దమునందు; చూచి = చూసుకొని.

10.2-638-తే.| **కడఁగి** - కడగి = పూని; సారథి = రథముతోలువాడు; **తెచ్చిన** - తెచ్చినన్ = తీసుకురాగా; **కనకరథము** - కనక = బంగారు; రథమున్ = రథమును; సాత్యకి = సాత్యకితో; **హితప్రియోద్ధవ** - హిత = మేలుకోరువాడు; ప్రియ = ఇష్టుడు; ఉద్ధవ = ఉద్ధవునితో; **సహితుఁడగుచునెక్కి** - సహితుడు = కూడినవాడు; అగుచున్ = ఔతు; ఎక్కి = ఎక్కి; **నిజకాంతిఁదిక్కులఁబిక్కటిల్లఁబూర్వగిరిఁదోఁచు** - నిజ = తన; కాంతిన్ = ప్రకాశముచేత; దిక్కులన్ = నలుదిక్కులందు {నలుదిక్కులు - 1తూర్పు 2దక్షిణము 3పడమర 4ఉత్తరము అను నాలుగు దిక్కులు}; పిక్కటిల్లన్ = వ్యాపించగా; పూర్వగిరిన్ = తూర్పుకొండ యందు; తోచు = కనబడు; **భానునిఁబోలి** - భానుని = సూర్యుని; పోలి = వలె; **వెలిఁగె** - వెలిగెన్ = ప్రకాశించెను.

10.2-639-సీ.| **అభినవనిజమూర్తి** - అభినవ = సరికొత్త (అలంకారములు కల); నిజ = తన; మూర్తిన్ = స్వరూపము; **యంతఃపురాంగనా** - అంతఃపుర = అంతఃపురములోని; అంగనా = స్త్రీల; **నయనాబ్జములకునానందమొసఁగ** - నయనా = కన్నులు అను; అబ్జములు = పద్మముల; కున్ = కు; ఆనందము = సంతోషము; ఒసగన్ = కలుగుతుండగా; సలలిత = మనోహరత్వము కలిగిన; **ముఖచంద్ర** - ముఖ = మోము అను; చంద్ర = చంద్రుని; **చంద్రికాతతి** - చంద్రికా = వెన్నెలల; తతిన్ = సమూహము; పౌర = పురములోని; **జనచకోరములకుత్సవము** - జన = ప్రజలు అను ; చకోరముల్ = చకోరపక్షులు; కున్ = కు; ఉత్సవము = వేడుక; **సేయ** - చేయన్ = కలుగ జేయగా; **మహనీయకాంచన** - మహనీయ = ఘనమైన; కాంచన = బంగారు; **మణిమయభూషణ** - మణి = రత్నాలు; మయ = పొదిగిన; భూషణ = ఆభరణముల; దీప్తులు = కాంతులు; **దిక్కులఁదేజరిల్లనల్లనల్లన** - దిక్కులన్ = నలుదిక్కులందు; తేజరిల్లన్ = ప్రకాశింపజేయగా; అల్లనల్లన = మెల్లమెల్లగా; వచ్చి = వచ్చి; **యరదంబు** - అరదంబున్ = రథమును; **వెస** - వెసన్ = వేగముగా; డిగ్గి = దిగి; హల = నాగలి; **కులిశాంకుశ** - కులిశ = వజ్రాయుధము; అంకుశ = అంకుశము; కలశ = కుండ లవంటి.

10.2-639.1-తే.| లలిత = మనోజ్ఞమైన; రేఖలు = గీతలు; ధరణినలంకరింపనుద్ధవుని - ధరణిన్ = నేలను; అలంకరింపన్ = అలంకారములుగా అగుచుండగా; ఉద్ధవుని = ఉద్ధవుని; కరతలమూని - కరతలమున్ = అరచేతితో; ఊని = ఊతముగాకొని; యొయ్య - ఒయ్యనన్ = విలాయముగా; నడచి = పోయి; మహితగతి - మహిత = గంభీరమైన; గతిన్ = విధముగా; దేవతాసభామధ్యమునను - దేవతాసభా = సుధర్మము అను సభ; మధ్యముననున్ = నడుమ; రుచిర = కాంతివంతమైన; సింహాసనమునఁగూర్చుండెనెలమి - సింహాసనమునన్ = సింహాసనమునందు; కూర్చుండెన్ = ఆసీనుడయ్యెను; ఎలమిన్ = సంతోషముతో.

10.2-640-చ.| అతివిభవంబునందనరి - అతి = మిక్కిలి; విభవంబునన్ = వైభవముతో; తనరి = అతిశయించి; యాత్మతనుద్యుతి - ఆత్మ = తన; తను = శరీరము యొక్క; ద్యుతిన్ = కాంతితో; తేజరిల్లఁగా - తేజరిల్లగా = ప్రకాశించుచుండగా; హితులుపురోహితుల్వసుమతీశులుమిత్రులుబాంధవుల్బుధుల్ - హితులు = ఆప్తులు; పురోహితులు = పురోహితులు; వసుమతీశులు = రాజులు; మిత్రులు = స్నేహితులు; బాంధవుల్ = బంధువులు; బుధుల్ = పండితులు; సుతులునుమాగధుల్కవులుసూతులు - సుతులున్ = కొడుకులు; మాగధుల్ = స్తుతిపాఠకులు; కవులు = కవిత్వము చెప్పువారు; సూతులు = సారథులు; మంత్రులుభృత్యులున్ - మంత్రులు = మంత్రులు; భృత్యులు = సేవకులు; శుభ = మేలైన; స్థితిఁగొలువంగఁనొప్పెనుడుసేవితుఁడైన - స్థితిన్ = విధముగా; కొలువంగన్ = సేవించుచుండగా; ఒప్పెన్ = చక్కగానుండెను; ఉడు = నక్షత్రములచే; సేవితుండు = కొలువబడువాడు; ఐన = అయిన; సుధాంశుఁడో - సుధాంశుడో = చంద్రడేమో {సుదాంశుడు - అమృతము వంటి కిరణములు కలవాడు, చంద్రుడు}; యనన్ - అనన్ = అనునట్లుగా.

10.2-641-క.| కరుణార్ద్రదృష్టిఁబ్రజలంబరిరక్షించుచు - కరుణా = దయతో; అర్ద్ర = ద్రవించిన; దృష్టిన్ = చూపులతో; ప్రజలన్ = లోకులను; పరిరక్షించుచున్ = పరిపాలించుచు; వివేకభావకళాచాతురి - వివేక = తెలివితో; భావ = తాత్పర్యము కల; కళా = విద్య యందలి; చాతురిన్ = నేర్పుతో; మెఱసి = ప్రకాశించి; యిష్టగోష్ఠింబరమానందమున - ఇష్ట = ప్రీతిగల; గోష్ఠిన్ = ముచ్చట్లతో; పరమ = మిక్కిలి; ఆనందమునన్ = ఆనందముతో; రాజ్యభారకుఁడగుచున్ - రాజ్య = రాజ్యమును ఏలెడి; భారకుడు = బాధ్యతవహించినవాడు; అగుచున్ = ఔతు.

10.2-642-వ.| ఇవ్విధంబునంబ్రతి - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; ప్రతి = అన్ని; దివసంబుననుండు నవసరంబున నొక్కనాడపూర్వదర్శనుండైన - దివసంబులన్ = రోజులలోను; ఉండు = ఉంటున్న; అవసరంబునన్ = సమయమునందు; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; అపూర్వదర్శనుండు = ముందెన్నడు కనబడనివాడు; ఐన = అగు; భూసురుండొక్కరుండు - భూసురుండు = విప్రుడు; ఒక్కరుండు = ఒకడు; సనుదెంచి - చనుదెంచి = వచ్చి; సభా = కొలువుకూటము; మధ్యంబునంగొలువున్న - మధ్యంబునన్ = నడుమ; కొలువున్న = సభతీరి ఉన్నట్టి; ముకుందునింబొడగని - ముకుందునిన్ = కృష్ణుని; పొడగని = చూసి; దండప్రణామంబాచరించి - దండప్రణామంబులు =

సాగిలపడిమొక్కుటలు; ఆచరించి = చేసి; **వినయంబునఁగరములు** - వినయంబునన్ = వినయముతో; కరములున్ = చేతులు; మొగిచి = జోడించి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-643-క.| కంజవిలోచన = పద్మాక్షా, కృష్ణా; దానవభంజన = రాక్షసులనుశిక్షించువాడా; **యోగీంద్రవిమలభావలసద్బోధాంజన** - యోగి = ఋషి; ఇంద్ర = శ్రేష్ఠుల; విమల = నిర్మలమైన; బావ = తలపులలో; లసత్ = చక్కటి; బోధ = తెలివిడి అను; అంజన = అంజనముచేత; దీప్తి = ప్రకాశించెడి; నిదర్శన = దృష్టాంతమైనవాడ; **రంజితశుభమూర్తి** - రంజిత = ప్రకాశిస్తున్న; శుభ = మేలైన; మూర్తిన్ = స్వరూపము కలవాడ; **కృష్ణ** - కృష్ణా = కృష్ణా; రాజీవాక్షా = చేపలవంటి కన్నులు కలవాడా.

10.2-644-తే.| **అవధరింపు** - అవధరింపుము = వినుము; **జరాసంధుఁడతులబలుఁడుదనకు** - జరాసంధుడు = జరాసంధుడు; అతుల = సాటిలేని; బలుడు = బలములు కలవాడు; తన = అతని; కు = కి; మ్రొక్కని = లొంగని; **ధారుణీధవులనెల్ల** - ధారణీధవులన్ = రాజులను; ఎల్లన్ = అందరిని; వెదకి = వెతికి; తెప్పించి = తీసుకొచ్చి; **యిరువదివేల** - ఇరువదివేల = ఇరవైవేలమందిని (20000); **నాఁకఁబెట్టినాఁడు** - నాకపెట్టినాడు = చెరబట్టినాడు; **గిరివ్రజపట్టణమున** - గిరివ్రజ = గిరివ్రజము అను; పట్టణమునన్ = పట్టణమునందు.

10.2-645-తే.| వారు = వారు; పుత్తేర = పంపించగా; **వచ్చినవాఁడ** - వచ్చినవాడన్ = వచ్చినవాడిని; **నేను** - నేనున్ = నేను; నరవరోత్తమ = మహారాజా; నృపుల = రాజుల యొక్క; **విన్నపముగాఁగ** - విన్నపము = మనవి; కాగన్ = ఐనట్లు; **విన్నవించెద** - విన్నవించెదన్ = చెప్పెదను; **నామాట** - నా = నా యొక్క; మాట = మాటను; వినిన = విన్న; **మీఁదననఘ** - మీదన్ = పిమ్మట; అనఘ = పుణ్యుడా; నీ = నీ యొక్క; దయ = కృప; **వారిభాగ్యంబుకొలఁది** - వారి = వారియొక్క; భాగ్యంబు = అదృష్టము యొక్క; కొలది = కలిగినంత.

10.2-646-వ.| అని = అని; ధరాధిపుల = రాజుల; **విన్నపంబుగానిట్లనియె** - విన్నపంబుగా = మనవిగా; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-647-ఉ.| వారిజనాభ = కృష్ణా {వారిజనాభుడు - పద్మనాభుడు, విష్ణువు}; **భక్తజనవత్సల** - భక్త = భక్తులైన; జన = వారి ఎడ; వత్సల = వాత్సల్యము కలవాడ; **దుష్టమదాసురేంద్రసంహార** - దుష్ట = చెడ్డవారై; మదా = కొవ్వెక్కిన; అసుర = రాక్షస; ఇంద్రులన్ = ప్రభువులను; సంహార = చంపువాడ; సరోరుహాసన = బ్రహ్మదేవుడు; పురారి = శివుడు; **ముఖామరవంద్యపాదపంకేరుహ** - ముఖ = మొదలగు; అమర = దేవతలచే; వంద్య = నమస్కరింపబడు; పాద = పాదములు అను; పంకేరుహ = పద్మములు కలవాడా {పంకేరుహము - పంక (బురద)లో ఈరుహము (పుట్టునది), పద్మము}; **సర్వలోకపరికీర్తితదివ్యమహాప్రభావ** - సర్వ = ఎల్ల; లోక = లోకులచేత; పరికీర్తిత = మిక్కిలి కీర్తింపబడు; దివ్య = దివ్యమైన; మహా = గొప్ప; ప్రభావ = మహిమకలవాడా; **సంసారవిదూర** - సంసార = సంసారబంధములను; విదూర = మిక్కిలి

దూరము చేయువాడా; **నందతనుజాత** - నంద = నందుని; తనూజాత = కొడుకా; రమాహృదయేశ = కృష్ణా {రమాహృదయేశ - లక్ష్మీదేవిభర్త, విష్ణువు}; మాధవా = కృష్ణా.

10.2-648-ఆ.| **ఆర్తజనుల** - ఆర్త = దుఃఖమునొందిన; జనులన్ = వారము; **మమ్ముఁనరసి** - మమ్మున్ = మమ్ములను; అరసి = విచారించి; రక్షింపు = కాపాడుము; మహాత్మ = గొప్పవాడా; **భక్తజనభయాపహరణ** - భక్త = భక్తులైన; జన = వారి; భయ = భయమును; అపహరణ = పోగొట్టువాడా; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **మది** - మదిన్ = మనసులో; నుతించి = స్తుతించి; **నీకు** - నీ = నీ; కున్ = కు; మ్రొక్కెదము = నమస్కరింతుము; నీ = నీ యొక్క; **చరణయుగము** - చరణ = పాదముల; యుగము = జంట; **మాకు** - మా = మా; కున్ = కు; **శరణమనఘ** - శరణము = రక్షకము; అనఘ = పుణ్యుడా.

10.2-649-క.| **బలియురు** - బలియురన్ = ఒళ్ళుబలిసినవారిని; **దండింపఁగ** - దండింపంగన్ = శిక్షించుటకు; దుర్బలులను = బలహీనులను; **రక్షింప** - రక్షింపన్ = కాపాడుటకు; **జగతిపై** - జగతి = భూలోకము; పైన్ = అందు; **నిజలీలా** - నిజ = స్వకీయమైన; లీలా = లీలలతో; **కలితుఁడవై** - కలితుడవు = కూడినవాడవు; ఐ = అయ్యి; **యుగయుగముననలవడనుదయింతు** - యుగయుగమునన్ = ప్రతియుగమునందు; అలవడన్ = వాడుకగా; ఉదయింతు = అవతరింతువు; కాదె = కాదా, అవును; **యభవ** - అభవ = పుట్టుక లేనివాడా; **యనంతా** - అనంతా = కృష్ణా.

10.2-650-క.| **నీమదిఁదోఁపని** - నీ = నీ యొక్క; మదిన్ = మనసునందు; తోపని = కనబడని; **యర్థంబీ** - అర్థంబు = విషయము; ఈ = ఈ; మేదిని = భూలోకము; **యందుఁగలదె** - అందున్ = లో; కలదె = ఉన్నదా, లేదు; **యీశ్వర** - ఈశ్వరా = సర్వనియామకా; **భక్తస్తోమసురభూజ** - భక్త = భక్తుల; స్తోమ = సమూహములకు; సురభూజ = కల్పవృక్షమా; **త్రిజగత్క్షేమంకర** - త్రిజగత్ = ముల్లోకములకు; క్షేమన్ = మేలు; కర = చేయువాడా; **దీనరక్షసేయు** - దీన = దీనులము; రక్ష = కాపాడుట; చేయు = చేయుము; మురారీ = కృష్ణా {మురారి - మురాసురుని చంపినవాడు, కృష్ణుడు}.

10.2-651-క.| నీ = నీ యొక్క; **పంపు** - పంపున్ = ఆజ్ఞను; **సేయకుండఁగానా** - చేయకుండగా = నడపకుండా ఉండుట; ఆ = ఆ ప్రసిద్ధులైన; **పద్మభవాదిసురులకైనను** - పద్మభవ = బ్రహ్మదేవుడు; భవ = శివుడు; ఆది = మొదలగు; సురుల్ = దేవతల; కైనను = కి అయినను; వశమే = శక్యమా, కాదు; శ్రీపతి = కృష్ణా {శ్రీపతి - లక్ష్మిభర్త, విష్ణువు}; **శరణాగతులంజేపట్టి** - శరణు = రక్షకము; ఆగతులం = పొందగోరువారము; చేపట్టి = పరిగ్రహించి; **నిరోధముడుగఁ జేయుము** - నిరోధమున్ = చెరలను; ఉడుగన్ = తొలగునట్లు; చేయుము = చేయుము; కృష్ణా = కృష్ణా.

10.2-652-క.| **అభవుఁడవయ్యును** - అభవుడవు = పుట్టుకలేనివాడవు; అయ్యున్ = అయినప్పటికి; **జగతింబ్రభవించుట** - జగతిన్ = లోకమునందు; ప్రభవించుట = అవతరించుట; **లీలగాక** - లీల = వేడుకకు; కాక = తప్పించి; **భవమందుటయే** -

భవమున్ = పుట్టుకను; అందుటయే = పొందుటా, కాదు; **ప్రభువులకుంబ్రభుఁడవు** - ప్రభులు = పాలకుల; కున్ = కు; ప్రభుండవు = పాలకుడవు; **మము** - మమున్ = మమ్ములను; **సభయాత్ములనరసి** - సభయ = భయముతోకూడిన; ఆత్ములన్ = మనస్సులు కలవారము; అరసి = విచారించి; **కావఁజనునార్తిహరా** - కావంజనున్ = కాపాడుము; ఆర్తి = దుఃఖములను; హరా = పోగొట్టువాడా.

10.2-653-క.| **కదనముననీ** - కదనమునన్ = యుద్ధములలో; నీ = నీ యొక్క; **భుజావలికెదిరింపఁగ** - భుజా = భుజబలముల; ఆవలిన్ = సమూహామున; కున్ = కు; ఎదిరింపగన్ = ఎదురునిలిచిపోరాడ; లేక = లేకపోవుటచే; **పాఱఁడే** - పాఱడే = పారిపోలేదా; **విక్రమసంపద** - విక్రమ = పరాక్రమము; సంపద = కలిమి; **సెడఁగ** - చెడగన్ = చెడిపోగా; **జరాసంధుఁడు** - జరాసంధుడు = జరాసంధుడు; **పదునెనిమిదిసార్లు** - పదునెనిమిది = పద్దెనిమిది; సార్లు = మార్లు; ధరణిపాలురు = రాజులు; నవ్వన్ = పరిహాసముచేయగా.

10.2-654-వ.| ఇట్లు = ఈ విధముగ; **తనపడినబన్నములందలంపక** - తన = తాను; పడిన = పడిన; బన్నములన్ = భంగపడుటలను; తలపక = తలచక; సింహంబు = సింహము; సమద = మదించిన; **దంతావళంబులనరికట్టి** - దంతావళంబులన్ = ఏనుగులను; అరికట్టి = అడ్డగించి; కావరించు = అహంకరించు; **చందంబున** - చందంబునన్ = విధముగా; **మమ్ముంజెఱపట్టి** - మమ్మున్ = మమ్ములను; చెఱపట్టి = బంధించి; బాధించుచున్న = బాధపెడుతున్న; **యప్పాపాత్ముని** - ఆ = ఆ; పాపాత్ముని = పాపిష్ఠిబుద్ధి కలవానిని; మర్దించి = శిక్షించి; **కారాగృహబద్ధులమగు** - కారాగృహ = చెరసాలలో; బద్ధులము = బంధీలము; అగు = ఐన; మా = మా యొక్క; **నిర్బంధంబులు** - నిర్బంధంబులున్ = నిర్బంధములను; **వాపి** - పాపి = పోగొట్టి; సుత = కొడుకులు; దార = భార్యలు; మిత్ర = మిత్రులు; **వర్గంబులంగూర్చి** - వర్గంబులన్ = సమూహములతో; కూర్చి = కలిపి; **యనన్యశరణ్యులమైన** - అనన్యశరణ్యులము = నీవుతప్పించకే దిక్కులేనివారము; ఐన = అయిన; **మమ్ము** - మమ్మున్ = మమ్ములను; **రక్షింపుమని** - రక్షింపుము = కాపాడుము; అని = అని; **విన్నవించిరని** - విన్నవించిరి = మనవిచేసిరి; అని = అని; బ్రాహ్మణుండు = విప్రుడు; **విన్నపంబు** - విన్నపంబున్ = మనవి; **సేయు** - చేయు = చేస్తున్న; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.2-655-సీ.| **శారదచంద్రికా** - శారద = శరత్కాలపు; చంద్రికా = వెన్నెలలలోని; **సారంగరుచితోడ** - సారంగ = జింక; రుచితోడన్ = వంటిదగు; **జడముడికెంపు** - జడ = జటల యొక్క ; ముడిన్ = ముడిలోని; కెంపు = పద్మరాగమణి; **చేఁజఱచి** - చేచరచి = సవాలుచేసి; **నవ్వ** - నవ్వన్ = పరిహాసముచేయగా; **శరదంబుదావృత** - శరత్ = శరత్కాలపు; అంబుద = మేఘములు; ఆవృత = ఆవరించిన; **సౌదామనీలతా** - సౌదమనీలతా = మెరుపుతీగ; **శోభఁగాంచనకటిసూత్రమలర** - శోభన్ = కాంతి వంటిదైన ; కాంచన = బంగారు; కటిసూత్రము = మొలతాడు; అలరన్ = ప్రకాశింపగా; **లలితపూర్ణేందుమండల** - లలిత = అందమైన; పూర్ణేందుమండల = నిండుచంద్రబింబములోని; కలంకము = గుర్తు; **గతి** - గతిన్ = వలె; **మృదుమృగాజినరుచి** - మృదు = మెత్తని; మృగాజిన = చింకచర్మం; రుచి = ప్రకాశము; **మించుఁజూపఁగల్పశాఖాగ్రసంగత** - మించు = అధిక్యము; చూపన్ = కనబరచగా; కల్ప = కల్పవృక్ష; శాఖా = కొమ్మల; అగ్ర

= కొనయందు; సంగత = కూడియున్న; పుష్పగుచ్ఛంబు - పుష్ప = పూల; గుచ్ఛంబు = గుత్తి; లీలఁగేలనునక్షమాల - లీలన్ = వలె; కేలనున్ = చేతిలోని; అక్షమాల = జపమాల; యమర - అమరన్ = అమరి ఉండగా.

10.2-655.1-తే.| భూరిపుణ్యనదీతోయపూరణమునఁదగు - భూరి = అనేకమైన; పుణ్య = పవిత్రమైన; నదీ = నదుల; తోయ = నీటిచే; పూరణంబు = నింపబడినది; అగు = ఐన; కమండలువొక్క - కమండలువు = కమండలము; ఒక్క = ఒక; హస్తమునఁదనర - హస్తమునన్ = చేతిలో; తనరన్ = అతిశయిస్తుండగా; వెల్ల = తెల్లని; జన్నిదమఱుత - జన్నిదము = జంధ్యము, యజ్ఞోపవీతము; అఱుత = మెడలో; శోభిల్ల - శోభిల్లన్ = ప్రకాశించుచుండగా; వచ్చె - వచ్చెన్ = వచ్చెను; నారదుండు = నారదుడు; వివేకవిశారదుండు - వివేక = వివేకముకలిగిన; విశారదుండు = మిక్కిలి విజ్ఞానము కలవాడు.

10.2-656-క.| చనుదెంచెనట్లు - చనుదెంచెను = వచ్చెను; అట్లు = ఆ విధముగా; ముని = ఋషి; నిజ = తన; తనుకాంతులనఖిలదిగ్వితానము - తను = దేహము యొక్క ; కాంతులన్ = ప్రకాశములచేత; అఖిల = ఎల్ల; దిక్ = దిక్కుల; వితానమున్ = సమూహము; వెలుఁగన్ - వెలుగన్ = కాంతివంతముకాగా; వనజాప్తుఁబోలి - వనజాప్తున్ = సూర్యుని; పోలి = సరిపోలుతూ; యయ్యదు - ఆ = ఆ యొక్క; యదు = యాదవ; జనములుఁగృష్ణుండు - జనములున్ = ప్రజలు; కృష్ణుండున్ = కృష్ణుడు; లేచి = లేచి నిలబడి; సంప్రీతిమెయిన్ = సంతోషముతో.

10.2-657-క.| వినయమున - వినయమునన్ = అణకువతో; మ్రొక్కి = నమస్కరించి; కనకాసనమునఁగూర్చుండఁబెట్టి - కనక = బంగారు; ఆసనమునన్ = కుర్చీమీద; కూర్చుండబెట్టి = కూర్చోబెట్టి; సముచిత = తగినట్టి; వివిధార్చనములఁదనిపి - వివిధ = నానావిధములైన; అర్చనములన్ = పూజలచేత; తనిపి = తృప్తిచెందించి; మురాంతకుఁడనియెన్ - మురాంతకుడు = కృష్ణుడు; అనియెన్ = అడిగెను; వినయంబుదోఁపనమ్మునితోడన్ - వినయంబున్ = అణకువ; తోపన్ = కనబడునట్లుగా; ఆ = ఆ; ముని = ఋషి; తోడన్ = తోటి.

10.2-658-తే.| ఇప్పుడెందుండి - ఇప్పుడు = ఇప్పుడు; ఎందుండి = ఎక్కడనుండి; వచ్చితివిందులకునునఖిలలోకైక - వచ్చితివి = వచ్చావు; ఇందులకున్ = ఇక్కడకు; అఖిల = సమస్తమైన; లోక = లోకములు; ఏక = అన్నిటిని; సంచారివగుటఁజేసి - సంచారివి = తిరుగువాడవు; అగుటన్ = అగుట; చేసి = వలన; నీ = నీవు; యెఱుంగని - ఎఱుంగని = తెలియని; యర్థంబు - అర్థంబున్ = విషయము; నిఖిలమందునరయ - నిఖిలము = సమస్త లోకములు ; అందున్ = లోను; అరయన్ = విచారించినచో; లేదండ్రు - లేదు = లేదు; అండ్రు = పెద్దలు చెప్పుతుంటారు; మిమ్మొకఁటడుగవలయు - మిమ్ముఁన్ = మిమ్మల్ని; ఒకటి = ఒక విషయము; అడుగవలయున్ = అడగాలి.

10.2-659-తే.| పాండునందనులిప్పుడేపగిదినెచటనున్నవారలో - పాండునందనులు = పాండవులు; ఇప్పుడు = ఇప్పుడు; ఏ = ఏ; పగిదిన్ = విధముగా; ఎచ్చటన్ = ఏక్కడ; ఉన్నవారలో = ఉన్నారో; యెఱిఁగింపుమన్న - ఎఱిగింపుము = తెలుపుము; అన్నన్ = అని అడుగగా; మౌని = ముని; కరసరోజాతములు - కర = చేతులు అను; సరోజాతములు =

పద్మములను; మోడ్చి = జోడించి; **కడఁకతోడఁబలికెఁగమలాక్షుఁజూచి** - కడక = ఉత్సాహము, పూనిక; తోడన్ = తోటి; పలికెన్ = చెప్పెను; కమలాక్షున్ = కృష్ణుని; చూచి = చూసి; సద్భక్తి = అనన్యమైన భక్తి; మెఱసి = మిక్కిలిగా కనబరచుచు.

10.2-660-వ.| దేవా = భగవంతుడా; **విశ్వనిర్మాణకర్తవై** - విశ్వ = ప్రపంచ; నిర్మాణ = సృష్టికి; కర్తవు = కారణభూతుడవు; ఐ = అయ్యి; **మాయివై** - మాయివి = మాయ కలవాడవు; ఐ = అయ్యి; **సకలకార్యోత్పాదనాదిశక్తియుక్తుండవై** - సకల = సమస్తమైన {సకలకార్య - శ్లో. కార్యోపాధిర యం జీవః, కారణోపాధిరీశ్వరః}; కార్య = పనులను; ఉత్పాదనాది = సృష్ట్యాది కలుగజేయు; శక్తి = సామర్థ్యము; యుక్తుండవు = కలిగినవాడవు; ఐ = అయ్యి; పావకుండు = అగ్ని; **దారువులందునంతర్వర్తి** - దారువులు = చెట్లు; అందున్ = అందు; అంతర్వర్తి = కనబడకుండా అంతర్లీనముగా; **ప్రకాశుండై** - ప్రకాశుండు = ఉండువాడు; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **చందంబున** - చందంబునన్ = విధముగా; వర్తించుచున్న = మెలగుచున్న; నీదు = నీ యొక్క; **దురత్యయంబయిన** - దురత్యయంబు = ఎందునుచెడనిది; అయిన = ఐన; **మాయాశతంబులఁబెక్కు** - మాయా = మాయలు; శతంబులన్ = అనేకములు; పెక్కు = పలు; మాఱులు = సార్లు; **పొడగంటినిదియు** - పొడగంటిని = చూసితిని; ఇదియున్ = ఇదికూడ; **నాకునద్భుతంబుగాదదియునుంగాక** - నేను = నా; కున్ = కు; అద్భుతంబు = వింతేమి; కాదు = కాదు; అదియునున్ = అంతే; కాక = కాకుండా; నీ = నీ యొక్క; **సంకల్పంబున** - సంకల్పంబునన్ = తలంపుచేత; **జగంబుద్భవంబై** - జగంబు = లోకము; ఉద్భవంబు = సృష్టింపబడినది; ఐ = అయ్యి; **భవత్పరతంత్రంబునగునట్టి** - భవత్ = నీ యొక్క ; పరతంత్రంబున్ = అధీనమునన్నున్నతంత్రముకలది; అగునట్టి = ఐనట్టి; **నీకిష్టంబైన** - నీ = నీ; కున్ = కు; ఇష్టంబు = ప్రియమైనట్టిది; ఐన = అయిన; వస్తువు = వస్తువు; **సాధుతరంబుగాఁదెలియనెవ్వండు** - సాధుతరంబు = మిక్కిలిచక్కగా; తెలియన్ = ఎరుగుటకు; ఎవ్వండు = ఎవరుమాత్రము; **సమర్థుండే** - సమర్థుండు = శక్తి కలవాడు ; ఏ = ఏ; పదార్థంబు = వస్తువు; **ప్రమాణమూలంబునందోఁచునదియును** - ప్రమాణ = వేదశాస్త్రప్రమాణ; మూలంబునన్ = వలన; తోచున్ = తెలియబడునో; అదియునున్ = అదికూడ; **లోకవిచక్షణుండవైన** - లోక = లోకమునందు; విచక్షణుండవు = నేర్పరివి; ఐన = అయిన; నీదు = నీ యొక్క; **రూపంబు** - రూపంబున్ = స్వరూపము; మఱియును = ఇంతేకాక; ముక్తి = మోక్షమునకు; **మార్గంబునెఱుంగక** - మార్గంబున్ = దారిని; ఎఱుంగక = తెలిసికొనలేక; **సంసారపరవశులైన** - సంసార = సంసారమునందు; పరవశులు = లాలస కలవారు; ఐన = అయి ఉందు; జీవుల = ప్రాణుల; **మాయాంధకారంబు** - మాయా = అజ్ఞానము అను ; అంధకారంబు = చీకటిని; **నివర్తింపఁజేయ** - నివర్తింపన్ = తొలగింపజేయుట; చేయన్ = చేయుటకు; **సమర్థంబగు** - సమర్థంబు = శక్తి కలది; అగు = ఐన; నీ = నీ యొక్క; **దివ్యలీలావతారంబులంగలుగు** - దివ్య = అప్రాకృతమైన; లీలా = విలాసముల; అవతారంబులన్ = రామకృష్ణాది అవతారములలో; కలుగు = కలిగెడి; **కీర్తియను** - కీర్తి = యశస్సు; అను = అనెడి; ప్రదీపంబు = మంచిదీపమును; **ప్రజ్వలింపఁజేసి** - ప్రజ్వలింపన్ = వెలుగునట్లు; చేసి = చేసి; **కృపసేయుదట్టి** - కృపచేయుదు = అనుగ్రహింతువు; అట్టి = అటువంటి; **నీకు** - నీ = నీ; కున్ = కు; **నమస్కరించెదనదిగావుననీ** - నమస్కరించెదన్ = నమస్కారముచేసెదను; అదికావున = కాబట్టి; ఈ = ఈ; **ప్రపంచంబున** - ప్రపంచంబునన్ = లోకమునందు; నీ = నీకు; **యెఱుంగని** - ఎఱుంగని = తెలియని; **యర్థంబుగలదె** - అర్థంబున్ =

విషయము; కలదె = ఉన్నదా, లేదు; **యని** - అని = అని పలికి ; **కృష్ణునకు** - కృష్ణున్ = కృష్ణుని; కున్ = కి; **నారదుండిట్లనియె** - నారదుండు = నారదుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.2-661-సీ.| అయినను = అయినప్పటికి; **వినిపింతునవధరింపుము** - వినిపింతున్ = చెప్పెదను; అవధరింపుము = వినుము; దేవ = కృష్ణా; పాండుతనూజుండు = ధర్మరాజు; పారమేష్ఠ్య = బ్రహ్మలోకమును; **కామానుమోదియై** - కామ = ఆకాంక్షను; అనుమోది = కోరువాడు; ఐ = అయ్యి; **కావింపనున్నాఁడు** - కావింపనున్నాడు = చేయబోతున్నాడు; **రాజసూయమహాధ్వరంబు** - రాజసూయ = రాజసూయము అను; మహా = గొప్ప; అధ్వరంబున్ = యజ్ఞమును; **నిష్ఠ** - నిష్ఠన్ = శ్రద్ధగా; **రవణింప** - రవణింపన్ = ప్రవర్తిల్లచేయుట; **లోకవిడంబనార్థముగాక** - లోక = లోకాచారమును; విండంబన = అనుసరించుట; అర్థంబు = కోసము; కాక = అంతే తప్పించి; **పరికింపఁదనకాత్మబంధువుఁడవు** - పరికింపన్ = విచారించగా; తన = అతని; కున్ = కి; ఆత్మబంధువు = దగ్గరిచుట్టమవు; **భక్తవత్సలుఁడవు** - భక్త = భక్తుల ఎడ ; వత్సలుడవు = వాత్సల్యము కలవాడ; **పరమపూరుషుఁడవు** - పరమ = సర్వోత్కృష్టమైన; పూరుషుడవు = పురుషుడవు, కారణభూతుడువు; **యజ్ఞరక్షకుఁడవు** - యజ్ఞ = యజ్ఞములను; రక్షకుడవు = కాపాడువాడవు; **యజ్ఞభోక్తవగు** - యజ్ఞ = యజ్ఞ ఫలమును; భోక్తవు = పరిగ్రహించు వాడవు; అగు = ఐన.

10.2-661.1-తే.| **భవత్సేవ** - భవత్ = నీ యొక్క; సేవ = సేవ; చాలదే = సరుపడదా, సరిపడును; **సుగతి** - సుగతిన్ = సద్గతిని; **పడయనైన** - పడయన్ = పొందుటకు; ఐనన్ = అయినను; నీ = నీ యొక్క; మేనబావ = మేనత్తకొడుకు; ధర్మాత్మజుండు = ధర్మరాజు; **అతని** - అతనిన్ = అతని యక్క ; **యజ్ఞంబు** - యజ్ఞంబున్ = యజ్ఞమును; **రక్షింపనంబుజాక్ష** - రక్షింపన్ = కాపాడుట; అంబుజాక్ష = కృష్ణా; **వలయు** - వలయున్ = చేయవలెను; **విచ్చేయుమచటికి** - విచ్చేయుము = వొమ్ము; అచటి = అక్కడి; కిన్ = కి; వలనుమెఱసి = వైభవముప్రకాశింపగా.

10.2-662-క.| నీ = నీ యొక్క; పేరు = నామములను; **వినిననొడివినఁబాపంబులుదూలిపోవు** - వినినన్ = విన్నంతనను; ఒడవినన్ = చెప్పినను; పాపంబులున్ = పాపములు; తూలిపోవు = తొలగును; పద్మాక్ష = కృష్ణా; **జగద్దీపక** - జగత్ = జగత్తును; దీపక = కాంతివంతము చేయువాడ; నీ = నీ యొక్క; **దర్శనముననేపారవె** - దర్శనమునన్ = దర్శనము వలన; ఏపారవె = పొంగిపొర్లవే; **భక్తజనులకిహపరసుఖముల్** - భక్త = భక్తులైన; జనుల = వారి; కిన్ = కి; ఇహ = ఈ లోకపు; పర = పర లోకపు; సుఖముల్ = సౌఖ్యములు.

10.2-663-మ.| **భవదీయోజ్జ్వలకీర్తి** - భవదీయ = నీ యొక్క; ఉజ్జ్వల = ప్రకాశించునట్టి; కీర్తి = యశస్సు; **దిగ్వితతులన్** - దిక్ = దిక్కుల; వితతులన్ = సమూహములందు; **భాసిల్లు** - భాసిల్లున్ = విరాజిల్లును; **యుష్మత్పదోద్భవ** - యుష్మత్ = నీ యొక్క ; పద = పాదములందు; ఉద్భవ = పుట్టిన; **నైర్మల్యజలంబులుత్కలికఁబాతాళంబునంబాఱు** - నైర్మల్య = నిర్మలత్వము కల; జలంబులున్ = నీళ్ళు; ఉత్కలికన్ = కుతూహలముచే; పాతాళంబునన్ = పాతాళలోకమున; పాఱున్ = పారుతాయి; భోగవతీ = భోగవతి అను {భోగవతి - పాతాళలోకమున పారు గంగ}; **నామమునందనర్చి** - నామమునన్ =

పేరుతో; తనర్చి = అతిశయించి; **ధరణింగంగానదీరూపమై** - ధరణిన్ = భూలోకమున; గంగానదీ = గంగానదీ; రూపము = రూపము కలది; ఐ = అయ్యి; **దివి** - దివిన్ = స్వర్గమునందు; **మందాకినియై** - మందాకిని = మందాకిని {మందాకిని - దివిని పారు గంగ}; ఐ = అయ్యి; **జగత్త్రయమునం దీపించుఁగాదే** - జగత్త్రయమునన్ = ముల్లోకములందు; దీపించున్ = ప్రకాశించును; కాదే = కదా; హరీ = కృష్ణా.

10.2-664-క.| ఆ = ఆ యొక్క ; **మఖవేళ** - మఖ = యజ్ఞ; వేళన్ = సమయమునందు; సమస్త = సమస్తమైన; **ధరామండలిఁగల్గు** - ధరామండలిన్ = భూచక్రమున; కల్గు = ఉండు; **మేటిరాజులు** - మేటి = గొప్ప; రాజులు = రాజులు; మౌని = మునుల; స్తోమంబును = సమూహము; భవదీయ = నీ యొక్క; **మహామహిమముఁజూచి** - మహా = గొప్ప; మహిమమున్ = మహత్యమును; చూచి = చూసి; **సత్కృతార్థతఁబొందన్** - సత్కృతార్థతన్ = మిక్కిలిధన్యత్వమును; పొందన్ = పొందుట.

10.2-665-క.| **కలరని** - కలరు = చెందగలరు; అని = అని; **చెప్పిననమ్ముని** - చెప్పినన్ = చెప్పగా; ఆ = ఆ; ముని = నారదుని; **పలుకులకు** - పలుకులు = మాటలు; కున్ = కు; **ముదంబునొంది** - ముదంబున్ = సంతోషమును; ఒంది = పొంది; **పంకజనాభుండెలనవ్వు** - పంకజనాభుండు = కృష్ణుడు; ఎలనవ్వు = చిరునవ్వు; **మొగమునకుఁజెలు** - మొగమునన్ = ముఖమునందు; చెలువ = అందము; **వొలయఁగఁబాటించి** - ఒలయగన్ = వ్యాపించగా; పాటించి = పొంది; **యుద్ధవునకిట్లనియెన్** - ఉద్ధవున్ = ఉద్ధవున; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.2-666-క.| ఉద్ధవ = ఉద్ధవుడా; **మహితవివేకసమిద్ధవచోవిభవ** - మహిత = గొప్ప; వివేక = తెలివిచేత; సమిద్ధ = మిక్కిలిశ్లాఘ్యనీయమైన; వచః = మాటలయొక్క; విభవ = వైభవము కలవాడా; **కార్యమేగతి** - కార్యము = చేయవలసిన పని; ఏ = ఏ; గతిన్ = విధముగా; నడచున్ = చేయవలెను; **వృద్ధవరానుమతంబుగ** - వృద్ధ = పెద్దలచే; వర = ఉత్తమమైన; అనుమతంబుగన్ = అంగీకారము కలదిగా; **బోద్ధవ్యముగాఁగఁజెప్పు** - బోద్ధవ్యము = బోధపడినది; కాగన్ = అగునట్లు; చెప్పు = తెలియచెప్పుము; **పురుషనిధానా** - పురుష = పురుషులలో; నిధానా = శ్రేష్ఠా.

10.2-667-తే.| **అనఘచారిత్ర** - అనఘ = పుణ్య; చారిత్ర = నడవడిక కలవాడా; నీవు = నీవు; మా = మా; **యక్షియుగము** - అక్షి = కన్నుల; యుగము = జంట; **వంటివాఁడవు** - వంటి = వంటి; వాడవు = వాడవు; **మనకునవశ్యమగుచుఁ జేయఁదగినట్టి** - మన = మన; కున్ = కు; అవశ్యము = అవసరమైనది; అగుచున్ = ఔతు; చేయన్ = చేయుటకు; తగినట్టి = తగినట్టి; **కార్యంబుఁజెప్పు** - కార్యంబున్ = పనిని; చెప్పు = చెప్పుము; నీవు = నీవు; ఏమి = ఏది; **పంచినఁగావింతునిద్ధచరిత** - పంచినన్ = చేయమనినదానిసే; కావింతున్ = చేసెదను; ఇద్ధచరిత = శ్లాఘనీయమైననడవడి కలవాడా.

10.2-668-వ.| అని = అని; సర్వజ్ఞుండైన - సర్వజ్ఞుండు = అన్నితెలిసినవాడు; ఐనన్ = అయినట్టి; హరి = కృష్ణుడు; యజ్ఞుండవోలెఁదన్నునడిగినఁబురుషోత్తమున్ని - అజ్ఞుండు = ఏమితెలియనివాని; వోలెన్ = వలె; తన్నున్ = తనను; అడిగినన్ = అడుగగా; పురుషోత్తముని = కృష్ణుని; భాషణంబులకు - భాషణంబులు = మాటల; కున్ = కు; మనంబున - మనంబునన్ = మనసునందు; సంతసిల్లి = సంతోషించి; యతని - అతని = అతని యక్క ; పాదంబులుదన - పాదంబులున్ = పాదములను; తన = తన; మనంబుననిడికొని - మనంబునన్ = మనస్సునందు; ఇడికొని = ఉంచుకొని; వృద్ధానుమతంబుగా - వృద్ధ = పెద్దలకు; అనుమతంబు = అంగీకారము; కన్ = అగునట్లు; నా = నేను; యెఱింగిన - ఎఱింగిన = తెలిసిన; తెఱంగు - తెఱంగునన్ = విధముగా; విన్నవించెదనవధరింపుము - విన్నవించెదన్ = చెప్పెదను; అవధరింపుము = వినుము; దేవా = ప్రభూ; దేవముని = నారదుడు; చెప్పినట్లు = చెప్పినవిధముగా; భవదీయ = నీ యొక్క; భక్తుండైనయుధిష్ఠిరు - భక్తుండు = భక్తుడు; ఐన = అయిన; యుధిష్ఠిరున్ = ధర్మరాజు యొక్క {యుధిష్ఠిరుడు - ధర్మరాజు అసలుపేరు, పాండురాజు పెద్దకొడుకు}; యాగపాలనంబు - యాగ = యాగమును; పాలనంబు = నడిపించుట; సేయంగైకొనుట - చేయన్ = చేసెడి బాధ్యత; కైకొనుట = వహించుట; కార్యంబదియునుంగాక - కార్యంబున్ = తగినపని; అదియునున్ = అంతే; కాక = కాకుండా; నిఖిల = ఎల్ల; దిగ్విజయ - దిక్ = దిక్కులను; విజయ = గెలుచుట; మూలంబగు - మూలంబు = ముఖ్యమైనదిగా; అగు = కల; రాజసూయకృత్యంబునందు - రాజసూయ = రాజయూయము అను ; కృత్యంబున్ = యజ్ఞము; అందున్ = లో; జరాసంధ = జరాసంధుని; మర్దనంబుననతనిచే - మర్దనంబున్ = చంపుట; అతని = అతని; చేన్ = చేత; బద్ధులైన - బద్ధులు = బంధింపబడినవారు; ఐన = అగు; రాజులంగారాగృహవిముక్తులంగావించుటయుంజేకూరునదియునుంగాక - రాజులన్ = రాజులను; కారాగృహ = చెరసాలనుండి; విముక్తులన్ = విడుదలైనవారిగా; కావించుటయు = చేయుట; చేకూరున్ = సిద్ధించును; అదియునున్ = అంతే; కాక = కాకుండా; నాగాయుతసత్త్వుండును - నాగ = ఏనుగులు; అయుత = పదివేలసంఖ్యగల (10000); సత్త్వుండును = బలము కలవాడు; శతాక్షౌహిణీ - శత = నూరు (100); అక్షౌహిణీ = అక్షౌహిణుల; బలాన్వితుండునునగు - బలా = సైనికబలముతో; ఆన్వితుండును = కూడి ఉన్నవాడు; అగు = ఐన; మాగధుని = మగధాధీశుని, జరాసంధుని; వధియింప - వధియింపన్ = చంపుటకు; మన = మన యొక్క; ప్రభంజననందనుండుగాని - ప్రభంజననందనుండు = భీమసేనుడే {ప్రభంజననందనుడు - ప్రభంజన (వాయుదేవుని) నందనుండు, భీముడు}; కాని = తప్పించి; యొండొరులు - ఒండొరులు = మరొకరు; సమర్థులుగారట్లగుటనతండు - సమర్థులు = శక్తిగలవారు; కారు = కారు; అట్లు = అలా; అగుటన్ = అగుటచేత; అతండు = అతను; భూసురులేమిగోరిననయ్యర్థంబు - భూసురులు = విప్రులు {భూసురులు - భూమిపైని దేవతలు, బ్రాహ్మణులు}; ఏమి = దేనిని; కోరినన్ = అడిగినను; ఆ = ఆ యొక్క; అర్థంబున్ = వస్తువును; వృథసేయక - వృథ = వ్యర్థము; చేయకన్ = చేయకుండా; యిచ్చుంగపట - ఇచ్చున్ = ఇచ్చును; కపట = మాయా; విప్రవేషంబునంజని - విప్ర = బ్రాహ్మణుల; వేషంబునన్ = వేషములతో; చని = వెళ్ళి; యా - ఆ = ఆ యొక్క ; జరాసంధునినాహవభిక్ష - జరాసంధునిన్ = జరాసంధుని; ఆహవ = యుద్ధము అను; బిక్షన్ = బిక్ష; వేఁడి - వేడి = కోరి; భవత్సన్నిధానంబుననప్పవమానతనయుండతని - భవత్ = నీ యొక్క ; సన్నిధానంబునన్ = ఎదుట; ఆ = ఆ ప్రసిద్ధుడైన; పవమానతనయుండు = భీమసేనుడు {పవమానతనయుడు - వాయుదేవుని కొడుకు , భీముడు};

వధియించునట్టి = చంపెడి; **కార్యంబుసేఁత** - కార్యంబున్ = పని; చేతన్ = వలన; **బహుళార్థసాధనంబగునని** - బహుళ = అనేకమైన; అర్థ = ప్రయోజనములు; సాధనంబు = సాధించుట; అగును = సంభవించును; అని = అని; **పలికిన** - పలికినన్ = చెప్పగా; నారదుండును = నారదుడు; యాదవ = యాదవ; జనంబులును = వంశస్థులు; **సభ్యులునుంబొగడిరంత** - సభ్యులును = సభలోనివారు; పొగిడిరి = శ్లాఘించిరి; అంత = పిమ్మట;

10.2-669-సీ.| తరల = చలించుచున్న; విచిత్రక = విశిష్ట చిత్రములచే; స్థగిత = కప్పబడిన; **ప్రభావలీఁదనరారు** - ప్రభావలిన్ = కాంతుల సమూహముచేత; తనరారు = అతిశయించు; **గరుడకేతనము** - గరుడ = గరుడ చిహ్నము కల; కేతనము = జండా; **వెలుఁగఁగాంచన** - వెలుగన్ = ప్రకాశించుచుండగా; కాంచన = బంగారు; చక్ర = చక్రములందు; సంఘటిత = కూర్చబడిన; ఘంటా = గంటల యొక్క; ఘణఘణ = గణగణ అను; **నినాదముల** - నినాదములన్ = ధ్వనులతో; **దిక్కరులు** - దిక్ కరులు = దిగ్గజములు; **బెదర** - బెదరన్ = భయపడుతుండగా; సలలిత = మనోజ్ఞత్వముకల; మేఘు = మేఘు; పుష్పక = పుష్పక; వలాహక = వలాహక; శైబ్య = శైబ్య; సుగ్రీవ = సుగ్రీవ; **తురగవిస్ఫురణదనర** - తురగ = గుర్రముల; విస్ఫురణన్ = విశిష్టముగా కనబడుటచే; తనరన్ = చక్కగానుండగా; **బాలసూర్యప్రభాభాసమానద్యుతి** - బాలసూర్య = ప్రాతఃకాలపు; సూర్య = సూర్యుని; ప్రభా = ప్రకాశమువలె; భాసమాన = ప్రకాశింస్తున్న; ద్యుతి = కాంతి; **దిగ్వితానంబెల్ల** - దిక్ = దిక్కుల; వితానంబు = సమూహము; ఎల్లన్ = అన్నిటి యందు; **దీటుకొనఁగఁబ్రకటరుచినొప్పు** - దీటుకొనగన్ = వ్యాపించగా; ప్రకట = ప్రసిద్ధమైన; రుచిన్ = కాంతిచేత; ఒప్పు = చక్కగానున్న.

10.2-669.1-తే.| **తేరు** - తేరున్ = రథమును; **దారుకుఁడుదేరనెక్కి** - దారుకుడు = దారుకుడు {దారుకుడు - కృష్ణుని రథసారథి}; తేరన్ = తీసుకురాగా; ఎక్కి = ఎక్కి; **వెడలెడునపుడు** - వెడలెడు = బయలుదేరు; అపుడు = సమయమునందు; **పెంపెనయఁజెలఁగె** - పెంపు = అతిశయము; ఎనయన్ = కూడునట్లు; చెలగెన్ = మోగినవి; శంఖ = శంఖములు; కాహళ = బాకాలు; పటహ = తప్పెటలు; నిస్సాణ = చర్మవాద్యవిశేషము; **డిండిమాది** - డిండిమ = డిండిమ; ఆది = మున్నగువాని; రవములు = శబ్దములుతో; **భరితదిగంతములుగ** - భరిత = నిండిన; దిక్ = దిక్కుల; అంతములుగ = చివరలు కలుగునట్లు.

10.2-670-క.| **మనుజేశ్వరునకుఁదాలాంకునకును** - మనుజేశ్వరున్ = ఉగ్రసేనమహారాజున; కున్ = కు; తాలంకున్ = బలరాముని; కును = కు; **గురువృద్ధజనులకునుజెప్పి** - గురు = పూజ్యులకు; వృద్ధ = పెద్దవారి; కును = కి; చెప్పి = చెప్పి; **ప్రియంబుననసనుపఁగాంచన** - ప్రియంబుననన్ = ప్రీతితో; అనుపన్ = పంపగా; కాంచన = బంగారు; స్యందన = రథములు; సామజ = ఏనుగులు; వాజి = గుర్రములు; **భటకదంబముగొలువన్** - భట = బంటుల; కదంబమున్ = సమూహము; కొలువన్ = సేవించుచుండగా.

10.2-671-తే.| వంది = స్తుతిపాఠకుల; మాగధ = వంశావళి చదువువారి; సూత = భట్రాజుల; **కైవారరవము** - కైవార = స్తోత్రముల యొక్క; రవము = ధ్వని; **వసుమతీసురకోటి** - వసుమతీసుర = విప్రుల; కోటి = సమూహము; దీవనల = ఆసీర్వచనముల; **మ్రోతలనుగమింపంగ** - మ్రోతలను = ధ్వనులను; అనుగమింపన్ = కలిసిపోతుండగా; సతులు = స్త్రీలు; **సౌధాగ్రశిఖర** - సౌధ = భవనముల; అగ్ర = మీది; శిఖర = పై; **సీమలందుండి** - సీమలు = ప్రదేశముల; అందున్ = అందు; ఉండి = ఉండి; ముత్యాల = ముత్యాల; **సేసలొలుక** - సేసలు = తలంబ్రాలు; ఒలుకన్ = చల్లుచుండగా.

10.2-672-క.| **లీలంజని** - లీలన్ = విలాసముగా; చని = వెళ్ళి; **కృష్ణుఁడు** - కృష్ణుడు = కృష్ణుడు; వాహ్యాళిన్ = విహారమునకు; **నవకుసుమ** - నవ = తాజా; కుసుమ = పూల; **ఫలభరానత** - ఫల = పండ్ల; భరా = బరువుతో; ఆనత = వంగిన; శాఖా = కొమ్మలచేత; **లోల** - లోలన్ = చలించుచున్న; ఘనసార = కర్పూరపుచెట్లు; సాల = మద్దిచెట్లు; రసాల = మామిడిచెట్ల; **వనస్థలములందుఁజతురత** - వన = తోటల; స్థలములు = ప్రదేశముల; అందున్ = లో; చతురతన్ = చాతుర్యముతో; విడిసెన్ = విడిదిచేసెను.

10.2-673-వ.| అట్టి = అటువంటి; **యెడ** - ఎడన్ = సమయమునందు; సరోజనాభు = కృష్ణుని; **శుద్ధాంతంబున** - శుద్ధాంతంబునన్ = అంతఃపురమునందు.

10.2-674-సీ.| **వికచమరంద** - వికచ = వికసించిన; మరంద = పూతేనె యొక్క; నవీన = నూతనములైన; సౌరభ = పరిమళములచేత; **లసన్మందార** - లసత్ = ఒప్పుచున్న; మందార = మందారపూల; **కుసుమదామములు దుఱిమి** - కుసుమ = పూల; దామములున్ = దండలు; తుఱిమి = కొప్పులో పెట్టుకొని; చారు = చక్కటి; సుగంధ = మంచి పరిమళములు కల; కస్తూరికా = కస్తూరితో; ఘనసార = కర్పూరముతో; మిళిత = కలుపబడిన; **చందనపంకమెలిమినలఁది** - చందన = మంచిగంధము; పంకము = మైపూత, గుజ్జు; ఎలమిన్ = సంతోషముతో; అలది = రాసుకొని; కనక = బంగారు; కుండల = చెవికుండలములు; **రణత్కంకణ** - రణత్ = ధ్వనిస్తున్న; కంకణ = చేతిగాజులు; నూపుర = కాలి అందెలు; ముద్రికా = ఉంగరములు; భూషణములు = ఆభరణములు; ధరించి = ధరించి; **యంచిత** - అంచిత = మనోజ్ఞములైన; **ముక్తాఫలాంచల** - ముక్తాఫల = ముత్యాల; అంచల = అంచులు కలిగిన; మృదుల = మెత్తని; **దివ్యాంబరములు** - దివ్య = గొప్ప; అంబరములున్ = వస్త్రములు; **సెలువారఁగట్టి** - చెలువార = అందగించునట్లు; కట్టి = కట్టుకొని.

10.2-674.1-తే.| **యర్ధచంద్రునిసెకసక్కెమాడునట్టి** - అర్ధచంద్రుని = అర్ధచంద్రబింబమును (సప్తమినాటి); ఎకసక్కెములాడునట్టి = పరిహసించెడి; **యలికఫలకలఁదిలకములలరఁదీర్చి** - అలికఫలకలన్ = నొసటిపట్టెలందు; తిలకముల్ = తిలకంబొట్లు; అలరన్ = చక్కగా; తీర్చి = చక్కగాపెట్టుకొని; పెంపు = ఘనత; **దీపింపనుడురాజ బింబముఖులు** - దీపింపన్ = ప్రకాశింపగా; ఉడురాజబింబముఖులు = స్త్రీలు {ఉడురాజబింబముఖులు - ఉడురాజు (నక్షత్రములరాజు, చంద్రుని)బింబము వంటి ముఖము కలవారు, స్త్రీలు}; **నవచతుర్విధ** - నవ = కొత్తవియైన; చతుర్ = నాలుగు

{చతుర్విధశృంగారములు - 1వస్త్రములు 2భూషణములు 3చందనము 4పుష్పము అను నాలుగు రకముల అలంకారములు }; విధ = విధములైన; శృంగారమువధరించి - శృంగారము = అలంకారము; అవధరించి = చేసుకొని.

10.2-675-తే.| జలజలోచను = కృష్ణుని; కడకునుత్కలికతోడఁదనరు - కడ = వద్ద; కున్ = కు; ఉత్కలిక = ఉత్కంఠము; తోడన్ = తోటి; తనరు = చక్కటి; శిబికలనెక్కి - శిబికలున్ = పల్లకీలు; ఎక్కి = ఎక్కి; నందనులుఁదాముఁగనఁగనేతేరఁబ్రతిహారజనులు - నందనులున్ = కొడుకులు; తాము = వారు; కనగన్ = చూచుటకు; ఏతేరన్ = రాగా; ప్రతిహార = ద్వారపాలకుల; జనులు = సమూహాము; వేత్రకలితులై - వేత్ర = బెత్తములు; కలితులు = కలవారు; ఐ = అయ్యి; పౌరులనునెడగలుగ - పౌరులను = ప్రజలను; ఎడన్ = ఎడము, చోటు; కలుగన్ = కలుగునట్లుగా; జడియ - జడియన్ = తొలగునట్లు.

10.2-676-క.| అసమాస్త్రుఁడు - అసమాస్త్రుడు = మన్మథుడు; పులుగడిగిన - పులుకడిగిన = స్వచ్ఛమైన {పులుకడిగిన - పులు (రత్నమాలిన్యము) కడిగిన ముత్యాలు ఆదులు ఉండునంత స్వచ్ఛమైన }; కుసుమాస్త్రములను - కుసుమ = పూల; అస్త్రములను = బాణములను; హసించు = పరిహాసించెడి; కోమలతనువుల్ - కోమల = మృదువైన; తనువుల్ = దేహములు; మిసమిస = మిసమిస అని; మెఱవఁగ - మెఱవగన్ = ప్రకాశించగా; వేశ్యా = భోగమువారి; విసరము = సమూహాము; దాసీజనంబు - దాసీజనంబున్ = సేవకురాళ్ళు; విభవమెలర్పన్ - విభవమున్ = వైభవమును; ఎలర్పన్ = పెంపుచేయుచుండగా.

10.2-677-ఆ.| హరుల - హరులన్ = గుర్రములను; వేసడములఁగరులనునెక్కి - వేసడములన్ = కంచరగాడిదలను; కరులనున్ = ఏనుగులను; ఎక్కి = ఎక్కి; తోనరుగుదేర - తోన్ = కూడా; అరుగుదేర = వస్తుండగా; బహువిధాయుధములుదాల్చి - బహు = అనేక; విధ = విధములైన; ఆయుధములున్ = ఆయుధములను; తాల్చి = ధరించి; సుభటకోటిదగిలిరానంతఃపురాంగనలు - సు = మంచి; భట = భటుల; కోటి = పెద్దసమూహాము; తగిలి = వెంబడి; రాన్ = వస్తుండగా; అంతఃపుర = అంతఃపురపు; అంగనలు = స్త్రీలు; సితాంబుజాక్షుకడకు - సితాంబుజాక్షున్ = కృష్ణుని {సితాంబుజాక్షుడు - తెల్లని అంబుజ (తామరలవంటి) అక్షున్ కన్నులు కలవాడు కృష్ణుడు}; కడ = వద్ద; కున్ = కు.

10.2-678-వ.| వచ్చిరంత - వచ్చిరి = వచ్చారు; అంత = పిమ్మట.

10.2-679-క.| నారదుని = నారదుడుని; మాధవుఁడు - మాధవుడు = కృష్ణుడు; సత్కారంబున = గౌరవముతో; వీడుకొలుపనతఁడును - వీడుకొలుపన్ = పంపగా; అతడునున్ = అతను; హృదయాంభోరుహమునఁగృష్ణునకును - హృదయ = మనస్సు అను; అంభోరుహమునన్ = పద్మమునందు; కృష్ణున్ = కృష్ణుని; కును = కి; వారక = వదలకుండా; మ్రొక్కుచును - మ్రొక్కుచున్ = నమస్కరించుచు; వెస - వెసన్ = వడిగా; దివంబునకరిగెన్ - దివంబున్ = స్వర్గమున; కున్ = కి; అరిగెన్ = వెళ్ళిపోయెను.

10.2-680-క.| నరవరుల = రాజులు పంపిన; దూతయును = దూత; **మురహరుచేనభయ** - మురహరు = కృష్ణుని; చేన్ = చేత; అభయ = భయములేదను మాట; **ప్రదానమంది** - ప్రదానము = ఇచ్చుట; అంది = పొంది; **ధరిత్రీవరులకడకేగి** - ధరిత్రీవరుల = రాజుల; కడ = వద్ద; కున్ = కు; ఏగి = వెళ్ళి; పద్మోదరు = కృష్ణుని {పద్మోదరుడు - పద్మము ఉదరమున కలవాడు, కృష్ణుడు}; **వచనము** - వచనమున్ = మాటలను; **సెప్పి** - చెప్పి = చెప్పి; **సమ్మదంబునఁదేల్చెన్** - సమ్మదమబునన్ = సంతోమునందు; తేల్చెన్ = పొడచూపజేసెను.

10.2-681-వ.| **అంతఁగృష్ణుండు** - అంతన్ = అంతట; కృష్ణుండు = కృష్ణుడు; **నిజకాంతాతనయ** - నిజ = తన; కాంతా = భార్యలు; తనయ = పిల్లలు; బంధు = బంధువులు; **సుహృజ్జన** - సృహృజ్జన = స్నేహితులతో; **సమేతుండై** - సమేతుండు = కూడి ఉన్నవాడు; ఐ = అయ్యి; కదలి = బయలుదేరి; **చనునెడ** - చను = పోవు; ఎడన్ = సమయమునదం.

10.2-682-చ.| **కటపటరత్నకంబళనికాయ** - కట = చాపలు; పట = వస్త్రములు; రత్నకంబళ = రత్నకంబళీలు; నికాయ = సమూహము; **కుటీరములుల్లసిల్లనుత్కట** - కుటీరములు = గుడారములు; ఉల్లసిల్లన్ = ప్రకాశించగా; ఉత్కటన్ = ఉత్కంఠముతో; **పటుచామరధ్వజ** - పటు = బలమైన; చామర = వింజామరలు; ధ్వజ = కంబములు; పతాక = జండాలు; కిరీట = కిరీటములు; **సితాతపత్ర** - సిత = తెల్లని; ఆతపత్ర = గొడుగులు; విస్ఫుట = ప్రస్ఫుటమైన; **ఘనహేతిదీధితి** - ఘన = గొప్ప; హేతి = తళతళల; దీధితి = కాంతి; **నభోమణిఁగప్పఁగఁదూర్యఘోషముల్** - నభోమణి = సూర్యుడిని; కప్పగన్ = కప్పివేయగా; తూర్య = వాయిద్యముల; ఘోషముల్ = మోతలు; చటుల = తీక్షణమైన; **తిమింగిలోర్మిరవ** - తిమింగిల = తిమింగలాల; ఊర్మి = అలల; రవ = శబ్దములు కల; **సాగరఘోషమునాక్రమింపఁగన్** - సాగర = సముద్ర; ఘోషమున్ = మోతను; ఆక్రమించెన్ = మీరెను.

10.2-683-క.| **కరిహరిరథసుభట** - కరి = ఏనుగులు; హరి = గుర్రములు; రథ = రథములు; సుభట = వీరుల; సముత్కరములు = సమూహములు; **సేవింప** - సేవింపన్ = కొలుస్తుండగా; **మురవిదారుఁడుగడచెన్** - మురవిదారుడు = కృష్ణుడు; కడచెన్ = దాటెను; **సరిదుపవన** - సరిత్ = సెలయేర్లు; ఉపవన = తోటలు; దుర్గ = కోటలు; సరోవర = సరస్సు; జనపద = ఊర్లు; పుర = పురములు; పుళింద = బోయగూడెములు; **వనగోష్ఠములన్** - వన = అడవులు; గోష్ఠములన్ = పశువులుంచుచోటులను.

10.2-684-వ.| ఇట్లు = ఇలా; గడచి = దాటి; **చనుచు** - చనుచున్ = పోతూ; నానర్తక = నానర్తకము; సౌవీర = సౌవీరము; **మరుదేశంబులు** - మరుత్ = మరుత్తు; దేశంబులున్ = దేశముములను; దాటి = అతిక్రమించి; **యిందుమతిని** - ఇందుమతిని = ఇందుమతీనదిని; దర్శించి = చూసి; **దృషద్వతినుత్తరించి** - దృషవతి = దృషవతీనదిని; ఉత్తరించి = దాటి; **సరస్వతీనది** - సరస్వతీనదిన్ = సరస్వతీనదిని; **దాఁటి** - దాటి = దాటి; పాంచాల = పాంచాలము; **మత్స్యవిషయంబులు** - మత్స్య = మత్స్యము; విషయంబులున్ = దేశములు; **లోనుగాఁగడచి** - లోనుగాన్ = మొదలగువానిని; కడచి = దాటి; **యింద్రప్రస్థనగరంబు** - ఇంద్రప్రస్థ = ఇంద్రప్రస్థము అను; నగరంబున్ = పట్టణమును; **డాయంజని** - డాయన్ = దగ్గరకు;

చని = వెళ్ళి; తత్పురోపకంఠవనంబున - తత్ = ఆ; పుర = పట్టణము యొక్క; ఉపకంఠ = సమీపమునందలి; వనంబునన్ = అడవినందు; విడిసిన = విడిదిచేయగా.

10.2-685-క.| హరిరాక - హరి = కృష్ణుడు; రాకన్ = వచ్చుటను; యెఱిఁగి - ఎఱిగి = తెలిసికొని; ధర్మజుడఱలేని - ధర్మజుడు = ధర్మరాజు; అఱలేని = అంతులేని; ముదంబుతోడననుజులు - ముదంబు = సంతోషము; తోడన్ = తోటి; అనుజులు = సోదరులు, తమ్ముళ్ళు; బంధుల్ = బంధువులు; గురుజన - గురు = పెద్ద; జన = వారు; సచివ = మంత్రులు; పురోహిత = పురోహితులు; పరిచారక = సేవకురాళ్ళు; కరి = ఏనుగులు; రథాశ్వ - రథ = రథములు; అశ్వ = గుర్రములు; భటయుతుఁడగుచున్ - భట = సైనికులుతో; యుతుడు = కూడినవాడు; అగుచున్ = ఔతు.

10.2-686-క.| చిందములు - చిందములున్ = శంఖములు; మొరయ - మొరయన్ = మోగగా; గాయక = పాటలుపాడువారి; బృందంబుల = సమూహముల; నుతులు = కీర్తనలను; సెవులలెరయఁగ - చెవులన్ = చెవులు; బెరయగన్ = ఆరా; భక్తిన్ = భక్తి; డెందముదగులఁగఁబరమానందంబున - డెందమున్ = హృదయమునందు; తగులన్ = కలుగగా; పరమ = మిక్కుటమైన; ఆనందంబునన్ = ఆనందముతో; హరినెదుర్కొనంజనుదెంచెన్ - హరిన్ = కృష్ణుని; ఎదుర్కొనన్ = ఎదురొచ్చితీసుకెళ్లుటకు; చనుదెంచెన్ = వచ్చెను.

10.2-687-వ.| ఇట్లు = ఈ విధముగ; చనుదెంచి = వచ్చి; ధర్మనందనుండు = ధర్మరాజు {ధర్మనందనుడు - ధర్మరాజు యొక్క పుత్రుడు, ధర్మరాజు}; సమాగతుండైన - సమాగతుండు = వచ్చినవాడు; ఐన = అయిన; సరోజనాభునింబెద్దతడవు - సరోజనాభున్ = కృష్ణుని; పెద్దతడవు = చాలాసేపు; గాఢాలింగనంబుచేసి - గాఢ = గట్టిగా; ఆలింగనంబున్ = కౌగలించుకొనుట; చేసి = చేసి; రోమాంచకంచుకిత - రోమాంచ = గగుర్పాటుచెంది; కంచుకిత = కంచుకిత; శరీరుండై - శరీరుండు = దేహము కలవాడు; ఐ = అయ్యి; యానందబాష్పధారాసిక్తకపోలుండై - ఆనంద = ఆనందముతో; బాష్ప = కన్నీటి; ధారా = ధారలచే; సిక్త = తడపబడిన; కపోలుండు = చెక్కిళ్ళు కలవాడు; ఐ = అయ్యి; నిర్భరానందకందళిత - నిర్భర = భరింపరానంత; ఆనంద = ఆనందముచే; కందళిత = వికాసమునొందిన; హృదయుండై - హృదయుండు = మనస్సుకలవాడు; ఐ = అయ్యి; బాహ్యంబు - బాహ్యంబున్ = బయటిప్రపంచమును; మఱచియుండెనప్పుడు - మఱచి = మరిచిపోయి; ఉండెను = ఉండెను; అప్పుడు = ఆ సమయమునందు; హరిని = కృష్ణుని; వాయునందన = భీముడు; వాసవతనూభవులుగౌఁగిటంజేర్చి - వాసవతనూభవులున్ = అర్జునుడు; కౌగిటచేర్చి = ఆలింగనముచేసి; సమ్మదంబునొందిరి - సమ్మదంబున్ = సంతోషమును; ఒందిరి = పొందిరి; మాద్రేయులు - మద్రేయులు = నకుల సహదేవులు {మాద్రేయులు - మాద్రి యొక్క కొడుకులు , నకులుడు సహదేవుడు }; దండప్రణామంబులాచరించి రంతఁబుండరీకాక్షుఁడు - దండప్రణామంబులు = సాగిలపడిమొక్కుటలు; ఆచరించిరి = చేసిరి; అంతన్ = అంతట; పుండరీకాక్షుండు = కృష్ణుడు; విప్రవృద్ధజనంబులకునమస్కారంబులు - విప్ర = బ్రాహ్మణులకు; వృద్ధ = పెద్ద; జనుల్ = వారి; కున్ = కి; నమస్కారంబులు = నమస్కారములు; చేసి = చేసి; వారలుగావించు - వారలు = వారు; కావించు = చేసెడి; వివిధార్చనలంబరితుష్టుండై - వివిధ = నానావిధములైన; అర్చనలన్ = మర్యాదలచే; పరితుష్టుండు =

సంతోషించినవాడు; ఐ = అయ్యి; కేకయ = కేకయుడు; **సృంజయాది** - సృంజయ = సృంజయుడు; ఆది = మున్నగు; **భూవిభుల** - భూవిభులన్ = రాజులను; మన్నించి = గౌరవించి; సూత = వంది; **మాగధాదులకనేక** - మాగధ = మాగధులు; ఆదులు = మున్నగువారి; కిన్ = కి; అనేక = అనేకమైన; **పదార్థంబులొసంగి** - పదార్థంబుల్ = వస్తువులు; ఒసంగి = ఇచ్చి; **చతురంగబలసమేతుండై** - చతురంగబల = చతురంగబలములతో {చతురంగబలములు - హయబలము అశ్వబలము రథబలము కాల్బలము అను నాలుగు సైనిక విభాగములు}; సమేతుండు = కూడిఉన్నవాడు; ఐ = అయ్యి; వివిధ = నానావిధములైన; **మణితోరణాది** - మణి = రత్నాలు; తోరణా = తోరణములు; ఆది = మున్నగు; **విచిత్రాలంకృతంబునతి** - విచిత్ర = వింతవింతలైన; అలంకృతంబున్ = అలంకారములు చేయబడినది; అతి = మిక్కిలి; **వైభవోపేతంబునైన** - వైభవ = వైభవముతో; ఉపేతంబున్ = కూడినది; ఐన = అయిన; **పురంబు** - పురంబున్ = పట్టణము; ప్రవేశించి = లోనికి వెళ్ళి; **రాజమార్గంబునంజనుచుండఁబౌరకామినులట్టి** - రాజమార్గంబునన్ = పెద్దవీథిలో; చనుచుండన్ = వెళ్తుండగా; పౌరకామినులు = పురస్త్రీలు; అట్టి = ఆ; **యెడ** - ఎడన్ = సమయమునందు.

10.2-688-సీ.| **కొఱనెలపైఁదోచునిరులునాఁజెలువొంది** - కొఱనెల = అర్ధచంద్రుని; పైన్ = మీద; తోచు = కనబడెడి; ఇరులున్ = చీకట్లు; నాన్ = అన్నట్లు; చెలువొంది = అందగించి; **నొసలిపైఁగురులు** - నొసలి = నుదుటి; పైన్ = మీద; కురులు = శిరోజములు; **తుంపెసలుగునియ** - తుంపెసలుగునియన్ = ఊగాడుతుండగా; **హాటకమణిమయ** - హాటక = బంగారు; మణి = రత్నాలు; మయ = పొదిగిన; **తాటంకరోచులు** - తాటంక = చెవిదుద్దుల; రోచులు = కాంతులు; **గండభాగంబుల** - గండభాగంబులన్ = చెక్కిటి ప్రదేశములందు; **గంతులిడఁగ** - గంతులిడగన్ = తళతళలాడుచుండగా; **స్ఫురిత** - స్ఫురిత = ప్రకాశించునట్టి; **విద్రుమనిభాధరబింబరుచితోడ** - విద్రుమ = పగడమును; నిభ = పోలు; అధర = కిందిపెదవి అను; బింబ = దొండపండు; రుచి = ప్రకాశము; తోడన్ = తోటి; **దరహాసచంద్రిక** - దరహాస = చిరునవ్వు అను ; చంద్రిక = వెన్నెల; **సరసమాడనొండొంటితో** - సరసము = వినోదములు; ఆడన్ = చేయగా; ఒండొంటితో = ఒకదానితోనొకటి; **రాయునుత్తంగ** - రాయు = ఒరుసుకుంటున్న; ఉత్తుంగ = ఎత్తైన; **కుచకుంభములు** - కుచ = స్తనములు అను ; కుంభములున్ = కుంభములు; **మొగంబులకునుబుటములెగయ** - మొగంబుల్ = ముఖములవైపున; కునున్ = కు; పుటములు = పూలచెండ్లవలె; ఎగయన్ = ఎగురుతుండగా.

10.2-688.1-తే.| **బడుగునడుములు** - బడుగు = బలహీనమైన; నడుములు = నడుములు; **వడఁకంగనడుగులిడఁగ** - వడకన్ = వణుకుతుండగా; అడుగులు = అడుగులు; ఇడగన్ = వెయుచు; **రవళిమట్టెలు** - రవళి = గజ్జల; మట్టెలు = కాలివేళ్ళ మట్టెలు; **మణినూపురములు** - మణి = రత్నాల; నూపురములున్ = కాలి అందెలు; **మొరయఁబొలుచు** - మొరయన్ = మోగుచుండగా; పొలుచు = ఒప్పునట్టి; **కచబంధములు** - కచబంధములున్ = జుట్టుముడులు, కొప్పులు; **భుజంబుల** - భుజంబులన్ = భుజములపై; **నటింపఁబయ్యెదలు** - నటింపన్ = నాట్యమాడుతుండగా; పయ్యెదలు = పైటలు; వీడి = జారిపోయి; **యాడ** - ఆడన్ = వేలాడగా; **సంభ్రమముతోడ** - సంభ్రమము = తొందరల; తోడన్ = తోటి.

10.2-689-వ.| ఇట్లు = ఇలా; **కృష్ణసందర్శన** - కృష్ణ = కృష్ణుని; సందర్శన = చూడవలెననెడి; కుతూహల = ఆసక్తితో; **పరస్పరాహూయమానలై** - పరస్పర = ఒకరినొకరు; ఆహూయమానలు = పిలువబడినవారు; ఐ = అయ్యి; గురు = తల్లిదండ్రులు; పతి = భర్త; సుత = కొడుకులు; బంధు = బంధువులు; జనంబులు = జనులు; **వారింపనతిక్రమించి** - వారింపన్ = వద్దు అనుచుండగా; అతిక్రమించి = మీరి, తోసిపుచ్చి; సమున్నత = ఎత్తైన; భర్మ = బంగారు; హర్మ్య = భవనముల; **శిఖాగ్రంబులెక్కి** - శిఖా = పైభాగముల; అగ్రంబులున్ = మీదికి; ఎక్కి = ఎక్కి; **కృష్ణుంజూచి** - కృష్ణున్ = కృష్ణుని; చూచి = చూసి; **తమలోనిట్లనిరి** - తమలోన్ = వారివారు; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.2-690-సీ.| **విశ్వగర్భుండునా** - విశ్వగర్భుండున్ = జగత్తు కడుపులోనున్న వాడు ; నాన్ = అనగా; వెలయు = ప్రసిద్ధినొందు; **వేల్పుల** - వేల్పు = దేవుడు; ఇలన్ = భూమియందు; **యశోదానందులకుఁబ్రియసూనుఁడయ్యె** - యశోదా = యశోదాదేవికి; నందులు = నందుడుల; కున్ = కు; ప్రియ = ప్రియమైన; సూనుడు = కొడుకు; అయ్యెన్ = అయినాడు; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మున్నగు; **సురులకు** - సురల్ = దేవుళ్ళ; కున్ = కుకూడ; **భావింపఁగారాని** - భావింపగాన్ = తెలిసికొనుటకు; రాని = శక్యముకాని; బ్రహ్మంబు = పరబ్రహ్మము; **గోపాలబాలుఁడయ్యె** - గోపాల = గొల్ల; బాలుడు = పిల్లవాడు; అయ్యెన్ = అయినాడు; **వేదశాస్త్రంబులు** - వేద = వేదములు; శాస్త్రంబులున్ = శాస్త్రములు; వెదకి = అన్వేషించి; **కానఁగలేని** - కానగన్ = కనుగొన; లేని = వీలుకాని; గట్టి = దృఢమైన దేవుడు; వ్రేతల = గొల్ల స్త్రీల, గోపికల; **ఱోలఁగట్టుపడియె** - ఱోలన్ = రోటికి; కట్టుబడియె = కట్టివేయబడెను; **దివిజులకమృతంబుదవిలి** - దివిజుల్ = దేవతల; కున్ = కు; అమృతంబున్ = అమృతమును; తవిలి = ప్రయత్నపడి; **యిచ్చిన** - ఇచ్చిన = ఇచ్చినట్టి; భక్త = భక్తులకు; సులభుండు = సులభముగా లభించు వాడు; నవనీత = వెన్న; **చోరుఁడయ్యెనెనయఁగమలాసతికిఁజిత్తమీని** - చోరుడు = దొంగ; అయ్యెన్ = అయినాడు; ఎనయగన్ = విచారించగా; కమలాసతి = లక్ష్మీదేవి; కిన్ = కిని; చిత్తమున్ = మనస్సును; ఈని = ఇవ్వని;

10.2-690.1-| వేల్పు = దేవుడు; **గొల్లయిల్లాండ్ర** - గొల్ల = గోపికా; ఇల్లాండ్ర = స్త్రీల; **యుల్లముల్** - ఉల్లముల్ = మనసులు; **పల్లవింపఁజేసెనని** - పల్లవింపన్ = చిగురించగా; చేసన్ = చేసెను; అని = అని; కామినులు = స్త్రీలు; **సౌధశిఖరములనుగూడి** - సౌధ = మేడల; శిఖరములను = మీద; కూడి = గుంపులుకట్టి; **తమలోన** - తమలోనన్ = వారిలోవారు; **ముచ్చటలాడిరధిప** - ముచ్చటలాడిరి = కబుర్లుచెప్పుకొనిరి; అధిప = రాజా.

10.2-691-వ.| మఱియును = ఇంకను.

10.2-692-సీ.| **గోపాలబాలురఁగూడి** - గోపాల = గొల్ల; బాలురన్ = పిల్లవాళ్ళతో; కూడి = కలిసి; **యాడెడి** - ఆడెడి = ఆడుకొనే; **నాఁడు** - నాడు = రోజులలో; వ్రేపల్లె = గొల్లపల్లె; **లోపలనేపురేఁగి** - లోపలన్ = అందు; ఏపురేగి = మిక్కిలి చెలరేగి; **చల్లలమ్మఁగఁబోవు** - చల్లలు = మజ్జిగలు; అమ్మగన్ = అమ్ముటకు; పోవు = వెళ్ళెడి; సతుల = స్త్రీల; **కొంగులు** - కొంగులున్ = పైటచెంగులు; పట్టి = పట్టుకొని; **మెఱుఁగుఁజెక్కిళ్ళను** - మెఱుగు = మెరిసే, తళతళలాడే; చెక్కిళ్ళను = బుగ్గలను;

మీటిమీటి = అధికముగా పుణికుచు; కలికియై - కలికి = నేర్పరి; ఐ = అయ్యి; ముద్దాడఁగౌఁగిటఁజేర్చిన - ముద్దాడన్ = ముద్దాడుటకు; కౌగిటన్ = కౌగిట్లో; చేర్చిన = తీసుకొన్న; పూఁబోఁడి - పూబోడి = యువతుల; కుచములు - కుచములున్ = స్తనములను; పుణికిపుణికి = అధికముగా నొక్కుచు; పాయని = విడువని; యనురక్తి - అనురక్తిన్ = ప్రీతితో; డాయఁజీరిన - డాయన్ = దగ్గరకు; చీరిన = పిలిచిన; యింతి - ఇంతి = స్త్రీ; యధరసుధారసంబానియాని - అధర = పెదవి యందలి; సుధారసంబున్ = అమృతమును; ఆనియాని = మిక్కిలిగాతాగి.

10.2-692.1-తే.| యురు - ఉరు = గొప్ప; సమాధిపరాష్టాంగయోగయుక్తులైన - సమాధిన్ = నిర్వికల్పాదిసమాధులతో; అష్టాంగయోగ = యమాదియోగములతో; యుక్తులు = కూడి ఉన్నవారు; ఐనన్ = అయినప్పటికి; యోగీశ్వరులుగాననట్టి - యోగి = ఋషి; ఈశ్వరులు = ఉత్తములు; కానని = కనుగొనలేని; అట్టి = అటువంటి; జెట్టి = శూరుడు, గట్టివాడు; వల్లవీజన = గోపికాస్త్రీలు అను; వన = తోటకు; కల్పవల్లి = కల్పవృక్షము; యయ్యెననుచుఁబొగడిరి - అయ్యెన్ = అయినాడు; అనుచున్ = అంటు; పొగడిరి = కీర్తించిరి; కృష్ణునయ్యబ్జముఖులు - కృష్ణున్ = కృష్ణుడిని; ఆ = ఆ; అబ్జముఖులు = స్త్రీలు {అబ్జముఖులు - పద్మములవంటి మోములు కలవారు, స్త్రీలు}.

10.2-693-మ.| అని = అని; యిబ్బంగి - ఇబ్బంగిన్ = ఈ విధముగా; సరోజలోచనలు = స్త్రీలు {సరోజలోచనలు - సరోజ (సరస్సున పుట్టు, పద్మములు)వంటి లోచనలు (కన్నులు కలవారు), స్త్రీలు}; సౌధాగ్రంబులందుండి - సౌధ = మేడల; అగ్రంబుల్ = మీద; అందున్ = అందు; ఉండి = ఉండి; యవ్వనజాతాక్షుని - ఆ = ఆ; వనజాతాక్షుని = కృష్ణుని; దివ్యమూర్తిఁదమభావంబందుఁగీలించి - దివ్య = దివ్యమైన; మూర్తిన్ = స్వరూపమును; తమ = వారి; భావంబు = మనస్సు; అందున్ = లో; కీలించి = చేర్చి; సంజనితానందరసాబ్ధిమగ్నలగుచున్ - సంజనిత = కలిగిన; ఆనంద = ఆనంద; రస = రసమునందు; మగ్నులు = మునిగినవారు; అగుచున్ = ఔతు; సంప్రీతిఁదద్భవ్య - సంప్రీతిన్ = మిక్కిలి అనురాగముతో; తత్ = అతని; భవ్య = దివ్యమైన; కీర్తనలై - కీర్తనలు = కీర్తనలుపాడువారు; ఐ = అయ్యి; చల్లిరి = చల్లారు; నవ్యలాజములు - నవ్య = సరికొత్త; లాజములున్ = వరిపేలాలను; మందారప్రసూనావలుల్ - మందార = మందార; ప్రసూనా = పూల; ఆవలుల్ = సమూహములను.

10.2-694-వ.| తదనంతరంబ = ఆ తరువాత; శోభనపదార్థంబులు - శోభన = మంగళ; పదార్థంబులున్ = ద్రవ్యములను; కొనివచ్చి = తీసుకొచ్చి; ధరామర = విప్రులు; ధరావర = రాజులు; వణిక్పుంగవులు - వణిక్ = వ్యాపారములుచేయు; పుంగవులున్ = ఉత్తములు; దామోదరునకు - దామోదరున్ = కృష్ణుని; కున్ = కి; కానుకలిచ్చిరి - కానుకలు = బహుమతులు; ఇచ్చిరి = ఇచ్చారు; పుణ్యాంగనాజనంబులు - పుణ్యాంగనా = ముత్తైదులల; జనంబులు = సమూహములు; పసిండిపళ్లెరంబులఁగర్పూరనీరాజనంబులు - పసిండి = బంగారు; పళ్ళెరంబులన్ = పళ్ళేలలో; కర్పూర = కర్పూరపు; నీరాజనంబులు = హారతులు; నివాళింపనంతఃపురంబు - నివాళింపన్ = దిగదుడువగా; అంతఃపురంబున్ = అంతఃపురమును; సొత్తెంచెనంతఁగుంతిభోజనందనయుం గృష్ణునింగని - చొత్తెంచెన్ = ప్రవేశించెను; అంతన్ = అంతట; కుంతిభోజనందనయున్ = కుంతీదేవి {కుంతిభోజనందన - కుంతిభోజుని కూతురు, కుంతీదేవి}; కృష్ణునిన్ = కృష్ణుడుని; కని =

చూసి; పర్యంకంబు - పర్యంకంబున్ = మంచమును; డిగ్గ = దిగి; కౌఁగిలింపనా - కౌగలింపన్ = ఆలింగనము చేసికొనగా; ఆ = ఆ; యదువల్లభుఁడు - యదువల్లభుడు = కృష్ణుడు {యదువల్లభుడు - యాదవుల ప్రభువు, కృష్ణుడు}; మేనత్తకుం బ్రణామంబాచరించెఁబాంచాలియు - మేనత్త = మేనత్త {మేనత్త - తండ్రికి చెల్లెలు}; కున్ = కు; ప్రణామంబులున్ = నమస్కారములు; ఆచరించెన్ = చేసెను; పాంచాలియున్ = ద్రౌపది {పాంచాలి - పాంచాల దేశ రాకుమారి, ద్రౌపది}; ముకుందునకునభివందనంబొనరించి - ముకుందున్ = కృష్ణుని; కున్ = కు; అభివందనంబున్ = నమస్కారాము; ఒనరించి = చేసి; కుంతిపంపున - కుంతి = కుంతీదేవి; పంపునన్ = చెప్పినట్లు; గోవిందు = కృష్ణుని; భామినులగు - భామినులు = భార్యలు; అగు = ఐన; రుక్మిణి = రుక్మిణీదేవి; మొదలగువారికి - మొదలగు = మొదలైన; వారి = వారల; కిన్ = కు; గంధాక్షత - గంధ = చందనము; అక్షత = అక్షింతలు; కుసుమ = పూలు; తాంబూలంబులిడి - తాంబూలంబులున్ = తాంబూలములు; ఇడి = ఇచ్చి; లలిత = చక్కటి; దుకూల = మంచిబట్టలు; మణిభూషణంబులలంబూజించె - మణి = రత్నాల; భూషణంబులన్ = అలంకారములతో; పూజించెన్ = సత్కరించెను; యుధిష్ఠిరుండునుగమలనయనుని - యుధిష్ఠిరుండును = ధర్మరాజు; కమలనయనుని = కృష్ణుని; వధూజనులననుగత - వధూ = భార్యలు; జనులన్ = అందరను; అనుగత = కూడావచ్చిన; బంధు = బంధువులు; మిత్ర = మిత్రులు; పుత్త్ర - పుత్ర = కొడుకులు; సచివ = మంత్రులు; పురోహిత = పురోహితులు; పరిచారక = సేవకురాళ్ళు; సముదయంబులనుచితంబులగు - సముదయంబులను = సమూహములను; ఉచితంబులు = తగినట్టివి; అగు = ఐన; స్థలంబుల - స్థలంబులన్ = తావులందు; విడియింప - విడియించి = విడిదులలోఉండమని; నియమించి = ఆజ్ఞాపించి; దినదినంబునునభినవంబులగు - దినదినంబును = ఏరోజుకారోజు; అభినవంబులు = సరికొత్తలైనవి; అగు = ఐన; వివిధోపచారంబులుగావించుచుండె - వివిధ = నానారకముల; ఉపచారంబులున్ = సేవలు; కావించుచుండెన్ = చేయించసాగెను.

10.2-695-క.| హరియు - హరియున్ = కృష్ణుడు; యుధిష్ఠిరు - యుధిష్ఠిరున్ = ధర్మరాజు యొక్క; సముచిత = తగిన; పరిచర్యలకాత్మనలరి - పరిచర్యలు = ఉపచారములు; కున్ = కు; ఆత్మన్ = మనసునందు; అలరి = సంతోషించి; పార్థుఁడుదానున్ - పార్థుడు = అర్జునుడు; తానునున్ = అతను; సరసవిహారక్రియలను - సరస = సరసములైన; విహార = సంచరించు; క్రియలను = పనులందు; సురుచిరగతిఁగొన్ని - సు = మిక్కిలి; రుచిర = చక్కని; గతిన్ = విధముగా; కొన్ని = కొద్ది; నెలలు - నెలలున్ = మాసములు; సుఖముండె - సుఖమున్ = సుఖముగా; ఉండెన్ = ఉండెను; నృపా = రాజా.

10.2-696-వ.| అంత - అంతన్ = పిమ్మట.

10.2-697-సీ.| ధరణీశ = రాజా; యొకనాఁడు - ఒక = ఒకానొక; నాడున్ = రోజున; ధర్మతనూజుండు = ధర్మరాజు; ప్రవిమల = అతినిర్మలమైన; నిజసభాభవనమందు - నిజ = తన; సభాభవనము = సభామండపము; అందున్ = లో; హితులు = ఆప్తులు; మంత్రులు = మంత్రులు; పురోహితులును - పురోహితులునున్ = పురోహితులు; సుతులును - సుతులునున్ = కొడుకులు; మిత్రులు = మిత్రులు; బంధువుల్ = బంధువులు; క్షత్రవరులుఁ బరిచారకులు - క్షత్ర = రాజ; వరులున్ =

శ్రేష్ఠులు; పరిచారకుల = సేవకులు; సూతపాఠక = వంశావళి పాడువారు; కవి = కవితలు చదువువారు; బుధవరులును - బుధ = జ్ఞానులు; వరులును = ఉత్తములు; మునులును = మునులు; వరుసఁగొలువఁజిరలీల - వరుసన్ = క్రమముగా; కొలువన్ = సేవించుచుండగా; చిర = మిక్కిలి; లీలన్ = విలాసముతో; నవరత్న = నవరత్నములు పొదిగిన {నవరత్నములు - 1మౌక్తికము 2పద్మరాగము 3వజ్రము 4ప్రవాళము 5మరకతము 6నీలము 7గోమేధికము 8పుష్యరాగము 9వైఢూర్యము}; సింహాసనస్థుఁడైగొలువుండి - సింహాసనస్థుడు = సింహాసనమునకూర్చున్నవాడు; ఐ = అయ్యి; కొలువుండి = సభదీరిఉండి; వినతుఁడై - వినతుడు = వినయముగానున్నవాడు; ఐ = అయ్యి; నలిననాభు - నలిననాభున్ = కృష్ణుని {నలిననాభుడు - పద్మము నాభియందు కలవాడు, విష్ణువు}.

10.2-697.1-తే.| భువనరక్షణదక్షునద్భుతచరిత్రు - భువనరక్షదక్షున్ = కృష్ణుని {భువనరక్షదక్షుడు - జగత్తును రక్షించు సమర్థత కలవాడు, విష్ణువు}; అద్భుతచరిత్రున్ = కృష్ణుని {అద్భుతచరిత్రుడు - అద్భుతమాన నడవడిక కలవాడు, కృష్ణుడు}; యదుకులేశ్వరు - యదుకులేశ్వరున్ = కృష్ణుని {యదుకులేశ్వరుడు - యదు వంశమునందలి ప్రభువు, కృష్ణుడు}; మురదైత్యమదవిభేదినాప్తు - మురదైత్యమదవిభేదిన్ = కృష్ణుని {మురదైత్యమదవిభేది - మురాసురునిగర్వమును తొలగించిన వాడు, కృష్ణుడు}; ఆప్తున్ = కృష్ణుని {ఆప్తు - సర్వహితుడు, విష్ణువు}; నయవేదిఁజతురుపాయప్రవీణుఁజూచి - నయవేదిన్ = కృష్ణుని {నయవేది - నీతి తెలిసినవాడు, కృష్ణుడు}; చతురుపాయప్రవీణున్ = కృష్ణుని {చతురుపాయప్రవీణుడు - చతురుపాయములు (1సామ 2దాన 3భేద 4దండములు) అందు సమర్థుడు, కృష్ణుడు}; చూచి = చూసి; యిట్లని - ఇట్లు = ఈ విధముగా; అని = అని; పలికెనస్తోకచరిత - పలికెన = పలికెను; అస్తోక = గొప్ప; చరిత = వర్తన కలవాడా.

10.2-698-తే.| అనఘచారిత్ర = కృష్ణా {పుణ్యవర్తనుడా}; రాజసూయాధ్వరంబుఁనెమ్మిఁగావించు - రాజసూయాధ్వరంబున్ = రాజసూయయాగమును; నెమ్మి = ప్రీతితో; కావించు = చేయవలెనని; వేడుక = ఇచ్ఛ; నెమ్మనముననెనయుచున్నది - నెఱి = నిండు; మనమునన్ = మనసునందు; ఎనయుచున్నది = కలుగుతున్నది; యది - అది = దానిని; నిర్వహింప - నిర్వహింపన్ = కాపాడుటకు; నీవ = నీవు మాత్రమే; కాక = తప్పించి; నాకాత్మబంధువుల్గలరె - నా = నా; కున్ = కు; ఆత్మబంధువులు = దగ్గరిచుట్టములు; కలరె = ఉన్నారా, లేరు; యొరులు - ఒరులు = ఇతరులు.

10.2-699-ఉ.| ఎవ్వరు - ఎవ్వరున్ = ఎవరైతే; నీ = నీ యొక్క; పదాంబుజములెప్పుడుఁగొల్తురు - పద = పాదములు అను; అంబుజములున్ = పద్మములను; ఎప్పుడున్ = ఎల్లప్పుడు; కొల్తురు = సేవింతురో; భక్తి = భక్తియందు; నిష్ఠులై - నిష్ఠులు = అనన్యమైనదీక్షకలవారు; ఐ = అయ్యి; యెవ్వరు - ఎవ్వరున్ = ఎవరైతే; నిన్నుఁబ్రేమ - నిన్నున్ = నిన్ను; ప్రేమన్ = ప్రేమతో; నుతియింతురు = స్తుతించెదరో; భూరివివేకశాలురై - భూరి = ఉత్కృష్టమైన; వివేకశాలురు = వివేకము కలవారు; ఐ = అయ్యి; యవ్విమలాత్ములందుదురుదంచితశోభన - ఆ = ఆ; విమల = పరిశుద్ధమైన; ఆత్ములు = మనసుకలవారు; అందుదురు = పొందగలరు; ఉదంచిత = మిక్కిలిచక్కనైన; శోభన = శుభకరమైన; నిత్యసౌఖ్యముల్ - నిత్య = శాశ్వతములైన; సౌఖ్యముల్ = సుఖములను; నివ్వటిలంగఁగృష్ణ - నివ్వటిలంగన్ = అతిశయించునట్లుగా; కృష్ణ =

కృష్ణా; నిను = నిన్ను; నేర్చి = నేర్పుకలిగి; **భజించిన** - భజించినన్ = సేవించినచో; **రిత్తవోవునే** - రిత్తవోవునే = వ్యర్థమగునా, కాదు.

10.2-700-వ.| **అనినఁగృష్ణుండు** - అనినన్ = అనగా; కృష్ణుండు = కృష్ణుడు; **ధర్మనందనునకిట్లనియె** - ధర్మనందనున్ = ధర్మరాజున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-701-చ.| **నయగుణశాలి** - నయ = మేలైన; గుణశాలి = సుగుణములకలవాడ; పాండునృపనందన = ధర్మరాజా {పాండునృపనందన - పాండురాజుకొడుకు, ధర్మరాజు}; నీ = నీ యొక్క; **తలఁపొప్పు** - తలపు = తలచినపని; ఒప్పు = చక్కటిది; నీ = నీవు చేయు; క్రతు = యజ్ఞ; **క్రియ** - క్రియన్ = కార్యము; **మునిదేవతాపితృ** - ముని = మునులకు; దేవతా = దేవతలకు; పితృ = పితృదేవతలకు; **సుకృత్యమునై** - సుకృతమును = మంచిపని; ఐ = అయ్యి; **నిఖిలోగ్రశాత్రవ** - నిఖిల = ఎల్ల; ఉగ్ర = భయంకరమైన; శాత్రవ = శత్రువుల; **క్షయమును** - క్షయమునున్ = నాశమును; బాంధవ = బంధువులకు; **ప్రియము** - ప్రియమున్ = ప్రీతిని; **సంచితపుణ్యము** - సంచిత = కూర్చబడు {సంచిత - జన్మజన్మములకు పోగుచేయబడు పుణ్యము / పాపము }; పుణ్యమున్ = పుణ్యమును; **నిత్యకీర్తియున్** - నిత్య = శాశ్వతములైన; కీర్తియున్ = యశస్సు; **జయమునొసంగు** - జయమున్ = జయములుకలుగుట; ఒసంగున్ = కలుగజేయును; **దీనిఁగురుసత్తమ** - దీనిన్ = దీనిని; కురుసత్తమ = ధర్మరాజా {కురుసత్తముడు - కురువంశమున శ్రేష్ఠుడు , ధర్మరాజు}; **వేగ** - వేగన్ = శీఘ్రమే; **యుపక్రమింపనే** - ఉపక్రమింపవే = మొదలిడుము.

10.2-702-క.| మనుచరిత = ధర్మరాజ {మనుచరిత - శాశ్వతముగా జీవించు వర్తన కలవాడు , ధర్మరాజు}; నీ = నీ యొక్క; **సహోదరులనుపమ** - సహోదరులు = తోడబుట్టినవారు; అనుపమ = సాటిలేని; **దివ్యాస్త్రవేదులాహవభూమింజెనకిన** - దివ్య = దివ్యమైన; అస్త్ర = అస్త్రములు; వేదులు = ఎఱిగినవారు; ఆహవ = యుద్ధ; భూమిన్ = భూమిఅందు; చెనకిన = ఎదిరించు; **వైరినృపాలురఁదునుమఁగఁజాలుదురు** - వైరి = శత్రు; నృపాలురన్ = రాజులను; తునుమగన్ = చంప; చాలుదురు = సమర్థులు; **శౌర్యదుర్దమ** - శౌర్య = శూరత్వముతో; దుర్దమ = అణపరాని; భంగిన్ = విధముగా.

10.2-703-క.| గెలువుము = జయింపుము; **విమతనృపాలుర** - విమత = శత్రు; నృపాలుర = రాజుల; వెలయుము = ప్రసిద్ధిని వహింపుము; **బుధవినుతమైన** - బుధ = జ్ఞానులచేత; వినుతము = కొనియాడబడినది; ఐన = అయిన; **విశ్రుతకీర్తిన్** - విశ్రుత = మిక్కిలి ప్రసిద్ధమైన కీర్తిని; నిలుపుము = స్థాపింపుము; **నిఖిలధరామండలిని** - నిఖిల = ఎల్ల; ధరామండలిని = భూమండలమునందు; **భవచ్ఛాసనము** - భవత్ = నీ యొక్క; శాసనము = ఆజ్ఞను; **దృఢంబుగఁజెల్లన్** - దృఢంబుగన్ = గట్టిగా; చెల్లన్ = చెల్లునట్లు.

10.2-704-క.| నీ = నీవు; **పంచుకార్య** - పంచు = చేయుమన్న; కార్యమున్ = పనిని; **మొరులంజూపకయేఁజేయ** - ఒరులన్ = ఇతరులకు; చూపక = చూపించకండా; యే = నేను; చేయన్ = నే చేయుచుండగా; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; జుట్టన = చూపుడు; **ప్రేలంజూపఁగ** - ప్రేలన్ = వేలితో; చూపగన్ = చూపించుటకు; **వచ్చునె** - వచ్చునా = శక్యమగునా; సకల = ఎల్ల;

**ధరాపతులకు** - ధరాపతుల్ = రాజుల; కున్ = కు; **నీకుఁజేయరానిదిగలదే** - = నీ; కున్ = కు; చేయరానిది = చేయననెడిపని; కలదే = ఉన్నదా, లేదు.

10.2-705-వ.| కావున = కాబట్టి.

10.2-706-క.| **విమలమతినిట్టి** - విమల = నిర్మలమైన; మతిన్ = బుద్ధితో; ఇట్టి = ఇటువంటి; మఖ = యజ్ఞ; **రాజమునకుఁదెప్పింపవలయు** - రాజమున్ = శ్రేష్ఠమున; కున్ = కొరకు; తెప్పింపవలయున్ = తెప్పించవలసిన; **సంభారంబుల్** - సంభారముల్ = వస్తువులను; **సమకూర్పుము** - సమకూర్పుము = తెప్పించిచేర్పుము; నీ = నీ యొక్క; **యనుజుల** - అనుజులన్ = సోదరులను; **సమదగతింబంపు** - సమద = మదముతోకూడిన; గతిన్ = విధముగా; పంపు = పంపించుము; **నిఖిలశత్రులగెల్వన్** - నిఖిల = ఎల్ల; శత్రులన్ = శత్రువులను; గెల్వన్ = గెలుచుటకు.

10.2-707-క.| అను = అనెడి; మాటలు = మాటలను; విని = విని; **కుంతీతనయుఁడు** - కుంతీతనయుడు = ధర్మరాజు; **మోదమునఁబొంగి** - మోదమునన్ = సంతోషముతో; పొంగి = అతిశయించి; తామరసాక్షున్ = కృష్ణుని; వినుతించి = స్తుతించి; **శౌర్యకలితులననుజుల** - శౌర్య = వీరత్వము; కలితులన్ = కలవారిని; అనుజులన్ = తమ్ముడుల; **దెసఁజూచి** - దెసన్ = వైపు; చూచి = చూసి; **పలికె** - పలికెన్ = చెప్పెను; **హర్షముతోడన్** - హర్షము = సంతోషము; తోడన్ = తోటి.

10.2-708-క.| **సృంజయభూపాలకులునుగుంజర** - సృంజయ = సృంజయదేశపు; భూపాలకులును = రాజులు; కుంజర = ఏనుగులు; రథ = రథములు; వాజి = గుర్రములు; సుభట = కాల్బలము; కోటులు = సమూహములు; **నినుఁగొల్వంజనుమని** - నినున్ = నిన్ను; కొల్వన్ = సేవిస్తుండగా; చనుము = తీసుకువెళ్ళు; అని = అని; **సహదేవునినంజక** - సహదేవుని = సహదేవుడిని; నంజక = వెనుదీయకుండ; **పొమ్మనియె** - పొమ్ము = వెళ్ళు; అనియెన్ = అని చెప్పెను; **దక్షిణాశ** - దక్షిణ = దక్షిణపు; ఆశన్ = దిక్కును; జయింపన్ = గెలుచుటకు;

10.2-709-| **ప్రకటచతుర్విధసేనా** - ప్రకట = ప్రసిద్ధములైన; చతుర్విధసేనా = చతుర్విధబలముల; **ప్రకరంబులుగొలువఁబంచెఁబడమటిదిశకున్** - ప్రకరంబులున్ = సమూహములను; కొలువన్ = సేవింస్తుండగా; పంచెన్ = పంపించెను; పడమటి = పశ్చిమ; దిశ = దిక్కున; కున్ = కు; నకులున్ = నకులుడిని; **విదళితరిపుభూపకులున్** - విదళిత = నరకబడిన; రిపు = శత్రు; భూపకులున్ = రాజులు కలవానిని; **శౌర్యంబు** - శౌర్యంబున్ = వీరత్వము; మెఱసి = ప్రకాశింపజేసి; **పార్థివముఖ్యా** - పార్థివముఖ్య = మహారాజా.

10.2-710-క.| **దుర్జనభంజను** - దుర్ = చెడ్డ; జన = వారిని; భంజనున్ = శిక్షించువానిని; **శౌర్యోపార్జిత** - శౌర్య = శూరత్వముతో; ఉపార్జిత = సంపాదింపబడిన; **విజయప్రకాండునాహవనిపుణున్నర్జునమహిత** - విజయ = గెలుపుల; ప్రకాండున్ = సమూహములు కలవానిని; ఆహవ = యుద్ధమునందు; నిపుణున్ = నేర్పు కలవానిని; అర్జున = తెల్లని,

స్వచ్ఛమైన; మహిత = గొప్ప; **యశోనిధినర్జుననుత్తరపు** - యశః = కీర్తికి; నిధిన్ = స్థానమైనవానిని; అర్జునున్ = అర్జునుడిని; ఉత్తరపు = ఉత్తరము; **దిశకుననిచె** - దిశ = దిక్కున్; కున్ = కు; అనిచె = పంపించెను; నరేంద్రా = రాజా.

10.2-711-ఆ.| **మహితశౌర్యనిధులు** - మహిత = గొప్ప; శౌర్య = శూరత్వమునకు; నిధులు = స్థానమైనవారు; **మత్స్య** - మత్స్య = మత్స్య దేశపు; కేకయ = కేకయ దేశపు; మద్ర = మద్ర దేశపు; భూతలేంద్ర = రాజుల; **బలసమేతముగను** - బల = సైన్యములతో; సమేతముగను = కూడినవాడుగా; **దర్పమొప్పబంచెఁదూర్పుదిక్కునకునుద్దామనిహిత** - దర్పము = పరాక్రమము; ఒప్పన్ = కనబరచుటకు; పంచెన్ = పంపించెను; తూర్పు = తూర్పు; దిక్కున్ = దిక్కున; కునున్ = కు; ఉద్దామ = అధికులైన; నిహిత = చంపబడిన; **వైరిధాము** - వైరి = శత్రువుల; ధామున్ = తేజస్సులు కలవానిని; **భీము** - భీమున్ = భీమసేనుని.

10.2-712-చ.| **పనిచిన** - పనిచినన్ = పంపించగా; **వారలేగి** - వారలు = వారు; ఏగి = వెళ్ళి; **ఘనబాహుపరాక్రమ** - ఘన = గొప్ప; బాహు = భుజబలము; పరాక్రమ = పరాక్రమము; **విక్రమంబులనన్నుపమశౌర్యులైన** - విక్రమంబులన్ = శూరత్వములచే; అనుపమ = సాటిలేని; శౌర్యులు = వీరులు; ఐన = అయిన; **చతురంతమహీశులనోర్చి** - చతుర = నాలుగు; అంత = దిక్కులందలి; మహీశులన్ = రాజులను; ఓర్చి = ఓడించి; కప్పముల్ = కప్పములుగా; కనక = బంగారు; వినూత్న = సరికొత్త; రత్న = మణులు; తురగ = గుర్రములు; **ప్రముఖాఖిల** - ప్రముఖ = మున్నగు; అఖిల = సమస్తమైన; **వస్తుజాతముల్గొని** - వస్తు = సంపదల; జాతముల్ = సమూహములను; కొని = తీసుకొని; చనుదెంచి = వచ్చి; **ధర్మజునకుంబ్రణమిల్లి** - ధర్మజున్ = ధర్మరాజున {ధర్మజుడు - యమధర్మరాజు కొడుకు, ధర్మరాజు}; కున్ = కు; ప్రణమిల్లి = నమస్కరించి; **యుదాత్త** - ఉదాత్త = గంభీరమైన; **చిత్తులై** - చిత్తులు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి.

10.2-713-చ.| తమతమ = తాము ఒక్కొక్కరు; **పోయివచ్చిన** - పోయి = వెళ్ళి; వచ్చిన = వచ్చినట్టి; **విధంబుల** - విధంబులన్ = రీతులను; భూపతులన్ = రాజులను; జయించుటల్ = గెలుచుటలు; **క్రమముగఁజెప్పనందుల** - క్రమముగన్ = వరుసగా; చెప్పె = చెప్పెను; అందులన్ = వారిలో; **జరాతనయుండరిపెట్టఁడయ్యెనంచమరవరేణ్యనందనుఁడహంకృతిదక్కఁగ** - జరాతనయుండు = జరాసంధుడు {జరాతనయుడు - బృహద్రథుని కొడుకు నిలువుగా చీలిన రెండు ముక్కలుగా పుట్టుటచే తల్లి పారవేయగా జర అను రాక్షసిచేత రెండు భాగములు అతకబడి బతికిన వాడు, జరాసంధుడు}; అరి = కప్పములు; పెట్టడు = కట్టినవాడు; అయ్యెన్ = అయ్యెను; అంచున్ = అనుచు; అమరవరేణ్యనందనుడు = అర్జునుడు; అంహంకృతి = గౌరవము; తక్కన్ = తక్కువకాగా; విన్నవించినన్ = తెలుపగా; **యమసుతుఁడూరకుండెవికలాత్మకుఁడై** - యమసూతుడు = ధర్మరాజు; ఊరకుండెన్ = మౌనముధరించెను; వికల = కలతచెందిన; ఆత్మకుడు = మనస్సుకలవాడు; ఐ = అయ్యి; విని = విని; **యంతఁగృష్ణుఁడున్** - అంతన్ = అంతట; కృష్ణుడున్ = కృష్ణుడు.

10.2-714-తే.| ధర్మనందనుఁజూచి - ధర్మనందనున్ = యమధర్మరాజును; చూచి = చూసి; యుత్కలికతోడఁబలికె - ఉత్కలికన్ = ఉత్కంఠము; తోడన్ = తోటి; పలికెన్ = చెప్పెను; మాగధుఁబోరఁజంపఁగనుపాయ - మాగధున్ = జరాసంధుని {మాగధుడు - మగధదేశస్థుడు, జరాసంధుడు}; పోరన్ = యుద్ధమునందు; చంపగన్ = సంహరించుటకు; ఉపాయము = కిటుకు; మొకటిగలదది - ఒకటి = ఒకానొకటి; కలదు = ఉంది; అది = దానిని; సెప్పెదనుద్ధవుండు - చెప్పెదను = తెలుపుతాను; ఉద్ధవుండు = ఉద్ధవుడు; నాకుఁజెప్పిన - నా = నా; కున్ = కు; చెప్పిన = చెప్పినట్టి; చందంబు - చందంబున్ = విధమును; నయచరిత్ర - నయచరిత = ధర్మరాజ {నయచరిత - నీతిగల నడవడిక కలవాడు, ధర్మరాజు}.

10.2-715-చ.| విను = వినుము; మగధేశ్వరుండెపుడు - మగధేశ్వరుండు = జరాసంధుడు; ఎపుడున్ = ఎప్పుడు; విప్రజనావళియందు - విప్ర = బ్రాహ్మణులైన; జన = వారి; ఆవళి = సమూహము, ఎల్లరి; అందున్ = అందు; భక్తియున్ = భక్తి; వినయముఁగల్గి - వినయమున్ = వినయము; కల్గి = ఉండి; యెద్దియును - ఎద్దియున్ = ఏదైనాసరే; వేఁడినచో - వేడినచోన్ = అడిగిన ఎడల ; వృథసేయకిచ్చుఁగావున - వృథచేయక = వ్యర్థపుచ్చక; ఇచ్చున్ = ఇచ్చును; కావున = కాబట్టి; విజయుండునుంబవనపుత్రుఁడు - విజయుండును = అర్జునుడు; పవనపుత్రుడు = భీముడు; నేనును - నేనునున్ = నేను; బ్రాహ్మణాకృతింజని - బ్రాహ్మణ = విప్రుల; ఆకృతిన్ = రూపములతో; చని = వెళ్ళి; రణభిక్ష - రణ = యుద్ధమును(ద్వంద్వయుద్ధము); బిక్షన్ = బిక్షగా; వేఁడిన - వేడినన్ = కోరినచో; వశంవదుఁడై - వశంవదుడు = అనుకూలుడు; ఐ = అయ్యి; యతఁడిచ్చుఁగోరికల్ - అతడు = అతను; ఇచ్చున్ = ఇచ్చును; కోరికల్ = అడిగిన ద్వంద్వయుద్ధమును.

10.2-716-వ.| అట్టియెడ - అట్టి = ఆ; ఎడన్ = సమయమునందు.

10.2-717-తే.| తవిలి = పూని; యప్పుడు - అప్పుడు = అప్పుడు; మల్లయుద్ధమున - మల్లయుద్ధమునన్ = కుస్తీపోరాటమునందు; వానిఁబిలుకుమార్పింపవచ్చును - వానిన్ = అతనిని; పిలుకుమార్పింపవచ్చును = చంపవచ్చును; భీముచేతననిన - భీమున్ = భీమసేనుని; చేతన్ = చేత; అనినన్ = అనగా; ధర్మజుఁడదిలెస్స - ధర్మజుడు = ధర్మరాజు; అది = అలాచేయుట; లెస్స = సరియైనది; యనిన - అనినన్ = అనగా; విప్ర = బ్రాహ్మణుల; వేషములుదాల్చి - వేషములున్ = వేషములను; తాల్చి = ధరించి; యరిగిరి - అరిగిరి = వెళ్ళిరి; విశదయశులు - విశద = ప్రసిద్ధమైన; యశులు = కీర్తి కలవారు.

10.2-718-వ.| ఇట్లు = ఈ విధముగా ; కృష్ణభీమార్జునులు - కృష్ణ = కృష్ణుడు; భీమ = భీముడు; అర్జునులున్ = అర్జునుడులు; బ్రాహ్మణ = బ్రాహ్మణులవలె; వేషంబులుదాల్చి - వేషంబులున్ = వేషములను; తాల్చి = ధరించి; త్రేతాగ్నులుంబోలెఁదమ - త్రేతాగ్నులున్ = త్రేతాగ్నులు {త్రేతాగ్నులు - 1గార్హపత్యము (గృహస్థునికి సంబంధించినది) 2దక్షిణాగ్ని (పితృదేవలకి ఉద్దేశించినది) 3ఆహవనీయము (యజ్ఞమున బలి ఇవ్వ యోగ్యమైనది) అను శ్రౌతాగ్నులు మూడు }; పోలెన్ = సరిపోలుతు; తమ = వారియొక్క; శరీరతేజోవిశేషంబులు - శరీర = దేహ; తేజః = తేజస్సుయొక్క; విశేషంబులున్

= అతిశయములు; వెలుంగనతిత్వరితగతింజని - వెలుంగన్ = ప్రకాశించుచుండగా; త్వరిత = వేగముగల; గతిన్ = గమనములతో; చని = వెళ్ళి; గిరివ్రజంబు - గిరివ్రజంబున్ = గిరివ్రజము అను పట్టణమునందు {గిరివ్రజము - జరాసంధుని పట్టణము}; సొచ్చి - చొచ్చి = ప్రవేశించి; యందు - అందున్ = దానిలో; యతిథిపూజలు - అతిథి = అతిథులకుచేయు; పూజలు = మర్యాదలు; శ్రద్ధాగరిష్ఠచిత్తుండై - శ్రద్ధా = శ్రద్ధచేత, మిక్కిలిఆసక్తిచేత; గరిష్ఠ = శ్రేష్ఠమైన; చిత్తుండు = మనస్సు కలవాడు; ఐ = అయ్యి; కావించుచున్న = చేస్తున్న; జరాసంధునింగనుంగొని - జరాసంధునిన్ = జరాసంధుడిని; కనుంగొని = చూసి; యిట్లనిరి - ఇట్లు = ఈ విధముగా; అనిరి = పలికిరి.

10.2-719-క.| ధరణీశ = రాజా; యతిథిపూజా - అతిథి = అతిథులకుచేయు; పూజా = పూజించుటయందు; పరుఁడవు - పరుడవు = నిష్ఠ కలవాడు; నీవనుచు - నీవు = నీవు; అనుచున్ = అంటు; దిశలఁబలుకఁగ - దిశలన్ = నలుదిక్కులందు; పలుకగన్ = చెప్పుకొనుచుండగ; విని = విని; మేమరుదెంచితిమి - మేము = మేము; అరుదెంచితిమి = వచ్చాము; మదీప్సితమఱసేయక - మత్ = మా యొక్క; ఈప్సితమున్ = కోరికను; అఱచేయక = అగౌరవపరచకుండ; యిమ్ము - ఇమ్ము = ఒసగుము; సువ్రతాచారనిధీ - సు = మంచి; వ్రతా = వ్రతమును; ఆచార = నడపుటయందు; నిధీ = స్థానమైనవాడా.

10.2-720-క.| అతిథిజనంబుల - అతిథి = అతిథిగావచ్చిన; జనంబులన్ = వారిని; భక్తిన్ = భక్తితో; సతతముఁబూజించి - సతతము = ఎల్లప్పుడు; పూజించి = పూజించి; యుచితసత్కారములున్నతి - ఉచిత = తగిన; సత్కారములు = మర్యాదలు; ఉన్నతిన్ = గౌరవముతో; నడపు = చేసెడి; సజ్జనులు = ఉత్తములు; శాశ్వతకీర్తులు - శాశ్వత = ఎన్నడు చెడని; కీర్తులున్ = యశస్సును; ధరణిఁబడయఁజాలుదురనఘా - ధరణిన్ = ప్రపంచమునందు; పడయజాలుదురు = పొందగలరు; అనఘా = పుణ్యుడా.

10.2-721-క.| పరికింపఁగ - పరికింపన్ = విచారించినచో; దేహంబస్థిరమని - దేహంబున్ = శరీరము {దేహము - దహయింతి ఇతి దేహ, నశించెడి దేహము}; అస్థిరము = శాశ్వతముగా ఉడునదికాదు {శరీరము - శర (మార్పు)చెందునది శరీరము}; అని = అని; నిజబుద్ధిఁదలఁచి - నిజ = తన; బుద్ధిన్ = బుద్ధి అందు; తలచి = ఎంచి; చిరతరకీర్తి - చిరతర = మిక్కిలి అదికమైన; కీర్తి = యశస్సు యొక్క; స్ఫురణంబ్రస్తుతికెక్కని - స్ఫురణన్ = ప్రకాశముచేత; ప్రస్తుతి = ప్రఖ్యాతి; కిన్ = కి; ఎక్కని = పొందనట్టి; పురుషుఁడు - పురుషుడు = మానవుడు; జీవన్మృతుండు = బతికియు చచ్చినవాడు; భూరివివేకా - భూరి = ఉత్కృష్ఠమైన; వివేకా = తెలివి కలవాడా.

10.2-722-క.| ధారుణిలోన - ధారుణి = ప్రపంచము; లోనన్ = అందు; వదాన్యులకీరాని - వదాన్యుల = దాతల; కిన్ = కి; ఈరాని = ఇవ్వ తగని; పదార్థమొక్కటేనింగలదే - పదార్థము = వస్తువు; ఒక్కటేనిన్ = ఒక్కటైనాసరే; కలదే = ఉన్నదా, లేదు; కోరినఁదన - కోరినన్ = అడిగినచో; తన = తన యొక్క; మేయెముకలు - మేను = దేహములోని; ఎముకలున్ =

ఎముకలను; **ధీరుండై** - ధీరుండు = ధైర్యము కలవాడు; ఐ = అయ్యి; **యిచ్చెనని** - ఇచ్చెను = ఇచ్చెను; అని = అని; దధీచిని = దధీచిమహాముని; వినమే = వినలేదా, విన్నాముకదా.

10.2-723-క.| **అడిగిన** - అడిగినన్ = కోరినచో; వృథ = వ్యర్థము; **సేయక** - చేయక = చేయకుండ; తన = తన యొక్క; **యొడలాఁకలిగొన్న** - ఒడలు = దేహమును; ఆకలిగొన్న = ఆకలేస్తున్నట్టి; **యెఱుకుకోగిరముగనేర్పడనిచ్చి** - ఎఱుకు = బోయవాని; కున్ = కి; ఓగిరముగన్ = అన్నముగా, ఆహారముగ; ఏర్పడన్ = అగునట్లుగా; ఇచ్చి = దానముచేసి; **కీర్తిఁగనెనని** - కీర్తిన్ = కీర్తిని; కనెను = పొందెను; అని = అని; పుడమిన్ = లోకమునందు; మును = పూర్వము, మునుపు; వినమె = వినమె, విన్నాము కదా; **యల** - అల = ఆ ప్రసిద్ధమైన; **కపోతముననఘా** - కపోతమున్ = పావురమును; అనఘా = పుణ్యుడా, జరాసంధుడా.

10.2-724-క.| ఆ = ఆ; **యింద్రాగ్నులు** - ఇంద్ర = ఇంద్రుడు; అగ్నులు = అగ్నిదేవుడు; **శ్యేనకవాయసరూపములఁదన్ను** - శ్యేనక = డేగ; వాయస = కాకి; రూపములన్ = వేషములతో; తన్నున్ = తనను; **వలఁతిగ** - నేర్పుగా = తెలివిగా; **వేఁడన్** - వేడగన్ = కోరగా; **ధీయుతుఁడై** - ధీ = గొప్పబుద్ధి; యుతుండు = కలవాడు; ఐ = అయ్యి; మును = పూర్వము; శిబి = శిబిచక్రవర్తి; తన = తన యొక్క; **కాయముగోసిచ్చెనన** - కాయమున్ = దేహమును; కోసి = కత్తిరించి; ఇచ్చెన్ = ఇచ్చను; అనన్ = అనగా; **జగంబుల** - జగంబులన్ = సర్వలోకములందు; వినమే = వినలేదా, విన్నాము కదా.

10.2-725-ఆ.| **ధీరమతులు** - ధీర = స్వతంత్రమైన; మతులు = బుద్ధి కలవారు; రంతిదేవ = రంతిదేవుడు; హరిశ్చంద్ర = హరిశ్చంద్రుడు; **బలులునుంఛవృత్తి** - బలులు = బలిచక్రవర్తులు; ఉంఛవృత్తిన్ = బిచ్చమెత్తుకొనిజీవనముకల; బ్రాహ్మణునిని = విప్రుని (గురించి); మున్ను = మునుపు; **సెప్ప** - చెప్ప = చెప్పగా; వినమె = వినలేదా, విన్నాము కదా; **సన్నుతచరితులు** - సన్నుత = కొనియాడదగిన; చరితులు = నడవడికలు కలవారు; **సన్ననైన** - సన్నన = చనిపోయివారు, తక్కువమంది; ఐనన్ = అయినప్పటికి; **నేఁడునున్నవారు** - నేడున్ = ఇవాళకూడ; ఉన్నవారు = ఉన్నారు.

10.2-726-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; జరాసంధుండు = జరాసంధుడు; వారల = వారి యొక్క; **రూపంబులును** - రూపంబులునున్ = స్వరూపములు; మేఘ = మేఘమువలె; గంభీర = గంభీరమైన; భాషణంబులును = పలుకుమాటలు; **గుణకిణాంకంబులును** - గుణ = వింటినారు వలన ఏర్పడిన; కిణ = ఒరయుటచే కలుగు కాయల; అంకంబులును = గుర్తులు; **మహాప్రభావంబులునుజూచి** - మహా = గొప్ప; ప్రభావంబులును = మహిమలను; చూచి = చూసి; తన = తన యొక్క; **మనంబున** - మనంబునన్ = మనసునందు; వీరలు = వీరు; **బ్రాహ్మణవేషధారులైన** - బ్రాహ్మణ = విప్రులవలె; వేష = వేషములు; ధారులు = ధరించినవారు; ఐన = అయినట్టి; **రాజేంద్రులుగానోపుదురని** - రాజ = రాజ; ఇంద్రలు = శ్రేష్ఠులు; కానోపుదురు = ఐ ఉంటారు; అని = అని; తలంచి = ఎంచి; **యిమ్మహాత్ములుగోరిన** - ఈ = ఈ; మహాత్ములు = గొప్పవారు; కోరినన్ = అడిగినట్టి; **పదార్థంబ** - పదార్థంబు = వస్తువే; కాదు = కాదు;

ప్రాణంబులేనియునిత్తునదియునుంగాక - ప్రాణంబులు = ప్రాణాలు; ఏనియున్ = అయినను; ఇత్తును = ఇచ్చెదను; అదియునున్ = అంతే; కాక = కాకుండ; తొల్లి = పూర్వకాలమునందు; బలీంద్రుండు = బలిచక్రవర్తి; విప్రవ్యాజంబుననడిగిన - విప్ర = బ్రాహ్మణుడు అను; వ్యాజంబునన్ = నెపముతో; అడిగినన్ = అడిగినట్టి; విష్ణుదేవునకునాత్మ - విష్ణుదేవున్ = విష్ణుమూర్తి; కున్ = కి; ఆత్మ = తన యొక్క; పదభ్రష్టత్వంబెఱింగియు - పద = పదవి; భ్రష్టత్వంబు = చెడిపోవుట; ఎఱింగియున్ = తెలిసినప్పటికి; విచారింపక = ఆలోచింపక, బాధపడకుండ; జగత్త్రయంబునిచ్చికీర్తిపరుండయ్యె - జగత్త్రయంబున్ = ముల్లోకములను; ఇచ్చి = ధారపోసి; కీర్తి = కీర్తికి; పరుండు = చెందినవాడు; అయ్యెన్ = అయ్యెను; క్షత్రబంధుండనువాఁడు - క్షత్రబంధుండు = క్షత్రబంధుడు {క్షత్రబంధుడు - భ్రష్టుపడిన క్షత్రియుడు}; అను = అనెడి; వాడు = వాడు; బ్రాహ్మణార్థంబు - బ్రాహ్మణ = బ్రహ్మణుని; అర్థంబున్ = కొఱకు; నిజప్రాణపరిత్యాగంబు - నిజ = తన యొక్క; ప్రాణ = ప్రాణమును; పరిత్యాగంబున్ = విడిచుట; సేసి - చేసి = చేసి; నిర్మలంబగు - నిర్మలంబు = స్వచ్ఛమైనది; అగు = ఐన; యశంబు - యశంబున్ = కీర్తిని; వడసెనదిగావుననన్నిత్యంబైన - పడసెన్ = పొందెను; అదికావునన్ = కాబట్టి; అనిత్యంబు = అశాశ్వతమైనట్టిది; ఐన = అగు; కాయంబు - కాయంబున్ = దేహమును; విచారణీయంబుగాదు - విచారణీయంబు = విచారించతగినది, ఎంచతగినది; కాదు = కాదు; కీర్తి = యశస్సును; వడయుటలెస్స - వడయుటన్ = పొందుట; లెస్స = మేలు; యని - అని = అని; తలంచి = భావించి; యుదారుండై - ఉదారుండు = ఈవియందు వెనుదీయనివాడు; ఐ = అయ్యి; కృష్ణార్జునభీములంగని - కృష్ణ = కృష్ణుడు; అర్జున = అర్జునుడు; భీములన్ = భీముడులను; కని = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-727-క.| భూరిగుణులార - భూరి = ఉత్కృష్టములైన; గుణులారా = సుగుణములు కలవారా; మీ = మీ; మది - మదిన్ = మనస్సున కల; కోరిక - కోరికన్ = కోరికను; యెఱిఁగింపుఁడేమి - ఎఱిగింపుడు = తెలియజెప్పండి; ఏమి = ఏమి; కోరిననైనన్ = కోరినప్పటికి; ధీరతనొసఁగుటయే - ధీరతన్ = ధైర్యముతో; ఒసగుటయ = ఇచ్చుటయే; కాదారయ - కాదు = కాదు; అరయన్ = విచారించగా; నా = నా యొక్క; శిరముద్రుంచి - శిరమున్ = తలను; త్రుంచి = కత్తిరించి; యైనసునిత్తున్ - ఐనను = అయినప్పటికి; ఇత్తున్ = ఇచ్చెదను;

10.2-728-| నావుడుఁగృష్ణుఁడమ్మగధనాధునకిట్లను - నావుడు = అనగా; కృష్ణుడున్ = కృష్ణుడు; ఆ = ఆ; మగధనాధున్ = జరాసంధుని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = చెప్పెను; నీ = నీ యొక్క; భావము - భావమున్ = మనస్సు; సూనృతవ్రతశుభస్థితిఁజెందుటెఱుంగవచ్చె - సూనృత = నిజమేపలుకు; వ్రత = వ్రతముచేత; శుభస్థితిన్ = మేలిమిస్థితి; ఎఱుంగవచ్చెన్ = తెలియవచ్చినది; మాకీవలెనాజిభిక్ష - మా = మా; కున్ = కు; ఈవలెన్ = ఇవ్వవలెను; ఆజి = యుద్ధము అను; బిక్షన్ = బిక్షను; యితఁడింద్రతనూభవుఁడేనుపేంద్రుఁడంబావని - ఇతడు = ఇతను; ఇంద్రతనూభవుడు = అర్జునుడు {ఇంద్రతనూభవుడు - ఇంద్రుని కొడుకు, అర్జునుడు}; ఏను = నేను; ఉపేంద్రుండన్ = కృష్ణుడను {ఉపేంద్రుడు - ఇంద్రునితమ్ముడు, విష్ణువు}; పావని = భీముడు {పావని - వాయువు కొడుకు, భీముడు}; యీతఁడిందొకనిఁబైకొని - ఈతడు = ఇతడు; ఇందు = వీరిలో; ఒకని = ఒకడిని; పైకొని = ఎదిరించి; యొక్కటి - ఎక్కటిన్ = ఒంటిగా; పోరఁగాఁదగున్ - పోరగాన్ = యుద్ధముచేయుట; తగున్ = తగును.

10.2-729-చ.| **అనవిని** - అనన్ = అనగా; విని = విని; **వాఁడు** - వాడు = అతడు; నవ్వి = పరిహాసముగానవ్వి; **యహహా** - అహహా = ఔరా; **విన** - వినన్ = వినుటకే; **వింతలుపుట్టె** - వింతలు = ఆశ్చర్యకరవిషయములు; పుట్టె = కలిగాయి; మున్ను = మునుపు; **నన్నునిమొననోర్వఁజాలక** - నన్నున్ = నన్ను; అని = యుద్ధ; మొనన్ = ముఖముగా; ఓర్వజాలక = ఓడించలేక; **భయంబునఁబాఱితి** - భయంబునన్ = భయముతో; పాఱితి = పారిపోయితివి; **పెక్కుమార్లు** - పెక్కు = అనేక; మార్లు = సార్లు; **వంచన** - వంచనన్ = మోసముతో; మధురాపురిన్ = మధురాపట్టమమును; విడిచి = వదలిపెట్టి; **సాగరమధ్యమునందు** - సాగర = సముద్రము; మధ్యమున్ = నడుమ ప్రదేశము; అందున్ = లో; **డాఁగవే** - డాగవే = దాగికొనలేదా; వనరుహనాభ = కృష్ణా; నీ = నీ యొక్క; బిరుదు = శూరత్వము; **వాఁడితనంబును** - వాడితనంబునున్ = పరాక్రమములను; **నాకు** - నా = నా; కున్ = కు; వింతయే = కొత్తవిషయమా.

10.2-730-క.| **ఇన్నేల** - ఇన్ని = ఇన్ని మాటలు; ఏలన్ = ఎందుకు; **సెప్ప** - చెప్పన్ = చెప్పుట; **మాయలఁబన్నినఁబో** - మాయలన్ = మాయువేషాలను; పన్నినన్ = వేసినను; పోన్ = పారిపోవుటకు; **విడువ** - విడువన్ = వదలిపెట్టను; గోపబాలక = కృష్ణా; బల = బలము; సంపన్నుని = కలిమి కలవానిని; **మాగధభూవరునన్నెఱుఁగవె** - మాగధ = మగధదేశపు; భూవరున్ = రాజును; నన్నున్ = నన్ను; ఎఱుగవె = ఎరుగవా, ఎరుగుదువుకదా; తొల్లి = మునుపు; నందనందన = కృష్ణా; పోరన్ = యుద్ధముచేయుట యందు.

10.2-731-ఉ.| కాన = కాబట్టి; **రణోర్వినన్నెదురఁగష్టముగాన** - రణ = యుద్ధ; ఉర్విన్ = భూమిని; నన్నున్ = నన్ను; ఎదురన్ = ఎదిరించుటకు; కష్టము = చాలాకష్టము; కానన్ = కనుక; తలంగు = తొలగుము; **గోత్రభిత్సూనుఁడు** - గోత్రభిత్సూనుడు = అర్జునుడు {గోత్రభిత్సూనుడు - పర్వతముల రెక్కలను భేదించువాని (ఇంద్రుని) సూనుడు (కొడుకు) , అర్జునుడు}; **భూరిబాహుబలదుర్దముఁడయ్యునుబిన్న** - భూరి = ఉత్కృష్టమైన; బాహుబల = భుజబలముచేత; దుర్దముడు = అణచరానివాడు; అయ్యున్ = అయినప్పటికి; పిన్న = చిన్నవాడు; **యీ** - ఈ = ఈ; **మరుత్సూనుఁడు** - మరుత్సూనుడు = భీముడు {మరత్సూనుడు - మరుత్ (వాయుదేవుని) సూనుడు (పుత్రుడు) , భీముడు}; మామక = నా యొక్క; ప్రకట = ప్రసిద్ధమైన; **దోర్బలశక్తికిఁజూడఁదుల్యుఁడౌ** - దోర్బల = భుజబలముయొక్క; శక్తి = సామర్థ్యమున్; కిన్ = కు; చూడన్ = విచారించినచో; తుల్యుడు = సాటివచ్చువాడు; ఔ = అవుతాడు; **వీనినెదుర్తునంచుఁజెయివీచె** - వీనిన్ = ఇతనిని; ఎదుర్తున్ = ఎదిరించెదను; అంచున్ = అనుచు; చెయి = చేతిని; వీచెన్ = ఊపెను; **జరాసుతుఁడుగ్రమూర్తియై** - జరాసుతుడు = జరాసంధుడు; ఉగ్ర = భయంకరమైన; మూర్తి = ఆకృతికలవాడు; ఐ = అయ్యి.

10.2-732-క.| **కరువలిసుతునకునొక** - కరువలిసుతున్ = భీముని {కరువలిసుతుడు - కరువలి (వాయువు) సుతుడు, భీముడు}; కున్ = కి; ఒక = ఒకానొక; **భీకరగదనిప్పించి** - భీకర = భయంకరమైన; గదన్ = గదాయుధమును; ఇప్పించి = ఇప్పించి; **యొక్కగదఁదనకేలన్** - ఒక్క = ఒకానొక; గదన్ = గదను; తన = తన యొక్క; కేలన్ = చేతిలో; ధరియించి = పట్టుకొని; **నలువురునుగ్రచ్చఱఁబురి** - నలువురును = నలుగురు (కృష్ణార్జున భీమ జరాసంధులు) ; క్రచ్చఱన్ =

శీఘ్రముగా; పురి = పట్టణము; వెలికేగి - వెలి = బయట; కున్ = కి; ఏగి = వెళ్ళి; యచట - అచటన్ = అక్కడ; సమతలభూమిన్ - సమతల = మిట్టపల్లాలులేని సమమైన; భూమిన్ = ప్రదేశమునందు.

10.2-733-సీ.| పర్వతద్వంద్వంబు - పర్వత = కొండల; ద్వంద్వంబున్ = జంట; పాథోధియుగళంబు - పాథోధి = సముద్రముల; యుగళంబు = జంట; మృగపతిద్వితయంబు - మృగపతి = సింహములు; ద్వితయంబున్ = రెండు; వృషభయుగము - వృషభ = ఆబోతులు; యుగమున్ = జత; పావకద్వయము - పావక = అగ్నులు; ద్వయమున్ = రెండు; దంతావళయుగళంబుదలపడు - దంతావళ = ఏనుగుల; యుగళంబున్ = రెండు; తలపడు = పోరాడు; వీఁకనుద్దండలీలఁగదిసి - వీకను = రీతిని; ఉద్దండ = అతిశయముకల; లీలన్ = విధముగా; కదిసి = చేరి; యన్యోన్య - అన్యోన్య = ఒకరినొకరు; భీకర = భయంకరమైన; గదాహతులనుగ్రంబుగ - గదా = గదల; ఆహతులను = కొట్టుటలుచేత; ఉగ్రంబుగన్ = భయంకరముగ; విస్ఫులింగములు = అగ్నిరవ్వలు; సెదరఁగెరలుచు - చెదరన్ = రాలగా; కెరలుచున్ = చెలరేగుచు; సవ్యదక్షిణ - సవ్య = కుడినుండి ఎడమకు; దక్షిణ = ఎడమనుండి కుడికి; మండల = గుండ్రముగా; భ్రమణములను = తిరుగుటలు; సింహచంక్రమణములనుగదిసి - సింహచంక్రమణములను = సింహమువలె దూకుటలు చేత; కదిసి = దగ్గరకువచ్చి.

10.2-733.1-తే.| పాయుచుబాసి - పాయుచున్ = తొలగిపోతూ; పాసి = తొలగి; డగ్గఱుచు - డగ్గఱుచున్ = దగ్గరకువస్తూ; మింటికెగసి - మింటి = ఆకాశమున; కిన్ = కు; ఎగసి = ఎగిరి; క్రుంగుచుఁగ్రుంగి - క్రుంగుచున్ = వంగిపోతూ; క్రుంగి = వంగిపోయి; వే - వేన్ = వేగముగా; యెగసి - ఎగసి = పైకి ఎగిరి; భూమి - భూమిన్ = నేల; పగులనార్చి - పగులన్ = బద్దలయ్యేలా; ఆర్చి = బొబ్బపెట్టి; ఛటచ్ఛటోద్భటమహోగ్ర - ఛటత్ = ఛట; ఛటత్ = ఛట అను; ఉద్భట = అధికమైన; మహా = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; ఘనగదా - ఘన = పెద్ద; గదా = గదతోటి; ఘట్టనధ్వని - ఘట్టన = కొట్టిన; ధ్వనిన్ = శబ్దము వలన; గగనమగల - గగనము = ఆకాశము; అగలన్ = భేదిలిలగా.

10.2-734-వ.| పోరునంత - పోరునంతన్ = పోరుచుండగా.

10.2-735-మ.| గద = గదను; సారించి = సాచిపెట్టి; జరాతనూభవుఁడు - జరాతనూభవుడు = జరాసంధుడు; హుంకార = హుంల అను శబ్దము యొక్క; ప్రఘోషంబులంజదలల్లాడఁగఁబాదఘట్టనములన్ - ప్రఘోషంబులన్ = గట్టి మోతతో; చదలు = ఆకాశము; అల్లాడన్ = చలించగా; పాద = కాలి; ఘట్టనంబులన్ = తాకిళ్ళుచేత; సర్వంసహా = భూమి; భాగముంగదలన్ - భాగమున్ = ప్రదేశములు; కదలన్ = కదిలిపోగా; వాయుజు - వాయుజున్ = భీముని; వ్రేసె - వ్రేసెన్ = కొట్టెను; వ్రేయనతఁడుగ్రక్రోధ - వ్రేయన్ = కొట్టగా; అతడున్ = అతను; ఉగ్ర = భయంకరమైన; క్రోధ = కోపము చేత; దీప్తాస్యుఁడై - దీప్త = మెరుస్తున్న; ఆస్యుడు = మోముకలవాడు; ఐ = అయ్యి; యది - అది = దానిని; తప్పించి = తొలగనేసి; విరోధిమస్తకము - విరోధి = శత్రువు; మస్తకమున్ = తలను; వ్రేయన్ = కొట్టగా; వాఁడు - వాడు = అతడు; వోఁదట్టుచున్ - పోదట్టుకొని = దానినితప్పించుకొనుచు.

10.2-736-చ.| **మడవక** - మడవకన్ = వెనుదీయక; **భీమసేనుఁడును** - భీమసేనుడును = భీముడు; **మాగధరాజుగడంగి** - మాగధరాజున్ = జరాసంధుడు; కడగి = పట్టుదలతో; బెబ్బులుల్ = పెద్దపులుల; విడివడు = యథేచ్ఛముగా మెలగు; **లీలనొండొరుల** - లీలన్ = విధముగా; ఒండురులన్ = ఒకరినొకరు; **వీఁపులు** - వీపులున్ = వీపులు; **మూఁపులునుంబ్రకోష్ఠముల్** - మూపులు = భుజములు; ప్రకోష్టముల్ = ముంజేతులు; **నడితలలూరు** - నడితలలున్ = నడినెత్తి, మాడులు; ఊరు = తొడలు; జాను = మోకాళ్ళు; జఘున = పిక్కలు; **ప్రకరంబులు** - ప్రకరంబులున్ = సమూహమును; బిట్టు = గట్టిగా; **వ్రయ్యఁగాఁబిడుగులఁబోలు** - వ్రయ్యగాన్ = బద్దలయ్యేలా; పిడుగుల = పిడుగులు; పోలు = వంటి; **పెన్గదల** - పెన్ = పెద్ద; గదలన్ = గదలతో; బెట్టుగ = గట్టిగా; **వ్రేయుచుఁబాయుచున్** - వ్రేయుచున్ = కొట్టుచు; పాయుచున్ = తప్పించుకుంటు; వెసన్ = శీఘ్రముగా.

10.2-737-లవి.| **బెడగడరు** - బెడగు = అధికముగా; అడరు = విజృంభించు; **పెన్గదలు** - పెన్ = పెద్ద; గదలు = గదసు; **పొడిపొడిగఁదాఁకఁబెనుపిడుగులవనిందొరఁగ** - పొడిపొడిగన్ = పిండిపిండి అయ్యేలా; తాకన్ = కొట్టుకోగా; పెను = పెద్ద; పిడుగులు = పిడుగులు; అవనిన్ = భూమిపా; తొరగన్ = పడగా; **నుడుగణము** - ఉడు = నక్షత్రముల; గణమున్ = సమూహము; రాలన్ = రాలగా; **మిడుఁగుఱులు** - మిడుగుఱులున్ = నిప్పురవ్వలు; **పొరిఁజదలనడర** - పొరిన్ = మాటిమాటికి; చదలన్ = ఆకాశమునందు; అడరన్ = వ్యాపించగా; **హరిదంతములు** - హరిత్ = దిక్కుల; అంతముల్ = కొనలు; **వడఁక** - వడకన్ = వణకిపోగా; **జడధుల్గలఁగబుడమిచలియింపన్** - జడధుల్ = సముద్రములు; కలగన్ = సంక్షోభించగా; పుడమిన్ = భూమి; చలియింపన్ = కంపించగ; **వెడచఱువ** - పెడన్ = మండతో, అరచేతివెనుకభాగంతో; చఱువన్ = చరచునట్లు; **మొత్తియునుదడఁబడఁగనొత్తియునునెడమగుడులాఁచి** - మొత్తియునున్ = కొట్టి; తడపడగన్ = తత్తఱపడునట్లు; ఒత్తియునున్ = తోసి; ఎడమ = ఎడమపక్క; కుడులు = కుడిపక్కలు; ఆచి = కదిసి; **తిరుగుడుపడఁగవ్రేయన్** - తిరుగుడుపడగన్ = వళ్ళుతిరిగిపోగా; వ్రేయన్ = కొట్టగా; వడవడ = వడవడమని; **వడంకుచును** - వడంకుచున్ = వణకిపోతూకూడ; **సుడివడక** - సుడిపడకన్ = చీకాకుచెందకుండ; డాసి = సమీపించి; **చలముడుగకపుడొండొరుల** - చలము = మాత్సర్యము; ఉడుగక = విడువకుండ; అపుడు = అప్పుడు; ఒండొరులన్ = ఒకరినొకరి; **వడిచెడక** - వడిన్ = తీవ్రతకు; చెడక = ఓడిపోకుండ; పోరన్ = ద్వంద్వయుద్ధముచేయగా.

10.2-738-వ.| **ఇవ్విధంబునంబోరుచుండనొండొరుల** - ఈ = ఈ; విధంబునన్ = రీతిగా; పోరుచుండన్ = యుద్ధముచేయుచుండగ; ఒండొరులన్ = పరస్పర; **గదాదండంబులుదుమురులైనం** - గదాదండంబులున్ = గదాయుధములు; తుమురులు = ముక్కలుముక్కలు; ఐనన్ = అయినప్పటికి; **బెండువడక** - బెండుపడకన్ = నీరసించిపోకుండ; సమద = మదించిన; **దిగ్వేదండశుండాదండమండిత** - దిక్ వేదండ = దిగ్గజముల; శుండా = తొండములను; దండ = బడితెకర్రలచేత; మండిత = అలంకరింపడిన; **ప్రచండంబులగు** - ప్రచండంబులు = మిక్కిలిభీకరమైనవి; అగు = ఐన; **బాహుదండంబులప్పగించి** - బాహు = చేతులు అను; దండంబులు = దండములను; అప్పగించి = చరచి; **ముష్టియుద్ధంబునకు** - ముష్టి = పిడికిపోట్ల; యుద్ధంబున్ = పోరున; కున్ = కు; డగ్గఱి = కలియబడి.

10.2-739-లగ్రా.| **కాల** - కాలన్ = కాలితో; **వెస** - వెసన్ = వడిగా; **డాచియునుగీలెడలఁద్రోచియును దాలుములుదూలఁబెడకేల** - డాచియునున్ = తన్ని; కీలు = కీళ్ళు; ఎడలన్ = వదులైపోవునట్లు; త్రోచియును = తోసి; తాలుములున్ = దవుడలు; తూలన్ = కదలిపోవునట్లు; పెడకేలన్ = మండతో, అరచేతివెనుకభాగంతో; **వడి** - వడిన్ = వడిగా, గట్టిగా; వ్రేయన్ = కొట్టగా; **ఫాలములుగక్షములుఁదాలువులు** - ఫాలములున్ = నొసళ్ళు; కక్షములున్ = చంకలు; తాలువులున్ = దౌడలు; **వక్షములు** - వక్షములున్ = రొమ్ములు; **వ్రీలసెముకల్** - వ్రీలన్ = చీలగా; ఎముకల్ = ఎముకలు; మెదడు = తలలోనికొవ్వు; **నేలఁదుమురై** - నేలన్ = నేలమీద; తుమురు = పొడిపొడి; ఐ = అయ్యి; **వే** - వేన్ = వడిగా; **రాల** - రాలన్ = రాలగా; **విపులక్షతవిలోలమగు** - విపుల = పెద్ద; క్షత = గాయములనుండి; విలోలము = స్రవించునది; అగు = ఐన; నెత్తురులు = రక్తాలు; జాలుగొని = వెల్లువలై; **యొలిఁబెనుఁగాలువలుగం** - ఓలిన్ = క్రమముగా; పెను = పెద్ద; కాలువలు = కాలువలు; కన్ = కాగా; **బేతాలమదభూతములు** - బేతాళ = బేతాళములు ఆది; మద = మదించిన; భూతములు = పిశాచములు; **ఖేలనలఁజేతులనుదాళములు** - ఖేలనలన్ = వేడుకలతో; చేతులున్ = చేతులుతో; తాళములు = తాళములు; **తట్టుచు** - తట్టుచున్ = వేయుచు; **సలీలగతినాడన్** - సలీల = విలాసములతోకూడిన; గతిన్ = విధముగా; ఆడన్ = నాట్యములాడగా.

10.2-740-ఉ.| **ప్రక్కలుఁజెక్కులున్** - ప్రక్కలున్ = పక్కలు; చెక్కులున్ = చెక్కిళ్ళు; **మెడలుఁబాణితలంబులచేఁబగుల్చుచున్** - మెడలున్ = మెడలు; పాణితలంబుల = అరచేతులు; చేన్ = తోటి; పగుల్చుచున్ = పగలగొట్టుచు; **ముక్కులునక్కులుంజెవులు** - ముక్కులు = ముక్కులు, నాసికలు; అక్కులు = వక్షస్థలములు; చెవులు = చెవులు, శ్రవణేంద్రియములు; ముష్టిహతిన్ = పిడికిటిపోట్లతో; **నలియంగ** - నలియంగన్ = నలగిపోవునట్లు; గ్రుద్దుచున్ = గుద్దుతు; **డొక్కలుఁబిక్కలున్** - డొక్కలున్ = కడుపు పక్క భాగములు; పిక్కలు = మోకాలిపిక్కలు; **ఘనకఠోరపదాహతి** - ఘన = గొప్ప; కఠోర = గట్టి; పదాహతిన్ = కాలితన్నులచేత; నొంచుచున్ = బాధించుచు; **నెఱుల్దక్కక** - నెఱుల్ = క్రమములు; తక్కకన్ = తప్పకుండ; **స్రుక్కకొండొరులఁదార్కొని** - స్రుక్కకన్ = అలసిపోకుండ; ఒండొరులన్ = ఒకరినొకరు; తార్కొని = కదిసి; పేర్కొని = పేర్లుపెట్టిపిలుచుకొంటు; **పోరిరుగ్రతన్** - పోరిరి = యుద్ధముచేసారు; ఉగ్రతన్ = భీకరత్వముతో.

10.2-741-ఉ.| **హుమ్మని** - హుమ్ = హుం; అని = అని; **మ్రోఁగుచుంబెలుచ** - మ్రోగుచున్ = అరుస్తు; పెలుచన్ = గట్టిగా; **హుంకృతులిచ్చుచుఁబాసిడాసి** - హుంకృతులు = హుంకారములు; ఇచ్చుచున్ = చేస్తు; పాసి = దూరముగా తొలగి; డాసి = దగ్గరకొచ్చి; **కోకొమ్మనుచున్నొడళ్ళగల** - కోకొమ్ము = ఇదిగోతీసుకో; అనుచున్ = అంటు; ఒడళ్ళు = దేహములు; అగలన్ = చిట్లి; **గుల్లలతిత్తులుగాఁబదంబులంగ్రుమ్ముచు** - గుల్లలతిత్తులు = గుల్లలతిత్తులువలం; కాన్ = అగునట్లు; పదంబులన్ = కాళ్ళతో; కుమ్ముచున్ = అణగమోదుచు; **ముష్టిఘట్టనల** - ముష్టి = పిడికిటి; ఘట్టనలన్ = పోటులతో; **స్రుక్కుచునూర్పులు** - స్రుక్కుచున్ = అలసటనొందుతు; ఊర్పులు = నిట్టూర్పులు; **సందండింపఁగా** - సందడింపగా = అతిశయించగా; **సొమ్మలువోవుచుందెలియుచున్మదిఁజేవయుఁలావుఁజూపుచున్** - సొమ్మలుపోవుచున్ = మూర్ఛిల్లుతు;

తెలియుచున్ = తేరుకొనుచు; మదిన్ = మనసులోగల; చేవ = శూర్త్వము; లావున్ = బలమును; చూపుతున్ = కనబరచుచు.

10.2-742-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = రీతిని; వజ్రివజ్రసన్నిభంబగునితరేతర - వజ్రి = ఇంద్రుని; వజ్ర = వజ్రాయుధము; సన్నిభంబు = పోలినవి; అగు = ఐన; ఇతరేతర = ఒకరినొకరు; ముష్టిఘట్టనంబుల - ముష్టి = పిడికిటి; ఘట్టనంబులన్ = పోట్లతో; భిన్నాంగులై - భిన్న = విరిగిన; అంగులు = దేహములు కలవారు; ఐ = అయ్యి; రక్తసిక్త - రక్త = నెత్తుటితో; సిక్త = తడసిన; శరీరంబులతోడంబుష్పితాశోకంబుల - శరీరంబుల్ = దేహముల; తోడన్ = తోటి; పుష్పిత = పూలుపూచిన; అశోకంబుల = అశోకచెట్ల; వీకను - వీకను = వలె; జేగుఱుఁగొండల - జేగుఱు = ఎర్రని; కొండల = కొండల; చందంబుననుజూపట్టి - చందంబునన్ = వలె; చూపట్టి = కనబడి; పోరుచుండఁగృష్ణుండు - పోరుచుండన్ = కొట్టుకొనుచుండగా; కృష్ణుండు = కృష్ణుడు; జరాసంధుని = జరాసంధుని యొక్క; జన్మమరణప్రకారంబులాత్మనెఱుంగుటంజేసి - జన్మ = పుట్టుక; మరణ = చావుల; ప్రకారంబులన్ = విధానములు; ఆత్మన్ = మనసులో; ఎఱుంగుటన్ = తెలిసి ఉండుట; చేసి = వలన; వాయుతనూభవునకలయికలేక - వాయుతనూభవున్ = భీముని; కున్ = కి; అలయిక = అలసటనొందుట; లేక = లేకుండా; లావునుజేవయుఁ గలుగునట్లుగాఁ దద్గాత్రంబునందుదన - లావును = బలమును; చేవయున్ = ధైర్యము; కలుగునట్లుగా = కూడునట్లుగా; తత్ = అతని; గాత్రంబున్ = దేహము; అందున్ = లో; తన = తన యొక్క; దివ్యతేజంబు - దివ్య = అప్రాకృతమైన, మానవాతీతమైన; తేజంబున్ = తేజస్సును; నిలిపి = ఉంచి; యరి - అరి = శత్రువును; నిరసనోపాయంబూహించి - నిరసన్ = అణచివేయు; ఉపాయంబున్ = కిటుకును; ఊహించి = ఆలోచించి; సమీరనందనుండు = భీముడు {సమీరనందనుడు - సమీర (వాయు) నందనుడు, భీముడు}; సూచుచుండనొక్కశాఖాగ్రంబు - చూచుచున్ = చూస్తూ; ఉండన్ = ఉండగా; ఒక్క = ఒకానొక; శాఖాగ్రమున్ = కొమ్మకొసను, సన్నటికొమ్మను; రెండుగాఁజీరివైచి - రెండుగా = రెండుభాగములుగా; చీరి = చీల్చి; వైచి = వేసి; వానినట్ల - వానిన్ = వాడిని కూడ; అట్ల = అలానే; చీరిచంపుమని - చీరి = చీల్చి; చంపుము = చంపుము; అని = అని; సంజ్ఞగాఁజూపిననతండునా - సంజ్ఞగా = సైగగా; చూపినన్ = చూపించగా; అతండున్ = అతను; ఆ = ఆ; కీలుదెలిసి - కీలు = మర్మము; తెలిసి = తెలిసికొని; యవక్రపరాక్రముండై - అవక్ర = వెలలేని; పరాక్రముండు = పరాక్రమము కలవాడు; ఐ = అయ్యి; మాగధుంబడఁద్రోచి - మాగధున్ = జరాసంధుని; పడన్ = పడిపోవునట్లు; త్రోచి = తోసి; వానిపదంబు - వాని = అతడి; పదంబున్ = కాలిని; పదంబునంద్రొక్కి - పదంబునన్ = కాలితో; త్రొక్కి = తొక్కిపట్టి; బాహుయుగళంబున - బాహు = చేతులు; యుగళంబునన్ = రెంటితోను; రెండవ = రెండో (2); పదంబుఁగదలకుండంబట్టి - పదంబున్ = కాలిని; కదలకుండన్ = కదలకుండ; పట్టి = పట్టుకొని; మస్తకపర్యంతంబుఁబెళబెళమని - మస్తక = తల; పర్యంతంబున్ = వరకు; పెళపెళమని = పెళపెళ అను; చప్పుళ్ళుప్పతిల్ల - చప్పుళ్ళు = శబ్దములు; ఉప్పతిల్లన్ = పుట్టగా; మత్తదంతావళంబుదాళవృక్షంబు - మత్త = మదించిన; దంతావళంబు = ఏనుగు; తాళవృక్షంబున్ = తాడిచెట్టును; సీరు - చీరు = చీల్చు; చందంబునఁబాద - చందంబునన్ = విధముగా; పాద = పాదములు; జాను = కాలిపిక్కలు; జంఘోరు - జంఘ = మోకాళ్ళు; ఊరు = తొడలు; కటి = పిరుదులు; మధ్యోదరాంస -

మధ్య = నడుము; ఉదర = కడుపు; అంస = భుజములు; కర్ణ = చెవులు; **నయనంబులు** - నయనంబులున్ = కళ్ళు; వేఱువేఱు = విడివిడి; **భాగంబులుగా** - భాగంబులు = భాగములు; కాన్ = అగునట్లు; **వ్రయ్యలువాపి** - వ్రయ్యలు = చీలికలు; వాపి = చేసి; **యార్చినఁబౌరజనంబులుగనుంగొని** - ఆర్చినన్ = సింహనాదముచేయగా; పౌర = పుర; జనంబులు = ప్రజలు; కనుంగొని = చూసి; **భయాకులులై** - భయ = భయముచేత; ఆకులులు = కలతచెందినవారు; ఐ = అయ్యి; హాహాకారంబులు = హాహా అను అరుపులు; **సేసిరంత** - చేసిరి = చేసారు; అంత = అంతట.

10.2-743-క.| అనిలజుని = భీముని {అనిలజుడు - అనిల (వాయు) జుడు (పుత్రుడు), భీముడు}; **దేవపతినందనుఁడును బద్మాక్షుఁడును నుదారతనాలింగనములు** - దేవపతినందనుడునున్ = అర్జునుడు {దేవపతినందనుడు - ఇంద్రునిపుత్రుడు, అర్జునుడు}; పద్మాక్షుడును = కృష్ణుడు; ఉదారతన్ = మెచ్చుకోలుగా; ఆలింగనములున్ = కౌగలించుకొనుటలు; **సేసి** - చేసి = చేసి; **పరాక్రమమునకద్భుతమంది** - పరాక్రమమున్ = పరాక్రమమునకు; అద్భుతమున్ = అబ్బురం; అంది = పడి; **మోదమునఁబొగడిరొగిన్** - మోదమునన్ = సంతోషముతో; పొగడిరి = శ్లాఘించిరి; ఒగిన్ = వరసపెట్టి.

10.2-744-క.| **వనజాక్షుఁడంతగరుణావననిధియును** - వనజాక్షుడు = కృష్ణుడు; అంతన్ = అంతట; కరుణా = దయకు; వననిధియును = సముద్రము; **భక్తలోకవత్సలుఁడునుగావున** - భక్త = భక్తుల; లోక = జనసమూహమునకు; వత్సలుడు = వాత్సల్యము కలవాడు; కావున = కాబట్టి; మాగధసుతు = జరాసంధునికొడుకు; **సహదేవునిఁబట్టముగట్టెఁదన్నవోన్నతపదవిన్** - సహదేవుని = సహదేవుడు అనువానికి; పట్టముకట్టెన్ = పట్టాభిషిక్తుని చేసెను; తత్ = ఆ; నవ = నవీనమైన; ఉన్నత = గొప్ప; పదవిన్ = పదవి అందు;

10.2-745-క.| **మగధాధినాథునకు** - మగధాధినాథున్ = జరాసంధుని; కున్ = కి; **మున్నగపడి** - మున్ను = మునుపు; అగపడి = చిక్కి; చెఱసాలలను = కారాగారములలో; **మహాదుఃఖములన్** - మహా = మిక్కుటమైన; దుఃఖములన్ = దుఃఖములందు; **నొగులుచుఁదన** - నొగులుచున్ = బాధపడుతు; తన = తన యొక్క; **పాదాంబుజ** - పాద = పాదములు అను; అంబుజ = పద్మముల; **యుగళము** - యుగళమున్ = జంటను; చింతించుచున్న = ధ్యానిస్తున్న; **యుర్వీశ్వరులన్** - ఉర్వీశ్వరులన్ = రాజులను.

10.2-746-వ.| **అయ్యవసరంబునఁగృష్ణుండుదన** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; కృష్ణుండు = కృష్ణుడు; తన = తన యొక్క; **దివ్యచిత్తంబున** - దివ్య = గొప్ప; చిత్తంబునన్ = మనసునందు; **మఱవనవధరింపక** - మఱవన్ = మరచుటను; అవధరింపక = చేపట్టకుండా; చెఱలు = చెరసాలలనుండి; **విడిపించిన** - విడిపించినన్ = విడుదలచేయించగా; వారలు = వారు; **పెద్దకాలంబు** - పెద్ద = చాలా; కాలంబున్ = కాలమునుండి; **కారాగృహంబులంబెక్కు** - కారాగృహంబులన్ = చెరసాలలలో; పెక్కు = అనేకమైన; **బాధలంబడి** - బాధలన్ = బాధలను; పడి = అనుభవించి; **కృశీభూతశరీరులగుటంజేసి** - కృశీభూత = చిక్కిపోయిన; శరీరులు = దేహములు కలవారు; అగుటన్ = అగుట; చేసి = వలన; రక్త = నెత్తురు; మాంస = కండలు; **శూన్యంబులై** - శూన్యంబులు = లేనివి; ఐ = అయ్యి;

**త్వగస్థిమాత్రావశిష్టంబులును** - త్వక్ = చర్మము; అస్థి = ఎముకలు; మాత్ర = మాత్రమే; అవశిష్టంబులు = మిగిలినవి; **ధూళిధూసరంబులునైన** - ధూళిధూసరంబులున్ = దుమ్ముకమ్ముకొనినవి; ఐన = అయిన; **దేహంబులుగలిగి** - దేహంబులున్ = శరీరములు; కలిగి = ఉండి; కేశపాశంబులు = జుట్టుముళ్ళు; మాసి = మకిలిపట్టి; **జటాబంధంబులైన** - జటాబంధంబులు = జటలుకట్టినవి; ఐన = అయిన; **శిరంబులతో** - శిరంబుల్ = తలలు; తోన్ = తోటి; మలిన = మురికిపట్టిన; **వస్త్రులై** - వస్త్రులు = బట్టలు కలవారు; ఐ = అయ్యి; చనుదెంచి = వచ్చి; **యప్పుడు** - అప్పుడు = అప్పుడు.

10.2-747-సీ.| నవపద్మలోచను = కృష్ణుని {నవపద్మలోచనుడు - నవ (లేత) పద్మముల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; **భవబంధమోచను** - భవ = జన్మజన్మల; బంధ = బంధములను; మోచనున్ = తొలగించువానిని; **భరితశుభాకారు** - భరిత = నిండు; శుభ = శుభములు; ఆకారున్ = స్వరూపమైనవానిని; **దురితదూరుఁగంగణ కేయూరుఁ గాంచనమంజీరు** - దురిత = పాపములను; దూరున్ = తొలగించువానిని; కంకణ = చేతికడియములు; కేయూరున్ = భుజకీర్తులుధరించినవానిని; కాంచన = బంగారు; మంజీరున్ = కాలి అందెలు ధరించినవానిని; **వివిధశోభితభూషు** - వివిధ = నానావిధ; శోభిత = ప్రకాశవంతమైన; భూషున్ = అలంకారములు కలవానిని; విగత = తొలగిన; **దోషుఁబన్నగాంతవాహు** - దోషున్ = పాపములు కలవానిని; పన్నగాంత = గరుత్మంతుని {పన్నగాంతుడు - పాములకు యముడు, గరుత్మంతుడు}; వాహున్ = వాహనముగా కలవానిని; **భక్తమహోత్సాహు** - భక్త = భక్తులకు; మహా = మిక్కిలి; ఉత్సాహున్ = ఉత్సాహముకలిగించువానిని; **నతచంద్రజూటునున్నతకిరీటు** - నత = నమస్కరించిన; చంద్రజూటున్ = శివుడు కలవానిని {చంద్రజూటుడు - చంద్రుడు శిఖయందు కలవాడు, శివుడు}; ఉన్నత = గొప్ప; కిరీటున్ = కిరీటము కలవానిని; **హరినీలనిభకాయు** - హరినీల = ఇంద్రనీలము; నిభ = వంటి; కాయున్ = దేహము కలవానిని; **వరపీతకౌశేయుఁగటిసూత్రధారు** - వర = శ్రేష్ఠమైన; పీత = పచ్చని; కౌశేయున్ = పట్టువస్త్రము ధరించినవానిని; కటిసూత్రధారున్ = మొలనూలు దరించినవానిని; **జగద్విహారు** - జగత్ = లోకములెల్లను; విహారున్ = విహరించువానిని.

10.2-747.1-తే.| **హారవనమాలికా** - హార = ముత్యాలపేరులు; వనమాలికా = వనమాలలచేత {వనమాల - పూలు ఆకులుతో కట్టిన దండలు}; **మహితోరువక్షు** - మహిత = ఘనతవహించిన; ఉరు = పెద్ద; వక్షున్ = వక్షస్థలము కలవానిని; **శంఖచక్రగదాపద్మశార్ఙ్గహస్తు** - శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదా = గద; పద్మ = పద్మము; శార్ఙ్గ = శార్ఙ్గము అను విల్లు; హస్తున్ = చేతులందు ధరించినవానిని; లలిత = మనోజ్ఞమైన; **శ్రీవత్సశోభితలక్షణాంగు** - శ్రీవత్స = శ్రీవత్సము అను; శోభిత = శోభకల; లక్షణ = గురుతుగల, పుట్టుమచ్చ కల; అంగున్ = దేహము కలవానిని; **సుభగచారిత్రు** - సుభగ = మనోహరమైన; చారిత్రున్ = నడవడిక కలవానిని; **దేవకీసుతునిఁగాంచి** - దేవకీసుతునిన్ = కృష్ణుని; కాంచి = చూసి.

10.2-748-చ.| **భరితముదాత్ములై** - భరిత = నిండు; ముద = సంతోషించిన; ఆత్ములు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; **విగతబంధనులై** - విగత = పోయిన; బంధనులు = నిర్బంధములు కలవారు; ఐ = అయ్యి; **నిజమస్తముల్** - నిజ = తమ; మస్తముల్ = తలలు; మురాసురరిపు = కృష్ణుని; **పాదపద్మములు** - పాద = పాదముల అను; పద్మములు = పద్మములు; **సోఁకఁగ** - సోకగన్ = తాకునట్లుగా; **జాఁగిలి** - జాగిలి = సాగిలపడి; మ్రొక్కి = నమస్కరించి; **నమ్రులై** -

నమ్రులు = నమస్కరించినవారు; ఐ = అయ్యి; **కరములుమోడ్చి** - కరములు = చేతులు; మోడ్చి = జోడించి; **యో** - ఓ = ఓ; **పరమకారుణికోత్తమ** - పరమ = ఉత్కృష్టమైన; కారుణిక = దయకలవారిలో; ఉత్తమ = ఉత్తముడా; **సజ్జనార్తిసంహరణ** - సజ్జన = సత్పురుషుల; ఆర్తిన్ = దుఃఖమును; సంహరణ = పోగొట్టువాడ; **వివేకశీలమహితాశ్రితపోషణ** - వివేక = ఉచితానుచితపరిజ్ఞానముకల; శీల = నడవడి కలవిచేత; మహిత = గొప్పవాడ; ఆశ్రిత = ఆశ్రయించినవారిని; పోషణ = ప్రోచువాడ; **పాపశోషణా** - పాప = పాపములను; శోషణా = ఆవిరిచేయువాడ.

10.2-749-ఆ.| వరద = శ్రీకృష్ణా {వరదుడు - కోరినకోరికలు ఇచ్చువాడు, విష్ణువు}; పద్మనాభ = శ్రీకృష్ణా {పద్మనాభుడు - పద్మము నాభిన కలవాడు, విష్ణువు}; హరి = శ్రీకృష్ణా {హరి - భక్తుల దుఃఖములు తొలగించువాడు, విష్ణువు}; కృష్ణ = శ్రీకృష్ణా {కృష్ణుడు - నల్లని వాడు, భక్తుల హృదయములాకర్షించువాడు, కృష్ణుడు}; గోవింద = శ్రీకృష్ణా {గోవిందుడు - గోవులకు ఒడయుడు, కృష్ణుడు}; దాసదుఃఖనాశ = శ్రీకృష్ణా {దాసదుఃఖనాశి - భక్తుల దుఃఖములను నశింపజేయువాడు, విష్ణువు}; వాసుదేవ = శ్రీకృష్ణా {వాసుదేవుడు - వసుదేవుని పుత్రుడు, కృష్ణుడు}; **యవ్యయాప్రమేయ** - అవ్యయా = శ్రీకృష్ణా {అవ్యయుడు - నాశనము లేనివాడు, విష్ణువు}; అప్రమేయ = శ్రీకృష్ణా {అప్రమేయుడు - మేరలకు కొలతలకు అతీతమైనవాడు, విష్ణువు}; **యనిశంబుఁగావింతుమిందిరేశ** - అనిశంబున్ = ఎల్లప్పుడు; కావింతుము = చేయుదుము; ఇందిరేశ = శ్రీకృష్ణా {ఇందిరేశుడు - లక్ష్మీదేవి భర్త, విష్ణువు}; **నీకు** - నీ = నీ; కున్ = కు; వందనములు = నమస్కారములు.

10.2-750-ఉ.| **ధీరవిచార** - ధీర = జ్ఞానముకల; విచార = ఆలోచనలు కలవాడ; **మమ్ము** - మమ్మున్ = మమ్ములు; భవదీయ = నీ యొక్క; **పదాశ్రయులన్** - పద = పాదములను; ఆశ్రయులన్ = ఆశ్రయించినవారిని; **జరాసుతోదారనిబంధనోగ్ర** - జరాసుత = జరాసంధునిచే; ఉదార = మిక్కుటమైన; బంధన = నిర్బంధములవలన; ఉగ్ర = భయంకరమైన; పరితాపము = సంతాపమును; నీ = నీ యొక్క; **కరుణావలోకనాసారముచేతనార్చితివి** - కరుణా = దయతోకూడిన; అవలోకనా = అనుగ్రహపూర్వకచూపుల యొక్క; సారము = బలిమి; చేతన్ = చేత; ఆర్చితివి = పోగొట్టితివి; **సజ్జనరక్షయు** - సజ్జన = సుజనులను; రక్షయున్ = కాపాడుట; **దుష్టశిక్షయున్నారయ** - దుష్ట = దుష్టులను; శిక్షయున్ = శిక్షించుట; ఆరయన్ = విచారించిచూడగా; **నీకుఁగార్యములు** - నీ = నీ; కున్ = కు; కార్యములు = చేయుపనులు; **యాదవవంశపయోధిచంద్రమా** - యాదవవంశపయోధి చంద్రమా = శ్రీకృష్ణా {యాదవవంశపయోధిచంద్రమ - యాదవవంశము అను సముద్రమున (ఉప్పొంగుట)కు చంద్రుని వంటి వాడు}.

10.2-751-సీ.| అవధరింపుము = వినుము; **మాగధాధీశ్వరుఁడు** - మాగధాధీశ్వరుడు = జరాసంధుడు; **మాకుబరమబంధుఁడుగాని** - మా = మా; కున్ = కు; పరమ = మంచి; బంధుడు = మేలుచేయువాడు; కాని = అంతే తప్పించి; **పగయకాఁడు** - పగయ = పగవాడు; కాడు = కాడు; ప్రకటిత = ప్రసిద్ధములైన; **రాజ్యవైభవ** - రాజ్య = రాజ్యాధికారపు; వైభవ = వైభవముల వలన; **మదాంధీభూత** - మద = కొవ్వెక్కుటచేత; అంధీభూత = కళ్ళుకనిపించకపోయిన; చేతస్కులము = మనస్సులు కలవారము; **మమ్ముఁజెప్పనేల** - మమ్మున్ = మా వృత్తాంతములుగురించి; చెప్పన్ = చెప్పవలసిన పని; ఏలన్ = ఏముంది; కమనీయ = మనోజ్ఞములైన; **జలతరంగముల** -

జల = నీటి; తరంగముల = అలల; కైవడి = వలె; దీప = దీపపు; శిఖవోలెఁజూడనస్థిరములైన - శిఖ = జ్వాల; పోలెన్ = వలె; చూడన్ = విచారించగా; అస్థిరములు = చంచలములు; ఐన = అయిన; గురుసంపదలు - గురు = గొప్ప; సంపదలున్ = కలుములను; నమ్మి = నమ్మి; పరసాధనక్రియాగమమేది - పర = పరలోకమునకు; సాధన = సాధకములైన; క్రియా = పనులు; ఆగమ = రాకపోవుట; ఏది = పోయి; తద్బాధకంబులగుచుఁబరగునన్యోన్య - తత్ = ఆ పరలోకప్రయోజనములకు; బాధకంబులు = పాడుచేయునవి; అగుచున్ = ఔతు; పరగు = వ్యాపించెడివైన; అన్యోన్య = పరస్పర.

10.2-751.1-తే.| వైరానుబంధములనుబ్రజలఁగారించుచును - వైర = శత్రుత్వపు; అనుబంధములను = సంబంధములతో; ప్రజలన్ = లోకులను; కారించుచున్ = యాతనుపెడుతు; దుష్టభావచిత్తులగుచునాసన్న - దుష్ట = దుర్మార్గపు; భావ = ఆలోచనలుకల; చిత్తులు = మనస్సులు కలవారు; అగుచున్ = ఔతు; ఆసన్న = దగ్గరకి వచ్చిన; మృత్యుభయంబుదక్కి - మృత్యు = చావు; భయంబున్ = భయమును; తక్కి = పోయి; మత్తులై - మత్తులు = ఒళ్ళుతెలియనివారు; ఐ = అయ్యి; తిరుగుదురు = వర్తిస్తారు; దుర్మనుజులంత - దుర్మనుజులు = చెడ్డమానవులు; అంతన్ = అంతట.

10.2-752-చ.| కడపటిచేతనైహికసుఖంబులఁగోల్పడి - కడపటిచేతన్ = చావుచేత {కడపటిచేత - ఎల్ల పనులకు చివరి పని, చావు}; ఐహిక = ఇహలోకపు; సుఖంబులన్ = సుఖములను; కోల్పడి = పోగొట్టుకొని; రిత్త = వ్యర్థపు {రిక్త (ప్ర) - రిత్త (వి)}; కోర్కి - కోర్కిన్ = కోరికల; వెంబడిఁబడి - వెంబడిబడి = వెనుకబడి; యెండమావులఁబిపాసువులై - ఎండమావులున్ = మృగతృష్ణలు {ఎడమావులు - ఎండగా ఉన్నప్పుడు కొద్ది దూరమునందు నీరు ఉన్నట్లు కనబడెడి భ్రాంతి దృశ్యము , మృగతృష్ణలు}; పిపాసువులు = దాహముపేస్తున్నవారు; ఐ = అయ్యి; సలిలాశ - సలిల = నీళ్ళమీది; ఆశన్ = ఆశతో; డాయుచుంజెడు - డాయుచున్ = సమీపించుచు; చెడు = నశించెడి; మనుజుల్ = మానవులు; భవాబ్ధిదరిఁజేరఁగలేక - భవ = పునర్జన్మలపరంపర అను; అబ్ధిన్ = సముద్రము; దరిజేరగలేక = తరించలేక, దాటలేకుండ; నశింతురట్టి - నశింతురు = నశించిపోతారు; అట్టి = అటువంటి; యా - ఆ = అటువంటి; యిడుములఁబొందఁజాలము - ఇడుములన్ = బాధలను; పొందజాలము = పొందలేము; రమేశ = శ్రీకృష్ణా {రమేశుడు - లక్ష్మీభర్త, విష్ణువు}; త్రిలోకశరణ్య = శ్రీకృష్ణా {త్రిలోకశరణ్యుడు - ముల్లోకములకు రక్షకుడు, విష్ణువు}; మాధవా = శ్రీకృష్ణా {మాధవుడు - మధు అనురాక్షసుని చంపినవాడు, విష్ణువు}.

10.2-753-ఉ.| వేదవధూశిరో - వేద = వేదములు అను; వధూ = స్త్రీ యొక్క; శిరః = తలమీది; మహితవీథులఁజాల నలంకరించు - మహిత = గొప్ప; వీథులన్ = పాపిడియందు; చాలన్ = మిక్కిలి; అలంకరించు = అలంకరించునట్టి; మీ = మీ యొక్క; పాదసరోజయుగ్మము - పాద = పాదముల అను; సరోజ = పద్మముల; యుగ్మమున్ = జంటను; శుభస్థితి - శుభ = శుభములైన; స్థితిన్ = స్థితిని; మా = మా యొక్క; హృదయంబులందు - హృదయంబుల్ = మనస్సుల; అందున్ = లో; నిత్యోదిత - నిత్య = ఎడతెగకుండ; ఉదిత = పుట్టుచున్న; భక్తిమైఁదగిలియుండునుపాయమెఱుంగఁబల్కు - భక్తిమైన్

= భక్తితో; తగిలి = లగ్నమై, ఆసక్తులమై; ఉండు = ఉండెడి; ఉపాయమున్ = ఉపాయమును; ఎఱుంగన్ = తెలియునట్లు; పల్కు = చెప్పుము; దామోదర = కృష్ణా {దామోదరుడు - దామము ఉదరమున కలవాడు , కృష్ణుడు}; భక్తదుర్భవపయోనిధితారణ - భక్త = భక్తుల యొక్క ; దుర్ = దుష్టమైన; భవ = సంసారము అను; పయోనిధిన్ = సముద్రమును; తారణ = దాటించువాడ; సృష్టికారణా - సృష్టి = సృష్టి కలుగుటకు; కారణా = కారణభూతమైనవాడ.

10.2-754-క.| అని = అని; తను = తనను; శరణము = రక్షకము; వేఁడిన - వేడిన = కోరినట్టి; జననాథుల = రాజుల; వలను = వైపు; సూచి - చూచి = చూసి; సదమలభక్తావనచరితుఁడు - సత్ = మిక్కిలి; అమల = నిర్మలమైన; భక్త = భక్తులను; ఆవన = కాపాడెడి; చరితుడు = వర్తనకలవాడు; పంకజలోచనుఁడిట్లను - పంకజలోచనుడు = కృష్ణుడు; ఇట్లు = ఈ విధముగా; అనున్ = అనెను; వారితోడ - వారి = వారల; తోడన్ = తోటి; సదయామతియై - సదయా = కృపగల; మతి = మనస్సుకలవాడు; ఐ = అయ్యి.

10.2-755-చ.| జనపతులార - జనపతులారా = రాజులూ; మీ = మీ యొక్క; పలుకు = మాటలు; సత్యము = నిజమే; రాజ్యమదాంధచిత్తులై - రాజ్య = రజాధికారపు; మద = గర్వముచేత; అంధ = కళ్ళుకనబడని; చిత్తులు = మనస్సులు కలవాడు; ఐ = అయ్యి; ఘనముగ - ఘనముగన్ = గొప్పగా; విప్రులంబ్రజలఁగాఱియఁబెట్టుటఁజేసి - విప్రులన్ = బ్రాహ్మణులను; ప్రజలన్ = జనులను; కాఱియబెట్టుటన్ = యాతనుపెట్టు; చేసి = వలన; కాదె = కాదా; వేన - వేన్ = వేనుడు; నహుష = నహుషుడు; రావణార్జునులు - రావణ = రావణుడు; అర్జునులు = కార్తవీరార్జునుడులు; నాశమునొందిరి - నాశమున్ = నాశనము; ఒందిరి = పొందారు; కాన = కాబట్టి; ధర్మపాలనమునఁగాక - ధర్మపాలనమునన్ = దర్మపరిపాలనమువలన; కాక = కాకుండ; నిల్చునె = నిలబడునా, నిలబడదు; కులంబుబలంబుఁజిరాయురున్నతుల్ - కులంబున్ = గొప్పవంశము; బలంబున్ = మిక్కిలి బలము; చిర = అధికమైన; ఆయుః = ఆయుష్షు; ఉన్నతుల్ = గౌరవములు.

10.2-756-వ.| అదిగావున = కాబట్టి; మీ = మీ యొక్క; మనంబుల - మనంబులన్ = మనస్సులందు; దేహంబనిత్యంబుగాఁదెలిసి - దేహంబ = శరీరమే; నిత్యంబు = శాశ్వతమైనది; కాన్ = ఐనట్లు; తెలిసి = తెలిసికొని. 10.2-757-ఉ.| మీరలు = మీరు; ధర్మముందగవు - ధర్మమున్ = ధర్మమును; తగవు = న్యాయము; మేరయుఁదప్పక - మేరయున్ = మర్యాదలు; తప్పక = తప్పకుండా; భూజనాళిఁబెంపారుచు - భూజన = ప్రజలను {భూజనులు - భూ (రాజ్యమునందలి) జనులు , ప్రజలు}; ఆళిన్ = సమూహమును; పెంపారుచున్ = అతిశయించుచు; సౌఖ్యసంపదలనందఁగఁబ్రోచుచు - సౌఖ్య = సుఖములు; సంపదలన్ = కలుములు; అందగన్ = చెందునట్లు; తగన్ = చక్కగా; ప్రోచుచున్ = కాపాడుతు; భూరియజ్ఞముల్ - భూరి = పెద్ద; యజ్ఞముల్ = యాగములను; గౌరవవృత్తి - గౌరవ = గౌరవవంతమైన; వృత్తిన్ = విధానములతో; మత్పరముగానొనరింపుచు - మత్ = నాకు; పరముగాన్ = చెందునట్లుగా; ఒనరింపుము = చేయుము; మామకాంఘ్రిపంకేరుహముల్ - మామక = మా యొక్క ; అంఘ్రి = పాదములు అను;

పంకేరుహముల్ = పద్మములను; **భజించుచునకిల్బిషులై** - భజించుచున్ = సేవించుచు; అకిల్బిషులు = పాపములులేనివారు; ఐ = అయ్యి; **చరియింపుఁడిమ్ములన్** - చరియింపుడు = వర్తించండి; ఇమ్ములన్ = చక్కగా.

10.2-758-వ.| **అట్లయిన** - అట్లు = అలా; అయినన్ = అయినచో; మీరలు = మీరు; **బ్రహ్మసాయుజ్య** - బ్రహ్మ = పరబ్రహ్మమునందు; సాయుజ్యము = కూడి ఉండుట, లీనమగుట; **ప్రాప్తులయ్యెదురు** - ప్రాప్తులు = పొందినవారు; అయ్యెదరు = ఔతారు; మదీయ = నా యొక్క; **పాదారవిందంబులందుఁజలింపని** - పాద = పాదములు అను ; అరవిందంబుల్ = పద్మముల; అందున్ = ఎడల; చలింపన్ = నిశ్చలమైన; **భక్తియుఁగలుగునని** - భక్తియున్ = భక్తి; కలుగును = లభించును; అని = అని; **యానతిచ్చి** - ఆనతిచ్చి = చెప్పి; **యా** - ఆ = ఆ యొక్క; **రాజవరుల** - రాజ = రాజ; వరులన్ = ఉత్తములను; **మంగళస్నానంబులు** - మంగళ = పరిశుద్ధ; స్నానంబులున్ = స్నానములు; **సేయించి** - చేయించి = చేయించి; వివిధ = నానావిధములైన; మణి = రత్నాలు; భూషణ = అలంకారములు; **మృదులాంబర** - మృదుల = మెత్తని; అంబర = వస్త్రములు; **మాల్యానులేపనంబులొసంగి** - మాల్య = పూలదండలు; అనులేపనంబులున్ = మైపూతలు; ఒసంగి = ఇచ్చి; **భోజనతాంబూలాదులంబరితృప్తులంజేసి** - భోజన = భోజనము; తాంబూల = తాంబూలములు; ఆదులన్ = మున్నగువానిచేత; పరితృప్తులన్ = సంతృప్తిచెందినవారిగా; చేసి = చేసి; **యున్నత** - ఉన్నత = ఉత్తమమైన; **రథాశ్వ** - రథ = రథములు; అశ్వ = గుర్రములు; **సామజాధిరూఢులంగావించి** - సామజ = ఏనుగులు; అధిరూఢులన్ = ఎక్కినవారిగా; కావించి = చేసి; నిజ = తమతమ; **రాజ్యంబులకుఁబూజ్యలంచేసి** - రాజ్యంబుల్ = రాజ్యముల; కున్ = కు; పూజ్యలన్ = గౌరవింపదగినవారిగా; చేసి = చేసి; **యనిచిన** - అనిచినన్ = పంపించగా.

10.2-759-క.| **నరవరులీ** - నరవరులు = రాజులు; ఈ = ఈ; **చందంబున** - చందంబునన్ = రీతిగా; **మురసంహరుచేత** - మురసంహరు = కృష్ణుని; చేతన్ = చేత; **బంధమోక్షణులై** - బంధ = చెరసాలలనుండి; మోక్షణలు = విడుదలచేయబడినవారు; ఐ = అయ్యి; సుస్థిర = బాగాస్థిరమైన; **హర్షంబులతో** - హర్షంబుల = సంతోషముల; తోన్ = తోటి; నిజ = తమతమ; **పురములకుంజనిరి** - పురముల్ = పట్టణముల; కున్ = కు; చనిరి = వెళ్ళిపోయిరి; **శుభవిభూతి** - శుభ = మేలైన; విభూతిన్ = వైభవములు; తలిర్పన్ = అంకురించగా.

10.2-760-క.| **హరిమంగళగుణకీర్తన** - హరి = కృష్ణుని; మంగళ = శుభకరములైన; గుణ = సుగుణములను; కీర్తనన్ = స్తుతించుటను; **నిరతముఁగావించుచును** - నిరతమున్ = ఎల్లప్పుడు; కావించుచున్ = చేస్తూ; **వినిర్మలమతులై** - వినిర్మల = మిక్కిలి నిర్మలములైన; మతులు = బుద్ధికలవారు; ఐ = అయ్యి; **గురుబంధుపుత్త్రజాయా** - గురు = పెద్దలను; బంధు = బంధువులను; పుత్ర = కొడుకులను; జాయా = పెండ్లాలు; **పరిజనమలరంగఁగృష్ణుఁ బద్మదళాక్షున్** - పరిజనము = సేవకులు; అలరంగన్ = సంతోషించునట్లు; కృష్ణున్ = కృష్ణుని; పద్మదళాక్షున్ = కృష్ణుని {పద్మదళాక్షుడు - పద్మమురేకుల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}.

10.2-761-వ.| **బహుప్రకారంబులంబొగడుచుఁదమతమ** - బహు = పెక్కు; ప్రకారంబులన్ = విధములుగా; పొగడుచున్ = శ్లాఘించుచు; తమతమ = వారివారి; **దేశంబులకుంజని** - దేశంబుల్ = రాజ్యముల; కున్ = కు; చని = వెళ్ళి.

10.2-762-క.| **నళినదళలోచనుఁడుదముఁదెలిపిన** - నళినదళలోచనుడు = కృష్ణుడు; తమున్ = వారికి; తెలిపిన = చెప్పినట్టి; **సద్ధర్మపద్ధతినిఁదగవరులై** - సద్ధర్మ = మేలైన ధర్మబద్ధమైన; పద్ధతినిన్ = పద్ధతులలో; తగవరులు = న్యాయమునవలంభించినవారు; ఐ = అయ్యి; **యిలఁబరిపాలించుచు** - ఇలన్ = రాజ్యములను; పరిపాలించుచున్ = ఏలుతు; **సుఖములనుండిరి** - సుఖములన్ = సౌఖ్యములతో; ఉండిరి = ఉన్నారు; **మహితనిజవిభుత్వము లలరన్** - మహిత = గొప్ప; నిజ = తమతమ; విభుత్వములు = విభులుగానుండుటలు; అలరన్ = ప్రకాశింపగా.

10.2-763-వ.| ఇట్లు = ఈ విధముగా ; కృష్ణుండు = కృష్ణుడు; **జరాసంధవధంబును** - జరాసంధ = జరాసంధుని; వధంబును = చంపుట; **రాజలోకంబునకు** - రాజ = రాజులు; లోకంబున్ = ఎల్లర; కున్ = కు; **బంధమోక్షణంబునుగావించి** - బంధ = చెరలనుండి; మోక్షణంబు = విడుదలచేయబడుట; కావించి = చేసి; వాయునందన = భీముడు; **వాసవనందనులుందానును** - వాసవనందనులున్ = అర్జునుడులు {వాసవనందనుడు - ఇంద్రునికొడుకు, అర్జునుడు}; తానునున్ = అతను; **జరాసంధతనయుండగు** - జరాసంద = జరాసంధుని; తనయుండు = కొడుకు; అగు = ఐన; సహదేవుండు = సహదేవుడు; **సేయు** - చేయు = చేసెడి; **వివిధంబులగు** - వివిధంబులు = నానావిధములు; అగు = ఐన; **పూజలుగైకొని** - పూజలున్ = మర్యాదలు; కైకొని = స్వీకరించి; **యతనినుండ** - అతనిన్ = అతనిని; ఉండన్ = ఆగమని; నియమించి = అనుజ్ఞ ఇయ్యి; **యచ్చోటుగదలి** - ఆ = ఆ యొక్క ; చోటున్ = ప్రదేశమునుండి; కదిలి = బయలుదేరి; **కతిపయ** - కతిపయి = కొన్ని; **ప్రయాణంబులనింద్రప్రస్థపురంబునకుంజనుదెంచి** - ప్రయాణంబులన్ = ప్రయాణములచేత; ఇంద్రప్రస్థపురంబున్ = ఇంద్రప్రస్థము అను పట్టణమున; కున్ = కు; చనుదెంచి = వచ్చి; **తద్ద్వారప్రదేశంబున** - తత్ = దాని; ద్వార = ప్రవేశద్వారపు; ప్రదేశంబున = ప్రాంతమునుండి; విజయ = గెలుపుసూచకములైన; **శంఖంబులు** - శంఖంబులున్ = శంఖములను; **పూరించినఁబ్రతిపక్ష** - పూరించినన్ = ఊదగా; ప్రతి = శత్రువుల; పక్ష = పక్షపువారికి; భయదంబును = భయమును కలిగించునవి; బాంధవ = హితులకు; **ప్రమోదంబుననగునమ్మహాఘోషంబు** - ప్రమోదంబును = సంతోషమునుకలిగించునవి; అగు = ఐన; ఆ = ఆ; మహా = గొప్ప; ఘోషంబున్ = గట్టిధ్వనిని; విని = విని; **పౌరజనంబులు** - పౌర = పురమునందలి; జనంబులు = ప్రజలు; జరాతనయు = జరాసంధుని; **మరణంబునిశ్చయించి** - మరణంబున్ = చావును; నిశ్చయించి = నిజమని ఎంచి; సంతసిల్లిరి = సంతోషించిరి; వారిజాక్షుండును = కృష్ణుడు; భీమసేన = భీముడు; **పార్థులతోఁబురంబు** - పార్థుల = అర్జునుడులు; తోన్ = తోటి; పురంబున్ = పట్టణము; ప్రవేశించి = లోనికి వెళ్ళి; **ధర్మనందనునకు** - ధర్మనందనున్ = ధర్మరాజున; కున్ = కు; **వందనంబాచరించి** - వందనంబు = నమస్కారము; ఆచరించి = చేసి; తమ = వారు; పోయిన = వెళ్ళిన; **తెఱంగునునచ్చట** - తెఱంగును = విధమును; అచ్చటన్ = అక్కడ; జరాసంధుని = జరాసంధుని; వధియించిన = చంపిన; ప్రకారంబును = విధమును; **సవిస్తరంబుగానెఱింగించిననతండు** - సవిస్తరంబుగా = వివరముగా; ఎఱింగించినన్ = తెలుపగా; అతండున్ = అతను;

**విస్మయవికచలోచనంబులనానందబాష్పంబులు గురియ నమ్మాధవు** - విస్మయ = ఆశ్చర్యముచేత; వికచ = విప్పారిన; లోచనంబులన్ = కన్నులనుండి; ఆనంద = ఆనందము వలని; బాష్పంబులున్ = కన్నీళ్ళు; కురియన్ = వర్షించగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; మాధవున్ = కృష్ణుని; **మాహాత్మ్యంబునకుఁదమ** - మహాత్మ్యంబున్ = మహిమ; కున్ = కు; తమ = వారి, పాండవుల; **యందలి** - అందలి = ఎడలి; భక్తి = భక్తి; స్నేహ = చెలిమి; **దయాది** - దయ = కృప; ఆది = మున్నగు; **గుణంబులకుంబరితోషంబు నొందుచుఁగృష్ణునింజూచి** - గుణంబుల్ = గుణముల; కున్ = కు; పరితోషంబున్ = సంతోషమును; ఒందుచున్ = పొందుతు; కృష్ణునిన్ = కృష్ణుడిని; చూచి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-764-సీ.| **కమలాక్ష** - కమలాక్ష = కృష్ణా; **సర్వలోకములకు** - సర్వ = ఎల్ల; లోకముల = లోకముల; కున్ = కు; **గురుఁడవై** - గురుడవు = తండ్రవి; ఐ = అయ్యి; తేజరిల్లెడు = ప్రకాశించెడి; **భవదీయమూర్తి** - భవదీయ = నీ యొక్క; మూర్తిన్ = స్వరూపము యొక్క; **యంశాంశసంభవులగు** - అంశ = కళలోని భాగమునందలి; అంశ = భాగము (బాగాచిన్న అంశ)తో; సంభవులు = పుట్టినవారు; అగు = ఐన; లోకపాలురు = దిక్పాలకులు {అష్టదిక్పాలకులు - 1 ఇంద్రుడు - తూర్పు దిక్కునకు 2 అగ్ని - ఆగ్నేయ మూలకు 3 యముడు - దక్షిణ దిక్కునకు 4 నిరృతి - నైఋతి మూలకు 5 వరుణుడు - పడమటి దిక్కునకు 6 వాయువు -వాయవ్య మూలకు 7 కుబేరుడు - ఉత్తర దిక్కునకు 8 ఈశానుడు - ఈశాన్య మూలకు పరిపాలకులు}; నీ = నీ యొక్క; **యాజ్ఞఁదలమోచి** - ఆజ్ఞన్ = ఉత్తరువలను; తలమోచి = శిరసావహించి; **నిఖిలభువన** - నిఖిల = ఎల్ల; భువన = లోకములను; **పరిపాలనిపుణులై** - పరిపాలనిపుణులు = ఏలజాలినవారు; ఐ = అయ్యి; **భాసిల్లుచున్నవారట్టి** - భాసిల్లుచున్నవారు = ప్రకాశించుచున్నారు; అట్టి = అటువంటి; **నీకొక** - నీ = నీ; కున్ = కు; ఒక = ఒక; **నృపునాజ్ఞ** - నృపున్ = రాజు యొక్క; ఆజ్ఞన్ = ఉత్తరువులను; **సేయుటరయ** - చేయుట = అనుసరించుట; అరయన్ = విచారించిచూడగా; **నీమాయగాకది** - నీ = నీ యొక్క; మాయ = మాయ; కాక = అంతేతప్పించి; అది = అట్టిది; నిక్కమే = నిజమా, కానేరదు; **యేకమై** - ఏకమై = ఉన్నది ఒక్కటే; ఐ = అయ్యి; **యద్వితీయమై** - అద్వితీయము = తనుకానిది మరొకటిలేనిది; ఐ = అయ్యి; **యవ్యయంబునైన** - అవ్యయంబు = నశింపనిది; ఐన = అగు.

10.2-764.1-తే.| నీ = నీ యొక్క; **తేజమునకొక** - తేజమున్ = తేజస్సున; కున్ = కు; ఒక = కొద్దిగానైనా; **హానిగలదె** - హాని = నష్టమన్నది; కలదె = ఉన్నదా, లేనేలేదు; **చిన్మయాకార** - చిన్మయకారా = జ్ఞానస్వరూపమైన ఆకృతికలవాడ; నీ = నీ యొక్క; **పాదసేవకులకునాత్మపరభేదబుద్ధి** - పాద = పాదములందు; సేవకుల్ = భక్తుల; కున్ = కు; ఆత్మ = తాను; పర = ఇతరులు అను; భేద = భేదముకల; బుద్ధి = మనస్సు; **యెందైనఁగలదె** - ఎందైనన్ = ఎక్కడైనను; కలదె = ఉన్నదా, లేదు; పుండరీకాక్ష = కృష్ణా; గోవింద = కృష్ణా; భువనరక్ష = లోకరక్షకుడా.

10.2-765-వ.| అని = అని; **గోవిందునింబొగడి** - గోవిందునిన్ = కృష్ణుని; పొగడి = స్తుతించి; **యద్దేవుననుమతంబునంగుంతీసుతాగ్రజుండు** - ఆ = ఆ; దేవున్ = కృష్ణదేవుని; అనుమతంబునన్ = అంగీకారములతో; కుంతీసుతాగ్రజుండు = ధర్మరాజు {కుంతీసుతాగ్రజుడు - కుంతీదేవి కొడుకులలో పెద్దవాడు, ధర్మరాజు}; **పరతత్త్వవిజ్ఞానులైన** -

పరతత్త్వవిజ్ఞానులు = ఆధ్యాత్మికజ్ఞానముకలవారు; ఐన = అగు; **ధరిణీసురులను** - ధరణీసురులను = విప్రులను; **ఋత్విజులంగా** - ఋత్విజులన్ = యాగముచేయించెడివారు; కాన్ = అగునట్లు; వరియించి = ఎన్నుకొని.

10.2-766-సీ.| సాత్యవతేయ = వ్యాసుడు {సాత్యవతేయుడు - సత్యవతి యొక్క కొడుకు, వ్యాసుడు}; కశ్యప = కశ్యపుడు; **భరద్వాజోపహూతి** - భరద్వాజ = భరద్వాజుడు; ఉపహూతి = ఉపహూతి; విశ్వామిత్ర = విశ్వామిత్రుడు; వీతిహోత్ర = వీతిహోత్రుడు; మైత్రేయ = మైత్రేయుడు; పైల = పైలుడు; సుమంతు = సుమంతుడు; మధుచ్ఛంద = మధుచ్ఛందుడు; గౌతమ = గౌతముడు; సుమతి = సుమతి; భార్గవ = భార్గవుడు; వసిష్ఠ = వసిష్ఠుడు; **వామదేవాకృతవ్రణ** - వామదేవ = వామదేవుడు; అకృతవ్రణ = అకృతవ్రణుడు; కణ్వ = కణ్వుడు; జైమిని = జైమిని; ధౌమ్య = ధౌమ్యుడు; **పరాశరాథర్వ** - పరాశర = పరాశరుడు; అథర్వ = అథర్వుడు; కవషు = కవషుడు; లసిత = లసితుడు; **వైశంపాయనాసురి** - వైశంపాయన = వైశంపాయనుడు; ఆసురి = ఆసురి; భార్గవ = దుర్వాసుడు; క్రతు = క్రతువు; వీరసేన = వీరసేనుడు; గర్గ = గర్గుడు; త్రికవ్య = త్రికవ్యుడు.

10.2-766.1-ఆ.| ముఖ్యులైన = మొదలైన; **పరమమునులనుగృపుని** - పరమ = ఉత్తములైన; మునులనున్ = ఋషులను {ముని - జ్ఞానముచేత మౌనము వహించినవాడు}; కృపుని = కృపాచార్యుడు; గాంగేయ = భీష్ముడు {గాంగేయుడు - గంగయొక్క కుమారుడు, భీష్ముడు}; **కుంభజాంబికేయ** - కుంభజ = ద్రోణుడు {కుంభజుడు - కుంభమున జన్మించిన వాడు, ద్రోణుడు}; అంబికేయ = ధృతరాష్ట్రుడు {అంబికేయుడు - అంబికయొక్క పుత్రుడు, ధృతరాష్ట్రుడు}; విదుర = విదురుడు; కురుకుమార = దుర్యోధనుడు; బంధు = బంధువులు; కులవృద్ధ = కులపెద్దలు; ధారుణీసుర = బ్రాహ్మణులు; నరేంద్ర = రాజోత్తమ; వైశ్య = వైశ్యులు; **శూద్రవరుల** - శూద్ర = శూద్రులులోని; వరులన్ = శ్రేష్ఠులను.

10.2-767-క.| **రప్పింప** - రప్పింపన్ = పిలిపించగా; **వారు** - వారున్ = వారు; **హర్షములుప్పతిలఁగనేఁగుదెంచి** - హర్షములు = సంతోషము; ఉప్పతిలగన్ = పుట్టగా; ఏగుదెంచి = వచ్చి; **యుచితక్రియలందప్పక** - ఉచిత = తగినట్టి; క్రియలన్ = విధములుగా; తప్పక = వదలకుండా; **కనుఁగొనుచుండఁగనప్పుడు** - కనుగొనుచుండగన్ = చూస్తుండగా; అప్పుడు = అప్పుడు; విధ్యుక్త = శాస్త్రములలో చెప్పబడిన; **నియతులై** - నియతులు = నిష్ఠకలవారు; ఐ = అయ్యి; భూమిసురుల్ = బ్రహ్మణులు.

10.2-768-ఆ.| **కడఁగి** - కడగి = ప్రారంభించి; **సవనభూమిఁగనకలాంగలములనర్థి** - సవన = యజ్ఞ; భూమిన్ = భూమిని; కనక = బంగారు; లాంగలములన్ = నాగళ్ళతో; అర్థిన్ = అక్కరతో; దున్ని = దున్ని; **పాండవాగ్రజునకునచట** - పాండవాగ్రజున్ = ధర్మరాజున {పాండవాగ్రజుడు - పంచపాండవులలోను పెద్దవాడు, ధర్మరాజు}; కున్ = కు; అచటన్ = అక్కడ; **దీక్షచేసి** - దీక్ష = దీక్షతీసుకొన్నవానిగా; చేసి = చేసి; **యంచితస్వర్ణ** - అంచిత = చక్కటి; స్వర్ణ = బంగారముతో; **మయోపకరణములనలోపముగను** - మయ = చేసిన; ఉపకరణములన్ = సాధనములతో; అలోపముగన్ = లోపములేకుండ;

10.2-769-వ.| ఇట్లు = ఈ విధముగ; **నియమంబున** - నియమంబునన్ = నియముల ప్రకారము; సముచిత = తగిన; **క్రియాకలాపంబులు** - క్రియా = పనుల; కలాపంబులు = సముదాయములు; **నడపుచుండిరప్పుడు** - నడపుచున్ = చేస్తు; ఉండిరి = ఉన్నారు; అప్పుడు = ఆ సమయమునందు;

10.2-770-క.| **సకలావనీశులిచ్చిన** - సకల = ఎల్ల; అవనీశులు = రాజులు; ఇచ్చిన = ఇచ్చెడి; **యకలంక** - అకలంక = కలంకములేని; **సువర్ణరత్న** - సువర్ణ = బంగారము; రత్న = మణులు; హయ = గుర్రములు; ధన = ధనము; వస్త్ర = బట్టలు; **ప్రకరంబులు** - ప్రకరంబులున్ = సమూహములు; మొదలగు = మున్నగు; **కానుకలందుకొనన్** - కానుకలున్ = బహుమతులను; అందుకొనన్ = పుచ్చుకొనుటకు; సుయోధనుని = దుర్యోధనుని; నియమించెన్ = ఏర్పరచెను.

10.2-771-సీ.| **అర్థిజాతముగోరినట్టి** - అర్థి = యాచకుల; జాతము = సమూహము; కోరినట్టి = అడిగిన; **వస్తువులెల్లఁదగఁబంచియిడఁగఁ** - వస్తువులు = పదార్థములను; ఎల్లన్ = అన్నిటిని; తగన్ = తగినట్లు; పంచియిడగన్ = పంచిపెట్టుటకు; **రాధాతనూజు** - రాదాతనూజున్ = కర్ణుని; **సరసాన్న** - సరస = రుచికల; అన్న = భోజన పదార్థములు; **పానాది** - పానా = తాగునట్టి పదార్థములు; ఆది = మున్నగు; **సకలపదార్థముల్** - సకల = సమస్తమైన; పదార్థముల్ = పదార్థములను; పాకముల్ = వంటలు; **సేయింపఁబవనతనయుఁబంకజోదరు నొద్దఁబాయక** - చేయింపన్ = చేయించుటకు; పవనతనయున్ = భీముని; పంకజోదరున్ = కృష్ణుని; ఒద్దన్ = దగ్గర; పాయక = ఎడబాయకుండ; **పరిచర్యదవిలి** - పరిచర్య = ఉపచారములు; తవిలి = ఆసక్తికలిగి; **కావింప** - కావింపన్ = చేయుటకు; **వాసవతనూజు** - వాసవతనూజున్ = అర్జునుని; సవన = యజ్ఞము; **నిమిత్తంబు** - నిమిత్తంబున్ = కోసము అవసరమయ్యెడి; **సంచితద్రవ్యంబు** - సంచిత = కూడబెట్టిన; ద్రవ్యంబున్ = వస్తువులు; **పెంపుతో** - పెంపు = అధిక్యము; తోన్ = తోటి; **వేగఁదెప్పింప** - వేగన్ = వేగముగా; తెప్పింపన్ = తెప్పించుటకు; **నకులు** - నకులున్ = నకులుడిని.

10.2-771.1-తే.| **దేవగురు** - దేవ = దేవతలు; గురు = పూజ్యులు; **వృద్ధధాత్రీసురావలులనునరసి** - వృద్ధ = పెద్దలు; ధాత్రీసుర = బ్రాహ్మణులు; ఆవలులను = సమూహమును; అరసి = విచారించిచూసుకొని; **పూజింప** - పూజింపన్ = మర్యాదలుచేయుటకు; **సహదేవునఖిలజనులఁబొలుచు** - సహదేవున్ = సహదేవుని; అఖిల = ఎల్ల; జనులన్ = వారిని; పొలుచు = ఒప్పునట్టి; **మృష్టాన్నతతులఁదృప్తులనుజేయ** - మృష్టాన్న = మంచిభోజనముల; తతులన్ = సమూహములచే; తృప్తులను = సంతృప్తిచెందినవారిగా; చేయన్ = చేయుటకు; ద్రౌపదిని = ద్రౌపదిని; నియమించెను = ఏర్పరచెను; **ధర్మసుతుఁడు** - ధర్మసుతుడు = ధర్మరాజు.

10.2-772-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ యొక్క; అవసరంబునన్ = సమయమునందు.

10.2-773-చ.| హరి = ఇంద్రుడు {హరి - భక్తుల హృదయములు ఆకర్షించువాడు, ఇంద్రుడు, తూర్పు దిక్పతి}; శిఖి = అగ్ని {శిఖి - శిఖ (మంటలు) కలవాడు, అగ్ని, ఆగ్నేయ దిక్పతి}; దండపాణి = యముడు {దండపాణి - దండించుట చేపట్టినవాడు, యముడు,

దక్షిణ దిక్పతి}; నికషాత్మజ = నైరృతి {నికషాత్మజుడు - నికష అను రాక్షసికి పుట్టినవాడు, నైరృతి, నైరృత దిక్పతి}; పాశి = వరుణుడు {పాశి - పాశములు ఆయుధముగా కలవాడు, వరుణుడు, పడమటి దిక్పతి}; సమీర = వాయువు {సమీరుడు - లెస్సగా చరించువాడు, వాయువు, వాయవ్య దిక్పతి}; గుహ్యకేశ్వర = కుబేరుడు {గుహ్యకేశ్వరుడు - గుహ్యకులు ప్రభువు, కుబేరుడు, ఉత్తర దిక్పతి}; శశిమౌళి = ఈశానుడు {శశిమౌళి - చంద్రుడు సిగలో కలవాడు, ఈశానుడు, ఈశాన్య దిక్పతి}; పంకరుహసంభవ = బ్రహ్మదేవుడు {పంకరుహసంభవ - పద్మజుడు, బ్రహ్మ}; చారణ = చారణులు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; కిన్నర = కిన్నరలు; **గరుడోరగామరగణంబులు** - గరుడ = గరుడులు, ఖేచరులు; ఉరగ = సర్పములు; అమర = దేవతలు; గణంబులున్ = సమూహములు; వచ్చి = వచ్చి; **మఖంబుఁజూచి** - మఖంబున్ = యజ్ఞమును; చూచి = చూసి; **యచ్చెరువడి** - అచ్చెరుపడి = ఆశ్చర్యపోయి; తొల్లి = ఇంతకు మునుపు; **యెవ్వరునుజేయుమఖంబులునింత** - ఎవ్వరును = ఎవరుకూడ; చేయు = చెసినట్టి; మఖంబులున్ = యజ్ఞములు; ఇంత = ఇంత ఎక్కువగా; **యొప్పునే** - ఒప్పునే = చక్కగా ఉన్నయా, లేవు.

10.2-774-క.| అదిగాక = అంతేకాకుండ; **యిందిరావిభు** - ఇందిరావిభున్ = కృష్ణుని యొక్క {ఇందిరావిభుడు - లక్ష్మీదేవిభర్త, విష్ణువు}; **పదములు** - పదములున్ = పాదములను; సేవించునట్టి = కొలుచునట్టి; **భాగ్యముగలుగం దుదిఁబడయరాని** - భాగ్యమున్ = అదృష్టము; కలుగన్ = కలుగగా; తుదిన్ = చివరకి; పడయరాని = పొందలేని; బహు = పెక్కు; **సంపదలెవ్వియుఁగలవె** - సంపదలు = సంపదలు; ఎవ్వియున్ = ఏవైనా; కలవె = ఉన్నాయా, లేవు; **యనుచుఁబ్రస్తుతిసేయన్** - అనుచున్ = అంటు; ప్రస్తుతి = కీర్తించుట; చేయన్ = చేయగా.

10.2-775-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

10.2-776-చ.| **అమరసమానులై** - అమర = దేవతుతో; సమానులు = సమానమైనవారు; ఐ = అయ్యి; తనరు = ఒప్పునట్టి; **యాజకవర్గములోలి** - యాజక = యజ్ఞము చేయించువారి; వర్గములు = సమూహములు; ఓలిన్ = క్రమముగా; **రాజసూయమఖవిధాన** - రాజసూయ = రాజసూయము అను ; మఖ = యజ్ఞము యొక్క; విధాన = విధానములందలి; **మంత్రములనగ్నిముఖంబుగఁజేసి** - మంత్రములన్ = మంత్రములతో; అగ్నిముఖంబునన్ = అగ్నికిఆహుతిచ్చుటముఖ్యముగ; చేసి = చేసి; **ధర్మజుంగ్రమమున** - ధర్మజున్ = ధర్మరాజుచేత; క్రమమునన్ = క్రమముగా; **వేలిపింపఁగ్రతురాజసమాప్తి** - వేలిపింపన్ = హోమముచేయించగా; క్రతు = యజ్ఞ; రాజ = శ్రేష్ఠము; సమాప్తి = ముగియునట్టి; దినంబునన్ = రోజున; **నృపోత్తముఁడుగడంగి** - నృపోత్తముడు = ధర్మరాజు; కడగి = పూని; యాజక = ఋత్విక్కుల; **సదస్యగురుద్విజకోటిఁబెంపునన్** - సదస్య = సభికుల; గురు = పూజ్యుల; ద్విజ = బ్రాహ్మణుల; కోటిన్ = సమూహమును; పెంపునన్ = గౌరవముతో.

10.2-777-వ.| **పూజించునప్పుడందగ్రపూజార్హులెవ్వరని** - పూజించున్ = గౌరవించు; అప్పుడు = సమయమునందు; అందున్ = వారందరిలోను; అగ్ర = మొట్టమొదటిగా, ఉన్నతునిగా; పూజన్ = సన్మానించుటకు; అర్హులు = తగినవారు;

ఎవ్వరు = ఎవరు; అని = అని; యడిగిన - అడిగినన్ = అడుగగా; సదస్యులుదమకుఁదోఁచిన - సదస్యులు = సభికులు; తమ = వారల; కున్ = కు; తోచిన = తట్టిన; విధంబులంబలుక - విధంబులన్ = విధములుగా; పలుకన్ = చెప్పుతుండగా; వారి = వారల; భాషణంబులు = మాటలను; వారించి = అడ్డుకొని; వివేకశీలుండునుజతురవచనకోవిదుండునునగు - వివేకశీలుండును = యుక్తాయుక్తవిచక్షణుడు; చతుర = నేర్పుగా; వచన = మాట్లాడుట; కోవిదుండును = బాగాతెలిసినవాడు; అగు = ఐన; సహదేవుండు = సహదేవుడు; భగవంతుండును = షడ్గుణైశ్వర్య సంపన్నుడు; యదుకులసంభవుండునునైన - యదు = యదువు యొక్క; కుల = వంశమున; సంభవుండును = పుట్టినవాడు; ఐన = అయిన; శ్రీకృష్ణునింజూపియిమ్మహాత్ముని - శ్రీకృష్ణునిన్ = శ్రీకృష్ణుడిని; చూపి = చూపించి; ఈ = ఈ దివ్యమైన; మహాత్ముని = మహాత్ముడిని; సంతుష్టుంజేసిన - సంతుష్టున్ = తృప్తిపడినవానిగా; చేసినన్ = చేసినచో; భువనంబులన్నియుంబరితుష్టింబొందునని - భువనంబులు = లోకములు; అన్నియున్ = ఎల్ల; పరితుష్టిన్ = తృప్తిని; పొందును = పొందుతాయి; అని = అని; చెప్పి = చెప్పి; ధర్మజుంజూచి - ధర్మజున్ = ధర్మరాజును; చూచి = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-778-ఉ.| కాలము = ప్రవాహరూపమైనకాలము ఎల్ల; దేశమున్ = ఎల్లదేశములు; గ్రతువుఁగర్మముఁగర్తయు - క్రతువు = ఎల్ల యజ్ఞములు ; కర్మము = చేయుట, క్రియలు; కర్త = చేయువాడు; భోక్తయున్ - భోక్త = యజ్ఞఫలము అనుభవించువాడు; జగజ్జాలము - జగత్ = ఎల్లలోకముల; జాలమున్ = సమూహము; దైవమున్గురువు - దైవమున్ = యజ్ఞమునకు దేవుడు; గురువు = యజ్ఞము చేయించువాడు; సాంఖ్యముమంత్రమునగ్ని - సాంఖ్యము = సాంఖ్యయోగము; మంత్రమున్ = యజ్ఞ మంత్రములు; అగ్ని = అగ్నిహోత్రుడు; యాహుతుల్ - ఆహుతులు = ఆహుతిచేయబడిన వపాజ్యాదులు; వేళలు - వేళలున్ = యజ్ఞసమయములు; విప్రులున్ = బ్రాహ్మణులు; జననవృద్ధిలయంబుల - జనన = పుట్టుక; వృద్ధి = పెంపు; లయంబులున్ = నాశములు; హేతుభూతముల్ - హేతుభూతములు = కారణభూతములు; లీలలఁదానయై - లీలలన్ = విలాసములతో; తాన = తనే; ఐ = అయ్యి; తగ - తగన్ = మిక్కిలి; వెలింగెడు = ప్రకాశించెడి; నెక్కటితేజమీశుఁడున్ - ఎక్కటి = ఒక్కటి ఐన ; తేజమున్ = తేజస్సు; ఈశుడున్ = సర్వనియామకుడును.

10.2-779-చ.| ఇతఁడె - ఇతడె = ఇతనే; యితండుగన్నులొకయించుక - ఇతండు = ఇతను, ఈ కృష్ణుడు; కన్నులున్ = కళ్ళను; ఒకయించుక = కొద్దిపాటి; మోడ్చిననీ - మోడ్చినన్ = మూసినను; ఈ = ఈ; చరాచర - చర = చరించగల; అచర = చరింపలేని ప్రాణులు; స్థితభువనంబులన్నియు - స్థిత = కల; భువనంబులు = లోకములు; అన్నియున్ = ఎల్ల; నశించునితండవి - నశించున్ = నశించును; ఇతండు = ఇతను; అవి = వాటిని; విచ్చిచూచినన్ - విచ్చి = విప్పి; చూచినన్ = చూస్తే; వితతముల్లై - వితతములు = విరివి ఐనవి ; ఐ = అయ్యి; జనించుఁబ్రభవిష్ణుఁడు - జనించున్ = పుట్టును; ప్రభవిష్ణుడు = సర్వము సృష్టించుశీలంగలవాడు; విష్ణుఁడునైన - విష్ణుడు = సర్వవ్యాపకశీలుడు; ఐన = అగు; యట్టి - అట్టి = అటువంటి; యీ - ఈ = ఈ; క్రతుఫలదుండుగాకొరుఁడొకం డెటులర్హుఁడు - క్రతుఫలదుడు = యజ్ఞఫలమును

ఇచ్చువాడు; కాక = కాకుండ; ఒరుడు = ఇతరుడు; ఒకడు = ఇంకొకడు; ఎటులు = ఏ విధముగ; అర్హుడు = తగినవాడుకాగలడు, కాలేడు; శిష్టపూజకున్ = అగ్రపూజకు.

10.2-780-ఉ.| ఈ = ఆ దివ్యమైన ; **పురుషోత్తమున్** - పురుషోత్తముని = పురుషశ్రేష్ఠుని; **జగదధీశుననంతుని** - జగదధీశున్ = సర్వలోకాలకధీశుని; అనంతుని = మేరలేనివానిని; **సర్వశక్తుఁజిద్రూపకునగ్రపూజఁ బరితోషితుఁ జేయ** - సర్వశక్తున్ = సమస్తమైన శక్తులు కలవానిని ; చిద్రూపకున్ = జ్ఞానస్వరూపమైనవానిని; అగ్రపూజన్ = అగ్రపూజతో; పరితోషితున్ = సంతోషించినవానిగా; చేయన్ = చేసినచో; సమస్త = ఎల్ల; లోకముల్ = లోకములు; **వే** - వేన్ = శీఘ్రమే; **పరితుష్టిఁబొందుఁబృథివీవర** - పరితుష్టిన్ = పూర్ణతృప్తిని; పొందున్ = పొందుతాయి; పృథవీవర = రాజా; **కావున** - కావునన్ = కాబట్టి; నీవు = నీవు; కృష్ణునిన్ = కృష్ణుడిని; **శ్రీపతిఁబూజసేయుమెడసేయక** - శ్రీపతిన్ = లక్ష్మీపతిని; పూజచేయుము = పూజింపుము; ఎడచేయక = ఆలస్యముచేయకుండ; **మాటలువేయునేటికిన్** - మాటలు = మాటలు; వేయున్ = అనేకములు; ఏటికిని = ఎందుకు.

10.2-781-క.| అని = అని; **సహదేవుఁడు** - సహదేవుడు = సహదేవుడు; **పలికిన** - పలికినన్ = చెప్పగా; విని = విని; **యచ్చటి** - అచ్చటి = అక్కడున్న; జనులు = వారు; **మనుజవిభులును** - మనుజవిభులు = రాజులు; ఋషులున్ = మునులు; మునుకొని = ఒప్పుకొని; **మనములు** - మనములున్ = మనస్సులు; **మోదమునదనుకఁగనిది** - మోదమున్ = సంతోషముతో; తనుకగన్ = కలుగగా; ఇది = ఇది; లెస్స = సరైనది; **యనిరి** - అనిరి = అన్నారు; **ధర్మజుఁడంతన్** - ధర్మజుడు = ధర్మరాజు; అంతన్ = అటుపిమ్మట.

10.2-782-క.| **మునిజన** - ముని = మునులు; జన = ఎల్లరి; మానస = అంతరంగములు అను; మధుకర = తుమ్మెదలకు; **వనజాతములైన** - వనజాతముసు = తామరలు; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **వారిజదళలోచను** - వారిజదళలోచనున్ = కృష్ణుని; **పదయుగళప్రక్షాళనమొగిఁగావించి** - పద = పాదముల; యుగళ = జంటను; ప్రక్షాళనము = కడుగుట; ఒగిన్ = క్రమముగా; కావించి = చేసి; **తజ్జలంబులు** - తత్ = ఆ; జలంబులున్ = నీళ్ళను; భక్తిన్ = భక్తితో.

10.2-783-క.| **తానునుగుంతియుననుజులు** - తానును = ధర్మరాజు; కుంతియున్ = కుంతీదేవి; అనుజులు = తోడబుట్టినవాళ్ళు; **మానుగ** - మానుగన్ = చక్కగా; ద్రుపదాత్మజయును = ద్రౌపది {ద్రుపదాత్మజ - ద్రుపదమహారాజు ఆత్మజ (పుత్రిక), ద్రౌపది}; **మస్తకములఁబెంపూనిన** - మస్తకములన్ = తలమీద; పెంపు = గౌరవముగా; ఊనిన = వహించిన; **నియతి** - నియతిన్ = మహాభాగ్యముగా; ధరించి = ధరించి; **మహానందముబొందిరతిశయప్రీతిమెయిన్** - మహా = మిక్కుటమైన; ఆనందమున్ = ఆనందమును; పొందిరి = పొందారు; అతిశయ = అత్యంత; ప్రీతిమెయిన్ = ప్రీతితో;

10.2-784-క.| **చంచత్కాంచనరుచిరోదంచితవస్త్రముల** - చంచత్ = కదులుతున్న; కాంచన = బంగారమువలె; రుచిర = చక్కదనములతో; ఉదంచిత = అందమైన; వస్త్రములన్ = బట్టలచేత; **నూతనార్క** - నూతన = ఉదయపు, బాల; అర్క = సూర్య; ప్రభలన్ = కాంతులకంటె; మించిన = అతిశయించిన; **రత్నములంబూజించెన్** - రత్నములన్ = మణులతో; పూజించెను = సన్మానించెను; **ధర్మజుఁడు** - ధర్మజుడు = ధర్మరాజు; **కృష్ణు** - కృష్ణున్ = కృష్ణుడిని; **జిష్ణు** - జిష్ణున్ = జయశీలుని; సహిష్ణున్ = సర్వసహనశీలుని.

10.2-785-వ.| ఇట్లు = ఈ విధముగా; పూజించి = అర్చించి; **యానందబాష్పజల** - ఆనంద = ఆనందపు; బాష్పజల = కన్నీటి; బిందు = బిందువుల; **సందోహకందళిత** - సందోహ = సమూహముల; కందళిత = అంకురించిన; **నయనారవిందంబులంగోవిందుని** - నయన = కన్నులు అను; అరవిందంబులన్ = పద్మములతో; గోవిందుని = కృష్ణుని; **సుందరాకారంబు** - సుందర = అందమైన; ఆకారంబు = స్వరూపమును; **దర్శింపఁజాలకుండెనట్లు** - దర్శింపజాలక = చూడలేకుండా; ఉండెన్ = ఉండెను; అట్లు = ఆ విధముగా; **పూజితుండై** - పూజితుండు = అర్చింపబడినవాడు; ఐ = అయ్యి; తేజరిల్లు = ప్రకాశించు; **పుండరీకాక్షు** - పుండరీకాక్షున్ = కృష్ణుని; నిరీక్షించి = చూసి; **హస్తంబులు** - హస్తంబులున్ = చేతులు; **నిజమస్తకంబుల** - నిజ = తమ; మస్తకంబులన్ = తలలమాద; ధరించి = పెట్టుకొని; **వినుతుల** - వినుతులన్ = స్తోత్రములు; **సేయుచునఖిలజనంబులు** - చేయుచున్ = చేస్తూ; అఖిల = ఎల్ల; జనంబులున్ = వారు; జయజయ = జయముజయము అను; **శబ్దంబులిచ్చిరి** - శబ్దంబులున్ = ధ్వానములు; ఇచ్చిరి = చేసారు; దేవతలు = దేవతలు; వివిధ = నానారకముల; తూర్య = వాద్యముల; **ఘోషంబులతోడంబుష్పవర్షంబులుగురియించిరయ్యవసరంబున** - ఘోషంబుల = మోతల; తోడన్ = తోటి; పుష్ప = పూల; వర్షంబులున్ = వానలు; కురియించిరి = కురిపించిరి; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు;

10.2-786-క.| **దమఘోషసుతుఁడుదద్విభవము** - దమఘోషసుతుడు = శిశుపాలుడు {దమఘోషసుతుడు - దమఘోషుని కొడుకు, శిశుపాలుడు}; తత్ = ఆ; విభవమున్ = వైభవమును; **సూచి** - చూచి = చూసి; **సహింపకలుక** - సహింపక = సహించలేక; అలుకన్ = కోపము; **వట్రిలఁగాపీఠము** - వట్రిలగన్ = కలుగగా; పీఠమున్ = పీఠమును; డిగ్గ = దిగి; నిలిచి = నిలబడి; నిజ = తన; **హస్తములెత్తి** - హస్తములు = చేతులు; ఎత్తి = పైకెత్తి; **మనోభయంబుదక్కినవాఁడై** - మనః = మనసునందు; భయంబున్ = భయము; తక్కినవాడు = తొలగినవాడు, లేనివాడు; ఐ = అయ్యి.

10.2-787-వ.| **అప్పుడప్పుండరీకాక్షుండువినుచుండ** - అప్పుడు = ఆ సమయమునందు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; పుండరీకాక్షుండు = కృష్ణుడు; వినుచుండన్ = వింటుండగా; **సభాసదులంజూచి** - సభాసదులన్ = సభికులను; చూచి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-788-క.| **చాలుఁ** - చాలున్ = చాలులే; **బురే** - పురే = ఔరా; **యహహా** - అహహా = భలే; **యీ** - ఈ = ఈ; **కాలముగడపంగ** - కాలమున్ = కాలము అన్నది ; కడపంగన్ = చివరికి; **దురవగాహంబగు** - దురవగాహంబున్ =

అవగాహనచేసికొనరానిది; అగున్ = ఐ ఉన్నది; **నీతేలా** - నీతి = నీతిని, రీతిని; ఏలా = ఎందుకు; **తప్పెను** - తప్పెన్ = తప్పినవి; **నేడీ** - నేడు = ఇవాళ; ఈ = ఈ; **బాలకు** - బాలకున్ = పిల్లవాని; **వచనములచేతఁబ్రాజ్ఞుల** - వచనముల్ = మాటలు; చేతన్ = చేత; ప్రాజ్ఞుల = మిక్కిలి తెలిసినవారి; బుద్ధుల్ = బుద్ధులన్ని.

10.2-789-వ.| **ఇట్లుదప్పిన** - ఇట్లు = ఈ విధముగ; తప్పిన = తప్పినట్టి; **తెఱంగెట్టనినఁబాత్రాపాత్రవివేకంబు** - తెఱంగు = క్రమము; ఎట్టు = ఏ విధముగా; అనినన్ = అనగా; పాత్రాపాత్ర = యుక్తాయుక్త; వివేకంబు = విడమరచితెలియుతెలివి; **సేయనేర్చిన** - చేయ = ఉపయోగించు; నేర్చిన = నేర్పు కలిగిన; **విజ్ఞాన** - విజ్ఞన = విశేషజ్ఞానమునందు; **నిపుణులునున్నతసత్త్వ** - నిపుణులున్ = నైపుణ్యముకలవారు; ఉన్నత = అధికమైన; సత్త్వ = సాత్వికగుణముచేత; గరిష్ఠులు = గొప్పవారు; బహువిధ = అనేకవిధములైన; **తపోవ్రతనియమశీలురు ననల్పతేజులు** - తపః = తపస్సుచేయుటందు; వ్రత = వ్రతనిష్ఠలందు; నియమ = నియమపాలనలందు; శీలురు = మెలగువారు; అనల్ప = మిక్కిలి; తేజులు = తేజస్సుకలవారు; **మహైశ్వర్యశక్తిధరులుఁబరతత్త్వ** - మహత్ = మహత్తు; ఐశ్వర్య = అష్టైశ్వర్యములు (అణిమాది); శక్తి = సర్వశక్తులు (సర్వజ్ఞత్వాది); ధరులు = పొందినవారు; పరతత్వ = పరబ్రహ్మను; **వేదులునఖిల** - వేదులు = తెలిసినవారు; అఖిల = సర్వ; **లోకపాలపూజితులు** - లోకపాల = ఎల్లలోకములలోని ప్రభులచేత; పూజితులు = గౌరవింపబడువారు; **విగతపాపులుఁబరమయోగీంద్రులు నుండ** - విగత = తొలగిన; పాపులు = పాపములు కలవారు {త్రివిధపాపములు - 1అంహ (దోషము) 2ఆగము (తప్పు) 3ఏనస్సు (అపరాధము)}; పరమ = ఉత్కృష్టమైన; యోగి = ఋషి; ఇంద్రులు = శ్రేష్ఠులు; ఉండన్ = ఉండగా; **వీరింగైకొనక** - వీరిన్ = వీరెవరిని; కైకొనక = లక్ష్యపెట్టకుండ; **వివేకరహితులై** - వివేకరహితులు = తెలివిలేనివారు; ఐ = అయ్యి; **గోపాలబాలునింబూజసేయుటకునెట్లు** - గోపాల = గొల్ల; బాలునిన్ = పిల్లవానిని; పూజచేయుటకున్ = పూజించుటకు; ఎట్లు = ఏవిధముగ; సమ్మతించిరి = ఒప్పుకొన్నారు; **పురోడాశంబు** - పురోడాశంబున్ = యజ్ఞశిష్టహవిస్సునకు; **సృగాలంబునకర్హంబగునే** - సృగాలంబున్ = నక్క; కున్ = కు; అర్హంబు = తగినది; అగునే = ఔతుందా, కాదు; **యదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.2-790-సీ.| **గురుదేవ** - గురు = చెప్పగల గురువులు కాని ; దేవ = పూజించదగ్గ దేవతలు కాని ; శూన్యుండు = లేనివాడు; **కులగోత్రరహితుండుదలిదండ్రులెవ్వరో** - కుల = కులము కాని; గోత్ర = గోత్రము కాని; రహితుండు = లేనివాడు; తల్లిదండ్రులు = జన్మకారకులు; ఎవ్వరో = ఎవరో; **తడవఁగానమప్పులఁబొరలెడు నాదిమధ్యావసానంబులం దరయ** - తడవన్ = ఎంతవిచారించినా; కానము = తెలిసికొనలేము; అప్పులన్ = నీటిలో; పొరలెడున్ = పడుకొని ఉంటాడు; ఆది = మొదలు, పుట్టుక; మధ్య = నడుమ, జీవితం; అవసానంబులన్ = తుదల, మరణముల; అందున్ = లో; అరయన్ = తరచిచూసినచో; మానంబు = గౌరవము, మేర; లేదు = లేదు; **బహురూపియై** - బహు = అనేక; రూపి = వేషాలేసేవాడు,అవతారాలెత్తేవాడు; ఐ = అయ్యి; **పెక్కుభంగుల** - పెక్కు = అనేకమైన; భంగులన్ = విధములుగా; **వర్తించు** - వర్తించున్ = నటించును, మెలగును; వావి = సంబంధముననుసరించి; వర్తనములు = మెలగుటలేదు; **వరుసలేవు** - వరుసలు = బంధుత్వములు, తగులములు; లేవు = లేవు; **పరికింప** - పరికింపన్ = చక్కగావిచారించినను;

విగతసంబంధుండు - విగత = తొలగిన, ఎప్పుడులేని; సంబంధుండు = సంబంధాలు కలవాడు, బంధములుకలవాడు; తలపోయ - తలపోయన్ = ఆలోచించి చూసినచో; మా = మా; నిమిత్తంబున - నిమిత్తంబునన్ = మూలమున, కోసము; మానిసయ్యెఁబరఁగ - మానిసి = మర్యాదస్తుడు, మనిషి అవతారము ఎత్తినవాడు ; అయ్యెన్ = అయ్యెను; పరగన్ = ప్రసిద్ధముగా.

10.2-790.1-తే.| మున్ను = పూర్వము; యయాతిశాపమునఁజేసి - యయాతి = యయాతి ఇచ్చిన; శాపమునన్ = శాపము; చేసి = వలన; వాసికెక్కదు - వాసి = ప్రసిద్ధి; కిన్ = కి; ఎక్కదు = వృద్ధిచెందదు; యీ - ఈ = ఈ; యాదవవంశమెల్ల - యాదవ = యాదవుల; వంశము = కులము; ఎల్లన్ = సమస్తమును; బ్రహ్మతేజంబునెల్లఁగోల్పడిన - బ్రహ్మతేజంబున్ = బ్రాహ్మణతేజస్సును; ఎల్లన్ = అంతటిని; కోల్పడిని = పోగొట్టుకొన్న; యితఁడు - ఇతడు = వీడు; బ్రహ్మఋషి = బ్రహ్మర్షులచేత; సేవ్యుఁడగునె - సేవ్యుడు = సేవింపదగినవాడు; అగునె = ఔతాడా; గోపాలకుండు = గోవులుకాయువాడు, కృష్ణుడు.

10.2-791-క.| జారుఁడు - జారుడు = పెక్కులతోగడపువాడు; జన్మావధియునుజోరుఁడు - జన్మావధియును = పుట్టిననాటనుండి, జన్మజన్మల; చోరుడు = దొంగ, అపహరించువాడు; ముప్పోకలాఁడు - ముప్పోకలాడు = మూడుదారులమ్మటపోవువాడు, త్రిగుణాత్మకుడు {త్రిగుణాత్మకుడు - రజోగుణముచే సృష్టి సత్వగుణముచే స్థితి తమోగుణముచే లయము చేయువాడు , భగవంతుడు, విష్ణువు}; సుమహితపూజాచారక్రియలకునర్హుఁడె - సు = మిక్కలి; మహిత = గొప్ప, గౌరవించెడి; పూజ = అర్చనాది; ఆచార = నడపెడి; క్రియలు = పనుల; కున్ = కు; అర్హుడె = తగినవాడా; వారక = సంకోచింపకుండ; యితఁడనుచునశుభవాక్యస్ఫూర్తిన్ - ఇతడు = ఈ కృష్ణుడు; అనుచున్ = అనెను; అశుభ = నిందతోకూడిన; వాక్య = మాటలను; స్ఫూర్తిన్ = స్ఫురింపజేయుచు.

10.2-792-చ.| అని = ఆ విధముగా పలికి; తను = తనను; దూఱనాడిన - దూఱనాడిని = నిందించగా; మురాంతకుఁడా - మురాంతకుడు = కృష్ణుడు; ఆ = ఆ యొక్క; శిశుపాలు - శిశుపాలున్ = శిశుపాలుని; వాక్యముల్ = మాటలను; విని = వినినను; మదిఁజీరికింగొనఁడు - మదిన్ = మనసునందు; చీరికింగొనడు = లెక్కచేయడు; విశ్రుతఫేరవరావ మాత్మఁగైకొనని - విశ్రుత = గట్టిగా వినబడిన; ఫేరవ = నక్క; రావమున్ = కూతలను; ఆత్మన్ = తనలో; కైకొనని = లెక్కచేయని; మృగేంద్రురీతి - మృగేంద్రు = సింహము; రీతిన్ = వలె; మునికోటియు - ముని = మునులు; కోటియున్ = అందరు; రాజులుఁబద్మనాభునాడిన - రాజులున్ = రాజులు; పద్మనాభున్ = కృష్ణుని; ఆడిన = అన్నట్టి; యవినీతి - అవినీతి = నీతిమాలిన; భాషలకు - భాషల్ = మాటల; కున్ = కు; డెందమునంగడు - డెందమున్ = మనసునందు; కడున్ = మిక్కలిగా; వంతనొందుచున్ - వంతన్ = సంతాపము; ఒందుచున్ = పొందుతు.

10.2-793-ఉ.| వీనులుమూసికొంచు - వీనులున్ = చెవులు; మూసికొంచున్ = మూసేసుకొంటు; వినవిస్మయమంచు - వినన్ = వినుటకు; విస్మయము = వింతలు; అంచున్ = అనుచు; ముకుంద = కృష్ణా; మాధవా = కృష్ణా; శ్రీనిధి = కృష్ణా; వీని

- వీనిన్ = ఇతనిని; నేగతికిఁజేర్చెదొ - ఏ = ఎలాంటి; గతి = గతి; కిన్ = కి; చేర్చెదొ = చేరుస్తావో; యంచు - అంచున్ = అనుచు; దురాత్ముఁదిట్టుచున్నా - దురాత్మున్ = చెడ్డతలపు కలవాడు; తిట్టుచున్ = నిందించుచు; ఆ = ఆ; నరనాథులున్ = రాజులు; మునులునచ్చట - మునులు = ఋషులు; అచ్చటన్ = అక్కడ; నిల్వక - నిల్వకన్ = నిలబడకుండ; పోవఁబాండుసంతానములప్రమేయ - పోవన్ = వెళ్ళిపోగా; పాండుసంతానములు = పాండవులు; అప్రమేయ = మేరలేని; బలదర్ప - బల = సైనికబలములు; దర్ప = అహంకారములచే; మహోద్ధత - మహా = మిక్కలి; ఉద్ధతన్ = అతిశయించిన; రోషచిత్తులై - రోష = కోపముతోటి; చిత్తులు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి.

10.2-794-వ.| అప్పుడు = ఆ సమయమునందు ; కేకయ = కేకయ దేశములకు; సృంజయభూపతులుందాముని - సృంజయ = సృంజయ దేశములకు ; భూపతులున్ = రాజులు; తామును = వారు; వివిధాయుధపాణులై - వివిధ = పెక్కువిధములైన; ఆయుధ = ఆయుధములు; పాణులు = చేతధరించినవారు; ఐ = అయ్యి; యదల్చి - అదల్చి = అదలించి; నిల్చిన - నిల్చినన్ = నిలబడకుండ; వాఁడునుబిఱుతివక - వాడును = ఆ శిశుపాలుడు ; పిఱుతివక = వెనుదీయకుండా; యదల్చి - అదల్చి = అదలించి; పలకయు - పలకయున్ = డాలు; వాలునుంగైకొని - వాలునున్ = కత్తి; కైకొని = చేపట్టి; భుజాగర్వదుర్వారుండై - భుజా = బాహుబలము వలని ; గర్వ = గర్వముచేత; దుర్వారుండు = వారింపరానివాడు; ఐ = అయ్యి; గోవిందునిఁదదనువర్తులైన - గోవిందునిన్ = కృష్ణుని; తత్ = అతని; అనువర్తులు = అనుసరించువారు; ఐన = అయిన; వారలంగుపితుండై - వారలన్ = వారిని; కుపితుండు = కోపించినవాడు; ఐ = అయ్యి; నిందింపనమ్ముకుందుండాగ్రహంబున - నిందింపన్ = దూషింపగా; ఆ = ఆ; ముకుందుండు = కృష్ణుడు; ఆగ్రహంబునన్ = కోపముతో; లేచి = లేచి నిలబడి; తన = తనకు; కట్టెదురనెదిర్చియున్న - కట్టెదురన్ = ఎట్టెదురుగా; ఎదిర్చి = ఎదిరించి; ఉన్న = ఉన్నట్టి; శిశుపాలుని - శిశుపాలునిన్ = శిశుపాలుని; రూక్షేక్షణంబుల - రూక్ష = కరుకైన; ఈక్షణంబులన్ = చూపులతో; వీక్షించుచునా - వీక్షించుచున్ = చూస్తు; ఆ = ఆ; క్షణంబతన్మస్తకంబు - క్షణంబ = క్షణములోనే, వెంటనే; తత్ = అతని; మస్తకంబున్ = తలను; నిశితధారా - నిశిత = వాడియైన; ధారా = అంచులతో; కరాళంబైన - కరాళంబు = భయంకరము; ఐన = అయిన; చక్రంబుననవక్రపరాక్రముండై - చక్రంబున్ = చక్రమును; అవక్ర = తిరుగులేని; పరాక్రముండు = పరాక్రమము కలవాడు; ఐ = అయ్యి; రుధిరంబుదొరఁగందునుమనమ్మహాకలకలంబాకర్ణించి - రుధిరంబున్ = రక్తములు; తొరగన్ = కారునట్లుగా; తునుమన్ = నరికేయగా; ఆ = ఆ; మహా = గొప్ప; కలకలంబున్ = కోలాహలమును; ఆకర్ణించి = విని; చైద్యబలంబులుదదీయపక్షచరులైన - చైద్య = శిశుపాలుని {చైద్యుడు - చేది దేశపువాడు, శిశుపాలుడు}; బలంబులున్ = సైన్యము; తదీయ = అతని; పక్ష = వైపున; చరులు = మెలగువారు; ఐన = అయిన; భూపతులునుగనుకనింబఱచిరయ్యవసరంబున - భూపతులున్ = రాజులును; కనుకనిన్ = సంభ్రమముతో; పఱచిరి = పారిపోయిరి; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.2-795-క.| మునివరులును - ముని = ముని; వరులును = ఉత్తములు; జనపతులునుగనుఁగొని - జనపతులున్ = రాజులు; కనుగొని = చూసి; వెఱఁగందఁజైద్యుగాత్రమునందుండనుపమ - వెఱగు = ఆశ్చర్యము; అందన్ = పొందగా; చైద్య

= శిశుపాలుని; గాత్రమున్ = దేహము; అందుండి = నుండి; అనుపమ = సాటిలేని; తేజము = తేజస్సు; వెలువడి = బయటకొచ్చి; వనజోదరు = కృష్ణుని; **దేహమందు** - దేహము = శరీరము; అందున్ = లో; **వడిఁజొచ్చె** - వడిన్ = వేగమె; చొచ్చెన్ = ప్రవేశించెను; నృపా = రాజా.

10.2-796-వ.| **అనిన** - అనినన్ = అనగా; **మునివరునకు** - మునివరున్ = శుకుని; కున్ = కి; **భూవరుండిట్లనియె** - భూవరుండు = పరీక్షిత్తు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-797-క.| **కమలాక్షుని** - కమలాక్షునిన్ = కృష్ణుని; నిందించిన = దూషించినట్టి; దమఘోషతనూభవుండు = శిశుపాలుడు; దారుణ = భయంకరమైన; **మలకూపమునుంబొందక** - మలకూపమునున్ = మలమునుయ్యికల నరకమును; పొందక = పొందకుండ; **యే** - ఏ = ఏ; **క్రియ** - క్రియన్ = విధమైన; **సుమహితమతిఁగృష్ణునందుఁజొచ్చె** - సుమహిత = మిక్కలిగొప్ప; మతిన్ = బుద్ధవలన; కృష్ణున్ = శ్రీకృష్ణభగవానుని; అందున్ = అందు; చొచ్చెన్ = ప్రవేశించెను; **మునీంద్రా** - ముని = ముని; ఇంద్రా = శ్రేష్ఠుడా.

10.2-798-వ.| **అనిన** - అనినన్ = అనగా; **శుకయోగి** - శుక = శుకుడు అను; యోగి = ముని; **రాజయోగికిట్లనియె** - రాజయోగి = రాజర్షి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-799-మ.| **మధుదైత్యాంతకుమీఁది** - మధుదైత్యాంతకు = కృష్ణుని; మీఁది = పై కల; మత్సరమునన్ = విరోధముచేత; మత్తిల్లి = మత్తెక్కి; **జన్మత్రయావధి** - జన్మ = జన్మములు; త్రయా = మూడు (3); అవధిన్ = కాలవ్యవధిలో; **యే** - ఏ = ఏ ఒక్క; **ప్రొద్దుఁదదీయ** - ప్రొద్దున్ = పూట; తదీయ = అతని; రూప = స్వరూపమును; గుణ = గుణములను; **దివ్యధ్యానపారీణ** - దివ్య = గొప్పగా; ధ్యాన = ధ్యానించుటందు; పారీణ = నైపుణ్యమునొందిన; **ధీనిధి** - ధీ = బుద్ధికి; నిధి = ఉనికిపట్టయినవాడు; **యౌటన్** - ఔటన్ = అగుటచేత; **శిశుపాలభూవిభుఁడు** - శిశుపాల = శిశుపాలుడు అను ; భూవిభుడు = రాజు; **తా** - తాన్ = తాను; **నిర్ధూతసర్వాఘుఁడై** - నిర్ధూత = పూర్తిగా ఎగురగొట్టబడిన; సర్వా = ఎల్ల; అఘుడు = పాపములు కలవాడు; ఐ = అయ్యి; విధి = బ్రహ్మదేవుడు; **రుద్రాదులకందరాని** - రుద్ర = శివుడు; ఆదుల్ = మున్నగువారి; కిన్ = కి; అందరాని = పొందలేనట్టి; పదవిన్ = స్థానమును; **వే** - వేన్ = వేగముగా; **పొందెనుర్వీశ్వరా** - పొందెను = పొందెను; ఉర్వీశ్వరా = రాజా.

10.2-800-వ.| **అంత** - అంతన్ = పిమ్మట; ధర్మనందనుండు = ధర్మరాజు; **ఋత్విగ్గణంబులను** - ఋత్విక్ = యాజ్ఞకుల; గణంబులను = సమూహములను; సదస్యులను = యజ్ఞవిధిపరీక్షాధికారులను {సదస్యులు – యజ్ఞవిధి పరీక్షాధికారులు}; **బహుదక్షిణలందనిపి** - బహు = పెక్కువిధములైన; దక్షిణలన్ = దక్షిణలతో; తనిపి = తృప్తిపరచి; **వివిధార్చనలంబూజించి** - వివిధ = నానావిధ; అర్చనలన్ = పూజలచేత; పూజించి = అర్చించి; **యవభృథస్నానక్రియా** - అవభృథస్నాన =

అవభృథస్నానము అను {అవభృథము - యజ్ఞము కడపట న్యూనాతిరిక్తదోష పరిహారార్థము చేయు స్నాన కర్మము}; క్రియా = కార్యక్రమమువలని; పరితోషంబున - పరితోషంబునన్ = సంతోషముతో.

10.2-801-సీ.। మురజ = డోలు; మృదంగ = మద్దెల; గోముఖ = ఆవుమెడరూపుచర్మవాద్యము; శంఖ = శంఖము; డిండిమ = డిండిమము {డిండిమము - రాయడిగిడిగిడిమను వాద్యవిశేషము}; పణవాది - పణవ = ఉడుక; ఆది = మున్నగువాని; రవములంబరము - రవములన్ = ధ్వనులు; అంబరమున్ = మిన్ను, ఆకాశము; నిండఁగవి - నిండన్ = నిండిపోగా; కవి = కవులు; సూత = భట్రాజులు; మాగధ = వంశావళి చదువువారి; గాయక = కీర్తించువారి; వంది = స్తుతిపాఠకుల; వైతాళిక = మేలుకొలుపువారి; వినుతులందంద - వినుతులన్ = స్తోత్రములను; అందందన్ = మాటిమాటికి; బెరయ - బెరయన్ = వ్యాపిస్తుండగా; వితతమర్దళ - వితత = అనేకమైన; మర్దళ = మద్దెలల; వేణు = పిల్లనగ్రోవుల; వీణారవంబుల - వీణా = వీణల; రవంబులన్ = ధ్వనులందలి; గతులకు - గతుల్ = గతులు, నడకలు {గతులు - సంగీతమునందలి ధ్వని భేదములు}; కున్ = కు; నర్తకీగతులు - నర్తకీ = నర్తకీమణుల యొక్క; గతులు = నడకలు, నాట్య విధములు; సెలఁగఁదరళ - చెలగన్ = చెలరేగుతుండగా; తరళ = చలిస్తున్న; విచిత్రక = చిత్రవర్ణములుకల; ధ్వజపతాకాంకిత - ధ్వజ = స్తంభములయొక్క; పతాక = జండాలచే; అంకిత = గుర్తుపెట్టబడిన; స్యందన = రథములు; గజ = ఏనుగులు; వాజిచయములెక్కి - వాజి = గుర్రముల; చయములున్ = సమూహములను; ఎక్కి = ఎక్కి.

10.2-801.1-తే.। సుత = కొడుకులు; సహోదర = తోడబుట్టిన వారు; హిత = ఆప్తులు; పురోహితజనంబుగటక - పురోహిత = పురోహితులు; జనంబున్ = ప్రజలు; కటక = కాలి అందెల; కేయూర = భుజకీర్తిలు, బాహుపురులు; హార = ముత్యాలపేరులు; కంకణ = చేతికడియములు; కిరీట = తలమీది కిరీటములు; వస్త్ర = బట్టలు; మాల్యానులేపనవ్రాతములను - మాల్య = పూలదండలు; అనులేపన = మైపూతల; వ్రాతములను = సమూహములను; విభవమొప్పారఁగ్గేసి - విభవము = వైభవము; ఒప్పారన్ = అతిశయించగా; వెడలనంత - వెడలన్ = బయలుదేరగా; అంత = అంతట.

10.2-802-వ.। మఱియు - మఱియున్ = ఇంకను; యదు = యదువంశపు; సృంజయ = సృంజయ దేశములకు; కాంభోజ = కాంభోజ దేశమునకు; కురు = కురువంశపు; కేకయ = కేకయ దేశములకు; కోసల = కోసల దేశములకు; భూపాల = రాజులు; ముఖ్యులు = మొదలగువారు; చతుర్విధ = గజరథహయపదాతి దళ; సేనాసమేతులై - సేనా = సేనలతో; సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; ధరణిగంపింప - ధరణి = భూమి; కంపింపన్ = కంపింస్తుండగా; వెన్నడి = వెన్నంటి; నడతేర - నడతేరన్ = నడచి రాగా ; ఋత్విఙ్నికాయంబును - ఋత్విక్ = ఋత్విక్కుల; నికాయంబును = సమూహములను; సదస్యులను = యజ్ఞవిధిపరీక్షాధికారులను; బ్రహ్మఘోషంబులొలయ - బ్రహ్మ = వేదపఠన; ఘోషంబులు = ధ్వనులు; ఒలయన్ = వ్యాపిస్తుండగా; మున్నిడికొని - మున్ను = ముందుపక్క; ఇడికొని = ఉంచుకొని; శోభమానానూనప్రభాభాసమాన - శోభమాన = వెలుగుతున్న; అనూన = మిక్కుటమైన; ప్రభా = కాంతులతో; భాసమైన = తేజరిల్లుతున్న; సువర్ణమయమాలికా - సువర్ణ = బంగరముతో; మయ = నిండుగాగల; మాలికా = దండలు;

**దివ్యమణిహారంబులుగంఠంబునందేజరిల్లనున్నత** - దివ్య = దివ్యమైన; మణి = రత్నాల; హారంబులున్ = కంఠహారములు; కంఠంబునన్ = మెడల యందు; తేజరిల్లన్ = మెరుస్తుండగా; ఉన్నత = ఎత్తైన; **జవాశ్వంబులంబూన్చిన** - జవ = మిక్కలి వేగము కల; అశ్వంబులన్ = గుర్రములను; పూన్చిన = కట్టిన; **పుష్పరథంబుగళత్ర** - పుష్పరథంబున్ = పూలరథమును; కళత్ర = భార్యలతో; **సమేతుండై** - సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **యెక్కి** - ఎక్కి = ఎక్కి; **యతిమనోహర** - అతి = మిక్కిలి; మనోహర = అందమైన; **విభవాభిరాముండై** - విభవ = వైభవములచే; అభిరాముండు = చక్కటివాడు; ఐ = అయ్యి; **చనుదెంచుచుండెనప్పుడు** - చనుదెంచుచుండెను = వస్తుండెను; అప్పుడు = ఆ సమయమునందు; **వారాంగనాజనంబులు** - వారాంగనా = వేశ్యల; జనంబులున్ = సమూహములు; **తమవారలంగూడికొని** - తమ = వారికి కావలసిన; వారలన్ = వారితో; కూడికొని = చేరుకొని;

10.2-803-సీ.| **కనకాద్రిసానుసంగత** - కనకాద్రి = మేరుపర్వతము యొక్క; సాను = చరియలందు; సంగత = కూడియున్న; కేకినుల = ఆడునెమళ్ళ; **భాతిఁగ్రొమ్ముళ్ళు** - భాతిన్ = వలె; క్రొత్త = నవీనమైన; ముళ్ళు = జుట్టుముడులు; **వీఁపుల** - వీపులన్ = వీపులమీద; గునిసి = తుళ్ళి; **యాడఁదరళ** - ఆడన్ = ఊగుతుండగా; తరళ = చలిస్తున్న; తాటంక = చెవిలోలకులు అందలి; **ముక్తాఫలాంశుద్యుతుల్** - ముక్తాఫల = ముత్యాల; అంశు = ప్రకాశముల; ద్యుతుల్ = కాంతులు; **చెక్కుటద్దములతోఁజెలిమిసేయఁబొలసి** - చెక్కుటి = చెక్కిళ్ళు అను ; అద్దముల్ = అద్దముల; తోన్ = తోటి; చెలిమి = స్నేహము; చేయన్ = చేయగా; పొలసి = వ్యాపించి; **యదృశ్యమైపోని** - అదృశ్యము = కనబడిపోకుండుట; ఐపోని = కానట్టి; **క్రొమ్మెఱుఁగుల** - క్రొమ్మెఱుగుల = కొత్త మెరుపుల ; **గతులఁగటాక్షదీధితులుదనర** - గతులన్ = రీతులతో; కటాక్ష = కడకంటిచూపుల; దీధితులున్ = కాంతులు; తనరన్ = ఒప్పగా; **మంచుపైనెగయనుంకించు** - మంచు = మంచు; పైన్ = మీదకి; ఎగయను = ఎగరాలని; అంకించు = ప్రయత్నిస్తున్న; **జక్కవలనఁజన్నులు** - జక్కవలు = చక్రవాకాలు; అనన్ = అన్నట్లుగా; చన్నులు = స్తనములు; **జిలుఁగుకంచలలనఱుము** - జిలుగు = మెరుపుల; కంచలలన్ = రవికలందు, జాకెట్లందు; అఱుమన్ = ఉబుకుతుండగా.

10.2-803.1-తే.| **మహితకుచభార** - మహిత = పెద్ద; కుచ = స్తనముల; భార = బరువుచేత; **కంపితమధ్యలగుచునర్థి** - కంపిత = వణకుచున్న; మధ్యలు = నడుములుకలవారు; అగుచున్ = ఔతు; అర్థిన్ = కోరి, కావాలని; మొలనూళ్ళు = మొలతాళ్ళు; **మెఱయఁబయ్యదలు** - మెఱయన్ = ప్రకాశించునట్లుగా; పయ్యదలు = పైటలు; **జారఁగరసరోజాత** - జారన్ = జారగా; కర = చేతులు అను; సరోజాత = కమలములందలి; కంకణ = గాజుల; **క్వణనములునుజరణ** - క్వణనములును = గలగలమను చప్పుళ్ళు; చరణ = కాలి; **నూపురఘోషముల్** - నూపుర = అందెల; ఘోషములున్ = ధ్వనులు; **సందడింప** - సందడింపన్ = సందడిచేయగా.

10.2-804-వ.| **మఱియునయ్యిందువదనలందంద** - మఱియున్ = ఇంకను; ఆ = ఆ యొక్క; ఇందువదనలు = అందగత్తెలు {ఇందువదనలు - చంద్రుని వంటి ముఖములు కలవారు , స్త్రీలు}; అందంద = మాటిమాటికి; **మందగమనంబునంజెందు** - మందగమనంబునన్ = మెల్లిగానడచుటలచేత; చెందు = కలిగెడి; **ఘర్మజలబిందు**

**సందోహకందళిత** - ఘర్మ = చెమట; జల = నీటి; బిందు = బిందులు; సందోహ = సమూహముతో; కందళిత = మొలకెత్తుచున్న; **మందహాసచంద్రికాసుందర** - మందహాస = చిరునవ్వు అనెడి; చంద్రికా = వెన్నెలలతో; సుందర = అందమైన; **వదనారవిందంబులనిందిందిర** - వదన = ముఖములు అను; అరవిందంబులన్ = పద్మములచే; ఇందిందిర = తుమ్మెదలవంటి; రుచిర = ప్రకాశములు కల; **చికురబృందంబులు** - చికుర = ముంగురుల యొక్క; బృందంబులున్ = సమూహములు; **చిందఱవందఱలై** - చిందఱవందఱలు = చెదిరినవి; ఐ = అయ్యి; **సందడిగొననమందానందహృదయలై** - సందడిగొనన్ = సందడిచేయగా; అమంద = మిక్కలి; ఆనంద = ఆనందముకల; హృదయలు = మనసులు కలవారు; ఐ = అయ్యి; **సువర్ణశృంగ** - సువర్ణ = బంగారు; శృంగ = కొమ్ములు అందు; **సంగతంబులైన** - సంగతంబులు = కూడినవి; ఐన = అయిన; సంకుమద = జవ్వాజి; మలయజ = మంచిగంధము; ముఖ = మున్నగువానితో; **సురభితోయంబులు** - సురభి = పరిమళించుచున్న; తోయంబులున్ = నీళ్ళను; **సముదాయంబులై** - సముదాయంబులు = గుంపులుకట్టినవారు; ఐ = అయ్యి; **తమతోయంబుల** - తమ = వారి; తోయంబుల = తోటి; వారి = వారల; **పయింజల్లుచుఁబెందొవలఁగెందలిరుల** - పయిన్ = మీద; చల్లుచున్ = చల్లుతు; పెందొవలన్ = పెందొవలతో; కెందలిరున్ = కెందలిరులతో; రచియించిన = తయారుచేసిన; **చిమ్మనగ్రోవులఁదావులుగల** - చిమ్మనగ్రోవులన్ = నీళ్ళుచిమ్ముగొట్టముతో {చిమ్మన గ్రోవి - జలక్రీడలందు నీళ్ళుచిమ్ము గొట్టము }; తావులు = సువాసనలు; కల = కలిగిన; **పూఁదేనియలునించి** - పూదేనియలున్ = మకరందమును; నించి = నింపి; **వావులుదెలిపి** - వావులు = బంధుత్వవరుసలు; తెలిపి = చెప్పుతు; రేవలు = ఒయ్యారాలు; **మీఱఁగ్రేవలనుండి** - మీఱన్ = అతిశయించగా; క్రేవలన్ = పక్కల; నుండి = నుండి; **యిమ్ములంగని** - ఇమ్ములన్ = అనుకూలముగా; కని = చూసి; **చిమ్ముచుఁ** - చిమ్ముచున్ = జల్లుతు; మృగమద = కస్తూరి; కుంకుమ = కుంకుమము; **పంకంబునుగొంకక** - పంకంబునున్ = ముద్దను; కొంకక = సంకోచించకుండా; **బింకముల** - బింకములన్ = బిగువుమాటలతో; **జంకెనలొలయంబంకజ** - జంకెనలు = బెదిరింపులు; ఒలయన్ = ఒలుకుతుండగా; పంకజ = పద్మములు; **సన్నిభంబులగు** - సన్నిభంబులు = సరిపోలునవి; అగు = ఐన; **మొగంబులనేమఱించి** - మొగంబులన్ = ముఖములందు; ఏమఱించి = దృష్టిమళ్ళించి; **చరుముచునుల్లంబులు** - చరుముచున్ = రాస్తూ; ఉల్లంబులున్ = మనసులు; **పల్లవింపఁబెల్లడరి** - పల్లవింపన్ = చిగురిస్తుండగా; పెల్లు = మిక్కలి; అడరి = విజృంభించి; **యందియలు** - అందియలు = అందెలు; **గల్లుగల్లని** - గల్లుగల్లు = గల్లుగల్లు; అని = అని; **మొరయఁగ్రేళ్ళుదాఁటుచుంజారు** - మొరయన్ = మోగుచుండగా; క్రేళ్ళుదాటుచున్ = గెంతుతుదాటుతు; చారు = అందమైన; **చంద్రికాసార** - చంద్రికా = వెన్నెలవంటి; సార = ఛాయకలిగిన; **ఘనసారధూళి** - ఘనసార = కర్పూరము యొక్క; ధూళి = దుమ్ముతో; మిళిత = కలసిన; **రజనీపరాగంబు** - రజనీ = పసుపు; పరాగంబు = పొడి; **రాగంబు** - రాగంబున్ = ఛాయతో; **రంజిల్లంగరంబులంబుచ్చికొని** - రంజిల్లన్ = అనురాగముపొందగా; కరంబులన్ = చేతులతో; పుచ్చుకొని = తీసుకొని; **శిరంబులంజల్లుచుఁజిత్తంబులనమ్మత్తకాశినుల** - శిరంబులన్ = తలలమీద; జల్లుచున్ = జల్లుతు; చిత్తంబులన్ = మనస్సులందు; ఆ = ఆ; మత్తకాశినుల = స్త్రీల {మత్తకాశినులు - మదముచేత ప్రకాశించునట్టి స్త్రీలు}; **వృత్తంబులగు** - వృత్తంబులు = గుండ్రనివి; అగు = ఐన; **కుచంబులకెత్తువత్తుమని** - కుచంబులన్ = స్తనముల; కున్ = కు; ఎత్తువత్తుము = సాటివస్తాము; అని = అని; బిత్తరించు = ఒయ్యారాలుపోవు; **పువ్వుగుత్తులందత్తఱంబున** - పువ్వు = పూల; గుత్తులన్ = గుత్తులతో; తత్తఱంబునన్ =

తొందరలతో; **వ్రేయుచుఁబరిహసించుచునన్యోన్యకరకిసలయ** - వ్రేయుచున్ = కొట్టుతు; పరిహాసించుచున్ = వేళాకోళములు చేయుచు; అన్యోన్య = ఒండొరుల; కర = చేతులు అను; కిసలయ = చిగురాకులతో; **కనకకరండ** - కనక = బంగారు; కరండ = కరాటములలో, పన్నీటిగొట్టాలలో; **భరితంబగు** - భరితంబు = నింపినవి; అగు = ఐన; **పన్నీటంజెంగావి** - పన్నీటన్ = పన్నీటితో; చెంగావి = మనోజ్ఞమైన ఎరుపురంగుగల; **జిలుఁగుఁబుట్టంబులు** - జిలుగు = మెరుపుల; పుట్టంబులున్ = వస్త్రములను; **దట్టంబుగాఁదోఁగి** - దట్టంబుగాన్ = వత్తుగా; తోఁగి = తడపగా; మర్మంబులు = మర్మావయవములు; **బయలుపడిననగ్గలంబులగు** - బయలుపడినన్ = బయటికి కనపడగా ; అగ్గలంబులు = అధికములు; అగు = ఐన; **సిగ్గులకునొప్పిదంబులగు** - సిగ్గులు = లజ్జల; కున్ = కు; ఒప్పిదంబులు = చక్కనివి; అగు = ఐన; తమ = తమ యొక్క; **కనుఱెప్పలడ్డంబు** - కనుఱెప్పలన్ = కనురెప్పలను; అడ్డంబు = మరుగు; **సేయుచుఁబురుషులుందామునారామలభిరామ** - చేయుచున్ = చేస్తు; పురుషులున్ = మగవారు; తామున్ = తాము; ఆ = ఆ; రామలు = స్త్రీలు; అభిరామ = మనోజ్ఞమైన; లీలా = వేడుకల; **రసోక్తులెనయనంతరంగంబుల** - రసోక్తులు = సరసపు మాటలు; ఎనయన్ = పొందుపడగ; అంతరంగంబులన్ = మనసులలో; **సంతసంబునంబంతంబులిచ్చుచు** - సంతసంబునన్ = సంతోషముతో; పంతంబులు = పందెములు; ఇచ్చుచున్ = ఆడుతు; **వసంతంబులాడిరవ్వేళనతుల** - వసంతములు = రంగులుజల్లుకొను ఆట; ఆడిరి = ఆడిరి; ఆ = ఆ; వేళన్ = సమయమునందు; అతుల = సాటిలేని; **విమానారూఢులైన** - విమాన = విమానములపై; ఆరూఢులు = ఎక్కినవారు; ఐన = అగు; **యింద్ర** - ఇంద్ర = ఇంద్రుని యొక్క; **పురంధ్రీజనంబులుంబోలె** - పురంధ్రీ = ఇల్లాళ్ళైన; జనంబులున్ = వారి; పోలెన్ = వలె; **హాటకశిబికలెక్కి** - హాటక = బంగారు; శిబికలు = పల్లకీలు; ఎక్కి = ఎక్కి; **నిజచేటికాజనంబులు** - నిజ = తమ యొక్క ; చేటికా = చెలికత్తెల; జనంబులున్ = సమూహములు; **సేవింపఁజనుదెంచు** - సేవింపన్ = కొలుస్తుండగా; చనుదెంచు = వస్తున్న; **భూకాంతకాంతాజనంబులందమ** - భూకాంతాకాంతా = రాణుల {భూకాంతాకాంత - భూకాంతుని (రాజు) కాంత (భార్య), రాణి}; జనంబులన్ = సమూహములచే; తమ = వారి; **సరసంబులకునర్హంబులైన** - సరసంబుల్ = సరసముల; కున్ = కు; అర్హంబులు = అర్హతకలవారు; ఐన = అయినట్టి; **ధరణీపాల** - ధరణీపాలవధూ = రాణీ; **వధూలలామంబులాదరించు** - లలామంబులు = శిరోమణులు; ఆదరించు = అంతరంగిక; **చెలులపైఁదమ** - చెలులు = చెలికత్తెల; పైన్ = మీద; తమ = తమ యొక్క; **సఖీజనంబులంబురికొల్పి** - సఖీజనంబులన్ = చెలికత్తెలను; పురికొల్పి = ప్రేరేపించి; **చల్లించుచు** - చల్లించుచున్ = జల్లింపజేయుచు; **భావగర్భితంబులగువారి** - భావగర్భితంబులు = భావస్పోరకములు; అగు = ఐన; వారి = వారి యొక్క; చతుర = చురుకైన; **సరసోక్తుల** - సరసోక్తులన్ = సరసపు మాటలుతో ; **మందహాసచంద్రికలు** - మందహాస = చిరునవ్వు అనెడి; చంద్రికలున్ = వెన్నెలలను; **ముఖకమల** - ముఖ = ముఖములు అను ; కమల = పద్మముల; **లీలావిలాసలక్ష్మింబ్రోది** - లీలా = వినోదములకు; విలాస = వయ్యారాల; లక్ష్మిన్ = సంపదలను; ప్రోది = పోగు; **సేయుంజనిరవ్విధంబున** - చేయన్ = చేయగా; చనిరి = వెళ్ళిరి; ఆ = ఆ; విధంబునన్ = విధముగా; **నిజసామ్రాజ్య** - నిజ = తన; సామ్రాజ్య = మహారాజాధికారము; **విభవంబు** - విభవంబున్ = వైభవములు; **పూజ్యంబుగానజాతశత్రుండు** - పూజ్యంబు = గౌరవించదగినది; కాన్ = అగునట్లు; అజాతశత్రుండు = ధర్మరాజు {అజాతశత్రువు - శత్రువులు లేనివాడు, ధర్మరాజు}; **గంగాప్రవాహంబునకరిగి** - గంగాప్రవాహంబున్ = గంగానది; కిన్ = కి; అరిగి = వెళ్ళి; **యందు** - అందు =

దానిలో; **నిజవధూయుక్తుండై** - నిజ = తన; వధూ = భార్యతో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **శాస్త్రోక్త** - శాస్త్ర = శాస్త్రములందు; ఉక్త = చెప్పబడిన; **ప్రకారంబుననవభృథస్నానంబాచరించెనా** - ప్రకారంబునన్ = విధముగా; అవభృథ = అవభృథ; స్నానంబున్ = స్నానమును; ఆచరించెన్ = చేసెను; ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు.

10.2-805-క.| **అనిమిషదుందుభి** - అనిమిష = దేవతా; దుందుభి = భేరీలు యొక్క; ఘన = గొప్ప; నిస్వనములు = ధ్వనులు; **వీతెంచెఁబుష్పవర్షముగురిసెన్** - వీతెంచెన్ = వినబడెను; పుష్ప = పూల; వర్షమున్ = వానలు; కురిసెన్ = కురిసినవి; **మునిదేవపితృమహీసుర** - ముని = మునులు; దేవ = దేవతలు; పితృ = పితృదేవతలు; మహీసుర = విప్రులు; **వినుతుల** - విముతులు = స్తోత్రములు; **రవమెసఁగెనపుడు** - రవము = ధ్వని; ఎసగెన్ = అతిశయించెను; అపుడు = అప్పుడు; విమలచరిత్రా = నిర్మలమైననడవడి కలవాడా.

10.2-806-క.| **నరులెట్టి** - నరులు = మానవులు; ఎట్టి = ఎటువంటి; **పాపులైననుగరమర్థినెద్ది** - పాపులు = పాపములు చేసినవారు; ఐనను = అయినప్పటికి; కరము = మిక్కలి; అర్థిన్ = ప్రీతితో; ఎద్ది = ఏదైతే; **సేసి** - చేసి = చేసి; **గతకల్మషులై** - గత = పోయిన; కల్మషులు = పాపములుకలవారు; ఐ = అయ్యి; **చరియింతురట్టి** - చరియింతురు = వర్తింతురో; అట్టి = అటువంటి; **యవభృథమరుదుగఁగావించిరెలమినఖిలజనంబుల్** - అవభృథమున్ = అవభృథస్నానమును; అరుదుగన్ = అద్భుతముగ; కావించిరి = చేసారు; అఖిల = ఎల్ల; జనంబులున్ = ప్రజలు;

10.2-807-ఆ.| **అంత** - అంతన్ = అంతట; **ధర్మతనయుఁడభినవమృదుల** - ధర్మతనయుడు = ధర్మరాజు; అభినవ = సరికొత్త; మృదుల = మృదువైన, మెత్తని; దుకూల = పరిశుద్ధమైన వస్త్రములతో; **సురభికుసుమమాలి కానులేపనములు** - సురభి = పరిమళములు కల ; కుసుమ = పూల; మాలికా = దండలు; అనులేపనములున్ = మైపూతలు; **రత్నదీపితభూషణావళులుదాల్చి** - రత్న = రత్నాలతో; దీపిత = వెలిగిపోతున్న; భూషణ = ఆలంకారములు; ఆవళులున్ = సమూహములు; తాల్చి = ధరించి; **వైభవముననొప్పె** - వైభవమునన్ = వైభవముతో; ఒప్పెన్ = చక్కగా ఉండెను.

10.2-808-వ.| **అంతనవభృథస్నానానంతరంబున** - అంతన్ = అంతట; అవభృథస్నాన = అవభృథస్నానము ఆచరించిన; అనంతరంబునన్ = పిమ్మట; మరలి = వెనుదిరిగి; చనుదెంచి = వచ్చి.

10.2-809-ఉ.| పాండుతనూభవాగ్రజుఁడు = ధర్మరాజు; **పాండుయశోనిధి** - పాండు = తెల్లని, స్వచ్ఛమైన; యశః = కీర్తికి; నిధి = ఉనికిపట్టైనవాడు; భాసమాన = ప్రకాశించుచున్న; **మార్తాండనిభుండు** - మార్తాండ = సూర్యునితో; నిభుండు = సమానుడు; యాజక = ఋత్విక్కుల; సదస్య = యజ్ఞకార్యపరీక్షకుల; మహీసుర = బ్రాహ్మణుల; మిత్ర = స్నేహితుల; బంధు = బంధువుల; **రాణ్మండలిఁబూజ** - రాట్ = రాజుల; మండలిన్ = సమూహమును; పూజ = సన్మనించుట; **సేసి** - చేసి = చేసి; **బుధమాన్యచరిత్రుడు** - బుధ = విజ్ఞులచేత; మాన్య = గౌరవింపబడు; చరిత్రుడు = నడవడిక కలవాడు;

వారికిచ్చెనొండొండ - వారి = వారల; కిన్ = కు; ఇచ్చెన్ = ఇచ్చెను; ఒండొండ = ఒక్కొక్కరికి; దుకూలరత్న - దుకూల = స్వచ్ఛమైనబట్టలు; రత్న = రత్నములు; కనకోజ్జ్వల - కనక = బంగారముచేత; ఉజ్జ్వల = మిక్కిలిప్రకాశించుచున్న; భూషణ = ఆభరణములు; ముఖ్యవస్తువుల్ - ముఖ = మున్నగు; వస్తువుల్ = వస్తువులను.

10.2-810-వ.| అట్లు = ఆ విధముగా ; నారాయణ = కృష్ణుని యందు; పరాయణులై - పరాయణులు = లగ్నమైన మనసులు కలవారు; ఐ = అయ్యి; దేవసమాన - దేవ = దేవతలతో; సమాన = సమానమైన; ప్రకాశప్రభావంబుల - ప్రకాశ = ప్రకాశముతో; ప్రభావంబులన్ = వైభవములతో; సకల = ఎల్ల; నరనారీలోకంబులనర్ఘ్యరత్నమయ - నర = పురుషులు; నారీ = స్త్రీలు; లోకంబులు = సమూహములు; అనర్ఘ్య = వెలకట్టలేని; రత్న = రత్నాలు; మయ = పొదిగిన; భూషణ = ఆభరణములు; మాల్యానులేపనంబులు - మాల్య = పూలదండలు; అనులేపనంబులున్ = మైపూతలు; ధరించి = ధరించి; పరమానందభరితాత్ములై - పరమ = మిక్కలి; ఆనంద = ఆనందముచేత; భరిత = నిండినట్టి; ఆత్ములు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; యొప్పియుండిరంత - ఒప్పి = చక్కా అయ్యి; ఉండిరి = ఉన్నారు; అంతన్ = అంతట;

10.2-811-చ.| సునిశితభక్తిఁదన్మఖముఁజూడఁగ - సునిశిత = తీవ్రమైన; భక్తిన్ = భక్తితో; తత్ = ఆ; మఖమున్ = యాగమును; చూడగన్ = చూడ్డానికి; వచ్చినయట్టి = వచ్చినట్టి; దేవతా = దేవతలు; ముని = మునులు; ధరణీసుర = బ్రాహ్మణులు; ప్రకరభూవర - ప్రకర = సమూహములను; భూవర = రాజులు; విడ్జన = వైశ్యులు; శూద్రకోటి - శూద్ర = శూద్రుల; కోటి = సమూహములు; యజ్జనవరచంద్రుచేనుచిత - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; జనవరచంద్రు = మహారాజుచేత; ఉచిత = తగిన; సత్కృతులంబరితోషచిత్తులై - సత్కృతులన్ = సత్కారములచే; పరితోష = సంతోషించిన; చిత్తులు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; వినయముతోడ - వినయము = అణకువ; తోడన్ = తోటి; ధర్మజుని = ధర్మరాజును; వీడ్కొని = శలవుతీసుకొని; పోవుచుఁబెక్కుభంగులన్ - పోవుచున్ = వెళ్ళిపోతూ; పెక్కు = అనేక; భంగులన్ = విధములుగా.

10.2-812-చ.| హరిచరణాంబుజాత - హరి = కృష్ణుని; చరణ = పాదములు అను; అంబుజాత = పద్మముల; యుగళార్చకుఁడై - యుగళ = జంటను; అర్చకుడు = పూజించువారు; ఐ = అయ్యి; పెనుపొందు = అతిశయించెడి; పాండుభూవరసుత = ధర్మరాజు యొక్క {పాండుభూవరసుతుడు - పాండురాజు యొక్క ఉత్తమమైన కొడుకు , ధర్మరాజు}; రాజసూయమఖవైభవమున్ - రాజసూయ = రాజసూయము అను ; మఖ = యజ్ఞము యొక్క; వైభవమున్ = వైభవమును; నుతియించుచున్ = స్తుతించుచు; సమాదరముననాత్మభూములకుదారతనేఁగిరి - సమ = మిక్కలి; ఆదరముననన్ = ఆదరముతో; ఆత్మ = తమ; భూములు = దేశములు; కున్ = కు; ఉదారతన్ = గౌరవముతో; ఏగిరి = వెళ్ళిపోయారు; ధర్మసూనుఁడున్ - ధర్మసూనుండును = ధర్మరాజు; సరసిజనేత్రుఁ దాననుపఁజాలక - సరసిజనేత్రున్ = కృష్ణుని; తాన్ = తాను; అనుపంజాలక = పంపించలేక; వేఁడినన్ - తాన్ = తను.

10.2-813-వ.| ఇట్లు = ఈ విధముగా; **పాండవాగ్రజు** - పాండవాగ్రజున్ = ధర్మరాజు యొక్క; **ప్రార్థనంగైకొని** - ప్రార్థనన్ = వేడికోలును; కైకొని = అంగీకరించి; దామోదరుండు = కృష్ణుడ; సమస్త = ఎల్ల; **యాదవులనుగుశస్థలికిఁబోవంబనిచి** - యాదవులనున్ = యాదవులను; కుశస్థలి = కుశస్థలి; కిన్ = కి; పోవన్ = వెళ్ళుటకు; పనిచి = పంపించి; **కతిపయ** - కతిపయి = కొద్దిమంది; **పరిజనంబులుందానునుతనికిఁబ్రియంబుగాఁదన్నగరంబునఁ బ్రమోదంబున నుండెనని** - పరిజనంబులున్ = సేవకులు; తానునున్ = తాను; అతని = అతని; కిన్ = కి; ప్రియంబుగా = ప్రీతికరముగా; తత్ = ఆ; నగరంబునన్ = నగరమునందు; ఉండెన్ = ఉండెను; అని = అని; చెప్పి = చెప్పి; **మఱియునిట్లనియె** - మఱియున్ = మరల; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-814-చ.| జనవర = పరీక్షిన్మహారాజా; **పాండుభూపతనుజాతుఁడు** - పాండుభూపతనూజాతుడు = ధర్మరాజు; **దుస్తరమౌ** - దుస్తరము = దాటరానిది; ఔ = అగు; **మనోరథాబ్ధిని** - మనోరథ = కోరికలు అను; అబ్ధిని = సముద్రమును; **సరసీరుహాక్షుఁడను** - సరసీరుహాక్షుడు = కృష్ణుడు; అను = అనెడి; **తెప్పకతంబున** - తెప్ప = పడవ; కతంబునన్ = సహాయముచేత; **దాఁటి** - దాటి = తరించి; భూరి = అత్యధికమైన; **శోభనయుతుఁడై** - శోభన = శుభములతో; యుతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **మనోరుజయుఁబాసి** - మనోరుజయున్ = మనోవ్యథలను; పాసి = విడిచి; **ముదాత్ముకుఁడై** - ముద = సంతోషించిన; ఆత్ముడు = మనస్సు కలవాడు; ఐ = అయ్యి; **వెలింగెనవ్వనరుహనాభు** - వెలింగెన్ = ప్రకాశించెను; ఆ = ఆ దివ్యమైన; వనరుహనాభు = కృష్ణుని; **దాసజనవర్యులకుంగలవే** - దాస = భక్తులైన; జన = వారిలో; వర్యుల్ = శ్రేష్ఠుల; కున్ = కు; కలవే = ఉన్నాయా, లేవు; **యసాధ్యముల్** - అసాధ్యముల్ = అసాధ్యమైనవి.

10.2-815-వ.| **అట్టియెడ** - అట్టియెడన్ = ఆ సమయమునందు.

10.2-816-ఆ.| **రాజసూయమఖవర** - రాజసూయమఖ = రాజసూయయాగ; వర = శ్రేష్ఠము; **ప్రభావమునకునఖిలజనులు** - ప్రభావమున్ = వైభవమున; కున్ = కు; అఖిల = సకల; జనులున్ = జనులు; **మోదమందిరపుడు** - మోదమున్ = సంతోషమును; అందిరి = పొందిరి; అపుడు = అప్పుడు; **కలుషమానసుండు** - కలుష = పాప; మానసుండు = చిత్తుడు; **కులపాంసనుఁడు** - కుల = వంశ; పాంసనుడు = నాశకుడు; **సుయోధనుఁడొకండుదక్క** - సుయోధనుడు = దుర్యోధనుడు; ఒక్కండు = ఒకేఒక్కడు; తక్కన్ = తప్పించి; **ధరణినాథ** - ధరణీనాథ = రాజా.

10.2-817-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని; **శుకయోగీంద్రునకుఁబరీక్షిన్నరేంద్రుండిట్లనియె** - శుక = శుకుడు అను; యోగ = ముని; ఇంద్రున్ = ఉత్తముని; కున్ = కి; పరీక్షిత్ = పరీక్షిత్తు అను; నరేంద్రుండు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-818-ఆ.| అఖిల = ఎల్ల; **జనులకెల్లనానందజనకమై** - జనుల్ = ప్రజల; కున్ = కు; ఎల్లన్ = అందరు; ఆనంద = ఆనందము; జనకము = కలిగించునది; ఐ = అయ్యి; **యెనయు** - ఎనయు = పొందకగల; **మఖము** - మఖమున్ =

యాగము; కురుకులేశ్వరునకుఁగరమసహ్యమైన - కురుకులేశ్వరున్ = దుర్యోధనున {కురుకులేశ్వరుడు - కురు వంశమునందలి ప్రభువు, దుర్యోధనుడు}; కున్ = కు; కరము = మిక్కలి; అసహ్యము = సహింపరానిది; ఐన = ఐనట్టి; కారణమెయ్యది - కారణము = కారణము; ఎయ్యది = ఏమిటి; యెఱుఁగఁబలుకు - ఎఱుగన్ = తెలియునట్లు; పలుకు = చెప్పుము; నాకునిద్ధచరిత - నా = నా; కున్ = కు; ఇద్ధచరిత = శ్లాఘనీయవర్తనుడ.

10.2-819-చ.| అనిన - అనినన్ = అనగా; మునీంద్రుఁడిట్లను - ముని = మునులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; ఇట్లు = ఇలా; అనున్ = అనెను; ధరాధిపుతోఁగురురాజు - ధరాధిపు = రాజు {ధరాధిపుడు - ధర (రాజ్యమునకు) అధిపుడు, రాజు}; తోన్ = తోటి; కురురాజు = ధుర్యోధనుడు; పాండునందనుల = పాండవుల; దెసన్ననేక - దెసన్ = ఎడల; అనేక = పెక్కు; దురితంబులు - దురితంబులున్ = అపకారములు; నిచ్చలుఁజేయుచుండునైననునొకనాఁడు - నిచ్చలున్ = ఎల్లప్పుడు; చేయుచుండును = చేస్తుంటాడు; ఐనను = అయినప్పటికి; ఒక = ఒకానొక; నాడు = రోజున; పంకరుహనాభ = కృష్ణుని; దయాపరిలబ్ధభూరి - దయా = కృపచేత; పరిలబ్ధ = చక్కగాలభించిన; భూరి = మిక్కుటమైన; శోభన = శుభములను; జిత = జయింపబడిన; దేవ = దేవతలు; దైత్య = రాక్షసులు; నరపాలక = రాజులు కలదైన; రాజ్యరమామహత్త్వమై - రాజ్య = రాజ్య; రమా = లక్ష్మితో; మహత్త్వము = గొప్పది; ఐ = అయ్యి.

10.2-820-చ.| వెలయుననూనసంపదల - వెలయు = ప్రసిద్ధమగు; అనూన = అంతులేని; సంపదలన్ = సంపదలతో; విశ్రుతకీర్తుల - విశ్రుత = ప్రసిద్ధములైన; కీర్తులన్ = యశస్సులతో; మిన్నుముట్టఁబెంపలరిన - మిన్నుముట్టన్ = మిక్కిలి సంతోషించగా; పెంపు = అతిశయముతో; అలరిన = వికాసమునొందిన; పాండుభూవరసుతాగ్రజుఁ డంతిపురంబులోన నుజ్జ్వలమణి - పాండుభూవరసుతాగ్రజుడు = ధర్మరాజు {పాండుభూవరసుతాగ్రజుడు - పాండురాజు పెద్ద కొడుకు, ధర్మరాజు}; అంతిపురంబు = అంతఃపురము; లోననున్ = అందు; ఉజ్జ్వల = మిక్కిల కాంతివంతమైన; మణి = మణులు పొదిగిన; భూషణాంశు - భూషణ = అలంకారముల యొక్క; అంశు = కాంతికిరణాల; రుచిజాలముపర్వఁబయోజనాభునుత్కలిక - రుచి = ప్రకాశముల; జాలమున్ = సమూహము; పర్వన్ = వ్యాపించగా; పయోజనాభును = కృష్ణుని; ఉత్కలికన్ = ఉత్కంఠతో; భజించుచున్ = సేవిస్తు; ఘనసుఖస్థితి - ఘన = గొప్ప; సుఖ = సౌఖ్యవంతమైన; స్థితన్ = స్థతిలో; భూరిమనోహరాకృతిన్ - భూరి = గొప్ప; మనోహర = చక్కని; ఆకృతిన్ = స్వరూపముతో.

10.2-821-వ.| ఉండంగనుంగొని - ఉండన్ = ఉండగా; యదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండా; యొక్కనాఁడు - ఒక్క = ఒకానొక; నాడు = రోజున; లలితాష్టమీ - లలిత = మనోజ్ఞమైన; అష్టమీ = అష్టమినాటి; శశాంకబింబంబులం - శశాంక = చంద్ర; బింబంబులన్ = బింబాలను; విడంబించుచునింద్రనీలరుచి - విడంబించుచున్ = సరిపోలుతు; ఇంద్రనీల = ఇంద్రనీలమణివంటి; రుచి = కాంతుల; నిచయంబునపహసించు - నిచయంబున్ = సమూహములను; అపహసించు = ఎగతాళిచేయు; కుటిలకుంతలంబులు - కుటిల = ఉంగరాల; కుంతలంబులున్ = శిరోజములు; నటనంబుసలుపందనరు - నటనంబు = నాట్యాలు; సలుపన్ = చేస్తుండగా; తనరు = చక్కగానుండునట్టి; నిటలఫలకంబులునుబుష్పచాపుచాపంబు - నిటల = నొసలి; ఫలకంబులును = పట్టెలు; పుష్పచాపు = మన్మథుని;

చాపంబు = విల్లు యొక్క; రూపునేపుమాపు - రూపున్ = అందమైన ఆకారపు; ఏపున్ = అతిశయమును; మాపు = పోగొట్టెడి; భ్రూయుగోపాంతంబులై - భ్రూయుగ = భ్రుకుటి; ఉపాంతములు = పార్శ్వభాగములు కలది; ఐ = అయ్యి; సౌదామనీదామ - సౌదామనీ = మెరుపుల; దామ = దండల వంటి; రుచిస్తోమంబులై - రుచిన్ = కాంతుల; స్తోమంబులు = సమూహములు కలది; ఐ = అయ్యి; కర్ణాంతసీమంబులై - కర్ణాంతసీమంబులు = చెవులు వరకు కలవి; ఐ = అయ్యి; యంజనంబులతోడ - అంజనంబుల = కాటుకల; తోడన్ = తోటి; రంజిల్లు = ప్రకాశించునట్టి; నేత్రకంజంబులును - నేత్ర = కన్నులు అను; కంజంబులును = పద్మములు {కంజము - నీటపుట్టునది, పద్మము}; నవమల్లికాముకుళ - నవ = తాజా; మల్లికా = మల్లె; ముకుళ = మొగ్గలవలె; విభాసిత = మెరిసెడి; దంతమరీచికా - దంత = పళ్ళ యొక్క; మరీచికా = కాంతుల; నిచయోద్దీపిత - నిచయ = సమూహముచే; ఉద్దీపిత = ప్రకాశించునట్టి; మందహాసచంద్రికాధవళితంబులును - మందహాస = చిరునవ్వుల; చంద్రికా = వెన్నెలచేత; ధవళితంబులును = తెల్లగాచేయబడినవి; ముకురోపమితంబులై - ముకుర = అద్దములను; ఉపమితంబులు = పోలినవి; ఐ = అయ్యి; కర్ణకుండలమణిమరీచిజాలంబులు - కర్ణ = చెవుల; కుండల = లోలకులయొక్క; మణి = రత్నాల; మరీచి = కాంతుల; జాలంబులు = సమూహములు; బెరసి = వ్యాపించి; బహుప్రకారంబులఁబర్వంబొలుచు - బహు = అనేక; ప్రకారంబులన్ = రకాలుగా; పర్వన్ = వ్యాపించగా; పొలుచు = అందగించునట్టి; కపోలపాలికలును - కపోల = చెక్కిళ్ళ; పాలికలునున్ = ప్రదేశములు; విలసిత = విలాసముగా ఉన్నట్టి; గ్రైవేయక = కంఠములందలి; ముక్తాఫలహార - ముక్తాఫల = ముత్యాల; హార = హారముల; నిచయంబులకిమ్ము - నిచయంబుల్ = సమూహముల; కున్ = కు; ఇమ్ము = చోటు; చూపక = ఇయ్యక; మిసమిసని - మిసమిస = మెరుపులతో మిసమిస; అని = అని; పసగల = సారవంతమైన; మెఱుంగులు = కాంతులు; గిఱికొన = వ్యాపించగా; మీటినంబగులుననంబొగడందగి - మీటినన్ = గోరుతో మీటినచో; పగులున్ = పగిలిపోవునేమో; అనన్ = అనగా; పొగడన్ = పొగుడుటకు; తగి = తగినదైఉండి; మొగంబులకుంబుటంబులెగయనుత్తుంగపీన - మొగంబుల్ = ముఖములవైపున; కున్ = కు; పుటంబులెగయు = మీదికినిక్కెడి; ఉత్తుంగ = ఎత్తైన; పీన = బలమైన; కుచభారంబుల - కుచ = స్తనముల; భారంబులన్ = బరువులను; ప్రేఁగులాఁగలేక - ప్రేగులన్ = దిగలాగుడును; ఆగలేక = వహింపలేక; తూఁగాడుచుంగరతల - తూగాడుచున్ = ఊగిసలాడుతు; కరతల = పిడికిలి; పరిమేయంబులగు - పరిమేయంబులు = అంత ఉన్నవి; అగు = ఐనట్టి; మధ్యభాగంబులును = నడుముప్రదేశములు; ఘనజఘన - ఘన = గొప్ప; జఘన = మొల; మండలావతీర్ణకాంచన - మండల = ప్రాంతములనుండి; అవతీర్ణ = కిందకుదిగిన; కాంచన = బంగారపు; కాంచీకలాప = మొలనూలు, వడ్డాణముయొక్క; కింకిణీకలకల - కింకిణీ = చిఱుగంటల; కలకల = గలగలమనెడి; నినాదోల్లసితంబులగు - నినాద = శబ్దములతో; ఉల్లసితంబులు = మెరయునవి; అగు = ఐనట్టి; కటిప్రదేశంబులును = పిరుదులు; సల్లలితహల్లక - సల్లలిత = చక్కగావికసించిన; హల్లక = ఎఱ్ఱకలువల, చెగలువల; పల్లవకాంతుల - పల్లవ = చిగుళ్ళవంటి; కాంతులన్ = ప్రకాశముల; మొల్లంబులఁగొల్లలుగొని - మొల్లంబులన్ = సముదాయమును; కొల్లలుగొని = కొల్లగొట్టి; యభిరామంబులై - అభిరామంబులు = అందమైనవి; ఐ = అయ్యి; శోభిల్లు = శోభిల్లెడి; పదపాణితలంబులునునలసగతులంబదంబులందనరు - పదపాణితలంబులునున్ = అరికాళ్ళు అరిచేతులు; అలస = మెల్లని; గతులన్ = నడకలచేత; తనరు = చక్కనైనట్టి; మణినూపురంబులు - మణి = రత్నాల; నూపురంబులున్ = కాలి అందెలు; గోపురంబులంబ్రతిస్వనంబులొలయ -

గోపురంబులన్ = గోపురములయందు; ప్రతిస్వనంబులు = మారుమోగుటలు; ఒలయ = వ్యాపించగా; **మొరయనలరు** - మొరయ = ధ్వనించగా; అలరు = ఒప్పునట్టి; **చరణారవిందంబులును** - చరణ = పాదములు అను; అరవిందంబులును = పద్మములు; **రత్నవలయ** - రత్న = రత్నాల; వలయ = కడియములు; **కంకణాంగుళీయకాది** - కంకణ = గాజులు; అంగుళీయక = ఉంగరములు; ఆది = మున్నగు; వివిధ = నానావిధములైన; **భూషణద్యుతి** - భూషణ = ఆలంకారముల; ద్యుతి = కాంతుల; **నిచయంబులుష్ణమరీచికరనిచయంబులధిక్కరింప** - నిచయంబులు = సమూహములు; ఉష్ణమరీచి = సూర్య {ఉష్ణమరీచి - వేడిగల మరీచి (వెలుగులు కలవాడు), సూర్యుడు}; కర = కిరణముల; నిచయంబున్ = సమూహమును; ధిక్కరింపన్ = తిరస్కరించునట్లు; వెలుంగు = ప్రకాశించెడి; **కరకంజంబులును** - కర = చేతులు అను; కంజంబులును = కమలములు; మృగమద = కస్తూరి; ఘనసార = కర్పూరము; **హరిచందనాగరు** - హరిచందన = మంచిగంధము; అగరు = నల్లగంధము; కుంకుమ = కుంకుమపువ్వు; **పంకంబుల** - పంకంబులన్ = కలిపినముద్దల వలె; **భాసురంబులగు** - భాసురంబులు = ప్రకాశించునవి; అగు = ఐనట్టి; వాసనలు = పరిమళములు; **నాసారంధ్రంబులకు** - నాసా = ముక్కుల; రంధ్రంబుల్ = రంధ్రముల; కున్ = కు; **వెక్కసంబులై** - వెక్కసంబులు = అధికములు, మీరినవి; ఐ = అయ్యి; ప్రొలయు = వ్యాపించు; **సౌభాగ్యంబులుగలిగి** - సౌభాగ్యంబులున్ = సుభగములుకలవి, మనోహరములైనవి; కలిగి = కలిగి; **చైతన్యంబునొందిన** - చైతన్యంబున్ = ప్రాణములు; ఒందిన = పొందినట్టి; **మాణిక్యపుబొమ్మలవిధంబున** - మాణిక్యపు = రత్నాల; బొమ్మల = బొమ్మల; విధంబునన్ = వలె; **గగనమండలంబు** - గగనమండలము = ఆకాశమునుండి; నిర్గమించి = వెలువడి; **వసుధాతలంబున** - వసుధా = భూ; తలంబునన్ = మండలమునందు; సంచరించు = మెలగుతున్న; చంద్రరేఖల = చంద్రకళల; చెలువున = అందముతో; శృంగారరసంబు = శృంగారరసము; **మూర్తీభవించిన** - మూర్తీభవించినన్ = ఆకృతిపొందినదై; **జగంబుల** - జగంబులన్ = లోకములను; మోహపఱచు = మోహింపజేయునట్టి; మోహినీదేవతల = మోహినీదేవతల; **చందంబున** - చందంబునన్ = వలె; విలసించు = ప్రకాశించునట్టి; మాధవ = కృష్ణుని; **వధూసహస్రంబుల** - వధూ = భార్యలు; సహస్రంబుల = పెక్కండ్రతో; **సంగతిని** - సంగతిన్ = కలిసిఉండుటచే; **సౌదామనీలతయునుంబోలెనొప్పుచుండెడు** - సౌదమనీ = మెరుపు; లతయునున్ = తీగను; పోలెన్ = వలె; ఒప్పుచుండెడి = చక్కగాఉన్నట్టి; ద్రుపదరాజనందన = ద్రౌపది; విభవంబును = వైభవమును; రాజసూయ = రాజసూయము అను; **మహాధ్వరోత్సవంబునంజూచి** - మహా = గొప్ప; అధ్వర = యాగముయొక్క; ఉత్సవంబునన్ = ఉత్సవమునందు; చూచి = చూసి; సుయోధనుండు = దుర్యోధనుడు; **సంతాపానలంబునంగ్రాఁగుచుండెనంతనొక్కనాఁడు** - సంతాప = పరితాపము అను; అనలంబునన్ = అగ్ని అందు; క్రాగుచుండెన్ = తపించుచుండెను; అంతన్ = పిమ్మట; ఒక = ఒకానొక; నాడు = దినమున; **ధర్మనందనుఁడు** - ధర్మనందనుడు = ధర్మరాజు; **నిర్మలంబగు** - నిర్మలంబు = పరిశుద్ధమైన; **సభాభవనంబునకుంజని** - సభా = సభలు జరుగు; భవనంబున్ = భవనమున; కున్ = కు; చని = వెళ్ళి.

10.2-822-సీ.| సుత = కొడుకులు; సహోదర = తోడబుట్టినవారు; పురోహిత = పురోహితులు; **బాంధవామాత్య** - బాంధవ = బంధువులు; అమాత్య = మంత్రులు; పరిచార = సేవకులు; **భటకోటి** - భట = సైనికుల; కోటి = సమూహములు; బలసి = అతిశయించి; **కొలువఁగలిత** - కొలువన్ = సేవించుచుండగా; కలిత = చక్కటి; మాగధ = వంశావళిచదువువారి; మంజు =

మనోజ్ఞమైన; గానంబుఃబాఠక - గానంబున్ = చదువుటలు; పాఠక = పాటలుపాడువారి; పఠన = పాటల; రవంబునుబ్రమదమొసఁగఁగంకణ - రవంబునున్ = ధ్వనులు; ప్రమదము = సంతోషమును; ఒసగన్ = కలిగిస్తుండగా; కంకణ = చేతిగాజుల; ఝణఝణత్కారంబు = గలగలధ్వనులు; శోభిల్ల - శోభిల్లన్ = శోభకలిగిస్తుండగ; సరసిజాననలు = యువతులు {సరసిజాననలు - పద్మాక్షులు, స్త్రీలు}; చామరములిడఁగ - చామరములు = వింజామరములు; ఇడగన్ = వీస్తుండగా; మయ = మయునిచేత; వినిర్మిత = చక్కగా చేయబడిన; సభామధ్యంబుననుం - సభా = సభకు; మధ్యంబుననున్ = నడుమ; భాసమాన = ప్రకాశించుచున్న; సింహాసనాసీనుఁడగుచునమర - సింహాసన = సింహాసనముపై; ఆసీనుడు = కూర్చున్నవాడు; అగుచున్ = ఔతు; అమర = దేవతా.

10.2-822.1-తే.| గణములుగొలువఁబెంపారునిమిషేంద్రుకైవడి - గణములున్ = సమూహములు; కొలువన్ = సేవిస్తుండగా; పెంపారు = అతిశయిస్తున్న; అనిమిషేంద్రున్ = దేవేంద్రుని; కైవడిన్ = వలె; మెఱసి = ప్రకాశిస్తు; యుపేంద్రుఁడలర - ఉపేంద్రుడు = కృష్ణుడు {ఉపేంద్రుడు - ఇంద్రునితమ్ముడు,విష్ణువు}; అలరన్ = అలరారుతుండగా; సరసఁగొలువున్న - సరసన్ = పక్కన; కొలువున్న = కొలువుతీరి ఉన్న; యత్తఱి - ఆ = ఆ యొక్క ; తఱిన్ = సమయమునందు; దురభిమాని = మహాచెడ్డ అహంకారముకలవాడు; క్రోధమాత్సర్యధనుఁడు - క్రోధ = కోపము; మాత్సర్య = చూడనోర్వలేనిగుణము; ధనుడు = అధికముగా కలవాడు; సుయోధనుండు - సుయోధనుడు = దుర్యోధనుడు.

10.2-823-ఉ.| కాంచనరత్నభూషణ - కాంచన = బంగారు; రత్న = రత్నాల; భూషణ = అలంకారముల; నికాయముఁదాల్చి - నికాయమున్ = సమూహమును; తాల్చి = ధరించి; సముజ్జ్వల = మిక్కిల కాంతివంతమైన; ప్రభోదంచితమూర్తినొప్పి - ప్రభా = తేజస్సుచేత; ఉదంచిత = బాగాచక్కటి; మూర్తిన్ = ఆకృతితో; ఒప్పి = ఉండి; పణిహారులు = ద్వారపాలకులు; ముందటఁగ్రందువాయ - ముందటన్ = ఎదుట; క్రందు = సందడి; వాయ = దారికలుగునట్లు; వారించ = అడ్డుకొనుచుండగ; సహోదరుల్ = తమ్ముళ్ళు; నృపవరేణ్యులు - నృప = రాజ; వరేణ్యులు = ఉత్తములు; పార్శ్వములన్ = పక్కన; భజింపనేతెంచెను - భజింపన్ = సేవించగా; ఏతెంచెను = వచ్చెను; రాజసంబున - రాజసంబునన్ = రాచఠీవితో; యుధిష్ఠిరుపాలికి - యుధిష్ఠిరు = ధర్మరాజు; పాలి = ఒద్ద; కిన్ = కు; వైభవోన్నతిన్ - వైభవ = వైభవముల; ఉన్నతిన్ = అతిశయముతో.

10.2-824-వ.| అట్లు = ఆ విధముగా; సనుదెంచి - చనుదెంచి = వచ్చి; మయమాయా - మయ = మయుని యొక్క; మాయా = మాయచేత; మోహితంబైన - మోహితంబు = మోహింపజేయబడినది; ఐన = అయినట్టి; సభాస్థలంబునందు - సభాస్థలము = సభాస్థలము; అందున్ = లో;

10.2-825-క.| సలిలములు = నీళ్ళు; లేని = లేని; తావున - తావున్ = తావునందు; వలువలు = కట్టుకొన్న బట్టలు; వెసనెగయఁదిగిచి - వెసన్ = శీఘ్రమె; ఎగయదిగిచి = ఎగకట్టి; వారక = తప్పక; తోయంబులుగల - తోయంబులు = నీళ్ళు;

కల = ఉన్నట్టి; **చోటనుజేలంబులుదడియఁగఁబడియె** - చోటను = తావునందు; చేలంబున్ = కట్టుకొన్న బట్టలు; తడియన్ = తడిసిపోగా; పడియెన్ = పడిపోయెను; **నిజవిభుత్వముదఱుఁగన్** - నిజ = తన; విభుత్వము = రాజసము; తఱుగన్ = తగ్గిపోవునట్లు.

10.2-826-క.| ఆ = ఆ; **విధమంతయుఁగనుఁగొని** - విధము = రీతి; అంతయున్ = ఎల్ల; కనుగొని = చూసి; పావని = భీముడు; **నవ్వుటయునచటి** - నవ్వుటయున్ = నవ్వగా; అచటి = అక్కడ ఉన్న; **పార్థివులునుగాంతావలియును** - పార్థివులునున్ = రాజులు; కాంతా = స్త్రీల; ఆవలియును = సమూహము; **యమతనయుఁడు** - యమతనయుడు = ధర్మరాజు; **వావిరిఁజేసన్నఁదమ్ము** - వావిరన్ = అధికముగ; చేసన్నన్ = చేతిసైగలచేత; తమ్మున్ = తమను; వారింపంగన్ = వారిస్తుండగా.

10.2-827-వ.| **దామోదరానుమోదితులయి** - దామోదర = కృష్ణునిచే; అనుమోదితులు = అంగీకరింపబడినవారు; అయి = ఐ; **మహారవంబుగాఁబరిహాసంబులు** - మహారవంబుగా = బిగ్గరగా; పరిహాసంబులు = నవ్వులు; **చేసిన** - చేసినన్ = చేయగా; సుయోధనుండు = దుర్యోధనుడు; **లజ్జావనతవదనుండై** - లజ్జ = సిగ్గుచేత; అవనత = వంచబడిన; వదనుండు = ముఖము కలవాడు; ఐ = అయ్యి; **కుపితమానసుండగుచునయ్యెడ** - కుపిత = కోపించిన; మానసుండు = మనసుకలవాడు; అగుచున్ = ఔతు; ఆ = ఆ; ఎడన్ = చోటునందు; నిలువక = ఉండకుండా; వెలువడి = బయలుదేరి; **నిజపురంబునకరిగెనయ్యవసరంబున** - నిజ = తన; పురంబున్ = నగరమున; కున్ = కు; అరిగెన్ = వెళ్ళిపోయెను; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; **ధీవిశాలురైన** - ధీవిశాలురు = విశేషమైనబుద్ధి కలవారు; ఐన = అయిన; **సభాసదులగునచ్చటి** - సభాసదులు = సభికులు; అగున్ = అయిన; అచ్చటి = అక్కడి; **జనంబుల** - జనంబులన్ = వారల; కోలాహలంబు = సందడి; **సంకులంబైననజాతశత్రుండు** - సంకులంబు = కలతనొందినది; ఐనన్ = కాగా; అజాతశత్రుండు = ధర్మరాజు; **చిత్తంబున** - చిత్తంబునన్ = మనసు; **విన్ననై** - విన్నను = చిన్నపోయినవాడు; ఐ = అయ్యి; **యుండెనప్పుండరీకాక్షుండు** - ఉండెన్ = ఉండెను; ఆ = ఆ దివ్యుడైన; పుండరీకాక్షుండు = కృష్ణుడు; **భూభార** - భూ = భూమి యొక్క ; భార = భారమును; **నివారణకారణుండగుటంజేసి** - నివారణ = పోగుట్టు; కారణుండు = కారణముకలవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **దుర్యోధనునపహాసంబునకుంగాదనండయ్యెనంత** - దుర్యోధనున్ = దుర్యోధనుని ఎడ; అపహాసంబున్ = నవ్వుట; కున్ = కు; కాదు = వద్దు; అనడు = అననివాడు; అయ్యెన్ = అయ్యెను; అంత = పిమ్మట.

10.2-828-క.| హరి = కృష్ణుడు; ధర్మసుతుని = ధర్మరాజు; వీడ్కొని = శలవుతీసుకొని; తరుణీ = స్త్రీలు; హిత = ఆప్తులు; బంధు = బంధువులు; జన = ప్రజల; **కదంబముగొలువంబరితోషమునఁగుశస్థల** - కదంబమున్ = సమూహము; కొలువన్ = సేవించుచుండగా; పరితోషమునన్ = సంతోషముతో; కుశస్థల = కుశస్థలము అను; **పురమునకుంజనియె** - పురమున్ = పట్టణమున; కున్ = కు; చనియె = వెళ్ళెను; **మోదమున** - మోదమునన్ = సంతోషముతో; నరనాథా = రాజా.

10.2-829-చ.| **జనవరబంధమోక్షణముఁజైద్యవధంబునుబాండురాజనందన** - జనవర = రాజుల; బంధ = నిర్బంధములను; మోక్షణము = విడుదలచేయుట; చైద్య = శిశుపాలుని; వధంబును = సంహరించుట; పాండురాజనందన = ధర్మరాజు; **మఖరక్షణంబుననుదారతఁజేసినయట్టి** - మఖ = యాగము; రక్షణంబును = కాపాడుట; ఉదారతన్ = కృపతో; చేసినయయట్టి = చేసినట్టి; **దేవకీతనయుచరిత్ర** - దేవకీతనయు = కృష్ణుని; చరిత్ర = వృత్తాంతము; భాసుర = ప్రకాశవంతమైన; కథా = కథను; **పఠనాత్ములుగాంతురిష్ట** - పఠన = చదువు; ఆత్ములు = మనసుకలవారు; కాంతురు = పొందుతారు; ఇష్ట = కోరిన; శోభన = శుభకరములైన; **బహుపుత్ర** - బహు = పెక్కులైన; పుత్ర = కొడుకులు; **కీర్తులును** - కీర్తులు = యశస్సు; **భవ్యవివేకము** - భవ్య = గొప్ప; వివేకము = తెలివి; విష్ణులోకమున్ = వైకుంఠము.

10.2-830-క.| అని = అని; **శుకయోగీంద్రుండమ్మనుజేంద్రునిఁజూచి** - శుక = శుక; యోగి = ముని; ఇంద్రుండు = ఉత్తముడు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; మనుజేంద్రునిన్ = రాజును; చూచి = చూసి; **పలికె** - పలికెన్ = చెప్పెను; **మఱియును** - మఱియునున్ = ఇంకను; శ్రీకృష్ణుని = కృష్ణుని; **యద్భుత** - అద్భుత = ఆశ్చర్యకరములైన; **కర్మంబులు** - కర్మంబులున్ = పనులు; **వినిపింతుంజిత్తగింపు** - వినిపింతున్ = చెప్పెదను; చిత్తగింపుము = వినుము; విమలచరిత్రా = మంచినడతకలవాడా.

10.2-831-సీ.| వసుధేశ = రాజా; విను = వినుము; మును = మునుపు; **వైదర్భిపరిణయవేళ** - వైదర్భి = రుక్మిణిదేవి యొక్క {వైదర్భి - విదర్భదేశ రాకుమారి, భీమకుని పుత్రిక, రుక్మిణి}; పరిణయ = వివాహ; వేళన్ = సమయమునందు; దుర్మద = మిక్కలి కొవ్వెక్కిన; **శిశుపాలభూమివరునకుఁదోడ్పడనరుదెంచి** - శిశుపాల = శిశుపాలుడు అను ; భూమివరున్ = రాజు; కున్ = కు; తోడ్పడన్ = సహాయపడుటకు; అరుదెంచి = వచ్చి; **సైనికావళితోడఁదొడరి** - సైనిక = సైనికుల; ఆవలి = సమూహము; తోడన్ = తోటి; తొడరి = ఎదిరించి; **దోర్బలముదూలి** - దోర్బలము = బాహుబలము; తూలి = పోయి; **హరిచేత** - హరి = కృష్ణుని; చేత = చేత; **నిర్జితులైన** - నిర్జితులు = చనిపోయిన; **రాజులలోనఁజైద్యుని** - రాజులు = రాజులు; లోనన్ = అందలి; చైద్యుని = శిశుపాలుని; **చెలికాఁడు** - చెలికాడు = మిత్రుడు; **సాల్వభూమిపతి** - సాల్వ = సాల్వ దేశమునకు ; భూమిపతి = రాజు; **జరాసంధాది** - జరాసంధ = జరాసంధుడు; ఆది = మున్నగు; **పార్థివప్రకరంబు** - పార్థివ = రాజుల; ప్రకరంబు = సమూహము; **విన** - వినన్ = వినుచుండగా; **మత్సరానల** - మత్సర = క్రోధము అను; అనల = అగ్ని యొక్క; **విపులశిఖల** - విపుల = విస్తారమైన; శిఖలన్ = మంటలతో.

10.2-831.1-తే.| **ధాత్రినిటమీఁద** - ధాత్రిన్ = భూమండలమునందు; ఇటమీద = ఇకపై; **వీతయాదవముగాఁగఁగడఁగి** - వీత = పోయిన; యాదవము = యాదవులు కలది; కాగన్ = అగునట్లు; కడగి = పూని; **సేయుదునని** - చేయుదును = చేసెదను; అని = అని; **దురాగ్రహముతోడఁబంతములు** - దురాగ్రహము = చెడ్డ కోపము; తోడన్ = తోటి; పంతములు = ప్రతిజ్ఞలు; పల్కి = పలికి; **యటఁజని** - అటన్ = అక్కడనుండి; చని = వెళ్ళిపోయి; **భరితనిష్ఠఁదపము** - భరిత = పూర్ణ; నిష్ఠన్ = నిష్ఠతో; తపమున్ = తపస్సు; **కావింపఁబూని** - కావింపన్ = చేయవలెనని; పూని = మొదలిడి; **సుస్థలమునందు** - సుస్థలమున్ = మంచిప్రదేశము; అందున్ = లో.

10.2-832-క.| **ధృతి** - ధృతిన్ = ధైర్యము; **వదలక** - వదలకన్ = విడువకుండ; **యుగ్రస్థితిఁబ్రతిదినమునుపిడికెఁడవనిరజమశనముగానతి** - ఉగ్ర = భయంకరమైన; స్థితిన్ = విధముగా; ప్రతిదినమున్ = రోజుకి; పిడికెడు = గుప్పెడు; అవనిరజమున్ = దుమ్ము; అశనముగా = ఆహారముగా; అతి = అత్యంత; **నియమముతోనా** - నియమము = నిష్ఠ; తోన్ = తోటి; ఆ = ఆ; **పశుపతి** - పశుపతిన్ = శివుని {పశుపతి - సర్వ జీవులకు ప్రభువు, శివుడు}; **శంకరు** - శంకరున్ = శివుని {శంకరుడు - లోకములకు మేలుచేయువాడు, శివుడు}; **ఫాలనయను** - ఫాలనయనున్ = శివుని {ఫాలనయనుడు - నుదుట కన్ను కలవాడు, శివుడు}; **భర్గునుమేశున్** - భర్గున్ = శివుని; ఉమేశున్ = శివుని {ఉమేశుడు - ఉమాదేవి భర్త, శివుడు}.

10.2-833-క.| చెదరని = చలింపని; **నిజభక్తినిదత్పదపద్మములాత్మ** - నిజ = తన; భక్తిని = భక్తితో; తత్ = అతని, ఆశివుని; పద = పాదములు అను; పద్మములున్ = పద్మములను; ఆత్మన్ = మనసునందు; నిలిపి = స్థిరపరచుకొని; పాయక = విడవకుండ; **యొక** - ఒక = ఒక; **యేఁడుదితక్రియ** - ఏడు = సంవత్సరకాలము; ఉదితక్రియన్ = పూనికతో; **భజియించిన** - భజియించినన్ = ఉపాసించగా; **మదనారియు** - మదనారియున్ = శివుడు; వాని = అతని; భక్తి = భక్తి యొక్క; **మహిమకు** - మహిమ = గొప్పదనమున; కున్ = కు; **వశుఁడై** - వశుడు = లొంగినవాడు; ఐ = అయ్యి.

10.2-834-క.| **బోరనఁబ్రత్యక్షంబై** - బోరనన్ = శీఘ్రముగ; ప్రత్యక్షంబు = ప్రత్యక్షము; ఐ = అయ్యి; **కోరినవరమేమియైనఁగొసరక** - కోరిన = కోరుకొనెడి; వరము = కోరిక; ఏమియైనన్ = ఏదైనాసరే; కొసరక = సంకోచింపకుండా; **యిత్తున్** - ఇత్తున్ = ఇచ్చెదను; వారక = సంకోచింపకుండా; **వేఁడుమటన్ననునా** - వేడుము = అడుగుము; అటన్ = అట; అన్ననున్ = అనగా; ఆ = ఆ; **రాజతపోధనుండు** - రాజ = రాజైన; తపః = తపస్సు అను; ధనుండు = ధనము కలవాడు; **హరునకుఁబ్రీతిన్** - హరున్ = శివుని; ప్రీతిన్ = మిక్కలి ఇష్టముతో.

10.2-835-తే.| **వందనంబాచరించి** - వందనంబు = నమస్కారము; ఆచరించి = చేసి; **యానందవికచవదనుఁడై** - ఆనంద = ఆనందముచే; వికచ = వికసించిన; వదనుడు = ముఖము కలవాడు; ఐ = అయ్యి; **నొసలంజలిఁగదియఁజేర్చి** - నొసలన్ = నుదుటి యందు; అంజలిన్ = జోడించినచేతులను; కదియన్ = దగ్గరకు; చేర్చి = చేర్చి; **శ్రితదయాకార** - శ్రిత = ఆశ్రితుల ఎడ; దయా = దయచూపెడి; ఆకారా = రూపముకలవాడా; **నన్ను** - నన్నున్ = నన్ను; **రక్షించెదేనినెఱుఁగ** - రక్షించెదేని = కాపాడెడు పక్షమున; ఎఱుగన్ = తెలియ; **వినిపింతు** - వినిపింతున్ = చెప్పెదను; వినుము = వినుము; **మదీప్సితంబు** - మత్ = నా యొక్క; ఈప్సితంబున్ = కోరికను.

10.2-836-తే.| గరుడ = గరుడులు; గంధర్వ = గంధర్వులు; యక్ష = యక్షులు; రాక్షస = రాక్షసులు; సురేంద్ర = దేవేంద్రుడు మున్నగు; **వరులచే** - వరులచేన్ = శ్రేష్ఠులచేకూడ; సాధ్యపడక = శక్యముకాకుండా; నా = నాకు; **వలయునెడలనభ్రపథమునఁదిరిగెడునట్టి** - వలయున్ = అవసరమైన; ఎడలన్ = చోట్లలో సమయములలో; అభ్ర = ఆకాశ; పథమునన్ = మార్గమున; తిరిగెడునట్టి = పోవునట్టి; మహిత = మహిమకల; వాహనము = వాహనమును; **నాకు** - నా = నా; కున్ = కు; **దయసేయు** - దయచేయు = ఇమ్ము; వరద = కోరినకోరిలిచ్చువాడ; **యీశ** - ఈశ = ఈశ్వరుడ.

10.2-837-వ.| అని = అని; **అభ్యర్థించినంబ్రసన్నుండై** - అభ్యర్థించినన్ = కోరగా; ప్రసన్నుండు = అనుగ్రహము కలవాడు; ఐ = అయ్యి; హరుండు = శివుడు; వాని = అతని; కోర్కి = కోరిక; **కనురూపంబైన** - కున్ = కు; అనురూపంబు = అనుగుణమైనది; ఐన = అయిన; **పురంబు** - పురంబున్ = నిర్మాణము; **నిర్మింప** - నిర్మింపన్ = తయారుచేయుటకు; మయుని = మయుడిని {మయుడు - దానవ శిల్పి}; **నియోగించిననతండునునట్ల** - నియోగించినన్ = నియమించగా; అతండును = అతను; అట్ల = ఆ విధముగా; **చేసెదనని** - చేసెదను = చేస్తాను; అని = అని; **కామగమనంబుననతివిస్తృతంబునుగా** - కామ = కోరినట్లు; గమనంబును = నడచుట; అతి = మిక్కిలి; విస్తృతంబునున్ = పెద్దది; కాన్ = అగునట్లు; **లోహంబున** - లోహంబునన్ = ఇనుముతో; నిర్మించి = తయారుచేసి; **సౌభకంబను** - సౌభకంబు = సౌభకము; అను = అనెడి; **నామంబిడి** - నామంబున్ = పేరు; ఇడి = పెట్టి; **సాల్వునకిచ్చిన** - సాల్వున్ = సాల్వున; కున్ = కు; ఇచ్చినన్ = ఇవ్వగా; **వాఁడునుబరమానందంబునం బొంది** - వాడును = అతను; పరమ = మిక్కుటమైన; ఆనందంబునన్ = ఆనందమును; ఒంది = పొంది; **తద్విమానారూఢుండై** - తత్ = ఆ; విమాన = విమానమునందు; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **యాదవులవలని** - యాదవుల = యాదవుల; వలని = అందలి; **పూర్వవైరంబుఁదలంచి** - పూర్వ = పూర్వపు; వైరంబున్ = పగను; తలంచి = గుర్తుచేసుకొని; **దర్పాంధచేతస్కుండై** - దర్ప = గర్వముచేత; అంధ = కళ్ళుకనిపించను; చేతస్కుండు = మనస్సు కలవాడు; ఐ = అయ్యి; **ద్వారకానగరంబుపైఁజని** - ద్వారకా = ద్వారకా; నగరంబున్ = పట్టణము; పైన్ = మీదకి; చని = దండెత్తి వెళ్ళి; **నిజసేనాసమేతంబుగాఁదత్పురంబు** - నిజ = తన; సేనా = సైన్యాల; సమేతంబుగా = సహా; తత్ = ఆ; పురంబున్ = పట్టణమును; నిరోధించి = ముట్టడించి.

10.2-838-సీ.| **సరిదుపవన** - సరిత్ = సెలయేర్లు; ఉపవన = ఉద్యానవనములు; **సరోవరములు** - సరోవరములున్ = చెరువులు; మాయించి = పాడుచేసి; **బావులుగలఁచి** - బావులున్ = నడబావులను; కలచి = కలచేసి; **కూపములు** - కూపములున్ = నూతులను; **సెఱిచి** - చెఱిచి = పాడుచేసి; **కోటలు** - కోటలున్ = కోటలను; **వెస** - వెసన్ = శీఘ్రముగ; **వీటతాటముల్గావించి** - వీటతాటముల్ = చిన్నాభిన్నము; కావించి = చేసి; పరిఖలు = అగడ్తలను; పూడ్చి = కప్పెట్టి; **వప్రములు** - వప్రములున్ = కోట ప్రాకారములు; ద్రొబ్బి = పడగొట్టి; **యట్టళ్లు** - అట్టళ్ళున్ = బురుజులమీది ఇళ్ళను; **ధరఁగూల్చి** - ధరన్ = నేలమీదకి; కూల్చి = పడగొట్టి; **యంత్రముల్దునుమాడి** - యంత్రముల్ = కీలుగల సాధనములను; తునుమాడి = విరగగొట్టి; **కాంచనధ్వజ** - కాంచన = బంగారు; ధ్వజ = స్తంభములమీది; **పతాకములు** - పతాకములున్ = జండాలను; **నఱకి** - నఱికి = కోసేసి; భాసుర = ప్రకాశవంతమైన; గోపుర = గోపురములు; **ప్రాసాదహర్మ్యేందుశాలాంగణములు** - ప్రాసాద = భవనములు; హర్మ్య = మేడలు; ఇందుశాలలు = చంద్రశాలలు; అంగణములు = ముంగిళ్ళు; భస్మములు = కాల్చి బూడిదగా; చేసి = చేసి.

10.2-838.1-తే.| విమల = సుద్ధమైన; **కాంచనరత్నాది** - కాంచన = బంగారు; రత్నా = మణులు; ఆది = మున్నగు; **వివిధవస్తు** - వివిధ = నానా విధములైన ; వస్తు = వస్తువుల; **కోటిసెల్లనునందంద** - కోటిన్ = సముదాయమును; ఎల్లనున్ = అంతటిని; అందంద = మరలమరల; కొల్లపుచ్చి = కొల్లగొట్టి; **ప్రజలఁజెఱపట్టి** - ప్రజలన్ = పురజనులను;

చెఱపట్టి = బంధించి; దొరలను = ప్రభువులను; భంగపెట్టి = అవమానించి; తఱిమి = తరిమి; యిబ్భంగిఁబెక్కుబాధల నలంచి - ఈ = ఈ; భంగిన్ = విధముగ; పెక్కు = అనేకములైన; బాధలన్ = బాధలతో; అలంచి = బాధించి.

10.2-839-చ.| మదముననంతఁబోవక - మదమునన్ = గర్వముతో; విమానయుతంబుగ - విమాన = విమానముతో; యుతంబుగన్ = కూడినవాడిగా; నభ్రవీథికిన్ - అభ్ర = ఆకాశ; వీధి = మార్గమున; కిన్ = కి; గొదకొని = విజృంబించి; యేపుమైనెగసి - ఏపుమై = అహంకారముతో; ఎగిసి = ఎగిరిపడి; కొంకక - కొంకకన్ = బెదరకుడ; శక్తి = శక్తి అను ఆయుధాలు; శిలామహీరుహ - శిలా = రాళ్ళు; మహీరుహ = చెట్లు; ప్రదరములోలిమైఁగురిసి - ప్రదరములు = బాణములు; ఓలిమైన్ = క్రమముగా; కురిసి = వానవలెవేసి; బంధురభూమిపరాగశర్కరల్ - బంధుర = ఉన్నతమైన {బంధుర - మధ్య ఎత్తుగా పక్కలకి పల్లంగా ఉండేభూమి, ఉన్నతమైనది}; భూమిన్ = నేలపై; పరాగ = దుమ్ము; శర్కరలున్ = గులకరాళ్ళు; వదలక - వదలకన్ = ఎడతెగకుండ; చల్లుచున్ = వేస్తూ; వలయవాయువుచే - వలయవాయువు = సుడిగాలి; చేన్ = చేత; దిశలావరించుచున్ - దిశలు = నలుదిక్కలు; ఆవరించుచున్ = కమ్మేస్తూ.

10.2-840-వ.| అట్టియెడ - అట్టి = అలాంటి; ఎడన్ = సమయమునందు.

10.2-841-క.| చటులపురత్రయదనుజోత్కట - చటుల = తిరుగుతుండెడి; పురత్రయదనుజ = త్రిపురాసురల యొక్క; ఉత్కట = మదమువలని; దుస్తర = దాటరాని; బాధ్యమానధారుణి - బాధ్యమాన = బాధింపపడుతున్న; ధారుణి = భూలోకము; గతి - గతిన్ = విధముగ; నప్పుటభేదనమెంతయు - ఆ = ఆ; పుటభేదనము = పట్టణము; ఎంతయు = ఎంతో ఎక్కువగా; విస్ఫుటపీడంజెంది - విస్ఫుట = అధికమైన; పీడన్ = బాధను; చెంది = పొంది; వగల - వగలన్ = సంతాపములుతో; సుడివడుచుండన్ - సుడివడుచున్ = గింగిరాలుపడుతు; ఉండెను = ఉండెను.

10.2-842-చ.| కని = చూసి; భగవంతుఁడున్ - భగవంతుడున్ = మహిమాన్వితుడు; రథిశిఖామణియున్నగు - రథి = రథి {రథి - రథమునెక్కి యుద్ధము చేయు యోధుడు , (మహారథుడు - పదకొండువేలమంది ( 11000) విలుకాండ్రతో పోరాడెడి యోధుడు, తనను సారథిని గుర్రములను కాపాడుకొనుచు పోరాడెడి యోధుడు 2)అతిరథుడు - పెక్కువిలుకాండ్రతో పోరాడెడి యొధుడు 3)సమరథుడు - ఒకవిలుకానితో సరిగనిలిచి పోరాడెడి యోధుడు 4)అర్థరథుడు - ఒక్కవిలుకానితో పోరాడెడి యోధుడు}; శిఖామణియున్ = ఉత్తముడు; అగు = ఐన; రౌక్మిణేయుఁడజ్జనముల నోడకుండుఁడని - రౌక్మిణేయుడు = ప్రద్యుమ్నుడు {రౌక్మిణేయుడు - రుక్మిణి కొడుకు, ప్రద్యుమ్నుడు}; ఆ = ఆ; జనములన్ = ప్రజలను; ఓడక = భయపడకుండ; ఉండుడు = ఉండండి; అని = అని; సంగరకౌతుకమొప్ప - సంగర = యుద్ధ; కౌతుకము = ఉత్సవము; ఒప్పన్ = కలుగగా; దివ్య = మహిమగల; సాధనములుఁబూని - సాధనములున్ = ఆయుధములను; పూని = ధరించి; సైనిక = సేనాజన; కదంబముగొల్వననూన - కదంబమున్ = సమూహము; కొల్వన్ = సేవించుచుండగా; అనూన = గొప్ప; మీన = చేపగుర్తుకల; కేతన = జండా యొక్క; రుచిగ్రాలనున్నతరథస్థితుఁడై - రుచి = కాంతులు; క్రాలన్ = రెపరెపలాడుతుండగా;

ఉన్నత = గొప్ప; రథ = రథమునందు; స్థితుడు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **పెడలెన్** - వెడలన్ = బయలుదేరెను; **రణోర్వికిన్** - రణ = యుద్ధ; ఉర్వి = భూమి; కిన్ = కి.

10.2-843-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.2-844-చ.| సమధిక = మిక్కిలి అదికమైన; **బాహుశౌర్యజిత** - బాహుశౌర్య = భుజబలముచేత; జిత = జయింపబడిన; **చండవిరోధులు** - చండ = భయంకరమైన; విరోధులు = శత్రువులు కలవారు; **వెళ్లిరున్నత** - వెళ్ళిరి = వెళ్ళారు; ఉన్నత = మిక్కలి ఇష్టముతో; **క్షమ** - క్షమన్ = తాలిమితో; గద = గదుడు; భానువింద = భానువిందుడు; శుక = శుకుడు; సాత్యకి = సాత్యకి; సారణ = సారణుడు; **చారుదేష్ణ** - చారుధేష్ణ = చారుధేష్ణుడు; సాంబ = సాంబుడు; మకరకేతనాత్మజ = అనిరుద్ధుడు {మకరకేతనాత్మజుడు - మకరకేతనుడు (మన్మథుడు) యొక్క ఆత్మజుడు (కొడుకు) , అనిరుద్ధుడు}; శ్వఫల్కతనూభవ = అక్రూరుడు {శ్వఫల్కతనూభవుడు - శ్వఫల్కముని కొడుకు , అక్రూరుడు}; **తత్సహోదర** - తత్ = అతని; సహోదర = తోడబుట్టినవారు; ప్రముఖ = మొదలైన; **యదూత్తముల్** - యదు = యదువంశ; ఉత్తముల్ = శ్రేష్ఠులు; **విమతభంజనులై** - విమత = శత్రువులను; భంజనులు = శిక్షించువారు; ఐ = అయ్యి; **కృతవర్మమున్నుగన్** - కృతవర్మ = కృతవర్మ; మున్నుగన్ = నాయకుడుగా.

10.2-845-క.| వారణ = ఏనుగులు; వాజి = గుర్రములు; స్యందన = రథములు; **వీరభటావలులు** - వీరభట = యొధులు; ఆవలులున్ = సమూహములు; **సనిరి** - చనిరి = వెళ్ళిరి; విశ్వము = లోకమంతా; **వడఁకన్** - వడకన్ = వణికిపోగా; **ఘోరాకృతి** - ఘోర = భీకరమైన; ఆకృతి = రూపములు కల; **వివిధాయుధ** - వివిధ = నానా విధములైన; ఆయుధ = ఆయుధముల యొక్క; **భూరిద్యుతులర్కబింబముంగబళింపన్** - భూరి = మిక్కుటమైన; ద్యుతుల్ = కాంతులు; అర్క = సూర్య; బింబమున్ = బింబమును; కబళింపన్ = మింగివేయగా.

10.2-846-వ.| చని = వెళ్ళి; **యా** - ఆ = ఆ; గోవిందనందన = ప్రద్యుమ్నుని; **స్యందనంబుం** - స్యందనంబున్ = రథమును; **బలసందోహంబునుందలకడచి** - బల = సేనా; సందోహంబును = సమూహమును; తలకడచి = దాటిపోయి; యదు = యాదవుల; సైన్యంబులు = సైన్యములు; **సాల్వబలంబులతోడందార్కొని** - సాల్వ = సాల్వుని; బలంబుల = సైన్యముల; తోడన్ = తోటి; తార్కొని = తాకి, ఎదుర్కొని; **బెరయునప్పుడు** - బెరయున్ = యుద్ధము చేయున్; అప్పుడు = సమయమునందు; **దేవదానవ** - దేవ = దేవతల; దానవ = రాక్షసుల; సంకుల = బాహాబాహి; **సమరవిధంబునందుములంబయ్యెనయ్యెడ** - సమర = యుద్ధము; విధంబునన్ = వలె; తుములు = దొమ్మిలు; అయ్యెన్ = జరిగినవి; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు;

10.2-847-మ.| వితత = విస్తారమైన; **జ్యాచయటంకృతుల్** - జ్యా = అల్లెతాళ్ళ, వింటినారుల; చయ = సమూహముల యొక్క; టంకృతుల్ = టం అనుశబ్దములు; **మదజలావిర్భూతశుండాల** - మదజల = మదజలముతోటి; ఆవిర్భూత =

పుట్టుచున్న; శుండాల = ఏనుగుల; **ఘీంకృతులుద్యద్భటహుంకృతుల్** - ఘీంకృతులున్ = ఘీంకారములు; ఉద్యత్ = ఉత్సాహము కల; భట = యోధుల; హుంకృతుల్ = హుంకారములు; **మహితభేరీభాంకృతుల్** - మహిత = గొప్ప; భేరీ = నగారాల; భాంకృతుల్ = భాంకారములు; **భీషణోద్ధతనిస్సాణధణంకృతుల్** - భీషణ = భీకరమైన; ఉద్ధత = అతిశయించిన; నిస్సాణ = ఢంకాల; ధణంకృతుల్ = ధణధణలు; **ప్రకటయోధవ్రాతసాహంకృతుల్** - ప్రకట = ప్రసిద్ధులైన; యోధ = వీరుల; వ్రాత = సమూహముల యొక్క; సాహంకృతుల్ = అహంకారముతోటిమాటలు; కుతలంబున్ = భూమండలము; దివి = ఆకాశమండలము; **నిండ** - నిండన్ = నిండిపోవునట్లు; **మ్రోసె** - మ్రోసెన్ = మోగినవి; **రిపుసంక్షోభంబుగా** - రిపు = శత్రువులకు; సంక్షోభంబుగా = కలతచెందునట్లుగా; భూవరా = రాజా.

10.2-848-మ.| **హరిరింఖారథనేమి** - హరి = గుర్రముల; రింఖా = గిట్టలచేత; రథ = తేరుల; నేమి = కడకమ్మిచేత, చక్రాలచే; **సద్భటపదవ్యాఘట్టనోద్ధూత** - సద్భట = కాల్బలము యొక్క ; పద = పాదముల; వ్యాఘట్టన = విశేషమైన తాకిడిచేత; ఉద్ధూత = రేగిన; **దుస్తరధూళీపటల** - దుస్తర = దాటరాని; ధూళీ = దుమ్ము; పటల = తెరలవలన; ప్రభూత = పుట్టిన; **నిబిడధ్వాంత** - నిబిడ = దట్టమైన; ధ్వాంత = చీకటిని; **ప్రవిధ్వంసకృత్కర** - ప్రవిధ్వంసకృత్ = అణిచేస్తున్న; కర = చేతులలోని; **శాతాసి** - శాత = వాడియైన; అసి = కత్తి; **గదాది** - గద = గద; ఆది = మున్నగువాని; **హేతిరుచులాకాశంబు** - హేతి = ఆయుధముల; రుచులు = కాంతులు; ఆకాశంబున్ = ఆకాశము; నిండన్ = వ్యాపించగా; **వియచ్చరదృక్కుల్** - వియచ్చర = ఆకాశగమనుల; దృక్కుల్ = చూపులు; **మిఱుమిట్లుగొల్ప** - మిఱుమిట్లు = చెదునట్లు; కొల్పన్ = చేయగా; **సమరోత్సాహంబు** - సమర = యుద్ధమునందు; ఉత్సాహంబు = ఆటోపము; **సంధిల్లఁగన్** - సంధిల్లగన్ = కలుగగా.

10.2-849-చ.| తలకొని = పూనుకొని; **సైనికుల్గవిసి** - సైనికుల్ = సైనికులు (ఉభయ పక్షపు); కవిసి = కూడి; తార్కొని = ఎదుర్కొని; పేర్కొని = కమ్ముకొని; పాసి = దూరమై; డాసి = సమీపించి; **యంకిలిగొనకెమ్ములమ్ములఁబగిల్చి** - అంకిలిగొనక = వెనుదీయకుండ; ఇమ్ములున్ = జీవమర్మస్థానములు; అమ్ములన్ = బాణములతో; పగిల్చి = చీల్చి; **నొగిల్చితరేతరుల్** - నొగిల్చి = నొప్పించి; ఇతరేతరుల్ = ఒండొరుల; తలల్ = తలకాయలను; **నలియఁగ** - నలియగన్ = నలిగిపోవునట్లు; మొత్తి = మోది; **యొత్తి** - ఒత్తి = కొట్టి; **నయనంబులు** - నయనంబులున్ = కళ్ళమ్మట; నిప్పులు = అగ్ని; **రాల** - రాలన్ = రాలగా; **లీలనొఁదలలు** - లీలన్ = అనాయాసముగా; తలలు = తలకాయలు; **లలాటముల్** - లలాయముల్ = నుదుర్లు; **ఘనగదాహతి** - ఘన = గొప్ప; గదా = గదల యొక్క; ఆహతిన్ = దెబ్బలతో; నొంచి = నొప్పించి; కలంచి = కలతపొందించి; **పోరఁగన్** - పోరగన్ = యుద్ధము చేయగా.

10.2-850-వ.| **అయ్యవసరంబునంబ్రద్యుమ్నుండుగనుంగొని** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; ప్రద్యుమ్నుండు = ప్రద్యుమ్నుడు; కనుంగొని = చూసి.

10.2-851-మ.| **అనయంబుంగలుషించి** - అనయంబున్ = మరిమరి; కలుషించి = కోపించి; సౌభపతి = సాల్వుని యొక్క {సౌభపతి - సౌభకము యజమాని , సాల్వుడు}; **మాయాకోట్లు** - మాయా = మాయలు; కోట్లు = అనేకమైనవానిని;

చంచచ్ఛరాసన - చంచత్ = మెరుస్తున్న; శరాసన = ధనుస్సునుండి; నిర్ముక్త = వదలబడిన; నిశాత = మిక్కిలి వాడియైన; దివ్యమహితాస్త్రశ్రేణిచేఁదత్‌క్షణంబున - దివ్య = దివ్యమైన; మహిత = మహిమగల; అస్త్ర = బాణముల; శ్రేణి = వరుసల; చేన్ = చేత; తత్‌క్షణంబునన్ = వెంటనే; లీలాగతి - లీలాగతిన్ = అనాయసముగా; నభ్రగుల్ = ఆకాశగమనులు, దేవతలు; మనములన్ = మనస్సులందు; భూషింప - భూషింపన్ = మెచ్చుకొనగా; మాయించె నవ్వనజాతాప్తుఁడు - మాయించెన్ = అణగగొట్టెను; ఆ = ఆ; వనజాతాప్తుడు = సూర్యుడు {వనజాతాప్తుడు - పద్మముల హితుడు, సూర్యుడు}; భూరి = మిక్కుటమైన; సంతమసమున్ = గాఢమైన చీకటిని; వారించు = తొలగించు; చందంబునన్ = విధముగా.

10.2-852-వ.| మఱియును = ఇంకను.

10.2-853-చ.| అతిరథికోత్తముండనుదంచిత - అతిరథిక = అతిరథులలో; ఉత్తముండు = శ్రేష్ఠుడు; అనన్ = అనగా; ఉదంచిత = మిక్కిలిచక్కనైన; కాంచనపుంఖ - కాంచన = బంగారు; పుంఖ = పిడులు కల {పింఛ - బాణము వెనుక నారిని సంధించుటకైన రెక్కలవంటివి}; పంచవింశతి = ఇరవైయైదు (25); విశిఖంబులన్నతని - విశిఖంబులన్ = బాణములచేత; అతనిన్ = అతని, సాల్వుని యొక్క; సైనికపాలుని - సైనికపాలునిన్ = సేనానాయకుని; నొంచి = నొప్పించి; యుగ్రుఁడై - ఉగ్రుడు = భయంకరుడు; ఐ = అయ్యి; శత = నూరు (100); శతకోటికోటినిభసాయకముల్ - శతకోటి = వజ్రాయుధముల; కోటి = కోటిసంఖ్యగలవానితో; నిభ = సమానమైన; సాయకముల్ = బాణములను; పరఁగించి - పరగించి = ప్రయోగించి; సాల్వభూపతి - సాల్వ = సాల్వ; భూపతిన్ = రాజు; కకుదంబునొంచి - కకుదంబున్ = మెడభాగము; నొంచి = నొప్పించి; లయభైరవుకైవడిఁబేర్చి - లయ = ప్రళయకాలపు; భైరవు = కాల భైరవుని; కైవడిన్ = వలె; పేర్చి = చెలరేగి; వెండియున్ = మఱియును.

10.2-854-చ.| పదిపది = పదేసి(10) చొప్పున; యమ్ములన్ - అమ్ములన్ = బాణములతో; మనుజపాలవరేణ్యుల - మనుజపాల = రాజ; వరేణ్యులన్ = ఉత్తములను; నొంచి = బాధించి; రోషముంగదురఁగ - రోషమున్ = రోషము; కదురగన్ = అతిశయించగా; మూఁడుమూఁడు - మూడుమూడు = మూడేసి (3) చొప్పున; శితకాండములన్ - శిత = వాడియైన; కాండములన్ = బాణములతో; రథ = రథములను; దంతి = ఏనుగులను; వాజులంజదియఁగనేసి - వాజులన్ = గుఱ్ఱాలను; చదియగన్ = చితక; ఏసి = కొట్టి; యొక్కొక - ఒక్కొక్క = ఒక్కొక్క; నిశాతశరంబున - నిశాత = మిక్కలి వాడియైన; శరంబునన్ = బాణములతో; సైనికావలిన్ - సైనిక = పదాతిసైనికుల; ఆవలిన్ = సమూహమును; మదములడంచి - మదములు = గర్వాలు; అడించి = అణగగొట్టి; యిట్లతఁడమానుషలీలఁ బరాక్రమించినన్ - ఇట్లు = ఇలా; అతడు = అతను; అమానుష = మావవాతీతమైన; లీలన్ = విలాసములతో; పరాక్రమించినన్ = పరాక్రమముచూపగా.

10.2-855-క.| దుర్మానవహరునద్భుత - దుర్మానవ = దుష్టుల; హరున్ = నాశముచేయువాని; అద్భుత = ఆశ్చర్యకరమైన; కర్మమునకునుభయసైనికప్రకరంబుల్ - కర్మమున్ = నైపుణ్యమున; కున్ = కు; ఉభయ = రెండు పక్షముల; సైనిక = సేనల; ప్రకరంబుల్ = సమూహములు; నిర్మలమతి - నిర్మల = కపటులేని; మతిన్ = బుద్ధితో;

నుతియించిరి = స్తుతించిరి; భర్మాచలధైర్యు - భర్మాచల = మేరుపర్వతమంత; ధైర్యున్ = ధైర్యము కలవానిని; విగతభయుఁబ్రద్యుమ్నున్ - విగత = లేని; భయున్ = భయముకలవానిని; ప్రద్యుమ్నున్ = ప్రద్యుమ్నుడిని.

10.2-856-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.2-857-ఉ.| సాంబుని = సాంబుని; సాల్వవిభుఁడు - సాల్వ = సాల్వ; విభుడు = రాజు; సాయకజాలములేసి - సాయక = బాణముల; జాలమున్ = సమూహమును; ఏసి = వేసి; నొంచినన్ = బాధించగా; జాంబవతీతనూభవుఁడు - జాంబవతీతనూభవుండు = సాంబుడు; చాపము - చాపమున్ = ధనుస్సును; సజ్యము = నారికలదిగా; సేసి - చేసి = చేసి; డాసి = చేరి; సాల్వుంబదియేను - సాల్వున్ = సాల్వుని; పదియేను = పదిహేను (15); తూపుల - తూపులన్ = బాణములతో; నవోన్నతవక్షముగాఁడనేసి - నవనవోన్నత = మిక్కిలి ఎత్తైన ; వక్షమున్ = వక్షస్థలమును; కాడన్ = నాటునట్లు; ఏసి = వేసి; శాతాంబకవింశతిన్నతని - శాత = వాడియైన; అంబక = బాణములు; వింశతిన్ = ఇరవై (20) యింటితో; అతని = అతని యొక్క; సౌభకమల్లలనాడనేసినన్ - సౌభకము = సౌభక విమానము ; అల్లలనాడన్ = ఊగిసలాడిపోగా; ఏసినన్ = ప్రయోగించగా.

10.2-858-చ.| గదుఁడు - గదుడు = గదుడు; మహోగ్రవృత్తి - మహా = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; వృత్తిన్ = విధముగా; నిజకార్ముక - నిజ = తన; కార్ముక = ధనుస్సునుండి; నిర్గతవిస్ఫురద్విధుంతుద - నిర్గత = వెలువడు; విస్ఫురత్ = విశేషముగాప్రకాశించుచున్న; విధుంతుద = రాహువు {విధుంతుదుడు - చంద్రుని బాధపెట్టు వాడు, రాహువు}; వదనాభబాణవితతుల్ - వదన = నోరు; ఆభ = వంటి; బాణ = బాణముల; వితతుల్ = సమూహముల; పరఁగించి - పరగించి = ప్రయోగించి; విరోధిమస్తముల్ - విరోధి = శత్రువుల; మస్తముల్ = తలలను; గుదులుగ - గుదులుగన్ = కట్టలుగా; గ్రుచ్చి = కట్టి; యెత్తుచునకుంఠిత - ఎత్తుచున్ = లేపేస్తూ; అకుంఠిత = మొక్కవోని; విక్రమకేళిలోలుఁడై - విక్రమ = పరాక్రమముచూపు; కేళీ = ఆట యందు; లోలుడు = నిమగ్నమైనవాడు; ఐ = అయ్యి; చదల - చదలన్ = ఆకాశమునందు; సురల్ = దేవతలు; నుతింప - నుతింపన్ = కీర్తిస్తుండగా; రథిసత్తముఁడొప్పె - రథి = రథికులలో; సత్తముడు = సమర్థుడు; ఒప్పెన్ = ప్రకాశించెను; నరేంద్రచంద్రమా = రాజోత్తమ.

10.2-859-ఉ.| సాత్యకి = సాత్యకి; చండరోషమున - చండ = తీవ్రమైన; రోషమునన్ = కోపముతో; సాల్వమహీవరు - సాల్వ = సాల్వదేశపు; మహీవరున్ = రాజును; భూరిసౌభ - భూరి = మిక్కిలి పెద్దదైన; సౌభ = సౌభక విమానముతో; సాంగత్య = కూడియున్న; చతుర్విధోగ్రబల - చతుర్విధ = చతురంగ; ఉగ్ర = భీకరమైన; బల = సైన్యము అను; గాఢతమఃపటలంబు - గాఢ = దట్టమైన; తమః = చీకట్ల; పటలంబున్ = సమూహమును; భాసురాదిత్య - భాసుర = ప్రకాశవంతమైన; ఆదిత్య = సూర్యుని; మయూఖ = కిరణముల; పుంజరుచితీవ్రశరంబులఁజూపి - పుంజ = సమూహముయొక్క; రుచి = వంటి; తీవ్ర = వాడికలవియైన; శరంబులన్ = బాణములను; చూపి = ప్రయోగించి; సైనిక =

సేనలచేత; **స్తుత్యపరాక్రమప్రకట** - స్తుత్య = స్తుతింపబడిన; పరాక్రమ = శౌర్యము; ప్రకట = ప్రదర్శించిన; **దోర్బలుఁడై** - దోర్బలుడు = భుజబలము కలవాడు; ఐ = అయ్యి; **విలసిల్లె** - విలసిల్లెన్ = ప్రకాశించెను; భూవరా = పరీక్షిన్మహారాజా.

10.2-860-ఉత్సా.| **భానువిందుఁడుద్ధతిన్** - భానువిందుడు = భానువిందుడు; ఉద్ధతిన్ = అతిశయముతో; **విపక్షపక్షసైన్యదుర్మాన** - విపక్ష = శత్రుపక్షముయొక్క; సైన్య = సేనల యొక్క; దుర్మాన = మహాచెడ్డగర్వము అను; **కాననానలోపమాన** - కాననన్ = అడవిని; అనల = అగ్నితోటి; ఉపమాన = పోల్చదగిన; చండ = తీక్ష్ణమైన; **సంతానమూననేసి** - సంతానమున్ = సమూహమును; ఊనన్ = నాటినట్లు; ఏసి = ప్రయోగించి; చూర్ణితంబు = పచ్చడి; **చేసెఁజాపవిద్యా** - చేసెన్ = చేసెను; చాపవిద్యా = విలువిద్యా; **నిరూఢి** - నిరూఢిన్ = నేర్పుచేత; **దేవతావితానమిచ్చ** - దేవతా = దేవతల; వితానము = సమూహము; ఇచ్చన్ = ఇష్టముగా; **మెచ్చఁగాన్** - మెచ్చగాన్ = మెచ్చుకొనునట్లు.

10.2-861-ఉత్సా.| **చారుదేష్ణుఁడాగ్రహించి** - చారుధేష్ణుడు = చారుధేష్ణుడు; ఆగ్రహించి = కోపించి; **శత్రుభీషణోగ్రదోస్సార దర్పమేర్పడన్** - శత్రు = శత్రువుల; భీషణ = భయంకరమైన; ఉగ్ర = తీక్ష్ణమైన; దోస్సార = భుజబలమువలని; దర్పము = మదము; ఏర్పడన్ = తెలిబడునట్లుగా; నిశాత = మిక్కలి వాడియైన; **బాణకోటిచే** - బాణ = బాణముల; కోటి = సమూహముల; చేన్ = చేత; దారుణ = తీక్షణమైన; **ప్రతాపసాల్వదండనాథ** - ప్రతాప = పరాక్రమము కల ; సాల్వ = సాల్వుని యొక్క; దండనాథ = సేనానాయకుల; మండలిన్ = సమూహమును; మారి = మారి అను దేవత; **రేఁగినట్లు** - రేగినట్లు = చెలరేగినట్లుగా; **పిల్కుమార్చి** - పిల్కుమారి = చంపి; పేర్చి = అతిశయించి; **యార్చినన్** - ఆర్చినన్ = సింహనాదముచేయగా.

10.2-862-క.| **శుకుఁడాయోధన** - శుకుడు = శకుడు అనువాడు; ఆ = ఆ; యోధన = యుద్ధమునందు; **విజయోత్సుకమతి** - విజయ = గెలుచుటందు; ఉత్సుకమతిన్ = తమకముతో; **బాహాబలంబు** - బాహాబలమున్ = భుజబలము; **చొప్పడ** - చొప్పడన్ = విశదమగునట్లు; **విశిఖప్రకరంబులఁదను** - విశిఖ = బాణముల; ప్రకరంబులన్ = సమూహములచేత; తనున్ = తనను; **శౌర్యాధికుఁడన** - శౌర్య = వీరా; అధికుడు = అగ్రేసరుడు; అనన్ = అనునట్లు; **విద్వేషిబలతతింబరిమార్చెన్** - విద్వేషి = శత్రు; బల = సేనా; తతిన్ = సమూహమును; పరిమార్చెన్ = చంపెను.

10.2-863-ఉ.| **సారణుఁడేపుమైఁగదిసి** - సారణుడు = సారణుడు; ఏపుమై = గర్వముతో; కదిసి = చేరి; **శాత్రవవీరులు** - శాత్రవ = శత్రు; వీరులన్ = శూరులను; **సంచలింప** - సంచలింపన్ = కలతచెందేలా; **దోస్సారమెలర్పఁగుంత** - దోస్సారమున్ = భుజబలము; ఎలర్పన్ = అతిశయించగా; కుంత = ఈటెలు; శర = బాణములు; శక్తి = శక్తి ఆయుధము; గదా = గదాయుధము; **క్షురికాది** - క్షురికా = చురకత్తి; ఆది = మున్నగు; హేతులన్ = ఆయుధములచేత; **వారక** - వారకన్ = వెనుదీయక; వాజి = గుర్రములు; దంతి = ఏనుగులు; **రథవర్గములందునుమాడి** - రథ = రథములు; వర్గములన్ = సమూహములను; తునుమాడి = చంపి; కాల్వురన్ = కాల్బంటులను; **వీరముతోడఁబంపె** - వీరము = పరాక్రమము; తోడన్ =

తోటి; పంపెన్ = పంపించెను; **జమువీటికిఁగాపురముగ్రమూర్తియై** - జము = యముని; వీటి = పట్టణమున; కిన్ = కు; కాపురమున్ = కాపురముండుటకు; ఉగ్ర = భయకరమైన; మూర్తి = స్వరూపము కలవాడు; ఐ = అయ్యి.

10.2-864-క.| **అక్రూరుఁడుదదనుజులునవక్రపరాక్రమము** - అక్రూరుడు = అక్రూరుడు; తత్ = అతని; అనుజులున్ = సోదరులు; అవక్ర = తిరుగులేని; పరాక్రమము = పరాక్రమముతో; మెఱసి = విజృంభించి; పైరుల = శత్రువుల; **బాహావిక్రమమున** - బాహావిక్రమమునన్ = భుజబలముతో; వధియించిరి = చంపిరి; చక్ర = చక్రాయుధములు; **ప్రాసాది** - ప్రాస = ఈటెలు; ఆది = మున్నగు; వివిధ = నానావిధములైన; **సాధనములచేన్** - సాధనముల = ఆయుధముల; చేన్ = చేత.

10.2-865-మ.| కృతవర్మ = కృతవర్మ అను; క్షితినాయకుండు = రాజు; **విశిఖశ్రేణింబ్రమత్తార్యధిశ్రిత** - విశిఖ = బాణముల; శ్రేణిన్ = పరంపరచేత; ప్రమత్తర్య = పరాకుపడిన; అధిశ్రిత = శత్రువుల యొక్క; **వర్మంబులఁజించి** - వర్మంబులన్ = కవచములను; చించి = చించి; **మేనుల** - మేనులన్ = దేహములను; **శతచ్ఛిద్రంబులంజేయనద్భుతకర్మంబని** - శత = నూరేసి (100); ఛిద్రంబులన్ = రంధ్రములు కలవానినిగా; చేయన్ = చేయగా; అద్భుత = ఆశ్చర్యకరమైన; కర్మంబు = పని; అని = అని; సైనికుల్ = సైనికులు; **పొగడ** - పొగడన్ = కీర్తిస్తుండగా; **శత్రుల్‌దూలుచో** - శత్రుల్ = శత్రువులు; తూలుచోన్ = తూలిపోయిన ఎడల; **సంగరక్షితి** - సంగర = యుద్ధ; క్షితి = భూమి; **ధర్మంబుఁదలంచి** - ధర్మంబున్ = ధర్మమును; తలంచి = తలచి; **కాచె** - కాచెన్ = రక్షించెను; రథిక = రథికులలో; శ్రేష్ఠుండు = ఉత్తముడు; భూమీశ్వరా = రాజా.

10.2-866-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; **సాల్వుండుగోపోద్దీపిత** - సాల్వుండు = సాల్వుడు; కోప = కోపముచేత; ఉద్దీపిత = మండిపోతున్న; **మానసుండై** - మానసుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; **యుండ** - ఉండన్ = ఉండగా; **మాయావిడంబకంబైన** - మాయా = మాయను; విడంబకంబు = ప్రయోగించునది; ఐన = అయిన; **సౌభకంబప్పుడు** - సౌభకంబు = సౌభకము; అప్పుడు = అప్పుడు.

10.2-867-సీ.| **ఒకమాటు** - ఒక = ఒక; మాటు = సారి; **నభమునఁబ్రకటంబుగాఁదోఁచునొకమాటు** - నభమునన్ = ఆకాశమునందు; ప్రకటంబుగా = విశదముగా; తోచున్ = కనబడును; ఒక = ఒక; మాటు = సారి; **ధరణిపైనొయ్య** - ధరణి = నేల; పైన్ = మీద; ఒయ్యనన్ = చటుక్కున; **నిలుచునొకమాటు** - నిలుచున్ = నిలబడును; ఒక = ఒక; మాటు = సారి; **శైలమస్తకమున** - శైల = కొండ; మస్తకమున్ = శిఖరముపై; **వర్తించునొకపరిఁజరియించునుదధి** - వర్తించున్ = తిరుగును; ఒక = ఒక; పరి = సారి; చరియించును = తిరుగును; ఉదధి = సముద్రము; **నడుమనొక్క** - నడుమ = మధ్యలో; ఒక్క = ఒక; **తోయంబుననొక్కటియై** - తోయంబునన్ = సారి; ఒక్కటి = ఒకటేగా; ఐ = అయ్యి; **యుండునొక్కెడఁగనుఁగొనఁబెక్కులగుననొకమాటు** - ఉండున్ = ఉండును; ఒక్క = ఒక; ఎడన్ = సమయమునందు; కనుగొనన్ = చూడగా; పెక్కులు = అనేకములుగా; అగును = ఐ కనబడును; ఒక = ఒక; మాటు = సారి; **సాల్వసంయుక్తమై** - సాల్వ = సాల్వునితో; సంయుక్తము = కూడినది; ఐ = అయ్యి; **పొడసూపునొక** - పొడచూపు =

కనబడును; ఒక = ఒక; **తోయమన్నియునుడిగి** - తోయమున్ = సారి; అన్నియున్ = అన్నిటిని; ఉడిగి = వదలిపెట్టి; **తోఁచునొక్కతేప** - తోచున్ = కనబడును; ఒక్క = ఒక; తేప = సారి.

10.2-867.1-ఆ.| **కొఱవి** - కొఱవిన్ = కొరకంచు, నిప్పుకొసనున్నకర్ర; **యుడుగక** - ఉడుగక = ఎడతెగకుండ; త్రిప్పిన = తిప్పెడి; **గతి** - గతిన్ = విధముగా; **మహోగ్రవృత్తిఁగానవచ్చు** - మహా = మిక్కిలి; ఉగ్ర = భయంకరమైన; వృత్తిన్ = విధముగా; కానవచ్చున్ = కనబడును; **మఱియుఁబెక్కు** - మఱియున్ = ఇంక; పెక్కు = అనేక; **గతుల** - గతులన్ = విధములుగా; **నరివరుల్గలఁగంగఁదిరిగె** - అరి = శత్రు; వరుల్ = శ్రేష్ఠులు; కలగంగన్ = కలతచెందగా; తిరిగె = తిరిగెను; సౌభకంబు = సౌభకము; ధీవరేణ్య = జ్ఞానశ్రేష్ఠుడా.

10.2-868-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; సౌభకంబు = సౌభకము; **వర్తించుటంజేసి** - వర్తించుటన్ = మెలగుట; చేసి = వలన; **యదుసైన్యంబులచే** - యదు = యదువుల; సైన్యంబుల = సైన్యముల; చేన్ = చేత; **దైన్యంబునొందిన** - దైన్యంబున్ = దీనత్వమును; ఒందిన = పొందిన; **నిజసైన్యంబుల** - నిజ = తన; సైన్యంబుల = సైన్యములను; **మరలంబురికొల్పి** - మరలన్ = తిరిగి; పురికొల్పి = ప్రేరేపించి; **సాల్వుండప్పుడు** - సాల్వుండు = సాల్వుడు; అప్పుడు = అప్పుడు;

10.2-869-క.| **స్ఫురదనలాభశరంబులు** - స్ఫురత్ = ప్రస్ఫుటమైన; అనల = అగ్ని; ఆభ = వంటి; శరముల్ = బాణములను; **పొరిఁబొరి** - పొరిపొరిన్ = అధికముగా; **బుంఖానుపుంఖములుగానేయందెరలియు** - పుంఖానుపుంఖములుగా = పింజపింజనుతాకునట్లు; ఏయన్ = వేయగా; తెరలియున్ = చలించినను; **మరలియు** - మరలియున్ = వెనుదిరిగి; **మురిసియు** - మురిసియున్ = విరిగిపోయి; **విరిసియుఁబిఱుతివక** - విరిసియున్ = చెదిరిపోయి; పిఱుతివక = వెనుకకు తిరుగకుండ; **పోరె** - పోరెన్ = యుద్ధముచేసినవి; **వెస** - వెసన్ = వడిగా; **యదుబలముల్** - యదు = యదువుల; బలముల్ = సేనలు.

10.2-870-క.| **అయ్యెడ** - ఆ = ఆ; ఎడన్ = సంయమునందు; మానము = గౌరవబుద్ధిని; **వదలక** - వదలకన్ = వదిలిపెట్టకుండ; **డయ్యక** - డయ్యకన్ = బెదరకుండ; **మగపాడితో** - మగ = పురుషధర్మమునకు; పాడి = తగినదాని; తోన్ = తోటి; **దృఢంబుగఁబోరన్** - దృఢంబుగన్ = గట్టిగా; పోరన్ = పోరగా; **దయ్యమెఱుంగును** - దయ్యము = దేవుడికే; ఎఱుంగును = తెలియును; **నెక్కటి** - ఎక్కటి = అసహాయపు; **కయ్యంబపుడయ్యెఁబేరుగల** - కయ్యంబు = పోరు; అపుడు = అప్పుడు; అయ్యెన్ = అయినది; పేరుగల = ప్రసిద్ధులైన; **యోధులకున్** - యోధుల్ = వీరుల; కున్ = కు.

10.2-871-క.| మును = మునపు; **ప్రద్యుమ్నకుమారుని** - ప్రద్యుమ్న = ప్రద్యుమ్నుడు అను; కుమారుని = బాలుని; **ఘననిశితాస్త్రములచేతఁగడు** - ఘన = గొప్ప; నిశిత = వాడియైన; అస్త్రముల = అస్త్రముల {అస్త్రము - మంత్ర ప్రయోగముగల మహిమగల ఆయుధములు}; చేతన్ = వలన; కడు = మిక్కలి; నొచ్చిన = బాధనొందిన; **సాల్వునిమంతిరి** - సాల్వుని =

సాల్వుని యొక్క ; మంతిరి = మంత్రి; **ద్యుమనాముఁడు** - ద్యుమ = ద్యుముడు అను ; నాముడు = పేరుకలవాడు; సునిశిత = మిక్కలితీవ్రమైన; **గదచేనమర్చి** - గదన్ = గద; చేన్ = చేతిలో; అమర్చి = ధరించి; **సుమహితశక్తిన్** - సు = మిక్కిలి; మహిత = అధికమైన; శక్తి = శక్తి; తోన్ = తోటి.

10.2-872-చ.| పెరవును = సుళువు; **లావుఁజేవయును** - లావున్ = బలము; చేవయున్ = ధైర్యము; **వీరముఁబీరముగల్గి** - వీరమున్ = శౌర్యము; బీరమున్ = పరాక్రమము; కల్గి = కలవాడై; డాసి = చేరి; **యా** - ఆ = ఆ యొక్క; సరసిజనాభనందను = ప్రద్యుమ్నుని {సరసిజనాభనందడు - పద్మనాభుని (కృష్ణుని) కొడుకు , ప్రద్యుమ్నుడు}; **విశాలభుజాంతరముంబగిల్చినన్** - విశాల = వెడల్పైన; భుజాంతరమున్ = వక్షస్థలమును; పగిల్చినన్ = పగులునట్లు కొట్టగా; **విరవిరవోయి** - విరవిరపోయి = దిగ్భ్రమము పొంది; మేను = దేహమునందు; **నిడువెండ్రుకపెట్టఁగఁజేతిఁ** - నిడువెండ్రుకపెట్టగన్ = గగుర్పాటునొంది; చేతిన్ = చేతిలోని; **సాధనోత్కరములుదేరిపై** - సాధన = ఆయుధముల; ఉత్కరమున్ = సమూహమును; తేరి = రథము; పైన్ = మీద; వదలి = వదలిపెట్టి; **కన్నులుమూయుచు** - కన్నులున్ = కళ్ళను; మూయుచున్ = మూసికొనుచు; **మూర్ఛనొందినన్** - మూర్ఛన్ = స్పృహతప్పుటను; ఒందినన్ = పొందగా.

10.2-873-ఆ.| **సమరధర్మవేది** - సమర = యుద్ధ; ధర్మ = నీతిని; వేది = తెలిసినవాడు; **సమధికనయవాది** - సమధిక = అత్యధికమైన; నయవాది = న్యాయముగమాట్లాడువాడు; **దారుకునిసుతుండు** - దారుకుని = దారుకుని యొక్క {దారుకుడు - కృష్ణుని రథసారథి}; సుతుండు = కొడుకు; **ధైర్యయుతుఁడు** - ధైర్య = ధైర్యము; యుతుడు = కలవాడు; **రథముఁదోలికొనుచు** - రథమున్ = రథమును; తోలికొనుచు = నడుపుకొనుచు; రణభూమి = యుద్ధభూమినుండి; వెడలి = బయలుదేరి; **వే** - వేన్ = వేగముగా; చనియె = పోయెను; **మూర్ఛదేఱి** - మూర్ఛదేఱి = స్మృతితెలిసి; శంబరారి = ప్రద్యుమ్నుడు {శంబరారి - శంబరాసురుని శత్రువు, ప్రద్యుమ్నుడు}.

10.2-874-ఉ.| **సారథిఁజూచి** - సారథిన్ = సారథిని; చూచి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా ; అనియె = పలికెను; **శాత్రవవీరులు** - శాత్రవ = శత్రు; వీరులు = యోధులు; **సూచి** - చూచి = చూసి; **నవ్వఁగాఁదేరు** - నవ్వగాన్ = పరిహసించగా; తేరున్ = రథమును; **రణక్షితిన్** - రణ = యుద్ధ; క్షితిన్ = భూమినుండి; **వెడలఁదెచ్చితి** - వెడలన్ = బయటకు; తెచ్చితి = తీసుకొచ్చావు; **తెచ్చితి** - తెచ్చితివి = తీసుకొచ్చావు; **దుర్యశంబు** - దుర్యశంబున్ = అపకీర్తిని; **పంకేరుహనాభుడున్** - పంకేరుహనాభుడున్ = కృష్ణుడు; **హలియు** - హలియున్ = బలరాముడు; గేలికొనన్ = ఎగతాళిచేయగా; **యదువంశసంభవుల్** - యదు = యాదవ; వంశ = వంశమున; సంభవుల్ = పుట్టినవారు; **బీరముదప్పి** - బీరమున్ = పరాక్రమము; తప్పి = హీనులై; **యుప్పగిదిఁబెల్కుఱి** - ఈ = ఈ; పగిదిన్ = విధముగ; పెల్కుఱి = విహ్వాలులై, బెదిరిపోయినవారై; పోవుదురే = పారిపోతారా; రణంబునన్ = యుద్ధమునుండి.

10.2-875-వ.| **అనిననతండతనికిట్లనియె** - అనినన్ = అనగా; అతండు = అతను; అతని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-876-క.| రథి = రథములోనుండువాడు; **రిపుచే** - రిపు = శత్రువు; చేన్ = చేత; నొచ్చిన = దెబ్బతిన్నచో; **సారథియును** - సారథియున్ = రథమునడపువాడు; **సారథియునొవ్వ** - సారథియున్ = సారథి; నొవ్వన్ = దెబ్బతిన్నచో; **రథియునుగావంబృథు** - రథియునున్ = రథి; కావన్ = కాపాడుట; పృథు = గొప్ప; **సమరధర్మమిఁకనవ్యథచిత్తుఁడవగుచుఁగడఁగు** - సమర = యుద్ధ; ధర్మము = నీతి; ఇకన్ = ఇంక; అవ్యథ = నిర్విచారమైన; చిత్తుడవు = మనస్సు కలవాడవు; అగుచున్ = ఔతు; కడగుము = పూనుము; **వైరుల** - వైరులన్ = శత్రువులను; గెలువన్ = జయించవలెను.

10.2-877-వ.| **అనిన** - అనినన్ = అనగా; విని = విని.

10.2-878-ఉ.| **సంచితభూరిబాహుబలశౌర్యుఁడు** - సంచిత = కూడబెట్టుకొన్న; భూరి = అత్యధికమైన; బాహుబల = భుజబలము కల; శౌర్యుడు = శూరత్వము కలవాడు; **సారథిమాటకాత్మ** - సారథి = రథసారథి యొక్క ; మాట = చెప్పినమాట; కున్ = కు; ఆత్మన్ = మనస్సునందు; మోదించి = సంతోషించి; **యుదాత్త** - ఉదాత్త = ఘనమైన; **కాండరుచిదీపితచాపముఁదాల్చి** - కాండ = బాణముల; రుచి = కాంతిచేత; దీపిత = ప్రకాశించుచున్న; చాపమున్ = వింటిని; తాల్చి = ధరించి; **మౌర్వి** - మౌర్విన్ = వింటినారిని; సారించి = మీటి; **గుణధ్వనిన్** - గుణ = ఆ అల్లెతాడు యొక్క; ధ్వనిని = శబ్దముతో; **బృహదరిప్రకరంబుల** - బృహత్ = పెద్ద; అరి = శత్రు; ప్రకరములన్ = సమూహములను; **భీతి** - భీతిన్ = భయమునందు; ముంచి = ముంచి; **తోలించె** - తోలించెన్ = నడిపింపజేసెను; **రథంబు** - రథంబున్ = రథమును; మేదిని = నేల; **చలింపఁగనా** - చలింపన్ = అదిరిపోగా; ఆ = ఆ యొక్క; **ద్యుముమీఁద** - ద్యుము = ద్యుముని; మీదన్ = పైకి; నేర్పునన్ = నేర్పరితనముతో.

10.2-879-వ.| అట్లు = అలా; డగ్గఱి = సమీపించి.

10.2-880-చ.| **అరితనువష్టబాణములనాగ్రహవృత్తిఁబగిల్చి** - అరి = శత్రువు యొక్క; తనువున్ = దేహమును; అష్ట = ఎనిమిది (8); బాణములన్ = బాణములతో; ఆగ్రహ = కోపముకల; వృత్తిన్ = నడవడికతో; పగిల్చి = పగులునట్లు కొట్టి; **నాల్గింటందురగములన్** - నాల్గింటన్ = నాలుగింటితో (4); తురగములన్ = గుర్రములను; వధించి = చంపి; **యొక** - ఒక = ఒక; **తూపున** - తూపునన్ = బాణముతో; **సారథిఁద్రుంచి** - సారథిన్ = రథసారథిన్; త్రుంచి = చంపి; **రెంటనిష్ఠురతర** - రెంటన్ = రెండింటితో (2); నిష్ఠురతర = మిక్కలికఠినమైన {నిష్ఠురము - నిష్ఠురతరము - నిష్ఠురతమము}; **కేతుచాపములు** - కేతు = జండాకర్ర; చాపములున్ = ధనుస్సులను; **చూర్ణముచేసి** - చూర్ణము = పొడిపొడిగా; చేసి = చేసి; **యొకమ్మునన్** - ఒక = ఒక; అమ్మునన్ = బాణముతో; **భయంకరముగఁద్రుంచెనా** - భయంకరముగన్ = భయంకరముగా; త్రుంచెన్ = నరికెను; ఆ = ఆ; **ద్యుమునికంఠ** - ద్యుముని = ద్యుముని యొక్క; కంఠమున్ = కంఠమును; **మకుంఠిత** - అకుంఠిత = మొక్కవోని; **విక్రమోద్ధతిన్** - విక్రమ = పరాక్రమము యొక్క; ఉద్ధతిన్ = అతిశయముతో.

10.2-881-మ.| కని = చూసి; సాంబ = సాంబుడు; ప్రముఖాది = మున్నగుముఖ్యులు; **యోధవరులుత్కంఠాత్ములై** - యోధ = వీర; వరులు = ఉత్తములు; ఉత్కంఠ = ఆసక్తికల; ఆత్ములు = మనసులుకలవారు; ఐ = అయ్యి; **మీనకేతనునగ్గించి** - మీనకేతనున్ = ప్రద్యుమ్నుని {మీనకేతనుడు - చేపగుర్తుకల జండా కలవాడు, ప్రద్యుమ్నుడు}; అగ్గించి = శ్లాఘించి; **సువర్ణపుంఖనిశితాస్త్రశ్రేణి** - సువర్ణ = బంగారు; పుంఖ = పింజలుగల; నిశిత = వాడియైన; అస్త్ర = అస్త్రముల; శ్రేణిన్ = సమూహమును; సంధించి = ఎక్కుపెట్టి; సాల్వుని = సాల్వుని యొక్క; **సైన్యావలి** - సైన్య = సైన్యముల; ఆవలి = సమూహముల; మస్తముల్ = తలలను; వెరవు = లాఘువము; లావున్ = శక్తిని; **మీఱగానొక్కయెత్తున** - మీఱగాన్ = అతిశయించగా; ఒక్కయెత్తునన్ = వరసపెట్టి; **వే** - వేన్ = వేగముగా; త్రుంచిరి = నరికేసిరి; **తాటిపండ్లు** - తాటిపండ్లున్ = తాటిపళ్ళను; **ధరఁదోడ్తో** - ధరన్ = నేలపై; తోడ్తోన్ = గబగబగా; రాల్చు = పడగొట్టెడి; చందంబునన్ = విధముగా.

10.2-882-వ.| అట్టి = అటువంటి; **యెడ** - ఎడన్ = సమయమునందు.

10.2-883-స్రగ్ధ.| కూలున్ = కూలిపోవును; **గుఱ్ఱంబులేనుంగులుధరఁగెడయుంగుప్పలై** - గుఱ్ఱంబులున్ = గుర్రములు; ఏనుంగులున్ = ఏనుగులు; ధరన్ = నేలమీద; కెడయున్ = చచ్చిపోవును; కుప్పలు = పోగులు; ఐ = అయ్యి; **నుగ్గునూచై** - నుగ్గునూచు = పొడిపొడిగా; ఐ = అయ్యి; **వ్రాలున్దేరుల్** - వ్రాలున్ = రాలిపోవును; తేరుల్ = రథములు; **హతంబై** - హతంబు = చంపబడినవి; ఐ = అయ్యి; **వడిఁబడుసుభటవ్రాతముల్** - వడిన్ = వేగముగా; పడునున్ = పడిపోవును; సుభట = యోధులు; వ్రాతముల్ = సమూహములు; **శోణితంబుల్గ్రోలున్** - శోణితంబుల్ = రక్తములు; క్రోలున్ = తాగును; **మాంసంబు** - మాంసంబున్ = మాంసమును; **నంజుంగొఱకునెముకలగ్గుంపులై** - నంజున్ = నంజుకొనుట; కొఱకున్ = కోసము; ఎములన్ = ఎముకలను; గుంపులు = గుంపులుగా కూడినవి; ఐ = అయ్యి; సోలుచున్ = చొక్కిపడుచు; **బేతాలక్రవ్యాదభూతోత్కరములు** - బేతాల = బేతాళములు అనుపిశాచములు; క్రవ్యాద = రాక్షసిలు అనుపిశాచములు; భూత = భూతములు అనుపిశాచములు; ఉత్కరములు = సమూహములు; **జతలై** - జతలు = జతకూడినవి; ఐ = అయ్యి; **తాళముల్దట్టి** - తాళముల్ = తాళములు; తట్టి = వేస్తు; **యాడున్** - ఆడున్ = నాట్యముచేసెను.

10.2-884-వ.| **మఱియునొక్కయెడ** - మఱియున్ = ఇంకను; ఒక్క = ఒక; ఎడన్ = సమయమునందు.

10.2-885-సీ.| ఖండిత = నరకబడిన; శుండాల = ఏనగుల; గండముల్ = చెక్కిళ్ళు; నక్రముల్ = మొసళ్ళు; **భూరితుండంబులు** - భూరి = పెద్దపెద్ద; తుండంబులు = తొండములు; భుజగ = పాముల; సమితి = సమూహము; **పదతలంబులుగచ్ఛపంబులు** - పదతలంబులున్ = అరికాళ్ళు; కచ్ఛపంబులు = తాబేళ్ళు; దంతముల్ = ఏనుగుదంతాలు; **శుక్తులుగుంభనిర్ముక్తమౌక్తికములు** - శుక్తులున్ = ముత్యపుచిప్పలు; కుంభ = కుంభస్థలములనుండి; నిర్ముక్త = రాలిన; మౌక్తికములు = ముత్యాలు; రత్నములు = రత్నములు; **వాలములు** - వాలములున్ = తోకలు; జలూకముల్ = జలగలు; **మెడలు** - మెడల్ = కంఠభాగములు; భేకంబులు = కప్పలు; మెదడు = తలలోనిమాంసము;

రొంపి = బురద; ప్రేవులు = పేగులు; **పవడంపుఁదీవెలు** - పవడంపు = పగడాల; తీవెలు = తీగలు; నరములు = నరాలు; **నాఁచు** - నాచు = నాచు, పాచి; మజ్జంబు = కొవ్వు; **ఫేనంబులస్థి** - ఫేనంబులున్ = నురగ; అస్థి = ఎముకలు.

10.2-885.1-ఆ.| సైకతములు = ఇసుకతిన్నెలు; **రక్తచయము** - రక్త = నెత్తురుల; చయము = సమూహములు; **తోయంబులునొరగునెడలనొరలు** - తోయంబులున్ = నీళ్ళు; ఒరగు = కూలెడి; ఎడలన్ = ,మయములందు; ఒఱలు = కూయునట్టి; మొఱలు = దుఃఖముతోటికూతలు; ఘన = గొప్ప; తరంగ = అలల; **రవముగా** - రవముగాన్ = చప్పుళ్ళుగా; **మతంగజాయోధనస్థలము** - మతంగజ = మదగజముల; యోధన = యుద్ధ; స్థలము = భూమి; **జలధిఁబోల్పఁదగె** - జలధిన్ = సముద్రమును; పోల్పన్ = సరిపోల్చుటకు; తగెన్ = తగి ఉన్నది; నరేంద్ర = రాజ.

10.2-886-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; **యదుసాల్వబలంబులు** - యదు = యాదవుల యొక్క; సాల్వ = సాల్వుని యొక్క; బలములు = సైన్యములు; **చలంబునఁబరస్పరజయకాంక్షలందలపడి** - చలంబునన్ = పట్టుదలతో; పరస్పర = ఒండొరులను; జయ = గెలువవలెననెడి; కాంక్షలన్ = కోరికలతో; తలపడి = తాకి; పోరు = పోరాడెడి; **పూర్వపశ్చిమ** - పూర్వ = తూర్పు; పశ్చిమ = పడమటి; **సముద్రంబుల** - సముద్రంబులన్ = సముద్రముల; **వడువుననిరువదియేడు** - వడువునన్ = వలె; ఇరువదియేడు = ఇరవైయేడు (27); **దినంబులతిఘోరంబుగాఁబోరునెడనింద్రప్రస్థపురంబునుండి** - దినంబులు = రోజులు; అతి = మిక్కిలి; ఘోరంబుగాన్ = భయంకరముగా; పోరున్ = పోరాడెడి; ఎడన్ = సమయమునందు; ఇంద్రప్రస్థ = ఇంద్రప్రస్థము; పురంబు = పట్టణము; నుండి = నుండి; **ద్వారకానగరంబునకు** - ద్వారకా = ద్వారక; నగరంబున్ = పట్టణమున; కున్ = కు; నగధరుండు = కృష్ణుడు {నగధరుడు - గోవర్ధనగిరిధారి, కృష్ణుడు}; **సనుదేర** - చనుదేర = రాగా; **ముందటంగానవచ్చు** - ముందటన్ = ఎదుట; కానవచ్చు = కనబడెడుతున్న; **దుర్నిమిత్తంబులంగనుంగొని** - దుర్నిమిత్తంబులన్ = అపశకునములను; కనుంగొని = చూసి; కృష్ణుండు = కృష్ణుడు; **దారుకునింజూచి** - దారుకునిన్ = దారుకుని {దారకుడు - కృష్ణుని సారథి}; చూచి = ఉద్దేశించి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-887-శా.| **కంటే** - కంటె = చూసావా; దారుక = దారుకుడా; **దుర్నిమిత్తములనేకంబుల్** - దుర్నిమిత్తములన్ = అపశకునములను; అనేకంబుల్ = పెక్కులు; **మహాభీలముల్** - మహా = మిక్కిలి; ఆభీలముల్ = భయముపుట్టించునవి; మింటన్ = ఆకాశమునందు; **మేదినిఁదోఁచుచున్నయవి** - మేదినిన్ = నేలపైన; తోచుచున్నయవి = కనబడుతున్నాయి; నెమ్మిన్ = ప్రీతితో; **ఖాండవప్రస్థమేనుంటంజైద్యహిత** - ఖాండవప్రస్థమున్ = ఖాండవప్రస్థవనమున; ఏను = నేను; ఉంటన్ = ఉండుటను; చైద్య = శిశుపాలుని; హిత = ఆప్తులైన; క్షితీశ్వరులు = రాజులు; **మాయోపాయులై** - మాయా = కపట; ఉపాయులు = ఉపాయముపన్నినవారు; ఐ = అయ్యి; **మత్పురిం** - మత్ = నా యొక్క ; పురిన్ = పట్టణమును; **గెంటింపంజనుదేరఁబోలుదురు** - గెంటింపన్ = పడగొట్టుటకు; చనుదేరబోలుదురు = బయలుదేరి ఉంటారు; పోనీ = తోలుము; తేరు = రథమును; వేగంబునన్ = వేగముగా, తొందరగా.

10.2-888-వ.| అని = అని; **యతిత్వరితగతింజనుదెంచి** - అతి = మిక్కలి; త్వరిత = వేగవంతమైన; గతిన్ = గమనముతో; చనుదెంచి = వచ్చి; **తత్పురంబు** - తత్ = అతని; పురంబున్ = పట్టణమును; డగ్గఱి = సమీపించి; **మహాబల** - మహా = గొప్ప; బల = సైన్యముల; **పరాక్రమంబులంబ్రతిపక్ష** - పరాక్రమంబులన్ = పరాక్రమముతో; ప్రతిపక్ష = శత్రువుల పక్షపు; **బలంబులతోడందలపడి** - బలంబులన్ = సైన్యముల; తోడన్ = తోటి; తలబడి = ఎదిరించి; పోరు = పోరుతున్న; యదు = యాదవ; బలంబులును = సేనలు; **నభోవీథినభేద్యమాయా** - నభః = ఆకాశ; వీథిన్ = మార్గమునందు; అభేద్య = భేదింపరాని; మాయా = మాయలను; **విడంబనంబునంబ్రతివీరులెంతకాలంబునకునే** - విడంబనంబున్ = ప్రయోగించుటచేత; ప్రతి = శత్రుపక్షపు; వీరులు = శూరులు; ఎంత = ఎంతోఎక్కువ; కాలంబున్ = కాలమున; కున్ = కి; ఏ = ఎట్టి; **యుపాయంబునను** - ఉపాయంబుననున్ = యుక్తిచేతను; **సాధింపనలవిగాని** - సాధింపన్ = గెలువ; అలవిగాని = విలుకానట్టి; **సౌభకవిమానంబునందున్న** - సౌభక = సౌభకము అను; విమానంబునన్ = విమానము; అందు = లోపల; ఉన్న = ఉన్నట్టి; **సాల్వునింగని** - సాల్వునిన్ = సాల్వుడిని; కని = చూసి; **తద్విమానంబు** - తత్ = ఆ; విమానంబున్ = విమానమును; **డాయందన** - డాయన్ = దరుచేరుటకు; తన = తన యొక్క; **తేరుదోల** - తేరున్ = రథమును; తోలన్ = నడుపుటకు; **సారథిని** - సారథిన్ = రథసారథికి; నియమించి = ఆజ్ఞాపించి; **కదియంజను** - కదియన్ = తాకుటకు; చను = వెళ్ళెడి; **మురాంతకుని** - మురాంతకునిన్ = కృష్ణుని; వీక్షించి = చూసి; యదు = యాదవ; సైనిక = సేనల; **ప్రకరంబులు** - ప్రకరంబులున్ = సమూహములు; **పరమానందంబునంబొందిరి** - పరమ = మిక్కలి; ఆనందంబునన్ = ఆనందమును; పొందిరి = పొందారు; **మృతప్రాయంబులై** - మృత = చచ్చినవారితో; ప్రాయంబులు = సమానమైనవి; ఐ = అయ్యి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **సైన్యంబులంగనుంగొని** - సైన్యంబులన్ = సేనలను; కనుంగొని = చూసి; సౌభకపతి = సాల్వుడు {సౌభకపతి - సౌభకవిమానమునకు పతి , సాల్వుడు}; **విక్రమక్రియాకలాపుండగుచునురవడించి** - విక్రమ = పరాక్రమమునుచూపు; క్రియాకలాపుండు = పనులుచేయువాడు; అగుచున్ = ఔతు; ఉరవడించి = త్వరపడి.

10.2-889-చ.| **మిడుఁగుఱులెల్లెడంజెదర** - మిడుగుఱులున్ = నిప్పురవ్వలు; ఎల్లెడలన్ = ప్రతిచోట, అంతట; చెదరన్ = రాలగా; మింటను = ఆకాశమునందు; మంటలు = మంటలు; **పర్వ** - పర్వన్ = వ్యాపించగా; **ఘంటికాఘణఘణ** - ఘంటికా = గంటల; ఘణఘణ = గణగమమనెడి; **భూరినిస్వన** - భూరి = అతిబిగ్గరయైన; నిస్వన = ధ్వనుల; నికాయమునన్ = సమూహములతో; హరిదంతరాళముల్ = దిగంతములు; **వణఁక** - వణకన్ = వణికిపోగా; **మహోగ్రశక్తిఁగొని** - మహా = మిక్కలి; ఉగ్ర = భీకరమైన; శక్తిన్ = శక్తిని; కొని = చేపట్టి; **వారక** - వారకన్ = వెనుదీయకుండ; **దారుకుమీఁద** - దారుకున్ = దారుకుని; మీదన్ = పైన; **వైవ** - వైవన్ = వేయగా; **దారుణగతి** - దారుణ = భయంకరమైన; గతిన్ = విధముగా; **నింగినుండి** - నింగి = ఆకాశము; నుండి = నుండి; **నిజరోచులతోఁబడు** - నిజ = తన యొక్క; రోచుల్ = కాంతులు; తోన్ = తోటి; పడు = పడెడి; **చుక్కకైవడిన్** - చుక్క = ఉల్క, నక్షత్రము; కైవడిన్ = వలె.

10.2-890-క.| **వడిఁజనుదేరఁగఁగని** - వడిన్ = వేగముగా; చనుదేరన్ = రాగా; కని = చూసి; **యప్పుడు** - అప్పుడు = అప్పుడు; **నగధరుఁడలతి** - నగధరుడు = కృష్ణుడు; అలతి = అల్పమైన; **లీలఁబోలెన్** - లీలన్ = మాయ; పోలెన్ = వలె;

**దానింబొడిపొడియై** - దానిన్ = దానిని; పొడిపొడి = పొడిపొడిగా; ఐ = అయ్యి; **ధరఁదొరఁగఁగఁ** - ధరన్ = నేలపై; తొరగగన్ = రాలిపోవునట్లుగ; నడుమన = మధ్యలోనే; **వెసఁద్రుంచెనొక్క** - వెసన్ = వేగముగా; త్రుంచెన్ = ఖండించను; ఒక్క = ఒక; నారాచమునన్ = బాణముతో.

10.2-891-చ.| **గురుభుజుఁడంతఁబోవక** - గురుభుజుడు = కృష్ణుడు {గురుభుజుడు - అధికమైన భుజబలముకలవాడు, కృష్ణుడు}; **యకుంఠిత** - అకుంఠిత = మొక్కవోని; **శూరత** - శూరతన్ = పరాక్రమముతో; **శత్రుసైన్యముల్** - శత్రు = శత్రువుల; సైన్యముల్ = సైన్యములను; **దెరలఁగనుగ్రతంగొఱవిఁద్రిప్పిన** - తెరలన్ = కలతచెందునట్లు; ఉగ్రతన్ = భీకరత్వముతో; కొఱవిన్ = కొరకంచు కట్టెను; త్రిప్పిన = తిప్పెడు; **కైవడి** - కైవడిన్ = వలె; **మింటదిర్దిరందిరుగుచు** - మింటన్ = ఆకాశమునందు; తిర్దిరన్ = గిరగిర; తిరుగుచున్ = తిరుగుతు; **దుర్నిరీక్ష్యమగు** - దుర్నిరీక్ష్యము = చూడశక్యముకానిది; అగు = ఐన; **దీపితసౌభము** - దీపిత = వెలిగిపోతున్న; సౌభమున్ = సౌభకమును; **సాల్వుఁజండ** - సాల్వున్ = సాల్వుని; చండ = తీక్షణమైన; భాస్కర = సూర్య; **కిరణాభషోడశ** - కిరణా = కిరణాల; ఆభన్ = వంటి; షోడశ = పదహారు (16); **నిశాతశరంబులఁగాఁడనేసినన్** - నిశాత = వాడియైన; శరంబులన్ = బాణములతో; కాడన్ = నాటునట్లు; ఏసినన్ = కొట్టగా.

10.2-892-చ.| కడు = మిక్కలి; **వడినల్గి** - వడిన్ = వేగముగ; అల్గి = కోపించి; **వాఁడు** - వాడు = అతడు; **నిజకార్ముకమున్** - నిజ = తన; కార్ముకమున్ = విల్లును; **జలదస్వనంబుకైవడి** - జలదస్వనంబు = ఉరుముల శబ్దము; కైవడిన్ = వలె; మొరయించుచున్ = మోగిస్తూ; **వెడఁదవాతి** - వెడద = వెడల్పైన; వాతి = వాడియైన; **శరంబులఁబద్మలోచనున్నెడమభుజంబుగాఁడ** - శరంబులన్ = బాణములతో; పద్మలోచనున్ = కృష్ణుని; ఎడమ = ఎడమవైపు; భుజంబున్ = భుజమును; కాడన్ = నాడునట్లు; **వడినేసినఁదెంపఱి** - వడిన్ = వేగముగా; ఏసినన్ = వేయగా; తెంపఱి = సాహసించి; **చేతిశార్ఙ్గమున్** - చేతి = చేతిలోని; శార్ఙ్గమున్ = శార్ఙ్గము అను ధనుస్సును; **విడిచె** - విడిచెన్ = వదలిపెట్టను; **రథంబుపై** - రథంబు = రథము; పైన్ = మీద; **గగనవీథి** - గగన = ఆకాశ; వీథిన్ = మార్గమున; సురల్ = దేవతలు; **భయమంది** - భయమందన్ = భయపడిపోయి; **చూడఁగన్** - చూడగన్ = చూడగా.

10.2-893-క.| హాహా = అయ్యో అయ్యో; **యని** - అని = అని; **భూతావళి** - భూతా = ప్రాణుల; ఆవళి = సమూహాము; హాహాకారములు = హాహాకారములు; **సేయనంతటదేఱన్నాహరిఁగనుఁగొని** - చేయన్ = చేయగా; అంతటన్ = పిమ్మట; తేఱన్ = తెప్పరిల్లగా; ఆ = ఆ; హరిన్ = కృష్ణుని; కనుగొని = చూసి; **యతఁడుత్సాహంబునఁబలికె** - అతడు = అతడు; ఉత్సాహంబునన్ = ఉత్సాహముతో; పలికెన్ = అన్నాడు; **బాహుశౌర్యస్ఫూర్తిన్** - బాహు = భుజబలముయొక్క; శౌర్య = పరాక్రమము; స్ఫూర్తిన్ = విశదపరచుచు.

10.2-894-చ.| **నళినదళాక్ష** - నళినదళాక్షా = కృష్ణా; **మత్సఖుఁడు** - మత్ = నా; సఖుడు = స్నేహితుడు; **నాఁదగు** - నాన్ = అనగా; తగు = తగినవాడు; **చైద్యుఁడుగోరినట్టి** - చైద్యుడు = శిశుపాలుడు; కోరినట్టి = అపేక్షించిన;

కోమలినవినీతిమైఁదగవుమాలి - కోమలినిన్ = యువతిని; అవినీతిమై = అవినీతితో; తగవుమాలి = న్యాయముతప్పి; వరించితివంతఁబోక - వరించితివి = పెండ్లాడితివి; అంతన్ = అంతటితో; పోక = విడిచిపెట్టకుండ; దోర్బలమున - దోర్బలమున్ = భుజబలమున; ధర్మనందును - ధర్మనందను = ధర్మరాజు; సభాస్థలినేమఁటి - సభాస్థలిన్ = సభా యందు; ఏమఁటి = పరాకుగా; యున్న - ఉన్న = ఉన్నట్టి; వానినచ్చలమునఁజంపితట్టి - వానిని = వాడిని; అచ్చలమునన్ = మత్సరముతో; చంపితి = చంపావు; అట్టి = అలాంటి; కలుషంబున - కలుషంబునన్ = తప్పువలన; నేఁడు - నేడు = ఇవాళ; రణాంగణంబునన్ - రణ = యుద్ధ; అంగణంబునన్ = భూమి యందు.

10.2-895-క.| తలచెడి = తలపుచెడి, కలవరపడి; పాఱక = పారిపోకుండ; బాహాబలమొప్పఁగ - బాహాబలమున్ = భుజబలము; ఒప్పగన్ = కసిగుండి; నాదు = నా యొక్క; దృష్టిపథమున - దృష్టిపథమునన్ = కంటికెదురుగా; ధృతితో - ధృతి = ధైర్యము; తోన్ = తోటి; నిలిచిన - నిలిచినన్ = నిలబడినచో; నిష్ఠుర = కరకు, కఠినమైన; విశిఖార్చుల - విశిఖా = బాణములు అను; అర్చులన్ = అగ్నులతో; ముంచి = ముంచేసి; మదీయసఖుని - మదీయ = నా యొక్క; సఖున్ = మిత్రుని; సూడిటుదీర్తున్ - సూడు = ప్రతీకారమును; ఇటు = ఇక్కడ; తీర్తున్ = తీర్చెదను.

10.2-896-చ.| అనిన - అనినన్ = అనగా; మురాంతకుండు = కృష్ణుడు; దరహాసము = చిరునవ్వు; మోమునఁదొంగలింప - మోమునన్ = ముఖమునందు; తొంగలింపన్ = తొంగిచూడగా; సాల్వునిఁగని - సాల్వుని = సాల్వుని; కని = చూసి; యోరి - ఓరి = ఓరే; లావు = బలము; బలుపుంగల - బలుపున్ = పరాక్రమములు; కల = ఉన్నట్టి; పోటరివోలెఁప్రేలెదేమనిననుబాటు - పోటరివి = వీరుడివి; పోలెన్ = వలె; ప్రేలెదు = వదరుచున్నావు; ఏమి = ఏమి; అనిననున్ = చెప్పినను; పాటు = చావు; సన్నిహితమౌట - సన్నిహితము = సమీపించినది; ఔటన్ = అగుటచే; యెఱుంగవు - ఎఱుంగవు = తెలియకున్నావు; మూఢచిత్త = తెలివిమాలినవాడ; పొమ్మని - పొమ్ము = పో; అని = అని; గదఁగేలఁద్రిప్పి - గదన్ = గదను; కేలన్ = చేతితో; త్రిప్పి = తిప్పి; యభియాతిని - అభియాతిని = ఎదురుగా వచ్చుచున్న; శత్రుని = శత్రువుని; వ్రేసెనుద్ధతిన్ - వ్రేసెన్ = కొట్టెను; ఉద్ధతిన్ = పెంపుతో.

10.2-897-వ.| అట్లు = ఆ విధముగా; వ్రేసిన - వ్రేసినన్ = కొట్టగా.

10.2-898-క.| పెనుమూర్ఛనొంది - పెనుమూర్ఛన్ = మిక్కలిస్మృతితప్పుటతో; వెస - వెసన్ = వెంటనే; ముక్కున - ముక్కునన్ = ముక్కునుండి; వాతను = నోటినుండి; నెత్తురొల్కఁగొంతవడికినొయ్యన - నెత్తురు = రక్తములు; ఒల్కన్ = కారగా; కొంత = కొంత; వడి = సమయమున; కిన్ = కు; ఒయ్యనన్ = క్రమముగా; తెలిసి = స్మృతితెలిసి; నిలువరింపక - నిలువరింపకన్ = ఎదిరించకుండ; చనె - చనెన్ = వెళ్ళిపోయెను; వాఁడునదృశ్యుఁడగుచు - వాడు = అతడు; అదృశ్యుడు = కనబడనివాడు; అగుచున్ = ఔతు; సౌభముఁదానున్ - సౌభమున్ = సౌభకము; తానున్ = అతను.

10.2-899-వ.| అయ్యవసరంబున - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమున.

10.2-900-తే.| గగనమందుండి - గగనము = ఆకాశము; అందున్ = లో; నుండి = నుండి; యొకఁడార్తుఁడగుచు - ఒకడు = ఒకడు; ఆర్తుడు = దుఃఖిస్తున్నవాడు; అగుచున్ = ఔతు; వచ్చి = వచ్చి; నందనందను - నందనందనున్ = కృష్ణుని; పాదారవిందములకు - పాద = పాదములు అను; అరవిందముల్ = పద్మముల; కున్ = కు; వందనము = నమస్కారము; సేసి - చేసి = చేసి; యానకదుందుభిని - ఆనకదుందుభిని = వసుదేవుని; మహోగ్రుఁడై - మహా = మిక్కలి; ఉగ్రుడు = భయంకరుడు; ఐ = అయ్యి; పట్టితెచ్చె - పట్టి = బంధించి; తెచ్చెన్ = తీసుకొచ్చెను; సాల్వుండుగడఁగి - సాల్వుండు = సాల్వుడు; కడగి = పూని.

10.2-901-తే.| దేవ = ప్రభువా; మీ = మీ; కెఱిఁగింపఁగాఁదివిరి - కున్ = కు; ఎఱిగింపగాన్ = తెలుపుటకు; తివిరి = యత్నించి, కష్టపడి; యిటకు - ఇట = ఇక్కడ; కున్ = కు; దేవకీదేవి = దేవకీదేవి; నన్నుఁబుత్తెంచెననఁగ - నన్నున్ = నన్ను; పుత్తెంచెను = పంపించెను; అనగన్ = అనుటతో; విని = విని; సరోరుహనాభుఁడు - సరోరుహనాభుడు = కృష్ణుడు; ఘన = అత్యధికమైన; విషాద = విచారమున; మగ్నుఁడయ్యెను - మగ్నుడు = మునిగినవాడు; అయ్యెను = అయ్యెను; గురుమీఁది - గురు = తండ్రి; మీద = పైన ఉన్న; మమతఁజేసి - మమతన్ = ప్రేమ; చేసి = వలన.

10.2-902-క.| నర = మానవుల; గంధర్వ = గంధర్వుల; సురాసుర - సుర = దేవతల; అసుర = రాక్షసుల; వరులకు - వరుల్ = శ్రేష్ఠుల; కున్ = కు; నిర్జింపరాని = ఓడించుటకుశక్యముకాని; వాఁడు - వాడు = అతడు; బలుండేమఱకరయ - బలుండు = బలరాముడు; ఏమరకన్ = ఏమరుపాటులేకుండ; అరయన్ = చూసుకుంటుండగా; హీనబలుచేఁబరికింపఁగనెట్లు - హీన = అల్పమైన; బలున్ = బలముకలవాని; చేన్ = చేత; పరికింపన్ = విచారించిన ఎడల; ఎట్లు = ఏ విధముగా; పట్టువడునొకో - పట్టుబడునొకో = పట్టుబడునేకదా; యనుచున్ - అనుచున్ = అని.

10.2-903-వ.| మఱియును = ఇంకను.

10.2-904-క.| భావంబుగలఁగనాహా - భావంబున్ = మనసు, ఆలోచనలతో; కలగన్ = కలతచెందగా; ఆహా = ఔరా; దైవకృతంబెవ్వరికినిదప్పింపఁగరాదే - దైవకృతంబున్ = దేవుడుచేసేదానిని; ఎవ్వరి = ఎవరి; కిన్ = కైనప్పటికి; తప్పింపరాదు = తప్పించుకొనుటశక్యముకాదు; ఏ = ఏ; విధినైననునని - విధిన్ = విధముగా; ఐననున్ = అయినను; అని = అని; శోకావిలమతిఁబలుకుచున్నతఱి - శోక = శోకముచేత; ఆవిల = కలతచెందిన; మతిన్ = బుద్ధితో; పలుకుచున్న = మాట్లాడుతున్న; ఆ = ఆ; తఱిన్ = సమయమున; వాఁడున్ - వాడున్ = అతడు, సాల్వుడు.

10.2-905-వ.| తన = తన; మాయాబలంబునఁగ్రమ్మఱందోఁచి - మాయా = మాయల యొక్క ; బలంబునన్ = సామర్థ్యముచేత; క్రమ్మఱన్ = మరల; తోచి = కనబడి; కృతక = కపట; వసుదేవునింగల్పించి - వసుదేవునిన్ = కృష్ణుని; కల్పించి = సృష్టించి; యతనింబంధించి - అతనిన్ = అతనిని; బంధించి = కట్టేసి; కొనితెచ్చి = తీసుకొచ్చి; పుండరీకాక్ష = కృష్ణా; నిరీక్షింపు = చూడుము; భవజ్జనకుండు - భవత్ = నీ యొక్క; జనకుండు = తండ్రి; వీఁడె - వీడె = ఇతడే; యిప్పుడు - ఇప్పుడు = ఇప్పుడు; నీవుగనుంగొన - నీవున్ = నీవు; కనుంగొనన్ = చూస్తుండగా; వీని = ఇతని;

తలఁద్రుంతునింకనెవ్వనికింగా - తలన్ = తలకాయను; త్రుంతును = నరికివేసెదను; ఇంకన్ = ఇక; ఎవ్వని = ఎవరి; కింగా = కోసము; మనియెదు = బతుకుతావు; కావంగల = కాపాడగలిగెడి; శక్తిగలదేనింగావుమని - శక్తి = సామర్థ్యము; కలదేనిన్ = ఉన్నచో; కావుము = కాపాడుము; అని = అని; దురాలాపంబులాడుచు - దురాలాపంబులు = దుర్భాషలు; ఆడుచున్ = పలుకుచు; మృత్యుజిహ్వాకరాళంబైన - మృత్యు = మృత్యుదేవత; జిహ్వా = నాలుకవలె; కరాళంబు = భయంకరమైనది; ఐన = అయినట్టి; కరవాలంబుగేలంబూని - కరవాలంబున్ = కత్తిని; కేలన్ = చేతి యందు; పూని = పట్టుకొని; జళిపించుచునమ్మాయావసుదేవుని - జళిపించుచున్ = కత్తిని ఆడించుచు; ఆ = ఆ; మాయా = కపట; వసుదేవునిన్ = వసుదేవుని యొక్క; శిరంబుదునిమి - శిరంబున్ = తలకాయను; తునిమి = నరికి; తన్మస్తకంబుగొని - తత్ = ఆ; మస్తకంబున్ = తలను; కొని = తీసుకొని; వియద్వర్తి - వియత్ = ఆకాశమున; వర్తి = మెలగువాడు; యై - ఐ = అయ్యి; చరియించు - చరియించుచున్ = తిరుగుతూ; సౌభకవిమానంబు - సౌభక = సౌభక; విమానంబున్ = విమానమును; సొచ్చెనంత - చొచ్చెన్ = ప్రవేశించెను; అంతన్ = అంతట; గోవిందుండుగొంత - గోవిందుండు = కృష్ణుడు; కొంత = కొంత; తడవు = సమయము; మనంబున - మనంబునన్ = మనసునందు; ఘనంబగు - ఘనంబు = అధికమైనది; అగు = ఐన; శోకంబునంగుందుచుండి - శోకంబునన్ = దుఃఖమునందు; కుందుచుండి = విచారించుచు; యాత్మసైనికులుదెలుపందెలివొంది - ఆత్మ = తన; సైనికులు = సైనికులు; తెలుపన్ = చెప్పగా; తెలివిన్ = వికాసమును; ఒంది = పొంది; యది - అది = అది; మయోదితంబైన - మాయా = మాయచేత; ఉదితంబు = పుట్టినది; ఐన = అయినట్టి; సాల్వుని = సాల్వుని యొక్క; మాయోపాయంబని - మాయా = కపట; ఉపాయంబు = ఉపాయము; అని = అని; యెఱింగెనంతందనకు - ఎఱింగెన్ = తెలిసికొనెను; అంతన్ = అతట; తన = తన; కిన్ = తోటి; వసుదేవుండు = వసుదేవుడు; పట్టువడెనని - పట్టుబడెను = పట్టుబడెను; అని = అని; చెప్పిన = తెలిపినట్టి; దూతయునమ్మాయాకళేబరంబునునా - దూతయున్ = దూత; ఆ = ఆ; మాయా = కృత్రిమ; కళేబరంబున్ = శవము; ఆ = ఆ యొక్క; క్షణంబ = క్షణమునందే; విచిత్రంబుగా = వింతగా; మాయంబైపోయెననంతరంబ - మాయంబు = అదృశ్యము; ఐపోయెన్ = అయిపోయినది; అనంతరంబ = పిమ్మట.

10.2-906-క.| మునులపుడుగొందఱచటికిఁజనుదెంచి - మునులు = మునులు; అపుడు = అప్పుడు; కొందఱు = కొంతమంది; అచటి = అక్కడి; కిన్ = కి; చనుదెంచి = వచ్చి; విమోహియైన - విమోహి = మోహమునొందినవాడి; ఐన = అయిన; జలజదళాక్షుంగనుఁగొని - జలజదలాక్షున్ = కృష్ణుని; కనుంగొని = చూసి; సమధికభక్తిన్ - సమధిక = మిక్కలి అధికమైన; భక్తిన్ = భక్తితో; వినయంబునఁబలికిరంత - వినయంబునన్ = అణకువతో; పలికిరి = చెప్పిరి; అంతన్ = అంతట; విష్ణున్ = కృష్ణునికి {విష్ణువు - విశ్వమంతా వ్యాపించు వాడు}; జిష్ణున్ = కృష్ణునికి {జిష్ణువు - జయించు శీలము కలవాడు, విష్ణువు}.

10.2-907-సీ.| కమలాక్ష = కృష్ణా; సర్వలోకములందు - సర్వ = సమస్తమైన; లోకములు = లోకములు; అందున్ = లోను; సర్వ = ఎల్ల; మానవులు = మానవులు; సంసార = సంసారికమైన; నానావిధైక - నానావిధ = పెక్కువిధముల; ఏక

= అయినట్టి; **దుఃఖాబ్ధిమగ్నులై** - దుఃఖ = దుఃఖము అను; అబ్ధి = సముద్రమునందు; మగ్నులు = మునిగినవారు; ఐ = అయ్యి; **తుదిఁజేరనేరక** - తుదిన్ = తరించిగట్టు; చేరనేరక = చేరలేక; **వికలత్వమునఁబొందు** - వికలత్వమునన్ = చిత్తచాంచల్యమును; పొందు = పొందెడి; వేళ = సమయమున; **నిన్నుఁ దలఁచి** - నిన్నున్ = నిన్ను; తలచి = ధ్యానించి; **దుఃఖంబులఁదరియింతురట్టి** - దుఃఖములన్ = దుఃఖములను; తరియింతురు = దాటుదురు; అట్టి = అటువంటి; **సద్గుణనిధివై** - సద్గుణ = సుగుణములకు; నిధివి = ఉనికిపట్టయిన; ఐ = అయ్యి; **దేవకోటికెల్లఁబట్టుగొమ్మై** - దేవ = దేవతల; కోటి = సమూహము; ఎల్లన్ = అందరకు; పట్టుకొమ్మ = ఆదారభూతము; ఐ = అయ్యి; **పరబ్రహ్మాఖ్యఁబొగడొంది** - పరబ్రహ్మ = పరబ్రహ్మ; ఆఖ్యన్ = పేరుతో; పొగడొంది = శ్లాఘింపబడి; **పరమయోగీశ్వర** - పరమ = ఉత్కృష్టమైన; యోగి = ఋషి; ఈశ్వర = ఉత్తముల; **ప్రకర గూఢపరచిదానంద** - ప్రకర = సమూహమునందు; గూఢపర = రహస్యమైనట్టి; చిదానంద = జ్ఞానానందము అను.

10.2-907.1-తే.| **దివ్యరూపమున** - దివ్య = దివ్యమైన; రూపమునన్ = స్వరూపమునందు; **వెలుఁగుదనఘ** - వెలుగుదు = ప్రకాశించుతావు; అనఘ = పుణ్యా; **నీవెడ** - నీవున్ = నీవు; ఏడన్ = ఎక్కడ; నీచ = నిమ్న, అధమ; **జన్మాత్మ** - జన్మ = పుట్టుకకలవారి; ఆత్మన్ = మనసులందు; జనిత = పుట్టిన; ఘన = అధికమైన; భయ = వెరపు; స్నేహ = చెలిమి; మోహ = మోహము; **శోకంబులేడననుచు** - శోకంబులు = శోకములు; ఏడన్ = ఎక్కడ; అనుచున్ = అనుచు; సంస్తుతి = స్తోత్రములు; **సేసి** - చేసి = చేసి; **వారరిగిరంత** - వారు = వారు; అరిగిరి = వెళ్ళిపోయిరి; అంతన్ = అటుతరువాత.

10.2-908-చ.| **హరిదనమీఁద** - హరి = కృష్ణుడు; తన = తన; మీదన్ = పైన; **ఘోరానిశితాశుగజాలములేయు** - ఘోర = భయంకరములైన; నిశిత = వాడియైన; ఆశుగములు = బాణములు; ఏయు = వేయుచున్న; **సాల్వభూవరు** - సాల్వ = సాల్వ; భూవరున్ = రాజును; **వధియింపఁగోరి** - వధియింపన్ = చంపవలెనని; కోరి = కోరి; **బహువారిద** - బహు = పెక్కు; వారిద = మేఘములనుండి; **నిర్గతభూరివృష్టి** - నిర్గత = పడెడి; భూరి = అతిపెద్దదైన; వృష్టి = వాన వలె; **విస్ఫురణననూనతీవ్ర** - విస్ఫురణన్ = కనబడునట్లు; అనూన = మిక్కలి; తీవ్ర = తీక్షణమైన; **శరపుంజములన్** - శర = బాణముల; పుంజములన్ = సమూహములచేత; **గగనంబుఁగప్పి** - గగనంబున్ = ఆకాశమును; కప్పి = ఆవరించి; **క్రచ్చఱ** - క్రచ్చఱన్ = శీఘ్రమే; **రిపుమౌళిరత్నమునుజాపము** - రిపు = శత్రువు యొక్క; మౌళి = కిరీటమునందలి; రత్నమున్ = మణిని; చాపమున్ = వింటిని; **వర్మముఁద్రుంచివెండియున్** - వర్మమున్ = కవచమును; త్రుంచి = చీల్చివేసి; వెండియున్ = ఇంకను.

10.2-909-మ.| వితత = విస్తారమైన; **క్రోధముతోడఁగృష్ణుఁడు** - క్రోధము = కోపము; తోడన్ = తోటి; కృష్ణుడు = కృష్ణుడు; **జగద్విఖ్యాతశౌర్యక్రియోద్ధత** - జగత్ = విశ్వమంత; విఖ్యాత = ప్రసిద్ధమైన; శౌర్య = పరాక్రమముకల; క్రియా = వర్తనల; ఉద్ధతన్ = అతిశయించిన; శక్తిన్ = బలముతో; **వడిఁద్రిప్పి** - వడిన్ = వేగముగా; త్రిప్పి = తిప్పి; **మింట** - మింటన్ = ఆకాశమున; **మెఱుఁగుల్** - మెఱుగులు = అగ్నిరవ్వలు; **దట్టంబుగాఁబర్వనుగ్రతఁజంచద్గద** - దట్టంబుగా = చిక్కగా; పర్వన్ = వ్యాపించగా; ఉగ్రతన్ = భయంకరత్వముతో; చంచత్ = చక్కటి; గదన్ = గదతో; వైచి = కొట్టి; **త్రుంచె** - త్రుంచెన్ = నరికెను;

వెసఁజూర్ణంబై - వెసన్ = వెంటనే; చూర్ణంబు = పొడిపొడి; ఐ = అయ్యి; ధరన్ = నేలపై; రాలనాయత - రాలన్ = రాలిపడునట్లు; ఆయత = మిక్కలి విశాలమైన; భూరిత్రిపురాభమున్ - భూరి = మిక్కిలి పెద్దదైన; త్రిపురా = త్రిపురముల; ఆభమున్ = వంటిదానిని; మహితమాయాశోభమువ్ - మహిత = మహిమాన్వితమైన; మాయా = మాయతో; శోభమున్ = శోభిల్లుతున్నదానిని; సౌభమున్ = సౌభకవిమానమును.

10.2-910-వ.| అట్లు = ఆ విధముగా; కృష్ణుండమ్మయనిర్మిత - కృష్ణుండు = కృష్ణుడు; ఆ = ఆ; మయ = మయునిచేత; నిర్మిత = తయారుచేయబడిన; మాయావిమానంబు - మాయా = మాయలు కలిగిన; విమానంబున్ = విమానమును; నిజగదాహతినింతింతలు - నిజ = తన; గదా = గదచే; ఆహతిన్ = దెబ్బలుచేత; ఇంతితంతలున్ = బాగాచిన్నవైన; తునియలై - తునియలు = ముక్కలు; ఐ = అయ్యి; సముద్రమధ్యంబునందొరంగంజేసిన - సముద్ర = సముద్రముయొక్క; మధ్యంబునన్ = మద్యలో; తొరగన్ = పడునట్లుగా; చేసినన్ = చేయగా; సాల్వుండుగోఱలు - సాల్వుండు = సాల్వుడు; కోఱలు = కోరలు; పెఱికిన - పెఱికినన్ = పీకినట్టి; భుజంగంబు = పాము; భంగి - భంగిన్ = వలె; గండడంగి - గండు = మదము; అడంగి = అణగి; విన్ననై - విన్నను = చిన్నబోయి; విగతమాయాబలుండయ్యునుబొలివోవని - విగత = పోయిన; మాయా = మాయవలని; బలుండు = బలముకలవాడు; అయ్యునున్ = అయినప్పటికి; పొలివోవని = విడువని; బీరంబున - బీరంబునన్ = పరాక్రమముచే; వసుధాతలంబునకు - వసుధాతలంబున్ = నేలపై; కున్ = కి; డిగ్గి = దిగి; యాగ్రహంబున - ఆగ్రహంబునన్ = కోపముతో.

10.2-911-క.| కరమునఁబవినిభమగు - కరమునన్ = చేతిలో; పవి = వజ్రాయుధము; నిభము = సరిపోలునది; అగు = ఐన; భీకర = భయంకరమైన; గద - గదన్ = గదను; ధరియించి = పట్టుకొని; కదియఁగాఁజనుదేరన్ - కదియగాన్ = దగ్గరకు; చనుదేరన్ = రాగా; మురహరుఁడుద్ధతి - మురహరుడు = కృష్ణుడు; ఉద్ధతిన్ = ఉత్సాహముతో; సాల్వుని = సాల్వుని; కరము = చేతిని; గదాయుక్తముగను - గదా = గదతో; యుక్తముగను = సహా; ఖండించె - ఖండించెన్ = నరికెను; నృపా = రాజా.

10.2-912-క.| అంతంబోవక - అంతన్ = దానితో; పోవక = పోకుండా; కినుకననంతుఁడు - కినుకనన్ = కోపముతో; అతడు = అతను; విలయార్కమండలాయతరుచి - విలయ = ప్రళయకారపు; అర్క = సూర్య; మండల = మండలము యొక్క; ఆయత = విస్తారమైన; రుచిన్ = ప్రకాశముచేత; దుర్దాంతంబగు - దుర్దాంతంబు = అణపరానిది; అగు = ఐన; చక్రంబు - చక్రంబున్ = చక్రమును; నితాంతంబుగఁబూన్చి - నితాంతంబుగన్ = మిక్కలిబలముగ; పూన్చి = పూనుతు; సాల్వధరిణిపు - సాల్వ = సాల్వదేశపు; ధరణిపు = రాజు; మీఁదన్ - మీదన్ = పైన.

10.2-913-క.| గురుశక్తి - గురు = అధికమైన; శక్తిన్ = శక్తితో; వైచి = వేసి; వెస - వెసన్ = శీఘ్రమే; భాసురకుండల - భాసుర = ప్రకాశవంతమైన; కుండల = చెవికుండలముల యొక్క; మకుటరత్న - మకుట = కిరీటము యొక్క; రత్న = మణులచేత; శోభితమగు - శోభితము = శోభిల్లుతున్నది; అగు = అయిన; తచ్ఛిరము - తత్ = వాని; శిరమున్ = తలను;

**వడిఁద్రుంచెనింద్రుఁడు** - వడిన్ = వేగముగా; త్రుంచెన్ = నరికెను; ఇంద్రుడు = ఇంద్రుడు; **వరకులిశముచేత** - వర = శ్రేష్ఠమైన; కులిశము = వజ్రాయుధము; చేతన్ = చేత; **వృత్రు** - వృత్రున్ = వృత్రాసురుని; **వధియించుక్రియన్** - వధియించు = చంపిన; క్రియన్ = విధముగా.

10.2-914-వ.| ఇట్లు = ఈ విధముగా ; మాయావి = మాయలమారి; **యైన** - ఐన = అయినట్టి; సాల్వుండును = సాల్వుడు; **సౌభకంబునుగృష్ణుచేతంబొలియుటఁగనుంగొని** - సౌభకంబునున్ = సౌభకవిమానము; కృష్ణు = కృష్ణుని; చేతన్ = చేతిలో; పొలియుట = నశించుట; కనుంగొని = చూసి; **నిజసఖులగు** - నిజ = తన; సఖులు = మిత్రులు; అగు = ఐన; సాల్వ = సాల్వుడు; పౌండ్రక = పౌండ్రకవాసుదేవుడు; **శిశుపాలురకుఁబారలౌకికక్రియలు** - శిశుపాలుర = శిశుపాలుడుల; కున్ = కు; పారలౌకికక్రియలు = ఉత్తరక్రియలు; **మైత్రింగావించి** - మైత్రిన్ = చెలిమితో; కావించి = చేసి; **దంతవక్త్రుండతిభీషణాకారంబుతోనప్పుడు** - దంతవక్త్రుండు = దంతవక్త్రుడు; అతి = మిక్కిలి; భీషణ = భయంకరమైన; ఆకారంబు = రూపము; తోన్ = తోటి; అప్పుడు = అప్పుడు;

10.2-915-చ.| **పెటపెటఁబండ్లు** - పెటపెటన్ = పెటపెట అని శబ్దముతో; పండ్లున్ = దంతములను; **గీఁటుచునుబెట్టుగ** - గీటుచునున్ = కొరుకుతు; బెట్టుగన్ = అధికముగా; **మ్రోయుచుఁగన్నుగ్రేవలంజిటచిట** - మ్రోయుచున్ = శబ్దముచేయుచు; కన్నుగ్రేవలన్ = కన్నుకొలకులనుండి; చిటచిట = చిటచిటమని; విస్ఫులింగములు = అగ్నికణములు; **సింద** - చిందన్ = రాలగా; **మహోద్ధతపాదఘట్టనన్నుటనిటనై** - మహా = మిక్కిలి; ఉద్ధత = మదముతో; పాద = పాదముల; ఘట్టన = తాకిడులతో; అటనిటన్ = అటునిటుమొగ్గినది; ఐ = అయ్యి; ధరిత్రి = భూమి; **వడఁకాడ** - వడకాడన్ = వణికిపోగా; వడిన్ = వేగముగా; **గద** - గదన్ = గదను; **కేలఁద్రిప్పుచున్** - కేలన్ = చేతితో; త్రిప్పుచున్ = తిప్పుతు; **మిటమిట** - మిటమిటన్ = మిటమిటమని; మండు = మండుతున్నట్టి; వేసవిని = వేసవికాలమును; మించు = మీరినట్టి; **దివాకరుఁబోలి** - దివాకరున్ = సూర్యుని; పోలి = వలె; **యుగ్రతన్** - ఉగ్రతన్ = భయంకరత్వముతో.

10.2-916-చ.| **వడిఁజనుదేరఁజూచి** - వడిన్ = వేగముగా; చనుదేరన్ = రాగా; చూచి = చూసి; **యదువల్లభుఁడుల్లము** - యదువల్లభుడు = కృష్ణుని; ఉల్లమున్ = మనసు; **పల్లవింపనప్పుడు** - పల్లవింపన్ = వికాసమునుపొందగా; అప్పుడు = అప్పుడు; **గదఁగేలఁబూని** - గదన్ = గదను; కేలన్ = చేతితో; పూని = ధరించి; రథమున్ = రథమును; **రయమొప్పఁగ** - రయము = వేగము; ఒప్పన్ = కనబడునట్లు; డిగ్గి = దిగి; **యుగ్రతంగడఁగి** - ఉగ్రతన్ = భయంకరత్వముతో; కడగి = పూని; **విరోధికిన్నెదురుగాఁజన** - విరోధి = శత్రువున; కిన్ = కు; ఎదురుగాన్ = ఎదురుగా; చనన్ = వెళ్ళగా; **వాఁడతినీచవర్తియై** - వాడు = అతడు; అతి = మిక్కలి; నీచ = అధమమైన; వర్తి = వర్తించువాడు; ఐ = అయ్యి; **యడరుచునట్టహాసముఖుఁడై** - అడరుచున్ = అదిరిపడుతు; అట్టహాస = బిగ్గరగానవ్వుతున్న; ముఖుడు = ముఖముకలవాడు; ఐ = అయ్యి; **వలచే** - వల = కుడి; చేన్ = చేతితో; **గదఁద్రిప్పుచున్** - గదన్ = గదను; త్రిప్పుచున్ = తిప్పుతు; హరిన్ = కృష్ణుని.

10.2-917-వ.| కనుంగొని = చూసి; **పరిహాసోక్తులుగానిట్లనియె** - పరిహాస = ఎగతాళి; ఉక్తులగాన్ = మాటలుగా; ఇట్లు = ఇలా; అనియె = పలికెను; నీవు = నీవు; **మదీయభాగ్యంబునంజేసి** - మదీయ = నా యొక్క; భాగ్యంబునన్ = అదృష్టము; చేసి = వలన; **నేఁడు** - నేడు = ఇవాళ; నా = నా యొక్క; **దృష్టిపథంబునకు** - దృష్టిపథంబున్ = కంటిఎదురున; కున్ = కు; **గోచరుండవైతివి** - గోచరుండవు = కనబడినవాడవు; ఐతివి = అయ్యావు; **మిత్రద్రోహివైన** - మిత్ర = మిత్రునికి; ద్రోహివి = ద్రోహము చేసినవాడవు; ఐన = అయిన; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; **మాతులేయుండవని** - మాతులేయుండవు = మేనమామకొడుకువు; అని = అని; **మన్నింపక** - మన్నింపకన్ = గౌరవించకుండ; **దేహంబునందు** - దేహంబునన్ = శరీరము; అందున్ = అందు; **వర్తించునుగ్రవ్యాధి నౌషధాది క్రియల** - వర్తించు = ఉన్నట్టి; ఉగ్ర = క్రూరమైన; వ్యాధిన్ = వ్యాధిని; ఔషధ = మందులువేయుట; ఆది = మున్నగు; క్రియలన్ = పనులతో; **నివర్తింపఁజేయు** - నివర్తింపన్ = తొలగునట్లు; చేయు = చేసెడి; చికిత్సకుని = వైద్యుని; **చందంబున** - చందంబునన్ = వలె; **బంధురూపశాత్రవుండవుగావున** - బంధు = బంధువు అను ; రూప = స్వరూపముతో; శాత్రవుండవు = శత్రువవు; కావునన్ = కాబట్టి; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; దంభోళి = వజ్రాయుధము యొక్క; సంరంభ = ఆటోపమువంటి; **గంభీరంబైన** - గంభీరంబు = గంభీరమైనది; ఐన = అగు; మదీయ = నా యొక్క; **గదాదండహతింబరేతనివాసంబునకనిచి** - గదాదండ = గదాయుధముయొక్క; ఆహతిన్ = దెబ్బతో; పరేత = చచ్చినవారుండు; నివాసంబున్ = చోటున; కున్ = కు; అనిచి = పంపించి; మున్ను = మునుపు; **నీచేతనిహతులైన** - నీ = నీ; చేతన్ = చేత; నిహతులు = చచ్చిపోయినవారు; ఐన = అయిన; నాదు = నా యొక్క; సఖుల = మిత్రుల; **ఋణంబుఁదీర్తునని** - ఋణంబున్ = ఋణమును; తీర్తును = తీర్చెదను; అని = అని; **దుర్భాషలాడుచు** - దుర్భాషలు = నీచపుమాటలు; ఆడుచున్ = పలుకుతు; డగ్గఱి = దగ్గరకుచేరి.

10.2-918-చ.| **పెనుగదఁబూన్చి** - పెను = పెద్ద; గదన్ = గదను; పూన్చి = పట్టుకొని; **కృష్ణుతలబెట్టుగ** - కృష్ణు = కృష్ణుని యొక్క; తలన్ = తలమీద; బెట్టుగన్ = గట్టిగా; **మొత్తిననంకుశాహతింగనలెడి** - మొత్తినన్ = కొట్టగా; అంకుశా = అంకుశముతో; ఆహతిన్ = పోటుచేత; కనలెడి = కోపించునట్టి; **గంధసింధురముకైవడి** - గంధసింధురము = మదపుటేనుగు; కైవడిన్ = వలె; **సింధురభంజనుఁడు** - సింధురభంజనుడు = కృష్ణుడు; **పెంపున** - పెంపునన్ = అతిశయముతో; **పవిభాసమానగదఁబూని** - పవి = వజ్రాయుధమువలె; భాసమాన = ప్రకాశవంతమైన; గదన్ = గదను; పూని = ధరించి; **మహోగ్రతఁద్రిప్పి** - మహా = మిక్కిలి; ఉగ్రతన్ = భీకరముగా; త్రిప్పి = తిప్పి; **దంతవక్త్రునియురముంబగిల్చినఁ** - దంతవక్త్రుని = దంతవక్త్రుడు యొక్క; ఉరమున్ = వక్షస్థలమును; పగిల్చినన్ = పగులునట్లు కొట్టగా; **గుదుల్కొనుచున్రుధిరంబుగ్రక్కుచున్** - గుదుల్కొనుచు = ఉంగచుట్టుకొనిపడిపోయి; రుధిరంబున = రక్తములను; క్రక్కుచున్ = కక్కుకొంటు.

10.2-919-వ.| తత్క్షణంబ = వెంటనే; **పర్వతాకారంబగు** - పర్వత = పర్వతము వంటి ; ఆకారంబు = ఆకారముకలది; అగు = ఐన; **దేహంబుతోనొఱలుచు** - దేహంబున్ = శరీరమును; తోన్ = తోటి; ఒఱలుచున్ = మొరపెట్టుచు; **నేలంగూలి** - నేలన్ = నేలమీద; కూలి = పడిపోయి; కేశపాశంబులు = జుట్టుముడి; **సిక్కువడఁదన్నుకొనుచుఁ బ్రాణంబులు** -

చిక్కుపడన్ = చిక్కుపడిపోగా; తన్నుకొనుచున్ = తన్నుకొంటు; ప్రాణంబుల్ = జీవములను; **విడిచెనప్పుడు** - విడిచెన్ = వదలిపెట్టెను; అప్పుడు = అప్పుడు; నిఖిల = సర్వ; **భూతంబులునాశ్చర్యంబు** - భూతంబులున్ = ప్రాణులు; ఆశ్చర్యంబున్ = ఆశ్చర్యమును; **పొందఁదద్గాత్రంబున నుండి** - ఒందన్ = పొందగా; తత్ = అతని; గాత్రంబు = దేహమి; నుండి = నుండి; **యొక్క** - ఒక్క = ఒకానొక; సూక్ష్మ = సూక్ష్మమైన; తేజంబు = తేజస్సు; వెలువడి = బయటకొచ్చి; గోవిందుని = కృష్ణుని; **దేహంబుఁబ్రవేశించెనయ్యవసరంబున నగ్రజమరణంబుగనుంగొని** - దేహంబు = శరీరములో; ప్రవేశించెన్ = ప్రవేశించినది; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; అగ్రజ = అన్నయొక్క; మరణంబున్ = చావును; కనుంగొని = చూసి; **కుపితుండై** - కుపితుండు = కోపించినవాడు; ఐ = అయ్యి; **కనుఁగవల** - కనుగవలన్ = రెండుకన్నులనుండి; **నిప్పులుప్పతిల్ల** - నిప్పులు = అగ్నికణములు; ఉప్పతిల్ల = పుట్టగా; **విదూరథుండుగాలానల** - విదూరథుండు = విదూరథుడు; కాలా = ప్రళయకాలపు; అనల = అగ్ని; **జ్వాలాభీలకరాళంబైన** - జ్వాలా = మంటల; ఆభీల = భయంకరమైన; కరాళంబు = పెద్దది భయంకరమైనది; ఐన = అయినట్టి; **కరవాలంబునుబలకయుంగేలందాల్చి** - కరవాలంబునున్ = కత్తిని; పలకయున్ = డాలు; కేలన్ = చేతి అందు; తాల్చి = ధరించి; దామోదరు = కృష్ణుని; **దెసకుఁగవయుటయుం గనుంగొని** - దెస = వైపున; కున్ = కు; కవయుటయున్ = సమీపించుట.

10.2-920-చ.| జలరుహాలోచనుండు = కృష్ణుడు; **నిజసాధనమై** - నిజ = తన యొక్క; సాధనము = ఆయుధము; ఐ = అయ్యి; తనరారు = విలసిల్లు; చక్రమున్ = చక్రమును; **వలనుగఁబూన్చి** - వలనుగన్ = తగినట్టు; పూన్చి = ధరించి; **వైవనది** - వైవన్ = వేయగా; అది = అది; వారక = వదలక; వాని = అతని; **శిరంబుద్రుంచెనబ్బలియుఁడు** - శిరంబున్ = తలను; త్రుంచెన్ = నరికివేసెను; ఆ = ఆ యొక్క; బలియుడు = బలవంతుడు, కృష్ణుడు; సౌభ = సౌభకము; సాల్వ = సాల్వుడు; శిశుపాల = శిశుపాలును; సహోదర = తోడబుట్టినవారు; **తత్సహోదరావలుల** - తత్ = వాని; సహోదర = తోడబుట్టినవారు; ఆవలులన్ = సమూహములను; వధించి = సంహరించి; **తత్కులమువారిననేకులఁద్రుంచెనీ** - తత్ = వారి; కులమున్ = వంశము; వారిన్ = వారిని; అనేకులన్ = పెక్కుమందిని; త్రుంచెన్ = చంపెను; ఈ = ఈ; గతిన్ = విధముగ.

10.2-921-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.2-922-క.| నర = మానవులు; ముని = మునులు; యోగి = యోగులు; **సురాసుర** - సుర = దేవతలు; అసుర = దానవులు; **గరుడోరగ** - గరుడ = గరుడులు; ఉరగ = సర్పములు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధులు; గంధర్వ = గంధర్వులు; నభశ్చర = ఖేచరులు; కిన్నర = కిన్నరలు; **కింపురుషులు** - కింపురషులు = కింపురుషులు; **హరిమహిమ** - హరిన్ = కృష్ణుని; మహిమన్ = గొప్పదనమును; **నుతించిరద్భుతానందములన్** - నుతించిరి = కీర్తించిరి; అద్భుత = ఆశ్చర్యమును; ఆనందములన్ = ఆనందములతో.

10.2-923-వ.| **మఱియునప్సరోజనంబులు** - మఱియున్ = ఇంకను; అప్సరః = అప్సరసస్త్రీల; జనంబులున్ = సమూహములు; నృత్యంబులు = నాట్యములు; **సలుప** - సలుపన్ = చేయగా; వేల్పులు = దేవతలు; **కుసుమవర్షంబులుగురియ** - కుసుమ = పూల; వర్షంబులు = వానలు; కురియన్ = కురిపించగా; **దేవతూర్యంబులవార్యంబులై** - దేవ = దివ్యమైన; తూర్యంబులున్ = వాయిద్యములు; అవార్యంబులు = ఆగకుండనివి; ఐ = అయ్యి; **మొరయ** - మొరయన్ = మోగగా; యదు = యాదవులు; వృష్ణి = వృష్ణి; ప్రవరులు = వంశస్థులు; **సేవింపఁబరమానందంబునుబొంది** - సేవింపన్ = కొలుచుచుండగా; పరమ = మిక్కలి; ఆనందంబునున్ = ఆనందమును; పొంది = పొంది; **నిజవిజయాంకితంబులైన** - నిజ = తన; విజయ = గెలుపులకు; అంకితంబులు = గురుతింపబడినవి; ఐన = అయిన; **గీతంబుల** - గీతంబులన్ = పాటలను; **వందిజనంబులు** - వంది = స్తుతిపాఠకుల; జనంబులున్ = సమూహములు; సంకీర్తనంబులు = పాటలు; **సేయనతి** - చేయన్ = పాడగా; అతి = మిక్కలి; మనోహర = అందమైన; **విభవాభిరామంబును** - విభవ = వైభవములతో; అబిరామంబునున్ = చక్కనిది; **నూతనాలంకారంబునునైన** - నూతన = కొత్తగ; అలంకారంబున్ = అలంకరించుకొన్నది; ఐన = అయిన; ద్వారకానగరంబు = ద్వారకాపట్టణము; **శుభముహూర్తంబునం బ్రవేశింపం జనునెడ** - శుభ = మంగళకరమైన; ముహూర్తంబునన్ = ముహూర్తమునందు; ప్రవేశింపన్ = ప్రవేశించుటకు; చను = వెళ్తున్న; ఎడన్ = సమయమునందు;

10.2-924-క.| పురసతులు = పౌరకాంతలు; **విరులు** - విరులున్ = పూలు; లాజలు = పేలాలు; **గురుసౌధాగ్రములనుండి** - గురు = పెద్ద; సౌధ = మేడల; అగ్రముల = మీద; నుండి = నుండి; **కురియఁగ** - కురియగన్ = కురిపించగా; **వికచాంబురుహాక్షుండంతఃపురవరమర్థింజొచ్చె** - వికచాంబురుహాక్షుండు = కృష్ణుడ; అంతఃపుర = అంతపుర; వరమున్ = శ్రేష్ఠమును; అర్థిన్ = ప్రీతితో; చొచ్చెన్ = ప్రవేశించెను; **వైభవంబలరారన్** - వైభవంబు = వైభవము; అలరారన్ = చక్కగానుండగా.

10.2-925-వ.| అట్లు = ఆ విధముగా; **యోగీశ్వరేశ్వరుండును** - యోగి = ఋషి; ఈశ్వర = ఉత్తములకు; ఈశ్వరుండును = ప్రభువు; **షడ్గుణైశ్వర్యసంపన్నుండును** - షడ్గుణైశ్వర్య = షడ్గుణైశ్వర్యములతో {షడ్గుణైశ్వర్యములు - 1శక్తి 2జ్ఞానము 3బలము 4ఐశ్వర్యము 5వీర్యము 6తేజస్సు అను ఆరు ఐశ్వర్యములు }; సంపన్నుండును = మిక్కలికలిగినవాడు; **నిఖిలజగదీశ్వరుండునునైన** - నిఖిల = సమస్తమైన; జగత్ = లోకములకు; ఈశ్వరుండును = ప్రభువు; ఐన = అయినట్టి; పురుషోత్తముండు = కృష్ణుడు; **సుఖంబుండెనంత** - సుఖంబున్ = సుఖముగా; ఉండెన్ = ఉండెను; అంత = పిమ్మట;

10.2-926-క.| కౌరవ = దుర్యోధనాదులకు; పాండవ = ధర్మరాజాదులకు; పృథు = పెద్ద; **సమరారంభమెఱింగి** - సమర = యుద్ధము; ఆరంభమున్ = మొదలగుటను; ఎఱింగి = తెలిసికొని; తీర్థయాత్ర = తీర్థయాత్ర అను; **నెపముగా** - నెపమున్ = వంకను; **సీరాంకుఁడుభయకులులకునారయ** - సీరాంకుడు = బలరాముడు; ఉభయ = రెండు; కులుల = వంశములవారల; కున్ = కు; ఆరయన్ = విచారించి చూసినచో; **సముఁడగుటఁజేసి** - సముడు = సమానుడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **యరిగె** - అరిగి = వెళ్ళెను; నరేంద్రా = రాజా.

10.2-927-వ.| అట్లు = ఆ విధముగా ; సని - చని = వెళ్ళి; మొదలంప్రభాసతీర్థంబుననవగాహంబు - మొదలన్ = ముందుగా; ప్రభాసతీర్థంబునన్ = ప్రభాసతీర్థమునందు; అవగాహనంబు = స్నానముచేయుట; సేసి - చేసి = చేసి; యందు - అందున్ = దానిలో; దేవర్షి - దేవ = దేవతల కొరకు; ఋషి = ఋషుల కొరకు; పితృతర్పణంబులు - పితృ = పితృదేవతల కొరకు; తర్పణంబులున్ = తర్పణములను; సంప్రీతింగావించి - సంప్రీతిన్ = మంచిఇష్టముతో; కావించి = చేసి; విమలతేజోధనులగు - విమల = నిర్మలమైన; తేజోధనులు = గొప్పతేజస్సు కలవారు; అగు = ఐన; భూసురప్రవరులుదనతోనరుగుదేరంగదలి - భూసుర = బ్రాహ్మణ; ప్రవరులున్ = వంశస్థులు; తన = అతని; తోన్ = తోటి; అరుగుదేరన్ = రాగా; కదిలి = బయలుదేరి; చని = వెళ్ళి; క్రమంబున - క్రమంబునన్ = వరుసగా; సరస్వతియు - సరస్వతియున్ = సరస్వతీనది; బిందుసరోవరంబును - బిందు = బిందు; సరోవరంబును = సరస్సు; వజ్రతీర్థంబును = వజ్రతీర్థము; విశాలానదియు - విశాలా = విశాలా; నదియున్ = నది; సరయువును = సరయువు; యమునయు - యమునయున్ = యమున; జాహ్నవీతీర్థంబునుగనుంగొనుచు నచటనచట నవగాహన - జాహ్నవీ = గంగా; తీర్థంబునున్ = తీర్థము; కనుంగొనుచు = చూస్తూ; అచటనచట = అక్కడక్కడ; అవగాహన = స్నానముచేయుట; దేవర్షి - దేవ = దేవతలు కొరరు; ఋషి = ఋషుల కొరకు; పితృతర్పణ - పితృ = పితృ దేవతల కొరకు; తర్పణ = తర్పణములు; బ్రాహ్మణ = బ్రాహ్మణులకు; సంతర్పణంబులను - సంతర్పణ = సమారాధనము; భూసుర = బ్రాహ్మణులతో; యుక్తుండై - యుక్తుడు = కూడి ఉన్నవాడు ; ఐ = అయ్యి; నడపుచుంజని - నడపుచున్ = జరిపించుచు; చని = వెళ్ళి; సకలలోకస్తుత్యంబును - సకల = ఎల్ల; లోక = లోకములందు; స్తుత్యంబును = పొగడబడ తగినది; నిఖిలముని - నిఖిల = సర్వ; ముని = మునులకు; శరణ్యంబునగు - శరణ్యంబున్ = రక్షకముగానుండునది; అగు = ఐన; నైమిశారణ్యంబు = నైమిశారణ్యము; సొచ్చి - చొచ్చి = ప్రవేశించి; యందు - అందున్ = దానిలో; దీర్ఘసత్త్రంబు - దీర్ఘసత్త్రంబున్ = దీర్ఘసత్త్రమును; నడపుచున్న - నడుపుచున్న = చేయుచున్న; మునిజనంబులంగనుంగొనిన - ముని = మునుల; జనంబులన్ = సమూహములను; కనుంగొనిన = చూడగా; వారును = వారు; ప్రత్యుత్థానంబు = లేచి ఎదురువెళ్ళుట; సేసి - చేసి = చేసి; రామునకు - రామున్ = బలరాముడి; కున్ = కి; వినతులై - వినతులు = నమస్కరించినవారు; ఐ = అయి; యాసన - ఆసన = ఆసనము అర్ఘ్యము ఆది; పూజా = పూజించు; విధానంబులుగావించిననతండునుబ్రముదిత - విదానంబులున్ = క్రియలను; కావించినన్ = చేయగా; అతండును = అతను; ప్రముదిత = మిక్కలి సంతోషించిన; మానసుండగుచు - మాననసుండు = మనసుకలవాడు; అగుచున్ = ఔతు; సపరివారంబుగాఁగూర్చున్న - సపరివారంబుగా = పరివారముతోకూడి; కూర్చున్న = కూరుచుండి ఉన్న; యెడ - ఎడ = సమయమునందు.

10.2-928-క.| ఆ = ఆ యొక్క ; నెఱిఁదనుఁగని - నెఱిన్ = విధముగ; తనున్ = తనను; కని = చూసి; ప్రత్యుత్థాన = గౌరవముగలేచుట; నమస్కారవిధులుదగనడపక - నమస్కార = నమస్కరించుట; విధులున్ = మర్యాదలను; తగన్ = యుక్తముగ; నడపక = చేయకుండ; పెంపూనిన - పెంపు = గౌరవమున; ఊనిన = అవలంభించిన; పీఠముపైనాసీనుండగు - పీఠము = పీట; పైన్ = మీద; ఆసీనుండు = కూర్చున్నవాడు; అగు = ఐన; సూతు - సూతున్ = సూతుని; శేముషీవిఖ్యాతున్ - శేముషీ = బుద్ధవిశేషముచేత; విఖ్యాతున్ = ప్రసిద్ధిపొందినవానిని.

10.2-929-వ.| కనుంగొని = చూసి; **యతని** - అతనిన్ = అతని; **సమీపంబుననున్న** - సమీపంబునన్ = దగ్గరలో; ఉన్న = ఉన్నట్టి; **విప్రవరులంజూచి** - విప్ర = బ్రాహ్మణ; వరులన్ = ఉత్తములను; చూచి = చూసి; రాముండు = బలరాముడు; రోషించి = కోపగించి; **వీఁడు** - వీడు = ఇతడు; **నన్నుఁగని** - నన్నున్ = నన్ను; కని = చూసి; **లేవకుండుటకు** - లేవకుండుట = లేవకపోవుట; కున్ = కు; **హేతువెయ్యదియొకో** - హేతువు = కారణము; ఎయ్యదియొకో = ఏమిటో; ఈ = ఈ యొక్క; ప్రతిలోమజాతుండు = సంకరజాతివాడు; **మునిగణ** - ముని = మునుల; గణ = సమూహముల; **సభాస్థలంబునఁదానొక్క** - సభా = సభతీరియున్న; స్థలంబునన్ = ప్రదేశమునందు; తాన్ = తను; ఒక్క = ఒకేఒక; ముఖ్యుండ = శ్రేష్ఠుని; **పోలె** - పోలెన్ = వలె; **దురభిమానంబున** - దురభిమానంబునన్ = చెడ్డగర్వముచేత; **శక్తిమనుమనివలనంగొన్ని** - శక్తిమనుమని = వ్యాసుని {శక్తిమనుమడు - శక్తి అనువాని మనవడు, వ్యాసుడు}; వలనన్ = వలన; కొన్ని = కొన్ని; కథలు = వృత్తాంతములను; **గాథలుగఱచి** - గాథలు = పద్యాలు; కఱచి = నేర్చుకొని; **విద్వద్గణ్యుని** - విద్వత్ = విద్వాంసులచే; గణ్యుని = ఎన్నదగ్గవాని; **విధంబున** - విధంబునన్ = వలె; **విఱ్ఱవీఁగెడును** - విఱ్ఱవీగెడున్ = మిక్కిలిగర్వింస్తున్నాడు; **నీచాత్ముండభ్యసించు** - నీచ = అల్ప; ఆత్ముండు = బుద్ధిగలవాడు; అభ్యసించు = నేర్చుకొన్న; **విద్యలెల్లను** - విద్యలు = చదువులు; ఎల్లను = సర్వము; **మనంబున** - మనంబునన్ = మనస్సునందు; విచారించి = ఎంచి; **చూచిన** - చూచినన్ = చూడగా; **మదకారణంబులుగాని** - మద = మదము కలుగుటకు ; కారణంబులున్ = కలిగించునవే; కాని = తప్పించి; **సత్త్వగుణగరిష్ఠంబులుగావు** - సత్త్వగుణ = సత్వగుణములచే; గరిష్ఠంబులు = గొప్పవి; కావు = కావు; **ధర్మసంరక్షణంబు** - ధర్మ = ధర్మమును; సంరక్షణంబు = కాపాడుట; **సేయనవతరించిన** - చేయన్ = చేయుటకై; అవతరించిన = పుట్టిన; **మాకునిట్టి** - మా = మా; కున్ = కు; ఇట్టి = ఇటువంటి; **దుష్టమర్దనంబవశ్యకర్తవ్యంబని** - దుష్ట = దుష్టుని; మర్దనంబు = శిక్షించుట; అవశ్య = తప్పక; కర్తవ్యంబున్ = చేయదగినది; అని = అని; **తలఁచి** - తలచి = ఎంచి; **హస్తంబున** - హస్తంబునన్ = చేతిలో; ధరించిన = పట్టుకొన్న; **కుశాగ్రంబుననా** - కుశ = దర్భ; అగ్రంబునన్ = కొసతో; ఆ = ఆ; సూతుని = సూతుడుని; **వధించిననక్కడి** - వధించినన్ = చంపగా; అక్కడి = అక్కడ ఉన్న; **మునీంద్రులెల్ల** - ముని = ముని; ఇంద్రులు = ఉత్తములు; ఎల్లన్ = అందరు; **హాహాకారంబులతోడందాలాంకునిఁజూచి** - హాహాకారంబుల = హాహాకారముల; తోడన్ = తోటి; తాలంకుని = బలరాముని; చూచి = చూసి; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగా; అనిరి = పలికిరి.

10.2-930-క.| అనఘూ = పుణ్యుడా; **యితనికి** - ఇతని = ఇతని; కిన్ = కి; **బ్రహ్మాసనమేమిచ్చుటను** - బ్రహ్మాసనమున్ = అధ్యక్షస్థానము; ఇచ్చుటను = ఇచ్చుటచేత; నీవు = నీవు; **సనుదేనితఁడాసనము** - చనుదేనిన్ = రాగా; ఇతడు = ఇతను; ఆసనమున్ = ఆసనమును; **దిగఁడయ్యెనింతయు** - దిగడు = దిగనివాడు; అయ్యెన్ = అయ్యెను; ఇంతయున్ = ఇది అంతా; మును = మునుపు; **నీమదినెఱుఁగనర్థముంగలదె** - నీ = నీ యొక్క ; మదిన్ = మనస్సునందు; ఎఱుగన్ = తెలియని; అర్థమున్ = విషయము; కలదె = ఉన్నదా; హలీ = బలరామా.

10.2-931-క.| ఎఱిఁగెఱిఁగి - ఎఱిగెఱిగి = బాగాతెలిసికూడ; బ్రహ్మహత్యా = బ్రహ్మహత్య {బ్రహ్మహత్య - బ్రాహ్మణుని చంపుట, పంచ మహా పాతకములలో ఒకటి ( 1స్వర్ణస్థేయము 2సురాపానము 3బ్రహ్మహత్య 4గురుపత్నీగమనము 5ఇవి చేసేవారితో స్నేహము)}; దురితంబున - దురితంబును = పాపమును; నీమనంబుదూకొనెఁబాపోత్తరణ - నీ = నీ; మనంబున్ = మనస్సునందు; దూకొనెన్ = పొందబడినది; పాప = పాపమును; ఉత్తరణ = దాటు; ప్రాయశ్చిత్తము = పరిహారకర్మమును; దొరఁకొని - దొరకొని = పూనుకొని; కావింపుమయ్య - కావింపుము = చేయుము; అయ్య = నాయనా; దుర్జనహరణా - దుర్జన = దుష్టులను; హరణా = నశింపజేయువాడా.

10.2-932-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండా; పరమపావనుండవైననీవు - పరమ = మిక్కిలి; పావనుండవు = పవిత్రుడవు; ఐన = అయిన; నీవు = నీవు; ధర్మంబుదప్పిననెవ్వరు - ధర్మంబున్ = ధర్మమును; తప్పినన్ = తప్పివర్తించినచో; ఎవ్వరు = ఎవరు; మాన్పంగలరు = పోగొట్టగలరు; కావునఁబ్రాయశ్చిత్తంబుగైకొని - కావునన్ = కాబట్టి; ప్రాయశ్చిత్తంబున్ = పాపపరిహారకర్మమును; కైకొని = చేపట్టి; నడపకున్న = చేయకపోయినచో; ధర్మంబు - ధర్మంబున్ = ధర్మము; నిలువదట్లుగావున - నిలువదు = నిలబడదు; కావునన్ = అందుచేత; దీనికిఁబ్రతీకారంబు - దీని = దీని; కిన్ = కి; ప్రతీకారంబు = ప్రతిక్రియను; పుట్టింపుమనిననతండు - పుట్టింపుము = కలుగజేయుము; అనినన్ = అనగా; అతండున్ = అతను; వారలంగనుంగొని - వారలన్ = వారిని; కనుంగొని = చూసి; తామసంబుననిట్టి - తామసంబునన్ = కోపమువలన; ఇట్టి = ఇటువంటి; పాపంబు - పాపంబున్ = తప్పు; సేయంబడియె - చేయంబడియె = చేయబడినది; దీనికి - దీని = దీని; కిన్ = కి; ముఖ్యపక్షంబునఁబ్రతికృతి - ముఖ్య = ముఖ్యముగా; పక్షంబున్ = కావలసిన విధమున; ప్రతికృతి = ప్రతికృతి; యెఱింగింపుండు - యెఱింగింపుడు = తెలుపండి; వీనికినాయువును - వీని = ఇతని; కిన్ = కి; ఆయువును = ఆయుష్షు, జీవితము; బహుసత్త్వంబునునొసంగిన - బహు = అధికమైన; సత్త్వంబును = బలము; ఒసంగినన్ = ఇచ్చినచో; మీకిష్టంబగునేనట్లు - మీ = మీ; కున్ = కు; ఇష్టంబు = సమ్మతము; అగునేని = అగు పక్షమున; అట్లు = ఆ విధముగా; నా = నా యొక్క; యోగమాయచేఁగావింతుననమ్మునులు - యోగ = యోగశక్తి యొక్క; మాయ = మహిమ; చేన్ = చేత; కావింతును = చేసెదను; అనన్ = అనగా; ఆ = ఆ; మునులు = ఋషులు; నీ = నీ యొక్క; యస్త్రమాహాత్మ్యంబునకు - అస్త్ర = అస్త్రము యొక్క; మహాత్మ్యంబున్ = మహిమ; కున్ = కు; మృత్యువునకుమాకునెవ్విధంబున - మృత్యువు = మృత్యుదేవత; కున్ = కు; ఎవ్విధంబునన్ = ఏవిధముగాను; వైకల్యంబునొందకుండునట్లుగావింపుమనిననతండందఱంజూచి - వైకల్యంబున్ = వికలత్వము; ఒందకుండునట్లు = పొందకుండగా; కావింపుము = చేయుము; అనినన్ = అనగా; అతండు = అతను; అందఱన్ = అందరిని; చూచి = చూసి; యప్పుడు - అప్పుడు = ఆ సమయమునందు.

10.2-933-క.| ధాత్రీవర = రాజా; సమధిక = మిక్కిలిగొప్ప; చారిత్రుఁడు - చారిత్రుడు = నడవడికగలవాడు; హలపాణి = బలరాముడు; పలికె - పలికెన్ = చెప్పెను; ధృతినాత్మావైపుత్రకనామాసి - ధృతిన్ = స్పష్టముగా; ఆత్మావై = తానే; పుత్రక =

పుత్రుడు; నామ = అను పేరుతో; అసి = పుట్టును; యను - అను = అనెడి; పవిత్ర = పవిత్రమైన; శ్రుతి = వేద; వాక్యసరణి - వాక్య = వాక్యము; సరణిన్ = అనుసరించి; విశదంబగుటన్ - విశదంబు = తెలియబడినది; అగుటన్ = ఐ ఉండుటచే.

10.2-934-క.| ఈ = ఈ; సూతసూనుఁడిపుడు - సూతసూనుడు = సూతవంశమువాడు; ఇపుడు = ఇప్పుడు; మహా = గొప్ప; సత్త్వమునాయువునునవామయమును - సత్త్వమున్ = బలమును; ఆయువున్ = జీవితకాలము; అనామయమునున్ = వ్యాధులులేకుండుట; విద్యా = విద్య; సామర్థ్యముగలిగి - సామర్థ్యమున్ = సమర్థత; కలిగి = కలుగుటచేత; సుధీసత్తములార - సుధీసత్తములారా = విజ్ఞానోత్తములూ; యీూ - ఈ = ఈ; క్షితిన్ = భూలోకమున; విలసిల్లున్ = ప్రసిద్ధుడగును.

10.2-935-వ.| అని = అని; సూతుంబునర్జీవితుంగాఁజేసి - సూతున్ = సూతుని; పునర్ = మరల; ఉజ్జీవితున్ = బతికినవానిగా; చేసి = చేసి; మునులంజూచి - మునులన్ = ఋషులను; చూచి = చూసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-936-తే.| ఏనెఱుంగక - ఏన్ = నేను; ఎఱుంగక = తెలియక; చేసిన = చేసినట్టి; యీూ - ఈ = ఈ; యవజ్ఞ - అవజ్ఞ = తప్పు; శాంతివొందనేయది - శాంతిన్ = శాంతిని; ఒందన్ = పొందుటకు; ఏయది = ఏది; యభీష్టంబు - అభీష్టంబు = ఇష్టమగునది; మీకు - మీ = మీ; కున్ = కు; దానిఁగావింతుననిన - దానిన్ = దానిని; కావింతును = చేసెదను; అనినన్ = అనగా; మోదంబునొంది - మోదంబున్ = సంతోషమును; ఒంది = పొంది; పలికిరత్తాపసులు - పలికిరి = చెప్పారు; ఆ = ఆ; తాపసులు = మునులు; హలపాణిఁజూచి - హలపాణిన్ = బలరాముని; చూచి = చూసి.

10.2-937-చ.| హలధర = బలరామ; యిల్వలుండను - ఇల్వలుండు = ఇల్వలుడు; అను = అనెడి; సురారితనూజుఁడు - సురారి = రాక్షసుని; తనూజుడు = కొడుకు; పల్వలుండు = పల్వలుండు; నాఁగలఁడొక - నాన్ = అనగా; కలడు = ఉన్నాడు; ఒక = ఒక; దానవుండు = రాక్షసుడు; బలగర్వమునంబ్రతిపర్వమందునచ్చలమున - బల = అధికమైనబలమువలని; గర్వమునన్ = గర్వముచేత; ప్రతి = ప్రతి; పర్వమున్ = పండుగదినము {పర్వము - పండుగ, పంచపర్వములు, 1అష్టమి 2చతుర్దశి 3కుహువు (చంద్రకళ కానరాని అమావాస్య) 4పూర్ణిమ 5రవిసంక్రాంతి}; అందున్ = అందు; ఆ = ఆ యొక్క; చలమునన్ = గర్వముతోటి; వచ్చి = వచ్చి; మా = మా యొక్క; సవనశాలల - సవన = యజ్ఞ; శాలలన్ = శాలలను; మూత్ర = నీరుడు; సురాస్రపూయ - సుర = మద్యము; అస్ర = రక్తము; పూయ = చీము; విట్పలలములోలిమైఁగురిసి - విట్ = మలము; పలలములు = మాంసములను; ఓలిమై = వరసగా; కురిసి = అధికముగాజల్లి; పాడఱఁజేయును - పాడఱన్ = పాడైపోవునట్లు; చేయును = చేయును; యజ్ఞవాటముల్ - యజ్ఞ = యాగ; వాటముల్ = శాలలు.

10.2-938-వ.| కావున - కావునన్ = కాబట్టి; దుష్టదానవుంద్రుంచుటయు - దుష్ట = చెడ్డవాడైన; దానవున్ = రాక్షసుని; త్రుంచుటయున్ = చంపుటే; మాకుంగరంబు - మా = మా; కున్ = కు; కరంబు = మిక్కలి; సంతసంబగునంతమీఁద -

సంతసంబు = సంతోషము; అగున్ = అగును; అంతమీద = అటుపిమ్మట; నీవు = నీవు; **విమలచిత్తుండవై** - విమల = నిర్మలమైన; చిత్తుండవు = మనస్సుకలవాడవు; ఐ = అయ్యి; **భారతవర్షంబునంగల** - భారతవర్షంబునన్ = భరతవర్షమునందు; కల = ఉన్నట్టి; **తీర్థంబుల** - తీర్థంబులన్ = పుణ్యతీర్థములను; **ద్వాదశమాసంబు లవగాహనంబు** - ద్వాదశ = పన్నెండు ( 12); మాసంబులు = నెలలు; అవగాహంబు = దర్శించుట, స్నానములు; **సేయుమట్లయిన** - చేయుము = చేయుము; అట్ల = అలా; అయినన్ = అయినచో; **సర్వపాపనిష్కృతి** - సర్వ = సమస్తమైన; పాప = పాపములునుండి; నిష్కృతి = ప్రాయశ్చిత్తము; **యగునని** - అగును = కలుగును; అని = అని; **పలుకునంతఁబర్వసమాగమంబైన** - పలుకున్ = చెప్పిన; అంతన్ = అంతట; పర్వ = పండుగదినము; సమాగమంబు = వచ్చినది; ఐన = కాగా.

10.2-939-సీ.| మునులు = తాపసులు; **యజ్ఞక్రియోన్ముఖులౌటఁగనుఁగొని** - యజ్ఞ = యజ్ఞము; క్రియా = చేయుటకు; ఉన్ముఖులు = సిద్ధమైనవారు; ఔటన్ = అగుట; కనుగొని = చూసి; పఱతెంచి = పరుగెత్తుకొచ్చి; **యసుర** - అసుర = రాక్షసుడు; **తద్భవనములను** - తత్ = ఆ; భవనములను = శాలలను; రక్త = రక్తము; **విణ్మూత్ర** - విట్ = మలము; మూత్ర = మూత్రము; సురా = మద్యము; **మాంసజాలంబు** - మాంస = మాంసము; జాలంబు = సమూహములతో; నించి = నింపి; **హేయంబుగావించి** - హేయంబున్ = రోతలుగా; కావించి = చేసి; **పెలుచఁబెంధూళి** - పెలుచన్ = ఆటోపముతో; పెన్ = అధికమయిన; ధూళి = దుమ్ము; **ఱాలునుబెల్లలునురలెడు** - ఱాలును = రాళ్ళు; పెల్లలునున్ = మట్టిబెడ్డలు; ఉరలెడు = రాలునట్టి; చక్రానిలము = సుడిగాలి; **వీఁచి** - వీచి = వీచి; **చదలనపుడుగాటుకకొండ** - చదలన్ = ఆకాశమునందు; అపుడు = అప్పుడు; కాటుకకొండ = నల్లనికొండ; **సంగతిఁబొల్చు** - సంగతిన్ = వలె; పొల్చు = పోలునట్టి; మేను = దేహము; తామ్ర = రాగిరంగు; శ్మశ్రు = గడ్డము మీసములు; కేశ = తలమీదిజుట్టు; సమాజములును = సమూహములు.

10.2-939.1-తే.| **నవ్యచర్మాంబరము** - నవ్య = కొత్త; చర్మ = తోలు; అంబరమున్ = బట్టలు; **భూరినాసికయునుగఱకు** - భూరి = పెద్ద; నాసికయును = ముక్కు; కఱకు = కర్కశవంతమైన; మిడిగ్రుడ్లు = పైకి ఉబికిన కనుగుడ్లు; **నిప్పులుగ్రక్కు** - నిప్పులున్ = అగ్ని; క్రక్కు = ఉమియుచున్నట్టి; దృష్టి = చూపు; ప్రేలు = వేలాడెడి; పెదవులు = పెదవులు; **దీర్ఘకరాళ** - దీర్ఘ = పొడవైన; కరాళ = భయంకరమైన; జిహ్వికయును = నాలుక; **ముడివడ్డబొమలునుగలుగువాని** - ముడిపడ్డ = ముడిపడ్డట్టి; బొమలునున్ = కనుబొమలు; కలుగు = కలిగినట్టి; వాని = వాడిని.

10.2-940-మస్ర.| **కనియెందాలాంకుఁడుద్యత్కటచటుల** - కనియెన్ = చూచెను; తాలంకుడు = బలరాముడు; ఉద్యత్ = ఉద్రేకముకల; కట = కణతల; చటుల = తత్తఱముతో; **నటత్కాలదండాభశూలున్** - నటత్ = చలిస్తున్న; కాల = యముని; దండ = దండము; ఆభ = సరిపోలునట్టి; శూలున్ = శూలముకలవానిని; **జనరక్తాసిక్తతాలున్** - జన = మానవుల; రక్తా = రక్తములతో; సిక్త = తడసిన; తాలున్ = దవుడలుకలవానిని; సమధిక = మిక్కుటమైన; **సమరోత్సాహలోలుంగఠోరాశని** - సమర = యుద్ధ; ఉత్సాహ = ఉత్సాహమునందు; లోలున్ = ఆసక్తికలవానిని; కఠోర = కఠినమైన; అశని = వజ్రాయుధముతో {అశని - దిక్కులంతము వరకు భుజించగలది, వజ్రాయుధము}; **తుల్యోదగ్ర** - తుల్య = సమానమై; ఉదగ్ర =

పైకిపొడుచుకొచ్చిన; దంష్ట్రా = దంతములు యందు; జనిత = పుట్టుచున్న; **శిఖకణాచ్ఛాదితాశాంతరాళున్** - శిఖ = నిప్పు; కణా = రవ్వలు; ఆచ్ఛాదిత = ఆవరించిన; దిశా = దిక్కుల; అంతరాళున్ = మధ్యభాగముగలవానిని; **హననవ్యాపారశీలున్నతి** - హనన = చంపునట్టి; వ్యాపార = పనియందేమెలగు; శీలున్ = నడవడికగలవానిని; అతి = మిక్కలి; **దృఢఘనమస్తాస్థిమాలుంగరాళున్** - దృఢ = గట్టివియైన; ఘన = గట్టి; మస్తా = తలపుర్రె; అస్థి = ఎముకలుకలిగిన; మాలున్ = దండలు కలవానిని; కరాళున్ = భీకరమైన.

10.2-941-ఉ.| **వెండియుఁగ్రొమ్మెఱుంగులుడువీథి** - వెండియున్ = మఱియును; క్రొత్త = కొత్త; మెఱుంగులు = మెరుపులు; ఉడువీథిన్ = ఆకాశమునందు {ఉడువీథి - నక్షత్రములు తిరిగెడి ప్రదేశము, ఆకాశము}; **వెలుంగఁగనుల్లసద్గదాదండముఁగేలఁద్రిప్పుచునుదారత** - వెలుంగగన్ = ప్రకాశించుచుండగా; ఉల్లసత్ = మెరయుచున్న; గదాదండమున్ = గదను; కేలన్ = చేతితో; త్రిప్పుచున్ = తిప్పుతు; ఉదారతన్ = దిట్టతనముతో; **రా** - రాన్ = రాగా; **బలభద్రుఁడాసురోద్దండవిఘాతులౌ** - బలభద్రుడు = బలరాముడు; అసుర = రాక్షసుల; ఉద్దండ = అతిశయమును; విఘాతులు = అణగగొట్టునవి; ఔ = అగు; **ముసలదారుణలాంగలముల్దలంప** - ముసల = రోకటి ఆయుధమును ; దారుణ = భీకరమైన; లాంగలముల్ = నాగేటి ఆయుధములు; తలంపన్ = తలచుకొనగానే; **మార్తాండనిభంబులై** - మార్తాండ = సుర్యుని {మార్తాండుడు - బ్రహ్మాండము పగిలినప్పుడు పుట్టిన వాడు, సూర్యుని సుష్మమ్న అను రశ్మి యొక్క అవతారము}; నిభంబులు = సమానములైనవి; ఐ = అయ్యి; **యెదురఁదత్క్షణమాత్రన** - ఎదురన్ = ఎదుట; తత్ = ఆ; క్షణమాత్రన = క్షణమాత్రపుకాలములో; **తోఁచినన్** - తోచినన్ = కనబడగా; వెసన్ = శీఘ్రముగా.

10.2-942-వ.| అట్లు = ఆ విధముగా; **సన్నిహితంబులైన** - సన్నిహితంబులు = దగ్గరకొచ్చినవి; ఐన = అయినట్టి; తన = తన; **కార్యసాధనంబులగు** - కార్య = పనిని; సాధనంబులు = సాధించుటకైనవి; అగు = ఐన; **నిజసాధనంబులు** - నిజ = తన యొక్క; సాధనంబులున్ = ఆయుధములను; ధరియించి = చేపట్టి; **యప్పుడు** - అప్పుడు = అప్పుడు.

10.2-943-చ.| **గగనమునంజరించు** - గగనమునన్ = ఆకాశమునందు; చరించు = తిరుగుతున్న; **సురకంటకు** - సురకంటకున్ = రాక్షసుని; **కంఠము** - కంఠమున్ = కంఠమును; **చేఁతినాగటందగిలిచి** - చేతి = చేతిలోనున్న; నాగటన్ = నాగలితో; తగిలిచి = తగిలించి; **రోఁకలెత్తి** - రోకలిన్ = రోకలిని; ఎత్తి = పైకెత్తి; **బెడిదంబడరన్** - బెడిదంబు = కఠినత్వము; అడరన్ = అతిశయించగా; **నడునెత్తి** - నడునెత్తిని = నడినెత్తిమీద; మొత్తినన్ = మోదగా; **బుగబుగ** - బుగబుగన్ = బుగబుగమని; **నెత్తురొల్కనిల** - నెత్తురు = రక్తము; ఒల్కన్ = కారుతుండగా; ఇలన్ = నేలపై; **బోరగిలంబడె** - బోరగిలన్ = బోర్లా {బోరగిలపడుట - బోర (పొట్ట) కిందపడేలా పడుట , బోర్లాపడుట}; పడెన్ = పడిపోయెను; **వజ్రధారచేఁదెగి** - వజ్ర = వజ్రాయుధము; ధార = అంచుల; చేన్ = చేత; తెగి = రెక్కలుతెగి; **ధరఁగూలు** - ధరన్ = నేలపై; కూలు = పడిపోవు; భూరి = అతిపెద్దవైన; **జగతీధరముంబురుడింప** - జగతీధరమున్ = పర్వతమును; పురుడింపన్ = పోలుచుండగా; బెట్టుగాన్ = భయంకరముగా.

10.2-944-వ.| అట్లు = అలా; పల్వలుండు = పల్వలుడు; మడిసిన - మడిసినన్ = చావగా.

10.2-945-క.| మునివరులుగామపాలుని - ముని = ముని; వరులున్ = ఉత్తములు; కామపాలుని = బలరాముని; వినుతించిరి = స్తుతించిరి; వేయువేలవిధముల - వేయువేల = బహు {వేయువేలు - వెయ్యివెయ్యిలు, పదిలక్షలు, (1000000)లు}; విధములన్ = విధములుగా; వృత్రుందునిమిన - వృత్రున్ = వృత్రాసురుని; తునిమిన = చంపిన; యింద్రునినమరులు - ఇంద్రుని = ఇంద్రుడిని; అమరులు = దేవతలు; వినుతించిన = స్తుతించిన; రీతినపుడు - రీతిన్ = విధముగా; అపుడు = అప్పుడు; విమలచరిత్రా = నిర్మల వర్తన కలవాడ.

10.2-946-తే.| అంతనభిషిక్తుఁజేసి - అంతన్ = పిమ్మటన్; అభిషిక్తున్ = అభిషేకింపబడినవానిగా {అభిషేకము - స్నానము చేయించుట}; చేసి = చేసి; యత్యంత - అత్యంత = మిక్కుటమైన; సురభి = పరిమళముకల; మంజులామ్లాన - మంజుల = మనోజ్ఞమైన; అమ్లాన = వాడని; కంజాత = తామరపూలు; మాలికయునునంచితాభరణములు - మాలికయునున్ = దండ; అంచిత = చక్కటి; ఆభరణములున్ = అలంకారములు; దివ్యాంబరములునర్థి నిచ్చినఁదాల్చి - దివ్య = దివ్యమైన; అంబరములు = వస్త్రములు; అర్థిన్ = ప్రీతితో; ఇచ్చినన్ = ఇవ్వగా; తాల్చి = ధరించి; యా - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; హలధరుండు = బలరాముడు.

10.2-947-క.| దేవేంద్రుఁబోలి - దేవేంద్రున్ = దేవేంద్రుని; పోలి = వలె; యొప్పెను - ఒప్పెను = చక్కగా ఉండెను ; ధీవిలసితుఁడగుచు - ధీవిలసితుడు = ప్రతిభావంతుడు; అగుచున్ = ఔతు; మునితతిన్ - ముని = మునుల; తతిన్ = సమూహము; వీడ్కొని = శలవుతీసుకొని; తన్ = తనను; సేవించుచుఁగతిపయ - సేవించుచున్ = కొలుచుచు; కతిపయ = కొంతమంది; విప్రావలి - విప్ర = బ్రాహ్మణ; అవలి = సమూహము; సనుదేరఁ గౌశికాఖ్యంబునకున్ - చనుదేర = రాగా; కౌశిక = కౌశిక తీర్థంబు; ఆఖ్యంబున్ = పేరుకలదాని; కున్ = కి.

10.2-948-వ.| చని = వెళ్ళి; యమ్మహానదింగృతస్నానుండై - ఆ = ఆ; మహా = పెద్ద; నదిన్ = నదియందు; కృతస్నానుండు = స్నానముచేసినవాడు; ఐ = అయ్యి; యచ్చోటు - ఆ = ఆ; చోటున్ = స్థలమును; వాసి - పాసి = విడిచి; సరయువునందుఁగ్రుంకులిడి - సరయువున్ = సరయూనది అందు ; క్రుంకులు = స్నానము; ఇడి = చేసి; ప్రయాగనవగాహనంబు - ప్రయాగన్ = ప్రయాగ (త్రివేణీసంగమం); అవగాహనము = స్నానము; సేసి - చేసి = చేసి; దేవర్షి - దేవ = దేవతలకు; ఋషి = ఋషులకు; పితృతర్పణంబులాచరించి - పితృ = పితృదేవతలకు; తర్పణంబులు = తర్పణలు; ఆచరించి = చేసి; పులస్త్యాశ్రమంబు - పులస్త్య = పులస్త్యుని; ఆశ్రమంబున్ = ఆశ్రమమును; సొచ్చి - చొచ్చి = ప్రవేశించి; గోమతిం - గోమతిన్ = గోమతీనదిని; దర్శించి = చూసి; గండకీనదినుత్తరించి - గండకీనదిన్ = గండకీనదిని; ఉత్తరించి = దాటి; విదళితభవపాశయగు - విదళిత = తెంపబడిన; భవ = సంసార; పాశ = పాశములుకలిగించునది; అగు = ఐన; విపాశయందుఁదోఁగి - విపాశ = విపాశనది; అందున్ = లో; తోఁగి = స్నానముచేసి; శోణనదంబునవాప్లావితుండై - శోణనదంబునన్ = శోణఅను నదమును {నదము - పడమర వైపు ప్రవహించు పెద్ద యేరు }; ఆప్లావితుండు =

స్నానముచేసినవాడు; ఐ = అయ్యి; **గయనాడి** - గయన్ = గయాక్షేత్రమునందు; ఆడి = స్నానముచేసి; **గంగాసాగరసంగమంబు** - గంగా = గంగానది; సాగర = సముద్రమున; సంగమంబు = కలియుచోటును; దర్శించి = చూసి; **మహేంద్రనగంబునకరిగి** - మహేంద్రనగంబున్ = మహేంద్రగిరికి; అరిగి = వెళ్ళి.

10.2-949-క.| **రాముఁడుగనుఁగొనె** - రాముడు = బలరాముడు; కనుగొనెన్ = చూసెను; **భార్గవరామున్** - భార్గవరామును = పరశురాముడిని {భార్గవరాముడ - భార్గవుని కొడుకైన రాముడు, పరశురాముడు}; రజనీశ = చంద్ర {రజనీశుడు - రాత్రికి నాయకుడు, చంద్రుడు}; **కులధరావరనగ** - కుల = వంశపు; ధరావర = రాజులు అను; నగ = పర్వతములకు; సుత్రామున్ = ఇందుడువంటివాడు {సుత్రాముడు - లోకములను చక్కగా రక్షించువాడు, ఇంద్రుడు}; **సన్నుతసుగుణస్తోముంగారుణ్యసీము** - సన్నుత = శ్లాఘింపబడిన; సుగుణ = సుగుణముల; స్తోమున్ = సమూహము కలవానిని; కారుణ్య = దయకు; సీమున్ = మేరయైనవానిని; **సుజనలలామున్** - సుజన = సజ్జనులకు; లలామున్ = ఆభరణమైనవానిని.

10.2-950-ఆ.| కని = చూసి; నమస్కరించి = నమస్కారముచేసి; **కౌతుకంబలరారనతని** - కౌతుకంబు = కుతూహలము; అలరారన్ = ఒప్పగా; అతనిన్ = అతడిని; వీడుకొని = శలవుతీసుకొని; **హలాయుధుండుగొమరుమిగిలి** - హలాయుధుండు = బలరాముడు; కొమరుమిగిలి = అందమతిశయించునట్టి; **సప్తగోదావరికిసేఁగి** - సప్తగోదావరి = సప్తగోదావరి {సప్తగోదావరి - సప్తర్షుల నామములతో ఏడు పాయలుగా ప్రవహిస్తున్నట్టి సముద్రమున కలియుటకు ముందరి గోదావరి}; కిన్ = కి; ఏగి = వెళ్ళి; **యందుఁదీర్థమాడి** - అందున్ = దానిలో; తీర్థము = జల స్నానము; ఆడి = చేసి; **యచటుగదలి** - అచటున్ = అక్కడనుండి; కదలి = బయలుదేరి.

10.2-951-వ.| వేణీ = వేణి; పంపా = పంపా; **సరస్సులంజూచి** - సరస్సులన్ = సరోవరములను; చూచి = చూసి; **భీమనదికేఁగి** - భీమనది = భీమనది; కిన్ = కి; ఏగి = వెళ్ళి; **యందుఁగుమారస్వామిని** - అందున్ = అక్కడ; కుమారస్వామిని = కుమారస్వామిని; దర్శించి = చూసి; **శ్రీశైలంబునకుఁజని** - శ్రీశైలంబున్ = శ్రీశైలమున; కున్ = కు; చని = వెళ్ళి; **వేంకటాచలంబు** - వేంకటాచలంబున్ = వేంకటాచలమును (తిరుపతి); దర్శించి = చూసి; **కామకోటి** - కామకోటిన్ = కామకోటి లోని; శక్తిని = అమ్మవారిని; నిరీక్షించి = చూసి; **కాంచీపురంబుంగాంచి** - కాంచీపురంబున్ = కంచి; కాంచి = చూసి; **కావేరికింజని** - కావేరి = కావేరీనది; కిన్ = కి; చని = వెళ్ళి; **యమ్మహావాహినినవగాహనంబు** - ఆ = ఆ; మహా = పెద్ద; వాహినిన్ = నది యందు; అవగాహనంబు = స్నానముచేయుట; **సేసి** - చేసి = చేసి.

10.2-952-స్రగ్ద.| సేవించెన్ = పూజించెను; రంగధామున్ = శ్రీరంగనాయకుని {రంగధాముడు - రంగ (శ్రీరంగము) ధామున్ (నివాసముగా ఉండువాడు), శ్రీరంగనాయకుడు}; **శ్రితనివహపయస్సింధుసంపూర్ణసోముంగావేరీ** - శ్రిత = ఆశ్రయించిన; నివహ = సమూహములు అను; పయస్సింధు = పాలసముద్రమునకు; పూర్ణసోమున్ = నిండుచంద్రుడైనవానిని; కావేరీ = కావేరీనది; **మధ్యసీమున్** - మధ్య = నడుమ; సీమున్ = ఉండువానిని; **ఘనకలుష** - ఘన = అధికముల్లైన; కలుష =

పాపములు అను; **మహాకాలకూటోగ్రభీమున్** - మహా = గొప్ప; కాలకూట = కాలకూడమునకు; ఉగ్రభీమున్ = శివుడైనవానిని; **దేవారిశ్రీవిరామున్** - దేవారి = రాక్షసుల {దేవారి - దేవతలకు అరి, రాక్షసుడు}; శ్రీన్ = కలిమిని; విరామున్ = అణచినవానిని; **దివిజవినుతసందీపితానంతనామున్** - దివిజ = దేవత; వినుత = స్తుతులతో; సందీపిత = వెలిగిపోవునట్టి; అనంత = అంతములేనన్ని; నామున్ = పేర్లు కలవానిని; **ధీవిజ్ఞానాభిరాముంద్రిభువన** - ధీ = జ్ఞానులులకు; విజ్ఞాన = విజ్ఞులలకు; అభిరామున్ = సంతోషిపజేయువానిని; త్రిభువన = ముల్లోకములలోని; **విలసద్దేవతా** - విలసత్ = విలసిల్లినట్టి; దేవతా = సర్వదేవతలకు; సార్వభౌమున్ = చక్రవర్తియైనవానిని.

10.2-953-వ.| **అచ్చోటు** - ఆ = ఆ; చోటున్ = ప్రదేశమును; **వాసి** - పాసి = విడిచి; **వృషభాద్రినెక్కి** - వృషభాద్రిన్ = వృషభాద్రి అను కొండను; ఎక్కి = ఎక్కి; **హరిక్షేత్రంబుద్రొక్కి** - హరిక్షేత్రమున్ = హరిక్షేత్రము అనుచోటు; త్రొక్కి = పోయి; **మధురాపురంబునకరిగి** - మధురాపురంబు = మధుర; కున్ = కు; అరిగి = వెళ్ళి; **సేతుబంధనంబు** - సేతుబంధనమున్ = రాముడు కట్టిన సేతువు; మెట్టి = చేరి; **యచటంబదివేల** - అచటన్ = అక్కడ; పదివేల = పదివేల (10000); **పాఁడి** - పాడి = పాలిచ్చు; **మొదవుల** - మొదవులన్ = ఆవులను; **భూసురులకిచ్చి** - భూసురల్ = బ్రాహ్మణుల; కున్ = కు; ఇచ్చి = దానముచేసి; **రామేశ్వరుందర్శించి** - రామేశ్వరున్ = రామేశ్వరుని; దర్శించి = చూసి; **తామ్రపర్ణికింజని** - తామ్రపర్ణి = తామ్రపర్ణి; కిన్ = కి; చని = వెళ్ళి; **మలయాచలంబెక్కి** - మలయాచలంబున్ = మలయమను కొండను; ఎక్కి = ఎక్కి; **యగస్త్యునింగని** - అగస్త్యుని = అగస్త్యమహర్షిని; కని = చూసి; నమస్కరించి = నమస్కారముచేసి; **దక్షిణసముద్రంబు** - దక్షిణసముద్రంబున్ = హిందూమహాసముద్రాన్ని; దర్శించి = చూసి; **కన్యాఖ్యదుర్గాదేవినుపాసించి** - కన్య = కన్యాకుమారి అను; ఆఖ్యన్ = పేరుతో ఉన్న; దుర్గాదేవిన్ = దుర్గాదేవిని; ఉపాసించి = పూజించి; **పంచాప్సరంబను** - పంచాప్సరంబు = పంచాప్సరము; అను = అనెడి; **తీర్థంబుననాప్లవనంబాచరించి** - తీర్థంబునన్ = పుణ్యతీర్థమునందు; ఆప్లావనంబు = స్నానము చేయుట; ఆచరించి = చేసి; **గోకర్ణంబుననిందుమౌళిని** - గోకర్ణంబున్ = గోకర్ణమునందు; ఇందుమౌళిని = చంద్రశేఖరుడైన శివుని; దర్శించి = చూచి; ద్వీపవతి = ద్వీపవతి; **యైన** - ఐన = అయినట్టి; కామదేవిని = కామదేవిని; వీక్షించి = చూసి; **తాపింబయోష్ణిని** - తాపిన్ = తాపి యందు; పయోష్ణిన్ = పయోష్ణిని; దర్శించి = చూసి; **నిర్వింధ్యంబు** - నిర్వింధ్యంబున్ = నిర్వింధ్యను నదిని; గడచి = దాటి; **దండకావనంబునకరిగి** - దండకావనంబున్ = దండకారణ్యమున; కున్ = కు; అరిగి = వెళ్ళి; **మాహిష్మతీపురంబున** - మహిష్మతీ = మహిష్మతీ; పురంబున్ = పట్టణమునందు; వసియించి = ఉండి; **మనుతీర్థంబాడి** - మనుతీర్థంబున్ = మనుతీర్థమునందు; ఆడి = స్నానముచేసి; **క్రమ్మఱంబ్రభాసతీర్థంబునకు** - క్రమ్మఱన్ = మరల; ప్రభాసతీర్థంబున్ = ప్రభాసతీర్థమున; కున్ = కు; వచ్చి = వచ్చి; **యచ్చటి** - అచ్చటి = అక్కడ ఉన్న; బ్రాహ్మణ = బ్రాహ్మణుల; **జనంబులవలనబాండవధార్తరాష్ట్రుల** - జనంబుల = లమూహము; వలన = వలన; పాండవ = పాండురాజు కొడుకుల; ధార్తరాష్ట్రులు = ధృతరాష్ట్రునికొడుకుల; **భండనంబునందు** - భండనంబున్ = యుద్ధము; అందున్ = లో; **సకలరాజలోకంబు** - సకల = ఎల్ల; రాజ = రాజుల; లోకంబున్ = అందరును; **పరలోకగతులగుటయు** - పరలోకగతులు = చచ్చిపోయినవారు; అగుటయున్ = అగుట; వాయునందన = భీముడు; సుయోధనులు = దుర్యోధనులు; గదాయుద్ధ = గదలతోచేయుపోరుకి; **సన్నద్ధులై** - సన్నద్ధులు = సిద్ధపడినవారు; ఐ = అయ్యి;

యుండుటయునెఱింగి - ఉండుటయు = ఉండుట; ఎఱింగి = తెలిసి; వారల - వారలన్ = వారిని; వారించు = ఆపవలెననిడి; తలంపుననచటికింజని - తలంపునన్ = ఉద్దేశముతో; అచటి = అక్కడ; కిన్ = కి; చని = వెళ్ళి;

10.2-954-తే.| ధర్మనందనుఁదనకు - ధర్మనందనున్ = ధర్మరాజును; తన = అతని; కున్ = కు; వందనము = నమస్కారము; సేయు - చేయు = చేయుచున్న; కృష్ణునరు - కృష్ణున్ = కృష్ణుని; నరున్ = అర్జునుని; మాద్రిసుతులనీక్షించి - మాద్రిసుతులన్ = నకుల సహదేవులను ; ఈక్షించి = చూసి; యేమి - ఏమి = ఏమాత్రము; పలుకకుగ్ర - పలుకకన్ = మాట్లాడకుండ ఉన్న; ఉగ్ర = భయంకరమైన; గదాదండపాణులగుచుఁగ్రోధమునఁబోరు - గదాదండ = గదాయుధము; పాణులు = చేతిలో కలవారు; అగుచున్ = ఔతు; క్రోధమునన్ = కోపముతో; పోరు = యుద్ధముచేయుచున్న; భీమ = భీముడు; దుర్యోధనులను = దుర్యోధనుడులను.

10.2-955-వ.| చూచి = చూసి; వారల = వారి; డాయంజని - డాయన్ = దగ్గరకు; చని = వెళ్ళి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-956-సీ.| వీరపుంగవులారా - వీర = వీరులలో; పుంగవులారా = శ్రేష్ఠులైనవారా; వినుఁడుమీలోపల - వినుడు = వినండి; మీ = మీ; లోపలన్ = మధ్యన; భూరిభుజాసత్త్వముననొకండు - భూరి = మిక్కుటమైన; భుజాసత్త్వముననన్ = భుజబలమున; ఒకండు = ఒకడు; ప్రకటితాభ్యాస - ప్రకటిత = ప్రసిద్ధమైన; అభ్యాస = అభ్యాసము అను; సంపద్విశేషంబుననొక్కండు - సంపద = కలిమి; విశేషంబునన్ = అధికముగా ఉండుటలో; ఒక్కండు = ఒకడు; యధికుఁడై - అధికుడు = గొప్పవాడు; ఐ = అయ్యి; యుంటఁజేసి - ఉంటన్ = ఉండుట; చేసి = వలన; సమబలులటుగాన - సమబలులు = సమానమైన బలశాలులు; కాన = కాబట్టి; చర్చింపఁగానిందు - చర్చింపగాన్ = విచారించినచో; ఇందున్ = దీనిలో; జయమొక్కనికి - జయము = గెలుపు; ఒక్కని = ఏఒక్కడి; కిన్ = కి; లేదు = కలుగదు; సమరమందుఁగాన - సమరము = పోరుట; అందున్ = లో; కాన = కాబట్టి; యూరక - ఊరకన్ = ఉత్తినే; పోరఁగానేల - పోరగాన్ = యుద్ధముచేయుట; ఏలన్ = ఎందుకు; మీకని - మీ = మీ; కున్ = కు; అని = అని; వారింపనన్యోన్య - వారింపన్ = ఆపగా; అన్యోన్య = పరస్పర; వైరములనునడరి - వైరములను = విరోధములను; అడరి = విజృంభించి.

10.2-956.1-తే.| తొల్లింటి = మునుపటి; దుర్భాషలాత్మలందుఁదలఁచి - దుర్భాషలన్ = నిందావాక్యములను; ఆత్మలు = మనస్సుల; అందున్ = లో; తలచి = గుర్తుచేసుకొని; తద్భాషణములపథ్యములుగాఁగ - తత్ = ఆ యొక్క; భాషణములు = మాటలు; అపథ్యములు = అయిష్టములు; కాగన్ = అగుటచేత; మొక్కలంబునఁబోరనా - మొక్కలంబునన్ = మూర్ఖత్వముతో; పోరన్ = పోరుచుండగా; ఆ = ఆ; ముష్టికాసురారి = బలరాముడు {ముష్టికాసురారి - ముష్టికాసురుని చంపినవాడు, బలరాముడు}; వీక్షించి = చూసి; వీరి = వీరి యొక్క; శుభాశుభములు - శుభా = మేలు; అశుభములు = కీడులు.

10.2-957-వ.| ఎట్లుగావలయునట్ల - ఎట్లు = ఎలా; కావలయున్ = కానున్నదో; అట్ల = అలానే; యయ్యెడుంగాక - అయ్యెడుంగాక = పోగాక; యని - అని = అని; యచ్చోట - ఆ = ఆ; చోటన్ = చోటునందు; నిలువక = ఆగకుండా; యుగ్రసేనాది - ఉగ్రసేన = ఉగ్రసేనుడు; ఆది = మున్నగు; బంధు = బంధువుల; ప్రకరంబులు - ప్రకరంబులున్ = సమూహములు; పరితోషంబుననెదుర్కొన - పరితోషంబునన్ = సంతోషముతో; ఎదుర్కొన్ = ఎదురురాగా; ద్వారకాపురంబు - ద్వారకాపురంబున్ = ద్వారకానగరము; సొచ్చి - చొచ్చి = ప్రవేశించి; యందుండి - అందున్ = అందులో; ఉండి = ఉండి; మగిడి = మరల; నైమిశారణ్యంబునకుంజని - నైమిశారణ్యంబున్ = నైమిశారణ్యమున; కున్ = కు; చని = వెళ్ళి; యందుల - అందులన్ = దానిలో; మునిపుంగవులనుమతింపనచ్చటనొక - ముని = ముని; పుంగవులు = ఉత్తములు; అనుమతింపన్ = అంగీకరించగా; అచ్చటన్ = అక్కడ; ఒక్క = ఒక; మఖంబుగావించి - మఖంబున్ = యాగమును; కావించి = చేసి; బహుదక్షిణలొసంగి - బహు = పెక్కు; దక్షిణలున్ = దక్షిణలను {దక్షిణ - యాగాది నిర్వహించిన పురోహితులకు ఇచ్చెడి ధనాదికము }; ఒసంగి = ఇచ్చి; యంచితజ్ఞాన - అంచిత = చక్కటి; జ్ఞాన = జ్ఞానముచేత; పరిపూర్ణులగునట్లుగా - పరిపూర్ణులు = నిండుగాకలవారు; అగునట్లుగా = అయ్యేలాగ; వరంబిచ్చి - వరంబున్ = వరము; ఇచ్చి = ఇచ్చి; రేవతియునుందానును - రేవతియును = రేవతీదేవి; తానును = అతను; బంధు = బంధువులతో; జ్ఞాతి - జ్ఞాతి = జ్ఞాతులతో; యుతంబుగానవభృథస్నానంబాచరించి - యుతంబుగా = సహా, కూడి; నవబృథస్నానంబు = నవబృథస్నానము; ఆచరించి = చేసి; యనంతరంబ - అనంతరంబ = తరువాత.

10.2-958-చ.| విలసిత = ప్రకాశిస్తున్న; మాల్యచందన - మాల్య = పూలదండలు; చందన = మంచిగంధము; నవీన = కొత్త; విభూషణ = ఆభరణముములు; రత్న = మణులు; వస్త్రముల్ = బట్టలు; పొలుపుగఁదాల్చి - పొలుపుగన్ = చక్కగా; తాల్చి = ధరించి; యంచిత - అంచిత = చక్కటి; విభూతిఁదలిర్చెనుబూర్ణచంద్రికా - విభూతిన్ = వైభవముతో; తలిర్చెనున్ = అతిశయించి ఉండెను; పూర్ణచంద్రకా = నిండుపున్నమివెన్నెల; కలిత = కలిగిన; సుధాంశురేఖనెసకంబెసఁగన్ - సుధాంశ = చంద్రుని; రేఖన్ = విధముగా; ఎసకన్ = అతిశయముతో; ఎసగన్ = తుళ్ళగా; నిజబంధు - నిజ = తన; బంధు = బంధువుల; లోచనోత్పలచయముల్లసిల్లఁబరిపాండుర - లోచన = కన్నులు అను ; ఉత్పల = కలువల; చయము = సమూహములు; ఉల్లసిల్ల = వికసించగా; పరి = మిక్కలి; పాండుర = తెల్లని; చారు = చక్కటి; యశోవిలాసుఁడై - యశః = కీర్తి యొక్క; విలాసుడు = విలాసము కలవాడు; ఐ = అయ్యి.

10.2-959-వ.| ఇవ్విధంబుననంతుండునప్రమేయుండును - ఈ = ఈ; విధంబునన్ = రీతిని; అనంతుండున్ = బలరాముడు {అనంతుడు - అంతము లేనివాడు, ఆదిశేషుడు}; అప్రమేయుండును = బలరాముడు {అప్రమేయుడు - మేరలేనివాడు, ఆదిశేషుడు}; మాయామానుష - మాయా = మాయచేత; మానుష = మానవునిగా; విగ్రహుండునసంఖ్యబలశాలియునైన - విగ్రహుండున్ = ఆకృతి కలవాడు ; అసంఖ్య = లెక్కలేనంత; బలశాలియున్ = మిక్కిలి బలముకలవాడు; ఐన = అయిన; బలదేవుండతి - బలదేవుండు = బలరాముడు; అతి = మిక్కిలి; వైభంబున - వైభవంబునన్ = వైభవముతో; నిజ = తన; పురంబు - పురంబున్ = అంతఃపురమును; ప్రవేశించి = ప్రవేశించి;

**సుఖంబుండెనని** - సుఖంబున్ = సుఖముగా; ఉండెన్ = ఉండెను; అని = అని; చెప్పి = చెప్పి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-960-క.| **హలధరుఁడమర్త్య** - హలధరుడు = బలరాముడు; అమర్త్య = దివ్యమైన; **చరితుండలఘు** - చరితుండు = నడవడిక కలవాడు ; అలఘు = అధికమైన; **భుజాబలుఁడొనర్చునద్భుత** - భుజాబలుడు = భుజబలము కలవాడు ; ఒనర్చున్ = చేయును; అద్భుత = అశ్చర్యకరమైన; **కర్మంబులు** - కర్మంబులున్ = పనులు; పెక్కు = అనేకమైనవానిని; నాల్గుమోములుగలమేటియు = బ్రహ్మదేవుడైనా; **లెక్కపెట్టఁగలఁడె** - లెక్కపెట్టగలడె = ఎంచగలడా, ఎంచలేడు; నరేంద్రా = రాజా.

10.2-961-చ.| అనిన = అనగా; **మునీంద్రుఁగన్గొని** - ముని = ముని; ఇంద్రున్ = ఉత్తముని; కన్గొని = చూసి; **ధరాధిపుఁడిట్లను** - ధరాధిపుడు = రాజు; ఇట్లు = ఈ విధముగ; అను = అనెను; పద్మపత్రలోచనుని = కృష్ణుని; **యనంత** - అనంత = అనంతమైన; వీర్య = పరాక్రమములు; గుణ = గుణములు; **సంపద** - సంపదన్ = కలిమి; వేమఱు = పలుసార్లు; **విన్ననైననుందనియదు** - విన్ననైనన్ = విన్నప్పటికి; తనియదు = తృప్తితీరదు; **చిత్తమచ్యుతకథా** - చిత్తము = మనస్సు; అచ్యుత = కృష్ణుని; కథ = వృత్తాంతములు; **విభవంబొకమాటు** - విభవంబు = వైభవములు; ఒక = ఒక; మాటు = సారి; వీనులన్ = చెవులందు; **వినిన** - వినినన్ = వినగా; **మనోజ పుష్పశరవిద్ధుఁడునైన** - మనోజ = మన్మథవికారుడు; పుష్పశర = పూలబాణమలచేత; విద్ధుడు = కొట్టబడిన వాడు; ఐనన్ = అయినప్పటికి; **విరామమొందునే** - విరామమున్ = విశ్రాంతి; ఒందునె = పొందునా, పొందడు.

10.2-962-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

10.2-963-చ.| **హరి** - హరిన్ = కృష్ణుని; భజియించు = అర్చించునట్టి; హస్తములు = చేతులు; **హస్తములచ్యుతుఁగోరిమ్రొక్కు** - హస్తములు = చేతులు; అచ్యుతున్ = కృష్ణుని; కోరి = కావాలని; మ్రొక్కు = నమస్కరించెడి; **తచ్ఛిరము** - తత్ = వాని; శిరము = తల; **శిరంబు** - శిరంబున్ = శిరము; **చక్రధరుఁజేరిన** - చక్రధరున్ = కృష్ణుని; చేరిన = పొందిన; చిత్తము = మనస్సు; **చిత్తమిందిరావరుఁగను** - చిత్తము = మనస్సు; ఇందిరావరున్ = కృష్ణుని; కను = చూచు; దృష్టి = చూపు; దృష్టి = చూపు; మురవైరి = కృష్ణుని; నుతించిన = స్తుతించిన; వాణి = నోరు, వాక్కు; వాణి = నోరు, వాక్కు; **యక్షరు** - అక్షరు = కృష్ణుని; **కథలాను** - కథలు = కథలను; ఆను = వినెడి; కర్ణములు = చెవులు; **కర్ణములై** - కర్ణములు = చెవులు; ఐ = అయ్యి; **విలసిల్లుఁటో** - విలసిల్లుటో = తప్పక ప్రకాశించును; **భువిన్** - భువిని = భూలోకమునందు.

10.2-964-క.| **హరిపాదతీర్థ** - హరి = కృష్ణుని; పాద = కాళ్ళు అను; తీర్థ = పుణ్యతీర్థములను; **సేవాపరుఁడై** - సేవా = అర్చించుట యందు; పరుడు = నిష్ఠకలవాడు; ఐ = అయ్యి; విలసిల్లునట్టి = విరాజిల్లెడి; భాగవతుని = భాగవత్సేవకుని

యొక్క; **విస్ఫురితాంగములంగములా** - విస్ఫురిత = ప్రకాశించునట్టి; అంగముల్ = అవయవములు; అంగములు = అవయవములు; ఆ = ఆ దివ్యమైన; **పరమేశ్వరునెఱుఁగ** - పరమేశ్వరున్ = భగవంతుని; ఎఱుగన్ = తెలియ; **నాకుఁబలుకు** - నా = నా; కున్ = కు; పలుకుము = చెప్పుము; **మునీంద్రా** - ముని = ముని; ఇంద్రా = శ్రేష్ఠుడా.

10.2-965-సీ.| **అనుడు** - అనుడున్ = అనగా; **వేదవ్యాసతనయుఁడా** - వేదవ్యాసతనయుడు = శుకమహర్షి; ఆ = ఆ ప్రసిద్ధుడైన; **యభిమన్యుతనయునిఁజూచి** - అభిమన్యుతనయుని = పరీక్షిన్మహారజుని; చూచి = చూసి; **యిట్లనియెఁబ్రీతి** - ఇట్లు = ఈ విధముగ ; అనియెన్ = పలికెను; జనవర = రాజా; గోవింద = కృష్ణుని; **సఖుఁడు** - సఖుడు = మిత్రుడు; కుచేలుండు = కుచేలుడు; **నానొప్పు** - నాన్ = అనగా; ఒప్పు = ఉండు; విప్రుండు = బ్రాహ్మణుడు; **మానధనుఁడు** - మానధనుడు = ఆత్మాభిమాని; **విజ్ఞాని** - విజ్ఞాని = శాస్త్రజ్ఞానము కలవాడు; రాగాది = రాగద్వేషాదులు; **విరహితస్వాంతుండు** - విరహిత = లేనట్టి; స్వాంతుండు = మస్సుకలవాడు; శాంతుండు = శాంతస్వభావి; **ధర్మవత్సలుఁడు** - ధర్మవత్సలుడు = ధర్మమునందు ప్రీతి కల వాడు ; **ఘనుఁడు** - ఘనుడు = గొప్పవాడు; **విజితేంద్రియుఁడు** - విజితేంద్రియుడు = జయించిన ఇంద్రియాలు కల వాడు ; బ్రహ్మవేత్త = వేదార్థాలు తెలిసిన వాడు ; దారిద్ర్యంబు = పేదరికము; **బాధింపనొరులఁగార్పణ్యవృత్తినడుగఁబోవక** - బాధింపన్ = బాధపెట్టుతుండగా; ఒరులన్ = ఇతరుల; కార్పణ్యవృత్తిన్ = నీచభావముతో; అడుగన్ = అడుగుటకు; పోవక = పోకుండా.

10.2-965.1-తే.| **తనకుఁదానబ్బినట్టి** - తనకుతాన్ = తనంతటదే; అబ్బినట్టి = లభించినట్టి; కాసు = కాసైనను {కాసు - రాగినాణెము, దమ్మిడిలో (రూపాయిలో 64వ వంతు కాని కానిలో 3వ వంతు దమ్మిడి) సగము అని కొందరు అంటారు, కాసున్నర ఐతే తులము అని కొందరు అంటారు }; పదివేల = పదివేలు (10000); **నిష్కముల్గాఁదలంచి** - నిష్కముల్ = నిష్కములు {నిష్కము - బంగారు నాణెము, మాడ అని కొందరు, 108 మాడలు అని కొందరు, పది రూకలు (వెండినాణెములు) అని కొందరు}; కాన్ = ఐనట్టు; తలంచి = భావించి; **యాత్మ** - ఆత్మన్ = మనస్సులో; మోదించి = సంతోషించి; **పుత్రదారాభిరక్ష** - పుత్ర = కొడుకులు; దారా = భార్య యొక్క; అభిరక్ష = కాపాడుటను; **యొక** - ఒక = ఏదో ఒక ; **విధంబున** - విధంబునన్ = విధముగా; **నడుపుచునుండునంత** - నడపుచున్ = జరుపుతు; ఉండున్ = ఉన్న; అంతన్ = అప్పుడు.

10.2-966-సీ.| **లలితపతివ్రతాతిలకంబు** - లలిత = సుకుమారమైన; పతివ్రతా = పతివ్రత; తిలకంబున్ = ఉత్తమురాలు; **వంశాభిజాత్య** - వంశ = మంచివంశమున; అభిజాత్య = పుట్టినామె; **తద్భార్య** - తత్ = అతని; భార్య = పెండ్లాము; దుస్సహ = సహింపరాని; **దరిద్రపీడచేఁగడునొచ్చి** - దరిద్ర = పేదరికపు; పీడ = బాధలు; చేన్ = వలన; కడున్ = మిక్కలి; నొచ్చి = బాధపడి; **పెదవులుదడుపుచు** - పెదవులు = పెదాలను; తడుపుచున్ = తడుపుకొనుచు; **శిశువులాఁకటి** - శిశువులు = పిల్లలు; ఆకటిన్ = ఆకలి అను; **చిచ్చుచేఁగృశించి** - చిచ్చు = మంటల; చేన్ = వలన; కృశించి = చిక్కిపోయి; మలమల = మలమల యని; **మాఁడుచు** - మాడుచున్ = మాడిపోతూ; **మానసంబెరియంగఁబట్టెఁడోరెము** - మానసంబున్ = మనస్సులో; ఎరియంగన్ = పరితపించునట్లుగా; పట్టెడు = గుప్పెడు; ఓరెమున్ = అన్నము; **మాకుఁబెట్టుమనుచుఁబత్త్రభాజన** - మా = మా; కున్ = కు; పెట్టుము = పెట్టు; అనుచున్ = అంటు; పత్త్రభాజన =

విస్తరాకులు,ఆకుదొన్నెలు; **ధృతపాణులై** - ధృత = పట్టుకొన్న; పాణులు = చేతులు కలవారు; ఐ = అయ్యి; **తనుఁజేరి** - తనున్ = తనకు; చేరి = దగ్గరకు వచ్చి; **వేఁడిన** - వేడినన్ = అడుగగా; **వీనులు** - వీనులున్ = చెవులలో; **సూఁడినట్ల** - చూడినట్ల = కాల్చినట్లు.

10.2-966.1-ఆ.| **యైననొకనాఁడు** - ఐనన్ = కాగా; ఒక = ఒకానొక; నాడు = రోజు; వగచి = విచారించి; **నిజాధినాథుఁజేరి** - నిజ = తన; అధినాథున్ = భర్త; చేరి = దగ్గరకు వెళ్ళి; **యిట్లని** - ఇట్లు = ఈ విధముగ; అని = అని; **పలికెనో** - పలికెన్ = చెప్పెను; ఓ = ఓయీ; **జీవితేశ** - జీవితేశా = ప్రాణనాథా; **తట్టుముట్టాడునిట్టి** - తట్టుముట్టాడు = చుట్టుకొను; ఇట్టి = ఇలాంటి; **పేదఱికమిట్లు** - పేదఱికమున్ = దరిద్రము; ఇట్లు = ఇలా; **నొంప** - నొంపన్ = బాధించగా; **దీనికుపాయమూహింపవైతి** - దీని = దీని; కిన్ = కి; ఉపాయము = తొలగించుదారి; ఊహింపవు = ఆలోచించనివాడవు; ఐతి = అయ్యావు.

10.2-967-వ.| అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను.

10.2-968-తే.| **బాలసఖుండైన** - బాల = బాల్య; సఖుండు = మిత్రుడు; ఐనన్ = అయినట్టి; **యప్పద్మపత్రనేత్రుఁగాననేఁగి** - ఆ = ఆ; పద్మపత్రనేత్రుడు = కృష్ణుని; కానన్ = దర్శించుటకు; ఏగి = వెళ్ళి; **దారిద్ర్యాంధకారమగ్నులైన** - దారిద్ర్య = పేదరికము అను ; అంధకారమున్ = చీకటి యందు; మగ్నులు = మునిగినవారు; ఐనన్ = అయినట్టి; **మమునుద్ధరింపుము** - మమున్ = మమ్ములను; ఉద్ధరింపుము = కాపాడుము; **హరికృపాకటాక్ష** - హరి = కృష్ణుని; కృపా = దయతోడి; కటాక్ష = కడకంటిచూపు అను; **రవిదీప్తి** - రవి = సూర్యుని; దీప్తిన్ = వెలుగు; **వడసి** - పడసి = పొంది; **మహాత్మ** - మహాత్మా = గొప్పబుద్ధికలవాడా; నీవు = నీవు.

10.2-969-వ.| మఱియును = ఇంకను.

10.2-970-చ.| **వరదుఁడు** - వరదుడు = కోరినకోరికలిచ్చువాడు; **సాధుభక్తజన** - సాధు = సుజనులైన; భక్త = భక్తులైన; జన = వారి ఎడల; **వత్సలుఁడార్తశరణ్యుఁడిందిరావరుఁడు** - వత్సలుడు = వాత్సల్యము కలవాడు; ఆర్త = దుఃఖముపొందినవారి; శరణ్యుడు = రక్షించువాడు; ఇందిరా = లక్ష్మీదేవి; వరుడు = భర్త; **దయాపయోధి** - దయా = కృపకు; పయోధి = సముద్రుడు; **భగవంతుఁడు** - భగవంతుడు = షడ్గుణైశ్వర్యసంపన్నుడు; **కృష్ణుఁడుదాఁగుశస్థలీపురమున** - కృష్ణుడు = కృష్ణుడు; తాన్ = అతను; కుశస్థలీ = కుశస్థలి అను; పురమునన్ = పట్టణమునందు; యాదవ = యదువంశపువారి; ప్రకరముల్ = సమూహములు; **భజియింపఁగనున్నవాఁడు** - భజియింపన్ = సేవింపగా; ఉన్నవాడు = ఉన్నాడు; **నీవరిగిన** - నీవు = నీవు; అరిగినన్ = వెళ్ళినచో; **నిన్నుఁజూచి** - నిన్నున్ = నిన్ను; చూచి = చూసి; **విభుఁడప్పుడ** - విభుడు = ప్రభువు; అప్పుడు = అప్పుడు; **యిచ్చుననూన** - ఇచ్చున్ = ఇస్తాడు; అనూన = అధికమైన, తక్కువకాని; సంపదల్ = సంపదలను.

10.2-971-మ.| **కలలోనందను** - కల = స్వప్నము; లోనన్ = అందైనా; తనున్ = తనను; **మున్నెఱుంగని** - మున్ = మునుపు; ఎఱుంగని = తెలియనట్టి; **మహాకష్టాత్ముఁడైనట్టి** - మహా = మిక్కిలి; కష్ట = నీచమైన; ఆత్ముడు = మనస్సుకలవాడు; ఐనట్టి = అయినట్టి; **దుర్బలుఁడాపత్సమయంబునన్** - దుర్బలుడు = బలహీనుడు; ఆపత్ = ఆపదలు వచ్చిన; సమయంబునన్ = అప్పుడు; **నిజపదాబ్జాతంబులుల్లంబులోఁదలఁపన్నంతన** - నిజ = తన; పదా = పాదములు అను; అబ్జాతంబులున్ = పద్మములను; ఉల్లంబు = మనస్సు; లోన్ = లో; తలపన్ = తలచుకొన్న; అంతన్ = వెంటనే; మెచ్చి = మెచ్చుకొని; **యార్తిహరుఁడై** - ఆర్తి = దుఃఖమును; హరుడు = పోగొట్టువాడు; ఐ = అయ్యి; **తన్నైననిచ్చున్** - తన్ను = తనను; ఐనన్ = అయినను; ఇచ్చున్ = ఇచ్చివేయును; **సునిశ్చలభక్తిన్** - సు = మిక్కలి; నిశ్చల = చలింపని; భక్తిన్ = భక్తితో; భజియించు = అర్చించెడి; **వారికిడఁడే** - వారి = వారల; కిన్ = కు; ఇడడే = ఇవ్వడా, ఇస్తాడు; **సంపద్విశేషోన్నతుల్** - సంపత్ = సంపదల, కలిమియొక్క; విశేష = విశిష్టమైన; ఉన్నతుల్ = అధికమైనవానిని.

10.2-972-క.| అని = అని; **చెప్పిననమ్మానిని** - చెప్పినన్ = చెప్పగా; ఆ = ఆ; మానిని = ఉత్తమురాలు; **సునయోక్తులకలరి** - సు = మంచి; నయ = న్యాయమైన; ఉక్తుల్ = మాటల; కున్ = కు; అలరి = సంతోషించి; **భూమిసురుఁడా** - భూమిసురుడు = విప్రుడు; ఆ = ఆ దివ్యమైన; **కృష్ణుంగననేఁగుట** - కృష్ణున్ = కృష్ణుని; కనన్ = చూచుటకు; ఏగుటన్ = వెళ్ళుట; **యిహపర** - ఇహ = ఈ లోక సుఖములు; పర = పరలోక సుఖములు; **సాధనమగునని** - సాధనము = సాధించిపెట్టునది; అగును = అగును; అని = అని; **మదిఁదలంచి** - మదిన్ = మనస్సునందు; తలంచి = అనుకొని; తన = తన యొక్క; **సతితోడన్** - సతి = భార్య; తోడన్ = తోటి.

10.2-973-తే.| నీవు = నీవు; **సెప్పిన** - చెప్పిన = చెప్పిన; **యట్ల** - అట్ల = విధముగనే; రాజీవనేత్రు = కృష్ణుని; **పాదపద్మంబులాశ్రయింపంగఁజనుట** - పాద = పాదములు అను ; పద్మంబులన్ = పద్మములను; ఆశ్రయింపంగన్ = ఆశ్రయించుటకు; చనుట = వెళ్లుట; **పరమశోభనమా** - పరమ = మిక్కిలి; శోభనము = శుభప్రదమైనది; ఆ = ఆ దివ్యమైన; **చక్రపాణికిపుడుగానుకేమైనఁగొంపోవఁగలదె** - చక్రపాణి = కృష్ణుని; కిన్ = కి; ఇపుడు = ఇప్పుడు; కానుకన్ = బహుమానము; కొంపోవన్ = తీసుకెళ్ళుటకు; కలదె = ఏమైనా ఉందా; **మనకు** - మన = మన; కున్ = కు (వద్ద).

10.2-974-తే.| **అనిననయ్యింతి** - అనినన్ = అనగా; ఆ = ఆ; ఇంతి = యువతి; **యౌఁగాక** - ఔగాక = అలాగే; **యనుచు** - అనుచున్ = అంటు; విభుని = భర్త యొక్క; శిథిల = చిరుగుల; వస్త్రంబు = బట్టల; **కొంగునఁబృథుకతండులముల నొకకొన్ని** - కొంగునన్ = కొంగునందు; పృథుకతండులముల = వరి అటుకులు; ఒకకొన్ని = కొద్దిగా; ముడిచి = ముడివేసి; **నెయ్యముననునుపఁజనియె** - నెయ్యమునన్ = ప్రీతితో; అనుపన్ = పంపించగా; చనియెన్ = వెళ్ళెను; గోవింద = కృష్ణుని; **దర్శనోత్సాహి** - దర్శన = చూసెడి; ఉత్సాహి = ఉత్సాహము కలవాడు; **యగుచు** - అగుచున్ = ఔతు.

10.2-975-వ.| అట్లు = ఆ విధముగ; **సనుచుందన** - చనుచున్ = వెళ్తూ; తన = తన యొక్క; **మనంబున** - మనంబునన్ = మనస్సునందు.

10.2-976-సీ.| ద్వారకానగరంబునే - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమును; ఏ = ఏ; రీతిఁజొత్తును - రీతిన్ = విధముగా; చొత్తును = ప్రవేశించగలను; భాసురాంతఃపురవాసి - భాసుర = ప్రకాశించునట్టి; అంతఃపుర = అంతఃపురమున; వాసి = ఉండువాడు; యైన - ఐన = అయిన; యప్పుండరీకాక్షునఖిలేశు - ఆ = ఆ; పుండరీకాక్షున్ = కృష్ణుని; అఖిలేశు = ఎల్లరకు ప్రభువును; నెబ్భంగిఁ - ఏ = ఏ; భంగిన్ = విధముగా; దర్శింపఁగలనొ - దర్శింపగలనొ = చూడగరిగెదనో; తద్ద్వారపాలురెక్కడి - తత్ = ఆ; ద్వారపాలురు = ద్వారపాలకులు; ఎక్కడి = ఎక్కడ ఉండు; విప్రుఁడవిందేల - విప్రుడవు = బ్రాహ్మణుడవు; ఇందు = ఇక్కడకు; ఏలన్ = ఎందుకు; వచ్చెదవని - వచ్చెదవు = వస్తున్నావు; అని = అని; యడ్డపెట్టిరేనపుడు - అడ్డపెట్టిరేని = అడ్డపడినచో; ఏను = నేను; అపుడు = అప్పుడు; వారికేమైనఁబరిదానమిచ్చి - వారి = వారల; కున్ = కు; ఏమైన = ఏదైనను; పరిదానము = లంచము; ఇచ్చి = ఇచ్చి; చొచ్చెదనన్ననూహింపనర్థశూన్యుండ - చొచ్చెదన్ = ప్రవేశించెదను; అన్నన్ = అన్నచో; ఊహింపన్ = విచారిస్తే; అర్థ = ధనము; శూన్యుండన్ = లేనివాడను; నేనునయిన - నేను = నేను; అయిన = అయినప్పటికి.

10.2-976.1-తే.| నా = నా యొక్క; భాగ్యమతని - భాగ్యము = అదృష్టము; అతని = అతని; దయార్ద్రదృష్టిగాక - దయ = దయచేత; ఆర్ద్ర = ద్రవించిన; దృష్టి = చూపు; కాక = తప్పించి; తలపోయఁగానొండుగలదె - తలపోయగా = అనుకోడానికి; ఒండు = మరొకటి; కలదె = ఉందా, లేదు; యాతఁడేల - ఆతడు = అతని; ఏలన్ = ఎందుకు; నన్నునుపేక్షించునేటిమాటలనుచునా - నన్నున్ = నన్ను; ఉపేక్షింపన్ = అనాదరముచేయుననుట; ఏటి = ఎక్కడి; మాట = మాట; అనుచున్ = అంటు; ఆ = ఆ; ద్వారకాపురమతఁడు - ద్వారకాపురము = ద్వారకానగరమును; అతడు = అతను; సొచ్చి - చొచ్చి = ప్రవేశించి.

10.2-977-వ.| ఇట్లు = ఈ విధముగ; ప్రవేశించి = లోనికెళ్ళి; రాజమార్గంబునంజనిచని - రాజమార్గంబునన్ = ప్రధానవీధి వెంట; చనిచని = వెళ్ళి; కక్ష్యాంతరంబులు - కక్ష్యా = ప్రాకారములు; అంతరంబులున్ = నడుమలను; గడచి = దాటి; చని = వెళ్ళి; ముందట - ముందటన్ = ఎదురుగా.

10.2-978-సీ.| విశదమై = స్పష్టముగా; యొప్పు - ఒప్పు = ఉన్నట్టి; షోడశసహస్రాంగనా - షోడశసహస్ర = పదహారువేల (16000); అంగనా = స్త్రీలతో; కలితవిలాస - కలిత = కూడియున్న; విలాస = విలాయములతో; సంగతిఁదనర్చి - సంగతిన్ = కలిగి ఉంటుటచేత; తనర్చి = అతిశయించి; మహనీయ = బాగాగొప్ప; తపనీయ = బంగారపు; మణిమయ - మణి = రత్నాలు; మయ = పొదిగిన; గోపుర = గోపురములు; ప్రాసాద = దేవళములు; సౌధ = రాజభవనములు; హర్మ్యములు = మిద్దెళ్ళు; సూచి - చూచి = చూసి; మనము = మనస్సు; బ్రహ్మానందమును బొందఁగడునుబ్బి - బ్రహ్మ = మిక్కుటమైన; ఆనందమును = సంతోషమును; పొందన్ = పొందగా; కడున్ = మిక్కలి; ఉబ్బి = ఉప్పొంగి; సంతోషబాష్పముల్ - సంతోష = సంతోషపు; బాష్పముల్ = కన్నీళ్ళు; జడిగొనంగఁబ్రకటమై - జడికొనంగన్ = వర్షించగా; ప్రకటము = స్పష్టముగా; ఐ = అయ్యి; విలసిల్లునొక - విలసిల్లు = ప్రకాశించునట్టి; ఒక = ఒకానొక; వధూమణి = ఇల్లాలి; మందిరముననింతులు -

మందిరమునన్ = ఇంటిలో; ఇంతులు = స్త్రీలు; చామరములు = వింజామరలు; వీవఁదనరు - వీవన్ = వీస్తుండగా; తనరు = అతిశయించు.

10.2-978.1-తే.| మృదుహంసతూలికా - మృదు = మెత్తని; హంసతూలికా = హంసతూలికా; తల్పమందుఁదానుఁ బ్రియయును - తల్పము = పాన్పు; అందున్ = మీద; తానున్ = తను; ప్రియయునున్ = ప్రియురాలు; బహు = పెక్కు; వినోదములఁదనరి - వినోదములన్ = వేడులను; తనరి = కలిగుండి; మహితలావణ్య - మహిత = గొప్ప; లావణ్య = లావణ్యముతో; మన్మథమన్మథుండుననఁగఁజూపట్టు - మన్మథ = మన్మథునికే; మన్మథుండు = మోహముపుట్టించువాడు; అనగన్ = అన్నట్లుగా; చూపట్టు = కనబడెడి; పుండరీకాయతాక్షు - పుండరీకాయతాక్షున్ = కృష్ణుని.

10.2-979-సీ.| ఇందీవర = నల్లకలువల వంటి ; శ్యాము - శ్యామున్ = నల్లనిఛాయకలవాడు; వందితసుత్రాముఁ గరుణాలవాలు - వందిత = నమస్కరించిన; సుత్రామున్ = ఇంద్రుడు కలవానిని; కరుణాల = దయలకు; వాలున్ = పాదు ఐనవానిని; భాసుర = ప్రకాశించునట్టి; కపోలుఁగౌస్తుభాలంకారుఁగామితమందారు - కపోలున్ = చెక్కిళ్ళు కలవానిని; కౌస్తుభ = కౌస్తుభమణి; అలంకారున్ = అలంకారముకలవానిని; కామిత = కోరినవారికి; మందారున్ = కల్పవృక్షమైన వానిని; సురుచిరలావణ్యు - సు = మంచి; రుచిర = కాంతివంతమైన; లావణ్యున్ = లావణ్యము కలవానిని; సురశరణ్యు - సుర = దేవతలకు; శరణ్యున్ = రక్షకముగా ఉండువాడు; హర్యక్షనిభమధ్యు నఖిలలోకారాధ్యు - హర్యక్షము = సింహాము {హర్యక్షము - పచ్చకన్నుల మృగము, సింహము}; నిభ = వంటి; మధ్యున్ = నడుము కలవానిని; అఖిల = సర్వ; లోకా = లోకములకు; ఆరాధ్యున్ = ఆరాధింపబడువాడు; ఘనచక్రహస్తు - ఘన = గొప్ప; చక్ర = చక్రమును; హస్తున్ = చేతియందు కలవానిని; జగత్ప్రశస్తు - జగత్ = విశ్వముచేత; ప్రశస్తున్ = స్తుతింపబడువానిని; ఖగకులాధిపయానుఁగౌశేయపరిధానుఁ బన్నగశయను నబ్జాతనయను - ఖగకులాధిప = గరుడ; యాను = వాహనముగా కలవానిని; కౌశేయ = పట్టు; పరిధానున్ = బట్టలుకట్టుకొన్నవానిని; పన్నగ = ఆదిశేషునిపై; శయనున్ = పరుండువానిని; అబ్జాతనయనున్ = పద్మాక్షుని;

10.2-979.1-తే.| మకరకుండల = మొసలికుండలములు; సద్భూషు - సత్ = చక్కటి; భూషున్ = ఆభరణములుకలవానిని; మంజుభాషు - మంజు = మనోజ్ఞమైన; భాషున్ = మాట్లాడువానిని; నిరుపమాకారు - నిరుపమ = సాటిలేని; ఆకారున్ = స్వరూపము కలవానిని; దుగ్ధసాగరవిహారు - దుగ్ధసాగర = పాలసముద్రము నందు; విహారున్ = మెలగువానిని; భూరిగుణసాంద్రు - భూరి = గొప్పవైన; గుణ = గుణములు; సాంద్రున్ = దట్టముగా కలవానిని; యదుకులాంభోధిచంద్రు - యదు = యదువు యొక్క; కుల = వంశము అను; అంభోధిన్ = సముద్రమునకు; చంద్రున్ = చంద్రుడైనవానిని; విష్ణు - విష్ణున్ = సర్వవ్యాపకశీలుని; రోచిష్ణు - రోచిష్ణున్ = ప్రకాశించుశీలుని; జిష్ణు - జిష్ణున్ = జయించుశీలుని; సహిష్ణుఁగృష్ణు - సహిష్ణున్ = సహనశీలుని; కృష్ణున్ = కృష్ణుని.

10.2-980-మ.| కని = చూసి; **డాయంజనునంతఁగృష్ణుఁడు** - డాయన్ = దగ్గరకు; చనున్ = పోవుచుండగా; అంత = అంతలో; కృష్ణుడు = కృష్ణుడు; **దళత్కంజాక్షుఁడప్పేద** - దళత్ = వికసించుచున్న; కంజా = పద్మములవంటి; అక్షుడు = కన్నులు కలవాడు; ఆ = ఆ; పేద = బీద; **విప్రునినశ్రాంత** - విప్రునిన్ = బ్రాహ్మణుని; అశ్రాంత = ఎడతెగని; **దరిద్రపీడితుఁగృశీభూతాంగు** - దరిద్ర = రేదతనముతో; పీడితున్ = పీడింపబడువానిని; కృశీభూతున్ = చిక్కిపోయిఉన్నవానిని; **జీర్ణాంబరున్** - జీర్ణ = శిథిలమైన, చినిగిన; అంబరున్ = వస్త్రములు కలవానిని; **ఘనతృష్ణాతురచిత్తు** - ఘన = మిక్కుటమైన; తృష్ణ = దప్పిచేత; ఆతుర = కలతచెందిన; చిత్తున్ = మనస్సుకలవానిని; **హాస్యనిలయున్** - హాస్య = హాస్యరసము; నిలయున్ = స్వభావమునకలవానిని; **ఖండోత్తరీయుంగుచేలునినల్లంతనె** - ఖండ = చిరిగిన; ఉత్తరీయున్ = పైబట్టకలవానిని; కుచేలునిన్ = కుచేలుడిని {కుచేలుడు - పాడైన చేలము కలవాడు}; అల్లంతనె = అంతదూరమునండె; చూచి = చూసి; **సంభ్రమవిలోలుండై** - సంభ్రమ = తొట్రుపాటుతో; విలోలుండు = చలించువాడు; ఐ = అయ్యి; **దిగెందల్పమున్** - దిగెన్ = దిగెను; తల్పమున్ = పానుపును.

10.2-981-క.| **కరమర్థినెదురుగాఁజని** - కరము = మిక్కిలి; అర్థిన్ = ప్రీతితో; ఎదురుగాన్ = ఎధురుగా; చని = వెళ్ళి; **పరిరంభణమాచరించి** - పరిరంభణము = ఆలింగనము; ఆచరించి = చేసి; **బందుస్నేహ** - బంధు = బందువుకాని; స్నేహ = మిత్రుడుకాని; **స్ఫురణందోడ్తెచ్చి** - స్ఫురణన్ = అన్నట్లుతోచగా; తోడ్తోన్ = కూడా; తెచ్చి = తీసుకొచ్చి; **సమాదరమునఁగూర్చుండఁబెట్టెఁదన** - సమ = మిక్కలి; ఆదరమునన్ = ఆదరణతో; కూర్చుండబెట్టెన్ = కూర్చోబెట్టుకొనెను; తన = తన యొక్క; తల్పమునన్ = మంచముమీద.

10.2-982-తే.| **అట్లుగూర్చుండఁబెట్టి** - అట్లు = ఆ విధముగా; కూర్చుండబెట్టి = ఆసీనునిచేసి; **నెయ్యమునఁగనక** - నెయ్యమునన్ = స్నేహభావముతో; కనక = బంగారు; కలశ = పాత్రలలోని; **సలిలంబుచేఁగాళ్ళుగడిగి** - సలిలంబు = నీళ్ళ; చేన్ = చేత; కాళ్ళు = పాదములు; కడిగి = శుభ్రముచేసి; **భక్తిఁదజ్జలంబులుదనదు** - భక్తిన్ = భక్తితో; తత్ = ఆ; జలంబులున్ = నీళ్ళను; తనదు = తన యొక్క; **మస్తమునఁదాల్చి** - మస్తమునన్ = తలపై; తాల్చి = ధరించి; లలిత = చక్కటి; మృగమద = కస్తూరి; ఘనసార = పచ్చకర్పూరము; **మిళితమైన** - మిళితము = కలపబడినది; ఐన = అయినట్టి.

10.2-983-తే.| **మలయజము** - మలయజమున్ = మంచిగంధమును; **మేన** - మేనన్ = శరీరమునందు; **జొబ్బిల్లనలఁది** - జొబ్బిల్లగన్ = నిండారునట్లుగా; అలది = రాసి; **యంత** - అంత = పిమ్మట; శ్రమము = బడలిక; **వాయంగఁదాళవృంతమున** - వాయన్ = తొలగునట్లు; తాళవృంతమునన్ = తాటాకువిసనకర్రతో; విసరి = విసిరి; **బంధురామోదకలిత** - బంధుర = అధికమైన; ఆమోద = పరిమళముతో; కలిక = కూడుకొన్న; **ధూపంబులొసఁగి** - ధూపంబున్ = ధూపములు; ఒసగి = ఇచ్చి; మించు = అతిశయించునట్టి; **మణిదీపముల** - మణి = రత్నాల; దీపములన్ = దీపములతో; నివాళించి = ఆరతిచ్చి; **మఱియు** - మఱియున్ = ఇంకను.

10.2-984-వ.| **సురభికుసుమమాలికలు** - సురభి = సువాసన కల; కుసుమ = పూల; మాలికలు = దండలు; **సిగముడిందుఱిమి** - సిగముడిన్ = డుట్టుముడి యందు; తుఱిమి = పెట్టి; **కర్పూరమిళిత** - కర్పూర = కర్పూరము; మిళిత = కలిపిన; **తాంబూలంబునిడి** - తాంబూలంబున్ = తాంబూలమును; ఇడి = ఇచ్చి; **ధేనువునొసంగి** - ధేనువున్ = ఆవును; ఒసంగి = ఇచ్చి; సాదరంబుగా = ఆదరణతో; **స్వాగతంబడిగిననప్పు డవ్విప్రుండు** - స్వాగతంబున్ = కుశలప్రశ్నలు; అడిగినన్ = అడుగగా; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; విప్రుండు = బ్రాహ్మణుడు; **మేనంబులకాంకురంబులంకురింపనానందబాష్ప** - మేనన్ = దేహమున; పులకాంకురంబులు = పులకింతలు; అంకురింపన్ = కలుగుగా; ఆనంద = సంతోషమువలని; బాష్ప = కన్నీటి; **జలబిందు** - జల = నీటి; బిందు = బిందువుల; **సందోహుండయ్యెనట్టియెడంబద్మలోచనుండు** - సందోహుండు = సమూహము కలవాడు; అయ్యెన్ = అయ్యెను; అట్టి = అటువంటి; ఎడన్ = సమయమునందు; పద్మలోచనుండు = కృష్ణుడు; **మన్నించునంగనామణి** - మన్నించు = గౌరవించు; అంగనా = భార్యలలో; మణి = ఉత్తమురాలు; **యగు** - అగు = ఐన; **రుక్మిణి** - రుక్మిణిన్ = రుక్మిణీదేవి; **కరకంకణ** - కర = చేతుల; కంకణ = గాజుల; **రవంబులొలయంజామరలు** - రవంబు = ధ్వనులు; ఒలయన్ = వ్యాపించగా; చామరలు = వింజామరలు; **వీవందజ్జాత** - వీవన్ = వీస్తుండగా; తత్ = వాటినుండి; జాత = పుట్టిన; **వాతంబున** - వాతంబునన్ = గాలితోటి; ఘర్మ = చెమట; సలిలంబు = నీరు; **నివారించుచుండఁజూచి** - నివారించుచుండన్ = తొలగించుచుండ; చూచి = చూసి; **శుద్ధాంత** - శుద్ధాంత = అంతఃపురపు; కాంతా = స్త్రీల; **నివహంబులుదమ** - నివహంబులు = సమూహములు; తమ = వారియొక్క; **మనంబులనద్భుతంబంది** - మనంబులన్ = మనస్సులు దు; అద్భుతమున్ = ఆశ్చర్యమును; అంది = పొంది; **యిట్లనిరి** - ఇట్లు = ఈ విధముగా; అనిరి = పలికిరి.

10.2-985-ఉ.| ఏమి = ఎట్టి; **తపంబు** - తపంబున్ = తపస్సును; **సేసెనొకొ** - చేసెనొకో = చేసినాడో; **యీ** - ఈ = ఈ యొక్క; **ధరణీదివిజోత్తముండు** - ధరణీదివిజ = విప్ర; ఉత్తముండు = ఉత్తముడు; తొల్ = పూర్వపు; **బామున** - బామునన్ = జన్మమునందు; **యోగివిస్ఫురదుపాస్యకుఁడై** - యోగి = మునులచేత; విస్ఫురత్ = మిక్కలిప్రసిద్ధముగా; ఉపాస్యకుడు = ఉపాసింపదగినవాడు; ఐ = అయ్యి; **తనరారునీ** - తనరారు = ఒప్పునట్టి; ఈ = ఈ దివ్యమైన; **జగత్స్వామి** - జగత్స్వామిన్ = కృష్ణుని; **రమాధినాథు** - రమాధినాథున్ = కృష్ణుని; **నిజతల్పమునన్** - నిజ = స్వంత; తల్పమునన్ = పాన్పుపై; వసియించి = కూర్చుండి; **యున్నవాఁడీ** - ఉన్నవాడు = ఉన్నాడు; ఈ = ఈ యొక్క; **మహనీయమూర్తికెనయే** - మహనీయ = గొప్పవాడైన; మూర్తి = వ్యక్తి; కిన్ = కి; ఎనయే = సమానులా, కారు; **మునిపుంగవులెంతవారలున్** - ముని = ముని; పుంగవులు = శ్రేష్ఠులు; ఎంత = ఎంతటి; వారలున్ = వారైనప్పటికి.

10.2-986-వ.| **అదియునుంగాక** - అదియునునే = అంతే; కాక = కాకుండా.

10.2-987-చ.| తన = తన యొక్క; **మృదుతల్పమందు** - మృదు = మెత్తని; తల్పము = మంచము; అందున్ = మీద; **వనితామణి** - వనితా = స్త్రీ; మణి = శ్రేష్ఠురాలు; **యైన** - ఐన = అయినట్టి; రమాలలామ = రుక్మిణీదేవి; **పొందునునెడఁగాఁదలంపక** - పొందును = కూడికను; ఎడగాన్ = దూరమగుటను; తలంపక = ఎంచకుండ;

యదుప్రవరుండెదురేఁగి - యదుప్రవరుండు = కృష్ణుడు {యదుప్రవరుడు - యదు వంశావళిలోని వాడు, కృష్ణుడు}; ఎదురేగి = ఎదురుగా వెళ్ళి; మోదముందనుకఁగఁగౌఁగిలించి - మోదమున్ = సంతోషము; తనుకగన్ = కలుగగా; కౌగలించి = ఆలింగనముచేసికొని; యుచితక్రియలంబరితుష్టుఁజేయుచున్ - ఉచిత = తగిన; క్రియలన్ = పరిచర్యలచేత; పరితుష్టున్ = మిక్కిలితృప్తిచందినవాని; చేయుచున్ = చేస్తూ; వినయమునన్ = వినయముతో; భజించె - భజించెన్ = సేవించెను; ధరణీసురుఁడెంతటి - ధరణీసురుడు = బ్రాహ్మణుడు; ఎంతటి = ఎందగొప్ప; భాగ్యవంతుడో = అదృష్టవంతుడోకదా.

10.2-988-వ.| అనునయ్యవసరంబున - అను = అనుకొనుచున్న; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.2-989-క.| మురసంహారుఁడు - మురసంహారుడు = కృష్ణుడు {మురసంహారుడు - మురాసురుని సంహరించినవాడు, కృష్ణుడు}; కుచేలుని - కుచేలునిన్ = కుచేలుని యొక్క; కరముగరంబునఁదెమల్చి - కరమున్ = చేతిని; కరంబునన్ = చేతితో; తెమల్చి = ఒడిసి పట్టుకొని; కడఁకన్ - కడకన్ = పూని; మనమా - మనము = మనము; ఆ = ఆ యొక్క; గురుగృహమున - గురు = గురువు యొక్క; గృహమునన్ = ఇంటిలో; వర్తించిన = నడచిన; చరితములని - చరితములు = నడవడికలు; అని = అని; కొన్ని = కొన్నిటిని; నుడివి = చెప్పి; చతురత - చతురతన్ = నేర్పరితనముతో; మఱియున్ = ఇంకను.

10.2-990-సీ.| బ్రాహ్మణోత్తమ - బ్రాహ్మణ = బ్రాహ్మణ; ఉత్తమ = ఉత్తముడా; వేదపాఠనలబ్ధదక్షతగల - వేద = వేదములను; పాఠన = చదువు చుండుటచే; లబ్ద = లభించిన; దక్షత = సామర్థ్యము; కల = కలిగినట్టి; చారువంశంబు - చారు = చక్కటి; వంశంబున్ = వంశస్థురాలు; వలనఁబరిణయంబైనట్టి - వలన = తోటి; పరిణయంబు = వివాహము; ఐనట్టి = అయినట్టి; భార్య = భార్య; సుశీల - సు = మంచి; శీల = స్వభావముచేత; వర్తనములఁదగ - వర్తనములన్ = నడవడికచేత; తగన్ = చక్కగా; భవత్సదృశ - భవత్ = నీకు; సదృశ = సరిపడునామె; యగునె - అగునె = ఐ ఉండెనా; తలఁప - తలపన్ = విచారించినచో; గృహ = ఇల్లు; క్షేత్రధనదారపుత్త్రాదులందు - క్షేత్ర = పొలములు; ధన = సంపదలు; దార = భార్య; పుత్ర = పిల్లలు; ఆదులు = మున్నగువాని; అందున్ = ఎడల; నీ = నీ యొక్క; చిత్తంబు = మనస్సు; సెందకుంట - చెందకుండ = తగుల్కొనకుండుట; తోఁచుచున్నది - తోచుచున్నది = కనబడుతున్నది; యేనుదుది - ఏను = నేను; తుదిన్ = చివరకు; లోకసంగ్రహార్థంబు - లోక = లోకాచారమును; సంగ్రహార్థంబు = స్వీకరించుటకు; కర్మాచరణంబు - కర్మ = కర్మములను; ఆచరణంబున్ = ఆచరించుట; సేయు - చేయు = చేసెడి.

10.2-990.1-తే.| గతి - గతిన్ = విధమును; మనంబులఁగామమోహితులుగాక - మనంబునన్ = మనస్సు; కామ = కోరికలందు; మోహితులు = భ్రమచెందినవారు; కాకన్ = కాకుండగా; యర్థిమై - అర్థిమై = ప్రీతితో; యుక్తకర్మంబులాచరించి - యుక్త = తగినట్టి; కర్మంబులున్ = కర్మలను; ఆచరించి = చేసి; ప్రకృతిసంబంధములు - ప్రకృతి = మాయా; సంబంధములున్ = సంబంధములను; వాసి = దూరమై; భవ్యనిష్ఠదవిలి - భవ్య = గొప్ప; నిష్ఠన్ = నియమములతో; తవిలి

= పూని; **యుందురు** - ఉందురు = ఉంటారు; **కొందఱుత్తములు** - కొందఱు = కొంతమంది; ఉత్తములు = ఉత్తములు; **భువిని** - భువిన్ = భూలోకమునందు.

10.2-991-వ.| అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఇలా; అనియె = చెప్పెను.

10.2-992-క.| **ఎఱుఁగుదువె** - ఎఱుగుదువె = గుర్తున్నదా; మనము = మనము; **గురుమందిరమున** - గురు = గురువు యొక్క; మందిరమునన్ = ఇంటిలో; వసియించి = ఉండగా; **యతఁడుదెలుపఁగ** - అతడు = అతను; తెలుపగన్ = చెప్పుతుండగా; **వరుసన్నెఱుఁగఁగ** - వరుసన్ = క్రమముగా; ఎఱుగగన్ = తెలిసికొనుటకు; వలసిన = కావలసిన; **యర్థములెఱిఁగి** - అర్థములు = విషయములను; ఎఱిగి = తెలిసికొని; **పరిజ్ఞాన** - పరిజ్ఞాన = యుక్తాయుక్తముల నెరుగునట్టి; **మహిమలెఱుఁగుటలెల్లన్** - మహిమలున్ = మహత్వములు; ఎఱుగుట = తెలియుట; ఎల్లను = సర్వము.

10.2-993-వ.| అని = అని; **మఱియు** - మఱియున్ = ఇంకను; **గురుప్రశంస** - గురు = గురువును; ప్రశంస = పొగడుట; **సేయందలంచి** - చేయన్ = చేయవలెనని; తలచి = కోరి; **యిట్లనియె** - ఇట్లు = ఇలా; అనియె = చెప్పెను.

10.2-994-తే.| తివిరి = కోరి; **యజ్ఞానతిమిర** - అజ్ఞాన = అజ్ఞానము అను; తిమిర = తీకటికి; **ప్రదీపమగుచునవ్యయంబైన** - ప్రదీపము = వెలుగనిచ్చునది; అగుచున్ = ఔతు; అవ్యయంబు = నాశరహితము; ఐన = అయిన; **బ్రహ్మంబుననుభవించు** - బ్రహ్మంబును = పరమాత్మను; అనుభవించు = అనుభవంచేతెలిసికొను; **భరితసత్త్వుండు** - భరిత = పూర్ణిసత్త్వుడు; **సత్కర్మనిరతుఁడతుల** - సత్కర్మ = పుణ్యములందు; నిరతుడు = ఆసక్తికలవాడు; అతుల = సాటిలేని; **భూసురశ్రేష్ఠుఁడలఘుండు** - భూసుర = బ్రాహ్మణ; శ్రేష్ఠుడు = ఉత్తముడు; అలఘుండు = గొప్పవాడు; **బుధనుతుండు** - బుధ = జ్ఞానులచే; నుతుండు = స్తుతింపబడువాడు.

10.2-995-వ.| **అమ్మహాత్మునివలన** - ఆ = ఆ; మహాత్ముని = గొప్పఆత్మకలవాని; వలన = వలన; **సకలవర్ణాశ్రమంబుల** - సకల = సర్వ; వర్ణ = చతుర్వర్ణముల; ఆశ్రమంబుల = చతురాశ్రమముల; **వారికి** - వారి = జనుల; కిన్ = కి; నేను = నేను; **విజ్ఞానప్రదుండనగు** - విజ్ఞాన = విజ్ఞానమును; ప్రదుండను = కలిగించువాడను; అగు = ఐన; **గురుండనై** - గురుండను = గురువును; ఐ = అయ్యి; **యుండియు** - ఉండియున్ = ఉన్నప్పటికి; **గురుభజనంబు** - గురు = గురువును; భజనంబు = సేవించుట; పరమ = ఉత్కృష్టమైన; **ధర్మంబని** - ధర్మంబు = ధర్మము; అని = అని; **యాచరించితినదిగావున** - ఆచరించితిన్ = చేసితిని; ఇదిగావున = కాబట్టి.

10.2-996-క.| **భూసురులకెల్ల** - భూసురులు = విప్రుల; కున్ = కుచేలుని యొక్క; ఎల్లన్ = ఎల్లవారికి; **ముఖ్యుఁడనై** - ముఖ్యుడను = ప్రధానుడను; ఐ = అయ్యి; సకల = సర్వ; **కులాశ్రమంబులందునునెపుడున్** - కుల = చతుర్వర్ణములందు; ఆశ్రమంబుల = చతురాశ్రమములందు; ఎపుడున్ = ఎల్లప్పుడు; **ధీసుజ్ఞానప్రదుఁడన** - ధీ = శాస్త్రజ్ఞానము; సుజ్ఞాన =

బ్రహ్మజ్ఞానము; ప్రదుడు = ఇచ్చువాడు; అనన్ = అనగా; **దేశికుఁడననొప్పుచుందు** - దేశికుడు = ఉపదేశగురువు; అనన్ = అనగా; ఒప్పుచుందు = ఉంటాను; **ధృతినెల్లెడలన్** - ధృతిన్ = నిశ్చయముగా; ఎల్లెడలన్ = అన్నిచోటులందును.

10.2-997-తే.| అట్టి = అటువంటి; **వర్ణాశ్రమంబులయందునర్థ** - వర్ణ = వర్ణములు; ఆశ్రమంబుల = ఆశ్రమముల; అందున్ = లోను; అర్థ = విశదముగతెలియుటలో; **కుశలులగువారు** - కుశలులు = నేర్పరులు; అగు = ఐన; వారు = వారు; **నిఖిలైక** - నిఖిల = సమస్తమునకు; ఏక = అద్వితీయమైన; **గురుఁడనైన** - గురుడను = గురవును; ఐన = అయిన; నాదు = నా యొక్క; **వాక్యంబుచే** - వాక్యంబున్ = ఆజ్ఞ; చేన్ = చేత; **భవార్ణవము** - భవ = సంసారము అను ; ఆర్ణవమున్ = సముద్రమును; **పెలుచ** - పెలుచన్ - శీఘ్రముగా; **దాఁటుదురు** - దాటుదురు = తరించెదరు; **మత్పదాంబుజ** - మత్ = నా; పద = పాదములు అను; అంబుజ = పద్మములను; ధ్యానపరులు = ధ్యానించువారు.

10.2-998-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాకన్ = కాకుండ; సకల = సర్వ; **భూతాత్మకుండనైన** - భూత = ప్రాణుల; ఆత్మకుండును = అందు ఉండువాడను; ఐన = అయిన; **యేనుదపోవ్రత** - ఏను = నేను; తపః = తపస్సులచే; వ్రత = వ్రతములచే; **యజ్ఞ** - యజ్ఞ = యజ్ఞములచే; దాన = దానములచే; శమ = బహిరింద్రియనిగ్రహంచే; **దమాదులచేత** - దమ = అంతరింద్రియనిగ్రహముల; చేన్ = చేత; సంతసింపను = సంతోషించను; **గురుజనంబులఁబరమ** - గురు = గురువులైన; జనంబులన్ = వారిని; పరమ = మిక్కలి; **భక్తిసేవించు** - భక్తిన్ = భక్తితో; సేవించు = కొలచెడి; **వారలంబరిణమింతుననిచెప్పి** - వారలన్ = వారిని; పరిణమింతున్ = హర్షింతును; అని = అని; చెప్పి = చెప్పి; **మఱియు** - మఱియున్ = ఇంకను; మనము = మనము; **గురుమందిరముననున్నయెడనొక్కనాఁడు** - గురు = గురువు యొక్క; మందిరమునన్ = గృహమునందు; ఉన్న = ఉన్నట్టి; ఎడన్ = సమయమునందు; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; గురు = గురువు యొక్క; **పత్నీనియుక్తులమై** - పత్నీ = భార్యచేత; నియుక్తులము = పంపబడినవారము; ఐ = అయ్యి; **యింధనార్థంబడవికింజనిననయ్యవసరంబున** - ఇంధన = కట్టెల; అర్థంబు = కొరకు; అడవి = అడవి; కిన్ = కి; చనినన్ = వెళ్ళగా; ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు.

10.2-999-సీ.| **ఘుమఘుమారావ** - ఘుమఘుమ = ఘుమఘుమమను; ఆరావ = ధ్వనిచేత; సంకుల = సందడించుచున్న; **ఘోరజీమూతపటల** - ఘోర = భయంకరమైన; జీమూత = మేఘముల; పటల = సమూహములచేత; **సంఛన్నాభ్రభాగమగుచుఁజటుల** - సంఛన్న = మిక్కలి కమ్మబడిన; ఆభ్ర = ఆకాశ; భాగము = ప్రదేశము; అగుచున్ = ఔతు; చటుల = వడిచేత అతిశయింస్తున్న; **ఝుంఝూనిలోత్కట** - ఝుంఝూనిల = వానగాలుల; ఉత్కట = సమూహముచేత; **సముద్ధూత** - సమ = మిక్కలి; ఉద్ధూత = ఎగరగొట్టబడిన; నానావిధ = వివిధ; **జంతుసంతానమగుచుఁజండ** - జంతు = ప్రాణుల; సంతానము = సమూహములుగలది; అగుచున్ = అగుచు; చండ = క్రూరమైన; **దిగ్వేదండతుండ** - దిగ్వేదండ = దిగ్గజములయొక్క; తుండ = తొండములతో; **నిభాఖండ** - నిభ = పోలిన; అఖండ = ఎడతెగని; **వారిధారాపూర్ణ** - వారి = నీటి; ధారా = ధారలచే; ఆపూర్ణ = నిండిన; వసుధ = నేలకలది; **యగుచు** - అగుచున్ = అఘుచు; **విద్యోతమానోగ్ర** - విద్యోతమాన = మిక్కలివెలుగుచున్న; ఖద్యోత = సూర్యుని;

కిరణజిద్విద్యుద్ద్యుతిచ్ఛటావిభవమగుచునడరి - కిరణ = కిరణములను; జిత్ = జయించుచున్న; విద్యుత్ = మెరుపుల; ద్యుతి = కాంతుల; ఛటా = సముదయము యొక్క; విభవము = వైభవము కలది; అగుచున్ = అగుచు; అడరి = విజృంభించి;

10.2-999.1-తే.| జడిగురియఁగనినుఁడస్తమింప - జడిన్ = ఎడతెగనిజల్లులుగ; కురియన్ = వర్షించుచుండ; ఇనుడు = సూర్యుడు; అస్తమింపన్ = అస్తమించగా; భూరినీరంధ్ర - భూరి = అధికమైన; నీరంధ్ర = ఆకాశమంతానిండిన; నిబిడాంధకారమేచి - నిబిడ = దట్టమైన; అంధకారము = చీకటి; ఏచి = పెరిగిపోయి; సూచికాభేద్యమై - సూచికాఅభేద్యము = ఎడతెగనిది {సూచికాభేద్యము - సూచిక (సూది) అభేద్యము (గుచ్చుటకు సందులేనిది) , ఎడతెగనిది}; ఐ = అయ్యి; వస్తుగోచరంబుగాని - వస్తు = వస్తువులేవియును; గోచరంబుగాని = కనబడని; యట్లుండ - అట్లు = విధముగ; ఉండన్ = ఉండగా; మనమునవ్వానఁదడిసి - మనమున్ = మనము; ఆ = ఆ; వానన్ = వానలో; తడిసి = తడిసిపోయి.

10.2-1000-తే.| బయలుగొందియుఁబెను - బయలు = బహిఃప్రదేశము; గొందియున్ = సందు; పెను = పెద్ద; మిట్టపల్లములును - మిట్ట = ఎత్తున్నప్రదేశము; పల్లములును = కిందకున్నప్రదేశము; రహిత = లేనివి; సహితస్థలంబులేర్పఱుపరాక - సహిత = ఉన్నవి ఐన; స్థలంబులున్ = ప్రదేశములు; ఏర్పఱుపరాక = తేడాతెలియకుండ; యున్న - ఉన్న = ఉన్న; యత్తఱి - ఆ = ఆ; తఱిన్ = సమయమునందు; మనమునొండొరుల - మనము = మనము (ఇద్దరము); ఒండొరుల = పరస్పరము; చేతులూతఁగాఁగొని - చేతులున్ = చేతులను; ఊతగాన్ = అసరాగా; కొని = తీసుకొని; నడచుచునుండునంత - నడుచుచున్ = నడుస్తూ; ఉండున్ = ఉండగా; అంత = అంతట.

10.2-1001-క.| బిసబిసనెప్పుడునుడుగక - బిసబిస = బిస్ బిస్ అను ; ఎప్పుడున్ = ఎప్పుడు; ఉడుగక = ఆగకుండ; విసరెడి = వీస్తున్నట్టి; వలిచేత - వలి = శీతగాలి, చలి; చేత = వలన; వడఁకు - వడకు = వణుకు; విడువక = వదలకుండ; మనముంబసచెడి - మనమున్ = మనము; పసచెడి = శక్తిపోయి; మార్గముఁగానక - మార్గమున్ = దారి; కానక = కనబడక; మసలితిమంతటనునంశుమంతుఁడు - మసలితిమి = అక్కడే తిరిగాము; అంతటను = పిమ్మట; అంశుమంతుడు = సూర్యుడు {అంశుమంతుడు - కిరణములు కలవాడు, సూర్యుడు}; పొడిచెన్ = ఉదయించెను.

10.2-1002-క.| తెలతెలవాఱెడి - తెల = తెల్లగా; తెలవాఱెడి = ఉదయించెడి {తెలవారుఝాము - తెల్లగా వారు (అవ్వు) సమయము}; వేళంగలకలమని - వేళన్ = సమయమునందు; కలకలమని = కలకల అని; పలికెఁబక్షిగణమెల్లెడలన్ - పలికెన్ = కూసెను; పక్షి = పక్షుల; గణము = సమూహములు; ఎల్ల = అన్ని; ఎడలన్ = చోట్ల; మిలమిలని - మిలమిల = మిలమిల (మెరుస్తు); అని = అని; ప్రొద్దుపొడుపున - ప్రొద్దుపొడుపునన్ = సూర్యోదయవేళ; ధళధళమను = తళతళలాడునట్టి; మెఱుఁగు - మెఱుగు = వెలుగులు; దిగ్వితానము - దిక్ = దిక్కులు; వితాను = సమూహములు; నిండెన్ = నిండిపోయెను.

10.2-1003-క.। అప్పుడు = అప్పుడు; సాందీపని = గురువు సాందీపనుడు; మన = మన యొక్క; చొప్పరయుచు - చొప్పు = జాడ; అరయుచు = వెతుకుతు; వచ్చి = వచ్చి; వానసోఁకునను - వాన = వర్షమున తడిసి గాలి; సోకుననున్ = తగులుటచేత; వలిందెప్పిఱిలుటఁగని - వలిన్ = చలికి; తెప్పఱిలుటన్ = తేరుకొనుచుండుట; కని = చూసి; ఖేదంబుప్పతిలంబలికెనకట - ఖేదంబున్ = దుఃఖము; ఉప్పతిలన్ = పొంగిపొర్లగా; పలికెన్ = అనెను; అకట = అయ్యో; యో - ఓ = ఓయీ; వటులారా = పిల్లలూ.

10.2-1004-చ.। కటకట = అయ్యో; యిట్లు - ఇట్లు = ఇలా; మాకొఱకుఁగాఁజనుదెంచి - మా = మా; కొఱకున్ = కోసము; కాన్ = ఐ; చనుదెంచి = వచ్చి; మహాటవిన్ - మహా = గొప్ప; అటవిన్ = అడవి యందు; సముత్కట - సమ = మిక్కలి; ఉత్కట = ఎక్కువైన; పరిపీడనొందితిరిగావున - పరిపీడన్ = శ్రమమును; ఒందితిరి = పొందారు; కావునన్ = లావుంది, కాబట్టి; శిష్యులు = శిష్యులారా; మీ = మీ యొక్క; ఋణంబునీఁగుటకిది - ఋణంబున్ = ఋణమును {ఋణము - చేసిన మేలుకు ఇంకా తీర్చని ప్రతిఫలము }; ఈగుట = తీర్చుకొనుటకు; ఇది = దీని; కారణంబు = నిమిత్తమున, వలన; సమకూరెడిఁబో - సమకూరెడిబో = తప్పకకలుగుగాక; యిట - ఇట = ఇక; మీఁద - మీదన్ = మీదట; మీకు - మీ = మీ; కున్ = కు; విస్ఫుట = విస్తారమైన; ధనబంధుదారబహుపుత్త్ర - ధన = సంపదలు; బంధు = బంధవులు; దార = భార్య; బహు = పెక్కుమంది; పుత్ర = కొడుకులు అను; విభూతిజయాయురున్నతుల్ - విభూతి = వైభవములు; జయ = జయములు; ఆయుస్ = జీవితకాలము; ఉన్నతుల్ = గౌరవములు.

10.2-1005-క.। కని = చూసి; గారవించి = గారాబములుచూపి; యాయన - ఆయన = ఆ గురువు ; మనలందోడ్కొనుచునాత్మమందిరమునకుంజనుదెంచుటలెల్లను - మనలన్ = మనలను; తోడ్కొనుచున్ = కూడాతీసుకొనివెళ్ళుతు; ఆత్మ = తన; మందిరమునకున్ = ఇంటికి; చనుదెంచుట = వచ్చుట; ఎల్లను = అంత; నీ = నీ యొక్క; మనమునఁదలఁతే - మనమునన్ = మనసునందు; తలతే = గుర్తుచేసుకుంటావా; యటంచు - అట = అని; అంచున్ = అనుచు; మఱియుంబలికెన్ - మఱియున్ = ఇంకను; పలికెన్ = చెప్పెను.

10.2-1006-వ.। అనఘ = పుణ్యుడ; మనమధ్యయనంబు - మనము = మనము; అధ్యయనంబు = చదువుకొనుట; సేయుచునన్యోన్య - చేయుచున్ = చేస్తు; అన్యోన్య = పరస్పర; స్నేహ = చెలిమిచేత; వాత్సల్యంబులంజేయు - వాత్సల్యంబులన్ = ప్రీతిచేతను; చేయు = చేయునట్టి; కృత్యంబులు - కృత్యంబులున్ = పనులు; మఱవవుగదా - మఱవవు = మరచిపోలేదు; కదా = కదా; యని - అని = అని; యవియెల్లందలంచి - అవి = వాటిని; ఎల్లన్ = అన్నిటిని; తలచి = జ్ఞాపకముచేసికొని; యాడు - ఆడు = పలికెడి; మాధవు = కృష్ణుని; మధురాలాపంబులు - మధుర = తీయని, ఇంపైన; ఆలాపంబులు = మాటలు; విని = విని; యతనింగనుంగొని - అతనిన్ = అతనిని; కనుంగొని = చూసి; కుచేలుండిట్లనియె - కుచేలుండు = కుచేలుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1007-క.| వనజోదర = కృష్ణ; గురుమందిరమున - గురు = గురువు యొక్క; మందిరమునన్ = గృహమునందు; మనము = మనము; వసించునాఁడు - వసించు = ఉండెడి; నాడున్ = రోజులలో; ముదమునఁగావింపని - ముదముననన్ = సంతోషముతో; కావించిన = చేయనట్టి; పనులెవ్వియుఁగలవే - పనులు = పనులు; ఎవ్వియున్ = ఏమైన; కలవే = ఉన్నాయా; వినుమవి - వినుము = వినుము; అవి = వానిని; యట్లుండనిమ్ము - అట్లు = అలా; ఉండనిమ్ము = ఉండనిమ్ము; విమలచరిత్రా - విమల = నిర్మలమైన; చరిత్ర = నడవడికలవాడా.

10.2-1008-క.| గురుమతిఁదలఁపఁగఁద్రిజగద్గురుఁడవనందగిన - గురు = గొప్ప; మతిన్ = బుద్ధితో; తలపగన్ = విచారించగా; త్రిజగత్ = ముల్లోకములకు; గురుండవు = గురువవు; అనన్ = చెప్ప; తగిన = తగినట్టి; నీకు - నీ = నీ; కున్ = కు; గురుఁడనఁగానొండొరుఁడెవ్వఁడింతయును - గురుడు = గురువు; అనగన్ = అనుటకు; ఒండొరుండు = ఇంకొకడు; ఎవ్వడు = ఎవరు; ఇంతయున్ = ఇదంతా; నీకరయంగ - నీ = నీ; కున్ = కు; అరయంగన్ = తరచిచూసినచో; విడంబనంబ - విడంబనంబు = లోకమర్యాదకై; యగుఁగాదె - అగున్ = అగును; కాదే = కాదా, అవును; హరీ = కృష్ణ.

10.2-1009-వ.| అని = అని; సాభిప్రాయంబుగాఁబలికిన - సాభిప్రాయంబుగాన్ = సాభిప్రాయముగా; పలికిన = చెప్పిన; పలుకులు = మాటలు; విని = విని; సమస్తభావాభిజ్ఞుండైన - సమస్త = ఎల్లవారి; భావ = అభిప్రాయములు; అభిజ్ఞుండు = తెలిసినవాడు; ఐన = అయిన; పుండరీకాక్షుండు = కృష్ణుడు; మందస్మిత = చిరునవ్వుగల; వదనారవిందుండగుచునతనిఁజూచి - వదన = మోము అను; అరవిందుండు = పద్మములుకలవాడు; అగుచున్ = ఔతు; అతనిన్ = అతనిని; చూచి = చూసి; నీవిచ్చటికి - నీవు = నీవు; ఇచ్చటి = ఇక్కడ; కి = కి; వచ్చునప్పుడు = వచ్చేటప్పుడు; నాయందుల - నా = నా; అందుల = ఎడల; భక్తింజేసి - భక్తిన్ = భక్తిచేత; నాకు నుపాయనంబుగ నేమి - నా = నా; కున్ = కు; ఉపాయనంబు = కానుక; కన్ = అగునట్లు; ఏమి = ఏ; పదార్థంబుదెచ్చితి వప్పదార్థంబు - పదార్థంబున్ = పదార్థమును; తెచ్చితి = తీసుకొచ్చావు; ఆ = ఆ; పదార్థంబున్ = పదార్థమును; లేశమాత్రంబైనఁబదివేలుగానంగీకరింతునట్లుగాక - లేశమాత్రంబు = రవ్వంత; ఐనన్ = అయినను; పదివేలు = పదివేలు (10000); కాన్ = ఐనట్లు; అంగీకరింతున్ = గ్రహించెదను; అట్లుగాక = అలాకాకుండా; నీచవర్తనుండై - నీచ = అల్పబుద్ధికల; వర్తనుడు = నడవడిక కలవాడు; మద్భక్తిందగులని - మత్ = నా యొక్క; భక్తిన్ = భక్తియందు; తగులని = ఆసక్తిలేని; దుష్టాత్ముండు = దుష్టుడు; హేమాచల - హేమా = బంగారము; అచల = కొండ; తుల్యంబైన - తుల్యంబు = అంత; ఐనన్ = అయినట్టి; పదార్థంబునొసంగిననది - పదార్థంబున్ = పదార్చమును; ఒసంగినన్ = ఇచ్చినను; అది = అది; నా = నా; మనంబునకు - మనంబున్ = మనస్సున; కున్ = కు; సమ్మతంబుగాదు - సమ్మతంబు = అంగీకారము; కాదు = కాదు; కావున - కావునన్ = కాబట్టి.

10.2-1010-క.| దళమైనఁబుష్పమైనను - దళము = ఆకుల రెమ్మ; పుష్పము = పువ్వు; ఐనను = అయినను; ఫలమైనను - ఫలము = పండు; ఐనను = అయినను; సలిలమైనఁబాయని - సలిలము = నీళ్ళు; ఐనన్ = అయినను; పాయని = విడువని; భక్తింగొలిచిన - భక్తిన్ = భక్తితో; కొలిచినన్ = సేవించినచో; జనులర్పించినసెలమిన్ - జనులు =

మానవులు; సమర్పించిన = ఇచ్చినచో; ఎలమిన్ = ప్రీతితో; **రుచిరాన్నముగనె** - రుచిర = పరిశుద్ధమైన; అన్నము = అన్నము; కనె = అయినట్లే; **యేను** - ఏను = నేను; భుజింతున్ = ఆరగించెదను.

10.2-1011-క.| అని = అని; **పద్మోదరుఁడాడిన** - పద్మోదరుడు = కృష్ణుడు; ఆడిన = పలికిన; **వినయోక్తులకాత్మనలరి** - వినయోక్తులు = వినయపుమాటలు; కున్ = కు; ఆత్మన్ = మనస్సులో; అలరి = సంతోషించి; **విప్రుఁడుదాఁదెచ్చిన** - విప్రుడు = బ్రాహ్మణుడు; తాన్ = తాను; తెచ్చిన = తీసుకొచ్చినట్టి; **యడుకులుదగనర్పింపనునేరక** - అడుకులున్ = అటుకులను; తగన్ = తగినట్లు; సమర్పింపనేరక = ఇవ్వలేక; మోము = ముఖమును; వాంచి = వంచి; **పలుకక** - పలుకకన్ = ఏమిమాట్లాకుండ; **యున్నన్** - ఉన్ననన్ = ఉండగా.

10.2-1012-వ.| **అవ్విప్రుండు** - ఆ = ఆ; విప్రుండు = బ్రాహ్మణుడు; **సనుదెంచిన** - చనుదెంచిన = వచ్చిన; **కార్యంబు** - కార్యంబున్ = పని; **కృష్ణుండుదన** - కృష్ణుండు = కృష్ణుడు; తన = తన; **దివ్యచిత్తంబుననెఱింగి** - దివ్య = దివ్యమైన; చిత్తంబునన్ = మనసునందు; ఎఱింగి = తెలిసి; **యితండు** - ఇతండు = ఇతను; **పూర్వభవంబున** - పూర్వ = ముందటి; భవంబునన్ = జన్మమునందు; **నైశ్వర్యకాముండై** - ఐశ్వర్యకాముండు = సంపదలుకోరినవాడు; ఐ = అయ్యి; **నన్ను** - నన్నున్ = నన్ను; **సేవింపండైననిక్కుచేలుండు** - సేవింపండు = సేవించినవాడుకాడు; ఐన = అయినట్టి; ఈ = ఈ; కుచేలుండు = కుచేలుడు; **నిజకాంతాముఖోల్లాసంబుకొఱకు** - నిజ = తన; కాంతా = భార్య యొక్క; ముఖ = ముఖమున; ఉల్లాసంబు = సంతోషము; కొఱకున్ = కోసము; నా = నా; **యొద్దకుఁ జనుదెంచినవాఁడితనికినింద్రాదులకుంబడయరాని** - ఒద్ద = దగ్గర; కున్ = కు; చనుదెంచినాడు = వచ్చాడు; ఇతని = ఇతని; కిన్ = కి; ఇంద్ర = ఇంద్రుడు; ఆదుల = మున్నగువారి; కున్ = కి; పడయరాని = పొందలేని; **బహువిధంబులైన** - బహు = పెక్కు; విధంబులు = విధములు; ఐన = అయిన; **సంపద్విశేషంబులీ** - సంపత్ = సంపదల; విశేషంబులున్ = అధికములుకలుగుట; ఈ = ఈ; **క్షణంబ** - క్షణంబు = క్షణములోనే; **యొడఁగూర్పవలయునని** - ఒడగూర్పన్ = కలుగజేయవలెను; అని = అని; తలంచితలంచి = బాగా ఆలోచించి; **యతండు** - అతండు = అతను; **జీర్ణవస్త్రంబు** - జీర్ణ = శిధిలమౌతున్న; వస్త్రంబున్ = బట్ట యొక్క; **కొంగున** - కొంగునన్ = మూలయందు; ముడిచి = ముడివేసి; తెచ్చిన = తీసుకొచ్చినట్టి; **యడుకుల** - అడుకులున్ = అటుకులను; **ముడియఁగని** - ముడియన్ = మూటను; కని = చూసి; **యిది** - ఇది = ఇది; **యేమి** - ఏమి = ఏమిటి; **యని** - అని = అని; **యొయ్యననమ్ముడియఁదన** - ఒయ్యనన్ = మెల్లిగా; ఆ = ఆ; ముడియన్ = ముడిని; తన = తన యొక్క; **కరకమలంబులవిడిచి** - కర = చేతులు అను; కమలంబులన్ = కమలములతోటి; విడిచి = విప్పి; **యయ్యడుకులు** - ఆ = ఆ; అడుకులున్ = అటుకులను; కొన్ని = కొన్నిటిని; పుచ్చుకొని = తీసుకొని; **యివియ** - ఇవియ = ఇవే; సకల = ఎల్ల; లోకంబులను = లోకములను; **నన్నునుబరితృప్తింబొందింపఁజాలునని** - నన్నున్ = నన్ను; పరితృప్తిం = సంతృప్తి; పొందింపన్ = పొందించుటకు; చాలును = సరిపడును; అని = అని; **యప్పుడు** - అప్పుడు = అప్పుడు.

10.2-1013-క.| **మురహరుఁడు** - మురహరుడు = కృష్ణుడు; **పిడికెఁడడుకులుగరమొప్పఁగనారగించి** - పిడికెడు = గుప్పెడు; అడుకులున్ = అటుకులు; కరము = మిక్కలి; ఒప్పగన్ = యుక్తముగా; ఆరగించి = తిని; **కౌతూహలియై** -

కౌతూహలి = కుతూహలము కలవాడు; ఐ = అయ్యి; మఱియునుపిడికెఁడుగొనఁదత్కరమప్పుడు - మఱియును = మరికొంచము; పిడికెడు = గుప్పెడు; కొనన్ = తీసుకొనగా; తత్ = అతని; కరముని = చేతిని; అప్పుడు = అప్పుడు; పట్టెఁగమల - పట్టెన్ = పట్టుకొనెను; కమల = రుక్మిణీదేవి; కరకమలములన్ - కర = చేతులు అను; కమలములన్ = పద్మములతో.

10.2-1014-క.| సొంపారఁగనతనికి - సొంపారగన్ = సమృద్ధిగాకలుగను; ఇతని = ఇతని; కిన్ = కి; బహు = పెక్కు; సంపదలందింపనివియ - సంపదలన్ = సంపదలను; అందింపన్ = ఇచ్చుటకు; ఇవియన్ = ఇవే; చాలునునిఁక - చాలునున్ = సరిపడును; ఇక = మరికొంచము; భక్షింపఁగ - భక్షింపగన్ = తినుట; వలవదు = వద్దు; త్రిజగత్సంపత్కర = కృష్ణ {త్రిజగత్సంపత్కరుడు - ముల్లోకములకు సంపదలను కలుగజేయువాడు, విష్ణువు}; దేవదేవ = కృష్ణ {దేవదేవుడు - దేవతలకు దేవుడు, విష్ణువు}; సర్వాత్మ = కృష్ణ {సర్వాత్మ - జగత్తంతయు తానైన వాడు, విష్ణువు}; హరీ = కృష్ణ.

10.2-1015-వ.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; వారించెనక్కుచేలుండునునా - వారించెన్ = ఆపగా; ఆ = ఆ; కుచేలుండునున్ = కుచేలుడు; ఆ = ఆ; రాత్రి = రాత్రి; గోవిందు = కృష్ణుని; మందిరంబునఁదనకు - మందిరంబునన్ = గృహమునందు; తన = అతని; కున్ = కి; హృదయానందకరంబులగు - హృదయ = మనస్సున; కున్ = కు; ఆనంద = ఆనందమును; కరంబులు = కలిగించెడివి; అగు = ఐన; వివిధ = నానా విధములైన; పదార్థంబులనుభవించి - పదార్థంబులన్ = వస్తువులను; అనుభవించి = తీసుకొని; మృదుల = సున్నితమైన; శయ్యాతలంబున - శయ్యాతలంబునన్ = మంచముమీద; నిద్రించి = నిద్రపోయి; తన = అతని యొక్క; మనంబునందన్ను - మనంబునన్ = మనస్సునందు; తన్ను = తనను; సమధిక = మిక్కలి అధికమైన; స్వర్గభోగానుభవుంగాఁదలంచుచు - స్వర్గ = స్వర్గలోకపు; భోగ = సుఖముల వంటివి; అనుభవున్ = అనుభవించువాని; కాన్ = ఐనట్లు; తలంచుచున్ = భావించుచు; మఱునాఁడరుణోదయంబున - మఱు = తరువాతి; నాడు = రోజు; అరుణోదయంబునన్ = తెల్లవారగట్ల; మేల్కని = నిద్రలేచి; కాలోచితకృత్యంబులుదీర్చి - కాల = సమయమునకు; ఉచిత = చేయవలసిన; కృత్యంబులున్ = పనులు(దంతధావనాది); తీర్చి = చేసికొని; యిందిరారమణుండుదన్నుఁగొంత - ఇందిరారమణుండు = కృష్ణుడు; తన్నున్ = తనను; కొంత = కొద్ది; దవ్వనిపి - దవ్వు = దూరము; అనిపి = సాగనంపి; యామంత్రితుంజేయఁజనుచు - ఆమంత్రితున్ = సెలవిచ్చిపంపగా; చనుచున్ = వెళ్తు; నందనందన = కృష్ణుని; సందర్శనానంద - సందర్శన = చూసిన; ఆనంద = ఆనందముతో; లోలాత్ముండై - లోలాత్ముండు = చలిస్తున్నమనసుగల వాడు; ఐ = అయ్యి; తన = అతని యొక్క; మనంబుననిట్లనియె - మనంబునన్ = మనసునందు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.2-1016-క.| నా = నా యొక్క; పుణ్యమరయనెట్టిదొ - పుణ్యమున్ = అదృష్టము; ఎట్టిదో = ఎంతగొప్పదో; యా - ఆ = ఆ; పుణ్యనిధింబ్రశాంతునచ్యుతునఖిలవ్యాపకు - పుణ్య = పుణ్యములకు; నిధి = ఉనికి పట్టయినవాని; ప్రశాంతున్ = మిక్కలి శాంతరూపుని; అచ్యుతున్ = కృష్ణుని; అఖిలవ్యాపకున్ = సర్వవ్యాపియైనవానిని;

బ్రహ్మణ్యునిఁజిద్రూపకుఁబురుషోత్తమునిఁబరుంగనుఁగొంటిన్ - బ్రహ్మణ్యునిన్ = వేదప్రదిపాదకుని; చిద్రూపకున్ = జ్ఞానస్వరూపుడైనవానిని; పురుషోత్తమునిన్ = కృష్ణుని; పరున్ = సర్వాతీతుని; కనుగొంటిని = చూసితిని;

10.2-1017-సీ.| పరికింపఁగృపణస్వభావుండనైనట్టి - పరికింపన్ = తరచిచూసినచో; కృపణ = లోభపూరితమైన; స్వభావుండన్ = లక్షణములు కలవాడను; ఐన = అయినట్టి; యే - ఏన్ = నేను; నేడ - ఏడన్ = ఎక్కడ; నిఖిలావనీశ్వరి - నిఖిల = సమస్తమైన; అవనీ = లోకములకు; ఈశ్వరి = సర్వనియామకురాలు; యగునిందిరాదేవికినెనయంగ - అగు = ఐన; ఇందిరాదేవి = లక్ష్మీదేవి; కిన్ = కి; ఎనయంగన్ = పొందికగా; నిత్య = శాశ్వతమైన; నివాసుఁడై - నివాసుడు = నివాసస్థానమైనవాడు; ఐ = అయ్యి; యొప్పునవ్వాసుదేవుఁడేడన నర్థిమైఁదోడఁబుట్టిన - ఒప్పు = ఉండెడి; ఆ = ఆ; వాసుదేవుడు = కృష్ణుడు; ఏడన్ = ఎక్కడ; అర్థిమైన్ = ప్రీతితో; తోడబుట్టిన = సహోదరుడైన; వాని = అతని; కైవడిఁగౌఁగిటఁగదియఁజేర్చి - కైవడిన్ = వలె; కౌగిటన్ = కౌగిట్లో; కదియన్ = దగ్గరకు; చేర్చి = తీసుకొని; దైవంబుగా - దైవంబు = దేవుని; కాన్ = ఐనట్లు; నన్ను - నన్నున్ = నన్ను; భావించి = అనుకొని; నిజతల్పముననుంచి - నిజ = తన; తల్పమునన్ = పాన్పుపైన; ఉంచి = కూర్చెనపెట్టి; సత్క్రియల్ = మర్యాదలు; పూని = పట్టుగా; నడపి = జరిపించి.

10.2-1017.1-తే.| చారు = మనోజ్ఞమైన; నిజవధూ - నిజ = తన; వధూ = భార్య యొక్క; కరసరోజాత - కర = చేయి అను; సరోజాత = పద్మమునందు; కలిత = ఉన్నట్టి; చామరానిలమున - చామర = వింజామర, విసనకర్ర; అనిలమునన్ = గాలి వలన; గతశ్రమునిఁజేసి - గత = తొలగిన; శ్రముని = శ్రమకలవానిని; చేసి = చేసి; శ్రీకుచాలిప్త - శ్రీ = లక్ష్మి అంశయైన రుక్మిణి; కుచ = స్తనములందు; ఆలిప్త = పూయబడిన; చందనాంచితకరాబ్జతలములను నడ్గులొత్తె - చందన = మంచిగంధముచేత; అంచిత = అలంకరింపబడిన; కర = చేతులను; అబ్జములను = కమలములచేత; అడ్గులు = కాళ్ళు, అడుగులు; ఒత్తెన్ = పిసికెను; వత్సలత - వత్సలతన్ = ప్రేమతో; మెఱసి = అతిశయించి.

10.2-1018-వ.| కావున - కావునన్ = అందుచేత.

10.2-1019-ఉ.| శ్రీనిధి = కృష్ణుడు {శ్రీనిధి - సంపదలకు నిలయమైనవాడు, కృష్ణుడు}; యిట్లు - ఇట్లు = ఈ విధముగా; నన్నుఁబచరించి - నన్నున్ = నన్ను; పచరించి = గౌరవించి; విత్తమేమియున్నీని - విత్తమున్ = ధనము, డబ్బులు; ఏమియున్ = ఏమికూడ; ఈని = ఇవ్వని; తెఱంగుగానఁబడెనెన్న - తెఱంగున్ = విధము; కానబడెన్ = కనబడుతున్నది; ఎన్నన్ = తరచిచూడగా; దరిద్రుఁడు - దరిద్రుడు = పేదవాడు; సంపదంధుఁడై - సంపద = సంపదలచేత; అంధుడు = కళ్ళుకనబడనివాడు; ఐ = అయ్యి; కానక = తెలిసికొనలేక; తన్నుఁ - తన్నున్ = తనను; జేరఁడని - చేరడు = ఆశ్రయించడు; అని = అని; కాక = తప్పించి; శ్రితార్తిహరుండు - శ్రిత = ఆశ్రయించినవారి; ఆర్తిన్ = ఆర్తిని; హరుండు = తొలగించువాడు; సత్కృపాంభోనిధి - సత్ = మిక్కలి; కృపా = దయకు; అంభోనిధి = సముద్రుడు; సర్వవస్తు - సర్వ = సమస్తమైన; వస్తు = పదార్థములు; పరిపూర్ణునిఁగా - పరిపూర్ణునిన్ = సమృద్ధిగా కలవాని; కాన్ = ఔనట్లు; ననుఁజేయకుండునే - ననున్ = నన్ను; చేయకుండునె = చేయకుండా ఉండునా.

10.2-1020-వ.| అని = అని; తన = తన యొక్క; **మనంబున** - మనంబునన్ = మనస్సునందు; **వితర్కించుచు** - వితర్కించుచున్ = తలపోసికొనుచు; **నిజపురంబునకుఁజనిచని** - నిజ = తన; పురంబున్ = ఊరికి; చనిచని = వెళ్ళిపోయి; **ముందట** - ముందటన్ = ఎదుట.

10.2-1021-సీ.| **భానుచంద్ర** - భాను = సూర్యునివంటి; చంద్ర = చంద్రునివంటి; **ప్రభాభాసమాన** - ప్రభా = కాంతులచే; భాసమాన = ప్రకాశించుచున్న; **స్వర్ణచంద్రకాంతోపల** - స్వర్ణ = బంగారు; చంద్రకాంత = చలువరాళ్ళ; ఉపల = మొర్రంరాతి; **సౌధములునుగలకంఠ** - సౌధములను = మేడలు; కలకంఠ = పావురములు; శుక = చిలుకలు; నీలకంఠ = నెమళ్ళ; **సముత్కంఠ** - సమ = మిక్కిలి; ఉత్కంఠ = తహతహలతో; మానిత = గౌరవింపబడిన; **కూజితోద్యానములును** - కూజిత = కూతలు కల; ఉద్యానములును = ఉద్యానవనములు; **ఫుల్లసితాంభోజ** - ఫుల్ల = వికసించిన; సిత = తెల్లని; అంభోజ = తామరలతోచేత; హల్లక = ఎఱ్ఱకలువలు చేత; కహ్లార = కలువపూలచేత; **కైరవోల్లసిత** - కైరవ = తెల్లకలువలు చేత; ఉల్లసిత = ప్రకాశించునట్టి; కాసారములును = చెరువులును; **మణిమయ** - మణి = రత్నాలు; మయ = పొదిగిన; కనక = బంగారు; కంకణ = చేతిగాజులు; **ముఖాభరణ** - ముఖ = మున్నగు; ఆభరణ = భూషణములచేత; విభ్రాజిత = మిక్కలిమెరుస్తున్న; **దాసదాసీజనములుఁగలిగి** - దాస = సేవకులు; దాసీ = సేవకురాళ్ళు; కలిగి = ఉండి.

10.2-1021.1-తే.| చెలువొందు = అందగించుచున్న; **సదనంబుఁగాంచి** - సదనంబున్ = భవనమును; కాంచి = చూసి; **విస్మయమునుబొందుచునెట్టి** - విస్మయమును = ఆశ్చర్యమును; పొందుచున్ = పొందుతు; ఎట్టి = ఎంతటి గొప్ప; **పుణ్యాత్ముఁడుండు** - పుణ్యాత్ముడు = పుణ్యపురుషుడు; ఉండు = ఉండెడి; నిలయమొక్కొ = నివాసమోకదా; **యపూర్వమై** - అపూర్వము = అద్భుతమైనది; ఐ = అయ్యి; **నెగడె** - నెగడెన్ = అతిశయించెన్; మహిత = గొప్ప; **వైభవోన్నత** - వైభవ = వైభవములతో; ఉన్నత = మేలైన; **లక్ష్మీనివాసమగుచు** - లక్ష్మీ = సంపదలకు; నివాసము = నిలయము; అగుచున్ = ఔతు.

10.2-1022-వ.| అని = అని; తలపోయుచున్న = అనుకొనుచున్నట్టి; **యవసరంబున** - అవసరంబునన్ = సమయమునందు.

10.2-1023-తే.| దివిజ = దేవతా; **వనితలఁబోలెడు** - వనితలన్ = స్త్రీలను; పోలెడు = పోలుచున్నట్టి; **తెఱవలపుడు** - తెఱవలను = యువతులు {తెఱవ - తెఱ (తీరైన) వా (ఆమె), స్త్రీ}; అపుడు = అప్పుడు; **డాయనేతెంచి** - డాయన్ = దగ్గరకు; ఏతెంచి = వచ్చి; **యిందువిచ్చేయుఁడనుచు** - ఇందు = ఇటువైపు; విచ్చేయుడు = రండి; అనుచు = అంటు; **విమలసంగీత** - విమల = నిర్మలమైన; సంగీత = పాటలు; **నృత్యవాద్యములు** - నృత్య = పాటలు; వాద్యములు = వాయిద్యములు; **సెలఁగ** - చెలగన్ = చెలరేగగా; **గరిమఁదోడ్కొని** - గరిమన్ = గౌరవముతో; తోడ్కొని = కూడాతీసుకొని; **చనిరంతిపురమునకును** - చనిరి = వెళ్ళిరి; అంతిపురమున్ = లోపలి గృహమున; కును = కు.

10.2-1024-వ.| ఇట్లు = ఈ విధముగా; సనుదేరనతని - చనుదేర = రాగా; అతని = అతని యొక్క; భార్యయైన - భార్య = పెండ్లాము; ఐన = అయినట్టి; సతీలలామంబుదన - సతీ = స్త్రీ; లలామంబు = ఉత్తమురాలు; తన = తన యొక్క; మనంబుననానందరసమగ్న - మనంబునన్ = మనస్సునందు; ఆనందరస = ఆనందరసమున {నవరసములు - 1శృంగారము 2హాస్యము 3కరుణము 4వీరము 5రౌద్రము 6భయానకము 7భీభత్సము 8అద్భుతము 9శాంతము (మతాంతరములను బట్టి ఈ సంఖ్య హెచ్చుతక్కువలు అగును)}; మగ్న = మునిగానామె; యగుచు - అగుచున్ = ఔతు.

10.2-1025-సీ.| తన = తన యొక్క ; విభురాక - విభు = భర్త; రాకన్ = వచ్చుటను; ముందటఁగని - ముందటన్ = ఎదురుగా; కని = చూసి; మనమున - మనమునన్ = మనస్సునందు; హర్షించి = ఆనందించి; వైభవంబలర - వైభవంబులు = వైభవములు; అలరన్ = వికసించగా; మనుజకామినీరూపంబుగైకొన్న - మనజ = మానవ; కామినీ = స్త్రీ; రూపంబున్ = రూపమును; కైకొన్న = వహించినట్టి; యిందిరావనిత - ఇందిరా = లక్ష్మీ; వనిత = దేవి; చందంబునఁదనరుచున్న - చందంబునన్ = వలె; తనరుచున్న = ఒప్పుచున్న; కలకంఠి = స్త్రీ {కలకంఠి - కోకిల వంటి కంఠస్వరము కలామె, స్త్రీ}; తన = తన యొక్క; వాలుఁగన్నులక్రేవలనానందబాష్పంబులంకురింపనతని - వాలుఁగన్నులక్రేవల = కడకన్నులందు {వాలుఁగన్నులక్రేవలు - దీర్ఘములైనకన్నుల చివరలు, కడకన్నులు}; ఆనంద = సంతోషమువలని; బాష్పంబులున్ = కన్నీరు; అంకురింపన్ = ఊరుతుండగ; అతనిన్ = అతని; పాదంబులకాత్మలో - పాదంబుల్ = కాళ్ళు; కున్ = కు; ఆత్మ = మనస్సు; లోన్ = అందు; మ్రొక్కి = నమస్కరించి; భావంబుననాలింగనంబు - భావంబునన్ = మనస్సునందు; ఆలింగనంబు = కౌగలించుకొనుట; సేసెనా - చేసెన్ = చేసెను; ఆ = ఆ.

10.2-1025.1-తే.| ధరాదేవుఁడతుల - ధరాదేవుడు = బ్రాహ్మణుడు {ధరాదేవుడు - భూమిపైని దేవుడు, విప్రుడు}; అతుల = సాటిలేని; దివ్యాంబరాభరణ - దివ్య = దివ్యమైన; అంబర = బట్టలు; ఆభరణ = అలంకారములతో; విభూషితలై - విభూషితలు = అలంకరింపబడినవారు; ఐ = అయ్యి; రతిరాజు = మన్మథుని; సాయకముల = బాణముల; గతినొప్పు - గతిన్ = వలె; ఒప్పు = చక్కగా ఉన్న; పరిచారికలు = సేవకురాండ్రు; భజింప - భజింపన్ = సేవిస్తుండగా; లలిత = మనోజ్ఞమైన; సౌభాగ్య = సౌభాగ్యవతి; యగు - అగు = ఐన; నిజ = తన; లలనఁజూచి - లలనన్ = భార్యను, స్త్రీని; చూచి = చూసి.

10.2-1026-క.| ఆ = ఆ; నారీరత్నంబునుదానునుననురాగరసముదళుకొత్తఁగ - నారీ = స్త్రీ; రత్నంబును = శ్రేష్ఠురాలు; తానునున్ = అతను; అనురాగరస = ప్రేమరసము; తళుకొత్తగా = చిగురించగా; నిత్యానందమునొందుచుఁ బెంపూనిన - నిత్య = ఎప్పుడుచెడని; ఆనందమున్ = ఆనందమును; ఒందుచున్ = పొందుతు; పెంపూనిన = అతిశయించిన; హరిలబ్ధవైభవోన్నతి - హరి = కృష్ణునివలన; లబ్ద = లభించిన; వైభవ = వైభవముల; ఉన్నతిన్ = పెంపుతో; మెఱయన్ = ప్రకాశింపగా.

10.2-1027-సీ.| కమనీయ = చూడచక్కని; పద్మరాగ = కెంపుల; స్తంభకంబులుఁగొమరారు - స్తంభకంబులున్ = స్తంభములుతో; కొమరారు = అందగించు; పటికంపుఁగుడ్యములును - పటికంపు = స్పటికాల; కుడ్యములును = గోడలు; మరకత = పచ్చలాది; నవరత్నమయ - నవరత్న = నవరత్నాలు {నవరత్నములు - 1మౌక్తికము (ముత్యము) 2పద్మరాగము (కెంపు) 3వజ్రము 4ప్రవాళము (పగడము) 5మరకతము (పచ్చ) 6నీలము (ఇంద్రనీలము) 7గోమేధికము (పసుపువన్నె కల రత్నము) 8పుష్యరాగము (శ్వేత మణి విశేషము) 9వైఢూర్యము (పిల్లి కన్ను రత్నము)}; మయ = పొదిగిన; కవాటంబులుఁగీలిత - కవాటంబులున్ = తలుపులును; కీలిత = పొదగబడిన; హరినీలజాలకములు - హరినీల = ఇంద్రనీలముల; జాలకములున్ = కిటికీలు; దీపిత = కాంతివంతమైన; చంద్రకాంతోపల - చంద్రకాంత = చలువరాయి; ఉపల = రాతికట్టుబడి కల; వేదులునంచిత - వేదులున్ = అరుగులు, వేదికలు; అంచిత = దివ్యమైన; వివిధ = నానా విధములైన; పదార్థములునుదగు - పదార్థములును = పదార్థములు; తగు = చక్కటి; హంసతూలికాతల్పంబులును - హంసతూలికా = మెత్తని; తల్పంబులును = పాన్పులు; హేమలాలిత - హేమ = బంగారముచేత; లాలిత = మనోజ్ఞముగాచేయబడిన; శయనస్థలములుఁదనరు - శయనస్థలములు = పడకగదులు; తనరు = శ్లాఘనీయమైన.

10.2-1027.1-తే.| సమధికోత్తుంగ - సమధిక = మిక్కిల అధికమైన; ఉత్తుంగ = ఎత్తైన; భద్రపీఠముల = పీఠములు; సిరులు = వైభవములు; మానితోన్నత - మానిత = చక్కటి; ఉన్నత = గొప్ప; చతురంతయానములును = పల్లకీలు {చతురంతయానము - నాలుగుకాళ్ళు కల పల్లకీ}; వలయు = అవసరమైన; సద్వస్తు - సత్ = మంచి; వస్తు = వస్తువులతో; పరిపూర్ణ = నిండుగా ఉన్నట్టి; వాటికలునుగలిగి - వాటికలును = గదుల వరుసలు ; కలిగి = ఉండి; చెలువొందు = అందగించు; మందిరంబెలమిఁజొచ్చి - మందిరంబున్ = గృహమును; ఎలమిన్ = వికాసముతో; చొచ్చి = ప్రవేశించి.

10.2-1028-వ.| సుఖంబుననుండునట్టియెడందనకు - సుఖంబునన్ = సౌఖ్యములతో; ఉండునట్టి = ఉన్నట్టి; ఎడన్ = వేళ; తన = తన; కున్ = కు; మనోవికారంబులు - మనః = మనస్సునందు; వికారంబులు = వక్రతలు; వొడమకుండ - వొడమకుండన్ = పుట్టకుండ; వర్తించుచు - వర్తించుచున్ = మెలగుతు; నిర్మలంబగు - నిర్మలంబు = స్వచ్ఛమైనది; అగు = ఐన; తన = తన; మనంబుననిట్లనునింతకాలంబత్యంతదురంతంబగు - మనంబునన్ = మనస్సునందు; ఇట్లు = ఈ విధముగా; అనున్ = అనుకొనును; ఇంతకాలంబు = ఇంతవరకు; దురంతంబు = దాటరానిది; అగు = ఐన; దారిద్ర్యదుఃఖార్ణవంబున - దారిద్ర్య = పేదరికము అను; దుఃఖ = దుఃఖపూరితమైన; ఆర్ణవంబునన్ = సముద్రమునందు; మునింగి = ములిగిపోయి; యున్న - ఉన్న = ఉన్నట్టి; నాకుంగడపటఁగలిగిన - నా = నా; కున్ = కు; కడపటన్ = చివరకు; కలిగిన = లభించిన; విభవంబుననిప్పుడు - విభవంబునన్ = వైభవముచేత; ఇప్పుడు = ఇప్పుడు.

10.2-1029-ఆ.| ఎన్నఁగ్రొత్తలైన - ఎన్నన్ = ఎంచిచూసినచో; క్రొత్తలు = నూతనములు; ఐన = అయిన; యిట్టి - ఇట్టి = ఇటువంటి; సంపదలు = కలుములు; నాకబ్బుటెల్ల - నా = నా; కున్ = కు; అబ్బుట = పట్టుట, కలుగుట; ఎల్లన్ = అంతా; హరిదయావలోకనమునఁజేసి - హరి = కృష్ణుని; దయా = కృపతోకూడిన; అవలోకనమునన్ = చూపు; చేసి = వలన; కాదె

= కాదా, అవును; **నళినాక్షుసన్నిధికర్థినగుచు** - నళినాక్షు = కృష్ణుని; సన్నిధి = వద్ద; కున్ = కు; అర్థిన్ = కోరువాడను; అగుచున్ = ఔతు; **నేనునరుగుటయును** - నేను = నేను; అరుగుటయున్ = వెళ్ళుట.

10.2-1030-క.| **నను** - ననున్ = నన్ను; నా = నా యొక్క; **వృత్తాంతంబునుదన** - వృత్తాంతంబును = విషయమును; తన = తన యొక్క; **మనమునఁగనియునేమిదడవక** - మనమునన్ = మనస్సునందు; కనియున్ = తెలిసికొనినను; **ననుఁబొమ్మని** - ననున్ = నన్ను; పొమ్ము = వెళ్ళు; అని = అని; **యీ** - ఈ = ఈ; **సంపదలెల్లను నొనరఁగనొడఁగూర్చి** - సంపదలు = సంపదలు; ఎల్లనున్ = సమస్తమును; ఒనరన్ = చక్కగా; ఒడగూర్చి = కలుగజేసి; **నన్ననొడయనిఁజేసెన్** - నన్నున్ = నన్ను; ఒడయునిన్ = ప్రభువును; చేసెన్ = చేసెను.

10.2-1031-వ.| అట్టి = అటువంటి; పురుషోత్తముండు = కృష్ణుడు {పురుషోత్తముడు - పురుషులలో ఉత్తముడు, విష్ణువు}; **భక్తినిష్ఠులైన** - భక్తి = భక్తి యందు ; నిష్ఠులు = నిష్ఠ కలవారు; ఐన = అయిన; సజ్జనులు = సత్పురుషులు; **లేశమాత్రంబగు** - లేశమాత్రంబు = రవ్వంత; అగు = ఐన; **పదార్థంబైన** - పదార్థంబు = వస్తువు; ఐనన్ = అయినప్పటికి; భక్తి = భక్తి; **పూర్వకంబుగా** - పూర్వకంబు = తోకూడినది; కాన్ = అగునట్లు; **సమర్పించిననది** - సమర్పించినన్ = ఇచ్చినట్లైతే; అది = దానిని; **కోటిగుణితంబుగాఁగైకొని** - కోటి = వందలక్షలు (10000000); గుణితంబు = ఱెట్లు; కాన్ = ఐనట్లు; కైకొని = పరిగ్రహించి; **మన్నించుటకునిదియ** - మన్నించుట = మన్ననచేయుననుట; కున్ = కు; ఇదియ = ఇదే; **దృష్టాంతంబుగాదె** - దృష్టాంతంబు = ఉదాహరణ; కాదె = కాదా, అవును; **మలినదేహుండును** - మలిన = మాసిపోయిన; దేహుండును = శరీరము కలవాడు; **జీర్ణాంబరుండునని** - జీర్ణ = చిరిగిపోయిన; అంబరుండును = బట్టలుకట్టుకున్నవాడు; అని = అని; **చిత్తంబున** - చిత్తంబునన్ = మనస్సునందు; **హేయంబుగాఁబాటింపక** - హేయంబుగాన్ = రోతగా; పాటింపక = తలపక; నా = నా; **చేనున్న** - చేన్ = చేతిలో; ఉన్న = ఉన్నట్టి; **యడుకులాదరంబుననారగించి** - అడుకులున్ = అటుకులను; ఆదరంబునన్ = మన్ననతో; ఆరగించి = తిని; **నన్నుంగృతార్థునింజేయుట** - నన్నున్ = నన్ను; కృతార్థునిన్ = ధన్యునిగా; చేయుట = చేయుట; **యతని** - అతని = అతని యొక్క; నిర్హేతుక = అకారణమైన; దయయ = కృపయే; కాదె = కాదా, అవును; **యట్టి** - అట్టి = అటువంటి; **కారుణ్యసాగరుండైన** - కారుణ్య = దయకు; సాగరుండు = సముద్రమువంటివాడు; ఐన = అయిన; గోవిందుని = కృష్ణుని; **చరణారవిందంబుల** - చరణ = పాదములను; అరవిందంబులన్ = పద్మముల; **యందుల** - అందులన్ = ఎడలి; భక్తి = భక్తి; **ప్రతిభవంబునఁగలుగుంగాక** - ప్రతి = ప్రతీ ఒక్క; భవంబునన్ = జన్మయందు; కలుగుంగాక = కలగవలెను; **యని** - అని = అని; **యప్పుండరీకాక్షుని** - ఆ = ఆ; పుండరీకాక్షున్ = కృష్ణుని; **యందుల** - అందులన్ = ఎడల; భక్తి = భక్తి; **తాత్పర్యంబునందగిలి** - తాత్పర్యంబులన్ = భావనలందు; తగిలి = లగ్నమై; **పత్నీసమేతుండై** - పత్నీ = భార్యతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; నిఖిల = సర్వ; భోగంబుల = సౌఖ్యముల; **యందునాసక్తింబొరయక** - అందున్ = లోను; ఆసక్తిన్ = ఆపేక్షయందు; పొరయక = పొర్లక, పొందకుండ; **రాగాది** - రాగ = తగులములు; విరహితుండును = లేనివాడు; **నిర్వికారుండునునై** - నిర్వికారుండునున్ = వికారములేని వాడు; ఐ = అయ్యి; **యఖిలక్రియలందునసంతుని** - అఖిల = సమస్తమైన; క్రియలు =

పనులు; అందున్ = లోను; అనంతుని = కృష్ణుని {అనంతుడు - దేశకాలవస్తుభేదములందును అంతము లేని వాడు, విష్ణువు}; యనంత - అనంత = ఎడతెగని; ధ్యాన = ధ్యానించుటలోని; సుధారసంబునంజొక్కుచు - సుధారసంబునన్ = అమృతమునందు; చొక్కుచు = సోలుతు; విగతబంధనుండై - విగత = తొలగిన; బంధనుడు = బంధనములు కలవాడు; ఐ = అయ్యి; యపవర్గప్రాప్తినొందె – అపవర్గప్రాప్తిన్ = మోక్షమును {అపవర్గప్రాప్తి - పరలోకము లభించుట, మోక్షము}; ఒందెన్ = పొందెను; మఱియును = ఇంకను.

10.2-1032-ఆ.| దేవదేవుఁడఖిలభావజ్ఞుఁడాశ్రితవరదుఁడైన - దేవదేవుడు = భగవంతుడు {దేవదేవుడు - దేవతలే దేవుడు, విష్ణువు}; అఖిలభావజ్ఞడు = భగవంతుడు {అఖిలభావజ్ఞడు - సర్వుల తాత్పర్యములు తెలిసిన వాడు, విష్ణువు}; ఆశ్రితవరదుడు = భగవంతుడు {ఆశ్రితవరదుడు - ఆశ్రయించినవారికి కోరికలు తీర్చు వాడు}; ఐన = అయినట్టి; హరికి - హరి = కృష్ణుని; కిన్ = కి; ధరణిసురులు - ధరణిసురులున్ = బ్రాహ్మణులు; దైవతములుగాన - దైవతములు = దేవతలు; కానన్ = కాబట్టి; ధారుణీదివిజుల = బ్రాహ్మణుల; కంటె - కంటెన్ = కంటె; దైవమొకఁడుగలడె - దైవము = దేవుడు; ఒకడు = మరొకడు; కలడె = ఉన్నాడా, లేడు; భువిని = భూలోకమునందు.

10.2-1033-క.| మురహరుఁడిట్లు - మురహరుడు = కృష్ణుడు; ఇట్లు = ఈ విధముగా; కుచేలుని = కుచేలుడిని; చరితార్థునిఁజేసినట్టి - చరితార్థునిన్ = ధన్యునిగా; చేసినట్టి = చేసిన; చరితము = వృత్తాంతము; విను = వినెడి; సత్పురుషులకిహపరసుఖములు - సత్పురుషుల = సజ్జనుల; కున్ = కు; ఇహ = ఇహలోకపు; పర = పరలోకపు; సుఖములు = సౌఖ్యములు; హరిభక్తియు - హరి = కృష్ణుని; భక్తియున్ = భక్తి; యశముఁగలుగునవనీనాథా - యశము = కీర్తి; కలుగున్ = లభించును; అవనీనాథ = రాజా.

10.2-1034-వ.| అనిన - అనినన్ = అనగా; మఱియుంబరాశరపౌత్రునకర్జునపౌత్రుండిట్లనియె - మఱియున్ = పిమ్మట; పరాశరపౌత్రున్ = శుకమహర్షి; కున్ = కి; అర్జునపౌత్రుండు = పరీక్షిన్మహారాజు {అర్జునపౌత్రుడు - అర్జునుని కొడుకు కొడుకు, పరీక్షిత్తు}; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-1035-ఆ.| దుష్టశిక్షణంబు - దుష్ట = దుష్టులను; శిక్షణంబున్ = దండించుట; దురితసంహారణంబు - దురిత = పాపములను; సంహారణంబున్ = నశింపజేయుట; శిష్టరక్షణంబుఁజేయఁదలఁచి - శిష్ట = సజ్జనుల; రక్షణంబున్ = పాలించుట; చేయన్ = చేయవలెనని; తలచి = భావించి; భువిని = భూలోకమునందు; మనుజుఁడగుచుఁబుట్టిన - మనుజుడున్ = మానవుడుగా; అగుచున్ = ఔతు; పుట్టిన = అవతరించిన; శ్రీకృష్ణు - శ్రీకృష్ణున్ = శ్రీకృష్ణుని; విమలచరితమెల్ల - విమల = నిర్మలమైన; చరితము = వృత్తాంతము; ఎల్లన్ = సమస్తము; విస్తరింపు = వివరముగా చెప్పుము.

10.2-1036-వ.| **అనిన** - అనినన్ = అని అడుగగా; **శుకుండిట్లనియె** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-1037-సీ.| ధరణీశ = రాజా; బలుండును = బలరాముడు; **సరసిజోదరుఁడు** - సరసిజోదరుడు = కృష్ణుడ; **నవోన్నతసుఖలీలనుండునంతఁజటులోగ్ర** - నవ = నూతనములైన; ఉన్నత = శ్రేష్ఠమైన; సుఖ = సుఖమైన; లీలన్ = విలాసముతో; ఉండునంతన్ = ఉండగా; చటుల = ముంచుకొస్తున్న; ఉగ్ర = భయంకరమైన; కల్పాంత = ప్రళయకాల; **సమయమందునుబోలె** - సమయమున్ = సమయము; అందున్ = అందు; పోలెన్ = వలె; **దృగసహ్యమై** - దృక్ = చూడ; అసహ్యము = సహింపరానిది; ఐ = అయ్యి; **సముద్దీప్తమగుచు** - సమ = మిక్కిలి; ఉద్దీప్తము = కాంతివంతమైనది; అగుచున్ = ఔతు; రాజిల్లు = ప్రకాశించెడు; సూర్యోపరాగంబు = సూర్యగ్రహణము; **సనుదెంచుటెఱిగి** - చనుదెంచుటన్ = వచ్చుట; ఎఱిగి = తెలిసి; **భూజనులెల్ల** - భూజనులు = ప్రజలు; ఎల్లన్ = అందరు; **వరుసఁగదలి** - వరుసన్ = వరసపెట్టి; కదలి = బయలుదేరి; మును = మునుపు; **జమదగ్నిరాముఁడు** - జమదగ్నిరాముడు = పరశురాముడు {జమదగ్నిరాముఁడు - జమదగ్ని యొక్క కొడుకైన రాముడు, పరశురాముడు}; పూని = పట్టుబట్టి; ముయ్యేడు = ఇరవైయొక్క (21) {ముయ్యేడు - మూడు ఏడులు , 21}; **మాఱులు** - మాఱులు = సార్లు; **ఘనబలోదారుఁడగుచు** - ఘన = గొప్ప; బల = బలముచేత; ఉదారుడు = అధికముగా కలవాడు; అగుచున్ = ఔతు.

10.2-1037.1-తే.| **నిజభుజాదండ** - నిజ = తన; భుజాదండ = బాహులందు; మండిత = అలంకరింపబడిన; నిబిడ = దృఢమైన; నిశిత = వాడియైన; చటుల = భయంకరమైన; **దంభోళిరుచిర** - దంభోళి = వజ్రాయుధము; రుచిర = తేజస్సుకల; **భాస్వత్కుఠార** - భాస్వత్ = ప్రకాశించుచున్న; కుఠార = గండ్రగొడ్డలి యొక్క; **మహితధారా** - మహిత = గొప్ప; ధారా = పదునుచేత; **వినిర్భిన్న** - వినిర్భిన్ = మిగిలనరకబడిన; మనుజపాల = రాజుల; **దేహనిర్ముక్త** - దేహ = దేహములనుండి; నిర్ముక్త = విడువబడిన, స్రవిస్తున్న; రుధిర = రక్తపు; ప్రవాహములను = ఏరులచేత.

10.2-1038-తే.| ఏను = ఐదు; **మడువులుగావించెనెచటనేనినట్టి** - మడువులు = చెరువులు; కావించెన్ = చేసెను; ఎచటనేని = ఎక్కడైతే; అట్టి = అలాంటి; **పావనసుక్షేత్రమగు** - పావన = పవిత్రమైన; సుక్షేత్రము = తీర్థములు; అగు = ఐన; **శమంతపంచకంబునకపుడు** - శమంతపంచకంబున = శమంతపంచకమున; కున్ = కు; అపుడు = అప్పుడు; **సంభ్రమముతోడఁజనిరి** - సంభ్రమము = వేగిరపాటు; తోడన్ = తోటి; చనిరి = వెళ్ళిరి; **బలకృష్ణులును** - బల = బలరాముడు; కృష్ణులును = కృష్ణుడులు; **సంతసంబెలర్ప** - సంతసంబు = సంతోషము; ఎలర్పన్ = అతిశయించగా.

10.2-1039-వ.| ఇట్లు = ఈ విధముగా; **నిష్కర్ములైన** - నిష్కర్ములు = కర్మాతీతులు; ఐన = అయిన; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులున్ = కృష్ణులు; **లోకధర్మానుపాలన** - లోక = లోకమునందలి; ధర్మా = ఆచారములను; అనుపాలన = అనుసరించుటందు; **ప్రవర్తనులై** - ప్రవర్తనులు = మెలగువారు; ఐ = అయ్యి; ద్వారకానగర = ద్వారకాపట్టణము; **రక్షణంబునకుంబ్రద్యుమ్న** - రక్షణంబున్ = రక్షణ; కున్ = కొరకు; ప్రద్యుమ్న = ప్రద్యుమ్నుడు; గద =

గదుడు; సాంబ = సాంబుడు; సుచంద్ర = సుచంద్రుడు; శుక = శుకుడు; **సారణానిరుద్ధ** - సారణా = సారణుడు; అనిరుద్ధ = అనిరుద్ధుడు; **కృతవర్మాది** - కృతవర్మ = కృతవర్మ; ఆది = మున్నగు; **యోధవరుల** - యోధ = వీర; వరులన్ = ఉత్తములను; నియమించి = అనిపి; **తామునక్రూర** - తామున్ = వారు; అక్రూర = అక్రూరుడు; **వసుదేవోగ్రసేనాది** - వసుదేవ = వసుదేవుడు; ఉగ్రసేనా = ఉగ్రసేనుడు; ఆది = మొదలగు; సకల = సమస్తమైన; **యాదవులుంగాంతా** - యాదవులున్ = యాదవులును; కాంతా = భార్యలతో; **సమేతులై** - సమేతులు = కూడినవారు; ఐ = అయ్యి; **స్రక్చందనాభరణ** - స్రక్ = పూలదండలు; చందన = గంధము; ఆభరణ = భూషణములు; **వస్త్రాదులు** - వస్త్ర = బట్టలు; ఆదులు = మున్నగునవి; ధరియించి = ధరించి; **శోభనాకారంబులతోడంబుష్పకవిమానంబులనంబొలుచునరదంబులను** - శోభన = శుభకరమైన; ఆకారంబులన్ = స్వరూపముల; తోడన్ = తోటి; పుష్పకవిమానంబుల = పుష్పకవిమానములను; అనన్ = అన్నట్లు; పొలుచు = ఉండెడి; అరదంబులను = రథములను; **మేఘంబులననుకరించు** - మేఘంబులన్ = మేఘములను; అనుకరించు = పోలెడి; గజంబులను = ఏనుగులను; **మనోవేగంబులైన** - మనః = మనసుతో సమానమైన ; వేగంబులు = వేగములు కలవి; ఐన = అయిన; **తురగంబులనెక్కి** - తురగంబులన్ = గుర్రములను; ఎక్కి = ఎక్కి; **వియచ్చరులంబురుడించు** - వియచ్చరులన్ = దేవతలను {**వియచ్చరులు - ఆకాశగమనులు, దేవతలు**}; పురుడించు = సరిపోలెడి; **పురుషులుదమ్ముఁ** - పురుషులున్ = పురుషులు; తమ్మున్ = వారిని; **సేవింపంజని** - సేవింపన్ = కొలుచుచుండగా; చని = వెళ్ళి; **యప్పుణ్య** - ఆ = ఆ; పుణ్య = పవిత్రములైన; **తీర్థంబులనవగాహనంబు** - తీర్థంబులన్ = జలములందు; అవగాహనంబు = స్నానములు; **సేసి** - చేసి = చేసి; **యుపవసించి** - ఉపవసించి = ఉండి; **యనంతరంబ** - అనంతరంబ = పిమ్మట.

10.2-1040-క.| **భూసురవరులకునుపమ** - భూసుర = బ్రాహ్మణ; వరుల్ = ఉత్తముల; కున్ = కు; అనుపమ = సాటిలేని; **వాసోలంకార** - వాసః = వస్త్రములు; అలంకార = ఆభరణములు; ధేను = పాడిఆవులు; **వసురత్నధరిత్రీ** - వసు = బంగారము; రత్న = మణులు; ధరిత్రీ = భూములు; **సుమహిత** - సు = మంచి; మహిత = గొప్ప; **వస్తువులుల్లాసంబున** - వస్తువులున్ = వస్తువులను; ఉల్లాసంబునన్ = సంతోషముతో; **దానమిచ్చి** - దానమున్ = దానముగా; ఇచ్చి = ఇచ్చి; **లాలితులగుచున్** - లాలితులు = శ్లాఘింపబడినవారు; అగుచున్ = ఔతు.

10.2-1041-క.| **పునరవగాహనములు** - పునరః = మరల; అవగాహనములు = స్నానములు; **పెంపొనరంగావించి** - పెంపొనరంగా = ఉత్సహించి; కావించి = చేసి; **బంధుయుక్తముగా** - బంధు = బంధువులతో; యుక్తముగా = కూడినవారై; భోజన = భోజనములుచేయు; **కృత్యంబులుదీర్చి** - కృత్యంబులున్ = పనులు; తీర్చి = పూర్తిచేసుకొని; **సదనురాగములుల్లసిల్లనచ్చోటఁదగన్** - సత్ = మిక్కలి; అనురాగములున్ = అనురాగములు; ఉల్లసిల్లన్ = ప్రకాశించుచుండగా; ఆ = ఆ; చోటన్ = ప్రదేశమునందు; తగన్ = చక్కగా;

10.2-1042-క.| **ఘనశాఖాకీర్ణములై** - ఘన = పెద్ద; శాఖా = కొమ్మలచేత; ఆకీర్ణములు = వ్యాపించినవి; ఐ = అయ్యి; **యినరశ్ములుదూఱనీక** - ఇన = సూర్య; రశ్ములు = కిరణములు; దూఱనీక = ప్రవేశించనీకుండ; **యొసకంబెసఁగన్** -

ఎసకన్ = మేలిమి; బెసగన్ = అతిశయించగా; ననిచిన = పుష్పించిన; పొన్నల = పొన్నచెట్ల; నీడల - నీడలన్ = నీడలలో; ననిచిన = విశేషించిన; వేడుకల - వేడుకలన్ = వినోదములతో; నందనందన = కృష్ణుడు; ముఖ్యుల్ = మొదలగువారు.

10.2-1043-క.| తనరిన = చక్కగానున్న; పల్లవ = చిగుళ్ళచేత; రుచిరాసనములనాసీనులగుచు - రుచిర = అందమైన; ఆసనములన్ = ఆసనములమీద; ఆసీనులు = కూర్చున్నవారు; అగుచున్ = ఔతు; సత్సుఖగోష్ఠింబెనుపొందఁగ నట - సత్ = మంచి; సుఖగోష్ఠిన్ = ఇష్టాగోష్టియందు; పెనుపొందన్ = అతిశయించి; అటన్ = అక్కడ; వసియించినచోఁదత్పుణ్యతీర్థ - వసియించి = ఉండిన; చోన్ = చోటునకు; తత్ = ఆ; పుణ్యతీర్థ = పుణ్యతీర్థమును; సేవారతులై - సేవారతులు = సేవించు ఆసక్తి కలవారు; ఐ = అయ్యి.

10.2-1044-వ.| మున్న = అంతకుముందు; చనుదెంచి = వచ్చి; యున్న - ఉన్న = ఉన్నట్టి; మత్స్యోశీనర - మత్స్య = మత్స్యము; ఉశీనర = ఉశీనరము; కోసల = కోసలము; విదర్భ = విదర్భము; కురు = కురువు; సృంజయ = సృంజయము; కాంభోజ = కాంభోజము; కేకయ = కేకయము; మద్రకుంత్యారట్ట - మద్ర = మద్రము; కుంతి = కుంతి; ఆరట్ట = ఆరట్టము; కేరలాది - కేరల = కేరళము; ఆది = మున్నగు; భూపతులును - భూపతులు = దేశాధిపులును; మఱియుందక్కిన - మఱియున్ = ఇంకను; తక్కిన = మిగిలిన; రాజవరులును - రాజ = రాజ; వరులును = ఉత్తములు; హితులును = ఆప్తులు; నంద = నందుడు అను; గోపాది - గోపా = గోపాలుడు; ఆది = మున్నగు; గోపాలురును = యాదవులు; గోపికాజనంబులును - గోపికా = గోపస్త్రీల; జనంబులును = సమూహములు; ధర్మరాజానుగతులై - ధర్మరాజ = ధర్మరాజుతో; అనుగతులు = కూడవచ్చినవారు; ఐ = అయ్యి; వచ్చిన = వచ్చినట్టి; భీష్మ = భీష్ముడు; ద్రోణ = ద్రోణుడు; ధృతరాష్ట్ర = ధృతరాష్ట్రుడు; గాంధారీ = గాంధారీ; కుంతీ = కుంతీ; పాండవ = పాండవవులు; తద్దార - తత్ = వారి; దార = భార్యల; నివహ = సమూహములు; సంజయ = సంజయుడు; విదుర = విదురుడు; కృప = కృపాచార్యుడు; కుంతిభోజ = కుంతిభోజుడు; విరాట = విరాటుడు; భీష్మక = భీష్మకుడు; నగ్నజిద్ద్రుపద - నగ్నజిత్ = నగ్నజిత్తు; ద్రుపద = ద్రుపదుడు; శైబ్య = శైబ్యుడు; ధృష్టకేతు - దృష్టకేతు = దృష్టకేతు; కాశిరాజ = కాశిరాజు; దమఘోష = దమఘోషుడు; విశాలాక్ష = విశాలాక్షుడు; మైథిల = మైథిలుడు; యుధామన్యు = యుధామన్యుడు; సుశర్మలును = సుశర్మలు; సపుత్త్రకుండైన - సపుత్రకుండు = పుత్రులతోకూడినవాడు; ఐన = అయిన; బాహ్లికుండును = బాహ్లికుడు; మొదలుగాననేకులునుగ్రసేనాది - మొదలుగా = మొదలైన; అనేకులును = పెక్కుమంది; ఉగ్రసేన = ఉగ్రసేనుడు; ఆది = మున్నగు; యాదవ = యాదవవంశపు; ప్రకరంబులంబూజలందృప్తులంజేసిన - ప్రకరంబులన్ = సమూహములను; పూజలన్ = సేవించుటలతో; తృప్తులన్ = సంతృప్తిచెందినవారిగా; చేసినన్ = చేయగా; వారునుంబ్రముదితాత్ములైరయ్యెడ - వారునున్ = వారుకూడ; ప్రముదిత = మిక్కిలసంతోషించిన; ఆత్ములు = మనస్సులుకలవారు; ఐరి = అయ్యారు; ఆ = ఆ; ఎడన్ = సమయమునందు.

10.2-1045-క.| ఆ = ఆ; రాజులుగాంచిరి - రాజులున్ = రాజులు; కాంచిరి = చూసారు; నిజ = తన; నారీయుతులగుచునంగనాపరివారున్ - నారీ = భార్యలతో; యుతులు = కూడినవారు; అగుచున్ = ఔతు; అంగనా =

భార్యలు; పరివారున్ = పరిజనులుతోనున్నవాని; ధీరున్ = ధైర్యవంతుని; దానవకులసంహారున్ = కృష్ణుని {దానవకులసంహారుడు - రాక్షసులను సంహరించువాడు, కృష్ణుడు}; గోపీమనోవిహారునుదారున్ - గోపీమనోవిహారున్ = కృష్ణుని {గోపీమనోవిహారుడు -గోపికల మనస్సులందు విహరించువాడు, కృష్ణుడు}; ఉదారున్ = గొప్పవానిని.

10.2-1046-వ.| కని = చూసి; యమ్మాధవబలదేవులు - ఆ = ఆ; మాధవ = కృష్ణుడు; బలదేవులు = బలరాముడులు; సేయు - చేయు = చేసెడి; సముచిత = యుక్తములైన; పూజావిధానంబులంబరితృప్తులై - పూజా = సన్మానించెడి; విధానంబులన్ = విధానములందు; పరితృప్తులు = సంతృప్తులు; ఐ = అయ్యి; యమ్ముకుందు - ఆ = ఆ; ముకుందు = కృష్ణుని; సాన్నిధ్యంబుగలిగి - సాన్నిధ్యంబున్ = సన్నిధానము; కలిగి = పొంది; తదీయ = ఆయన యొక్క; సంపద్విభవాభిరాములై - సంపత్ = సంపదల; విభవ = వైభవములచే; అభిరాములు = ఒప్పినవారు; ఐ = అయ్యి; విలసిల్లుచున్న = ప్రకాశించుచున్న; యుగ్రసేనాది - ఉగ్రసేన = ఉగ్రసేనుడు; ఆది = మున్నగు; యదు = యదువంశపు; వృష్ణి = వృష్ణివంశపు; పుంగవులంజూచి - పుంగవులన్ = శ్రేష్ఠులను; చూచి = చూసి; వారలతోడనా - వారల = వారి; తోడన్ = తోటి; ఆ = ఆ; రాజవరులు - రాజ = రాజ; వరులున్ = ఉత్తములు; మాధవుండు = కృష్ణుడు; వినినిట్లనిరి - వినన్ = వినుచుండగా; ఇట్లు = ఈ విధముగ; అనిరి = పలికిరి.

10.2-1047-మ.| మనశాస్త్రంబులువాక్కులున్ - మన = మన యొక్క; శాస్త్రంబులున్ = శాస్త్రములు; వాక్కులున్ = వాక్కులు; మనములున్మాంగల్యముంబొంది - మనములున్ = మనస్సులు; మాంగల్యమున్ = శుభకరములగుట; పొంది = పొంది; పావనమై - పావనము = పరిశుద్ధము; ఐ = అయ్యి; యొప్పెడినే - ఒప్పెడిన్ = ఒపప్పునో; ఏ = ఏ; రమావిభుని - రమావిభుని = కృష్ణుని; భాస్వత్పాదపంకేజ - భాస్వత్ = ప్రకాశించుచున్న; పాద = పాదములు అను; పంకేజ = కమలముల యొక్క; సేచనతోయంబులనే - సేచన = తడుపుటవలని; తోయంబులన్ = నీటిన్; ఏ = ఏ; మహాత్ముని = గొప్పవాని; పదాబ్జాతంబులెందేని - పద = పాదములు అను ; అబ్జాతంబులు = కమలములు; ఎందేని = ఎక్కడైనను; సోఁకిన - సోకినన్ = తగిలిన; చోటెల్లను = ప్రదేశములు; ఎల్లను = అన్నియును; ముక్తి = మోక్షమునకు; హేతువగునీ - హేతువు = కారణము; అగున్ = అగనో వాడప; ఈ = ఈ; కృష్ణుండె = కృష్ణుడే; పో = సుమీ; చూడఁగన్ - చూడగన్ = విచారించినచో.

10.2-1048-చ.| సనకసనందనాది = కుమారచతుష్కపు {కుమారచతుష్కము - 1సనకుడు 2సనందనుడు 3సనత్కుమారుడు 4సనత్సుజాతుడు అను బ్రహ్మకుమారులైన దేవర్షులు}; మునిసత్తములంచిత - ముని = ముని; సత్తములు = శ్రేష్ఠులు; అంచిత = చక్కటి; యోగదృష్టిచేఁబనివడి - యోగదృష్టి = యోగదృష్టి; చేన్ = చేత; పనిబడి = కష్టబడి; యాత్మలన్ - ఆత్మలన్ = మనస్సులలో; వెదకి = అన్వేషించినను; పట్టనగోచరమైన - పట్టన్ = పట్టుకొనుటకు; అగోచరము = కనబడనిది; ఐన = అయిన; మూర్తి - మూర్తిన్ = స్వరూపము; యిట్లనవరతంబు - ఇట్లు = ఈ విధముగ; అనవరతంబు = ఎడతెగకుండ; మాంసనయనాంచలగోచరుఁడయ్యెనట్టె - మాంసనయన = భౌతికనేత్రముల; అంచులన్ = కొనలందు; గోచరుండు = కనబడువాడు; అయ్యెనట్టె = అయ్యెనట; యేమనవచ్చు - ఏమనవచ్చు = ఏమిచెప్పడానికి;

అగున్ = అవుతుంది; వీరిపుణ్యమునకాదటనెట్టితపంబు - వీరి = వీరి (ఈ యాదవుల); పుణ్యమున్ = అదృష్టమున; కున్ = కు; ఆదటన్ = అక్కరతో; ఎట్టి = ఎలాంటి; తపంబున్ = తపస్సును; సేసిరో - చేసిరో = చేసారో.

10.2-1049-మ.| నిరయస్వర్గములాత్మఁగైకొనక - నిరయ = నరకము; స్వర్గములు = స్వర్గములను; ఆత్మన్ = మనస్సులలో; కైకొనక = లక్ష్యపెట్టకుండ; తా - తాన్ = తాను; నిర్వాణమూర్తైన - నిర్వాణ = మోక్షమే; మూర్తిన్ = స్వస్వరూపము; ఐన = అయినట్టి; యీ - ఈ = ఈ; హరిఁజూడన్ - హరిన్ = కృష్ణుని; చూడనన్ = చూచుట; హరితోడఁబల్క - హరి = కృష్ణుని; తోడన్ = తోటి; పల్కన్ = మాట్లాడుట; హరిమేనంటన్ - హరి = కృష్ణుని; మేన్ = దేహమును; అంటగన్ = తాకుట; హరింబాడఁగా - హరిన్ = కృష్ణుని; పాడగాన్ = కీర్తించగ; హరితోనేఁగ - హరి = కృష్ణుని; తోన్ = కూడా; ఏగన్ = వెళ్ళుట; సహాసనాస్తరణ - సహ = కూడ; ఆసన = ఆసీనులగుట; అస్తరణ = బొంతలపై; శయ్యావాసులై - శయ్యావాసులు = పరుండువారు; ఐ = అయ్యి; యుండఁగన్ - ఉండగన్ = ఉండుట; హరి = కృష్ణుని; బంధుత్వసఖిత్వముల్ - బందుత్వ = బాంధవ్యములు; సఖిత్వముల్ = మిత్రత్వములు; గలుగు - కలుగు = కలిగెడి; భాగ్యంబెట్లు - భాగ్యంబు = అదృష్టము; ఎట్లు = ఏ విధముగ; సిద్ధించెనో = లభించెనో కదా.

10.2-1050-తే.| అనుచు - అనుచున్ = అంటు; యాదవ = యాదవవంస్తులు; వృష్ణి = వృష్ణివంశపు; భోజాంధకులును - భోజ = భోజవంశస్తులు; అంధకులునున్ = అంధకవంశస్థులు; హరిదయాలబ్ధ - హరి = కృష్ణుని; దయా = కృప వలన; నిఖిలార్థులగుచునున్న మనికిఁదమ - నిఖిల = సమస్తవైభవములు; అర్థులు = పొందినవారు; అగుచున్ = అగుచు; ఉన్న = ఉన్నట్టి; మని = జీవితమున; కిన్ = కి; తమ = తమ; చిత్తములఁబలుమాఱుఁబొగడి - చిత్తములన్ = మనస్సులందు; పలుమాఱు = అనేకమారులు; పొగిడి = స్తుతించి; పరిణమించిరి - పరిణమించిరి = పూజించిరి; యంతనప్పాండుమహిషి - అంతన్ = పిమ్మట; ఆ = ఆ; పాండు = పాండురాజు యొక్కరాణి.

10.2-1051-వ.| అప్పడు - అప్పుడు = అప్పుడు.

10.2-1052-క.| తన = తన యొక్క ; సుతులకు - సుతుల = కొడుకుల; కున్ = కు; గాంధారీ = గాంధారి యొక్క; తనయులుగావించునపకృతంబులకాత్మన్ - తనయులు = కొడుకులు; కావించు = చేయు; అపకృతుల = అపకారముల; కున్ = కు; ఆత్మన్ = మనసునందు; ఘనముగనెరియుచునచ్చటఁగనుఁగొనె - ఘనముగన్ = మిక్కిలిఅదికముగా; ఎరియుచున్ = పరితపించుచు; అచ్చటన్ = అక్కడ; కనుగొనెన్ = చూసెను; వసుదేవు - వసుదేవున్ = వసుదేవుడిని; విగతకల్మషభావున్ - విగత = తొలగిన; కల్మష = పాపము; భావున్ = భావములు కలవానిని.

10.2-1053-వ.| అట్లుగనుంగొని - అట్లు = ఆ విధముగా; కనుంగొని = చూసి; యతనితోనిట్లనియె - అతని = అతని; తోన్ = తోటి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1054-క.| ఓ = ఓ; **యన్న** - అన్న = సోదరుడా; **పాండుతనయులు** - పాండు = పాండురాజు యొక్క; తనయులు = పుత్రులు; నీ = నీ యొక్క; **యల్లుండ్రడవులందు** - అల్లుండ్రు = మేనల్లుళ్ళు; అడవులు = అరణ్యాలు; అందున్ = లో; **నెఱి** - నెఱిన్ = వక్రముగా, అక్రమముగా; **మృగములతోఁబాయని** - మృగముల్ = క్రూరజంతువుల; తోన్ = తోటి; పాయని = వదలని; **యిడుమలఁబడఁగరుణాయత్తులగుచు** - ఇడుములన్ = ఆపదలను; పడన్ = పొందుతుండగా; కరుణ = దయ; ఆయత్తులు = కలిగినవారు; అగుచున్ = ఔతు; **మీరలరయఁగ** - మీరలు = మీరు; అరయగన్ = విచారించుట; వలదే = వద్దా, అవసరము.

10.2-1055-వ.| అని = అని; **బహుప్రకారంబుల** - బహు = పెక్కు; ప్రకారంబులన్ = విధములచేత; **సంతాపించుచు** - సంతాపించుచున్ = దుఃఖించుచు; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1056-క.| **అతిబలవంతపు** - అతి = మిక్కలి; బలవంతపు = బలముగలది ఐన; **విధిదాఁబ్రతికూలంబైనఁగలరె** - విధి = దైవము; తాన్ = తాను; ప్రతికూలంబు = అనుకూలముకానిది; ఐననన్ = అయినప్పుడు; కలరె = సాయంఉంటారా,ఉండరు; **బంధువులనుచున్** - బంధువులు = బంధువులు; అనుచున్ = అంటు; **ధృతిగలఁగ** - ధృతి = ధైర్యము; కలగన్ = కలతచెందగా; **బాష్పజలపూరితలోచన** - బాష్పజల = కన్నీట; పూరిత = నిండిన; లోచన = కన్నులుకలామె; **యగు** - అగు = ఐన; **సహోదరింజూచి** - సహోదరిన్ = చెల్లెలును; చూచి = చూసి; **యనెన్** - అనెన్ = చెప్పెను.

10.2-1057-సీ.| తల్లి = అమ్మా; **నీకేల** - నీ = నీ; కున్ = కు; ఏలన్ = ఎందుకు; **సంతాపింప** - సంతాపించన్ = వగచుట; **మనమునఁదలవఁక** - మనమునన్ = మనస్సునందు; తలవక = ఆలోచించుకోకకుండ; **విధినేల** - విధిన్ = దేవుని; ఏలన్ = ఎందుకు; **సొలసెదింత** - సొలసెదు = సంతాపించెదవు; ఇంత = ఇంత అధికముగా; **యఖిల** - అఖిల = సర్వ; **నియామకుండగునీశ్వరుఁడు** - నియామకుండు = నియమించువాడు; అగు = ఐన; ఈశ్వరుడు = భగవంతుడు; **మాయ** - మాయన్ = మాయచేత; **యవనికాంతరుఁడైన** - అవనికా = తెర; అంతరుండు = చాటుననున్నవాడు; ఐన = అయిన; **యట్టి** - అట్టి = అటువంటి; **సూత్రధారునికైవడిఁదగిలి** - సూత్రధారుని = దర్శకుడి, సూత్రధారుడి; కైవడిన్ = వలె; తగిలి = పూని; **నటింపఁగ** - నటింపగన్ = నడిపిస్తుండగా; మనుజులు = మానవులు; **కీలుబొమ్మలుదలంపఁగావున** - కీలుబొమ్మలు = కీలుబొమ్మలు; తలపన్ = తరచిచూసినచో; కావునన్ = కాబట్టి; **విధిసేఁతఁగడచి** - విధి = దైవము; చేతన్ = కృత్యమును; కడచి = మీరి; వర్తింపంగ = మెలగుటకు; **దేవతలకునైనఁదీఱదట్లు** - దేవతలు = దేవతలు; కున్ = కు; ఐననన్ = అయినప్పటికి; తీఱదు = వీలుకాదు; అట్లు = ఆ విధముగా.

10.2-1057.1-తే.| **క్రోధచిత్తుండు** - క్రోధ = కోపము కల; చిత్తుండు = మనస్సు కలవాడు; **కంసుఁడు** - కంసుడు = కంసుడు; **బాధపఱుప** - బాధపఱుపన్ = బాధపెట్టగా; **నిలయములుదప్పి** - నిలయములున్ = ఇళ్ళు; తప్పి = వదలిపెట్టి;

**నేమడవులఁజరింప** - నేము = మేము; అడవులన్ = అడవులలో; చరింపన్ = తిరుగుచుండగా; **ఘనకృపానిధి** - ఘన = బహుమిక్కలి; కృపా = దయకు; నిధి = ఉనికిపట్టైనవాడు; **యీా** - ఈ = ఈ; **హరిగలుగఁబట్టి** - హరిన్ = కృష్ణుని; కలుగబట్టి = ఉండుటవలన; కోరి = అపేక్షించి; **మాకిండ్లుగ్రమ్మఱఁజేరఁగలిగె** - మా = మా; కున్ = కు; ఇండ్లు = గృహములు; క్రమ్మఱన్ = మరల; కలిగెన్ = కలిగినవి.

10.2-1058-వ.| అని = అని; **యూరడిలంబలుకునవసరంబున** - ఊరడిలన్ = ఊరుకోబెట్టుటకైన; పలుకున్ = అనుచున్న; అవసరంబునన్ = సమయమునందు.

10.2-1059-క.| **నందయశోదలు** - నంద = నందుడు; యశోదలున్ = యశోదలు; గోపక = గొల్లల; **బృందంబులు** - బృందంబులున్ = సమూహములు; **గోపికలునుబిరిగొని** - గోపికలును = గొల్లస్త్రీలు; పిరిగొని = జతగూడి; **పరమానందంబునఁజనుదెంచిరి** - పరమ = అత్యంత; ఆనందంబునన్ = ఆనందముతో; చనుదెంచిరి = వచ్చిరి; **మందరధరుఁజూచువేడ్క** - మందరధరున్ = కృష్ణుని {మందరధరుడు - మందర పర్వతమును ధరించినవాడు, కృష్ణుడు}; చూచు = చూసెడి; వేడ్కన్ = కుతూహలముతో; **మనములఁబొడమన్** - మనమునలన్ = మనసులందు; పొడమన్ = పుట్టగా.

10.2-1060-వ.| ఇట్లు = ఈ విధముగ; **సనుదెంచి** - చనుదెంచి = వచ్చి.

10.2-1061-క.| **అతిచిరకాల** - అతి = మిక్కలి; చిర = తడవైన; కాల = కాలమునకు; **సమాగతునతని** - సమాగతున్ = వచ్చినవానిని; అతనిన్ = అతనిని; నిరీక్షించి = చూసి; వృష్ణి = వృష్ణి వంశపు; యాదవ = యాదవులు; భోజ = భోజులు; **ప్రతతులునెదురేఁగి** - ప్రతతులు = వంశస్థులు; ఎదురేగి = ఎదురుగా వెళ్ళి; **సమున్నతితోనాలింగనములు** - సమ = మిక్కలి; ఉన్నతిన్ = గౌరవముతో; ఆలింగనములు = కౌగలింతలు; నడపిరి = ఆచరించిరి; **వరుసన్** - వరుసన్ = క్రమముగా.

10.2-1062-క.| **వసుదేవుఁడు** - వసుదేవుడు = వసుదేవుడు; **వారికి** - వారి = వారల; కిన్ = కి; **సంతసమునఁగావించె** - సంతసముననన్ = సంతోషముతో; కావించెన్ = చేసెను; **సముచితక్రియలంతన్** - సముచిత = తగిన; క్రియలు = మర్యాదలు; అంతన్ = అంతట; **ముసలియు** - ముసలియున్ = బలరాముడు; **హరియును** - హరియునున్ = కృష్ణుడు; **మ్రొక్కిరి** - మ్రొక్కిరి = నమస్కరించిరి; **వెస** - వెసన్ = శీఘ్రమె; **నందయశోదలకును** - నంద = నందుడు; యశోదల్ = యశోదల; కును = కు; **వినయంబెసఁగన్** - వినయంబు = వినయము; ఎసగన్ = అతిశయించగా.

10.2-1063-వ.| అట్లు = ఆ విధముగ ; నమస్కృతులు = నమస్కరించుటలు; **సేసి** - చేసి = చేసి; **యాలింగనంబులుగావించి** - ఆలింగనములు = కౌగలింతలు; కావించి = చేసి; **నయనారవిందంబుల నానందబాష్పంబులదొరఁగనఱలేని** - నయన = నేత్రములు అను ; అరవిందంబులన్ = పద్మములందు; ఆనంద =

ఆనందముతోటి; బాష్పంబులన్ = కన్నీళ్ళు; తొరగన్ = కారగా; అఱలేని = అరమరికలేని, భేదము లేని; స్నేహంబులు - స్నేహంబులున్ = స్నేహములు; చిత్తంబులనత్తమిల్లనేమియుంబలుకకుండిరంతనయ్యశోదాదేవి - చిత్తంబులన్ = మనసులందు; అత్తమిల్లన్ = పరవశములుకాగా, శయనించు; ఏమియున్ = ఏమీ; పలుకక = అనకుండా; ఉండిరి = ఉన్నారు; అంతన్ = అంతట; ఆ = ఆ; యశోదాదేవి = యశోదాదేవి; రామకృష్ణుల - రామ = బలరాముడు; కృష్ణులన్ = కృష్ణుడులను; నిజాంకపీఠంబులనునిచి - నిజ = తన; అంకపీఠంబులన్ = ఒడి అను పీఠమునందు; ఉనిచి = కూర్చుండబెట్టుకొని; యక్కునంగదియందిగిచి - అక్కునన్ = విక్షస్థలమునందు; కదియన్ = దగ్గరకు; తిగిచి = తీసుకొని; చెక్కిలి = బుగ్గలమీద; ముద్దుగొని = ముద్దుపెట్టుకొని; శిరంబులు - శిరంబులన్ = తలను; మూర్కొని = వాసనచూసి; చిబుకంబులు - చిబుకంబులున్ = గడ్డములు; పుడుకుచుఁబునఃపునరాలింగనంబులుగావించి - పుడుకుచున్ = పట్టుకొనుచు; పునః = మరల; ఆలింగనంబులు = కౌగలింతలు; కావించి = చేసి; పరమానందంబునంబొందుచున్నంతఁబదంపడి - పరమ = మిక్కుటమైన; ఆనందంబునన్ = ఆనందమును; పొందుచున్నంత = పొందుతుడగా; పదంపడి = పిమ్మట;

10.2-1064-చ.| స్థిరమతితోడ - స్థిర = చలింపని; మతి = బుద్ధి; తోడన్ = తోటి; రోహిణియు - రోహిణియున్ = రోహిణీదేవి; దేవకియుందగ - దేవకియున్ = దేవకీదేవి; తగన్ = తగినట్లు; నందగోపసుందరిఁగని - నందగోపసుందరిన్ = యశోదను {నందగోపసుందరి - గోపాలుడైన నందుని భార్య, యశోద}; కని = చూసి; కౌఁగిలించికొని - కౌగలించుకొని = ఆలింగనముచేసి; తత్కృతులెల్లఁదలంచి - తత్ = ఆమె చేసిన; కృతులున్ = పనులు; ఎల్లన్ = అన్నిటిని; తలంచి = తలచుకొని; యింతి - ఇంతి = మగువ; నీ = నీ యొక్క; వరుఁడునునీవు - వరుడునున్ = భర్త; నీవున్ = నీవు; బంధుజనవత్సలతన్ - బంధు = బంధువులైన; జన = వారిపైగల; వత్సలతన్ = ప్రేమచేత; మునుచేయుసత్కృతుల్ - మును = మునుపు; చేయు = చేసెడి; సత్ = మంచి; కృతుల్ = పనులు; మఱవఁగవచ్చునే - మఱవగవచ్చునే = మరచిపోగలమా; తలఁప - తలపన్ = తరచిచూసినచో; మాకిఁకనెన్నఁటికిందలోదరీ - మా = మా; కున్ = కు; ఇక = ఇక; ఎన్నటికిన్ = ఎప్పటికైనా; తలోదరీ = వనితా {తలోదరి - పలుచని పొట్టగలామె, స్త్రీ}.

10.2-1065-క.| జననంబందుట - జననంబున్ = పుట్టుక; అందుట = పొందుట; మొదలుగ - మొదలుగన్ = మొదలెట్టి; ఘనమోహముతోడఁబెంచుకతమునఁదమకున్ - ఘన = మిక్కుటమైన; మోహము = మచ్చిక; తోడన్ = తోటి; పెంచు = పెంచినట్టి; కతమునన్ = కారణముచేత; తమ = వారల; కున్ = కు; జననిజనకులు - జననీ = తల్లి; జనకులున్ = దండ్రులు; వీరని - వీరు = వీరు; అని = అని; మనమునఁదలపోయలేరు - మనమునన్ = మనస్సునందు; తలపోయలేరు = అనుకోలేరు; మమునీ - మమున్ = మమ్ము; ఈ = ఈ; తనయుల్ = పిల్లలు.

10.2-1066-క.| అంటినప్రేమను - అంటిన = కూడిన; ప్రేమను = ప్రేమతో; వీరింగంటికి - వీరిన్ = వీరిని; కంటి = కన్నున; కిన్ = కు; ఱెప్పడ్డమైన - ఱెప్ప = రెప్ప; అడ్డమైన = చాటునదాచు; గతిఁబెంపఁగ - గతిన్ = విధముగ; పెంపగన్ = పెంచుటచేత; మాకంటెన్ - మా = మా; కంటెన్ = కంటె; నెనరౌటను - నెనరు = ఎక్కువ ప్రేమ; ఔటను = ఉండుటచేత; మీ =

మీ; **యింటన్** - ఇంటన్ = గృహమునందు; వసియించి = నివసించి; **యుండిరిన్నిదినంబుల్** - ఉండిరి = ఉన్నారు; ఇన్ని = ఇన్ని; దినంబుల్ = రోజులు.

10.2-1067-వ.| అని = అని; **యిట్లు** - ఇట్లు = ఈ విధముగ; **ప్రియాలాపంబులు** - ప్రియ = ప్రీతికరమైన; ఆలాపంబులున్ = పలుకులు; **పలుకుచుండునవసరంబున** - పలుకుచుండు = చెప్పుతున్న; అవసరంబునన్ = సమయము నందు; గోపాల = గోపికా; **సుందరులమందానందకందళితహృదయలయి** - సుందరులు = స్త్రీలు; అమంద = అధికమైన; ఆనంద = ఆనందముతో; కందళిత = చిగురిస్తున్న; హృదయలు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; **హృదయేశ్వరుండైన** - హృదయేశ్వరుండు = మనోనాయకుడు; ఐన = అయిన; **గోవిందుఁడు** - గోవిందుడు = కృష్ణుడు; **చిరకాల** - చిర = చాలా; కాల = కాలముతరువాత; **సమాగతుండగుటంజేసి** - సమాగతుండు = వచ్చినవాడు; అగుటన్ = అగుట; చేసి = వలన; **యతనింజూచు** - అతనిన్ = అతనిని; చూచు = చూడవలెనను; **తలంపులుల్లంబుల** - తలంపులున్ = భావనలు; ఉల్లంబులన్ = మనసులలో; **వెల్లిగొనంజేరి** - వెల్లిగొనన్ = పొంగిపొర్లగా; చేరి = సమీపించి.

10.2-1068-చ.| **నళినదళాక్షుఁజూచి** - నళినదళాక్షున్ = కృష్ణుని; చూచి = చూసి; నయనంబులు = కన్నులు; **మోడ్వఁగఁజాలకాత్మలన్** - మోడ్వగజాలక = మూయనేరక; ఆత్మలన్ = మనసులందు; వలచి = కోరి; **తదీయమూర్తి** - తదీయ = అతని; మూర్తిన్ = స్వరూప; **విభవంబుదలంచుచుఁగౌఁగిలించుచుంబులకలు** - విభవంబున్ = వైభవములను; తలంచుచున్ = తలచుకొనుచు; కౌగలించుచున్ = ఆలింగనములుచేసికొని; పులకలు = గగుర్పాటులు; **మేనజాదుకొనఁబొల్తులు** - మేనన్ = దేహములందు; జాదుకొనన్ = మొలకలెత్తగా; పొల్తులు = యువతులు {పొల్తు - పొలతి, స్త్రీ}; సొక్కిరి = సోలిరి; బ్రహ్మమున్ = పరబ్రహ్మను; **మనంబునఁగని** - మనంబునన్ = మనసునందు; కని = చూసి; చొక్కు = సోలిపోయెడి; **యోగిజనముంబురుడింపఁగ** - యోగి = మునుల; జనమున్ = సమూహములను; పురుడింపగనా = సరిపోలగా; మానవేశ్వరా = రాజా.

10.2-1069-చ.| **పొలఁతుల** - పొలతుల = భామల; **భావమాత్మఁగని** - భావము = భావములను; ఆత్మన్ = మనసులో; కని = తెలిసికొని; **ఫుల్లసరోరుహలోచనుండు** - ఫుల్ల = వికసించిన; సరోరుహ = పద్మములవంటి {సరోరుహము - సరస్సునందు పుట్టునది, పద్మము}; లోచనుండు = కన్నులు కలవాడు; **వారలనపుడేకతంబునకు** - వారలన్ = వారిని; అపుడు = అప్పుడు; ఏకతంబున్ = ఏకాంతమున; కున్ = కు; **రమ్మని** - రమ్ము = రండి; అని = అని; తోకొని = కూడతీసుకొని; పోయి = వెళ్ళి; **యందు** - అందున్ = ఆ ఏకాంతప్రదేశమున; **నర్మిలిఁబరిరంభణంబులొనరించి** - అర్మిలిన్ = ప్రీతితో; పరిరంభణంబులున్ = ఆలింగనములు; ఒనరించి = చేసికొని; **లసద్దరహాసచంద్రికా** - లసత్ = చక్కని; దరహాస = చిరునవ్వులు అను; చంద్రికా = వెన్నెలచేత; **కలితకపోలుఁడై** - కలిత = కూడిన; కపోలుడు = చెక్కిళ్ళుకలవాడు; ఐ = అయ్యి; **పలికెఁగాంతల** - పలికెన్ = మాటలాడెను; **భక్తినితాంతచిత్తలన్** - భక్తి = భక్తి; నితాంత = అధికముగాగల; చిత్తలన్ = మనసులుకలవారితోటి.

10.2-1070-చ.| వనజదళాక్షులార = భామలూ {వనజదళాక్షులు - వనజ (పద్మము) దళ (రేకులవంటి) అక్షులు (కన్నులు కలవారు), స్త్రీలు}; బలవద్రిపు - బలవత్ = బలవమతులైన; రిపు = శత్రు; వర్గములన్ = సమూహములను; జయింపఁగాఁజని - జయింపగా = గెలుచుటకు; చని = వెళ్ళుటచే; తడవయ్యె - తడవయ్యెన్ = ఆలస్యమైనది; దీనికి - దీని = దీని; కిన్ = కి; భృశంబుగ - భృశంబుగన్ = అధికముగా; మీ = మీ యొక్క; మదినల్గకుండుఁడీ - మదిన్ = మనసులందు; అల్గకుండుడీ = కోపంగించుకోకండి; యనయము - అనయము = ఎల్లప్పుడు; దైవమిట్లు - దైవము = దేవుడు; ఇట్లు = ఈ విధముగ; సచరాచరజాలమునొక్కవేళఁగూర్చునొకవేళఁబాపును - సచరాచర = సకలజీవ {సచరాచరములు - చర (చరించగలవి) అచర (చరించలేనివి) కలిసిన మొత్తము, సకల జీవులు}; జాలమున్ = సమస్తమును; ఒక్క = ఒకానొక; వేళన్ = సమయమునందు; కూర్చున్ = దగ్గరకుచేర్చును; ఒక = ఒకానొక; వేళన్ = సమయమునందు; పాపును = ఎడబాయజేయును; మరుద్ధతతూల - మరుత్ = గాలిచేత; హత = కొట్టబడిన; తూల = దూదిపింజ; తృణంబులంబలెన్ - తృణంబులన్ = నలుసుల; వలెన్ = వలె.

10.2-1071-సీ.| తరలాక్షులార - తరలాక్షులారా = భామలు {తరలాక్షులు - చలించు కన్నులు కలవారు, స్త్రీలు}; మద్భక్తి - మత్ = నా యొక్క ; భక్తిన్ = భక్తి; చేతనులకుఁదనరు - చేతనుల్ = ప్రాణుల; కున్ = కు; తనరు = ఒప్పునట్టి; మోక్షానందదాయకంబు - మోక్ష = దుఃఖరహితమైన; ఆనంద = ఆనందమును; దాయకంబు = కలిగించునది; జపతపోవ్రతదాన - జప = జపములు; తపః = తపస్సులు; వ్రత = వ్రతములు; దాన = దానములు; సత్కర్మముల - సత్కర్మములన్ = పుణ్యకార్యములచేత; ముక్తి = దుఃఖాలనుండివిముక్తి; కలుగంగనేరదు = పొందజాలదు; కానఁదలఁప - కానన్ = కాబట్టి; తలపన్ = తరచిచూసినచో; విధి = బ్రహ్మదేవుడు; శివ = శివుడు; సనకాది = సనకాదిమునులు {సనకాది - 1సనక 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాత అను నలుగు దేవర్షులు }; విమలచిత్తంబులఁబొడమని - విమల = నిర్మలమైన; చిత్తంబులన్ = మనసులందు; పొడమని = కలుగని; భక్తి = భక్తి; మీ = మీ; బుద్ధులందు - బుద్ధులు = మనసులు; అందున్ = లో; జనియించె = పుట్టెను; మీ = మీ; పూర్వ = పూర్వజన్మలనుండి; సంచితసౌభాగ్యమెట్టిదో - సంచిత = కూడినట్టి; సౌభాగ్యము = సుభగత్వము; ఎట్టిదో = ఎంతగొప్పదో; యది - అది = అది; తుదముట్టెనింకనటమటముగాదు - తుదముట్టెన్ = నెరవేరెను; ఇంకన్ = ఇక; అటమటము = వ్యర్థము; కాదు = కాదు.

10.2-1071.1-తే.| మీకునెన్నఁటికినైనఁగలుగనేరవు - మీకున్ = మీకు; ఎన్నటికినైనన్ = ఎప్పటికైనా; కలుగన్ = కలుగ; నేరవు = చాలవు; నిరయసంగతములైనఁ - నిరయ = నరక; సంగతములు = సంబంధములు; ఐన = అయిన; జన్మకర్మములిటమీఁద - జన్మ = పునర్జన్మములు; కర్మములు = కర్మత్రయములు {కర్మత్రయము - 1ఆగామి 2సంచిత 3ప్రారబ్ద కర్మములు}; మన్మనీష - మత్ = నా యందలి; మనీష = బుద్ధిచేత; సుమహితధ్యానలార - సు = మిక్కిలి; మహిత = అధికమైన; ధ్యానలార = ధ్యాననిష్ఠగల(స్త్రీ)వారా; యో - ఓ = ఓ; రమణులార - రమణులారా = ప్రియ భామలు.

10.2-1072-సీ.| అఖిలభూతములకునయంబునాది - అఖిల = సర్వ; భూతముల్ = చతుర్విధజన్మల జీవుల {చతురవిధజన్మలు - 1అండజములు 2స్వేదజములు 3జరాయుజములు 4ఉద్భిజ్జములు అనెడి విధానములైన జన్మలు కల

ప్రాణులు}; కున్ = కు; అనయంబున్ = అవశ్యము; ఆది = పుట్టుక; మధ్యాంతరాంతర్బహిర్వ్యాప్తినైన - మధ్య = జీవితకాలము; అంత = చావులు; అంతః = లోపల; బహిః = వెలుపల; వ్యాప్తి = వ్యాపించుటలందు; ఐన = ఉండునట్టి; ఘటపటాదిక = సమస్తపదార్థములైన {ఘటపటాదిక - ఘట (కుండ) పట (బట్ట) ఆదిక (మున్నగునవి) , సమస్తమైన పదార్థములు}; భూతకార్యంబులకునుపాదానకారణములై - భూత = పంచమహాభూతములచే; కార్యంబుల్ = చేయబడినవాని; కున్ = కి; ఉపాదానకారణములు = ప్రధానకారణములు; ఐ = అయ్యి; తనరునట్టి - తనరు = అతిశయించి; అట్టి = అటువంటి; గగనానిలానలకక్షోణులను - గగన = ఆకాశము; అనిల = వాయువు; అనల = అగ్ని; కః = నీరు; క్షోణులను = భూమి అను; భూతపంచకంబైక్యత - భూతపంచకంబు = పంచమహాభూతముల; ఐక్యతన్ = కలియుటచేత; వడయుఁగాదె - పడయున్ = పుట్టును; కాదె = కాదా, అవును; లోకంబులందుఁబంచీకరణవ్యవస్థలచేతనట్టి - లోకంబులు = సర్వలోకములు; అందున్ = వానిలో; పంచీకరణ = ఐదింటివిగానగు; వ్యవస్థల = వ్యాపారముల; చేత = వలన; అట్టి = అలాంటి; భూతముల - భూతములన్ = ప్రాణుల; రీతి - రీతిన్ = వలె.

10.2-1072.1-తే.| గగనముఖభూత - గగనముఖ = ఆకాశాది; భూత = పంచభూతములు; తత్కార్యకారణములఁదగిలి - తత్ = వాటికి; కార్యకారణములన్ = కార్యకారణములందు; తగిలి = పూని; యాధారహేతుభూతంబనైన - ఆధారహేతుభూతంబన్ = మూలాధారభూకము; ఐన = అయినట్టి; నాకుఁబరమన్యమొక్కఁడెన్నంగ - నా = నా; కున్ = కు; అన్యము = నేనుకానిది, ద్వితీయము; ఒక్కడు = ఒకడైనా; ఎన్నంగన్ = ఎంచిచూచుటకు; లేడు = లేడు; విమలమతులార - విమలమతులారా = నిర్మలబుద్ధిమంతురాళ్ళు; మాటలు = మాటలుచెప్పడం; వేయునేల - వేయున్ = పెక్కులు; ఏలన్ = ఎందుకు.

10.2-1073-తే.| అనినఁదెలివొంది - అనినన్ = అనిచెప్పగా; తెలివొంది = దివ్యజ్ఞానము పొంది; వారు = వారు, గోపికలు; దేహాభిమానములు - దేహ = దేహముమీది; అభిమానములు = తగులములు; సమస్తంబు - సమస్తంబున్ = అన్నిటిని; విడిచి = వదలిపెట్టి; యో - ఓ = ఓ; నలిననాభ - నలినాభ = కృష్ణా {నలినాభుడు - నళినము (పద్మము) నాభి యందు కలవాడు, కృష్ణుడు}; నిఖిలజగదంతరాత్మ - నిఖిల = ఎల్ల; జగత్ = లోకాలకు; అంతర్ = లోనుండు; ఆత్మ = ఆత్మ యైనవాడ; మానితచరిత్ర - మానిత = శ్లాఘింపదగినట్టి; చరిత్ర = నడవడికలవాడా; భక్తజనమందిరాంగణపారిజాత - భక్త = భక్తులైన; జన = వారి; మందిర = ఇండ్ల; అంగణ = ముంగిటి; పారిజాత = కల్పవృక్షమా.

10.2-1074-తే.| ఘోరసంసారసాగరోత్తారణంబు - ఘోర = భయంకరమైన; సంసార = సంసారము అను; సాగర = సముద్రమును; ఉత్తరణంబున్ = దాటించునది; ధీయుత - ధీ = విజ్ఞానముతో; యుత = కూడిన; జ్ఞానయోగి - జ్ఞాన = పరజ్ఞాన; యోగి = నిష్ఠలోనున్నముని; హృద్ధ్యేయవస్తువగుచుఁజెలువొందు - హృత్ = అంతరంగములందు; ధ్యేయ = ధ్యానించబడు; వస్తువు = వస్తువు; అగుచున్ = ఔతు; చెలువొందు = అందగించునట్టి; నీ = నీ యొక్క; చరణాంబుజాత -

చరణ = పాదములు అను ; అంబుజాత = పద్మముల; యుగళమును = జంటను; మా = మా యొక్క; **మనంబులఁదగులనీవె** - మనంబులన్ = మనస్సులందు; తగులనీవె = అంటనిమ్ము, తగిలిఉండనిమ్ము.

10.2-1075-క.| అని = అని; **వేడినఁగృష్ణుఁడు** - వేడినన్ = ప్రార్థించగా; కృష్ణుడు = కృష్ణుడు; **మునివినతుఁడు** - ముని = మునులచే; వినతుడు = శ్లాఘింపబడువాడు; కరుణించి = దయచూపి; **వల్లవీజనములుగోరిన** - వల్లవీ = గోపికా; జనములున్ = సమూహములు; కోరినన్ = ప్రార్థించిన; **యట్ల** - అట్ల = విధముగా; **యిచ్చెఁగరుణావననిధి** - ఇచ్చెన్ = ఇచ్చెను; కరుణావననిధి = దయాసముద్రుడు; **సద్భక్తలోకవత్సలుఁడంతన్** - సత్ = మంచి; భక్త = భక్తులు; లోక = అందరి ఎడల; వత్సలుండున్ = వాత్సల్యముకలవాడు; అంతన్ = అంతట.

10.2-1076-ఉ.| **ధర్మతనూభవుంగని** - ధర్మతనూభవున్ = ధర్మరాజును; కని = చూసి; **పదంబులకున్** - పదంబుల్ = పాదములు; కున్ = కు; **నతుఁడై** - నతుడు = నమస్కారముచేసినవాడు; ఐ = అయ్యి; సపర్యలన్ = మర్యాదలను; **నిర్మలభక్తిమై** - నిర్మల = స్వచ్ఛమైన; భక్తిమై = భక్తితో; నడపి = చేసి; **నీవునుదమ్ములు** - నీవును = నీవు; తమ్ములున్ = తమ్ముళ్ళు; **బంధుకోటి** - బంధు = బంధువుల; కోటి = సమూహములు; **సత్కర్మచరిత్రులై** - సత్కర్మ = పుణ్యకర్మలు; చరిత్రుల = నడవడికగలవారు; ఐ = అయ్యి; తగు = తగిన; **సుఖంబుల నొప్పుచునున్నవారెనా నర్మిలిఁబాండవాగ్రజుఁడునమ్మధుసూదనుతోడనిట్లనున్** - సుఖంబులన్ = సౌఖ్యములతో; ఒప్పుచున్ = చక్కగానుంటు; ఉన్నవారెనా = ఉన్నారా; అర్మిలిన్ = ప్రీతితో; పాండవాగ్రజుండున్ = ధర్మరాజు; ఆ = ఆ; మధుసూదను = కృష్ణుని; తోడన్ = తోటి; ఇట్లు = ఈ విధముగా; అనునన్ = అనెను;

10.2-1077-క.| సరసిజనాభ = కృష్ణా; **భవత్పదసరసీరుహమాశ్రయించు** - భవత్ = నీ యొక్క; పద = పాదములు అను; సరసీరుహమున్ = పద్మములను; ఆశ్రయించు = ఆశ్రయించునట్టి; **జనులతిసౌఖ్యస్ఫురణంబొలుపారుచు** - జనుల్ = మానవులు; అతి = మిక్కిలి; సౌఖ్య = సౌఖ్యములు; స్ఫురణన్ = ప్రకాశముచేత; పొలుపారుచున్ = అతిశయించుచు; **భువిఁజరియింపరె** - భువిన్ = లోకమునందు; చరియింపరె = మెలగరా; భక్తపారిజాత = భక్తులకుకల్పవృక్షుడ; మురారీ = కృష్ణా {మురారి - మురాసురుని శత్రువు, కృష్ణుడు}.

10.2-1078-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాకన్ = కాకుండ.

10.2-1079-సీ.| **సుమహిత** - సు = మిక్కలి; మహిత = ప్రభావవంతమైన; **స్వస్న** - స్వప్న = కల; సుషుప్తి = సుషుప్తి; **జాగరములన్** - జాగరముల్ = మెళుకవలు, జాగ్రత్తు; అన్ = అనెడి; **మూఁడవస్థలఁబాసి** - మూడవస్థలన్ = అవస్థాత్రయమును {అవస్తాత్రయము - 1స్వప్న 2సుషిప్తి 3జాగ్రత్తులు అను మూడు అవస్థలు}; పాసి = విడిచి; **వాఁడిమిగిలి** - వాడి = ప్రతాపము; మిగిలి = అతిశయించుచు; **వెలినుందు** - వెలిన్ = ప్రప్పము వెలుపల; ఉందు = ఉంటావు; **లోనుందు** - లోన్ = ప్రపంచము లోపల; ఉందు = ఉంటావు; విశ్వమై = ప్రపంచమేనీవై; **యుందువు** - ఉందువు = ఉంటావు; విశ్వంబు =

ప్రపంచము; నీయందు - నీ = నీ; అందున్ = లోనే; వెలుఁగుచుండు - వెలుగుచుండున్ = ప్రకాశించుచుండును; భవదీయ = నీ యొక్క; మహిమచేఁబాటిల్లు - మహిమ = మహత్వము; చేన్ = చేత; పాటిల్లు = కలుగునట్టి; భువనంబులుదయించునొక - భువనంబులు = లోకములు; ఉదయించున్ = పుట్టును; ఒక = ఒకానొక; వేళనుడిగి - వేళను = సమయమునందు; ఉడిగి = నశించి; మఁడుగు - మడుగున్ = కానరాకపోవును; సంచితాఖండితజ్ఞానివై - సంచిత = కూర్చబడిన; అఖండిత = సంపూర్ణమైన; జ్ఞానివి = జ్ఞానము కలవాడవు; ఐ = అయ్యి; యొప్పుచునవిహత - ఒప్పుచున్ = ఉంటు; అవిహత = నశింపని; యోగమాయాత్మఁదనరి - యోగమాయత్మన్ = యోగమాయలో; తనరి = అతిశయించి.

10.2-1079.1-తే.| దురితదూరులు - దురిత = పాపములకు; దూరులు = దూరమైనవారు; నిత్యముక్తులకుఁజెంద నలవియై - నిత్య = శాస్వతమైన; ముక్తులు = మోక్షాసక్తులు; కున్ = కు; చెందన్ = పొందుటకు; అలవి = వీలు; ఐ = అయ్యి; పెంపు - పెంపున్ = అతిశయమునందు; దీపింతువంబుజాక్ష - దీపింతువు = ప్రకాశించెదవు; అంబుజాక్ష = కృష్ణా; ఘనకృపాకరనఖిలవికారదూర - ఘన = గొప్ప; కృపా = దయకు; ఆకర = నిధివంటివాడ; అఖిల = సర్వ; వికార = వికారములు {వికారములు - 1ఆకలి 2దప్పుక 3శోకము 4మోహము 5జర 6మరణములు}; దూర = దూరముచేయువాడ; నీకు - నీ = నీ; కున్ = కు; మ్రొక్కె ద - మ్రొక్కె దన్ = నమస్కరించెద; సర్వలోకైకనాథ - సర్వ = ఎల్ల; లోక = లోకములకు; ఏక = ప్రధానమైన; నాథ = ప్రభువా.

10.2-1080-క.| అని = అని; వినుతించిననచ్చటి - వినుతించినన్ = స్తుతించగా; అచ్చటి = అక్కడి; జనపాలక = రాజుల; బంధుమిత్ర - బంధు = భంధువులు; మిత్ర = మిత్రులు; సకలజనములున్ - సకల = ఎల్ల; జనములున్ = వారును; విని = విని; యనురాగిల్లిరి - అనురాగిల్లిరి = ప్రీతిపొందినవారైరి; నెమ్మనములనానంద - నెఱి = నిండు; మనములన్ = మనస్సులందు; ఆనంద = ఆనందము అను; జలధిమగ్నులునగుచున్ - జలధి = సముద్రమున; మగ్నులు = నిమగ్నమైనవారు; అగుచున్ = ఔతు.

10.2-1081-తే.| అట్టి = అటువంటి; యొప్పగువేళ - ఒప్పు = చక్కటిది; అగు = ఐన; వేళన్ = సమయమునందు; నెయ్యంబు - నెయ్యంబున్ = స్నేహభావము; మెఱసి = ప్రకాశింపజేసి; యొక్కచోటను - ఒక్క = ఒకానొక; చోటను = చోట; సంతోషయుక్తులగుచు - సంతోష = సంతోషముతో; యుక్తులు = కూడినవారు; అగుచున్ = ఔతు; దానవాంతక = కృష్ణుని; సతులును - సతులునున్ = భార్యలు; ద్రౌపదియునుగూడి - ద్రౌపదియును = ద్రౌపది {ద్రౌపది - ద్రుపద రాజు కూతురు, పాంచాలు,పాండవుల భార్య }; కూడి = కూడుకొని; తమలోన - తమలోనన్ = వారిలోవారు; ముచ్చటలాడుచుండి - ముచ్చటలు = వినెదసంభాషణలు; ఆడుచుండి = మాటలాడుతు.

10.2-1082-వ.| అట్టియెడఁగృష్ణకథావిశేషంబులు - అట్టి = అటువంటి; ఎడన్ = సమయమునందు; కృష్ణ = కృష్ణుని; కథా = వర్తన; విశేషంబులున్ = విశేషములను; పరితోషంబుననుగ్గడించుచుఁబ్రసంగవశంబుననా - పరితోషంబుననున్ =

సంతోషముతో; ఉగ్గడించుచున్ = చెప్పుకొనుచు; ప్రసంగ = ప్రస్తావన; వశంబునన్ = వశముచేత; ఆ = ఆ; రుక్మిణీదేవి = రుక్మిణీదేవి; మొదలగు = మున్నగు; శ్రీకృష్ణు = శ్రీకృష్ణుని; **భార్యలంగనుంగొని** - భార్యలన్ = భార్యలను; కనుంగొని = చూసి; పాంచాలి = ద్రౌపది {పాంచాలి - పాంచాలదేశపు రాకుమారి, ద్రౌపది}; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **మిమ్ముఁబుండరీకాక్షుండు** - మిమ్మున్ = మిమ్ములను; పుండరీకాక్షుండు = కృష్ణుడు; వివాహంబయిన = పెండ్లాడిన; **తెఱంగులు** - తెఱంగులున్ = విధములు; **వినిపింపుఁడన** - వినిపింపుడు = చెప్పండి; అనన్ = అనగా; **వారునుదమ** - వారునున్ = వారు; తమ = వారిలోవారు; **పరిణయంబుల** - పరిణయంబులన్ = పెళ్ళిళ్ళుకుచెందిన; **తెఱంగులు** - తెఱంగులున్ = విధములను; **మున్ను నే** - మును = మునుపు; నేన్ = నేను; **నీకుంజెప్పిన** - నీ = నీ; కున్ = కు; చెప్పిన = చెప్పినట్టి; **విధంబున** - విధంబునన్ = విధముగ; **వినిపించిరందు** - వినిపించిరి = చెప్పిరి; అందున్ = వాటిలో; **సవిస్తరంబుగాఁదెలియంబలుకని** - సవిస్తరంబుగా = విశదముగా; తెలియన్ = తెలియునట్లు; పలుకని = చెప్పని; **మద్రరాజకన్యకా** - మద్రరాజకన్యక = లక్షణ యొక్క {మద్రరాజకన్యక - మద్రదేశపు రాకుమారి, లక్షణ}; **వృత్తాంతంబా** - వృత్తాంతంబు = వర్తమానము; ఆ = ఆ; మానిని = యువతి; **పాంచాలికింజెప్పిన** - పాంచాలి = ద్రౌపది; కిన్ = కి; చెప్పిన = తెలిపినట్టి; **విధంబు** - విధంబున్ = విధమును; **వినుమని** - వినుము = వినుము; అని = అని; శుకుండు = శుకుడు; **పరీక్షిన్నరేంద్రునకిట్లనియె** - పరీక్షిత్ = పరీక్షిత్తు; నరేంద్రున్ = మహారాజున; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1083-సీ.| **పాంచాలితో** - పాంచాలి = ద్రౌపది; తోన్ = తోటి; మద్రపతిసుత = లక్షణ {మద్రపతిసుత - మద్రదేశ రాజు యొక్క పుత్రిక, లక్షణ}; **యిట్లను** - ఇట్లు = ఈ విధముగ; అను = చెప్పెను; **సంగీతవిద్యా** - సంగీత = సంగీత; విద్యా = విద్యయందు; విశారదుండు = మిక్కిలినేర్పరుడు; **నారదుచేతి** - నారదు = నారదునియొక్క; చేతి = చేతిలోని; **వీణాస్వనకలితమైనట్టి** - వీణ = మహతి అను వీణ {మహతి - నారదుని వీణ}; ఆస్వన = ధ్వనితో; కలితము = కూడిన; ఐనట్టి = అయిన; గోవింద = కృష్ణుని; **కథామృతంబుదవిలి** - కథా = కథ అనెడి; అమృతంబున్ = అమృతమునందు; తవిలి = ఆపేక్షకలామెను ఐ; **యేఁగ్రోలి** - ఏన్ = నేను; క్రోలి = ఆస్వాదించి; **చిత్తముదన్మయత్వంబునొంది** - చిత్తమున్ = మనస్సునందు; తన్మయత్వంబు = తన్మయత్వము; ఒంది = పొంది; **మోదించుచునుండునంత** - మోదించుచున్ = సంతోషించుచు; ఉండున్ = ఉన్నట్టి; అంతన్ = సమయమునందు; **దుహితృవత్సలుఁడు** - దుహితృ = కూతురి ఎడల; వత్సలుండు = వాత్సల్యము కలవాడు; **మద్గురుఁడుదానది** - మత్ = నా యొక్క; గురుడు = తండ్రి; తాన్ = అతను; అది = ఆ విషయము; విని = విని; **సదుపాయమొక్కటి** - సత్ = మంచి; ఉపాయము = ఉపాయము; ఒక్కటి = ఒకదానిని; **మదిఁదలంచి** - మదిన్ = మనసునందు; తలంచి = ఆలోచించి.

10.2-1083.1-తే.| **చదలనెబ్బంగినైనగోచరముగాక** - చదలన్ = ఆకాశమునందు; ఏ = ఎలాంటి; భంగిన్ = విధముగానైనను; అగోచరము = కనబడనిది; కాకన్ = అగునట్లు; వారి = నీటి; **మధ్యములోనభివ్యాప్తిదోఁచు** - మధ్యము = నడుమ; లోన్ = అందు; అభివ్యాప్తిన్ = ప్రతిఫలించుటచేత; తోచు = కనబడెడి; **మత్స్యయంత్రంబు** - మత్స్యయంత్రంబున్ =

మత్స్యయంత్రమును; కల్పించి = ఏర్పరచి; **మనుజులెంత** - మనుజులు = మానవులు; ఎంత = ఎంతగొప్ప; **వారికైననుదివ్వమోవంగరాని** - వారి = వారల; కిన్ = కి; ఐననున్ = అయినప్పటికి; తివ్వన్ = ఇవతలికిలాగుటకు; మోవంగన్ = యత్నించుటకు; రాని = శక్యముకాని.

10.2-1084-తే.| **ధనువుఁబవిచండ** - ధనువున్ = విల్లును; పవి = వజ్రాయుధమువలె; చండ = తీక్షణమైన; **నిష్ఠురాస్త్రంబునచట** - నిష్ఠుర = క్రూరమైన; అస్త్రంబున్ = బాణమును; అచటన్ = అక్కడ; **సంచితంబైన** - సంచితంబు = కూడినవి; ఐన = అయిన; **గంధపుష్పాక్షతలనుబూజగావించి** - గంధ = గంధము; పుష్ప = పూలు; అక్షతలును = అక్షింతలుతో; పూజ = పూజించుట; కావించి = చేయించి; **యునిచి** - ఉనిచి = ఉంచి; **యే** - ఏ = ఏ; **పురుషుఁడేనినిద్ధ** - పురుషుడేని = మానవుడుఅయినను; ఇద్ధ = ప్రసిద్ధమైన; **బలమునఁనీ** - బలమునన్ = బలముచేత; ఈ = ఈ; **చాపమెక్కువెట్టి** - చాపము = వింటిని; ఎక్కుపెట్టి = నారిసెక్కించి.

10.2-1085-క.| ఈ = ఈ; **సాయకంబు** - సాయకంబున్ = బాణమును; **నారింబోసి** - నారిన్ = అల్లెతాటిని; పోసి = సంధించి; వెసన్ = వడితో; మత్స్యయంత్రమున్ = మత్స్యయంత్రముతో; **ధరఁగూలన్** - ధరన్ = నేలమీద; కూలన్ = కూలిపోయినట్లు; **వేసిన** - వేసినన్ = కొట్టినట్లి; **శౌర్యధురీణుఁడు** - శౌర్య = శూరత్వపు; ధురీణుడు = వహించినవాడు; నా = నా; **సుత** - సుతన్ = కుమార్తెను; **వరియించునని** - వరియించును = పెండ్లాడును; అని = అని; జనంబులు = ప్రజలందరు; **వినఁగన్** - వినగన్ = వినునట్లుగా.

10.2-1086-క.| **చాటించిననవ్వార్తకుఁబాటించిన** - చాటించిననన్ = చాటింపు వేయించగా; ఆ = ఆ; వార్త = వృత్తాంతమున; కున్ = కు; పాటించిన = కలిగినట్టి; **సంభ్రమముల** - సంభ్రమములన్ = త్వరత్వముకలవారై; బాణాసన = విండ్ల యొక్క; మౌర్వీ = నారి; టంకార = టం అను శబ్దముల; **మహారవ** - మహా = గట్టి; రవ = ధ్వని; **పాటితశాత్రవులు** - పాటిత = చీల్చబడిన; శాత్రవులు = శత్రులుకలవారు; **బాహుబలసంపన్నుల్** - బాహుబల = భుజబలముచేత; సంపన్నుల్ = మిక్కుటముగా కలవారు.

10.2-1087-క.| **సుందరతనులుదదుత్సవ** - సుందర = అందమైన; తనులున్ = దేహములు కలవారు; తత్ = ఆ; ఉత్సవ = వేడుకను; **సందర్శనకుతుకులమిత** - సందర్శన = చూచుటయందలి; కుతుకులు = కుతూహలముకలవారు; అమిత = మిక్కలి; సైన్యులు = సేనలుకలవారు; **భూభృన్నందనులేతెంచిరి** - భూభృన్నందనులు = రాకుమారులు; ఏతెంచిరి = వచ్చిరి; **జననందితయశులగుచు** - జన = జనులచేత; నందిత = కొనియాడబడిన; యశులు = కీర్తిగలవారు; అగుచున్ = ఔతు; **మద్రనగరంబునకున్** - మద్రనగరంబున్ = మద్రపట్టణము; కున్ = కు.

10.2-1088-క.| చనుదెంచిన = వచ్చిన; **వారికి** - వారి = వారల; కిన్ = కి; **మజ్జనకుఁడు** - మత్ = నా యొక్క; జనకుడు = తండ్రి; **వివిధార్చనములు** - వివధ = నానావిధమైన; అర్చనములు = పూజనములు; **సమ్మతిఁగావించిననా** - సమ్మతిన్ =

ఇష్టముగా; కావించినన్ = చేయగా; ఆ = ఆ; **బాహుబలాఢ్యులు** - బాహుబలా = భుజబలముచేత; ఆఢ్యులు = కలవారు; **ధనువుజేరంగనరిగి** - ధనువున్ = వింటిని; చేరంగన్ = దగ్గరకు; అరిగి = వెళ్ళి; **ధైర్యస్ఫూర్తిన్** - ధైర్య = ధైర్యము యొక్క; స్ఫూర్తిన్ = ప్రకాశముతో.

10.2-1089-వ.| ఇట్లు = ఈ విధముగ; డగ్గఱి = దగ్గరకుచేరి; **యద్ధనువుంగనుంగొని** - ఆ = ఆ; ధనువున్ = విల్లును; కనుంగొని = చూసి.

10.2-1090-ఉ.| కొందఱు = కొంతమంది; పూనలేక = ప్రయత్నించలేక; **చనఁగొందఱు** - చనన్ = వెళ్ళిపోగా; కొందఱున్ = కొంతమంది; పూని = ప్రయత్నించినను; **కదల్పలేకపోఁగొందఱొకింత** - కదల్పలేక = కదలింపలేక (విల్లును); పోన్ = వెళ్ళిపోగా; కొందఱు = కొంతమంది; ఒకింత = కొద్దిపాటి; **యెత్తనొక** - ఎత్తన్ = ఎత్తగలుగగా; ఒక = మరి; కొందఱు = కొంతమంది; **మోపిడలేకదక్కఁగాఁగొందఱొకింత** - మోపు = వింటినారిని; ఇడలేక = ఎక్కుపెట్టలేక; తక్కగాన్ = తప్పుకొనగా; కొందఱున్ = కొంతమంది; ఒకింత = కొంచము; **యెక్కిడుచుఁగోరి** - ఎక్కిడుచున్ = ఎక్కించగలిగి; కోరి = ఆపేక్షించినను; **నృపాలకులిట్లు** - నృపాలకులు = రాజులు; ఇట్లు = ఈ విధముగ; **సిగ్గునుంజెంది** - సిగ్గునున్ = సిగ్గు; చెంది = పడి; తలంగిపోవుచును = తొలగిపోతూ; **సీ** - ఛీ = ఛీ; **యిటకేఁగుట** - ఇట = ఇక్కడ; కున్ = కు; ఏగుట = వెళ్ళుట; నీతి = క్రమము; **తప్పనన్** - తప్పు = తప్పుట; అనన్ = అనగా.

10.2-1091-వ.| **అట్టియెడ** - అట్టి = అటువంటి; ఎడన్ = సమయమునందు.

10.2-1092-క.| **భీముఁడు** - భీముడున్ = భూముడు; **రాధేయుఁడు** - రాధేయుడున్ = కర్ణుడు {రాధేయుడు - రాదపుత్రుడు, కర్ణుడు}; **నుద్దామగతిన్నెక్కుద్రోచి** - ఉద్దామ = అడ్డులేని; గతిన్ = రీతితో; ఎక్కుద్రోచి = ఎక్కుపెట్టి; **తగనమ్మీనంబేమఱకదిరుగుచుంటయుఁదామేమియునెఱుఁగలేక** - తగన్ = తగినట్లు; ఆ = ఆ; మీనంబున్ = చేప; ఏమఱక = ఎడతెగక; తిరుగుటయన్ = తిరుగుచుండుట; తామున్ = వారు; ఏమియున్ = ఏమాత్రము; ఎఱుగలేక = భేదించుటతెలియలేక; **తలఁగిన** - తలగినన్ = తొలగిపోగా; పిదపన్ = పిమ్మట.

10.2-1093-క.| **అమరేంద్రతనయుఁడమ్మత్స్యమునేయనుపాయమెఱిఁగి** - అమరేంద్రతనయుడు = అర్జునుడు {అమరేంద్రతనయుడు - ఇంద్రుని పుత్రుడు, అర్జునుడు}; ఆ = ఆ యొక్క; మత్స్యయంత్రమున్ = మత్స్యయంత్రమును; ఏయు = కొట్టు; ఉపాయము = కిటుకు; ఎఱిగి = తెలిసి; **తగనేసియు** - తగన్ = చక్కగా; ఏసియున్ = బాణమువేసినను; **మీనముద్రుంపలేక** - మీనమున్ = చేపను; త్రుంపలేక = తెగవేయలేక; **సిగ్గున** - సిగ్గునన్ = సిగ్గుతో; **విముఖుండై** - విముఖుండు = వెనుదిరిగినవాడు; ఐ = అయ్యి; **చనియెనంత** - చనియెన్ = వెళ్ళిపోయెను; అంతన్ = అంతట; **వికలుండగుచున్** - వికలుండు = మనసువికలమైనవాడు; అగుచున్ = ఔతు.

10.2-1094-వ.| ఇట్లు = ఈ విధముగ; సకల = ఎల్ల; **రాజకుమారులుందమతము** - రాజకుమారులున్ = రాకుమారులు; తమతము = వారివారి; ప్రయత్నంబులు = ప్రయత్నాలు; **విఫలంబులైన** - విఫలంబులు = వ్యర్థములు; ఐనన్ = కాగా; **ముఖారవిందంబులు** - ముఖ = మోములు అను ; అరవిందంబులు = పద్మములు; ముకుళించి = ముడుచుకొని; **దైన్యంబున** - దైన్యంబునన్ = దీనత్వముతో; **విన్ననై** - విన్నను = చిన్నబోయినవారు; ఐ = అయ్యి; చూచుచున్న = చూస్తున్న; **యెడ** - ఎడన్ = సమయమునందు.

10.2-1095-చ.| **సరసిజపత్రలోచనుఁడు** - సరసిజపత్త్రోచనుడు = కృష్ణుడు {సరసిజపత్త్రోచనుడు - తామర రేకుల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; **చాపము** - చాపమున్ = ధనుస్సును; సజ్యము = నారికట్టబడినదిగా; **సేసి** - చేసి = చేసి; **యుల్లసచ్ఛరమరిఁబోసి** - ఉల్లసత్ = ప్రకాశించుచున్న; శరమున్ = బాణమును; అరిబోసి = సంధించి; **కార్ముకవిశారదుఁడై** - కార్ముక = ధనుర్విద్యయందు; విశారదుడు = మిక్కలినేర్పుకలవాడు; ఐ = అయ్యి; **యలవోక** - అలవోకన్ = లీల; **వోలె** - వోలెన్ = వలె; **ఖేచరమగు** - ఖేచరము = ఆకాశమున తిరుగునది; అగు = ఐన; **మీనముందునిమె** - మీనమున్ = చేపను; తునిమి = తెంచి; **సత్వరతన్** - సత్ = మిక్కలి; త్వరతన్ = వేగముతో; సుర = దేవతలు; సిద్ధ = సిద్ధులు; సాధ్య = సాధ్యులు; ఖేచర = ఆకాశగమనులు; **జయశబ్దమొప్పఁబెలుచంగురిసెం** - జయ = జమముజయము అను ; శబ్దము = శబ్దములు; ఒప్పన్ = కలుగగా; పెలుచన్ = విశేషముగా; కురిసెన్ = కురిపించిరి; **దివిఁబుష్పవర్షముల్** - దివిన్ = ఆకాశమునుండి; పుష్ప = పూల; వర్షముల్ = వానలను.

10.2-1096-వ.| **అయ్యవసరంబున** - ఆ = ఆ; అవసరంబునన్ = సమయమునందు; **నేనుంబరితుష్టాంతరంగనై** - నేనున్ = నేనుకూడ; పరితుష్ట = తృప్తిచెందిన; అంతరంగను = మనసుకలామెను; **పరమానందవికచ** - పరమ = మిక్కలి; ఆనంద = ఆనందముతో; వికచ = వికసించిన; **వదనారవిందనగుచునిందిందిర** - వదన = ముఖము అను ; అరవిందన్ = పద్మముకలామెను; ఇందిందిర = తుమ్మెదలను; **సన్నిభంబులగు** - సన్నిభంబులు = పోలునవి; అగు = ఐన; **చికురబృందంబులు** - చికుర = ముంగురుల; బృందంబులున్ = సమూహములు; **విలసదలికఫలకంబునందళుకులొలుకు** - విలసత్ = ప్రకాశించుచున్న; అలికఫలకంబునన్ = నొసటిపట్టె యందు; తళుకులు = మెరుపులు; ఒలుకు = వ్యాపించెడి; **ఘర్మజల** - ఘర్మ = చెమట; జల = నీటి; **కణంబులంగరంగు** - కణంబులన్ = బిందువులను; కరంగు = కరగిపోవుచున్న; **మృగమదతిలకంపు** - మృగమద = కస్తూరి; తిలకంపు = తిలకపు; **టసలున** - టసలునన్ = ముద్దకు; **మసలుకొనినంగర** - మసలుకొనినన్ = అంటుకొనగా; కర = చేయి అను; **కిసలయంబుననోసరించుచు** - కిసలయంబునన్ = చిగురులతో; ఒసరించుచున్ = తొలగించుచు; **మిసమిసమను** - మిసమిస = మిసమిస; అను = అనెడి; **మెఱుంగుగములు** - మెఱుంగు = మెరుపుల; గములు = సమూహములు; **గిఱికొన** - గిఱికొనన్ = ఆవరింపగా; **నెఱిగౌను** - నెఱి = నిండైన; కౌను = నడుము; వడవడ = వడవడ అని; **వడంకనప్పుడు** - వడకన్ = వణుకుతుండగా; అప్పుడు = అప్పుడు; **మందగమనంబున** - మంద = మెల్లని; గమనంబునన్ = నడకతో.

10.2-1097-చ.| **లలితపదాబ్జ** - లలిత = మనోజ్ఞమైన; పద = పాదములు అను; అబ్జ = పద్మములందలి; **నూపురకలధ్వనితో** - నూపుర = అందెలయొక్క; కలధ్వని = మధురధ్వని; తోన్ = తో; **దరహాసచంద్రికా** - దరహాస = చిరునవ్వులను; చంద్రికా = వెన్నెలలతో; కలిత = కూడుకొన్న; **కపోలపాలికలఁగప్పు** - కపోల = చెక్కిళ్ళ; పాలికలన్ = ప్రదేశములందు; కప్పు = కమ్ముకొంటున్న; **సువర్ణవినూత్న** - సువర్ణ = బంగారు; వినూత్న = సరికొత్త; **రత్నకుండల** - రత్న = రత్నాల; కుండల = చెవిలోలకుల; **రుచులొప్పఁగంకణఝుణంకృతులింపెసలార** - రుచులు = కాంతులు; ఒప్పన్ = ఉండగా; కంకణ = చేతిగాడుల; ఝుణంకృతులు = ఝుణ అనుధ్వనులు; ఇంపు = మనోహరముల్లై; ఎసలార = అతిశయించగా; **రంగభూతలమునకేగుదెంచి** - రంగభూతలమున్ = రంగస్థలమున; కున్ = కు; ఏగుదెంచి = వచ్చి; **ముఖతామరసంబపుడెత్తి** - ముఖ = మోము అను ; తామరన్ = పద్మమును; అపుడు = అప్పుడు; ఎత్తి = ఎత్తి; చూచుచున్ = చూస్తూ.

10.2-1098-చ.| **నరపతులంగనుంగొని** - నరపతులన్ = రాజులందరిని; కనుంగొని = చూసి; **మనంబున** - మనంబునన్ = మనస్సునందు; **వారిఁదృణీకరించి** - వారిన్ = వారిని; తృణీకరించి = తిరస్కరించి; **మత్కరజలజాతదివ్యమణి** - మత్ = నా యొక్క ; కర = చేతులు అను; జలజాత = పద్మాలలోని; దివ్య = గొప్ప; మణి = రత్నాలు కల; **కాంచనమాలికనమ్మురారి** - కాంచన = బంగారు; మాలికన్ = దండను; ఆ = ఆ; మురారి = కృష్ణుని; **కంధరమున** - కంధరమునన్ = మెడలో; **లీలమైనిడి** - లీలమై = విలాసముతో; ఇడి = వేసి; పదంపడి = పిమ్మట; నవ్య = కొత్త; **మధూకదామమా** - మధూక = ఇప్పపూల; దామము = దండను {దండ దామము - దారమునందు గుచ్చి రెండు పక్కల కలపకుండా ఉండునది దామము, రెండు పక్కల కలిపేసినది దండ}; ఆ = ఆ; **హరికబరిందగిల్చితి** - హరి = కృష్ణుని; కబరిన్ = కొప్పునందు; తగిలిచితిన్ = తురిమితిని; **నయంబునఁగన్నుల** - నయంబునన్ = చక్కగా; కన్నులన్ = కన్నులలో; **లజ్జదేఱఁగన్** - లజ్జ = సిగ్గులు; తేఱగన్ = కనబడుచుండగా.

10.2-1099-వ.| అప్పుడు = ఆ సమయమునందు.

10.2-1100-చ.| **కొలఁదికిమీఱఁగా** - కొలదికిమీఱగా = మితిమీరిన; డమరు = డమరుకము; గోముఖ = రూపచర్మవాద్యవిశేషము; డిండిమ = రాయిడిగిగిళ్ళు; మడ్డు = చర్మవాద్యవిశేషము; శంఖ = శంఖము; కాహళ = బాకా; మురళీ = పిల్లనగ్రోవి; మృదంగ = మద్దెలవిశేషము; **పణవానక** - పణవ = ఉడుక; ఆనక = నిస్సాణము; దుందుభి = భేరీ; ఢక్క = ఢక్క; కాంస్య = తాళములు; మర్దళ = మద్దెలవిశేషము; **మురజారజాది** - మురజ = మద్దెలవిశేషము; అరజ = మద్దెలవిశేషము; ఆది = మున్నగు; **వివిధధ్వనులేపున** - వివిధ = నానావిధముల్లైనవాని; ధ్వనులు = శబ్దములు; ఏపునన్ = విజృంభణలతో; **భూనభోంతరంబులఁజెలఁగెన్** - భూ = భూమి; నభః = ఆకాశముల; అంతరంబులన్ = మధ్యప్రదేశములంతా; చెలగెన్ = మోగినవి; **నటీనటనముల్దనరారె** - నటీ = నాట్యకత్తెల; నటనముల్ = నాట్యములు; తనరారెన్ = అతిశయించినవి; **మనోహరాకృతిన్** - మనోహర = మనోజ్ఞమైన; ఆకృతిన్ = రీతిగా.

10.2-1101-వ.। **అంత** - అంతన్ = పిమ్మట.

10.2-1102-చ.। **అమరగణంబుఁదోలి** - అమర = దేవతల; గణంబున్ = సమూహమును; తోలి = తఱిమి; **యురగారి** - ఉరగారి = గరుత్మంతుడు; **సుధాకలశంబుఁగొన్న** - సుధా = అమృతపు; కలశంబున్ = కలశమును; కొన్న = తీసుకొన్న; **చందమున** - చందమునన్ = రీతిని; **సమస్తశత్రువసుధావర** - సమస్త = ఎల్ల; శత్రు = వైరి; వసుధావర = రాజుల; **కోటిఁదృణీకరించి** - కోటిన్ = సమూహమును; తృణీకరించి = లెక్కచేయకుండ {తృణీకరించు - తృణముగానెంచు, లెక్కచేయకుండు}; **యక్కమలవిలోచనుండు** - ఆ = ఆ; కమలవిలోచనుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; **ననుఁగౌఁగిటనొప్పుఁగఁజేర్చి** - ననున్ = నన్ను; కౌగిటన్ = రెండుచేతులనడుమ; ఒప్పుగన్ = చక్కగా; చేర్చి = పట్టుకొని; **సింహచంక్రమణమెలర్పఁగొంచుఁజనెఁగాంచన** - సింహచంక్రమణము = సింహపుగెంతు; ఎలర్పన్ = ఒప్పునట్లుగా; కొంచున్ = తీసుకెళ్తూ; చనెన్ = వెళ్ళెను; కాంచన = బంగారు; **చారురథంబుమీఁదికిన్** - చారు = అందమైన; రథంబు = తేరు; మీది = పై; కిన్ = కి.

10.2-1103-వ.। అట్లు = అలా; **రథారోహణంబు** - రథా = రథమును; ఆరోహణంబు = ఎక్కుట; **సేసిన** - చేసినన్ = చేయగా.

10.2-1104-చ.। **తురగచతుష్కమున్** - తురగ = గుర్రములను; చతుష్కమున్ = నాలుగింటిని; **విమతదుర్దమశూరతఁబూన్చి** - విమత = వైరుల; దుర్దమ = మట్టుపెట్టు; శూరతన్ = వీరత్వముతో; పూన్చి = కట్టి; **దారుకుండరదము** - దారుకుండు = దారుకుడు అను సారథి; అరదమున్ = రథమును; **రొప్ప** - రొప్పన్ = తోలగా; **శత్రునికరాంధతమఃపటల** - శత్రు = శత్రువుల; నికర = సమూహము అను; అంధ = గుడ్డి; తమః = చీకట్ల; పటల = తెరలను; **ప్రచండభాస్కర** - ప్రచండ = మిక్కలి తీక్షణమైన; భాస్కర = సూర్యుని; **రుచినొప్పునట్టి** - రుచిన్ = రీతిని; ఒప్పునట్టి = ఉన్నట్టి; **నిజకార్ముకయుక్తగుణ** - నిజ = తన; కార్ముక = ధనుస్సున; యుక్త = కూడినట్టి; గుణ = తాడు యొక్క; **ప్రఘోషసంభరిత** - ప్రఘోష = మోతతో; సంభరిత = మిక్కిలి నిండిపోయిన; **దిగంతరుండగుచుఁబద్మదళాక్షుడు** - దిక్ = దిక్కుల; అంతరుండు = నడుమలు కలవాడు; అగుచున్ = ఔతు; పద్మదళాక్షుడు = కృష్ణుడు; **పోవుచుండఁగన్** - పోవుచుండగన్ = వెళ్ళిపోతుండగా.

10.2-1105-వ.। **అట్టియెడ** - అట్టి = అటువంటి; ఎడన్ = సమయమునందు; **సకలరాజ** - సకల = ఎల్ల; రాజ = రాజుల; **లోకంబునుగృష్ణుని** - లోకంబునున్ = అందరు; కృష్ణుని = కృష్ణుని; **విభవంబునకుంజూపోపక** - విభవంబున్ = వైభవమున; కున్ = కు; చూపోపక = చూడలేక; **యసంఖ్యంబులగు** - అసంఖ్యంబులు = లెక్కపెట్టలేనంతవి; అగు = ఐన; **మూఁకలుగట్టి** - మూకలు = సేనలను; కట్టి = జతకూర్చుకొని; **యమ్మహాత్ముని** - ఆ = ఆ; మహాత్ముని = గొప్పవాని యొక్క; **మాహాత్మ్యంబుదెలియక** - మహాత్మ్యంబున్ = గొప్పదనము; తెలియక = తెలిసికొనలేక; **దర్పాంధులై** - దర్ప = గర్వముచేత; అందులు = కళ్ళుకనిపించనివారు; ఐ = అయ్యి; కడంగి = పూని.

10.2-1106-ఉ.| **భావభవప్రసూనశరబాధిత** - భావభవ = మన్మథుని; ప్రసూన = పూల; శర = బాణములచే; బాధిత = బాధింపబడిన; **మానసులై** - మానసులు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; సమస్త = ఎల్ల; ధాత్రీవరనందనుల్ = రాకుమారులు; **బలుపుఁదెంపునుబెంపును** - బలుపు = బలములు; తెంపు = పరాక్రమములు; పెంపును = గౌరవమును; **సొంపునేర్పడన్** - సొంపున్ = ఉత్సాహమును; ఏర్పడన్ = తెలియబడునట్లుగ; **దేవకిరీటరత్న** - దేవ = దేవతల; కిరీట = కిరీటముల; రత్న = మణుల; **రుచిదీపిత** - రుచిన్ = ప్రకాశముతో; దీపిత = ప్రకాశించునట్టి; **పాదసరోజుఁడైన** - పాద = పాదములు అను; సరోజుడు = పద్మములు కలవాడు; ఐన =; **రాజీవదళాక్షుఁదాఁకిరి** - రాజీవదళాక్షుడు = కృష్ణుని; తాకిరి = ఎదిరించిరి; **విశృంఖలవృత్తినతిప్రయత్నులై** - విశృంఖల = అడ్డులేని; వృత్తిని = విధముగ; అతి = మిక్కలి; ప్రయత్నులు = పూనిక కలవారు; ఐ = అయ్యి.

10.2-1107-వ.| **అంత** - అంతన్ = అంతట.

10.2-1108-చ.| సరసిజలోచనుండు = కృష్ణుడు; **నిజశార్ఙ్గశరాసనముక్త** - నిజ = తన; శార్ఙ్గ = శార్ఙ్గము అను; శరాసన = ధనుస్సునుండి; ముక్త = వేయబడిన; **హేమపుంఖ** - హేమ = బంగారు; పుంఖ = పింజలుగల; రుచిర = కాంతివంతమైన; **శాతసాయక** - శాత = వాడియైన; సాయక = బాణముల; నికాయములన్ = సమూహములను; **రిపుకోటినేసి** - రిపు = శత్రువుల; కోటిన్ = సమూహములను; ఏసి = వేసి; **సింధురరిపువిక్రమప్రకట** - సింధురరిపు = సింహమువంటి; విక్రమ = పరాక్రమము; ప్రకట = కనబరచెడి; **దోర్బలుఁడై** - దోర్బలుడు = భుజబలముకలవాడు; ఐ = అయ్యి; విలసిల్లి = ప్రకాశించి; **యొత్తె** - ఒత్తెన్ = ఊదెను; దుస్తర = దాటరాని; **చలితాన్యసైన్యమును** - చలిత = చలించిన, బెదరిపోయిన; అన్య = శత్రు; సైన్యమున్ = సైన్యములు కలదానిని; **సజ్జనమాన్యముఁబాంచజన్యమున్** - సజ్జన = సత్పురుషులచేత; మాన్యమున్ = మన్నింపబడుదానిని; పాంచజన్యమున్ = పాంచజన్యమును {పాంచజన్యము - విష్ణుని శంఖము}.

10.2-1109-ఉ.| ఆ = ఆ; **తఱి** - తఱిన్ = సమయమునందు; **భూరిబాహుబలులైన** - భూరి = మిక్కుటమైన; బాహుబల = భుజబలము కలవారు; ఐన = అయిన; విరోధి = శత్రు; నరేశ్వరుల్ = రాజులు; **మృగవ్రాతములొక్కపెట్ట** - మృగ = జంతు; వ్రాతములు = జాలములు; ఒక్క = ఒక్క; పెట్టన్ = సారిగా; **మృగరాజకిశోరముపైనెదిర్చినట్లాతురులై** - మృగరాజ = సింహపు {మృగరాజు - మృగములలో మిక్కలి పరాక్రమము కలది, సింహము}; కిశోరము = పిల్ల; పైన్ = మీదకి; ఎదిర్చిన = దాడిచేసిన; అట్ల = విధముగా; ఆతురులు = ఆతృతకలవారు; ఐ = అయ్యి; చతుర్విధ = చతురంగములతో; సమగ్ర = సంపూర్ణమైన; **బలంబులతోడఁగూడి** - బలంబుల్ = సైన్యములతో; తోడన్ = తోటి; కూడి = కలిసి; **నిర్ఘాతకళంకుఁడైన** - నిర్ఘాత = పూర్తిగాతొలగిన; కళంకుడు = దోషములు కలవాడు; ఐన = అయిన; **నవతోయజనేత్రునిఁజుట్టుముట్టినన్** - నవతోయజనేత్రునిఁ = కృష్ణుని {నవతోయజనేత్రునడు - నవ (అప్పుడే పూసిన) తోయజ (పద్మములవంటి) నేత్రుడు (కన్నులు కలవాడు), కృష్ణుడు}; చుట్టుముట్టినన్ = తాకి కమ్ముకోగా.

10.2-1110-చ.| అలిగి = కోపగించి; మురాంతకుండు = కృష్ణుడు; **కులిశాభశరంబుల** - కులిశ = వజ్రాయుధము; ఆభ = పోలు; శరంబులన్ = బాణములతో; **నూత్నరత్నకుండలములతో** - నూత్న = సరికొత్త; రత్న = రత్నాల; కుండలముల = చెవికుండలముల; తోన్ = తోటి; **శిరంబులు** - శిరంబులున్ = తలలు; **రణన్మణినూపుర** - రణత్ = మోగుచున్న; మణి = రత్నాల; నూపుర = కాలి అందెలతో; **రాజితోఁబదంబులుఁగటకాంగుళీయక** - రాజి = సమూహము; తోన్ = తోటి; పదంబులున్ = కాళ్ళు; కటక = చేతి కడియాలు; అంగుళీయక = వేళ్ళ ఉంగరాలు; **విభూషణచాప** - విభూషణ = ఆలంకారములు; చాప = ధనుస్సు; **శరాలితోడఁజేతులునిలఁగూలఁగా** - శర = బాణములు; ఆలి = సమూహము; తోడన్ = తోటి; చేతులున్ = చేతులు; ఇలన్ = నేలపై; కూలగా = పడిపోగా; **విజయదోహలియై** - విజయ = గెలుపుకైన; దోహలి = సమర్థతకలవాడు; ఐ = అయ్యి; **తునుమాడె** - తునుమాడెన్ = సంహరించెను; **వెండియున్** - వెండియుని = పిమ్మట.

10.2-1111-క.| **హతశేషులు** - హత = చావగా; శేషులు = మిగిలినవారు; **సౌక్కాకుల** - చొక్కాకుల = రాలుటాకుల; **గతిఁదూల** - గతిన్ = వలె; తూలన్ = పడిపోగా; **నిశాతపవనకాండముల** - నిశాత = వాడియైన; పవనకాండములన్ = వాయవ్యాస్త్రములతో; **సముద్ధతినేసి** - సమ = మిక్కలి; ఉద్ధతిన్ = దూకుడుతో; తోలి = తఱిమి; **విజయోన్నతుఁడై** - విజయ = గెలుపువలని; ఉన్నతుడు = గొప్పవాడు; ఐ = అయ్యి; **నిజనగరికేగె** - నిజ = తన; నగరి = పట్టణమున; కిన్ = కి; ఏగెన్ = వెళ్ళెను; **నగధరుఁడంతన్** - నగధరుడు = కృష్ణుడు; అంతన్ = అంతట.

10.2-1112-వ.| అట్లు = ఆ విధముగా ; మహిత = గొప్ప; **మంగళాలంకృతంబుననతిమనోహర** - మంగళ = శుభకరముగా; అలంకృతంబును = అలంకరింపబడినది; అతి = మిక్కలి; మనోహర = మనోజ్ఞమైన; **విభవాభిరామంబునగు** - విభవ = వైభవములతో; అభిరామంబున్ = చక్కనైనది; అగు = ఐన; **ద్వారకానగరంబునకరుగుదెంచిన** - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమున; కున్ = కు; అరుగుదెంచినన్ = వచ్చిన; **మజ్జనకుండునుబ్రియంబునఁదోడన** - మత్ = నా యొక్క; జనకుండును = తండ్రి; ప్రియంబునన్ = ఇష్టము; తోడనన్ = తోటి; చనుదెంచి = వచ్చి.

10.2-1113-చ.| రణిత = మోగుచున్న; వినూత్న = సరికొత్త; రత్న = మణుల; **రుచిరస్ఫుట** - రుచిర = కాంతులు; స్ఫుట = బాగాకనబడుతున్న; నూపుర = కాలి అందెలు; హార = ముత్యాలపేరులు; కర్ణభూషణ = చెవిఆభరణములు; **కటకాంగుళీయక** - కటక = చేతి కడియాలు; అంగుళీయక = వేళ్ళ ఉంగరాలు; **లసత్పరిధాన** - లసత్ = చక్కటి; పరిధాన = కట్టుబట్టలు; కిరీట = కిరీటములు; తల్ప = పాన్పులు; వారణ = ఏనుగులు; రథ = రథములు; వాజి = గుర్రములు; హేతి = ఆయుధములు; **నికరంబులనుంబరిచారికాతతింబ్రణుతగుణోత్తరుండయిన** - నికరంబులనున్ = సమూహములను; పరిచారికా = సేవకురాండ్ర; తతిన్ = సమూహమును; ప్రణుత = కొనియాడబడిన; గుణ = సుగుణములచేత; ఉత్తరుండు = శ్రేష్ఠుడు; అయిన = ఐనట్టి; **పద్మదళాక్షునకిచ్చె** - పద్మదళాక్షున్ = కృష్ణుని; కిన్ = కి; ఇచ్చెన్ = ఇచ్చెను; **నెమ్మితోన్** - నెమ్మి = ప్రీతి; తోన్ = తోటి.

10.2-1114-వ.| ఇట్లు = ఈ విధముగ; **మహనీయతేజోనిధియైన** - మహనీయ = గొప్ప; తేజస్ = తేజస్సునకు; నిధి = ఉనికిపట్టు; ఐన = అయిన; **మాధవు** - మాధవున్ = కృష్ణుని; **దయాపరిలబ్ధనిఖిల** - దయా = కృపచేత; పరిలబ్ధ = చక్కగాలభించిన; నిఖిల = సర్వ; **వస్తువిస్తారుండయ్యును** - వస్తు = పదార్థముల; విస్తారుండు = సమృద్ధికలవాడు; అయ్యును = అయినప్పటికి; **నిజాధికార** - నిజ = తన; అధికార = యోగ్యభాద్యత; **శుద్ధికొఱకు** - శుద్ధి = పవిత్రముగాచేయుట; కొఱకు = కోసము; **మరలఁగన్యారత్నంబును** - మరలన్ = తిరిగి; కన్యా = యువతులలో; రత్నంబును = ఉత్తమురాలను; వినూత్న = సరికొత్త; **రత్నవ్రాతంబును** - రత్న = మణుల; వ్రాతంబును = సమూహమును; **సమర్పించెనని** - సమర్పించెను = ఇచ్చెను; అని = అని చెప్పి; భూసుర = విప్ర; విసరంబులు = సమూహములు; **వినుతింప** - వినుతింపన్ = స్తుతించగా; మా = మా; **తండ్రియైన** - తండ్రి = నాన్నగారు; ఐన = అయిన; బృహత్సేనుండు = బృహత్సేనుడు; నన్నును = నన్ను; సమస్త = ఎల్ల; **వస్తువులనుగృష్ణునకు** - వస్తువులనున్ = వస్తువులను; కృష్ణున్ = కృష్ణుని; కున్ = కి; సమర్పించి = ఇచ్చి; **క్రమంబున** - క్రమంబునన్ = పద్ధతిప్రకారముగా; సకల = ఎల్ల; **యాదవులనుంబూజించి** - యాదవులన్ = యాదవులను; పూజించి = సన్మానించి; మరలి = వెనుదిరిగి; **నిజపురంబునకుంజనియెనని** - నిజ = తన; పురంబున్ = పట్టణమున; కున్ = కు; చనియెన్ = వెళ్ళిపోయెను; అని = అని; **చెప్పినఁగుంతియు** - చెప్పినన్ = చెప్పగా; కుంతియున్ = కుంతీదేవి; **గాంధారియుఁగృష్ణయునఖిల** - గాంధారియున్ = గాంధారీదేవి; కృష్ణయున్ = ద్రౌపది; అఖిల = ఎల్ల; **నృపాలకాంతాజనంబులును** - నృపాలకాంతా = రాణులు {నృపాలకాంతలు - రాజుల భార్యలు, రాణులు}; జనంబులును = సమూహములు; **గోపికలుందమతమ** - గోపికలున్ = గొల్లస్త్రీలు; తమతమ = వారివారి; **మనంబుల** - మనంబులన్ = మనస్సులలో; **సర్వభూతాంతర్యామియు** - సర్వ = ఎల్ల; భూతా = జీవుల; అంతర్యామి = లోపలవ్యాపించువానిని; **లీలామానుషవిగ్రహుండునునైన** - లీలా = క్రీడార్థము; మానుష = మానవ; విగ్రహుండును = స్వరూపముకలవాడు; ఐన = అయిన; **పుండరీకాక్షచరణారవిందస్మరణానంద** - పుండరీకాక్ష = కృష్ణుని; చరణ = పాదములు అను; అరవింద = పద్మములను; స్మరణ = స్మరించుట యందలి; ఆనంద = ఆనందముతో; **పరవశలై** - పరవశలు = చొక్కినవారు; ఐ = అయ్యి; **కృష్ణుంబ్రశంసించిరంత** - కృష్ణున్ = కృష్ణుని; ప్రశంసించిరి = శ్లాఘించిరి; అంత = అంతట;

10.2-1115-చ.| **బలవదరాతిమర్దనులఁబాండురనీలనిభ** - బలవత్ = బలవంతులైన; అరాతి = శత్రువులను; మర్దనులన్ = శిక్షించువారిని; పాండుర = తెల్లదనము యొక్క; నీల = ఇంద్రనీలము యొక్క; **ప్రభాంగులంగలిత** - ప్రభా = కాంతులు కల; అంగులన్ = దేహులను; కలిత = మనోజ్ఞమైన; **నిజాననాంబుజ** - నిజ = తమ; ఆనన = ముఖములు అను; అంబుజ = పద్మముల; వికాస = వికాసముచేత; **జితాంచిత** - జిత = జయింపబడిన; అంచిత = చక్కటి; **పూర్ణచంద్ర** - పూర్ణ = నిండు; చంద్ర = చంద్ర; **మండలులఁబరేశులన్** - మండలులన్ = మండలనులు కలవారిని; పరేశులన్ = సర్వాతీత ప్రభులును; **నరవిడంబనులంగరుణాపయోధులన్** - నర = మానవువల; విడంబనులన్ = వలెతోచువారిని; **విలసదలంకరిష్ణుల** - విలసత్ = మిక్కలి చక్కగా; అలంకరిష్ణులన్ = అలంకరించుకొనువారిని; **నవీనసహిష్ణుల** - నవీన = గొప్ప; సహిష్ణులన్ = సహనశీలురను; **రామకృష్ణులన్** - రామ = బలరాముడు; కృష్ణులన్ = కృష్ణుడులను.

10.2-1116-వ.| సందర్శించు = చూడవలెనను; తలంపులనందఱుఁదమ - తలంపులన్ = కోరికతో; అందఱున్ = అందరు; తమ = వారి; హృదయారవిందంబులఁబ్రేమంబు - హృదయ = మనస్సులు అను ; అరవిందంబులన్ = పద్మములలో; ప్రేమంబున్ = ప్రీతి; సందడిగొననప్పుడు - సందడిగొననన్ = అత్యతకలుగగా; అప్పుడు = అప్పుడు.

10.2-1117-ఉ.| ధీరమతిన్ = తాలిమిగల; మతిన్ = బుద్ధితో; ద్విత = ద్వితుడు; త్రితక = త్రితకుడు; దేవల = దేవలుడు; సాత్యవతేయ = వ్యాసుడు {సాత్యవతేయుడు - సత్యవతి కొడుకు (పరాశరుని వలన బాల్యమున కలిగినవాడు) , వ్యాసుడు}; కణ్వులున్ = కణ్వుడు లు; నారద = నారదుడు; గౌతమ = గౌతముడు; చ్యవననాకుజ - చ్యవన = చ్యవనుడు; నాకుజ = వాల్మీకి {నాకుజుడు - నాకువు (పుట్టు)లో పుట్టినవాడు, వాల్మీకి}; గార్గ్య = గార్గ్యుడు; వసిష్ఠ = వసిష్ఠుడు; గాలవాంగీరస - గాలవ = గాలవుడు; ఆంగీరస = బృహస్పతి {ఆంగీరసుడు - అంగిరసుని కొడుకు, బృహస్పతి}; కశ్యపాసిత - కశ్యప = కశ్యపుడు; అసిత = అసితుడు; సుకీర్తి = సుకీర్తి; మృకండుజ = మార్కండేయుడు {మృకండుజుడు - మృకండమహర్షి కొడుకు , మార్కండేయుడు}; కుంభసంభవాంగీరులు - కుంభసంభవ = అగస్త్యుడు {కుంభసంభవుడు - కుంభమున పుట్టినవాడు, అగస్త్యుడు}; అంగీరులు = అంగిరుడు; యాజ్ఞవల్క్య - యాజ్ఞవల్క్య = యాజ్ఞవల్క్య; మృగ = మృగుడు; శృంగ = శృంగుడు; ముఖాఖిల - ముఖ = మొదలగు; అఖిల = ఎల్ల; తాపసోత్తముల్ - తాపస = ముని; ఉత్తముల్ = శ్రేష్ఠులు.

10.2-1118-వ.| చనుదెంచినంగృష్ణుండు - చనుదెంచినన్ = రాగా; కృష్ణుండు = కృష్ణుడు; వారలకుఁబ్రత్యుత్థానంబు - వారల = వారి; కున్ = కి; ప్రత్యుత్థానంబు = లేచి ఎదురువెళ్ళుట; సేసి - చేసి = చేసి; వందనంబులాచరించి - వందనంబున్ = నమస్కారములు; ఆచరించి = చేసి; వివిధార్చనలుగావించి - వివిధ = నానావిధములైన; అర్చనలు = పూజలు; కావించి = చేసి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1119-సీ.| సన్మునీశ్వరులార - సత్ = ప్రసిద్ధులైన; ముని = ముని; ఈశ్వరులారా = శ్రేష్ఠులు; జన్మభాక్కులమైన - జన్మభాక్కులము = జన్మలనుపొందువారము; ఐన = అయిన; మాకునిచ్చోట - మా = మా; కున్ = కు; ఇచ్చోట = ఇక్కడ; సమ్మతిని = మంచిబుద్ధితో; దేవనికరదుష్ప్రాపులు - దేవ = దేవతల; నికర = సమూహములకును; దుష్ప్రాపులు = పొందదుష్కరమైనవారు; నిరుపమ = సాటిలేని; యోగీంద్రులైన - యోగి = మును; ఇంద్రులు = శ్రేష్ఠులు; ఐన = అయినట్టి; మీ = మీ యొక్క; దర్శనంబట్బెఁగాదె - దర్శనంబు = దర్శనము; అబ్బెన్ = లభించినది; కాదె = కాదా, అవును; ధృతి - ధృతిన్ = తాలిమితో; మందభాగ్యులింద్రియపరతంత్రులునైన - మందభాగ్యులు = అదృష్టహీనులు; ఇంద్రియ = ఇంద్రియవ్యాపారములలో; పరతంత్రులు = లాలసకలవారు; ఐన = అయిన; మూఢాత్ములకనఘులార - మూఢాత్ముల్ = తెలివిమాలినవారి; కున్ = కు; అనఘులారా = పుణ్యవంతులు; భవదీయ = మీ యొక్క; దర్శన = దర్శించగలుగుట; స్పర్శన = పరిచయము; చింతన = ధ్యానము; పాదార్చనలు - పాదార్చనులు = సేవించుటలు; దుర్లభంబులయ్యు - దుర్లభంబులు = అందుటకష్టసాధ్యములు; అయ్యున్ = అయినప్పటికి.

10.2-1119.1-తే.| **నేఁడు** - నేడు = ఇవాళ; **మాకిట** - మా = మా; కున్ = కు; ఇటన్ = ఇక్కట; **సులభమై** - సులభము = సుళువుగాఅందినవి; ఐ = అయ్యి; **నెగడెఁగాదె** - నెగడెన్ = వెలసెను; కాదె = కదా; **జగతిపైఁదీర్థభూతులు** - జగతి = భూమండలము; పైన్ = మీద; తీర్థభూతులు = పుణ్యతీర్థ స్వరూపులు; సాధుమతులు = సత్వగుణ స్వభావులు; **మిమ్ము** - మిమ్మున్ = మిమ్ములను; **దర్శించుటయు** - దర్శించుటయున్ = దర్శించుటమాత్రమే; **చాలు** - చాలున్ = సరిపోవును; **నెమ్మితోడ** - నెమ్మి = ప్రీతి; తోడన్ = తోటి; వేఱ = ఇతరమైన; **తీర్థంబులవనిపై** - తీర్థంబుల్ = పుణ్యతీర్థములకై; అవని = భూమండలము; పైన్ = మీద; **వెదకనేల** - వెదుకన్ = వెతకబోవుట; ఏల = ఎందులకు.

10.2-1120-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండా; **యుదకమయంబులైన** - ఉదకమయంబులు = నీళ్ళతో నిండినవి; ఐన = అయినట్టి; తీర్థంబులును = పుణ్యక్షేత్రములు; **మృచ్ఛిలామయంబులైన** - మృత్ = మట్టి; శిలా = రాయి; మయంబులు = రూపములు; ఐన = అయినట్టి; **దేవగణంబులునుదీర్థదేవతారూపంబులుగాకుండుట** - దేవ = దేవతావిగ్రహముల; గణంబులును = సమూహములు; తీర్థ = పుణ్యమార్గములు; దేవతా = ఆయాదేవతల; రూపంబులున్ = స్వరూపాలు; కాకుండుట = కాదదనుట; **లేదయిననవి** - లేదు = వీలుకాదు; అయినన్ = అయినప్పటికి; అవి = అవి; చిరకాల = చాలాకారముపాటు; **సేవనార్చనలంగాని** - సేవన = సేవించుటలు; అర్చనలన్ = పూజించుటలువలన; కాని = తప్పించి; పావనంబు = పవిత్రముగా; **సేయవు** - చేయవు = చేయలేవు; సత్పురుషులు = పూజ్యపురుషులు; **దర్శనమాత్రంబునంబావనంబు** - దర్శన = దర్శించుకొన్న; మాత్రంబునన్ = మాత్రముచేతనే; పావనంబున్ = పవిత్రముగా; **సేయుదురని** - చేయుదురు = చేసెదరు; అని = అని పలికి; **వెండియు** - వెండియున్ = ఇంకను.

10.2-1121-సీ.| ఆదిత్య = సూర్యుడు; **చంద్రాగ్ని** - చంద్ర = చంద్రుడు; అగ్ని = అగ్నిహోత్రుడు; మేదినీ = భూదేవి; **తారాంబు** - తార = ధ్రువాది నక్షత్రములు; అంబు = జలము, వరుణుడు; **మారుతాకాశ** - మారుత = వాయువు; ఆకాశ = ఆకాశము, స్వర్గము; **వాఙ్మనములోలిఁబరికింపఁదత్తదుపాసనంబులఁబవిత్రములు** - వాక్ = వాక్కు; మనములు = మనస్సులు; పరికింపన్ = తరచిచూసినచో; తత్తత్ = ఆయా; ఉపాసనంబులన్ = సేవించుటలు చేత; పవిత్రములు = పావనములుగా; **సేయఁగ** - చేయగన్ = చేయుటకు; **సమర్థములుగావు** - సమర్థములు = చాలినవి; కావు = కావు; **సకలార్థగోచరజ్ఞానంబుగల** - సకల = సమస్తమైన; అర్థ = విషయములను; గోచర = తోపింపజేయునట్టి; జ్ఞానంబున్ = తెలివి; కల = కలిగిన; **మహాత్మకులుదారు** - మహా = గొప్ప; ఆత్మకులు = మనస్సులు కలవారు; తారు = మీరు; ముహూర్తమాత్ర = ముహూర్తముపాటు; **సేవఁజేసి** - సేవన్ = సేవమాత్రము; చేసి = చేకనే; పావనములు = పవిత్రులుగా; **సేయుదురదియునట్లుండె** - చేయుదురు = చేస్తారు; అదియునున్ = దానిని; అట్లు = అలా; ఉండెన్ = ఉండనిండు; ధాతుత్రయ = వాతపిత్తశ్లేష్మములతో; **యుక్తమైన** - యుక్తము = కూడినది; ఐన = అయిన.

10.2-1121.1-తే.| **కాయమందాత్మబుద్ధియుఁగామినీ** - కాయమున్ = దేహమున; అందున్ = అందు; ఆత్మ = తానే అను; బుద్ధియున్ = తలపు; కామినీ = భార్య; **కుమారులందు** - కుమారుల్ = సంతానము; అందున్ = ఎడల;

స్వకీయాభిమానములునుదివిరి - స్వకీయ = నాది అను ; అభిమానములును = మమతలు; తివిరి = పూని; జలమునఁదీర్థబుద్ధియునుజేయునట్టి - జలమునన్ = నదీజలములందు; తీర్థ = తీర్థము, పవిత్రకరము; బుద్ధియునున్ = అను తలపు; చేయునట్టి = భావించెడి; మూఢుండు = మూర్ఖుడు; పశుమార్గుఁడనఁగఁబరఁగు - పశు = జంతువు వంటి; మార్గుడు = నడవడికకలవాడు; అనగన్ = అనగా; పరగున్ = ప్రసిద్ధుడు.

10.2-1122-వ.| అని = అని; యివ్విధంబునంగృష్ణుండాడిన - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; కృష్ణుండు = కృష్ణుడు; ఆడిన = పలికినట్టి; సాభిప్రాయంబులగు - సాభిప్రాయంబులు = అర్థవంతములైనవి; అగు = ఐన; వాక్యంబులు - వాక్యంబులున్ = మాటలను; విని = విని; యమ్మునీంద్రులు - ఆ = ఆ; ముని = ఋషి; ఇంద్రులు = ఉత్తములు; విభ్రాంతహృదయులై - విభ్రాంత = విస్మయముతోకూడిన; హృదయులు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; యూరకుండి - ఊరకుండి = మౌనముగా ఉండి; ముహూర్తమాత్రంబునకమ్మహాత్మునునుగ్రహంబువడసి - ముహూర్త = కొద్దిసమయము; మాత్రంబునన్ = పాటున; కున్ = కు; ఆ = ఆ; మహాత్ము = గొప్పవాని; అనుగ్రహంబున్ = అనుగ్రహమును; పడసి = పొంది; మందస్మితముఖులై - మందస్మిత = చిరునవ్వులతోకూడిన; ముఖులు = ముఖములు కలవారు; ఐ = అయ్యి; యప్పుండరీకాక్షునకిట్లనిరి - ఆ = ఆ; పుండరీకాక్షున్ = కృష్ణుని; కిన్ = తో; ఇట్లు = ఈ విధముగ; అనిరి = మాట్లాడిరి; దేవా = భగవంతుడా; నేమునుదత్త్వవిదుత్తములయిన - నేమున్ = మేము; తత్వ = తత్వమును; విదుత్ = తెలిసినవారిలో; ఉత్తములు = శ్రేష్ఠులు; అయిన = ఐనట్టి; బ్రహ్మరుద్రాదులును - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్ర = శివుడు; ఆదులునున్ = మొదలగువారును; భవదీయమాయావిమోహితులమై - భవదీయ = నీ యొక్క; మాయా = మాయ వలన; విమోహితలము = మిక్కిలిమోహమునొందిన వారము; ఐ = అయ్యి; యుందుము - ఉందుము = ఉంటాము; నిగూఢంబయిన - నిగూఢంబు = తెలియరానిది; అయిన = ఐనట్టి; నీ = నీ యొక్క; యిచ్ఛచేత - ఇచ్ఛ = తలపు; చేతన్ = చేత; మమ్మునునుగ్రహించితివి - మమ్మున్ = మమ్ములను; అనుగ్రహించితివి = మన్నించితివి; భవదీయ = నీ యొక్క; చరిత్రంబులు = వృత్తాంతములు; విచిత్రంబులిమ్మేదిని - విచిత్రంబులు = అద్భుతంబులు; ఈ = ఈ; మేదినిన్ = భూమి {భూమియొక్కటి - మన్ను ఒకటే ఐన కుండలు అనేకములు ఐనట్లు అను తత్వవిచారసూత్రము సూచన }; యొక్కటి - ఒక్కటి = ఒకటే; యయ్యును - అయ్యునున్ = అయినప్పటికి; బహురూపంబులఁగానంబడు - బహు = పెక్కు; రూపంబులన్ = రూపములతో; కానంబడు = కనబడెడి; విధంబున - విధంబునన్ = విధముగనే; నీవును = నీవు కూడ; మొదలఁగారణరూపంబుననేకంబయ్యుననేక - మొదలన్ = ముఖ్యముగీ; కారణ = మూలకారణభూత {మూలకారణభూతము - అవ్యక్త మహతత్తవాది కార్యములకు కారణమైన పరబ్రహ్మము సూచన}; రూపంబునన్ = రూపముతో; ఏకము = అద్వితీయము {ఏకము - సజాతీయ విజాతీయ స్వ పర భేదరహితమైనది , రెండవది లేనిది, అద్వితీయము}; అయ్యునున్ = అయినప్పటికిని {ఏకానైకము - శ్రు. ఏకోదేవా బహుధాని విష్టః }; అనేక = పెక్కు; రూపంబులుగైకొని - రూపంబులున్ = స్వరూపములను; కైకొని = చేపట్టి; జగదుత్పత్తి - జగత్ = భువనములకు; ఉత్పత్తి = సృష్టి, బ్రహ్మ; స్థితి = స్థితి, విష్ణు; లయంబులకు - లయంబుల్ = లయముల, మహేశ్వర; కున్ = కు; హేతుభూతంబునానద్భుతకర్మంబులందగిలి - హేతుభూతంబున్ = కారణభూతమైనది; నాన్ = అనగా ప్రసిద్ధమై;

అద్భుత = అద్భుతమైన; కర్మంబులన్ = కార్యములందు; తగిలి = లగ్నమై; **లీలావతారంబులుగైకొని** - లీలా = విలాస; అవతారంబులున్ = అవతారములను; కైకొని = గ్రహించి; **దుష్టజన** - దుష్ట = దుర్మార్గులైన; జన = వారి; నిగ్రహంబును = శిక్షించుట; **శిష్టజన** - శిష్ట = మంచి; జన = వారిని; **రక్షణంబునుగావించుచుందువదియునుంగాక** - రక్షణంబునున్ = కాపాడుట; కావించుచుందువు = చేస్తుంటావు; అదియునున్ = అంతే; కాక = కాకుండా; **వర్ణాశ్రమధర్మంబులంగీకరించి** - వర్ణ = చాతుర్వర్ణ {చతుర్వర్ణములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర}; ఆశ్రమ = చతురాశ్రమ {చతురాశ్రమములు - 1బ్రహ్మచర్యము 2గార్హస్థము 3వానప్రస్థము 4సన్యాసము}; ధర్మంబులున్ = ధర్మములను; అంగీకరించి = చేపట్టి; **పురుషరూపంబున** - పురుష = మానవ; రూపంబునన్ = రూపములతో; **వేదమార్గంబు** - వేద = వేదములందుచెప్పబడిన; మార్గంబున్ = ధర్మమార్గములు; విదితంబు = తెలియబరచుట; **సేసిన** - చేసిన = చేసినట్టి; **బ్రహ్మరూపివి** - బ్రహ్మ = పరబ్రహ్మ; రూపివి = స్వరూపమవు; **తపస్స్వాధ్యాయ** - తపస్ = తపస్సులు; స్వాధ్యాయ = వేదాధ్యయనములు; **నియమంబులచేతనీ** - నియమంబులు = వ్రతములు; చేతన్ = చేత; ఈ = ఈ యొక్క; **హృదయంబు** - హృదయంబున్ = హృదయము; **పరిశుద్ధంబుగావున** - పరిశుద్ధంబున్ = నిర్మలములు; కావునన్ = కాబట్టి; **బ్రహ్మస్వరూపంబులైన** - బ్రహ్మ = పరబ్రహ్మ; స్వరూపంబులు = ఆకారములు; ఐన = అయినట్టి; **వేదంబులందు** - వేదంబుల్ = వేదముల; అందున్ = లో; **వ్యక్తావ్యక్త** - వ్యక్తావ్యకత = తెలిసితెలియని; **స్వరూపంబులేర్పడఁగానుందువు** - స్వరూపంబులన్ = రూపములలో; ఏర్పడగన్ = తోచుచు; ఉందువు = ఉంటావు; **కావున** - కావునన్ = కాబట్టి; బ్రాహ్మణ = బ్రాహ్మణ; **కులంబునెల్ల** - కులంబున్ = వర్ణస్థులను; ఎల్లన్ = అందరిని; **బ్రహ్మకులాగ్రణివై** - బ్రహ్మకుల = బ్రాహ్మణకులమునకు; అగ్రణివి = ముఖ్యుడువు; ఐ = అయ్యి; రక్షించిన = కాపాడిన; మహానుభావుండవు = గొప్పమహిమకలవాడవు; **మాయాజవనికాంతరితుండవైన** - మాయా = మాయ (ప్రకృతి) అను; జవనికాంతరితుండవు = తెరవెనుక సూత్రధారివి {జవనికాంతరితుండవు - తెరవెనుకనుండి ఆడించెడి వాడు}; ఐన = అయిన; **నిన్నును** - నిన్నున్ = నిన్ను; నీ = నీ; **భూపాలవర్గంబును** - భూపాల = రాజుల; వర్గంబునున్ = సమూహమును; **నేమును** - నేమునున్ = మేము; దర్శింపంగంటిమి = చూడగలిగితిమి; మా = మా యొక్క; జన్మ = పుట్టుక; విద్యా = విద్యలు; **తపోమహిమలు** - తపః = తపస్సులు; మహిమలున్ = సమార్థ్యములు; **సఫలంబులయ్యె** - సపలంబులు = ధన్యమును; అయ్యెన్ = అయినవి; **నీకు** - నీకున్ = నీకు; **నమస్కరించెదమని** - నమస్కరించెదము = నమస్కరింతుము; అని = అని; **బహువిధంబులఁగృష్ణునభినందించి** - బహు = పెక్కు; విధంబులన్ = రకములుగా; కృష్ణున్ = కృష్ణుని; అభినందించి = శ్లాఘించి; **యమ్మురాంతకుచేత నామంత్రణంబులువడసి** - ఆ = ఆ దివ్యమైన; మురాంతకున్ = కృష్ణుని; చేతన్ = వలన; ఆమంత్రణంబు = అనుజ్ఞ; పడసి = పొంది; తమతమ = వారివారి; **నివాసంబులకుంబోవందలంచునవసరంబున** - నివాసంబుల్ = గృహముల; కున్ = కు; పోవన్ = వెళ్ళిపోవలెను అని; తలంచున్ = అనుకొనెడి; అవసరంబునన్ = సమయమునందు.

10.2-1123-సీ.| **అమ్మునీశ్వరులకునానకదుందుభి** - ఆ = ఆ; ముని = ఋషి; ఈశ్వరుల్ = ఉత్తములు; కున్ = కు; ఆనకదుందుభి = వసుదేవుడు {ఆనకదుందుభి - జననకాలమునందు దివ్యమైన ఆనక (తప్పెటలు మద్దెల) దుందుభి (భేరీ)లు

మోగినవాడు, వసుదేవుడు}; యతిభక్తి - అతి = మిక్కిలి; భక్తిన్ = భక్తితో; వందనంబాచరించి - వందనంబున్ = నమస్కారములు; ఆచరించి = చేసి; తాపసోత్తమూలార - తాపస = ఋషి; ఉత్తములారా = ఉత్తములారా; ధర్మతత్త్వజ్ఞులు - ధర్మతత్త్వజ్ఞులు = ధర్మస్వరూపమెరిగిన వారు; మన్నించి = అనుగ్రహించి; వినుఁడు - వినుడు = వినండి; నా = నా యొక్క {ఆగామి ప్రారబ్ద సంచిత}; విన్నపంబు - విన్నపంబున్ = మనవిని; సత్కర్మవితతిచే - సత్ = ఉత్తమములైన; కర్మ = యాగాదిక్రియల; వితతి = సమూహము; చేన్ = చేత; సంచితకర్మచయంబు - సంచిత = జన్మజన్మలకూడిన; కర్మ = కర్మలప్రభావముల; చయంబున్ = సమూహములు; వాపెడునుపాయంబు - వాపెడు = తొలగెడి; ఉపాయంబు = ఉపాయము; నాకు - నా = నా; కున్ = కు; ఘన = గొప్ప; దయామతిఁజెప్పుఁడనిననమ్మునివరుల్ - దయా = కృపగల; మతిన్ = మనస్సుతో; చెప్పుడు = చెప్పండి; అనినన్ = అనగా; ఆ = ఆ; ముని = ఋషి; వరుల్ = ఉత్తములు; భూవరుల్ = రాజులు; విన - వినన్ = వినుచుండగా; వసుదేవుఁజూచి - వసుదేవున్ = వసుదేవుడుని; చూచి = ఉద్దేశించి.

10.2-1123.1-తే.| యెలమిఁబలికిరి - ఎలమిన్ = ప్రీతితో; పలికిరి = చెప్పిరి; నిఖిల = సమస్తమైన; యజ్ఞేశుఁడైన - యజ్ఞ = యాగములకు; ఈశుడు = ప్రభువు; ఐన = అయిన; కమలలోచనుఁగూర్చి - కమలలోచనున్ = విష్ణుమూర్తిని; గూర్చి = గురించి; యాగములు - యాగములున్ = యజ్ఞములందు; సేయు - చేయు = చేసెడి; కర్మమునఁబాయునెట్టి - కర్మమునన్ = కార్యములచేత; పాయున్ = తొలగును; ఎట్టి = ఎటువంటి; దుష్కర్మమైననిదియె - దుష్కర్మము = పాపము; ఐనన్ = అయినను; ఇదియె = ఇదే; ధర్మంబుగాఁగ - ధర్మంబు = యుక్తమైనపని; కాగన్ = అయినట్లు; నీ = నీ; మదిఁదలంపు - మదిన్ = మనస్సునందు; తలంపు = తలచుము.

10.2-1124-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.2-1125-క.| దేవర్షి - దేవ = దేవతల {ఋణత్రయము - 1దేవఋణము 2ఋషిఋణము 3పితృఋణము}; ఋషి = ఋషుల; పితృఋణంబులు - పితృ = పితృదేవతల; ఋణంబులున్ = ఋణములు; భూవర = రాజా; మఖ = యజ్ఞములు; వేదపాఠ = వేదములు చదువుట; పుత్రులచేతన్ - పుత్రుల = కొడుకులను కనుట ; చేతన్ = వలన; వావిరినీఁగని - వావిరిన్ = క్రమముగా; ఈగని = తీర్చని; పురుషుఁడు - పురుషుడు = మానవుడు; పోవునధోలోకమునకుఁబుణ్యచ్యుతుఁడై - పోవున్ = పోవును; అధోలోకమున్ = నరకమున; కున్ = కు; పుణ్య = చేసినపుణ్యములు; చ్యుతుడు = జారిపోయినవాడు; ఐ = అయ్యి.

10.2-1126-వ.| అట్లగుటంజేసి - అట్లు = ఆ విధముగా; అగుటన్ = అగుట; చేసి = వలన; నీవును = నీవుకూడ.

10.2-1127-క.| వరతనయాధ్యయనంబులఁదరియించితి - వర = ఉత్తములైన; తనయా = పుత్రులను కనుట; అధ్యయనంబులన్ = వేదముచదువుటలచేత; తరియించితి = దాటితివి, తీర్చితివి; ఋణయుగంబుదడయక - ఋణయుగంబున్ = ఋణములురెంటిని; తడయకన్ = ఆలస్యముచేయకుండ; ధరణీవర = రాజశ్రేష్టా; దేవఋణము -

దేవఋణమున్ = దేవఋణమును; **సవనాచరణుఁడవై** - సవన = యాగమును; ఆచరణుడవు = చేసినవాడవు; ఐ = అయ్యి; **యీఁగుటొప్పు** - ఈగుటన్ = తీర్చుకొనుట; ఒప్పు = తగినది; **సమ్మతితోడన్** - సమ్మతి = ఇష్టము; తోడన్ = తోటి.

10.2-1128-క.| **అనవుడునవ్వసుదేవుఁడు** - అనవుడన్ = అని చెప్పగా; ఆ = ఆ; వసుదేవుడున్ = వసుదేవుడు; **మునివరులకుననియె** - ముని = ఋషి; వరుల్ = ఉత్తములు; కున్ = కు; అనియె = చెప్పెను; **వినయమున** - వినయమునన్ = వినయముతో; మీరలు = మీరు; **సెప్పిన** - చెప్పిన = చెప్పిన; **యట్లు** - అట్ల = ఆ విధముగానే; **మఖము** - మఖమున్ = యాగమును; **సేసెద** - చేసెదన్ = చేస్తాను; **దినకరనిభులార** - దినకర = సూర్యని; నిభులారా = సరిపోలినవారలూ; **మీరుదీర్పఁగవలయున్** - మీరున్ = మీరు; తీర్పగవలయున్ = చక్కబరచవలెను.

10.2-1129-వ.| అని = అని; **యభ్యర్థించి** - అభ్యర్థించి = వేడుకొని; **యమ్మునీంద్రుల** - ఆ = ఆ; ముని = ఋషి; ఇంద్రులన్ = ఉత్తములను; **యాజకులంగా** - యాజకులన్ = యజ్ఞముచేయించువారిగ; వరించి = ఎన్నుకొని; **యప్పుణ్యతీర్థోపాంతంబున** - ఆ = ఆ; పుణ్యతీర్థ = పుణ్యవంతమైననదీ; ఉపాంతంబునన్ = తీరమునందు; **మహేంద్రామితవైభవంబుననష్టాదశ** - మహేంద్ర = మహేంద్రుని; అమిత = మీరిన; వైభవంబునన్ = వైభవముతో; అష్టాదశ = పద్దెనిమిదిమంది (18); **భార్యాసమేతుండై** - భార్యా = భార్యలతో; సమేతుండు = కూడినవాడి; ఐ = అయ్యి; **దీక్షఁగైకొని** - దీక్షన్ = యజ్ఞముచేయునిష్టను; కైకొని = చేపట్టి; **యమ్మహాధ్వరంబు** - ఆ = ఆ; మహా = గొప్ప; అధ్వరంబు = యజ్ఞమును; **వేదోపదిష్ట** - వేదః = వేదములందు; ఉపదిష్ట = ఉపదేశింపబడిన; **విధింబరిసమాప్తించి** - విధిన్ = విధముగా; పరిసమాప్తించి = సంపూర్తిచేయించి; **ఋత్విఙ్నికాయంబుల** - ఋత్విక్ = యాజ్ఞికులు; నికాయంబులన్ = సమూహములను; **బహుదక్షిణలందనిపి** - బహు = పెక్కు; దక్షిణలన్ = దక్షిణలతో; తనిపి = తృప్తిపరచి; **భార్యాసమేతుండై** - భార్యా = భార్యలతో; సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **యవభృథస్నానంబాచరించి** - అవబృథస్నానంబు = అవబృథస్నానమును; ఆచరించి = చేసి; వివిధ = నానావిధములైన; **రత్నమణి** - రత్న = రత్నాలు; మణి = మణులు; **మయభూషణ** - మయ = పొదిగిన; భూషణ = ఆభరణములు; **విచిత్రాంబర** - విచిత్ర = మిక్కలి చిత్రవర్ణముల; అంబర = బట్టలు; సురభి = సువాసనలు కల; **సుమానులేపనంబులు** - సుమా = పూలు; అనులేపనంబులున్ = మైపూతలు; ధరించి = ధరించి; నిఖిల = ఎల్ల; భూదేవ = విప్రుల; ముని = ఋషుల; బంధు = బంధువుల; **రాజలోకంబులనుచిత** - రాజ = రాజుల; లోకంబులను = సమూహములను; ఉచిత = తగినట్టి; **సత్కారంబులఁబ్రీతులంగావించిన** - సత్కారంబులన్ = మర్యాదలతో; ప్రీతులన్ = సంతోషించినవారినిగా; కావించినన్ = చేసినచో; **వారునుగృష్ణానుమతినాత్మ** - వారును = వారు; కృష్ణా = కృష్ణుని యొక్క; అనుమతిన్ = అనుజ్ఞపొంది; ఆత్మ = తమ; **నివాసంబులకుంజనిరందు** - నివాసంబుల్ = గృహముల; కున్ = కు; చనిరి = వెళ్ళిపోయిరి; అందున్ = అక్కడ.

10.2-1130-ఉ.| ఆ = ఆ; **తఱినుగ్రసేనవసుధాధిప** - తఱిన్ = సమయమునందు; ఉగ్రసేన = ఉగ్రసేన; వసుధాధిప = మహారాజు; పంకజనాభ = కృష్ణుని; **ముష్టికారాతులుదమ్మునర్థి** - ముష్టికారాతులున్ = బలరాముడులు; తమ్మున్ = వారిని; అర్థిన్ = ప్రీతితో; **మధురప్రియభాషల** - మధుర = ఇంపైన; ప్రియ = ప్రియమైన; భాషలన్ = మాటలతో; **నిల్వ** -

నిల్వన్ = ఆగమని; **వేఁడినంగౌతుకమాత్మ** - వేడినన్ = కోరగా; కౌతుకము = కుతూహలము; ఆత్మన్ = మనసులందు; **నివ్వటిలఁగా** - నివ్వటిలగా = కలుగగా; వసియించిరి = ఉన్నారు; **గోపగోపికా** - గోప = గోపకుల; గోపికా = గోపికల; **వ్రాతముతోడనచ్చట** - వ్రాతము = సమూహముల; తోడన్ = తోటి; అచ్చటన్ = అక్కడ; ధరావర = రాజా; **నందయశోదలిమ్ములన్** - నంద = నందుడు; యశోదలు = యశోదేవులు; ఇమ్ములన్ = సుఖముగా.

10.2-1131-క.| **హరినయముల** - హరి = కృష్ణుని; నయములన్ = అందములను; **హరిప్రియముల** - హరి = కృష్ణుని; ప్రియములన్ = స్నేహములు; **హరిమధురాలాపములను** - హరి = కృష్ణుని; మధుర = తియ్యని; ఆలాపంబులన్ = మాటలను; **హరికథల** - హరి = కృష్ణుని; కథలన్ = వృత్తాంతములను; **మనోహరలీలఁదగిలి** - మనోహర = మనోజ్ఞమైన; లీలన్ = విధముగ; తగిలి = ఆసక్తుడై; **నందుఁడు** - నందుడు = నందుడు; **నిరుపమగతినచట** - నిరుపమ = సాటిలేని; గతిన్ = విధముగ; అచటన్ = అక్కడ; **మూఁడునెలలుండె** - మూడు = మూడు (3); నెలలున్ = నెలలు; ఉండెన్ = వసించెను; నృపా = రాజా.

10.2-1132-చ.| **జలరుహలోచనాది** - జలరుహలోచన = కృష్ణుడు; ఆది = మున్నగు; **యదుసత్తములందఱునన్నిభంగులంగలిత** - యదు = యదువంశపు; సత్తములు = శ్రేష్ఠులు; అందఱున్ = ఎల్లవారును; అన్ని = సర్వ; భంగులన్ = విధములుగా; కలిత = చక్కటి; **విభూషణాంబర** - విభూషణ = ఆభరణములు; అంబర = వస్త్రములు; **నికాయములిచ్చి** - నికాయములు = సమూహములు; ఇచ్చి = ఇచ్చి; బహూకరించి = సన్మానించి; **వీడ్కొలిపిన** - వీడ్కొలిపినన్ = సెలవియ్యగా; **నందముఖ్యులు** - నంద = నందుడు; ముఖ్యులు = మొదలైనవారు; **ముకుందపదాబ్జ** - ముకుంద = కృష్ణుని; పద = పాదములు అను; అబ్జ = పద్మముల; **మరందపాన** - మరంద = మకరందమును; పాన = తాగుటచేత; **సల్లలిత** - సత్ = మిక్కలి; లలిత = మనోజ్ఞములైన; **నిజాత్మ** - నిజ = తమ; ఆత్మ = మనస్సులు అను; షట్పదములన్ = తుమ్మెదలను; **మరలించుచునెట్టకేలకున్** - మరలించుచున్ = తిప్పుకొనుచు; ఎట్టకేలకున్ = బహుప్రయాసలతో.

10.2-1133-వ.| చనిచని = వెళ్ళువెళ్ళు.

10.2-1134-ఆ.| **మరలిమరలి** - మరలి = మళ్లీమళ్లీ వెనుదిరిగి; కృష్ణ = కృష్ణుడు; మాధవ = మాధవుడ; గోవింద = గోవిందుడ; పద్మనాభ = పద్మనాభుడు; **భక్తపారిజాత** - భక్త = భక్తులకు; పారిజాత = కల్పవృక్షము; దేవదేవ = దేవతకేదేవుడా; **యనుచుఁదవిరి** - అనుచున్ = అని నామాలు తలచుచు; తివిరి = పూని; **చూచుచు** - చూచుచున్ = చూస్తూ; **మధురాభిముఖులునగుచునరిగిరంత** - మధుర = మధురాపట్టణము; అభిముఖులున్ = వైపుపోవువారు; అగుచున్ = ఔతు; అరిగిరి = వెళ్ళిపోయిరి; అంతన్ = అంతట;

10.2-1135-క.| **క్రమముననచ్చటఁబ్రావృట్సమయంబగుటయును** - క్రమమునన్ = వరుసగా; అచ్చట = అక్కడ; ప్రావుట్సమయంబు = వర్షాకాలము; అగుటయునున్ = రాగా; **బంధుజన** - బంధు = బంధువుల; జన = సమూహములు; యాదవ = యాదవుల; **వర్గములోలిఁగొలువ** - వర్గములున్ = సమూహములు; ఓలిన్ = క్రమముగా; కొలువన్ = సేవించుచుండగా; **సురగణ** - సుర = దేవతల; గణ = సమూహములచే; నమితులు = నమస్కరింపబడువారు; **బలకృష్ణులాత్మనగరంబునకున్** - బల = బలరాముడు; కృష్ణులున్ = కృష్ణుడులు; ఆత్మ = తన; నగరంబున్ = పట్టణమున; కున్ = కు.

10.2-1136-వ.| వచ్చి = వచ్చి; **సుఖంబుండునంత** - సుఖంబున్ = సుఖముగా; ఉండున్ = ఉండిన; అంతన్ = పిమ్మట.

10.2-1137-సీ.| అవనీశ = రాజా; **యొక్కనాఁడానకదుందుభిభార్య** - ఒక్క = ఒకానొక; నాడు = రోజు; ఆనకదుందుభిభార్య = దేవకీదేవి {ఆనకదుందుభిభార్య - వసుదేవుని భార్య, దేవకి}; పద్మాక్షుండు = కృష్ణుడ; **బలుఁడుఁదొల్లి** - బలుడున్ = బలుడు; తొల్లి = మునుపు; **శరధిలోఁజొచ్చిన** - శరధి = సముద్రమునందు; చొచ్చినన్ = మునిగిపోయిన; **గురుతనూభవునిని** - గురు = గురువు యొక్క ; తనూభవునిని = పుత్రుని; **మరలంగఁదెచ్చిన** - మరలన్ = తిరిగి; తెచ్చిన = తీసుకొచ్చిన; **మహిమలెల్ల** - మహిమలున్ = మహిమలను; ఎల్లన్ = అన్నిటిని; **జనములుదమలోన** - జనములు = ప్రజలు; తమలోన = వారిలోవారు; సన్నుతుల్ = స్తోత్రములు; **సేయంగ** - చేయంగన్ = చేస్తుండగా; విని = విని; తన = తన యొక్క; సుతులు = పుత్రులు; **దుర్వృత్తుఁడైన** - దుర్వృత్తుడు = దుర్మార్గుడు; ఐన = అయిన; **కంసుచే** - కంసు = కంసుని; చేన్ = చేత; **నిహతులై** - నిహతులు = చంపబడినవారు; ఐ = అయ్యి; కాలుని = యముని; **పురినున్నవారినందఱఁజూడఁగోరి** - పురిన్ = పట్టణమున; ఉన్న = ఉన్నట్టి; వారిన్ = వారిని; అందఱన్ = అందరిని; చూడన్ = చూడవలెనని; కోరి = అపేక్షించి; **కృష్ణబలులకడకేగి** - కృష్ణ = కృష్ణుడులు; బలులు = బలరాముడు ల; కడ = వద్ద; కున్ = కు; ఏగి = వెళ్ళి.

10.2-1137.1-తే.| **కన్నుల** - కన్నులన్ = కన్నులమ్మట; **బాష్పకణములొలుకనో** - బాష్ప = కన్నీటి; కణములు = బిందువులు; ఒలుకన్ = కారుతుండగా; ఓ = ఓయీ; రామ = బలరాముడ; రామ = బలరాముడ; **నిత్యోన్నతాత్మ** - నిత్య = శాశ్వతమైన; ఉన్నత = గొప్ప; ఆత్మ = మనసు కలవాడా; **పరమపావనమూర్తి** - పరమ = మిక్కలి; పావన = పుణ్య; మూర్తి = స్వరూపుడా; **యో** - ఓ = ఓయీ; మురవిభేది = కృష్ణా {మురవిభేది - మురాసురుని సంహరించినవాడు, కృష్ణుడు}; **యిందిరానాథ** - ఇందిరానాథ = కృష్ణా {ఇందిరానాథుడు - లక్ష్మీపతి, విష్ణువు}; యోగీశ్వరేశ = కృష్ణా {యోగీశ్వరేశుడు - ముని ఉత్తముల ప్రభువు, విష్ణువు}; కృష్ణ = కృష్ణా {కృష్ణుడు - నల్లనివాడు, భక్తులను ఆకర్షించువాడు}.

10.2-1138-క.| ముర = మురాసురుడు; కంస = కంసుడు; చైద్య = చైద్యుడు; పౌండ్రక = పౌండ్రకుడు; నరక = నరకుడు; జరాతనయ = జరాసంధుడు; యవన = యవనుడు; నరనాయకులన్ = రాజులను; **దురితాత్ములఁబొరిగొని** - దురితాత్ములన్ = పాపాత్ములను; పొరిగొని = చంపి; **భూభరముడిపిన** - భూ = భూమిమీది; భారమున్ = భారమును;

ఉడిపిని = పోగొట్టిన; యట్టి - అట్టి = అటువంటి; మేటిబలులుదలంపన్ - మేటి = గొప్ప; బలులున్ = ఆధికశక్తిమంతులు; తలంపన్ = విచారించినచో.

10.2-1139-ఆ.| జనన = సృష్టి; వృద్ధి = స్థితి; విలయ = లయముల; సంగతి - సంగతిన్ = కూడికను; నిఖిలంబుఁబొందఁజేయు - నిఖిలంబున్ = సమస్తమును; పొందన్ = కలుగునట్లు; చేయు = చేసెడి; పరమపురుషులార - పరమ = శ్రేష్ఠమైన; పురుషులారా = పురుషులూ; మీకు - మీ = మీ; కున్ = కు; లీలలౌట - లీలలు = విలాసములు; ఔటన్ = అగుటచేత; మీరని = మీరేనాదిక్కని; నమ్మిన = నమ్మినట్టి; దాన - దానన్ = ఆమెను; నేను = నేను; వినుఁడుదారులార - వినుడు = వినండి; ఉదారులారా = గొప్పవారలారా.

10.2-1140-వ.| అని = అని; యనేక - అనేక = పెక్కు; విధంబుల - విధంబులన్ = భంగుల; వినుతించుచునిట్లనియె - వినుతించుచు = శ్లాఘించుచు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను; మీరలు = మీరు; మహానుభావులరు = గొప్పవారు; మీరు = మీరు; తొల్లి = మునుపు; యనేకకాలంబుసనినక్రిందట - అనేక = చాలా; కాలంబు = కాలము; చనిన = పోయిన; కిందట = ముందు; మృతుండై - మృతుండు = చనిపోయినవాడు; ఐ = అయ్యి; దండధరుమందిరంబుననున్నగురుకుమారుని - దండధరు = యముని; మందిరంబునన్ = ఇంటిలో; ఉన్న = ఉన్నట్టి; గురు = గురువు యొక్క; కుమారుని = పుత్రుని; మీ = మీ యొక్క; మహాప్రభావంబులు - మహా = గొప్ప; ప్రభావంబులున్ = మహత్వములు; లోకంబులఁబరిపూర్ణంబులై - లోకంబులన్ = ఎల్లలోకములలోను; పరిపూర్ణములు = నిండుగాఉన్నవి; ఐ = అయ్యి; ప్రకాశింపనక్కాలుని - ప్రకాశింపన్ = ప్రకాశించునట్లుగా; ఆ = ఆ; కాలుని = యముని; చెంతనుండి - చెంత = వద్ద; నుండి = నుండి; మగుడందెచ్చి - మగుడన్ = తిరిగి; తెచ్చి = తీసుకొచ్చి; గురుదక్షిణగానొసంగితిరివ్విధంబునంగంసునిచేత - గురుదక్షిణ = గురుదక్షిణ; కాన్ = అగునట్లు; ఒసంగితిరి = ఇచ్చితిరి; ఈ = ఈ; విధంబునన్ = రీతిగనే; కంసుని = కంసుడి; చేతన్ = చేతిలో; హతులైన - హతులు = చంపబడినవారు; ఐన = అయిన; మత్పుత్రులనందఱ - మత్ = నా యొక్క; పుత్రులన్ = కొడుకులను; అందఱన్ = అందరిని; మరలందెచ్చినా - మరలన్ = తిరిగి; తెచ్చి = తీసుకొచ్చి; నా = నా యొక్క; మనంబుననున్న - మనంబునన్ = మనసులో; ఉన్న = ఉన్నట్టి; దుఃఖంబు - దుఃఖంబున్ = దుఃఖమును; నివారింపవలయునని - నివారింపవలయును = పోగొట్టవలెను; అని = అని; దేవకీదేవి - దేవకీదేవి = దేవకీదేవి; ప్రార్థించినందమతల్లియాడిన - ప్రార్థించినన్ = వేడుకొనగా; తమ = వారి యొక్క; తల్లి = అమ్మ; ఆడిన = పలికిన; మృదుమధురవాక్యంబులత్యాదరంబుననాదరించి - మృదు = మృదువైన; మధుర = ఇంపైన; వాక్యంబులన్ = మాటలను; అతి = మిక్కలి; ఆదరంబునన్ = ఆదరణతో; ఆదరించి = మన్నించి; యప్పుడు - అప్పుడు = పిమ్మట; బలకృష్ణులుదమ - బల = బలరాముడు; కృష్ణులున్ = కృష్ణుడు లు; తమ = వారి యొక్క; యోగమాయా = యోగమాయ యొక్క; మహత్త్వంబున - మహత్వంబునన్ = గొప్పదనముచేత; సుతలంబునకుంజనిరట్టి - సుతలంబున్ = సుతలలోకమునకు; చనిరి = వెళ్ళిరి; అట్టి = అటువంటి; యెడ - ఎడన్ = సమయమునందు.

10.2-1141-మ.| కనియెన్ = చూసెను; **దానవుఁడింద్రసేనుఁడుదళత్కంజాక్షులన్** - దానవుడు = దనుపుత్రుడు {దానవుడు - దనువునందు కశ్యపునకు పుట్టినవాడు, బలి}; ఇంద్రసేనుడు = బలిచక్రవర్తి; దళత్ = వికసించిన; కంజా = పద్మములవంటి; అక్షులన్ = కన్నులు కలవారిని; దక్షులన్ = సమర్థులను; **ఘనసారాంబుదవర్ణులన్** - ఘనసార = కర్పూరము వంటి; అంబుద = మేఘము వంటి; వర్ణులన్ = దేహఛాయలు కలవారిని; **నిఖిలలోకైక** - నిఖిల = సర్వ; లోక = లోకములకు; ఏక = ముఖ్యమైన; **ప్రభాపూర్ణులందనరారన్** - ప్రభా = కాంతులుతో; ఆపూర్ణులన్ = నిండుగా ఉన్నవారిని; తనరారన్ = ఉన్నతమైన; **హలచక్రపాణులను** - హల = నాగలి ఆయుధము ; చక్ర = చక్రాయుధము; పాణులన్ = చేతులలో కలవారిని; **భక్తత్రాణులన్** - భక్త = భక్తులను; త్రాణులన్ = కాపాడువారిని; నిత్య = శాశ్వతమైన; శోభన = మేలుచేత; **వర్ధిష్ణుల** - వర్ధిష్ణులను = వృద్ధిచెందుశీలమువారిని; **రామకృష్ణుల** - రామ = బలరాముడు; కృష్ణులన్ = కృష్ణుడులను; **జయభ్రాజిష్ణులన్** - జయ = గెలుపులచే; భ్రాజిష్ణులన్ = ప్రకాశించుశీలురను; జిష్ణులన్ = జయించుశీలురను.

10.2-1142-చ.| కని = కని; **హితకోటితోనెదురుగాఁజనుదెంచి** - హిత = ఆప్తుల; కోటి = సమూహము; తోన్ = తోటి; ఎదురుగాచనుదెంచి = ఎదురొచ్చి; **మనోనురాగ** - మనః = మనయ్యునందలి; అనురాగ = భక్తివిశేషముచేత; సంజనిత = కలిగిన; **కుతూహలుండగుచుఁజాఁగిలి** - కుతూహలుండు = కుతూహలముకలవాడు; అగుచున్ = ఔతు; చాగిలి = దండప్రణామములుచేసి; మ్రొక్కి = నమస్కరించి; సమగ్ర = సంపూర్ణముగా; **కాంచనాసనములనుంచి** - కాంచనా = బంగారు; ఆసనములన్ = ఆసనములమీద; ఉంచి = కూర్చుండబెట్టి; **తచ్చరణసారససేచన** - తత్ = వారి; చరణ = పాదముల; సారస = పద్మములను; సేచన = తడిపిన; **సర్వలోక** - సర్వ = ఎల్ల; లోక = లోకములను; పావన = పవిత్రముచేయు; **సలిలంబులౌదల** - సలిలంబున్ = నీటిని; ఔదల్ = తలమీద; **ధ్రువంబుగఁదాల్చి** - ధ్రువంబునన్ = స్థిరముగా; తాల్చి = ధరించి; **సుభక్తి** - సు = మంచి; భక్తిన్ = భక్తితో; **యుక్తుఁడై** - యుక్తుడు = కూడినవాడు; ఐ = అయ్యి.

10.2-1143-సీ.| సురభి = పరిమళములు కల ; **కాలాగరు** - కాలా = నల్ల; అగరు = అగరు (సుగంధద్రవ్యం); **హరిచందనైలాది** - హరి = పచ్చ; చందన = గంధము; ఏలా = ఏలకులు; ఆది = మున్నగు; **ధూపంబులా** - ధూపంబులు = ధూపములను; ఆ = ఆ; **విశ్వరూపకులకుఁగాంచనపాత్ర** - విశ్వరూపకుల్ = లోకములేతామైనవారల; కున్ = కు; కాంచన = బంగరాపు; పాత్రన్ = పాత్రలలో; **సంగతరత్నకర్పూరదీపంబులా** - సంగత = కూర్చబడిన; రత్న = మణుల; కర్పూర = కర్పూరము; దీపంబులున్ = దీపములు; ఆ = ఆ దివ్యమైన; **జగద్దీపకులకుఁబాయసాపూపాన్న** - జగత్ = లెకములను; ఉద్దీపకుల్ = ప్రకాశింపజేయువారి; కున్ = కి; పాయస = పరమాన్నములు; ఆపూప = అప్పములు; అన్న = అన్నములు; **పక్వఫలాది** - పక్వ = పండిన; ఫల = పండ్లు; ఆది = మున్నగు; **నైవేద్యంబులా** - నైవేద్యంబులు = నైవేద్యములను; ఆ = ఆ; **వేదవేద్యులకునుదనరు** - వేద = వేదములందు; వేద్యుల్ = తెలియబడువారి; కును = కి; తనరు = చక్కటి; **వినూత్నరత్న** - వినూత్న = సరికొత్త; రత్న = రత్నాల; **ప్రభాభాసితాభరణంబులా** - ప్రభా = కాంతులచే; భాసిత = ప్రకాశించెడి;

ఆభర్ణంబులు = భూషణములు; ఆ = ఆ ప్రసిద్ధులైన; **దైత్యహరణులకును** - దైత్య = రాక్షస; హరణుల్ = సంహారులు; కును = కు.

10.2-1143.1-తే.| మిలమిలని = మిలమిల అని; **మంచుతోఁబొలుపలరు** - మంచుతో = మంచుతో; పొలుపారు = బాగా ఒప్పునట్టి; **బహువిధాంబరంబులు** - బహు = పెక్కు; విధ = రకముల; అంబరంబులు = వస్త్రములు; **నీలపీతాంబరులకు** - నీల = నల్లని; పీత = పచ్చని; అంబరుల్ = బట్టలుకలవారి; కున్ = కు; సలలిత = మనోహరములైన; **కుసుమమాలికా** - కుసుమ = పూల; మాలికా = దండలు; **మలయజానులేపనంబులు** - మలయజ = మంచిగంధపు {మలయజము - మలయ పర్వతమున పుట్టిన మంచి గంధము}; అనులేపనంబులు = మైపూతలు; **భూరినిర్లేపులకును** - భూరి = మిక్కలి; నిర్లేపుల్ = సంగములులేనివారల; కును = కు.

10.2-1144-వ.| సమర్పించి = ఇచ్చి; **యప్పుండరీకాక్షుని** - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; పుండరీకాక్షునిన్ = కృష్ణుని; **చరణారవిందంబులొత్తుచునానంద** - చరణ = పాదములు అను ; అరవిండంబులున్ = పద్మములను; ఒత్తుచున్ = ఒత్తుతు; ఆనంద = సంతోషపు; **బాష్పపూరంబు** - బాష్ప = కన్నీటితో; పూరంబు = నీటిబిందువులు; **తోరంబుగా** - తోరంబుగా = వెల్లువలుగా; రోమాంచ = గగుర్పాటుతో; కంచుకిత = కమ్ముకొన్న; **శరీరుండగుచుందన గరకమలంబులు** - శరీరుండు = దేహము కలవాడు ; అగుచున్ = ఔతు; తన = తన యొక్క; కర = చేతులు అను; కమలంబులు = కలువలను; **ఫాలభాగంబునంగదియించి** - ఫాల = నుదుటి; భాగంబునన్ = ప్రదేశమునందు; కదియించి = చేర్చి; **యిట్లని** - ఇట్లు = ఈ విధముగా; అని = పలికి; **స్తుతియించె** - స్తుతియించెన్ = స్తోత్రము చేసెను.

10.2-1145-ఉ.| **ధీయుతుఁడై** - ధీమంతుడు = మంచిబుద్ధి కలవాడు; ఐ = అయ్యి; నమో = నమస్కారము; భగవతే = భగవంతునికి; హరయే = శ్రీహరికి; పరమాత్మనే = పరబ్రహ్మకి; ముకుందాయ = ముకుందునికి; **సమస్తభక్తవరదాయ** - సమస్త = ఎల్ల; భక్త = భక్తులైనవారికి; వరదాయ = వరములిచ్చివానికి; నమః = నమస్కారము; పురుషోత్తమాయ = పురుషోత్తమునికి; కృష్ణాయ = కృష్ణునికి; **మునీంద్రవంద్యచరణాయ** - ముని = ఋషి; ఇంద్ర = ఉత్తములచే; వంద్య = వందనముచ్చబడెడి; చరణాయ = పాదములు కలవానికి; **సురారిహరాయ** - సురారి = రాక్షసులను; హరాయ = చంపువానికి; సాంఖ్యయోగాయ = సాంఖ్యయోగమైనవానికి; **వినీలభాస్వదలకాయ** - వినీల = మిక్కలి నల్లని; భాస్వత = మెరుస్తున్న; అలకాయ = ముంగురులు కలవానికి; **రథాంగధరాయ** - రథాంగధరయా = చక్రపాణికి; వేధసే = బ్రహ్మము ఐనవానికి.

10.2-1146-వ.| అని = అని; **యభినందించి** - అభినందించి = కొనియాడి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-1147-ఉ.| రాజస = రజోగుణము; తామసాత్ములకు - తామస = తమోగుణము; ఆత్ముల్ = కలవారి; కున్ = కి; రాదుగదా - రాదు = శక్యముకాదు; కదా = కదా; నినుఁగాన - నినున్ = నిన్ను; కానన్ = చూచుట; నవ్యపంకేజదళాయతాక్ష - నవ్య = లేత; పంకేజ = తామర; దళా = రేకులవలె; ఆయత = విశాలమైన; అక్ష = కన్నులు కలవాడా; మునిగేయ - ముని = ఋషులచే; గేయ = కీర్తింపబడెడివాడా; పవిత్రచరిత్ర - పవిత్ర = పరిశుద్ధమైన; చరిత్ర = నడవడిక కలవాడా; విస్ఫురద్రాజకళాధరాజ - విస్ఫురద్రాజకళాధర = శివుడు {విస్ఫురద్రాజకళాధరుడు - బాగా కనబడుతున్న చంద్రకళను ధరించినవాడు, శివుడు}; అజ = బ్రహ్మదేవుడు {అజుడు - పుట్టుకలేనివాడు, బ్రహ్మ}; సురరాజ = ఇంద్రుడు {సురరాజు - దేవతలకు రాజు, ఇంద్రుడు}; ముఖామర - ముఖ = మొదలైన; అమర = దేవతల {అమరులు - మరణము లేని వారు, దేవతలు}; మౌళిరత్న - మౌళి = కిరీటములందలి; రత్న = మణులచేత; విభ్రాజితపాదపీఠ - విభ్రాజిత = ప్రకాశింపజేయబడిన; పాదపీఠ = కాలు ఊను పీటకలవాడ; భవబంధవిమోచన - భవ = సాంసారిక; బంధ = బంధములను; విమోచన = తొలగించువాడ; పద్మలోచనా = పద్మాక్షా, కృష్ణా.

10.2-1148-మ.| మదినూహింపఁగ - మదిన్ = మనసునందు; ఊహింపగ = విచారించినను; యోగివర్యులు - యోగి = ముని; వర్యులు = ఉత్తములు; భవన్మాయాలతాబద్ధులై - భవత్ = నీ యొక్క; మాయా = మాయ అను; లతా = తీగలచే; బద్ధులు = బంధింపబడినవారు; ఐ = అయ్యి; యిదమిత్థమ్మనలేరు - ఇదమిత్థము = విశదముగ {ఇదమిత్థము - ఇదమ్ (ఇది) ఇత్థము (ఇట్లు) అని తెలియుట, విశదముగా తెలియుట}; అనలేరు = కనజాలరు; తామసులమై - తామసులము = తమోగుణముకలవారము; ఐ = అయ్యి; యేపారు - ఏపారు = అతిశయించెడి; మాబోఁటి - మా = మా; బోటి = లాంటి; దుర్మదులేరీతినెఱుంగఁజాలుదురు - దుర్మదులు = దుష్టమదముకలవారు; ఏ = ఏ; రీతిన్ = విధముగ; ఎఱుంగన్ = తెలియుటకు; చాలుదురు = సమర్థులౌదురు, కాలేరు; సమ్యగ్ధ్యానధీయుక్తి - సమ్యక్ = లెస్సయైన, చక్కటి; ధ్యాన = ఏకాగ్ర; ధీ = బుద్ధితోకూడిన; యుక్తిన్ = ఉపాయములచేతనైన; నీ = నీ యొక్క; పదముల్ = పాదములను; సేరెడి - చేరెడి = పొందునట్టి; త్రోవఁజూపి - త్రోవన్ = మార్గమును; చూపి = కనబరచి, తోపించి; భవకూపంబుందరింపింపవే - భవ = సంసారమను; కూపంబున్ = నూతినుండి; తరింపవే = ఉద్ధరింపుము.

10.2-1149-ఉ.| వైరముచేతఁజేదినృపవర్గముఁ గామముచేత - వైరము = శత్రుత్వాతిశయము; చేతన్ = వలన; చేదినృప = శిశుపాలుడు; వర్గమున్ = మొదలగురాజులు; కామము = అనురాగాతిశయము; చేతన్ = వలన; గోపికల్ = గొల్లభామలు; మీఱినభక్తినాశ్రితులు - మీఱిన = అతిశయించెడి; భక్తిన్ = భక్తితో; ఆశ్రితులు = భక్తులు; మిమ్మునహర్నిశమున్ - మిమ్మున్ = మిమ్ము; అహర్నిశము = ఎల్లప్పుడు, రాత్రింబవళ్ళు; మనంబులందారఁగనీక - మనంబులన్ = మనస్సులు; అందున్ = అందు; ఆరగన్ = నిండుగా; అనీక = పెక్కు; రూపగుణతత్పరులై - రూప = రూపములు; గుణ = గుణములుకల; తత్ = మీ అందు; పరులు = ఆసక్తికలవారు; ఐ = అయ్యి; మిముఁబొందుకైవడిన్ - మిమున్ = మిమ్ము; పొందు = పొందునట్టి; కైవడిన్ = విధముగ; భూరివివేక = కృష్ణా; దేవతలందనేర్తురే - దేవతలు = దేవతలు; అందన్ = పొందుటకు; నేర్తురే = చాలుదురా.

10.2-1150-క.| కాన = కాబట్టి; భవత్పదపద్మ - భవత్ = నీ యొక్క; పద = పాదములు అను; పద్మ = పద్మములను; ధ్యానంబుననగాని - ధానంబునన్ = ధ్యానించుటచేత; కాని = తప్పించి; శాస్త్రతత్త్వంబులచేఁగానరు - శాస్త్ర = వేదశాస్త్రముల; తత్వంబుల = తత్వముల; చేన్ = చేత; కానరు = దర్శించలేరు; శ్రుతిసంవేద్యంబైన - శ్రుతి = శ్రుతిచేత {శ్రు. పాదోస్య విశ్వభూతాని త్రిపాదస్యామృతం దివి.}; సంవేద్యంబు = తెలియబడునది; ఐన = అగు; భవత్పదముఁజిన్మయాకార - భవత్ = నీ యొక్క; పదమున్ = పాదములను; చిన్మయాకార = కృష్ణా {చిన్మయాకారుడు - జ్ఞాన స్వరూపుడు, కృష్ణుడు}; హరీ = కృష్ణా.

10.2-1151-వ.| దేవా = భగవంతుడా; యే - ఏ = ఏ; నరుండైననేమి - నరుండు = మానవుడు; ఐననేమి = అయినాసరే; శ్రద్ధాగరిష్ఠచిత్తుండై - శ్రద్ధా = శ్రద్ధతో; గరిష్ఠ = స్థిరమైన; చిత్తుండు = మనస్సుకలవాడు; ఐ = అయ్యి; మిమ్ముసేవించునట్టి - మిమ్మున్ = మిమ్ములను; సేవించున్ = కొలుచునో; అట్టి = అటువంటి; మహాత్ముండు = గొప్పవాడు; విధిచోదితంబయిన - విధి = దైవముచేత; చోదితంబు = ప్రేరేపింపబడినది; అయిన = అగు; ప్రమాణంబువలన - ప్రమాణంబు = నియమము; వలన = వలన; విముక్తుండై - విముక్తుండు = విడివడినవాడు; ఐ = అయ్యి; వర్తించునట్లుగావున - వర్తించున్ = ఉండును; అట్లు = ఆ విధముగా; కావునన్ = అగుటచేత; యోగీశ్వరుండవైన - యోగి = మునులకు; ఈశ్వరుండువు = ప్రభువవు; ఐన = అయిన; నీవీశితవ్యులమైన - నీవు = నీవు; ఈశితవ్యులము = రాజమాత్రులము; ఐన = అయిన; మమ్ము = మమ్ము; నిష్పాపులంజేయుమని - నిష్పాపులన్ = పాపములు లేనివారిగ; చేయుము = చేయుము; అని = అని; నుతించి = స్తుతించి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను;

10.2-1152-మత్త.| కంటిగంటి = చూడగలిగితిని; భవాబ్ధి - భవ = సంసారము అను ; అబ్ధిన్ = సముద్రమును; దాఁటఁగఁగంటి - దాటగన్ = తరించుటను; కంటిన్ = ఎరిగితిని; ముక్తినిధానముంగంటి - ముక్తి = మోక్షమునకు; నిధానమున్ = నిధివంటిదానిని; కంటిన్ = కనుగొంటిని; నీ = నీ యొక్క; కరుణావలోకముఁగంటిబాపము - కరుణా = దయాపూరిత; అవలోకమున్ = చూపులను; కంటి = పొందితిని; పాపము = పాపములు; వీడ - వీడన్ = తొలగిపోగా; ముక్కంటి = శివుడు; తామరచూలియుంబొడఁగాననట్టి - తామరచూలియున్ = బ్రహ్మదేవుడు; పొడగాననట్టి = చూడజాలనట్టి; మహాత్మ - మహాత్మా = గొప్పవాడ; నా = నా; యింటికింజనుదెంచితీశ్వర - ఇంటి = గృహమున; కిన్ = కు; చనుదెంచితి = వచ్చితివి; ఈశ్వర = భగవంతుడా; యేఁగృతార్థతఁబొందితిన్ - ఏన్ = నేను; కృతార్థుతన్ = ధన్యుతను; పొందితిన్ = పొందాను.

10.2-1153-వ.| దేవా = భగవంతుడా; యేను - ఏను = నేను; భవద్దాసుండనేది - భవత్ = నీ యొక్క; దాసుండను = సేవకుడను; ఏది = ఏది; పంచినంజేయుదునిచ్చటికి - పంచినన్ = చేయమన్న; చేయుదు = చేస్తాను; ఇచ్చటి = ఇక్కడి; కిన్ = కి; మీరలు = మీరు; విజయంబుచేసిన = వచ్చిన; కార్యంబానతీయవలయునని - కార్యంబు = పని; ఆనతీయవలెను = చెప్పండి; అని = అని; కరంబులు = చేతులు; మొగిచి = జోడించి; విన్నవించినంబుండరీకాక్షుండతనివాక్యంబులకు - విన్నవించినన్ = అడుగగా; పుండరీకాక్షుండు = కృష్ణుడు; అతని =

అతని; వాక్యంబులు = మాటల; కున్ = కి; సంతసిల్లి = సంతోషించి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ ; అనియె = పలికెను.

10.2-1154-సీ.| బలిదైత్య = బలిదానవుడ; విను = వినుము; మున్ను = మునుపు; ప్రథమయుగంబుననా - ప్రథమయుగంబునన్ = కృతయుగమునందు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; మరీచికి - మరీచి = మరీచి ప్రజాపతి ; కిన్ = కి; భార్యయైన - భార్య = పెండ్లాము; ఐన = అయిన; వర్ణ = వర్ణాదేవి; యనునింతివలననందనులార్వురుద్భవమైరి - అను = అనెడి; ఇంతి = స్త్రీ; వలనన్ = వలన; నందనులు = పుత్రులు; ఆరుగురు = ఆరుమంది (6); ఉద్భవమైరి = జన్మించిరి; వారొక్కనాఁడబ్జభవుఁడు - వారు = వారు; ఒక్క = ఒకానొక; నాడు = రోజు; అబ్జభవుడు = బ్రహ్మదేవుడు; తనపుత్రిపై - తన = తన యొక్క; పుత్రి = కుమార్తె; పైన్ = మీద; మోహమునఁగూడి - మోహమునన్ = మోహముతో; కూడి = కలిసి; రతికేళి = క్రీడించుట; యొనరింప - ఒనరింపన్ = చేయగా; వీరునవ్వుటయుఁగ్రోధమంది - వీరున్ = వీరు; నవ్వుటన్ = నవ్వుటచేత; క్రోధమున్ = కోపము; అంది = వచ్చి; యాసురయోనియందుఁబుట్టుండని - ఆసుర = అసుర వంశపు ; యోనిన్ = గర్భము; అందున్ = లో; పుట్టుండు = పుట్టండి; అని = అని; ఘనశాపమిచ్చెనవ్వనజజుండు - ఘన = గొప్ప; శాపమున్ = శాపమును; ఇచ్చెన్ = ఇచ్చెను; ఆ = ఆ; వనజజుండు = బ్రహ్మదేవుడు {వనజజుడు - వనజము (పద్మము)న పుట్టినవాడు, బ్రహ్మ}.

10.2-1154.1-తే.| తన్నిమిత్తముననను - తత్ = ఆ; నిమిత్తంముననను = కారణముచేత; వారుదగిలి - వారున్ = వారు; తగిలి = ఆసక్తులై; హేమకశిపునకుఁబుట్టిరంతనా - హేమకశిపున్ = హిరణ్యకశిపున; కున్ = కు; పుట్టిరి = జన్మించిరి; అంతన్ = అంతట; ఆ = ఆ; కౌకసులకునొదవ - కౌకసులకు = దేవతలకు; ఒదవన్ = సహాయముకలుగునట్లు; వీరలఁదెచ్చి - వీరలన్ = వీరిని; తెచ్చి = తీసుకొచ్చి; యయ్యోగమాయ - ఆ = ఆ దివ్యమైన; యోగమాయ = యోగమాయ; యడరి - అడరి = విజృంభించి; దేవకిగర్భమునందుఁజొనుప - దేవకి = దేవకీదేవి; గర్భమున్ = గర్భము; అందున్ = లో; చొనుపన్ = ప్రవేశపెట్టగా.

10.2-1155-క.| దొరఁకొని - దొరకొని = పట్టుదల పూని; కంసుఁడు - కంసుడు = కంసుడు; దోడ్తోఁబొరిగొనెఁదత్పుత్రశోకమునఁదన - తోడ్తోన్ = వెంటవెంటనే; పొరిగొనె = చంపెను; తత్ = ఆ; పుత్రశోకమునన్ = పుత్రశోకముతో {పుత్రశోకము - పుత్రులు పోయిన దుఃఖము}; తన = తన యొక్క; చిత్తంబెరియఁగ - చిత్తంబున్ = మనస్సు; ఎరియగన్ = తపింపగా; దేవకి = దేవకీదేవి; వారల - వారలన్ = వారిని; దరిశింపఁగఁగోరి - దరిశింపన్ = చూడవలెనని; కోరి = అపేక్షించి; పనుపఁదగనసురేంద్రా - పనుపన్ = పంపించగా; తగన్ = శీఘ్రమే; అసురేంద్రా = దానవరాజా.

10.2-1156-క.| వచ్చితిమి = వచ్చాము; వారిఁగ్రమ్మఱఁదెచ్చెదమని - వారిన్ = వారిని; క్రమ్మఱన్ = మరల; తెచ్చెదము = తీసుకెచ్చెదము; అని = అని; తల్లి = అమ్మ; కోర్కిఁదీర్పఁగనిపుడేమిచ్చటికిని - కోర్కిన్ = కోరికను; తీర్పగన్ = తీర్చగానే; ఇపుడె = వెంటనె; ఏము = మేము; ఇచ్చటికిని = ఇక్కడకు; నీకడఁబొరపొచ్చెము - నీ = నీ; కడన్ = వద్ద; పొరపొచ్చెము =

పొరపాట్లు; **లేకున్నవారెపో** - లేకన్ = లేకుండ; ఉన్నవారెపో = ఉన్నారుకదా; **వీరనఘా** - వీరున్ = వీరే; అనఘ = పుణ్యుడా.

10.2-1157-క.| **వీరలఁదోకొని** - వీరలన్ = వీరిని; తోకొని = కూడతీసుకెళ్ళి; **యిపుడే** - ఇపుడె = శీఘ్రమే; **ధారుణికిన్నేగి** - ధారుణి = భూలోకమున; కిన్ = కు; ఏగి = వెళ్ళి; జనని = అమ్మ; **తాపము** - తాపమున్ = విచారమును; వాపన్ = పోగొట్టగా; **వీరలునంతట** - వీరలున్ = వీరు; అంతట = అంతట; **శాపముఁదీఱి** - శాపమున్ = శాపము; తీఱి = తొలగి; మదీయ = నా యొక్క; **ప్రసాదధీయుతులగుచున్** - ప్రసాద = అనుగ్రహమువలన; ధీ = దివ్యజ్ఞానముతో; యుతులు = కూడినవారు; అగుచున్ = ఔతు.

10.2-1158-క.| **పొలుపుగ** - పొలుపుగన్ = చక్కగా; **సుగతింబొందఁగఁగలరని** - సుగతిన్ = మోక్షమును; పొందగగలరు = పొందగలరు; అని = అని; హరి = కృష్ణుడు; **యానతిచ్చి** - ఆనతిచ్చి = చెప్పి; **కరుణాన్వితుఁడై** - కరుణా = దయతో; ఆన్వితుడు = కూడినవాడు; ఐ = అయ్యి; **బలిచేననుమతిఁగొని** - బలి = బలిచక్రవర్తి; చేన్ = చేత; అనుమతిన్ = అనుమతి; కొని = తీసుకొని; **వారలఁదోకొని** - వారలన్ = వారిని; తోకొని = కూడతీసుకుని; **వచ్చెనిద్ధరామండలికిన్** - వచ్చెన్ = వచ్చెను; ఈ = ఈ; ధరామండలి = భూమండలమున; కిన్ = కు.

10.2-1159-వ.| అట్లు = ఆ విధముగ ; **వారలందోడితెచ్చి** - వారలన్ = వారిని; తోడి = కూడా; తెచ్చి = తీసుకొచ్చి; **తల్లికిట్లనియె** - తల్లి = అమ్మ; కిన్ = తో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1160-క.| **కనుఁగొనుము** - కనుగొనుము = చూడుము; వీరె = వీరలే; నీ = నీ యొక్క; **నందనులని** - నందనులు = కొడుకులు; అని = అని; **జనయిత్రికడ** - జనయిత్రి = అమ్మ; కడన్ = దగ్గర; **ముదంబున** - ముదంబునన్ = సంతోషముతో; **వారిన్నునిచిననద్దేవకియును** - వారిన్ = వారలను; ఉనిచినన్ = ఉంచగా; ఆ = ఆ; దేవకీదేవియును = దేవకీదేవి; **ఘనపుత్రస్నేహ** - ఘన = మిక్కుటమైన; పుత్ర = పుత్రులందలి; స్నేహ = మైత్రి, ప్రీతి అను; **మోహకలితాత్మకయై** - మోహ = మోహముతో; కలిత = కూడుకొన్న; ఆత్మ = మనసుకలామె; ఐ = అయ్యి.

10.2-1161-క.| **చన్నులు** - చన్నులున్ = స్తనములు; **దిగ్గనఁజేపఁగఁగన్నులనానందబాష్ప** - దిగ్గనన్ = చటుక్కున; చేపగన్ = పాలతోనిండిపోగా; కన్నులన్ = కన్నులమ్మట; ఆనంద = సంతోషముతోకూడిన; బాష్ప = కన్నీటి; **కణములుదొరఁగంగ్రన్నన** - కణములున్ = బిందువులు; తొరగన్ = కారుతుండగా; క్రన్నన = శీఘ్రముగ; **కౌఁగిటనిడి** - కౌగిటన్ = కౌగిలిలో; ఇడి = తీసుకొని; **ననుఁగన్నన్నలు** - ననున్ = నన్ను; కన్న = కన్నట్టి; అన్నలు = తండ్రులు; **వచ్చిరనుచుఁగౌతుకమొప్పన్** - వచ్చిరి = వచ్చారు; అనుచున్ = అనుచు; కౌతుకము = వేడుకలు; ఒప్పన్ = కలుగగా.

10.2-1162-వ.| అట్లు = ఆ విధముగ ; **కౌఁగిటంజేర్చి** - కౌగిటన్ = కౌగిలిలోనికి; చేర్చి = తీసుకొని; **నిజాంకపీఠంబుననునిచి** - నిజ = తన; అంకపీఠమునన్ = ఒడిలో; ఉనిచి = కూర్చుండబెట్టుకొని; **శిరంబులు** -

శిరంబులున్ = తలలు; మూర్కొని = వాసనచూసి; **చిబుకంబులు** - చిబుకంబులున్ = గడ్డములు; **పుణుకుచుంబ్రేమాతిశయమున** - పుణుకుచున్ = నొక్కుతు; ప్రేమ = ప్రేమ; అతిశయమునన్ = విశేషించుటచేత; **మేనంబులకలొలయంజన్నిచ్చిన** - మేనన్ = దేహమునందు; పులకలు = గగుర్పాటు; ఒలయన్ = వ్యాపించగా; చన్ను = స్తన్యము; ఇచ్చినన్ = ఇవ్వగా; వారును = వారు; **వైష్ణవమాయామోహితులై** - వైష్ణవ = విష్ణుమూర్తి యొక్క; మాయా = మాయచేత; మోహితులు = మోహములో పడినవారు; ఐ = అయ్యి; **స్తన్యపానంబు** - స్తన్య = చనుబాలు; పానంబు = తాగుట; **సేయుచు** - చేయుచున్ = చేస్తూ; **భగవంతుడయిన** - భగవంతుడు = సాక్షాత్భగవతుడే; అయిన = ఐన; **రథాంగపాణి** - రథాంగపాణిన్ = చక్రపాణిని, కృష్ణుని; **యంగసంగంబున** - అంగ = దేహమును; సంగంబునన్ = సంస్పర్శంబువలన; **విగతకల్మషులై** - విగత = తొలగిన; కల్మషులు = పాపములు కలవారు; ఐ = అయ్యి; **విధిశాపసాగరంబు** - విధి = బ్రహ్మదేవుని; శాప = శాపము అను; సాగరంబున్ = సముద్రమును; **హరిదయాకటాక్షంబను** - హరి = కృష్ణుని; దయా = దయతోకూడిన; కటాక్షంబు = కడకంటిచూపు; అను = అనెడి; **నావచేతందరించి** - నావ = పడవ; చేతన్ = వలన; తరించి = దాటి; **నిజస్వరూపంబులు** - నిజ = తమ; స్వరూపంబులు = స్వంతరూపములను; ధరించి = పొంది; **కృష్ణునకుఁదలిదండ్రులకు** - కృష్ణున్ = కృష్ణుని; కున్ = కి; తల్లిదండ్రుల్ = తల్లిదండ్రుల; కున్ = కు; **వందనంబాచరించి** - వందనంబు = నమస్కారములు; ఆచరించి = చేసి; **గగనపథంబున** - గగనపథంబునన్ = ఆకాశమార్గమున; **నిజస్థానంబునకరిగిరంత** - నిజ = తమ; స్థానంబున్ = నివాసమున; కున్ = కు; అరిగిరి = వెళ్ళిపోయిరి; అంతన్ = పిమ్మట; దేవకీదేవి = దేవకీదేవి; **తనమనంబున** - తన = తన యొక్క; మనంబునన్ = మనసునందు.

10.2-1163-క.| చచ్చిన = చనిపోయిన; **బాలురఁగ్రమ్మఱఁదెచ్చుటగడుఁజిత్రమనుచు** - బాలురన్ = పిల్లలను; క్రమ్మఱన్ = మరల; తెచ్చుట = బతికించితీసుకొచ్చుట; కడు = మికలి; చిత్రము = అద్భుతమైనది; అనుచున్ = అని; దేవకి = దేవకీదేవి; **మదిలోనచ్చెరువడి** - మది = మనసు; లోనే = లో; అచ్చరుపడి = ఆశ్చర్యపోయి; **యిది** - ఇది = ఈ పని; **యంతయునచ్చపు** - అంతయున్ = అంత; అచ్చపు = స్పష్టమైన; **హరిమాయగాక** - హరి = విష్ణుమూర్తి యొక్క; మాయ = మాయయే; కాక = ఐఉండాలి; **యని** - అని = అని; **తలఁచె** - తలచె = అనుకొనెను; నృపా = రాజ.

10.2-1164-క.| **పరమాత్ముఁడఖిలజగదీశ్వరుఁడగు** - పరమాత్ముడు = సర్వోత్కృష్టమైనఆత్ముడు; అఖిలజగదీశ్వరుడు = ఎల్లలోకాలకిప్రభువు; అగు = ఐన; కృష్ణుండు = కృష్ణుడు; **సేయు** - చేయు = చేసెడి; **సత్కృత్యంబుల్** - సత్ = మంచి; కృత్యంబులు = పనులు; **పరికింపనెన్నఁబెక్కులు** - పరకింపన్ = విచారించగా; ఎన్నన్ = గణించగా; పెక్కులు = అనేకముల్లైనవి కలవు; ధరణీవర = రాజా; **యనిన** - అనినన్ = అనగా; రాజు = రాజు; **తా** - తాన్ = తాను; **మునికనియెన్** - ముని = ఋషి; కిన్ = తో; అనియెన్ = పలికెను.

10.2-1165-సీ.| **మునినాథ** - ముని = ఋషి; నాథ = ప్రభువా; పార్థుండు = అర్జునుడు {అర్జునుడు - పృథ (కుంతీదేవి) కొడుకు, అర్జునుడు}; వనజనాభుని = కృష్ణుని; **సహోదరి** - సహోదరిన్ = చెల్లెలును; **సుభద్రనునే** - సుభద్రన్ = సుభద్రను; ఏ = ఏ; **విధమునఁబెండ్లియయ్యెనునా** - విధమునన్ = విధముగా; పెండ్లియయ్యెను = పెండ్లాడెను; ఆ = ఆ యొక్క;

విధంబంతయు - విధంబున్ = విధము; అంతయున్ = అంతా; నాకునుదెలియంగనెఱిఁగింపు - నా = నా; కునున్ = కు; తెలియంగన్ = తెలియునట్లు; ఎఱిగింపు = తెలుపుము; ధీవిశాల - ధీ = వివేకజ్ఞానము; విశాల = అధికముగా కలవాడ; యనవుడునా - అనవుడు = అని అడుగగా ; ఆ = ఆ; వ్యాసతనయుఁడాతనిఁజూచి - వ్యాసతనయుడు = శుకమహర్షి; ఆతనిన్ = అతనిని; చూచి = చూసి; వినవయ్య - వినవు = వినుము; అయ్య = తండ్రి; నృప = రాజా; దేవవిభునిసుతుఁడు = అర్జునుడు {దేవవిభునిసుతుఁడు - దేవవిభుని (ఇంద్రుని) సుతుడు (పుత్రుడు), అర్జునుడు}; మును = మునుపు; తీర్థయాత్రా = తీర్థయాత్రలువెళ్ళుటందు; సముత్సుకుండై - సమ = మిక్కిలి; ఉత్సుకుండు = ఆసక్తికలవాడు; ఐ = అయ్యి; చని = వెళ్ళి; రమణఁబ్రభాసతీర్థముననుండి - రమణన్ = చక్కగా; ప్రభాసతీర్థమునన్ = ప్రభాసతీర్థమున; ఉండి = ఆగి.

10.2-1165.1-తే.| యా - ఆ = ఆ; తలోదరితోడి - తలోదరి = యువతి {తలోదరి - పల్చని ఉదరము కలామె, స్త్రీ}; తోడి = తోటి; నెయ్యంబు - నెయ్యంబున్ = స్నేహభావము; కలిమిఁజూడఁగోరుచు - కలిమిన్ = కలిగి ఉండుటచేత ; చూడన్ = చూడవలెనని; కోరుచున్ = అపేక్షించుచు; రాముండు = బలరాముడు; సుందరాంగిఁగౌరవేంద్రునకీ - సుందరాంగిన్ = సుందరిని {సుందరాంగి - అందమైన అంగి (దేహము కలామె) , స్త్రీ}; కౌరవేంద్రున్ = దుర్యోధనుని; కిన్ = కి; ఈన్ = ఈయవలెనని; సమకట్టెననుచుఁదనకునెఱుఁగరానా - సమకట్టెన్ = సంకల్పించుకొనెను; అనుచున్ = అని; తన = తన; కున = కు; ఎఱుగన్ = తెలిసి; రాన్ = రాగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; పురందరసుతుండు = అర్జునుడు {పురందరసుతుండు - పురందరుని (ఇంద్రుని) సుతుడు (పుత్రుడు), అర్జునుడు}.

10.2-1166-వ.| అట్లు = ఆ విధముగ ; సుభద్రా = సుభద్రాదేవిని; దర్శనోత్సాహంబుదన - దర్శన = చూడవలెనని; ఉత్సాహంబున్ = కుతూహలముతో; తన = తన యొక్క; మనంబున - మనంబునన్ = మనసునందు; సందడిగొనంద్రిదండివేషంబు - సందడిగొనన్ = తొందరపెట్టగా; త్రిదండి = త్రిదండసన్యాసి {త్రిదండి - మనోదండము (శిక్షించుట) వాగ్దండము కర్మదండము అను మూడు దండములు కల సన్యాసి}; వేషంబున్ = వేషము; ధరియించి - ధరియించి = వేసికొని; ద్వారకాపురంబునకుంజనుదెంచి - ద్వారకాపురంబున్ = ద్వారకానగరమున; కున్ = కు; చనుదెంచి = వచ్చి; యప్పౌరజనంబులు - ఆ = ఆ; పురజనంబులున్ = పౌరులు; భక్తిస్నేహంబులననిశంబుఁ బూజింపందన - భక్తి = భక్తితో; స్నేహంబులన్ = మైత్రితో; అనిశంబున్ = ఎల్లప్పుడు; పూజింపన్ = కొలుచుచుండగా; తన = తన యొక్క; మనోరథసిద్ధి - మనోరథ = కోరిక; సిద్ధి = నెరవేరుట; యగునంతకుంగనిపెట్టుకొని - అగున్ = అయ్యే; అంతకున్ = అంతవరకు; కనిపెట్టుకొని = ఎదురుచూచుచు; వానకాలంబు = వర్షాకాలము; సనునంతకునప్పట్టణంబుననుండు - చనున్ = వెళ్ళిపోవు; అంతకున్ = తవరకు; ఆ = ఆ; పట్టణంబునన్ = పట్టణములో; ఉండు = ఉండెడి; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.2-1167-క.| రాముఁడు - రాముడు = బలరాముడు; తత్కపటాకృతిఁదా - తత్ = ఆ; కపటాకృతిన్ = మారువేషమును; తాన్ = తను; మదిఁదెలియంగలేకదగనొకనాఁడా - మదిన్ = మనసునందు; తెలియంగన్ = తెలిసికొన; లేక = లేకపోవుటచే; తగన్ = చక్కగా; ఒక = ఒకానొక; నాడున్ = రోజున; ఆ = ఆ; భూమీవర = రాజ; తాపసుఁబోరామింగని -

తాపసున్ = సన్యాసి; పోరామిన్ = రాకపోకలందు; కని = చూసి; యాత్మమందిరమునకుఁ దెచ్చెన్ - ఆత్మ = తన; మందిరమున్ = గృహమున; కున్ = కు; తెచ్చెన్ = తీసుకొచ్చెను.

10.2-1168-ఆ.| తెచ్చి = తీసుకొచ్చి; భిక్షసేయ - బిక్షసేయన్ = బిక్షాభోజనముకిపిలువ; దేవేంద్రతనయుండు గుడుచుచుండి - దేవేంద్రతనయుండు = అర్జునుడు; కుడుచుచుండి = తింటూ; యచటఁగోరి - అచటన్ = అక్కడ; కోరి = కావాలని; మెలఁగుననసమబాణు - మెలగు = తిరుగుచున్న; అసమబాణు = మన్మథుని {అసమబాణుడు - అసమ (బేసి సంఖ్యగల) బాణములుకలవాడు,మన్మథుడు}; మోహనాస్త్రంబుకైవడి - మోహనా = మోహనము అను {మన్మథుని పంచబాణములు - 1ఉన్మాదన 2తాపన 3శోషణ 4స్తంభన 5సమ్మోహనము}; అస్త్రంబు = బాణము; కైవడిన్ = వలె; వీరమోహినన - వీరమోహిని = వీరమోహిని {వీరమోహిని - వీరులను మోహింపజేయునామె}; అనన్ = అనగా; విహారలీల - విహార = విహరించెడి; లీలన్ = విలాసమును.

10.2-1169-వ.| అట్లు = ఆ విధముగ ; సుభద్ర = సుభద్ర; విహరించుచున్న = మెలగుచున్న; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

10.2-1170-చ.| జలరుహపత్రనేత్రుననుసంభవ - జలరుహపత్రనేత్రు = కృష్ణుని; అనుసంభవ = తోబుట్టువు, చెల్లెలు; చారువధూలలామ - చారు = అందమైన; వధూ = పెళ్ళికానమ్మాయి, కన్య; లలామ = శ్రేష్ఠురాలు; సల్లలిత = మిక్కలిమనోజ్ఞమైన; విహార = విహరించుటలు; విభ్రమ = వేగముగాతిరుగుటలు; విలాసములాత్మకు - విలాసములున్ = వినోదముల; ఆత్మ = మనస్సున; కున్ = కు; విందుసేయనబ్బలరిపునందనుండుగని - విందుచేయన్ = సంతోషముకలిగించగా; ఆ = ఆ; బలరిపునందనుండు = అర్జునుడు; కని = చూసి; భావజసాయకబాధ్యమాన - భావజ = మన్మథుని {భావజుడు - భావమునందు పుట్టువాడు, మన్మథుడు}; సాయక = బాణము; బాధ్యమాన = బాధింపబడుచుండుటచే; విహ్వలహృదయాబ్జుఁడై - విహ్వల = కలతచెందిన; హృదయ = హృదయము అను; అబ్జుడు = పద్మము కలవాడు; ఐ = అయ్యి; నిలిపెనత్తరుణీమణియందుఁజిత్తమున్ - నిలిపెన్ = ఉంచెను, లగ్నముచేసెను; ఆ = ఆ యొక్క; తరుణీ = యౌవనవతి; మణి = ఉత్తమురాలి; అందున్ = ఎడల; చిత్తమున్ = మనస్సునందు.

10.2-1171-ఉ.| ఆ = ఆ; తరుణీశిరోమణియునర్జుననర్జునచారుకీర్తి - తరుణీ = యువతీ {తరుణి - తరుణ వయస్కురాలు, యువతి}; శిరోమణియున్ = శ్రేష్ఠురాలు; అర్జునున్ = అర్జునుని {అర్జునుడు - తెల్లనివాడు}; అర్జున = తెల్లని; చారు = చక్కటి; కీర్తిన్ = కీర్తికలవానిని; విఖ్యాతునినింద్రనందనునకల్మషమానసుఁగామినీమనోజాతునిఁజూచి - విఖ్యాతుని = మిక్కలిప్రసిద్ధుని; ఇంద్రనందనున్ = ఇంద్రపుత్రుని; అకల్మషమానసున్ = నిర్మలమనసుకలవానిని; కామినీమనోజాతుని = స్త్రీలకి మన్మథుడైనవాని; చూచి = చూసి; పుష్పశర = మన్మథుని; సాయక = బాణములచేత; జర్జరితాంతరంగ - జర్జరిత = తూట్లుచేయబడిన; అంతరంగ = మనసుకలది; యై - ఐ = అయ్యి; భీతిలియుండె - భీతిలి = బెదురుకలిగి; ఉండెన్ =

ఉండెను; సిగ్గుమురిపెంబును - సిగ్గు = సిగ్గు; మురిపెంబును = కులుకులు; మోహముఁదేఱు - మోహము = మోహము; తేఱు = తోపించు; చూపులన్ = చూపులతో.

10.2-1172-వ.| అట్లా - అట్లు = ఆ విధముగా; ఆ = ఆ; నృపసత్తమ - నృప = రాజ; సత్తమ = శ్రేష్ఠుడు; మత్తకాశినులొండొరుల - మత్తకాశినిలున్ = ఉత్తమయువతి లు {మత్తకాశిని - మదములేకయే మదము కలిగియున్నట్లు ప్రకాశించు స్త్రీ విశేషము }; ఒండొరులన్ = పరస్పరము; చిత్తంబులు = మనస్సులు; చిత్తజాయత్తంబులై - చిత్తజ = మన్మథునికి; ఆయత్తంబులు = అధీనములు; ఐ = అయ్యి; కోర్కులుదత్తరింపందాల్మిులు - కోర్కులున్ = కోరికలు; తత్తరింపన్ = తడబాడుపెడుతుండగా; తాల్మిులు = ధైర్యములు; వీడ - వీడన్ = వదలిపోగా; సిగ్గునంజిట్టుముట్టాడుచున్న - సిగ్గునన్ = సిగ్గుతో; చిట్టిముట్టాడుచున్న = తొందరపడుతున్న; యంతనొక్కనాఁడు - అంతన్ = ఆ సమయమున; ఒక్క = ఒకానొక; నాడు = దినమున; దేవతామహోత్సవ - దేవతా = దేవుని; మహోత్సవ = పెద్దపండుగ; నిమిత్తంబత్తలోదరి - నిమిత్తంబు = కోసము; ఆ = ఆ; తలోదరి = పడతి; పురంబు = పట్టణము; వెలుపలికినరుగుదెంచిననర్జునుండుగృష్ణ - వెలుపలి = బయట; కిన్ = కు; అరుగుదెంచినన్ = రాగా; అర్జునుండు = అర్జునుడు; కృష్ణ = కృష్ణుని యొక్క; దేవకీ = దేవకీదేవి యొక్క; వసుదేవుల = వసుదేవుని యొక్క; యనుమతంబు - అనుమతంబున్ = అంగీకారము; వడసి - పడసి = పొంది; తోడనందానును - తోడనన్ = కూడా; తానును = అతనుకూడ; చని = వెళ్ళి; యప్పుడు - అప్పుడు = అటుపిమ్మట.

10.2-1173-సీ.| సాంద్రశరచ్చంద్ర - సాంద్ర = దట్టమైన; శరత్ = శరదృతువునందలి; చంద్ర = చంద్రుని; చంద్రికా = వెన్నెలల; స్ఫూర్తిచే - స్ఫూర్తి = ప్రకాశముచేత; రాజిల్లు = విలసిల్లునట్టి; పూర్ణిమారజనివోలెఁబూర్ణేందు - పూర్ణిమా = పౌర్ణమినాటి; రజని = రాత్రి; పోలెన్ = వలె; పూర్ణ = నిండు; ఇందు = చంద్రుని; బింబావతీర్ణమై - బింబా = బింబములోనుండి; అవతీర్ణము = కిందకిదిగినది; ఐ = అయి; యిలమీఁద - ఇల = నేల; మీదన్ = పైన; భాసిల్లు = ప్రకాశించెడి; హరిణడింభంబుఁబోలె - హరిణ = జింక; డింభకము = పిల్ల; పోలెన్ = వలె; సులలిత = మిక్కిలి మనోజ్ఞమైన; మేఘమండలమునునెడఁబాసి - మేఘ = మేఘములు; మండలమున్ = తిరుగు స్థానమును; ఎడబాసి = తొలగి; వసుధఁగ్రుమ్మరు - వసుధన్ = నేలమీద; గ్రుమ్మరు = తిరుగుచున్న; తటిద్వల్లి - తటిత్ = మెరుపు; వల్లి = తీగ; వోలె - పోలెన్ = వలె; మాణిక్యరచిత - మాణిక్య = మాణిక్యములచేత; రచిత = అలంకరింపబడిన; సన్మహితచైతన్యంబు - సత్ = మిక్కలి; మహిత = గొప్ప; చైతన్యంబున్ = జీవమును; వొందిన - పొందిన = పొందినట్టి; పుత్తడిబొమ్మవోలె - పుత్తడి = బంగారు; బొమ్మ = బొమ్మ; పోలెన్ = వలె.

10.2-1173.1-తే.| లలిత = లాలిత్యము; విభ్రమ = చురుకుదనము; రుచి = దేహకాంతివిశేషము; కళాలక్షణములఁబొసఁగ - కళా = తేజోవిశేషము; లక్షణములన్ = సుభలక్షణములుతో; పొసగన్ = సరిపోలునట్టి; రూపైన = అందమైన; శృంగారరసముఁబోలెనర్థిఁజరియించుచున్న - శృంగారరసము = శృంగారరసము; పోలెన్ = వలె; అర్థిన్ = ప్రీతితో; చరియించుచున్న = మెలగుచున్న; పద్మాయతాక్షిఁబ్రకటసద్గుణభద్ర - పద్మాయతా = పద్మాలవలె విశాలమైన; అక్షిన్ =

కన్నులుకలామెను; ప్రకట = చక్కగాతోచెడి; సద్గుణ = సుగుణములుతో; భద్రన్ = శుభకరురాలుని; సుభద్రఁజూచి - సుభద్రన్ = సుభద్రాదేవిని; చూచి = చూసి.

10.2-1174-వ.| అప్పుడు = అప్పుడు; డాయంజని - డాయన్ = దగ్గరకు; చని = వెళ్ళి; యరదంబుపై - అరదంబు = రథము {రథము (ప్ర) - అరదము (వి) }; పైన్ = మీద; నిడుకొని - ఇడుకొని = కూర్చో పెట్టుకొని; పోవుచుండంగనుంగొని - పోవుచుండన్ = వెళ్ళిపోతుండగా; కనుంగొని = చూసి; యదుబలంబులు - యదు = యాదవుల; బలంబులున్ = సైన్యములు; మదంబుననంటందాఁకిననప్పుడయ్యాఖండలనందనుండు - మదంబునన్ = గర్వముతో; అంటన్ = వెన్నంటి; తాకినన్ = ఎదుర్కొనిన; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; ఆఖండలనందనుండు = అర్జునుడు {ఆఖండలనందనుండు - ఇంద్రుని కొడుకు, అర్జునుడు}; ప్రచండగాండీవకోదండనిర్ముక్త - ప్రచండ = మిక్కలి తీవ్రమైన; గాండీవ = గాండీవము అను {అర్జునుడివిల్లు - గాండీవము}; కోదండ = విల్లునుండి; నిర్ముక్త = విడువబడిన; కాండంబులందూలించి - కాండంబులన్ = బాణములచే; తూలించి = ఓడించి; యఖండ - అఖండ = సంపూర్ణమైన; బాహుదండ = భుజబలముచేత; విజయప్రకాండుండై - విజయప్రకాండుండు = విజయముపొందినవాడు; ఐ = అయ్యి; ఖాండవప్రస్థపురంబున కరిగెనట - ఖాండవప్రస్థ = ఇంద్రప్రస్థము అను; పురంబున్ = పట్టణమున; కున్ = కు; అరిగెన్ = వెళ్ళెను; అట = అక్కడ; బలభద్రుండవ్వార్త - బలభద్రుండు = బలరాముడు; ఆ = ఆ యొక్క; వార్తన్ = వృత్తాంతమును; విని = విని; విలయ = ప్రళయ; సమయసమీరసఖునికైవడింబటురోష - సమయ = కాలపు; సమీరసఖుని = అగ్ని {సమీరసఖుడు - వాయువు మిత్రుడు, అగ్ని}; కైవడిన్ = వలె; పటు = అధికమైన; రోష = కోపముతో; భీషణాకారుండై - భీషణ = భయంకరమైన; ఆకారుండు = ఆకారముకలవాడు; ఐ = అయ్యి; క్రోధించినంగని - క్రోధించినన్ = కోపగించుకోగా; కని = చూసి; కృష్ణుండాదిగాఁగల - కృష్ణుండు = కృష్ణుడు; ఆదిగాగల = మొదలగు; బంధుజనంబులతని - బంధు = బంధువుల; జనంబులు = సమూహములు; అతని = అతని యొక్క; చరణంబులకుంబ్రణమిల్లి - చరణంబుల్ = కాళ్ళ; కున్ = కు; ప్రణమిల్లి = నమస్కరించి; మృదుమధుర - మృదు = మెత్తని; మధుర = ఇంపైన; భాషణంబులననునయించి - భాషణంబులన్ = మాటలతో; అనునయించి = సముదాయించి; యొడంబడునట్లుగానాడిననతండును - ఒడంబడునట్లుగాన్ = సమ్మతించునట్లుగా; ఆడినన్ = చెప్పగా; అతండును = అతను; సంతుష్టుండయి - సంతుష్టుండు = సంతోషించినవాడు; అయి = ఐ; మనంబునఁగలంకదేఱి - మనంబునన్ = మనసునందు; కలంకన్ = కలతనుండి; తేఱి = తేరుకొని; యప్పుడు - అప్పుడు = అటుపిమ్మట.

10.2-1175-క.| కరులందేరులనుత్తమ - కరులన్ = ఏనుగులను; తేరులన్ = రథములను; ఉత్తమ = శ్రేష్ఠములైన; హరులన్ = గుర్రములను; మణి = రత్నాల; హేమభూషణాంబరభృత్యోత్కర - హేమ = బంగారు; భూషణ = అలంకారములు; అంబర = వస్త్రములు; భృత్య = పరిచారుల; ఉత్కర = సమూహములు; దాసికాజనంబులనరణంబుగనిచ్చి - దాసికా = పరిచారికా; జనంబులన్ = సమూహములను; అరణంబుగన్ =

కట్నముగా; ఇచ్చి = ఇచ్చి; పంపెననుజకుఁబ్రీతిన్ - పంపెన్ = పంపించెను; అనుజ = తోబుట్టువు, చెల్లెలు; కున్ = కు; ప్రీతిన్ = ప్రీతితో.

10.2-1176-వ.| ఇట్లు = ఈ విధముగ; కృష్ణునకభిమతంబుగానర్జున - కృష్ణున్ = కృష్ణుని; కిన్ = కి; అభిమతంబుగా = ఇష్టప్రకారముగా; అర్జున = అర్జునుడు; సుభద్రలకరణంబిచ్చి - సుభద్రల = సుభద్రల; కున్ = కు; అరణంబు = కట్నాలు, బహుమతులు; ఇచ్చి = ఇచ్చి; పంపెనని - పంపెన్ = పంపించెను; అని = అని; చెప్పి = చెప్పి; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు అను; యోగి = ఋషి; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1177-సీ.| నరనాథ = రాజా; విను = వినుము; భువన = లోకమునందు; ప్రసిద్ధంబుగ - ప్రసిద్ధంబుగన్ = ప్రసిద్ధముగా; దీపించునట్టి - దీపించున్ = ప్రకాశించే; అట్టి = అటువంటి; విదేహదేశమందు - విదేహ = విదేహ అను; దేశము = దేశము; అందున్ = లో; భూకాంతకునాననదర్పణంబనఁదనర్చిన - భూకాంత = భూదేవి; కున్ = కి; ఆనన = ముఖము; దర్పణంబు = చూసుకొను అద్దము; అనన్ = అనగా; తనర్చిన = అతిశయించిన; మిథిలనుపురమునఁగలఁడు - మిథిల = మిథిల; అను = అనెడి; పురమునన్ = పట్టణమున; కలడు = ఉన్నాడు; శ్రీహరిపాదకంజాతభక్తుండు - శ్రీహరి = శ్రీకృష్ణుని; పాద = పాదములు అను; కంజాత = కమలముల; భక్తుండు = భక్తుడు; గళితరాగాది - గళిత = తొలగిన; రాగ = రాగద్వేషములు {రాగద్వేషములు - 1రాగము 2ద్వేషము 3కామము 4క్రోధము 5లోభము 6మోహము 7మదము 8మాత్సర్యము 9ఈర్ష్య 10అసూయ 11దంభము 12దర్పము 13అహంకారము}; ఆది = మున్నగు; వికారుఁడమల - వికారుడు = వికారములు కలవాడు; అమల = నిర్మలమైన; చరితుఁడక్రోధుండు - చరితుడు = నడవడిక కలవాడు; అక్రోధుడు = కోపములేనివాడు; శాంతుండు - శాంతుడు = ఓర్పుకలవాడు; నిగమార్థకోవిదుండగు - నిగమ = వేదముల; అర్థ = అర్థములు; కోవిదుండు = విశదముగాతెలిసినవాడు; అగు = ఐన; శ్రుతదేవుఁడనెడి - శ్రుతదేవుడు = శ్రుతదేవుడు; అనెడి = అను.

10.2-1177.1-తే.| భూసురోత్తముఁడొకఁడనిచ్ఛాసమాగతంబు - భూసుర = విప్ర; ఉత్తముడు = ఉత్తముడు; ఒకడు = ఒకానొకడు; అనిచ్ఛా = కోరకుండా; సమాగతంబున్ = వచ్చినదానిని; తుషమైన - తుషము = ఊకపొల్లు; ఐనన్ = అయినప్పటికి; హేమశైలంబుగాఁగఁదలఁచి - హేమ = బంగారు; శైలంబు = కొండ; కాగన్ = ఐనట్లుగా; తలచి = భావించి; పరితోషమందుచుఁదగ - పరితోషమున్ = సంతోషమును; అందుచున్ = పొందుతు; తగ = యుక్తమైన; గృహస్థధర్మముననుండె - గృహస్థధర్మమునన్ = గృహస్థాశ్రమమున; ఉండెన్ = ఉండెను; సముచితకర్ముఁడగుచు - సముచిత = తగినట్టి; కర్ముడు = కర్మములు చేయువాడు; అగుచున్ = ఔతు.

10.2-1178-ఉ.| ఆ = ఆ యొక్క ; పురిసేలువాఁడు - పురిన్ = పట్టణమును; ఏలువాడు = పాలించువాడు; బహుళాశ్వుఁడు - బహుళాశ్వుడు = బహుళాశ్వుడు; నా - నాన్ = అనగా; నుతికెక్కినట్టి - నుతుకెక్కినట్టి = ప్రసిద్ధిచెందిన; ధాత్రీపతి = రాజు; యా - ఆ = ఆ యొక్క; ధరామరునిరీతిని - ధరామరుని = బ్రాహ్మణుని; రీతిన్ = వలెనె;

**నిష్కలుషాంతరంగుఁడై** - నిష్కలుష = కపటములేని; అంతరంగుడు = మనస్సుకలవాడు; ఐ = అయ్యి; **యే** - ఏ = ఎట్టి; **పనులందు** - పనులు = కార్యములు; అందున్ = అందు; **ధర్మగతినేమఱకర్థిఁజరించుచుండె** - ధర్మగతిన్ = ధర్మమార్గమును; ఏమఱక = తప్పకుండ; అర్థిన్ = కోరి; చరించుచుండెన్ = మెలగుచుండెను; లక్ష్మీపతి = కృష్ణుడు; **వారిపైఁగరుణఁజేసి** - వారి = వారల; పైన్ = మీది; కరుణన్ = దయ; చేసి = కలవాడై; **ప్రసన్నముఖాంబుజాతుఁడై** - ప్రసన్న = అనుగ్రహించెడి; ముఖ = మోము; అంబుజాతుండు = పద్మము కలవాడు; ఐ = అయ్యి.

10.2-1179-వ.| అట్లు = ఆ విధముగ ; కృష్ణుండు = కృష్ణుడు; **వారలజూచువేడ్క** - వారలన్ = వారిని; చూచు = చూడవలెనని; వేడ్కన్ = కుతూహలముతో; నిజ = తన; **స్యందనారూఢుండై** - స్యందనన్ = రథముపై; ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; నారద = నారదుడు; **వామదేవాత్రి** - వామదేవ = వామదేవుడు; అత్రి = అత్రి; కృష్ణ = కృష్ణద్వైపాయనుడు; **రామాసితారుణ** - రామ = పరశు రాముడు; అసిత = అసితుడు; అరుణ = అరుణుడు; దివిజగురు = బృహస్పతి; కణ్వ = కణ్వుడు; మైత్రేయ = మైత్రేయుడు; **చ్యవనులును** - చ్యవనలును = చ్యవనుడు లు; **నేనునుమొదలైన** - నేనునున్ = నేను; మొదలైన = మొదలగు; **మునులనుగమింపంజనుచుఁదత్తద్దేశ** - మునులున్ = ఋషులు; అనుగమింపన్ = అనుసరించుచుండగా; చనుచున్ = వెళ్తూ; తత్తత్ = ఆయా; దేశ = దేశముమందలి; **నివాసులగునానర్తక** - నివాసులు = ఉండువారు; అగు = ఐన; ఆనర్తక = ఆనర్తకము; ధన్వ = ధన్వము; కురు = కురు; జాంగల = జాంగలము; వంగ = వంగ; మత్స్య = మత్స్య; పాంచాల = పాంచాల; కుంతి = కుంతి; మధు = మధు; కేకయ = కేకయ; కోసలాది = కోసల; ఆది = మున్నగు; భూవరులు = రాజులు; వివిధ = నానావిధములైన; **వస్తుప్రచయంబులుగానికలిచ్చి** - వస్తు = వస్తువుల; ప్రచయంబున్ = పెద్దసమూహములను; కానికలు = బహుమతులుగ; ఇచ్చి = ఇచ్చి; **సేవింప** - సేవింపన్ = కొలువగా; **గ్రహమధ్యగతుండై** - గ్రహ = శుక్రాది గ్రహముల; మధ్య = నడుమ; గతుండు = ఉండువాడు; ఐ = అయ్యి; **దీపించు** - దీపించి = ప్రకాశించెడి; **సూర్యునింబోలి** - సూర్యునిన్ = సూర్యుడిని; పోలి = సరిపోలి; **యప్పుండరీకాక్షుండు** - ఆ = ఆ దివ్యమైన ; పుండరీకాక్షుండు = కృష్ణుడు; మందస్మిత = చిరునవ్వు కల; **సుందరవదనారవిందుండగుచు** - సుందర = అందమైన; వదన = ముఖము అను; అరవిందుడు = పద్మము కలవాడు; అగుచున్ = ఔతు; **వారలంగరుణార్ద్రదృష్టింజూచి** - వారలన్ = వారిని; కరుణన్ = దయారసము వలన; అర్ద్ర = తడియైన; దృష్టిన్ = చూపులతో; చూచి = చూసి; **యోగక్షేమంబులరసి** - యోగక్షేమంబులు = కుశలప్రశ్నలు; అరసి = అడిగి; సాదర = ఆదరపూర్వకమైన; **భాషణంబులనాదరించుచుఁగతిపయ** - భాషణంబులన్ = మాటలతో; ఆదరించుచున్ = మన్నించుచు; కతిపయి = అనేక; **ప్రయాణంబులంజనిచని** - ప్రయాణంబులన్ = ప్రయాణములతో; చనిచని = వెళ్ళి; **విదేహనగరంబు** - విదేహనగరంబున్ = విదేహనగరమును; **డాయంజనుటయునా** - డాయన్ = దగ్గరకు; చనుటయున్ = వెళ్ళగా; ఆ = ఆ; **బహుళాశ్వుండునమ్మాధవు** - బహుళాశ్వుండు = బహుళాశ్వుడు; ఆ = ఆ దివ్యమైన; మాధవున్ = కృష్ణుని; **రాక** - రాకన్ = వచ్చుటను; విని = విని; **మనంబున** - మనంబునన్ = మనసునందు; **హర్షించుచు** - హర్షించుచున్ = సంతోషించుచు; వివిధ = నానావిధములైన; **పదార్థంబులుగానికలుగాఁగొని** - పదార్థంబులున్ = వస్తువులు; కానికలుగాన్ = కానుకలుగా; కొని = తీసుకొని; **తానును** - తానునున్ = అతను; **శ్రుతదేవుండునునెదురుగాఁజనుదెంచి** -

శ్రుతదేవుండును = శ్రుతదేవుడు; ఎదురుగాన్ = ఆహ్వానించుటకు ఎదురు; చనుదెంచి = వచ్చి; యప్పుడు - అప్పుడు = ఆ సమయమునందు.

10.2-1180-ఉ.| ఆ = ఆ; మునికోటికిన్ - ముని = మునుల; కోటి = సమూహమమున; కిన్ = కు; వినయమారఁగ - వినయము = అణకువ; ఆరగన్ = కనబడునట్లు; వందనమాచరించి - వందనము = నమస్కారము; ఆచరించి = చేసి; యా - ఆ = ఆ; తామరసాభలోచనుఁడుదారచరిత్రుఁడు - తామరసాభలోచనుడు = కృష్ణుడు {తామరసాభలోచనుడు - తామరల వంటి కనులు కలవాడు, కృష్ణుడు}; పాపగోత్రసుత్రాముఁడు - పాప = పాపములు అను ; గోత్రముల్ = పర్వతములకు; సుత్రాముడు = ఇంద్రునివంటివాడు; భక్తలోకశుభదాయకుఁడైన - భక్త = భక్తులు; లోక = సమూహమునకు; శుభ = శుభములను; దాయకుడు = ఇచ్చువాడు; ఐన = అయిన; రమేశు = కృష్ణుని; సద్గుణస్తోముని - సద్గుణ = సుగుణములు కలవాని; పాదపద్మములు - పాద = పాదములు అను; పద్మములు = పద్మములు; సోఁకఁగ - సోకగ = తగులగా; మ్రొక్కి = నమస్కరించి; వినమ్రులై - వినమ్రులు = వినయముతో వం; తగన్ = ఉచితరీతిని.

10.2-1181-చ.| కరములు - కరములున్ = చేతులు; మోడ్చి = జోడించి; యో - ఓ = ఓయీ; పరమకారుణికోత్తమ - పరమ = ఉత్కృష్టమైన; కారుణిక = దయగలవారిలో; ఉత్తమ = ఉత్తముడ; నీవునీ - నీవున్ = నీవు; ఈ = ఈ; మునీశ్వరులును - ముని = ఋషి; ఈశ్వరులునున్ = ఉత్తములు; మద్గృహంబునకువచ్చి - మత్ = నా యొక్క ; గృహంబున్ = ఇంటి; కున్ = కి; వచ్చి = వచ్చి; మముంగృపసేసి - మమున్ = మమ్మలను; కృప = దయ; చేసి = చూపించి; యిచ్చటంగరమనురక్తిఁబూజనలుగైకొనుఁడంచు - ఇచ్చటన్ = ఇక్కడ; కరము = మిక్కిలి; అనురక్తిని = ప్రేమతో; పూజనలున్ = మర్యాదలు, పూజలు; కైకొనుడు = గ్రహింపుడు; అంచున్ = అని; నుతించి = స్తుతించి; వేఁడనా - వేడన్ = ప్రార్థింపగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; హరి = కృష్ణుడు; మనమందు - మనమున్ = మనస్సు; అందున్ = లో; వారి = వారి యొక్క; వినయంబులకెంతో - వినయంబులు = వినయమున; కున్ = కు; ఎంతో = ఎంతో అధికముగా; ప్రమోదమందుచున్ - ప్రమోదమున్ = సంతోషమును; అందుచున్ = పొందుతు.

10.2-1182-చ.| తిరముగ - తిరముగన్ = స్థిరముగా {స్థిరము (ప్ర) - తిరము (వి)}; వారియిష్టములుదీర్పఁదలంచి - వారి = వారల; ఇష్టములున్ = కోరికను; తీర్పన్ = నెరవేర్చవలెనని; తలంచి = భావించి; మురాసురారి = కృష్ణుడు {మురాసురారి - మురాసురుని శత్రువు, కృష్ణుడు}; యొండొరులకెఱుంగకుండ - ఒండొరుల = ఒకరిదొకరి; కిన్ = కి; ఎఱుంగకుండ = తెలియరాకుండ; మునియూథముఁదానునునేఁగె - ముని = మునుల; యూథమున్ = సమూహము; తానునున్ = అతను; ఏగెన్ = వెళ్ళెను; వారి = వారి యొక్క; మందిరములకేకకాలమున - మందిరముల = గృహముల; కున్ = కు; ఏక = ఒకే; కాలమునన్ = సమయమునందు; ధీరతనా - ధీరతన్ = ధైర్యముతో, తాలిమితో; ఆ = ఆ; ధరణీవరుండు - ధరణీవరుడు = రాజు; వారిరుహదళాయతాక్షు = కృష్ణుని {వారిరుహదళాయతాక్షు - వారిరుహ (కలువ) దళ (పత్రముల)వంటి కన్నులు కలవాడు , కృష్ణుడు}; మునిబృందములంగనకాసనంబులన్ - ముని = మునుల; బృందముల్ = సమూహములను; కనక = బంగారు; ఆసనములన్ = పీఠములపై.

10.2-1183-సీ.| **కూర్చుండ** - కూర్చుండన్ = కూర్చుండమని; నియమించి = ఏర్పరచి; కొమరారు = అందగించెడి, చక్కటి; కాంచన = బంగారపు; కలధౌత = వెండి; **కలశోదకములచేతఁబాదముల్గడిగి** - కలశ = కలశములలోని; ఉదకములున్ = నీళ్ళతో; పాదములున్ = కాళ్ళు; కడిగి = కడిగి; **తత్పావనజలములుదానును** - తత్ = ఆ; పావన = పవిత్రమైన; జలములున్ = నీటిని; తానునున్ = తను; **సతియు** - సతియును = భార్య; **బాంధవజనంబుఁగరమర్థి** - బాంధవ = బంధువుల; జనంబున్ = సమూహము; కరము = మిక్కలి; అర్థిన్ = కోరికతో; **నిజమస్తకంబుల** - నిజ = తన; మస్తకంబులన్ = శిరస్సులందు; ధరియించి = పెట్టుకొని; **వివిధార్చనములు** - వివిధ = నానావిధములైన; అర్చనములున్ = పూజలతో; **సద్విధినొనర్చి** - సత్ = చక్కటి; విధిన్ = విధముగా; ఒనర్చి = చేసి; **మణిభూషణాంబర** - మణి = రత్నాల; భూషణ = ఆభరణములు; అంబర = వస్త్రములు; **మాల్యానులేపన** - మాల్య = పూలమాలలు; అనులేపన = గంధములు; రాజిత = ప్రకాశితములైన; ధూప = ధూపములు; నీరాజనములు = హారతులు.

10.2-1183.1-తే.| **భక్తిఁగావించి** - భక్తిన్ = భక్తితో; కావించి = చేసి; **పరిమృష్ట** - పరి = మిక్కలి; మృష్ట = పరిశుద్ధములైన; బహు = పెక్కు; **విధాన్న** - విధ = రకముల; అన్న = అన్నములు; **పాయసాపూప** - పాయస = పరమాన్నములు; ఆపూప = అప్పములు; **పరిపక్వఫలములోలినారగింపఁగఁజేసి** - పరి = చక్కగా; పక్వ = పండిన; ఫలములున్ = పండ్లను; ఓలిన్ = క్రమముగా; ఆరగింపగన్ = తినునట్లు; చేసి = చేసి; **కర్పూరమిళిత** - కర్పూర = కర్పూరము; మిళిత = కలిపిన; లలిత = మనోజ్ఞములైన; **తాంబూలములు** - తాంబూలములున్ = విడెములు, తమలపాకులు; **నెయ్యమలరనొసఁగె** - నెయ్యమున్ = ప్రీతి; అలరన్ = కనబడునట్లు; ఒసగెన్ = ఇచ్చెను.

10.2-1184-వ.| ఇట్లు = ఈ విధముగ ; సమర్పించి = ఇచ్చి; **యనంతరంబ** - అనంతరంబ = పిమ్మట; **యమ్మిథిలేశ్వరుండైన** - ఆ = ఆ; మిథిలేశ్వరుండు = మిథిలానగర ప్రభువు {మిథిల - విదేహరాజ్య ముఖ్య పట్టణము}; ఐన = అయిన; జనకుండు = రాజు, బహుళాశ్వుడు {జనకుడు - జనపథాధిపతి, ఒకానొక రాజు}; **పరమానందంబునుబొంది** - పరము = మిక్కిలి; ఆనందంబును = సంతోషమును; పొంది = పొంది.

10.2-1185-చ.| **హరిపదపద్మయుగ్మము** - హరి = కృష్ణుని; పద = పాదములు అను; పద్మ = పద్మముల; యుగ్మమున్ = జంటను; **నిజాంకతలంబునఁజేర్చి** - నిజ = తన; అంకతలమునన్ = ఒడిలో; చేర్చి = పెట్టుకొని; **యొత్తుచుంబురుషవరేణ్య** - ఒత్తుచున్ = పిసుకుతు; పురుషవరేణ్య = కృష్ణా {పురుషవరేణ్యుడు - పురుషోత్తముడు, కృష్ణుడు}; **యీ** - ఈ = ఈ; **నిఖిలభూతగణావలి** - నిఖిల = సమస్తమైన; భూత = జీవ; గణ = జాలముల; ఆవలి = అన్నిటి; **యాత్మలందు** - ఆత్మలు = అంతఃకరణముల; అందున్ = లోను; **సుస్థిరమతిఁగర్మసాక్షివి** - సుస్థిర = మిక్కలినిలకడగల; మతిన్ = బుద్ధితో; కర్మ = సమస్తమైన పనులకు; సాక్షివి = సాక్షీభూతుడవు; సుధీవర = కృష్ణా {సుధీవరుడు - శ్రేష్ఠమైన జ్ఞానవంతుడు, కృష్ణుడు}; నీ = నీ యొక్క; **పదభక్తకోటితోనరయనుమాధినాథ** - పద = పాదముల యొక్క; భక్త = భక్తుల; కోటి = సమూహము; తోన్ = తోటి; అరయన్ = తరచిచూసినచో; ఉమాధినాథ = శివుడు;

చతురాస్యులుఁబోలరటందువెప్పుడున్ - చతురాస్యులున్ = చతుర్ముఖబ్రహ్మ; పోలరు = సరిపోలరు; అట = అని; అందువు = అంటావు.

10.2-1186-వ.| అట్టి = అటువంటి; లోకవిదితంబయిన - లోక = లోకమంతను; విదితంబు = ప్రసిద్ధమైనది; అయిన = ఐన; భవద్వాక్యంబు - భవత్ = నీ యొక్క; వాక్యంబున్ = పలుకు; నిక్కంబుగా = సత్యమేకదా; భవదీయ = నీ యొక్క; పాదారవిందంబులందునొకానొకవేళ - పాద = పాదములు అను ; అరవిందంబుల్ = పద్మములు; అందున్ = అందు; ఒకానొక = ఏదోఒక; వేళన్ = సారి; లేశమాత్రధ్యానంబుగలనా - లేశ = కొంచెము; మాత్ర = పాటి; ధ్యానంబున్ = ధ్యానములు; కల = ఉన్నట్టి; ఆ = అట్టి; గృహంబునకకించనుండని - గృహంబునన్ = ఇంటి; కిన్ = కి; అకించనుండు = ఏమియులేనివాడు; అని = అని; చిత్తంబునందలంపక - చిత్తంబునన్ = మనసునందు; తలంపక = ఎంచకుండ; భక్తవత్సలుండవగుటంజేసి - భక్త = భర్తుల ఎడ ; వత్సలుండవు = వాత్సల్యముకలవాడవు; అగుటన్ = అగుట; చేసి = వలన; విజయంజేసితివి = వచ్చితివి; భవత్పాదపంకేరుహ - భవత్ = నీ యొక్క; పాద = పాదములు అను; పంకేరుహ = పద్మములందలి; ధ్యానసేవారతిందగిలిన - ధ్యాన = ధ్యానించుటందు; సేవా = పూజించుటందు; రతిన్ = ఆసక్తితో; తగిలిన = లగ్నమైన; మహాత్ములు = గొప్పవారు; త్వద్ధ్యానంబు - త్వత్ = నీ యొక్క ; ధ్యానంబున్ = ధ్యానమును; వదలంజాలుదురే - వదలన్ = వదలుట; చాలుదురే = చేయగలరా; నిరంతరంబును - నిరతంబును = ఎల్లప్పుడు; శాంతచిత్తులై - శాంత = ప్రశాంతమైన; చిత్తులు = మనసుకలవారు; ఐ = అయ్యి; నిష్కించనులై - నిష్కించనులు = ఏకోరికలులేనివారు; ఐ = అయ్యి; యోగీంద్రులై - యోగి = ఋషి; ఇంద్రులు = ఉత్తములు; ఐ = అయ్యి; నీ = నీ; వలనంగోరికగలవారలకు - వలనన్ = అందు; కోరిక = ఇచ్ఛ; కలవారి = కలవారల; కున్ = కి; నిన్నైననిత్తువుగదా - నిన్నున్ = నిన్ను; ఐనన్ = అయినప్పటికి; ఇత్తువుగదా = ఇయ్యగలవు; యని - అని = అని; వెండియునిట్లనియె - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

10.2-1187-తే.| కృష్ణ = కృష్ణా; పరమాత్మ = పరబ్రహ్మయైనవాడ; యదుకుల = యదువంశము అను; క్షీరవార్ధి - క్షీరవార్ధిన్ = పాలసముద్రమునందు; పూర్ణచంద్రమ - పూర్ణ = నిండు; చంద్రమ = చంద్రుడా; దేవకీపుత్ర - దేవకీపుత్రా = దేవకి కొడుకా; సుజనవినుత - సుజన = సజ్జనులచేత; వినుత = స్తుతించబడువాడా; నారాయణాచ్యుత - నారాయణ = కృష్ణా {నారాయణుడు - నారములు (జలమునందు) ఉండువాడ, విష్ణువు}; అచ్యుత = కృష్ణా {అచ్యుతుడు - దిగజారుటన్నది లేనివాడు, విష్ణువు}; వేదవేద్య = కృష్ణా {వేదవేద్యుడు - వేదములు వలన తెలియబడు వాడు, విష్ణువు}; భక్తజనపోషపరితోష - భక్త = భక్తులు; జన = అందరిని; పోష = పోషించువాడా; పరితోష = ఆనందస్వరూపుడా; పరమపురుష = పురుషోత్తమా.

10.2-1188-ఉ.| శ్రీపురుషోత్తమాఖ్య - శ్రీ = ఐశ్వర్యవంతుడైన; పురుషోత్తమ = పురుషోత్తముడు అను; ఆఖ్య = పేరుకలవాడా; యదుసింహకిశోరక - యదు = యదువంశపు; సింహ = సింహపు; కిశోరక = పిల్లవంటివాడా; భక్తలోకరక్షాపరతంత్ర - భక్త = భక్తుల; లోక = అందరిని; రక్షా = రక్షించుట యందు; పరతంత్ర = లగ్నమై ఉండువాడా; నీవు = నీవు; మునిసంఘముఁగొన్నిదినంబులుండవే - ముని = మునుల; సంఘమున్ = సమూహము; కొన్ని = కొన్ని;

దినంబులు = రోజులు; ఉండవే = ఉండుము; నీ = నీ; పదపద్మరేణువులు - పద = పాదములు అను; పద్మ = పద్మముల; రేణువులు = ధూళికణములు; నెమ్మి - నెమ్మిన్ = ప్రీతితో; మదీయగృహంబు - మదీయ = నా యొక్క; గృహంబున్ = ఇంటికి; సోఁకినందాపసవంద్య - సోకినన్ = తాకినను; తాపస = ఋషులచే; వంద్య = నమస్కరించువాడు; యేనిపుడ - ఏను = నేను; ఇపుడ = వెంటనే; ధన్యుఁడనయ్యెదఁగాదె - ధన్యుడను = కృతార్థుడను; అయ్యెద = ఔతాను; కాదె = కదా; మాధవా = కృష్ణా {మాధవుడు - లక్ష్మీపతి, విష్ణువు}.

10.2-1189-వ.| అని = అని; యభ్యర్థించినంబ్రసన్నుండై - అభ్యర్థించినన్ = ప్రార్థించగా; ప్రసన్నుండు = అనుగ్రహించువాడు; ఐ = అయ్యి; యప్పుండరీకాక్షుండు - ఆ = ఆ దివ్యమైన; పుండరీకాక్షుండు = పద్మాక్షుడు, కృష్ణుడు; నిమికులప్రదీపకుండైన - నిమి = నిమి; కుల = వంశమును; ప్రదీపకుండు = ప్రకాశింపజేయువాడు; ఐన = అయిన; జనకచక్రవర్తింగరుణించి - జనకచక్రవర్తిన్ = బహుళాశ్వ మహారాజుని; కరుణించి = అనుగ్రహించి; యమ్మిథిలానగరంబునంబౌరజనంబులకునున్నత - ఆ = ఆ; మిథిలానగరంబునన్ = మిథిలానగరమునందు; పౌరజనంబుల్ = ప్రజల; కున్ = కు; ఉన్నత = ఉత్తమమైన; శోభనంబులుగావించుచుంగొన్ని - శోభనంబులున్ = సౌఖ్యములను; కావించుచున్ = కలిగించుచు; కొన్ని = కొద్ది; దినంబులుండెనంత - దినంబులున్ = రోజులు; ఉండెన్ = ఉండెను; అంతన్ = అంతట.

10.2-1190-మ.| శ్రుతదేవుండును = శ్రుతదేవుడు; మోదియై - మోది = సంతోషించినవాడు; ఐ = అయ్యి; మునిజనస్తోమంబుతోనిందిరాపతిఁదోకొంచు - ముని = మునులైన; జన = వారి; స్తోమంబున్ = సమూహము; తోన్ = తోటి; ఇందిరాపతిన్ = కృష్ణుని, లక్ష్మీపతిని; తోకొంచున్ = కూడాతీసుకెళ్తూ; నిజాలయంబునకునొప్పన్నేగి - నిజ = తన; ఆలయంబున్ = గృహమున; కున్ = కు; ఒప్పన్ = చక్కగా; ఏగి = వెళ్ళి; యచ్చోట - అచ్చోటన్ = అక్కడ; సమ్మతి - సమ్మతిన్ = ఇష్టముతో; దర్భాస్తరణంబులన్నునిచి - దర్భ = దర్భల; స్తరణంబులన్ = చాపలపై; ఉనిచి = కూర్చుండబెట్టి; సమ్యగ్జ్ఞానపారీణుఁడై - సమ్యక్ = పరమాత్మకు చెందిన; జ్ఞాన = జ్ఞానమునందు; పారీణుడు = మిక్కిలతెలిసినవాడు; ఐ = అయ్యి; సతియుందానుఁబదాబ్జముల్గడిగి - సతియున్ = భార్య; తానున్ = తను; పద = పాదములు అను; అబ్జముల్ = పద్మములను; కడిగి = కడిగి; చంచద్భక్తిఁదత్తోయముల్ - చంచత్ = మెరుస్తున్న; భక్తిన్ = భక్తితో; తత్ = ఆ యొక్క; తోయముల్ = నీటిని.

10.2-1191-చ.| శిరములఁదాల్చి - శిరములన్ = తలలపై; తాల్చి = ధరించి; నవ్యతులసీదళదామ - నవ్య = తాజా; తులసీదళ = తులసీదళముల; దామ = దండ; కుశ = దర్భలు; ప్రసూన = పూలు; విస్ఫురదరవింద - విస్ఫురత్ = బాగావికసించిన; అరవింద = పద్మముల; మాలికలఁబూజలొనర్చి - మాలికలన్ = దండలతో; పూజలున్ = అర్చనలు; ఒనర్చి = చేసి; గృహాంధకూప - గృహ = ఇల్లు అను; అంధ = చీకటి; కూప = నూతిలో; సంచరణుఁడనైన - సంచరణుడను = మెలగువాడను; ఐన = అయిన; నాకడకుఁజక్రిదనంతనె - నా = నా; కడ = వద్ద; కున్ = కు; చక్రిన్ = కృష్ణుడు; తనంతనె = స్వయంగా; వచ్చునట్టి = వచ్చుటకు తగినట్లు; సుస్థిరమతినే - సుస్థిర = మిక్కలినిలుకడైన; మతిన్ = బుద్ధితో; ఏ =

ఎలాంటి; **తపంబు** - తపంబున్ = తపస్సును; మును = మునుపు; **సేసితినో** - చేసితినో = చేసానో; **యని** - అని = అని; సంతసించుచున్ = సంతోషించుచు.

10.2-1192-తే.| **మఱియుఁదత్పాదతీర్థంబు** - మఱియున్ = ఇంకను; తత్ = అతని; పాద = పాదసేచన; తీర్థంబున్ = నీటిని; **మందిరమునఁగలయఁజిలికించి** - మందిరమునన్ = ఇంటిలో; కలయున్ = అంతటియందు; చిలికించి = జల్లించి; **సంప్రీతిగడలుకొనఁగఁబత్త్ర** - సంప్రీతిన్ = మిక్కలిప్రీతి; కడలుకొనగన్ = అతిశయించగా; పత్త్ర = పత్రములు; **ఫలపుష్పతోయముల్** - ఫల = పండ్లు; పుష్ప = పూలు; తోయముల్ = నీళ్ళు; **భక్తినొసగి** - భక్తిన్ = భక్తితో; ఒసగి = ఇచ్చి; **హరి** - హరిన్ = కృష్ణుని; **మురాంతకమూర్తి** - మురాంతకమూర్తిన్ = కృష్ణమూర్తిని; **నిజాత్మ** - నిజ = తమ; ఆత్మన్ = మనసునందు; నిలిపి = ఉంచుకొని.

10.2-1193-తే.| **మానితంబుగ** - మానితంబుగన్ = గౌరవించుతున్న రీతిని; **విశ్వనిదానమూర్తి** - విశ్వ = ప్రపంచమునకు; నిదాన = మూలకారణము ఐన; మూర్తి = స్వరూపముకలవాడు; **యైన** - ఐన = అయినట్టి; **కృష్ణుండుదనయింటనారగించెఁదన** - కృష్ణుండు = కృష్ణుడు; తన = తన యొక్క; ఇంటన్ = ఇంటిలో; ఆరగించెన్ = భుజించెను; తన = తన యొక్క; **మనోరథసిద్ధియుఁదనకునబ్బెననుచుఁబైపుట్టమల్లార్చి** - మనోరథ = కోరిక; సిద్ధియున్ = నెరవేరుట; తన = తన; కున్ = కు; అబ్బెన్ = లభించెను; అనుచున్ = అంటు; పైపుట్టము = పైబట్ట, కండువా; అల్లార్చి = తిప్పి; **యాడుచుండె** - ఆడుచున్ = నాట్యము చేయుచు; ఉండె = ఉండెను.

10.2-1194-చ.| **తరుణియుఁదానుఁబుత్రులుఁబదంపడి** - తరుణియున్ = భార్య; తానున్ = అతను; పుత్రులున్ = కొడుకులు; పదంపడి = ఒకరివెనుకొకరు; **కృష్ణు** - కృష్ణున్ = కృష్ణుని; **భజించుచుండ** - భజించుచుండన్ = సేవించుచుండగా; **తచ్చరణములంకపీఠమునఁజాఁచిన** - తత్ = అతని; చరణములన్ = పాదములను; అంకపీఠమునన్ = ఒడిలోకి; చాచినన్ = చాపగా; **మెల్లన** - మెల్లనన్ = మెల్లిగా; **యొత్తుచున్** - ఒత్తుచున్ = పిసుకుచు; **రమావరుఁగని** - రమావరునిన్ = కృష్ణుని; కని = చూసి; **పల్కె** - పల్కెన్ = ఇట్లనెను; **భక్తజనవత్సల** - భక్త = భక్తులైన; జన = వారల ఎడ; వత్సల = వాత్సల్యముకలవాడా; **మామకభాగ్యమెట్టిదో** - మామక = మా యొక్క; భాగ్యము = అదృష్టము; ఎట్టిదో = ఎంతగొప్పదో; హర = శివుడు; **చతురాస్యులున్నెఱుఁగనట్టి** - చతురాస్యులు = చతుర్ముఖబ్రహ్మ; ఎఱుగనట్టి = తెలిసికోలేని; **నినుంగనుగొంటి** - నినున్ = నిన్ను; కనుగొంటిన్ = దర్శించగలిగితిని; **నెమ్మితోన్** - నెమ్మిన్ = ప్రీతి; తోన్ = తోటి.

10.2-1195-క.| ముని = మునుల {ముని - వాగ్నియమము ప్రధానమార్గముగా కల ఋషి }; **యోగిమానస** - యోగి = యోగుల {యోగి - యమనియమాది అష్టాంగములు కల యోగాభ్యాసము ప్రధానమార్గముగా కల ఋషి }; మానస = మనసులనెడి; **స్ఫుటవనజంబులనెల్లప్రొద్దు** - స్ఫుట = వికసించిన; వనజంబులన్ = కమలములను; ఎల్లప్రొద్దు = ఎల్లప్పుడు; వర్తించు = మెలగెడి; **భవద్ఘనదివ్యమూర్తి** - భవత్ = నీ యొక్క; ఘన = గొప్ప; దివ్య = మానవాతీతమైన;

మూర్తిన్ = రూపము; నా = నా యొక్క; **లోచనగోచరమయ్యెఁగాదె** - లోచన = కన్నులకు; గోచరము = కగనబడినది; అయ్యెన్ = అయినది; కాదె = కదా; **సర్వాత్మ** - సర్వాత్మా = సమస్తమందుండు వాడా; హరీ = కృష్ణా.

10.2-1196-వ.| దేవా = భగవంతుడా; నీ = నీకు చెందిన; **సచ్చరితంబులుగర్ణరసాయనంబులుగానాకర్ణించుచు** - సత్ = మంచి; చరితంబులున్ = వృత్తాంతములు; కర్ణ = చెవులకు; రసాయనంబులు = రసవంతములు, ఇంపు; కాన్ = ఔనట్లు; ఆకర్ణించుచు = వినుచు; **నీకుంబూజలొనర్చుచు** - నీ = నీ; కున్ = కు; పూజలున్ = అర్చనములు; ఒనర్చుచు = చేయుచు; **నీచరణారవిందంబులకు** - నీ = నీ; చరణ = పాదములు అను; అరవిందంబుల్ = పద్మములు; కున్ = కు; **వందనంబులు** - వందనములున్ = నమస్కారములను; **సేయుచు** - చేయుచున్ = చేస్తూ; నీ = నీకు చెందిన; **దివ్యనామ** - దివ్య = దివ్యమైన; నామ = నామములను, పేర్లను; సంకీర్తనంబులు = కీర్తించుటలు; **సేయుచుందమ** - చేయుచున్ = చేస్తూ; తమ = వారి; **శరీరంబులు** - శరీరంబులున్ = దేహములను; **భవదధీనంబులుగా** - భవత్ = నీకు; అధీనంబులు = పరమైనవి; కాన్ = ఔనట్లు; మెలంగు = వర్తించెడి; **నిర్మలబోధాత్ములగు** - నిర్మల = స్వచ్ఛమైన; బోధా = బ్రహ్మజ్ఞానము కల; ఆత్ములు = మనసులు కలవారు; అగు = ఐన; వారి = వారి యొక్క; **చిత్తంబులను** - చిత్తంబులు = మనసులు; అను = అనెడి; **దర్పణంబులంగానంబడుచుందువు** - దర్పణంబులన్ = అద్దములలో; కానంబడుచున్ = కనబడుతు; ఉందువు = ఉంటావు; **కర్మవిక్షిప్తచిత్తులైన** - కర్మ = కర్మములచేత; విక్షిప్త = చలింపజేయబడిన; చిత్తులు = మనసులు కలవారు; ఐన = అయినట్టి; వారి = వారి యొక్క; **హృదయంబులనుండియు** - హృదయంబులన్ = మనసులలో; ఉండియున్ = ఉండినప్పటికి; **దూరగుండవగుదువని** - దూరగుండవు = దూరముగాఉండువాడవు; అగుదువు = ఔతావు; అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-1197-సీ.| **నీకు** - నీ = నీ; కున్ = కు; **మ్రొక్కెదఁగృష్ణ** - మ్రొక్కె దన్ = నమస్కరించెదను; కృష్ణ = కృష్ణా; **నిగమాంతసంవేద్య** - నిగమ = వేదముల; అంతన్ = సారముచేత; సంవేద్య = చక్కగాతెలియబడువాడా; లోకరక్షక = లోకాలని కాపాడువాడా; **భక్తలోకవరద** - భక్త = భక్తులు; లోక = అందరికి; వరద = వరములిచ్చువాడా; **నీపాదసేవననిరతుని** - నీ = నీ యొక్క; పాద = పాదములను; సేవన = కొలుచుటందు; నిరతుని = ఆసక్తి కలవానిని; **నన్నునే** - నన్నున్ = నన్ను; ఏ = ఎట్టి; **పనిఁబంపెదానతిమ్మనినఁగృష్ణుఁడెలనవ్వు** - పనిన్ = పనికి; పంపెదు = నియమించెదవో; ఆనతిమ్ము = చెప్పుము; అనినన్ = అనగా; కృష్ణుడు = కృష్ణుడు; ఎలనవ్వు = చిరునవ్వు; **మోమునఁజెలువొందనా** - మోమునన్ = ముఖమునందు; చెలువొందన్ = అందగించగా; ఆ = ఆ యొక్క; విప్రు = బ్రాహ్మణుని; **కరమాత్మకరమునఁగదియఁజేర్చి** - కరమున్ = చేతిని; ఆత్మన్ = తన యొక్క; కరమునన్ = చేతితో; కదియన్ = దగ్గరకు; చేర్చి = తీసుకొని; పాటించి = ఆదరించి; **యతనితోఁబలికెఁదపశ్శక్తి** - అతని = అతని; తోన్ = తోటి; పలికెన్ = ఇట్లనెను; తపస్ = తపస్సు వలని; శక్తిన్ = సామర్థ్యముచేత; వఱలిన = ప్రసిద్ధులైన; **యమ్మునివర్యులెపుడుందమ** - ఆ = ఆ; ముని = ముని; వర్యులు = ఉత్తములు; ఎపుడున్ = ఎల్లప్పుడు; తమ = వారి యొక్క.

10.2-1197.1-తే.| **పదాంబుజరేణు** - పద = పాదములు అను; అంబుజ = పద్మముల; రేణు = దుమ్ముకణముల; **వితానములనుదవిలి** - వితానములను = సమూహములను; తవిలి = పూని; **లోకంబులనుబవిత్రంబు** - లోకంబులను = లోకములను; పవిత్రంబు = పావనులుగా; **సేయువారు** - చేయు = చేసెడి; వారు = వారు; **ననుఁగూడి** - ననున్ = నన్ను; కూడి = కలిసి; **యెప్పుడు** - ఎప్పుడున్ = ఎల్లప్పుడు; **వలయునెడలకరుగుదెంతురు** - వలయున్ = కావలసిన; ఎడల = చోటుల; కున్ = కు; అరుగుదెంతురు = వస్తారు; నీ = నీ యొక్క; భాగ్య = అదృష్టము యొక్క; **గరిమనిటకు** - గరిమన్ = గొప్పదనముచేత; ఇట = ఇక్కడ; కున్ = కు.

10.2-1198-వ.| చనుదెంచిరి = వచ్చిరి; పుణ్యస్థలంబులును = పుణ్యక్షేత్రములు; **విప్రులును** - విప్రులునున్ = బ్రహ్మణులు; **దేవతలును** - దేవతలునున్ = దేవతలు; సంస్పర్శన = తాకుట; **దర్శనార్చనంబులంబ్రాణులను** - దర్శన = చూటుట; అర్చనంబులన్ = పూజించుటచేతను; ప్రాణులను = జీవులను; సమస్త = ఎల్ల; **కిల్బిషంబులంబాయంజేయుదురదియునుంగాక** - కిల్బిషంబులన్ = పాపములనుండి; పాయన్ = తొలగునట్లు; చేయుదురు = చేస్తారు; అదియునున్ = అంతే; కాక = కాకుండా; బ్రాహ్మణుండు = బ్రాహ్మణుడు; **జననమాత్రంబున** - జనన = పుట్టుక; మాత్రంబునన్ = మాత్రముచేతనే; **జీవకోటి** - జీవ = ప్రాణులు; కోటి = అందరి; **యందు** - అందున్ = లోను; **ఘనుండై** - ఘనుండు = గొప్పవాడు; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **జపతపోధ్యానాధ్యయనాధ్యాత్మములంజతురుండై** - జప = జపములు {జపము - ఏకాగ్రమననము}; తపస్ = తపస్సులు {తపస్సు - సాధించుటకు నిరంతరముగ తపించుట}; ధ్యాన = ధ్యానములు {ధ్యానము - మనసును ఏకాగ్రము చేసి అంతఃకరణ శుద్ధి సాధించుట}; అధ్యయన = వేదాధ్యయనములు; అద్యాత్మములన్ = బ్రహ్మ జ్ఞాన విచారణలలో; చతురుండు = మిక్కలి నేర్పు కలవాడు; ఐ = అయ్యి; **మత్కలాశ్రయుండయ్యేనేనినతండుత్తముండై** - మత్ = నా యొక్క ; కలన్ = అంశకు; ఆశ్రయుండు = ఉనికి ఐనవాడు; అయ్యేనేనిన్ = అయినచో; అతండు = అతను; ఉత్తముండు = ఉత్తముడు; ఐ = అయ్యి; **వెలుంగునతనింజెప్పనేల** - వెలుంగున్ = ప్రకాశించును; అతనిన్ = అతని విషయము; చెప్పనేల = వేరే చెప్పడమెందుకు; **యని** - అని = అని; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను;

10.2-1199-క.| నా = నా యొక్క; **మది** - మదిన్ = మనసునందు; **విప్రులపైఁగల** - విప్రులు = బ్రాహ్మణుల; పైన్ = మీద; కల = ఉన్నట్టి; ప్రేమము = ప్రీతిని; నా = నా యొక్క; **తనువునందుఁబెట్టని** - తనువున్ = దేహము; అందున్ = పైకూజ; పెట్టని = ఉంచుకొనని; కతనన్ = కారణముచేత; **భూమీసురులర్హులు** - భూమిసురులు = బ్రాహ్మణులు; అర్హులు = యోగ్యులు; **నీవీ** - నీవున్ = నీవు; ఈ = ఈ; **మునులంబూజ** - మునులన్ = మునులను; పూజ = అర్చించుట; **సేయుమిద్ధచరిత్రా** - చేయుము = చేయుము; ఇద్ధచరిత్రా = ప్రసిద్ధమైనవర్తనకలవాడ.

10.2-1200-క.| ఇదియే = ఇదే; **నాకిష్టము** - నా = నా; కున్ = కు; ఇష్టము = ఇష్టమైనది; **ననుఁబదివేలవిధంబులొలయ** - ననున్ = నన్ను; పదివేల = పదివేల (10000); విధంబులన్ = విధములుగా; ఒలయన్ = వ్యాపించునట్లు; **భజియించుటగా** - భజియించుట = అర్చించుట; కాన్ = ఐనట్లు; **మదికింపగునటుగావున** - మదిన్ = మనస్సున; కిన్ =

కు; ఇంపు = ఇష్టమైనది; అటుగావునన్ = కాబట్టి; వదలని = ఎడతెగని; భక్తిన్ = భక్తితో; భజింపు = అర్చించుము; వసుధామరులన్ = బ్రాహ్మణులను.

10.2-1201-క. అని = అని చెప్పి; **సర్వలోక** - సర్వ = సమస్తమైన; లోక = లోకములకు; **విభుఁడగు** - విభుడు = ప్రభువు; అగు = ఐన; **వనజోదరుఁడానతిచ్చు** - వనజోదరుడు = కృష్ణుడు; ఆనతిచ్చు = చెప్పెడి; **వాక్యంబుల** - వాక్యంబులన్ = మాటల; జాడన = విధముగనే; **భూమీసురుఁడమ్ముని** - భూమీసురుండు = బ్రాహ్మణుడు; ఆ = ఆ; ముని = ఋషుల; **జనులకు** - జనుల్ = సమూహముల; కున్ = కు; **సద్భక్తిఁబూజ** - సద్భక్తిన్ = మంచిభక్తితో; పూజన్ = అర్చించుట; సలిపెన్ = చేసెను; వరుసన్ = వరుసగా.

10.2-1202-చ. **ఎనయఁగఁగృష్ణుఁడంత** - ఎనయగన్ = పొందునట్లుగ; కృష్ణుడు = కృష్ణుడు; అంతన్ = అంతట; **మిథిలేశ్వరభూసురులంగృపావలోకనమొలయన్ననూన** - మిథిలేశ్వర = బహుళాశ్వుని, జనకుని; భూసురులన్ = శ్రుతదేవుని; కృపావలోకనము = దయతోడిచూపులతో; ఒలయన్ = వ్యాపించునట్లు; అనూన = మిక్కుటమైన; **సుభగస్థితిఁబొందఁగఁజేసి** - సుభగ = సౌభాగ్యవంతమైన; స్థితిన్ = స్థితి; పొందగన్ = పొందునట్లుగ; చేసి = చేసి; **వారి** - వారిన్ = వారినుండి; వీడ్కొని = శలవుతీసుకొని; **రథమెక్కి** - రథమున్ = రథమును; ఎక్కి = ఎక్కి; **దివ్యమునికోటియుఁదానును** - దివ్య = దేవతలు; ముని = ఋషుల; కోటియున్ = సమూహము; తానును = అతను; **వచ్చెఁగ్రమ్మఱన్** - వచ్చెన్ = వచ్చెను; క్రమ్మఱన్ = తిరిగి; జనవర = రాజా; **మోక్షదంబగు** - మోక్షదంబు = ముక్తినిచ్చునది; అగు = ఐన; **కుశస్థలికింప్రమదాంతరంగుఁడై** - కుశస్థలి = ద్వారకాపట్టణమున; కిన్ = కు; ప్రమద = సంతోషముతోడి; అంతరంగుండు = మనస్సు కలవాడు; ఐ = అయ్యి.

10.2-1203-వ. అని = అని; **చెప్పిన** - చెప్పినన్ = చెప్పగా; **బాదరాయణికినభిమన్యునందనుండిట్లనియె** - బాదరాయణి = శుకమహర్షి {బాదరాయణి - బదరీవనమున ఉండువాడు బాదరాయణుడు (వ్యాసమహర్షి) వారి పుత్రుడు బాదరాయణి (శుకమహర్షి)}; కిన్ = కి; అభిమన్యునందనుండు = పరీక్షిన్మహారాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **మునీంద్రా** - ముని = ముని; ఇంద్రా = ఉత్తముడా; **ఘటపటాదివస్తు** - ఘట = కుండ; పట = వస్త్రము; ఆది = మొదలగు; వస్తు = వస్తువుల; **జాతంబు** - జాతంబున్ = సముదాయము; **భంగి** - భంగిన్ = వలె; **నిర్దేశింపనర్హంబుగాక** - నిర్దేశింపన్ = ఇట్టిది అని చెప్పను; అర్హంబు = వీలు, యుక్తమైనది; కాక = కాకుండ; **సత్త్వాదిగుణ** - సత్త్వాదిగుణ = త్రిగుణముల {సత్త్వాది - గుణత్రయము, 1సత్వగుణము 2రజోగుణము 3తమోగుణము}; **శూన్యంబైన** - శూన్యంబు = లేనిది; ఐన = అయినట్టి; **బ్రహ్మంబునందు** - బ్రహ్మంబున్ = పరతత్వము; అందున్ = అందు; **సత్త్వాది** - సత్త్వాది = గుణత్రయముల; **గుణగోచరంబులైన** - గుణ = గుణములతో; గోచరంబులు = తోచునవి; ఐన = అయినట్టి; **వేదంబులే** - వేదంబులు = వేదములు; ఏ = ఏ; **క్రమంబునంబ్రవర్తించునట్టి** - క్రమంబునన్ = ప్రకారము; ప్రవర్తించును = ప్రతిపాదించును; అట్టి = అటువంటి; చందంబు = విధానము; **నాకెఱిఁగింపుమనిన** - నా = నా; కున్ = కు; ఎఱిగింపుము = తెలుపుము; అనినన్ = అనగా; **భూవరునకు** - భూవరున్ = రాజున; కున్ = కు; **మునివరుండిట్లనియె** - ముని = ముని; వరుండు = ఉత్తముడు;

ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; సకల = సమస్తమైన; చేతనాచేతనాంతర్యామి - చేతన = ప్రాణముకలవాని; అచేతన = ప్రాణములేనివాని; అంతరన్ = లోపల; యామి = వ్యాపించినవాడు; యైన - ఐన = అయినట్టి; సర్వేశ్వరుండు = కృష్ణుడు {సర్వేశ్వరుడు - సమస్తమును నియమించువాడు, విష్ణువు}; సర్వశబ్దవాచ్యుండుగావున - సర్వశబ్దవాచ్యుండు = కృష్ణుడు {సర్వశబ్దవాచ్యుండు - సర్వ శబ్దముచే తెలియబడు వాడు , ప్రమాణ శ్లో. సర్వగత్వాదనంతస్య సఏవాహ మవస్థితః , మత్తస్సర్వమహం సర్వం మయి సర్వం సనాతనః , విష్ణువు}; కావునన్ = కనుక; సకల = ఎల్ల; జంతునివహంబులందు - జంతు = స్థావరజంగములైనజంతు; నివహంబులు = జాలము; అందున్ = అందు; బుద్ధీంద్రియమనఃప్రాణశరీరంబులను - బుద్ధిః = బుద్ధి {బుద్ధి - నిశ్చయాత్మకమైన అంతఃకరణము}; ఇంద్రియ = దశేంద్రియములు {దశేంద్రియములు - జ్ఞానేంద్రియ పంచకము మరియు కర్మేంద్రియపంచకము, మొత్తం పది ఇంద్రియములు }; మనః = మనస్సు {మనస్సు - సంకల్పాత్మకమైన అంతఃకరణము}; ప్రాణ = పంచప్రాణములు {పంచప్రాణములు - 1ప్రాణము 2అపానము 3సమానము 4ఉదానము 5వ్యానము}; శరీరంబులు = దేహత్రయములు {దేహత్రయము - 1స్థూలశరీరము 2సూక్ష్మశరీరము 3కారణశరీరములు}; సృజియించి = కలుగజేసి; చేతనవర్గంబునకు - చేతన = ఎల్లప్రాణుల; వర్గంబున్ = సమూహమున; కున్ = కు; జ్ఞానప్రదుండగుంగావున - జ్ఞాన = తెలివిని; ప్రదుండు = ఇచ్చువాడు; అగున్ = అగును; కావునన్ = కాబట్టి; సకల = సమస్త; నిగమసమూహంబులునుదత్స్వరూప - నిగమ = వేదముల; సమూహంబులును = సమూహములు; తత్ = అతని, అట్టివాని; స్వరూప = శుభ స్వరూపములను {శుభస్వరూపములు - సచ్చిదానందాది స్వరూపములు }; గుణవైభవప్రతిపాదకంబులుగావున - గుణ = శుభ గుణములను {శుభగుణములు - సర్వజ్ఞత్వాది గుణములు}; వైభవ = వైభవములను; ప్రతిపాదికంబులు = విశదపరచునవి; కావునన్ = కాబట్టి; ముఖ్యంబై - ముఖ్యంబు = ప్రధానము; ఐ = అయ్యి; ప్రవర్తించు = ఉండునట్టి; శ్రుతిస్తోత్రంబుపనిషత్తుల్యంబుననేక - శ్రుతి = వేద,రూపమైన; స్తోత్రంబున్ = స్తోత్రము; ఉపనిషత్ = ఉపనిషత్తులో; తుల్యంబు = సమానమైనది; అనేక = అసంఖ్యాకులైన; పూర్వఋషి - పూర్వ = పూర్వకాలపు; ఋషి = ఋషుల; పరంపరాయాతంబునునైన - పరంపర = పరంపరలనుండి; ఆయతంబునున్ = వచ్చినిది; ఐన = అయినట్టి; దీనిని = దీనిని; శ్రద్ధాయుక్తుండై - శ్రద్ధా = శ్రద్ధతో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; యెవ్వండనుసంధించునతనికి - ఎవ్వండునున్ = ఎవరైతే; అనుసంధించున్ = పఠించునో; అతని = వాని; కిన్ = కి; మోక్షంబు = ముక్తి; సులభంబు = సుళువుగాదొరుకునది; దీనికి - దీని = ఈ విషయమున ; కిన్ = కు; నారాయణాఖ్యాతంబగునొక్క - నారాయణ = నారాయణునిచే; ఆఖ్యాతంబు = చెప్పబడినది; అగు = ఐన; ఒక్క = ఒకానొక; యుపాఖ్యానంబుగలదు - ఉపాఖ్యానంబు = వృత్తాంతము; కలదు = ఉన్నది; వినిపింతు - వినిపింతున్ = చెప్పెదను; వినుము = వినుము; భగవత్ప్రియుండైన - భగవత్ = నారాయణునికి; ప్రియుండు = ఇష్టమైనవాడు; ఐన = అగు; నారదుండొక్కనాఁడు - నారదుండు = నారదుడు; ఒక్క = ఒకానొక; నాడున్ = దినమున; నారాయణాశ్రమంబునకుంజని - నారాయణాశ్రమంబు = నారాయణాశ్రమమున {నారాయణాశ్రమము - నారాయణ ఋషి యొక్క ఆశ్రమము}; కున్ = కు; చని = వెళ్ళి; ఋషిగణసమేతుండైన - ఋషి = మునుల; గణ = సమూహములతో; సమేతుండు = కూడి ఉన్నవాడు; ఐన = అయినట్టి; నారాయణఋషింగనుంగొని - నారాయణఋషిన్ = నారాయణఋషిని; కనుంగొని = చూసి; నీవు - నీవున్ = నీవు; నన్నడిగినట్ల - నన్నున్ = నన్ను; అడిగిన = ప్రశ్నించిన; అట్ల = ఆ విధముగనే; యమ్మహాత్మునినడిగిననతండు -

ఆ = ఆ; మహాత్మునిన్ = గొప్పవానిని; అడిగినన్ = అడుగగా; అతండు = అతను; మున్నీయర్థంబు - మున్ను = మునుపు; ఈ = ఈ; అర్థంబున్ = విషయమును; శ్వేతద్వీపవాసులైన - శ్వేతద్వీప = వైకుంఠమున; వాసులు = నివసించువారు; ఐన = అయినట్టి; సనకసనందనాది = సనకాది {సనకాదులు - 1సనకుడు 2సనందనుడు 3సనత్సుజాతుడు 4సనత్కుమారుడు}; దివ్యయోగీంద్రులు - దివ్య = దేవ; యోగి = ఋషి; ఇంద్రులు = ఉత్తములు; ప్రశ్నసలిపిన - ప్రశ్నసలిపినన్ = చర్చించుకొనుచుండగ; వారలకు - వారల = వారి; కున్ = కి; సనందనుండు = సనందనుడు; చెప్పిన = చెప్పిన; ప్రకారంబు = విధముగా; నీకెఱింగించెదనని - నీ = నీ; కున్ = కు; ఎఱింగించెదను = తెలిపెదను; అని = అని; చెప్పందొడంగె - చెప్పన్ = చెప్పుట; తొడంగె = మొదలిడెను; శయానుండైన - శయానుండు = పరుండియున్నవాడు; ఐన = అయినట్టి; రాజశ్రేష్ఠునిఁదత్పరా - రాజ = రాజ; శ్రేష్ఠునిన్ = ఉత్తముని; తత్ = అతని; క్రమ - పరాక్రమ = పరాక్రమము; దక్షతాది - దక్షత = సమర్థతల; ఆది = మున్నగువాని; చిహ్నంబులను = గుర్తులను; నుతియించు = స్తోత్రములు చేయు; వందిజనంబుల - వంది = స్తుతిపాఠకుల; జనంబులు = సమూహము; చందంబున - చందంబునన్ = విధముగ; జగదవసాన - జగత్ = లోకములకు; అవసాన = ప్రళయకాల; సమయంబుననేక - సమయంబునన్ = సమయమునందు; అనేక = పెక్కు; శక్తియుతుండై - శక్తి = శక్తులతో; యుతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; యోగనిద్రావశుండైన - యోగనిద్రా = యోగనిద్రలో; పరవశుండు = మునిగినవాడు; ఐన = అయినట్టి; సర్వేశ్వరుని = సర్వనియాకుని; వేదంబులు = వేదములు; స్తోత్రంబు - స్తోత్రంబున్ = స్తుతించుట; సేయు - చేయు = చేసెడి; విధంబు - విధంబున్ = విదానమును; నారాయణుండు = నారాయణడు; నారదునకుంజెప్పిన - నారదున్ = నారదుని; కున్ = కి; చెప్పినిన్ = చెప్పగా; తెఱంగుఁ - తెఱంగు = విధమున; వినుమని - వినుము = వినుము; అని = అని; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-1204-సీ.| జయజయ = జయము జయము ; హరి = కృష్ణా {హరి - ప్రళయకాలమున సకల లోకములను లయింపజేసికొనువాడు, విష్ణువు}; దేవ - దేవా = కృష్ణా {దేవుడు - దీవ్యత ఇతి ద్వః, ధాతువు, దివ్ విజిగీషా స్వప్న కాంతి గతిషు.}; సకలజంతువులకు - సకల = సమస్తమైన; జంతువుల్ = ప్రాణుల; కున్ = కు; జ్ఞానప్రదుండవుగాన - జ్ఞాన = జ్ఞానమును; ప్రదుండవు = ఇచ్చువాడవు; కాన = కాబట్టి; వారివలన - వారి = వారల; వలన = వలన; దోషంబులుగలిగిన - దోషంబులు = తప్పులు, పొరపాట్లు; కలిగినన్ = కలిగినను; సుగుణ = మంచిగుణముల; సంతానంబుగాఁగొని - సంతానంబు = సమూహము; కాన్ = ఐనట్లు; కొని = తీసుకొని; జ్ఞానశక్తి - జ్ఞాన = జ్ఞానమునందు; శక్తి = సమర్థతలు; ముఖ్యషడ్గుణ - ముఖ్య = మొదలగు; షడ్గుణ = షడ్గుణములచేత {షడ్గుణములు - 1జ్ఞానము 2ఐశ్వర్యము 3వీర్యము 4యశము 5శ్రీ 6వైరాగ్యము ఇవి భగవంతుని షడ్గుణములు.}; పరిపూర్ణతఁజేసి - పరిపూర్ణతన = పరిపూర్ణత్వము; చేసి = వలన; మా = మా యొక్క; యాత్మవిశిష్టుండవగుచుఁగార్యకారణాత్మకుఁడవై - ఆత్మ = ఆతమలలో; అవశిష్టుండవు = శేషించినవాడవు; అగుచున్ = ఔతు; కార్య = కార్యము {కార్యము - ప్రపంచము}; కారణ = కారణములు(రెండు) {కారణము - ప్రపంచసృష్టికి కారణములు ఐన అవ్యక్తము మహత్తు అహంకారము పంచతన్మాత్రలు పంచభూతములు }; ఆత్మకుండవు =

తానేఐనవాడవు {ఆత్మకుండవు - స్వరూపుడవు}; ఐ = అయ్యి; **కడఁగి** - కడగి = పూని; **చరించుచునున్న** - చరించుచున్ = వర్తించుచు; ఉన్న = ఉన్నట్టి; **నీయందుఁబయోరుహాక్ష** - నీ = నీ; అందున్ = అందు; పయోరుహాక్ష = పద్మాక్ష, కృష్ణా.

10.2-1204.1-తే.| తివిరి = యత్నించి; **యామ్నాయములు** - ఆమ్నాయములు = వేదములు; **ప్రవర్తించుఁగాన** - ప్రవర్తించున్ = ఉండును, పుట్టును; కానన్ = కనుక; ప్రకట = ప్రసిద్ధములైన; **త్రిగుణాత్మకంబైన** - త్రిగుణా = త్రిగుణముల {త్రిగుణములు - సత్వరజస్తమో గుణములు}; ఆత్మకంబు = కలది; ఐన = అయినట్టి; **ప్రకృతితోడి** - ప్రకృతి = మాయ; తోడి = తోటి; **యోగమింతయు** - యోగమున్ = కూడికను; ఇంతయున్ = ఇది అంతటిని; మాన్పవే = తొలగిచుము; **యోగిమానసాంబుజాత మధువ్రత** - యోగి = ఋషుల యొక్క; మానస = మనస్సులు అను; అంబుజాత = పద్మముల యందు; మధువ్రత = తుమ్మెదవంటివాడా; **యని** - అని = అని; నుతించి = స్తుతించి.

10.2-1205-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.2-1206-సీ.| **పరమవిజ్ఞాన** - పరమ = ఉత్కృష్టమైన; విజ్ఞాన = అనుభవజ్ఞానము యొక్క; **సంపన్నులైనట్టి** - సంపన్నులు = కలిమి కలవారు ; ఐనట్టి = అయినట్టి; **యోగీంద్రులు** - యోగి = ఋషి; ఇంద్రులు = ఉత్తములు; **మహితనిస్తంద్రలీలఁబరిదృశ్యమానమై** - మహిత = గొప్ప; నిస్తంద్ర = పరాకులేని; లీలన్ = విధముగా; పరిదృశ్యమానము = చక్కగాకనబడుచున్నది; ఐ = అయ్యి; **భాసిల్లునిమ్మహీ** - భాసిల్లున్ = ప్రకాశించునట్టి; ఈ = ఈ; మహీ = భూమి; పర్వత = కొండలు; ముఖర = మున్నగువానితోకూడిన; **ప్రపంచమెల్లబరఁగ** - ప్రపంచము = జగత్తు; ఎల్లన్ = సర్వము; పరగన్ = ప్రకటముగా; **బ్రహ్మస్వరూపముగాఁగఁదెలియుదురెలమి** - బ్రహ్మ = పరబ్రహ్మయొక్క; స్వరూపము = ఆకృతి; కాగన్ = ఐనట్లు; తెలియుదురు = తెలిసికొందురు; ఎవమిన్ = సంతుష్టితో; **నీవును** - నీవునున్ = నీవు; **జగద్విలయవేళనవశిష్టుఁడవుగాననఘ** - జగత్ = లోకమంతయు; విలయవేళన్ = ప్రళయకాలమందును; అవశిష్టుండవు = మిగిలి ఉండువాడవు, శేషుడవు; కానన్ = కాబట్టి; అనఘ = పుణ్యస్వరూపుడా; **నీయందునీ** - నీ = నీ; అందున్ = అందు; ఈ = ఈ; విపుల = విస్తారమైన; **విశ్వోదయవిలయములగు** - విశ్వ = జగత్తు యొక్క; ఉదయ = సృష్టి; విలయములు = ప్రళయములు; అగున్ = కలుగును.

10.2-1206.1-తే.| ఘట = కుండ; **శరావాదులగు** - శరావ = మూకుడు; ఆదులు = మొదలగునవి; అగు = ఐన; **మృద్వికారములు** - మృత్ = మట్టి నుండి ; వికారములు = మార్పుచెందినవి; **మృదాత్మకంబైన** - మృత్ = మట్టి; ఆత్మకంబు = స్వరూపములే; ఐన = అయిన; **యట్లు** - అట్లు = ఆ విధముగనే; పద్మాయతాక్ష = కృష్ణా; తవిలి = పూని; **కారణరూపంబుఁదాల్చి** - కారణరూపంబున్ = జగత్కారణభూతము; తాల్చి = ధరించి; **లీలఁగడఁగు** - లీలన్ = విలాసముగా; కడగు = పూనునట్టి; **నీయందు** - నీ = నీ; అందున్ = అందు; **బుద్ధి** - బుద్ధిన్ = బుద్ధి యొక్క; **వాక్కర్మములను** - వాక్ = పలుకుల యొక్క; కర్మములను = వ్యాపారమును.

10.2-1207-క.| **అలవడఁజేయుచునుందురుబలకొని** - అలవడజేయుచున్ = అలవాటు చేయుచు; ఉందురు = ఉంటారు; బలకొని = అతిశయించి; **యిలఁబెట్టఁబడిన** - ఇలన్ = నేలపై; పెట్టబడిన = వేయబడిన; పదవిన్యాసంబులు = అడుగులు; **పతనకారణముగానలవున** - పతన = పడుటకు, జారుటకు; కారణము = కారణము; కాన్ = అగునట్లు; అలవునన్ = నేర్పుతో; **సేవించుచునుగృతార్థులునగుచున్** - సేవించుచునున్ = కొలచుచు; కృతార్థులు = ధన్యులు; అగుచున్ = అగుచు.

10.2-1208-క.| **లీలంబ్రాకృతపూరుష** - లీలన్ = విలాసముగా; ప్రాకృత = మాయకుచెందినవి; పూరుష = పురుషులకుచెందినవి; **కాలాదిక** - కాల = కాలానికిచెందినవి; ఆదిక = మొదలైన; **నిఖిలమగు** - నిఖిలము = సమస్తము; అగు = ఐన; **జగంబులకెల్లన్** - జగంబుల్ = లోకములు; కున్ = కు; ఎల్లన్ = అన్నిటికి; **మాలిన్యనివారకమగు** - మాలిన్య = అజ్ఞానమును, మలినములను; నివారకము = తొలగించునది; అగు = ఐన; నీ = నీ యొక్క; **లలితకథాసుధాబ్ధినింగ్రుంకి** - లలిత = మనోజ్ఞమైన; కథా = కథలు అను; సుధా = అమృతపు; అబ్ధిన్ = సముద్రమునందు; క్రుంకి = మునిగి; తగన్ = బాగా.

10.2-1209-చ.| భరిత = నిండు; నిదాఘ = వేసవియందు; **తప్తుఁడగు** - తప్తుడు = తాపముపొందినవాడు; అగు = ఐన; **పాంథుఁడు** - పాంథుడు = బాటసారి; **శీతలవారిఁగ్రుంకి** - శీతల = చల్లని; వారిన్ = నీటి యందు; క్రుంకి = స్నానముచేసి; **దుష్కరమగు** - దుష్కరము = ఓర్వరానిది; అగు = ఐన; **తాపముందొఱగుకైవడి** - తాపమున్ = తాపమును; తొఱగు = పోగొట్టుకొను; కైవడిన్ = విధముగ; **సంసరణోగ్రతాపమున్** - సంసరణ = సంసారము వలని ; ఉగ్ర = భయంకరమైన; తాపమున్ = తాపత్రయములను {తాపత్రయములు - 1ఆధ్యాత్మిక 2ఆధిదైవిక 3 ఆధిభౌతికములను తాపములు }; **వెరవునఁబాయుచుండుదురు** - వెరవునన్ = ఉపాయముగా; పాయుచుండుదురు = తొలగించుకొనుచుందురు; **నిన్నుభజించుమహాత్మకుల్** - నిన్నున్ = నిన్ను; భజించు = సేవించెడి; మహాత్మకుల్ = గొప్పవారు; జరా = ముసలితనము; మరణ = చావు; **మనోగదంబులఁగ్రమంబునఁబాయుట** - మనోగదంబులన్ = మనోవ్యాధులను; క్రమంబునన్ = క్రమముగా; పాయుటన్ = తొలగించుకొనుటను; **సెప్పనేటికిన్** - చెప్పనేటికిని = వేరేచెప్పడంఎందుకు.

10.2-1210-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.2-1211-సీ.| **అనయంబు** - అనయంబున్ = ఎల్లప్పుడు; దేహి = జీవుడు; **నిత్యానిత్య** - నిత్యా = శాశ్వతము; అనిత్య = అశాశ్వతము అను; **సద్విలక్షణమునఁబంచకోశ** - సత్ = శ్రేష్ఠమైన; విలక్షణమునన్ = విశిష్టలక్షణములు కల; పంచకోశ = అన్నకోశాదుల {పంచకోశములు - 1అన్నమయము 2ప్రాణమయము 3మనోమయము 4విజ్ఞానమయము 5ఆనందమయము}; **వ్యవస్థనభివృద్ధిఁబొరయుచునందులోపలనున్న** - వ్యవస్థన్ = వ్యవస్థలచేత; అభివృద్ధిన్ = పెరుగుటను; పొరయుచున్ = పొందుతు; అందు = దాని; లోపలన్ = లోన; ఉన్న = ఉన్నట్టి; **ప్రాణాన్నబుద్ధివిజ్ఞానమయములను** - ప్రాణ = ప్రాణమయము; అన్న = అన్నమయము; బుద్ధి = బుద్ధిమయము; విజ్ఞాన = విజ్ఞాన; మయములు = మయములు; అను

= అనెడి; చతుష్కోశంబులవ్వల - చతుష్ = నాలుగు (4); కోశంబుల = కోశములకు; అవ్వల = పైన; వెలుఁగొందునానందమయుఁడీవుగాన - వెలుగొందు = ప్రకాశించెడి; ఆనందమయుడవు = ఆనందమయకోశ రూపుడవు; కాన = కాబట్టి; దేవ = భగవంతుడా; సురుచిర - సు = మిక్కలి; రుచిర = కాంతివంతమైన; స్వప్రకాశుండవు - స్వ = స్వయముగా; ప్రకాశుండవు = ప్రకాశించువాడవు; నీ = నీ యొక్క; పరిగ్రహముగల్గుటంజేసి - పరిగ్రహమున్ = అనుగ్రము; కల్గుటన్ = లభించుట; చేసి = చేతనే; కాదె = కదా; ప్రకృతి = అవ్యక్తము.

10.2-1211.1-తే.| మహదహంకార - మహత్ = మహత్తు; అహంకార = అహంకారము; పంచతన్మాత్ర = పంచతన్మాత్రలు {పంచతన్మాత్రలు - 1శబ్ద 2స్పర్శ 3రూప 4రస 5గంధములు}; గగన = ఆకాశము; పవన = వాయువు; తేజోంబు - తేజంబు = అగ్ని; అంబు = జలము; భూ = భూమి అను; భూతపంచకాది - భూతపంచక = పంచభూతములు; ఆది = మున్నగువానిచేత; కలిత = కూడిన; తత్త్వముల్ - తత్త్వముల్ = తత్త్వములు {తత్త్వములు - 1ప్రకృతి 2మహత్తు 3అహంకారము మరియు పంచతన్మాత్రలు ( 5) భూతపంచకము ( 5)మున్నగునవి}; బ్రహ్మాండకార్యకరణమందునెపుడు - బ్రహ్మాండ = సృష్టిస్థితిలయములను, సమస్తజగత్తులలోని; కార్య = కార్యములను; కరణ = కావించుట; అందున్ = లో; ఎపుడున్ = ఎల్లప్పుడు; సమర్థంబులగుటఁజూడ - సమర్థంబులు = సామర్థ్యముకలవి; అగుటన్ = ఐఉంటుట; చూడన్ = తరచిచూసినచో.

10.2-1212-క.| కోరి = ఆపేక్షించి; శరీరులు = జీవులు; భవదనుసారంబుననిహపరైక - భవత్ = నిన్ను; అనుసారంబునన్ = అనుసరించుటచేత; ఇహ = ఈ లోకములో; పర = పరలోకములో; ఏక = ముఖ్యమైన; సౌఖ్యంబులఁబెంపారఁగనందుచునుందురు - సౌఖ్యంబులన్ = సుఖానుభవములను; పెంపారగన్ = అధికముగ; అందుచుందురు = పొందుతుంటారు; ధీరజనోత్తములనంగ - ధీరజన = జ్ఞానసంపన్నులైనవారిలో; ఉత్తములు = ఉత్తములు; అనంగన్ = అనగా; దివిజారిహరా = కృష్ణా {దివిజారిహరుడు - దేవతశత్రువు (రాక్షసు)లను సంహరించువాడు, విష్ణువు}.

10.2-1213-ఆ.| నిన్ననునుసరింపనేరని - నిన్నున్ = నిన్ను; అనుసరింపన్ = ఆరాధించుట; నేరని = తెలియని; కుజనులు = చెడ్డవారు; పవనపూర్ణ - పవన = గాలిచేత; పూర్ణ = నిండిన; చర్మభస్త్రి = తోలుతిత్తి; సమితి = సమూహము; యోజఁజేయుచుందురుచ్ఛ్వసనంబులు - యోజన్ = వలె; చేయుచుందురు = చేస్తుంటారు; ఉచ్ఛ్వసనంబులు = ఉఛ్వానిశ్వాసములు; బలసి = అతిశయించి; యాత్మదేహభజనులగుచు - ఆత్మ = తమ; దేహ = శరీరమునే; భజనులు = ఆరాధించువారు; అగుచున్ = ఔతు.

10.2-1214-సీ.| దేవ = కృష్ణా {దేవుడు - స్వయంప్రకాశుడు, విష్ణువు}; కొందఱు = కొంతమంది; సూక్ష్మదృక్కులైనట్టి - సూక్ష్మదృక్కులు = సూక్షదృష్టికలవారు; ఐనట్టి = అయిన; మహాత్మకులుదరస్థుఁడైన - మహాత్మకులు = గొప్ప ఆత్మ కలవారు; ఉదరస్థుడు = మణిపూరకచక్రమున ఉండునట్టి; ఐన = అయిన; వహ్నిగా - వహ్ని = అగ్నిహోత్రునిగా;

మదిఁదలఁతురు - మదిన్ = మనసునందు; తలతురు = ధ్యానించెదరు; కైకొని = చేపట్టి; మఱికొందఱారుణులనుపేరనమరు - మఱికొందఱు = మరికొంతమంది; ఆరుణులు = ఆరుణులు; అను = అనెడి; పేరన్ = పేరుతో; అమరు = ఉండెడి; ఋషులు = మునులు; లీల - లీలన్ = విలాసముగా; సుషుమ్నానాడీ = సుషుమ్నానాడి యొక్క {సుషుమ్నానాడి మార్గము - రొమ్ము మొదలుకొని శిరస్సువరకు వ్యాపించుచున్న నాడీమార్గము }; మార్గగతుఁడవై - మార్గగతుడవు = వెడలినవాడవు; ఐ = అయ్యి; హృత్ప్రదేశమునఁజరించుచున్న - హృత్ప్రదేశమునన్ = అనాహతచక్రము {హృత్ప్రదేశము - హృదయస్థానము నందలి చక్రము, అనాహతము}; చరించుచున్న = మెలగుచుండెడి; రుచిదహరాకాశ - రుచిత్ = కాంతివంతమైన; అహరాకాశ = ఆకాశ; రూపిగా - రూపి = స్వరూపముకలవాడు; కాన్ = ఐనట్లు; భావింతురట్టి - భావింతురు = తలచెదరు; అట్టి = అటువంటి; హృత్పద్మంబునందు - హృత్పద్మంబున్ = అనాహతచక్రము; అందున్ = నుండి; వెడలి = బయలుదేరి.

10.2-1214.1-తే.| వితతమూర్ధన్య - వితత = విశాలమైన; మూర్ధన్య = నడినెత్తి; నాడికాగతులనోలి - నాడికా = దేశపు; గతులన్ = మార్గమున; బ్రహ్మరంధ్రంబుఁబ్రాపించి - బ్రహ్మరంధ్రంబున్ = సహస్రారచక్రమును; ప్రాపించి = పొంది, చేరి; పరమపురుష = పురుషోత్తమ; సుమహితానందమయ - సుమహిత = మిక్కలి రమణీయమైన; ఆనందమయ = చిదానందరూపమైన; పరంజ్యోతిరూపివైన - పరంజ్యోతి = పరబ్రహ్మ; రూపివి = స్వరూపముకలవాడవు; ఐన = అయిన; నినుఁబొంది - నినున్ = నిన్ను; పొంది = చేరి; మఱి = ఆ పైన; పుట్టరవనియందు - పుట్టరు = జన్మలనెత్తరు; అవని = భూమి; అందున్ = మీద.

10.2-1215-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; వివిధకాష్ఠాంతర్గతుండయిన - వివిధ = నానావిధములైన; కాష్ఠ = కర్రల; అతర్గతుండు = లోపలనుండువాడు; ఐన = అయిన; వాయుసఖుండు = అగ్నిహోత్రుడు; తద్గత - తత్ = వాటి; గత = అందలి; దోషంబునంబొరయక - దోషంబునన్ = దోషములను; పొరయక = పొందకుండ; నిత్యశుద్ధుఁడై - నిత్య = ఎల్లప్పుడును; శుద్ధుడు = శుద్ధముగానుండువాడు; ఐ = అయ్యి; తరతమభావంబునవర్తించు - తర = అధిక్యము; తమ = సర్వాధిక్య; భావంబునన్ = లక్షణములతో; వర్తించున్ = మెలగెడి; చందంబున - చందంబునన్ = విధముగ; స్వసంకల్పకృతంబులయిన - స్వ = తనయొక్క; సంకల్ప = సంకల్పముచేత; కృతంబులు = చేయబడినవి; అయిన = ఐన; విచిత్రశరీరంబుల - విచిత్ర = ఆశ్చర్యకరములైన; శరీరంబులన్ = దేహముల; యందునంతర్యామివై - అందున్ = అందును; అంతర్యామివి = లోపలనుండువాడవు {అంతర్యామి - జీవత్మలోనుండెడి పరమాత్మ}; ఐ = అయ్యి; ప్రవేశించి = చేరి; తత్తద్విచిత్రయోనిగతంబైన - తత్తత్ = ఆయా; విచిత్ర = విచిత్రములైన; యోని = గర్భమునందు; గతంబు = ఉండునవి; ఐన = అయిన; హేయంబులంబొరయక - హేయంబులన్ = దోషములను; పొరయక = పొందకుండ; సకలాత్మసమంబై - సకల = సర్వమును; ఆత్మన్ = తనకు; సమంబు = సమానముగా; ఐ = ఉండి; బ్రహ్మంబయిన - బ్రహ్మంబు = పరబ్రహ్మతత్వము; అయిన = ఐన; నిన్నునైహికాముష్మిక - నిన్నున్ = నిన్ను; ఐహిక = ఇహలోకపు; ఆముష్మిక = పరలోకపు; ఫలసంగమంబు - ఫల = ప్రయోజనముల; సంగమంబు = సంబంధము; లేక = లేకుండా;

విగతరజోగుణంబులందగిలి - విగత = తొలగిన; రజోగుణంబులన్ = రాజలగుణములందు; తగిలి = ఆసక్తులై; కొందఱు = కొంతమంది; భజియించుచుండుదురదియునుంగాక - భజియించుచున్ = సేవించుచు; ఉండుదురు = ఉంటారు; అదియున్ = అంతే; కాక = కాకుండ; దేవా = భగవంతుడా; భవదీయ = నీ యొక్క; సంకల్పాధీనంబులయిన - సంకల్ప = సంకల్పమునకు; ఆధీనంబులు = లోబడినవి; అయిన = ఐన; శరీరంబులంబ్రవేశించియున్న - శరీరంబులన్ = దేహములందు; ప్రవేశించి = దూరి; ఉన్న = ఉన్నట్టి; జీవసమూహంబు - జీవ = ప్రాణుల; సమూహంబున్ = సమూహములు; నీకు - నీ = నీ; కున్ = కు; శేషభూతంబనితెలిసి - శేషభూతంబు = మిగిలి ఉండునవి; అని = అని; తెలిసి = తెలిసి; కొందఱు = కొంతమంది; భవనివారకంబయిన - భవ = పునర్జన్మల, సంసార; నివారకంబు = తొలగించునది; అయిన = ఐన; శ్రీమత్త్వచ్చరణారవిందంబులుసేవించి - శ్రీమత్త్వత్ = మోక్షసంపద కలిగించెడి; చరణ = పాదములు అను; అరవిందంబులున్ = పద్మములు; సేవించి = కొలిచి; కృతార్థులగుదురు - కృతార్థులు = ధన్యులు; అగుదురు = ఔతారు; మఱియును = ఇంకను.

10.2-1216-సీ.| అనఘ = పుణ్యవంతుడా; దుర్గమమైన - దుర్గమము = పొందరానిది; ఐన = అయిన; యాత్మతత్త్వంబు - ఆత్మ = పరమాత్మ; తత్వంబున్ = స్వరూపమునపు; ప్రవర్తించుకొఱకు - ప్రవర్తించు = వర్తిల్లచేయుట; కొఱకు = కోసము; దివ్యంబులైన - దివ్యంబులు = దివ్యములు; ఐన = అయినట్టి; యంచిత - అంచిత = చక్కటి; రామకృష్ణాద్యవతారముల్ - రామ = రామావతారము; కృష్ణ = కృష్ణావతారము; ఆది = మున్నగు; అవతారముల్ = అవతారములు; భజియించియున్న - భజియించి = సేవించి; ఉన్న = ఉన్నట్టి; నీ = నీ యొక్క; భవ్యచరితమను - భవ్య = మంగళ, శుభకర; చరితము = చరిత్ర; అను = అనెడి; సుధాంభోనిధినవగాహనము - సుధ = అమృతము అను ; అంభోనిధి = సముద్రమునందు; అవగాహనము = మునుగుట, ఆకళించుకొనుట; సేసి - చేసి = చేసి; విశ్రాంతచిత్తులై - విశ్రాంత = నెమ్మదినొందిన; చిత్తులు = మనసులుకలవారు; ఐ = అయ్యి; వెలయుచుండి = ప్రకాశించుచుండి; మోక్షంబు - మోక్షంబున్ = ముక్తిని; బుద్ధినపేక్షింపనొల్లరు - బుద్ధిన్ = మనసునందు; అపేక్షింపన్ = కోరుటకూడ; ఒల్లరు = అంగీకరించరు; మఱియుఁగొందఱు - మఱియున్ = ఇంకను; కొందఱు = కొంతమంది; భవచ్చరణపంకజములఁదగిలి - భవత్ = నీ యొక్క; చరణ = పాదములు అను; పంకజములన్ = పద్మములందు; తగిలి = ఆసక్తులై.

10.2-1216.1-ఆ.| పుణ్యతములైన - పుణ్యతములు = సర్వోత్తమపుణ్యులు; ఐన = అయిన; హంసల - హంసలు = పరమహంసల; వడువునొంది - వడువున్ = విధమును; ఒంది = పొంది; భాగవతజనములనొనరువారు - భాగవత = భాగవతులు ఐన; జనములన్ = వారిని; ఒనరువారు = కూడి ఉండు వారు; ప్రకట = ప్రసిద్ధులైన; యోగిజనప్రాప్యమైన - యోగి = ఋషుల; జన = సమూహముచేత; ప్రాప్యము = పొందదగినది; ఐన = అయిన; ముక్తిగోరరాత్మలందు - ముక్తిన్ = మోక్షమును; కోరరు = కోరుకొనరు; ఆత్మలు = మనసులు; అందున్ = లోను.

10.2-1217-ఉ.| కొందఱునీ - కొందఱు = కొంతమంది; ఈ = ఈ యొక్క; శరీరములకుంఠితభక్తి - శరీరములన్ = భౌతిక దేహములను; అకుంఠిత = మొక్కవోని; భక్తిన్ = భక్తితో; భవద్వశంబులై - భవత్ = నీకు; వశంబులు = ఆధీనములు; ఐ =

అయ్యి; **చెందఁగ** - చెందగన్ = పొందగా; నీ = నీ యొక్క; **పదాబ్జములు** - పద = పాదములు అను; అబ్జములున్ = పద్మములను; **సేరి** - చేరి = చేరి; **భజించుచుఁదత్సుఖాత్ములై** - భజించుచున్ = సేవించుచు; తత్ = ఆ యొక్క; సుఖ = సుఖముతోడి; ఆత్ములు = మనసులు కలవారు; ఐ = అయ్యి; **యుందురు** - ఉందురు = ఉంటారు; **కొందఱీ** - కొందఱు = కొంతమంది; ఈ = ఈ యొక్క; **తనువులోలి** - తనువులు = భౌతిక దేహములను; ఓలిన్ = క్రమముగా; ధరించి = తాల్చి; **భవత్పదాబ్జముల్** - భవత్ = నీ యొక్క ; పద = పాదములు అను; అబ్జముల్ = పద్మములను; **పొందుగఁగొల్వలేకనిలఁబుట్టుచుఁజచ్చుచునుందురవ్యయా** - పొందుగన్ = చక్కగా; కొల్వ = సేవించ; లేక = లేకుండా; ఇలన్ = భూమిమీద; పుట్టుచున్ = పునర్జన్మములొందుచు; ఉందురు = ఉంటారు; అవ్యయా = కృష్ణా {అవ్యయుడు - వ్యయములేనివాడు, విష్ణువు}.

10.2-1218-చ.| యమ = యమము {అష్టాంగయోగము - 1యమము 2నియమము 3ప్రాణాయామము 4ప్రత్యాహారము 5ధ్యానము 6ధారణ 7మననము 8సమాధి}; **నియమాది** - నియమ = నియమము; ఆది = మున్నగు; **యోగమహితాత్మకులైన** - యోగ = యోగాభ్యాసములచేత; మహిత = శుద్ధములైన; ఆత్మకులు = మనసులు కలవారు; ఐన = అయిన; **మునీంద్రులున్** - ముని = ముని; ఇంద్రులున్ = ఉత్తములు; **విరోధమునఁదలంచు** - విరోధమునన్ = శత్రుత్వముచేత; తలంచు = తలచుకొనెడి; చైద్యవసుధావర = శిశుపాలుడు {చైద్యవసుధావరుడు - చేదిదేశపు రాజు , శిశిపాలుడు}; **ముఖ్యనృపుల్** - ముఖ్య = మున్నగు; నృపుల్ = రాజులు; **ఫణీంద్ర** - ఫణీ = పాములలో; ఇంద్ర = శ్రేష్ఠుల; **భోగములననొప్పు** - భోగములనన్ = దేహములు; అనన్ = అనగా; ఒప్పు = సరిపోలి ఉండు; **బాహువులుగల్గిన** - బాహువులున్ = చేతులు; కల్గిన = కలిగినట్టి; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; భజించు = సేవించెడి; గోపికల్ = గొల్ల యువతులు; **క్రమమున** - క్రమమునన్ = అదే వరుసలో; నేమునున్ = మేము; **సరియకామె** - సరియ = సమానులమే; కామె = కదా; **భవత్కృపకంబుజోదరా** - భవత్ = నీ యొక్క; కృప = దయ; కున్ = కు; అంబుజోదర = కృష్ణా.

10.2-1219-మ.| అరవిందాక్ష = కృష్ణా {అంబుజోదరుడు - పద్మము నాభియందు కలవాడు , విష్ణువు}; **భవత్స్వరూపమిలఁబ్రత్యక్షంబునంగాననెవ్వరికింబోలదు** - భవత్ = నీ యొక్క ; స్వరూపము = స్వరూపము; ఇలన్ = భూమిమీద; ప్రత్యక్షంబునన్ = కనులకెదురుగా; కానన్ = చూచుటకు; ఎవ్వరి = ఏ ఒక్కరికి; కిన్ = కిని; పోలదు = శక్యముకాదు; **శాస్త్రగోచరుఁడవై** - శాస్త్ర = శాస్త్ర జ్ఞానములందు; గోచరుండవు = తోచువాడవు; ఐ = అయ్యి; **వర్తింతువీ** - వర్తింతువు = మెలగుదువు; ఈ = ఈ యొక్క; సృష్టి = ప్రపంచము; **ముందర** - ముందరన్ = మునుపు; **సద్రూపుఁడవైన** - సద్రూపుండవు = చెడనిబ్రహ్మస్వరూపము; ఐన = అయిన; నీ = నీ; **వలననే** - వలననే = వలనమాత్రమే; **ధాత్రాద్యమర్త్యుల్** - ధాత్ర = బ్రహ్మదేవుడు; ఆది = మున్నగు; అమర్త్యుల్ = దేవతలు; జనించిరి = పుట్టిరి; **నిన్నంతకు** - నిన్నున్ = నిన్ను; అంతకు = దానికి; **మున్నెఱుంగఁగలమే** - మున్ను = ముందు; ఎఱుంగగలమే = తెలిసికొనగలమా, లేము; **చింతింప** - చింతింపన్ = విచారించిచేసినచో; **నేమచ్యుతా** - నేము = మేము; అచ్యుతా = కృష్ణా {అచ్యుతుడు - చ్యుతము లేనివాడు, విష్ణువు}.

10.2-1220-వ.| అట్టి = అటువంటి; నిన్నుఁబరమాణుకారణవాదులైన - నిన్నున్ = నిన్ను; పరమాణుకారణ వాదులు = కణవాదులు {పరమాణుకారణవాదులు - పరమాణు స్వరూపుడే పరబ్రహ్మ జగత్తుకి మూలకారణభూతుడు అనెడివారు }; ఐన = అయినట్టి; కణ్వగౌతమాదులునుబ్రకృతికారణవాదులయిన - కణ్వ = కణ్వుడు {అణువు - శ్లో. జాలసూర్యమరీచిస్థం యచ్ఛసూక్ష్మ తమంరజః, తస్య షష్టాష్టమో భాగస్త్వణురిత్యభి ధీయతే. తస్యమష్టాష్టమోభాగః పరమాణుః ప్రకీర్తితః. తా. కిటికీ కన్నం లోనుండి వచ్చెడి సూర్యకిరణంలోని చిన్న దుమ్ము కణంలో ఆరవలోఎనిమిదవ (షష్ట - అరవై కనుక 60x8, 480వ వంతు) పాలు అణువు. ఆ అణువులో ఆరవనిమిదవ పాలు (60x8, 480వ వంతు) పరమాణువు.}; గౌతమ = గౌతముడు; ఆదులును = మొదలగువారు; ప్రకృతికారణవాదులు = ప్రకృతివాదమతస్థులు {ప్రకృతికారణవాదులు - అవ్యక్త నామక ప్రకృతియే మూల కారణభూతము అనెడివారు) }; ఐన = అయినట్టి; సాంఖ్యులును = సాంఖ్యమతస్థులు; దేహాత్మవాదులయిన - దేహ = దేహమే; ఆత్మ = తాము; ఆదులు = అనెడివారు; అయిన = ఐన; బౌద్ధులును = బౌద్ధమతస్థలు; వివిధంబులైన - వివిధంబులున్ = నానావిధములు; ఐన = అయిన; కుతర్కంబులచేతంబరస్పరావ్యాహతంబులైన - కుతర్కంబులన్ = చెడ్డతర్కముల; చేతన్ = చేత; పరస్పర = ఒండొరులచేత; అవ్యాహతంబులు = పెద్దతేడాలేనివి {అవ్యాహతంబులు - అవ్యవహితములైనవి, వ్యవహితము (వ్యవధానమైనవి , తేడాకలవి) కానివి }; మతంబులుదమతమ - మతంబులున్ = మతస్థులు; తమతమ = వారివారి; కుతర్కవాదంబుల - కుతర్క = కుత్సిత తర్కపు ; వాదంబులన్ = వాదములతో; సమర్థించుచు - సమర్థించుచున్ = సమర్థించుకొనుచు; నిన్నుండెలియ - నిన్నున్ = నిన్ను; తెలియ = తెలిసికొన; లేరు = చాలరు; మహాభాగ్యవంతులయిన - మహా = గొప్ప; భాగ్యవంతులు = అదృష్టవంతులు; అయిన = ఐన; యోగీంద్రులకు - యోగి = ఋషి; ఇంద్రుల్ = ఉత్తముల; కున్ = కు; నీవు = నీవు; ప్రత్యక్షంబైననివి - ప్రత్యక్షంబు = ఎదురుగాకనబడువాడవు; ఐనన్ = అయినచో; ఇవి = ఇవి; యన్నియుననసత్యంబులని - అన్నియున్ = అన్నీ; అసత్యంబులు = నిజమైనవికాదు; అని = అని; కానవచ్చు - కానవచ్చున్ = తెలియవచ్చును; వెండియుఁగొందఱు - వెండియున్ = ఇంకను; కొందఱు = కొంతమంది; సచరాచర = సర్వప్రాణుల, చేతన; వస్తుజాతంబులకునంతర్యామివై - వస్తు = అచేతన వస్తువుల; జాతంబుల్ = సమూహముల; కున్ = కు; అంతర్యామివి = లోనుండువాడవు {అంతర్యామి - విష్ణువు, శ్రుతి. అంతర్బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారయణ స్థితః. }; ఐ = అయ్యి; సర్వంబు - సర్వంబున్ = సమస్తము; నీవ = నీవే; యగుటందెలియలేక - అగుటన్ = ఐ ఉండుటను ; తెలియన్ = తెలిసికొన; లేక = చాలక; నిత్యంబనియుననిత్యంబనియు - నిత్యంబు = సత్తు; అనియున్ = అని; అనిత్యంబు = చిత్తు; అనియున్ = అని; విపరీతబుద్ధిందెలియుదురుగాని - విపరీత = వ్యతిరిక్త; బుద్ధిన్ = బుద్ధితో; తెలియుదురు = అనుకొనెదరు; కాని = కాని; భవదీయ = నీ యొక్క; దివ్యతత్త్వంబు - దివ్య = అప్రాకృత, దివ్యమైన; తత్వంబున్ = తత్వమును; నిక్కంబుగఁదెలియజాలరు - నిక్కంబుగన్ = నిజానికి; తెలియన్ = తెలిసికొన; చాలరు = సమర్థులు కారు; కొందఱు = కొంతమంది; జగచ్ఛరీరుండవుగాన - జగత్ = లోకమే; శరీరుండవు = దేహముగా కలవాడవు; కానన్ = కాబట్టి; జగద్రూపకుండవైన - జగత్ = లోకమే; రూపకుండవు = స్వరూపమైనవాడవు; ఐన = అయినట్టి; నిన్నుఁగటకమకుటకర్ణికాది - నిన్నున్ = నిన్ను; కటక = చేతికడియములు; మకుట = కిరీటములు; కర్ణిక = కర్ణాభరణాలు, దుద్దులు; ఆది = మున్నగు; వివిధ = నానావిధములైన; భూషణభేదంబులంగనకంబు - భూషణ =

అలంకారముల; భేదంబులన్ = పేర్పాటుల వలన; కనకంబు = బంగారము; **నిజస్వరూపంబు** - నిజ = తన; స్వరూపంబున్ = ఆకృతిని; విడువక = వదలకుండ; **వర్తించు** - వర్తించున్ = నడచెడి; **చందంబున** - చందంబునన్ = విధముగా; **జగద్వికారానుగతుండవయ్యును** - జగత్ = లోకము యొక్క; వికార = మార్పులను; అనుగతుండువు = అనుసరించిపోవువాడవు; అయ్యును = అయినప్పటికిని; **నిఖిలహేయప్రత్యనీక** - నిఖిల = సమస్తమైన; హేయప్రత్యనీక = రోతపుట్టించని; **కల్యాణగుణాత్మకుండవై** - కల్యాణ = శుభకరమైన; గుణ = గుణములు; ఆత్మకుండవు = స్వరూపములైన వాడవు; ఐ = అయ్యి; **యుండుదువని** - ఉండుదువు = ఉండెదవు; అని = అని; **యాత్మవిదులయిన** - ఆత్మవిదులు = బ్రహ్మతత్వవేత్తలు; అయిన = ఐన; **వారుదెలియుదురదియునుంగాక** - వారున్ = వారు; తెలియుదురు = తెలిసికొందురు; అదియునున్ = అంతే; కాక = కాకుండ.

10.2-1221-మ.| వనజాతాక్ష = పద్మాక్ష, కృష్ణా; **భవత్పదాబ్జయుగ** - భవత్ = నీ యొక్క; పాద = పాదములు అను; అబ్జ = పద్మముల; యుగ = జంట యందు; **సేవాసక్తులైనట్టి** - సేవా = కొలచుట యందు; ఆసక్తులు = ఆసక్తికలవారు; ఐనట్టి = అయినట్టి; **యజ్జనముల్** - ఆ = అట్టి; జనముల్ = వారు; **మృత్యుశిరంబుఁదన్నిఘనసంసారాంబుధిన్** - మృత్యు = చావును; శిరంబుదన్ని = జయించి; ఘన = మిక్కుటమైన; సంసార = సంసారము అను; అంబుధిన్ = సముద్రమును; **దాఁటి** - దాటి = తరించి; **పావనులై** - పావనులు = పవిత్రులు; ఐ = అయ్యి; **లోకములుంబవిత్రములుగా** - లోకములున్ = లోకులు అందరిని; పవిత్రములు = పరిశుద్ధులు; కాన్ = అగునట్లు; వర్తించుచున్ = మెలగుచు; నిత్య = శాశ్వతములైన; **శోభనమై** - శోభనము = శుభములతో; **యొప్పెడి** - ఒప్పడి = చక్కటి; **ముక్తిఁబొందుదురు** - ముక్తిన్ = మోక్షమును; పొందుదురు = పొందుతారు; **శుంభద్వైభవోపేతులై** - శుంభత్ = మేలైన; వైభవ = వైభవములతో; ఉపేతులు = కూడుకొన్నవారు; ఐ = అయ్యి.

10.2-1222-మ.| **మిము** - మిమున్ = మిమ్ములను; **సద్భక్తి** - సత్ = మంచి; భక్తిన్ = భక్తితో; **భజింపనొల్లకిల** - భజింపన్ = సేవించుటకు; ఒల్లక = అంగీకరించకుండ; ఇలన్ = భూలోకమున; **దుర్మేధంబ్రవర్తించు** - దుర్మేధన్ = దుష్టబుద్ధితో; ప్రవర్తించు = మెలగెడి; **నీచమతివ్రాతము** - నీచ = అల్ప; మది = బుద్ధికలవారి; వ్రాతమున్ = సమూహమును; **నేర్పునంబసులఁబాశశ్రేణిబంధించు** - నేర్పునన్ = ఉపాయముతో; పసులన్ = పశువులను; పాశ = ముకుతాడులతో; బంధించు = కట్టివేయు; **చందమునంబెక్కగు** - చందమునన్ = విధముగా; పెక్కు = అనేకములు; అగు = ఐన; **నామరూపములచేతన్** - నామ = పేర్లు; రూపముల = ఆకృతుల; చేతన్ = చేత; **వారి** - వారిన్ = వారిని; బంధించి = కట్టవేసి; దుర్గమ = దాటరాని; **సంసారపయోధిఁద్రోతువు** - సంసార = సంసారము అను; పయోధిన్ = సముద్రమునందు; త్రోతువు = పడద్రోయుదువు; **దళత్కంజాతపత్రేక్షణా** - దళత్కంజాతపత్రేక్షణ = పద్మాక్ష, కృష్ణా.

10.2-1223-వ.| దేవా = స్వామీ; **కర్మమూలంబులయిన** - కర్మ = కర్మములకు; మూలంబులు = సాధనములు; అయిన = ఐనట్టి; **పాణి** - పాణిన్ = చేతులు; **పాదంబులు** - పాదంబులున్ = కాళ్ళు; **లేనివాఁడవయ్యును** - లేని = లేనట్టి; వాడవు = వాడవు; అయ్యున్ = అయినప్పటికిని; **స్వతంత్రుఁడవుగావున** - స్వతంత్రుడవు = సర్వస్వతంత్రుడవు; కావునన్ =

కాబట్టి; బ్రహ్మాదులు - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులు = మొదలగువారు; భవత్పరతంత్రులై - భవత్ = నీకు; పరతంత్రులు = ఆధీనులు; ఐ = అయ్యి; యుండుదురు - ఉండుదురు = ఉంటారు; స్థిరచరరూపంబులుగల - స్థిర = స్థావర, అచర; చర = జంగమ, చర; రూపంబులున్ = రూపములు, దేహములు; కల = కలిగిన; చేతనకోటికి - చేతన = ప్రాణి; కోటి = సమస్తమునకు; కున్ = కు; నీవు = నీవు; సర్వవిధనియంతవుగావున - సర్వవిధ = అన్నిరకములుగను; నియంతవు = నియమించువాడవు, నాయకుడవు; కావునన్ = కాబట్టి; నీ = నీ యొక్క; కృపావలోకనంబుగలవారికి - కృపా = దయతోడి; అవలోకనంబున్ = చూపులు; కల = పొందిన; వారిన్ = వారల; కిన్ = కు; మోక్షంబు = ముక్తి; కరస్థితంబై - కర = అరచేతిలో; స్థితంబు = ఉన్నది; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; భవత్కృపావలోకనంబు - భవత్ = నీ యొక్క; కృపా = దయతోడి; అవలోకనంబున్ = చూపు; లేని = పొందలేని; దుష్టాత్ములు = దుష్టబుద్ధులు; దుర్గతింగూలుదురట్టి - దుర్గతిన్ = నరకమునందు; కూలుదురు = పడిపోవుదుర; అట్టి = అటువంటి; జీవులు = ప్రాణులు; దేవతిర్యఙ్మనుష్యస్థావరాది - దేవ = దేవతల; తిర్యక్ = జంతువుల; మనుష్య = మానవుల; స్థావర = వృక్షముల; ఆది = మున్నగువాని; శరీరంబులు - శరీరంబులున్ = దేహములను; సొచ్చి - చొచ్చి = ప్రవేశించి; యణురూపులై - అణు = అణువులవంటి; రూపులు = స్వరూపములు కలవారు; ఐ = అయ్యి; యుందురందును - ఉందురు = ఉండెదరు; అందునున్ = వాటిలో; నీవంతరాత్మవగుచునుందువు - నీవు = నీవు; అంతరాత్మ = లోపలలుండెడి ఆత్మవు; అగుచున్ = ఔతు; ఉందువు = ఉండెదవు; మఱియును - మఱియునున్ = ఇంతేకాకుండ.

10.2-1224-క.| మదిఁదలపోయఁగ - మదిన్ = మనసునందు; తలపోయగన్ = తరచిచూసుకొనినచో; జలబుద్బుదములు - జల = నీటి; బుద్బుదములున్ = బుడగలు; ధరఁబుట్టి - ధరన్ = భూలోకమున; పుట్టి = పుట్టి; పొలియు = నశించు; పోలికగల - పోలిక = విధము; కల = కలిగిన; యీ - ఈ = ఈ; త్రిదశాది - త్రిదశ = దేవతలు; ఆది = మొదలగు; దేహములలో - దేహములు = శరీరములు; లోన్ = అందు; వదలక - వదలకన్ = విడువకుండ; వర్తించునాత్మవర్గమునోలిన్ - వర్తించు = మెలగెడి; ఆత్మ = జీవాత్మల; వర్గమున్ = సమూహమును; ఓలిని = క్రమముగా.

10.2-1225-ఆ.| ప్రళయవేళ - ప్రళయలవేళన్ = ప్రళయకాలమున; నీవు = నీవు; భరియింతువంతకుఁగారణంబ వగుటఁ గమలనాభ - భరియింతువు = భరించెదవు; అంత = సమస్తమైనసృష్టి; కున్ = కిని; కారణంబవు = మూలకారణుడవు; అగుటన్ = ఔటచేత; కమలనాభ = కృష్ణా; భక్తపారిజాత - భక్త = భక్తులకు; పారిజాత = కల్పవృక్షమైనవాడా; భవభూరితిమిరదినేశ - భవ = సంసారము అను; భూరి = గొప్ప; తిమిరి = చీకట్లకు; దినేశ = సూర్యుడైనవాడా {దినేశుడు - పగలుకు ప్రభువు, సూర్యుడు}; దుష్టదైత్యనాశ - దుష్ట = దురమార్గులైన; దైత్య = రాక్షసులను; నాశ = నాశము చేయువాడా; కృష్ణ - కృష్ణా = కృష్ణా.

10.2-1226-చ.| అనఘ = పాపరహితుడా; జితేంద్రియస్ఫురణులయ్యునుజంచలమైన - జిత = జయింపబడిన; ఇంద్రియ = ఇంద్రియములు; స్ఫురణులు = తోచువారు; అయ్యును = అయినప్పటికిని; మానసంబను - మానసంబు = మనస్సు; అను = అనెడి; తురగంబు - తురగంబున్ = గుర్రమును; బోధమహితాత్మ - బోధన్ = జ్ఞానముచేత; మహితాత్మన్ =

పరమాత్మను; **వివేకపునూలిత్రాటనల్లనగుదియంగఁబట్టనుదలంచుచు** - వివేకపు = తెలిసికొనుట అనెడి; నూలిత్రాటను = కళ్ళెముచేత; అల్లన = మెల్లిగా; కుదియన్ = అణగి ఉండునట్లు; పట్టన్ = పట్టుకొనవలెనని; తలంచుచున్ = అనుకొనుచు; **ముక్తికుపాయలాభమేయనువును** - ముక్తి = మోక్షమున; కున్ = కు; ఉపాయ = ఉపాయము; లాభమున్ = పొందుట; ఏ = ఏ; అనువునున్ = విధముగను; **లేమికిన్** - లేమి = లేకపోవుట; కిన్ = కు; **వగలనందెదునాత్మలువో** - వగలన్ = విచారమును; అందెదు = పొందుచున్నవి; ఆత్మలువో = జీవులుసుమా; **తలంపఁగన్** - తలంపన్ = విచారించిచూసినచో.

10.2-1227-చ.| గురు = గొప్పవైననీ; **పదపంకజాతములుగొల్వని** - పద = పాదములు అను ; పంకజాతములున్ = పద్మములను; కొల్వని = సేవించని; **వారలువో** - వారలువో = వారలుసుమా; **మహాబ్ధి** - మహాబ్ధిన్ = మహాసముద్రమును; **నిస్తరణకుఁగర్ణధారరహితంబగు** - నిస్తరణ = దాటుట; కున్ = కు; కర్ణధార = ఓడనడపువాడు {కర్ణధారుడు - కర్ణము (చుక్కాని) ధారుడు (పట్టువాడు), ఓడనడపువాడు}; రహితంబు = లేనిది; అగు = ఐన; నావను = ఓడను; సంగ్రహించు = తీసుకొన్న; బేహారి = వర్తకుని; **గతి** - గతిన్ = విధముగా; భూరి = మిక్కలి; దుస్తర = దాటరాని; **భవాంబుధిలోన** - భవ = సంసారము అను ; అంబుధి = సముద్రము; లోనన్ = అందు; **మునుంగుచుందురంబురుహదళాక్ష** - మునుగుచున్ = మునుగిపోతూ; ఉందురు = ఉంటారు; అంబురుహదళాక్ష = పద్మాక్షా, కృష్ణా; **నీవు** - నీవున్ = నీవు; **పరిపూర్ణుఁడవై** - పరిపూర్ణుడవు = స్వయంసంపూర్ణుడవు; ఐ = అయ్యి; **తనరారఁగానొగిన్** - తనరారగాన్ = ఉండగా; ఒగిన్ = క్రమముగా.

10.2-1228-తే.| పుత్ర = సంతానము; దార = భార్య; గృహ = ఇల్లు; **క్షేత్ర** - క్షేత్ర = పొలములు (ఆది); **భూరివిషయ** - భూరి = మిక్కుటమైన; విషయ = విషయములవలన; ఘన = మిక్కలి అధికమైన; **సుఖాసక్తుఁడగుచునే** - సుఖ = సుఖములదు; ఆసక్తుడు = ఆసక్తి కలవాడు; అగుచున్ = ఔతు; ఏ = ఏ; **మనుజుఁడేనినర్థిఁజరియించు** - మనుజుడు = మానవుడు; ఏని = ఐనాసరే; అర్తిన్ = కేరి; చరియించు = మెలగెడి; **వాఁడు** - వాడు = అతను; **భవాబ్ధిలోనఁజెంది** - భవ = సంసారము అను ; అబ్ధి = సముద్రము; లోనన్ = అందు; చెంది = పడి; **యెన్నాళ్ళకును దరిఁజేర** - ఎన్నాళ్ళ = ఎన్న దినముల; కున్ = కు; దరిన్ = ఒడ్డు; చేరను = చేర; **లేఁడు** - లేడు = శక్తుడు కాడు.

10.2-1229-సీ.| **జగతిపై** - జగతి = భూమి; పైన్ = మీద; **బహుతీర్థ** - బహు = అనేకమైన; తీర్థ = పుణ్యతీర్థముల; **సదనంబులనఁగల్గి** - సదనంబులు = ఉనికిపట్లు; అనన్ = అనునట్లు; కల్గి = ఉండి; **పుణ్యానువర్తన** - పుణ్య = చేసికొన్న పుణ్యములను; అనువర్తన = అనుసరించుట; **స్ఫురితులగుచుఁబాటించి** - స్ఫురితు = స్ఫూర్తికలవారు; అగుచున్ = ఔతు; పాటించి = ఆదరించి; నీ = నీ; **యందు** - అందున్ = ఎడల; **బద్ధమత్సరములు** - బద్ధ = మిక్కలి; మత్సరంబులు = మచ్చరములు; లేక = లేకుండా; **భక్తామరానోకహంబవగు** - భక్త = భక్తులకు; అమరానోకహంబవు = కల్పవృక్షమైనవాడవు {అమరానోకహము - దేవతా వృక్షము, కల్ప వృక్షము}; అగు = ఐన; **భవత్పాదాబ్జయుగళంబు** - భవత్ = నీ యొక్క ; పద = పాదములు అను; అబ్జ = పద్మముల; యుగళంబున్ = జంటను; సేవించి = కొలిచి; **భవపాశములనెల్లఁబాఱఁదోలి** - బవ = సంసార; పాశములన్ = తగులములను; ఎల్లన్ = సమస్తమును; పాఱదోలి = తొలగించుకొని; **సమమతులై** - సమమతులు = సమబుద్ధికలవారు; ఐ = అయ్యి; **యదృచ్ఛాలాభ** - అదృచ్ఛా =

తనకుతాను; లాభమున్ = లభించిన; తుష = ఊకను, పొట్టును; మేరు = మేరుపర్వతముతో; సమముగాఁగైకొని - సమమము = సమానమైనవి; కాన్ = ఐనట్లు; కైకొని = గ్రహించి; సాధులగుచుఁబాదతీర్థంబుగల - సాధులు = సాధుస్వభావులు; అగుచున్ = ఔతు; పాద = పాదసేచనజలము; తీర్థంబులు = పుణ్యతీర్థములుగా; కల = కలిగినట్టి.

10.2-1229.1-తే.| మహాభాగవతజనోత్తమోత్తములైనట్టి - మహా = గొప్ప; భాగవత = భాగవతులైనట్టి; జన = వారిలో; ఉత్తమోత్తములు = మిక్కిలి ఉత్కృష్టులు; ఐనట్టి = అయినట్టి; యోగివరుల - యోగి = ఋషి; వరులన్ = ఉత్తములను; వారకెప్పుడు - వారక = విడువక, సంకోచింపక; ఎపుడున్ = ఎల్లప్పుడు; సేవించువాఁడు - సేవించువాడు = కొలచినవాడు; పొందుఁబ్రవిమలానందమయ - పొందున్ = పొందును; ప్రవిమల = మిక్కలినిర్మలమైన; ఆనంద = సంతోషము; మయ = నిండిన, స్వరూపమైన; మోక్షపదము - మోక్షపదమున్ = ముక్తిమార్గమును; మఱియు - మఱియున్ = ఇంకను.

10.2-1230-వ.| సత్తైన - సత్తు = సత్, ఎప్పటికిచెడనిది; ఐన = అయిన; ప్రకృతివలననుత్పన్నంబైన - ప్రకృతి = మూలప్రకృతి; వలనన్ = వలన; ఉత్పన్నంబు = కలిగినది; ఐన = అయిన; యీజగత్తు - ఈ = ఈ; జగత్తు = ప్రపంచము; సత్తుగావలయునది - సత్తుగా = సత్, ఎప్పటికిచెడనిది; కావలయున్ = అయ్యి ఉండవలెను; అది = అది; యెట్లనినంగనకోత్పన్నంబులైన - ఎట్లు = ఏవిధముగా; అనినన్ = అనగా; కనక = బంగారముచే; ఉత్పన్నంబులు = తయారైనవి; ఐన = అగు; భూషణంబులు = ఆభరణములు; కనకమయంబులయి - కనక = బంగారముయొక్క; మయంబులు = స్వరూపములే; అయి = ఐ; కానంబడు = తెలియబడెడి; చందంబుననని - చందంబునన్ = విధముగా; అని = అని; సాంఖ్యుండు = సాంఖ్యకుడు; పలికిన - పలికినన్ = చెప్పుతుండగా; విని = విని; యద్వైతవాది - అద్వైతవాది = అద్వైతమతస్థుడు; యిట్లనునెయ్యది - ఇట్లు = ఈ విధముగ ; అనున్ = అని చెప్పును; ఎయ్యది = ఏదైతే; యుత్పన్నంబుగాదది - ఉత్పన్నంబు = పుట్టకకలది; కాదో = కాదో; అది = అది; సత్తునుగాదను - సత్తును = సత్, ఎప్పటికిచెడనిది; కాదు = కాదు; అను = అనెడి; వ్యతిరేకవ్యాప్తినియమంబు - వ్యతిరేక = విరుద్ధ; వ్యాప్తి = అన్వయముగల; నియమంబున్ = నియమము; నిత్యసత్యంబైన - నిత్య = శాశ్వతమైన; సత్యంబు = సత్యము; ఐన = అయినట్టి; బ్రహ్మంబునందుఁదర్కహతంబగుంగావునంబ్రపంచంబు - బ్రహ్మంబు = పరమాత్మ; అందున్ = ఎడల; తర్క = ఏతర్కము, ఏవాదన; హతంబు = నిలబడనిది, పనిచేయనిది; అగున్ = ఐపోవును; కావునన్ = కాబట్టి; ప్రపంచంబు = ప్రపంచము; మిథ్య = భ్రాంతి, ఉన్నట్టుతోచునది; యని - అని = అని; నిరూపించిననా - నిరూపించినన్ = నిర్ణయించగా; ఆ = ఆ యొక్క; ప్రపంచంబు = లోకము; బ్రహ్మవిశేషణంబై - బ్రహ్మ = పరబ్రహ్మమును; విశేషణంబు = తెలియబరచునది; ఐ = అయ్యి; కార్యకారణావస్థలుగలిగియున్న - కార్యకారణ = కార్యకారణనియమంలోని {కార్యకారణనియమము - ప్రతి కార్యమునకు కారణము ప్రతి కారణమునకు కార్యము ఉంటుంది ఇది సృష్టి నియమము }; అవస్థలు = దశలు; కలిగి = కలిగి; ఉన్నన్ = ఉన్నప్పటికి; యంతమాత్రంబున - అంతమాత్రంబునన్ = అంతమాత్రముచేత; మిథ్యగానేరదా - మిథ్య = అసత్తు; కానేరదు = కాకుంపోలేదు; ప్రపంచంబునకుఁగార్యకారణావస్థలు - ప్రపంచంబున్ = ప్రపంచమున; కున్ = కు; కార్య = కార్యము {కార్యము - కలిగినది}; కారణ = కారణము అను {కారణము - కలిగించినది }; వస్థలు = దశలు;

**నిత్యంబులుగావుననవస్థాద్వయ** - నిత్యంబులు = శాశ్వతములు; కావునన్ = కాబట్టి; అవస్థా = దశలు; ద్వయ = జంటతో; **యుక్తంబయిన** - యుక్తంబు = కూడినది; అయిన = ఐన; ప్రపంచంబు = జగత్తు; **నిత్యంబనిన** - నిత్యంబున్ = శాశ్వతమైనది; అనినన్ = అనగా; **వెండియునద్వైతి** - వెండియున్ = ఇంకను; అద్వైతి = అద్వైతమతస్థుడు; **యిట్లను** - ఇట్లు = ఈ విధముగ ; అనున్ = అని చెప్పును; **బహుగ్రంథప్రతిపాదితంబయిన** - బహు = అనేకమైన; గ్రంథ = గ్రంథములందు; ప్రతిపాదితంబులు = చెప్పబడినది; అయిన = ఐన; **జగన్మిథ్యాత్వంబు** - జగత్ = ప్రపంచము; మిథ్యత్వంబు = అసత్యము; లేమి = లేకుండుట; **యెట్లనిననదియునుంగర్మవశులైన** - ఎట్లు = ఎలాకుదురుతుంది; అనినన్ = అని చెప్పగా; అదియునున్ = అదంతా; కర్మవశులు = కర్మలకువశమైనవారు; ఐన = అగు; **జడులనవిద్యాప్రతిపాదకంబైన** - జడుల = మూఢులు యొక్క; అవిద్యా = అజ్ఞానముచేత; ప్రతిపాదికంబు = చెప్పబడినది; ఐన = అయిన; **కుతర్కసమేతంబైన** - కుతర్క = అసంబద్ధతర్కముతో; సమేతంబు = కూడినది; ఐన = అయినట్టి; భారతి = వేదవాక్కు; **యంధ** - అంధ = సరిగాచూడనట్టి; పరంపరా = వరుసవాదనల; **వ్యవహారంబునంజేసి** - వ్యవహారంబునన్ = వ్యవహారము; చేత = వలన; **భ్రమియింపఁజేయుఁగారణావస్థలయందును** - భ్రమియింపన్ = భ్రాంతి కలిగింపబడినదిగ; చేయు = చేసెడి; కారణ = కారణముల {కారణావస్థలు - అవ్యక్తమహదాదులు}; అవస్థల = దశలు; అందున్ = అందు; **బ్రహ్మవిశేషణంబయిన** - బ్రహ్మ = పరబ్రహ్మయొక్క; విశేషణంబు = విశేషణములు; అయిన = ఐనట్టి; **సూక్ష్మరూపంబునంబ్రపంచంబు** - సూక్ష్మ = సూక్ష్మమైన; రూపంబునన్ = రూపముతో; ప్రపంచంబున్ = జగత్తు; **సత్తై** - సత్తు = శాశ్వతమైనది; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉంటుంది; సత్యంబు = సత్యము; **బాధాయోగ్యంబుగావున** - బాధా = బాధచెందిటకు; అయోగ్యంబు = తగినదికాదు; కావునన్ = కాబట్టి; **నీకు** - నీ = నీ; కున్ = కు; **శేషంబయి** - శేషంబు = శేషించినది; అయి = ఐ; **యుండుఁగావున** - ఉండున్ = ఉంటుంది; కావునన్ = కాబట్టి; **నీవు** - నీవున్ = నీవు; **దేహగతుండైన** - దేహ = శరీరమునందుండువాడు; ఐన = అయిన; **దేహియందునంతర్యామివయ్యుంగర్మఫలంబులంబొరయక** - దేహి = జీవుని; అందున్ = లోపల; అంతర్యామి = ఆత్మగా {అంతర్యామి - లోపలంతావ్యాపించి ఉండు వాడు, ఆత్మ}; కర్మ = కర్మలయొక్క; ఫలంబులన్ = పర్యవసానములను; పొరయక = పొందకుండ; **కర్మఫలభోక్తయైన** - కర్మ = కర్మల యొక్క ; ఫల = ఫలితములను; భోక్త = అనుభవించువాడు; ఐన = అయిన; **జీవునకు** - జీవున్ = జీవుని; కున్ = కి; **సాక్షిభూతంబవై** - సాక్షిభూతంబవు = సాక్షియైనవాడవు {సాక్షి - అంటకుండ కనుగొనువాడు}; ఐ = అయ్యి; **యుందువట్టి** - ఉందువు = ఉంటావు; అట్టి = అటువంటి; **నిన్నునజ్ఞులైన** - నిన్నున్ = నిన్ను; అజ్ఞలు = అజ్ఞానులు; ఐన = అయిన; మానవులు = మనుషులు; **నిజకంఠలగ్నంబయిన** - నిజ = తనయొక్క; కంఠ = కంఠమున; లగ్నంబు = వేయబడియున్నది; అయిన = ఐనట్టి; **కంఠికామణి** - కంఠికామణిన్ = కంఠహారపురత్నమును; **నిత్యసన్నిహితంబై** - నిత్య = ఎల్లప్పుడును; సన్నిహితంబు = సమీపముననేఉండునది; ఐ = అయ్యి; **వెలుంగుచుండినను గానకవర్తించు** - వెలుంగుచుండినను = ప్రకాశించుచున్నను; కానక = కనుగొనలేక; వర్తించు = మెలగు; **తెఱంగునఁదమ** - తెఱంగునన్ = విధముగా; తమ = తమ యొక్క; **హృదయపద్మ** - హృదయ = హృదయము అను; పద్మ = పద్మము; **మధ్యంబుననంతతేజోవిరాజమానుండవై** - మధ్యంబునన్ = మధ్యబొడ్డునందు; అనంత = అంతులేని; తేజస్ = తేజస్సుతో; విరాజమానుండు = విరాజిల్లుతున్నవాడవు; ఐ = అయ్యి; ప్రకాశించు = వెలిగిపోతుండెడి;

నిన్నుండెలియలేరు - నిన్నున్ = నిన్ను; తెలియలేరు = తెలిసికొనజాలరు; సకల = సమస్తమైన; బ్రహ్మాండ = బ్రహ్మాండములకు; నాయకుండవైన - నాయకుండవు = అధినాయకుడవు; ఐన = అయినట్టి; నీయందు - నీ = నీ; అందున్ = అందు; శ్రుతులు = వేదములు; ముఖ్యవృత్తింబ్రవర్తించునని - ముఖ్య = ప్రధానకారణభూత; వృత్తిన్ = వృత్తియందు; ప్రవర్తించును = వర్తించును; అని = అని; శ్రుత్యధిదేవతలు - శ్రుతిఅధిదేవతలు = వేదాధిదేవతలు; నారాయణునభినందించిన - నారాయణున్ = విష్ణుమూర్తిని; అభినందించిన = స్తుతించిన; తెఱంగున - తెఱంగునన్ = విధముగనే; సనందనుండు = సనందనదేవర్షి; మహర్షులకెఱింగించిన - మహా = గొప్ప; ఋషుల్ = మునుల; కున్ = కు; ఎఱింగించిన = తెలిపిన; ప్రకారంబని - ప్రకారంబు = విధము; అని = అని; నారాయణర్షి - నారాయణ = నారాయణుడు అను; ఋషి = ముని; నారదునకుంజెప్పిననమ్మహాత్ముండు - నారదున్ = నారదున; కున్ = కు; చెప్పిన = చెప్పినట్టి; ఆ = ఆ; మహాత్ముండు = గొప్పవాడు; మజ్జనకుండైన - మత్ = నా యొక్క ; జనకుండు = తండ్రి; ఐన = అయిన; వేదవ్యాసమునీంద్రునకునుపన్యసించె నయ్యర్థంబునతండు - వేదవ్యాస = వేదవ్యాస; ముని = ఋషి; ఇంద్రున్ = ఉత్తమున; కున్ = కు; ఉపన్యసించెన్ = వివరించెను; ఆ = ఆ; అర్థంబునన్ = విషయమును; అతండు = అతను; నాకుంజెప్పిన - నా = నా; కున్ = కు; చెప్పిన = చెప్పినట్టి; విధంబున - విధంబునన్ = విధముగా; నీకుంజెప్పితినీ - నీ = నీ; కున్ = కు; చెప్పితిన్ = చెప్పాను; ఈ = ఈ యొక్క; యుపాఖ్యానంబు - ఉపాఖ్యానంబున్ = ఉపకథను; సకల = సమస్తమైన; వేదశాస్త్ర - వేద = వేదముల యొక్క ; శాస్త్ర = ధర్మశాస్త్రముల యొక్క; పురాణేతిహాససారంబుపనిషత్తుల్యంబు - పురాణ = పురాణముల యొక్క ; ఇతిహాస = ఇతిహాసముల యొక్క; సారంబున్ = సారాంశము, అర్థము; ఉపనిషత్ = ఉపనిషత్తులతో; తుల్యంబు = సమానమైనది; దీనింబఠించువారును - దీనిన్ = దీనిని; పఠించు = చదువు; వారున్ = వారు; వినువారును - విను = వినెడి; వారునున్ = వారు; విగతకల్మషులై - విగత = తొలగిన; కల్మషులు = పాపములుకలవారు; ఐ = అయ్యి; యిహపర - ఇహ = ఈ లోకపు; పర = పరలోకపు; సౌఖ్యంబులనొంది - సౌఖ్యంబులన్ = శుభములను; ఒంది = పొంది; వర్తింతురని - వర్తింతురు = ఉంటారు; అని = అని; చెప్పిన = చెప్పినట్టి; శుకయోగీంద్రునకు - శుక = శుకుడు అను ; యోగి = ఋషి; ఇంద్రున్ = శ్రేష్ఠున; కున్ = కు; రాజేంద్రుండిట్లనియె - రాజ = రాజ; ఇంద్రుండు = ఉత్తముడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1231-మ.| మునినాథోత్తమ - ముని = ఋషి; నాథ = నాయకులలో; ఉత్తమ = శ్రేష్ఠుడా; దేవమానవులలో - దేవ = దేవతలు; మానవుల = మనుషులు; లోన్ = అందు; ముక్కంటి - ముక్కంటిన్ = శివుని; సేవించు = కొలుచెడి; వారనయంబున్ - వారు = వారు; అనయంబున్ = ఎల్లప్పుడు; బహువస్తుసంపదల - బహు = సమృద్ధియైన; వస్తు = వస్తువులు; సంపదలున్ = ధనములుతో; సౌఖ్యానందులై - సౌఖ్య = సుఖానుభవములు; ఆనందులు = సంతోషములుకలవారు; ఐ = అయ్యి; యుండ - ఉండన్ = ఉండగా; నవ్వనజాతాక్షు - ఆ = ఆ దివ్యమైన; వనజాతాక్షున్ = విష్ణుమూర్తిని; రమామనోవిభుని = విష్ణుమూర్తిని; శశ్వద్భక్తి - శశ్వత్ = మిక్కలి; భక్తిన్ = భక్తితో; సేవించు = కొలిచెడి; సన్మునివర్యుల్గడుఁబేదలౌటకు - సత్ = మంచి; ముని = యోగి; వర్యుల్ = ఉత్తములు; కడు = మిక్కిలి; పేదలు =

నిర్ధనులు; ఔట = అగుట; కున్ = కు; గతంబున్ = కారమమును; **నాకెఱింగింపవే** - నా = నా; కున్ = కు; ఎఱింగింపవే = తెలియజెప్పుము.

10.2-1232-సీ.| నావుడు = అనగా; **శుకయోగి** - శుక = శుకుడు అను ; యోగి = ఋషి; **నరనాథుఁగనుఁగొని** - నరనాథున్ = పరీక్షిన్మహారాజును; కనుగొని = చూసి; **వినుమెఱింగింతుఁదద్విధముదెలియ** - వినుము = వినుము; ఎఱింగింతున్ = చెప్పెదను; తత్ = అలాజరుగు; విధమున్ = కారణమును; తెలియన్ = తెలియునట్లు; **ఘనశక్తిసహితుండు** - ఘన = అత్యధికమైన; శక్తి = శక్తితో; సహితుండు = కూడినవాడు; **కాలకంధరుఁడుదా** - కాలకంధరుడు = శివుడు; తాన్ = అతను; **వినుతగుణత్రయాన్వితుఁడుగాన** - వినుత = ప్రసిద్ధములైన; గుణత్రయా = త్రిగుణములతో; ఆన్వితుడు = కూడినవాడు; కానన్ = కాబట్టి; **రాగాదియుక్తమై** - రాగాది = రాగాదులతో {రాగద్వేషములు - 1రాగము 2ద్వేషము 3కామము 4క్రోధము 5లోభము 6మోహము 7మదము 8మాత్సర్యము 9ఈర్ష్య 10అసూయ 11దంభము 12దర్పము 13అహంకారము}; యుక్తము = కూడినవి; ఐ = అయ్యి; రాజిల్లు = విలసిల్లడి; **సంపదలాతనిఁగొలుచు** - సంపదలున్ = సంపదలు; ఆతనిన్ = అతనిని; కొలుచు = సేవించెడి; **వారందుచుందురచ్యుతుఁబరమునసంతు** - వారు = వారు; అందుచున్ = పొందుతు; ఉందురు = ఉంటారు; అచ్యుతున్ = విష్ణుమూర్తిని; పరమున్ = విష్ణుమూర్తిని; అనంతున్ = విష్ణుమూర్తిని; **గుణాతీతుఁబురుషోత్తమునినాదిపురుషుననఘునర్థి** - గుణాతీతున్ = విష్ణుమూర్తిని; పురుషోత్తమున్ = విష్ణుమూర్తిని; ఆదిపురుషున్ = విష్ణుమూర్తిని; అనఘున్ = విష్ణుమూర్తిని; అర్థిన్ = కోరి;

10.2-1232.1-తే.| **భజియించువారు** - భజియించు = కొలచెడి; వారు = వారు; రాగాది = రాగాదులు; **రహితులగుచు** - రహితులు = లేనివారు; అగుచున్ = ఔతు; **దీపింతురెంతయుననఘచరిత** - దీపింతురు = ప్రకాశించెదరు; ఎంతయున్ = మిక్కుటముగా; అనఘచరిత = పుణ్యవంతుడా, పరీక్షిత్తు; **ధర్మనందనుఁడశ్వమేధంబు** - ధర్మనందనుడు = ధర్మరాజు; అశ్వమేధంబున్ = అశ్వమేధయాగము; **సేసి** - చేసి = చేసి; **పిదప** - పిదపన్ = అటుపిమ్మట; **సాత్త్విక** - సాత్విక = సత్వగుణప్రధానమైన; కథనముల్ = కథలను; **ప్రీతితోడ** - ప్రీతి = ఇష్టము; తోడన్ = తోటి.

10.2-1233-ఉ.| **నారదసంయమీంద్రువలనన్** - నారద = నారదుడు అను; సంయమి = ఋషి; ఇంద్రు = ఉత్తముని; వలనన్ = వలన; వినుచుండి = వింటు; **యనంతరంబ** - అనంతరంబ = పిమ్మట; **పంకేరుహనాభుఁజూచి** - పంకేరుహనాభున్ = కృష్ణుని; చూచి = చూసి; **యడిగెందగనిప్పుడు** - అడిగెన్ = ప్రశ్నించెను; **నీవు** - నీవున్ = నీవు; **నన్ను** - నన్నున్ = నన్ను; నిండారిన = సంపూర్ణమైన; **భక్తిమైనడిగినట్ల** - భక్తిమై = భక్తితో; అడిగిన = అడిగిన; అట్లన్ = ఆ విధముగనే; **యతండును** - అతండును = అతను కూడ ; మందహాస = చిరునవ్వుతో; **విస్ఫార** - విస్ఫారిన్ = బాగామెరుస్తున్న; **కపోలుఁడై** - కపోలుడు = చెక్కిళ్ళుకలవాడు; ఐ = అయ్యి; **పలికెఁబాండుతనూభవుతోడఁజెచ్చెరన్** - పలికెన్ = చెప్పెను; పాండుతనూభవు = ధర్మరాజు; తోడన్ = తోటి; చెచ్చెరన్ = శీఘ్రమే.

10.2-1234-సీ.| వసుమతీనాథ = ధర్మరాజా; **యెవ్వనిమీఁద** - ఎవ్వని = ఎవని; మీదన్ = పైన; **నాకనుగ్రహబుద్ధి** - నా = నా; కున్ = కు; అనుగ్రహ = అనుగ్రహింపవలెననెడి; బుద్ధి = ఉద్దేశ్యము; **వొడమునా** - వొడము = కలుగునో; ఆ = ఆ యొక్క; ఘనుని = గొప్పవాని; **విత్తమంతయుఁగ్రమముననపహరించిన** - విత్తమున్ = ధనము; అంతయున్ = సమస్తమును; క్రమమునన్ = వరుసపెట్టి; అపహరించినన్ = తీసుకొన్నచో; **వాఁడు** - వాడు = అతను; **ధనహీనుఁడగుచు** - ధనహీనుడు = పేదవాడు; అగుచున్ = ఔతు; **సంతాపమంద** - సంతాపమున్ = దుఃఖమును; అందన్ = పొందునట్లు; విడుతురు = వదలివేసెదరు; **బంధులవ్విధముననొందిలి** - బంధులు = బంధువులు; ఆ = ఆ; విధమునన్ = విధముగా; ఒందిలి = ఒంటరివాడు, ఏకాకి; **యై** - ఐ = అయ్యి; చేయునది = చేయగలిగినది; లేక = లేకపోవుటచేత; **యఖిలకార్యభారంబులుడిగి** - అఖిల = సర్వ; కార్య = కర్మల; భారంబులున్ = భారములను; ఉడిగి = విడిచిపెట్టి; **మద్భక్తులతో** - మత్ = నా యొక్క ; భక్తులు = భక్తులు; తోన్ = తోటి; **మైత్రి** - మైత్రిన్ = స్నేహము; **సెఱపుచు** - సెఱపుచున్ = చేయుచు; **విజ్ఞాననిరతుఁడగుచుబిదప** - విజ్ఞాన = తత్వజ్ఞానమున; నిరతుడు = ఆసక్తికలవాడు; అగుచున్ = ఔతు; పిదపన్ = పిమ్మట.

10.2-1234.1-తే.| **వాఁడవ్యయానందపదమునాత్మనెఱిఁగి** - వాడున్ = అతను; అవ్యయ = చెడని; ఆనంద = ఆనందమునకు; పదము = స్థానమును; ఆత్మన్ = మనసునందు; ఎఱిగి = తెలిసికొని; **సారూప్యసంప్రాప్తినెలమినొందుఁగాన** - సారూప్య = సారూప్యమోక్షము; సంప్రాప్తిన్ = లభించుటను; ఎలమిన్ = ప్రీతితో; ఒందున్ = పొందును; కాన = కాబట్టి; **మత్సేవ** - మత్ = నా యొక్క ; సేవ = భక్తి; మిగుల = చాలాఎక్కువ; **దుష్కరమటంచు** - దుష్కరము = కష్టమైనది; అటంచున్ = అని; వదలి = విడిచిపెట్టి; **భజియింతురితరదేవతల నెపుడు** - భజియింతురు = సేవింతురు; ఇతర = అన్య; దేవతలన్ = దేవతను; ఎపుడు = ఎల్లప్పుడు.

10.2-1235-క.| **సేవింప** - సేవింపన్ = కొలచుచుండగా; **వారుదమకుంగావించిన** - వారు = వారు; తమ = వారల; కున్ = కు; కావించిన = చేసినట్టి; **శోభనములుగని** - శోభనములున్ = మేలులను; కని = చూసి; **నిజములుగా** - నిజములు = సత్యములు; కాన్ = ఐనట్లు; భావించి = భ్రమసి; **వారి** - వారిన్ = ఆ దేవతలను ; మఱతురు = మరచిపోయెదరు; **భావములఁగృతఘ్నవృత్తిపని** - భావములన్ = మనసులందు; కృతఘ్న = చేసినమేలుమరచి; వృత్తి = వర్తించు; పని = పని; తమ = తమ యొక్క; పనిగన్ = పని ఐనట్లు.

10.2-1236-క.| **మెలఁగుచునుందురు** - మెలగుచున్ = ప్రవర్తించుచు; ఉందురు = ఉంటారు; **దీనికిఁగలదొక** - దీని = దీని; కిన్ = కి; కలదు = ఉంది; ఒక = ఒకానొక; **యితిహాసమిపుడుగైకొని** - ఇతిహాసము = కథ; ఇపుడున్ = ఇప్పుడు; కైకొని = చేపట్టి; **నీకుందెలియఁగఁజెప్పెద** - నీ = నీ; కున్ = కు; తెలియగన్ = విశదము అగునట్లు; చెప్పెదన్ = చెప్తాను; **దానన** - దానన్ = దానివలన; **యలవడు** - అలవడున్ = తెలియబడును; **నీవడుగు** - నీవున్ = నీవు; అడుగు = అడిగెడి; **ప్రశ్నకగునుత్తరమున్** - ప్రశ్న = ప్రశ్న; కున్ = కు; ఉత్తరమున్ = సమాధానము.

10.2-1237-క.| శకుని = శకుని; యను - అను = అనెడి; దైత్యు = రాక్షసుని; తనయుఁడు - తనయుడు = కొడుకు; వృకుఁడనువాఁడొకఁడు - వృకుడు = వృకుడు; అను = అనెడి; వాడు = అతడు; ఒకడు = ఒకతను; దుర్వివేకుఁడు - దుర్వివేకుడు = దుష్టబుద్ధి కలవాడు; సుజన = దేవతల, సజ్జనుల; ప్రకరములనలఁపఁదెరువుననొకనాఁడొదిగుండి - ప్రకరములన్ = సమూహములను; అలపన్ = శ్రమపెట్టుటకు; తెరువునన్ = దారిలో, మార్గములో; ఒక = ఒకానొక; నాడున్ = దినమున; ఒదిగి = దాగి; ఉండి = ఉండి; దివ్యయోగింగడఁకన్ - దివ్యయోగి = దేవర్షి; కడకన్ = పూని.

10.2-1238-వ.| కనుంగొని = చూసి.

10.2-1239-క.| కరములు - కరములున్ = చేతులు; ముకుళించి = జోడించి; మునీశ్వర - ముని = ఋషి; ఈశ్వర = ఉత్తముడా; నారద = నారదుడా; లలితధీవిశారద - లలిత = మనోజ్ఞమైన; విశారద = బుద్ధిచతురత కలవాడా; నన్నుఁగరుణించి - నన్నున్ = నా యందు; కరుణించి = దయచూపి; యానతీ - ఆనతీ = చెప్పుము; శుభకరులగు - శుభకరులు = మేలులుకలుగజేసెడివారు; అగు = ఐన; హరిహరహిరణ్యగర్భులలోనన్ - హరి = విష్ణుమూర్తి; హర = పరమశివుడు; హిరణ్యగర్భులు = బ్రహ్మదేవుడుల; లోనన్ = అందు.

10.2-1240-ఆ.| కడఁగి - కడగి = పూని; కొలువ - కొలువన్ = సేవించినచో; శీఘ్రకాలంబులోనన - శీఘ్రకాలంబునన్ = తక్కువకాలము; లోనన = లోనే; యిష్టమైన - ఇష్టమైన = కోరిన; వరములిచ్చునట్టి - వరముల్ = వరములను; ఇచ్చునట్టి = ఇచ్చెడి; దైవమెవ్వఁడనిన - దైవము = దేవుడు; ఎవ్వడు = ఎవరు; అనినన్ = అనగా; దానవుఁగనుఁగొని - దానవున్ = రాక్షసుని; కనుగొని = చూసి; మునివరుండు - ముని = ముని; వరుండు = ఉత్తముడు; పలికె - పలికెన్ = చెప్పెను; ముదముతోడ - ముదము = సంతోషము; తోడన్ = తోటి.

10.2-1241-వ.| వినుము = వినుము; దుర్గుణసుగుణంబులలోనొక్కటి - దుర్గుణ = చెడ్డగుణములు; సుగుణంబుల్ = మంచిగుణాలు; లోన్ = అందు; ఒక్కటి = ఏదోఒకటి; యెచ్చటంగలుగునచ్చటనాక్షణంబ - ఎచ్చటన్ = ఎక్కడైతే; కలుగున్ = కలుగుతుందో; అచ్చటన్ = అక్కడన్; ఆ = ఆ; క్షణంబ = క్షణమునందే; కోపప్రసాదఫలంబులు - కోప = కోపము; ప్రసాద = అనుగ్రహ; ఫలంబులన్ = ఫలితములను; సూపువాఁడమ్ముమ్మువ్వుర - చూపు = కనబరచెడి; వాడు = వాడు; ఆ = ఆ; ముమ్మువ్వుర = ముగ్గురి (3); యందు - అందున్ = లోన; ఫాలలోచనుఁడివ్విధంబుఁ దెలిసినవారై - ఫాలలోచనుడు = శివుడు {ఫాలలోచనుడు - నుదుటకన్ను కలవాడు, శివుడు}; ఈ = ఈ; విధంబున్ = విషయము; తెలిసినవారు = తెలిసికొన్నవారు; ఐ = అయ్యి; బాణాసుర = బాణాసురుడు; దశకంధరులు = రావణాసురుడులు {దశకంధరుడు - పది కంఠముల వాడు, రావణాసురుడు}; సమగ్ర = సంపూర్ణమైన; భక్తి = భక్తితో; యుక్తులై - యుక్తులు = కూడి ఉన్నవారు; ఐ = అయ్యి; సేవించి = కొలిచి; యసమానసామ్రాజ్య - అసమాన = సాటిలేని; సామ్రాజ్య = చక్రవర్తిత్వపు; వైభవంబులనొంది - వైభవములన్ = వైభవములను; ఒంది = పొంది; ప్రసిద్ధులైరట్లుగాన - ప్రసిద్ధులు = పేరుపొందినవారు; ఐరి = అయ్యారు; అట్లుగాన = అందుచేత; నీవునమ్మహాత్ముని - నీవున్ = నీవును; ఆ = ఆ దివ్యమైన; మహాత్ముని = గొప్పవానిని;

సేవింపుమతనివలననభిమతఫలంబులు - సేవింపుము = కొలువుము; అతని = అతని; వలనన్ = వలన; అభిమత = కోరిన; ఫలములన్ = వరములను; వేగంబ = తొందరగా; ప్రాప్తంబయ్యెడినని - ప్రాప్తంబు = లభించినవి; అయ్యెడిని = అగును; అని = అని; చెప్పిననతండాక్షణంబ - చెప్పినన్ = చెప్పగా; అతండు = అతను; ఆ = ఆ; క్షణంబ = క్షణమునందే.

10.2-1242-సీ.| దీపించు = ప్రకాశించెడు; కేదార = కేదారనాథము అను; తీర్థంబునకునేగి - తీర్థంబున్ = పుణ్యతీర్థమున; కున్ = కు; ఏగి = వెళ్ళి; యతిసాహసాత్మకుండగుచు - అతి = మిక్కిలి; సాహస = తెగువకలిగిన; ఆత్మకుడు = బుద్ధికలవాడు; అగుచున్ = ఔతు; నియతి - నియతిన్ = నియమబద్ధతతో; లోకముల్ = ఎల్లలోకస్తులు; వెఱగందనా - వెఱగందన్ = ఆశ్చర్యపడునట్లుగా; ఆ = ఆ; కాలకంధరు - కాలకంధరున్ = కరకంఠుని, శివుని; వరదునినంబికావరునిఁగూర్చి - వరదునిన్ = శివుని; అంబికావరున్ = శివుని {అంబికావరుడు - పార్వతీదేవి భర్త, శివుడు}; గూర్చి = గురించి; తన = తనయొక్క; మేనికండలుద్దండుఁడై - మేని = దేహమునందలి; కండలున్ = మాంసపుముక్కలను; ఉద్దండుడు = మిక్కిలి అదికుడైనవాడు; ఐ = అయ్యి; ఖండించి = ముక్కలు కోసి; యగ్నికాహుతులుగానలర - అగ్నిన్ = అగ్నిలో; ఆహుతులుగాన్ = ఆహుతి అగునట్లుగా; అలరన్ = చక్కగా; వేల్చి = హోమముచేసి; దర్పకారాతి = శివుడు {దర్పకారాతి - మన్మథుని శత్రువు, శివుడు}; ప్రత్యక్షంబుగాకున్న - ప్రత్యక్షంబు = ప్రత్యక్షము; కాకున్న = కాకపోయినను; జడియక = బెదిరిపోకుండ; సప్తవాసరమునందుఁబూని - సప్త = ఏడు; వాసరమున్ = దినములు; అందున్ = అచ్చట; పూని = ప్రయత్నించి.

10.2-1242.1-తే.| తత్తీర్థమునఁగృతస్నానుఁడగుచు - తత్ = ఆ; తీర్థమునన్ = పుణ్యనదిలో; కృత = చేసిన; స్నానుండు = స్నానముకలవాడు; అగుచున్ = ఐ; వెడలి = బయటకొచ్చి; మృత్యువుకోఱనా - మృత్యువు = మరణదేవత; కోఱన్ = కోర; నాన్ = వలె; వెలయునట్టి = ఉన్నట్టి; గండ్రగొడ్డంటఁదన - గండ్ర = పెద్ద; గొడ్డంటన్ = గొడ్డలితో; తన = తన యొక్క; మస్తకంబుదునుముకొనఁగఁబూనినన - మస్తకంబున = తలను; తునుముకొనగన్ = నరకుకొనుటకు; పూనినన్ = సిద్దబడగా; య్యగ్నికుండమునను - ఆ = ఆ; అగ్ని = అగ్ని; కుండమునను = కుండములోనుండి.

10.2-1243-క.| అరుదుగా = అద్భుతముగా; వెలువడి = బయటకొచ్చి; రుద్రుఁడుగరుణదలిర్పంగ - రుద్రుడు = శివుడు {రుద్రుడు - రౌద్ర రూపము కల వాడు , వ్యుత్పత్తి. రుద్ సాంసార దుఃఖం ద్రావయతి నాశయతీతి రుద్రః. సంసారదుఃఖమును నశింపజేయువాడు, శివుడు}; కరుణ = దయ; తలిర్పంగన్ = అతిశయింపగా; వానికరమాత్మకరాంబురుహమునఁబట్టి - వాని = అతని; కరమున్ = చేతిని; ఆత్మ = తన యొక్క; కర = చేయి అనెడి; అంబురుహమునన్ = కమలముతో; పట్టి = పట్టుకొని; తెగువకుఁజొర - తెగువ = సాహసమున; కున్ = కు; చొరన్ = వెళ్ళ; వలవదు = వద్దు; మెచ్చు = మెచ్చుకొను; వచ్చె - వచ్చెన్ = వచ్చెను; సుమహితచరితా - సుమహిత = మిక్కిలమేలైన; చరితా = వర్తనకలవాడా.

10.2-1244-క.| నీమదిఁబొడమిన - నీ = నీ యొక్క; మదిన్ = మనసునందు; కోరికలేమైనను - కోరికలు = కోరికలు; ఏమైనను = ఏలాంటిది ఐనను; వేఁడుమిపుడ - వేడుము = కోరుకొనుము; ఇపుడ = ఇప్పుడే; యిచ్చెదననినందా -

ఇచ్చెదన్ = ప్రసాదించెదను; అనినన్ = అనగా; తాన్ = అతను; **మనమున** - మనమునన్ = మనసునందు; సంతసపడి = సంతోషించి; **యా** - ఆ = ఆ యొక్క; **మనుజాశనుఁడు** - మనుజాశనుడు = రాక్షసుడు; **హరుపదాంబుజములకున్** - హరు = శివుని; పదా = పాదములు అను; అంబుజముల్ = పద్మముల; కున్ = కు.

10.2-1245-తే.| **వందనంబాచరించి** - వందనంబు = నమస్కారములు; ఆచరించి = చేసి; **యో** - ఓ = ఓ; **యిందుమకుట** - ఇందుమకుట = శివుడా {ఇందుమకుటుడు - చంద్రుడు తలపై ఉన్నవాడు, శివుడు}; ఫాలలోచన = శివుడా; వరద = శివుడా; **మత్పాణితలము** - మత్ = నా యొక్క; పాణితలమున్ = అరచేతిని; **నేనునెవ్వనితలమీఁదనిడిన** - నేనున్ = నేను; ఎవ్వని = ఎవరి యొక్క; తల = తల; మీదన్ = పైన; ఇడినన్ = పెట్టినను; **వాఁడు** - వాడు = వాడు; మస్తకము = తల; **నూఱువ్రయ్యలై** - నూఱు = వంద ( 100); వ్రయ్యలు = ముక్కలు; ఐ = అయ్యి; **మడియనీవె** - మడియన్ = మరణించునట్లు; ఈవె = వరమిమ్ము.

10.2-1246-క.| అని = అని; **వేఁడిననమ్మాటలు** - వేడినన్ = ప్రార్థించగా; ఆ = ఆ; మాటలున్ = మాటలను; విని = విని; మదనారాతి = శివుడు {మదనారాతి - మన్మథుని శత్రువు, శివుడు}; నవ్వి = నవ్వి; విబుధాహితు = రాక్షసుడు; కోరిన = కోరినట్టి; **వరముఁదడయకిచ్చిన** - వరమున్ = వరమును; తడయకన్ = ఆలస్యముచేయక; ఇచ్చినన్ = ఇవ్వగా; **దనుజుఁడు** - దనుజుడు = రాక్షసుడు; **తద్వర** - తత్ = ఆ యొక్క; వర = వరమును; **పరీక్షఁదాఁజేయుటకున్** - పరీక్షన్ = పరీక్షించుట; తాన్ = తను; చేయుట = చేయుట; కున్ = కు.

10.2-1247-వ.| ఆ = తత్; **క్షణంబు** - క్షణంబ = క్షణమే; **వరదాన** - వర = వరము; దాన = ఇవ్వబడిన; **గర్వంబుననుద్వృత్తుండై** - గర్వంబునన్ = గర్వముతో; ఉద్వృత్తుండు = హెచ్చినవాడు; ఐ = అయ్యి; కడంగి = ప్రయత్నించి.

10.2-1248-క.| ఆ = ఆ; **హరుమస్తకమునఁగడు** - హరు = శివుని; మస్తకమునన్ = తలపైన; కడు = మిక్కిలి; **సాహసమునఁజేయిపెట్ట** - సాహసమునన్ = తెగువతో; చేయి = చేయి; పెట్టన్ = పెట్టుటకు; జడియక = భయపడిపోకుండ; **కదియన్నోహో** - కదియన్ = దగ్గరకుచేరగా; ఓహో = ఔరా; తన = తన యొక్క; **మెచ్చులుదనకాహా** - మెచ్చులున్ = వరములు; తన = తన; కున్ = కు; ఆహా = అయ్యో; **పై** - పైన్ = మీదకి; **వచ్చెననుచునభవుఁడు** - వచ్చెన్ = వచ్చినది; అనుచున్ = అంటు; అభవుడు = శివుడు; భీతిన్ = భయముతో.

10.2-1249-క.| **దనుజుఁడుదన** - దనుజుడు = దానవుడు; తన = తనకు; **వెనువెంటంజనుదే** - వెనువెంటన్ = వెనుకనే; చనుదేన్ = వచ్చుచుండగా; ముల్లోకములను = ముల్లోకములను; **సంత్రాసముఁగైకొని** - సంత్రాసమున్ = భయమును పొందుట; కైకొని = చేపట్టి; **పాఱ** - పాఱన్ = పారిపోవుట; **సురలు** - సురలున్ = దేవతలు; **మనములఁదనికిరి** - మనములన్ = మనసులందు; తనికిరి = తలకిరి, భయపడిరి; **దానికినిబ్రతివిధానము** - దాని = దాన; కిన్ = కి; ప్రతివిధానము = ప్రతీకారము; లేమిన్ = లేకపోవుటను.

10.2-1250-వ.| అట్లు = ఆ విధముగా; చనిచని = వెళ్ళివెళ్ళి.

10.2-1251-సీ.| **నిరుపమానందమై** - నిరుపమ = సాటిలేని; ఆనందము = ఆనందముకలది; ఐ = అయ్యి; నిఖిల = ఎల్ల; **లోకములకునవలయై** - లోకములు = లోకములకు; అవల = ఆవతలది; ఐ = అయ్యి; **యమృతపదాఖ్యఁదనరి** - అమృతపద = మోక్షస్థానము అను; ఆఖ్యన్ = పేరుతో; తనరి = అతిశయించి; దినకర = సూర్యుని; చంద్ర = చంద్రుని; **దీధితులకుఁజొరరాక** - దీధితుల్ = కాంతుల; కున్ = కు; చొరన్ = ప్రవేశింపను; రాక = శక్యముకాక; సలలిత = మిక్కలిచక్కటిదైన; సహజ = స్వయంసిద్ధ; **తేజమున** - తేజమునన్ = తేజస్సుచేత; **వెలుఁగు** - వెలుగు = ప్రకాశించెడి; **సమధికంబగు** - సమధిక = మిక్కలి గొప్పది; అగు = ఐన; **శుద్ధసత్త్వ** - శుద్ధ = పరిశుద్ధమైన; సత్త్వ = సత్వగణములు; **గరిష్ఠమై** - గరిష్ఠము = మిక్కలి అధికముగాకలది; ఐ = అయ్యి; **కరమొప్ప** - కరమున్ = మిక్కలి; ఒప్పన్ = చక్కగానుండగా; **యోగీంద్రగమ్యమగుచు** - యోగి = ఋషులకు; గమ్యము = పొందదగినది; అగుచున్ = ఔతు; **హరిపదధ్యాన** - హరి = కృష్ణుని; పద = పాదములందు; ధ్యాన = ధ్యానించుటందు; **పరాయణులైన** - పరాయణులు = ఆసక్తులు; ఐన = అయినట్టి; **తద్దాసులకలరు** - తత్ = ఆ; దాసుల్ = భక్తుల; కున్ = కు; అలరు = చక్కటి; **నివాసమగుచుఁబ్రవిమలానంత** - నివాసము = ఉనికిపట్టు; అగుచున్ = ఔతు; ప్రవిమల = మిక్కలి స్వచ్ఛమైన; అనంత = అంతులేని.

10.2-1251.1-తే.| **తేజోవిరాజమాన** - తేజః = తేజస్సుచేత; విరాజమాన = విరాజిల్లుతున్న; **దివ్యమణి** - దివ్య = గొప్ప; మణి = రత్నాలు; **హేమకలిత** - హేమ = బంగారము; కలిత = కూడి ఉన్నట్టి; సందీప్త = తేజరిల్లుచున్న; భవ్య = శ్లాఘనీయమైన; **సౌధమండపతోరణస్తంభ** - సౌధ = భవనము; మండప = మండపము; తోరణస్తంభ = బహిద్వార స్తంభములందు; విపుల = విస్తారమైన; **గోపురాది** - గోపుర = గోపురములు; ఆదిన్ = మున్నగువానిచే; భాసురము = మిక్కలిప్రకాసించుచున్నది; **వైకుంఠపురము** - వైకుంఠపురమున్ = వైకుంఠపురమును.

10.2-1252-వ.| కనుంగొని = చూసి; **యమ్మహాస్థానంబు** - ఆ = ఆ దివ్యమైన; మహాస్థానంబున్ = గొప్పవైకుంఠమును; **డాయంజనుటయునప్పుండరీకాక్షుండఖండ** - డాయన్ = దగ్గరకు; చనుటయున్ = వెళ్ళగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; పుండరీకాక్షుండు = విష్ణుమూర్తి; అఖండ = పరిపూర్ణమైన; **వైభవంబునంగుండలీశ్వర** - వైభవంబునన్ = వైభవముతో; కుండలీశ్వర = ఆదిశేషుని {కుండలీశ్వరుడు - కుడలీ ఆకారము కలవాని (సర్పములకు) ప్రభువు, శేషుడు}; **భోగతల్పంబునంబరమానంద** - భోగ = దేహము అను; తల్పంబునన్ = పాన్పుపైన; పరమ = ఉత్కృష్టమైన; ఆనంద = ఆనందముచేత; **కందళితహృదయారవిందుండై** - కందళిత = వికసించిన; హృదయ = హృదయము అను; అరవిందుండు = పద్మముకలవాడు; ఐ = అయ్యి; **యిందిరానయన** - ఇందిరా = లక్ష్మీదేవి యొక్క; నయన = కన్నులు అను; **చకోరకంబుల** - చకోరంబులన్ = చకోరపక్షులను; నిజ = తన; మందహాస = చిరునవ్వులు అనెడి; సాంద్ర = దట్టమైన; **చంద్రికావితతిందేల్చుచునార్త** - చంద్రికా = వెన్నెలల; వితతిన్ = సమూహమునందు; తేల్చుచున్ = ఆనందింపజేయుచు; ఆర్త = పీడితులైన; **భక్తజన** - భక్త = భక్తులైన; జన = వారి; రక్షణంబు = కాపుటను; పనిగా = ముఖ్యమైనపనిగా;

మెలంగుచు - మెలంగుచున్ = వర్తించుచు; వివిధ = నానావిధములైన; వినోదంబులందగిలి - వినోదంబులన్ = వేడుకలతో; తగిలి = ఆసక్తుడై; యుండియు - ఉండియున్ = ఉన్నప్పటికిని; ఫాలలోచనుండద్దనుజపాలునకుందలంపక - ఫాలలోచనుండు = శివుడు; ఆ = ఆ యొక్క; దనుజపాలున్ = రాక్షసరాజున; కున్ = కు; తలంపక = యోచించకుండా; యిచ్చిన - ఇచ్చిన = ప్రసాదించిన; వరంబుదన - వరంబున్ = వరము; తన = అతని, శివుని; తలమీఁదవచ్చినంగలంగి - తల = నెత్తి; మీదన్ = మీదికి; వచ్చినన్ = రాగా; కలంగి = కలతచెంది; చనుదెంచుట = వచ్చుట; తన = తన యొక్క; దివ్యచిత్తంబుననెఱింగి - దివ్యచిత్తంబునన్ = దివ్యదృష్టితో; ఎఱింగి = తెలిసికొని; యక్కాలకంధరుని - ఆ = ఆ; కాలకంధరుని = శివుని; యవస్థ - అవస్థ = దుర్దశను; నివారింపందలంచి - నివారింపన్ = తప్పించవలెనని; తలంచి = భావించి; యయ్యిందిరాదేవితోడి - ఆ = ఆ; ఇందిరాదేవి = లక్ష్మీదేవి; తోడి = తోటి; వినోదంబు - వినోదంబులన్ = వేడుకలు; సాలించి - చాలించి = నిలిపి; యప్పుడు - అప్పుడు = పిమ్మట.

10.2-1253-సీ.| తాపింఛరుచితోడఁద్రస్తరించెడు - తాపింఛ = చీకటిమాను; రుచి = వన్నె; తోడన్ = తోటి; త్రస్తరించెడు = పరహాసమాడెడు; మేనుఁబసిఁడిముంజియుఁదగు - మేనున్ = శరీరము; పసిడి = బంగారు; ముంజియున్ = మొలతాడు; తగు = చక్కటి; పట్టుగోడుగు = పట్టుగొడుగు; ధవళాంశురుచి - ధవళా = చంద్రుని; అంశ = కిరణము; రుచిన్ = మెరుపు కల; జన్నిదంబునుదిన్నని - జన్నిదంబునున్ = యజ్ఞోపవీతము; తిన్నని = వంకరలులోని; దండంబుఁజేతఁగమండలువునుబసుపు - దండంబున్ = జపదండము; చేతన్ = చేతిలో; కమండలువును = కమండలము; పసుపు = పసుపు పచ్చని; గోఁచియుఁజిన్ని - గోచియున్ = గోచీ; చిన్ని = చిన్నదిగానున్న; పట్టెవర్ధనమును = నిలువు బొట్లు; రాజితంబైన - రాజితంబు = ప్రకాశించుచున్నది; ఐన = అయినట్టి; మృగాజినంబుఁదూలాడు - మృగాజినంబు = కృష్ణాజినము; తూలాడు = ఊగుతున్న; సిగయును = పిలక; వ్రేలుమాఱుట - వ్రేలు = వేలాడుతున్న; మాఱుట = మారు,రెండో; గోఁచి - గోచి = గోచి; పేలిమి = హోమాంగారపు; బొట్టును = బొట్టు; వ్రేళ్ళ - వ్రేళ్ళన్ = చేతివేళ్ళ యందు; దర్భదనర - దర్భ = దర్భలు; తనరన్ = ఒప్పగా.

10.2-1253.1-తే.| సందీప్త = మిక్కలి ప్రకాశించుచున్న; హవ్యవాహన = అగ్నిదేవునితో; సమాన = సమానమైన; కాంతిఁజెలువొంది - కాంతిన్ = కాంతితో; చెలువొంది = అందగించి; యద్భుత - అద్భుత = ఆశ్చర్యకరమైన; క్రమమెలర్పఁజతురగతినప్డు - క్రమము = రీతి; ఎలర్పన్ = అతిశయించగా; చతుర = నేర్పుగర; గతిన్ = రీతితో; అప్డు = అప్పుడు; వటుక = బ్రహ్మచారి; వేషంబుదాల్చి - వేషంబున్ = వేషమును; తాల్చి = ధరించి; వచ్చి = వచ్చి; యా - ఆ = ఆ; నీచ = అధముడైన; దానవవరునిఁజేరి - దానవవరునిన్ = రాక్షసరాజు; చేరి = దగ్గరకువెళ్ళి.

10.2-1254-వ.| కైతవంబుననతనికి - కైతవంబునన్ = కపటబుద్ధితో; అతని = అతని; కిన్ = కి; నమస్కరించి = నమస్కరించి; మృదుమధుర - మృదు = మృదువైన; మధుర = తీయని; భాషణంబులననునయించుచు నయ్యసురవరునకిట్లనునివ్విధంబున - భాషణంబులన్ = మాటలతో; అనునయించుచున్ = ఊరడించుచు; ఆ = ఆ; అసుర = దానవ; వరున్ = ఉత్తమున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనున్ = అనెను; ఇవ్విధంబునన్ = ఇలాగ;

మార్గపరిశ్రాంతుండవై - మార్గ = వీధులుపట్టుకొని; పరిశ్రాంతుండవు = బడలికచెందినవాడవు; ఐ = అయ్యి; యింత - ఇంత = ఇంత ఎక్కువ; దూరంబేల - దూరంబున్ = దూరమువరకు; ఏల = ఎందుకు; చనుదెంచితి = వచ్చావు; సకల = ఎల్ల; సౌఖ్య = సౌఖ్యములకు; కారణంబైన - కారణంబు = సాధనము; ఐన = అయినట్టి; యీ - ఈ = ఈ; శరీరంబు - శరీరంబున్ = దేహమును; నిరర్థకంబు - నిరర్థకంబున్ = అర్థంలేనివి, వ్యర్థము; సేసి - చేసి = చేసి; వృథాయాసంబున - వృథా = అనవసరపు; ఆయాసంబునన్ = శ్రమచేత; దుఃఖపఱుపందగునే - దుఃఖపఱుపన్ = బాధపెట్టుట; తగునే = సరియైనదా, కాదు; యియ్యెడంగొంత - ఈ = ఈ; ఎడన్ = చోటునందు; కొంత = కొద్ది; తడవు = సేపు; విశ్రమింపుమీ - విశ్రమింపుము = అలసటదీర్చుకొనుము; ఈ = ఈ; ప్రయాసంబునకుఁగతంబెయ్యది - ప్రయాసంబున్ = కష్టపడుట; కున్ = కు; కతంబు = కారణము; ఎయ్యది = ఏమిటి; కపటహృదయుండవుగాక - కపట = కపటముగల; హృదయుండవు = మనసు కలవాడవు; కాక = కాకుండ; నీ = నీ యొక్క; యధ్యవసాయంబెఱింగింపందగునేనినెఱింగింపుమని - అధ్యవసాయంబున్ = యత్నమును; ఎఱింగింపన్ = తెలుపుటకు; తగుదున్ = తగినవాడను; ఏని = ఐనచో; ఎఱింగింపుము = తెలుపుము; అని = అని; మృదు = మెత్తగా; మధురంబుగాఁబలికిననమ్మహాత్ముని - మధురంబుగాన్ = ఇంపుగా; పలికినన్ = అడుగగా; ఆ = ఆ; మహాత్ముని = గొప్పవాని యొక్క; సుధారసతుల్యంబులయిన - సుధారస = అమృతముతో; తుల్యంబులన్ = సరిపోలెడునవి; అయిన = ఐన; వాక్యంబులు - వాక్యంబులున్ = మాటలను; విని = విని; సంతసిల్లి = సంతోషించి; యప్పిశితాశనుండుదన - ఆ = ఆ; పిశితాశనుండు = దానవుడు {పిశితాశనుడు - పిశితము (మాంసము) అశనుండు (ఆహారముగా కలవాడు) , రాక్షసుడు}; తన = తను; పూనినకార్యంబతనికెఱింగించిన - పూనిన = చేపట్టిన; కార్యంబున్ = పనిని; అతని = అతని; కిన్ = కి; ఎఱింగించినన్ = తెలుపగా.

10.2-1255-చ.| హరి = కృష్ణుడు; దరహాస - దరహాసము = చిరునవ్వు {దరహాసము - చిరునవ్వు , మందస్మితము}; మొప్పఁబిశితాశనుఁగన్గొని - ఒప్పన్ = కనబడునట్లు {షష్టవిధహాసములు - 1స్మితము 2హసితము 3విహసితము 4ప్రహసితము 5అపహసితుము 6అతిహసితము}; పిశితాశనున్ = దానవుని; కన్గొని = చూసి; పల్కె - పల్కెన్ = చెప్పెను; దానవేశ్వర - దానవేశ్వరా = రాక్షసరాజా; మును = పూర్వము; దక్షుశాపమునఁజాలఁబిశాచిపతౌట - దక్షు = దక్షుని యొక్క; శాపమునన్ = శాపమువలన; చాలన్ = మిక్కలిగా; పిశాచపతి = పిశాచములకు రాజు; అగుటన్ = అగుటవలన; సూనృతస్ఫురణముమాని - సూనృత = నిజము; స్ఫురణమున్ = చెప్పుటను; మాని = వదలిపెట్టి; సంతతము = ఎల్లప్పుడు; బొంకుచునుండు - బొంకుచున్ = అసత్యములుచెప్పుతు; ఉండున్ = ఉండును; పురారిమాట - పురారి = శివుని {పురారి - త్రిపుర సంహారుడు, శివుడు}; మాట = మాటలు; నీవరయక - నీవు = నీవు; అరయక = విచారించకుండ; వెంటనేఁగఁదగదాతని - వెంటన్ = కూడా; ఆగన్ = పడగా; తగదు = సరియైనపనికాదు; ఆతని = అతని యొక్క; చేఁతలు - చేతలు = పనులు; మాకు - మా = మా; కున్ = కు; వింతలే = ఆశ్చర్యకరములా, కాదు.

10.2-1256-ఆ.| నిజము = సత్యమే; పలికెనేని = చెప్పి ఉండినచో; నెఱీఁదన - నెఱిన్ = యోగ్యముగా; తన = తన యొక్క; తలమీఁద - తల = తల; మీదన్ = పైన; నీ = నీ యొక్క; కరంబు - కరంబున్ = చేతిని; మోపనీక = పెట్టనియ్యకుండ;

**తలఁగి** - తలగి = తప్పించుకొని; **వచ్చునోటునితనివలనఁబ్రత్యయమునఁదగులనేమిగలదు** - వచ్చునోటు = వస్తాడా ఏమిటి; ఇతని = ఈ శివుని; వలనన్ = వలన; ప్రత్యయమున్ = నమ్మకముతో; తగులన్ = అనుసరించినచో; ఏమి = ఏమి; మిగలదు = మిగలదు, ప్రయోజనము; **దనుజవర్య** - దనుజ = రాక్షస; వర్య = శ్రేష్ఠుడా.

10.2-1257-ఆ.| అశుచి = అపరిశుభ్రుడవు; **యగుచునతనినంటఁగఁబనిగాదు** - అగుచున్ = ఐ; అతనిన్ = అతనిని; అంటగన్ = ముట్టుకొనుట; పనికాదు = యుక్తముకాదు; **కాలుఁజేయుఁగడిగి** - కాలుచేయు = కాళ్ళు చేతులు ; కడగి = కడుగుకొని; **కడఁక** - కడకన్ = పూని; వార్చి = ఆచమనముచేసి; **యతనివెంట** - అతని = ఆ శివుని; వెంటన్ = వెనుక; **వేడ్కనరుగుదువే** - వేడ్కన్ = కుతూహలముతో; అరుగుదువేన్ = వెళ్ళినచో; **నీవునవలనంటఁదగును** **నసురనాథ** - నీవున్ = నీవు; అవలన్ = పిమ్మట; అంటన్ = ముట్టుకొన; తగును = వచ్చును; అసుర = రాక్షసుల; నాథ = రాజా;

10.2-1258-మ.| అతి = మితిమీరిన; దుశ్శంకలు = అనవసర సందేహములు; మాని = వదలిపెట్టి; **వొమ్మనిన** - వొమ్ము = వొమ్ము; అనినన్ = అని చెప్పగా; **దైత్యారాతిమాయావిమోహితుఁడై** - దైత్యారాతి = విష్ణు; మాయా = మాయ చేత; విమోహితుడు = మోహమున పడినవాడు; ఐ = అయ్యి; **విస్మృతినొంది** - విస్మృతిన్ = మరపులో; ఒంది = పడిపోయి; **తామసముచేనేపారి** - తామసము = తెలివితక్కువ; చేన్ = వలన; ఏపారి = అతిశయించి; **వాఁడాత్మ** - వాడు = అతడు; ఆత్మ = తన; **పాణితలంబుందన** - పాణితలంబున్ = అరచేతిని; తన = తన యొక్క; **నెత్తి** - నెత్తిన్ = తలమీద; మోపికొని = పెట్టుకొని; **తా** - తాన్ = తనే; నేలన్ = నేతమీద; **వెసంగూలె** - వెసన్ = వడిగా; కూలెన్ = పడిపోయెను; విశ్రుత = ప్రసిద్ధమైన; **దంభోళిహతిన్** - దంభోళి = వజ్రాయుధము యొక్క; హతిన్ = దెబ్బతోటి; **వడింబడు** - వడిన్ = శీఘ్రమే; పడు = పడిపోయెడి; మహా = పెద్ద; క్షోణీధరంబో = కొండేమో; **యనన్** - అనన్ = అనునట్లుగా.

10.2-1259-వ.| **అట్లుదన** - అట్లు = అలా; తన = తన యొక్క; తల = తల; **నూఱువ్రయ్యలై** - నూఱు = వంద (100); వ్రయ్యలు = ముక్కలు; ఐ = అయ్యి; **నేలంగూలిన** - నేలన్ = నేలమీద; కూలినన్ = పడిపోయిన; **యసురంగని** - అసురన్ = దానవుని; కని = చూసి; **యప్పుడు** - అప్పుడు = అప్పుడు.

10.2-1260-క.| **సురలసురాంతకు** - సురలు = దేవతలు; అసురాంతకు = విష్ణుమూర్తి; **మీఁదన్** - మీదన్ = మీద; **వరమందార** - వర = శ్రేష్ఠములైన; మందార = మందార; **ప్రసూనవర్షములోలింగురిసిరి** - ప్రసూన = పూల; వర్షములు = వానలు; ఓలిన్ = యోగ్యముగా; కురిసిరి = కురిపించిరి; **తుములంబై** - తుములంబు = సందడిచేయునవి; ఐ = అయ్యి; **దివి** - దివిన్ = ఆకాశమునందు; మొరసెన్ = మోగినవి; **సురదుందుభి** - సుర = దేవతా; దుందుభి = భేరీలు; **ప్రముఖతూర్యంబుల్** - ప్రముఖ = మున్నగు; తూర్యంబుల్ = వాయిద్యములు.

10.2-1261-క.| పాడిరి = పాటలుపాడారు; **గంధర్వోత్తములాడిరి** - గంధర్వ = గంధర్వులలో; ఉత్తములు = ఉత్తములు; ఆడిరి = నాట్యములు చేసిరి; **దివినప్సరసలునన్యోన్యములై** - దివిన్ = మింటియందు; అప్సరసలు = అప్సరసలు;

అన్యోన్యములు = సహకరించుకొనువారు; కూడిరి = కూడుకొనిరి; గ్రహములు - గ్రహములున్ = గ్రహములు; భయముల - భయములన్ = భయములను; వీడిరి = వదలిరి; మునికోటులంత - ముని = ముని; కోటులు = అందరు; అంతన్ = అప్పుడు; విమలచరిత్రా = పరీక్షిన్మహారాజా {విమలచరిత్రుడు - నిర్మలమైన నడవడి కలవాడు, పరీక్షిత్తు}.

10.2-1262-క.| మురహరుఁడెలనవ్వొలయఁగఁబురహరుఁదగఁజూచి - మురహరుడు = విష్ణుమూర్తి {మురహరుడు - మురాసుర సంహారుడు, కృష్ణుడు}; ఎలనవ్వు = దరహాసములు; ఒలయగన్ = ఒలకబోస్తూ; పురహరున్ = శివుని {పురహరుడు - త్రిపుర సంహారుడు, శివుడు}; తగన్ = యుక్తముగ; చూచి = చూసి; పలికె - పలికెన్ = చెప్పెను; భూతేశ్వర = శివా {భూతేశ్వరుడు - భూతనాథుడు, శివుడు}; యీ - ఈ = ఈ; నరభోజనుండు - నరభోజనుడు = రాక్షసుడు {నరభోజనుడు - నరులను భుజించువాడు, రాక్షసుడు}; నీకిత్తఱినెగ్గొనరింపఁదలఁచి - నీ = నీ; కున్ = కు; ఈ = ఈ; తఱిన్ = సమయమునందు; ఎగ్గు = అపకారము; ఒనరింపన్ = చేయవలెనని; తలచి = భావించి; తానే = తనే; పొలిసెన్ = చనిపోయెను.

10.2-1263-వ.| అది = అట్టిపని; యట్టిద - అట్టిద = అలాంటిదే; కాదె = కాదా; యిజ్జగంబుననధికుండయిన - ఈ = ఈ; జగంబునన్ = లోకమునందు; అధికుండు = గొప్పవాడు; అయిన = ఐన; వానికినపకారంబుగావించిన - వాని = వాడి; కిన్ = కి; అపకారంబు = ఎగ్గు; కావించినన్ = చేసినచో; మానవునకు - మానవున్ = మనిషి; కున్ = కి; శుభంబుగలుగునే - శుభంబున్ = మేలులు; కలుగునే = చేకూరునా, చేకూరవు; యదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ; జగద్గురుండవగు - జగత్ = విశ్వమునకే; గురుండవు = గొప్పవాడవు; అగు = ఐన; నీకవజ్ఞదలంచు - నీ = నీ; కున్ = కు; అవజ్ఞ = అపకారము; తలంచు = తలపెట్టు; కష్టాత్ముండు = నీచుడు; పొలియుటంజెప్పనేల - పొలియుటన్ = నశించుట; చెప్పనేల = చెప్పేదేముంది, తప్పదుకదా; యిట్టి - ఇట్టి = ఇటువంటి; దుష్టచిత్తులకిట్టి - దుష్టచిత్తుల్ = దుర్మార్గులు; కున్ = కు; ఇట్టి = ఇటువంటి; వరంబులిచ్చుట - వరంబులున్ = వరములను; ఇచ్చుట = ఇచ్చుట; కర్జంబుగాదని - కర్జంబు = కార్యము; కాదు = కాదు; అని = అని చెప్పి; యప్పురాంతకు - ఆ = ఆ ప్రసిద్ధుడైన ; పురాంతకున్ = శివుని; వీడ్కొలిపిననతండు - వీడ్కొలిపినన్ = పంపించగా; అతండు = అతను; మురాంతకుననేక - మురాంతకున్ = విష్ణుదేవుని; కున్ = కి; అనేక = పెక్కు; విధంబులనభినందించి - విధంబులన్ = విధములుగా; అభినందించి = కొనియాడి; నిజ = తన; మందిరంబునకుంజనియెనని - మందిరంబున్ = నివాసమున; కున్ = కు; చనియె = వెళ్ళపోయెను; అని = అని; చెప్పి = చెప్పి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1264-క.| మానవనాయక = రాజా; యీ - ఈ = ఈ యొక్క; యాఖ్యానముఁజదివినను - ఆఖ్యానమున్ = కథను; చదివినను = చదివినట్టి; వినిన - వినినన్ = విన్నట్టి; ఘనపుణ్యులు - ఘన = గొప్ప; పుణ్యులు = పుణ్యాత్ములు; నిత్యానంద - నిత్య = శాశ్వతమైన; ఆనంద = ఆనందము; సౌఖ్యములఁబెంపూనుదురటమీఁద - సౌఖ్యమున్ = సుఖములను; పెంపున్ = అధికముగా; ఊనుదురు = అనుభవించెదరు; అటమీద = అటుపిమ్మట; ముక్తినొందుదురెలమిన్ - ముక్తిన్ = మోక్షమును; ఒందుదురు = పొందుతారు; ఎలమిన్ = సంతోషముతో.

10.2-1265-వ.| అని = అని; చెప్పి = చెప్పి; **శుకయోగీంద్రుండు** - శుక = శుకుడ అను; యోగి = ఋషి; ఇంద్రుండు = ఉత్తముడు; **పరీక్షిన్నరేంద్రునకిట్లనియె** - పరీక్షిత్ = పరీక్షిత్తు అను; నరేంద్రున్ = మహారాజున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగా; అనియె = పలికెను.

10.2-1266-క.| జననాయక = రాజా; **యింకఁబురాతనవృత్తంబొకటి** - ఇంకన్ = ఇక; పురాతన = పూర్వకాలపు; వృత్తాంతంబు = కథను; ఒకటి = ఒకటి; **నీకుఁదగనెఱిఁగింతున్** - నీ = నీ; కున్ = కు; ఎఱిగింతున్ = తెలియజెప్పెదను; వినుము = వినుము; **తపోమహిమలఁజెందిన** - తపో = తపస్సుల {తపస్సులు - కాయిక వాచిక మానసిక తపస్సులు, మనోవాక్కాయకర్మలతో చేయునవి}; మహిమలన్ = గొప్ప ప్రభావములు; చెందిన = పొందినట్టి; **మునిజనములు** - ముని = ముని; జనములున్ = సమూహములు; **సరస్వతీనది** - సరస్వతీ = సరస్వతి అను; నది = నది; **పొంతన్** - పొంతనన్ = దగ్గర.

10.2-1267-క.| **వితతక్రియలొప్పఁగ** - వితత = విస్తారమైన, విశేషమైన; క్రియలు = కార్యక్రమములు; ఒప్పగన్ = చక్కగాజరుగునట్లు; **సత్క్రతువులనొనరించుచచటఁగైకొని** - సత్ = మంచి; క్రతువులన్ = యాగములను; ఒనరించుచున్ = చేయుచు; అచటన్ = అక్కడ; కైకొని = చేపట్టి; లక్ష్మీపతి = విష్ణుమూర్తి; భవ = పరమశివుడు; **పితామహులలోనతులితముగనెవ్వరధికులని** - పితామహుల్ = బ్రహ్మదేవుడుల; లోన్ = అందు; అతులితన్ = సాటిలేని; ఎవ్వరు = ఎవరు; అధికులు = గొప్పవారు; అని = అని; తమలోనన్ = వారిలోవారు.

10.2-1268-వ.| **ఇట్లుదలపోసి** - ఇట్లు = ఈ విధముగా; తలపోసి = ఆలోచించుకొని; **తన్మహత్త్వంబంతయుం** - తత్ = వారల యొక్క; మహత్వంబున్ = గొప్పదనమును; అంతయున్ = సమగ్రముగా; **తెలిసిరమ్మని** - తెలిసి = తెలిసికొని; రమ్ము = రావలసినది; అని = అని; **భృగుమహామునినమ్మువ్వురు** - భృగు = భృగువు అను; మహా = గొప్ప; మునిన్ = ఋషిని; ఆ = ఆ; మువ్వురు = ముగ్గురు (3); **వేల్పులకడకుంబంపిననత్తాపసోత్తముండు** - వేల్పుల = దేవతల; కడ = వద్ద; కున్ = కు; పంపినన్ = పంపించగా; ఆ = ఆ; తాపస = ఋషి; ఉత్తముండు = ఉత్తముడు; **సనిచని** - చనిచని = వెళ్ళివెళ్ళి; **ముందట** - ముందటన్ = ఎదుట.

10.2-1269-క.| జలరుహసంజాత = బ్రహ్మదేవుని; **సభాస్థలమునకొగినేఁగి** - సభాస్థలమున్ = కొలువుకూటమి; కున్ = కి; ఒగిన్ = యుక్తముగా; ఏగి = వెళ్ళి; **యతని** - అతని = ఆ బ్రహ్మదేవుని; **సత్త్వగుణంబుందెలియుటకై** - సత్త్వగుణంబున్ = సాత్వికగుణమును; తెలియుట = తెలిసికొనుట; కై = కోసము; **నుతివందనములు** - నుతి = స్తుతించుట; వందనములున్ = నమస్కరించుటలు; **సేయక** - చేయకన్ = చేయకుండా; **యున్ననజుఁడు** - ఉన్నన్ = ఉండగా; అజుడు = బ్రహ్మదేవుడు; ముసముస = కోపవికారముచూపుట; **యనుచున్** - అనుచున్ = చేయుచు.

10.2-1270-క.| **మనమునఁగలఁగుచు** - మనమునన్ = మనసునందు; కలగుచున్ = కలతచెందుతు; **భృగుఁదన** - భృగున్ = భృగువును; తన = తన యొక్క; **తనుజాతుండనుచు** - తనూజాతుండు = కొడుకు; అనుచున్ = అని; **బుద్ధిఁదలఁచినవాఁడై** - బుద్ధిన్ = మనసునందు; తలచిన = ఎంచిన; వాడు = వాడు; ఐ = అయ్యి; **ఘనరోషస్ఫురితాగ్నినిననయము** - ఘన = అధికమైన; రోష = రోషము అను; స్ఫురిత = మండుచున్న; అగ్నినిన్ = అగ్నిని; అనయము = మిక్కిలి; **శాంతోదకములనల్లననార్చెన్** - శాంత = ఓర్పు అను; ఉదకములన్ = నీళ్ళతో; అల్లనన్ = మెల్లిగా; ఆర్చెన్ = చల్లార్చెను.

10.2-1271-చ.| మహిత = గొప్ప; **తపోధనుండు** - తపః = తపస్సు చేత ; ధనుండు = సుంపన్నుడు; **మునిమండనుఁడయ్యెడఁబాసి** - ముని = మునులలో; మండనుడు = అలంకారమైనవాడు; ఆ = ఆ; ఎడన్ = చోటు; పాసి = వదలిపెట్టి; **వెండియున్నహిపతిభూషుఁగాన** - వెండియున్ = పిమ్మట; అహిపతిభూషున్ = పరమశివుని {అహిపతిభూషుడు - అహిపతి (నాగేంద్రుడు) భూషుడు (అలంకారముగా కలవాడు) , శివుడు}; కానన్ = దర్శించుటకు; **రజతాద్రికినేగిననగ్గిరీంద్రుపైఁదుహినమయూఖశేఖరుఁడు** - రజతాద్రి = వెండికొండ, కైలాసమున; కిన్ = కు; ఏగినన్ = వెళ్ళగా; ఆ = ఆ; గిరి = పర్వత; ఇంద్రమున్ = శ్రేష్ఠము; పైన్ = మీద; తుహినమయూఖశేఖరుఁడు = శివుడు {తుహినమయూఖశేఖరుడు - చల్లనికిరణములు కలవాడు (చంద్రుడు) శిఖ యందు కలవాడు, శివుడు}; **దుర్గయుఁదానును** - దుర్గయున్ = పార్వతీదేవి; తానును = అతను; విశ్రమించుచున్ = కూర్చుండి; ద్రుహిణతనూభవుండు = భృగుమహర్షి {ద్రుహిణతనూభవుడు - బ్రహ్మకొడుకుస భృగువు}; **సనుదెంచుటకాత్మఁ బ్రమోదమందుచున్** - చనుదెంచుట = వచ్చిన; కున్ = అందుకు; ఆత్మన్ = మనసునందు; ప్రమోదమున్ = సంతోషమును; అందుచున్ = పొందుతు.

10.2-1272-క.| **కనుఁగొని** - కనుగొని = చూసి; **భ్రాతృ** - భాతృ = సోదర; **స్నేహంబునఁగౌఁగిటఁజేర్చుననుచు** - స్నేహంబునన్ = ప్రీతిచేత; కౌగిటన్ = సందిటలో; చేర్చును = తీలుకొనును; అనుచున్ = అని; ముక్కంటి = శివుడు {ముక్కంటి - మూడు కన్నుల వాడు, శివుడు}; **రయంబుననెదురేగిన** - రయంబునన్ = వేగముగా; ఎదురేగినన్ = ఎదురుగావెళ్ళగా; ముని = ముని; రుద్రుని = శివుని; **యందలి** - అందలి = అందు కల ; **సత్త్వగుణమెఱుంగుటకొఱకై** - సత్త్వగుణమున్ = సాత్త్వికగుణమును; ఎఱుంగుట = తెలిసికొనుట; కొఱకై = కోసము.

10.2-1273-వ.| **అతనింగైకొనక** - అతనిన్ = అ శివుని; కైకొనక = లక్ష్యపెట్టకుండ; **యూరకుండిన** - ఊరకుండినన్ = మౌనము వహించగా.

10.2-1274-ఉ.| ఆ = ఆ యొక్క ; **నిటలాంబకుండుగమలాసననందనుఁజూచి** - నిటలాంబకుండు = శివుడు {నిటలాంబకుడు - నుదుట కన్ను కలవాడు , శివుడు}; కమలాసననందనున్ = భృగువును {కమలాసననందనుడు - బ్రహ్మదేవుని కొడుకు, భృగువు}; చూచి = చూసి; భూరి = మిక్కుటమైన; **కాలానల** - కాలా = ప్రళయకాలపు; అనల = అగ్ని వంటి; **రోషవేగ** - రోష = కోపము యొక్క ; వేగ = వడిచేత; **భయదాకృతిఁదాల్చి** - భయద = భీకరమైన; ఆకృతిన్ =

ఆకారమును; తాల్చి = ధరించి; పటుస్ఫులింగ - పటు = అధికమైన; స్ఫులింగ = అగ్నికణముల; సంతానములొల్క - సంతానములు = సమూహములు; ఒల్కన్ = రాలగా; శూలమునఁదాపసముఖ్యునురంబు - శూలమునన్ = త్రిశూలముతో; తాపస = ఋషి; ముఖ్యున్ = ఉత్తముని; ఉరంబున్ = వక్షస్థలమును; ప్రేయఁగాఁ బూనినఁ బార్వతీరమణి - ప్రేయగా = కొట్టుటకు; పూనినన్ = సిద్ధపడగా; పార్వతీరమణి = పార్వతీదేవి; బోరన నడ్డము - బోరనన్ = అతిశీఘ్రముగా; అడ్డమున్ = అడ్డముగా; వచ్చి = వచ్చి; చెచ్చెరన్ - చెచ్చెరన్ = తటాలున.

10.2-1275-క.| తన = తన యొక్క ; విభుపాదములకు - విభు = భర్త; పాదములు = కాళ్ళు; కున్ = కు; వందనముంగావించి - వందనమున్ = నమస్కారములు; కావించి = చేసి; సముచిత = తగిన; ప్రియములనయ్యనలాక్షుని - ప్రియములన్ = మంచిమాటలచేత; ఆ = ఆ; అనలాక్షుని = శివుని {అనలాక్షుడు - అగ్నికల కన్నులు కలవాడు, శివుడు}; కోపము = కోపమును; మాన్చిననమ్మునినాథుఁడచట - మాన్చినన్ = పోగొట్టగా; ఆ = ఆ; ముని = ముని; నాథుడు = నాయకుడు; అచటన్ = అక్కడ; నిలువక = నిలబడకుండా; చనియెన్ = వెళ్ళిపోయెను.

10.2-1276-సీ.| పొలుపొంద - పొలుపు = అందము; పొందు = కలిగినట్టి; వైకుంఠపురమునకర్థితోఁజని - వైకుంఠపురమున్ = వైకుంఠపురమున; కున్ = కు; అర్థి = ప్రీతితో; చని = వెళ్ళి; యందు - అందున్ = అక్కడ; సమధికైశ్వర్యమొప్పఁగమలాంక - సమ = మిక్కిలి; అధిక = అధికమైన; ఐశ్వర్యము = సంపదలవైభవము; ఒప్పన్ = ఉన్నట్టి; కమల = లక్ష్మీదేవి; అంక = ఒడి అందు; పర్యంకగతుఁడై - పర్యంక = పాన్పుపై; గతుడు = ఉన్నవాడు; ఐ = అయ్యి; సుఖించునకౌస్తుభభూషు - సుఖించున్ = సుఖము అనుభవిస్తున్న; ఆ = ఆ దివ్యమైన; కౌస్తుభభూషున్ = విష్ణుమూర్తి; వక్షస్స్థలంబుఁదన - వక్షస్థలంబున్ = రొమ్ముభాగమున; తన = తన యొక్క; పాదమున - పాదమునన్ = కాలితో; బిట్టుదన్నెఁదన్నినఁబాన్పు - బిట్టున్ = గట్టిగా; తన్నెన్ = తన్నెను; తన్నినన్ = తన్నగా; పాన్పున్ = పాన్పును; డిగివచ్చి - డిగి = దిగి; వచ్చి = వచ్చి; మునిఁజూచి - మునిన్ = మునిని; చూచి = చూసి; నగధరుండు = విష్ణుమూర్తి; పదములకెఱఁగి - పదముల్ = కాళ్ళు; కున్ = కి; ఎఱగి = మొక్కి; యో - ఓ = ఓయీ; పరమ = ఉత్తమమైన; తపోధన - తపః = తపస్సు అను; ధన = సంపద కలవాడ; యీగతి - ఈ = ఈ; గతిన్ = విధముగా; నీవచ్చుటెఱుఁగలేక - నీవున్ = నీవు; వచ్చుట = వచ్చుటను; ఎఱుగలేక = తెలిసికొనలేక.

10.2-1276.1-తే.| యున్న - ఉన్న = ఉన్నట్టి; నా = నా; తప్పు - తప్పున్ = తప్పును; మన్నించి = ఓర్చి; నన్నుఁగరుణఁ జూచి - నన్నున్ = నన్ను; కరుణన్ = దయతో; చూచి = చూసి; యీ - ఈ = ఈ; దివ్య = గొప్ప; మణిమయస్ఫూర్తిఁదనరు - మణి = రత్నాలు; మయ = పొదిగిన; స్ఫూర్తి = కాంతులకలిగి; తనరు = ఉన్నట్టి; రుచిర = తేజరిల్లుతున్న; సింహాసనమునఁగూర్చుండు - సింహాసనమునన్ = సింహాసనముపై; కూర్చుండు = కూర్చుండుము; దివ్యతాపసోత్తమ - దివ్యతాపస = దేవర్షి; ఉత్తమ = ఉత్తముడా; యభయ - అభయ = రక్షణను; ప్రదాననిపుణ - ప్రదాన = ఇచ్చుటందు; నిపుణ = మిక్కిలి నేర్పుకలవాడా.

10.2-1277-క.| **అలఘుపవిత్ర** - అలఘు = మిక్కలి; పవిత్ర = పరిశుద్ధమైనవాడ; **భవత్పద** - భవత్ = నీ యొక్క; పద = పాదములు అను; జలములు = నీళ్ళు; **ననునస్మదీయ** - ననున్ = నన్ను; అస్మదీయ = నా యొక్క; జఠరస్థ = కడుపులోనున్న; **జగంబుల** - జగంబులన్ = భువనములను; **లోకపాలురనుబొలుపలరఁగఁ బుణ్యులనుజేయు ననఘచరిత్రా** - లోకపాలురన్ = లోకపాలకులను; పొలుపు = చక్కదనము; అలరగన్ = అతిశయించగా; పుణ్యులన్ = పుణ్యాత్ములను; చేయున్ = చేయును; అనఘచరిత్రా = భృగుమహర్షి {అనఘచరిత్రుడు - పుణ్యవంతమైన నడవడి కలవాడు, భృగువు};

10.2-1278-వ.| **మునీంద్రా** - ముని = మునులలో; ఇంద్రా = ఉత్తముడా; భవదీయ = నీ యొక్క; **పాదాబ్జహతి** - పాద = పాదములు అను ; అబ్జ = పద్మముల; ఆహతిన్ = తాకిడిచేత; **మద్భుజాంతరంబునకు** - మత్ = నా యొక్క ; భుజాంతరంబున్ = వక్షమున; కున్ = కు; **భూషణంబయ్యె** - భూషణంబు = అలంకారము; అయ్యెన్ = అయినది; **భవదాగమనంబు** - భవత్ = నీ; ఆగమనంబు = రాక; **మాఁబోటివారికి** - మా = మా; బోటి = లాంటి; వారి = వారల; కిన్ = కు; **శుభావహంబగుంగాదె** - శుభా = శుభములను; ఆవహంబు = కలిగించునది; కాదె = కదా; **యేను** - ఏను = నేను; **ధన్యుండనైతినని** - ధన్యుండను = కృతార్థుడను; ఐతిని = అయ్యాను; అని = అని; **మృదుమధురాలాపంబులననునయించిననమ్మునివరుండు** - మృదు = మెత్తని; మధుర = తియ్యని; ఆలాపంబులన్ = పలుకులతో; అనునయించినన్ = బుజ్జగించగా; ఆ = ఆ; ముని = ముని; వరుండు = ఉత్తముడు; లక్ష్మీనాథు = విష్ణుమూర్తి యొక్క; **సంభాషణంబులకుఁజిత్తంబునంబరమానందంబునొంది** - సంభాషణంబుల్ = మాటల; కున్ = కు; చిత్తంబునన్ = మనసునందు; పరమ = మిక్కలి; ఆనందంబున్ = ఆనందమును; ఒంది = పొంది; **యమ్ముకుందుననంతకల్యాణగుణనిధినభినందించి** - ఆ = ఆ దివ్యుడైన ; ముకుందు = విష్ణుమూర్తిని; అనంత = అంతులేని; కల్యాణ = మంగళకరమైన; గుణ = గుణములకు; నిధిన్ = ఉనికిపట్టైనవానిని; అభినందించి = కొనియాడి; **యానందబాష్పధారాసిక్త** - ఆనంద = సంతోషముచేత; బాష్ప = కన్నీటి; ధారా = ధారలచేత; సిక్త = తడిసిన; **కపోలుండగుచుఁదద్భక్తి** - కపోలుండు = చెక్కిళ్ళు కలవాడు; అగుచున్ = ఔతు; తత్ = అతని; భక్తి = భక్తివలన; **పారవశ్యంబుననొండు** - పారవశ్యంబునన్ = చొక్కుటచేత; ఒండు = ఏమియును; పలుకనేరక = మాట్లాడలేక; **యతనిచేతనామంత్రణంబువడసి** - అతని = అతని; చేత = వలన; ఆమంత్రణంబున్ = వీడుకోలు; పడసి = పొంది; మరలి = వెనుదిరిగి; **సరస్వతీతీరంబుననున్న** - సరస్వతీ = సర్సవతీనది; తీరంబునన్ = గట్టున; ఉన్న = ఉన్నట్టి; మునుల = మునుల యొక్క; **సన్నిధికింజనుదెంచి** - సన్నిధి = సమీపమున; కున్ = కు; చనుదెంచి = వచ్చి; **వారలంగనుంగొని** - వారలన్ = వారిని; కనుంగొని = చూసి.

10.2-1279-సీ.| **మునినాయకులతోడఁదన** - ముని = ఋషి; నాయకుల = నాథుల; తోడన్ = తోటి; తన = తను; పోయి = వెళ్ళి; వచ్చిన = వచ్చినట్టి; **తెఱఁగునుదనమది** - తెఱగును = వివరములు; తన = తన యొక్క; మదిన్ = మనసునందు; దృష్టమైన = తోచిన; **మూఁడుమూర్తుల** - మూడుమూర్తుల = త్రిమూర్తుల {త్రిమూర్తులు - 1బ్రహ్మ 2విష్ణు 3మహేశ్వరుడు};

**విధంబునుసెఱింగించిన** - విధంబును = విధమును; ఎఱింగించిన = తెలుపగా; విని = విని; వారు = వారు; **మనములు** - మనములన్ = మనస్సులందు; **విస్మయంబునంది** - విస్మయంబు = ఆశ్చర్యమును; అంది = పొంది; **చిత్తంబున** - చిత్తంబునన్ = మనసునందు; **సందేహమునుబాసి** - సందేహమును = అనుమానము; పాసి = తొలగి; **చిన్మయాకారుండు** - చిన్మయకారుడు = జ్ఞానస్వరూపుడు; **శ్రీసతీశుఁడనుపముఁడనవద్యుఁడఖిల** - శ్రీసతీశుడు = లక్ష్మీపతి; అనుపముడు = సాటిలేనివాడు; అనవద్యుడు = నిదింపరానివాడు; అఖిల = ఎల్ల; **కల్యాణగుణాకరుఁడాదిమధ్యాంతరహితుఁడై** - కల్యాణ = మంగళకరమైన; గుణ = గుణములకు; ఆకరుడు = నివాసమైనవాడు; ఆది = మొదలు, పుట్టుక; మధ్య = నడుమ, పెరుగుట; అంత = చివర, లయమగుట; రహితుడు = లేనివాడు; ఐ = అయ్యి;

10.2-1279.1-తే.| తనర్చిన = అతిశయించిన; **పుండరీకాక్షుఁడొకఁడకాక** - పుండరీకాక్షుడు = పద్మాక్షుడు, విష్ణువు; ఒకడు = ఒక్కడు; కాక = తప్పించి; **గణుతింప** - గణుతింపన్ = లెక్కలోకితీసుకొనుటకు; **దైవమొక్కరుఁడు** - దైవము = దేవుడు; ఒక్కరుండు = మరొకడు; **వేఱ** - వేఱన్ = వేరే; **కలఁడె** - కలడె = ఉన్నాడా; **యనుబుద్ధివిజ్ఞానకలితులగుచు** - అను = అనెడి; బుద్ధిన్ = బుద్ధియందు; విజ్ఞాన = విజ్ఞానము; కలితులు = కలవారు; అగుచున్ = ఔతు; **హరిపదాబ్జాతయుగళంబునర్థిఁగొలిచి** - హరి = విష్ణువు యొక్క ; పద = పాదములు అను; అబ్జాత = పద్మముల; యుగళంబున్ = జంటను; అర్థిన్ = ప్రీతితో; కొలిచి = సేవించి.

10.2-1280-వ.| అట్లు = ఆ విధముగ ; సేవించి = కొలిచి; **యవ్యయానందంబయిన** - ఆ = ఆ; అవ్యయ = తరగని; ఆనందంబు = ఆనందముకలది; అయిన = ఐన; **వైకుంఠధామంబునొందిరని** - వైకుంఠధామంబున్ = వైకుంఠపురమును; ఒందిరి = పొందారు; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియునిట్లనియె** - వెండియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1281-సీ.| నరనాథ = రాజా; **యొకనాఁడు** - ఒక = ఒకానొక; నాడు = దినమున; **నళినాయతాక్షుండు** - నళినాయతాక్షుండు = కృష్ణుడు {నళినాయతాక్షుడు - పద్మముల వలె విశాలమైన కన్నులు కలవాడు, కృష్ణుడు}; **వొలుచు** - పొలుచు = ఉండునట్టి; **కుశస్థలీపురమునందు** - కుశస్థలీ = ద్వారకా; పురమున్ = నగరము; అందున్ = లో; **సుఖముండనొక్క** - సుఖమున్ = సుఖముగా; ఉండన్ = ఉండగా; ఒక్క = ఒకానొక; **భూసురవర్యు** - భూసుర = విప్ర; వర్యు = ఉత్తముని; **భార్యకుఁబుత్త్రుండు** - భార్య = పెండ్లామున; కున్ = కు; పుత్త్రుండు = కొడుకు; జన్మించి = పుట్టి; **పుట్టినపుడ** - పుట్టిన = పుట్టిన; అపుడ = అప్పుడే, వెంటనే; **మృతుఁడైన** - మృతుడు = మరణించినవాడు; ఐనన్ = కాగా; **ఘనశోకవితతిచేఁగ్రాఁగుచునా** - ఘన = అధికమైన; శోక = దుఃఖముల; వితతి = సముదాయము; చేన్ = చ్త; క్రాగుచున్ = తపించుచు; ఆ = ఆ; **డింభకునిఁగొంచునవనిసురుఁడు** - డింభకుని = పిల్లవానిని; కొంచున్ = తీసుకొని; అవనిసురుడు = విప్రుడు; **సనుదెంచి** - చనుదెంచి = వచ్చి; **పెలుచ** - పెలుచన్ = గట్టిగా; **రాజద్వారమునఁబెట్టి** - రాజద్వారమునన్ = ముఖద్వారమువద్ద; పెట్టి = పెట్టి; **కన్నుల** - కన్నులన్ = కళ్ళమ్మట; **బాష్పాంబుకణములొలుక** - బాష్ప = కన్నీటి; కణంబులు = బిందువులు; ఒలుకన్ = కారుతుండగా.

10.2-1281.1-తే.| బాపురే = అయ్యో, ఔరా; విధి = దైవమా; నను - ననున్ = నన్ను; దుఃఖపఱుపఁదగునె - దుఃఖపఱుపన్ = దుఃఖపెట్టుట; తగునె = యుక్తమా, కాదు; యనుచు - అనుచున్ = అని; దూఱుచుఁదనుఁదిట్టుకొనుచు - దూఱుచున్ = నిందించుచు; తనున్ = తననుతానే; తిట్టికొనుచున్ = నిందించుకొనుచు; వగల - వగలన్ = దుఃఖములచేత; డెందమందంద - డెందము = మనసు; అందంద = అక్కడక్కడ; యెరియనాక్రందనంబు - ఎరియన్ = పగులగా; ఆక్రందనంబు = ఏడ్పుట; సేయుచును - చేయుచున్ = చేస్తు; వచ్చి = వచ్చి; యా - ఆ = ఆ; విప్రశేఖరుండు - విప్ర = బ్రాహ్మణ; శేఖరుండు = ఉత్తముడు.

10.2-1282-సీ.| అధికశోకంబుననలమటఁబొందుచునచ్చటి - అధిక = మిక్కుటమైన; శోకంబునన్ = దుఃఖముచేత; అలమట = సంకట; పొందుచున్ = పడుతు; అచ్చటి = అక్కడి; జనులతోననియెఁబెలుచ - జనుల = ప్రజల; తోన్ = తోటి; అనియెన్ = చెప్పెను; పెలుచన్ = గట్టిగా; బ్రాహ్మణ = విప్రుల యందు; విద్వేషపరుఁడయి - విద్వేష = విరోధభావము; పరుడు = రలవాడు; అయి = ఐ; తగ = తగినట్లు; శాస్త్రపద్ధతి - శాస్త్ర = శాస్త్రములు చెప్పిన; పద్దతిని = పద్దతిలో; నడవక - నడవకన్ = వర్తింపకుండ; పాపవర్తి - పాప = పాపపుపనులందు; వర్తి = మెలగెడివాడు; యై - ఐ = అయ్యి; క్షత్రబంధువుఁడగు - క్షత్రబంధువుడు = అల్పుడైనరాజవంశస్థుడు {క్షత్రబంధువుడు - నిందాపూర్వకముగా రాచకులమున పుట్టి క్షత్రియుడన అర్హుడు కానివానిని ఉద్దేశించి వాడబడును.}; అగు = ఐన; వాని = వాడి యొక్క; దురితంబుచేత - దురితంబు = పాపములు; చేత = వలన; మత్పుత్త్రుండు - మత్ = నా యొక్క; పుత్రుండు = కొడుకు; జాతమైన = పుట్టిన; యప్పుడ - అప్పుడే = అప్పుడే, వెంటనే; మృతుఁడయ్యెనక్కట - మృతుడు = చనిపోయినవాడు; అయ్యెన్ = అయ్యెను; అక్కట = అయ్యో; హింసకు - హింస = హింసించుట; కున్ = కు; రోయక = వెనుదీయక; యెప్పుడన్యాయకారి - ఎప్పుడు = ఎప్పుడైతే; అన్యాయకారి = అన్యాయముచేయువాడు.

10.2-1282.1-తే.| యగుచు - అగుచున్ = ఔతు; విషయానుగతచిత్తుఁడైనయట్టి - విషయ = ఇంద్రియచాపల్యమును; గత = పొందిన; చిత్తుడు = మనసుకలవాడు; ఐనయట్టి = అయినట్టి; రాజు = రాజు యొక్క; దేశంబు = దేశమునందలి; ప్రజలు = జనులు; నిరాశులగుచు - నిరాశులు = ఆశలుతీరనివారు; అగుచున్ = ఔతు; దుఃఖములఁజాలవనటఁబొందుదురటంచు - దుఃఖములన్ = దుఃఖములచేత; చాలన్ = చాలా ఎక్కువగా; వనటన్ = తాపములను; పొందుదురు = పొందుతారు; అట = అని; అంచున్ = అనుచు; నేడ్చుచునునట - ఏడ్చుచున్ = ఏడుస్తు; అటన్ = అక్కడ; నిల్వక = నిలబడకుండ; యేగెనపుడు - ఏగెను = వెళ్ళిపోయెను; అపుడు = అప్పుడు.

10.2-1283-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; మఱియుదన - మఱియున్ = ఇంకను; తన = తన; సుతులు = పుత్రులు; మృతులయినపుడెల్ల - మృతులు = చనిపోయినవారు; అయిన = ఐన; అప్పుడు = అప్పుడు; ఎల్లన్ = ప్రతిసారి; వారలంగొనివచ్చి - వారలన్ = వారిని; కొని = తీసుకొని; వచ్చి = వచ్చి; యవ్విప్రుండు - ఆ = ఆ; విప్రుండు = బ్రాహ్మణుడు; రాజుమొగసాలంబెట్టి - రాజు = రాజు యొక్క; మొగసాలన్ = నగరితలవాకిట్లో; పెట్టి = పెట్టి; రోదనంబు = ఏడ్పుట; సేయుచునెప్పటియట్ల - చేయుచున్ = చేస్తూ; ఎప్పటియట్లన్ = ఎప్పట్లానే; కొన్నిగాథలు - కొన్ని =

కొన్ని; గాథలు = కథలు; **సదివిపోవుచుండెనివ్విధంబుననెనమండ్రు** - చదివి = చెప్పి; పోవుచుండెన్ = వెళ్ళిపోతుండెను; ఈ = ఈ; విధంబునన్ = విధముగా; ఎనమండ్రు = ఎనిమిదిమంది (8); సుతులు = కొడుకులు; **మృతులైనపిదపందొమ్మిదవ** - మృతులు = చనిపోయినవారు; ఐన = అయిన; పిదపన్ = పిమ్మట; తొమ్మిదవ = తొమ్మదో (9); సుతుండును = కొడుకు; **మృతుండైన** - మృతుండు = చనిపోయినవాడు; ఐనన్ = కాగా; **వానినెత్తికొనివచ్చి** - వానిన్ = వానిని; ఎత్తికొని = తీసికొని; వచ్చి = వచ్చి; **యెప్పటి** - ఎప్పటి = ఎప్పటి; **విధంబునఁబలవరించుచున్న** - విధంబునన్ = లాగనే; పలవరించుచున్న = ప్రలాపించుచుండగా; **యా** - ఆ = ఆ; **బ్రాహ్మణునింగని** - బ్రాహ్మణునిన్ = విప్రుని; కని = చూసి; **యర్జునుండిట్లనియె** - అర్జునుండు = అర్జునుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1284-క.| ఈ = ఈ; **పగిది** - పగిదిని = విధముగా; నీవు = నీవు; వగలన్ = దుఃఖములతో; **వాపోవఁగఁజూచి** - వాపోవగన్ = రోదిస్తుండగా; చూచి = చూసి; **యకట** - అకట = అయ్యో; **వారింపంగానోపిన** - వారింపంగా = మాన్పుటకు; ఓపిన = చాలిన; **విలుకాఁడొక్కండే** - విలుకాడు = యోధుడు; ఒక్కండున్ = ఒక్కడైనా; ఈ = ఈ; **పురి** - పురిన్ = పట్టణములో; **లేఁడయ్యెనయ్య** - లేడయ్యెన్ = లేకపోయెను; అయ్య = నాయనా; **యిది** - ఇది = ఇది; **పాపమగున్** - పాపము = పాపము; అగున్ = అగును.

10.2-1285-సీ.| **పుత్రులఁగోల్పోయి** - పుత్రులన్ = కొడుకులను; కోల్పోయి = పోగొట్టుకొని; **భూరిశోకంబున** - భూరి = మిక్కుటమైన; శోకంబునన్ = శోకముతో; **వనటఁబొందుచు** - వనటన్ = పరితాపమును; పొందుచున్ = పొందుతు; **విప్రవరులు** - విప్ర = బ్రాహ్మణ; వరులు = ఉత్తములు; **సాలనే** - చాలన్ = మిక్కలిగా; ఏ = ఏ; **రాజురాజ్యమందేని** - రాజు = రాజు యొక్క ; రాజ్యము = దేశము; అందేని = లోనైనా; **వసించుదురా** - వసించుదురు = ఉంటారో; ఆ = ఆ; **రాజుఁదలపోయనవనిమీఁద** - రాజున్ = రాజు; తలపోయన్ = విచారించినచో; అవని = నేల; మీద = పై; **నటునిఁగానాత్మనెన్నందగు** - నటుని = నటించు (రాజైన) వాడు; కాన్ = ఐనట్లు; ఎన్నన్ = ఎంచుటకు; తగున్ = తగును; నీ = నీ; **పుత్రు** - పుత్రున్ = కొడుకును; **నే** - నేన్ = నేను; **బ్రతికించెదనిపుడ** - బ్రతికించెదన్ = బ్రతికించెదను; ఇపుడన్ = ఇప్పుడే; పూని = ప్రయత్నించి; **యటు** - అటు = అలా; **సేయనైతినేననలంబు** - చేయనైతిని = చేయలేకపోతే; అనలంబున్ = అగ్నిలో; **సొచ్చెదనని** - చొచ్చెదన్ = ప్రవేశింతును; అని = అని; **భూసురుఁడు** - భూసురుడు = బ్రాహ్మణుడు; **వెఱఁగందఁబలుకనతఁడు** - వెఱగందన్ = ఆశ్చర్యపోవునట్లు; పలుకన్ = చెప్పగా; అతడు = అతను.

10.2-1285.1-తే.| విని = విని; **యీ** - ఈ = ఇలాంటి; **పెడఁగుమాటలాడఁదగునె** - పెడగు = అవివేకపు; మాటలు = మాటలు; ఆడన్ = పలుకుట; తగునె = తగినపనేనా; **భూరివిక్రమశాలి** - భూరి = మిక్కుటమైన; విక్రమశాలి = పరాక్రమవంతుడు; రాముండు = బలరాముడ; **మేటిబలుఁడు** - మేటి = అత్యధికమైన; బలుడు = బలశాలి; **హరియును** - హరియునున్ = కృష్ణుడు; **శౌర్యసంపన్నులనఁగఁదనరు** - శౌర్య = వీరత్వమునందు; సంపన్నులు = మిక్కుటముగాగలవాడు; అనగన్ = అని; తనరు = అతిశయించు; **ప్రద్యుమ్నుఁడతని** - ప్రద్యుమ్నుడు = ప్రద్యుమ్నుడు; అతని = అతని; **నందనుఁడు** - నందనుడు = కొడుకు (అనిరుద్ధుడు); **మఱియు** - మఱియున్ = ఇంకను.

10.2-1286-తే.| వినుతబలులైన - వినుత = ప్రసిద్ధమైన; బలులు = బలవంతులు; ఐన = అయిన; యాదవ = యాదవవంశపు; వీరవరులుఁగలుగ - వీర = వీరులలో; వరులు = ఉత్తములు; కలుగన్ = ఉండగా; వారలచేఁగాని - వారల = వారి; చేన్ = చేత; కాని = కాకుండునట్టి; కార్యమీవు - కార్యమున్ = పనిని; ఈవు = నీవు; చక్కఁబెట్టుట - చక్కబెట్టుట = సాధించుట; యెట్లు - ఎట్లు = ఎలా సాధ్యము ; నీచనెడు - నీ = నీవు; చనెడు = పోయెడి; త్రోవఁబొమ్ము - త్రోవన్ = మార్గమున; పొమ్ము = వెళ్ళిపొమ్ము; నావుడునయ్యింద్రపుత్త్రుఁడపుడు - నావుడు = అనగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; ఇంద్రపుత్రుడు = అర్జునుడు; అపుడు = అప్పుడు.

10.2-1287-క.| మనమున - మనమునన్ = మనసునందు; దురహంకారము = చెడ్డగర్వము; ఘనముగఁబొడముటయునపుడు - ఘనముగన్ = అధికముగా; పొడముటయున్ = కలుగుటచేత; అపుడు = అప్పుడు; కవ్వడి = అర్జునుడు {కవ్వడి - రెండు చేతులలోను వడి కలవాడు, అర్జునుడు}; విప్రుంగనుఁగొని - విప్రున్ = బ్రాహ్మణుని; కనుగొని = చూసి; యచ్చటిజనములు - అచ్చటి = అక్కడి; జనములు = ప్రజలు; వినఁగానిట్లనియె - వినగా = వినుచుండగా; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; రోషవిహ్వలమతియై - రోష = కోపముచేత; విహ్వల = స్వాధీనత తప్పిన; మతి = బుద్ధికలవాడు; ఐ = అయ్యి.

10.2-1288-మ.| బలుఁడంగానుమురాసురాంతకుఁడఁగాఁబ్రద్యుమ్నుఁడంగానునేఁదెలియందత్తనయుండఁగానని - బలుడన్ = బలరాముడను; కాను = కాను; మురాసురాంతకుండన్ = కృష్ణుని; కాన్ = కాను; ప్రద్యుమ్నుడన్ = ప్రద్యుమ్నుడుని; కాన్ = కాను; నేన్ = నేను; తెలియన్ = విచారించగా; తత్తనయుండన్ = అనిరుద్ధుని; కాను = కాను; అని = అని; విరోధివ్రాతమున్ - విరోధి = శత్రువుల; వ్రాతమున్ = సమూహమును; భీషణోజ్జ్వలగాండీవ - భీషణ = భయంకరమైన; ఉజ్జ్వల = వెలిగిపోతుండెడి; గాండీవ = గాండీవము అను; ధనుర్విముక్త - ధనుః = విల్లునుండి; విముక్త = వదలబడిన; నిశితాస్త్ర - నిశిత = వాడియైన; అస్త్ర = బాణముల; శ్రేణిచేఁబీన్గుపెంటలుగావించు - శ్రేణి = సమూహముచేత; పీన్గుపెంటలు = చాలామందిని చంపుట; కావించు = చేసెడి; పరాక్రమ = పరాక్కముచేత; ప్రకటచండస్ఫూర్తి - ప్రకట = ప్రసిద్ధమైన; చండ = తీక్షణమైన; స్ఫూర్తిన్ = ప్రకాశముగల; నేఁబార్థుఁడన్ - నేన్ = నేను; పార్థుడన్ = అర్జునుడను {పార్థుడ - పృథు (కుంతి) కొడుకు, అర్జునుడు}.

10.2-1289-వ.| అదియునుంగాక - అదియునున్ = అంతే; కాక = కాకుండ.

10.2-1290-చ.| బలిమిఁబురాంతకుందొడరి - బలిమిన్ = బలముచేత; పురాంతకున్ = శివుని; తొడరి = ఎదిరించి; బాహువిజృంభణమొప్ప - బాహు = భుజబలముయొక్క; విజృంభణమున్ = పరాక్రమము; ఒప్పన్ = తోచునట్లు; నెక్కటిందలపడి - ఎక్కటిన్ = ఒక్కడినే; తలపడి = తాకి; పోరినట్టి = యుద్ధముచేసినట్టి; రణధైర్యుని - రణ = యుద్ధమునందు; ధైర్యుని = ధీరత్వముకలవానిని; నన్నునెఱుఁగవక్కటా - నన్నున్ = నన్ను; ఎఱుంగవు = తెలిసికొనలేవు; అక్కటా = అయ్యో; పెలుకుఱ - పెలుకుఱన్ = మిక్కలిగాబెదురునట్లు {పెలుకుఱ - భయముచేత

అవయవములు స్వాధీనము తప్పుట, మిక్కలి భయపడుట}; మృత్యుదేవతను = మృత్యుదేవతను; బింకమడంచి - బింకము = గర్వమును; అడంచి = అణచివేసి; భవత్తనూజులన్నలవుఁజలంబుఁజూపి - భవత్ = నీ యొక్క ; తనూజులన్ = కొడుకులను; అలవు = సమర్థత; చలంబున్ = పట్టుదల; చూపి = చూపించి; కొనియాడఁగనిప్పుడ - కొనియాడగన్ = పొగడునట్లుగ; ఇప్పుడ = ఇప్పుడే; తెచ్చి = తీసికొచ్చి; యిచ్చెదన్ - ఇచ్చెదన్ = ఇస్తాను.

10.2-1291-వ.| అని = అని; నమ్మంబలికిన - నమ్మన్ = నమ్మకంగా; పలికినన్ = చెప్పగా; యర్జును - అర్జును = అర్జునుని; ప్రతిజ్ఞకు - ప్రతిజ్ఞ = పంతమున; కున్ = కు; భూసురుండు = బ్రాహ్మణుడు; మనంబుననూఱడిల్లి - మనంబునన్ = మనస్సునందు; ఊఱడిల్లి = ఊరటపొంది; యతనినభినందించుచు - అతనిన్ = అతనిని; అబినందించుచున్ = శ్లాఘించుచు; నిజమందిరంబునకుజని - నిజ = తన; మందిరంబున్ = గృహమున; కున్ = కు; చని = వెళ్ళి; కొన్ని = కొద్ది; దినంబులుండునంత - దినంబులు = రోజులు; ఉండునంతన్ = జరుగగా; భార్యకుంబ్రసూతివేదనా - భార్య = భార్య; కున్ = కు; ప్రసూతి = పురిటి; వేదనా = నెప్పుల; సమయంబయినంజనుదెంచి - సమయంబు = సమయమునందు; అయినన్ = కాగా; చనుదెంచి = వచ్చి; వివ్వచ్చుంగని - వివ్వచ్చున్ = అర్జునుని; కని = చూసి; తద్విధంబెఱింగించిననయ్యింద్రనందనుండప్పుడు - తత్ = ఆ; విధంబున్ = విషయమును; ఎఱింగించినన్ = తెలిపగా; ఆ = ఆ ప్రసిద్ధుడైన; ఇంద్రనందనుండు = అర్జునుడు; అప్పుడు = అప్పుడు;

10.2-1292-చ.| లలిత = మనోజ్ఞమైన; విశిష్ట = ప్రత్యేకముగా; సంచిత = తెచ్చుకొన్న; జలంబులనాచమనంబు - జలంబులన్ = నీటితో; ఆచమనంబు = ఆచమనము; సేసి - చేసి = చేసి; సుస్థలమున - సు = మంచి; స్థలమునన్ = ప్రదేశమునందు; నిల్చి = నిలబడి; రుద్రునకు - రుద్రున్ = శివుని; కున్ = కి; సమ్మతి - సమ్మతిన్ = ప్రీతితో; మ్రొక్కి = నమస్కరించి; మహాస్త్రవేది - మహా = గొప్ప; అస్త్ర = అస్త్రములను; వేది = తెలిసినవాడు; నిర్మల = పరిశుద్ధమైన; శుభమంత్ర - శుభ = మంచివియైన; మంత్ర = అస్త్రాల మంత్రముల; దేవతల - దేవతలన్ = దేవతలను; మానసమందుఁదలంచి - మానసము = మనస్సు; అందున్ = లో; తలంచి = తలచుకొని; గాండివంబలవడనెక్కుఁద్రోచి - గాండీవంబున్ = గాండీవమనువిల్లును; అలవడన్ = అనువుగా; ఎక్కుఁద్రోచి = వింటినారిని ఎక్కుపెట్టి; బిగియంగదియించి - బిగియన్ = బిగియునట్లుగా; కదియించి = దగ్గరకులాగికట్టి; నిషంగయుగ్మమున్ - నిషంగ = అమ్ములపొది; యుగ్మమున్ = రెంటిని.

10.2-1293-వ.| ఇవ్విధంబునఁగట్టాయితంబై - ఈ = ఈ; విధంబునన్ = రీతిగా; కట్టాయితంబు = సిద్ధపడినవాడు; ఐ = అయ్యి; యప్పుడు - అప్పుడు = అప్పుడు.

10.2-1294-సీ.| భూసురు = విప్రుని; వెంటనిమ్ములనేగి - వెంటన్ = కూడా; ఇమ్ములన్ = అనుకూల్యముగా; ఏగి = వెళ్ళి; సూతికాభవనంబు - సూతికా = పురిటి; భవనంబున్ = ఇంటి; చుట్టును = చుట్టూర; బాణవితతినరికట్టి - బాణ = బాణముల; వితతిన్ = సమూహముచేత; అరికట్టి = అడ్డుకట్టి; దిక్కులునాకాశపథము - దిక్కులున్ = అన్నిపక్కల;

ఆకాశపథమున్ = ఆకాశమార్గమును; **ధరాతలంబెల్ల** - ధరాతలంబున్ = నేలమీద; ఎల్లన్ = అన్నిటిని; నీరంధ్రముగను = సందులేకుండ; **శరపంజరముఁగట్టి** - శర = బాణములతోచేసిన; పంజరమున్ = పంజరమును; కట్టి = కట్టి; శౌర్యంబు = పరాక్రమము; **దీపింపఁగడునప్రమత్తుఁడై** - దీపింపన్ = ప్రకాశించునట్లు; కడున్ = మిక్కిలి; అప్రమత్తుడు = ఎచ్చరికకలవాడు; ఐ = అయ్యి; **కాచియున్న** - కాచి = కాపాలాకాసి; ఉన్న = ఉన్నట్టి; **యెడనమ్మహీసురునింతికిఁబుత్త్రుండు** - ఎడన్ = సమయమునందు; ఆ = ఆ; మహీసురుని = విప్రుని; ఇంతి = భార్య; కిన్ = కు; పుత్త్రుండు = కొడుకు; **జనియించెనప్పుడచ్చటి** - జనియించెన్ = పుట్టెను; అప్పుడు = అప్పుడు; అచ్చటి = అక్కడున్న; జనంబు = వారు.

10.2-1294.1-తే.| **పోయెఁబోయెఁగదే** - పోయెపోయె = చనిపెయెను; కదే = కదా; **యని** - అని = అని; **బొబ్బలిడఁగబొందితోడన** - బొబ్బలిడగన్ = కేకలుపెట్టగా; బొంది = దేహము; తోడనన్ = తోటి; **యాకాశమునకు** - ఆకాశమున్ = ఆకాశమున; కున్ = కు; **మాయఁజెందెనప్పుడు** - మాయచెందెను = మాయమయ్యెను; అప్పుడు = అప్పుడు; **దుఃఖంబునొంది** - దుఃఖంబున్ = దుఃఖమును; ఒంది = పొంది; **భూమిసురుఁడు** - భూమిసురుడు = విప్రుడు; **విలపించుచును** - విలపించుచు = రోదించుచు; **మురహరునికడకు** - మురహరుని = కృష్ణుని; కడ = వద్ద; కున్ = కు.

10.2-1295-వ.| అప్పుడు = పిమ్మట; **సని** - చని = వెళ్ళి.

10.2-1296-క.| ముందట = ఎదురుగా; నిల్చి = నిలబడి; ముకుంద = కృష్ణా; **సనందనమునివినుత** - సనందన = సనందనుడు అను; ముని = దేవర్షిచేత; వినుత = స్తుతింపబడువాడ; నందనందన = నందునుకొడుక; పరమానంద = పరమానందస్వరూప; **శరదిందుచందనకుందయశస్సాంద్ర** - శరత్ = శరదృతువునందలి; ఇందు = చంద్రుని వంటి తెల్లని; చందన = మంచిగంధమువంటి సువాసనల; కుంద = మొల్లపూల వంటి చక్కటి; యశస్సు = కీర్తి; సాంద్రా = దట్టముగా కలవాడా; కృష్ణ = కృష్ణ; గోవింద = గోవులకు ఒడయుడ; హరీ = భక్తుల ఆర్తి హరించివాడ.

10.2-1297-వ.| అవధరింపుము = వినుము; దేవా = దేవుడా; **యర్జునుండనెడి** - అర్జునుండు = అర్జునుడు; అనెడి = అను పేరుగల వాడు; **పౌరుషవిహీనుండాడిన** - పౌరుష = మదతనము; విహీనుండు = లేనివాడు; ఆడిన = పలికినట్టి; **వృథాజల్పంబులు** - వృథా = అనవసరపు; జల్పంబులు = గొప్పలు; నమ్మి = విశ్వశించి; **పుత్త్రుంగోలువడి** - పుత్త్రున్ = కొడుకును; కోలుపడి = పోగొట్టుకొని; **బేలనైన** - బేలను = మూఢుడను; ఐన = అయినట్టి; **నన్నునేమందు** - నన్నున్ = నన్ను; ఏమి = ఏమని; అందున్ = అనగలను; నిఖిల = సమస్తమైన; **విశ్వోత్పత్తి** - విశ్వ = లోకములకు; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థితి; **లయంబులకుఁబ్రధాన** - లయంబుల్ = లయముల; కున్ = కు; ప్రధాన = మూల; **హేతుభూతుండవయిన** - హేతుభూతుండవు = కారణమైనవాడువు; అయిన = ఐన; **నీవుసమర్థుండవయ్యు** - నీవు = నీవు; సమర్థుండవు = శక్తికలవాడవు; అయ్యున్ = ఐ ఉండినను; **వారింపంజాలక** - వారింపజాలక = నిలుపలేక; **చూచుచుండనొక్క** - చూచుచుండన్ = చూస్తుండగా; ఒక్క = ఒక; **మనుష్యమాత్రుండుదీర్పంజాలెడువాఁడుగలఁడె** - మనుష్యమాత్రుండు =

సామాన్యమానవుడు; తీర్పన్ = చక్కబెట్టగ; చాలెడు = శక్తికలవాడు; కలడె = ఉంటాడా, ఉండడు; **యని** - అని = అని; **వెండియు** - వెండియున్ = ఇంకను.

10.2-1298-క.| ఎక్కడి = ఎక్కడి; **పాండుతనూభవుఁడెక్కడి** - పాండుతనూభవుడు = పాండురాజుకొడుకు; ఎక్కడి = ఎక్కడి; **విలుకాఁడు** - విలుకాడు = శూరుడు; **వీనికెక్కడి** - వీని = ఇతని; కిన్ = కి; ఎక్కడి = ఎక్కడిది; **సత్త్వంబెక్కడి** - సత్త్వంబు = బలము; ఎక్కడి = ఎక్కడిది; **గాండీవముదనకెక్కడి** - గాండీవమున్ = గాండీవమును; తన = అతని; కిన్ = కి; ఎక్కడి = ఎక్కడివి; **దివ్యాస్త్ర** - దివ్య = మహిమాన్వితమైన; అస్త్ర = అస్త్రముల; సమితి = సమూహము; **యేమనవచ్చున్** - ఏమి = ఏమి; అనవచ్చున్ = అనగలము.

10.2-1299-క.| అని = అని; **తనునోడక** - తనున్ = తనను; ఓడక = వెనుదీయక; నిందించిన = దూషించగా; విని = విని; **యయ్యర్జునుండు** - ఆ = ఆ; అర్జునుండు = అర్జునుడు; **చిడిముడిపడుచుందన** - చిడిముడిపడుచున్ = తొట్రుబాటుచెంది; తన = తనునేర్చిన; **విద్యమహిమ** - విద్య = విద్యల యొక్క; మహిమన్ = మహిమ; **పెంపునఁజనియెన్** - పెంపునన్ = అధిక్యముచేత; చనియెన్ = వెళ్ళను; **వెస** - వెసన్ = వెంటనే; దండపాణి = యముని; **సదనంబునకున్** - సదనంబున్ = గృహమున; కున్ = కు.

10.2-1300-క.| చని = వెళ్ళి; **యందు** - అందున్ = అక్కడ; ధారుణీసుర = బ్రాహ్మణుని; తనయులు = కొడుకులు; **లేకుంటఁదెలిసి** - లేకుంటన్ = లేకపోవుట; తెలిసి = తెలిసికొని; **తడయక** - తడయకన్ = ఆలస్యము చేయకుండ; **యింద్రాగ్ని** - ఇంద్ర = ఇంద్రుని; అగ్ని = అగ్నిదేవుని; నిరృతి = నిరృతి యొక్క; వరుణ = వరుణదేవుని; సమీరణ = వాయుదేవుని; **ధనదేశానాలయములుదగఁబరికించెన్** - ధనదేశాన్ = కుబేరుని యొక్క ; ఆలయములున్ = గృహములను; తగన్ = యుక్తముగా; పరికించెన్ = వెతికెను.

10.2-1301-వ.| **వెండియు** - వెండియున్ = అటుపిమ్మట.

10.2-1302-చ.| నర = నరుల; సుర = సురల; యక్ష = యక్షుల; కింపురుష = కింపురుషుల; నాగ = నాగుల; నిశాచర = నిశాచరుల; సిద్ధ = సిద్ధుల; సాధ్య = సాధ్యుల; ఖేచర = గగనచరుల; విహగేంద్ర = గరుడుల; గుహ్యక = గుహ్యకుల; పిశాచ = పిశాచముల; నివాసములందు = నివాసములు; అందున్ = లోపల; రోసి = వెతికి; **భూసురసుతలేగినట్టి** - భూసుర = విప్రుని; సుతలు = కొడుకులు; ఏగినట్టి = పోయినట్టి; **గతి** - గతిన్ = జాడ; **చొప్పడకుండుటఁజూచి** - చొప్పడకన్ = దొరకక; ఉండుట = ఉండుట; చూచి = చూసి; క్రమ్మఱన్ = తిరిగి; **ధరణికినేగుదెంచి** - ధరణి = భూలోకమున; కున్ = కి; ఏగుదెంచి = వచ్చి; **బెడిదంబుగనగ్ని** - బెడిదంబుగన్ = భయంకరముగా; అగ్నిన్ = నిప్పులలో; **చొరంగఁబూనినన్** - చొరంగన్ = ప్రవేశించుటకు; పూనినన్ = సిద్ధపడగా.

10.2-1303-వ.। **అవ్విధంబంతయునెఱింగి** - ఆ = ఆ; విధంబున్ = విధము; అంతయున్ = ఎల్ల; ఎఱింగి = తెలిసి; **యమ్మురాంతకుండు** - ఆ = ఆ; మురాంతకుండు = కృష్ణుడు; **విప్రనందనుల** - విప్ర = బ్రాహ్మణుని; నందనులన్ = పుత్రులను; **నీకుంజూపెదనని** - నీ = నీ; కున్ = కు; చూపెదను = చూపించెదను; అని = అని; **యనలంబు** - అనలంబున్ = అగ్నిలో; **నొరకుండనతని** - చొరకుండన్ = పడకుండ; అతనిన్ = అతనిని; నివారించి = నిలిపి; **యప్పుడు** - అప్పుడు = పిమ్మట.

10.2-1304-ఉ.। **సుందరదివ్యరత్నరుచి** - సుందర = అందమైన; దివ్య = శ్రేష్ఠమైన; రత్న = మణుల; రుచి = కాంతులతో; **శోభితమై** - శోభితము = ప్రకాశించుచున్నది; ఐ = అయ్యి; తనరారు = ఉన్నట్టి; కాంచన = బంగారు; **స్యందనమంబుజాప్తుఁడుదయాచలమెక్కు** - స్యందనమున్ = రథమును; అంబుజాప్తుడు = సూర్యుడు {అంబుజాప్తుడు - పద్మ బాంధవుడు, సూర్యుడు}; ఉదయాచలము = తూర్పుకొండను; ఎక్కు = ఎక్కెడి; **విధంబుదోఁపఁబౌరందరిదానునెక్కి** - విధంబున్ = విధము; తోపన్ = కనబడునట్లుగా; పౌరందరిన్ = అర్జునుడు {పౌరంధ్రి - పురందరుని (ఇంద్రుని) కొడుకు, అర్జునుడు}; తానున్ = అతను; ఎక్కి = ఎక్కి; **తనురశ్ములు** - తను = దేహ; రశ్మిలు = కాంతులు; **దిగ్వితతిన్** - దిక్ = దిక్కులు; వితతిన్ = అన్నిటను; **వెలుంగ** - వెలుంగన్ = ప్రకాశించగా; **గోవిందుఁడుదారలీలఁజనె** - గోవిందుడు = కృష్ణుడు; ఉదారలీలన్ = గొప్పగా; చనెన్ = బయలుదేరెను; **విప్రతనూజ** - విప్ర = బ్రాహ్మణుని; తనూజ = కొడుకులను; **గవేషణార్థియై** - గవేషణ = వెతుకుట; అర్థి = కోసము; ఐ = అయ్యి.

10.2-1305-చ.| చని = వెళ్ళి; పుర = పట్టణములు; గోష్ఠ = ఆవులమందలు; దుర్గ = కోటలు; వన = అడవులు; **జానపదాచల** - జానపద = పల్లెలు; అచల = కొండలు; పక్కణ = బోయగూడెములు; ప్రభూత = చాలాగొప్పవైన; **నద** - నదములు = పడమరకు పారు ఏరులు; నదీ = తూరపుకు పారు ఏరులు; సరోవర = చెరువులు; **యుతక్షితినంతయు** - యుత = తో కూడియున్న; క్షితి = భూమిని; అంతయున్ = అంతటిని; **దాఁటి** - దాటి = దాటి; **సప్తవారినిధుల** - సప్త = సప్త; వారినిధుల = సముద్రముల; **దీవులంగులగిరి** - దీవులనున్ = ద్వాపములను; గిరి = కొండల; **ప్రకరంబులనుత్తరించి** - ప్రకరంబులన్ = సమూహములను; ఉత్తరించి = దాటి; **మేరునగమునాక్రమించుచు** - మేరునగమున్ = మేరుపర్వతమును; ఆక్రమించుచున్ = అతిక్రమించుచు; **మరుద్గతితో** - మరుత్ = వాయు; గతి = వేగము; తోన్ = తోటి; **రథమేగనత్తఱిన్** - రథము = రథము; ఏగన్ = వెళ్ళుచుండగా; ఆ = ఆ; తఱిన్ = సమయమునందు.

10.2-1306-చ.| మసలక = ఆలస్యము చేయకుండ; **భూరిసంతమసమండలముందఱియంగఁజొచ్చి** - భూరి = మిక్కుటమైన; సంతమస = దట్టమైనచీకటి; మండలమున్ = ప్రదేశమును; తఱియంగన్ = చేరబోయి; **సాహసమునఁబోవఁబోవఁగ** - సాహసమునన్ = ధైర్యముతో; పోవబోవగన్ = చాలాదూరము పోగా; **భయంకరమై** - భయంకరము = భయముకలిగించెడిది; ఐ = అయ్యి; **మది** - మదిన్ = మనసునకు; **గోచరింపమిన్** - గోచరింపన్ = అనిపిస్తుండగా; వసమఱి = స్వస్వాధీనతతప్పి; **మోఁకరిల్లి** - మోకరిల్లి = మోకాళ్ళపై కూర్చుండి; **రథవాజులు** - రథ = రథమునకుకట్టిన; వాజులు = గుర్రములు; **మార్గముదప్పి** - మార్గమున్ = దారి; తప్పి = తప్పి; నిల్చినన్ = ఆగిపోగా;

బిసరుహపత్త్రలోచనుఁడభేద్యతమఃపటలంబు - బిసరుహపత్రలోచనుడు = కృష్ణుడు; అభేద్య = భేదింపరాని; తమః = చీకట్ల; పటలంబున్ = తెరలను; వాపఁగన్ - వాపగన్ = తొలగించుటకు.

10.2-1307-సీ.| బాలభాను = ఉదయకాలసూర్యుని; ప్రభాభాసమానద్యుతిఁగరమొప్ప - ప్రభా = ప్రకాశముతో; సమాన = సమానమైన; ద్యుతిన్ = కాంతితో; కరము = మిక్కిలి; ఒప్పన్ = చక్కగా; నిజ = తన; రథాంగంబుఁబనుపనమ్మహాస్త్రంబేగి - రథాంగంబున్ = చక్రాయుధమును; పనుపన్ = పంపగా, ప్రయోగించగా; ఆ = ఆ; మహా = గొప్ప; అస్త్రంబు = ఆయుధము; ఏగి = వెళ్ళి; చిమ్మచీఁకటినెల్లనఱిముఱినందంద - చిమ్మ = కటిక; చీకటిన్ = చీకట్లను; ఎల్లన్ = అన్నిటిని; అఱిముఱిన్ = త్వరతో; అందంద = క్రమముగా; నఱికివైచి = ఖండించేసి; యగ్రభాగంబుననతులిత - అగ్ర = ముందర; భాగంబునన్ = తట్టు; అతులిత = సాటిలేని; గతినేగనా - గతిన్ = వేగముగా; ఏగన్ = వెళ్తుండగా; ఆ = ఆ; మార్గమున - మార్గమున్ = దారమ్మట; నిజస్యందనంబుగడు - నిజ = తన; స్యందనంబున్ = రథము; కడు = మిక్కలి; వడిఁదోలి - వడిన్ = వేగముగా; తోలి = నడిపి; యాకడిఁది - ఆ = ఆ; కడిది = అసాధ్యమైన; తమోభూమిఁగడవ - తమః = చీకటి; భూమిన్ = నేలను; కడవన్ = దాటగా; ముందఱకడఁగానరాక - ముందఱ = ఎదుట; కడన్ = చివరభాగము; కానరాక = కనిపించనంత.

10.2-1307.1-తే.| మిక్కుటంబుగ - మిక్కుటంబుగన్ = అత్యధికముగ; దృష్టి - దృష్టిన్ = చూపు; మిర్మిట్లుగొనఁగఁజదల - మిర్మిట్లుగొనగన్ = చెదురునట్లుగ; చదలన్ = ఆకాశమున; వెలుఁగొందు - వెలుగొందన్ = కాంతివంతమగు; దివ్యతేజంబుఁజూచి - దివ్య = మహా; తేజంబున్ = తేజస్సును; చూచి = చూసి; మొనసి = మొగ్గి; గాండీవి = అర్జునుడు {గాండీవి - గాడీవము అను విల్లు కలవాడు, అర్జునుడు}; కన్నులు - కన్నులున్ = కన్నులను; మూసికొనుచునాత్మ - మూసికొనుచున్ = మూసుకొంటు; ఆత్మ = మనసునందు; భయమంది - భయమున్ = భయ; అంది = పడి; కొంతదవ్వరిగియరిగి - కొంత = కొంత; దవ్వు = దూరము; అరిగియరిగి = పోయిపోయి.

10.2-1308-తే.| కడఁగి - కడగి = సిద్ధపడి; దుర్వార = తట్టుకోలేని; మారుతోత్కట - మారుత = గాలులచే; ఉత్కట = అధికముగా; విధూత = ఎగురగొట్టబడిన; చటుల = చలిస్తున్న; సర్వంకషోర్మి - సర్వంకష = అంతటను ఒరయుచున్న; ఊర్మి = అలలచేత; భీషణ = భయంకరమైన; గభీర = లోతైన; వారిపూరంబు - వారి = నీటి; పూరంబున్ = ప్రవాహము; సొచ్చి - చొచ్చి = ప్రవేశించి; తన్నీరమధ్య - తత్ = ఆ యొక్క; నీర = నీటి; మధ్య = నడుమ; భాగముననఁగోటిసూర్యప్రభలు - భాగమునన్ = ప్రదేశమునందు; కోటి = కోట్లసంఖ్యలో, పెక్కు; సూర్య = సూర్యుల; ప్రభలున్ = కాంతులతో; వెలుంగ - వెలుంగన్ = ప్రకాశింపగా.

10.2-1309-వ.| అదిమఱియునుజారు - అదిమఱియును = అదిగాక; చారు = మనోజ్ఞమైన; దివ్యమణి - దివ్య = గొప్ప; మణి = రత్నాలుపొదిగిన; సహస్రస్తంభాభిరామంబునునాలంబిత - సహస్ర = వేయి; స్తంభ = స్తంభములచే; అభిరామంబును = చక్కగానున్నది; ఆలంబిత = వేలాడదీసిన; కమనీయ = మనోజ్ఞమైన; నూత్న = సరికొత్త; రత్నమాలికాలంకృతంబును - రత్న = రత్నాల; మాలికా = దండలచేత; అలంకృతంబును = అలంకరింపబడినది; భాను =

సూర్యుని; శశి = చంద్రుని; మయూఖాగమ్యంబుననంత - మయూఖ = కిరణములకు; అగమ్యంబున్ = ప్రవేశింపరానిది; అనంత = అంతులేని; తేజోవిరాజితంబునుబునరావృత్తిరహిత - తేజస్ = తేజస్సుచేత; విరాజితంబును = వెలుగునదియు; పునరావృత్తి = పునర్జన్మకు; రహిత = రానట్టి; మార్గంబును = పథము; నిత్యైశ్వర్య - నిత్య = శాశ్వతమైన; ఐశ్వర్య = ఐశ్వర్యములను; దాయకంబుననవ్యయంబుననత్యున్నతంబును ననూనవిభవంబునుబరమ - దాయకంబును = ఇచ్చునది; అవ్యయంబును = తరుగుదలలులేనిది; అత్యున్నతంబును = ఉత్కృష్టతమమైనది; అనూన = సాటిలేని; విభవంబును = వైభవములు కలది; పరమ = ఉత్తమమైన; యోగీంద్ర - యోగి = యోగులలో; ఇంద్ర = శ్రేష్ఠులకు; గమ్యంబునుబరమభాగవత - గమ్యంబును = పొందదగినది; పరమ = ఉత్తమమైన; భాగవత = భగవద్భక్తులకు; నివాసంబునునై - నివాసంబును = నివాసస్థలము; ఐ = అయ్యి; యొప్పు - ఒప్పు = ఒప్పెడి; దివ్యధామంబునందు - దివ్య = దివ్యమైన; ధామంబున్ = భవనము; అందున్ = లోపల.

10.2-1310-సీ.| సాంద్రశరచ్చంద్ర - సాంద్ర = దట్టమైన; శరత్ = శరత్కాలపు; చంద్ర = చంద్రుని; చంద్రికా = వెన్నెలతో; కర్పూర = కర్పూరముతో; నీహార - నీహార = మంచుబిందువులతో; హారాభ - హార = ముత్యాలదండలతో; ఆభ = సరిపోలినట్టి; దేహమమరనిందిందిరేందీవరేంద్రనీల - దేహము = శరీరము; అమరన్ = ఒప్పగా; ఇందిందిర = తుమ్మెదల వంటి; ఇందీవర = నల్లకలువల వంటి; ఇంద్రనీల = ఇంద్రనీలముల వంటి; ద్యుతిఁగరమొప్పు - ద్యుతిన్ = కాంతులతో; కరము = మిక్కలి; ఒప్పు = చక్కగానుండు; మేచక = నల్లని; కంఠ = మెడల; సమితి = సమూహము; యరుణాంశుబింబ - అరుణఅంశు = ఎఱ్ఱనికిరణములసూర్యుని; బింబ = మండలమువలె; భాసుర = ప్రకాశించెడి; పద్మరాగ = పద్మరాగమణులు; విన్యస్త - విన్యస్త = ఉంచబడిన; సహస్రోరు - సహస్ర = వెయ్యి; ఉరు = పెద్ద, గొప్ప; మస్తకములు - మస్తకములున్ = తలలు, పడగలు; వివృతాననోద్గత - వివృత = తెరచిన; ఆనన = నోరులనుండి; ఉద్గత = వెలువడుచున్న; విషధూమరేఖల - విష = విషమువలన కలిగిన; ధూమ = పొగల; రేఖలన్ = తెరలతో; లీలఁజూపట్టిన - లీలన్ = విలాసముగా; చూపట్టిన = కనబడుచున్న; నాలుకలునుగలిత - నాలుకలును = నాలుకలు; కలిత = కలిగిన.

10.2-1310.1-తే.| సాయంతన = సాయంకాలమునందు; జ్వలజ్జ్వలన - జ్వలత్ = వెలుగుచున్న; జ్వలన = అగ్ని; కుండముల - కుండములన్ = కుండములను; విడంబించు = సరిపోలునట్టి; వేఁడి - వేడి = వేడిగా ఉన్న ; చూపులునుగలిగి - చూపులును = చూపులు; కలిగి = కలిగిన; భూరి = మిక్కలిపెద్దదైన; కలధౌతగిరినిభాకార మమరఁబరఁగు - కలధౌత = వెండి; గిరి = కొండను; నిభ = పోలిన; ఆకారమున్ = స్వరూపము; అమరన్ = ఒప్పుచుండగా; పరగు = ప్రసిద్ధమైన; భోగీంద్రభోగతల్పంబునందు - భోగీంద్ర = ఆదిశేషుని; భోగ = దేహము అను; తల్పంబున్ = పాన్పు; అందున్ = అందు.

10.2-1311-వ.| సుఖాసీనుండై - సుఖ = సుఖముగా; ఆసీనుండు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి; యున్నవాని - ఉన్న = ఉన్న; వానిన్ = వాడిని; డాయంజని - డాయన్ = దగ్గరకు; చని = చేరి; యప్పుడు - అప్పుడు = పిమ్మట.

10.2-1312-సీ.| సజల = నీటితో కూడియున్న; నీలాంబుద - నీల = నల్లని; అంబుద = మేఘమువలె; శ్యామాయమానాంగునాశ్రితావన - శ్యామాయమాన = నల్లగానున్న; అంగున్ = దేహము కలవానిని; ఆశ్రిత = ఆశ్రయించినవారిని; అవన = రక్షించుటచేత; ముదితాంతరంగు - ముదిత = సంతోషించు; అంతరంగున్ = మనసు కలవానిని; సనకాదియోగిహృద్వనజమదాళీంద్రు - సనకాది = సనకాదులైన; యోగి = ఋషుల; హృత్ = హృదయములు అను; వనజ = పద్మములందలి; మద = మత్తెక్కిన; ఆళి = తుమ్మెద; ఇంద్రున్ = శ్రేష్ఠమైన వానిని; ముఖపద్మరుచిజితపూర్ణచంద్రుఁగమనీయ - ముఖ = ముఖము అనెడి; పద్మ = పద్మము యొక్క; రుచిన్ = కాంతిచేత; జిత = జయింపబడిన; పూర్ణ = నిండు; చంద్రున్ = చంద్రుడు కలవానిని; కమనీయ = మనోజ్ఞమైన; నిఖిల = ఎల్ల; జగద్ధితచారిత్రుఁబ్రత్యూష - జగత్ = లోకములందు; ఇద్ద = ప్రకాశించెడి; చారిత్రున్ = నడవడిక కలవానిని; ప్రత్యూష = తెల్లవారగట్ల, వేకువన; సంఫుల్లపద్మనేత్రునిందిరా - సంఫుల్ల = బాగా వికసించిన; పద్మ = పద్మములవంటి; నేత్రున్ = కన్నులు కలవానిని; ఇందిరా = లక్ష్మీదేవి; హృదయారవిందారుణోల్లాసు - హృదయ = హృదయము అను; అరవింద = పద్మమునకు; అరుణ = సూర్యునివలె; ఉల్లాసున్ = ఉత్సాహము కలవానిని; శ్రీకరపీతకౌశేయవాసు - శ్రీకర = సంపత్కరమైన; పీత = పచ్చని; కౌశేయ = పట్టు; వాసున్ = వస్త్రములు కలవానిని.

10.2-1312.1-తే.| హార = ముత్యాలదండలతో; కుండల = చెవికుండలములతో; కటక = చేతికడియములతో; కేయూర = భుజకీర్తులతో, వంకీలుతో; మకుట = కిరీటముతో; కంకణాంగద - కంకణ = ముంజేతి కంకణములతో; అంగద = బాహుమురులతో; మణిముద్రికా - మణి = రత్నాల; ముద్రికా = ఉంగరములతో; వినూత్న = సరికొత్త; రత్ననూపుర - రత్న = మణులు పొదిగిన; నూపుర = కాలి అందెలతో; కాంచీ = మొలతాడులతో; విరాజమాను - విరాజమానున్ = తేజరిల్లుతున్నవానిని; భవమహార్ణవశోషు - భవ = సంసారము అను; మహా = గొప్ప; ఆర్ణవ = సముద్రమును; శోషున్ = ఇంకింపజేయువానిని; సద్భక్తపోషు - సత్ = మంచి; భక్త = భక్తులను; పోషున్ = కాపాడువానిని.

10.2-1313-వ.| మఱియు - మఱియునున్ = ఇంకను; సునందాది - సునంద = సునందుడు; ఆది = మున్నగు; పరిజన = సేవకులచేత {సునందాది పరిజనులు - సునంద, నంద, జయ, విజయ, జయంత మున్నగువారు}; సంతత = ఎల్లప్పుడు; సేవితునానందకందళిత - సేవితున్ = సేవింపబడువానిని; ఆనంద = ఆనందముతో; కందళిత = వికసించిన; హృదయారవిందునరవిందవాసినీ - హృదయ = హృదయము అను; అరవిందున్ = పద్మము కలవానిని; అరవిందవాసినీ = శ్రీదేవి తో {అరవిందవాసిని - పద్మములందు వసించునామె, లక్ష్మీదేవి}; వసుంధరాసుందరీ = భూదేవి తో; సమేతు - సమేతున్ = కూడినవానిని; నారదయోగీంద్ర - నారద = నారదుడు అను; యోగి = ముని; ఇంద్ర = ఉత్తముని యొక్క; సంకీర్తనానందితునవ్యయుననఘుననంతు నప్రమేయు నజితునవికారునాదిమధ్యాంతరహితు - సంకీర్తన = స్తోత్రములచే; ఆనందితున్ = సంతోషించు వానిని; అవ్యయున్ = నశించుటలేనివానిని; అనఘున్ = పుణ్యాత్ముని; అనంతున్ = మేరలులేనివానిని; అప్రమేయు = ఇంతవాడని చెప్ప రాని వానిని; అజితున్ = జయింపవీలుకానివానిని; అవికారున్ = వికారములులేనివానిని; ఆది = మొదలు; మద్య = నడుమ; అంత = తుది; రహితున్ = లేనివానిని;

భవలయాతీతుఁగరుణాసుధాసముద్రు నచ్యుతు - భవ = పుట్టుక; లయ = నశించుట, మరణము; అతీతున్ = అతిక్రమించినవానిని; కరుణాసముద్రున్ = దయాసముద్రుని; అచ్యుతున్ = చ్యుతములేనివానిని {అచ్యుతుడు - శ్రు. శాశ్వతం శివమచ్యుతం.}; మహానుభావుఁ బరమపురుషుఁబురుషోత్తము - మహానుభావున్ = గొప్పవానిని; పరమ = సర్వాతీతమైన; పురుషున్ = కారణభూతుని; పురుషోత్తమున్ = పురుషులలోఉత్తముని; నిఖిలజగదుత్పత్తిస్థితిలయ - నిఖిల = ఎల్ల; జగత్ = లోకములకు; ఉత్పత్తి = కలుగుటకు; స్థితి = ఉండుటకు; లయ = నశించుటకు; కారణుఁజిదచిదీశ్వరునష్టభుజుఁ గౌస్తుభశ్రీవత్సవక్షు - కారణున్ = కారణభూతుని; చిత్ = చిత్తు; అచిత్ = అచిత్తులకు; ఈశ్వరున్ = నియమించువానిని; అష్ట = ఎనిమిది (8); భుజున్ = చేతులు కలవానిని; కౌస్తుభ = కౌస్తుభ మణి; శ్రీవత్స = శ్రీవత్సము అను మచ్చ; వక్షున్ = వక్షస్థలమున కలవానిని; శంఖ = శంఖు; చక్ర = చక్ర; గదా = గదా; పద్మ = పద్మ; శార్ఙ్గాదిదివ్యసాధను - శార్ఙ్గ = శార్ఙ్గము; ఆది = మున్నగు; దివ్య = దివ్యమైన; సాధనునన్ = ఆయుధములుకలవానిని; సర్వశక్తిసేవితుఁబరమేష్ఠిజనకు - సర్వ = సమస్తమైన; శక్తి = శక్తులచేత; సేవితున్ = సేవింపబడువానిని; పరమేష్ఠి = బ్రహ్మదేవుని; జనకున్ = పుట్టించినవానిని; నారాయణుంగనుంగొని - నారాయణున్ = విష్ణుమూర్తిని {నారాయణుడు - మహాజలము స్థానముగానుండునట్టి వటపత్రశాయి, నారంవిజ్ఞానం తదయసమాశ్రయో యస్యసః నారాయణః (వ్యుత్పత్తి), నారము అనగా విజ్ఞానము దానికి సమాశ్రయుడు నారయణుడు , విష్ణువు}; కనుంగొని = చూసి; దండప్రణామంబులు = సాగిలపడిమొక్కుటలు; సేసి - చేసి = చేసి; కరకమలంబులు మొగిచి - కర = చేతులు అను ; కమలంబులున్ = కమలములను; మొగిచి = జోడించి; భక్తి = భక్తి; పూర్వకంబుగానభినందించిననయ్యాదిదేవుండును - పూర్వకంబుగా = నిండుగాకనబడునదిగా; అభినందించినన్ = స్తోత్రము చేయగా; ఆ = ఆ; ఆదిదేవుడును = ఆదినారాయణుని {ఆదిదేవుడు - సృష్టికి పూర్వమునుండి స్వయంప్రకాశముతో ఉండువాడు, విష్ణువు}; వారలంగరుణావలోకనంబులు - వారలన్ = వారిని; కరుణా = దయతోకూడిన; అవలోకనంబులున్ = చూపులు; నిగుడనవలోకించి - నిగుడన్ = వ్యాపించగా; అవలోకించి = చూసి; దరహాసపూరంబుదోరంబుగా - దరహాస = చిరునవ్వుల; పూరంబు = ప్రవాహములు; తోరంబుగా = అధికమికాగా; సాదరంబుగనిట్లనియె - సాదరంబునన్ = ఆదరణతో; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1314-క.| ధరణికి - ధరణి = భూదేవికి; కిన్ = కి; వ్రేఁగగు - వ్రేగు = భారమైపోయినవారు; అగు = ఐన; దైత్యులఁబొరిబొరి - దైత్యులన్ = రాక్షసులను; పొరిపొరి = క్రమముగా; వధియించి - వదియించి = చంపి; ధర్మమున్ = ధర్మమును; నిలుపుటకై - నిలుపుట = నిలబెట్టుట; కై = కోసము; ధర - ధరన్ = భూమిపై; జనియించితిరిరువురు - జనియించితిరి = పుట్టితిరి; ఇరువురున్ = ఇద్దరు (2); నరనారాయణులనంగ - నర = నరుడు, అర్జునుడు; నారాయణులు = కృష్ణుడు; అనంగన్ = అనగా; నా = నా యొక్క; యంశమునన్ - అంశమునన్ = అంశతో.

10.2-1315-క.| ఆరూఢనియతితోఁబెంపారిన - ఆరూఢ = మిక్కిలి అధికమైన; నియతి = నియమముల; తోన్ = తోటి; పెంపారిన = గొప్పవారైన; మిమునిమ్మునీంద్రులర్థింజూడంగోరిన - మిమ్మున్ = మిమ్ములను; ఈ = ఈ యొక్క; ముని = యోగి; ఇంద్రులున్ = ఉత్తములు; అర్థిన్ = కోరి; చూడన్ = చూడవలెనని; కోరినన్ = కోరుటచేత; మీవచ్చుటకై - మీ =

మీరు; వచ్చుట = వచ్చుట; కై = కొరకు; ధారుణిసురసుతులనిటకుఁదగఁదేవలసెన్ - ధారుణిసుర = విప్ర; సుతులన్ = కొడుకులను; ఇట = ఇక్కడ; కున్ = కు; తగన్ = తగునట్లు; తేవలసె = తీసుకురావలసివచ్చినది.

10.2-1316-క.| అని = అని చెప్పి ; యా - ఆ = ఆ యొక్క ; డింభకులనుదోకొని - డింభకులన్ = పిల్లలను; తోకొని = వెంటబెట్టుకొని; పొందని - పొండి = పొండి; అని = అని చెప్పి; యిచ్చి - ఇచ్చి = ఇచ్చి; వీడుకొలిపిన - వీడుకొలిపినన్ = శలవు ఇవ్వగా; వారల్ = వారు; వినతులయి - వినతులు = స్తుతించినవారు; అయి = ఐ; పెక్కు = అనెకమైన; విధముల - విధములన్ = విధములుగా; వినుతించుచునచటు - వినుతించుచున్ = స్తోత్రములుచేయుచు; అచటున్ = ఆ చోటును; వాసి = వదలిపెట్టి; విప్రుని = బ్రాహ్మణుని; సుతులన్ = పుత్రులను.

10.2-1317-వ.| తోడ్కొని - తొడ్కొని = కూడాతీసుకెళ్ళి; సంప్రాప్త = పొందబడిన; మనోరథులయి - మనోరథులు = కోరికలు కలవారు; అయి = ఐ; యబ్బాలకులఁదత్తద్వయోరూపంబులతోడఁదెచ్చి - ఆ = ఆ; బాలకులన్ = బాలురను; తత్తత్ = ఆయా; వయస్ = వయస్సులు, ఈడులు; రూపంబుల్ = రూపముల; తోడన్ = తోటి; తెచ్చి = తీసుకొచ్చి; యాబ్రాహ్మణునకు - ఆ = ఆ; బ్రాహ్మణున్ = విప్రున; కున్ = కు; సమర్పించిననతండు - సమర్పించినన్ = ఇవ్వగా; అతండు = అతను; సంతుష్టాంతరంగుండయ్యెనయ్యవసరంబున - సంతుష్ట = సంతోషించిన; అంతరంగుండు = మనస్సుకలవాడు; అయ్యెన్ = అయ్యెను; ఆ = ఆ; అవసరంబునన్ = సమయముననందు.

10.2-1318-చ.| అనిమిషనాథనందనుఁడహర్పతితేజుఁడుగృష్ణుతోడఁదాఁజని - అనిమిషనాథ నందనుడు = అర్జునుడు {అనిమిషనాథనందనుడు - అనిమిషనాథుడు (దేవతలప్రభువు, ఇంద్రుని) నందనుడు, అర్జునుడు}; అహర్పతి = సూర్యుని వంటి; తేజుడి = తేజస్సు కలవాడు; కృష్ణు = కృష్ణుని; తోడన్ = తోటి; తాన్ = అతను; చని = వెళ్ళి; యచటంగనుంగొనిన - అచటన్ = అక్కడ; కనుంగొనిన = చూసిన; సర్వశరణ్యునిఁబుండరీకనేత్రుని - సర్వశరణ్యున్ = శ్రీమన్నారాయణుని {సర్వశరణ్యుడు - ఎల్లవారికి రక్షకుడు, విష్ణువు}; పుండరీకనేత్రుని = శ్రీమన్నారాయణుని {పుండరీకనేత్రుడు - పద్మముల వంటి నేత్రములు కలవాడు, విష్ణువు}; నిజధామవైభవసమృద్ధికిఁ దన్మహనీయమూర్తికిన్ - నిజ = స్వంత; ధామ = నగరముయొక్క; వైభవ = వైభవము; సమృద్ధి = అధికముగా నుండుట; కిన్ = కు; తత్ = అతని; మహనీయ = మిక్కలి మహిమకలిగిన; మూర్తి = స్వరూపమున; కిన్ = కు; మనమున - మనమునన్ = మనసునందు; మోదమంది - మోదమున్ = సంతోషమును; అంది = పొంది; పలుమాఱును - పలు = పెక్కు; మాఱును = సార్లు; సన్నుతిఁజేసె - సన్నుతిన్ = స్తోత్రము; చేసెన్ = చేసెను; భూవరా = రాజా.

10.2-1319-తే.| వారిజాక్షుని = పద్మాక్షుని, కృష్ణుని; భక్తమందారునఘుఁగృష్ణునఖిలేశుఁగేశవు - భక్తమందారున్ = భక్తులకల్పవృక్షమును; అనఘున్ = పుణ్యుని; కృష్ణున్ = కృష్ణుని; అఖిలేశున్ = సర్వనియామకుని; కేశవున్ = కేశి అసురనుచంపినవాని; జిష్ణుఁబరము - జిష్ణున్ = జయశీలుని; పరమున్ = పరబ్రహ్మమును; వినుతి = స్తుతించుట; సేయుచుఁదత్పాదవనజములకు - చేయుచున్ = చేస్తూ; తత్ = అతని; పాద = పాదములు అను; వనజములు =

పద్మముల; కున్ = కు; **వందనములాచరించి** - వందనములున్ = నమస్కారములు; ఆచరించి = చేసి; **యానందమొందె** - ఆనందమున్ = సంతోషమును; ఒందెన్ = పొందెను.

10.2-1320-వ.| అంత = అంతట.

10.2-1321-మ.| హరి = కృష్ణుడు; **సర్వేశుఁడనంతుఁడాద్యుఁడభవుండామ్నాయసంవేది** - సర్వేశుడు = ఎల్లర నియమించువాడు; అనంతుడు = తుదిలేనివాడు; ఆద్యుడు = జగత్తుకుమూలకారణుడు; అభవుడు = పుట్టుకలేనివాడు; ఆమ్నాయసంవేది = వేదములనెరిగినవాడు; భూసుర = విప్రులు; **ముఖ్యప్రజలన్** - ముఖ్య = మొదలగు; ప్రజలన్ = జనులనందరను; సమస్త = అన్నిరకాల; **ధనవస్తుశ్రేణినొప్పారఁగాఁబరిరక్షించుచు** - ధన = సంపదల; వస్తు = వస్తువుల; శ్రేణి = సమూహముచేత; ఒప్పారగా = ఒప్పునట్లు; పరిరక్షించుచు = కాపాడుతు; ధర్మమున్ = ధర్మమును; **నిలుపుచుంబాపాత్ములంద్రుంచుచుంబరమోత్సాహమెలర్ప** - నిలుపుచున్ = స్థాపించుచు; పాపాత్ములన్ = పాపులను; త్రుంచుచున్ = చంపుతు; పరమ = మిక్కిలి; ఉత్సాహము = ఉత్సాహము; ఎలర్పన్ = అతిశయించగా; **భూరిశుభ** - భూరి = అతిమిక్కలి; శుభ = శుభకార్యములచేత; **విభ్రాజిష్ణుఁడై** - విభ్రాజిష్ణుడు = వెలుగువాడు; ఐ = అయ్యి; ద్వారకన్ = ద్వారకాపట్టణమునందు.

10.2-1322-క.| **జనవినుతముగాఁబెక్కు** - జన = ప్రజలచేత; వినుతముగాన్ = కొనియాడబడునట్లుగా; పెక్కు = అనేకమైన; **సవనములుదనుఁదాన** - సవనములున్ = యాగములను; తనున్ = తనను, పరబ్రహ్మను; తాన = తనే; కూర్చి = ఉద్దేశించి; వైదిక = వేదములందు చెప్పబడిన; **యుక్తింబొనరించుచుననురాగము** - యుక్తిన్ = క్రమముగా; ఒనరించుచన్ = చేయుచు; అనురాగము = అనురక్తి; **మనమునఁదళుకొత్త** - మనమునన్ = మనసునమదు; తళుకొత్త = కలుగగా; **దైత్యమర్దనుఁడెలమిన్** - దైత్యమర్దనుడు = కృష్ణుడు; ఎలమిన్ = సంతోషముతో (ఉండెను).

10.2-1323-వ.| అట్లు = అలా; కృష్ణుండు = కృష్ణుడు; **ద్వారకానగరంబునఁబూజ్యంబగు** - ద్వారకానగరంబునన్ = ద్వారకాపట్టణమునందు; పూజ్యంబు = గౌరవింపదగినట్టిది; అగు = ఐన; **రాజ్యంబు** - రాజ్యంబున్ = రాజ్యమును; **సేయుచుఁబురందర** - చేయుచున్ = చేస్తు; పురందర = ఇంద్ర; **విభవంబుననిరవొంది** - విభవంబునన్ = వైభవముతో; ఇరవొంది = స్థిరముగాఉండి; కనక = బంగారము; **మణిమయ** - మణి = రత్నాలతో; మయ = నిండిన; విమాన = మహారాజభవనములు; మండప = మండపములు; గోపుర = గోపురములు; ప్రాసాద = దేవాలయములు; సౌధ = భవనములు; **చంద్రశాలాంగణాది** - చంద్రశాల = డాబా {చంద్రశాల - ఏడంతస్తులమీది ఒంటిస్తంభపు మేడ, పైమేడ}; అంగణ = ముంగిళ్ళు; ఆది = మున్నగు; వివిధ = నానావిధములైన; **భవనంబులందును** - భవనంబులు = గృహములు; అందును = అందు; **రంగదుత్తుంగతరంగ** - రంగత్ = చలించుచున్న; ఉత్తుంగ = ఎత్తైన; తరంగ = అలలు అనెడి; **డోలావిలోల** - డోలా = ఉయ్యాల యందు; విలోల = ఊగుతున్న; కలహంస = రాజహంస {కలహంస - ధూమ్రవర్ణములైన ముక్కు కాళ్ళు ఱెక్కలు కల హంస}; చక్రవాక = చక్రవాకములు; కారండవ = కారండపక్షులు; సారస = బెగ్గురుపక్షులు; **క్రౌంచముఖ** - క్రౌంచ =

కొక్కిరాయిపక్షులు; ముఖ = మొదలగు; జలవిహంగ = నీటిపక్షులు; **విలసదుచ్చలిత** - విలసత్ = విచ్చుకొన్న; ఉచ్చలిత = బాగాచలిస్తున్న; **గరుదనిలదరదమలకమల** - గరుత్ = రెక్కల; అనిల = గాలిచేత; దరత్ = వికసించుచున్న; అమలకమల = తెల్ల తామరల; కుముద = తెల్ల కలువలు; కహ్లార = ఎఱ్ఱ కలువలు; సందోహ = సమూహములందలి; నిష్యంద = స్రవించుచున్న; **మకరందరసపాన** - మకరంద = పూతేనె; పాన = తాగుటచేత; **మదవదిందిందిర** - మదవత్ = మత్తెక్కిన; ఇందిందిర = తుమ్మెదల; కుల = సమూహముల; కల = మధురమైన; గాయక = పాటలు అను; ఝుంకార = తుమ్మెదఝుమ్మనెడి; నినదంబులును = శబ్దములు; నిరంతర = ఎడతెగని; **వసంతసమయ** - వసంత = వసంత; సమయ = ఋతునకు; సముచిత = తగిన; పల్లవిత = చిగిర్చినవి; కోరకిత = మొగ్గలు తొడిగినవి; **బాలరసాలజాల** - బాల = లేత; రసాల = మామిడిచెట్ల; జాల = సమూహములందు; లాలిత = లాలనచేయబడిన; కిసలయ = చిగుళ్ళ; విసర = సమూహములను; ఖాదన = తినుట వలన; జాత = కలిగిన; కుతూహలాయమాన = వేడుకపడుచున్న; **కషాయకంఠ** - కషాయ = వగరెక్కిన; కంఠ = గొంతులు కలిగిన; కలకంఠ = కోయిలల యొక్క; **కలరవ** - కల = మధురమైన; రవ = ధ్వనులనెడు; మృదంగ = మద్దెలల; ఘోషంబులును = శబ్దములు; నిశిత = వాడియైన; **నిజచంచూపుట** - నిజ = తమ; చంచూపుట = ముక్కులతో; నిర్దళిత = వొడవబడిన; **సకలజన** - సకల = ఎల్ల; జన = వారి; **నయనానంద** - నయన = కన్నులకు; ఆనంద = ఆనందమునుకలిగించు; **సుందరనందిత** - సుందర = అందమైన; నందిత = కొనియాడబడెడి; మాకంద = తియ్యమామిడిపండ్ల; పరిపక్వ = బాగాముగ్గిన; **ఫలరంధ్ర** - ఫల = పండ్ల; రంధ్ర = కన్నములనుండి; విగళిత = కారుతున్న; మధుర = తియ్యని; **రసాస్వాదనముదిత** - రసా = రసములను; ఆస్వాదిత = తాగుటచేత; ముదిత = సంతోషించిన; రాజకీర = రామచిలుకల; శారికా = గోరువంకల; నికర = సమూహముల; మృదు = మెత్తని; మధుర = తియ్యని; వచన = మాటల; **రచనావశకృత్యంబులునునమరఃఖుర** - రచనా = కూర్పులచేత; వశ = లొంగిపోయిన; కృత్యంబులును = పనులును; అమరపుర = దేవతా; **పురంధ్రీజన** - పురంధ్రీ = స్త్రీ; జన = జనుల యొక్క; పీన = బలిసిన; పయోధర = స్తనముల; మండల = ప్రదేశములందు; విలిప్త = బాగాపూయబడిన; లలిత = మనోజ్ఞమైన; **కుంకుమపంక** - కుంకుమ = కుంకుమపువ్వుతోచేసిన; పంక = గంధముచేత; సంకుల = దళసరి వలన; **సౌగంధ్యానుబంధ** - సౌగంధ = పరిమళముల; అనుబంధ = సంబంధముచేత; **బంధుర గంధానుమోదితుండునుజందనాచల** - బంధుర = ఘనమైన; గంధ = సువాసనలచేత; అనుమోదితుండును = సంతోషించినవాడు; చందన = మలయ; అచల = పర్వతపు; సానుదేశ = కొండచరియలందు; సంజాత = పుట్టిన; మంజుల = మనోజ్ఞమైన; **మాధవీలతానికుంజ** - మాధవీ = గురివింద; లతా = తీగల; నికుంజ = పొదరిండ్లల యందలి; మంజుల = మనోజ్ఞమైన; కింజల్క = కేసరములచేత; రంజిత = అందగించుచున్న; నివాస = ఉనికిపట్ల; విసర = సమూహములందు; విహరమాణ = విహరిస్తున్న; శబరికా = శబరస్త్రీల; కబరికా = కొప్పుల యందు; పరిపూర్ణ = నిండైన; సురభి = సువాసనలుగల; **కుసుమమాలికా** - కుసుమ = పూల; మాలికా = దండలయొక్క; **పరిమళవహుండునుగళిందకన్యకా** - పరిమళ = సువాసనలను; వహుండును = వహించినవాడును; కళిందకన్యకా = యమునానది అందలి; కల్లోల = గొప్ప అలల; సందోహ = సమూహముచేత; పరిస్పంద = మిక్కిల కదులుట వలన; కందళిత = వికసించిన; **మందగమనుండునునగు** - మంద = మెల్లని; గమనుండును = నడకకలవాడు; అగు = ఐన; మందానిల = మందమారుతము అను; **విదూషకునిచేఃబోషితాభ్యాసిత** - విదూషకునిన్ = విదూషకునిచేత; పోషిత =

పోషింపబడిన; అభ్యాసిత = అభ్యాసముచేయబడిన; **లాలితలగునేలా** - లాలితలు = లాలింపబడినవారు; అగున్ = ఐన; ఏలా = ఏలకి; లతా = తీగల; వితాన = సమూహములు అను; నటుల = ఆట కత్తెల; **నటనంబుల** - నటనంబులన్ = ఆటలచేత; **విరాజితంబులగు** - విరాజితంబులు = ప్రకాశించునవి; అగు = ఐన; **కాసారతీర** - కాసార = సరస్సుల; తీర = గట్టులందలి; **భాసురోద్యానంబులందునుజారు** - భాసుర = మిక్కలి ప్రకాశించునట్టి; ఉద్యానంబులన్ = ఉద్యానవనములు; అందున్ = లోను; చారు = అందమైన; ఘనసార = కర్పూరము చెట్లు; పటీర = గంధపుచెట్లు; బాల = లేత; రసాల = మామిటిచెట్లు; సాల = మద్దిచెట్లు; నీప = నల్లఇరుగుడుచేవచెట్లు; తాపింఛ = చీకటిచెట్లు; జంబూ = నేరేడుచెట్లు; జంబీర = నిమ్మచెట్లు; నింబ = వేపచెట్లు; కదంబ = కడిమిచెట్లు; **ప్రముఖముఖ్య** - ప్రముఖ = మొదలగు; ముఖ్య = ప్రధానమైన; శాఖి = చెట్ల; **శాఖాకీర్ణ** - శాఖా = కొమ్మలచేత; ఆకీర్ణ = నిండిపోయిన; **శీతలచ్ఛాయా** - శీతల = చల్లని; ఛాయా = నీడలందు; విరచిత = వేయబడిన; విమల = స్వచ్ఛమైన; **చంద్రకాంతోపల** - చంద్రకాంత = చంద్రకాంత; ఉపల = రాళ్ళతో చేయబడిన; **వేదికాస్థలంబులందునునుదంచిత** - వేదికాస్థలంబుల = అరుగుల; అందు = పైన; ఉదంచిత = పైకెత్తబడిన; **పింఛవిభాసిత** - పింఛ = పింఛములచేత; విభాసిత = మిక్కలి ప్రకాశించునట్టి; **బాలనీలకంఠ** - బాల = పిల్ల; నీలకంఠ = నెమళ్ళ; **కేకార** - కేకా = కేకల యొక్క {కేక - నెమలి కంఠధ్వని }; **వాకులీకృత** - రవ = ధ్వనులచే; ఆకులీకృత్ = కలతనొందిన; కృతక = కుత్రిమముగా ఏర్పరచిన; **మహీధరంబులందును** - మహీధరంబులు = కొండల; అందును = అందును; **లలితమణి** - లలిత = మనోజ్ఞమైన; మణి = మెరుస్తున్న; **వాలుకానేక** - వాలుకా = ఇసుకనైన; అనేక = పెక్కు; **పులినతలంబులందునుగప్పురంపుందిప్పలనుగురువేరు** - పులినతలంబులన్ = ఇసుకతిప్పల; అందును = అందు; కప్పురంపు = కర్పూరపు; తిప్పలను = దిబ్బలయందును; కురువేరు = వట్టివేళ్ళ; చప్పరంబులను = పందిళ్ళలోను; విరచిత = చేయబడిన; దారు = కొయ్య, కర్ర; యంత్ర = యంత్రములకు; నిబద్ధ = కట్టబడిన; కలశ = కుండల యందుండి; **నిర్యత్పయోధారాశీకర** - నిర్యత్ = ప్రవిస్తున్న; పయః = నీటి; ధారా = ధారల యొక్క; శీకర = తుంపరల; పరంపరా = వరుసలచేత; సంపాదిత = కలుగజేయబడిన; నిరంతర = ఎడతెగని; హేమంతసమయ = హేమంతఋతువు కల; **ప్రదేశంబులందునునిందిరారమణుండు** - ప్రదేశములు = చోటులు; అందును = అందు; ఇందిరారమణుండు = కృష్ణుడు; షోడశసహస్ర = పదహారువేల (16,000); **వధూయుక్తుండై** - వధూ = వధువులతో; యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **యందఱకన్ని** - అందఱ = అందరి; కున్ = కి; అన్ని = అన్ని; **రూపులై** - రూపులు = ఆకృతులు కలవాడు; ఐ = అయ్యి; **లలితసౌదామినీలతా** - లలిత = మనోజ్ఞమైన; సౌదామినీ = మెరుపు; లతా = తీగలతో; సమేత = కూడిన; **నీలనీరదంబుల** - నీల = నల్లని; నీరదంబులన్ = మేఘములను; **విడంబించుచుఁగరేణుకా** - విడంబించుచు = సరిపోలుతు; కరేణుకా = ఆడ ఏనుగులతో; కలిత = కూడి ఉన్న; **దిగ్గజంబునోజ** - దిగ్గజంబున్ = దిగ్గజము; ఓజన్ = వలె; **రాజిల్లుచు** - రాజిల్లుతు = ప్రకాశించుచు; **సలిలకేళీవిహారంబులు** - సలిల = జల; కేళీ = క్రీడలలో; విహారంబులున్ = విహరించుటలు; **మొదలుగాననేక** - మొదలుగాన్ = మున్నగు; అనేక = పెక్కు; **లీలావినోదంబులు** - లీలా = క్రీడలు; వినోదంబులున్ = వేడుకలు; **సలుపుచునంతఃపురంబునఁగొలువున్న** - సలుపుచున్ = చేయుచు; అంతఃపురంబునన్ = అంతఃపురంబునందు; కొలువున్న = కొలువుతీరి ఉన్న; **యవసరంబున** - అవసరంబునన్ = సమయమునందు; వివిధ = నానావిధములైన; **వేణువీణాది** - వేణు = పిల్లనగ్రోవులు; వీణా = వీణలు; ఆది = మున్నగు; **వాద్యవినోదంబులను** - వాద్య

= వాయిద్యపు; వినోదంబులనున్ = వేడుకలను; **మంజులగానంబులనుగవి** - మంజుల = మృదువైన; గానంబులను = పాటలను; కవి = కావ్యకర్తల; గాయక = పాటగాళ్ళ; సూత = బట్టువాళ్ళ; వంది = స్తుతిపాఠకుల; **మాగధజన** - మాగధ = వంశావళిచదువువారి; జన = సమూహముల; సంకీర్తనంబులను = స్తోత్రములను; **నటనటీజన** - నట = నాట్యగాళ్ళ; నటీ = నాట్యకత్తెల; జన = సమూహముల; నాట్యంబులను = నాట్యములను; విదూషక = విదూషకుల యొక్క; **పరిహాసోక్తులను** - పరిహాస = నవ్వులాటలకైన; ఉక్తులను = మాటలను; **సరససల్లాప** - సరస = రసవంతమైన; సల్లాప = మాటలచేత; **మృదుమధుర** - మృదు = మెత్తని; మధుర = తియ్యని; **భాషణంబులనుబ్రొద్దుపుచ్చుచునానందరసాబ్ధినోలలాడుచుండెనంత** - భాషణంబులను = మాటలతోను; ప్రొద్దుపుచ్చుచున్ = కాలక్షేపముచేయుచు; ఆనంద = సంతోష; అబ్ధిన్ = సాగరమునందు; ఓలలాడుచు = ఈదులాడుతు; ఉండెన్ = ఉండెను; అంతన్ = అప్పుడు;

10.2-1324-మ.| అరవిందాక్ష = కృష్ణుని; **పదాంబుజాత** - పద = పాదములు అను; అంబుజాత = పద్మముల; యుగళ = జంటలందు; **ధ్యానానురాగక్రియా** - ధ్యాన = ధ్యానముచేయు; అనురాగ = అనురాగముకల; క్రియా = పనులందు; **సరసాలాప** - సరస = రసవంతములైన; ఆలాప = ముచ్చటలయందు; **విలోకనానుగత** - విలోకన = చూపులను; అనుగత = అనుసరించిమెలగుటందు; **చంచత్సౌఖ్యకేళీరతిందరుణుల్** - చంచత్ = చక్కటి; సౌఖ్యకేళీ = సుఖక్రీడల యందు; రతిన్ = ఆసక్తిచేత; తరుణుల్ = కృష్ణునిభార్యలు; నూఱుపదాఱువేలు = పదహారువేలవందమంది (16,100); **మహితోత్సాహంబునంజొక్కి** - మహిత = మిక్కుటమైన; ఉత్సాహంబునన్ = కుతూహలముతో; చొక్కి = పరవశులై; **తత్పరులై** - తత్ = అతని యందే ; పరులు = లగ్నమైనవారు; ఐ = అయ్యి; **యొండుదలంపకుండిరి** - ఒండున్ = ఇతరమేమి; తలంపకన్ = తలవకుంకా; ఉండిరి = ఉన్నారు; **సవిభ్రాంతాత్ములై** - సవిభ్రాంత = విభ్రమముకల; ఆత్మలు = మనసులు కలవారు; ఐ = అయ్యి; భూవరా = రాజా.

10.2-1325-వ.| **అదియునుంగాక** - అదియునున్ = అంతే; కాక = కాకుండా.

10.2-1326-మ.| **హరినామాంకితమైన** - హరి = కృష్ణుని; నామ = పేరులకు; అంకితము = గురుతుగాకలవి; ఐన = అయిన; **గీతమొకమాటాలించి** - గీతమున్ = పాటను; ఒక = ఒక; మాటు = మాటు; ఆలించి = విని; మూఢాత్ములున్ = తెలివిమాలినవారు; **విరతింబొందఁగఁజాలి** - విరతిన్ = వైరాగ్యమును; పొందగన్ = పొందను; చాలి = సమర్థులై; **యుందురట** - ఉందురు = ఉంటారు; అట = అట; **యా** - ఆ = ఆ; **విశ్వాత్మునీక్షించుచుం బరిరంభించుచు నంటుచున్నగుచుసంభాషించుచున్నుండు** - విశ్వాత్మున్ = కృష్ణుని; ఈక్షించుచున్ = చూస్తు; పరిరంభించుచున్ = ఆలింగనములు చేయుచు; అంటుచున్ = తాకుతు; నగుచున్ = పరిహాసములు చేయుచు; సంభాషించుచున్ = మాట్లాడుతు; ఉండు = ఉండెడి; **సుందరులానందమగ్నులౌటకిలఁజోద్యంబేమి** - సుందరులు = అందగత్తెలు; ఆనంద = ఆనందమునందు; మగ్నులు = మునిగినవారు; ఔట = అగుట; కున్ = కి; ఇలన్ = ఈ లోకములో; చోద్యంబు = విచిత్రము; ఏమి = ఏమున్నది; భూవల్లభా = రాజా.

10.2-1327-వ.| అని = అని; చెప్పి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = కను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1328-ఉ.| వారక = ఎడతెగకుండ; కృష్ణుఁడిప్పగిది - కృష్ణుడు = కృష్ణుడు; ఈ = ఈ; పగిదన్ = విధముగ; వైదికవృత్తి - వైదిక = వేదములందు చెప్పబడిన; వృత్తిన్ = విధానమునందు; గృహస్థధర్మమేపారఁగబూని - గృహస్థధర్మము = గృహస్థాశ్రమధర్మము {చతురాశ్రమములు - 1బ్రహ్మచర్యము 2గృహస్థ 3వానప్రస్థము 4సన్యాసము}; ఏపారగన్ = పెంపుదీరగా; పూని = అవలంభించి; ధర్మమునునర్థముఁగామమునందుఁజూపుచుంగోరికమీఱ - ధర్మమును = ధర్మము, విధినిర్వహణ {చతుర్విధపురుషార్థములు - 1ధర్మము (విధి నిర్వహణ) 2అర్థము (ప్రయోజనము) 3కామము (ఫలితము) 4మోక్షము (అంతిమ లక్ష్యము)}; అర్థమున్ = అర్థము, ప్రయోజనము; కామమున్ = కామమును, ఫలితము; అందున్ = దానిలో; చూపుచున్ = కనబరచుచు; కోరిక = ఇచ్చలు; మీఱన్ = తీరునట్లుగా; సజ్జనులకుంగతిదాన - సజ్జనుల్ = సత్పురుషుల; కున్ = కు; గతి = దిక్కు; తాన = తనే; యనంగనొప్పి - అనంగన్ = అనునట్లు; ఒప్పి = తగి ఉండి; సంసారిగతిన్ - సంసారి = గృహస్థుని; గతిన్ = వలె; మెలంగె - మెలంగెన్ = వర్తించెను; నృపసత్తమ = రాజా; లోకవిడంబనార్థమై - లోక = లౌకిక ధర్మములను; విడంబన = అనుసరించిమెలగుట; అర్థమై = కోసమై.

10.2-1329-సీ.| హరి = కృష్ణుడు; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; గృహమేధి = గృహస్థుడు {గృహమేధి - గృహస్థాశ్రమ ధర్మమున కట్టుబడినవాడు, గృహస్థుడు}; యగుచు - అగుచున్ = వలెనుంటు; శతోత్తరషోడశసాహస్ర = పదహారువేలవందమంది (16,100); సుందరులను = అందగత్తెలను; మును = ఇంతకుముందు; నీకునెఱుఁగజెప్పినరీతినందఱకన్ని - నీ = నీ; కున్ = కు; ఎఱుగ = తెలియ; చెప్పిన = చెప్పనట్టి; రీతిన్ = విధముగ; అందఱన్ = అందరికి; అన్ని = అన్ని; రూపములుదానర్థిఁదాల్చి - రూపములున్ = ఆకృతులను; తానన్ = తనే; అర్థిన్ = కోరి; తాల్చి = ధరించి; కైకొని = చేపట్టి; యొక్కొక్క - ఒక్కొక్క = ప్రతి యొక్క; కామినీమణి - కామినీ = స్త్రీ; మణి = రత్నము; యందు - అందున్ = తోను; రమణనమోఘవీర్యమునఁజేసి - రమణనన్ = చక్కగా; అమోఘ = వ్యర్థముగాని; వీర్యమునన్ = వీర్యము; చేసి = వలన; పదురేసి = పదిమంది (10) చొప్పున; కొడుకులంబడసె - కొడుకులన్ = పుత్రులను; పడసెన్ = పొందెను; రుక్మిణ్యాది - రుక్మిణి = రుక్మిణీదేవి; ఆది = మొదలగు; పట్టమహిషులకుద్భవులునైన - పట్టమహిషుల్ = పట్టముగట్టిన భార్యల; కున్ = కు; ఉద్భవులున్ = కలిగినవారు; ఐన = అయినట్టి.

10.2-1329.1-తే.| నందనులలోన - నందనుల = కొడుకుల; లోన = అందు; ధరణినెన్నంగ - ధరణిన్ = భూమ్మీద; ఎన్నంగన్ = ఎంచిచూడగా; బాహుబల = భుజబలము; పరాక్రమ = విక్రమము; విజయ = జయశీలము; సంపద్విశేష - సంపత్ = కలిమి యొక్క ; విశేష = అధిక్యముచేత; మానితాత్ములు - మానిత = గౌరవింపదగిన; ఆత్ములు = స్వభావములు కలవారు; పదునెనమండ్రు = పద్దెనిమిది (18)మంది; వారినెఱుఁగ - వారిన్ = వారిని; ఎఱుగన్ = తెలియునట్లు; వినిపింతు - వినిపింతున్ = చెప్పెదను; వినుము = వినుము; రాజేంద్రచంద్ర = మహారాజా {రాజేంద్రచంద్రుడు - రాజులలో ఇంద్రుని వంటి చంద్రుని వంటి వాడు, మహారాజు}.

10.2-1330-వ.| అని = అని; **మఱియునిట్లను** - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనున్ = చెప్పెను; వారలు = వారు; **ప్రద్యుమ్నానిరుద్ధ** - ప్రద్యుమ్నా = ప్రద్యుమ్నుడు; అనిరుద్ధ = అనిరుద్ధుడు; **దీప్తిమద్భాను** - దీప్తిమత్ = దీప్తిమంతుడు; భాను = భానుడు; సాంబ = సాంబుడు; మిత్ర = మిత్రుడు; బృహద్భాను = బృహద్భానుడు; మిత్రవింద = మిత్రవింద; **వృకారుణ** - వృక = వృకుడు; అరుణ = అరుణుడు; పుష్కర = పుష్కరుడు; దేవబాహు = దేవబాహుడు; శ్రుతదేవ = శ్రుతదేవుడు; సునందన = సునందనుడు; చిత్రబాహు = చిత్రబాహుడు; వరూధ = వరూధుడు; కవి = కవి; న్యగ్రోధ = న్యగ్రోధుడు; **నామంబులంబ్రసిద్ధులైరి** - నామంబులన్ = అను పేర్లతో; ప్రసిద్ధులు = పేరుపొందినవారు; ఐరి = అయ్యారు; **వెండియుఁద్రివక్రయందు** - వెండియున్ = ఇంకను; త్రివక్ర = త్రివక్ర; అందున్ = అందు; సంభవించిన = పుట్టిన; **యుపశ్లోకుండనువాఁడుదన** - ఉపశ్లోకుండు = ఉపశ్లోకుడు; అను = అనెడి; వాడు = వాడు; తన = తన యొక్క; **జనకుండైన** - జనకుండు = తండ్రి; ఐన = అయినట్టి; **కృష్ణు** - కృష్ణున్ = కృష్ణుని; **పాదారవింద** - పాద = పాదములు అను; అరవింద = పద్మములు; **సేవారతుండగుచు** - సేవా = సేవించుటందు; రతుండు = ఆసక్తి కలవాడు; అగుచున్ = ఔతు; **నారదయోగీంద్రునకు** - నారద = నారదుడు అను; యోగి = ఋషి; ఇంద్రున్ = ఉత్తముని; కున్ = కి; **శిష్యుండై** - శిష్యుండు = శిష్యుడు; ఐ = అయ్యి; **యఖండిత** - అఖండిత = సమస్తమైన; **దివ్యజ్ఞాన** - దివ్యజ్ఞాన = బ్రహ్మవిద్యను; **బోధాత్మకుండగుచు** - బోధా = బోధించెడి; ఆత్మకుండు = బుద్ధికలవాడు; అగుచున్ = ఔతు; స్త్రీ = స్త్రీలకు; శూద్ర = శూద్రులకు; **దాసజన** - దాస = పరిచారకులు; జన = ఐనవారి; **సంస్కారకంబై** - సంస్కారకంబు = సంస్కరించువాడు; ఐ = అయ్యి; **స్మరణమాత్రంబున** - స్మరణ = స్మరించుట, తలచుట; మాత్రంబుననన్ = మాత్రము చేతనే; **ముక్తిసంభవించునట్టి** - ముక్తిన్ = మోక్షము; సంభవించునట్టి = కలుగునట్టి; **సాత్త్వతతంత్రంబను** - సాత్త్వతతంత్రంబు = సాత్త్వతతంత్రము; అను = అనెడి; **వైష్ణవస్మృతింగల్పించెనిట్లు** - వైష్ణవ = వైష్ణవ; స్మృతిన్ = ధర్మశాస్త్రమును; కల్పించెన్ = ఏర్పరచెను; ఇట్లు = ఈ విధముగ; **మధుసూదననందనులు** - మధుసూదన = కృష్ణుని; నందనులు = కొడుకులు; **బహుప్రజలుసునధికాయురున్నతులుసునసల్ప** - బహు = అధికమైన; ప్రజలును = పిల్లలు కలవారు; అధిక = ఎక్కువ; ఆయుః = ఆయుస్సుచేత; ఉన్నతులు = గొప్పవారు; అనల్ప = అధికమైన; వీర్యవంతులును = వీరత్వము కలవారు; **బ్రహ్మణ్యులునై** - బ్రహ్మణ్యులును = వేదధర్మమునడపువారు; ఐ = అయ్యి; **విఖ్యాతింబొందిరి** - విఖ్యాతిన్ = ప్రసిద్ధిని; పొందిరి = పొందారు; వారిని = వారలను అందరను; **లెక్కవెట్టఁబదివేల** - లెక్కపెట్టన్ = లెక్కపెట్టుటకు; పదివేల = పదివేల (10000); **వత్సరంబులకైనందీఱదు** - వత్సరంబుల్ = సంవత్సరముల; కైనన్ = కి అయినను; తీఱదు = పూర్తికాదు; మున్ను = ఇంతకుముందు; **నీకెఱింగించినట్లు** - నీ = నీ; కున్ = కు; ఎఱింగించిన = తెలిపిన; అట్లు = విధముగా; **తత్కుమారులకు** - తత్ = ఆ; కుమారుల్ = బాలుర; కున్ = కు; విద్యా = విద్యలలోని; **విశేషంబుల** - విశేషంబులన్ = నానారకములకు; నియమించు = ఏర్పరచిన; **గురుజనంబులు** - గురు = ఉపాధ్యాయులైన; జనంబులు = వారు; **మూఁడుకోట్లునెనుబదెనిమిదివేలనూర్గురనంగల్గి** - మూడుకోట్ల = మూడు (3) కోట్ల; ఎనుబదెనిమిదివేల = ఎనభైఎనిమిది (88) వేల; నూర్గురు = వంద (100) మంది; అనన్ = వరకు; కల్గి = ఉండి; **యుందురక్కుమారుల** - ఉందురు = టారు; ఆ = ఆ; కుమారులన్ = బాలురను; **లెక్కింపనెవ్వరికి** - లెక్కింపన్ = లెక్కపెట్టుటకు; ఎవ్వరికిన్ = ఎవరికి మాత్రం; **శక్యంబదియునుంగాక** - శక్యంబు = వశము అగును; అదియునున్ = అంతే; కాక = కాకుండా; **యొక్క** - ఒక్క = ఒకానొక;

**విశేషంబు** - విశేషంబున్ = వృత్తాంతమును; **సెప్పెద** - చెప్పెదన్ = చెప్తాను; **వినుమని** - వినుము = వినుము; అని = అని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1331-క.| నరవర = రాజా; **దేవాసుర** - దేవ = దేవతల; అసుర = రాక్షసుల; సంగరమున = యుద్ధమునందు; మును = పూర్వము; **నిహతులైన** - నిహతులు = చంపబడినవారు; ఐన = అయినట్టి; క్రవ్యాద = రాక్షసుల; సముత్కరము = సమూహములు; **నరేశ్వరులై** - నరేశ్వరులు = రాజులు; ఐ = అయ్యి; **ద్వాపరమున** - ద్వాపరమునన్ = ద్వాపరయుగమున; జనియించి = పుట్టి; **ప్రజల** - ప్రజలన్ = లోకులను; **బాధలఁబఱుపన్** - బాధలపఱుపన్ = బాధపెట్టగా.

10.2-1332-క.| హరి = కృష్ణుడు; **తద్వధార్థమై** - తత్ = వారిని; వధ = చంపు; అర్థమున్ = కోసము; ఐ = అయ్యి; నిర్జరులను = దేవతలను {నిర్జరులు - జర (ముసలితనము) లేనివారు, దేవతలు}; **యదుకులమునందు** - యదుకులము = యదువంశము; అందున్ = అందు; **జనియింపింపం** - జనియింపింపన్ = పుట్టించగా; **ధరనూటొక్కకులంబై** - ధరన్ = భూమిమీద; నూటొక్క = నూటఒకటి (101); కులంబు = వంశములు; ఐ = కలవారై; **పరఁగిరి** - పరగిర = ప్రసిద్ధులైరి; వారిని = వారలను అందరను; **గణింప** - గణింపన్ = లెక్కించుట; **బ్రహ్మకు** - బ్రహ్మ = బ్రహ్మదేవున; కున్ = కైనను; వశమే = శక్యమా, కాదు.

10.2-1333-వ.| అట్టి = అటువంటి; **యన్వయంబునందు** - అన్వయంబున్ = వంశము; అందున్ = లో; **మాధవునకు** - మాధవున్ = కృష్ణుని; కున్ = కి; రుక్మిణీదేవి = రుక్మిణీదేవి; **యందుఁబిత్రుసముండును** - అందున్ = తో; పిత్రు = తండ్రితో; సముండును = సమానమైనవాడు; సమగ్ర = సంపూర్ణమైన; **భుజావిజృంభణుండునునై** - భుజా = భుజబలముల; విజృంభణుండును = ఆటోపము కలవాడును; ఐ = అయ్యి; ప్రద్యుమ్నుండు = ప్రద్యుమ్నుండు; **జనియించెనతనికి** - జనియించెన్ = పుట్టెను; **రుక్మికూఁతురగు** - రుక్మి = రుక్మి; కూతురు = పుత్రిక; అగు = ఐన; **శుభాంగివలననిరుద్ధండుదయించెనతనికి** - శుభాంగి = శుభాంగి; వలన = అందు; అనిరుద్ధుండున్ = అనిరుద్ధుండు; ఉదయించెన్ = పుట్టెను; అతని = అతని; కిన్ = కి; **మౌసలావశిష్టుండైన** - మౌసలా = ముసలముతరువాత; అవశిష్టుండు = మిగిలినవాడు; ఐన = అయిన; ప్రజుండు = ప్రజుడు; **సంభవించెనతనికిఁబ్రతిబాహుండు** - సంభవించెన్ = పుట్టెను; అతని = అతని; కిన్ = కి; ప్రతిబాహుండు = ప్రతిబాహుడు; **పుట్టె** - పుట్టెన్ = పుట్టెను; **వానికి** - వాని = అతని; కిన్ = కి; సుబాహుండు = సుబాహుడు; **జన్మించెనతనికినుగ్రసేనుండు** - జన్మించెన్ = పుట్టెను; అతని = అతని; కిన్ = కి; ఉగ్రసేనుండు = ఉగ్రసేనుడు; **ప్రభవించెనతనికి** - ప్రభవించెన్ = పుట్టను; అతని = అతని; కిన్ = కి; **శ్రుతసేనుండుగలిగెనిట్లు** - శ్రుతసేనుండు = శ్రుతసేనుండు; కలిగెన్ = పుట్టెను; ఇట్లు = ఈ విధముగ; యదు = యదు; వృష్ణి = వృష్ణి; **భోజాంధక** - భోజ = భోజ; అంధక = అంధక; **వంశంబులు** - వంశంబులున్ = వంశములు; పరమ = మిక్కలి; **పవిత్రంబులై** - పవిత్రంబులు = పావనములు; ఐ = అయ్యి; **పుండరీకాక్షుని** - పుండరీకాక్షు = కృష్ణుని; **కటాక్షవీక్షణ** - నిరీక్షణ = చూపులు; **శయ్యాసనానుగత** - శయ్యా = పడకలు, పండుకొనుట; ఆసన = పీటలు, కూర్చొనుట; అనుగత = వెనుక

తిరుగుట; **సరసాలాపస్నానాశన** - సరస = రసవంతమైన; ఆలాప = ముచ్చట్లు చెప్పుకొనుట; స్నాన = స్నానములు చేయుట; అశన = భోజనములు చేయుట; **క్రీడావినోదంబులననిశంబునుంజెందుచు** - క్రీడా = ఆటలాడుట; వినోదంబులన్ = వేడులలో పాల్గొనుటలలో; అనిశంబు = ఎల్లప్పుడు; చెందుతు = పొందుతు; **సర్వదేవతార్థంబు** - సర్వ = ఎల్ల; దేవతా = దేవతల; అర్థంబున్ = కోసము; సమస్తంబైన = సమస్తమైన; **క్రతువులొనరింపుచుఁబరమానంద** - క్రతువులున్ = యజ్ఞములు; ఒనరింపుచున్ = చేయుచు; పరమ = మిక్కిలి; ఆనంద = ఆనందముచేత; **కందళితచిత్తులై** - కందళిత = వికసించిన; చిత్తులు = మనసులు కలవారు; ఐ = అయ్యి; **యుండిరని** - ఉండిరి = ఉన్నారు; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియు** - వెండియున్ = మరియును.

10.2-1334-మ.| **పరమోత్సాహముతోడ** - పరమ = మిక్కిలి; ఉత్సాహము = ఉత్సాహము; తోడన్ = తోటి; **మాధవుఁడు** - మాధవుడు = కృష్ణుడు; **శుంభల్లీలఁబూరించునమ్మురళీగానము** - శుంభత్ = మిక్కలి విలాసవంతమైన; లీలన్ = విధముగా; పూరించు = ఊదెడి; ఆ = ఆ; మురళీ = పిల్లనగ్రోవి; గానము = పాట; **వీనులంజిలికినన్** - వీనులన్ = చెవులయంద; చిలికినన్ = సోకినంతనే; మోదించి = సంతోషముపొంది; గోపాల = గోపికా; **సుందరులేతెంతురరణ్యభూములకుఁదద్దాస్యంబుగామించి** - సుందరులు = స్త్రీలు; ఏతెంతురు = వచ్చెదరు; అరణ్య = అటవీ; భూముల్ = ప్రాంతముల; కున్ = కు; తత్ = అతనిని; దాస్యంబున్ = సేవించుటలను; కామించి = కోరి; **యక్కరుణావార్ధి** - ఆ = ఆ; కరుణా = దయా; వార్ధిన్ = సముద్రుని; **భజింపకుందురె** - భజింపక = సేవింపకుండా; ఉందురె = ఉంటారా; బుధుల్ = మంచిబుద్ధికలవారు; కౌరవ్యవంశాగ్రణీ = పరీక్షిన్మహారాజా {కౌరవ్యవంశాగ్రణి - కురువంశమునందు అగ్రణీ (ముఖ్యమైన వాడు), పరీక్షిత్తు}.

10.2-1335-మ.| **మతినెవ్వాని** - మతిన్ = మనసునందు; ఎవ్వని = ఎవని; **యమంగళఘ్నమగు** - అమంగళఘ్నము = అశుభములనుపోగొట్టునది; అగు = ఐన; **నామంబర్థిఁజింతించినన్** - నామంబున్ = పేరును; అర్థిన్ = కోరి; చింతించినన్ = తలచినను, ధ్యానించినను; **నుతిగావించిన** - నుతి = స్తుతించుట; కావించినన్ = చేసినను; **విన్న** - విన్నన్ = వినినను; మానవులు = మనుషులు; ధన్యుల్ = కృతార్థులు; **భూరిసంసార** - భూరి = మిక్కిలి విస్తారమైన; సంసార = సంసారమువలని; **దుష్కృతులంద్రోతురు** - దుష్కృతులన్ = దోషములను; త్రోతురు = తొలగింతురు; కాలచక్ర = కాలచక్రము అనెడి; **మహితాస్త్రుండట్టి** - మహిత = గొప్ప; అస్త్రుండు = అస్త్రము ధరించినవాడు; **యా** - అట్టి = అటువంటి; **కృష్ణుఁడీ** - కృష్ణుడు = కృష్ణుడు; ఈ = ఈ; **క్షితిభారంబుడుగంగఁజేయుటిది** - క్షితిభారంబున్ = భూభారమును; ఉడుగన్ = తొలగునట్లు; చేయుట = చేయుట; ఇది = ఇది; **యే** - ఏ = ఏపాటి; చిత్రంబు = వింత; భూవల్లభా = రాజా.

10.2-1336-వ.| **ఇవ్విధంబున** - ఈ = ఈ; విధంబునన్ = విధముగా; **గోపికాజన** - గోపికా = గోపస్త్రీల; జన = సమూహముల; **మనోజాతుండైన** - మనోజాంతుడు = మన్మథుడు; ఐన = అయిన; కృష్ణుండు = కృష్ణుడు; **లీలామానుషవిగ్రహుండై** - లీలా = విలాసముగా; మానుష = మానవ; విగ్రహుండు = ఆకృతిధరించినవాడు; ఐ = అయ్యి; **నిజరాజధాని** - నిజ = తన; రాజధాని = పట్టణము; **యైన** - ఐన = అయిన; **ద్వారకాపురంబుననమానుష** -

ద్వారకాపురంబునన్ = ద్వారకానగరమునందు; అమానుష = మానవాతీతమైన; విభవంబులగు - విభవంబులు = వైభవములు; అగు = ఐన; సౌఖ్యంబులంబొదలుచుండెనని - సౌఖ్యంబులన్ = సుఖములచేత; పొదలుచున్ = వర్ధిల్లుతు; ఉండెను = ఉండెను; అని = అని; చెప్పి = చెప్పి; మఱియునిట్లనియె - మఱియున్ = ఇంకను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

10.2-1337-మ.| మనుజేంద్రోత్తమ = మహారాజా; యేను - ఏను = నేను; నీకుఁద్రిజగన్మాంగల్యమై - నీ = నీ; కున్ = కు; త్రిజగత్ = ముల్లోకములకు; మాంగల్యము = శుభకరమైనది; ఐ = అయ్యి; యొప్పఁజెప్పిన - ఒప్పన్ = చక్కగానుండునట్లు; చెప్పిన = చెప్పినట్టి; యీ - ఈ = ఈ; కృష్ణకథాసుధారసము - కృష్ణ = శ్రీకృష్ణుని; కథా = కథ అనెడి; సుధారసమున్ = అమృతమును; సంప్రీతాత్ములై - సంప్రీత = సంతోషించిన; ఆత్ములు = మనసులు కలవారు; ఐ = అయ్యి; భక్తిఁగ్రోలిన - భక్తిన్ = భక్తితో; గ్రోలినన్ = తాగిన, అనుభవించినట్టి; పుణ్యాత్ములుగాంతురిందు - పుణ్యాత్ములు = పుణ్యభావనలు కలవారు; కాంతురు = పొందుతారు; ఇందు = ఈ లోకమునందు; సుఖముల్ = సుఖములను; నిర్ధూతసర్వాఘులై - నిర్ధూత = తొలగింపబడిన; సర్వ = సమస్తమైన; అఘులు = పాపములు కలవారు; ఐ = అయ్యి; యనయంబుందుదిఁగాంతురచ్యుతపదంబైనట్టి - అనయంబున్ = అవశ్యము; తుదిన్ = కడపట, చనిపోయాక; కాంతురు = పొందుదురు; అచ్యుతంబు = విష్ణు, జారుటలేని; పదంబు = స్థానము; ఐనట్టి = అయినట్టి; కైవల్యమున్ = మోక్షమును {కైవల్యము - కేవలము తానే (భగవంతుడే) అగుట, మోక్షము}.

10.2-1338-క.| అని = అని; యిట్లు - ఇట్లు = ఈ విధముగ; బాదరాయణి = శుకమహర్షి {బాదరాయణి - బదరీవనమున ఉండువాని (బాదరాయణుని) కొడుకు, శుకుడు}; మనమున - మనమునన్ = మనసునందు; రాగిల్లనాభిమన్యునకుంజెప్పిన - రాగిల్లన్ = రంజిల్లునట్లు; ఆభిమన్యు = పరీక్షిన్మహారాజున {ఆభిమన్యుడు - అభిమన్యుని పుత్రుడు, పరీక్షిత్తు}; కున్ = కు; చెప్పిన = చెప్పినట్టి; విధమున - విధమునన్ = రీతిని; సూతుఁడు - సూతుడు = సూతమహర్షి; మునిజనులకెఱింగింప - ముని = ఋషి; జనుల = సమూహమున; కున్ = కు; ఎఱిగింపన్ = తెలియజెప్పగా; వారు = వారు; సమ్మతితోడన్ - సమ్మతి = ఇష్టము; తోడన్ = తోటి.

10.2-1339-క.| సూతుని - సూతున్ = సూతమహర్షిని; బహువిధముల - బహు = పెక్కు; విధముల = విధములుగా; సంప్రీతునిఁగావించి - సంప్రీతునిన్ = సంతోషించినవానిగా; కావించి = చేసి; మహిమఁబెంపారుచు - మహిమన్ = గౌరవములచేత; పెంపారుచున్ = అతిశయించుచు; విఖ్యాతికినెక్కిన - విఖ్యాతి = ప్రసిద్ధి; కిన్ = కి; ఎక్కిన = పొందిన; కృష్ణకథాతత్పరులైరి - కృష్ణ = శ్రీకృష్ణుని; కథా = కథలందు; తత్పరులు = లగ్నమైనవారు; ఐరి = అయ్యారు; బుద్ధిఁదఱుఁగని - బుద్ధిన్ = అంతరంగమునందు; తఱుగని = తగ్గని; భక్తిన్ = భక్తితో.

10.2-1340-చ.| సరసిజపత్రనేత్ర = శ్రీరామా {సరసిజపత్రనేత్రుడు - పద్మములవంటి నేత్రములు కలవాడు , శ్రీరాముడు}; రఘుసత్తమ = శ్రీరామా {రఘుసత్తముడు, రఘువంశశ్రేష్ఠుడు, శ్రీరాముడు}; దుష్టమదాసురేంద్రసంహరణ = శ్రీరామా

{దుష్టమదాసురేంద్రసంహారణుడు, దుష్ట (చెడ్డ) మదా (మదముగల) అసురేంద్ర (రాక్షసరాజులను) సంహారణుడు (చంపువాడు) , శ్రీరాముడు}; దయాపయోధి = శ్రీరామా {దయాపయోధి - దయారసముచేత సముద్రుడు, శ్రీరాముడు}; జనకాత్మభవాననపద్మమిత్ర = శ్రీరామా {జనకాత్మభవాననపద్మమిత్రుడు - జనకాత్మభవ (సీతాదేవి యొక్క) ఆనన (ముఖము అను) పద్మమునకు మిత్రుడు (సూర్యుడు) , శ్రీరాముడు}; భాస్కరకులవార్ధిచంద్ర = శ్రీరామా {భాస్కరకులవార్ధిచంద్రుడు - భాస్కరకుల (సూర్యవంశము అను) వార్ధి (సముద్రమునకు) చంద్రుడు , శ్రీరాముడు}; మిహికావసుధాధరసూతిసన్నుతస్ఫురితచరిత్ర = శ్రీరామా {మిహికావసుధాధరసూతిసన్నుతస్ఫురితచరిత్ర; భక్తజనపోషణభూషణ = శ్రీరామా {భక్తజనపోషణభూషణుడు - భక్తులైనవారిని కాపాడుట అను భూషణములు కలవాడు , శ్రీరాముడు}; పాపశోషణా = శ్రీరామా {పాపశోషణుడు - సమస్తమైన పాపములను నశింపజేయువాడు, శ్రీరాముడు}.

10.2-1341-క.| మారీచభూరిమాయానీరంధ్రమహాంధకారనీరేజహితా = శ్రీరామా {మారీచభూరిమాయా నీరంధ్ర మహాంధకార నీరేజహితుడు - మారీచుడను రాక్షసుని భూరి (మిక్కుటమైన) మాయలు అనెడి నీరంధ్ర (దట్టమైన) మహా (గొప్ప) అంధకార (చీకటికి) నీరేజహిత (పద్మములకు మిత్రుడు , సూర్యుడు), శ్రీరాముడు}; క్ష్మారమణవినుతపాదాంభోరుహమహితావతార = శ్రీరామా {క్ష్మారమణవినుతపాదాంభోరుహమహితావతారుడు - క్ష్మారమణ (రాజుల చేత) వినుత (కొలచునట్టి) పాద (పాదములు అను) అంభోరుహ (పద్మములుగల) మహిత (మహిమాన్వితమైన) అవతారుడు (అవతారము కలవాడు) , శ్రీరాముడు}; పుణ్యవిచారా = శ్రీరామా {పుణ్యవిచారుడు - ధర్మవిచారము కలవాడు, శ్రీరాముడు}.

10.2-1342-మా.| శరధిమదవిరామా = శ్రీరామా {శరధిమదవిరాముడు - శరధి (సముద్రము యొక్క) మద (గర్వమును) విరాముడు (అణచినవాడు), శ్రీరాముడు}; సర్వలోకాభిరామా = శ్రీరామా {సర్వలోకాభిరాముడు - ఎల్ల లోకములకు అభిరాముడు (మనోజ్ఞుడు), శ్రీరాముడు}; సురరిపువిషభీమా = శ్రీరామా {సురరిపువిషభీముడు - సురరిపు (రాక్షసులు అను) విషమునకు భీముడు (శివుడు) , శ్రీరాముడు}; సుందరీలోకకామా = శ్రీరామా {సుందరీలోకకాముడు - సుందర స్త్రీసమూహములకు మన్మథుడు, శ్రీరాముడు}; ధరణివరలలామా = శ్రీరామా {ధరణివరలలాముడు - ధరణివర (రాజులలో) లలాముడు (శ్రేష్ఠుడు), శ్రీరాముడు}; తాపసస్తోత్రసీమా = శ్రీరామా {తాపసస్తోత్రసీముడు - ఋషుల స్తోత్రములకు మేర (లక్ష్యము) ఐనవాడు, శ్రీరాముడు}; సురచిరగుణధామా = శ్రీరామా {సురచిరగుణధాముడు - సు (మిక్కలి) రుచిర (మనోజ్ఞమైన) గుణ (సుగుణములకు) ధాముడు (నికిపట్టైన వాడు) , శ్రీరాముడు}; సూర్యవంశాబ్ధిసోమా = శ్రీరామా {సూర్యవంశాబ్ధిసోముడు - సూర్యవంశము అను అబ్ధి (సముద్రమునకు) సోముడు (చంద్రుడు), శ్రీరాముడు}.

10.2-1343-గ.| ఇది = ఇది; శ్రీ = శ్రీమంతమైన; **పరమేశ్వరకరుణాకలిత** - పరమేశ్వర = భగవంతుని; కరుణా = దయ; కలిత = కలిగినట్టి వాడు; **కవితావిచిత్ర** - కవితా = కవిత్వమును; విచిత్ర = వివరముగాచిత్రించువాడు; **కేసనమంత్రిపుత్ర** - కేసనమంత్రి = కేసనమంత్రికి; పుత్ర = కొడుకు; **సహజపాండిత్య** - సహజ = సహజసిద్ధముగా; పాండిత్య = పాండిత్యమబ్బినవాడు; పోతనామాత్య = పోతనామాత్యుడు చేత; **ప్రణీతంబైన** - ప్రణీతంబు = సంస్కరింపబడినది; ఐన = అయిన; **శ్రీమహాభాగవతంబను** - శ్రీమత్ = శ్రీమంతమైన; మహా = గొప్ప; భాగవతంబు = భాగవతము; అను = అనెడి;

**మహాపురాణంబునందుఁబ్రద్యుమ్ను** - మహా = గొప్ప; పురాణంబున్ = పురాణము; అందున్ = అందు; ప్రద్యుమ్ను = ప్రద్యుమ్నుని; జన్మంబును = పుట్టుక; **శంబరోద్యోగంబును** - శంబర = శంబరాసురుని; ఉద్యోగంబును = వృత్తాంతము; **సత్రాజిత్తునకు** - సత్రాజిత్తున్ = సత్రాజిత్తున; కున్ = కు; సూర్యుండు = సూర్యుడు; **శమంతకమణినిచ్చుటయుఁదన్నిమిత్తంబునం** - శమంతకమణిని = శమంతకమణిని; ఇచ్చుటయున్ = ఇచ్చుట; తత్ = దానిని; నిమిత్తంబునన్ = కారణముచేత; ప్రసేనుని = ప్రసేనుడిని; సింహంబు = సింహము; వధియించుటయు = చంపుట; దాని = దానిని; **జాంబవంతుండుదునిమి** - జాంబవంతుండు = జాంబవంతుడు; తునిమి = చంపి; **మాణిక్యంబుగొనిపోవుటయు** - మాణిక్యంబున్ = మణిని; కొనిపోవుట = తీసుకెళ్ళుట; గోవిందుండు = గోవిందుడు; **ప్రసేనునిదునిమి** - ప్రసేనుని = ప్రసేనుని; తునిమి = చంపి; **మణిఁగొనిపోయెనని** - మణిన్ = శమంతకమణిని; కొనిపోయెను = తీసుకుపోయెను; అని = అని; **సత్రాజిత్తు** - సత్రాజిత్తు = సత్రాజిత్తుడు; **కృష్ణునందు** - కృష్ణున్ = కృష్ణుడి; అందున్ = మీద; **నిందనారోపించుటయుఁగృష్ణుండుదన్నిమిత్తంబున** - నిందన్ = నిందను; ఆరోపించుటయున్ = వేయుట; కృష్ణుండు = కృష్ణుడు; తత్ = దాని; నిమిత్తంబునన్ = కొరకు; **జాంబవంతునిందొడరి** - జాంబవంతునిన్ = జాంబవంతుడిని; తొడరి = ఎదిరించి; **మణియుక్తంబుగా** - మణి = రత్నముతో; యుక్తంబుగా = పాటుగా; **జాంబవతింగొనివచ్చి** - జాంబవతిన్ = జాంబవతిని; కొనివచ్చి = తీసుకొచ్చి; **వివాహంబగుటయు** - వివాహంబు = పెండి; అగుటయున్ = చేసుకొనుట; **సత్రాజిత్తునకు** - సత్రాజిత్తున్ = సత్రాజిత్తున; కున్ = కు; **మణినిచ్చుటయు** - మణిన్ = మణిని; ఇచ్చుటయున్ = ఇచ్చుట; **సత్యభామాపరిణయంబునుబాండవులు** - సత్యభామా = సత్యభామ యొక్క ; పరిణయంబునున్ = వివాహము; పాండవులు = పాండవులు; **లాక్షాగృహంబునదగ్ధులైరని** - లాక్షా = లక్క; గృహంబునన్ = ఇంటిలో; దగ్ధులు = కాలిపోయినవారు; ఐరి = అయ్యారు; అని = అని; విని = విని; వాసుదేవుండు = కృష్ణుడు; బలభద్ర = బలరాముడు; **సహితుండయి** - సహితుండు = కూడ ఉన్నవాడు ; అయి = ఐ; **హస్తినాపురంబునకరుగుటయునక్రూరకృతవర్మల** - హస్తినాపురంబు = హస్తినాపురమున; కున్ = కు; అరుగుటయున్ = వెళ్ళుట; అక్రూర = అక్రూరుని; కృతవర్మ = కృతవర్మల యొక్క; **యనుమతంబున** - అనుమతంబునన్ = అంగీకారముతో; శతధన్వుండు = శతధన్వుడు; **సత్రాజిత్తుఁజంపి** - సత్రాజిత్తున్ = సత్రాజిత్తుని; చంపి = చంపి; **మణిఁగొనిపోవుటయుఁదదర్థంబా** - మణిన్ = శమంతకమణిని; కొనిపోవుటయున్ = తీసుకుపోవుట; తత్ = ఆ; అర్థంబున్ = విషయమై; ఆ = ఆ ప్రసిద్ధురాలైన; సత్యభామ = సత్యభామ; **కరినగరంబునకేగి** - కరినగరంబున్ = హస్తినాపురమున; కున్ = కు; ఏగి = వెళ్ళి; **కృష్ణునకు** - కృష్ణున = కృష్ణుని; కున్ = కి; **విన్నవించిననతండు** - విన్నవించినన్ = చెప్పగా; అతండు = అతను; మరలి = వెనుకకు; చనుదెంచి = వచ్చి; **శతధన్వుంద్రుంచుటయు** - శతధన్వున్ = శతధన్వుడిని; త్రుంచుటయున్ = చంపుట; బలభద్రుండు = బలరాముడు; **మిథిలానగరంబునకుంజనుటయునందు** - మిథిలానగరంబున = మిథిలానగరమున; కున్ = కు; చనుటయున్ = వెళ్ళుట; అందున్ = అక్కడ; దుర్యోధనుండు = దుర్యోధనుడు; **రామునివలన** - రాముని = బలరాముని; వలన = వలన; **గదావిద్యనభ్యసించుటయుఁగృష్ణుండు** - గదావిద్యన్ = గదాయుధవిద్యను; అభ్యసించుటయున్ = నేర్చుకొనుట; కృష్ణుండు = కృష్ణుడు; **సత్రాజిత్తునకుంబరలోకక్రియలు** - సత్రాజిత్తున్ = సత్రాజిత్తున; కున్ = కు; పరలోకక్రియలు = అపరకర్మలు; **నడపుటయు**

- నడపుటయున్ = చేయుట; **శమంతకమణిందాఁచినవాఁడయి** - శమంతకమణిన్ = శమంతకమణిని; దాచినవాడు = దాచినవాడు; అయి = ఐ; **యక్రూరుండు** - అక్రూరుండు = అక్రూరుడు; **భయంబున** - భయంబునన్ = భయముతో; **ద్వారకానగరంబు** - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమును; విడిచి = వదలిపెట్టి; **పోయిననతని** - పోయినన్ = పోగా; అతని = అతను; **లేమిననావృష్టి** - లేమినిన్ = లేకపోవుటచేత; అనావృష్టి = కరువు; **యైనంగృష్ణుండక్రూరుని** - ఐనన్ = కలుగగా; కృష్ణుండు = కృష్ణుడు; అక్రూరుని = అక్రూరుని; మరల = మళ్ళీ; **రప్పించుటయు** - రప్పించుటయున్ = రప్పించుట; **దామోదరుండింద్రప్రస్థపురంబునకరుగుటయునందర్జున** - దామోదరుండు = కృష్ణుడు; ఇంద్రప్రస్థపురంబున్ = ఇంద్రప్రస్థపురమున; కున్ = కు; అరుగుటయున్ = వెళ్ళుట; అందున్ = అక్కడ; అర్జున = అర్జుని; **సమేతుండయి** - సమేతుండు = కూడ ఉన్నవాడు ; అయి = అయ్యి; **మృగయావినోదార్థంబరణ్యంబునకుంజని** - మృగయావినోద = వేట; అర్థంబున్ = కోసము; అరణ్యంబునన్ = అడవి; కున్ = కి; చని = వెళ్ళి; **కాళిందింగొనివచ్చుటయు** - కాళిందిన్ = కాళిందిని; కొనివచ్చుటయున్ = తీసుకొచ్చుట; **ఖాండవదహనంబుననగ్నిపురుషుండర్జుననకునక్షయతూణీర** - ఖాండవ = ఖాండవవనమును; దహనంబునున్ = దహింపజేయుట; అగ్నిపురుషుండు = అగ్నిదేవుడు; అర్జునున్ = అర్జునుని; కున్ = కి; అక్షయ = తరగని; తూణీరంబున్ = బాణములపొదిని; గాండీవ = గాండీవమును; కవచ = కవచమును; రథ = రథమును; **రథ్యంబులనిచ్చుటయు** - రథ్యంబులన్ = గుర్రములను; ఇచ్చుటయున్ = ఇచ్చుట; **మయుండుధర్మరాజునకు** - మయుండు = మయుడు; ధర్మరాజున్ = ధర్మరాజున; కున్ = కు; **సభగావించి** - సభ = సభను; కావించి = నిర్మించి; **యిచ్చుటయు** - ఇచ్చుటయున్ = ఇచ్చుట; నగధరుండు = కృష్ణుడు; మరలి = వెనుతిరిగి; **నిజనగరంబునకరుగుదెంచి** - నిజ = తన; నగరంబున్ = పట్టణమున; కున్ = కు; అరుగుదెంచి = వచ్చి; కాళిందిని = కాళిందిని; **వివాహంబగుటయు** - వివాహంబు = పెండ్లి; అగుటయున్ = అగుట; మిత్రవిందా = మిత్రవింద; నాగ్నజితీ = నాగ్నజితి; భద్రా = భద్ర; **మద్రరాజకన్యలంగ్రమంబునఁగరగ్రహణంబగుటయు** - మద్ర = మద్రదేశపు; రాజకన్యలన్ = రాకుమారిని; క్రమంబునన్ = వరుసగా; కరగ్రహణంబు = పెండ్లి; అగుటయున్ = ఆడుట; నరకాసుర = నరకాసురునితో; **యుద్ధంబునుదద్గృహంబుననున్న** - యుద్ధంబునున్ = యుద్ధము; తత్ = అతని; గృహంబునన్ = ఇంటిలో; ఉన్న = ఉన్నట్టి; **రాజకన్యకలంబదాఱువేలందెచ్చుటయు** - రాజకన్యలన్ = రాకుమారీలను; పదాఱువేలన్ = పదహారువేల మందిని ( 16,000); తెచ్చుటయున్ = తీసుకొచ్చుట; స్వర్గ = స్వర్గమునకు; **గమనంబునునదితికింగుండలంబులిచ్చుటయుఁబారిజాతాపహరణంబునుబదాఱువేల** - గమనంబును = వెళ్ళుట; అదితి = అదితి; కిన్ = కి; కుండలంబులున్ = చెవికుండలములను; ఇచ్చుటయున్ = ఇచ్చుట; పారిజాత = పారిజాతవృక్షమును; అపహరణంబును = దొంగిలించుట; పదాఱువేల = పదహారువేల మంది (16,000); **రాజకన్యలంబరిణయంబగుటయు** - రాజకన్యలన్ = రాకుమారీలను; పరిణయంబున్ = పెండ్లు; అగుటయున్ = ఆడుట; రుక్మిణీదేవి = రుక్మిణీదేవి; **విప్రలంభంబును** - విప్రలంబంబును = బ్రాహ్మణునిరాయబారము; రుక్మిణీ = రుక్మిణీదేవి; **స్తోత్రంబునుగృష్ణకుమారోత్పత్తియుఁదద్గురుజనసంఖ్యయుఁబ్రద్యుమ్ను** - స్తోత్రంబునున్ = స్తోత్రము; కృష్ణ = కృష్ణునికి; కుమార = పుత్రులు; ఉత్పత్తియున్ = కలుగుట; తత్ = వారి; గురు = పెద్ద; జన = సంతానముల; సంఖ్యయున్ = లెక్క; ప్రద్యుమ్న = ప్రద్యుమ్నుని; **వివాహంబుననిరుద్ధు** - వివాహంబునున్ = పెండ్లి; అనిరుద్ధు = అనిరుద్ధుని;

**జన్మంబునుదద్వివాహార్థంబు** - జన్మంబును = పుట్టుక; తత్ = అతని; వివాహ = పెండ్లి; అర్థంబున్ = కోసము; **కుండిననగరంబునకుంజనుటయు** - కుండిననగరంబున్ = కుండిననగరమున; కున్ = కు; చనుటయున్ = వెళ్ళుట; **రుక్మిబలభద్రుల** - రుక్మి = రుక్మి; బలభద్రుల = బలరాముడుల; **జూదంబును** - జూదంబును = జూదము; రుక్మి = రుక్మి; **వధయునుషాకన్య** - వధయును = వధ; ఉషాకన్య = ఉషాకన్య; **యనిరుద్ధుని** - అనిరుద్ధుని = అనిరుద్ధుని; **స్వప్నంబునంగని** - స్వప్నంబునన్ = కలలో; కని = చూసి; **మోహించుటయుఁదన్నిమిత్తంబునఁజిత్రరేఖ** - మోహించుటయున్ = మోహించుట; తన్నిమిత్తంబునన్ = అందుచేత; చిత్రరేఖ = చిత్రరేఖ; **సకలదేశరాజులఁబటంబున** - సకల = ఎల్ల; దేశ = దేశముల యొక్క; రాజులన్ = రాజులను; పటంబునన్ = చిత్రపటము, బట్టపై; **లిఖించిచూపి** - లిఖించి = గీసి; చూపి = చూపించి; **యనిరుద్ధునిఁదెచ్చుటయు** - అనిరుద్ధునిన్ = అనిరుద్ధుని; తెచ్చుటయున్ = తీసుకొచ్చుట; బాణాసుర = బాణాసురుని; యుద్ధంబును = యుద్ధము; నృగోపాఖ్యానంబును = నృగోపాఖ్యానము; బలభద్రుని = బలరాముడి; **ఘోషయాత్రయుఁగాళింది** - ఘోష = అలమందకు; యాత్రయున్ = వెళ్ళుట; కాళింది = యమునను; **భేదనంబునుగృష్ణుండు** - భేదనంబును = చీల్చుట; కృష్ణుండు = కృష్ణుడు; పౌండ్రకవాసుదేవ = పౌండ్రకవాసుదేవుడు; కాశీరాజుల = కాశీరాజులను; **వధించుటయుఁగాశీరాజపుత్రుండయిన** - వధించుటయున్ = చంపుట; కాశీరాజ = కాశీరాజు యొక్క; పుత్రుండు = కొడుకు; అయిన = ఐన; **సుదక్షిణుండభిచారహోమంబుగావించి** - సుదక్షిణుండు = సుదక్షిణుడు; అభిచారహోమంబున్ = హంసార్థకమైనహోమము; కావించి = చేసి; **కృత్యంబడసి** - కృత్యన్ = కృత్యను; పడసి = పొంది; **కృష్ణుపాలికింబుత్తెంచిన** - కృష్ణు = కృష్ణుని; పాలి = మీద; కిన్ = కి; పుత్తెంచినన్ = పంపగా; **సుదర్శనంబుచేతఁగృత్యను** - సుదర్శనంబు = సుదర్శనచక్రము; చేతన్ = చేత; కృత్యను = కృత్యను; సుదక్షిణ = సుదక్షిణుడు; **సహితంబుగాఁగాశీపురంబును** - సహితంబుగాన్ = తోసహా; కాశీపురంబును = కాశీపురమును; భస్మంబు = కాల్చివేయుట; **సేయుటయు** - చేయుటయున్ = చేయుట; బలరాముండు = బలరాముడు; **రైవతనగరంబునందు** - రైవతనగరంబున్ = రైవతనగరము; అందున్ = లో; **ద్వివిదుండను** - ద్వివిదుండు = ద్వివిదుండు; అను = అనెడి; వనచరుని = వానరమును; వధియించుటయు = చంపుట; **సాంబుండు** - సాంబుడు = సాంబుడు; **దుర్యోధను** - దుర్యోధన = దుర్యోధనుని; **కూఁతురగు** - కూతురు = పుత్రిక; అగు = ఐన; **లక్షణనెత్తికొనివచ్చినఁగౌరవులతనింగొనిపోయి** - లక్షణన్ = లక్షణను; ఎత్తుకొనివచ్చినన్ = ఎత్తుకురాగా; కౌరవులు = కౌరవులు; అతనిన్ = అతనిని; కొనిపోయి = తీసుకెళ్ళి; **చెఱఁబెట్టుటయుఁదద్వృత్తాంతంబంతయు** - చెఱబెట్టుటయున్ = బంధించుట; తత్ = ఆ; వృత్తాంతంబు = విషయము; అంతయున్ = అంతటిని; **నారదువలన** - నారదు = నారదుని; వలన = వలన; విని = విని; బలభద్రుండు = బలరాముడు; **నాగనగరంబునకుఁజనుటయుఁగౌరవులాడిన** - నాగనగరంబున = హస్తినాపురమున; కున్ = కు; చనుటయున్ = వెళ్ళుట; కౌరవులు = కౌరవులు; ఆడిన = పలికిన; **యగౌరవ** - అగౌరవ = అవమానపు; **వచనంబులకు** - వచనంబులు = మాటల; కున్ = కు; బలరాముండు = బలరాముడు; కోపించి = కోపగించి; హస్తినాపురంబును = హస్తినాపురమును; **గంగంబడఁద్రోయ** - గంగన్ = గంగానద్లో; త్రోయన్ = పడవేయుటకు; **గమకించుటయుఁగౌరవులు** - గమకించుటయున్ = యత్నించుట; కౌరవులు = కౌరవులు; **భయంబుననంగనాయుక్తంబుగా** - భయంబునన్ = భయముతో; అంగనా = స్త్రీ; యుక్తంబుగా = తోసహా; **సాంబునిందెచ్చి** - సాంబునిన్ = సాంబుడుని; **యిచ్చుటయు** - ఇచ్చుటయున్ = ఇచ్చుట;

బలభద్రుండు = బలరాముడు; **ద్వారకానగరంబునకు** - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమున; కున్ = కు; **వచ్చుటయు** - వచ్చుటయున్ = వచ్చుట; నారదుండు = నారదుడు; హరి = కృష్ణుడు; పదాఱువేల = పదహారువేల (16,000); **కన్యకలనొకముహూర్తంబుననందఱకన్ని** - కన్యకలన్ = వధువులను; ఒక = ఒకే; ముహూర్తంబునన్ = ముహూర్తమునందే; అందఱ = అందరి; కిన్ = కి; అన్ని = అన్ని; **రూపులై** - రూపులు = ఆకృతులు కలవాడు; ఐ = అయ్యి; **వివాహంబయ్యెనని** - వివాహంబున్ = పెండ్లి; అయ్యెన్ = ఆడెను; అని = అని; విని = విని; **తత్ప్రభావంబుదెలియంగోరి** - తత్ = ఆ; భావంబున్ = విధానమును; తెలియన్ = తెలిసికొన; కోరి = కోరి; **యరుగుదెంచుటయుఁదన్మాహాత్మ్యంబు** - అరుగుదెంచుటయున్ = వచ్చుట; తత్ = ఆ; మహాత్మ్యంబున్ = గొప్పప్రభావమును; **సూచి** - చూచి = చూసి; మరలి = వెనుదిరిగి; **చనుటయు** - చనుటయున్ = వెళ్ళిపోవుట; **జరాసంధునిచేత** - జరాసంధుని = జరాసంధుడి; చేతన్ = వలన; **బద్ధులైన** - బద్ధులు = చెరపట్టబడిన; **రాజులు** - రాజులున్ = రాజులు; కృష్ణు = కృష్ణుని; **పాలికి** - పాలి = వద్ద; కిన్ = కు; **దూతంబుత్తెంచుటయు** - దూతన్ = దూతను; పుత్తెంచుటయున్ = పంపించుట; **నారదాగమనంబునుబాండవుల** - నారద = నారదుని; ఆగమనంబును = వచ్చుట; పాండవుల = పాండవుల; **ప్రశంసయునునుద్ధవ** - ప్రశంసయును = ప్రశంస; ఉద్ధవ = ఉద్ధవుని; **కార్యబోధంబునునింద్రప్రస్థాగమనంబును** - కార్య = చేయవలసినపని; బోధంబునున్ = తెలియజెప్పుట; ఇంద్రప్రస్థ = ఇంద్రప్రస్థపురము; ఆగమనంబును = వెళ్ళుట; ధర్మరాజు = ధర్మరాజు; **రాజసూయారంభంబును** - రాజసూయ = రాజసూయయాగము; ఆరంభంబును = ప్రారంభము; దిగ్విజయంబును = దిగ్విజయము; జరాసంధవధయును = జరాసంధవధ; రాజ = రాజుల; **బంధమోక్షణంబును** - బంధ = చెరనుండి; మోక్షణంబునున్ = విడిపించుట; **రాజసూయంబు** - రాజసూయంబున్ = రాజసూయయాగము; **సెఱవేర్చుటయును** - సెఱవేర్చుట = పరిపూర్ణముచేయించుట; **శిశుపాలవధయునునవభృథంబును** - శిశుపాలవధయును = శిశుపాలవధ; అవభృథంబును = అవభృథము; రాజసూయ = రాజసూయయాగము; **వైభవదర్శనాసహమానమానసుండయి** - వైభవ = వైభవమును; దర్శన = చూసి; అసహమాన = సహించలేని; మానసుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; సుయోధనుండు = దుర్యోధనుడు; **మయనిర్మిత** - మయ = మయునిచేత; నిర్మిత = నిర్మింపబడిన; **సభామధ్యంబునంగట్టిన** - సభా = సభ; మధ్యంబునన్ = నడుమ; కట్టిన = కట్టుకొన్న; **పుట్టంబులుదడియంద్రెళ్ళుటయుఁదన్నిమిత్తపరిభవంబునొంది** - పుట్టంబులున్ = బట్టలు; తడియన్ = తడిసిపోవునట్లు; త్రెళ్ళుటయున్ = తూలిపోవుట; తన్నిమిత్తంబునన్ = అందుచేత; పరిభవంబునున్ = పరాభవమును; ఒంది = పొంది; రారాజు = రారాజు దుర్యోధనుడు; **నిజపురికరుగుటయుఁగృష్ణుండు** - నిజ = తన; పురి = నగరమున; కిన్ = కు; అరుగుటయున్ = వెళ్ళిపోవుట; కృష్ణుండు = కృష్ణుడు; **ధర్మరాజప్రార్థితుండయి** - ధర్మరాజ = ధర్మరాజుచేత; ప్రార్థితుండు = వేడుకొనబడినవాడు; అయి = ఐ; **యాదవుల** - యాదవులన్ = యాదవులను; నిలిపి = ఉంచి; కొన్ని = కొన్ని; నెలలు = మాసములు; **ఖాండవప్రస్థంబున** - ఖాండవప్రస్థంబునన్ = ఖాండవప్రస్థమునందు; **వసియించుటయు** - వసియించుటయున్ = ఉండుట; **సాళ్వుండుదపంబు** - సాళ్వుండు = సాళ్వుడు; తపంబు = తపస్సు; **సేసి** - చేసి = చేసి; హరుని = శివుని; మెప్పించి = మెప్పించి; **సౌభకాఖ్యంబగు** - సౌభక = సౌభకము; ఆఖ్యంబు = అనుపేరుకలది; అగు = ఐన; **విమానంబు** - విమానంబున్ = విమానమును; **వడసి** - పడసి = పొంది; **నిజసైన్య** - నిజ = తన; సైన్య = సేనలతో;

సమేతుండై - సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; ద్వారకానగరంబు - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమును; నిరోధించుటయు - నిరోధించుటయున్ = చుట్టుముట్టుట; యాదవసాళ్వయుద్ధంబునుగృష్ణుండు - యాదవ = యాదవుల; సాళ్వ = సాళ్వుల; యుద్ధంబును = యుద్ధము; కృష్ణుండు = కృష్ణుడు; మరలి = వెనుదిరిగి; చనుదెంచి = వచ్చి; సాల్వుంబరిమార్చుటయును - సాల్వున్ = సాల్వుని; పరిమార్చుటయును = చంపుట; దంతవక్త్రవధయును = దంతవక్త్రవధ; విదూరథ = విదూరథుని; మరణంబునుగృష్ణుండు - మరణంబునున్ = మరణము; కృష్ణుండు = కృష్ణుడు; యాదవ = యాదవ; బల = సైన్యములతో; సమేతుండై - సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; క్రమ్మఱ - క్రమ్మఱన్ = మరలి; నిజపురంబునకుంజనుటయునుగౌరవ - నిజ = తన; పురంబున్ = నగరమున; కున్ = కు; చనుటయునున్ = వెళ్ళుట; కౌరవ = కౌరవుల; పాండవులకు - పాండవుల = పాండవుల; కున్ = కు; యుద్ధంబగునని - యుద్ధంబు = యుద్ధము; అగును = జరుగును; అని = అని; బలదేవుండు = బలరాముడు; తీర్థయాత్ర = తీర్థయాత్రకు; సనుటయునందు - చనుటయున్ = వెళ్ళుట; అందున్ = అక్కడ; జాహ్నవీప్రముఖనదులంగృతస్నానుండయి - జాహ్నవీ = జాహ్నవీనది; ప్రముఖ = మున్నగు; నదులన్ = నదులందు; కృతస్నానుండు = స్నానముచేసినవాడు; ఐ = అయ్యి; నైమిశారణ్యంబునకుంజనుటయునచ్చటి - నైమిశారణ్యంబున్ = నైమిశారణ్యమున; కున్ = కు; చనుటయున్ = వెళ్ళుట; అచ్చటి = అక్కడి; మునులు = ఋషులు; పూజింపంబూజితుండయి - పూజింపన్ = పూజించగా; పూజితుండు = పూజింపబడినవాడు; ఐ = అయ్యి; తత్సమీపంబుననున్నతాసనంబుననుండి - తత్ = ఆ; సమీపంబునన్ = దగ్గరలో; ఉన్నత = ఎత్తైన; ఆసనంబునన్ = ఆసనముపై; ఉండి = కూర్చుండి; సూతుండుదన్నుంగని - సూతుండు = సూతుడు; తన్నున్ = తనను; కని = చూసి; లేవకున్ననలిగి - లేవకున్నన్ = లేవకపోవుటచేత; అలిగి = కోపించి; రాముండుగుశాగ్రంబుననతని - రాముండు = బలరాముడు; కుశాగ్రంబునన్ = దర్భమొనతో; అతనిన్ = అతనిని; వధించుటయు - వధించుటయున్ = వధించుట; బ్రహ్మహత్యా = బ్రహ్మహత్య; దోషంబుగలిగెనని - దోషంబున్ = పాపము; కలిగెను = కలిగినది; అని = అని; మునులు = మునులు; పలికిన - పలికినన్ = చెప్పగా; సూతుంబునర్జీవితుంజేయుటయునమ్మునులకుంబ్రియంబుగాఁగామపాలుండిల్వల - సూతున్ = సూతుని; పునరుజ్జీవుని = మరలబతికినవానిగా; చేయుటయున్ = చేయుట; ఆ = ఆ; మునులు = మునులు; కున్ = కు; ప్రియంబుగాన్ = ప్రియముకలునట్లు; కామపాలుండు = బలరాముడు; ఇల్వల = ఇల్వలుని; సుతుండగు - సుతుండు = కొడుకు; అగు = ఐన; పల్వలుంబరిమార్చుటయు - పల్వలున్ = పల్వలుని; పరిమార్చుటయున్ = చంపుట; వారిచేతననుమతుండయి - వారి = వారల; చేతన్ = చేత; అనుమతుండు = అనుమతిపొందినవాడు; ఐ = అయ్యి; హలధరుండుదత్సమీపతీర్థంబుల - హలధరుండు = బలరాముడు; తత్ = ఆ; సమీప = దగ్గరలోని; తీర్థంబులన్ = తీర్థములందు; స్నాతుండయిగంగాసాగర - స్నాతుండు = స్నానముచేసినవాడు; అయి = ఐ; గంగా = గంగానది; సాగర = సముద్రముల; సంగమంబునకుంజనుటయు - సంగమంబునన్ = సంగమంబున; కున్ = కు; చనుటయున్ = వెళ్ళుట; మహేంద్ర = మహేంద్ర; నగప్రవేశంబునుబరశురామ - నగ = పర్వతము; ప్రవేశంబును = చేరుట; పరశురామ = పరశురాముని; దర్శనంబును - దర్శనంబు = దర్శనము; సప్తగోదావరింగ్రుంకుటయు - సప్తగోదావరిన్ = సప్తగోదావరిలో; క్రుంకుటయున్ = స్నానముచేయుట; మఱియు - మఱియున్ = ఇంకను; మధ్యదేశంబునంగల - మధ్య = మధ్య;

దేశంబునన్ = దేశములందు; కల = ఉన్నట్టి; **తీర్థంబులాడి** - తీర్థంబులున్ = తీర్థములందు; ఆడి = స్నానముచేసినవాడు; శ్రీశైల = శ్రీశైలము; వేంకటాచలంబులు = వేంకటాచలములు; **దర్శించుటయు** - దర్శించుటయున్ = దర్శించుట; **వృషభాద్రి** - వృషబాద్రిన్ = వృషభాద్రిని; హరిక్షేత్ర = హరిక్షేత్రము; సేతుబంధ = సేతిబంధ; **రామేశ్వరములంగని** - రామేశ్వరములన్ = రామేశ్వరములను; కని = దర్శించి; **తామ్రపర్ణీ** - తామ్రపర్ణిన్ = తామ్రపర్ణి నది యందు; **తీర్థంబులాడుటయు** - తీర్థంబులున్ = జలకాలు; ఆడుటయున్ = ఆడుట; **గోదానంబులొనరించి** - గోదానంబులు = గోదానములు; ఒనరించి = చేసి; మలయగిరి = మలయగిరి; **యందునగస్త్యునింగనుటయు** - అందున్ = అందు; అగస్త్యునిన్ = అగస్త్యుని; కనుటయున్ = దర్శించుట; సముద్రకన్యా = కన్యాకుమారి; **దుర్గాదేవులనుపాసించుటయునందు** - దుర్గాదేవులన్ = దుర్గాదేవిని; ఉపాసించుటయున్ = కొలచుట; అందున్ = అక్కడ; **బ్రాహ్మణజనంబువలనంబాండవ** - బ్రాహ్మణ = విప్ర; జనంబుల = సమూహము; వలన = వలన; పాండవ = పాండవుల; ధార్తరాష్ట్ర = కౌరవుల; **భండనంబున** - భండనంబునన్ = యుద్ధమునందు; సకల = ఎల్ల; **రాజలోకంబును** - రాజ = రాజుల; లోకంబును = సమూహములు; **మృతినొందిరని** - మృతినొందిరి = చనిపోయిరి; అని = అని; **వినుటయు** - వినుటయున్ = వినుట; వాయునందన = భీముడు; **సుయోధనులు** - సుయోధనుల = దుర్యోధనులు; **గదాయుద్ధసన్నద్ధులగుట** - గదాయుద్ధ = గదాయుద్ధమునకు; సన్నధులు = సిద్ధపడువారు; అగుట = అగుట; విని = విని; వారిని = వారిని; **వారించుటకై** - వారించుట = ఆపుట; కై = కోసము; **రౌహిణేయుండందులకరుగుటయునచట** - రౌహిణేయుండు = బలరాముడు; అందుల = అక్కడ; కున్ = కు; అరుగుటయున్ = వెళ్ళుట; అచట = అక్కడ; **వారిచేతంబూజితుండయి** - వారి = వారల; చేతన్ = చేత; పూజితుండు = పూజింపబడినవాడు; అయి = ఐ; వారిని = వారిని; వారింపలేక = వారింపలేక; మగిడి = వెనుదిరిగి; **ద్వారకకరుగుటయుఁగొన్ని** - ద్వారక = ద్వారకానగరమున; కున్ = కు; అరుగుటయున్ = వెళ్ళుట; కొన్ని = కొన్ని; **వాసరంబులకు** - వాసరంబుల్ = దినముల; కున్ = కు; మరల = మళ్ళీ; **నైమిశారణ్యంబునకుంబోయి** - నైమిశారణ్యంబున్ = నైమిశారణ్యమున; కున్ = కు; పోయి = వెళ్ళి; **యచట** - అచట = అక్కడ; **యజ్ఞంబు** - యజ్ఞంబు = యాగము; **సేసి** - చేసి = చేసి; **రేవతియుందానునునవభృథంబాడి** - రేవతి = రేవతీదేవి; తానును = అతను; అవభృథంబు = అవభృతస్నానములు; ఆడి = చేసి; నిజ = తన; **పురంబునకేతెంచుటయుఁగుచేలోపాఖ్యానంబును** - పురంబున్ = పట్టణమున; కున్ = కు; ఏతెంచుట,న్ = వచ్చుట; కుచేలోపాఖ్యానంబును = కుచేలోపాఖ్యానము; **సూర్యోపరాగంబునంగృష్ణుఁడు** - సూర్యోపరాగంబునన్ = సూర్యగ్రహణమునందు; కృష్ణుడు = కృష్ణుడు; **రామునితోఁజేరి** - రాముని = బలరాముని; తోన్ = తోటి; చేరి = కలిసి; **పురరక్షణంబునకుఁబ్రద్యుమ్నాది** - పుర = పట్టణము యొక్క ; రక్షణంబు = రక్షణ; ప్రద్యుమ్న = ప్రద్యుమ్నుడు; ఆది = మున్నగు; **కుమారులనిలిపి** - కుమారులన్ = కొడుకులను; నిలిపి = నియమించి; **షోడశసహస్రాంగనా** - షోడశసహస్ర = పదహారువేల; అంగన = స్త్రీలచేత; **పరివృతుండయి** - పరివృతుండు = చుట్టుచేరినవాడు; అయి = ఐ; **యక్రూర** - అక్రూర = అక్రూరుడు; **వసుదేవోగ్రసేనాది** - వసుదేవ = వసుదేవుడు; ఉగ్రసేన = ఉగ్రసేనుడు; ఆది = మున్నగు; యాదవ = యాదవవంశపు; **వీరులుదోడరా** - వీరులున్ = శూరులు; తోడన్ = కూడా; రాన్ = వస్తుండగా; **శమంతపంచకతీర్థంబునకరిగి** - శమంతపంచక = శమంతపంచకము అను; తీర్థంబున్ = తీర్థమున; కున్ = కు; అరిగి = వెళ్ళి; **కృతస్నానుండయి** - కృత = చేసిన; స్నానుండు =

స్నానముకలవాడు; ఐయి = ఐ; వసియించి = ఉండి; **యుండుటయుఁబాండవకౌరవాది** - ఉండుటయున్ = ఉండుట; పాండవ = పాండవులు; కౌరవ = కౌరవులు; ఆది = మున్నగు; సకల = ఎల్ల; **రాజలోకంబునుదత్తీర్థంబునకు** - రాజ = రాజుల; లోకంబును = సమూహము; తత్ = ఆ; తీర్థంబున్ = తీర్థమున; కున్ = కు; **వచ్చుటయుఁగుంతీదేవి** - వచ్చుటయున్ = వచ్చుట; కుంతీదేవి = కుంతీదేవి; దుఃఖంబును = దుఃఖము; **నందయశోదా** - నంద = నందుడు; యశోదా = యశోద; **సహితులైన** - సహితులు = కూడిఉన్నవారు; ఐన = అయిన; **గోపగోపి** - గోప = గోపకులు; గోపి = గోపికలు; **జనంబులు** - జనంబులున్ = సమూహములు; **చనుదెంచుటయుఁగుశలప్రశ్నాది** - చనుదెంచుటయున్ = వచ్చుట; కుశలప్రశ్న = కుశలప్రశ్నలు; ఆది = మున్నగు; **సంభాషణంబులును** - సంభాషణంబులు = ముచ్చట్లు; మద్రకన్యా = మద్రరాకుమారి, లక్షణ; ద్రౌపదీ = ద్రౌపదీదేవి; **సంభాషణంబునుదదనంతరంబ** - సంభాషమంబును = ముచ్చట్లు; తదనంతరంబ = పిమ్మట; సకల = ఎల్ల; **రాజలోకంబును** - రాజ = రాజుల; లోకంబును = సమూహము; **శమంతపంచకతీర్థంబున** - శమంతపంచక = శమంతపంచకము అను ; తీర్థంబునన్ = తీర్థమునందు; **స్నాతులై** - స్నాతులు = స్నానములు చేసినవారు; ఐ = అయ్యి; **రామకృష్ణాదియాదవ** - రామ = బలరాముడు; కృష్ణ = కృష్ణుడు; ఆది = మున్నగు; యాదవ = యాదవవంశపు; **వీరులనామంత్రణంబు** - వీరులన్ = శూరుల; ఆమంత్రణంబు = అనుమతులు; చేసి = తీసుకొని; నిజ = తమ; **దేశంబులకుఁబోవుటయుఁగృష్ణుని** - దేశంబుల్ = రాజ్యముల; కున్ = కు; పోవుటయున్ = పోవుట; కృష్ణుని = కృష్ణుడుని; **దర్శించుటకు** - దర్శించుట = దర్శించుట; కున్ = కు; **మునీంద్రులేతెంచుటయు** - మునీంద్రులు = మునీంద్రులు; ఏతెంచుటయున్ = వచ్చుట; **వారియనుమతిని** - వారి = వారి యొక్క; అనుమతిని = అనుమతితో; వసుదేవుండు = వసుదేవుడు; **యాగంబు** - యాగంబున్ = యజ్ఞము; **నెరవేర్చుటయు** - నెరవేర్చుటయున్ = చేయుట; **నందయశోదాది** - నంద = నందుడు; యశోద = యశోదాదేవి; ఆది = మున్నగు; **గోపికానివహంబుల** - గోపికా = గోపస్త్రీల; నివహంబులన్ = సమూహములను; **నిజపురంబునకనిచి** - నిజ = తమ; పురంబున్ = నగరమునకు; అనిచి = పంపించి; **యుగ్రసేనాది** - ఉగ్రసేన = ఉగ్రసేనుడు; ఆది = మున్నగు; **యాదవవీరులుందానును** - యాదవ = యాదవవంశపు; వీరులున్ = వీరులు; తానును = అతను; **మాధవుండు** - మాధవుడు = కృష్ణుడు; **నిజపురప్రవేశంబు** - నిజ = తన; పుర = పట్టణమునందు; ప్రవేశంబును = ప్రవేశించుట; **సేయుటయుఁదొల్లి** - చేయుటయున్ = చేయుట; తొల్లి = మునుపు; **కంసునిచేత** - కంసుని = కంసుని; చేతన్ = వలన; **హతులై** - హతులు = చనిపోయినవారు; ఐ = అయ్యి; బలి = బలిచక్రవర్తి; **పురంబుననున్న** - పురంబునన్ = పట్టణమునందు; ఉన్న = ఉన్నట్టి; దేవకీదేవి = దేవకీదేవి; **సుతుల** - సుతులన్ = పుత్రులను; **రామకృష్ణులు** - రామ = బలరాముడు; కృష్ణులు = కృష్ణుడు; **యోగమాయాబలంబునఁదెచ్చి** - యోగమాయా = యోగమాయ యొక్క ; బలంబునన్ = సామర్థ్యముచేత; తెచ్చి = తీసుకొచ్చి; **యామెకిచ్చుటయునర్జునుండు** - ఆమె = ఆమె; కున్ = కు; ఇచ్చుటయున్ = ఇచ్చుట; అర్జునుండు = అర్జునుడు; సుభద్రను = సుభ్దరను; **వివాహంబగుటయుఁగృష్ణుండు** - వివాహంబు = పెండ్లి; అగుటయున్ = ఆడుట; కృష్ణుండు = కృష్ణుడు; **మిథిలానగరంబునకరుగుటయు** - మిథిలానగరంబున్ = మిథిలానగరమున; కున్ = కు; అరుగుటయున్ = వెళ్ళుట; శ్రుతదేవ = శ్రుతదేవుడు; జనకుల = జనకుల; చరిత్రంబును = చరితంబును; **వారలతో** - వారల = వారి; తోన్ = తోటి; బ్రాహ్మణ = బ్రహ్మణులను; ప్రశంస = కొనియాడుట; **సేయుటయు** - చేయుటయున్ = చేయుట;

**శ్రుతిగీతలునుగృష్ణుండు** - శ్రుతిగీతలున్ = శ్రుతిగీతలు; కృష్ణుండు = కృష్ణుడు; మఱలి = వెనుదిరిగి; తన = తన యొక్క; **పురంబునకరుగుదెంచుటయు** - పురంబున్ = నగరమున; కున్ = కు; అరుగుదెంచుటయున్ = వచ్చుట; హరి = విష్ణుమూర్తి; హర = శివుడు; **బ్రహ్మల** - బ్రహ్మ = బ్రహ్మదేవుడుల; తారతమ్య = భేదముయొక్క; **చరిత్రంబునుగుశస్థలినుండు** - చరిత్రంబును = వృత్తాంతము; కుశస్థలిన్ = కుశస్థలిని; ఉండు = ఉండెడి; బ్రాహ్మణుని = విప్రుని; **చరిత్రంబునునతని** - చరిత్రంబును = నడవడిక; అతని = అతని; తనయులు = కొడుకులు; **పరలోకంబునకుంబోయినఁగృష్ణార్జునులు** - పరలోకంబునకుంబోయినఁన్ = చనిపోగా; కృష్ణ = కృష్ణుడు; అర్జునులు = అర్జునుడు; తమ = వారి; **యోగబలంబున** - యోగ = యోగమముయొక్క; బలంబునన్ = శక్తిచేత; **వారిందెచ్చి** - వారిన్ = వారలను; తెచ్చి = తీసుకొచ్చి; **యవ్విప్రునకిచ్చుటయుఁగృష్ణుండర్జునునివీడ్కొని** - ఆ = ఆ; విప్రున్ = బ్రాహ్మణున; కున్ = కు; ఇచ్చుటయున్ = ఇచ్చుట; కృష్ణుండు = కృష్ణుడు; అర్జునుని = అర్జునుడును; వీడ్కొని = వీడ్కోలుచెప్పి; **ద్వారకకరుగుటయునందు** - ద్వారక = ద్వారకానగరమున; కున్ = కు; అరుగుటయున్ = వెళ్ళుట; అందున్ = అక్కడ; **మాధవుండయ్యె** - మాధవుండు = కృష్ణుడు; అయ్యె = ఆయా; **ప్రదేశంబుల** - ప్రదేశంబులన్ = ప్రదేశములలో; **సకలభార్యా** - సకల = ఎల్ల; భార్యా = భార్యలచేత; **పరివృతుండయి** - పరివృతుండు = కూడినవాడు; అయి = ఐ; **విహరించుటయు** - విహరించుటయున్ = విహరించుట; యాదవ = యాదవ; వృష్ణి = వృష్ణి; **భోజాంధకవంశ** - భోజ = భోజ; అంధక = అంధక; వంశ = వంశముల; **చరిత్రంబునునను** - చరిత్రంబునునన్ = కథ; అను = అనెడి; **కథలుగల** - కథలు = వృత్తాంతములు; కల = ఉన్నట్టి; **దశమస్కంధంబునందునుత్తరభాగము** - దశమ = పదవ; స్కంధంబున్ = స్కంధమున; అందు = లోని; ఉత్తర = ఉత్తర; భాగము = భాగము.

# పోతన తెలుగు భాగవతము

# ఏకాదశ స్కంధము

# టీక టిప్పణులు

11-1-క.। శ్రీ = శోభనకరమైన; సీతాపతి = రామా {సీతాపతి - జానకీ వల్లభుడు, రాముడు}; లంకేశాసురసంహారచతుర = రామా {లంకేశాసురసంహారచతురుడు - లంకేశ్వరుని (రావణాసురుని) సంహరించుటలో చతురుడు, రాముడు}; శాశ్వత = రామా {శాశ్వతుడు - శాశ్వతముగానుండు వాడు , రాముడు}; నుతవాణీసత్యధిభూభవవృత్రాసురరిపుదేవజాల = రామా {నుతవాణీసత్యధిభూభవవృత్రాసురరిపుదేవజాల -నుత (పొగడబడుతున్న వాణీసత్యధిభూ (బ్రహ్మ) భవ (మహేశ్వరుడు) వృత్రాసురరిపు (ఇంద్రుడు) దేవజాల (మున్నగుదేవతల సమూహము) కలవాడు , రాముడు};రామనృపాలా = రామా {రామనృపాలుడు - రాముడు అను రాజు}.

11-2-వ.। మహనీయగుణగరిష్ఠులగునమ్మునిశ్రేష్ఠులకు - మహనీయ = ఉత్తమమైన; గుణ = సుగుణములు కలవారిలో ; గరిష్ఠులు = శ్రేష్ఠులు; అగు = ఐన; ఆ = ఆ ప్రసిద్దులైన ; ముని = మునులలో; శ్రేష్ఠులు = ఉత్తములు; కున్ = కు; నిఖిలపురాణ - నిఖిల = అన్ని; పురాణ = పురాణాలను; వ్యాఖ్యాన = వివరించెడి; వైఖరీసమేతుండైన - వైఖరీ = విధానమునందునేర్పు; సమేతుండు = కలిగినవాడు; ఐన = అయిన; సూతుండిట్లనియెనట్లు - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ ; అనియె = పలికెను; అట్లు = అలా; ప్రాయోపవిష్టుండైన - ప్రాయోపవిష్టుండు = మరణాయత్తమైనవాడు {ప్రాయోపవేశము - ఆహారాదులను వర్జించి మరణమునకై కూర్చుండి యుండుట }; ఐన = అయిన; పరీక్షిన్నరేంద్రుంగని - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రున్ = మహారాజును; కని = చూసి; శుకయోగీంద్రుండయ్యా - శుక = శుకుడు అనెడి; యోగి = మునులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; అయ్యా = తండ్రి; జన్మ = పుట్టుకలు; కర్మవ్యాధి - కర్మ = కర్మలు; వ్యాధి = రోగములు నుండి; విమోచనంబునకుఁగారణంబగు - విమోచనంబు = విముక్తి; కున్ = కు; కారణంబు = కారణము; అగు = ఐన; దివ్యౌషధంబుగావున - దివ్య = దివ్యమైన; ఔషధంబు = నివారణకారి; కావునన్ = అగుటచేత; శ్రీమన్నారాయణ - శ్రీమత్ = శుభకరమైన; నారాయణ = విష్ణుమూర్తి యొక్క ; కథామృతంబుఁగ్రోలుమని - కథ = చరితములను; అమృతంబున్ = అమృతమును; క్రోలుము = ఆస్వాధించుము; అని = అని; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-3-మ.। బలవత్సైన్యముతోడఁగృష్ణుఁడు - బలవత్ = బలవంతమైన; సైన్యము = సేనలసమూహము; తోడన్ = తోటి; కృష్ణుడు = శ్రీకృష్ణుడు; మహాబాహాబలోపేతుఁడై - మహా = గొప్ప; బాహాబల = భుజబలము; ఉపేతుడు = కలవాడు; ఐన =

అయ్యి; కలనన్ = యుద్ధరంగములో; రాక్షసవీరవర్యుల - రాక్షస = రాక్షసులైన; వీర = వీరులలో;వర్యులన్ = ఉత్తములను; వడిన్ = వేగంగా; ఖండించి = సంహరించి; భూభారముజ్జ్వలమై - భూ = భూలోకమునకు; భారమున్ = బరువుచేటు; ఉజ్జ్వలము = విజృంభించినది; ఐ = అయ్యి; యుండఁగ - ఉండగన్ = ఉండుటచేత; ద్యూతకేళి - ద్యూత = జూద; కేళి = క్రీడ; కతనంజావంగఁగౌరవ్య - కతనన్ = కారణంగా; చావంగన్ = మరణించునట్లుగా; కౌరవ్య = కౌరవులయొక్క; సద్బలముంబాండవ - సద్బలమున్ = సైన్యాలను; పాండవ = పాండవుల యొక్క; సైన్యమున్నడఁచె - సైన్యమున్ = సైన్యాలను; అడచెన్ = అణచివేసెను; భూభాగంబుగంపింపఁగన్ - భూభాగంబు = భూమండలము; కంపింపగన్ = అదిరిపోయేలా.

11-4-వ.| అంత = అంతట.

11-5-క.| మునివరులు - ముని = మునులలో; వరులు = ఉత్తములు; సంతసిల్లిరి = సంతోషించిరి; యనయము - అనయమున్ = మిక్కలి; నందాదులకును - నంద = నందుడు; ఆదులు = మున్నగువారి; కునున్ = కి; హర్షంబయ్యెందన - హర్షంబు = సంతోషము; అయ్యెన్ = కలిగెను; తన = అతని యొక్క; నిజభక్తులు - నిజ = స్వంత; భక్తులు = భక్తులు; యాదవ = యదువంశస్థులైన; ఘనవీరసమూహమప్పుడుగడునొప్పెసఁగెన్ - ఘన = గొప్ప; వీర = వీరుల; సమూహమున్ = అందరికి; అపుడు = అప్పుడు; కడున్ = మిక్కలి; ఒప్పు = చక్కగానుండుట; ఎసగెన్ = అతిశయించెను.

11-6-మ.| విదితుండై - విదితుండు = ప్రసిద్ధుడు; ఐ = అయ్యి; సకలామరుల్గొలువనుర్వీభారమున్ - సకల = సమస్తమైన; అమరుల్ = దేవతలు; కొలువన్ = సేవించుచుండగా; ఉర్వీభారమున్ = భూభారమును; మాన్పి = తగ్గించి; దుర్మద = చెడ్డగర్వముతో; సంయుక్త = కూడియున్న; వసుంధరాధిపతులన్ - వసుంధరాధిపులన్ = రాజులను {వసుంధరాధిపుడు - భూమికి అధిపతి, రాజు}; మర్దించి - మర్దించి = శిక్షించి; కంసాదులందుదిముట్టన్ - కంస = కంసుడు; ఆదులన్ = మున్నగువారిని; తుదముట్టన్ = సమూలంగా; వధియించి = సంహరించి; కృష్ణుఁడతిసంతుష్టాత్ముఁడై - కృష్ణుడు = కృష్ణుడు; అతి = మిక్కలి; సంతుష్టాత్ముడు = సంతోషించినవాడు; ఐ = అయ్యి; యున్నచో - ఉన్నచోన్ = ఉండగా; యదుసైన్యంబులు - యదు = యాదవ; సైన్యంబులున్ = సేనలు; భూమి = భూదేవి; మోవఁగనసహ్యంబయ్యెనత్యుగ్రమై - మోవగన్ = మోయుటకు; అసహ్యంబు = రానివి; అయ్యెన్ = అయినవి; అతి = మిక్కలి; ఉగ్రము = భీకరమైనవి; ఐ = అయ్యి.

11-7-సీ.| ఈ = ఈ; రీతి - రీతిన్ = విధముగ; శ్రీకృష్ణుఁడేపారఁబూతనా - శ్రీ = గొప్పవాడైన; కృష్ణుడు = కృష్ణుడు; ఏపారన్ = అతిశయించి; పూతనా = పూతన; శకట = శకటాసురుడు; తృణావర్త = తృణాసురుడు; సాల్వ = సాల్వాధిపుడు; వత్స = వత్సాసురుడు; చాణూర = చాణూరుడు (మల్లుడు) ; ముష్టిక = ముష్టికుడు (మల్లుడు) ; ధేను = ధేనుకాసురుడు; ప్రలంబకదైత్యాఘు - ప్రలంబకదైత్య = ప్రలంబాసురుడు; అఘ = అఘాసురుడు; శిశుపాల = శిశుపాలుడు; దంతవక్త్ర = దంతవక్త్రుడు; కంస = కంసుడు; పౌండ్రాదిక - పౌండ్రక = పౌండ్రకవాసుదేవుడు; ఆదికన్ = మున్నగువారిని;

**ఖండనంబొనరించి** - ఖండనంబు = సంహారము; ఒనరించి = చేసి; **యటమీఁదఁగురుబలంబణఁచి** - అటమీద = ఆ తరువాత; కురు = కౌరవుల యొక్క; బలంబున్ = సైన్యాలను; అణచి = అణచివేసి; **మఱియు** - మఱియున్ = మరియు; **ధర్మజునభిషిక్తుఁదనరఁగాఁజేసిననతఁడు** - ధర్మజున్ = ధర్మరాజును; అభిషిక్తున్ = చక్రవర్తిగా అభిషేకము ; తనరగన్ = చక్కగా; చేసినన్ = చేయగా; అతడు = అతను; **భూపాలనంబమరఁజేసె** - భూ = రాజ్యము; పాలనంబున్ = పరిపాలించుట; అమరన్ = చక్కగా; చేసె = చేసెను.

11-7.1-తే.| **భక్తులగు** - భక్తులు = తన భక్తులు; అగు = ఐన; **యాదవేంద్రులఁబరఁగఁజూచి** - యాదవ = యాదవులలో; ఇంద్రులన్ = ఉత్తములను; పరగన్ = ప్రసిద్ధులగుట; చూచి = చూసి; **యన్యపరిభవమెఱుఁగరీయదువులనుచు** - అన్య = ఇతరులచే; పరిభవమున్ = ఓటమిని; ఎఱుగరు = పొందరు; ఈ = ఈ ప్రసిద్ధులైన; యాదవులు = యాదవులు; అనుచు = అని; **వీరిఁబరిమార్ప** - వీరిన్ = వీరిని; పరిమార్చన్ = సంహరించుటకు; **నేఁదక్క** - నేన్ = నేనే; తక్క = తప్పించి; వేఱొకండు = మరొక; **దైవమిఁక** - దైవము = దేవుడు; ఇక = ఇక ఎవరును; లేదు = లేడు; **త్రిభువనాంతరమునందు** - త్రిభువన = ముల్లోకముల; అంతరమునందు = లోను.

11-8-వ.| అని = అని; వితర్కించి = ఆలోచించుకొని; **జగదీశ్వరుండత్యున్నత** - జగదీశ్వరుండు = వాసుదేవుడ; అత్యున్నత = బాగాఎత్తైన; **వేణుకాననంబు** - వేణుకా = వెదురు చెట్ల; ఆననంబున్ = అడవిని; వాయు = గాలి; **వశంబుననొరసికొనననలంబుద్భవంబయి** - వశంబునన్ = వలన; ఒరసికొనన్ = రాసుకోవడంచేత; అనలంబు = నిప్పు; ఉద్భవంబు = పుట్టినది; అయి = అయ్యి; దహించు = కాల్చివేయు; **చందంబున** - చందంబునన్ = విధముగ; **యదుబలంబులకన్యోన్య** - యదు = యాదవ; బలంబుల = సైన్యాల; కున్ = కు; అన్యోన్య = పరస్పర; **వైరానుబంధంబులుగల్పించి** - వైరానుబంధంబున్ = విరోధభావాలు; కల్పించి = కల్పించి; **హతంబొనర్చెదనని** - హతంబు = సంహారము; ఒనర్చెదను = చేసెదను; అని = అని; **విప్రశాపంబు** - విప్ర = బ్రాహ్మణుల; శాపంబున్ = శాపమును; **మూలకారణంబుగాఁదలంచి** - మూలకారణంబుగా = కారణభూతమువలె; తలంచి = తయారుచేసి; **యదుబలంబులనడంచెనని** - యదు = యాదవ; బలంబున్ = సైన్యాలను; అడంచెన్ = అణచివేసెను; అని = అని; పలికిన = చెప్పినట్టి; **మునివరునకు** - ముని = మునులలో; వరున్ = ఉత్తమున; కున్ = కు; **రాజేంద్రుండిట్లనియె** - రాజేంద్రుండు = మహారాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-9-క.| **హరిపాదకమల** - హరి = కృష్ణుని; పాద = పాదములనెడి; కమల = పద్మముల; **సేవాపరులగు** - సేవాపరులు = కొలుచువారు; అగు = ఐన; **యాదవులకెట్లు** - యాదవులు = యాదవులు; కిన్ = కి; ఎట్లు = ఎలా; **బ్రాహ్మణశాప** - బ్రాహ్మణ = విప్రుల; శాప = శాపము; **స్ఫురణంబు** - స్ఫురణంబున్ = తగులుట, ఉదయించుట; **సంభవించెనో** - సంభవించెనో = కలిగినదో; **యరయఁగ** - అరయగన్ = వివరముగ; **సంయమివరేణ్య** - సంయమి = మునులలో {సంయమి - సంయమనము కలవాడు, ఋషి}; వరేణ్య = మిక్కలి ఉత్తముడా; **యానతియీవే** - ఆనతి యీవే = తెలుపుము.

11-10-క.| అనిన = అని అడుగగా ; జనపాలునకునిట్లని - జనపాలున్ = రాజు పరీక్షిత్తున ; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అని = అని; సంయమికులవరేణ్యుఁడతి - సంయమి = ఋషులు; కుల = అందరిలో; వరేణ్యుడు = ఉత్తముడు; అతి = మిక్కిలి; మోదముతో - మోదము = సంతోషము; తోన్ = తోటి; వినుమని - వినుము = వినవలసినది; అని = అని చెప్పి; చెప్పఁగఁదొడఁగెను - చెప్పన్ = చెప్పుట; తొడగెన్ = మొదలిడెను; ఘనతర = మిక్కలిగొప్పదైన; గంభీర = గంభీరమైన; వాక్ప్రకాశస్ఫురణన్ - వాక్ = పలుకుల; ప్రకాశ = ప్రకటన; స్ఫురణన్ = కలుగునట్లు.

11-11-వ.| నిరుపమసుందరంబయిన - నిరుపమ = సాటిలేని; సుందరంబు = అందమైనది; అయిన = ఐన; శరీరంబు = తనువు; ధరియించి = తాల్చి; సమస్తకర్మతత్పరుండై - సమస్త = అన్ని; కర్మ = కర్మలందు; తత్పరుండు = ఆసక్తి కలవాడు; ఐ = అయ్యి; పరమేశ్వరుండు = కృష్ణుడు; యదువులనడంగింపఁదలఁచు - యదువులన్ = యాదవులను; అడంగింపన్ = అణచివేయవలెనని; తలచు = భావించెడి; సమయంబున - సమయంబునన్ = సమయమునందు; జటావల్కల - జట = జడలు కట్టిన శిరోజాలు ; వల్కల = నారబట్టలు; కమండలుధారులును - కమండలున్ = కమండలములు; ధారులున్ = ధరించినవారు; రుద్రాక్షభూతిభూషణ - రుద్రాక్ష = రుద్రాక్షలు; భూతి = విభూతి; భూషణ = అలంకారములు; ముద్రాముద్రితులునుగృష్ణాజినాంబరులునునగు - ముద్రా = చిహ్నములు; ముద్రితులునున్ = అలంకరించుకొన్నవారు; కృష్ణాజినా = నల్లజింకతోలు; అంబరులునున్ = వస్త్రములుధరించినవారు; అగు = ఐన; విశ్వామిత్రాసిత - విశ్వామిత్ర = విశ్వామిత్రులు; అసిత = అసితుడు; దుర్వాసోభృగ్వంగిరఃకశ్యప - దుర్వాసః = దుర్వాసుడు; భృగు = భృగువు; అంగిరస = అంగిరసుడు; కశ్యప = కశ్యపుడు; వామదేవ = వామదేవుడు; వాలఖిల్యాత్రి - వాలఖిల్య = వాలఖిల్యుడు; అత్రి = అత్రి; వసిష్ఠ = వసిష్ఠుడు; నారదాది - నారద = నారదుడు; ఆది = మున్నగు; మునివరులు - ముని = మునులలో; వరులు = ఉత్తములు; స్వేచ్ఛావిహారంబున - స్వేచ్ఛా = ఇష్టానుసారముగ; విహారంబునన్ = విహరించుచు; ద్వారకానగరంబునకరుదెంచి - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమున; కున్ = కు; అరుదెంచి = వచ్చి; యందు - అందు = అక్కడ.

11-12-సీ.| ఘనుని = గొప్పవానిని; శ్రీకృష్ణునిఁగౌస్తుభాభరణునిఁగర్ణకుండలయుగ్మ - శ్రీ = మహనీయమైన; కృష్ణునిన్ = కృష్ణుడుని; కౌస్తుభ = కౌస్తుభమణిని; ఆభరణునిన్ = ధరించినవానిని; కర్ణకుండల = చెవికమ్మల; యుగ్మ = జత(తోప్రకాశించెడి); ఘనకపోలుఁబుండరీకాక్షునంభోధరశ్యామునిఁగలితనానారత్న - ఘన = గొప్ప; కపోలున్ = చెంపలుగలవానిని; పుండరీకాక్షున్ = పద్మనయనుని; అంభోధర = మేఘమువలె; శ్యామునిన్ = నల్లనివానిని; కలిత = ధరించిన; నానా = అనేక; రత్న = మణులు పొదిగిన ;ఘన = గొప్ప; కిరీటునాజానుబాహు - కిరీటున్ = కిరీటము కలవానిని; ఆజానుబాహు = మంచిపొడగరిని {ఆజానుబాహువు - ఆజాను (మోకాళ్ళ వరకు కల) బాహువు (చేతులు కలవాడు), సుందరుడు}; నిరర్గళాయుధహస్తు - నిరర్గళ = అడ్డులేని; ఆయుధ = ఆయుధములను; హస్తున్ = ధరించినవానిని; శ్రీకరపీతకౌశేయవాసు - శ్రీకర = శుభకరమైన; పీత = పచ్చని; కౌశేయ = పట్టుబట్టలు; వాసున్ = కట్టుకొన్నవానిని; రుక్మిణీనయనసరోజదివాకరు - రుక్మిణీ = రుక్మిణీదేవి యొక్క ; నయన = కన్నులను; సరోజ =

పద్మములకు {సరోజము - సరస్సున పుట్టినది , పద్మము}; దివాకరున్ = సూర్యుని వంటివానిని {దివాకరుడు - పగటికి కారణమైనవాడు, సూర్యుడు}; బ్రహ్మాదిసురసేవ్యపాదపద్ము - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మున్నగు; సుర = దేవతలచే; సేవ్య = కొలవబడుతున్న; పాద = పాదములు అను; పద్మున్ = పద్మములు కలవాడు.

11-12.1-తే.| దుష్టనిగ్రహ - దుష్ట = చెడ్డవారిని; నిగ్రహ = శిక్షించుట; శిష్టసంతోషకరణుఁగోటి - శిష్ట = మంచివారిని; సంతోష = సంతోషము; కరణున్ = కలిగించువాడు; కోటి = కోటిమంది; మన్మథలావణ్యకోమలాంగునార్తజన - మన్మథ = మన్మథులతో తులతూగు; లావణ్యున్ = లావణ్యము కలవానిని; కోమల = మృదువైన; అంగు = శరీరము కలవానిని; ఆర్త = ఆర్తులైన; జన = వారిని; రక్షణైక - రక్షణ = కాపాడుటలో; ఏక = ముఖ్యమైన; విఖ్యాత = ప్రసిద్ధమైన; చరితుఁగనిరి - చరితున్ = ప్రవర్తన కలవానిని; కనిరి = చూసిరి; కరుణాసముద్రుని - కరుణా = దయకు; సముద్రునిన్ = సముద్రమువంటివానిని; ఘనులు = గొప్పవారు; మునులు = ఋషులు.

11-13-క.| వచ్చిన = వచ్చినట్టి; మునిసంఘములకు - ముని = మునుల; సంఘములు = సమూహముల; కున్ = కు; విచ్చలవిడినర్ఘ్యపాద్యవిధులొనరింపన్ - విచ్చలవిడిన్ = అత్యుత్సాహముతో; అర్ఘ్య = చేతులు కడుగు; పాద్య = కాళ్ళు కడుగు; విధులు = మర్యాదలు; ఒనరింపన్ = చేసిన తరువాత ; మెచ్చఁగు - మెచ్చు = మేలిమి; అగు = ఐన; కనకాసనములనచ్చుగఁగూర్చుండి - కనక = బంగారపు; ఆసనములన్ = ఆసనాలమీద; అచ్చుగన్ = చక్కగా; కూర్చుండి = ఆసీనులై; వనరుహాక్షునితోడన్ - వనరుహాక్షుని = కృష్ణుని {వనరుహాక్షుడు - వనరుహ (పద్మాలలాంటి) అక్షుడు (కన్నులు కలవాడు), కృష్ణుడు}; తోడన్ = తోటి.

11-14-క.| జనములు = ప్రజలు; నిను = నిన్ను; సేవింపని = కొలువని; దినములు = రోజులు; వ్యర్థంబులగుచుఁదిరుగుచునుండుందనువులు - వ్యర్థంబులు = వృథాయైనవి; అగుచున్ = ఔతు; తిరుగుచునుండున్ = జరుగుతుంటాయి; తనువులు = దేహాలు; నిలుకడగావఁట - నిలుకడ = స్థిరమైనవి; కావు = లేదు; అట = అట; వనములలోనున్ననైన - వనములు = అడవుల; లోన్ = అందు; ఉన్ననైనన్ = ఉన్నప్పటికిని; వనరుహనాభా = కృష్ణా {వనరుహనాభుడు - పద్మనాభుడు, విష్ణువు}.

11-15-క.| తరణంబులు = దాటించెడి తెప్పలు ; భవజలధికి - భవ = సంసార; జలధి = సముద్రమున; కిన్ = కు; హరణంబులు = హరించెడివి; దురితలతలకాగమములకాభరణంబులార్తజనులకు - దురిత = పాపాలు అనెడి; లతలు = తీవెల; కిన్ = కు; ఆగమములు = వేదాల; కిన్ = కు; ఆభరణంబులు = అలంకారములు; ఆర్త = ఆర్తులైన; జనులు = వారి; కున్ = కు;శరణంబులు = రక్షించునవి; నీదు = నీ యొక్క; దివ్యచరణంబు - దివ్య = దివ్యమైన; చరణంబు = పాదములు; లీలన్ = లీలవలె.

11-16-మత్త.| ఒక్క = ఒక్కొక; వేళను = మాటు; సూక్ష్మరూపమునొందుదీవణుమాత్రమై - సూక్ష్మ = చాలాచిన్న; రూపమున్ = స్వరూపమును; ఒందుదు = పొందుతావు; అణుమాత్రము = అణువంతవాడవు; ఐ = అయ్యి; యొక్క -

ఒక్క = ఒక్కొక; వేళను = మాటు; స్థూలరూపమునొందుదంతయు - స్థూల = మిక్కలి పెద్ద; రూపమున్ = స్వరూపమును; ఒందుదు = పొందుతావు; అంతయు = సమస్తము; నీవయై - నీవ = నీవుమాత్రమే; ఐ = అయ్యి; పెక్కురూపులుదాల్తు - పెక్కు = అనేకమైన; రూపులు = స్వరూపాలు; తాల్తు = ధరించెదవు; నీదగుపెంపు - నీది = నీదైనట్టిది; అగు = ఐన; పెంపు = అతిశయము; మాకు - మేము = మా; కున్ = కు; నుతింపఁగానక్కజంబగుచున్నదేమనననంబుజాక్ష - నుతింపగాన్ = స్తుతిస్తుండగా; అక్కజంబు = ఆశ్చర్యము; అగుచున్నది = కలిగిస్తున్నది; ఏమనన్ = ఏమి అనలము; అంబుజాక్ష = కృష్ణా {అంబుజాక్షుడు - పద్మముల వంటి కన్నులు కలవాడు, కృష్ణుడు}; రమాపతీ = కృష్ణా {రమాపతి - రమ (లక్ష్మీదేవి యొక్క) పతి (భర్త), విష్ణువు}.

11-17-క.| శ్రీనాయక = కృష్ణా {శ్రీనాయకుడు - శ్రీ (లక్ష్మీదేవికి, సంపదలకు) నాయకుడు, విష్ణువు}; నీ = నీ యొక్క; నామము = పేరు; నానాభవరోగకర్మనాశమునకు - నానా = అనేకమైన; భవ = జన్మలు అనెడి; రోగ = జబ్బులను; కర్మ = కర్మలను; నాశమున్ = నశింపజేయుట; కున్ = కు; విన్నాణంబగునౌషధమిది - విన్నాణంబు = మిక్కలినాణ్యమైనది; అగు = ఐన; ఔషధము = మందు; ఇది = ఇది;కానరు = తెలుసుకొనలేకున్నారు; దుష్టాత్ములకట - దుష్టాత్ములు = దుష్టులు; అకట = అయ్యో; కంజదళాక్షా = కృష్ణా {కంజదళాక్షుడు - కంజ (పద్మముల) దళ (రేకుల వంటి) అక్ష (కన్నులు కలవాడు) కృష్ణు}.

11-18-వ.| అని = అని; యనేకవిధంబులంబ్రస్తుతించిన - అనేక = ఎన్నో; విధంబులన్ = విధాల; ప్రస్తుతించిన = స్తుతించిన; మునివరులంగరుణాకటాక్ష - ముని = మునులలో; వరులన్ = ఉత్తములను; కరుణా = దయగల; కటాక్ష = కడకంటి; వీక్షణంబుల - వీక్షణంబులన్ = చూపులతో; నిరీక్షించి = చూసి; పుండరీకాక్షుండిట్లనియె - పుండరీకాక్షుండు = కృష్ణుడు {పుండరీకాక్షుడు - పద్మాక్షుడు, కృష్ణుడు}; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; మదీయధ్యాన - మదీయ = నా యొక్క; ధ్యాన = ధ్యానము; నామస్మరణంబులు - నామ = పేరును; స్మరణంబులు = జపించుటలు; భవరోగహరణంబులును - భవ = పునర్జన్మములను; రోగ = రోగమునకు; హరణంబులును = తొలగించునవి; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్రాదిక - రుద్ర = పరమశివుడు; ఆదిక = మున్నగువారిని; శరణంబులును = రక్షించునవి; మంగళకరణంబులునునగుననియును - మంగళ = శుభములను; కరణంబులును = కలిగించెడివి; అగును = ఔను; అనియును = అని; నా = నా యొక్క; రూపంబులైన - రూపంబులు = స్వరూపములు; ఐన = అయిన; మేదినీసురుల = విప్రుల; పరితాపంబులఁబరిహరించు - పరితాపంబులన్ = బాధలను; పరిహరించు = తొలగించెడి; పురుషులనైశ్వర్యసమేతులంగాఁజేయుదుననియును - పురుషులన్ = వారిని; ఐశ్వర్య = ఐశ్వర్యము; సమేతులన్ = కలిగినవారి; కాన్ = అగునట్లు; చేయుదును = చేసెదను; అనియును = అని; యోగీశ్వరేశ్వరుండయిన - యోగి = ఋషులలో; ఈశ్వర = ఉత్తములైనవారిలో; ఈశ్వరుండు = ఉత్తముడు; అయిన = ఐన; యాశ్వరుండానతిచ్చి - ఈశ్వరుండు = కృష్ణుడు; ఆనతిచ్చి = చెప్పి; యనంతరంబ - అనంతరంబ = తరువాత; మీరలిచ్చటికి - మీరలు = మీరు; ఇచ్చటి = ఇక్కడ; కిన్ = కు; వచ్చిన = వచ్చినట్టి; ప్రయోజనంబేమి - ప్రయోజనంబు = కారణము; ఏమి = ఏమిటి; యనిన - అనినన్ = అని అడుగగా; వారలు = వారు; భవదీయ = నీ యొక్క; పాదారవిందసందర్శనార్థంబుకంటె - పాద = పాదములు అనెడి; అరవింద = పద్మములను; సందర్శన = దర్శించుట; అర్థంబు = ప్రయోజనము; మిక్కిలి - మిక్కలి =

అధికమైన; **విశేషంబొండెద్ది** - విశేషంబు = విశేషము; ఒండు = మరొకటి; ఎద్ది = ఏముంది; **యని** - అని = అని; **వాసుదేవవదనచంద్రామృతంబు** - వాసుదేవ = కృష్ణుని; వదన = మోము అనెడి ; చంద్ర = చంద్రుని; అమృతంబున్ = అందాన్ని, ప్రకాశాన్ని; **నిజనేత్రచకోరంబులంగ్రోలి** - నిజ = తమ; నేత్ర = కన్నులు అనెడి; చకోరంబులన్ = చకోరపక్షులతో; క్రోలి = తాగి; **యథేచ్ఛా** - యథేచ్ఛా = ఇష్టానుసార; **విహారులై** - విహారులు = విహరించెడివారు; ఐ = అయ్యి; **ద్వారకానగరంబునకనతి** - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమున; కున్ = కు; అనతి = ఎక్కువగాని; **దూరంబుననుండు** - దూరంబునన్ = దూరములో; ఉండు = ఉన్నట్టి; **పిండారకంబనునొక్క** - పిండారకంబు = పిండారకము; అను = అనెడి; ఒక్క = ఒకానొక; **పుణ్యతీర్థంబునకరిగిరంత** - పుణ్యతీర్థంబున్ = పుణ్యతర్థమున; కున్ = కు; అరిగిరి = వెళ్ళిరి; అంత = అప్పుడు.

11-19-క.| దర్పించి = పొగరెక్కి; యాదవులు = యాదవులు; తమ = వారి యొక్క; **నేర్పునఁగొమరారు** - నేర్పునన్ = నేర్పరితనముతో; కొమరారు = చక్కటి; **సాంబు** - సాంబున్ = సాంబుడుని; **నెలఁతుకరూపంబేర్పడ** - నెలతుక = స్త్రీ; రూపంబు = వేషము; ఏర్పడ = వేసి; **శృంగారించియుఁగర్పూరసుగంధి** - శృంగారించియున్ = అలంకరించి; కర్పూర = కర్పూరపు; సుగంధ = తావిగలామె; **పోల్కిఁగావించి** - పోల్కిన = వలె; కావించి = చేసి; **యొగిన్** - ఒగిన్ = శీఘ్రమే.

11-20-ఉ.| **మూఁకలుగూడి** - మూకలుగూడి = గుంపులుకట్టి; యాదవులు = యాదవులు; **ముందటఁబెట్టుక** - ముందటన్ = ఎదురుగా; పెట్టుక = ఉంచుకొని; **యార్చి** - ఆర్చి = ఆడుతు; **నవ్వుచుంబోకలఁబోవుచున్** - నవ్వుచున్ = నవ్వుతు; పోకలబోవుచున్ = విలాసాలు చూపుచు; **మునిసమూహముకొయ్యన** - ముని = మునుల; సమూహము = సంఘమున; కున్ = కు; ఒయ్యన = తిన్నగా; **సాఁగి** - సాగి = సాగిలపడి; **మ్రొక్కుచుంబ్రాకటమైన** - మ్రొక్కుచున్ = నమస్కరించుచు; ప్రాకటము = స్పుటముగనున్నది; ఐన = అయిన; **యీ** - ఈ = ఈ యొక్క; సుదతి = వనిత యొక్క {సుదతి - మంచి దంతములు కలామె, స్త్రీ}; భారపు = బరువైన; **గర్భమునందుఁబుత్త్రుఁడో** - గర్భమున = కడుపు; అందున్ = లోనున్నవాడు; పుత్రుడో = మగపిల్లవాడో; **యేకతమందు** - ఏకతము = మీ భావన; అందున్ = లో; **బాలికయో** - బాలికయో = ఆడపిల్లయో; **యేర్పడఁజెప్పుడటన్ననుగ్రులై** - యేర్పడన్ = విడమర్చి; చెప్పుడు = తెలుపండి; అట = అని; అనన్నన్ = అడుగగా; ఉగ్రులు = మిక్కలి కోపగించినవారు; ఐ = అయ్యి.

11-21-క.| **యదుడింభకులనుగనుఁగొని** - యదు = యాదవ; డింభకులను = బాలురను; కనుంగొని = చూసి; **మదయుతులై** - మదయుతులు = మదంతో మైమరచి; **వచ్చిరనుచు** - వచ్చిరి = వచ్చారు; అనుచు = అని; **మదిలో** - మది = మనసుల; లోన్ = అందు; **రోషంబొదవఁగనుఁగొనల** - రోషంబు = కోపము; పొదవన్ = ఉదయించగా; కనుగొనల = కడగంట; నిప్పులు = నిప్పులను; **సెదరఁగ** - చెదరగ = చెరగుతు; హాస్యంబు = వేళాకోము; **సనునె** - చనునె = తగినదా; **చేయఁగననుచున్** - చేయగన్ = చేయుట; అనుచున్ = అంటూ.

11-22-క.| **వాలాయము** - వాలయము = అవశ్యము; **యదుకుల** - యదు = యాదవ; కుల = కులమును; **నిర్మూలకరంబైనయట్టి** - నిర్మూలకరంబు = నాశనంచేసెడిది; ఐనయట్టి = అయినట్టి; **ముసలంబొకటి** - ముసలంబు = రోకలి; ఒకటి = ఒకానొకటి; ఈ = ఈ యొక్క; **బాలికకుదయించునుబొండాలస్యము** - బాలిక = యువతి; కున్ = కు; ఉదయించును = పుట్టును; పొండు = వెళ్ళండి; ఆలస్యము = ఆలస్యం; **లేదటంచునటఁబల్కుటయున్** - లేదు = లేదు; అటంచున్ = అనుచు; పల్కుటయున్ = పలికిరి.

11-23-వ.| **మదోద్రేకులైన** - మద = గర్వము; ఉద్రేకులు = రెచ్చినవారు; ఐన = అయిన; **యాదవబాలకులు** - యాదవు = యదు; బాలకులు = యువకులు; **మునిశాపభీతులై** - ముని = మునుల; శాప = శాపముచే; భీతులు = భయపడినవారు; ఐ = అయ్యి; వడవడ = వడవడమని; **వడంకుచు** - వడంకుచున్ = వణకిపోతూ; **సాంబకుక్షినిబద్ధ** - సాంబ = సాంబుని యొక్క; కుక్షిన్ = కడుపునకు; నిబద్ధ = కట్టబడిన; చేల = బట్ట; **గ్రంథి** - గ్రంథిన్ = ముడి; విమోచనంబు = విప్పుట; **సేయు** - చేయు = చేసెడి; **సమయంబున** - సమయంబునన్ = సమయమునందు; **ముసలంబొక్కటి** - ముసలంబు = రోకలి; ఒక్కటి = ఒకటి; **భూతలపతితంబయిన** - భూతల = నేలపైన; పతితంబు = పడినది; అయిన = కాగా; **విస్మయంబునొంది** - విస్మయంబు = ఆశ్చర్యము; **దానింగొనిచని** - దానినన్ = దానిని; కొనిచని = తీసుకుపోయి; దేవకీనందను = కృష్ణుని; **సన్నిధానంబునంబెట్టి** - సన్నిధానంబునన్ = దగ్గర; పెట్టి = పెట్టి; **యెఱింగించిననతండాత్మకల్పిత** - ఎఱింగించినన్ = తెలుపగా; అతండు = అతను; ఆత్మ = తనచేతనే; కల్పితంబు = ఏర్పరచిన; **మాయారూపంబగుట** - మాయా = మాయ చేత; రూపంబు = రూపుదిద్దుకొన్నది; అగుటన్ = ఐ ఉండుట; **యెఱింగియునెఱుంగని** - ఎఱింగియున్ = తెలిసి ఉన్నప్పటికి; ఎఱుంగని = తెలియనివాని; **తెఱంగున** - తెఱంగునన్ = విధముగ; **వారలంజూచి** - వారలన్ = వారిని; చూచి = చూసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-24-క.| మది = బుద్ధి; **సెడి** - చెడి = నశించి; **కన్నులుగానక** - కన్నులు = కళ్ళు; కానక = కనబడక; **మదయుతులై** - మద = గర్వము, పొగరు; యుతులు = ఎక్కినవారు; ఐ = అయ్యి; **మునులఁగల్లమాటలఁజెనయంగదిసి** - మునులన్ = ఋషులతో; కల్ల = అబద్ధపు; మాటలు = మాటలుతో; చెనయన్ = ఎదుర్కొనుటకు; కదిసి = చేరి; **కులక్షయకారణ** - కుల = వంశమునకు; క్షయ = నాశన; కారణ = కారణభూతము; **విదితంబగు** - విదితంబు = కలిగించెడిది; అగు = అయ్యెడి; **శాపమొందు** - శాపమున్ = శాపమును; ఒందు = పొందెడి; **వెఱ్ఱులుఁగలరే** - వెఱ్ఱులు = వెఱ్ఱివారు; కలరే = ఎక్కడైనా ఉంటారా.

11-25-క.| **ధరణీసురశాపమునకు** - ధరణీసుర = విప్రుల; శాపమున్ = శాపమున; కున్ = కు; **హరిహరబ్రహ్మాదులైననడ్డముగలరే** - హరి = విష్ణుమూర్తి; హర = పరమశివుడు; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులు = మున్నగువారు; ఐనన్ = అయినప్పటికి; అడ్డము = అడ్డకొన; కలరే = సమర్థులా, కాదు; **నరులనఁగనెంత** - నరులు = మానవులు; అనగన్ = అనగా; ఎంత = ఏపాటి; **వారలుగరమరుదుగఁబూర్వజన్మకర్మముఁద్రోవన్** - వారలు = వారు;

కరము = మిక్కలి; అరుదుగ = అద్భుతముగ; పూర్వజన్మ = జన్మజన్మల సంచిత; కర్మమున్ = కర్మముల ఫలమును; త్రోవన్ = తొలగించుటకు;

11-26-వ.| అదిగావున = అందుచేత; యతి = మహామునులను; **నిందాపరత్వంబున** - నిందా = నిందించు; పరత్వంబునన్ = ఆసక్తివలన; **యదువంశనాశంబగు** - యదు = యాదవుల; వంశ = వంశములకు; నాశంబు = నాశనము; అగున్ = కలుగును; **సందియంబులేదని** - సందియంబు = అనుమానము; లేదు = లేదు; అని = అని; పరమేశ్వరుండు = కృష్ణుడు {పరమేశ్వరుడు - అత్యున్నతమైన ఈశ్వరుడు , విష్ణువు}; **వారలంజూచి** - వారలన్ = వారిని; చూచి = చూసి; సముద్ర = సాగరము {సముద్రము - చంద్రోదయము వలన వృద్ధిపొందునది , కడలి}; **తీరంబుననొక్క** - తీరంబునన్ = ఒడ్డునందు; ఒక్క = ఒకానొక; **మహాపర్వతంబున్నది** - మహా = గొప్ప; పర్వతంబు = పర్వతము; ఉన్నది = ఉంది; **యందునుండునత్యుచ్ఛ్రయ** - అందు = దానిలో; ఉంచు = ఉండెడి; అతి = మిక్కిలి; ఉచ్ఛ్రయ = ఎత్తైనది; **విశాలభీషణంబగు** - విశాల = పెద్ద; భీషణంబు = భయంకరమైన; పాషాణంబున = బండరాతి పైన; మీ = మీ యొక్క; **భుజాబలంబుచేతనీ** - భుజాబలంబు = బాహుబలము; చేత = వలన; ఈ = ఈ యొక్క ; **ముసలంబుదివిచి** - ముసలంబున్ = రోకలిని; తివిచి = అరగదీసి; దీని = దీని; **చూర్ణంబు** - చూర్ణంబును = పొడిని; సింధు = కడలి; **కబంధంబులఁగలిపి** - కబంధంబులన్ = నీటిలో; కలిపి = కలిపేసి; రండు = రండి; **పొండని** - పొండు = వెళ్ళండి; అని = అనుచు; **జగద్విభుండైన** - జగత్ = లోకమునకు; విభుండు = ప్రభువు; ఐన = అయినట్టి; కృష్ణుండు = కృష్ణుడు; **వారునట్ల** - వారున్ = వారలు; అట్ల = అలానే; చేసి = చేసి; **తత్కీలితంబయిన** - తత్ = ఆ యొక్క; కీలితంబు = మిగిలిపోయినది; అయిన = ఐన; **లోహఖండంబును** - లోహ = ఇనప; ఖండంబునున్ = ముక్కను; సరకుగొనక = లెక్కచేయక; **సాగరంబునఁబడవైచినొక్క** - సాగరంబునన్ = సముద్రాలలో; పడవేయగా = పడవేయగా; యొక్క = ఒకానొక; ఝషంబు = చేప; గ్రసించిన = మింగగా; **దానినొక్క** - దానిన్ = దానిని; ఒక్క = ఒకానొక; **లుబ్ధకుండు** - లుబ్ధకుండు = బోయవాఁడు; **జాలమార్గంబునఁబట్టికొని** - జాల = వలవేసెడి; మార్గంబునన్ = విధానముతో; పట్టికొని = పట్టుకొని; **తదుదరగతంబయిన** - తత్ = దాని; ఉదర = కడుపులోనున్నది; అయిన = ఐన; **లోహఖండంబుదెచ్చి** - లోహఖండంబున్ = లోహపుముక్కను; తెచ్చి = తీసుకొచ్చి; **బాణాగ్రంబున** - బాణ = బాణమునకు; అగ్రంబునన్ = చివర; **ముల్కిగానొనర్చెనని** - ముల్కి = ములుకి; కాన్ = అగునట్లు; ఒనర్చెను = చేసెను; అని = అని; **తత్కథావృత్తాంతంబు** - తత్ = ఆ; కథా = కథా; వృత్తాంతంబు = విషయము; **సెప్పిన** - చెప్పినిన్ = చెప్పగా; **బాదరాయణింగనుంగొని** - బాదరాయణిన్ = శుకుని {బాదరాయణి - బాదరాయణుని కుమారుడు, శుకుడు}; కనుగొని = చూసి; **రాజేంద్రుండిట్లనియె** - రాజేంద్రుండు = పరీక్షిన్మహారాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-27-క.| **చిత్తంబే** - చిత్తంబు = మనసు; ఏ = ఏ; **క్రియ** - క్రియన్ = విధముగ; **నిలుచుంజిత్తజగురు** - నిలుచున్ = నిలబడును; చిత్తజగురు = విష్ణుమూర్తి {చిత్తజగురువు - చిత్తజు (మన్మథుని) గురువు (తండ్రి), విష్ణువు}; **పాదపద్మ** - పాద = పాదములనెడి; పద్మ = పద్మముల; సేవ = కొలచుటందు; సదా = ఎల్లప్పుడు; **యత్యుత్తమమని** - అత్యుత్తమము = అతి

ఉత్తమమైనది; అని = అని; వసుదేవుఁడు - వసుదేవుడు = వసుదేవుడు; చిత్తముఁదగ - చిత్తమున్ = మనసును; తగన్ = చక్కగ; నిల్పి = లగ్నమైనదిగా; యెట్లు - ఎట్లు = ఎలా; సెందె - చెందెన్ = పొందెను; మునీంద్రా - ముని = మునులలో; ఇంద్ర = శ్రేష్ఠుడా.

11-28-వ.| అని = అని; యడిగిన - అడిగినన్ = అడుగగా; రాజునకు - రాజున్ = రాజున; కున్ = కు; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-29-క.| వినుము = వినుము; నృపాలక = రాజా; సెప్పెద - చెప్పెదన్ = తెలియజెప్పెదను; ఘనమై - ఘనము = గొప్పది; ఐ = అయ్యి; విలసిల్లు = ప్రసిద్ధమైన; పూర్వకథగలదదియున్ - పూర్వకథ = పాతగాథ; కలదు = ఉన్నది; అదియున్ = దానిని; మును = పూర్వము; ద్వారకకేతెంచియునొనరఁగ - ద్వారక = ద్వారకానగరమున; కున్ = కు; ఏతెంచి = వచ్చి; ఒనరగన్ = చక్కగ; నారదుఁడుగృష్ణునొయ్యనఁగాంచెన్ - నారదుడు = నారదుడు; కృష్ణున్ = శ్రీకృష్ణుని; ఒయ్యనన్ = చక్కగా; కాంచెన్ = సందర్శించెను.

11-30-వ.| అట్లు = ఆ విధముగ; దేవముని = నారదుడు; కృష్ణసందర్శనార్థంబరుగుదెంచి - కృష్ణ = కృష్ణుని; సందర్శన = చూచుటకు; అరుగుదెంచి = వచ్చి; తద్గృహాభ్యంతరమునకరిగిన - తత్ = అతని; గృహ = ఇంటి; అభ్యంతరమున్ = లోని; కిన్ = కి; అరిగిన = తీసుకు వెళ్ళగా ; వసుదేవుండమ్మునీంద్రునినర్ఘ్యపాద్యాదివిధులంబూజించి - వసుదేవుండు = వసుదేవుడు; ఆ = ఆ ప్రసిద్ధమైన; ముని = మునులలో; ఇంద్రున్ = శ్రేష్ఠుని; అర్ఘ్య = చేతులుకడుగుట; పాద్య = కాళ్ళు కడుగుట; ఆది = మున్నగు; విధులన్ = మర్యాదలతో; పూజించి = గౌరవించి; కనకాసనాసీనుంగావించి - కనక = బంగారపు; ఆసన = పీఠముపై; ఆసీనున్ = కూర్చున్నవానిగా; కావించి = చేసి; యుచిత - ఉచిత = తగిన; కథావినోదంబులంబ్రొద్దుపుచ్చుచునిట్లనియె - కథా = వృత్తాంతములుచెప్పు; వినోదంబులన్ = వినోదములతో; ప్రొద్దుపుచ్చుచున్ = కాలముగడుపుతు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; యే - ఏ = ఏ; నరుండు = మానవుడు; నారాయణచరణసరసీరుహ - నారాయణ = విష్ణుమూర్తి; చరణ = పాదములనెడి; సరసీరుహ = పద్మముల; భజన = భజనచేయుటను; నిరంతరంబునొందండట్టివానికి - నిరంతరంబు = ఎల్లప్పుడు; ఒందండు = పొందడో; అట్టి = అటువంటి; వాని = అతని; కిన్ = కి; మృత్యువు = మరణము; సన్నిహితంబై - సన్నిహితంబు = సమీపములోనున్నది; ఐ = అయ్యి; యుండు - ఉండున్ = ఉండును; నీ = నీ యొక్క ; దర్శనంబునంగృతార్థుండనైతినచ్యుతానంత - దర్శనంబునన్ = సందర్శించుటచేత; కృతార్థుండను = కృతార్థుడను; ఐతిన్ = అయ్యాను; అచ్యుత = కృష్ణ {అచ్యుతుడు - చ్యుతము లేనివాడు, విష్ణువు}; అనంత = కృష్ణ {అనంతుడు - అంతములేని శాశ్వతుడు , విష్ణువు}; గోవింద = కృష్ణ {గోవిందుడు - గోవులకు ఒడయుడు, విష్ణువు}; నామస్మరణైకాగ్రచిత్తులైన - నామ = అనెడి పేర్లను; స్మరణ = మననము చేయుటందు; ఏకాగ్ర = లగ్నమైన; చిత్తులు = మనసులు కలవారు; ఐన = అయిన; మీవంటి - మీ = మీ; వంటి = లాంటి; పుణ్యపురుషుల - పుణ్య = సుకృత; పురుషులు = ఆత్ములుతో; సమాగమంబున - సమాగమంబునన్ = కలిసి యుండుటచేత; లోకులు = ప్రజలు; సుఖాశ్రయులలయి - సుఖా = సుఖము, ఆనందము; ఆశ్రయులు = కలవారు; అయి = ఐ; యుండుదురు - ఉండుదురు =

ఉంటారు; **దేవతాభజనంబు** - దేవతా = దేవతలను; భజనంబు = పూజించుట; **సేయువారిని** - చేయు = చేసెడి; వారిని = జనులను; **గీర్వాణులుననుగ్రహింతురట్లు** - గీర్వాణులునున్ = దేవతలు; అనుగ్రహింతురు = అనుగ్రహిస్తారు; అట్లు = అలా; సజ్జనులును = మంచివారు; **దీనవత్సలులునగు** - దీన = దీనుల ఎడ; వత్సలులును = వాత్సల్యము కలవారు; అగు = ఐన; వారలు = వారు; **పూజనాది** - పూజన = పూజించుట; ఆది = మున్నగు; **క్రియలచేనా** - క్రియల = సత్కార్యాల; చేన్ = తో; ఆ = ఆ యొక్క; దేవతలను = దేవతలను; భక్తి = భక్తి; **సేయుదురు** - చేయుదురు = చూపించెదరు; కావున = కనుక; **శ్రీమహాభాగవత** - శ్రీ = శుభకరమైన; మహాభాగవత = మహాభాగవతములోని; **కథాసమూహంబులఁగల** - కథా = కథల; సమూహంబులన్ = అన్నిటిలోను; కల = ఉన్నట్టి; **ధర్మంబులడిగెదనేయే** - ధర్మంబులు = సధర్మములను; అడిగెదన్ = అడుగుతాను; ఏయే = ఏయే; ధర్మంబులు = ధర్మకార్యములు; శ్రవణ = చెవులకు; **సుఖంబులుగా** - సుఖంబులు = సౌఖ్యమైనవి; కాన్ = అగునట్లు; వినిన = ఆలకించినచో; **దండధరకింకరతాడనంబులంబడక** - దండధర = యముని; కింకర = భటులచేత; తాడనంబులన్ = దెబ్బలబారిని; పడక = పడకుండా; **ముకుందచరణారవింద** - ముకుంద = నారాయణుని; చరణ = పాదములనెడి; అరవింద = పద్మముల; **వందనాభిలాషులయి** - వందనా = సేవించెడి; అభిలాషులు = ఆసక్తి కలవారు ; అయి = ఐ; **పరమపదప్రాప్తులగుదురా** - పరమపద = మోక్షమును; ప్రాప్తులు = పొందినవారు; అగుదురు = అగుదురో; ఆ = ఆ యొక్క ; **ధర్మంబులానతిమ్ముతొల్లి** - ధర్మంబులున్ = ధర్మములను; ఆనతిమ్ము = చెప్పుము; తొల్లి = పూర్వము; **గోవిందునింబుత్రుఁగాఁగోరి** - గోవిందునిన్ = నారాయణుని; పుత్రున్ = కుమారునిగా; కాన్ = అగుటను; కోరి = వరముకోరి; **ముక్తిమార్గంబెఱుంగలేక** - ముక్తిమార్గంబున్ = మోక్షమార్గమును; ఎఱుంగ = తెలిసికొన; లేక = లేకుండా; **దేవతామాయంజేసి** - దేవతా = భగవంతుని; మాయన్ = మాయ; చేసి = వలన; చిక్కి = చిక్కుకొని; **చిత్తవ్యసనాంధకారంబగు** - చిత్త = మానసు యొక్క; వ్యసన = వ్యసనములు అనెడి; అంధకారంబు = చీకటి; అగు = ఐన; **సంసారంబునందగులువడి** - సంసారంబునన్ = సంసారంలో; తగులుపడి = చిక్కుకొని; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **వాఁడ** - వాడన్ = వాడిని; **హరికథామృతంబు** - హరి = నారాయణుని; కథా = కథల సారము అనెడి ; అమృతంబు = అమృతమును; **వెల్లిగొల్పుమట్లయిన** - వెల్లిగొల్పుము = ప్రవహింపజేయుము; అట్లు = అలా; అయిన = అయినచో; **సుఖంబుగలుగుననిన** - సుఖంబున్ = సుఖములు; కలుగును = లభించును; అనిన = అనగా; వసుదేవ = వసుదేవునిచే; **కృతప్రశ్నుండైన** - కృతప్రశ్నుండు = అడగబడినవాడు; ఐన = అయిన; నారదుండు = నారదుడు; **వాసుదేవకథా** - వాసుదేవ = విష్ణుమూర్తి; కథా = గాథల; ప్రసంగ = గురించి; **సల్లాపహర్ష** - సల్లాప = చెప్పెడి; హర్ష = సంతోషముతో; **సమేతుండై** - సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **సంతసంబందనిట్లనియె** - సంతసంబు = ఆనందమును; అంది = పొంది; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-31-క.| **నను** - ననున్ = నన్ను; నీవు = నీవు; **సేయు** - చేయు = వేసెడి; ప్రశ్నము = ప్రశ్న; **జనసన్నుత** - జన = లోకులచే; సన్నుత = కీర్తింపబడువాడ; **వేదశాస్త్రసారాంశంబై** - వేద = వేదములు; శాస్త్ర = శాస్త్రముల; సారాంశంబు = ముఖ్య సారము; ఐ = అయ్యి; **ఘనమగు** - ఘనము = గొప్పది; అగు = ఐనట్టి; **హరిగుణ** - హరి = విష్ణుమూర్తి; గుణ =

గుణముల; కథనము = వృత్తాంతము; **వినుమని** - వినుము = వినుము; అని = అని; **వినిపింపఁదొడంగె** - వినిపింపన్ = చెప్ప; తొడంగె = మొదలిడెను; **వేడ్కదలిర్పన్** - వేడ్కన్ = వేడుక; తలిర్పన్ = చిగురించుచుండగా.

11-32-క.| **అతిపాపకర్ములైనను** - అతి = మిక్కలి; పాప = పాపపు; కర్ములు = పనులు చేయువారు ; ఐనను = అయినప్పటికి; సతతము = ఎల్లప్పుడు; **నారాయణాఖ్యశబ్దము** - నారాయణ = నారాయణ; ఆఖ్య = అనెడి; శబ్దమున్ = నామమును; **మదిలో** - మది = మనస్సు; లోన్ = అందు; **వితతంబుగఁబఠియించిన** - వితతంబుగన్ = ఎడతెగకుండ; పఠియించిన = స్మరించెడి; **చతురులఁగొనియాడఁగమలసంభవు** - చతురులన్ = తెలివికలవారిని; కొనియాడన్ = స్తుతించుటకు; కమలసంభవు = బ్రహ్మదేవునికి; వశమే = శక్యమా, కాదు.

11-33-వ.| **అట్లుగావున** - అట్లు = అలా; కావునన్ = అగుటచేత; **పరమేశ్వరభక్తిజనకంబై** - పరమేశ్వర = విష్ణు; భక్తి = భక్తి; జనకంబున్ = కలిగించునది; ఐ = అయ్యి; **కైవల్యపదప్రాప్తికరంబయి** - కైవల్యపద = మోక్షమును {కైవల్యపదము - కేవలము తానే అగుట, మోక్షపదము, పరమ పదము }; ప్రాప్తి = లభిచుటను; కరంబు = కలిగించెడిది; అయి = ఐ; **యొప్పుచున్న** - ఒప్పుచున్న = చక్కగానుండెడి; **విదేహార్షభసంవాదంబునాఁబరగునొక్క** - విదేహ = విదేహుడు; ఋషభ = ఋషభుడుల; సంవాదంబు = కొన్నది; నాన్ = అని; పరగు = పర్సిద్ధమైన; పురాతన = మిక్కిలి పాతకాలపు; పుణ్య = పుణ్యవంతమైన; **కథావిశేషంబెఱింగించెద** - కథా = వృత్తాంతపు; విశేషంబున్ = విశేషములను; ఎఱింగించెద = తెలిపెదను; **సావధానమనస్కుండవై** - సావధాన = శ్రద్ధతోకూడిన; మనస్కుండవు = మనసుకలవాడవు; ఐ = అయ్యి; **యాకర్ణింపుమని** - ఆకర్ణింపుము = వినుము; అని = అని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-34-తే.| వినుము = వినుము; **స్వాయంభువుండను** - స్వాయంభువుండు = స్వాయంభువుడు; అను = అనెడి; **మనువునకును** - మనువున్ = మనువు; కును = కు; **రమణనుదయించెనఁట** - రమణన్ = హృదయరంజకముగ; ఉదయించెన్ = పుట్టెను; అటన్ = అక్కడ; **ప్రియవ్రతుఁడనంగఁదనయుడాతనికాగ్నీధ్రుఁడనఁగ** - ప్రియవ్రతుడు = ప్రియవ్రతుడు; అనంగన్ = అనెడి; తనయుడు = పుత్రుడు; ఆతని = అతని యొక్క; కిన్ = కి; ఆగ్నీధ్రుడు = ఆగ్నీధ్రుడు; అనగన్ = అనబడెడి; **సుతుఁడు** - సుతుడు = పుత్రుడు; **జాతుఁడయ్యెను** - జాతుడు = పుట్టినవాడు; అయ్యెను = అయ్యెను; **భువనవిఖ్యాతుఁడగుచు** - భువన = లోకమున; విఖ్యాతుడు = ప్రసిద్ధిపొందినవాడు; అగుచు = ఔతూ.

11-35-వ.| ఆ = ఆ ప్రసిద్ధుడైన; **యాగ్నీధ్రునకు** - ఆగ్నీధ్రున్ = ఆగ్నీధ్రుని; కున్ = కి; నాభి = నాభి; **యను** - అను = అనెడి; **ప్రాజ్ఞుండగు** - ప్రాజ్ఞుండు = మహాపండితుడు; అగు = ఐన; **తనూభవుండుదయించి** - తనూభవుండు = పుత్రుడు {తనూభవుడు - తనువున పుట్టినవాడు, కొడుకు}; ఉదయించి = పుట్టి; **బలిచక్రవర్తితో** - బలి = బలి అనెడి; చక్రవర్తి = చక్రవర్తి; తోన్ = తోటి; **మైత్రింజేసి** - మైత్రిన్ = స్నేహము; చేసి = వలన; **ధారుణీభారంబు** - ధారుణీ = రాజ్య; భారంబు = బాధ్యత; పూని = స్వీకరించి; **యాజ్ఞాపరిపాలనంబుననహితరాజన్య** - ఆజ్ఞాపరిపాలనంబున = ఆజ్ఞాబలంచేత; అహిత = శత్రు; రాజన్య = రాజశ్రేష్ఠుల; **రాజ్యంబులు** - రాజ్యంబులున్ = దేశములను; **స్వవశంబులుగావించుకొని** - స్వ = తనకి;

వశంబులు = పాలనలోనివిగా; కావించుకొని = చేసుకొని; **యుండెనంతట** - ఉండెన్ = ఉండెను; అంతట = అప్పుడు; **నాభికి** - నాభి = నాభి; కిన్ = కి; **సత్పుత్రుండయిన** - సత్ = మంచి; పుత్రుండు = కుమారుడు; అయిన = ఐన; ఋషభుండు = ఋషభుడు; **పుట్టెనతండు** - పుట్టెన్ = జన్మించెను; అతండు = అతను; **హరిదాసుండై** - హరి = విష్ణు; దాసుండు = భక్తుడు; ఐ = అయ్యి; **సుతశతకంబుఁబడసెనందగ్రజుండయిన** - సుత = పుత్రులు; శతకంబున్ = నూరుమందిని (100); పడసెన్ = పొందెను; అందున్ = వారిలో; అగ్రజుండు = పెద్దవాడు; అయిన = ఐన; **భరతుండను** - భరతుండు = భరతుడు; అను = అనెడి; **మహానుభావుఁడు** - మహానుభావుడు = గొప్పవాడు; **నారాయణపరాయణుండై** - నారాయణ = విష్ణు; పరాయణుండు = భక్తి కలవాడు; ఐ = అయ్యి; **యిహలోకసుఖంబులంబరిహరించి** - ఇహలోక = భౌతిక; సుఖంబులన్ = సుఖములను; పరిహరించి = వదలివేసి; **ఘోరతపంబాచరించి** - ఘోర = భీకరమైన; తపంబున్ = తపస్సు; ఆచరించి = చేసి; **జన్మత్రితయంబున** - జన్మ = జన్మలు; త్రితయంబునన్ = మూటిలో; **నిర్వాణసుఖపారవశ్యంబున** - నిర్వాణ = మోక్ష; సుఖ = సౌఖ్యమువలని; పారవశ్యంబునన్ = పరవశత్వముచేత; **సకలబంధవిముక్తుండై** - సకల = సమస్తమైన; బంధ = బంధనాలనుండి; విముక్తుండు = విముక్తిపొందినవాడు; ఐ = అయ్యి; **వాసుదేవపదంబునొందెనాతని** - వాసుదేవపదంబున్ = పరమపదాన్ని, వైకుంఠం; ఒందెన్ = పొందెను; ఆతని = అతని యొక్క; **పేరనతండేలిన** - పేరన్ = పేరుతోనే; అతండు = అతను; ఏలిన = పరిపాలించిన; **భూఖండంబు** - భూఖండంబున్ = భూమిభాగమును; **భారతవర్షంబను** - భారతవర్షంబు = భరతవర్షము; అను = అనెడి; వ్యవహారంబున = నామముతో; నెగడి = అతిశయించి; **జగంబులఁబ్రసిద్ధంబయ్యె** - జగంబులన్ = లోకములో; ప్రసిద్ధంబు = పేరుపొందినది; అయ్యెన్ = అయినది; **మఱియునందుఁదొమ్మండ్రు** - మఱియున్ = ఇంకను; అందున్ = వారిలో; తొమ్మండ్రు = తొమ్మిదిమంది (9); కుమారులు = పుత్రులు; బల = బలాలతో; పరాక్రమ = శౌర్యములతో; ప్రభావ = ప్రభావములతో; రూప = అందాలతో; **సంపన్నులయి** - సంపన్నులు = సమృద్ధిగాకలవారు; అయి = ఐ; **నవఖండంబులకునధిష్ఠాతలైరి** - నవఖండంబుల్ = తొమ్మిదిద్వీపములకు; అధిష్టాతలు = సంస్థాపకులు; ఐరి = అయ్యారు; **వెండియు** - వెండియున్ = ఇంకను; **వారలలోనెనుబదియొక్కండ్రు** - వారలు = వారి; లోనన్ = అందు; ఎనుబదియొక్కండ్రు = ఎనభైఒక్కమంది (81); కుమారులు = పుత్రులు; నిత్య = నిత్య; **కర్మానుష్ఠాన** - కర్మ = కర్మలందు; అనుష్టాన = అనుష్టానములందు; **పరతంత్రులై** - పరతంత్రులు = ఆసక్తి కలవారు ; ఐ = అయ్యి; **విప్రత్వంబంగీకరించిరందుఁగొందఱు** - విప్రత్వంబున్ = బ్రాహ్మణత్వాన్ని; అంగీకరించిరి = స్వీకరించారు; కొందఱు = కొంతమంది; శేషించిన = మిగిలిన; వారలు = వారు; కవి = కవి; **హర్యంతరిక్ష** - హరి = హరి; అంతరిక్ష = అంతరిక్షుడు; ప్రబుద్ధ = ప్రబుద్ధుడు; **పిప్పలాయనావిర్హోత్ర** - పిప్పలాయన = పిప్పలాయనుడు; అవిర్హోత్ర = అవిర్హోత్రుడు; ద్రమిళ = ద్రమీళుడు; చమస = చమసుడు; **కరభాజనులనంబరఁగు** - కరభాజనులు = కరభాజనుడులు; అనన్ = అనగా; పరగు = ప్రసిద్ధులైన; **తొమ్మండ్రూర్ధ్వరేతస్కులయి** - తొమ్మండ్రు = తొమ్మిదిమంది ( 9); ఊర్ధ్వరేతస్కుల = ఋషులుగా; అయి = అయ్యి; **బ్రహ్మవిద్యావిశారదులగుచు** - బ్రహ్మవిద్యా = వేదాంతజ్ఞానమునందు; విశారదులు = గొప్పపండితులు; అగుచు = ఔతూ; **జగత్త్రయంబునుబరమాత్మ** - జగత్త్రయంబునున్ = ముల్లోకములు; పరమాత్మ = పరమాత్మ యొక్క ; **స్వరూపంబుగాఁదెలియుచు** - స్వరూపంబు = స్వరూపము; కాన్ = ఐ ఉండుట; తెలియుచు = తెలిసికుంటు; **ముక్తులై** - ముక్తులు = ముక్తి చెందినవారు; ఐ = అయ్యి; **యవ్యాహతగమనులగుచు** - అవ్యాహత = అడ్డులేక; గమనులు =

వెళ్ళువారు; అగుచు = ఔతు; సుర = దేవతల యొక్క; సిద్ధ = సిద్ధుల యొక్క; సాధ్య = సాధ్యుల యొక్క; యక్ష = యక్షుల యొక్క; గంధర్వ = గంధర్వుల యొక్క; కిన్నర = కిన్నరుల యొక్క; కింపురుష = కింపురుషుల యొక్క; నాగలోకంబులందు - నాగ = నాగుల యొక్క; లోకంబులు = లోకములు అందు; స్వేచ్ఛావిహారంబుసేయుచునొక్కనాఁడు - స్వేచ్ఛా = ఇష్టానువర్తనమున; విహారంబున్ = తిరుగుట; చేయుచు = చేస్తూ; ఒక్క = ఒకానొక; నాడు = దినమున.

11-36-క.| జగదేకనాథు = నారాయణుని {జగదేకనాథుడు - లోకములన్నిటికి ఏకైక ప్రభువు , విష్ణువు}; గుణములు = గుణములు; మిగులఁగ = ఎక్కువగా; సంస్మరణతోడ - సంస్మరణ = తలచుకొనుట; తోడన్ = తోటి; మీఱిన = అతిశయించిన; భక్తింబగలును - భక్తిన్ = భక్తితో; పగలును = పగలు; రాత్రియు - రాత్రియున్ = రాత్రి; సంధ్యలుఁదగిలి - సంధ్యలు = సంధ్యాసమయములు; తగిలి = నిష్ఠగా; జితేంద్రియులునైన - జితేంద్రియులున్ = జితేంద్రియులు {జితేంద్రియులు - ఇంద్రియములను జయించినవారు}; ఐన = అయినట్టి; తపసులు = ఋషులు; ధాత్రిన్ = భూమిపైన.

11-37-క.| ఊహింపఁబుణ్యుఁడైన - ఊహింపన్ = తరచిచూసిన; పుణ్యుడు = పుణ్యాత్ముడు; ఐన = అయిన; విదేహుని = విదేహుడి; యజ్ఞాంతమందునేతెంచినచో - యజ్ఞ = యాగము; అంతము = చివర; అందున్ = లో; ఏతెంచినచో = రాగా; గేహము = ఇంటి; వెడలి = బయటకొచ్చి; యెదుర్కొని - ఎదుర్కొని = ఎదురువచ్చి; మోహవివర్జితులఁబుణ్యమునిసంఘములన్ - మోహ = మోహజాలమునుండి; వివర్జితులన్ = బయటపడ్డవారిని; పుణ్య = పుణ్యవంతులను; ముని = ఋషుల; సంఘములన్ = సమూహములను.

11-38-తే.| అర్ఘ్యపాద్యాదివిధులనునర్థితోడఁబూజగావించి - అర్ఘ్య = అర్ఘ్యము ఇచ్చుట; పాద్య = పాద్యము ఇచ్చుట; ఆది = మున్నగు; విధులన్ = కృత్యములచేత; పూజ = సేవించుటలు; కావించి = చేసి; వారలఁబొలుపు - వారలన్ = వారిని; పొలుపు = ఒప్పుదనము; మిగుల - మిగులన్ = అతిశయించగా; ఉచిత = తగిన; పీఠంబులు = ఆసనములు; అందున్ = లోను; ఉనిచి = ఉంచి; యెలమి - ఎలమిన్ = వికాసముతో; నవమునిశ్రేష్ఠులను - నవ = తొమ్మిది మంది (9); ముని = ఋషులలో; శ్రేష్ఠులను = గొప్పవారిని; భూమినాయకుండు = రాజు.

11-39-క.| వారలకిట్లను - వారల = వారి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అను = పలికెను; మీరలు = మీరు; గారవమున = ఆసక్తితో; విష్ణుమూర్తిఁగైకొనిన - విష్ణుమూర్తిన్ = శ్రీహరిని; కైకొనిన = గ్రహించిన; మహా = గొప్ప; భూరి = గొప్ప; తపోధనవర్యులు - తపో = తపస్సు అనెడి; ధనవర్యులు = ధనముసమృద్ధిగాగలవారు; సారవిహీనంబులైన - సారవిహీనంబులు = సారమేమి లేనవి; ఐన = అయినట్టి; సంసారములన్ - సంసారమున్ = సంసారములను.

11-40-క.| ఏ = ఏ; రీతి - రీతిన్ = విధమగ; గడప - గడపన్ = దాట; నేర్తురు = గలరు; క్రూరులు = క్రూరస్వభావులు; బహుదుఃఖరోగకుత్సిత - బహు = అనేకవిధములైన; దుఃఖ = దుఃఖములనెడి; రోగ = జబ్బులతో; కుత్సిత = అల్ప; బుద్ధుల్ = బుద్ధిగలవారు; నీరసులు = శక్తిహీనులు; నరులుగావుననారయ - నరులు = మానవులు; కావునన్ = కనుక;

ఆరయ = తరచిచూసి; సుజ్ఞానబుద్ధినానతియీరే - సుజ్ఞాన = మంచి జ్ఞానముగల; బుద్ధిన్ = బుద్ధితో; ఆనతియీరే = చెప్పండి.

11-41-వ.| మఱియు - మఱియున్ = ఇంకను; సకలజంతుసంతానంబుకంటె - సకల = సమస్తమైన; జంతు = జీవ; సంతానంబు = జాతుల; కంటెన్ = కంటెను; మానుషాకారంబునొందుట - మానుష = మానవునిగా; ఆకారంబున్ = జన్మము; ఒందుట = పొందుట; దుర్లభంబంతకంటె - దుర్లభంబు = కష్టము; అంత = దాని; కంటెన్ = కంటెను; నారాయణచరణయుగళస్మరణ - నారాయణ = హరి; చరణ = పాద; యుగళ = ద్వయమును; స్మరణ = ధ్యానించుట యందు; పరాయణులగుట - పరాయణులు = ఆసక్తి కలవారు; అగుట = ఔట; దుష్కరంబుగావుననాత్యంతికంబగు - దుష్కరంబు = మరీకష్టము; కావునన్ = కనుక; ఆత్యంతికంబు = అత్యుత్తమమైనది; అగు = ఐన; క్షేమంబడుగవలసెఁబరమేశ్వరుండు - క్షేమంబున్ = క్షేమమును గురించి ; అడుగవలసె = అడగవలసి వచ్చినది ; పరమేశ్వరుండు = భగవంతుడు; ప్రపత్తి = శరణాగతి {ప్రపత్తి - నీవేతప్ప వేరు దిక్కు లేదనుట}; నిష్ఠులకు - నిష్ఠులు = నిష్ఠ కలవారి; కున్ = కి; సారూప్యంబెట్లొసంగునత్తెఱంగానతిండనిన - సారూప్యంబు = తనరూపమే; ఎట్లు = ఏ విధముగ; ఒసంగున్ = ఇచ్చును; ఆ = ఆ; తెఱంగు = విధమును; ఆనతిండు = చెప్పండి; అనిన = అని అడగగా; విని = విని; విదేహభూపాలునకు - విదేహ = విదేహుడు అను; భూపాలున్ = రాజు; కున్ = కి; హరికథామృత - హరి = విష్ణుమూర్తి; కథ = గాథలు అనెడి; అమృత = అమృతమును; పానాతిపరవశులైన - పాన = తాగి; అతి = మిక్కలి; పరవశులు = పరవశంపొందినవారు; ఐన = అయిన; మునిసమాజంబునందుఁగవి - ముని = ఋషుల; సమాజంబు = సమూహాము; అందున్ = లోని; కవి = కవి; యను - అను = అనెడి; మహానుభావుండిట్లని - మహానుభావుడు = గొప్పవాడు; ఇట్లు = ఇలా; అని = అని; చెప్పందొ - చెప్పన్ = చెప్పుట; తొడంగె = మొదలెట్టెను; అరిషడ్వర్గంబు = అరిషడ్వర్గము {అరిషడ్వర్గము - కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యము అను ఆరు గుణములుశత్రు సమూహము వంటివి }; అందున్ = వాటిలో; డంగెనరిషడ్వర్గంబునందునీషణత్రయంబుచేతందగులువడి - ఈషణత్రయంబు = ఈషణత్రయము {ఈషణత్రయము - 1దారేషణ 2ధనేషణ 3పుత్రేషణ మూడు కోరికలు తగులములు}; చేతన్ = వలన; తగులుపడి = చిక్కుకుపోయి; మాత్సర్యయుక్త - మాత్సర్య = మాత్సర్యముతో; యుక్త = కూడిన; చిత్తుండగునట్టివానికివ్విధంబుననచ్యుత - చిత్తుండు = మనసు కలవాడు; అగునట్టి = ఐన; వాని = వాడి; కిన్ = కి; ఏ = ఏ; విధంబునన్ = విధముగా; అచ్యుత = శ్రీహరి; పాదారవింద - పాద = పాదములనెడి; అరవింద = పద్మములను; భజనంబు = భక్తి; సంభవించు = కలుగును; విశ్వంబునునాత్మయు - విశ్వంబును = జగత్తు; ఆత్మయు = ఆత్మా; వేఱుగా - వేఱు = వేరు; కాన్ = అయినట్లు; భావించు = అనుకొనెడి; వానికి - వాని = అతని; కిన్ = కి; భీరుత్వంబెట్లు - భీరుత్వంబు = భయము, బెదురు; ఎట్లు = ఏ విధముగ; లేదవిద్యాంధకార - లేదు = లేకుండాపోవును; అవిద్యా = అవిద్య అనెడి; అంధకార = చీకటిలో; మగ్నులకు - మగ్నులు = మునిగినవారి; కున్ = కి; హరిచింతనంబెట్లు - హరి = విష్ణు; చింతనంబు = భక్తి; ఎట్లు = ఎలా; సిద్ధించునట్టి - సిద్ధించున్ = లభించును; అట్టి = అటువంటి; నరుండు = మానవుడు; తొంటికళేబరంబు - తొంటి = పూర్వపు; కళేబరంబు = శరీరాన్ని; విడిచి = వదలిపెట్టి; పరతత్త్వంబెట్బంగింజేరు - పరతత్వంబు = పరమపదాన్ని; ఏ = ఏ; భంగిన్ = విధముగా; చేరున్ = అందుకొనగలడు;

ముకుళీకృత = ముసుకున్న; **నేత్రుండయిన** - నేత్రుండు = కళ్ళుకలవాడు; అయిన = ఐన; నరుండు = మానవుడు; **మార్గభ్రమణంబునఁదొట్రుపాటువడి** - మార్గ = దోవలో; భ్రమణంబునన్ = తిరుగుటలో; తొట్రుపాటుపడి = తూలిపోతు; చను = వెళ్ళేడి; **చందంబున** - చందంబునన్ = విధముగా; **విజ్ఞానవిమల** - విజ్ఞాన = విజ్ఞానముచేత; విమల = శుద్ధమైన; **హృదయభక్తిభావనావశంబు** - హృదయ = మనసులోని; భక్తిభావనా = భక్తిభావనకు; వశంబు = కూడినది; **లేకున్నఁబరమపదంబు** - లేకున్న = లేకపోతే; పరమపదంబు = మోక్షము; **వీరికెవ్విధంబునంగలుగునని** - వీరి = వీరి; కిన్ = కి; ఏ = ఏ; విధంబునన్ = విధముగా; కలుగును = లభించును; అని = అని; **యడిగితివిగావునఁజెప్పెద** - అడిగితివి = అడిగావు; కావునన్ = కనుక; చెప్పెదన్ = తెలియజెప్పెదను; **సావధానుండవై** - సావధానుండవు = శ్రద్ధకలవాడవు; ఐ = అయ్యి; **యాకర్ణింపుము** - ఆకర్ణింపుము = వినుము.

11-42-క.| కరణత్రయంబు = మనోవాక్కాయకర్మల {కరణత్రయము - త్రికరణములు 1మనస్సు 2వాక్కు 3కాయము}; చేతను = చేత; **నరుఁడే** - నరుడు = మానవుడు; ఏ = ఏదైనాసరే; **కర్మంబు** - కర్మంబున్ = పని; **సేయునయ్యైవేళన్** - చేయున్ = చేయునో; అయ్యై = ఆయా; వేళన్ = సమయములందు; **హరికర్పణమని** - హరి = నారాయణుని; కున్ = కు; అర్పణము = సమర్పిస్తున్నా; అని = అని; పలుకుట = పలకుట; పరువడి = మిక్కలి; **సుజ్ఞానమండ్రు** - సుజ్ఞానము = మంచి జ్ఞానము; అండ్రు = అంటారు; **పరమమునీంద్రుల్** - పరమ = మహా; ముని = ఋషులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు.

11-43-వ.| **జ్ఞానాజ్ఞానంబులందు** - జ్ఞాన = సుజ్ఞానము; అజ్ఞాన = అజ్ఞానముల; అందున్ = అందు; **సంకలితుండైన** - సంకలితుండు = కూడియున్నవాడు; ఐన = అయినచో; స్మృతి = స్మృతి; **విపర్యయంబునొందునట్లుగావున** - విపర్యయంబున్ = వ్యత్యస్తము; ఒందున్ = పొందుతుంది; అట్లుగావునన్ = కాబట్టి; **గురుదేవతాత్మకుండయి** - గురు = గురువునే; దేవత = దేవత అని ; ఆత్మకుండు = బుద్ధికలవాడు; అయి = ఐ; **బుద్ధిమంతుండైన** - బుద్ధిమంతుండు = బుద్ధిమంతుడు; ఐన = అయిన; మర్త్యుండు = మానవుడు; **శ్రీ** - శ్రీవల్లభు = విష్ణుమూర్తిని; **వల్లభునుత్తమోత్తమునిఁగాఁజిత్తంబునఁజేర్చి** - ఉత్తమోత్తముని = అత్యుత్తముని; కాన్ = ఐనట్లు; జిత్తంబునన్ = మనసునందు; చేర్చి = నిలుపుకొని; **సేవింపవలయు** - సేవింపవలయున్ = సేవించాలి; స్వప్న = కలలోని; **మనోరథేచ్ఛాద్యవస్థలయందు** - మనోరథ = కోరికల; ఇచ్ఛా = వాంఛ; ఆది = మున్నగు; అవస్థలు = స్థితుల; అందున్ = లో; **సర్వసంకల్ప** - సర్వ = సమస్తమైన; సంకల్ప = పూనికలు; **నాశంబగుటంజేసి** - నాశంబు = నాశనము; అగుటన్ = అగుట; జేసి = వలన; **వానిఁగుదియంబట్టి** - వానిని = వాటిని; కుదియన్ = అణచి; పట్టి = పెట్టి; నిరంతర = ఎల్లప్పుడు; **హరిధ్యానపరుండైన** - హరి = విష్ణు; ధ్యాన = ధ్యానించుట యందు ; పరుండు = లగ్నమైనవాడు; ఐన = అయినచో; **వానికిఁగైవల్యంబు** - వానికి = అతనికి; కైవల్యంబు = మోక్షము {కైవల్యము - కేవలము తానే (పరమాత్మయే) అగు పదము , ముక్తి}; **సులభముగఁగరతలామలకంబై** - సులభముగ = సులువుగా; కరతల = అరచేతిలో ఉన్న ; అమలకంబు = ఉసరికాయలాగ; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును.

11-44-సీ.| **సంతతంబునుగృష్ణ** - సంతతంబును = ఎల్లప్పుడు; కృష్ణ = శ్రీకృష్ణుని; సంకీర్తనంబు = స్తోత్రములు; **వీనులకింపుగ** - వీనులు = చెవుల; కిన్ = కి; ఇంపుగా = విందుగా; **వినఁగవలయు** - వినగవలయు = వినవలెను; **హర్షంబుతోడుత** - హర్షంబు = సంతోషము; తోడుత = తోటి; **హరినామకథనంబు** - హరి = నారాయణుని; నామ = నామములు; కథనంబు = గాథలను; **పాటలఁనాటలఁబరఁగవలయు** - పాటలనాటల = ఆటపాటలలో; పరగవలయు = చేయవలెను; నారాయణుని = హరి; **దివ్యనామాక్షరంబులు** - దివ్య = దివ్యమైన; నామాక్షరంబులు = పేర్లను; **హృద్వీథి** - హృత్ = మానసిక; వీథిన్ = అంతరాలలో; **సతతంబునెన్నవలయుఁగంజాక్షులీలలు** - సతతంబున్ = ఎల్లప్పుడు; ఎన్నవలయు = స్మరించాలి; కంజాక్షు = పద్మాక్షుని, హరి; లీలలు = విహారములను; **కాంతారములనైన** - కాంతారములన్ = అడవులలో; ఐనన్ = అయినను; భక్తి = భక్తితో; **యుక్తంబుగాఁబాడవలయు** - యుక్తంబుగా = కూడినవిగా; పాడవలయు = కీర్తించవలెను.

11-44.1-తే.| **వెఱ్ఱిమాడ్కిని** - వెఱ్ఱి = వెర్రివాని; మాడ్కిని = వలె; **లీలతో** - లీల = లీల; తోన్ = తోటి; విశ్వమయుని = నారాయణుని; నొడువుచును = స్తుతించుతు; **లోకబాహ్యతనొందవలయునింతయును** - లోకబాహ్యతన్ = లోకానికంటీముట్టనిస్థితి; ఒందవలయు = పొందవలెను; ఇంతయును = ఇదంతా; **విష్ణుమయమని** - విష్ణు = విష్ణుమూర్తితో; మయము = నిండినది; అని = అని; **యెఱుఁగవలయు** - ఎఱుగవలయున్ = తెలిసికొనవలెను; **భేదమొనరింప** - భేదము = భేదబుద్ధి; ఒనరింప = చూపుట; వలవదు = వద్దేవద్దు; మేదినీశ = రాజా.

11-45-వ.| అనిన = అనగా; **విదేహభూపాలుడు** - విదేహ = విదేహుడు అను; భూపాలుడు = రాజు; **భాగవతధర్మంబెద్ది** - భాగవత = భాగవతుని; ధర్మంబు = ధర్మము; ఎద్ది = ఏది; **యే** - ఏ = ఏ; **ప్రకారంబునంబ్రవర్తించు** - ప్రకారంబున్ = విధముగా; ప్రవర్తించు = మెలగును; వారల = వారి యొక్క; **చిహ్నంబులెవ్వి** - చిహ్నంబులు = గుర్తులు; ఎవ్వి = ఏమిటి; **యంతయునెఱింగింప** - అంతయున్ = సమస్తము; ఎఱిగింపన్ = తెలుపుటకు; నీవ = నీవే; **యర్హుండవనినందు** - అర్హుండవు = తగినవాడవు; అనినన్ = అనగా; అందున్ = వారిలో; హరి = హరి; **యను** - అను = అనెడి; **మహాత్ముండిట్లనియె** - మహాత్ముండు = గొప్పవాడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను.

11-46-తే.| **సర్వభూతమయుండైన** - సర్వ = సమస్తమైన; భూత = జీవుల; మయుండు = అందు ఉండువాడు; ఐన = అయిన; **సరసిజాక్షుఁడతఁడె** - సరసిజాక్షుడు = హరిని; అతడె = అతనే; తన = తమ యొక్క ; **యాత్మయందుండుననెడువాఁడు** - ఆత్మ = ఆత్మ; అందున్ = లో; ఉండున్ = ఉంటాడు; అనెడు = అను విశ్వాసము కల; వాడు = వాడు; **శంఖచక్రధరుండంచుఁజనెడువాఁడు** - శంఖ = శంఖము; చక్ర = చక్రము; ధరుండు = ధరించి ఉండువాడు; అంచున్ = అని; చనెడువాడు = విశ్వాసము కలవాడు; **భక్తిభావాభిరతుఁడువో** - భక్తిభావ = భక్తిభావనలో; అభిరతుడువో = ఆసక్తి కలవాడు; **భాగవతుఁడు** - భాగవతుడు = భాగవతుడు.

11-47-క.| **వర్ణాశ్రమధర్మంబుల** - వర్ణ = చతుర్వర్ణముల; ఆశ్రమ = చతురాశ్రముల; ధర్మంబులు = ధర్మములు; **నిర్ణయకర్మములఁజెడక** - నిర్ణయ = సూత్రములు; కర్మములన్ = కర్మలు అందు ; చెడక = మునిగిపోకుండ; **నిఖిలజగత్సంపూర్ణుఁడు** - నిఖిల = సమస్తమైన; జగత్ = లోకాల; సంపూర్ణుడు = నిండిపోయినవాడు; హరి = విష్ణువు; **యనునాతఁడె** - అనునాతడె = అతనే; **వర్ణింపఁగ** - వర్ణింపగన్ = స్తుతించుటకు; **భాగవతుఁడు** - భాగవతుడు = భాగవతుడు; **వసుధాధీశా** - వసుధాధీశ = రాజా.

11-48-వ.| ఇట్లు = ఈ విధముగ; **సర్వసంగపరిత్యక్తుండై** - సర్వ = సమస్తమైన; సంగ = తగులములను; పరిత్యక్తుండు = వదలివేసినవాడు; ఐ = అయ్యి; **నిఖిలాంతరాత్ముండై** - నిఖిల = సర్వభూతముల; అంతరాత్ముండు = లోని ఆత్మయైనవాడు; ఐ = అయ్యి; **పరమేశ్వరుడరుణగభస్తి** - పరమేశ్వరుడు = భగవంతుడు; అరుణగభస్తి = సూర్యుడు {అరుణగభస్తి - ఎర్రని కిరణములు కలవాడు, సూర్యుడు}; కిరణ = కిరణములు; **సహస్రంబుల** - సహస్రంబులు = వేలకొలదితో; **లోకత్రయంబుంబావనంబు** - లోకత్రయంబున్ = ముల్లోకములను {లోకత్రయము - భూలోకము స్వర్గలోకము పాతాళలోకము, భూఃభువస్సువర్లోకములు}; పావనంబు = పుణ్యవంతము; **సేయు** - చేయున్ = చేసెడి; **చందంబునందన** - చందంబునన్ = విధముగా; తన = తన యొక్క ; **చరణారవింద** - చరణ = పాదములనెడి; అరవింద = పద్మముల; **రజఃపుంజంబుచేతంబవిత్రంబు** - రజః = ధూళి; పుజంబు = సమూహము; చేతన్ = వలన; పవిత్రంబు = పుణ్యవంతము; **సేయుచు** - చేయుచు = చేస్తు; **సురాసుర** - సుర = దేవతలు; అసుర = రాక్షసులు చేతను; జేగీయమాన = స్తోత్రములు చేయదగ్గ; **సేవ్యంబైన** - సేవ్యంబు = కొలువబడినవాడు; ఐన = అయిన; జనార్దన = విష్ణుమూర్తి; **పాదారవిందంబులకు** - పాద = పాదములనెడి; అరవిందంబుల = పద్మముల; కున్ = కు; **వందనాభిలాషుఁడై** - వందన = నమస్కరించెడి; అభిలాషుడు = ఆసక్తిగలవాడు; ఐ = అయ్యి; భక్తియు = భక్తి; **లవమాత్రంబునుంజలింపనీక** - లవమాత్రంబునున్ = రవ్వంత; చలింపనీక = సడలనీయక; **సుధాకరోదయంబున** - సుధాకర = చంద్ర; ఉదయంబునన్ = ఉదయించుటవలన; **దివాకరజనిత** - దివాకర = సూర్యునివలన; జనిత = కలిగిన; **తాపనివారణంబయిన** - తాప = ఎండబాధ; నివారణంబు = తగ్గుట, నివృత్తి; అయిన = జరిగిన; **భంగి** - భంగిన్ = వలె; **నారాయణాంఘ్రినఖమణిచంద్రికా** - నారాయణ = హరి; అంఘ్రి = కాలి; నఖ = గోర్లు అనెడి; మణి = రత్నాలకాంతులనెడి; చంద్రికా = వెన్నెలలచే; నిరస్త = పోగొట్టబడిన; **హృదయతాపుండై** - హృదయతాపుండు = మనస్తాపముకలవాడు; ఐ = అయ్యి; **యాత్మీయభక్తిరశనానుబంధబంధురంబైన** - ఆత్మీయ = తన యొక్క; భక్తి = భక్తి అనెడి ; రశన = తాళ్ళచే, బంధాలచే; అనుబంధ = కట్టబడుటచే; బంధురంబు = చిక్కనైనది; ఐన = అయిన; వాసుదేవ = శ్రీకృష్ణుని; **చరణసరోరుహ** - చరణ = పాదములనెడి; సరోరుహ = పద్మములందు; **ధ్యానానంద** - ధ్యాన = ధ్యానించుటలోని; ఆనంద = ఆనందముచేత; **పరవశుండగునతండు** - పరవశుండు = పరవశముచెందినవాడు; అగు = ఐన; అతండు = అతను; భాగవత = భాగవతులలో; **ప్రధానుండని** - ప్రధానుండు = ముఖ్యుడు; అని = అని; **యెఱింగించిన** - ఎఱిగించినన్ = తెలుపగా; విని = విని; **విదేహుండిట్లనియె** - విదేహుండు = విదేహుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-49-క.| గజరాజవరదు = శ్రీహరి {గజరాజవరదుడు - గజరాజు (గజేంద్రుని) వరదుడు (కాపాడినవాడు) , విష్ణువు}; గుణములు = గుణాలు; త్రిజగత్పావనములగుటఁదేటపడంగా - త్రిజగత్ = ముల్లోకములను; పావనములు = పవిత్రముచేయునవి; అగుటన్ = ఐఉండుట; తేటపడగన్ = తెలియునట్లు; సుజనమనోరంజకముగ - సుజన = మంచివారికి; మనోరంజకముగ = మనోజ్ఞముగా; విజితేంద్రియ = మహాత్మా {విజితేంద్రియుడు - ఇంద్రియ జయము సాధించినవాడు, మహాపురుషుడు}; వినఁగ - వినగన్ = వినవలెనని; నాకు - నా = నా; కున్ = కు; వేడుక = కుతూహలము; పుట్టెన్ = కలిగెను.

11-50-వ.| అనిన = అనగా; విని = విని; యంతరిక్షుండను - అంతరిక్షుండు = అంతరిక్షుడు; అను = అనెడి; ఋషి = మునులలో; శ్రేష్ఠుండిట్లనియె - శ్రేష్ఠుండు = ఉత్తముడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-51-క.| పరమబ్రహ్మమనంగాఁబరతత్త్వమనంగఁబరమపదమనఁగనునీశ్వరుఁడనఁగృష్ణుఁడన - పరమబ్రహ్మము = పరబ్రహ్మము; అనంగా = అని; పరమతత్త్వము = పరమతత్వము; అనంగ = అని; పరమపదము = పరమపదము; అనగనున్ = అని; ఈశ్వరుడు = పరమేశ్వరుడు; అనన్ = అని; కృష్ణుడు = కృష్ణుడు; అనన్ = అని;జగద్భరితుఁడు - జగద్భరితుడు = లోకాలను భరించువాడు; నారాయణుండుదావెలుఁగొందున్ - నారాయణుండు = విష్ణుమూర్తి; తాన్ = అతను; వెలుగొందున్ = ప్రకాశించును.

11-52-వ.| అవ్యక్తనిర్గుణపరబ్రహ్మంబునందుఁదనకు - అవ్యక్త = అవ్యక్తమైన; నిర్గుణ = నిర్గుణ; పరబ్రహ్మంబున్ = పరబ్రహ్మము; అందు = నుండి; విపర్యయంబుగా - విపర్యయముగా = వ్యత్యాసముగా, వేరుగా; జననంబయిన - జననంబు = పుట్టినది; అయిన = ఐన; జ్ఞానంబె - జ్ఞానంబె = జ్ఞానమే; విష్ణుమాయ = విష్ణుమాయ; యనంబడుఁబరమేశ్వరుఁడట్టి - అనంబడు = అంటారు; పరమేశ్వరుడు = భగవంతుడు; అట్టి = అటువంటి; మాయచేత - మాయ = మాయ; చేతన్ = చేత; జగంబు - జగంబున్ = లోకములను; నిర్మించి = పుట్టించి; నిశ్చింతుండై - నిశ్చింతుండు = ఏ చింతా లేనివాడు; ఐ = అయ్యి; యుండునింద్రియార్థ - ఉండున్ = ఉండును; ఇంద్రియ = ఇంద్రియాల; అర్థ = కొరకు; భ్రమణంబు = తిరుగుట; సేసెడు - చేసెడి = చేసే; దుర్మతులకు - దురాత్ముల = చెడుబుద్ధిగలవారి; కున్ = కి; సుషుప్త్యాద్యవస్థలు - సుషుప్తి = సుషుప్తి; ఆది = మున్నగు; అవస్థలు = అవస్థాత్రయము {అవస్థాత్రయము - 1నిద్ర 2స్వప్నం 3మెలకువ అనెడి మూడు అవస్థలు}; వరుసన = వరసగా; కలుగుటంజేసి - కలుగుటన్ = కలుగుట; చేసి = వలన; పరమేశ్వరునింబొందరామియను - పరమేశ్వరుని = భగవంతుని; పొందరామి = పొందలేకపోవుట; అను = అనెడి; నాలుగవ = నాలుగవ (4); యవస్థయుఁగలుగు - అవస్థయున్ = అవస్థ; కలుగు = కలుగుతుంది; స్వప్నంబునందు - స్వప్నంబున్ = కల; అందు = లో; గ్రాహ్యగ్రాహక - గ్రాహ్య = గ్రహింపదగినది; గ్రాహక = గ్రహించునది; గ్రహణంబులను - గ్రహణంబులు = గ్రహించుటలు; అను = అనెడి; త్రివిధభేదంబుగలిగి - త్రి = మూడు (3); విధ = రకాల; భేదంబున్ = వేరిమిలు; కలిగి = సంభవించి; యుండునీ - ఉండున్ = ఉంటాయి; ఈ = ఈ; చందంబుననవిద్యాంధకారసంవృతంబై - చందంబునన్ = విధముగనే; అవిద్య = అవిద్య అను; అంధకార = చీకటిని; సంవృతంబు = చుట్టుకోబడినది; ఐ = అయ్యి;

మూఁడు - మూడు = మూడు (3); విధంబులఁబర్యవసించు - విధంబులన్ - విధములుగా; పర్యవసించు = పరిణామించు; మనోరథంబు = కోరిక; స్వప్నావస్థయందణంగిన - స్వప్నా = స్వప్నము అను; అవస్థ = అవస్థ; అందున్ = లో; అణంగిన = అణగిన; క్రియఁద్రివిధంబగు - క్రియన్ = వలె; త్రి = మూడు (3); విధంబు = విధములు; అగు = ఐన; మాయయునాత్మ - మాయయున్ = మాయ; ఆత్మ = ఆత్మ; యందు - అందు = లో; లీనంబగుఁబరమేశ్వరుండు - లీనంబు = విలీనమైనది; అగున్ = ఔను; పరమేశ్వరుండు = భగవంతుడు; మొదలంబృథివ్యాది - మొదలన్ = ప్రారంభంలో; పృథివ్యాది = పంచభూతములను {పృథివ్యాది - పంచభూతములు , 1పృథివి 2అప్పు 3తేజస్సు 4వాయువు 5ఆకాశము}; మహాభూతమయంబయిన - మహాభూత = మహాభూతములతో; మయంబు = నిండినది; అయిన = అగు; సృష్టినిగలుగఁజేసి - సృష్టినిన్ = సృష్టిని; కలుగజేసి = సృష్టించి; యందుఁబంచభూతాత్మకంబయిన - అందున్ = దానిలో; పంచభూతాత్మకంబు = పంచభూతాలతోనిండినది; అయిన = అగు; యాత్మకేకాదశేంద్రియంబులచేత - ఆత్మ = ఆత్మ; కిన్ = కి; ఏకాదశేంద్రియంబుల = పదకొండు ఇంద్రియాల {ఏకాదశేంద్రియములు - పంచ జ్ఞానేంద్రియములు ( 5) పంచకర్మేంద్రియములు (5) మనస్సు (1) అను పదకొండు}; చేతన్ = చేత; భేదంబు - భేదంబున్ = వేరిమిని; పుట్టించుచు - పుట్టించుచున్ = కల్పిస్తూ; గుణంబులచేత - గుణంబుల = గుణముల; చేతన్ = చేత; గుణంబులంగీకరించుచునాత్మ - గుణంబులు = గుణములను; అంగీకరించుచు = అంగీకరిస్తూ; ఆత్మ = ఆత్మ; యందుఁబ్రద్యోతిత - అందున్ = అందు; ప్రద్యోతిత = వ్యక్తమైన; గుణంబులవలన - గుణంబుల = గుణాల; వలన = వల్ల; గుణానుభవంబుఁజేయుచునున్నవాఁడై - గుణా = గుణాలను; అనుభవంబున్ = అనుభవించుట; చేయుచున్ = చేస్తు; ఉన్నవాడు = ఉన్నవాడు; ఐ = అయ్యి; సృష్టినాత్మీయంబుగాఁభావించు - సృష్టిన్ = సృష్టిని; ఆత్మీయంబు = తనది; కాన్ = ఐనట్లు; భావించు = అనుకొనును; దేహి = శరీరధారి; కర్మమూలంబున - కర్మ = పూర్వకృతకర్మల; మూలంబునన్ = కారణముచేత; నైమిత్తిక = నైమిత్తిక; కర్మంబులనాచరించుచుఁదత్ఫలంబంగీకరించి - కర్మంబులన్ = కర్మలను; ఆచరించుచు = చేస్తు; తత్ = వాని; ఫలంబున్ = ఫలితములను; అంగీకరించి = అంగీకరిస్తూ; దుఃఖైక - దుఃఖ = దుఃఖానికే; ఏక = ముఖ్యముగా; వశుండై - వశుండు = లొంగినవాడు; ఐ = అయ్యి; వర్తించుఁబెక్కు - వర్తించున్ = మెలగుచుండును; పెక్కు = అనేకమైన; దుఃఖంబులంబడిన - దుఃఖంబులన్ = దుఃఖములందు; పడిన = మునిగిన; యా - ఆ = ఆ యొక్క; దేహి = శరీరధారి; కర్మఫలప్రాప్తుండగుచు - కర్మ = చేసిన కర్మల; ఫల = ఫలితములను; ప్రాప్తుండు = పొందినవాడు; అగుచున్ = ఔతు; భూతసంప్లవపర్యంతంబు - భూతసంప్లవ = ప్రళయము; పర్యంతంబు = వరకు; పరవశుండై - పరవశుండు = స్వేచ్ఛకోల్పోయినవాడు; ఐ = అయ్యి; జన్మమరణంబులంబొరలుచుండునంత్యకాలంబాసన్నంబయిన - జన్మ = మళ్ళా మళ్ళా పుట్టుట ; మరణంబులన్ = మళ్ళా మళ్ళా చచ్చుటలో ; పొరలుచున్ = దొర్లుతు; ఉండున్ = ఉండును; అంత్యకాలంబు = యుగాంతప్రళయము; ఆసన్నంబు = దగ్గరపడిన; అయిన = అప్పుడు; ద్రవ్యగుణ - ద్రవ్య = వస్తువులు; గుణ = గుణముల; స్వరూపంబగుజగంబుననాదినిధనంబగు - స్వరూపంబు = రూపముకలిగినది; అగు = ఐన; జగంబున్ = లోకము; ఆదినిధనంబు = ఆద్యంతాలులేనిది; అగు = ఐన; కాలంబు = కాలము; ప్రకృతింబొందించునటమీఁద - ప్రకృతిన్ = ప్రకృతిని; పొందించున్ = పొందిస్తుంది; అటమీద = ఆపైన; శతవర్షంబులు - శత = నూరు (100); వర్షంబులు = సంవత్సరములు; వర్షంబు = వర్షాలు; లేమిచేతనత్యుగ్రలోకలోచను - లేమిన్ = లేకపోవుట; చేతన్ = వలన; అతి = మిక్కలి; ఉగ్ర =

తీక్షణమైన; లోకలోచను = సూర్యుని; **తేజంబున** - తేజంబున్ = ఎండచేత; **సకలలోకంబులు** - సకల = సర్వ; లోకంబులు = లోకాలు; **దహింపఁబడునంతనధోలోకంబుననుండి** - దహింపబడును = తగలబడిపోవును; అంతన్ = అప్పుడు; అధోలోకంబున = కిందిలోకముల; నుండి = నుండి; **సంకర్షణముఖ** - సంకర్షణ = ఆదిశేషుని; ముఖ = ముఖమునుండి; **జనితానలంబూర్ధ్వశిఖాజాలంబులు** - జనిత = పుట్టిన; అనలంబు = అగ్ని; ఊర్ధ్వ = ఆవిర్భవించిన; శిఖా = అగ్ని; జ్వాలలు = మంటలు; **వాయుసహాయంబై** - వాయు = గాలుల; సహాయంబు = సహాయముగాకలవి; ఐ = అయ్యి; **దిక్కులయందెల్లఁబ్రవర్తించునటమీఁద** - దిక్కులన్ = సర్వదిక్కుల; అందున్ = అందు; ప్రవర్తించున్ = వ్యాపించును; అటమీద = ఆపైన; సంవర్తక = సంవర్తక {సంవర్తకము - సవర్త (దీని యందు జగత్తు లయమగును) మేఘము , ప్రళయకాల మేఘ విశేషము}; వలాహక = మేఘముల {వలాహకము - ప్రళయకాల మేఘ విశేషము}; గణంబులు = సముదాయములు; నూఱు = వంద (100); హాయనంబులు = సంవత్సరములు; **సలిలధారాపాతంబుగా** - సలిల = నీటి; ధారాపాతంబుగా = ధారగాపడుతు; **వర్షంబుగురియునందు** - వర్షంబు = వానలు; కురియన్ = కురుస్తాయి; అందు = దానిలో; విరాడ్రూపంబు = జగత్తు {విరాడ్రూపంబు - భగవంతుని స్వరూపమైనది , జగత్తు}; **లీనంబగునంతనీశ్వరుండింధనాగ్ని** - లీనంబు = విలీనమైనది; అగున్ = అయిపోవును; అంతన్ = అప్పుడు; ఈశ్వరుండు = భగవంతుండు; ఇంధన = కట్టెలలోని; అగ్ని = నిప్పు, అగ్నిదేవుని; **చందంబుననవ్యక్తంబుఁబ్రవేశించు** - చందంబునన్ = వలె; అవ్యక్తంబున్ = అవ్యక్తమునందు; ప్రవేశించున్ = ప్రవేశిస్తాడు; తదనంతరంబ = తరువాత; ధరణీమండలంబు = భూమండలము; **వాయుహృతగంధంబై** - వాయుహృత = కోల్పోయిన; గంధంబు = గంధగుణముకలది; ఐ = అయ్యి; **కబంధరూపంబుఁదాల్చునా** - కబంధ = జల; రూపంబున్ = స్వరూపాన్ని; తాల్చున్ = ధరించును; ఆ = ఆ యొక్క ; జలంబు = నీరు; **హృతరసంబై** - హృత = కోల్పోయిన; రసంబు = రసగుణముకలది; ఐ = అయ్యి; **తేజోరూపంబునొందునా** - తేజస్ = తేజస్సు యొక్క; రూపంబున్ = స్వరూపమును; ఒందున్ = పొందును; ఆ = ఆ యొక్క ; తేజంబు = తేజస్సు; **తమోనిరస్తంబై** - తమో = అంధకార; నిరస్తంబు = పోగొట్టబడినది; ఐ = అయ్యి; **వాయువందడంగునాగంధవహుండు** - వాయువు = వాయువు; అందున్ = లో; అడంగున్ = అణగిపోవును; ఆ = ఆ యొక్క; గంధవహుండు = వాయువు; **స్పర్శవిరహితుండయి** - స్పర్శ = స్పర్శగుణ; విరహితుండు = లేనివాడు; అయి = ఐ; **యాకాశంబునందు** - ఆకాశంబున్ = ఆకాశము; అందున్ = లో; **సంక్రమించునా** - సంక్రమించున్ = కలియును; ఆ = ఆ యొక్క; **విష్ణుపదంబును** - విష్ణుపదంబు = ఆకాశము; **విగతశబ్దగుణంబుగలదియై** - విగత = కోల్పోయిన; శబ్ద = శబ్ద; గుణంబు = గుణముకలది; ఐ = అయ్యి; **యాత్మయందడంగునింద్రియంబులును** - ఆత్మ = ఆత్మ; అందున్ = లో; అడంగున్ = అణగిపోవును; ఇంద్రియంబులును = సర్వేంద్రియాలు; మనంబును = మనసుతోకూడి; బుద్ధియు = బుద్ధి; **వికారంబులతోడనహంకారంబుఁబ్రవేశించునా** - వికారంబుల = వికారముల; తోడన్ = తోటి; అహంకారంబున్ = అహంకారములో; ప్రవేశించున్ = చేరును, లీనమగును; ఆ = ఆ యొక్క; **యహంకారంబును** - అహంకారంబునున్ = అహంకారము; **స్వగుణయుక్తంబై** - స్వ = తన; గుణ = గుణములతో; యుక్తంబు = కూడినది; ఐ = అయ్యి; **పరమాత్మునింజేరునిట్లు** - పరమాత్మునిన్ = పరమాత్మను; చేరున్ = ప్రవేశించును; ఇట్లు = ఈ విధముగ ; **త్రివర్ణాత్మకయై** - త్రివర్ణాత్మకంబు = మూడు (3) వర్ణాలుగలది; ఐ = అయ్యి; సర్గ = సష్టి; స్థితి = స్థితి; **లయకారిణి** - లయ = లయములను; కారిణి = కారణమైనది; **యగు** - అగు = ఐన; మాయ = మాయ; **యిట్టిది** - ఇట్టిది = ఇలాంటిది; **యని** -

అని = అని; తత్స్వరూప - తత్ = దాని; స్వరూప = రూపము; మాహాత్మ్యంబులు - మహాత్మ్యంబులు = గొప్పదనము; వివరించిన - వివరించినన్ = వివరముగా తెలుపగా ; నరపాలుండిట్లనియె - నరపాలుండు = రాజు {నరపాలుడు - మానవులను పాలించువాడు, రాజు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-53-ఉ.| జ్ఞానవిహీనులైన - జ్ఞాన = ఆత్మజ్ఞానము; విహీనులు = లేనివారు; ఐన = అయిన; నరసంఘముగానఁగరాని - నర = మానవులు; సంఘము = అందరు; కానగరాని = కనలేని; మాయఁదా - మాయన్ = మాయను; తాన్ = తాను; లోననడంచి - లోనన్ = లోపల; అడంచి = అణచివేసి; యెట్లు౦ - ఎట్లు = ఏ విధముగ; హరిలోకముఁజెందుదు రంతయుందగన్ - హరిలోకమున్ = వైకుంఠమును; చెందుదురు = పొందగలుగుతారు; అంతయు = అంతా; తగన్ = తగిన విధముగా; భూనుత = మహానుభావుడ {భూనుత -భూలోకమునంతా స్తుతింపబడువాడు, గొప్పవాడు}; సత్యవాక్యగుణభూషణ - సత్యవాక్య = సత్యమేపలికెడి; గుణ = సుగుణముచే; భూషణ = అలంకరింపబడినవాడా; యిక్కథ - ఈ = ఈ యొక్క; కథన్ = వృత్తాంతమును; వేడ్కతోడుతంబూనికఁ జెప్పుమన్నను బ్రబుద్ధుఁడు నిట్లను - వేడ్క = కుతూహలము; తోడుతన్ = కూడినదిగా; పూనికన్ = ఉద్యమస్ఫూర్తితో; చెప్పుము = తెలియజెప్పుము; అన్నన్ = అనగా; ప్రబుద్ధుడు = ప్రబుద్ధుడు; ఇట్లు = ఈ విధముగ; అనున్ = పలికెను; గారవంబునన్ = ఆదరముతో.

11-54-వ.| సూర్యోదయాస్తమయంబులంబ్రతిదినంబునాయువు - సూర్య = సూర్యుని యొక్క; ఉదయ = ఉదయించుట; అస్తమయంబులన్ = అస్తమయములతో; ప్రతి = ప్రతి ఒక్క; దినము = రోజు; ఆయువు = జీవితకాలము; క్షీణంబునొంద - క్షీణంబు = నశించుట; ఒందున్ = పొందును; దేహ = శరీరంపైన; కళత్ర = భార్యపైన; మిత్ర = హితులపైన; భ్రాతృమమత్వ - భాతృ = సోదరులపైన; మమత్వ = నాది,నావారనే మమకార; పాశబద్ధులై - పాశ = తాళ్ళతో; బద్ధులు = కట్టబడినవారు; ఐ = అయ్యి; విడివడునుపాయంబుగానక - విడివడున్ = విముక్తిచెందెడి; ఉపాయంబున్ = ఉపాయమును; కానక = కనుగొనలేక; సంసారాంధకారమగ్నులయి - సంసార = సంసారము అనెడి ; అంధకార = చీకటిలో; మగ్నులు = లీనమైనవారు; అయి = ఐ; గతాగతకాలంబులనెఱుంగక - గతా = భూత; ఆగత = భవిష్యత్తు; కాలంబులు = కాలములను; ఎఱుంగక = తెలియలేక; దివాంధంబులగు - దివాంధంబులు = పగటిపూట అంధులు (గుడ్లగూబలు) ; అగు = ఐన; జంతుజాలంబుల - జంతు = జంతువుల; జాలంబుల = సమూహముల; భంగి - భంగిన్ = లాగ; జన్మ = పుట్టుక; జరా = ముసలితనము; రోగ = జబ్బులు; విపత్తి = ఆపదలు; మరణంబులందియు - మరణంబులన్ = చావులను; అందియు = పొందుతున్నను; శరీరంబ = దేహమే; మేలనుచుఁబ్రమోద - మేలు = మంచిది; అనుచున్ = అనుకొనుచు; ప్రమోద = సంతోషమనెడిదానిపై; మోహమదిరాపానమత్తులై - మోహ = మోహము అను; మదిరా = మద్యము; పాన = తాగుటతో; మత్తులు = సత్యముకానలేనివారు; ఐ = అయ్యి; విషయాసక్తతంజిక్కి - విషయ = ఇంద్రియార్థములపై; ఆసక్తతన్ = ఆసక్తిలో; చిక్కి = చిక్కుకొని; తమ్ముఁదారెఱుంగక - తమ్మున్ = వారిని; తారె = వారే; ఎఱుంగక = తెలిసికొనలేకుండా; యుండి - ఉండి = ఉండి; విరక్తిమార్గంబుదెలియక - విరక్తిమార్గంబు = సన్యసించుట; తెలియక = తెలియక; వర్తించు - వర్తించున్ = తిరిగెడి; మూఢులగు - మూఢులు = మూర్ఖులు; అగు = ఐన; జనంబుల - జనంబులన్ = వారి;

పొంతలఁబోవక - పొంతలన్ = దగ్గరకు; పోవక = పోకుండ; కేవల = కేవలము; నారాయణభక్తిభావంబుగల - నారాయణ = విష్ణు; భక్తి = భక్తి కల; భావంబు = బుద్ధి; కల = కలిగినట్టి; సద్గురుంబ్రతిదినంబును - సత్ = మంచి, సత్యమైన; గురున్ = గురువును; ప్రతిదినంబును = నిత్యము; భజియించి = కొలిచి; సాత్త్వికంబును - సాత్త్వికంబును = సాత్త్విక గుణములు; భూతదయయును - భూత = ప్రాణుల ఎడ; దయయును = దయ; హరికథామృతపానంబును - హరి = విష్ణుమూర్తి; కథా = వృత్తాంతములనెడి; అమృత = అమృతమును; పానంబును = తాగుట; బ్రహ్మచర్యవ్రతంబును - బ్రహ్మచర్యంబును = బ్రహ్మచర్యము; విషయంబులమనంబుసేరకుండుటయు - విషయంబుల = ఇంద్రియార్థములపై; మనంబున్ = మనస్సును; చేరకుండుటయు = చేరుట; సాధుసంగంబును - సాధు = సాధుజనులతో; సంగంబును = సాంగత్యము; సజ్జనమైత్రియు - సత్ = మంచి; జన = వారితో; మైత్రియున్ = స్నేహము; వినయసంపత్తియు - వినయ = వినయము; సంపత్తియు = సమృద్ధిగానుండుట; శుచిత్వంబును = శుభ్రముగా ఉండుట ; తపంబును = తపస్సు; క్షమము = ఓర్పుకలిగి యుండుట; మౌనవ్రతంబును - మౌన = మౌనము; వ్రతంబును = నిష్ఠగా కలిగి ఉండుట; వేదశాస్త్రాధ్యయన - వేద = వేదములను; శాస్త్ర = శాస్త్రములను; అధ్యయన = చదువుట; తదర్థానుష్ఠానంబులునునహింసయు - తత్ = వాటి; అర్థ = అర్థములను; అనుష్ఠానంబును = మథించుట; అహింసయు = అహింస; సుఖదుఃఖాది - సుఖ = సుఖముగాని; దుఃఖ = దుఃఖముగాని; ఆది = మున్నగు; ద్వంద్వసహిష్ణుతయునీశ్వరుని - ద్వంద్వ = ద్వంద్వభావములను; సహిష్ణుతయున్ = సహించుట; ఈశ్వరుని = భగవంతుని; సర్వగతునింగాభావించుటయు - సర్వ = అంతటా; గతునిన్ = ఉన్నవానిగా; భావించుటయున్ = భావించుట; ముముక్షుత్వంబును - ముముక్షత్వంబును = మోక్షముపొందగోరుట; జనసంగవర్జనంబును - జన = ప్రజలతో; సంగ = సాంగత్యమును; వర్జనంబును = విడిచిపెట్టుట; వల్కలాదిధారణంబును - వల్కల = నారబట్టలు; ఆది = మున్నగునవి; ధారణంబును = ధరించుట; యదృచ్ఛాలాభసంతుష్టియు - యదృచ్ఛాలాభ = దానంతటది; లాభ = లభించినదానితో; సంతుష్టియున్ = తృప్తిచెందుట; వేదాంతశాస్త్రార్థ - వేదాంతశాస్త్ర = వేదాంతశాస్త్రముల; అర్థ = తత్త్వమునందు; జిజ్ఞాసయును - జిజ్ఞాసయును = ఆసక్తి, కుతూహలము; దేవతాంతరనిందా - దేవతా = దేవతలను; ఇతర = వేరేవారిని; నిందా = నిందించుటను; వర్జనంబునుగరణత్రయ - వర్జనంబును = వదలిపెట్టుట; కరణత్రయ = త్రికరణ {త్రికరణములు - 1మనస్సు 2వాక్కు 3కర్మలు}; శిక్షణంబును = శుద్ధి, నియమించుట; సత్యవాక్యతయు = సత్యమేపలుకుట; శమదమాదిగుణ - శమ = శాంతి {శమము - కామక్రోధాదులు లేక ఉండుట , శాంతి}; దమ = బహిరింద్రియ నిగ్రహము {దమము - క్లేశములను ఓర్చుట , బహిరింద్రియ నిగ్రహము }; ఆది = మున్నగు; గుణ = గుణములను; విశిష్టత్వంబును = శ్రేష్ఠముగానుండుట; గృహారామ - గృహ = ఇండ్లు; ఆరామ = తోటలు; క్షేత్ర = పొలాలు; కళత్ర = భార్య; పుత్త్ర - పుత్ర = సంతానం; విత్తాదుల - విత్త = ధనము; ఆదులన్ = మున్నగువానిని; హరికర్పణంబు - హరి = విష్ణుని; కిన్ = కి; అర్పణంబు = సమర్పించుట; సేయుటయునితరదర్శన - చేయుటయున్ = చేయుట; ఇతర = ఇతరులను; దర్శన = చూచుట; వర్జనంబు - వర్జనంబున్ = విడిచిపెట్టుట; సేయుటయును - చేయుటయున్ = చేయుట; భాగవతోత్తమధర్మంబులని - భాగవత = భాగవతులలో; ఉత్తమ = ఉత్తముని; ధర్మంబులు = ధర్మములు; అని = అని; చెప్పి = చెప్పి; యిట్లనియె - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-55-క.| **హరిదాసుల** - హరి = విష్ణు; దాసుల = భక్తులతో; **మిత్రత్వము** - మిత్రత్వమున్ = స్నేహముచేస్తు; **మురరిపుకథలెన్నికొనుచు** - మురరిపు = విష్ణు {మురరిపుడు - మురాసురుని శత్రువు, కృష్ణుడు}; కథలు = గాథలను; ఎన్నికొనుచు = తలచుకొనుచు; **మోదముతోడన్** - మోదము = సంతోషము; తోడన్ = తోటి; **భరితాశ్రుపులకితుండై** - భరిత = నిండిన; అశ్రు = ఆనందభాష్పాలు; పులకితుండు = ఒళ్ళుపులకరించిన వాడు ; ఐ = అయ్యి; **పురుషుఁడు** - పురుషుడు = మానవుడు; **హరిమాయ** - హరి = విష్ణు; మాయన్ = మాయను; **గెల్చు** - గెల్చున్ = గెలుస్తాడు; భూపవరేణ్యా = మహారాజా {భూపవరేణ్యుడు - భూపు (రాజులలో) శ్రేష్ఠుడు, మహారాజు}.

11-56-వ.| అనిన = అని చెప్పగా; రాజేంద్రుండు = మహారాజు; **వారలకిట్లనియె** - వారల = వారి; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **భాగవతులారా** - భాగవతులార = ఓ భాగవతులు ; **సకలలోకనాయకుండగు** - సకల = సమస్తమైన; లోక = లోకములకు; నాయకుండు = ప్రభువు; అగు = ఐన; **నారాయణుండనంబరఁగినపరమాత్ముని** - నారాయణుండు = నారాయణుడు {నారాయణుడు - శ్లో. ఆపోనారా ఇతి ప్రోక్తాః ఆపోవైనరసూనవః। ఆయనంతస్యతాః ప్రోక్తాః తేన నారాయణ స్మృతః॥ - విష్ణుపురాణ ప్రమాణము, నారాయణుడు - నారం విజ్ఞానం తదయనమాశ్రయో యస్యసః నారాయణః , రిష్యతే క్షీయత యితరః రిజ్‌క్షయే ధాతుః సనభవతీతి నరః అవినాశ్యాత్మా; (వ్యుత్పత్తి)}; అననన్ = అనెడిపేరుతో; పరగిన = ప్రసిద్ధమైన; పరమాత్మునిన్ = భగవంతుని {పరమాత్ముడు - సర్వాతీతమైన సర్వముతానైన ఆత్మ యైనవాడు }; **ప్రభావంబు** - ప్రభావంబున్ = ప్రభావమును; **విన** - వినన్ = వినవలెనని; **వలతునానతిండనినఁబిప్పలాయనుండిట్లనియె** - వలతున్ = గాఢముగాకోరుతున్నాను; ఆనతిండు = చెప్పండి; అనినన్ = అని అడుగగా ; పిప్పలాయనుండు = పిప్పలాయనుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-57-సీ.| నరవర = రాజా {నరవరుడు - నరులకు ప్రభువు, రాజు}; విను = వినుము; జగన్నాథుని = శ్రీమన్నారాయణుని {జగన్నాథుడు - సర్వలోకాలకి ఈశ్వరుడు, విష్ణువు}; **చారిత్రమెఱిఁగింతు** - చారిత్రము = చరిత్రము; ఎఱిఁగింతున్ = తెలిపెదను; **నీమదికింపు** - నీ = నీ యొక్క; మది = మనస్సున; కిన్ = కు; ఇంపు = ఇష్టము, నచ్చుట; **మిగుల** - మిగులన్ = అతిశయించునట్లుగా; **లసదుద్భవ** - లసత్ = చక్కటి; ఉద్భవ = సృష్టి; స్థితి = స్థితి; లయ = లయించుటలకు; **కారణంబయి** - కారణంబు = కారణభూతమైనది; అయి = ఐ; **దేహేంద్రియాదులఁదిరముగాఁగ** - దేహ = శరీరపు; ఇంద్రియ = ఇంద్రియాలు; ఆదులన్ = మున్నగువానియందు; తిరము = స్థిరము; కాగన్ = అగునట్లు; **జొనుపునెప్పుడు** - జొనుపున్ = ప్రవేశించును; ఎప్పుడు = ఎప్పటికి; **పరంజ్యోతిస్స్వరూపంబు** - పరంజ్యోతి = పరమాత్మ; స్వరూపంబున్ = స్వరూపమును; **జ్వాలలననలుండుఁజనని** - జ్వాలలన్ = మంటలు; అనలుండున్ = అగ్నిని; చనని = ఆక్రమించలేని; **పగిదినింద్రియంబులునాత్మనెనయవు** - పగిది = విధముగ; ఇంద్రియంబులున్ = ఇంద్రియాలు; ఆత్మన్ = ఆత్మను; ఎనయవు = ఆక్రమించలేవు; శబ్దంబు = నాదము; పొరయక = చేయలేదుకదా; **సుషిరంబుఁబొందు** - సుషిరంబున్ = మురళిని {సుషిరము - బెజ్జము కలది, పిల్లనగ్రోవి మొదలగునది}; పొందున్ = లోగొనుట; **సత్యమనఁగ** - సత్యము = సత్యము; అనగన్ = అంటే.

11-57.1-తే.| **సత్త్వరజస్తమోమయగుణంబు** - సత్త్వ = సత్వగుణము; రజస్ = రజోగుణము; తమస్ = తమోగుణములచే; మయ = నిండిన; గుణంబు = గుణత్రయము; **మహదహంకారరూపమై** - మహత్ = మహత్తు; అహంకార = అహంకారములో; రూపము = రూపములు కలది; ఐ = అయ్యి; **మహిమ** - మహిమన్ = గొప్పతో; వెలయు = ప్రసిద్ధముగు; **చేతనత్వంబుగలదేని** - చేతనత్వంబున్ = చైతన్యముతో; కలదేని = కూడి ఉన్నచో; **జీవమందురిదియ** - జీవము = జీవము; అందురు = అంటారు; ఇదియ = ఇదే; **సదసత్స్వరూపమై** - సత్ = సత్తు; అసత్ = అసత్తు; స్వరూపము = స్వరూపము; ఐ = అయ్యి; **యెన్నఁబడును** - ఎన్నబడును = భావింపబడును.

11-58-వ.| **దీనికింబెక్కైనది** - దీని = దీని; కిన్ = కి; పెక్కు = అతీతము; ఐనది = అయినదానిని; **పరమాత్మగానెఱింగి** - పరమాత్మ = పరమాత్మ; కాన్ = అయినట్లుగా; ఎఱింగి = తెలిసికొని; **కమలసంభవాదులు** - కమలసంభవ = బ్రహ్మదేవుడు; ఆదులున్ = మున్నగువారు; **నుతియింతురిట్టి** - నుతియింతురు = స్తుతించెదరు; ఇట్టి = ఇటువంటి; పరమాత్మ = పరమాత్మ; **స్థావరజంగమంబులనధిష్ఠించి** - స్థావర = అచరములు; జంగమంబులన్ = చరములందు; అధిష్ఠించి = వసించి; వృద్ధి = పెరుగుట; **క్షయంబులంబొందక** - క్షయంబులన్ = తరుగుటలను; పొందకన్ = పొందకుండగ; **నిమిత్తమాత్రంబునందరులతాదులందు** - నిమిత్తమాత్రంబునన్ = నిమిత్తమాత్రంగా; తరు = చెట్లు; లతా = లతలు; ఆదులున్ = మున్నగువాని; అందున్ = లో; జీవంబు = జీవముగ; లేక = లేదా; **తదంతరస్థుండై** - తత్ = వాని; అంతరస్థుండు = లోపల ఉండువాడు ; ఐ = అయ్యి; **వర్తించునంత** - వర్తించున్ = మెలగుతుండును; అంత = వానిలో; **సర్వేంద్రియావృతంబైన** - సర్వేంద్రియా = సమస్త ఇంద్రియములచే; ఆవృతంబు = ఆవరింపబడినది; ఐన = అయినట్టి; **యాకారంబు** - ఆకారంబు = స్వరూపము; **నష్టంబైన** - నష్టంబు = నశించినది; ఐనన్ = కాగా; **మనంబునుంబాసి** - మనంబునున్ = మనస్సును; పాసి = వదలి; **శ్రుతివిరహితుండై** - శ్రుతి = వినికిడి; విరహితుండు = ఏమాత్రము లేనివాడు; ఐ = అయ్యి; **తిరుగుచుండు** - తిరుగుచుండున్ = ప్రవర్తించుచుండును; నిర్మల = స్వచ్ఛమైన; **జ్ఞానదృష్టిగలవానికి** - జ్ఞానదృష్టి = జ్ఞానదృష్టి; కల = కలిగిన; వాని = వాడి; కిన్ = కి; **భానుప్రభాజాలంబుదోఁచిన** - భాను = సూర్యుని {భానుడు - ప్రకాశించువాడు , సూర్యుడు}; ప్రభా = కాంతి; జాలంబులున్ = పుంజములు; తోచిన = దర్శించిన; క్రియను = విధముగ; **సుజ్ఞానవంతుడు** - సుజ్ఞానవంతుడు = విజ్ఞాని; **హరిభక్తిచేత** - హరి = విష్ణు; భక్తి = భక్తి; చేత = వలన; **గుణకర్మార్థంబులైన** - గుణ = త్రిగుణములు; కర్మ = సంచితకర్మాదులు; అర్థంబులు = చెందినవి; ఐన = అయిన; **చిత్తదోషంబులు** - చిత్త = చిత్తమునందలి; దోషంబులున్ = పాపములను; భంజించి = నశింపజేసి; భగవత్పదనంబు = పరమపదమును; **సేరుననిన** - చేరును = చేరును; అనిన = అని చెప్పగా ; విని = విని; **రాజిట్లనియె** - రాజు = విదేహమహారాజు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-59-క.| **పురుషుండేయే** - పురుషుండు = మానవుడు; ఏయే = ఎలాంటి ఎలాంటి; **కర్మము** - కర్మమున్ = కర్మలను; **పరువడిఁగావించి** - పరువడిన్ = పూని; కావించి = ఆచరించి; **పుణ్యపరుఁడై** - పుణ్యపరుడు = పుణ్యవంతుడు; ఐ = అయ్యి; **మనుఁదా** - మనున్ = విలసిల్లును; తాన్ = తాను; **దురితములుఁదొరఁగి** - దురితములు = పాపములు; తొరగి =

తొలగిపోయి; మురరిపు = హరి; **చరణయుగంబెట్లు** - చరణ = పాదముల; యుగంబున్ = జంటను; ఎట్లు = ఏ విధముగ; **సేరు** - చేరున్ = చేరును; **సన్మునివర్యా** - సత్ = శ్రేష్ఠమైన; ముని = మునులలో; వరేణ్యా = ఎన్నదగినవాడా.

11-60-వ.| **అనిన** - అనినన్ = అని అడుగగా; విని = విని; **యందావిర్హోత్రుండిట్లనియెఁగర్మాకర్మ** - అందున్ = వారిలో; అవిర్హోత్రుండు = అవిర్హోత్రుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; కర్మ = కర్మము; అకర్మ = అకర్మము; వికర్మ = వికర్మములను; **ప్రతిపాదకంబులగు** - ప్రతిపాదికంబులు = నిరూపించెడివి; అగు = ఐన; **శ్రుతివాదంబులలౌకికవర్ణితంబులట్టి** - శ్రుతి = వేదములలోని; వాదంబులు = వాదనలు; అలౌకిక = లౌకికాలకతీతులచేత; వర్ణింతంబులు = వివరించిబడినవి; అట్టి = అటువంటి; **యామ్నాయంబులు** - ఆమ్నాయంబులు = వేదములు; **సర్వేశ్వరస్వరూపంబులుగాన** - సర్వేశ్వర = భగవంతుని {సర్వేశ్వరుడు - సర్వుల పైన ఈశత్వము కలవాడు, విష్ణువు}; స్వరూపంబులు = స్వరూపములు; కాన = కావున; **విద్వాంసులునెఱుంగలేరవి** - విద్వాంసులున్ = పండితులు కూడ; ఎఱుంగలేరు = తెలిసికొనలేరు; అవి = అవి; **కర్మాచారంబులనంబడు** - కర్మాచారంబులు = కర్మాచారములు; అనంబడున్ = అంటారు; **మోక్షంబుకొఱకు** - మోక్షంబు = ముక్తి; కొఱకు = కోసము; **నారాయణభజనంబు** - నారాయణ = విష్ణు; భజనంబు = భక్తి; **పరమపావనంబు** - పరమ = మిక్కిలి; పావనంబు = పవిత్రముచేయునది; **వేదోక్తంబులనాచరింపక** - వేద = వేదములందు; ఉక్తంబులన్ = చెప్పబడినవి; ఆచరింపక = చేయకుండ; **ఫలంబులకు** - ఫలంబులు = ఫలితముల; కున్ = కి; **వాంఛసేయువారలనేక** - వాంఛచేయు = ఆశించు; వారల = వారు; అనేక = ఎన్నో; **జన్మాంతరంబులంబడయుదురు** - జన్మ = జన్మములు; అంతరంబులన్ = ఇతరములను; పడయుదురు = పొందెదరు; **మోక్షంబునపేక్షించు** - మోక్షంబు = మోక్షమును; అపేక్షించు = కోరుకొనెడి; **వాఁడు** - వాడు = వాడు; **విధిచోదిత** - విధి = శాస్త్రము; చోదిత = నడిపించెడి; **మార్గంబున** - మార్గంబునన్ = విధముగ; **హరింబూజింపవలయునట్టి** - హరిన్ = విష్ణుని; పూజింపవలయున్ = సేవించవలెను; అట్టి = అటువంటి; **పూజాప్రకారంబెట్లనినఁబవిత్రగాత్రుండయి** - పూజా = పుజించెడి; ప్రకారంబు = విధానము; ఎట్లు = ఏ విధముగ; అనినన్ = అన్నచో; పవిత్ర = పరిశుద్ధమైన; గాత్రుండు = దేహము కలవాడు; అయి = అయ్యి; **జనార్దనుసన్నిధింబూతచిత్తుండై** - జనార్దనున్ = నారాయణుని; సన్నిధిన్ = సన్నిధిలో; పూత = పవిత్రమైన; చిత్తుండు = మనసు కలవాడు; ఐ = అయ్యి; **షోడశోపచారంబులఁజక్రధరునారాధించి** - షోడశోపచారంబులన్ = షోడశోపచారములతో {షోడశోపచారములు - 1ఆవాహనము 2ఆసనము 3పాద్యము 4అర్ఘ్యము 5ఆచమనీయము 6 స్నానము 7వస్త్రము 8యజ్ఞోపవీతము 9గంధము 10పుష్పము 11ధూపము 12దీపము 13నైవేద్యము 14తాంబూలము 15నమస్కారము 16ప్రదక్షిణము}; చక్రధరున్ = హరిని; ఆరాధించి = సేవించి; గంధ = గంధము; పుష్ప = పూలు; ధూప = ధూపము; దీప = దీపము; నైవేద్యంబులు = నైవేద్యములు; సమర్పించి = అర్పించి; **సాష్టాంగదండప్రణామంబులాచరించి** - సాష్టాంగదండప్రణామంబులు = సాష్టాంగనమస్కారములు {సాష్టాంగదండప్రణామము - 8 అవయవములు ( 2 చేతులు 2పాదములు 2భుజాగ్రమములు 1రొమ్ము 1నొసలు) భూమికి తాకునట్లుగా దండ (కర్రవలె) పడి చేసెడి నమస్కారము}; ఆచరించి = చేసి; **భక్తిభావనా** - భక్తిపావనా = భక్తిభావన; **విశేషుండగునతండు** - విశేషుండు = అధికముగా కలవాడు; అగు = ఐన; అతండు = అతను; **హరింజేరునని** - హరిన్ = నారాయణుని; చేరును = చేరును; అని = అని; చెప్పిన = చెప్పగా; విని =

విని; **విదేహుండిట్లనియెనీశ్వరుండేయే** - విదేహుండు = విదేహుడు; ఇట్లు = ఈ విధముగ ; అనియెన్ = పలికెను; ఈశ్వరుండు = భగవంతుడు; ఏయే = ఎట్టిఎట్టి; **కర్మంబులనాచరించెనంతయునెఱింగింపుమనినఁ** - కర్మంబులన్ = కర్మలను; ఆచరించెన్ = చేసెనో; అంతయున్ = సమస్తము; ఎఱింగింపు = తెలుపుము; అనినన్ = అని అడుగగా ; **ద్రమిళుండిట్లనియె** - ద్రమిళుండు = ద్రమిళుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-61-క.| **తారలనెన్నఁగ** - తారలన్ = నక్షత్రములను; ఎన్నగన్ = లెక్కబెట్టుట; వచ్చును = వీలగును; **భూరేణుల** - భూరేణులన్ = మట్టిరేణువులను; **లెక్కపెట్టఁబోలును** - లెక్కపెట్టన్ = రెక్కించుట; పోలును = వీలగును; ధాత్రిన్ = భూలోకమునందు; **నారాయణగుణకథనములారయ** - నారాయణ = హరి; గుణ = గుణముల; కథనములు = వృత్తాంతములు; ఆరయ = తరచిచూసిన; వర్ణింపలేరు = వివరించలేరు; **హరబ్రహ్మాదుల్** - హర = పరమశివుడు; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదుల్ = మొదలగువారు.

11-62-వ.| **అట్లుగావుననాత్మసృష్టంబైన** - అట్లు = ఆ విధముగ ; కావున = కనుక; ఆత్మ = తనచేత; సృష్టంబు = సృష్టింపబడినది; ఐన = అయిన; **పంచభూతనికరంబును** - పంచభూత = పంచమహాభూతముల; నికరంబును = సమూహములుచేత; **పురంబొనరించి** - పురంబున్ = పురమును; ఒనరించి = చేసి; **యందు** - అందు = దానిలో; **నిజాంశంబునంబ్రవేశించి** - నిజ = తన; అంశంబునన్ = అంశతో; ప్రవేశించి = చేరి; **సగుణనిష్ఠుండై** - సగుణ = త్రిగుణాలతోకూడి; నిష్ఠుండు = ఉన్నవాడు; ఐ = అయ్యి; **నారాయణాభిధానంబుగల** - నారాయణా = నారాయణుడు; అభిదానంబు = అనెడి పేరు ; కల = కలిగిన; **ఋషీశ్వరుండు** - ఋషి = మునులలో; ఈశ్వరుండు = శ్రేష్ఠుడు; పరమేశ్వరుండు = భగవంతుడు {పరమేశ్వరుడు - సర్వోత్కృష్టమైన మరియు సర్వుల (బ్రహ్మాది పిపీలకపర్యంతము)ను నియమించు వాడు , విష్ణువు}; **వెలుఁగొందెనతని** - వెలుగొందెన్ = ప్రకాశించెను; అతని = అతని యొక్క ; **దశేంద్రియంబులచేఁబాలితంబులైన** - దశేంద్రియంబుల = దశేంద్రియములు {దశేంద్రియములు - 5 పంచజ్ఞానేంద్రియములు 5 పంచకర్మేంద్రియములు}; చేన్ = చేత; పాలితంబులు = నియమించబడునవి; ఐన = అయిన; **దేహంబులు** - దేహంబులున్ = శరీరములలో; ధరించి = అవతరించి; **జగద్రక్షకత్వ** - జగత్ = లోకమును; రక్షకత్వ = కాపాడుట; **సంహారకత్వాది** - సంహారకత్వా = సంహరించుట; ఆది = మున్నగు; **గుణంబులుగలుగుటంజేసి** - గుణంబులున్ = గుణములు, కార్యక్రమాలు; కలుగుటన్ = కలిగి ఉండుట; చేసి = వలన; **గుణనిష్ఠుండయి** - గుణ = త్రిగుణములను; నిష్ఠుండు = నిష్ఠగా గ్రహించినవాడు; అయి = ఐ; **రజస్సత్త్వతమోగుణంబుల** - రజస్ = రజోగుణము; సత్త్వ = సత్వగుణము; తమోగుణంబులన్ = తమోగుణములచే; బ్రహ్మ = బ్రహ్మదేవుని; విష్ణు = విష్ణుమూర్తిని; రుద్ర = పరమశివుని; **మూర్తులనంబరఁగి** - మూర్తులన్ = స్వరూపములు; అనన్ = అనబడుతూ; పరగి = ప్రసిద్ధుడై; **త్రిగుణాత్మకుండనంబడు** - త్రిగుణాత్మకుండు = త్రిగుణాత్మకుండు; అనంబడున్ = అనబడెడి; **నారాయణాఖ్యుని** - నారాయణ = నారాయణ; ఆఖ్యుని = పేరు కలవాని ; **చరిత్రంబెఱింగించెదనాకర్ణింపుము** - చరిత్రంబు = చరిత్రమును; ఎఱింగించెదన్ = తెలియజెప్పెదను; ఆకర్ణింపుము = వినుము.

11-63-క.| ధర్ముండు = ధర్ముడు; **దక్షపుత్రిక** - దక్ష = దక్షుని యొక్క; పుత్రికన్ = కుమార్తెను; **నిర్మలమతిఁబెండ్లియాడి** - నిర్మల = అమలమైన; మతిన్ = బుద్ధితో; పెండ్లియాడి = వివాహముచేసికొని; **సెఱఁబుత్త్రుని** - సెఱిన్ = గొప్పగా; పుత్త్రుని = కుమారుని; **సత్కర్ముని** - సత్ = మంచి; కర్ముని = కర్మలు చేయువానిని ; నారాయణ = నారాయణుడనెడి; **ఋషి** - ఋషిన్ = ఋషిని; **నర్మిలిఁగనెనతఁడు** - నర్మిలిన్ = యుక్తముగా; కనెన్ = పొందెను; అతడు = అతను; **బదరికాశ్రమమందున్** - బదరికాశ్రమము = బదరికాశ్రమము; అందున్ = అందు.

11-64-తే.| అట్టి = అటువంటి; **నారాయణాహ్వయుండైన** - నారాయణ = నారాయణ; ఆహ్వయుండు = పేరుకలవాడు; ఐన = అయిన; మౌని = ముని; **బదరికాశ్రమమందునపార** - బదరికాశ్రమము = బదరికాశ్రమము; అందున్ = లో; అపార = అనంతమైన; **నిష్ఠఁదపముఁగావింప** - నిష్ఠ = నిష్ఠతో; తపమున్ = తపస్సును; కావింపన్ = చేయగా; **బలభేదిదలఁకి** - బలభేదిన్ = ఇంద్రుడు {బలభేది - బలాసురుని సంహరించినవాడు , ఇంద్రుడు}; తలకి = బెదిరి; మదిని = మనసునందు; మీనకేతను = మన్మథుని; **దివిజకామినులఁబనిచె** - దివిజకామినులన్ = అప్సరసలను; పనిచెన్ = పంపించెను.

11-65-వ.| వారు = వారు; **నారాయణాశ్రమంబునకునతని** - నారాయణా = నారాయణముని యొక్క ; ఆశ్రమంబు = ఆశ్రమమున; కున్ = కు; **తపోవిఘ్నంబు** - తపః = తపస్సును; విఘ్నంబు = విఘ్నముకలిగించుట; **సేయ** - చేయన్ = చేయుటకొరకు; **వచ్చునప్పుడవ్వనంబు** - వచ్చున్ = వచ్చెడి; అప్పుడున్ = ఎడ; ఆ = ఆ; వనంబు = ఆశ్రమము; సాల = మద్ది; రసాల = మామిడి; బిల్వ = మారేడు; కదళీ = అరటి; ఖర్జూర = ఖర్జూరము; జంబు = నేరేడు; జంబీర = నేరేడు; చందన = చందనం; పున్నాగ = సురపొన్న; **మందారాది** - మందార = మందారము; ఆది = మున్నగు; వివిధ = అనేక; **వృక్షనిబిడంబును** - వృక్ష = చెట్లతో; నిబిడంబును = నిండియున్నది; పుష్ప = పూలు; ఫల = పండ్లు; భరిత = నిండుగాయున్న; **శాఖావినమ్ర** - శాఖా = కొమ్మలతో; వినమ్ర = కిందికివంగిన; **తరులతా** - తరు = చెట్లు; లతా = లతల; బృందంబును = సమూహములు; మాధవీ = గురివింద; **కుంజమంజరీ** - కుంజ = పొదలు లోని; మంజరీ = పూలగుత్తుల; పుంజ = సమూహములందలి; **మకరందపాన** - మకరంద = పూతేనెను; పాన = తాగుటచే; **మత్తమధుకరనికర** - మత్త = మదించిన; మధుకర = తుమ్మెదల; నికర = సమూహముల; **ఝుంకారరవ** - ఝుంకార = ఝుంకారముల; రవ = ధ్వని; ముఖరిత = మొదలగువానితో; **హరిదంతరంబునుగనక** - హరిదంతరంబును = దిక్కులమధ్యభాగం కలది ; కనక = బంగారు; కమల = పద్మాల; కల్హార = కలువలతో; **విలసత్సరోవిహరమాణ** - విలసత్ = ప్రకాశించెడి; సరోవర = సరస్సులలో; విహరమాణ = విహరిస్తున్న; చక్రవాక = చక్రవాక పక్షులు ; బక = కొంగలు; క్రౌంచ = క్రౌంచపక్షులు; **మరాళదంపతీ** - మరాళ = హంసలు; దంపతీ = జంటలతో; మండల = ప్రదేశములతో; మండితంబును = భాసిల్లుచున్నది; మృణాళ = తామరతూళ్ళను; **భోజనాసక్త** - భోజన = తినవలెనని; ఆసక్త = కోరుచున్న; **సారసచయ** - సారస = సారసపక్షుల; చయ = సమూహముల; చంచూపుట = ముక్కుకొనలతో; విపాటిత = చీల్చబడిన; **కమలముకుళకేసర** - కమల = తామర; ముకుళ = మొగ్గల; కేసర = కేసరాల; విసర = సమూహములతో; వితత = మిక్కలి; ప్రశస్త = శ్రేష్ఠమైన; **సరోవరంబునునై** - సరోవరంబును = సరస్సులుకలది; ఐ = అయ్యి; **వెలయునవ్వనంబుననిందువదనలందంద** -

వెలయు = విలసిల్లెడి; ఆ = ఆ; వనంబునన్ = తపోవనమునందు; ఇందువదనలు = అందగత్తెలు; అందంద = అక్కడక్కడ; **మందగమనంబులంజెందు** - మంద = నెమ్మదైన; గమనంబులన్ = నడకలతో; చెందు = కలుగుతున్న; **ఘర్మజలబిందుబృందంబులు** - ఘర్మజల = చెమట; బిందు = బిందువల; బృందంబులున్ = సమూహములను; **నఖాంతంబులనోసరింపుచు** - నఖాంతంబుల = కొనగోటితో; నోసరింపుచున్ = చిమ్ముకుంటూ; **డాయంజనునప్పుడు** - డాయంజను = దగ్గరకుచేరు; అప్పుడు = సమయమందు.

11-66-చ.| మదనుని = మన్మథుని; **బాణజాలముల** - బాణ = బాణముల; జాలములన్ = సమూహముల; **మగ్నతఁబొందక** - మగ్నతన్ = మునిగిపోవుట; పొందక = పొందకుండగ; **ధైర్యవంతుఁడై** - ధైర్యవంతుడు = ధైర్యముకలవాడు; ఐ = అయ్యి; ముదితల = స్త్రీల; **వాఁడిచూపులకు** - వాడు = పదునైన; చూపుల = వీక్షణముల; కున్ = కు; **మోహమునొందక** - మోహమున్ = మోహము; ఒందక = పొందక; **నిశ్చలాత్ముఁడై** - నిశ్చల = చలించని; ఆత్ముడు = ఆత్మ కలవాడు; ఐ = అయ్యి; **హృదయమునందునచ్యుతు** - హృదయమున్ = హృదయము; అందున్ = లో; అచ్యుతున్ = హరిని {అచ్యుతుడు - చ్యుతము (దిగజారుట) లేనివాడు, విష్ణువు}; **రమేశుననంతు** - రమేశున్ = హరిని {రమేశుడు - రమ (లక్ష్మీదేవి)కి ఈశుడు, విష్ణువు}; అనంతున్ = హరిని {అనంతుడు - శాశ్వతుడు , విష్ణువు}; జగన్నివాసునిన్ = హరిని {జగన్నివాసుడు - జగత్తునకు నివాసమైనవాడు, విష్ణువు}; వదలక = విడువక; **భక్తినిల్పుకొని** - భక్తిన్ = భక్తిని; నిల్పుకొని = ఉంచుకొని; **వారికినిట్లనె** - వారి = వారల; కిన్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనె = పలికెను; మౌని = ఋషి; పెంపునన్ = గొప్పదనముతో.

11-67-క.| **జంభారిపంపుననను** - జంభారి = ఇంద్రుని {జంభారి - జంభాసురుని శత్రువు, ఇంద్రుడు}; పంపునను = ఆజ్ఞప్రకారము; **మీరంభోరుహవదనలార** - మీరు = మీరు; అంభోరుహవదనలారా = ఓ వనితలు {అంభోరుహవదన - అంభోరుహ (నీటపుట్టినది, పద్మము) వంటి వదనముకలామె , స్త్రీ}; **యరుదెంచితిరా** - అరుదెంచితిరి = వచ్చారు; ఆ = ఆ; **శుంభద్విహారవాంఛారంభంబునఁదిరుగుఁడనిన** - శుంభత్ = ప్రకాశించెడి; విహార = విహరించవలెననెడి; వాంఛా = కోరిక; ఆరంభంబునన్ = ప్రకారము; తిరుగుడు = వర్తించండి; అనినన్ = అనగా; లజ్జించి = సిగ్గుపడి; వెసన్ = శీఘ్రమే.

11-68-సీ.| **దేవమునీంద్ర** - దేవ = దివ్యమైన; ముని = మునులలో; ఇంద్ర = ఉత్తముడా; నీ = నీ యొక్క ; **దివ్యచారిత్రంబునెఱిఁగి** - దివ్య = మహిమాన్వితమైన; చారిత్రంబున్ = చరిత్రను; ఎఱిగి = తెలుసుకొని; **సన్నుతిసేయనెవ్వఁడోపుఁబుత్ర** - సన్నుతి = స్తోత్రము; చేయన్ = చేయుటకు; ఎవ్వడు = ఎవరుమాత్రము; ఓపున్ = చేయగలడు; పుత్ర = పుత్రులు; మిత్ర = స్నేహితులు; కళత్ర = భార్య; **భోగాదులను** - భోగ = భోగములు; ఆదులను = మొదలగువానిని; మాని = విడిచిపెటట్టి; **తపముగావించు** - తపమున్ = తపస్సును; కావించు = చేసెడి; **సద్ధర్ములకును** - సద్ధర్ముల్ = సద్ధర్మపరులు; కును = కు; విఘ్నముల్ = అడ్డంకులు; **సెందునే** - చెందునే = కలుగుతాయా, కలుగవు; **విశ్వేశుఁగొల్చిన** - విశ్వేశున్ = జగదీశ్వరుని; కొల్చిన = సేవించు; **యతనికినంతరాయంబుగలదె** - అతని = వాని; కిన్ = కి; అంతరాయంబున్ = ఆటంకము; కలదె = కలుగునా, కలుగదు; **కామంబుఁగ్రోధంబుఁగల** - కామంబున్ = కామము;

క్రోధంబు = క్రోధము; కల = ఉన్నట్టి; తపస్వితపంబు - తపస్వి = తాపసుని; తపంబు = తపస్సు; పల్వలోదకములభంగిఁగాదె - పల్వల = చిన్న నీటిగుంటలోని; ఉదకముల = నీళ్ళు; భంగిన్ = వలె; కాదె = కదా.

11-68.1-తే.| నిన్ను = నిన్ను; వర్ణింపనలవియె - వర్ణింపన్ = స్తుతించుట; అలవియె = శక్యమా, కాదు; నిర్మలాత్మ - నిర్మలాత్మా = నిర్మలమైన మనసు కలవాడా; రమణ - రమణన్ = ప్రీతితో; లోఁగొను - లోగొను = కాయుము; మా = మా యొక్క; యపరాధమనుచు - అపరాధమున్ = తప్పులను; అనుచు = అంటు; సన్నుతించిననతఁడు - సన్నుతించినన్ = స్తుతించగా; అతడు = అతను; ప్రసన్నుఁడగుచుఁదనదు - ప్రసన్నుడు = ప్రసన్నుడు; అగుచున్ = ఔతు; తనదు = తన యొక్క; సామర్థ్యమెఱిఁగింపఁదలఁచి - సామర్థ్యము = శక్తిని; ఎఱిగింపన్ = తెలుపవలెనని; తలచి = అనుకొని; యపుడు - అపుడు = అప్పుడు.

11-69-వ.| అమ్మునీశ్వరుండు - ఆ = ఆ; ముని = మునులలో; ఈశ్వరుండు = ఉత్తముడు; పరమాశ్చర్యవిధానంబుగా - పరమ = మిక్కలి; ఆశ్చర్య = అద్భుతమైన; విధానంబుగా = ప్రకారముగ; నిజతనూరుహంబులవలనంద్రికోటి - నిజ = తన యొక్క; తనూరుహంబుల = రోమముల; వలనన్ = నుండి; త్రికోటి = మూడుకోట్ల(30000000); కన్యకానివహంబులనుద్భవింపంజేసిన - కన్యకా = యువతుల; నివహంబులన్ = సమూహములను; ఉద్భవింపజేసిన = పుట్టింపగా; గంధర్వవిబుధకామినీ = అప్సరసల; సముదయంబులు = సమూహములు; పరమాద్భుత - పరమ = మిక్కలి; అద్భుత = ఆశ్చర్యము; భయంబులు = భయములు; మనంబులంబొడమ - మనంబులన్ = మనస్సులలో; పొడమ = పుట్టగా; సన్నుతించి = స్తుతించి; యవ్విలాసినీసమూహంబులో నూర్వశియను - ఆ = ఆ; విలాసినీ = అందగత్తెల; సమూహంబుల = అందరి; లోనున్ = లో; ఊర్వశి = ఊర్వశి; అను = అనెడి; దానింగొనిచని - దానిన్ = ఆమెను; కొని = తీసుకొని; చని = వెళ్ళి; పాకశాసను - పాకశాసనున్ = ఇంద్రుని {పాకశాసనుడు - వృత్రాసురుని సోదరుడగు పాకాసురుని చంపినవాడు, ఇంద్రుడు}; సభాసదనంబునంబెట్టి - సభాసదనంబునన్ = సభామండపములో; పెట్టి = నిలబెట్టి; తద్వృత్తాంతంబంతయు - తత్ = ఆ; వృత్తాంతంబు = విషయము; అంతయున్ = సమస్తము; విన్నవించిననాశ్చర్యయుక్త - విన్నవించినన్ = తెలుపగా; ఆశ్చర్య = ఆశ్చర్యముతో; యుక్త = కూడిన; హృదయుండయి - హృదయుండు = హృదయము కలవాడు; అయి = ఐ; సునాసీరుండూరకుండెనట్టి - సునాసీరుండు = ఇంద్రుడు {సునాసీరుడు - శ్రేష్ఠమైన సేనాగ్రభాగము కలవాడు, ఇంద్రుడు}; ఊరకుండెన్ = మాట్లాడకుండా ఉండెను; అట్టి = అలాంటి; నారాయణ = నారాయణ అనెడి; మునీశ్వరుచరిత్రంబు - ముని = మునులలో; ఈశ్వరున్ = ఉత్తముని; చరిత్రంబు = వృత్తాంతములు; వినువారలు - విను = వినెడి; వారలు = వారు; పరమ = మిక్కలి; కల్యాణగుణవంతులగుదురని - కల్యాణ = శుభకరమైన; గుణవంతులు = గుణసంపన్నులు; అగుదురు = ఔతారు; అని = అని; చెప్పిన = చెప్పినట్టి.

11-70-తే.| ఋషభునకునాత్మయోగమీ - ఋషభున్ = ఋషభుని; కున్ = కి; ఆత్మయోగము = ఆత్మయోగము; ఈ = ఈ; రీతిఁజెప్పెనచ్యుతుఁడు - రీతిన్ = విధముగ; చెప్పెన్ = తెలిపెను; అచ్యుతుడు = హరి; భూమిభారమునడఁపనంత - భూమిభారమున్ = భూభారాన్ని; అడపన్ = అణచుటకు; అంతన్ = అప్పుడు; సొరిదినవతారములుదాల్చి - సొరిదిన్ =

క్రమముగా; అవతారములున్ = అవతారములను; తాల్చి = ధరించి; సొంపు = ఒప్పు; మీఱ - మీఱన్ = అతిశయించునట్లుగా; రాత్రిచరులనుజంపెనీరసముతోడ - రాత్రిచరులను = రాక్షసులను; చంపెన్ = సంహరించెను; ఈరసము = కోపము; తోడన్ = తోటి.

11-71-వ.। అట్టి = అటువంటి; పరమేశ్వరుని = నారాయణునిచేత; లీలాగృహీతంబులగు - లీలా = లీలగా; గృహీతంబు = గ్రహింపబడినవి; అగు = ఐన; మత్స్య = మత్స్యావతారము; కూర్మ = కూర్మావతారము; వరాహ = వరాహావతారము; నారసింహ = నరసింహావతారము; వామన = వామనావతారము; రామ = పరశురామావతారము; రఘురామ = రామావతారము; రామ = బలరామావతారము; బుద్ధ = బుద్ధావతారము; కల్క్యాద్యవతారంబులనేకంబులుగలవు - కల్క్య = కల్క్యవతారము; ఆది = మున్నగు; అవతారంబులు = అవతారములు; అనేకంబులు = చాలా; కలవు = ఉన్నాయి; వానినెఱిఁగి - వానిని = వాటిని; ఎఱిఁగి = తెలిసి; నుతియింప - నుతియింపన్ = స్తుతించుటకు; శేషభాషాపతులకైననలవిగాదు - శేష = ఆదిశేషుని (వేయితలల) ; భాషాపతి = బ్రహ్మదేవుని {భాషాపతి - భాషా (సరస్వతీదేవికి) పతి (భర్త), బ్రహ్మ}; కైనను = కైనప్పటికి; అలవి = శక్యము; కాదు = కాదు; మఱియును = ఇంకను.

11-72-సీ.। నవ = కొత్తగా, తాజా; వికచ = వికసించిన; సరసిరుహ = పద్మములవంటి; నయనయుగ - నయన = కన్నుల; యుగ = జంట కలవాడా; నిజచరణ - నిజ = తన యొక్క; చరణ = పాదముల; గగనచరనది = దేవగంగ {గగనచరనది - ఆకాశమునందు వర్తించు నది , గంగ}; జనిత = పుట్టించినవాడా; నిగమవినుత - నిగమ = వేదములచే; వినుత = స్తుతింపబడినవాడా; జలధిసుత = లక్ష్మీదేవి {జలధిసుత - అమృత మథన కాలమందు సముద్రమున పుట్టిన దేవి , లక్ష్మి}; కుచకలశ - కుచ = వక్షోజములనెడి; కలశ = కలశములందలి; లలిత = మనోజ్ఞమైన; మృగమద = కస్తూరిచే; రుచిర = చక్కటి; పరిమళిత - పరిమిళిత = సువాసనుగల; నిజహృదయ - నిజ = తన; హృదయ = హృదయము కలవాడా ; ధరణిభరణ - ధరణి = భూమిని; భరణ = మోసినవాడా; ద్రుహిణముఖ - ద్రుహిణ = బ్రహ్మదేవుడు; ముఖ = మొదలగు; సురనికర - సుర = దేవతల; నికర = సమూహముల; విహిత = చేయబడిన; నుతికలిత - నుతి = స్తుతించుట; కలిత = కలిగిన; గుణ = గుణములు కలవాడా; కటిఘటిత - కటి = నడుమునకు; ఘటిత = కట్టిన, ధరించిన; రుచిరతర = మిక్కలి ప్రకాశవంతమైన {రుచిరము - రుచిరతరము - రుచిరతమము }; కనకవసన - కనక = బంగారు; వసన = చేలము కలవాడా;భుజగరిపు = గరుత్మంతుడు {భుజగరిపుడు - సర్పములకు శత్రువైనవాడు , గరుత్మంతుడు}; వరగమన - వర = ఉత్తమమైన; గమన = వాహనముగా కలవాడా ; రజతగిరిపతివినుత - రజతగిరిపతి = పరమ శివునిచే {రజతగిరిపతి - రజతగిరి (కైలాసపర్వతము) పై నుండు పతి (ప్రభువు) , శివుడు}; వినుత = స్తుతింపబడువాడా; సతతజపరత - సతత = నిరంతర; జప = జపముచేసేవారియందు; రత = ఆసక్తి కలవాడా ; నియమసరణి = నియమబద్ధమైన; చరిత = వర్తన కలవాడా.

11-72.1-తే.। తిమి = మత్స్యావతారము; కమఠ = కూర్మావతారము; కిటి = వరాహావతారము; నృహరి = నరసింహావతారము; ముదితబలినిహితపద = వామనావతారము {ముదితబలినిహితపద - ముదిత (సంతోషము నొందిన)

బలిచక్రవర్తిని నిహిత (తొక్కిన) పద (పాదములు కలవాడు), వామనుడు}; పరశుధర = పరశురామావతారము {పరశుధరుడు - పరశువు (గొడ్డలి)ని ధరించినవాడు, పరశురాముడు}; దశవదనవిదళన = రామావతారము {దశవదనవిదళనుడు - దశవదను (పదితలలవాడు, రావణాసురు)ని విదళన (సంహరించినవాడు), రాముడు}; మురదమన = కృష్ణావతారము {మురదమనుడు - మురాసురుని చంపినవాడు , కృష్ణుడు}; కలికలుషసుముదపహరణ = కల్క్యవతారము {కలికలుషసుముదపహరణ - కలియుగమున కలుగు కలుష (పాపములను) సు (మిక్కలి) ముద (సంతోషముతో) అపహరణ (తొలగించువాడు), కల్కి}; కరివరద - కరి = గజేంద్రుని; వరద = వరమిచ్చినవాడా; ముని = మునులచేత; నర = మానవులచేత; సుర = దేవతలచేత; గరుడ = గురుడులచేత; వినుత = స్తుతింపబడినవాడా.

11-73-వ.| ఇవ్విధంబునంబ్రవర్తిల్లిన - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; ప్రవర్తిల్లిన = విలసిల్లినట్టి; శ్రీమన్నారాయణమూర్తి - శ్రీమత్ = శ్రీమంతుడైన; నారాయణమూర్తి = హరి యొక్క; లీలావిలాసంబులనంతంబులుగలవు - లీలా = లీలల; విలాసంబు = విలాసములు; అనంతంబులు = అనేకములు; కలవు = ఉన్నాయి; మనోవాక్కాయకర్మంబుల - మనః = మనసుతో; వాక్కు = నోటితో; కర్మంబులన్ = పనులతో; హరిపూజనంబు - హరి = విష్ణు; పూజనంబు = భక్తిని; సేయక - చేయక = చేయకుండ; విపరీతగతులందిరుగుచుండు - విపరీత = ఇతరమైన; గతులన్ = విధములుగ; తిరుగుచుండు = మెలగెడి; జడులకెవ్విధంబగు - జడులు = మూఢుల; కిన్ = కు; ఏ = ఏ; విధంబు = విధము; అగు = ఐన; గతిగలుగుననిననప్పుడప్పుడమిఱేఁడప్పరమపురుషుంజూచి - గతి = సుస్థితి; కలుగున్ = కలుగుతుందా, కలుగదు; అనినన్ = అని పలికిన; ఆ = ఆ; పుడమిఱేడు = భూనాథుడ, రాజు; ఆ = ఆ ప్రసిద్ధుడైన; పరమ = పావనమైన; పురుషున్ = పురుషుని; చూచి = చూసి; యట్టి - అట్టి = అటువంటి; జడులు = మూఢులు; ముక్తినొందునుపాయంబెట్టులంతయునెఱింగింపుఁడనినఁజమసుండిట్లనియె - ముక్తిన్ = మోక్షమును; ఒందు = పొందెడి; ఉపాయంబు = ఉపాయము; ఎట్టులు = ఎలాగ; అంతయున్ = ఇది సమస్తము; ఎఱిగింపుడు = తెలుపండి; అనినన్ = అనగా; చమసుండు = చమసుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

11-74-సీ.| హరిముఖ - హరి = విష్ణుమూర్తి యొక్క; ముఖ = ముఖము; బాహూరు - బాహు = చేతులు; ఊరు = తొడలు; వరపదాబ్జములందు - వర = శ్రేష్ఠమైన; పద = పాదములు అనెడి; అబ్జములు = పద్మముల; అందున్ = అందు; వరుసఁజతుర్వర్ణ - వరుసన్ = క్రమముగా; చతుర్వర్ణ = అన్నిజాతులమానవుల {చతుర్వర్ణములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర వర్ణములు నాలుగు}; వర్గసమితి - వర్గ = వర్గముల; సమితి = సమూహములు; జనియించెనందులో - జనియించెన్ = పుట్టెను; అందు = వారి; లోన్ = లో; సతులును = స్త్రీలు; శూద్రులు = శూద్రులు; హరిఁదలంతురు - హరిన్ = హరిని; తలతురు = సేవించెదరు; కలిహాయనముల - కలి = కలియుగపు; హాయనములున్ = సంవత్సరములలో; వేదశాస్త్ర - వేద = వేదములు; శాస్త్ర = శాస్త్రములు; పురాణ - పురాణా = పురాణములందు; విఖ్యాతులై - విఖ్యాతులు = ప్రసిద్ధులు; ఐ = అయ్యి; కర్మకర్తలై - కర్మ = కర్మలను; కర్తలు = చేయువారు; ఐ = అయ్యి; విప్రులు = బ్రాహ్మణులు; గర్వమెసఁగి - గర్వము = అహంకారము; ఎసగి = మితిమీరి; హరిభక్తపరులను - హరి = విష్ణు; భక్తి = భక్తి యందు;

పరులను = ఆసక్తి కలవారిని ; హాస్యంబు = పరిహాసము; సేయుచు - చేయుచు = చేస్తూ; నిరయంబునొందుట - నిరయంబున్ = నరకమును; ఒందుట = పొందుట; నిజముగాదె - నిజము = తథ్యము; కాదే = కదా.

11-74.1-తే.| మృదుల = మృదువైన; పక్వాన్న - పక్వ = చక్కగా ఉడికిన; అన్న = అన్నపు; భోజనములను = భోజనములను; మాని = విడిచి; జీవహింసకుఁజనువానిఁజెందునఘము - జీవ = ప్రాణులను; హింస = చంపుట; కున్ = కు; చను = పోయెడి; వానిన్ = వాడిని; చెందున్ = చెందుతుంది; అఘము = పాపము; హరి = విష్ణుమూర్తిని; నుతింపక = స్తుతించకుండగ; స్త్రీలోలుఁడైనఁవాడు - స్త్రీ = యువతుల ఎడ ; లోలుడు = లాలస కలవాడు ; ఐన = అయినట్టి; వాడు = అతడ; నరకవాసుండునగుచుండునవరతము - నరక = నరకలోకమున; వాసుండు = వసించెడి వాడు ; అగుచునుండున్ = ఔతుంటాడు.

11-75-వ.| అట్లుగావున = అందుచేత; గృహ = ఇళ్ళు; క్షేత్ర = పొలాలు; పుత్ర - పుత్ర = కొడుకులు; కళత్ర = భార్య; ధన - ధన = సంపదలు; ధాన్యాదులందు - ధాన్య = ధాన్యము; ఆదుల = మున్నగువాటి; అందు = ఎడల; మోహితుండయి - మోహితుండు = వ్యామోహము కలవాడు ; అయి = ఐ; ముక్తిమార్గంబులప్రత్యక్షంబులనినిందించువాఁడును - ముక్తిమార్గంబులు = మోక్షపదములు; అప్రత్యక్షంబులు = కంటికికనబడనివి; అని = అని; హరిభక్తివిరహితుండును - హరి = విష్ణు; భక్తి = భక్తి యందు; విరహితుండును = లేనివాడు; దుర్గతింగూలుదురని - దుర్గతిన్ = నరకములో; కూలుదురు = పడిపోవుదురు; అని = అని; మునివరుండానతిచ్చిన - ముని = మునులలో; వరుండు = ఉత్తముడు; ఆనతిచ్చినన్ = చెప్పగా; విదేహుండిట్లనియె - విదేహుండు = విదేహుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-76-ఆ.| ఏ = ఏ ఏ; యుగంబునందునే - యుగంబునన్ = యుగములందు; ఏ = ఏ ఏ; రీతి - రీతిన్ = ప్రకారముగా; వర్తించునెట్టి - వర్తించున్ = చరించును; ఎట్టి = ఎలాంటి; రూపువాఁడునెవ్విధమున - రూపు = రూపములధరించిన; వాడు = వాడు; ఏ = ఏ ఏ; విధమునన్ = విధముగ; మును - మునున్ = పూర్వము; నుతింపఁబడెను - నుతింపబడెను = స్తుతించబడెను; మునిదేవగణముచే - ముని = మునుల; దేవ = దేవతల; గణము = సమూహముల; చేన్ = చేత; విష్ణుఁడవ్యయుండు - విష్ణుడు = హరి {విష్ణువు - విశ్వమునందు వ్యాపించి ఉండువాడు, హరి}; అవ్యయుండు = హరి {అవ్యయుండు - తరుగుట లేనివాడు, విష్ణువు}; విశ్వవిభుఁడు - విశ్వవిభుడు = హరి {విశ్వవిభుడు - సకలలోకాలకి ప్రభువు, విష్ణువు}.

11-77-వ.| అనిన - అనినన్ = అని అడుగగా; విని = విని; యందుఁగరభాజనుండిట్లనియెననేకావతారంబులు - అందున్ = వారిలో; కరభాజనుండు = కరభాజనుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; అనేక = పెక్కు; అవతారంబులు = అవతారములు; నానా = పలు; రూపంబులును - రూపాలును = స్వరూపాలు; బహువిధ - బహు = చాలా; విధ = రకముల; వర్ణంబులునుంగలిగి - వర్ణంబులునున్ = రంగులు; కలిగి = ధరించి, ఉండి; రాక్షసులను = రాక్షసులను; సంహరించి = చంపి; దుష్టజన - దుష్ట = చెడ్డ; జన = వారిని; నిగ్రహంబును = శిక్షించుట; శిష్టజన - శిష్ట = మంచి; జన =

వారిని; పరిపాలనంబునుంజేయుచుఁగృతయుగంబున - పరిపాలనంబునున్ = రక్షణంబు; చేయుచున్ = చేస్తు; కృతయుగంబునన్ = కృతయుగములో; శుక్లవర్ణుండై - శుక్ల = తెల్లని; వర్ణుండు = రంగు కలవాడు ; ఐ = అయ్యి; చతుర్బాహుండై - చతుర్ = నాలుగు (4); బాహుండు = చేతులు కలవాడు ; ఐ = అయ్యి; జటావల్కల - జట = జటలుకట్టిన శిరోజములు; వల్కల = నారచీరలు; కృష్ణాజినోత్తరీయ - కృష్ణాజిన = జింకచర్మము చేసిన; ఉత్తరీయము = పైబట్ట; జపమాలికా - జపమాలిక = జపమాల; దండ = దండము {దండము - పైన చేతిని ఆన్చుకొని ఉంచుటకు అనుకూలమై జపమునకు అనుకూలమైన కర్ర}; కమండలు = కమండలము {కమండలము - జలమును సన్నని ధారగా పోయుటకు వీలై జల భక్షణ , యోగ క్రియాదులకు అనుకూలమైన తొండము ఉండు కలశము , జలపాత్ర}; ధరుండయి - ధరుండు = ధరించినవాడు; అయి = ఐ; హరి = విష్ణువు {హరి - భక్తుల హృదయములను ఆకర్షించువాడు , విష్ణువు}; నిర్మలతపోధ్యానానుష్ఠానగరిష్ఠులైన - నిర్మల = పరిశుద్ధమైన; తపః = తపస్సు; ధ్యాన = ధ్యానము; అనుష్ఠాన = యోగాది అనుష్ఠానాలలో; గరిష్ఠులు = మిక్కలి గొప్పవారు ; ఐన = అయినట్టి; పురుషశ్రేష్ఠులచేత - పురుష = మానవ; శ్రేష్ఠుల = ఉత్తములు; చేతన్ = చేత; హంసుండు = హంసుడు {హంసుడు - పరమాత్మ తానైనవాడు , విష్ణువు}; సువర్ణుండు = సువర్ణుడు; వైకుంఠుండు = వైకుంఠుడు {వైకుంఠుడు - ఒక అవతారమున వికుంఠ అను అవతారమున పుట్టినవాడు , కుంఠనము (మొక్కవోవుట) లేని వాడు , విష్ణువు}; ధర్ముండమలుండు - ధర్ముండు = ధర్ముడు {ధర్ముడు - ధర్మమే తానైనవాడు, విష్ణువు}; అమలుండు = అమలుడు {అమలుడు - పరిశుద్ధుడు , విష్ణువు}; యోగేశ్వరుండీశ్వరుండు - యోగీశ్వరుండు = యోగీశ్వరుడు {యోగీశ్వరుడు - యోగులకు ప్రభువైన వాడు , విష్ణువు}; ఈశ్వరుండు = ఈశ్వరుడు {ఈశ్వరుడు - స్వభావము చేతనే ఐశ్వర్యము కలవాడు , విష్ణువు}; పురుషుండవ్యక్తుండు - పురుషుండు = పురుషుడు {పురుషుడు - పురములకు కారణభూతమైన వాడు, విష్ణువు}; అవ్యక్తుండు = అవ్యక్తుడు {అవ్యక్తుడు - వ్యక్తముకానివాడు , విష్ణువు}; పరమాత్ముండను - పరమాత్ముండు = పరమాత్ముడు {పరమాత్ముడు - సర్వమునందు ఆత్మ యై ఉండి సర్వాత్మలు తానైన వాడు, విష్ణువు}; అను = అనెడి; దివ్యనామంబులంబ్రసిద్ధి - దివ్య = మహిమాన్వితమైన; నామంబులన్ = పేర్లతో; ప్రసిద్ధి = ప్రసిద్ధి; వహించి = చెంది; గణుతింపంబడుఁద్రేతాయుగంబున - గణుతింపంబడున్ = స్తుతింపబడును; త్రేతాయుగంబునన్ = త్రేతాయుగమునందు; రక్తవర్ణుండయి - రక్త = ఎఱ్ఱని; వర్ణుండు = రంగు కలవాడు ; అయి = ఐ; బాహుచతుష్క - బాహు = చేతులు; చతుష్క = నాలుగు (4); మేఖలాత్రయ = ముప్పేటల మొలతాళ్ళతో; విశిష్టుండయి - విశిష్టుండు = మిక్కిలి శ్రేష్టమైనవాడు ; అయి = ఐ; హిరణ్యకేశుండును - హిరణ్య = బంగారురంగు; కేశుండును = శిరోజములు కలవాడు; వేదత్రయస్వరూపుండును - వేద = వేదములు; త్రయ = మూటి (3); స్వరూపుండును = ఆకృతి ధరించినవాడు; స్రుక్ - స్రుక్కు = స్రుక్కు; స్రువాద్యుపలక్షణ - స్రువ = స్రువము; ఆది = మున్నగు; ఉపలక్షణ = ఉపలక్షణములతో; శోభితుండునయి - శోభితుండు = విలసిల్లువాడు; అయి = ఐ; విష్ణు = విష్ణువు {విష్ణువు - విశ్వమునందు వ్యాపించి ఉండువాడు, హరి}; యజ్ఞ - యజ్ఞ = యజ్ఞుడు {యజ్ఞుడు - యజ్ఞకర్మ యజ్ఞకర్త యజ్ఞభోక్త తానైన వాడు, విష్ణువు}; పృశ్నిగర్భ = పృశ్నిగర్భుడు {పృశ్నిగర్భ - పృశ్ని (కిరణములకు) గర్భ (జన్మస్థానమైనవాడు) (మిక్కిలిగ ప్రకాశించువాడు), పృశ్ని (అదితి పూర్వజన్మ నామము) గర్భమునను్న వాడు , విష్ణువు}; సర్వదేవోరుక్రమ - సర్వదేవ = సర్వదేవుడు {సర్వదేవుడు - సమస్తమును (దివయింతి ఇతి దేవః) ప్రకాశింపజేయువాడు, విష్ణువు}; ఉరుక్రమ = ఉరుక్రముడు

{ఉరుక్రముడు - పెద్ద అడుగులిడిన వాడు , వామనావతారుడు, విష్ణువు}; వృషాకపి = వృషాకపి; **జయంతోరుగాయాఖ్యల** - జయంత = జయంతుడు {జయంతుడు - జయించు శీలము కల వాడు, విష్ణువు}; ఉరుగాయ = ఉరుగాయుడు {ఉరుగాయుడు - ఉరు (పెద్ద) కాయుడు (దేహము కలవాడు) , ఉరుగాయుడు అను మహావిజ్ఞానిగా అవతరించినవాడు, విష్ణువు}; ఆఖ్యలన్ = పేర్లతో; **బ్రహ్మవాదులచేత** - బ్రహ్మవాదుల = బ్రహ్మవాదుల; చేతన్ = చేత; **నుతియింపంబడు** - నుతియింపంబడున్ = స్తోత్రములు చేయబడును ; **ద్వాపరంబున** - ద్వాపరంబునన్ = ద్వాపరయుగమున; **శ్యామలదేహుండును** - శ్యామల = నీలవర్ణము కలిగిన; దేహుండును = శరీరము కలవాడు; **పీతాంబరధరుండును** - పీత = పసుపువర్ణము కలిగిన ; అంబర = వస్త్రములు; ధరుండును = కట్టుకొన్నవాడును; **బాహుద్వయోపశోభితుండును** - బాహు = చేతులు; ద్వయ = రెండు (2); ఉపశోభితుండును = తో ప్రకాశించువాడును; **దివ్యాయుధధరుండును** - దివ్య = మహిమాన్వితమైన; ఆయుధ = ఆయుధములను; ధరుండును = ధరించినవాడు; శ్రీవత్స = శ్రీవత్స చిహ్నము; కౌస్తుభ = కౌస్తుభ మణి ; వనమాలికా = ఆకులుపూలుగలమాలికతో; విరాజమానుండును = విలసిల్లువాడును; **మహారాజోపలక్షణుండునై** - మహారాజ = మహారాజు యొక్క; ఉపలక్షణుండున్ = లక్షణములు కలవాడు; ఐ = అయ్యి; జనార్దన = జనార్దనుడు {జనార్దనుడు - (సమస్త)జనులకును అర్దనుడు (గమ్యమైన వాడు) , విష్ణువు}; వాసుదేవ = వాసుదేవుడు {వాసుదేవ - ఆత్మలందు వసించెడి దేవుడు , విష్ణువు}; సంకర్షణ = సంకర్షణుడు {సంకర్షణుడు- చతుర్వ్యూహములలోని (1వాసుదేవ 2ప్రద్యుమ్న 3అనిరుద్ధ 4సంకర్షణ) సంకర్షణమనబడెడి వ్యూహము}; **ప్రద్యుమ్నానిరుద్ధ** - ప్రద్యుమ్న = ప్రద్యుమ్నుడు *{ప్రద్యుమ్నుడు - చతుర్వ్యూహములలోని ప్రద్యుమ్నుండు , అహంకారము సంజ్ఞగాకలవాడు, విష్ణువు}*; అనిరుద్ధ = అనిరుద్ధుడు *{అనిరుద్ధుడు - అడ్డుకొనరానివాడు , చతుర్వ్యూహములలోని అనిరుద్ధుడు (చిత్తమునకు సంకేతము), విష్ణువు}*; నారాయణ = నారాయణుడు {నారాయణ - శ్లో. ఆపో నారా ఇతి ప్రోక్తాః ఆపోవై నరసూనవః , అయనంతస్యతా ప్రోక్తాః స్తేన నారాయణ స్మృత్యః. (విష్ణుపురాణము) , నారాయణశబ్ద వాచ్యుడు, విష్ణువు}; విశ్వరూప = విశ్వరూపుడు {విశ్వరూపుడు - సమస్తమైన విశ్వము తన రూపమైన వాడు, విరాట్ పురుషుడు, విష్ణువు}; **సర్వభూతాత్మకాది** - సర్వభూతాత్మక = సర్వభూతాత్మకుడు {సర్వభూతాత్మక - సమస్త జీవుల ఆత్మలందు నిండి ఉండువాడు, విష్ణువు}; ఆది = మున్నగు; **నామంబుల** - నామంబులన్ = పేర్లతో; వెలసి = ప్రసిద్ధుడై; **మూర్ధాభిషిక్తులచేత** - మూర్ధాభిషిక్తుల = చక్రవర్తులచేత; చేతన్ = చేత; **సన్నుతింపంబడు** - సన్నుతింపంబడున్ = స్తుతింపబడును; **కలియుగంబునఁగృష్ణవర్ణుండునుగృష్ణ** - కలియుగంబునన్ = కలియుగములో; కృష్ణ = నల్లని; వర్ణుండు = రంగు కలవాడు; కృష్ణ = కృష్ణుడు అను; **నామకుండునునై** - నామకుండును = పేరు కలవాడు; ఐ = అయ్యి; **భక్తసంరక్షణార్థంబు** - భక్త = భక్తులను; రక్షణ = కాపాడుట; అర్థంబు = కోసము; పుండరీకాక్షుండు = కృష్ణుడు {పుండరీకాక్షుడు - పుండరీకములు (పద్మములు) వంటి అక్షుడు (కన్నులు కలవాడు) , విష్ణువు}; **యజ్ఞ** - యజ్ఞ = యజ్ఞములచేత; **సంకీర్తనంబులచేతంబ్రస్తుతింపబడు** - సంకీర్తనంబుల = సంకీర్తనల; చేతన్ = చేత; ప్రస్తుతింపబడున్ = స్తోత్రములు చేయబడును; హరి = హరి {హరి - భక్తులను ఆకర్షించువాడు, విష్ణువు}; రామ = రామ; నారాయణ = నారాయణ; నృసింహ = నృసింహ; కంసారి = కంసారి {కంసారి - కంసుని శత్రువు , కృష్ణుడు}; **నలినోదరాది** - నలినోదర = నలినోదర {నలినోదరుడు - నలినము (పద్మము) ఉదరమున కలవాడు , విష్ణువు}; ఆది = మొదలైన; **బహువిధ** - బహు = అనేక; విధ = రకముల;

**నామంబులచే** - నామంబులు = పేర్ల; చేన్ = చేత; **బ్రహ్మవాదులైనమునీంద్రులు** - బ్రహ్మవాదులు = బ్రహ్మవాదులు; ఐన = అయినట్టి; ముని = మునులలో; ఇంద్రులు = ఉత్తములు; నుతియింపుదురు = స్తోత్రములు చేయబడును; మఱియును = ఇంకను.

11-78-తే.| ద్రవిడ = ద్రావిడ; **దేశంబునందులఁదామ్రపర్ణి** - దేశంబున్ = దేశము; అందులన్ = లో; తామ్రపర్ణి = తామ్రపర్ణి; **సహ్యజా** - సహ్యజ = కావేరి; **కృతమాలాది** - కృతమాలా = కృతమాల; ఆది = మున్నగు; **సకలనదులకెవ్వఁడేనిని** - సకల = అన్ని; నదుల = నదుల; కిన్ = కు; ఎవ్వడు = ఎవరు; ఏనిని = అయినను; **భక్తితోనేఁగి** - భక్తి = భక్తి; తోన్ = తోటి; ఏగి = వెళ్ళి; **యచటఁబొదలి** - అచటన్ = అక్కడ; పొదలి = అతిశయించి; **తర్పణమొగిఁజేయఁబుణ్యమొదవు** - తర్పణమున్ = తర్పణములను; ఒగిన్ = చక్కగా; చేయన్ = చేసినచో; పుణ్యము = పుణ్యము; ఒదవు = కలుగును.

11-79-వ.| **ఇవ్విధంబునఁబ్రశంసింపఁదగిన** - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; ప్రశంసించదగిన = పొగడ తగిన; **కావేర్యాది** - కావేరి = కావేరి; ఆది = మున్నగు; **మహానదీపావనజల** - మహా = గొప్ప; నదీ = నదుల; పావన = పవిత్రమైన; జల = నీటిలో; స్నాన = స్నానము చేయుట ; పాన = తాగుట; దానంబులను = దానాలు చేయుటలను ; **విష్ణుధ్యానకథాసుధారసానుభవంబుల** - విష్ణు = హరి; ధ్యాన = ధ్యానముచేయుట; కథా = వృత్తాంతములు అను ; సుధారస = అమృతమును; అనుభవంబులన్ = ఆస్వాదించుటలను; **నిరూఢులగు** - నిరూఢులు = నిష్ణాతులు; అగు = ఐ; **భాగవతోత్తములుగలిగిరేనింజెడనిపదంబునుంబొందుదురని** - భాగవత = భాగవతులలో; ఉత్తములు = ఉత్తములు; కలిగిరి = పొందినట్లు; ఏనిన్ = అయినచో; చెడనిపదంబునున్ = పరమపదమును; పొందుదురు = పొందెదరు; అని = అని; **ఋషభకుమారులు** - ఋషభ = ఋషభుని; కుమారులు = పుత్రులు; **భగవత్ప్రతిబింబంబులయిన** - భగవత్ = భగవంతుని; ప్రతిబింబంబులు = ప్రతిబింబములు; అయిన = ఐన; **పరమపురుషులుంబోలె** - పరమపురుషులున్ = పరమపురుషులు; పోలెన్ = వలె; **విదేహజనపాలునకు** - విదేహ = విదేహుడు అను; జనపాలున్ = రాజు; కున్ = కి; నిశ్శ్రేయః = మోక్ష; **పదప్రాప్తికరంబులైన** - పద = పదమును; ప్రాప్తి = పొందుట; కరంబులు = కలిగించునవి; ఐన = అయిన; భగవద్భక్తి = భగవద్భక్తి; **ధర్మంబులుపదేశించి** - ధర్మంబులున్ = ధర్మములను; ఉపదేశించి = తెలియజెప్పి; **యంతర్ధానంబునొందిరి** - అంతర్ధానంబునొందిరి = మాయమైరి; **మిథిలేశ్వరుండును** - మిథిల = మిథిలానగర; ఈశ్వరుండును = ప్రభువు; **జ్ఞానయోగంబంగీకరించి** - జ్ఞానయోగంబున్ = జ్ఞానయోగమును; అంగీకరించి = స్వీకరించి; **నిర్వాణపదంబునొందెనీ** - నిర్వాణపదంబున్ = పరమపదమును; ఒందెన్ = పొందెను; ఈ = ఈ; **యుపాఖ్యానంబు** - ఉపాఖ్యానంబున్ = కథనమును; **వ్రాసినఁబఠించిన** - వ్రాసినన్ = రాసినా; పఠించిన = చదివినా; **వినినవాయురారోగ్యైశ్వర్యములుగలిగి** - వినినన్ = విన్నా; ఆయుః = ఆయుష్షు; ఆరోగ్య = ఆరోగ్యము; ఐశ్వర్యములు = ఐశ్వర్యములు; కలిగి = పొంది; **పుత్త్రపౌత్త్రవంతులై** - పుత్ర = కొడుకులు; పౌత్రవంతులు = మనుమలు కలవారు; ఐ = అయ్యి; సకల = సర్వ; **కలికల్మషరహితులై** - కలి = కలికాలప్రభావ; కల్మష = పాపములు; రహితులు = తొలగినవారు; ఐ = అయ్యి; విష్ణులోక = వైకుంఠమున; **నివాసులగుదురని** - నివాసులు = వసించెడి వారు; అగుదురు = ఔతారు; అని = అని;

నారదుండు = నారదుడు; **వసుదేవునకుంజెప్పి** - వసుదేవున్ = వసుదేవుని; కున్ = కి; చెప్పి = చెప్పి; మఱియును = ఇంకను.

11-80-సీ.| **కమలాక్షపదభక్తి** - కమలాక్ష = హరి; పద = పాదములందలి; భక్తిన్ = భక్తి వివరించు ; కథనముల్ = వృత్తాంతములు; వసుదేవ = వసుదేవుడా; విని = ఆలకించి; **యఘంబులఁబాసి** - అఘంబులన్ = పాపములను; పాసి = తొలగి; **వెలసితీవు** - వెలసితివి = విలసిల్లితివి; ఈవు = నీవు; **భువనప్రసిద్ధిగాఁబొలుపొందు** - భువన = లోకమంతటను; ప్రసిద్ధి = ప్రఖ్యాతి; కాన్ = కలుగునట్లు; పొలుపొందు = ఒప్పారు; **సత్కీర్తి** - సత్ = గొప్ప; కీర్తిన్ = యశస్సు; **కైవల్యలక్ష్మియుఁగలుగు** - కైవల్య = కైవల్యము చెందుట అను ; లక్ష్మియున్ = సంపద; కలుగున్ = సిద్ధించును; **మీఁద** - మీదన్ = భవిష్యత్తులో; నారాయణుండు = కృష్ణుడు; నీ = నీ యొక్క; **నందనుండను** - నందనుండు = కుమారుడు; అను = అనెడి; **మోహమెడలించి** - మోహమున్ = మోహమును; ఎడలించి = తొలగించి; **విష్ణుగాఁనెఱిఁగి** - విష్ణున్ = విష్ణుమూర్తి; కాన్ = ఐనట్లు; ఎఱిగి = తెలిసికొని; **కొలువుమతఁడు** - కొలువుము = సేవించుము; అతడు = అతను; నీ = నీ యొక్క; **తనయుఁడై** - తనయుడు = కుమారుడు; ఐ = అయ్యి; **యవతరించుటఁజేసి** - అవతరించుటన్ = పుట్టుట; చేసి = వలన; **సిద్ధించె** - సిద్ధించెన్ = కలిగెను; **దేహసంశుద్ధి** - దేహ = శరీరమునకు; సంశుద్ధి = పరిశుద్ధి; **నీకు** - నీ = నీ; కున్ = కు.

11-80.1-తే.| **సరససల్లాప** - సరస = సరసమైన; సల్లాప = సంభాషణలు; **సౌహార్ద** - సౌహార్ద = సుహృద్భావ; **సౌష్ఠవమునఁబావనంబైతి** - సౌష్ఠవమునన్ = చక్కదనముచేత; పావనంబు = పవిత్రము; ఐతి = అయినావు; శిశుపాల = శిశుపాలుడు; పౌండ్ర = పౌండ్రకుడు; నరక = నరకాసురుడు; ముర = మురాసురుడు; జరాసంధ = జరాసంధుడు; యవనులు = కాలయవనుడులు; **ముదముతోడ** - ముదము = హర్షము; తోడన్ = తోటి; **వాసుదేవునిఁజెందిరి** - వాసుదేవునిన్ = విష్ణునియందైక్యమగుట; చెందిరి = పొందిరి; **వైరులయ్యు** - వైరులు = శత్రుభావము కలవారు; అయ్యున్ = అయినప్పటికి.

11-81-క.| దుష్టజన = చెడ్డవారి; నిగ్రహంబును = శిక్షించుట; **శిష్టప్రతిపాలనంబు** - శిష్ట = సజ్జనులను; ప్రతిపాలనంబు = రక్షించుట; **సేయన్** - చేయన్ = చేయుటకు; **హరిదా** - హరి = విష్ణువు; తాన్ = తాను; **సృష్టినవతారమొందెను** - సృష్టిన్ = లోకమునందు; అవతారమున్ = పుట్టుట; ఒందెన్ = పొందెను; **స్రష్టృముఖానేక** - స్రష్టృ = బ్రహ్మదేవుడు {స్రష్ట - సమస్తమును సృజించువాడు, బ్రహ్మ}; ముఖ = మొదలైన; **దివిజసంఘము** - దివిజ = దేవతలు; సంఘము = సమూహము; **వొగడన్** - ఒగడన్ = స్తుతించగా.

11-82-వ.| **అట్లుగావున** - అట్లు = అలా; కావునన్ = అగుటచేత; **లోకరక్షణార్థంబుగృష్ణుండవతారంబునొందెనని** - లోక = జగత్తును; రక్షణ = కాపాడుట; అర్థంబున్ = కోసము; కృష్ణుండు = కృష్ణుడు; అవతారంబున్ = అవతరించుటను; ఒందెను = పొందెను; అని = అని; **హరిభక్తి** - హరి = విష్ణు; భక్తి = భక్తికి; **పరంబులగునుపాఖ్యానంబులు** - పరంబులు = చెందినవి; అగున్ = ఐన; ఉపాఖ్యానంబులున్ = ఇతిహాసములను; **నారదుండుపన్యసించిన** - నారదుండు = నారదుడు;

ఉపన్యసించినన్ = చెప్పగా; విని = ఆలకించి; విస్మితచిత్తులై - విస్మిత = ఆశ్చర్యచకిత; చిత్తులు = మానసులు; ఐ = అయ్యి; దేవకీవసుదేవులుగృష్ణుని - దేవకీ = దేవకీదేవి; వసుదేవులు = వసుదేవుడులు; కృష్ణుని = కృష్ణుని; పరమాత్మునిగా - పరమాత్ముని = భగవంతుని; కాన్ = ఐనట్లు; విచారించిరని - విచారించిరి = భావించిరి; అని = అని; శుకుండు = శుకుడు; రాజునకుంజెప్పిననతండు - రాజున్ = రాజున; కున్ = కు; చెప్పిన = తెలిపిన; అతండు = అతను; మునీంద్రా - ముని = మునులలో; ఇంద్ర = ఉత్తముడా; యదువులనేప్రకారంబున - యదువులన్ = యాదవులను; ఏ = ఏ; ప్రకారంబునన్ = విధముగ; హరి = కృష్ణుడు; హరియించె - హరియించెన్ = నశింపజేసెను; సపరివారులగు - సపరివారులు = పరివారాలతోనున్నవారు; అగు = ఐన; బ్రహ్మరుద్రేంద్ర - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్ర = శివుడు; ఇంద్ర = ఇంద్రుడు; దిక్పాలక = దిక్పాలకులు; మునీంద్రులు - ముని = మునులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; ద్వారకానగర = ద్వారకానగరమును; ప్రవేశంబెట్లు - ప్రవేశంబున్ = ప్రవేశించుటను; ఎట్లు = ఎలా; సేసిరి - చేసిరి = చేసారు; యేమయ్యె - ఏమయ్యెన్ = తరవాతేమైంది; మఱియుఁబరమేశ్వర - మఱియును = ఇంకను; పరమేశ్వర = హరి; కథామృతంబు - కథా = వృత్తాంతములు అను; అమృతంబున్ = అమృతమును; వీనులలరంజవిగొనియునింకందనివి - వీనులు = చెవులు; అలరన్ = తృప్తిచెందునట్లు; చవిగొనియున్ = ఆస్వాదించినను; ఇంకన్ = ఇంకా; తనివి = తృప్తి; సనదు - చనదు = చెందలేదు; భక్తరక్షకుండగు - భక్త = భక్తులను; రక్షకుండు = కాపాడువాడు; అగు = ఐన; హరి = శ్రీహరి; చారిత్రంబేరీతిఁజాగెఁదర్వాతి - చారిత్రంబు = చరిత్ర; ఏ = ఏ; రీతిన్ = విధముగ; సాగెన్ = కొనసాగింది; తర్వాతి = పిమ్మటజరిగిన; వృత్తాంతంబంతయునెఱింగింపుమనిన - వృత్తాంతంబున్ = వృత్తాంతము; అంతయున్ = ఎల్ల; ఎఱిగింపు = తెలుపుము; అనిన = అని అడుగగా ; శుకుండిట్లనియె - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ ; అనియె = పలికెను.

11-83-క.| సుర = దేవతలు; గరుడ = గరుడులు; ఖచర = దేవయోనిజనితులు {ఖచరులు - ఖ (ఆకాశమున) చరులు (గమనముగలవావారు), దేవతలు}; విద్యాధర = విద్యాధరులు; హర = పరమశివుడు; పరమేష్ఠి = బ్రహ్మదేవుడు {పరమేష్ఠి - శ్రేష్ఠమైన స్థానమగు సత్యలోకమున ఉండువాడు , బ్రహ్మ}; ముఖ = మున్నగు; సుధాశనులు = దేవతలు; మునుల్ = మునులు; సరసిజనయనునిఁగనుఁగొననరుదెంచిరి - సరసిజనయనునిన్ = పద్మాక్షుని, కృష్ణుని; కనుగొన = చూచుటకు; అరుగుదెంచిరి = వచ్చిరి; ద్వారవతికినతిమోదమునన్ - ద్వారవతి = ద్వారకానగరమున; కిన్ = కు; అతి = మిక్కలి; మోదమునన్ = సంతోషముతో.

11-84-క.| కని = చూసి; పరమేశుని - పరమేశ్వరుని = కృష్ణుని; యాదవ = యదు వంశము అను; వనశోభిత - వన = ఉద్యానవములో; పారిజాతు - పారిజాతున్ = పారిజాతంలాంటివాని; వనరుహనేత్రున్ = పద్మాక్షుని, కృష్ణుని; జనకామితఫలదాయకు - జన = జనులు; కామిత = కోరిన; ఫల = ఫలాలను; దాయకున్ = ఇచ్చువానిని; వినుతించిరి = స్తుతించారు; దివిజులపుడు - దివిజులు = దేవతలు; అపుడు = ఆ సమయమునందు ; వేదోక్తములన్ - వేద = వేదములలోని; ఉక్తములన్ = సూక్తులతో.

11-85-తే.| అఖిలలోకేశ = శ్రీకృష్ణ {అఖిలలోకేశుడు - సర్వ జగత్తులకు ఈశుడు, విష్ణువు}; సర్వేశ = శ్రీకృష్ణ {సర్వేశుడు - సర్వ నియామకుడు, విష్ణువు}; యభవ - అభవ = శ్రీకృష్ణ {అభవుడు - పుట్టుక లేనివాడు , విష్ణువు}; నీవునుదయమందుట - నీవునున్ = నీవు; ఉదయము = అవతారము; అందుట = పొందుట; భూభారముడుపుకొఱకుఁ బంచవింశోత్తర శతాబ్దపరిమితంబునయ్యె - భూభారమున్ = భూమిభారమును; ఉడుపు = తగ్గించుట; కొఱకున్ = కోసము; పంచవింశోత్తరశతా = నూటఇరవైయైదు ( 125); అబ్ద = సంవత్సరముల; పరిమితంబు = పాటి కాలము ; అయ్యెన్ = అయినది;విచ్చేయు = రమ్ము; వైకుంఠహర్మ్యమునకు - వైకుంఠహర్మ్యమున్ = వైకుంఠనగరమున; కున్ = కు.

11-86-వ.| అనినఁగమలభవ - అనినన్ = అని పలికిన; కమలభవ = బ్రహ్మదేవుడు; భవ = శివుడు; ముఖ = మొదలగు; నిఖిల = సర్వ; సురగణంబుల - సుర = దేవతా; గణంబులన్ = సమూహముల; వచనంబులియ్యకొని - వచనంబులున్ = ప్రార్థనలకు; ఇయ్యకొని = అంగీకరించి; కృష్ణుండు = కృష్ణుడు; వారితోడ - వారి = వారి; తోడన్ = తోటి; యాదవులకన్యోన్య - యాదవుల్ = యాదవవీరుల; కిన్ = కు; అన్యోన్య = వారిలోవారికి; వైరానుబంధంబులుగల్పించి - వైరానుబంధంబులు = శత్రుత్వభావనలు; కల్పించి = ఏర్పపరచి; వారల - వారలన్ = వారిని; హతంబుగావించి - హతంబున్ = సంహరించుట; కావించి = చేసి; భూభారంబడంచి - భూభారంబున్ = భూముభారమును; అడంచి = అణచి; యిదె - ఇదె = ఇదిగో, శీఘ్రమే; వచ్చెదంబొండని - వచ్చెదన్ = వస్తాను; పొండు = వెళ్ళండి; అని = అని; చెప్పి = చెప్పి; వీడ్కొలిపినఁగమలాసనాది - వీడ్కొల్పినన్ = శలవు ఈయగా ; కమలాసన = బ్రహ్మదేవుడు; ఆది = మొదలగు; బృందారకులు = దేవతలు; నిజస్థానంబులకుంజనిరంత - నిజ = తమ; స్థానంబుల్ = నివాసముల; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; అంత = పిమ్మట.

11-87-సీ.| కాక = కాకులు; ఘూకంబులుగనకసౌధములలోఁబగలు - ఘూకంబులు = గుడ్లగూబలు; కనక = బంగారు; సౌధంబుల = మేడల; లోన్ = లోపల; పగలు = పగటిపూట; వాపోయెడి - వాపోయెడిన్ = ఏడుస్తున్నాయి; బహువిధములనశ్వవాలములందుననలముద్భవమయ్యె - బహు = పెక్కు; విధములన్ = విధములుగా; అశ్వముల = గుర్రముల; వాలములు = తోకల; అందున్ = అందు; అనలము = మంటలు; ఉద్భవమయ్యెన్ = జనించినవి;నన్నంబు - నన్నంబున్ = చిగుర్లు; మొలిచె - మొలిచెన్ = పుట్టినవి; మహాద్భుతముగ - మహా = మిక్కిలి; అద్భుతముగన్ = ఆశ్చర్యకరముగ; శుకశారికలు - శుక = చిలుకలు; శారికలు = గోరింకలు; రాత్రి = రాత్రివేళ; సొగసె - సొగసెన్ = అరుస్తున్నవి; విస్వరముల - విస్వరములన్ = వికృత స్వరాలతో ; జంతువు = ఒక జంతువు ; వేఱొక్క = మరొక; జంతువుఁగనె - జంతువున్ = జంతువును; కనెన్ = కంటున్నది; నొగిఁబౌరగృహములనుల్కలునుదయించె - ఒగిన్ = క్రమముగ; పౌర = నివాస; గృహములన్ = గృహాలలో; ఉల్కలునున్ = పుట్టగొడుగులు; ఉదయించె = పట్టుచున్నవి; బెరసెఁగావిరి - బెరసెన్ = కమ్ముకొనెను; కావిరి = చీకట్లు; రవిబింబమపుడుగాననుత్పాతములు - రవి = సూర్య; బింబము = మండలము; అపుడు = అప్పుడు; కానన్ = చూచుటకు; ఉత్పాతములు = అపశకునములు.

11-87.1-తే.| సాలఁగానఁబడియెనరయనిందుండ - చాలన్ = అనేకము; కానబడియె = కనబడినవి; అరయ = తరచిచూసినచో; ఇందున్ = ఇక్కడ; ఉండన్ = ఉండుట; వలవదు = వద్దు; యదువులార - యదవులారా = యాదవులు;

తడయకిపుడ - తడయకన్ = ఆలస్యము చేయకుండ; ఇపుడు = ఇప్పుడు; ప్రభాసతీర్థమునకరుగుఁడనుచు - ప్రభాసతీర్థమున్ = ప్రభాసతీర్థమున; కున్ = కు; అరుగుడు = వెళ్ళండి; అనుచున్ = అని; శ్రీకృష్ణుఁడెంతయునానతిచ్చె - శ్రీకృష్ణుడు = కృష్ణుడు; ఎంతయున్ = గట్టిగా; ఆనతిచ్చెన్ = చెప్పెను.

11-88-క.| నారాయణు = హరి; వచనములకపారంబగు - వచనముల్ = మాటల; కున్ = కు; అపారంబు = అనంతమైన; అగు = ఐన; సమ్మదమున - సమ్మదమునన్ = అంగీకారముతో; బలములతోడన్ - బలముల = సైన్యాల, చతురంగబలాల; తోడన్ = తోటి; దార = భార్యలతో; సుత = బిడ్డలతో; మిత్ర = స్నేహితులతో; యుతులై - యుతులు = కూడినవారు; ఐ = అయ్యి; వారణ = ఏనుగుల; హయ = గుర్రముల; సమితితోడ - సమితి = సమూహముల; తోడన్ = తీసుకొని; వడినేఁగిరొగిన్ - వడిన్ = వేగముగా; ఏగిరి = వెళ్ళిరి; ఒగిన్ = చక్కగా.

11-89-వ.| అంత - అంతన్ = అప్పుడు.

11-90-క.| జ్ఞానముననుద్ధవుఁడుదన - జ్ఞానమున = తెలివితేటలతో; ఉద్ధవుడు = ఉద్దవుడు; తన = అతని; మానసముననెఱిఁగి - మానసమునన్ = మనసులో; శ్రీరమాధిప = కృష్ణా {శ్రీరమాధిపుడు - లక్ష్మీవల్లభుడు, విష్ణువు}; హరి = కృష్ణా; యో - ఓ = ఓ; దీనజనకల్పభూజ - దీన = దీనులైన; జన = వారికి; కల్పభూజ = కల్పవృక్షమువంటివాడ; సుధీనాయక - సుధీ = బుద్ధిశాలులకు; నాయక = శ్రేష్ఠుడా; మాకు - మా = మా; కున్ = కు; నీవె = నీవు మాత్రమే; దిక్కని - దిక్కు = శరణము; అని = అని; పొగడెన్ = స్తుతించెను.

11-91-వ.| ఇట్లు = ఈ విధముగ; నుతియించి = స్తుతించి; దేవా = భగవంతుడా; నీవు = నీవు; యదుక్షయంబుగావించి - యదు = యాదవుల; క్షయంబున్ = నాశనము; కావించి = చేసి; చనిన = వెళ్ళిపోయినచో; నేమేవిధంబున - నేము = మేము; ఏ = ఏ; విధంబునన్ = విధముగ; నిర్వహింతుము = మనగలము; నీ = నీ యొక్క ; సహచరులమై - సహచరులము = కూడతిరుగువారము; ఐ = అయ్యి; జరిపిన = ఆచరించిన; మజ్జన = స్నానములు; భోజన = భోజనములు; శయనాసనాది - శయన = పరుండుటలు; ఆసన = కూర్చుండుటలు; ఆది = మొదలైన; కృత్యంబులు = పనులు; మఱవవచ్చునే = మరచిపోగలమా, లేము; యని - అని = అని; యుద్ధవుండాడిన - ఉద్దవుండు = ఉద్దవుడు; ఆడిన = పలికిన; వాసుదేవుండిట్లనియె - వాసుదేవుండు = కృష్ణుడు {వాసుదేవుడు - వసుదేవుని పుత్రుడు, కృష్ణుడు}; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; బ్రహ్మాదిదేవతా - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మున్నగు; దేవతా = దేవతల; ప్రార్థనంబునంజేసి - ప్రార్థనంబునన్ = అర్థించుటలు; చేసి = వలన; ధాత్రీ = భూమిమీది; భారంబు - భారంబున్ = భారమును; నివారించితినింక - నివారించితిన్ = తొలగించాను; ఇంక = ఇక; ద్వారకానగరంబు = ద్వారకానగరమును; నేఁటికి - నేటి = ఇవాల్టి; కిన్ = కి; సప్తమ = ఏడవ; దివసంబున - దివసంబునన్ = రోజున; సముద్రుండు = సముద్రుడు; ముంపంగలవాఁడు - ముంపంగలవాడు = ముంచేయబోవుచున్నాడు; యదుక్షయంబునుంగాఁగలయది - యదు = యాదువుల; క్షయంబునున్ = నాశనము; కాగలయది = అవుతుంది; యంతటంగలియుగంబునుంబ్రాప్తంబయ్యెడినందు

- అంతటన్ = అప్పుడు; కలియుగంబునున్ = కలియుగము; ప్రాప్తంబయ్యెడిని = మొదలగును; అందు = అప్పుడు; మానవులు = మనుష్యులు; ధర్మవిరహితులునాచారహీనులునన్యాయపరులునునతిరోషులు - ధర్మ = ధర్మమును; విరహితులున్ = వదలినవారు; ఆచార = ఆచారములు {ఆచారములు - ఆచరించ వలెనను నియమము కలవి}; హీనులు = లేనివారు; అన్యాయ = న్యాయవిరుద్ధముగ; పరులు = మెలగువారు; అతి = మిక్కలి; రోషులు = రోషము కలవారు ; మందమతులునల్పతరాయువులు - మందమతులు = మందబుద్ధి కలవారు ; అల్పతర = మిక్కిలి తక్కువ ; ఆయువులు = ఆయుష్షు కలవారు ; బహురోగపీడితులు - బహు = అనేరమైన; రోగ = జబ్బులచేత; పీడితులు = బాధింపబడువారు; నిష్ఫలారంభులు - నిష్ఫల = ప్రయోజనశూన్యమైన; ఆరంభులు = ప్రయత్నాలుచేయువారు; నాస్తికులునై - నాస్తికులున్ = నాస్తికులు; ఐ = అయ్యి; యొండొరుల - ఒండొరులన్ = ఇతరులను; మెచ్చక = మెచ్చుకొనలేకుండగ; యుందురుగావున - ఉందురు = ఉంటారు; కావున = కనుక; నీవు = నీవు; సుహృద్బాంధవస్నేహంబు - సుహృత్ = స్నేహితుల; బాంధవ = బంధువుల; స్నేహంబున్ = అనుబంధమును; వర్జించి = వదలిపెట్టి; యింద్రియసౌఖ్యంబులంబొరయక - ఇంద్రియ= ఇంద్రియాలవలని; సౌఖ్యంబులన్ = సుఖాలలో; పొరయక = మునిగిపోక; క్షోణితలంబునంగల - క్షోణి = భూ; తలంబునన్ = మండలముమీద; కల = ఉన్న; పుణ్యతీర్థంబులనవగాహనంబు - పుణ్యతీర్థంబులన్ = పుణ్యతీర్థములను; అవగాహనంబు = ఆకళించుకొనుట, స్నానాలు; సేయుచు - చేయుచున్ = చేస్తు; మానస = మనసుచేత; వాగక్షి - వాక్ = నోరు; అక్షి = కన్నులు; శ్రోత్ర = చెవులు; ఘ్రాణేంద్రియ - ఘ్రాణ = ముక్కు; ఇంద్రియ = ఇంద్రియాలవలని; గృహ్యమాణంబగు - గృహ్యమాణంబు = గ్రహింపబడినది; అగు = ఐన; వస్తుజాతంబెల్లనశ్వరంబుగానెఱుంగుము - వస్తు = వస్తువుల; జాతంబు = సమూహములు; ఎల్లనశ్వరంబు = సమస్తము నశించేదే; కాన్ = ఐనట్లు; ఎఱుంగుము = తెలిసికొనుము; పురుషుండు = మానవుడు; నానార్థ - నానా = అనేక; అర్థ = రకాలైన; కామంబులనంగీకరించి - కామంబులన్ = కామములను; అంగీకరించి = స్వీకరించి; నిజగుణదోషంబుల - నిజ = తన; గుణ = గుణములుతో; దోషంబులన్ = దోషాలుతో; మోహితుండై - మోహితుండు = మోహమున పడినవాడు ; ఐ = అయ్యి; యుండుంగావున - ఉండున్ = ఉంటాడు; కావునన్ = కనుక; హస్తిపకుండు = మావటివాడు; గంధనాగంబుల - గంధ = మదించిన; నాగంబులన్ = ఏనుగులను; బంధించు = కట్టివేయు; చందంబుననింద్రియంబులను - చందంబునన్ = విధముగ; ఇంద్రియంబులను = ఇంద్రియాలను; మనోవికారంబులనునిగ్రహించి - మనోవికారంబులన్ = మనోవికారములను; నిగ్రహించి = అణచివేసికొని; యీషణత్రయంబును - ఈషణత్రయంబును = ఈషణత్రయాలను {ఈషణత్రయము - 1దారేషణ 2ధనేషణ 3పుత్రేషణ మూడు కోరికలు తగులములు}; వర్జించి = విడిచిపెట్టి; మోద = సుఖమునందు; ఖేదంబుల - ఖేదంబులన్ = దుఃఖమునందు; సముండవుగా = సమంగావర్తించువానిగా; వర్తించుచునీ - వర్తించుచున్ = మెలగుచు; ఈ = ఈ; జగంబంతయునాత్మాధిష్ఠితంబుగానెఱింగి - జగంబు = ప్రపంచము; అంతయున్ = సమస్తము; ఆత్మా = పరమాత్మని; అధిష్ఠితంబు = ఆశ్రయించి ఉండునది ; కాన్ = అయినట్లు; ఎఱింగి = తెలిసికొని; మాయాదులాత్మతత్త్వాధీనంబులుగాఁదెలియుచు - మాయ = మాయ; ఆదులు = మున్నగునవి; ఆత్మా = ఆత్మకు; అధీనంబులు = వశమై ఉండునవి; కాన్ = అయినట్లు; తెలియుచున్ = తెలిసికొనుచు; జ్ఞానవిజ్ఞానయుక్తుండవై - జ్ఞాన =

ఆత్మజ్ఞాన; విజ్ఞాన = విద్య; యుక్తుండవు = కలవాడవు; ఐ = అయ్యి; **యాత్మానుభవ** - ఆత్మా = ఆత్మజ్ఞానము యొక్క; అనుభవ = అనుభవముచేత; **సంతుష్టుండవై** - సంతుష్టుండవు = సంతృప్తుండవు; ఐ = అయ్యి; విశ్వంబును = జగత్తును; **నన్నుఁగా** - నన్నున్ = నేను; కాన్ = అయినట్లు; భావించి = తలచి; **వర్తింపవలయునని** - వర్తింపవలయును = ప్రవర్తించుము; అని = అని; **వాసుదేవుండానతిచ్చిననుద్ధవుండు** - వాసుదేవుండు = కృష్ణుడు; ఆనతిచ్చినన్ = చెప్పగా; ఉద్ధవుండు = ఉద్ధవుడు; భక్తి = భక్తితో; భయ = భయముతో; **వినయంబులంగరంబులు** - వినయంబునన్ = వినయములతో; కరంబులు = చేతులు; మొగిడ్చి = జోడించి; మహాత్మా = మహాత్ముడా; **సన్న్యస్త** - సన్న్యస్త = సన్యాసజీవితము యొక్క; లక్షణంబు = విధానములు; దుష్కరంబు = ఆచరించుటకు కష్టమైనవి ; **పామరులగు** - పామరులు = అజ్ఞానులు; అగు = ఐన; **వారలాచరింపలేరు** - వారలు = వారు; ఆచరింపలేరు = చేయలేరు; నీ = నీ యొక్క; **మాయచేత** - మాయ = మాయ; చేత = వలన; **భ్రాంతులైన** - భ్రాంతులు = విభ్రాంతిచెందినవారు; సాంసారికులు = గృహస్థులు; **భవాబ్ధిఁగడచి** - భవ = సంసారమను; అబ్ధిన్ = సముద్రమును; కడచి = తరించి; **యెట్లు** - ఎట్లు = ఏ విధముగ; ముక్తి = ముక్తిని; **వడయుదురు** - పడయుదురు = పొందుతారు; **భృత్యుండనైన** - భృత్యుండను = సేవించువాడను; ఐన = అయినట్టి; **నామీఁది** - నా = నా; మీదన్ = పైన; **యనుగ్రహంబునంజేసి** - అనుగ్రహంబునన్ = కృప; చేసి = వలన; **యానతిమ్ము** - ఆనతిమ్ము = చెప్పుము; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలైన; **దేవతాసముదయంబును** - దేవతా = దేవతల; సముదయంబును = సమూహములు కూడ; **బాహ్యవస్తువుల** - బాహ్య = బాహ్యప్రపంచములోని; వస్తువులన్ = వస్తువులందు; **భ్రాంతులై** - భ్రాంతులు = భ్రాంతి చెందినవారు ; ఐ = అయ్యి; పర్యటనంబు = తిరుగుచుండుట; **సేయుదురు** - చేయుదురు = చేస్తారు; నీ = నీ యొక్క; **భక్తులైన** - భక్తులు = భక్తులు; ఐన = అగు; **పరమభాగవతులమ్మాయానిరసనంబును** - పరమ = ఉత్కృష్టమైన; భాగవతులు = భాగవతులు; ఆ = ఆ; మాయా = మాయను; నిరసనంబున్ = తిరస్కరించుట; **సేయుదురు** - చేయుదురు = చేస్తారు; గృహిణీ = ఇల్లాండ్రకైన; **గృహస్థులకైన** - గృహస్థుల = సంసారుల; కైనన్ = కి ఐనను; **యతులకైన** - యతులు = మునుల; కైనన్ = కి ఐనను; నిత్యంబును = ఎప్పుడు; నీ = నీ యొక్క ; **నామస్మరణంబు** - నామ = నామమును; స్మరణంబు = ధ్యానము; **మోక్షసామ్రాజ్యపదంబుగావునఁబరమేశ్వరా** - మోక్ష = ముక్తిపదమనెడి; సామ్రాజ్యపదంబు = సామ్రాజ్యాధికారము; కావునన్ = కాబట్టి; పరమేశ్వర = భగవంతుడా; **నీదుచరణంబుల** - నీదు = నీ యొక్క; చరణంబులన్ = పాదములను; **శరణంబునొందెదగృపారసంబు** - శరణంబున్ = శరణుపొందుటను; ఒందెదన్ = పొందుతాను; కృపారసంబున్ = దయారసాన్ని; **నాపై** - నా = నా; పై = మీద; **నిగిడింపుమని** - నిగుడింపుము = ప్రసరింపుము; అని = అని; **ప్రియసేవకుండైన** - ప్రియ = ఇష్ట; సేవకుండు = సేవకుడు; ఐన = అయిన; **యుద్ధవుండు** - ఉద్ధవుండు = ఉద్ధవుడు; **పలికిననతనికిఁగంస** - పలికినన్ = అనగా; అతని = అతని; కిన్ = కి; **మర్దనుండిట్లనియెఁబురుషునకాత్మకునాత్మయె** - కంసమర్దనుండు = కృష్ణుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = చెప్పెను; పురుషున్ = మానవున; కున్ = కు; ఆత్మ = ఆత్మ; కున్ = కు; ఆత్మ = ఆత్మ; యె = మాత్రమే; **గురువని** - గురువు = గురువు; అని = అని; **యెఱుంగుము** - ఎఱుంగుము = తెలిసికొనుము; **కుపథంబులంజనక** - కు = చెడు; పథంబులన్ = మార్గాలలో; చనక = పోకుండ; **సన్మార్గవర్తివై** - సత్ = మంచి; మార్గవర్తివి = మార్గమునవర్తించువాడవు; ఐ = అయ్యి; **పరమంబైన** - పరమంబు =

పరమపదము; ఐన = అయినట్టి; మన్నివాసంబునకుంజనుము - మత్ = నా యొక్క; నివాసంబున్ = నివాసమున; కున్ = కు; చనుము = వెళ్ళు; సర్వమూలశక్తిసంపన్నుండనైన - సర్వ = సమస్తమునకు; మూల = కారణభూత; శక్తి = శక్తి; సంపన్నుండను = సమృద్ధిగా కలవాడను; ఐన = అయిన; నన్ను - నన్నున్ = నన్ను; సాంఖ్యయోగపరులు - సాంఖ్యయోగ = సాంఖ్యయోగమున; పరులు = లగ్నమైనవారు; నిరంతరభావంబులందుఁబురుషభావంబుగావించి - నిరంతర = ఎడతెగని; భావంబులన్ = భావపరంపరల; అందున్ = లో; పురుష = పరమపురుషునిగా; భావంబున్ = తలచుట; కావించి = చేసి; తలంచుచుందురు = భావిస్తుంటారు; మఱియునేక - మఱియున్ = ఇంకను; ఏక = ఒంటి (1) {ఏకపాద - ఒంటికాలు కలవి, వృక్షాదులు}; ద్వి = రెండు (2) {ద్విపాద - రెండు కాళ్ళు కలవి, మానవాదులు}; త్రి = మూడు (3) {త్రిపాద - మూడుకాళ్ళు కలవి }; చతుష్పాద - చతుః = నాలుగు (4) {చతుష్పాద - నాలుగు కాళ్ళు కలవి , జంతువులు పశువులు మున్నగునవి}; పాద = పాదములుకలిగిన; బహుపాదాపాదంబులునై - బహు = అనేక {బహుపాద - అనేకమైన కాళ్ళు కలవి, పురుగులు మున్నగునవి}; పాదా = పాదములుకలిగిన; అపాదంబులున్ = పాదములులేనివి {అపాద - పాదములు లేనివి, సర్పాదులు}; ఐ = అయ్యి; యుండు - ఉండు = ఉండెడి; జీవజాలంబులలోన - జీవ = ప్రాణి; జాలంబుల = సమూహముల; లోనన్ = అందు; ద్వి = రెండు (2); పాదంబులుగల - పాదంబులు = కాళ్ళు; కల = కలిగిన; మనుష్యులు = మానవులు; మేలు = ఉత్తమములు; వారలలోన - వారల = వారి; లోనన్ = లో; నిరంతరధ్యానగరిష్ఠులైన - నిరంతర = ఎడతెగని; ధ్యాన = ధ్యానము చేయుటలో; గరిష్ఠులు = గొప్పవారు; ఐన = అయిన; యోగీంద్రులుత్తములు - యోగి = యోగులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; ఉత్తములు = మేలు; వారలలో - వారల = వారి; లోన్ = అందు; సందేహపరులచేనగ్రాహ్యుండగు - సందేహపరుల = సంశయగ్రస్తుల; చేన్ = చేత; అగ్రాహ్యుండు = గ్రహింపబడనివాడు; అగు = ఐన; నన్ను - నన్నున్ = నన్ను; సత్త్వగుణగ్రాహ్యునిఁగానెఱింగి - సత్త్వగుణ = సత్వగుణముచే; గ్రాహ్యుని = గ్రహింపబడువాని; కాన్ = ఐనట్లు; ఎఱింగి = తెలిసి; నిజచేతః - నిజ = తన; చేతః = మనస్సు అనెడి; పంకజంబునందు - పంకజంబున్ = పద్మము; అందున్ = లో; జీవాత్మ = జీవునిలోనుండు ఆత్మ ; పరమాత్మలనేకంబుగాఁజేసి - పరమాత్మలన్ = సర్వాతీతపరమాత్మలను; ఏకంబు = ఒకటి; కాన్ = అగునట్లు; చేసి = చేసి; శంఖ = శంఖము; చక్ర = చక్రము; గదా = గదా; ఖడ్గ = ఖడ్గము; శార్ఙ్గ = శార్ఙ్గము; కౌమోదకీ = కౌమోదకీ; కౌస్తుభాభరణయుక్తుంగానెఱుంగుచునుండువారలు - కౌస్తుభా = కౌస్తుభ; ఆభరణ = అలంకారములు; యుక్తుండు = కలిగినవాడు; కాన్ = అయినట్లు; ఎఱుంగుచున్ = తెలిసికెని; ఉండు = ఉండెడి; వారలు = వారు; పరమ = ఉత్కృష్టమైన; పరమయోగీంద్రులనియుఁబరమజ్ఞానులనియునుంజెప్పి - యోగి = యోగులలో; ఇంద్రులు = శ్రేష్ఠులు; అనియు = అని; పరమ = ఉత్కృష్టమైన; జ్ఞానులు = జ్ఞానవంతులు; అనియున్ = అని; చెప్పి = తెలియజెప్పి; మఱియునవధూతయదుసంవాదంబను - మఱియున్ = ఇంకను; అవధూత = అవధూత {అవధూత - కేవల బ్రహ్మజ్ఞాన పరుడై వర్ణాశ్రమాదులను పరిహరించిన సన్యాసి }; యదు = యదు; సంవాదంబు = సంవాదము; అను = అనెడి; పురాతనేతిహాసంబుగలదుచెప్పెదనాకర్ణింపుము - పురాతన = పూర్వకాలానికి చెందిన ; ఇతిహాసంబున్ = వృత్తాంతమును; కలదు = ఉన్నది; చెప్పెదన్ = చెప్పెదను; ఆకర్ణింపుము = వినుము.

11-92-ఉ.| **పంకజనాభుఁడుద్ధవునిపైఁగల** - పంకజనాభుడు = కృష్ణుడు {పంకజనాభుడు - పద్మము నాభియందు కలవాడు, విష్ణువు}; ఉద్ధవుని = ఉద్ధవుని; పైన్ = మీద; కల = ఉన్నట్టి; **కూర్మినిజెప్పెనొప్పనెందంకిలి** - కూర్మిని = చెలిమిచేత; చెప్పెన్ = చెప్పెను; ఒప్పన్ = చక్కగా; ఎందున్ = ఎక్కడ; అంకిలి = అడ్డు; లేక = లేకుండ; **యన్ని** - అన్ని = అన్ని; **దిశలందుఁజరించుచు** - దిశలు = చోట్లకు; చరించుచున్ = తిరుగుతు; **నిత్యతృప్తుఁడై** - నిత్య = ఎల్లప్పుడు; తృప్తుడు = సంతృప్తిచెందినవాడు; ఐ = అయ్యి; **శంకరవేషధారి** - శంకర = పరమశివుని; వేష = వేషమును; ధారి = ధరించినవాడు; **యొక** - ఒక = ఒకానొక; సంయమి = యోగి; **యా** - ఆ = ఆ యొక్క; **యదురాజుఁజేరనేవంకనునుండి** - యదు = యదు; రాజున్ = రాజుని; చేరెన్ = దగ్గరకు వచ్చెను; ఏ = ఏ; వంక = వైపు; నుండి = నుండి; **వచ్చితన** - వచ్చితి = వచ్చావు; అని = అని; **వానికినిట్లనెనర్థిసేర్పడన్** - వాని = అతని; కిన్ = కి; ఇట్లు = ఈ విధముగ ; అర్థి = ఆసక్తి; ఏర్పడన్ = కనబడునట్లుగా.

11-93-క.| అవధూత = అవధూత; **వల్కెనంతటఁబ్రవిమల** - పల్కెన్ = అనెను; అంతటన్ = అప్పుడు; ప్రవిమల = పరిశుద్ధమైన; **విజ్ఞాననిపుణభవ్యులు** - విజ్ఞాన = మిక్కలి జ్ఞానము ; నిపుణ = నైపుణ్యముగల, నేర్పుగల; భవ్యుల్ = యోగ్యులు; గురువుల్ = గురువులు; **తవిలిననిరువదినలువురునవనిన్** - తవిలినన్ = పూని; ఇరువదినలువురు = ఇరవైనాలుగుమంది (24); అవనిన్ = లోకమునందు; **విజ్ఞానినైతినని** - విజ్ఞానిన్ = మిక్కిలి జ్ఞానంగలవాడను; ఐతిని = అయ్యాను; అని = అని; పల్కుటయున్ = చెప్పగా.

11-94-వ.| అంత = అప్పుడు; **యదుప్రవరుండు** - యదు = యాదవ; ప్రవరుండు = వంశస్థుడు; దేహి = శరీరధారి; **లోభమోహాదుల** - లోభ = లోభము; మోహ = మోహము; ఆదులన్ = మున్నగువానిని; వర్జించి = విడిచిపెట్టి; **జనార్దనునిసే** - జనార్దనుని = నారాయణుని; ఏ = ఏ; **విధంబునంజేరవచ్చునెఱింగింపుమనిననతండిట్లనియె** - విధంబునన్ = విధముగ; చేరవచ్చున్ = చేరగలము; ఎఱింగింపుమ = తెలుపుము; అనినన్ = అని అడుగగా; అతండు = అతను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-95-సీ.| **పరధన** - పర = ఇతరుల; ధన = ధనమును కోరుట; **పరదార** - పర = ఇతరుల; దార = భార్యను కోరుట; **పరదూషణాదులఁబరవస్తు** - పర = ఇతరులను; దూషణ = నిందించుట; ఆదులన్ = మున్నగువానిని; పర = ఇతరుల; వస్తు = వస్తువులందు; **చింతదాఁబరిహరించి** - చింతన్ = అపహరించ ఆలోచన; తాన్ = తను; పరిహరించి = వదలివేసి; **ముదిమిచే** - ముదిమి = ముసలితనము; చేన్ = చేత; **రోగములుదయింపకటమున్న** - రోగములు = జబ్బులు; ఉదయింపకట = పుట్టక; మున్న = ముందే; **తనువు** - తనువున్ = శరీరమున; **చంచలతనుదగులకుండ** - చంచలతనున్ = వణుకుట; తగులకుండ = కలుగముందే; **బుద్ధిసంచలతచేఁబొదలక** - బుద్ధి = మనస్సు; సంచలతన్ = చెదరుట; చేన్ = చేత; పొదలక = పెరిగిపోవుటకు; **యట** - అట = అంతకు; మున్న = ముందే; శ్లేష్మంబు = కఫము; **గళమునఁజేరకుండ** - గళమునన్ = గొంతులో; చేరకుండ = చేరకముందే; **శక్తియుక్తుల** - శక్తి = బలము; యుక్తుల = సామర్థ్యములందు; మది =

బుద్ధి; **సన్నగిల్లక** - సన్నగిలక = క్షీణించక; మున్న = ముందే; **భక్తిభావనచేతఁబ్రౌఢుఁడగుచు** - భక్తి = భక్తితోకూడిన; భావన = ఆలోచనల; చేతన్ = వలన; ప్రౌఢుడు = నైపుణ్యముకలవాడు; అగుచున్ = ఔతు.

11-95.1-తే.| **దైత్యభంజను** - దైత్యభంజనున్ = నారాయణుని {దైత్యభంజనుడు - రాక్షసులను సంహరించువాడు, విష్ణువు}; **దివ్యపాదారవింద** - దివ్య = దివ్యమైన; పాద = పాదములు అను ; అరవింద = పద్మముల; భజన = పూజించుట; **నిజభక్తిభావనఁబ్రాజ్ఞుఁడగుచు** - నిజ = తన; భక్తి = భక్తిభావనలందు; ప్రాజ్ఞుడు = యుక్తాయుక్తవిచక్షణుడు; అగుచున్ = ఔతు; **నవ్యయానందమునుబొందుననుదినంబునతఁడు** - అవ్యయ = తరగని; ఆనందమును = ఆనందమును; పొందును = పొందుతాడు; అనుదినంబున్ = ఎల్లప్పుడు; అతడు = అట్టివాడు; **కర్మవిముక్తుఁడౌననఘచరిత** - కర్మవిముక్తుడు = మోక్షముపొందినవాడు; ఔను = అగును; అనఘచరిత్ర = పాపములేనివర్తనుడా.

11-96-ఉ.| **దారలయందుఁబుత్త్రధన** - దారల = భార్యల; అందున్ = ఎడల; పుత్ర = బిడ్డల; ధన = ధనముల; **ధాన్యములందుననేక** - ధాన్యముల = సంపదల; అందున్ = ఎడల; అనేక = పెక్కు; **భంగులంగూరిమి** - భంగులన్ = విధములుగ; కూరిమి = మమత్వము; **సేయు** - చేయు = చేసెడి; **మర్త్యుఁడతిఘోర** - మర్త్యుడు = మానవుడు; అతి = మిక్కలి; ఘోర = భయంకరమైన; **వియోగజదుఃఖమగ్నుఁడై** - వియోగ = ఎడబాటువలన; జ = పుట్టిన; దుఃఖ = దుఃఖమునందు; మగ్నుడు = మునిగినవాడు; ఐ = అయ్యి; **నేరుపుదక్కి** - నేరుపు = బయటపడు నేర్పు; తక్కి = లేకుండ; **చిక్కువడి** - చిక్కుపడి = చిక్కుకుపోయి; నీతి = నీతి; వివేక = తెలివి; **విహీనుడై** - విహీనుడు = లేనివాడు; ఐ = అయ్యి; **మనోభారముతోఁగపోతపతి** - మనః = మనసునందు; భారము = భారము; తోన్ = తోటి; కపోతపతి = మగపావురము; **భంగి** - భంగిన్ = వలె; **నిజంబుగఁబోవు** - నిజంబుగన్ = తథ్యముగ; పోవున్ = పోవును; **నష్టమై** - నష్టము = నశించినవాడు; ఐ = అయ్యి.

11-97-వ.| **ఇందులకొక్క** - ఇందుల = దీనికి; ఒక్క = ఒకానొక; **యితిహాసంబుగలదు** - ఇతిహాసము = జరిగినకథ; కలదు = ఉన్నది; **మహారణ్యంబుననొక్క** - మహా = ఒకానొక గొప్ప; అరణ్యంబునన్ = అడవిలో; ఒక్క = ఒకానొక; కపోతంబు = పావురము; **దారసమేతంగానొక్క** - దార = పెంటితో; సమేతంగా = కూడినదిగా; ఒక్క = ఒకానొక; నికేతనంబు = నివాసమును; నిర్మించి = ఏర్పరచుకొని; **యన్యోన్య** - అన్యోన్య = ఒకరిమీదొకరికి కల; **మోహాతిరేకంబునఁగొంతకాలంబునకు** - మోహ = వ్యామోహము యొక్క ; అతిరేకంబునన్ = అతిశయముతో; కొంత = కొన్ని ; కాలంబున్ = దినముల; కున్ = కు; **సంతానసమృద్ధిగలదియై** - సంతాన = పిల్లలు; సమృద్ధి = నిండుగా; కలది = పొందినది; ఐ = అయ్యి; **యపరిమితంబులయిన** - అపరిమితంబులు = అనేకములైనవి; అయిన = ఐన; **పిల్లలుదిరుగాడుచుండఁగొన్ని** - పిల్లలు = పిల్లలు; తిరుగాడుచుండన్ = అటునిటు తిరుగుతుండగ ; కొన్ని = కొన్ని; మాసంబులు = నెలలు; **భోగానుభవంబునంబొరలుచుండఁగాలవశంబుననొక్క** - భోగ = భోగములను; అనుభవంబునన్ = అనుభవించుటలో; పొరలుచుండగ = గడపుతుండగా; కాలవశంబునన్ = కాలప్రభావముచేత; ఒక్క = ఒకానొక; **లుబ్ధకుండురులొడ్డిననందు** - లుబ్ధకుండు = బోయవాడు; ఉరులు = వల; ఒడ్డినన్ = వేయగా; అందున్ = దానిలో;

దారాపత్యంబులుదగులువడిన - దారా = భార్య, పెంటి; అపత్యంబులు = పిల్లలు; తగులుపడినన్ = తగుల్కొనగా; ధైర్యంబు = స్థైర్యము; వదలి = సడలి; మోహాతిరేకంబునంగపోతంబు - మోహ = మోహము; అతిరేకంబునన్ = అతిశయముతో; కపోతంబు = పావురము; కళత్ర = భార్య; పుత్ర - పుత్ర = సంతానములమీది; స్నేహంబునందానునందుఁజొచ్చి - స్నేహంబునన్ = చెలిమిచేత; తానున్ = తనుకూడ; అందున్ = దానిలో; చొచ్చి = దూరి; యధికచింతా - అధిక = మిక్కిలి; చింతా = విచారపు; భరంబునంగృశీభూతంబయ్యెఁగావుననతి - భరంబునన్ = దుఃఖమునందు; కృశీభూతంబు = చిక్కిపోయినది; అయ్యెన్ = అయినది; కావునన్ = కనుక; అతి = మిక్కిలి; తీవ్రంబయిన - తీవ్రంబు = గాఢము; అయిన = ఐన; మోహంబుగొఱగాదట్లుగాన - మోహంబు = వ్యామోహము; కొఱ = మేలు; కాదు = కాదు; అట్లు = ఆ విధముగ; కాన = అగుటచేత; నిరంతర = ఎల్లప్పుడు; హరిధ్యానపరుండై - హరి = విష్ణు; ధ్యాన = భక్తి; పరుండు = ఆసక్తి కలవాడు; ఐ = అయ్యి; భూమి = భూమి; పవన = గాలి; గగన = ఆకాశము; జల = నీరు; కృపీటభవ = అగ్ని {కృపీటభవము - కృపీట (ఉదకమున) భవము (పుట్టినది), అగ్ని}; సోమ = చంద్రుడు; సూర్య = సూర్యుడు; కపోత = పావురము; తిలిప్స = కొండచిలువ; జలధి = సముద్రము; శలభ = మిడుత; ద్విరేఫ = తుమ్మెద; గజ = ఏనుగు; మధుమక్షికా - మధు = తేనెటీగ; హరిణ = లేడి; పాఠీన = తాబేలు; పింగళా = ముంగిస; కురర - కరుర = లకుముకిపిట్ట; డింభక = బాలుడు; కుమారికా = ఆడపిల్ల; శరకృత్సర్ప - శరకృత్ = విలుకాడు; సర్ప = పాము; లూతా = సాలీడు; సుపేశకృత్సముదయంబులు - సుపేశకృత్ = కందిరీగ; సముదయంబులు = సమూహములు; మొదలుగాఁగలవాని - మొదలుగాకల = మొదలైన; వాని = వాటి; గుణగణంబులెఱింగికొని - గుణ = గుణముల; గణంబులు = సమూహములు; ఎఱింగికొని = తెలిసికొని; యోగీంద్రులు - యోగి = యోగులలో; ఇంద్రులు = ఉత్తములు; మెలంగుదురనిన - మెలంగుదురు = ప్రవర్తింతురు; అనినన్ = అనగా.

11-98-క.| ఇవి = వీటిని; తెలియవలయు = తెలిసికొనవలెను; నాకునుబ్రవిమలమతి - నా = నా; కును = కు; ప్రవిమల = నిర్మలమైన; మతిన్ = బుద్ధితో; వీనిఁదెలియఁబలుకుమనంగాఁ - వీనిన్ = వీటిని; తెలియన్ = తెలియ; పలుకుము = చెప్పుము; అనంగాన్ = అని అడుగగా; వివరముగ - వివరముగన్ = వివరముగ; వినుమని - వినుము = వినుము; అని = అని అడుగగా ; కృష్ణుఁడు - కృష్ణుడు = కృష్ణుడు; సవినయుఁడగునుద్ధవునికిఁజయ్యనఁజెప్పెన్ - సవినయుడు = వినమ్రుడు; అగు = ఐన; ఉద్ధవుని = ఉద్ధవుని; కిన్ = కి; చయ్యన = చటుక్కున; చెప్పెన్ = చెప్పెను.

11-99-వ.| ఇవ్విధంబున - ఈ = ఈ; విధంబునన్ = విధముగ; భూమివలన - భూమి = భూమి; వలన = నుండి; సైరణయు - సైరణ = సహనము; గంధవహునివలన - గంధవహుని = వాయువు {గంధవాహుడు - గంధమును వహించువాడు, వాయువు}; వలన = వల్ల; బంధురంబగు - బంధురంబు = ఒప్పినది; అగు = ఐన; పరోపకారంబును = పరోపకారము; విష్ణుపదంబువలనఁగాలసృష్ట - విష్ణుపదంబు = ఆకాశము; వలన = వలన; కాల = కాలముచే; సృష్ట = సృష్టించబడిన; గుణసాంగత్యంబు - గుణ = గుణములతో; సాంగత్యంబు = కూడియుండుట; లేమియునుదకంబువలన - లేమియును = లేకపోవుట; ఉదకంబు = నీరు; వలన = వలన; నిత్యశుచిత్వంబునునసితపథునివలన - నిత్య =

ఎప్పుడు; శుచిత్వంబును = శుచిగా ఉండుట; అసితపథుని = అగ్ని; వలన = వలన; నిర్మలత్వంబును = నిర్మలంగా ఉండుట; నిశాకర = చంద్ర {నిశాకర - రాత్రిని కలుగజేయువాడు, చంద్రుడు}; ప్రభాకరుల = సూర్యుల {ప్రభాకరుడు - ప్రకాశము కలుగజేయువాడు, సూర్యుడు}; వలననధికాల్పసమత్వజీవ - వలన = వలన; అధిక = అధికములందు; అల్ప = అల్పములందు; సమత్వ = సమభావముగల; జీవ = జీవితము; గ్రహణ = తీసుకొనుట; మోక్షణంబులునుగపోతంబులవలనఁగళత్ర - మోక్షణంబులును = విడుచుటలు; కపోతంబు = పావురము; వలన = వలన; కళత్ర = భార్యా; పుత్రస్నేహంబునునజగరంబువలన - పుత్ర = సంతానములందలి; అస్నేహంబును = మిత్రత్వత్యాగమును; అజగరంబు = కొండచిలువ {అజగరము - మేకను మింగునది. కొండచిలువ}; వలన = వలన; స్వేచ్ఛా = ఇష్టానుసార; విహారసమాగతాహారంబును - విహార = తిరుగుతు; సమాగత = లభించిన; ఆహారంబును = ఆహారాన్ని స్వీకరించుట; వననిధివలననుత్సాహ - వననిధి = సముద్రము {వననిధి - వనము (నీటి)కి నిధివంటిది, సముద్రము}; వలన = వలన; ఉత్సాహ = ఉత్సాహము; రోషంబులును = రోషములు; శలభంబువలన - శలభంబు = మిడుత; వలన = వలన; శక్త్యనుకూల - శక్తి = శక్తికి; అనుకూల = అనుకూలమైన; కర్మాచరణంబును = పనిచేయుట; భృంగంబువలన - భృంగంబు = తుమ్మెద {భృంగము - నీలిమను భరించునది , తుమ్మెద}; వలన = వలన; సారమాత్రగ్రహణ - సార = సారము; మాత్ర = మాత్రమే; గ్రహణ = స్వీకరించెడి; విశేషంబును = నేర్పు; స్తంబేరమంబువలనంగాంతా - స్తంబేరమంబు = ఏనుగు {స్తంబేరము - స్తంబముల (పొదల) యందు రమించునది, ఏనుగు}; వలనన్ = వలన; కాంతా = స్త్రీల యెడ; వైముఖ్యంబును = విముఖత; సరఘువలన - సరఘు = తేనెటీగ; వలన = వలన; సంగ్రహగుణంబును - సంగ్రహణంబును = కూడబెట్టుటను; హరిణంబువలనంజింతాపరత్వంబును - హరిణంబు = లేడి; వలన = వలన; చింతా = ఆలోచించుటలో; పరత్వంబును = నిమగ్నమగుటను; జలచరంబువలన - జలచరంబు = తాబేలు {జలచరంబు - నీటచరించునది, తాబేలు}; వలన = వలన; జిహ్వ = రుచుల యెడ; చాపల్యంబునుబింగళవలన - చాపల్యంబునున్ = చపలత్వము; పింగళ = ముంగిస; వలన = వలన; యథాలాభసంతుష్టియుఁగురరంబువలన - యథాలాభ = దొరికినదానితో; సంతుష్టియున్ = తృప్తిపడుట; కురరంబు = లకుముకిపిట్ట; వలన = వలన; మోహపరిత్యాగంబును - మోహ = వ్యామోహమును; పరిత్యాగంబును = విడిచిపెట్టుట; డింభకువలన - డింభకు = బాలుని; వలన = వలన; విచారపరిత్యాగంబునుగుమారికవలన - విచార = సంతాపములను; పరిత్యాగంబును = వదలివేయుట; కుమారిక = బాలిక; వలన = వలన; సంగత్యాగంబును - సంగ = సంగము; త్యాగంబును = విసర్జనము; శరకారునివలనందదేకనిష్ఠయు - శరకారుని = బాణాలు వేయువాని; వలనన్ = వలన; తదేకనిష్ఠయున్ = ఏకాగ్రత; దందశూకంబువలనంబర - దందశూకంబు = పాము {దందశూకము - కుత్సితమైన దంశనము (కరచుట) కలది , సర్పము}; వలన = వలన; పర = ఇతరుల; గృహవాసంబునునూర్ణనాభివలన - గృహ = నివాసములలో; వాసంబును = నివసించుట; ఊర్ణనాభి = సాలెపురుగు {ఊర్ణనాభి - బొడ్డున అరటినార వంటి దారము కలది, సాలెపురుగు}; వలన = వలన; సంసారపరిత్యాగంబునుగణుందురువలన - సంసార = సంసారబంధాలలో; పరిత్యాగంబును = చిక్కుపడకుండుట; కణుందురు = కందిరీగ; వలన = వలన; లక్ష్యగత = లక్ష్యంపైగురికలిగియుండు; జ్ఞానంబు - జ్ఞానంబున్ = జ్ఞానమును; విడువకుండుటయుననంగల - విడువకుండుటయున్ = వదలకుండుట; అనంగల = అనెడి; వీని = వీటి; గుణంబులెఱింగి - గుణంబులున్ = గుణములను; ఎఱింగి = తెలిసికొని; మఱియుఁగాము - మఱియున్ =

ఇంకను; కామ = కామము; క్రోధ = క్రోధము; లోభ = లోభము; మోహ = మోహము; మద = మదము; **మాత్సర్యంబులనునరిషడ్వర్గంబుల** - మాత్సర్యంబులు = మాత్సర్యములు; అను = అనెడి; అరిషడ్వర్గంబులన్ = ఆరుశత్రువులను; జయించి = జయించి; **జరామరణవిరహితంబుగా** - జరా = ముసలితనము; మరణ = చావులు; విరహితంబుగా = దరిచేరకముందే; వాయువశంబు = ప్రాణాయామములు; **సేసి** - చేసి = చేసికొని; **గాత్రపవిత్రత్వంబుకొఱకు** - గాత్ర = శరీరము యొక్క; పవిత్రంబు = పరిశుద్ధి; కొఱకు = కోసము; షట్కర్మ = షట్కర్మలందు {షట్కర్మలు - 1యజనము 2యాజనము 3అధ్యయనము 4అధ్యాపనము 5దానము 6ప్రతిగ్రహము అనెడి ఆరు రకముల పనులు}; **నిరతుండయి** - నిరతుండు = ఆసక్తి కలవాడు; అయిన = ఐ; **పురనగర** - పుర = పురములు; నగర = పట్టణములు; గ్రామంబులు = ఊర్లు; పరిత్యజించి = వదలివేసి; **పర్వతారణ్యంబుల** - పర్వత = పర్వతములు; అరణ్యంబులన్ = అడవులలోను; సంచరించుచు = తిరుగుతు; శరీర = దేహము; **ధారణార్థంబు** - ధారణా = నిలుపుట; అర్థంబున్ = కోసము; **నియతస్వల్పభోజనుండై** - నియత = నియమింపబడిన; స్వల్ప = కొద్దిపాటి; భోజనుండు = భోజనము చేసినవాడు; ఐ = అయ్యి; ఖేద = దుఃఖము; **మోదంబులు** - మోదంబులున్ = సంతోషములు; **సరియకా** - సరియ = సమానము; కాన్ = ఐనట్లు; భావించి = తలచి; **లోభమోహంబులు** - లోభ = లోభము; మోహంబులున్ = మోహములను; వర్జించి = విడిటిపెట్టి; **నిర్జితేంద్రియుండయి** - నిర్జిత = జయింపబడిన; ఇంద్రియుండు = ఇంద్రియములు కలవాడు; అయి = అయ్యి; నన్నె = నన్నుమాత్రమే; కాని = తప్పించి; **యొండెఱుంగక** - ఒండు = మరొకటి; ఎఱుంగక = ఎరుగక; **యాత్మనిష్ఠచేఁబవిత్రాంతఃకరణుండైన** - ఆత్మనిష్ఠ = ఆత్మయోగము; చేన్ = చేత; పవిత్ర = పవిత్రమైన; అంతఃకరణుండు = మనస్సు కలవాడు; ఐన = అయినట్టి; యోగి = యోగసాధకుడు; **నాయందుగలయుంగావున** - నా = నా; అందున్ = లోన; కలయున్ = లీనమగును; కావునన్ = కనుక.

11-100-క.| **మోహితుఁడై** - మోహితుడు = మోహమునకు వశుడు; ఐ = అయ్యి; **వసుకాంక్షా** - వసు = సంపదలందు; కాంక్షా = వాంఛ అనెడి; **వాహినిలోఁజిక్కి** - వాహిని = ప్రవాహము; లోన్ = అందు; చిక్కి = చిక్కుకొని; **క్రూరవశుఁడౌ** - క్రూర = క్రూరమాన భావాలకు; వశుడు = లొంగిపోయెడివాడు; ఔ = అగు; **మనుజుండూహాపోహలెఱుంగక** - మనుజుండు = మానవుడు; ఊహ = లేనిది ఉన్నదనుకొనుట; అపోహ = మరొకటిగా భ్రమించుట; ఎఱుంగక = గుర్తించుకొనలేక;**దేహము** - దేహమున్ = శరీరమును; **నలఁగంగఁజేయు** - నలగంగన్ = అలసిపోవునట్లు; చేయున్ = చేసికొనును; **దీనతనెప్పుడున్** - దీనతన్ = దీనత్వముతో; ఎపుడున్ = ఎల్లప్పుడు.

11-101-వ.| **ఇందులకుఁబురాతన** - ఇందుల = దీని; కున్ = కి; పురాతన = ప్రాచీన; **వృత్తాంతంబుగలదు** - వృత్తాంతంబు = కథ; కలదు = ఉన్నది; **సావధానచిత్తుండవై** - సావధాన = శ్రద్ధగా ఉన్న; చిత్తుండవు = మనస్సుకలవాడవు; ఐ = అయ్యి; వినుము = వినుము; **మిథిలానగరంబునఁబింగళ** - మిథిలానగరంబునన్ = మిథిలానగరములో; పింగళ = పింగళ; **యను** - అను = అనెడి; **గణికారత్నంబుగలదు** - గణికా = వేశ్యలలో; రత్నంబు = ఉత్తమురాలు; కలదు = ఉన్నది; **దానివలనంగొంత** - దాని = ఆమె; వలనన్ = వలన; కొంత = కొంత; **పరిజ్ఞానంబుఁగంటి నదెట్లనిన నమ్మానిని** - పరిజ్ఞానంబున్ = విజ్ఞానమును; కంటిన్ = పొందాను; అది = అది; ఎట్లు = ఎలా; అనినన్ = అంటే; ఆ = ఆ; మానిని =

యువతి; ధనకాంక్షఁజేసి - ధన = డబ్బు మీది; కాంక్షన్ = వాంఛ; చేసి = వలన; యాత్మసఖుని - ఆత్మ = తన; సఖుని = ప్రియుణ్ణి; మొఱంగి = మోసపుచ్చి; ధనంబిచ్చువానింజేకొని - ధనంబున్ = డబ్బులు; ఇచ్చు = ఇచ్చెడి; వానిన్ = వాడిని; చేకొని = మరిగి; నిజనికేతనాభ్యంతరంబునకుంగొనిచని - నిజ = తన; నికేతన = ఇంటి; అభ్యంతరంబున్ = లోపలి; కున్ = కి; కొని = తీసుకొని; చని = వెళ్ళి; రాత్రి = రాత్రులందు; నిద్రలేకుండుచుఁబుటభేదన - నిద్ర = నిద్ర; లేకుండుచు = పోకుండ; పుటభేదన = పట్టణపు; విపణిమార్గంబులఁబర్యటనంబు - విపణి = వ్యాపార; మార్గంబులన్ = వీథులలో; పర్యటనంబు = తిరుగుట; సలుపుచు - సలుపుచున్ = చేస్తూ; నిద్రాలస్యభావంబున - నిద్రా = నిద్రకి; ఆలస్యభావంబునన్ = జాగుజరుగుటచేత; జడనుపడి = నీరసపడిపోయి; యర్థాపేక్షందగిలి - అర్థా = ధన; ఆపేక్షన్ = కాంక్షకు; తగిలి = తగుల్కొని; తిరిగి = తిరిగి తిరిగి; యలసి - అలసి = అలసిపోయి; యాత్మ - ఆత్మన్ = తనకు; సుఖంబు = సౌఖ్యములు; సేయునతండె - చేయున్ = చేసెడి; అతండె = అతనుమాత్రమే; భర్త = భర్త; యని - అని = అని; చింతించి = ఆలోచించుకొని; నారాయణునిట్లు - నారాయణున్ = విష్ణుమూర్తిని; ఇట్లు = ఈ విధముగ; చింతింపనతని - చింతింపన్ = స్మరించినచో; అతని = అతని; కైవల్యంబు = పరమపదమును; సేరవచ్చునని - చేరవచ్చును = చెందవచ్చును; అని = అని; విచారించి = తర్కించుకొని; నిజశయనస్థానాదికంబు - నిజ = తన; శయనస్థాన = పడకటిల్లు; ఆదికంబున్ = మొదలైనవాటిని; వర్జించి = విడిచిపెట్టి; వేగిరంబ = తొందరలోనే; వాసుదేవ = వాసుదేవుని; చరణారవింద - చరణ = పాదములనెడి; అరవింద = పద్మములకు; వందనాభిలాషిణియై - వందన = నమస్కరించవలెనని; అభిలాషిణి = కోరుకొనునామె; ఐ = అయ్యి; దేహంబు = శరీరము; విద్యుత్ప్రకారంబని - విద్యుత్ = మెరుపు; ప్రకారంబు = వంటిది; అని = అని; చింతించి = తర్కించుకొని; పరమతత్త్వంబునందుఁజిత్తంబుగీలుకొలిపి - పరమతత్త్వంబు = పరమాత్మ; అందున్ = అందు; కీలుకొలిపి = లగ్నముచేసి; ముక్తురాలయ్యెనని - ముక్తురాలు = మోక్షముపొందినామె; అయ్యెన్ = అయినది; అని = అని; యెఱింగించి - ఎఱింగించి = తెలియజెప్పి.

11-102-క.| దేహము = శరీరము; నిత్యముగాదని - నిత్యము = శాశ్వతమైనది; కాదు = కాదు; అని = అని; మోహముఁదెగఁగోసి - మోహమున్ = మోహమును; తెగగోసి = కత్తిరించిపారేసి; సిద్ధమునివర్తనుఁడై - సిద్ధ = సిద్ధులు; ముని = మునులు మార్గమున; వర్తనుడు = అనుసరించువాడు; ఐ = అయ్యి; గేహము - గేహమున్ = ఇల్లు; వెలువడి = విడిచిపెట్టి; నరుఁడుత్సాహమునుంజెందు - నరుడు = మానవుడు; ఉత్సాహమును = ఉత్సాహముతో; చెందున్ = పొందును; ముక్తిసంపదననఘా - ముక్తి = ముక్తి అనెడి; సంపదన్ = సంపదను; అనఘా = పాపరహితుడా.

11-103-వ.| మఱియునొక్కవిశేషంబయిన - మఱియున్ = ఇంకా; ఒక్క = ఒక; విశేషంబు = విశిష్టము; అయిన = ఐన; పురాతనపుణ్యకథ - పురాతన = ప్రాచీన; పుణ్య = పుణ్యవంతమైన; కథ = వృత్తాంతము; వినుము = వినుము; కనకావతీపురంబుననొక్క - కనకావతీ = కనకావతి అనెడి; పురంబునన్ = పురమునందు; ఒక్క = ఒకానొక; ధరామరుని = బ్రహ్మణుని {ధరామరుడు - భూమిపైని అమరుడు (దేవుడు), విప్రుడు}; కన్యకారత్నంబుగలదవ్వధూతిలకంబు - కన్యకా = పడతియైన; రత్నంబు = ఉత్తమురాలు; కలదు = ఉన్నది; ఆ = ఆ యొక్క; వధూ = యువతి; తిలకంబు = శ్రేష్ఠురాలు;

**రత్నసమేతంబులగు** - రత్న = మణులు; సమేతంబులు = కలవి; అగు = ఐన; **కంకణంబులు** - కంకణంబులున్ = చేతికంకణములను; ధరియించి = ధరించి; **బంధుజనంబులకుఁబరమాహ్లాదంబుగానన్నంబుగావించుటకొఱకు** - బంధు = బంధువులైన; వారల = వారి; కున్ = కి; పరమ = మిక్కలి; ఆహ్లాదంబు = సంతోషము; కాన్ = అగునట్లు; అన్నంబున్ = అన్నమును; కావించుట = వండుట; కొఱకు = కోసము; శాలితండులంబులు = వడ్లు, వరిబియ్యము; **దంచునప్పుడు** - దంచున్ = దంచెడి; అప్పుడు = సమయమునందు; **ముసలగ్రహణభారంబునఁగంకణంబులతిరావంబుగా** - ముసల = రోకలిని; గ్రహణ = పట్టుకొనెడి; భారంబునన్ = బరువులవలన; కంకణంబులు = కంకణములు; అతి = మిక్కిలిగ; రావంబున్ = చప్పుడు; కాన్ = అగుచు; **మ్రోయుచుండనప్పరమపతివ్రత** - మ్రోయుచుండన్ = శబ్దముచేయుచుండటచే; ఆ = ఆ; పరమ = ఉత్కృష్టమైన; పతివ్రత = పతివ్రత; **యందులకునసహ్యపడి** - అందుల = దాని; కున్ = కి; అసహ్యపడి = అసహ్యముచెంది; **యన్నియు** - అన్నియు = అన్నిటిని; డులిచి = ఒలిచితీసేసి; **యొక్కటి** - ఒక్కటి = ఒకేఒక్క; **నిలిపెనట్లుగావునఁదత్తఱపడక** - నిలిపెన్ = ఉంచుకొనెను; అట్లు = అలా; కావునన్ = ఔటచేత; తత్తఱపడక = తికమకపడక; **భగవదాయత్తంబైన** - భగవత్ = భగవంతునికి; ఆయత్తంబు = అర్పించినది; ఐన = అయిన; **యేకచిత్తంబునంబ్రసన్నచిత్తులై** - ఏక = ఏకాగ్రమైన; చిత్తంబునన్ = మనసుతో; ప్రసన్న = శాంత; చిత్తులు = మనస్సుకలవారు; ఐ = అయ్యి; నరులు = మానవులు; **ముక్తులగుదురుగావుననవిద్యావిద్యలు** - ముక్తులు = ముక్తిపొందినవారు; అగుదురు = ఔతారు; కావునన్ = అందుచేత; అవిద్య = అవిద్య; విద్యలున్ = విద్యలను; నా = నా యొక్క; **మాయగా** - మాయ = మాయ; కాన్ = ఐనట్లు; విచారించి = తెలుసుకొని; **కేవలపశుమార్గులు** - కేవల = కేవలం; పశు = జంతువుల; మార్గులు = వలెనుండువారు; కాక = కాకుండ; **షడ్గుణైశ్వర్య** - షడ్గుణ = షడ్గుణములు అను {షడ్గుణములు - 1ఐశ్వర్యము 2వీర్యము 3యశస్సు 4జ్ఞానము 5సిరి 6వైరాగ్యము}; ఐశ్వర్య = ఐశ్వర్యములు; **సంపన్నులైన** - సంపన్నులు = సమృద్ధిగా కలవారు; ఐన = అయిన; **యోగీశ్వరుల** - యోగి = యోగులలో; ఈశ్వరుల = ఉత్తముల; పగిది = వలె; **సుఖంబుగోరక** - సుఖంబున్ = భౌతిక సౌఖ్యములను; కోరక = కోరకుండ; **యుండు** - ఉండు = ఉండెడి; వారలు = వారు; **ముక్తులగుదురు** - ముక్తులు = మోక్షముపొందినవారు; అగుదురు = ఔతారు; సర్వంబును = సమస్తమును; **విష్ణుమాయగాఁదెలియుమని** - విష్ణు = విష్ణుమూర్తి; మాయ = మాయ; కాన్ = ఐనట్లు; తెలియుము = తెలిసికొనుము; అని = అని; **యుద్ధవునికింజెప్పిననతండు** - ఉద్ధవుని = ఉద్ధవుని; కిన్ = కి; చెప్పినన్ = చెప్పగా; అతండు = అతను; దేవా = భగవంతుడా; నీ = నీ యొక్క ; **రూపంబేలాగునంగానవచ్చునినినతండిట్లనియె** - రూపంబు = స్వరూపము; ఏలాగునన్ = ఏ విధముగ; కానవచ్చును = చూడవచ్చును; అనినన్ = అని అడుగగా; అతండు = అతను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **భక్తిభావనపరాయణుండై** - భక్తి = భక్తి; భావన = భావన యందు ; పరాయణుండు = నిష్ఠకలవాడు; ఐ = అయ్యి; కృపారస = దయారసము; **తత్పరుండై** - తత్పరుండు = కలవాడు; ఐ = అయ్యి; **మితభాషణుండై** - మిత = పరిమితముగా; భాషణుండు = మాట్లాడువాడు; ఐ = అయ్యి; బొంకక = అబద్ధమాడక; కర్మంబులు = సమస్తమైన కర్మలు; **మదర్పణంబుగాఁజేసిన** - మత్ = నాకు; అర్పణంబు = అర్పించినవి; కాన్ = ఐనట్లు; చేసిన = ఆచరించెడి; **యతండు** - అతండు = అతను; **భాగవతుఁడనంబరఁగు** - భాగవతుడు = భాగవతుడు; అనన్ = అని; పరగున్ = ప్రసిద్ధుడగును; **మత్కథలును** - మత్ = నా యొక్క; కథలును = కథలు; **మజ్జన్మకర్మంబులును** - మత్ = నా

యొక్క; జన్మ = జననములు; కర్మంబులు = లీలావిశేషములు; **వినుచు** - వినుచున్ = వింటు; **మత్సేవకులైనభాగవతులంజూచి** - మత్ = నా యొక్క ; సేవకులు = భక్తులు; ఐన = అయిన; భాగవతులన్ = భాగవతులను; చూచి = చూసి; తన = తన యొక్క ; **గృహంబునకుంగొనిపోయి** - గృహంబున్ = ఇంటి; కున్ = కి; కొనిపోయి = తీసుకెళ్ళి; మజ్జన = స్నానము చేయించుట ; పూజన = పూజించుట; భోజన = భోజనము పెట్టుట ; **శయనాసనాదికంబులఁబరితుష్టులంజేసిన** - శయన = పరుండజేయుట; ఆసన = కూర్చుండబెట్టుట; ఆదికంబులన్ = మొదలగువానితో; పరితుష్టులను = సంతృప్తులను; చేసిన = చేసెడి; **యతండైనను** - అతండు = అతను; ఐనను = అయిన; **భాగవతుండనఁబడునిట్లెంతకాలంబు** - భాగవతుండు = భాగవతుడు; అనబడున్ = అనబడును; ఇట్లు = ఈ విధముగ; ఎంత = ఎంత; కాలంబున్ = కాలము; **జీవించునంతకాలంబును** - జీవించున్ = జీవిస్తాడో; అంత = అంత; కాలంబున్ = కాలమువరకు; **నడపునతండు** - నడపున్ = ఆచరించెడి; అతండు = అతను; **మద్రూపంబున** - మత్ = నా యొక్క; రూపంబునన్ = స్వరూపముతో; **వైకుంఠనిలయంబునొందునదియునుంగాక** - వైకుంఠ = వైకుంఠ; నిలయంబున్ = పదమును; ఒందును = పొందును; అదియునున్ = అంతే; కాక = కాకుండ; గంధ = గంధము; పుష్ప = పూలు; ధూప = ధూపము; దీప = దీపము; **నైవేద్యంబుల** - నైవేద్యంబులన్ = నైవేద్యాలతో; **లక్ష్మీసమేతుండనై** - లక్ష్మీ = లక్ష్మీదేవితో; సమేతుండున్ = కూడి ఉండువాడు; ఐ = అయ్యి; శంఖ = శంఖము; చక్ర = చక్రము; **గదాశార్ఙ్గాది** - గదా = గద; శార్ఙ్గ = శార్ఙ్గము యను విల్లు; ఆది = మున్నగువానితో; **యుక్తుఁడనైన** - యుక్తుండు = కలిగి ఉండువాడు; ఐన = అయిన; నన్ను = నన్ను; శుక = శుకడు; సనకాది = సనకాదులైన; **యోగీంద్రులునునంబరీష** - యోగి = యోగులలో; ఇంద్రులును = ఉత్తములు; అంబరీష = అంబరీషుడు; విభీషణ = విభీషణుడు; రుక్మాంగదులు = రుక్మాంగదుడు; **మొదలుగాఁగల** - మొదలుగాగల = మొదలైన; భాగవతులును = భాగవతులు; **శాస్త్రాచారచోదితులుగాక** - శాస్త్ర = శాస్త్రములచేత; ఆచార = ఆచారములచేత; చోదితులు = మాత్రమేనడపబడువారు; కాక = కాకుండ; భక్తి = భక్తి; **భావనావిశేషంబుననేమఱక** - భావనా = భావన యొక్క ; విశేషంబునన్ = విశిష్టతచే; ఏమఱక = ఏమరుపాటు చెందకుండ ; **నిత్యంబునుఁజింతనాయత్తులై** - నిత్యంబునున్ = ఎప్పుడు; చింతనా = స్మరించుటలో; ఆయత్తులు = లగ్నమైనవారు; ఐ = అయ్యి; **యెఱింగిరి** - ఎఱింగిరి = తెలుసుకొన్నారు; **మధురాపురంబునకు** - మధురాపురంబున్ = మధురానగరమున; కున్ = కు; **హలాయుధసమేతుండనై** - హలాయుధ = బలరామునితో {హలాయుధుడు - నాగలి ఆయుధముగా కలవాడు , బలరాముడు}; సమేతుండను = కూడినవాడను; ఐ = అయ్యి; **యేనరుగుచో** - ఏన్ = నేను; అరుగుచోన్ = వెళ్తుంటే; **గోపికలోపికలులేక** - గోపికలు = యాదవస్త్రీలు; ఓపికలులేక = విరహమునుతట్టుకొనలేక; **భక్తియోగంబునఁజింతించి** - భక్తియోగంబునన్ = భక్తియోగముతో; చింతించి = నన్నేస్మరించుచు; **ముక్తలైరిది** - ముక్తలు = ముక్తిపొందినవారు; ఐరి = అయ్యారు; ఇది = ఇది; **భక్తియోగప్రకారంబని** - భక్తియోగ = భక్తియోగము యొక్క; ప్రకారంబు = వివరము; అని = అని; **యుద్ధవునికింజెప్పిన** - ఉద్ధవుని = ఉద్ధవుని; కిన్ = కి; చెప్పినన్ = చెప్పగా.

11-104-క.| **ధ్యానంబేక్రియ** - ధ్యానంబు = ధ్యానము; ఏ = ఏ; క్రియన్ = విధముగ; నిలుచును = నిలబడుతుంది; **ధ్యానంబే** - ధ్యానంబు = ధ్యానము; ఏ = ఏ; **రీతిఁదగునుదాత్తచరిత్రా** - రీతిన్ = విధమైతే; తగున్ = తగినదై ఉండును ;

ఉదాత్తచరిత్ర = గొప్పప్రవర్తనగలవాడా; ధ్యానప్రకారమంతయ - ధ్యాన = ధ్యానము యొక్క; ప్రకారంబు = విషయము; అంతయు = సమస్తమును; నూనంబుగఁజెప్పుమయ్య - అనూనంబుగన్ = పూర్తిగా; చెప్పుము = తెలియజెప్పుము; అయ్య = నాయనా; యుర్వీరమణా - ఉర్వీరమణ = కృష్ణా {ఉర్వీరమణ - భూమికి భర్త విష్ణువు}.

11-105-వ.| అని = అని; యడిగినయ్యాదవేంద్రుండిట్లని - అడిగిన = అడిగినట్టి; ఆ = ఆ ప్రసిద్ధుడైన; యాదవేంద్రుండు = కృష్ణుడు {యాదవేంద్రుడు - యాదవుల ప్రభువు, కృష్ణుడు}; పలుకందొడంగె - పలుకన్ = చెప్పుట; తొడంగెన్ = మొదలిడెను; దారు = కర్రల; మధ్యభాగంబుననలంబు - మధ్యభాగంబునన్ = లోపలిప్రదేశములో; అనలంబు = అగ్ని; సూక్ష్మరూపంబున - సూక్ష్మ = సూక్ష్మమైన; రూపంబునన్ = రూపములో; వర్తించు = ఉండెడి; చందంబుననందంబై - చందంబునన్ = విధముగ; అందంబు = కలిసి ఉన్నది ; ఐ = అయ్యి; సకల = సర్వ; శరీరులయందునచ్ఛేద్యుండునదాహ్యుండునశోష్యుండునైన - శరీరులు = దేహధారులు; అందున్ = లోను; అచ్ఛేద్యుండున్ = ముక్కలుచేయరానివాడు; అదాహ్యుండన్ = కాల్చరానివాడు; అశోష్యుండున్ = ఎండింపరానివాడు; ఐన = అయినట్టి; జీవుండు = జీవాత్మ; వసించి = నివసిస్తూ; యుండుననిన - ఉండును = ఉండును; అనినన్ = అనగా; హరికినుద్ధవుండిట్లనియె - హరి = కృష్ణుని; కిన్ = కి; ఉద్ధవుండు = ఉద్ధవుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; సనకసనందనాది - సనక = సనకుడు {సనకసనందనాది - కుమారచతుష్కము , 1సనక 2సనందన 3సనత్కుమార 4సనత్సుజాతులుఅను బ్రహ్మదేవుని కుమారులు}; సనందదన = సనందనుడు; ఆది = మొదలగు; యోగీంద్రులకు - యోగి = యోగులలో; ఇంద్రులు = శ్రేష్ఠుల; కున్ = కు; యోగమార్గంబే - యోగమార్గంబు = యోగమార్గమును; ఏ = ఏ; రీతినానతిచ్చితివది - రీతిన్ = విధముగ; ఆనతిచ్చితివి = చెప్పితివి; అది = అది; యేవిధంబానతీయవే - ఏ = ఎలాంటి; విధంబు = మార్గము; ఆనతీయవే = చెప్పుము; యని - అని = అని; యభ్యర్థించిననతండిట్లనియె - అభ్యర్థించినన్ = వేడుకొనగా; అతండు = అతను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; వారలు = వారు; చతుర్ముఖునడిగిననతండు - చతుర్ముఖున్ = బ్రహ్మదేవుని {చతుర్ముఖుడు - నాలుగు మోముల వాడు, బ్రహ్మ}; అడిగినన్ = అడుగగా; అతండు = అతను; నేనునుదెలియనేరననిన - నేనునున్ = నేను కూడ; తెలియనేరను = ఎరుగను; అనినన్ = అనగా; వారలు = వారు; విస్మయంబందుచుండ - విస్మయంబున్ = ఆశ్చర్యమును; అందుచుండ = ఆశ్చర్యపోతుండగా; నేనా - నేనున్ = నేను; ఆ = ఆ యొక్క; సమయంబున - సమయంబునన్ = సమయమునకు; హంసస్వరూపుండనై - హంస = హంస యొక్క; స్వరూపుండను = రూపము ధరించినవాడను; ఐ = అయ్యి; వారలకెఱింగించిన - వారలు = వారి; కిన్ = కి; ఎఱింగించిన = తెలిపిన; తెఱంగు - తెఱంగున్ = విధమును; వినుము = వినుము; పంచేంద్రియంబులకు - పంచేంద్రియంబుల్ = పంచేంద్రియముల; కున్ = కు; దృష్టంబయిన - దృష్టంబు = కనబడునది; అయిన = ఐన; పదార్థంబనిత్యంబు - పదార్థంబు = వస్తువులెల్ల; అనిత్యంబు = శాశ్వతమైనది కాదు; నిత్యదృష్టి - నిత్య = నిశ్చలమైన; దృష్టి = జ్ఞానము; బ్రహ్మంబని - బ్రహ్మంబు = పరబ్రహ్మ; అని = అని; తెలియవలయు - తెలియవలయున్ = తెలిసికొనవలెను; దేహి = జీవుడు; కర్మార్జిత - కర్మ = చేసిన కర్మలచే; ఆర్జిత = సంపాదించుకొన్న; దేహుండై - దేహుండు = దేహము కలవాడు; ఐ = అయ్యి; సంసార = సంసారమందలి; మమతలు = మమకారాల్ని; నిరసించి = వదలి;

**నిశ్చలజ్ఞాన** - నిశ్చల = చలించని; జ్ఞాన = జ్ఞానము; **యుక్తుండై** - యుక్తుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **మత్పదప్రాప్తుండగు** - మత్ = నా యొక్క; పద = స్థానాన్ని; ప్రాప్తుండు = చెందినవాడు; అగు = అగును; **స్వప్నలబ్ధ** - స్వప్న = కలలో; లబ్ద = దొరికిన; పదార్థంబు = వస్తువులెల్ల; **నిజంబుగాని** - నిజంబు = నిజమైనవి; కాని = కానట్టి; **క్రియఁగర్మానుభవపర్యంతంబు** - క్రియన్ = విధముగనే; కర్మానుభవంబు = కర్మానుభవము; పర్యంతంబు = అయినదాకా; కళేబరంబు = దేహము; **వర్తించునని** - వర్తించును = నడస్తుంటుంది; అని = అని; సాంఖ్యయోగంబున = సాంఖ్యయోగమార్గములో; **సనకాదులకెఱింగించిన** - సనకాదులు = కుమారచతుష్కమున; కున్ = కు; ఎఱింగించినన్ = తెలియపర్చగా; విని = విని; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; మొదలైన = మొదలైన; **దేవతలెఱింగిరి** - దేవతలు = దేవతలు; ఎఱింగిరి = తెలిసికొనిరి; **వారివలన** - వారి = వారి; వలన = వలన; **భూలోకంబునఁబ్రసిద్ధంబయ్యెనదిగావున** - భూలోకంబునన్ = భూలోకములోకూడ; ప్రసిద్ధంబు = పేరుపొందినది; అయ్యెన్ = అయినది; అదిగావున = కాబట్టి; **నీవునునెఱింగికొని** - నీవును = నీవుకూడ; ఎఱింగికొని = తెలిసికొని; **పుణ్యాశ్రమంబులకుంజనుమస్మదీయ** - పుణ్య = పుణ్యవంతమైన; ఆశ్రమంబులు = ఆశ్రమముల; కున్ = కు; చనుము = వెళ్ళుము; అస్మదీయ = నా యందలి ; **భక్తియుక్తుండును** - భక్తి = భక్తి; యుక్తుండును = కలవాడు; **హరిపరాయణుండునైన** - హరి = విష్ణుమూర్తి యందు ; పరాయణుండును = ఆసక్తికలవాడు; ఐన = అయినట్టి; **యతని** - అతని = వాని; **చరణరజఃపుంజంబు** - చరణ = పాద; రజస్ = ధూళి; పుంజంబు = సమూహము; తన = తన యొక్క ; **శరీరంబు** - శరీరంబున్ = దేహమును; **నోఁకజేయునతండును** - నోకన్ = తగులునట్లు; చేయున్ = చేసెడి; అతండును = వాడు; **ముద్రాధారణపరులకును** - ముద్రా = శంఖచక్రాదిముద్రలను; ధారణ = ధరించుటందు; పరులకును = ఆసక్తికలవారి; కున్ = కి; హరి = నారాయణుని; **దివ్యనామంబులు** - దివ్య = మహిమాన్వితమైన; నామంబులున్ = నామములను; ధరియించు = ధరించెడి; **వారలకునన్నోదకంబులనిడునతండును** - వారలు = వారి; కున్ = కి; అన్న = ఆహారము; ఉదకంబులన్ = నీళ్ళను; ఇడు = ఇచ్చెడి; అతండును = వాడు; **వాసుదేవభక్తులంగని** - వాసుదేవ = కృష్ణ; భక్తులన్ = భక్తులను; కని = చూసి; **హర్షించునతండును** - హర్షించున్ = ఆనందపడెడి; అతండును = వాడు; **భాగవతుడని** - భాగవతుడు = భాగవతుడు; అని = అని; చెప్పి = చెప్పి; మఱియు = ఇంకను; సర్వసంగపరిత్యాగంబు = సన్యాసము {సర్వసంగపరిత్యాగము - అన్ని తగులములను పూర్తిగా విడిచిపెట్టుట, సన్యాసము}; **సేసి** - చేసి = చేసి; **యొండెఱుంగక** - ఒండు = వేరెవరిని; ఎఱుంగక = తెలిసికొనక; నన్నే = నన్నుమాత్రమే; తలంచు = స్మరించెడి; **మానవునకు** - మానవుని = మానవుడి; కున్ = కి; భుక్తి = ఇహలోక జీవిక ; ముక్తి = పరలోక మోక్షము ; **ప్రదాయకుండనై** - ప్రదాయకుండను = ఇచ్చెడివాడను; ఐ = అయ్యి; **యుండుదునని** - ఉండుదున్ = ఉంటాను; అని = అని; **యానతిచ్చిననుద్ధవుండు** - ఆనతిచ్చిన = తెలుపగా; ఉద్ధవుండు = ఉద్ధవుడు; **ధ్యానమార్గంబే** - ధ్యానమార్గంబు = ధ్యానము యొక్క; మార్గంబు = విధానము; ఏ = ఏ; రీతి = విధము; **యానతీయవలయుననిన** - ఆనతీయవలయును = చెప్పుము; అనినన్ = అని అడుగగా; హరి = కృష్ణుడు; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; ఏకాంత = ఏకాగ్రమైన; **మానసులై** - మానసులు = మనస్సుకలవారు; ఐ = అయ్యి; **హస్తాబ్జంబులూరుద్వయంబున** - హస్త = చేతులు అనెడి ; అబ్జంబులు = పద్మములను; ఊరు = తొడల; ద్వయంబునన్ = జంట మీద ; సంధించి = స్థిరపరచి; **నాసాగ్రంబుననీక్షణంబు** - నాస = ముక్కు; అగ్రంబునన్ = కొస

యందు; ఈక్షణంబున్ = దృష్టిని; నిలిపి = నిలిపి; ప్రాణాయామంబున - ప్రాణాయామంబునన్ = ప్రాణాయామముతో; నన్ను - నన్నున్ = నన్ను; హృదయగతుంగాఁదలంచి - హృదయ = హృదయములో; గతున్ = ఉన్నవానిగా; తలంచి = భావించుకొని; యష్టాదశ - అష్టాదశ = పద్దెనిమిది (18) {అష్టాదశసిద్ధులు - అణిమాది ఎనిమిది (8) గౌణసిద్ధులు పది (10) (చూ. అనుయుక్తములు)}; ధారణాయోగసిద్ధులెఱింగి - ధారణా = ధారణలచే లభించు; యోగసిద్ధులు = యోగసిద్ధులను; ఎఱింగి = తెలిసికొని; యందణిమాదులు - అందు = వానిలో; అణిమాదులు = అష్టసిద్ధులు {అణిమాది - అష్టసిద్ధులు - 1అణిమ 2మహిమ 3లఘిమ 4గరిమ 5ప్రాప్తి 6ప్రాకామ్యము 7ఈశత్వము 8వశిత్వము}; ప్రధాన = ముఖ్యమైన; సిద్ధులుగాఁదెలిసి - సిద్ధులు = సిద్ధులు; కాన్ = ఐనట్లు; తెలిసి = తెలిసికొని; యింద్రియంబుల - ఇంద్రియంబులన్ = ఇంద్రియవ్యాపారములను; బంధించి = నిరోధించి; మనంబాత్మయందుఁజేర్చి - మనంబున్ = మనస్సును; ఆత్మ = ఆత్మ; అందు = అందు; చేర్చి = చేర్చి; యాత్మనాత్మతోఁగీలించిన - ఆత్మన్ = ఆత్మను; ఆత్మ = పరమాత్మతో; కీలించినన్ = లగ్నముచేసినచో; బ్రహ్మపదంబుఁబొందు - బ్రహ్మపదంబున్ = బ్రహ్మపదమును; పొందున్ = పొందును; భాగవతశ్రేష్ఠులితరధర్మంబులు - భాగవత = భాగవతులలో; శ్రేష్ఠులు = ఉత్తములు; ఇతర = ఇతర; ధర్మంబులు = విషయములు; మాని = వదలివేసి; నన్నుంగాంతురు - నన్నున్ = నన్నే; కాంతురు = పొందెదరు; తొల్లి = పూర్వము; పాండునందనుఁడగునర్జునుండు - పాండు = పాండురాజు; నందనుడు = పుత్రుడు; అగు = ఐన; అర్జునుండు = అర్జునుడు; యుద్ధరంగంబున - యుద్ధరంగంబునన్ = రణరంగములో; విషాదంబునొంది - విషాదంబున్ = విచారమును; ఒంది = పొంది; యిట్ల - ఇట్లు = ఈ విధముగ; యడిగిననతనికి - అడిగిన = అడిగితే; అతని = అతని; కిన్ = కి; నేఁజెప్పిన - నేన్ = నేను; చెప్పిన = చెప్పినట్టి; తెఱంగెఱింగించెదఁజరాచరభూతంబయిన - తెఱంగున్ = వివరమును; ఎఱింగించెద = చెప్పెదను; చరా = చలనముకలవి; అచర = చలనములేనివి; భూతంబు = జీవులు కలది; అయిన = అగు; జగంబంతయు - జగంబు = లోకము; అంతయున్ = సమస్తమును; మదాకారంబుగా - మత్ = నా యొక్క; ఆకారంబు = స్వరూపము; కాన్ = అయినట్లు; భావించి = తలచి; భూతంబులందునాధారభూతంబును - భూతంబులు = భూతములు; అందున్ = లో; ఆధారభూతంబును = ఆధారభూతము; సూక్ష్మంబులందు - సూక్ష్మంబులు = సూక్ష్మమైన వాని ; అందున్ = లో; జీవుండును = జీవుడు; దుర్జయంబులందు - దుర్జయులు = జయింపరాని వాటి ; అందున్ = లో; మనంబును = మనస్సు; దేవతలందుఁబద్మగర్భుండును - దేవతలు = దేవతలు; అందున్ = లో; పద్మగర్భుండును = బ్రహ్మదేవుడు; వసువులందు - వసువులు = అష్ట వసువులు {అష్టవసువులు - 1ద్రోణుడు 2ప్రాణుడు 3ధ్రువుండు 4అర్కుండు 5అగ్ని 6దోషుండు 7వస్తువు 8విభావసువు (ఇంకొక క్రమము) 1ఆవుడు 2ధ్రువుడు 3సోముడు 4అధ్వరుడు 5అనిలుడు 6ప్రత్యూషుడు 7అనలుడు 8ప్రభాసుడు}; అందున్ = లో; హవ్యవాహుండునునాదిత్యులందు - హవ్యవాహుండును = అగ్ని {హవ్యవాహుడు - హవ్యమును మోసుకుపోవు వాడు, అగ్నిహోత్రుడు}; ఆదిత్యులు = ద్వాదశ ఆదిత్యులు {ద్వాదశాదిత్యులు - 1ఇంద్రుడు 2ధాత 3పర్జన్యుడు 4త్వష్ట 5పూషుడు 6అర్యముడు 7భగుడు 8వివస్వంతుడు 9విష్ణువు 10అంశుమంతుడు 11వరుణుడు 12మిత్రుడు}; అందున్ = లో; విష్ణువును = విష్ణువు; రుద్రులందు - రుద్రులు = ఏకాదశ రుద్రులు {ఏకాదశరుద్రులు - 1అజుడు 2ఏకపాదుడు3అహిర్బుద్న్యుడు 4త్వష్ట 5రుద్రుడు 6హరుడు 7శంభుడు 8త్రయంబకుడు 9అపరాజితుడు 10ఈశానుడు 11త్రిభువనుడు (మరొక క్రమము) 1అజైకపాదుడు 2అహిర్బుధ్న్యుడు 3త్వష్ట 4రుద్రుడు 5హరుడు 6త్రయంబకుడు 7వృషాకపి

8శంభుడు 9కపర్ది 10మృగవ్యాధుడు 11శర్వుడు (కశ్యపబ్రహ్మ వలన సురభి యందు జన్మించినవారు)}; అందు = లో; నీలలోహితుండును = శివుడు {నీలలోహితుడు - కంఠమున నీలము కేశములందు ఎరుపు కలవాడు , శివుడు (బ్రహ్మ హోమము చేయునపుడు లలాటమునందలి స్వేద బిందువు అగ్నియందు పడి నల్లని రంగు కలదై పిమ్మట ఎఱ్ఱనయ్యెనని పురాణ ప్రసిద్ధి)}; బ్రహ్మలందు - బ్రహ్మలు = నవ బ్రహ్మలు {నవబ్రహ్మలు - ప్రజాపతులు - భృగువు , పులస్త్యుడు, పులహుడు, అంగిరసుడు, అత్రి, క్రతువు, దక్షుడు, వసిష్టుడు, మరీచి}; అందు = లో; భృగువును - భృగువు = భృగువు; ఋషులందు - ఋషులు = ఋషులు; నారదుండును = నారదుడు; ధేనువులందుఁగామధేనువును - ధేనువులు = పాలు ఇచ్చు ఆవులు; అందున్ = లో; కామధేనువును = కామధేనువు; సిద్ధులయందుఁగపిలుండును - సిద్ధులు = సిద్ధులు; అందున్ = లో; కపిలుండును = కపిలుడు; దైత్యులయందుఁబ్రహ్లాదుండును - దైత్యులు = దైత్యులు; అందున్ = లో; ప్రహ్లాదుండును = ప్రహ్లాదుడు; గ్రహంబులందుఁగళానిధియును - గ్రహములు = నవ గ్రహములు {నవగ్రహములు - 1సూర్యుడు 2చంద్రుడు 3అంగారకుడు4బుధుడు 5బృహస్పతి 6శుక్రుడు 7శని 8రాహువు 9కేతువు}; అందున్ = లో; కళానిధియును = చంద్రుడు; గజంబులయందైరావతంబును - గజంబులు = గజములు {అష్టదిగ్గజములు - 1ఐరావతము 2పుండరీకము 3వామనము 4కుముదము 5అంజనము 6పుష్పదంతము 7సార్వభౌమము 8సుప్రతీకము}; అందున్ = లో {అష్టదిగ్గజముల భార్యలు - 1అభ్రము 2కపిల 3పింగళ 4అనుపమ 5తామ్రపర్ణి 6శుభ్రదంతి 7అంగన 8అంజనావతి}; ఐరావతంబును = ఐరావతము; హయంబులయందుచ్చైశ్శ్రవంబును - హయంబులు = గుఱ్ఱములు; అందు = లో; ఉచ్చైశ్రవంబును = ఉచ్చైశ్రవము; నాగంబులందు - నాగంబులు = నాగములు; అందున్ = లో; వాసుకియును = వాసుకి; మృగంబులందుఁగేసరియునాశ్రమంబులందు - మృగంబులు = జంతువులు; అందున్ = లో; కేసరియున్ = సింహము; ఆశ్రమంబులు = ఆశ్రమములు; అందున్ = లో; గృహస్థాశ్రమంబును = గృహస్థాశ్రమము; వర్ణంబులయందోంకారంబును - వర్ణంబుల = అక్షరములు; అందున్ = లో; ఓంకారంబును = ఓంకారము; నదులందు - నదులు = నదులు; అందున్ = లో; గంగయు - గంగయున్ = గంగ; సాగరంబుల = సముద్రముల; యందు - అందున్ = లో; దుగ్ధసాగరంబునునాయుధంబులందుఁగార్ముకంబును - దుగ్ధసాగరంబునున్ = పాలసముద్రము; ఆయుధంబులు = ఆయుధములు; అందున్ = లో; కార్ముకంబును = ధనుస్సు; గిరులందు - గిరులు = పర్వతములు; అందు = లో; మేరువును = మేరుపర్వతము; వృక్షంబుల = చెట్ల; యందశ్వత్థంబునునోషధుల - అందున్ = లో; అశ్వత్థంబును = అశ్వత్థవృక్షము; ఓషధుల = ఫలించగనే నశించెడి చెట్ల ; యందు - అందున్ = లో; యవలును = యవధాన్యము; యజ్ఞంబుల - యజ్ఞంబుల = యాగముల; యందు - అందున్ = లో; బ్రహ్మయజ్ఞంబును - బ్రహ్మయజ్ఞంబును = బ్రహ్మయజ్ఞము; వ్రతంబులందహింసయు - వ్రతంబులు = వ్రతములు; అందున్ = లో; అహింసయున్ = అహింస; యోగంబులందాత్మయోగంబును - యోగంబులు = యోగములు; అందు = లో; ఆత్మయోగంబును = ఆత్మయోగము; స్త్రీల = స్త్రీల; యందు - అందున్ = లో; శతరూపయు = శతరూప; భాషణంబులయందు - భాషణంబుల = పలుకుల; అందున్ = లో; సత్యభాషణంబును - సత్య = సత్యమును; భాషణంబును = పలుకుట; ఋతువులందు - ఋతువులు = ఋతువులు; అందున్ = లో; వసంతాగమంబును = వసంతఋతువు; మాసంబులలో - మాసంబుల = మాసంబుల; లో = లో; మార్గశీర్షంబును = మార్గశిరము; నక్షత్రంబులలోనభిజిత్తును - నక్షత్రంబుల = నక్షత్రముల; లోనన్ = అందు;

అభిజిత్తును = అభిజిత్తు; యుగంబులందుఁగృతయుగంబును - యుగంబులు = యుగములు; అందున్ = లో; కృతయుగంబును = కృతయుగము; భగవదాకారంబులందు - భగవత్ = భగవంతుని; ఆకారంబుల = అవతారములలో; వాసుదేవుండును = కృష్ణుడు; యక్షులలోఁగుబేరుండును - యక్షుల = యక్షుల; లోన్ = అందు; కుబేరుండును = కుబేరుడు; వానరులందాంజనేయుండును - వానరులు = వానరుల; అందు = లో; ఆంజనేయుండును = ఆంజనేయుడు; రత్నంబులందుఁబద్మరాగంబును - రత్నంబు = రత్నములు; అందున్ = లో; పద్మరాగంబును = పద్మరాగము; దానంబులలోనన్నదానంబునుదిథులయందేకాదశియు - దానంబుల = దానముల; లోన్ = అందు; అన్నదానంబును = అన్నదానము; తిథుల = తిథుల {తిథులు - 1పాడ్యమి 2విదియ 3తదియ 4చవితి 5పంచమి 6షష్టి 7సప్తమి 8అష్టమి 9నవమి 10దశమి 11ఏకాదశి 12ద్వాదశి 13త్రయోదశి 14చతుర్దశి 15అమావాస్య లేక పౌర్ణమి }; అందున్ = లో; ఏకాదశియున్ = ఏకాదశి; నరులయందు - నరుల = మానవుల; అందున్ = లో; వైష్ణవుండై - వైష్ణవుండు = వైష్ణవసంప్రదాయకుడు; ఐ = అయ్యి; భాగవతప్రవర్తనంబ్రవర్తించువాఁడునునివి - భాగవత = భాగవతుల; ప్రవర్తనన్ = పద్ధతిలో; ప్రవర్తించు = జీవించు; వాడును = వాడు; ఇవి = ఇవి; యన్నియు - అన్నియున్ = అన్ని; మద్విభూతులుగానెఱుంగుమని - మత్ = నా యొక్క ; విభూతులు = అవతారాలు. రూపములు ; కాన్ = ఐనట్లు; ఎఱుంగుము = తెలియుము; అని = అని; కృష్ణుండుద్ధవునకునుపన్యసించిన - కృష్ణుండు = కృష్ణుడు; ఉద్ధవున్ = ఉద్ధవుని; కున్ = కి; ఉపన్యసించిన = విస్తరించిచెప్పగా; వెండియునతండిట్లనియె - వెండియున్ = మళ్ళీ; అతండు = అతను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను;

11-106-క.। వర్ణాశ్రమధర్మంబులు - వర్ణ = చతుర్వర్ణముల {చాతుర్వర్ణములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర వర్ణములు}; ఆశ్రమ = చతురాశ్రమముల {చతురాశ్రమములు - 1బ్రహ్మచర్య 2గృహస్థ 3వానప్రస్థ 4సన్యాస ఆశ్రమములు}; ధర్మంబులున్ = ధర్మములు; నిర్ణయముగనానతిమ్ము - నిర్ణయముగన్ = నిర్దిష్టమైనదిగా; ఆనతిమ్ము = తెలియజెప్పుము; నీరజనాభా = కృష్ణా {నీరజనాభుడు - నీరజము (పద్మము) నాభిని కలవాడు , విష్ణువు}; కర్ణరసాయనముగనవి - కర్ణ = చెవులకు; రసాయనముగన్ = ఇంపుగ; అవి = వాటిని; వర్ణింపుము = వివరించిచెప్పుము; వినెద = వింటాను; నేఁడు - నేడు = ఇవాళ; వనరుహనేత్రా = పద్మాక్షా, కృష్ణా.

11-107-వ.। అనినంగృష్ణుండు - అనినన్ = అని అడుగగా ; కృష్ణుండు = కృష్ణుడు; నాలుగువర్ణంబుల = చాతుర్వర్ణముల; యుత్పత్తియు - ఉత్పత్తియున్ = పుట్టుక; నాలుగాశ్రమంబులకిట్టిట్టివర్ణంబులనియును - నాలుగాశ్రమంబుల = చతురాశ్రమముల; కున్ = కు; ఇట్టిట్టివి = వేటివివాటికిఇంలాంటివి; అర్హంబులు = తగినవి; అనియును = అని; నాలుగువేదంబులంజెప్పిన - నాలుగువేదంబులన్ = చతుర్వేదములందు {చతుర్వేదములు - 1ఋగ్వేదము 2యజుర్వేదము 3సామవేదము 4అధర్వణవేదము}; చెప్పిన = చెప్పనట్టి; ధర్మంబులునుబ్రవృత్తి - ధర్మంబులునున్ = ధర్మములు; ప్రవృత్తి = వృత్తాంతము; నివృత్తి = ముక్తులకు; హేతువులగు - హేతువులు = కారణభూతులు; అగు = ఐన; పురాణేతిహాస - పురాణ = పురాణములు {పురాణములు - అష్టాదశ పురాణములు }; ఇతిహాస = ఇతిహాసములు; శాస్త్రంబులును = శాస్త్రములు; వైరాగ్యవిజ్ఞానంబులునునివిమొదలుగాఁగలవన్నియునెఱిగించి - వైరాగ్య = వైరాగ్యము; విజ్ఞానంబులును = విజ్ఞానములు;

ఇవి = ఇవి; మొదలుగాన్ = మున్నగునవి; కలవి = ఉన్నవి; అన్నియున్ = అన్ని; ఎఱిగించి = తెలిపి; సర్వధర్మాన్పరిత్యజ్య - సర్వ = అన్ని; ధర్మాన్ = ధర్మములను; పరిత్యజ్య = విడిచిపెట్టి; మామేకం - మమ = నన్ను; ఏకం = మాత్రమే; శరణం = శరణు; వ్రజ = పొందుము; యనునుపనిషత్తుల్యంబగు - అను = అనెడి; ఉపనిషత్ = ఉపనిషత్తులతో; తుల్యంబు = సమానమయినది; అగు = ఐన; గీతావచన - గీతా = భగవద్గీత యందలి; వచన = వాక్యము; ప్రకారంబుననెవ్వఁడేని - ప్రకారంబునన్ = ప్రకారముగ; ఎవ్వడేనిన్ = ఎవరైతే; నా = నా; యందు - అందున్ = అందు; మతిగలిగివర్తించు - మతిన్ = బుద్ధి; కలిగి = ఉండి; వర్తించు = ప్రవర్తించెడి; వాఁడు - వాడు = అతడు; నేనని - నేను = నేనే; అని = అని; పలుకంబడుఁబెక్కు - పలుకంబడున్ = చెప్పబడుతాడు;పెక్కు = అనేక; విధంబుల = రకముల; వాదంబులేల - వాదంబులు = తగవులు; ఏలన్ = ఎందుకు; యని - అని = అని; యెందునుదగులువడక - ఎందునున్ = దేనిలో; తగులుపడక = లగ్నముకానీక; నామీఁదఁదలంపుగలిగి - నా = నా; మీదన్ = మీదనే; తలంపు = మనసుపెట్టుట; కలిగి = కలిగి; వర్తింపుమనిననుద్ధవుండిట్లనియె - వర్తింపుము = నడచుకొనుము; అనినన్ = అని చెప్పగా ; ఉద్ధవుండు = ఉద్ధవుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-108-క.| తెలియనివి = నాకు తెలియనివి ; కొన్ని = కొన్ని; సెప్పితి - చెప్పితి = చెప్పావు; తెలియంగలవెల్లనింకఁ దెలుపుము - తెలియంగల = ఇంకాతెలుసుకోవలసినవి; ఎల్లన్ = అన్నిటిని; ఇంకన్ = ఇంకా; కృష్ణా = కృష్ణా; వలనెఱిఁగి - వలను = ఒప్పిదము; ఎఱిగి = తెలిసి; మెలఁగవలయును - మెలగవలయును = నడచుకొనవలెను; నలినాసనజనక - నళినాసనజనక = కృష్ణా {నళినాసనజనకుడు - నళినాసనుని (బ్రహ్మ యొక్క) జనకుడు , విష్ణువు}; భక్తనతపదయుగళా = కృష్ణా {భక్తనతపదయుగళుడు - భక్తులుచే నుతింపబడు పాదముల జంట కలవాడు విష్ణువు}.

11-109-వ.| అని = అని; యుద్ధవుండడగినంబ్రబుద్ధమనస్కుండయిన - ఉద్ధవుండు = ఉద్ధవుడు; అడిగినన్ = అడుగగా; ప్రబుద్ధమనస్కుండు = జ్ఞానాత్మకుండు; అయిన = ఐన; పుండరీకాక్షుండు = కృష్ణుడు; నీ = నీ యొక్క; ప్రశ్నంబులు = ప్రశ్నలు; దుర్లభంబులయినను - దుర్లభంబులు = కష్టసాధ్యమైనవి; అయినను = అయినప్పటికి; వినుము = వినుము; నియమ = నియమములు; శమ = శమము; దమాదులుదపంబును - దమ = దమము; ఆదులున్ = మున్నగునవి; తపంబును = తపస్సు; సుఖదుఃఖంబులు - సుఖ = సుఖములు; దుఃఖంబులున్ = దుఃఖములు; స్వర్గ = స్వర్గము; నరకంబులుననంబరఁగినవి - నరకంబులున్ = నరకములు; అనన్ = అనగా; పరగినవి = తెలియబడునవి; యెవ్వి - ఎవ్వి = ఏవి; దరిద్రుండెట్టివాఁడీశ్వరుండెవ్వండని - దరిద్రుండు = దరిద్రుడు; ఎట్టి = ఎటువంటి; వాడు = వాడు; ఈశ్వరుండు = ఈశ్వరుండంటే; ఎవ్వండు = ఎవరు; అని = అని; నీవునన్నడిగిన - నీవు = నీవు; నన్ను = నన్ను; అడిగిన = ప్రశ్నించిన; యర్థంబులెల్ల - అర్థంబులు = విషయములు; ఎల్లన్ = అన్నిటిని; వేఱువేఱ = విడివిడిగ; వివరించెద = వివరించెదను; మౌనవ్రత = మౌనవ్రతము; బ్రహ్మచర్య = బ్రహ్మచర్యము; క్షమా = ఓర్పు; జప = జపము; తపంబులును - తపంబులునున్ = తపస్సులు; నతిథిసత్కారంబునుబరహితంబునుచౌర్యాదిరహితత్వంబునునునివి - అతిథి = అతిథులను; సత్కారంబును = ఆదరించుట; చౌర్య = దొంగతనము; ఆది = మున్నగునవి; రహితంబునున్ = లేకపోవుట;

అను = అనెడి; ఇవి = ఇవి; మొదలైనవి = అలాంటివి; **నియమంబులనందగునింద్రియనిగ్రహంబును** - నియమంబులు = నియమములు; అనందగున్ = అనవచ్చును; ఇంద్రియనిగ్రహంబును = ఇంద్రియనిగ్రహము; **శత్రుమిత్ర** - శత్రు = శత్రువుల ఎడ; మిత్ర = మిత్రుల ఎడ; సమత్వంబును = సమానభావము; **శమంబనంబరఁగు** - శమంబు = శమము; అనన్ = అని; పరగున్ = తెలియబడును; **మూఢజనులకుజ్ఞానోపదేశంబునుగామ్యత్యాగంబును** - మూఢులు = మూఢజనుల; కున్ = కు; జ్ఞాన = జ్ఞానమును; ఉపదేశంబును = ఉపదేశించుట; కామ్య = కోరికలను; త్యాగంబును = వదలుట; **సమదర్శనంబును** - సమదర్శనంబు = అన్నిటియందు సమదృష్టి; వైష్ణవ = విష్ణుభక్తుల; **సమూహంబులతోడి** - సమూహంబుల = సమూహముల; తోడి = తోటి; **భక్తియుఁబ్రాణాయామంబును** - భక్తియున్ = భక్తి; ప్రాణాయామంబును = ప్రణాయామము; **జిత్తశుద్ధియుననునివి** - చిత్త = మనస్సు; శుద్ధియున్ = నిర్మలత్వము; అను = అనెడి; ఇవి = ఇవి; కలిమి = కలిగి ఉండుట; విద్య = విద్య; **యనంబడు** - అనంబడు = అంటారు; **శమదమాది** - శమ = శమము; దమ = దమము; ఆది = మున్నగువాని; **గుణరహితుండును** - గుణ = లక్షణములు; రహితుండును = లేనివాడు; **మద్భక్తి** - మత్ = నా యందు; భక్తి = భక్తి; **విరహితుండుననగుట** - విరహితుండును = లేనువాడు; అగుట = ఐ ఉండుట; **యవిద్య** - అవిద్య = అవిద్య; **యనందగుఁజిత్తశుద్ధిగలిగి** - అనందగున్ = అనవచ్చును; చిత్తశుద్ధి = మనోనైర్మల్యము; కలిగి = ఉండి; **నిత్యతృప్తుండౌటదమంబిట్టి** - నిత్య = ఎప్పుడు; తృప్తుండు = తృప్తిచెందినవాడు; ఔట = అగుట; తమంబు = తమము; ఇట్టి = ఇటువంటి; **నియమాది** - నియమ = నియమము; ఆది = మున్నగు; గుణ = గుణములు; **సహితత్వంబును** - సహిత్వంబును = కలిగి ఉండుట; **మద్భక్తియుక్తియుననునదియే** - మత్ = నా యందు; భక్తి = భక్తి; యుక్తియున్ = కలిగి ఉండుట; అనునదియే = అన్నదే; సుఖంబు = సుఖము; **నన్నెఱుంగలేక** - నన్ను = నన్ను; ఎఱుంగ = తెలిసికొన; లేక = లేక; **తమోగుణంబునంబరఁగుటయె** - తమోగుణంబునన్ = తమోగుణములో; పరగుట = ఉండుటే; **దుఃఖంబనంబడు** - దుఃఖంబు = దుఃఖము; అనంబడు = అనబడుతుంది; బంధు = బంధువులందు; గురు = పెద్దవారైన; **జనంబుల** - జనంబులన్ = వారి; **యెడ** - ఎడన్ = అందు; **భేదబుద్ధినొంది** - భేద = వ్యతిరిక్త; బుద్ధిన్ = భావమును; ఒంది = పొంది; **శరీరంబు** - శరీరంబున్ = దేహము; **నిజగృహంబుగా** - నిజ = శాశ్వతమైన; గృహంబు = నివాసము; కాన్ = ఐనట్లు; **భావించినవాఁడె** - భావించిన = తలచెడి; వాడె = అతడుమాత్రమే; **దరిద్రుండింద్రియ** - దరిద్రుండు = దరిద్రుడు; ఇంద్రియ = ఇంద్రియాలను; నిరసనుండును = జయించినవాడు; గుణ = గుణములతో; సంగ = తగులమునందు; **విరక్తుండునైనవాఁడె** - విరక్తుండున్ = అనాసక్తుడు; ఐన = అయినట్టి; వాడె = అతనె; **యీశ్వరుండు** - ఈశ్వరుండు = ఈశ్వరుడు; **నాయందుఁదలంపు** - నా = నా; అందున్ = ఎడల; తలంపు = మనస్సు; నిలిపి = నిలిపికొని; **కర్మయోగంబునందును** - కర్మయోగంబున్ = కర్మయోగము; అందును = లో; **భక్తియోగంబునందును** - భక్తియోగంబున్ = భక్తియోగము; అందునున్ = అందు; **వాత్సల్యంబుగలిగి** - వాత్సల్యంబు = అభిమానము; కలిగి = ఉండి; **జనకాదులు** - జనక = జనకుడు; ఆదులున్ = మున్నగువారు; **కైవల్యంబుఁజెందిరి** - కైవల్యంబున్ = మోక్షమును; చెందిరి = పొందిరి; **భక్తియోగంబునంజేసి** - భక్తియోగంబునన్ = భక్తియోగము; చేసి = వలన; బలి = బలిచక్రవర్తి; ప్రహ్లాద = ప్రహ్లాదుడు; **ముచుకుందాదులు** - ముచుకుంద = ముచుకుందుడు; ఆదులున్ = మున్నగువారు; **పరమపదప్రాప్తులైరదిగావుననిది** - పరమపద = ముక్తిమార్గమును; ప్రాప్తులు = పొందినవారు; ఐరి = అయ్యారు; అదిగావున = కాబట్టి; ఇది = ఇది; **యెఱింగి** -

ఎఱింగి = తెలిసికొని; నిరంతర = ఎప్పుడు; **భక్తియోగంబధికంబుగా** - భక్తియోగంబు = భక్తియోగము; అధికంబుగా = ఎక్కువగా; నీ = నీ యొక్క; **మనంబున** - మనంబునన్ = మనస్సునందు; నిలుపుము = ధరించుము; **మృణ్మయంబైన** - మృణ్మయంబు = మట్టితో; మయంబు = చేయబడినది; ఐన = అయిన; **ఘటంబున** - ఘటంబునన్ = పచ్చికుండలోని; జలంబులు = నీళ్ళు; జాలుగొను = కారిపోయెడి; **తెఱంగున** - తెఱంగునన్ = విధముగ; **దినదినంబునకునాయువు** - దినదినంబునకు = ప్రతిరోజు; ఆయువు = ఆయుష్షు; **క్షయంబై** - క్షయంబు = తరిగిపోయినది; ఐ = అయ్యి; మృత్యువు = చావు; **సన్నిహితంబై** - సన్నిహితంబు = దగ్గరపడెడిది; ఐ = అయ్యి; **వచ్చుఁగావుననిది** - వచ్చును = జరుగును; కావున = కనుక; ఇది = దీనిని; **యెఱింగి** - ఎఱింగి = తెలిసికొని; **నిరతంరంబును** - నిరంతరంబును = ఎల్లప్పుడు; **నన్నేమఱక** - నన్ను = నన్ను; ఏమఱక = ఏమరుపాటుచెందకుండ; **తలంచుచుండునతండు** - తలంచుచున్ = స్మరించుచు; ఉండు = ఉండెడి; అతండు = వాడు; **నాకుంబ్రియుండు** - నా = నా; కున్ = కు; ప్రియుండు = ఇష్టుడు.

11-110-క.| **గర్భమునఁబరిజ్ఞానము** - గర్భమునన్ = గర్భములో ఉన్నప్పుడు; పరిజ్ఞానము = విజ్ఞానము; **నిర్భరమై** - నిర్భరము = నిడుగా ఉన్నది; ఐ = అయ్యి; **యుండు** - ఉండున్ = ఉండును; **జీవునికిఁదుదినతఁడావిర్భూతుఁడైనఁజెడునంతర్భావంబైన** - జీవుని = మానవున; కిన్ = కు; అతడు = అతను; ఆవిర్భూతుడు = జన్మించినవాడు; ఐనన్ = కాగానే; చెడున్ = నశించిపోవును; అంతర్భావంబు = లోననుండునది; ఐన = అయిన;**బోధమంతయుననఘా** - బోధము = జ్ఞానము; అంతయున్ = సమస్తము; అనఘా = పాపరహితుడా.

11-111-వ.| అట్లుగావున = కాబట్టి; జనుండు = మానవుడు; బాల్య = పసిపిల్లవానిగ ఉన్న; కైశోర = పిల్లవానిగా ఉన్న; కౌమార = యువకుడుగా ఉన్న; **వయోవిశేషంబుల** - వయోవిశేషంబులన్ = అవస్థలందుగాని; **వెనుకనైననుంబెద్దయైన** - వెనుకన్ = తరువాత; ఐననున్ = అయిన; పెద్ద = పెద్దవాడు; ఐన = అయిన; **వెనుకనైనను** - వెనుకన్ = తరువాత; ఐననున్ = అయినప్పటికి; **నన్నెఱింగెనేనిఁగృతకృత్యుండగుఁ** - నన్ను = నన్ను; ఎఱింగెనేని = తెలిసికొనినచో; కృతకృత్యుండ = ధన్యుడు; అగున్ = అగును; **సంపద్గర్వాంధుండైనఁనంధకారకూపంబునంబడు** - సంపత్ = సంపదలున్నవన్న; గర్వ = గర్వముచేత; అంధుండు = గుడ్డివాడు; ఐనన్ = అయినచో; అందకార = చీకటి; కూపంబునన్ = నూతిలో; పడున్ = పడిపోవును; **వానిందరిద్రునింగాఁజేసిన** - వానిన్ = అటువంటివాడిని; దరిద్రునిన్ = బీదవాడు; కాన్ = ఔనట్లు; చేసినన్ = చేసినచో; **జ్ఞానియై** - జ్ఞాని = జ్ఞానముకలవాడు; ఐ = అయ్యి; **యస్మత్పాదారవింద** - అస్మత్ = నా యొక్క; పాద = పాదములనెడి; అరవింద = పద్మములను; **వందనాభిలాషియై** - వందనా = నమస్కరించుటందు; అభిలాషి = కోరిక కలవాడు; ఐ = అయ్యి; **ముక్తుండగునట్లుగావున** - ముక్తుండు = మోక్షముపొందినవాడు; అగున్ = అగును; అట్లుగావున = కాబట్టి; **దేహాభిమానంబు** - దేహ = శరీరమునందు; అభిమానంబు = మమత్వము; వర్జించి = వదలిపెట్టి; **యైహికాముష్మిక** - ఐహిక = ఈ లోకమునకు చెందిన; ఆముష్మిక = పరలోకమునకలిగెడి; **సుఖంబులఁగోరక** - సుఖంబులన్ = సుఖములను; కోరక = ఆశించక; **మనంబుగుదియించి** - మనంబున్ = మనస్సును; కుదియించి = నిగ్రహించి; **యెప్డొద్దు** - ఏప్రొద్దు = ఎల్లప్పుడు; **నన్నుఁదలంచువాఁడు** - నన్నున్ = నన్నే; తలంచు = స్మరించెడి; వాడు =

వాడు; వైకుంఠపదప్రాప్తుండగు - వైకుంఠపద = విష్ణులోకమును; ప్రాప్తుండు = పొందినవాడు; అగున్ = అగును; నేనునతని - నేనున్ = నేను; అతనిన్ = అతనిని; విడువంజాలక = వదలలేక; వెనువెంటనరుగుదు - వెనువెంటన్ = కూడకూడ; అరుగుదున్ = పోయెదను; నారదాది - నారద = నారదుడు; ఆది = మున్నగు; మునులు = ఋషులు; భక్తిభావంబునంజేసి - భక్తిభావంబునన్ = భక్తిభావము; చేసి = వలన; నారూపంబైరని - నారూపంబు = సారూప్యంబుపొందినవారు; ఐరి = అయ్యారు; అని = అని; యుద్ధవునకుంజెప్పిననతండు - ఉద్ధవున్ = ఉద్ధవుని; కున్ = కి; చెప్పినన్ = చెప్పగా; అతండు = అతను; మఱియునిట్లనియె - మఱియున్= ఇంకా; ఇట్లు = ఇలా; అనియె = అనెను.

11-112-క.| అయ్యా = తండ్రీ; దేవ = భగవంతుడా; జనార్దన = కృష్ణా; నెయ్యంబున - నెయ్యంబునన్ = మైత్రితో; సృష్టికర్త - సృష్టికర్తన్ = బ్రహ్మదేవుని; నేర్పరియై - నేర్పరి = సమర్థుడు; ఐ = అయ్యి; తానొయ్యన - తాన్ = అతను; ఒయ్యనన్ = చక్కగా; నడపుననెవ్వఁడు - నడుపున్ = నడిపించును; ఎవ్వడు = ఎవరు; సయ్యననెఱిఁగింపవయ్య - సయ్యన = శీఘ్రమే; ఎఱిగింపవు = తెలియజెప్పుము; అయ్య = తండ్రి; సర్వజ్ఞనిధీ - సర్వజ్ఞనిధీ = కృష్ణా.

11-113-వ.| అనుటయు - అనుటయున్ = అని అడుగగా {సర్వజ్ఞనిధి - సర్వజ్ఞత్వమున (సమస్తము ఎరుగుట)కే నిధివంటివాడు, విష్ణువు}; హరి = కృష్ణుడు; యుద్ధవునకుంజెప్పెనట్లు - ఉద్ధవున్ = ఉద్ధవుని; కున్ = కి; చెప్పెన్ = చెప్పెను; అట్లు = అలా; మత్ప్రేరితంబులై - మత్ = నాచే; ప్రేరితంబులు = ప్రేరేపింపబడినవి; ఐ = అయ్యి; మహదాదిగుణంబులుగూడి - మహదాది = చతుర్వింశతితత్వంబుల {మహదాది - చతుర్వింశతితత్వంబులు, (1)మహత్తు ( 1)పురుషుడు ( 1)ప్రకృతి (5)పంచభూతములు (5)పంచతన్మాత్రలు ( 5)పంచకర్మేంద్రియములు ( 5)పంచజ్ఞానేంద్రియములు మరియు (1)అంతఃకరణము మొత్తము 1+1+1+5+5+5+5+1 = 24}; కూడి = కూడుకొని; యండంబై - అండంబు = అండము, బ్రహ్మాండము; ఐ = అయ్యి; యుద్భవించెనా - ఉద్భవించెన్ = ఏర్పడెను; ఆ = ఆ యొక్క; యండంబువలన - అండంబు = బ్రహ్మాండము; వలన = వలన; నేనుద్భవించితినంత - నేనున్ = నేను; ఉద్భవించితిన్ = పుట్టితిని; అంత = తరువాత; నా = నా యొక్క; నాభివివరంబున - నాభివివరంబునన్ = బొడ్డురంధ్రమునండి; బ్రహ్మ = బ్రహ్మదేవుడు; యుదయించె - ఉదయించె = పుట్టెను; సాగరారణ్య - సాగర = సముద్రాలు; అరణ్య = అడవులు; నదీ = నదులు; నద = నదములు; సంఘంబులు = సమూహములు; మొదలుగాఁగల - మొదలుగా = మొదలైనవి అన్ని; కల = ఉన్నట్టి; జగన్నిర్మాణంబులతనివలనంగల్పించితినంత - జగత్ = ప్రపంచములోని; నిర్మాణంబులు = సృష్టి అంతా; అతని = అతని; వలనన్ = వలన; కల్పించితి = సృష్టింపజేసితిని; అంతన్ = అప్పుడు; శతానందునకు - శతానందున్ = బ్రహ్మదేవుని; కున్ = కి; శతాబ్దంబులు - శత = వంద (100); అబ్దంబులు = సంవత్సరములు; పరిపూర్ణంబైన - పరిపూర్ణంబు = పూర్తయినకాలము; ఐన = జరిగేక; ధాత్రి = భూమి; గంధంబునందడంగునా - గంధంబునన్ = గంధగుణములో; అడంగున్ = అణగిపోవును; ఆ = ఆ; గంధంబుదకంబునంగలయునా - గంధంబున్ = గంధము; ఉదకంబునన్ = నీటిలో; కలయున్ = లీనమగును; ఆ = ఆ; యుదకంబు - ఉదకంబున్ = నీరు; రసంబున - రసంబునన్ = రసగుణములో; లీనంబగునా - లీనంబు = కలిసిపోయినది; అగున్ = అగును; ఆ = ఆ; రసంబు - రసంబున్ = రసము; తేజోరూపంబగునా - తేజస్ = తేజస్సు యొక్క; రూపంబు = రూపమును దరించినది; అగున్ = అగును; తేజంబు - తేజంబున్ = తేజస్సు; రూపంబున -

రూపంబునన్ = రూపగుణమున; సంక్రమించునా - సంక్రమించున్ = లయమైపోవును; ఆ = ఆ; రూపంబు - రూపంబున్ = రూపము; వాయువందుంగలయు - వాయువు = వాయువు; అందున్ = లో; కలయున్ = కలిసిపోవును; వాయువు = వాయువు; స్పర్శగుణసంగ్రాహ్యంబైన - స్పర్శగుణ = స్పర్శగుణముచే; సంగ్రాహ్యము = లయంచేసుకోబడినది; ఐనన్ = కాగా; స్పర్శగుణంబాకాశంబున - స్పర్శగుణంబు = స్పర్శగుణము; ఆకాశంబునన్ = ఆకాశములో; లయంబగునా - లయంబు = లీనమైనది; అగున్ = అగును; ఆ = ఆ; యాకాశంబు - ఆకాశంబున్ = ఆకాశము; శబ్దతన్మాత్రచే - శబ్దతన్మాత్ర = శబ్దగుణముచే; గ్రసియింపఁబడిననింద్రియంబులు - గ్రసియింపబడినన్ = లయంచేసుకోబడగా; ఇంద్రియంబులు = ఇంద్రియాలు; మనోవైకారికగుణంబులంగూడి - మనః = మనస్సు; వికారికగుణంబులన్ = వికారములతో; కూడి = కలిసి; యీశ్వరునింబొంది - ఈశ్వరునిన్ = భగవంతుని; పొంది = చెంది; యీశ్వరరూపంబుదాల్చు - ఈశ్వర = భగవంతుని; రూపంబున్ = స్వరూపమును; తాల్చున్ = ధరించును; నేను - నేనున్ = భగవంతుడనైననేను; రజస్సత్త్వతమోగుణ - రజస్ = రజోగుణము; సత్త్వ = సత్త్వగుణము; తమోగుణ = తమోగుణములతో; సమేతుండనై - సమేతుండను = కూడినవాడను; ఐ = అయ్యి; త్రిమూర్తులు = త్రిమూర్తులరూపములు {త్రిమూర్తులు - 1బ్రహ్మ 2విష్ణు 3మహేశ్వరుడు}; వహించి = ధరించి; జగదుత్పత్తి - జగత్ = లోకముల; ఉత్పత్తి = సృష్టి; స్థితి = స్థతి; లయ = లయములకు; కారణుండనై - కారణుండను = కారణభూతుండను; ఐ = అయ్యి; వర్తిల్లుదుఁగావుననీ - వర్తిల్లుదున్ = ఉండుదును; కావున = కాబట్టి; ఈ = ఈ యొక్క; రహస్యంబు = రహస్యమును; నీకునుపదేశించితిఁబరమపావనుండవుఁబరమభక్తియుక్తుండవుఁగమ్మని - నీ = నీ; కున్ = కు; ఉపదేశించితి = తెలియపర్చితిని; పరమ = అత్యంత; పావనుండవు = పవిత్రుడవు; పరమ = మిక్కలి; భక్తి = భక్తి; యుక్తుండవు = కలవాడవుగా; కమ్ము = అగుము; అని = అని;చెప్పెనంత - చెప్పెన్ = చెప్పెను; అంత = అప్పుడు.

11-114-ఆ.| రూపు = ఆకృతి; లేని = లేనట్టి; నీకు - నీ = నీ; కున్ = కు; రూఢిగా = నిశ్చయంగా; యోగులు = మహర్షులు; రూపు = ఒక ఆకారాన్ని; నిల్పి = స్థిరపరచి; నిన్ను - నిన్నున్ = నిన్ను; రుచిరభక్తిఁగొల్చి - రుచిర = ఒప్పిదమైన; భక్తిన్ = భక్తితో; కొల్చి = సేవించుచు; యుండ్రు - ఉండ్రు = ఉంటారు; వారికోర్కులనిచ్చెదవేమిలాగు - వారి = వారి యొక్క; కోర్కులన్ = కోరికలను; ఇచ్చెదవు = తీర్చెదవు; ఏమిలాగు = ఏలాగున; నాకునెఱుఁగఁబలుకు - నాకున్ = నాకు; ఎఱుగన్ = తెలియునట్లు; పలుకు = చెప్పుము.

11-115-వ.| అని = అని; యుద్ధవుండడిగిన - ఉద్ధవుండు = ఉద్ధవుడు; అడిగినన్ = అడుగగా; నారాయణుండిట్లనియె - నారాయణుండు = కృష్ణుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; నేను = నేను; సర్వవర్ణంబులకుసమంబైన - సర్వ = అన్ని; వర్ణంబుల = జాతులవారి; కున్ = కి; సమంబు = తగినది; ఐన = అయిన; పూజాప్రకారంబెఱింగించెదనాచారంబునంజేసి - పూజా = పూజించెడి; ప్రకారంబు = పద్ధతిని; ఎఱిగించెదన్ = తెలియజెప్పెదను; ఆచారంబునన్ = తమ ఆచారం ప్రకారము; యొకటిఁబాషాణమృణ్మయదారువులంగల్పించి - ఒకటి = ఒక రూపును; పాషాణ = రాతితోగాని; మృణ్మయ = మట్టితోగాని; దారువులన్ = చెక్కతోగాని; కల్పించి =

తయారుచేసుకొని; **నారూపంబుగా** - నా = నా యొక్క; రూపంబు = స్వరూపము; కాన్ = ఐనట్లు; నిల్పికొని = ప్రతిష్టించుకొని; కొందఱు = కొంతమంది; పూజింతురు = పూజిస్తారు; కాంస్య = కంచుతోగాని; త్రపు = సీసంతోగాని; రజత = వెండితోగాని; కాంచన = బంగారముతోగాని; **ప్రతిమావిశేషంబులుత్తమంబులిట్లు** - ప్రతిమా = చేయబడిన విగ్రహముల; విశేషంబులు = రకములు; ఉత్తమంబులు = శ్రేష్ఠమైనవి; ఇట్లు = ఈ విధముగ; నా = నా యొక్క; **ప్రతిమారూపంబులందు** - ప్రతిమా = విగ్రహ; రూపంబులు = రూపముల; అందున్ = లో; **మద్భావంబుంచి** - మత్ = నన్నుగా; భావంబున్ = తలచుట; ఉంచి = ధరించి; **కొల్చినవారికి** - కొల్చిన = పూజించిన; వారి = వారల; కిన్ = కు; **నేఁబ్రసన్నుండనగుదునీ** - నేన్ = నేను; ప్రసన్నుండను = ప్రసన్నమైనవాడను; అగుదున్ = ఔతాను; ఈ = ఈ; **లోకంబున** - లోకంబునన్ = ప్రపంచములో; **మనుష్యులకు** - మనుష్యులు = మానవుల; కున్ = కు; ధ్యానంబు = ధ్యానము; **నిలువనేరదుగావునంబ్రతిమా** - నిలువనేరదు = స్థిరముగా ఉండదు; కావునన్ = కాబట్టి; ప్రతిమా = విగ్రహములలో; **విశేషంబులనేకంబులుగలవు** - విశేషంబులు = విధములు; అనేకంబులు = ఎన్నో; కలవు = ఉన్నాయి; వాని = వాటి; **యందు** - అందున్ = లో; సౌందర్యసారంబులు = అందమైనవి; **మనోహరంబులునైన** - మనోహరంబులున్ = చక్కటివి; ఐన = అయిన; **రూపంబుల** - రూపంబులన్ = విగ్రహములలో; **మనఃప్రసన్నుండనై** - మనః = మనస్పూర్తిగా; ప్రసన్నుండను = ప్రసన్నమైనవాడను; ఐ = అయ్యి; **నేనుండుదుఁగావున** - నేన్ = నేను; ఉండుదున్ = ఉంటాను; కావునన్ = కనుక; **దుగ్ధార్ణవశాయిఁగా** - దుగ్ధార్ణవ = పాలసముద్రమునందు; శాయిగా = శయనించినవానిగా; భావించి = భావించి; **ధౌతాంబరాభరణ** - ధౌత = శుభ్రమైన; అంబర = వస్త్రములు; ఆభరణ = భూషణములు; **మాల్యానులేపనంబులను** - మాల్య = పూలదండలు; అనులేపనంబులను = మైపూతలను; **దివ్యాన్నపానంబులను** - దివ్య = మంచి; అన్న = అన్నములు; పానంబులను = పానీయములను; షోడశోక్తప్రకారంబుల = షోడశోపచారములతో {షోడశోపచారములు - 1ఆవాహనము 2ఆసనము 3పాద్యము 4అర్ఘ్యము 5ఆచమనీయము 6స్నానము 7వస్త్రము 8యజ్ఞపవీతము 9గంధము 10పుష్పము 11ధూపము 12దీపము 13నైవేద్యము 14తాంబూలము 15నమస్కారము 16ప్రదక్షిణము}; **రాజోపచారంబులను** - రాజ = రాజులకు తగిన; ఉపచారంబులను = సేవలతో; **బాహ్యపూజావిధానంబులనాచరించి** - బాహ్య = బాహ్యమైన; పూజా = పూజించెడి; విధానంబులన్ = పద్దతులను; ఆచరించి = చేసి; **మత్సంకల్పితంబులైన** - మత్ = నా చేత; సంకల్పితంబులు = ఏర్పాటుచేయబడినవి; ఐన = అయిన; పదార్థంబులు = పదార్థములను; సమర్పించి = సమర్పించి; **నిత్యంబునునాభ్యంతర** - నిత్యంబును = ప్రతిదినము; అభ్యంతర = మానసులోనే; **పూజావిధానంబులంబరితుష్టునింజేసి** - పూజా = పూజించెడి; విదానంబులన్ = విధానములతో; పరితుష్టునిన్ = సంతుష్టునిగా; చేసి = చేసి; **దివ్యాంబరాభరణ** - దివ్య = గొప్ప; అంబర = వస్త్రములు; ఆభరణ = భూషణములు; **మాల్యశోభితుండును** - మాల్య = పూలదండలుచే; శోభితుండును = ప్రకాశించువాడును; శంఖ = శంఖము; చక్ర = చక్రము; **కిరీటాద్యలంకార** - కిరీట = కిరీటము; ఆది = మొదలైన; అలంకార = ఆలంకారములచే; భూషితుండును = అలంకరింపబడినవాడు; **దివ్యమంగళ** - దివ్య = మిక్కలి; మంగళ = శుభకరమైన; **విగ్రహుండునుగాఁదలంచి** - విగ్రహుండును = స్వరూపము కలవాడు; కాన్ = ఐనట్లు; తలంచి = భావించి; **ధ్యానపరవశుండైన** - ధ్యాన = ధ్యానమునందు; పరవశుండు = మైమరచినవాడు; ఐన = అయిన; **యతండు** - అతండు = అతను;

**నాయందుఁగలయునుద్ధవా** - నా = నా; అందున్ = లో; కలయున్ = లీనమగును; ఉద్ధావా = ఉద్ధవుడా; **నీవీ** - నీవు = నీవు; ఈ = ఈ; **ప్రకారంబు** - ప్రకారంబునన్ = విధముగ; **గరిష్ఠనిష్ఠాతిశయంబున** - గరిష్ట = అధికమైన; నిష్ఠా = యోగనిష్ఠ; అతిశయంబునన్ = తీవ్రతతో; **యోగనిష్ఠుండవై** - యోగనిష్ఠుండవు = యోగనిష్ఠగలవాడవు; ఐ = అయ్యి; **బదరికాశ్రమంబు** - బదరికా = బదరిక అనెడి; ఆశ్రమంబున్ = ఆశ్రమము; **సేరి** - చేరి = చేరి; **మత్కథితంబైన** - మత్ = నాచే; కథితంబు = చెప్పబడినది; ఐన = అయినట్టి; **సాంఖ్యయోగంబంతరంగంబున** - సాంఖ్యయోగంబున్ = సాంఖ్యయోగమును; అంతరంగంబునన్ = మనస్సులో; నిల్పుకొని = ధరించి; **కలియుగావసాన** - కలియుగ = కలియుగము; అవసాన = అంతమగు; **పర్యంతంబు** - పర్యంతంబున్ = వరకు; **వర్తింపుమని** - వర్తింపుము = ఉండుము; అని = అని; **యప్పరమేశ్వరుండానతిచ్చిన నుద్ధవుండు నానందభరితాంతరంగుండై** - ఆ = ఆ; పరమేశ్వరుండు = కృష్ణుడు; ఆనతిచ్చినన్ = చెప్పగా; ఉద్ధవుండు = ఉద్ధవుడు; ఆనంద = ఆనందముతో; భరిత = నిండిన; అంతరంగుండు = మనస్సుకలవాడు; ఐ = అయ్యి;**తత్పాదారవిందంబులు** - తత్ = అతని; పాద = పాదములనెడి; అరవిందంబులు = పద్మములు; **హృదయంబునంజేర్చుకొని** - హృదయంబునన్ = మనస్సులో; చేర్చుకొని = చేర్చుకొని; **పావనంబైన** - పావనంబు = పవిత్రమైనది; ఐన = అగు; **బదరికాశ్రమంబునకునరిగెనని** - బదరికాశ్రమంబున్ = బదరికాశ్రమమున; కున్ = కు; అరిగెను = వెళ్ళను; అని = అని; శుకుండు = శుకుడు; **పరీక్షిన్నరేంద్రునకుంజెప్పుటయు** - పరీక్షిత్ = పరీక్షిత్తు అనెడి; నరేంద్రున్ = రాజున; కున్ = కు; చెప్పుటయు = చెప్పెను;

11-116-క.| **చెప్పిన** - చెప్పినన్ = చెప్పగా; విని = విని; **రాజేంద్రుఁడు** - రాజేంద్రుడు = మహారాజు; **నొప్పడ** - ఒప్పడన్ = తగినట్లు; **శ్రీకృష్ణుకథలు** - శ్రీకృష్ణు = శ్రీకృష్ణుని; కథలు = వృత్తాంతములు; **చోద్యముగాఁగంజెప్పినఁదనియదు** - చోద్యము = అద్భుతము; కాగన్ = కలుగునట్లు; చెప్పినన్ = చెప్పినచో; తనియదు = తృప్తిచెందదు; **చిత్తంబొప్పఁగ** - చిత్తంబు = మనస్సు; ఒప్పుగన్ = పూర్తిగా; **మునిచంద్ర** - ముని = మునులలో; చంద్ర = ఉత్తముడా; **నాకు** - నా = నా; కున్ = కు; యోగులు = యోగులు; మెచ్చన్ = మెచ్చేవిధముగ.

11-117-తే.| **అంతటనుగృష్ణుఁడేమయ్యెనరసిచూడ** - అంతటన్ = తరువాత; కృష్ణుండు = కృష్ణుడు; ఏమి = ఏమి; అయ్యెన్ = అయినాడు; అరసిచూడ = తరచిచూసినచో; **యదువులెట్టులు** - యదువులు = యాదవులు; ఎట్టులు = ఏవిధముగ; **వర్తించిరేర్పడంగ** - వర్తించిరి = ఉండిరి; ఏర్పడంగ = తెలియునట్లు; **ద్వారకాపట్టణంబెవ్విధముననుండె** - ద్వారకాపట్టణంబు = ద్వారకానగరము; ఏ = ఏ; విధముననున్ = విధముగ; ఉండెన్ = ఉన్నది; **మునివరశ్రేష్ఠ** - ముని = మునులలో; వర = ఉత్తములలో; శ్రేష్ఠా = శ్రేష్ఠమైనవాడా; **యానతీ** - ఆనతీ = చెప్పుము; **ముదముతోడ** - ముదము = సంతోషము; తోడన్ = తోటి.

11-118-వ.| **అనిన** - అనినన్ = అనగా; **రాజునకు** - రాజున్ = రాజున; కున్ = కు; **శుకుండిట్లనియెనట్లు** - శుకుండు = శుకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; అట్లు = ఆ విధముగ; **వాసుదేవుండన్యాయ** - వాసుదేవుండు = కృష్ణుడు; అన్యాయ = అన్యాయపు; **ప్రవర్తకులగు** - ప్రవర్తకులు = నడవడికగలవారు; అగు = ఐన; **దుష్టుల** - దుష్టులన్ =

దుర్మార్గులను; సంహరించి = చంపి; **న్యాయప్రవర్తకులగు** - న్యాయ = న్యాయపు; ప్రవర్తకులు = నడవడికగలవారు; అగు = ఐన; **శిష్టులఁబరిపాలనంబు** - శిష్టులన్ = సన్మార్గులను; పరిపాలనంబు = కాపాడుట; **సేసి** - చేసి = చేసి; బలరామ = బలరామునితో; సమేతంబుగా = కలిసి; **ద్వారకానగరంబు** - ద్వారకానగరంబున్ = ద్వారకానగరము; **వెడలినంగని** - వెడలినన్ = బయటకురాగా; కని = చూసి; **యాదవులుదమలోఁదాము** - యాదవులు = యాదవులు; తమలోతాము = వాళ్ళలోవాళ్ళే; **మదిరాపానమత్తులై** - మదిరాపాన = మధ్యపానమువలన; మత్తులు = మత్తిల్లినవారు; ఐ = అయ్యి; **మత్సరంబుననుత్సాహకలహంబునకుం** - మత్సరంబునన్ = ఈర్ష్యతో; ఉత్సాహ = సరదా; కలహంబున = పోట్లాట; కున్ = కు; గమకించి = మొదలిడి; కరి = ఏనుగులు; తురగ = గుఱ్ఱములు; రథ = రథములు; **పదాతిబలంబులతోననర్గళంబుగా** - పదాతి = కాల్బంట్ల; బలంబుల = సైన్యముల; తోన్ = తోటి; అనర్గళంబుగా = అడ్డులేకుండ; **యుద్ధసన్నద్ధులై** - యుద్ధ = యుద్ధముచేయుటకు; సన్నద్ధులు = సిద్ధపడినవారు; ఐ = అయ్యి; **యుద్ధంబునకుంజొచ్చి** - యుద్ధంబున్ = యుద్ధమున; కున్ = కు; చొచ్చి = ప్రారంభించి; **మునిశాపకారణంబుననుత్తుంగంబులయిన** - ముని = మునుల యొక్క; శాప = శాపము; కారణంబుననున్ = కారణంగా; ఉత్తుంగంబులు = ఎత్తుగాపెరిగినవి; ఐన = అయిన; తుంగ = తుంగబెత్తముల; **సమూహంబుల** - సమూహంబులన్ = సమూహములతో; **బడలుపడంగఁబొడుచుచు** - బడలుపడంగ = అలసిపోయేలా; పొడుచుచున్ = కొట్టుకొంటు; **ప్రేయుచుండాఁకునప్పుడునవియును** - ప్రేయుచున్ = బాదుతు; తాకు = తగిలెడి; అప్పుడు = సమయమునందు; అవియును = అవి; వజ్రాయుధ = వజ్రాయుధముతో; **సమానంబులై** - సమానంబులు = సమానమైనవి; ఐ = అయ్యి; **తాఁకిన** - తాకినన్ = తగులుటచేత; **భండనంబునంబడి** - భండనంబునన్ = యుద్ధరంగంలో; పడి = పడిపోయి; **ఖండంబులై** - ఖండంబులు = ముక్కలుముక్కలు; ఐ = అయ్యి; **యొఱగు** - ఒఱగు = పడిపోయెడి; కబంధంబులును = మొండెములు; **వికలంబులైన** - వికలంబులు = విరిగిపోయినవి; ఐన = అయిన; శరీరంబులును = దేహములు; **విభ్రష్టంబులైన** - విభ్రష్టంబులు = మిక్కలి చెడిపోయినవి ; ఐన = అయిన; రథంబులును = రథాలు; **వికటంబులైన** - వికటంబులు = చెడిపోయినవి; ఐన = అయిన; శకటంబులును = బళ్ళు; **వ్రాలెడునశ్వంబులును** - వ్రాలెడు = కూలిపోతున్న; అశ్వంబులును = గుఱ్ఱములు; మ్రొగ్గెడి = వాలిపోతున్న; **గజంబులునై** - గజంబులును = ఏనుగులు కలది ; ఐ = అయ్యి; **యయ్యోధనంబుననందఱుంబొలియుటకునగి** - ఆ = ఆ యొక్క ; యోధనంబునన్ = యుద్ధమునందు; అందఱున్ = అందరు; పొలియుటకు = చనిపోవుటకు; నగి = నవ్వి; నగధరుండును = కృష్ణుడు {నగధరుడు - నగ (గోవర్ధనగిరి) ధరుడు , కృష్ణుడు}; **రాముండునుంజనిచని** - రాముండునున్ = బలరాముడు; చనిచని = కొంతదూరంవెళ్ళిన; **యంత** - అంత = తరువాత; **నీలాంబరుండొక్కత్రోవంబోయి** - నీలాంబరుండు = బలరాముడు; ఒక్క = ఒకానొక; త్రోవన్ = దారిలో; పోయి = వెళ్ళి; **యోగమార్గంబుననంతునింగలసెనప్పరమేశ్వరుండు** - యోగమార్గంబున = యోగవిధానముతో; అనంతునిన్ = ఆదిశేషుని యందు; కలసెన్ = లీనమయ్యెను; ఆ = ఆ; పరమేశ్వరుండు = కృష్ణుడు; మఱియొక = ఇంకొక; **మార్గంబునంజని** - మార్గంబునన్ = దారిలో; చని = వెళ్ళి; **యొక్క** - ఒక్క = ఒకానొక; **నికుంజపుంజంబు** - నికుంజ = పొదల; పుంజంబు = సమూహముల; **చాటున** - చాటునన్ = చాటున; **విశ్రమించుటంజేసి** - విశ్రమించుటన్ = విశ్రాంతిగాపరుండుట; చేసి = వలన; **చరణంబు** - చరణంబున్ = కాలును; వేఱొక = ఇంకొక; **చరణంబు** - చరణంబున్ = కాలు; **మీఁద** - మీదన్ = పైన; సంఘటించి = పెట్టి; చంచలంబుగా = ఆడిస్తూ; వినోదంబు = వినోదములు;

సలుపు = చేయుచున్న; **సమయంబుననొక్క** - సమయంబునన్ = సమయమునందు; **లుబ్ధకుండు** - లుబ్ధకుండు = బోయవాడు; మృగయార్థంబుగా = వేటకై; వచ్చి = వచ్చి; దిక్కులు = నలుదిక్కులు; నిక్కి = సాగి, నిక్కి; **నిరీక్షించుచుండ** - నిరీక్షించుచుండన్ = చూస్తుండగా; వృక్షంబు = చెట్ల; **చాటుననప్పరమపురుషుని** - చాటునన్ = చాటునందు; ఆ = ఆ; పరమపురుషుని = కృష్ణుని; చరణ = పాదములనెడి; **కమలంబు** - కమలంబున్ = పద్మమును; **హరిణకర్ణంబుగాఁబోలునని** - హరిణ = లేడి; కర్ణంబు = చెవి; కాబోలును = ఐ ఉంటుంది; అని = అని; **దానింగని** - దానిన్ = దానిని; కని = (గురి) చూసి ; శరంబు = బాణము; **శరాసనంబునందు** - శరాసనంబున్ = విల్లు; అందున్ = అందు; సంధానంబు = ఎక్కుపెట్టుట; **సేసి** - చేసి = చేసి; **యేసిననతండు** - ఏసినన్ = కొట్టగా; అతండు = అతడు; **హాహారవంబునంగదలుచుండనప్పరమేశ్వరుని** - హాహా = హాహా అనెడి ; రవంబునన్ = శబ్దముతో; కదలుచుండన్ = కదులుతుండగా; ఆ = ఆ; పరమేశ్వరుని = కృష్ణుని; **సన్నిధానంబునకు** - సన్నిధానంబున్ = సమీపమున; కున్ = కు; వచ్చి = వచ్చి; **జగన్నాథుంగాఁదెలిసి** - జగన్నాథున్ = కృష్ణుని; కాన్ = ఐనట్లు; తెలిసి = తెలిసికొని; **భయంబున** - భయంబునన్ = భయముతో; **మహాపరాధుండనుబాపచిత్తుండనుగుటిల** - మహా = గొప్ప; అపరాధుండను = తప్పుచేసినవాడను; పాపచిత్తుండను = పాపాత్ముడను; కుటిల = వక్ర; **ప్రచారుండనని** - ప్రచారుండను = వర్తనకలవాడను; అని = అని; **యనేకవిధ** - అనేక = పలు; విధ = విధములైన; **దీనాలాపంబులంబలుకుచు** - దీనా = దీనమైన; ఆలాపంబులు = దుఃఖపుమాటలు; పలుకుచున్ = పలుకుతు; **బాష్పజలధారాసిక్తవదనుండైన** - బాష్పజల = కన్నీటి; ధారా = ధారలతో; సిక్త = తడుపబడిన; వదనుండు = ముఖము కలవాడు ; ఐన = అయిన; సరోజనేత్రుండు = పద్మాక్షుడు కృష్ణుడు ; **వానింగరుణించి** - వానిన్ = అతనిని; కరుణించి = దయచేసి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; **నీవేల** - నీవు = నీవు; ఏలన్ = ఎందుకు; జాలింబడెదు = దుఃఖించెదవు; పూర్వజన్మ = పూర్వజన్మలలోచేసుకొన్న ; **కర్మంబులెంత** - కర్మంబులు = కర్మలు; ఎంతన్ = ఎంతటి; **వారికైననుభావ్యంబులగుంగాని** - వారి = వారల; కిన్ = కు; ఐననున్ = అయినప్పటికి; అనుభావ్యంబులు = అనుభవింపదగినవి; అగున్ = ఔతాయి; కాని = అంతేతప్పించి; **యూరకపోవనేరవు** - ఊరక = ఉరకనే; పోవనేరవు = పోలేవు; నీవు = నీవు; **నిమిత్తమాత్రుండవింతియ** - నిమిత్తమాత్రుండవు = నిమిత్తమాత్రుడవు; అంతియ = అంతే; కాని = కాని; **యని** - అని = అని; **వానికిందెలిపిన** - వాని = అతని; కిన్ = కి; తెలిపినన్ = తెలియజెప్పిన; **వాఁడును** - వాడును = అతడు; **మహాపరాధులైనవారూరకపోవరు** - మహా = గొప్ప; అపరాధులు = అపరాధముచేసినవారు; ఐన = అయినట్టి; వారు = వారు; ఊరకపోవరు = ఊరకేపోగూడదు; దేవ = దైవానికి; గురు = గురువుకి; వైష్ణవ = విష్ణుభక్తునికి; **ద్రోహులకు** - ద్రోహులు = ద్రోహంచేసినవాడి; కున్ = కి; **నిలువనెట్లగునని** - నిలువన్ = బతికి ఉండుట ; ఎట్లు = ఏవిధముగ; అగును = కుదురును; అని = అని; **పవిత్రాంతఃకరణుండై** - పవిత్ర = పావనమైన; అంతఃకరణుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; **ప్రాయోపవేశంబునంబ్రాణంబులు** - ప్రాయోపవేశంబునన్ = ప్రాయోపవేశమార్గమున; ప్రాణంబులున్ = ప్రాణాలు; వర్జించి = వదలి; **వైకుంఠపదప్రాప్తుండయ్యెనప్పుడు** - వైకుంఠపద = వైకుంఠములో స్థానము; ప్రాప్తుండు = లభించినవాడు; అయ్యెన్ = అయ్యెను; అప్పుడు = పిమ్మట.

11-119-క.| **దారుకుఁడుగనియెనంతటఁజారు** - దారుకుడు = దారుకుడు (రథసారథి); కనియెన్ = చూచెను; అంతటన్ = ఆసమయమునందు; చారు = చక్కటి; **నిరూఢావధాను** - నిరూఢ = ప్రసిద్ధికెక్కిన; అవధానున్ = ఎచ్చరిక కలవానిని; **సర్వజ్ఞు** - సర్వజ్ఞున్ = కృష్ణుని; హరిన్ = కృష్ణుని; **మేరునగధీరు** - మేరునగ = మేరుపర్వతమంత; ధీరున్ = ధీరత్వము కలవానిని; **దనుజవిదారునినేకాంతపరునిఁ** - దనుజ = రాక్షసులను; విదారునిన్ = సంహరించినవానిని; ఏకాంతపరునిన్ = ఒంటరిగానున్నవానిని; **దద్దయునెమ్మిన్** - దద్దయున్ = మిక్కలి; నెమ్మిన్ = ప్రేమముతో.

11-120-వ.| కని = చూసి; **యత్యంతభయభక్తితాత్పర్యంబుల** - అత్యంత = మిక్కలి; భయ = భయముతో; భక్తి = భక్తితో; తాత్పర్యంబులన్ = సాభిప్రాయముతో; ముకుళిత = జోడించిన; **కరకమలుండై** - కర = చేతులు అనెడి; కమలుండు = పద్మములు కలవాడు; ఐ = అయ్యి; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

11-121-తే.| **నిన్నుఁజూడని** - నిన్నున్ = నిన్ను; చూడని = చూడలేని; కన్నులు = కళ్ళు; నిష్ఫలములు = పనికిరానివి; **నిన్ను** - నిన్నున్ = నిన్ను; నొడువని = స్తుతించలేని; **జిహ్వదా** - జిహ్వ = నాలుక; తాన్ = అది; నీరసంబు = రసహీనమైనది; **నిన్నుఁగానని** - నిన్నున్ = నిన్ను; కానని = చూడలేని; దినములు = రోజులు; **నింద్యములగుఁగన్నులనుజూచి** - నింద్యములు = నిందింపదగినవి; అగున్ = అగును; కన్నులను = కళ్ళు ఎత్తి; చూచి = చూసి; మమ్మును = మమ్ములను; గారవింపు = దయచూడుము.

11-122-వ.| **అనుచునా** - అనుచున్ = అనుచు; ఆ = ఆ యొక్క; దారుకుండు = దారుకుడు; **నిర్వేదనపరుండై** - నిర్వేదన = దుఃఖములో; పరుండు = మునిగినవాడు; ఐ = అయ్యి; **యిట్లని** - ఇట్లు = ఈ విధముగ; అని = అని; **విన్నవించె** - విన్నవించెన్ = అనెను; **యాదవసముద్రంబడంగె** - యాదవ = యాదవసైన్యము అనెడి; సముద్రంబు = సముద్రము; అడంగె = నశించినది; బంధు = బంధువులు; గురు = గురువులు; మిత్ర = మిత్రులు ఐన; **జనంబులక్కడక్కడంబోయిరి** - జనంబులు = వారు; అక్కడక్కడన్ = చెల్లాచెదురై; పోయిరి = పోయారు; **ద్వారకకుంబోయి** - ద్వారక = ద్వారకానగరము; కున్ = కు; పోయి = వెళ్ళి; **సుహృజ్జనంబులతోడనేమందునని** - సుహృత్ = హితులైన; జనంబులు = వారి; తోడన్ = తోటి; ఏమందును = ఏమిచెప్పను; అని = అని; **పలుకునవసరంబున** - పలుకు = అనుచున్న; సమయంబునన్ = సమయమునందు; **దివ్యాయుధంబులును** - దివ్య = దివ్యమైన; ఆయుధంబులును = ఆయుధాలు; దివ్య = భవ్యమైన; **రథరథ్యంబులునంతర్ధానంబునొందె** - రథ = రథము; రథ్యంబులు = గుర్రములు; అంతర్ధానంబునొందెన్ = మాయమైపోయెను; నారాయణుండు = కృష్ణుడు; **వానితోనక్రూర** - వాని = అతని; తోన్ = తోటి; అక్రూర = అక్రూరుడు; **విదురులకునీ** - విదురుల = విదురుడుల; కున్ = కు; ఈ = ఈ; **వృత్తాంతంబంతయుఁజెప్పుము** - వృత్తాంతంబు = విషయము; అంతయున్ = సమస్తము; చెప్పుము = తెలుపుము; **సవ్యసాచింగని** - సవ్యసాచిన్ = అర్జునుని {సవ్యసాచి - రెండు చేతులతో బాణములు వేయగలవాడు, అర్జునుడు}; కని = కలిసి; స్త్రీ = స్త్రీలను; బాల = పిల్లలను; గురు = పెద్దలను; **వృద్ధ** - వృద్ధ = ముసలి ఐన; **జనంబులఁగరిపురంబునకుంగొని** - జనంబులన్ = వారిని; కరిపురంబు = హస్తినాపురమున; కున్ = కు; కొని = తీసుకొని; **చనుమనుము** - చనుము = పొమ్ము; అనుము = అనిచెప్పు; **పొమ్మనిన** - పొమ్ము = ఇకనీవు

వెళ్ళు; అనినన్ = అని చెప్పగా; వాఁడును - వాడును = అతను; మరలి = వెనుదిరిగి; చని = వెళ్ళి; కృష్ణుని = కృష్ణుని; వాక్యంబులు - వాక్యంబులున్ = మాటలను; సవిస్తరంబుగాఁజెప్పెనట్లు - సవిస్తారంబుగా = వివరముగా; చెప్పెన్ = చెప్పెను; అట్లు = అలా; సేయునాలోన - చేయున్ = చేసెడి; ఆలోనన్ = సమయమునకు; ద్వారకానగరంబు - ద్వారకానగరంబున్ = ద్వారకానగరము; పరిపూర్ణజలంబై - పరిపూర్ణ = పూర్తిగా నిండిన; జలంబు = నీరు కలది; ఐ = అయ్యి; మునింగెనంతనెవ్వరికింజనరాకయుండెనప్పరమేశ్వరుండును - మునింగెన్ = మునిగిపోయెను; అంతన్ = తరువాత; ఎంతవారికి = ఎంతటివారికైనను; చనన్ = వెళ్ళుటకు; రాక = శక్యముకాకుండ; ఉండెన్ = ఉండెను; ఆ = ఆ యొక్క; పరమేశ్వరుండును = కృష్ణుడు; శతకోటి = నూరుకోట్ల; సూర్యదివ్యతేజోవిభాసితుండై - సూర్య = సూర్యులకుసమానమైన; దివ్య = దివ్యమైన; తేజః = తేజస్సుతో; విభాసితుండు = ప్రకాశించువాడు; ఐ = అయ్యి; వెడలి = బయలుదేరి; నారాదాది - నారద = నారదుడు; ఆది = మొదలగు; మునిగణంబులును - ముని = మునుల; గణంబులును = సమూహములు; బ్రహ్మరుద్రాదిదేవతలును - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; రుద్ర = శివుడు; ఆది = మున్నగు; దేవతలును = దేవతలు; జయజయశబ్దంబులతోడంగదలిరా - జయజయ = జయజయ అనెడి; శబ్దంబులన్ = రవములతో; తోడన్ = కూడా; కదిలి = బయలుదేరి; రాన్ = రాగా; నిజపదంబునకరిగెనన్నారాయణ - నిజ = తన; పదంబున = లోకమున; కున్ = కు; అరిగెన్ = వెళ్ళెను; ఆ = ఆ ప్రసిద్ధుడైన; నారాయణ = కృష్ణుని; విగ్రహంబు = స్వరూపము; జలధి = సముద్రపు; ప్రాంతంబున - ప్రాంతంబునన్ = ప్రదేశమునందు; జగన్నాథస్వరూపంబై - జగన్నాథున్ = జగన్నాథుని; స్వరూపంబు = స్వరూపముకలది; ఐ = అయ్యి; యుండెనని - ఉండెను = ఉండెను; అని = అని; శుకుండు = శుకుడు; పరీక్షిన్నరేంద్రునకుంజెప్పెనని - పరీక్షిన్నరేంద్రున = పరీక్షన్మహారాజున; కున్ = కు; చెప్పెను = చెప్పెను; అని = అని; చెప్పి = చెప్పి.

11-123-క.| ఈ = ఈ యొక్క; కథ = వృత్తాంతమును; విన్నను = వినినను; వ్రాసినబ్రాకటముగ - వ్రాసినన్ = రాసినను; ప్రాకటముగ = ప్రసిద్ధముగ; లక్ష్మి = సిరిసంపదలు; యశము = కీర్తి; భాగ్యముగలుగుంజేకొని - భాగ్యము = అదృష్టము; కలుగున్ = లభించును; చేకొని = చేపట్టి; యాయుువు - ఆయువున్ = ఆయుష్షు; ఘనుఁడై - ఘనుడు = అధికముగ కలవాడు; ఐ = అయ్యి; లోకములోనుండు - లోకము = ప్రపంచము; లోన్ = లోపల; ఉండును = ఉండును; నరుఁడు - నరుడు = మానవుడు; లోకులు = ప్రజలు; పొగడన్ - పొగడన్ = స్తుతించుచుండగా.

11-124-చ.| నగుమొగమున్ - నగు = నవ్వు; మొగమున్ = ముఖము; సుమధ్యమును - సు = చక్కని; మధ్యమును = నడుము; నల్లని = నల్లటి; మేనును = దేహము; లచ్చికాటపట్టగునురమున్ - లచ్చి = లక్ష్మీదేవి; కిన్ = కి; ఆటపట్టు = నివాసము; అగు = ఐన; ఉరమున్ = వక్షస్థలము; మహాభుజములంచితకుండలకర్ణముల్ - మహా = పెద్ద; భుజములున్ = బాహువులు; అంచిత = అందమైన; కుండల = కుండలములు కల; కర్ణముల్ = చెవులు; మదేభగతియు - మద = మదించిన; ఇభ = ఏనుగు వంటి; గతియున్ = నడక; నీలవేణియుఁగృపారసదృష్టియుఁగల్గు - నీల = నల్లని; వేణియున్ = శిరోజములు; కృపారస = దయారసముగల; దృష్టియున్ = చూపులు; కల్గు = కలిగిన;

వెన్నుఁడిమ్ముగఁబొడసూపుఁగాతఁగను - వెన్నుడు = విష్ణుమూర్తి; ఇమ్ముగన్ = స్పష్టముగ; పొడసూపుగాత = కనపడుగాక {పొడసూపు - పొడవు చూపు , కనబడు}; కనున్ = కనులను; మూసిన = మూసుకొన్న; యప్పుడు - అప్పుడున్ = సమయమునందు; విచ్చినప్పుడున్ - విచ్చిన = తెరచుకొన్న; అప్పుడున్ = సమయమునందు.

11-125-క.| రాజీవసదృశనయన = శ్రీరామా {రాజీవసదృశనయనుడు - రాజీవ (పద్మముల) సదృశ (వంటి) నయన (కన్నులు కలవాడు), రాముడు}; విరాజితసుగుణా = శ్రీరామా {విరాజితసుగుణుడు - విరాజిత (ప్రకాశించెడి) సుగుణుడు (సుగుణాలు కలవాడు), రాముడు}; విదేహరాజవినుత = శ్రీరామా {విదేహరాజవినుత - విదేహ దేశపు రాజు (జనకుని)చే వినుత (స్తుతింపబడినవాడు), రాముడు}; విభ్రాజితకీర్తిసుధావృతరాజీవభవాండభాండ = శ్రీరామా {విభ్రాజితకీర్తిసుధావృతరాజీవభవాండభాండ - విభ్రాజిత (ప్రకాశించెడి) కీర్తి అనెడి సుధ (అమృతము)చేత ఆవృత (ఆవరింపబడిన) రాజీవభవ అండభాండ (బ్రహ్మాండభాండము కలవాడు), రాముడు};రఘుకులతిలకా = శ్రీరామా {రఘుకులతిలకుడు - రఘు కుల (వంశానికి) తిలకుడు (శోభాకరమైన వాడు) రాముడు}.

11-126-మా.| ధరణిదుహితృరంతా = శ్రీరామా {ధరణిదుహితృరంత - ధరణిదుహితృ (భూదేవిపుత్రికతో) రంత (క్రీడించు వాడు), రాముడు}; ధర్మమార్గానుగంతా = శ్రీరామా {ధర్మమార్గానుగంత - ధర్మమార్గమును అనుగంత (అనుసరించువాడు), రాముడు}; నిరుపమనయవంతా = శ్రీరామా {నిరుపమనయవంత - నిరుపమ (సాటిలేని) నయవంత (నీతి కలవాడు) , రాముడు}; నిర్జరారాతిహంతా = శ్రీరామా {నిర్జరారాతిహంత - నిర్జర అరాతి (రాక్షసులను) హంత (సంహరించినవాడు) , రాముడు}; గురుబుధసుఖకర్తా = శ్రీరామా {గురుబుధసుఖకర్త - గురువులకు బుధ (పండితులకు) సుఖమును కర్త (కలిగించు వాడు) , రాముడు}; కోసలక్షోణిభర్తా = శ్రీరామా {కోసలక్షోణిభర్త - కోసల అనెడి క్షోణి (రాజ్యాని)కి భర్త (రాజు) రాముడు}; సురభయపరిహర్తా = శ్రీరామా {సురభయపరిహర్త -సుర (దేవతల) భయమును పరిహర్త (పోగొట్టువాడు) , రాముడు}; సూరిచేతోవిహర్తా = శ్రీరామా {సూరిచేతోవిహర్త - సూరి (పండితుల) చేతస్ (హృదయాల)లో విహర్త (విహరించేవాడు) రాముడు}.

11-127-గ.| ఇది = ఇది; శ్రీపరమేశ్వరకరుణాకలిత - శ్రీ = శుభకరమైన; పరమేశ్వర = భగవంతుని; కరుణా = దయచేత; కలిత = లభించిన; కవితావిచిత్ర - కవితా = కవిత్వమును; విచిత్ర = విశేషముగ చిత్రించువాడు; కేసనమంత్రి = కేసనమంత్రి యొక్క; పుత్త్ర = కుమారుడు; సహజ = సహజసిద్ధముగ; పాండిత్య = పాండిత్యము కలవాడు ; పోతనామాత్య = పోతనామాత్యునికి; ప్రియశిష్య - ప్రియ = ఇష్టమైన; శిష్య = శిష్యుడు; వెలిగందల = వెలిగందల వంశపు ; నారయ = నారయ అనెడి ; నామధేయ = పేరుకలవానిచే; ప్రణీతంబైన - ప్రణీతంబు = రచింపబడినది; ఐన = అయిన; శ్రీమహాభాగవతంబను - శ్రీ = శ్రీమంతమైన; మహాభాగవతంబు = మహాభాగవతము; అను = అనెడి; మహాపురాణంబునందుఁగృష్ణుండు - మహా = గొప్ప; పురాణంబున్ = పురాణము; అందున్ = లో; కృష్ణుండు = కృష్ణుడు; భూభారంబు - భూ = భూమిమీది; భారంబున్ = భారమును; వాపి = పోగొట్టి; యాదవులకన్యోన్య - యాదవుల = యదువుల; కిన్ = కి; అన్యోన్య = పరస్పర; వైరానుబంధంబుఁగల్పించి - వైర = శత్రుత్వపు; అనుబంధంబున్ = భావములను; కల్పించి = ఏర్పరచి; వారల - వారలన్ = వారిని; హతంబుగావించుటయు - హతంబు = నాశనము;

కావించుటయు = చేయుట; **విదేహార్షభసంవాదంబును** - విదేహ = విదేహుడు; ఋషభ = ఋషభుడుల; సంవాదంబును = సంభాషణము; నారాయణ = నారాయణుడు అను; ముని = ముని యొక్క; చరిత్రంబును = కథ; నాలుగు = నాలుగు (4); యుగంబుల = యుగములలోను; హరి = విష్ణుమూర్తి; **నాలుగువర్ణంబులై** - నాలుగు = నాలుగు ( 4); వర్ణంబులు = వర్ణములు కలవాడు; ఐ = అయ్యి; **వర్తించుటయు** - వర్తించుటయున్ = ఉండుట; **బ్రహ్మాది** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆది = మొదలైన; **దేవతలు** - దేవతలున్ = దేవతలు; **ద్వారకానగరంబునకుంజని** - ద్వారకానగరంబున్ = ద్వారకానగరమున; కున్ = కు; చని = వెళ్ళి; **కృష్ణుంబ్రార్థించి** - కృష్ణున్ = కృష్ణుని; ప్రార్థించి = వేడి; **నిజపదంబునకు** - నిజ = తన; పదంబున్ = స్థానమున; కున్ = కు; **రమ్మనుటయునవధూతయదుసంవాదంబునునుద్ధవునకుఁగృష్ణుండనేకవిధంబులైన** - రమ్ము = విచ్చేయుము; అనుటయున్ = అనుట; అవధూత = అవధూత; యదు = యదుల; సంవాదంబును = సంభాషణము; ఉద్ధవున్ = ఉద్ధవున; కున్ = కు; కృష్ణుండు = కృష్ణుడు; అనేక = పలు; విధంబులు = రకములు; ఐన = అయినట్టి; **యుపాఖ్యానంబులెఱింగించుటయు** - ఉపాఖ్యానంబులు = ఇతిహాసములను; ఎఱింగించుటయు = తెలుపుట; **నారాయణప్రకారంబంతయు** - నారాయణ = కృష్ణుని; ప్రకారంబు = విషయము; అంతయున్ = అంతా; **దారుకుండెఱింగివచ్చి** - దారుకుండు = దారుకుండు; ఎఱింగి = తెలిసికొని; వచ్చి = వచ్చి; ద్వారకా = ద్వారకానగరమున; **నివాసులకుంజెప్పుటయుఁగృష్ణుండుదన** - నివాసుల = నివసించెడివారి; కున్ = కు; చెప్పుటయున్ = చెప్పుట; కృష్ణుండు = కృష్ణుడు; తన = తన యొక్క; **దివ్యతేజంబుతోఁబరమాత్మంగూడుటయునను** - దివ్య = దైవికమైన; తేజంబు = తేజస్సు; తోన్ = తోటి; పరమాత్మన్ = పరమాత్మను; కూడుటయున్ = కలియుట; అను = అనెడి; **కథలుగల** - కథలు = కథనములు; కల = ఉన్నట్టి; **యేకాదశ** - ఏకాదశ = పదకొండవ; స్కంధము = స్కంధము;

# పోతన తెలుగు భాగవతము

# ద్వాదశస్కంధము

# టీక – టిప్పణులు

12-1-క.। శ్రీ = శోభనకరమైన; మరుదశనపతిశయన = రామ {మరుదశనపతిశయనుడు -మరుత్ (గాలిని) అశన (భక్షణముచేసెడి వారి - సర్పముల) పతి (ప్రభువైన ఆదిశేషుని పైన) శయనుడు (పరుండువాడు) , విష్ణువు}; కామితమునిరాజయోగికల్పద్రుమ = రామ {కామితమునిరాజయోగికల్పద్రుముడు - కామిత (కోరి ఆశ్రయించిన) ముని (ఋషులకు) రాజ (రాజులకు) యోగి (యోగులకు) కల్పద్రుముడు (కల్పవృక్షము వంటివాడు), విష్ణువు}; యుద్ధామ - ఉద్ధామ = రామ {ఉద్ధాముడు - స్వతంత్రుడు , విష్ణువు}; ఘనజనకవరనృపజామాతృవరేశ - ఘనజనకవరనృప = రామ {ఘనజనకవరనృపజామాతృవరేశుడు - ఘన (గొప్ప) జనకవరనృప (జనకమహారాజు యొక్క) జామాతృ (అల్లుళ్ళలో) వరేశ (ఘనత వహించినవాడు), రాముడు}; రామచంద్రమహీశా = రామ {రామచంద్రమహీశుడు - రామచంద్రుడనెడి మహీశుడు (భూమికి ప్రభువు, రాజు), రాముడు}.

12-2-వ.। మహనీయగుణగరిష్ఠులగునమ్మునిశ్రేష్ఠులకు - మహనీయ = గొప్పవైన; గుణ = గుణములుకల; గరిష్ఠులు = గొప్పవారి; అగు = ఐన; ఆ = ఆ ప్రసిద్ధులైన ; ముని = మునులలో; శ్రేష్ఠుల్ = ఉత్తముల; కున్ = కు; నిఖిలపురాణవ్యాఖ్యాన - నిఖిల = సర్వ; పురాణ = పురాణములను; వ్యాఖ్యాన = వివరించిచెప్పెడి; వైఖరీసమేతుండైన - వైఖరీ = సామర్థ్యము; సమేతుండు = కలిగినవాడు; ఐన = అగు; సూతుండిట్లనియెనట్లు - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = పలికెను; అట్లు = ఆ విధముగ; పరీక్షిన్నరేంద్రునకు - పరీక్షిత్ = పరీక్షిత్తు అను; నరేంద్రున్ = మహారాజున {నరేంద్రుడు - నర (మానవులకు) ఇంద్రుడు (ప్రభువు), రాజు}; కున్ = కు; శుక = శుకుడు అను; యోగీంద్రుండు - యోగి = ఋషులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; వాసుదేవనిర్యాణపర్యంతంబుఁదజ్జన్మకర్మంబులు - వాసుదేవ = శ్రీకృష్ణుని {వాసుదేవుడు - వసుదేవుని పుత్రుడు, కృష్ణుడు}; నిర్యాణ = పరమపదించుట; పర్యంతంబున్ = వరకు; తత్ = అతని; జన్మ = జీవిత; కర్మంబులు = చరితములను; సెప్పిన - చెప్పినన్ = చెప్పగా; విని = విన్నవాడై; సంతసంబంది - సంతసంబున్ = సంతోషమును; అంది = పొంది; యన్నరపాలపుంగవుండు - ఆ = ఆ ప్రసిద్ధుడైన; నరపాల = రాజులలో; పుంగవుండు = శ్రేష్ఠుడు; మహాత్మా = గొప్పవాడా; నారాయణకథాప్రపంచంబునుదద్గుణంబులునునాచారవిధియును - నారాయణ = విష్ణుమూర్తి యొక్క; కథా = కథలను; ప్రపంచంబును = సర్వము; తత్ = అతని యొక్క ; గుణంబులును = గొప్పగుణములను; ఆచార = ఆచారములను; విధియును = చేయవలసిన కర్మలను; జీవాత్మభేదంబును - జీవ = జీవునికి; ఆత్మ = ఆత్మకి; భేదంబును = వేరిమి వివరము ; హరిపూజావిధానంబును - హరి = విష్ణు; పూజా =

పూజించెడి; విధానంబును = పద్ధతి; **జ్ఞానయోగప్రకారంబుననునవి** - జ్ఞానయోగ = జ్ఞానయోగము యొక్క; ప్రకారంబు = విధానము; అనునవి = అనెడివి; మొదలైనవి = ఇంకా ఇటువంటివానిని; యెఱింగించి = తెలియజెప్పి; **విజ్ఞానవంతుగాఁజేసి** - విజ్ఞానవంతున్ = విజ్ఞానము కలవాడను; కాన్ = అగునట్లు; చేసి = చేసి; **మన్నించితివింక** - మన్నించితివి = ఆదరించితివి; ఇంక = ఇక; భావి = భవిష్యత్తులో జరగబోయెడి; **కార్యంబులన్నియునెఱింగింపుమనిన** - కార్యంబులు = విషయములను; అన్నియున్ = సర్వము; ఎఱిగింపుము = తెలుపుము; అనినన్ = అని అడుగగా ; శుకుండు = శుకుడు; **రాజునకిట్లనియె** - రాజున్ = రాజున; కున్ = కు; ఇట్లు = ఈ విధముగ; అనియెన్ = చెప్పెను.

12-3-క.| నరవర = రాజా; **యీ** - ఈ = ఈయొక్క; **ప్రశ్నమునకు** - ప్రశ్నమున్ = ప్రశ్న; కున్ = కు; సరి = సరిపడుసమాధానము; **సెప్పఁగరాదు** - చెప్పఁగరాదు = చెప్పుటకు వీలుకాదు; నేను = నేను; **సామర్థ్యముచేఁబరికించి** - సామర్థ్యము = నేర్పు; చేన్ = తో; పరికించి = దర్శించి; **నీకుఁజెప్పదఁగరమొప్పఁగ** - నీ = నీ; కున్ = కు; చెప్పెద = తెలిపెదను; కరము = బహు; ఒప్పగన్ = చక్కగానుండునట్లు; **భావికాలగతులన్** - భావి = భవిష్యత్తు; కాల = కాలపు; గతులన్ = నడవడికలను; వరుసన్ = క్రమబద్ధముగా.

12-4-వ.| అందు = ఆ కాలమునందు; **రాజులప్రకారంబెఱింగించెద** - రాజుల = రాజుల; ప్రకారంబున్ = విషయములను; ఎఱింగించెదన్ = తెలిపెదను; **బృహద్రథునకుఁబురంజయుండు** - బృహద్రథున్ = బృహద్రథుని; కున్ = కి; పురంజయుండు = పురంజయుడు; **పుట్టు** - పుట్టున్ = పుడతాడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **శునకుండనెడివాఁడు** - శునకుండు = శునకుడు; అనెడివాడు = అనెడి; మంత్రి = అమాత్యునిగా; **యై** - ఐ = ఉండి; **పురంజయునింజంపి** - పురంజయునిన్ = పురంజయుని; చంపి = సంహారించి; **తా** - తాన్ = తానే; **రాజ్యంబేలుచుండునంతఁగొంతకాలంబునకతనికింగుమారుండుదయించిన** - రాజ్యంబున్ = రాజ్యమును; ఏలుచుండున్ = పాలించుచుచుండును; అంత = అప్పుడు; కొంతకాలంబున్ = కొన్నాళ్ళ; కున్ = కి; కుమారుండు = కొడుకు; ఉదయించిన = పుట్టగా; **వానికిఁబ్రద్యోతననామంబిడి** - వాని = అతని; కిన్ = కి; ప్రద్యోతన్ = ప్రద్యోతుడు; అనన్ = అనెడి; నామంబు = పేరు; ఇడి = పెట్టి; **పట్టంబుగట్టునా** - పట్టంబుగట్టున్ = పట్టాభిషేకము చేయును; ఆ = ఆ యొక్క ; **భూభుజునకు** - భూభుజున్ = రాజున; కున్ = కు; **విశాఖరూపుండుదయింపంగలండాతనికి** - విశాఖరూపుండు = విశాఖరూపుడు; ఉదయింపంగలండు = పుడతాడు; ఆతని = అతని; కిన్ = కి; నందివర్ధనుండు = నందివర్ధనుడు; **జన్మించునీ** - జన్మించున్ = పుట్టును; ఈ = ఈ; **యేవురు** - ఏవురున్ = ఐదుగురు; నూటముప్పదియెనిమిది = నూటముప్పైయెనిమిది (138); సంవత్సరములు = ఏళ్ళు; **వసుంధరాపరిపాలనంబునంబెంపు** - వసుంధరా = రాజ్యమును; పరిపాలనంబునన్ = పాలించుటలో; పెంపున్ = వృద్ధిని; **వడయుదురు** - బడయుదురు = చెందెదరు; తదనంతరంబ = పిమ్మట; **శిశునాగుండను** - శిశునాగుండు = శిశినాగుడు; అను = అనెడి; **పార్థివుండుదయించునా** - పార్థివుండు = రాజు; ఉదయించును = జన్మించును; ఆ = ఆ యొక్క ; **మూర్ధాభిషిక్తునకుఁగాకవర్ణుండునా** - మూర్ధాభిషిక్తున్ = పట్టపురాజు; కున్ = కి; కాకవర్ణుండు = కాకవర్ణుడు; ఆ = ఆ యొక్క ; **రాజన్యునకు** - రాజన్యున్ = రాజు; కున్ = కి;

**క్షేమవర్మ్ముఁడుదయింపఁగలండా** - క్షేమవర్మ్ముండు = క్షేమవర్మ్ముడు; ఉదయింపగలండు = పుడతాడు; ఆ = ఆ యొక్క; **పృథ్వీపతికి** - పృథ్వీపతి = రాజు; కిన్ = కి; **క్షేత్రజ్ఞుండతనికి** - క్షేత్రజ్ఞుండు = క్షేత్రజ్ఞుడు; అతను = అతని; కిన్ = కి; **విధిసారుఁడును** - విధిసారుడును = విధసారుడు; **విధిసారునకజాతశత్రుండునా** - విధిసారున్ = విధిసారున; కున్ = కు; అజాతశత్రుండున్ = అజాతశత్రుడు; ఆ = ఆ; **భూపాలునకు** - భూపాలున్ = రాజు; కున్ = కి; దర్భకుండును = దర్భకుడు; **దర్భకునికినజయుండునతనికి** - దర్భకున్ = దర్భకుని; కిన్ = కి; అజయుండును = అజయుడు; అతను = అతని; కిన్ = కి; **నందివర్ధనుండునతనికి** - నందివర్ధనుండున్ = నందివర్ధనుడు; అతను = అతని; కిన్ = కి; **మహానందియుననంగల** - మహానందియున్ = మహానంది; అనంగల = అనబడెడువారైన; శైశునాగులు = శైశునాగులు; **పదుండ్రు** - పదుండ్రున్ = పదిమంది; **నరపాలకులుద్భవించి** - నరపాలకులు = రాజులు; ఉద్భవించి = పుట్టి; షష్ట్యుత్తరత్రిశతి = మూడువందలరపై (360); **హాయనంబులుగలికాలంబున** - హాయనంబులున్ = సంవత్సరములు; కలికాలంబునన్ = కలికాలమునందు; **ధరాతలంబేలుదురంతట** - ధరాతలంబున్ = భూమండలమును; ఏలుదురు = పాలించెదరు; అంతట = అప్పుడు; **మహానందికి** - మహానంది = మహానంది; కిన్ = కి; **శూద్రస్త్రీ** - శూద్ర = శూద్రజాతి; స్త్రీ = యువతి; **గర్భంబుననతి** - గర్భంబునన్ = కడుపులో; అతి = మహా; బలశాలి = బలవంతుడు; **యయిన** - అయిన = ఐన; మహాపద్మవతి = మహాపద్ముడు; **యను** - అను = అనెడి; **నందనుండుదయించునతనితో** - నందనుండున్ = కొడుకు; ఉదయించున్ = పుట్టును; అతని = అతని; తోన్ = తోటి; **క్షత్రియవంశంబడంగిపోఁగలదా** - క్షత్రియవంశంబు = క్షత్రియవంశము; అడంగిపోగలదు = నశించిపోవును; ఆ = ఆ యొక్క; **సమయంబున** - సమయంబునన్ = కాలమునందు; నరపతులు = రాజులు; **శూద్రప్రాయులై** - శూద్ర = శూద్రులతో; ప్రాయులు = సమానమైనవారు; ఐ = అయ్యి; **ధర్మవిరహితులై** - ధర్మ = ధర్మముగానడచుట; విరహితులు = లేనివారు; ఐ = అయ్యి; **తిరుగుచుండ** - తిరుగుచుండన్ = మెలగుచుండగా; **మహాపద్మునకు** - మహాపద్మున్ = మహాపద్ముని; కున్ = కి; **సుమాల్యుండాదిగాఁగల** - సుమాల్యుండు = సుమాల్యుడు; ఆదిగాగల = మున్నగు; **యెనమండ్రు** - ఎనమండ్రు = ఎనిమిదిమంది; **కుమారులుదయించెదరు** - కుమారులు = కొడుకులు; ఉదయించెదరు = పుట్టెదరు; వారు = వారు; నూఱు = వంద (100); సంవత్సరంబులు = సంవత్సరములు; **క్షోణితలంబేలెదరంతటఁగార్మ్యకుండు** - క్షోణితలంబున్ = భూమండలమును; ఏలెదరు = పాలించెదరు; అంతటన్ = పిమ్మట; కార్మ్యకుండు = కార్మ్యకుడు; **మొదలుగా** - మొదలగు = మున్నగు; **రాజనవకంబు** - రాజ = రాజుల; నవకంబున్ = తొమ్మిదిమంది (9); **నందాఖ్యలం** - నంద = నందులు అని; ఆఖ్యలన్ = పిలవబడువారు; **జనియించునా** - జనియించున్ = పుట్టెదరు; ఆ = ఆ యొక్క; **నవనందులనొక** - నవ = తొమ్మిదిమంది (9); నందులన్ = నందులను; ఒక = ఒకానొక; **భూసురోత్తముండున్మూలనంబు** - భూసుర = విప్ర; ఉత్తముండు = శ్రేష్ఠుడు; ఉన్మూలనంబు = అంతరింపగా; **సేయునప్పుడు** - చేయున్ = చేస్తాడు; అప్పుడు = అప్పుడు; వారు = వాళ్ళు; లేమిని = లేకపోవుటచేత; **మౌర్యులుగొంతకాలంబీ** - మౌర్యులు = మౌర్యులు {మౌర్యులు - మురా అనునామె వంశము వారు }; కొంతకాలంబున్ = కొన్నాళ్ళు; ఈ = ఈ; **జగతీతలంబునేలుదురత్తఱినా** - జగతీతలంబున్ = భూమండలమును; ఏలుదురు = పాలించెదరు; ఆ = ఆ యొక్క; తఱిన్ = సమయమునందు; ఆ = ఆ; భూదేవుండు = బ్రాహ్మణుడు; **చంద్రగుప్తుండనువానిందన** - చంద్రగుప్తుండు = (మౌర్య)చంద్రగుప్తుడు; అను = అనెడి; వానిన్ = అతనిని; తన = అతని యొక్క ;

**రాజ్యంబందునభిషిక్తుంగాఁజేయంగలండంతనా** - రాజ్యంబున్ = రాజ్యమున; అందున్ = కు; అభిషిక్తున్ = పట్టముకట్టబడిన వానిగా; చేయంగలండు = చేస్తాడు; అంతన్ = పిమ్మట; ఆ = ఆ యొక్క; **చంద్రగుప్తునకు** - చంద్రగుప్తున్ = చంద్రగుప్తుని; కున్ = కి; వారిసారుండును = వారిసారుండు; **వానికినశోకవర్ధనుండునతనికి** - వాని = అతని; కిన్ = కి; అశోకవర్ధనుండున్ = అశోకవర్ధనుడు; అతని = వాని; కిన్ = కి; సుయశస్సును = సుయశస్సుడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **సంయుతుఁడమ్మహనీయునకు** - సంయుతుడు = సంయుతుడు; ఆ = ఆ యొక్క; మహనీయున్ = గొప్పవాని; కున్ = కి; **శాలిశూకుండతనికి** - శాలిశూకుండున్ = శాలిశూకుండు; అతని = వాని; కిన్ = కి; సోమశర్ముండు = సోమశర్మ; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **శతధన్వుండునవ్వీరునకు** - శతధన్వుండు = శతధన్వుడు; ఆ = ఆ; వీరున్ = శూరుని; కున్ = కి; **బృహద్రథుండునుదయించెదరు** - బృహద్రథుండున్ = బృహద్రథుడు; ఉదయించెదరు = పుడతారు; **మౌర్యులతోఁజేరిన** - మౌర్యులు = మౌర్యులు; తోన్ = తోటి; చేరిన = కలిసి; **యీ** - ఈ = ఈ; పదుగురును = పదిమంది; సప్తత్రింశదుత్తరశతాబ్దంబులు = నూటముప్పైయేడేళ్ళు (137); **నిష్కంటకంబుగా** - నిష్కంటకంబుగాన్ = తిరుగులేకుండా; **భూపరిపాలనంబు** - భూ = రాజ్యమును; పరిపాలనంబున్ = ఏలుట; **సేసెదరా** - చేసెదరు = చేస్తారు; ఆ = ఆ యొక్క; **సమయంబున** - సమయంబునన్ = కాలమునందు; బృహద్రథుని = బృహద్రథుని; సేనాపతి = సేనానాయకుడు; **యగు** - అగు = ఐన; **పుష్యమిత్రుఁడు** - పుష్యమిత్రుడు = పుష్యమిత్రుడు; **శుంగాన్వయుఁడతని** - శుంగ = శుంగ; అన్వయుండు = వంశమువాడు; అతనిన్ = వానిని; వధించి = చంపి; **రాజ్యంబుగైకొనునతనికినగ్నిమిత్రుండను** - రాజ్యంబున్ = రాజ్యాధికారమును; కైకొనున్ = చేపట్టును; అతని = వాని; కిన్ = కి; అగ్నిమిత్రుండు = అగ్నిమిత్రుడు; అను = అనెడి; **నరపతిబుట్టఁగలవాఁడాతనికి** - నరపతి = రాజు; పుట్టగలవాడు = పుడతాడు; అతని = వాని; కిన్ = కి; **సుజ్యేష్ఠుండు** - సుజేష్ఠుండున్ = సుజేష్ఠుడు; **సుజ్యేష్ఠునకు** - సుజేష్ఠున్ = సుజేష్ఠుని; కున్ = కి; **వసుమిత్రుండునతనికి** - వసుమిత్రుండున్ = వసుమిత్రుడు; అతని = వాని; కిన్ = కి; భద్రకుండును = భద్రకుడు; **భద్రకునకుఁబుళిందుండునా** - భద్రకున్ = భద్రకుని; కున్ = కి; పుళిందుండు = పుళిందుడు; ఆ = ఆ; **శూరునకు** - శూరున్ = శూరుని; కున్ = కి; **ఘోషుండును** - ఘోషుండునున్ = ఘోషుడు; **వానికి** - వాని = ఆతని; కిన్ = కి; **వజ్రమిత్రుండునునతనికి** - వజ్రమిత్రుండును = వజ్రమిత్రుడు; అతని = వాని; కిన్ = కి; భాగవతుండును = భాగవతుడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **దేవభూతియునుద్భవించెదరీ** - దేవభూతియున్ = దేవభూతి; ఉద్భవించెదరు = పుడతారు; ఈ = ఈ; శుంగులు = శుంగవంశస్థులు; పదుండ్రును = పదిమంది; ద్వాదశోత్తరశత = నూటపన్నెండు (112); **హాయనంబులుర్వీపతులయ్యెదరంతమీదఁట** - హాయనంబులున్ = సంవత్సరములు; ఉర్వీపతులున్ = రాజులుగా; అయ్యెదరు = ఉంటారు; అంతమీదట = ఆ తరువాత; **శుంగకులసంజాతుండైన** - శుంగ = శుంగ; కుల = వంశమున; జాతుండు = పుట్టినవాడు; ఐన = అగు; **దేవభూతినిగణ్వామాత్యుండగు** - దేవభూతినిన్ = దేవభూతిని; కణ్వ = కణ్వవంశపు; అమాత్యుండు = మంత్రి; అగు = ఐన; **వసుదేవుండనువాఁడు** - వసుదేవుండు = వసుదేవుడు; అను = అనెడి; వాడు = అతను; వధియించి = చంపి; **రాజ్యంబేలు** - రాజ్యంబున్ = రాజ్యమును; ఏలున్ = పాలించును; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **భూమిత్రుండునమ్మహానుభావునకు** - భూమిత్రుండున్ = భూమిత్రుడు; ఆ = ఆ; మహానుభావున్ = గొప్పవాని; కున్ = కి; **నారాయణుండునుఁగలిగెదరు** - నారాయణుండునున్ = నారాయణుడు;

కలిగెదరు = పుడతారు; **కణ్వవంశజులైన** - కణ్వ = కణ్వ; వంశజులు = వంశస్థులు; ఐన = అగు; వీరలు = వీరు; మున్నూ్నటనలువదేను = మూడొందలనలభైయైదు (345); సంవత్సరంబులు = సంవత్సరాలు; **మేదినీతలంబేలుదురు** - మేదినీతలంబున్ = రాజ్యమును; ఏలుదురు = పాలిస్తారు; మఱియును = పిమ్మట.

12-5-క.| **చతురతనీ** - చతురతన్ = ఎంతోనేర్పుతో; ఈ = ఈ; **క్షితినేలియు** - క్షితిన్ = భూమండలమును; ఏలియు = పాలించినప్పటికిని; **మతిమోహము** - మతి = అంతరంగములోని; మోహమును = మోహాన్ని; **విడువలేక** - విడువ = వదల; లేక = లేక; మానవనాథుల్ = రాజులు; **సతతముఁదమకీ** - సతతమున్ = ఎప్పటికిని; తమ = వారి; కిన్ = కి; ఈ = ఈ; **కాలంబతిచంచలమగుటనెఱుఁగరయ్య** - కాలంబు = కాలము; అతి = మిక్కలి; చంచలంబు = చంచలమైనది; అగుటన్ = ఐయుండుటను; ఎఱుగరు = తెలిసికొనలేరు; అయ్య = నాయనా; మహాత్మా = గొప్పవాడా.

12-6-క.| **నరపతులమహిమనంతయునురగాధిపుఁడైన** - నరపతుల = ఆ రాజుల ; మహిమన్ = గొప్పతనాన్ని; అంతయున్ = సమగ్రముగ; ఉరగాధిపుడు = వెయ్యితలల ఆదిశేషుడు **{ఉరగాదిపుడు - ఉరగముల (సర్పముల)కు అధిపతి, ఆదిశేషుడు};** ఐనన్ = అయినప్పటికిని; **నొడువనోపఁడు** - నొడువన్ = చెప్పుటకు; ఓపడు = సరిపడడు; **ధాత్రింజిరకాలమేలి** - ధాత్రిన్ = రాజ్యాన్ని; చిరకాలంబు = చాలాకాలము; ఏలి = పాలించి; **యిందే** - ఇందే = ఇక్కడనే; **పరువడినడఁగుదురు** - పరు = అతి; వడిన్ = శీఘ్రముగా; అడగుదురు = నశించెదరు; వారు = వాళ్ళు; **భ్రాంతులునగుచున్** - భ్రాంతులు = భ్రాంతిమగ్నులు; అగుచున్ = ఔతూ.

12-7-క.| గజ = ఏనుగులు; **తురగాది** - తురగ = గుర్రములు; ఆది = మున్నగు; శ్రీలను = సంపదలను; **నిజమని** - నిజము = శాశ్వతము; అని = అని; **నమ్మంగరాదు** - నమ్మంగన్ = నమ్ముట; రాదు = కూడదు; **నిత్యమును** - నిత్యమున్ = నిరంతరము; హరిన్ = విష్ణుమూర్తిని; గజిబిజి = గజిబిజి; లేక = లేకుండ; తలంచిన = స్మరించెడి; **సుజనులకునుతని** - సుజనుల్ = మంచివారల; కున్ = కు; అతని = అతని; **యందుఁజొరఁగావచ్చున్** - అందున్ = అందే; చొరగవచ్చున్ = చేరుకొనవీలగును.

12-8-వ.| **మఱియుఁగణ్వవంశజుండగు** - మఱియున్ = పిమ్మట; కణ్వ = కణ్వుల; వంశజుండు = వంశస్థుడు; అగు = ఐన; **సుశర్ముండను** - సుశర్ముండు = సుశర్మ; అను = అనెడి; **రాజుదయించిన** - రాజు = రాజు; ఉదయించినన్ = కలుగగా; **వాని** - వానిన్ = అతనిని; హింసించి = చంపి; **తద్భృత్యుండంధ్రజాతీయుండయిన** - తత్ = అతని; భృత్యుండు = సేవకుడు; అంధ్ర = ఆంధ్ర; జాతీయుండు = జాతివాడు; అయిన = అగు; **వృషలుండధర్మమార్గవర్తి** - వృషలుండు = శూద్రుడు; అధర్మ = ధర్మవిరుద్ధమైన; మార్గ = మార్గమున; వర్తి = సంచరించువాడు; **యై** - ఐ = అయ్యి; **వసుమతీచక్రంబవక్రుండై** - వసుమతీచక్రంబున్ = భూమండలమును; అవక్రుండు = అవక్రవిక్రమముగలవాడు; ఐ = అయ్యి; **యేలునంత** - ఏలున్ = పాలించును; అంతన్ = అప్పుడు; వాని = అతని; **యనుజుండు** - అనుజుండు = సోదరుడు; **కృష్ణుండనువాఁడు** - కృష్ణుండు = కృష్ణుడు; అను = అనెడి; వాడు = అతను; **రాజై** - రాజు = రాజు; ఐ = అయ్యి; **నిలుచునా** - నిలుచున్ =

నిలబడును; ఆ = ఆ యొక్క; **మహామూర్తికి** - మహామూర్తి = గొప్పవాని; కిన్ = కి; శాంతకర్ణుండును = శాంతకర్ణుడు; **వానికిబౌర్ణమాసుండును** - వాని = అతని; కిన్ = కి; పౌర్ణమాసుండును = పౌర్ణమాసుడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; లంబోదరుండును = లంబోదరుడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **శిబిలకుండునతనికి** - శిబిలకుండున్ = శిబిలకుండు; అతని = వాని; కిన్ = కి; **మేఘస్వాతియు** - మేఘస్వాతియున్ = మేఘస్వాతి; **వానికి** - వాని = అతని; కిన్ = కి; దండమానుండును = దండమానుడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **హాలేయుండగునరిష్టకర్మయు** - హాలేయుండు = నాగలిపట్టువాడు; అగు = ఐన; అరిష్టకర్మయున్ = అరిష్టకర్మ; **వానికిదిలకుండునతనికిఁబురీషసేతుండును** - వాని = అతని; కిన్ = కి; తిలకుండు = తిలకుడు; అతని = వాని; కిన్ = కి; పురీషసేతుండును = పురీషసేతుడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **సునందనుండునునా** - సునందనుండునున్ = సునందనుడు; ఆ = ఆ యొక్క; **రాజశేఖరునకు** - రాజ = రాజులలో; శేఖరున్ = శ్రేష్ఠుని; కున్ = కి; వృకుండును = వృకుడు; **వృకునకు** - వృకున్ = వృకుని; కున్ = కి; **జటాపుండును** - జటాపుండునున్ = జటాపుడు; **జటాపునకు** - జటాపున్ = జటాపుని; కున్ = కి; శివస్వాతియు = శివస్వాతి; **వానికినరిందముండునా** - వాని = అతని; కిన్ = కి; అరిందముండున్ = అరిందముడు; ఆ = ఆ; **భూమీశునకు** - భూమీశున్ = రాజున; కున్ = కు; **గోమతియును** - గోమతియునున్ = గోమతి; **వానికిఁబురీమంతుండునునతనికి** - వాని = అతని; కిన్ = కి; పురీమంతుండునున్ = పురీమంతుడు; అతని = వాని; కిన్ = కి; దేవశీర్షుండును = దేవశీర్షుడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **శివస్కందుండునునతనికి** - శివస్కందుండునున్ = శివస్కందుడు; అతని = వాని; కిన్ = కి; **యజ్ఞశీలుండునా** - యజ్ఞశీలుండున్ = యజ్ఞశీలుడు; ఆ = ఆ; **భవ్యునకు** - భవ్యున్ = యోగ్యుని; కున్ = కి; శ్రుతస్కందుండు = శ్రుతస్కందుడు; **వానికి** - వాని = అతని; కిన్ = కి; **యజ్ఞశత్రుండు** - యజ్ఞశత్రుండున్ = యజ్ఞశత్రుడు; **వానికి** - వాని = వాని; కిన్ = కి; **విజయుండవ్విజయునికిఁజంద్రబీజుండతనికి** - విజయుండున్ = విజయుడు; ఆ = ఆ; విజయున్ = విజయుని; కిన్ = కి; చంద్రబీజుండున్ = చంద్రబీజుడు; అతని = వాని; కిన్ = కి; **సులోమధియునిట్లు** - సులోమధియున్ = సులోమధి; ఇట్లు = ఈ విధముగ; **పెక్కండ్రుదయించినన్నూటయేఁబదియాఱు** - పెక్కండ్రు = అనేకమంది; ఉదయించి = కలిగి; నన్నూటయేబదియాఱు = నాలుగువందల ఏభైయ్యారు ( 456); **హాయనంబులు** - హాయనంబులున్ = సంవత్సరాలు; **ధాత్రింబాలించెదరంతనాభీరులేడ్వురుగర్దభులు** - ధాత్రిన్ = భూమండలమును; పాలించెదరు = ఏలెదరు; అంతన్ = పిమ్మట; ఆభీరులు = ఆభీరవంశస్థులు; ఏడ్వురున్ = ఏడుగురు (7); గర్దభులు = గర్దభవంశస్థులు; **పదుండ్రుగంకవంశజులు** - పదుండ్రును = పదిమంది ( 10); కంక = కంక; వంశజులు = వంశస్థులు; పదాఱుగురు = పదహారుమంది (16); **మేదినీభరంబుదాల్చి** - మేదినీభారంబున్ = రాజ్యాధికారమును; తాల్చి = ధరించి; **యుండెదరటమీఁద** - ఉండెదరు = ఉంటారు; అటమీద = పిమ్మట; **యవనులెనమండ్రు** - యవనులు = యవనులు; ఎనమండ్రు = ఎనిమిదిమంది (8); **బర్బరులు** - బర్బరులున్ = బర్బరులు; పదునల్గురు = పద్నాలుగుమంది (14); **దేశాధీశులై** - దేశాధీశులు = ప్రభువులు; ఐ = అయ్యి; **యేలెదరు** - ఏలెదరు = పరిపాలించెదరు; **మఱియుంబదుముప్వురు** - మఱియున్ = తరువాత; పదుముప్వురు = పదమూడుమంది (13); **గురుండులునుబదునొకండ్రు** - గురుండులునున్ = గురుడులు; పదునొకండ్రు = పదకొండుమంది (11); **మౌనులును** -

మౌనులునున్ = మౌనులు; వేయుందొమ్మన్నూటతొమ్మిది = పందొమ్మిదొందలతొమ్మిది (1909); **హాయనంబులుగర్వాంధులయి** - హాయనంబులున్ = సంవత్సరాలు; గర్వ = గర్వముతో; అంధులు = కన్నూమిన్నూకాననివారు; అయి = అయ్యి; **యేలెదరటమీఁదనా** - ఏలెదరు = పాలిస్తారు; అటమీద = పిమ్మట; ఆ = ఆ; **మౌనవంశజులగు** - మౌన = మౌన; వంశజులు = వంశమువారు; అగు = ఐన; పదునొకండ్రు = పదకొండుమంది (11); **త్రిశతయుతంబైన** - త్రిశతియుతంబు = మూడుందలుపాటి; ఐన = అయిన; వత్సరంబులు = సంవత్సరాలు; **మత్సరంబుననేలెదరా** - మత్సరంబునన్ = క్రోధబుద్ధితో; ఏలెదరు = పాలిస్తారు; ఆ = ఆ; **సమయంబునఁగైలికిలులను** - సమయంబునన్ = కాలమునకు; కైలకీలులు = కైలకీలులు; అను = అనెడి; యవనులు = యవనులు (అరబ్బీలు); **భూపతులగుదురంత** - భూపతులు = ప్రభువులు; అగుదురు = ఔతారు; అంతన్ = పిమ్మట; భూతనందుండు = భూతనందుడు; నవభంగిరుండు = నవభంగిరిడు; **శిశునందుండుఁదద్భ్రాతయగు** - శిశునందుండు = శిశునందుడు; తత్ = అతని; భ్రాత = తమ్ముడు; అగు = ఐన; **యశోనందుండుఁబ్రవీరకుండు** - యశోనందుండు = యశోనందుడు; ప్రవీరకుండు = ప్రవీరకుడు; వీరలు = అనువీరు; **వీరులై** - వీరులు = శూరులు; ఐ = అయ్యి; షడుత్తరశత = నూటారు(106); **హాయనంబులేలెదరంతనా** - హాయనంబులున్ = సంవత్సరాలు; ఏలెదరు = పాలించెదరు; అంతన్ = ఆ తరువాత; ఆ = ఆ; **రాజులకుఁబదుముప్వురు** - రాజుల్ = రాజుల; కున్ = కు; పదుముప్వురు = పదమూడుమంది (13); **కుమారులుదయించి** - కుమారులు = కొడుకులు; ఉదయించి = పుట్టి; **యందునార్గురు** - అందున్ = వారిలో; ఆర్గురు = ఆరుమంది (6); **బాహ్లికదేశాధిపతులయ్యెదరు** - బాహ్లిక = బాహ్లిక; దేశా = దేశములకు; అధిపతులు = ప్రభులు; అయ్యెదరు = ఔతారు; కడమ = మిగిలిన; **యేడ్వురునుగోసలాధిపతులయ్యెదరంత** - ఏడ్వురును = ఏడుమంది (7); కోసలా = కోసలదేశమునకు; అధిపతులు = ప్రభువులు; అయ్యెదరు = ఔతారు; అంతన్ = పిమ్మట; **వైధూర్యపతులు** - వైడూర్యపతులు = వైడూర్యపతులు; **నిషధాధిపతులై** - నిషధా = నిషధదేశానికి; అధిపతులు = ప్రభువులు; ఐ = అయ్యి; **యుండెదరు** - ఉండెదరు = ఉంటారు; పురంజయుండు = పురంజయుడు; **మగధదేశాధిపతి** - మగధ = మగధ దేశానికి; దేశాధిపతి = ప్రభువు; **యై** - ఐ = అయ్యి; పుట్టి = జనించి; పుళింద = పుళింద; యదు = యదు; **మద్రదేశవాసులగు** - మద్ర = మద్ర; దేశవాసులు = ప్రజలు; అగు = ఐన; **హీనజాతిజనులు** - హీనజాతి = తక్కువకులపు; జనులు = ప్రజలు; **బ్రహ్మజ్ఞానహీనులై** - బ్రహ్మజ్ఞాన = ఆత్మజ్ఞానము; హీనులు = లేనివారు; ఐ = అయ్యి; **హరిభక్తివిరహితులై** - హరిభక్తి = విష్ణుభక్తి; రహితులు = లేనివారు; ఐ = అయ్యి; **యుండ** - ఉండన్ = ఉండగా; **వారికి** - వారి = వారల; కిన్ = కు; ధర్మోపదేశంబు = ధర్మాన్ని ఉపదేశించుట; **సేసి** - చేసి = చేసి; నారాయణభక్తి = విష్ణుభక్తి; **నిత్యంబునుండునట్లుగాఁజేసి** - నిత్యంబున్ = నిత్యమై; ఉండునట్లు = ఉండేలాగ; చేసి = చేసి; **బలపరాక్రమవంతులైన** - బల = అధికసైన్యాలు; పరాక్రమవంతులు = శౌర్యములు కలవారు; ఐన = అగు; **క్షత్రియవంశంబులడంచి** - క్షత్రియ = రాజుల; వంశంబుల్ = వంశాలని; అడంచి = అణచివేసి; **పద్మావతీనగరపరిపాలకుండై** - పద్మావతీ = పద్మావతీ అనెడి; నగర = పట్టణంనుండి; పరిపాలకుండు = రాజ్యమునేలువాడు; ఐ = అయ్యి; **యాగంగా** - ఆ = ఆ; గంగా = గంగానది; ప్రయాగ = ప్రయాగ పట్టణము; **పర్యంతంబగు** - పర్యంతంబు = వరకుగలది; అగు = ఐన; **భూమినేలఁగలండు** - భూమిన్ = భూభాగమును; ఏలంగలండు = పాలిస్తాడు; **శూద్రప్రాయులగు** - శూద్ర = శూద్రులు, నీచజాతివారు; ప్రాయులు = వంటివారు; అగు = ఐన;

రాజులును = ప్రభువులు; వ్రాత్యులునుబాషండులునగు - వ్రాత్యులునున్ = సంస్కారరహితులు {వ్రాత్యుడు - ఉపనయనాది సంస్కారములు లేని ద్విజుడు , సంస్కారరహితుడు}; పాషండులును = నాస్తికులు, వేదబాహ్యులు; అగు = ఐన; విప్రులునుగలిగి - విప్రులును = బ్రాహ్మణులు; కలిగి = ఐ ఉండి; సౌరాష్ట్రావంత్యాభీరార్బుద - సౌరాష్ట్ర = సౌరాష్ట్రము; అవంతి = అవంతి; ఆభీర = ఆభీరము; అర్బుద = ఆర్బుదము; మాళవ = మాళవము; దేశాధిపతులయ్యెదరు - దేశ = దేశములకు; అధిపతులు = ప్రభువులు; అయ్యెదరు = ఔతారు; సింధుతీరంబులఁజంద్రభాగా - సింధు = సింధునదీ; తీరంబులన్ = పరివాహకప్రదేశాలలో; చంద్రభాగ = చంద్రభాగానది; ప్రాంతంబులఁగాశ్మీరమండలంబున - ప్రాంతంబులన్ = పరిసరప్రాంతములలో; కాశ్మీర = కాశ్మీరు; మండలంబునన్ = దేశమునందు; మేధావిహీనులై - మేధావిహీనులు = తెలివితక్కువవారు; ఐ = అయిన; మ్లేచ్ఛాకారులగు - మ్లేచ్ఛాకారులు = అనాచారరూపులు; అగు = ఐనట్టి; రాజులు = ప్రభువులు; భూభాగంబేలుచు - భూభాగంబుల్ = రాజ్యములను; ఏలుచు = పాలిస్తూ; ధర్మసత్యదయాహీనులై - ధర్మ = ధర్మపాలన; సత్య = సత్యశోధన; దయ = కరుణా; హీనులు = లేనివారు; ఐ = అయ్యి; క్రోధమాత్సర్యంబుల - క్రోధ = క్రౌర్యము; మాత్సర్యంబుల = మచ్చరములతో; స్త్రీ = ఆడవారిని; బాల = పిల్లలను; గో = గోవులను; ద్విజాతులఁవధియింప - ద్విజాతులన్ = విప్రులను; వధియింపన్ = చంపుటకు; రోయక = వెనుదీయక; పరధన = తనదికానిసంపదలందు; పరస్త్రీ = తనదికానిస్త్రీలందు; పరులై - పరులు = ఆసక్తికలవారు; ఐ = అయ్యి; రజస్తమోగుణరతులై - రజస్ = రజోగుణము; తమోగుణ = తమోగుణములందు; రతులు = తగిలివర్తించువారు; ఐ = అయ్యి; యల్పజీవులై - అల్ప = నీచ; జీవులు = ప్రాణులు; ఐ = అయ్యి; యల్పబలులై - అల్ప = చిన్న; బలులు = బలములుగలవారు; ఐ = అయ్యి; హరి = విష్ణుమూర్తి; చరణారవిందమకరందరసాస్వాదులుగాక - చరణ = పాదములనెడి; అరవింద = పద్మముల; మకరందరస = తేనెలను; ఆస్వాదులు = అనుభవించువారు; కాక = కాకుండపోయి; తమలోనన్యోన్య - తమ = వారి; లోన్ = లో; అన్యోన్య = ఒకరిపైనొకరు; వైరానుబంధులై - వైరానుబంధులు = పగలుపెంచుకొన్నవారు; ఐ = అయ్యి; సంగ్రామరంగంబుల - సంగ్రామ = యుద్ధ; రంగంబులన్ = భూములలో; హతులయ్యెదరా - హతులు = ప్రాణాలుకోల్పోయినవారు; అయ్యెదరు = ఔతారు; ఆ = ఆ; సమయంబునఁబ్రజలు - సమయంబునన్ = కాలమునందు; ప్రజలు = లోకులు; తచ్ఛీల - తత్ = అట్టి; శీల = వర్తనలు; వేషభాషాదులననుసరించి - వేషభాష = వేషభాషలు; ఆదులన్ = మున్నగువానిని; అనుసరించి = ప్రకారమే; యుండెదరు - ఉండెదరు = ఉంటారు; కావున = కనుక.

12-9-క.| దినదినమును - దినదినము = రోజురోజుకి; ధర్మంబులుననయము - ధర్మంబులు = ధర్మానుసరణలు; అనయమున్ = అంతకంతకు; ధరనడఁగిపోవునాశ్చర్యముగా - ధరన్ = భూమండలమునందు; అడగిపోవున్ = అణిగిపోతాయి; ఆశ్చర్యముగా = ఆశ్చర్యకరముగా; విను = వినుము; వర్ణచతుష్కములోనెనయఁగ - వర్ణచతుష్కము = నాలుగుజాతులవారి {వర్ణచతుష్కము - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర వర్ణములు, నాలుగు జాతులు}; లోన్ = అందు; ఎనయంగా = ఎంచిచూసిన; ధనవంతుఁడైనసేలు - ధనవంతుడు = ధనికుడు; ఐనన్ = అయినచో; ఏలున్ = పరిపాలించును; ధరిత్రిన్ = రాజ్యామును.

12-10-క.| **బలవంతుఁడైనవాడే** - బలవంతుడు = బలములుగలవాడు; ఐనన్ = అయితే; వాడే = అతడే; **కులహీనుండైన** - కులహీనుండు = కులంలేనివాడు; ఐనన్ = అయినప్పటికి; **దొడ్డగుణవంతుఁడగుం గలిమియుఁ బలిమియుఁ గలిగిన నిలలోపల** - దొడ్డ = గొప్ప; గుణవంతుడున్ = గుణాలున్నవానిగ; అగున్ = పరిగణిస్తారు; కలిమియున్ = సంపద; బలిమియున్ = శక్తి; కలిగినన్ = ఉన్నట్లయితే; ఇల = ప్రపంచము; లోపలన్ = లో; **రాజతండె** - రాజు = రాజ్యాధికారముకలవాడు; అతండె = అతడే; **యేమనవచ్చున్** - ఏమనవచ్చున్ = ఏమనగలము.

12-11-వ.| **అట్లుగాన** - అట్లు = అలా; కాన్ = అగుటచేత; జనంబులు = ప్రజలు; **లోభులై** - లోభులు = దురాశాపరులు; ఐ = అయ్యి; జారత్వ = వ్యభిచారము; **చోరత్వాదులచేత** - చోరత్వ = దొంగతనము; ఆదుల = మోదలగువాని; చేత = ద్వారా; **ద్రవ్యహీనులై** - ద్రవ్యహీనులు = దరిద్రులు; ఐ = అయ్యి; **వన్యశాక** - వన్య = అడవి; శాక = కాయలు; మూల = దుంపలు; ఫలంబులు = పండ్లు; భుజించుచు = తింటూ; వన = అడవుల; గిరి = కొండల; **దుర్గంబులంగృశీభూతులై** - దుర్గంబులన్ = దుర్గమప్రదేశములలో; కృశీభూతులు = చిక్కినవారు; ఐ = అయ్యి; దుర్భిక్ష = కరువుకాటకాలకు; శీత = చలికి; **వాతాతప** - వాతా = గాలికి; ఆతప = ఎండకు; **క్షుధాతాపంబులచేత** - క్షుదాతాపంబుల = ఆకలిదప్పుల; చేత = కు; భయంపడి = భయపడిపోయి; **ధనహీనులై** - ధనహీనులు = బీదవారు; ఐ = అయ్యి; **యల్పాయుష్కులునల్పతరశరీరులునై** - అల్పా = తక్కువ; ఆయుష్కులు = ఆయుష్షుగలవారు; అల్పతర = మిక్కిలిచిన్న {అల్పము - అల్పతరము - అల్పతమము }; శరీరులు = దేహధారుడ్యముగలవారు; ఐ = అయ్యి; **యుండ** - ఉండన్ = ఉండగా; రాజులు = పాలకులు; **చోరులై** - చోరులు = దొంగలు; ఐ = అయ్యి; **సంచరించుచునధర్మప్రవర్తనులై** - సంచరించుచున్ = తిరుగుతూ; అధర్మ = ధర్మహీనమైన; ప్రవర్తనులు = నడచువారు; ఐ = అయ్యి; **వర్ణాశ్రమధర్మంబులు** - వర్ణ = చాతుర్వర్ణముల {చాతుర్వర్ణములు - 1బ్రాహ్మణ 2క్షత్రియ 3వైశ్య 4శూద్ర వర్ణములు}; ఆశ్రమ = చతురాశ్రమముల {చతురాశ్రమములు - 1బ్రహ్మచర్య 2గృహస్థ 3వానప్రస్థ 4సన్యాస ఆశ్రమములు}; ధర్మంబులున్ = ధర్మములను; **విడనాడి** - విడనాడు = వదలిపెట్టి; **శూద్రప్రాయులై** - శూద్ర = శూద్రులతో; ప్రాయులు = సమానమైనవారు; ఐ = అయ్యి; **యుండెదరంతనోషధులల్ప** - ఉండెదరు = ఉంటారు; అంతన్ = ఇంక; ఓషధుల్ = మొక్కలు {ఓషధులు - ఫలించుటతోడనే మరణించునవి , అరటి మున్నగుమొక్కలు }; అల్ప = చిక్కిన; ఫలదంబులు = ఫలవంతములగును; **మేఘంబులు** - మేఘంబులున్ = మేఘములు; జలశూన్యంబులు = వట్టిపోయినవగును; సస్యంబులు = పంటలు; **నిస్సారంబులునగునిట్లు** - నిస్సారంబులు = పసలేనివి; అగున్ = అగును; ఇట్లు = ఈ విధముగ; **ధర్మమార్గంబుదక్కి** - ధర్మమార్గంబున్ = ధర్మమును; తక్కి = తగ్గి; **యున్న** - ఉన్న = ఉన్నట్టి; **యెడ** - ఎడన్ = సమయమునందు; **ముకుందుండు** - ముకుందుడు = విష్ణుమూర్తి {ముకుందుడు - మోక్షమునిచ్చువాడు, విష్ణువు}; దుష్టనిగ్రహ = దుష్టశిక్షణ; **శిష్టపరిపాలనంబులకొఱకు** - శిష్టపరిపాలనంబుల = శిష్టరక్షణల; కొఱకున్ = కోసము; శంబల = శంబల అనెడి , తీరప్రాంత; **గ్రామంబున** - గ్రామంబునన్ = ఊరిలో; **విష్ణుయశుండను** - విష్ణుయశుండు = విష్ణుయశుడు; అను = అనెడి; **విప్రునకుఁగల్క్యవతారుండై** - విప్రున్ = బ్రాహ్మణున; కున్ = కు; కల్క్యవతారుండు = కల్క్యవతారము ధరించిన వాడు; ఐ = అయ్యి; దేవతా = దేవతల; **బృందంబులు** - బృందంబులున్ = సమూహములును; **నిరీక్షింప** - నిరీక్షింపన్ = చూస్తుండగా; దేవదత్త = దేవతలచేనివ్వబడిన; **ఘోటకారూఢుండై** - ఘోటక = గుర్రమును;

ఆరూఢుండు = ఎక్కినవాడు; ఐ = అయ్యి; **దుష్టమ్లేచ్ఛజనంబులందన** - దుష్ట = దుష్టులైన; మ్లేచ్ఛ = పాపరతులైన; జనంబులన్ = వారిని; తన = అతని యొక్క ; **మండలాగ్రంబున** - మండలాగ్రంబునన్ = కత్తితో; **ఖండీభూతులంజేయునప్పుడు** - ఖండీభూతులన్ = నరకబడినవారిగా; చేయున్ = చేస్తాడు; అప్పుడు = ఆ సమయమునందు; **ధాత్రీమండలంబు** - ధాత్రీమండలంబున్ = భూమండలము; **విగతక్రూరజనమండలంబై** - విగత = తొలగిన; క్రూర = దుష్ట; జన = ప్రజలుకలిగిన; మండలంబు = దేశము; ఐ = అయ్యి; **తేజరిల్లునంత** - తేజరిల్లున్ = విలసిల్లును; అంతన్ = అప్పుడు; నరులు = మానవులు; **విష్ణుధ్యాన** - విష్ణు = విష్ణుమూర్తిని; ధ్యాన = ధ్యానించుట; వందన = నమస్కరించుట; **పూజాది** - పూజన్ = పూజించుట; ఆది = మున్నగు; **విధానాసక్తులై** - విధాన = విషయములందు; ఆసక్తులు = ఆసక్తులుకలవారు; ఐ = అయ్యి; **నారాయణపరాయణులయి** - నారాయణ = విష్ణువు ఎడల; పరాయణులు = భక్తిగలవారు; అయి = ఐ; **వర్తిల్లెదరిట్లు** - వర్తిల్లెదరు = వృద్ధిపొందుతారు; ఇట్లు = ఈ విధముగ; **కల్క్యవతారంబున** - కల్క్యవతారంబునన్ = కల్క్యవతారమువలన; నిఖిల = సమస్తమైన; **జనులు** - జనులున్ = వారు; **ధన్యులయ్యెదరంతటఁగృతయుగధర్మంబయి** - ధన్యులు = కృతార్థులు; అయ్యెదరు = ఔతారు; అంతటన్ = అటుపిమ్మట; కృతయుగ = కృతయుగపు; ధర్మంబున్ = ధర్మములు; అయి = కలిగి; **నడచుచుండుజంద్ర** - నడచుచుండున్ = మెలగును; చంద్ర = చంద్రుడు; భాస్కర = సూర్యుడు; శుక్ర = శుక్రుడు; **గురువులేక** - గురువులున్ = గురుగ్రహంబులు; ఏక = ఒకే; **రాశిగతులయినంగృతయుంబయితోఁచు** - రాశిన్ = రాశిలో; గతులు = తిరుగువారు; అయినన్ = అయినచో; కృతయుగంబు = కృతయుగము; అయి = ప్రవేశించినట్లు; తోచున్ = తెలియును; రాజేంద్రా = మహారాజా; గత = భూత; వర్తమాన = వర్తమాన; **భావికాలంబులు** - భావి = భవిష్యత్తు; కాలంబులున్ = కాలములు; **భవజ్జన్మంబు** - భవత్ = నీ; జన్మంబున్ = పుట్టుక; మొదలు = నుండి; **నందాభిషేక** - నంద = నందరాజు; అభిషేక = రాజ్యాభిషేకము; **పర్యంతంబుఁపంచదశాధికశతోత్తరసహస్ర** - పర్యంతంబు = వరకు; పంచదశాధికశతోత్తరసహస్ర = వెయ్యినూటయేబై; **హాయనంబులయి** - హాయనంబులు = సంవత్సరములు; అయి = జరిగి; **యుండునంతట** - ఉండున్ = ఉంటాయి; అంతట = ఆ పిమ్మట; **నారాయణుండఖిల** - నారాయణుండు = విష్ణుమూర్తి; అఖిల = సమస్తమైన; **దుష్టరాజధ్వంసంబుగావించి** - దుష్ట = దుర్మార్గపు; రాజ = రాజులను; ధ్వంశంబు = నాశనము; కావించి = చేసి; **ధర్మంబు** - ధర్మంబున్ = ధర్మమును; నిలిపి = నిలబెట్టి; **వైకుంఠనిలయుండగునని** - వైకుంఠనిలయుండు = వైకుంఠవాసుడుగా; అగును = ఔతాడు; అని = అని; **చెప్పిన** - చెప్పినన్ = చెప్పగా.

12-12-క.| **మునినాథ** - ముని = మునులలో; నాథ = శ్రేష్ఠుడా; **యేవిధంబున** - ఏ = ఏ; విధంబునన్ = లాగు; **ఘనతరముగఁజంద్ర** - ఘనతరము = మిక్కలిగొప్పగా {ఘనము - ఘనతరము - ఘనతమము }; చంద్ర = చంద్రగ్రహము; సూర్యగ్రహముల = సూర్యగ్రహముల; **జాడల్** - జాడన్ = సంచరించుమార్గాలు; **సనుఁగాలవర్తనక్రమమొనరఁగనెఱిఁగింపవయ్య** - చనున్ = ఉంటాయి; కాల = కాలము యొక్క ; వర్తన = నడచెడి; క్రమమున్ = పద్ధతి; ఒనరగన్ = చక్కగా; ఎఱిగింపవు = తెలుపుము; అయ్య = తండ్రి; **ముదముదలిర్పన్** - ముదము = సంతోషము; తలిర్పన్ = కలుగునట్లుగా.

12-13-వ.| **అనిననట్లగాక** - అనినన్ = అని అడుగగా; అట్లుకాక = సరే; **యని** - అని = అని; **చెప్పఁదొడంగె** - చెప్పన్ = చెప్పుట; తొడంగె = మొదలుపెట్టెను; వినుము = వినుము; **సప్తర్షిమండలాంతర్గతంబులయిన** - సప్తర్షిమండల = సప్తర్షిమండలము; అంతర్గతంబులు = లోపలనుండునవి; ఐన = అయిన; **పూర్వఋక్షద్వయి** - పూర్వ = తూర్పు; ఋక్ష = నక్షత్రముల; ద్వయి = జంటకు; **సమమధ్యంబునందు** - సమ = సమంగా; మధ్యంబునన్ = మధ్యప్రదేశము; అందున్ = లో; **నిశాసమయంబునవొక్క** - నిశా = రాత్రి; సమయంబునన్ = సమయమునందు; ఒక్క = ఒకానొక; **నక్షత్రంబుగానిపించిన** - నక్షత్రంబు = నక్షత్రము; కానిపించినన్ = కనబడినప్పటినుండి; కాలంబు = కాలము; **మనుష్యమానంబున** - మానుష్య = మానవ; మానంబునన్ = గణనప్రకారము; **శతవత్సరపరిమితంబయ్యనేనా** - శత = వంద ( 100); వత్సర = సంవత్సరములు; పరిమితంబు = పాటి; అయ్యన్ = జరిగినట్లు; అయిన = ఐతే; ఆ = ఆ; **సమయంబున** - సమయంబునన్ = సమయానికి; జనార్దనుండు = కృష్ణుడు; **నిజపదంబునఁబొదలెనా** - నిజపదంబున్ = స్వస్థానమునకు; పొదలెన్ = వెళ్ళిపోయెను; ఆ = ఆ; వేళనె = సమయమునందే; **ధాత్రీమండలంబు** - ధాత్రీ = భూ; మండలంబు = తలముపైన; కలి = కలి; **సమాక్రాంతంబయ్యెఁగృష్ణుండెంతకాలంబు** - సమాక్రాంతంబు = ప్రవేశించుట; అయ్యెన్ = జరిగినది; కృష్ణుండు = శ్రీకృష్ణుడు; ఎంతకాలంబు = ఎన్నిరోజులు; భూమి = నేల; **యందుఁబ్రవర్తించెనంతకాలంబునుగలి** - అందున్ = మీద; ప్రవర్తించెన్ = మెలగెనో; అంతకాలంబునున్ = అన్నాళ్ళు; కలి = కలికాలము; **సమాక్రాంతంబుగాదు** - సమాక్రాంతంబు = ప్రవేశించుట; కాదు = జరుగలేదు; **మఘానక్షత్రంబందు** - మఘానక్షత్రంబున్ = మఘ నక్షత్రము ; అందున్ = లో; **సప్తర్షులునే** - సప్తర్షులు = సప్తర్షులు; ఏ = ఏ; **ఘస్రంబునఁజరియింతురా** - ఘస్రంబునన్ = రోజున; చరియింతురు = ప్రవేశింతురో; ఆ = ఆ; **ఘస్రంబునఁగలి** - ఘస్రంబునన్ = రోజుననే; కలి = కలికాలము; ప్రవేశించి = మొదలై; వేయునిన్నూఱు = పన్నెండొందల (1200); **వర్షంబులయియుండునా** - వర్షంబులు = సంవత్సరములు; అయి = ఐ; ఉండున్ = ఉండును; ఆ = ఆ; ఋషిసంఘంబు = సప్తర్షిమండలము; **పూర్వాషాఢకరిగినంగలి** - పూర్వాషాఢ = పూర్వాషాఢ నక్షత్రము; కిన్ = కి; అరిగిన = వెళ్ళినచో; కలి = కలిప్రభావము; **ప్రవృద్ధంబునొందునే** - ప్రవృద్ధంబు = మిక్కిలవృద్ధిచెందినది; ఒందున్ = అవుతుంది; ఏ = ఏ; **దివసంబున** - దివసంబునన్ = రోజున; హరి = కృష్ణుడు; **పరమపదప్రాప్తుండయ్యెనా** - పరమపదప్రాప్తుండు = వైకుంఠముచేరెనో; ఆ = ఆ; **దివసంబునంద** - దివసంబునన్ = రోజున; కలి = కలి; ప్రవేశించి = మొదలై; **దివ్యాబ్దసహస్రంబు** - దివ్యాబ్ద = దివ్యసంవత్సరములు; సహస్రంబున్ = వెయ్యి (1000); **సనిన** - చనిన = గడచిన; **యనంతరంబు** - అనంతరంబు = పిమ్మట; నాలవ = నాల్గవ (4) {నాలవపాదంబు - కలియుగము యొక్క చివరి ( 4వ) పాదము}; **పాదంబునఁగృతయుగ** - పాదంబునన్ = పాదములో; కృతయుగ = కృతయుగపు; **ధర్మంబు** - ధర్మంబున్ = లక్షణములు; **ప్రాప్తంబగు** - ప్రాప్తంబు = కలుగుట; అగున్ = జరుగును.

12-14-చ.| నరవర = రాజా; తొంటి = పూర్వపు; భూపతుల = రాజుల; నామ = పేరు ప్రతిష్టలు; గుణంబులు = గుణగణాలు; వృత్త = నడవడికలు; చిహ్నముల్ = లక్షణములు; **సిరియును** - సిరియున్ = ఐశ్వర్యములు; రూప = అందచందాలు; **సంపదలుఁజెన్నగు** - సంపదలు = సంపదలు; చెన్నగు = చక్కటి; **రాజ్యములాత్మవిత్తముల్** - రాజ్యముల్ = రాజ్యాలు;

ఆత్మవిత్తములు = ఆధ్యాత్మికజ్ఞానసంపత్తి; **వరుసనడంగెఁగాని** - వరుసన్ = క్రమముగా; అడంగెన్ = నశించినవి; కాని = కాని; **యట** - అట = అక్కడ; వారల = వారి యొక్క; కీర్తులు = కీర్తి; **నిర్మలంబులై** - నిర్మలంబులు = స్వచ్ఛములుగా; ఐ = అయ్యి; **యురవడి** - ఉరవడిన్ = అధికముగానే; **భూమిలో** - భూమి = భూలోకము; లోన్ = అందు; నిలిచి = నిలబడి; **యున్నవి** - ఉన్నవి = ఉన్నాయి; **నేఁడును** - నేడునున్ = ఇవాళ్టికిని; రాజశేఖరా = మహారాజా.

12-15-వ.| శంతనుని = శంతనుని; **యనుజుండగు** - అనుజుండు = తమ్ముడు; అగు = ఐన; **దేవాపియునిక్ష్వాకువంశజుండగు** - దేవాపియున్ = దేవాపి; ఇక్ష్వాకు = ఇక్ష్వాకుని; వంశజుండు = వంశములో పుట్టినవాడు; అగు = ఐన; మరుత్తును = మరుత్తు; **యోగయుక్తులై** - యోగయుక్తులు = యోగావలంభకులు; ఐ = అయ్యి; **కలాపగ్రామనిలయులై** - కలాప = కలాప అనెడి ; గ్రామ = ఊరిలో; నిలయులు = ఉండువారు; ఐ = అయ్యి; **కలియుగాంతంబున** - కలియుగాంతంబునన్ = కలియుగాంతము చివర; వాసుదేవ = కృష్ణునిచే; **ప్రేరితులై** - ప్రేరితులు = ప్రేరేపింబడినవారు; ఐ = అయ్యి; **ప్రజలనాశ్రమాచారంబులుదప్పకుండ** - ప్రజలన్ = లోకులను; ఆశ్రమాచారంబులు = చతురాశ్రమాచారముల; తప్పకుండ = లోటులేకజరుగునట్లు; నడపుచు = నిర్వహించుచు; **నారాయణస్మరణంబునిత్యంబొనర్చి** - నారాయణ = విష్ణుమూర్తిని; స్మరణంబు = స్మరించుట; నిత్యంబున్ = ఎడతెగకుండ; ఒనర్చి = చేసి; **కైవల్యపదప్రాప్తులగుదురిక్కరణి** - కైవల్య = కైవల్య; పద = స్థానమును; ప్రాప్తులు = పొందినవారు; అగుదురు = ఔతారు; ఈ = ఈ; కరణిన్ = విధముగ; **నాలుగుయుగంబుల** - నాలుగు = నాలుగు (4); యుగంబుల = యుగములకుచెందిన; రాజులును = రాజులు; **నేనెఱింగించిన** - నేన్ = నేను; ఎఱింగించిన = తెలిపిన; **పూర్వరాజన్యులును** - పూర్వ = పూర్వకాలపు; రాజన్యులును = రాజులు; వీరందఱును = వీళ్ళందరు; **సమస్తవస్తుసందోహంబుల** - సమస్త = సమస్తమైన; వస్తు = వస్తువుల; సందోహంబులన్ = సమూహముల; **యందు** - అందున్ = ఎడల; **మమతనొంది** - మమతన్ = మమకారం; ఒంది = పొంది; **యుత్సాహవంతులై** - ఉత్సాహవంతులు = ఉత్సాహముగలవారు; ఐ = అయ్యి; **యుండి** - ఉండి = ఉండి; **పిదపనీభూతలంబు** - పిదపన్ = పిమ్మట; ఈ = ఈ; భూతలంబున్ = భూలోకమును; వదలి = విడిచిపెట్టి; **నిధనంబునొందిరి** - నిధనంబున్ = మరణంబును; ఒందిరి = పొందారు; **కావునఁగాలంబుజాడ** - కావునన్ = కనుక; కాలంబుజాడ = కాలగమనమును; **యెవ్వరికింగానరాదు** - ఎవ్వరికిన్ = ఎవరికీకూడ; కానరాదు = గమనింపరాదు; **మత్పూర్వులు** - మత్ = మా; పూర్వులు = పెద్దలు; **హరిధ్యాన** - హరి = విష్ణుమూర్తి; ధ్యాన = ధ్యానముచేయుటలో; **పరవశులై** - పరవశులు = మైమరచినవారు; ఐ = అయ్యి; **దయా** - దయ = దయ; సత్య = సత్యము; శౌచ = శౌచము; శమ = శమము; **దమాది** - దమ = దమము; ఆది = మొదలైన; **ప్రశస్తగుణంబులంబ్రసిద్ధులై** - ప్రశస్త = శ్రేష్ఠమైన; గుణంబులన్ = గుణములతో; ప్రసిద్ధులు = పేరుపొందినవారు; ఐ = అయ్యి; **నడచిరట్లుగావున** - నడచిరి = మెలగిరి; అట్లుగావున = అందుచేత.

12-16-క.| ధర్మము = ధర్మము; **సత్యముఁగీర్తియు** - సత్యము = సత్యము; కీర్తియున్ = కీర్తియు; నిర్మలదయ = స్వచ్ఛమైనదయ; విష్ణుభక్తి = విష్ణుభక్తి; నిరుపమ = సాటిలేని; ఘన = గొప్ప; **సత్కర్మమహింసావ్రతమును** - సత్కర్మ =

మంచిపనులు; అహింసావ్రతమును = అంహింసదీక్ష; **నర్మిలిగలవారె** - నర్మిలిన్ = అత్యధికముగ; కలవారె = ఉన్నవారే; **పుణ్యులవనీనాథా** - పుణ్యులు = పుణ్యవంతులు; అవనీనాథ = రాజా.

12-17-తే.| ఈ = ఈ; **జగంబేలు** - జగంబున్ = లోకమును; ఏలు = పరిపాలించిన; తొల్లిటి = పూర్వపు; **రాజవరులు** - రాజ = రాజులలో; వరులు = శ్రేష్ఠులు; **కాలవశముననాయువుల్గోలుపోయి** - కాల = కాలమునకు; వశమునన్ = లొంగి; ఆయువుల్ = ప్రాణాలు; కోల్పోయి = నష్టపోయి; **నామమాత్రావశిష్ఠులైనారుగాన** - నామ = పేరుకి; మాత్ర = మాత్రమే; అవశిష్ఠులు = మిగిలినవారు; ఐనారు = అయ్యి ఉన్నారు; కాన = కనుక; **చెప్పవలవదు** - చెప్ప = చెప్పడానికికూడ; వలవదు = వద్దేవద్దు; **మమతనెచ్చట** - మమతన్ = మమకారమును; ఎచటన్ = ఎక్కడకూడ; నృపాల = రాజా.

12-18-వ.| **గర్వాంధులయిన** - గర్వ = గర్వముచేత; అంధులు = కన్నుమిన్నుకాననివారు; అయిన = అగు; **నరపతులంజూచి** - నరపతులన్ = రాజులను; చూచి = చూసి; భూదేవి = భూదేవి; హాస్యంబు = చులకనగాచూచుట; **సేయు** - చేయున్ = చేస్తుంది; శత్రు = శత్రువులను; క్షయంబు = సంహరించుట; **సేసి** - చేసి = చేసి; **యెవ్వరికినీక** - ఎవ్వరి = ఏ ఒక్కరి; కిన్ = కి; ఈక = ఇవ్వకుండ; తామ = తామే; **యేలుచుండెదమనియెడి** - ఏలుచుండెదము = పాలిస్తూ ఉంటాము; అనియెడి = అనెడి; **మోహంబునంబిత్ర** - మోహంబున్ = మోహముతో; పిత్రు = తండ్రి; **పుత్రభ్రాతలకు** - పుత్ర = కొడుకు; భ్రాతల్ = సోదరుల; కున్ = కు; **భ్రాంతిగల్పించి** - భ్రాంతి = ఆశ; కల్పించి = పుట్టించి; **యన్యోన్య** - అన్యోన్య = ఒకరిపైనొకరికి; **వైరానుబంధంబులంగలహంబు** - వైర = శతృత్వపుభావాలకి; అనుబంధంబులన్ = లొంగిపోతూ; కలహంబున్ = జగడములు; **సేసి** - చేసి = పెట్టుకొని; **రణరంగంబుల(దృణప్రాయంబులుగా** - రణరంగంబులన్ = యుద్ధాలలో; తృణప్రాయంబులుగా = గడ్డిపరకలలాగ; **దేహాదులు** - దేహ = శరీరాలు; ఆదులు = మున్నగునవి కూడ; వర్జించి = విడిచిపెట్టి; **నిర్జరలోకప్రాప్తులైన** - నిర్జరలోక = స్వర్గ {నిర్జరలోకము - నిర్జరుల (దేవతల) లోకము , స్వర్గము}; ప్రాప్తులు = పొందినవారు; ఐన = అగు; పృథు = పృథువు; యయాతి = యయాతి; గాధి = గాధి; నహుష = నహుషుడు; **భరతార్జున** - భరత = భరతుడు; అర్జున = కార్తవీర్యార్జునుడు; మాంధాతృ = మాంధాత; సగర = సగరుడు; రామ = రాముడు; ఖట్వాంగ = ఖట్వాంగుడు; ధుంధుమార = ధుంధుమారుడు; రఘు = రఘువు; తృణబిందు = తృణబిందువు; పురూరవ = పురూరవుడు; శంతను = శంతనుడు; గయ = గయుడు; భగీరథ = భగీరథుడు; కువలయాశ్వ = కువలయాశ్వుడు; కకుత్థ్స = కకుత్థ్సుడు; నిషధ = నిషధుడు; హిరణ్యకశిపు = హిరణ్యకశిపుడు; వృత్ర = వృత్రుడు; రావణ = రావణుడు; నముచి = నముచి; శంబర = శంబరుడు; భౌమ = భౌముడు; హిరణ్యాక్ష = హిరణ్యాక్షుడు; **తారకాదులైన** - తారక = తారకుడు; ఆదులు = మున్నగువారు; ఐన = అయిన; **రాజులును** - రాజులునున్ = రాజులు; **దైత్యులును** - దైత్యులునున్ = రాక్షసులు; **ధరణికి** - ధరణి = రాజ్యముల; కిన్ = అందలి; **మమత్వంబునంజేసి** - మమత్వంబునన్ = మమకారముల; చేసి = చేత; కదా = కనుకనే; **కాలవశంబున** - కాల = కాలానికి; వశంబునన్ = లొంగినవారు; **నాశంబునొందిరది** - నాశంబున్ = నాశనము; ఒందిరి = ఐపోయారు; అది = అది; **యంతయు** - అంతయు = సమస్తము; **మిథ్యగాన** - మిథ్య = అసత్యము; కాన = కాబట్టి; **సర్వంబునుంబరిత్యజించి** - సర్వంబున్ = సమస్తతగులములు;

పరిత్యజించి = విడిచిపెట్టి; జనార్దన = జనార్ధనుడా {జనార్దనుడు - జనులను రక్షించువాడు, విష్ణువు}; వైకుంఠ = వైకుంఠుడా {వైకుంఠుడు - వైకుంఠమున వసించువాడు, విష్ణువు}; వాసుదేవ = వాసుదేవా {వాసుదేవుడు - అంతరాత్మలలో వసించెడి దేవుడు, విష్ణువు}; నృసింహ = నరసింహుడా; **యని** - అని = అని; నిరంతర = ఎల్లప్పుడు; హరి = విష్ణుమూర్తి; **కథామృతపానంబు** - కథ = కథలు అనెడి; అమృత = అమృతమును; పానంబు = ఆస్వాదించుట; **సేసి** - చేసి = చేసి; **జరారోగవికృతులంబాసి** - జర = ముసలితనము; రోగ = జబ్బులు; వికృతులన్ = వికారములను; పాసి = దూరము చేసికొని; **హరిపదంబునొందుమని** - హరిపదంబున్ = పరమపదమును; ఒందుము = పొందుము; అని = అని; చెప్పి = చెప్పి.

12-19-తే.| **ఉత్తమశ్లోకుఁడనన్వెవ్వఁడున్నవాడు** - ఉత్తమ = ఉత్తములచే; శ్లోకుండు = కీర్తనీయుడు; అనన్ = అనగా; ఎవ్వడు = ఎవరైతే; ఉన్నవాడు = ఉన్నాడో; **సన్నుతుండగునెవ్వఁడు** - సన్నుతుండు = స్తుతింపబడెడివాడు; అగున్ = అయిన; ఎవ్వడు = ఎవరో; సకల = సర్వ; **దిశలనట్టి** - దిశలన్ = దిక్కులందును; అట్టి = అటువంటి; **పరమేశ్వరునిఁజిత్తమందు** - పరమేశ్వరుని = భగవంతుని; చిత్తము = మనస్సు; అందున్ = లోపల; నిలిపి = నిల్పుకొని; **తద్గుణంబులు** - తత్ = అతని; గుణంబులున్ = గుణములను; వర్ణింపు = కీర్తింపుము; ధరణీనాథ = రాజా.

12-20-వ.| అనిన = అనగా; **శుకయోగీంద్రునకు** - శుక = శుకుడు అనెడి; యోగి = యోగులలో; ఇంద్రున్ = గొప్పవాని; కిన్ = కి; **రాజేంద్రుండిట్లనియె** - రాజేంద్రుండు = మహారాజు; ఇట్లు = ఇలా; అనియె = పలికెను; **కలియుగంబతిపాప** - కలియుగంబున్ = కలియుగము; అతి = మిక్కలి; పాప = పాపములతో; **సమ్మిళితంబుగాన** - సమ్మిళితంబు = కూడినది; కాన = కనుక; **దురితంబులేలాగునరాకుండఁజేయుదురు** - దురితంబులు = పాపాలు; ఏలాగునన్ = ఏవిధముగా; రాకుండన్ = కలగకుండా; చేయుదురు = చేసుకొనెదరు; **కాలంబే** - కాలంబు = కాలము; ఏ = ఏ; **క్రమంబున** - క్రమంబునన్ = విధముగా; **నడచుఁగాలస్వరూపకుండైన** - నడచున్ = వర్తించును; కాల = కాలమే; స్వరూపకుండు = స్వరూపముగా కలవాడు; ఐన = అయిన; హరి = విష్ణుమూర్తి; **ప్రభావంబేలాగునంగానఁబడునీ** - ప్రభావంబు = ప్రభావము; ఏలాగునన్ = ఏవిధముగా; కానంబడున్ = తెలుస్తుంది; ఈ = ఈ; **జగజ్జాలంబెవ్విధంబున** - జగజ్జాలంబు = లోకాలన్ని; ఏ = ఏ; విధంబునన్ = విధముగా; **నిలుచునని** - నిలుచున్ = నిలబడతాయి; అని = అని; **యడిగిన** - అడిగిన = ప్రశ్నించిన; **రాజేంద్రునకు** - రాజేంద్రున్ = మహారాజున; కున్ = కు; **శుకయోగీంద్రుండిట్లనియెఁగృత** - శుక = శుకుడు అనెడి ; యోగీంద్రుండు = మహాయోగి; ఇట్లు = ఈ విధముగ ; అనియె = చెప్పెను; కృత = కృతయుగము; **త్రేతా** - త్రేత = త్రేతాయుగము; ద్వాపర = ద్వాపరయుగము; కలియుగంబులను = కలియుగములను; యుగ = యుగములు; **చతుష్టయంబునుగ్రమంబుగాఁబ్రవర్తించు** - చతుష్కంబునున్ = నాలుగింటిలోను; క్రమంబుగా = వరుసగా; ప్రవర్తించు = నడచెడి; **ధర్మంబునకు** - ధర్మంబున్ = ధర్మమున; కున్ = కు; సత్య = సత్యము; దయా = దయ; **తపో** - తపస్ = తపస్సు; దానంబులు = దానములు; నాలుగు = నాలుగు (4); **పాదంబులై** - పాదంబులు = పాదాలు; ఐ = అయ్యి; **నడచు** - నడచున్ = ఉంటాయి; **శాంతిదాంత్యత్మజ్ఞాన** - శాంతి = శాంతి; దాంతి = దాంతి {దాంతి - బ్రహ్మచర్యాది తపఃక్లేశములను

ఓర్చుకొనుట}; ఆత్మజ్ఞాన = బ్రహ్మజ్ఞానము; వర్ణాశ్రమాచారంబులు - వర్ణ = చాతుర్వర్ణముల యొక్క; ఆశ్రమ = చతురాశ్రముల యొక్క; ఆచారంబులున్ = ఆచారములు {ఆచారము - పాటించవలసిన నడత}; మొదలగునవిగలిగి - మొదలగునవి = ఆదులు; కలిగి = ఉండి; ధర్మంబు - ధర్మంబున్ = ధర్మము; మొదటియుగంబున = మొదటి(కృత)యుగంలో; నాలుగు = నాలుగు (4); పాదంబులంబరిపూర్ణంబై - పాదంబులన్ = కాళ్ళమీద; పరిపూర్ణంబు = నిండుగాఉన్నది; ఐ = అయ్యి; ప్రవర్తిల్లు - ప్రవర్తిల్లున్ = నడుచును; శాంతిదాంతికర్మాచరణాది - శాంతి = శాంతి; దాంతి = దాంతి; కర్మాచరణ = యజ్ఞయాగాదులు; ఆది = మున్నగువాని; రూపంబగు - రూపంబు = లక్షణములుకలది; అగు = ఐన; ధర్మంబు = ధర్మము; మూఁడు - మూడు = మూడు ( 3); పాదంబుల - పాదంబులన్ = కాళ్ళమీద; రెండవయుగంబునంబ్రవర్తిల్లు - రెండవయుగంబున = రెండవ(ద్వాపర)యుగంలో; ప్రవర్తిల్లున్ = నడచును; విప్రార్చనాహింసావ్రత - విప్ర = బ్రాహ్మణులను; అర్చన = పూజించుట; అహింసా = అహింసవర్తనందు; వ్రత = దీక్ష; జపానుష్ఠానాది - జపా = నామాదులజపించుట; అనుష్ఠాన = చేయుట; ఆది = మున్నగు; లక్షణంబులుగలిగి - లక్షంబులు = లక్షణములు; కలిగి = ఉండి; ధర్మంబు = ధర్మము; రెండు = రెండు (2); పాదంబుల - పాదంబులన్ = కాళ్ళమీద; మూడవయుగంబునందేజరిల్లు - మూడవయుగంబున = మూడో(ద్వాపర)యుగంలో; తేజరిల్లు = ప్రకాశించును; మఱియు = ఇంక; జనులుగలియుగంబున - జనులు = ప్రజలు; కలియుగంబున్ = కలియుగమునందు; దర్మరహితులునన్యాయకారులు - ధర్మ = ధర్మము; రహితులు = లేనివారు; అన్యాయకారులు = అన్యాయలుచేయువారు; క్రోధమాత్సర్య - క్రోధ = క్రోధము; మాత్సర్య = మచ్చరము; లోభమోహాది - లోభ = లోభము; మోహ = మోహము; ఆది = మున్నగు; దుర్గుణవిశిష్టులు - దుర్గుణ = దుర్గుణములుతో; విశిష్టులు = అధికముగాగలవారు; వర్ణాశ్రమాచారరహితులు - వర్ణ = జాతిననుసరించిన; ఆశ్రమ = ఆశ్రమాన్ననుసరించిన; ఆచార = ఆచారములేవి; రహితులు = పాటించనివారు; దురాచారులు = చేయరానిపనులు చేయువారు; దురన్నభక్షకులు - దురన్న = తినరాని ఆహారము; భక్షకులు = తినువారు; శూద్రసేవారతులు - శూద్ర = శూద్రులను, నీచులను; సేవా = సేవించుటందు; రతులు = లగ్నమగువారు; నిర్దయులు = దయలేనివారు; నిష్కారణవైరులు - నిష్కారణ = కారణమేమిలేక; వైరులు = శత్రుత్వమువహించువారు; దయాసత్యశౌచాది - దయా = దయ; సత్య = సత్యము; శౌచ = శౌచము {శౌచము - నిర్మలత్వము}; ఆది = మొదలగుగుణములు; విహీనులునన్నృతవాదులు - విహీనులున్ = లేనివారు; అనృత = అసత్యములు; వాదులు = మాట్లాడువారు; మాయోపాయులు - మాయ = కపట; ఉపాయులు = ఉపాయములు పన్నువారు; ధనవిహీనులు = దరిద్రులు; దోషైకదృక్కులునై - దోష = తప్పులయందు; ఏక = మాత్రమే; దృక్కులున్ = దృష్టికలవారు; ఐ = అయ్యి; పాపచరితులగు - పాప = పాపపు; చరితులు = శీలముగలవారు; అగు = ఐన; రాజుల = ప్రభువులను; సేవించి = సేవిస్తూ; జననీజనక = తల్లిదండ్రులను; సుత = కొడుకులను; సోదర = సోదరులను; బంధు = బంధువులను; దాయాద = జ్ఞాతులను; సుహృజ్జనులంబరిత్యజించి - సుహృజ్జనులన్ = స్నేహితులను; పరిత్యజించి = విడిచిపెట్టి; సురతాపేక్షులై - సురత = కాముకకర్మ యందే; ఆపేక్షులు = కాంక్షగలవారు; ఐ = అయ్యి; కులంబులంజెఱచుచుండెదరు - కులంబులన్ = వంశపవిత్రతలను; చెఱచుచుండెదరు = కూలదోస్తుంటారు; మఱియు = ఇంకా; క్షామ = కరువు కాటకములచేత; డామరంబులంబ్రజాక్షయంబగు - డామరంబులన్ = దోపిడాది ఉపద్రవాలచేత

{డామరము - కొల్ల మొదలగు దేశోపద్రవము, హావిడి, ఉపద్రవము}; ప్రజా = ప్రజలు; క్షయంబున్ = నాశనమగుటలు; అగున్ = జరుగును; బ్రాహ్మణులు = విప్రులు; దుష్ప్రతిగ్రహవిహారులై - దుష్ప్రతిగ్రహ = తీసుకోరాని దానములు తీసుకొని ; విహారులు = తిరుగువారు; ఐ = అయ్యి; యజ్ఞాదికర్మంబులు - యజ్ఞ = యాగములు; ఆది = మున్నగు; కర్మంబులు = కార్యక్రమములు; పదార్థపరులై - పదార్థపరులు = ధనమునందాసక్తికలవారు; ఐ = అయ్యి; చేయుచు - చేయుచున్ = ఆచరించుచు; హీనులై - హీనులు = నీచులు; ఐ = అయ్యి; నశించెదరట్లుగానయీ - నశించెదరు = నశిస్తారు; అట్లుగాన = అందుచేత; ఈ = ఈ; కలియుగంబుననొక్క - కలియుగంబునన్ = కలియుగమునందు; ఒక్క = ఒకే ఒక్క ; ముహూర్తమాత్రంబయిన - ముహూర్త = ముహూర్తకాలము; మాత్రంబున్ = పాటు; అయిన = ఐనప్పటికి; నారాయణస్మరణ - నారాయణ = హరిని; స్మరణ = స్మరించుటందు; పరాయణులై - పరాయణులు = లగ్నమైనవారు; ఐ = అయ్యి; మనంబున - మనంబునన్ = మనసులో; శ్రీనృసింహ - శ్రీ = మహనీయమైన; నృసింహ = నరసింహస్వామి; వాసుదేవ = శ్రీకృష్ణ; సంకర్షణాది - సంకర్షణ = సంకర్షణుడా {సంకర్షణుడు - శత్రువులను ప్రళయమందలి జనములను సంహరించువాడు, విష్ణువు}; ఆది = మున్నగు; నామంబులనచంచల - నామంబులన్ = పేర్లతో; అచంచల = సుస్థిరమైన; భక్తిందలంచు - భక్తిన్ = భక్తితో; తలంచు = స్మరించెడి; వారలకుఁగ్రతుశత - వారలు = వారి; కున్ = కి; క్రతు = యజ్ఞములు; శత = వంద; ఫలంబుగలుగునట్లుగావున - ఫలంబున్ = చేసిన ఫలితము ; కలుగున్ = లభించును; అట్లుగావున = అందుచేత; రాజశేఖరా = మహారాజా; నీ = నీ యొక్క; మదిననవరతంబు - మదిన్ = మనసునందు; అనవరతంబు = నిరంతరాయముగా; హరిందలంపుము - హరిన్ = విష్ణుమూర్తిని; తలంపుము = స్మరించుము; కలి = కలికాలము; యనేక - అనేక = బహు; దురితాలయంబుగాన - దురితా = పాపములకు; ఆలయంబు = పుట్టిల్లు; కాన = కనుక; యొక్క - ఒక్క = ఒకే ఒక్క; నిమేషమాత్రంబు - నిమేష = నిమేషముపాటు {నిమేషము - క్షణములో మూడోవంతు కాలము, (చూ. కాల మానమునకు వివరముల దస్త్రము)}; మాత్రంబున్ = మాత్రమైన; ధ్యానంబు - ధ్యానంబున్ = ధ్యానము; సేసినంబరమ - చేసినన్ = చేసినచో; పరమ = ఉత్తమమైన; పావనత్వంబునొంది - పావనత్వంబు = పవిత్రతను; ఒంది = పొంది; కృతార్థుండవగుదువని - కృతార్థుండవు = ధన్యుడవు; అగుదువు = ఔతావు; అని = అని; పలికి = చెప్పి; మఱియును = ఇంకను.

12-21-క.| మూడవయుగముననెంతయు - మూడవయుగమున = ద్వాపరయుగమునందు; ఎంతయున్ = మిక్కలి; వేడుక - వేడుకన్ = ఉత్సాహముతో; హరికీర్తనంబు - హరి = కృష్ణుని; కీర్తనంబు = కీర్తనలను; వెలయఁగ - వెలయంగ = ప్రకాశవంతముగ; ధృతిచేఁబాడుచుఁగృష్ణా - ధృతి = పూనిక; చేన్ = తోటి; పాడుచున్ = ఆలపించుచు; కృష్ణా = శ్రీకృష్ణా; యనుచుంగ్రీడింతురు - అనుచున్ = అంటు; క్రీడింతురు = విహరించెదరు; కలినిదలఁచి - కలిని = కలికాలమును; తలచి = తలచుకొని; కృతమతులగుచున్ - కృతమతులు = మనసునధరించినవారు; అగుచున్ = ఔతూ.

12-22-వ.| అనినఁగల్పప్రళయ - అనినన్ = అనగా; కల్ప = కల్పము; ప్రళయ = ప్రళయము; ప్రకారంబెట్లనినతండిట్లనియెఁజతుర్యుగ - ప్రకారంబు = జరుగువిధానము; ఎట్లు = ఏవిధముగా; అనినన్ = అని

అడుగగా; అతండు = అతను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; చతుర్యుగ = చతుర్యుగములు {చతుర్యుగములు - 1కృత 2త్రేత 3ద్వాపర 4కలియుగములు నాలుగు}; సహస్రంబులు = వెయ్యి (1000); సనిననది - చనినన్ = జరిగినచో; అది = అది; బ్రహ్మకునొక్క - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కున్ = కి; ఒక్క = ఒక; పవలగునా - పవలు = పగలు; అగున్ = జరుగును; ఆ = అదే; క్రమంబున - క్రమంబునన్ = విధముగా; రాత్రియు - రాత్రియున్ = రాత్రి కూడ; వర్థిల్లునంత - వర్థిల్లున్ = పెద్దదై ఉంటుంది; అంత = అటువంటి; బ్రహ్మకునొక్క - బ్రహ్మ = బ్రహ్మదేవుని; కున్ = కి; ఒక్క = ఒక; దినంబగుటవలననది - దినంబు = రోజు; అగుట = అగుట; వలన = చేత; అది = దానిని; నైమిత్తికప్రళయంబనంబడునందు - నైమిత్తికప్రళయంబు = నైమిత్తిక ప్రళయము {నైమిత్తిక ప్రళయము - తాత్కాలమైన నాశనము , సృష్టి ఆగుటవలన కలుగునది }; అనంబడున్ = అనబడుతుంది; అందున్ = ఆ సమయమునందు; విధాత = బ్రహ్మదేవుడు {విధాత - సర్వమును సృజించువాడు, బ్రహ్మ}; సమస్త = సర్వ; లోకంబులందన - లోకంబులన్ = లోకములను; తన = తన యొక్క; యాత్మయందు - ఆత్మ = ఆత్మ; అందున్ = లో; నిలిపి = చేర్చుకొని; శయనింప - శయనింపన్ = నిద్రపోగా; ప్రకృతి = ప్రకృతి; వినష్టంబయిననది - వినష్టంబు = అంతరించినది; అయినన్ = అయినచో; అది = దానిని; ప్రాకృతప్రళయంబని - ప్రాకృతప్రళయంబు = ప్రాకృతప్రళయము {ప్రాకృతప్రళయము - ప్రకృతికే నాశము కలుగుట }; అని = అని; చెప్పంబడునా - చెప్పంబడున్ = చెప్పబడును; ఆ = ఆ; ప్రళయ = ప్రళయముల; ప్రకారంబు - ప్రకారంబున్ = వివరములను; వినుమిట్లు - వినుము = వినుము; ఇట్లు = ఈ విధముగ; పవలు = పగటిపూట; నైమిత్తికప్రళయంబును = నైమిత్తిక ప్రళయము; రాత్రి = రాత్రిపూట; ప్రాకృతప్రళయంబునగుటగలిగిననది - ప్రాకృతప్రళయంబు = ప్రాకృతప్రళయము; అగుటన్ = జరుగుట; కలిగిన = అయితే; అది = అది; యజునకు - అజున్ = బ్రహ్మదేవుని {అజుడు - పుట్టుక లేనివాడు , బ్రహ్మ}; కున్ = కి; దినప్రమాణంబిట్టి - దినప్రమాణంబు = రోజుఅంత; ఇట్టి = ఇలాంటి; దినప్రమాణంబున - దినప్రమాణంబులు = రోజులపాటివి; మున్నూటయఱువది = మూడొందలరవై (360); దినంబులయిన - దినంబులు = రోజులు; అయిన = అయినచో; నలువకునొక్క - నలువ = బ్రహ్మదేవుని {నలువ - నలు (నాలుగు) వా (ముఖములు కలవాడు), చతుర్ముఖబ్రహ్మ}; కున్ = కి; ఒక్క = ఒకానొక; సంవత్సరంబు = సంవత్సరము; పరిపూర్ణంబగుఁదద్వత్సరంబులు - పరిపూర్ణంబు = పూర్తయినట్టు; అగున్ = అగును; తత = అట్టి; వత్సరంబులు = సంవత్సరాలు; శతపరిమితంబులయిన - శత = వంద ( 100); పరిమితంబు = వరకు; అయిన = అయినచో.

12-23-సీ.| అంత - అంతన్ = అప్పుడు; లోకేశునకవసానకాలంబు - లోకేశున్ = బ్రహ్మదేవుని; కున్ = కి; అవసానకాలంబు = అంతకాలము; వచ్చిన = రాగా; నూటేండ్లు - నూఱు = వంద ( 100); ఏండ్లు = సంవత్సరములు; వసుధలోన - వసుధ = భూలోకము; లోనన్ = అందు; వర్షంబులుడిగిన - వర్షంబులు = వానలు; ఉడిగినన్ = పడకపోవుటచేత; వడఁదప్పి - వడిన్ = బిగువు; తప్పి = వదలి; మానవుల్ = మానవులు; దప్పినాఁకటఁజిక్కి - దప్పిన్ = దాహముచేత; ఆకటన్ = ఆకలిచేత; చిక్కి = కృశించి; నొప్పినొంది - నొప్పిన్ = బాధలు; ఒంది = పొంది; యన్యోన్యభక్షులై - అన్యోన్య = ఒకరినొకరు; భక్షులు = తినువారు; ఐ = అయ్యి; యా - ఆ = ఆ యొక్క; కాలవశమున - కాల = కాలమునకు; వశమునన్ = లొంగిపోయి; నాశమొందెదరంత - నాశమున్ = నాశనమును; ఒందెదరు = పొందెదరు; అంతన్ = అప్పుడు;

**నలినసఖుఁడు** - నలినసఖుడు = సూర్యుడు {నలినసఖుడు - నలిన (పద్మములకు) సఖుడు (స్నేహితుడు), సూర్యుడు}; సాముద్ర = సముద్రములలోని; దైహిక = శరీరములందు; **క్ష్మాజాత** - క్ష్మా = భూమియందు; జాత = కలిగిన; **రసములఁజాతురిఁగిరణావళిచేతఁగాల్పనంతఁగాలాగ్ని** - రసములన్ = ద్రవములను; చాతురిన్ = నేర్పుతో; కిరణ = కిరణముల; ఆవళి = సమూహముల; చేతన = చేత; కాల్పన్ = కాల్చివేయగా; అంతన్ = అప్పుటి; కాలాగ్ని = కాలాగ్ని.

12-23.1-తే.| **సంకర్షణాఖ్యమగుచునఖిల** - సంకర్షణ = సంకర్షణము {సంకర్షణుడు - ప్రళయమందు సర్వులను సంహరించువాడు, విష్ణువు}; ఆఖ్య = పేరుగలది; అగుచున్ = ఔతూ; అఖిల = సర్వ; **దిక్కులుగలయంగనాక్రమించునట్టియెడ** - దిక్కులన్ = దిశలందు; కలయంగ = వ్యాపించి; ఆక్రమించున్ = ఆక్రమిస్తుంది; అట్టి = అటువంటి; ఎడన్ = సమయమునందు; **నూఱువర్షంబులాదుకొనఁగ** - నూఱు = వంద ( 100); వర్షంబులు = సంవత్సరములు; ఆదుకొనగన్ = ముసురుకొనగా; **వీఁకతోడుత** - వీక = విజృంభణము; తోడుత = తోటి; వాయువుల్ = గాలులు; **వీచునపుడు** - వీచున్ = వీస్తాయి; అపుడు = అప్పుడు.

12-24-వ.| శత = వంద ( 100); హాయనంబులు = సంవత్సరములు పాటు; ధారాధరంబులు = మేఘములు; **మహాఘోషంబుతోడంగరికరోపమానంబులయిన** - మహా = గొప్ప; ఘోషంబు = ధ్వని; తోడన్ = తోటి; కరి = ఏనుగు; కర = తొండాలను; ఉపమానంబులు = పోలునవి; అయిన = ఐన; **నీరధారల** - నీర = నీటి; ధారలన్ = ధారలతో; **నిఖిలజగంబును** - నిఖిల = సకల; జగంబునున్ = లోకములను; **శంబరమయంబు** - శంబర = నీటితో; మయంబు = నిండినదిగ; **చేసిన** - చేసినన్ = చేస్తాయి; **బ్రహ్మాండంబెల్ల** - బ్రహ్మాండంబు = బ్రహ్మాండము; ఎల్లన్ = అంతా; **జలమయంబగుటంజేసి** - జల = నీటితో; మయంబు = నిండినది; అగుటన్ = కావడం; చేసి = వలన; భూమి = భూమి; **హృతగంధ** - హృత = పోగొట్టుకొన్న; గంధ = గంధ; **గుణంబయి** - గుణంబున్ = తన్మాత్రకలది; అయి = అయ్యి; **కబంధంబునలీనంబగునన్నీరంబు** - కబంధంబునన్ = నీటిలో; లీనంబు = కలిసిపోయినది; అగున్ = అయిపోతుంది; ఆ = ఆ యొక్క; నీరంబు = నీరు; **జీర్ణరసగుణంబై** - జీర్ణ = నశించిన; రస = రస; గుణంబున్ = తన్మాత్రకలది; ఐ = అయ్యి; **తేజంబుననడంగునా** - తేజంబునన్ = తేజస్సులో; అడంగున్ = కలసిపోవును; ఆ = ఆ; తేజంబు = తేజస్సు; **వాయువందు** - వాయువు = వాయువు; అందున్ = లో; **నష్టరూపంబయి** - నష్ట = పోయిన; రూపంబు = రూపతన్మాత్ర కలది; అయి = ఐ; **కలయునా** - కలయున్ = కలసిపోవును; పవనుండు = వాయువు; **గతస్పర్శగుణుండై** - గత = పోయిన; స్పర్శ = స్పర్శ; గుణుండు = తన్మాత్రకలది; ఐ = అయ్యి; **నభంబున** - నభంబునన్ = ఆకాశమునందు; **సంక్రమించునా** - సంక్రమించున్ = కలసిపోవును; ఆ = ఆ; **యాకాశంబు** - ఆకాశంబు = ఆకాశము; **విగతశబ్దంబయి** - విగత = పోయిన; శబ్దంబు = శబ్దతన్మాత్ర కలది; అయి = అయ్యి; **భూతాదింబ్రవేశించుఁదైజసంబైన** - భూతాదిన్ = ఆదిభూతమునందు; ప్రవేశించున్ = కలసిపోవును; తైజసంబు = తేజోమయము; ఐన = అయిన అది ; **మహద్రూపంబనహంకారంబై** - మహద్రూపంబు = బహుగొప్పరూపము; అనన్ = అనగా; అహంకారంబు = అహంకారముకలది; ఐ = అయ్యి; **వైకారికగుణసమేతంబై** - వైకారిక = వికారముకలిగిన; గుణ = గుణములుతో;

సమేతంబు = కూడినది; ఐ = అయ్యి; యింద్రియంబుల - ఇంద్రియంబులన్ = ఇంద్రియములందు; లయించునహంకారంబును - లయించున్ = కలిసిపోవును; అహంకారంబును = అహంకారమును; సత్త్వాదిగుణంబులు = గుణత్రయము {గుణత్రయము - సత్త్వము రజస్సు తమస్సు అనెడి మూడు గుణములు }; గ్రసియించునవి - గ్రసియించున్ = తమలో కలిపేసుకొంటాయి; అవి = అవి; కాలచోదితంబైన - కాల = కాలముచేత; చోదితంబు = ప్రేరేపింపబడినది; ఐన = అయిన; ప్రకృతి = ప్రకృతి; యందడంగునా - అందున్ = లో; అడంగున్ = కలిసిపోవును; ఆ = ఆ; ప్రకృతి = ప్రకృతి; యనాదియు - అనాదియు = అనాదినుండి ఉన్నది; నిత్యంబునవ్యయంబునవాఙ్మానసగోచరంబునై - నిత్యంబున్ = శాశ్వతమైనది; అవ్యయంబు = నాశములేనిది; అవాఙ్మానసగోచరంబున్ = మాటలకు ఊహకు అందనిది; ఐ = అయ్యి; సత్త్వరజస్తమోగుణరహితంబయి - సత్త్వరజస్తమోగుణ = గుణత్రయము; రహితంబు = లేనిది; అయి = అయ్యి; మహదాది = మహత్తు మున్నగువానితో; సన్నివేశంబు = కలయిక; లేక = లేనిదై; స్వప్నాద్యవస్థారహితంబయి - స్వప్నాద్యవస్థా = అవస్థాత్రయము {అవస్థాత్రయము - 1జాగ్రత్తు, 2స్వప్నము, 3సుషుప్తి}; రహితంబు = లేనిది; అయి = ఐ; పృథివ్యాదిహీనంబై - పృథివ్యాది = పంచభూతములు {పంచభూతముల - 1పృథివి 2జలము 3తేజస్సు 4వాయువు 5ఆకాశము}; హీనంబు = లేనిది; ఐ = అయ్యి; యప్రతర్క్యంబగు - అప్రత్యర్క్యంబు = తర్కానికి అందనిదై; అగున్ = ఉంటుంది; దానిని = దానిని; మూలభూతంబయిన - మూలభూతంబు = మూలభూతము; అయిన = ఐన; పదంబని - పదంబు = పదార్థము; అని = అని; చెప్పుచుందురు = చెప్తుంటారు; కాలవిపర్యయంబయి - కాల = కాలము; విపర్యయంబు = విపరిమాణముచెందినది; అయి = ఐ; పురుషావ్యక్తులు - పురుష = పురుషుడు; అవ్యక్తులు = అవ్యక్తుడు; విలీనంబగునది - విలీనంబు = ఒకరితోనొకరు లీనమగుట; అగున్ = జరుగును; అది = దానిని; ప్రాకృతప్రళయంబనంబడునని - ప్రాకృతప్రళయంబు = ప్రాకృతప్రళయము; అనంబడును = అనబడును; అని = అని; చెప్పి = తెలిపి; మఱియునొక = ఇంకొక; విశేషంబు = సంగతి; వినుము = వినుము; బుద్ధీంద్రియార్థరూపంబులచే - బుద్ధి = బుద్ధి; ఇంద్రియార్థరూపంబులు = ఇంద్రియాలు ఇంద్రియార్థమైన విషయాలు ; చేన్ = చేత; జ్ఞానంబు = జ్ఞానము; తదాశ్రయంబయి - తత్ = వానిని; ఆశ్రయంబు = ఆశ్రయించుకొన్నది; అయి = అయ్యి; వెలుంగు - వెలుంగున్ = ప్రకాశించును; దృశ్యత్వాద్వ్యతిరేకంబులచేనది - దృశ్యత్వ = గోచరంకావడం; తద్వతిరేకంబులు = కాకపోవడం అనే లక్షణాల; చేన్ = చేత; అది = అది; యాద్యంతంబులుగలదై - ఆద్యంతంబులు = మొదలు చిగురులు ; కలది = ఉన్నది; ఐ = అయ్యి; యుండుఁదేజంబునకు - ఉండున్ = ఉండును; తేజంబున్ = కాంతి; కున్ = కి; దీపచక్షూరూపంబులు - దీప = దీపము; చక్షు = కన్ను; రూపంబు = వస్తురూపములు; వేఱుగానియట్లు - వేఱు = వేరైనవి; కాని = కాని; అట్లు = విధముగ; బుద్ధీంద్రియార్థంబులు - బుద్ధీ = బుద్ధి; ఇద్రియార్థంబులు = ఇంద్రియాలు విషయాలు; పరార్థమూర్తికినన్యంబులుగానేరవు - పరార్థమూర్తి = పరమాత్మ; కిన్ = కి; అన్యంబులు = వేరైనవి; కానేరవు = కాలేవు; బుద్ధిసంభవంబు - బుద్ధి = బుద్ధి యందు ; సంభవంబు = పుడుతుంది; ప్రధానంబు = ప్రధానము; జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థాభేధంబాత్మమయంబై - జాగ్రత్ = మెలకువగా ఉండుట ; స్వప్న = కలలుకనుట; సుషుప్తి = గాఢనిద్రపోవుట; అవస్థాభేదంబులు = అవస్థాత్రయము; బుద్ధియుక్తంబైన - బుద్ధి = బుద్ధితో; యుక్తంబు = కలిసినవి; ఐన = అయినచో; యోగంబునంబరిణమించుఁబ్రాణిజాతంబీశ్వరునందు - యోగంబునన్ = యోగముగా; పరిణమించున్ = మారుతుంది; ప్రాణి = జీవ; జాతంబు = జాలములు; ఈశ్వరున్ = భగవంతుని; అందున్ =

లో; **లయోదయంబులు** - లయ = లీనమగుట; ఉదయంబులు = పుట్టుట; **పొందుచుండు** - పొందుచున్ = పొందుతూ; ఉండున్ = ఉంటాయి; **సర్వంబునన్యోన్యాపాశ్రయంబై** - సర్వంబున్ = సమస్తము; అన్యోన్య = ఒకదానితోనొకటి; అపాశ్రయంబు = సంభందములేనివి; ఐ = అయ్యి; **యాద్యంతవంతంబగుటనవస్తువై** - ఆది = మొదలు/పుట్టుక కలవి; అంతంబున్ = చివర/నశించుట కలవి; అగుటన = ఐ ఉండుటచేత ; వస్తువు = వస్తువు; ఐ = అయ్యి; **వర్తించునొక్క** - వర్తించున్ = ప్రవర్తిస్తుంది; ఒక్క = ఒకే ఒక ; తేజంబు = వెలుగు; **బహురంధ్రంబులంగానంబడు** - బహు = అనేకమైన; రంధ్రంబులన్ = కన్నములందు; కానంబడు = కనబడెడి (అనేకమువలె); **వడువుననొక్క** - వడువునన్ = విధముగనే; ఒక్క = ఒకే ఒక ; పరమాత్మ = భగవంతుడు; **పెక్కువిధంబుల** - పెక్కు = అనేక; విధంబులన్ = విధములుగ; భావింపంబడు = భావింపబడును; హాటకంబు = బంగారము; **పెక్కురూపంబులంగలదైననేకంబయిన** - పెక్కు = అనేక; రూపంబులన్ = ఆకారములలో; కలది = ఉన్నది; ఐనన్ = అయినను; ఏకంబు = ఒకటే; అయిన = ఐనట్టి; **తెఱంగునఁబరమాత్మనేకంబుగా** - తెఱంగునన్ = విధముగా; పరమాత్మన్ = భగవంతుని; ఏకంబు = ఏకము; కాన్ = అయినట్లు; భావింపవలయు = గ్రహించాలి; **నేత్రంబులకు** - నేత్రంబులు = కన్నులు; కున్ = కు; **మేఘావరణంబుదలంగినప్పుడు** - మేఘ = మేఘములు; ఆవరణంబు = అడ్డుగా కమ్ముకొనుట; తలంగిన = తొలగిపోయిన; అప్పుడు = అప్పుడు; **భాస్కరమండలంబుగనిపించు** - భాస్కరమండలంబు = సూర్యమండలము; కనిపించున్ = కనబడెడి; **కరణి** - కరణిన్ = విధముగనే; **బంధహేతువైన** - బంధ = తగులములకు; హేతువు = కారణభూతము; ఐన = అగు; **యహంకారంబాత్మజ్ఞానంబునందిరస్కృతంబైన** - అహంకారంబు = అహంకారము; ఆత్మజ్ఞానంబునన్ = ఆత్మజ్ఞానమువలన; తిరస్కృతంబు = తొలగింపబడినది; ఐన = అయిన; **యప్పుడే** - అప్పుడే = అప్పుడు మాత్రమే; పరమాత్మ = పరమాత్మ; **నిర్మలంబయి** - నిర్మలంబు = స్వచ్ఛమైనదిగా; అయి = అయ్యి; **తోఁచునా** - తోచున్ = కనబడును; పరమాత్మను = భగవంతుని; **నిరంతరంబునుదలంచుచు** - నిరంతరంబు = ఎల్లప్పుడు; తలంచుచున్ = స్మరించుచు; యోగులు = యోగులు; **తదేకాయత్తచిత్తులై** - తదేకాయత్త = కేంద్రీకరించిన; చిత్తులు = మనసులు కలవారు ; ఐ = అయ్యి; **యుందురు** - ఉందురు = ఉంటారు; **కాలవేగంబున** - కాల = కాలము యొక్క ; వేగంబునన్ = గమనప్రభావము; **సర్వప్రపంచంబునకునవస్థాంతరంబులుగల్గుచుండుఁబరమేశ్వర** - సర్వ = అఖిల; ప్రపంచంబున్ = లోకాలు; అవస్థా = దశలలో; అంతరంబు = భిన్నత్వములు; కల్గుచుండున్ = కలుగుతుంటాయి; పరమాత్మ = భగవంతుని; మూర్తి = స్వరూపము; **యైన** - ఐన = అయిన; కాలంబున = కాలమునందు; **నభంబునంబగలు** - నభంబునన్ = ఆకాశములో; పగలు = పగటిపూట; **తారకంబులుగానరాని** - తారకంబులు = నక్షత్రాలు; కానరాని = కనిపించని; **కరణింగానంబడక** - కరణిన్ = విధముగనే; కానంబడక = తెలియరాకుండా; **కల్పావస్థలు** - కల్ప = కల్పములందలి; అవస్థలు = వివిధ దశలు; **చరించు** - చరించున్ = మారుతుంటాయి; నిత్య = నిత్య ప్రళయము {నిత్యప్రళయము - నిత్యము ప్రాణులకు కలుగుతుండెడి నిద్ర మరణము }; నైమిత్తిక = నైమిత్తిక ప్రళయము {నైమిత్తిక ప్రళయము - బ్రహ్మ పగలు వచ్చునది , మరియొక విధముగ బ్రహ్మ పగలు తరువాత వచ్చెడి సర్వనాశనము }; **ప్రాకృతికాత్యంతికంబులని** - ప్రాకృతిక = ప్రాకృతిక ప్రళయము {ప్రాకృతిక ప్రళయమప - బ్రహ్మ రాత్రి వచ్చునది , మరియొక విధముగ బ్రహ్మ జీవితకాలాంతమున జరుగు మహా ప్రళయము ప్రకృతి సృష్టి సమస్తము నాశనమగుట }; ఆత్యంతికంబులు =

ఆత్యంతిక ప్రళయములు {ఆత్యంతిక ప్రళయము - మోక్షము దీని తరువాత జీవికి జననమరణాలుండవు జీవి పరమాత్మలో ఐక్యమగును కనుక}; అని = అని; ప్రళయంబుచతుర్విధంబులై - ప్రళయంబులు = ప్రళయములు; చతుర్ = నాలుగు (4); విధంబులు = రకములు; ఐ = అయ్యి; పరఁగునందులంగలుగు - పరగున్ = ప్రసిద్ధములు; అందున్ = ఆయా సమయాలలో; కలుగు = సంభవించెడి; నారాయణుని = విష్ణుమూర్తి యొక్క; లీలావతారంబులఁగమలభవ - లీల = లీలలు; అవతారంబులన్ = అవతారములను; కమలభవ = బ్రహ్మదేవుడు {కమలభవ - పద్మమున భవ (పుట్టినవాడు), బ్రహ్మదేవుడు}; భవాదులయిన - భవ = పరమశివుడు {భవుడు - సమస్తము తానే యైనవాడు , శివుడు}; ఆదులు = మున్నగువారు; అయిన = అయినప్పటికి; వచింపనోపరు - వచింపన్ = చెప్పుటకు; ఓపరు = సరిపడరు; నేనెఱింగినయంతయుంజెప్పితి - నేన్ = నేను; ఎఱింగిన = తెలిసికొనగలది; అంతయున్ = అంతటిని; చెప్పితిన్ = తెలిపితిని; సంసారసాగరంబు - సంసార = సంసారము అనెడి ; సాగరంబున్ = సముద్రమును; దాఁట - దాటన్ = తరించుటకు, దాటుటకు; హరికథ - హరి = విష్ణుమూర్తి యొక్క; కథ = కథలు; యనెడు - అనెడు = అను; నావయ = పడవ మాత్రమే; సహాయంబుగాని - సహాయంబు = సాయపడగలిగినది; కాని = అది తప్పించి; వేఱొకటి - వేఱు = మరి; ఒకటి = ఒకటి; లేదని - లేదు = లేదు; అని = అని; చెప్పి = చెప్పి;

12-25-ఉ.| ఏను = నేను; మృతుండనౌదునని - మృతుండను = చనిపోయినవాడను; ఔదున్ = అయిపోతాను; అని = అని; యింత - ఇంత = ఇంత అధికమైన ; భయంబు - భయంబున్ = భయమును; మనంబులోపలన్ - మనంబు = మనసు; లోపలన్ = లో; మానుము = విడిచిపెట్టుము; సంభవంబుగల - సంభవంబు = పుట్టుట; కల = కలిగిన; మానవకోట్లకుఁజావు - మానవ = మానవులు; కోట్లు = అందరి; కున్ = కి; చావు = చచ్చిపోవుటన్నది; నిత్యమౌఁగాన - నిత్యము = శాశ్వతమైన ధర్మము; ఔన్ = అయి ఉన్నది ; కాన = కనుక; హరిందలంపుమికఁగల్గదు - హరిన్ = విష్ణుమూర్తిని; తలంపుము = స్మరించుము; ఇక = ఈ పైన; కల్గదు = సంభవించదు; జన్మము = పుట్టుక; నీకు - నీ = నీ; కున్ = కు; ధరిత్రిపై - ధరిత్రి = భూలోకము; పైన్ = అందు; మానవనాథ = రాజా; పొందెదవు = పొందుతావు; మాధవలోకనివాససౌఖ్యముల్ - మాధవలోక = వైకుంఠమునందు {మాధవలోకము - విష్ణుమూర్తి యొక్క పదము , వైకుంఠము}; నివాస = నివసించెడి; సౌఖ్యముల్ = సుఖములను.

12-26-వ.| రాజేంద్రా = మహారాజా; జరామరణ - జర = ముసలితనము; మరణ = చావు; హేతుకంబయిన - హేతుకంబు = కారణము; అయిన = ఐనట్టి; శరీరంబుననుండు - శరీరంబు = దేహము దాని యందు; ఉండు = ఉండెడి; జీవుండు = జీవుడు, జీవాత్మ; ఘటంబులలోఁగనంబడునాకాశంబు - ఘటంబుల = కుండలల; లోన = లోపల; కనంబడు = కనబడుతుండెడి; ఆకాశంబు = ఆకాశము; ఘటనాశంబయిన - ఘట = కుండ; నాశంబు = నాశనము; అయిన = అయితే; మహాకాశంబునంజేరు - మహాకాశంబునన్ = మహాకాశమునందు; చేరు = కలిసిపోయెడి; తెఱంగున - తెఱంగునన్ = విధముగనే; శరీరపతనంబగుడునీశ్వరుంగలయుఁదైలనాశ - శరీర = దేహము; పతనంబు = నాశనము; అగుడున్ = కావడముతోటే; ఈశ్వరున్ = పరమాత్మ యందు ; కలయున్ = లీనమగును; తైల = నూనె; నాశ = అయిపోవు; పర్యంతంబు = వరకు; వర్తి = వత్తి; తేజంబుతోడ - తేజంబు = వెలుగు; తోడన్ = తోటి; వర్తించు - వర్తించున్ =

ప్రకాశించెడి; **కరణి** - కరణిన్ = విధముగ; **దేహకృతంబగు** - దేహ = శరీర; కృతంబు = ధారణతో; అగు = అయ్యి; భవంబు = వచ్చిన; **రజస్సత్త్వతమోగుణంబులచేతంబ్రవర్తించునాత్మ** - రజస్సు = రజోగుణము; సత్త్వ = సత్త్వగుణము; తమోగుణంబుల = తమోగుణముల; చేతన్ = చేత; ప్రవర్తించు = మెలగును; ఆత్మ = ఆత్మ; **నభంబు** - నభంబునన్ = ఆకాశము; మాడ్కి = వలె; **ధ్రువంబై** - ధ్రువంబు = నిశ్చలంగానున్నది; ఐ = అయ్యి; **యనంతంబై** - అనంతంబు = అనంతమైనది; ఐ = అయ్యి; **వ్యక్తావ్యక్తంబులకుఁబరంబై** - వ్యక్తా = గోచరత్వానికి; అవ్యక్తంబుల్ = అగోచరత్వాని; కున్ = కి; పరంబు = అతీతమైనది; ఐ = అయ్యి; **యుండునిట్లాత్మనాత్మస్థునిఁగాఁజేసి** - ఉండున్ = ఉంటుంది; ఇట్లు = ఈ విధముగ; ఆత్మన్ = ఆత్మని; ఆత్మస్థుని = ఆత్మస్తుని; కాన్ = అగునట్లు; చేసి = చేసి; హరి = విష్ణువు యొక్క; **నిజాకారంబు** - నిజాకారంబున్ = స్వరూపమును; **భావించుచుండుట** - భావించుచున్ = ధ్యానము చేయుచు ; ఉండుట = ఉండుట; విశేషంబు = గొప్ప విషయము ; **నిన్నుఁదక్షకుండుగఱవ** - నిన్నున్ = నిన్ను; తక్షకుండు = తక్షకుడు; కఱవన్ = కాటువేయుటకు; **సమర్థుండుగాఁడు** - సమర్థుండు = శక్తిగలవాడు; కాడు = కాడు; **హరిందలంపుము** - హరిన్ = విష్ణుని; తలంపుము = ధ్యానించుము; ధన = ధనధాన్యములు; **గృహదారాపత్యక్షేత్రపశుప్రకరంబుల** - గృహ = ఇంటిని; దార = భార్యను; అపత్య = సంతానమును; క్షేత్ర = భూములును; పశు = పశువుల; ప్రకరంబులన్ = సమూహములును; వర్జించి = విడిచిపెట్టి; **సమస్తంబు** - సమస్తంబున్ = అన్నిటిని; **నారాయణార్పణంబు** - నారాయణ = విష్ణునికి; అర్పణంబు = అర్పించినవిగా; **సేసి** - చేసి = చేసి; **విగతశోకుండవై** - విగత = వదిలిపెట్టిన; శోకుండవు = శోకము కలవాడవు; ఐ = అయ్యి; నిత్యంబును = ఎల్లప్పుడు; **హరిధ్యానంబు** - హరి = విష్ణునిమీది; ధ్యానంబున్ = ధ్యానము; **సేయుమని** - చేయుము = చేయుము; అని = అని; వినిపించిన = హితోపదేశము చేయగా; **రాజేంద్రుండునుగుశాసనాసీనుండై** - రాజేంద్రుండును = మహారాజు; కుశా = దర్భల; ఆసన = ఆసనము మీద ; ఆసీనుండు = కూర్చున్నవాడు; ఐ = అయ్యి; **జనార్దనుంజింతించుచుండెనంత** - జనార్దనున్ = హరిని; చింతించుచున్ = ధ్యానించుచు; ఉండెన్ = ఉన్నాడు; అంత = అప్పుడు; శుకుండును = శుకుడు; **యథేచ్ఛావిహారుండయి** - యథేచ్ఛా = ఇచ్ఛానుసారముగా; విహారుండు = పోవువాడు; అయి = అయ్యి; **చనియెనిటఁగ్రుద్ధుండైన** - చనియెన్ = వెళ్ళిపోయెను; ఇటన్ = ఇక్కడ; క్రుద్ధుండు = కోపముపొందినవాడు; ఐన = అయిన; **బ్రాహ్మణోత్తమునిచేఁబ్రేరితుండైన** - బ్రాహ్మణ = విప్రులలో; ఉత్తముని = శ్రేష్ఠుని; చేన్ = చేత; ప్రేరితుండు = ప్రేరేపింపబడినవాడు; ఐన = అయిన; తక్షకుండు = తక్షకుడు; **ద్విజరూపంబుఁదాల్చి** - ద్విజ = విప్రుని; రూపంబున్ = ఆకృతి; తాల్చి = ధరించి; **పరీక్షిద్వధార్థంబుగానేతెంచుచుండి** - పరీక్షిత్ = పరీక్షిత్తుని; వధ = చంపుట; అర్థంబు = కోసము; కాన్ = ఐ; ఏతెంచుచుండి = వస్తూ; **మార్గమధ్యంబునఁగాశ్యపుండను** - మార్గమధ్యంబునన్ = దారిలో; కాశ్యపుండు = కాశ్యపుడు; అను = అనెడి; **సర్వవిషహరణసమర్థుండగునొక్క** - సర్వ = పాము; విష = విషమును; హరణ = విరుగుడువేయు; సమర్థుండు = నేర్పరి; అగు = ఐనట్టి; ఒక్క = ఒకానొక; **విప్రునింగని** - విప్రునిన్ = బ్రాహ్మణుని; కని = కలిసి; **యతనినపరిమిత** - అతనిన్ = అతనిని; అపరిమిత = అంతులేని; **ధనప్రదానంబునఁద్రుప్తుంగావించి** - ధన = ధనమును; ప్రదానంబునన్ = ఇచ్చుటద్వారా; త్రుప్తున్ = సంతృప్తునిగా; కావించి = చేసి; **పరీక్షిన్నికటంబునకు** - పరీక్షిత్ = పరీక్షిత్తు యొక్క; నికటంబున్ = నగరమున; కున్ = కు; **రాకుండునట్లొనర్చి** - రాకుండున్ = రాకుండెడి; అట్లు = విధముగ; ఒనర్చి = చేసి; **యంతటఁబరీక్షిన్మహారాజు** - అంతట =

పిమ్మట; పరీక్షిత్ = పరీక్షిత్తు; మహారాజు = మహారాజు; చెంతనున్నవారల - చెంతన = వద్ద, సన్నిహితముగ; ఉన్న = ఉన్నట్టి; వారల = వారి; చేతికొక్క - చేతి = చేతి; కిన్ = కి; ఒక్క = ఒకానొక; ఫలంబిచ్చి - ఫలంబున్ = పండును; ఇచ్చి = ఇచ్చి; చనిన = వెళ్ళిపోగా; వారా - వారు = వారు; ఆ = ఆ; ఫలంబు - ఫలంబున్ = పండును; రాజునకిచ్చిననతండా - రాజున్ = రాజున; కిన్ = కు; ఇచ్చినన్ = ఇవ్వగా; అతండు = అతను; ఆ = ఆ యొక్క; ఫలంబునాస్వాదించినంగ్రిమి - ఫలంబున్ = పండును; ఆస్వాదించినన్ = రుచిచూడగానే; క్రిమి = పురుగు; రూపంబుననందుండి - రూపంబునన్ = రూపములో; అందుండి = దానిలోనుండి; వెడలి = బయటకొచ్చి; మహాభయంకరరూపంబునంగాకోదరంబై - మహా = మిక్కిలి; భయంకర = భయంకరమైన; రూపంబునన్ = ఆకృతితో; కాకోదరంబు = సర్పముగా {కాకోదరము - 1కుటిలగమనముగల ఉదరము(పొట్ట)గలది 2కాకివంటి పొట్టగలది. సర్పము (విద్యార్థికల్పతరువుపుట313)}; ఐ = అయ్యి; రాజుంగఱచిననతండునా - రాజున్ = రాజును; కఱచినన్ = కాటువేయగా; అతండు = అతను; ఆ = ఆ యొక్క; క్షణంబ = క్షణములోనే; విషాగ్నిచే - విషా = విషము అనెడి; అగ్ని = నిప్పు; చేన్ = చేత; భస్మీభూతుండయ్యెనట్టి - భస్మీభూతుండు = కాలిపోయినవాడు; అయ్యెన్ = అయిపోయెను; అట్టి = ఆ యొక్క ; యవసరంబున - అవసరంబున = సమయమునందు; భూమ్యంతరిక్షంబులనుండు - భూమి = భూలోకమున; అంతరిక్షంబునన్ = ఆకాశములోన; ఉండు = ఉండెడి; నిఖిలప్రాణులాశ్చర్యకరంబగు - నిఖిల = సర్వ; ప్రాణులున్ = జీవులు; ఆశ్చర్యకరంబు = ఆశ్చర్యకరము; అగు = ఐన; తన్మరణంబుగని - తత్ = అతని; మరణంబున్ = చావును; కని = చూసి; హాహారవంబులు = హాహాకారశబ్దములు; సేసిరంతన్ - చేసిరి = చేసారు; అంతన్ = పిమ్మట; ఈ = ఈ; యర్థంబునతని - అర్థంబునన్ = కారణముచేత; అతని = అతని యొక్క; తనయుండైన - తనయుండు = కొడుకు; ఐన = అయిన; జనమేజయుండు = జనమేజయుడు; విని = తెలిసికొని; క్రోధావేశంబున - క్రోధ = కోపమువలని; ఆవేశంబునన్ = ఆవేశముతో; సర్వప్రళయంబగునట్లు - సర్వ = సర్వములన్ని; ప్రళయంబు = నాశనము; అగునట్లు = కావాలని; యజ్ఞంబు = యజ్ఞమును; సేయుచుండ - చేయుచుండన్ = చేస్తుండగా; సహస్రసంఖ్యలుగల - సహస్రసంఖ్యలు = వేలకొలది; కల = ఉన్న; సర్పంబులు = పాములన్ని; హతంబులయ్యెనా - హతంబులు = చనిపోయినవి; అయ్యెన్ = అయిపోయినవి; ఆ = ఆ; సమయంబునఁదక్షకుండు - సమయంబునన్ = సమయమునందు; తక్షకుండు = తక్షకుడు; రాక = రాకుండా; వాసవాలయంబుననుండుట - వాసవ = ఇంద్రుని {వాసవుడు - వసువులు (రత్నములు) కలవాడు , ఇంద్రుడు}; ఆలయంబునన్ = ఇంటిలో; ఉండుట = ఉండుటను; యెఱింగి - ఎఱింగి = తెలిసికొని; సహేంద్రతక్షకాయానుబ్రూహి - సహేంద్ర = ఇంద్రునితోపాటు; తక్షకాయా = తక్షకునికొఱకు; అనుబ్రూహి = అని చెప్పుము ; యను - అను = అనెడి; ప్రేషవాక్యంబు - ప్రేష = పిలుపు {ప్రేషవాక్యము - యజ్ఞములలో దేవతలనాహుతి గ్రహించుటకై పిలిచెడి పిలుపు }; వాక్యంబు = మంత్రము; నొడువునంతఁదక్షకసహితుండయి - నొడువు = పలికిన; అంతన్ = అంతనే; తక్షక = తక్షకుని; సహితుండు = కలిసి ఉన్నవాడు ; అయి = అయ్యి; విమానముతోనింద్రుండు - విమానము = విమానము; తోన్ = తో; ఇంద్రుండు = ఇంద్రుడు; స్థానభ్రంశంబునొంది - స్థాన = తన స్థానమునుండి; భ్రంశంబున్ = కదలిపోవుట; ఒంది = చెంది; పడుచుండనత్తఱినాంగీరసుండేతెంచి - పడుచుండన్ = పడిపోతుండగా; ఆ = ఆ; తఱిన్ = సమయమునందు;

అంగీరసుండు = అంగీరసుడు; ఏతెంచి = వచ్చి; పరీక్షిత్తనయుని = జనమేజయుని; **బహుభంగులంగీర్తించి** - బహు = అనేక; భంగులన్ = విధములుగా; కీర్తించి = స్తుతించి.

12-27-చ.| మృతియును = చావు; **జీవనంబునివి** - జీవనంబు = బతుకులు; ఇవి = ఇవి; **మేదినిలోపల** - మేదిని = భూలోకము {మేదిని - మధుకైటభుల మేధస్సు (మెదడు) చే తడపబడునది, భూమి}; లోపలన్ = అందు; **జీవకోటికిన్** - జీవ = ప్రాణులు; కోటి = అన్నిటి; కిన్ = కి; సతతము = ఎల్లప్పుడు; **సంభవించు** - సంభవించున్ = కలుగుతుండును; **సహజంబిది** - సహజంబు = సహజమైన విషయము; ఇది = ఇది; చోర = దొంగల వలన; హుతాశ = అగ్ని వలన; సర్ప = పాముల; సంహతులను = కాటులవలన; **దప్పినాఁకటనుబంచతనొందునట్టి** - దప్పిన్ = దాహమువలన; ఆకటన్ = ఆకలివలన; పంచతనొందు = చనిపోవు; అట్టి = అట్టి; **జీవుఁడున్** - జీవుడున్ = మానవుడు; **వెతలనుబూర్వకర్మ** - వెతలన్ = కష్టములను; పూర్వ = పూర్వజన్మలోచేసిన; కర్మ = పాపములవలన; **భవవేదనలొందుచుఁగుందునెప్పుడున్** - భవ = పొందిన; వేదనలు = బాధలు; ఒందుచున్ = పొందుతు; కుందున్ = కుమిలిపోతుండును; ఎప్పుడున్ = ఎప్పటికి.

12-28-వ.| **అట్లుగావుననసంఖ్యంబులైన** - అట్లు = అందు; కావునన్ = చేత; అసంఖ్యంబులు = లెక్కపెట్టలేనన్ని; ఐన = అయిన; దందశూకంబులు = పాములు {దందశూకము - కుత్సితమైన దంశము (కరచుట) కలది, సర్పము}; **హతంబయ్యె** - హతంబు = చనిపోయినవి; అయ్యెన్ = జరిగెను; శాంత = శాంతిపొందిన; **మానసుండవై** - మానసుండవు = మనసుకలవాడవు; ఐ = అయ్యి; **క్రోధంబు** - క్రోధంబున్ = కోపమును; **వర్జింపుమనిన** - వర్జింపుము = వదలిపెట్టుము; అనిన = అనగా; **గురూపదిష్ట** - గురు = గురువుచేత; ఉపదిష్ట = ఉపదేశించిన; **ప్రకారంబున** - ప్రకారంబునన్ = ప్రకారము; **సర్పయాగంబు** - సర్పయాగంబున్ = సర్పయాగమును; మాని = విడిచిపెట్టి; **యుండెనంత** - ఉండెన్ = ఉండెను; అంత = అంతట; **దేవతలుగుసుమవృష్టిఁగురియించిరా** - దేవతలు = దేవతలు; కుసుమ = పూల; వృష్టిన్ = వాన; కురియించిరి = కురిపించారు; ఆ = ఆ; రాజన్యుండు = రాజు; **మంత్రిసమేతుండై** - మంత్రి = మంత్రులతో; సమేతుండు = కూడుకొన్నవాడు; ఐ = అయ్యి; **నగరప్రవేశంబు** - నగర = రాజధానిలో; ప్రవేశంబు = చేరుట; **సేసె** - చేసెన్ = చేసెను; బాధ్య = బాధింపదగినది; **బాధకలక్షణంబులుగల** - బాధక = బాధించునది యను ; లక్షణంబులు = లక్షణములు; కల = ఉండెడి; **విష్ణుమాయాచోదితగుణవ్యాపారంబులనాత్మ** - విష్ణుమాయ = విష్ణుమాయచే; చోదిత = ప్రేరేపింపబడిన; గుణ = గుణములందు; వ్యాపారంబులన్ = వ్యవహారములందు; ఆత్మ = ఆత్మ; **మోహపడుంగావుననట్టి** - మోహపడున్ = మోహమునకులోనగును; కావునన్ = కనుక; అట్టి = అటువంటి; **మాయావికారంబులంబరిత్యజించి** - మాయా = మాయవలని; వికారంబులన్ = ఏమరుపాటులను; పరిత్యజించి = విసర్జించి; **తదాశ్రయీకృతమానసుండై** - తత్ = తన యందే; ఆశ్రయీకృత = ఆశ్రయించినట్టి; మానసుండు = మనసుకలవాడు; ఐ = అయ్యి; **వర్తించుచు** - వర్తించుచున్ = మెలగుచు; **పరనిందసేయక** - పరనింద = ఇంతరులనిందించుట; చేయక = చేయకుండ; వైరంబు = శత్రుభావము; వర్జించి = విడిచిపెట్టి; **భగవత్పాదాంభోజభక్తి** - భగవత్ = భగవంతుని; పద = పాదములనెడి; అంభోజ = పద్మముల ఎడ {అంభోజము - నీటి యందు పుట్టినది , పద్మము}; భక్తి = భక్తి; **సంయుక్తుండై** - సంయుక్తుండు = కలవాడు; ఐ = అయ్యి;

**తిరుగునతండు** - తిరుగున్ = వర్తించును; అతండు = అతను; **హరిపదంబుఁజేరునని** - హరిపదంబున్ = వైకుంఠమును; చేరున్ = చేరుకుంటాడు; అని = అని; చెప్పి = చెప్పి; **వెండియు** - వెండియున్ = మరల; సూతుండు = సూతుడు; పరమ = మిక్కిలి; హర్ష = ఆనందముతో; **సమేతుండై** - సమేతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **శౌనకునకిట్లనియె** - శౌనకున్ = శౌనకుని; కున్ = కి; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

12-29-క.| **ధారుణిఁబారాశర్యునకార్యులు** - ధారుణిన్ = భూలోకమున; పారాశర్యున్ = వ్యాసుని {పారాశర్యుడు - పరాశరుని పుత్రుడు, వ్యాసుడు}; కున్ = కి; ఆర్యులు = పూజ్యులు; **పైలుఁడు** - పైలుడు = పైలుడు; సుమంతు = సుమంతుడు; జైమిని = జైమిని అనెడి ; మునులున్ = ఋషులు; **ధీరుఁడు** - ధీరుడు = ధీసంపన్నుడు; **వైశంపాయనుఁడారయ** - వైశంపాయనుండు = వైశంపాయనుడు; ఆరయ = చూడగా; నలువురును = నలుగురు (4); **శిష్యులై** - శిష్యులు = శిష్యులు; ఐ = అయ్యి; **యుండిరొగిన్** - ఉండిరి = ఉన్నారు; ఒగిన్ = చక్కగా.

12-30-వ.| వారలు = వారు; **ఋగ్యజుస్సామాధర్వంబులనియెడు** - ఋక్ = ఋగ్వేదము; యజుర్ = యజుర్వేదము; సామ = సామవేదము; అధ్వరంబులు = అధర్వణవేదములు; అనియెడు = అనెడు; నాలుగు = నాలుగు; **వేదంబుల** - వేదంబులన్ = వేదములను; **వ్యాసోపదిష్టక్రమంబున** - వ్యాస = వ్యాసునిచే; ఉపదిష్ట = బోధించిన; క్రమంబునన్ = ప్రకారమే వరుసగా; **లోకంబులంబ్రవర్తింపఁజేసిరని** - లోకంబులన్ = లోకమునందు; ప్రవర్తింపన్ = ప్రచారమగునట్లు; చేసిరి = చేసారు; అని = అని; **చెప్పిననా** - చెప్పినన్ = తెలుపగా; ఆ = ఆ; **క్రమంబెట్లని** - క్రమంబు = క్రమము; ఎట్లు = ఏవిధము; అని = అని; **శౌనకుండడిగిన** - శౌనకుండు = శౌనకుడు; అడిగిన = ప్రశ్నించగా; సూతుండు = సూతుడు; **సెప్పందొడంగెనాదియందుఁజతుర్ముఖుని** - చెప్పన్ = చెప్పుట; తొడంగె = మొదలిడెను; ఆది = మొట్టమొదట; అందున్ = లో; చతుర్ముఖుని = బ్రహ్మదేవుని {చతుర్ముఖుడు - నాలుగు ముఖములు కలవాడు , బ్రహ్మ}; **హృదయంబుననొక** - హృదయంబునన్ = హృదయమునందు; ఒక = ఒకానొక; **నాదంబుద్భవించెనది** - నాదంబు = నాదము, శబ్దము; ఉద్భవించెన్ = పుట్టింది; అది = అది; **వృత్తినిరోధంబువలన** - వృత్తి = వర్తనమును; నిరోధంబు = అడ్డగించుట; వలన = వల్ల; మూర్తీభవించి = రూపము ధరించి; **వ్యక్తంబుగాఁగనుపట్టెనట్టి** - వ్యక్తంబు = స్పష్టముగ; కన్ = అగునట్లు; కనుపట్టెన్ = గోచరించెను; అట్టి = అటువంటి; **నాదోపాసనవలన** - నాద = నాదమును, ధ్వనిని; ఉపాసన = ఉపాసించుట; వలన = వల్ల; **యోగిజనంబులు** - యోగి = యోగులు; జనంబులు = జనవారు; **నిష్పాపులై** - నిష్పాపులు = పాపరహితులు; ఐ = అయ్యి; **ముక్తినొందుదురందునోంకారంబు** - ముక్తిన్ = మోక్షమును; ఒందెదరు = పొందుతారు; అందున్ = దానిలోనే; ఓంకారంబు = ఓంకారము; **జనియించెనదియె** - జనియించెన్ = పుట్టినది; అదియె = అదె; **సర్వమంత్రోపనిషన్మూలభూత** - సర్వ = అన్ని; మంత్ర = మంత్రాలకు; ఉపనిషత్ = ఉపనిషత్తులకు; మూలభూత = మూలాధారము; **యగు** - అగు = ఐన; వేదమాత = వేదములకుమాతృక; **యని** - అని = అని; **చెప్పంబడునా** - చెప్పంబడును = చెప్పబడింది; ఆ = ఆ; **యోంకారంబు** - ఓంకారంబు = ఓంకారము; **త్రిగుణాత్మకంబై** - త్రిగుణాత్మకము = మూడుగుణాలు కలది; ఐ = అయింది; **యకారోకారమకారంబులనెడు** - అకార = అకారము; ఉకార = ఉకారము; మకారంబులు = మకారము; అనెడు = అను;

త్రివర్ణరూపంబై - త్రివర్ణ = మూడు వర్ణములకల ; రూపంబు = ఆకృతికలది; ఐ = అయ్యి; ప్రకాశించుచుండెనంత - ప్రకాశించుచుండెన్ = ప్రకాశిస్తోంది; అంత = పిమ్మట; భగవంతుండగునజుండా - భగవంతుండు = భగవంతుడు; అగు = ఐన; అజుండు = బ్రహ్మదేవుడు {అజుడు - పుట్టుకలేనివాడు, బ్రహ్మ}; ఆ = ఆ; ప్రణవంబువలన - ప్రణవంబు = ఓంకారము; వలన = వలన; స్వరస్పర్శాంతస్థోష్మాది - స్వర = స్వరములు {స్వరములు - అకారాది, అచ్చులు, అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఓ ఐ ఔ ఇవి చతుర్దశ (14) స్వరాలు}; స్పర్శ = స్పర్శములు {స్పర్శములు - క నుండి మ వరకు కలవి ఇవి ఐదేసి చొప్పున ఐదు వర్గములుగా ఉంటాయి (1క ఖ గ ఘ ఙ 2చ ఛ జ ఝ ఞ 3ట ఠ డ ఢ ణ 4త థ ద ధ న 5ప ఫ బ భ మ)}; అంతస్థ = అంతస్థములు {అంతస్థములు - య ర ల వలు}; ఊష్మ = ఊష్మములు {ఊష్మములు - శ ష స హలు}; ఆది = మున్నగు; లక్షణ = లక్షణాలతో; లక్షితంబగునక్షర - లక్షితంబు = కూర్చబడినవి; అగు = ఐన; అక్షర = అక్షరముల; సమమ్నాయంబుగల్పించి - సమమ్నాయంబున్ = సమూహమును; కల్పించి = ఏర్పరచి; తత్సహాయ్యంబునందన - తత్ = వాని; సహాయ్యంబునన్ = సాయముతో; తన = అతని; వదనచతుష్టయంబువలన - వదనచతుష్టయంబు = నాలుగు ముఖముల ; వలన = నుండి; వేదచతుష్టయంబుగలుగంజేసెనంతనతనిపుత్రులగు - వేదచతుష్టయంబున్ = చతుర్వేదములను {చతుర్వేదములు - 1ఋగ్వేదము 2యజుర్వేదము 3సామవేదము 4అధర్వణవేదము}; కలుగన్ = కలుగ; చేసెను = చేసెను; అంతన్ = పిమ్మట; అతని = అతని; పుత్రులు = కుమారులు; అగు = ఐన; బ్రహ్మవాదులా - బ్రహ్మవాదులు = బ్రహ్మర్షులు; ఆ = ఆ; వేదంబులందదుపదిష్ట - వేదంబులన్ = వేదములను; తత్ = అలా; ఉపదిష్ట = ఉపదేశించిన; ప్రకారంబుగానభ్యసించి - ప్రకారంబున్ = విధముగ; అభ్యసించి = అభ్యాసము చేసి; యాక్రమంబున - ఆ = ఆ; క్రమంబునన్ = విధముగనే; వారలుదమ - వారలు = వారు; తమ = వారి యొక్క; శిష్యపరంపరలకునుపదేశించిరట్లు - శిష్య = శిష్యుల; పరంపరల = వరుసల; కున్ = కి; ఉపదేశించిరి = బోధించారు; అట్ల = ఆ విధముగ; వేదంబులు = వేదములు; సమగ్రంబుగాఁబ్రతియుగంబున - సమగ్రంబుగా = మొత్తం అంతా ; ప్రతి = అన్ని; యుగంబునన్ = యుగమునందు; మహర్షులచేనభ్యసింపంబడియెనట్టి - మహా = గొప్ప; ఋషులు = ఋషులు; చేన్ = చేత; అభ్యసింపబడియెను = అభ్యాసము చేయబడినవి; అట్టి = అటువంటి; వేదంబులు = వేదములు; సమగ్రంబుగఁబఠియింపనశక్తులగు - సమగ్రంబుగా = అంతటిని; పఠియింప = చదువుటకు; అశక్తులు = సామర్థ్యము లేనివారు; అగు = ఐన; వారలకు - వారలు = వారి; కున్ = కి; సాహాయ్యంబు = సాయము; సేయుటకై - చేయుట = చేయుట; కై = కోసము; ద్వాపరయుగాదియందు - ద్వాపరయుగ = ద్వాపరయుగపు; ఆది = ప్రారంభము; అందున్ = లో; భగవంతుండు - భగవంతుడు = భగవంతుడు; సత్యవతీదేవి = సత్యవతీదేవి; యందుఁబరాశరమహర్షికి - అందున్ = గర్భమున; పరాశర = పరాశర; మహా = గొప్ప; ఋషి = ఋషి; కిన్ = కి; సుతుండై - సుతుండు = పుత్రుడు; ఐ = అయ్యి; యవతరించి - అవతరించి = పుట్టి; యా - ఆ = ఆ; వేదరాశింగ్రమమ్మున - వేద = వేదముల; రాశిన్ = కలిసి ఉన్న మొత్తమును; క్రమమ్మునన్ = వరుస ప్రకారముగా; ఋగ్యజుస్సామాధర్వంబులన - ఋక్ = ఋగ్వేదము; యజుః = యజుర్వేదము; సామ = సామవేదము; అధర్వంబులు = అధర్వణవేదములు; అన = అనెడి; నాలుగు = నాలుగు (4); విధంబులుగ = విభాగములుగ; విభజించి = విడదీసి; పైల = పైలుడు; వైశంపాయన = వైశంపాయనుడు; జైమిని = జైమిని; సుమంతులనియెడు - సుమంతులు = సుమంతుడులు; అనియెడు = అనెడి; శిష్యవరులకుఁగ్రమంబుగనా - శిష్య =

శిష్యులలో; వరులు = ఉత్తములు; కున్ = కుమారులు; క్రమంబునన్ = వరుసగా; ఆ = ఆ; **వేదంబులనుపదేశించెనందుబైలమహర్షి** - వేదంబులన్ = వేదములను; ఉపదేశించెన్ = బోధించెను; పైల = పైలుడు అను; మహర్షి = మహర్షి; **సేకొన్న** - చేకొన్న = చేపట్టిన; **ఋగ్వేదంబనంతంబులగు** - ఋగ్వేదంబు = ఋగ్వేదము; అనంతంబులు = అపరిమితమైనట్టివి; అగు = ఐన; **ఋక్కులతోఁజేరి** - ఋక్కులు = ఋక్కులు {ఋక్కులు - ఋగ్వేదభాగవిశేషం}; తోన్ = తోటి; చేరి = కూడి; **యుండుటంజేసి** - ఉండుటన్ = ఉండుట; చేసి = వలన; బహ్వృచశాఖ = బహ్వృచశాఖ; **యని** - అని = అని; **చెప్పంబడునంతనా** - చెప్పంబడును = అంటారు; అంతన్ = పిమ్మట; ఆ = ఆ; **పైలుండింద్రప్రమితికి** - పైలుండు = పైలుడు; ఇంద్రప్రమితి = ఇంద్రప్రమితి; కిన్ = కి; **భాష్కలునకునుపదేశించె** - భాష్కలున్ = భాష్కలుని; కున్ = కి; ఉపదేశించెన్ = బోధించెను; **బాష్కలుండా** - భాష్కలుండు = భాష్కలుడు; ఆ = ఆ; **సంహితంజతుర్విధంబులుఁగావించి** - సంహితన్ = వేదభాగమును; చతుర్ = నాలుగు (4); విధంబులున్ = భాగములుగ; కావించి = చేసి; **శిష్యులగు** - శిష్యులు = శిష్యులు; అగు = ఐన; బోధ్యుండు = బోధ్యుడు; **యాజ్ఞవల్క్యుండుఁబరాశరుండునగ్నిమిత్రుండునను** - యాజ్ఞవల్క్యుండు = యజ్ఞవల్కుని కొడుకు; పరాశరుండున్ = పరాశరుడు; అను = అనెడి; **వారికినుపదేశించెనింద్రప్రమితిదన** - వారి = వారల; కిన్ = కి; ఉపదేశించెన్ = బోధించెను; ఇంద్రప్రమితి = ఇంద్రప్రమితి; తన = అతని; **సంహిత** - సంహితన్ = వేదభాగమును; **మాండూకేయునకుపదేశించె** - మాండూకేయున్ = మాండూకేయున; కున్ = కు; ఉపదేశించెన్ = బోధించెను; మాండూకేయుండు = మాండూకేయుడు; **దేవమిత్రుండనువానికింజెప్పెనతనికి** - దేవమిత్రుండు = దేవమిత్రుడు; అను = అనెడి; వాని = అతని; కిన్ = కి; చెప్పెన్ = ఉపదేశించెను; అతని = అతని; కిన్ = కి; **సౌభర్యాది** - సౌభరి = సౌభరి; ఆది = మున్నగు; **శిష్యులనేకులై** - శిష్యులు = శిష్యులు; అనేకులు = చాలామంది; ఐ = ఉండి; **ప్రవర్తిల్లిరందు** - ప్రవర్తిల్లిరి = ప్రవృద్ధిచెందిరి; అందున్ = వారిలో; **సౌభరిసుతుండు** - సౌభరి = సౌభరి; సుతుండు = పుత్రుడు; **శాకల్యుండుదానభ్యసించిన** - శాకల్యుండు = శాకల్యుడు; తాన్ = అతను; అభ్యసించిన = నేర్చుకొన్న; **శాఖనైదు** - శాఖన్ = భాగమును; ఐదు = ఐదు ( 5); విధంబులుగ = విభాగములుగ; విభజించి = విడదీసి; వాత్స్యుండు = వాత్స్యుడు; మౌద్గల్యుండు = మౌద్గల్యుడు; శాలీయుండు = శాలీయుడు; గోముఖుండు = గోముఖుడు; **శిశిరుండనెడు** - శిశిరుండు = శిశిరుడు; అనెడు = అను; **శిష్యులకుపదేశించెనంత** - శిష్యులు = శిష్యులు; కున్ = కు; ఉపదేశించెన్ = బోధించెను; అంత = పిమ్మట; జాతుకర్ణి = జాతుకర్ణుడు; **యనువానికి** - అను = అనెడి; వాని = అతని; కిన్ = కి; **వారుపదేశింపనతండు** - వారు = వారు; ఉపదేశింపన్ = బోధించగా; అతండు = అతను; బలాకుండు = బలాకుడు; పైంగుండు = పైంగుడు; వైతాళుండు = వైతాళుడు; **విరజుండనువారికుపదేశించెనదియునుంగాక** - విరజుండు = విరజుడు; అను = అనెడి; వారి = వారల; కున్ = కు; ఉపదేశించెన్ = బోధించెను; అదియును = అంతే; కాక = కాకుండా; మున్ను = పూర్వము; వినిపించిన = చెప్పిన; బాష్కలుని = బాష్కలుని; **కుమారుండైన** - కుమారుండు = పుత్రుడు; ఐన = అయిన; బాష్కలి = బాష్కలి; **వాలఖిల్యాఖ్యసంహితనుబాలాయని** - వాలఖిల్య = వాలఖిల్య; ఆఖ్య = పేరుగల; సంహితను = సంహితను; బాలాయని = బాలాయని; గార్గ్యుండు = గార్గ్యుడు; **కాసారుండనువారలకుంజెప్పెనిత్తెఱంగున** - కాసారుండు = కాసారుడు; అను = అనెడి; వారల = వారి; కున్ = కి; చెప్పెన్ = బోధించెను; ఈ = ఈ; తెఱంగునన్ = విధముగ; **బహ్వృచసంహితలనేక** -

బహ్వృచశాఖ = బహ్వృచశాఖ; సంహితలు = సంహితలు; అనేక = బహు; **ప్రకారంబులంబూర్వోక్త** - ప్రకారంబులన్ = ప్రకారములుగా; పూర్వ = ముందు; ఉక్త = చెప్పిన; **బ్రహ్మర్షులచే** - బ్రహ్మర్షులు = బ్రహ్మర్షులు; చేన్ = చేత; ధరియింపంబడె = చేపట్టబడినవి; **యజుర్వేదధరుండగు** - యజుర్వేద = యజుర్వేదము; ధరుండు = ఉపదేశంపొందినవాడు; అగు = ఐన; వైశంపాయనుని = వైశంపాయనుని; **శిష్యసంఘంబు** - శిష్య = శిష్యులు; సంఘంబు = అందరు; నిఖిల = సర్వ; **క్రతువులనాధ్వర్యకృత్యంబుచేఁదేజరిల్లరి** - క్రతువుల = యాగముల; అధ్వర్య = తంత్రములునడపుట; కృత్యంబున్ = చేయించుట; చేన్ = ద్వారా; తేజరిల్లిరి = ప్రసిద్ధిపొందారు; **మఱియునతనిశిష్యుఁడగు** - మఱియును = మరియు; అతని = అతని యొక్క; శిష్యుడు = శిష్యుడు; అగు = ఐన; యాజ్ఞవల్క్యుండు = యాజ్ఞవల్క్యుడు; **గుర్వపరాధంబు** - గురువు = గురువు పట్ల; అపరాధంబు = అపరాధము; **సేసినసా** - చేసినన్ = చేయగా; ఆ = ఆ; గురువు = గురువు; **కుపితుండై** - కుపితుండు = కోపము వచ్చినవాడు; ఐ = అయ్యి; **యధీతవేదంబుల** - అధీతి = నేర్చుకొన్న; వేదంబులు = వేదములను; **మరలందనకిచ్చి** - మరలన్ = వెనుకకి; తన = అతని; కిన్ = కి; ఇచ్చి = ఇచ్చేసి; **పొమ్మనిననతండుదానుజదివిన** - పొమ్ము = వెళ్ళుము; అనినన్ = చెప్పగా; అతండు = అతను; తాను = తాను; చదివిన = నేర్చుకొన్న; **యజుర్గణంబునుదదుక్తక్రమంబునఁగ్రక్కనవి** - యజుర్గణంబునున్ = యజుస్సంహితలను; తత్ = ఆ; ఉక్త = చెప్పబడిన; క్రమంబునన్ = క్రమంలోనే; క్రక్కన్ = వమనంచేయగా; అవి = అవి; **రుధిరాక్తంబగు** - రుధిరాక్తంబు = రక్తసిక్తమైనవి; అగు = ఐన; **రూపంబుదాల్చిన** - రూపంబు = రూపమును; తాల్చినన్ = ధరించగా; **యజుర్గణాధిష్ఠిత** - యజుర్గణ = యజుర్మంత్రగణముల; అధిష్టిత = అధిష్టించి ఉండు; **శాఖాధిదేవతలు** - శాఖా = సంహితలకు; అధిదేవతలు = అధిష్టానదేవతలు; **తిత్తిరిపక్షులై** - తిత్తిరిపక్షులు = తిత్తిరిపక్షులు; ఐ = రూపములు దరించి ; వానిని = వాటిని; **భుజియించిరి** - భజియించిరి = తిన్నారు; **దానంజేసి** - దానన్ = అందు; చేసి = వల్ల; **యా** - ఆ = ఆ; శాఖలు = సంహితలు; **తైత్తిరీయంబులయ్యెనంత** - తైత్తిరేయంబులు = తైత్తిరేయములు; అయ్యెన్ = అయినవి; అంత = పిమ్మట; నిర్వేది = వేదములేనివాడు; **యగునా** - అగు = ఐన; ఆ = ఆ యొక్క ; **యాజ్ఞవల్క్యుండపరిమిత** - యాజ్ఞవల్క్యుండు = యాజ్ఞవల్క్యుడు; అపరిమిత = అంతులేని; **నిర్వేదంబునొంది** - నిర్వేదంబున్ = నిర్వేదమును {**నిర్వేదము - తత్వజ్ఞాన దుఃఖేర్ష్యాదుల చేతగలుగు హేయత్వ బుద్ధి** }; ఒంది = పొంది; **యుగ్రతపంబున** - ఉగ్ర = భయంకరమైన; తపంబునన్ = తపస్సుచేత; సూర్యుని = సూర్యుడిని; **సంతుష్టుంగావింపనతండు** - సంతుష్టున్ = తృప్తిచెందినవాని; కావింపన్ = చేయగా; అతండు = అతను; సంతసిల్లి = సంతోషించి; **హయరూపంబుఁదాల్చి** - హయ = అశ్వ; రూపంబున్ = రూపమును; తాల్చి = ధరించి; **యజుర్గణంబునతనికుపదేశించెగావుననది** - యజుర్గణంబున్ = యజుర్మంత్రసంహితలను; అతని = అతని; కిన్ = కి; ఉపదేశించెన్ = బోధించెను; కావున = అందుచేత; అది = అది; వాజసనేయశాఖ = వాజసనేయశాఖ; **యని** - అని = అని; **వాక్రువ్వంబడెనంతనా** - వాక్రువ్వంబడెన్ = పేరుబడెను; అంతన్ = పిమ్మట; ఆ = ఆ; **యజుర్గణంబు** - యజుర్గణంబున్ = యజుస్సంహితలను; కాణ్వ = కాణ్వులు; **మాధ్యందినాదులచేనభ్యసింపంబడెనిట్లు** - మాధ్యందిన = మాధ్యందినులు; ఆదులు = మున్నగువారి; చేన్ = చేత; అభ్యసింపంబడెన్ = అభ్యసించారు; ఇట్లు = ఈ విధముగ; యజుర్వేదంబు = యజుర్వేదము; **లోకంబునఁబ్రవర్తిల్లె** - లోకంబునన్ = ప్రపంచమునందు; ప్రవర్తిల్లెన్ = ప్రవృద్ధిచెందినది; **సామవేదాధ్వేత** - సామవేద = సామవేదమును; అధ్వేత = అభ్యసించినవాడు; **యగు** - అగు = ఐన;

**జైమినిమహర్షిదన** - జైమిని = జైమిని; మహర్షి = మహర్షి; తన = అతని; **సుతుండగు** - సుతుండు = కొడుకు; అగు = ఐన; **సుమంతునికినుపదేశించెనతఁడు** - సుమంతుని = సుమంతుని; కిన్ = కి; ఉపదేశించెన్ = బోధించెను; అతండు = అతను; **సుకర్ముండను** - సుకర్ముండు = సుకర్ముడు; అను = అనెడి; తన = అతని; **సుతునకుఁదెలిపెనతండా** - సుతున్ = కొడుకున; కున్ = కు; తెలిపెన్ = బోధించెను; అతండు = అతను; ఆ = ఆ; వేదమును = వేద సంహితలను ; **సహస్రశాఖలుగా** - సహస్ర = వెయ్యి (1000), అనేక; శాఖలు = భాగములు; కాన్ = అగునట్లు; విభజించి = విడదీసి; కోసలుని = కోసలుని యొక్క ; **కుమారుండైన** - కుమారుండు = కొడుకు; ఐన = అగు; **హిరణ్యనాభునికినిదన** - హిరణ్యనాభుని = హిరణ్యనాభుని; కిని = కి; తన = తన యొక్క; **కుమారుండగు** - కుమారుండు = కొడుకు; అగు = ఐన; పౌష్పంజి = పౌష్పంజి; **యనువానికినుపదేశించెనంత** - అను = అనెడి; వాని = వాని; కిని = కి; ఉపదేశించెన్ = బోధించెను; అంతన్ = పిమ్మట; **వారిరువురును** - వారు = వారు; ఇరువురును = ఇద్దరు (2); **బ్రహ్మవేత్తలగునావంత్యులునుదీచ్యులనునేనూర్గురికినుపదేశించి** - బ్రహ్మవేత్తలు = బ్రహ్మ జ్ఞానులు; అగు = ఐన; ఆవంత్యులును = ఆవంత్యులు; ఉదీచ్యులు = ఉదీచ్యులు; అను = అనెడి; ఏనూర్గురు = ఐదువందలమంది (500); కిన్ = కి; ఉపదేశించి = బోధించి; వారిని = వారిని; **సామవేదపారగులంగాఁజేసిరిట్లు** - సామవేద = సామవేదమునందు; పారగులన్ = పారంగతుడు, బహునేర్పరి; కాన్ = అగునట్లు; చేసిరి = చేసిరి; అట్లు = అలా; సామవేదంబు = సామవేదము; **లోకంబున** - లోకంబునన్ = లోకమంతట; **వినుతినొందె** - వినుతి = ఖ్యాతి; ఒందెన్ = పొందినది; **మఱియునధర్వవేత్త** - మఱియును = ఇంక; అధర్వవేత్త = అధర్వణవేదంనేర్చినవాడు; **యగు** - అగు = ఐన; **సుమంతుమహర్షి** - సుమంత = సుమంతుడను; మహర్షి = మహర్షి; **దానిందన** - దానిన్ = దానిని; తన = అతని; **శిష్యునకుపదేశింపనతండు** - శిష్యున = శిష్యుని; కున్ = కి; ఉపదేశింపన్ = బోధించగా; అతండు = అతను; వేదదర్శుండు = వేదదర్శుడు; **పథ్యుండను** - పథ్యుండు = పథ్యుడు; అను = అనెడి; **శిష్యులకుపదేశించెనందు** - శిష్యులు = శిష్యుల; కున్ = కు; ఉపదేశించెన్ = బోధించెను; అందున్ = వారిలో; **వేదదర్శుఁడనువాఁడు** - వేదదర్శుండు = వేదదర్శుడు; అను = అనే; వాడు = అతను; శౌల్కాయని = శౌల్కాయని; బ్రహ్మబలి = బ్రహ్మబలి; నిర్దోషుండు = నిర్దోషుడు; **పిప్పలాయనుండనువారలకునుబథ్యుండనువాఁడు** - పిప్పలాయనుండు = పిప్పలాయనుడు; అను = అనే; వారల = వారి; కున్ = కి; పథ్యుండు = పథ్యుడు; అను = అనే; వాడు = అతను; కుముదుండు = కుముదుడు; శునకుండు = శునకుడు; జాబాలి = జాబాలి; **బభ్రువంగిరసుండు** - బభ్రువు = బభ్రువు; అంగిరసుండు = అంగిరసుడు; **సైంధవాయనుండనువారలకునుపదేశించి** - సైంధవాయనుండు = సైంధవాయనుడు; అను = అనెడి; వారలు = వారి; కున్ = కి; ఉపదేశించి = బోధించి; **ప్రకాశంబునొందించెనిత్తెఱంగుననధర్వవేదంబు** - ప్రకాశంబు = ప్రాకటము; ఒందించెన్ = పొందించెను; ఈ = ఈ; తెఱంగునన్ = విధముగ; అధర్వవేదంబు = అధర్వణవేదము; **వృద్ధినొందెఁనిట్లఖిల** - వృద్ధిని = అభివృద్ధి; ఒందెన్ = చెందెను; ఇట్లు = ఈ విధముగ ; అఖిల = సమస్తమైన; **వేదంబుల** - వేదంబులన్ = వేదములు యొక్క; **యుత్పత్తిప్రచార** - ఉత్పత్తి = ఉత్పత్తిచెందుట; ప్రచార = వ్యాప్తిచెందుటల యొక్క; **క్రమంబులెఱింగించితినింకంబురాణక్రమంబెట్టులనిన** - క్రమంబులున్ = విధానమును; ఎఱింగించితిని = తెలిపితిని; ఇంకన్ = ఇక; పురాణ = పురాణముల; క్రమంబు = విషయములు; ఎట్టులు = ఏవిధము; అనినన్ = అన్నచో; **వినిపింతు** -

వినిపింతున్ = చెప్పెదను; వినుము = వినుము; లోకంబునఁబురాణప్రవర్తకులనంబ్రసిద్ధులగు - లోకంబునన్ = లోకంలో; పురాణ = పురాణపఠనములు; ప్రవర్తకులు = చక్కగానడుపువారు; అనన్ = అనగా; ప్రసిద్ధులు = పేరుపొందినవారు; అగు = ఐన; త్రయ్యారుణి = త్రయ్యారుణి; కశ్యపుండు = కశ్యపుడు; సావర్ణి = సావర్ణి; యకృతవ్రణుండు - అకృతవ్రణుండు = అకృతవర్ణుడు; వైశంపాయనుండు = వైశంపాయనుడు; హారితుండనునార్గురు - హారితుండు = హారితుడు; అను = అనెడి; ఆర్గురున్ = ఆరుగురు (6); మజ్జనకుండును - మత్ = మా యొక్క; జనకుండును = తండ్రి; వ్యాసశిష్యుండునునగు - వ్యాస = వ్యాసుని; శిష్యుండును = శిష్యుడు; అగు = ఐన; రోమహర్షణునివలన - రోమహర్షణుని = రోమహర్షణుని; వలన = నుండి; గ్రహించిరట్టి - గ్రహించిరి = నేర్చుకొన్నారు; అట్టి = అటువంటి; పురాణంబు = పురాణము; సర్గాది = సర్గమొదలగు {పురాణ దశలక్షణములు - సర్గాది - 1సర్గము 2విసర్గము 3స్థానము 4పోషణము 5ఊతులు 6మన్వంతరములు 7ఈశానుకథలు 8నిరోధము 9ముక్తి 10ఆశ్రయము}; దశలక్షణ - దశ = పది (10); లక్షణ = లక్షణాలతో; లక్షితంబుగానుండు - లక్షితంబు = కూడియున్నది; కాన్ = అయ్యి; ఉండున్ = ఉండును; మఱియుగొందఱాపురాణంబు - మఱియున్ = ఇంకా; కొందఱు = కొంతమంది; పురాణంబు = పురాణము; పంచలక్షణ - పంచ = ఐదు (5) {పురాణ పంచ లక్షణములు - సర్గాది - 1సర్గము 2ప్రతిసర్గము 3వంశము 4మన్వంతరము 5వంశానుచరితము}; లక్షణ = లక్షణాలతో; లక్షితంబనియుఁబలుకుదురట్టి - లక్షితంబు = నియమించబడినది; అనియున్ = అని; పలుకుదురు = చెప్తారు; అట్టి = అటువంటి; పురాణ = పురాణముల; నామానుక్రమంబుఁబురాణవిదులగు - నామ = పేర్ల; అనుక్రమంబున్ = వరుసను; పురాణ = పురాణములు చెప్పుటలో; విదులు = నేర్పరులు; అగు = ఐన; ఋషులు = మునులు; సెప్పెడు - చెప్పెడు = చెప్పునట్టి; తెఱంగుననెఱింగింతు - తెఱంగునన్ = విధముగా; ఎఱింగింతున్ = తెలిపెదను; వినుము = వినుము; బ్రాహ్మంబు - బ్రహ్మంబు = బ్రహ్మపురాణము; పాద్మంబు = పద్మపురాణము; వైష్ణవంబు = విష్ణుపురాణము; శైవంబు = శివపురాణము; భాగవతంబు = శ్రీమద్భాగవతము; భవిష్యోత్తరంబు = భవిష్యోత్తరపురాణము; నారదీయంబు = నారదపురాణము; మార్కండేయంబాగ్నేయంబు - మార్కండేయంబు = మార్కండేయపురాణము; ఆగ్నేయంబు = అగ్నిపురాణము; బ్రహ్మకైవర్తంబు = బ్రహ్మకైవర్తపురాణము; లైంగంబు = లింగపురాణము; వారాహంబు = వరాహపురాణము; స్కాందంబు = స్కాందపురాణము; వామనంబు = వామనపురాణము; కౌర్మంబు = కూర్మపురాణము; మాత్స్యంబు = మత్స్యపురాణము; బ్రహ్మాండంబు = బ్రహ్మాండపురాణము; గారుడంబునను - గారుడంబున్ = గరుడపురాణము; అను = అనెడి; పదునెనిమిది = పద్దెనిమిది (18); మహాపురాణంబులు = మహాపురాణములు; మఱియునుపపురాణంబులుంగలవు - మఱియును = ఇంకా; ఉపపురాణంబులున్ = ఉపపురాణాలు కూడ; కలవు = ఉన్నాయి; వీనింలిఖించినంజదివిన - వీనిన్ = వీటిని; లిఖించినన్ = వ్రాసిన; చదివిన = పఠించిన; వినిన - వినినన్ = విన్నను; దురింతంబులడంగునని - దురితంబులు = పాపములు; అడంగును = నశించిపోవును; అని = అని; సూతుండు = సూతుడు; శౌనకాదులకుంజెప్పిన - శౌనక = శౌనకుడు; ఆదులన్ = మున్నగువారి; కున్ = కి; చెప్పిన = చెప్పగా; వారు = వారు; నారాయణగుణ - నారాయణ = హరి; గుణ = గుణములను; వర్ణనంబునుదత్కథలునుజెప్పితివింక - వర్ణనంబును = స్తుతించుట; తత్ = అతని; కథలును = కథలను; చెప్పితి = చెప్పావు; ఇంకన్ = మరి; దోషకారులుఁబాపమతులునెవ్విధంబున - దోషకారులు = పాపంచేసినవారు; పాపమతులు = పాపబుద్ధికలవారు; ఏ = ఏ;

విధంబునన్ = విధముగా; **భవాబ్ధిందరింతురా** - భవ = సంసార; అబ్ధిన్ = సాగరమును; తరిందురు = దాటగలరు; ఆ = అట్టి; **క్రమంబు** - క్రమంబున్ = విధానమును; **వక్కాణింపవే** - వక్కాణింపవే = తెలుయజేయుము; **యని** - అని = అని; **యడిగినసెఱింగింపందలంచి** - అడిగినన్ = అడగ్గా; ఎఱింగింపన్ = తెలుపుదామని; తలంచి = అనుకొని; **యిట్లనియె** - ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

12-31-క.| తొల్లిటి = పూర్వపు; **యుగమునఁదపములఁ** - యుగమునన్ = యుగమునందు; తపములన్ = తప్పస్సుచేయుటలో; **బల్లిదులగు** - బల్లిదులు = సమర్థులు; అగు = ఐన; ఋషుల = మునులు యొక్క; **మహిమ** - మహిమన్ = గొప్పదనమును; **భాషింపఁగ** - భాషింపగన్ = ఉపన్యసించుచుండగా; రంజిల్లెడు = అనురాగముచెందెను; **మార్కండేయుండుల్లంబున** - మార్కండేయుండు = మార్కండేయుడు; ఉల్లంబునన్ = మనసులో; హరిని = విష్ణుమూర్తిని; నిలిపి = నిలుపుకొని; **యుడుగక** - ఉడుగక = విడువక, తగ్గక; బ్రదికెన్ = జీవించెను.

12-32-వ.| **లోకంబులుగల్పాంతసమయంబునంగబంధమయంబులయి** - లోకంబులు = సర్వలోకములు; కల్పాంత = ప్రళయకాల; సమయంబునన్ = సమయనందు; కబంధ = నీటి; మయంబులు = మయమైపోయినవి; అయి = అయ్యి; **యంధకారబంధురంబులయి** - అంధకార = చీకట్లతో; బంధురంబులు = నిండిపోయినవి; అయి = అయ్యి; **యున్నయెడనేకాకి** - ఉన్న = ఉన్నట్టి; ఎడన్ = సమయమునందు; ఏకాకి = ఒంటరిగానున్నవాడు; **యయి** - అయి = అయ్యి; **చరించుచు** - చరించుచున్ = మెలగుచు; **బాలార్కకోటి** - బాల = బాల; అర్క = సూర్యులు; కోటి = అనేకులకు సమానమైన; **తేజుండయిన** - తేజుండు = తేజస్సుగలవాడు; అయిన = ఐన; బాలుని = బాలుని యొక్క ; **హృదయంబునంబ్రవేశించి** - హృదయంబునన్ = హృదయమునందు; ప్రవేశించి = ప్రవేశించి; **యనేక** - అనేక = అనేక; సహస్ర = వేల; **వత్సరంబులుదిరిగి** - వత్సరంబులున్ = సంవత్సరములు; తిరిగి = సంచరించి; **వటపత్రశాయి** - వట = మఱ్ఱి, వటము; పత్ర = ఆకుపైన; శాయి = పరున్నస్వామి; **యయిన** - అయిన = ఐనట్టి; **యబ్బాలునిఁగ్రమ్మఱఁగనియెనని** - ఆ = ఆ; బాలుని = పిల్లవానిని; క్రమ్మఱన్ = మరల; కనియె = చూసెను; అని = అని; **చెప్పిన** - చెప్పినన్ = చెప్పగా; **శౌనకాదులు** - శౌనక = శౌనకుడు; ఆదులు = మున్నగువారు; **సూతునింగనుగొని** - సూతునిన్ = సూతుడుని; కనుంగొని = చూసి; **యా** - ఆ = ఆ; **మునీంద్రునకునీ** - ముని = మునులలో; ఇంద్రున్ = శ్రేష్ఠున; కున్ = కు; ఈ = ఇట్టి; **ప్రభావంబెట్లుగలిగెనని** - ప్రభావంబు = మహిమ; ఎట్లు = ఏ విధముగా ; కలిగెను = లభించింది; అని = అని; **యడిగిననతండిట్లనియె** - అడిగినన్ = ప్రశ్నించగా; అతండు = అతను; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

12-33-క.| భూవినుత = పరీక్షిన్మహారాజా {భూవినుతుడు - భూలోకమున కీర్తింపబడు వాడు }; **బ్రహ్మచర్యముదా** - బ్రహ్మచర్యమున్ = బ్రహ్మచర్యమును; తాన్ = అతను; వదలక = వదిలిపెట్టకుండా; **నిష్ఠచేతఁదథ్యముగాఁగన్** - నిష్ఠ = నిష్ఠ; చేతన్ = తో; తథ్యము = నిలబడినది; కాగన్ = అగునట్లు; భావించి = తలచుకొని; **హరిఁదలంచుచుఁగోవిదనుతుఁడై** - హరిన్ = విష్ణుమూర్తిని; తలంచుచు = ధ్యానించుచు; కోవిద = విబుధులచే; నుతుడు = స్తుతింపబడినవాడు; ఐ = అయ్యి; మృకండు = మృకండుడు; గుణముల = గొప్పగుణములతో; వెలసెన్ = ప్రసిద్ధికెక్కెను.

12-34-వ.| **ఇట్లుదపంబు** - ఇట్లు = ఈ విధముగ; తపంబున్ = తపస్సును; **సేయునతనికి** - చేయు = చేస్తున్న; అతని = అతని; కిన్ = కి; **హరిహరులుప్రత్యక్షంబయి** - హరి = విష్ణువు; హరులు = ఈశ్వరుడు లు ; ప్రత్యక్షంబు = సాక్షాత్కరించినవారు; అయి = అయ్యి; **వరంబడుగుమనిన** - వరంబున్ = వరము; అడుగుము = కోరుకొనుము; అనినన్ = అనగా; **గుణగణాఢ్యుండయిన** - గుణ = సుగుణముల; గణ = సముదాయములచే; ఆఢ్యుండు = సంపన్నుడు; అయిన = ఐనట్టి; **కుమారునడిగిననట్లకాక** - కుమారున్ = పుత్రుని; అడిగినన్ = కోరుకొనగా; అట్లకాక = అలాగే; **యని** - అని = అని; **యతండుగోరిన** - అతండు = అతను; కోరిన = కోరుకోన్న; **వరంబిచ్చి** - వరంబున్ = వరమును; ఇచ్చి = ప్రసాదించి; **యంతర్ధానంబునొందిరనంతరంబ** - అంతర్ధానంబు = అదృశ్యము; ఒందిరి = అయ్యిరి; అనంతరంబ = పిమ్మట; **యమ్మునికి** - ఆ = ఆ; ముని = ముని; కిన్ = కి; **మార్కండేయుండుదయించి** - మార్కండేయుండు = మార్కండేయుడు; ఉదయించి = పుట్టి; **నియమనిష్ఠాగరిష్ఠుడయి** - నియమ = నియమపాలనలో; నిష్ఠా = నిష్ఠకలిగుండుట యందు; గరిష్ఠుండు = గొప్పవాడు; అయి = అయ్యి; **యుండ** - ఉండన్ = ఉండగా; మృత్యువు = యమధర్మరాజు; **వానింబాశబద్ధుంజేసిననెదిర్చి** - వానిన్ = అతనిన్; పాశ = యమపాశమునకు; బద్ధున్ = కట్టబడినవానిగా; చేసినన్ = చేయగా; ఎదిర్చి = ఎదిరించి; మిత్తిని = మృత్యువును; ధిక్కరించి = తృణీకరించి; పదివేల = పదివేల (10,000); హాయనంబులు = సంవత్సరంబులు; **తపంబు** - తపంబున్ = తపస్సును; **సలుపనింద్రుండు** - సలుపన్ = చేయగా; ఇంద్రుండు = ఇంద్రుడు; భయంపడి = బెదిరిపోయి; **యమ్మునివరుని** - ఆ = ఆ; ముని = మునులలో; వరుని = ఉత్తముని; **యుగ్రతపంబు** - ఉగ్ర = తీవ్రమైన; తపంబున్ = తపస్సును; **భంగపఱచుటకు** - భంగపఱచుట = భంగంచేయడాని; కున్ = కోసము; **దేవతాంగనలంబంప** - దేవతాంగనలన్ = దేవతాస్త్రీలను, అప్సరలను; పంపన్ = పంపించగా; **వారేతెంచునెడఁబుష్పఫల** - వారు = వారు; ఏతెంచు = వచ్చెడి; ఎడన్ = సమయమునందు; పుష్ప = పూలతో; ఫల = పండ్లతో; భరితంబును = నిండినది; **మత్తమధుకర** - మత్త = మదించిన; మధుకర = తుమ్మెదలు; శుక = చిలుకలు; **పికాది** - పిక = కోకిలలు; ఆది = మొదలైన; **శకుంతలారవ** - శకుంతల = పక్షుల; అరావ = కూజితములతో; నిరంతర = ఎడతెగకుండ నిండిన; దిగంతరంబును = దిక్కులమధ్యప్రదేశంగలది; **జాతివైరరహిత** - జాతి = జాతిస్వతఃసిద్ధమైన; వైర = శత్రుత్వలక్షణములు; రహిత = లేని; మృగ = జంతువుల; **పక్షికుల** - పక్షి = పక్షుల; కుల = సమూహములు; సంకులంబును = నిండియున్నది; సారస = బెగ్గురుపక్షులు; చక్రవాక = చక్రవాకపక్షులు; బక = కొంగలు; క్రౌంచ = క్రౌంచపక్షులు; కారండవ = బాతులు; **కోయష్టికాది** - కోయష్టిక = కొక్కెరలు; ఆది = మున్నగు; **జలవిహంగమాకులిత** - జలవిహంగ = నీటిపక్షులచే; సమాకులిత = సందడిగా ఉన్న; **సరోవరసహస్ర** - సరోవర = సరస్సులు; సహస్ర = అనేకములతో; **సందర్శనీయంబునునగునా** - సందర్శనీయంబు = చూడచక్కగానున్నట్టిది; అగు = ఐన; ఆ = ఆ; **తపోవనంబున** - తపోవనంబునన్ = ముని ఆశ్రమప్రాంతములో; **జటావల్కలధారి** - జటా = జటలు; వల్కల = నారచీరలు; ధారి = ధరించినవాడు; **యై** - ఐ = అయ్యి; **హవ్యవాహనుండునుంబోలెఁదపంబు** - హవ్యవాహనుండును = అగ్నిదేవుని {హవ్యవాహనుడు - హవ్యములను మోసుకుపోవువాడు, అగ్ని}; బోలెన్ = వలె; తపంబున్ = తపస్సు; **సేయు** - చేయు = చేయుచున్న; **మునీంద్రునింగని** - ముని = మునులలో; ఇంద్రునిన్ = శ్రేష్ఠుని; కని = కనుగొని, చూసి; **యయ్యంగనలు** - ఆ = ఆ; అంగనలు = స్త్రీలు; **వీణావేణు** - వీణ = వీణానాదములతో; వేణు = మురళీపూరించుటలతో; వినోద = వినోదములతో; **గానంబులనలవరింప** - గానంబులన్ =

గానములతో; అలవరింపన్ = స్వాధీనపరచుకొనబోగా; మెచ్చక = మెచ్చుకోలేదు; **ధీరోదాత్తుండగునమ్మునీంద్రుని** - ధీరోదాత్తుండు = ధీరోదాత్తుడు; అగు = ఐన; ఆ = ఆ యొక్క; ముని = మునులలో; ఇంద్రునిన్ = శ్రేష్ఠుని; **గెల్వనోపక** - గెల్వన్ = జయింప; ఓపక = సమర్థులుకాక; **యింద్రుని** - ఇంద్రుని = ఇంద్రుని; **కడకుంజనిరంత** - కడ = వద్ద; కున్ = కు; చనిరి = వెళ్ళిరి; అంత = పిమ్మట; హరి = విష్ణుమూర్తి; **యతని** - అతని = అతని; **తపంబునకుఁబ్రసన్నుండై** - తపంబున్ = తపస్సున; కున్ = కు; ప్రసన్నుండు = సంతుష్టుడు; ఐ = అయ్యి; **యావిర్భవించినంగనుగొనిదేవా** - ఆవిర్భవించినన్ = ప్రత్యక్షముకాగా; కనుంగొని = చూసి; దేవా = భగవంతుడా; నీ = నీ యొక్క; **దివ్యనామస్మరణంబునంజేసి** - దివ్య = మహిమాన్వితమైన; నామ = నామమును; స్మరణంబునన్ = స్మరించుట; చేసి = తో; **యీ** - ఈ = ఈ యొక్క; **శరీరంబుతోడన** - శరీరంబు = శరీరము; తోడనన్ = తోనే; **యనేక** - అనేక = అనేకమైన; యుగంబులు = యుగాలపాటు; **బ్రదుకునట్లుగాఁజేయవే** - బ్రదుకు = జీవించు; అట్లుగా = విధముగా; చేయవే = కావింపుము; **యనినంగరుణించి** - అనినన్ = అనగా; కరుణించి = దయచూపి; **యిచ్చుటయును** - ఇచ్చుటయును = ఇచ్చెను.

12-35-తే.| జగము = లోకమున; **రక్షింప** - రక్షింపన్ = కాపాడుటకు; **జీవులఁజంప** - జీవులన్ = ప్రాణులను; చంపన్ = చంపడానికి; **మనుపఁగర్తవై** - మనుపన్ = పోషించుటకు; కర్తవు = కర్తవు; ఐ = అయ్యి; **సర్వమయుఁడవై** - సర్వ = సర్వమునందు; మయుడవు = నిండియుండువాడవు; ఐ = అయ్యి; **కానిపింతువెచట** - కానిపింతువు = గోచరింతువు; ఎచటన్ = ఎక్కడైనా; నీ = నీ యొక్క ; **మాయఁదెలియంగనెవ్వఁడోపు?** - మాయన్ = మహిమను; తెలియంగన్ = తెలిసికొనుటకు; ఎవ్వడు = ఎవరుమాత్రము; ఓపున్ = చేయగలడు; విశ్వసన్నుత = హరి {విశ్వసన్నుతుడు - లోకములచే స్తుతింపబడువాడు, విష్ణువు}; విశ్వేశ = హరి {విశ్వేశుడు - విశ్వమునకు ప్రభువు, విష్ణువు}; వేదరూప = హరి {వేదరూప - వేదములు తన రూపమైనవాడు, విష్ణువు}.

12-36-మ.| **బలభిన్ముఖ్య** - బలభిత్ = ఇంద్రుడు {బలభిత్తు - బలాసురుని ధ్వంసము చేసినవాడు , ఇంద్రుడు}; ముఖ్య = మున్నగు; **దిశాధినాథవరులున్** - దిశాధినాథ = దిక్పాలక; వరులన్ = శ్రేష్ఠులను; ఫాలాక్ష = శివుడు {ఫాలాక్షుడు - ఫాలమున (నుదుట) అక్షుడు (కన్నుగలవాడు) , శివుడు}; **బ్రహ్మాదులున్** - బ్రహ్మ = బ్రహ్మదేవుడు; ఆదులున్ = మున్నగువారు; జలజాతాక్ష = శ్రీహరీ {జలజాతాక్షుడు - జలజాతము (పద్మము) వంటి అక్షుడు (కన్నులుగలవాడు), విష్ణువు}; **పురందరాది** - పురందర = దేవేంద్రుడు {పురందరుడు - శత్రు పురములను వ్రక్కలించినవాడు, దేవేంద్రుడు}; ఆది = మున్నగు; **సురులుంజర్చించి** - సురలున్ = దేవతలుకూడ; చర్చించి = తరచిచూసినను; నీ = నీ యొక్క; **మాయలందెలియన్** - మాయలన్ = మహిమలను; తెలియన్ = తెలిసికొన; **లేరఁట** - లేరు = లేరు; అట = అట; నా = నాకు; వశంబె = సాధ్యమగునా; **తెలియన్** - తెలియన్ = తెలిసికొనుటకు; దీనార్తినిర్మూల = శ్రీహరీ {దీనార్తినిర్మూలనుడు - దీనుల ఆర్తిని నిర్మూలించువాడు, విష్ణువు}; **యుజ్జ్వలపంకేరుహపత్రలోచన** - ఉజ్జ్వలపంకేరుహపత్రలోచన = శ్రీహరీ {ఉజ్జ్వలపంకేరుహపత్రలోచనుడు - ప్రకాశవంతమైన పద్మదళాలవంటి కన్నులు గలవాడు, విష్ణువు}; గదాచక్రాంబుజాద్యంకితా = శ్రీహరీ {గదాచక్రాంబుజాద్యంకితుడు - గద చక్రము పద్మములు అలంకారముగా కలవాడు, విష్ణువు}.

12-37-వ.| అని = అని; వినుతించి = స్తుతించి; దేవా = భగవంతుడా; నీ = నీ యొక్క; మాయంజేసి - మాయన్ = మాయ; చేసి = వలన; జగంబు = భువనము; భ్రాంతంబై - భ్రాంతంబు = భ్రాంతిలోపడినది; ఐ = అయ్యి; యున్నయది - ఉన్నయది = ఉన్నది; యిదిదెలియనానతీవలయునని - ఇది = దీనిని గురించి ; తెలియన్ = స్పష్టముగా తెలియునట్లు; ఆనతీయవలయున్ = చెప్పుము; అని = అని; యడిగిననతండునెఱింగించి - అడిగినన్ = కోరగా; అతండు = అతడు; ఎఱింగించి = తెలియజేసి; చనియె - చనియెన్ = వెళ్ళిపోయెను; మునియును = ముని; శివపూజ - శివ = శివునిగురించి; పూజ = పూజలు; సేయుచు - చేయుచు = చేస్తూ; హరిస్మరణంబు - హరి = శ్రీహరిని; స్మరణంబున్ = స్మరించుట; సేయ - చేయ = చేయుట; మఱచి = మరచిపోయెను; శతవర్షంబులు - శత = వంద (100); వర్షంబులు = సంవత్సరములు పాటు; ధారాధరంబులు = మేఘములు {ధారాధరములు - నీటిధారలను ధరించునవి, మేఘములు}; ధారావర్షంబుచే - ధారా = ధారాపాతముగా; వర్షంబు = వర్షించుట; చేన్ = చేత; ధరాతలంబు - ధరాతలంబున్ = భూమండలమును; నింప - నింపన్ = నింపివేయగా; జలమయంబై - జలమయంబు = నీటితోనిండినది; ఐ = అయిపోయి; యంధకారబంధురబైననంతనా - అంధకార = కారుచీకట్లతో; బంధురంబు = నిండినది; ఐనన్ = కాగా; అంతన్ = అంతట; ఆ = ఆ యొక్క ; తిమిరంబునంగన్నుగానక - తిమిరంబునన్ = చిమ్మచీకటిలో; కన్నుకానక = కళ్ళుకనిపించక; భయంపడి = బెదిరిపోయి; యున్నయెడనా - ఉన్న = ఉన్నట్టి; ఎడన్ = సమయమునందు; ఆ = ఆ యొక్క; జలమధ్యంబుననొక - జల = నీటి; మధ్యంబునన్ = మధ్యలో; ఒక = ఒకానొక; వటపత్రంబునంబద్మరాగ - వట = రావి; పత్రంబునన్ = ఆకుపైన; పద్మరాగ = పద్మరాగమణుల; కిరణపుంజంబుల - కిరణ = ప్రభల; పుంజంబులన్ = సమూహములవలె; రంజిల్లు = ప్రకాశించెడి; పాదపద్మంబులుగల - పాద = పాదములు అనెడి; పద్మంబులు = పద్మములు; కల = కలిగిన; బాలునింగని - బాలునిన్ = బాలకుని; కని = చూసి, కనుగొని; మ్రొక్కి = నమస్కరించి; యతని - అతని = అతని; శరీరంబు - శరీరంబున్ = శరీరములో; ప్రవేశించి = దూరి; యనేక - అనేక = చాలా; కాలంబనంతంబగు - కాలంబు = కాలము; అనంతంబు = అనంతమైనది; అగు = ఐన; జఠరాంతరంబునందిరిగి - జఠర = కడుపు, ఉదరము; అంతరంబునన్ = లోపల; తిరిగి = సంచరించి; యతని - అతని = అతని; చరణారావింద - చరణ = పాదములు అనెడి ; అరవింద = పద్మములను; సంస్మరణంబు = స్మరించుట; సేసి - చేసి = చేసి; వెలువడి = బయటకి వచ్చి; కౌఁగలింపంబోయిన - కౌగలింపంబోయినన్ = కౌగలించుకోబోగా; మాయఁగైకొని - మాయన్ = మాయను; కైకొని = చేపట్టి; యంతర్ధానంబునొంద - అంతర్ధానంబున్ = అదృశ్యగుట; ఒందన్ = చెందగా; మునియునెప్పటియట్ల - మునియును = ముని; ఎప్పటియట్ల = ఎప్పట్లాగ; స్వాశ్రమంబు - స్వా = తన యొక్క; ఆశ్రమంబున్ = ఆశ్రమమును; సేరి - చేరి = చేరి; తపంబు - తపంబున్ = తపస్సును; సేయుచున్న - చేయుచున్న = చేస్తున్న; సమయంబున - సమయంబునన్ = సమయమునందు.

12-38-చ.| నిలిచిన = ఆగియున్న; శంకరుంగనియు - శంకరున్ = శివుని; కనియున్ = చూసి; నిత్యసుఖంబులనిచ్చు - నిత్య = శాశ్వతమైన; సుఖంబులన్ = సుఖములను; ఇచ్చు = ప్రదాత్రి యైన; గౌరి = గౌరీదేవి {గౌరి - గౌరవర్ణంగలామె, పార్వతి}; యిమ్ముల - ఇమ్ములన్ = యుక్తములుగ; హర - హర = శివా; భూతిభూషణసముజ్జ్వలగాత్రునిఁగంటె - భూతి = విభూతి మాత్రమే; భూషణ = అలంకారముగా కలిగి; సముజ్జ్వల = మిక్కలి ప్రకాశవంతమైన; గాత్రునిన్ = శరీరము

కలవానిని; కంటె = చూసితివా; **యెంతయున్** - ఎంతయున్ = మిక్కలి; వలనుగ = ఒప్పిదముగ; **వానితోడనొక** - వాని = అతని; తోడన్ = తోటి; ఒక = ఒకానొక; **వాటపుమాటనుబల్కఁగాఁదగున్** - వాటపు = అనుకూలమైన; మాటను = పలుకు; పల్కఁగా = పలుకుట; తగున్ = బాగుంటుంది; **సలలితమైన** - సలలితము = మనోజ్ఞత్వముకలవాడు; ఐన = అగు; **యీ** - ఈ = ఈ; తపసి = తపస్వి; జాడ = విధానము; **వినంగడు** - వినన్ = వినవలెనని; కడు = మిక్కిలి; వేడ్క = కుతూహలము; **యయ్యెడిన్** - అయ్యెడిన్ = కలిగినది.

12-39-వ.। **అనిన** - అనినన్ = అనగా; శంకరుండును = ఈశ్వరుడు {శంకరుడు - సుఖమును కలుగజేయువాడు, శివుడు}; **శాంకరీసమేతుండయి** - శాంకరి = ఈశ్వరితో {శాంకరి - సుఖప్రదాయిత్రి , శంకరుని భార్య , పార్వతీదేవి}; సమేతుండు = కూడినవాడు; అయి = అయ్యి; **నభంబుననుండి** - నభంబు = ఆకాశము; నుండి = నుండి; **ధరణీతలంబునకునేతెంచి** - ధరణీతలంబు = భూమండలమున; కున్ = కు; ఏతెంచి = వచ్చి; **యితరంబుగానక** - ఇతరంబు = మరిదేనిని; కానక = చూడకుండా; **యేకాగ్రచిత్తుండగునమ్మునింగని** - ఏకాగ్ర = ఏకాగ్రమైన; చిత్తుండు = మనసుకలవాడు; అగు = ఐన; ఆ = ఆ; మునిన్ = మునిని; కని = చూసి; తన = తన యొక్క; **దివ్యయోగమాయా** - దివ్య = మహిమాన్వితమైన; యోగ = యోగము యొక్క; మాయా = మహిమ యొక్క; **ప్రభావంబుచేతనతని** - ప్రభావంబు = ప్రభావము; చేతన్ = తోటి; అతని = అతని; **హృదయంబునంబ్రవేశించి** - హృదయంబునన్ = హృదయములో; ప్రవేశించి = లోపలకెళ్ళి; **చతుర్బాహుండును** - చతుర్ = నాలుగు (4); బాహుండును = చేతులు కలవాడు; విభూతి = విభూతి; **రుద్రాక్షమాలికాధరుండునుద్రిశూల** - రుద్రాక్ష = రుద్రాక్షల; మాలికా = మాలలు; ధరుండును = ధరించినవాడు; త్రిశూల = త్రిశూలము; **డమరుకాది** - డమరుక = డమరుకము; ఆది = మున్నగు; **దివ్యసాధన** - దివ్య = దివ్యమైన; సాధన = సాధనములతో; సమేతుండును = కూడినవాడు; **వృషభవాహనారూఢుండునునుమాసమేతుండునై** - వృషభవాహన = వృషభవాహనము; ఆరూఢుండును = అధిరోహించినవాడు; ఉమా = పార్వతీదేవితో {ఉమ - తపస్సు చేయవలదని తల్లిచే నిషేధింపబడినామె , రక్షించునామె, పార్వతి}; సమేతుండును = కూడినవాడు; ఐ = అయ్యి; తన = తన యొక్క; **స్వరూపంబుగనంబఱచిన** - స్వరూపంబున్ = స్వరూపమును; కనంబఱచినన్ = చూపించగా; **విస్మయంబునొంది** - విస్మయంబున్ = ఆశ్చర్యమును; ఒంది = పొంది; **యమ్ముని** - ఆ = ఆ; ముని = ముని; **యా** - ఆ = ఆ; **పరమేశ్వరునినసేక** - పరమేశ్వరునిన్ = పరమశివుని; అనేక = బహు; **ప్రకారంబుల** - ప్రకారంబులన్ = విధములుగా; **స్తుతియించిననప్పుడమ్ముని** - స్తుతియించినన్ = స్తోత్రములు చేయగా; అప్పుడు = అప్పుడు; ఆ = ఆ; ముని = ముని; **తపఃప్రభావంబునకు** - తపః = తపస్సు యొక్క; ప్రభావంబున్ = మహిమ; కున్ = కు; మెచ్చి = పొగిడి; మహాత్మా = గొప్పఆత్మకలవాడా; **పరమశైవుండవని** - పరమ = గొప్ప; శైవుండవు = శివభక్తుడవు; అని = అని; **పరమేశ్వరుండానతిచ్చిన** - పరమేశ్వరుండు = శివుడు; ఆనతిచ్చినన్ = పలుకగా; మార్కండేయుండును = మార్కండేయుడు; **శంకరునిరీక్షించి** - శంకరుని = శివుని; నిరీక్షించి = చూసి; దేవా = భగవంతుడా; **హరిమాయాప్రభావంబు** - హరిమాయా = విష్ణుమాయ యొక్క; ప్రభావంబు = ప్రభావము; **దుర్లభంబయ్యది** - దుర్లభంబు = అందనిది; అయ్యది = అది; **భవత్సందర్శనంబునంగంటినింతియ** - భవత్ = నీ యొక్క; సందర్శనంబునన్ = సాక్షాత్కారమువలన; కంటిన్ = తెలుసుకొనగలిగితిని; ఇంతియ = ఇది; **చాలునైననొక్క** - చాలున్ = చాలును; ఐనన్ =

అయినప్పటికి; ఒక్క = ఒకానొక; వరంబుగోరెద - వరంబున్ = వరమును; కోరెదన్ = నిన్ను కోరుకొనెదను; నారాయణచరణాంబుజ - నారాయణ = శ్రీహరి; చరణ = పాదములు అనెడి ; అంబుజ = పద్మముల; ధ్యానంబును = ధ్యానము; మృత్యుంజయంబునుంగలుగునట్లుగాఁగృపసేయవే - మృత్యు = మరణముపై; జయంబునున్ = జయించగలుగుట; కలుగునట్లు = లభించునట్లు; కాగన్ = అగుటను; కృపసేయవే = ఇమ్ము; యని - అని = అని; ప్రార్థించినఁగృపాసముద్రుండై - ప్రార్థించినన్ = ప్రార్థించగా; కృపాసముద్రుండు = దయాసాగరుడు; ఐ = అయ్యి; యట్లగాక - అట్ల = ఆ విధముగనే ; కాకన్ = అగుగాక; యని - అని = అని; జరారోగవికృతులు - జర = ముసలితనము; రోగ = జబ్బులు, రోగములు; వికృతులు = వికారములు; లేక = లేకుండ; కల్పకోటి - కల్ప = కల్పములు; కోటి = కోటి; పర్యంతంబునాయువుంబురుషోత్తముని - పర్యంతంబున్ = వరకు; ఆయువున్ = ఆయుష్షు; పురుషోత్తముని = శ్రీహరి; యనుగ్రహంబుఁగలుగునని - అనుగ్రహంబున్ = అనుగ్రహము; కలుగును = లభించును; అని = అని; యానతిచ్చి ఆనతిచ్చి = వరప్రసాదమిచ్చి; యమ్మహాదేవుండతర్థానంబునొందెనని - ఆ = ఆ; మహాదేవుండు = శివుడు; అంతర్థానంబున్ = అదృశ్యమగుటను; ఒందెను = పొందెను; అని = అని; చెప్పి = చెప్పి; యీ - ఈ = ఈ ప్రసిద్ధమైన ; మార్కండేయోపాఖ్యానంబు = మార్కండేయోపాఖ్యానము; వ్రాసిన = రాసిన; వినినంజదివినను - వినినన్ = విన్నను; చదివినన్ = చదివిన; మృత్యువుదొలంగునని - మృత్యువు = మరణము; తొలంగును = తొలగిపోతుంది; అని = అని; మఱియునిట్లనియె - మఱియును = ఇంకను; ఇట్లు = ఈ విధముగ ; అనియె = పలికెను; హరి = శ్రీహరి యందు ; పరాయణుండగు - పరాయణుండు = భక్తికలవాడు; భాగవతుండు = భాగవతుడు; దేవతాతంర - దేవతాంతర = ఇతరదేవతలను; మంత్రాంతర = ఇతరమంత్రములను; సాధనాంతరంబులు = ఇతరసాధనలను; వర్జించి = విడిచిపెట్టి; దుర్జనులంగూడక - దుర్జనులన్ = దుష్టులను; కూడక = సహవాసంచేయకుండ; నిరంతరంబు = ఎల్లప్పుడు; నారాయణ = నారాయణ; గోవిందాది - గోవింద = గోవింద; ఆది = మున్నగు; నామస్మరణంబు - నామ = నామములను; స్మరణంబు = స్మరించుట; సేయుచునుండెనేనినట్టి - చేయుచున్న = చేస్తూ; ఉండెనేని = ఉన్నట్లయితే; అట్టి = అటువంటి; పుణ్యపురుషుండు = పుణ్యపురుషుడు; వైకుంఠంబున - వైకుంఠంబునన్ = వైకుంఠమునందు {వైకుంఠము - విష్ణులోకము}; వసియించు - వసియించున్ = నివసించును; మఱియు - మఱియున్ = ఇంకను; హరి = శ్రీహరి; విశ్వరూపంబునుజతుర్విధవ్యూహభేదంబునుజతుర్మూర్తులును - విశ్వరూపంబును = విశ్వరూపమును; చతురవిధవ్యూహ = చతుర్వ్యూహములు {చతుర్వ్యూహములు - 1వాసుదేవ 2ప్రద్యుమ్న 3అనిరుద్ధ 4సంకర్షణ అనెడి పరమేశ్వరుని రూపములు }; భేదంబునున్ = వివరములను; చతుర్ = నాలుగు (4) విధముల; మూర్తులును = రూపభేదములను; లీలావతారంబులునుజెప్పనగోచరంబులనిన - లీలావతారంబులును = లీలావతారములు; చెప్పన్ = తర్కించుటకు; అగోచరంబులు = సాధ్యముకానివి; అనినన్ = అనగా; శౌనకుండిట్లనియె - శౌనకుండు = శౌనకుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

12-40-క.| హరికథలు - హరి = విష్ణుదేవుని; కథలు = కథలు; హరిచరిత్రము - హరి = విష్ణుదేవుని; చరిత్రము = చరితములు; హరిలీలావర్తనములునంచితరీతింబరువడినెఱిఁగితిమంతయుఁ - హరి = విష్ణుదేవుని; లీలా = లీలలు;

వర్తనములున్ = సంచారములు; అంచిత = చక్కటి; రీతిన్ = విధముగ; పరువడిన్ = క్రమబద్ధముగ; ఎఱిగితిమి = తెలుసుకొంటిమి; అంతయున్ = సమస్తమును; సురనుత = దేవతలచేకీర్తింపబడువాడా; యనుమానమొకటి - అనుమానము = సందేహము; ఒకటి = ఒకానొకటి; నొప్పెడి - చొప్పెడిని = కలిగినది; మదిన్ = మనసునందు.

12-41-వ.| అది = అది; యెయ్యది - ఎయ్యది = ఏమిటి; యనిన - అనినన్ = అన్నచో; లోకచక్షువు = సూర్యుడు {లోకచక్షువు - లోకమునకు నేత్రమువంటివాడు , సూర్యుడు}; చైత్రమాసంబు = చైత్రమాసము; మొదలుగానేయే - మొదలుగాన్ = మొదలెట్టి; ఏయే = ఏయే; మాసంబుననేయే - మాసంబులన్ = నెలలో; ఏయే = ఏయే; నామంబునంబ్రవర్తించుంజెప్పవే - నామంబులన్ = నామములతో, పేర్లతో; ప్రవర్తించున్ = సంచరిస్తాడు; చెప్పవే = తెలుపుము; యని - అని = అని; యడిగినఁజైత్రంబుననుండి - అడిగినన్ = కోరగా; చైత్రంబున = చైత్రము; నుండి = నుండి; చైత్రాది - చైత్ర = చైత్రమాసము; ఆది = మొదలగు; ద్వాదశమాసంబుల - ద్వాదశ = పన్నెండు (12); మాసంబులన్ = నెలలో; సౌరగణసప్తకంబీశ్వర - సౌర = సూర్యుని; గణ = గణములు; సప్తకంబున్ = ఏడుమూర్తులు; ఈశ్వర = భగవంతునిచే; నియుక్తంబై - నియుక్తంబు = నియమింపబడినవి; ఐ = అయ్యి; నానాప్రకారంబుల - నానా = వివిధ; ప్రకారంబులన్ = విధములుగ; సంచరించునా - సంచరించును = సంచరిస్తాడు; ఆ = ఆ యొక్క; క్రమంబుదొల్లి - క్రమంబు = విధానము; తొల్లి = పూర్వము; శుకుండు = శుకుడు; విష్ణురాతునికిఁదెలిపిన - విష్ణురాతుని = విష్ణురాతుడైన పరీక్షిత్తు; కిన్ = కి; తెలిపిన = చెప్పిన; చందంబునంజెప్పెదనని - చందంబునన్ = విధముగనే; చెప్పెదను = తెలిపెదను; అని = అని; సూతుండిట్లనియె - సూతుండు = సూతుడు; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను; శ్రీమన్నారాయణ = విష్ణుదేవుని; స్వరూపుండగు - స్వరూపుండు = స్వరూపము ఐనవాడు; అగు = అయిన; మార్తాండుండేక - మార్తాండుండు = సూర్యుడు {మార్తాండుడు - మృతండు అనువాని కొడుకు , బ్రహ్మాండము మృతి (రెండు చెక్కలగుట)నొందినపుడు పుట్టినవాడు , సూర్యుడు}; ఏక = ఒకటే; స్వరూపుండైననతనింగాల - స్వరూపుండు = రూపము కలవాడు ; ఐనన్ = అయినప్పటికి; అతనిన్ = అతనిని; కాల = కాలము; దేశ = ప్రదేశము; క్రియాది - క్రియ = క్రియలు; ఆది = మున్నగు; గుణములంబట్టి - గుణములన్ = భేదముల; పట్టి = ప్రకారము; ఋషులనేక - ఋషులు = మహర్షులు; అనేక = బహు; క్రమంబులఁనభివర్ణించి - క్రమంబులన్ = విధములుగ; అబివర్ణించి = మిక్కిలికీర్తించి; భావించుచున్నవారా - భావించుచున్నవారు = ధ్యానించుచున్నారు; ఆ = ఆ యొక్క; ప్రకారంబెట్లనినఁజైత్రంబున - ప్రకారంబు = విధము; ఎట్లు = ఎలా; అనినన్ = అనగా; చైత్రంబునన్ = చైత్రమాసమునందు; సూర్యుండు = సూర్యుడు; ధాత = ధాత {ధాత - సమస్తమును ధరించువాడు, సూర్యుడు}; యను - అను = అనెడి; నామంబుదాల్చి - నామంబున్ = పేరు; తాల్చి = ధరించి; కృతస్థలి = కృతస్థలి; హేతి = హేతి; వాసుకి = వాసుకి; రథకృత్తు = రథకృత్తు; పులస్త్యుండు = పులస్త్యుడు; తుంబురుండుననెడు - తుంబురుండు = తుంబురుడు; అనెడి = అను; పరిజనులతోఁజేరికొని - పరిజనుల = సేవకుల; తోన్ = తోటి; చేరుకొని = కూడి; సంచరించు - సంచరించున్ = సంచరించును; వైశాఖంబుననర్యముండను - వైశాఖంబునన్ = వైశాఖమాసమునందు; అర్యముండు = అర్యముడు; అను = అనెడి; పేరు = నామము; వహించి = ధరించి; పులహుండోజుండు - పులహుండు = పులహుడు; ఓజుండు = ఓజుడు; ప్రహేతి = ప్రహేతి; పుంజికస్థలి = పుంజికస్థలి;

నారదుండు = నారదుండు; **కంజనీరుండనుననుచరసహితుండై** - కంజనీరుండును = కంజనీరుండు; అను = అనెడి; అనుచర = సేవకులతో; సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **కాలంబు** - కాలంబున్ = కాలమును; గడుపుచుండు = గమనముచేస్తుండును; **జ్యేష్ఠంబున** - జ్యేష్ఠంబునన్ = జ్యేష్ఠమాసమున; **మిత్రాభిదానంబుననత్రి** - మిత్రా = మిత్రుడు {మిత్రుడు - సర్వ భూతముల యందు స్నేహయుక్తుడు , సూర్యుడు}; అబిదానంబునన్ = అనునామముతో; అత్రి = అత్రి; పౌరుషేయుండు = పౌరుషేయుడు; తక్షకుండు = తక్షకుడు; మేనక = మేనక; హాహా = హాహా; **రథస్వనుండను** - రథస్వనుండు = రథస్వనుడు; అను = అనెడి; **పరిజనులతోడంజేరి** - పరిజనుల = సేవకుల; తోడన్ = తోటి; చేరి = కూడి; **వర్తించుచుండునాషాఢంబున** - వర్తించుచుండున్ = సంచరిస్తుంటాడు; ఆషాఢంబునన్ = ఆషాఢమాసమునందు; **వరుణుండనునాహ్వాయంబునొంది** - వరుణుండు = వరుణుడు {వరుణుడు - జనులచే వరములు కోరబడువాడు , పడమటిదొర}; అను = అనెడి; ఆహ్వాయంబున్ = నామమును; ఒంది = పొంది; వసిష్ఠుండు = వసిష్ఠుడు; రంభ = రంభ; **సహజన్యుండు** - సహజన్యుడు = సహజన్యుడు; హూహువు = హూహువు; శుక్రుండు = శుక్రుడు; **చిత్రస్వనుండను** - చిత్రస్వనుండు = చిత్రస్వనుడు; అను = అనెడి; సహచర = సేవకులతో; **సహితుండై** - సహితుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **కాలక్షేపంబు** - కాల = కాలమును; క్షేపంబు = గడుపుట; **సేయుచుండు** - చేయుచుండున్ = చేస్తుంటాడు; **శ్రావణంబుననింద్రుండను** - శ్రావణంబునన్ = శ్రావణమాసమునందు; ఇంద్రుండు = ఇంద్రుడు; అను = అనెడి; **నామంబుచే** - నామంబు = పేరు; చేన్ = తోటి; **వ్యవహృతుండై** - వ్యవహృతుండు = పిలవబడువాడు; ఐ = అయ్యి; విశ్వవసువు = విశ్వవసువు; శ్రోత = శ్రోతుడు; **యేలాపుత్రుండంగిరసుండు** - ఏలాపుత్రుండు = ఏలాపుత్రుడు; అంగిరసుండు = అంగిరసుడు; **ప్రమ్లోచ** - ప్లమోచ = ప్లమోచ; **చర్యుండను** - చర్యుండు = చర్యుడు; అను = అనెడి; **సభ్యులతోఁజేరి** - సభ్యుల = సేవకుల; తోన్ = తోటి; చేరి = కూడి; **కాలంబు** - కాలంబున్ = కాలమును; **గడుపుచుండు** - గడుపుచుండున్ = నడుపుతుంటాడు; **భాద్రపదంబున** - భాద్రపదంబునన్ = భాద్రపదమాసమునందు; **వివస్వంతుండను** - వివస్వంతుండు = వివస్వంతుడు {వివస్వంతుడు - కాంతిచేనన్నిటిని కప్పెడువాడు , సూర్యుడు}; అను = అనెడి; **నామంబుదాల్చి** - నామంబున్ = పేరు; తాల్చి = ధరించి; **యుగ్రసేనుండు** - ఉగ్రసేనుడు = ఉగ్రసేనుడు; **వ్యాఘ్రుండాసారుణుండు** - వ్యాఘ్రుండు = వ్యాఘ్రుడు; ఆసారణుండు = ఆసారణుడు; **భృగువనుమ్లోచ** - భృగువు = భృగువు; అనుమ్లోచ = అనుమ్లోచ; శంఖపాలుండు = శంఖపాలుడు; **లోనుగాఁగల** - లోనుగాగల = మున్నగు; **పరిజనులతోనావృతుండై** - పరిజనుల = సేవకుల; తోన్ = తోటి; ఆవృతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; **కాలయాపనంబు** - కాల = కాలమును; యాపనంబు = గడుపుట; **సేయుచునుండు** - చేయుచునుండున్ = చేయుచుండును.

12-42-క.| **ధరలోఁద్వష్ట్రాహ్వయమునునిరవుగ** - ధర = భూమండలమున; త్వష్ట = త్వష్ట; ఆహ్వయమును = అనునామమును; ఇరవుగన్ = నెలకొని; ధరియించి = ధరించి; **ధాత్రికింపుదలిర్పంజరియించుచు** - ధాత్రి = భూజనులకు; కిన్ = కి; ఇంపు = ప్రమోదము; తలిర్పన్ = కలుగునట్లు; చరియించుచు = మెలగుతు; **నభమందున్** - నభము = ఆకాశము; అందున్ = అందు; **సరసిజహితుఁడాశ్వయుజము** - సరసిజహితుడు = సూర్యుడు {సరసిజహితుడు -

పద్మబంధువు, సూర్యుడు}; ఆశ్వయుజమున్ = ఆశ్వయుజమాసమును; సయ్యనఁగడుపున్ - సయ్యన = శీఘ్రముగ; గడుపున్ = గడుపుతాడు.

12-43-వ.| ఈమాసంబున - ఈ = ఈ; మాసంబునన్ = నెలలో; ఋచీకతనయుండు = ఋచీకతనయుడైన; కంబళాశ్వుండు = కంబళాశ్వుడు; తిలోత్తమ = తిలోత్తమ; బ్రహ్మోపేతుండు - బ్రహ్మాపేతుండు = బ్రహ్మాపేతుడు; శతజిత్తు = శతజిత్తు; ధృతరాష్ట్రుండిషంభరులను - ధృతరాష్ట్రుండు = ధృతరాష్ట్రుడు; ఇషంభరులు = ఇషంభరుడు; అను = అనెడి; సభ్యులతోడఁగూడి - సభ్యుల = సేవకుల; తోడన్ = తోటి; కూడి = కలిసి; కాలంబు - కాలంబున్ = కాలమును; గడుపుచుండుఁగార్తికమాసంబున - గడుపుచుండున్ = గడుపుచుండును; కార్తికమాసంబునన్ = కార్తికమాసమునందు; విష్ణువని - విష్ణువు = విష్ణువు; అని = అని; వ్యవహరింపఁబడి - వ్యవహరింపబడి = పిలువబడి; యశ్వతరుండు = యశ్వతరుడు; రంభ = రంభ; సూర్యవర్చసుఁడు - సూర్యవర్చసుడు = సూర్యవర్చసుడు; సత్యజిత్తు = సత్యజిత్తు; విశ్వామిత్రుండు = విశ్వామిత్రుడు; మఘాపేతుఁడను - మఘాపేతుడు = మఘాపేతుడు; అను = అనెడి; పరిజనవర్గంబుతోఁగూడి - పరిజన = సేవక; వర్గంబు = సమూహము; తోన్ = తోటి; కూడి = కలిసి; కాలంబునడపుచుండు - కాలంబున్ = కాలమును; నడపుచుండున్ = గడుపుచుండును; మార్గశిరంబునందర్యమ - మార్గశిరంబునన్ = మార్గశీర్షమాసము; అందున్ = లో; అర్యమ = అర్యమ; నామవ్యవహృతుండై - నామ = పేరుతో; వ్యవహృతుండు = పిలువబడువాడు; ఐ = అయ్యి; కశ్యపుండు = కశ్యపుడు; తార్క్ష్యుండు = తార్క్ష్యుడు; ఋతసేనుండూర్వశి - ఋతసేనుండు = ఋతసేనుడు; ఊర్వశి = ఊర్వశి; విద్యుచ్ఛత్రుఁడు - విద్యుచ్ఛత్రుడు = విద్యుచ్ఛత్రుడు; మహాశంఖుండనెడుననుచరులంగూడి - మహాశంఖుండు = మహాశంఖుడ; అనెడు = అనెడి; అనుచరులన్ = సేవకులను; కూడి = కలిసి; చరించుచుండుఁబుష్యమాసంబున - చరించుచుండున్ = సంచరించును; పుష్యమాసంబున = పుష్యమాసమునందు; భగుండను - భగుండు = భగుడు {భగుడు - జనులచే పూజింపబడువాడు , సూర్యుడు (విద్యార్థికల్పతరువు)}; అను = అనెడి; నామంబుదాల్చి - నామంబున్ = పేరు; తాల్చి = ధరించి; స్ఫూర్జుండరిష్టనేమి - స్ఫూర్జుండు = స్ఫూర్జుడు; అరిష్టనేమి = అరిష్టనేమి; యూర్ణుండాయువు - ఊర్ణుండు = ఊర్ణుడు; ఆయువు = ఆయువు; కర్కోటకుండు = కర్కోటకుడు; పూర్వచిత్తియనెడు - పూర్వచిత్తి = పూర్వచిత్తి; అనెడు = అనెడి; సభ్యజనపరివృతుండై - సభ్యజన = సేవకులతో; పరివృతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; కాలక్షేపంబు - కాల = కాలమును; క్షేపంబు = గడుపుట; సేయుచునుండు - చేయుచునుండు = చేస్తుంటాడు; మాఘమాసంబునఁబూషాహ్వయంబు - మాఘమాసంబునన్ = మాఘమాసమునందు; పూష = పూష; ఆహ్వాయంబున్ = నామము, పేరు; వహించి = ధరించి; ధనంజయుండు = ధనంజయుడు; వాతుండు = వాతుడు; సుషేణుండు = సుషేణుడు; సురుచి = సురుచి; ఘృతాచి = ఘృతాచి; గౌతముండను - గౌతముండు = గౌతముడు; అను = అనెడి; పరిజనపరివృతుండై - పరిజన = సేవకులతో; పరివృతుండు = కూడినవాడు; ఐ = అయ్యి; చరియించుచునుండు = సంచరించును.

12-44-క.| క్రతు = క్రతు; **నామంబు** - నామంబున్ = పేరు; **ధరించియుఁజతురతఁబాలించుచుండుఁజాతుర్యకళా** - ధరించియున్ = ధరించి; చతురతన్ = నేర్పుతో; పాలించుచుండున్ = ఏలుతుండును; చాతుర్యకళా = చాతుర్యకళ యందు; **రతుఁడై** - రతుండు = కేళీలోలుడు; ఐ = అయ్యి; **సహస్రకిరణుఁడు** - సహస్రకిరణుడు = సూర్యుడు {సహస్రకిరణుడు - సహస్ర (అనంతమైన) కిరణములు కలవాడు , సూర్యుడు}; **మతియుతులౌననఁదపస్యమాసము** - మతియుతులు = బుధులు; ఔననన్ = ప్రశంసించుచుండగా; తపస్యమాసమున్ = ఫాల్గుణమాసమునందు; లీలన్ = విలాసముగా.

12-45-వ.| **అందు** - అందున్ = దానిలో; వర్చసుండు = వర్చసుడు; భరద్వాజుండు = భరద్వాజుడు; పర్జన్యుండు = పర్జన్యుడు; సేనజిత్తు = సేనజిత్తు; **విశ్వుండైరావతుండనువారలతోనెనసి** - విశ్వుండు = విశ్వుడు; ఐరావతుండు = ఐరావతుడు; అను = అనెడి; వారలు = వారు; తోన్ = తోటి; ఎనసి = చక్కనై; **కాలయాపనంబు** - కాల = కాలమును; యాపనంబు = గడుపుట; **సేయుచుండునిట్లు** - చేయుచుండున్ = చేస్తుండును; ఇట్లు = ఈ విధముగ ; **ద్వాదశమాసంబులనపరిమేయవిభూతులచేఁదేజరిల్లుచునుభయ** - ద్వాదశ = పన్నెండు ( 12); మాసంబులన్ = నెలలోను; అపరిమేయ = అంతులేని; విభూతులన్ = ఐశ్వర్యముల; చేన్ = తోటి; తేజరిల్లుచున్ = ప్రకాశించుచు; ఉభయ = రెండు (ఉదయ,సాయంత్ర); **సంధ్యలనుపాసించు** - సంధ్యలను = సంధ్యలందు; ఉపాసించు = ఉపాసన చేసెడి ; జనుల = వారి; **పాపసంఘంబులనున్మూలనంబు** - పాప = పాపముల; సంఘంబులన్ = సమూహములను; ఉన్మూలనంబు = పరిమార్చుట {ఉన్మూలనముచేయుట - మూలాల నుండి నాశనము చేయుట}; **సేయుచుఁబ్రతి** - చేయుచున్ = చేస్తూ; ప్రతి = ప్రతి ఒక్క ; **మాసంబునుబూర్వోక్త** - మాసంబును = నెలలోను; పూర్వ = ఇంతకుముందు; ఉక్త = చెప్పినట్టి; **పరిజనషట్కంబు** - పరిజన = సేవకులు; షట్కంబు = ఆరుగురు; **వెంటనంటనుభయలోక** - వెంటనంటన్ = కూడవస్తుండగ; ఉభయలోక = ఉభయలోకములందు {ఉభయలోకములు - ఇహలోక పరలోకములు }; **నివాసులగు** - నివాసులు = ఉండేవారు; అగు = ఐన; **జనంబులకైహికాముష్మికఫలంబులనొసంగుచు** - జనంబులన్ = ప్రజల; కున్ = కు; ఐహిక = ఈ లోకమునకు చెందిన; ఆముష్మిక = పరలోకమునకు చెందిన; ఫలంబులను = ఫలితములను; ఒసంగుచున్ = ప్రదానముచేస్తూ; **ఋగ్యజుస్సామాధర్వణ** - ఋక్ = ఋగ్వేదము; యజుః = యజుర్వేదము; సామః = సామవేదము; అధర్వణ = అధర్వణవేదము; **మంత్రంబులఁబఠియించుచు** - మంత్రంబులన్ = మంత్రములను; పఠియించుచున్ = చదువుతూ; **ఋషిసంఘంబులు** - ఋషి = ఋషుల; సంఘంబులున్ = సమూహములు; **స్తుతియింపఁబురోభాగంబుననప్సరసలాడ** - స్తుతియింపన్ = ప్రస్తుతింపగా; పురో = ముందరి; భాగంబునన్ = భాగమునందు; అప్సరసలు = అప్సరసలు; ఆడన్ = నాట్యముచేయుచుండగ; గంధర్వులు = గంధర్వులు; **పాడ** - పాడన్ = పాడుచుండగా; **బ్రహ్మవేత్తలగునఱువదివేవురు** - బ్రహ్మవేత్తలు = బ్రహ్మజ్ఞానసంపన్నులు; అగు = ఐన; అఱువదివేవురు = అరవైవేలమంది(60,000); **వాలఖిల్యమహర్షులభిముఖులై** - వాలఖిల్య = వాలఖిల్యులను; మహర్షులు = మహర్షులు; అభిముఖులు = ఎదురుగానిల్చినవారు; ఐ = అయ్యి; **నుతించుచునరుగనధిక** - నుతించుచున్ = స్తుతించుచు; అరుగన్ = నడుస్తుండగా; అధిక = మిక్కిలి; **బలవేగవిరాజమానంబులగు** - బల = శక్తితోను; వేగ = వేగముతోను; విరాజమానంబులు

= విరాజిల్లుతున్నవి; అగు = ఐన; నాగరాజంబులు = మత్తేభములు; రథోన్నయనంబు - రథ = రథమును; ఉన్నయనంబు = లాగుట; సలుప - సలుపన్ = చేయుచుండగ; బాహాబలప్రతిష్ఠాగరిష్ఠులగు - బాహాబల = భుజబలముతో; ప్రతిష్ఠా = గౌరవముగడించిన; గరిష్ఠులు = గొప్పవారు; అగు = ఐన; నైరృతశ్రేష్ఠులు - నైరృత = నైరృతులను; శ్రేష్ఠులు = ఉత్తములు; రథ = రథముయొక్క; పృష్ఠభాగంబు - పృష్ఠ = వెనుక; భాగంబున్ = భాగమును; మోచి = భారమువహించి; త్రోయుచుండననాదినిధనుండగునాదిత్యుండు - త్రోయుచుండన్ = తోస్తుండగా; అనాదినిధనుండు = జననమరణాలులేనివాడు; అగు = ఐన; ఆదిత్యుండు = సూర్యుడు {ఆదిత్యుడు - అదితికి కశ్యపునివలన పుట్టినవాడు, సూర్యుడు}; ప్రతికల్పంబుననిట్లు - ప్రతి = అఖిల; కల్పంబునన్ = కల్పమునందు; ఇట్లు = ఈ విధముగ; కాలయాపనంబుసేయుచుఁదేజరిల్లచుండునట్లుగావుననివి - కాల = కాలమును; యాపనంబు = గడుపుట; చేయుచున్ = చేస్తూ; తేజరిల్లుచున్ = ప్రకాశించుచు; ఉండున్ = ఉండును; కావున = కనుక; ఇవి = వీటిని; యన్నియు - అన్నియున్ = అన్నిటిని; వాసుదేవమయంబులుగాఁదెలియుమని - వాసుదేవ = శ్రీహరి; మయంబులు = స్వరూపములు; కాన్ = ఐనట్లు; తెలియుము = తెలిసికొనుము; అని = అని; పౌరాణికోత్తముండగు - పౌరాణిక = పౌరాణికులలో {పౌరాణికుడు - పురాణములు తెలిసిన వాడు }; ఉత్తముండు = ఉత్తముడు; అగు = ఐన; సూతుండు = సూతుడు; శుకయోగీంద్రుండు - శుక = శుకుడు అను; యోగి = యోగులలో; ఇంద్రుండు = శ్రేష్ఠుడు; ప్రాయోపవిష్టుండగు - ప్రాయోపవిష్టుండు = మరణసన్నధమగువాడు; అగు = ఐన; పరీక్షిన్నరపాలునకుపదేశించిన - పరీక్షిత్ = పరీక్షిత్తు అను; నరపాలున్ = రాజున; కున్ = కు; ఉపదేశించిన = చెప్పినట్టి; తెఱంగున - తెఱంగునన్ = విధముగ; నైమిశారణ్యవాసులగు - నైమిశా = నైమిశము అను ; అరణ్య = అడవి యందు ; వాసులు = ఉండువారు; అగు = ఐన; శౌనకాది - శౌనక = శౌనకుడు; ఆది = మున్నగు; ఋషిశ్రేష్ఠులకుఁదెలిపెనిట్టి - ఋషి = ఋషులలో; శ్రేష్ఠులు = ఉత్తముల; కున్ = కు; తెలిపెన్ = చెప్పెను; ఇట్టి = ఈ; పురాణరత్నంబగు - పురాణ = పురాణములలో; రత్నంబు = శ్రేష్ఠమైనది; అగు = ఐన; భాగవతంబు - భాగవతంబున్ = భాగవతమును; వినువారునుబఠియించువారును - విను = వినెడి; వారును = వారు; పఠియించు = చదివెడి; వారును = వారు; లిఖియించువారునునాయురారోగ్యైశ్వర్యంబులుగలిగి - లిఖియించు = వ్రాసెడి; వారును = వారు; ఆయుః = ఆయుష్షు; ఆరోగ్య = ఆరోగ్యము; ఐశ్వర్యంబులు = సంపదలు; కలిగి = పొంది; విష్ణుసాయుజ్యంబునొందుదురదియునుంగాక - విష్ణు = శ్రీహరి; సాయుజ్యంబున్ = సాయుజ్యమును {సాయుజ్యము - సహయోగము చెందుట}; ఒందుదురు = పొందుతారు; అదియునున్ = అంతే; కాక = కాకుండగ.

12-46-తే.| పుష్కరంబందు - పుష్కరంబు = పుష్కరతీర్థం; అందున్ = లో; ద్వారకాపురమునందు - ద్వారకాపురము = ద్వారకాపట్టణము; అందున్ = లో; మథుర = మథురానగరం; యందును - అందును = లోను; రవిదినమందునెవఁడు - రవిదినము = ఆదివారము; అందున్ = లోను; ఎవడు = ఎవరైతే; పఠన = చదువుట; సేయును - చేయున్ = చేస్తాడో; రమణతో - రమణ = ఆసక్తిపూర్వకంగా; భాగవతము - భగవతమున్ = భాగవతమును; వాఁడు - వాడు = అట్టివాడు; తరియించు - తరియించున్ = దాటును; సంసారవార్ధినపుడ - సంసార = సంసారమనెడు; వార్ధిన్ = సముద్రమును; అపుడ = ఆ సమయమునందే.

12-47-క.| **శ్రీరమణీరమణకథా** - శ్రీరమణీరమణ = విష్ణుమూర్తి {శ్రీరమణీరమణుడు - శ్రీరమణి (లక్ష్మీ దేవి) రమణుడు (భర్త) , విష్ణువు}; కథా = కథలను; **పారాయణచిత్తునకునుబతికిఁబరీక్షిద్భూరమణునకెఱింగించెను** - పారాయణ = అంతాతెలుసుకొను; చిత్తున్ = ఆసక్తికలవాని; కును = కి; పతి = రాజు; కిన్ = కు; పరీక్షిత్ = పరీక్షిత్తు అను; భూరమణున్ = రాజున; కున్ = కు; ఎఱింగించెను = తెలియజెప్పెను; సారమతిన్ = నిపుణత్వముతో; **శుకుఁడు** - శుకుడు = శుకుడు; **ద్వాదశస్కంధములన్** - ద్వాదశ = పన్నెండు (12); స్కంధములన్ = స్కంధాలను {స్కంధము - సమూహము, శరీరము, సంస్కారము}.

12-48-వ.| **మఱియునష్టాదశపురాణంబులందలి** - మఱియున్ = ఇంకను; అష్టాదశ = పద్దెనిమిది (18); పురాణంబులు = పురాణములు; అందలి = లోని; **గ్రంథసంఖ్యలెట్లనిన** - గ్రంథసంఖ్యలు = శ్లోకముల లెక్కలు {గ్రంథసంఖ్యలు - గ్రంథములలోని శ్లోకముల పరిమాణములు }; ఎట్లు = ఎలా ఉన్నాయి ; అనినన్ = అన్నచో; బ్రహ్మపురాణంబు = బ్రహ్మపురాణము; **దశసహస్రగ్రంథంబు** - దశసహస్ర = పదివేల (10,000) (శ్లోకాలుగల); గ్రంథంబు = గ్రంథము, పుస్తకము; **పాద్మంబేఁబదియైదువేలు** - పాద్మంబు = పద్మపురాణము; ఏబదియైదువేలు = ఏభైయైదువేలు (55,000); **విష్ణుపురాణంబిరువదిమూఁడుసహస్రంబులు** - విష్ణుపురాణంబు = విష్ణుపురాణము; ఇరువదిమూడుసహస్రంబులు = ఇరవైమూడువేలు (23,000); శైవంబు = శివపురాణము; చతుర్వింశతిసహస్రంబులు = ఇరవైనాలుగువేలు (24,000); **శ్రీభాగవతంబష్టాదశసహస్రంబులు** - శ్రీభాగవతంబు = శ్రీమద్భాగవతపురాణము; అష్టాదశసహస్రంబులు = పద్దెనిమిదివేలు (18,000); నారదంబు = నారదపురాణము; **పంచవింశతిసహస్రంబులు** - పంచవింశతి = ఇరవైయైదువేలు (25,000); మార్కండేయంబు = మార్కండేయపురాణము; **నవసహస్రంబులాగ్నేయంబు** - నవసహస్రంబు = తొమ్మిదివేలు (9,000); ఆగ్నేయంబు = అగ్నిపురాణము; పదియేనువేలనన్నూఱు = పదిహేనువేలనాలుగొందలు (15,400); భవిష్యోత్తరంబు = భవిష్యోత్తరపురాణము; పంచశతాధికచతుర్దశసహస్రంబులు = పద్నాలుగువేలయైదువందలు (14,500); **బ్రహ్మకైవర్తంబష్టాదశసహస్రంబులు** - బ్రహ్మకైవర్తంబు = బ్రహ్మకైవర్తపురాణము; అష్టాదశసహస్రంబులు = పద్దెనిమిదివేలు (18,000); **లైగంబేకాదశసహస్రంబులు** - లైంగంబు = లింగపురాణము; ఏకాదశసహస్రంబులు = పదకొండువేలు (11,000); **వారాహంబు** - వారాహంబు = వరాహపురాణము; చతుర్వింశతిసహస్రంబులు = ఇరవైనాలుగువేలు (24,000); **స్కాధంబెనుబదియొక్కవేలనూఱు** - స్కాందంబు = స్కాందపురాణము; ఎనుబదియొక్కవేలనూఱు = ఎనభైయొక్కవేల వొకవంద ( 81,100); వామనంబు = వామనపురాణము; దశసహస్రంబులు = పదివేలు (10,000); కౌర్మంబు = కూర్మపురాణము; సప్తదశసహస్రంబులు = పదిహేడువేలు (17,000); మాత్స్యంబు = మత్స్యపురాణము; చతుర్దశసహస్రంబులు = పద్నాలుగువేలు (14,000); గారుడంబు = గరుడపురాణము; పందొమ్మిదిసహస్రంబులు = పంతొమ్మిదవేలు (19,000); బ్రహ్మాండంబు = బ్రహ్మాండపురాణము; **ద్వాదశసహస్రంబులిట్లు** - ద్వాదశసహస్రంబులు = పన్నెండువేలు (12,000); ఇట్లు = ఈ విధముగ ; **చతుర్లక్షగ్రంథ** - చతుర్లక్ష = నాలుగులక్షలు (4,00,000); గ్రంథ = శ్లోకములు; **సంఖ్యాప్రమాణంబులంబ్రవర్తిల్లునీ** - సంఖ్యాప్రమాణంబులన్ = సంఖ్యలపరిమితితో; ప్రవర్తిల్లు = విరాజిల్లెడు; ఈ = ఈ; పదునెనిమిది = పద్దెనిమిది; **పురాణంబుల** - పురాణంబులన్ = పురాణముల; **మధ్యంబున** - మధ్యంబునన్ =

అన్నిటిమధ్యన; **నదులయందు** - నదుల = నదుల; అందున్ = లో; భాగీరథి = గంగానది {భాగీరథి - భగీరథునిచే తేబడిన నది, గంగానది}; **విధంబున** - విధంబునన్ = వలె; దేవతల = దేవతల; **యందుఁబద్మగర్భుని** - అందున్ = లో; పద్మగర్భుని = బ్రహ్మదేవుని {పద్మగర్భుడు - పద్మము జన్మస్థానముగా కలవాడు , బ్రహ్మ}; **మాడ్కిఁదారకలందుఁగళానిధి** - మాడ్కిన్ = వలె; తారకల = నక్షత్రముల; లందు = లో; కళానిధి = చంద్రుని {కళానిధి - కళలకు స్థానమైనవాడు, చంద్రుడు}; గరిమ = వలె; **సాగరంబులందు** - సాగరంబుల్ = సముద్రముల {సాగరము - సగరపుత్రులచే తవ్వబడినది , సముద్రము}; అందున్ = లో; దుగ్ధార్ణవంబు = పాలసముద్రము {దుగ్ధార్ణవము - దుగ్ధ (పాల) అర్ణవము (నీటికిస్థానమైనది , సముద్రము), పాలసముద్రము}; **చందంబున** - చందంబునన్ = వలె; నగంబులను = పర్వతాలలో; హేమనగంబు = మేరుపర్వతము; **భాతి** - భాతిన్ = వలె; **గ్రహంబుల** - గ్రహంబులన్ = గ్రహములలో; **విభావసుకరణి** - విభావసు = సూర్యుని {విభావసుడు - విశేషమైన కాంతియే ధనముగా కలవాడు, సూర్యుడు}; కరణి = వలె; **దైత్యులందుఁబ్రహ్లాదుని** - దైత్యులు = రాక్షసులు {దైత్యులు - దితి యొక్క సంతానము, రాక్షసులు}; అందున్ = లో; ప్రహ్లాదుని = ప్రహ్లాదుని; **భంగి** - భంగిన్ = వలె; **మణులందుఁబద్మరాగంబు** - మణుల = రత్నముల; అందున్ = లో; పద్మరాగంబు = పద్మరాగము; **రేఖ** - రేఖన్ = వలె; **వృక్షంబులందు** - వృక్షంబుల = చెట్ల; అందున్ = లో; హరిచందనతరువు = మంచిగంధముచెట్టు; **రీతి** - రీతిన్ = వలె; **ఋషులందు** - ఋషుల = ఋషుల; అందున్ = లో; నారదు = నారదుని; **మాడ్కి** - మాడ్కిన్ = వలె; **ధేనువులందుగామధేనువు** - ధేనువుల = ఆవుల; అందున్ = లో; కామధేనువు = కామధేనువు; **పోల్కి** - పోల్కిన్ = వలె; **సూక్ష్మంబులందు** - సూక్ష్మంబుల = సూక్ష్మమైనవాని; అందున్ = లో; జీవుని = ఆత్మ; **తెఱంగున** - తెఱంగునన్ = వలె; **దుర్జయంబులందు** - దుర్జయంబుల్ = జయింపరానివాని; అందున్ = లో; మనంబు = మనస్సు; చొప్పున = వలె; **వసువులందు** - వసువుల = వసువుల; అందున్ = లో; హవ్యవాహనుని = అగ్నిదేవుని; **పోఁడిమినాదిత్యులందు** - పోడిమిన్ = వలె; ఆదిత్యులు = ఆదిత్యుల {ద్వాదశాదిత్యులు - 1ఇంద్రుడు 2ధాత 3పర్జన్యుడు 4త్వష్ట 5పూషుడు 6అర్యముడు 7భగుడు 8వివస్వంతుడు 9విష్ణువు 10అంశుమంతుడు 11వరుణుడు 12మిత్రుడు}; అందున్ = లో; విష్ణువు = విష్ణువు; కరణి = వలె; రుద్రుల = రుద్రుల; **యందు** - అందున్ = లో; నీలలోహితుని = నీలలోహితుని; రీతిని = వలె; **బ్రహ్మలందు** - బ్రహ్మ = బ్రహ్మ; అందున్ = లో; భ్రుగువు = భ్రుగువు; పొలుగున = వలె; సిద్ధుల = సిద్ధుల; **యందుఁగపిలుని** - అందున్ = లో; కపిలుని = కపిలుని; **లీలనశ్వంబులందుఁనుచ్చైశ్శ్రవంబు** - లీలన్ = వలె; అశ్వంబుల = గుఱ్ఱముల; అందున్ = అందు; ఉచ్చైశ్శ్రవంబు = ఉచ్చైశ్శ్రవము {ఉచ్చైశ్శ్రవము - ఇంద్రుని వాహనము}; లాగున = వలె; **దర్వీకరంబులందు** - దర్వీకరంబుల = సర్పముల {దర్వీకరము - తెడ్డునుబోలు పడగ కలది , పాము}; వాసుకి = వాసుకి; **రూపంబున** - రూపంబునన్ = వలె; **మృగములందుఁగేసరి** - మృగముల = మృగముల; అందున్ = లో; కేసరి = సింహము {కేసరి - జూలు కలది, సింహము}; **చెలువుననాశ్రమంబులందు** - చెలువున = వలె; ఆశ్రమములు = చతురాశ్రమముల అందున్ = లోను గృహస్థాశ్రమంబు = గృహస్థాశ్రమము; **క్రియ** - క్రియన్ = వలె; **వర్ణంబులలోనోంకారంబునిరువుననాయుధంబులఁగార్ముకంబు** - వర్ణంబుల = అక్షరములలో; లోన్ = లో; ఓంకారంబు = ఓంకారము; ఇరువునన్ = వలె; ఆయుధంబులన్ = ఆయుధములలో; కార్ముకంబు = ధనుస్సు; **సోయగంబున** - సోయగంబునన్ = వలె; **యజ్ఞంబుల** - యజ్ఞంబులన్ = యాగములలో; **జపయజ్ఞంబు** - జపయజ్ఞము = జపయజ్ఞము; చాడ్పున = వలె; **వ్రతంబులందహింస** - వ్రతంబుల = వ్రతనిష్ఠల; అందున్

= లో; అహింస = అహింస; **కరణి** - కరణిన్ = వలె; **యోగంబులందాత్మయోగంబు** - యోగంబుల = యోగముల; అందున్ = లో; ఆత్మయోగంబు = ఆత్మయోగము; **రమణనోషధుల** - రమణన్ = వలె; ఓషధుల = ఓషధుల; **యందు** - అందున్ = లో; యవల = యవల; సొబగున = వలె; **భాషణంబులందు** - భాషణంబుల = పలుకుల; అందున్ = లో; సత్యంబు = నిజము; **దేవ** - దేవన్ = వలె; **ఋతువులందు** - ఋతువుల = ఋతువుల; అందున్ = లో; వసంతంబు = వసంతఋతువు; ప్రోడి = వలె; **మాసంబులందు** - మాసముల = మాసముల; అందున్ = లో; మార్గశీర్షంబు = మార్గశిరమాసము; **మహిమ** - మహిమన్ = వలె; **యుగంబులందుఁగృతయుగంబునోజఁదేజరిల్లునిట్టి** - యుగంబుల = యుగముల; అందున్ = లో; కృతయుగంబు = కృతయుగము; ఓజన్ = వలె; తేజరిల్లున్ = ప్రకాశిస్తుంది; ఇట్టి = ఇలాంటి; భాగవతపురాణంబు = శ్రీమద్భాగవతపురాణము; పఠియించి = చదివి; **విష్ణుసాయుజ్యంబుఁజెందుదురని** - విష్ణు = విష్ణుదేవుని; సాయుజ్యంబు = సాయుజ్యమును {సాయుజ్యము - సహయోగము చెందుట}; చెందెదరు = పొందుతారు; అని = అని; **మఱియునిట్లనియె** - మఱియున్ = ఇంకా; ఇట్లు = ఈ విధముగ; అనియె = పలికెను.

12-49-క.| **సకలాగమార్థపారగుఁడకలంక** - సకల = సర్వ; ఆగమ = శాస్త్రముల; అర్థ = అర్థమును; పారగున్ = కడముట్ట తెలిసినవాడు; అకలంక = కళంకములేని; **గుణాభిరాముఁడంచిత** - గుణా = గుణములచే; అభిరాముడు = ఆకర్షణీయమైనవాడు; అంచిత = పూజనీయమైన; బృందారక = దేవతల చేత ; వంద్య = నమస్కరింపబడెడి; **పాదయుగుఁడగు** - పాద = పాదముల; యుగుడు = జంట కలవాడు; అగు = ఐనట్టి; **శుకయోగికి** - శుక = శుకుడు అను; యోగి = యోగి; కిన్ = కి; వందనంబు = నమస్కారములు; **నొరిదినొనర్తున్** - నొరిదిన్ = వరసగా; ఒనర్తున్ = చేసెదను.

12-50-సీ.| **సకలగుణాతీతు** - సకల = సర్వ; గుణా = గుణములకు; అతీతున్ = అతీతమైనవానిని; **సర్వజ్ఞు** - సర్వజ్ఞున్ = సర్వము తెలిసినవానిని; **సర్వేశునఖిల** - సర్వ = సర్వులను; ఈశున్ = నియమించువానిని; అఖిల = సమస్తమైన; **లోకాధారునాదిదేవుఁబరమదయారసోద్భాసితుఁద్రిదశాభివందిత** - లోక = లోకములకు; ఆధారున్ = ఆధారమైనవానిని; ఆదిదేవున్ = ఆదిదేవుని; పరమ = గొప్ప; దయా = కరుణా; రస = రసముచేత; ఉద్భాసితున్ = మిక్కిలిప్రకాశించువానిని; త్రిదశ = దేవతలచే; అభివందిత = వందనములుచేయబడెడి; **పాదాబ్జు** - పాద = పాదములు అనెడి; అబ్జున్ = పద్మములు కలవానిని; **వనధిశయనునాశ్రితమందారునాద్యంతశూన్యుని** - వనధి = సముద్రమున; శయను = శయనించువానిని; ఆశ్రిత = ఆశ్రయించినవారిపాలిటి; మందారున్ = కల్పవృక్షమువంటివానిని; ఆది = ఆదీ; అంత = అంతము; శూన్యుని = లేనివానిని; **వేదాంతవేద్యుని** - వేదాంత = వేదసారములచేత; వేద్యుని = తెలియబడువానిని; **విశ్వమయునిఁగౌస్తుభ** - విశ్వ = విశ్వమంతా; మయుని = నిండి యున్నవానిని; కౌస్తుభ = కౌస్తుభ మణి ; శ్రీవత్స = శ్రీవత్స లక్షణము కలిగి ; **కమనీయవక్షుని** - కమనీయ = మనోజ్ఞమైన; వక్షుని = వక్షస్థలము కలవానిని; శంఖ = శంఖము; చక్ర = చక్రము; **గదాసి** - గద = గద; అసి = ఖడ్గము; **శార్ఙ్గధరుని** - శార్ఙ్గ = శార్ఙ్గము అను ధనుస్సు; ధరుని = ధరించువానిని.

12-50.1-తే.| **శోభనాకారుఁబీతాంబరాభిరాము** - శోభన = మంగళకరమైన; ఆకారున్ = రూపము కలవానిని ; పీతా = పచ్చని; అంబర = వస్త్రముతో; అభిరామున్ = మనోహరమైనవానిని; **రత్నరాజితమకుటవిభ్రాజమానుఁబుండరీకాక్షు** -

రత్న = మణులతో; రాజిత = మెరుస్తున్న; మకుట = కిరీటముతో; విభ్రాజమానున్ = ప్రకాశించుచున్నవానిని; పుండరీకాక్షున్ = పద్మాక్షుని; **మహనీయపుణ్యదేహుఁదలతు** - మహనీయ = మహిమాన్వితమైన; పుణ్య = పుణ్యవంతమైన; దేహున్ = శరీరము కలవానిని; తలంతున్ = స్మరించెదను; **నుతియింతు** - నుతియింతున్ = స్తుతించెదను; **దేవకీతనయునెపుడు** - దేవకీతనయున్ = శ్రీకృష్ణుని; ఎపుడున్ = ఎల్లప్పుడు.

12-51-మ.| అని = అని; **యీ** - ఈ = ఈ; **రీతి** - రీతిన్ = విధముగ; నుతించి = స్తుతించి; **భాగవతమాద్యంతంబు** - భాగవతమున్ = శ్రీమద్భాగవతపురాణము; ఆది = మొదలునుంచి; అంతంబు = చివరివరకు (సమస్తము); సూతుండు = సూతుడు; **సెప్పిన** - చెప్పిన = చెప్పగా; **సంతుష్టమనస్కులై** - సంతుష్ట = తృప్తిచెందిన; మనస్కులు = మనస్సులు కలవారు; ఐ = అయ్యి; విని = విని; మునుల్ = మునులు; **ప్రేమంబునంబద్మనాభునిఁజిత్తంబున** - ప్రేమంబునన్ = ప్రేమతో; పద్మనాభునిన్ = శ్రీమహావిష్ణువును; చిత్తంబునన్ = అంతరంగమునందు; నిల్పి = నిలుపుకొని; **తద్గుణములన్** - తత్ = అతని; గుణములన్ = గుణములను; భూషించుచున్ = కొనియాడుతూ; **ధన్యులై** - ధన్యులు = కృతార్థులు; ఐ = అయ్యి; **చనిరాత్మీయ** - చనిరి = తరలిపోయిరి; ఆత్మీయ = వారివారి; **నికేతనంబులకునుత్సాహంబు** - నికేతనంబుల = నివాసముల; కున్ = కు; ఉత్సాహంబు = ఉత్సాహము; **వర్ధిల్లఁగన్** - వర్ధిల్లగన్ = ఉప్పొంగుతుండగా.

12-52-క.| జనకసుతాహృచ్చోరా = శ్రీరామా {జనకసుతాహృచ్చోరుడు - జనకుని పుత్రిక (సీత) హృదయము దొంగిలించినవాడు , రాముడు}; జనకవచోలబ్ధవిపినశైలవిహారా = శ్రీరామా {జనకవచోలబ్ధవిపినశైలవిహారుడు - తండ్రి మాటవల్ల లభించిన అరణ్యాలలో పర్వతాలలో సంచారము కలవాడు , రాముడు}; జనకామితమందార = శ్రీరామా {జనకామితమందార - ప్రజల కామితములు తీర్చు కల్పవృక్షము వంటివాడు , రాముడు}; జననాదికనిత్యదుఃఖచయసంహారా = శ్రీరామా {జననాదికనిత్యదుఃఖచయసంహారుడు - పుట్టుక మొదలైన నిత్యము కలిగెడి దుఖ సముదాయములను తొలగించువాడు , రాముడు}.

12-53-మా.| జగదవనవిహారీ = శ్రీరామా {జగదవనవిహారుడు - జగత్తును అవన (రక్షించుట)కై విహరించువాడు , రాముడు}; శత్రులోకప్రహారీ = శ్రీరామా {శత్రులోకప్రహారుడు - శత్రువుల సమూహమును సంహరించువాడు, రాముడు}; సుగుణవనవిహారీ = శ్రీరామా {సుగుణవనవిహారుడు - సుగుణములు అనెడి వనమున విహరించువాడు, రాముడు}; సుందరీమానహారీ = శ్రీరామా {సుందరీమానహారుడు - అందగత్తెల అభిమానమును హరించువాడు , రాముడు}; విగతకలుషపోషీ = శ్రీరామా {విగతకలుషపోషుడు - విగతకలుష (కళంకరహితులను) పోషించువాడు , రాముడు}; వీరవర్యాభిలాషీ = శ్రీరామా {వీరవర్యాభిలాషుడు - వీరవర్యులచేత అభిలషింపదగినవాడు , రాముడు}; స్వగురుహృదయతోషీ = శ్రీరామా {స్వగురుహృదయతోషుడు - తన గురువునకు సంతోషము కలిగించువాడు , రాముడు}; సర్వదాసత్యభాషీ = శ్రీరామా {సర్వదాసత్యభాషి - ఎల్లప్పుడు సత్యమే పలుకు వాడు, రాముడు}.

12-54-గ.। ఇది = ఇది; శ్రీ = శోభనుడైన; **పరమేశ్వరకరుణాకలిత** - పరమేశ్వర = భగవంతుని; కరుణా = దయచేత; కలిత = లభించిన; **కవితావిచిత్ర** - కవితా = కవిత్వము చెప్పుటలో; విచిత్ర = విచిత్రమైన నేర్పుగలవాడు; **కేసనమంత్రిపుత్ర** - కేసనమంత్రి = కేసనమంత్రి యొక్క; పుత్ర = పుత్రుడు; **సహజపాండిత్య** - సహజ = సహజసిద్ధముగనే; పాండిత్య = పాండిత్యము అబ్బినవాడు; **పోతనామాత్య** - పోతన = పోతన యనెడి; అమాత్య = అమాత్యుడు యొక్క; **ప్రియశిష్య** - ప్రియ = ఇష్ట; శిష్య = శిష్యుడు; వెలిగందల = వెలిగందల; **నారయణ** - నారాయణ = నారాయణ అను; నామధేయ = పేరుగలవానిచే; **ప్రణీతంబైన** - ప్రణీతంబు = సంస్కరింపబడినది; ఐన = అయినట్టి; శ్రీ = శుభకరమైన; **మహాభాగవతంబను** - మహాభాగవతంబు = మహాభాగవతము; అను = అనెడి; **మహాపురాణంబునందు** - మహా = గొప్ప; పురాణంబున్ = పురాణము; అందున్ = లో; రాజుల = రాజుల యొక్క; **యుత్పత్తియు** - ఉత్పత్తియున్ = పుట్టుక; వాసుదేవ = వాసుదేవుని; లీలావతార = అవతారముల; **ప్రకారంబునుగలియుగధర్మ** - ప్రకారంబును = వివరములు; కలియుగ = కలియుగమునందలి; ధర్మ = ధర్మము; ప్రకారంబును = విధము; బ్రహ్మప్రళయ = బ్రహ్మప్రళయముల; **ప్రకారంబునుబ్రళయ** - ప్రకారంబును = విధములు; ప్రళయ = ప్రళయముల; **విశేషంబులునుదక్షకునిచే** - విశేషంబులును = విశేషాలు; తక్షకుని = తక్షకుడి; చేన్ = చేత; **దష్టుండై** - దష్టుండు = కాటువేయబడినవాడు; ఐ = అయ్యి; **పరీక్షిన్మహారాజు** - పరీక్షిత్ = పరీక్షిత్తు; మహారాజు = మహారాజు; మృతినొందుటయు = చనిపోవుట; సర్పయాగంబును = సర్పయాగము; **వేదవిభాగక్రమంబునుబురాణానుక్రమణికయు** - వేద = వేదముల; విభాగ = భాగములయొక్క; క్రమంబునున్ = వివరములు; పురాణ = పురాణముల యొక్క ; అనుక్రమణిక = జాబితా; మార్కండేయోపాఖ్యానంబును = మార్కండేయోపాఖ్యానము; సూర్యుండు = సూర్యుడు; **ప్రతిమాసంబును** - ప్రతి = ప్రతియొక్క; మాసంబునన్ = నెలలోను; వేర్వేఱు = భిన్న; **నామంబుల** - నామంబులన్ = పేర్లతో; వేర్వేఱు = భిన్నమైన; **పరిజనంబులతోఁజేరుకొని** - పరిజనంబుల = సేవకుల; తోన్ = తోటి; చేరుకొని = కూడి; సంచరించు = నడచెడి; **క్రమంబును** - క్రమంబునున్ = విధములు; **తత్తత్పురాణగ్రంథసంఖ్యలునను** - తత్ = ఆయా; పురాణ = పురాణముల యొక్క ; గ్రంథసంఖ్యలును = శ్లోకముల లెక్కలు; అను = అనెడి; **కథలుగల** - కథలు = కథలు; కల = ఉన్నట్టి; **ద్వాదశస్కంధము** - ద్వాదశ = పన్నెండవ; స్కంధము = స్కంధము మరియు; **శ్రీమహాభాగవతము** - శ్రీ = శుభకరమైన; మహాభాగవత = మహాభాగవతము అను; గ్రంథము = గ్రంథము; సమాప్తము = పూర్తి చేయబడినది.

www.mohanpublications.com

# మోహన్ పబ్లికేషన్స్‌లో లభించు

# పుస్తకముల పట్టిక

(Book List)

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద, మంత్రశాస్త్రాది
అనేక విషయాలు తెలుసుకోండి...

ఫేస్‌బుక్ **మోహన్ పబ్లికేషన్స్** పేజ్ లైక్ చేయండి.

Like us to follow :

**MOHAN PUBLICATIONS**

Rajamahendravaram



0883 - 246 2565
903 246 2565

MOHAN PUBLICATIONS

# మోహన్ పబ్లికేషన్స్

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం, రాజమహేంద్రవరం - 533101.

WWW.MOHANPUBLICATIONS.COM

## మావద్ద లభించు గ్రంథములు

### 1. వ్రతకథలు - పూజలు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ వినాయక వ్రతం | వెల రూ.10-00 |
| 2. | శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం | 30-00 |
| 3. | శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో) | 10-00 |
| 4. | సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం | 30-00 |
| 5. | వరలక్ష్మీ వ్రతం | 10-00 |
| 6. | కేదారేశ్వర వ్రతం | 10-00 |
| 7. | త్రినాధ వ్రతం(కలర్) | 10-00 |
| 8. | త్రినాధవ్రతం(సాదా) | 5-00 |
| 9. | క్షీరాబ్ధి వ్రతం | 12-00 |
| 10. | మంగళ గౌరీవ్రతం | 10-00 |
| 11. | వైభవలక్ష్మీ వ్రతం ఫోటో యంత్రంతో | 25-00 |
| 12. | శ్రీలక్ష్మీ కుబేర వ్రతం (ఫోటో యంత్రంతో) | 25-00 |
| 13. | కనకమహాలక్ష్మీ వ్రతం (కామేశ్వరీపాటతో) | 25-00 |
| 14. | సంతోషీమాతా వ్రతం | 25-00 |
| 15. | ఏడు శనివారాల వ్రతం | 25-00 |
| 16. | సత్యనారాయణవ్రతం | 25-00 |
| 17. | శ్రీ సువర్చలాహనుమద్దీక్ష | 30-00 |
| 18. | శివదీక్ష | 10-00 |
| 19. | కాత్యాయనీ వ్రతం | 20-00 |
| 20. | సౌభాగ్య గౌరీవ్రతం | 20-00 |
| 21. | తిరుప్పావై (ధనుర్మాసవ్రతం) | 36-00 |
| 22. | స్త్రీల వ్రతకథలు | 36-00 |
| 23. | స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి) | 54-00 |
| 24. | పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో) | 36-00 |
| 25. | సర్వదేవతా పూజావిధానం | 25-00 |
| 26. | ఆరువ్రతాలు | 30-00 |
| 27. | రాహుకాలంలోదుర్గాదేవీపూజా | 10-00 |

ఈ ధరలు నికరముకాదు, ఎప్పటికప్పుడు మారుచుండవచ్చును.

| | | |
|---|---|---|
| 28. | తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు | 10-00 |
| 29. | శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్ | 36-00 |
| 30. | శ్రీచక్ర పూజావిధానం(పెద్దది) | 36-00 |
| 31. | లక్ష్మీ - గౌరీ నిత్యపూజ | 10-00 |
| 32. | శ్రీ సరస్వతీ నిత్యపూజ | 10-00 |
| 33. | శ్రీ దుర్గానిత్యపూజ | 10-00 |
| 34. | కాలభైరవ నిత్యపూజ | 10-00 |
| 35. | శివపూజ | 10-00 |
| 36. | వీరభద్ర పూజ | 10-00 |
| 37. | ఆంజనేయ నిత్యపూజ | 10-00 |
| 38. | నాగేంద్ర స్వామి పూజ | 10-00 |
| 39. | సుబ్రహ్మణ్య నిత్యపూజ | 10-00 |
| 40. | రామదేవుని కథ | 10-00 |
| 41. | శివదేవుని కథ | 10-00 |
| 42. | లక్ష్మీనరసింహపూజ | 10-00 |
| 43. | వేంకటేశ్వరపూజ | 10-00 |
| 44. | బ్రహ్మంగారి నిత్యపూజ | 10-00 |
| 45. | సూర్య నిత్యపూజ | 10-00 |
| 46. | నవగ్రహ నిత్యపూజ | 10-00 |
| 47. | రుక్మిణీ కల్యాణం | 25-00 |
| 48. | ఉమామహేశ్వర వ్రతం | 36-00 |
| 49. | శ్రీ కామేశ్వరీ వ్రతం | 36-00 |
| 50. | 16 సోమవారముల వ్రతము | 25-00 |
| 51. | పార్వతీకల్యాణం | 25-00 |
| 52. | సహస్రకమలవర్తి వ్రతము | 25-00 |
| 53. | పంచముఖ ఆంజనేయ పూజావిధానము | 36-00 |
| 54. | అష్టనాగపూజ | 36-00 |
| 55. | పూజలు ఎందుకుచేయాలి ? | 36-00 |
| 56. | ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి? | 36-00 |
| 57. | ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి? | 36-00 |
| 58. | ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి? | 36-00 |
| 59. | ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ? | 36-00 |
| 60. | హనుమద్ వ్రతం | 36-00 |
| 61. | పంచాయతన పూజ | 63-00 |
| 62. | 28 వ్రతములు | 120-00 |

| | | |
|---|---|---|
| 63. | కలశపూజలు (9ఒకేసారి) | 150-00 |
| 64. | కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో) | .... |
| 65. | హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో) | .... |
| 66. | గోమాత | 40-00 |

## 2. స్తోత్రాలు-సుప్రభాతములు సహస్రనామములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు<br>పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం | 45-00 |
| 2. | లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,, | 50-00 |
| 3. | లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,, | 50-00 |
| 4. | స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్) | 99-00 |
| 5. | లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి | 63-00 |
| 6. | స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్ | 108-00 |
| 7. | సర్వదేవతా స్తోత్రమంజరి | 120-00 |
| 8. | సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63) | 24-00 |
| 9. | విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్) | 25-00 |
| 10. | లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్) | 36-00 |
| 11. | లలితా సహస్రనామములు | 24-00 |
| 12. | లక్ష్మీ సహస్రనామములు | 24-00 |
| 13. | దుర్గా సహస్రనామములు | 24-00 |
| 14. | ఆంజనేయ సహస్రనామములు | 24-00 |
| 15. | శివ సహస్రనామములు | 24-00 |
| 16. | విష్ణు సహస్రనామములు | 24-00 |
| 17. | గణపతి సహస్రనామములు | 24-00 |
| 18. | సుబ్రహ్మణ్య సహస్రనామములు | 24-00 |
| 19. | గాయత్రి సహస్రనామములు | 24-00 |
| 20. | లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు | 24-00 |
| 21. | శ్రీరామా సహస్రనామములు | 24-00 |
| 22. | సరస్వతి సహస్రనామములు | 24-00 |
| 23. | సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం | 24-00 |
| 24. | శ్రీవేంకటేశ్వరసహస్రనామములు | 24-00 |
| 25. | మణిద్వీపవర్ణన (పెద్దది) | 24-00 |
| 26. | సంధ్యావందనం | 24-00 |
| 27. | మంత్రపుష్పమ్ | .... |
| 28. | త్రిభాషా హనుమాన్‌చాలీసా | 15-00 |
| 29. | హనుమాన్ చాలీసా | 10-00 |

| | | |
|---|---|---|
| 30. | మణిద్వీపవర్ణన (పాకెట్) | 10-00 |
| 31. | ఆరు చాలీసాలు | 10-00 |
| 32. | శివారాధన (శివస్తోత్రాలు) | 10-00 |
| 33. | వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్) | 10-00 |
| 34. | ఆరుదండకాలు | 5-00 |
| 35. | వేంకటేశ్వర గోవిందనామములు | 5-00 |
| 36. | అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్ | 10-00 |
| 37. | దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో) | 10-00 |
| 38. | సుందరకాండ (పాకెట్) | 10-00 |
| 39. | భగవద్గీత మూలం | 27-00 |
| 40. | రామరక్షాస్తోత్రమ్ | 15-00 |
| 41. | స్తోత్ర రత్నావళి | 36-00 |
| 42. | పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ) | 10-00 |
| 43. | పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ) | 10-00 |
| 44. | పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్ | 10-00 |
| 45. | పురాణపండ ఆదిత్య హృదయం | 10-00 |
| 46. | మంత్రపుష్పం (మినీ) | 10-00 |
| 47. | శివానందలహరి-సౌందర్యలహరి | 36-00 |
| 48. | కుజదోషం | 10-00 |
| 49. | కాలసర్ప దోషం | 10-00 |
| 50. | మీ అప్పులు తీరాలా? | 10-00 |
| 51. | దృష్టిదోషాలు నివారణ | 10-00 |
| 52. | పంచసూక్తములు | 10-00 |
| 53. | సంధ్యావందనం | 10-00 |
| 54. | రుద్రనమకమ్-చమకమ్ | 10-00 |
| 55. | గాయత్రీమంత్రాలు | 10-00 |
| 56. | హయగ్రీవ స్తోత్రమాల | 10-00 |
| 57. | దక్షిణామూర్తి స్తోత్రమాల | 10-00 |
| 58. | ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో | 10-00 |
| 59. | శ్రీసూక్తం పురుష సూక్తం | 10-00 |
| 60. | నవగ్రహస్తోత్రమాల | 36-00 |
| 61. | మహాన్యాసమ్ | 36-00 |
| 62. | సుందరకాండ గానామృతం | 36-00 |
| 63. | గోమాతపూజావిధానము | 10-00 |
| 64. | ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల | 108-00 |

| | | |
|---|---|---|
| 65. | ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి | 108-00 |
| 66. | ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల | 108-00 |
| 67. | శ్రీ కాలభైరవ రక్షా కవచమ్ | 63-00 |
| 68. | అర్చన | 40-00 |
| 69. | నిత్యదేవతార్చన | 40-00 |
| 70. | సర్వదేవతా స్తోత్ర నిధి | 99-00 |
| 71. | శ్రీచక్ర నవవరణార్చన | 63-00 |
| 72. | చండీ సప్తశతి పారాయణ క్రమం | 99-00 |
| 73. | శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో | 99-00 |
| 74. | వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్ | 63-00 |
| 75. | శ్రీ కాలభైరవ వ్రతము | 63-00 |

## 3. శ్రీ సాయి దత్త గ్రంథములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ సాయిబాబా సచ్ఛరిత్ర | 120-00 |
| 2. | సంపూర్ణ శ్రీ గురు చరిత్ర | 120-00 |
| 3. | శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం | 120-00 |
| 4. | శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్) | 63-00 |
| 5. | శ్రీ గురుచరిత్ర (క్రౌన్) | 63-00 |
| 6. | నవనాథ చరిత్ర | 99-00 |
| 7. | శ్రీసాయిచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం | 63-00 |
| 8. | శ్రీగురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం | 63-00 |
| 9. | సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో | 30-00 |
| 10. | అనఘాదేవీ వ్రతం | 30-00 |
| 11. | భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు | 30-00 |
| 12. | శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో) | 25-00 |
| 13. | శ్రీ సాయిభజనమాల | 20-00 |
| 14. | శ్రీ సాయి భజన్స్ | 20-00 |
| 15. | శ్రీ సాయిభక్తి గీతాలు | 20-00 |
| 16. | శిరిడిహారతులు (భావంతో) | 20-00 |
| 17. | "శ్రీసాయి"కోటి | 27-00 |
| 18. | "శ్రీసాయిరామ్"కోటి | 20-00 |
| 19. | శ్రీ సాయినాథ స్తోత్రమంజరి | 10-00 |
| 20. | శ్రీ సాయివేయినామాలు | 8-00 |
| 21. | శ్రీ సాయి హారతులు (పాకెట్) | 15-00 |
| 22. | శ్రీ సాయి స్తవనమంజరి | 10-00 |
| 23. | హిందీ శ్రీ సాయి హారతులు | 15-00 |

| | | |
|---|---|---|
| 24. | శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం | 63-00 |
| 25. | ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు | 15-00 |
| 26. | షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం | 99-00 |
| 27. | సాయిసత్యవ్రతం | 30-00 |
| 28. | సాయి అనుగ్రహమ్ | 120-00 |
| 29. | నవగురువారాల వ్రతకల్పము | 15-00 |
| 30. | శ్రీదత్తలీలామృతము | 99-00 |
| 31. | హృదయంలో సాయి | 15-00 |
| 32. | శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్ఛరిత్ర) | 120-00 |
| 33. | గజాననమహరాజ్ చరిత్ర | 99-00 |

## 4. జ్యోతిషాలు

| | | |
|---|---|---|
| 1. | 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ) | 72-00 |
| 2. | గ్రహభూమి పంచాంగము (గార్గేయ) | 108.00 |
| 3. | ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి) | 63.00 |
| 4. | ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి) | 50.00 |
| 5. | ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి | 12.00 |
| 6. | కాలచక్రంజ్యోతిషక్యాలండర్ | 25.00 |
| 7. | గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి) | 25.00 |
| 8. | శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్ | 25.00 |
| 9. | సాదా క్యాలండర్ | 5.00 |
| 10. | పాకెట్ క్యాలండర్ | 15.00 |
| 11. | తాజకనీలకంఠీయమ్ | 100-00 |
| 12. | కేరళ జ్యోతిష రహస్యాలు | 180-00 |
| 13. | జ్యోతిష బ్రహ్మ రహస్యాలు | 180-00 |
| 14. | మానసాగరి జాతకపద్ధతి | 180-00 |
| 15. | వరాహమిహిర జాతకపద్ధతి | 180-00 |
| 16. | వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు | 99-00 |
| 17. | సింపుల్ రెమిడీస్ | 180-00 |
| 18. | శంభు హోరప్రకాశిక | 250-00 |
| 19. | పూర్వ పరాశరి | 100-00 |
| 20. | పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం | 200-00 |
| 21. | ప్రశ్న సింధు | 99-00 |
| 22. | నక్షత్ర విశేష ఫలితాలు | 63-00 |
| 23. | సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా? | 180-00 |
| 24. | దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా? | 180-00 |

| | |
|---|---|
| 25. ఆయుర్దాయ నిర్ణయం | 63-00 |
| 26. జాతక గణిత ప్రవేశిక | 63-00 |
| 27. జ్యోతిషమర్మబోధిని | 63-00 |
| 28. జ్యోతిష ప్రశ్నోత్తరమాల | 63-00 |
| 29. ముహూర్తం నిర్ణయించడంఎలా? | 63-00 |
| 30. జాతక మకరందం | 63-00 |
| 31. జ్యోతిష సరస్వతి | 63-00 |
| 32. మీజననకాల విశేషాలు | 63-00 |
| 33. ముహూర్త విజ్ఞాన భాస్కరం | 63-00 |
| 34. జ్యోతిష స్వయంబోధిని | 63-00 |
| 35. శుభముహూర్త శిరోమణి | 63-00 |
| 36. నక్షత్ర ఫలమంజరి | 36-00 |
| 37. పంచాంగం చూసే విధానం | 36-00 |
| 38. సర్వార్థ జ్యోతిషం | 36-00 |
| 39. ప్రాథమిక జ్యోతిషం | 36-00 |
| 40. నవరత్నములు శుభయోగములు | 36-00 |
| 41. శుభశకునాలు | 30-00 |
| 42. హస్తరేఖాఫలితాలు | 36-00 |
| 43. సంఖ్యల్లో భవిష్యత్ | 36-00 |
| 44. ముహూర్త దీపిక | 99-00 |
| 45. పుట్టుమచ్చలు ఫలితాలు | 30-00 |
| 46. కలలు ఫలితాలు | 30-00 |
| 47. జాతక చక్రం వేయడం ఎలా? | 36-00 |
| 48. మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు | 250-00 |
| 49. జ్యోతిషశాస్త్ర చిట్కాలు | 120-00 |
| 50. గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050) | 999-00 |
| 51. ప్రశ్నచండేశ్వరమ్ | 63-00 |
| 52. ద్వాదశభావ ఫలచంద్రిక | 250-00 |
| 53. జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు) | 120-00 |
| 54. అంగసాముద్రికం | 36-00 |
| 55. హస్త సాముద్రికం | 63-00 |
| 56. లాల్ కితాబ్ | 99-00 |
| 57. శకునశాస్త్రం | 63-00 |
| 58. ఆధునికప్రశ్నశాస్త్రం | 120-00 |
| 59. పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం | 180-00 |

| | |
|---|---|
| 60. అష్టకవర్గు (కొండపల్లి) | 63-00 |
| 61. బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ) | 250-00 |
| 62. లగ్నరత్నాకరం | 63-00 |
| 63. షట్పంచాశిక | 120-00 |
| 64. 40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి | 270-00 |
| 65. 40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి | 180-00 |
| 66. 40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం | 180-00 |
| 67. 40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు | 270-00 |
| 68. 40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి | 250-00 |
| 69. మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి) | 270-00 |
| 70. కె.పి.జ్యోతిషం (పరిచయం) | 63-00 |
| 71. ముహూర్తచింతామణి | 99-00 |
| 72. సూర్యచంద్ర గ్రహణములు | 63-00 |
| 73. ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప) | 180-00 |
| 74. అదృష్టరెమెడీస్ | 144-00 |
| 75. గ్రహసంచార ఫలనిర్ణయదీపిక | 63-00 |
| 76. జ్యోతిష రెమిడీస్ | 300-00 |
| 77. జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి) | 250-00 |
| 78. జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి) | 250-00 |
| 79. నాడీజ్యోతిషం | 63-00 |
| 80. నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య) | 63-00 |
| 81. లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య) | 63-00 |
| 82. గౌతమసంహిత | 63-00 |
| 83. హోరరత్నమాల | 63-00 |
| 84. జాతకఫల మణిమంజరి | 200-00 |
| 85. పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25) | 560-00 |
| 86. దశాభుక్తిఫల నిర్ణయం | 250-00 |
| 87. వింత జోష్యములు | 63-00 |
| 88. షోడశవర్గులు | 200-00 |
| 89. రవిగ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 90. చంద్ర గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 91. కుజ గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 92. బుధ గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 93. గురు గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 94. శుక్ర గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |

| | |
|---|---|
| 95. శని గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 96. రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు | 99-00 |
| 97. ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు | 99-00 |
| 98. ముహూర్తమార్తాండం | 63-00 |
| 99. లఘుజాతకం | 63-00 |
| 100. జాతకాలంకారము | 63-00 |
| 101. మేషలగ్న ఫలితములు | 99-00 |
| 102. వృషభ లగ్న ఫలితములు | 99-00 |
| 103. మిధున లగ్న ఫలితములు | 99-00 |
| 104. కర్కాటక లగ్న ఫలితములు | 99-00 |
| 105. సింహలగ్న ఫలితములు | 99-00 |
| 106. కన్యలగ్న ఫలితములు | 99-00 |
| 107. తుల లగ్న ఫలితములు | 99-00 |
| 108. వృశ్చిక లగ్న ఫలితములు | 99-00 |
| 109. ధనుస్సు లగ్న ఫలితములు | 99-00 |
| 110. మకర లగ్న ఫలితములు | 99-00 |
| 111. కుంభ లగ్న ఫలితములు | 99-00 |
| 112. మీన లగ్న ఫలితములు | 99-00 |
| 113. నారద సంహిత | 200-00 |
| 114. పంచాంగపీఠికలేఖికాగణితం | 250-00 |
| 115. తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప) | 99-00 |
| 116. సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా) | 200-00 |
| 117. రాహు కేతువుల యోగము | 99-00 |
| 118. ఛాయాగ్రహములు | 99-00 |
| 119. జ్యోతిషవిజ్ఞాన దీపిక | 63-00 |

## బి.వి.రామన్ గారి గ్రంథములు

| | |
|---|---|
| 120. జ్యోతిష విద్యారంభం | 50-00 |
| 121 గ్రహభావ బలములు | 50-00 |
| 122. కాలచక్రదశ | 50-00 |
| 123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం | 50-00 |
| 124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు | 50-00 |
| 125. పురోగామి జాతకం | 50-00 |
| 126. భావార్థరత్నాకరం | 75-00 |
| 127. భారతీయజ్యోతిష సర్వస్వం | 75-00 |
| 128. అష్టకవర్గ పద్ధతిః | 75-00 |

| | | |
|---|---|---|
| 129. | జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు | 75-00 |
| 130. | ప్రశ్నతంత్ర | 75-00 |
| 131. | ముహూర్తం | 75-00 |
| 132. | విశిష్ట జాతకములు | 125-00 |
| 133. | భారతీయఫలితజ్యోతిషం | 125-00 |
| 134. | 300 ముఖ్యమైన యోగములు | 125-00 |
| 135. | జాతకంపరిశీలించడంఎలా ? | 300-00 |

**రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి**
**శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు**

| | | |
|---|---|---|
| 136. | బృహత్పరాశరహోరాశాస్త్రము-1 | 200-00 |
| 137. | బృహత్పరాశరహోరాశాస్త్రము-2 | 200-00 |
| 138. | బృహత్పరాశరహోరాశాస్త్రము-3 | 200-00 |
| 139. | బృహత్పరాశరహోరాశాస్త్రము-4 | 200-00 |
| 140. | భావార్థరత్నాకరము | 100-00 |
| 141. | ముహూర్త చింతామణి | 100-00 |
| 142. | ముహుర్త చింతామణి-పార్టు2 | 200-00 |
| 143. | స్వప్న శాస్త్రము | 36-00 |
| 144. | శతయోగమంజరి | 50-00 |
| 145. | వ్రతనిర్ణయకల్పవల్లి | 250-00 |
| 146. | దైవజ్ఞవల్లభం | 75-00 |
| 147. | వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం) | 250-00 |
| 148. | వాస్తుశాస్త్రవివేకము-1 | 100-00 |
| 149. | వాస్తుశాస్త్రవివేకము-2 | 200-00 |
| 150. | వాస్తుశాస్త్రవివేకము-3 | 100-00 |
| 151. | వాస్తుశాస్త్రవివేకము-4 | 200-00 |
| 152. | అనుభవసులభవాస్తు - 1 | 50-00 |
| 153. | అనుభవసులభవాస్తు - 2 | 100-00 |
| 154. | పంచాంగ వివేకము | 99-00 |
| 155. | వశిష్ఠ సంహిత | 360-00 |
| 156. | పంచపక్షి శాస్త్రం (కేస్బైండ్) | 200-00 |

## 5. వాస్తులు

| | | |
|---|---|---|
| 1. | 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి | 180-00 |
| 2. | వాస్తుశాస్త్ర రహస్యములు | 200-00 |
| 3. | వాస్తునుబట్టి మీ ఇల్లు | 63-00 |
| 4. | మీరూ మీ వాస్తు | 63-00 |

| | | |
|---|---|---|
| 5. | గృహవాస్తు చిట్కాలు | 63-00 |
| 6. | వాస్తు పూజ | 63-00 |
| 7. | వాస్తు సూత్రములు | 63-00 |
| 8. | వాస్తుశాస్త్ర రహస్యాలు | 63-00 |
| 9. | గృహవాస్తు వర్గులు | 99-00 |
| 10. | విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు | 63-00 |
| 11. | విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు | 99-00 |
| 12. | విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా) | 180-00 |
| 13. | ఆధునిక గృహవాస్తు | 99-00 |
| 14. | శుభవాస్తు | 270-00 |
| 15. | వాస్తుయంత్ర రత్నావళి | 120-00 |
| 16. | వాస్తుశాస్త్రం | 120-00 |
| 17. | హౌస్ ప్లాన్స్ | 63-00 |
| 18. | గృహనిర్మాణ వాస్తు | 63-00 |
| 19. | వాస్తు రెమెడీస్ | 63-00 |
| 20. | గృహవాస్తు దర్పణం | 63-00 |
| 21. | జ్యోతిష-గృహవాస్తుచంద్రిక | 200-00 |
| 22. | వాస్తురత్నాకరం (కొండపల్లి) | 63-00 |
| 23. | వాస్తుశిరోమణి ,, | 120-00 |
| 24. | వాస్తుసంగ్రహమ్ ,, | 63-00 |
| 25. | పంచవాస్తు పారిజాతం ,, | 120-00 |
| 26. | వాస్తుడిండిమమ్ ,, | 63-00 |
| 27. | వాస్తుదుందిభి ,, | 120-00 |
| 28. | విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్) | 250-00 |
| 29. | కృష్ణవాస్తుశాస్త్రము | 63-00 |
| 30. | జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్) | 99-00 |
| 31. | మయవాస్తు (గోరసవీరభద్రాచార్య) | 120-00 |
| 32. | వాస్తు జ్యోతి | 63-00 |
| 33. | మన ఇల్లు-మనవాస్తు | 99-00 |
| 34. | వాస్తవ వాస్తుపూజావిధానము | 108-00 |
| 35. | వాస్తు దర్పణం | 120-00 |

## 6. మంత్రశాస్త్రాలు

| | | |
|---|---|---|
| 1. | మంత్రసాధన | 63-00 |
| 2. | తంత్రజాలం | 63-00 |
| 3. | మంత్రశక్తి | 63-00 |

| | | |
|---|---|---|
| 4. | దత్తాత్రేయ తంత్రవిద్య | 63-00 |
| 5. | దత్తాత్రేయ మూలికాతంత్రమ్ | 63-00 |
| 6. | తాంత్రిక పంచాంగం | 63-00 |
| 7. | యక్షిణీ తంత్రం | 63-00 |
| 8. | మంత్రానుష్ఠాన చంద్రిక | 63-00 |
| 9. | సర్వదేవతా మంత్రకవచములు | 63-00 |
| 10. | మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు) | 63-00 |
| 11. | సర్వదేవతా మంత్రరత్నావళి | 63-00 |
| 12. | సదాచార దీపిక | 63-00 |
| 13. | యోగినీ-వామకేశ్వరతంత్రం | 63-00 |
| 14. | ప్రపంచసారతంత్రం | 63-00 |
| 15. | బదనిక తంత్రమ్ | 63-00 |
| 16. | ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్ | 63-00 |
| 17. | గుప్త సాధన తంత్రం | 63-00 |
| 18. | గంధర్వ తంత్రమ్ | 63-00 |
| 19. | సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి) | 63-00 |
| 20. | యంత్ర మంత్ర తంత్ర | 63-00 |
| 21. | పాశుపత తంత్రం | 99-00 |
| 22. | పంచదశ మహాఖడ్గ తంత్రం | 99-00 |
| 23. | రుద్రాష్టాధ్యాయః | 99-00 |
| 24. | మంత్రసిద్ధి | 120-00 |
| 25. | పరశురామతంత్రమ్ | 108-00 |
| 26. | శ్రీలలితావిలోమ పంచదశీ | 108-00 |
| 27. | శ్రీ గురు తంత్రం | 108-00 |
| 28. | గాయత్రీ తంత్రమ్ | 108-00 |
| 29. | మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు | 150-00 |
| 30. | శ్రీ దుర్గ తంత్రమ్ | 200-00 |
| 31. | మహామృత్యుంజయఅమృతపాశుపతమ్ | 200-00 |
| 32. | సర్ప (నాగ)తంత్రం | 250-00 |
| 33. | హవన తంత్రం | 250-00 |
| 34. | షోడశనిత్యతంత్రం | 250-00 |
| 35. | శాక్తేయతంత్రం | 250-00 |
| 36. | రుద్రయామళతంత్రం | 250-00 |
| 37. | లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్ | 250-00 |
| 38. | హిరణ్యశూలినీ తంత్రమ్ | 250-00 |

| | | |
|---|---|---|
| 39. | మాయాప్రత్యంగిరా తంత్రమ్ | 250-00 |
| 40. | శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్ | 250-00 |
| 41. | స్వర్ణాకర్షణభైరవతంత్రం | 250-00 |
| 42. | కాశీవిశాలాక్షి తంత్రం | 250-00 |
| 43. | శాంతితంత్రమ్ | 250-00 |
| 44. | యంత్రసిద్ధి | 360-00 |
| 45. | శ్రీ లక్ష్మీతంత్రమ్ | 360-00 |
| 46. | మంత్రమహోదధి (స్త్రీదేవతాఃకల్పమ్) | 360-00 |
| 47. | మంత్రమహోదధి (పురుషదేవతాఃకల్పమ్) | 360-00 |
| 48. | మంత్రశాస్త్రం (గ్రంథము) | 360-00 |
| 49. | ప్రత్యంగిరాకృత్యాతంత్రం | 360-00 |
| 50. | కామధేనువు తంత్రం | 360-00 |
| 51. | శూలినీదుర్గాతంత్రం | 360-00 |
| 52. | శ్రీవిద్య రహస్యం | 290-00 |
| 53. | కులార్ణవ తంత్రమ్ | 150-00 |
| 54. | ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్) | 390-00 |
| 55. | సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం) | 63-00 |

## 7. గ్రంథాలు - ఆరాధనలు

| | | |
|---|---|---|
| 1. | భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం | 54-00 |
| 2. | భగవద్గీత (వచనం) | 99-00 |
| 3. | భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్ | 72-00 |
| 2. | గణేశ ఆరాధన 1 | 99-00 |
| 3. | గణేశోపాసన 2 | 99-00 |
| 4. | నవగ్రహవైభవం | 99-00 |
| 5. | నవగ్రహ రెమెడీస్ | 99-00 |
| 6. | నవగ్రహ వేదం | 99-00 |
| 7. | శనిగ్రహారాధన | 99-00 |
| 8. | ఆదిత్యారాధన | 99-00 |
| 9. | సుబ్రహ్మణ్యారాధన | 99-00 |
| 10. | శ్రీ శివ ఆరాధన | 99-00 |
| 11. | లక్ష్మీ ఆరాధన | 99-00 |
| 12. | హనుమదారాధన | 99-00 |
| 13. | లలితారాధన | 99-00 |
| 14. | శ్రీ చక్రారాధన | 99-00 |
| 15. | గాయత్రీ ఆరాధన | 99-00 |

| | | |
|---|---|---|
| 16. | వీరభద్రారాధన | 99-00 |
| 17. | కుజగ్రహారాధన | 99-00 |
| 18. | భైరవారాధన | 99-00 |
| 19. | దైవారాధన | 99-00 |
| 20. | గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత) | 99-00 |
| 21. | శ్రీవేంకటేశ్వరాధన | 99-00 |
| 22. | హయగ్రీవారాధన | 99-00 |
| 23. | లక్ష్మీనరసింహారాధన | 99-00 |
| 24. | శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం | 99-00 |
| 25. | దేవీ లీలామృతం | 99-00 |
| 26. | పురాణపండ సుందరకాండ వచనం | 99-00 |
| 27. | పురాణపండ రామాయణం | 99-00 |
| 28. | పురాణపండ భారతం | 99-00 |
| 29. | పురాణపండ భాగవతం | 99-00 |
| 30. | (సూరి) వాల్మీకి రామాయణం | 99-00 |
| 31. | కాలసర్ప యోగం | 99-00 |
| 32. | నిత్య జీవితములో రుద్రాక్షలు | 99-00 |
| 33. | నిత్య జీవితములో నవరత్నాలు | 99-00 |
| 34. | వేదసూక్తములు | 99-00 |
| 35. | వేమన పద్యసారామృతం | 99-00 |
| 36. | పండగలు పర్వదినాలు | 99-00 |
| 37. | సూక్తిరత్నాలు | 99-00 |
| 38. | హనుమచ్చరిత్ర | 99-00 |
| 39. | నవగ్రహ దర్శనమ్ | 99-00 |
| 40. | నిత్యజీవితంలో నవగ్రహాలు | 99-00 |
| 41. | సాలగ్రామములు | 99-00 |
| 42. | గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ | 99-00 |
| 43. | శనిగ్రహరెమిడీస్ | 99-00 |
| 44. | జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని | 99-00 |
| 45. | వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి) | 99-00 |
| 46. | మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,, | 99-00 |
| 47. | మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,, | 99-00 |
| 48. | న్యూమరాలజీ రెమిడీస్ | 99-00 |
| 49. | మూకపంచశతీ | 99-00 |
| 50. | శ్రీరామకర్ణామృతం | 99-00 |

| | | |
|---|---|---|
| 51. | రహస్యకుక్కుటశాస్త్రం | 300-00 |
| 52. | ఉపాసన విధానం | 99-00 |
| 53. | పంచమవేదం మహాభారతం | 99-00 |
| 54. | దేవుళ్ళు డాట్ కామ్ | 99-00 |
| 55. | గణపతిభాష్యం | 99-00 |
| 56. | యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి | 99-00 |
| 57. | నవయోగులు | 99-00 |
| 58. | ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు | 99-00 |
| 59. | సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో) | 99-00 |
| 60. | సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్) | 216-00 |
| 61. | సకలదేవతా సహస్రనామములు | 99-00 |
| 62. | ఆధ్యాత్మిక సూక్తి నిధి | 99-00 |
| 63. | బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు | 99-00 |
| 64. | సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు | 99-00 |
| 65. | శ్రీ లక్ష్మీసన్నిధి | 99-00 |
| 66. | శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం | 99-00 |
| 67. | మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి) | 99-00 |
| 68. | మ్యాజిక్‌గైడ్ | 99-00 |
| 69. | చదరంగం | 99-00 |
| 70. | పంచముఖ హనుమత్ వైభవం | 63-00 |
| 71. | గరుడపురాణం | 40-00 |
| 72. | మాఘపురాణం | 36-00 |
| 73. | శివపురాణం | 36-00 |
| 74. | వైశాఖపురాణం | 36-00 |
| 75. | కార్తీక పురాణం | 36-00 |
| 76. | కార్తీక పురాణం (చిన్నది) | 25-00 |
| 77. | సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ | 63-00 |
| 78. | పెద్దబాలశిక్ష | 50-00 |
| 79. | గాయత్రీ మహిమ | 36-00 |
| 80. | వృక్షదేవతలు | 63-00 |
| 81. | యాజుష స్మార్త సంస్కార చంద్రిక | 200-00 |
| 82. | సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్ | 150-00 |
| 83. | చతుర్వేదములు | 120-00 |
| 84. | నవగ్రహారాధన | 120-00 |
| 85. | తాళపత్ర సమాహార గోపురం | 120-00 |
| 86. | మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు) | 250-00 |

| | | | |
|---|---|---|---|
| 87. | మానవధర్మములు | | 120-00 |
| 88. | వేదమంత్ర సంహిత | | 120-00 |
| 89. | సహస్రలింగార్చన | | 120-00 |
| 90. | శ్రీ శివగీత | | 120-00 |
| 91. | ద్వాదశఉపనిషత్తులు | | 120-00 |
| 92. | పురాణపండవారి సౌందర్యలహరి | (కేస్‌బైండ్) | 250-00 |
| | (శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో) | సాదా | 120-00 |
| 93. | బృహత్ శివ స్తోత్ర రత్నాకరము | | 200-00 |
| 94. | బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము | | 200-00 |
| 95. | బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము | | 200-00 |
| 96. | కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు | | 63-00 |
| 97. | దక్షిణావృత శంఖములు | | 63-00 |
| 98. | 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని | | 36-00 |
| 99. | ధర్మసింధువు(కేస్‌బైండింగ్) | | 270-00 |
| 100. | భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని | | 99-00 |
| 101. | చిలుకూరి బాలాజీచరిత్ర | | 36-00 |
| 102. | భగవత్‌స్తుతి | | 63-00 |
| 103. | సూర్యోపాసన | | 36-00 |
| 104. | కాశీఖండం | | 250-00 |
| 105. | దేవీభాగవతం | | 360-00 |
| 106. | శ్రీ ఆంజనేయం | | 216-00 |
| 107. | ధర్మసందేహాలు | | 216-00 |
| 108. | ఆధ్యాత్మిక దైవిక వస్తువులు | | 250-00 |
| 109. | రామాయణం | | 600-00 |
| 110. | పోతన భాగవతం | | 900-00 |
| 111. | శివమంత్రములు | | 63-00 |

## 8. వైద్య గ్రంథాలు

| | | |
|---|---|---|
| 1. | ఆహారం ఆరోగ్యం | 36-00 |
| 2. | మూలికావైద్య చిట్కాలు | 36-00 |
| 3. | ఆయుర్వేద వైద్య చిట్కాలు | 30-00 |
| 4. | గృహవైద్య రహస్యాలు | 36-00 |
| 5. | గృహవైద్యసారం | 36-00 |
| 6. | హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స) | 63-00 |
| 7. | ప్రకృతివైద్యం | 36-00 |
| 8. | ఆహారం-వైద్యం | 99-00 |

| | | |
|---|---|---|
| 9. | సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం | 99-00 |
| 10. | ఆయుర్వేదమ్ | 36-00 |
| 11. | ఆయుర్వేద మూలికావైద్యదీపిక | 99-00 |
| 12. | దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు) | 99-00 |
| 13. | ఏకమూలికావైద్యం | 99-00 |
| 14. | అష్టాంగ హృదయం (4భాగాలు) | 1200-00 |
| 15. | రహస్యసిద్ధయోగవైద్యసారమ్ | 99-00 |
| 16. | ప్రాథమిక హోమియోవైద్యం | 99-00 |
| 17. | ఒబెసిటి | 99-00 |
| 18. | హెల్త్‌గైడ్ | 99-00 |
| 19. | ఆయుర్వేదం-జీవనవేదం | 99-00 |
| 20. | ఫుడ్‌థెరపి | 63-00 |
| 21. | న్యాచురల్‌థెరపి | 99-00 |
| 22. | సంపూర్ణఆరోగ్యానికి 20ని॥ | 63-00 |
| 23. | కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే... | 99-00 |
| 24. | యోగామంత్ర | 63-00 |
| 25. | యోగా మండే టు సండే | 63-00 |
| 26. | హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే | 99-00 |
| 27. | హెల్త్‌ఫైల్ | 108-00 |
| 28. | వస్తుగుణపాఠం | 250-00 |
| 29. | రసాయన వాజీకరణ తంత్రం | 150-00 |
| 30. | వస్తుగుణ మకరందం | 400-00 |
| 31. | నాటువైద్యం -(కేస్‌బైండ్) | 360-00 |
| 32. | నాటువైద్యం (చిన్నది) | 99-00 |
| 33. | ప్రాణాయామము-యోగ | 63-00 |

## 9. అయ్యప్ప - భవానీ రకాలు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ అయ్యప్ప లీలామృతం | 30-00 |
| 2. | శ్రీ అయ్యప్ప భజనపాటలు | 63-00 |
| 3. | శ్రీ అయ్యప్ప పూజాకల్పం | 20-00 |
| 4. | శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు | 20-00 |
| 5. | హారతిగైకొనుమా | 40-00 |
| 6. | శ్రీ అయ్యప్ప దీక్ష F | 10-00 |
| 7. | శ్రీ అయ్యప్ప భజనమాల F | 10-00 |
| 8. | శ్రీ అయ్యప్ప నిత్యపూజ P | 10-00 |

| | | |
|---|---|---|
| 9. | శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P | 10-00 |
| 10. | భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం) | 36-00 |
| 11. | దేవీలీలామృతం | 99-00 |
| 12. | శ్రీ దేవీ పూజాకల్పం | 20-00 |
| 13. | దేవీ భక్తిగీతాలు | 20-00 |
| 14. | భవానీదీక్ష P | 10-00 |
| 15. | దేవీ భక్తిమాల F | 10-00 |
| 16. | శ్రీ అయ్యప్ప భజనావళి | 120-00 |
| 17. | అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో) | 24-00 |

## 10. భజనలు - కీర్తనలు

| | | |
|---|---|---|
| 1. | అన్నమయ్య కీర్తనలు | 20-00 |
| 2. | శ్రీరామదాసు కీర్తనలు | 20-00 |
| 3. | సర్వదేవతా మంగళహారతులు | 20-00 |
| 4. | వసుంధర మంగళ హారతులు | 25-00 |
| 5. | సౌభాగ్య దేవతా మంగళహారతులు | 36-00 |
| 6. | సర్వదేవతా భజనలు | 36-00 |
| 7. | చిట్టి పొట్టి పాటలు | 10-00 |
| 8. | జాతీయ గీతాలు | 10-00 |
| 9. | దేశభక్తి గీతాలు | 36-00 |
| 10. | పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు | 36-00 |
| 11. | గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు | 36-00 |
| 12. | అన్నమయ్య సంకీర్తనలు | 99-00 |
| 13. | పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు | 36-00 |
| 14. | భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్) | 36-00 |
| 15. | సర్వదేవతాభక్తిమణిమాల | 36-00 |
| 16. | బతుకమ్మ ఉయ్యాల పాటలు | 36-00 |
| 17. | అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు) | 270-00 |

## 11. హిట్స్ సాంగ్స్

| | | |
|---|---|---|
| 1. | ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత | 36-00 |
| 2. | ఎస్.పి.బాలు భక్తిగీతాలు | 36-00 |
| 3. | ఘంటసాల సుమధురగీతాలు | 99-00 |
| 4. | పి. సుశీల సుమధురగీతాలు | 99-00 |

| | | |
|---|---|---|
| 5. | ఎస్.పి. బాలు సుమధురగీతాలు | 99-00 |
| 6. | ఎస్.జానకి సుమధురగీతాలు | 99-00 |
| 7. | వేటూరి సుందరరామమూర్తిహిట్స్ | 99-00 |
| 8. | సర్వదేవతా సినీభక్తిగీతాలు | 99-00 |

## 12. స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీకాంతామణి వంటలు (వెజ్) | 63-00 |
| 2. | శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్) | 63-00 |
| 3. | శాకాహార వంటలు | 30-00 |
| 4. | మాంసాహారవంటలు | 30-00 |
| 5. | చిట్టిచిట్కాలు | 30-00 |
| 6. | అందానికి చిట్కాలు | 30-00 |
| 7. | పిల్లల పేర్లు (పెద్దది) | 30-00 |
| 8. | పిల్లల పేర్లు (చిన్నది) | 10-00 |
| 9. | లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్ | 36-00 |
| 10. | లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్ | 36-00 |
| 11. | చిన్నారులకు చిరుతిళ్ళు | 30-00 |
| 12. | పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు | 30-00 |
| 13. | పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు | 30-00 |
| 14. | వేపుళ్ళు-ఇగుర్లు | 30-00 |
| 15. | బ్రేక్‌ఫాస్ట్ వంటలు | 30-00 |
| 16. | పండుగలలో చేసుకొనే పిండివంటలు | 30-00 |
| 17. | మైక్రోవోవెన్ వంటలు | 99-00 |
| 18. | సర్వదేవతాభక్తిమాల | 36-00 |
| 19. | పిల్లలపేర్లు (బాబు) | 36-00 |
| 20. | పిల్లలపేర్లు (పాప) | 36-00 |
| 21. | మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్) | 36-00 |
| 22. | మోడ్రన్ పిల్లలపేర్లు | 99-00 |
| 23. | నోరూరించే నాన్‌వెజ్‌వంటలు | 99-00 |
| 24. | మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్) | 99-00 |

## వివిధ రకాలు

| | |
|---|---|
| ఎందరోమహానుభావులు | 270-00 |
| యోగాసనాలు | 36-00 |
| సూర్యనమస్కారములు | 36-00 |
| పొడుపు కథలు (చిన్నవి) | 10-00 |

| | |
|---|---|
| హిందీ-తెలుగు-స్వబోధిని | 20-00 |
| ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని | 20-00 |
| జనరల్ నాలెడ్జ్ | 20-00 |
| నూరు ఎక్కాలు | 10-00 |
| 1-100 టేబుల్ బుక్ | 10-00 |
| 1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు) | 4-50 |
| శ్రీరామకోటి | 27-00 |
| శ్రీశివకోటి | 27-00 |
| మేజిక్ | 30-00 |
| అంకెలతో గారడీ | 30-00 |
| హృదయస్పందన (కవితలు) | 30-00 |
| వాత్స్యయన కామసూత్రాలు | 36-00 |
| ఎ.పి.టూరిస్ట్ గైడు | 36-00 |
| ఇంద్రజాల రహస్యాలు | 30-00 |
| మహేంద్రజాల రహస్యాలు | 30-00 |
| శరీరభాష (బాడీ లాంగ్వేజ్) | 99-00 |
| క్రియాయోగం | 36-00 |
| ఆనందంగా జీవిద్దాం | 99-00 |
| హరిశ్చంద్ర నాటకం | 50-00 |
| వాత్సాయనకామసూత్రాలు | 99-00 |
| పంచసాయకం | 99-00 |
| రతిరహస్యాలు | 99-00 |
| అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్) | 99-00 |
| శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్) | 99-00 |
| గాయత్రీవిజ్ఞాన్ | 99-00 |
| చింతామణి (నాటకం) | 50-00 |
| బాలనాగమ్మ | 50-00 |
| కాళహస్తి స్త్రీల వ్రతకథలు | 36-00 |
| కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి) | 50-00 |
| కాళహస్తి గోవింద నామాల భగవద్గీత | 36-00 |
| కాళహస్తి గృహవాస్తు చింతామణి | 99-00 |
| కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు) | 63-00 |
| రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు) | 90-00 |
| ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా | 10-00 |
| ఎం.ఎస్.ఆర్.సుందరకాండ | 80-00 |
| బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల) | 125-00 |
| శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం | 40-00 |

| | |
|---|---|
| కాశీరామేశ్వర మజిలీ కథలు | 63-00 |
| శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం) | 600-00 |
| ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు | 595-00 |
| ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు | |
| విశ్వకర్మ ప్రకాశము | 80-00 |
| ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన ,, | 250-00 |
| నారద సంహిత ,, | 150-00 |
| వాస్తురాజవల్లభము-మూలానువాదము ,, | 60-00 |
| మయమతము - వచనము ,, | 80-00 |
| బృహత్సంహిత - వచనము ,, | 160-00 |
| వాస్తువిజ్ఞానజ్యోతి | ...... |
| పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య) | .... |
| విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు ,, | .... |
| వాస్తు విజ్ఞాన చంద్రిక ,, | .... |
| మహాదశా పారిజాతం ,, | .... |
| వాస్తు నారాయణీయం ,, | 120-00 |
| యోగావళీఖండం ,, | 120-00 |
| ముహూర్తసింధువు | 150-00 |
| సర్వార్థచంద్రిక (4భాగాలు) | 1208-00 |
| మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్) | 370-00 |
| నిర్ణయసింధు (2భాగాలు) | 590-00 |
| సాయి... ,, | 45-00 |
| శ్రీ దుర్గానందలహరి ,, | 200-00 |
| ఆరతిసాయిబాబా ,, | 11-00 |
| ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి) | 500-00 |
| తాజుద్దీన్‌బాబా సచ్ఛరిత్ర | 100-00 |

**సుమారు 100 సం॥రాలునాటి ప్రాచీన ప్రతులు తిరిగి**
**ఈ క్రింది గ్రంథములు ప్రచురించబడినవి.**

| | |
|---|---|
| శ్రీరామ మంత్రానుష్ఠానము | 300-00 |
| శ్రీరామనవరాత్రోత్సవకల్పః | 300-00 |
| సీతారామ కథా సుధ అయోధ్యకాండ | 200-00 |
| సీతారామ కథా సుధ బాలకాండ | 150-00 |
| అరణ్యకాండ | 100-00 |
| శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు | 200-00 |
| స్మార్త కాపర్ది కారికలు | 200-00 |
| నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి | 200-00 |
| విషవైద్య చింతామణి | 200-00 |

| | |
|---|---|
| హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః | 300-00 |
| సర్వమూలికా గుణరత్నాకరం | 300-00 |
| ఆపస్థంబీయ ధర్మసూత్రాలు | 300-00 |
| సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం | 200-00 |
| గణకరంజని | 200-00 |
| సంతాన దీపిక | 200-00 |
| తిథినిర్ణయ కాణ్డః | 250-00 |
| ముహూర్త దర్పణం | 200-00 |
| జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి) | 250-00 |
| లఘుతాచకము | 200-00 |
| శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః | 300-00 |
| స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం) | 400-00 |
| జాతకామృతతసారం | 300-00 |
| జాతక బోధిని | 300-00 |
| సంగీత విద్యాదర్పణం | 300-00 |
| సంగీత సర్వార్థసారసంగ్రహం | 300-00 |
| ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం) | 450-00 |
| జాతకరహస్యం | 200-00 |
| రాజమార్తాండం | 200-00 |
| ఆయుర్దాయదీపిక | 200-00 |
| వైద్యామృతం | 200-00 |
| అనుపానమంజరీ | 200-00 |
| నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః | 200-00 |
| చికిత్సరత్నము | 200-00 |
| స్వరచింతామణి | 200-00 |
| ద్వాదశలోహ భస్మవిధానం | 200-00 |
| దైవజ్ఞయశో విభూషణం | 200-00 |
| అనుపాన రత్నకరము | 200-00 |
| కాలామృతము | 250-00 |
| దైవజ్ఞకర్ణామృతము | 300-00 |
| రసేంద్ర చింతామణి | 300-00 |
| రసరత్న సముచ్ఛయం | 300-00 |
| వస్తుగుణరత్నాకరము | 300-00 |
| హోరానుభవదర్పణము | 360-00 |
| విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము | 250-00 |
| స్త్రీజన కల్పవల్లి | 450-00 |
| సంగీత సర్వార్థ సంగ్రహం | 300-00 |
| సంగీత సుధాసంగ్రహము | 250-00 |
| అర్క ప్రకాశము | 200-00 |
| సంగీత మార్తాండము | 200-00 |
| సంగీత ప్రథమబోధిని | 200-00 |

| | |
|---|---|
| వైద్యకల్పతరువు | 200-00 |
| రసప్రదీపిక | 250-00 |
| గణకానందము | 250-00 |
| శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో | 200-00 |
| నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం | 200-00 |
| శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక | 360-00 |
| సంగీతమార్తాండము | 250-00 |
| సారావళి | 360-00 |
| భేషజకల్పము | 200-00 |
| గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి | 360-00 |
| జాతకమణి | 200-00 |
| సర్వశకున ప్రకాశిక | 200-00 |
| యాజుష ప్రయోగ చంద్రిక | 250-00 |
| శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ | 300-00 |
| వసంతరాజ శకునము | 250-00 |
| తొట్టి వైద్యం | 450-00 |
| జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం) | 300-00 |
| సహస్ర యోగప్రకాశిక | 300-00 |
| శ్రీవిద్యారహస్యం | 290-00 |
| మహర్షుల చరిత్ర 1,3 300+300 | |
| వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము | 250-00 |
| శ్రీఆంజనేయం | 216-00 |
| రాశితుల్యవత్సర ఫలితం | 200-00 |
| నాడి జ్యోతిష విశ్లేషణ | 400-00 |
| రహస్యకుక్కుటశస్త్రం | 300-00 |
| స్త్రీ ధర్మరత్న బాండాగారము | 200-00 |
| శైవోత్సవరత్నాకరం | 300-00 |
| యాజుషప్రయోగ చిన్తామణి | 300-00 |
| సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని | 300-00 |
| ఆయుర్వేద వైద్య సంగ్రహం | 300-00 |
| వశిష్ఠ సంహిత | 360-00 |
| హోమియోపతి గృహవైద్యం | 200-00 |
| వ్రతచూడామణి | 300-00 |
| వైశ్యధర్మప్రకాశిక | 300-00 |
| ఆలయ నిత్యార్చన పద్ధతి | 200-00 |
| స్మృతిముక్తాఫలం | 300-00 |
| ఆపస్థంబయల్లాజీయమ్ | 300-00 |
| జ్యోతిషశాస్త్రసంగ్రహము | 200-00 |
| కర్మవిపాకాఖ్యయం | 360-00 |
| ముహుర్త రత్నావళి | 250-00 |
| సుదివిలోచనం | 300-00 |
| ఉత్తర కాలామృతం | 200-00 |
| సర్వవిషయ సర్వస్వసంగ్రహం | 200-00 |

అరుదైన పాత పంచాంగములు, వ్రతకథలు,
పురాణములు,ఆరాధన గ్రంథములు,
సుప్రభాతములు,మహాత్మ్యములు, సహస్రనామములు,
పూజావిధానములు, స్తోత్రాలు, ప్రామాణిక గ్రంథములు,
కథలు, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్రశాస్త్రాది ఆధ్యాత్మిక
గ్రంథములకు

# మోహన్ పబ్లికేషన్స్

ఆధ్యాత్మిక గ్రంథనిలయం

కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం.

www.mohanpublications.com

From : ☎ : 0883-246 25 65

# MOHAN PUBLICATIONS

Fort Gate, Opp : Ajanta Hotel
Rajahmundry-533 101 (a.p.)

mohan
PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథనిలయం

ఉచిత Pdf బుక్స్ కై : - www.granthanidhi.blogspot.in

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్రశాస్త్రాది అనేక విషయాలు
తెలుసుకోండి... ఫేస్‌బుక్
MOHAN PUBLICATIONS
పేజ్ లైక్ చేయండి.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS
DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com

Kinige.com

మా ఇ-బుక్స్ కినిగె ద్వారా కొనుగోలు
చేసుకొన వచ్చును.

dailyhunt

మా ఇ-బుక్స్ డైలీహంట్ ద్వారా
అత్యధిక డిస్కౌంట్ ఆఫర్‌లో లభించును.